రామాయణం

విచారణ

సంపూర్ణ ఆంధ్ర శ్రీ మద్రామాయణము-పద్య







సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034034,2020120004324,25

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

గ్రంథకర్త.

శ్రీః.

ఉపోద్ఘాతము.

శ్రీరామావతారతత్త్వము.

"సర్వచైతన్యరూపాం తా మాద్యాం విద్యాం చ ధీమహి,
బుద్ధిం యా నః ప్రచోదయాత్". (దేవీభాగవతము.)

చ. ప్రకృతినిబద్ధుఁ డౌచు శ్రుతివర్ణితదివ్యతమాత్మశక్తియై
సకలవిదుండు నోంకృతివిశాలతనుండు విరాట్టు నాఁగ నె
న్నికఁగను నాపరాత్పరుని నిత్యముగాని జగంబు నిత్యమై
నకరణిఁ జేసి నెమ్మిఁగను నాథుని నాత్మను సంస్మరించెదన్.

సజ్జనశేఖరులారా!

ఆనందమయుండై జ్యోతిస్స్వరూపుఁడయి సకలకర్తృత్వాదిశ్రుతిపాదిత మహామహిముఁడయి స్వీయతత్త్వం బిదమిత్థమ్మని యెఱుంగరాని నుపనిషత్తులు నిర్వచింపఁబోంద, మహర్షులు దిగ్భ్రమనొంద, సురవరు లిది యేమి, ఎవ్విధి నెఱుంగ నగు నని కలంతఁ బొంద, నెవ్వారికే నేకాలమందే నీతత్త్వ మిట్టిదని యెఱుంగ ననువుపడక, జగత్కర్త,జగత్సాక్షి, జగత్స్వరూపుఁడు నయి తత్స్వరూప మిట్టిదని నిర్ణయింపఁజాలని వేదము లోంకారమయుం డని యుచ్చైచ్ఛ్రావ్యాదంబున నుద్ఘోషింప, "తథాస్తు" అని తక్కుంగల శాస్త్రములు తద్విదులు తృప్తిం బొంద, నింతవఱ కెవ్వరికే నిట్టి దీతత్త్వ మని లక్ష్యలక్షణపురస్సరంబుగా సిద్ధాంతము చేయ శక్యమే కాక, యిందం దనరాక యెల్లతావుల నిండి యనిర్వచనీయశక్తియై యలరారు భగవంతుఁడు పరమాత్మ యొక్కఁడు కలండు. సత్య మని యెల్లవారు నమ్మియుండుట శ్రోత్రవిషయము గాదు. దీనికిం బ్రమాణము లివ్వి యని చూపఁబూనుటకన్న వెఱ్ఱితన మింకొక్కటి యుండదు.

న హి కారణం వినా కార్య స్యోత్పత్తిః.

యను సూక్తి యెంతయు సమంజస మనక తప్పదు. 'జగ త్సత్యమ్' అనుసిద్ధాంత మెంతయో సేపు నిలువఁజాలదు. నశ్వర మనశ్వర మని సిద్ధాంతీకరింపఁబూనుట యొకశక్తి కాదు. స్థావరజంగమాదిశబ్దములే యీయజ్ఞానమును దొలఁగించుచుండఁ — 'మూరుపట్టుకొని వ్రేలాడె" నన్నట్లు కుతర్కయుక్తులచేఁ బ్రలాపించుచు స్వాభిప్రాయాకారమును జూపుటకన్న హాస్యాస్పదవిషయము వేఱుగ నుండదు.

అట్టి యనిర్వాచ్యపరతత్త్వము నుపాసించు టెట్లు? ఆయుపాసనను మానము క్తి లభించు టెట్లు? అను ప్రశ్నము రాక మానదు. ఈప్రశ్నమునకు సమాధానము చెప్పుటకే యిన్ని వేదములు, ఇన్ని శాస్త్రములు, ఇన్ని పురాణములు తల్లడపడుచున్నవి. సంశయాస్పదపదములచే నర్థమును దెలుపుచున్నవి. ఎవరికిఁ దోఁచినట్లు వారు స్వమతసిద్ధాంతమును జేసికొను నవకాశ మొసంగుచున్నవి. కాఁబట్టి యే కొందఱు మనస్సునఁ దనది యథార్థము కాదని స్ఫురించినను బైకి బింకములు మానక యడ్డుమాటలాడుచు వెఱ్ఱిమొఱ్ఱిగా మాటలాడుచుందురు. గ్రంథముల నట్లే వ్రాయుచుందురు ఏవిషయమునకైనను మూఁడునాలుగుయుక్తులు లేకపోవు వానినే పలుమాఱు త్రిప్పి త్రిప్పి వ్రాసిన నొకగ్రంథము కాకపోదు. కాని యాగ్రంథకర్త జిజ్ఞాసువే యైనచో నాయుక్తులే యాతనిచిత్తము నీటెలపోటులవలె బాధించుచుండు ననుట నిస్సంశయము.

ఈవిషయమును సిద్ధాంతమును జేయఁబూని వేదములు నోరుమూసికొని తికమకపడుచున్నవన నింక మందబుద్ధినయిన నావంటివానిమాట యిటుఁ జెప్పనేటికి? ఈవ్రాఁతవలననే నాకీవిషయమున వాస్తవము గోచరింపలేదని స్పష్టము కాక మానదు. అది సత్యమే.

గోచరముకాని విషయమును జర్చింపఁ బూనుట యవివేకము కాదా? యనవచ్చును. కాని యెట్టి మందస్వాంతునకైన నేదో యొకవిషయమున నించుక జ్ఞాన ముదయింపక మానదు. కాదేని భగవదంశము నిష్ఫల మగును అట్లు కాఁగూడదు కదా.

వేదవేదాంతములు, వేదాంగములు, తదర్థప్రతిపాదకస్మృతులు, తన్మహిమానువాదకపురాణములు,తదనుసరణేతిహాసాదులవి యివి యననేల యెల్లగ్రంథములు జగత్సృష్టిస్థితిలయాత్మకవికారములు మాయాకల్పితము లని యంగీకరించును స్పష్టముగనో యస్పష్టముగనో యీయర్థమున గ్రంథములు పప్పులోఁ గాలు వైచినవియే కాని వేఱుగాదు.

ప్రకృతిపురుషుల కవినాభావసంబంధము సజ్జనాంగీకృతము. తత్ప్రేరేపితుఁడయై యోంకారరూపుఁ డగు విరాట్టు జగన్నిర్మాణాదికృత్యమునకు సమ్మతించును. కాని తానుమాత్ర మాపంకమునఁ గాలూనఁడు. కాననే సర్వసాక్షి యన్న పేరాతత్త్వమూర్తికిఁ జెల్లు.

ప్రకృతిశబ్దము స్త్రీలింగమని వ్యవహరింపఁబడును గానఁ బ్రకృతి యనఁగా స్త్రీ యని వ్యవహారము గల్గినది. ఆప్రకృతిస్థితి యెట్టిదో యెవ రెఱుంగుదురు? ఎవరికిఁ దోఁచినట్టు వారు స్తుతింతురు. ఆవ్యక్తి విరాట్టువును గూడ ననఁగా నిర్గుణునిసైతము సగుణుం గావింపం జాలిన దఁట అబ్బా! ఏమి యావ్యక్తిశక్తి.

సర్వసాక్షియైన విరాణ్మూర్తి యనుమతింప నామూలప్రకృతి యాతత్త్వమును విడువఁజాలదు గాన విడిచినట్లు కనఁబడుచు స్వప్రభావమున క్షణమాత్ర

మున సకలప్రపంచము నిర్మించెను. మహదహంకారాదులఁ గలిగించె. పృథివ్యాది మహాభూతపంచకమును నిర్మించె. ఇట్లు క్రమముగా జీవకోటిభేదములను సంఖ్యాతీతముల స్వస్వకర్మానువృత్తిగలవానిని నిర్మించెను. ఔరా! ఏమి యీపరమేశ్వరి శక్తి! అనిర్వచనీయము,అప్రతర్క్యము!, అమేయము, సర్వవ్యాప్యము, శ్రుత్యంత దురధిగమ్యము.

మూలప్రకృతి యనఁ బరఁగు నాపరదేవతనే సత్వరజస్తమఃప్రధానమూర్తులనుగ్రహించి యసమానవిఖ్యాతినలరుచున్న లక్ష్మీసరస్వతీపార్వతులనుగా భావించి పూజించుచున్నారు. వీరి నాశ్రయించియే విష్ణుబ్రహ్మశంకరులు జగత్పూజ్యు లగుచున్నారు. ఈనుడి తొలుదొలుత విన్నంతమాత్రమున శ్రుతికటువుగఁ దోఁచును. కాని యిందలి తత్త్వ మెద్దియా యని నిష్పక్షపాతబుద్ధితో నాలోచింపఁ జిరకాలమున కిదియే సత్యమని తోఁపకపోదు. మూటికిమూఁటికి నిది యిట్లే యని తోఁచును. శ్రీమచ్ఛంకరాచార్యులవారు శ్రీమద్రామానుజాచార్యుల వారిదియే వాస్తవమని సిద్ధాంతము చేసి నట్లూహింపవచ్చు.

శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారా ప్రకృతినే శివశక్తి యనిరి. ఈమెకు లోఁబడియే త్రిమూర్తులు వర్తింపుచున్నారనిరి. ఈమెసాయము లేకున్నఁ బరమపురుషుఁడు కూడఁ గదలఁజాలఁ డనిరి. సృష్టిచమత్కృతియంతయు నీప్రకృతి విలాస మనిరి.

శ్లో. శివ శ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
నచే దేవం దేవో న ఖలు కుశల స్స్పందితు మపి,
అత స్త్వా మారాధ్యాం హరిహరవిరించాదిభి రపి
ప్రణంతుం స్తోతుం వా కథ మకృతపుణ్యః ప్రభవతి?.

శ్లో. తనీయాంసం పాంసుం తవ చరణపంకేరుహభవం
విరించి స్సంచిన్వ న్విరచయతి లోకా నవికలమ్,
వహ త్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం
హర స్సంక్షు ద్యైన మ్భజతి భసితోద్ధూళనవిధిమ్

ఈమెయే సర్వోపాస్య యనియుఁ దేటపఱిచిరి.

శ్లో. తటిల్లేఖాతన్వీం తపనశశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణా మప్యుపరి కమలానాం తవ కలామ్,
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాంతః పశ్యంతో దధతి పరమానందలహరీమ్.

శ్లో. జగ త్సూతే ధాతా హరి రవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వ న్నేత త్స్వమపి వపు రీశ స్తిరయతి,
సదా పూర్వ స్సర్వం త దిద మనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞా మాలంబ్య క్షణచలితయో ర్భ్రూలతికయోః.

ఈపరదేవతనే బహునామముల నెల్లకుఁ బూజించుచున్నా రనిరి.

శ్లో. గిరా మాహు ర్దేవీం ద్రుహిణగృహిణీ మాగమవిదో
హరేః పత్నీం పద్మాం హరసహచరీ మద్రితనయాం,
తురీయా కాపి త్వం దురధిగమనిస్సీమమహిమా
మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మమహిషి!. (సౌందర్యలహరి.)

ఇట్లు శ్రీశంకరాచార్యులు ఆదిప్రకృతివిలాసవిలసిత మీసర్వప్రపంచమని సిద్ధాంత మొనరించిరి. బళీ! ఆచార్యులవారి తత్త్వశక్తి యెంతయుఁ గొనియాడ ననంతున కేని శక్యమా ?.

శ్రుతి నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా,
నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వ త్యణూపమా.
తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః,
స బ్రహ్మా స శివ స్స హరి స్సేంద్ర స్సోఽక్షరః పరమ స్స్వరాట్.

ఈశ్రుతి ప్రకృత్యగ్ర్యుఁడు పరమపురుషుఁ డని తెల్పును గదా. ఆపర మాత్మయే బ్రహ్మరుద్రహరిహయులనియు, నా దేవుఁ డక్షరుఁ డనియుఁ దేటపఱచును. కాఁబట్టి తదిచ్ఛాశక్తియే యాదిప్రకృతి తదతీతుఁడే విరాట్టు. అనుట సిద్ధాంతము గదా.

శ్రీరామానుజాచార్యులుగా రీవిషయమునే భంగ్యంతరముగా సిద్ధాంత మొనరించిరి. శ్రీప్రధానత్వమే వారిసిద్ధాంతసారము. విష్ణువు విరాట్పురుషుఁడు. లక్ష్మి ప్రకృతి. లక్ష్మీదేవిద్వారా విష్ణువు భక్తవాంఛల నొసఁగును గాని తానుగా నీయఁదలంపఁడు. అని స్పష్టముగఁ దెల్పిరి. కాఁబట్టియే శ్రీవైష్ణవులని తచ్ఛిష్యులకుఁ బేరు గల్గెను.

ఇట్లు మహాత్ములు బ్రహ్మమును సగుణనిర్గుణభేదముగ నిరూపించిరి కారణ మేమన సగుణ ముపాస్యము. నిర్గుణ ముపాస్యము కానేరదు.

శ్లో. పూర్ణ స్యావాహనం కుత్ర? సర్వాధారస్య చాసనమ్?,
స్వచ్ఛస్య పాద్య మర్ఘ్యం చ శుద్ధ స్యాచమనం కుతః?.
నిర్మలస్య కుత స్స్నానం వాసో విశ్వోదరస్య చ?,
అగోత్రస్య త్వవర్ణస్య కుత స్త స్యోపవీతకం?.
నిర్విశేషస్య కా భూషా? క్వాఽలంకారో నిరాకృతేః?,
నిరంజనస్య కిం ధూపై? ర్దీపై ర్వా సర్వసాక్షిణః?.
నిజానందైకతృప్తస్య నైవేద్యం కిం భవే దిహ?,
విశ్వానందయితు ర్విష్ణోః కిం తాంబూలం ప్రకల్ప్యతే?.
స్వయంప్రకాశచిద్రూపో యోఽసా వర్కాదిభాసకః,
గీయతే శ్రుతిభి స్తత్ర నీరాజనవిధిః కుతః?.
ప్రదక్షిణ మనంతస్య ప్రణామోఽద్వయవస్తునః,

వేదవాచా మవేద్యస్య కింవా స్తోత్రం విధీయతే?,
బహి రంతశ్చ సంపూర్ణో కథ ముద్వాస్యతే విభుః?,
ఇతీయం భావనా యస్య దృఢా భవతి సర్వదా.
నైవ తస్య పరా పూజా మౌన మేవ పరో జపః,
అచింత్య మపరం ధ్యానం ధ్యానం నిర్విషయం మనః.
దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవ స్సనాతనః,
త్యజే దజ్ఞాననిర్మాల్యం సోఽహంభావేన పూజయేత్.

ఇదియే నిర్గుణపరబ్రహ్మపూజయని పెద్దలనువదించిరి. ఇట్టి నిర్గుణము నుపాసించు టెట్లు? కాన సగుణమనునది స్త్రీవ్యక్తి నాశ్రయించి యుండఁదగినది. ప్రకృతిపురుషసంయుతియే జగత్తు. తదైక్యమే జగన్నాశము. అనునది సిద్ధాంతము.

గాయత్ర్యాదిసకలమంత్రము లేయర్థమును దెలిపినను స్త్రీలింగవాచ్యములయ్యెను. గాయత్రమంత్రమని యనరాదు కదా. తదర్థ మాలోచింప స్త్రీవ్యక్తి స్వాతంత్ర్యమును దెలుపదు. కాఁబట్టి తొలుచాలుతఁ బ్రకృతినో, తత్పరిణామ విలసితులగు హరిహరాదులనో యుపాసించి తజ్జన్యజ్ఞానంబున భగవంతునిఁ దెలిసికొనవలయు ననుటకన్న సర్వశ్రుతిసమ్మతమార్గము వేఱొకటి కానరాదు.

ఈగొడవలోఁ దిగినచోఁ బునరావృత్తియే యొదవదు. ప్రమాణవాక్యములకు యుక్తులకు మేర యుండదు. ఆమీఁద వాక్కలహములకుఁ దృప్తియే లేదు. తుదకు ముష్టియుద్ధమువఱకు నీవాదాపారపారావారము వ్యాప్తినొందక యూరక విడువదు. అట్లని యూరకుండరాదా యన్న వాక్చాపల్యమూరకుండనీయమి నిట్లు తుచ్ఛవాక్కుల నాల్గింటిని ప్రేలితిని. సమ్మతముగాకున్న క్షమింతురుగాక. క్రోధాగ్నిజ్వాలలఁ గ్రుమ్మరింపక పుత్రభావమున నన్ను మన్నింతురుగాక. దీనివలన నా భావ మిట్టిదని తెలిసికొంటిరి గదా. అంతియే చాలును.

ప్రకృతవిషయము శ్రీరామావతారవిషయము. శ్రీరాముఁడు విష్ణువా? శివుఁడా? చతుర్ముఖుఁడా? యన్న నీముగ్వురును గావచ్చును. మేలిమిబంగారమును వాంఛానుగూపముగ గ్రహించి కటకకుండలాద్యాకృతుల విభజించి యాయాయి పేరులతో వ్యవహరించుచు నానందించునట్లు శ్రీరామచంద్రమూర్తిని దోఁచినట్లు ధ్యానించుచుఁ బూజింపవచ్చు. ఫల మొక్కవిధముగానే యుండును. భక్తి సమత నొందినచోఁ దత్ఫలము సమత్వమొందును. భక్తి భిన్నరీతి నుండెనేని ఫల మట్టిదియే. కాఁబట్టియే శ్రీరామతత్త్వవిషయమునం దాస్తికుల కెల్లరకు నభిప్రాయభేదములు లేవు. తక్కంగల యవతారవిషయము లట్లుగాదు.

ఇఁక శ్రీరామరూపమున భగవంతుఁడు మహీస్థలమున నవతరించెనా? దాని కవకాశ మాకాలమునఁగలదా? యనునదియే ప్రధానప్రశ్నము. శ్రీరాముఁడు విష్ణువనియే యిపుడు భావింతము. విష్ణుశబ్దము వైకుంఠవాసియగు దైవపరము

కాదనియు విరాట్పురుషునియుఁ జెప్పఁబూను వాద మిపుడు వలదు. ఏరూపమున నుపాసించినను బ్రకృతిద్వారా భగవంతునిం జెందును. బ్రకృతిద్వారమును దదుపాసనఁ జేయక ఛేదించుట యెరికే దుర్లభము. ఆమె కాయునట్టే లోఁబడు ననఁగా నిఁక రూపనామధారులమాట యిట నేటికి ?.

✠ శ్రీరామావతారకారణము. ✠

కేవలయుక్తులచేతను, హస్తవిన్యాసములచేతను, వాక్చమత్కృతిచేత నగు ప్రతిపక్షిముఖపిధానముచేతను ఈవిషయము సిద్ధాంతము కాఁజాలదు. కర్మసిద్ధాంతమును నమ్మి భగవంతుఁ డొకఁడు లేకున్నఁ బ్రపంచమే లేదని నిశ్చయించి గమ్యస్థాన మాభగవంతు నొందుటయే యంపటకుఁ బ్రధాన మను దృఢవిశ్వాసము గలిగి యాలోచించినఁగాని యీవిషయము తేలదు. ఇవిగలవారలకే యీవిషయము రుచించును. కర్మ మనాది కాదన్నవారి కది యనాదియేయని నచ్చఁజెప్పుట బ్రహ్మకైన శక్యముకాదు. కాఁబట్టి ముం దాస్తికత యావశ్యకము. అది యున్న నీవిషయము కరతలామలకముగాఁ దోఁచును. అదిగల మాన్యులే కృతార్థు లగుదురు.

భగవంతుఁ డవతరించునంతటి ధర్మహాని యాకాలమునఁ గలదా?

శ్లో. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.

అను భగవద్వాక్యము భక్తులకు శరణము కదా!.

త్రేతాయుగమున నాల్గవభాగమునఁ బ్రపంచ మెట్లున్నదని తొలుత విచారింతము.

నిరంతరభగవత్పాదపరాయణచిత్తులగు మహర్షులకుండ రామి పాటిల్లుటయు, దేహబలమున విజృంభింగు క్రూరదానవులు ప్రబలి విచ్చలవిడి సంచరించి మానవులఁ గబళించుటయు, సర్వకాలసాధారణకృత్యముగ నుండెను. పురములు, నగరములు, గ్రామములు, పల్లియలు చాలతక్కువగ నుండెను. భీకరారణ్యములు ప్రబలియుండెను. ప్రజలు నడచుమార్గములు కడు భయంకరకంటకమృగపన్నగరాక్షసాక్రాంతములై యొంటరిగఁ జరింప నలవిగాకుండెను. అందందుఁ బురములుండినను సామాన్యముగా నడవులే యధికస్థలము నాక్రమించియుండెను. ఆహారపదార్థములు చాలినన్ని లేకుండెను. మాంసాహారమే ప్రధానముగ నుండెను. మహర్షులుకందమూలఫలములభక్షించుచుండినను రాజ్యగృహములయం దెప్పుడో భుజించుట సంభవించినపుడు కొందఱు మేధ్యమృగమాంసమును దినుచుండిరి. సత్యమున కాకాలమున మిగుల గౌరవము వ్యాప్తియు నుండెను దేవతల నారాధించుట నేమికొంచెత లున్నను దద్వారా తొలంగునన్న నమ్మకము జనసామాన్య

మున కుండెను. భూతదయాపశ్చాత్తాపములు గలవారు కొలఁదిగ నున్నను వారికి మర్యాద హెచ్చుగా నుండెను. శ్రుతిస్మృత్యుక్తక్రియాచరణమున శ్రద్ధగలవారు మహర్షులనఁ బరఁగుచుండిరి. వారిసంఖ్య యత్యల్పముగ నుండినను వారియశస్సు విశేషముగ వ్యాపించియుండెను. ఇన్నియుండినను స్వేచ్ఛాప్రవర్తకులు, హింసాపరాయణులు, దౌర్బల్యప్రధానులు, క్రూరాచారనిరతులు నలుదెసల వ్యాపించి సాధుజనులకు విశేషబాధను గల్గించుచుండిరి. వారి నాపఁజాలువారుండినను వారల్పసంఖ్యాకులగుట స్వకృత్యము నెఱవేర్పఁజాలకుండిరి. కొందఱు తత్కార్యమునం బ్రవర్తిల్లి వారిచే మృతిఁబొందిరి. క్రూరరాక్షసదృష్టిం బడక యెట్లో యే కానలలోనో, ఏకొండగుహలలోనో నివసించుచు సాధుజనులు బాధల ననుభవింపుచుండిరి వర్షములు లేక జనులు బాధపడలేదు గాని ప్రాణములకుగా, మానసంరక్షణమునకయి చాలఁ గష్టముల ననుభవించుచుండిరి ఏసత్కర్మములు చేయఁబూనినను క్రూరగతవిఘ్నములు గలుగక సాగకుండెను. దాన వాని మాని, యూరకుండవలసివచ్చెను. అట్లుండుట మఱింత దుర్భర మయ్యెను ఇఁకఁ జేయవలసినదేమియును నూహాతే సర్వకాలసర్వావస్థలయందు వారికిఁ బ్రసరింపసాగెను. ఈకష్టములనుండి గట్టెక్కఁగలమా యను శంక పొడమెను. హాహాకారములు చెలరేఁగెను. భగవంతుఁడు తప్ప వేఱు శరణము లేదని వారికిఁ దోఁచెను.

ధర్మము నశించుటయు, నధర్మము వృద్ధియగుటయు భగవదవతారకారణములని యేదో యొకరీతిగా నంద ఱంగీకరించినట్లు చెప్పనొప్పు పైఁ బేర్కొనిన కారణములకన్న నెక్కువకారణము లేకాలముననఁగాని యుండఁజాలవనుట నిస్సంశయసిద్ధాంతము. ఊఁహూఁ! అని యనంగీకారసూచకముగాఁ దలద్రిప్పువా రుండరని నానమ్మకము.

బాహుబలమున విఱ్ఱవీఁగు క్రూరచిత్తులగర్వమును దుర్బలులచే నడఁగించుటకు భగవంతుఁ డూహించునని మనము నమ్మవచ్చును. అట్లు సంభవించినఁగాని లోకులకు గుణపాఠము చక్కనిది కుదురదు. మాకన్న బలవంతులే లేరనువారిని, వారిని మించినవారిని బుట్టించి వారిచేఁ జంపించుట మంచిది గాదనియు, దాన బలవంతులును క్రూరులు నగువారికి బుద్ధి రాదనియు సర్వేశ్వరుని తాత్పర్యమైన ట్లొకయూహ కలుగుటలోఁ బ్రమాద మేమియు నుండదు. అట్టి యప్రధర్షశ్రీబలశాలురను దుర్బలులు జయించినచోఁ జూచువారును, ఆచరిత్రమునువినువారును నహంకారమును దొలంగి యీశ్వరమహిమకు సాధ్యముకాని దేదియు లేదని గ్రహించి విఱ్ఱవీఁగుట మాని సాధువులు కావచ్చుననుట దురూహ కాదు అట్టి గుణపాఠము నేర్పుటయే భగవంతుని చమత్కృతి.

ప్రకృత మనుసరించెద. రావణుఁడు సహజబలోపేతుఁడయ్యుఁ దపఃప్రభావమున బ్రహ్మదేవు నలరించి దుర్లభవరముల నొంది, దాన గర్విష్ఠుఁడై విఱ్ఱవీఁగుచు మాఱులేక దిగ్విజయమొనరించి దుర్వారప్రతాపమున నింద్రాదిదిక్పతులజయించి

లోకము లచ్చెరువందఁ గైలాసం బగలించి శంకరుని మెప్పించి దుర్లభాస్త్రములం బడసి మారుకొన శూరుఁడు లేఁడేయని తలంచువాఁడు. కార్తవీర్యుఁడు వాలియు జయించినను మృతినొందింపఁ జాలరైరి. అట్టితటి నెందఱో భూపతు లాతని శరానలార్చులకు శలభప్రాయులైరి. ఇఁక సామాన్యులమాట ప్రస్తావింప నేల?.

పోనీ, రావణుఁడు శూరమారణమునఁ దృప్తినొందె ననుకొందమా! లేదు. సాధ్వీతిలకములఁ జెఱఁబట్టఁ జొచ్చెను. దుర్భరదురంతఘోరసంతాప మంతకంటె వేఱొండు గలదే? సాధువులఁ జంపుట, యవమానించుట లోనగుదుష్కార్యములఁ జేయ జంకుపడకుండెను. వానిప్రాపున మఱికొందఱు క్రూరు లట్టికార్యములనే చేయుచు నాతనికి బంధువులును మిత్రులు నైరి. ఆకాలమున లోక మేకరణి నుండునో చెఱఁబట్టి తనపత్నిని గొంపోవుచుండఁ గన్నులారఁ గాంచుచు నాసాధ్వి విలపింప నాలకించుచుఁ జేయ నేరకున్న సతులమనస్థ్సితి యెట్లుండునో, అట్టివార్తల విన్నపరోపకారపారీణులస్వాంతము లేరీతి నుండునో, అట్టిదురాత్మకుల ఖండములు ఖండములుగా ఛేదింపఁజాలక తమప్రతాపమును దూఱుకొనుశూరుల యూహ లెట్లుండునో వర్ణింప శేషునకేని దరమగునా? యనుశంక నాకుఁ గలుగుచున్నది. అక్కటా! ఆతరుణమున మరణించినవారే పురుషులు. బ్రదికియున్నవారు పురుషులనఁబడుదురా ?.

ఇట్టి ఘోరపాపముల నెన్నియో చేయుచుండ నెంతకాల మోర్చుకొని భగవంతుఁ డుండఁగలఁడు ? ఆలోచించి యాలోచించి బ్రహ్మవరములఁ దప్పింప సాధ్యము కామిం దలంచి యెట్టులైన వానిం జంపక తప్పదు. కాన నరాకృతిం దాల్చెను. తమకుఁ గావలసిన పరిజనులను ముందే పుట్టఁజేసెను. భగవదవతారమున కెన్నియో కారణము లుండవలయును అట్టి పరమపురుషుఁ డుదయింపఁదగినంత పుణ్యము చేసికొన్న దంపతు లుండవలయుఁ గదా! ఆకాలమున కవన్నియు సమకూడెను.

1. అనరణ్యభూపాలుఁడు రావణునితోఁ బోరి శరీరమును విడుచుకాలమున నావంశమున జనించినవాఁడు నిన్నుం జంపునని శపించుట.
2. వేదవతి తన్నుఁ బట్టుకొనిన రావణుని హుంకారమున నదలించి యగ్నిప్రవేశ మొనరించుచుఁ దాను విష్ణువునే పెండ్లియాడెద ననియు నిన్నుఁ జంపించుటకుఁగా నే నయోనిజనై పుట్టుదు ననియు శాప మొసంగుట.
3. రావణుఁడు బ్రహ్మను వరమడుగుకాలమున మనుష్యవానరేతరజంతువులచేఁ జావకుండ వర మడుగుట.
4 విష్ణువునకుఁ బత్నీవధకారణమున భృగుమహర్షి మనుష్యజన్మ మెత్తఁదగునని శాప మొసంగుట.
5. అహల్యకు రామపాదరజస్సంగమువలన స్వరూపప్రాప్తి గలుగునట్లు గౌతమ శాపమోక్షరూపవర ముండుట.

ఈమొదలగు ననేకకారణములు, విష్ణుమూర్తి మనుష్యయోనిం బుట్టుటకు, నందు నిక్ష్వాకువంశమున జనించుటకు సహాయము లయ్యెను.

ఈవిషయము ముందే దేవతలకుఁ దెలియును గాననే తమతమయంశముల భల్లూకవానరములఁ బుట్టించిరి. వారెల్ల నయోధ్యాలంకామధ్యభాగమునఁ బర్వతారణ్యముల నాశ్రయించియుండిరి. రామదర్శనమాత్రముననే వారెల్ల దాసులై సాయముచేయ సంసిద్ధులైరి.

ఇట్లు భగవత్సహాయము లేకున్నఁ బ్రజలు జీవింపఁజాలరు. ధర్మము కాలూన నవకాశము లేదు. క్రూరులు స్వేచ్ఛగాఁ బ్రబలిరి. అట్టికాలమునఁ గాక మఱెట్టి కాలమున భగవంతుఁ డవతరింపఁబూనును ?

ఇఁకఁ ద్రేతాయుగమానవుల మనోవృత్తి యెట్టి దని యించుక విచారించెదను. త్రేతాయుగమున నెల్లరకుఁ బరోపకృతి యొనర్చుట ముఖ్యధర్మము. సత్యభాషణము ప్రప్రధానధర్మము. ఇవి మనుష్యులు మొదలు పక్షిజాతులవఱకు వ్యాపించెను. ఆర్తులను సంరక్షింప స్వప్రాణముల విడుచుటకు సంసిద్ధముగనుండుట యాకాలపుఁబ్రాణికోటికి నైజవృత్తిగా నుండెను. బలాబలవిచారముగూడ నాలోచింపక తమ రాపని నెఱవేర్పఁ బూనునంతటి యుత్సాహ మాకాలపు జీవులకు వాడుకపడెను.

ఇవి కాక మఱికొన్ని యాకాలపు టలవాటులఁ బరిశీలింతము.

1. పెక్కుమంది స్త్రీలను వివాహమాడుట.

2. దేవతాప్రార్థనాదికములయందు హెచ్చుగా మద్యమాంసముల నుపయోగించుట.

3. పరస్పరసహాయమునఁ గృత్యముల నెఱవేర్చుకొనుట.

4. పితృమాతృగురుభక్తి.

5. రాజులు ప్రజలయనుమతి వేఁడక యేకార్యము చేయకుండుట.

6. నాణెములుగా గోవుల నుపయోగించుట.

ఈ మొదలగునవి యాకాలపుటలవాటు లని రామాయణమునుండియే తేలును. దీని కుదాహరణములు చూపుట యంతగా నవసరమని తోఁపనందున వదలితి. రామాయణకథ నెఱుంగని భారతీయుఁ డుండఁడనునదియే నాదృఢవిశ్వాసము. అదియే నన్నుదాహరణములఁ జూపకుండఁ జేసినది.

ప్రజలను హింసించునలవాటుగల స్త్రీలనైనను శిక్షించుటయో చంపుటయో పాపము కా దనుట రాజధర్మమై యుండెను. అనఁగా రాజు ప్రజాహితమునే కోరుచు, దాని నెఱవేర్ప సంసిద్ధుఁడై యుండుట యాకాలపురాజనీతులలోఁ బ్రధానమని తెలిసికొనఁదగినది. స్త్రీవధము మహాపాపమను శాస్త్రము, ప్రజాహింసాకృత్యనిరతస్త్రీవిషయము కాదనియు, ప్రజాహింసనుజూచుచు నూరకుండుటయే స్త్రీవధపాపమును మించినపాపమనియు రాజనీతిజ్ఞులసిద్ధాంతమని గ్రహింపఁ

ధగును. దీనిని దృఢపఱచు నుదాహరణము లందఱకుఁ గరతలామలకములు గాన వచ్చుచున్నవి. జనులకు నిత్యతుష్టిపుష్టులు గలవు. కాననే యారోగ్యముగలిగి యకాలమరణములు లేక దీర్ఘాయుష్మంతులు గలిగి పుత్రమరణదుఃఖము ననుభ వింపక యుండుటకు నవకాశము గలిగియుండెను. ఎప్పుడే నొకప్పుడు పుత్రమరణ దుఃఖము కలిగినచో నది రాజనీతియం దొకలోపము కలదని వారు భావించు చుండిరి. అంతతో విడిచిరా? వెంటనే రాజుతో నిట్లుజరగినదే. ఏమిదీని హేతువు? దీని నెట్లు తొలఁగింతు వని యధిక్షేపించుటయు, రా జందులకుం జింతించి తన యం దేదియో లోపము గలదని నిశ్చయించుకొని విద్వన్మంత్రిపౌరులతో నాలో చించి దానిఁ బాపఁ బ్రయత్నించుచుండెను. అంతియగాని తన్నాక్షేపించుట తప్పుగా భావింపకుండెననుటయు గ్రహింపఁదగినది. ఔరా! ప్రజాహితమునకన్న వేఱొండుపనియే తమకు లేదనియు, నదియే ముక్తిపదమనియు నాకాలపుఁ బ్రభు వులు భావించి రనుటకన్న విశేషమేదిగలదు?

ప్రజలకష్టములు.

జానపదులుగూడఁ దమకుఁ గలిగిన కష్టముల రాజుతోఁ దమరే విన్న వించుకొనుచుండిరి. ప్రతిదిన మందులకై యొకకొంతకాలము నేర్పాటుచేసి రాజు కాచుకొనియుండును. నిశ్చయముగా వారు విన్నవించుకొనుచుందురు. నీతిజ్ఞులఁ గొందఱం బిలిచి రాజావిషయ మెట్లు తీర్మానింప నగునని యోజించుచుండెను. అంతియగాని తోఁచినట్లు తీర్పుచెప్పు నాచారము లేదు. ఇట్టి యాచార మాకాల మున నుండుటకు సత్యమాతరుణమున దృఢముగ నెలకొని యుండుటగాక వేఱు కారణ మేమి యుండును? తమతప్పులను వారొప్పుకొనుచుండిరి. కాన సాక్షులతో నంత యవసరము లేకుండెను. తమపక్షవాదమును జెప్పుకొనుట కష్టము కాకుండు టచే నితరులసాయ మపేక్షణీయము గాకుండెను. దీర్ఘదృష్టి నారయ జను లాశా పిశాచి కావేశపరవశులు కాక సత్యనిరతు లగుటచే నాకాలపుఁ బ్రభుత్వ మట్లు సాగుచుండె నని గ్రహించుటయే సరసము. మనుస్మృత్యుక్తధర్మముల మించిన ధర్మము లాకాలమున నుండెననుట కావంతయు సంశయము లేదు.

విద్యాభ్యాసము.

ఆకాలమునఁ బ్రధానముగ వేదవిద్య నభ్యసించుట వాడుకయైనట్లు కను పట్టు. మూఁడువేదము లభ్యసించి ధనుర్వేదరహస్యములు నెఱింగి మంత్రదేవతో పాసనామూలమున నాయాయియస్త్రముల వశంగతములఁ జేసికొని గుఱియందు నేర్పఱులై యుండిరి. కాననములు దట్టముగా నుండుటచే మృగబాధ లధికముగ నుండుటచే సప్తవ్యసనములలోనొక్కటియగు వేఁట నింద్యమైనను బ్రజాహితము

ప్రధానధర్మముగఁ బరిగణింపఁబడుట రాజు లాదరణము మీఱఁ గొంతకాల మా ఘోరారణ్యములఁ దిరిగి సింహశార్దూలాదిక్రూరమృగముల హింసించి ప్రజలయార్తిని బాపుచుండిరి.

శ్లో. స్వే స్వే ధర్మే నివిష్టానాం సర్వేషాం మనుపూర్వశః,
వర్ణానా మాశ్రమాణాం చ రాజా సృష్టో ఽభిరక్షితా.

అను మనుస్మృతిధర్మ మాకాలమునఁ జక్కఁగా రాజుల కెఱుకపడియుండె ననుట నిస్సంశయము. ప్రజలు రాజును బరదైవముగా భావించి తమకష్టములఁ దెలుపుకొనుచుఁ బ్రభువులకష్టములఁ దమవిగా భావించుచు నుండిరి. ఈవిషయము లన్నియు రామాయణమునుండియే తేలును.

రామాయణము కావ్యముకానఁ గల్పితములం దుండునని యొకప్రశ్నము రావచ్చును. వర్ణనాంశములు కావ్యములయం దుండుట సహజమే. కాని యేకవియైనను బ్రపంచములో లేనియాచారములను గాని సృష్టిలో లేని వస్తువులకుఁ బేరులఁగాని కల్పింపఁ జాలఁడు. ఉన్నవానిని బెంచివ్రాయుట ప్రకారాంతముగాఁ జమత్కృతిగ వ్రాయుట కవికి శక్యమగును గాని సృష్టిలో లేని వస్తువులకు నామములఁ బెట్టుటకు మాత్రము వలంతి కాఁడు. కావున రామాయణములోని విషయములు కల్పితములనుట వెఱ్ఱితనము. ఏగ్రంథముగాని యాకాలపుమనుజులయభ్యాసములఁ దెలుపుట కిసుమంతయైన జంకదు కాని లేనివానిని గల్పింపఁజాలదు. వర్ణనాంశములలోఁ దనస్వేచ్ఛను జూపు ననుట నిర్వివాదాంశము.

ఈపై కారణములను బట్టి యాలోచింప నాకాలమునఁ బ్రజలకష్టములఁ దొలఁగించుటకు భగవంతుఁ డవతరింపవలసిన యవసరము కల్గెను. రావణాదిరాక్షసులు శివుని బూజించుచుంట శంకరుఁ డాజోలికి రా నవసరము లేదయ్యె. ఇఁక నీభారము విష్ణువు నెత్తినఁ బడియెను. జయవిజయుల గాథను బట్టియే వారిని శాపవిముక్తులఁ జేయుట నారాయణమూర్తిపనియే యై యుండెను.

ఆశ్రమచతుష్టయమున గృహస్థాశ్రమము ప్రధానతను గాంచినట్లు లోకత్రయమున మర్త్యలోకము ధర్మకర్మాచరణమునఁ బ్రధానత్వముఁ గాంచెను. ఇందుఁ జేయుసత్కృత్యములద్వారా దేవతలకుఁ దృప్తి గల్గును. కాన మర్త్యలోకమునందు ధర్మమునశింపకుండ జాగరూకుఁడై యింద్రుఁడు కాపాడుచుండును. తన కశక్యమైనపుడు విష్ణువుతో మొఱ్ఱపెట్టుకొనుట యింద్రున కాచారమై యుండెను.

రావణునికాలమున మధ్యమలోకమున రాక్షసబాధ లెక్కువగ నుండినకతన యజ్ఞాదిసత్కృత్యములుసాగకయుండెను. కాన దేవతల కాలోపముమెండుగఁ దోఁచెను. కాన రాక్షసుల మాయింపఁ జేయుట వారికిం గూడ నవసరమయ్యెను. ఇంద్రాదులు భగవంతునిం జేరి భక్తిమై మొఱ్ఱపెట్టుచుండిరి. మహర్షులు ధ్యానరూపముగా నీపనినే చేయుచుండిరి. శ్రీమన్నారాయణమూర్తియుఁ గాలమునకై

వేచియుండెను. ముందు దేవతలు స్వాంశమువలన భల్లూకవానరములఁ బుట్టించియే యుండిరి. పరికరము లన్నియుఁ గుదిరినవి. కాన సమయము రాఁగా తా నవతరింపఁ గడుంగడు సంతసపడు చుండెను.

వైకుంఠమును బాడు పెట్టి విష్ణువు మర్త్యరూపమున రామనామమున నవతరించెనని కొంద ఱుద్ఘోషించు చుందురు. అదెంతవఱకు సత్యమో యెఱుంగఁజాలకున్నాను. ఇవు డాతర్కము నా కనవసరము.

భగవంతుఁడు తనచర్యలనుండి యితరులు నేర్చుకొనఁ జేయుచుండువాఁడు కదా! ఉపదేశకులు, భక్తులు, శ్రుతులు, స్మృతులు పురాణాదులునుగూడ ధర్మము నుపదేశించు చుండును. కాఁబట్టి మర్త్యరూపమునఁ దా నవతరించి తరువాతి ప్రజలు తనచర్యలను బట్టి సత్ప్రవృత్తి నేర్చుకొనవలయునని యూహించెను. తా నవతరించుటకు ముందె స్వాభిన్నమై స్వప్రవృత్తికి హేతుభూతురాలగు శ్రీదేవిని వేదవతివచనానురూపముగ నామెయందుఁ బ్రవేశింపఁ జేసెను స్వశక్తి యవతరింపఁగనే తా నవతరింపక యుండఁజాలఁడు. గానఁ దాను నుద్యుక్తుఁడయియే యుండెను. ఇంతలో దేవతాధీశులు ప్రార్థించిరి. అనన్యగతికుల మని స్వాభిప్రాయములఁ దెల్పిరి. రావణుబాధలు పతివ్రతలకుం గూడ దుర్భరము లయ్యె ననుటయాత్మకుం దోఁచెను. ఇఁకఁ దడవుచేయుట యుక్తముకాదని భగవంతుఁడు నిశ్చయించెను.

ఇంతలోఁ బుత్రకామేష్టిఁ జేయ దశరథుఁ డుద్యోగించెను. ఇక్ష్వాకువంశము పవిత్రతమమైనది గాన దశరథపుత్రత్వము నొంద శ్రీమన్నారాయణమూర్తి యిష్టపడెను. తాటకాసుబాహుప్రముఖులగు రాక్షసులకుఁ దనచేఁ జావఁదగిన కాల మాసన్నమగుటయు, దేవతలు త్వరపడి యవతరింపుమా యని వేఁడుటయు, మహర్షులు మర్త్యరూపధారియగు తనను సేవింప నాతురపడు చుండుటయుఁ గారణములుగా శ్రీవిష్ణువు మర్త్యలోకమునకు వేంచేసెను. దశరథునికోరికలుపండెను. మహర్షులతపస్సులు ఫలించెను. దేవతలసంతాపము తుదముట్టెను. ఇక్ష్వాకుల పూర్వులగు ననరణ్యాదులవాక్యములు సత్యపూతము లయ్యెను. ధర్మరూపధేనువు కాలూన నవకాశము గల్గెను. అధర్మరూపపిశాచము నిలువ వీలుకా దయ్యెను.

ఇట్లు భక్తపరాధీనుఁడు, కరుణాశరధియగుహరి దాశరథియయ్యెను. అనంతుఁడు లక్ష్మణుఁ డయ్యెను. శంఖచక్రములు భరతశత్రుఘ్నులైరి అయోధ్యానగరము భూలోకవైకుంఠ మయ్యెను.

ఏకారణము నుద్దేశించి జ్ఞాననిధియగు వసిష్ఠమునిచంద్రుఁడు రఘువంశమునకుఁ బురోహితుఁడయి కృత్యముల నిర్వర్తించుచుండెనో యాయుద్దేశ్యముఫలించెను. జననానంతరకృత్యములు యథావిధినిర్వర్తించి వసిష్ఠుఁడు "కృతార్థోఽస్మి" యనుకొనెను.

మనుష్యులు మనుష్యులయం దుత్తములం జూచియు, దేవతలు తదుత్తములం జూచియు సద్వృత్తముల నేర్చుకొందురు. అనఁగా భిన్నజాత్యాచారముల నేర్చుకొన నెవరుగాని తలంపరు. కావున రాముఁడు మనుష్యుల కుదాహరణభూతుఁడై నటించెను.

శ్రీరాముని యుత్తమప్రవృత్తి ప్రభృతులు.

1. సర్వభూతహితచర్య.
2. వేదవిద్యాభ్యాసము.
3. జనుల రంజింపఁజేయు పలుకులు.
4. గజాశ్వరథారోహణాభ్యాసము.
5. ధనుర్వేదపాండిత్యము.
6. పితృశుశ్రూషణనిరతి.
7. స్మితపూర్వకసంభాషణము.
8. కరుణాదృతి.

ఇత్యాదులు రామునకు సహజములుగ నున్నట్లుండెను. మహాపురుషలక్షణము లన్నియు మూర్తీభవించినవనియే యందఱు తలంచుచుండిరి. ఇంతియకాక శ్రీరాముని సద్గుణములయం దెల్ల

శ్లో. హ్రీమంతః కీర్తిమంత శ్చ సర్వజ్ఞా దీర్ఘదర్శినః.

అను శ్లోకోక్తమైన గుణవితతియందు, "హ్రీమంతః" అనునది 'ప్రమాదాత్ ప్రాప్తాకృత్యచింతాసు లజ్జావంతః' అని వ్యాఖ్యాత లుపదేశించినసద్గుణమే. అనఁగా మనుష్యవ్యక్తికిఁ బ్రమాదమే లేకుండుట నైజము కాదు. కాన నట్టిది సంభవించినపిదప నిట్టిప్రమాదము చేసితి నని సిగ్గుపడుట. ఇంతకన్న వేఱొకటి యుండఁబోదని నానమ్మకము. ఈశ్లోకార్థమే

సీ. "సకలసద్గుణయుక్త ♦ లోకపరి యొనరించునట్టి ప్రమాదకా♦ర్యముఁ దలంచి
సిగ్గునొందుచు"

అని తెనిఁగింపఁబడినది. ఔరా! వ్యాఖ్యాత లెట్టి యుపదేశమున మనకు దాని యర్థమును దెల్పిరి?

ఎట్టిబుద్ధిమంతుఁడైన నొకప్పుడు ప్రమాదవశమునఁ దానొకతప్పుచేసినవుడు పిదప నది తప్పని తాఁ దెలిసికొని దానినే యొప్పని సిద్ధాంతము చేయఁబూనక సిగ్గుపడఁ దగుననుట దీనినుండి గ్రహింపఁదగిన సద్విషయము. ఇట్టి సకలసద్గుణములు శ్రీరామచంద్రునియందు నైజము లయ్యెను. రాజలక్షణము లన్నియు నొక్కచో వెలసిన ట్లుండెను.

శ్లో. తీక్ష్ణ శ్చైవ మృదు శ్చ స్యాత్కార్యం వీక్ష్య మహీపతిః,
తీక్ష్ణ శ్చైవ మృదు శ్చైవ రాజా భవతి సమ్మతః.

యస్య ప్రసాదే పద్మా శ్రీ ర్విజయ శ్చ పరాక్రమే,
మృత్యు శ్చ వసతి క్రోధే సర్వతేజోమయో హి సః.

అను మనుస్మృత్యుక్తగుణములు క్షత్రియధర్మము లగుట నవి యన్నియు సీరామచంద్రునియందు నెలకొనియుండె ననుట యొకవిచిత్రవృత్తాంతము కాదు.

కిష్కింధాకాండమునందు రామసుగ్రీవుల సంభాషణమున రామోక్తిగా

"మయా చ య దిదం వాక్య మభిమానా త్సమీరితమ్,
త త్త్వయా హరిశార్దూల! త త్త్వ మి త్యుపధార్యతామ్.
అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన
ఏత త్తే ప్రతిజానామి సత్యేనైవ చ తే శపే." (౭ స. ౨౨ శ్లో.)

ఈశ్లోకములు కనుపట్టు. ఆకాలమున సత్యమున కెట్టి ప్రచారము గలదో కనుఁగొనవచ్చును. రామావతారఫల మిదియే యని భక్తులు గ్రహింపఁదగు. "అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన" అను సూక్తిని మించినది మ త్తేముండును? అట్లు వచించినవారినుండి నేర్చుకొనఁదగిన విషయము లెన్నియుండవు? ఇట్టి యుత్తమపురుషసూక్తులు ఎన్నియో రామచంద్రునిమాటల నుండి నేర్చుకొనఁదగినవి శ్రీరామచంద్రుఁడు పరమపురుషుఁడు కాన నన్నియు లక్ష్యభూతములే. అట్టిశ్లోకముల నెల్ల నిట వ్రాసి పాఠకులఁ గష్టపెట్టఁబూనక విరమించుచున్నాఁడను. శ్రీరామచంద్రదివ్యచరిత్రమునందు నంగుళిం జూపి యిది లోపమని చెప్పఁదగినవిషయము కలదా?

'వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా.'

అను సూక్తి సర్వజనసమ్మత మైనది. ఇంతియు కాక,

"చతుర్వింశతిసంఖ్యాకా గాయత్రీవర్ణసంయుతాః,
యే శ్లోకా స్సంతి తా నత్ర విలిఖామి యథాక్రమమ్.
శ్లోకే చ ప్రతిసాహస్రం ప్రథమే ప్రథమే క్రమాత్,
గాయత్ర్యక్షర మేకైకం స్థాపయామాస వై మునిః."

అను సూక్తులంబట్టి గట్టిగ నాలోచింప రామాయణము వేదసార మనియు నిరువదినాల్గువేలశ్లోకములకుఁ బ్రతివేయింటికి నాదియందు గాయత్రీవర్ణము సంఘటితమనియుఁ దెలియ నగు. కొందఱు రామాయణమునుండి వేదమంత్రముల నన్నింటిని గనఁబఱుపవచ్చునని యందురు. అనఁగా వరుసగనో మఱియెట్లో వేదమునంతయు దీనినుండి వెలువరించవచ్చునని వారిభావము. అది యంతగా మన మాదరింపరాదు. ఒకనియమము ననుసరించి "ఇషే త్వేతి" మంత్రవర్ణములఁజూపినచో వారు వంద్యులే. నియమములు పలువిధములఁ గల్పించుకొని వేదమంత్రాక్షరముల నపూర్వక్రమంబునఁ దెలుపఁబూనుట కేవలపక్షపాతము. నియమము తాత్కాలికపరిణామములఁ బొందునేని అమరకోశమునుండియు నాల్గువేదములం జూపవచ్చును. కాఁబట్టి వేదార్థమెట్టిదో యీశ్రీమద్రామాయణార్థ మట్టిదని

చెప్పుట న్యాయము. వేదము చతుర్విధపురుషార్థప్రదము. రామాయణ మట్టిదియే. భగవన్మహిమాప్రతిపాదితము వేదము. భగవన్మహిమాప్రతిపాదితము శ్రీమద్రామాయణ మని గ్రహింపఁదగునని నాభావము. ఈనాభావము న్యాయసమ్మతము గాదేని పెద్దలు నాకుం దెలుపవచ్చు. శిరసా వహించి గ్రహించి మనసునఁ బదిలము చేసికొనియెద.

శ్రీమద్రామాయణము రామచంద్రుఁ డశ్వమేధయాగము చేయఁబూని నప్పటికే యత్కించిచ్ఛిష్టముగా ముగింపఁబడినట్లు రామాయణమునందే కలదు కదా. శిష్టభాగము రామావతారము సమాప్తినొందినపిదప విరచితము.

కిష్కింధాకాండమున నలువదియొకటవ సర్గమున

"మేఖలా ముత్కలాం చైవ దశార్ణనగరా ణ్యపి,
అశ్వవంతీ మవంతీం చ సర్వమే వానుపశ్యత. ౧౦
విదర్భా నృషికాం శ్చైవ రమ్యా న్మాహిష్మకా నపి,
తథా వంగా న్కళింగాం శ్చ కౌశికాం శ్చ సమంతతః. ౧౧
అన్వీక్ష్య దండకారణ్యం సపర్వతనదీగుహాం,
నదీం గోదావరీం చైవ సర్వ మేవాఽనుపశ్యత. ౧౨
తథై వాంధ్రాం శ్చ పుండ్రాం శ్చ చోళా న్పాండ్యా న్సకేరళాన్."

అని చెప్పఁబడినది. ఇందే కావేరీనది మలయపర్వతము తామ్రపర్ణీనదియుఁ జెప్పఁబడినవి.

కిష్కింధాపురమునుండి దక్షిణదిక్కునకుం బంపఁదలఁచిన యంగదజాంబవదాంజనేయాదికపులకు సుగ్రీవుఁడు మార్గము నుపదేశించుఘట్టమున నీవిషయము చెప్పఁబడినది. దీనింబట్టి చూడ నాంధ్రాదిదేశము లాకాలమున నున్నట్లు స్పష్టమగును. 'మాహిష్మకాన్ విదర్భాన్ కళింగాన్ వంగాన్' అను శబ్దములను బట్టి కిష్కింధకు దక్షిణమున నీదేశములు కలవా? యనుప్రశ్నము రాకమానదు. వంగకళింగదేశములు కిష్కింధకుఁ దూర్పున నున్న ట్లిప్పటిస్థితిని బట్టి చెప్పనొప్పును అప్పటి కీదేశములపేరు లేవిగా నుండెనో యేయేదేశ మెట్లెట్లు మార్పునొందెనో యాకాలమున వంగదేశమనఁగా నేదో మనము చెప్పఁజాలము. ఈదేశనామములంబట్టి రామాయణ మిటీవలనిర్మింపఁబడినదని సిద్ధాంతీకరింపఁబూనుటమాత్రము వెఱ్ఱితనము. అప్పటిదేశవిభాగ మిపుడు లేదు. ఆంధ్రదేశ మిపు డెంతవఱకు వ్యాపించియున్నదో కొంతకాలముక్రిందట నెంతవఱకు వ్యాపించియుండెనో యాలోచించినఁ దేటపడును. అక్కజముగానుండును. కొలఁదిశతాబ్దములలో నింతటిమార్పునొందఁగా నింక నెన్నియో లక్షలసంవత్సరములక్రిందట నున్న దేశములవిభాగ మిప్పటిదేశవిభాగముతోఁ బోల్చి తప్పుగా నున్నదని చెప్ప సాహసించుట సరళమార్గము కాదు. మనమూహింపఁజాలనికార్యములను గాలము క్షణమాత్రమునఁ

జేయఁజాలును. ప్రయాగము రామాయణకాలమున భరద్వాజాశ్రమముగ నుం డెను. మహారణ్యముగా నుండెను. ఇపు డరణ్యముండిన జాడగూడఁ గానరాదే.

రామాయణము రచించినకాలమునఁ గాశీనగరమువర్ణింపఁబడలేదు. కారణ మేమి? అపు డింత పత్తనములేక శ్రీవిశ్వేశ్వరక్షేత్రవిఖ్యాతినొందియుండె నని యూహింపఁదగియున్నది. ప్రయాగస్థలమున నగర ముండినచో మహారణ్య మని వర్ణింపఁబడునా? కాఁబట్టి యీప్రశ్నముల కవకాశమే లేదు. ఆంధ్రదేశముపే రుప నిషత్తులయందుఁ గన్పట్టును. మనుస్మృతియందగపడును. ఆకాలముననిదియెట్లుం డునో తద్దేశవాసులకృత్యమేమో తలంచినఁ దల కంటగించుచున్నది.

'మేధాంధ్రచుంచుమద్గూనా మారణ్యపశుహింసనమ్.'

మనుస్మృతికాలమున నాంధ్రులనఁగా నరణ్యవాసులో లేక గ్రామనగరాది నివాసులో తేటపడును. ద్రావిడులు నిట్టివారే యని యందే చెప్పఁబడినది. వీని నన్నింటిని దలంచినచో దేశము లాకాలమున నున్నట్లీకాలమున నుండక వచింప వీలులేనంత మార్పు నొందెనని తోఁచెడిని. కాఁబట్టి కిష్కింధనుండి దక్షిణభాగ మున నాపేరులుగల భాగములుండెనని యంగీకరించినచో నష్టము కన్పట్టదు. కాదుకూడదని యేమేమో చెప్పఁ బూనినను సిద్ధాంతము కాఁబోవునదియు లేదు. ఊహ లెవుడు నేవిషయమునుగాని తత్త్వముగ నిర్వచింపఁజాలవు. ఎవరికి వారే సంతోషించునంతమాత్రము పనిచేయఁ జాలును.

రామాయణకాలమున దేశవిభాగములు లేకపోలేదు. ఇపు డున్నట్లు మాత్రము లేవు. దండకారణ్యమునం గూడ నందందు మునులుండు తావు లుండెను. వైఖానసు లనఁబడువారు వృక్షమూలముల నివసించుచుండిరి. రామచంద్రుఁ డాయాయిస్థలములను జూచుచు మునుల మొఱ లాలకించుచుఁ బోయి పంచవటీ తీరమున నివసించెను.

అగస్త్యాదిమహర్షులు రాక్షసవధ మొనరింప రామభద్రుం బురికొల్పుటయే గాక దివ్యచాపాదిపరికరముల నొసంగిరి. పంచవటీతీరము నివాసార్హ మనియు సూచించిరి. ఆప్రాంత్యముననే ఖరదూషణాదిక్రూరదానవులు కాఁపుర ముండిరి. వారిబాధలు దుర్భరములుగా నుండెను. మహారణ్య మగుటను, మహర్షులతపశ్శక్తి యమేయమని తెలియుటను ఖరాదులు లోపాముద్రాపతి లోనగుమహాత్ములజోలికిఁ బోరైరి. మునితనయులం గొందఱం జంపుటయుఁ గొందఱ బాధించుటయు జరగుచుండెను రావణానుజయగు శూర్పణఖ విచ్చలవిడి నందందు దిరుగుచుండె ను దానిబాధ మఱింత దుర్భర మయ్యెను. ఇట్టి దుర్భరపరితాపము మనుజులకుం గలుగఁగా భగవంతుఁ డవతరింపక యూరకుండ సాధ్యముకాదు. కావున మనుజ రూపమున రావణాదిక్రూరరాక్షసవినాశార్థమా నారాయణమూర్తియవతరించెను.

రామచంద్రునిప్రవృత్తిని జూచి నేర్చుకోఁదగిన విషయము లిన్నియని చెప్పుటకంటె మనుజుఁ డుత్తముఁడు కాఁదగినవాఁ డెట్లుండవలయునో ఆసద్గుణ

ములన్నియు నేర్చుకొనఁదగిన వని వచించుట యుత్తమము. ఏకపత్నీవ్రతాది సకలసద్గుణముల లోకులకు నేర్పఁ దా మనుజత నొందె ననుట సిద్ధాంతము.

ఇంక రామాయణశ్లోకముల నెత్తి యిట వ్రాసి పెద్ద యుపోద్ఘాతమును వ్రాయఁబూనను ఈశ్లోకములు విశేషార్థములు గలవని యాయాస్థలములయందే వివరించితిని. కాన నిట ననవసరముగా నావిషయముల వ్రాయక నాకుఁ దోఁచిన ముఖ్యవిషయముల వ్రాయఁదలఁచుచున్నాను.

రామాయణకాలము భారతకాలమునకంటె నవీనమా ?

రామాయణకాలము భారతకాలమునకన్నఁ బ్రాచీనము కాదనియు భారతమునఁ గన్పట్టు రామాయణగాథ యిటీవలఁ జేర్పఁబడినదనియు, రామాయణకాలమున నీఖండమున నాగరికత గలదనియు, భారతకాలమున నదిశూన్యమనియు నొకప్రతీతి వినఁబడియెడు. ఇంతియకాక భారతమున ననేకవిషయము లిటీవలఁ జేర్పఁబడినవనియు నొకవాదము బయలువెడలి చాలకాలమైనది. నాకుఁ దోఁచిన విషయము లీవిషయములకు సమాధానములుగా వ్రాయక వదలుటకు మన సొప్పమిఁ గడంగెదను.

ఆర్యులను నొక తెగగుంపు ఉత్తరమున నెందో యుండి పలుదిక్కులకు వెడలిరనియు నందుఁ గొందఱు దక్షిణమున కరుదెంచిరనియు, వారిద్వారా నాగరికత యీభాగమునఁ గల్గినదనియు హిమాలయదక్షిణభాగమున నున్న భాగముల యందలి నాగరికత ఆగుంపుద్వారా కలిగెననియు నొకవాదధ్వని శ్రవణమార్గమును జొచ్చుచున్నది. తలతోఁక లేని యీవాదమునకు సమాధానము చెప్పుటయా మానుటయా యన్న మానుటయే మేలని తోఁచెడిని. అయినను బుద్ధి చపలస్వభావము గలది. కాన నాలుగుమాటలు వ్రాయఁబూనెద. అది సమాధానమయినను గావచ్చును, గాకున్నను గాకపోవచ్చును. అట్లే యాక్షేపముగాఁడ యుక్తమో కాదో యేదో యొకటికావచ్చును. కాఁబట్టి యీరెండును ఒక్కరీతిగనే యుండును.

ఆర్యు లొకగుంపుగా నుండిరా ?

హిమాలయప్రాంతభూముల నెందో యొకమహీభాగమున నార్యులను తెగవా రుండిరి అనుమాట విన్నతోడనే నవ్వు పొంగి పొరలి రాకమానదు. ఆర్యులను వారెవ్వరు? ఏలోకమునుండి వచ్చిరి? పుట్టుకతో నార్యులైరా? లేక కొంతకాలమున కా? దేనిని బట్టి యీవిధము దృఢపడును? అను ప్రశ్నములు మనసునఁ దట్టక మానవు. వెఱ్ఱిమొఱ్ఱిగా నేదో యొకసమాధాన మూహాలపై నూహలతో రాకమానదు. అది సిద్ధాంతమగునా? కానేరదు. వారు చెప్పినమాటల నూఁకొట్టుచు స్థాణుత్వము నొందిన నది సిద్ధాంతమగునేమో కాని యించుక నోరుకదలించిన నది పరుగెత్తిపోవును. వేదములనుండియు వేదాంతములనుండియు స్మృతులనుండియుఁ బురాణములనుండియు వారికి వలసినభాగము లుదాహ

రింపఁబడునుగాని వారివాదమును నిరసించునవిమాత్రము ప్రక్షిప్తములనఁబడును. ఇట్టి యుపకతవకయనఁ జెల్లు వాదమునకు సమాధానమేమి? వృథా కాలహరణమే. అట్లని యూరకుండ నగునా? తగదుకదా!

ఆర్యులు.

1. హిమాలయప్రాంతముల నెందో యొకకొంతకాల ముండి యందుఁ గొందఱు తిండిపోతురామన్నలు దక్షిణభాగమునకు బయలు దేరిరి. ఇంతకన్న వెత్తి ప్రసంగ ముండదు. 2. ఆకాలమున నీదక్షిణభాగముల రాక్షసాచారములు గలిగినమనుజు లుండిరి. ఇంతకంటె నసంగతప్రసంగము లేనే లేదు. 3 అప్పు డగస్త్యుఁడను నార్యుఁ డీదేశమునకు వచ్చెను. దీనికిం గారణమైన స్కాందపురాణకథ యబద్ధమఁట. అగస్త్యముని రాకమాత్రము నిశ్చయ మఁట ఇంతకన్నఁ దలతిక్క గలదా? ఒకగ్రంథము ప్రమాణమైనచో నందుఁ గొన్నిభాగములు కావా? అట్టి వాదమున న్యాయ ముండునా? దానికిఁ గాలూన నవకాశమైనఁ గలదా? అగస్త్యముని దక్షిణభాగమునకు వచ్చినపు డీప్రాంత్యముల నెట్టిమనుజు లుండిరి? మహర్షు లుండినట్లు ప్రమాణములు లేవా? అవిప్రమాణములు కాక జల్పితములైనచో నన్నియు నట్టివే యన్నఁ దప్పుండునా?

భారతకాలమున దేశ మెట్లుండెను? దండకారణ్య భూభాగస్థితి యెట్టిది? రామాయణకాలమున నవియెట్లున్నవి?

అని యించుక విచారింతము. ధార్తరాష్ట్రులు పాండుపుత్త్రులు కలిసి హాస్తినాపురమునఁ గొలఁది కాలముండిరి. వారలకుఁ గలహములు పొసఁగెను. దుర్యోధనాదుల ప్రక్క దుష్టులు పలువురు చేరిరి. విదురాదులు పాండుపక్షపాతులే. అనఁగా ధర్మపక్షపాతులు. రాజగు ధృతరాష్ట్రుఁ డంగహీనుఁడు. కాఁబట్టి కొడుకుమాటను దిరస్కరింపఁజాలక విదురాదుల యాశయమును వీటిఁబుచ్చ నూహింపక త్రిశంకుస్వర్గముగా నుండెను. కాని పాండుసూనుల క్షేమమును మాత్రము కోరుచుఁ బాండురాజు మృతికై వగచుచుండెనని చెప్పుటలో జంకవలసిన యవసరము కానరాదు కొడుకున కీవార్త మనస్సునఁదోఁచెను. పాండుపుత్త్రులు హాస్తినాపురమున నున్న భీష్మాదికురువృద్ధులు విదురాదిమంత్త్రులు పాండుసూనుపక్షపాతులు కాఁబట్టి వారి కొకకీడు చేయ వలనుపడదని నిశ్చయించుకొనెను. శకుని ప్రభృతి దుష్టమిత్ర బృందమును గూడి మంతనము సల్పెను. ఊరు వెడలించుట యుక్తమని తీర్మానించుకొనెను. వారాణసీనగరము హృష్టపుష్టజనాకీర్ణము. అందుఁ బాండుపుత్త్రులకు వసతిఁ గల్పించి యందుంచినఁ దాఁ జేయఁబూనిన కీడు వారికిఁ దాఁకునని యాతని యూహ. కాఁబట్టి తండ్రితో ధర్మరాజాదులను గాశీనగరమున నుంచుట యుక్తమని తెల్పెను. వీరంద ఱొకచో నుండుటకన్న భిన్నస్థలముల నుండుట కొంత

మే తే యని యోజనుపాంధుఁ డంగీకరించెను. కాని కొడుకు చేయనున్న దుడుకుఁ దనము నెఱుంగఁడు. ఈఘట్టమున భారతమునఁ గాశీవిషయ మెట్లున్నదో చూడుఁడు.

ఆదిపర్వము - ౧౪౩ అధ్యాయము.

ధృతరాష్ట్రః. మ మైతే పురుషా నిత్యం కథయంతి పునః పునః,
రమణీయతమం లోకే నగరం వారణావతమ్. ౭
తే తాత! యది మన్యధ్వ ముత్సవం వారణావతే,
సగణా స్సాన్వయా శ్చైవ విహరధ్వం యథామరాః. ౮
బ్రాహ్మణేభ్య శ్చ రత్నాని గాయనేభ్య శ్చ సర్వశః,
ప్రయచ్ఛధ్వం యథాకామం దేవా ఇవ సువర్చసః. ౯

హృష్టపుష్టజనాకీర్ణ మైన కాశీనగర ముండెనని యీప్రమాణములనుండి తేలును. రామాయణమునఁ గాశీనగరము ప్రస్తావమే లేదు. కాని

యాని త్వత్తీరవాసీని దైవతాని వసంతి చ,
తాని సర్వాణి యక్ష్యామి తీర్థా న్యాయతనాని చ. (అయో. ౫౨. స. ౯౦. శ్లో.)

తీర్థాని మణికర్ణికాదీని ఆయతనాని కాశ్యాదీని అనిగోవిందరాజులు. తీర్థాని ప్రయాగాదీని ఆయతనాని కాశ్యాదీని అని తీర్థులు వ్రాసిరి.

ప్రయాగకాశీస్థలములు పెద్దనగరములై యుండినట్లు చెప్ప నవకాశము కలదా? ప్రయాగవిషయమై రామాయణాయోధ్యాకాండమున నేఁబదినాల్గవ సర్గమునందు

యథా క్షేమేణ గచ్ఛన్ స పశ్యం శ్చ వివిధాన్ ద్రుమాన్,
నివృత్తమాత్రే దివసే రామ స్సౌమిత్రి మబ్రవీత్. ౪
ప్రయాగ మభితః పశ్య సౌమిత్రే! ధూమ మున్నతమ్,
అగ్నే ర్భగవతః కేతుం మన్యే సన్నిహితో మునిః. ౫
నూనం ప్రాప్తా స్మ సంభేదం గంగాయమునయో ర్వయం,
తథా హి శ్రూయతే శబ్దో వారిణో వారిఘట్టితః. ౬
దారూణి పరిభిన్నాని వనజై రుపజీవిభిః,
భరద్వాజాశ్రమే చైతే దృశ్యంతే వివిధా ద్రుమాః. ౭

వీనింబట్టి గట్టిగా నాలోచింప నాకాలమునఁ బ్రయాగమున భరద్వాజాశ్రమ ముండెననియు, దట్టముగ వృక్షము లుండెననియు, నాటవికులు ఛేదించిన వృక్షములు పడియున్నవనియుఁ దేలక మానదు. అనఁగా నరణ్యమధ్యమభాగమున భరద్వాజాశ్రమ మున్నట్లు స్పష్టము.

భారతకాలమున కాప్రాంతమహాభాగములు నగరములతో విరాజిల్లుచుండుట లేదా? అరణ్యములు గ్రామనగరాదు లగుట సృష్టిసహజము గాని పురము

లరణ్యము లగుట సృష్టివిరుద్ధము. కాఁబట్టి భారతకాలమునకన్న రామాయణ కాలము ప్రాచీనకాల మనుట స్పష్టము.

చిత్రకూటపరిసరభాగములు మహారణ్యభూయిష్ఠములని రామాయణమున వర్ణింపఁబడినవి. ఆభూభాగములు నగరమయములై యుండ నరణ్యములుగనున్నట్లు వర్ణింపఁబడియె ననుట హాస్యాస్పదము. స్వభావవిరుద్ధము. భారతకాలమున నా భాగము లరణ్యములుగ నున్నట్లూహింప వీలు లేదుకదా.

రామచంద్రుఁడు గుహుని వదలి గంగను దాఁటి దక్షిణతీరమును జేరి లక్ష్మణునితో

"ప్రణష్టజనసంబాధం క్షేత్రారామవివర్జితం,
విసమం చ ప్రపాతం చ వన మద్య ప్ర వేక్ష్యతి." (అ-౨. స. ౫౨. శ్లో.)

అని చెప్పెను. గంగాదక్షిణభాగము నిర్మానుష్యమగు నరణ్యమయ మని స్పష్ట మగును.

భరద్వాజముని రామునకుఁ జిత్రకూటమార్గమును దెలుపుచు

"తత్ర యూయం ప్లవం కృత్వా తరతాఽంశుమతీం నదీమ్,
తతో న్యగ్రోధ మాసాద్య మహాంతం హరితచ్ఛదమ్."

అని తెల్పెను.

తౌ కాష్ఠసంఘాట మథో చక్రతు స్సుమహాప్లవమ్,
శుష్కై ర్వంశై స్సమా స్తీర్ణ ముశీరైశ్చ సమావృతమ్.
తతో వేతసశాఖా శ్చ జంబూశాఖా శ్చ వీర్యవాన్,
చకార లక్ష్మణ శ్ఛిత్వా సీతాయా స్సుఖ మాసనమ్."

ఇట్లు యమునానదిని దాఁటుటకుఁ దమరే పడవను నిర్మించుకొనుట యెంత పూర్వ కాలపు టాచారమో తెలిసికొనవచ్చును గదా.

ప్రయాగక్షేత్రము మొదలు కిష్కింధానగరమువఱకు మహారణ్యముగా నుండుట రామాయణకాలము. భారతకాలమున నీభాగ మరణ్యమయ మని చెప్ప వీలున్నదియా? దీనింబట్టి యోజించినను రామాయణకాలము భారతకాలమున కన్నఁ బ్రాచీనమని తేలకపోదు.

దండకారణ్యమునఁ బ్రాచీనసృష్టినిం దెలుపునట్టి ప్రాణికోటి యుండినట్లు రామాయణము తెలుపును. ఇంచుకే నాగరికత లేనివారుగ నున్నట్లు స్పష్ట మగును.

"వివృద్ధ మశిరో గ్రీవం కబంధ ముదరే ముఖమ్,
రోమభి ర్నిచితై స్తీక్ష్ణై ర్మహాగిరి మివోచ్ఛ్రితమ్.
నీలమేఘనిభం రౌద్రం మేఘ స్తనితనిస్వనమ్,
అగ్నిజ్వాలానికాశేన లలాటస్థేన దీప్యతా.

మహాపక్ష్మేణ పింగేన విపులేనాఽఽయతేన చ,
ఏకే నోరసి ఘోరేణ నయనే నాశుదర్శినా.
మహాదంష్ట్రోపపన్నం తం లేలిహానం మహాముఖమ్," (అరణ్యా. ౭౧. స.)

అని కబంధదానవరూపము వర్ణింపఁబడినది. ఇంతియకాక లంకాపురమున రాక్షసరూపములు నామములు వికృతితను దెలుపును.

"ఏకాక్షీ మేకకర్ణాం చ కర్ణప్రావరణాం తథా,
అకర్ణాం శంకుకర్ణాంచ మస్తకోచ్ఛ్వాసనాసికాం-
అతికాయోత్తమాంగీం చ తనుదీర్ఘశిరోధరాం,
ధ్వస్తకేశీం తథా కేశీం కేశకంబళధారిణీం.
లంబకర్ణలలాటాం చ లంబోదరపయోధరాం,
లంబోష్ఠీం చుబుకోష్ఠీం చ లంబాస్యాం లంబజానుకామ్." (సుందర. ౧౭. స.)

ఇట్టి రూపములుగలవారు పెక్కుమంది యాకాలమునఁ గన్పట్టుచుండినట్లు చెప్పఁబడినది. ఈలాటిసృష్టి ప్రాచీనకాలమును దెలుపదా? భారతకాలమున నిట్టి వారు కలరా?

యుద్ధములు.

రామాయణకాలమున వ్యూహాదిచమత్కృతులు లేక గుంపులు గుంపులుగాఁ గొందఱు రాక్షసులు తమయధిపతితోఁగూడిపోవుటయు, విచ్చలవిడి యుద్ధమొనరించుటయు, మాయాయుద్ధము చేయుటయు, శిలావర్షమును గురిపించుటయు, నదృశ్యులై యుద్ధముచేయుటయు, నాభిచారికహోమములు చేసి దారుణయుద్ధములు చేయుటయు నాచారములై యుండెను.

భారతకాలమున వ్యూహాదిచమత్కృతులుగలిగి సేనాధిపతి చెప్పినచొప్పున నందఱును బ్రవర్తించుచు నెక్కటికయ్య మొనరించుచు నాయుధములతోఁ బోరాడుచు మధ్యాహ్నకాలమునఁ గొన్నిముహూర్తములుపోరుమానుచు సాయంకాలమున విడుదుల కేగుచు యుద్ధముచేయు నాచారము లుండెను. ఇంతియకాక గదాయుద్ధమున నాభికిఁ గ్రిందిభాగమున నొప్పింపరాదను లోనగు నియమము లుండెను. నియమవిరుద్ధముగ యుద్ధ మొనరించినచో నింద గలుగుచుండెను. ఈ యుద్ధము యుద్ధశాస్త్రమున నెన్నియో మార్పులు గలిగి నియమములు పెక్కులు చేయఁబడినట్లగపడును గదా.

రామాయణభారతయుద్ధధర్మముల రెండింటిని బరిశీలించినచో మొదటిది నియమబద్ధము కాని యుద్ధమనియు, రెండవది నియమాదివిహితయుద్ధ మనియుఁ దేటపడును. ఫలితము మొదటిదానికంటె రెండవది నాగరికత గలిగినవా రేర్పఱిచిన నియమములు గలదనుటయే కదా.

ఒకరిద్దఱు రాక్షసులు మాయాసంగర మొనరింపలేదా? యను ప్రశ్నము రావచ్చును. ఆప్రశ్నమే క్రూరదానవస్వల్పతనుసంఖ్యను దెలుపుచుఁ బై ప్రశ్నమునకు నుత్తరముఁ జెప్పును. దీనింబట్టి యోజించినను భారతకాల మిప్పటికి సమాసన్నకాలమే యని దృఢపడుచును.

సత్యము.

రామాయణకాలమున మనుజులు సత్యపాశైకసంయతాత్ములుగ నుండిరి. భారతకాలమున దానియందుఁ జమత్కృతి యించుక గనుపట్టు. "రామ స్సత్యపరాక్రమః." అనువిశేషణము రామాయణమునఁ బెక్కుతావుల నుపయోగింపఁబడినది కదా! అట్లే భారతమున నుపయోగింపఁబడినదా?.

దశరథునికాలపు సత్యవాక్కును ధర్మరాజుకాలపు సత్యవాక్కును బరిశీలించిన నెంతయో భేదము కనుపట్టక మానదు. ఏదియుక్తమేది యయుక్త మను ప్రశ్నము వలదు. రెండవది సమీపకాల మనుటను జెప్పక చెప్పుచున్నదనుట నిస్సంశయము.

'సత్యం బ్రూయా త్ప్రియం బ్రూయా న్న బ్రూయా త్సత్య మప్రియం,
ప్రియం చ నానృతం బ్రూయా దేష ధర్మ స్సనాతనః.'

అను ధర్మసూక్ష్మము భారతసత్యమునఁ గన్పట్టు. రామాయణసత్యమున నట్టి మార్పులు లేనట్లే తెలియనగు. చమత్కృతి హెచ్చుట ప్రాచీనకాలలక్షణము కాదు.

లాక్షాగృహనిర్మాణమును బరిశీలింతము.

"శణసర్జరసాదీని యాని ద్రవ్యాణి కానిచిత్,
ఆగ్నేయా న్యుత సంతీహ తాని తత్ర ప్రదాపయ.
సర్పిస్తైలవసాభి శ్చ లాక్షయా చా ప్యనల్పయా,
మృత్తికాం మిశ్రయిత్వా త్వం లేపం కుడ్యేషు దాపయ.
శణం తైలం ఘృతం చైవ జతుదారూణి చైవ హి,
తస్మి న్వేశ్మని సర్వాణి నిక్షిపేథా స్సమంతతః
యథా చ త న్నపశ్యేరన్ పరీక్షంతోఽపి పాండవాః,
ఆగ్నేయ మితి తత్కార్య మితి చాన్యేఽపి మానవాః.

... ...

జ్ఞాత్వా చ తాన్ సువిశ్వస్తాన్ శయానా నకుతోభయాన్,
అగ్ని స్త్వయా తతో దేయో ద్వారత స్తస్య వేశ్మనః.
దహ్యమానే స్వకే గేహే దగ్ధా ఇతి తతో జనాః,
న గర్హాయేయు రస్మా న్నైవ పాండవార్థాయ కర్హిచిత్" (ఆది. ౧౪౪. అ)

ఇట్టి కృత్రిమోపాయములు రామాయణకాలమునఁ గలవా? మాయాసీతాదిసందర్భనాదులు లేవా? యన్న నీరెండింటికిం గల తారతమ్య మూహించినచోఁ గాలభేదము బుద్ధిమంతులకుఁ దట్టక మానదు.

"పౌరేషు వినివృత్తేషు విదుర స్సర్వధర్మవిత్,
బోధయన్ పాండవశ్రేష్ఠ మిదం వచన మబ్రవీత్.
*ప్రాజ్ఞః ప్రాజ్ఞప్రలాపజ్ఞః ప్రలాపజ్ఞ మిదం వచః,
ప్రాజ్ఞః ప్రాజ్ఞం ప్రలాపజ్ఞః ప్రలాపజ్ఞం వచోఽబ్రవీత్. (భారత. ౧౪౫. అ.)

ఈవిషయమును బరిశీలించిన నీకాలమెంత సమాసన్నకాలమో తెలియందగు. ఈలాటిభాషాభిజ్ఞత రామాయణకాలమున నేరికేఁ గలదా? ఇంచుక యోజింపుఁడు.

"భౌమం చ బిల మద్యైవ కరవామ సుసంవృతమ్,
గూఢోచ్ఛ్వాసా న్న న స్తత్ర హుతాశ స్సంప్రధక్ష్యతి
వసతోఽత్ర యథా చాస్మా న్న బుధ్యేత పురోచనః,
పౌరో వాపి జనః కశ్చి త్తథా కార్య మతంద్రితైః." (ఆది. ౧౪౭ అ.)

ఇట్టి చమత్కృతిగల కృత్రిమకార్యధురీణత రామాయణమునఁ గలదా? ఇట్టివిషయముల నెన్నింటినో యెన్నివిధములం దలంచినను భారతకాల మీకాలమునకు సమాసన్నకాల మనియే తోఁచును.

బకవధము.

ఏకచక్రపురవాసులు ప్రతిదిన మొక్కొక్కరిని బంచుటకుఁ దన యాఁకలి నంతమాత్రమున నడంచుకొనుటకు నచ్చటివారును బకాసురుఁడును నియమము గావించుకొనిరి. ఆరీతిగాఁ గొంతకాలము సాగెను. పాండుతనయులు కుంతియు నందుండిరి. ఆనాఁడు వారున్న యింటివారి కా నియమమురీతి వంతువచ్చెను. భీముఁడు తదర్థమై తాను బోయి బకునిం జంపెను. ఇదియే కథాసారము. దీనింబట్టి యోజించిన రాక్షసులక్రౌర్యము కొంత తగ్గినట్టు కొన్ని నియమములకు వారు లోఁబడినట్లు కనుఁగొనవచ్చును. ఇట్టి పద్ధతుల రామాయణకాలికరాక్షసు లవలంబించినట్లు కన్పట్టునా? బకాదులకన్న ఖరాదిదానవులు క్రూరులు, క్రూరాచారవిహారపరాయణులని కదా కన్పట్టును. ఇద్దానిం బట్టి నిష్పక్షపాతముగ నాలోచించిన భారతకాలమున నాగరికత హెచ్చిన దని తెలియఁబడదా?

జూదము.

ప్రభువులు పందెములు పెట్టి జూద మాడుట. దాన రాజ్యముల నోడుట, దానఁ దృప్తి చాలమి భార్యను బందెముగా నుంచుట యును నివి కేవల మనాగ

---

* ప్రాజ్ఞః బుద్ధిమాన్ ప్రకర్షేణ అజ్ఞాః ప్రాజ్ఞాః పశుప్రాయాః మ్లేచ్ఛాః తేషాం ప్రలాపం ప్రకృతిప్రత్యయవిభాగేన అనిష్పన్నత్వా దర్థానవబోధకం లుప్తాదివికృతవర్ణవత్పదకదంబనిబద్ధం దేశభాషారూపం వచనం జానాతీతి తథోక్తః విదురః ప్రలాపజ్ఞం మ్లేచ్ఛభాషాభిజ్ఞం యుధిష్ఠిరం ప్రతి ప్రాజ్ఞః ప్రకర్షేణ అజానతః ప్రాజ్ఞం ప్రకర్షేణ అర్థానాం అనవబోధకం ప్రలాపజ్ఞః ప్రలాపం జానతః ప్రలాపజ్ఞం ప్రలాపజ్ఞాపకం ఏతాదృశం వచః వక్ష్యమాణ మిదం వక్ష్యమాణం వచః అబ్రవీత్. ఇతి సంబంధః.

రికతను దెల్పును. ఇవి భారతకాలమునఁ గన్పట్టు. రామాయణకాలమున నిట్టివి లేవు. కాఁబట్టి రామాయణకాలము నాగరికతగలకాలముగా నెన్నఁదగియున్నది. దానంజేసి భారతకాలమునకంటెఁ దరువాతిది యేలకాఁగూడదను ప్రశ్నము రాక తప్పదు.

ఈప్రశ్నమునకు సమాధానము చెప్పుటయున నంతకష్టమైనదికాదు. దుర్యోధనాదుల ప్రయత్నము ధర్మవిరుద్ధమనియు, దీనఁ గులక్షయ మగుననియు విదురాదులు స్పష్టముగఁ దెల్పిరి. భీష్మాదు లీయర్థమునే యంగీకరించిరి. ఇప్పట్టున నీ శ్లోకములు గన్పట్టు.

"శ్లో. ఏవం ప్రవర్తితే ద్యూతే ఘోరే సర్వాపహారిణి,
సర్వసంశయనిర్మోక్తా విదురో వాక్య మబ్రవీత్.
మహారాజ! విజానీహి య త్త్వాం వక్ష్యామి భారత!,
ముమూర్షో రౌషధ మివ న రోచేతాపి తే శ్రుతమ్.
యద్వై పురా జాతమాత్రో రురావ గోమాయువ ద్విస్వరం పాపచేతాః,
దుర్యోధనో భారతానాం కులఘ్నః సోఽయం వ్యక్తం భవతాం కాలహేతుః.
గృహే వసంతం గోమాయుం త్వం వై మోహా న్నబుధ్యసే,
దుర్యోధనస్య రూపేణ శృణు కావ్యాం గిరం మమ.
మధు వై మాధ్వికో లబ్ధ్వా ప్రపాతం నైవ బుధ్యతే,
ఆరుహ్య తం మజ్జతి వా పతనం వాధిగచ్ఛతి.
సోఽయం మత్తోఽక్షద్యూతేన మధువ న్న పరీక్షతే,
ప్రపాతం బుధ్యతే నైవ వైరం కృత్వా మహారథైః.
విదితం మే మహాప్రాజ్ఞ! భోజే ష్వే వాసమంజసమ్,
పుత్త్రం సంత్యక్తవాన్ పూర్వం పౌరాణాం హితకామ్యయా. (సభాపర్వము. ౬౧. అ.)

ఈఘట్టమునఁ జేర్కొనఁబడిన నీతులం దలంప ద్యూత మాకాలమున నెంతగా నిందింపఁబడినదో యెఱుంగనగు. ఇట్టి యాచారమును దత్పూర్వ ముండినట్లు దీనినుండి తెలిసికొనవచ్చు.

మానభంగము.

ద్రౌపదిని సభలోని కీడ్చి తెచ్చుట యునఁ గేవల మనాగరికత కాదా? యనునదియుఁ బై ప్రశ్నమునకుఁ దరువాతి ప్రశ్న మనవచ్చు.

దుష్టచతుష్టయమాత్రాంగీకృతమై భీష్మాదికురువృద్ధనిందిత మగు నిది యాకాలమున సర్వజనాంగీకృతమార్గము కాదనియు సభాముఖముననే యాక్షేపింపఁబడియె ననియుఁ దెలియుచుండఁగాఁ బ్రత్యేకసమాధానము సుసంగతము కాదు.

'ధిగస్తు నష్టః ఖలు భారతానాం ధర్మ స్తథా క్షత్త్రవిదాం చ వృత్తమ్,
యత్ర హ్యతీతాం కురుధర్మవేలాం ప్రేక్షంతి సర్వే కురవ స్సభాయామ్. (సభా. ౬౭. అ.)

అను నీద్రౌపద్యుక్తి పై సమాధానమును స్థిరపఱచుట లేదా? ఇట్టి యాచార మా కాలమున వాడుకగా లేదనియు, ధర్మాతిక్రమణము నొనరించిన దుర్యోధనునకుఁ బ్రాయశ్చిత్తము చక్కఁగనే జరిగినదనియు నెఱుంగఁదగు.

దీనింబట్టి యిట్టి యాచారములు గలకాలము చాలప్రాచీనమని తేలుననుట మొండిపట్టు. శూర్పణఖ స్వేచ్ఛఁగాఁ దిరుగుచు రామునిం గామింప దానిముక్కు చెవులు ఛేదింపఁబడియెఁ గదా! అది క్రూరాచారము కాదా? అట్టి యాచారము గలకాల మింతకంటెఁ బ్రాచీనము కాదన నెట్టి యవకాశము గలదు?. అట్టిశిక్ష భారతకాలమునఁ గానరాదు కదా. కాఁబట్టి యీకథను బురస్కరించుకొని ప్రాచీన నవీనకాలనిర్ణయము చేయ వీలుకాదు. జనసామాన్యాచారవ్యవహారాదులం బట్టియే నిర్ణయింపవలయు.

పురనిర్మాణము.

ఇది ప్రాచీననవీనకాలపు టాచారములఁ దెలుపఁజాలు. ఎట్లన: పూర్వకాల మున నగరము నిర్మించినపిదప నందుఁ బ్రవేశించుట యాచారమైనట్లు కనుపట్టు. ఇప్పటివలెఁ దొలుతఁ జిన్నపల్లియలుండి యావల వరుసగా నగరము లగుటలేదు. ఉత్తరకాండమునుండి యీవిషయము తేలును.

విశ్వకర్మా తత స్తేషాం రాక్షసానాం మహాభుజః,
నివాసం కారయామాస శక్రస్యే వామరావతీమ్.
దక్షిణ స్యోదధే స్తీరే త్రికూటో నామ పర్వతః,
సువేల ఇతి చా ప్యన్యో ద్వితీయో రాక్షసేశ్వరాః.
శిఖరే తస్య శైలస్య మధ్యమేఽంబుదసన్నిభే,
శకునై రపి దుష్ప్రాపే టంకచ్ఛిన్నచతుర్దిశి.
త్రింశద్యోజనవిస్తీర్ణా శతయోజన మాయతా,
స్వర్ణప్రాకారసంవీతా హేమతోరణసంవృతా.
మయా లంకేతి నగరీ శక్రాజ్ఞప్తేన నిర్మితా,
తస్యాం వసత దుర్ధర్షాః! పుర్యాం రాక్షససత్తమాః!.
అమరావతీం సమాసాద్య సేంద్రా ఇవ దివౌకసః.

... ...

విశ్వకర్మవచ శ్శ్రుత్వా తత స్తే రాక్షసోత్తమాః,
సహస్రానుచరా గత్వా లంకాం తా మావస న్పురీమ్. (ఉత్తరకాం. ౫. స)

దేవేంద్రునియాజ్ఞరీతి లంకానగరము నిర్మింపఁబడెననియు, మాల్యవత్సు మాలిమాలినామకరాక్షసులు మువ్వురు బ్రహ్మదత్తవరగర్వితులై విశ్వకర్మనుబిలిచి మా కుండఁదగుతావు చూపుమా యన నాతఁడు లంకానగరము తగినదని చెప్పె ననియు, నందు వారు నివసించి రనియుఁ, గొంతకాలమునకు విష్ణువు వారినోడిం

పఁగా దానిని వదలి భీతులై రసాతలమునకుం బోయిరనియు, ఆనగరము నిర్జనమై యుండెననియుఁ, గుబేరుఁడు విశ్రవసునివలనఁ గలిగి నివాస మడుగ లంకానగరమున నుండు మని చెప్పెననియు, రావణుఁడు సోదరులం గూడి వరగర్వితుఁడై లంకానగరము నాక్రమింపఁ బ్రహస్తుని దూతగాఁ బంపఁగాఁ గుబేరుఁడు ప్రహస్తునితో

దత్తా మ మేయం పిత్రా తు లంకా శూన్యా నిశాచరైః,
నివేశితా చ మే యక్షై ర్దానమానాదిసద్గుణైః. (ఉత్తరకాం. ౧౧. స)

అని చెప్పెననియుఁ గథ కన్పట్టెడు. మఱియు

ఏవ ముక్తో గృహీత్వా తు తద్వచః పితృగౌరవాత్,
సదారపౌరసామాత్య స్సవాహనధనో గతః.
శూన్యా సా నగరీ లంకా త్రింశద్యోజన మాయతా
క్షిప్రమే వాభవ ద్దాఽసు! నిర్జనా చాథ నిర్భయా.
... ...
ఏవ ముక్తో దశగ్రీవః ప్రహస్తేన మహాబలః,
వివేశ నగరీం లంకాం సభ్రాతృబలవాహనః.
ధనదేన పరిత్యక్తాం సువిభక్తమహాపథామ్,
ఆరురోహ స దేవారి స్స్వర్గం దేవాధిపో యథా. (ఉ. ౧౧ స.)

కుబేరాదులు విడువఁగా నిర్జనమగు నాలంకానగరమును దశగ్రీవుఁడు ప్రవేశించినట్లందే కనఁబడును. ఆవల

ధనేశ్వర స్త్వథ పితృవాక్యగౌరవా న్న్యవేశయ చ్ఛశివిమలే గిరౌ పురీమ్,
స్వలంకృతై ర్భవనవరై ర్విభూషితాం పురందరః పుర మమరావతీం యథా. (ఉ. ౧౧. స.)

కుబేరుఁడు హిమాలయమున దివ్యభవనాలంకృతమగు నగరము నాక్రమించె ననియు నందే కానఁబడును.

ఈవిషయములనుబట్టి చక్కఁగా యోజింప నాకాలమున ముందు శిల్పులు నగరముల మంచితావుల శత్రుదుర్భేద్యములుగ నిర్మించి యుంచుట వానినుచిత రీతి బలవంతులగు వా రాక్రమించుటయు నాచారములుగ నున్నట్టు మనస్సునకుఁ దట్టును. ఇట్టి యాచారము భారతకాలమున నున్నట్లు కన నగునా?.

అస్త్రవిద్యాభ్యాసము.

రామాయణకాలమున రాజపుత్రులు తండ్రియొద్ద శస్త్రవిద్యాభ్యాసము చేయుట యాచారమైన ట్లగపడు. ఆవల నతఁడే యస్త్రముల యథాపుణ్యముగ సంపాదింపఁ గల్గునట్లు చూపట్టు. భారతకాలమున నొకపాఠశాలయు, నందు నిపుణుఁడగు గురువు నాతనియొద్దఁ గొంతమంది రాకొమరులు శస్త్రవిద్య నభ్యసించుటయు నాచారముగ నున్నట్లు తెల్లమగు నంతియకాక నానాభూపాలురపుత్రులు బ్రాహ్మణులు గూడ నాపాఠశాలయందుఁ జేరి విద్యాభ్యాస మొనరించు చుండు

టయుఁ గొంతకాలము కాఁగా వారిని బరీక్షించుటయు, నదిబహుజనసమక్షమున జరుగుటయు నాచారమగుట విస్పష్టమగు.

కురుకుమారులు కృపాచార్యునొద్ద నస్త్రవిద్య నభ్యసించుచుండిరి. ఇంతలో ద్రోణాచార్యుఁ డచటికి వచ్చెను. అప్పుడు భీష్ముఁ డాద్రోణునితో

అసజ్యం క్రియతాం చాపం సాధ్వస్త్రం ప్రతిపాదయ,
భుంక్ష్వ భోగాన్ భృశం ప్రీతః పూజ్యమానః కురుక్షయే.
కురూణా మస్తి య ద్విత్తం రాజ్యం చేదం సరాష్ట్రకం,
త్వమేవ పరమో రాజా సర్వే చ కురవ స్తవ,
యచ్చ తే ప్రార్థితం బ్రహ్మన్! కృతం త దితి చింత్యతామ్.
దిష్ట్యా ప్రాప్తోఽసి విప్రర్షే! మహా న్మే ఽనుగ్రహః కృతః. (ఆది. ౧౩౧. అ.)

అని చెప్పెను.

తత స్సంపూజితో ద్రోణో భీష్మేణ ద్విపదాం వరః,
విశశ్రామ మహాతేజాః పూజితః కురువేశ్మని.
విశ్రాంతే ఽథ గురౌ తస్మిన్ పౌత్రా నాదాయ కౌరవాన్,
శిష్యత్వేన దదౌ భీష్మో వసూని వివిధాని చ. (ఆది. ౧౩౨. అ.)

ఈశ్లోకార్థములం దలంప నాకాలమున గురుగృహమే పాఠశాలగ నమర శిష్యులంద ఆచటికిం బోయి యస్త్రవిద్య నభ్యసించుచుండుట తేటపడు. కౌరవపాండునూనుప్రభృతుల యస్త్రవిద్యాపరీక్షావిషయము నొక్కమాఱు మనసున నూహించిన నెంత చక్కని యేర్పాటు లప్పు డుండెనో తేటపడక మానవు. ఇట్టి యేర్పాటులు రామాయణకాలమున లేనే లేవు కాఁబట్టి భారతకాలము రామాయణకాలమునకన్నఁ దరువాతిదని విస్పష్టమగు.

దేశవిభాగమునుబట్టియు, అడవులసాంద్రతను బట్టియు, నగరాదినిర్మాణములఁ బట్టియు, జనసామాన్యప్రవృత్తిని బట్టియు విద్యాభ్యాసతత్పరీక్షానియమములం బట్టియు, యుద్ధనియమములం బట్టియు, క్రూరాచారములం బట్టియు, సృష్టివైచిత్రిని బట్టియు, నిట్టి వెన్నియో విషయములం బట్టి యెట్టు లాలోచించినను రామాయణకాలము భారతకాలమునకంటె నతిప్రాచీనమని స్పష్టము కాకపోదు. ఇద్దానిని దృఢపఱచు నుదాహరణముల నీరెండుగ్రంథములనుండి చూపఁ బూన నిటఁ జోటు చాలదు. స్థాలీపులాకన్యాయమునఁ గొలఁదివిషయముల స్పృశించి వదలితి. బుద్ధిమంతు లాలోచింతురుగాక.

ఆర్యులు.

ఆర్యులవిషయమున నాలుగుమాటలు వ్రాయక విరమింప లేఖిని యొప్పకున్నది. ఆర్యు లుత్తరమున నెందో గుంపుగ నుండిరి. ఆకాలమున దక్షిణమున నాటవికు లుండిరి అనునీవాదము నిస్సారము. అంతియెగాక దుస్సారము. రామ

లక్ష్మణులు పంచవటీతీరమునకు వచ్చినపుడు సుందరాకారులగునట్టివారి నంతకు ముచ్చు కనివిని యెఱుంగమి శూర్పణఖ మోహించెననియుఁ, దదాదిగా నార్యు లచ్చటి కనఁగా వింధ్యపర్వతయామ్యభూభాగమునకు రా మొదలిడిరని దీనివలనఁ దేటపడుచున్నదనియుఁ జెప్పెడి వాక్యములకుఁ దలతోఁక యనునవి లేవు. ఇది యొక చచ్చువాదము. మహాత్ములు, త్రికాలజ్ఞులు నగు మునివరేణ్యు లెందఱో యందుండిరి. కాన నీలాటి యూహలచే నిట్టి గొప్పవిషయములను సిద్ధాంతము చేయఁబూనుటకంటె సాహసకార్యము వేఱొకటి కానరాదు. అట్టిసిద్ధాంతములకు సమాధానము చెప్పఁబూనుటయు నంతకంటె వెఱ్ఱితనము. కాన నావిషయమై మిక్కిలి శ్రమించినట్లు వ్రాయక వదలి యింక రామాయణవిషయమై నాలుగు మాటలు వ్రాయఁ దలంచితి.

రామాయణకాలపు భాష.

రామాయణకాలమున జనసామాన్యమునకుఁ దెలిసిన భాష సంస్కృతభాష. సంస్కృతము దేశభాషగా నున్నట్లు గానరాదు. కాని స్త్రీలులోనగువారికిం దప్ప నందఱకు సాధారణముగా సంస్కృతము తెలిసియే యుండెను. బ్రాహ్మణులు సంస్కృతభాషనే తఱచుగ మాటలాడువారు. ఇతరులు సంస్కృతభాష సామాన్యముగాఁ దెలిసినవారేయనవచ్చును. దేశభాషలు లేకపోలేదు. సంస్కృతభాషాజ్ఞానము లేనివారు కొలఁదిమందియే. దేశభాషలకంటె సంస్కృతభాష మర్యాదను బొందియుండెను. స్త్రీలు లోనగువారు దేశభాషలనే యెఱింగినవారుగా నుండిరి. సంస్కృతభాషను స్త్రీలుఁ గొంచెమైన నెఱుంగరని చెప్ప వీలులేదు. స్త్రీలు విదుషీమణులుగ నుండిరి. స్త్రీవిద్య మర్యాదను బొందకుండె ననుట కవకాశము లేదు. రాజభాష దేశభాషయే గాని సంస్కృతభాష కాదన నవకాశము గలదు. ఈవిషయము

వాచం చోదాహరిష్యామి మానుషీ మిహ సంస్కృతామ్,
యది వాచం ప్రదాస్యామి ద్విజాతిరివ సంస్కృతామ్.
రావణం మన్యమానా మాం సీతా భీతా భవిష్యతి,
వానరస్య విశేషేణ కథం స్యా దభిభాషణం.
అవశ్యమేవ వక్తవ్యం మానుషం వాక్య మర్థవత్,
మయా సాంత్వయితుం శక్యా నాఽన్య థేయ మనిందితా (సుం. ౩౦. స. ౧౯. శ్లో.)

అను నీభాగమునుండి యూహింప సాధ్యము. 'సంస్కృతామ్=ప్రయోగసౌష్ఠవలక్షణసంస్కారయుక్తామ్.' అని గోవిందరాజులు వ్రాసిరి. సంస్కృతాం గీర్వాణాం అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. ఇరువురిభావ మొకటియే. 'అత్రవాక్యస్య మానుషత్వం కోసలదేశవర్తిమనుష్యసంబంధిత్వం వివక్షితం తాదృగ్వాక్యస్యైవ దేవీపరిచితత్వాత్'-అని తిలకవ్యాఖ్యానకర్తలు వ్రాసిరి. గోవిందరాజమహేశ్వరతీర్థు

లెరువు రిట్లు వ్రాయకుండుటం జూడ 'తాదృగ్వాక్యస్యైవ' అనునీయర్థము వారికి సమ్మతము కాదని తోఁచెడి. సీతాదేవి జనకరాజాంతఃపురమునఁ బెరిఁగిన వనితామణి. ఆమెకు సంస్కృతభాషాజ్ఞానము లేదనరాదు. హనుమ సామాన్యదృష్టి నాలోచించి సంస్కృతభాషాజ్ఞానము కలదో లేదో యని సంశయించి మానుషభాషతో మాటలాడిన మేలని యూహించె నని చెప్పినను జెప్పవచ్చు. మొత్తము మీఁద దేశభాషాజ్ఞాన మెల్లరకుం గలిగియుండుట సహజము. సంస్కృతజ్ఞానము దానికన్నఁ దక్కువమంది కుండునని హనుమ యూహించె ననుటలోఁ దప్పేమియుఁ గానరాదు దేశభాష యొకభాషయే యాకాలమున నున్నట్లూహింప నవకాశము గలదని కొందఱందురు గాని యది యంతగా విశ్వాసార్హమైనది కాదు. ఆకాలమున సాధారణముగా సంస్కృతభాషాజ్ఞాన మెల్లరకుం గలిగియే యుండెను. కావున నితరజనపదవాసి వచ్చినపుడు నోరుకొట్టుకొని కడుపు చూప నక్కఱయుండదు, దేశభాషలు పెక్కు లుండి యుండు ననుటయే సరసము. వ్యాకరణము దేశభాష కుండెనా? యనుప్రశ్నము వెఱ్ఱితనమును సూచించును. ఏలన సంస్కృతభాష ప్రాయశః ప్రచారముగ నుండెను. అదియే గౌరవస్థానము నధిష్ఠించెను. తక్కుభాషలు దేశగౌరవప్రదర్శనార్థ ముండియుండునని యూహించుట మంచిది. కాఁబట్టియే హనుమంతుఁడు సంస్కృతభాషతో మాటలాడిన వానరుఁడిట్లు మాటలాడుట సంగతముకాదు. కాఁబట్టి వీఁడు రాక్షసుఁడే యగునని సీత శంకించునని తలంచి "మానుషం వాక్య మర్థవత్" అని యూహించి యర్థము చక్కఁగా నగునట్లు దేశభాషతో మాటలాడెను. కోసలదేశభాష యాకాలమున నేది యుండెనో యాభాషతోఁ దనభావమును బవమానతనయుఁడు తెలిపెను. కిష్కింధకుఁ గోసలదేశము కడుంగడు దూరము. ఆ శభాష హనుమ కెట్లు తెలిసియుండెను. అనుటకు ప్రశ్నము. హనుమదాదులవిషయమున నిట్టి ప్రశ్నములు బ్రహ్మాస్త్రములవలెఁ బ్రయోగింపరాదు.

సీతకు సంస్కృతభాషాపాండిత్యము కలదనియే చెప్పవలయు. సీతకే కాక లంకానగరమున నుండు రాక్షసస్త్రీలకుం గూడ గీర్వాణభాష వచ్చియుండును. కాఁబట్టియే సీతతో మాటలాడఁ గల్గిరి. ఇవ్వి యన్నియు నూహించినచో నించుమించుగా దేశభాషవలె గీర్వాణభాష యాకాలమున జనసామాన్యమునకుఁ దెలిసియుండెననియు, దేశభాషలు గౌరవస్థానము నాక్రమింపఁజాలక యుండెననియుఁ దేటపడును. స్త్రీశూద్రాదులకుఁ బ్రాకృతాదిషడ్భాషాజ్ఞానము కలిగి యుండె ననుటయు స్పష్టమగు. ఏదోయొకరీతిగా దేశభాష లుండియేయుండును గాని మరియాద నందియుండె ననుట సంశయాస్పదమే యని నాయూహ. ఈనా యూహ సరియైనది కాదన్నను జిత్ర ముండదు.

విద్యాపఠనము, వ్రాఁత.

వేదవేదాంగాదివిద్యలు, సంగీతాదికళలు గ్రంథరూపముననుండక యొకరి

నుండి యొకరు నేర్చుకొనుటయు, నందున నవి నశింపక నిలిచియుంటయుఁ గలిగె ననుట యసంగతప్రసంగముకాదు వ్రాఁతలేనే లేదనువాదమున నేఁ జేరఁగల్గినంత బుద్ధిమంతుఁడను గాను. వ్రాఁత చాల తక్కువ యనవచ్చు. భూదానాదులు తామ్రాదిపత్రములపైఁ జెక్కఁబడుచుండెను. అక్షరములే యాకాలమున లేవు. అనువాదము మాత్రము హాస్యవాదము.

"రామనామాంకితం చేదం పశ్య దేవ్యంగుళీయకమ్!,
ప్రత్యయార్థం తవానీతం తేనదత్తం మహాత్మనా.
సమాశ్వసిహి భద్రం తే క్షీణదుఃఖఫలా హ్యసి,
గృహీత్వా ప్రేక్షమాణా సా భర్తుః కరవిభూషితమ్
భర్తార మివ సంప్రాప్తా జానకీ ముదితాఽభవత్." (సుం. ౩౬. స.)

అక్షరములే లేకపోయినచో రామనామాంకితత్వము సంభవించునా? "రామ" అను రెండక్షరములు చెక్కఁబడియున్న యుంగరమని కాదా దీని యర్థము? అక్షరశూన్యముగా నాపేరు నిమిడించుట యెట్లో తెలియరాకున్నది. రత్నములనే ఆగుర్తు కనఁబడునట్లు చేయఁబడినదని కొందఱు పైశ్లోకమున కర్థము చెప్పుదురు. కాని రత్నములనే 'రామ' యను వర్ణములు కనఁబడునట్లు చేయుట యనఁగా నక్షరము లున్నవనియే స్ఫురించును గదా. ఇఁక నాయర్థమున స్వారస్య మే మున్నది? మఱికొందఱు రామాయణము జరగిన చాలకాలమునకు వాల్మీకి రామాయణమును రచించి యాకాలమున నక్షరము లున్నందున నవ్వాని నాకాల మున నున్నట్లు చెప్పెను గాని రామాయణకాలమునమాత్రము లేవని చెప్పుదురు. ఔరా! ఏమి విచిత్రము. అప్పుడు రామాయణ మంతయు నబద్ధమే కావచ్చును. కుశలవులచే నశ్వమేధయజ్ఞకాలమున రామాయణము వాల్మీకి చదివించె నన్నమాటయు శిష్టభాగమును దర్వాతఁ జేసెనన్న సూక్తియు వ్యర్థములు కావలసివచ్చును. ఆమహాత్ములనే మీరిట్లు చెప్పుటకు హేతు వేమని ప్రశ్నించిన నలుదిక్కులు చూడక యేమి చెప్పఁగలరు. స్వప్నమున మాతాతలు చెప్పిరని సమాధాన మిడుదురా? కాఁబట్టి యిట్టి కుయుక్తులతో నేవిషయము సిద్ధాంతము కాఁజాలదు.

మఱికొందఱు త్రికాలవేత్తలు హనుమంతునిఁ బంపునపుడు పత్రిక వ్రాసి యీయకపోవుటయే యాకాలమున నక్షరములు లేవనుటకు దృష్టాంతమని చేతులు త్రిప్పి త్రిప్పి చెప్పుదురు. పత్రిక వ్రాసియిచ్చిన రాక్షసులు కనుఁగొనిరేని గుట్టు బయలుపడును గాన నీయభిజ్ఞానముచే నీవు నాదూతవని సీతయెఱుంగును గాఁబట్టి దీనిఁ బదిలముగఁ గొనిపొమ్మా యని హనుమతో రాముఁడు చెప్పి యుండునని యేల తలంపఁగూడదని యడిగిన వారేమియు సమాధానము చెప్పఁజాలక మినుకరింపవలసివచ్చును. కాఁబట్టి యిట్టి యూహాల కవకాశమీయక, మనకుఁ దోఁచినవే గొప్పవిషయముల సిద్ధాంతము చేయఁజాలునని భ్రమపడక ప్రాచీనగ్రంథము

లయుం డుండిన భక్తివిశ్వాసములఁ జెడఁగొట్టఁ గంకణము కట్టుకొనక, యితరులు నవ్వుదురేమో యని సందేహముఁ బూని యూరకుండుటయే వారికి గౌరవము.

ఆటవికులు, వారిమర్యాదలు.

అరణ్యములు తఱచుగా నుండుటం జేసి రాజు లాటవికులలో నొక్కని రాజుగ నేర్పఱచి యాతనినుండి మధ్వాదిపదార్థములు కప్పముగా గ్రహించుచుండిరి. వా రనాగరికు లన వీలులేదు. మర్యాదలు వారికిఁ జక్కఁగాఁ దెలిసి యుండెను. ఈవిషయము రాముఁడు గుహుని జూచుఘట్టమువలనఁ దెలియనగు.

రాముఁడు తనదేశముం జొచ్చుటను విని గుహుఁడు వృద్ధుల నమాత్యులం గూడి రామునిం జూడఁబోవ రాముఁ డాతనికి నెదురుగఁ బోవ నానిషాదాధిపతి రాముం గౌఁగిలించుకొనియెను. ఈపట్టున నిట్లున్నది.

"తమార్త స్సంపరిష్వజ్య గుహో రాఘవ మబ్రవీత్.
యథాఽయోధ్యా తథేయం తే రామ! కింకరవాణి తే,
ఈదృశం హి మహాబాహో! కః ప్రాప్స్య త్యతిథిం ప్రియం.
తతో గుణవ దన్నాద్య ముపాదాయ పృథగ్విధం,
అర్ఘ్యం చోపానయ త్క్షిప్రం వాక్యం చేద మువాచ హ.
స్వాగతం తే మహాబాహో! త వేయ మఖిలా మహీ,
వయం ప్రేష్యా భవాన్ భర్తా సాధు రాజ్యం ప్రశాధి నః.
భక్ష్యం భోజ్యం చ పేయం చ లేహ్యం చేద ముపస్థితం,
శయనాని చ ముఖ్యాని వాజినాం ఖాదనం చ తే". (అ. ౫౦. స)

ఈవిషయమును బట్టి చక్కఁగా నాలోచింప నాకాలమునఁ దొలుదొలుత మిత్రబంధుసందర్శనము కాఁగా నాలింగన మొనర్చుట యాచారమై యున్నట్టు కనుపట్టు. ఆవల నర్ఘ్యపాద్యాదు లనియు స్పష్టమగు. ప్రియవాక్యములు పల్కుటయే గాక యారీతిఁ బ్రవర్తించుటయు నుండునట్లు సిద్ధాంత మగును. భక్ష్యమనఁగాఁ గూరమొదలగునవి, భోజ్యమనఁగా నన్నము, పేయమనఁగా పానకాదికము, లేహ్యమనఁగా రసాయనాదికము. ఈయాహారమే చతుర్విధాహార మనఁబడు. పిండివంటలు లోనగునవి భక్ష్యశబ్దవాచ్యాహారములోఁ జేరును. పానకాదులనఁగా, పంచదారపానకము కాదు. వైద్యశాస్త్రప్రతిపాదితానేకారోగ్యకరవస్తువులం గలిసినది. లేహ్యమనఁగా పలచనగా నున్న యాహారవస్తువ్రాతము. పులుసు లోనగునవి యిందుఁ జేరును. ఇట్టి యాహార మాకాలమున మనుష్యప్రీతికరమని తోఁచును గదా. ఇట్టి చతుర్విధాహారములం దెచ్చితి నివిగో ఆపదార్థములని గుహుఁడు విన్నవించెను. గుఱ్ఱముల కాహారము సిద్ధపఱచితినని మనవి చేసెను. మఱియు శయనార్హాసనము లివిగో పరిగ్రహింపుమా! యని ప్రార్థించెను. ఆకాలపు మర్యాద లిట్టివని గ్రహింపఁదగును.

'అశ్వానాం ప్రతిపానం చ ఖాదనం చైవ సోఽన్వశాత్.' (అ. ౫౦. స.)
గుఱ్ఱములకు గడ్డి, ప్రతిపాన మనఁగా క్షీరములోనగునవియునిండు. అని గుహుఁడు తనసేవకుల కాజ్ఞ యిడెను. దీన నాకాలమున గుఱ్ఱములకు బడలిక లుడుగఁ బాలు త్రావు నాచార మున్నట్లు తెలిసికొనవచ్చును.

ప్రజాప్రభుసంబంధము.

ఆకాలమునఁ బ్రజలకును బ్రభువులకు నెట్టి సంబంధములు గలవో యను నది విచారింపఁదగిన విషయము. రాముఁ డడవికిఁ బోవుచుఁ దన దేశము గడచి పోవుచుండఁగా జనులు రాముఁడు వినునట్లు

శ్లో 'రాజానం ధి గ్దశరథం కామస్య వశ మాస్థితం,
హా నృశంసాఽద్య కైకేయీ పాపా పాపానుబంధినీ,
తీక్ష్ణాసంభిన్నమర్యాదా తీక్ష్ణకర్మణి వర్తతే.
యా పుత్ర మీదృశం రాజ్ఞః ప్రవాసయతి ధార్మికమ్,
వనవాసే మహాప్రాజ్ఞం సానుక్రోశం జితేంద్రియం.
కథం నామ మహాభాగా సీతా జనకనందినీ,
సదా సుఖే ష్వభిరతా దుఃఖా న్యనుభవిష్యతి.
అహో దశరథో రాజా నిస్నేహ స్స్వసుతం ప్రియం,
ప్రజానా మనఘం రామం పరిత్యక్తు మిహేచ్ఛతి.
ఏతా వాచో మనుష్యాణాం గ్రామసంవాసవాసినాం,
శృణ్వ న్నతియయౌ వీరః కోసలాన్ కోసలేశ్వరః.' (అ. ౪౯. స)

ఇట్లు పలికిరి దీనిచే రామునియందుఁ బ్రజలకుం గల యనురాగము తేటపడు. చాటుచాటున గొణుగుకొనక రాముఁడు వినుచుండ దశరథు నాక్షేపించిరి. రాజు నందున్న దోషముల వెలిపుచ్చిరి. ఎన్ని సద్గుణము లున్నను దుర్గుణముల నడంపం జాల వనునీతి యిట గ్రహింపఁదగు.

రామచంద్రుఁడు పల్లెటూరులు దాఁటి పోవునపుడు కన్నీరునించుచు దాన నేత్రము లెత్తువాఱఁగా హస్త మెత్తి ప్రజల సంబోధించి

'అనుక్రోశో దయా చైవ యథార్హం మయి వః కృతః,
చిరం దుఃఖస్య పాపీ యో గమ్యతా మర్థసిద్ధయే.' (అ. ౫౦ స.)

నా ప్రజలారా! న న్నాదరించితిరి. ఆరీతి దయమెయి నన్ను గారవించితిరి. నన్నుఁ జూచుటవలన మీకుఁ బెనువగ గల్గును. కాన నింక మీపనులకుఁ బొండు. అని ప్రార్థించెను.

తన ప్రజలను వదలిపోవుట రాజుల కాకాలమున నెంత కష్టముగఁ దోఁచుచుండెనో విస్పష్ట మగును. ప్రజలును

'విలపంతో నరా ఘోరం వ్యతిష్ఠంత క్వచి త్క్వచిత్.'

కన్నీరు మున్నీరు కాఁగా దుఃఖించుచు నిలువఁబడి రఁట. ఔరా! ఆకాలపు రాజ ప్రజాసంబంధ మెంతదృఢతమ మైనదియో తెలిసెను గదా.

ఇక్ష్వాకువంశము, వారి దేవేదము ?

రామునిది ఋగ్వేదమని కొందఱు, యజుర్వేదమని కొందఱు, ఈరెండును గానే కావు సామవేదమని కొందఱును గంఠశోషముగా నుద్ఘోషించుచుందురు. ఏ వేదమైన నేమి యనుమాట యటుండ నిండు. ఏ వేదము వీరు తొలుదొలుతఁ బఠించునదియని విచారించుట యధికప్రసంగముకాదు. ఈవిషయము బాలకాండమునఁ బదునాల్గవ సర్గమునఁ జెప్పఁబడిన యీశ్లోకమునుండి సిద్ధాంత మగును.

'సచిత్యో రాజసింహస్య సంచితః కుశలై ర్ద్విజైః,
గరుడో రుక్మపక్షో వై త్రిగుణో ఉష్టాదశాత్మకః.' (౨౭. శ్లో.)

'ఉచ్యతే- త్రిగుణఇత్యుక్తే పంచదశాత్మకత్వం ప్రతీయతే. తైత్తిరీయకే పంచచితయో' భవంతీతి విధానాత్, త దిదం వాజసనేయకపక్షావలంబనం ద్యోతయితు మష్టాదశాత్మకత్యోక్తిః.

అని గోవిందరాజులు వ్రాసిరి.

సీ 'నేర్పుఱలో మేదినీపతి యాజుసల్ శాస్త్రోక్తరీతి నాస్థానమును ద
గంగ నిర్మింపఁగ గరుడాకృతిని మీఱి కనకపక్షంబులఁ గ్రాలి యాఱు
ప్రస్తారములకన్న భావింపఁ ద్రిగుణమై యష్టాదశాత్మకమై చెలంగె
జననాథుఁ డతఁడు వాజసనేయశాఖుఁ జేరి యుండుట నట్లు చేయఁబడియె
నవ్వానియందు శాస్త్రానుసారంబుగ నాయాయిదివిజాల కర్త్వములగు
తే పశువులు భుజంగమమ్ములుఁ బక్షులును ని, యుక్తములయి కనుంగొన నొప్పి యుండె
వాని వధియించు తఱి రాఁగ వాజిమేధ,మునకుఁగా విధి నిర్ణయించిన హయంబు.'

అని తెనుఁగున వ్యాఖ్యానార్థము స్పష్టమగునట్లు వ్రాయఁబడినది.

ఈపై ప్రమాణమును బట్టి రామచంద్రునిది శుక్లయజుర్వేదమని తేటపడినది

'యజుర్వేదవినీత శ్చ వేదవిద్భి స్సుపూజితః,
ధనుర్వేదే చ వేదేషు వేదాంగేషు చ నిష్ఠితః' (సుం. ౩౫. స. ౧౩. శ్లో.)

'వేదేషు యజుర్వ్యతిరిక్తవేదేషు, అనేన స్వస్య యజుర్వేదత్వమ్ సూచితమ్'

అని గోవిందరాజులు. యజుస్సనఁగాఁ గృష్ణయజుర్వేదమా, శుక్లయజుర్వేదమా యన్న సందేహ మశ్వమేధయాగవిషయమునుండియే తేలెను.

వ్యాఖ్యానకర్తలే యీవిషయము వ్రాయక యూరకున్నచో నెవరెట్లు గంతులు వైచినను జెల్లుచుండును. వాజసనేయకపక్షావలంబుల కశ్వమేధమునఁ బదునెనిమిది చితులని శ్రుతి యుద్బోధించుట నెఱింగి మహాత్ములు గాన వ్యాఖ్యా

తలు వ్రాసిరి. అంతియే కాని తోఁచినట్లు కాదు. కృష్ణయజుశ్శాఖావలంబులకుఁ బదునేను సంఖ్యయని వేదము శాసించును. కావున రాముఁడు శుక్లయజుశ్శాఖగల వాఁ డనునది సిద్ధాంతము. ఈసిద్ధాంతము స్వేచ్ఛాప్రవక్తల వాక్కులను బంధింపక మానదు. కాశ్యపగోత్రమని కొందఱును, వసిష్ఠగోత్రమని కొందఱును, గౌతమగోత్రమని కొందఱు రామునిగోత్ర మనుచున్నారు. రామాయణమునుండి యీ విషయము స్పష్టముగా సిద్ధాంతము చేయ వీలులేదు.

రామాయణమునుండి వేదములను ముక్కుకుఁ ద్రాడు గట్టి లాగవచ్చునా?

ఇక్కాలమునఁ గొందఱు పుణ్యజనులు రామాయణమునుండి వేదత్రయము నేర్పఱుపవచ్చుననియు, దాని కిది మార్గమనియుఁ జెప్పుచుఁ దోఁచిన ట్లెల్ల నియమముల విధించి వంకరటెంకర యున్నట్లు వర్ణములను లాగి లాగి యిదిగో వేదమంత్ర మొక్కండైనది. ఇఁక రెండవ దిదిగో యని యుపన్యసించుట వినఁబడియెడు. ఇట్లు చేయుటకుం గారణము

'వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీ త్సాక్షా ద్రామాయణాత్మనా.'

అను వాక్యమని వా రందురు. ఇట్లు వారు చెప్పుట వారికిం గల భక్త్యతిశయమును దెలుపును. అది ప్రశంసార్హమే కావచ్చును. కాని సభాముఖమున నిలిచి వేదములు రామాయణమున నిమిడియున్నవియా? యని ప్రశ్న మెవ్వరే నొనరించిన సమాధానము నిజమే యని చెప్పుట సాహసము.

ఎచ్చటనుండికాని యొకతావున నారంభించి యిన్నవ యిన్నవ యక్షరముల రీతి లెక్కపెట్టఁగా నేవేదముగాని యాదినుండి యంతమువఱకు నగునని చెప్పినచో నది సిద్ధాంతమే. అట్లుగాక నియమములఁ బలుభంగుల నేర్పఱచి తద్రీతి లెక్కించిన రామాయణమునుండియే కాదు, ఏసద్గ్రంథమునుండియైనను వేదత్రయమంత్రములు బయలువెడలవచ్చును. అది పరిహాసాస్పదము.

ఇంతమాత్రమున నీవిషయమై చర్చ పూనరాదు.

'ఇదం పవిత్రం పాపఘ్నం పుణ్యం వేదై శ్చ సమ్మితమ్,
యః పఠే ద్రామచరితం సర్వపాపైః ప్రముచ్యతే.' (బా. ౧ స ౯౮. శ్లో.)

'వేదై శ్చ సమ్మిత మితి. సర్వవేదసదృశ మిత్యర్థః. ఇదం రామచరితం సంక్షేపరూపం యః పఠేత్. వేదవత్ సనియమం ప్రతిదినం పఠేత్ సర్వపాపైః పూర్వోత్తరాఘైః ప్రముచ్యతే.'
అని గోవిందరాజులు.

'వేదై శ్చ సమ్మితం తుల్యం సర్వవేదార్థప్రతిపాదకత్వా త్తుల్యత్వమ్'
అని మహేశ్వరతీర్థులు.

'వేదై స్సమ్మితం సకలవేదార్థరహస్యప్రతిపాదకత్వా ద్వేదతుల్యమ్.'
అని తిలకవ్యాఖ్య.

వ్యాఖ్యాతల భావములను దిలకించితిరి కదా! వేదతాత్పర్యబోధకమని వివరింపఁబడియె. 'వేదైః' అను తృతీయావిభక్తి తుల్యార్థమును దెలుపును గదా. వేదములవలెఁ బరనార్థమనియుఁ, జతుర్విధపురుషార్థప్రదమనియుఁ దాత్పర్యము తోఁచును గాని యీరామాయణమున వేదము లన్నియు నిమిడియున్నవనియు లాగినచోఁ బైకి వచ్చుననియు భావము కాదు. ఇట్లు లేనిపోని యర్థములం జెప్పిన కొలఁదిని మొదటికి మోసము వచ్చునేమో యని సందియ ముదయించెడిని.

ఈవిషయమునఁ గొందఱు గాయత్రీమంత్ర మిం దిమిడియున్నయది. ఆ మంత్రము పాదత్రయనిబద్ధము. ఆపాదత్రయము వేదత్రయోద్ధృతము. కాఁబట్టి వేదసంయుత మని యర్థము చెప్పుచున్నారు. ఈవాదము చక్కఁగనే యుండును. గాయత్రీమంత్రము రామాయణమున వరుసప్రకారమే యున్నయది. ఆరీతి నాలోచించినను వేదసారాన్వితమగునే కాని దీనినుండి వేదమంత్రములు వెలువడ నేరవు కదా. ఆభావమే వ్యాఖ్యాతలు తేటపఱిచిరి ఇంతకన్న నెక్కువ చర్చ యీవిషయమున వలదు. వేదము లిం దిమిడినవన్నను లేదన్నను ఫల మొక్కటియే రామాయణమునకు గౌరవము హెచ్చుటగాని తగ్గుటగాని లేదు. అనుపమానమగు నీపుణ్యకావ్య మిహపరసాధనము కాన నెవ రెవ రెన్నియెన్ని యర్థములు గలవని యూహించి భక్త్యతిశయమునఁ బఠించినను మేలే. ఆవిషయమున భిన్నాభిప్రాయము లుండవని నాభావము.

రామాయణమహిమము.

ఇఁక రామాయణమహిమమును గూర్చి యించుక వ్రాయవలసి యున్నయది. రామాయణమాహాత్మ్యమును వ్యాఖ్యాతలే వేనోళ్లఁ గొనియాడి యున్నవారు. ఆవిషయమునే యిట వ్రాసిన గ్రంథబాహుళ్య మగును. ఐనను గొలఁది విషయములు వ్రాయ కుండరాదు.

బాలకాండమున నమరప్రార్థనము నంగీకరించి తాఁ జేయఁదగుపని కిది సుసమయమని భావించి యవతరించుటచే నవతారప్రయోజనము, తాటకాసంహరణాది మహాద్భుతకృత్యములచేత సజ్జనాభయదానము, హరధనుర్భంగాద్యమానుషకృత్యప్రదర్శనమున దుష్టరాక్షసభీతియు లోనగువిషయములు చెప్పఁబడినవి.

అయోధ్యాకాండమునందు నిరవధికాసమాన వేదవినుతసత్యవాఙ్నిరతియు, సదుపదేశము, పితృవాక్యపరిపాలనరూపధర్మాచరణము, తుచ్ఛతరమానుషభోగవిరక్తియు, సత్యవాక్పాలనమే సర్వధర్మాచరణ మనుమహోపదేశము లోనగు నుత్తమవిషయము లుక్తములు.

ఆరణ్యకాండమున భగవదవతారప్రయోజనమగు విరాధాదిముక్తియు మహర్షుల కభయదానము, రావణహననరూపమంగళకృత్యనాందీముఖరూపశూర్పణఖావమానము, అజేయఖరదూషణాదిక్రూరనిశాచరవధరూపభగవచ్ఛక్త్యతిశయ

ము, శబరీముఖభ క్తవారము క్తిప్రదానరూపకరుణాపరతంత్రతయు మొదలగు విష యములు ప్రతిపాదితములు.

కిష్కింధాకాండమున నాశ్రితసంరక్షణరూపప్రతిజ్ఞయు, హనుమదాది స్వకీయపరివారమునకు దర్శనాదు లొసంగుటయు, సప్తతాళనిపాతనాద్యద్భుత కృత్యప్రదర్శనము, పరాక్రమగర్వమున వీఁగు వాలివధము మొదలగునవి సూక్తములు.

సుందరకాండమున స్వభక్తప్రతిరూపమున స్వమహిమాప్రదర్శన మను వదింపఁబడినది.

యుద్ధకాండమున శరణాగతత్రాణము, సేతుబంధనరూపదుష్కరకార్యకర ణము, దుష్టరాక్షసవధరూపభగవదవతారప్రయోజనము, అగస్త్యప్రేరణమున నాదిత్యుని బ్రార్థించుటచే దేవతాప్రార్థన మవశ్యాచరణీయ మాపత్పరిహార మద్దాన్ఁ గలుగునను కర్మాచరణసదుపదేశము, ప్రజావిశ్వాసము పరమధర్మమను నీతిని సీతాపరీక్షారూపమునఁ దెలుపుటయు, స్వవాగ్దానమురీతి నయోధ్య కరుదెంచి భరతుని గాఁగిలించుటచే సత్యవాక్పరతియు భ్రాతృవాత్సల్యము ముఖ్య మను టయు లోనగు సద్విషయములు వివృతములు.

ఉత్తరకాండమున నీమట్కాండవిషయసంగ్రహరూపమున నవతారప్రయోజనము, దనుజపశ్వాదులకుం గూడ ముక్తి నొసంగుటచే భగవత్కరుణా గుణము ప్రోక్తము.

ఇట్లు రామాయణమున భగవదవతారప్రయోజనము వివిధభంగులచే వివరింపఁబడినది. ఇట్టి ధర్మము లవశ్యానుష్ఠేయములని తెలుపనుండ నవి శ్రీరామ చంద్రుని ధర్మాచరణరూపమున నుపదేశింపఁబడినవి. ఇంత యేల పురుషుఁ డీరూప మునఁ బ్రవర్తించినఁ గాని యుత్తముఁడు కాఁ డని తెలుపుటయే రామాయణ కావ్యప్రయోజనము. ఇంతకంటె నేకావ్యము, ఏపురాణము, ఏయితిహాసము, మఱి యేయితరగ్రంథములు నీతుల నుపదేశింపఁ జాలవు. 'కావ్యాలాపాంశ్చ వర్జయే' త్తను న్యాయము రామాయణమునై పునకుఁ గన్నులఁ ద్రిప్పనై నఁ జాల దు. ఈకావ్యము సకలపురాణేతిహాసధర్మసారమును దెలుపఁజాలును. ఇంతయేల పఠనపాఠనాదులచే నిహపరముల నీయుంజాలును. సకలాపత్తులఁ దొలఁగింప సమర్థము ఇట్టి యుత్తమకావ్యము వేఱొండు లేదని చాటవచ్చును ఉచ్చైర్నాదమున దిక్కులఁ బ్రతిధ్వనింపఁ జేయవచ్చు. రెండుబాహువు లెత్తి యిది సత్య మిది సత్య మిది సత్య మని భూనభోవివరములు నిండ నుద్ఘోషింపవచ్చు. గాయత్రీ మంత్రసంయుత మగుట నిది సకలపురుషార్థప్రద మని శపథము చేయవచ్చు. వేద సారరూపధర్మప్రకాశక మని నడుము కట్టుకొని నక్షస్థ్సలమున హస్త మునిచి నిబ్బరముగాఁ బలుకవచ్చు. ఉత్తమోత్తమమను నొక్కమాట చెప్పుటకన్న నింకేమి చెప్పవలయునని సభాముఖమున సుస్మితవక్త్రమున ననువదింపవచ్చు. దీని నమ్మితి.

నీవే గతి. అని భగవంతుని సర్వగుణసంపన్నుని శ్రీరామచంద్రునిఁ బ్రార్థించి తరింతు నిఁక భయము లేదని నమ్మియుండవచ్చు. భక్తుల కెల్ల నిదియే నేఁ బ్రార్థించి తెలుపు మాట యని మూఁడుసారు లుచ్చరించి యిఁకఁ జెప్పు మాటలు లేవని ధ్యాననిష్ఠను బొందవచ్చు.

ఈరామాయణమున ననేకరహస్యార్థము లిమిడియున్న వనుచున్నారు. ఏ గ్రంథమునకుఁ గాని ఫలస్తుతి ననువదించునపుడు హెచ్చుగాఁ జెప్పుట వాడుక. మహాత్ము లట్టు వ్యర్థోక్తులఁ జెప్పుదురా యని ప్రశ్నింపవచ్చు. దృఢభక్తిమైఁ బఠించిన నట్లగు నేమో వచింపఁజాలను. కాని ప్రాయశః ఫలస్తుతి యతిశయోక్తికి లక్ష్యమయియే యుండును. ఒక్కొక్క విషయమును విచారింతము.

ఖరదూషణాదియాతుధానులం జంపి రామచంద్రుఁడు నిలిచి యుండఁగాఁ జెంత నున్న గుహనుండి లక్ష్మణుఁడు సీతయు వచ్చిరి. అపుడు సీత సంతుష్టరాలై కన్నులారఁ బ్రాణేశ్వరునిం జూచెను. ఆస్థలమునందు

'తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహం,
బభూవ హృష్టా వైదేహీ భర్తారం పరిషస్వజే.' (అర. 30 స. 39. శ్లో.)

దీనికి గోవిందరాజను మహేశ్వరతీర్థు లిరువురు పందెములు వేసికొన్నట్లు సముచితముగా సీత యీభావములు గలదయి శ్రీరామమూర్తిని గాంచె నని వ్యాఖ్యలు వ్రాసిరి. ఇంతచాలక మఱికొందఱు సాంప్రదాయకార్థము లని కొన్నింటిని జెప్పుచున్నారు.

ఎట్లనఁగా, "ఇందు రాముని ప్రతిజ్ఞ గలదు.
'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే'
అను భగవద్గీతాశ్లోకమే యిటఁ జెప్పఁబడినది. ఇందు శత్రువులఁ జంపి శిష్టరక్షణము చేయుదునని వెనుకముందులు చేయఁబడినది. కాఁబట్టి యిది భగవంతుని యాశయము తెలుపు శ్లోకము. దీనిం బఠించిన శత్రుక్షయ మగును. మనోరథసిద్ధి యగును." అని.

'శత్రుహంతారం మహర్షీణాం సుఖావహమ్'

అను పదములను బట్టి యిది యొక మంత్రముగా భావించునెడలఁ బ్రతిశ్లోకము మంత్రమే యగును. శ్లోకముగాని అర్థముగాని పాదముగాని పఠించినను జాలునన్న శ్లోకముచే నీయర్థము చరితార్థ మగును. ఇట్లు చెప్పుట గ్రంథప్రాశస్త్యమును బొగడుట యనఁబడును.

మారణప్రయోగము.

'ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథి ర్యది,
పౌరుషే చాప్రతిద్వంద్వ శ్శరైనం జహి రావణిమ్.' (యుద్ధ. 90. స 69 శ్లో.)

లక్ష్మణుఁ డింద్రజిత్తును వధించుటకుఁగా బాణమును సంధించి యిట్లు ప్రతిజ్ఞను జేసెను. దీనికి గోవిందరాజమహేశ్వరతీర్థులు వ్యాఖ్యకూడఁ జేయక వదలిరి. ఈపాటివిషయము వారికిఁ దెలియకపోయి యుండదు. ఈశ్లోకమును బఠించిన మాత్రమున శత్రువులు నశింతురనియు నిదియొక మంత్రమనియు వచించుట సాహసము. అట్టి యవకాశమును లేదు. లక్ష్మణుఁడాగ్రహోదగ్రుండై శ్రీరామమూర్తిం దలంచి తద్గుణములు కీర్తించి యివి రామునియం దుండుట సత్యమేని యోబాణమా రావణపుత్రు నింద్రజిత్తుం జంపుమా యని పలికి బాణమును బ్రయోగించెను. దీనితరువాతనే

'ఐంద్రాస్త్రేణ సమాయోజ్య లక్ష్మణః పరవీరహా.'

అని యున్నది. ఐంద్రాస్త్రమంత్రముతో నభిమంత్రించి ప్రయోగించెను. దీనిచేత నది మంత్రము కాదని తేలక మానదు. కాఁబట్టి యిట్టివిషయములు తెల్పుట యుక్తము గాదు. ఈశ్లోకము లక్ష్మణుని సత్యనిష్ఠతను, శ్రీరామచంద్రునియం దాయనకుఁ గల భక్తిని దెలుపును. ఆకాలమున సత్యమే సర్వాతిశయమై భువమున నలరారుచున్నదని దీనినుండి గ్రహింపఁదగు. ఇంతియేగాని యిదియొక ప్రయోగమని కల్పించినచోఁ బామరు లిద్దానిని నమ్మి శత్రువధము సులభముగా నగునని దీనిం బఠింతురు ఫలింపకున్న నిది యబద్ధ మందురు దాన మొదటికే మోసము. కాఁబట్టి యిట్టి ఫలములను గల్పింపరాదు. గాయత్రీమంత్రసంఘటితమన్న కారణముచేతనే యీమహాకావ్యమున కసమానవిఖ్యాతియు, వేదసాత్త్వము ప్రకటితములు గాకమానవు. అంత చాలక పామరజనమోహకములుగా నిట్టి ఫలస్తుతులం గల్పించి యుద్ఘోషింపరాదు.

ఇఁక నిట్టివిషయములు వదలి వేఱొకవిషయమై లేఖినిం ద్రిప్పుచున్నాను. రామాయణమునుండి ముఖ్యముగా నేర్చుకొనఁ దగినవిషయ మొక్కటికలదు. అదియే ప్రధానము. ఏదనఁగా రామచంద్రుఁడు సుగ్రీవునిని వాలిని వధింపఁ బంపి యాతఁడు దెబ్బలు తిని రాఁగా రెండవపర్యాయ మాయుద్ధసమయమున కొక పుష్పహారము నిచ్చి యాతనిసందియములు పాపఁగోరి

'అనృతం నోక్తపూర్వం మే వీర! కృచ్ఛ్రేఽపి తిష్ఠతా,
ధర్మలోభపరీతేన న చ వక్ష్యే కథంచన.' (కిష్కింధా. ౧౪. స. ౧౪. శ్లో.)

చ. 'అనృతము పూర్వ మెట్టిసమ♦యంబున నైనను ధర్మలోపభీ
తిని బలుకంగ లేదిఁకను ♦ దెంపునఁ బల్కను జుమ్ము.'......

సుగ్రీవా! వీరోత్తమా! నే నిదివఱ కసత్య మెట్టి యిక్కట్టునందును జెప్పలేదు. ధర్మలోభపరీతుఁడనై ముందును జెప్పఁ దలంపను. అని దీనిసారాంశము ఇదియే శ్రీరామచంద్రుని హితోపదేశము. సుగ్రీవసంభాషణముద్వారా లోకుల కిది యనుష్ఠేయ మని శ్రీరామమూర్తి యుపదేశించెను. ఈయుపదేశమే భక్తులు

గ్రహింపఁదగినది. రామావతారముల నుపదేశము లన్నియు నిట్లే యుండును. రామభద్రుఁడు తా నాచరించి తద్ధర్మపథమున మార్గదర్శకుఁ డయ్యెను.

ఇట్టి సదుపదేశముల నెన్నింటినో యెత్తి చూపవచ్చును. ఆపని చేయుట యొకసారి గ్రంథమంతయుఁ బఠించిన మేలని ప్రార్థించుటయే యుక్తతర మని తోఁచెడిని.

రామాయణమున రామచంద్రునివయస్సు మొదలగువానిలోఁ బూర్వాపరవైషమ్యములు కొన్ని యున్నట్లు తోఁచును. వానిని వ్యాఖ్యాతలే సమన్వయము చేసిరి. ఆవిషయముల నిట వ్రాసిన సంస్కృతమును దెనుఁగునకు మార్చినట్లగును. ఇంతదనుక నే వ్రాసినవిషయము బుద్ధికి స్ఫురించినంతయే వ్రాసితిని గాని వ్యాఖ్యాతల భావములను దెనుఁగునఁ బరివర్తనము చేయలేదని విన్నవించుచున్నాఁడను. ఏదే నట్టి దుండినఁ బ్రమాదమని క్షమింతురుగాక.

శ్రీరామచంద్రజననము.

'తతశ్చ ద్వాదశే మాసే చైత్రే నావమికే తిథౌ,
నక్షత్రే ఽదితిదైవత్యే స్వోచ్ఛసంస్థేషు పంచసు.
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతా విందునా సహ,
ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతమ్.
కౌసల్యా ఽజనయ ద్రామం సర్వలక్షణసంయుతమ్,
విష్ణో రర్ధం మహాభాగం పుత్ర మైక్ష్వాకవర్ధనం. (బా. ౧౮ స.)

చైత్రమాసమున శుక్లపక్షమునఁ బునర్వసూనక్షత్రమున సూర్యాంగారక గురు శుక్ర శను లను నైదుగ్రహములు మేష మకర కర్కాటక మీన తులా రాసులనఁబడు తమ యుచ్ఛస్థానములయం దుండఁగా బృహస్పతి చంద్రునితోఁ గూడి యుండుతఱి గురు వుదయించుచుండఁగాఁ గౌసల్యాదేవి పరమేశ్వరుం డగు రామునిం గాంచె నని దీనిసారాంశము. చంద్రుఁడు గురుయుక్తుఁ డయ్యె ననుట, గురు వుచ్ఛయం దుండె ననుట యను నీకారణద్వయమునఁ బునర్వసూనక్షత్ర చతుర్థపాద మని తెలియఁదగు. బుధుఁడు వృషభరాశియం దున్న ట్లూహించుట సమంజసము. వృషభరాశి యందు బుధుఁ డుండినఁగాని యాయుర్దాయము పూర్ణాతిశయము గాదని భావము. ఇట్టి గ్రహసంపత్తిగల కర్కాటకలగ్నమున భగవంతుఁ డవతరించెను.

శు	ర	బు	
	రాశిచక్రమ్		ల చగు
కు			
		శ	

సూర్యుఁడు మేషరాశియం దుండఁగాఁ జైత్రశుక్ల నవమియందుఁ బునర్వసూనక్షత్ర ముండునా? యనుట విచారింపఁదగినది. అది పొసఁగదు. సూర్యుఁడు మీనమం దుండఁగాఁ బునర్వసూనక్షత్రము చైత్రశుక్ల నవమియందు వచ్చునే కాని మేషమం దుండఁగా రాదు. ఇప్పటిసిద్ధాంతములను బట్టి యీయాక్షేపము సుసంగతము. అట్లైన వాల్మీకి యసంగతమగు నీవిషయ మేలాగు చెప్పెను? అను ప్రశ్నము రాకమానునా? వ్యాఖ్యానకర్త లీవిషయమును విమర్శింపఁబూనలేదు. కారణ మేమో తెలియదు. ఈవిషయ మంత ముఖ్యమైనది కాదని వారి భావమై యుండునను నూహ జనించును. వారి కీవిషయము తెలియ దనుట యజ్ఞానము.

అసంగతమగు నీవిషయమును సమర్థించు టెట్లు? ఊరక జారవిడుచుట న్యాయమా? అన విమర్శించుటయే మేలు ప్రారంభస్థానమునకుఁ జలనము గలదని యిటీవల నఁగా శాలివాహనశకమున నాల్గువందలు కాఁగా గుఱుతించిరి. అయనగతి యని దానికిఁ బేరు పెట్టిరి. శా॥ శ. ४०४ అని కొందఱు, ४२० అని కొందఱు, ४४४ అని గణేశదైవజ్ఞులు తమభావముల వెల్లడించిరి. తదాదిగా అయనమని సంక్రమణమని రెండుభాగములుగా సూర్యరాశిప్రవేశమును విభజించిరి. ఇట్లు చేయక తప్పకపోయెను. ఎంతకాలమునకు ముందో యది జరిగెను. దానిని బ్రకృతహేతువులంబట్టి యూహించిరి. సూక్ష్మమతులుగాన భాస్కరాదు లొకరీతి సిద్ధాంతము చేసిరి. ఎంతకాలము క్రిందటనో ప్రారంభస్థానము గతిమంతమయ్యెనని యెఱింగి వేఱుగ మార్పు వీలులేక తదాదిగా అయనమని సంక్రమణమని రెండు పేరులం బెట్టిరి. ఈరెండును ముఖ్యకాలములే యనిరి. తరువాతిధర్మశాస్త్రకర్తలు గూడఁ దదనుసారముగాఁ గర్మాచరణకాలములను దత్ఫలములను దెల్పిరి. కాలమాధవీయమునందు, వృద్ధవసిష్ఠః

"అయనే కోటిపుణ్యం చ సహస్రం విషువే ఫలమ్,
షడశీత్యాం సహస్రం తు ఫలం విష్ణుపదేషు చ." ఇతి

"మేషాదిసంక్రాంతయో యస్మిన్ దినే భవంతి. తతః ప్రాక్పశ్చాద్వా తాత్కాలికదృగ్గణితాగతసంఖ్యాకదినే మేషాయనం వృషభాయన మిత్యేవం తత్తత్సంక్రాంతినామాంకిత మయనం భవతి. తస్మిన్నయనే స్నానాదిపుణ్య మాహ జాబాలిః 'సంక్రాంతిషు యథా కాల స్తదీయే ష్వయనే తథా, అయనే వింశతిః పూర్వా మకరే వింశతిః పరా' ఇతి. మకరవ్యతిరిక్తైకాదశసంక్రాంతిసంబంధిష్వయనేషు తత్సంక్రాంతివ త్పుణ్యకాలో ఉపగంతవ్యః. మకరే సంక్రాంతిసంబంధి న్యయనే తత్సంక్రాంతివైలక్షణ్యం, తథా మకరాయనే ప్రాచీనా వింశతిఘటికాః - మకరసంక్రాంతౌ తు పాశ్చాత్యా వింశతిఘటికాః పుణ్యాః. ఏతేన దృగ్గణితా గత మయనం సిద్ధాంతగణితా గతా సంక్రాంతి శ్చేతి పృథ క్పుణ్యకాలా వర్థా త్సిద్ధౌ.

ఇట్లయనసంక్రాంతులకు వేఱువేఱు పుణ్యకాలములు చెప్పఁబడినవి. ప్రాచీనస్మృతులయం దీభేదము కానరాదు. కావున నీభేదము రమారమి పదు

నాల్గువందలసంవత్సరములనుండి కల్గినది. తత్పూర్వ మీభేదము గుఱుతింపఁబడ లేదని విస్పష్ట మగును.

మేషతులాయనప్రవేశదినములందే యహోరాత్రప్రమాణము సమముగా నుండును. మేషతులాసంక్రమణదినములందు నహోరాత్రప్రమాణము సమముగ నుండ వీలులేదు. కాఁబట్టి అయనమే ప్రధానమని తెలియఁదగు. దానియందలి భేదము కనుఁగొనఁబడక చాలకాలము జరగెను. కనిపెట్టినప్పటినుండియు రెండును గర్మాచరణయోగ్యములని సిద్ధాంతీకరింపఁబడినవి. కావున రామావతారసమయమునం దయనమే ప్రధానమని లెక్కించినచో నీభేదము రాదు. మీనసంక్రమణానంతరము తొమ్మిదిదినములకుఁ బైన పదునొకండుదినముల లోఁగా మేషాయన మగును. ఆరీతి మన మాలోచించినచో మేషాయనముతర్వాతఁ జైత్రశుక్లనవమి పునర్వసూనక్షత్రముతోఁ గూడఁగలదు.

వేదాంగజ్యోతిషమునందు గ్రహగతులు లోనగునవి యిప్పటిసిద్ధాంతములలో నున్నట్లు లేవు. అహోరాత్రప్రమాణాదు లిప్పటివానికంటెఁ జాలవ్యత్యయముగా నున్నట్లు చెప్పఁబడినవి. వీని నన్నింటిని బరిశీలించినచో రామావతారసమయమునఁ జెప్పఁబడిన గ్రహస్థితి తప్పు గాదనియు నది తప్పనుటయే తప్పనియుఁ దేటపడును. ఋతువులు పంచసంఖ్యగ నుండెను. అవి యిపు డాఱుగ లెక్కింపఁబడుచున్నవి. అనఁగా హేమంతము రెండుభాగములుగాఁ జేసి శిశిరర్తువను పేరిడిరని కొందఱందురు. ఏది యెట్లున్నను త్రేతాయుగమునకు నిప్పటికిని మార్పులు గ్రహచారమునఁ జాలఁ గల్గినవి కాఁబట్టి యిప్పటిస్థితిని బురస్కరించుకొని యప్పటిస్థితి తప్పనుట యంత సమంజసము గాదని నాభావము.

కొందఱు రామాయణమహిమము నెన్నియో పద్ధతులుగాఁ గొనియాడుదురు. ఈరామాయణమే సాంఖ్యమనియు నిదే యోగమనియు నిదియే వేదాంతమనియు నెన్నియో రీతులఁ దోఁచినట్లు తలతోఁకలేనిచందముగా ఘోషింతురు. వాని నెల్ల నిట వెల్లడించుట యుక్తముకాదు పరమపవిత్రకావ్య మనుటచేతనే దానిమహిమము వెల్లడియగును. ఇదియే సకలశాస్త్రము లనుటకన్న వెఱ్ఱితనము వేఱుగ నుండదు. భక్తిమైఁ బారాయణముచేసిన శ్రీరామచంద్రకరుణచే సఫలమనోరథుఁ డగుననుట నిర్వివాదాంశము. సకలాపదలు తొలఁగుననుట ఫలస్తుతియే. తొలంగవా యన్న ప్రశ్నము రావచ్చును. రామాయణపారాయణముచేత సకలాపదలు తొలంగినచో "ప్రారబ్ధ మనుభోక్తవ్యమ్" అను న్యాయ మేటఁగలియును. సకలపాపములు భస్మములగునన్న విశ్వాసము గలిగియుండినచో నామనుష్యుఁడు మఱిపాపములు జేయఁడు. పాపములను జేయుచు రామాయణపారాయణము చేయుచుండినఁ నవి నశించుననన్న విశ్వాసముగల భక్తుల కిది ఫలము నీయఁజాలదు. నిర్మలమనస్సు గలిగి నిష్కపటభక్తి యొప్పార శ్రీరామమూర్తిని

ధ్యానించి తచ్చరితమును పారాయణమును జేసినచో నతఁడు భగవత్కరుణా పాత్రుఁ డగుననుట యీఫలస్తుతుల సారాంశ మనుటకన్న నతిశయముగఁ జెప్ప వీలుపడదు. "సకలవేదములు రామాయణమునుండి పుట్టును" అను వాదము సరసమనీషులకు రుచించునదికాదు. వేదపారాయణఫలము నిచ్చు నన్నచో నావాక్యము గ్రాహ్యము. భక్తజనసురతరు వగు హరి రామరూపమున నవతరించుటచే నామహామహుని దివ్యచరిత్రము పరమపావనము కాదని యేపుణ్యజనుఁ డనఁ గలఁడు? అన్నచో నాతఁడు పుణ్యజనుఁడే యనఁదగు.

సుందరకాండము రామాయణమునఁ బ్రధానత్వమును బడయుట కనేకకారణములు గలవు. హనుమ సీతాసందర్శనముచేఁ గృతకృత్యుఁ డయ్యెను గాన నాకాండమును పారాయణముచేసిన నట్లే కృతకృత్యు లగుదు రని కొందఱిభావము. అది నిశ్చయమే. హనుమంతునంతటి భక్తునకుఁ గృతకృత్యత గల్గుటలో లోప ముండదనియే నాభావము. అట్టిభక్తుఁడు కాకున్న యథాశక్తి న్యాయమే శరణము. చాలమంది యాపత్సమయముల దానినే పారాయణము చేయుదురు. ఇతరకాండము లట్టివి కావని కాదు. అది యుత్తమోత్తమ మని వారిభావము. కారణము పై నుదాహృతమే. శ్రీరామజననసత్కథాభూషితమగు బాలకాండ మట్టిది కాదా? యని ప్రశ్నింపరాదు. గతానుగతికన్యాయము మఱుపునకు రాఁ గూడదు. హనుమన్మంత్రములలో సుందరహనుమన్మంత్రము గలదు. ఆమంత్రము హనుమన్మంత్రములలోఁ బ్రధానము. ఆమంత్రము నుపాసించుచుఁ దత్ప్రాగుప చిహ్నమగు నాసుందరకాండమును పారాయణము చేసినచో శీఘ్రఫలప్రద మని పెద్దలభావము. మంత్రమును వదలి కాండమును పారాయణము చేయుచున్నారు. భక్తి గలిగినచో నాహనుమంతుఁడే శ్రీరామచంద్రునానతి సకలపురుషార్థముల నీఁజాలును.

ఈరామాయణమును గుఱించినగాథ యొకటి కలదు. అది రామాయణ వ్యాఖ్యాతలచేఁ జెప్పఁబడలేదు. గాని యొకచో వ్రాయఁబడియున్నది. అది ముఖ్య మని యిట వ్రాయుచున్నాఁడను.

భక్తుఁ డొకఁడు కుటుంబపోషణక్షేపమున శ్రీమద్రామాయణమునే పురాణము చెప్పుచు జీవించుచుండెను. ఆతఁ డొకతఱి సంసారబాధ లధికముగా మనస్సును బాధింపఁగా వేసరి రామాయణము నెత్తుకొని కిష్కింధకుం బోయి యందుఁ దుంగభద్రానదీపరిసరమునఁ జక్రతీర్థముచెంతనున్న శ్రీరామాలయమునఁ గూరుచుండి పురాణము చెప్పుచుండె నఁట. వానరము లన్నియు వచ్చి యాపరిసరతరువులపైఁ గూరుచుండి వినుచుండె నఁట. పట్టాభిషేకము రే పనఁగా నాఁ డాభక్తుఁడు రామచంద్రా! రేపు పట్టాభిషేకము కావలయు. నాయొద్ద నేమియు లేదు. ఏమి చేయుదును? అంతయు నీభారమని మనవిచేసి కన్నీరు నించుచుం జని యాచుట్టు

నున్న పల్లియులకుం బోయి పదార్థములను నైవేద్యమునకుఁగా సంపాదించి తెచ్చె నఁట. ఉదయ మాభక్తుఁ డచ్చటికి వచ్చుసరికిఁ బచ్చనియాఁకులతో దేవాలయ మలంకృతమై కన్నులపండువుగా నుండెనఁట ఆభక్తుఁ డానందపరవశుండై తెచ్చిన పదార్థముల వండి భగవంతునకు సమర్పించి పట్టాభిషేకసర్గము చదివి పురాణము చెప్పె నఁట. ఆసర్గము పూర్తియగునప్పటికి వానరము లన్నియుఁ జెట్లకొమ్మల నుండి దిగి వచ్చి యాయనపైఁ బాషాణముల వైచి పోయె నఁట. ఇదియేమి గ్రహ చారమో యని యాయన రాముని నేకాగ్రమనస్సునఁ బ్రార్థించి తిరిగి చూడఁగా నాపాషాణము లన్నియు బంగారుముద్దలై కన్పడియె నఁట. ఆభక్తుఁ డాయద్భుత మును గొనియాడుచు రామమహిమమును వేనోళ్లఁ బొగడుచుం బోయె నఁట.

ఇట్టిగాథలు పెక్కులు గలవు. వాని నన్నింటిని వ్రాయుట కవకాశము లేక వదలితి. రామమహిమమును దెలుపునంతటి పాండిత్యమును నాకు భగవంతుఁ డీయ లేదని విచారించుచున్నాఁడను ఇంక నీచర్చ మాని రామాయణమును జదివి శ్రీరా మమూర్తి యుపదేశించినట్లు తెలియఁగఁదగు నొకటి రెం డుదాహరణములఁ జూపెద.

"దేశే దేశే కళత్రాణి దేశే దేశే చ బాంధవాః,
తం తు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః." (యు. ౧౦౨. స. ౧౨. శ్లో.)

లక్ష్మణుఁడు రావణుశక్తిచే మూర్ఛిల్లఁగా వగచుచు రామమూర్తి వచించినవాక్య మిది. రాముని భ్రాతృవాత్సల్య మెంతయుఁ గొనియాడఁదగినదనుట యంతప్రశస్త వాక్యము కాదు. శ్రీరామమూర్తి యిట్లుపదేశించె నన్నవాక్యమే ప్రశస్తతమ ము ఇదియే నేర్చుకొనఁదగినది. సోదరవాత్సల్యముగలవాఁడే మనుష్యుఁ డన్న నీతి నీరూపమున భగవంతుఁ డుపదేశించెను. సోదరుని వైరినిగా భావించుట రాక్షస కృత్యమని పరమపురుషుఁడు నొక్కి చెప్పెను. సోదరునికన్న నెక్కుడగు బంధువే లేఁడని యొత్తి చెప్పెను. భార్యను బురస్కరించి సోదరుల విడనాడుట మిగుల నన్యాయ మనునీతి యిటనుండి గ్రహింపఁదగు. ఇట్టి నీతు లెన్నియో రామాయ ణమునుండి చూపవచ్చును.

"కన్యాపితృత్వం దుఃఖం హి సర్వేషాం మానకాంక్షిణామ్." (ఉ. ౯. స. ౯. శ్లో.)
కన్యకుం దండ్రియౌట నిక్కముగ దుఃఖ
కరము మర్యాదఁ గాంక్షించుపురుషులకును.

సుమాలి తనపుత్రికయగు కైకసినిగూర్చి చెప్పిన శ్లోక మిది. ఈయది యీకాల మునందేకాక యాకాలమందు ననఁగా రామజననమునకన్నఁ బూర్వమే యను భవసిద్ధమైనట్లు కనుపట్టు.

ఇట్టి విషయముల నెత్తి చూపఁ బూనినచో రామాయణమంతయు నెత్తి వ్రాసిన ట్లగును. కాన మానితి. నావంటి యల్పమతి కాపని శక్యమైనదియుఁ గాదు. మహాత్ములాపనికిం బూని నామనోరథము లగుడుదుగాక.

❧ భాషాంతరీకరణవిషయము. ☙

ఇఁక దీని గుఱించి నాలుగుమాటలు వ్రాసి యీవిషయమును ముగించెదను. రామాయణమును బలువు రాంధ్రీకరించిరి. భాస్కరకవితల్లజుఁడు తొలుత రామాయణమును దెనిఁగించెను. కథాభాగమును గ్రహించి స్వేచ్ఛగా వ్రాసెను. ఆవల రంగనాథాదులు క్రొత్తకథలు చేర్చియు వర్ణనాంశములను దోఁచినట్లు వ్రాసియు రామాయణమును బూర్తిచేసి "ధన్యాస్మః" యని సంతసించిరి. వారి భావము రామాయణకథ యందఱకుఁ దెలుపుటయే యని కనఁబడును. రంగనాథరామాయణమునందు కాలనేమివృత్తాంతము సులోచనాసహగమనము లోనగుకథలు క్రొత్తగాఁ జేర్పఁబడినవి. పంపాసరోవరవర్ణనము లోనగుఘట్టముల యందించుకంతయు మూల మనుసరింపఁబడక యిష్టానుసారము కల్పనలు కల్పింపఁబడినవి. అయ్యలరాజు రామభద్రకవి మొల్ల లోనగువారీపద్ధతినే యవలంబించిరి. ఈగ్రంథములద్వారా రామాయణపవిత్రచరిత్రము లోకులకు విస్పష్టమైనది.

శ్రీగోపీనాథము వేంకటకవివరేణ్యులు యథామూలముగాఁ దెనిఁగింప నారంభించినవారిలో మొదటివారని నాయెఱింగినంతవఱకుఁ దెలుపఁగలను. వారిగ్రంథము నేఁ జదువలేదు. అందందుఁ బదిపద్యములు చదివితిని. మూలార్థము వదలకుండఁ దెనిఁగించినట్లగపడియెను. అది భారతాదులం బోలి పద్యగద్యాత్మకముగా నలరారెడు. దానిం జదివి లోకులు చాలమంది సంతోషించిరి. శ్రీ వేంకటగిరి సంస్థానకవీశ్వరులై వారు పెక్కుగ్రంథముల రచించిరి. వీరు రామాయణమున నాఱుకాండములను మాత్రమే రచించిరి. ఉత్తరకాండమును వదలిరి. కారణ మేమో.

ఆవల శ్రీవావిలికొలను సుబ్బారావుగారు యథామూలముగా దెనిఁగించిరి. నిర్వచనముగా వ్రాయుటయే వారిభావమైనట్లు కనుపట్టు దానినింగూడ నేఁ జదువలేదు. నాలుగైదుపద్యముల నెందైనఁ జదివియుందు నేమో. వీరుత్తరకాండమునుగూడఁ దెనిఁగించి సఫలమనోరథులైరి. వీ రొంటిమిట్ట శ్రీరామభద్రుని యాస్థానవిద్వద్భక్తులు. శ్రీరామమూర్తియే వీరిని బిలుపించుకొని తమయాస్థానమున నుంచుకొని రను కింవదంతి కలదు.

నేనును రామాయణమును మిత్రప్రేరణముననే రచించితి. శ్రీరామమూర్తి కరుణ నాయందుఁ గలదు గదా యనియే నానమ్మకము. రామమూర్తియాజ్ఞఁ గొని యీకావ్యరత్నమును దెనిఁగింపఁ బూనలేదు. మ॥రా॥శ్రీ వావిళ్ళ. వేంకటేశ్వరశాస్త్రులుగారు తొలుదొలుత నన్నుఁ బ్రోత్సహించిరి. ఈసంగతి గ్రంథమునందే వ్రాసితి. ఆవల మ॥రా॥శ్రీ అల్లముపాటి పోలిరెడ్డిగారు నాయూహను దెలిసికొని మిగులఁ బ్రోత్సహించిరి వీరు నెల్లూరుజిల్లా ఆత్మకూరుతాలూకా మంగుపల్లెవాస్తవ్యులు. నాశ్రేయస్సును గోరి బ్రహ్మాండపురాణముద్రణమునకు సర్వవిధ

ముల సాయముం జేసిరి. ఈరామాయణమునకు మూఁడువేలరూప్యము లిప్పింతు మని వాగ్దానమును జేసి యారీతిగాఁ దమబంధువులు మిత్త్రులు నగువారలతోఁ జెప్పి వాక్కు ను సూనృతనిమగ్నముగా నొనరించిరి. వారిపేరు లన్నియు గ్రంథము ననే యగపడును. ఈప్రయత్నమునకు వారింగలిసి నిర్వహించినవారు మ॥రా॥శ్రీ అల్లంపాటి పెంచెలురెడ్డిగారును,గునిసెట్టి రోశయ్యశ్రేష్ఠిగారును, బొల్లు రామయ్య శ్రేష్ఠిగారును లోనగువారు. వారినామము లన్నియు గ్రంథోద్ధారకులు లోనగువారి చరిత్రమునఁ గననగు. మ॥రా॥శ్రీ వావిళ్ళ. వేంకటేశ్వరశాస్త్రులుగారు ముద్రణ ప్రయత్నమున సర్వవిధములఁ దోడ్పడిరి. నే ద్రవ్య మిచ్చిన నీయకున్నను గార్య మును నిలుపక సాగింతునని వాగ్దాన మొనర్చి దానిని నెఱవేర్చిరి.

రామాయణము నెందఱో వ్రాసియుండ మరల నీప్రయత్న మేల? అని ప్రశ్న మొకటి కలదు దానికి నుత్తరముగా నాలుగుమాటలు వ్రాయఁదలఁచితిని. సావధానముగా నాభావముం బరిశీలించి పండితమహాశయులు మన్నింతురుగాక.

రామాయణమునకు భక్తులు పెక్కుమంది వ్యాఖ్యలు చేసిరి. ఏల? వాల్మీకి ముని రామాయణమును రచించి యిట్టి మహోపకారమును జేసిరని యందఱికిఁ దెలుపుటయే వారిభావము. మూలమున కివి యర్థము, ఈశ్లోక మీవిషయమును దెలుపును అని వారు వెల్లడించిరి. శ్రీరాముఁడు లోకరితో నొకరు సంభాషించు తఱి నీయుద్దేశ్యము మనస్సునం దుంచుకొని యీమాట చెప్పిరని సందర్భశుద్ధి నెఱింగించిరి. భక్తిని బోధించు నీశ్లోకమని తెల్పిరి. ఈభావమున నీతఁ డీకార్య మును జేసెనని సప్రమాణముగా సయుక్తికముగా వ్యాఖ్య చేసిరి. విశేషార్థము లివి యని తేటపఱచిరి. ఎన్నియో యపూర్వవిషయములను సామాన్యదృష్టికి గోచరింపనివానిని బోధించి మహోపకార మొనరించిరి. వారివ్యాఖ్యలచేతనే శ్రీమద్రామాయణ మింత విఖ్యాతినొందెను గాని లేకున్న నేమూలనో పడి యుండును. కావున వా రేయర్థమును దెల్పిరో యాయర్థమును విస్పష్టముగా నాకుం దెలిసినంతవఱకుఁ దెలుపుటకే నాయీప్రయత్నము. కవిత్వగర్వముచేతఁ గాదు. పూర్వకవులలో నే నెవ్వరిపాదధూళికిని సముఁడను గాను. పాండిత్య మేవిషయ మందును లేదు. అట్టి నే నిట్టిపనికిం బూని యెట్లు నెఱవేర్చితినో యీక్రిందిమా టలద్వారా మహాశయులకుఁ దెలుపుకొనుచున్నాను. ఇం దధికపాఠశ్లోకములఁ దెనిఁగించుతఱిఁ గుండలీకరణ మొనరించితి.

✥ బాలకాండము. ✥

దేవతలు విష్ణుమూర్తితోఁ దమకష్టములం దెలుపుకొనుతఱి

"రాజ్ఞో దశరథస్య త్వ మయోధ్యాధిపతేః ప్రభోః,
ధర్మజ్ఞస్య వదాన్యస్య మహర్షిసమతేజసః.
తస్య భార్యాసు తిసృషు హ్రీశ్రీకీర్త్యుపమాసు చ,
విష్ణో! పుత్త్రత్వ మాగచ్ఛ కృత్వాత్మానం చతుర్విధమ్." (౧౫. స. ౧౯. శ్లో.)

సీ. సకలధర్మజ్ఞుఁ డై ♦ సమధికదాతృత్వగుణముల నలరారి ♦ ప్రణుతిఁ గాంచి
మునివర్యసమతేజ♦మునఁ దేజరిల్లుచు నయ్యయోధ్యకుఁ బ్రభు ♦ వై యొసంగి
దశరథుఁ డనుపేరఁ ♦ దనరురాజునకు హ్రీ శ్రీ కీర్తు లనుపేరఁ ♦ జెల్వుఁ గాంచు
దక్షకన్యకలతోఁ ♦ దలఁప సామ్యముఁ జెప్పఁ జాలిన ముప్పురు ♦ సాధ్వు లొప్ప
తే. వార, లవ్వారలందు నో♦వారిజాక్ష!, నినుఁ జతుర్భాగములుచేసి ♦ నీవె రావ
ణుని దదాత్మజగంధర్వ♦లను లవణునిఁ, బొలియఁజేయఁగఁ బుత్రత్వ♦మును వహింపు.

అని తెనుఁగు.

'హ్రీశ్రీకీర్తయో దక్షకన్యా స్తా ఉపమా యాసాం తా స్తథా, చాతుర్విధ్యవిధానం రావణ రావణి లవణ గంధర్వ వినాశాయ.'

అని గోవిందరాజులు.

'చాతుర్విధ్యవిధానం రావణేంద్రజి ల్లవణ గంధర్వవధాదీనాం దేవకార్యాణాంసద్భావాత్.'

అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి.

హ్రీశ్రీకీర్తులను కన్యకలు ముప్పురు దక్షునికుమారిత లని తెల్పుటయు, నాల్గుభాగములుగా నిను నొనరించుకొని యవతరింపుమా, అనుచోట రావణు నింద్రజిత్తును లవణ గంధర్వులను వధించుటకొఱ కని వ్రాయుటయు ముఖ్యములు. లవణగంధర్వ లని వ్యాఖ్య యుండఁగా గంధర్వ లవణుల నని పద్యమున వ్రాయుట రాముఁడు రావణుని, లక్ష్మణుఁడు రావణాత్మజుఁడగు నింద్రజిత్తును, భరతుఁడు గంధర్వుని, శత్రుఘ్నుఁడు లవణుని జంపి రను క్రమమును దెలియఁజేయుటకును, రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులను క్రమము ననుసరించియు నని తెలియందగు. ఇంతియకాని పద్యము కుదురక చేసిన యుపబంధమని మహాశయు లూహింపరని నావిశ్వాసము.

ఇందు వ్యాఖ్యాతలు హ్రీ శ్రీ కీర్తులు దక్షకన్యక లని తెలుపకున్నచో, నాల్గువిధములుగ విభజించి యనుచో రావణాదులను సంహరించుటకై యని బోధింపకున్నచో వీ రెవరని, ఇ దెందుల కని సందేహము లుదయింపక పోవు. వానిని వారు తీర్చిరి. ఆవిషయమునే యిందుఁ జేర్చితిని. మఱియు

"న చ పుత్రకృతస్నేహం కర్తు మర్హసి పార్థివ,
అహం తే ప్రతిజానామి హతౌ తౌ విద్ధి రాక్షసౌ.
అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమమ్." (౧౩౫. శ్లో.)
"వసిష్ఠోఽపి మహాతేజా యే చేమే తపసి స్థితాః." (౨౦ స. ౧౮. శ్లో.)

'నేతి. పుత్రకృతం స్నేహం పుత్రత్వేన కృతం స్నేహం కర్తుం నార్హసి'

అని తీర్థులు. దీనితరువాతిశ్లోకమునకు

'రామస్య పరబ్రహ్మత్వం సూచయ న్నాహ.'

అని గోవిందరాజులు వ్రాసిరి. ఆవ్యాఖ్యను, ఈయవతారిక ననుసరించిరే

చ. నరవర! గోముఖం బెఱిఁగి ♦ నాఁడు కుమారుఁ డటంచు స్నేహవి
స్ఫురణము నొందఁబోకు, దను ♦ సూనులఁ జంపఁగఁ జాలునంచు నే
నరసి ప్రతిజ్ఞ చేసెద ర ♦ ణావనిలో హతులైనయట్టు ల
య్యిరువుర నిశ్చయింపు మిది ♦ యొట్టు లెఱింగితి నన్నఁ జెప్పెదన్.

అను నీపద్యము వ్రాయఁబడినది. అవతారికయర్థమును జేర్చినచో రసపుష్టి తగ్గక మానదు.

“అహం వేద్మి” అను శ్లోకమునకు

‘అహం బహుగురూపాసనేన లబ్ధజ్ఞానః యద్వా యోగబలసాక్షాత్కృతపరాపరతత్త్వయాథాత్మ్యః.’

అని గోవిందరాజు లనేకభంగుల వ్యాఖ్య వ్రాసిరి. నేను దెలియుదు ననఁగాఁ బెక్కుమంది గురువుల సేవించి విజ్ఞానము గలిగి మోక్షమార్గమును గనఁజాలు తపోనియమములను బూనిన నేనని తెలుపకున్నఁ జప్పిడిగా నుండును. కాఁబట్టి యర్థపుష్టి నిచ్చు నీవ్యాఖ్యానసారమునే గ్రహించి

సీ. పెక్కండ్రు గురుల సే ♦ వించి జ్ఞానము నంది యపవర్గమును బొందు ♦ నట్టి కృత్య
ములఁ జేసి మునినయి ♦ వెలయు నే నీరాము సత్యపరాక్రమ ♦ శాలి యనుచు
మఱి మహాత్ముం డని ♦ గుఱుతింపఁ జాలుదు నేనె కాదు వసిష్ఠ ♦ మౌనిపతియు
నెఱుఁగంగఁ జాలు మ ♦ హితతేజుఁ డాటచే...... ....

అని తెలిఁగించితిని. ‘అహమ్’ అనుదానికిఁ బెక్కండ్రుగురువుల సేవించి యని యర్థము వ్యాఖ్యాతలు చెప్పిరి. కాని వాల్మీకిభావ మేమో యెవరికిఁ దెలియునన్న ప్రశ్న మసంగతము. అట్లన్నచో నింక వాల్మీకియే వచ్చి నాయర్థ మిది చూఁడీ యని తలంచినపు డెల్ల నందఱకు నర్థము చెప్పవలసివచ్చును.

“మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః,
యత్క్రౌంచమిథునా దేక మవధీః కామమోహితమ్.” (౨ స ౧౫ శ్లో)

క. వినుమా నిషాద క్రౌంచమి, థునమున నీ వేటి కొకఁడు ♦ దునిమితో కామం
బున మోహము నొందుచుఁ గడుఁ, దనరఁగ నిలఁగనుమ శాశ్వ ♦ తముగ ప్రతిష్ఠన్.

ఇటుఁ బెంచి పెద్దపద్యముగా వ్రాయ వీలుకాదు కాన నట్లే వ్రాయఁబడినది.

అయోధ్యాకాండము.

“ఏత న్మే ప్రియ మాఖ్యాతుః కిం వా భూయః కరోమి తే. (౭. స. ౩౪. శ్లో.)
రామే వా భరతే వాహం విశేషం నోపలక్షయే” (౩౪౫. శ్లో.)

చ. మనమున కింపుఁబెంపఁ దగు ♦ మాటను జెప్పిన నీకు నేమి యి
య్యనుగలదాన; నీసవతి ♦ యాత్మజుపై నిటు ప్రీతి యేలకో
యని యెదవేమొ? రాఘవుని ♦ యందును నాసుతునందు భేదముల్
గనుఁగొనఁ జాల నిద్దఱును ♦ గాదిలిపుత్రులె నాకుఁ గావునన్.

కైక మంథరకు నుత్తరము చెప్పుచున్నది. మంథరా! రామచంద్రునకుఁ బట్టాభిషేకమహోత్సవ మనుసువార్తఁ జెప్పితివి. నీకు దీనికిఁగా నే నే మీయఁగలదాన. అని పలికి నాకు రామభరతులలో భేద మేమియుఁ గానరాకున్నదనియె. గోవిందరాజులు—

"నను సపత్నీపుత్రే కథం నైతాదృశీ ప్రీతి రిత్యత ఆహ."

అని యవతారిక వ్రాసిరి. ఈయవతారికభావము తెనుఁగునఁ జేర్చిన నెంతరసపుష్టి కనఁబడుచున్నదో పరికింపుఁడు. మంథరకు సవతిపుత్త్రుఁడగు రామునియందేల యిట్టి ప్రీతియను దుర్భావము గలదు. దానిం బోఁగొట్టఁదగునను భావము నూహించి యనునర్థ మెంత సరసముగ నున్నదో పాఠకు లూహింతురుగాక. ఇట్టి వ్యాఖ్యాతలయభిప్రాయము చేర్చుట వాల్మీకిభావము కాదిదనవచ్చునా?

ఇట్టి తావులసంబంధమును గల్పించుభావము తెనుఁగునఁ జేర్చితి. "రామం దశరథం విద్ధి" యను మొదలగుశ్లోకములఁ దెనిఁగించునపు డాయర్థముల నెఱుంగు రీతి క్రింద వ్రాయఁబడినది. కావున వాని నెల్ల నిట వ్రాయ లేదు.

ఆరణ్యకాండము.

"తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహం,
బభూవ హృష్టా వైదేహీ భర్తారం పరిషస్వజే." (30. స. 39 శ్లో.)

ఈశ్లోకమునకు సీసమాలిక వ్రాయఁబడినది. ఏల యనఁగా మూలమునం దున్న తచ్ఛబ్దమునకు సీత యెన్ని యెన్ని విధములుగా నూహించియుండునో యన్నిరీతుల వ్యాఖ్యాతలు దానియర్థమును దేటపఱిచిరి. ఆయర్థముల సారమును దెనిఁగింపకున్న నది తెలుఁగే కాదేమో యని తత్సారము నిటఁ జేర్చితి. ఇన్నియర్థములు వాల్మీకి యూహించి యుండునా? యని కొందఱు ప్రశ్నింతురు. ఊహించి యుండఁగూడదా? యనునదియే దానికిం దగునుత్తరము. వాల్మీకిభావ మిది కావచ్చును గాకపోవచ్చు ననువారు కొందఱు గలరు. వాల్మీకిభావ మిది యని చెప్పువారే లోకమున నుండరే యనునదియే వారికి సమాధానము.

సుందరకాండము.

"దదర్శ చంద్రం స హరిప్రవీరః పోప్లూయమానం సరసీవ హంసమ్."(౨. స. ౫౮. శ్లో)

తే. సరసునం జనుచున్నట్టి ♦ సన్మరాళ, మట్లు వనచరకుంజరుం ♦ డమలశశిని
గాంచి లంకఁ బ్రవేశించి ♦ కార్యసరణిఁ, దీర్ప మది నెంచె; రామభ♦క్తిని జెలంగి.

ఇందు నాల్గవపాదమున నున్న "రామభ♦క్తిని జెలంగి" అనునది ప్రకృతార్థమును బోధించును గాన నెక్కువగఁ జేర్పఁబడినది.

"న వీరసేనాగణశో చ్యవంతి న వజ్ర మాదాయ విశాలసారమ్,

న మారుత స్యాస్య గతేః ప్రమాణం న చాగ్నికల్పః కరణేన హంతుమ్.''

(రా. స. ౧౨. శ్లో.)

సీ. పరునిమర్దింపుమా; ♦ సురపతినిజయించినట్టి వీరా! విను ♦ మాతఁ డొకఁడె
శత్రుబలౌఘంబు ♦ సమయించు చున్వాఁడు కనుక నాతనిపయిఁ ♦ జనుతరుణము
వందు సైన్యములు స♦హాయము చేయంగఁ జాలవు; మఱి యల్ప♦సారమైన
వజ్రముఁ గొని కపి♦వరుపైకిఁ బోవుము వాయువుకంటె జ♦వంబుమిన్న

తే. గాఁగ నాతని కుండును ♦ గాధవహ్ని, కల్పుఁడగుఁ గాన ముష్ట్యాది♦కములఁ జంప
నలవి గాకుండు; నేఁ జెప్పి♦నట్టి విషయ,ముననె చక్కఁగఁ బరికించి ♦ పనిని దీర్పు.

అనునది పై శ్లోకమునకుఁ దెనుఁగు. శ్లోకమునకు వ్యాఖ్యాతలే యర్థమును వ్రాయకున్నచో నెట్లుగా నర్థము చెప్పుదురో 'ఎవరికి వారే యమునాతీరే' యున్నట్లగును. కాన వ్యాఖ్యాతల యభిప్రాయము ననుసరించినఁ గాని మూలార్థ మిది యని తేలదు. ఆయర్థసారమే యీనాభాషాంతరీకరణమని గ్రహింపందగు

ఇంక నుదాహరణములం జూపి యుపోద్ఘాతమును బెద్దది చేయఁదలంపను. ఎందెందు వ్యాఖ్యానాభిప్రాయము చేర్పఁబడినదో, ఎందెందుసమానార్థకవిశేషణద్వితయము కనఁబడునో, ఎందెం దవతారికభావము కూర్పఁబడినదో, ఎందెందు మూలార్థమును బోషించుపొంటె నెక్కువగ వ్రాయఁబడినదో, ఎందెందు సందర్భోచితవ్యాఖ్యానోదాహృతగాథలు వ్రాయఁబడినవో యాయాయితావుల "ఇదమిత్థ" మ్మని తేటపడుటకై క్రింద వ్రాసితిని. పాఠకక్లేశములఁ దొలఁగించుటకే యట్లు వ్రాసితిని. గాని గ్రంథము పెద్దదిగాఁ గనఁబడవలయునని కాదు.

భాషాంతరీకరణమున మూలార్థమును వ్యాఖ్యానకర్తలు వ్రాసినదంతయుఁ జేర్పరాదనియు దానఁ బెక్కుకీడులు మూఁడుననియు వాల్మీకి యుచితజ్ఞుఁడు కాఁడని తేలుననియు లోనగు ప్రశ్నముల నొనరించువారి కందందు నాభావ మిది యని తేటపడునట్లు వ్రాయఁబడియే యున్నయది. దాని నిట వివరింపఁబూనను.

వేఁడినీరు పోసిన నిండ్లు కాలిపోవునని భయంపడునట్లు మూలార్థమును దేటపఱిచిన వ్యాఖ్యాత లుచితజ్ఞులు కారను సంశయ మొందుట యంతగా సమంజసము కాదు. వాల్మీకివంటి మహాకవిశిరోమణి యంత యాలోచన లేనివాఁడును గాఁడు. వ్యాఖ్యానకర్తలభావము వాల్మీకిది కాకపోవచ్చునను శంక నొంద నవసరము లేదు. వాల్మీకి యుచితజ్ఞుఁడే. వ్యాఖ్యాతలు రసికులే. శంక నొందువారికే యీకష్టములు గలిగినవి.

ఈకావ్యమునకు మహోపాధ్యాయాదిబిరుదాంచితులయిన బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారే ఆంధ్రశ్రీమద్రామాయణమని పేరిడిరి. కృతిపతి శ్రీరామచంద్రమూర్తియే యని నాకు హిత ముపదేశించిరి. ఈపద్ధతిని రచించిన బాగని హెచ్చరించిరి. రెండు మూఁడు స్థలముల నాపద్యముల విని హర్షించిరి. "రామం దశరథం విద్ధి" యను శ్లోకమునకు నే వ్రాసిపంపిన కందమును గాంచి పరమానందము నొందితి మిది బాగున్నదని లిఖించిరి. సర్వవిధముల నన్నాశీర్వదించి శంకావిరహితునిం గావించిరి.

కృతజ్ఞత.

గ్రంథరచనకుం బ్రోత్సహించి యుభయ మొసంగిన, ఆంధ్రగ్రంథోద్ధారకులు భాషాభిమానులు దానజితకర్ణులు కరుణానీరధులు నగు మ॥ రా॥ శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారికిని, రామాయణాంధ్రీకరణమునకుఁ బాండవులకు శ్రీ కృష్ణమూర్తివలె సాయపడి శక్తికిమించినసాయము స్వహస్త పరహస్తరూపమున నొనరించిన సద్వృత్తులు దేవతాభక్తులు ఆశ్రితపోషకులు నగు మ॥ రా॥ శ్రీ అల్లముపాటి పోలిరెడ్డిగారికిని, ద్రవ్యవిషయమున నేలోపము లున్నను సాయమొనరింతుమని నాభీతిం బాపిన పరోపకారతత్పరులు పరమాస్తికులునగు మ॥ రా॥ శ్రీ గునిసెట్టి రోశయ్యశ్రేష్ఠి, అల్లంపాటి పెంచెలరెడ్డి, బొల్లు రామయ్యశ్రేష్ఠి ప్రభృతులకును, అచ్చుప్రతిని వ్రాసియిచ్చి యోపికమెయి మరలం బఠించి నా కుపకృతి నొనరించిననామిత్రులగు బ్ర॥ శ్రీ కావ్యతీర్థ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, కావ్యతీర్థ జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారికిని నాకృతజ్ఞతం దెలుపుకొనుచున్నాఁడను.

ప్రార్థన.

కార్యము నాదృష్టికిఁ గడుంగడుం బెద్దది. పాండిత్యమో చాల తక్కువ. ముద్రణ మారంభించుతఱినే సరిచూచుట. ఇట్లగుటం జేసి పెక్కుతావుల యతిప్రాసాదిదోషము లుండవచ్చు. ఉండవచ్చునను సంశయ మేల? ఉండకతప్పదు. ఇఁక వ్యాకరణదోషముల లెక్కింప శక్యము కాదేమో. ఇన్ని తప్పులుగా వ్రాయకున్న నేమనిమాత్రము ప్రశ్నింపరని నమ్మెదను. భక్తి నొండె, ప్రతిష్ఠఁ గోరి యొండె ఎట్లో రచించితి. ఇది తప్పు. దీని నిట్లు సవరించిన బాగని తెలిపెడు సత్పురుషుల పాదారవిందముల శిరసావహించెద. గురువులని సంభావించెద. ఒక్కతావున నుత్తరకాండమున నాహ్వమని పడినది. ఆహ్వశబ్దము స్త్రీలింగమని యొఱుంగుదును. ఎట్లో పడినది. క్షమింతురుగాక.

"కిం వా ప్రార్థనయా పరోపకృతిషు స్వాభావిక స్తద్గుణః"

అన్న సూక్తి గట్టిగా వల్లించితి.

శ్లో. నిందతు నందతు వాస న్నసూయు రనసూయు రత్ర కిం తేన,
యత్స్నానసగమునార్థై వేదం మమ తు పాథేయమ్.

అను సద్వాక్యమును మఱువలేదు. పండితకవుల కింతకంటె నెక్కువ విన్నవింప నక్కఱలేదు. ఇందలి తప్పు లన్నియు రెండవసారి ముద్రించు నదృష్టము నాకు సజ్జనులయాశీఃప్రభావమునఁ గల్గినచో సవరించుకొందును. శ్రీరామచంద్రకరుణయు గురువరేణ్యుల యాశీర్వాదములు, పండితకవుల యాదృతియు నాయందుండుఁగాక యని నమ్ముచున్నాను.

ఇట్లు విన్నవించు సజ్జనపాదసేవకుఁడు,
జనమంచి శేషాద్రిశర్మ.

విషయసూచిక.

విషయము.		పుట.
ఇష్టదేవతాస్తుతి	...	1
గురుస్తుతి	...	3
సంస్కృతకవిస్తుతి	...	4
ఆంధ్రకవిస్తుతి	...	,,
రామాయణ ప్రశంస	...	8
కృతికర్తృవంశము	...	10
కృతి సమర్పణము (షష్ఠ్యంతములు)	...	12
బాలకాండము.		
కథాప్రారంభము	...	1
బ్రహ్మ వాల్మీకికిఁ బ్రత్యక్షమగుట	...	9
శ్రీరామాయణవిషయ సంగ్రహము	...	14
రామాయణకథాసంగ్రహము	...	,,
కుశలవులు రామాయణమును బాడుట	...	18
రామాయణ కథా ప్రారంభము	...	22
అయోధ్యాపురవర్ణనము	...	,,
దశరథుని రాజ్యపాలనము	...	24
మంత్రిప్రముఖ వర్ణనము	...	28
దశరథుఁడు పుత్రకామేష్టిఁ జేయఁ బ్రయత్నించుట	...	30
ఋశ్యశృంగుని చరిత్రము	...	33
వేశ్యలు ఋశ్యశృంగుని దోడ్కొనివచ్చుట	...	35
దశరథుఁడు ఋశ్యశృంగుని దోడ్కొనివచ్చుట	...	38
దశరథుఁడు యజ్ఞము సేయఁబూనుట	...	41
అశ్వమేధ యాగసంభారములఁ గూర్చుట	...	43
దశరథుం డశ్వమేధము చేయుట	...	46
దేవతలు బ్రహ్మతో సంభాషించుట	...	53
దేవతలు భగవంతునితో రావణుని క్రూరకృత్యములను జెప్పుట	...	55
దేవతలు ప్రార్థింప విష్ణువు మనుష్యావతారమెత్తుట కొడంబడుట	...	57
దశరథునకుఁ బ్రాజాపత్యపురుషుఁడు పాయసము నిచ్చుట	...	58
దేవతలయంశముల వానరాదులు పుట్టుట	...	61
శ్రీమద్రామచంద్రావతారఘట్టము	...	64
దశరథునికడకు విశ్వామిత్రుఁడు వచ్చుట	...	68
రాముని దనతోఁగూడఁ బంపుమని విశ్వామిత్రుఁడు దశరథు నడుగుట	...	71

విషయము.		పుట.
విశ్వామిత్రునివెంట రాముని బంపుటకు దశరథుఁడు చింతించుట	...	73
వసిష్ఠుఁడు విశ్వామిత్రునిమహిమ రాజునకుఁ జెప్పుట	...	77
రామలక్ష్మణులు విశ్వామిత్రునివెంట నరుగుట	...	79
విశ్వామిత్రుఁడు రామునకు బలాబలలను విద్యల నిచ్చుట	...	80
అంగదేశవృత్తాంతము రామలక్ష్మణులకు విశ్వామిత్రుఁడు చెప్పుట	...	82
మలయ కరూశదేశవృత్తాంతము	...	84
తాటకావృత్తాంతము	...	87
మారీచుఁడు శాపమువలన రాక్షసుఁ డగుట	...	88
తాటకావధ	...	89
రామునకు విశ్వామిత్రుఁడు దివ్యాస్త్రము లిచ్చుట	...	93
ఉపసంహారముల రామున కుపదేశించుట	...	95
వామనమూర్తి చరితము	...	97
రామాదులు సిద్ధాశ్రమమును జేరుట	...	100
రాముఁడు మారీచాది రాక్షసుల జయించుట	...	,,
విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులం దోడ్కొని మిథిలకుఁ బ్రయాణము సేయుట	...	102
కుశ కుశనాభులవృత్తాంతము	...	105
బ్రహ్మదత్తుని చరిత్రము	...	107
విశ్వామిత్ర కౌశికీనదుల వృత్తాంతము	...	110
గంగాపార్వతుల జన్మవృత్తాంతము	...	112
పార్వతి వృత్తాంతము	...	114
కుమారస్వామి జననము	...	116
సగరచక్రవర్తి చరిత్రము	...	119
సగరుని యజ్ఞాశ్వము నింద్రుఁ డపహరించుట	...	121
సగరపుత్రులు కపిలునిచేఁ జచ్చుట	...	123
యజ్ఞాశ్వము నంశుమంతుఁడు తెచ్చుట	...	126
భగీరథుఁడు గంగకై తపంబొనర్చుట	...	128
గంగావతరణము	...	130
బ్రహ్మ భగీరథునికడకు వచ్చుట	...	134
విశాలాపుర వృత్తాంతము	...	136
పాలసముద్రమును మథించుట	...	137
ధన్వంతరి పుట్టుట	...	138
పుత్రశోకాతురయైన దితి తపంబుచేయుట	...	140
సప్తమరుత్తుల చరిత్రము	...	142
అహల్యావృత్తాంతము	...	144
రాముఁ డహల్యకు శాపవిముక్తి ననుగ్రహించుట	...	147

విషయము.		పుట,
రామాదులు మిథిలఁ జేరుట	...	149
కౌశికుఁడు రామలక్ష్మణులవృత్తాంతము జనకునకుం దెల్పుట	...	151
విశ్వామిత్రచరిత్రము	...	152
కామధేనువు నిమ్మని విశ్వామిత్రుఁడు వసిష్ఠు నడుగుట	...	157
కామధేనువు విశ్వామిత్రుబలంబులఁ దునుమాడుట	...	159
విశ్వామిత్రుఁడు తపంబున కరుగుట	...	162
విశ్వామిత్రుఁడు రాజర్షి యగుట	...	166
వసిష్ఠపుత్రులు త్రిశంకుని నిరాకరించుట	...	168
త్రిశంకునిమిత్తము విశ్వామిత్రుఁడు యజ్ఞప్రయత్నము చేయుట	...	171
త్రిశంకువుకొఱకు విశ్వామిత్రుఁడు స్వర్గమును నిర్మించుట	...	174
శునశ్శేఫు నంబరీషుఁడు పశువుగాఁ గొనుట	...	177
విశ్వామిత్రుఁడు మహర్షి యగుట	...	181
మేనక విశ్వామిత్రుకడకు వచ్చుట	...	182
విశ్వామిత్రుఁడు రంభను శపించుట	...	184
విశ్వామిత్రుఁడు బ్రహ్మర్షి యగు విధము	...	186
శివధనుః ప్రభావమును జనకుఁడు చెప్పుట	...	190
రామచంద్రుఁడు శివునివిల్లు విఱుచుట	...	192
జనకభూపతి యయోధ్యకు దూతలఁ బంపుట	...	195
దశరథుఁడు మిథిలాపురికిం బోవుట	...	197
ఇక్ష్వాకువంశక్రమమును వసిష్ఠుఁడు జనకునికిఁ జెప్పుట	...	199
జనకుఁడు వసిష్ఠునితోఁ దనవంశక్రమమును జెప్పుట	...	203
దశరథుఁడు గోదానాదులు చేయుట	...	205
సీతాకళ్యాణము	...	207
దశరథాదు లయోధ్యకుఁ బోవుట	...	211
పరశురామ సందర్శనము	...	212
శ్రీరాముని పరశురాముఁడు తిరస్కరించుట	...	213
పరశురాముని గర్వభంగము	...	217
దశరథాదు లయోధ్య కరుగుట	...	219

అయోధ్యాకాండము.

రామగుణ వర్ణనము	...	226
దశరథుఁడు ప్రజలతో రామాభిషేకవిషయమును ముచ్చటించుట	...	232
పట్టాభిషేకమునకు వలయువస్తువులం గూర్చుట	...	239
దశరథుఁడు రాము నభిషేకమునకుఁ బ్రోత్సాహపఱచుట	...	245
వసిష్ఠుఁడు రాము నుపవాసముండుమని చెప్పుట	...	249

విషయము.		పుట.
రామపట్టాభిషేకప్రయత్నము	...	252
కైకను మంథర దుర్బోధనము చేయుట	...	255
మంథర కైకను దుర్బోధనము చేయుట	...	260
కైకేయి మంథరమాటలకు లోఁబడుట	...	265
దశరథుఁడు కైకేయిని జూడవచ్చుట	...	272
కైకేయి దశరథుని వరము లడుగుట	...	276
కైకమాటలకు దశరథుఁడు శోకించుట	...	279
దశరథుఁడు పరితాపమునొంది శోకించుట	...	293
రాజు రాము నడవికిం బంప నిశ్చయించుట	...	296
పట్టాభిషేక సంభారవర్ణనము	...	303
సుమంత్రప్రేరితుఁడై శ్రీరాముఁడు తండ్రికడకు వచ్చుట	...	308
రాముఁడు తండ్రియొద్దకు వచ్చుట	...	314
కైక రామునితోఁ దనయభిప్రాయమును జెప్పుట	...	317
కైకతో రాముఁ డడవికిఁ బోయెదనని చెప్పుట	...	321
కౌసల్యతో నడవికిఁ బోయెదనని రాముఁడు చెప్పుట	...	326
కౌసల్యను సౌమిత్రి యూఱడించుట	...	333
లక్ష్మణునిరోషమును రాముఁడు పోఁగొట్టుట	...	341
దైవబలముకన్నఁ బురుషకారమే ప్రబలమని లక్ష్మణుఁడు చెప్పుట	...	346
రాముఁ డడవులకుఁ బోవఁ గౌసల్య యంగీకరించుట	...	351
కౌసల్య శ్రీరాముని దీవించుట	...	356
రాముఁడు సీతకడకు వనగమనముఁ జెప్పఁబోవుట	...	360
అడవికి రావలదనఁగా సీత కోపమొందుట	...	364
సీతకు రాముఁడు వనవాసకష్టములఁ జెప్పుట	...	367
సీత భర్తతో నడవులకు రాక తప్పవని నొక్కి చెప్పుట	...	370
సీత రాము నాక్షేపించుట	...	373
రాముఁడు వనములకు రావలదని లక్ష్మణునకుం జెప్పుట	...	379
రాముఁడు దానములు చేయుట	...	383
సీతాలక్ష్మణులం దోడ్కొని పోవ ననుజ్ఞ వేఁడ రాముఁడు తండ్రికడకుఁ బోవుట	...	387
రాముఁడు మరలఁ దండ్రికడ సెలవు పుచ్చుకొనుట	...	390
సుమంత్రుఁడు కైకను నిందించుట	...	397
దశరథుఁడు రాముని సపరివారముగా నడవికిఁ బంపఁ దలంపఁ గైక కూడదనుట	...	400
సిద్ధార్థుఁడు కైకకు నీతిఁ జెప్పుట	...	402
రామాదులు కైక యిచ్చిన నారచీరలు ధరించుట	...	404
దశరథుఁడు సీతకు నారచీరలు వలదని కైకను వేఁడుట.	...	408
రాముని వనగమనమునకు దశరథుఁ డనుమతించుట; సుమంత్రుఁడు రథమును దెచ్చుట	...	410

విషయము.		పుట.
రాముఁడు వనవాసమునకుఁ బ్రయాణమగుట	...	415
రాముని వనగమనమునకై యంతఃపురస్త్రీలు శోకించుట	...	422
దశరథునివిలాపము	...	424
కౌసల్య విలపించుట	...	428
కౌసల్యను సుమిత్ర యూఱడించుట	...	431
రాముఁడు తనవెంటవచ్చు పౌరుల నూఱడించుట	...	434
రాముఁడు తమసానదియొడ్డున విశ్రమించుట	...	438
పౌరులు రామునిం గానక యయోధ్యకు మరలిపోవుట	...	441
రామునిగూర్చి పౌరులు దుఃఖించుట	...	443
వేదశ్రుతి, గోమతు లనునదుల రాముఁడు దాఁటుట	...	446
రాముఁడు గంగాతీరముఁ జేరుట	...	448
గుహుఁడు లక్ష్మణునితో సంభాషించుట	...	454
రాముఁడు గంగను దాఁటఁ బ్రయత్నించుట	...	457
సుమంత్రునికిం జెప్పఁదగు సందేశముల రాముండు చెప్పుట	...	458
రాముఁడు పరితపించుచు లక్ష్మణుని నింటికిఁ బొమ్మనుట	...	466
రాముఁడు భరద్వాజాశ్రమమున కరుగుట	...	471
చిత్రకూటాశ్రమగమనము, యమునానదిని దాఁటుట	...	475
రామాదులు వాల్మీకియాశ్రమమునకుం బోవుట	...	479
సుమంత్రుఁ డయోధ్యఁ జేరుట	...	483
రామునివార్తల సుమంత్రుఁడు దశరథునకుఁ జెప్పుట	...	486
సుమంత్రుఁ డయోధ్యాపురజనులచింత రాజునకుం జెప్పుట	...	491
కౌసల్య శోకింపఁగా సుమంత్రుఁ డూఱడించుట	...	495
రామవనవాసమును గూర్చి కౌసల్య భర్తతోఁ జెప్పి దుఃఖించుట	...	498
దశరథుఁడు మూర్ఛపోవుట	...	501
కౌసల్య భర్త నూఱడించి మన్నింపుమని వేఁడుకొనుట	...	502
రాజు కౌసల్యతోఁ దాను మున్ను మునికుమారునిం బ్రమాదంబునం జంపినవార్తఁ జెప్పుట		504
దశరథుఁడు రామునిం దలఁచుకొనుచు మృతినొందుట	...	510
రాజపత్నులు దశరథుమృతికై విలపించుట	...	518
కౌసల్య విలపించుట	...	521
రాజపత్నుల విలాపము	...	523
మార్కండేయులు వసిష్ఠునితో నరాజకమును జెప్పి వేఁడుట	...	525
భరతునిఁ దోడ్కొనివచ్చుటకై వసిష్ఠుని దూతలం బంపుట	...	528
భరతుఁడు తనదుస్స్వప్నమును మిత్రులతోఁ జెప్పుట	...	531
భరతుఁ డయోధ్యకుఁ బ్రయాణమగుట	...	533
భరతుఁ డయోధ్యఁ జేరి తండ్రియింటికిఁ బోవుట	...	536
కైక భరతునితో జరగిన వృత్తాంతముం జెప్పి రాజ్యమును బూనుమనుట	...	540

విషయము.		పుట.
భరతుఁడు కైక నాక్షేపించుట	...	545
భరతుఁడు కైకను నిందించుట	...	549
భరతశత్రుఘ్నులు కౌసల్యను జూడఁబోవుట	...	552
భరతుఁడు శపథములు చేయుట	...	554
భరతుఁడు తండ్రికి సంస్కారము చేయుట	...	559
భరతుఁడు శ్రాద్ధములఁ జేయుట	...	561
వసిష్ఠుఁడు భరతునికి బోధించుట	...	563
శత్రుఘ్నుఁడు మంథరను శిక్షించుట	...	,,
భరతుఁడు రామునియొద్దకుఁబోవ మార్గములు చక్కఁజేయ నాజ్ఞాపించుట	...	566
వనమార్గమును జక్కఁబఱచుట	...	568
భరతుఁడు శోకించుట	...	570
భరతుఁడు పౌరులతోఁగూడి రామునికడకుఁ బ్రయాణమగుట	...	572
భరతుఁడు పయనమయి పోయి గంగాతీరంబు చేరుట	...	576
గుహుఁడు భరతుని సత్కరించుట	...	579
భరతుని గుహుఁ డూఱడించుట	...	581
గుహుఁడు భరతునకు రామవిషయకవృత్తాంతములఁ జెప్పుట	...	583
రాముఁడు జలము లాహారముగా గారచెట్టు క్రిందఁబండుకొనినవృత్తాంతము గుహుఁడు చెప్పుట.		586
సీతయాభరణములలోని బంగరుపొడి గారచెట్టు క్రింద రాలియుండుటకు భరతుఁడు శోకించుట.		588
భరతుఁడు భరద్వాజాశ్రమమున కేగుట	...	592
భరతుఁడు భరద్వాజునితో మాట్లాడుట	...	595
భరద్వాజముని భరతాదుల కాతిథ్య మొసఁగుట	...	597
భరతుఁడు చిత్రకూటమునకుఁ బ్రయాణము చేయుట	...	606
భరతుఁడు చిత్రకూటప్రాంతవనమును బ్రవేశించుట	...	610
రాముఁడు పర్వతశృంగారమును సీతకుం జెప్పుట	...	613
రాముఁడు సీత నుపలాలించుట	...	616
అడవిమృగములు భయపడి పాఱుటంజూచి రాముఁడు తత్కారణమును లక్ష్మణుని జూడుమనుట.		618
రాముఁడు లక్ష్మణునికోపమును శాంతినొందించుట	...	621
భరతశత్రుఘ్నులు గుహాదులును రామాశ్రమమును వెదకుట	...	624
భరతుఁడు గుహాదులతోఁ బోయి శ్రీరామునిఁజేరుట	...	626
రాముఁడు భరతునిఁ గుశలప్రశ్నముచేయుచు రాజనీతి బోధించుట	...	631
రామునకు భరతుఁడు తండ్రిమృతి నెఱింగించుట	...	641
రాముఁడు తండ్రికై శోకించి తర్పణ మొనర్చుట	...	643
కౌసల్యాదులు రాముని దగ్గఱకు వచ్చుట	...	647
భరతుఁడు రాజ్యముఁ గైకొనుమని రాముని వేఁడుట	...	650
తండ్రియాజ్ఞ శ్రేష్ఠమని రాముఁడు చెప్పుట	...	652

విషయము.		పుట.
రాముని రాజ్యమును గ్రహింపుమని మరల భరతుఁడు ప్రార్థించుట	...	653
రాముని భరతుఁడు మరల యుక్తియుక్తముగఁ బ్రార్థించుచు మాటలాడుట	...	658
భరతుఁడు దశరథుఁడు కామమోహితుఁడని నిందింపఁగా రాముఁడు కాఁడనిచెప్పుట.		662
చార్వాకమతము నవలంబించి జాబాలి రాముని రాజ్యముచేయుమని చెప్పుట	...	664
జాబాలిమతమును నిరాకరించి రాముఁడు వైదికమతమును స్థిరపఱచుట	...	667
వసిష్ఠుఁడు రామునికోపమును దీర్చి హితముపదేశించి రాజ్యముఁ గొనుమని చెప్పుట	...	671
వసిష్ఠుఁడు గురుమతమును విడనాడరాదని రామునకుఁ జెప్పుట	...	674
రాముఁడు గురువుమాటకంటెఁ దండ్రిమాటయే శ్రేష్ఠమని చెప్పుట	...	675
భరతునకు సమాధానముచెప్పి రాముఁ డయోధ్యకుఁ బంపుట	...	678
భరతుఁ డయోధ్యఁ జేరుట	...	682
భరతుఁ డయోధ్యనుజూచి శోకించుట	...	684
భరతుఁడు నందిగ్రామమున రామపాదుకలఁ బురస్కరించుకొని రాజ్యమును బాలింపఁబూనుట.		687
శ్రీరాముఁడు చిత్రకూటమును విడిచి వేఱొకయాశ్రమమున కరుగుట	...	689
రాముఁ డత్రిముని యాశ్రమముఁ జేరుట	...	692
సీత యనసూయతోఁ బాతివ్రత్యధర్మములఁగూర్చి ముచ్చటించుట	...	694
రాముఁ డత్రియాశ్రమమునుండి దండకారణ్యమునకుం బోవుట	...	700

శ్రీరస్తు.

ఆంధ్ర

శ్రీమద్రామాయణము

ఇష్టదేవతాస్తుతి.

సపరివారకృతిపతిస్తుతి.

మాన్యంబు కృపాకరంబు విమల♦శ్రేయఃప్రదానంబు సు
త్రామాదీశ్వరపూజితంబు శ్రుతిసం♦తానైకవేద్యంబు ని
త్యామోదప్రద మోంకృతిస్థిరపదా♦యత్తంబునై పొల్చు శ్రీ
రామబ్రహ్మముఁ గొల్తు నన్వహము భ♦ద్రప్రాప్తికై భక్తిచేన్. 1

మ. కనకచ్ఛాయ తగన్ మనోజ్ఞతరమై ♦ గాంగేయరూపస్రగా
[1]లిని జెన్నొందుచుఁ జంద్రశీతలత బా♦లిన్ మించఁగా దివ్యకాం
తిని జెన్నారుచు హాటకాఘమయమై ♦ దీపించురూపంబుతోఁ
గననౌ లక్ష్మిసమాఖ్య సీతఁ దలఁతుం ♦ గాంతాళి సిద్ధింపఁగన్. 2

సీ. పావకాననమున ♦ భక్తులకాంక్షల వెలయించి యామ్నాయ♦వినుతిఁ గాంచి
[2]క్షీరసాగరజనిఁ ♦ జిత్రంబుగా నొంది కనకమయాంగవి♦ఖ్యాతిఁ జెంది
శ్రీబీజసంయుక్త♦సిద్ధమంత్రస్థయై మించి మహోన్నతి ♦ మేళగించి
నిత్యపుష్టాహ్వయ ♦ నిర్మలకీర్తిని దనరారి యోగిచి♦త్తములఁ జేరి
తే. ధర్మసరసీరుహాంతర♦వసతిఁ జెలఁగి, నిర్మలాత్ములసహవాస♦నియతి మెలఁగి
యాశ్రితాళికి సురతరు♦వై యొసంగు,లక్ష్మి మా కిచ్చు నిత్యక♦ల్యాణములను.

మ. ధర నవతార మెత్తి ఖల♦దైత్యుల మ్రందఁగఁ జేసి ధర్మమున్
[3]స్థిరతరమై చెలంగునటు ♦ చేయఁగ లక్ష్మివిభుండు పూన న
త్తరుణమునందు నొంటిగను ♦ దాను వసించుట కష్టమంచు సో
దరుఁడయి లక్ష్మణాఖ్యఁ గని ♦ తద్దయుఁ గొల్చు ననంతు నెన్నదన్. 4

---

1 శ్రీసూక్తప్రథమఋక్ప్రతిపాదితశ్రీదేవీరూప మిటఁ జెప్పఁబడినది. 2 శ్రీసూక్తప్రతిపాదితసమష్టిరూప మిట ననువదింపఁబడియె. 3 శ్రీరామావతారము విష్ణ్వవతారసర్వస్వభూతమను మతము నిది దెలుపును.

క. నరుఁడయి విష్ణువు పుట్టఁగ, భరతుఁడు శత్రుఘ్నుఁ డనఁగఁ ♦ బరఁగి నిరతిఁ ద
చ్చరణయుగంబును గొల్చెడు, దరచక్రములన్ సతంబు ♦ దలఁచెద భక్తిన్. 5

చ. జనిఁ గనినంతనే రవిని ♦ సత్ఫలమంచును మ్రింగఁబోయె నే
ఘనుఁ డవలీల నంబునిధిఁ ♦ గ్రన్నన దాఁటె మహాత్ముఁ డెవ్వఁ డో
య్యన గిరిఁ దెచ్చి లక్ష్మణుని ♦ నాదృతిమై బ్రదికించె నెవ్వఁ డా
యనిలజు రామభక్తుని గృ♦పాకరునిన్ హనుమంతుఁ గొల్చెదన్. 6

శివ స్తుతి.

చ. అనుపమచంద్రరేఖ విమ♦లాభరణంబయి మౌళి నొప్పఁ జ
క్కనిమణిభోగిహారములు ♦ కమ్రతరాంగమునం జెలంగ వే
దనికరసంస్తుతిం గనుచు ♦ దైవము తా నయి భక్తవారమున్
ఘనకృప నేలు శంకరు జ♦గత్పతిఁ గొల్చెద నిష్టసిద్ధికై. 7

పర దేవీ స్తుతి.

సీ. [1]తనదివ్యమహిమంబుఁ♦గనలేక మానులు విస్మయంబున వేద♦వితతిఁ బొగడఁ
దనమహత్తరశక్తి♦తత్త్వమెఱుంగలే కమరులు నీవె ది♦క్కనుచు వేఁడఁ
దనవైభవము నెన్నఁ ♦ దరముగాక రమాసరస్వతుల్ వరచామ♦రముల వీవఁ
దనవిక్రమం బింత ♦ యని యెఱుంగకహరిశతధృతిప్రముఖులు♦సతముగొలువ
తే. జగములకుఁ దల్లి శ్రీదేవి ♦ సర్వశక్తి, యనుచు సిద్ధులు భక్తిచేఁ♦దను నుతింప
వెలయు శంకరురాణి ని♦స్తులఘృణాఢ్యఁ, గొలుతుశివకామసుందరి♦లలితభక్తి.

చ. జగముల సృష్టిచేయ సుఖ♦సంపద వానిని బెంప నొక్కటం
[2]దగ నడఁపం ద్రిమూర్తులను ♦ దా వెలయించి విరాట్టుఁ గూడి సొం
పుగ విధివిష్ణుశంకరులు ♦ పూని యొనర్చెడు కృత్య మెంతొ ప్రీ
తిఁ గనుచుఁ జెన్నుమీఱు పర♦దేవి మహేశ్వరి నన్నుఁ బ్రోవుతన్. 9

మ. కలఁడే యొక్కఁడు నీకృపంగనక లో♦కంబందు వర్ధిల్ల ని
[3]స్తులశక్తిం దగు నావిరాట్పురుషుఁడే ♦ శుంభద్భవచ్ఛక్తిచేఁ
జలనంబుం గను లేకయున్న నొకటన్ ♦ స్థాణుత్వముం బొందఁడే
లలితా! యిట్టి నినున్ సదా దలఁచెదన్ ♦ లక్ష్యంబుగా నాత్మలోన్. 10

---

1 సర్వతంత్రప్రతిపాదిత శ్రీపరమేశ్వరీస్వరూప మిటఁ జెప్పఁబడినది. 2 సకలామ్నాయప్రోక్తమయి, యనాదియయి, సకలజగత్కారణత్వవిలసితమయిన యాదిశక్తిస్వరూప మిటఁ బ్రతిపాదితమని యెఱుంగనగు. 3 శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యప్రతిపాదితానాదిత్వవిభాసురలలితారూప మిటఁ బ్రతిపాదితమని గ్రహింపవలయు.

బ్రహ్మ స్తుతి.

చ. ఉరువదనాంబుజాతముల♦నుండి శ్రుతుల్ వెడలంగ వానిను
స్థిరవరభావముం దలఁచి ♦ దేవమునుల్ కృతకృత్యులై నిరం
తరము మహత్త్వముం గనఁగఁ ♦ దాని జగంబుల కెల్లఁ గర్తయై
పరమకృపాబ్ధియై యలరు ♦ బ్రహ్మ చిరాయు వొసంగి ప్రోవుతన్. 11

వాగ్వాదినీ స్తుతి.

సీ. వాఙ్మన్మథపరాఖ్య♦వర్ణంబు లేదేవి దివ్యమంత్రాకృతిఁ ♦ దెలుపుచుండు
[1]శ్రుత్యాగమౌఘముల్ ♦సొంపుగ నేయంబభవ్యమహత్త్వంబుఁ♦బలుకుచుండుఁ
దుంబురునారదా♦దులు భక్తి నేతల్లి వాగ్వైభవంబును ♦ బాడుచుండు
రమరులు సిద్ధసా♦ధ్యాదు లేజనయిత్రి కరుణైకదృష్టికై ♦ కాచియుండు
తే. రట్టి లోకైకపూజిత ♦ యబ్జభవుని, రాణి బంభరసమనీల♦వేణి వాణి
సరసపావనకవిత నొ♦సంగి నన్నుఁ, గరుణ చెలువారుచుండంగఁ♦గాచుఁగాత.

గణపతి స్తుతి.

మ. ప్రత్యూహాచలతీక్ష్ణవజ్రనిభు భా♦స్వద్దంతివక్త్రున్ ముని
స్తుత్యప్రాభవు దేవతార్చితపదా♦బ్జుం గాంక్షితార్థప్రదున్
నిత్యోద్భాసితతేజునిన్ గణపతిన్ ♦ నృత్యద్ద్విరేఫౌఘసం
యుత్యుత్తేజితగండభాగు మహానీ♦యుం గొల్తు నిష్టాప్తికై. 13

గురు స్తుతి.

క. కరుణాకరునిన్ రాజ్ఞీ, వరకులపాథోధిచంద్రు ♦ బహువిధశాస్త్రో
త్కరపారంగతు యజ్వను, నరసింహాహ్వయుని సుకవి♦నాథుని గొలుతున్. 14

సీ. తనశిష్యులకు విద్య ♦ ననువుగ నేర్పుటే కృత్యంబుగా మది ♦ నెన్నుఘనుని
శాస్త్రౌఘచర్చ య♦జస్రము చేయుటే ధన్యంబటం చెంచు ♦ తత్త్వవేత్తఁ
బరులకు నుపకృతిఁ ♦ బాటించుచుంటయే పుణ్యంబటం చెంచు ♦ పూతచిత్తు
నంబికాంఘ్ర్యంబుజ♦ధ్యానం బొనర్చుటే పరమార్థమని యెంచు♦పండితేంద్రుఁ
తే. గరణరత్నాదిసద్గ్రంథ♦కర్త నన్ను, వేదచతుర్విదుని జేసి ♦ వెలసినట్టి
రమ్యతోపల్లివేంకట♦రామదైవ,విదుని గురువర్యుఁ బ్రార్థింతు ♦ మది సతంబు. 15

---

1 సర్వతంత్రప్రతిపాదితవాగ్వాదినీమంత్రరూప మిటఁ గనఁబఱుపఁబడినది.

సంస్కృతకవిస్తుతి.

సీ. ఆదిఁ గవిత్వంబు ♦ నవతరింపఁగఁ జేసినట్టి వాల్మీకిసం♦యమిని గొలిచి
శ్రుతుల విభాగించి ♦ శుభపురాణంబుల నొనరించినట్టి వ్యా♦సుని నుతించి
నీవె నేనని కాళి ♦ నెమ్మిఁ బల్కించిన కాళిదాసుని సాధు♦కవిని బొగడి
సురుచిరసత్పద♦స్ఫూర్తికవిత్వంబుఁ జక్కఁ జెప్పిన దండి ♦ సత్కరించి
తే. కాళిదయఁ గన్న భవభూతి♦కవిని దలఁచి, భాషనంతయుఁ గ్రక్కిస♦బాణు నెన్ని
కల్పనానల్పుఁడైనమా♦ఘుకవి నెంచి, యితరసంస్కృతకవులను♦ నెలమిఁ గొలుతు.

ఆంధ్రకవిస్తుతి.

చ. సరసపదార్థసంయుతిని ♦ జక్కఁగ భారత మాంధ్రభాష న
వ్వరుస రచింప రుచ్యమయి ♦ భాసిలునో యటు నిర్ణయించి యా
దరమున మూఁడుపర్వములు ♦ తత్క్రియ మొప్ప రచించి వ్యాకృతిన్
ధర వెలయించినట్టి కవి♦తల్లజు నన్నయభట్టుఁ గొల్చెదన్. 17

చ. తెనుఁగున నిట్టిదే కవిత ♦ తీర్చినయట్లుగ నుండునంచుఁ జ
క్కనిగతి శిష్టభారతముఁ ♦ గమ్రపదంబులఁ గూర్చి యజ్వయై
తనవరకీర్తిచంద్రుని స♦దా వెలయింగను జేసినట్టి తి
క్కనకవిధాత నామది న♦ఖండతరప్రతిభున్ స్మరించెదన్. 18

చ. ఇరువురుసత్కవుల్ వెలసి ♦ రీతఁడు మూఁడవవాఁ డటంచుఁ దన్
వరమతులెన్నఁగాఁ గృతుల ♦ బాగుగఁ గూరిచి భారతంబునన్
వరకవి చేయ శిష్టమగు♦భాగముఁ దెన్గొనరించి కీర్తిని
ద్ధరణిని నిల్పినట్టి కవి♦తల్లజుఁ గొల్చెద శంభుదాసునిన్. 19

మ. మనుజేంద్రార్చితుఁడై మహామహిముఁడై ♦ మంత్రిప్రధానుండునై
ధనభోగంబులఁ బెంపుమీఱి కవిసం♦తానేంద్రుఁడై శైవుఁడై
ఘనకీర్తిప్రతిభాభిరాముఁడయి ని♦క్కం బీతఁడే యాంధ్రవా
ణిని గాపాడె నటంచు ఖ్యాతిఁ గనువా♦నిం గొల్తు శ్రీనాథునిన్. 20

సీ. తనకవిత్వముఁ గాంచి ♦ ఘనమతుల్ మేల్మేలటంచు నొదలలూఁచి♦యాదరింపఁ
దనసాంద్రభక్తిని ♦ గని సుధీజను లెల్ల నానందసాగర♦మందు మునుఁగఁ
దనదునిర్మోహిత్వ♦మును గని యోగులు తా రభ్యసింపంగఁ ♦ దత్తఱపడఁ
దనదుస్వచ్ఛందజీ♦వనమును గని ధీరు లంద ఱౌరౌర యం ♦ చనుసరింప
తే. సుకవి భక్తుండు సుజ్ఞాని ♦ శుభచరిత్రుఁ
డగుచు భాగవతంబుఁ దె♦న్గుగ నొనర్చి

రొంటిమెట్ట శ్రీరాముని • కొసంగినఘనుఁ
బోతనాహ్వయుఁ దలఁతు నె•ప్పుడు ముదమున. 21

క. హరిహరనాథపదాంబుజ, నిరతమనోబంభరుండు • నృపపూజ్యుఁడునై
పరఁగు కవీశుని నాచన, వరకులజని సోమనాథుఁ • బ్రార్థింతు మదిన్. 22

చ. తనకవితారసాంబుధిని•తాంతనిమగ్నమనస్కుఁడై తనం
తన కవిగండపెండెరము • ధన్యుఁడ నైతి నటంచు సంఘిఁ జ
య్యన నలరించి భూమిపతి • "యాంధ్రలసత్కవితాపితామహా"
యని పొగడంగఁ బెంపలరి•నట్టి మహాత్ముని నెంతుఁ బెద్దనన్. 23

ఉ. ముద్దులు మూట గట్టునటు • మోదమునించు నుడుల్ చెలంగఁ ద
న్బద్దనఁ బోలె భూమిపతి • వేడుకమై నుతిచేయఁగాఁ గృతుల్
తద్దయుఁ బాండితిన్ వెలసి • తా నొనరించి యశంబునన్ దెసల్
దిద్దిన ముక్కుతిమ్మనను • దివ్యకవీంద్రునిఁ బ్రస్తుతించెదన్. 24

సీ. ప్రతిపక్షవిద్వద్ద్వి•రదసింహు నయ్యలరాజాన్వయుని నెన్ని • రామభద్రు
నుకవివతంసుఁడై • శోభిల్లు శ్రీరామరాజభూషణు మదిఁ • బ్రస్తుతించి
యసదృశమహిమచే • నాదిశంకరుని మెప్పించిన ధూర్జటిఁ • బ్రీతిఁ దెలఁచి
రసవార్ధిగఁ గవిత • రంజిల్లఁ జేసిన యలరామలింగని • నభినుతించి
తే. మఱియుమహాత్ములై గ్రంథ•మండలముల, వెలయఁ జేసియశంబును•నిలిపినట్టి
యాంధ్రసత్కవివర్యుల • నాదరింతుఁ, బావనంబయిమత్కృతి•వఱలు కొఱకు.

చ. కృతిపతి నిర్ణయించి కృతి • నొల్లవిధంబులఁ బెంపునొందు నీ
క్షితి నని యాశిషంబు లిడి • శీఘ్రమె రాముకృతిన్ వచింపు మీ
వితమున నంచుఁ బద్ధతుల • వేడుకఁ దెల్పిన సత్కవీంద్రు, స
ద్వ్రతతినుతుం దలంచెదను • వేదము వేంకటరాయశాస్త్రినిన్. 26

ఆ. పూర్వపద్ధతులను • బోనాడ కాంధ్రభాష నిలఁ బెంపుఁ జేయు • సంతసమున
గ్రంథరాజిఁ జేయు•కవిపుంగవుల నెల్లఁ, దలఁతు సాధుమతుల • నెలమిమీఱ.

ఉ. ఎవ్వరికేఁ బ్రమాదమును • నేర్పడియుండును దాని మానియే
యివ్వసుధం జెలంగునరుఁ • డేయెడఁ గన్పడఁ డెన్నిచూడ నే
నెవ్విధిఁ గాను పండితుఁడ • నింకఁ బ్రమాదము లొందకుండునే
యువ్వి పొసంగినం గరుణ • నారసి సత్కవులార! ప్రోవరే. 28

ఉ. భారత మాంధ్రభాషఁ గల • భవ్యకృతీంద్రములందు నాద్యమై
సారపదప్రయోగగణ•సాంద్రముగాఁ గనుపట్టు; నాసుధా

ధారలఁ గ్రోలునట్లు సుప♦దప్రయుతంబగు తద్రసంబునున్
సూరిజనుల్ ముదంబలర ♦ సొంపుగఁ ద్రావుదు రెల్లకాలమున్. 29

తే. భాస్కరుండును శ్రీనాథ♦పండితేంద్రుఁ, డర్థి నొనరించినారు గ్రం♦థాళి శాస్త్ర
విహితమై తగ నవ్వాని ♦ విశ్వసించి, కవిత చెప్పిన ధాత్రిలో ♦ గణన కెక్కు.

ఉ. వారల సత్ప్రయోగముల ♦ భంగిని మీఱఁగ రాదు మీఱినన్
గౌరవ మింత లేదు కల♦కాలము నిందయె కల్గుఁ గావునన్
సారతదుక్తిధోరణుల ♦ చందము నెన్ని కృతుల్ రచించుటే
ధారణి సద్యశంబుఁ గను♦దారి మఱొక్కవిధంబుఁ జెల్లునే?. 31

చ. అని తలపోసి దేవతల ♦ నాత్మఁ దలంచి గురువ్రజంబునున్
మనమున సంస్తుతించి కవి♦మండనులం గొనియాడి వారి గ్రం
థనికరసత్ప్రయోగములఁ ♦ దద్దయుఁ బూనిక సంగ్రహించి చ
క్కనికృతిఁ జేయఁగాఁ దలఁచి ♦ గ్రంథములం దలపోయు చుండఁగన్. 32

సీ. వావిళ్లసద్వంశ♦వరమౌక్తికంబయి వేంకటేశ్వరశాస్త్రి ♦ విశ్వవినుత
విఖ్యాతినిం గాంచి ♦ వెలసెః; దదగ్రజుం డనఘుఁ డనంతనా♦రాయణార్యుఁ
డఖిలశాస్త్రజ్ఞుఁడై ♦ యాది, మహాశూరసంస్థానపండిత♦సత్కృతిఁ గని
మాతృభాషాసేవ ♦ మహితరీతిని జేయు కౌతూహలంబును ♦ గాంచి యాంధ్ర
సద్గ్రంథముద్రణ♦సమధికకృత్యంబు నిర్వహింపఁగఁ బూనె♦నేర్పు మెఱయ;

తే. వేంకటేశ్వరశాస్త్రికి ♦ వినుతవాద,ఖండనోద్దండునకు సయ్యెఁ ♦ గాంత మంగ
మాంబనీతివిభూషణ♦మాయిరువుర, కాత్మజుఁడుగల్గె విద్వదా♦రాధ్యుఁడగుచు.

క. ఘనమతి భాషాద్వయవిదుఁ, డనుకంపానీరరాశి ♦ యాశ్రితసుజనా
వనచతురుఁడు క్షితి వెలసెను, వినుతమహాకీర్తి యగుచు ♦ విబుధేంద్రుండై.

క. తను రామస్వామిసమా,ఖ్యను బిల్వఁగ సూరివినుతుఁ♦డై పరమేశాం
ఘ్రినిహితమతియై చెలఁగెను;, ఘనమతి కాపండితేంద్ర♦గణవినుతునకున్. 35

చ. పతిహితచర్యయే తనకు ♦ భద్రవిభూషణమై చెలంగ ను
న్నతిమతి నర్థిబృందము లు♦నారత మెంతయు వేడ్కరాఁగ నా
దృతిమెయి నన్నదానమున ♦ నేర్పడఁ దన్పుచు సాధుశీలయై
సతి యలరారె భూతదయ ♦ చాలఁగ నొప్పఁగ సద్గుణాఢ్యయై. 36

క. జ్ఞానాంబ యనెడు నాహ్వయ, మూని సతీరత్న మామె ♦ యొప్పి కనియె న
త్సూనుఁ గుమారునిఁ బార్వతి, తా నెలమిం గన్నయట్లు; ♦ తత్తనయుండున్.

చ. తననుగుణప్రసూనము స♦తంబు మనోహరరీతిఁ బొల్చి స
జ్జననుతిఁ గాంచి దిగ్వ్యవతి♦చారుశిరోరుహాభూషణంబుగా
దనరి యతుల్యమై తగువి♦ధంబున నొప్పఁగ నర్థిచాతకా
వనఘనుఁడై మహానుగుణ♦వారమనోహరుఁడై చెలంగుచున్. 38

సీ. వావిళ్లనద్వంశ♦వార్ధిసుధాంశుఁడై భాషాప్రపంచస♦త్పాలనైక
నిరతుఁడై యచ్ఛిన్న♦నియతిసమాదృతి నెసఁగి పండితసత్క♦వీశ్వరాళి
బహువిధంబుల; గౌర♦వంబున నలరించి యానందపరవశుం ♦ డగుచు వెలయు
వేంకటేశ్వరశాస్త్రి ♦ వేడుక నొకనాఁడు తనపంక్తి భుజియించు♦ననుసమాదృ
తే. తినిగనుంగొని బ్రహ్మాండ♦ఘనపురాణ, మునురచించితి వాంధ్రభా♦షనుదగంగ
నాదికావ్యముఁ దెనిఁగింప♦వయ్యభవ్య, భణితిసత్కృత్యమిదియని♦పరమనియతి.

చ. అని పురికొల్ప నయ్యనఘు♦నాజ్ఞతి కీర్తికరంబు పుణ్యదం
బునగునటన్న యాశయముఁ ♦ బూని మహాత్మక! యట్లె రాముగా
థను దెనిఁగింతు నన్నుఁ బ్రమ♦దంబున వేగ రచింపు మెప్పుడో
యనకు మటంచు న న్నలరు♦నట్లుగఁ జేసె ననూనమైత్రితోన్. 40

ఉ. అంతియకాక ముద్రణస♦హాయముఁ జక్కఁగఁ జేయువాఁడ నీ
వింతయుఁ జింతనొందఁ దగ ♦ దేఁ గలుగంగ నటంచు నాదృతిం
బంతము మీఱఁ బల్కి తన♦వాక్కు ఫలింపఁగఁ జేసె సత్య మా
వంతయుఁ దప్పకుండ సుజ♦నావనదక్షత పెంపుమీఱఁగన్. 41

చ. అనుజునియట్లు నన్నుఁ గన ♦ నాదృతి మీఱఁగఁ బిల్వఁబంచు నేఁ
గనఁబడ సంతసించుఁ గల♦కాలము నాదగు చెంతనుండుమా
యని మృదుభాషణంబు లొగి ♦ నాడును, పీడుట కాత్మ నోడు నా
యనఘుని నెన్నఁగా వశమె ♦ యల్పతరోక్తుల నించుకేనియున్. 42

చ. కపట మొకింతలేని దయ ♦ గన్పడ రాముకృతిన్ రచింపుమా
యిపుడని భుక్తికాలమున ♦ నెంతయు నాదృతిఁ బల్క సంతసం
బపరిమితంబుగాఁ బొలయ ♦ నైతిని ధన్యుఁడ నేఁటి కంచు రా
ముపదసరోరుహంబులకు ♦ మ్రొక్కి "తథాస్తు"ని వారిచెంగటన్. 43

సీ. పని విని కడపకుఁ ♦ జనుదెంచి శ్రీగార్ల దిన్నెకులాంబుని♦ధిన్ విధుండు
నా నుద్భవంబంది ♦ నయహితన్పత్రియై న్యాయవాదియు నొచు♦నలరుచున్న
రమ్యసద్గుణసాంద్రు ♦ రామేశ్వరామాత్యు సౌధంబున వసించి ♦ సంతసమున
నాయనమన్నన ♦ లందుచు నాంగ్లేయపాఠశాలఁ దెనుంగు♦భాష నేర్పు

వృత్తిచే సంసార ♦ మెట్లో సాగించుచు రామాయణంబు నాం♦ధ్ర మొనరింపఁ
బూనితి; పావన♦మానంబునన్ నాదు వయసుముప్పదియైద♦వ దగుచుండఁ
బెద్దలయనుమతిఁ ♦ బ్రియమార మొదలిడి వర్షత్రయంబు నా♦పైని మాన
దశకంబు లెక్కింపఁ ♦ దగునంతకాలంబునను బూర్తి నొందించి♦తిని బరేశు

తే. కరుణ; నిట్టులు సజ్జనుల్ ♦ నిరుపమప్రి,యంబునం బ్రోత్సహింపది♦వ్యతమగాథ
యనుయశంబును గాంచిన♦యట్టిరాము,చరితమును జేయ నెంచిన♦స్వాంతమలర.

సీ. హాలాస్యమాహాత్మ్య ♦ మనుస్కాందభాగంబు నాంధ్రీకరించితి ♦ నాదియందు
నవ్వేలలలితాంబ ♦ దగునుపాఖ్యానంబుఁ దెనిఁగించినాఁడను ♦ దేశికాజ్ఞఁ
బండితేంద్రానుజ్ఞఁ ♦ బాటించి బ్రహ్మాండమనుపురాణముఁ జేసి♦తిని దెనుంగు
వీనియంతరముల ♦ విమలగాథలఁ గొని చిఱుతగ్రంథములుగఁ ♦ జేసినాఁడ

తే. నాదికావ్యంబునాఁగ వి♦ఖ్యాతిఁ గాంచి
యిహపరసుఖంబుల నొసంగు ♦ నీపవిత్ర
రమ్యరామాయణంబు నాం♦ధ్ర మొనరింతు
శ్రీరఘూత్తముఁ గృతిపతిఁ ♦ జేసి యిపుడు. 45

రా మా య ణ ప్ర శం స.

ఉత్పలమాలిక:—

ఎందఱో తెన్గొనర్చి రిపు ♦ డేలొకొ? యిట్టిప్రయత్నమంచు న
న్నందురుగాక నిశ్చయము ♦ యీ నొకభంగిఁ దలంపఁ, గాని నా
ముందటివార లిట్టి విధ♦ముం గయికొన్నయెడన్ జగంబునన్
బృందముగాఁగ రామకథ ♦ లిన్నివిధంబుల నుండకుండుఁగా;?
యిందఱ తెన్గుఁ జేయఁదగు ♦ నీకృతిసంచు నియామ మున్నదే?
యెందఱు రామచంద్రుని య♦హీనకథాసుధఁ గ్రోలి తృప్తినిం
బొందెదుపుణ్యముం గనుచుఁ ♦ బొల్తురొ వారల కిట్టి కావ్య మిం
పొందఁగఁ జేయుభాగ్య మిల ♦ నొక్కవిధంబునఁ గల్గు; మానిరా
డ్బృందవరుండు వాల్మికియు ♦ విస్తృతసారతరార్థయుక్తిచే
సుందరమైన యాకృతిని ♦ శోభిలఁ జేసె జగంబునందు; నే
మందుఁడుగాని దాని నొక♦మాఱు తలంచిన సాధుచిత్తుఁడై
పొందును విష్ణులోకమును; ♦ బూనిక మీఱఁ దెనుంగుసేయఁ బూ
నందగు భాగ్యమే గలిగి♦నన్ మఱి చెప్పఁగనేల? కాన నె
ల్లందఱు తత్ప్రయత్నముల ♦ నింపుగఁ జేసిన నంతమేలె యౌఁ;
జందరు నెందఱేఁ గనినఁ ♦ జాలు నటంచుఁ దలంతురే? జగ
త్సుందరు రాముని బొగడు♦చున్ మదినిన్ స్మరియించుచుండినన్

బొందును బుణ్యరాసులును ♦ బూజ్యతరంబగు ముక్తి; కావునన్
డెందములోఁ దలంచుచుఁ గ♦డిందిముదంబునఁ దత్కథన్ సతం
బుం దమి వ్రాయుచున్ మఱియుఁ ♦ బూజ్యతదర్థము నెంచుచుండుటే
యందము, తృప్తినిం గనఁగ ♦ నౌనొకో? యెవ్వరి కైన నిద్ధరన్. 46

క. అనుచుం దలఁచుచు రామా,యణమును బఠియించి దాని♦వ్యాఖ్యలఁ జక్కం
గను బాఱఁజూచి నెమ్మన,మునయందున్ వానియర్థ♦మును గైకొనుచున్. 47

తే. పెక్కువ్యాఖ్యలు భావముల్♦పెక్కుగతులఁ, దెల్పునరిపడకుండుమ♦దిందలంప
నొక్కదానికివేఱొకఁ♦డొక్కచోట,నన్నియునుగూర్చి తెనిఁగింప♦నగునె?నరిగ.

క. జననీభావముఁ గనఁబఱ,చు నొక్కవిద్వాంసుఁ డట్టి♦చోటనె జక్కం
గను భార్యయనెడు భావముఁ, గనఁబఱచుమఱొక్కసూరి♦కడుఁబాండితిచేన్.

ఆ. అట్టితావులందు ♦ నయ్యర్థములు రెండు, సరిగ నన్వయించు♦చందమునను
దెనుఁగుచేయుటనఁగఁ ♦ జనదె? కష్టం బన, దీని నెఱుఁగరొక్కొ? ♦ ధీరు లెల్ల.

సీ. గోవిందరా జొక్క ♦ గూఢార్థమును లాగు నట మహేశ్వరతీర్థుఁ ♦ డర్థమొండు
దెలుపు నట్లే యిత♦రులు వేఱు భావంబుఁ గనఁ బఱతురు వానిఁ♦దెనుఁగునందుఁ
బలుక శక్యముగాదు ♦ పలుతావులం దట్లు కనఁబడుఁగాన నే♦నును శ్రమించి
వ్యాఖ్యామహార్థంబు ♦ బాగుగ గ్రహియించి సందర్భశుద్ధిని ♦ జక్క నెఱిఁగి
తే. తనదుపైత్యంబుకొంతయుఁ♦దాళ్లపాక,వారిపైత్యంబుకొంతయున్ ♦భంగినిర్వ
రనువదించినయర్థంబు♦గనఁబడునటు,కూర్చినాభావమునుగొంత♦చేర్చిమఱియు.

క. మునివాక్కులఁ గల యర్థం
బును వ్యర్థముచేయ కొక్క ♦ పోలికను దెనుం
గునఁ గూర్చితి; వ్యాఖ్యాద్వయ
మునఁ గల్గిన యర్థయుగము ♦ మునుకొని యొకచోన్. 52

క. తెలియంగ లలితపదములఁ, బలికితి మూలార్థమునకు ♦ భంగమ దెట్టుల్
గలుగంగనీక పాండితి, గలిగినయందాఁకఁ గూర్పఁ ♦ గల్గితిఁ జుండీ!. 53

శా. పారావారముభంగి నిమ్నమగు తా♦త్పర్యంబునం బొల్చుచున్
పారస్ఫారపదార్థయోగమున మిం♦చం జాలి చెన్నారుచున్
శ్రీరామాయణ మొప్పు దానిఁ దెనుఁగుం ♦ జేయంగ నర్హుండనే?
శ్రీరాముండె సహాయుఁ డన్న నియతిం ♦ జిత్తంబు తృప్తిం గనన్. 54

మ. పరదేవీకరుణైకదృష్టి పొలయన్ ♦ భవ్యంబుగాఁ జేయ నా
తరమే? యంచుఁ దలంచి మానక యనం♦తంబైన భక్త్యున్నతిం
బరమంబై తగు రాముగాథఁ దెనిఁగిం♦పం బూనితిన్ సత్కవీ
శ్వరులారా! కరుణింపుఁ డీకృతి సభా♦స్తారాదృతిం బొందఁగన్. 55

క. అనుచుఁ శ్రీమద్రామా,యణమును దెనిఁగించు నాశ♦యం బిది యనుచుఁ
మనమున సిద్ధాంతముఁ జ,క్కనిభంగి నొనర్చుకొని ని♦కామముదమునఁ. 56

తే. పెద్ద లుపదేశ మిచ్చి రీ♦ ప్రియతమంపుఁ
గృతిని రామాంకితము చేయు ♦ మీవటంచు
మేలు మేలిది దీనిని ♦ మించుశుభము
గలదె? జగమందు వెదకినఁ ♦ గాని యెపుడు. 57

క. కృతి యాదికావ్యమఁట శ్రీ,పతి రాముం డిట్టికృతికిఁ ♦ బతియగునఁట పం
డితులాజ్ఞ చేసిరఁట ఫల, మతిశయమఁట కొదువయేమి ♦ యగు నా కింకఁ. 58

సీ. శాంతశృంగారాది♦సకలరసంబులే యాభరణాళిగా ♦ నలవరించి
నిరుపమాలంకార♦నియతిఁ బెంపొందించి శాస్త్రపద్ధతులను ♦ సంస్కరించి
గంభీరభావముల్ ♦ గలుగంగ వెలయించి పాకశయ్యాశుద్ధిఁ ♦ బ్రౌఢఁ జేసి
గతివిశేషములఁ జ♦క్కనిరీతిగాఁ బెంచి సందర్భసంశుద్ధి ♦ సంతరించి

ఆ. కృతికుమారి దీని ♦ జతనంబు మీఱంగ, సకలవిధములను నె♦సంగఁ జేసి
రామచంద్రునకును ♦ రమణ నర్పించితిఁ, బరమమంగళంబు ♦ బడయఁ గోరి.

తే. ఏకపత్నీవ్రతుండ నా ♦ కేల యిట్టి, కృతినితంబిని యనఁబోకు ♦ క్షితిపతీంద్ర!
ధరణితనయ యయోనిజ♦తనరు నెట్లొ, యట్టి దేసుమ్ము స్థిరతర♦ఖ్యాతినిదియు.

క. ఇనుమంతయైన దోసము, పొసఁగదుగద దీనియందుఁ ♦ బూజ్యయశమునఁ
దెసలెల్ల నానరించును, ననమతరాకృతిని వెలయు ♦ నవని సతంబుఁ. 61

చ. అనిరఘురామచంద్రు వినయంబున వేఁడి మహాత్ము లాజ్ఞ యి
చ్చినవిధ మెల్ల నామదిని ♦ జేర్చి సునిశ్చలమానసుండనై
తను విది కల్గినందులకు ♦ ధన్యుఁడ నైతిని నేఁటి కంచు నెం
చి నియతి; నింక నాకథను ♦ జెప్పెద నించుక మూఁడుమాటలఁ. 62

కృతికర్తృవంశము.

తే. ఎందు సుకవులునద్యశం♦బొందియుండి, నారొకవిధాతయగుతిక్క♦నయుజనించి
ప్రథితకీర్తిని మించి భా♦రతముఁదెన్గుఁ, జేసెనో మండలం బది♦క్షితిఁజెలంగు.

తే. అదియె నెల్లూరుమండలం ♦ బందునున్న
వారు నెఱజాణులనఁగఁ బే♦ర్వడసి యుంట
యెల్లరికిఁ దెల్లమే కద ♦ యల్లపురికిఁ
బశ్చిమంబునఁ దగుఁ గలు♦వాయ యనఁగ. 63

క. జననంబందితిఁ దత్పురి, మును పచ్చటఁ గొంతకాల♦ము వసించిరి నా
జనకునిపూర్వు లదేటికొ, చనుదెంచిరి వారు కడప♦సన్నిధి నుండఁ. 64

సీ. చారుపినాకినీ♦తీరమ్మునం దగి ఖ్యాతినొందినయట్టి ♦ కడపపురికి
నీశాన్యమున నాలు♦గే యామడలమేర రంజిల్లు నగ్రహా♦రం బొకండు
తృణకాష్ఠజలసమృ♦ద్ధిని గాంచి వేంకటరామపురంబు నా ♦ రమ్యమగుచు
నలరారు నప్పురి ♦ వెలసిరి మావారు జనమంచివారనఁ ♦ దెనుఁగునాటి
తే. ధాత్రిసురు; లింక మత్ప్రపి♦తామహుండు
నూరుభట్టన వెలసెను ♦ శ్రుతివిదగ్ర్యుఁ
డతని తనయుండు వేంకటే♦శావధాని
యతనికిని బేరమాంబ భా♦ర్యయయి వెలసె. 65

2312

క. పతిభక్తియె తనకున్నత,గతి యను నిశ్చయము తనరఁ♦గాఁ దత్సతి యా
క్షితిఁ గీర్తనీయసుగుణా,కృతియగుచుం బేరమాంబ ♦ యెసఁగె నసమతన్.

సీ. ఆదంపతుల కిద్ద ♦ ఱాత్మభవుల్ గల్గి రందు సుబ్రహ్మణ్యుఁ ♦ డగ్రజన్ముఁ
డతనిసోదరుఁడు శే♦షాహ్వయుం డీయిర్వు రమలచిత్తులు భవ్య♦యశులు దేవ
దేవాంఘ్రిపంకజా♦ధీనమానసులునై వెలసిరి; శేషార్యుఁ ♦ డెలమిఁ గాంచె
బుత్త్రు లక్ష్మీశబ్ద♦పూర్వకనారాయణాహ్వయు; నగ్రజుం ♦ డైన యట్టి
తే. భూరికీర్తి సుబ్రహ్మణ్య♦బుధవరేణ్యుఁ
డఖిలజననుతశీల భ♦వ్యగుణజాల
నుభయకులకీర్తిదాయిని ♦ నురుదయార్ద్ర
హృదయఁ గామాక్షి యనుసతి ♦ నెలమిమిగుల. 67

294.592
S5S

క. పెండిలియై సద్గుణగణ,మండితుఁ డాభూసురుండు ♦ మహిమం జేసెన్
ఖండేందుధరప్రియము ల,ఖండఫలప్రదములు నగు ♦ కార్యములఁ దగన్. 68

ఆ. అట్టిదంపతులకు ♦ నాత్మజ లిర్వురు, తనయుఁ డొక్కఁ డగ్ర♦తనయ సుబ్బ
మాంబ యన్నపూర్ణ ♦ యనుజాత శేషాద్రి,యనెడు నేను వారి ♦ కవరజుండ.

క. జని నేఁ గలువాయపురం,బునఁ గాంచితి నన్నుఁ బ్రీతిఁ ♦ బూనినమదిఁ బెం
చెను మేనమామ ఖ్యాతిం, గని వేంకటసుబ్బయాఖ్యుఁ ♦ గనిన మహితుఁడే.

సీ. పిన్నతండ్రియు నన్నుఁ ♦ బ్రియమునరక్షించె మాతులుం డప్పు డ♦మర్త్యలోక
మున కేగియుంట న ♦ న్ననునయంబున గారిపెద్దివంశ్యుఁడయి ♦ విమలచిత్తుఁ
డలరి కాపాడె రా♦మయ్య రెండవబావ జననిలేనికొఱంత ♦ గనఁబడనటు;
లంతియకాక వి♦ద్యార్థినై కాశ్యాదిదూరస్థలంబులఁ ♦ దోఁచునన్నుఁ
గనఁజాల కార్తిని ♦ గనునాదుతండ్రికిఁ దగుసహాయమొసంగి ♦ దయచెలంగ
నన్నును ద్రవ్యదా♦నంబున నలరించి యుద్వాహమున కెంతొ ♦ యుపకరించి
పిన్నవాఁడనెయైనఁ ♦ బెద్దగా నను నెంచి చెప్పినచొప్పును ♦ దప్పకుండ
వర్తించె; నీవిధి ♦ బంధుపోషణమునఁ ♦ దనరారి గురుపాద♦వనరుహముల

తే. గొలిచి శ్రీదేవి సంప్రీతిఁ ♦ దలఁచి పెద్ద, లనుమతింపఁగ నాదికా♦వ్యమునుదీని
దెలుఁగొనర్చిమహాఫల ♦ మెలమిఁ గోరి, యమలభక్తిని శేషాద్రి♦యనెడు నేను.

కృతిసమర్పణము.

క. ఓంకారరూపునకుఁ బటు, హుంకారప్రశమితారి♦యోధునకు మన
స్సంకటహారునకు విగతశ, శంకునకున్ సుగుణగణవి♦లాసయశునకున్. 72

క. అండజవిభువాహనునకు, ఖండితశివచాపునకును ♦ ఖరముఖ్యమహో
ద్దండాసురయమునకుఁ బ్రహ్మాండగణాధీశ్వరున క♦హార్యబలునకున్. 73

క. ఉదయద్దినేశబింబ, ప్రద్యోతాంగునకు యోగి♦రాడున్నతహృ
ద్విద్యోతమానరూపున, కాద్యునకున్ సర్వదేవ♦తాధీశునకున్. 74

క. కరుణాపారావారున, కరుణాన్వయవార్ధిశశికి ♦ హరిహయముఖని
ర్జరసంఘార్చితపదునకు, హరికిన్ శ్రీపతికి దశర♦థాత్మజమణికిన్. 75

క. ధారాధరరూపునకు గ, భీరాశయునకును భక్త♦భీతిహరునకున్
మారుతిసేవితపదునకు, శ్రీరామున కఖిలమాని♦చిత్తవసతికిన్. 76

తే. భక్తవాంఛాప్రదుండను ♦ పరమకీర్తిఁ, గన్నపరమేశునకు శ్రుతి♦గమ్యునకును
నర్పణంబుగఁ దెనిఁగించి♦నట్టి యీమ, హాకృతికి నెవ్విధంబున ♦ నాది యనిన.

శు భ మ స్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము.

బాలకాండము - ౧ సర్గము.

క. మునివరుఁడు తపస్స్వాధ్యా, యనిరతుఁడై పండితాళి♦యం దుత్తముఁడై
తన రెడు నారదుఁ బ్రశ్నిం, చెను వాల్మీకి యనుతపస్వి♦చిత్తం బలరన్. ౧ 1

క. ఈవసుధాస్థలి నిత్తఱి, నేవాఁడు ప్రతాపశాలి ♦ యెవఁడు గుణయుతుం
డేవాఁడు సత్యవచనుం, డేవాఁ డగు ధర్మవేత్త ♦ దృఢనిశ్చయుఁడున్. ౨ 2

తే. సర్వభూతహితుండును ♦ సచ్చరిత్ర
యుక్తుఁడును బ్రియదర్శనుం ♦ డురుతరజ్ఞుఁ
డతిసమర్థుఁడు జితకోపుఁ ♦ డాత్మవిదుఁడు
కాంతియుతుఁడు కృతజ్ఞుఁడై ♦ క్రాలు నెవఁడు. 3 3

క. అనసూయుం డెవ్వాఁ డగు, జనసంక్షయకాలమందు ♦ జాతామర్షం
బున నొప్పు నెవని కమరులు, నభయము భయ మందుచుందు♦రాత్మలయందున్.

తే. ఇద్ది నే వినఁ గోరఁగ ♦ నెంతొ కౌతు, కంబు గలవాఁడ నోముని♦కాంత, యిట్టి
నరు నెఱుంగ సమర్థుండ♦వరయ నీవె, యనెడు వాల్మీకిప్రశ్నవా♦క్యము విని తగ.

తే. మూఁడులోకంబుల నెఱుంగు ♦ మునివరుండు
నారదాహ్వయుఁ డో మునినాథ, వినుము
యనుచు నామంత్రణముచేసి ♦ హర్ష మెంతొ
యతిశయంబుగఁ బొంగ ని ♦ ట్లనియె నపుడు. ౬ 6

చ. విను మునివర్య! నీ విచటఁ ♦ జేర్కొనినట్టి గుణంబులెల్ల మే
దినిఁ గడు దుర్లభంబులు మ♦దిం దలపోసి వచింతు నిట్టివా
ఘనగుణముల్ కలట్టినరు ♦ గాఢపరాక్రమశాలి రాముఁ డం
చును జనముల్ తనుం బిలువ ♦ శోభిలు; ధీరుఁడు రశ్మిమంతుఁడున్. ౭ 7

సీ. ఇక్ష్వాకు వనఁబడు ♦ పృథ్వీశుకులమున జనియించి, వశియయి ♦ శత్రుసూద
నుఁడు, వాగ్మి, బుద్ధిమం♦తుఁడు నీతిమంతుఁడు నర్థవంతుఁడు నియ♦తాత్మకుండు

N. B.—పద్యాంతమున నున్న తెనుఁగుసంఖ్య మూలశ్లోకమును గుర్తింపఁజేయు.

విపులాంసకుండును♦వినత బాహువు,మహాహనువు, కంబుగ్రీవుఁ♦డరిందముండు
దీర్ఘతూణీరుండు ♦ దీర్ఘవక్షుఁడు, గూఢశత్రు, వాజానుహా♦స్తన్వయుండు

తే. చారుశీర్షుండు, విక్రమ ♦ సంయుతుండు
హరిఘాలుఁడు, సమవిభ♦క్తాంగుఁడు, సముఁ
డతులసుస్నిగ్ధవర్ణుండు ♦ నతివిశాల
వక్షుఁడు, విశాలదృశుఁడు సు♦లక్షణుండు. ౧౧ 8

క. అతిశయలక్ష్మీవంతుఁడు, ప్రతాపఖని, ధర్మవిదుఁడు ♦ ప్రజలకు హితమే
సతతముగోరెడుపుణ్యుఁడు,ఋతవాక్ప్రియుఁడునుయశస్వి♦యాస్మఁగశుచియున్.

తే. జ్ఞానసంపన్నుఁడు సుబుద్ధి♦సంయుతుండు
వశ్యుఁడు ప్రజాధినాథుఁడు ♦ ద్వంద్వసముఁడు
శ్రీయుతుఁడు, ధాత, రిపుహర్త ♦ జీవలోక
రక్షకుండును, ధర్మసం♦రక్షకుండు. ౧౩ 10

క. తనధర్మము రక్షించుచుఁ, దనప్రజలను గాచి వేద♦తత్త్వ మెఱిఁగి వే
దనికరమున కంగము లై, తనరెడు [1]శిక్షాదిషట్క♦తత్త్వజ్ఞుం డై. ౧౪ 11

క. వెలయు ధనుర్వేదంబున, నలఘుతరప్రౌఢిమమున ♦ నలరుచు శాస్త్రం
బులయర్థతత్త్వమెఱుఁగుచు,నిలఁ[2]బ్రతిభానంబుస్మృతియు♦ నెసఁగుచునుండన్.

తే. సర్వలోకప్రియుండయి♦సాధువగుచుఁ,గడునదీనాత్ముఁడయి విచక్ష♦ణుఁడయి యుతఁగి
సింధువులచే సముద్రంబు♦సేవితమగు, నట్లుపుడు సజ్జనౌఘుస♦మావృతుఁడయి.

క. ఎపుడేకప్రియదర్శనుఁ, డు పూజ్యతముఁ డఖిలసుగుణుఁ♦డును, గోసలదే
శపుఁబతి యనుంగుఁబత్నికి, నపరిమితానందవృద్ధి ♦ నలరించి తగున్. ౧౬ 14

తే. సర్వసముఁ డై ప్రకాశించి ♦ క్షమ నతండు
సారగాంభీర్యమున వార్ధి ♦ నరణి మించి
ధైర్యమున హిమవంతుఁ డై ♦ తనరి, వీర్య
మునఁ దగన్ విష్ణుతుల్యుఁ డై ♦ ఘనత మీఱి. ౧౭ 15

క. సోమునివలెఁ బ్రియదర్శనుఁ, డై మేదినితోడ నోర్పు♦నందును, గిన్కన్
భీమానలుతో,ఋతమునఁ, దామాఱట ధర్ముతోడఁ♦దగ సముఁడగుచున్. ౧౮

తే. అలధనదుతోడఁ ద్యాగంబు♦నందు సాటి
నంది యేవంవిధగుణగ♦ణాభియుక్తుఁ
డగుచు సత్యపరాక్రముం ♦ డగుచు, జ్యేష్ఠుఁ
డగుచు శ్రేష్ఠగుణాన్వితుం ♦ డగుచు వెలసి. ౧౯ 17

---

1 శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, జ్యౌతిషము, ఛందస్సు. ఇవి వేదాంగములు.

2 ప్రతిభానము=వ్యవహారకాలమునందుఁ బ్రాగశ్రుతశ్రుతార్థము స్ఫురించుట. అది గలవాఁడు.

క. తనరారెడు శ్రీరాముని, దనప్రియసుతు దశరథుండు ♦ తమిఁ బ్రకృతిజనా
వన మెప్పుడు గోరెడువాఁ, డని ప్రకృతిప్రియసువాంఛ♦నాత్మం గనుచున్. ౨౦

తే. యౌవరాజ్యపదంబున ♦ నతనిఁ గూర్పఁ, బ్రీతిచే నిచ్ఛయించె నా ♦ భూతలపతి;
యతని యభిషేకసంభార♦మంతఁ గాంచి, రాజు ప్రియపత్ని కేకయ♦రాజపుత్రి.

క. మును వరములఁ బతివలనం, గొని యున్నదిగాన దేవి♦కోరిక యాచిం
చెను భర్త నిట్లు రాముని, వనమున వాసం బొనర్పఁ♦బనుపు జవమునన్. ౨౨

క. భరతున కభిషేకంబును, జరపుము నాధర్మపాశ♦సంయుతుఁ డై యా
నరపతి ఋతవచనుఁడు గను,క రామునిం బ్రియకుమారుఁ ♦ గానకుఁ బంపెన్.

క. పితృనిర్దేశమువలనన్, బ్రతిజ్ఞనుం గావ వీర♦వరుఁ డగు రాముం
డు తరలి కేకయపుత్రీ, హితకారణ మగుటవలన ♦ నేగెన్ వనికిన్. ౨౪ 22

చ. వని కిటు లేగు నాతనిని ♦ భ్రాతకుఁ గూర్చెడు రాము మైత్రిచేఁ
దనజనయిత్రి కెంతయు ము♦దం బొనఁగూర్చెడు లక్ష్మణుండు ప్రీ
తిని వినయాన్వితుం డగుచుఁ ♦ దృప్తి సహోదరధర్మ మన్నిటం
గనఁబడఁజేయుచున్ సఖుఁడు ♦ గావున రాముని వెంట నేగెఁ దాన్. ౨౫ 23

సీ. జనకునికులమున ♦ జనియించి, దేవమాయవలె నిర్మింపంగ ♦ నైనసుదతి
సర్వలక్షణయుక్త ♦ సాధ్వీమణులలోన నుత్తమనారి నా ♦ నొప్పు గన్న
చారుశీలయు నిత్య ♦ మారామునకుఁ బ్రాణపద మైన ప్రియతమ♦పత్నిసీత
యును రాము ననుసరిం♦చెను,జంద్రురోహిణి యనుసరించు న దెట్టు♦లట్లు;పౌరు
ఆ. లనుఁగుఁదండ్రి దశర♦థావనీపతియు దూ,రంబు తన్నుఁగూడి ♦ రాఁగ నరిగి
యంత శృంగిబేర ♦ మనుపురమ్మున సూతు, గంగ యొద్దుఁ జేరఁ♦గానె విడిచె.

తే. బోయలకు రాజు ప్రియుఁడునై ♦ పొలుచు గుహుని
ధర్మమతి యగు రాముండు ♦ తాఁ జని కని
యతనితోడను సతితోడ ♦ ననుజతోడఁ
గలిసి వనినుండి వనమున ♦ కెలమి నరిగి. ౨౯ 25

క. జలభారపూర్ణశైవలి, నుల దాఁటుచుఁ బోయి యచట ♦ నూత్నవిభూతిన్
వెలయు ఘనచిత్రకూటము,న లలి భరద్వాజు శాస♦నంబున గృహమున్. ౩౦

క. మనము నలరించునట్లుగ, ననువొందఁగఁ జేసికొని మ♦హాహర్షమునన్
వనితాలక్ష్మణసంయు, క్తిని గాలముఁ గడిపె దేవ♦దేవుం డచటన్. ౩౧ 27

తే. దేవగంధర్వసంకాశు ♦ లై వఱలెడు
వార లచ్చట సుఖముగ ♦ వాస మొప్పఁ
జేయఁగాఁ బురి దశరథుం ♦ డాయనుంగుఁ
దనయుఁ దలపోసి సుత శోక♦మునఁ గృశించి. ౩౨ 28

క. హితమతి రాముఁడు పర్వత, పతియందు వసించె నెపుడు ♦ పతి యపుడె పురిన్
సుతుఁ దలఁచి యేఁగె స్వర్గ, క్షితిఁ బొందెను; భరతుఁ బటు వ♦సిష్ఠప్రముఖుల్.

చ. జనపతి స్వర్గ మొందె నిఁక ♦ క్ష్మాతలరక్షణ మీవె చేయుమా
యని తనకాజ్ఞ చేయఁగ మ♦హాబలుఁ డా సతఁ డిచ్చగింపఁ డ
య్యెను దనయన్న రాజ్యము; స♦హీనపరాక్రమశాలి యప్పుడే
చనియెను రాఘవాంఘ్రుల ప్ర♦సాదముఁ గోరి యరణ్యభూమికిన్. ౩౦ 30

తే. అడవి కేగి మహాత్ముని♦నన్న సత్య, విక్రముని రాముఁ గాంచి య♦భిన్నుఁ డర్థి
నార్యభావపురస్కృతుం ♦ డగుచుఁ గోరె, రాజ్యమున కీవె పతివి ధ♦ర్మజ్ఞుఁడ వని.

క. పరమోదారుఁడు సుముఖుఁడు, పరమయశస్కుండు నగుచు ♦ భాసిలు రాముం
డరిభీకరబలుఁ డప్పుడు, పరిగ్రహింపఁ డిఁక నని యె ♦ వసుమతి నరలన్. ౩౨ 32

తే. తండ్రి యానతి మీఱంగఁ ♦ దరము గామిఁ
దెలుప భరతుఁ డవ్వార్తను ♦ దెలిసి యన్న
పాదుకలయందె యారాజ్య♦భార మునిచి
మరల మరలను ధర్మంబు ♦ మంతలించి. ౩౩ 33

క. తనుఁ బంప జ్యేష్ఠుఁడగు రా, ముని యానతి మీఱఁగాని ♦ మనుచు నిలువ వాం
ఛను బొందక యే భరతుఁడు, ఘనరామాంఘ్రుల స్పృశించి♦ తన తా ననుకొనున్.

తే. జ్యేష్ఠు నాగమనంబె కాం♦క్షించి భరతుఁ
డాయయోధ్యకుఁ జనక తా♦దంతికమున
నలరుచున్న నందిగ్రామ♦మునఁ జెలంగు
దానిఁ దాఁ బొంది రాజ్యంబుఁ ♦ బూని యేలె. ౩౫ 35

మ. భరతుం డేగిన నిర్జితేంద్రియమహా♦వ్యాపారుఁడున్ సుస్మితా
దరుఁడున్ శ్రీమహితుండునై తనదు నా♦థాత్రిశుఁ డెంచె స్మృతిన్
మరలం బత్తనవాసులా జనులు ప♦ల్లాఱులీ సనుం జూడ న
త్తురు నే నిచ్చట నుంట న్యాయమనకున్ ♦ దూరంబు గాకుండునే. ౩౬ 36

తే. అనుచు నేకాగ్రమనమున ♦నను వెఱయ, నెంచి తానంత కాననీ♦కేగుటయె స
మంచితంబని తలపోసి ♦ యపుడె పోయె; భీమదూషంబుగా నది♦ వెలయుచుండు.

క. సరసిజనయనుఁడు రాముఁడు, విరాధుఁ డను క్రూరదనుజ♦వీరుఁ బరిమార్చి యా
శరభంగముని సుతీక్ష్ణునిఁ, బరమాత్ము నగస్త్య *సహజ♦భ్రాతను గనియెన్. ౪౦

చ. సరపతి యాయగస్త్యవచ♦నంబున నక్షయసాయకంబుగా
బరఁగు నిషంగయుగ్మమును ♦ భాసురఖడ్గము నైంద్రచాపమున్

* అగస్త్యునిభ్రాత సుదర్శనాహ్వయుఁడు. శ్లో. యవీయానేష మే భ్రాతా సుదర్శన ఇతి స్మృతః. అని సనత్కుమారసంహిత.

బరమముదంబునం గొనియె; ♦ వచ్చెను మౌనిగణంబు రాక్షసా
సురుల వధింపఁ గోరుటకు ♦ క్షోణివిభుండు వసించుచోటికిన్. ౪౩ 39

చ. వనచరయుక్తుఁడై యటవి ♦ వాసముచేయురఘుప్రవీరుఁడా
మునివరభాషణంబులను, ♦ మూర్ఖులు రాక్షసు లందు నుంటఁ దా
విని యపు డగ్నికల్పులయి ♦ భీతులునై తదరణ్యవాసులౌ
మునులు వినన్ బ్రతిజ్ఞఁ దగఁ ♦ బూనె సురారులఁ ద్రుంతు నంచనిన్. ౪౫

తే. అందె నివసించి రాఘవుఁ ♦ డసురనారిఁ
గామరూపిణి శూర్పణ♦ఖను వికార
రూపయుతఁ జేసె నాయింతి ♦ పాపబుద్ధి
యై జనస్థానమున నుండు♦నది మునీంద్ర. ౪౬ 41

క. తరుణి యదిపోయి చెప్పిన, నురుబలమున యుద్ధమునకు ♦ నుద్యుక్తులుగా
గరువమున రాఁగఁ ద్రిశిరుని, ఖరునిన్ దూషణుని వారి ♦ కాల్బలము ననిన్.

క. తునుమాడె; జనస్థానం, బునఁ బదునాలుగుసహస్ర♦ములు రాక్షసు లే
పున నున్నవారు నుడిసిరి, వనిఁ గాపురమున్నరాము♦వలనం బెలుచన్. ౪౭ 43

క. తదనంతరమున జ్ఞాతులు, పదునాలుగువేలు తెగుటఁ ♦ బరమాగ్రహ మూ
ర్ఛ దశగ్రీవుఁడు గని య,య్యదనున మారీచునిన్ స♦హాయము గోరెన్. ౪౯

ఉ. వైరము గూడ దెప్పటికి ♦ బాహుబలుం డగు రాముతోడ నీ
వూరక యుండుటే తగిన ♦ దోవనుజేశ! యటంచు నెన్నియో
సారులు బుద్ధిచెప్పినను ♦ సైరణలేక తృణీకరించి దే
వారియుఁ గాలచోదితుఁడై ♦ యాటను వాఁడును దోషరా వెసన్. ౫౧ 45

ఆ. రామునాశ్రమంబు ♦ రయమునఁ జేరె మా, యావియైన నిర్జ♦రారిచేత
రాకుమారు లిరువు ♦ రేకడకో కొని,పోవఁ బడిన యపుడ♦పోయి యతఁడు. ౫౨

చ. జనకజ రాముపత్నిఁ గొని ♦ సత్వర మేగుచుఁ ద్రోవ కడ్డమై
తనుఁ జలమొప్ప మార్కొనినఁ ♦ దాన జటాయువుఁ బక్షిఁ ద్రుంచి వే
చనియెను; గృధ్రరాజుఁ గని ♦ జానకివార్త నెఱింగి యేడ్చె నో
య్యన ఘనశోకతప్తుఁ డయి ♦ వ్యాకులితేంద్రియుఁ డౌచు రాముఁడున్. ౫౩

తే. ఆజటాయువుదహియించి♦యంతశోక, యుక్తుఁడగుచును వెదకుచు♦నురుతరాట
విని గబంధుని ఘోరద♦ర్శనుని రూప, వికృతుఁ గాంచెను రాక్షస♦వీరు నొకని.

క. ఆరక్షోవీరుని సీ,తారమణుఁడు త్రుంచి కాల్చెఁ ♦ దత్తనువు విధిన్
జేరుచు స్వర్గము నార, క్షోరమణుఁడు తెల్పె శబరి♦చొప్పుం బతికిన్. ౫౬

తే. రాఘవా! ధర్మచారిణి♦శ్రమణి ధర్మ, నిపుణఁ గనఁబొమ్ము నావిని♦నిఖిలశత్రు

సూదనుండును బృథుల తే♦జుండు నైన, జానకీనాయకుం డేగ ♦ శబరిఁ జూడ.

తే. శబరి చక్కఁగఁ బూజింప ♦ జానకీశుఁ
డరిగి పంపాసరస్తీర ♦ మందు నాంజ
నేయుఁ డను వానరునిఁ గూడి ♦ నెమ్మి నతఁడు
తెలుప సుగ్రీవుఁ డనువానిఁ ♦ గలిసికొనియె. ౫౧ 51

చ. అతిబలశాలి రాముఁ డపు ♦ డాతనికిం దెలియంగఁ జెప్పె నే
వితమునఁ జెల్లె వార్తయట ♦ స్వీయము జానకినార్గ; కోసల
క్షితిపుని గాథనంతయును ♦ జెప్పి వినం గఠినంబునైట నా
వృతి దగునట్లుగా విని ము♦దిం బ్రియమందుచు వానరేశుఁడున్. ౫౨ 52

ఆ. అగ్నిసాక్షికముగ ♦ నారాఘవునితోడ, సఖ్య మొనగి నొసఁగి ♦ సర్వమును స్వ
చరిత మెఱుకపఱచె ♦ జానకీపతికి దుః, ఖమున స్నేహమునను ♦ గాంచె నంత.

చ. ప్రతిన యొనర్చె రాఘవుఁడు ♦ వాలి వధించెద నంచు; వాలి య
ప్రతిమబలుం డటం చపుడు ♦ వానరరాజు వచించి రాముసం
దతిశయశక్తి గల్గునొకొ ♦ యం చనుమానము చెంది రాఘవ
క్షితిపునకుం గనంబఱచెఁ ♦ జిత్రకళేబర మొక్కదానిని. ౫౩ 54

తే. అదియు దుందుభిసంబంధ♦మయి మహాద్రిఁ
బోలియుండు, నా యెమ్మును ♦ భూవిభుండు
గాంచి చిఱునవ్వు మోమునఁ ♦ గ్రాలఁ గాలి
బొటనవ్రేలను జిమ్మెనఁ ♦ బోయి యదియు. ౫౪ 55

క. కడువడి దశయోజనములఁ, బడియె మహాబలుఁడు దీర్ఘ♦బాహాన్వు నగు న
స్పృహమిపతి సప్తసాలము, లపఁగంగా నొక్కవాడి♦యమ్మున నేసెన్. ౫౫ 56

క. శర మది యా సాలంబుల, వరుసం దునుమాడి యంతఁ ♦ బర్వతమును దూ
ఱి రసాతలమునకుం జని, త్వరఁగాఁ జనుదెంచి చొచ్చెఁ♦దన తగు పదమున్. ౫౬

సీ. సంప్రీతచిత్తుఁడై ♦ నరగ వానరపతి నెమ్మనమ్మున రాము♦నమ్మి యతనిఁ
గూడి వే కిష్కింధ♦కును బోయి యటగుహఁ గని శాతకుంభ పిం♦గళితనుండు
హరివరుండును నయి ♦ యలరు సుగ్రీవుండు పోయి గర్జించిన ♦ భూరినినద
మును దానివిని వాలి♦తన భార్య దారాఖ్య నాఁగుడింపుచు నద్వ♦హాదనానయిఁ

తే. గవిసినం గని రాముఁ డా♦క్క శరనిహతి
నతనిఁ బొలియించె సుగ్రీవు ♦ ననుమతి నిటు
వాలి వధియించి తద్రాజ్య♦వరపదమున
నిలిపె సుగ్రీవు వానర♦నికరవిభుఁగ. ౫౮ 58

ఉ. వానరనాథుఁ డాత్మపరి♦వారము నెల్లను బిల్వఁ బంపి యా
జానకినిం దగన్ వెదకి ♦ సర్వదిశల్ కలయంగఁ జూచి యెం
దేని మహీజవార్తఁ గని ♦ యెంతొ త్వరం జనుదెండు నాఁగ వా
రానినశక్తిఁ బోయి రట ♦ నొక్కడఁ గొందఱు వానరోత్తముల్. ౫౧ 59

తే. తమను సంపాతి యనెడు నా♦మమునఁ బరఁగు
గృద్ధ యొక్కటి సీత వా♦ర్తను వచింప
నలరి రంతట బలవంతుఁ ♦ డైనహనుమ
యుప్పుసంద్రము లంఘించె ♦ నొప్పుమెఱయ. ౫౨ 60

క. శతయోజనవిస్తీర్ణము, నితరాసాధ్యంబు నగుచు ♦ నెసఁగు జలధి దాఁ
టి తగన్ రావణపాలిత, మతిశయవిభవమును లంక♦యను పురవరమున్. 61

క. కని యం దశోకనామక, వనమునఁ బతిఁ దలఁచుచున్న♦వనితన్ సీతన్
గనులారఁ గాంచి గుఱుతును, గనఁబఱచి ప్రవృత్తిఁ దెలిపి ♦ గారవ మలరన్.

ఆ. సీత నూఱడించి ♦ యాతఁడే తోరణ, మును గడంకఁ బెఱికి ♦ తనుఁ జెనకఁగ
వచ్చు పంచసైన్య♦పతులను వధియించి, సప్తమంత్రిసుతులఁ ♦ జావ నణఁచి.

క. శూరవరుఁ డైనయక్షుకు, మారుని బడనేసి యస్త్ర♦మహిమకుఁ జిక్కన్
మారుతి యంతట శతధృతి, గారవమున నొసఁగిన వర♦కలితుం డౌటన్. ౫౬

క. పైతామహాస్త్రముక్తుం, డై తను బంధించు నిర్జ♦రారులవీరుం
డై తఱి గాదని యోరిచి, యాతీరున స్వేచ్ఛనుండి♦యంతటఁ గినుకన్. 65

క. జానకిని విడిచి యట లం, కానగరముఁ గాల్చి నృపతి♦కాంతునకుఁ బ్రియం
బూని యొసరింపఁ జేరెను, వానరవీరుండు మరలి ♦ స్వపురమ్మునకున్. ౫౭ 66

తే. రామచంద్రుమహాత్మునిఁ♦గామితార్థ,దాయకునిఁగాంచివలగొని♦తత్త్వమొప్పఁ
జూచినాఁడను జనకుని♦సుతనటంచు, విన్నవించెను మారుతి ♦ విమలబుద్ధి. ౫౮

చ. అనిలకుమారుమాట విని ♦ యంతట వానరరాజుఁ గూడి యా
జనకకుమారికాధవుఁడు ♦ సాగరతీరముఁ జేరి పద్మమి
త్రనిభములౌ శరంబుల ని♦తాంతము క్షోభిలఁ జేసె నంబుధిన్;
అనునయ మొప్ప సంద్రమపు ♦ డాత్మశరీరముఁ జూపె తేనికిన్. ౫౯ 68

చ. జలనిధి చెప్పినట్లు నలు♦సాగరబంధముఁ గట్టఁబంచి య
వ్వలికిని దాఁటి లంకఁ గని ♦ పంక్తిగళున్ బవరానఁ గూల్చి ని
ర్మలగుణధుర్య సీతఁ గొని ♦ రాముఁడు లజ్జను బొంది క్రూరతం
బలికెఁ గఠోరరీతిఁ గ న♦భం దగువారలు చింత నొందఁగన్. ౬౧ 69

తే. శీలవతి యైన యాసీత♦చాలఁగుంది, యోర్వఁజాలకచొచ్చె న♦య్యుగ్రదహను
నంతజ్వలనునిమాట చే♦నపగతాఘు,జానకియటంచు నెఱిఁగియా♦చానఁగొనియె

సీ. రాముఁ డొనర్చు కా♦ర్యమ్మది దుర్భర మాటచేతఁ జరాచ♦రాన్వితంబు
నైన లోకత్రయ♦మసురర్షిగంధర్వసహితంబు సంతోష♦సాంద్రమయ్యె;
నిర్జరు లతిభక్తి ♦ నెమ్మితోఁ బూజింప సంప్రహృష్టుండయి ♦ జానకీశుఁ
డలరారె; నంత న♦య్యసురేంద్రుని విభీషణుని లంక కభిషిక్తు ♦ నొనరఁ జేసి

తే. రాముఁ డంతటఁ గృతకృత్యుఁ♦డై మనోజ్వ
రంబు లేకయొ ముదమందె; ♦ రమణదివిజు
లపుడు వరములు దయచేయ ♦ ననుమతించి
వానరావళి బ్రదికించె ♦ మానవపతి. ౭౧ 71

క. వరపుష్పకమున మిత్రుని, కరయుక్తి నయోధ్యకేగఁ♦గాఁ దరలి మనో
హరసత్యపరాక్రముఁ డగు, ధరణీశుఁడు మార్గమందుఁ♦దమి మునిఁ గనియెన్.

క. అతఁడె భరద్వాజుం డన, క్షితిఁ దగుఁ దత్పర్ణశాలఁ ♦ జేరి యటనిలిం
చి తగన్ భరతునిచెంతకు, హనుమంతుని వానరవరు ♦ మారుతిఁ బంపెన్. ౭౨

క. భరతుని తత్త్వచరిత్రము, వరుసన్ దెల్పుచును గీశ♦వర్యసహితుఁడై
తరలెను బుష్పకమున నా, పరాక్రమధనుండు చాలఁ ♦ బరితుష్టుండై. ౭౩

క. ఘనమగు నందిగ్రామం, బును జేరి జటాళి విడిచి ♦ పొదలుచు భ్రాతల్
తనుఁగూడి రాఁగ నఘుఁడు, జనకసుతం గూడి రాజ్య♦సత్పదమొందెన్. ౭౪

సీ. పరిహృష్టమై మోద♦పరవశమై తుష్టమై పుష్టమై లోక ♦ మపుడు ధర్మ
సహితమై యామయ♦శబ్దవిహీనమై క్షామరోగభయంబుఁ ♦ గాంచ కలరెఁ
బురుషు లొకప్పుడు ♦ పుత్రమృతిం గన రతివలు విధవలై ♦ యార్తిఁ గుంద
కయె పతివ్రతలయి ♦ నయమున వర్తింతు; రగ్నిభీతియు నలి♦లార్తిఁ గనక

తే. జంతువులు గ్రాలుఁ బవమాన♦జాతభయము
జ్వరభయము క్షుద్భయంబుఁ ద♦స్కరభయంబుఁ
గలుగ దొక్కప్పుడైన న♦గరములెల్ల
నలరు ధనధాన్యసహితంబు ♦ లగుచు నవని. ౭౬ 76

క. క్షితి రాష్ట్రంబులు నిర్వ్యాధి, నతిశయితం గ్రాలు నెల్ల ♦ రతిమోదములం
గృతయుగమునందు వలె న,ప్రతిము లగుచు వఱలుచుండ్రు♦వరధర్మములన్.

తే. వాజిమేధశతంబుల♦బహుసువర్ణ,కముల నొసరించి యయుతకో♦ట్యమలధేను
వుల నొసంగి శతానందుఁ♦డలరులోక,మొందువాఁడు సుకీర్తుల♦నొందువాఁడు.

క. ధరణీసురులకు లెక్కిం,పరానిదిగ ధనమొసంగి ♦ భాసురయశుఁడై
నరనాథాన్వయశతములఁ, బరఁగన్ స్థాపించువాఁడు♦బహుధర్మయుతిన్. ౭౭

తే. వర్ణముల నాలుగింటిని ♦ స్వస్వధర్మ,మందు నిలుచు విధంబున ♦ నలరఁ జేయు
నవని నేకాదశాబ్దస♦హస్రమేలి, బ్రహ్మలోకంబునకు నేగు♦రాఘవుండు. ౭౮

తే. ఇది పవిత్రము పాపఘ్న♦మిద్ది పుణ్య, మిద్ది శ్రుతిసమ్మితంబునౌ♦నెవఁడు దీని

రాముచరితంబుఁ జదువు స♦ర్వకలుషముల
నుండి నిర్ముక్తుఁ డయి ము_క్తి ♦ నొందువాఁడు. ౯౮ 81
క. ఈయాఖ్యానంబును రా,మాయణమును జదువు నాతఁ ♦ డాయుర్యుతుఁడై_
పాయక సుతపౌత్రాదుల, నాయు_త్తమమైన స్వర్గ♦మందు వసించున్. ౯౯ 82
తే. బ్రాహ్మణుఁడు దీనిని బఠించి ♦ వాక్పవిత్ర
తను గనున్, రాజ్యహీనుఁడౌ ♦ ధరణివిభుకు
లుండు భూపతి తను, నూరు♦జుండు ధనప
తిత, మహత్వంబు శూద్రుండు ♦ తృ_ప్తిగఁ గను. ౧౦౦ 83

మొదటిసర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

—బ్రహ్మ వాల్మీకికిఁ బ్రత్యక్షమగుట.—

క. అనివచియించిన నారద, ముని దగువాక్యంబు వినుచుఁ ♦ బూజించె మహా
ముని, వాక్యవిశారదుఁడై, తనరెడు వాల్మీకి శిష్య♦తతిసంయుతుఁడై. ౧ 84
తే. ధర్మమతియైన వాల్మీకి♦తన్నువిధిని, బూజ నలరంగఁ జేయ వి♦బుధముని యగు
నారదుండును జన వేఁడి ♦ నాకపథము,నందనుజ్ఞాతుఁడై పోయె ♦ నంత నచట.
క. మునిపతి ముహూ_ర్తమాత్రం,బున నిర్జరలోకమునకుఁ ♦ బోయిన గంగా
ధునికిం జేరువఁ దమసా,ఖ్యనదీతీరమున కేగి ♦ యాతీరమునన్. ౩ 86
మ. తనపార్శ్వంబున నున్న శిష్యుఁగని తీ♦ర్థంబంన పంకంబుగాఁ
దనరం జూపి యకర్దమం బిది భర♦ద్వాజా! మనోజ్ఞంబు స
న్మనుజస్వాంతముఁ బోలియున్నది ప్రస♦న్నంబైనపాథస్సుచే
విను మిందుం గలశంబు నిల్పి యిడుమా ♦ వే వల్కలం బిప్పుడే. ౪ 87
తే. ఉ_త్తమం బీనదీతీర్థ ♦ మి_త్తఱి నిట
స్నానమొనరింతు ననిన నా ♦ చ్ఛాత్రుఁ డమల
బుద్ధి, నియతుండునై వల్క♦మును నొసంగె
మునికి గురువునకున్ మోద♦మునఁ జెలంగి. ౭ 88
తే. ఛాత్రహ_స్తమునందుండి ♦ సరగ వల్క
లమ్ము నియతేంద్రియుండగు ♦ నమ్మునిగొని
విపులవనమును నెల్లెడ ♦ వేడ్కఁ గనుచు
సంచరించుచు సన్నికృ♦ష్టస్థలమున. ౮ 89
క. అనపాయంబుగ నిచ్చఁగ, వనమునఁ జరియించు క్రౌంచ♦వాజి మిథునమున్

గనియె మనోజ్ఞవ్వనమునఁ, దనరంగ భగవంతుఁడైన ♦ తాపసి యంతన్. ౯౦ 90

ఆ. అట్టి జంట నుండి ♦ యఘనిశ్చయుండయి, పగకు నాలయమగుచు ♦ నేఁగుబోయ
పురుషపక్షి నేసె ♦ ధరణీసురర్షి యుఁ, గాంచుచుండె నదియుఁ ♦ గనుఁ దపించి.

చ. ధరణితలంబునం దిరిగి ♦ దారుణరక్తపరీతమూర్తి యై
బరము దగంగఁ జచ్చుటయు ♦ భర్తను గాంచుచు నేడ్చి దీనతం
ధరరవమొప్ప నత్తఱిని ♦ దామ్రశిరంబయి కేళి సేఁతనుం
బరవశమై వియోగవశ♦పక్షియుగం బయి ప్రాణమున్ విడెన్. ౯౨ 92

ఆ. సహచరంబునైన ♦ స్వప్రాణవిభుఁ బాసి, యుమ్మలించుచున్న ♦ యామె నవని బోయ
వ్రేటు తాఁకి పడిన ♦ ద్విజముని గని కృప, నంది ధర్మబుద్ధిఁ ♦ దనరు మునియు.

క. కరుణాపరతంత్రుండై, స్మరకేళిఁ జెలంగు వేళను ♦ జంపఁదగనిదిం
చరని మఱి యేడ్చు పక్షిని, బరికించి పలించె వ్యాహృత♦భావము వెలయన్.

*క. విను మానిషాద! క్రౌంచము, గునమున నీ వేటు నాటఁ ♦ దునిమితి కామం
బున మోహము నొందుచుఁగడుఁ, దనరఁగనిటఁగనుమా శాశ్వత♦గతుల ప్రతిష్ఠన్.

చ. అని వచియించి పక్షివిధ♦మంతయుఁ జూచుచు సత్మునీంద్రు నె
మ్మనమున నొందెఁ జింత యిటు♦మాట యిటెట్లు వచించినాఁడనో
వనటఁ గృశించు పక్షిఁగని ♦ వారని శోకమహార్తి నొందితిన్
గనుఁగొనఁ జిత్రమియ్యదని ♦ క్రమ్మఱ నమ్మునిపుంగవుఁ డెంచెనున్. ౯౬ 96

తే. అరయఁ బ్రాజ్ఞులలో బ్రాజ్ఞుఁ ♦ డగుట నచటఁ
బరమమునమునఁ జింతించి ♦ పలికె శిష్యుఁ

*ఈపద్యమునకుమూలశ్లోకము "మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమః శాశ్వతీః సమాః, యత్క్రౌంచ మిథునా దేకమవధీః కామమోహితమ్" అని. దీనికిఁ బ్రాఁచీనవ్యాఖ్యాతలు చెప్పిన వ్యాఖ్యార్థములు రెండు. ఒకటి శాపపరము. రెండవది భగవత్పరము. కావుననిట్టి యర్థద్వయమునకుఁ బదవిభాగము చేయునపుడు మొదటియర్థమున వినుమా, నిషాద! కనుము. అశాశ్వతిమగు ప్రతిష్ఠన్ అనియును, విభజించినచో ఓబోయవాఁడా! క్రౌంచపక్షులు రెండు సుతేఁజమునఁ బెనఁగుచుండి నంతఁ గామమునవొడలు తెలియక క్రీడించుపురుషపక్షిని చంపివేసితివి కావున నీకు శాశ్వతముగ నశించుదువు అని శాపపరమగునర్థము కావ్యకన్యక తొలుతనోలుత వాల్మీకిముఖమునుండి యవతరించుటచే దానికి నిట్టి కఠినమగునర్థము చెప్పుట తగదని భగవత్పరమైన యర్థమును చెప్పిరి. అప్పుడు ప్రకృతపద్యమునఁ బదవిభాగ మిట్లు చేయవలయును. విను, మానిషాద! ఇలన్, కనుము, శాశ్వతిమగు ప్రతిష్ఠన్. అని మా యన లక్ష్మి. మానిషాద!=లక్ష్మీనివాసభూతుఁడవగు నో శ్రీమహావిష్ణూ! క్రౌంచమిథునమునకుఁ బోలిన మందోదరులనుండి, కామమున నొడలు తెలియక విహరించుపురుషుని (రావణుని) నేకారణమునఁ దునిమితివో, అట్టి లోకోపకారకార్యముచేత భూలోకమున శాశ్వతప్రతిష్ఠను బొందుమా అని. కావ్యమునకు మంగళాచరణము చేయుట ప్రాచీనాచారమగుట నీయర్థము సుసంగతమని యని భావము. మఱియు దీనినుండియే కావ్యార్థసూచనమగునని కొందఱర్థము చెప్పిర. ఇట్టివ్యాఖ్యానచంద్రమణములకు మందలయుండదు.

గాంచి యీరీతి నిది సమా♦క్షరముఁ బాద
బద్ధము నయి తంత్రీలయ ♦ భాసురమయి. ౧౭ 97

కం. తనరారె నిద్ది శోకా,ర్తుని విషయకమౌ ప్రవృత్తి♦తోఁ దగుఁ గాన
జను శ్లోకమనఁగ వేఱొక, పనికై యిది కాదటంచుఁ ♦ బల్కఁగనంతన్. ౧౮

కం. అనుమోదంబున శిష్యుఁడు, మునివర్యప్రోక్తవాక్య♦మున నుత్తమమున్
దనవాగ్వశమగు నట్లుగ, నొనరిచె సంహృష్టుఁడయి గు♦రూత్తముఁ దలరెన్.

చ. మునిపతి యంత శాస్త్రవిధ♦మున్ విడనాడక నిర్మలంబుగాఁ
దనరెడి యాసుతీర్థమునఁ ♦ దత్పరబుద్ధి మునింగి యీశ్వరే
చ్ఛను దనయంత వెల్వడిన ♦ చారుతరార్థము దానినే మనం
బునఁ దలపోయుచున్ మరలెఁ ♦ బూజ్యతరాశ్రమసీమ కంతటన్. ౨౦ 100

కం. మునివలన శాస్త్రముల నేర్చిన మేటియు వినయధనుఁడు ♦ శిష్యుఁడు నగున
మ్మునియు జలపూర్ణకలశం,బును గైకొని వెంటనంటి ♦ పోయెం గడఁకన్. 101

చ. తనదగు నాశ్రమస్థలముఁ ♦ దానును శిష్యుఁడు చేరి దేవపూ
జనములు లోనుగాఁగలుగు ♦ సద్విధులన్నియుఁ దీర్చి యాసనం
బున నుపవిష్టుఁడై మునియు ♦ బుద్ధిఁ బ్రయత్నము లేకయే జనిం
చినదగు శ్లోకమేమొ యను♦చింతను బొంది యనేకగాథలన్. ౨౨ 102

కం. మనమునఁ దలంచె నవ్వలఁ, జనుదెంచె స్వయంవిభుండు ♦ జగముల నిర్మిం
చినమేటి మహాతేజుఁడు, మునిపతిఁ గన బ్రహ్మ నాల్గు♦ముఖము లలరఁగన్.

చ. వనజజు రాకఁ గాంచి ముని♦వర్యుఁడు వేగమ లేచి యంజలిం
బొనరిచి నారదాగమన♦ముఖ్యవిచిత్ర విధిప్రయత్న మే
మని మది విస్మయంపడి ప్ర♦యత్నమునన్ నియతాంతరంగుఁడై
యనఘుని మ్రోల వాఙ్నియమ ♦ మారఁగ నిల్చి నితాంతభక్తిమై. ౨౪ 104

తే. అబ్జసంభవు నతనిఁ బా♦ద్యార్ఘ్యములను
నాసన స్తుతిముఖముల ♦ నర్చనంబు
సలిపి శాస్త్రోక్తముగ నమ♦స్కారము లిడి
యవ్యయంబగు కుశలంబు ♦ నడిగె నంత. ౨౫ 105

చ. తనకయి పూజితంబగుచుఁ ♦ దద్దయు రమ్యమునైన యాసనం
బునఁ దగఁ గూరుచుండి ముని♦ముఖ్యుని వాల్మికిఁ గూరుచుండు మా
సనమున నంచు నాజ్ఞయిడె ♦ సారససూతియు షడ్విభూతులన్
దనరెడు బ్రహ్మ, యమ్మునియు ♦ ధాతృననుజ్ఞ వసించె దానిపై. ౨౬ 106

తే. ఎలమి లోకపితామహుం ♦ డెదుటఁ దోఁచి
యాసనంబునఁ గూర్చుండ ♦ నయ్యెదనునఁ

బక్షిహననంబు బొందె స్వ♦స్వాంత మొలయ
ధ్యానమును జేయుచుండె న♦వ్యమునివరుఁడు. ౨౭ 107

సీ. రతిలాలసంబును ♦ రమ్యకూజితమును నగు మగపులుఁగును ♦ న ట్లకార
ణముగఁ జంపెను విరో♦ధమునదానినిబట్టుకొనుబుద్ధియును బాప♦మనసుగలుగు
వ్యాధుండు కుత్సిత♦మగును నాతనికృత్యముని శోకపరవశుం♦డగుచుఁ బెంటి
పులుఁగును దనసుసం♦బున నెంచి చింతించి పలుమాఱులిట్టు లు♦చ్చరమహాని

తే. శోకమునెపొందిమంపటి♦శ్లోకమాత్మఁ, జదివె,నజుఁడంతనమ్మునీ♦శ్వరునిఁగాంచి
తత్త్వమెఱుఁగమి మది నిట్లు♦తత్తఱపడె, ననుచుఁబెద్దగనవ్వియి♦ట్లనివచించె.

క. మునివర! శ్లోకమె నీచే, నొనరింపం బడియె దాని ♦ నొగి మననమున నీ
వనుపవ మేలొకొ చింతింప, నిఁకఁ మానంగవలయుఁ ♦ బరమార్థ మిదా.

క. వినుమీ మదభిప్రాయం, బునని సరస్వతి యిదిట్లు ♦ పొందె న్నినుఁ గా
వున మునిపుంగవ! రాముని, ఘనతరచరితంబు నీవు ♦ గావింపు మిఁకన్. ౩౦

తే. ధర్మచిత్తుండు పండితుఁ ♦ డనఘవాఁడు
జగతి సుగుణాఢ్యుఁ డతిధైర్య♦శాలి రాముఁ
డతని చరితంబు నారదుం♦డను మునీంద్రు
వలన విని నట్లు రచియింపు ♦ మలరి నీవు. ౩౧ 111

సీ. సౌమిత్రిసహితుఁడై ♦ ధీమంతుఁడగు నలరాముని చరితంబు ♦ రావణాది
రాక్షసగణచరి♦త్రంబు సీతాదేవి చారిత్రమును రహ♦స్యంబు సర్వ
విదితమౌవృత్తంబు♦విబుధమునీంద్రుఁడౌ నారదువలన సం♦తయును నీకుఁ
దెలియకయుండినఁ♦దెల్లమౌఁ జుమి సర్వవృత్తాంత మింక నీ ♦ విపుడు చేయఁ

తే. దగిన యట్టికావ్యంబునఁ ♦ దవ్వచన, మ
దెయ్యెడలఁ గొంచెమైన న♦నృతము గాక
బాధితార్థంబు గాక స♦ర్వహితమగుచు
వెలయఁ గలదని తెలియుమా ♦ విప్రవర్య! ౩౨ 112

క. ఒనరింపు శ్లోకబద్ధము, మనోహరము పాపహరము ♦ మంజులమును నై
తనరారు రామచరితం, బును నీవు ధరామరర్షి♦పుంగవ! యెలమిన్. ౩౩ 113

చ. ధరణితలంబునన్ శిఖరి ♦ తల్లజముల్ నదులెంతదాఁక సు
స్థిరములుగాఁ జెలంగునో, వి♦శీర్ణము గాకయె రామగాథ సం
చరణము సేయు లోకముల; ♦ సాధునుతిం గనుచున్ మునీంద్ర! త్వ
ద్విరచితమైన రామకథ ♦ నెల్లునొ యెంతటిదాఁక నీధరన్. ౩౪ 114

తే. అంతదాఁక సన్నిర్మిత ♦ మగుచుఁ బైనఁ
గ్రింద నలరారు నాలోక ♦ బృందమందు
నిచ్చఁ జరియింపఁ జాలుదు ♦ వెపుడు కోర్కి
పుట్టునో యప్డు మోక్షంబుఁ ♦ బొందఁగలవు. ౩౫ 115

క. అనిపలుకుచు భగవంతుఁడు, వనజజుఁ డచ్చటనె స్వీయ♦వర్ష మితరదృ
ష్టినిచయమునఁ బడకుండం, గను జేసెను దద్విధంబుఁ ♦ గాంచి మనమునన్.

ఆ. శిష్యసహితుఁడగుచు ♦ జెలఁగుచు భగవంతుఁ
డైన మౌని విస్మ♦యంబు నొందె
నపల నతని శిష్యు ♦ లందఱుఁ బలుమఱు
సంతసమునఁ బొదలి ♦ వింతపడుచు. ౩౯ 117

ఆ. మరల మరల మున్ను ♦ మౌని వచించిన, శ్లోకమును బఠించి ♦ సొరిది నొకరి
కొకరు చెప్పుకొనుచు♦నొకచోటఁ జేరి వి,స్మయము మీఱఁ బొదల♦సాగిరంత.

చ. అనఘ మునీశుచే నెది స♦మాక్షరమై తగి నాల్గుపాదముల్
తనరఁగ జూడఁగాఁబడియె ♦ దానినె శ్లోకము శిష్యసంఘ మె
య్యనఁ బఠియించుటన్ మరల ♦ నందెను శ్లోకత; నంత నెమ్మనం
బునఁ బరమేశు నెన్ను ముని♦బుద్ధిని నివ్విధిఁ దోఁచె యోచనల్. ౪౧ 119

సీ. ఇట్టి శ్లోకంబుల ♦ నెల్ల రామాయణ కావ్యంబు విరచింతుఁ♦గడఁగి యనుచుఁ
దనబుద్ధి నెంచి యు♦దారచిత్తము గల్గి యశమున నలరారు♦నట్టి మౌని
వరుఁ, డుదారంబులై ♦ వఱలు వృత్తంబుల ద్రాక్షాదిపాకవి♦రాజితార్థ
ములుగల పదములఁ♦బొలిచి సుందరములునై సమాక్షరముల ♦ నలరుచున్న

తే. శ్లోకశతముల సద్యశ♦శ్శోభితుఁడగు
రాముచరితంబుఁ గీర్తిక♦రంబుగాఁగఁ
బొలుచు కావ్యంబు రచియించెఁ ♦ గలుషహరము
నగుచు నయ్యాది సంధుల ♦ నందమగుచు. ౪౨ 120

చ. మనమునకింపుఁ గూర్చెడు స♦మాసములన్ రసవత్పదంబులన్
దనరుచుఁ దూఁచినట్లు సమ♦తన్ దగుచున్ రసవంతమైన య
ర్థనియతి గల్గున ట్లమరి ♦ ధన్యతఁ బొల్చు రఘుప్రవీరు పా
వనచరితంబు మౌనివృష♦భ ప్రతిపాదిత మొప్ప నెంతయున్. ౪౩ 121

తే. అదియు రావణుమరణంబు ♦ ననువదించు,
దాని వాల్మీకిశిష్యవి♦తానమునకు
నెఱుక పఱచెను దానినే ♦ యెసఁగు మోద
మున నిరీక్షింపుఁడీ యది ♦ ముక్తి నొసఁగు. ౪౩ 122

రెండవ సర్గము సంపూర్ణము.

3-వ సర్గము.

—శ్రీరామాయణకథాసంగ్రహము.—

ఆ. ధర్మశీలుఁడైన ♦ తాపసి ధర్మయుతము సమగ్రమౌ ను♦వమునికథిత
మునగు చరితమెల్ల ♦ వినియు ధీమంతుఁడై, రామచరితవిస్త♦రంబుగాఁగ. ౧ 123

క. విరచింపఁదలఁచి యమ్ముని, నరుఁడట శాస్త్రోక్తరీతి ♦ వారిచి దర్భ
త్కరమును బ్రాగగ్రంబుగఁ, బరఁగంగాఁ జేసి దాని♦పయిఁ జేరి తగన్. ౨ 124

చ. తనగురువుం దలంచి కయి♦ నమ్మలు మోడ్చి యథావిధానము
బ్ధినిరఘురామవృత్తము ను♦దిక్ వెదకంగను రామలక్ష్మణా
వనితనుజాచరిత్రములు ♦ భార్యలతో నలరారు రాజు సా
వనచరితంబు రాష్ట్రమున ♦ భాసిలువృత్తము చెల్లినట్లుగన్. ౩ 125

తే. కాన నయ్యెను మఱియు స♦కాలమునందు
వారి నవ్వులు మాటలు ♦ వారి గతులు
వారి చేష్టలు నబ్బగ♦వంతు కరుణ
జరగినట్లుగఁ దోఁచె న♦న్వరముని మది. ౪ 126

క. తనతమ్మునితో సతితోఁ, జని వనమున రాఘవుండు ♦ సత్యశపథుఁ డౌ
య్యనఁ దిరుగునప్పుడట జర,గినదంతయుఁ జూడఁజాలెఁ ♦ గృతతపుఁ డగుటన్.

తే. ధర్మమతియైన వాల్మీకి ♦ తత్సను స్త
చరితమును యోగమున మున్ను ♦ జరగినట్టి
దాని జరగంగఁ బోయెడు♦దానిఁ గనియెఁ ౭
గరతలామలకంబును ♦ గాంచినట్లు. ౬ 128

సీ. ఉన్నది యున్నట్లు ♦ లోగి మహాద్యుతియైన ముని యభిరాముగా♦మునిచరిత్ర
మును నెల్లఁగాంచిదా♦నిని జేయఁబూనె; నయ్యదియు ప్రధానకా♦మార్థగుణయు
తంబయి కేవల♦ధర్మార్థగుణవిస్తృతంబయి రత్నయు♦తంబగుచు తగు
సాగరమన నొప్పి ♦ సర్వజనంబుల వీనులవిందుగా ♦ వెలసి చిత్త

తే. మోదదంబయి తనరారె ♦ మున్ను నార
దముని యెవ్విధిఁ జెప్పె నం♦తయును రాము
చరిత మట్లె రచించె ద్వి♦జప్రవరుఁడు
మౌని షడ్గుణవిభవుండు ♦ మానితముగ. ౮ 129

—రామాయణకథాసంగ్రహము—

చ. జనకునిదౌ తపఃఫలము ♦ చక్రవతారము నైనయట్టిరా
ముని జననంబు, భూరిబల♦ముల్, జనతాప్రియవర్తనంబు, న
జ్జనులప్రియంబుఁ బొందఁదగు♦చందము గల్గినయుక్తి, యోర్పునం
దనరుట, యుగ్రభావరహి♦తంబుగ నుండుట, సత్యశీలముల్. ౧౦ 130

చ. అనుజుఁడు లక్ష్మణుండు తను ♦ నాదరమొప్పఁగఁ గొల్చి రాఁగఁ దా
మునిపతియైన గాధిసుత♦ముఖ్యమహాధ్వర కృత్యరక్షణం
బును నొనరింపఁబోవుతఱి ♦ మోదమునన్ బహుచిత్రగాథలన్
జనువున మౌని చెప్పుటయు ♦ శంకరు చాపవిఖండనంబునున్. ౧౧ 131

తే. సీతమొదలగునట్టి యా♦చెలువల దగు
పరిణయము రాము రామవి♦వాద మవల
దాశరథిసద్గుణౌఘకీ♦ర్తనము రాముఁ
బట్టభద్రునిఁ జేయంగఁ ♦ బాటుపడుట. ౧౨ 132

ఉ. దానికి నంతరాయమును ♦ దా నొనరింపఁగఁ బూని కైక యెం
తేని ప్రయాసమూనుటయు ♦ నేర్పడనట్టులె విఘ్నమాటయున్
గానల కా రఘూద్వహుఁడు ♦ కైకనెపంబునఁ జేసి పోవుటల్
సూనునికై యజాత్మజుఁడు ♦ శోకముమై విలపించుటల్ తగన్. ౧౩ 133

చ. తనయునిదౌ వియోగమునఁ ♦ దాళఁగఁజాలక వృద్ధరాజు భూ
మిని విడనాడి పోవుటయు, ♦ మిక్కిలి దుఃఖము తమ్ము నేఁచఁగా
జనులు తపించి వెంటఁజనఁ ♦ జయ్యన వారిని రాఘవుండు వం
చనమునఁ బాసి యేగుట, ని♦షాదవిభుం గని రాఘవుం డొగిన్. ౧౪ 134

తే. మాటలాడుటయుఁ, నట సు♦మంత్రుఁ డనెడు
సూతుఁ డా రాఘవు వీడి ♦ శోక మడరఁ
బురమునకుఁ బోవుటయు, నంత ♦ సురతటినిని
దాఁటుటయు నవ్వలన్ భర♦ద్వాజుఁ గనుట. ౧౫ 135

సీ. అవల భరద్వాజు ♦ నాజ్ఞచేఁ జిత్రకూ
టాద్రిని గనుటయు ♦ నచట వాస్తు
శాస్త్రరీతిఁగ నొక్క ♦ సదనంబు నిర్మించి
యందునుండుట, భర♦తాగమనము
నతఁడు రాముని దేర్చి ♦ యభిమతమును దీర్ప
మని వేఁడుటయుఁ, దండ్రి ♦ కచట సలిల
కృత్యంబు దీర్చుట, ♦ కీర్తనీయములయి,
వరములై తనరారు ♦ పాదుకలకుఁ
బట్టంబుఁ గట్టుట ♦ భరతుఁ డవ్వాని నం
దిగ్రామునయందు ♦ నిల్పుటయును,
తే. రాఘవుం డట దండకా♦రణ్యమునకుఁ
జనుటయు, విరాధుఁ డనువాని ♦ జంపుటయును
నవల శరభంగదర్శనం ♦ బట సుతీక్ష్ణ
మునిసమాగమమును భూమి♦తనయ యెలమి. ౧౬ 136

క. అనసూయతో వసించుట,యును నామెయు నంగరాగ♦మొసఁగి నిచ్చుటయున్
ఘనుఁడైన యగస్త్యుని దర్శనలాభ జటాయుపక్షి ♦ సందర్శనముల్. ౧౮ 137

తే. పంచవటి కేగుటయును శూ♦ర్పణఖఁ గనుట,
దానితోడి సంవాదము ♦ దానినాఁగి వి
రూపిణిగఁ జేయుటయు, ఘోర♦రూపులగు ఖ
రత్రిశిరసులు మొదలగు ♦ రాక్షసులను. ౧౯ 138

క. తునుముట, సీతహరించెదు, ననికై రావణుఁడు తాను ♦ వచ్చుటయును, న
వ్వని మారీచునిఁ జంపుట,యును, సీతాహరణమంత ♦ నుగతాపమునన్. ౨౦

తే. రాముఁడట శోకమంది య♦రణ్యమెల్లఁ
దిరుగుట, జటాయుమృతియుఁ. ద♦త్పరిసరమున
నున్నయట్టి కబంధమ♦హోగ్రదనుజు
దర్శనముఁ, బంప నాఁబడు ♦ సరసుఁ గనుట. ౨౧ 140

క. చనిచని యవ్వని శబరిం, గనుటయుఁ బవమానసూనుఁ ♦ గాంచుటయును, న
వ్వనినుండి ఋశ్యమూకం,బును జొచ్చఁగ వారి సయన♦మును జేయుటయున్.

తే. అందు సుగ్రీవుఁడను వాన♦రాధిపతి స
మాగమంబును, సాలభే♦దాదికృత్య
ములను వానికి విశ్వాస♦మును జనింపఁ
జేయుటయు, వానితోఁ జెల్మి ♦ సేయుటయును. ౨౩ 142

చ. జనకసుతాధవుండప్పుడు ♦ సాధ్వి వసించిన చోటెఱుంగఁగా
మనమునఁ గోరి వాలికి స♦మానుమవిక్రమశాలికిన్ స్వవి
త్రునకును నైనవైరమును ♦ రూఢిగ సూర్యసుతుండు చెప్పఁగా
వినుటయు, వారియుద్ధమును; వింతగ వాలివధంబు నవ్వలన్. ౨౩ 143

తే. ఎలమి సుగ్రీవునకు రాజ్య ♦ మిచ్చుటయును
దార విలపించుటయు భూమి♦తనయ వెదుకఁ
గా శరత్కాల మది ముఖ్య♦కాల మగుటఁ
గీశములఁ బంప రామసు♦గ్రీవు లొకట. ౨౪ 144

తే. సమయమును జేసికొనుట వ♦ర్షదినము లొగి
మిన్నకుండుట, మఱి యూర♦కున్నవాన
రావనీశుని పయి రాముఁ ♦ డలుగుటయును
బలములను గూర్చుటయును ది♦క్కులకనుపుట. ౨౫ 145

చ. బలముల నన్నిదిక్కులకుఁ ♦ బంపెడువేళను గీశభూధవుం
డిలఁగల ద్వీపసింధువుల ♦ నెల్లను జెప్పుట, వాయుసూనుపైఁ

గల కరుణావిశేషమున ♦ క్ష్మాపతిచంద్రుఁడు స్వాంగుళీయకం
బలరి యొసంగుటయ్యనిలు ♦ నాత్మజుఁ డందఱఁ గూడిపోవుచున్. ౨౬ 146

తే. దక్షిణంబున నలరారు ♦ స్థలములందు
సీతఁ గలయంగ వెదకుట, ♦ చిత్రరీతి
జాంబవంతుండు బిలమొక్క ♦ చక్కఁ గనుట
యచట నందఱు మృత్యువు ♦ నందఁ దలఁచి. ౨౭ 147

సీ. కూరుచుండుట, యందు ♦ ఘోరరూపంబగు సంపాతి యను ఖగ ♦ స్వామి, వారి
కనులకుఁ దోఁచుట ♦ కడలి దాఁటెడు పూన్కిఁ బర్వతంబెక్కుట ♦ పవనతనయుఁ
డంబుధి దాఁటుట ♦ యబ్ధిమాటను విని వచ్చెడు మైనాక ♦ పర్వతంబుఁ
గాంచుట, యటసింహి ♦ కావధంబును లంక యంతికంబున నున్న ♦ యట్టి మలయ

తే. పర్వతంబును గాంచుట ♦ పత్తనమున
రాత్రిఁ జొచ్చుట, యటఁ గీశ ♦ రాజభటుఁడు
నొంటిఁ జింతించుటయు, నందు ♦ నొక్కచోటఁ
బంక్తిగళుఁ గాంచుటయును, బు ♦ ష్పకముఁ గనుట. ౨౮ 148

క. ఆపానభూమి నచ్చుట, నాపవనాత్మజుఁడు గనుట ♦ యంతఃపురమున్
ఓపికఁ గనుఁగొంటయు మఱి, యాపత్తనమం దశోక ♦ మను వనమలరన్. ౨౯

క. కనుఁగొన నచటికిఁ జనుటయు, జనకసుతం గనుట, రామ ♦ చంద్రుఁడు దయచే
సినయుంగరమును గుఱుతుగ, వనజాక్షికి నొసఁగుటయును ♦ వాయుజుఁడచటన్.

క. సురవైరినాథు రావణుఁ, దరుణీమణి సీతఁ గాంచి ♦ తా భాషింపన్
అరుదెంచిన వానిం గను, టరయక దానవుల కాంత ♦ లాభూజాతన్. ౩౦ 151

క. పలుకుల నదలించుటయును, గలనటఁ ద్రిజటాఖ్యవనిత ♦ కాంచుట, సీతా
లలన మఱి హనుమ కొసఁగుట, లలితాశోకవనతరువు ♦ లన్ శౌర్యమునన్.

తే. భంగపఱచుటయును, దైత్య ♦ భామలెల్లఁ
బాఱిపోవుట, రావణు ♦ భటుల వాయు
తనయుఁ డడరి వధించుట ♦ యును, గపీంద్రు
నింద్రజిత్తు గ్రహించి తా ♦ నేగుటయును. ౩౧ 153

క. హనుమంతుఁడు లంకాపుర, మును గాల్చుట, నచటివారు ♦ మొత్తో యని రో
దనము లొనర్చుట, సాగర, మును మరలన్ దాఁటి కీశ ♦ ముఖ్యుఁడు చనుటల్.

క. వానరు లెల్లను మధురస, మానుటయును రామచంద్రు ♦ నతిశుభవార్తా
సూనోక్తి నలరఁజేయుట, జానకి మానికముఁ బతి కొ ♦ సంగుట మఱియున్.

క. సరిదధిపతితోఁ గలియుట, యురుతరజలనిధి నళాఖ్యుఁ ♦ డొగి సేతువు ని
ర్భర శౌర్యంబునఁ గట్టుట, తరించి యద్దాని రాత్రి ♦ దైత్యపురంబున్.౩౪

క. అరికట్టుటయు, విభీషణుఁ, డరుదెంచిన నతనిఁ బ్రీతి ♦ నాదృతి మీఱం
బరిరక్షణంబు సేయుట, సురవైరుల నని వధించు♦చొప్పు నతండున్.౩౮౪ 157

తే. తెలుపుటయుఁ, గుంభకర్ణుండు ♦ దెగుట, మేఘ
నాదుఁ డనిఁ గూలుటయు, దైత్య♦నాథునిధన,
మవల జానకిఁ గొనుటయు, ♦ నరిపురమున
నవ్విభీషణు శుభగుణు ♦ నాదరమున. 158

తే. పట్టభద్రునిఁ జేయుట ♦ భాసమాన
పుష్పకంబును గనుట, స్వ♦పురముఁ గానఁ
జనుట, భరతునిఁ గలియుట ♦ జానకీశు
భవ్యపట్టాభిషేకోత్స♦వము జరుగుట. 159

సీ. సైన్యంబునెల్లను ♦ సాగనంపుట (స్వీయ రాష్ట్రంబు నసుధిక ♦ రంజనముగఁ
బాలించుటయు, భూమి♦పట్టిని బాయుటయును,) బూర్వకాండాళి♦నొనరఁ జెప్పె
భూతలంబున రాము♦భూనాథుఁ డొనరింపఁబోవు కృత్యావళిఁ♦బూజ్యఁ డాచు
భగవంతుఁ డయి వెల్గు♦వాల్మీకి యుత్తరకాండమ్మున వచించె; ♦ జ్ఞానరసుతు
తే. జీవితునిఁ జేసి హయమేధ ♦ పావనముఖ
మును నొనర్చుట మొదలగు ♦ ఘనకథాళిఁ
బొలుచు నుత్తరమా కాండ♦మనఁగ నదియు
దివ్యవాల్మీకివచన సం♦భావ్యమారు! ౩౮ 160

మూఁడవ సర్గము సంపూర్ణము.

౪-వ సర్గము.

కుశలవులు రామాయణమును బాడుట.

ఉ. *స్వీకృతరాజభావుఁడయి ♦ చెల్వువహించెడు రామచంద్రు న
స్తోకచరిత్రముఁ విమల♦సుందరచిత్రపదోత్తమంబు వా
ల్మీకిమహర్షి సత్కృతికి ♦ మిక్కిలి యత్నము సేయువాఁడు భా
షాకమలేక్షణాధిపతి ♦ సత్కరుణాత్తమగుం డొనర్చెఁ దాన్. ౧ 161

ఆ. ఏడు కాండములుగ ♦ నిరువది నాలుగు, వేల శ్లోకములుగ ♦ వినుతరీతి
బ్రహ్మమునివరుండు ♦ పంచశతంబులౌ, సర్గములుగఁ జెప్పెఁ ♦ జారుగాథ. ౨

* శ్రీరామచంద్రుఁడు రాజ్యము పూజ్యభంగి నేలుచుండ వాల్మీకి రామాయణమును రచించెనని "ప్రాప్తరాజ్యస్య రామస్య" అనిమూలము. స్వీకృతరాజభావుఁడయి యనుదానింబట్టి తేలుచున్నది. రామావతారమునకు మునుపే వాల్మీకి రామాయణమును రచించెనను విపరీతప్రవాదము దీనిచేఁ దిరస్కృతమని తెలియునది,

చ. ఒనరిచి ప్రాజ్ఞవర్యుఁడయి ♦ యొప్పెడు వాల్మికి యశ్వమేధయా
గనిరతి కష్వలన్ జరుగు ♦ కార్యయుతంబు సహో త్తరంబుగాఁ
దనరెడు దాని నెవ్వఁ డిఁక ♦ ధాత్రి సమర్థుఁడగుం బఠింపఁగా
నని మది నూహచేసె, నపు ♦ డయ్యటవిన్ వసియించి పాత్రులై. ౩ 163

క. మునివేషులయిన కుశలవు, లనువారలు, భావితాత్ముఁ♦డై యెవ్వఁడో దీ
నిని జదువునంచు నెంచెడు, మునివర్యుని పాదములకు ♦ మ్రొక్కిరి భక్తిన్.

చ. తనదగు నాశ్రమస్థితులు ♦ ధర్మవిదుల్ ధరణీశపుత్రకుల్
ఘనయశముం దగన్ రుచిర♦గానము సేయఁగఁ జాలు నాదమున్
దనరఁగ నొప్పువారలు, సు♦దారులు నౌ సహజాతులన్ దమిన్
గనుఁగొనియెం గుశున్ లవుని ♦ క్ష్మాసురమౌని మహేంద్రుఁ డాతఱిన్. ౫

తే. గ్రహణధారణపటువులై ♦ గ్రాలి వేద
ములను నేర్చిన వారల ♦ మునివిభుండు
వేదముల యర్థమెల్ల సు♦వ్యక్తముగను
జేయఁగా నెంచి గ్రహియించెఁ ♦ జిత్తమలర. ౬ 166

క. చరితవ్రతుఁడౌ వాల్మికి, ధరణిసుతా చరితమెల్ల ♦ దశకంఠునిదౌ
మరణంబుఁ గూడఁ గావ్యము, నరుదౌ రామాయణంబు♦ననువునఁ జేసెన్. ౭

సీ. ఉచ్చరించినయప్పు♦డొగిఁ బాడినప్పుడు మధురంబునై త్రిప్ర♦మాణములనఁ
బరఁగు గానంబును, ♦ ధ్వనిపరిచ్ఛేదంబు లనెడువీనింగూడి ♦ యందమొంది
షడ్జాదికములైన ♦ జాతుల నేడింట బద్ధమై సుహితమౌ♦వల్లకీల
యాన్వితంబయి, తగి ♦ యమలమై శృంగారహాస్యకారుణ్య భ♦యానకములు
తే. వీరరౌద్రాదికంబులై ♦ వెలయు నవర
సములతోఁ గూడి పెంపొంది ♦ సాధులైన
కావ్యమును దీనిఁ బాడి ర♦క్కసలు (మౌని
భణితి నెవ్విధిఁ దగునట్టి ♦ భంగి మీఱ.) ౮ 168

సీ. గానతత్వజ్ఞులై ♦ మానితమూర్ఛనా స్థానజ్ఞులై, యన్న♦దమ్ములగుచుఁ
గంఠరమ్యస్వర♦కలితులై నరవేష మూనిన గంధర్వ♦లో యనంగఁ
గ్రాలుచు రూపల♦క్షణముల సలరారి మధురభాషణముల ♦ మాన్యులగుచు
రామచంద్రునిశరీ♦రము నుండి తీసిన యపరబింబంబులో ♦ యనఁగఁ దనరి
ఆ. నిందనీయవృత్తి ♦ నెగడక నృపసుతు, లయ్యు మౌనివేష ♦ మంది వెలసి
పారశుద్ధి నెఱిఁగి♦భవ్యాత్ములై మహా,భాగులగుచుఁ బూన్కిఁ♦బరఁగిమఱియు.
తే. జగతిఁ గల సర్వశబ్దల♦క్షణము లెఱిఁగి
యలరు కుశలవు లపుడు ధ♦ర్మంబుఁ బూర్వ

వార్తలను దెల్పు నుత్తమ♦భవ్యకావ్య
మెల్లఁ గంఠస్థముగఁ జేసి ♦ యెలమి మీఱ. ౧౩ 170
క. మునులయు సాధుద్విజులయు, ఘనసభలం దొప్పు మీఱఁ♦గాఁ బాడిరి య
మ్మునియుపదేశించిన గతి,విని వారలు సమ్మదమున ♦ వింతగఁ బొదలన్.౧౩౹ 171
తే. వారు రామాశ్వమేధంబు ♦ వఱలుచుండ
నిశ్చితస్వాంతులై మునుల్ ♦ నెమ్మిఁ గూడి
సుఖముగాఁ గూరుచుండిన♦చోటఁ జేరి
భవ్యకావ్యంబు దానిని ♦ బాడి రెలమి. ౧౪౹ 172
క. విని దాని యమ్మునీంద్రులు, ఘనముల విస్మయము పొదల ♦ మంజులభణితిన్
గనులొలయ బాష్పపూర్ణతఁ, గని వారిని మెచ్చుకొనిరి ♦ కవ్రాక్షులచేన్.
ఆ. మోదచిత్తులగుచు ♦ మునులు నిర్మత్సరుల్
మెచ్చుకొనఁగఁ దగిన ♦ మేటి గాయ
కులను గవల వారిఁ ♦ గుశలవులను సాధు
భాషణములఁ బొగడి ♦ పల్కిరిట్లు. ౧౬౹ 174
క. ఔరౌర! గీతమధురిమ, హారా! శ్లోకముల నలరు ♦ నతిమాధుర్యం
బారయఁ జిరనిష్పన్నం,బే రహి నిది మూఁచిపట్లు♦తే తెలుపఁబడెన్. ౧౭౹ 175
చ. స్వరగణసంపదల్ గలిగి ♦ చారుతరంబయి రాగయుక్తమై
పరఁగఁగఁ బాడిరక్కవలు ♦ భావముఁ జక్కఁగఁ దోఁపఁజేయుచున్
వసన, లయాదియుక్తిఁ గని ♦ ప్రౌఢముగాఁ దనరారునట్లు మా
నిరమణు లీర్ష్యఁ బోవిడిచి ♦ నిర్మలబుద్ధుల నొప్పుచుండఁటన్. ౧౮ 176
తే. వారి శ్లాఘించిరట్టి స♦భాస్థలమున
నెంతయును హృద్యమౌ రాగ♦మొసఁగు నట్లు
లతిశయస్వాదుతరముగా ♦ నలరునట్లు
కుశలవుల్ పాడిరప్పుడు ♦ కోర్కులలర. ౧౯౹ 177
చ. ముని యొకఁడాకుమారులకు ♦ మోదమునన్ వడి లేచి దా నొసం
గెను గలశంబు, నొక్కముని ♦ కీర్తిధురంధరతన్ బ్రసన్నుఁడై
ఘనతరవల్కలంబొసఁగెఁ ♦ [గాంతముగాఁ దగు లేడిచర్మమి
చ్చె, నొకమునీంద్రుఁ డొక్కముని ♦ చెల్వగు మౌంజినొసంగె హృష్టుఁడై.
క. ఒక మౌనిపతి కమండలు, వొకముని యుపవీత మొసఁగె ♦ నొగి నిచ్చను వే
ఱొకఁ డౌదుంబరమై మౌ,నికి నాసనమైనదాని ♦ నెమ్మి పొదలఁగన్.౨౦౹ 179
తే. ఒకఁడు జపమాలనిచ్చె నిం♦కొక మునీశుఁ
డాయువభివృద్ధియౌ నన ♦ నందఱప్పు
డతుల సంతోషమున మీకు ♦ నాయువధిక
మౌననుచు నాదరించిరి ♦ యాశిషముల.] ౨౦౹ 180

చ. మునిసుతులార! యద్భుతము ♦ ముఖ్యము వాల్మికిమౌనికీర్తితం
బును వరగాథ గల్గి సుక♦వుల్ కృతులన్ రచియింప మూలమై
తనరెడు దాని దీనిని య♦థాక్రమమొప్ప సమాప్తినొంది పెం
పును గని గీతముఖ్యమయి ♦ పొల్చెడుదానిని మీరలింపుగన్. ౨౧౪ 181

తే. పాడితిరి గాన శాస్త్రైక♦పటుమనీషు
లౌదు రిది పుష్టిజనకమై ♦ యందఱికిని
వినఁగ నింపయి యాయుస్సు ♦ వృద్ధిచేయు
నట్టిదయి పొల్చుఁ గాదె యీ♦యమని నెపుడు. ౨౨ 182

క. అని మౌనులు పొగడఁగ నా, మునివేషకుమారు లొకట ♦ బుధజను లెల్లన్
దనివార రాజమార్గా,ది నిఖిలసుస్థలములందుఁ ♦ దృప్తిమెఱయఁగన్. ౨౩ 183

తే. ఎల్లవారల చిత్తంబు ♦ లెలమిఁ బొదలఁ
బాడుచుండి యొకప్పుడు ♦ భరతుననుమ
తిని మహీధవు శ్రీరాముఁ ♦ గనెడు వేడ్కఁ
బోవ వారలఁ గనియె నా♦భూధవుండు. ౨౩౪ 184

చ. అరిజనకాలుఁడై తనరు♦నట్టి రఘూద్వహుఁ డాత్మదివ్యమం
దిరమున నన్నదమ్ములను ♦ దేవసుతోపము లర్చనార్హులై
పరఁగెడు వారిఁ జేర్చి మృదు♦వాక్కులచే నలరించి తత్ప్రక
ర్ష్బరమయ మాచు దివ్యమయి ♦ పొల్చెడు నర్హతమాసనస్థలిన్. ౨౫ 185

తే. జగములకు నీశుఁడౌ రామ♦చంద్రుఁ డెలమిఁ
గూరుచుండి యమాత్యులఁ ♦ గూర్మితమ్ము
లను దగం గూడి యరి జనా♦ర్దనుఁడు నియతుఁ
డగుచు నలరారి మది మోద ♦ మతిశయిల్ల. ౨౬ 186

తే. చక్కఁదనమున నొప్పిన ♦ సహజులఁ గని
భరతు లక్ష్మణు నతని సో♦దరునిఁ జూచి
పలికెఁ జిత్రపదార్థైక♦లలితమైన
గాథ దీనిని వినఁదగుఁ ♦ గడు ముదమున. ౨౭ 187

క. సురతేజస్సహితుల న,య్యిరువుర గాయకుల నిట్టు ♦ లెలమిఁ గులుకువా
క్సరణిని బ్రేరేపించెను, ధరణీవరుఁడంత నన్న♦దమ్ములు మిగులన్. ౨౮ 188

చ. పలుకులచేత గీతమున ♦ భవ్యము రాగయుతంబు పూజితం
బలఘుతరస్వనంబునయి ♦ యందము నింపుచు వల్లకీ లయం
బులగతి విశ్రుతార్థమయి ♦ పొల్చెడునట్టులు పాడిరంత వా
రల దగు గీతమాసభను ♦ రాజిలె సర్వజనానుకూలమై. ౨౯ 189

చ. ఘనసభఁ జేరి యున్నముని♦కాండశరీరములున్ మనంబు హృ
ద్వనజములున్ సుఖైకరతి♦భాసిలఁ గర్ణసమాశ్రయంబుగాఁ
దనరు సుఖంబు నిచ్చుచును ♦ దద్దయు రమ్యముగాఁ జెలంగె ని
మ్మునులు నరేంద్రలక్షణాళిఁ ♦ బొల్చుచు భూరితపఃప్రభావులై. ౩౦ 190

తే. పరఁగుదురు నాకుఁగూడ సం♦పత్కరము మ
హానుభావంబునై తగు ♦ నౌర! చరిత
మిద్ది గావునఁ దెలియంగ ♦ నిపుడె కోరు
వాఁడ నని బుద్ధిఁ దలఁచి భూ♦వరుఁడు నెమ్మి. ౩౦౪ 191

తే. వారి కనుమతి చేయ నా♦బాలకులును, మార్గనిర్వాహసంపద ♦ మానసముల
నలరఁ జేయుచుఁ బాడి ర♦య్యవనిపతియు, దివ్యసింహాసనమునుండి ♦ భవ్యరీతి.

తే. మెల్లమెల్లన దిగి సభ♦మిగుల వేడ్కఁ, గూడుచుండి శ్రుతిద్వయా♦స్తోకసుఖము
ననుభవింపఁగ నాసక్తి ♦ నలరుమనసు, గలిగి యుండె సభాస్థలి♦గ్రాలె నపుడు.

నాల్గవ సర్గము సంపూర్ణము.

౫ - వ సర్గము.

రామాయణ కథా ప్రారంభము.

సీ. ద్వీపసప్తకమున ♦ దీపించు నీభూమి జయశాలురైన యే♦క్ష్మాపతులకు
నమ్మనుప్రభృతిగ ♦ నవనీశ్వరేంద్రుల కొరులకు దుర్లభం ♦ బఱయనన్న
యట్టుల దీనత ♦ నందెనో, తనపేర రాజిల్లఁగా సము♦ద్రము నెవండు
త్రవ్వించె దండయా♦త్రకుఁ బోవ నఱువదివేల కుమారులు ♦ విహృతనైరు

తే. లనుసరించిరొ యానగ♦రావనీశుఁ
డే మహీనాయకులలోన ♦ నెసఁగు మేటి
యగుచు; నిక్ష్వాకువంశ్యులై ♦ యమలచిత్తు
లైన యారాజవర్యుల ♦ యన్వయమున. ౨౪ 194

తే. అలరు రామాయణంబను ♦ యశముఁ గాంచి
పూజ్యమై యొప్పు నీగాథ ♦ పుట్టె రామ
విషయమును దెల్పుచున్; దాని ♦ విధి యనుగ్ర
హమున నుత్పన్నమయి యొప్పు ♦ నట్టిదాని. ౩౪ 195

క. పరఁగంగఁ జేయువాఁడను, వరరామాయణము దాని♦నపున సకలమున్
గరమనసూయను వినఁదగు, స్థిరతరధర్మార్థకామ♦సిద్ధిద మగుటన్. ౮ 196

అయోధ్యాపురవర్ణనము.

చ. ధననిచయంబు ధాన్యసము♦దాయము గల్గి ప్రమోదయుక్తమై
జను లలరన్ సమృద్ధమయి ♦ సన్నుతమౌ సరయూతటంబునం

గనుఁగొనఁగా విశాలతయుఁ ♦ గల్గిన కోసలనామధేయమౌ
జనపద మొక్కఁడుండుఁ బుర♦సత్తమ మొక్కటి వెల్గు దానిలోన్. ౫ 197

క. పురమద్ది యయోధ్యాఖ్యం, బరఁగు ధరన్ విశ్రుతమయి♦ప్రజలకుఁ దా భూ
వరుఁడైన మనువు దా న,ప్పురవరమును సుప్రసిద్ధ♦మును నిర్మించెన్. ౬ 198

సీ. పదియు రెండామడల్♦వైశాల్యమున వెడల్పునమూఁడు యోజనం♦బులు దగంగ
నిది మూలనగరి, నా♦నెన్నికఁ దగఁ గాంచి శ్రీయుతమై తగి ♦ రెండుపార్శ్వ
ములయందువృక్షముల్♦పొల్చుట సువిభక్తమయి యొప్పు భూరిమా♦ర్గాళి గల్గి
విస్తృతి సొగసున ♦ వెలసి, విచ్చిన పూలు చల్లియు నెప్పుడు ♦ జలమునిండఁ

తే. జల్లియును సొంపుగావింప ♦ జానుమీఱు
రాజవీథిని దగు నప్పు♦రంబు వర్ణ్య
మగుచు, నలరారు, నాయయో♦ధ్యను వసించి
ధర్మముల భూరిరాజ్యంబుఁ ♦ దనర మనిచి. ౭ 199

క. అలరెడు దశరథుఁడను భూ,తలపతి యమరావతిని శ♦తక్రతుఁ డెట్లు
జ్జ్వలభంగి వెలయఁ జేసెనొ, పలుభంగుల నట్లు వృద్ధి♦పఱచె నయోధ్యన్.

సీ. పురబహిర్ద్వారముల్ ♦ పొలుచునట్టి కవాటములఁ దగు; నంగడు♦లలరునొకటి
కొకటికిఁ దగులక♦యుండ; యంత్రంబులు నాయుధంబులునెల్ల♦నలరుచుండుఁ
జిత్రకారాదులు♦చెలఁగుచు నుందురు, సూతులు మాగధుల్ ♦ సొరిది, నుంద్రు
ధనధాన్యసంపదల్ ♦ దనరారు, నిరుపమ కాంతి సమృద్ధియుఁ ♦ గ్రాలుఁ బెద్ద

తే. కోటబురుజులు ధ్వజములుఁ ♦ గొమరు మిగులుఁ
బెక్కులు శతఘ్నులును దగు ♦ నెక్కడఁ గనఁ
బోయినను స్త్రీల కాటలు ♦ పోలనేర్పు
చున్న తావులు సొగసుగ ♦ నుండు నందు. ౧౧ 201

తే. మించు తోఁటలు తియ్యమా♦మిళ్ల నలరు
వనములందందుఁ గనుపట్టుఁ ♦ బట్టణమును
జుట్టియున్న ప్రాకారము ♦ శోభిలుఁ గడు
విఱివి లోఁతును దనరార ♦ వెలయుఁ బరిఖ. ౧౨ 202

క. స్థలదుర్గభూతమై పుర, మలరుట శాత్రవసమూహ♦మందుఁ జొరఁగలే
దలగారు హస్తిహయగో,వులు ఖరములు నుష్ట్రములును♦బోడిమిమీఱన్. ౧౩

సీ. కప్పముల్గొనివచ్చి♦కాచియున్నట్టి సామంతరాజావళి ♦ మలయుచుండుఁ
గొనఁగ నమ్మంగను ♦ గోరి వచ్చిన బహుదేశవర్తకసంత♦తియుఁ జెలంగు
బహురత్నచిత్రిత ♦ ప్రాసాదములు క్రీడకయి కైచేసిన ♦ కమ్రగిరులు
చంద్రశాలలుఁ బెక్కు♦చంపమ్ములమహేంద్రపురమునుబోలున♦ప్పురినిబరఁగు

తే. రాజగృహములు, జూదంబు ♦ రమణనాడఁ
గట్టినప్రదేశములు నందుఁ ♦ గానఁబడును

సోయగంబున నలరారు ♦ సుదతులుంద్రు
మణుల గమియు విమానస♦ద్మములుఁ దనరు. ౧౬ 204

క. నిందింపఁదగని దగుచున్, సుందరగృహసంఘయుక్తి ♦ శోభిల్లుచు హె
చ్చుం దగ్గు లేక సమతల,మం దెవినిర్మితము నగుచు ♦ నప్పుర మలరున్. ౧౭

చ. పురమున నందుఁ జెల్లఁగను ♦ బోల్చెడు బియ్యము; నీరుచూడ ని
క్షురసముఁబోలు, భేరులును ♦ సొంపగు వీణియలున్ మృదంగముల్
పరఁగెడు మర్దళాదులును ♦ ధ్వానముసేయుచు నుండు నెంతయున్
ధరణిని సాటిలేక పుర♦తల్లజ మయ్యది సర్వశ్రేష్ఠమై తగున్. ౧౮ 206

తే. ఆకసంబునఁ దపమున ♦ నలరి పడసి
నట్టి సిద్ధులదౌ విమా♦నాళి యట్లు
తగిన భంగి నమర్చిన ♦ సొగసు గులుకు
గృహములం దగి శ్రేష్ఠమై ♦ యొసఁగుఁ బురము. ౧౯ 207

సీ. విద్వాంసు లవ్విట ♦ వెలయుచు నుందురు; శస్త్రాస్త్రవిద్యావి♦శారదు లయి
నేర్పఱులును నగు♦నృపవరు, లసహాయుఁ, దల్లిదండ్రులుగాని♦తనయులు మొద
లైనట్టి వారలు ♦ గాని లేకయె యుండు వానిని, వంచించి ♦ బాణవితతి
నేయంగఁ దగువాని ♦ నెద భయంబు జనింపఁ బాఱెడువానిని♦బాణహతునిఁ

తే. జేయనొల్లక యుండియు ♦ సింహములును
బులులుఁ బందులు మత్తిల్లి ♦ భూరిరవము
లడర స్వీయవనంబుల♦యందుఁ దిరుగఁ
దెంపుఁ జేతులబలమును ♦ దేటపడఁగ. ౨౦ 208

క. శితశరములఁ బొలియింతురు, హితులు మహారథులునగుచు ♦ నెసఁగుమహీభృ
త్సుతవరు లట్టింద్రులరఁగ, క్షితి నెలసిన యప్పురంబు ♦ చెలఁగుచునుండున్.

తే. ఆహితాగ్నులుశమదమా♦ద్యఖిలసుగుణ,భూసురులువేదవేదాంగ♦పారగులును
సత్యరతులు మహాత్ములు ♦ సకలదులు మహర్షికల్పులుఁ గేవలా♦భ్యాసపరులు.

క. కేవలమునులునునై తగు, భూవిబుధోత్తములచేతఁ ♦ బొలుపారు పురిన్
భూవిభుఁడు దశరథాహ్వయుఁ, డావాసంబొప్పఁ జేసె ♦ నందం బలరన్. ౨౩

ఐదవ సర్గము సంపూర్ణము.

౬-వ సర్గము.

దశరథుని రాజ్యపాలనము.

చ. శ్రుతులనెఱింగి పండితుల ♦ శూరుల సత్కృతి నాదరించి, యం
చితముగ వారిలోఁ గొనుచు ♦ సిద్ధసుతేజము మీఱి, భావిసం
గతవిషయంబులన్ దెలియఁ♦గాఁ దగుశీలము గల్గి, పౌరసం
తతికిని గ్రామవాసులకుఁ ♦ దాఁ బ్రియుఁడై మఖరాజిఁ జేయుచున్. ౧ 212

సీ. ఇక్ష్వాకుకులమున ◆ నెసఁగు రాజులలోన నతిరథుఁడై ధర్మ◆తతినిరతిని
బ్రబలి యెల్లరను లోఁ◆బఱచుశక్తి నెసంగి, వరముని కల్పుఁడై ◆ వసుమతీశ
తనువొప్పుఋషియయి◆తనరారి, భూర్భువస్స్వర్లోకములయందుఁ◆బ్రస్తుతిఁ దగఁ
గాంచుచు, సైన్యసం◆కలితుఁడౌట హతారియై, సుప్రశస్తమి◆త్రాళి గల్గి,

తే. నిర్జితేంద్రియుఁడై, ధన◆నిచయయుక్తి
నింద్రుతోఁ దులఁదూఁగుచు; ◆ నెసఁగు నిధులు
గలిగియుండుటచే యక్ష◆కాంతుతోడ
నుపముఁ గాంచుచు భూస్థలి ◆ నొప్పు మెఱసి. ౩ 213

ఆ. దశరథాభిధాన◆ధరణీశుఁ డుర్వర, నతుల తేజమునను ◆ ఖ్యాతి నలరు
మనువులోక మెట్లు ◆ మనిచె ధర్మంబున, నవ్విధమున నేలె ◆ న్యాయరీతి. ౪

సీ. అమరావతీపురి◆హరిహయుఁ డేరీతి రక్షించె నట్లు ధ◆ర్మంబు నర్థ
కామమ్ములను త్రివ◆ర్గమ్ము నూని సత్యాభిసంధుండగు ◆ నవనినాథుఁ
డయ్యయోధ్యాపుర ◆ మత్యుత్తమంబును బాలించె నప్పురిఁ ◆ బ్రజలుమిగుల
నావాససుఖముల ◆ నందుట హృష్టులై ధర్మాత్ములగుచు శా◆స్త్రముల వినికిఁ

తే. బొంది స్వస్వధనంబుల ◆ భూరితృప్తి
నంది లోభంబు విడనాడి ◆ యాచకులకు
దానమొసఁగుచు నెపుడు స◆త్యంబె పలికి
యలరుచుందురు మఱియును ◆ నప్పురమున. ౬ 215

చ. ధనమును గోవులశ్వములు ◆ ధాన్యము లేనినరుండు స్వల్పమా
ధనమును గల్గు మానవుఁడు ◆ ద్రవ్యముఖంబులఁ గోరికల్ ఫలిం
పనిమనుజుండుగాని యొక◆పట్టునఁ జూచిననైనఁ గంటికిం
గనఁబడకుండుఁ, గాముకుఁడు ◆ గాని నృశంసుఁడు, నాస్తికుండునున్. ౭ 216

తే. తల్లిదండ్రుల దారపు◆త్ర ప్రముఖులఁ
బీడ సేయంగఁ దలఁచు లో◆భియును, బండి
తుండు గానట్టివాఁడును ◆ నుండఁ డందు
వెదకి చూచినఁ గాని యే◆వేళలందు. ౮ 217

చ. పురుషులు కాంతలెల్లరును ◆ బోల జితేంద్రియులై స్వభావమై
పరఁగెడు శీలవృత్తయుతి◆భాసిలి ధర్మపరాయణాత్ములై
వరమును లట్లు, స్వచ్ఛమగు ◆ స్వాంతము గల్గి యెసంగుచుందు ర
ప్పురమునఁ గుండలంబులను ◆ బూననివారలు లేరు చూచినన్. ౯ 218

ఆ. మకుటధారిగాక ◆ మైఁ బూలదండలు, దాల్పకున్నవారు ◆ తలఁప లేరు
అల్పభోగయుక్తుఁ ◆ డభ్యంగవిధి శుద్ధి, నందకున్నమనుజుఁ ◆ డచట లేఁడు. ౯

సీ. గంధంబుఁ బూయక ♦ కస్తూరికాది చర్చల మించకున్నవ♦ర్ష్మములు గల్గి
కడుపార భుజియింప♦గా నన్నమే లేక, యన్నంబుఁ బెట్టక ♦ యంగడముల
హృదయభూషణముల ♦ నెల్లను దాల్పక హస్తభూషణ కంక♦ణాదికములఁ
దాల్పక నిర్జితాం♦తఃకరణుండును గాక యుండెడువాఁడు ♦ కానరాఁడు

తే. యజ్ఞమును జేయనట్టి వా♦రరయ లేరు
విడువ కగ్నిముఖంబున ♦ వేల్వనట్టి
వారు లేర,ల్పవిద్యను ♦ వైభవాల్ప
తను, గనంబడు వారు త♦ద్ధరణి లేరు. ౧౧ 220

తే. వర్ణసంకరములఁ జేయు♦వారు లేరు
తస్కరులు లేరు సుస్థిరయో♦ధ్యాపురమున
నొక్కరేనియు, నప్పురి ♦ నున్న విప్రు
లాత్మనియతకర్మ్ముల ♦ నాచరించి. ౧౨ 221

క. అనయము విజితేంద్రియులై, ఘనభక్తి జపించి శిష్య♦గణమున కెలమిన్
దనరుచు విద్యనుఁ జెప్పుచు, గనకాదిపరిగ్రహమునఁ ♦ గడునిస్పృహులై. ౧౩

క. చెలఁగుచు నుందురు, జానప,దులలో నల నాస్తికుండు ♦ దోఁపఁ డసత్యం
బులఁ బల్కువాఁడు శాస్త్రా,వళి విననియతండు గానఁ♦బడఁడు వెదకినన్. ౧౪

తే. పండితుఁడు గాని మనుజుఁ, డో♦ర్వంగలేని
యతఁడుఁ బురుషార్థసాధన♦ము నశక్తుఁ
డైన వాఁ డొక్కఁడేని న♦య్యవనినాథు
పాలనంబును గన్నట్టి ♦ వసుధ లేఁడు. ౧౫ 224

సీ. వేదాంగషట్కసం♦వేత్తగాని యతండు చాంద్రాయణాదులఁ ♦ జరపనియతఁ
డఖిలదానంబుల ♦ నర్థుల కియ్యని వాఁడు దీనుండగు ♦ వాఁడు చపల
చిత్తుండు వ్యాధుల♦చేతఁ బీడింపఁగఁ బడిన యాతఁడు లేఁడొ♦కఁడునునైన
నప్పురంబున నరు♦లందు భామలయందుఁ గాంతి సౌందర్యముల్♦గలుగకున్న

ఆ. వారు లేరు రాజ♦వరునందు భక్తి లే,నట్టి వాఁడొకండు ♦ నరయఁ గానఁ
బడఁడు బ్రాహ్మణాది♦వర్ణసంజనితులు, పూజ సేయుదురు వి♦బుధుల నెపుడు.

చ. అతిథులఁ బూజలం దనిపి ♦ యర్థులఁ దన్పుచు దానశౌండులన్
వితతయశంబుఁ గాంతు రల ♦ విప్రులు, విద్యల శూరులై పర
ప్రతతికి వాదకాలమునఁ ♦ బాయక శౌర్యముఁ జూపుచున్ గృత
జ్ఞతను జెలంగుచుండు; రిఁక ♦ క్షత్రియముఖ్యులు నట్టివార లే. 226

చ. పురమున నందు మానవులు ♦ పూనిక ధర్మము సూనృతంబునున్
జరపుటఁ జాలయాయువును ♦ సాధ్వులఁ బుత్రులఁ బౌత్రులన్ గనో

హారగతిఁ గూడియుండు నెప్పు ♦ డంవలి క్షత్రియజాతి బ్రాహ్మణో
త్కరము ప్రధానమంచుఁ గల ♦ కాలము వారల యాజ్ఞవర్తులుగ. ౧౭ 227

తే. అనుసరింతురు వైశ్యు ♦ లవ్వవనిపతులఁ
పాదజులు విప్రబాహుజ ♦ వైశ్యులఁ దగ
ననుసరించుచు స్వీయధ ♦ ర్మాళి నిరతి
నొంది కాలంబుఁ ద్రోయుచు ♦ నుండు వారు. ౧౯ 228

సీ. మానవేంద్రుండను ♦ మతిమంతుఁడును నగు మనువుముగ్ గాచిన ♦ మాడ్కి నిప్పు
డిక్ష్వాకుకులజుఁడై ♦ యెసఁగెడు రాజుచేఁ గాపాడఁ బడియె న ♦ గరమదియును
శౌర్యాతిశయమున ♦ జ్వలనసంకాశులై యకుటిలవర్తను ♦ లగుచు రుచిర
వర్చస్సులలర న ♦ భ్యస్తవిద్యావళి తనరార నొప్పు వీ ♦ రనికరములు

తే. గలిగి యప్పురి సింహసం ♦ కలిత మగుచుఁ
దగిన గుహయట్లు వెలిఁగి దు ♦ ర్ధర్ష యయ్యెఁ
బోలుచు సింధు, వనాయు, కాం ♦ బోజభవము
లశ్లై బాహ్లీకజములగు ♦ నశ్వము లొగి. ౨౧ 229

క. హరిహయు నశ్వవరంబును, సరిపోల్పఁగ నొప్పి పురిని ♦ జానుగ వెలయుగ్ ;
గిరులకు సరివచ్చుచుఁ గుం,జరములు మనయుక్తిఁ బొల్చుఁ ♦ జంచద్గతులన్.

సీ. అవి కొన్ని వింధ్యనా ♦ నలరుపర్వతమున జనియించినవియుఁ, దు ♦ హినశిఖరిని
బుట్టినయవియు నై ♦ భూరిబలంబుల నలరుచు నైరావ ♦ తాఖ్యహస్తి
వంశంబునను, మహా ♦ పద్మగజాన్వయమున, నంజనాన్వయ ♦ మునను వామ
నాఖ్యదంతీంద్రాన్వ ♦ యము నందును జనించినవియునునై పుర ♦ మందు నెసఁగు

తే. భద్ర, మంద్ర, మృగాఖ్యలఁ ♦ బరఁగు మూఁడు
జాతులను బుట్టినట్టి గ ♦ జములు భద్ర
మంద్ర మృగ సుప్రసిద్ధనా ♦ మముల మూఁటిఁ
దనరి సంకీర్ణమగు కుల ♦ మున జనించి. ౨౪ 231

తే. భద్రమృగములు మృగమంద్ర ♦ భద్రమంద్ర
ములును నను రెంట సంకీర్ణ ♦ ములగు జాతు
లందుఁ బుట్టి మదించిన ♦ యట్టి శైల
సమగజంబుల నాపురి ♦ సతము గ్రాలు. ౨౫ 232

చ. ఒనరఁ బురోత్తమంబునకు ♦ యోజనయుగ్మము దాఁక సైన్యముల్
తనరుటచే నయోధ్య యన ♦ ధాత్రి నెసంగెడు పేరు సార్థకం
బని తెలుపంగ వెల్గు, నది; ♦ యందు వసించి యజాత్మజుండు ధ
ర్మనిరతచిత్తుఁడై మనిచె ♦ రాజ్యము సౌఖ్యయుతంబుగాఁ బగన్. ౨౬ 233

క. అతిశయతేజుఁడు దశరథుఁ, డతివిక్రమశమితవైరి ♦ యగుచును నక్షు

త్రతతిని శీతాంశుఁడు వలెఁ, బ్రతి లేని విధంబు మెఱయఁ ♦ బాలన సేసెన్.

చ. పురమది సార్థకాహ్వయముఁ ♦ బూని దృఢార్గళతోరణౌఘమై
పరఁగి విచిత్రగేహముల ♦ భాసిలి మంగళమూలమై నిరం
తరమును బూజ్యమానవగ♦ణంబులచేఁ జెలువారు, దానిన్
హరిహయతుల్యుఁడైన మను♦జాధిపుఁ డాతఁడు ప్రోచె నేర్పునన్. ౨౮౫ 235

ఆఱవ సర్గము సంపూర్ణము.

౭-వ సర్గము.

మంత్రిప్రముఖవర్ణనము.

తే. అతని కిక్ష్వాకు కులజాన ♦ కమలమతికిఁ
గార్యగతుల నెఱుంగఁగాఁ ♦ గలిగి, యింగి
తజ్ఞులై, ప్రియనృపహిత ♦ తత్పరులయి
సాధుగుణతతిరాజిల్లు ♦ సచివు లుండ్రు. ౧ 236

క. ఎనమండ్రు కీర్తిసంయుతు, లనిశము నృపకార్యసాధ♦నాదరులును రా
జున కపకృతి సేయ నెఱుం,గని మంత్రులు వీరుఁడైన ♦ క్ష్మాకాంతునకున్.

తే. వెలయు దృష్టి జయంతులు ♦ విజయనాముఁ
డవల సిద్ధార్థనామకుఁ ♦ డర్థసాధ
కాహ్వయుఁ, డశోక మంత్రపా♦లాఖ్యు లష్ట
ముఁడు సుమంత్రాఖ్యుఁడగు, వీరు ♦ భూరిబలులు. ౩ 238

చ. చెలఁగెడు వామదేవుఁడు, వ♦సిష్ఠుఁడు నాఁదగు బుత్విజుల్ మునీ
శులగమి మేటులై యలరు♦చున్ సచివోత్తము లైరి యింకనున్
గలరు సుయజ్ఞముఖ్యముని♦కాంతులు రాజహితుల్ సుమంత్రము
ఖ్యులగు ప్రధాను లెల్లరును ♦ గుత్సితకార్యములం ద్రపాన్వితుల్. ౪ 239

సీ. విద్యలఁ గడు నేర్చి ♦ విమలాత్ములై విజితేంద్రియులై లక్ష్మి ♦ యెంతయుఁ దమిఁ
దమ్ము నావేశింప♦ధాత్రిని వెలయుచుఁ గుశలులై శాస్త్రముల్♦కొఱత నొంద
కుండ నేరిచి కీర్తి ♦ యొప్పార దృఢవిక్రమాధికులై మంత్ర♦మందు నేర్పు
గలుగుట సత్కీర్తిఁ ♦ గాంచి భూపాలన మందప్రమత్తులై ♦ యాడినట్లు

ఆ. చేయఁ గలిగి యోర్పు♦చేఁ దేజమున ఖ్యాతిఁ,గాంచి సుస్మితంబు♦గ్రాలుచుండ
మాటలాడనేర్చి ♦ మఱి క్రోధకామార్థ,హేతువుల ననత్య♦మే పలుకక.౬, 240

తే. అలరు మంత్రుల కవ్వారి ♦ కపుడు తమవి
పరులవియు నైన జన♦పదములందుఁ
గలుగు చరితము త్రైకాలి♦కమ్ము చార
ముఖమునన్ విదితంబయి ♦ పొలుచుచుండు. ౭ 241

సీ. వ్యవహారములను నే♦ర్పఱులయి సుపరీక్షితములైన మిత్రభా♦వములు గలిగి
యపరాధ మొనరించు ♦ నతఁడు పుత్త్రుఁడైయైన దండించునట్టి మ♦తంబు గలిగి
ధనరాశి నొడఁగూర్పఁ ♦ దగిన రీతి ధనంబు వెచ్చించి సైన్యంబు ♦ విస్తరింప
జాగరూకులు నయి ♦ శత్రువు నైనను నపరాధ మొనరింప ♦ నట్టివాని
తే. దండనము సేయఁబూనక ♦ దస్యుతతిని
వారణక్షమశౌర్యంబు ♦ వఱల శత్రు
విజయమందు నుత్సాహంబు ♦ వెలయ నీతి
శాస్త్రములఁ గూడియుండెడు ♦ స్వాంతము దగ. ౧౦ 242
మ. తమదేశంబున నున్న సాధుజనసం♦తానంబు నెల్లప్పుడు
ద్యమ మొప్పారఁగఁ బ్రోచి విప్రనృపవి♦త్తంబుల్ హరింపంగ నే
సమయం బందుననేఁ దలంప కొకఁడే ♦ చందంబునన్ గాని నే
రము సేయన్ బెనుపూన్కి దానిదగు సా♦రం బేర్పడం గాంచుచున్. ౧౧ 243
ఆ. తప్పు నిజమటంచుఁ ♦ దమ మదులం దోఁపఁ, దగిన విధము గాఁగ♦దండనంబు
నెరపి, బొక్కసమును ♦ నిండించి యామంత్రు, లలరు చుండు వార ♦ లర్హరీతి.
క. పరిశుద్ధత్రికరణులై, పరఁగుచు వా రైకమత్య♦భాసురు లగుచున్
వరరాజ్యతంత్రరక్షణ, పరులౌటఁ దదీయరాజ్య♦పాలన నులరేన్. ౧౨ 245
ఆ. వారి పురమునందు ♦ వారి రాష్ట్రంబున, సత్యవాది గాని ♦ జనుఁడు, దుష్టుఁ
డొరుని పత్నిఁగోరు♦నరుఁ డొక్కఁడైనను, దడవి చూచినను బు♦తంబు లేఁడు.
క. పురవరమది తద్రాజ్యముఁ, గరము ప్రశాంతముగ నుండుఁ♦గానియొకటియున్
విరహితశాంతంబై తగ, దరయఁగ నమ్మంత్రు లెల్ల ♦ నమలాకృతులై. ౧౩౪
చ. సురుచిరదివ్యవస్త్రముల ♦ శోభిలి, సన్నుతవృత్తులై, నరే
శ్వరహితకాంక్షలం జెలఁగి ♦ భాసురనీతియుతార్ద్రదృష్టితో
నిరతము జాగరూకులయి, ♦ నేర్పఱులై గురునందు సద్గుణో
త్కరమునె సంగ్రహించుచును ♦ గ్రాలుదు రెంతయు సద్గుణోన్నతిన్. ౧౫
తే. శౌర్యమున ఖ్యాతిఁ గాంచుచు ♦ సర్వవిషయ
ముల నెఱింగెడు సూక్ష్మబు♦ద్ధులు నెసంగు
చుండుట విదేశముల యందు ♦ నొప్పి యుంద్రు
విస్తృతఖ్యాతులన్ గడు ♦ వెలసి వారు. ౧౬ 249
సీ. సంధివిగ్రహముఖ ♦ సమధికతత్త్వంబు నెఱిఁగి సంపత్తుచే ♦ నెసఁగు చుండి
నను దనభావంబు♦నను నొక్కరీతిఁగా వర్తించునట్టి స్వ♦భావము దగ
నలరుచు, రాజకా♦ర్యాలోచనమ్ముల దాఁచి యుండెడు శక్తిఁ ♦ దనరి సూక్ష్మ
బుద్ధివిశేషముల్ ♦ పొలుపొంద వెలయుచు నీతిశాస్త్రవిశేష♦నియతి నెఱిఁగి
తే. ప్రజలఁ గాచుచు మానవ♦పతిహితంబుఁ, గోరి మాటాడ నేరిచి ♦ వారలుండు
వార, లిట్లు సమర్థులై ♦ వఱలి సుగుణ, భాసురులగు నమాత్యులు ♦ పరిఢవిల్ల.

క. అనిశము వ్యసనావళిఁ దన, మనమునఁ జొరనీక సకల ♦ మాన్యుండగుచున్
జనపతి దశరథుఁ డేలె న,వని న్యాయము తప్పకుండ ♦ వైభవ మలరన్. ౧౮
ఉ. చారులఁ బంపి రాష్ట్రముల ♦ చర్యల వే గతిగాఁ దెలంగునో
భూరమణుండు దా నెఱిఁగి ♦ పూజ్యగతిన్ బ్రజలన్ సుఖాత్ములన్
గారవ మొప్పఁ జేయుచు న♦ఖండముగాఁ దగు ధర్మయుక్తి న
వ్వారలు మోదయుక్తులయి ♦ వర్ధిలఁ జేయుచుఁ బ్రోచె నేర్పునన్. ౧౯ 252
తే. మఱియు నాతఁ డధర్మంబు ♦ మాని నైజ
విక్రమాదులఁ ద్రైలోక్య♦వినుతిఁ గాంచి
దాతయై సత్యవాదియై ♦ తనరి పురుష
వర్యుఁడై పాలనము సేసె ♦ వసుధ నెల్ల. ౨౦ 253
మ. నతసామంతుఁడు మిత్రవంతుఁడగు భూ♦నాథోత్తముం డాతఁ డ
ప్రతిమానంబగు శౌర్యసంగతి నమి♦త్రవ్రాతముం ద్రుంచి యు
న్నతిచే మించుటఁ దత్సముం డయిన భూ♦నాథుండు నుత్కృష్టభూ
పతియుంగానఁగ రాఁడు శత్రువులలోఁ ♦ బల్గాఱు యోజించినన్. ౨౧ 254
క. ధరణీశుఁ డతఁ డయోధ్యా,పురమున వసియించి సకల ♦ భూఖండములన్
సురపురి నింద్రుఁడు వలె ధ,ర్మరతిం బాలించె సుజన♦మండల మలరన్. 255
మ. హితకార్యాళినియుక్తులై కుశలులై ♦ యేకార్యమైనన్ సమా
హితచిత్తంబులఁ జక్కఁజేయఁదగి యెం♦తే ప్రీతి యొప్పార సు
స్థితిచే మించినమంత్రు లెల్లరు దనున్ ♦ సేవింపఁ దేజోమయ
ద్యుతులన్ గూడిన బాలభానుగతి న♦య్యుర్వీశుఁ డొప్పెన్ గడున్. ౨౨

ఏడవ సర్గము సంపూర్ణము.

౮ - వ సర్గము.

దశరథుఁడు పుత్రకామేష్టిఁ జేయఁ బ్రయత్నించుట.

తే. ఇట్టి మహిమల వెలయుచు ♦ నెల్లధర్మ
తతుల నెఱిఁగి మహాత్ముఁడై ♦ సుతులకొఱకు
నై తపంబొనరించు న♦య్యవనిపతికిఁ
గులము నిలిపెడు తనయుండు ♦ గలుగఁడయ్యె. ౧ 257
చ. తనయులఁ గాంచు టెట్లనుచు ♦ దాఁ దలపోయుచు నున్నతాత్ముఁడై
తనరెడు నమ్మహీపతికి ♦ దైవవశంబున నశ్వమేధ మి
ప్పనికయి యేల చేయనొకొ ♦ బాపురె యంచు మనీషఁ దోఁచె; న
మ్మనుజవిభూత్తముండు మతి♦మంతుఁడు గావున నొక్కనాఁ డొగిన్. ౨ 258
తే. సకలకార్యములందుఁ బ్ర♦శస్తమైన
యుద్యమంబున నలరారు♦చున్న మంత్రి

సత్తముల నందఱం గూర్చి ♦ సప్తతంతు
వొనరుపన్ నిశ్చయము సేసి♦కొనుచు నపుడె. ౩ 259

సీ. ధర్మాత్ముఁడైన యా♦ధరణీశ్వరుఁడు మంత్రిమండలమున నుత్త♦ముండు గాఁగ
నొప్పు సుమంత్రుని ♦ నిప్పుడ పోయి తోడ్కొని రమ్ము మామక♦గురువరులను
మఱియుఁ బురోహిత♦మండలమ్ము ననుచుఁ బలికె సత్వరగతి ♦ నలరు నాతఁ
డప్పుడె పోయి వే♦దాంగపారగులైన వారలను సుయజ్ఞ♦వాసుదేవ
తే. మునుల జాబాలికాశ్యపు♦లను బురోహి
తుని వసిష్ఠుని మఱియుఁ ద♦క్కిన ద్విజోత్త
ములను నందఱఁ గొనిరాఁగ ♦ నలరి ధర్మ
బుద్ధియగు నాజి యవ్వారిఁ ♦ బూజఁ దనిపి. ౬౹ 260

చ. వినయము భక్తియుం గదుర ♦ వీనులఁ బండువుసేయు నర్థముం
గనఁబడ ధర్మయుక్తమయి ♦ కాంతమునై తగు వాక్యపంక్తి ని
ట్లనియె మహాత్ములార! తన♦యార్థము నందురుచున్న నాకుఁ ద
త్తనయసుఖంబు గల్గ దిఁక ♦ దానికినై హయమేధమున్ విధిన్. ౭౹ 261

క. చేయంగ బుద్ధి పుట్టెడు, నాయజ్ఞము శాస్త్రదృష్ట♦మైన క్రమమునన్
జేయుట సత్ఫలదం బని, పాయక సద్దానిఁ జేయ♦వాంఛింతుఁ దమిన్. ౮౹ 262

క. కావున నేఁ గోరెడు సుఖ,మే వడువునఁ జేయఁ గలనొ ♦ హితమతులన్ మీ
రావిధికిఁ దగు నుపాయము, వావిరిఁ దలపోయుఁ డనుచుఁ♦బ్రార్థించుటయున్.

చ. అలరి వసిష్ఠముఖ్యులగు ♦ నయ్యవనీసురులెల్ల మేదినీ
శలలితవక్త్రవిచ్యుతముఁ ♦ జారుతరంబును నై చెలంగు న
ప్పలుకును మేలు మేలనుచు ♦ బాగుగ మెచ్చి ప్రమోద మందుచున్
బలికిరి రాజుఁ గాంచి నర♦పాలక కూర్పుము వస్తుసంతతిన్. ౧౦౹ 264

ఆ. యాగహయము విడువు ♦ మాత్మజప్రాప్తికై, ధర్మయుక్తమగుచుఁ♦దగు మనీష
యట్లు గలిగెఁ గాన ♦ నిఁక సర్వభంగులఁ, గొడుకు లుద్భవింత్రు ♦ కోరినట్లు.

చ. అనుటయుఁ దద్విజోక్తులకు ♦ నాతఁడు ప్రీతిని బొంది హర్షసం
జనితజలాకులేక్షణుఁడు ♦ జ్యావిభుఁ డంత నమాత్యసంఘముం
గనుఁగొని పల్కె నిప్పుడె మ♦ఖక్రియకుం దగు వస్తుజాతమున్
గొని యొకచోటఁ జేర్పఁగఁద♦గున్ గురువర్యుల వాక్యరీతిగన్. ౧౩౹ 266

తే. మఱియు ముఖ్యర్త్విజులతోడ ♦ మఖహయమును
దానిఁ గాపాడఁగా నర్హు♦లైన యట్టి
సైన్యములతో విడుచునది, ♦ సరయు వనఁగఁ
బ్రథితమా నది కుత్తర♦భాగమందు. ౧౪ 267

క. క్రతుభూమిని నేర్పఱుపుఁడు, క్రతువిఘ్ననివారణార్హ♦కర్మంబుల నే
గతి శాస్త్రము చెప్పునొ యా,గతి సక్రమముగ నొనర్పఁ♦గాఁ దగుఁ జుండీ.

చ. వినుఁడొక మాట యజ్ఞ మిది ♦ విశ్రుత మిందు ననర్థదంబుగాఁ
జను, నపరాధమేఁ గలుగఁ ♦ జాలక యుండునయేని యందఱుక్
జనపతు లిమ్మహాక్రతువు ♦ సంతసమొప్పఁగఁ జేయ నర్హులే
యనఁ దగుఁ గాదె, యిమ్మఖము♦హాత్వమెఱింగిన బ్రహ్మరాక్షసుల్. ౧౬ 269

తే. యజ్ఞకృత్యంబునం దెద్ది♦యైన రంధ్ర
ముండునా యని వెదకుచు ♦ నుండు వార
లద్ది గల్గి యాయజ్ఞకా♦ర్యంబు సెడిన
నపుడె తత్కర్త నాశంబు♦నందుఁ జుండీ. ౧౭ 270

చ. నిరతము యజ్ఞకృత్యముల ♦ నేర్పఱులై తగు మీర లెట్టు లీ
ధ్వరమిది శాస్త్రసమ్మతిని ♦ బాగుగఁ బూర్తిని గాంచునట్లుగా
నరసి ప్రయత్నముక్ సలుపుఁ ♦ డంచు వచించిన మంత్రులెల్ల న
న్నరపతి మాటలక్ విని యొ♦నర్తుము దేవరయాజ్ఞచొప్పునక్. ౧౮ 271

క. అని పలికి వృద్ధికరవా, క్యనికరమున ధరణినాథ♦కాంతుఁ దనిపి నె
మ్మనమున నలరుచు ధర్మ్యమ్ము నెఱింగిన విప్రవరులు ♦ పోవఁలంచి తగక్. 272

క. నరపతిచే ననుమతులై, గురుకార్య స్సిద్ధి సాగుఁ ♦ గోరిన రీతిక్
నరనాథా! యని పలుకుచు, ధరణిసురులు వచ్చినట్లె ♦ తమి నేగుటయుక్.

చ. నరపతి యంత విప్రులు చ♦నంగనె ఋత్విజు లెట్టు లానతి
చ్చిరో యటుసర్వవస్తువుల ♦ సిద్ధము చేయుఁడు మంత్రులార! య
ధ్వరమును జక్కఁగా నొనరు♦పం దగినట్టులుగా మెలంగుఁ డీ
నిరత మటంచుఁ బల్కి తన ♦ నిశ్చయమెల్లను దెల్పి వేడుకక్. ౨౧ 274

తే. చెంతనున్నట్టి సచివుల ♦ క్షితిపతీంద్రుఁ
డనిపి సంతోషమునఁ దన ♦ మనము పొంగఁ
దేజరిల్లుచుఁ దనదగు ♦ దివ్యసౌధ
మునకుఁ బోయి గృహాంతర♦మున నతండు. ౨౨ 275

చ. మనమున కింపుఁ బెంచు తన♦మానినులం గని పల్కె నే నిఁకం
దనయులఁగోరి యజ్ఞము, సు♦దారమనీషుల తోడుపాటుచే
నొనరుతు మీరలెల్ల మది ♦ నూనిన భక్తిని దీక్షఁబూనుఁడీ
యనుటయుఁ జాల నిష్టమగు ♦ నప్పలుకుల్ విని సంతసమ్మునక్. ౨౩ 276

తే. అలరుచున్న సువర్చస♦లైన వారి
ముఖపయోజాతములు హిమ♦ము చన నవలఁ
దామరలు వోలె శోభిల్లెఁ ♦ దనయవృద్ధి
కలుగు నను నాశతోఁచిన ♦ కారణమున. ౨౪ 277

ఎనిమిదవ సర్గము సంపూర్ణము,

౯-వ సర్గము.

ఋశ్యశృంగుని చరిత్రము.

చ. క్రతువొనరింతు నేననిన ♦ క్ష్మాపతి వాక్యము నాసుమంత్రుఁడన్
మతివిభవంబునం దనరు ♦ మంత్రి, మనంబున నెంచి యొంటిగా
క్షితిపతి యున్నసౌధమును ♦ జేరి వచించెను ఋత్విజుల్ దయన్
సుతతతి యుద్భవించుటకుఁ ♦ జూపిన యజ్ఞవిధంబు నంతయున్. ౧ 278

క. వినుమీ యితిహాసంబుగ, మునునే విని యున్నవాఁడ ♦ మునుల పరిసరం
బున నాభగవంతుండగు, సనత్కుమారుండు చెప్పె ♦ సరసోక్తులతోన్. ౧ 279

క. తనయులు నీకుదయించెదు, ఘనగాథను దాని విధముఁ ♦ గడుముదమున నే
వినిపింతు భూమిపాలా!, యని సూతుఁడు చెప్పఁదొడఁగె ♦ ననువొందంగన్.

క. మునిపతి యగు కాశ్యపునకుఁ, దనయుండు విభండకాఖ్యుఁ ♦ డగు వాఁడు జనిం
చెను ఋశ్యశృంగనామక, తనయు నతఁడు గాంచు విస్తృ ♦ తఖ్యాతియుతున్.

క. అతఁడు వనస్థలి యందే, సతతముఁ బెరుగుచు నరణ్య ♦ చరుఁడై యెపుడున్
బితరుని గూడియె తిరుగుట, క్షితిసురవరుఁ డెఱుఁగఁడేమి ♦ క్షితిపైఁ గలదో.

క. వనమొండు తక్క నితరం,బును నేమియు నెఱుఁగకుండు ♦ మునిపతికి మహా
త్మున కనికిని ద్వైవిధ్యము, దనరారును బ్రహ్మచర్య ♦ తతనియమమునన్. ౪

ఆ. అద్ది యెట్టులనిన ♦ నవనీసురప్రోక్త, మయి ప్రసిద్ధినొందు, ♦ నదియుఁ బెండ్లి
యగుటకన్న మున్న ♦ యగు నొక్కరీతిగ, దానివెనుక వేఱు ♦ గానెసంగు. ౫

క. జ్వలనునకు యశోమహిమల, నలరెడు తండ్రికిని దగిన ♦ యట్లుపచారం
బులఁ జేయుచు వర్తిల్లెడు, నల మానికిఁ గొంతకాల ♦ మాగతి గడచున్. ౬

క. తొలి బ్రహ్మచర్యమున న,య్యలఘుగుణుం డుండునట్టి ♦ యవసరమున దో
ర్బలమున, శౌర్యంబున, నుజ్జ్వలుఁడై తనరారు రోమ ♦ పాదుం డవనిన్. ౭ 286

క. ఆరాజె యంగదేశ, శ్రీరంజితుఁడై పొగడ్తఁ ♦ జెందఁ గలఁడు త
ద్భూరమణుఁడు ధర్మంబును, గారనమునఁ బ్రోవకుంటఁ ♦ గఱవు జనించున్.

క. భూతౌఘభయంకరమై, యాతఱి ఘోరంబుగాఁగ ♦ నది చిరకాలం
బాతతబాధాస్పదమగుఁ, జూ, తద్దేశంబు నందుఁ ♦ జూడఁ గఠినమై. ౮ 288

క. మనుజేంద్రుఁ డనావృష్టియుఁ, దనదేశంబునఁ జెలంగఁ ♦ దా దుఃఖితుఁడై
ఘనశాస్త్రవేత్తలగుచున్, వినుతింగను విప్రవరులఁ ♦ బిలిపించి తగన్. ౯ 289

తే. సర్వధర్మంబుల నెఱింగి ♦ యుర్విఁ దనరు
చున్నయాచారముల రీతు ♦ లన్ని యెఱిఁగి
యలరుదురు మీర లిప్పుడీ ♦ యిలను క్షామ
మనఁగఁ దగినట్టి నాపాప ♦ మునకు ముక్తి. ౧౦ 290

తే. ఎట్టి నియమంబు సేసిన ♦ నిది తొలంగునొ
యట్టి పాచితమును గృప ♦ నానతిచ్చి
కావరే యంచు నడుగు; నా ♦ త్మానురేంద్రు
లఖిల వేదాబ్ధిపారగు ♦ లొట వలన. ౧౦౪ 291

పంచచామరము. ధరాధిపా! విభండకాఖ్య ♦ ధాత్రి వెల్గు మానికిన్
వరాత్మజాతుఁడుండు నేయు ♦ పాయమైనఁ బన్ని నీ
ధరాతలంబుఁ జేర్చు వాని ♦ దైవతుల్యుఁ గాఁగ హృ
త్సరోజమందు నెంచి యాత్మ ♦ జాత నిచ్చి భక్తితోన్. ౧౧౪ 292

తే. నిర్విచారంబుగాఁ బూజ ♦ నెఱపి ఋశ్య
శృంగు నలరింపుముని వారు ♦ చెప్ప వినుచు
నియతమగు బ్రహ్మచర్యంబు ♦ నెఱపుచున్న
యతని రప్పింప నేయుపా ♦ యంబు గలదొ. ౧౨౪ 293

క. అని యారాజు విచారం,బును బొందియు మరల, నతఁడు ♦ బుద్ధివిశేషం
బునఁ బొలుచుఁగాన మంత్రులఁ, గని విప్రులఁ దోడి తేరఁ ♦ గా ద్విజులెఘనుల్.

క. అని నిశ్చయించి యాతఁడు, తనమంత్రిపురోహితులను ♦ దమి సత్కృతులన్
దనిపి యటఁ బంపఁగలఁ డా, జనపతి మాటలను వినుచు ♦ సచివాదు లొగిన్.

తే. ఖిన్నులై తలవంచి యో ♦ క్షితిపతీంద్ర
పోవఁగాఁ జాల మచటికిఁ ♦ బూజ్యుఁడౌ వి
భండకున కేము వెఱతుము ♦ పలుకులేటి
కనుచు వారలు రాజేంద్రు ♦ ననునయించి. 296

చ. మునిసుతుఁ దోడి తేరఁదగు ♦ బుద్ధివిశేషము లొప్పు వారిన
ప్పునికి నుపాయముల్ తలఁచి ♦ వారువచింతురు రాజుతోడ నా
తనిఁ బిలిపింతు మేము నృప ♦ దానను దోషము బ్రహ్మచర్యని
ష్ఠను దగు వాని నించుకయుఁ ♦ జాలదు పొంనగఁ జింతమానుమీ. ౧౬ 297

క. అని పలుకుదు రని యాగతి, సనత్కుమారుండు చెప్పె ♦ జగతీవర! య
మ్మునిని నల్లె వారవనితలఁ, బనిపియె పిలిపించె నృపతి ♦ పత్తనమునకున్. ౧౬౪

చ. ముని యరుదేర మబ్బులగ ♦ ముల్ తగు వృష్టి నొసంగె *శాంతనాఁ
దనరు కుమారి నాతనికిఁ ♦ దద్దయుఁ బ్రీతినొసంగి పెండ్లిచే
సె నతఁడు నీకు నల్లుఁడగు ♦ సిద్ధము నీకు సుపుత్రసిద్ధియా
నని వరమిచ్చునంచు ముద ♦ మార సుమంత్రుఁడు చెప్పి క్రమ్మఱన్. ౧౭౪ 299

---

* దశరథునకు శాంత యౌరసపుత్రిక. ఆమెను రోమపాదునకు దశరథుఁ డొసంగెను. కావున నాతనికి దత్తపుత్రిక. శాంతభర్త యగుఋశ్యశృంగుఁడు దశరథరోమపాదులకు నల్లుఁడని తెలియఁదగు.

తే. మండలేశ! సనత్కుమా♦రుండు చెప్పి
నట్టి వృత్తాంతమును మీకు ♦ ననువదించి
నాఁడ నన విని ముదమంది ♦ నాకుఁ జెపుమ
యతనిఁ దోడ్కొని వచ్చిన♦యవ్విధంబు. ౧౯ 300

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౧౦-వ సర్గము.

వేశ్యలు ఋశ్యశృంగుని దోడ్కొనివచ్చుట.

చ. అని నరనాయకుండడుగ ♦ నా సచివోత్తముఁ డిట్లు పల్కె నో
మనుజవరేణ్య! యమ్మునికుమారుని రాకకు మంత్రులెల్లఁ జే
సినవిధమెల్ల నీకుఁ దమిఁ ♦ జెప్పెద నంతఁ బురోహితుండు మం
త్రినికరయుక్తుఁడై నరప♦తిం గని యిట్టులు పల్కె నేర్పుతోన్. ౧ 301

క. నిరపాయమగు నుపాయము, నరసితి మాఋశ్యశృంగుఁ ♦ డటవీస్థలిలోఁ
దిరుగుఁ దపస్స్వాధ్యాయన, నిరతుండగుఁ జూ పురాణ♦నికరమునైనన్. ౨

క. ఇతిహాసంబులనైనన్, మతి నెఱుఁగఁడు గాన స్త్రీల ♦ మాట యెఱుఁగఁడా
గతి శబ్దాదివిషయ సం,తతి సౌఖ్యము నెఱుఁగఁ డతఁడు ♦ తథ్యము సుమ్మీ. ౩

క. మనుజుల చిత్తాళిఁ గలం,ప నభిమతములై చెలంగఁ ♦ బ్రౌఢములుగ దా
కన నింద్రియార్థములు మా, నిని వానిని వశునిఁ గాఁగ ♦ నేర్తు మొనర్పన్.

తే. అట్లు లోనరించి మనవీటి ♦ కమ్మునిసుతుఁ
డెలమి నేతెంచునట్లుగా ♦ నేమొనర్తు
మిపుడ నిశ్చయమొనరించి ♦ నృపవరేణ్య!
యాజ్ఞదయసేయుఁడీ మాకు ♦ నని మఱియును. ౫ 305

చ. సురుచిరరూపసంపదల ♦ శోభిలి యాభరణాళిచే మనో
హరలయి మన్ననంబడసి ♦ యందఱి చిత్తములం గలంచు చా
తురిఁ దగు వేశ్య,లమ్మునిని ♦ దోడ్కొని రాఁజననౌ; నటన్ మునీ
శ్వరుఁ బలుమాయలూని దగ♦వంచన సేయుచుఁ దోడితేఁదగున్. ౬ 306

తే. అట్లు సేయుట కావేశ్య ♦ లర్హలనిన
భూపతి పురోహితునిఁ జూచి ♦ యాపగిదినె
చేయుఁడని చెప్పె, నట్లె యా♦క్షితిసురుండు
మంత్రులకుఁ జెప్పెఁ, జేసి ర♦మ్మాడ్కి వారు. ౭ 307

చ. జనముల సత్కృతిం బడయఁ ♦ జాలిన వేశ్యలు మంత్రివాక్యమున్
విని, యట నామహావనము ♦ వేడుకఁ జేరి ఋషీంద్రపుత్రుఁడై

తనరుచు, నాశ్రమంబున స♦తంబు వసించుచు ధీరుఁడైన య
మ్మునిసుతుఁ జూడ యత్నమును ♦ బూనికఁ జేసిరి నేర్పుపెంపునన్. ౭ 308

ఆ. ఆశ్రమంబు చెంత ♦ నతివలు నివసించి, రామునీంద్రపుత్రుఁ ♦ డనవరతము
తండ్రి కడనె నిలిచి ♦ తగినట్లు శుశ్రూష, సేసి దానివలన ♦ సిద్ధిఁ గాంచి. ౮

క. తన పర్ణశాల వీడి యొ,కనిముసమైనను మఱొండు ♦ కడకేగక యుం
డను వాఁడు జననమాదిగఁ,గనియెఱుఁగఁడు స్త్రీలఁ బురుష♦కాంతులనెచటన్.

తే. నగరములయందు గ్రామగ♦ణములయందుఁ
గలిగిన పదార్థమును దేనిఁ♦గాని చూచి
యెఱుఁగఁడా విప్రసుతుఁ డంత ♦ నఱకు, నంత
విధిగతి విభండకసుతుండు ♦ వేడుకలర. ౯ 311

చ. వనితల సంగతిం దనరు ♦ భవ్యవనంబున కొక్కనాఁడు వ
చ్చెను వనినందుఁ గన్గొనియెఁ ♦ జెల్వమరం దగు వారకాంతలన్
ఘనుఁ డతఁ; డావధూమణులు ♦ కమ్రగళస్వన మొప్పఁ బాడుచున్
గనదురు చిత్రవేషములఁ ♦ గ్రాలుచు నమ్మునిఁ గాంచి ప్రీతితోన్. ౧౦ 312

క. చేర నరుదెంచి యందఱు, భూరిగుణా! యెవరికీవు ♦ పుత్రుఁడవో యీ
ఘోరవని విజనముగఁ దన, రారఁగ నీవొంటిఁ దిరుగు ♦ క్రమమిది యేమో.

క. తెలియంగ మాకుఁ గోరిక, కలిగెన్ వచియింపవయ్య! ♦ కరుణననిన న
ప్పలుకులకు నలరి యటవీ, స్థలిసం దెన్నండు మున్ను ♦ నరసాకృతులన్. ౧౨

ఆ. కోరఁదగిన యట్టి ♦ చారులావణ్యంబు
కలిగినట్టి సతుల ♦ గాంచి యెఱుఁగఁ
డట్టులౌట మనసు♦సందూహ జనియించెఁ
దండ్రిఁ దన్నుఁ జెప్పఁ ♦ దగునటంచు. ౧౩ 315

సీ. కౌతూహలమున న♦క్కాంతలఁ గని యిట్లు పల్కె మాతండ్రి వి♦భండకాఖ్యుఁ
డతనికే నౌరస♦సుతుఁడను ఋశ్యశృంగాఖ్యచేఁ దగువాఁడ ♦ నటవి నిందు
మత్తపోహవక♦ర్మము ఖ్యాతమా ; శుభదర్శనులార ! యీ♦ధరణికెన్న
సన్నికృష్టమున నా♦శ్రమమస్మదీయంబు గలదందు విధియుక్తి♦గాను మీకుఁ

తే. బూజ చేసెద రండనఁ ♦ బూవుబోఁడు, లతని యాశ్రమదర్శన♦మందు బుద్ధి
పొడమ నాతని వెంబడి♦పోయిరచటి; కచట నామౌనిపుత్రుఁ డ♦భ్యాగతులకు.

క. ఇదె యర్ఘ్య మిదియె పాద్య, మ్మిది మూల మ్మిదె ఫలౌఘ ♦ మెలమిని గొనుఁడీ
సవమలమతులారా! యని, ముదమునఁ బూజలనొనర్చెఁ♦బూబోఁడులకున్.

చ. వనితలు మౌనిపూజల న♦వార్యముదంబుమెయిన్ గ్రహించి యా
తని మృదుభాషణంబులకుఁ ♦ దద్దయుఁ బొంగి విభండకాఖ్యుఁడౌ

మునిఁ దలపోసి భీతిలుచు ♦ బుద్ధుల నెంచిరి సత్వరంబుగాఁ
జనుటయె మేలటంచు ముని♦సత్తముతోడ వచించి రంతటన్. ౧౮ 318

ఆ. ఆర్య ! మేమొసంగు♦నట్టి యీఫలముల
త్యుత్తమములు గొనుము ♦ యురుశుభములు
గలుగు నీకు, నింకఁ ♦ గాలంబుఁ బుచ్చక
భక్షణంబు చేయ♦వలయు వీని. ౧౯ 319

చ. అని మునిఁ గౌఁగిలించి విన♦యంబున వేఁడుచు హర్షయుక్తయై
వనిత, లనేకరీతులగు ♦ భక్ష్యము లాతని కిచ్చి మోదకా
దినిఖిలరమ్యవస్తువులఁ ♦ దృప్తిగ నిచ్చి రతండు నిత్యమున్
వనమున దివ్యతేజమున ♦ వాసముసేసెడి వాఁడు గావునన్. ౨౦ 320

క. మును చవియోఁ జూచి యెఱుంగని యాభక్ష్యముల నెల్లఁ ♦ గైకొని తాన
వ్వని రుచిఁజూడనిఫలములె, యని వానిం దలఁచి ప్రీతి ♦ నాస్వాదించెన్. ౨౧

ఆ. అపుడు వారకాంత ♦ లాతనితో నొక్క, వ్రతము నాచరింప ♦ వలయునన్న
వ్యాజమూని చనిరి ♦ యాతనితండ్రికి, భీతినొంది యతని ♦ ప్రీతిఁ బాసి. ౨౨

ఉ. అంతటఁ గాశ్యపాత్మజని ♦ యాగణికల్ చనినంత దుఃఖము
త్యంతము తన్ను నేఁప హృద♦యంబు సుఖస్థితి నుండి వీడి తన్
వంతలఁబెట్టఁగా సుఖని♦వాసము మాని చరించుచుండి య
క్కాంతలు చారుభూషలని♦కామతనూరుచులన్ వెలుఁగుచున్. ౨౩ 323

క. తనకుఁ గనంబడిన వనం,బున కేగెను మఱుదినంబె ♦ పోలఁ దపోవి
ర్యనిబద్ధుఁడయ్యు నతఁడిటు, వనమున కేతెంచుచున్న♦వైఖరిఁ గనుచున్. ౨౪

క. వనముల మోదము చెలఁగం,గ నెదుర్కొని పలికిరిట్లు ♦ గణికలు సౌమ్యా !
మునివర ! మాయాశ్రమపద,మును జూడఁగ రమ్ము యందు♦మోదముగలుగున్.

ఆ. మాస్వదేశమందు ♦ మంజులఫలమూల, భక్షణాదివిధులు ♦ వఱలుచుండు
నింతకంటె నెంతొ♦హెచ్చుగ ననిపల్క, మనసు గరఁగఁ జేయు♦మాటలు విని.

సీ. వారితోఁ గూడి పో♦వంగఁ దలంచె నాతఁడు వానిఁ గొనిపోయి♦తరుణులపుడె
నావపై నెక్కించి ♦ పావనగంగను దాఁటించి చేర్చిరి ♦ తమజనపద
మున కిట్టులన్నుహా♦త్ముఁడు భూసురుఁడు రాఁగ జగములకుల్లాస♦మొగినొసఁగుచు
నప్పుడె పర్జన్యుఁ ♦ డధికవృష్టి నొసంగె వర్షముతోఁ గూడి♦వచ్చు విప్రు

తే. స్వీయదేశంబు నొందుటఁ ♦ జెలఁగు వాని
జనపతియుఁ గాంచి వినతుఁడై ♦ సరసఁజేరి
భూమిఁ వ్రాలి నమస్కార♦ముల నొసర్చి
యర్ఘ్యపాద్యాదులను సల్పె ♦ న్యాయరీతి. ౨౭ 327

చ. మునిపతి నిట్లు పూజలఁ బ్ర♦మోదితచిత్తునిఁ జేసి వేశ్యలా
తనిఁ గొని తెచ్చినందులకుఁ ♦ దండ్రికి "సూనుని మోసగించి తో
డ్కొని చన నొంటిఁ జిక్కి తన♦కూరిమిపుత్త్రునిఁ జూడకున్న నె
మ్మనమునఁ గుందుఁ బొందు జన♦మాన్యునకుం గ్రుధ గల్గకుండఁగన్". ౩౦
తే. నీప్రసాదంబు కాంక్షింతు ♦ నేనటంచు
వేఁడె; నారోమపాదుండు ♦ విపష మాని
నంతిపురమునకుం గొని ♦ యరిగి యాత్మ
జాతసాధుగుణవ్రాత ♦ శాంత నిచ్చి. ౩౧ 329

చ. నరపతి శాంతచిత్తమున ♦ న్యాయవిధిం దమిఁ బెండ్లి సేసి హృ
త్సరసిజమందుఁ దృప్తిఁగనె; ♦ శాంతనుఁ గూడి విభండకాత్మజుం
డురుతరసర్వకామముల ♦ నొందుచుఁ దేజముతోడ వెల్గుచున్
బురమున నందె యుండెఁ బరి♦పూర్ణమనంబుల నందఱున్ గనన్. ౩౨ 330

పదియవ సర్గము సంపూర్ణము.

౧౧ - వ సర్గము.

దశరథుఁడు ఋశ్యశృంగుని దోడ్కొనివచ్చుట.

చ. క్షితిపతిసత్తమా! మఱియుఁ ♦ జెప్పెను దేవవరుండు సాధుస
మ్మతుఁడు సనత్కుమారుఁడు స♦మంజసరీతిఁ గథన్ దదుక్తమై
హితమగు నాదుపల్కు విను ♦ మేమన సూనృతవాక్యమొప్ప న
ప్రతిమవదాన్యుఁడై తనరు ♦ రాజిలఁ బుట్టఁగలండు ధీరుఁడై. ౧ 331
తే. ఆతఁ డిక్ష్వాకుకులకల♦శార్ణవాబ్జుఁ,డగుచు దశరథుఁ డనుపేర ♦ నలరి సిరులు
తనరఁగా నంగదేశభూ♦ధవునితోడఁ, జెలిమి యలరారఁ వర్తిలు♦క్షితితలమున.
సీ. అంగదేశాధినా♦యకునకు రోమపాదుం డనునొకతన♦యుండు గలుగు
నతనికి శాంతనా ♦ నలరు మహాభాగ తనయ జనించు, స♦ద్యశమునఁ దగు
దశరథుఁ డాయంగ ♦ ధరణీశు కడ కేగి ధర్మాత్మ! నేను సం♦తానహీనుఁ
డను, నాదుయజ్ఞంబు ♦ ననువొంద నెఱవేర్చు నాకులంబునకు సం♦తానసిద్ధి
తే. కొఱకు నీయనుమతిని నీ♦కూఁతు మగఁడు,
నాఁగవిని యాత్మవంతుఁ డ♦నంగఁ దనరు
నట్టి యంగేశుఁ డూహించి ♦ యతనిఁ బుత్త్ర
వంతు నీయంగలండు భూ♦వరున కెలమి. ౩ 333

చ. కలవిలపాటు లేక మది ♦ గ్రాలఁగఁ బంక్తిరథుండు మానిని
శ్చలమతిఁ గూడి హృష్టమయి ♦ స్వాంతము రాజిల నమ్మఖంబు వి
ప్రుల కృపఁ జేయఁగాఁ గలుగు ♦ భూసురమానికుమారునిం గృతాం
జలియును ధర్మవేత్తయు య♦శస్స్ఫురణుండును నైన రాజొగిన్. ౪ 334

తే. పుత్రకామేష్టి నొనరింపఁ ♦ బుత్త్రులఁ గన,
దాన స్వర్గము నొందఁగఁ ♦ దావరించు
నాద్విజశ్రేష్ఠువలనఁ గా♦న్యక్రతువును
జేయఁగల్గును గోర్కెలు ♦ సిద్ధినొంద. ౯ 335

క. అతనికి నలువురు కొడుకు, ల,మితవిక్రము, లన్వయమ్ము ♦ మిగులఁ బ్రతిష్ఠా
కృతినొందఁ జేయు వారలు, హితులును లోకప్రసిద్ధి ♦ నెసఁగిన వారల్. ౧౦

క. కలుగంగఁ గలరటంచును, బలికెను నిర్జరవరుండు ♦ భగవంతుఁడునై
చెలఁగెడు సనత్కుమారకుఁ, డలరుచు మును కృతయుగంబు ♦ నందీగాథన్.

చ. తనయులఁగోరు నీవె చని ♦ ధారణిపాలక ! పూరుషోత్తమా !
వినయము మీఱఁ బూజలను ♦ వేడుక నందఁగఁ జేసి యమ్మహా
త్మునిఁ గొనిరమ్ము సైన్యముల♦తోఁ దగువాహనపంక్తితోడనం
చని, తనమంత్రి చెప్ప విని ♦ సద్గురువైన వసిష్ఠునంతటన్. ౧౨ 338

ఆ. పిలువనంపి పూర్వ♦వృత్తంబుఁ జెప్పించి, యవ్వసిష్ఠమౌని ♦ యనుమతింపఁ
బూర్ణమానసమున ♦ భూపతిశాంతతో, నతనిఁ దోడ్కి తేర♦నరుగఁదలఁచి. ౧౩

క. కులసతులు మువ్వురును మం,త్రులు తోడనరాఁగ వేడ్క♦తోడఁ గదలి యు
జ్జ్వలవైభవంబు మెఱయఁగ, నిలాధిపతి యేగె మౌని ♦ యెసఁగెడు పురికిన్.

చ. వనముల నిమ్నగావళుల ♦ వైభవమొప్పఁగ మెల్లమెల్లఁగాఁ
గనుఁగొనుచున్ విభండకుని ♦ గాదిలిపుత్త్రకుఁ డున్నదేశమున్
గని యటఁ జొచ్చి యానృపతి♦కాంతుని చెంగట నుండి మండు న
య్యనలునిరీతి వెల్గు ముని♦నాతనిఁ గన్గొనియెన్ ద్విజోత్తమున్. ౧౫ 341

చ. తనచెలికానిరాకకు ము♦దంబున స్వాంతము పొంగ నంగరా
జును విధిరీతి హెచ్చుగనె ♦ సొంపుగఁ బూజలొనర్చి మౌనిరా
ట్తనయుని సన్మనీషుఁ గని ♦ దావచియించెను శాంతతండ్రి ! యీ
జనవిభుఁడే తలోదరి నొ♦సంగెను నాకును గూర్మి పెంపునన్. ౧౬ 342

తే. కన్నకూఁతునుగా శాంతఁ ♦ గడుముదమునఁ
బెంచుకొన్నాఁడ నీతండు ♦ ప్రియతమసఖుఁ
డనుచు సఖ్యసంబంధము♦లను వచించె
మునియు మామకుఁ బూజల ♦ నొనరిచెఁ దను. ౧౭ 343

చ. మనుజమృగేంద్రుఁడై పరఁగు ♦ మండలనాథుఁడు రోమపాదుచే
తను మునిచేతఁ బూజఁ గొని ♦ తత్పురవర్యమునన్ వసించె నే
డెనిమిది వాసరంబు లట ♦ నెంతయుఁ దృప్తినిఁ బొంది రోమపా
దునిఁ గని యిట్లనున్ దశర♦థుండు మనోరథభంగి యేర్పడన్. ౧౮ 344

చ. సరసమునీశ! నీదుహిత ♦ శాంత నిజేశ్వరుతోడ వేడ్క ను
త్పురికిని రాఁదగున్ జరపఁ♦బోలును గార్యమొకండు వారు; నా
ధరణివిభుండు మోదమునఁ ♦ దద్గమనంబున కొప్పి యమ్మునీ
శ్వరుఁగని భూధరాధిపతి ♦ సంగతి భార్యనుగూడి పోఁదగున్. ౨౦ 345

చ. అనుటయు నావిభండకుని♦యాత్మజుఁ డీకొని వీడికోలుఁ గై
కొని తమి భార్యఁగూడి చను ♦ కోరిక నొందె; నరేంద్రులిద్దఱో
య్యనఁ దమపత్నులన్ దగులు ♦ నట్టివిధంబునఁ గౌఁగిలించి స్నే
హానిరతి నంజలున్ సలిపి ♦ యప్పుడు మోదరసాబ్ధిఁ దేలుచున్. ౨౧ 346

క. చెలికాని సెలవుగొని రఘు,కులతిలకుఁడు దశరథుండు ♦ కుతుకంబు మెయిన్
దెలుపం దను రాకను దూ,తలఁ బంపెను శీఘ్రగతులఁ ♦ దనపురమునకున్.

తే. పరిమళము చల్లునట్టి ధూ♦పములు వేసి
యవలఁ గలయంపి చల్లుచు ♦ నంత నూడ్చి
కదళికాకాండములఁ బతా♦కలను గట్టి
పురముఁ గై సేయఁ దగునని ♦ భూపుఁ డనుప. ౨౩ 348

చ. క్షితిపతి రాక దూతలొగిఁ ♦ జెప్పినఁ బౌరులు సంతసిల్లి య
ద్భుతముగ నప్పురోత్తమము ♦ భూపతి యానతి యిచ్చిపంపిన
ట్లు తగ నలంకరించి రపు♦డెంతయు వేడుక విప్రసమూహఁ ద
త్సతినిఁ దగంగఁ దోడుకొని ♦ శంఖముఖస్వనముల్ చెలంగఁగన్. ౨౪ 349

క. సమలంకృతమైన పురో,త్తమమును దశరథుఁడు, చొచ్చెఁ ♦ దత్పౌరవరుల్
సముచితపుత్రుల్యుఁడయి తగు, తను పేఁడిటు సత్కరించి ♦ ధాత్రీసుతునిన్.

క. కొని రాఁగ నతనిఁ గనుఁగొని, జనములు సంతసిలి; రంత ♦ మనుజేంద్రుం డ
మ్ముని నంతిపురముఁ జేరిచి,తని వొందని భక్తివిధియు♦తంబుగ మునికిన్. ౨౬

తే. పూజలొనరించి యాతనిఁ ♦ బురికిఁ దోడు
కొనుచు వచ్చిన కారణ♦మున నె తనను
దలఁచెఁ గృతకృత్యుఁగా నంత ♦ ధరణివిభుని
పత్నులెల్లను సంతోష♦భరితలగుచు. ౨౭ 352

క. పతిఁ గూడి యిట్లు వచ్చిన, సతిని విశాలాక్షిఁ జూచి ♦ శాంతను మోదా
ప్రతిమానజలధి మునిఁగిరి, క్షితినాథుఁడు సుతులుఁ దను వి♦శేషప్రీతిన్. ౨౮

తే. పూజలను దన్పుచుండ న♦ప్పూవుబోఁడి
శాంత ఋత్విజుఁడౌ ప్రియ♦కాంతుఁ గూడి
సౌఖ్యమునఁ దేలుచున్ బుర♦సత్తమమునఁ
జెలఁగు వేడుకతో నివ♦సించె నంత. ౩౦ 354

పదునొకండవ సర్గము సంపూర్ణము.

౧౨-వ సర్గము.

దశరథుఁడు యజ్ఞము సేయఁబూనుట.

క. చిరకాలము గడువ మనో,హరతమము వసంతసమయ ♦ మరుదేరఁగ భూ
వరునకు న త్తఱి మనమున, హరిమేధ మొనర్ప వలయు ♦ నని స్ఫురియించెన్.

క. సురతేజంబున వెల్గెడు, ధరణీసురుఁ గాంచి దశర♦థక్షితిపతియున్
శిరము ధర సోఁకఁగా మ్రొ,క్కి రహిం బ్రార్థించి భ క్తిఁ♦గీ ర్తించి తగన్.౧౪

తే. సుప్రసన్నునిగాఁ జేసి ♦ సుతులనాత్మ
వంశవృద్ధికరులను దాఁ ♦ బడయఁ గోరె
యజ్ఞమొనరించుటను దెల్పి ♦ యమ్మునీంద్ర
తనయు వరియించె నిట్లు స♦త్కారమంది. ౨ 357

చ. మునిపతి యట్లె యాననుచు ♦ భూపతితో వచియించి యజ్ఞవ
స్తునికరమెల్లఁ గూర్పనగుఁ ♦ దోఁచనె యజ్ఞహయంబుఁ బంపనౌ
ననవుడు మంత్రివర్యుఁడగు ♦ నట్టి సుమంత్రునిఁ గాంచి భూపుఁ డి
ట్లనియెను బిల్వనంపు మిఁక ♦ యజ్ఞము సేయఁగ విప్రవర్యులన్. ౩ 358

తే. వేదపారగులైన ఋ♦త్విజుల ఘనుల
వామదేవ సుయజ్ఞ జా♦బాలి కాశ్య
పాహ్వయులను బురోహితుఁ♦డైన యల వ
సిష్ఠమునిచంద్రు, నితరుల ♦ క్షితిసురులను. ౪ 359

చ. అనుటయు నాసుమంత్రసచి♦వాగ్రణి సత్వరమేగి తోడితె
చ్చెను శ్రుతిపారముంగనిన ♦ క్షిత్యమరోత్తములన్; సమస్తధ
ర్మనియతులన్ జెలంగిన ధ♦రావరుఁ డంతట వారిఁజూచి పూ
జనములఁ దన్పి యుక్తనయి ♦ చారుతరార్థము గల్గి ధర్మయు
క్తిని దగియున్న వాక్కుల నొ♦గిం బలికెన్ బుధులెల్ల నౌనఁనన్. ౫ 360

ఉ. భూసురులార! పుత్రులను ♦ బొందుటకై విలపించుచున్న నా
కాసుతలాభసౌఖ్యము వి♦యత్పథతుల్యముగాఁ జెలంగె, నే
నీసమయంబునన్ మదిని ♦ నింపెసలారెడు కాంక్ష దీరఁగాఁ
జేసెద నశ్వమేధమును ♦ జిత్తము తోడ్పడె దీనికెంతయున్. ౬ 361

తే. శాస్త్రదృష్టవిధిం బూని ♦ సప్తతంతు
వానరుపం గోరెదన్ మాని ♦ తనయుఁడైన
ఋశ్యశృంగుని సాహాయ్య♦రీతిఁ జేయు
నీక్రతుమహత్త్వమున నిష్ట♦మేను గనుదు. ౭ 362

క. అనిరాజు తనంతన చెప్పినమాట వసిష్ఠముఖులు ♦ పృథ్వీసురులె

ల్లను మేలు మేలటంచును, ఘనముగ శ్లాఘించి భూమి♦కాంతునితోడన్. ౧౦
క. పలికిరి విభండకసుతా,దులు, విడునందగును వేగ ♦ తురగవరము, కా
వలసిన మఖసంభారం,బులు సిద్ధము సేయవలయుఁ ♦ బూనిక మెఱయన్. ౧౧
ఆ. అమితవిక్రములు ♦ నలరు నల్వురు కొడు
కులను నీవు పడయుఁ♦గలవు నిజము
సుతులకొఱకు నీకు ♦ నతుల ధార్మికబుద్ధి
యీవిధమున నిష్టి♦నెసఁగెఁ గాన. ౧౨ 365

చ. అనుటయు, బ్రాహ్మణోక్తులకు ♦ హర్షము నొంది యమాత్యులం గనుం
గొని శుభవర్ణసంతతిని ♦ గూడిన పల్కుల నిట్లు చెప్పె నీ
ఘనమతు లాడినట్టులె మ♦ఖక్రియకుం దగు వస్తుజాతముం
గొని యొకచోటఁ జేర్పఁదగు ♦ ఘోటకవర్యము నంపఁగాఁదగున్. ౧౩ 366
తే. మఱియు ముఖ్యర్త్విజులతోడ ♦ మఖహయమును
దానిఁ గాపాడఁగా నర్హు♦లైన యట్టి
సైన్యములతో విడుమనది ♦ సరయువనఁగఁ
బ్రథితమౌ నది కుత్తర♦భాగమందు. ౧౪ 367
క. క్రతుభూమిని నేర్పఱుపుఁడు, క్రతువిఘ్ననివారణార్హ ♦ కర్మమ్ములనే
గతి శాస్త్రము చెప్పునో యా,గతి సక్రమముగ నొనర్పఁ♦గాఁ దగుఁ జుండీ.
చ. వినుఁడొకమాట యజ్ఞమిది ♦ విశ్రుత మిందు ననర్థదంబుగాఁ
జనునపరాధమేఁ గలుగఁ ♦ జాలకయుండునయేని యందఱున్
జనపతు లిమ్మహాక్రతువు ♦ సంతసమొప్పఁగఁజేయనర్హులే
యనఁ దగుఁ గాదె; యిమ్మఖమ♦హత్త్వ మెఱింగినబ్రహ్మరాక్షసుల్. ౧౬ 369
తే. యజ్ఞకృత్యంబునందెద్ది♦యైన రంధ్ర
ముండునా యని వెదకుచు ♦ నుండువార
లద్ది గల్గి యీయజ్ఞకా♦ర్యంబు సెడిన
నపుడె తత్కర్త నాశంబు♦నందుఁ జుండీ. ౧౭ 370

చ. నిరతము యజ్ఞకృత్యముల ♦ నేర్పఱులై తగు మీరలెట్టుల
ధ్వరమిది శాస్త్రసమ్మతిని ♦ బాగుగఁ బూర్తిని గాంచునట్లుగా
నరసి ప్రయత్నముల్ సల్పుఁ ♦ డంచు వచించిన మంత్రులెల్ల న
న్నరపతిమాటలన్ విని యొ♦నర్తుము దేవర యాజ్ఞచొప్పునన్. ౧౮ 371
క. అని పలికి రాజు మోదం,బును బొందఁగఁజేసి కార్య♦మును భూపతి చె
ప్పినభంగి నొనర్చిరి వి,ప్రనికరమా ధర్మవిదునిఁ ♦ బార్థివవర్యున్. ౧౯ 372
క. అనఘాత్మ । వృద్ధికరవా,క్యనికరమున నలరునట్లు♦గా నొనరిచి యా
తని యనుమతిఁ గైకొని వచ్చిన యట్టులె పోయిరట్లు ♦ క్షితిసురముఖ్యుల్.

క. అరుగంగ మంత్రివరులకు, నరపతి సెలవిచ్చిపంపి ♦ నైజసుహితసుం
దరహర్మ్యము దేహద్యుతు, లరుదుగఁ గన్పట్టఁజొచ్చె ♦ నామోదమునన్.

పంద్రెండవ సర్గము సంపూర్ణము.

౧౩-వ సర్గము.

అశ్వమేధయాగసంభారములఁ గూర్చుట.

చ. మరల వసంతమంతట స♦మంచితరీతిని రాఁగ నొక్కవ
త్సరము గతించె వీర్యమునఁ ♦ జాలఁ బ్రసిద్ధిని గన్న యమ్మహీ
వరుఁడు తురంగమేధమును ♦ భక్తి నొనర్పఁగఁ బూనె నాత్మజో
త్కరమును గాంతు నన్న, కుతు♦కంబు మనంబునఁ బొంగి పాఱఁగన్. ౧ 375

చ. తొలుదొలుతన్ వసిష్ఠునకుఁ ♦ దోరపుభక్తిని మ్రొక్కి న్యాయమొ
ప్ప లలితపూజలన్ సలిపి ♦ బ్రాహ్మణవర్య! మునీంద్ర! పుత్రకుల్
గలుగుట కేను జేసెడు మ♦ఖంబు యథాక్రమమొప్ప సాగి రా
జిలఁదగునట్లు చేయుఁడని ♦ చెప్పి యడంకువమీఱ నిట్లనున్. ౨ 376

తే. క్రతువు నంగములెల్ల వి♦ఘ్నములపాలు
గాకయుండంగఁ జేయుఁడీ ♦ నాకు మీరు
ప్రియతరస్నిగ్ధులే కారె? ♦ ప్రియతము గురు
వులు గదా నాదు క్షేమంబె ♦ తలఁచువారు. ౩ 377

క. మునివర! నేఁ జేయఁగఁ బూనిన యీమఖభారమెల్ల ♦ నీవె భరింపన్
గను దగుదు వనిన నీప్రార్థనమంతయుఁ దీర్చువాఁడఁ ♦ దప్పక భూపా! ౪ 378

చ. అని ద్విజసత్తముం డవల ♦ నధ్వరకృత్యముఁ దీర్ప వస్తువుల్
ఘనముగ సేకరింప మును ♦ క్ష్మాపతిచేత నియుక్తులైన స
జ్జనులను భూరిధార్మికుల ♦ సర్వజనస్తుతిఁ గాంచి పెద్దలై
తనరెడు శిల్పకారకులఁ ♦ దక్షకులన్ భృతకవ్రజంబునున్. ౫ 379

తే. వాపికూపంబులను ద్రవ్వ ♦ వారి, గణకు
లను, మఱియుఁ జిత్రకారకు♦లను, సమర్థ
తముల నటనర్తకుల శుచి♦తను జెలంగి
నిఖిలధర్మంబులను విని ♦ నెగడు వారి. ౬ 380

తే. శాస్త్రముల నేర్చి వఱలెడు ♦ సత్పురుషులఁ
గాంచి వచియించె మీరెల్ల ♦ క్ష్మాతలపతి
యాజ్ఞ మఖకార్యముల నెల్ల ♦ నరసి నిర్వ
హింపవలయును బెక్కు వే♦లిష్టకలను. ౭ 381

సీ. సంగ్రహింపఁగఁ దగు ♦ సత్వరంబుగ రాజసదనముల్ వైభవ♦సహితములుగ
నాయావవి స్మృతు♦లనురంగఁ బెక్కుగుణములతోఁ డంగూడి ♦ సుసహితములు
గా నొనర్పఁడు శుభ♦కలితంబులై బహు భక్ష్యాన్నపాన సం♦పదలు గలిగి
వర్షాతపాదుల♦వలన, నే బాధలు పొందకుండెడు నట్లు ♦ సుందరముగఁ

తే. పెక్కుశాలలు గృహములు ♦ ద్విజులకొఱకుఁ
గట్టుఁ బట్టులె పురజన♦కాండమునకు
భక్ష్యముల నొప్పి విఱివిగా ♦ భవ్యపుష్ప
హారచందనముఖముల ♦ నమరి మఱియు. ౧౧ 382

క. కోరినవస్తువులందు న,నారిగ నలరారునట్లు ♦ వసతుల నెల్లన్
మీరలు నిర్మింపుఁడు మఱి, చాఁగుతరగృహంబులెల్ల ♦ జానపదులకున్. ౧౨

తే. పెక్కు నిర్మించి వారలఁ ♦ బేర్మిఁ గాంచి
విధియుతిని సత్కరించి యే♦విధమునను ని
రాకరింపక యన్నంబు ♦ రమణఁ బెట్ట
వలయు, నెల్లరు సత్కార♦ములను బొంది. ౧౨ 384

చ. అలరుచు నుండఁగా వలయు ♦ నర్హులు సత్కృతి నొంద నందఱున్
బలుకులు వేయునేల ప్రియ♦భావముతోడ నె సత్కరింపఁగా
వలయును గాని మైత్రిఁ గ్రుధ♦వారి కవజ్ఞ నొనర్పరాదు ని
ర్మలమగు నశ్వమేధమున ♦ మందమనీషులు గాక పూనికన్. ౧౩ 385

తే. కృత్యములఁ దీర్చువారల ♦ కెల్ల నట్లె
శిల్పివరులకు హెచ్చుగఁ ♦ జేయవలయుఁ
బూజలొగి ద్రవ్యమున నన్న♦మునను వారి
యంతరంబులఁ గాంచి య♦ర్హమగు విధిని. ౧౪ 386

చ. ధనమున నన్నదానమునఁ ♦ దాను నిరంతరతృప్తిఁ గాంత్రు, ప్రే
మను జెలువారు చిత్తముల ♦ మంచిగ నన్నిపనుల్ యథాక్రమం
బున నెఱవేర్పఁగావలయుఁ ♦ బొందఁగ రాదు కొఱంత లేశమొ
య్యనఁగడు జాగరూకులయి ♦ యాముఖకార్యములం గనంబగున్. ౧౫ 387

చ. అనుచు వసిష్ఠమౌనివరుఁ ♦ డాడిన పిమ్మట వారలాతనిం
గనుఁగొనవచ్చి శాస్త్రవిధి♦గాఁ దనరకుండఁగ లోపలేశముం
గనఁబడకుండఁ జెప్పితిరి ♦ గాదె విధించినయట్లె చేయఁగా
మనమున నిశ్చయించితిమి ♦ మాపనులందుఁ గొఱంతరాదిఁకన్. ౧౬ 388

సీ. అవల సుమంత్రుని ♦ నచటికి రావించి పలికె వసిష్ఠుఁడీ ♦ యిలఁ జెలంగి
ధార్మికులైనట్టి ♦ ధాత్రీపతుల నెల్లఁ బిలిపింపు మట్టులె ♦ పృథ్వి, నన్ని

భాగంబులందున్న ♦ బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులఁ బిల్వఁ♦బంపు మర్యా
సత్కారములతోడ ♦ నరగునఁ బెక్కువేలను; మిథిలాధినా♦థునిని సత్య

తే. విక్రముని శాస్త్రసంతతి ♦ వేదములను
బాండితిని గాంచి మేటియై ♦ పరఁగువాని
శూరవర్యుని జనకుని ♦ శుభచరితుని
బిలువుమా యమ్మహాభాగుఁ ♦ బ్రియము మీఱ. ౨౦ 389

క. అతిశయ సత్కారంబుల, నతనిం బ్రియ మందఁజేసి ♦ యలరుచు నీవే
మతిమంత! పోయి ప్రార్థించి తగన్ దోడ్కొనుచు రమ్ము ♦ శీఘ్రమిచటికిన్.

క. చిరకాలమిత్ర, మా జన, వరుఁడీ దశరథున కౌటఁ ♦ బలికితి మునువే
నరవరు నాతని ముందుగఁ, బురికిం దోడ్కొనుచు రమ్ము ♦ పూజ్యుఁడతఁడు సూ.

క. హితమధురోక్తులె పల్కుచు, సతతము దశరథుని మిత్ర♦సత్తముఁడగు భూ
పతిఁ గాశీపతి నతిస, త్కృతిఁ దోడ్కొనిరమ్ము నీవె ♦ యేగు మిచటికిన్. ౨౨

ఆ. మిగుల ధార్మికుండు ♦ మిక్కిలి వృద్ధువు
మన ధరాధిపతికి ♦ మామ యగుచుఁ
దనరు కేకయాహ్వ♦యునిఁ బుత్రయుతు నీవె
పోయి దోడి తెమ్ము ♦ పూజ్యుఁడతఁడు. ౨౩ 393

సీ. అంగదేశేశు మ♦హాభాగుఁ గీర్తిమంతుని మనరాజవ♦ర్యునకు మిత్రు
బహుమానముల రోమ♦పాదుని నలరించి యిటఁ దోడి తెమ్ము నీ♦వేగి యతనిఁ
దూరుపుదిక్కునఁ ♦ దోఁచు సౌవీర సౌరాష్ట్రరాజుల సింధు♦రాజునట్లె
దక్షిణదిక్కునఁ ♦ దనరారు రాజులనందఱఁ బిలిపింపు ♦ మవని మనకు

తే. మిత్రులయి యున్నరాజులఁ ♦ బుత్రమిత్ర
బాంధవాదియుతంబుగఁ ♦ ద్వరగఁ బిల్వఁ
బంపుమనుచు వసిష్ఠుండు ♦ పలుక, విని య
తండు వే దూతలం బంపఁ♦దలఁచి యపుడు. ౨౪ 394

క. ధరణీశులఁ దోడ్కొని స,త్వరముగ రాఁ గుశలులగుచుఁ ♦ దగు దూతలఁ బం
పి రయమున మౌని యానతిఁ, బరికించి సుమంత్రుఁ డలరి♦పయనం బయ్యెన్.

తే. రాజవరులను దోడ్కొని ♦ రాఁగ సూతుఁ
డరుగ నంతట ముని మౌని ♦ యాజ్ఞనంది
యజ్ఞకృత్యంబు నెఱవేర్ప ♦ ననుమతించి
యున్న శిల్పిప్రముఖులెల్ల ♦ నొప్పు మెఱయ. ౨౫ 396

క. పనులను దా నొనరింపఁగ, ననువుపడినవానిఁ దీర్చి ♦ యమ్మునికడకుం
జనుదెంచి నివేదించిరి, పనుల తెఱంగెల్ల, మౌని ♦ పార్థివుఁ డంతన్. ౨౬ 397

చ. పరమముదంబు నొంది పని♦వాంఛ్రను గాంచి వచించె నిట్టు,ల
ధ్వరమున నెవ్వరేమడుగ ♦ వారికి దానిని లీలనే ననా
దరమున నేని బ్రావల, దు♦దారమతిం దమి నియ్యనో; ననా
దరమున నీయఁగా నదియె ♦ దాతకు గీడొనరించి తీఱుడున్. ౩౦ 398

క. అనుమానము లేదని యు,మ్ముని యాడెను; బినప రత్న♦ములఁ బెక్కింటిం
గొని కొన్నిదినములకు, రా,జనికర మేతెంచె నా ద♦శరథునిఁ జూడన్. ౩౧

చ. క్షితిపతిఁ జూచి పల్కెను వ♦సిష్ఠుఁడు చాలఁ బ్రమోదమంది యు
న్నతభవదీయశాసనము♦నన్ నరపుంగవ! వచ్చినారు భూ
పతులు, యథార్హరీతి నృప♦వర్యుల నాదృతి సత్కరించితిన్
గ్రతువునిమిత్తమౌ పరిక♦రంబుల నెల్లను జెప్పినట్లుగన్. ౩౩ 400

తే. భూధవా! హెచ్చరికతోడఁ ♦ బురుషులెల్ల
సేకరించిరి చక్కఁగ ♦ సిద్ధపఱుపఁ
బడియె నయ్యజ్ఞభూమి స♦ర్వపరికరము
లను బ్రవేశింపు మద్దిచెం♦తనెచెలంగు. ౩౪ 401

తే. మనసుచే నిర్మితంబగు ♦ మాడ్కి నద్ది
వెలయు రాజేంద్ర! మాంశంగ♦వలదె యనియె
నవ్విధిని బుశ్యశృంగుండు ♦ ననియె నట్టు
లిరువురును జెప్ప భూనాథుఁ ♦ డెలమి మిగులఁ. ౩౫ 402

చ తనరెడు పుత్రకాంక్ష ముని♦తల్లజులెల్లను దోడరాఁగ శో
భనతిథితారకల్ చెలఁగ ♦ వైభవమొప్ప మఖంబు చేయఁగాఁ
జనియె వసిష్ఠముఖ్యులగు ♦ క్ష్మాసురసత్తములెల్ల శాంతభ
ర్త ననుసరించి పోయి మఖ♦ధామముఁ జేరి యథావిధిం దగన్. ౩౬ 403

తే. శాస్త్రమున నెట్టులధ్వర♦సరణి చెప్పఁ
బడియెనో దానిలోన ల♦వంబు దప్ప
కశ్వమేధంబు నొనరింప ♦ నపుడు మొదలు
పెట్టిరాఖండలాదులు ♦ ప్రీతినొంది. ౩౭ 404

పదమూడవ సర్గము సంపూర్ణము.

౧౪-వ సర్గము.

దశరథుం డశ్వమేధము చేయుట

చ. జనపతిముక్తవాజిసుఖ♦శాలకు వత్సరమొండు పూర్ణమై
తనరినవచ్చె నాదశర♦థక్షితిపాలుని యశ్వమేధమున్
గన నరుదైనయట్లు విధి♦గా సరయూనదిసౌమ్యతీరమం
దునఁ జెలువారఁ జొచ్చె ద్విజ♦ధూర్జటులెల్లను బూన్కిమీఱఁగన్. ౧ 405

ఆ. ఋశ్యశృంగు ముందు ♦ నిడుకొని పరిశుద్ధ, బుద్ధియైన రాజ♦పుంగవుని సు
ఖంబునకును దగిన♦కర్మము నొనరించి; రంత వేదసార ♦ మంత యెఱిఁగి. ౭

సీ. యాజకులగు విప్రు♦లపుడు యథా వేదముగ యథామీమాంస♦ముగను గల్ప
సూత్రానుసారిగ ♦ శుభతమరీతిగ వర్తిల్లు విధినిఁ బ్ర♦వర్గ్యసత్త్వ
యుపసదంబనుపేర ♦ నొప్పు నిష్టి నొనర్చి యుపదేశ శాస్త్రోక్తి ♦ నొగి నధికము
గాఁగఁ బ్రాప్తించెడు ♦ కర్మముల నొనర్చి రించు కేనియు విధి♦మించకుండఁ

తే. బిదప మునివరులందఱు ♦ ముదము నంది
కర్మదేవతలను భక్తి ♦ గదురఁ బూజ్య
భంగిఁ బూజించి ప్రాతస్స♦వనముఖములఁ
గర్మముల నాచరించిరి ♦ క్రమముమెఱయ. ౮ 407

క. శతమఖుని హావిర్భాగ, మ్మతులితవిధి మీఱ నిచ్చి ♦ రనఘుంబగుచున్
క్షితివెలయు సోమలతనున్, స్తుతిశస్త్రకదంబములను ♦ స్తుతియించి రొగిన్.

సీ. సవిధి మాధ్యందిన♦సవనంబు నడిపించి రవల మహాత్ముఁడై ♦నట్టిరాజ
వరునిమిత్తము శాస్త్ర♦పద్ధతుల నెఱింగి వరుసఁ దృతీయస♦వనముఁ జేసి
రంత మంత్రకముగ ♦ నగ్నివేల్చినయది వేల్వఁ దప్పినయది ♦ వెదకినఁ గనఁ
బడకుండె నంతయుఁ ♦ బ్రత్యూహములులేక మంత్రయుక్తంబుగ♦నమతఁ జేసి

తే. రాదినంబులఁ దప్పిగో♦న్నట్టివాఁడు
గాని యాఁకలి గొనువాఁడు ♦ గాని చూడఁ
బడకయుండెను శతశిష్య♦వరులు లేని
పండితుం డొక్కఁడును గానఁ♦బడఁడు ధ్రువము. ౧౦ 409

చ. క్షితిదివిజుల్ తదర్హమగు ♦ సేవనొనర్చెడి శూద్రముఖ్యులా
క్రతువున దాపసుల్ యతులుఁ ♦ గామినులర్భకు లెల్ల వ్యాధిబా
ధితులును వృద్ధులున్ సతము ♦ తేఁకువ మీఱ భుజించి రైన న
ప్రతిరుచిగల్గి యుంటఁ గన♦రాదుగదా పరితృప్తి వారికిన్. ౧౧ 410

క. పెట్టుఁడు పెట్టుం డన్నము, కట్టను గప్పుకొన వేడఁ♦గా బహుళతఁ జూ
పట్టు వసనముల నిండీ, పట్టుననని రాజవరుఁడు ♦ పరమప్రీతిన్. ౧౨ 411

క. పురికొలిపినఁ దత్సేవకు, లరుదుగ నీయుదురు బహువి♦ధాదరముల న
ధ్వరమున శాస్త్రము రీతి రు,చిరముగ నొనరింపఁ బడిన ♦ సిద్ధోదనముల్. ౧౩

తే. పర్వతంబులఁ బోలి య♦న్నహము వెలసె
వివిధదేశంబునందుండి ♦ వేడ్కఁ జూడ
వచ్చినట్టి స్త్రీపురుషు ల♦వ్వారి గాఁగ
నన్నపానంబులను దృప్తు ♦ లైరి మిగుల. ౧౪ 413

తే. అన్నముపచార సంయుక్త♦మై యొసంగఁ
బడియె సుస్వాదువుగ నది ♦ వఱలె నౌర!
తృప్తిఁగాంచితి మేము క్షి♦తిపతివర్య!
భద్రముగుఁగాక నీకని ♦ బ్రాహ్మణు లొగి. ౧౪ 414

చ. పలుకుచు నుండఁగా వినియె ♦ భానుకులాభరణంబు రాజు, వి
ప్రులకు సుభూషితాంగులగు ♦ పూరుషులెందఱొ భక్ష్యభోజ్యముల్
పలుమఱుఁ బెట్టుచుండిరట ♦ భవ్యరుచిం దగు రత్నకుండలం
బులఁ జెలువారు కొందఱల ♦ భూసురవర్యులఁ గొల్చిరెంతయున్. ౧౫ 415

చ. మతివిభవంబు గల్గి స్ఫుట♦మంజుల వాక్కుల నొప్పు ఋత్విజుల్
క్రతువునఁ గొన్నివేళలఁ బ♦రస్పరముౕ జయమంద, యుక్తి వా
దతతులఁ జేయుచుండిరి య♦థావిధి యజ్ఞమునందు నిత్యమున్
క్షితిసురు లర్హ్యకృత్యములఁ ♦ జేసిరి వృద్ధుల యాజ్ఞచొప్పునన్. ౧౬ 416

తే. నేర్పుగలిగిన సద్విజుల్ ♦ నిత్యమిట్లు, సర్వకర్మముల నొనర్పు ♦ జన్నమందు
నలరు విప్రులలోన ష♦డంగములను, దెలియకున్నట్టి విప్రుండు ♦ గలుగఁడయ్యె.

క. ఒకఁడేని బ్రహ్మచర్యా,దికములు నొనరింపకున్న ♦ దీనుఁడు గలుగం
డకలంక శాస్త్రములు నెఱుఁ,గక యున్న జడుండు చూడఁ♦గా రాఁడయ్యెన్.

సీ. ధరణీపతీంద్రు స♦దస్యులలో వాద
కుశలుండు గానట్టి ♦ క్షోణిసురుఁడు
గలుగఁడొక్కండైనఁ ♦ గాని యూపస్తంభ
ముల నిల్పఁదగు కాల♦ము చనుదేర
బిల్వవృక్షంబులఁ ♦ బ్రియమారఁ జేసిన
యూపంబు లాఱు నా♦యూపములకుఁ
జెంతఁ జంద్రవి యాఱు ♦ వింతగ మోదుగు
యూపంబు లాఱు స♦ట్లొప్పు మెఱయు

తే. విరిగి యనుపేరఁ బరఁగెడు ♦ వృక్షశాఖఁ
దెచ్చిచేసిన దొక్కటి ♦ దేవదారు
యూపములు రెండు నిలిపి ర♦య్యూపములకు
నంతరము రెండు బారలు ♦ యంతనలయు. ౨౦ 419

తే. సమత రెండేసి బారలు ♦ చాఁచి గాని
రెండు చేతుల యూపంబు ♦ లుండుచోటు
లందుకొనఁ జాలనట్టి ♦ యభ్యంతరములు
గలిగి యున్నట్లు వానిని ♦ నిలిపి రపుడు. ౨౧ 420

మ. క్రతుశాస్త్రంబులఁ దప్పి యోగముల ద♦క్షత్వంబునం బొల్చి య
ప్రతిమానంబగు బుద్ధిచే వెలయు న♦ధ్వర్యు, ప్రభృత్యుత్తముల్

క్రతుశోభార్థము యూపజాలము సువ♦ర్ణప్రాంచితంబై తగన్
జతనం బొప్పఁగఁ జేసి నిల్పి రది య♦జ్ఞస్థ్యాస్థలిన్ రాజిలెన్. ౨౨ 421

చ. ఇరువదియొక్క యూపముల ♦ వెన్నఁగ నున్నతి వేఱువేఱుగా
నిరువదియొక్క మూరలుగ ♦ నేర్పఱుపం బడియుండె నవ్వియున్
వరుస నొకొక్క భవ్యమగు ♦ వస్త్రమునన్ సమలంకృతంబులై
సరిగొలతం జెలంగి బిల♦సంగతదోషగణోజ్ఝితంబులై. ౨౩ 422

తే. ఎనిమిదంచులతో నొప్పి ♦ నునుపుగలిగి
నట్టి యాకృతులం దగి ♦ యాగమోక్త
విధిని శిల్పులచేత స్థా♦పింపఁబడియె
మఱియు నాభవ్యతమ యూప♦మండలంబు. ౨౪ 423

క. పరిమళసుమచందనములఁ, బరితస్సులంకృతమయి ♦ వసనావృతమై
సురపథమున దీప్తులచేఁ, బరఁగెడు సప్తర్షులట్లు ♦ భాసిలుచుండెన్. 424

తే. యజ్ఞకృత్యంబునన్ నేర్పు ♦ లలర వెలయు
బ్రాహ్మణులు, శాస్త్రచోదిత♦పథము నరసి
యుక్తపరిమితి నిష్టక♦లొప్పఁ గూర్చి
యగ్నివేదిక గట్టి రా♦కార మనఁగ. ౨౬ 425

సీ. *నేర్పఱులౌ మేది♦నీపతి యాజకుల్ శాస్త్రోక్తరీతి నా♦స్థానము ద
గంగ నిర్మింపఁగ ♦ గరుడాకృతిని మీఱి కనకపక్షంబులఁ ♦ గ్రాలి యాఱు
ప్రస్తారములకన్న ♦ భావింపఁ ద్రిగుణమై యష్టాదశాత్మక♦మై చెలంగె
జననాథుఁ డతఁడు వా♦జసనేయశాఖకుఁ జేరియుండుట నట్లు♦చేయఁబడియె
నవ్వానియందు శా♦స్త్రానుసారంబుగ నాయాయి దివిజుల ♦ కర్హములగు

తే. పశువులు భుజంగమమ్ములుఁ ♦ బక్షులును ని
యుక్తములయి కనుంగొన ♦ నొప్పియుండె
వానివధియించు తఱిరాఁగ ♦ వాజిమేధ
మునకుగా విధి నిర్ణయిం♦చిన హయంబు. ౨౭ 426

---

* స చిత్యో రాజసింహస్య సంచితః కుశలై ర్ద్విజైః, గరుడో రుక్మపక్షో వై త్రిగుణోఽష్టాదశాత్మకః. ౨౭. అని మూలము. "జననాథుఁ డతఁడు వాజసనేయశాఖకుఁ జేరియుండుట నట్లు చేయఁబడియె" నన్నది వ్యాఖ్య ననుసరించి తెనిఁగింపఁబడినది. దశరథుని వేదశాఖయేది? అని ప్రశ్నము రాఁగాఁ బలువురు పలువిధములఁ దోఁచినట్లు పలుకుచుందురు. ఆసందేహము తీర్ప నెంచి వ్యాఖ్యకర్త "తదిదం వాజసనేయశాఖావలంబనం ద్యోతయితు మష్టాదశాత్మకత్వోక్తిః" అని వ్రాసెను. అష్టాదశప్రస్తారములు గలదిగా ననుటచే వాజసనేయులకే పదునెనిమిది శాఖలని నియమము కాఁబట్టి యీరీతిఁ జెప్పఁబడియె.

క. జలచరములు మఱి గ్రామ్యం, బులు యాజకవితతిచేతఁ ♦ బోల వధింపన్
వలసినవి యన్ని నిశ్చిత,ములు నయ్యెన్, యజ్ఞకర్మ♦మున ననువుతగన్. ౨౯

ఉ. అత్తఱి యూపసంఘముల♦యందు నిబద్ధము లయ్యె జంతువుల్
ఉత్తమయజ్ఞకార్యమున ♦ కొప్పినయట్లవి మూఁడునూఱుల
శ్వోత్తమరత్నమా నృపుని ♦ దొప్పెఁ గనుంగొన నట్లు వింతయై
చిత్తము పొంగ; నా నృపుని ♦ జ్యేష్ఠసతీమణి వేడ్క పెంపునన్. ౩౦। 428

చ. తురగము దానిఁ జుట్టి తన♦తోడను దక్కినరాజపత్నులా
దరమున రాఁగ వారల ము♦దంబునఁ గూడి సువర్ణసూచికల్
గరమున మూఁడునుర్చి హయ♦కాంతుని జీలిచె నంతనామె సు
స్థిరమగు బుద్ధిధర్మఫల♦సిద్ధిని గోరి హయోత్తమంబుతోన్. ౩౧। 429

తే. ఒక్కదినము వసించె న♦య్యుర్విపతియు
*దక్షిణనొసంగ హోతయ♦ధ్వర్యుఁ డవల
నల్లె యుద్గాత బ్రహ్మయు ♦ నధిపు నగ్ర
పత్నిఁ బరివృత్తిఁ, గొనిరి వా♦వాత నెలమి. ౩౨। 430

తే. మఱియుఁ బాలాకలినియను ♦ మహిళవీరి
నల్వురను హస్తములచేత ♦ నాథులు వఱె;
నంత యాజకులర్థంబు ♦ లధిపువలనఁ
గైకొనుచు వారినిచ్చిరి ♦ కడురయమున. ౩౩ 431

సీ. విజితేంద్రియుండయి ♦ వెలసి ప్రయోగచాతుర్యము వర్ణ్యమై♦తోఁప నలరు
నధ్వర్యుఁ డప్పుడ♦య్యశ్వము క్రొవ్వును గైకొని శాస్త్రమా♦ర్గమునఁ బూని
వండె నంతటి భూమి♦వగుఁ డాత్మపాపముల్ నాశమొందింపఁగ♦న్యాయయుక్త
మగునట్టి చొప్పున ♦ నాహోమకాలంబు తప్పకయుండఁగఁ ♦ దద్వప వగు

తే. ధూమవాసనఁ బ్రియభక్తి♦తోడ నాసి
కములు సఫలత నొందుచుఁ ♦ గ్రాలఁ గ్రోలె
మంత్రముల నేర్చియున్న బ్రా♦హ్మణులు యాజ
కులు పదార్వురు శాస్త్రంబు ♦ పలికినట్లు. ౩౫। 432

క. తురగాంగంబులు వైశ్వా,నరునం దన్నింటి వేల్చి ♦ నైజంబగు నా
పరమక్రియ నెఱవేర్చిరి, తరయజ్ఞంబుల హవిస్సు ♦ తగ సంస్కృతమా. ౩౬।

---

* రాజు మున్ను కామించి పిదప నుపేక్షించినది పరివృత్తి యనంబడు. రాజుంచుకొన్న వేశ్య వావాత రాజునకుఁ బాత్రయిచ్చునది పాలాకలి. ఈనలువురను హోతకు, అధ్వర్యువునకు, ఉద్గాతకు, బ్రహ్మకు వరుసగా రాజు దక్షిణగా నీఁదగినది. ఆఋత్విజులు రాజువలన నా స్త్రీలకుఁ బ్రతినిధిగా ద్రవ్యమును గ్రహించి వారల మరల నీవలయు. "పశ్చాత్ప్రతినిధిద్రవ్యదానేన నివర్తయేరన్" అని సూత్రము.

తే. జువ్వికొమ్మలయందు నీ♦శుభతరాశ్వ
మేధమున నన్నునో వప ♦ మిగులశ్రేష్ఠ
మైన ప్రబ్బలి చాఁపయం♦దాగమోక్త
ముగను సంస్కారముం జేయఁ♦దగియె యుండు. ౩౭ 434

సీ. కల్పసూత్రములను ♦ క్ష్మాసురవాక్యంబులను హయమేధాఖ్య ♦ మనువదింపఁ
బడియెను ద్రిదినస♦వనమని, యందాద్యదినము, చతుష్టోమ♦మనియు నవల
ద్వైతీయదివస, ముక్థ్యంబని మూఁడవదిన మతిరాత్రాఖ్య♦మనుచు నందు
నితరయాగములు వి♦హితములు చేయంగనని యన్యశాస్త్రంబు♦లనువదించు

తే. చుండుఁ గావున భూపాలుఁ ♦ డుద్యమమున
వానిఁ జెక్కంటిఁ జేసె న♦వ్వాని పేరు
లలరుఁ బూజ్యంబులై మహా♦ఫలదములయి
గాన వాని నొనర్చె నా♦క్ష్మావిభుండు. ౩౮ 435

సీ. అవ్వి జ్యోతిష్టోమ ♦ మనియు, నాయుర్యాగ, మతిరాత్ర, మభిజిత్తు♦ నల్లి విశ్వ
జిత్తు నప్తోర్యామ ♦ ముత్తమోత్తమమయి తనరు మహాక్రతు♦వనియు నలరు
నం దతిరాత్రమ్ము ♦ నగు ద్విరావృత్తులు సేయ నవ్విధి, శాస్త్ర♦సిద్ధమయ్యె
నవ్వి నాలవదిన♦మాదిగాఁ గ్రమమునఁ జేయంగఁ బడియె నా♦క్షితిపతీంద్రుఁ

తే. డీవిఁ బ్రఖ్యాతి నంది యీ♦యిలఁ జెలంగు
నట్టి యిక్ష్వాకుకులమును ♦ నలరఁ జేయు
వాఁడు గావున హోతకుఁ ♦ బ్రాక్తటమున
నెసఁగు దేశము భక్తిమై ♦ నొసఁగెఁ బ్రీతి. ౪౦ 43?

క. ఘనుఁ డయి తగు నధ్వర్యున,కును పశ్చిమదిక్కు, బ్రహ్మ♦కును దక్షిణది
క్కును నుత్తర ముద్గాతకు, మనమార నొసంగె శాస్త్ర♦మార్గముఁ గనుచున్.

చ. వనజజుఁ డశ్వమేధముఖ♦వర్యము నందిటు దక్షిణన్ ముదం
బున నొసఁగన్ విధించె మును♦పూరుషవర్యుఁడు రాజు న్యాయరీ
తిని గ్రతువున్ ముగించి తమి ♦ దీఱఁగ భూతలమెల్ల, వారికిన్
గొనుఁడని ధారపోయ నఘ♦కూటవిదూరుని గాంచి ఋత్విజుల్. ౪౩ 438

ఉ. మానవనాథ! నీవె క్షితి♦మండలమెల్లను బ్రోవ నర్హ తం
బూనినవాఁడ వొక్కఁడవె ♦ భూమి యిదేటికొ మాకుఁ జెప్పుమా
దీని భరించి పాలనముఁ ♦ దృప్తిగఁ జేయఁగ నేరమేల యం
చూని వచింతువేమొ విను ♦ మెయ్యన మాదగు కృత్యమంతయున్. ౪౪

చ. శ్రుతులఁ బఠించు నాదృతియు గాఢము మాకెపుడట్టులౌటనో
క్షితివర! దీనిఁ గైకొనుము ♦ [illegible]త్తము రంజిల దీనిమాఱుగాఁ
బ్రతికృతి మూల్యమిమ్మదిఁ ♦ స్వల్పమె యైనను దృప్తిఁగాంతు మ

ప్రతియగు రత్నమైనను సు♦వర్ణమదైనను గోవులైననుఁ. ౪౯ 440

తే. మఱియు నేవస్తువిష్టమో ♦ మానవేశ!
సిద్ధముగనుండునో నీదు ♦ చెంతదాని
నొసఁగుమా నిష్ఫలంబు మా♦కుర్విఁ గొనుట
వలవనని ఋత్విజులు తగఁ ♦ బలుకుటయును. ౪౯౪ 441

చ. అనఘులు వేదపారగులు ♦ నైన ద్విజోత్తము లిట్లు పల్కఁగా
విని దశలక్ష గోవులను ♦ వేడుకతోఁ బదికోట్ల హేమముఁ
గనకచతుర్గుణంబగుచుఁ ♦ గ్రాలెడు వెండిని భూసురాళికిన్
జనపతి యిచ్చె ఋత్విజులు ♦ సర్వధనంబును జేర్చి యొక్కచోన్. ౪౦ 442

ఆ. ఋశ్యశృంగునకును ♦ నెల్ల ధీమంతుల, యందు మేటియైన ♦ యావసిష్ఠ
మునికి నొసఁగి భాగ♦ముఁను బంచియిండని, పలికిరంత శాస్త్ర♦పద్ధతి నొగి.

క. మునులిట్లు వారలకును, ధనము విభాగించి యియ్యఁ♦దగఁ గొని మోదం
బునఁ బొదలి తృప్తిఁ గాంచితి, మని పలికిరి, పిదప జేఁడు♦హార్గ మునిరాజున్.

చ. క్రతువును జూడవచ్చిన ధ♦రాసుర వర్యులకెల్లఁ దృప్తి స
న్మతిదగ నేరకోటిగల ♦ మంజుల హేమము గోటిసంఖ్యగా
జతనము మీఱ నిచ్చె నొక ♦ త్యాగముఁ జెంతయు నిమ్వఁదైన మహీ
పతికరకంకణం బడుగ ♦ భానుకులాభరణంబు ప్రీతితోన్. ౪౧౪ 445

చ. కరమున వెల్గుచున్న మణి♦కంకణ మిచ్చె ననంతరంబ యా
ధరణిసురోత్తముల్ సకల♦దానములం బరితృప్తినొంద భూ
సురులను ప్రేమతోఁ గనెడు ♦ సూర్యకులాంబుధి శీతభానుఁ డు
బ్బరమగు హర్షయోగమున ♦ బొల్పెసలారెడు మాపుచొప్పునన్. ౪౩ 446

క. వారలకభివందన మిడ, భూరమణుఁ డుదారుఁ డప్పు ♦ పూజ్యుఁడు త్రిజగ
ద్వీరుండల బండి నమస్కారము లొనరింపఁ బ్రీతి ♦ గడలుకొనంగన్. ౪౪

క. శ్రుతులెల్లఁ బలికినట్లుగ, నతనికి భూసురవరేణ్యు ♦ లాశీర్వచన
ప్రతతి యొసంగిరి యాభూ, పతి వారి యమోఘ వచన♦భంగి కలఁచుచున్.

క. నరనాథులకైనను దు, ష్కరమును బుత్రులను బొందఁ♦గా బంధకమై
పరఁగెడి పాపమ్ముల వే, హరించునది యుత్తమంబు ♦ నగు నధ్వరమున్. ౪౪౪

తే. మఱియుఁ దనయమూలంబున ♦ సుహితమైన
స్వర్గము లభింపఁ జేయంగఁ ♦ జాలునదియు
ననుపమానంబు నగునట్టి ♦ యశ్వమేధ
మాతఁ డొనరిచి సంప్రీతి ♦ నలరి యంత. ౧౪ 450

క. నరవిభుఁడు ఋశ్యశృంగునిఁ, బరికించి వచిం♦ప నాదు♦వంశము వృద్ధిం

బొరసెడు కృత్యము నీవ యొ, నరుపఁగ నర్హుఁడవు మానినాథ! సుశీలా! ౫౬

చ. అనవుడు నాద్విజప్రవరుఁ డట్లె యొనర్చెద రాజచంద్రమా
తనయులు నల్గు రవ్వయు, ముదారయశంబును వృద్ధిఁ జెంద నీ
కనయముఁ దృప్తిఁ గూర్పఁ గల యట్టిమహామతు లుద్భవించువా
రనియె (మనోహరంబయిన యప్పలుకుల్ విని రాజు హృష్టుఁడై. ౫౭ 452

క. వినయమున మ్రొక్కి యింతని, యనరాని ముదంబు నొందె నంత మహాత్ముం
డనఘుఁడు నగు నమ్మానియు, మనుజాధిపుతోడఁ బల్కె మరలం బ్రీతిన్.)

పదునాల్గవ సర్గము సంపూర్ణము.

౧౫-వ సర్గము.

దేవతలు బ్రహ్మతో సంభాషించుట.

చ. తనయుల నల్వురం గనుదు తప్పక నీవనుచుం బ్రతిజ్ఞ చే
సిన పిదపన్ విభండకుని చిన్నికుమారుఁ డతీంద్రియార్థముల్
గనుఁగొనువాఁ డధర్వము, నఖండముగాఁగ నెఱుంగునట్టివాఁ
డనునయ మొప్ప నంత మది ధ్యానముచేసి తదర్థవేత్తయై. ౧ 453

చ. మనుజవరేణ్యుఁ గాంచి బహుమానము మీఱ వచించె. నిట్లు స
త్తనయులు నీకుఁ గల్గుటకు ధారణినాయక! యాగ మొండు పు
త్రనికర లాభ హేతువయి రాజిలుచుండును దాని నిప్పుడే
నొనరుతు శాస్త్రయుక్తమయి యొప్పువిధానమునన్ ముదంబునన్. ౨ 454

తే. వినుమధర్వశిరస్సున వెలయు మంత్ర
ములను సంసిద్ధమయి యది పొలుచు ననుచుఁ
బలికి సుతలబ్ధి హేతువై పరఁగు దాని
విధియుతంబుగ నగ్నిని వేల్చె నతఁడు. ౩ 455

మ. వరతేజంబునఁ బొల్చు మాని యొనరింపం బూని వేల్వంగ న
ధ్వరమం దిచ్చెడు నంశముల్ గొనఁగ సిద్ధస్తోమగంధర్వని
ర్జరులున్ బ్రహ్మమునుల్ విరించియును శాస్త్రప్రక్రమం బొప్ప వ
చ్చి రహిం గూడిరి సత్సభాస్థలమునం జేతోముదం బొప్పఁగన్. ౪ 456

క. ఒరుల కగోచరులై నిర్జరు లివ్విధి వరుసగాఁగ సభఁ గూడి యజున్
బరు లోకకర్తఁ గని పల్కిరి ఘనతర వాక్యమొండు కేల్మోడ్పులతోన్. ౫

మ. వినవయ్యా, భగవంత! రావణుఁడనం జేరొందు క్రవ్యాదుఁ డేఁ
చెను మమ్మందఱఁ ద్వత్ప్రసాదమున నే సిద్ధించె వీర్యంబు నా

తనికిన్, వానిని నోంపఁజాల మిఁక స♦త్యం బిద్ది; ప్రీతుండవై
మును పవ్వానికి నీవె యిచ్చితి వరం♦బుల్ దేవదేవా! ప్రభూ! ౬ 458

తే. నీదువరముల నెల్ల మ♦న్నించి మేము
వాఁ డొనర్చెడి బాధల ♦ వరుస సైచు
చున్నవారము మాచేత ♦ యుద్ధమందుఁ
బడఁడు నీవర మట్టిదై ♦ వఱలుచుంట. ౭ 459

చ. ఖలమతియైన, వాఁడు త్రిజ♦గంబుల భీతిలఁ జేయుచున్నవాఁ
డలరుచు సన్నుతిం గనిన ♦ యట్టి మహోన్నత లోకపాలురన్
జలముమెయిన్ విరోధులుగ ♦ సాధ్వసహీనతఁ జూచు వాఁడు స్వ
గ్గలితరాజ్యమేలు సుర♦రాజు నె తానిరసించు వాఁడొగిన్. 460

చ. సురపతిస్థానవిచ్యుతుని ♦ ఘోరతఁ జేయఁగఁ జూచుచున్నవాఁ
డరయుము నీవరంబులనె ♦ యాతఁడు దేహ మెఱుంగ కెల్లభూ
సురముని యక్షరాహుముఖ♦ఘోరమహాసురులం బ్రతాపవి
స్ఫురణము పొంగ మార్కొనెడు♦ఘోరులు లేమిఁ గలంచెడుం గటా. ౮ 461

తే. మఱియు గంధర్వపుంగవ♦మండలముల
నొంచుచున్నాఁడు క్రీడార్థ ♦ ముదధరాధ
రంబులఁ జరించు వేళ నా♦రాక్షసునకు
నోడి కడు నెండ గాయక ♦ యుండు రవియు. ౯ 462

ఉ. వేడుకమీఱ రావణుఁడు ♦ భీరువులం దమి మీఱుచుండఁగాఁ
గూడి విహార మెంతయును ♦ గోరిక సల్పెడు వేళ వీచినన్
బోఁడిమిఁ గూర్చుచున్నసుమ♦ముల్ క్షితిరాలునో యేమొ యంచుఁ దన్
గూడిన భీతి వాయువటుఁ ♦ గుందుచు నూరకయుండుఁ బ్రక్కనన్. ౯ 463

క. చలదూర్మిమాలియై తగు, జలనిధి రావణునిఁ గాంచి ♦ చలన ముడిగి ని
శ్చలుఁడగు; ఘోరాకృతితోఁ, జెలఁగి గనన్ రాని యతని♦చే మాకెపుడున్.

ఉ. భీతి జనించె నెక్కుడుగ ♦ వీరుని నాతని రూపునూపఁగాఁ
నీతఱి నేయుపాయ, మమ♦రేష్టముఁ దీర్పఁగఁ జాలియుండునో
భీతశరణ్య! దానిఁగని ♦ వేగమ వానివధింపఁ జెప్పుమా
ప్రీతుల మాదు మంచన వి♦రించి సురావళి దీనభాషలన్. ౧౧ 465

చ. విని మది నూహచేసి సుర♦బృందములం గని పల్కె నక్కటా
దనుజుని నాదురాత్మకుని ♦ దారుణరూపునిఁ జంపునట్టి యో
జన యిదె నాకుఁ దోఁచె సుర♦సత్తములార! వచింతు దానినిన్
మును పతఁ డాశరామరస♦మూహముచే మఱి యక్షవంక్తిచేన్. ౧౨ 466

క. దానవగంధర్వులచే, నే నిహతుఁడఁ గాక యుండ ని♦మ్మావరమం
చూని, నను బ్రార్థించెను, గాని మ్మట్లనుచు నంటిఁ ♦ గా బ్రీతిమెయిన్. ౧౩

క. వరమడుగు నవసరమ్మునఁ, బరిభవమగుఁ దనకటంచుఁ ♦ బలుకఁడు రక్షో
వరుఁ డతఁడు నరులఁ గావున, నరులే మృతికరులు దివిజ♦నాయకులారా! ౧౪

క. నరులన్ మానిన వాని నొ, కరుఁ డితరుఁడు చంపలేఁడు ♦ గా, యని కరుణా
కరుఁ డాడిన ప్రియవచనం, బరుదుగ విని దేవమునులు ♦ హర్షము వొంగన్.

చ. దనుజునిచావు నిశ్చయము ♦ తప్ప దిఁకంచుఁ దలంచుచుండఁగా
మనమున దేవవాంఛితము ♦ మాధవుఁ డెంచి సుగాళిరక్షసే
యనుసమయంబు వచ్చుటకు ♦ నాత్మమునంబును బొంది కాంతిపెం
పున నసమానరూపమునఁ ♦ బొల్చినమస్తము నందుఁ దానయై. ౧౫౹ 470

క. సురమాని రక్షణోచిత, పరికరముల శంఖచక్ర♦పటుగదలఁ దగన్
గరములఁ దాలిచి పీతాం,బరమ్మును ధరియించి లోక♦పతి యాసభకున్. ౧౬

క. అరుదెంచి యచట నుండిన, సరసిజసంభవునితోడ ♦ స్వాంతమ్మున ని
ర్జరరక్షణంబు సేయఁగఁ, బరిపరివిధములఁ దలంచి ♦ వసియించెఁ దమిన్. ౧౬౹

—దేవతలు భగవంతునితో రావణుని క్రూరకృత్యములను జెప్పుట.—

చ. అసురులఁ గీటడంచి తము♦నాదృతిఁ గావఁ దలంచుచున్నయా
బిసరుహలోచనుం ద్రిదశ♦బృందవరుల్ స్తుతియించి మ్రొక్కి దే
వ! సరసిజాస్య! లోకహిత♦వాంఛలఁ బూనిన మేము నిన్ను లో
కసమితిఁ గావ వేఁడెదము ♦ కార్యమదేమన నాలకింపుమా. ౧౭౹ 473

సీ. సకలధర్మజ్ఞుఁడై ♦ సమధిక దాతృత్వగుణముల నలరారి ♦ ప్రణుతిఁ గాంచి
మునివర్యసమతేజ♦మునఁ దేజరిల్లుచు నయ్యయోధ్యకుఁ బ్రభు♦వై యెసంగి
దశరథుఁడనుపేరఁ ♦ దనరు రాజునకు హ్రీ శ్రీకీర్తులనుపేరఁ ♦ జెలువుఁ గాంచు
దక్షకన్యకలతోఁ ♦ దలఁప సామ్యముఁ జెప్పఁ జాలినముగ్వురు ♦ సాధ్వులొప్ప

తే. వారలవ్వారలందు నో ♦ వారిజాక్ష!
*నినుఁ జతుర్భాగములుచేసి ♦ నీవె రావ
ణుని దదాత్మజ గంధర్వ♦లను లవణునిఁ
బొలియఁ జేయఁగఁ బుత్రత్వ♦మును వహింపు. ౧౮౹ 474

క. వనజాక్ష! యాజినతులకుఁ, దనయుఁడవై పుట్టి మనుజ♦తం బొంది, బలం
బున వీర్యాదుల నసమతఁ, దనరి సురావధ్యుఁడగుచు ♦ దర్పము మెఱయన్.

* నినుఁ జతుర్భాగములు చేసి ♦ నీవె...... అనుచోట మూ. 'విష్ణో పుత్రత్వ మాగచ్ఛ కృత్వా త్మానం చతుర్విధమ్.' చాతుర్విధ్యవిధానం రావణేంద్రజిల్లవణగంధర్వవధాదీనాం ప్రత్యేకం దేవకార్యాణాం సంభవాత్. అనువ్యాఖ్య ననుసరించి తెనిఁగింపఁబడినది.

ఆ. అఖిలలోకవైరి ♦ యయి యున్న రావణు, సమరమున వధింపు ♦ చక్రహస్త!
వీర్యగర్వమునను ♦ వెలసి మూర్ఖుండగు, పంక్తికంఠదనుజ♦పతి చెలంగి. ౨౧

క. మునివరులను గంధర్వుల, ననుజారుల సిద్ధగణముఁ ♦ దా బాధింపం
గనుఁగొనుచు ననుభవించుచు, వనజోదర! యిట్టులున్న♦వారము దేవా!

తే. మునివరేణ్యుల సంవన♦సనమునందు
విహరణము సల్పు గంధర్వ♦విబుధవనిత
లను మహాక్రూరుండై, బాధ♦లను గలంచెఁ
గాదె, యాతనిఁ జంపుట ♦ కార్యము భవ! ౨౨౹ 478

సీ. మునులును గంధర్వ♦లును సిద్ధయతులు మేమును నీచెంత ♦ కోసుహాత్మ!
వచ్చి నీశరణంబుఁ ♦ జొచ్చితిమో దేవ! పరవిదారణ నీవె ♦ పరమగతి; ది
విజులగు మాకెల్లఁ ♦ ద్రిజగంబులకు దేవవరులకుఁ బగతురై ♦ నట్టి క్రూర
కర్ముల వధియింపఁ ♦ గా నరలోకంబు నందవతారంబు ♦ నొందఁ గోర్కి-

ఆ. నందవయ్య! యనుచు ♦ నమరులు ప్రార్థింప
దేవపుంగవుండు ♦ దేవపతియు
నైన విష్ణుమూర్తి ♦ యఖిల లోకనమస్కృ
తుండు విరించి ముఖులఁ ♦ గను దయఁగని. ౨౩౹ 479

క. తనుశరణుఁ జొచ్చి రావణుఁ, దునుముఁగఁ బ్రార్థించుచున్న ♦ దోషాచరవై
రి నికాయముతోఁ బల్కెను, వనజాక్షుండు దివిజులార! ♦ భయము వదలుఁడీ.

తే. క్షేమమగు మీకు నే నిఁక ♦ భూమి నవత
రించి క్రూరు దురాత్ముఁ బ్ర♦పంచనాశ
కరుని దేవమునీంద్ర భీ♦కరుని రావ
ణుని రణంబున మీహిత♦మును దలంచి. ౨౪౹ 481

చ. తనయులతోడ బాంధవవి♦తానముతోడను జ్ఞానమిత్రపౌ
త్రనికర మంత్రి ముఖ్యసము♦దాయముతోడ వధించివైచి మే
దిని బదునొక్కవేల్ సములు ♦ దివ్యగతిన్, వసియింతు ధర్మవ
ర్ధనమును జేయ నీక్షితిని ♦ రక్షణసేయుచు నీజగంబునన్. ౨౫౹ 482

తే. అనుచు సర్వాత్మశేషియై ♦ యలరు దేవుఁ
డమరులకు నిట్లు వర మిచ్చి ♦ యంత స్వీయ
జననభూమిని జింతించె ♦ మనుజలోక
మందు నిర్జరహితమునె ♦ యాత్మనెంచి. ౨౬౹ 483

చ. సరసిజనేత్రుఁ డిట్లు మను♦జత్వము నొందఁగనెంచి యంత స
త్వరముగ నాల్గుగాఁ దనదు♦వర్ష్మము నేర్పునఁ జేసి తండ్రిగా

నరసి నృపేంద్రుఁడౌ దశర♦థాహ్వయు నెమ్మది నిశ్చయించె న
ప్పురుషవరేణ్యునిన్ మధుని ♦ పొంక మడంచిన దేవదేవునిన్. ౩౦ 484

తే. అప్పు డచ్చరులును రుద్రు ♦ లమరవరులు
గరుడగంధర్వముఖులెల్లఁ ♦ గ్రాలు భక్తి
దివ్యరూపంబులైన స్తు♦తిప్రబంధ
ములను నిట్లని వినుతించి ♦ రెలమి మిగుల. ౩౧ 485

చ. జననము తోటిగర్వమును ♦ సాధ్వసముం గలిగించు తేజమున్
వనజజలబ్ధసద్వరవి♦వర్ధిత దర్పము గల్గి పాకశా
సనునకు దీర్ఘశత్రువయి ♦ సర్వజగంబుల నేడిపించుచున్
జనిఁ దపమూను మానులకు ♦ వైరియు భీతిదుఁడై చెలంగుచున్. ౩౨ 486

క. ఖలుఁడై తనరెడు రావణుఁ, బొలియింపుము వాఁడు, లోక♦ములఁ గాఱించున్
బలమునఁ బౌరుషమున ని,స్తులుఁడై తగుఁ గాన రాక్ష♦సుని రావణునే. 487

చ. బలములతోడ నెయ్యురగు ♦ బాంధవవీరులతోడ నేపునం
బొలియఁగఁ జేసి దేవవర♦పూజ్యము రాగముఖాఘహీనమై
వెలయుచు సన్మదాదుల ప్ర♦వేశము గాంచక శాశ్వతంబునై
చెలఁగెడు నీదులోకమును ♦ జెందుము మానసతాపమాఱఁగన్. ౩౩ 488

పదునైదవ సర్గము సంపూర్ణము.

౧౬-వ సర్గము.

దేవతలు ప్రార్థింప విష్ణువు మనుష్యావతార మెత్తుట కొప్పఁబడుట.

క. అని సురలు నట్లు నంతట, వనజదళాక్షుండు దేవ♦వర్యనియుక్తం
బనువొంప మధురముగ ని, ట్లను సకలమెఱుంగువాఁడె ♦ యైన సురలతోన్.

క. సురలార! కుమతియును ఋషి,విరోధియును నైన దనుజ♦వీరుని సనిలో
మరణం బొందింపఁగనే, దరయ నుపాయంబొ సెప్పుఁ ♦ యద్దానిఁ దగన్. ౧

తే. ఏయుపాయంబుఁ బూనిన ♦ నేను దనుజుఁ
జంపుటకు నేర్తునని యిట్లు ♦ చక్రి యన్య
యుండు పలుకంగ దేవత♦లొగి వచించి
రని వధింపుమసురు నర♦తనువుఁ దాల్చి. ౩ 491

చ. వినుము మహాప్రభూ! కుజన♦బృందనిషూదన! వానివార్తలన్
దనుజుఁడతండు పద్మజునిఁ ♦ దామదినిల్పి తపంబు ఘోరభం
గిని జిరకాలమోర్పుమెయిఁ ♦ గేవలభక్తిని సల్పె బ్రహ్మయున్
దనమది సంతసిల్లె నతి♦దారుణమై తగు దానికెంతయున్. ౩ 492

తే. లోకములకెల్ల మును పుట్టి ♦ లోకకర్త
యగుచుఁ బ్రభుఁడయి యొప్పుట ♦ నజుఁ డితండు
దనుజునకు నిచ్చె వరమును ♦ మనుజజాతి
తప్ప నితరులనిఁ జంపఁ ♦ దగరటంచు. ౪ 493

క. నరులెంతవారలని నిర్జరవైరి గణింపఁడయ్యెఁ ♦ జక్రధరా! త
ద్వరదానకాలమున నిక్కరణిఁ బితామహునివలనఁ ♦ గాంచె వరంబుల్. ౫

చ. వరములఁ బొంది దర్పమున ♦ వాఁడు జగత్త్రయముం గలంచుచున్
దరుణులఁ బల్మిఁ బట్టుకొని ♦ తత్పరతం జనుచున్నవాఁడు భీ
కరపరనాశకా! యదియె ♦ కారణమై తగుఁగాన వానికిన్
మరణము గానవయ్యెడిని ♦ మానవవీరులచేత నాజులన్. ౬ 495

తే. అనుచు దేవతల్ సెప్ప ♦ నాత్మవేత్త
విష్ణువా మాటలన్ విని ♦ పితను గాఁగ
దశరథక్షితినాథునిఁ ♦ దలఁచె లోక
హితము గావుత మని మది ♦ నెసఁగ వేడ్క. ౭ 496

చ. అతులమహాప్రకాశుఁ డభి♦యాతినిషూదనుఁడై యజాహ్వయ
క్షితిపతి సూనుఁడౌ నృపతి♦శేఖరుఁ డాత్మజహీనుఁడౌటచే
సుతులను గాంచ వాంఛఁగొని ♦ సూనువమానొకయిష్టిఁ జేసె దే
వతలకు విష్ణుదేవునకు ♦ వాదము చెల్లెడుకాలమందునన్. ౮ 497

క. గరుడధ్వజుఁడును మానుష, శరీరమును దాల్చి పనిని ♦ సాధించెదనో
సరసిజభవ! యని పలుకుచు, సురమును లర్చించుచుండ ♦ శుభగతి నేగెన్. ౧౦

దశరథునకు ప్రాజాపత్యపురుషుఁడు పాయసము నిచ్చుట

చ. హరియిటు లేగ నంత మను♦జాధిపునాహవనీయనామక
స్ఫురదురువహ్నినుండి పెను♦భూతము వెల్వడె నిస్తులప్రభల్
ఉగ్రతరవీర్యమద్భుత బ♦లోన్నతియుం దనరారుచుండఁగా
నరుణము నీలవర్ణమును ♦ నౌ వసనంబును దాల్చి వేడ్కతోన్. ౧౧ 499

క. భేరీనాదోపమమౌ, నారవము నిస్వనమటంచు ♦ ననఁగాఁ దగు గం
భీరగళస్వనమొప్పఁగ, నారాజవరేణ్యు ముందల ♦ నది గానఁబడెన్. ౧౨ 500

సీ. పంచాస్యదేహసం♦భవములై నునుపైన రోమములంబోలు ♦ లోమములును
నలవెండ్రుకలు, మీస♦ములును జెల్వౌనరంగ శుభలక్షణములెల్ల ♦ శోభిలంగ
సురుచిరాభరణముల్ ♦సొంపునీనుచునుండ భూధరశృంగంబుఁ♦బోలెఁ బొడవు
తనరారఁగా మదిం♦చిన పెద్దపులివంటి విక్రమమహమునరంగ ♦ వేఁడి వెలుఁగు
తే. ననుకరించు నాకారంబు ♦ నలర దీప్త
వహ్నిశిఖవోలె మెఱయుచు ♦ వఱలు వెండి

మూఁతపై భాగమున నొప్పు ♦ మోదమొసఁగు
తప్తజాంబూనదమయ పా♦త్రంబుఁ బూని. ౧౪ 501

చ. కనఁబడియెం దదీయమగు ♦ కాంచనపాత్రము దివ్యపాయసం
బునఁ బరిపూర్ణమై వెలసి ♦ పోలఁగ నద్భుతమద్దియో యటం
చనఁదగి వింతగొల్పుచుఁ బ్రి♦యాకృతివోలెఁ బ్రియంబు నింపుచున్
గనదురుమూర్తియాచు నది ♦ గ్రాలె నతండును బూన్కి మీఱఁగన్. ౧౫

క. కరములు రెంటిం దాలిచి, ధరణీశునిఁ గాంచి పలికె ♦ దశరథ ! యుష్మ
త్పరిసరమున కేతెంచిన, పురుషుఁ బ్రజాపతి సముద్భ♦వునిగ, నెఱుఁగుమా.

ఆ. అతని యొద్దనుండి ♦ యరుదెంచినాఁడ నే
ననఁగ నపుడె క్షితిపుఁ ♦ డనియెఁ జేతు
లొగ్గి భక్తితోడ ♦ నోభగవానుఁడా !
నీకు స్వాగతమగుఁ ♦ గాక యిపుడు. ౧౬ 504

క. నేనేమి నీకుఁ జేయం, గానగునో యానతీయఁ♦గాఁ దగునను న
బ్బానాయకుతో నాతఁడు, మానితముగ నిట్లు పలికె ♦ మరలన్ దయతోన్.

ఉ. భూతలనాథ ! దేవతలఁ ♦ బొల్పుగ యజ్ఞయుగంబుచేత ని
ట్లీతఱి సర్చనల్ సలిపి ♦ యెంతయుఁ దృప్తులఁ జేసితీవు సం
ప్రీతినిఁ బొందఁజాలితివి ♦ వృద్ధిదమై తగు దీనిఁగాన వి
ఖ్యాతచరిత్ర ! రాజవర ! ♦ యప్రతిమంబగు పాయసంబిదా. ౧౮ 506

తే. ఇది సరోజాక్షనిర్మిత ♦ మిది ధనదము, సంతతిప్రద మారోగ్య ♦ సమభివర్ధ
నమ్ము గావున నీవు కై♦కొమ్ము దీని, దశరథ ! క్షితిపాలచం♦ద్ర ! గుణసాంద్ర !.

ఆ. సకులజాతులయిన ♦ సాధ్వీజనంబుల, కిమ్ము దివ్యపాయ♦సమ్ము దీని
భక్తిఁ దినుడటంచుఁ♦బలుకుచు రాజేంద్ర !,కనుదు వంత సుతులఁ♦గాంతలందు.

క. ధరణీశ ! యేతలంపునఁ, బరమేశ్వరుఁ గూర్చి యీస♦వనమొనరిచితో
వరసుతుల నట్టివారిని, సురుచిర సుగుణప్రకాండ ♦ శుభులఁ గనుదు సూ !

చ. అని పలుకంగ నానృపతి, ♦ యాదల, భక్తిని వంచి యట్లయా
నని తపనీయపాత్రమును ♦ హరిరమేశ్వర నిర్మితోదనం
బునఁ బరిపూర్ణమై తనరె ♦ పూజ్యసురేశ్వరుచేతఁ బ్రేరితం
బును నయి యొప్పుదానిఁగొని ♦ మోదముపొంగఁగఁ దృప్తిఁ గాంచఁగన్. ౨౧

తే. అద్భుతము ప్రియదర్శనం♦బై తనరెడు
భూతమున కట్టిదానికిఁ ♦ బుడమి మేను
సోఁకఁ బ్రణమిల్లి కడుఁ దమి ♦ భూకళత్రుఁ
డపుడు భక్తిఁ బ్రదక్షిణ ♦ మాచరించె. ౨౨ 511

క. క్షితిపతి యటు దేవిని నిర్మితపాయసలాభమునకు ♦ మిగులముదమున
ప్రతిమమును బొందె నిర్ధనుఁ, డతిశయ ధనలాభ మొందు♦నప్పుడు వోలెన్.
సీ. అద్భుతాకారమై♦యతులకాంతిని మించు నాభూతమంతఁ బా♦యసము నొసఁగు
కృత్యంబు నెఱవేర్చి ♦ కృష్ణవర్త్మునియందు నందె, యదృశ్యత♦నందె నంత
సంతోషభరమున ♦ వింతకాంతుల రాజు భార్యాళి వికళంక♦భానుఁడగు
శారదచంద్రుని ♦ స్వచ్ఛకాంతుల వెల్గు నంబరంబునుబోలె ♦ నంబుమీఱె
తే. క్షితిపుఁ డంతఃపురంబును ♦ జేరి కోరి
మహిషియైన కౌసల్యతోఁ ♦ మమతఁ బలికెఁ
బాయసంబిది యాత్మజో♦త్పత్తికరము
నాకుఁ గావున గ్రహియింపు ♦ నళిననేత్ర. ౨౮ 513
మ. అని కౌసల్యకుఁ బూర్ణపాయసమునం ♦ దర్ధంబొసంగెన్ సుమి
త్రను బ్రీతింగని పాయసార్ధమున న♦ర్ధంబిచ్చెఁ బాదాంశమై
గనఁ బాయసమందు నర్ధమగు భా♦గంబిచ్చెఁ గైకేయికిన్
దన యోత్పత్తినిమిత్తమై పరఁగునా♦ దాత్పర్యమేపారఁగన్. ౨౯ 514
సీ. అవశిష్టమౌ నష్ట♦మాంశంబు, సంతోషమంబును భూపాల♦మండనుండు
ముదితలలో రెండ♦వది సుమిత్రయె మూఁడవదియగు కైకేయి♦యంశమందు
సమతపేరలు పొంద♦ శాస్త్రమొప్పకటంచుఁ దనమది నూహించి♦తగ మిగిలిన
యష్టమాంశము సుమి♦త్రాంగన కేయిచ్చె మరల నిర్విధి రాజు ♦ మానినులకుఁ
తే. పాయసము వేఱువేఱుగఁ ♦ బంచి యిచ్చె
రాజు నుత్తమకాంతలు ♦ రమణఁ డెఱిఁగి
పెద్దపిన్నలఁ గ్రమమున ♦ విహితరీతి
నానఁగెఁ బాయసముని హర్ష♦మెసఁగుచుండె. ౩౦ 515
క. దానిం గైకొని మది సమ్మానముగాఁ జూచె భూప♦నందనుఁడని యా
మ్మానినులు తలఁచి యంతట, దానిం బాయసముఁ గుడిచి ♦ తమి వేర్వేఱన్.
తే. హుతవహాదిత్య తేజస్సు ♦ లొప్పుచుండుఁ
గొంతకాలము గడునంగఁ ♦ గోమలాంగు
లెల్ల గర్భంబులను దాల్చి ♦ రెసఁగు వేడ్క
నంత భూపతిపత్న్యఁడు ♦ కాంత లిట్లు. ౩౧ 517
తే. మాలు తలసూపఁగాఁ గడు ♦ శోభిలుటను
గాంచి సుప్రసన్నచిత్తుఁడై ♦ గరుడసిద్ధ
సురమునిగణార్చితుండయి ♦ సొంపుమీఱు
నింద్రువిధమున సంతోష♦మెసఁగ వెలసె. ౩౨ 518

పదునాఱవ సర్గము సంపూర్ణము.

౧౭-వ సర్గము.

-ooo- దేవతలయంశముల వానరాదులు పుట్టుట. -ooo-

చ. హరియిటులన్మహాత్ముఁ డగు ♦ నాజికిఁ బుత్త్రుఁడుగా జనింపఁగా
దొరఁకొనుటల్ దలంచి యల♦తోయజ సూతియు భావికార్యవి
ద్వరుఁడు సురావళిం బిలిచి ♦ పల్కె సురోత్తములార! సర్వస
త్పురుషహితంబుఁ గోరి సుర♦పూజ్యుఁడు చక్రధరుండు భూస్థలిన్. ౧ 519

ఉ. ఆడినమాటఁ దప్పక మ♦హత్తరశౌర్యమునీఱఁ బుట్టెడున్
వీడని పూన్కిమీరలల♦వీరునకున్ సుసహాయులైన, బల్
వాడిమగంద్రఁ బెక్కురను ♦ వైఖరిమీఱెడు కామరూపులన్
బోడిమితో సృజింపుఁ డిఁక ♦ మూఁకలఁ జంపఁగఁ జాలువారలన్. ౨ 520

సీ. మఱియు నవార్యులు ♦ మాయావిదులు శూరులనిలాభ వేగులు ♦ హరిసమాన
మగుపరాక్రమమున ♦ నలరంగఁ దగువారు నీతిశాస్త్రజ్ఞులు ♦ నిర్మలాత్మ
లోకులచేఁ జావక ♦ యుండంగఁ దగువారుఁ జతురుపాయజ్ఞులు ♦ సకలశస్త్ర
శక్తియుక్తులు సింహ♦సమదేహయుతులును నమృత మాస్వాదించి♦నట్టివారు

తే. పోలె మరణంబు నొందక ♦ గ్రాలువార
లప్సరః కామినీమణు♦లందు మఱియు
నహులగంధర్వకాంతల♦యందు యక్ష
వనితలందును బుట్టింప ♦ వలయు మీరు. ౩ 521

తే. ఋక్షవిద్యాధరాదుల ♦ యింతులందు
వానరస్త్రీలయందును ♦ జానుమీఱు
కిన్నరాఙ్గాతులందును ♦ సన్నుతులను
వానరాకారముల నొప్పు ♦ వారిఁగనుఁడీ. ౪ 522

చ. తనయులు వారు శౌర్యమునఁ ♦ దమ్ము సృజించిన యట్టివారితో
నెనయని చెప్పఁగాఁ దనరి ♦ యే, క్షితిఁ గ్రాలుచునుండఁగావలెన్
వినుఁడిఁక భల్లుకోత్తముని ♦ వేడుక మున్నె సృజించినాఁడనా
ఘనుఁడిల జాంబవంతుఁ డనఁ♦గాఁ దనరారుచు నున్నవాఁడొగిన్. ౫ 523

క. నేనొకట నావులింపం,గా నావదనంబునుండి ♦ కడువడి వెడలెన్
సూనుఁడని బ్రహ్మ పలికిన, నానిర్జరు లాలకించి ♦ యజునాజ్ఞ మెయిన్. ౬ 524

క. సురలెల్లఁ గిశరూపుల, ధరఁ బుట్టఁగఁజేసి రల్లె ♦ తనయుల, విద్యా
ధరులును సిద్ధులుఁ జారణు, లురగులు వానరుల సుతుల ♦ నుర్వీస్థలిపై. ౭ 525

తే. పుట్టఁ జేసిరి మహనులఁ ♦ బోల్చు ఋషులు
వనచరులఁ బుట్టఁ జేసిరి ♦ వాసవుండు
ధర మహేంద్రాద్రిఁ, బోలిన ♦ ధైర్యయుతుని
వాలి యనువాని సృజియించె ♦ వాసవేంద్రు. ౨౫ 526

సీ. సూర్యుఁడు సృజియించె ♦ సుగ్రీవు, రిపులను దమియింపఁ జేసెడి♦ధైర్యఘనుని
నదితినందనగురు ♦ వఖిలవానరముఖ్యులందును మతిమంతుఁ ♦ డైనయట్టి
వానరవరుఁ దారు♦వసుధపైఁ బుట్టించె నతఁడు శ్రేష్ఠోత్తముఁ ♦ డై చెలంగె
ధనదాత్మజాతుండు♦ధనవంతుఁడగు గంధమాదనుఁడనువాఁడు♦మహిఁ జెలంగె

తే. విశ్వకర్మయు నలుఁడను ♦ వీరవాన
రుని సృజించెను, బావకుం♦డును సృజించె
నగ్నిసదృశాభు శ్రీమంతుఁ♦డైన నీలు
నలరెఁ దేజోయశోవీర్య♦ముల నతండు. ౧౨ 527

క. జ్వలనసుతుండగు నీలుఁ డఖిల వానరవరుల మించెఁ ♦ గీర్త్యాదుల ని
ర్మలహేమద్రవిణయుతిన్, జెలఁగెడు నయ్యశ్వులోగి సృ♦జించిరి సుతులన్.

క. అలవారలు మైంద ద్వివిదులనం బ్రఖ్యాతులైరి ♦ యాయప్రభుఁడున్
గలిగించె, సుషేణుండను, నల నాతఁడు వరుఁగి వాన♦రేశుండయ్యెన్. ౧౩౫

సీ. శరభు నతిబలుఁ బ♦ర్జన్యుండు సృజియించె మారుతాత్మజుఁడు శ్రీ♦మంతుఁడైన
హనుమంతుఁడయ్యె న♦య్యనఘుఁడు వజ్రసమానాంగుఁడై గరు♦త్మత్సమాన
వేగవంతుండయి ♦ వెలసి వానరముఖ్యులందును, మతిమంతుఁ♦డై బలయుతుఁ
డై చెలంగెను, మఱి ♦ యమరులు పెక్కువేలను సృజించిరి రావ♦ణుని వధింపఁ

తే. గోరి యావానరులు నుదిఁ ♦ గోరినట్టి
యాకృతులఁ బొందఁ గల్గి య♦హార్యబలము
తనర వీరత్వమేపాఱ ♦ ధైర్యమలర
శౌర్యసారము చెలఁగ క్ష్మా♦స్థలిఁ బరఁగిరి. ౧౬ 530

క. అతిదృఢకాయులు గురుబల,యుతులు సుమేర్వద్రిమంద♦రోర్వీధర తు
ల్యతఁ గనువారలు నగుచున్, క్షితిఁ బరఁగిరి పైవనుహిమ♦చెలువారంగన్.

తే. కొండముచ్చులు నెలుఁగులుఁ ♦ గోఁతు లట్టి
మనుజసృష్టినిఁ బుట్టిరే♦మాక్కిఁ వనరు
నెవ్వఁ డాతని తనయుండు ♦ ననఁగ నట్టి
వేషరూపపరాక్రము ♦ వృద్ధులందు. ౧౭ 532

క. మొగమొందు వానరాకృతి,యఁ గనంబడు చుండుఁగాని ♦ గాత్రంబెల్లన్
వగియుండుఁ బితృసమానం,బుగ నిట్లు సృజించిరమర♦ముఖ్యులు సుతులన్.

సీ. వానరుల్ కొండఱు ♦ ప్రభవిల్లి రలకొండముచ్చు చేడియలందు ♦ భూరిశౌర్య
ములతోడ; భల్లుకం♦బులయింతులందుఁగిన్నరకాంతలందుఁగొం♦దఱుజనించి
రతులకీర్తులఁ గన్న♦యట్టి దేవమహర్షి గంధర్వ యక్షులు ♦ గరుడ నాగు
లురగులు సిద్ధ కిం♦పురుష విద్యాధరు లింక ననేకులు ♦ హృష్టచిత్తు
లయి వేలకొలఁదిగ ♦ నప్సరోమణులందు విద్యాధరాంగనా ♦ విమల నాగ
ఆ. కాంతలందు మఱియు ♦ గంధర్వవనితల,యందు విష్ణుమూర్తి ♦ యవతరించు
సమయమునందు విపిన♦చరులగు క్రోఁతులఁ, గల్గఁజేసిరతుల ♦ కాయఘనుల.
ఉ. కోరినయట్టి రూపములఁ ♦ గోరికకుందగు దోర్బలంబులన్
గోరికకుద్దియౌ గతులఁ ♦ గోఁతులకుం దగియుండె నింకనున్
భూరిబలైకదర్పములఁ ♦ బోల్చుట నవ్వితరక్షుసింహగం
భీరత నొప్పుచుండును; గ♦పిప్రముఖుల్ పని గల్గు చోటులన్. ౨౩ 535
చ. శిలల ధరించి యుద్ధమును ♦ జేయఁగఁ జెట్లను దాల్చి వేసి యా
కులపడునట్లు శత్రువులఁ ♦ గోరియొనర్పఁగ నేర్చిరందఱున్
బలువిడి గోళ్లఁ గోఱలును ♦ బ్రాఘతరాయుధసంక్తులౌను వా
రలకొగి నస్త్రసంక్తుల, న♦రాతులువైవ నుపాయమొప్పఁగన్. ౨౪౹ 536
తే. వారు తప్పించుకొనెడును♦పాయమలర
నొప్పుచుందురు దేవతాం♦శోద్భవులగు
టను మఱియు నందఱును గొండ♦లను జలింపఁ
జేయఁ బెనుమ్రాఁకులఁ గదల్ప ♦ సిద్ధబలులు. ౨౪౹ 537
చ. ఉరవడిచే సరిత్పతిని ♦ నుద్ధతునిం గడలిం గలంపఁగా
ధరణిని వ్రక్కలింపఁగఁ బ♦దంబులఁ జుల్కఁగఁ గంధి దాఁట సం
బరమును బ్రాఁకి మేఘముల ♦ బాహుబలంబునఁ జిక్కఁబట్టఁగాఁ
గరులు మదించి పాఱ వనిఁ ♦ గ్రన్నఁ బట్టఁగ నేర్తురందఱున్. ౨౬౹ 538
క. పులుఁగుల బొబ్బల నాదం,బులఁ గూల్పఁగ నేర్తురిట్లు ♦ పొలుపారెడు కోఁ
తులమూఁక కధిపులిలపైఁ, గలిగిరి శతలక్షసంఖ్యఁ ♦ గడిఁది మనములన్. ౨౭
తే. వారలింకను గామరూ♦పముల వెలసి
రట్టి వానరసంఘంబు♦నందు వాలి
ముఖుల సేనాధిపతులు చ♦మూవిభూత్త
ములుగఁ జెలఁగిరి విక్రమం♦బుల నెసఁగుచు. ౨౮ 540
క. వారును గాంచిరి శూరకు,మారులఁ జెక్కంత్రనాదు ♦ మహోత్సాహం
బారంగ ఋక్షువద్ధర, చారుప్రస్థములఁ జేరి ♦ సల్పిరి క్రీడల్. ౨౮౹ 541
ఉ. కొందఱనేకభూమిధర♦కూటములన్ బలుకాననంబులన్
జెందిన వేష్క నుండిరి కు♦శేశయమిత్రుని పుత్రునిం బ్రభు

త్రుం బగసీలునిక్ నలు మరు♦త్సుతు నింకను ముఖ్యులైన వా
రిం దగుకీర్తిఁ గొల్చి హ♦రిప్రవరుల్ విసయంబు మీఱఁగన్. ౩౧౪ 542

ఉ. వానరులెల్లఁ దార్క్ష్యబల♦వర్ధితులై రణకృత్యమందు నే
ర్పూని మహోగ్రశౌర్యమున ♦ నొప్పెడు బొబ్బలఁలెక్ మృగేంద్రసం
తానము ఘోరసర్పసము♦దాయము బాధలపాలు సేయుచున్
బూనిక సంచరించి రతి♦మోహము పొంగఁగ స్వేచ్ఛమీఱఁగన్. ౩౨౪ 543

ఆ. అమితవిక్రమమున ♦ నరిరి మహాబాహు, వైన వాలి యట్టి♦వానరములు
నెలుఁగుబంట్ల నట్టు♦లే కొండముచ్చులఁ, బోషణంబు సేసె ♦ భుజబలమున.

సీ. వనములఁ గొండల ♦ వార్ధితీరంబుల దీవులయందెల్లఁ ♦ దెంపుమెఱయఁ
బలువిధంబుల దేహ♦ములఁ గ్రాలఁగాఁదమ్ము గుఱుతింపఁదగినట్టి♦గుఱుతులెన్న
యనురంగ నాక్రోఁతు ♦ లలరించు నిండుగ నుండిరి మఱియు న♦త్యుగ్రసూప
ములును శరీరముల్♦వెలఁగ నబ్బులఁ గములో, కొండకూటమ్ము♦లో యనంగఁ

తే. గనుఁగొనంబగి భుజబల♦మున మెఱయుచుఁ
దనరు కపిసైన్యనాయకుల్ ♦ ధరణి రాము
చంద్రునకు సాయ మొనరింపఁ ♦ జాలునట్టి
హేతువున సంచరించిరి ♦ యెల్లయెడల. 545

పదునేడవ సర్గము సంపూర్ణము.

౧౮-వ సర్గము.

—శ్రీమద్రామచంద్రాభిషేకపట్టము.. —

చ. సుసహితమైన యాత్మ్యయుతి ♦ శోభిలు నయ్యజపుత్రు రాజమే
ధము తన యొప్పిలోఁప విధి ♦ నప్పుకయుండ సమాప్తినొంద న
య్యనుపులు భాగముల్ గొని గృ♦హంబులకుక్ దమవచ్చినట్టి చో
ప్పుమఱఁగఁబోయి; రక్షశర♦ధావనిపాలుఁ డుదారయుక్తుఁడై. ౧ 546

తే. యజ్ఞదీక్షానిమిత్త, ని♦యమములు నోగిఁ
జక్కఁగాఁ బూర్తి నొందించి ♦ సకలభృత్య
సైన్యవాహనయుక్తుఁడై ♦ స్వపురవరముఁ
దమిఁ బ్రవేశించె నంత యు♦జ్ఞమునుజూడ. ౨ 547

క. చనుదెంచిన పృథివీశుల, జనపతి పూజించె న్యాయ♦సమ్మతముగ వా
రును ముదితులగుచుఁ బోయిరి, జనపదములు; కొలుపుమ్రొక్కె♦సంయమిపతికిన్.

చ. క్షితిపుఁడయోధ్యయందు కడు♦శ్రీయుతుడై స్వపురాళికేగు భూ
పతులసమస్తసేనలకు ♦ వస్త్రములున్ దగు భూషణంబులున్

గుతుకము మీఱ నిచ్చెఁ దమ♦కుం బతిసేసిన గౌరవంబుచే
నతిముద మంది తృప్తిఁ గని ♦ యాభటులేగిరి శుభ్రరీతిఁగన్. ౭ 549

చ. జనపతులుం దదీయమగు ♦ సైన్యము సంతసమంది యేఁగ న
న్మనుజవిభూత్తముం డపుడు ♦ మౌనిపురస్సరుఁడై పురోత్తమం
బును గురువైభవంబు దగఁ ♦ బొందె మునీశుఁడు ఋశ్యశృంగుఁడున్
దనసతి శాంతఁగూడి ప్రమ♦దంబున రాజొగిఁ బూజసేయఁగన్. ౮ 550

ఆ. మోదమంది రోమ♦పాదుండు ధీమంతుఁ, డాత్మసైన్యయుక్తి ♦ ననుగమింప
నత్తవారి యింటి ♦ కరిగె నంతట రాజు, నఖిలబంధుముఖుల ♦ ననిపి పురిని.

క. తనకోరిక లీడేఱెడు, నని నిండుమనంబుతోడ ♦ నాత్మజులను గాం
తునో యెప్పుడనుచు నెంచుచు, ఘనసౌఖ్యములొందవనుండెఁ♦గాంతలతోడన్.

*తే. వాజిమేధంబు నెఱవేఱి ♦ వర్షమొండు
గడచెఁ బండ్రెండవదగుచుఁ ♦ గ్రాలుమాస
మందు నరుదెంచె నది చైత్ర ♦ మనఁగ నలరె
నందు నవమి యనెడు తిథి ♦ యరుగుదెంచె. ౯ 553

సీ. అదితియే తారకు♦నగు నధిదైవత మది పునర్వసునామ ♦ మలర నెసఁగు
నట్టినక్షత్రంబు♦నందు రవ్యంగారకులు గురుశుక్రశ♦ను లనఁబడెడు
నైదుగ్రహంబులు ♦ నాత్మోచ్చరాసుల యందుండఁ గర్కాట♦కాఖ్యలగ్న
మందుఁ జంద్రునిఁ గూడి♦యమరగురుం డుండ లోకనమస్కృతు♦లోకవిభుని

తే. సర్వలక్షణయుక్తు ని♦క్ష్వాకువంశ
వర్ధనుని సుమహాభాగ్య♦వంతు విష్ణు
నందు నర్ధాంశమునునైన ♦ యట్టిరాముఁ
గనియెఁ గౌసల్య పుత్రునిఁ ♦ గడుముదమున. ౧౦ 554

చ. తనయుని వజ్రలక్షణయు♦తస్ఫురదాయతపాణి భూరితే
జునిఁగని కోసలేశసుత ♦ సొంపుగ వజ్రము కేలఁ దాల్చువ
త్తనయు నుపేంద్రుఁ గాంచి ప్రమ♦దంబును గాంచిన దేవమాతచా
డ్పున మెఱసెన్ మహీపతియుఁ ♦ బొంగుచుఁ గేకయపుత్రియందొగిన్. ౧౧

తే. వాజిమేధంబు...అనుపద్యమునకు మూలము. "తతో యజ్ఞే సమాప్తేతు ఋతూనాం షట్సమత్యయుః, తతశ్చ ద్వాదశేమాసే చైత్రే నావమికే తిథౌ" ౭ అని. అశ్వమేధసమాప్తి మొదలుగాఁగాని, పాయసము నుపయోగించినది మొదలుగాఁగాని సంవత్సరమని యర్థము. ఆమొదలు వైశాఖమాసమున నయ్యెను. దానికిఁ బండ్రెండవనెల చైత్రమాసమని భావము గ్రహింపవలయు. ఈయర్థమునకే ద్వాదశే=పండ్రెండవదియైన అని పూరణార్థకశబ్ద ప్రయోగము చేయఁబడియె. ఆసంవత్సరమునఁ గడపటిదగు చైత్రమాసమున శుక్లపక్షనవమియందని యర్థము గ్రహింపఁదగు.

తే. తనయునిం గాంచెఁ బ్రత్యూష♦వనజనయను
నందు నాల్గవభాగంబు ♦ నఖిలసుగుణ
ములఁ దదీయంబులనుగూడి ♦ యలఘువాని
భరతు సత్యపరాక్రము ♦ భవ్యతనుని. ౧౨౫ 556

క. తనయుల వీరుల సర్వా,స్త్రనిపుణులను జక్రధరుని ♦ చతురష్టసుభా
గనిమిత్తులఁ గనె లక్ష్మణు,నిని శత్రుఘ్నుని సుమిత్ర♦నెమ్మిం బిదపన్. ౧౩౫ 557

తే. పుష్యనక్షత్రమున యందుఁ ♦ బుట్టె మీన
రాశిని ప్రసన్నబుద్ధి భ♦రతుఁడు, రవి ప్ర
వృద్ధినొందఁ గటకమందు ♦ వెలసి యురగ
భమున లక్ష్మణ శత్రుఘ్ను ♦ లమితబలులు. ౧౪౫ 558

క. అనురూపులు గుణవంతులు, తనురుచిఁ బ్రోష్ఠపదతుల్య♦తం బొందుచు నా
మనుజేంద్రసుతులు నలువురు, తనరారిరి వేఱువేఱఁ ♦ దత గురుమతులై.

క. తనయులు పుట్టఁగ గంధ,ర్వనికరనుతి మధురముగను ♦ బాడెను, దివిజాం
గనలాడిరి సురదుందుభి, నినదంబులు చెలఁగి దెసల ♦ నిండెం బెలుచన్. ౧౬౫

తే. కుసుమవర్షంబు దివినుండి ♦ కురిసె నపు డ
యోధ్యయందు మహాజను♦లోగిఁ జెలంగి
యుత్సవంబుల వైభవ ♦ మొప్పఁ జేసి
రమ్మహాత్ములు జనియించు ♦ నవసరమున. ౧౭ 561

చ. జనములు క్రందుగాఁ దిరుగ ♦ జానగు భావరసంబులొప్ప న
ర్తనములు సేయున ర్తకవి♦తానము నిండఁ జెలంగ గాయకుల్
ఘనమున కింపుఁగూర్పుగతి ♦ మంజులరీతిని బాడ వాద్యశి
ల్పినికరమెల్ల వాద్యములఁ ♦ బెల్లుగ మ్రోయఁగఁ జేయ రాజమా
ర్గనిచయ మప్పు డారవ వి♦రాజితమై తనరెన్ మనోజ్ఞమై. ౧౮ 562

తే. వందిమాగధసూతుల ♦ వఱలఁ జేసెఁ
బారితోషికముల ధరా♦వరుఁడు మఱియు
భూసురులకిచ్చె గోధనం♦బును గనకము
వేలకొలఁదిగ సంతోష♦విహితబుద్ధి. ౧౯ 563

సీ. ఎలమి లక్ష్మణుఁ డుద♦యించిన దినము మొదలుగ లెక్కించిన ♦ ద్వాదశదిన
మేగ నామకరణ♦మెంతయు వేడుకఁ జేయంగ నెంచి యా♦క్షితివిభుండు
ప్రార్థింపఁగా ముని♦వరుఁడౌ వసిష్ఠుండు సంప్రీతుఁడౌచు జ్యే♦ష్ఠతనయునకు
నమ్మహాత్మునకు రా♦మాహ్వయంబిడె, భరతాఖ్యనిచ్చెను గైక♦యనుఁగుసుతున

తే. కవ్వల సుమిత్రకొమరుల ♦ యందు నొకని
కిడిరె లక్ష్మణుఁడనునామ ♦ మితరునకును

బెట్టె శత్రుఘ్నుఁడను పేరుఁ ♦ బ్రీతినొంది
పౌరులకు జానపదులకు ♦ బ్రాహ్మణులకు. ౨౧½ 564

క. కరమరుదగు భోజనమిడె, ధరణీపతి మఱియు వేడ్క ♦ ధరణీసురులకున్
వరరత్నతతి నమితముగఁ, బరితృప్తిం గను నునమునఁ ♦ బల్మఱు నిచ్చెన్. ౨౨

క. తనయులకు జాతకర్మా,దినిఖిల కర్మముల నాక్షి♦తిపతి మునిముఖం
బునఁజేయించెను రాముఁడు, తనయులయందెల్ల జ్యేష్ఠ♦తంగని కడఁకన్.

మ. తనవంశంబు ధ్వజోత్తమంబు కరణిన్ ♦ ధాత్రిం బ్రకాశింప నా
యయ్యనఁ దాఁజేయుచుఁ దండ్రికెంతయు మనో♦హర్షంబునుం గూర్చుచున్
వనజోద్భూతుని భాతి భూతహితుఁడై ♦ వర్ధిల్లుచున్ వెల్గె నా
తనయుల్ శూరులు వేదవేత్తులును నై ♦ ధాత్రీహితాచారులై. ౨౪ 567

తే. జ్ఞానసంపన్నులయి దయా♦సత్యముఖము
లైన సద్గుణములు గల్గి ♦ యలరుచుండి
రాతనూజులలో రాముఁ ♦ డతులతేజ
మలరఁ జెలఁగి యమోఘవీ♦ర్యమున వెలసి. ౨౫ 568

ఉ. అంకము లేని చందురుని ♦ యట్టులు నిర్మలుఁడై జనాళికిన్
బొంకముగాఁగఁ జూడఁదగి ♦ పొల్చెడు నేన్గులమూఁపులెక్క ని
శ్శంకహయంబులెక్క రథ♦సత్తమముం గడునేర్పుమీఱఁగా
సంకటకారి యుద్ధములఁ ♦ జయ్యనఁ దోలఁగఁ దా సమర్థుఁడై. ౨౬ 569

క. జనములచేఁ బొగడంబడి, ధనురామ్నాయమున శక్తిఁ ♦ దనరి నిరతమున్
జనకుని శుశ్రూషారతిఁ, గని యసదృశకీర్తిరమను ♦ గాంచి వెలింగెన్. ౨౬½

క, సేవాసంపదఁ బెంపుం, గావించుచు బాల్యమాది♦గా లక్ష్మణుఁడున్
భావుకదానపరాయణు, నే వేళను జ్యేష్ఠసహజు ♦ నెలమి యమరఁగన్. ౨౭

క. కొలుచుచు జగదభిరాముని, నలరించుచు సేవనముల ♦ నర్వవిధములన్
జెలఁగెను మఱియును సంప,త్కలితుఁడు సౌమిత్రి తనదు♦గాత్రము కంటెన్.

తే. రామునే ప్రీతిమైఁ జూచి ♦ రామచంద్రు
నకుఁ బ్రియంబులఁ గూర్చి, య♦న్నకుఁ దలంపఁ
దనువు వెలుపలిప్రాణమో ♦ యనువిధమున
వర్తనము సేయుచుండు వి♦ద్వాంసులలర. ౨౮½ 573

చ. అనుజుని లక్ష్మణున్ విడిచి ♦ యప్పురుషోత్తముఁడైన రాముఁడుం
గనఁడు సుషుప్తి; రుచ్యముగఁ ♦ గ్రాలెడు నన్నము తల్లిదెచ్చియుం
చిన భుజియింప నొల్లఁడల ♦ చిన్నిసహోదరుఁ బ్రాణమిత్రముం
గనుఁగొన; కొంటిమై నృపుని ♦ గాదిలి పెద్దకుమారుఁ డొక్కటన్. ౨౯½ 574

మ. తురగం బెక్కి మహాటవీస్థలికి సం♦తోషంబునన్ వేట సే
యురతిన్ బోవఁగ లక్ష్మణుం డపుడె, న♦త్యుగ్రోరుకోదండముం
గరమం దొప్పఁగఁ గూడఁబోవు సహజున్ ♦ గావంగనో నన్న యా
తురతన్; లక్ష్మణు తమ్ముఁడై పరఁగు శ♦త్రుఘ్నుండు నారీతిఁగన్. 575

చ. భరతుని గొల్చుచుండు గుణ♦భాసురుఁడై తగు కైకపట్టి క
ష్టుపమలలాముఁ డెంతొ యను♦మోదముఁ గూర్చుచుఁ బ్రాణరాశికం
బై రమణుఁడయ్యె నట్లగుట ♦ నెమ్మి నతండును దమ్ముఁ జూచుచున్
బరమసఖుండునై మెలఁగె ♦ నల్వుర నుత్తమభాగ్యయుక్తులన్. ౩౧౹ 576

చ. తనయులఁ గాంచి యద్దశర♦థక్షితిపాలుఁడు నాల్గుదిక్కులం
బనివడి ప్రోచు దేవతల ♦ భాసురులం గను బ్రహ్మవోలె నె
మ్మనమున సంతసిల్లెను; కు♦మారులు వారలు తండ్రికిష్టులై
తనరిరి తండ్రి తమ్ముఁ గని ♦ తద్దయుఁ బొంగఁగ జ్ఞానయుక్తులై. ౩౨౹ 577

సీ. సకలసద్గుణయుక్తు ♦ లోకపరి యొనరించుసట్టి ప్రమాదకా♦ర్యముఁ దలంచి
సిగ్గునొందుచుఁ గీర్తిఁ ♦ జెలువొంది సర్వకార్యమ్ములు నొనరించు♦సట్టివిధము
నెఱిఁగిదూరమ్ముగ♦ నెసఁగెడు కృత్యంబుఁ దెలియునంతటి సుబు♦ద్ధియు నెలయఁగ
నసదృశ తేజులై ♦ యసమానమహిమల, నలరుచుండఁగఁ జూచి♦యాక్షితీశుఁ

తే. డబ్జజుని లోకమునకుఁ దా ♦ నధిపుఁడైన
యట్లు సంతోషమునఁ బొంగె; ♦ నక్కుమారు
లాత్మజనకోపలాలితు♦లయ్యుఁ బొగరు
వడక పురుషోత్తములు గానఁ ♦ బట్టుదలను. ౩౩౹ 578

చ. స్మృతులఁ బురాణముఖ్యముల ♦ శీఘ్రము నేర్చుచు నప్రమత్తులై
పిత, కొగి సేవసేయుచుఁ బ్ర♦వృద్ధిని బొందుచుఁ జాపవిద్యయం
దతిశయపాండితిం గనెడు ♦ నట్టిప్రయత్నము సేయుచుండి, రా
క్షితిపతి కాల్యకృత్యముల ♦ సిద్ధినెఱింగిన వాఁడు కావునన్. ౩౪౹ 579

తే. సుతులకుం బెండ్లివయసు వ♦చ్చుట యెఱింగి
దారలను వారికిం గూర్పఁ ♦ దలఁచి యవ్వి
షయము బంధుపురోహిత ♦ సమితిఁ గూడి
మంతనముచేయుచుండె; న♦మ్మాడ్కి నచట. ౩౫౹ 580

—దశరథునికడకు విశ్వామిత్రుఁడు వచ్చుట.—

చ. అనుచరమంత్రులం గలిసి ♦ యమ్మహితాత్ముఁడు పెండ్లిసేయు యో
జన తమిఁ జేయుచుండ ముని♦సత్తముఁడై గురుతేజ మొప్ప మే
దిని దనరారు కౌశికుఁడు ♦ దివ్యమనీష నెసంగుఁ గాన వ
చ్చె నజుని పుత్రుదర్శనము ♦ సేసెడుకోరిక పొంగుచుండఁగన్. ౩౬౹ 581

క. చనుదెంచి ద్వారపాలురఁ, గని గాధికుమారుఁడైన ♦ కౌశికుఁ డరుదెం
చెను యుష్మద్దర్శనమున, కని మీరాజునకు దెల్పుఁ ♦ డతివేగమునన్. ౩౮॥

చ. అనవిని వారలందఱు మ♦హాతురులై పెనుభీతినొంది య
మ్మునివరు సారవాక్యము ద♦ముం గడఁకం బురికొల్ప నప్డు భూ
పునిదగుసౌధసీమ కొగిఁ ♦ బోయిరి వేగమె; యంతవారల
జ్జనపతి యిల్లుసొచ్చి ముని♦సత్తమురాకను గోర్కి మీఱఁగన్. ౩౯॥ 583

తే. విన్నపము సేసి రిక్ష్వాకు♦విమలవంశ
భూషణుండగు దశరథ ♦ భూమిపతికి
వారివాక్యంబు విని భూమి♦వరుఁడు మోద
మెనయ సపురోహితుఁడు సమా♦హితుఁడు నగుచు. ౪౧ 584

క. మునివర్యు నెదురుకొనియెన్, వనజాసను నింద్రుభంగి ♦ వాకిట మౌనిన్
గనియెన్ గాంతి వెలుంగుచు,మునిపతియయి ఘోరనియమ♦ములఁదగువానిన్.

క. క్షితిపతి యివ్విధి నమ్ముని, పతినిం గని సంతసమున ♦ వదనమలరఁ గా
జతనంబు మీఱఁగఁ బురో,హితముఖ్యునిచేత నర్ఘ్య ♦ మిప్పించె విధిన్. 586

చ. క్షితిపతి శాస్త్రయుక్తముగఁ ♦ గేవలభక్తినొసంగు నర్ఘ్యము
ప్రతిమముదంబునం గొని ధ♦రాపతిఁ జూచి నరేంద్ర! క్షేమమా!
హితమతి నేమికోరిన న♦దెట్టిదియైనఁ గొఱంతలేక నీ
కతిసులభంబ సేకురునె ♦ యంచు దయామతిఁ బ్రశ్నసేయుచున్. ౪౩॥ 587

తే. ధార్మికోత్తముఁడా ముని♦తల్లజుండు
కౌశికుం డిట్లు వచియించెఁ ♦ గ్రమ్మఱ క్షితి
పతివసంతమ! పుర, జన♦పద, ధన, సఖి
బంధు జనములకెల్లను ♦ భద్రమె కద. ౪౪॥ 588

క. జనవర! నీసామంతులు, మనమున వినయమున నాజ్ఞ ♦ మన్నింతురె, శ
త్రునికరమును గెలిచితివే, ఘనపౌరుషశాలివగుచుఁ ♦ గడుఁ బూన్కి తగన్.

తే. యజ్ఞముఖరూపముగ నున్న♦యట్టి దైవ,కర్మజాలమ్ము నతిథిస♦త్కారముఖము
గాఁ దనరుచున్న మానుష♦కర్మవితతిఁ,జక్క నొనరించినాఁడవే♦త్యాతతేంద్ర!.

సీ. అని క్షేమవార్తల ♦ నడిగి వసిష్ఠునిఁజేరి యామునివరు ♦ నేమమడిగి
యచ్చటనున్న మ♦హాభాగులౌ మునివరుల నెల్లను న్యాయ♦పథమురీతి
క్షేమవార్తలను బ్ర♦శ్నింప వారెల్లను సంతోషమును బొంది ♦ రంత వారు
క్షితిపతిసభఁ బ్రవే♦శించి పూజితులయి యర్హపీఠంబుల ♦ నధివసించి

తే. రంత మిగుల నుదారత ♦ నలరువిభుఁడు
హృష్టమానసుఁడగుచు ము♦నీంద్రుఁడైన

గాధినందనుఁ బూజించి ♦ కడుముదంబు
గడలుకొనఁబల్కె సద్భక్తి ♦ కలితుఁ డగుచు. ౪౮½ 591

చ. తనయుల పెండ్లిమాటల ము♦దంబున మేమిటఁ జెప్పుకొంచునుం
డినతఱి నీవెవచ్చితివి ♦ నీదగురాక తగన్ మరుస్థలం
బునఁ బెనువృష్టి వారిదస♦మూహము లిచ్చినరీతిఁగా సుధా
ఘనతరలాభమబ్బినటు♦గాదె ? మునీశ్వర ! యెంచిచూచినన్. ౪౯ 592

తే. మఱియును సజాతియయి పొల్చి ♦ మహితవృత్తి
నలరు సహధర్మచారిణి ♦ యందపుత్త్ర
కుఁడగు తనూజునిఁ గాంచిన ♦ వడువున, నిధి
పోయి మరలఁ గనంబడు ♦ పోల్కినయ్యె. ౪౯½ 593

సీ. ఉద్వాహముఖములో♦నుత్సవములయందు సంతోషముప్పొంగు♦చాడ్పునఁదగె
నంచుఁ దలంచెద ♦ నార్యోత్తమా ! నీకు స్వాగతమ్మగు భవ♦దాత్మయందు
నేగోరువాంఛిత ♦ మెసఁగు సంతసమున నేనెట్లు దీర్పనో ♦ దాని, నాదు
ప్రాగ్జన్మ సుకృతైక ♦ పరిణతి గలయదృష్టవశంబున మదీయ♦సదనమునకు

తే. వచ్చినాఁడవు సద్దాన♦పాత్రతముఁడ
వవని దేవోత్తమా ! యిట్టు♦లౌట నాదు
జని సఫలమయ్యె నాదుజీ♦వనము మదిని
దలఁపఁగ సుజీవనంబయ్యె ♦ ధన్యమయ్యె. ౫౨ 594

తే. తొలుత రాజర్షివగుచును ♦ బొలిచి పిదపఁ
దపము పెంపున నుద్దీపి♦తప్రభలను
వెలసి బ్రహ్మర్షితను బొందఁ ♦ గలిగితివటు
కనుకఁ బెక్కుగతులఁ బూజఁ ♦ గొనఁ దగుదువు. ౫౩ 595

క. నీరాక యద్భుతావహ, మౌరా ! యిఁకనింతకన్న ♦ నవనిఁ బవిత్త్రం
గా రహిఁ నను జేయంగా, నారయ నొండెద్దిగలుగు ♦ నవనిసురముని ! ౫౩½

తే. దర్శనం బిచ్చితివి వచ్చి ♦ ధన్యమయ్యె
మఱియుఁ బుణ్యాలవాలమై ♦ మహితమైన
క్షేత్రమయ్యె నాగృహము సు♦క్షేత్రగతుఁడ
వైతి, మునిరాజ ! లోకవి♦ఖ్యాతకీర్తి !. ౫౪ 597

చ. మునివర ! యేమికోర్కె మన♦ముం ద్వరపెట్టఁగ వచ్చినారలో
విని ప్రియమందఁ గోరెడిని ♦ వీనులు, మీరలెఱుంగవేగ దె
ల్పిన ముదమొప్పు దాని నెఱ♦వేర్పఁగఁ గోరెదఁ గౌశికా ! మదు
క్తిని నెఱవేర్చునే యని మ♦దిం బెనుసందియమందఁ బోకుమీ. ౫౫½ 598

క. విను నీవు నాకు దైవము, వనుమానము మాని తెల్పు ♦ మప్పనిఁ గొఱఁతం

గనకుండఁగ నెఱవేర్చెద, మునివర ! భవదాగమనము ♦ బుద్ధిఁ దలంపన్. ౫౬

తే. అగుమహాభ్యుదయంబు నా♦కరయ నీదు
రాకచే నుత్తమతమ ధ♦ర్మంబు గూడ
నిపుడు లభియించె నని యర్థ ♦ మేర్పడంగఁ
బలుక హృదయసుఖంబయి ♦ యలరి మఱియు. ౫౭ 600

తే. మృదువగుటఁ గర్ణసుఖమయి ♦ యొసఁగె, బుద్ధి
మంతుఁడగు నాధరాధిప♦మండనుండు
వినయమునఁ జెప్పినట్టియ♦వ్విపులవచన
మును గ్రమంబున నాలించి ♦ మునివరుండు. ౫౮ 601

క. నుతగుణయుతుండు సద్గుణ, వితతిజనితయశుఁడు నగుచు ♦ వెలయు కుశికసం
తతిజుఁడు విశ్వామిత్రుం, డతిశయముగ మానసమున ♦ హర్షమునందెన్. ౫౯

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

౧౯-వ సర్గము.

-○- రామునిఁ దనతోఁగూడఁ బంపుమని విశ్వామిత్రుఁడు దశరథునడుగుట. -○-

సీ. అద్భుతావహమగు♦నట్టి యవ్వాక్యంబు నవనీశపంచాస్యుఁ ♦ డాడఁగ విని
భూరితేజంబునఁ ♦ బొలుచు నాబ్రహ్మర్షి పులకితదేహుఁడై ♦ పొలిచి పలికె
భూపాలవర్య ! యీ♦భూలోకమున మహాకులమున జనియించి ♦ యలఘుకీర్తి
యైన వసిష్ఠుని♦దగు నుపదేశంబు మిగులఁగాంచిన నీకుఁ ♦ దగును గాదె;

తే. గాని వేఱొక్కనికిది త♦గదు నిజమ్ము
నాదుహృద్గతమగు వచ♦నమును జేయ
నిశ్చయము సేయుమో నృప♦నిచయవర్య !
సత్యవచనుండవగుము, నా♦చరితవినుము. 3 603

చ. పురుషవరేణ్య ! భూరిఫల♦ముం దగఁ బొందఁగఁ గోరి యొక్క య
ధ్వరమును జేయుకాంక్షను వ్ర♦తంబును బూనితి దానిశ్రద్ధమై
జరపుచునున్నవాఁడ నొక♦సంగతిఁ జెప్పెదఁ గామరూపులౌ
నిరువురు రాక్షసుల్ చెలఁగి ♦ రెంతయు దానికి విఘ్నకర్తలై. ౪ 604

మ. క్రతుకార్యంబిసుమంతయే కొఱఁతఁగాఁ ♦ గావించి తచ్ఛిష్టముల్
జతనంబొప్ప ముగింప నున్నతఱిఁ జం♦చద్బాహువీర్యంబునం
బ్రతిలేకొప్పుచు నారితేఱి జగతిన్ ♦ వర్ధిల్లునాయిద్దఱు
ద్ధతమారీచసుబాహునాములు, నితాం♦తక్రోధదుర్వారులై. ౫ 605

తే. యజ్ఞవేదికనిండ మాం♦సాన్వితముగ
రక్తవృష్టిని గురిపింత్రు ♦ రాజవర్య !

నియమనిశ్చయుఁడైన యా♦నిర్మలముఖ
మిట్లు విఘ్నయుతంబయి ♦ యేపుచెడిన. ౬॥ 606

క. శ్రమపడి యొనరించియుఁ గా,ర్యము నిష్ఫలమగుట నిర్గ♦తాత్మోత్సాహం
బమరఁగ వచ్చితి నిద్దే,శమునకు వాసంబుసేయఁ ♦ జనదంచు నృపా! ౭॥ 607

మ. క్రతుభంగం బొనరించుదానవుల బో♦కార్పంగ, శాపంబును
ద్ధతి నీవేల యొసంగవైతి నన నో♦ధాత్రీశ్వరా! చెప్పెదన్
దితిజధ్వంసమునీఁన నాగ్రహము బు♦ద్ధిందోఁప దాచార మీ
గతి యజ్ఞీయముగాఁ జెలంగుఁ గనుకం ♦ గానయ్యె శాపంబిడన్. ౮॥ 608

చ. అవితథవిక్రముం డయిన ♦ యగ్రతనూజుని రాము, శూరు, భూ
ధవనిబుధేంద్ర! కూఁకటిని ♦ దాల్చినవాఁ డనియెంచ కాత్మసం
భవుని నొసంగుమీ; యితఁడు ♦ బాలుఁడు శత్రుల నెట్లడంచునో
బవరము సంకటంచు బహు♦భంగుల నెంచకుమీ, మనంబునన్. ౯॥ 609

శా. ప్రాపై నేను మెలంగ స్వీయమగు ది♦వ్యస్ఫారతేజంబుచే
నాపాపాత్ముల నట్టిదానవుల ను♦వ్యద్యజ్ఞకార్యాదులన్
మాపున్ మాపఁగఁ జాలునీతఁడు సుపు♦త్రుంగంటి వీపట్టికిన్
క్ష్మాపాలా! బహుభంగులన్ శుభములం ♦ గల్గింతు సత్యంబుగన్. ౧౦ 610

తే. దేనిచే లోకముల మూఁట ♦ దివ్యమైన, ఖ్యాతినందునో సీతని♦కట్టిశుభముఁ
గల్గఁ జేసెద సందేహ♦కలితచిత్తుఁ, డవుగఁ గావలదింకఁ గ♦డంగి వినుము. ౧౦॥

మ. అని మారీచసుబాహునామకులు, వీ♦ర్యాధిక్యముంగన్నరా
మునిఁ బేరుక్కునఁ దాఁకి నిల్వఁగలరే ♦ భూపాల యానంతయున్;
మనుజుం డన్యుఁడు మేటిశూరుఁ డయినన్ ♦ మర్దింపఁగా లేఁడు నీ
తనయుం డొక్కఁడు తక్క, వీర్యమున ను♦వ్యద్గర్వితుల్ దానవుల్. ౧౧॥ 612

చ. అతిశయపాపులౌటఁ జటు♦లాంతక పాశవశంగతాత్ములై
క్షితిస్థితిఁ గాంచినారు జయ♦సిద్ధిని గాంచఁగలేరు సుమ్ము నీ
సుతుఁడు మహాత్ముఁ డౌట దను♦సూనుల లెక్కగొనండు రాణ్మణీ!
వితతసమిద్ధబాణతతి ♦ వీకుల వారల మాపుమాపుఁ జూ. ౧౨॥ 613

చ. నరవర! గోముసం బెరిగి♦నాఁడు కుమారుఁ డటంచు స్నేహవి
స్ఫురణము నొందఁబోకు, దను♦సూనులఁ జంపఁగఁ జాలునంచు నే
నరసి ప్రతిజ్ఞచేసెద ర♦ణావనిలో హతులైనయట్టుల
య్యిరువుర నిశ్చయింపుమిది ♦ యెట్టు లెటింగితివన్నఁ జెప్పెదన్. ౧౩॥ 614

*సీ. పెక్కంత్ర గురుల సే♦వించి జ్ఞానమునంది యపవర్గమును బొందు♦నట్టికృత్య

---

* సీసపద్యమునకు మూలము. "అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమమ్, వసి
ష్ఠో౽పి మహాతేజాః యే చేమే తపసి స్థితాః." ౧౯॥. ఇది గోవిందరాజవ్యాఖ్య ననుసరించి విశే

ములఁ జేసి మునినయి ♦ వెలయునే నీరాము సత్యపరాక్రమ♦శాలి, యనుచు
మఱి మహాత్ముండని ♦ గుఱుతింపఁ జాలుదు నేనె కాదు వసిష్ఠ♦మౌనిపతియు
నెఱుఁగంగఁజాలు మ♦హితతేజుఁడౌటచే సతతతపోనిష్ఠ ♦ సలుపుచున్న

తే. వామదేవాదులైన యి♦వ్వరమునీశు
లును నెఱుంగుదురో భూప! ♦ వినుము ధరణిఁ
బరమయశమును ధర్మలా♦భంబు స్థిరము
గాఁ జెలంగఁగవలె నను♦కాంక్షయేని. ౧౫॥ 615

చ. తనయుని రామునీయఁదగు ♦ ధర్మమెఱుంగు వసిష్ఠుఁ డాదిగాఁ
దనరెడు నీదుమంత్రులు ము♦దంబున నిప్పనికొప్పిరేని యో
జనవర! పిమ్మటం దనయు♦సమ్మతిఁ బంపుము పద్మపత్రలో
చనుఁడగు రామునిన్ దశని♦శల్ మఖరక్ష యొనర్ప నిల్పుదున్. ౧౭ 616

తే. కాన ముద్దులకొమరుని ♦ మానసమున, నేవిచారము సేయక♦ పాయఁదగును
యజ్ఞకాలంబు మీఱక ♦ యలరునెట్టు, లట్టులీ రామునిం బంపు ♦ మవనినాథ!.

క. మనమున నిసుమంతయుఁ జిం,తను బూనకు మంగళములు ♦ తనరెడు నీకున్
జననాథ! యనుచు ధర్మం,బున నొప్పు మనంబు గల్గు ♦ మునివచియించెన్.

మ. వరతేజంబునఁ బోల్చి మౌనివరుఁడై ♦ భాసిల్లు గాధేయుఁడా
ధరణీశాగ్రణితోడ ధర్మయుత మ♦ర్థస్ఫూర్తిమంతంబుగాఁ
బరఁగం బల్కుచు నూరకుండెఁ; బతి వి♦శ్వామిత్రవాక్యంబు స
త్వరితమత్యంబు శుభప్రదంబు విని తీ♦వ్రంబైన శోకంబునన్. ౨౦॥ 619

ఆ. భీతినొంది మోము♦వెలవెల వాఱంగ, మనసుపట్టు హృదయ♦మును గలంచు
మునివరోక్తి విని య♦వనిపతి కడునొచ్చి, యాసనమ్మునుండి ♦ యపుడు వడఁకె.

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౨౦ - వ సర్గము.

విశ్వామిత్రునివెంట రాముని బంపుటకు దశరథుఁడు చింతించుట.

క. నరపతి శార్దూలుఁడు ముని,వరుపల్కుల విన్నమాత్రఁ ♦ బ్రాణరహితుఁడా
కరణిని ముహూర్తకాలము, జరపి తగం దెలివినొంది ♦ చయ్యనఁ బలికెన్. ౧

పార్థములు గలుగునట్లు తెలిఁగింపఁబడినది శ్రు. "వేదాహమేతంపురుషం మహాంతమ్, య ఆత్మ నితిష్ఠన్." స్మృ. "నతస్యప్రాకృతామూర్తిః." ఇత్యాది శ్రుతిస్మృతుల ననుసరించి విశేషార్థము కల్పింపఁబడినది. ఆయర్థ మీపద్యమున సంగ్రహముగ విస్పృతము. కాన మూలమున కవిరుద్ధమే యని తెలియఁదగు.

*మ. మునినాథా! నళినచ్ఛదాంబకుఁడు రా♦ముం డిట్టి నాపుత్త్రునం
దనిలోనన్ దనుజాళినోర్వఁదగు శౌ♦ర్యంబుండునం చే నెఱుం
గను నింకం బదునాఱువత్సరములుం ♦ గాలేదు ఘోరాకృతిం
గను రక్షఃప్రకరంబుతో సమరముం ♦ గావింపనె ట్లర్హుఁడో. ౨ 622

ఉ. ఊహలు వేఱు సేయకు మ♦హోద్యమ మొప్పనిదే కనంగ న
క్షౌహిణిసేన సిద్ధముగ ♦ నున్నది నావగు నాజ్ఞ సేయు స
న్నాహముతోడ దీనికిని ♦ నాథుఁడ నేనకదా, జవంబును
త్సాహము మీఱ దీనిఁగొని ♦ జన్యముచేసెద నేను వారితోన్. 3 623

ఆ. నాదుభటులు వీరు ♦ నానాస్త్రశస్త్రవి,శారదులును శూర♦సత్త్వములును
బీఱువోనియట్టి ♦ వీర్యంబునం బగు,వారు పగఱతోడఁ ♦ బోరఁ గలరు. ౪ 624

చ. కనుక మదాత్మజున్ సుఖముఁ ♦ గాసఁగఁ దోడ్కొనిపోవనేల యో
మునివర! నేన సేనలకు ♦ ముఖ్యుఁడనై పరిపాలకుండనై
ధనువును గై ధరించి ప్రవి♦దారణ సీమను నిల్చి ప్రాణముల్
తనువున నుండుదాఁకఁ బటు♦దానవవీరులతోడఁ బోరెదన్. ౫ 625

చ. వ్రతమును గావనచ్చుటకి ♦ వచ్చెద దాన భవన్మఖంబు ర
క్షితమయి యంతరాయములఁ ♦ జెందక సాగునుగాన నార్య! మ
త్సుతుఁ గొనిపోవఁగాఁ దగదు ♦ సూనుఁడు వీఁ డరయంగ బాలకుం
డతిశయశక్తి వైరుల బ♦లాబలముల్ గనలేఁడు చక్కఁగన్. ౬ 626

క. విలువిద్యయందుఁ జక్కని, యలవాటును గాంచియుండఁ ♦ డస్త్రబలంబుం
గలవాఁడు కాఁడు యుద్ధం,బుల నేర్పఱితనము సుంత♦ పొందఁడు సుమ్మీ. ౭

చ. బలముల మీఱి కూటరణ♦పద్ధతులం దగ నారితేఱి శ
త్రులభయమందఁ జేయఁదగు ♦ రూపములం గనుపట్టుచుండు రో
యలఘుతపస్వి! యయ్యసుర ♦ లట్టి బలాఢ్యులతోడఁ బోరఁగా
గలఁడె మదాత్మజుండు కను♦గాయగదా తలపోయుమాత్మలోన్. ౮ 628

* "మునినాథా-అనుపద్యమునకు మూలము. "ఊనషోడశవర్షో మే రామో రాజీవలోచనః" అని. ఇచట గోవిందరాజవ్యాఖ్యలో నాక్షేపసమాధానములు బహుప్రకారములుగా విమర్శింపఁబడినవి. పదాఱు వత్సరములకుఁ గొన్నియేండ్లు తక్కువగా ననుటచేఁ బండ్రెండేండ్లని గ్రహించుట మేలు. ఆరణ్యకాండమున మారీచుఁడు రావణునితో "బాలో ద్వాదశవర్షోఽయమ్" అని విశ్వామిత్ర యాగసంరక్షణము చేయవచ్చిన తఱిఁ దాఁ జూచితిననియు, నపుడు ద్వాదశవర్షవయస్కుఁడే యనియుఁ జెప్పుటం జేసి నాలుగేండ్లు తక్కువఁగాఁ బదాఱువత్సరముల వయస్సని యర్థమే గ్రహింప సముచితము. దశరథు నభిప్రాయమేమనఁగాఁ బదాఱేండ్ల ప్రాయముగల క్షత్త్రియకుమారుఁడే యుద్ధార్హుఁడని ప్రమాణము కాన నంతవయస్సు లేదన్న విశ్వామిత్త్రుఁడు వదలునని భ్రమించి యుద్ధార్హుఁడు కాఁ డనుటకై 'ఊనషోడశవర్షః' అని చెప్పినాఁడు.

చ. తనయుని శక్తిశౌర్యములఁ ♦ దాపసివర్య ! యటుండనిమ్ము నా
మనవిని జిత్తగింపు సుకు♦మారుని రాముని బాసియుండనో
ప నొకముహూర్తమైన మఱి♦ప్రాణములన్ భరియింపఁజాల స
త్యనియత మిద్ది కావున మ♦దాత్మజునిం గొనిపోవ మానవే. ౮½ 629

చ. మునివర ! నాతనూజు రఘు♦ముఖ్యునిఁ దోడ్కొనిపోవఁ గోర్కె నీ
కనువుగఁ దోఁచెనేని చతు♦రంగబలంబులతోడ నన్నునుం
గొని చనుమా ? మఱొక్కపలు♦కున్ వినుమర్వదివేల వర్షముల్
చనిన యనంతరంబ బహు♦సద్వ్రతముల్ సలుపంగ నంతటన్. ౯½ 630

తే. నాదు వ్రతముల ఫలమున ♦ నాయసృష్ట
మనఁగ నొప్పెడు వీఁడు గ♦ల్గెను మునీంద్ర !
యింతమాత్రము తలఁచియొ♦యేని రాముఁ
దోడుకొని పోవఁ దగదని ♦ వేఁడుకొనుదు. ౧౦ 631

చ. నలువురుసూనులం దరయ ♦ నాకు రఘూద్వహునందె ప్రీతి మి
క్కిలి యధికంబు ధార్మికుఁడు ♦ కీర్తిని గల్గఁగఁ జేయఁజాలెడుం
దొలికొడు కట్టి రాఘవుని ♦ దోడ్కొని పోఁదగదో మునీశ్వరా !
యలరిపు వీరు లెవ్వనికి ♦ నాత్మజు లెట్టి పరాక్రమాధికుల్. ౧౨ 632

ఆ. వారిపేరు లెవ్వి, ♦ వారల యాకృతు,లెట్టివయి చెలంగు ♦ నెవరు వారి
కధిపులో మునీంద్ర ! ♦ యతిదంభసమరులొ, వారిచర్య లెట్టి ♦ వరుసనుండు.

తే. నాదుసేనలు నేనును ♦ నాకుమారుఁ
డలమహారాక్షసుల కెట్టి♦దై పొసంగు
ప్రతికృతిని జేయఁ దగుఁ జెప్పు ♦ వారిచరిత
నంతయున్ భగవంతుఁడ ♦ వైన నీవు. ౧౩½ 634

క. ఏరీతి వారి మార్కొని, పోరందగు దుష్టభావ♦ముల బొల్చెడు నా
ఘోరాత్ముల బలమత్తుల, దారుణరణమందు నిల్వఁ♦దగు విధమెట్టులో. ౧౪

చ. అని నరపాలుఁ డన్నవిని ♦ యమ్మునిచంద్రుఁడు గాధిసూనుఁ డి
ట్లనియెఁ బులస్త్యమౌనికుల♦మందు జనించిన రావణుండు దే
వనికరవైరి యొక్కరుఁడు ♦ వర్ధిలు, వాఁడు పితామహుం దపం
బున నలరించి పెక్కువర♦ముల్ గొనియుండిన కారణంబునన్. ౧౬ 636

మ. బలసంపన్నుఁడు భూరివీర్యుఁడును నై ♦ పాపాత్ములౌ రక్కసుల్
పలువుం డ్రెప్పుడు తన్నుఁగూడుకొని రాఁ ♦ బంతంబు మీఱంగ మి
క్కిలి బాధించుచు నున్నవాఁ డిటఁ ద్రిలో♦కిన్ విశ్రవసపుత్రుఁ డు
జ్జ్వలతేజుండు కుబేరసోదరుఁ డఖ♦ర్వస్ఫారవీర్యుండొగిన్. ౧౭½ 637

తే. రాక్షసుల నాయకుఁడునైన ♦ రావణుండు, పేరుగన్నట్టి వాఁడొటఁ♦బృథ్వినాథ!

నీవు వినియుందువేకదా ♦ దేవవైరి, బలసమగ్రుం డతండు తా ♦ వచ్చి కడంక.

క. నాయజ్ఞమునకు విఘ్నము, సేయం డటులైన వాని♦చే దనుతనయుల్
మాయావులు ప్రోత్సాహితు,లై యిద్దఱు భూరిబలస♦మాయతులగుటన్.

తే. యజ్ఞవిఘ్నంబుసేయుదు ♦ రందు నొక్కఁ
డొప్పు మారీచుఁ డన సుబా♦హు వన నొక్కఁ;
డనఁగ దశరథుఁ డనియె మ♦హాత్మ! యాదు
రాత్ము మారొక్కని యనినిల్వ ♦ నలవిగాదు. ౨౦ 640

క. దనుజుని రావణు మారొక్కని, యనిలో నిల్వంగ శక్తి ♦ యలఁగున నాకున్
వినుసీవు ధర్మవిద్వసుఁ,డన లోకంబులను ఖ్యాతి ♦ నందితివి సుమీ. ౨౧॥ 641

తే. దైవతంబవు గురుఁడవు ♦ తలఁప నీవె
యట్లు గావున రాముని♦యందు, మంద
భాగ్యఁ డనఁదగు నాయందుఁ ♦ బరమకరుణ
నునుపవే యండితప్పితి ♦ వనక మౌని!. ౨౧ 642

సీ. అమర గంధర్వ యక్షా♦సుర పన్నగ పతగముఖ్యులు మహా♦బలునిఁ, బంక్తి
కంఠుని మారొక్కని ♦ కదనంబునన్ నిల్వరన నింక మానవు ♦ లనఁగ నెంత ?
వాఁడు బలాఢ్యులఁ♦బంతంబు మీఱంగఁ బొలియించుఁగాడె; య♦ట్లలరుచున్న
వానితో నేఁగాని ♦ బలములతోఁగూడి కాని, పుత్రులఁ గూడి♦గాని దురము

తే. సేయఁగాఁ జాల మునివర్య! ♦ చెప్పువాఁడ
నతనిసేనలతో నైన ♦ జతన మొప్ప
మారొక్కనఁగఁ జాల, నమరుల♦మాడ్కి నొప్పి
బాలుఁడగురాము నెట్లియ్యఁ♦జాలువాఁడ. ౨౪ 643

క. తనయుఁడు సమరముచేయుం, గనుజాలెడు నైపుణంబుఁ ♦ గాంచఁడు పున్నా
మనరకము నుండి ననుఁగడ,చను నట్లొనరించువాని ♦ నాయంబియ్యన్. ౨౪॥

క. మనసొప్ప దెన్నివిధములఁ, గనినన్ భయమొందితిన్ సు♦ఖంబును జెఱుపన్
బనిపూని యడరువారు శ,మనునిం బురుడించువారు ♦ మారీచాదుల్. ౨౫

తే. వారు సుందోపసుందుల ♦ వలనఁ గలిగి
నారు బలవంతులై మీఱి♦నారు కాన
వారితో ననిసేయఁ గు♦మారు ననుపఁ
జాల నిక్కము; మఱియు రా♦క్షసులు వారు. ౨౫॥ 646

సీ. వీర్యంబులం బొల్చి ♦ విగ్రహాత్ముసరించు నట్టి కౌశలమున ♦ నమరియున్న
వారు, నేనును మిత్ర♦వారంబుఁ గలిసియు నందొక్కరునితోడ ♦ నైనఁబోరఁ
గలనె యంచాడిన ♦ యలయసంగతవాక్యముల వినుచున్నయ♦మ్మునివరేణ్య
సందుఁ బ్రవేశించె ♦ నధికతరక్రోధ; మంత నమ్ముని యజ్ఞ♦మందు హుతము

తే. సేయఁగాఁ బడి తరువాత ♦ నేయివోయ
బగ్గునన్ మండు నగ్నినాఁ ♦ బ్రజ్వరిల్ల
నాడితప్పిన యావిభుఁ ♦ డప్పుడచట
నెదుటఁ గూర్చుండి కనఁబడ ♦ మదికలంగ. ౨౭ 647

ఇరువదవ సర్గము సంపూర్ణము.

౨౧-వ సర్గము.

-వసిష్ఠుఁడు విశ్వామిత్రునిమహిమ రాజునకుఁ జెప్పుట.-

మ. తనయస్నేహసమాకులాతురముగా ♦ ధాత్రీశ్వరుం డప్డు చె
ప్పినవాక్యంబుల నాలకించి క్రుధచే ♦ భీష్మాకృతిం దాల్చి య
మ్మునివర్యుండు వచించెఁ దొల్దొలుత నో♦భూపాలకా! నాదుప్రా
ర్థనముం జేయఁ బ్రతిజ్ఞసేసి యిపుడ♦ద్దానిన్ విసర్జించితే. ౧ 648

తే. రఘుకులంబున కిటులాడ♦రాదు వంశ
మునకు గల్గినమర్యాద ♦ చనదె దీన
నిట్టులాడ నీకొప్పిద ♦ మేఁ జనియెద
వచ్చినట్టి మార్గంబును ♦ బట్టి భూప! ౨ 649

తే. అలరు కాకుత్స్థసంతాన ♦ మందుఁ బుట్టి
నాఁడవో భూమిపాల! నీ♦వాడినట్టి
పలుకు వృథసేసితివి ప్రియ♦బంధుజనులఁ
గలిసి సుఖముండుమని మౌని ♦ పలుకుటయును. ౩ 650

క. మతిమంతుఁడైన యమ్ముని,పతి రోషాక్రాంతుఁ డగుడు ♦ వడఁకె సమస్త
క్షితితలము దేవతాసం,తతులను భయమంకురించి ♦ తత్తఱపఱచెన్. ౪ 651

క. జగమంతయు నీవిధమున, బెగడొందు టెఱింగి మౌని♦బృందేశుఁడు నాఁ
బాగడొందు సువ్రతుఁడు ధీ,రగుణుండు వసిష్ఠుఁడనియె ♦ రాజేంద్రునితోన్.

క. విను నీవిక్ష్వాకుకులం,బునఁ బుట్టితి వేఱురూప♦మును దాల్చిన యా
ఘనధర్మమ్మే సాక్షా,త్తని చెప్పందగినవాఁడ ♦ వగుదువు రాజా! ౬ 653

క. సిరిగలవాఁడవు సువ్రత,పరాయణుఁడ వధికధైర్య♦వంతుండవు భూ
వర! ధర్మంబును దప్పుట, సరియే యటులైన జగతి ♦ సత్యము చెడదే. ౭

తే. రాఘవా! ముజ్జగముల ధ♦ర్మస్వరూప
మైన యాత్మగలాఁడని ♦ ఖ్యాతి గన్న
వాఁడ వాత్మీయధర్మంబు ♦ వదలుకొనక
దానినే యాచరింపుము ♦ మాననగునె. ౮ 655

తే. అవనిపాల ! యధర్మంబు ♦ నాదరింప
కుము; జగంబున నెవఁడేని ♦ కోర్కనిట్లు
చేయువాఁడను నేనని ♦ చెప్పి యట్లు
సేయఁడేఁ దత్ఫలంబు న♦చింతు వినుము. ౭॥ 656

మ. మునుదాఁ జేసిన సన్మఖంబుల ఫలం♦బుల్ కూపముఖ్యంబులౌ
ఘనధర్మంబుల పుణ్యముల్ జెడు; మహీ♦కాంతా ! యిఁకం బల్కఁగం
బనిలేదిప్పుడె రాముని మ్మునికిఁ ♦ బ్రాహ్మాస్త్రశస్త్రాళినే
ర్చినన్ నేర్పకయున్న నీతనయు వం♦చింపంగ లేరెవ్వరున్. ౮॥ 657

క. మునివరుఁ డీతఁడు నీప్రియ,తనయుని రక్షించుచుండఁ ♦ దరమే చెనకన్
మనుజేశా ! జ్వలనావృత,మును బీయూషంబుభంగి ♦ ముజ్జగములలోన్. ౯

సీ. ఉర్వీశ ! మాఱుసా♦పొందిన ధర్మమే యీకౌశికుఁడు చూడ♦నెల్ల వీర్య
వంతులలో మేలు♦బంతి బుద్ధిని లోకమందీతఁడెక్కుఁడై ♦ యలరుచుండుఁ
దపమునకుఁ బరమ♦స్థానమీతఁడు సచరాచరలోకంబు♦లందు మూఁట
నలరునే యస్త్రంబు ♦ లవ్వానినన్నింటి నెఱుఁగు నిస్తులనీశుఁ ♦ డెఱఁగినన్ని

తే. యస్త్రములు నెవ్వఁ డెఱుఁగఁడీ ♦ యవని నింక
మీఁద నెఱుఁగంగఁ జాలఁడు ♦ మిగుల నుక్కు
పొదల నలరారు దేవతల్ ♦ మును, లసురులు
రక్కసులునైన నెఱుఁగరు ♦ నిక్క మిద్ది. ౧౧॥ 659

క. ఉరగులు గంధర్వులుఁ గి,న్నరులును యక్షులును దీవ్ర♦నానాస్త్రము లీ
వరమౌనిమాడ్కి నెఱుఁగరు, ధరణీశా ! యెఱుఁగు నెట్టి♦తండనియునినన్.

తే. పరమధార్మికులౌ భృశా♦శ్వసుతులెల్ల
నగుదు రస్త్రంబులుగఁ దొల్లి ♦ జగము నీతఁ
డేలునపుడు భృశాశ్వుఁడా ! ♦ యెల్లయస్త్ర
ముల నొసంగినవాఁడు ని♦ర్మలమనీష !. ౧౩ 661

క. మునుదక్షుఁడన్ ప్రజాపతి, తనయలు గలరట్టివారి ♦ దారలుఁగాఁ గై
కొనియెన్ భృశాశ్వుఁ డపుడా, వనితలకుం బుట్టినారు ♦ వారు మహీశా !

సీ. బహురూపములవారు ♦ పరఁగుదు రతివీర్యు లతిశయదీప్తుల ♦ నమరువారు
వారు జయంబు ల♦వ్వారిగ నొసఁగుదు రలదక్షునకు దనూ♦జలు సుమధ్య
మలు గల్గిరిరువురు♦మానితాచారలు జయయు సుప్రభయు న♦స్త్రములశస్త్ర
ముల నతిభాస్వరం♦బుల నూటినిం గాంచి రందు మున్ముందు జ♦యాఖ్య యిట్టి

ఆ. దనఁగరానిమహిమ ♦ నలరుచుఁ గామరూ
పములఁ బొల్చి మేటి ♦ పౌరుషములఁ

దనరుసుతులఁ బడసెఁ ♦ దమి నర్ధశతసంఖ్య
వఱలు వారి నసుర♦బలము నణఁప. ౧౮ 663

సీ. అంతసుప్రభయు సం♦హారనామకులను శత్రుభీకరులఁ జం♦చద్బలాఢ్యు
లన మోఘవీర్యులఁ ♦ దనయుల నేఁబండ్రఁ గాంచె; నవ్వాని నీ♦కౌశికుండు
చక్కఁగ నెఱుఁగునా♦శస్త్రంబుల నెకాదు సకలాస్త్రవిదుఁడౌట ♦ జగతి నెవ్వ
రెఱుఁగని యస్త్రాళి ♦ నెంతయు వింతగఁ బుట్టింపఁ జాలును ♦ భూరితేజుఁ
ఆ. డమలకీర్తి నలరు ♦ నట్టి విశ్వామిత్రు
వీర్యమిట్టిదగుచుఁ ♦ బృథివిఁ బరఁగు
భూతలేశ ! రాఘ♦వునిఁ బంప ననుమాన
మొందఁదగదు పనుపు ♦ డెందమలర. ౧౯ 664

చ. దనుజులగాధినందనుఁడు ♦ తా నెవధింప సమర్థుఁడయ్యు నీ
తనయునకున్ హితంబును ము♦దంబునఁ జేయఁగఁగోరి యిట్లు నిన్
గనుఁగొనవచ్చి సాయమును ♦ గావలె నీసుతుఁ బంపవే యటం
చనునయమొప్పఁగా నడిగె ♦ నంచు వసిష్ఠుఁడు పల్క నత్తఱిన్. ౨౦ 665

తే. రఘువృషభుఁడాననంబునఁ ♦ బ్రమదమలర
స్వాంతముం బొంగ శ్రీరామ♦చంద్రు గమన
మునకు నీకొని తనయుని ♦ మునికి నీయ
నాత్మఁదగ నిశ్చయించె న♦దృశముఁ గోరి. ౨౧ 666

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

౨౨-వ సర్గము.

రామలక్ష్మణులు విశ్వామిత్రునివెంట నరుగుట.

చ. మునిపతియా వసిష్ఠుఁడు ప్ర♦మోదము మీఱఁగ నిట్లుపల్క న
జ్జనపతి యాననాబ్జమున ♦ సంతసమొప్ప సలక్ష్మణుండుగాఁ
దనరెడు రామునిం బిలువఁ ♦ దానపు డానతియిచ్చె; నంత రా
మునకు సుమంగళాచరణ♦ముం దమినల్పిరి తల్లి, దండ్రియున్. ౧ 667

తే. అపుడు రాముఁ బురోహితుం ♦ డగు వసిష్ఠ
మునియు మంగళసూక్తంబు♦లను బఠించి
దీవనలఁ దన్పె నంతఁ బృ♦థ్వీవరుండు
మూర్కొనియె ముద్దుకొమరుని ♦ మూర్ధమెలమి. ౨ 668

చ. తనయుని ముద్దుపెట్టుకొని ♦ ధారణినాథుఁడు ప్రీతినొందు నె
మ్మనము తగంగమానికి, న♦మానుషశక్తికొసంగె; నంతటన్

వనజదళాక్షు మౌనివశ♦వర్తను రామునిఁగాంచి స్వచ్ఛతం
గని ముఖమందు స్పర్శమును ♦ గ్రాలఁగవీచె సమీరుఁడల్లనన్. ౩ 669

క. సురదుందుభినిస్వనములు, వరుసఁగ దివి మ్రోగెఁ బుష్ప♦వర్షము మిగులన్
గురిసె మహాత్ముఁడు రాముం, డరుగంగా శంఖరవము ♦ లనుదుగఁ జెలఁగెన్.

తే. దుందుభులు మ్రోసె గాధిసు♦తుండు ముందు
నడువఁగాఁ జాపముం దాల్చి ♦ పుడమితేని
తనయుఁ డారామచంద్రుఁడు ♦ చనియె నతని
వెనుక లక్ష్మణుఁ డరిగె, వి♦ల్లును ధరించి. ౫ 671

క. కూఁకటులు ఫాలభాగముఁ, గ్రైకొని యట నాట్యమాడఁ ♦ గా లక్ష్మణుఁడున్
వీకఁ బోలుపారు దనుజా,నీక మడంపంగఁ జనియె ♦ నిర్జరు లలరన్. ౬ 672

చ. ఇరువురు సోదరుల్ తగ మ♦హేషుధియుగ్మముఁ దాల్చి యప్డు భీ
కరముగ మస్తకత్రయముఁ ♦ గ్రాలఁగఁ బొల్చెడుపాములట్లుగా
వరుసఁ జెలంగి చాపముల ♦ బాహువులొప్ప దిశాష్టకంబునం
బరమును భూమియున్ మెఱయు♦భంగి నొనర్చెడు తేజమొప్పఁగన్. ౭ 673

క. బలవీర్యాదు, లభంగుర,ములుగాఁ దగ సర్వదేవ♦ముఖ్యుం డగు న
జ్జలజజుని నశ్వి దేవత, లలరుచు వెనుకొనినయట్టు ♦ లరిగిరి భక్తిన్. ౮ 674

సీ. చాపంబులందాల్చి ♦ చారువేషంబులు నలరారి యుడుమును ♦ నవనిఁ బరఁగు
నట్టి జంతువు చర్మ♦మునువాంప నంగుళి కవచంబుగను హస్త♦కవచమునుగ
నొసరించి యవ్వాని ♦ నొప్పుగ ధరియించి ఖడ్గంబులుం బూని ♦ కడునడునగు
కాంతిచే వెలయుచుఁ♦గమనీయ దేహముల్ లలిమీఱఁ దగు రామ♦లక్ష్మణులు,కు

తే. మారులు సహోదరులు ప్రీతి ♦ మౌనివెంటఁ
జనుచు నసదృశమహిముఁడౌ ♦ శంభుఁ గూడి
చనెడు నగ్నికుమారులై ♦ ఘనులయి తగు
నట్టి స్కందవిశాఖుల ♦ యట్లు పొల్చి. ౯ 675

క. ఇనుమంత కందు నొందని, యసమాన శ్రీప్రభాయు♦తాంగంబులతో
దెసలన్ భాసిలఁ జేయుచు, వెసనరిగిరి మౌనివెంట ♦ విబుధు లలరఁగన్. ౧౦

విశ్వామిత్రుఁడు రామునకు బలాబలనువిద్యల నిచ్చుట.

తే. సార్ధయోజన మరిగి యా♦యాస ముడుపఁ
గోరి సరయువు దక్షిణ♦తీరమందు
నిలిచి రంత విశ్వామిత్రుఁ ♦ డలరి మధుర
వాణి మీఱ రామా! యని ♦ వలికె నిట్లు. ౧౧ 677

క. జలము గ్రహియింపు వత్సా!, వలదిఁకఁ గాలంబు గడుప ♦ వరగుణమంత్రా
వళిసారభూతవిద్యల, బల యబల యనంగఁ బరఁగు ♦ వానిం గొనుమా. ౧౨

క. వాని న్నీవు గ్రహించితి, వేని శ్రమంబేని దాప♦మేని గలుగ దీ
మేనును మాఱుపునొందక, యే నిలుచును దత్ప్రభావ♦ మిట్టిది సుమ్మీ. ౧౨

క. విను మేమఱుపాటునన్నైనను సుప్తునినైన నిమ్న♦నైఋతు లెదిరిం
ప నశక్తులై తొలంగుదు, రనఘా! వీనిన్ జపించు♦నవసరమందున్. ౧౩ 680

తే. బాహుబలమున నెవ్వండు♦వసుధ, నీకు
సాటిగారాఁడు; మఱియు నీ♦జగములందు
మూఁట నేగుణమందైనఁ♦బోలనెన్న
నీసమానుఁడు లేకుండు♦నిక్కమిద్ది. ౧౪ 681

సీ. సామర్థ్యమునయందు♦సౌందర్యమున జ్ఞానమందిదికృత్యమి♦దా నకృత్య
మని నిర్ణయించెడు♦నట్టి బుద్ధిని, మఱి యుత్తరంబునను బ్ర♦త్యుత్తరమున
నీకుసమానుఁడీ♦లోకంబునందుండఁ డనఘ! యీరెండు వి♦ద్యల గ్రహించి
తేని నీసంకాశుఁ♦డెప్పుడు లేఁడు ముం దెప్పటికిని నుండఁ♦డిది ధ్రువంబు

తే. జ్ఞానములకెల్ల నివ్వియే♦స్థానములుగఁ, దనరు; వీనిఁ బఠించుచు♦మనుజవర్య!
త్రోవనడచిన నీకు క్షు♦త్తును బిపాస, యును గలుగకుండునింకను♦వినుము వత్స!.

క. ఈరెండువిద్యలను నిం, పారఁగ గ్రహియించి తేని♦యసమానయశం
బో రామ! నీకుఁగలుగున్, నీరేజభవుండు వీని♦నిర్మించెఁ దగన్. ౧౮ 683

ఆ. కాన సుప్రభావ♦కలితంబులై వెల్గు, వరకకుత్స్థవంశ♦భవుఁడ వధిక
ధార్మికుఁడవు నోటఁ♦దగినపాత్రము వీవె, వీనినొసఁగ నోరుఁడు♦గానరాఁడు.

సీ. సౌభాగ్యముఖములౌ♦సద్గుణంబులు పెక్కు నీయందె మిక్కిలి♦నెగడియుండు
సంశయంబేలేదు♦సాంద్రతపంబున లభియించె నీవిద్య♦లను సభక్తి
నుపదేశమును గొను♦మో రాఘవా! యివ్వి భూరిఫలమ్ములఁ♦బొందఁజేయు
నిన్నుఁ; దారును భువి♦నున్నతరీతిని బెక్కువిధంబుల♦విస్తరిల్లు

ఆ. నని వచించె మౌని; ♦యంతట రాఘవుఁ, డాచమించి శుద్ధుఁ♦డై ప్రహృష్ట
వదనుఁడగుచు భక్తి♦భావితాత్ముండగు, బ్రహ్మమౌనివలనఁ♦బడసె వాని. ౨౦

చ. మునివలనం బ్రతిగ్రహణ♦ముం దమిఁ జేసినయంతనే శర
త్తున భగవంతుఁడై తనరు♦తోయజమిత్రుఁడు వేవెలుంగునాఁ
దనరుచు భూరివిక్రమము♦తద్దయు వర్ధిల రాముఁడొప్పి యం
తనిజగురూత్తముం బలరఁ♦దత్పదసేవలొనర్చెఁ బ్రీతితోన్. ౨౧ 686

క. గురువునకు సేవలొనరిచి, సరయూతీరమున మౌని♦చంద్రునితో దా
శరథులు మిక్కిలిసుఖముగ, జరపిరి యారాత్రి మాన♦సంబు లలరఁగన్. ౨౨

చ. ఇరువురు సోదరుల్ గలిసి♦యే తృణశయ్యను బవ్వళించి యా
పరమున గాధినందనుఁడు♦తద్దయు లాలనమొప్పఁ జేసి సుం

పరముగఁ బొల్చు వాక్యసము♦దాయము పల్కఁగఁ బొంగుచుండ శ
శ్వరి సుఖరీతిఁగాఁ గడచె ♦ వారికిఁ దోఁపదు లోటు సుంతయున్. ౨౩౪ 688

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

౨౩-వ సర్గము.

—అంగదేశవృత్తాంతము రామలక్ష్మణులకు విశ్వామిత్రుఁడు చెప్పుట.—

ఉ. యామిని తెల్లవాఱఁ గుశి♦కాత్మజుఁ డాతృణపర్ణశయ్యపై
నేమియుఁ గష్టమే యెఱుఁగ ♦ కింపుగ నిద్దురపోవుచున్న యా
రాము సహోదరుం గనుచు ♦ రాక్షససంఘము నొంచఁగోర్కి యు
ద్దాముముగా మదిన్ వెలయఁ ♦ దానిటు యోజనచేసె నెంతయున్. ౧ 689

తే. ఇతనిఁ గన్నట్టి కౌసల్య♦యే తలంప
సుప్రజావతి సౌభాగ్య ♦ శోభితాంగి
యనుచుఁ దలపోసి మెల్లన ♦ ననియె; 'రామ'
యిదిగొ ప్రాక్సంధ్య వర్తిల్లె ♦ నింక లెమ్ము. ౧౪ 690

క. మనుజవరా! దివమందున, నొనరింపం దగినయట్టి ♦ యురుదేవారా
ధనకృత్యము నెఱవేర్పం,గను లెమ్మా; గాలమిదియె ♦ గా యప్పనికిన్. ౨

క. అనుటయుఁ బరమోదారము, మునివచనము నాలకించి ♦ భూమీశ్వరచం
ద్రునితనయులు సలిలంబుల, మునిఁగి రవి కర్ఘ్య మొసఁగి ♦ మోదంబలరన్.

తే. పరమ గాయత్రిమంత్రజ♦పంబుసేసి
భక్తి సంధ్యనుపాసించి ♦ బ్రహ్మయజ్ఞ
మగ్నికార్యము మొదలైన ♦ యట్టికృత్య
ములను జక్కఁగ నెఱవేర్చి ♦ రెలమి మిగుల. 3 693

సీ. వీర్యాతిశయులుగా ♦ వెలయు రాకొమరులు తపమె, ధనంబుగాఁ ♦ దనరునట్టి
మౌనికి విశ్వామిత్రుఁ♦డను గురునకు మ్రొక్కి ప్రోవను నడచు సం♦తోషమలర
సంసిద్ధులై రిట్లు ♦ శౌర్యసారంబునఁ బొలుచు కుమారులు ♦ మునియు నడచు
చుండి యొక్కట సర♦యూసంగమంబు శుభప్రదంబుగను జూ♦పట్టె నందుఁ
తే. గనులకింపగు దివ్యగం♦గాభవానిఁ
గాంచి పరమతపంబందు ♦ గాఢనిష్ఠఁ
బెక్కువేలేండ్లు సల్పి సం♦వృతమహాప్ర
భావమున నొప్పు మునుల, స♦త్పదముఁ గనిరి. ౬ 694

క. మునివర పుణ్యాశ్రమమును, గని మిక్కిలి ప్రీతినొంది ♦ క్ష్మాకాంతుని స
త్తనయుల్ మహాత్ము గాధేయునిఁ జూచి వచించి రిట్టు♦లొప్పెడు వేడ్కన్. ౭

క. ఎవ్వనిదీ పుణ్యాశ్రమ, మెవ్వాఁడు వసించుచుండు ♦ నిందో మౌనీ!
యివ్వార్త వినఁగఁ బ్రమదము, నివ్వటిలెన్ మామనముల ♦ నెమ్మిం జెపుమా. ౮
క. అనుటయు వారల ప్రశ్నం,బును విని కుశికాత్మజుండు ♦ మోమున హాసం
బనువొందఁ బలికె రామా!, వినుమిది మున్నెవరి దగుచు ♦ వెలయునొ దానిన్.
సీ. కాముఁడంచు వచింపఁ ♦ గాఁ బడు నెవఁడు విద్వాంసులచేతఁ గం ♦ దర్పుఁ డతఁడె
తనుధారియై యుండె ♦ మునుపాదురాత్ముండు నియమయుతుండయి ♦ నిశ్చలమతిఁ
బర్వతపుత్రికా ♦ పరిణయవాంఛచే నలరారి తపమును ♦ సలుపుచు దివి
జావళితోఁ గూడి ♦ హరుఁ డిచ్చటికి రాఁగ నమరాధిపతియగు ♦ నతనిఁ బూని
తే. మీఱి నెదిరించె శివుఁడంత ♦ మిగులఁ గోప
చిత్తుఁడై హుంకృతినిజేసె ♦ శివుని కంటి
మంటచేఁ గాలె నవ్విధి ♦ మాడినట్టి
యద్దురాత్మునివౌ నవ ♦ యవము లిందు. ౧౧ 698
క. తనుసంగతి విడనాడి య,ననిఁబడియె మహాత్ముఁడైన ♦ భర్గుండిటు కా
ముని నీఱుచేయ రూపఱె,యె నతం డివ్విధిని, నిర్జ ♦ రేశుని క్రుధచేన్. ౧౨
ఆ. దేహహీనుఁడై య ♦ దిమొద లనంగుఁడన్
ఖ్యాతి నెల్లయెడలఁ ♦ గాంచె స్మరుఁడు
వాఁడు స్వాంగములను ♦ వదలెనో యెచ్చట
నదియె, యంగదేశ ♦ మనఁగ నలరె. ౧౩ 700
క. సిరులెసఁగ నలరు రాఘవ!, హరునాశ్రమ మిదియె, స్థాణు ♦ నాశ్రమ మనఁగాఁ
బరఁగునిది పుణ్యదము, ముని,వరు లిందున్నట్టివారు ♦ పాపవిదూరుల్. ౧౪
క. శితికంఠశిష్యులై యు,న్నత ధర్మపరాత్ములగుచు ♦ నైజతపఃసం
తత కృత్యులగుచు నుందురు, హితముగ నీరేయిఁ బుత్త ♦ మేయిట రామా!. ౧౫
సీ. సత్ఫలదంబులౌ ♦ సరయూవియన్నదీమధ్యంబునందొప్పు ♦ మౌనియాశ్ర
మమున నీరేయిఁ బు ♦ త్తమె శుభదర్శనా! రాఘవా! యెల్లి త ♦ రంగిణీవ
రంపమౌ గంగను ♦ దాఁటుదమిచ్చట స్నానకృత్యము సల్పి ♦ జపముచేసి
యగ్నికార్యముఁ దీర్చి ♦ యత్యంతశుద్ధులమై పావనంబగు ♦ నాశ్రమంబుఁ
తే. గాంచఁబోవుద మందఱ ♦ మంచు వారు, చెప్పుకొనుచుండ నందున్న ♦ సిద్ధమునులు
స్వీయమైన తపశ్శక్తి ♦ చేత దూర, గతవిషయముల నెల్లను ♦ గాంత్రుగాన. ౧౬
క. వారల రాకయు దానికిఁ, గారణమును జ్ఞానదృష్టిఁ ♦ గాంచి ముదమునన్
వారల కడకేగి శుభ, ప్రారంభులఁ గాంచి కుశిక ♦ వరపుత్రునకున్. ౧౭ 704
తే. ప్రథమమున నర్ఘ్యమవ్వేళఁ ♦ బాద్యమొసఁగి
వరుస నాచమనీయ పూ ♦ ర్వకము గాఁగ
భోజ్యవస్తువుల నొసంగి ♦ పూజఁ దీర్చి
యాతిథేయంబుఁ బిదప న ♦ య్యర్భకులకు. ౧౮ 705

చ. హితసుతులొప్పఁ జేసి ముద♦మేర్పడ నిల్చినఁ జూచి గాధిన
త్సుతుఁడును వారిశేషమును ♦ సుస్మితమొప్పఁగఁ బ్రశ్నచేసె నీ
గతి మునులర్ఘ్యకృత్యముల ♦ గాధికి బాలురకుం బొసర్చి సం
స్తుతిఁగనఁ జాలు గాథలను ♦ జొక్కఁగఁ జేసిరి వారిచిత్తముల్. ౧౯॥ 706

క. మునులందఱవల దశరథ, తనయులతో నేకరీతిఁ ♦ దగు సొసములతో
నొనరించిరి సంధ్యావనం,దనము యథాశక్తి జపముఁ ♦ దద్దయు భక్తిన్. ౨౦

మ. పరమంబౌ వ్రతమూని, కానుపదముల్ ♦ ప్రఖ్యాతిఁగన్నట్టి యా
ధరణిన్ వాసముచేయు మానులు ప్రమో♦దంబొప్పఁ బ్రార్థింప ము
న్నృపునుల్, వారలఁ గూడిపోయి సుసుఖం♦బుం గాఢ్చసం దా నిశిన్
జరపం గల్గిరి మౌనిపుంగవుఁడు వి♦శ్వామిత్రుఁ డత్యాదృతిన్. ౨౧॥ 708

తే. రాఘవుని లక్ష్మణుని సభ♦రానుములగు
పెక్కుగాథలఁ నీతులఁ ♦ గ్రక్కుచున్న
వానిఁ జెప్పుచు నలరించె ♦ వారు వాని
వినుచు ముదమంది సుఖసుప్తి ♦ గనిరి పిదప. ౨౨ 709

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

మలయ కరూశదేశ వృత్తాంతము.

చ. తెలతెలవాఱ నంతఁ గుల♦దీపకులై యరివీరహంతలై
చెలఁగెడు రామలక్ష్మణులు ♦ చెల్వవహించెడు కామునాశ్రమ
స్థలమునఁ గాల్యకృత్యములు ♦ సల్పి మునీంద్రుని గాధిపుత్రునిం
గలిసి వియన్నదీతటముఁ ♦ గానఁగనేగిరి వేడ్కమీఱఁగన్. ౧ 710

తే. కష్టసాధ్యవ్రతంబులఁ ♦ గడఁగి పూని
ఘనసుతులు వెల్గుచున్నయ♦మ్ముని వృషభులు
పదిలమగు నోడఁ దెప్పించి ♦ పలికి రెలమి
నోడనెక్కుము వీరితోఁ ♦ గూడ మౌని!. ౨॥ 711

క. అనపాయముగా మార్గ,మ్మునఁ బయనము గమ్ము, కాల♦మును జరపుట, యే
లనఁ గౌశికుండు వల్లే, యని వారల గౌరవించి ♦ యర్భకయుతుఁడై. ౩॥ 712

క. సరిదధిపతిగామిని నా, సరిద్వరము దాఁటుచుండు ♦ సమయంబునఁ బు
ష్కరమధ్యమమున కేగఁగఁ,దరంగ సంఘట్టజనిత ♦ దారుణరవముల్. ౪ 713

క. వినవచ్చె వరుస వృద్ధిం, గనుచున్ దద్రావమిట్లు ♦ కడు భీకరరీ
తిని బరఁగ వినియె రాముం, డనుజునితోఁ గూడ సంత♦సవ్విధ మెఱుఁగన్. ౫॥

చ. మనమున నెంచి రాఘవుఁడు ♦ మౌనిశశాంకునిఁ గాంచిపల్కె ని
ట్లని యితరేతరంబొగి మ♦హాత్మ! జలంబులు బిట్టుదాఁకఁగా
ఘనముగఁ బుట్టునట్టి ధ్వని♦గాఁదగునో యిదివేఱుశబ్దమో
యనుటయు రాముపల్కు విని ♦ హర్షయుతుండయి మౌని యల్లనన్. ౬

చ. నినదము పెద్దగా నిటు జ♦నించుటకుం గల కారణంబులె
ల్ల నిఖిలధర్మవేత్తగఁ జె♦లంగు మునీంద్రుఁడు నిశ్చయించి చె
ప్ప నెదఁ దలంచి యిట్లనియె ♦ బాలక! శంకరవాసభూతమై
ఘనముగ నొప్పుగోత్రమునఁ ♦ గంజభవుండు చమత్కృతుల్ దగన్. ౭ 716

తే. మానసంబున సృజియించె♦మనుజవర్య!, యందుచే మానసంబను♦నాఖ్యగల్గె
నాసరస్సునఁ బుట్టిన ♦ యట్టినదియె, సుమ్మయోధ్యాపురమ్మును♦జుట్టిపాఱు. ౮

ఆ. బ్రహ్మసరసునుండి ♦ ప్రభవిల్లినది యౌట, సరయువనెడిపేరఁ ♦ బరఁగి పుణ్య
నదియటంచు వినుతిఁ♦బొదలెడు నది గంగ,కెదురువచ్చి కలియు♦సదమలాత్మ. ౯

సీ. ఉన్నతస్థలమున ♦ నుండి యీసరయువు వచ్చి గంగానదిఁ ♦ బడుటవలన
నాజలంబులు దాఁకు ♦ నవసరమునఁ బుట్టు పెను నినాదమ్మదె ♦ వినఁగనయ్యె
నియతాంతరంగుండ♦వయి రామ! యీనదీ ద్వయమునకున్ భక్తి♦వందనంబు
సలుపుమంచివ్విధిఁ ♦ బలికిన ధర్మాత్ము లిరువురు వందన ♦ మెలమిఁ జేసి

తే. దివిజనది దాఁటి దక్షిణ♦తీర మొంది,యవల మెలమెల్ల నంబోయి♦రంత రాముఁ
డతిభయంకర రూపంబు♦నందినట్లు,గానఁబడుచున్న నిర్జనం♦బైన వనము. ౧౧

క. కనుఁగొని విశ్వామిత్రున, కనియె సెబాసీవనంబు ♦ కడు దుర్గమమై
పెనుపొందు నీలపురుగుల, ధ్వనులెల్లెడ నావరింపఁ ♦ బరఁగెడుఁ గంటే. ౧౨

శా. భీతింబుట్టఁగఁ జేయు క్రూరమృగముల్ ♦ పెంపొంది యిందందు ని
ర్భీతిన్ సంచరణంబుచేసెడిని వే♦వేపక్షిసంతానముల్
చేతోవృత్తిఁ గలంపఁ జాలురుతముల్ ♦ సేయంగఁ బూనెన్ ద్విజ
వ్రాతంబుల్ మఱియెన్నియో భయదని♦స్వానంబులన్ గూసెడిన్. ౧౩

సీ. పంచాస్యశార్దూల♦పటలంబును వరాహసముదయంబును, భీతి♦దముగ శబ్ద
ములు సేసెడిని, గజం♦బులు గ్రాలు నాయాయిస్థలముల నినుమద్ది♦చంద్రచెట్లు
కలిగొట్టు లేరుమ♦ద్దులు గంగరేఁగులు మారేడుతుముకులు ♦ మఱియు నెన్నొ
భూజాతములు నిండుఁ ♦ బొదలు దట్టముగాఁగ నివ్వననామంబ♦దెద్ది! యనిన

తే. రామువాక్యంబులకు ముని♦రాజు మిగులఁ
గాంతి నలరారుచున్న యు♦క్కౌశికుండు
వత్స! కాకుత్స్థ! దారుణ♦వనమిదెవరి
దో వచించెద వినవయ్య! ♦ యుద్వ్యమమున. ౧౬ 722

చ. వనమిది దేశయుగ్మముగఁ ♦ బ్రాక్సనుయంబున నుండెఁ దద్వయిం
గనియెఁ "గరూశ" నామము నొ♦కండు మఱొక్కటి యాహ్వయంబుఁ గాం
చెను "మలదం"బునా, నవియు ♦ శ్రీ పరివృద్ధిని ధాన్యవృద్ధినిం
గని సురలోకతుల్యములు ♦ గాఁ జెలువారుచు నుండె నెంతయున్. ౧౭ 723

క. విను రామ ! పేరులవి యా,జనపదముల కెట్లువచ్చె ♦ సంతసమిడు దా
నిని విన్నయింత మునుపొక, దనుజుని వృత్రాఖ్యుఁజంపె♦ దర్పము పొంగన్.౧౮

చ. శతముఖుఁ డిట్లు దానవునిఁ ♦ జంపినతోడనె బ్రహ్మహత్య యిం
ద్రతనువునొందె దాన విబు♦ధ ప్రభునందశుచిత్వమబ్బె, య
త్యతిశయమైన యాఁకలియు ♦ నంతటఁ బైకొనియెన్ తపోధన
ప్రతతియు దేవతావరులు ♦ పాకహరుంగని యప్డు జాలిచేన్. ౧౯. 725

తే. గంగమొదలగు తీర్థోద♦కంబులందు, స్నానమును జేయఁగాఁ బంచి♦సకలమంత్ర
పూతకలశోదకంబుల ♦ నాతని కభి,షేకమొనరించి రయ్యశు♦చిత్వమేగ. ౨౦

సీ. మునులు ప్రాయశ్చిత్త♦మొనరింప నశుచిత్వ మాఁకలియు నశించె♦నంత నింద్ర
తనువుననుండి పు♦ట్టిన యామలంబును "గారూశమును" దేవ♦కాంతులెల్ల
నీదేశముననుంచి ♦ యెంతయు ముదమంది రంత దేవేశ్వరుం ♦ డుపగతమల
"కారూశుఁడై" తాను♦గడుఁ బరిశుద్ధుఁడై వెలయుట కెంతయు♦వేడ్కనొంది

తే. దేశయుగము నుద్దేశించి ♦ దృఢమనస్కుఁ
డగుచుఁ బలికె నీదేశము ♦ లస్మదీయ
తనుమలంబును గారూశ♦మును ధరించెఁ
గాన ధనధాన్యపరివృద్ధిఁ ♦ గాంచుఁ గలవు. ౨౧ 727

క. మలమును ఖండించుటచే, "మలదం" బని నాకరూశ♦మారణమును జే
సి లలిన్ ధరియించుటచే, నలరుఁ గరూశం బటంచు ♦ నస్మత్కృపచేన్. ౨౨

క. ఈపేరున నీదేశము, లేపారు జగంబునందు ♦ నెంతయు ఖ్యాతుల్
దీపింప ననుచు నుత్తము,మై పరఁగెడు వరము నొసఁగె ♦ నవఘమునీపా !. ౨౩

క. ధీమంతుఁడైన వాసవుఁ, డీమాడ్కిని గౌరవింప ♦ నెంతయు సురల
త్యామోదంబున మెత్తే,లో మఘవా ! యని నుతించి♦రో రఘువర్యా !. ౨౪

తే. దేశగౌరవ మిమ్మాడ్కి ♦ దేవనాథు
కరుణ నలరారె నిటు బహు♦కాలము ధన
ధాన్యవృద్ధులనివియొప్పెఁ ♦ దాటకయను
కాంత జనియించె నొక కొంత♦కాలమునకు. ౨౫ 731

క. ఆపడఁతి యక్షకన్యక, యై పుట్టుకతో సహస్ర♦హస్తిబలముచే
నేపారి కామరూపిణి, యై పరఁగెన్ శుభము నీకు ♦ నగుఁగాత మిఁకన్. ౨౬

క. ధీమంతుఁడైన సుందుం, డామానినిఁ బెండ్లియాడె ♦ నయ్యతిప సుతుం

డౌ మారీచుఁడు హరిహాయు, డేమాడ్కిఁ బరాక్రమమున♦నితఁ డల్లెసఁగున్.
క. దనుజుఁ డతఁడు వట్రువలగు, ఘనభుజములు నోర్వనలవి♦గాని సువీర్యం
బును విపులాస్యము నట్టిదె, తనువును వెలయంగఁ దిరుగు ♦ ధైర్యముతోడన్.
తే. భైరవాకారుఁడై వాఁడు ♦ ప్రజలసతము
దిగులుపడఁ జేయుచున్నాఁడు ♦ పొగరుపట్టి
నట్టి మారీచునకుఁ దల్లి♦యైన దుష్ట
చర్యగల తాటకయు శౌర్య♦సారమలర. ౨౭ 735
క. జనపదముల నివాసినిని, వినాశనము చేయుచుండు ♦ వేడుకవోలెన్
విను రామ! సార్ధయోజన,మునఁ గలదీ వనమునందె♦ముందొకచోటన్. ౨౮
ఆ. మార్గమావరించి ♦ మనుజులకొఱకయి, కాచియున్నదద్ది ♦ కాన రామ!
యదివసించియున్న♦యట్టి వనంబున, కరుగుమార్గమున నె♦యరుగవలయు. ౨౯
క. మానుగ నిజబాహుబలం, బూనుచు దుష్టప్రచార ♦ మొప్పఁగ నిట్లీ
కానం దిరిగెడు తాటక, దానవిఁ బరిమార్పవయ్య! ♦ దశరథతనయా!. ౨౯
క. నాయానతి నీదేశముఁ, జేయుము నిష్కంటకముగ ♦ జిష్ణువరముచే
నీయవి ముందున్నట్లన, పాయమ్ముగ నలరవలయు ♦ భద్రములలరన్. ౩౦ 739
సీ. జనపదం బిది పుణ్య♦సారవంతంబయ్యు ఘోరాకృతిని గాంచి ♦ యేరికైన
నోడింపరాని య♦ట్లుద్ధతిఁ బొల్చు యక్షిణి నిర్జనంబుగఁ ♦ జేయ దీని
నేరుఁ బ్రవేశింప ♦ నేరక యున్నారు, వనమిద్ది భయదమై ♦ కనఁబడియెనొ
మనుజవిహీనమే♦మాడ్కి నయ్యెనొ నేఁటిదనుక నవ్విధముగ ♦ దారుణాకృ
తే. తిని ధరించియె యున్నదో ♦ తెలిపినాఁడ
నివ్వనంబు వృత్తాంతంబు ♦ నెల్ల నీకు
ననుచు గాధేయుఁడాడిన ♦ నప్రమేయ
మహిమగల మాని యత్యుత్త♦మవచనంబు. ౩౨ 740

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

౨౫-వ సర్గము.

తాటకావృత్తాంతము.

క. విని పురుషసింహుఁ డమ్ముని, గనుఁగొని శుభవాక్యమలరఁ ♦ గా నిట్లనియెన్
వినఁబడుఁగా లఘువీర్యము, గనఁబడు యక్షాళికంచు ♦ గాధితనూజా!. ౧౪
తే. అట్టి యక్షులలోఁ బుట్టి♦నట్టి యబల
వేయి యేనుంగుల బల, మే♦విధి ధరించి
యున్న దవ్వార్తఁ దెల్పవే! ♦ యన్నఁ గుశిక
వంశమౌక్తిక మీరీతిఁ ♦ బలికెఁ బ్రీతి. ౨౪ 742

చ. వనిత యదేల భూరిబల♦వైభవముం గనియుండు దానికే
ననువగు కారణంబు మన♦మార వచించెద దానికిన్ వరం
బు నొసఁగుటన్ సహస్రగజ♦ముఖ్యబలం బలరారె దానిచే
త, నబలయయ్యు భూరిబల ♦ దర్పితయై వెలుఁగొందు రాఘవా!. ౩ 743

చ. మునుపు సుకేతుఁడన్న యశ♦ముం గని వీర్యముతోడఁ బొల్చి స
జ్జననుతిఁ గన్న యాచరణ♦సంగతిఁ గాంచిన యక్షుఁడుండెఁ; నా
ఘనుఁ డనపత్యుఁడై సుతులఁ ♦ గాంచఁగ భూరితపంబొనర్చె నా
తనిపయిఁ బ్రీతినుంచిన వి♦ధాతసుతామణినిచ్చె రాఘవా!. ౪ 744

తే. దానికి సహస్రదంతిస♦త్త్వంబు నొసఁగె
నదియె తాటక యనుపేరు ♦ నందియుండుఁ;
దనయ నిచ్చెను గాని పి♦తామహుండు
భూరియశునకుఁ బుత్త్రునీఁ ♦ బూనఁడయ్యె. 745

చ. పరువము రూపముం దనర ♦ భామిని వృద్ధినిబొందెఁ జాల సుం
దరియను కీర్తిఁ గాంచి జన♦నంబును గాంచిననాటనుండి, యా
తరుణిని ఝర్ఝసూనుఁడయి ♦ దర్పమునం దగు సుందునెన్ని య
య్యిరువురకున్ వివాహమును ♦ నెంతయు వేడుకఁ జేసెఁ దండ్రియున్. ౭

తే. పెండ్లి చేసి సుకేతుండు ♦ ప్రియకుమారి
ననిపె నొకకొంతకాల మ♦ట్లరుగ నామె
కనియెఁ బుత్త్రుని మారీచుఁ ♦ గడు నజయ్యు
వాఁడు రాక్షసుఁడయ్యె శా♦పంబువలన. ౮ 747

-ఔఔ- మారీచుఁడు శాపమువలన రాక్షసుఁ డగుట. -ఔఔ-

చ. వినుమిఁక శాపకారణము ♦ వీనులవిందుగ రామచంద్ర! సుం
దుని నొకనాఁ డగస్త్యముని ♦ తోయజవైరియుఁ ద్రుంచె నందుచేఁ
గనలి తనూజుఁగూడి వడి ♦ గర్జిలుచున్ మునినాథుఁ జంపఁగాఁ
జను ననియెంచి తాటకయు ♦ శౌర్యము పొంగఁగ మ్రింగఁ బాఱెనన్. ౯

తే. పైఁ బడం బఱతెంచు న♦ప్పాపచిత్త
దానికొడుకును భగవంతుఁ ♦ డా నగస్త్యుఁ
డాగ్రహమ్మునఁ జూచి ముం♦దాకుమారు
నడపఁగా నెంచి రాత్రించ♦రుఁడవు గమ్ము. ౧౦ 749

మ. అని మారీచు శపించి తాటకను గ్రో♦ధాక్షుల్ తగన్ జూచి యో
వనితా! యీవిధి నొప్పుమీఱుతనువున్ ♦ వర్జించి నీవింతటన్
మనుజాళిందినుచున్ వికారమగు వ♦క్త్రమ్మొప్పఁగా మోము భీ
తిని బుట్టించి మహావికారమగు రీ♦తిం గూడఁగా నుండుమీ!. ౧౧ 750

క. దారుణశాపము నీకగుఁ,జో రక్కసి! యని శపించె ♦ భూరిక్రుధ నా
దారుణశాపము తనకతి, భారంబుగఁ దోఁప సుంద♦పత్నియు నందున్. ౧౭

తే. ఓర్వఁజాలక మూర్ఛిల్లి ♦ యుగ్రరీతి, నీవనంబున నమ్ముని ♦ యెపుడు తిరుగు
చుంట శుభతరమై పొల్పు♦చుంట దీనిఁ, బాడుసేయుచు నున్నది ♦ పాపబుద్ధి.

చ. అతితర దారుణాకృతిని ♦ నట్టిదియై తగు శౌర్యయుక్తి ని
య్యతివయు నీచవృత్తిని న♦హర్నిశముల్ వనమెల్లఁ జెండుచున్
జనమునన్ జగంబునకు ♦ సాధ్వసముం గలిగించుచున్న దు
ర్మతి; నిఁక, గోధరామరహి♦తంబునకై వధియింపు రాఘవా!. ౧౮ 753

ఆ. శాపమొంది యున్న ♦ యీపడంతిని మూఁడు
జగములందు నెవఁడుఁ ♦ జంప, సాహ
సింపఁ డీవు దక్క ♦ క్షితిపతి పుత్రకా!
యింక దీనిఁ జంపు ♦ మేపు మీఱ. ౧౯ 754

క. తరుణిని వధించుటెట్లని, నరవర! దయఁ బూనఁ బోకు ♦ నాలుగుజాతుల్
పరఁగుఁ దదీయహితార్థము, లరసి యొనర్పంగఁ దగు నృ♦పాత్మజునకిలన్. ౧౬

సీ. ప్రజలను రక్షించు ♦ పార్థివునకు వారిఁ గాపాడు పనికగు ♦ కర్మమద్ది
క్రూరమ్ముగాని య♦క్రూరమ్ముగాని పాతకముగానీ పుణె♦దానివలన
నపకీర్తి గలుగనీ ♦ యద్దానిఁ జేయంగ వలయు సుమీ! రాజ్య♦భారమూను
వారల కిద్దియే ♦ వఱలు సనాతన ధర్మమై కాకుత్స్థ! ♦ తాటక యిది

తే. కన నధర్మపరాయణ ♦ గాన దీనిఁ, జంపు; మిద్దానియందు దో♦షంబెకాని
ధర్మమనునదియే లేదు♦దగువధింప, వినఁగఁ దగుదీవు తద్గాథ♦లను గుమార!.

చ. మునుపు విరోచనాత్మజను ♦ భూమిని నాశముసేయఁ బూనుదా
నిని క్రుధ మంథరాహ్వయను ♦ నిర్జరనాథుఁడు చంపినట్లుగా
వినమె భృగుండు నాఁ దనరు ♦ విశ్రుతమానికిఁ బత్ని శుక్రమా
తను బురుహూతుఁ జంపఁగ ని♦తాంతదృఢవ్రతమూను దానినిన్. ౧౯ 757

క. వనితయని తలఁప కొక్కట, వనజాక్షుఁడు చంపలేదె! ♦ వసుధేశసుతా!
వినుమెంతయో నృపాత్మజు,లనుకంపను మాని నీతి ♦ నలరింపంగన్. ౨౦ 758

తే. ధర్మహాని యొనర్చు కాం♦తల వధించి, రట్టివారు మహాత్ములు ♦ నఖిలధర్మ
ములనెఱింగిన వారలై ♦ వెలయువారు, కాన నీవును జేయు ము♦క్కరణినింక.

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬. - వ సర్గము.

తాటకావధ.

క. మునిపతి యిటు సార్థకముగ, వినిపించినవానినెల్ల ♦ విని రఘుకులవ
ర్ధనుఁడు దృఢవ్రతుఁడును నై, తన రెడు రాముండు గాధి♦తనయునిఁ గనుచున్.

తే. అంజలి ఘటించి యుత్తరం ♦ బతనికీయఁ, దలఁచి తలపోసె నిట్లని ♦ తండ్రి పలికెఁ
గాదె కౌశికుఁ డెబ్భంగి ♦ గా వచించు, నట్లు సేయంగఁ దగునని ♦ యందువలన.

క. జనకమహాజ్ఞాగౌరవ,మున నీమహిమాఢ్యుఁడైన ♦ మునియు వచించెన్
గనుకను నిశ్శంకముగా, నొనరుపఁ దగు నాకటంచు ♦ నుల్లములోనన్. ౨

క. తలపోసి కౌశికునితోఁ, బలికెన్ గురుమధ్యమమున ♦ భవ్యాత్ముండై
వెలసెడు మజ్జనకుఁడు మీ, పలికిన యటు సేయుమనుచుఁ ♦ బలికెం గాదే. ౩

చ. జనకుని యానతిం గడువ ♦ శక్యము గాదు తదీయవాక్యమున్
విని యిట బ్రహ్మవాదియయి ♦ విశ్రుతధర్మవిదుండునై జగం
బున యశమొందియున్న ముని ♦ ముఖ్యుని యాజ్ఞను బొందియున్న నే
ననువుగఁ గృత్యమిద్దియని ♦ యవ్వనితన్ వధియించెదన్ గురూ!. ౪ 764

తే. అప్రమేయప్రభావుఁడ ♦ వయిన నీదు
నానతిని జేయఁ బూనితి ♦ దీన గోధ
రామరులకు హితంబు నీ♦యమలజనప
దంబునకు సౌఖ్యవృద్ధియుఁ ♦ దనరు ననుచు. ౫ 765

క. అని పలికి శత్రుబలసూ,దనుఁడౌ రాఘవుఁడు స్వీయ♦ధనువునడుమ ము
ష్టి నమర్చి నారి మ్రోయిం,చెను దీవ్రము గాఁగ దాని♦చే దెసల్లెన్. ౬ 766

ఆ. మాఱుమ్రోసె; నట్టి ♦ మహితనిధ్వానంబు, నాలకించి తాట♦కాలయముగ
నొప్పునవ్వనమున ♦ నున్నట్టి వారెల్ల, భీతినొంది రల ను♦కేతుతనయ. 767

సీ. అతికోపచిత్తురా ♦ లౌట నాశబ్దంబు విని యేమిచేయుట♦కును మనమునఁ
దోఁచక యంత నా♦లోచించి క్రోధవిస్ఫూర్తిచే మూర్ఛిల్లి ♦ భూరినినద
మే భాగమునుండి ♦ యేతెంచెనోయని దానిఁ జక్కఁగ విని ♦ యానిశాచ
దారగన యాదెస ♦ కతివేగమునఁ బరువెత్తె నంతటఁ గ్రోధ♦మెసఁగ వికృత

తే. మైన యాకారమును వికృ♦తాననంబుఁ
గలిగి మిక్కిలి పొడవుగఁ ♦ జెలఁగు తనువు
భయదమై యొప్పఁగా నది ♦ వచ్చుచుండఁ
గాంచి రాముఁడు పల్కె ల♦క్ష్మణునితోడ. ౮ 768

క. అనుజా! లక్ష్మణ! భీకర,మును వికృతమునైన కాయ♦మును జూడుము దీ
నిని గాంచునపుడె భయపడు, మనుజులహృదయములు సకల♦మాత్రమ్ములగున్.

క. మాయాబలమ్ము గలిగిన, యీయింతిని దలపఁ దంగ ♦ నెటు సులభంబౌ
నోయనుజ! ముక్కుఁ జెవులును, గోయం జనునట్లొనర్చి ♦ క్రూరను నీవున్. ౧౧

చ. మరలి భయాతిరేకమున ♦ మాయఁ దొలంగి చనంగఁ జేసెదన్
దనుజిని జంపఁగాఁ దగదు ♦ దానిస్వభావముచేతనే దయా

పరతను గావఁగాఁ జనును ♦ బాలక! దీనిని సాహసంబునన్
మరణము నొందఁజేయుటకు ♦ మానుకమానసమొప్పదేమియున్. ౧౧॥ 771

చ. కరములఁద్రుంచి శౌర్యమును ♦ గాళ్లను గొట్టి గతిన్ నశించున
ట్లురుతరశక్తిఁ జేయఁదగ ♦ నుల్లమునందుఁ దలంచువాఁడ సో
దర! యని యిట్లు పల్కుతఱిఁ ♦ దాటక క్రోధనిమగ్నచిత్తయై
కరములఁ బైకిఁ జాఁచి కడుఁ♦గర్జిలుచున్ రఘువీరుపైఁ బడెన్. ౧౩ 772

క. పరుగెత్తి రాఁగఁ గని భూ,సురమానివరుండు గాధి♦సుతుఁ డద్భుతభీ
కరరామశక్తి నెఱిఁగియుఁ, దరుణి క్రౌర్యమును గాంచి ♦ తలఁకి మనమునన్.

ఉ. హుంకృతిచేత దానిదగు ♦ నుద్ధతినాప నదల్చి రాఘవే
శాంకులకున్ శుభంబగు ♦ నంచు జయంబును గల్గునంచు ని
శ్శంక వచించెఁ దాటక ర♦జఃపటలం బెగఁజల్లుచున్ వడిన్
బంకజబంధువంశ్యులను ♦ భాసురతేజుల నొంచువేడుకన్. ౧౪॥ 774

తే. ధూళిచే గాఢతమసును ♦ దోఁపఁజేసి, సొమ్మసిలఁ జేసె దశరథ♦సుతవరులను;
నంతకాలమ్ము పిదప జ♦ఝుస్నలకుఁ గ,నంబడని యాకృతిం దాల్చె ♦ నైజశక్తి.

క. మఱుఁగుననుండియె వారలఁ, గఱకు శిలావృష్టి ముంచెఁ ♦ గనలి రఘువరుం
డఱవఱలుగ నొనరించెఁ బె,నుఱాల వర్షమును దేవ♦సుతశరవృష్టిన్. ౧౬॥

సీ. ఇట్లు శిలావృష్టి ♦ నెంతయు శక్తిచే నాపి మీఁదికివచ్చు♦నట్టి దుష్ట
బుద్ధి యాతాటక ♦ భూరిహస్తంబుల ఖండించె నతితీక్ష్ణ♦కాండములను
ననిత యంతట నేమి♦యును జేయఁ జేతులుపోవుట శ్రమమును♦బొంది ముందు
నిలుచుండియఱచుచుం♦డినఁజూచి సౌమిత్రి కోపంబునొందిము♦క్కును జెవులను

ఆ. గోసివైచె నంత ♦ నాసురి కామరూ,పంబు గలది గాన ♦ బహువిధాకృ
తులను దాల్చి నేత్ర♦ములకుఁ గానఁగరాక, శిలలవృష్టి నిగుడఁ♦జేయుచుండె.

క. తన మాయవలన దశరథ, తనయుల మోహింపఁజేయు ♦ తలఁపున భీతిం
గనునట్లఱచుచుఁ దిరుగుచు, ననితయు నుండంగ మౌని♦వర్యుండంతన్. ౧౯॥

తే. తనువులెల్లఁ బాషాణవృ♦ష్టిని మునుంగ
నున్నరాఘవులను జూచి ♦ యొప్పు మెఱయఁ
బలికె దయఁజూపుటేకఁజాలుఁ ♦ బాపబుద్ధి
గలది యిది రామ! దుష్కార్య♦ముల నొనర్చు. ౨౧ 779

తే. మఱియు నీయక్షతనయ దు♦ర్మార్గములగు
పనులు నిజమాయచేఁ జేయుఁ ♦ బంతమూని
యజ్ఞవిఘ్నంబు నొనరుచు ♦ నట్లు గానఁ
బ్రొద్దుపోవక యుండఁ జం♦పు మిఁకే వత్స!. ౨౨ 780

క. ఇనుఁ డస్తమింపఁ బోయెడి, ననుచిహ్నము లొప్పు నట్టి♦లైన ననుజులె
ల్లను జెల రేఁగుదు రప్పుడు, వినుమది వారలకు శౌర్య♦వృద్ధిదము సుమీ. ౨౨

చ. అనుటయు ఱాలవృష్టి గురి♦యం జరియించుచు నార్పుచున్నయ
తనిసుతఁ దాటకం గనెడు ♦ చొప్పుఁ దలంచి తదీయరావముల్
విని, యిది యాదెసం దిరుగు ♦ వింతగ నంచు నెఱింగి దానికిన్
దనదగు శబ్దవేధితను ♦ దప్పక చూపఁగఁ దంగి పూన్కితోన్. ౨౩ 782

క. శరములచే దానిని నిలు,వరించె నయ్యక్షతనయు ♦ వదలక మాయా
స్ఫురణమున నుఱుఁగుపడి యా,శరజాలము చుట్టుముట్టి ♦ శాంబరి నడఁపన్.

తే. మాయఁ బోనాడి రామల♦క్ష్మణులపైకిఁ
బాఱు తెంచెను ఘోరని♦స్వనముతోడ
నిర్విధిని విక్రమించుచు ♦ నెంతొ వడిగఁ
బిడుగువలె వచ్చుదాని రా♦ముఁడు పేటఁ గాంచి. ౨౪ 784

క. ఉరమును గాడఁగ నొకఖర, శరమును వైచుటయుఁ దీవ్ర♦శరఘాతమునన్
వడుణి యది నేలఁ బడి స,స్వరముగఁ బ్రాణముల వదలెఁ ♦ దత్సమయమునన్.

చ. అని మొనవిట్లు తాటక భ♦యంకరమూర్తి మృతింగనంగ దా
నిని గని నిర్జరేశ్వరుఁడు ♦ నిర్జరులుం గుమిగూడి బాగు బా
గని రఘువంశదీపకుని ♦ నావృతిమైఁ గొనియాడి రంత న
మ్మునిఁగని మోదమొప్ప సుర♦ముఖ్యుఁడు నిర్జరసంఘయుక్తుఁడై. ౨౬ 786

క. వలికెం గౌశిక! మునివర!, కలకాలము నీకు శుభము ♦ గలుగుత దేవా
వళియును నేనును ముదమున, నలరితి మీకార్యమునకు♦ నంచను మఱియున్.

క. కనఁబఱుపుము స్నేహము రా,మునియందొక మనవి వినుము ♦ మునినీవు భృశా
శ్వునకు జనించి మహోన్నతి, గనెడు పరాక్రమము మీఱఁ♦గ్రాలెడువానిన్.

క. అతిలోకతపోబలమున, జతనము మీఱంగ నస్త్ర♦సముదయముఁ బొం
దితి గాదె? వాని దశరథ, సుతవర్యున కితనికిమ్ము ♦ శుభకరుఁ డితఁడౌ. ౨౯

సీ. స్థిరబుద్ధితో నీకు ♦ సేవలుచేయుటఁ బాత్రుఁ డితఁడు నీకు ♦ బ్రహ్మమౌని!
విబుధనిమిత్తమై ♦ వీఁడు చేయంగఁ దగు గొప్పకార్యంబు ♦ దానఁ గలుగు
విమలయశంబంచు ♦ విబుధులు వచియించి హృష్టమానసముల♦నెంతొ భక్తిఁ
గౌశికుఁ బూజించి ♦ క్రమ్మఱి వచ్చినయట్ల స్థానంబుల ♦ కరిగి రంత

తే. సంధ్యయును దోఁచెఁ, దాటక ♦ సంహరించు
టకుఁ బ్రమోదము నొందుచు ♦ సకలుషమతి
రాముఁ గనుఁగొని యతనిమూ♦ర్ధమును బుణికి
మూరుకొని పల్కె నిర్విధి ♦ మునివరుండు. ౩౧ 790

ఉ. కన్నులపండువయ్యె నినుఁ ♦ గాంచిన నాకు రఘూద్వహా! ముదు
క్తిన్నెఱవేర్చి చేసితివి ♦ దేవతలున్ ముదమొందు కార్యమున్
మన్ననఁ గాంచితీవు బహు♦మానము మీఱఁగ నేఁటి రేయి యీ
సన్నుతిపాత్రమై వెలయు ♦ స్థానమునన్ వసియించి వేకువన్. ౩౩ 791

ఉ. నాదగు నాశ్రమంబును గ♦నంజను టొప్పగు నంచు నాతప
స్త్రీదయితుండు కౌశికుఁడు ♦ చెప్పినవాక్యము నాలకించి స
న్మోదముతోడ రాఘవుఁడు ♦ పుచ్చెను దన్నిశి నావనంబునం
దాదినమందె యౌవనము ♦ హోయినిజెందెను తాటకామృతిన్. ౩౪౹ 792

క. నిరుపద్రవమై గుహ్యక, వరుఁడైన కుబేరునకు ని♦వాసార్హంబై
పరఁగెడు చైత్రరథంబును, బురుడించుచు నావనంబు ♦ పొలుపారెఁ గడున్.

చ. సురగణసిద్ధసంఘములు ♦ స్తోత్రము సేయఁగఁ దాటకాహ్వయన్
మరణమునొందఁజేసి ముని♦మండనుతో రఘురాముఁడానిశిం
బరమముదంబునన్ గడిపె ♦ బ్రహ్మమునీంద్రుఁడు తెల్లవాఱఁగా
ధరణివరాత్మజన్ములను ♦ దానొగి మేల్కొలిపెన్ యథావిధిన్. ౩౬౹ 794

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

౨౭ - వ సర్గము.

రామునకు విశ్వామిత్రుఁడు దివ్యాస్త్రము లిచ్చుట.

చ. అమలినకీర్తియైన కుశి♦కాన్వయదీపకుఁ డచ్చటన్ నిశా
సమయమునంతయున్ గడపి ♦ సస్మితుఁడై మధురాక్షరాళి యు
క్తముగ వచించె రాఘవునిఁ ♦ గాంచి, కుమారక! కీర్తిరాశి! నా
కమితముదంబుగల్గె శుభ♦మయ్యెడు నీకొకమేలు చేసెదన్. ౧౹ 795

క. నీవొనరించిన పనికై, భావంబున నలరినాఁడఁ ♦ బరమాస్త్రములన్
వేవేగ నీకొసంగెద, రావయ్యా! వానిమహిమ ♦ రాఘవ! వినుమా! ౨ 796

క. క్రతుభుజులనైన గంధ,ర్వతతులనైనన్ ఫణీంద్ర♦వారమునైనన్
బ్రతిపక్షు నెవనినైనను, హృతశౌర్యునిఁగా నొనర్తు ♦ వీయస్త్రములన్. ౩

ఆ. కదనమందు శత్రు♦గణముల నీకు లోఁ
బడెడు నట్లొనర్చి ♦ కడువిజయము
గలుగునట్లు సేయఁ♦గాన నీదివ్యాస్త్ర
ములనొసఁగుదు నీకుఁ ♦ గలుగు శుభము. ౩౹ 798

సీ. చారుతరము దండ♦చక్రంబు నీకిత్తు ధర్మచక్రాఖ్యసా♦ధనము గాల
చక్రము మఱి విష్ణు ♦ చక్రమత్యుగ్రంబు నైంద్రాస్త్రమనునట్టి ♦ దైన వజ్ర

మును, శైవమగు పాశు♦మును మేటిదై తగు బ్రహ్మశిరస్సనఁ ♦ బరఁగు నస్త్ర
మును రామ! యైషీక♦మును నీకొసంగెద నిరుపమానంబుగ ♦ నెగడుచుండు
తే. నట్టి బ్రహ్మాస్త్రమొసఁగుదు ♦ నవనినాథ
తనయ! మోదకి శిఖరి నాఁ ♦ దగు గదలొగి
మెఱయుచున్నవి నాచెంత ♦ మేలటంచు
వాని నీకిత్తునో రఘు♦వంశతిలక!. ౯ 799

సీ. ధర్మపాశము మఱి ♦ దారుణంబగు కాలపాశము నిరుపమ♦వరుణపాశ
దారుణాస్త్రమ్ముల ♦ వత్స! నీకొసఁగెద నార్ద్రాశనియును, శు♦ష్కాశనియును
గలవు వానింగొను ♦ మలరి యొసంగెదఁ బైనాకమనఁబడు ♦ పాశుపతము
నారాయణాస్త్రంబు ♦ నరనుత! నీకిత్తు నగ్నికిఁ బ్రియమైన♦యట్టి శిఖర
తే. మనెడు నస్త్రంబుఁ బ్రథనాహ్వ♦యంబునఁ దగు
నట్టి వాయవ్యశరముఁ గ్రౌంచ♦చాస్త్రవరము
హయశిరస్సనఁ బరఁగెడు ♦ నస్త్రముఁ గొను
విష్ణురుద్రాఖ్యశక్తులఁ ♦ బ్రీతి నిత్తు. ౧౧ 800

తే. అసురవర్యులు ధరియించు♦నట్టి ముసల
కంకణంబులఁ గాపాల♦కమును ఘోర
మైన కంకాళమును మఱి♦యసురులెట్టి
వాని ధరియింతు, రవ్వాని ♦ వరుస నిత్తు. ౧౨ 801

క. విను విద్యాధరదైవత,ము, నందనాహ్వయముతోడఁ ♦ బొల్చెడు నస్త్రం
బును నసిని నరవరాత్మజ!, కొనుమిచ్చెద నవ్వి కోర్కెఁ ♦ గొనసాగించుక్.

సీ. గంధర్వులకుఁ బ్రీతి ♦ కరములౌ మానవ ప్రస్వాపనంబులఁ ♦ బ్రశమనమును
నొసఁగెద నివ్వియే ♦ యొప్పుగాంధర్వాస్త్రములను, విఖ్యాతిని ♦ వెలయునట్టి
సౌరాస్త్రమును, మహా♦సంతోషమున నిత్తు సంతాపనమ్ము, శో♦షణమునట్లె
తనరు విలాపన ♦ దర్పణంబులను గందర్పప్రియంబు దు♦ర్ధర్షమునగు
తే. మదనమును నస్త్రమును నొసం♦గుదును, రామ!
సద్యశోభూషణా! పిశా♦చప్రియంబు
నగుచు మోహనమను పేర ♦ ఖ్యాతమైన
యస్త్రమిచ్చెదఁ బురుషపుం♦చాస్య! నీకు. ౧౬ 803

సీ. సౌమన, తామస ♦ సంవర్ధములను, దుర్ధర్షమౌ మౌసల♦దారుణాయు
ధమునట్లె మాయాధ♦రమును, సత్యాస్త్రంబు బరులపౌరుషనిరా♦కరణచణము
గాఁదగి ఘోరంబు♦గానొప్పు తేజఃప్రభాస్త్రంబు, శిశిరాహ్వ♦యమగు సౌమ్య
శరమును, ద్వష్టనాఁ ♦ బరఁగు దేవత, పతి యేయస్త్రమునకట్టు ♦ లెసఁగు నస్త్ర
తే. మును సుదామననామక♦మును, భయంక
రమగు శీతేషువను భగా♦స్త్రమును, మాన

వమును, గ్రహియింపు మీలాటి ♦ వరశరమ్ము
లెన్నియోగల వవ్వాని ♦ నెన్నఁదరమె. ౧౯। 804

ఉ. కోరినయట్టి రూపములఁ ♦ గూడి మహాబలసంయుతంబులై
యారయ నత్యుదారములె♦యై యలరారెడు నీమహాస్త్రముల్
భూరమణాత్మజుండనయి ♦ భూరిభుజాబలశాలివైన నీ
కో రఘువర్య! యివ్వి తగు ♦ నొప్పిదమొప్పఁగ వే గ్రహింపుమా. ౨౦। 805

చ. అని వచియించి తూర్పుమొగ♦మై శుచియై నిలుచుండి ప్రీతుఁడై
మునివరుఁ డప్డు రామునకు ♦ ముఖ్యతమంబగు నస్త్రమంత్రపం
క్తినొసఁగె; వానినన్నిఁటిని ♦ దేవతలైన నెఱుంగఁ జాల ర
ట్లనితరసాధ్యమంత్రముల ♦ నమ్ముని రామునకిచ్చి యంతటన్. ౨౧। 806

తే. మంత్రములఁ జెప్పి యయ్యస్త్ర♦మంత్ర దేవ
తలను రాముని వశమున ♦ మెలఁగఁ జేయఁ
దలఁచి జపియించె జ్ఞానియై ♦ వెలయుమౌని
యాజ్ఞ నర్హాతమంబులై ♦ యలరు నవియు. ౨౩। 807

చ. ద్యుతిమయదేహముల్ చెలఁగఁ ♦ దోఁచి రఘూద్వహు ముందునిల్చి స
మ్మతిమెయి దోసిలొగ్గి బహు♦మానము మీఱవచించెఁ జాల ను
న్నతిఁ దనరారు మేము, రఘు♦నాయక! కింకరవృత్తి నిన్నుఁ గొ
ల్చి తగినయట్ల యుందు మని♦చెప్పిన రాముఁడు సంతసంబునన్. ౨౪। 808

క. పరమోదారములగు న,వ్వరమంత్రము లొకి వచించు ♦ భంగిని సేవన్
గరుణించి వాని నన్నిఁటిఁ, గరమున స్పృశియించి ప్రీతిఁ ♦ గాంచి వచించెన్.

చ. మనసు నెఱింగి వర్తిలుఁడి ♦ మంత్రములార! యటంచు నాజ్ఞ చే
సెను దరువాత రాఘవుఁడు ♦ చిత్తముమోదమునన్ మునుంగ న
మ్మునిపతికిన్ యథావిధిగ ♦ మ్రొక్కి ప్రయాణము సేయనుండె; నా
ఘనతర తేజుఁడై వెలయు ♦ క్ష్మాపతి యుగ్రతనూజుఁ డంతటన్. ౨౬। 810

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

ఉపసంహారముల రామున కుపదేశించుట.

తే. సకల శస్త్రాస్త్రలాభంబు♦నకు మొగంబు
సంతసంబునఁ జెలువార ♦ స్వాంత మెంతొ
శుద్ధమై తగఁ బయనంబు ♦ శుభతరాశ్ర
మమునకుం జేయుచుండి, య♦మ్మౌని కనియె. ౧ 811

క. సకలాస్త్రంబులఁ బొందితి,నిఁక నిర్జరులైన నన్ను ♦ నెదిరింపఁగఁజా
లక యుంద్రు తదుపసంహృతి,యెకదా తెలియంగఁ దగిన♦దిప్పుడు నాకున్. ౨
క. ఆవిధముఁ దెలుపవే యనఁ,గా విశ్వామిత్రమౌని♦కాంతుఁడు శుచియై
భావం బలర దృఢవ్రతుఁ,డై నలికెఁ ధృతిచెలంగ ♦ నావిధమెల్లన్. ౩ 813
సీ. సత్యవంతము, ధృష్ట, ♦ సత్యకీర్తి, రభస ప్రతిహారతరముల ♦ వాఙ్ముఖంబు
నట్లై పరాఙ్ముఖ ♦ మవ్వల విమమ, సునాభకంబులు, దృఢ♦నాభ మట్టి
దైన లక్షాలక్షాహ్వ♦యంబు, దశాక్షంబు,దశశీర్షమును,శతో♦దరము,మఱియుఁ
బద్మనాభము, శత, ♦ వక్త్ర, మహానాభములు దుందునాభాఖ్య♦మును సునాభ
తే. కంబు, జ్యోతిషమును గృశ♦నంబు, విమల
మట్లె నైరాశ్య, యోగంధ♦రాహ్వయములు
ప్రశమనము, దైత్యమును హరి♦ద్రమును శుచియు
బాహు, నిష్కలులును, మహా♦బాహువు నొగి. ౭ 814
సీ. విరుచి, సార్చిర్మాలి♦వృత్తిమంతము, ధృతిమాలియు, రుచిరంబు♦మకరము పిత్ర్య
సౌమనస, విధూత♦నామముల్, కరవీర కర, ధన, ధాన్యముల్ ♦ కామరూప
కామరుచులు, మోహ♦నామ, మావరణంబు సంతాన, వరణముల్♦సర్వనాభ
జృంభకాహ్వయముల♦వెలయువీనిని భృశాశ్వనికుమారత్వంబుఁ♦గనినవానిఁ
తే. గామరూపంబులను భక్తిఁ ♦ గైకొనుమివి
భాస్వరములై వెలుంగునో ♦ వత్స! రామ!
నీకు మంగళమగుఁగాక ♦ నాకు నీవు
పాత్రభూతుండవని, మౌని ♦ పల్కుటయును. ౧౦ 815
చ. మనమున హర్షమొప్ప రఘు♦నందనుఁడట్లె గ్రహించువాఁడ స
జ్జనమతశీల! యంచు ఋషి♦సత్తమునుండి పరిగ్రహించె మం
త్రనికరమెల్ల (వానియధి♦దైవతముల్ రఘురాముఁగొల్చె ది
వ్యనుతశరీరముల్ మెఱయు♦వాని ధరించి సుఖప్రదంబులై.) ౧౧ 816
సీ. అందుఁ గొన్ని చెలంగె ♦ నగ్నిరీతిని గొన్ని యలరె ధూమాకృతు♦లై నయట్లు
కొన్ని చంద్రార్కులై ♦ యన్నట్లు పొల్చుచు నొకకొన్ని యంజలు ♦లొప్పనంగి
యును,నిట్లునిలిచి యి♦ట్లనియెఁబ్రాంజలిబంధమలరార మధురమౌ♦పలుకులొప్ప
నిదె వచ్చి నిల్చితి ♦ మిఁక నరశార్దూల! యాజ్ఞ యిమ్మేమి సే♦యఁదగునని న
తే. నారఘూద్వహుఁ డిచ్చాను♦సార మరుఁగుఁ
డేను కార్యంబు గలిగిన♦మానసమునఁ
దలఁతు నప్పుడ చనుదెంచి ♦ తగినసాయ
మును దగంజేయుఁడీ యన ♦ విని యవియును. ౧౨ 817
క. పలికినయట్టులె చేసెద, మలఘుగుణా! రామ! యనుచు ♦ ననుమతిఁ గొనుచున్

వలగొనివచ్చినయట్టులె, చెలఁగుచుఁ బోయిన మునీంద్ర♦శేఖరుఁ డంతన్. ౧౫

క. (అనుమతి సేయఁగ రాముం, డనుజున కుపదేశమొసఁగె ♦ నవ్వరమంత్రా
ళిని సాంగంబుగ నెంతయుఁ, దనయాత్మప్రమోదమొంది ♦ దైవాఱంగన్.)

తే. అంత రఘువంశవర్ధనుఁ ♦ డస్త్రశస్త్ర
సంతతిని సాంగముగ నిట్లు ♦ సంగ్రహించి
పయనమై పోవుచుండి సు♦వ్యక్తముగను
బలికె మధురోక్తులను, మౌని♦వర్యుతోడ. ౧౬ 820

ఉ. అల్లదె కొండచెంతను, మ♦హాద్రుమపంక్తి కనంగనయ్యె నా
యుల్లము చాలసంతసము ♦ నొందె నదెన్నఁగ గొప్పమేఘ మ
ట్లెల్లెడఁ దోఁచె దట్టముగ ♦ నిద్ది మృగాఢ్యమునై మనోజ్ఞమై
సల్లలితోక్తు లొప్పఁ దగు ♦ సర్వశకుంతయుతిన్ వెలింగెడున్. ౧౭ 821

క. వినవేడుకయ్యె నాకీ, వనచరితముఁ దాటకాని♦వాసము భయదం
బును నగు వనమును దాఁటితి, మనఘమతీ ! దేశమిద్ది♦యతిసుఖకరమౌ. ౧౮

తే. కాన నిదియొక యాశ్రయం ♦ బౌనటంచుఁ
దలఁపఁ దగుఁగాదె యెవరిదీ♦స్థలము దెలుప
వయ్య ! దీనిచరిత్రంబు♦నంతయు మఱి
తెలుపు, మీయాశ్రమమ దెందు ♦ నలరుచుండు. ౧౯ 823

తే. బ్రహ్మఘాతుక దుశ్శీల ♦ పాపబుద్ధు
లగుచు దుర్మతులైన యా♦యసురులోలి
నీదుయజ్ఞముఁ జెఱచుట♦కై, దురూహఁ
దిరుగుచుందురో ? చెపుమ యా♦దేశమెద్ది !. ౨౦ 824

చ. దనుజుల వారలం దునిమి ♦ తావకయజ్ఞమవంతరాయముం
గని చెడకుండఁగావఁదగుఁ♦గాదె యదెందుఁ జెలంగు నివ్విధం
బును సకలంబునుం దెలుపు ♦ పూనిక నే వినఁగోరినాఁడ నా
విని యవి, చింత్యమానముగ ♦ వెల్గు మహత్వము గల్గి యాగతిన్. ౨౧ 825

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

వామనమూర్తి చరితము.

చ. తెలియనివానిచందమునఁ ♦ దీయనిపల్కుల వేఁడు వాఁడటం
చలరుచు మౌనిదివ్యమహి♦మాధికతన్ వెలుఁగొందుచుంట న
య్యలఘుతరోక్తికుత్తరము ♦ నల్లనఁ జెప్పఁగఁ బూని యాగతిం
బలికెను లోకనాయకుఁడు ♦ వారిజనేత్రుఁ డౌకప్పు డవ్వనిన్. ౧ 826

తే. పెక్కునూఱులయుగములు ♦ ప్రీతి మీఱఁ
దపము యోగంబునుం బూని ♦ దనరఁ జేయఁ
గా నివాసంబుసేసె న♦క్కానసంబె
యలరు వామనదేవు పూ♦ర్వాశ్రమంబు. ౩ 827

చ. తపమొనరించు కార్యమున ♦ ధాత్రిని ఖ్యాతిని గాంచియున్న క
శ్యపుఁడనుమౌని యవ్వనిని ♦ సల్పెఁ దపంబును సిద్ధిఁ బొందె న
త్తపమున నట్టులౌట నిది ♦ ధాత్రిని సిద్ధమహాశ్రమంబుగా
నిపుడును సన్నుతిం గనెడు ♦ నిట్లు రమాపతి యోగనిష్ఠుఁడై. ౩౪ 828

చ. వనమున నిందునున్నతఱి ♦ వాసవుఁ గెల్వఁగఁ బూని యవ్విరో
చను ప్రియసూనుఁడైన బలి ♦ శక్రుని దేవసుసద్గణంబు నొం
చిన దివిజుల్ పలాయనము ♦ సేయఁ ద్రిలోకములందు విశ్రుతిం
గని సురరాజ్యమేలుచు న♦ఖండవిభూతిమఖంబు సేయఁగన్. ౩౫ 829

క. తలపోసి యజ్ఞనిష్ఠల, సలుపుచు నుండంగ నగ్ని♦సహితంబుగ భీ
తిలిన దివౌకసులందఱుఁ, గలసి తగన్ వచ్చిరల్ల ♦ కాననమునకున్. ౬ 830

క. చనుదెంచి తపము సల్పెడు, వనజాక్షునిఁ గాంచి భక్తిఁ ♦ బల్కిరి విష్ణూ !
వినుమా బలియొక యధ్వర, మొనరించెడు నది సమాప్తి ♦ నొందకయుండన్.

క. మనకార్యము నెఱవేఱెడు, పనిఁ జూడుము బలియు నర్థి ♦పటలమ్ములు కో
రిన దెద్దియైన నొసఁగును, గనుకన్ యాచకులు పోయి ♦ కాంచెదరతనిన్. ౭౪

క. తనుఁజూడవచ్చు యాచకు,లను సత్కారమ్ము మీఱి ♦ లాలించు విరో
చన తనయుఁ డింక వామన, తను మాయాయోగమూని ♦ తాల్పుము దేవా!.

క. సురకార్యము నెఱవేర్పుము, గురుతరభవదీయమూప♦గోపనమున ని
ర్జరవర్య ! మంగళము మా, కరసి తమిం గూర్పు మనుచు ♦ నర్థించి రొగిన్. ౯

ఆ. అట్టియవసరమున ♦ నదితిని గూడి కా, శ్యపుఁడు జ్వలనుకాంతి ♦ నలరువాఁడు
వాసుదేవుఁ గూర్చి ♦ భార్యాసహాయుఁడై, తపము సలిపె నిష్ఠ ♦ దనరునట్లు.

సీ. వేయిదివ్యాబ్దముల్ ♦పాయక నియమంబుతపము సల్పుచు జనా♦ర్దనునిఁ దృప్తి
నందించి చాలించె ♦ నప్పుడు వరదుఁడౌ కమలాక్షుఁ డెలమి సా♦క్షాత్కరింపఁ
గనులపండువు గాఁగఁ ♦ గాంచి నుతించె నో పరమాత్మ ! నీవు త♦పస్స్వరూపుఁ
డవు సత్తపోమయుం♦డవు తపోరాశివి తపమె నీయాత్మగాఁ ♦ దనరుచుండుఁ

తే. గడిఁది నిష్ఠచేతఁ ♦ గావించు తపమునఁ, గాంచినాఁడ నిన్నుఁ ♦ గమలనాభ !
పురుషవరుఁడవీవు ♦ పుండరీకాక్ష ! నీ, తనువునందె కాంచె♦దన్ జగముల. ౧౨౪

క. ఆదియు నంతము లేకయె, యో దేవా ! వెల్గుచుందు ♦ వోగి నిట్టి దయా
నీదగు మహిమ మటంచెవ, రేఁ దలఁపఁగ రాకయుందు ♦ వీవు మహాత్మా !. ౧౩

తరళము. శరణుఁజొచ్చితి నట్టిఁడౌనిను ♦ సారసాయతలోచనా !
పరమపూరుష ! యంచు నివ్విధిఁ ♦ బల్కినన్ విని ప్రీతుఁడై
హరివచించెను ధూతపాపుని ♦ నమ్మునిం గని నీవిఁకన్
వరము లొందఁగఁ బాత్రుఁడౌదువు ♦ వరమదెట్టిదొ యిచ్చెదన్. ౧౪ 838

క. నీకున్ శుభమెప్పుడు నగుఁ,గాక యటంచనినఁ దమిని ♦ గాశ్యపుఁడను ని
ట్లో కమలాక్షా ! దేవా, నీకమునకు నదితి యనెడు ♦ నెలఁతకు నాకున్. ౧౫

క. వర మొసఁగఁదగుదు భక్తుల,నరయుచు రక్షింతువో ద♦యామయ ! కానన్
బరికింపు మద్ది యేదన, సురరిపు హననంబుసేయ ♦ సుతుఁడవు గమ్మా !. ౧౫

తే. నాకు నదితికి నీవు సం♦తానమైనఁ,గాని నాకోర్కె కొనసాగ♦దో నతార్తి
భంజనా ! దేవపతియైన♦వాసవునకుఁ, జిన్నితమ్ముఁడ వగుమయో♦కన్నతండ్రి !.

క. సురవర్యున కనుజుఁడవై, శరణాగతులగుచు శోక♦సంతప్తులు నౌ
సురలకు సాహాయ్యముఁ జే,యరతిం గొనవయ్య ! దాన♦వాంతక ! విష్ణూ !.

తే. నీకరుణ నిందు ఫలియించె ♦ నాకుఁ దపము
గాన సిద్ధాశ్రమంబను ♦ ఖ్యాతినందఁ
గలదు, దేవేశ ! యిచ్చోటు ♦ కమలనాభ !
యిఁక నవతరింపఁగా లెమ్ము ♦ ప్రకటశక్తి. ౧౮ 843

సీ. అంతమహాతేజుఁ♦డౌ విష్ణువారీతి వామనరూపంబుఁ ♦ బరమసమ్మ
దమ్మునఁ దాల్చి త్రి♦దశమాతయై పొల్చు నదితికిఁ దనయుఁడై ♦ యంత బలిని
గానఁగాఁ జని యభి♦మానంబు విడనాడి మూఁడుపాదమ్ముల ♦ భూమినిమ్ము
దానవేశ్వర ! యని ♦ తగ బిచ్చమడిగి లోకాత్మకుండగుట లో♦కాళి నాక్ర

తే. మించి భూతాళికి హితంబు ♦ నెంచి మూఁడ
వదగునడుగును గొలువంగ ♦ వసుధ లేమిఁ
దేజమున బలిదైత్యుబం♦ధించి లోక
ములను మరల మహేంద్రున ♦ కెలమి నొసఁగె. ౨౦ 844

క. శతముఖువశమున నె జగ,త్త్రితయము వెలయంగఁ జేసె ♦ దేవాధిపుఁ, డు
ద్ధతినిట్లు దేవకార్యము, చ్యుతినొందక యుండఁ జేసి♦యొప్పె హరియుఁదాన్.

తే. వామనుఁడు తొల్లి సంసార♦ బాధలడఁచు, నీమహాశ్రమమున వసి♦యించె నేను
భక్తిని దదాశ్రమమున ని♦వాసమొప్పఁ, జేయుచున్నాఁడ, సత్తప♦స్సిద్ధిఁగోరి.

క. క్రతువిఘ్నకరులు దైత్యులు, జతనము మీఱంగ నిటకె ♦ చనుదెంతురు నీ
వతి దుష్టులవారల, నుద్ధతిఁ జంపఁగఁ దగును బురుష♦తల్లజ ! రామా !. ౨3

క. అనుపమసిద్ధాశ్రమమున,కును జోవుదమిప్పుడే ర♦ఘుప్రవర ! తగం
గనఁబడు నాశ్రమ మది నా,కును బోలె న్నీకు ధనమ♦గున్ గద యనుచున్.

-ఇఇ- రామాదులు సిద్ధాశ్రమమును జేరుట -ఇఇ-

కవిరాజవిరాజితము.

ఇరువురఁ దోడ్కొని ♦ యెంతొ ముదంబున ♦ నేగికనెంబన♦మిల్లు మునీ
శ్వరుఁడు పునర్వసు♦భంబులఁ గూడి తు♦షారము మాసినఁ♦జాల మనో
హరశశిఁ బోలుచు ♦ నప్పుడు వెల్గిన ♦ నాతనిఁ గాంచి త♦దాశ్రమనుం
దిరులగు మానులు ♦ నెమ్మినెదుర్కొని ♦ దృష్టిగ సల్పిర♦తిప్రియముల్. ౨౬

తే. సత్వరంబుగఁ జనుదెంచి ♦ జ్ఞానిధైన
కౌశికుని భక్తిఁ బూజించి ♦ క్ష్మాపతిసుతు
లకును విధియుక్తముగఁ బూజ♦లనొనరించి
రతిథులకుఁ జేయఁదగునట్టు ♦ లాదరమున. ౨౭ 850

క. అరిజన శిక్షకులో రఘు,వరు లొక్క ముహూర్తమందు ♦ వసియించి మునీ
శ్వరుఁ జూచి కేలుమోడ్చిచి, గురువర ! మఖదీక్షఁగొనుము♦కోరిక నేఁడే. ౨౮

సీ. అంతరాయములు లే♦కయ్యది నెఱవేఱు; యజ్ఞ మీయది సిద్ధి♦నందుఁగాన
సిద్ధాశ్రమం బిద్ది ♦ చెలఁగును గాత సార్థకనాముమయి దుష్ట♦దనుజులిందు
విధ్వులంచనిన నీ♦వచనం బమోఘమై వెలయుగాతమటంచుఁ ♦ బలుక సిద్ధ
తేజుఁడై యొప్పు గా♦ధేయుండువిజితేంద్రియుఁడునియతుండునై ♦హోమకృత్య

తే. మునకుగా దీక్ష నప్డు పూ♦నినఁ గుమారు
లిర్వురును జాగరూకులై ♦ జరపి నిశిని
దెల్లవాఱినఁ దొలిసంధ్య ♦ నుల్లసులరఁ
గా నుపాసించి రవికి న♦ర్ఘ్యంబు లొసఁగి. ౩౦ 852

క. పరిశుద్ధములగు నంతః,కరణంబులు గలిగి నియతి ♦ గాయత్త్రి జపిం
చి రయమున మ్రొక్కి రమ్ముని,వరునకుఁ గృతహోమునకు స♦వప్రియమతికిన్.

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౩౦ - వ సర్గము.

-ఇఇ- రాముఁడు మారీచాది రాక్షసుల జయించుట. -ఇఇ-

చ. పరులనడంచు శక్తి పరి♦పాటిగ నొప్పఁగ దేశకాలవి
ద్వరులగు రామలక్ష్మణులు ♦ పల్కిరి తత్సమయానుకూలమై
పరఁగఁగ దేశముందెలిసి ♦ బ్రహ్మమునింగని యోమునీంద్ర ! య
ధ్వరమున నెప్పుడా దనుజ♦వారము నొంపఁదగున్ వచింపుమా !. ౧ 854

తే. వారిబాధలఁ బడక య♦ధ్వరము సాగ
వలయు నందొక్కక్షణమైన ♦ వ్యర్థముగను

జరపరాదు గదా యని ♦ సమరవాంఛ
లలరఁ బల్కెడు నక్కుమా♦రులను గాంచి. ౫ 855

క. మునులెల్లఁ బల్కి రిట్లీ, దినమారంభముగ నాఱు ♦ దినములు దీక్షం
గని మౌని పలుకఁ డటు గా,వున మీరలు గావవలయుఁ ♦ బూనిక మీఱన్.

చ. అనవిని రాజపుత్త్రులు మ♦హాయశమొప్పఁగ నొప్పుచుంట నే
పున గతనిద్రులై తగఁ ద♦పోవనముద్ధతి నాఱురాత్త్రులున్
ధనువులఁ దాల్చి శత్త్రువుల ♦ దండనచేయఁగ సిద్ధయత్నులై
మునిపతిఁ గాచుచుండిరిటు ♦ ముప్పును బొందకయుండఁ గావఁగన్. ౬. 857

క. చనియెను బంచాహస్సులు, చనుదెంచెను షష్ఠమదివ♦సంబు రఘువరుం
డనుజన్ముతోడ నపుడీ, ట్లనియెను సిద్ధముగ నుండ♦నగు హెచ్చరికన్. ౭ 858

చ. అనుజునితో వచించి యిటు ♦ లాతఁడు సంగరకాంక్షనుండ; నా
ఘనమఖవేది ఋత్విజుల ♦ కాండముతో మునితోడఁగూడి చూ
పునకనువై స్రుగన్వితము ♦ పూజ్యసమిచ్చమసాన్వితంబుఁ బా
వన కుశపుష్పముల్ నిగమ ♦ వాక్సముదాయము నొంచు నంతటన్. ౮ 859

తే. మండె నమ్మఖవర్యము ♦ మంత్రవంత
మగుచు శాస్త్రోక్తకృత్యంబు ♦ నగుచు సాగు
చుండఁగ భయంకరంబయి ♦ వ్యోమమందు
శబ్దమొక్కండు వీతెంచె ♦ సరభసముగ. ౧౦ 860

క. వినువీథిఁ గ్రమ్మి వర్షం,బునకుం దగు కాలమందు ♦ భూరిధ్వనితో
డను బయలువెడలు మేఘము,లనమాయంబూని యసురు♦లార్చుచుఁగడఁకన్.

క. కడువడి వచ్చిరి మారీ,చుఁడును సుబాహుండు వారి♦శూరభటులుఁ బెం
పడరఁగ భీమాకృతులై,ల్లెడఁ గనువారలకు భీతి ♦ యెంతయుఁ గలుగన్. ౧౨

క. చనుదెంచి రక్తవర్షం,బును గురియింపంగ వేది ♦ పూతస్రుక్సు
ఖ్యనిఖిల వస్తువిరాజిత,ము నయ్యె నారక్తవర్ష♦మునఁ గడుమండెన్. ౧౩

క. (మునివేది యిట్లు మండుటఁ, గని క్రోధావేశమొప్పఁ♦గా రఘువరుఁ డ
య్యనుజన్ముతోడఁ బరుగిడి), కనుఁగొనియెన్ దివిని ఘోర♦కర్బురులనొగిన్.

చ. సరసిజనేత్త్రుఁ డయ్యసుర♦సంఘము పూనికఁ దన్ను మార్కొనన్
దురుసుగ వచ్చుచుంటఁ గని ♦ తోడనపల్కె సుమిత్త్రపుత్త్రుతో
సరగున మానవాస్త్రమిదె ♦ సాధువిరోధుల మాంసభక్షకా
దరులను దూలఁగొట్టెడి స♦దాగతి మేఘమునట్లు చూడుమా. ౧౫ 865

క. అని పలికి మెఱుఁగు లీనుచు, ఘనమగు నయ్యస్త్రమును ని♦కామక్రోధం
బున మారీచుని రొమ్మును,జని గాండ్రఁగ నేసె బాణ♦*సత్తమ మదియున్. ౧౬

* గాయత్త్రీద్వితీయసహస్రప్రథమాక్షరారంభము.

చ. ఉరమును దాఁకి వాని శత♦యోజనముల్ గొనిపోయి సాగరాం
తరమున వైచె శీతతర♦తల్లజబాధితుఁడై విసంజ్ఞుఁడై
దిరుగుచుఁ బోయిపోయి జల♦ధింబడినట్టి సురారినన్నిసో
దరుఁ గని పల్కెఁ జూడుమదె ♦ ధర్మయుతంబగు మానవాస్త్రముల్. ౧౮

క. (తనమహిమవలన రాక్షసుఁ, గొనిపోయెఁ గాని జంపఁ♦గోరదు మూర్ఛన్
మునుగంగఁజేసె) మిగిలిన, దనుజుల నిర్ఘృణుల దుష్ట♦తం గను వీరిన్. 868

క. అతిపాపకర్మనిరతులఁ, గ్రతుహంతల రక్తపాన♦కాంక్షులనెల్లన్
బితృపతి పురమున కనిపెద, నితరాస్త్రములనె యటంచు ♦ నెంతయు శక్తిన్.

తే. అద్భుతంబగు నాగ్నేయ♦మను మహాస్త్ర
మును ధనుస్సునఁ గూరిచి ♦ మునులలరఁగ
నేఁచెడి సుబాహువక్షంబుఁ ♦ జూచివైచె
నద్ది నాటఁగ భువిఁ గూలె ♦ నసురవైరి. ౨౦ 870

క. వాయవ్యాస్త్రము దొడిగి మ,హాయశుఁడు నుదారుఁడు నగు ♦ నారఘువీరుం
డాయసురుల మృతశిష్టులఁ, బాయక వధియించె మౌని♦వరు లలరంగన్. ౨౧

మ. క్రతువిఘ్నంబును జేయు రాక్షసుల నా♦రాముండు చక్కాడ ను
ద్ధతులన్ రక్కసులన్ వధింప సురసం♦తానంబు దేవేంద్రు, నే
గతిఁ బూజించిరొ యట్లె మునులసం♦ఘంబప్డు పూజించె నా
క్షితినాథాత్మజునంత నధ్వరవిధుల్ ♦ చెల్లంగ గాధేయుఁడున్. ౨౨ 872

క. నిరుపద్రవమౌ దిక్తతిఁ, బరికించి రఘుప్రవీరుఁ ♦ బలికె రఘుకులా
భరణా! నీదోర్బలమున, జరగెను యజ్ఞంబు శాస్త్ర♦సమ్మతమగుచున్. ౨౩

క. గురువచనం బొనరించితి, వరయఁగ సిద్ధాశ్రమంబు ♦ సార్థకమగుచున్
ధరణి నెసంగఁగఁ జేసితి, వురుతర తావకయశంబ♦దొప్ప స్థిరంబై. ౨౪ 874

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులం దోడ్కొని మిథిలకుఁ బ్రయాణము సేయుట.

చ. పితృవచనానుసారముగ ♦ విశ్వహితుండగు నమ్మునీంద్రు స
త్క్రతువునఁ దారుచేయఁదగు ♦ కార్యములన్ నెఱవేర్చి మానసం
బతిముదమంద వీరులగు ♦ నారఘుపుంగవులందు రేయి స
మ్మతి దనరారఁ బుచ్చి రవి♦మండలచిహ్నము లంకురింపఁగన్. ౧ 875

క. ఉదయంబునఁ దామొనరుపఁ,గఁ దగిన కృత్యములఁ దీర్చి ♦ కలిసి యిరువురొ
ప్పు దలిర్పఁగ విశ్వామి,త్రదర్శనము చేయ, మౌని♦తల్లజులఁ గనన్. ౨ 876

చ. చనియటఁ బ్రజ్జ్వలద్దహను♦చాడ్పున తేజము వెల్గ మించు న
మ్మునికిఁ బ్రదక్షిణంబుగను ♦ మ్రొక్కి మృదూక్తులఁ బల్కిరిట్లు మీ
యనుమతిఁ దీర్చివచ్చితిమి ♦ యానతి యిండీకఁగార్యమేమి మే
మొనరుప నర్హమో ? మదికి ♦ నొప్పినరీతిఁ దలంచి కౌశికా !. ౨ 877

ఆ. మీకుఁ గింకరులము ♦ మీరు పంచినయట్లు
చేయువారమనుచుఁ ♦ జెప్ప మధుర
భాషణులగు వారి ♦ పల్కులు విని గాధి
తనయు నాజ్ఞయెల్ల ♦ మునులు ప్రీతి. ౨ 878

క. మనుజవరా ! మిథిలాపతి, జనకుఁడు ధర్మిష్ఠమైన ♦ జన్నము సేయం
గను బూని యున్నవాఁడది, కనుఁగొనఁబోయెదము నీవు♦క్రతువును జూడన్.

ఆ. మమ్ముఁ గూడివచ్చి ♦ మైథిలు గృహమున, నచ్చెరువుగఁ గాంచ ♦ నర్హమైన
మేటిచాపమొండు ♦ మెఱయు నద్దానిని, గాంచవలయు దాని♦కథను వినుము.

క. పరశంకరుండు దక్షా, ధ్వరమాచాపమును బూని ♦ ధ్వంసము చేసెన్
సురలంత సోమశంకరుఁ, బరితుష్టునిగా నొనర్చి ♦ పడసిరి దానిన్. 881

ఆ. దేవరాతుఁడ నెడు ♦ భూవిభుండధ్వర,మందు సురలమోద♦మందఁజేయ
దాని దివిజులా స♦దస్సున నిడి చని, రదియె జనకునింట ♦ నలరుచుండు. ౭

క. వినుమింతనరాని బలం,బునఁ దగి భీతిదమునగుచుఁ ♦ బొల్చెడు తేజం
బున వెల్గుచుండు నెక్కుడఁ,గనేర రద్దాని దివిజ♦కాంతులు దనుజుల్. ౮ 883

క. రక్కసులును గంధర్వులు, నెక్కుడఁ జాలరన నింక ♦ నెవ్విధిమనుజుల్
అక్కార్యమునకుఁ జాలుదు, రిక్కాలపుఁ జర్యవినుము, మ♦హీనబలాఢ్యా !. ౯

చ. ధరణివరాత్మజన్ములు ని♦తాంతబలాఢ్యులు వచ్చి యమ్మహా
త్తరధనువందుఁ గల్గు పటు♦తంగనఁ బూనియు నెక్కుపెట్టనే
రరు నరపుంగవా ! జనక♦రాజగృహంబునఁ జూడ నొప్పి య
చ్చెరువుగఁ దోఁచు నాధనువు ♦ శ్రీకరముం గను మాత్మ రంజిలన్. ౧౦ 885

తే. మఱి యచటికీవు వచ్చిన ♦ మఖముఁజూడ
నౌ నదియు నద్భుతంబుగ ♦ నగపడు రఘు
వంశముక్తామణీ ! చాప♦వర్య మద్ది
శుభతరాయత లస్తక♦శోభితంబు. ౧౧ 886

సీ. యజ్ఞఫలంబుగా ♦ యాచించె దానిని జనకుండు సుప్రీత♦శంకరాది
దేవవర్యులు మున్ను ♦ పావనంబగు దాని వారొసంగిరి నర♦వరుని యింట
నమ్మేటికోదండ ♦ మాయుధోత్సవముల యందెల్ల వివిధగం♦ధాదికముల
నగరుధూపంబుల ♦ నర్చింపఁబడుచుండు నని రామునకుఁ జెప్పి; ♦ రవల మౌని

తే. మునిసమూహము దశరథ♦తనయులు దన
వెంటరాఁగఁ బ్రయాణమై ♦ వెడలుతఱిని
నచటివనదేవతలఁ బిల్చి ♦ యనియె మీకు
భద్రమగుఁగాత మోవన♦వాసులార!. ౧౭ 887

క. సిద్ధించెఁ గార్యమిట నీ, సిద్ధాశ్రమవసతి వదలి ♦ చేరెద నిపుడే
యిద్ధతమ జహ్నుతనయా,సద్ధతిఁ జని యుత్తరమునఁ ♦ బ్రాలేయాద్రిన్. ౧౭½

చ. అని వచియించి వారిఁ గొని♦యాడుచు వీడ్కొని సిద్ధనాముమై
తనరెడు నాశ్రమంబునకుఁ ♦ దాను బ్రదక్షిణ మొప్పఁజేసి పా
వనమగు నాస్థలిన్ విడిచి ♦ వారలతోఁ బయనంబుచేసె న
మ్మునిపతి; యుత్తరంబునకుఁ ♦ బోయిరి యాతనివెంట రాఘవుల్. ౧౮ 889

ఆ. మఱియు బ్రహ్మవాది♦మండలం బాత్మీయ, వహ్నిముఖ్యయాగ ♦ వస్తువితతి
శకటశతమునిండఁ ♦ జయ్యనఁ గొనిపోయెఁ, బ్రాయికముగ మౌని♦వరుని వెంట.

చ. వనమునవందు నుండు మృగ♦వాజిగణంబులు దివ్యచిత్తుఁడౌ
మునిపతితోడ భక్తిమెయిఁ ♦ బోయె నతండు మరల్చె వానినం
తనతఁడు వారితోఁ జనియెఁ ♦ దద్దయు దూరము సూర్యుఁ డప్పడ
స్తనగము చెంతకేఁగఁగ న♦దంబగు శోణను గాంచి యందఱున్. ౧౯½ 891

తే. దానితటమున వసియించి ♦ తానమాడి
రవియుఁ గ్రుంకిన నగ్నిహో♦త్రముల వేల్చి
యమితతేజంబులం బొల్చి ♦ రపుడు కౌశి
కుని దమింగూడి కూర్చుండి ♦ రనఘసుతులు. ౨౦½ 892

క. రాముండును సోదరయుతుఁ, డై మౌనులకంజలి యిడి ♦ యటమునిపతియై
ధీమంతుఁడైన యవ్వి,శ్వామిత్రుని నికటమందు ♦ సముధికభక్తిన్. ౨౧½ 893

క. ఉపవిష్టుఁడగుచుఁ దేజం, బపరిమితముగాఁ జెలంగ ♦ నమ్మునిచంద్రుం
దపనాభతేజుఁ గని మో,దపరాయత్తాత్ముఁ డగుచుఁ ♦ దాఁ బ్రశ్నించెన్. ౨౨½

తే. వనసమృద్ధులచేఁ జాల ♦ భాసిలుచు న
యనములకుఁ బండువుగనున్న ♦ యట్టి దేశ
మిదెవరిదో వినఁగోరెద ♦ నెఱుఁగఁ జెప్పు
మయ్య, గురువర్య! మీకు శ్రే♦యస్సు వెలయు. ౨౩½ 895

క. అని యడిగిన నారాము వ,చనములకు సదుత్తరంబు ♦ సంపూర్ణముగా
మునిమధ్యస్థితుఁడై తప,మునఁ జాలప్రసిద్ధిఁగన్న♦మునియిటుచెప్పెన్. ౨౪½

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

౩౨ - వ సర్గము.

కుశ కుశనాభుల వృత్తాంతము.

2312

తే. బ్రహ్మపుత్రులలో మేలు♦బంతి తపసి
కుశుఁడు నిర్బాధకవ్రత♦కుశలుఁ డఖిల
ధర్మవిదుఁడొప్పు సుజనసం♦తతిని బూజ
నలరఁ జేయుచు సుగుణాఢ్యుఁ ♦ డగుచు మున్ను. ౧ 897

క. అతఁడును రూపకులగుణా,న్వితయగు, వైదర్భియందు ♦ విపులసుగుణసం
తతినొప్పి తనకు నీడగు, సుతులను నలువ్వరను బడసె ♦ సుతులవ్వారల్. ౨

సీ. యశమొప్పఁగఁ గుశాంబ♦కుశనాభులాధూర్తరజసుఁడువసువుమా♦ర్తాండ తేజు
లసదృశవిక్రము♦లయి భూస్థలంబునఁ దనరుచుండఁగ మహో♦త్సాహులైన
తనయవర్యుల మహా♦ధర్మిష్ఠులను సత్యవాదులఁ గని తండ్రి ♦ స్వకులధర్మ
మగు ప్రజాపాలన ♦ మ్మనువొందఁజేయంగఁ గోరి పుత్రకులార ! ♦ మీరు లోక

ఆ. పాలనంబు సేసి ♦ పడయుఁడీ పుష్కల, ధర్మముల నటంచుఁ ♦ దండ్రియిట్లు
పలుక లోకసమ్మ♦తులగు నానల్వురు, పురనివేశములను ♦ బుద్ధి నెన్ని. ౩ 899

సీ. నిర్మించుకొని రందు ♦ నిర్మలగుణుఁడు, కుశాంబుఁడు గట్టెఁ గౌ♦శాంబిపురము
ధర్మాత్ముఁడనుకీర్తిఁ ♦ దనరెడు కుశనాభుఁ డలవరించె మహోద♦యాఖ్యపురముఁ
గట్టె ధర్మారణ్య♦కమ్మునా ధూర్తరజసుఁడు గిరివ్రజ♦సత్పురంబు,
వసువు నిర్మించె నీ♦వసుమతి మతిమంతుఁడైన యవ్వసురాజు ♦ దగును జుమ్ము

294.592
SES

తే. పర్వతశ్రేష్ఠములివియే ♦ పంచసంఖ్య
నవనిఁజుట్టి ప్రకాశించు ♦ నల్లనదియ
మాగధియను నుతింగని ♦ మగధదేశ
మును ప్రవేశించి యలరారుఁ ♦ గనుము రామ !. ౪ 900

క. ధరణీధరపంచకము, నం,తరమున మాగధియుఁ బూల♦దండవిధమునన్
గరమరుదుగఁ జెలఁగెడు దా,శరథీ ! యిది వసుమహీశ♦చంద్రుని దెసుమా. ౫

క. ఇరుప్రక్కల సుక్షేత్రము, లరుదగు పైరులును వెలయ ♦ నానది కను దా
శరథీ ! పడమర కేగెడు, సరగునఁ దూరుపునుండి ♦ చతుర్హితమై. ౧౦ 902

తే. ధర్మబుద్ధియు రాజర్షి♦తల్లజుండు
నైన కుశనాభుఁడను భూపుఁ♦డా ఘృతాచి
యందు నుత్తమకన్యల ♦ సుందరాంగ
ములను దగువారి నూర్వ్వర ♦ నెలమిఁ బడసె. ౧౧ 903

చ. పరువము రూపముం దనర ♦ భాసురభూషణరాజిఁ దాల్చి య
త్తరుణులు చందనంబు సుమ♦దామములం గయిసేసి కొంచుఁ దో

గ్గురిమెఱుపుల్ చెలంగుగతిఁ ♦ గాయము లొప్పఁగఁ బుష్పవాటికాం
తరమును జొచ్చి యందుఁగల ♦ నాదము లొప్పఁగఁ బాడి యాడుచున్. ౧౨౪

తే. వీణియల మీటుచుం జిత్త♦వృత్తి కొలఁదిఁ
బరమసన్మదమునఁ దేలి ♦ వఱలుచుండి
రిట్లు సకలాంగసౌందర్య ♦ మెసఁగుచుండ
ననుపమోహంబు తనరార ♦ నలరుచుండి. ౧౨౫ 905

ఉ. ఆమొలదోఁటలో నిబిడ♦మై తనరారెడు వృక్షపంక్తిలో
నామొలనాగ, లంబుదగ♦ణాంతరమందు వెలుంగు చుక్కల
ట్లామొనఁ బొల్పుమీఱి సుగు♦ణావళి మించుచు నందమొప్పఁగాఁ
బ్రాఁకుము చెల్వమీఱ నల♦రంగని వాయువు సంతసంబునన్. ౧౨౬ 906

తే. తాను సర్వాత్మకుండౌటఁ ♦ దరుణు లచట
వెలయుచుండుటఁ గాంచి యో♦వెలఁదులార!
కోర్కి మీపైనఁ గలిగె నా♦కు నికఁ మీర
లెల్ల భార్యలు గండు నా♦యుల్లసములకు. ౧౨౭ 907

చ. మనుజులకున్ దివౌకసుల ♦ సంగతి కెట్లు వివాహసిద్ధియౌ
నని మది శంకనొందవల♦దంబుజహాసనలార! మీరలీ
మనుజత వీడి నిర్జరస♦మంబగు నాయువుఁ గాంత్రు యౌవనం
బనునది చంచలంబు గద ♦ యయ్యది మర్త్యులయందు నెన్నఁగన్. ౧౨౮

క. అతిచంచల మటుగాన వ,నితలారా! నన్ను మీరు ♦ నెమ్మి దలిర్పం
బతిఁగా జేకొనినంత నె,చ్యుతినొందని యౌవనంబు ♦ చొప్పడు మీకున్. ౧౨౯

తే. అంతమాత్రమె కాదు మీ♦రమరవనిత
లగుదురని చెప్పఁ జెప్పిన♦యట్లె చేయు
శక్తిగల వాయుదేవుని ♦ సరసవచన
పటలముల్ విని కాంతలు ♦ పరిహసించి. ౧౩౦ 910

చ. పలికిరి నిర్జరోత్తమ! ప్ర♦పంచమునం గల భూతపంక్తిలో
పలఁ దగఁ బ్రాణరూపమున ♦ వర్తిలుచుందువు నీవటంచు ని
మ్ముల నెఱుఁగంగఁ జాలెదము♦ముం బవనా! యువమాన మొందఁగాఁ
బలుకఁగనేల? మమ్ముఁ దల♦పం జనుశక్తిధురీణులంచెదన్. 911

తే. ఎఱుఁగుమా? కుశనాభుని♦కేము పుత్రి
కలమటంచుఁ బ్రభంజన! ♦ కాన నిన్ను
నీకుఁ బ్రభువగు దేవేంద్రు♦నిం దగ నధి
కారముననుండి తొలఁగింపఁ ♦ గలము సుమ్ము. 912

క. వినుమప్పని మేమొనరిం,చిన నన్మదూర్జితతపము ♦ చెడుఁ గావున దా
నిని గావ నూరకున్నా,మని మఱియును వార్గలనిరి ♦ యవ్వాయువుతోన్,

క. జనకుఁడు నీయీ దుర్బుద్ధినెఱుంగునయేని నీకుఁ ♦ దీక్షాంతకుఁడౌ
జనకుండట్టిఁడు కాకుండునుగాక మఱొక్క పల్కు ♦ మఁక విననయ్యా .. ౨౦౪

ఆ. సత్యవాదియైన ♦ జనకుని దుర్బుద్ధి, చే నగౌరవంబు ♦ చెందునట్లు
పలుకకుండవయ్య ! ♦ యెలమి నెవ్వని కతఁ, డిచ్చునతనిఁబతిఁగ ♦ నెంతుమేము.

క. జనకుఁడు కన్యాదానంబును జేయుట ధర్మమట్లు ♦ తండెవనికి నని
మ్మునొసంగునొ యవ్వరుని నెగనుఁగొన నెమ్మనములందుఁ ♦ గాంక్షింతుము సూ.

తే. తండ్రియే తేఁడు పరదైవ ♦ తంబు మాకుఁ
గాన నతఁడెవ్వనికి మమ్ముఁ ♦ గాంక్ష నొసఁగు
నతఁడె మాకగు భర్తయం ♦ చనిన వాయు
వతిసమర్థుఁడు గాన న ♦ త్యాగ్రహమున. ౨౨౪ 917

సీ. వారలయనయువ ♦ వారంబులం జొచ్చి గుజ్జురూపంబులఁ ♦ గూడునట్లు
గాఁ జేసె; (నప్పుడా ♦ కాంతలరత్నిమాత్రాంగముల్ గలిగి గ ♦ ర్వాతిరేక
మునుమానియతిభయం ♦ బునఁగుంది) పవమానకృతనామనత తమ ♦ కెంతొయా
నింపఁగాఁ గుశనాభు ♦ నిలుసేరి కన్నీరు కాలువలై పాఱఁ ♦ గాఁ దపించి [త్రి

తే. సిగ్గుఁ దత్తఱపాటును ♦ జెంది భూమిఁ
బడిరి కుశనాభుఁడెంతయు ♦ భాసమాన
♦ తనువులం బొల్చు తనముద్దు ♦ తనయలిట్లు
భంగముం గాంచి దీనత ♦ వచ్చుటఁ గని. ౨౫ 918

క. తనమనము త్తలపాటును, గని సంచలతం గనంగఁ ♦ గన్యకలారా !
కనఁ జోద్య మిద్దియేమొకొ, యనుమానము వీడి తెల్ప ♦ నగు నాకెల్లన్. ౨౫౪

క. అవమానపఱచె ధర్మము, నెవఁడివ్విధి వామనత్వ ♦ మేర్పడఁ జేసెన్
అవమతి గుంపుగ నొకమాట పచింపక యూరకుండు ♦ టకు గతమేమో. ౨౬

తే. అనుచుఁ గుశనాభభూపాలుఁ ♦ డాత్మజలను
గాంచి పరితాపమునఁ బల్కి ♦ కన్యలేమి
చెప్పుదురొ దానివిను వేడ్క ♦ చేత నుండె
మనసు నిలుకడ నొందిన ♦ మాడ్కినంత. ౨౬౪ 921

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

33 - వ సర్గము.

బ్రహ్మదత్తుని చరిత్రము.

క. మతిమంతుఁడు కుశనాభ, క్షితినాథుఁడు ప్రేమమీఱఁ ♦ జెప్పిన వాక్య
ప్రతతిన్ విని స్వశిరంబుల, నతనిపదంబులకు మ్రొక్కి ♦ యతిభక్తిమెయిన్. ౧

క. పలికిరి నూఱ్వురు కన్యక, లిలాధినాయకునితోడ ♦ నిట్లని తండ్రీ !
కలఁడుగదా సర్వాత్మకుఁ, డలఘుబలుండనిలుఁడతఁడె ♦ యవమానించెన్. ౧౪

క. వినుమది యెవ్విధమన్నన్, గనఁడు బలవంతపఱుపఁ♦గా ధర్మముగా
దను దాని, నదియు మంగళ, మనియును బలవంతుఁడౌట ♦ నాతఁడు తండ్రీ !.

ఆ. అట్టి యశుభమార్గ♦మందుఁ దా నిరతుఁడై
ధర్మమును రవంతఁ ♦ దలఁపఁ డయ్యె
నతనితోడ నంటి ♦ యప్పుడు తండ్రి మా
కున్నవాఁడు; జనకు ♦ నుజ్జగించి. ౨౪ 925

క. పతిఁ గోరెడునట్టి స్వతంత్రతఁ బూనఁగ లేదు మేము ♦ తండ్రిఁ గని సదా
గతి! నీవె వేఁడికొమ్మా, యతఁ డొసఁగిన మము గ్రహింప♦నర్హతగలుగున్. 3

తే. నీకుఁ బవనా ! శుభంబగుఁ♦గాక యనుచుఁ
బలుకు మామాటలను విన♦కలఘుపాప
మనుసరింపఁగ నమ్మెల్ల ♦ నాతఁడిట్లు
నవనతిం బొందఁ జేసెనో♦యయ్య ! యనిన. ౪ 927

క. గురుపౌరుషమున నొప్పియు, ధరణీపాలకుఁడు పరమ♦ధార్మికుఁ డగుటన్
దరుణులవాక్యములన్ విని, మరుత్తుపై నలుగకనియె ♦ మహిళలతోడన్. ౫

క. ఓరుపుఁగలవారలు తమ, కేరైనను గీడుసేసి♦రేని ప్రతికృతిన్
వారికిఁ జేయక యెంతయు, నోరుపు నొందుటయె యప్పు♦డొప్పుం జుండీ. ౫౪

ఉ. కావున మీరలిత్తఱిని ♦ గార్యము గొప్పగఁ జేసినారలో
పావనచిత్తలార ! యొక♦భంగిన నందఱుఁగూడి వంశముం
గావఁగఁ జేయఁగాఁదగిన♦కార్యమొనర్చితిరంతె చాలు నో
ర్పే పరభూషణంబుగద ♦ యెంచఁగ స్త్రీలకుఁ బూరుషాళికిన్. ౬౪ 930

క. క్షమ చూపుటయే కష్టము, సుమహిత రూపాత్తవిభవ♦శోభితులగు న
య్యమరులు తపొనరించిన, సమయంబునఁ గష్టతరము ♦ క్షమనుం బొందన్.

ఆ. అంతకంటె మీర♦లందఱు నొకరీతి
క్షమను జూపుటధిక♦కష్టమగును
యజ్ఞ, దాన, సత్య, ♦ యశముల, ధర్మంబు
వలనఁగలుగు ఫలము ♦ గలుగు క్షమను. ౭౪ 932

సీ. కానఁ బుత్రికలార ! ♦ క్షమయె యశస్సత్య, యజ్ఞదానంబుల♦ట్లమలధర్మ
మునగు; నోరుపుగల్గు♦టనె చరాచరజగంబును భూమిపైనుండు ♦ ననివచించి
యమరవిక్రముఁడైన ♦ యకుశనాభుండు కొమరితల నీవిడఁ♦గొలిపి యంతఁ
గార్యమాలోచింపఁ ♦ గడుఁ గుశలుండౌటచేతఁ గన్యాదాన♦మే తెఱఁగునఁ

తే. జేయఁదగు సత్కాలంబును ♦ బ్రాయము మొద
లైన గుణములుఁగల్గిన ♦ వానికెవని
కీయఁదగు వీరినంచని♦యెంచి మంత్రి
వరులతోఁగూడి యోజించెఁ ♦ బ్రజ్ఞమెఱయ. ౯ 933

సీ. ఏ దేశమునయందు ♦ నేకాలమున వీరి నీయంగఁ దగునంచు ♦ నెన్నికమదిఁ
బుట్టఁగా మంత్రిస♦మూహమ్ముతోఁగూడి కార్యమాలోచించు ♦ కాలమందు
నూర్ధ్వరేతస్కుఁడై ♦ యురుతరమంగళాచారుఁడై చూళియన్ ♦ పేరఁబరఁగు
మునివర్యుఁ డొక్కఁడు ♦ మోదంబునన్ వేద, సమ్మతతపము ని♦ష్ఠ నొనరించు

తే. చుండె నక్కాలమునయందు ♦ నూర్మిళయను
దానికూఁతురు సోమద♦మానవీయ
చరితగంధర్వవనిత య♦చ్చటికి నేగి
యతనిసేవించె రామ! నీ♦కగు శుభంబు. ౧౦ 934

క. మునిపతికి మ్రొక్కి ధర్మం,బున నిరతింగల్గు నాతి♦మునియాశ్రమమం
దెనివాసము చేసి మహా, వినయమునన్ గొల్చుచుండె ♦ వేడుకమీఱన్. ౧౧

క. కొలఁది దినంబుల కమ్ముని, కలరెన్ సంతుష్టి దేవ♦తాంగనయెడ నా
యెలనాగ చేయు సేవా, ఫలమగు కాలంబు రాఁగఁ ♦ బ్రమదము మీఱన్.

క. సురకన్యం గని సేవా, నిరతికి సంతుష్టి గలిగె ♦ నీకు శుభంబౌఁ
దరుణీ! నీకుం బ్రియముగ, జరపందగు కార్యమెద్ది ♦ చయ్యనఁ జెపుమా. ౧౩

క. కోరినకోరికఁ దీర్చెద, నారీమణి! యనిన మాని♦నాథుని మదిలోఁ
గూరిమిగలిగెఁ గదాయని, చారుగళస్వనము తనరు♦చానయెఱింగెన్. ౧౪

క. మాటలనేర్పునఁ దనరెడు, బోటి! యిదే సమయమనుచుఁ♦బొంగి వచించెన్
మాటలయందసదృశమగు, పాటవమున నలరు మాని♦పాలకుతోడన్. ౧౫

తే. బ్రహ్మవర్చస్సుచే నెల్ల♦వారి మించి, బ్రహ్మతుల్యుఁడవై తపో♦రాశివగుచుఁ
దనరుచుండుదు ధార్మికో♦త్తమ మహాత్మ!, యట్టి నీవీగదే నాకు♦నాత్మజన్మ.

క. తనయుండు బ్రహ్మశక్తిని, గనువాఁడుగ నుండవలయు ♦ క్ష్మాసురమానీ!
విను భర్తలేని నన్నుం, గని యెంచకుమయ్య! విధవఁ♦గా నీమదిలోన్. ౧౭

తే. నీకు శుభమగు మునివర్య! ♦ నాకునింత
దనుకఁ బురుషుండు లేఁడిపు♦డును దలంప
భార్యగానేరికైన నే♦బ్రహ్మచారి
ణిగనె యుండుదు నిష్ఠచేఁ ♦ దగి మహాత్మ!. ౧౮ 942

క. మునివర! శరణుం జొచ్చితిఁ, గనుకఁ దపశ్శక్తి నాకుఁ ♦ గరుణింపు మిఁకం
దనయునన్ బ్రహ్మర్షియుఁ, దనయుఁ బ్రసన్నుఁడయియిచ్చెఁ♦దనమానసజున్.

ఆ. బ్రహ్మదత్తుఁ డనఁగఁ ♦ బరఁగెఁ జూళికుమారుఁ
డస్మ రాజకులజ ♦ యాట నాతఁ
డట్టివాఁడె యయ్యె ♦ నటఁ గుశనాభుండు
దనయులను నొసంగఁ ♦ దలఁచునపుడు. ౧౮ 944

సీ. సోమదాంబకు నాత్మ♦జుండగు నాబ్రహ్మదత్తుండు స్వర్గప♦ త్తనమునందు
నతిశయిల్లు విభూతి ♦ నలరు నింద్రునిఁబోలి కాంపిల్యపురమునఁ ♦ గడుసమృద్ధి
నివసించియుండె సు♦నీతిచే మించు నాకుశనాభ భూపాల♦కుండు బ్రహ్మ
దత్తునికిం దన♦తనయల నూర్వుర నియ్యఁదలంచి యా♦నృపవరేణ్యుఁ

తే. బిలువఁగాఁ బంచి నెమ్మది ♦ ప్రియమునొందఁ
దనదు తేజంబు దీపింప ♦ ధర్మబుద్ధి
నొసఁగె శక్రసమానుఁడా ♦ యుర్విభుఁడు
వారిఁ బెండ్లాడె గ్రమము త♦ప్పక ముదమున. ౨౨ 945

చ. తమకరముల్ మహీవిభుఁడు ♦ తాఁకినయంతనె వారు కుబ్జభా
వమును ద్యజించి తాపమును ♦ బాసి యొసంగడు కాంతియుక్తిమై
నమలత గానుపింపఁ జెలు♦వాతిరి వాయువిముక్తలైన యా
ప్రమదలఁ గాంచి తండ్రి గుణ♦వర్ష్యని నాధునిఁ బొందిరంచెదన్. ౨౩ 946

మ. పరమామోదము నొంది యెంతయును సం♦భావించి జామాతనున్
దరుణీసంఘముతోడ ఋత్విజులతో ♦ దాఁబంపెఁ గాంపిల్యమున్
పురికిన్ సోమద యంత సంతసమును♦ప్పొంగంగఁ గోడండ్ర నా
దరమొప్పం దగు భంగిఁ గాంచెఁ దనయున్ ♦ దాత్పర్యమేపారఁగన్. ౨౪

క. అనుపమపదారలం దోడ్కొని వచ్చుటఁ జూచి యంతఁ ♦ గోరికఁ గాంచెన్
వినుతించెం గుశనాభుని, వినుమో రఘువర్య ! యవలి♦వృత్తాంతంబున్. ౨౫

ముప్పదిమూడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

విశ్వామిత్ర కౌశికీనదుల వృత్తాంతము.

క. అల బ్రహ్మదత్తుఁ డిటుపెం,డిలియై తనపురికినేగ ♦ నెలఁతలతోడన్
గులమును నిలుపఁగఁ గొడుకులు,గలుగుటకై యిష్టిఁ జేయఁ♦గడఁగెన్ విధిగన్.

క. తనయవిహీనుం డగుట గు,శనాభుఁ డక్కాలమంత దీర్పఁ♦జాలెడు, నొకయి
ష్టిని జేయుచుండ బ్రహ్మసుఁ,దనయుఁడు దారుఁడగు కుశుఁడు♦తనయునకనియెన్.

మ. తనయా ! ధార్మికుఁడౌ తనూభవుఁడు తా♦తంబొలువాఁడుద్భవిం
చును నీకాతఁడు గాధినామమున మిం♦చుంజుమ్ము తత్ప్రీతిచే

ఘనమై శాశ్వతమైనకీర్తియలరుం ♦ గాకంచు బోధించి తాఁ
జనియెన్ శాశ్వతధాతృలోకమున కం♦చద్వ్యోమమార్గంబునన్. ౮ 951

క. మతిమంతుఁడు కుశనాభ,క్షితివిభుఁడు ఘృతాచియందు ♦ స్థిరధర్మగుణ
ప్రతతియగు గాధినామక, సుతునంతటఁగాంచె నతఁడె♦సూ ననుఁగనియెన్. ౯

తే. వఱలె ధర్మాత్ముఁడై గాధి♦వసుమతిపతి, కుశునికులజుండనౌటఁ గా♦కుత్స్థనేను
గౌశికుఁడనైతిఁ జాల వి♦ఖ్యాతిఁగన్న, సత్యవతి యక్కయగునాకు♦సరసధిషణ.

సీ. ఆమె ఋచీకుఁడన్ ♦ ఖ్యాతిఁజెందిన మునిఁ బెండ్లాడిపతికెద్ది ♦ ప్రియమొ దాని
నాచరించుచును దే♦హంబుతోఁగూడ స్వర్గమునొందె నంతమా♦త్రంబె కాదు
వినుము కౌశికి యను♦పేర మహానదియై పూజ్యచారిత్ర♦యై వెలుంగు
నట్లుండ నేలన ♦ నైహికాముష్మికములు గల్గుటకు శ్లాఘ్య♦మును బవిత్ర

తే. జలముగల రమ్యనదియయి ♦ యలహిమాద్రి
నాశ్రయించె స్వర్గమునుండి ♦ యవతరించి
యామెపెద్దక్కగావున ♦ నామెయందు
గలుగు నెయ్యంబువలననే ♦ నెలమి మీఱ. ౯½ 954

క. హిమవత్పార్శ్వంబున సౌ,ఖ్యముగా నివసించుచుందుఁ; ♦ గౌశికియును నా
హిమవత్పార్శ్వంబున నే, సుమహితగతిఁ దనరుచుందుఁ ♦ జుమ్ము రఘువరా !.

చ. ఋతమున ధర్మమందుఁ దగి ♦ యెంతయుఁ బావనరూపయై పతి
వ్రతయయి యొప్పుమీఱుచు స్ర♦వంతులలోపల మేటియౌచు సం
స్తుతిగను సద్ది నేనును గ్ర♦తుక్రియఁజేయఁగ దానిమాని యీ
క్షితికరుదెంచి యిందుఁ గృత♦కృత్యుఁడనైతిని జుమ్ము రాఘవా !. ౧౧½ 956

తే. నీదుతేజంబునంజేసి ♦ నేను బూని
నట్టి యజ్ఞము నెఱవేఱె ♦ నయ్య ! రామ !
యిదియె నాదగునుత్పత్తి ♦ యిదియె యస్మ
దన్వయోత్పత్తి, చరితమ♦హార్యతేజ !. ౧౨½ 957

క. అప్పటి నీప్రశ్నమునకుఁ, జెప్పితి నీదేశవిభవ ♦ సిద్ధుల రామా !
యిప్పటిగాథల నీకేఁ, జెప్పుటచే రాత్రిక్రాంత ♦ చెల్లెను సుమ్మీ !. ౧౩½ 958

క. నిదురింపుమింక నీక,భ్యుదయంబులు గల్గుఁగాత ♦ మోకాకుత్స్థా !
నిదురను మానిన, గతి సా,గదు పక్షులు తిరుగకునికిఁ ♦ గదలవు ద్రుమముల్.

చ. పులుఁగు లరణ్యజంతువులు ♦ భూరుహభాగములందు నిద్రతో
మొలఁగెడు నన్నిదిక్కులను ♦ మిక్కిలి చీఁకటు లావరించెడున్
మెలమెల సంజయేగె నదె ♦ మింటఁ దురంగశాఖంబులైన తా
రలుమవులొప్పఁ జూడఁబడె ♦ రాజిలు నేత్రము లొప్పునట్లుగన్. ౧౫ 960

క. చలివెలుఁగులు గల శశి తమ,ములఁ జెందుచుఁ బ్రాణిచిత్త♦ముల కాత్మకరం
బుల నుల్లాసముఁ గూర్చుచు, నలరుచు నుదయించెఁ దూర్పు♦నందురఘువరా!

తే. నిశఁ జరించెడు ఘూకాది♦నీచజములు
తిరుగుచున్నవి యిటునటు ♦ తీక్ష్ణరూపు
లగుచు మాంసాశనులు నగు ♦ యక్షరాక్ష
సులగణము సంచరించెడి ♦ నలుదెసలను. ౧౮ 962

చ. ఉరుతరనైజతేజమున ♦ నొప్పుమహామునియిట్లుపల్కి, ని
ద్దురఁ గన నూరకుండె మునిధూర్జటులందఱు మేలుమేలటం
చరుదుగ సన్నుతించి కుశి♦కాన్వయ మీయది గొప్పదాచు ధ
ర్మరతిఁ జెలంగుచుండుఁ గుశ♦రాజకులోద్భవులందఱుత్తముల్. ౧౯ 963

మ. చతురాస్యం బురుడించువారు లసద♦చ్ఛఖ్యాతిఁగన్నట్టి నీ
వు తగన్ గాధిసుతా! మహాత్ముఁడవు త♦ద్భూపాలసంఘంబులో
క్షితి నీవంశముఁ జక్కఁగా వెలుఁగఁగాఁ ♦ జేయున్ సరిద్వర్యయం
చతిసంతోషమునన్ నుతింప నతఁడు♦ద్యన్మోదమగ్నాత్ముఁడై. ౨౧ 965

తే. అస్తమించిన సూర్యుని♦యట్లు నిద్రఁ,బొందె లక్ష్మణుతోడ రా♦ముండు నిదుర
వలన నించుక విస్మయ♦మొలయ మౌని,దివిజవద్యునిఁ బొగడి ని♦ద్రించెనంత.

ముప్పదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

35 - వ సర్గము.

గంగాపార్వతుల జన్మవృత్తాంతము.

సీ. ఆనదీతీరంబు♦నందు మౌనులఁగూడి రాత్రిశేషమును ని♦ద్రాభరమున
గడిపి గాధేయుండు ♦ క్రన్నన మేల్కని తెలతెలవాఱుట ♦ తెలిసి రామ
చంద్ర! రాత్రిగతించె ♦ జరగుచున్నది తొలుసంధ్య, లేలెమ్మిఁక ♦ సత్వరముగ
నీకు శుభంబగుఁ ♦ గాక ప్రయాణంబు సేయఁబూనుమనుటన్నఁ ♦ జిన్నిసోద
రునితోడ లేచిప్రా♦ద్దునఁ జేయఁ దగినట్టి కార్యంబులం దీర్చి ♦ గమనమునకు

తే. సమ్మతించి మునీంద్రుతో ♦ ఱ్ఱానురేంద్ర!
పావనజలంబు గల్గు నీ♦భవ్యనదియు
నల్పజలమును బులినత♦లాభిరామ
మును నగుచు నొప్పుచున్నది ♦ కనహితముగ. ౩ 966

క. ప్లవసాహాయ్యములేకయె, స్రవంతి దీనిందరింపఁ ♦ జాలుదుమిపుడె
ట్టివిధమున నిందు దాఁటం,గవచ్చునో తెల్పుమన్నఁ ♦ గౌశికుఁడు తనిన్. ౪

క. ఈదారి దాఁటవలెనని, యేఁ దలఁచితి మున్నె మదిని ♦ నీపథముననే
పోదురు మహర్షులనఁగా, నాదారిననే ప్రయాణమయి ♦ యందఱొగిన్. ౫

చ. చనుచు వనౌఘమున్ గనుచుఁ ♦ జయ్యన దూరము వోయిపోయి యా
దినమున నర్ధమేగఁగ, న♦దీవర నాఁ బృథుకీర్తిఁ గాంచి స
న్మునిగణసేవితాంగియయి ♦ పొల్చినగంగను జూచి రద్దిపా
వనజలమొప్ప హంసము♦ఖవారి పతత్త్రియుతిన్ వెలుంగుచున్. ౬౹ 969

క. కనుఁగొనఁగాఁ దగునాగం,గను గాంచి మునీంద్రగణము ♦ క్ష్మాపతిసుతులున్
మనములఁ బొంగెడు మోదం, బున నాతీరమున విడియఁ♦బోలునటంచున్.

ఆ. నిశ్చయంబుసేసి ♦ నిల్చి యవ్వల జల,కంబులాడి వారు ♦ క్రమము దప్ప
కుండఁబితరులకును♦నొగి ఋషులకుఁ దర్ప,ణమునొనర్చి వేల్చి♦రి ముద మొప్ప.

ఆ. యజ్ఞశిష్టమగుట ♦ నమృతతుల్యంబగు, నాహవిస్సు మెక్కి ♦ యతిముదంబు
పొదలునట్టి చిత్త♦ముల నిర్మలంబగు, గంగ యొడ్డుఁ జేరి ♦ కలిసి వారు. ౧౦

సీ. ఆగాధితనయు మ♦హాత్ముని గొల్చుచుఁ గూరుచుండిరి చుట్టు ♦ కుతుకమలర
నంత నప్పుడు రాముఁ ♦ డాకౌశికునితోడఁ బలికె నీగంగ త్రి♦పథములందుఁ
బ్రవహించినట్టి య♦వ్వార్తను వినుపింపు మద్ది ముజ్జగముల ♦ నావరించి
నదనదీపతి యగు ♦ నుదధి నెవ్విధిఁ జెందె వినఁగోరువాఁడ నే♦ననిన నతని

తే. ప్రశ్నమాత్మను బురికొల్ప ♦ బ్రహ్మమౌని
దానియుత్పత్తివృద్ధులఁ ♦ బూనిచెప్పఁ
దలఁచి యిట్లను గైరిక♦ధాతునిలయుఁ
డైన తుహినమహీధ్ర నా♦యకుఁడు తనరు. ౧౩౹ 973

చ. అతనికి లోకమందెచట♦నైనను జక్కఁదనంబునందుఁ దు
ల్యతగలదంచుఁ జెప్పఁదగ♦నట్టికుమారికలిద్వరైరి మే
రుతనయయా మనోరమ సు♦రూప సుమధ్యమ యైనతన్వి యా
క్షితిధరవర్యపత్నియయి ♦ చెల్వమరం, గనె, గూఁతులం దమిన్. ౧౫ 974

చ. ఇరువుర యందు శైవలిని ♦ యీమెయె పెద్దది యీమె చెల్లలై
పరఁగు నుమాఖ్యయే; త్రిపథ♦వాహినియై తగునట్టి గంగని
మ్మరుదుగ దేవకార్యమును ♦ సార్థకమై తనరంగఁ జేయ భూ
ధర యనిదేవతల్ పలుక ♦ ధర్మమటంచు హిమాద్రి, ప్రీతితోన్. ౧౬౹ 975

ఆ. ఇచ్ఛవచ్చినట్టు ♦ లెందేని ప్రవహింపఁ, జాలి లోకములకు ♦ మేలిపావ
నత్వమొసఁగు గంగ ♦ నైజపుత్రికనిచ్చె, ముజ్జగములకు హిత♦మును దలంచి.

క. సురలు త్రిలోకహితంబును, నిరతము గోరుదురు గాన ♦ నింగికి హిమవ
ద్వరకన్యక గంగను స,త్వరగతిఁ గొని చనిరి పండెఁ ♦ దమ పనియనుచున్.

సీ. తుహినభూధరుని కూఁ♦తులలోన రెండవదగు నుమ యుగ్రమౌ♦నట్టి వ్రతముఁ
గొని తీవ్రతపమె యా♦ధనమని భావించి పరశివుంగోరి త♦పంబు సలిపె
లోకనమస్కృత♦యా కూఁతు నుమను సమానరూపుండయి ♦ మాన్యుఁడైన

శంకరునకు నిచ్చె ♦ శైలపత్యుండిట్లు గంగానదియు నుమా♦కాంతయునిల
తే. సర్వజనపూజనీయులు ♦ చారుగమన !
వత్స! ముమ్మార్గములను బో♦వంగఁ జాలు
గంగ యెటు తో ల్తపాఱెనో ♦ గగనమందు
నావిషయమును దెల్పితి ♦ నవలవినుము. ౨౩ 978
ఆ. దూరితాఘ యగుచుఁ ♦ దోయప్రవాహసం
పూర్ణయగుచు నలరు ♦ భూధరేంద్ర
తనయగంగ, దేవ♦తానదియయి దేవ
లోకమునకుఁ దానె ♦ ప్రాఁకె రామ !. ౨౪ 979

ముప్పదిమూడవ సర్గము సంపూర్ణము.

౩౬-వ సర్గము.

పార్వతీ వృత్తాంతము.

చ. అనియతఁడిట్లు చెప్పుటయు ♦ నారఘుపుంగవు లిద్వరాకథల్
విని ముదమంది యిట్లనిరి ♦ వేడుక మీఱఁగ మౌనివర్య! గో
త్రనృపతి పెద్దకూఁతురయి ♦ రంజిలు శైవలినీచరిత్రముల్
వినుతము ధర్మయుక్తమును ♦ వింటిమి మీ రిసుమంతచెప్పఁగన్. ౧౫ 980
చ. సకలమెఱుంగువాఁడవు వి♦శాలతరంగిణి దైన గాధనుం
బ్రకటముగాఁగ భూస్థలిని ♦ స్వర్గమునందగు దానినెల్ల గా
ధిక ! యెఱిఁగింపుమా కడుఁ బ్ర♦సిద్ధినిగాంచిన శైలరాజక
న్యక త్రిపథంబులం జనియె♦నంటిరి దానికి హేతువెద్దియో. ౩౫ 981
క. సరిదుత్తమ గంగ యదే, కరణిం ద్రిపథగ యటన్న ♦ ఖ్యాతింగనియెన్
అరుదగు కృత్యము లెయ్యవి, జరపి నదీవర్య యనెడు ♦ సత్కీర్తిఁగనెన్. ౪
క. అని యడిగిన రాకొమరులఁ, గనుచుఁ దపోధనుఁడు, గంగ♦గాథను మీకే
వినిపించెద నంతయునని, మునిమధ్యస్థలి వసించి ♦ ముదమునఁ బల్కెన్. ౫
సీ. కాకుత్స్థ! మును నీల♦కంఠుండు పార్వతిఁ బెండ్లియాడి తపస్సు♦పెంపుఁగల్గు
వాఁడయ్యు మన్మథ♦బాణాగ్నులఁ దపించిపార్వతిఁ గని మోహ♦పరవశుఁ డయి
కామకేళింగూడఁ ♦ గా నమకట్టు నందమరవర్షసహస్ర♦మట్లు గడచెఁ
గాని కుమారుఁడా♦కాంతయందతనికిఁ గలుఁగఁడయ్యెను సుర♦గణము బ్రహ్మ
తే. మొదలుగా నీసుదంతకుఁ ♦ బుట్టు భూత
మును సహింపఁగ నెవ్వఁడ♦గును సమర్థుఁ
డని భయంబునుబొంది య♦య్యమరనాథు
కడకె చని సాగిమ్రొక్కి య♦ప్పుడిటులనిరి. ౬౫ 981

ఉ. నీవు జగద్ధితంబు మది ♦ నిల్పి తదాచరణాదరుండవై
దేవవరుండవై తగుదు ♦ దేవతలిప్పుడు నీమహాంఘ్రిరా
జీవములాశ్రయించిరిదె ♦ చెల్వమరం గరుణింపవే మహా
దేవ! భవత్సుతేజమున ♦ దివ్యసుతుండుదయింప నాతనిన్. ౯॥ 985

క. ధరియింపలేవు లోకము, లరయుము తద్విధము మదిని ♦ నామ్నాయోక్తం
బురుశాంతమునౌ యోగము, గిరిజాయుక్తముగఁ జేసి ♦ కీర్తింగనుమా. ౧౦॥

తే. మూఁడులోకమ్ములకు హిత♦మ్ము నొనరించు
పనికిఁ దేజోమయంబగు ♦ తనువునందె
నీదు రేతస్సును ధరింపు ♦ (నిఖిలలోక
ములను గావుము తన్నాశ♦ము హితమగునె.) ౧౧ 987

చ. అనియిటులాడుచున్న దివి♦జావళివాక్యము లాలకించి లో
కనిచయశాసకుండు శితి♦కంఠుఁడు దేవతలార! యట్లయా
ననిమఱియున్ వచించె నిఁక ♦ నట్టులె దీనిధరించువాఁడ నా
తనువున శైలరాట్సుతయుఁ ♦ దాల్చును శోణితమాత్మయందునన్. ౧౨॥ 988

క. సురలును లోకంబులు సు,స్థిరసౌఖ్యము నొందుఁ గాక ♦ చెప్పెద వినుఁడీ
సురలార! మునుపె జాఱిన, వరమామక తేజమును నె♦వండు ధరించున్. ౧౩॥

ఆ. అద్ది నిరుపమాన ♦ మగుట స్వస్థానమ్ము, నుండి జాఱియుంట ♦ బెండువడక
తాల్పఁ జాలువానిఁ ♦ దలఁపోసి చెప్పుఁడీ,యనిన శివునితోడ♦నమరులనిరి.౧౪॥

క. చలనము నొందిన తేజము, నిల యిది తాల్చునన శంభుఁ ♦ డిల విడువఁగ, న
య్యలఘుతమ తేజమప్పుడ, కలయన్ వ్యాపించె నగిరి♦కాననభూమిన్. ౧౫

సీ. ఇట్లు భూభాగంబు ♦ నెల్లను లోఁగొను నావీర్యమును జూచి ♦ యమరులెల్ల
భయఁపడి తమవలెఁ♦భయమునొందినయగ్నిఁగని భీతియేలాకో♦గంధవహునిఁ
గలిసి ప్రవేశింపు ♦ మలరెడు శివవీర్యమున ననఁజొచ్చి దా♦ని, ననలుండు
వ్యాపించెనందున ♦ వాయువుతోఁగూడ నది శ్వేతపర్వత ♦ మప్పుడయ్యెఁ

తే. గాలపరిపాకవశమునఁ ♦ గమ్రశరవ
ణముగ నదిమాఱె సూర్యాగ్ని♦సమముగాఁగ
వెలిఁగె నయ్యది యద్దాని♦వలనఁ గలిగె
నగ్నిజుఁడు కార్తికేయుండు ♦ నైనసుతుఁడు. ౧౬॥ 992

చ. అతఁడురు తేజుఁడై వెలసె ♦ నంతట మానులఁగూడి దేవతా
ప్రతతివ్యవాయముం జెఱుచు ♦ పద్ధతిఁబూనిన దానఁ గోపమూ
శితిగళశైలజాతలను ♦ జెందెనో? యెమొకో? యంచు వారియా
దృతిఁ గనఁ గోర్కి నర్చనల ♦ నెంతయుఁ దన్పెను సంతసంబునన్. ౧౭॥ 993

క. తదనంతర మాపార్వతి, త్రిదశులఁ గని యిట్లు పల్కెఁ ♦ (బ్రియసంగమభం

గపకృత్యము చేసితిరి గ,ద దానికిం బ్రతిఫలంబు ♦ తప్పక గలుగుఁ౯. ౨౦ 994
ఆ. దాని ననుభవింపఁ♦దగు మీకునని భాస్క, రాభ గ్గొన గిరిజ♦యపుడె జలముఁ
గొని) సకోపచిత్త♦మును రక్తనయనంబు,లమర శాపమిచ్చె♦నమరుల కిటు. ౨౧ 995
చ. తనయునిఁ గాంచఁగోరి ప్రమ♦దంబున భర్తను గూడు వేళ న
ప్పునికి విఘాతముం గలుగు♦పద్ధతిఁ బూనితి రట్టులౌట నిం
కను బడయంగ నేరరు స్వ♦కాంతలయందుఁ దనూజుల౯ భవ
ద్వనితలు నేఁటినుండియును ♦ వంధ్యలె యౌదురు నిశ్చయంబుగ౯. ౨౨ 996
క. అని సురులకు శాపంబిడి, తనశాపమహాగ్ని బాధ ♦ ధరణికిఁ గల్గిం
పను దలఁచి యోసి ధరణీ!, విను నీవిఁక నానారూపి ♦ వివిధవిధముల౯. ౨౩ 997
తే. చూడఁబడుదువు పెక్కు రా♦జులకు భార్య
వగుదు, వో దుష్టబుద్ధి! నా♦కాత్మజుండు
గలుగుటకు నోర్వవైతివి ♦ గాన నాదు
శాపమున నీదుప్రకృతి చం♦చలతనొందు. ౨౪ 998
క. తనయజనితసంతసమును, గనకుందువుగాక నీవిఁ♦క౯ భూదేవీ!
యని శపియించెను; శాపం, బును గని సగ్గొంది, రావి♦బుధు;లట మీఁద౯. ౨౫ 999
చ. హరుఁడు గిరీంద్రపుత్రి యిడి♦నట్టి మహోత్తరశాపపావకు౯
మరలుపరాని నాదివిజ♦మండల మార్తినపించుచుండ నె
వ్వరునను జూడరామిఁ దన♦స్వాంతమునం దలపోసిపోయె న
వ్వరుణుని యాధిపత్యమున ♦ వర్ధిలు దిక్కున కాత్మదేవితో౯. ౨౬ 1000
క. చనిచని హిమవత్పార్శ్వం,బున నుత్తరమందు దాని ♦ మూర్ధంబున దే
వినిఁగూడి తపమొనర్పం,గను సంకల్పించె నీల♦కంఠుఁడు వత్సా!. ౨౭ 1001
తే. రామ! విస్తరముగ గిరి♦రాజపుత్రి
చరితమును జెప్పినాఁడ ల♦క్ష్మణుఁడు నీవు
గంగమహిమము, స్కందుండు ♦ గలుగుటయును
దెలుపువాఁడ వినందగు ♦ నెలమి దీని. ౨౮ 1002

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

౩౭-వ సర్గము.

కుమారస్వామి జననము.

సీ. తొల్లి మహేశ్వరుం ♦ డుల్లమేకాగ్రముగాఁ దనరారంగఁ ♦ గడుఁదపమ్ము
సేయుచుండఁగ సురల్ ♦ క్షితిసురమానులు సేనాపతిని గోరి ♦ సృష్టికర్త
కడకేగి వీతిహో♦త్రుఁడు శక్రుఁడాదిగాఁగలుగు దేవతల్లె ♦ గాఢభక్తి
భగవంతుఁడైన యా♦బ్రహ్మకుఁ బ్రణమిల్లి మును మాకు సేనాప♦తినిని మీర

తే. లోనఁగి యుంటిరి గాదె [యా♦యుగ్రశత్రు
సూదనుండగునట్టి త్రి♦శూలి యిప్పు
డట్టికృత్యంబునన్ నిల్పఁ♦డయ్యెఁ దండ్రి
యగు నతండిప్డు తుహినాచ♦లాగ్రమందు]. ౨౫ 1003

చ. పెనుతపమూని పార్వతిని ♦ బ్రేయసిఁ గూడియె దానిసల్పుచున్
మనమున దేవకార్యమును ♦ మంతనమైనను జేయకున్నవాఁ
డన నిఁకఁజేయఁగాఁదగిన♦యట్టి జగద్ధితకృత్యమెద్ది? యో
వనజభవా! ఘటింపఁదగు♦వాఁడవు నీవెకదా మహాప్రభూ!. ౩౫ 1004

క. అంతయు నెఱిఁగినవాఁడవు, చింతించిన మాకు నీవె ♦ జీవమనుచు ని
శ్లింతయు నాడిన సురవా, క్సంతతి విని లోకకర్త ♦ సకలమెఱుఁగుటన్. ౪౫

చ. హరుఁడు మహోగ్రమా తపము ♦ నందినవాఁడు మరల్పరాదదే
పరుసను దత్ప్రియత్నమగు ♦ వట్టిది యంచుఁదలంచుచున్ మనో
హరతరవాక్యముల్ పలికి ♦ యయ్యమరావళి నూఱడించి యో
సురవరులార! శైలసుత♦సూనులఁ గాంచకయుండ మిమ్ములన్. ౫౫ 1006

క. శపియించెఁగాన నిఁక మీ,రు పఠంతులవలనఁ బ్రజను ♦ రూఢిగఁ గనలే
రు పతివ్రతయగు పార్వతి, శపథమమోఘమ్ము మీకు ♦ సంశయమేలా!. ౬ 1007

చ. ఋతము వచించినాఁడ గతి ♦ యేమిఁక నందురయే న్వచించెదన్
హుతవహుఁడీ మహామహిమ ♦ నొప్పెడు నభ్రసరిత్తునందు స
త్సుతుఁగను నాతఁడుద్ధతుల ♦ శూరులవైరులఁ ద్రుంప శక్తుఁడౌ
నతఁడగు దేవసైన్యపతి ♦ యాతని నగ్నితనూజుఁ బ్రేమచేన్. ౭ 1008

ఆ. శైలరాజతనయ ♦ సరిదుత్తమఖ్యాతి, నలరు గంగ గాంచు; ♦ నప్పవలని
ప్రీతిచేత నుమయు ♦ నాతనిఁ గైకొను,నలరుఁ డింక సంశ♦యంబు లేదు. ౮

క. చతురాస్యుం డిటు పల్కి-నఁ,గృతార్థులుగఁ దమ్ముఁ దలఁచి♦యెంతయు భక్తిన్
శతధృతికి మ్రొక్కి- పూజిం,చి తరలి గని రంత ధాతు♦చిత్రితశిఖరిన్. ౯ 1010

తే. అద్ది కైలాసమనుపేర ♦ నలరు నచట
హరుని తేజంబునందు మూ♦ర్త్యంతరమున
నున్న యగ్నినిఁ జూచి యో♦హుతవహా! త్రి
దశులకార్యంబు ఘటియింపఁ ♦ దగును నీకు. ౧౦ 1011

చ. విను మది యెట్టులన్న గురు♦వీర్యము గల్గినవాఁడవీవు కా
వునఁ, దుహినాద్రిజాతయయి ♦ యొప్పెడు నాకధునీలలామ యం
దున శివవీర్యమున్ విడువు ♦ తూర్ణముగా నని యాజ్ఞసేయ న
య్యనలుఁడు నట్లెయౌననుచు ♦ నాదృతి వారలఁబంపి యంతటన్. ౧౧౫ 1012

క. గంగకుఁ జని యతఁడిట్లనుఁ, బొంగారెడు చూలుఁ దాల్పు ♦ పొలఁతీ యిదియు

త్తుంగామోదదమా సుర,పుంగవులకు ననుచు నగ్ని♦పూన్కి వచించెన్. ౧౨
చ. అనలుని మాటలన్ విని, యొ♦యారము మీఱఁగ నొక్క లేమయై
తనరెడు గంగఁజూచి మహి♦తంబగు రూపవిలాసమెన్నికా
మనియత బద్ధచిత్తుఁడయి ♦ మానిత శంకరవీర్య మంత నా
య్యనఁ దన దేహభాగముల♦యందలరారెడు దాని నగ్నియున్. ౧౩ 1014
ఆ. విడిచి గంగఁబట్టి ♦ తడవు సేయక దాని, యవయవములయందు ♦ హరునివీర్య
మపుడు కొఱఁత లేక ♦వ్యాపించునట్లుగాఁ,దడిపె నద్దిచెలఁగెఁ♦దనువునిండ. ౧౪
సీ. దహను తేజము తన్ను ♦ దహియింప నతిదుఃఖితాత్మయై గంగయ♦య్యమరవరుల
కెల్లఁబురోహితుం ♦ డీప్యుండునగు నగ్నిఁ గనిపల్కె నీ తేజ♦మును ధరింపఁ
జాల నయ్యది వృద్ధి♦నేలాగునం గనుననిన హుతాశనుం♦డనియె నిదియె
హిమవదద్రీశ్వర ♦ మిద్దానిపాదంబునందె యీగర్భంబు ♦ సుందరాంగి
తే. యునుపుమన గంగ యమ్మాట ♦ విని యెసంగు
కాంతి నలరారుచున్నయా♦గర్భమచటఁ
దనదు నవయవములనుండి ♦ తడయక విడి
చెను, దరంగిణినుండి వ♦చ్చి ధరఁబొంది. ౧౫ 1016
చ. తనరెడు రుద్ర తేజమది ♦ తప్తహిరణ్యనిభంబునై లస
త్కనకము మేలివెండియును♦గా నలరారెను గృష్ణవర్ణమౌ
నినుమును రాగియున్ గలిగె ♦ నెంతయు నందలి తారయోగతన్
గనఁబడె సీసముం ద్రపువు♦గా నటఁ దన్మల మిట్టిఱంగునన్. ౧౯ 1017
ఆ. గంగనుండి వెడలు ♦ ఖండపరశువీర్య,మిలను వివిధధాతు♦వులుగఁ బరఁగె
నట్లుగర్భమునుప ♦ నా శ్వేతపర్వత, జనితమైన తెల్లు ♦ వనము మిగుల. ౨౦
క. దానివెలుంగున మెఱయుచుఁ, దానాపర్వతముతోడఁ ♦ దపనీయమయం
బై నెఱిఁ గన్పడియెన్ రఘు,భూనాథకులాబ్ధిచంద్ర! ♦ పూనిక వినుమా!. ౨౧
తే. నాటఁగోలె సువర్ణము♦నలసమాన
కాంతిఁ దగి జాతరూపమన్ ♦ ఖ్యాతిఁ బడసెఁ
బురుషశార్దూల! యావనం♦బునఁ గలతృణ
తరులతాగుల్మములు స్వర్ణ♦తంజెలంగె. ౨౨ 1020
ఆ. గంగ తెల్లునందు ♦ గర్భంబు విడిచిన, యంత శిశువు పుట్టె ♦ సమరవిభుఁడు
మొదలు గల్గు దేవ♦ముఖ్యులు కృత్తిక,లకుఁ గుమారునిచ్చి♦లలితభణితి. ౨౩
సీ. క్షీరప్రదానంబు ♦ సేసి యాతనిఁ బెంపుఁడని నియోగింప న♦య్యతివలెల్ల
మాకెల్లఁదనయుఁడౌఁ ♦ గాక యీతఁడటంచు నంచిసంకేతమ♦మరులతోడఁ
గావించుకొని యప్డు ♦ గల్గిన శిశువున కెలమిఁబాలొసఁగ మొ♦దలిడిరంతఁ
గార్తికేయుఁడటన్న ♦ ఖ్యాతిజగత్త్రయంబునఁ బొందు నీశిశు♦వనుచు నంది

తే. యంబు లేదనుచును బల్కి ♦ రమరులెల్ల
వారిపల్కులు విని యల్ల ♦ వనిత లగ్ని
భంగి గురుకాంతి నొప్పి గ♦ర్భజలమందు
మగ్నుఁడై యున్న ముద్దుకు♦మారుఁ గాంచి. ౨౩. 1022
క. ముదమున గర్భస్రవమెల్లఁ దొలంగెడునట్లుగా జ♦లకమార్చిరి యా
త్రిదశులు స్కందుండనుపే, రొదవును వీనికినటంచు♦నొయ్యనఁబల్కన్. ౨౩౼
తే. స్కందుఁడను ఖ్యాతినింగాంచెఁ ♦ గార్తికేయుఁ
డపుడు గర్భస్రవమునుండి ♦ యవనిఁబడిన
కారణంబున, నంతన♦క్కాంతలెలమి
స్నానకృత్యంబు చక్కఁగ ♦ జరపి యవల. ౨౭ 1024
చ. జ్వలనసమాను స్కందుని సు♦బాహుని గాంచి ముదంబు మీఱఁగా
నలరుచుఁ బాలుచేఁపఁ దమి ♦ నంగనలాతనికిచ్చి రాతఁడున్
వెలఁదుల నార్వురం దనుప ♦ వేధరియించి షడాననంబులన్
బొలుపుగఁ బాలుఁద్రాగి సుర♦భూషణుఁడై తనరారె నంతటన్. ౨౮౼ 1025
క. ఒకదినమె పాలుద్రావఁగ, సుకుమార శరీరుఁడయ్యు ♦ శుంభదభంగ
ప్రకటమహావీర్యంబున, సకలాసురవరుల గెలువఁ ♦ జాలెను రామా!. ౨౯౼
క. అనలపురోగములై సుర, లనూనకాంతిని వెలుంగు ♦ నాస్కందుని దే
వనికరసేనాధిపుఁగా, ఘనతరసంతోషమొప్పఁ ♦ గావించిరి సూ!. ౩౦౼ 1027
తే. గంగజననంబును వినంగఁ ♦ గాంక్షగల్గి
యడిగితివి స్కందజననంబె ♦ యట్టికథకు
విస్తృతినొసంగుఁ గావున ♦ విస్తరించి
చెప్పినాఁడఁ బవిత్రమై ♦ చెలఁగు నిద్ది. ౩౧౼ 1028
తే. ధన్యమగు నిద్ది యెవ్వఁడు ♦ ధరణి స్కంద
భక్తుఁడగు నాయువుం బుత్ర♦పౌత్రసహితుఁ
డై చెలంగుచు నంతమం♦దాకుమారు
తోడి లోకంబు నతఁడు పొం♦దుఁ జుము రామ!. 1029

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

౩౮-వ సర్గము.

సగరచక్రవర్తి చరిత్రము.

చ. అనికుశికాత్మజన్ముఁడిటు ♦ లారఘువర్యునకభ్రగంగ గా
థను దెలియంగఁ జెప్పి మమ♦తన్ వచియించెను వెండియుం బ్రజా
వననిపుణుండు ధర్మమతి ♦ వర్ధిలుచుండె నయోధ్యకీశుఁడై
మును సగరుండు శూరుఁడయి ♦ భూపతి సంతతిలేమి దానికై. ౧ 1030

క. మనమున నువ్విళ్లూరుచు, జనపతి సంతతిని బొందఁ ♦ జను నిఁక ననియో
జనసేయుచుండె నాభూ,పునకిర్వురు భార్యలందు ♦ బుధనుతయగుచున్. ౨౫

తే. సత్యవాదిని ధర్మసం♦సక్తచిత్త
నైన కేశిని తొలిభార్య ♦ యగు; విదర్భ
రాజపుత్రిక యామె; య♦ప్రతిమరూప
సుమతికాశ్యపతనయయా ♦ సుందరాంగి. ౩౫ 1032

సీ. సగరు రెండవపత్ని ♦ సత్కీర్తి రాజిల్లె వారితోఁగూడి య♦వ్వసుమతీశుఁ
డలతుహినాద్రికి ♦ నరిగి తత్ప్రత్యంతపర్వతంబగు భృగు♦ప్రస్రవణము
నందుఁ జేసెఁదపంబు ♦ నంతనూఱేఁడులు,నిండ సూనృతవాది ♦ మండలమున
నాద్యుఁడై తగు భృగు♦వను మహాముని వారితపమునకుం బ్రీతి♦నపుడుపొంది

ఆ. సగరుఁ గాంచి పల్కె ♦ సంతతి మెండుగఁ
గలుగఁగలదు నీకుఁ ♦ గడుయశంబు
దాన భూతలమునఁ ♦ దగుఁబురుషర్షభా!
వంశకరునిగాంచు ♦ వనిత, యొకని. ౭౫ 1033

క. అఱువది వేవురు పుత్రుల, మఱి యొకసతి గనునటంచు ♦ మౌనివచింపన్
నెఱినొప్పు పడఁతులా యి,ద్దఱు నారాధించి మౌని♦తల్లజు భృగునిన్. ౮౫

తే. అతిశయంబగు సంతసం♦బంది కేలు
మొగిచి పల్కిరి మౌనీంద్ర ♦ ముఖ్య! యెవతె
యొకకుమారునిఁ బెక్కండ్ర ♦ నొగి నెవర్తు
కాంచు వినఁగోరెదము చెప్పు♦మెంచి మదిని. ౧౦ 1035

క. ఎవ్విధినీవు వచింతువొ, యవ్వనితకు నట్లె ఫలము ♦ నగుసూనృతమౌ
నివ్వచనమునిన ధార్మికుఁ, డవ్వరమునిచంద్రుఁడనియె ♦ నాతరుణులతోన్. ౧౦౫

క. వనితామణులారా! మీ, మనములఁగల యిష్టమెదియొ ♦ మఱుఁగుపఱుపకొ
య్యనఁ దెల్పుఁడు వంశకరుం,దనయు నొకనిఁగోరనొక్క♦తనయుఁడెకలుగున్.

క. అతిబలులు కీర్తిమంతులు, సుతులు మహోత్సాహయుతులు♦శుభతనురూపుల్
మతిమంతులు పెక్కండ్రు సు,దతులారా! గల్గుదురు ము♦దంబునఁ గోరన్.

ఆ. ఎవతె యెద్దిగోరు ♦ నీరెండు వరముల, లోన నదిన నంత ♦ మౌనివచన
మాలకించి పెద్ద♦దగు కేశినియు వంశ, కరునిఁ దనయుఁ గోరె♦వరుని మ్రోల.

తే. గరుడసోదరి సుమతి ప్ర♦ఖ్యాతి గల్గు
తనయులఱువదివేవు, రు♦త్సాహయుతులు
గల్గఁదగునని కోరె రా♦ఘవ! నృపుండు
దారలంగూడి మునికి సం♦తసము మీఱ. ౧౮ 1040

చ. వలగొని యుత్తమాంగమిల ♦ భాసిలునట్లు నమస్కరించి భా

ర్యలు తనవెంటరాఁగ స్వపు♦రంబునకేగె ననంతరంబ ని
ర్మలమతియై చెలంగు నస♦మంజునిఁ గేశిని పెద్దభార్య కాం
చె, లలినృపుండు పొంగె గుణ♦సింధువతండగుఁజుమ్ము రాఘవా!. ౧౬ 1041

సీ. సుదతియు నవ్వేల ♦ సొరకాయవలె గుండ్ర,మౌ గర్భపిండంబు♦నపుడు గాంచె
నద్దాని భేదింప ♦ నందుండి యఱువది వేవురు పుట్టిరి ♦ వింతమీఱ
ఘృతకుంభముల రాజ♦సుతుల దాదులు నిల్పి పెనుపొందఁజేసిరి ♦ పెద్దకాల
మునకు, వారెల్ల యౌ♦వనమునుబొందిరి చిరకాలమారీతి, ♦ జెల్ల సగర

తే. భూపతికి రూపయౌవన♦ములఁజెలంగు
తనయు లఱువదివేవురు ♦ తనరి రంత
సగరపుత్త్రులయందు, జ్యే♦ష్ఠత నెసంగు
నట్టి యసమంజుఁ డనువాఁ డ♦హరహరమొగి. ౧౮ 1042

క. పురమునఁగల బాలకులను, సరయూనదియందు వైచి ♦ జలముల మునుఁగన్
గరము ముదంబుననవ్వుచుఁ,దిరుగుచునుండె నిటుదుర్మ♦తిని గొనియతఁడున్.

క. పాపసమాచారుండై, యాపురమున నున్నసజ్జ♦నాళికహితముం
బ్రాపింపఁజేయుచుండుట, భూపతి వెతలంగ నడచె ♦ పురినుండిసుతున్. ౨౧

క. వానికొడు కంశుమంతుఁడు, నా నలరుచు నెల్లరకుఁ బ్రి♦యంబు వలుకుచున్
మానితవీర్యుండై బుధ, మానవ సన్నుతుఁడునగుచు ♦ మహినొప్పారెన్.౨౨

మ. చిరకాలంబిటులేగె నంతఁ గ్రతువున్ ♦ జేయంగఁజిత్తంబు త
ద్ధరణీశాగ్రణికిన్ జనించె దృఢమై ♦ దైవారె నావాంఛ య
ధ్వరకృత్యంబును నిశ్చయించి శ్రుతివి♦ద్వర్యుండు గానన్ సమా
దర మొప్పంగను ఋత్విజుల్ బలసిరాఁ ♦ దాఁబూనె దీక్షం దగన్.౨౪ 1046

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

39-వ సర్గము.

-సగరుని యజ్ఞాశ్వము నింద్రుఁ డపహరించుట.-

క. అనివిశ్వామిత్త్రుఁడు చెప్పిన గాథను రాఘవుండు ♦ విని దానితుదన్
మనమునఁబ్రనుదమునొందుచు, ననలునివలె వెల్గుచున్న♦యమ్మునికనియెన్.౧

తే. బ్రాహ్మణోత్తమ! మీకు శు♦భంబుగల్గుఁ
గాక, యీయజ్ఞగాథను ♦ గడువినంగ
నిచ్చపొడమెడి యజ్ఞమ ♦ దెట్లుసేసె
మాకుఁ బూర్వుఁడు సగరక్ష్మా♦మావిభుండు. ౨ 1048

చ. అనవిని చెప్పఁబూను విష♦యంబునె తానడిగెన్ సమస్తముం
దనమదిచే నెఱింగియును ♦ దాను నెఱుంగనిపోల్కిఁ బ్రశ్నచే

సెను గదయంచు, సుస్మితము ♦ చెందిన పోల్కి ముఖంబు గ్రాలఁగా
ననియెను రామచంద్ర! వినుమా ♦ సగరక్షితినాథు వార్తలన్. 3 1049

తే. విస్తరించి వచించెద ♦ వృషభకేతు
శ్వశురుఁడౌ హిమవంతుండు ♦ శైలవిభుఁడు
వింధ్యగిరికిని దాపయి ♦ వెలసి నడుమఁ
బెనుగిరులు లేమిఁ దామొగిఁ ♦ బెద్దవగుట. 3౪ 1050

క. ఇతరేతరంబు చూచెడు, గతినుండును, వానినడుమఁ ♦ గల దేశమునం
గ్రతువద్దానిం జేసెను, క్షితిపాలకుఁ డతఁడు, సుప్ర ♦ సిద్ధము గాఁగన్. ౪౪ 1051

క. ఆపర్వతముల నడుమనె, యేపారెడు దేశమద్ది ♦ యేముఖ దీక్షం
జూపట్టు ముఖ్యతమమై, భూపతి యూదేశమందె ♦ పూనె, నొనర్పన్. ౫౪ 1052

క. జనకుని యాజ్ఞను మదిఁ గై, కొని యజ్ఞతురంగమును న ♦ కుం గాపై, తాఁ
జనె నంశుమంతుఁ డొక పెను, ధనువును గైఁ దాల్చి మిగుల ♦ దర్పము పొంగన్. ౬

చ. క్షితిపతి యంత నధ్వరము ♦ చేయుచు నుండఁగ నుక్థ్యనామమై
నతిథిని యజ్ఞవిఘ్నకర ♦ ణప్రథితాసుర దేహమొప్పఁగా
శతముఖుఁ డధ్వరాశ్వమును ♦ జయ్యన దొంగిలె నద్దిపోవు ప
ద్ధతి నెఱుగంగఁ జాలకల ♦ ధారణినాథునిఁ గాంచి ఋత్విజుల్. ౭ 1054

తే. పలికిరిట్లు మహాత్మ! య ♦ శ్వంబు నిట్టి
యుక్థ్యదినమందు యజ్ఞంబు ♦ నొప్పఁ జెఱుప
దొంగిలించె న దెవ్వఁడో ♦ తోడనె చని
వాని వధియించి తేఁ బంపు ♦ దాని నిటకు. ౯. 1055

క. మునకెల్లను గ్రతువిఘ్నం, బున దీన నమంగళంబు ♦ పొసఁగుంగాన
మనుజేశ! విఘ్నమేదియుఁ, గనకుండఁగఁ జేయవయ్య ♦ క్రతువున నిందున్. ౧౦

క. అనిన నుపాధ్యాయోక్తుల, విని సభలో నలరుచున్న ♦ పృథివీపతియున్
దనయుల నఱువదివేవుఱఁ, గనుఁగొని యోసూనులార! ♦ క్రతువిధి ఘనమై. ౧౧

ఆ. మంత్రపూతులగుచు ♦ మహనీయులగు నుపా
ధ్యాయవరులు జరుప ♦ నలరుచున్న
దట్లుకాన రాక్ష ♦ సాగమనము నాకుఁ
గానరాదు ఘోట ♦ క మెటు చనెనొ. ౧౨ 1058

క. తెలియక యున్నది యెల్లెడఁ, గలయఁగ వెదకుండు మీకుఁ ♦ గల్గు శుభంబుల్
జలనిధివలయితమగు భూ, స్థలమున నెందైన వెదకఁ ♦ జనుఁడీఁక మీరల్. ౧3

చ. ధరణి విశాలమైనయది ♦ దానిని బుత్రకులార! మీరలున్
వరుసఁగ నొక్కయోజనము ♦ వంతున నొక్కరుఁ డిట్లు చక్కఁగా
నరయుఁడి యశ్వచోరకుని ♦ నంతటఁ గన్పడుదాఁక జూడుఁడీ

దొరకఁడయేని యాతఁడల ♦ దొంగ కనంబడుదాఁక మేదినిన్. ౧౪½ 1060

క. పనిఁ బూని త్రవ్వఁడీ నా,సనువున; నే యజ్ఞదీక్షఁ ♦ బట్టితిఁ గానన్
జనరా దెచ్చుటికై నం, గనుక నుపాధ్యాయపౌత్ర♦కలితుఁడ నగుచున్. ౧౫

చ. తురగము వచ్చునెప్పుడని ♦ త్రోవలు చూచుచు నిందె యుండెదన్
ద్వరగఁ జనుండు మీకగును ♦ భద్రములంచు నృపుండు పల్క నా
ధరణిపపుత్త్రులందఱు ని♦తాంతబలాధికులౌట మోదనా
గరమునఁ దేలి తద్వచన♦గౌరవమెంచెడువారు గావునన్. ౧౬ 1062

క. జనకుని మాటకు లోనై, ఘనతరసంరంభ మొప్పఁ♦గా భూస్థలముం
గనఁబోయిరి యో దశరథ,తనయా! యటమీఁది చరిత♦తగుఁజిత్రముగన్.౧౬½

సీ. ఒక్కొక్కఁ డొక్కొక్క♦యోజనమంతదా వెడలుపు నిడుపును♦విక్రమమునఁ
ద్రవ్వఁగాఁ దగునని ♦ తాము వంతులు పెట్టుకొని వజ్రసమములౌ ♦ గోళ్ల చేత
నశనికల్పములగు ♦ నట్టి శూలంబుల హలముఖంబుల భూమి♦నంతఁ బగులు
నట్లుగా భేదింప ♦ నశనిసంస్పర్శంబు గలిగినయట్లుగ ♦ క్ష్మాతలంబు

తే. పగిలి ఘోషించె, నప్పుడు ♦ పన్నగములు
బలివసతినున్న యసురులు ♦ బలయుతులగు
రాక్షసులుఁ దక్క జంతువుల్ ♦ రాజపుత్త్రు
లేఁచ నార్వ దుర్ధర్షమ♦య్యె, నల రవము. ౧౭½ 1064

చ. అఱువదివేల యోజనము ♦ లాసగరాత్మజవీరు లట్లిలన్
బిఱుసుఁదనంబుతోఁ దగిన♦బింకమునన్ బెకలించి క్రిందుగా
వఱలెడు లోకమట్లు గరు♦వంబునఁ జేయుచుఁ బర్వతాళిఁ గ్రి
క్కిఱిసిన జంబువుంజదిపి ♦ కేళిఁ జరించిరి నాల్గుదిక్కులన్. ౨౧½ 1065

సీ. అంతట గంధర్వ ♦ లమరులు నసురులుఁ, బన్నగావళియు సం♦భ్రాంతచిత్త
ముల నందఱుంగూడి ♦ జలజాసనునిపాలి, కరిగి మహాత్ముని ♦ నతనిఁ జాల
వినుతించి దీనవ♦దనములు గన్పడ మితిలేని భయమున ♦ శతధృతీ! మ
హాత్మ! యా సగరుని♦యాత్మజుల్ భూమి,నంతయుఁ ద్రవ్వియటరసా♦తలనివాసు

ఆ. లై మహాత్ములైన ♦ యందఱ వధియించు, చున్నవారు వీఁడె ♦ యెన్న యజ్ఞ
హర్త, యిదె గొని చను ♦ నశ్వమునని భూత, కోటినెల్ల వారు ♦ కొట్టువారు.

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౪౦-వ సర్గము.

—✿✿ సగరపుత్త్రులు కపిలునిచేఁ జచ్చుట. ✿✿—

చ. శతధృతి, దేవతావచన♦సంతతి నెంతయు నాలకించి ప్రా
ణితతిని జంపుచున్న ధర♦ణిప్రభుపుత్త్రులదా భుజాబలో

ద్ధతికిభ్రమించి భీతిఁ గని ♦ త త్తఱపోవుచు నున్నయట్టి దే
వతలను గాంచి పల్కె నిల ♦ పన్నగశాయిది నిశ్చయంబుగన్. ౧౪ 1067

ఆ. అతఁడు కపిలరూప♦నుండి యెల్లప్పుడు, భూతలంబునెల్లఁ ♦ బూని తాల్చు
దానిఁగొనిరయేని ♦ తత్క్రోధపావక, దగ్ధదేహులగుట ♦ దప్పదింక. ౨౪ 1068

క. ప్రతికల్పంబును దప్పక, క్షితి ద్రవ్వంబడును స్వల్ప♦జీవితు లగుభూ
పతిసుతులనాశనము మును, పె తగన్నిశ్చితము నుండె♦యిలఁ ద్రవ్వుటయున్. ౩౪

క. అనినఁ బితామహువాక్యము,విని ముప్పదిమూఁడుకోట్ల ♦ విబుధులు మోదం
బున మిగులఁ బొదలి మును వచ్చినచొప్పునఁ బోయిరంత♦క్షితిపతిసుతులున్.

చ. ధరణిని ద్రవ్వుచుండ నిన♦దం బొకఁ డుద్భవమందె నద్ది భీ
కర కులిశారవప్రతిమఁ ♦ గాంచుచు నొప్పఁ దదీయనాశనం
బరసి వచించుమాడ్కిని, ధ♦రాధిపునాత్మజులెల్ల నార్చుచున్
ధరఁ బెకలించి యెల్లెడఁ బ్ర♦దక్షిణముం బొనరించి చూచుచున్. ౫౪ 1071

చ. తురగము నెందుఁగానక ప్ర♦తిక్రియఁ బూనిన తండ్రి చెంతకే
ల్లరుఁ జని విన్నవించిరి యి♦లాపతివర్య! ధరాతలంబునన్
దిరిగితి మెల్లెడన్ బలముఁ ♦ బెంపును గల్గిన దానవాళి ని
ర్జరులను నాగకిన్నరపి♦శాచమహోద్ధత రాక్షసావళిన్. ౬౪ 1072

చ. తునిమితి మెందుఁజూచినను ♦ దోఁపదు వాజివరంబు దానిసిం
గొనిచనినట్టివాఁడెచటఁ ♦ గొంకెనొ కాని కిసంబపండ్రిఁ కే
పనినొనరించువారము, శు♦భంబగుభంగిని బుద్ధినెంచి మా
కనుమతినిం డటంచడుగ ♦ నప్పలుకుల్ విని క్రోధయుక్తుఁడై. ౭ 1073

చ. చని వెదకుండు కార్యమును ♦ జక్కనగున్ శుభముల్ ప్రసంగు మీ
కని వచియించి యాసగరుఁ ♦ డంతటఁ జూచి ధరిత్రిఁ ద్రవ్వి వా
జిని గొనిపోవుచోరుని, బ్ర♦సిద్ధభుజాబలమొప్పఁ బట్టి తెం
డని, కృతకృత్యులై మరలుఁ ♦ డంచును బల్కెను నాకుమారకుల్. ౧౦౪ 1074

చ. గురుమతియాగుగుండు కడుఁ♦గ్రోధము మీఱఁగ నిట్లుచెప్ప సా
గరులు రసాతలంబునకు ♦ గాఢజవంబునఁ బాఱి దాని భీ
కరముగఁ ద్రవ్వుచుండి యట ♦ క్ష్మాధరతుల్యముగా నెసంగుచున్
ధరణితలంబుఁ దాల్చెడు మ♦తంగజవర్యముఁ గాంచి రంతటన్. ౧౨౪ 1075

తే. అది విరూపాక్షనామమై ♦ యలరు రామ!
గజవరంబది పర్వత♦కాననసహి
తమగు భూతలమంతయుఁ ♦ దలధరించు
నమ్మహాగజ మాయాస ♦ మపనయింప. ౧౮ 1076

చ. మనమున నెంచి ఖేదమున ♦ మస్తకముం గదలించు నప్పుడు
ర్విని దగుఁగంపనంబు రఘు♦వీర ధరాధిపపుత్రులాదిశా
వనత నెసంగు హస్తికిని ♦ భక్తిఁ బ్రదక్షిణ మాచరించి మ
న్ననమెయిఁ బూజసల్పి యట ♦ నాగనివాసము ద్రవ్వుచుండిరిఁ? ౧౫॥

క. చని తూర్పుదిక్కుఁ ద్రవ్వుచుఁ, గనఁజాలక యశ్వము నటఁ ♦ గ్రమ్మఱ నారా
త్తనయులు దక్షిణదిక్కును, గొనకొని భేదించి యందుఁ ♦ గుంజరమలరన్.

క. కని రద్దిమహాపద్మం, బన మహిమను గాంచి గొప్ప ♦ యద్రినిభంబై
తనరారి భూమిచక్రం,బును దాల్పఁగ నచ్చెరువును ♦ బొందిరి మిగులన్. ౧౬॥

క. దానికి నఱువదివేవురు, భూనాథాత్మజులు విధిని ♦ మ్రొక్కి పడమరన్
గాన నగునంచుఁ జనిచని, దానిని భేదించి కనిరి ♦ దంతావళమున్. ౧౭॥ 1080

క. బలమున నెంతయుఁ దగు న, య్యిలాధిపతి పుత్రులందు ♦ నెసఁగెడు పృథులా
చలమున కీడగు దంతా,వళమును దిక్పాలకమును ♦ భాసిలుదానిన్. ౧౮॥

క. సౌమనస మనెడు దానిని, దామెల్లం గాంచి భక్తి♦తత్పరులగుచున్
క్షేమమునడుగుచు వలగొని, హైమవతీ దిశను ద్రవ్వ ♦ నపు డుద్యతులై. ౨౦॥

క. పనిఁబూని త్రవ్వి శోభన, తనువునఁ దగి భద్ర మనఁగ ♦ ధరణీతలమున్
ఘనశక్తిఁ దాల్చుచున్ హిమ,మును బోలుచుఁ దెల్లనైన ♦ భూరిగజంబున్.

క. కనుఁగొని వలఁగొని యాగజ,మును దాఁకి ధరేశతనయ♦ముఖ్యులనల మే
దిని ద్రవ్వ పూన్కిమెఱయుం,గను ద్రవ్విరి తురగవరము ♦ గనరై రెందున్.

క. ప్రాగుత్తరదిక్కును నా, సాగరులు గనంగఁ బోయి ♦ సమధికరోష
ప్రాగల్భ్యంబున భయక్రొ,వ్వేగంబునఁ ద్రవ్విరంత ♦ వీరులొకయెడన్. ౨౩॥

సీ. భీమకాయులు బల♦విక్రమసంపన్నులతిశయమతులునై ♦ యలరువారు
వాసుదేవునిఁ బరా♦త్పరుని సనాతనుఁ గపిలావతారునిఁ ♦ గాంచి యతని
పరిసరముననె సం♦చరణమ్ము సల్పెడు యజ్ఞాశ్వమును గాంచి ♦ యతులహర్ష
మును బొంది వారలె♦ల్లను రఘునందనా! యతని యజ్ఞీయాశ్వ♦హారునిగాఁగఁ

తే. దలఁచి క్రోధాకులేక్షణ♦ములఁ జెలంగి
లాంగలముల ఖనిత్ర శి♦లలను బెక్కు
వృక్షములఁ దాల్చి పఱతెంచి ♦ యేపుమీఱ
నిలునిలుమని యదల్చుచుఁ ♦ బలికి రిట్లు. ౨౪ 1086

సీ. మాయయగ్వరాశ్వంబు♦ మాయచేఁ గొన్నాఁడ, వోరి దుర్బుద్ధి! నీ♦వున్నయెడకు
వచ్చిన మము భూప♦వర్యుఁడౌ సగరునితనయులఁ గాఁగ నీ♦మనమునందుఁ
దెలిసికొమ్మనవారి ♦ పలుకులు విని రామ! కపిలుండు పృథురోష♦కలితుఁడగుచు
హుంకార మత్తఱి ♦ నొనరింప ననదృశవిభువుఁడౌ నమ్ముని♦వీరుచేత

తే. నాకుమారకులందఱు ♦ నచట భస్మ
రాసులై పడి, రట సగ♦రక్షితీశుఁ
డాత్మజులు చని బహుకాల ♦ మగుట యెఱిఁగి
కాంతి నలరారు నంశుమనిఁ ♦ గాంచి పలికె. ౩౦ 1087

నలువదియవ సర్గము సంపూర్ణము.

---

౪౧ - వ సర్గము.

యజ్ఞాశ్వము నంశుమంతుఁడు తెచ్చుట.

క. శూరుండవు కృతవిద్యా, సారపరిశ్రముఁడవీవు ♦ చంచత్తేజ
స్స్ఫురమునఁ బూర్వతుల్యుఁడ, వారయుమా! నీదు పితరు♦లరిగిన తెఱఁగున్.

క. తురగముఁ గొనిపోయిన తస్కరు తెఱఁగుఁ బరీక్షసేయు ♦ క్ష్మాబిలముల ని
ర్భరవీర్యంబులఁ బొల్చెడు, నురుజంతువులుండు వాని ♦ నొప్పఁ జెఱుపఁగన్.

క. వాలును విల్లును గరములఁ, దాలిచి వంద్యులకు నెరఁగి ♦ తత్తురగమ్మున్
లీలఁ గొనినట్టి దుర్గుణ, జాలులఁ గ్రతువిఘ్నకరులఁ ♦ జంపుము వత్సా. ౩½

క. కృతకృత్యుఁడవై నాదగు, క్రతువును నెఱవేర్ప రమ్ము ♦ కడు వే యనుచున్
క్షితిపతి నొక్కి వచించిన, మతిమంతుం డైనయంశు♦మంతుం డపుడే. ౪½ 1091

చ. ధనువు ధరించి ఖడ్గమును ♦ దాలిచి శీఘ్రగతుల్ దగంగ భూ
పుని మనుమండు సన్మతులఁ ♦ బొల్చెడు తండ్రులు నాధరిత్రిఁ ద్ర
వ్విన గురుమార్గముం గని వి♦భీతిని దానిని జొచ్చి రాజు నా
జ్ఞనుఁ దలఁదాల్చి యందొకటఁ ♦ గాంచెను దిగ్గజమున్ మనోజ్ఞమున్. ౬½

తే. దైత్యదానవరక్షఃప♦తత్రిభోగి
గణముచేతఁ బిశాచ ని♦కరముచేతఁ
బూజితం బగుచుండు నా♦భూరిగజము
గాన గురుతేజుఁ డాతఁడు ♦ గాఢభక్తి. ౮ 1093

చ. వలగొని మ్రొక్కి దానిదగు ♦ భద్రముఁ బ్రీతిని బ్రశ్నసేసి తం
డ్రులదగురీతి నశ్వమును ♦ దొంగిలినట్టి దురాత్మచొప్పు ని
ర్మలతరభాషణంబులను ♦ బ్రశ్నమొనర్ప దిశాగజంబు స
ప్పలుకుల నాలకించి యిటు♦పల్కెఁ, గుమారక! నీకు మేలగున్. ౯½ 1094

ఉ. వచ్చినకార్యముల్ సుఫల♦వంతములౌ సుఖవాజిఁగొంచు వే
యిచ్చటనుండి పోవఁగల ♦ వీవనిపల్కిన నాలకించి యా
సచ్చరితుండు దక్కినది♦శాగజసంతతి చెంతకేగుచున్
ముచ్చటలార న్యాయవిధ♦మున్ గ్రమమున్ దగఁ దప్పకుండఁగన్. ౧౦ 1095

క. వినయమునఁ బ్రశ్నసేయం,గను వాక్యము తెలుఁగఁ జాలి ♦ కమ్రభణితిఁ దా
మును మాటలాడఁగా, నేఁ,గ్చిన యాదిగ్గజము లతనిఁ ♦ జెల్వమరంగన్. ౧౧

తే. పూజలను దన్పి మఖవాజి ♦ తోఁ జనెదవు
గాక యని పల్కి పురికొల్పఁ ♦ గా నతండు
వడిగఁ జని పిన్నతండ్రులు ♦ భస్మరాశి
గా నొనర్పంగఁబడిన య ♦ క్కడకుఁ జేరి. ౧౨ 1097

మ. మునుపే వారిఁ గనంగఁ జాలక వగం ♦ బొందంగనై యున్నయా
తని చిత్తం బపు డచ్చటన్ నివుఁలు బృం ♦ దంబై ధరంబొంది, యుం
డినచందంబు నెఱుంగుటన్ వగల నిం ♦ డెం దండ్రులక్లాట నిం
తనఁగా రాని మహార్తినేడ్చి యతఁడం ♦ తన్ దత్సమీపంబునన్. ౧౩ 1098

చ. తిరుగుచునున్నయశ్వమును ♦ దివ్యమఖీయముఁ గాంచెఁగాని య
ప్పురుషవరుండు శోకమును ♦ బొంది తపించె ననంతరంబ యా
ధరణివరాత్మజన్ములకుఁ ♦ దర్పణముం బొనరింప నెంచి పు
ష్కరమును గోరుచున్ వెదకెఁ ♦ గన్పడదయ్యెఁ దటాకమెద్దియున్. ౧౪ 1099

క. గురుతేజుఁడైన యాతం, డురుతరదూరమ్ముగనుట ♦ కొప్పెడు చూడ్కిన్
బరికించి వాయువేగుని, గరుడుని బితృమాతులుని ఖ ♦ గప్రభుఁ గనియెన్. ౧౫

చ. అతఁడు మహాబలుండు ప్రియ ♦ మారవచించెను బూరుషోత్తమా!
పితరులదా వధం బిది ప ♦ విత్రజనాదృతిఁ గాంచినట్టిదై
హితమయి యొప్పునట్లగుట ♦ నింక విచారముఁ బొందనేల? య
ప్రతిమమహత్వశాలియయి ♦ భాసిలు నక్కపిలుండు వారలన్. ౧౬ 1101

మ. గురుకోపాగ్ని దహించె బ్రహ్మముని రా ♦ ట్కోపాగ్నిదగ్ధాంగులౌ
ధరణీశాగ్రణి పుత్రరత్నములకున్ ♦ ధాత్రీస్థలింగల్గు పు
ష్కరముం గైకొని తర్పణంబొనరుపం ♦ గారాదు తన్నీరమున్
సురమార్గంబుననే నశించును గదా ♦ క్షోణీశపుత్రాత్మజా!. ౧౭ 1102

తే. ప్రాజ్ఞుఁడవు నీవు గాన నీ ♦ వార్త నీకుఁ
దెలియనిది గాదు హిమనద ♦ద్రితొలికూఁతు
రగును గంగాభవాని మ ♦ హాభుజా! త
గంగ నద్దానియందె సే ♦ యంగవలయు. ౧౮ 1103

క. గంగాజలములఁ దర్పణ,ముం గడు భక్తిని నొనర్చి ♦ మునుకొని సంతృ
ప్తిం గనఁగూడదు సజ్జన, సంగా! యాభస్మరాశి ♦ స్వర్ణది దయతోన్. ౧౯

ఆ. తడుపవలయు నద్ది ♦ తగ లోకపావని, గాన నట్లొనర్చె ♦ నేని లోక
కాంతయై చెలంగు ♦ గంగాభవాని సం, స్పర్శముననె నీదు ♦ జనకులెల్ల. 1105

సీ. అఱువదివేవురు ♦ హతపాపులై స్వర్గ మొందువారవ్విధి ♦ నొనరుపంగఁ
దగినది యాగంగ ♦ యగుఁ బురుషర్షభా! కడుభాగ్యయుతుఁడవు♦గాననశ్వ
మును గొని సగరునిఁ ♦ గనఁబోయి తాతదా యజ్ఞంబుసంపూర్ణ♦మావిధంబు
గా నొనరింపుము ♦ క్షత్రగుణోత్తమా! యనిన సుపర్ణు వా♦క్యంబును విని

ఆ. శౌర్యశాలి యతఁడు ♦ సరగ గుఱ్ఱముఁగొని
భూరిఁనై జయశము ♦ పొదలుచుండ
మరలి వచ్చి యజ్ఞ♦మండపమున దీక్ష
నున్నరాజుఁ గాంచి ♦ ఖిన్నుఁడగుచు. ౨౩ 1106

క. తనదు పితృవ్యోదంతం,బును గరుడుఁడు చెప్పినట్లు ♦ పోవిడువక చె
ప్పిన నంశుమంతు వాక్య,మ్మును భయదమువినినృపుండు♦పొగులుచుఁబిదపన్.

ఆ. క్రమము దప్పకుండఁ ♦ గ్రతువును శాస్త్రాను,సరణిఁ బూర్తిసేసి ♦ స్వపురమునకు
యజ్ఞసిద్ధి జనిత♦మైనట్టి సిరి దగ, నరుగుదెంచి సగరుఁ ♦ డంత నాత్మ. ౨౫

క. సురనదిఁ దెచ్చుటకెంతయు, నరసియు నయ్యుపమదోఁప ♦ కలజడిఁబడి యా
నరపాలమణియు నవ్విధిఁ, జిరకాలము మంతనమ్ము ♦ సేయక యవలన్. ౨౬

ఆ. చింతఁ బూని భూమి ♦ కాంతుఁడు ముప్పది,వేల వత్సరములు ♦ విశ్వమెల్లఁ
బాలనంబు చేసి ♦ పరమమౌస్వర్గంబు, నందె నాత్మవాంఛ ♦ యంతరింప.

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

—భగీరథుఁడు గంగకై తపం బొనర్చుట.—

క. సగరుఁ డిటు కాలగతి నొం,దఁగ మంత్రులు నంశుమంతు ♦ ధార్మికవరు రా
జుగఁ గోరి రతఁడు కీర్తిం, బొగడొందుచు రాజనివహ♦పూజ్యుండయ్యెన్.

క. అతనికి దిలీపుఁడను నొక, సుతుఁ డుద్భవమందెఁ గీర్తి♦శోభితుఁడగు నా
సుతునందు రాజ్యమిడి యు,న్నత కీర్తియతండు మాని♦నాయకయుతుఁడై.

ఆ. అతిపవిత్రమైన ♦ యాహిమవచ్ఛిఖ,రమున ఘోరతపము ♦ రమణ సలిపె
భూరినియతి నాత♦పోవని ముప్పది, రెండువేలయేం డ్లతఁ♦డు పిదప. ౩౪ 1113

క. తనమదిఁగోరిన గంగా, జననముఁ గనులారఁ జూడఁ ♦ జాలకయె తపో
ధనుఁడైన యంశుమంతుఁడు, చనియెను స్వర్గమున; కంత♦జనపతి యగుచున్.

క. అతిశయ తేజుండగుచున్, మతిమంతుండగు దిలీప♦మానితనాముం
డతిదుర్భర పైతామహ, గతిఁదలఁచుచుఁ దంద్రి తత్పు♦గతిలబ్ధికినై. ౩౫ 1115

సీ. చాల దుష్కరమునఁ ♦ జాలుతపంబును జేసియు సుగతిసం♦సిద్ధి వారు
పొందునట్లుగఁజేయు♦పుణ్యంబు నొందఁగాఁజాలఁడక్కటయని♦స్వాంతమందుఁ

దలఁచి చింతించుచుఁ ♦ గలఁగిన మనమున నేయుపాయము నిశ్చ♦యింపఁజాల
కెట్లుగంగను దెచ్చు♦టెట్లు వారికి జలక్రియలాచరింపనౌ♦రీతి దేన

తే. వారిఁ దరియింపఁ జేయనౌ♦వారకనుచు
నతఁడు చింతాపరుండయ్యె ♦ నంతధర్మ
మున నతం డిట్లు సతతచిం♦తను మునింగి
యాత్మవిదుఁడయ్యు నుండ, న♦య్యవనిపతికి. ౬ 1116

క. తనయుండు ధార్మికోత్తముఁ, డనఁబడెడి భగీరథాఖ్యుఁ ♦ డంత జనించెన్
ఘనతేజుఁడౌ దిలీపుం, డొనరిచె బహుసత్క్రతువుల ♦ నురుదక్షిణలన్. ౭

తే. విమలపథమున ముప్పది♦వేలవత్స,రములు రాజ్యంబుసేసి, ధ♦రావరుండు
సాగరుల నుద్ధరింపనౌ ♦ సరణిఁ గాన, కధికచింతామయవ్యాధి ♦ యావరింప.

చ. క్షితిపతి యాదిలీపుఁడు భ♦గీరథు రాజుగఁ జేసి తాను స్వా
ర్జితమగు పుణ్యకర్మమునఁ ♦ జెందెను స్వర్గము; నిట్టులా మహీ
పతిమృతుఁడైనఁ దత్తనయ♦వర్యుఁడు క్షత్రియమానినాఁగ వి
శ్రుతుఁడయి ధార్మికుండగుచు ♦ శోభిలియున్ సుతహీనుఁడౌటచేన్. ౧౦

క. సంతతిఁ బడయఁగఁ దనదగు, స్వాంతంబునఁ దలఁచె నంత ♦ సమధిక తేజో
వంతుండాతఁడు రాజ్యము, సంతానము లేమి నునిచె ♦ సచివుల పైనన్. ౧౧

క. సురనదిఁ దెచ్చుటయందా, దరమున గోకర్ణమనఁగఁ ♦ దనరు తుహినభూ
ధరపాదమ్మున కరిగి ద,శరథాత్మజ! దీర్ఘతపము ♦ సల్పెన్ భక్తిన్. ౧౨ 1121

క. తన నాల్గుపార్శ్వముల న,గ్నుని బ్రజ్వరిలంగఁ జేసి ♦ నింగిని సూర్యుం
గనుచున్ విజితేంద్రియుఁ డూ,ర్ధ్వనిహితబాహుండునయి త♦పంబొనరించెన్.

తే. ఒక్కమాసంబునందుఁ దా ♦ నొక్కపూటఁ
గుడుచుచుం బెక్కువేలేండ్లు ♦ ఘోరతపము
సలుపుచుండ సుప్రీతుఁడై ♦ సకలలోక
పతియు నీశ్వరుఁడౌ భగ♦వంతుఁ డజుఁడు. ౧౪ 1123

క. సురగణసమన్వితుండయి, సరసిజభవుఁ డరుగుదెంచి ♦ సాంద్రతపమునన్
నిరతుండైన భగీరథ, ధరణీశు మహాత్ముఁగాంచి ♦ తమి నిటుపలికెన్. ౧౫ 1124

సీ. ఓభగీరథ! వైభ♦వోన్నత, సువ్రతంబున నీవు చక్కఁగ ♦ ఘనతపంబు
చేసితి ప్రీతినిఁ ♦ జెందితి నీయెడ వరము వేఁడుమునాఁగఁ ♦ బరమనియతిఁ
దగు నాత్మతపమునఁ ♦ దనరెడు తేజంబు సొంపారవెల్గు నా♦క్షోణివిభుఁడు
భాగ్యరాశి వచించె ♦ భక్తిఁ గృతాంజలియై పితామహుమ్రోల ♦ నట్టె నిల్చి
యోభగవంతుఁడా! యొప్పుగ నేఁజేయు తపమునఁ బ్రీతచి♦త్తమున నలరు

ఆ. వాఁడవేని, నాత♦పంబునకున్ ఫల, మెద్దియైనఁ గల్గు♦నేని సగర
తనయులెల్ల మత్కృ♦తంబగు జలతర్ప,ణమ్మునందు నటు వ♦రమ్ము నిమ్ము. ౧౬

తే. వినుము నాకు ముత్తాతలౌ ♦ వీరి భస్మ
మల్ల గంగాంబుసంసిక్త ♦ మయ్యెనేని
శాశ్వతంబయి తనరారు ♦ స్వర్గమొందు
వారు వారెల్ల మఱియొక్క ♦ వాంఛగలదు. ౧౯ 1126

క. వనజజ ! యిక్ష్వాకుకులంబునఁ బుట్టిన నాకునిమ్ము ♦ పుత్త్రైశ్వర్యం
బును మావంశము కృశితం, గనఁ గూడదుగా స్వధర్మ ♦ కలితంబగుటన్. ౨౦

క. వరమిది రెండవదని యా, ధరణీశుఁడు పల్కఁగాఁ బి ♦ తామహుఁడు మనో
హరపద తాత్పర్యంబు న, ధురము శుభంబునగు వాక్కు ♦ తో నిట్లనియెన్.

క. ఓరాజ ! మహారథ! నీ, కోరిక యిది ఫలయుతంబ ♦ గుత శుభమగునీ
కారయ నిక్ష్వాకుకులో, ద్ధారకుఁడవె యౌదువీవు ♦ తనయప్రాప్తిన్. ౨౨ 1129

చ. హిమగిరి దాపునం దనరు, ♦ నీనది జ్యేష్ఠతనూజయౌఁ జుమీ !
హిమగిరికోధరారమణ ! ♦ గంగానదిఁ దాల్ప శివుండె శక్తుఁడౌఁ
బ్రమథగణాధిపుండగు క ♦ పర్దిని వేడుము గంగ, దేవలో
కమును త్యజించి క్రిందఁబడు ♦ కాలమునందగు దానియుర్వడిన్. ౨౩౪ 1130

చ. ధరణి సహింపఁజాల దల ♦ దానిధరింప శివుండు దక్క నిం
కొరుని సమర్థునిం గనఁగ ♦ నోపనటంచు వచించి గంగతోఁ
దరుణి, యితండు వేఁడుతఱిఁ ♦ దప్పక వీని ననుగ్రహింపుమా !
నరవర ! పోయివత్తునని ♦ నాకమునకుద్గతుఁడై విరించియున్. 1131

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

౪౩-వ సర్గము.

గంగావతరణము

క. సురనదితో నరపతితోఁ, సరసిజభవుఁ డిట్లు పలికి ♦ స్వస్థలికేగన్
ధరణి బొటనవ్రేలూనుచు, ధరణీశుఁడు నిలిచి చేసెఁ ♦ దపమతిభక్తిన్. ౧

తే. (కరములను బైకిఁ జాఁపి ని ♦ ర్గతనిజాశ్ర
యుఁడు నిరాలంబకుఁడయి వా ♦ యువు భుజించి
కదల కచ్చట స్థాణువు ♦ గతిని నిలిచి
రేయుఁ బవలును దపమొన ♦ రించె రామ !.) 1133

సీ. ఒకవత్సరం బిట్టు ♦ లుగ్రతపంబును జేయ నబ్దమునిండ ♦ శివుఁడు సర్వ
విశ్వవంద్యుఁడు తన ♦ వెలఁదిమిన్ననుగూడి వచ్చి రాజును గాంచి ♦ పలికె నిట్లు
నరనాథ ! ముదమొంది ♦ నాఁడ నీయెడ; నీకు హితమొనరించెద ♦ హిమవదద్రి
తనయయౌ గంగను ♦ దలధరియించెద నని శంకరుఁడు పల్కె ♦ నంత మంచు

తే. మలకుఁ దాలిపట్టి లోకన♦మస్కృతయగు
గంగ యప్డు మహారూప♦కలితయగుచు
దుస్సహంబగు వేగంబు ♦ దోఁప శుభ్ర
భవశిరస్సునఁ బడియె న♦భంబు నుండి. ౪॥ 1134

చ. హరునిశిరంబునం బడుచు ♦ నప్డు తలంచె మనంబులోన నా
సురనది నన్నుఁ దాల్పఁదగు ♦ శూరులు లేరుగదా జగంబులన్
హరుఁ డితఁ డట్టి కృత్యమున ♦ కల్లనఁ బూనెఁ బ్రవాహయుక్తిశం
కరుఁగొని యారసాతలముఁ ♦ గానఁగఁ బోయెద సత్వరంబుగన్. ౫॥ 1135

ఆ. త్రిణయనుండు సురన♦దీ గర్వము నెఱింగి
యాగ్రహించి దాని ♦ నాత్మశిరసు
నందె యడఁప వలయు ♦ నవ్వలఁ బోనీక
యనుచు బుద్ధినెంచె ♦ నపుడు రామ !. ౬॥ 1136

తే. పెనుజడలగుంపు గహ్వర ♦ మనఁగ వెలయు
హిమగిరికి సామ్యమై పవి♦త్రము నయి తగు
శంకరుని మూర్ధమునఁ బుణ్య♦శైవలినియుఁ
బడియె దుర్భరవేగంబు ♦ పరిఢవిల్ల. ౭॥ 1137

క. ధుని యది యెట్టి ప్రయత్నము, లొనరించియు శివశిరంబు♦నుండి యిలఁ బడం
గను జాలకయు జటలగుం,పుననే చిక్కుపడి వెలికిఁ ♦ బోవఁగనైనన్. ౮॥

క. సామర్థ్యము లేకయె యో, రామా! యానదియు శివశి♦రంబుననే తా
వేమాఱు తిరిగె వర్ష,స్తోమము; రాజేంద్రుఁడచట ♦ సురశైవలినిన్. ౯ 1139

క. కనఁజాలక పరమతపం, బును బూనిన దానికిన్ శి♦వుం డెంతయు నె
మ్మనమున సంతోషంబును, గని బిందుసరంబునందు ♦ గంగను విడిచెన్. ౧౦॥

క. సరసిజభవ నిర్మితమగు, సరసది యద్దానియందు ♦ శంకరుఁ డపుడా
సురనది విడువఁగ నది యా, సరణిన్ సప్తాకృతులుగఁ ♦ జనియెన్, రామా!.

సీ. మంగళజలములై ♦ మంగళకరములౌ హ్లాదిని పావని ♦ యట్లె నళిని
యనునివి మూఁడు తూ♦ర్పునఁ బ్రవహించెను శుభజలములగు చ♦క్షువును సీత
సింధువునను మూఁడు♦చెలఁగి పశ్చిమదిక్కుగాఁ బ్రవహించె; క్ష్మా♦కాంతుఁడైన
యాభగీరథువెంట ♦ నరిగె నేడవదైన గంగ యారాజర్షి ♦ కమ్రదివ్య

తే. రథముపైఁ గూరుచుండి వి♦రాజితమగు
కాంతి యలరారఁ దాముందు♦గాఁ జనంగ
గంగ యాతనివెనువెంటఁ ♦ గదలిపోయె
గగనముననుండి హరమస్త♦కమునఁ బడుట. ౧౨॥ 1142

క. హరునితలనుండి విశ్వం, భరకేతెంచుటయు నందు♦వలనఁ గలుగు న

య్యురవడి బెడిదపుఁ జప్పుడు, పరఁగఁగఁ దజ్జలము భూమి ♦ పై వ్యాపించెన్.

క. జలములతోఁ బడు మత్స్యం,బులచేఁ గూర్మములచేత ♦ మొసళుల, గుమిచే
నిల యన్ని జంతువులచే, నలరె నపుడు చిత్రభంగి ♦ నంత సురనదుల్. ౧౯॥

క. ముని యక్ష సిద్ధ గంధ,ర్వనికరసంబరమునుండి ♦ వసుధకు దిగు గం
గను జూచు కౌతుకంబునఁ, జనుదెంచిరి యాత్మలందు ♦ సంభ్రమమలరన్.

సీ. సంభ్రమంబులుమీఱఁ ♦ జనునగరములట్లు విపులవిమానముల్ ♦ వెలయహయము
లమలకుంజరసమూ ♦ హములొప్ప నవ్వానిపై నెక్కి యానదీ ♦ పతనతలము
నకు వచ్చి నిల్చిరి ♦ నైజాద్భుతౌజస్సు లలర నత్యుత్తమ ♦ మై వెలంగు
గంగాపతన మిప్డు ♦ గాంచనౌ, నత్యద్భుతంబుగనని దేవ ♦ తాగణంబు

ఆ. లరుగుదెంచె వారి ♦ యాభరణప్రభ, లమిత తేజములును ♦ నపుడు నెలయ
మబ్బుచాటులేని ♦ మార్తాండశతము వెలుంగు భాతిగాఁ జె ♦ లంగె నపుడు.

చ. ఉరగఝషాళినక్రతతి ♦ యొప్పఁగ నందుఁ జలించుచుండె నం
బరము తటిత్కదంబమున ♦ వ్యాప్తముగాఁ దనరారుచుండె న
త్వరగతి వేయిమార్గములఁ ♦ బాఱు ప్రవాహములందుఁ బొల్చుఁ బె
న్నురుగులు హంసముల్ వెలయ ♦ నుత్తమశరద్ఘనయుక్తిమీఱు న
ట్లరుదుగ నొప్పె నభ్రతల; ♦ మంత సురాపగ, కొన్నితావులన్. ౨౨॥ 1147

క. ఉపతరజవమునఁ బరుగిడు, ధరణీతలమునమురీతిఁ ♦ దగఁ గుటిలముగాఁ
బరఁగున్ దద్భాగంబుల, ధరసమముగ నొప్ప నాయ ♦ తంబుగ నిగుడున్. ౨౩

తే. తగ్గుభూములు గన్పడ ♦ డిగ్గిపాఱు
శిలలు తాఁకిన నెగుడు, మి ♦ ట్టలగుతావు
లందు మెలమెల్లనం బోవు ♦ నదియునొక్క
విధముగాకది పాఱెను ♦ వివిధగతుల. ౨౪॥ 1149

ఆ. ఒక్కచోట సలిల ♦ ముద్ధతి నూర్ధ్వము
ఖంబుగాఁగ నేగి ♦ కరుడులగుమి
గలుగు నీటితోడఁ ♦ గడఁగి మార్కొని మఱి
యెగసి క్రిందఁబడును ♦ సొగసుమీఱ. ౨౫॥ 1150

క. సురపథమునుండి యీశ్వరు, శిరస్సునం బచటినుండి ♦ క్షితిపైఁ బడి యా
సురనది సలిలము నిర్మల,తరముగ గతకల్మషముగఁ ♦ దా భాసిల్లెన్. ౨౬॥

క. సురగంధర్వమహర్షులు, ధరపై నివసించునరులు ♦ తత్తోయము శం
కరు శిరసునుండి జాఱుటఁ, బరమపవిత్రంబటంచుఁ ♦ బలుకుచు భక్తిన్. ౨౭॥

సీ. స్పృశియించి రంతట ♦ నిలకు శాపంబున నంబరంబుననుండి ♦ యరుగుదెంచి
నట్టివారలు స్నాన ♦ మాడి శాపమువీడి భాసురతజ్జల ♦ స్పర్శమునను

నిర్ధూతపాపులై ♦ నింగి ద్రోవ మరల స్వీయలోకంబులఁ ♦ జెందిరట్లు
సుప్రకాశంబగు ♦ సురనదీజలములఁ గని మోదమంది లో♦కంబు స్నాన

తే. కృత్యమును సల్పి యుపగత♦క్లేశమగుచు
రహి దనర్చె; భగీరథ♦రాజమౌని
దివ్యరథమెక్కి తేజంబు ♦ దీటుకొనఁగ
ముందు చనుచుండ వెనువెంటఁ♦బోయె గంగ. ౩౦॥ 1153

సీ. దేవర్షిగణములు ♦ దితిజరాక్షసదానవులును గంధర్వయ♦క్షులును గిన్న
రులును మహోరగ♦ములు నచ్చరలు నందఱాభగీరథుని ర♦థానుగ యగు
గంగను గనుఁగొని ♦ కడుఁ బ్రీతులై వెంటఁ జనిరి; యారీతిని ♦ జలచరమ్ము
లరిగె; సరిచ్ఛ్రేష్ఠ♦యయి పాపబృందంబు నిర్మూలనముచేయు ♦ నేర్పుగలిగి

తే. దివ్యయశమునఁ గ్రాలు నా♦దివిజనదియు
నాభగీరథుఁ డెందెందు ♦ నరుగు దానుఁ
బోయె నాతని వెంబడి ♦ పోవు చోట
మార్గమున నొక్కచో మహా♦మహిమఁ గాంచి. ౩౩॥ 1154

క. అతిచిత్రకర్మకరణ ని,రతుఁడై తగు జహ్నుమౌని ♦ క్రతువరమును స
మ్మతిఁ జేయుచుండ సురనది, యతివేగము ముంచె దాని♦నంతయుఁ గడఁకన్.

ఆ. జహ్నుమౌని యప్డు ♦ సరిదవలేపంబు, నెఱిఁగి కోపమడర ♦ నేపు మీఱ
దానిజలమునెల్లఁ ♦ ద్రాగెఁ జిత్రతరంబు, గాఁగ నంత దివిజ♦కాంత మెఱఁగి.

సీ. అతివిస్మయంబున ♦ నమ్మహాత్ముని మనుజవరేణ్యుఁ బూజించి ♦ శైవలినిని
నమ్మహాత్ముని పుత్త్రి ♦ యగునట్లు కావింప నద్దానికాతఁడు ♦ హర్షమొంది
పావనములు గాఁగఁ ♦ బరిగణింపంబడు చెవులనుండి నదిని ♦ సృష్టిచేసె
నద్దానిచే గంగ ♦ యయ్యె జాహ్నవి మఱి; జహ్నుపుత్త్రిక యన♦జగతిఁ బరఁగె

ఆ. నంత దివిజగంగ ♦ యాభగీరథరథ, వరము ననుసరించి ♦ పాఱి యతని
కార్యసిద్ధిఁ జేయఁ♦గా సంద్రమును జేర, వచ్చెనపుడు బలి ని♦వాసమునకు.

క. క్షితిపతిమౌని భగీరథుఁ, డతియత్నముమీఱ గంగ ♦ నటఁ గొని చని యా
క్షితినున్న భస్మరాసిని, మతిఖేదము నొంది చూచె; ♦ మౌనితనదియున్. ౪౦॥

తే. తనజలంబుల నుత్తమ♦తరముల సగ
రక్షితీశ్వరసుతభస్మ♦రాశిఁ దడిపె
దాన గతపాపులై శాశ్వ♦తమగు స్వర్గ
మును గనంబోయిరెంతొ స♦మ్మదము మీఱ. ౪౧॥ 1159

నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

౪౪ - వ సర్గము.

బ్రహ్మ భగీరథుని కడకు వచ్చుట.

చ. క్షితిపతి యిట్లు గంగ తన♦చెంతనె వచ్చుచునుండఁగా సరి
త్పతిఁ గనఁబోయి సాగరులు ♦ భస్మతనొందినచోటికంత, ను
ద్ధతజవమొప్పఁగాఁ జనియెఁ ♦ దత్సలిలంబు నరేంద్రపుత్త్రసం
తతిపయిఁ బాఱఁగా నపుడు ♦ ధాత, జగత్పతితేనికిట్లనున్. ౧ 1160

చ. పురుషవరేణ్య! యాసగరు♦పుత్త్రకు లఱ్వదివేవురొప్పు ని
ర్జరులవిధంబునం గనిరి ♦ స్వర్గముఁ బ్రేతత నుత్తరించి; సా
గరజలమెంతకాలము జ♦గంబున నుండునో యంతదాఁక భూ
వర! సగరాత్మజుల్ సురల♦భంగి దివంబున నుండువారొగిన్. ౨ 1161

తే. గంగ యిది జ్యేష్ఠపుత్త్రి, కాఁ♦గలదు నీకు
నీవు తండ్రిగ నుండుట♦చే వఱలెడు
పేరితో భూతలంబున ♦ విశ్రుతయయి
తనరు; దివమున సంభవిం♦చిన కతమున. ౩ 1162

క. కనుఁ ద్రిపథగ యనునామం,బును; భాగీరథియనంగఁ ♦ బొల్చును నీపే
రున; నీనామవ్యయమునఁ, దనరారును దివ్యగంగ ♦ ధరణీనాథా!. ౪౹ 1163

క. సుర, నర, ఫణి, లోకంబులఁ, దరంగిణి విలాసమొప్పఁ ♦ దాఁ బాఱుటచేఁ
బరఁగును ద్రిపథగ యని యో,ధరణివరా! వినుము నీపి♦తామహులెల్లన్. ౬

క. పరితృప్తిఁ బొందునటులీ, తరంగిణీ సలిలములను ♦ దర్పణముల్ భ
క్తిరతి నొనర్చి ప్రతిజ్ఞను, సరిగా నెఱవేర్పవయ్య! ♦ సాంద్రఖ్యాతిన్. ౭

చ. తనరిన ధార్మికోత్తముఁ, డు♦దారమనీషుఁడునైన చెలంగు న
జ్జనపతి నీకుఁ బూర్వుఁడయి ♦ సాగరసంతతికెల్లఁ దండ్రియై
ఘనుఁడయి యొప్పి యిప్పనికిఁ ♦ గాఁ దమిఁ బూనెను గాని యిష్టసి
ద్ధిని గనఁజాలఁడయ్యె; నతి♦తీవ్రపరాక్రముఁ డంశుమంతుఁడున్. ౯ 1166

చ. సురనదిఁ దెచ్చుకార్యమును ♦ ఘోరతఁ బూనియు స్వప్రతిజ్ఞ, న
ద్ధరణివిభుండు చెల్లెడు వి♦ధంబునఁ జేయఁగఁజాలఁడయ్యె; భూ
సురగుణమండితుండనఁగ ♦ శోభిలి మానివరప్రభావతం
బరఁగిన యాదిలీపుఁడు నృ♦పాలకమానిగదా? భగీరథా!. ౧౦ 1167

చ. జనకుఁడు నీకుఁ బౌరుషము ♦ చాలఁగఁ గల్గిన వాఁడు క్షత్త్రధ
ర్మనిరతి నుండువాఁడు మఱి ♦ మత్సముఁడై తగువాఁడు సత్త్వసం
బున నదిఁ దెచ్చుకార్యమును ♦ బూనఁదలంచెనుగాని దానికై
యనువగుకృత్యమించుకయు ♦ నాతఁడు చేయఁ దలంపఁడయ్యెఁ జూ!. ౧౧

తే. అనఘ! పూరుషసత్తమా! యట్టిప్రతిన
నీవు చెల్లించినాఁడవు కావున నతి
పావనము సమ్మతంబునై వఱలు యశము
జగమునం బొందినాఁడవు శత్రుదమన!. ౧౪ 1169

సీ. గంగావతరణమ్ముఁ గావించితివి నీవు గావున దీన, జగత్ప్రపూజ్య
ధర్మప్రతిష్ఠ నితాంతము పొందితి వీనది నరవర యితరనదుల
వలెఁగాక సర్వదా భవ్యమై స్నానార్హతం దగుఁగాన నీతటిని జలము
లనుస్నానమొనరింపు మనుజేశ! యద్దానఁ బరిశుద్ధుఁడవు,పుణ్యఫలయుతుఁడవు

తే. కమ్ము; నీతాతలకు నుదకక్రియలిట
నాచరింపుము నీకు శుభాధికంబు
గలుగుఁగాత నరేశ యిఁకఁ మదీయ
పదమునకు నేగెదఁ నీవు స్వపురికరుగు. ౧౫ 1170

చ. అనియిటుపల్కి దేవవరుఁడై తగు లోకపితామహుండు పా
వనయశమొప్పువాఁడు తనవచ్చిన చొప్పునఁబోయె దేవలో
కనివసనార్థియై; యశము గ్రాలఁగ నొప్పు భగీరథుండు రా
ణ్మునియుఁ గ్రమంబుగా స్మృతిసమూహము చెప్పినచొప్పు నెన్నుచుఁ.౧౬

క. తనపూర్వులైన సగరుని, తనయులకుం దర్పణంబుఁ దగనొనరిచి త
క్కిన వారికర్లె యొనరిచి, తన పురికేగెం బవిత్రతనుఁడై యతఁడుఁ. ౧౭

చ. పురమునకేగి సంపదలు పొంపిరి పోవఁగ రాజ్యమేలె; నో
తరణికులాబ్ధిచంద్ర! వసుధావిభుఁడై యతఁడుండఁగా నరో
త్కరము వినష్టశోకనుయి కమ్రసదర్థములుఁ సమృద్ధిగం
బరఁగుచునుండ రోగములఁ బాసి ముదంబునఁ దేలె నెంతయుఁ. ౧౮

క. రామా! నీవడిగిన గంగామహిమము విస్తరంబుగాఁ దెల్పితిఁగా
దే!, మహితశుభము లొందుము, శ్రీమమతను నిన్నుఁ బొందు శీఘ్రమెవత్సా!.

ఆ. సందెవేళమించి చనునున్నయది నన్నిఁ
కేమి యడుగవలవదెల్ల విప్రు
లందు ధరణిపతులయందు నితరులందు
గంగ యిలకు వచ్చు క్రమమె వండు. ౨౦ 1175

సీ. ధన్యమై కీర్తిసంధాయకంబయి యాయు వీయంగఁ జాలి యెంతేని వెలసి
పుత్రపౌత్రాదిక భూరిఫలప్రాప్తిదంబునై స్వర్గఫలంబు నొసఁగు
నట్టిదై తగు దీని ననువొంద వినిపించునోవాని పితృగణముఱుముదంబు
నొందుదురు శుభమై యొప్పు నీయాఖ్యాన మవ్యగ్రచిత్తుఁడై యాదరమున

ఆ. నెవ్వఁడు వినునో వాని♦కెల్లయిష్టంబులు, సిద్ధినొందు కీర్తి ♦ వృద్ధినొందు
నాయువెసఁగునఘము♦లన్నియు నశియించు, రఘుకులాబ్ధిచంద్ర!♦రామచంద్ర!.

నలువదినాలవసర్గము సంపూర్ణము.

౪౫-వ సర్గము.

విశాలాపుర వృత్తాంతము.

చ. అని యిటు మౌనిపల్కిన స♦హానుజుఁడై రఘువర్యుఁ డాదృతిన్
విని పరమాద్భుతంబుఁ గని ♦ వేడుకఁ బల్కె మునీంద్ర! నీవు చె
ప్పిన సురనిమ్నగాగమన♦వృత్తము, సంభ్రము ద్రవ్వి పెంచి రా
ట్తనయులు గాంగనీరముస ♦ దానిని నింపుటయున్ వినన్వినన్. ౨ 1177

ఆ. అద్భుతంబు పుణ్య♦మతిపావనంబుగా, నలరుచున్నయవి మ♦హాత్మ! యనుచు
మునివచించినట్టి ♦ ఘనపుణ్యగాథలఁ, దలఁచుచుండ రేయి ♦ తగ గతించె. ౩

చ. తెలతెల వేగినంత రణ♦ధీరుఁడు శత్రునిబర్హణుండు నా
జలజసఖాన్వయుండపుడు ♦ సాంధ్యవిధుల్ నెఱవేర్చి యంత ని
ర్మలమతినొప్పు కౌశికుని ♦ మౌనివరుం గని యోతపోధనా!
యెలమి దగంగ మీరు వచి♦యించినదంతయు వింటి శ్రద్ధతోన్. ౪ 1179

తే. అనుపమంబుగఁ దనరారె ♦ నదియు దాని
వినుటచే నీనిశీథిని ♦ విమలమయ్యె
నట్టి గాథలవిని వాని ♦ నాత్మయందు
నెంచుచుండుట క్షణమట్లు ♦ లేగె రాత్రి. ౫ 1180

సీ. పుణ్యకర్మములను ♦ బొలుపార నొనరించినట్టి మానులకెక్క ♦ నర్హమగుచు
సుఖతరాస్తరణ, సం♦శోభితంబయి తగు నీయోడ మౌనీంద్ర!♦యిటకు మీరు
వచ్చుట నెఱిఁగి స♦త్వరముగ నిచ్చిన దిదె దీనిపై నెక్కి ♦ యెల్లనదుల
యందెక్కుడైన పు♦ణ్యామరనది దీని దాఁటుదమనుచు న♦ద్దశరథసుతుఁ

తే. డాడినంత మహాత్ముఁడా ♦ నతనిమాట
విని మహర్షుల భూపతి ♦ తనయయుగముఁ
గలిసి కౌశికుఁడప్పుడా ♦ గంగదాఁటి
దానియుత్తరతీరంబు ♦ గానఁబోయి. ౬ 1181

క. తనవెంట నదిని దాఁటిం, పను వచ్చిన మౌనివితతి ♦ బహుమానమునన్
దనిపి మరలించి తీరం, బున నించుక గూరుచుండి ♦ పురి యొంపలరన్. ౭

క. కనిరది విశాలయనుపే, రునఁదగు; నాపిదప మునివ♦రుండు దశరథా
వనిపాలసుతులఁ దోడ్కొని, చనియెన్ సత్వరముగా, వి♦శాలాపురికిన్. ౮

క. సురపురికిఁ దుల్యము మనో,హరమున నై యొసఁగు, నగర♦మది; యంత ధరా
వరసుతుఁడు ప్రాజ్ఞుఁ డమ్ముని, సురపతిఁగని చేతులొగ్గి ♦ శుభతమభణితిన్.౧౦॥

తే. పలికె మౌనీంద్ర! యాదివ్య♦పత్తనంపు
మహిమ యెయ్యది, యేరాజ♦మండనుండు
దీనినిప్పుడు పాలించు? ♦ వానియన్వ
యం బదెయ్యది? విన మోద♦మలరె నాకు. ౧౨ 1185

క. వినిపింపు, నీకు శుభమగు, నన విని యమ్మౌనివర్యుఁ ♦ డానగరపురా
తనవృత్తాంతముఁ జెప్పం, గను బూనివచించె; నగర♦కథ నిఁక వినుమా!. ౧౩

ఆ. ఇందు జరగినట్టి ♦ వృత్తాంతమును మఱి
దానికనుగుణముగఁ ♦ దగినయింద్రు
చరితఁ దెల్పువాఁడఁ ♦ బరమశుభంబగు
నింక వినుము మున్ను ♦ కృతయుగమున. ౧౪ 1187

క. దితిసుతులతిబలవంతు, ల,దితిసుతులతిధార్మికులును ♦ ధీరులు బలసం
యుతులు నయిరంతవారల, మతులం దొకయూహతోఁచె♦మహితగుణమణీ!.

క. మన కెల్ల ముదిమి రోగని, ధనములు లేకుండు టెట్లొ? ♦ తగనట్టి విధం
బున నుండవలయునని చిం,తన సేయఁగ మార్గమొండు ♦ తనరె విధిగతిన్.౧౬॥

ఆ. పాలకడలిఁ జిలికి ♦ భాసమానామృత
మును గ్రహింపవలయు ♦ ననెడు నూహ
మనములందుఁ దోఁపఁ ♦ గను వారలద్దాని
నిశ్చయించి కార్య♦నిరతి మెఱయ. ౧౭ 1190

తే. అమితతేజులు గావున ♦ నహిపతియగు
వాసుకినిఁ జిల్కుత్రాడుగ ♦ భాసురమగు

పాలసముద్రమును మథించుట.

మందరాద్రిని కవ్వము ♦ మాడ్కిఁ జేసి
పాలకడలిని జిల్కర ♦ వ్వారలెలమి. ౧౮ 1191

సీ. (వేయివర్షములంతఁ ♦ బోయిన వాసుకి శిరములు చాల భీ♦కరగతిఁ దగు
విషములఁ గ్రక్కుచు ♦ వెసఁ గొండశిలలను గోఱలఁ గరువంగఁ♦గొండఱాలు
జ్వలనసంకాశమై ♦ వెలయు హాలాహల విషమయి యొసఁగె న♦వ్విషముచేత
మనుజామరాసుర♦మండిత జగమెల్ల దహియింపఁ బడియె నం♦త సురలెల్ల

తే. నమ్మహాదేవుఁ బశుపతి ♦ నాదిదేవు
శంకరుని రుద్రుఁ గనఁబోయి ♦ శరణుఁ జొచ్చి
కావవే! కావవే! మమ్ము ♦ కరుణ ననుచుఁ
బ్రస్తుతింపఁగ దేవాధి♦పతియగు హరి, 1192

చ. కరముల శంఖచక్రములు ♦ గ్రాల నటం బొడసూపి పల్కె, నుం
దరముగ సుస్మితం బొలయ ♦ నాకవరేణ్య! త్రిశూలి! నీవు ని
ర్జరగణమందు నాద్యుఁడవు ♦ సర్వసుపర్వులు పాలసంద్రముం
దరువఁగఁ దొల్తఁ గల్గినది ♦ తావకమై తగుఁగాదె గావునన్. 1193

తే. అగ్రపూజగ నెంచి యీ ♦ హాలహాలము
నెమ్మి గ్రహియింపుమా! దేవ ♦ నికరమందు
నగ్రజుఁడవౌట దేవేశ! ♦ యనుచు నచట
హరి యదృశ్యతనొందె న ♦ య్యవసరమున. 1194

చ. హరిహయముఖ్యులెల్ల భయ ♦ మందుటఁ జూచి రమేశువాక్యమున్
వరుసఁ దలంచి యప్పు భగ ♦ వంతుఁడు హాలహలంబునున్ భయం
కరము సుధారసంబువలెఁ ♦ గ్రన్నన లోఁగొని, వారి వీడి శం
కరుఁడు యథేచ్ఛగా నరిగెఁ ♦ గ్రమ్మఱ దేవతలెల్ల నంబుధిన్. 1195

చ చిలుకుచునుండ మంథరము ♦ చెందె నధోభువనంబు దేవతా
వళి మధుసూదనుం దలఁచి ♦ భక్తినుతించెను భూతరాశికిన్
జలరుహనేత్ర! నీవెగతి ♦ సర్వసుపర్వులకీవె దిక్కు నాఁ
బలుకఁగనేల మమ్మేలమిఁ ♦ బర్వఁగఁ, గావవె కొండనెత్తవే. 1196

చ. పనియిది దుర్లభంబగుట ♦ భద్రభుజాబలసార! నీవు ద
క్క నొరుఁడు శక్తుఁడే, యనినఁ ♦ గాంచనచేలుఁడు కూర్మతాకృతిం
గొని తనవీఁపునన్ నిలిపి ♦ క్షోణిధరంబును, క్షీరనీరధిన్
దనరఁగఁ బర్వలించె మఱి ♦ దానవవైరి మహీధరాగ్రమున్. 1197

తే. హస్తతలమున ధరియించి ♦ యసురవరుల
నడుమ నిలువంగఁబడి గిరి ♦ నాయకుని ద
గంగఁ దరువంగఁ జొచ్చె లో ♦ కమయుఁడౌట
నాటఁగా దేవతలు ముద ♦ మంది చూడ.) 1198

—ధన్వంతరి పుట్టుట.—

సీ. అబ్దంబులొక్క స ♦ హస్రంబు గడువంగ దండకమండులు ♦ ధారియగుచుఁ
దొలుత ధన్వంతరి ♦ తోఁచె నవ్వలరూప మలరారు నచ్చరల్ ♦ గలిగి దనుజు
లంబువుఁ జిలుకుట ♦ నలపురసంబును దానినుండియె వని ♦ తలు జనించి
రట్లుగావున నె యా ♦ యంగన లప్సరసలటంచుఁ బరఁగిరి ♦ చారుకాంతిఁ

తే. గ్రాలువా రఱువదికోట్లు ♦ గా గణింపఁ
బడిరి; తత్పరిచారికల్ ♦ వరుస నింద
అంచు లెక్కింపఁదరమౌనె ♦ యప్సరసలు
తమకుఁ బతియెవ్వఁడగునని ♦ తా రరయుమి. ౨౧౪ 1199

క. సురదానవులందెవరా, తరుణుఁ గ్రహియింపరైరి ♦ దానన వారల్
పరఁగిరి సాధారణలనఁ, దరువాతన్ వరుణపుత్రి ♦ తాఁ దోఁతెంచెన్. ౨౨

తే. భాగ్యశాలిని యానారి ♦ వారుణి యనఁ
గడలినుండియె యట వెలు♦వడి గ్రహించు
వారలెవ్వరో ? తనునని ♦ వరుస నరసెఁ
గాని దితిజులు గ్రహియింప ♦ మానిరంత. ౨౩ 1201

క. వారుణి, ననిందిత నసుర, వారముమాత్రము గ్రహించె ♦ వారుణిఁ గొనమిన్
బేరొంది రసురు, లన దివి,జారులు; సురవైరి యసురు ♦ లద్దానిఁ గొనన్. ౨౪

చ. సుర గ్రహియింప నంతదివి♦జుల్ పులకాంచితదేహులౌచు ని
ర్భరమగు సమ్మదంబుఁ గని ♦ భాసిలి రాఁగటఁ గౌస్తుభంబునాఁ
బరఁగెడురత్నమంత నర♦పాలకుమారక! యుత్తమామృతం
బరుదుగఁ బుట్టె సంభ్రమున ♦ నశ్వవరంబుదయించె ముందుగన్. ౨౬ 1203

తే. ఖ్యాతినది నొందె నుచ్చైశ్శ్ర♦వాఖ్య రామ!
యమృతమునకయి పోరాడి ♦ యసురదనుజ
వంశములు పెక్కుమడిసె, దే♦వతలు మీఱి
దానవులఁ ద్రుంచి వైచిరి ♦ దారుణగతి. ౨౭ 1204

చ. దనుజులు స్వీయమా బలము♦దారత నొందఁగ రాక్షసోత్కరం
బు నొకటిగాఁగఁ గూడ జగ♦ముల్ వెతఁజెందఁగఁ జేయుయుద్ధమ
య్యెను బహుఘోరరీతి నపు♦డే ప్రళయంబగు నట్టులౌటయున్
దనుజనిషూదనుండు బల♦దర్పసమగ్రుఁడు చక్రి యంతటన్. ౨౮ 1205

క. జగముల మోహింపఁగఁ జే,యఁగఁజాలిన మాయఁబూని♦యట మోహినినాఁ
దగు నాఘంబున నద్దను, జగణంబుననుండి సుధను ♦ సరగ గ్రహించెన్. ౨౯

తే. అక్షయుఁడు పురుషోత్తముం ♦ డాదివిష్ణు
వతిబలుండంత నెదిరించి♦నట్టి యసురు
లను నడఁచి తను శరణుసొ♦చ్చిన దివిజుల
బలసమగ్రులఁ గావించె ♦ భవ్యకరుణ. ౩౦ 1207

క. దనుజామర యుద్ధంబపు, డనూనభయదంబు వెలయ ♦ నమరులు శౌర్యం
బునఁ బొలిచి దితితనూజా,తనిచయమును ద్రుంచి రవలఁ ♦ దమి నింద్రుండున్.

తే. దితితనూజులఁ దునిమి ము♦దితుఁడయి ముని
సంఘచారణగణసుధా♦సహితముగను
నలరి లోకవ్రజంబు న♦హార్యశౌర్య
మమరఁ బాలించెఁ బరమేశు ♦ నాదృతిఁ గని. 1209

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

౪౬-వ సర్గము.

—పుత్త్రశోకాతురయైన దితి తపంబు చేయుట.—

క. తనకొడుకు లీగతిని మృతిఁ, గనుటకుఁ బరితాపమంది ♦ కశ్యపుమారీ
చుని దితి, తనభర్తను గని,యనియెను, భగవంత ! నీదు♦నాత్మజులెల్లన్. ౧

క. బలమధికముగం దనరుట,వలన మదీయాత్మభవుల ♦ వధియించిరి సు
మ్ముల హతపుత్త్రికనైతిని, గలుషహరా ! యింక దీర్ఘ♦కాలతపమ్మున్. ౨ 1211

చ. ఒనరిచి దాని పెంపున స♦ముజ్జ్వలతేజుని నింద్రహంతయౌ
తనయునిఁ బొందఁగోరెదను ♦ ధర్మవిదుత్తమ ! యట్టినేఁ దపం
బును సలుపంగఁబూనెదను; ♦ బుత్త్రుని శక్త్రుని జంపఁజాలి లో
కనికరనాయకుండునయి ♦ గ్రాలెడువాని నొసంగఁగాఁదగున్. ౩ 1212

తే. [మఱియు నాతనుజాతుండు ♦ మహితచాపుఁ
డతిబలుండును నాస్తితి♦సంతయు నెఱిఁ
గి సముద్భియునై కీర్తి ♦ నెసఁగువాఁడు
గావలయు నట్టివానిని ♦ గమఁణ నిమ్ము.] 1213

క. అందులకై తపమొనరిచె,దం దగ నిమ్మా ! యనుజ్ఞ ♦ దయతోయి ననునా
సుందరి పలుకులకు మరీ,చిం దండ్రీ యనెడు మారీచి♦శీతకగుఁడెదన్. ౪ 1214

క. అలరుచుఁ గాశ్యపుఁ డిట్లని, పలికె మహాతేజుఁ డపుడు♦పరినితదుఃఖా
కులయైన దితినిఁ గని యో, లలనా ! నీకోరిక సఫ♦లంబగుఁ జుమ్మా!. ౫ 1215

తే. నీకు శుభమగుఁ దపమె ప♦న్నిధిగ నెంచి
సుతుఁడు ప్రభవిల్లునందాఁక ♦ శుచిగ నుండు
మట్టులుండిన నిని శ♦క్రాంతకుఁడగు
తనయుఁ గనుదువు; వేయివ♦త్సరము లిట్లు. ౬ 1216

మ. పరిశుద్ధిం దనరారి యుండుదువ, యేఁ ♦ బద్మాక్షి ! లోకత్ర...
వసుఁడౌ పుత్త్రుఁడు గల్గు నన్మనుకం♦పన్ నీకునంచాడి, ని
ర్భర తేజుం డపుడాత్మహస్తమున, భా♦ర్యా దేహముం దాఁకి దుః
ఖరతం బొందిన చిత్తమూఱడిలఁగాఁ ♦ గాంతోపరంబంటుచున్. ౭ 1217

తే. ఊఱడించుచు నల్లన ♦ నుశుభమ్ము
నీకుఁ బ్రాపించునని పల్కి ♦ నిజతపోవ
నంబునకుఁ బోయె, భర్త వ♦రంబొసంగి
చనఁగ దితియును బరమహా♦ర్షమ్మునొంది ౮ 1218

సీ. తనయుఁ గాంచెడు వేడ్క♦దనర విశాలాఖ్యపురికిఁ బూర్వస్థాన♦ముగఁ జెలంగు
చున్న కుశప్లవ♦నోన్నతస్థానంబుఁ జేరి తీవ్రతపంబు ♦ చేసె; దితియుఁ

దపమిట్లు సల్ప శ♦తక్రతుఁడు వినయాద్యమలగుణంబుల ♦ నతిశయిల్లి
పరిచర్యయొనరించె ♦ ఫలమూలకుశసమిజ్జలముల మఱియును♦జ్వలను నింక
తే. నెద్ది యాదితికోరున♦వెల్లఁ దెచ్చి
యొసఁగుచు నొడలుఁ బిసుకుచు ♦ నురుతరశ్ర
మముఁ దొలంగించునట్టి వీ♦వనలు విసరు
చును మఱియుఁ బెక్కుపరిచర్య♦లను నొనర్చె. ౧౦॥ 1219
క. ఏకాలమ్మున నాదితి, యేకార్యము సేయఁబనుచు ♦ నింద్రుండపుడే
యాకృత్యము నెఱవేర్చుచు, నీకరణిఁ సేవచేసె ♦ నెంతయు శ్రద్ధన్. ౧౧
ఆ. వేయివత్సరములు ♦ వెలసెను బదియేండ్లు
కొఱఁతగాఁగ నపుడు ♦ కోమలాంగి
యింద్రుసేననెంచి ♦ యెంతయుఁ బ్రీతయై
పలికెఁ గపటహీన♦భాషణముల. ౧౨ 1221
చ. తనయుఁడు వేయివర్షములు ♦ దాఁటఁగఁ గల్గునటంచు నాదుప్రా
ర్థనమునఁ బ్రీతుఁడై త్రిదశ♦రాజ! భవజ్జనకుండు నాకు ని
చ్చెను వరమాకుమారుఁగనఁ ♦ జేయుచు నుండుఁ దపంబు నేను నిం
కను బదియేండ్లు తక్కువఁగఁ ♦ గన్పడుచున్నవి వీరసత్తమా!. ౧౩॥ 1222
తే. భద్రమగు నీకు నింద్ర! యా♦పదియుఁ జెల్లె
నేని సోదరుఁ జూచెద ♦ వెల్లకాల
మతఁడు నిన్నుజయింపఁగ ♦ నాత్మనెంచు
నతని నొడఁబఱచెదను నీ♦కై కుమార!. ౧౪ 1223
ఉ. వైరముఁబాసి నాకొడుకు, ♦ వాసవ! నీవయి భ్రాతృమైత్రిఁ బెం
పారఁగఁ గూడియుండుగతి ♦ నావృత్తిఁజేసెదఁ జింతఁబాసి నా
కూరిమిపుత్రు నాతనిని ♦ గూడి జగత్త్రయిగెల్చి తజ్జయో
దారఫలంబు నీవతి ము♦దంబునఁ బొందుదువంచు వేడ్కతోన్. ౧౫ 1224
తే. పలికె నాతనిసేవచే ♦ లలన మఱచి
యంత, నాదితి గగనమ♦ధ్యంబునందు
భాస్కరుఁడు వెల్గ నిద్ర లోఁ♦బఱుప నపుడు
తలనునుపఁ దగుచోటఁ బా♦దములుఁ జేర్చి. ౧౬ 1225
సీ. శయనించె నిట్టులా♦చాన, శీర్షస్థలిఁ బాదములను నిల్పి ♦ పాదయుగము
నునుపఁగాఁ దగుచోట♦నుత్తమమూర్ధజంబులనుంచి నిద్రించు♦పోలఁతిఁగాంచి
యశుచి యాట నెఱింగి ♦ యమరేశుఁడీ దితి గర్వించినదటంచుఁ♦గడఁగి నవ్వె
తనవైరి వధియింప ♦ ననువగు సమయము దొరకె నటంచుబ్బి ♦ తరుణిదేహ
తే. వివరమును జొచ్చి ధైర్యంబు ♦ వెలయ గర్భ
మేడు తునకలుగాఁ దెగ♦నేసె రామ!

యవ్విధంబున నూఱంచు ♦ లమరునట్టి
కులిశమున గర్భమును, దెగఁ ♦ గొట్టునపుడు. ౧౮౪ 1226

తే. గర్భమది సుస్వరమ్ము త♦గంగ నేడ్చె
దాన దితియును మేల్కాంచె ♦ దనుజవైరి
యేడువకు మేడువకు మంచు ♦ నెసఁగు తేజ
మునరఁ బలుకుచు నదియేడ్వ ♦ నతఁడు దునిమె. ౨౦ 1227

చ. శతమఖుతోడ నాదితియుఁ ♦ జంపకు చంపకు! మంచుఁ బల్కె దై
వతపతి యంతఁ దల్లినగు ♦ వాక్యమునుం దమి గౌరవించి యు
ద్ధతి కులిశంబు కేలఁ దగఁ ♦ దానటనుండక వచ్చి తల్లి నా
దృతిఁ గని పల్కెఁ గేల్మోగిచి ♦ దేవి! వచించెద నాలకింపుమా!. ౨౧ 1228

తే. అశుచివై తలవెండ్రుక ♦ లంఘ్రులుండు
ప్రక్కనునిచి నిద్రించితి ♦ వాసవాంత
కుని ద్వదాత్మజు నవకాశ♦మును గని వధి
యించితిని నేను నేడుగా ♦ నిపుడు తల్లి. ౨౨॥ 1229

నలువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౪౭ - వ సర్గము.

—సప్తమరుత్తుల చరిత్రము.—

క. క్షమియింపఁదగుదు వీవని, యమరేంద్రుఁడు పల్కె నంత ♦ నాదితి గర్భం
బమరేశునిచేతన్ భాగము లేడుగఁ జేయఁబడుటఁ ♦ గని మదిలోనన్. ౧

మ. అతిదుఃఖాకులయౌచు దుర్జయుని, దే♦వాధీశునిం గాంచి హృ
ద్గతశోకంబునడంచి యాఱడిలి ప♦ల్కెంజొచ్చె నింద్రా! బలా
హిత! నాతప్పునఁ జేసి గర్భమిది య♦య్యెన్ సప్తధా ఛేదితం
బు తగం జూచిన నీదుతప్పిటు, లవం♦బున్ లేదు నిక్కంబుగన్. ౨ 1231

క. తునియలుచేసిన గర్భం, బునకుం బ్రియమొనరుపంగఁ ♦ బోలును దానిన్
మనమునఁ గోరెదనిఁక నీ, తునియలు సప్తానిలులప♦తుల్ గావలయున్. ౩

సీ. ఈనాకుమారకు ♦ లేడ్వురు నింకవాతస్కంధ పతిపా♦తంబు గలుగు
దేవతలయి మఱి ♦ దివ్యరూపంబుల మారుతాఖ్యలను వ్యో♦మమునఁ దిరుగు
దురు గాక; యొక్కఁడం♦దుఁ జరింపఁదగు బ్రహ్మలోకంబునం దింద్ర♦లోకమందు
నితరుఁడు తార్తీయుఁ ♦ డెసఁగు కీర్తిని వాయువనుపేర నభమున♦నల్లు తిరుగఁ

తే. దగును; తక్కిననల్వురు ♦ తనయులమర
పాలకా! నీదునాజ్ఞ దే♦వత్వమొంది

దిశల నాల్గింటి నిచ్ఛమైఁ ♦ దిరుగవలయు
నీకు శుభమగుఁగాక యో♦పాకవైరి. ౬ 1233

క. "మారుద" యని యప్పుడు బల, వైరీ! నీవనుటచేత ♦ వారు జగముల౯
మారుతు, లను విఖ్యాతి౯, గారవమునఁ గాంతురనుచుఁ ♦ గాంతవచింప౯.

క. బలసూదనుఁడు పురందరుఁ, డలరుచు దితిపల్కినట్టి ♦ యమ్మాటల, కం
జలి చేసి పల్కె నీదగు, పలుకు ప్రకారంబె యగును ♦ బద్ధతులెల్ల౯. ౮ 1235

క. అనుమానము లేదించుక,యును నీకొడుకులు సురత్వ♦మొంది తిరుగు వా
రనయము నీకు శుభంబగు, నని వారిటులాతపోవ♦నాంతరమందు౯. ౯ 1236

ఆ. నిశ్చయంబుచేసి ♦ నెమ్మిఁ గృతార్థులై
యాత్మపదము నొంది ♦ రనుచు వింటి
మెచటఁ దావసించి ♦ యింద్రుండు తపమును
జేయు దితికి సేవ♦చేసె మున్ను. ౧౦ 1237

క. తనరారు దేశమది యిదె?, వినవయ్యా రామచంద్ర! ♦ విషయంబున నిం
దును బొల్చు రాజవంశ,మ్మును దెల్పెద మీకులమునఁ ♦ బూర్వుండగుచు౯.

తే. యశమునం దగు నిక్ష్వాకు♦వలరె నతని
యంగనయగు నలంబుస♦యందుఁ బరమ
ధార్మికుండు విశాలాఖ్య ♦ తనయుఁ డలరె
నతఁడె నిర్మించె నీవిశా♦లాఖ్యపురము. ౧౧ 1239

సీ. అతనికిఁ గల్గె మ♦హాబలుండగు హేమచంద్రుఁ డాతనికి సు♦చంద్రుఁ డలరె
నతనికి ధూమ్రాశ్వుఁ♦డనుసుతుండుదయించె, నతనికిసృంజయుం♦డాత్మజుండు
వానికి శ్రీప్రతా♦పంబులుగల సహదేవుండు తనయుఁడై ♦ తేజరిల్లె
వానికిఁ గొడుకయ్యెఁ♦బరమధార్మికుఁడయి యలరుకుశాశ్వుఁడ♦య్యనఘమతికిఁ

తే. దేజమున నొప్పి శౌర్యంబు ♦ దేజరిల్ల
నలరుచున్నట్టి సోమద♦త్తాహ్వయుండు
కలిగెఁ; గాకుత్స్థుఁ డతనికిఁ ♦ గలిగె నతని
తనయుఁడైనట్టి సుమతి ప్ర♦తాపశాలి. ౧౬ 1240

క. సురసంఘప్రతిమానుం, డరాతి దుర్జయుఁడు నొచు ♦ ననువొందఁగ నీ
పురమున వసించుచున్నాఁ, డరయఁగ నీసమయమందు ♦ నమలగుణాఢ్యా!.

సీ ఇక్ష్వాకుకులమున ♦ నిపుడు పేర్కొనినట్టి వీరలే ప్రఖ్యాతి ♦ వెలయువార
లాయని నందియ♦మందకు మిక్ష్వాకుకరుణవిశాలాన♦గరమునకధి
పతులైన నరపతి ♦ వరులెల్ల దీర్ఘాయు రతిశౌర్యములు వెల♦యంగఁ బరమ
ధార్మికులయి మహా♦త్వంబునఁ జెలువారు చుందురీ రాత్రియిం♦దుండుదమును

తే. ఖముగ, రేపుదయంబునఁ ♦ గదలి జనకుఁ
గానఁ జనవచ్చునని యె; న♦క్కాలమందు
విమల తేజుఁడు సత్కీర్తి ♦ వెలయువాఁడు
నైన సుమతియు మునిరాక ♦ నాలకించి. ౨౦ 1242

క. తనబంధులు ఋత్విజులును, వెనువెంటఁ రాఁగ మౌని ♦ వృత్రారిఁ గనం
జని మిగులఁ బూజలొనరిచి, వినీతుఁడయి కేలుమోడ్చి ♦ పృథ్వీశుఁ డనున్.

తే. కుశలమే మీకు మౌనీంద్ర! ♦ కోరి మీర
లరుగుదెంచుట ధన్యుండ♦నైతి మీయ
నుగ్రహమునొందితిని సమా♦నుండు నాకుఁ
గలఁడె యింతటి పుణ్యంబు ♦ గలుగువాఁడు. ౨౨ 1244

నలుబదియేడవ సర్గము సంపూర్ణము.

౪౮-వ సర్గము.

అహల్యావృత్తాంతము.

క. సుమతియు, విశ్వామిత్త్రుఁడు, తమతమ క్షేమంబు లొప్పి♦దము మీఱంగా
నుమతం దెలుపుకొనిరి యా,సుమతియు నవ్వల మునీంద్రుఁ♦జూచి మహాత్మా!.

సీ. మాకు శుభంబగుఁ♦గాక; కుమారకుల్ వీరిద్దరెవ్వరు? ♦ వీరియాకృ
తుల విధంబునుఁ జూడఁ ♦ దోఁచె విష్ణునిఁబోలునట్టి పరాక్రమం ♦ బలరువార
లనినాకు; దంతిసిం♦హములట్లు గాంభీర్య పౌరుషగమనముల్ ♦ ప్రబలుచుండ
వ్యాఘ్రవృషంబుల♦యట్లు భయంకర సవిలాసగతులు నె♦సంగుచుండఁ

తే. బొలిచిరీ వీరవర్యులు ♦ లలితపద్మ, పత్త్రసువిశాలనయనులై ♦ ప్రకటఖడ్గ
భూరితూణీరచాపముల్ ♦ పూని యశ్వి, దేవతలఁ బోలు రూపంబు ♦ తేజరిల్ల.

క. తను సుందరతకు నీడగు, సమానయౌవనము వెలయ ♦ నలరారిరి వీ
రనిమిషు లిచ్చను క్షితినిం, గన దివముననుండి దిగిన♦గతి నుందురు మా!. ౩౫

సీ. మృదుపదంబులుకంద ♦ మిగులఁ గఠినమార్గముల నిటవచ్చిరి ♦ యలరు వీరి
గాత్రసౌందర్యంబుఁ ♦ గాంచినఁగోరిక లన్నియు నెఱవేఱె ♦ యున్నమాడ్కి
కనఁబడుచున్నది ♦ కద్రుపాపులు వీర్లెవరి పుత్త్రకులన్న ♦ యెఱుఁగుదీవు
కానఁ జెప్పుము దివా♦కరశీతకరు, లభ్రమునుబోలె నీదేశ♦మును నలంక

తే. రించుచున్నారు వీరు శ♦క్తిరమాన,మునను నింగితచేష్టితం♦బులఁ బరస్ప
రము సమానముగాఁ బోల్తు ♦ రమలశస్త్ర,ధారులౌ వీరు హేతువె♦ద్దానిఁబూని.

క. అతికఠినమార్గముల రాఁ, గతమేమొకొ? తత్త్వమెల్లఁ ♦ గౌశిక! వినఁగో
రితినని యిట్లా ధరణీ,పతి యడిగిన మౌనివరుఁడు ♦ భవ్యోక్తులతోఁ. ౬౫

క. తామందఱు సిద్ధాశ్రమ, సీమన్ నివసించుటయుఁ బ్ర♦సిద్ధమఖము, ను
ద్దామపరాక్రమ మొప్పఁగఁ, దామై చెఱుపంగఁదోఁచు ♦ దనుజుల లీలన్. ౬

క. తునుముట జనకునియాగముఁ, గనఁబోవుట మొదలుగాఁగఁ ♦ గలవృత్తాంతం
బును విడువకుండఁ జెప్పిన, మునిపల్కుల నాలకించి ♦ భూమీశ్వరుఁడున్. ౭

మ. పరమోత్సాహము మీఱఁగా విధిగతిం ♦ బ్రాప్తించి సత్సామహీ
వరసత్సూనుల భూరిబాహుబలులన్ ♦ భవ్యాతిథేయాప్తులన్
బరమాభ్యాగతులన్ యథావిధిగ నో♦ప్పం బూజఁ గావించె దా
శరథుల్ భూపతిపూజలంగొని తమి♦స్రంబుచ్చిరందాదృతిన్. ౯ 1252

చ. మునిపతితోడ రాఘవులు ♦ భూపతియింటను రేయిఁబుచ్చి వేఁ
గిన మిథిలాపురీగమన♦కృత్యమునం దమిమీఱఁ బోయి రం
త నిఖిలమానులా దశర♦థప్రియసూనుల కర్హపూజచే
సిన సుమతిన్ నుతించి మదిఁ ♦ జెందినసంతస మొప్ప నంతటన్. ౧౦ 1253

క. జనకునిపురమును శుభకర, మును మిథిలను గాంచి దానిఁ ♦ బొగడిరి మేల్మే
లని రాముఁడు మిథిలకు దా, పునఁ దగు వని నాశ్రమంబుఁ ♦ బూర్వతరంబున్.

తే. రమ్యమై నిర్జనంబయి ♦ రాజిలంగఁ
గాంచి గాధేయుతో మాని♦కాంత!, శ్రీస
మృద్ధి గలయిది యాశ్రమ♦మే యనఁదగి
యున్న, దిట లేదు మానీంద్రు ♦ లున్నజాడ. ౧౨ 1255

క. ఏమిది యిట్లుండుట మును, పే, మునియాశ్రమమొ యిద్ది♦యే వినఁదలఁతున్
నామహితవాక్యకుశలుం, డా మునిపతి భూరితేజుఁ ♦ డపుడిటుపలికెన్. ౧౩

తే. సంతసంబయ్యె రామ! యా♦శ్రమమిదెవరి
దో? మహాత్మకుఁ డెవఁడు కో♦పోగ్రుఁ డగుచు
దీని శపియించెనో దీని♦ తెఱఁగ దెల్ల
నున్నరూపున వచియింతు ♦ నోకుమార!. ౧౪ 1257

క. మునుపిద్ది మహాత్ముండై, మునినాయకుఁడైన గౌత♦ముని యాశ్రమమో
యనఘా! దివ్యంబై యిది, తనరారుట దేవపూజి♦తంబగుఁ జుమ్మీ!. ౧౫

క. అనులయశుండగు నాగౌ, తముఁ డిందు నహల్యఁగూడి ♦ తపమొనరిచె న
బ్దము లెన్నెన్నియొ యాతఱి, నమరేశుఁడు మానిలేని ♦ యదనెఱిఁగి తగన్.

క. మునివేషంబును దాలిచి, చని యందు నహల్యఁ జూచి ♦ చపలాక్షీ! కా
మనిబద్ధచిత్తులగు వా, రనయము క్రీడించుచుందు ♦ రాత్మేచ్ఛమెయిన్. ౧౭

క. ఋతుకాలనియమమును స,న్మతిఁ జూడరు బ్రహ్మ నిన్ను ♦ మదిఁగోరి చమ
త్కృతిఁ జూపి సృష్టిచేసె; సు,దతి! నీతో సంగమంబుఁ ♦ దమిఁ జేయుంగన్.

ఆ. మదిని గోరినాఁడ ♦ మహిళామణీ! రతి
యొకటె వాంఛ నాకు ♦ నొప్పఁ బుత్ర
వాంఛ లేదు నిజము ♦ పంచాస్యమధ్యమా!
యని సహస్రనయనుఁ ♦ డలరిపలుక. ౧౮॥ 1262

చ. మనమున నిట్టు లెంచె సతి♦మానినివరుండిటు వేఁడఁ డెన్నఁడున్
గనుక నొసంగ దయా నితఁడు ♦ కామవిమోహితుఁడై సురేశుఁడో
య్యన ననుఁ గోరుచుంట చెలి♦యంబడి యుండెను గాదె యిప్పుడీ
తని మునినాథువేషమును ♦ దాల్చిన యింద్రునిఁగాఁ దలంచనే". ౧౯ 1263

చ. అని యిటులా యహల్యమది ♦ యందు వినిశ్చయ మొప్పఁ జేసి యా
తనిపయి నున్న ప్రేమమొయిఁ ♦ దద్గతముం దగఁ దీర్చి దుష్టబు
ద్ధిని గొని; యంత, వాంఛితము ♦ తీరఁ గృతార్థత నొందు సంతరా
త్మను సురపుంగవుఁ గాంచి వని♦తామణి యివ్విధిఁ బల్కె నేర్పునన్. ౨౦ 1264

ఆ. నేఁ గృతార్థనైతి ♦ నిర్జరేశ్వర! ప్రభూ!, బాగుసేయకిచట ♦ వేగపొమ్ము
మానదుంపవీవు ♦ కాన నన్నును నన్ను, నెపుడు కావవలయు ♦ నిటు నిలువక.

చ. అనుచు నహల్య పల్క నమ♦రాధిపుఁడెంతయు నవ్వి యోనితం
బిని! పరితుష్టినొందితిని ♦ వేగము వచ్చినదారిఁ బోయెదన్
మనమున శంక మానుమని ♦ మానిని యూఱడఁ బల్కి నాతిపై
మనసిజు కేళిఁ దేలి యిఁక ♦ మౌనివరుం డరుదెంచునేమొకో?. ౨౨॥ 1266

తే. అనుచు ననుమానమొంది భ♦యంబు గదురఁ
బదయుగము త్రొట్రుపడఁగ, జ♦వంబు మీఱఁ
బర్ణశాలను దాసిని ♦ వదిలి వెడలె
నింద్రుఁ డీరీతి వెడల, మౌ♦నీంద్రుఁ డపుడు. ౨౩ 1267

సీ. పుణ్యతీర్థోదకం♦బుల స్నానమొనరించి సమిధల దర్భల ♦ సంగ్రహించి
ప్రజ్వలజ్జ్వాలముని ♦ యగిది వెలుంగుచు భూరితపోబలం♦బునఁ బొదలుచుఁ
ద్రిదశదానవులచే ♦ నెదిరింపఁగారాక యప్రతిమప్రభా♦వాధికుఁడయి
తనదు గౌతమముని♦తల్లజుం డాశ్రమమును బ్రవేశింపంగఁ ♦ గని సురేశుఁ

ఆ. డతిభయంబునొంది ♦ యంతమ్ముతప్పిన, మానుషోషనుండ ♦ మునివరుండు
తనదు రూపమొంది ♦ తగనిపనికిఁ జొచ్చి,నట్టి యమరనాథు ♦ నచటఁ గాంచి.

క. శీలమె యాభరణముగాఁ, గ్రాలెడు గౌతముఁడు రోష♦కలితుండయి యో
బాలిశ నారూపమ్ముం, దాలిచి చేసితివె చేయఁ♦దగనట్టి పనిన్. ౨౫ 1269

తే. కాన నీయండకోశంబు ♦ కడువడిఁ బడుఁ
గాక యని శాపమిడె ముని♦కాంతుఁ డిట్లు

కోపమునఁ బల్కె శక్రుండ♦కోశపుఁడై
పృథ్విపైఁబడె నిట్లు. శ♦పించి యతని. ౨౮ ౻ 1270

తే. అమ్మహాత్ముండు శపియించె ♦ నతిఁ నిట్లు
పెక్కు వేలేండ్లు నివసింపు ♦ నిక్కడఁ బవ
మాను భక్షించు మను భూత♦మండలమున
కగపడక భస్మరాశి శ♦య్యగఁ దగంగ. ౩౦ 1271

సీ. ఆహారములు లేక ♦ యధిక తాపంబున నీయాశ్రమమునందె ♦ యింక నిలువు
మరిదుర్జయుండైన ♦ యట్టి శ్రీరాఘవుం డతిఘోరమైన యీ♦యడవి కెపుడు
వచ్చునో యపుడు త♦ద్భవ్యపాదపరాగ సంపర్కమున గత♦శాపవగుచుఁ
బరిశుద్ధ వౌదువు ♦ పరమాత్ము నాతని నాతిథేయంబున ♦ నలరఁ జేసి

తే యంత లోభమోహంబుల ♦ నవలఁ దోలి
నాదు చెంగటఁ దమిమీఱ ♦ నీదుతనువుఁ
దాల్తువని దుష్టచారిణిఁ ♦ దనదుభార్యఁ
దిట్టి శాపంబునకును ము♦క్తిని వచించి. ౩౩ 1272

తే. అమ్మహా తేజుఁడీ యాశ్ర♦మావని విడ, నాడి చారణసిద్ధసం♦తతని షేవి
తము పవిత్రము నై తగు♦హిమవదద్రి, శిఖరముననుఁ దపంబును♦ జేయుచుండు.

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

౪౯-వ సర్గము.

రాముఁ డహల్యకు శాపవిముక్తి ననుగ్రహించుట.

చ. శతముఖుఁడండకోశమట ♦ జాఱి ధరంబడ నంతమోము దీ
నతఁ గన నగ్నిముఖ్యులగు ♦ నాకులఁ, జారణులన్ మహామునిం
బ్రతతిని గాంచి పల్కెను సు♦పర్వపదంబుల నొప్పుఁ గూల్పఁ దీ
వ్రతపము గౌతముండు ముని♦వర్యుఁడు చేయుచునుండ నేనునున్. ౧౻ 1274

క. అతనికిఁ గోపముఁ బుట్టించి తపమ్మును గూల్పఁబూని ♦ చేసితి దానిన్
హితమిద్ది కాదె? నిర్జర, తతి కాముని దీవ్రమహా క్రు♦ధన్ శపియించెన్. ౨

తే. దానవిగతాండకోశుండ ♦ నేను నైతి
నాయహల్యను శపియించి ♦ యంతవిడిచె
మమ్ము శపియించుటం జేసి ♦ మానితపము
తగ్గఁగా నపహరించితిఁ ♦ దపసితపము. ౩ 1276

చ. సురవరులార! మానిగణ ♦ శోభితచారణులార! మీరలే
తరుణమునందు నిర్జరహి♦తంబును జేసిన నాకు ముష్కముల్

మరలను గల్గఁజేయుఁడని ♦ మాటికిమాటికి వేఁడుచున్న ని
ర్జరపతిపల్కులన్ విని సు♦రల్ శుచిముఖ్యులు ప్రేమమీఱఁగన్. ౮౪ 1277

క. మఘదోషముతోడం బితృ, లఘులుండెడు చోటికరిగి ♦ వల్కిరి నైశ్వా
నరముఖము గాఁగ మీక,ధ్వరభాగార్థంబజంబు ♦ తనరారుఁ గదా. ౮౫ 1278

క. దానికి ముష్కములున్నవి, యానిర్జరవిభునకవ్వి ♦ యిపుడు సతించెన్
గాన నజముష్కములఁ గొని,వే నిర్జరపతికి నింపు ♦ పితృసములారా!. ౮౬ 1279

క. గతముష్కమైన మేషం, బతిశయసంతుష్టినియ్య♦నే మీకు మహా
సుతులారా! వినుఁడీ స,స్మృతి గతముష్కమగు మేష♦మాంసము భుక్తిన్. ౮౭

తే. మనుజు లెవ్వార లధ్వర♦మునను మాకుఁ
బ్రీతిగా నిత్తురో దానఁ ♦ బ్రీతి తృప్తు
లమరుదమ్ముగ మీకుఁ జే♦యంగఁ గలరు
గాన నజముష్కములు నియ్యఁ♦గాఁ దగునన. ౮౮ 1281

చ. జ్వలనముఖామరోక్తులను ♦ సంతసమొప్పఁగ నాలకించి వా
రలు గుమిగూడి యామోదమున ♦ దంబులఁ గట్టిన మేషముష్కముల్
పొలుఁగుచు లాగి యింద్రునకుఁ ♦ జేర్చిరి రామ! తదాదిగా సుఖం
బుగఁ గనవచ్చి యప్పితృస♦మూహము భాగము లందువేళలన్. ౮౯ 1282

తే. తనకు సమర్పింపఁబడిన యి♦తరముల్లెస
మేషములు దామొసంగిన ♦ మేషమునకు
సదృశమగు ఫలఁబుట్టునట ♦ సంతసమున
నండకోశంబులను మాని ♦ యనుభవింత్రు. ౯౪ 1283

సీ. ముష్కసహిత మేష♦ములనిచ్చువారికి నిచ్ఛఫలంబుల ♦ నియ్యఁబూని
రంతను రేశ్వాసుం ♦ డజన్మమఖుండయ్యె గౌతమమునివరా♦శ్రమంబతీవ్ర
తపతపశ్శక్తిఁ ద♦దా ప్రభృతి,గ, మహా, తేజ! రాఘవ! సమ♦దీప మౌని
పుణ్యాశ్రమంబులఁ ♦ బాలుపారఁ జేసినవాఁడవు గౌతముఁబట్టి ♦ వాని యాశ్ర

తే. మమును జూడఁగ దన్మన♦మోసమెరుప, ములర దేవవనితవలె ♦ నమరుచున్న
భాగ్యవతి నీయహల్యశా♦పంబునుండి, యుద్ధరింపుము నీరాక ♦ నొప్పఁ గోరి.

చ. అతివయు నిందె యున్నపన ♦ నమ్మునిపల్కులనాలకించి యా
నృపతిఁ దనసోదరుండు చను♦దేరఁగఁ గౌశికువెంటనేగి యా
క్షితిసుతు నాశ్రమస్థలిని ♦ జేరి యహల్యను గాంచె నందు నా
సతియుఁ దపోమహత్త్వమునఁ ♦ జక్కని తేజమునన్ వెలుంగుచున్. ౧౩ 1285

క. మనుజులు త్రిదశేపూజ్యహాము, దనుజులు తనుడాయఁ జూడఁ ♦ దగనట్టి విధం
బునఁ బొల్చియుండె బ్రహ్మయుఁ, దనచే నైనంతనేర్పుఁ ♦ దాఁ జూపంగన్.

చ. మనమున నెంచి సుభ్రువు న♦మానుషరూపవిలాసయుక్తగా
నొనరిచి యుంట మాయఁగొని ♦ యొప్పుగఁ జేసిన భంగిగాఁ గనుం
గొనఁదగి పూవుఁదీవియల ♦ గుంపుమఱుంగున నుంట మంచుగ్ర
మ్మిన మొగుళుల్ పయిన్ బెరయ ♦ మేదురచంద్రునిరీతి వెల్గుచున్. ౧౪ 1287

ఆ. [ధూమమావరింపఁ ♦ దోఁచువైశ్వానర
శిఖయుఁ బోలె మిగులఁ ♦ జెన్నుమీఱి]
జలమునడుమ వేడి ♦ సమసియు దుర్నిరీ
క్ష్యమగు సూర్యకాంతి ♦ గతి వెలుఁగుచు. ౧౫ 1288

క. మునివాక్యంబున రాముని, గనుదాఁక జగత్త్రయమునఁ ♦ గలవారికిఁ గ
న్గొన రాకయుండి యప్పుడు, దనశాపంబంత మొందు ♦ తరుణమగుటచేన్.

క. మునికిని రాఘవులకుఁ దా, గనఁబడియెన్; దాశరథులు ♦ కాంతామణి నా
మెను గని పాదములంటుచుఁ, దనివారఁగఁ బూజసల్పఁ ♦ దరుణీమణియున్.

చ. తనపతివాక్యముల్ స్మృతికి ♦ దబ్బున రాఁగ సమాహితాత్మయై
ఘనులగు వారికర్హ్యవిధి ♦ గాఁ దగుపాద్యము నర్ఘ్యమిచ్చి యిం
కను నొనరింపఁగాఁ దగిన ♦ కార్యములన్నియు భక్తిమీఱఁ జే
సిన గ్రహియించె రాఘవుఁడు ♦ చిత్తము మోదరసంబు నందఁగన్. ౧౮

క. సురదుందుభినిస్వనములు, మొరసెన్ సుమవృష్టి దేవ♦ముఖ్యులు గురిపిం
చిరి; గంధర్వాప్సరసలు, సురపథమున నాడిపాడి ♦ శోభిలి రెలమిన్. ౧౯

క. అలరి యహల్యయు స్వతపో,బలమునఁ బరిశుద్ధదేహ♦భాసురయయి యి
మ్ముల రామాగమనమ్మును, దెలిసియె గౌతముఁడు రా, మ♦దిందమి పొదలన్.

చ. పెనిమిటి చెంతఁ జేర సుర♦బృందము మంచిదిమంచిదంచు న
వ్వనిత బహూకరించిరి త♦పఃపరిపాకము నొంది తేజమున్
ఘనమయి గ్రాలుచుండఁ దగు ♦ గౌతముఁ డప్పుడహల్యతో సుఖం
బును గని రామచంద్రునకుఁ ♦ బూజలొనర్చి యథాక్రమంబుగన్. ౨౧ 1294

తే. అందె నివసించి తపము సే♦యంగఁ బూనె
రాముఁడంతట మౌనివి♦రచితపూజ
లర్హముగ నొంది యటనుండి ♦ యమ్మిథిలకుఁ
బోవసమకట్టి యీశాన్య♦మునకు నరిగి. ౨౨ 1295

నలువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౫౦-వ సర్గము.

-రామాదులు మిథిలఁ జేరుట.-

క. అనుజునితోడను గౌశిక, మునివర్యునితోడ రాజ♦ముఖ్యుండగు న
జ్జనకుని మఖవాటము వా,నిని మున్నిడుకొనుచుఁ జేరె ♦ నెమ్మి దలిర్పన్. ౧

క. క్రతుశాలంగని లక్ష్మణ, యుతుఁడై రాముండు పల్కె ♦ నోమునివర్యా!
మతిమంతుఁడైన జనక, క్షితిపతి మఖవస్తువితతి ♦ చెల్వు వహించెన్. ౨ 1297

చ. కనుఁడిదె వేదపాఠకులు ♦ బ్రాహ్మణసురవర్యులు వేనవేల సం
ఖ్యను బాలుపొందువారలు మ♦ఖక్రియకై బహుదేశవాసులై
యిఁకనుఁ జనుదెంచినారదు; మును♦లుండెడి తావులివో, హుతాశనా
దినిఖిలవస్తుభారములఁ ♦ దీరినబండ్లు శతంబు లొప్పఁగన్. ౩ 1298

తే. అడుగువెట్టను సందులే ♦ కలరుచున్న
విట్టి సంకులమఖశాల ♦ నెందునైన
స్థలము గన్పడ దుండంగఁ ♦ దగినస్థలము
మనకుఁగా నేర్పఱింపుఁడీ ♦ యనిన మౌని. ౪ 1299

క. విని రామునివాక్యంబుల, జనసంకులరహితమాచు ♦ జలయుతమౌ పా
వనమైనచోటు వాసం,బున కేర్పఱచె నపుడటకు ♦ మునివరు రాకన్. ౫ 1300

క. జనకుండు విని శతానం,దుని జనవినుతుం బురోహి♦తుని ముందుగఁ దో
డ్కొని వినయంబున వేగం,బున నెదురుగఁ బోయె నంత ♦ మునివరులెల్లన్.

తే. క్రతువు నెఱవేర్పవచ్చిన ♦ కారణమున
జనకు వెంబడి చని యర్ఘ్య♦మును సమంత్ర
కముగ ధర్మజ్ఞునన్ ముని♦కాంతునకిడి
యవలఁ జేయంగఁ దగిన పూ♦జాదికంబు. ౭ 1302

చ. హితముగఁ జేసిరంతట ము♦నీంద్రుఁడు పూజ గ్రహించి మేదినీ
పతి కుశలం బవిఘ్నముగ ♦ భద్రముగాఁ జెలువారి సాగునే
క్రతువని ప్రశ్నసేసి ముని♦రాజుల ఋత్విజులన్ దమిం బురో
హితుసిని క్షేమమారయుచు ♦ నెంతయుఁ బ్రీతిలెఁ దత్సమాయుతిన్. ౮

చ. జనకమహీశుఁ డంత ముని♦సత్తముఁ గౌశికుఁ గాంచి యిన్మహా
మునులను గూడి మీరిచటఁ ♦ బొల్పెడు నాసనసంఘమందు నిం
దును దమిఁ గూరుచుండుఁడని ♦ దోసిలియొగ్గి వచింప నాతఁడున్
మునులును గూరుచుండిరట ♦ భూపతిచెప్పినరీతి నవ్వలన్. ౧౧ 1304

క. జనకుఁడుఁ బురోహితుఁడు నిం,కను గల్గిన మంత్రివరులుఁ ♦ గ్రమముగ నాయా
సనముల నలంకరించిరి, కని యావిధమెల్ల భూమి♦కాంతుండంతన్. ౧౨ 1305

తే. గాధినందను మునిచంద్రుఁ ♦ గాంచి నేఁడు
గా, మదీయాధ్వరము సమ♦గ్రఫలకలిత
మయ్యె దానన సురనుత్య♦మయ్యె దాని
నుండనిం డట మీరును ♦ నిండువేడ్క. ౧౩ 1306

క. చను దెంచినారు మీదర్శనముననే యజ్ఞఫలము ♦ సమధికముగఁ గాం
చినయట్టులయ్యె నీవీ, మునివర్యులఁ గూడి యజ్ఞ♦మును గను దమితోఁ. 1307

సీ. క్రతుశాలకును రాఁగఁ ♦ గడు ధన్యుఁడనె నైతిఁ
దమకృప కేను బా♦త్రంబునైతి
బ్రహ్మమునీంద్ర! "యఽధ్వర్యులు యజ్ఞంబు
నకును బండ్రెండుది♦నములు కొఱంత
యనివచించిరి" యవి ♦ చనినంత దేవత
లాత్మభాగంబుల ♦ నందుకొనఁగ
వత్తురప్పుడు మీరు ♦ వారివర్ణింపనౌ
ననిపల్కి మోమున ♦ నధికసంత

తే. సమ్ము నాట్యమ్ము సల్పఁగా ♦ నమ్మునీంద్రు
మరలఁ గన్గొని వినతుఁడై ♦ మనుజవిభుఁడు
జనకుఁ డాధృతిమీఱ నం♦జలి ఘటించి
యబ్బురము వెల్లిగొనఁబల్కె ♦ నార్యవర్య!. ౧౬౪ 1308

-ఄ కౌశికుఁడు రామలక్ష్మణులవృత్తాంతము జనకునకుం దెల్పుట. ఄ-

సీ. మీకు శుభంబగుఁ ♦ గాక! కుమారకుల్ వీరిర్వు రెవ్వరు ♦ వీరియాకృ
తుల విధంబును జూడఁ ♦ దోఁచె విష్ణునిబోలునట్టి పరాక్రమం ♦ బలరువార
లనినాకు; దంతిసిం♦హములట్లు గాంభీర్య పౌరుషగమనముల్ ♦ ప్రబలుచుండ
వ్యాఘ్రవృషంబుల ♦ యట్లు భయంకర సవిలాసగతులు నె♦సంగుచుండఁ

తే. బొలిచిరి వీరవర్యులు ♦ లలితపద్మ, పత్రసువిశాలనయనులై ♦ ప్రకటఖడ్గ
భూరితూణీరచాపముల్ ♦ పూని యశ్వి, దేవతలఁబోలు రూపంబు ♦ తేజరిల్ల.

క. తనుసుందరతకు నీడగు, ననూనయౌవనము వెలయ ♦ నలరారిరి వీ
రనిమిషు లిచ్చను క్షితినిం, గన దినముననుండి దిగిన ♦ గతినుందురు సూ!. ౧౯

సీ. మృదుపదంబులు గంద ♦ మిగులఁ గఠినమార్గముల నిటవచ్చిరి ♦ యలరు వీరి
గాత్రసౌందర్యంబుఁ ♦ గాంచినఁ గోరికలన్నియు నెఱవేఱి ♦ యున్నమాడ్కి
కనఁబడుచున్నది; ♦ కమ్రరూపులు వీర లెవనిపుత్రకులన్ని ♦ యెఱుఁగుదీవు
కానఁ జెప్పుము దివా♦కరశీతకరు, లభ్రమును బోలె నీదేశ♦మును నలంక

తే. రించుచున్నారు; వీరు శ♦రీరమాన
మునను నింగితచేష్టితం♦బులఁ బరస్ప
రము సమానముగాఁ బోల్తు ♦ రనులశస్త్ర
ధారులౌ వీరు హేతువె♦ద్దానిఁ బూని. ౨౧ 1311

ఆ. చిన్నిజట్టుతోడఁ ♦ జెలఁగుచు నుండియు, వచ్చినారు వీరు ♦ సచ్చరిత్ర!
దీనికారణంబుఁ ♦ దెలియంగఁ గోరెదఁ, గరుణఁ జెప్పుఁడన్నఁ ♦ గౌశికుండు.

చ. విని, జనకక్షితీశమణి ♦ వేడుకఁ బల్కె నహల్య కెల్ల ని
ట్లనియె మహామతీ! దశర♦థావనిపాలకు నాత్మజన్ము లీ
ఘనులు మదాశ్రమంబునకుఁ ♦ గారణముండిరె తోడి తెచ్చితే
దనుజులఁ జంపి రందుఁ గ్రతు♦తంత్రవిఘాతకులన్ దురాత్ములన్. ౨౪ 1313

సీ. అని యటనుండి యు♦గ్రాసురసంకుల భయదాటవులను ని♦ర్భయముగాఁగ
వారువచ్చుటవిశా♦లాఖ్యనగరంబుఁ గాంచుటయు నహల్యఁ ♦గనుఁగొనుటయు
గౌతముముని సమా♦గమనంబు నటనుండి పెనువింటిసారంబు ♦ గనఁగ నచ్చి
నట్టి వృత్తాంతంబు ♦ ననువొందఁగా మహాతేజుఁడౌ జనకధా♦త్రీవిభునకు

తే. సర్వమును బేర్కి మునిజన♦సత్తముండు
తపమునందగు తేజంబు ♦ దనర వెలయు
నట్టి గాధేయుఁ డెఱిఁగించి ♦ యంతనూర
కుండె నవ్వేళ జనకరా♦ణ్మండనుండు. ౨౫ 1314

ఏబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము.

విశ్వామిత్ర చరిత్రము.

చ. మనమునఁ బొంగె; ధీవిభవ♦మండనుఁడై తగు కౌశికుండు చె
ప్పిన వచనంబులన్ విని ప♦విత్రమహోత్తరతేజుఁడైన య
జ్జనకు పురోహితుండు క్రమ♦సంతసమంది ప్రహృష్టరోముఁడై
తనరెను గౌతమాత్మజుఁ డ♦తండగు జ్యేష్ఠుఁడు తత్సుతావళిన్. ౧ 1315

తే. గొప్పదనమునఁ దేజంబు ♦ కొమరుమిగుల
వెలయు నాశతానందుండు ♦ విస్మయమును
బొందెఁ దనతల్లిశాపంబుఁ ♦ బోవనడఁచి
నట్టి శ్రీరాముఁ గనుఁగొన్న ♦ యంతమాత్ర. ౨ 1316

క. తనముందట సుఖముగ నాసనములఁ జెలువారుచున్న ♦ క్ష్మాపతి సుతులన్
గని కౌశికమునివరుతో, ననియె శతానందమౌని ♦ యనఘ! మునివరా!. 3

మ. చిరకాలంబు తపంబు సేయుచు యశ♦స్సిద్ధిన్ మదిన్ గోరి సు
స్థిరచిత్తంబున నొప్పు నాజనని నీ♦చే నీధరాధీశపు
త్రరమాకాంతున కందుఁ జూపఁబడెనే ♦ రాజిల్లు తేజంబునం
బరఁగుంగావున నామె పూజ్యుఁడగు నీ♦భద్రాత్ముఁ బూజించెనే. ౪ 1318

తే. కందమూలఫలప్రము♦ఖముల నితఁడు
సర్వదేహిపూజ్యుండని ♦ స్వాంతమందు

నెఱిఁగి పూజించెనే మహా♦ర్షీంద్ర! మున్ను
జిష్ణు వాగ్వాగురాళికిఁ ♦ జిక్కి యతిన. ౬ 1319

చ. ఒనరుపరానికృత్యమున ♦ కున్ముఖురాలగుటాదిగాఁగఁ గ
ల్గిన చరితంబునెల్ల నెఱిఁ♦గించితివే కద యీనృపాలనం
దనునకు; నీకు భద్రమగు ♦ నాజనయిత్రియు రామదర్శనం
బునఁ గృతకృత్యయై పిదపఁ ♦ బూజ్యుని భర్తను గూడెనే మునీ. ౭ 1320

క. జనకుండు రాముఁ బూజిం,చెనె; హిమవంతంబునుండి ♦ చెచ్చెఱఁ జనుదెం
చిన నాతండ్రికిఁ బూజం, బొనరించెనె? యితఁడు దారఁ ♦ బొందునటు తగన్.

ఆ. నాగురుండు మనసు♦నం గోపమును మాని
యాశ్రమమ్ముఁ జేరి ♦ నపుడు రాముఁ
డంతరంగసక్తి ♦ నభివాదనముసేసె
నే? మునీంద్ర! నాకు ♦ నెఱుఁగఁ జెపుము!. ౯ 1322

తే. అని శతానందుఁ డడిగిన ♦ నతనివాక్య
సరణికిని మెచ్చి వాక్యవి♦శారదుండు
కౌశికుండు వచించె నీ♦కరణి మాని
చంద్ర! వినవయ్య యచ్చటి♦చరితమెల్ల. ౧౦ 1323

క. ఒనరింపఁ దగిన కృత్యం, బున నించుకయైనఁ గాల♦మును వ్యర్థముసే
సిన వాఁడఁగాను జక్కఁగ, నొనరించితి సనుయమెఱిఁగి ♦ యుద్యమమలరన్.

క. నీతల్లి యా యహల్యయుఁ, జేతోమోదమున భర్తఁ ♦ జేరెను మును వి
ఖ్యాతుండగు జమదగ్నిని, బ్రీతిని రేణుకయుఁ గూడు ♦ విధమున మానీ. ౧౧

చ. అనిమునిపల్కు సంతసము ♦ నంది మహాత్తరతేజుఁడైన యా
జనకపురోహితుండు గుణ♦సాంద్రుని రామునిఁ జూచి పల్కె రా
ష్ట్రనయ! మహాత్మ! స్వాగతము ♦ దైవవశంబున సాటిలేని యో
గనియతి నొప్పుచున్న ముని♦కాంతుని నీతనిఁగూడి వేడుకన్. ౧౩ 1326

క. చనుదెంచితి విచ్చటి, కి, మ్మునివర్యుఁ డచింత్యకృత్య♦ములనెల్లను జే
సినవాఁడు తపము కలిమిన్, గనియెన్ బ్రహ్మర్షితన్ సు♦కాంతిమహితుఁడౌ.

క. గురుతేజుఁడైన యిమ్మునిఁ, బరమహితము నీకుఁ జేయు♦వాఁడని మది, నీ
వరయుము; భూరితపో భా,సురుఁడగు కుశికాన్వయాబ్ధి♦సోముఁడు నీకున్. ౧౪

తే. రక్షకుండై చెలంగుట ♦ రామచంద్ర!
ధాత్రి నీకంటె నరసిన ♦ ధన్యుఁడెవఁడు
కలఁడు మహాత్ముఁడైన యీ♦కౌశికుని త
పోబలంబెట్టిదో విను ♦ పూన్కి మీఱ. ౧౫ 1329

తే. మఱియు నీతని చరితంబు ♦ నెఱి వచింతు
ధర్మమతియైన యట్టి యా♦తండు చాల
కాల మవనీశుఁడై యుండి ♦ కడఁగి స్వారి
సంతతిని ద్రుంచి ధర్మంబుఁ ♦ జక్క నడిపి. ౧౬. 1330

క. కృతవిద్యాపరిచయుఁడై, హితుఁడై మనుజాళికెల్ల ♦ నెంతయు నలరెన్
ఇతనిదగు నన్వయపు వి, స్తృతిఁ జెప్పెదఁ; గుశుఁడు వెలసె♦నెంతయుఖ్యాతిన్.

సీ. కుశుఁడు బ్రహ్మకు నగుఁ ♦ గొడుకు వానికి మహాబలధర్మశాలియై♦పరఁగుచున్న
కుశనాభుఁడుదయించెఁ♦గుశనాభునకుగాధియనువాఁడుకొడుకయ్యె♦నతనికతుల
తేజస్సునం దగి ♦ దివ్యకీర్తివెలుంగు నీముని పుత్త్రుఁడై ♦ యొసఁగె; నితఁడు
పౌరుషంబున నొప్పి ♦ బహువత్సరంబులు రాజ్యంబు పాలించెఁ♦బూజ్యభంగి

ఆ. నొక్కతఱి నితండు ♦ నుగుతరచతురంగ
బలములును జెలంగి ♦ గొలుచుచుండ
నవనితలముఁ జూడ ♦ నక్షౌహిణీసేన
వెంట బలసి రాఁగ ♦ వెడలె నంత. ౨౦౹ 1332

చ. జనపతి సంతతిన్ నగర♦సంఘము శైవలినీవ్రజంబు గో
త్రనికరపావనాశ్రము వి♦తానముఁ గాంచుచు సంచరించుచున్
ఘనుఁడగు నవ్వసిష్ఠముని♦కాంతునియాశ్రమముం గనంగఁ బో
యె; నది బహుద్రుమానళుల ♦ నెంతయు దట్టముగాఁ జెలంగుచున్. ౨౨౹

తే. వివిధమృగసంఘనిబిడమై ♦ విబుధసిద్ధ
చారణాసురగంధర్వ♦సంఘములును
గిన్నరులు సంచరింపంగ ♦ సన్నుతింపఁ
దగినదై పావనంబయి ♦ తనరి మఱియు. ౨౩౹ 1334

క. మనుజులపరిచయమున నొ,ప్పిన సారంగములఁగూడి ♦ పెంపొందుచుఁ,బా
వనపక్షిసేవితంబయి, కనుఁగొనఁగాఁ దగినదగుచుఁ ♦ గడు సన్నుతమై ౨౪

సీ. మఱియు వసిష్ఠాశ్ర♦మము భూసురర్షి దేవమునిసేవితమయి ♦ వఱలుచుండుఁ
దపమొనరించి య♦గ్ధాని ఫలంబొంది నట్టి వారలు, జ్వల♦నాభులౌ మ
హాత్ములు, జలపవ♦నాహారు, లతిజీర్ణపర్ణాశనులు మూల♦ఫలములఁ దిను
వారలు, నిర్మల♦స్వాంతులు, జితదోషులును, నిర్జితేంద్రియు♦లును, నయి తగు

ఆ. మునులు సతతహోమ♦ముఖకృత్యనిరతులౌ
వాలఖిల్యమునులు ♦ వాసుదేవ
వరనఖములఁ బుట్టి ♦ వఱలు వైఖానస
ముఖులు చేరియుండఁ ♦ బొలుచుచుండు. ౨౫ 1336

తే. మఱియు నయ్యాశ్రమము పితా♦మహుని లోక
మింకొకటి దోఁచినట్లుగా ♦ నెసఁగుచుండఁ
గా మహాబలుఁడైన యీ♦గాధిసుతుఁడు
దానిఁ గాంచెను సంప్రీతి ♦ దనరుచుండ. ౨౮ 1337

ఏబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

చ. బలమున మీఱి వీర్యమున ♦ భాసిలి కీర్తిని గాంచియున్న యీ
యలఘుమునీషుఁ డెంతయును ♦ హర్షమునుం గని లోనికేగి యం
దలరు వసిష్ఠమౌని దివి♦జాధిపుఁ గాంచి నమస్కరించె ని
స్తులవినయంబునన్; మునియుఁ ♦ దోరపువేడుక తొంగలింపఁగన్. ౧౪ 1338
క. మీకెల్ల స్వాగతంబగుఁ, గాక యనుచుఁ బల్కి మౌని♦కాంతుఁడు తమినీ
భూకాంతున కిప్పించెను, బ్రాకట దివ్యాసనమును; ♦ రాజవరుండున్. ౨ 1339
సీ. మునిపతి దర్శితా♦సనమునఁ గూర్చుండె; నంత వసిష్ఠుండు ♦ న్యాయరీతి
ఫలమూలములనిచ్చెఁ♦బార్థివుండవ్వాని మునిసత్ప్రసాదమం♦చును గ్రహించి
నిర్విఘ్నముగఁ దపో♦నియతి వర్తిల్లునే యగ్నికృత్యంబు ల♦భ్యంతరముల
నొందకయే! సాగు♦చున్నవే, శిష్యులకెల్లక్షేమముగదా ♦ యెల్లవృక్ష
తే. ములు సమంచితవృద్ధిని ♦ బొలుచుచుండుఁ
గాదె! యని రాజతేజంబు ♦ గ్రాల నడుగ
నన్నివిషయంబులన్ క్షేమ ♦ మలరు ననుచు
మునియుఁ బ్రత్యుత్తరమొసంగి ♦ మోదమలర. ౫ 1340
చ. వనజజు నాత్మజుండు, ముని♦వర్యుఁడు దివ్యతపోమహత్వమున్
గని వెలుగొందువాఁడిటుల ♦ క్ష్మాపతిక్షేమము ప్రశ్నసేసి యా
సనమునఁ గూరుచున్నఁ గని ♦ శాంతవచస్సుల రాజవర్య! నీ
కును గుశలంబె! ధర్మమునె ♦ గోరినవాఁడవు నీవు కావునన్. ౬౪ 1341
*చ. ధనమును శాస్త్రచోదితప♦థంబుననే గణియించి పెంచి పా
లనమొగిఁ జేసి పాత్రము చె♦లంగినచోఁ దమి దానమిచ్చి యిం
పున నలరార నౌననెడి ♦ భూపతి వృత్తము తప్పకుండఁగా
జనులను ధర్మమార్గమునఁ ♦ జక్కఁగ రంజిలఁ జేసి యేలుదే!. ౭ 1342

---

* చ. ధనమును శాస్త్రచోదితపథంబున...అనుపద్యమునకు మూ. 'ప్రజాఃపాలయసే వీర రాజవృత్తేన ధార్మిక.' రాజవృత్త మనఁగా "శ్లో. న్యాయేనార్జనమర్థస్య వర్ధనం పాలనం తథా, సత్పాత్రే ప్రతిపత్తిశ్చ రాజవృత్తం చతుర్విధమ్." అను వ్యాఖ్యానాభిప్రాయము ననుసరించి తెనిఁగింపఁబడినది.

క. భృత్యుల కష్టసుఖంబుల, నిత్యస్మరయుచును వారి♦నెమ్మి ననుతువే!
కృత్యంబని నీయాజ్ఞను, భృత్యులు తలఁదాల్చుచుందు♦రే కద! భూపా!. ౭౫

క. జితవైరి! నీశాత్రవ, వితతిన్ నిర్జించితి గద! ♦ వినుతుల శౌర్యో
ద్ధతి నడఁచువాఁడ వీవో, క్షితిపా! చతురంగములును ♦ జెన్నారుఁ గదా!. ౮

క. ధనమునకున్ మిత్రులకున్, దనయులకుం బౌత్రులకును ♦ దగ క్షేమమెగా
మనుజేశ్వర! యని యడిగిన, మునికిన్ వినయమునఁ గుశల♦మును వినిపించెన్.

క. ముని నాయకుండు ప్రశ్నిం,చినవానికి నెల్లఁ జాల♦ క్షేమమె యని యొ
య్యనఁ జెప్పి మహాతేజుం, డనఘుఁడు మునిచంద్రుఁడున్ మ♦హాహర్షమునన్.

ఆ. కొంతసేపుముదముఁ ♦ గూర్చుడు కథలతోఁ
గుశలవార్తతోడఁ ♦ గోర్కి మీఱఁ
గాలమును గడిపిరి ♦ కడుఁ బరస్పరచిత్త
ములు చెలంగఁగా నృ♦పుఁడు మునియును. ౧౧ 1347

శా. సల్లాపంబులు తీర నుస్మితము లా♦స్యంబందుఁ జెల్వారఁగా
నుల్లాసంబున రాజుతోఁ బలికె ని♦ట్లో రాజవర్యా! సము
ద్యల్లక్ష్మీయుతినొప్పు నిన్ను బలసం♦తానంబునన్ స్వల్పసం
పల్లాభంబున నాతిథేయమునఁ ద♦ప్పంబూనితిన్ గావునన్. ౧౨౫ 1348

ఆ. నేను జేయుపూజ ♦ నీవు గ్రహింపు నా, ప్రార్థనంబు నెల్ల ♦ సార్థకంబు
గా నొనర్పవయ్య! ♦ క్ష్మాపతి! యీమాట, నతిథివర్యుఁడవు మ♦హామనీష!. ౧౩౫

సీ. యత్నపూర్వముగ నీ♦కాతిథ్యమొనరింపవలయు నంచు వచించు ♦ బ్రహ్మవాని
మాటలు విని మహా♦మతిమంతుఁడౌ గాధితనయుఁ డిట్లనిపల్కె ♦ మునివరేణ్య!
యాతిథ్యమొనరింతు ♦ మని ప్రీతిఁబల్కినయంతనె యదిచేసి♦నట్లయయ్యె
భవదాశ్రమమ్మున ♦ వఱలు మూలంబుల ఫలసమూహంబులఁ♦బాద్యమునను

ఆ. నీదు దర్శనమున ♦ నెమ్మి నాచరణీయ,మునను సర్వవిధము♦లను దగంగఁ
బూజ సేసితిరి సు♦పూజ్యులు నాకు మీ,రాట నింతమాత్ర ♦ మలరినాఁడ.

చ. చని యెద మీయనుజ్ఞఁగొని ♦ సంయమివర్య! నమస్కరింతు నన్
ఘనకరుణార్ద్రదృష్టిఁ గనఁ♦గాఁదగునంచు వచించు కౌశికుం
గనుఁగొని మాటిమాటికిని ♦ గాదిలిప్రేమ నుదారచిత్తుఁడౌ
ముని తనపూజఁ గైకొనఁగఁ ♦ బోలునటంచు బహూకరించినన్. ౧౭౫ 1351

తే. ఎన్నిసారులు వేఁడిన♦యేని మరల
నాతిథేయముఁ గైకొని ♦ యరుగు మనుచుఁ
బ్రార్థనము సేయ భూపతి♦వర్యుఁ డెల్లె
నిలిచెద నటంచు మునితోడఁ ♦ బలికె మఱియు. ౧౮౫ 1352

క. మునివర్యా! తమచిత్తం,బున కెయ్యది ప్రియమొ, యట్ల ♦ పూనితిఁ జేయం
గ నటంచుఁ బల్కె నవ్వా,క్యనికరమున కెంతొ యలరి ♦ యనఘుం డంతన్.

ఆ. చిత్రవర్ణములను ♦ జెలఁగెడు తనదగు, కామధేనువుఁ దమిఁ ♦ గడఁగి పిలిచి
సత్వరమునరమ్ము ♦ శబలా! మదుక్తిని, నాలకింపు, చేయు♦మట్లె నీవు. ౨౦౺

క. మనుజేశర్షి కి సేవక, జనులకు భోజనము పెట్ట ♦ సమకట్టితి నీ
వనుపమ పదార్థములనొ, య్యనఁ గూర్పఁగవలయు నర్హ♦మై తగుభంగిన్.

సీ. కామధుక్కను పేరు ♦ గలదు నీకయ్యది సార్థకమ్మై చను ♦ నట్టులగుట
షడ్రసంబుల నెట్టి ♦ జనుఁడెద్ది కోరిన నద్దాని సమకూర్పు ♦ మతనికిఁ దగి
నట్టులిప్పని నాకు ♦ నభిమతమని చేయు, మనుపమతర రసా♦యనము లమల
భక్ష్యపానీయముల్ ♦ భవ్యమధ్వాదిలేహ్యంబులు చోష్యంబు ♦ లన్నరాశి

ఆ. వలసి యున్నయంత ♦ లలితగతిం గూర్పు
మెల్లపనుల వేగ♦మే యొనర్పు
వలయుఁ జుమ్ము రాజ♦వర్యుఁడు భృత్యులు
సంతసమునఁ గుడిచి ♦ చనఁగవలయు. ౨౩౺ 1356

ఏబదిరెండవ సర్గము సంపూర్ణము.

౫౩-వ సర్గము.

కామధేనువు నిమ్మని విశ్వామిత్రుఁడు వసిష్ఠు నడుగుట.

చ. అరిగణసూదనా! రఘువ♦రాన్వయకంధిశశాంక! యమ్మునీ
శ్వరుఁ డిటుపల్కినన్ శబల; ♦ వాంఛితవర్షిణిగాన నెవ్వరే
వరుసను గోరినన్ బిదికె ♦ వారికివారికిఁ దృప్తియెట్టు ల
క్కరణిని; దేనె లిక్షువులు ♦ క్రమ్రమధూక సుమాసవంబులున్. ౧౺ 1357

సీ. మేలి పానకములు ♦ పేలాలు బహువిధభక్ష్యముల్ గురిసె శ♦బలమఱియును
వేఁడి యన్నపురాశి ♦ చూడఁ బర్వతమట్లు వెలసె మృష్టాన్నమ్ము♦లలరె సూప
ములు పర్వెఁ దీయనై ♦ పొలుచు దధిప్రవాహములలరారె;రు♦చ్యమ్ములగుచు
నాఱురసంబుల ♦ ననువొందఁ జేసిన పాడబాహ్వయములౌ ♦ సరసవస్తు

తే. వులును బెల్లముతోఁ జేయఁ ♦ గలిగినట్టి
వస్తువులు పాత్రములనిండ ♦ వఱలుచుండె
ఫేనవేలుగ; నప్పుడా♦విందుఁ గుడిచి
సంతసముఁ బుష్టియుం గల్గి ♦ సైన్యవితతి. ౪౺ 1358

క. మునివరు నాధేనువు నొ,య్యనఁ బొగడుచు సంతసమున ♦ నలరారిరి తాఁ
డును నంతఃపురకాంతా, జనములును బురోహితులును ♦ ద్విజసురవరులున్.

క. ఆవిందుఁ గుడిచి సంతస, మావహిలఁ బొలిచిరంత ♦ నవనీశుఁడు సం
భావించి మౌని తన్నును, సేవకులను మంత్రివరులఁ ♦ జిత్తములలరన్. ౫

తే. తృప్తినొందించె విందుచే ♦ నెంతొ శక్తి
ననుచు మిక్కిలిసంతోష ♦ మంది మౌనిఁ
గాంచి యోమానిచంద్ర ! మీ♦రంచితముగఁ
బూజనీయులు మాకెల్ల ♦ నీజగమున. ౬ 1361

క. వినవయ్య ! యట్టి మీరిటు, ననుఁ బూజించితిరి ముదము♦నం బొంగెను నా
మనము, బహుసత్కృతులఁ జేసినమీకు నమస్కరింతు ♦ క్షితిసురవర్యా !.

ఉ. మాటలపొందెఱుంగుదువు ♦ మౌనివరా ! వచియింతుఁగాన నే
మాట యొకండు, ధేనువుల ♦ మంచివిగా నొకలక్ష నిచ్చెదన్
సాటియెలేని యీశబల ♦ సంతసమొప్ప ననుగ్రహింపుఁడీ
పాటి మహోపకారమును ♦ బాత్రుఁడఁ బొందఁగ నెట్టులస్సుచోన్. ౮ 1363

క. తనజాతియందు శ్రేష్ఠం, బనఁదగు నిదికాన రత్న♦ముగుఁ గాదె మునీ !
జనవిభుఁడు రత్ననిచయం,బును గొనువాఁడౌట, రత్న♦మును నాకిమ్మా !. ౯

తే. ధర్మవుఁ దలంచి చూడ ర♦త్నమిది నాది
కాని భూసురవర ! నీది ♦ కాదటంచు
భూపతి వచింపఁగా ముని♦పుంగవుండు
ధర్మమతి పల్కె మేదినీ♦ధవునితోడ. ౧౦ 1365

క. ఒకలక్షగోవులొసఁగిన, నింకనుం గోకోటిశతము ♦ లిచ్చిన రాజా
ప్రకటరజతరాసుల ని,చ్చి కడుం గోరిన నొసంగ ♦ సిద్ధము శబలన్. ౧౧

క. పరిపంథివినాశక ! యో, ధరణీశా ! నన్ను విడువఁ ♦ దగ దియ్యది, నా
పరిసరము విడువఁ జాలదు, పరికింపుము దీనినెల్ల ♦ స్వాంతమునందున్. ౧౨

సీ. ఆత్మవేత్తకుఁ గీర్తి ♦ యనువునఁ దపమును జేయునాకిద్దియే ♦ స్థిరముగాఁగ
నుండంగ దగినదై ♦ యొప్పునిర్జరులకు నిచ్చుహవ్యములఁ బి♦తృవరులకు నొ
సంగుకవ్యంబులు ♦ జ్వలనకృత్యంబులు భూతబలియు నమా♦పూర్ణిమాది
కర్తవ్యహోమముల్ ♦ కడకుఁ జెప్పెద నాదుప్రాణయాత్రయునీశ♦బలసహాయ
మున నె చెల్లుచునుండు♦వినుముస్వాహాకారమును వషట్కారంబు♦ననెడుమంత్ర

తే. ములును వేదాది వివిధవి♦ద్యలును దీని
సాయమున సాగుచుండును ♦ సంశయంబు
లేదు సత్యంబు వచియింతు ♦ మేదినీశ !
యిదియె సర్వస్వరూపమై ♦ యెసఁగు నాకు. ౧౩ 1368

క. నిరతము సంతోషము నా, కరుదుగ నిచ్చునది యిదియె ♦ యవనీశ్వర నేఁ
బరికించి యిపుడు చెప్పిన, వరుస నితరకారణముల ♦ వలనన్ దీనిన్. ౧౪

క. ఇయ్యంగఁ జాల నీకని, యయ్యవనీత్రిదశమాని ♦ యాడిన భూపుం
డయ్యావుఁ గొనఁగనక్కఱ,యొయ్యనఁదనుఁదొందరించు♦చుండఁగ వేడ్కన్.

క. పలుకుల నేర్పఱితన మపు, డలరారఁగఁ బలికె హాట♦కాంచితములుగాఁ
జెలఁగెడు నడిత్రాడులుమెడ,గొలుసులునంకుశములొప్పఁ♦గొమరు గజములన్.

తే. పదియు నాలుగు వేల ని♦చ్చెదను; నాలు
గేసి తెల్లనిహాయముల ♦ నెసఁగునట్లు
పూన్చి హాటకమయములై ♦ పొలుచు చిన్న
గంటలన్ దగు రథములఁ ♦ గడుముదమున. ౧౮ 1372

క. ఎనిమిదినందల నొసఁగెద, ఘనకుల దేశములఁ బుట్టి ♦ గాఢబలములన్
దనరారు గుఱ్ఱముల నో,మునివర! పదునొక్క వేలు ♦ ముదమున నిత్తున్.౧౯

సీ. స్వచ్ఛంబులౌ తను♦చ్ఛాయలు వేర్వేఱఁ జెలువార వయసును ♦ గలిగియున్న
గోవుల నీకొక్క♦కోటి నొసంగెదఁ గామధేనువు నిమ్ము ♦ కాంచనమ్ము
వరరత్నముల నెన్ని ♦ వాంఛింతువో వాని నిచ్చెద శబల నా ♦ కిమ్మటంచుఁ
బ్రార్థించు భూపతి♦పల్కుల వినుచును బూజ్యతముండైన♦మునియు, రాజ!

ఆ. యెట్టులైనఁగాని ♦ యీయ నీగోవును, రత్నమిదియె నాకు ♦ ద్రవ్యమిదియె
తలఁప నాకు జీవి♦తంబిదె సర్వస్వ,మిదియె పున్నమయగు ♦ నిది యమవస.౨౩

చ. ఘనతరదక్షిణాన్విత మ♦ఖంబులు సత్క్రియలున్ దలంప గో
వుననె ప్రవృత్తిఁగాంచు విను ♦ భూవర! నే నొనరించునట్టి క
ర్మనిచయమెల్ల దీనినె స♦మస్తవిధంబుల సాగుచుండు నిం
కను బలుమాటలేల యొసఁ♦గంగను జాలను కామధేనువున్. ౨౫ 1375

ఏబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

౫౪ - వ సర్గము.

—కామధేనువు విశ్వామిత్రు బలంబులఁ దునుమాడుట.—

చ. అనుచు వసిష్ఠమౌని తన♦యావునొసంగక యుంటఁగాంచి గో
వును బలవద్విధిం గొనఁగఁ ♦ బోలునటంచుఁ దలంచి యట్టులే
గొని చనుచుండ; నాశబల ♦ క్రూరభటుల్ తనునీడ్చుచుంటకున్
దనమది శోకముం బొదలఁ ♦ దాననె స్రుక్కుచు నేడ్చె బోరునన్. ౨ 1376

మ. తనలో నంతట నెంచె నివ్విధిఁ గటా ♦ ధర్మాత్ముఁడౌ మౌనిరా
జు నసున్ నిర్ఘృణుఁడై తగన్ విడిచెనే ♦ క్షోణీశ్వరా! దీనినిం
గొనుమంచిట్టుల యయ్యెనేమొ; యిపుడీ ♦ క్రూరాత్ములౌ రాడ్భటుల్
ననుఁగొంపోవుచు నున్నవారు గద దీ♦నన్ దుఃఖితాత్మంద్వరన్. 3 1377

ఆ. పావనాత్ముఁడైన ♦ బ్రహ్మర్షి కేనేమి, యొగ్గు సేయ లేది ♦ దేల యితఁడు
తలఁపకున్న వాఁడు? ♦ ధార్మికుఁడమ్ముని, యూరకున్న వాఁడు ♦ వీరిఁ జూచి. ౩౪
క. అనురక్తను నపరాధం,బును జేయని నన్ను విడిచె ♦ బుధనుతుఁ డాతం
[డని చింతించుచుఁ బలుమఱు, ఘన నిశ్వాసముల విడిచి] ♦ కడుఁగోపమునన్.
సీ. తన్నీడ్చుకొనిపోవు ♦ చున్న యాభృత్యులఁ బలువుర విదలించి ♦ వాయువేగ
మునఁ జని యమ్మహా ♦ త్ముని పాదముల చెంత కేగి వసిష్ఠుని ♦ యెదుట నిలిచి
ఘనదుందుభిస్వాన ♦ మును జేయుచును రోదనము సేయుచును, నార్త ♦ నాదమడర
జలజాసనాత్మజ! ♦ షడ్గుణైశ్వర్యసంపన్న! మహాత్మ యో ♦ బ్రహ్మతేజ!
తే. నన్ను నోమునివర! విడ ♦ నాడినావె?, యట్లు లేకున్న నృపభటు ♦ లిట్లు నన్ను
బలిమిఁ గైకొనిపోవంగఁ ♦ గలరె నీదు, సన్నిధానమునుండి యీ ♦ చందమునను.
చ. అనవిని బ్రహ్మమానియు మ ♦ హత్తరదుఃఖవితప్త చిత్తయా
చును దనచెల్లెలట్లు గడు ♦ శోకమునందెడు కామధేనువుం
గని యిటుపల్కె నోశబలి! ♦ కామితదాయిని వొచునున్న ని
న్నును విడనాడ, నెయ్యెడల ♦ నున్ బొనరింపవు కీడు నాకుఁ జూ. ౮౪ 1381
చ. బలమునఁ జాలనుత్తుఁడయి ♦ పార్థివుఁ డీతఁడు నిన్ను నిప్డు దో
ర్బలము గలాఁడనంచు తన ♦ పత్తనసీమకుఁ గొంచుఁ బోవఁగాఁ
దలఁచెను నాకు నీనృపుని ♦ దర్పమడంచు బలంబు సాటిగాఁ
గలుగదు; నాతపోబలముఁ ♦ గన్పఱుపంజనునే నృపుండు నూ!. ౯౪ 1382
చ. కలహమునం జయింతునన ♦ గాదు బలాన్వితుఁ డుర్విపాలుఁడై
వెలయుటచేతఁ జంపినను ♦ విస్తృతపాపము నన్ను నంటునే
నెలమి సపర్య చేసితిని ♦ నింతకుఁ బూర్వమె యెన్నిభంగులం
దలఁచినఁ జంపరాదనుట ♦ తథ్యము వేఱొకపల్కు చెప్పెదన్. ౧౦ 1383
సీ. గుఱ్ఱముల్ రథములుఁ ♦ గుంజరముల మీఁది
ధ్వజములు నిండి క ♦ న్పడెడినదియె
యక్షౌహిణీసేన ♦ యలరారు దీనిచే
బలవత్తరుండయి ♦ పార్థివుండు
దుష్కార్యమొనరించెఁ ♦ దోఁచదేమి యొనర్ప
నని పల్కఁగ విని వా ♦ క్యంపుసొంపుఁ
దెలిసిన యాకామ ♦ ధేనువు వినయంబు
తనరుచుండఁగ నమి ♦ తప్రకాశుఁ
తే. డయిన బ్రహ్మర్షి నింగాంచి ♦ యనియె నార్య!
క్షత్రియబలంబు స్వల్పమా ♦ త్మానురుండె
బలమునం దెక్కుడగు; ద్విజ ♦ బలము నృపుని
ధగు బలంబునకన్న ది ♦ వ్య మధికమగు. ౧౩ 1384

క. అనిపెద్దలు పచియింతురు, మునివర! నీబల మచింత్య♦ముగదా నీకం
టెను విశ్వామిత్త్రుండును, ఘనవీర్యుండయ్యు మించ♦గాలేఁడు సుమీ!. ౧౩౫

క. నీవంటి తేజమందఁగ, నే వారికి శక్యమా, మ♦హీసురవర్యా!
నీవిపుడు బ్రహ్మబలము ప్ర,భావంబున నన్నుఁ జేయు ♦ బలవత్తరఁగాన్. ౧౪౫

తే. బ్రహ్మబలమున నాకుఁ బ్ర♦భావవృద్ధిఁ
గలుగు నట్టులసేసి యి♦క్కార్యమునకు
నను నియోగింపుమా నర♦నాథు దర్ప
బలము ద్రుంతు దురాత్ముఁడై ♦ ప్రబలె నితఁడు. ౧౫ 1387

చ. స్థిరయశుఁడై చెలంగెడి వ♦సిష్ఠుఁడు గోవిటులాడ దానితో
నరిబలసారముం జెఱచు♦నట్టి బలంబు సృజింపుమన్న నా
ధరణిసురేంద్రువాక్యమును ♦ దా విని యాతని యాజ్ఞచొప్పునన్
సురభి సృజించె నత్తఱిని ♦ శూరభటాన్విత సైన్యసంతతిన్. ౧౬౫ 1388

తే. దానిహుంభారవంబున ♦ దారుణాకృ
తులను బప్లవముఖ్యజా♦తులు జనించి
రెందఱో నూఱులకొలంది ♦ యేపుమీఱ
నంతఁ బరసైన్యములఁ ద్రుంచి ♦ రధిపునెదురు. ౧౭౫ 1389

చ. తనబలమెల్ల నీగతిని ♦ దాఁ గనుచుండఁగ నాశమొందఁగాం
చినరవరుండు చాలఁ గ్రుధఁ♦జెంది మహత్తరరోషవిస్ఫుర
ద్ఘననయనాంచితుం డగుచుఁ ♦ గ్రన్ననస్యందనమెక్కి యావరిం
చి నిఖిలశస్త్రముల్ పఱపి ♦ చెండెను మ్లేచ్ఛగణంబు నెంతయున్. ౧౯ 1390

సీ. అంతవిశ్వామిత్ర ♦ హతులయి పప్లవులెల్ల నశించుట ♦ యెఱిఁగి శబల
కోపంబు పూని శ♦కుల యవనుల సృజియించెను మరల వా♦రెల్లశౌర్య
ములమీఱి, రుచిరకాం♦తులనొప్పి చంపక కేసరవర్ణముల్ ♦ భాసిలంగ
నెందుఁ జూచినను దా♦మే యయి నిడుదలౌ ఖడ్గపట్టిసములు ♦ గ్రాలఁ గనక

తే. వర్ణవస్త్రంబులంగట్టి ♦ వచ్చి ముందు
చున్నహుతవహునిం బోలి ♦ యుర్వినాథు
బలము శిష్టముఁ గాల్చిరి ♦ పార్థివుండు
తనబలంబెల్ల నశియింపఁ♦గని జవమున. ౨౨ 1391

క. తనశౌర్యము మెఱయఁగ న,స్త్రనికరమును వైచె యవన♦సైన్యము కాంభో
జనికాయముపప్లవులును, గని రాకులభావమిట్లు ♦ కదనమునందున్. ౨౩ 1392

ఏబదినాలుగవ సర్గము సంపూర్ణము.

౫౫ - వ సర్గము.

—విశ్వామిత్రుఁడు తపంబున కరుగుట.—

చ. ధరణిపు నస్త్రపానకుని♦తాఁకున దీనతనొందు పహ్లవో
త్కరమును గాంచి బ్రహ్మముని♦కాంతుఁడు యోగబలంబు మీఱఁగా
సురభి! సృజింపుమా! భటుల ♦ సొరులనన్న మునీంద్రు పంపునన్
బరువడిఁ బుట్టఁజేసె భట♦పర్యులు శత్రునిహంతలన్ దగన్. ౧౫ 1393

సీ. హుంభారవంబున ♦ నుద్ధతకాంభోజు లర్కసన్నిభ తేజ ♦ నలరువారు
పొదుగునుండియె పహ్ల♦వులు శస్త్రపాణులు యోనిప్రదేశము♦నుండి యవను
లును, మలంబున శకు♦లును రోమకూపమ్ములను మ్లేచ్ఛహారీతు♦లును, గిరాతు
లుద్భవించిరి వార♦లొగి వేలు వేలుగా గజరథాశ్వపదాతి♦కలితులైన

తే. కౌశికుని సైన్యముం జుట్టి ♦ క్షణములోనఁ
జంపివైచిరి; తమదగు ♦ సైన్యమిట్లు
మునిమహిమ నాశమౌటను ♦ గని నరేంద్రు
శతతనూజులు బహువిధా♦స్త్రములఁ దాల్చి. ౬ 1394

క. జపమొనరించెడు వారికధిపుఁడై యతికోపమడర ♦ దివ్యమహిమ ను
న్నపుడమిదివిజు వసిష్ఠుని, నపుడే చంపంగఁబాఱి ♦ రమ్మునివరుఁడున్. ౬౹ 1395

మ. ఘనహుంకారముచేత వారలఁ దురం♦గస్యందనస్థితసై
న్యనికాయంబుగఁ గ్రోధమొప్ప మృతినం♦దంజేసె నొక్కింతలోఁ
దనయుల్ నూర్వురు సైన్యయుక్తముగ నా♦ధాత్రీసుర ప్రాఘశ
క్తిని బోకాడుటఁగాంచి కౌశికుఁడు స♦త్కీర్తుల్ కొఱంతంగనన్. ౮ 1396

చ. తనమది లజ్జదోఁచుటయు ♦ దాసనె చింతయు నావరించి నె
మ్మనముఁ గలంప నుద్ధతిని ♦ మాని కనంబడు సంద్రమట్లుగా
నని యొనరింపఁగాఁ దగు ప్ర♦యత్నముఁ బాసి విభగ్నదంష్ట్రమౌ
కనఁబడు కాలసర్పగతిఁ ♦ గార్యమొనర్ప నశక్తుఁడై వగన్. ౯ 1397

తే. సింహికాతనయుండు గ్ర♦సింపఁగాన
నైన సూర్యునిభంగి న♦ష్టాసధనుఁడు
తనదు తేజంబు నశియింపఁ ♦ దాటరాని
దుఃఖసింధువున మ్మగ్ని ♦ దొరలి మఱియు. ౧౦ 1398

చ. హతసుత వాహినీవితతి♦యై గతపక్షఖగంబుమాడ్కి దీ
నతఁగని దర్పహీనుఁడయి ♦ నాశమునొందినపూన్కి యొప్పఁగా
సతతము దుఃఖమొందుచును ♦ సంపద నిష్ఫలమయ్యెనంచు నెం
చి తనకుమారు యుద్ధమృతిఁ ♦ జెందకయుండెడివాని నొక్కనిన్. ౧౧ 1399

శా. చేరంబిల్చి సమస్తరాజ్యమహితా ♦ శ్రీనాథుఁగావించి నీ
వీరాజ్యంబును క్షత్రధర్మముననే ♦ యేలంగనౌ ధర్మవి
స్తారంబౌ గతిచేఁ బ్రజావితతి సం♦తానమ్ము చందంబునన్
గారాబంబునఁ బ్రోవుమంచు హితవా♦క్యంబుల్ తగన్ జెప్పుచున్. ౧౨

ఆ. రాజ్య మప్పగించి ♦ రాజవర్యుఁడు కాన, కరిగి కిన్నరోర♦గాది సేవి
తమగు తుహినభూమి ♦ ధర సమీపంబున, శితిగళప్రసాద ♦ సిద్ధిఁగోరి. ౧౩

క. ఘనతపముఁ జేయుచుండఁగఁ, జనియెన్ గాలంబు గొంత ♦ శంకరుఁ డంతన్
గనఁబడియె వృషధ్వజలాం,ఛనుఁ డాశ్రితవత్సుఁడెలమి ♦ క్ష్మాపతిమునికిన్. ౧౪

క. తనదర్శనం బొసంగి య,వనినాథునితోడఁ బలికెఁ ♦ బార్థివ! నీవే
పనిఁ గోరి తపము చేసెదు?, మనమునఁ గలవాంఛితమున♦మస్తముఁ జెపుమా!.

చ. వరదుఁడ నేను భక్తులకు ♦ వాంఛలు గల్గినఁ దీర్చువాఁడ నీ
వరసి మనంబు దేనిపయి ♦ నాసపడున్ బరికించి చెప్పుమా!
ధరణిప! దాఁచ కేయనినఁ ♦ దాపసియై తగు కౌశికుండు శం
కరునకు భక్తి మ్రొక్కి పలు♦కన్ దొడఁగెన్ బరితృప్తచిత్తుఁడై. ౧౬ 1404

సీ. దేవదేవా! మహా♦దేవ! పాపవిదూర! ప్రీతుఁడవేని యో♦వృషభవాహ!
యాధనుర్వేదంబు♦నర్థానియంగముల్ తదుపాంగములును,మం♦త్రములుఁ గోప్య
ములు, నుపదేశంబు♦వలననే తెలియంగ ననువైన యారహ♦స్యార్థములును
దయచేయుమా నాకు♦దనుజనిర్జరమాని గంధర్వయక్షర♦క్షఃప్రముఖుల

తే. యందు వెలుగొందు నేయేమ♦హాస్త్రములవి
నాకు నలవడునటు సేయు♦మా కపర్ది!
దేవదేవుఁడవౌ దీవు ♦ తావకకృప
వలన నావాంఛలీడేర♦వలయు ననిన. ౧౮ 1405

చ. విని పరమేశుఁడా తపసి ♦ వేఁడిన వాంఛలనెల్ల నిచ్చి నీ
మనమునఁగోరినట్టులగు ♦ మాటికి మాటికి నంచుఁబల్కి వే
చనియె స్వకీయసుస్థలికి ♦ క్షత్రియమాని మహాబలుండు గా
వునఁ బెనుగర్వమొంది యిలఁ ♦ బొల్చెడు వాఁడగుటం దపంబునన్. ౧౯

తే. హరుని నలరించి దివ్యమ♦హాస్త్రవితతి
నంది నందున గర్వపూ♦ర్ణాంతరంగుఁ
డయ్యె; నాదటఁ బర్వంబు♦లందు జలధి
పొంగినటు వీర్యమునఁ జాల ♦ పొంగి మదిని. ౨౦ 1407

క. మునిసత్తముని వసిష్ఠునిఁ, దనచేతం జచ్చినటులె ♦ తలఁచి యపుడె య
మ్మునియున్న పర్ణశాలకుఁ, జని దివ్యాస్త్రములముంచె ♦ సరభసమొప్పన్.

చ. అమల మహాస్త్రతేజమున ♦ నాతని తేజమునన్ వసిష్ఠు నా
శ్రమమదియెల్ల హావ్యవహు♦జ్వాలల కాహుతియయ్యె నట్లురా

జు మతివిభూతిమైఁ బఱపు ♦ శుంభదనభ్రఘనాస్త్రసంక్తిఁ గాం
చి మునిశతంబు భీతిమెయిఁ ♦ జేరెను దిక్కులకెల్ల నవ్వలన్. ౨౩ 1409
క. మునిశిష్యులు నయ్యాశ్రమ, మునఁగల పశులును భీతి♦మునుకొనఁగా దా
నిని బాసి వేనవేలుగఁ, జనియెను నల్దిక్కులకును ♦ సత్వరగతులన్. ౨౪ 1410
తే. అమ్మహాత్ముని యాశ్రమం ♦ బపుడు ప్రాణి
రహితమౌటను నిస్స్వన ♦ రహితమగుచుఁ
జవుటినేలను బోలుచు ♦ క్షణములోన
శూన్యమయ్యెను దనదగు ♦ సొంపు దూల. ౨౫ 1411
చ. తనదగు నాశ్రమంబటు ని♦తాంతము పాడగుటం దలంచి య
మ్మునిపతి మాటిమాటికిని ♦ మూర్ధమహీశుని గాధిసూను పి
నినిపుడె మృత్యువుంగనఁగ ♦ నేనొనరించెదఁ దీవ్రరశ్మి మం
చును బలె భీతిఁ బాయుఁడని ♦ శూరతఁ బల్కుచు నుగ్రతేజుఁడై. ౨౬ 1412
తే. మునులలో మేటి గావున ♦ ముందు నిలిచి
యున్న గాధేయునిం గోప ♦ ముప్పతిలింపఁ
గాంచి యిటుపల్కె నోరోరి ♦ క్షత్రియాధ
మా మదీయాశ్రమంబిది ♦ శ్రీసహితము. ౨౭ 1413
క. చిరసంవృద్ధము సుదిలోఁ, గటుణాను బాటింపకీవు ♦ గాల్చితి కానన్
ధరనింక నుండఁజాలవు, కరము దురాచారుఁడవె యిఁ♦కం జ్వాలిఁగనుమా.
ఆ. అనివచించి, చాల ♦ నాగ్రహంబుపొంగ
వే విధూమకాల ♦ వీతిహోత్ర
పగిది మఱొకయముని ♦ పటుపంపమట్లుగా
నొప్పు బ్రహ్మదండ ♦ మూని నిలిచె. ౨౯ 1415

ఏబదియయిదవ సర్గము సంపూర్ణము.

---

౫౬ - వ సర్గము.

క. బలవంతుఁడైన కౌశికుఁ, డలమానియు నిట్లు పలుక ♦ నాగ్నేయాస్త్రం
బలఘుతరమెత్తి మునిఁ గని, నిలునిలుమని పలుక భూమి♦నిర్జరుఁ డలుకన్. ౧
చ. కరమున బ్రహ్మదండమును ♦ గాలునిదండముతో సమానమై
పరఁగెడు దానినెత్తుకొని ♦ పార్థివనీచతరా! త్వదీయమా
స్థిరబలముం గనంబఱపు ♦ చేరితి నిందిదె చూడు గూల్తు వి
స్ఫురదురుశస్త్రదర్పమును ♦ బొంగెడు నీదగు దర్పమున్ త్వరన్. ౩ 1417
తే. క్షత్రియాన్వయపాంసనా! ♦ క్షత్రియుఁడవు
గాఁ జెలంగెడు నీబల♦గర్వమేడ?

మహితభూసురబలమేడ ? ♦ మామకప్ర
శంస్యమా బ్రహ్మబలమును ♦ సరగఁగనుమ. ౮ 1418

క. అనిపలికి భూమిపతి వై,చిన యుగ్రాగ్నేయశరముఁ ♦ జెచ్చెఱ శాంతిం
గనఁజేసె బ్రహ్మదండం, బున హుతవహు దీప్తిజలము ♦ పోకార్చుగతిన్. ౯

సీ. గాధినందనుఁ డంతఁ ♦ గడుఁ గోపమడరంగ వారుణరౌద్రైంద్ర ♦ పాశుపతము
లను మఱియైషీక ♦ మును వైచె; మానవ మోహనగాంధర్వ ♦ ములను నట్లె
స్వాపన, జృంభణ ♦ సంతాపన, విలాపనముల, మాదన శోష ♦ ణముల, దార
ణమును, దుర్జయముగా ♦ నమరువజ్రాస్త్రంబు, బ్రహ్మపాశముఁ, గాల ♦ పాశనామ

తే. కమును, పైనాకమనెడు న ♦ స్త్రమును, దయిత
ము, మఱి వారుణపాశంబు ♦ ను, నుహితముగ
నమరు శుష్కాశనిఁ దగ నా ♦ ర్ద్రాశనిని భ
యంకరమగు దంష్ట్రాస్త్రము ♦ నతనిమీఁద. ౧౦ 1420

సీ. మఱియుఁ బైశాచ నా ♦ మకముఁ గ్రౌంచాస్త్రముమథనశరంబును, ♦ మహితధర్మ
చక్రమునుం, గాల ♦ చక్రము విష్ణుచక్రమును వాయవ్యనా ♦ మమగు నస్త్ర
మును, హయగ్రీవాస్త్ర ♦ మును శక్తియుగళంబు వైచెను మునివర్యు ♦ పై మఱియును
గంకాళశరమును ♦ గాలాస్త్ర, ముసల, వైద్యాధరాస్త్రంబుల ♦ నటు త్రిశూల

తే. కంకణములను గాపాల ♦ కమును ఘోర
నామకము దారుణమ్ము, ను ♦ ద్దామదివ్య
శరములన్ వీనినెల్లను ♦ సరగవైచె
రఘుకులాంభోధిచంద్ర! యో ♦ రామచంద్ర!. ౧౧ 1421

క. మునివర్యుపైఁ బ్రయోగిం,చిన యస్త్రములెల్లఁ జూడఁ ♦ జిత్రమ్ముగనే
పనిఁ జేయఁజాలఁ డాతఁడు, ఘనతపసులలోన మేటి ♦ గానఁ గుమారా!. ౧౨

క. శరములనెల్లను వానిని, సరసీరుహసూనుకొడుకు ♦ చంచత్కాంతిన్
గరమునఁదగు దండంబున, మరలించెన్ రాజు చూచి ♦ మది వగపొందన్. ౧౩

క. తనయస్త్రములెల్లను శాం,తిని బొందిన గాధిసుతుఁడు ♦ తెగి బ్రహ్మాస్త్రం
బును వైచె నద్ది యడరుటఁ, గని యగ్నిప్రముఖదేవ ♦ కాంతులు మునులున్.

క. ఉరగులు గంధర్వులు నా, తురపడి దిగులొంది రట్లు ♦ తోఁచిన తద్భీ
కరశరమునకుఁ ద్రిలోకము, లురుభీతిం బొంది వడఁకె ♦ నొగి నాపిదపన్. ౧౫

తే. ఘోరమైన బ్రహ్మాస్త్రముఁ ♦ గూడ బ్రహ్మ
విద్య నభ్యాసమును జేసి ♦ విమలతేజ
మునఁ జెలంగు మునీంద్రుండు ♦ తనదు తేజ
మున వెలుఁగు బ్రహ్మదండంబు ♦ ననె గ్రహించె. ౧౬ 1426

సీ. అట్లమ్మహాత్ముఁ డ♦య్యస్త్రంబును నడంచు నప్పుడాతనిరూప ♦ మధికదారు
ణముగా వెలుంగుచు ♦ నపరి రౌద్రంబుగా ముల్లోకములకును ♦ భూరిభయద
మై వానిమూర్ఛల ♦ సంచఁగాఁ జేయుచు నమరె; నమ్మహానీయు ♦ నఖిలరోమ
కూపమ్ములన్ గాఢ♦కోపానలజ్వాల లెగసె ధూమముతోడ ♦ నెగయు నగ్ని

తే. మిడుఁగురులఁ బోలి; యతనికై ♦ మించు బ్రహ్మ
దండము విధూమకాలహు♦తవహురీతి
నపరయమదండమట్లు భ♦యంకరముగఁ
గ్రాలె నంతట నమ్ముని♦కాంతుఁజూచి. ౧౮ 1427

క. మునులెల్ల బ్రాహ్మణోత్తమ, యని పిల్చి నుతించి పల్కి ♦ రల్లన నీదౌ
వినుత బ్రహ్మబలం బిది, తనరె నమోఘముగ నీకె వి♦ధాతృశరంబున్. ౧౯

తే. నీదు తేజోబలంబున ♦ నిష్ప్రభావ, ముగ నొనప్ప మధికతప♦మును నొనర్చి
యున్నవాఁడయ్యు నీచేత♦నిర్జరాధి, పతితిరస్కృతుఁడయ్యె నో♦బ్రహ్మతనయ!.

క. నీకోపము శాంతిల్లెడుఁ, గాక ప్రసన్నుండవగుము ♦ బ్రహ్మసురమానీ!
లోకులకు దుఃఖశాంతియుఁ, జేకూరఁగఁ జేయవయ్య ♦ చెచ్చెఱ ననినన్. ౨౦

మ. ఘనతేజంబున సత్తపోనియతి నిం♦కన్ శాంతిచే వెల్గు న
మ్మునినాథుండును శాంతికోపుఁ డగుడున్ ♦ భూమీశుఁ డమ్మానిచేఁ
దనకైనట్టి పరాజయంబు మదిలోఁ ♦ దర్కించి నిశ్శ్వాసపం
క్తినివే పుచ్చుచుఁ బల్కెనిట్లు తనదా♦దీనత్వముల్ దూఱుచున్. ౨౨ 1431

తే. ఇస్సిరో క్షాత్రమౌ బల♦మేటి కెన్న, బ్రహ్మతేజస్సమార్జిత♦బలమె బలము
బ్రహ్మదండమొక్కండు నా♦బాణసంతతి, నడఁచెఁ గావున నాబల♦మల్పతరమె.

తే. ఇట్టిదౌ తారతమ్యమే ♦ నెఱిఁగి సుప్ర
సన్నచిత్తేంద్రియుఁడనయి ♦ సాంద్రతపము
సలిపి బ్రహ్మత్వమొందెద ♦ క్షత్రియత్వ
మింకఁ జాలును దీనమే♦లేమి లేదు. ౨౪ 1433

ఏబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౫౭ - వ సర్గము.

విశ్వామిత్రుఁడు రాజర్షి యగుట.

చ. అనితలపోసి గాధినృపు♦నాత్మజుఁ డాత్మపరాభవంబు నె
మ్మనమున సంస్మరించి పలు♦మాఱులు నూర్పులు పుచ్చి చిత్తశాం
తిని గనలేక తప్తమతి♦దీనము నౌహృదయంబుతోడ న
మ్మునివరుతోడ వైరమును ♦ బూని తపంబు సలింప నంతటన్. ౧ 1434

క. పెనుతపమున సామర్థ్యం,బును సంపాదింపనెంచి ♦ పూబోఁడియుఁ దో
డన రాఁగ దక్షిణాశకుఁ, జని చేసెను ఘోరతపము ♦ శాస్త్రనియతిమై.౨ 1435

క. [ఫలముల దుంపలఁ దిని ని,ర్మలచిత్తమ్మలరఁగా ద♦మము గల్గి మహో
జ్జ్వల తపముచేసెఁ గౌశిక, కులపారావారపూర్ణ♦కువలయపతియున్.] 1436

సీ. సత్యసంధులు ధర్మ♦సరణి నెఱింగిన వారలౌ పుత్రులౌ ♦ ధారణీశు
నకు నవ్వలన్ గల్గి ♦ రకుటిలచిత్తుఁడై యలరు హవిష్యందుఁ ♦ డనఁగ నట్టిఁ
డైన మధుష్యందుఁ♦దన, దృఢనేత్రుండు నాఁగ మువ్వురు; లోక♦నాథుఁడైన
బ్రహ్మయు వేయుసం♦వత్సరములు నిండఁ దపమె ధనంబుగాఁ ♦ దలఁచి యున్న

తే. కౌశికునిఁ జూచి మధురవా♦క్యములఁ బల్కె
వినుము రాజర్షి లోకంబు♦లను జయించి
తివి తపమ్మునఁ గౌశికా! ♦ దీన నిన్ను
నింక రాజర్షినిగ గ్రహి♦యింతు మేము. ౫ 1437

క. అనిపలికి మహాతేజం,బున నొప్పు జగద్గురుండు ♦ వోయె స్వలోకం
బున కతనివెంటఁ జనుదెం,చినసురలు త్రివిష్టపంబుఁ ♦ జేరిరి పిదపన్. ౬ 1438

చ. వనజభవుండు తన్గుఱిచి ♦ పల్కినవాక్యము నాలకించి సి
గ్గునఁ దలవాంచి సుంత దన♦కోరికతీరమిఁ జాల దుఃఖమున్
గని యతిదీనుఁడై తలఁచెఁ ♦ గౌశికుఁ డిట్లని గొప్పగాఁ దపం
బును బొనరించినాఁడ సుర♦ముఖ్యులు మానులు నన్నుఁ గాంచుచున్. 1439

క. తలఁచిరి రాజర్షినిఁగాఁ, బలికిరి యారీతి నాత♦పంబున కిదియే
ఫలమగునే నాతపఘా, నలఘుతరం బట్లుగాన ♦ నల్పఫలమిదా. ౮ 1440

చ. అనిమది నిశ్చయించుచుఁ బ్ర♦యత్నము మీఱఁగఁ దొల్లి తాను జే
సిననియమంబుకంటె ఫల♦సిద్ధిని గొప్పగఁ బొందఁజాలు రీ
తిని దపముం బొనర్చె నతి♦తీక్ష్ణముగా రఘువంశభూషణా!;
వినుమిఁక నట్టికాలమునఁ ♦ బృథ్విని బొల్చెఁ ద్రిశంకువెంతయున్. ౯౼౧ 1441

సీ. ఇక్ష్వాకువంశంబు ♦ నెంతయు వర్ధిల్లఁ జేయుచు సత్యంబె ♦ చెప్పుచున్ జి
తేంద్రియుండయి యతఁ ♦ డెంచె మనంబున యజ్ఞమొనర్చి దే♦హంబుతోన
నమరుల కత్యుత్త♦మమగు స్థానమ్మెద్దియగు, నట్టి స్వర్గంబు ♦ నందవలయు
నని యంతఁ గులగురు ♦ వౌ వసిష్ఠుని భక్తిఁ బిలిపించి తనమదిఁ ♦ దలఁచినట్టి

తే. కార్యమెఱిఁగింప నిది యశ♦క్యమ్మటంచుఁ
దెలిపె నమ్మహనీయుండు ♦ కలఁగినమది
ధరణిపతియును యజ్ఞంబు ♦ తగదటన్న
మునిపలుకుచేత నుత్సాహ♦ము నశియింప. ౧౨౼౧౪ 1442

క. మునివరుని యాశమాని య,తనితనయులు తనదు వాంఛి♦తమ్మును దీర్పం

గను జాలువారలని రవి, తనయుని దిక్కునకుఁ బోయి ♦ తత్పుత్రకులన్. ౧౩

చ. కనుఁగొనె నందు వారలు న♦ఖండతపంబును సల్పుచుండి కీ
ర్తిని వెలయించుచుండి రల ♦ దీర్ఘతపస్వుల నూర్వురన్ లస
ద్ఘనతరతేజులన్ ధరణికాంతుఁడు తేజము వెల్గఁ గాంచి భ
క్తిని గ్రమమొప్ప నంజలిని ♦ గీల్కొనఁజేసి నమస్కరించుచున్. ౧౪ 1444

చ. గురుని నిరాకరించి తన♦కోరికఁ దీర్చుకొనంగఁ దత్పురో
త్కరమును గానవచ్చుటకుఁ ♦ దా మదిఁ బొందిన లజ్జపెంపునన్
శిరమును సుంత వంచి ఫల♦సిద్ధిని గోరినవాఁడు గావునం
గరములు మోడ్చి యిట్లనియెఁ ♦ గావరె, మీశరణంబుఁ జొచ్చితిన్. ౧౫

క. శరణన్నవారిఁ గాచెదు, బిరుదుగదా మీకుఁ గరుణ ♦ పెంపున నన్నున్
శరణాగతుఁ గాపాడుఁడు, గురునిన్ శరణంబు ముందె ♦ కోరితిఁ జుండీ!. ౧౬

తే. అస్మహాత్ముఁడు నాకోర్కి ♦ నట నిరాక
రించె మీకెల్ల సత్కీర్తి ♦ మించు నాదు
వాంఛితంబును వినుఁడు సు♦హాధ్వరంబుఁ
జేయఁబూనితి ననుమతి ♦ నీయఁగఁ దగు. ౧౭ 1447

క. గురుపుత్రులైన మీకెల్లరకును వందనముచేసి ♦ లాభము దానిన్
బరమును బొందఁగోరితి, శరణాగతరక్షకులు ప్ర♦సన్నతఁ గనుఁడీ!. ౧౮

సీ. బ్రాహ్మణోత్తములఁ స♦ంతసంబె ధనంబుగాఁ బరికిం[illegible] శిరము ధరణి
తలము సోఁకఁగ మ్రొక్కి ♦ శమి వేఁడుకొనియెద [illegible] స్వర్గమునకుఁ
బోవునట్లుగఁ జేయు ♦ పూజ్యమౌ క్రతువును జే[illegible]సిద్ధిఁ బొందఁ
జేయరే. గుహతిర♦స్కృతినందినట్టి నా కరయఁగా[illegible]న్న

ఆ. లైన మీరు దక్క ♦ నన్యులు కలరె యొ,వ్వాగు [illegible]ర వేఱు
గతియు లేదు నాకుఁ ♦ గావున నిక్ష్వాకు, కులజనిత[illegible]కొండె.

క. ధరణీశులు విద్వాంసులు, పురోహితులె యుద్ధరింత్ర[illegible]గు మీ
గురుఁడు దిగవిడిచె నాతని, తరువాతన్ మీరె కా[illegible]న్. 1450

ఏబదియేడవ సర్గము సంపూర్ణము[illegible]

౫౮-వ సర్గము.

వసిష్ఠపుత్రులు త్రిశంకుని నిరాకరించుట.

తే. అవ్వసిష్ఠుని శతపుత్రు ♦ లాత్రిశంకు, పల్కులను విని య[illegible]
యతనితోఁ బల్కిరిట్లని ♦ యవనినాథ!, దుష్టబుద్ధివి నీవని ♦ తోఁచుటం[illegible]

క. ఋతవాదియైన యమ్ముని, పతి మజ్జనకుండు నీస♦వనమును దనస

మ్మతిఁ జేయింపంబూనక, ప్రతిపల్కి నిరాకరించెఁ; ♦ బరమ మునీంద్రున్. ౧౪

చ. అతనిఁ బరిత్యజించి యెటు♦లన్యుని నీవిపుడాశ్రయింపఁ బూ
నితి వల మానిచంద్రుఁడె వి♦నిర్మలసూర్యకులప్రసూతులా
క్షితిపులకెల్ల దేశికుఁడు ♦ చెప్పెడిదేమి పురోహితుండు, సూ
నృతవచనుండు నెట్టు లతఁ♦డే వచియించినమాట దాఁటనౌ. ౩ 1453

ఉ. అంతటిమానియే పలికె ♦ నధ్వరమిద్ది యశక్యమంచు భూ
కాంత! మఱెట్లు నీకొఱకుఁ♦గా మముబోఁటులు దానినెంతయుం
బంతముమీఱఁ జేయుటకుఁ ♦ బొల్పడువారగ లశక్యమద్ది నీ
వెంతయు రాజపుత్రకుల ♦ కెల్లను మేటివిగాఁ జెలంగియున్. ౪ 1454

సీ. ఇట్టి కార్యముసేయ ♦ నెట్లు పూనితి వింక మరలిపురంబున ♦ కరుగవయ్య
యతఁడె యజింపఁ జే♦యంగ సమర్థుఁడౌ నెల్లవారిని గాన ♦ నెట్టు లమ్మ
హాత్మున కేమెల్ల ♦ నవమతి సేయంగఁ జాలుదు మంచమ♦ర్షను గలంగు
నక్షరములు గల్గు ♦ నట్లు పల్కిన విని మఱియు వారలతోడ♦మహీపుఁడనియె

ఆ. గురువు మొదట విడిచె ♦ గురుపుత్రులట్టులె, విడిచి రింకనేను ♦ వేఱుగతిని
బొందఁగోరితిని ద♦పోధనులార! మీ, కగుశుభమ్ములెల్ల ♦ ననుచుఁ బలుక. ౫

చ. కులగురువై విరించికిని ♦ గూర్మికుమారకుఁడౌ వసిష్ఠుని
ర్మలమతి మాని యింకొరుని ♦ రాజు గ్రహింపఁగ బూనె ఘోరమౌ
తలపిది గల్గఁగాఁ దగునె ♦ తాళఁగవచ్చునె యింక నంచు మి
క్కిలియును గోపమూని పరి♦కించి శపించిరి వారలీవిధిన్. ౬ 1456

తే. నీవు చండాలుఁడవు గమ్ము ♦ భూవరా! య
టంచు శపియించి వేగ మ♦హాత్ములైన
మునికుమారులు స్వాశ్రమం♦బునకుఁ జనిరి
శ్వపచుఁడయ్యె నారాతిరి ♦ చనిన నృపుఁడు. ౭ 1457

సీ. చండాలతను గన్న♦జనపతి పీతాంబరంబద్ధు నీలవ♦స్త్రముగ మాఱె
నతనిదేహమున ము♦న్నలరెడు రాజతేజము చూడ నల్లని ♦ చాయయయ్యె
సకలసౌఖ్యముల ల♦క్ష్యంబగునాతని యంగమ్ము కఠినత ♦ నందియుండె
సొగసైన తళుకుచే ♦ శోభిల్లు నునుఁగురు లప్పుడె కుఱుచలై ♦యార్తినొసఁగె

తే. లలితపరిమళసుమహార♦ములును మంచి
గంధమును బోయి యట వల్ల♦కాటికిఁ దగు
నట్టి పూఁదండలుగను భ♦స్మాంగరాగ
ముగను మాఱెను దచ్ఛాప♦మున క్షణమున. ౧౦ 1458

క. రతనపుహారంబులు నా, క్షితిపతిదేహంబునందుఁ ♦ జెచ్చెఱ నన్యా
కృతిఁ దాల్చి యాయసములై, యతి దారిద్ర్యంబుఁ బూని♦నట్లుగనఁబడెన్.

చ. నరపతి యివ్విధంబుగఁ గ♦నంబడ నాతనిఁ బాసి మంత్రులున్
పురజనులందఱుం గలిసి♦పోయిరి దూరముగాఁగ నంత నా
క్రూరుఁడె మహీశుఁడుండియును ♦ గాఢమనోవ్యథ నొక్కరీతి రా
త్రియుఁ బగల్ దగం గనుచుఁ ♦ దెంపునుమాత్రము వీడకంతటన్. ౧౨ 1460

తే. అవ్వసిష్ఠున కరిగాన ♦ యట్టి గాధి
పట్టి చెంతకుఁ బోయెఁ డ♦పఃప్రభావ
కలితుఁ డంచుఁ దలంచి భూ♦కాంతుఁ డిట్లు
తనదు చెంతకు రాఁగ నా♦తనిని గాంచి. ౧౩ 1461

చ. గురువును దత్తనూజులును ♦ గోరికఁ దీర్పక గ్రామహీకాదులన్
ధరణివరుండు భ్రష్టుఁడయి ♦ తత్తఱపాటు గనంగఁ జేయ నీ
కరణి శ్వపాతకం గని ని♦కామమనోవ్యథఁ గుంది వచ్చి నం
చరసి మనంబునం గరుణ ♦ నత్యధికంబుగ నొంది యంతటన్. ౧౩౪ 1462

ఆ. పరమధార్మికుండు ♦ గురుతరతేజుండు, నైన కౌశికుండు ♦ మౌనివినుతుఁ
డవనినాథు నప్పు ♦ డతిఘోరరూపునిఁ, గాంచి భ్రమగు న♦టంచుఁబలికె.

సీ. ఓ రాజపుత్ర! య♦యోధ్యాధిపా! మహాబలుఁడవు వీర్యంబు ♦ గలుగువాఁడ
విట్టి నీకి త్తఱి ♦ నెట్లు శాపంబున శ్వపచత యలవడె ♦ నిపుడు నాదు
పరిసరమున కేల ♦ వచ్చితివని మాట పొందెఱింగిన మౌని♦పుంగవుండు
పలుకంగ శ్వపచత♦గలుగుభూపాలుండు వాక్యముల్ పలుకె నే♦ర్పుఱి యోఁగానఁ

ఆ. గెలుదోయి మోడ్చి ♦ జాలి గల్గ వచించె
వాంఛితమును దీర్ప♦వలయు ననుచు
గురుని నతనిపుత్ర♦కూటంబుఁ గోరితి
నది నిరాకృతంబె ♦ యయ్యె మౌని!. 1464

చ. మనమునఁ గల్గు వాంఛితము ♦ మాట యటుండఁగ నిమ్ము మీఁద నా
తనువు శ్వపాకతంగనియె ♦ ధార్మికసత్తమ! యీవిపర్యయం
బును గనినాఁడ; సౌమ్య మదిఁ ♦ బుట్టిన కోర్కి మతేమిగాదు నా
తనువుచు గూడియే త్రిదశ♦ధామముఁ జేరఁగ నెంచితిం జుమీ!. ౧౫ 1465

ఆ. నిప్పుయత్నమునను ♦ నేనిట్టి కోరికఁ, గోరినాఁడఁగాను ♦ భూరిదక్షి
ణల నొసంగి యజ్ఞ♦ములను నూఱింటిని, జేసినాఁడ నిష్ట♦సిద్ధిఁ గనఁగ. ౧౬

*క. క్రతుశతము భక్తిని జేసితిఁ గాదే దానిఫలము ♦ క్షితిని శరీర
చ్యుతిఁగానక యాస్వర్గ, స్థితి చేకూరుటయె గాదె ♦ స్థిరసుగుణమణీ!. ౧౭

క. అదిమాత్రము నాకుం గలుగదు మౌనీ! యనృతమాడఁ ♦ గ్రతుఫలము నశిం
పదో కో? యందురో? యేమో, యది నేనెన్నండుఁ జెప్పి♦నది లేదు సుమీ!.

---

* వ్యాఖ్యానాభిప్రాయమున కీ పద్యము.

తే. ఇంక ముందెన్నఁడేని నే♦నేమి యనృత
మాడ నెట్టిట్టి యాపదల్ ♦ గూడిన నని
నీదుసన్నిధి శపథంబు ♦ నేనొనర్తు
క్షత్రధర్మంబె దీనికా ♦ సాక్షి సౌమ్య!. ౧౯ 1469

మ. పలుజన్మంబు లొనర్చినాఁడఁ బ్రజలం ♦ బాలించితిం బూన్కి ని
స్తులధర్మంబున, సన్నుతింగ గురు♦స్తోమంబు సచ్ఛీలవృ
త్తుల సంతోషము నందఁజేసితిఁ గ్రతు♦స్తోమంబు ధర్మాభిలా
షలఁ జేయుంగను బూనినాఁడ నిపుడ♦స్మద్దేశికుల్ దానికై. ౨౦ 1470

క. పరితుష్టి నొందరో ముని, వర! యింకెందులకుఁ దృప్తి ♦ వారొందుదురో
యరయఁగ దైవమె యధికము,పురుషహితాహితముఁ గూర్పఁ♦బోయదియొకటే.

తే. కాన దైవమె యధికమం♦చేను దలఁతుఁ
బురుషయత్నము వ్యర్థము ♦ బుద్ధిఁ దలఁప
నిద్ది దైవము నిరసింప ♦ నెవ్విధమున
నర్హమగుఁ; గాదటంచు నా♦యాత్మఁ దోఁచె. ౨౨ 1472

సీ. దైవంబె యధికమై ♦ తనరుచు నన్నింటిని దిరస్కరించెడి♦ని బరమగతి
యదియె; కావున నిప్పు ♦ డద్దానిచేఁ దూలి పరమదుఃఖితుఁడనై ♦ బడలి నీప్ర
సాదముఁ గనెడు వాం♦ఛను వచ్చినాఁడను నీకు భద్రంబగుఁ♦గాక నన్నుఁ
గరుణను వీక్షింపఁ♦గాఁదగు నాకొండు గతిలేదు వేఱొండు♦కడకుఁ బోవ

ఆ. నీవుదక్క శరణ♦మే లేదు నాగురు, లింకఁ బలిచెనేని ♦ యేనుఁ బోవఁ
దత్ప్రసాదమున నె ♦ ప్రతికూలదైవంబు, నడఁచి మేలుసేయ♦వయ్య నాకు.

ఏబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

త్రిశంకునిమిత్తము విశ్వామిత్రుఁడు యజ్ఞప్రయత్నము చేయుట.

చ. శ్వపచుని చిహ్నముల్ వెలయ ♦ క్ష్మాపతి యవ్విధి తన్ను వేఁడఁగా
నృపమునియైన కౌశికుఁడు ♦ నెమ్మి యెసంగ మృదూక్తులొప్పఁగాఁ
దపనకులాబ్ధిశీతరుచి ♦ ధర్మవిదుత్తమ! స్వాగతంబు ని
న్నిపుడె తరింపఁజేసెదఁ ద్వ♦దీప్సితముల్ నెఱవేర్తుఁ బూన్కిచేన్. ౧ 1474

తే. భయముఁ బొందకు మింకనో♦వత్స! నిన్నుఁ
బరమధార్మికునిగను నా♦స్వాంతమందు
నెఱిఁగియే యున్నవాఁడ నీ♦కింకఁ జేయు
యజ్ఞమునకు సహాయులై♦నట్టి వారి. ౨ 1475

సీ. పుణ్యకర్మిష్ఠులఁ ♦ బోలుపారఁ జేసిన యట్టి మహాత్ముల ♦ నందఱిం బ్రి
యంబునఁ బిలిపింపు ♦ మవనీశ ! నిర్గతతాపుండవగుచు న♦ధ్వరము నీవు
చేయంగ వచ్చు; దే♦శికునిశాపంబునఁ దద్దేహమునఁగల్గు ♦ శ్వపచభావ
మిద్దానిఁ దొలఁగింప ♦ నెవ్వరు నేరరయ్యజుఁ డైన నేరఁడ♦ల్లైన నేమి

తే. యిట్టిదేహంబుతోన నీ♦వేఁగువాఁడ
వమరనగరంబునకుఁ గుశి♦కాన్వవాయ
నన్ను శరణంబు చొచ్చితి ♦ వన్న నేను
శరణుఁ జొరఁదగువాఁడను ♦ క్ష్మాపతీంద్ర !. ౪॥ 1476

క. కావున నీకరగతమగు, దేవపురంబంపుఁ దలఁతుఁ ♦ దెల్లముగా నో
భూవర ! యంచు నుతతేజుం, డా విశ్వామిత్రమౌని ♦ యలరి పలుకుచున్. ౫

క. పరమప్రాజ్ఞులు ధార్మిక, వరులౌ తనయులను బిల్చి ♦ వైళము గూర్చియ
ధ్వరమునకుం దగు సొప్పరి, కరములనోడఁగూర్పఁ బంచి ♦ క్రమ్మఱఁ బూనికన్.

క. తనశిష్యులఁ బిల్చి జవం,బున మీరో వత్సలార ! ♦ పోయి మదాజ్ఞం
గొని ఋత్విక్పండిత శి,ష్యనికరయుక్తముగఁ బిల్వఁ ♦ డనఘలమునితతిన్. ౬

తే. పిలిచి తోడ్కొనిరండు వా♦రల, సుహృదుల
తోడ నావాక్యబలమును ♦ గూడి మీరు
పోయి పిలువ ననాదృతిఁ ♦ బూని యెవ్వ
రేమిపల్కినను జెప్పుఁ ♦ డిచట నాకు. ౭ 1480

తే. ఒక్కమాటయు మఱువరా♦దొగి వచింపుఁ
డనిన నమ్మునివచనంబు ♦ వినినయపుడె
యఖిల దిక్కులకుం బోయి ♦ యతని యాజ్ఞ
బ్రహ్మవాదులనుం బిల్చి ♦ వచ్చిరంత. ౮॥ 1481

సీ. సకలదేశస్థిత ♦ క్ష్మాసురమాన్యులు బ్రహ్మవాదులు తమ♦వటుముఖులను
గలిసి వచ్చిరి, మౌని♦కాంతుని శిష్యులు జ్వలితతేజంబున ♦ భాసిలు గురు
వర్యు చెంతకు వచ్చి ♦ బ్రహ్మవాదులు పల్కినట్టి మాటలఁ జెప్పి ♦ రప్పు డిట్లు
గాధితనూజ ! వే♦గమ వచ్చుచున్నారు బ్రహ్మవాదులు పరి♦వారయుతము

తే. గాఁగ మీమాటలాలించి; ♦ కడుముదమున
నందఱుదిగో; మహోదయుం♦డను మునిపతి
యును వసిష్ఠాత్మజులు నూర్వు♦రును మునీంద్ర !
తప్పఁ దక్కినమౌని బృం♦దమ్ము వచ్చె. ౧౧॥ 1482

క. వినవయ్య ! రాకనిలిచిన, మునులెల్లను గోపవేగ♦మునఁ దొట్రిలఁ బ
ల్కినమాటల వచియింతుము, మునివర ! యాజకత విప్ర♦ముఖ్యునకె తగున్.

తే. క్షత్త్రియుఁడు యాజకుండఁట ♦ సవమొనర్చు
వాఁడు చండాలుఁడంట సెఁ♦బాసుర యిది
మఱియు నందు విశేషమే ♦ మహిమవెలయు
నమరవరులు మునీంద్రులా ♦ యాగమందు. ౧౩ 1484

క. ఏరీతి నాసదస్సునఁ, దారందఱుఁ గూడి హవిసుఁ ♦ దచ్ఛిష్టమునుం
గోరి భుజింపందలఁచిరో ?, భూరమణుఁడు కౌశికుండు ♦ భూమీసురలన్. ౧౪

క. ప్రేమంబునఁ బాలించిన, నేమాయెను శ్వపచునన్న ♦ మెట్లు గుడిచి యు
ద్దామగతి స్వర్గసీమకుఁ, దా మేగుదు రాత్మమహిమఁ ♦ దనరెడు వారల్. ౧౫

క కనులెఱ్ఱఁ జేసి యాముని,తనయులును మహోదయుండు ♦ తగనిష్ఠురవా
క్యనికరముల నాడిరి, యో, మునిశార్దూలా! యటన్న ♦ మునుల నుడువులన్.

చ. విని కనులెఱ్ఱఁజేసి పృథి♦వీపతి కోపము పైకొనంగ ని
ట్లనియెను బండ్లుగీటుచు మ♦హాత్ముల తేజముచేత భంగమున్
గనదను న్యాయముండదొకో ? ♦ గాదనకట్టివిధిన్ గ్రహించి నీ
తని క్రతుసిద్ధిఁబొందునటు ♦ తప్పకచేసెద నట్లుకావునన్. ౧౭ 1488

తే. నేను దుష్టుఁడనగుదునే ♦ మానితోగ్ర
తపము నొనరించువాఁడ మం♦దమతిఁగాను
ఇట్టివన్నియు నెఱుఁగక ♦ యే దురాత్మ
కులు నన్ నిందసేయుదు ♦ రల కుమతులు. ౧౮ 1489

సీ. భస్మరూపము నొంద♦వలసినవారౌదు రిందు సందేహమే♦మేని లేదు
వారెల్లరుం గాల♦పాశంబుచే నీడ్వఁబడి యమునగరికి♦ప్పుడు చనంగఁ
దగువారు; సప్తశ♦తజననముల దాఁక నెందుఁజూచినయేని ♦ నింపుమీఱ
శవభక్షకులగుచు ♦ సంచరింతురు మఱియును ముష్టికులను జా♦తిని జనించి

తే. కఠినులై వాక్యచేష్టాంగ♦కములు వికృతి
గాఁ గనంబడ నియతంబు♦గాఁగఁ గుక్క
మాంసముం దిని సతతమ్ము ♦ మహిని నిందె
తిరుగుచుంద్రు; మహోదయ♦ధరణిసురుఁడు. ౧౯ 1490

క. దూషింపఁ దగని నన్నే, దూషించినవాఁడు గాన ♦ దుర్మతి యతఁడే
దూషితుఁడై లోకంబుల, నైషాదజనిం గనున్ మ♦నంబు చెడంగన్. ౨౦

క. బలవంతంబుగఁ బ్రాణం, బులఁ దూలించుచును గరుణ♦పోవిడిచి సదా
కులమతియై నాక్రుధ భీ, తిలి చిరకాలంబు దుర్గ♦తిని బొందుఁ జుఁడీ. ౨౧

ఆ. అనుచుఁ బలికి యప్పు ♦ డమితతేజంబున
సత్తపోమహిమను ♦ సంయమీంద్రుఁ

డగుచు నలరుచున్న ♦ యట్టి విశ్వామిత్రుఁ
డఖిలమునుల నడుమ ♦ నటుల శపించి. ౨౨॥ 1493

ఏబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - వ సర్గము.

—త్రిశంకువునకై విశ్వామిత్రుఁడు స్వర్గమును నిర్మించుట—

క. విరమించె నిట్టి తేజః స్ఫురణమునం దగిన గాధి♦సుతుఁడు మునినుతో
త్కరము మహోదయు స్వతపో, నిరతిన్ శపియించి వారి♦నిహతులఁ జేసెన్.

మ. హతులం జేసి వచించె నమ్మునులతో ♦ నంతం ద్రిశంకుక్షమా
పతి యిక్ష్వాకుకులోద్భవుం డితఁడగున్ ♦ భావింప ధర్మాత్ముఁడై
యితఁ డర్థిప్రజకల్పకంబగుఁ జూడీ ♦ యాతండు శాపైకసం
గత చండాలతనొందు నీతనువుతోఁ ♦ గాంక్షించె స్వర్లోకమున్. ౨ 1495

క. ఆకోరికఁ దీరుచుకొన, నాకడకే తెంచి శరణ♦ముం దెను నన్నుం
జేకొంటి నితఁడు రక్ష్యుఁడు, గాకేమని యితని స్వర్గ♦కాంక్షితునిన్. ౩॥

క. ఈతనువుతోనె సురపురి, కీతఁడు చనునట్లు యజ్ఞ♦మేనును మీరల్
ఖ్యాతిగఁ జరపంగఁ జూడి, యాతరుణమునందె యనిన ♦ నెల్లమహర్షుల్. ౪॥

క. ముని పల్కిన యామాటలు, విని ధర్మమునీషులగుచు ♦ వెలయుట వారి
ట్లని పల్కిరి తమలోఁ దా,రె నయంబుగ నొకటఁ గూడి♦హితముతలఁచుచున్.

క. ఈతఁడు కుశికాన్వయునం, జాతుం డతికోపుఁడగుటఁ ♦ జక్కఁగఁ గృత్యం
బేతీరున వచియించునొ, యాతీరున నే యొనర్ప ♦ నర్హము సుండీ. ౫॥ 1499

క. ఇందులకణుమాత్రమ్మును, సందేహము లే దితండు ♦ జ్వలనాభుఁడుగా
నం దగ నొనర్పకుండిన, నందఱ శపియించుఁ గోప♦మందున యోనిన్. ౬

చ. క్రతువొనరింపఁగా వలయుఁ ♦ గార్యముఁ గొప్పది వింటిరే మహీ
పతి స్వశరీరయుక్తుఁడయి ♦ స్వర్గముఁ జేరఁగ గాధిసూను వి
చ్యుత మహిమంజనంగఁ దగు ♦ నోపిక నట్లొనరింప నిల్వుఁడీ
క్రతువునకున్ సహాయమొసఁ♦గం దగు పద్ధతి నూనుఁడీ త్వరన్. ౭॥ 1501

సీ. ఇతరేతరంబువా ♦ రిట్లు సంభాషించి యాయాయికార్యంబు ♦ లందు శ్రద్ధ
నూని కావింపంగ ♦ నూల్కొని; రమ్మఖ మందుదు తేజుఁడై ♦ యలరు గాధి
పట్టి యాజకుఁడయ్యె; ♦ నట్టులే మంత్రజ్ఞులగు ఋత్విజులు క్రమ♦ముగ సమస్త
కార్యంబులను మంత్ర♦కలితంబులుగఁ గల్పసూత్రోక్తమైనట్టి ♦ చొప్పు తప్ప

తే. కుండ విధియుక్తముగ దాని ♦ నొనరఁ జేసి
రంతఁ గౌశికుఁడయ్యజ్ఞ♦మందొసంగు

భాగములఁ గొన దేవతా♦వరులఁ బిలిచె
మంత్రముల స్వీయమహా తపో♦మహిమ వెలయ. ౧౩ 1502

సీ. ద్విత్రివారంబులు ♦ దివిజుల మంత్రాళిఁ బిలిచిన దమభాగ♦ములఁ గొనంగ
నమరులెవ్వరును రా♦రైరి; మహాముని యతికోపపరవశుఁ♦డై స్రువంబుఁ
బైకెత్తి రోషంపుఁ ♦ బలుకుల భూపతిఁ గని పల్కె నీదుయా♦గంబటుంక
నిమ్మింక మదుపార్జి♦తమ్మగు సత్తపోబలమును గను మిత♦రులకుఁ బడయఁ

ఆ. గా నశక్యమైన ♦ కన్రునిర్జరపురి, నిదిగొ తనువుతోడ ♦ నే కనంగఁ
జేయువాఁడఁబొమ్ము ♦ స్థిర దేవపురికీవు, తనువు దీనిఁ గూడి ♦ మనుజనాథ !.

చ. విను మొకమాట భూమివర ! ♦ వీర మదార్జితసత్తపఃఫలం
బున నిసుమంతయే మిగిలి ♦ పొల్చెడు గావునఁ దత్ప్రభావముం
గొని స్వశరీరయుక్తి సుర♦కూటము పొల్చెడు లోకముం గనం
జనుమని మౌని పల్కుటయు ♦ క్ష్మాతలనాథుఁడు తత్తనూయుతిన్. ౧౬ 1504

క. మునులందఱుఁ జనుఁ గనుఁగొనఁ, జనియెను సురపురికి నటఁ ద్రి♦శంకువుస్వర్గం
బున కరుదెంచుటఁ గని యి, ట్లని రమరులు శతమఖుండు ♦ నబ్జాభవతితోన్.

తే. ఓ త్రిశంకుమహీపాల ! ♦ యుండఁ దగవు
స్వర్గమున నీవు మరలిపో♦వఁదగుఁ జుమ్ము
మూర్ఖుఁడా ! సద్గురువు శాప♦మున హతుండ
వైతి తలక్రిందుగాఁ బడు ♦ మవని నీవు. ౧౮ 1506

క. అనిపల్కిన నతఁడు తపో, ధనుఁడగు కౌశికుని గుఱించి ♦ తమిఁ గావు మిఁకన్
మునివరయని మొఱలిడుచున్, జనపతియిలఁబడియెమరల♦సరభసమునఁదాన్.

తే. కుశికసూనుఁడు వాని యా♦క్రోశవాక్య
ములను విని రోషముంబొంది ♦ నిలునిలుమని
పలుకుచున్ మానినరమధ్య♦పథము నుండి
యపరచతురాననుండన ♦ నరుగుదెంచి. ౨౦ 1508

సీ. తేజముప్పొంగ ధా♦త్రీపతికొక స్వర్గమును బూన్కి నిర్మింపఁ♦గను దలంచి
యామ్యమార్గంబున ♦ యందు సప్తర్షుల నవ్వుల నిర్మించి ♦ నైజకోప
పరవశత్వమున నా♦బ్రహ్మాణమధ్యమునందుండి తనదగు♦యశము వెలుఁగు
యామ్యదిక్కునఁ దార♦కావళిఁ బంక్తులఁ గా సృజియించి య♦కౌశికుండు

తే. కోపకలుషీకృతుండయి ♦ యాపగిదినె
బహుళనక్షత్రగణములఁ ♦ బ్రబలఁ జేసి
యపరశతమఖుఁ బుట్టింతు ♦ నిపుడొనర్చు
క్రొత్తలోకంబునకుఁ ద్రిశం♦కునె సురపతి. ౨౨ 1509

చ. అనితలపోసి యానృపతి ♦ కర్గ్యముగాఁ బరివారదేవపం
క్తిని సృజియింపఁబూనె నతి♦తీవ్రగుడావిలమానసంబునన్

గని యల మౌనియత్నమును ♦ గ్రన్నన మాని సురాసురుల్ కటా
మనకిదె మేలుగాఁ ద్రిదశ♦మండలిఁ జేయఁగఁ జూచుటొప్పునే. ౧౩౪ 1510

క. అనితలఁచి సంభ్రమంబునఁ, జనుదెంచి మహాత్ముఁ గుశిక♦సత్కులజాతుం
గని యనునయోక్తులను ని, ట్లనిరి మహాత్మా! వినంగ ♦ నగు మాపలుకుల్.

క. గురుశాపవినిహతుం డీ, ధరణీశుండో మహాత్మ ♦ తాపసివర్యా!
సురపురికేఁగఁగ నెట్టులు, పరికించినను దగండు ♦ పాతకుఁడగుటన్. ౧౫ 1512

చ. అన, సురవాక్యముల్ విని మ♦హాముని, దేవవరేణ్యులార! మీ
కనయము మంగళంబగుత ♦ మారయుఁడీ యిఁక మామకోక్తి నీ
తనిని శరీరయుక్తముగఁ ♦ దప్పక స్వర్గముఁ జేర్చువాఁడనం
చని శపథంబుసేసి యిపు♦డప్పలుకుల్ వృథసేయు టొప్పునే. ౧౬ 1513

చ. పలికినపల్కు వ్యర్థమగు ♦ పద్ధతి నేనొనరింపఁజాల నే
స్థలమున నిమ్మహీపతియొ♦సంగునొ యిప్పుడు, తత్ప్రదేశమే
యలరుత శాశ్వతంబగు సు♦రాధిపవాసముగాఁగ; నిజ్జగం
బులు నివసించుదాఁకఁ బౌలు♦పుం గనుఁగాక మదీయతారకల్. ౧౭ 1514

తే. స్థిరములై నే సృజించిన♦పరమతార
కలు వెలంగెడు నట్లొప్పఁ♦గఁ దగు మీర
లిట్లు మీరొప్పుదురయేని ♦ యిపుడు సేయఁ
బూనుపని మానుదునటంచు ♦ మౌనిపలికె. ౧౮ 1515

సీ. అమ్మాట లాలించి ♦ యమరులెల్ల వచించి రతనితో నట్లు లే♦ యగు మునీంద్ర!
నీకు భద్రంబగుఁ ♦ గాక; నీవు సృజించినట్టి యాతారక♦లన్నియును ది
వమున జ్యోతిశ్చక్ర♦పథమునకున్ వెలుపలను శాశ్వతముగ ♦ నిలిచియుండుఁ
గాత, మీతారకా♦గణముల మధ్యభాగమ్మున నమ్మహీ♦కాంతుఁడును గుఱు

తే. వునకు నపకారమొనరిచి ♦ పొందినట్టి
యఘమునం దలక్రిందుగా ♦ నమరియును స్వ
తేజమున దేవతలతోడ ♦ దీటుగాంచి
వెలయుచుండును మఱియొక్క♦పలుకువినుము. ౨౦౪ 1516

చ. ఇతఁడు కృతార్థుఁడై దివికి ♦ నేగినవానివలెన్ యశంబుఁ గాం
చి తనరుచుండు; నీవిట సృ♦జించిన జ్యోతులివెల్ల నిమ్మహీ
పతి నగుచెంతఁ బాయకయె ♦ భాసిలుచుండునుగాక; యన్న దే
వతల సువాక్యముల్ విని ప్ర♦భావము పెంపును గన్న మౌనియున్. ౨౧౪ 1517

తే. ధర్మమతియాట వారెల్లఁ ♦ దన్నుఁ బొగడి
పల్కినంత "తథాస్తు" ని ♦ పలికె, జన్న

మును ముగించి మహాత్ములా ♦ మునులు సురలు
వచ్చినట్టులె పోయిరి ♦ స్వగృహములకు. ౩౮౫ 1518

అఱువదియవ సర్గము సంపూర్ణము.

---

౬౧ - వ సర్గము.

—శునశ్శేఫు నంబరీషుఁడు పశువుగాఁ గొనుట.—

క. తనపంపున నరుదెంచిన, మునులందఱు స్వగృహములకుఁ ♦ బోవుట గని య
మ్మునిపతి మహితాత్ముండ, వ్వనమునఁ గల మునులతోడఁ ♦ బలికె నిటుతగన్.

వ. ఒనరుపఁ బూనినట్టి తప♦మొందెను విఘ్నము నేను దక్షిణం
బున కరుదెంచుటం గనుకఁ ♦ బోఁదగు నింకొక చోటికందుఁ బో
యినఁ దపమంతరాయముల ♦ హీనముగాక చెలంగుఁ బోదమే
వినుఁడీకఁ బశ్చిమంబునఁ బ్ర♦వృద్ధతపోవనరాజి యొప్పెడిన్. ౨౫ 1520

తే. అందుఁ బుష్కరతీర్థతీ♦రాళి, సుఖము
గాఁ దపమ్మును జేయుద ♦ మోదయాను
నీషులార ! తపంబును ♦ నిశ్చలముగఁ
జేయఁదగిన వనంబద్ది ♦ యే యటంచు. ౩ 1521

క. పలికి యొసంగెడు కోరిక, గలకౌశికుఁ డపుడె పోయి ♦ కావించె మహో
జ్జ్వల తేజమలరఁ దపమును, ఫలమూలాశనుఁడు నౌచు ♦ భవ్యస్థలులన్. ౩౫

క. కర మాతప మనివార్యము, పరభయదముగాఁ జెలంగెఁ ♦ బట్టుదలను భూ
వరముని తపమొనరుచు న, త్తరుణమునన యోధ్యయందుఁ♦దాఁ బ్రభువగుచున్.

సీ. అంబరీషుండు వి♦ఖ్యాతిచేఁ దగువాఁడు సవమొనరుపఁ బూని ♦ జరపుచుండ
యజ్ఞపశువు నింద్రుఁ ♦ డపహరించెఁ బురోహితుం డంబరీషుని ♦ తోడఁ బలికె
నీప్రమాదంబున ♦ నీయజ్ఞమునఁ బశు విట్లపహృతమయ్యె ♦ నెవరిచేత
నో; యది కానరా♦కున్నది; చక్కఁగఁ బశువును గావని ♦ ప్రభువును బశు

తే. నాశనాదిక దోషగ♦ణంబు లార్తి
నొందఁజేయును మఱి చంపు ♦ నుర్వినాథ !
వినుము దీని ప్రాయశ్చిత్త♦విధియు దుష్క
రమని భావింపుమీ యధ్వ♦రమున మనము. ౭౫ 1524

క. జరపంగఁ దగిన విధులను, జరపకమున్నే హయంబు ♦ సరగునఁ దెమ్మా !
తురగము దొరకనిచో నొక, పురుషుని నేఁ దేరఁబంపు ♦ భూపవతంసా !. ౮

క. అనినఁ బురోహితువచనము, విని యాభూపతివరుండు ♦ విమలమనీషం
గనుటన్ ధేనుసమూహం, బున్నైన నొసంగి నృపశు♦వును దేఁ జనియెన్.౯

క. జనపదముల దేశమ్ముల, వనముల నగరములఁ బుణ్య♦భవ్యాశ్రమపం
క్తిని నెల్లవెదకి యెందును, దనవాంఛను బొందకతఁడు ♦ తత్తఱపడుచున్.

తే. ఒక్కచో భృగుతుంగ నా♦మోరుశైల
మున ఋచీకునిఁ గనియె న♦మ్మునియుఁ బుత్ర
యుక్తుఁడై భార్యతోఁగూడి ♦ యుండ నృపతి
యతుల తేజంబు వొంగఁగ ♦ నచటి కరిగి. ౧౧ 1528

క. ధరణీసురమానికి ని, ర్భరతపమునఁ దేజరిలెడు♦వానికి స్వీయ
స్ఫురదురుకాంతులు వెలయఁగ, స్థిరసాగిలి మ్రొక్కి సుముఖుఁ♦జేసి యిటులనున్.

తే. కుశలమే సర్వథా మీకు ♦ క్షోణి దివిజ !
మునివరా ! మామకీయమా ♦ మనవి వినుము
లక్షగోవుల నీకు వె♦లకునొసంగు
వాఁడ వానిని గొని యాత్మ♦భవునినిమ్ము. ౧౩ 1530

క. క్రతుపశువు గాఁగ నీఁదగు, సుతునమ్ముదు వేని నాదు♦సుకృతము పండున్
గృతకృత్యుఁడ నయ్యెద నీవు తగన్ భృగుకులమునందుఁ ♦ బుట్టితివి మునీ !.

ఉ. నే నొనరించు ప్రార్థనము ♦ నెమ్మిని సార్థకమై చెలంగ నీ
సూనుని నిమ్ము దేశములఁ ♦ జుట్టితిఁగాని మనోరథంబు నెం
దేని ఫలింపదయ్యె వినుమ ♦ మీ తనుజాతులలోన నొక్కనిన్
మానినగేశ ! మూల్యమును ♦ మామకముం గొని యీయవే దయన్. ౧౪

చ. అనిన ఋచీకుఁ డిట్లనియె ♦ నాత్మజులందగు పెద్దవాని న
మ్మను, జుమి ! మూల్యమెంతయిన ♦ మానవనాయక ! యంచుఁబల్క నా
తనిసతి సత్తపోనియతి♦తం దగు నింతియు భర్తృవాక్యమున్
విని నరపుంగవుం గని ప♦విత్ర భృగూద్వహుఁ డాత్మజావళిన్. ౧౬ 1533

తే. పెద్దవాని నొసంగను ♦ వెలకునని యె
నాకుఁ జిన్నిసుతుండౌ శు♦నకుని యందుఁ
బ్రేమ యధికంబుగాన నా♦ ప్రియతనూజుఁ
జిన్నికొమరుని నీఁజాల ♦ క్షితిప ! నీకు. ౧౭ 1534

చ. తనయులలోన జ్యేష్ఠుఁడగుఁ ♦ దండ్రికి మోదము నిచ్చువాఁడు, వే
ఱ్కనొసఁగుచుండుఁ దల్లులకుఁ♦గాను గనిష్ఠుఁడు ప్రాయికంబుగా
గనఁదగుఁ గాదె యివ్విధము ♦ క్ష్మాపతిచంద్ర ! ధరిత్రిఁగాన నా
తనయులలోఁ గనిష్ఠుని ము♦దంబును గూర్చెడువానిఁ గాచెదన్. ౧౮ 1535

సీ. అనుచుఁ దండ్రియుఁ దల్లి♦యును నరాధిపుతోడ నాడినమాటల ♦ నాలకించి
యప్పుడు మధ్యముం♦డౌ శునశ్శేపుండు పలికె తనంత నో♦పార్థివేంద్ర !

పెద్దవానిని దండ్రి ♦ వెలకీయననిపల్కెఁ దల్లియుఁ గడపటి♦తనయు నీయ
ననియె మధ్యముఁడనౌ ♦ తనయుననే నీకు నమ్మిరంచుఁ దలంతు♦నాత్మఁగాన

తే. నన్నుఁ గొనిపొమ్ము నీవింక ♦ నన్న రాజు
సమ్మతమ్మున ధేను ల♦క్షనొగి నిచ్చి
యతని రథమున నెక్కించి ♦ యతిజవమున
యశముఁ దేజంబు బొంగఁగ ♦ నరిగెఁ బురికి. ౨౩ 1536

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

౬౨-వ సర్గము.

చ. విను మటమీఁదివార్త రఘు♦వీర! మహాయశుఁడైన యంబరీ
షనృపరుఁ డక్కుమారకుని ♦ సంగతిఁబాయకపోయి పుష్కరం
బనఁబడు తీర్థమందు రవి ♦ యాకసమధ్యమమందునుండఁ దా
ననువుగ నిచ్చె నప్పుడు మ♦హామతి మానికుమారుఁ డంతటన్. ౧ 1537

క. నరవిభుఁడు విశ్రమించుటఁ, బరికించి తదంతికమున ♦ వసియించిన భూ
వరమాని గాధిసుతుముని, వరసంయుతిఁ దపముసేయు♦వానిం గనియెన్. ౨

తే. అతఁడు తనమాతులుండౌట ♦ నార్తిఁగన్న
తన్నుఁ గరుణించుననియెంచి ♦ తత్తఱపడు
స్వాంతమునఁ దప్పిచేతఁ ద్రో♦వబడలికను
మోము వెలవెలఁ బాఱంగ ♦ మామఁ గనియె. ౩ 1539

క. దీనుండై ప్రాణంబుల, పై నాశ యెసంగఁ దొడల♦పై వ్రాలుచు మా
మా! నను గాపాడఁగ నే, మానవులును లేరు సుమ్ము ♦ మాటలిఁ కేలా. ౪

క. జననీజనకులు జ్ఞాతులు, మనసున దయగల్గు బంధు♦మండలమును లే
రనుమాట నిక్కమయ్యెం, గనుకన్ సౌమ్యుఁడవు నీవు ♦ కావుము నన్నున్.

చ. అరయుము ధర్మసూక్ష్మముల ♦ నాదృతి నగ్గరుణించు పద్ధతిన్
ధరణిపు నధ్వరంబుకొఱ♦తం గనకుండెడి మార్గమున్; మునీ
శ్వర! నను జూడు మెల్లరకుఁ ♦ బ్రాణము లిచ్చెడువాఁడవీవె నీ
కరుణకుఁ బాత్రభూతుఁడను ♦ గావునఁ బ్రోవఁగదయ్య మాతులా. ౬ 1542

క. జగతీపతి! కృతకృత్యుం, డగు మాడ్కిని నేనుఁజాల ♦ నాయుష్యముఁ బొం
దఁగ; నంతరాయహీనం, బగు తపమున స్వర్గమంద ♦ నరయుము మదిలోన్.

ఆ. అరసి యెట్టులైనఁ ♦ గరుణఁ గాపాడుమీ, దిక్కులేని నాకు ♦ దిక్కుగమ్ము
భవ్యమైనమదిని ♦ బరికించి పాపవి, పత్తినుండి గావు♦మిత్తఱి నను. ౮ 1544

క. జనకుఁడు సుతుఁగాచెడు వడువున నన్గావంగవలయుఁ ♦ బూజ్యమనీషా!

యనినన్ విశ్వామిత్రుఁడు, తనగొప్పతనంబువలని ♦ ధైర్యమువలనన్. ౭

చ. తనరెడు గావునన్ బహువి♦ధంబుల నాతని నూఱడించుచుం
దనయులఁ జూచి మేలరయు ♦ తండ్రులదేపనికై కుమారులం
గనుదురొ?; యీప్రయోజనము ♦ కాదనకాదృతిఁ బైతృవాక్యముం
గొనకొని చేయుటే గద య♦కుంఠితభక్తిని దానిఁ జేసినన్. ౮ 1546

తే. మీకు నాకును దగఁ బర♦లోకహితముఁ
గలుగఁజేసెడు ధర్మమ్ము ♦ వెలయు; నట్టి
పద్ధతిని మీరు పూనంగ ♦ వలసినట్టి
కాలమరుదెంచె వినుఁడు త♦త్కారణంబు. ౯ 1547

క. మునితనయుఁడు బాలుండిదె, నను నార్తిని శరణు సొచ్చె; ♦ నాప్రీతికి మీ
రనుమానింపక ప్రాణయుతిని వీఁడలరారు నవ్వి♦ధిని బూనఁదగున్. ౧౦ 1548

క. మీరందఱుఁ బుణ్యాత్మకు, లారయ ధర్మైకనియతి ♦ నందినవారల్
భూరమణు యజ్ఞపశువుగ, నేరైనం బోయి యగ్ని♦తృప్తి నెఱపుఁడీ!. ౧౧

ఆ. ఇట్లు మీరుచేయ ♦ నీశునశ్శేఫుండు, బ్రతుకఁజాలు నాదు ♦ ప్రాపుగల్గి
యంతరాయమొంద♦కధ్వరమును సాగు, దివిజవితతిగాంచుఁ♦దృప్తి మఱియు.

క. జనకుని మాటను మీఱక, తనయులు మీరెల్ల జరపి ♦ ధన్యులగుటయున్
గన నగునన మునివచనము, వినిన మధుష్యందముఖులు ♦ విముఖతఁగనుచున్.

క. పరిహాసముగాఁ బల్కిరి, గరువమునన్; వినుము తండ్రి!♦కడుఁ బ్రియసుతులన్
బరిపాలింపక పరసుతుఁ, గరుణన్ రక్షింపఁబూను ♦ కారణమేమో. ౧౩ 1552

క. ఎక్కడి ధర్మంబో యిది, కుక్కలమాంసంబుఁ దినఁగఁ ♦ గోరుట గాదే?
నిక్కముగ రుచికరాన్నం, బొక్కట లభియింపమాని ♦ యో ప్రియజనకా!.

క, కనుఁగొనఁగ నిది యకార్యం, బనితలఁచెద మనుచుఁ గొడుకు♦లాడినపల్కుల్
విని తీవ్రకోపమునఁ దన, కను లెఱ్ఱంబాఱపల్కెఁ ♦ గఠినాత్మకుఁడై. ౧౫ 1554

మ. జనకుండాడినమాటకున్ బదులిఁకే♦చందంబునం గాని చె
ప్పినఁ బాపంబనునీతిఁ బోవిడిచి ని♦ర్భీతిన్ మదుక్తిన్ జవం
బుననే దాఁటి, మహాకఠోరమగుచున్ ♦ బుద్ధి న్విచారింప నిం
కను రోమాంచవికారముం గలుగఁ జ♦క్కంబల్కినారందుచేన్. ౧౬ 1555

క. మీరందఱును వసిష్ఠుకు, మారులచందమునఁ గుక్క♦మాంసముఁ దిని ని
స్సారత ముష్టికజాతిం, జేరి సహస్రాబ్దములను ♦ క్షితిఁ బరఁగుడీఁకన్. ౧౭

క. అని శపియించి శునశ్శే, ఫుని దుఃఖనిమగ్నుఁ గని వి♦భూత్యాదిసదా
ర్థనిచయముమంత్రయుతముగ,నొనరిచిభయముందొలంగ♦నొసఁగియిటులనున్.

సీ. మునిపుత్ర! పావన♦ములగు దర్భలత్రాళ్ల బంధింపఁబడి రక్త♦వర్ణగంధ
సుమమాలికలఁ దాల్చి ♦ శుభ్రయూప స్తంభమున విష్ణుదైవతం♦బునను గట్టఁ

బడినవిస్మిట నిదె ♦ వక్ష్యమాణమ్ములౌ వాక్యములను హుతవహున కభిము
ఖుండవై పలుకుమీ ! ♦ రెండుగాథలు దివ్యములివె నీకుపదేశ♦మును దగంగఁ
ఆ. జేసినాఁడ నిందు ♦ జిష్ణుని కొకటి, యు
పేంద్రునకు నొకటియు ♦ నెసఁగు వీని
నంబరీషు యజ్ఞ♦మందుఁ బాడుము దానఁ
బ్రాణసిద్ధిగలుగుఁ ♦ బ్రమదమలరు. ౨౦ 1558

క. అనిపల్కి నంత నమ్ముని, తనయుండు సమాహితుండయి ♦ తద్గాథల రెం
టినిఁ సంగ్రహించి ప్రమదం, బున వే నృపుసన్నిధికినిఁ ♦ బోయి యతనితోన్.

తే. ఓమహాసత్వ! రాజేంద్ర ! ♦ యొప్పమీఱ
సత్వరమ్ముగఁ జనుదము ♦ సదసునకును
దీక్ష నూనుము యజ్ఞసి♦ద్ధిని గనంగ
వలదె యనవిని మోదంబు ♦ వెలయ నపుడె. ౨౨ 1560

సీ. జాగరూకుండయి ♦ సవమండపముఁ జేరి యందు సదస్యుల♦యనుమతిఁ గని
పశుపితఁడని గుర్తు ♦ పడుటకుఁ బావన దర్భరజ్జువులనా♦తనిని గట్టి
రక్తాంబరంబుల ♦ రాజిల్లఁగాఁ జేసి యూపంబునం గట్టి ♦ నీపగిదిని
బద్ధుఁడై శ్రేష్ఠతం ♦ బరఁగు గాథలభక్తిఁ బశుభోక్తయౌ దేవ♦పతిని యూప
తే. దేవతయగు నుపేంద్రుని ♦ బావనవిధి
తప్పకుండ నుతించె నం♦త ముదమంది
శతమఖుఁడు తనస్వామియౌ ♦ చక్రధరుని
నతఁ డటు రహస్యముగను సం♦స్తుతి సలుపుట. ౨౩ 1561

క. మనమున నెంతయుఁ దృప్తిం, గని దీర్ఘాయుస్సునిచ్చెఁ ♦ గరుణను మునిరా
ట్తనయున కమరేశునికృపఁ, గనియెన్ నృపుఁడధికముగను♦క్రతుఫలముచటన్.
క. మురలన్ ధర్మాత్ముండనఁ, బరఁగెడు గాధేయుఁడుం ద♦పంబును దమిఁ బు
ష్కరముల వేయిశరత్తులు, నిరతిం గావించె శాస్త్ర♦నిష్ఠ మెఱయఁగన్. ౨౫

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

విశ్వామిత్రుఁడు మహర్షి యగుట.

క. ముని యిట్లు వేయివర్షము, లనూనమౌ తపమొనర్చి ♦ యవభృథమును స
ల్పినఁ గాంచి యెల్లదివిజులు, చనుదెంచిరి తత్ఫలమ్మొ♦సంగెడుకాంక్షన్. ౧
చ. సుమహితతేజుఁడౌ కమల♦జుండు మనోహరవాక్కులొప్పఁ బ
ల్కి మునిని గాంచి మంగళమ♦గున్ గుశికాన్వయ ! బాహుజర్షివై

తపముఁ జెలువారి తింతదను♦కన్ శుభరీతి గడించినట్టి క
ర్మముల ఋషిత్వముం గనుము ♦ మానితరీతినిఁకన్ తపోధనా !. ౫ 1565

క. అనిపలికి యంత బ్రహ్మయుఁ, దనలోకంబునకుఁ బోయెఁ ♦ దానంత, నతృ
ప్తిని *విశ్వామిత్రుండును, ఘన తేజము వెలయఁ దపముఁ ♦ గ్రమ్మఱ సలిపెన్.

మేనక విశ్వామిత్రు కడకు వచ్చుట.

క. చిరకాలము జరుగఁగ న, చ్చరలకు మిన్నయయి దేవ♦సంఘాజ్ఞను బు
ష్కరముల జలకములాడఁగ, నరుదెంచెను మేనకయను ♦ నతివ యొకతఱిన్.

ఆ. అతులమైన రూప ♦ మమరఁ బుష్కరముల, జలకమాడనున్న ♦ జలజనేత్రఁ
గనియె మేఘపంక్తిఁ ♦ గ్రాలువిద్యుల్లత, వలెను భూరితేజ♦మలరు మౌని. ౮

చ. స్మరవశమైన చిత్తమునఁ ♦ జంచలనేత్రను గాంచి స్వాగతం
బు, రమణి ! నీకగున్ మదిఁ బ్ర♦మోదమునన్ సుఖయుక్తి నుండుమా
యరుదగుమామకాశ్రమము♦నందున; దర్పక మోహితున్ నను
గరుణ ననుగ్రహింపు; కల♦కాలము నీకు శుభంబు వర్ధిలున్. ౯ 1569

చ. అని తనువేఁడ మేనకయు ♦ నాతనిప్రార్థనమున్ గ్రహించి య
మ్మునిపతి యాశ్రమంబునఁ బ్ర♦మోదమునన్ వసియించె నట్టుల
వ్వనితను గూడి మౌని దశ♦వత్సరముల్ సుఖయుక్తినుండె నం
త, నతఁడు దానిసంగతిని ♦ దర్పకమోహితుఁడై వసించుటన్. ౧౦ 1570

క. తన తపము చెడుటకై సి, గ్గును బొంది దురంతచింతఁ ♦ గుందుచు దుఃఖం
బును గాంచి తలఁచె నాతప, మును జెఱుపఁగఁ జేసిరమర♦ముఖ్యులు దీనిన్.

సీ. ఇది దేవతల కృత్య♦మే యగు నాతపం బెల్ల నశించె ని♦ట్లిప్పుడకట
పదివత్సరము లేగెఁ ♦ బరఁగ నహోరాత్ర మట్లు మన్మథవశ♦మందుఁ జిక్కి
తిని గాన నాతపం♦బున కిట్లు విఘ్నంబు సంప్రాప్తమయ్యె నీ♦సరణి ననుచు
నిట్టూర్పులను బుచ్చి♦నిజమోహమునకుఁ బశ్చాత్తప్తుఁడై కుందె♦జలజనయన
తే. నను నితండేమి చేయునో ♦ యనుచు భీతి
వడఁకుచుం గేలుమోడ్చి ని♦ల్వఁ గని లేమ !
నాదె యపరాధమియ్యది ♦ నీదికాదు
భయమిఁకేలని మధురోక్తిఁ ♦ బల్కి విడిచె. ౧౨ 1572

చ. వనితను బాసి యుత్తరపు ♦ భాగమునం దగు నాహిమాద్రికిం
జని విజితేంద్రియవ్రతముఁ ♦ జక్కఁగఁ బూని వ్రతంబు పూర్తియౌ
దనుక దృఢంబుగా మనసుఁ ♦ దత్పరతం జెలువారఁ జేయనౌ
నని పనిపూని కీర్తియు ది♦శావళి నిండఁగ భక్తిమీఱఁగన్. ౧౩ 1573

* విశ్వామిత్రశబ్దములోని వి అను అక్షరము గాయత్రి తృతీయాక్షరము.

తే. కౌశికీనదితీరంబుఁ ♦ గాంచి యందు
దారుణంబగు తపమును ♦ దాను జేసె
భక్తి నతఁడిట్లు వేయిసం♦వత్సరములు
తపము ఘోరమ్ముగాఁ జేయ ♦ నపుడు సురలు. ౧౪½ 1574

క. హిమవంతంబున నధిక భ,యమునొంది మహర్షియుక్త♦లై పోయి యజున్
దమకెల్లఁ బ్రాపుగాఁ గని, కమలజనీ! గాధిసుతుఁడు ♦ కడు నిష్ఠమెయిన్. ౧౫½

ఆ. తపము సల్పువాఁడు ♦ దారుణంబుగ నింకఁ
దామహర్షి యనుచు ♦ ధరణిఁ బిలువఁ
బడునుగాక; రమ్ము ♦ పద్మజా! యందుకై
తత్సమీపమునకుఁ ♦ ద్వరగ ననిన. ౧౬ 1576

చ. సురగణవాక్యపద్ధతిఁ బ్ర♦చోదితుఁడై యటకేగి యాతపో
నిరతునిఁ గౌశికుం గని వి♦నిర్మలవాక్కుల నోమహర్షి! ని
ర్భరతపమిట్లుచేసితివి ♦ బాలక! నీకగు స్వాగతంబు నా
కరుదుగఁ దోఁచె నుగ్రతప♦మాత్మను మెచ్చితి నీదు నిష్ఠకున్. ౧౭½ 1577

క. నీవెల్ల బురుషులలోనన్, భావింపఁగ ముఖ్యుఁడవయి ♦ పరఁగు మహత్వం
బీవచ్చితిఁ గైకొను మన, నావాక్యము నాలకించి ♦ యమ్ముని యంతన్. ౧౮½

సీ. సర్వలోకేశుఁడో ♦ జలజసూతి వచించె నని విషాదము గాని ♦ యట్లు సంత
సముఁ గాని పొందక ♦ సర్వలోకపితామహునకు నమస్కార ♦ మొప్పఁజేసి
ప్రాంజలియై నిల్చి ♦ యనియె విశ్వామిత్రుఁ డోలోకనాయకా! ♦యొగి నిజార్జి
తశుభకర్మములఁ జెం♦త్యముగాని విఖ్యాతిఁ బరఁగు మహర్షి శ♦బ్దమ్ము నాకుఁ

తే. గలదనుచుఁ బల్కితేని నిం♦కను జితేంద్రి
యుండనైతిఁ గదా; యన ♦ నూహ చెలఁగ
మునివరా! చిత్తవికృతులఁ ♦ గనఁగఁజేయు
హేతువులుగల్గు నత్తఱి ♦ నించుకేని. ౨౧ 1579

క. మనసున వికృతిని బొందక, ఘనధైర్యముతోడ నుండఁ ♦ గలపర్యంతం
బును నీవు నిర్జితేంద్రియుఁ, డనఁబడ వద్దానికై ప్ర♦యత్నముఁ గనుమీ!.

చ. అని వచియించి యంతఁ జతు♦రాననుఁ డాత్మపదంబుఁ జేరఁగాఁ
జనియె సుపర్వులెల్లరును ♦ స్వర్గతలంబున కేగ గాధినం
దనుఁ డపుడూర్ధ్వబాహుఁడు స♦దాగతిభక్షుఁడు నిస్సహాయుఁడై
పెనుతపమాచరించెఁ దన♦పెద్దప్రయత్నముఁ దీర్పు వేడుకన్. ౨౩ 1581

తే. అట నిరాలంబుఁడై తప♦మాచరించి
మఱియు నమ్మౌనివరుఁడు, ఘ♦ర్మసమయముల
యందుఁ బంచాగ్నిమధ్యమ♦మందు నిల్చి
వానకాలంబునన్ బట్ట♦బయల నిలిచి. ౨౩½ 1582

క. చలివేళ నహర్నిశలును, జలముల నివసించి యట్టి♦చందమ్మున ని
శ్చల భక్తి వేయి వర్షం, బులు ఘోరతపంబుసేసెఁ ♦ బూనిక మీఱన్. ౨౮౪

చ. మునివరుఁడైన కౌశికుఁడు ♦ భూతభయంకరమా తపంబు ని
ట్లొనరుప దేవతాళి పురు♦హూతుఁడు భీతి వడంకి రంతనా
తని నియమంబునుం జెఱుపఁ ♦ దాను శతక్రతుఁ డాదితేయపం
క్తిని గని యెన్ని రంభఁ బరి♦కించి వచించె సురార్తివాయఁగన్. ౨౮౫ 1584

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

విశ్వామిత్రుఁడు రంభను శపించుట.

క. ఓరంభా! యాకౌశికుఁ, జేరి మరులు గల్గునట్లు ♦ చేసి కలఁచి నీ
చారుతరరూపసంపదఁ, గోరెడుగతిఁ జేయవలయుఁ ♦ గువలయనేత్రా. ౧

మ. సురకార్యంబిది గొప్పదౌఁ దరుణి! నీ♦శుంభచ్చమత్కారమున్
ధరణిం గ్రాలఁగఁజేసి కృత్యమును మో♦దంబొప్ప సాధింపఁగాఁ
దరుణం బియ్యదియే కదా యనుచు నిం♦ద్రాణీవిభుండాడ, ని
ర్జర నారీతిలకం, బసాధ్యమగు, కా♦ర్యంబిద్దియా నంచెదన్. ౨ 1586

క. తలపోసి సిగ్గు పెంపునఁ, బలికెం గేల్దోయి మోడ్చి ♦ పాకరిపునితో
బలసూదన! యక్కౌశికుఁ, డలఘుతపోబలుఁడు కడు, భ♦యంకరుఁడు సుమా!.

తే. అతనిచెంతకుఁ జని యేమి ♦ యైననాచ
మత్కృతిని జూపుదునయేని ♦ మాని తనదు
భయదకోపమ్ము నాపైనిఁ ♦ బడఁగఁజేయు
నిందులకు సందియము లే ద♦హీనతేజ!. 3 1588

క. కావునఁ బోవఁగ వెఱచెద, దేవా! ననుఁ బంప కనుమ♦తింపుము కరుణా
భావంబున నని యత్తఱి, నావెలఁదియు పలుకుచుం గృ♦తాంజలి తగఁగన్. ౪

క. తన యెదుటనున్న రంభను, గని నిర్జరవిభుఁడు వల్కెఁ ♦ గాంతా! భయముం
గనఁ బోకుము తప్పక నా, పనుపును నెఱవేర్చు నీకు ♦ భద్రము గలుగున్. ౫

చ. మనసిజుఁగూడి యందమగు ♦ మ్రానున భావము తెన్నెఱుంగు చ
క్కనిదగు కోకిలంబనయి ♦ గామిని! నేను ద్వదీయపార్శ్వసీ
మ నిలిచి యుండువాఁడ బహు♦మానము పొందఁగఁ జాలుచేష్టలం
గనుచుఁ బ్రకాశమానమగు ♦ కాయము పొంగఁగ నీవునేర్పునన్. ౬ 1591

చ. మునిపతి చెంతకేగి తప♦మ్ముం జెడునట్టి విధంబుగాఁగ నొ
య్యన మనసుం గలంపు మన ♦ నవ్వనితామణి యింద్రుఁడిట్లు ప

ల్కిన రమణీయవాక్యములఁ ♦ గేవల భక్తిభయంబు లొప్పఁగా
విని యటుసేయ నెంచి కడు♦వింత తనూరుచి వెల్గుచుండఁగన్. ౯॥ 1592

క. మురిపెంపునవ్వు లొప్పఁగఁ, దరుణీమణి మౌనిఁ జేరి ♦ తన దేహరుచిన్
స్మరతాపము నొందెడు గతిఁ, జరియించె మునీంద్రుఁడున్న♦స్థలమున నంతన్.

క. మనమున కింపు జనింపం, గను నొనరుచు పికరవంబుఁ ♦ గర్ణామృత రీ
తిని వినఁబడ సంతోషం, బున నెంతయు వివశుఁడగుచు ♦ మునివరుఁడచటన్.

క. తనయెదుటఁ దోఁచు రంభను, గని కోకిలరవము వినియుఁ ♦ గాంతామణి పా
డినముద్దుపాట విని య, వ్వనితం గనియుం దపస్వి♦వర్యుం డాత్మన్. ౧౦

చ. తరుణి తనంత వచ్చెనొ ? శ♦తక్రతుఁ డిచ్చటి కంపెనో ? యటం
చరుదుగ సందియంబుఁ గని ♦ యాలలనాపరిగీతగానమున్
సురుచిర మౌ నటంచెఱిఁగి ♦ సుందరి దీని సహస్రనేత్రుఁ డీ
కరణిని నన్ను భ్రాంతిఁ గనఁ♦గా నొనరింపఁగఁ బంచె నంచెదన్. ౧౦॥ 1596

ఆ. నిశ్చయించి కోప♦నిర్నిద్రహృదయుఁడై, కౌశికుండు రంభఁ ♦ గాంచి పలికెఁ
గామమును నమర్షఁ♦గడముట్టఁ బోకార్చి, నొగి వ్రతంబు సల్పు♦చున్ననన్ను.

క. కలఁచి స్మరార్తిని బొందం, గలుషపుఁ బూనిక చెలంగఁ♦గాఁ జేయఁగనో
లలనా ! వచ్చితివే! త, త్ఫలముగఁ బదివేలయేండ్లు ♦ వనమున నిందున్. ౧౧॥

సీ. ప్రస్తరప్రతిమవై ♦ పడియుండుమని శపియించి యీరంభ దే♦వేంద్రునాజ్ఞ
దాఁటఁజాలక వచ్చెఁ ♦ దరుణిదేమపరాధ మని తలపోసి యి♦ట్లనియె నాదు
కోపలక్ష్యంబవై ♦ యుందుచుండెడినిన్ను భవ్యతేజుఁడు తపో♦బలయుతుండు
నగు నొక్కవిప్రుండు♦మగువరో! యుద్ధరించును గృపనని శాప♦మునునొసంగె

ఆ. భూరితేజమెసఁగఁ ♦ బొలుచు నమ్మునియిట్లు
క్రోధమార్పలేక ♦ కోమలాంగిఁ
దిట్టి యవల తనమ♦దిం దలపోసి సం
తాపమందె, నంతఁ ♦ దరుణి యపుడె. ౧౪ 1599

చ. మునిపతిఘోరశాపమున ♦ భూరిశిలాకృతిఁ దాల్చె శాపమున్
వినఁబడి నప్పుడే విబుధ♦వీరుఁడు మారుఁడు భీతిఁబాసి ర
వ్వనమును; భూరితేజమున ♦ భాసిలుమేటి తపస్వి గాధిరా
ట్తనయుఁడు స్వీయకోపమునఁ ♦ దత్తపమెల్ల నశించు టెంచుచున్. ౧౫॥ 1600

తే. తాను విజితేంద్రియుఁడు గామిఁ ♦ దపము చెడుట
వలన మనమునఁ గలిగిన ♦ యలఘుచింతఁ
బాపుకొనఁజాలఁడయ్యెఁ గో♦పమునఁ దపము
చెడుట నిట్లని చింతించెఁ ♦ జిత్తమందు. ౧౬॥ 1601

చ. మనమునఁ గోపమూన నిఁక♦మాటలు వెల్వడ నీక మౌనమే
గనియెన నెట్టులేనియు, నిఁ♦కన్ బహువత్సరముల్ వసించెదన్
వనమున నూర్పులన్ విడుచుఁ ♦ బద్ధతి మాని; యమర్ష ముఖ్యముల్
జననము నొందు నూర్పులనె ♦ చక్కఁగ వానినడంచెదన్ మదిన్. ౧౭౪ 1602

సీ. తపమున భూవిబు♦ధత్వమే నార్జించు నఱకు నింద్రియములు ♦ వశగతముల
నొనరించి నాగాత్ర♦మును బూన్కి శోషింపఁ జేసెద, నూర్పులఁ♦జిక్కఁ బట్టి
యాహారమును మాని ♦ యంత పర్యంతంబు నుండెద నంగంబు ♦ లుగ్రరీతి
నేఁ జేయు తపమున ♦ నే భుక్తిలేమిచేఁ దఱుగకుండెడుమని ♦ తలఁచి యిట్లు

తే. స్థిరమతిని నిశ్చయంబును ♦ జేసికొని స
హస్రవత్సరములు ముని ♦ యతఁడు నియతి
దీక్షఁ దాలిచి చేసియే ♦ తీఱఁగలయు
నని ప్రతిజ్ఞను ఘనతర♦మును నొనర్చి. ౧౦౪ 1603

అఱువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

—విశ్వామిత్రుఁడు బ్రహ్మర్షి యగువిధము.—

మ. హిమవంతంబున నుత్తరాశను మనం♦బెంతే వ్యథంబూనఁ బా
సి మహామౌనియుఁ దూర్పుఁ జేరి యచటం ♦ జెప్పంగ సాధ్యంబు గా
ని మహాఘోరతపంబుఁ జేయఁ దొడఁగెన్ ♦ నిర్ణీతమౌనంబును
త్తమమై యొప్పఁగ వేయివర్షములు, చి♦త్తసాన్వస్థ్యముం బొందఁగన్. ౧౪

తే. పరమదుష్కరమై భయం♦కర మనుత్త
మంబునై రాఘవా! యత్త♦పంబు వెలసె
నంత వేయేండ్లు పరిపూర్తి ♦ నందు దనుక
నంతరాయంబులెన్నియో ♦ యలముకొనియె. ౨౪ 1605

క. ఐనను మనమున నించుక, ◌యైనన్ భ్రమనొందకుండ ♦ నటదాకువునా
మౌని వినిశ్చలుఁడై తగఁ, గా నాతనిమది నమర్ష♦కనఁబడదయ్యెన్. 3 1606

మ. చ్యుతినేమాత్రము నొందకుండ ముని య♦త్యుగ్రవ్రతంబూని యా
గతిఁ జేసెం దప మమ్మహావ్రతుఁడు సాం♦గప్రక్రమం బొప్పు నా
వ్రత మారీతిని వేయివత్సరములన్ ♦ వ్యాపించి పూర్తింగనన్
గృతకృత్యుండయి యన్నముం గుడువఁగా ♦ నెంచెన్; బలారాతియున్. ౪౪

సీ. ధాత్రీసురాకృతిఁ ♦ దాల్చి వచ్చి మునీంద్రు యాచించెఁ బరిపక్వ♦మైనయన్న
మును బెట్టుమా నాకు ♦ నని; యంత నమ్ముని పారణకొఱకుఁ దా♦వండుకొన్న

యన్నము నావిప్రుఁ ♦ డడుగుట కాత్మలో ననుమానమేమాత్ర ♦ మంద కట్టి
తపము సిద్ధింపంగఁ ♦ దా నన్నదానంబు చేయంగఁ జనునని ♦ చిత్తమందు

తే. నిశ్చయము చేసి యన్నంబు ♦ నెమ్మిమీఱ
మిగులకుండఁగఁ బెట్టి తా♦ను గుడువకపు
డూరకుండి ధరాసురు ♦ నొక్కమాట
యైనఁ బలుకక మౌనంబు ♦ నందియుండె. ౬౪ 1608

క. పరమాత్మఁ గూర్చి మరలన్, వరముని యుఁశ్వాసములను ♦ వదలక వేవ
త్సరములు తపమొనరించెన్, గరమరుదుగ నతని మస్త♦కస్థలినంతన్. ౭ 1609

క. పొగయొండు పుట్టె దానఁ ద్రి,జగములు దహియింపఁబడిన♦చందమ్మునఁ బెన్
బెగడొందె నంతఁ ద్రిదశో, రగ గంధర్వాసురులును ♦ రాక్షసులెల్లన్. ౮౪

చ. మునివరు సత్తపోజ్వలన♦మోహితులై విగతాత్మతేజులై
మనముల దుఃఖముల్ దగ, న♦మందరయంబున బ్రహ్మపాలికిం
జని మొఱవెట్టి రిట్లు జల♦జాతజనీ! కుశికాన్వయుండు పా
వనతప మూర్జితంబుగను ♦ వారక చేయుచు నున్నవాఁడొగిన్. ౯౪ 1611

తే. రంభ మొదలగు దేవతా♦రమణులను ద
గంగఁ బనిపి పేరాసను ♦ గనఁగఁజేసి
తిమి వ్రతాంతమ్మునందు న♦న్నమును వేఁడి
యాగ్రహముఁ బుట్టఁ జేసితి ♦ మైన నతఁడు. ౧౦౪ 1612

క. పలువిధముల మాచే బా, ధల నొందింపంగఁబడియుఁ ♦ దపమున, కేకీ
డులు గల్గకుండ నియతిన్, గలిగి చెలంగెడు రవంత ♦ గనఁబడ దఘముల్.౧౧

క. వనజాసన! యమ్ముని వాం,ఛ నొసంగనిచో నతండు ♦ జగములమూడిం
టిని సచరాచరముగ నొ,య్యనఁగూల్చున్ దపముకలిమి♦నరయుముమదిలోన్.

సీ. కలఁకనొంది వెలుంగ♦కయె దిక్కులున్నవి సంద్రముల్ క్షోభిల్లె♦శైలగణము
క్రుంగుచున్నది ♦ క్షోణి కంపించెడి నపసవ్యగతి భ్ర♦మనంది వీచు
చున్నవాఁ డనిలుఁ డి♦ట్లుండ దీనికిఁ బ్రతీకారమేయదియొకో? ♦ కానరాదు
పరికింప నిట్టి యా♦పత్తులవలననే నిత్యకర్మమ్ములు ♦ నెగడకడఁగ

తే. జనులు నాస్తికతుల్యులై ♦ సంచరించు
వారలని తోఁచుచున్నది ♦ పద్మయోని!
ముజ్జగమ్ములు సంక్షోభ♦మును గను. మన
ములను మూఢమ్ములైనవి ♦ విలయమిదియె. ౧౪ 1615

క. మునివరు నుద్యత్తేజం, బున భానుఁడు వెలుఁగఁ డిపుడు ♦ మునియాతం డ
గ్నిని బోలువాఁడు కాంతిని, దనకు సమానంబు లేక ♦ ధరణిం బరఁగున్.

క. కానఁ ముల్లోకంబుల, మానియు నాశనముచేయ ♦ మదినెంచక ము
న్నే నళినసంభవా! త,న్మానసవాంఛలనొసంగి ♦ మన్నింపఁ దగుఁ. ౧౭ 1617

మ. ప్రళయాగ్నుల్ వలె లోకజాలము దహిం♦పఁ వచ్చు నిక్కౌశికుం
డలఘూత్సాహమునఁ, సురాళిదగు రా♦జ్యంబంతయుం బొందఁ గో
ర్కులు చిత్తంబునఁ బుట్టెనేని నటులే♦ కోరుఁ మహామౌని కి
చ్ఛలు తప్పంగిని గల్గకుండఁ దదభీ♦ష్టంబుండగఁ దీర్పుమా!. ౧౭ 1618

చ. అని పలుకంగఁ బద్మజని ♦ యాదివిజాళిని గూడి పోయి మౌ
నిని మహనీయచిత్తుఁ గని ♦ నేర్పుగ స్వాదుతరోక్తులఁ ముదం
బున నను, నీకు స్వాగతము ♦ భూసురమౌని! భవత్తపంబునుం
గని కడు మెచ్చినారము ని♦కామము ఘోరతపంబిదాఁ జుమీ. ౧౮౫ 1619

తే. దీన నీవు బ్రాహ్మణ్యసి♦ద్ధిని దగంగఁ
బొందినాఁడవు నేను వి♦బుధవరులును
జాల యాయుస్సు నిచ్చితి ♦ మౌళి నీకు
సుఖము లలరారు భద్రముల్ ♦ సొరిదిఁ గలుగు. ౧౯౫ 1620

క. మనమున నెమ్మిని బొందఁగఁ, జనుమా యిచ్ఛానుకూల♦సరణి ననుచుఁ బ
ల్కిన బ్రహ్మమొదలు గాఁగల, ఘనమతులాడినవిధంబుఁ♦గడుఁదమి వినుచుఁ.

ఆ. వందనములొనర్చి ♦ వారలతోఁ బల్కె
బ్రాహ్మణత్వసిద్ధి ♦ పరఁగునేని
యాయువధికమగుచు ♦ నలరునే నాయందు
వినుఁడు నాదుమాట ♦ విబుధులార. ౨౧౫ 1622

సీ. ఓంకారమును శ్రుతు ♦ లొప్పు వషట్కారమును దమంతనవచ్చి ♦ ననువరించుఁ
గాక యవ్వానిని ♦ నాకిచ్చువచ్చిన గతి నుపయోగింపఁ ♦ గలుగునట్టి
యర్హతనుండనొ ♦ నమరులారా! క్షత్ర వేదములను విప్ర♦వేదములను
దెలిసినయట్టి ధా♦త్రీసురులకు ముఖ్యుఁడై బ్రహ్మపుత్రకుఁడై ♦తనరెడి

ఆ. యవ్వసిష్ఠమౌని ♦ యందఱు వినఁగ బ్ర
హ్మర్షివైతి వనుచు ♦ ననఁగ వలయు
నిదియె ముఖ్యవాంఛ ♦ యిద్దాని సిద్ధింపఁ
జేయవలయు మీరు ♦ శీఘ్రముగను. ౨౩ 1623

క. సురలారా! యీవాంఛా, పరిపూర్తిని బొందనే స♦ఫలయత్నులుగాఁ
బరిగణితులు మీరెట్లా,దురు? నావిని నిర్జరులును ♦ దోయజజనియుఁ. ౨౩౫

ఆ. అవ్వసిష్ఠు కడకు ♦ నరిగి ప్రార్థింపఁగ
నతఁడు సుప్రసన్నుఁ♦ డగుచుఁ గుశిక

వంశ్యతోడఁ జెలిమి ♦ వాటించి బ్రహ్మర్షి
యయ్యె నీతఁడనుచు ♦ నపుడు పలికె. ౨౮౪ 1625

క. సురలిట్లని పల్కిరి భూ, సురమానిత నొందితీవు ♦ క్షోణీదివిజుల్
జరపెడి యాజనముఖముల, జరపందగువాఁడ వీవు ♦ సంశయమేలా !. ౨౯

క. అని పలికి దేవతలు వచ్చిన రీతిని బోయిరంత ♦ [క్షితిసురభావం
బును బొంది ధర్మవిదుఁడై, తనరుట యతఁ డవ్వసిష్ఠుఁ ♦ దమిఁ బూజించెన్.

ఆ. ఇట్లు మునివరేణ్యు ♦ నెంతయుఁ బూజించి
సఫలయత్నుఁ డగుచు ♦ సాధువృత్తి
దపముసేయుచును స♦తండు ధరాస్థలి
నెల్ల సంచరించె ♦ నిచ్ఛకోలఁది]. 1628

క. ఓరామా ! యమ్మునివరుఁ, డీరీతిని ధరణిదివిజ♦వృత్తిం గనియెన్
సారమతి యితఁడు మునులం, దారయ వర్యుండు ధర్మ♦మందు నిరతుఁడున్.

క. తనువొందిన తపమే యితఁ, డనవలయున్ వీర్యమునకు ♦ నగుఁ బ్రాపని య
మ్మునివరుఁడు శతానందుం, డని యారకయుండె ♦ జనకుఁ డప్పుడు ప్రీతిన్.

తే. ఆశతానందుఁడు వచించి♦నట్టిమాట
లను ముదంబున విని రామ♦లక్ష్మణుల ప
రిసరమునఁ గౌశికుం జూచి ♦ యెసఁగు భక్తి
కరయుగము మోడ్చి యోముని♦కాంత ! నీవు. ౨౯౪ 1631

సీ. కాకుత్స్థులను గూడి ♦ క్రతువున కేతెంచుటను నేను ధన్యుండ♦నను సనుగ్ర
హింపుఁడీ మునులకు ♦ నెల్లమేటివి గాఁగఁ దనరు నీదర్శన♦మునఁ బవిత్ర
మతినైతి భూసుర♦మానిమండనుఁడవై యతిశయమహిమచే ♦ నలరు దీవు
భవదీయదర్శన ♦ భాగ్యంబున న్నాకు బహువిధసుగుణసం♦పత్తి గలిగె

ఆ. నీవుచేసినట్టి ♦ నిర్మలతపమెల్ల
విస్తరించి చెప్పె ♦ విమలబుద్ధి
యీమహర్షి నేను ♦ నీమహాత్మ్యఁడు రాముఁ
డాదరమున వింటి ♦ మంతయు నిట. ౩౦౪ 1632

క. ఈసభకరుదెంచిన యీ, భూసురులెల్లరును నీదు ♦ పూజ్యగుణములం
దాసపడి వినిరి నీతప, మా సంస్తవనీయ మింత ♦ యనరానిదియున్. ౩౨౪

తే. నీబలమ్మప్రమేయమై ♦ నెగడు నీదు, సద్గుణంబుల లెక్కింపఁ ♦ జాలరెవరు
సరసిజాసన గిరిజాత్మ♦జాపతులకుఁ, బోలె సద్గుణతతి నిన్నుఁ♦బొంది వెలసె.

సీ. ఆశ్చర్యకరములై♦నట్టి నీకథలనే నెంతయు వినిన న♦త్యంతతృప్తి
గలుగదు మనమున ♦ ఖరకరుబింబ మస్తాద్రిచెంతకుఁ జేర ♦ నరుగుచున్న

యది మౌనివర్య ! సా♦యంకాలకర్మమ్ము లొనరింప సమయమి♦దో సమీప
మయ్యె రేపటియుద♦యంబున మరలనన్ గాంచఁగ రాఁ గరు♦ణించవలయుఁ

తే. దాపసేంద్రోత్తమా ! స్వాగ♦తమగు మీకు
నాకు సెలవిండటంచు జ♦నకమహీశుఁ
డాదరంబునఁ బల్కిన ♦ నాలకించి
పురుషవర్యుని జనకునిఁ ♦ బొగడి యంత. ౩౫ 1635

క. మనమున సంతోషంబును, గని యాతని వీడుకొలిపెఁ ♦ గౌశికుఁడపుడా
జనకుఁడు కుశితాత్మజునిన్, వినయమ్మున నివ్విధమున ♦ వేఁడి ముదమునన్.

చ. వలగొని మంత్రిముఖ్య పరి♦వారయుతుండయి పోయె ధర్మయు
క్త లలితచిత్తుఁడైన కుశి♦కప్రభువంశవిభూషణుండు మౌ
నులు తనుఁ బూజసేయఁగ ఘ♦నుల్ రఘువంశసముద్రశీతర
శ్ములు తనవెంటరానరిగె ♦ మోదము పొంగ వసించుచోటికిన్. ౩౭ 1637

అఱువదియైదవ సర్గము సంపూర్ణము.

౬౬-వ సర్గము.

శివధనుఃప్రభావమును జనకుఁడు చెప్పుట.

ఉ. బల్లునఁ దెల్లవాఱ విధి♦వంతముగాఁ గృతకృత్యుఁడై మహీ
వల్లభుఁడంతఁ గౌశికునిఁ ♦ బార్థివపుత్రయుతంబుగాఁగ సం
ఫుల్లమనస్సరోజుఁడయి ♦ పూనికచేఁ బిలువంగఁబంచె వా
రల్లన వచ్చి; రప్పుడు ధ♦రాధిపుఁ డాదృతి మీఱ వారలన్. ౧ 1638

తే. ధర్మమతిగాన శాస్త్రోక్త♦తంత్రమమరఁ
బూజలం దన్పి యమ్మౌని♦పుంగవునిని
గాంచి సుస్వాగతంబగుఁ ♦ గాక మీకుఁ
జేయఁదగినట్టి పనినాకుఁ ♦ జెప్పవలయు. ౨ 1639

చ. మునివర ! మీయనుజ్ఞను బ్ర♦మోదము మీఱఁ దలంధరించి చే
య నిదిగో యున్నవాఁడను మ♦హాత్ములయాజ్ఞను దీర్పనేఁ గదా
యని మహితాత్ముఁడౌ జనకుఁ♦డాడిన ధర్మవిదుండు కౌశికుం
డనియెను మాటనేర్పు దగు♦నట్లు ధరాధిప ! వీరలిద్దఱున్. ౩ 1640

సీ. దశరథరాజపు♦త్రకులు, క్షత్రియకుల జాతులు లోకవి♦ఖ్యాతయశులు
త్వద్గృహంబుననున్న ♦ ధనువును మేలైన దానిఁ జూడంగఁ ద♦ద్దయును గోరె
దరు; దానిఁజూపుమో ♦ ధాత్రీశ! శుభనుగునీరాజపుత్రకు ♦ లిపుడు ధనువుఁ
గాంచినయంతనే ♦ కామితార్థము నొంది యిచ్చవచ్చినరీతి ♦ నేగువార

తే. లనిన జనకుండు పలికె మ♦హర్షి వర్య !
చాపమియ్యది యేటిక♦స్మద్గృహమున
నున్నదో దానిఁ దెల్పెద ♦ నున్నతయశుఁ
డైన నిమికూటపురుషుఁడై ♦ యలరుమాకు. ౭ 1641

క. ఆతని కాఱవవాఁడై, ఖ్యాతింగనె దేవరాతుఁ ♦ డతనికరమునన్
భూతేశుఁడు నిధిగా నిడెఁ, బ్రీతిన్ జాపమును దీనిఁ ♦ బృథురూపంబున్. ౮

చ. వినుఁ డిఁక నిద్ది యీశ్వరుని ♦ విల్లెటులైనదొ చెప్పువాఁడ నో
మునివర ! మున్ను దక్షు మఖ♦ముం జెఱుపందగఁ గోరి కృత్యమున్
బొనరుచు నప్పుడీధనువుఁ ♦ బూనిక నెక్కిడి రోషమూని దే
వనిచయముం గనుంగొనుచుఁ ♦ బల్కెఁ దృణాకృతిఁగాఁ దలంచుచున్. ౯

క. సురలారా ! నేనీయ,ధ్వరమున భాగములఁ గోర♦వానిని సమకూ
ర్పరు గాదె? కాన మీవర, శిరముల నీచాపముననె ♦ చెండెదఁ గనుఁడీ!. ౧౦

చ. అనవిని దీనులై త్రిదశు ♦ లాదివిజేశుని వేఁడి సుప్రస
న్నునిగ నొనర్ప శంకరుఁడు♦నున్ దివిజాళియెడం బ్రసన్నుఁడై
ధనువు నతిప్రియం బలరఁ ♦ దానె యొసంగెడు వారికెల్లఁ బా
వనమతులైన యయ్యమర♦వర్యులు శంకరచాపవర్యమున్. ౧౧ 1645

క. హారుఁ డొసఁగఁ బడసి మఱి దే,వరాతుఁడను మాకుఁ బూర్వ♦పార్థివునకు ని
చ్చిరి యిల్లడఁగా నే న,ధ్వరమునకై భూమి దున్ను♦పనిఁ జేయు నెడన్. ౧౨

క. నాఁగటిచాలునఁ గన్నియ, యో గాధిసుతా ! మదక్షి♦యుగళికిఁ దోఁచెన్
యాగక్షేత్రమునన్ నా, కా గజగామిని లభించె ♦ నద్భుతరీతిన్. ౧౩ 1647

ఆ. సీతయనెడి పదము ♦ చెల్లునాఁగటి చాలు,నకును దానఁ బుట్టె ♦ నారిగాన
సీతయనఁగ సుప్ర♦సిద్ధిఁ గాంచినదయ్యె, భూమిజనితయైన ♦ పూవుఁబోఁడి.

క. భావంబున నాతనయఁగ, భావించియె నేను వృద్ధి♦పఱచితి మౌనీ
శా! వినుమిద్ది యయోనిజ, యై వఱలును గాన నిర్మ♦లాంగి యగుటచేన్.

సీ. వరుఁ డెవ్వఁ డగునని ♦ భావించి దీనికి వీర్యమే శుల్కమౌ ♦ భీమరూప
మౌ, శంకరునిచాప♦మౌఁ బందె మిద్దాని నెవ్వఁ డెత్తునొ వాని♦కిచ్చి వేయఁ
దలఁచి యెవ్వనికీయఁ ♦ దలఁపక యుంచితిఁ బుడమి జనించిన ♦ పొలఁతి దీని
నాదు కూఁతుంగోరి ♦ నాయింటి కరుదెంచి యవనీశు లెందఱో ♦ యడిగిరేను

ఆ. వీర్యశుల్క యిద్ది ♦ విక్రమస్ఫూర్తికి
నిచ్చువాఁడననుచు ♦ నెన్నిపలికి
నాఁడఁ బిదప భూమి♦నాయకుల్ నానాము
ఖములనుండి యిచ్చుఁ ♦ గదలి వచ్చి. ౧౬ 1650

చ. ధనువుబలంబుఁ గాంచెదు ము♦దంబున నీమిథిలాపురీవరం
బున కరుదెంచి రంత శివ♦పూజ్యశరాసనసారకాంక్షులై
తనరుచెఱింగి వారలకు ♦ దానిని దేరఁగఁ బంచి చూపితిన్
గని గ్రహియింప నెత్తనయి♦నన్ మనుజేశులు చాలరైరొగిన్. ౧౮౹ 1651

తే. వారు బలవంతులైన న♦భవశరాస
నము విషయమున బలహైన్య♦మనురె ననుచుఁ
దలఁచి యీకన్య నీయక ♦ తరలుఁ డనుచుఁ
బలికితి నెఱుంగుఁడీ తరు♦వాతికథను. ౧౯ 1652

చ. మనుజపులాత్మవీర్యమును ♦ మానసుటంచు నెఱింగి దానిచే
తను బడయంగరాదు వని♦తామణినంచుఁ దలంచి యందఱున్
ఘనతరకోపముంగని య♦కార్య మొనర్పఁగఁ గోరి నాపురం
బును దగ నావరించి రిటు♦పూన మఱొక్కటి హేతువుండనో. ౨౦౹ 1653

ఆ. వెట్టరానియట్టి ♦ పెద్దపందెముపెట్టి, యితఁడు మనుజపతుల ♦ నెల్ల మమ్ముఁ
దాఁ దిరస్కరించెఁ♦దగునె యంచుఁ, దలంచి,చాలఁ గోపమున నె♦సంగివారు.

క. నాపురము నావరించిరి, యీపగిదిం బీడసేయ ♦ నేగెను వర్షం
బో పరమమునీ! యంతట, నీపురరక్షకయి యున్న ♦ యేపరికరముల్. ౨౨ 1655

తే. మిగులకుండ నశించె నే ♦ మిగులవగలఁ
గుందితిని దాన నంత నే♦నుం, దపమున
దేవతలఁ బ్రీతులంజేయఁ ♦ దేజరిల్లు
నట్టి చతురంగమైన సై♦న్యమునొసఁగిరి. ౨౩౹ 1656

సీ. ఆబలంబుల రాజు♦లందఱుఁ దఱుమంగఁబడి భంగమొంది పా♦పప్రయత్ను
లగుట వీర్యమ్ములు♦హతములౌటను గాంచి యిఁకవీర్యముల్ ఫలి♦యింపవనుచు
ననుమానమొందుచు ♦ నా పుత్రులతోఁగూడఁ బాఱిరి మునిచంద్ర!♦భవునిచాప
విధమిద్ది నీవుసు ♦ వింటివిగద సుప్రకాశమైనట్టి యీ♦కార్ముకమును

ఆ. గనఁబఱచెద వీరి♦కిని రాముఁడీ శరా,సనము నెక్కుపెట్టఁ ♦ జాలునేని
తనయ నీయయోని♦జను సీత నీదాశ, రథికొసంగువాఁడ♦రమణ! నేను. ౨౬౹

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

రామచంద్రుఁడు శివుని విల్లు విఱుచుట.

చ. అని జనకావనీశవరుఁ ♦ డాడినఁ గౌశికమౌనిచంద్రుఁ డి
ట్లనియె మహీశ! రామునకు ♦ నాశివుచాపముఁ జూపుమన్న న

జ్జనకుఁడు మంత్రులంగని సు♦చందనమాల్యవిభూషితంబుఁ బా
వనమును నైన చాపము స♦భాస్థలికిన్ గొని తెండటంచనన్. ౨ 1658

క. నరపతి యాజ్ఞన్ మంత్రులు, పురము ప్రవేశించి పార్థి♦వుఁడు చెప్పిన య
ట్లె రయమునం జాపముతోఁ, బురవరమును వెడలి చనిరి ♦ భూపతి సభకున్.

సీ. ఆయతదేహులౌ ♦ నట్టి పంచసహస్ర బలశాలి పురుషులు ♦ చెలఁగి యష్ట
చక్రయుతంబయి ♦ శకటంబువలె నొప్పు శివధనుఃపేటికఁ ♦ జేతులారఁ
బట్టి ప్రయత్నపూ♦ర్వకముగ లాగిరి; సచివులంతట శివ♦చాప మున్న
యినుపపెట్టెను దానిఁ♦గొనివచ్చి సురతుల్యుఁ డైన యజ్జనకునిఁ♦గానఁ బోయి

తే. సకలభూపాలపూజిత ♦ శైవచాప
మిదియొ మిథిలాధినాయకా! ♦ యొలమి మీరు
గానఁగోరిన ధనువు ని♦క్కడకుఁ దెచ్చి
నారమని విన్నవింప, న♦న్నరపతియును. ౬ 1660

క. మనమునఁ బొంగుచు నవ్వా, క్యనికరమాలించి తగఁ, గృ♦తాంజలియై మా
నిని రామలక్ష్మణులనుం, గని పలికెన్ మహితుఁడైన ♦ కౌశికుతోడన్. ౭ 1661

చ. ధనువిది యుత్తమంబగు బు♦ధప్రవరా! మహితాత్మ! మత్కులం
బున జనియించి రాజ్యమును ♦ బూనికనేలిన ధర్మసంధులౌ
జనకులచేతఁ బూజితము ♦ క్ష్మాపతు లుత్తమవీర్యులీ ధను
స్సును గని యెత్తఁజాలకయె ♦ స్తోత్రము చేసిరి పెక్కుభంగులన్. ౮ 1662

సీ. మౌనీశ! రాజుల ♦ మాట యింకేటికి సురగణంబులు రాక్ష♦సులు నసురులు
గంధర్వులును యక్ష♦గణములుఁ గిన్నరుల్ ఫణివర్యులును దీని ♦ వంపఁజాల
రెల్లె మోపెట్టంగ ♦ నస్త్రంబు సంధింప జ్యావల్లిఁ గూర్పంగఁ ♦ జాపభార
మును బరీక్షింపంగ ♦ మునుకొని కదలింప నిందొక్కకార్యంబు♦నేని చేయఁ

తే. జాలరింక మనుష్యుల♦జోలియేల
వారి కిట్లొనరించెడి ♦ భూరిశక్తి
యెట్లు లభియించు నవ్విధి ♦ నెసఁగుమేటి
ధనువుఁ దెప్పించినాఁడ దీ♦నిని మునీంద్ర!. ౧౦౺ 16(3

క. మానుగ దశరథభూపతి, సూనుల కిర్వురకుఁ బ్రీతిఁ ♦ జూపుమనిన న
మ్మౌనియు ధర్మవిదుత్తముఁ, డై నెగడును గాన రాము ♦ నాదృతిఁగనుచున్.

తే. వత్స! శ్రీరామ! యీధను♦ర్వరముఁ గనుమ
యనిన బ్రహ్మర్షి యనుమతిఁ ♦ గొని తదీయ
పేటికను దీసి యందున్న ♦ వింతధనువుఁ
గని మునీంద్రునితో రాముఁ♦డనియె నిట్లు. ౧౩ 1665

క. ధరణీసురమునివర్యా!, కరమున ముట్టెదను దీనిఁ ♦ గదలించెద ని

క్కురణినె మోపెట్టఁగ యత్నరతిని బొందెదనటన్న ♦ నరపతిమానుల్. ౧౮

క. ఆరీతినె కావింపుము, భూరమణకుమార! యనిరి ♦ మునియానతిచే
శ్రీరాముఁడు లీలాగతి, సారశరాసనము నడుము ♦ సరభసమొప్పన్. ౧౯

చ. కరమునఁబట్టి పెక్కుజన♦కాంతులు చూచుచునుండ (లీలచే
నగుచుఁగ వంచెఁ దద్ధనువు) ♦ నయ్యది యున్నతమయ్యుఁ దానె య
చ్చెరువుగ వంగె రాముఁడును ♦ జిన్నివయస్సున నొప్పునైన వి
స్ఫురదురుశక్తి యాతనికిఁ ♦ బొల్చుఁగదా పరమేశుఁ డౌటచేన్. ౨౦ 1668

క. శ్రీరాముఁడు ధర్మాత్ముం, డీరీతిం బట్టి లాగ ♦ నెల్లదిశలఁ ద
ద్భూరి యశస్సులు నిండం, గా రయమున నడుము విఱిఁగెఁ ♦ గౌశికుఁడలరన్.

చ. ధనువిటు బ్రద్దలైన తఱిఁ ♦ దద్ధ్వనమున్నతమై మహోత్తరా
శనిపతనారవంబువలెఁ ♦ జాలఁగ నొప్పెను; బ్రద్దలయ్యెనో?
ఘనగిరులన్నచందమున ♦ క్ష్మాస్థలమెల్లవడంకె తద్ధ్వనం
బున నవశత్వమొందిపడి ♦ పోయిరి తత్సభనున్నయందఱున్. ౨౧ 1670

క. జనకుఁడు మౌనియు దశరథ, తనయులు నిశ్చలతఁ గనిరి ♦ తగువాత సభా
జనులుం దెప్పిఱి తేఱఁగ, జనకుఁడు నిర్భీతుఁడగుచు ♦ సరసోక్తులచేన్. ౨౨

క. మునితోఁబలికెంగరయుగ, మును మోడ్చి మహాత్మ! రాము♦భుజములబలముల్
గనినాఁడ నిది మహాద్భుత, మును నెందును గననిదియును ♦ మున్నెన్నండున్.

క. మనమునఁ దలఁపను గూడన్, జననిది యేమనుజులకును ♦ సాధ్యంబగునే
కనుకన్ మదినిట్లగునని, మునివర! యోజింపనైతి ♦ మోదంబెసఁగన్. ౨౪

*సీ. నాతనూజాతయై ♦ ఖ్యాతిఁగన్న యయోనిజయగు సీతయు దశ♦రథుముద్దు
తనయుఁడై చారుసౌం♦దర్యరంజకుఁడైన రాఘవు భర్తగా ♦ రమణనొంది
జ్ఞానవైభవము, స♦న్మానంబుగా నొంది నా పూర్వులైన జ♦నకకులము
నకుఁ గీర్తి విస్ఫూర్తిఁ♦ బ్రకటింపఁగలదిఁక, వీర్యశుల్కముఁగాని♦ ప్రియకుమారి

ఆ. కను నొసంగువాఁడ ♦ విను నాదుప్రతినయు
సత్యమయి చెలంగె ♦ సాధువర్య!
యనునివహము కంటె ♦ నధికయగు నాసుత
యాకుమారకునకు ♦ నీయఁదగును. ౨౫ 1674

చ. అరదములెక్కి నాసచివు ♦ లార్యవరా! భవదాజ్ఞఁబొంది స
త్వరముగ నయ్యయోధ్యకు ము♦దంబున వేచని రాజుతో మనో

* నాతనూజాతయై ... అనుసీసపద్యమునకు మూలము. జనకానాం కులే కీర్తి మాహరిష్యతి మే సుతా, సీతా భర్తార మాసాద్య రామం దశరథాత్మజమ్ ౨౧౫

దీనికి గోవిందరాజవ్యాఖ్య ననుసరించి సీసపద్యము వ్రాయఁబడినది ప్రతిశబ్దమునందుఁగల యర్థచమత్కృతి సంగ్రహించి యిం దిమిడింపఁబడినదని తెలియవలయును.

హారవినయోక్తులాడి మిథిలాహ్వయమై తగు నస్మదీయ పూ
ర్వరమున కమ్మహీధవుని వైభవమొప్పఁగఁ దోడితేఁదగున్. ౨౮ 1675

ఆ. నీకు శుభము గల్గుఁగాక నామంత్రులు, త్వరగ నచటి కేగి తనయులెలమి
గాధితనయురక్షఁ గలిగి క్షేమంబుగ, నున్నవారలిచట నన్నవార్త. ౨౯

ఆ. వీర్యశుల్కయైన వెలఁదిని జానకి, నేనొసంగుటయును నిదియె మొదలు
గాఁగఁ గల్గునట్టి కడు వింతవార్తలఁ, జెప్పి నృపునిఁ బ్రీతిఁ జెందఁజేసి.

చ. త్వరితముగాఁగ బాంధవయుతంబుగఁ దోడ్కొని రాఁదగున్ మునీ
శ్వర! యన నాతఁడియ్యకొన క్ష్మాపతి మంత్రులఁ బిల్చి యమ్మనో
హరశుభపత్రికన్ మఱియు నందలివార్తలఁ దెల్పు పత్రికన్
గరము ముదంబుతో నొసఁగి క్ష్మాపతి పజ్జకుఁబోయి మీరొగిన్. ౩౧

క. జరిగిన వార్తలఁదెల్పుచు, ధరణీశునిఁ దోడుకొనుచుఁ ద్వరగా రానౌఁ
బురికిచటి కంచు మిథిలే, శ్వరుఁ డాజ్ఞ నొసంగె స్వీయసచివుల కెలమిన్.

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - వ సర్గము.

జనకభూపతి యయోధ్యకు దూతలఁ బంపుట.

చ. జనకనృపాలు నాజ్ఞఁగొని సైంధవముల్ శ్రమనొంద దూతలుం
బెనువడితోఁ బ్రయాణమయి వింతలు గాంచుచు మార్గమధ్యమం
దునఁ ద్రిదినంబులన్ గడిపి ధూతరిపువ్రజసైన్యయుక్తిమై
తనరు నయోధ్యఁ జేరిరది తద్దయు నొప్పుచునుండె శ్రీయుతిన్. ౧ 1680

చ. [గనుఁగొని దానిఁ జొచ్చి రిపుకాలుఁడు రాజు వసించు ధామముం
గనియట ద్వారపాలక నికాయముతో జనకుండు పంప వ
చ్చిన మము దూతలన్ దెలియఁ జేయఁగనౌఁ బతికిప్పుడే యటం
చన విని వారలేగి తెలియన్ వినిపించిరి వారి వార్తలన్.] 1681

తే. దశరథుండును వేగ దూతలను దోడి
తే ననుజ్ఞ నొసంగె; రాజానుమతిని
ద్వారపాలకులను గూడి వారుపోయి
యమరనిభు వృద్ధు దశరథు నచటఁ గనిరి. ౨ 1682

క. మనుజేశుని సౌజన్యం, బును గని నిర్భీతులగుచుఁ బొలుపుగఁ గేల్మో
డ్చి నిలిచి వినయమ్మునఁ డి, య్యని పల్కులఁ బల్కిరిట్టు లవనీశునితోన్. 3

సీ. ఓ రాజవర! మిథిలోర్వీశుఁడైనట్టి జనకుండు స్నేహాసంసక్తమైన
మధురవాక్యమ్ముల మాటికి మాటికి మీనిత్యకుశలమ్ము మీరు నడుపు

నగ్నిహోత్రములయు♦నధ్యాపకపురోహితులయుమీ ప్రియబంధు♦వులయు క్షేమ
ములను బ్రశ్నించె; ని♦ట్లలరి క్షేమప్రశ్నమును జేసి గాధినం♦దను ననుమతి

ఆ. నిట్లు చెప్పుమనియె ♦ నేమన వీర్యమే, శుల్కముగ గ్రహించి ♦ శోభనాంగి
యగు కుమారినిత్తు ♦ నన్న నాప్రతిన మీ, కెల్లఁ దెలిసినట్టి♦దేకద మును. ౬

చ. ధరణివిభుల్ ప్రతిజ్ఞవిని ♦ తద్దయు రోషముతోడ వచ్చి భీ
కరధనువెక్కుపెట్టుటకుఁ ♦ గాదని యెన్ని బలంబుహీనమై
పరఁగుట నస్త్రశస్త్రముల ♦ వచ్చిన ద్రోవను బోయి యుంట భూ
వర! విదితంబకాదె యిటు♦వంటి వధూమణి నాతనూజయే. ౭ 1685

తే. గాధినందనుతోడ ని♦క్కడకు నాయ
దృష్టవశమున నీపుత్రుఁ ♦ డేగుదెంచి
గెలిచె నీనాకుమారిక ♦ బలము మెఱయ
నవ్విధములను వినఁదగు ♦ నవనినాథ!. ౮ 1686

మ. మును దక్షాధ్వరనాశకాలమున న♦మ్ముక్కంటిచే సంది శ
త్రునికాయంబును ద్రోలినట్టి ధనువుల్ ♦ దోరంపు బాహాబలం
బున స్వీయాధికశక్తి నాపెను సభా♦భూమిన్ విభగ్నంబు చే
సెను దస్మద్భృతలంబుఁ బట్టి సుజనుల్ ♦ చిత్రంబుగాఁ జూడఁగన్. ౯ 1687

ఆ. వీర్యశుల్కగానఁ ♦ బ్రియపుత్రికను నీమ,హాత్మునకు నొసంగు♦టర్హమగును
జేసినట్టి ప్రతినఁ ♦ జెల్లింప వాంఛింతు,దాని కనుమతింపఁ ♦ దగుదువీవు. ౧౦

క. ధరణీశ! యుపాధ్యాయులు, పురోహితులు ముందునడువఁ ♦ బోలుపారఁగ స
త్వరగతి రమ్మా! శుభమగుఁ, బురినిట రాఘవులఁ జూడఁ♦బోలును జుమ్మీ!.

క. నిను దర్శించి మదాత్మజ, ననుపమగుణ సీతనిచ్చి ♦ యానందింపం
గను గోరువాఁడ దానిని, గను భాగ్యము నాకుఁగల్గఁ♦గాఁ జేయనగున్. ౧౨

తే. నీదు పుత్రద్వయముఁ గాంచి ♦ నాదుకొమరి
తలకు వారికి నుద్వాహ ♦ మెలమిఁజరుగఁ
గాంచి నే సంతసించెడి ♦ కరణి నీవు
నెంతయుఁ బ్రమోదమందు ము♦ర్వీశవర్య!. ౧౩ 1691

క. అని జనకుఁడు కౌశికముని, యనుమతిఁగొని యందు నలరు♦నట్టి శతానం
దుని దగుననుమతియుం గై,కొని తమ కీమధుర వాక్కుఁ ♦ గూర్మి వచింపన్.

క. [పనిచెన్ మున్నని తెల్పి యు,వనీశగౌరవముచేతఁ ♦ బలుపల్కుల ని
ప్పను సభఁ బల్కఁగరాదిఁక, నను శంకం బల్కకుండి♦రా దూతలొగిన్.]

సీ. రాజేంద్రుఁడిట్లు వా♦ర్తాహరులాడిన వాక్కుల విని ముదిఁ ♦ బరమహర్ష
మును బొంది యవ్వసి♦ష్ఠుని వామదేవునిఁ దక్కిన మంత్రిస♦త్తములఁ గాంచి

కౌసల్య కానంద♦కారణుండగు రాముఁ డా గాధితనయుఁ డ♦త్యాదరమున
సంరక్షణముచేయ ♦ సహజునితోడ విదేహ దేశమునఁ బ♦దిలముగ నిపు
తే. డున్నవాఁడు మహాత్ముఁడై ♦ యొప్పఁ గాన
జనకుఁ డస్మత్తనూజుని ♦ శౌర్యమెఱిఁగి
తనకుమారిక నియ్యంగఁ ♦ దలఁచె నతని
పల్కుమీ కభిమతమేని ♦ త్వరగ మనము. ౧౬ 1694
చ. జనకుని పత్తనంబునకు ♦ జాగొనరింపక పోవుటొప్పు నా
విని సచివుల్ మహర్షులును ♦ వేడుకమీఱఁగ మంచిదంచుఁ జె
ప్పిన నతిమోదమంది నృప♦వీరుఁడు రేపె ప్రయాణమంచు మం
త్రనికరముం గనుంగొనుచుఁ ♦ దెల్పె, విదేహనృపేంద్రుమంత్రులున్. ౧౭
తే. సచివగణనీయ సద్గుణ♦సహితులగుట
నందు దశరథుఁ డొనరించు♦నట్టి సత్కృ
తులకు ముదమంది సంతోష♦కలన రాత్రి
యంతయును బుచ్చి రిష్టక♦థాదికముల. ౧౮ 1696

అఱువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౬౯ - వ సర్గము.

దశరథుఁడు మిథిలాపురికిం బోవుట.

ఉ. అంతటఁ దెల్లవాఱిన ధ♦రాధిపుఁడాత్మపురోహితర్త్విజుల్
ఎంతయుఁ గూర్చు బంధుజను♦లెల్లను గొల్వ సుమంత్రుఁ గాంచి య
త్యంతముదంబునం బలికె ♦ నర్థపతుల్ వరరత్నవిత్త సం
క్రాంతరథంబులెక్కి పరి♦రక్షితులై చనుటొప్పు ముందటన్. ౧ 1697
క. వైవాహికపరికరముల, నేవరుసం గూర్పఁదగునొ ♦ యేర్పడ నట్లే
గావించి పోవఁగాఁ దగు, సేవకులెల్లరును వారి♦సేమము కొఱకై. ౨ 1698
సీ. చనుటొప్పు వారల ♦ సంగతి, నాయాజ్ఞ యైనవెంటనె చతు♦రంగబలము
లెల్లెడ బలయుచు ♦ నేగఁ గాఁదగు శిబికలుఁ బల్లకీలు నిం♦కను గలిగిన
యానమ్ములును స్యంద♦నాదియుగ్యమ్ములు వేగప్రయాణమై ♦ వెడలవలయు
నవ్వసిష్ఠుఁడును గా♦శ్యపుఁడు జాబాలియు వామదేవుఁడు బెక్కు♦వత్సరములు
బ్రతుకుమార్కండేయ♦వరముని,కాత్యాయనాహ్వయుండునునను♦నవనిసురులు
తే. ముందుగాఁ బోవవలయు నా♦స్యందనమును
జాగుసేయకఁ గట్టింపు ♦ సాధుఘోట
కముల, దూతలు నన్నిదె ♦ కదువడిఁ జన
వలయునని త్వరపెట్టెడు ♦ వారలనుచు. ౩ 1699

క. మునులను గూడి మహీపతి, చనుచుండఁగ నతనియాజ్ఞఁ ♦ జతురంగములా
తని వెంటఁబోయె నాలుగు, దినములు చని యవ్విదేహ♦ దేశముఁ గనియెన్.

క. కని యద్దానిఁ బ్రవేశిం, చిన దశరథురాక నెఱిఁగి ♦ శ్రీమంతుండా
జనకుఁడు పూజాద్రవ్యం, బును సిద్ధముసేయఁ బంచి ♦ మోదంబలరన్. ౭

తే. వృద్ధుఁడైనట్టి దశరథో♦ర్వీశు కడకు
వచ్చి యాతని దర్శించి ♦ ముచ్చటగ వి
వాహమా వేగయించుఁ డాఁ ♦ బ్రమదమంది
దశరథునితోడఁ బల్కె సం♦తసము పొంగ. ౮౪ 1702

సీ. రఘుకులాంబుధి చంద్ర! ♦ రాజేంద్ర! మా భాగ్యవశమున నిచటికి♦వచ్చితీవు
నెఱి శివధనువును ♦ విఱుచుట లోనగు త్వత్పుత్ర శౌర్యకృ♦త్యముల వలన
సంతోషమొంది యా♦సత్పుత్రకులఁ జూచి ప్రీతిసౌఖ్యంబును♦బహుతరముగ
ననుభవింపుము; మహా♦ముని భూరితేజుండు నగు వసిష్ఠుండు బ్రా♦హ్మణవరులను

తే. గూడి మా భాగ్యవశమున ♦ నేఁడు వచ్చె
దేవతలఁ గూడి వచ్చిన ♦ దేవవిభుని
మాడ్కి నిట్టి మహాత్ములు ♦ మద్గృహమును
గనఁగఁ జేసిన నాభాగ్య♦మున నృపేంద్ర!. ౧౦౪ 1703

క. కలుగంగఁ బోవు విఘ్నం, బులు విలయంబందె వీర్య♦మున శ్రేష్ఠులు ని
ర్మలహృదయులునై తగు రఘు,కులజులతో వియ్యమందఁ ♦ గూడిన కతనన్.

తే. నా కులము పూజ్యమయ్యె ని♦క్ష్వాకువంశ
మాద్య,మందు జనించితి ♦ వట్టులగుట
నే నరేంద్రులకింద్రుండ ♦ నీవు రేపు
ప్రొద్దున బెండ్లిమాటలఁ ♦ బొంకమలర. ౧౨ 1705

క. జరుపందగుదువు నాయ,ధ్వరము చతుర్దివసములకుఁ ♦ బరిపూర్ణంబౌఁ
దరువాత వివాహోత్సవ, మరుదుగ ఋషిసమ్మతంబు ♦ నగు నెఱవేర్పన్.

చ. పలుకుల పొంకముం దెలియు♦వారలలో రఘువంశ్యుఁడాద్యుఁడై
యలరును గాన నద్దశర♦థావనిపాలకుఁ డవ్విదేహరా
ట్కులమణి చెప్పినట్టి పలు♦కుల్ విని మానులు చుట్టునుండఁగాఁ
బలికెను దానమన్న యది ♦ వర్తిలు దాతృవశంగతంబుగాన్. ౧౩౪ 1707

ఉ. కావున దాత యిచ్చుతఱిఁ ♦ గాంచియె కైకొనువాఁడు చేకొనం
గావలయుం బ్రతిగ్రహము♦ కాఁదగు దాతయధీన మిప్పుడో
భూవర వీర్యశుల్కములఁ ♦ బూన్కి నొసర్చెడు దానమిద్ది ముం
దే వినియున్నవాఁడ నిఁక ♦ నీవెటు చెప్పిన నట్లుచేసెదన్. ౧౮ 1708

ఆ. ఇచ్చువాఁడవీవు ♦ పుచ్చుకొనందగు, వారమేము గాన ♦ వసుమతీశ !
చెప్పినట్లె మేము ♦ చేయువారము నీకుఁ, దెలియనట్టి ధర్మ ♦ మిలను లేదు.

సీ. సత్యవచస్కుఁడౌ ♦ జనపతి దశరథుఁ డతిశయధర్మిష్ఠ♦మైన యశస్క
రమునయి తగునట్లు♦తమిమీఱఁ బల్కిన పలుకులు విని నృప♦వరుఁడు జనకుఁ
డతివిస్మయమునొందె;♦నంతమానులు పరస్పరసమాగమముత♦త్సభనుగలుగఁ
గా హర్షముంబొంది ♦ కడుసుఖంబుగ రాత్రిఁ గడపిరి తనయులఁ♦గాంచిరాజు

ఆ. సంతసంబు నొంది ♦ జనపాలుఁ డొనరించు
పూజలకుఁ గరంబు ♦ పొంగె నంతఁ
దత్త్వవేత్తయగుచుఁ ♦ దనరి మహాతేజుఁ
డైన జనకుఁ డధ్వ♦రాంగసమితి. ౧౭ 1710

తే. పూర్తినొనరించి యంతటఁ ♦ బుత్రికలకు
నంకురారోపణము మొద♦లైనయట్టి
కార్యములఁ బెండ్లికిఁ ముందు♦గా నొనర్పఁ
దగినవానిఁ జేయించి, తు♦షఁ గడపెఁ దగ. ౧౮ 1711

అఱువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౭౦ - వ సర్గము.

ఇక్ష్వాకువంశక్రమమును వసిష్ఠుఁడు జనకునికిఁ జెప్పుట.

క. జనకుండంతఁ బ్రభాతం, బున మానులఁ గూడి యజ్ఞ♦మునఁ జేయంగా
ననువగు క్రియలంబొనరిచి, తనదు పురోహితుని గాంచి ♦ తగునట్లనియెఁ. ౧

తే. ఓశతానంద ! నాదు స♦హోదరుఁ డతి
ధార్మికుం డురుతేజుఁడు ♦ నిర్మలయశుఁ
డలరుచుండుఁ గుశధ్వజుం ♦ డనెడు నామ
మమర సాంకాశ్యమను పుర♦మందుఁ బ్రీతి. ౨ 1713

సీ. అద్ది మంగళకర♦మగు దానిచుట్టును బరిఖాకృతిని మీఱి ♦ బలసియున్న
యిక్షుమతియనెడు ♦ నేటిజలంబునఁ గోటను రక్షించు♦కొఱకు శూల
ములు నాటియుండుట♦వలన దుర్గమునయి తనరి పుణ్యమురీతిఁ ♦ దన్నునమ్మి
నివసించుజనులకు♦నిఖిలవాంఛలొసంగుచును, బుష్పకవిమాన♦మనఁగనొప్పు

తే. చుండు సాంకాశ్యనగరమం♦దొగి వసించి
తన్నదీసలిలంబును ♦ ద్రావి సుఖము
గాఁగ నుండు నాతమ్ముఁడు ♦ క్రతువునకును
వలయుపరికర నికరంబుఁ ♦ బంపినాఁడు. ౩ 1714

ఉ. కావున యజ్ఞరక్షకునిఁ ♦ గాఁ దలపోసెదఁ జూచుకోర్కి నా
భావమునం జెలంగెడి వి♦భాసురతేజుఁడు సోదరుండు సాం
పావహిలంగఁ బెండిలిని ♦ హర్షసుఖంబుల నన్నుఁగూడి యో
పావనచిత్త! పొంకఁదగు♦వాఁడు గదా పిలిపింపఁగాఁ దగున్. ౪ 1715

తే. [ఆశతానందునెదుట ధ♦రాధినాథుఁ
డిట్లు పల్కిన జవమున ♦ నేగఁజాలు
భటులు వచ్చిరి రాజును ♦ వారితోఁ గు
శధ్వజునిఁ బిల్చుకొనిరండు ♦ సత్వరముగ.] 1716

క. అని పంచిన వేగంబుగఁ, జను నశ్వంబులను నెక్కి ♦ శక్రునిదాపం
పున విష్ణుఁ బోలె నాతనిఁ, గొనితేరం జనిరి సేవ♦కులు రాజాజ్ఞన్. ౫ 1717

క. [చనివారు కుశధ్వజునిం, గని సాంకాశ్యంబునందు ♦ క్ష్మాపాలుఁడు చె
ప్పిన మాటలెల్లఁ దెల్పిన, విని యావృత్తమ్ము సుభట♦వీరులవలనన్]. 1718

క. నరవరునాజ్ఞఁ గుశధ్వజుఁ, డరుదెంచి మహాత్ముఁడైన ♦ యన్నను [illegible]
దరునిం గని తొలుదొలుతం, బురోహితున్ మ్రొక్కి పిదప ♦ మ్రొక్కె న్[illegible]కిన్.

క. వారలచే ననునుతుఁడై, భూరమణార్హంబుఁ బరమ♦పూజ్యమునగుచున్
దా రాజిలు పీఠంబునఁ, జేరెను వారిద్దఱిట్లు ♦ చెలఁగెడు కాంతిన్. ౭ 1720

తే. ఆసనంబుల నుపవిష్టు♦లయి సుదాముఁ
డనెడు సచివాగ్రణిం బిల్చి ♦ యతిజవమునఁ
గదలి మంత్రివరేణ్య! యి♦క్ష్వాకుకులుని
నతులతేజుని దుర్ధర్షు♦నాత్మజయుతు. ౮ 1721

క. సచివాన్వితునిం బ్రియమున, నిచటికిఁ దోడ్కొనుచు రమ్ము ♦ యిపుడీయన నా
సచివుండు రఘుకులాంభో,ధిచంద్రుఁడు వసించి యున్న♦ధిష్ణ్యమ్మునకున్. ౯

క. చని యతనిఁగాంచి శీర్షం, బును వంచి నమస్కరించి ♦ పొల్చెడు శౌర్యం
బునఁ దగిన యయోధ్యాధిప, జనకుండు విదేహనృపతి♦సత్తముఁ డెలమిన్.

క. సోపాధ్యాయపురోహితు, భూపవరున్ మిమ్ముఁ జూడఁ ♦ బూని పనిచె నా
భూపాలుఁడు విని మానిగ,ణోపేతుఁడు బంధువితతి ♦ యుక్తుఁడు నగుచున్.

క. జనకుండలరారు గృహం, బునకుం జని మంత్రి బంధు♦వులును నుపాధ్యా
యనికరము బలసి యుండఁగ, సనియోగవాక్యములపొంక♦ములరనృపునితోన్.

క. జనకా! యిక్ష్వాకుకులం, బునకున్ దైవతము సర్వ♦పూజ్యుఁడు మాకే
పనివలసిన దానిం జెప్పను దగిన వసిష్ఠు వితఁడె ♦ పరముని నితనిన్. ౧౪

తే. ఎఱిఁగి యున్నాఁడవే కదా! ♦ యీమహాత్ముఁ
డఖిలధర్మజ్ఞుఁ డీకౌశి♦కానుమతిని

మునుల నందఱిఁ గూడి నీ♦ముందు నాదు
వంశమును గ్రమముగఁ జెప్పు♦వాఁడు నేఁడు. ౧౫ 1727

క. (అనుచున్ మహనీయవరేం,ద్రనిచయముల నడుమఁ బలికి) ♦ దశరథుఁడవలన్
మునివృత్తినుండెఁ బూజ్యుం, డనఘుండు వసిష్ఠమౌని ♦ యంతట సభలోన్.

క. పలుకుల నేరుపు చాలఁగ, నలరఁగ జనకక్షితీంద్రు ♦ నతని సమీప
స్థలమున నున్న పురోహితు, నలఘు శతానందుఁ జూచి♦యనియెం బెలుచన్.

సీ. అవ్యక్తమగును బ్ర♦త్యక్షప్రమాణాదికాగోచరుండగు ♦ నాదివిష్ణు
వతనినుండియె బ్రహ్మ ♦ యావిర్భవించెను బహుకాలముండెడు ♦ వాఁడు కాన
శాశ్వతుండనియు నా♦శము పరార్థద్వయము వఱకు లేకుండఁ ♦ బొలిచియుండు
టను నిత్యుఁడనియును♦వినియతిఁ బ్రతికల్పమునునుంటనవ్యయుం♦డనియు నాతఁ

తే. డలరు నాబ్రహ్మకాత్మజుం ♦ డయ్యె మౌని
వర్యుఁడైన మరీచియన్ ♦ వాఁ డతనికిఁ
గాశ్యపుఁడు, సూర్యుఁ డతనికిఁ ♦ గలిగె మనువు
రవికిఁ బుత్రకుఁ డాతండె ♦ రాజమున్న. ౧౮ 1730

క. అతనికి నిక్ష్వాకుండను, సుతుఁ డుద్భవమందె యతఁడె ♦ సుండి యయోధ్యా
పతులందు మొదటివాఁడని, యె తెలియఁగా వలయు నాతఁ♦డే కుక్షిఁగనెన్.

క. శ్రీమంతుఁడౌ వికుక్షియు, నామాన్యుని తనయుఁడయ్యె ♦ నతనికి వీర్యో
ద్దామా సమతేజుండై, శ్రీమహితుఁడు బాణుఁడనెడు♦క్షితిపతి గలిగెన్. ౨౦

క. అతనికి ననరణ్యుండను, సుతుఁడు మహాతేజుఁ డధిక♦శూరుఁడు గలిగెన్
సుతుఁ డతనికిఁ బృథునామకుఁ, డతనికిని త్రిశంకుఁడనెడు ♦ నాత్మజుఁడలరెన్.

సీసమాలిక.— [లువఁ

అతనికిదుందుమా♦రాహ్వయుం, డురుయశుఁడాతఁడె యువనాశ్వుఁ♦డనియుఁబి
బడును; మాంధాతయ♦వ్వసుమతీపతిసుతుఁ డతనికి శ్రీమంతుఁ♦డౌ సుసంధి
గలిగె నాతనికిఁ బు♦త్రులు ధ్రువసంధి ప్రసేనజిత్తులు నాఁగఁ ♦ జెలఁగి రందు
ధ్రువసంధికిని భర♦తుండు కీర్తియుతుండు తనయుఁడయ్యెనువాని♦కనుపమాన
తేజోయుతుండయి ♦ తేజరిల్లెడునట్టి యసితుండు కలిగె; న♦య్యసితుఁ డవనిఁ
బాలించునప్పుడు♦బలయుతుల్ హైహయుల్ శశిబిందువులుఁదాల♦జంఘులతని
వైరులై యెప్పుడు ♦ బాధించుచుండి యొకప్పుడు పైకి రా ♦ నాతఁ డంత
వారల మార్కొని ♦ పోరాడి యపజయమొంది స్వరాజ్యము♦నుండి వారు
తఱుమంగఁ గొలఁదియౌ♦తనసైన్యమును గూడిమంత్రులతోడ హి♦మశిఖరికిని
జనియందు భృగుమహా♦ముని వసియించెడు సెలయేటిచెంగట ♦ నిలిచె; నతని
భార్యాద్వయంబు, గ♦ర్భములఁదాలిచియుండి రనివినంబడువారి♦యందొకతుక
సవతిదా గర్భంబు ♦ సమసి పోవఁగఁగోరి దానికి విషసహి♦తమగుభక్ష్య

మును బెట్టె; భృగువంశ♦మునఁ గల్గినట్టి చ్యవనుఁడను మునియసి♦తుని నివాస
మాత్మ నెఱింగి స్వీ♦యప్రదేశంబున నున్నవాఁడని ప్రీతి♦నొంది రమ్య
హిమవన్నగంబున ♦ కేతెంచె వరమీయ; నంతవిషంబు తి♦న్నట్టి యతివ
పద్మపత్రాక్షి స♦ద్భాగ్యంబుఁ బొందఁగ నప్పురాతాటచే ♦ నాత్మభవునిఁ
బడయఁగాఁ గోరి దే♦వసమాన తేజుఁడౌ భార్గవునకు భక్తి ♦ నందనంబు
సల్పె; నామెకును వి♦షంబును బెట్టిన కాళిందియును మ్రొక్కెఁ♦గాంతయెవతె
ప్రతిబంధములు లేక ♦ సుతుఁడు గల్గఁగఁగోరి తొలుదొల్త మ్రొక్కె నా♦తోయ
గని యదృష్టమ్మునఁ♦గ్రాలెడు నోసాధ్వి! నీకుక్షిలోపల♦నిర్మలోగ్రు [జాతుఁ
తేజుండు బలశాలి ♦ దీప్తప్రతాపుండు శ్రీలలితుండయి ♦ చెలఁగు సుతుఁడు
గరళముతోనుండుఁ♦గడు వేగమునఁ బుట్టఁగలఁడు సూనుఁడు నీవు♦గరళయుక్తుఁ
డయి పుట్టునేయని ♦ యార్తినొందకు మేలుగల్గు నాతనికని ♦ కరుణ మాని
పల్కె నమ్మానికిఁ ♦ బట్టపుదేవియా నాసాధ్వి మ్రొక్కెడి ♦ నంత నసితుఁ
డచిరకాలముననె ♦ యాత్మఁ జాలించినఁ బతివియోగజ దుఃఖ♦పరవశయగు
నాసాధ్విఁ గాంచెను ♦ నాత్మజన్ముని; గర్భవిచ్ఛేదనము సేయ ♦ విషము సవతి
పెట్టెఁ; దత్సూనుఁడు ♦ విషముతోడనె పుట్టెఁ గావున సగరుఁడన్ ♦ఖ్యాతి గల్గె
నతనికి నసమంజుఁ ♦ డాత్మజన్ముఁడు తత్సుతుండయ్యె నంశుమం♦తుండు వాని
కాత్మజుండు దిలీపుఁ ♦ డతనికి సూనుఁడై తనరె భగీరథుం ♦ డనెడు నృపతి
యతనికయ్యెఁ గకుత్స్థుఁ ♦ డాత్మజన్ముఁడు రఘువతనికిఁ బుత్రకుఁ ♦ డలఘు తేజుఁ
డగు ప్రవృద్ధుండు నాఁ ♦ డగువాఁడు రఘుపుత్త్రుఁ డతఁడు నాశాపంబు♦నంది
సత్వమ్ము నొందియు♦శాపంబు నాకీయఁ దలఁచి నీరముఁగొని♦తనదు భార్య [రాతు
వలదని పల్కుచు ♦ వారింప శాపోదకంబుల నాత్మపా♦దంబులందె
విడిచె; నట్లాటచేఁ ♦ బుడమిలోఁ గల్మాషపాదుఁడనంబడె ♦ వానికి సుతుఁ
డయ్యె శంఖణుఁడు త♦దాత్మజుండు సుదర్శనాహ్వయుం, డగ్నివ♦ర్ణాఖ్యుఁడతని
తనయుండు శీఘ్రగుం♦డనఁబడుఁ దత్సూనుఁ డయ్యెను మరువు త♦దాత్మభవుఁడు
తనరెఁ బ్రశుశ్రుకుఁ ♦ డనువాఁడు వానికి నంబరీషుఁడు నహు♦షాఖ్యుఁ డతని
*తనయుఁడయ్యెయయాతి♦తత్సుతుండయ్యెనాభాగుండుతత్తనూ♦భవుఁడువాని
కజుఁడు జన్మించె న♦య్యజునకీ దశరథుఁ డాత్మజన్ముఁడు పుట్టె ♦ నట్టి యవని
పతికి నీతనికి నీ ♦ భ్రాతలు రామలక్ష్మణులు జన్మించి రి♦క్ష్వాకువంశ

తే. జనితులౌ రాజులాదివం♦శంబునుండి, శుద్ధవంశంబు గలవారు ♦ శుభచరితులు
ధార్మికులు శూరులును యథా♦ర్థప్రవచనులట్టి సద్వంశమున వీరు♦పుట్టినారు.

* ఈపద్యమునందుఁ జెప్పఁబడిన నహుష యయాతినృపులు చంద్రవంశ్యులు గాక వేఱని తెలియవలెను.

చ. సుగుణులు రామలక్ష్మణులు ♦ సుమ్ము! మహీధవ! వీరికై వరిం
పఁగ నిట వచ్చినాఁడను భ♦వత్తనుజాతల; వీరికెన్నినా
మగువలు వారికీపురుష♦మండను లే సరివత్తు రిట్లు తు
ల్యగుణమహత్వయుక్తిఁ దగు♦టారసి యిూయఁగ నీకు యుక్తమా. ౭౨ 1735

డెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - వ సర్గము.

–ఃః– జనకుఁడు వసిష్ఠునితోఁ దనవంశక్రమమును జెప్పుట. –ఃః–

చ. అనుచు వసిష్ఠుఁ డద్దశర♦థావనిపాలకు వంశరీతిఁ జె
ప్పిన జనకుండు కేల్మొగిచి ♦ విశ్వనుతుణ్ మునిఁగాంచి పల్కె నో
మునివర! నీకుఁ గల్గు శుభ♦ముల్ పరికీర్తితమైన మాకులం
బును వచియించెదన్ వినఁగఁ ♦ బోలును మీకది యానుపూర్విగన్. ౧ 1736

తే. సత్కులంబునఁ బుట్టిన ♦ జనుఁడు కన్య
కను నొసంగెడు నప్పుడు ♦ తనకులంబు
నానుపూర్విగ వర్ణింప ♦ నర్హమౌట
వంశచరితంబు మీ మ్రోలఁ ♦ బల్కువాఁడ. ౨ 1737

ఉ. తానొనరించినట్టి సుకృ♦తప్రదకృత్యములన్ జగంబులన్
మానితకీర్తిఁగాంచి నృప♦మండనుఁడై నిమియొప్పె నమ్మహీ
జాని బలాధికాధికుఁడు ♦ సంతతధర్మమనీషుఁ డీద్యుఁడై
సూనునిఁ గాంచెఁ జారుగుణ♦శోభితునిన్ మిథినామధేయునిన్. ౩ 1738

తే. అతఁడు నిర్మించె నీపుర ♦ మతఁడె మొదటి
జనకుఁడయ్యెఁ దదాదిగ ♦ జనకనామ
మలరుచున్నది మాకుల♦మం, దుదావ
సువు తనూజుఁడు మిథికి నా♦క్షోణివిభుఁడు. ౪ 1739

సీసమాలిక.—

ధర్మమనీషుఁడై ♦ తగు నందివర్ధనుఁ గనియె నాతనికిఁ బ్ర♦ఖ్యాతిఁగన్న
యట్టి సుకేతాఖ్యుఁ ♦ డాత్మజుండతనికి బలధర్మముల నిలఁ ♦ బ్రబలు దేవ
రాతుండు పుత్రుండు♦రాజర్షియా నాతనికి బృహద్రథుఁడు జ♦న్మించెఁగొడుకు
వానికి శూరుఁడై ♦ వఱలు మహావీరుఁ డనువాఁడు సుప్రతా♦పాధికుండు
గలిగెను; ధృతిమంతుఁ♦డలఘుధీరుఁడు సత్యవిక్రముండై కీర్తి♦వెలయు సుధృతి
యను నాత్మసంభవుం ♦ డమ్మహావీరునకయ్యె ధర్మమ్ముల ♦ నాచరించు [గనియె
దృష్టకేతువు నాఁగ ♦ నెసఁగు సూనుఁడు వానికయ్యె రాజర్షియా ♦ నతఁడు
హార్యశ్వుఁడనువాని ♦ నతనికి మరువును, ధీరుఁ డతండు ప్ర♦తీంధకాఖ్యుఁ

గాంచెఁ గీర్తిరథుండు ♦ గలిగె వానికి ధర్మబుద్ధియగు వానికిఁ ♦ బుట్టె దేవ
మీఢుఁ డాతనికిని ♦ మేటి శూరుండైన విబుధుండు గలిగె న♦వ్విబుధతనయుఁ
డయ్యె మహీధ్రకుం ♦ డతనికిఁ గీర్తిరాతుండు మహాబల♦మండితుండు
సుతుఁడు రాజర్షికి ♦ నతనికిఁ బ్రథితుండు పుట్టె మహారోమ♦భూమివిభుఁడు
స్వర్ణరోముఁడు ధర్మ♦వర్ధనుం డవ్వాని కాత్మజుండయ్యెను ♦ హ్రస్వరోముఁ
డతనికి సుతుఁడయ్యె ♦ నతిశయధర్మజ్ఞుఁ డగు నాతనికిఁ బుట్టి ♦ రాత్మజన్ము
లిరువురు వారిలో ♦ నేఁ బెద్దవాఁడను శౌర్యాఢ్యుఁడైన కు♦శధ్వజుండు
తమ్ముఁడా నాకు; మా♦తండ్రి జ్యేష్ఠుండనౌ నాకు రాజ్యంబిచ్చి ♦ యాకుశధ్వ
జుని రక్షణముసేయు♦పనియందు నియమించి తపముసేయఁగఁ బుణ్య♦ధామమైన
వనికేగె; ముదుసలి ♦ జనకుండు సురపురి కరిగిన నేను దే♦వాభుఁడైన
యనుజుఁ గుశధ్వజు♦ననుపమప్రేమతోఁ గనుచు భూభారంబుఁ♦గడఁగి దాల్చి
ధర్మమార్గంబును ♦ దప్పక పాలించుచుండితి నంతట ♦ నొక్కకొంత
కాలంబు జరగ సాం♦కాశ్యపురీపురినుండి వీర్యాధికుండయి ♦ వెలయుచున్న
యట్టి సుధన్వుండు ♦ ముట్టడించెడు కాంక్ష మిథిలకేతెంచి య♦మితబలంబు
తనరుచునుండంగ ♦ ననుపమశివచాపమును, పద్మనేత్ర సీ♦తను దనకు నొ
సంగఁగా వలెనంచు ♦ సచివముఖంబునఁ జెప్పిపంచెను నాకు ♦ క్షితిసురేంద్ర!
నేను భూజాతను ♦ గాని చాపముగాని తనకీయమికిఁ గ్రోధ♦మునఁ జెలంగి
నన్ను మార్కొనియె భం♦డనమున మార్కొన్న యతనిఁజంపితి నిట్టు♦లవనివి
నాతనిఁ బరిమార్చి ♦ యరివీరదుర్జయు ననుజుఁ గుశధ్వజు ♦ నతనిపురికిఁ [భుని
బట్టభద్రునిఁ జేసి♦పంచితి నీతండు మదనుజాతుఁడు బ్రహ్మ♦మౌనివర్య !
యేఁ బెద్దవాఁడ నీ♦విపుడడిగినయట్టు లిద్దఱఁగూఁతుల ♦ నిత్తునీకు
నతిశయప్రీతితో ♦ నందు రామునకు సీతను నూర్మిళను లక్ష్మ♦ణునకు నిత్తు
నీకు భద్రంబగుఁ♦గాక వీర్యమె శుల్కముగ నొప్పు సురకన్య♦కఁగ నెసంగు
సీతను, రెండవ♦కూఁతురై తగునట్టి యూర్మిళ ముమ్మాటి ♦ కొసఁగువాఁడ

తే [దశరథోర్వీశ! నాప్రియ♦తనయలను నొ
సంగువాఁడఁ గోడండ్రగ ♦ నసుధికముద
మలర] గోదాననునెడు కా♦ర్యమును రామ
లక్ష్మణులకుఁ జేయింపుము ♦ లలితమతిని. ౨౨ 1740

క. పితరులు నాందీముఖమున, నతిముదముం బొందునార ♦ లద్దానిఁ స
మ్మతముగఁ జేయింపుము నీ, కతులశుభములొప్పుచుండు ♦ నవనీనాథా!. ౨౨౪

మ. పితృకార్యం బొనరించి యూపిదపనే ♦ పెండ్లిం దమిం జేయుమా
క్షితినాథా! భుజసారమండిత! యిఁకం ♦ జెలొప్పఁగాఁ బెండ్లి స

మ్మతి శీఘ్రంబ యొనర్పఁగాఁ దగుఁ జుమీ! ♦ మౌనీంద్ర సంఘంబులా
దృతిఁ జూపంగ, మఘాఖ్యతారగద నేఁ ♦ డెంచంగ నల్లాటచేన్. ౨౩ 1742

తే. మూఁడవదినంబునందునఁ ♦ జూడఁదనరు
భూప! యుత్తరఫల్గుని ♦ శ్రీపదమ్ము
సుమ్ము గావున నప్పుడె ♦ శుభకరమగు
కాలమునఁ బెండ్లిచేయంగఁ ♦ గడఁగఁ దగును. ౨౩౹ 1743

క. శ్రీరామలక్ష్మణులకున్, భూరిశుభావహములైన ♦ భూధేనువులం
గోరి యొసంగుము తిలలు మ,హారజతముఖంబులొసఁగు♦మా విప్రులకున్.

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౭౨ - వ సర్గము.

దశరథుఁడు గోదానాదులు చేయుట.

చ. అనియిటు పల్కుచున్న మిథి♦లాధిపుఁ గాంచి వసిష్ఠయుక్తుఁడై
మునిపతి గాధిసూనుఁడను ♦ భూపతిపుంగవ! యుష్మదన్వయం
బును నజపుత్రువంశమును ♦ భూరివిచిత్రము లప్రమేయముల్
గనుకనె వీని కింకొకటిఁ ♦ గానము తుల్యముఁ గన్నవంశమున్. 1745

సీ. భూతనూజాతయౌ ♦ సీతను నూర్మిళ రామలక్ష్మణులకు ♦ శ్రీమహితుల
కెలమి ధర్మంబున ♦ నిచ్చు నీసంబంధ మనురూపకులముల ♦ కర్హమయ్యెఁ
గన్యావరులకును ♦ గలరూపసంపద నరసినఁ దగియున్న ♦ దవనినాథ!
యింక నొక్కటి చెప్పు ♦ నెంచితి నామాట దానివినందగు ♦ ధర్మవేత్త

ఆ. యీకుశధ్వజుండు ♦ నీకుఁ దమ్ముఁడు గాన
నితనితోడ వియ్య♦ము తగియుండు
సాటిలేనిరూప ♦ సంపదగల సుతా
ద్వయ మితనికిఁ గలదు ♦ దానినిపుడు. ౪౹ 1746

క. వరియించుచున్నవారము, తరుణుల నాయిరువురను ని♦తాంతప్రీతిన్
ధరణీశపత్నులుగ నె, వ్వరికన నవ్విధము తెలియఁ♦బల్కెద వినుమా!. ౫

క. భరతుండును శత్రుఘ్నుఁడు, ధరణీపతి కితనికనుఁగుఁ ♦ దనయులు గలర
యిర్వురువురును బుద్ధిమంతులు, వరియించుట వారికొఱకె ♦ వనితామణులన్.

సీ. దశరథసుతులెల్లఁ ♦ దగినరూపంబున వయసున నొప్పెడి♦వారు లోక
పాలురకెనమైన♦వారు నిర్జరతుల్య శౌర్యవంతులును వి♦శాలయశులు
గా నొప్పుదురు పుణ్య♦కర్ముఁడవగు నీదు కులము, నిర్దుష్టమై ♦ చెలఁగునట్టి
యిక్ష్వాకుకులము మీ♦యిరువురసంబంధమున నొక్కటిగఁగూడి♦తనరుఁగాత

తే. మనిన గాధేయువచనముల్ ♦ విని వసిష్ఠు
ననుమతిని బొంది జనకుండు ♦ ప్రాంజలియయి
యమ్మునులతోడఁ బల్కె మ♦హాత్ములార!
సదృశసద్వంశసంబంధ♦సరణినాకు. ౯౪ 1749

క. మీరై యాజ్ఞాపించితి, రారయ నట్లౌట నస్మ♦దన్వయమెంతో
గౌరవపాత్రంబయ్యెను, మీరానతియిడినరీతి ♦ మెలఁగెద నింకన్. ౧౦ 1750

ఆ. మీకు శుభము గల్గుఁ♦గాక యీనాతమ్ము, బాలికలను, జంట ♦ పాయకున్న
ధరణినాథసుతులు ♦ భరతశత్రుఘ్నులు, గోరి పెండ్లియాడు ♦ వారలెలమి.

క. ఒక సగటియందె యీరా,జకుమార్కు పుత్రకులు సుబల♦శోభితులెల్లన్
సుకుమార రాజసుతలన్, బ్రకటముదంబున గ్రహింత్రు♦భార్యలుగాఁగన్.

క. మునివర! యుత్తరఫల్గుని, యను తారకకౌభగాఖ్యుఁ ♦ డధిపతి యటులౌ
టను దానఁ గరగ్రహణ, మ్మును జేయఁగవచ్చుఁ బగలు ♦ మోదదమగుటన్.

క. ఉత్తరఫల్గుని శుభదం, బెత్తఱిఁ బెండ్లికని యార్య♦లెల్లఁ జెపుదు ర
య్యుత్తర రానై యున్నది, యుత్తరదినమునందె పెండ్లి ♦ యొప్పును గాదే. ౧౩

క. అని మధురభంగిఁ బలుకుచు, జనకుఁడు కైమోడ్చి లేచి ♦ సంతసమున ని
ట్లనియెన్ మునులన్ వారిం, గని కన్యాదానసరయుఁ ♦ గడుఁ బుణ్యదమౌ.

క. అది నాకుఁ గల్గఁ జేసితి,రి దయన్ శిష్యుఁడను నెల్ల♦రీతుల మీకున్
గద యీసింహాసనముల,నె దగన్ గ్రహియించి యేలుఁ♦డీ రాజ్యములన్.

సీ. మాసోదరుల ధరా♦మండలముల నయోధ్యారాజ్యమును నేలఁ♦దగుదు రరయ
దశరథురాజ్య మీఁ♦దగు నె నీకని యందురేమి యీమిథిలయౌ♦నెట్టు లతని
కాత్మపురం, బట్టు♦లతని యయోధ్యయు నాకు స్వీయంబె య♦నంగఁ జనును
గాన నీనృపురాజ్య♦మీనష్టుఁడనునైతి; మామూఁడు రాజ్యముల్ ♦మానులార!

తే. మీవెయగు రాజ్యమును జేయ♦మీరె తగుదు
రెంతమాత్రము సందియ ♦ మిందు లేదు
మాకు హితముపదేశించి ♦ మాకుఁ దగిన
యట్టులే కార్యమును జేయ ♦ నౌను మీరు. ౧౬ 1757

చ. అనుచు విదేహనాథుఁడగు ♦ నజ్జనకుండు వచించుచుండ నె
మ్మనమున సంతసిల్లి రఘు♦మండనుఁ డయ్యజనూనుఁ డాతనిం
గనుఁగొని పల్కె సోదరు, ల♦ఖండమ్ములై తగు సద్గుణంబులం
దనరెడువారు మీరు, విత♦తంబగు ఖ్యాతిగలార లిమ్మహిన్. ౧౭ 1758

తే. ఇట్టివారలు గాసన ♦ యిమ్మునీశు
లీధరాధీశు లీరీతి ♦ నిందుఁ బూజ

వడసి యెంతయు సమ్మోద ♦ వార్ధిఁ దేలి
రెల్లసుఖములఁ బొందుమో ♦ హితగుణాఢ్య!. ౧౮౪ 1759

సీ. నీకు మంగళమగుఁ ♦ గాక నేనింటికింబోయి నాందీ శ్రాద్ధ ♦ ముఖములైన
కార్యంబులన్ విధి ♦ గా నొనరించెద ననిపల్కి సద్యశుం ♦ డైన దశర
థావనీశుఁడు మిథి ♦ లాధిపుననుమతి నొంది మునీంద్రుల ♦ ముందిడుకొని
సత్వరంబుగఁ బోయి ♦ జరపఁగాఁ దగినట్టి నాందీముఖంబు నొ ♦ నర్చి యవలఁ

తే. దెల్లవాఱిన లేచి వి ♦ ధివిహితముగఁ
దానొనర్పఁగఁ దగిన గో ♦ దానకర్మ
ముత్తమంబును జరపి యం ♦ దొప్పుమీఱు
బ్రాహ్మణోత్తములం బిల్చి ♦ భక్తి మీఱ. ౨౧ 1760

చ. తనయుల మేలుగోరి నియ ♦ తంబుగ ధర్మము రీతిగా నొకొ
క్కనికిని లక్షగోవులను ♦ గా నపుడిచ్చి నరేశ్వరుం డొగిం
దనయులపైఁ జెలంగెడు ని ♦ తాంతదయన్ మఱియుం దదుత్సవం
బున గుణమాన్యులై తగిన ♦ భూసురులం బిలిపించి వేడుకన్. ౨౨ 1761

సీ. బంగారుకొమ్ముల ♦ రంగారివైభవ యుతములౌ గోవుల ♦ నుత్తముల
నాలుగులక్షలఁ ♦ బాలుపిండఁగఁ గంచుచెంబుల, దూడలఁ ♦ జెలఁగి కూడి
యుండిన యవ్వాని ♦ నుత్తమభూసురులకు దానమును జేసి ♦ ప్రకటవిత్త
మవ్వారిగానిచ్చె ♦ నప్పురుషర్షభుం డంతసమావర్త ♦ నాఖ్యకర్మ

తే. ము నొనరించిన పుత్రులు ♦ తనదుచుట్టు
బలసియుండఁగ దిక్పాల ♦ పరివృతుఁడయి
సుప్రసన్నాంతరంగుఁడై ♦ సొంపుమీఱ
బ్రహ్మవలెఁ జెలువారె న ♦ ప్పార్థివుండు. ౨౩ 1762

దెబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

సీ తా క ళ్యా ణ ము.

క. ఏదినమున నుత్తమమగు, గోదానవ్రతముఁ జేసెఁ ♦ గోరిక, శూరుం
డై దనరారు యుధాజి,త్తా దశరథుకడకు వచ్చె ♦ నాదినముననే. ౧ 1763

క. ఆతఁడు కేకయరాట్టను, జాతుండగుఁ గైక, కరయ ♦ సాక్షాత్సహజుం
డై తగుట భరతుమాతులుఁ, డాతతయశుఁడై చెలంగు ♦ నతఁ డపు డెలమిన్.

క. నరపతిఁగని క్షేమం బడి,గి రాజవర! నెయ్యమలరఁ ♦ గేకయపతి మి
మ్మరసి కుశలమడుగుమనె నె,వరిక్షేమము గోరుదట్టి ♦ వారము మేమున్. ౨౪

క. ఆరోగ్యభాగ్యముం గల,వారము, నాభాగినేయు ♦ భరతునిఁ గనఁగాఁ

గోరెడుఁ గేకయపతి యో, భూరమణా! భరతునిఁ గొని♦పోయెదు కాంక్షన్.

క. అరిగితి నయోధ్యకట భూ,వర! నీవును సుతులు జనకు♦పత్తనమునకున్
దరలి వివాహార్థము పో,యిరనన్ విని భరతుఁ జూడ♦నెంతయుఁ ద్వరతోన్.

క. చనుదెంచినాఁడ నిచ్చటి, కనినన్ విని దశరథుఁడు ప్రి♦యాతిథియై వ
చ్చిన పూజ్యయుధాజిత్తును, ననుపమసత్కారములనె ♦ యర్చించెఁ దమిన్.

సీ. అంతట నృపతి మ♦హాత్ములౌ తనయులఁ గలిసి యారాత్రిని ♦ గడపి, తెల్ల
వాఱఁగ లేచి య♦ప్పటికిఁ జేయందగు కార్యంబులను నెల్లఁ ♦ గర్మవేత్త
కావున నొనరించి ♦ క్ష్మాసురవరానుల ముందిడుకొని యజ్ఞ♦మునకుఁ దగిన
యట్టులు కట్టిన ♦ యట్టిశాలకు సమీపమునందు శుభముగ ♦ సముదుచోటు

తే. నకుఁ దగంబోయె రాముండు ♦ సకలభూష
ణాభిశోభితులై యున్న♦యట్టి సోద
రాళితోఁగూడి భూషితుం ♦ డగుచు సూత్ర
మును ధరించెడు మంగళ♦మును నొనర్చి. ౮౪ 1769

చ. మనమున కౌతుకంబలర ♦ మానివరుండగు నవ్వసిష్ఠుఁ డ
క్కినమునులన్ మహామతులఁ ♦ గేవలతత్త్వవిభూషితాత్ములన్
దనమును పోవఁజూచుచు ను♦దారమతిన్ విజయావహంబుగాఁ
దనగు ముహూర్తమందుఁ జనెఁ ♦ దన్మఖవాటిసమీప భూమికిన్. ౯౪ 1770

క. [చని సోదరాన్వితుండై, జనకుని చెంగట వసించె] ♦ సత్వరగతితో
మునిపతి వసిష్ఠుఁ డప్పుడు, జనకుని గానంగఁ బోయి ♦ క్ష్మాపతివర్యా!. ౧౦

సీ. దశరథభూపుఁ డు♦ద్వాహమంగళములఁ గయికొన్నపుత్రులఁ ♦ గలిసి యిపుడు
కన్యాప్రదాతలా♦కకు వేచియున్నాఁడు దాతచేతఁ బ్రతిగ్ర♦హీతచేతఁ
గార్యముల్ నెఱవేర్పఁ♦గాఁ బడునన్నియుఁ గాననిప్పుడొనర్పఁ ♦ గాఁగఁదగిన
కన్యాప్రదానంబుఁ♦గడుఁ బూన్కి నొనరించి ప్రతినఁదీర్పుము సధ♦ర్మమ్మునుత్త

తే. మమును నెఱవేర్పు మీవివా♦హమునటన్న
నురుతరంబగు తేజంబు ♦ నొంది సరవ
ధర్మవిద్వర్యుఁ డయి మహా♦దాత యయిన
జనకుఁ డమ్మునిసత్తము ♦ చాయఁ జూచి ౧౩ 1772

ఉ. మీరిటరాఁగ నష్టపడి ♦ మిమ్మును నిల్పిన యట్టిఁడౌ ప్రతీ
హారుఁడు ద్వారమందుఁ గలఁ ♦ డా యొకఁడైన నదేల రాక యు
న్నారొకో? యేరియాజ్ఞను గొ♦నంగను వేచెదరో మహామునీ!
యీరమణీయరాజ్యమున ♦ నెన్నఁగ నీదె కదా త్రిశుద్ధిగన్. ౧౩౪ 1773

తే. రాజ్యమిదినీదెయామును♦రాజ! యింక,నాగృహమునీగృహంబెయ♦నంగవలెనె
స్వభవనమ్మున మీకు వి♦చారమేల, వేచియున్నారమంటిరి ♦ వినుమ! యిపుడె.

సీ. నిర్వర్తితవివాహ ♦ నియమితాచారులై జ్వలితాగ్నిదీప్తుల ♦ వలె వెలయుచు
నిదిగో! నాపుత్రిక ♦ లీవివాహంపువేదికమూలతలము నొం ♦ ది యటనున్న
వారు నే నీవేది ♦ వసియించి కృతసర్వకార్యుండనై మా ♦ నికాంత! మీస
మాగమనమునకై ♦ యర్థించియున్నాఁడ నిర్విఘ్నముగఁ బెండ్లి ♦ నృపుఁడు చేయఁ
తే. గాక యాలస్యమేలనాఁ ♦ గ ముని యపుడె
దూతనంపిన దశరథ ♦ భూతలేశుఁ
డతనియనుమతి రీతి మ ♦ హర్షి నికర
మును దనూజులనందఱఁ ♦ గొని ముదమున. ౧౭ 1775

క. చని యాగశాల నొందెను, జనకుండు వసిష్ఠమౌని ♦ చంద్రుం గని యి
ట్లనియెను ధార్మిక! నాకాజ్ఞను జేయఁగఁ దగుదువీవు ♦ సరగున నింకన్. ౧౮
క. రామునకు లోకరంజకుఁ, డై మహిమను వెలయు నతని ♦ కాదృతిఁ బెండ్లిన్
సేమంబునఁ గావింపు, మ,హామానులఁ గూడి చేయ ♦ నగువానిఁ దగన్. ౧౯
క. అనవిని వసిష్ఠముని యౌ, నని జనకునితోడఁ బల్కి ♦ యపుడు శతానం
దుని ధార్మికుఁ గౌశికముని, ఘనునిన్ ముందిడుకొనుచు ని ♦ కామప్రీతిన్. ౨౦
సీ. అభినవనారికే ♦ ళాదిపత్త్రరచిత మండపాంతరమున ♦ మానితమగు
వేదిని నిర్మించి ♦ విధియుతంబుగ దాని నలుప్రక్కలను విని ♦ ర్మలసుగంధ
పుష్పాళి నంకురం ♦ బుల నొప్పు సౌవర్ణపాలికలను; నంకు ♦ రాళి నొప్పు
ఛిద్రకుంభంబులఁ ♦ జిత్రవర్ణంబులు నంకురంబులతోడ ♦ నలరునట్టి
తే. మూఁకుళులు, ధూపములతోడఁ ♦ బొలుచునట్టి
ధూపపాత్రములను, శంఖ ♦ రూపములగు
పాత్రల, ఘృతంబు వెల్వఁగా ♦ వలసినట్టి
స్రుక్స్రువములను నిల్పెను ♦ సొంపుమీఱ. ౨౧ 1779
సీ. అర్ఘ్యమ్ముకొఱకు జ ♦ లాభిపూరితములౌ పాత్రములను లాజ ♦ పాత్రములను
నిలిపి వానికి నక్ష ♦ తలహారిద్రంబున సంస్కారమును జేసి ♦ చారుతరము
గాఁగ శోభిలఁ జేసి ♦ కడుఁ దపశ్శాలియౌ మునివరేణ్యుఁడు సమ ♦ ముగ నెసంగు
దర్భల మంత్రయు ♦ క్తంబుగాఁ బఱచి శాస్త్రంబునఁ జెప్పిన ♦ చందముననె
తే. యగ్నినందుఁ బ్రతిష్ఠించి ♦ యందు మంత్ర
పూర్వకమ్ముగ హోమమ్ముఁ ♦ బూనిచేసె
నంత జనకుండు సీత స ♦ ర్వాభరణ వి
భూషితను దెచ్చి యగ్నికి ♦ ముందునిల్పి. ౨౨ 1780
క. రాముని యగ్రతలంబున, భూమితనూజయు నెసంగఁ ♦ బొలుపారఁగ నా
రాముని గౌసల్యకు సత,తామోదముఁ గూర్చువాని ♦ నటఁ గని పలికెన్. ౨౩
క. వినుమీ సీత మదాత్మజ, వనితామణి నీకు ధర్మ ♦ పత్నియగును గై

కొనుమా నీకుఁ శుభములు, తనరుఁ బాణిని గ్రహింపు♦తరుణి కరమ్మున్.

*సీ. సౌందర్య మస్తాభి♦జాత్యను యోనిజత్వము మొదలగు లక్ష♦ణముల మిగులఁ
జెన్నారి యసమాన♦శివచాపఖండన మొనరించినప్పటి♦నుండి యెపుడు
కనుగొందునా? యను ♦ కౌతూహలంబును గలుగునట్లొనరించి ♦ కళల నీను
విద్యుత్ప్రకాశంబు♦విధమున రూప మియ్యదియని తెలుపుట ♦ కనువుపడని
యట్లలరారుచు ♦ నాత్మసంతతభావనా ప్రకర్షమున నం♦తటను దనువు
కనఁబడువిధమునఁ ♦ దనరు నామెను జూపి సల్లక్షణముల ల♦క్ష్యమయి ప్రౌఢ
యైనట్టి గుణమణి ♦ మానినీరత్నంబు నైన యీసీత సు♦దాత్మజాత
బహువిధాయతతపః♦ఫలభూత నీకగు సహధర్మచారిణి ♦ సతతశుభద

తే. దీనిని బ్రతిగ్రహింపుమా ♦ మాననీయ
చరిత ! శ్రీరామ! నీకును ♦ సకలశుభము
లొదవు నీదు కరమ్మున ♦ నువిదకరముఁ
బ్రమదమొప్పారఁగా గ్రహిం♦పుము జనమున. ౨౬౪ 1783

క. నిను ననుసరించి యుండును, వనితామణి ఛాయపోల్కి ♦ భాగ్యాధిక్యం
బున నొప్పు సతీతిలకం, బని దశరథు నగ్రతనయు ♦ హస్తమునందుఁ. ౨౭

తే. మంత్రపూతజలంబు స♦మ్మదము మీఱ
విడిచె జనకక్షితీశుండు ♦ విబుధులు ముని
వరులు మేలని మేలని ♦ పల్కి రపుడు
దేవతల దుందుభులు మ్రోసె ♦ దిక్కులలరె. ౨౮ 1785

సీ. కుసుమవర్షంబప్డు ♦ కురిసె గొప్పగ మంత్రజలపూర్వకముగ నా♦జలజనేత్ర
సీత సమర్పించి ♦ భూతలపతి హర్షమున నోలలాడి చెం♦తను జెలంగు
సౌమిత్రిఁగాంచి ల♦క్ష్మణ! రమ్ము నీకగుఁగాక మంగళములు ♦ నీకు నూర్మి
ళ నొసంగ నేనెంచి♦తిని నీవు గ్రహియించి పాణిగ్రహము సేయ♦వలయు జాగు

తే. సేయవలదింక ననుచును ♦ జెప్పి భరతుఁ
గాంచి రఘుసుత! మాండవి ♦ కమలనేత్ర
కరము గ్రహియింపుమా నీదు ♦ కరముచేత
ననుచు వచియించి శత్రుఘ్ను ♦ నంతఁ జూచి. ౩౧౪ 1786

క. జనకుఁడు ధర్మమనీషుం, డనియెఁ శ్రుతకీర్తి దైన ♦ హస్తమ్మును గై
కొనుమా! నీహస్తంబున, ఘనబాహూ! మీరలెల్లఁ ♦ గమ్రగుణాఢ్యుల్. ౩౨౪

---

* ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ, ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా. ౨౬ ఈశ్లోకమునకు గోవిందరాజమహేశ్వరతీర్థు లిరువురు పెక్కురీతుల నర్థములఁ బెంచి వ్రాసిరి వాని సారమును గ్రహించి సీసపద్యము రచింపఁబడినదని గ్రహింపవలయును. తనిశ్లోకి యభిప్రాయముగూడ గోవిందరాజవ్యాఖ్యనే యించుమించుగా ననుసరించును.

క. మీరెల్ల సుచరిత్రవ్రతు, లీరమణీమణులఁ గూడి ♦ యెంతయు ముదమున్
గూరుపుఁడీ మీకెల్లర,కో రాఘవులార! జాగిఁ♦గొప్పదు సుండీ!. ౩౪ 1788

చ. అనవిని యాకుమారవరు ♦ లప్పుడు నల్వురు మానికాంతుఁడై
తనదు వసిష్ఠుసమ్మతి ను♦దారకరంబులఁ దత్కరంబులన్
జనకముఖుల్ గనుంగొన నె♦సంగుముదంబునుబొందఁ దాఁకి య
య్యనలున కగ్ని వేదికి మ♦హామునివర్యుల కెంతొ భక్తితోన్. ౩౫ 1789

క. జనకునకును భార్యలతోఁ, జని వలగొని రామభరత♦సౌమిత్రులు నె
మ్మిని విధిని గల్పసూత్రం,బునఁ జెప్పినయట్లు కార్య♦మును సల్పి రొగిన్. ౩౬

సీ. అమ్మహామతులిట్టు ♦ లర్హాకృత్యంబులఁ గావించి భార్యల♦కప్రకరము [సుంద
లను బట్టుకొనిన యం♦తనె యంబరమునుండి కుసుమవర్షము చాలఁ ♦ గురిసె
రమ్ముగ దుందుభుల్ ♦ రంజిల్ల మొరసె గీతములు వాద్యధ్వను♦లమరె నచ్చ
రలు గుంపుగాఁ జేరి ♦ లలితమ్ముగా నాడి రంత గంధర్వు లా♦హాయనంగఁ

తే. బాడిరా పెండ్లికొడుకులు ♦ పావనరఘు
వంశముఖ్యులు గానఁ గ♦న్పడియె నిట్టి
యద్భుతంబులు గీతవా♦ద్యాదులిట్టు
లెసఁగఁ బ్రతినాదములు పుట్టె ♦ నెల్లదెసల. ౩౭ 1791

క. రామాదులు విలసద్ఘన, భామాన్వితులపుడు మూఁడు♦వరుసలు భక్త్యు
ద్దాములయి స్వీయవహ్నుల, కామోదమునం బ్రదక్షి♦ణార్చనలిడుచున్. ౩౮

క. తరుణుల నల్వుర విధియుత, సరణిం బెండ్లాడి; రంత ♦ జాయాయుతులై
ధరణీశుతనూజులు న,ల్వురు విడిదిగృహంబునకును ♦ బోయిరి వేడ్కన్. ౩౯

తే. దశరథక్ష్మాపతీంద్రుం డు♦దారయుక్తు
లైన నల్వురఁ గొడుకుల ♦ నాదరమునఁ
గనుఁగొనుచు వారివెంటను ♦ మునుల బంధు
జనులనుం గూడిపోయె, ను♦త్సాహ మలర. ౪౦ 1794

డెబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౭౪ - వ సర్గము.

దశరథాదు లయోధ్యకుఁ బోవుట.

క. ఆరాత్రి గడువ జనకమ,హీరమణుని దశరథావ♦నీశుని నెంతో
గారవమున వీడ్కొని ముని, భూరమణుఁడు కౌశికుండు ♦ పొంగెడు మదితోన్.

క. మును తానుత్తరమున నెం,దు నివాసము చేసె నట్టి♦తుహినాద్రికిఁ బో
యెను [రామాదుల వారల, వనితల దీవనలఁ దన్పి ♦ పరమనియతికై.] ౨

చ. మునిపతి కౌశికుం డరుగ ♦ భూపతియుం మిథిలేశుఁడైన యా
జ్జనకుని వీడుకోల్పడసి ♦ చయ్యన స్వీయపురంబుఁ జేరఁగా
జనఁ బయనంబు సేసె నృప♦సత్తముఁ డేగుచునుండ నాతనిం
వెనుకొనియెం విదేహపృథి♦వీరమణుండును బంధుయుక్తుఁడై. 1797

సీ. అత్తవారింటికి ♦ నరుగుపుత్త్రికలకు నరణమీయఁగ నది ♦ తరుణమగుటఁ
దలపోసి పెక్కులక్షల గోవులను దివ్యకంబళములను లక్షలను బట్టు
వస్త్రములను దివ్య♦వసనంబులను సుందరాలంకృతంబులై ♦ యందములగు
దంతివాజిరథప♦దాతులదాసదాసీజనంబుల నిచ్చెఁ ♦ జెలఁగునట్లు

తే. మఱియు నారాజు సంతుష్ట♦మానసుండయి
స్వర్ణరజతంబులను మంచి♦పవడములను
ముత్తెములఁ బెక్కులక్షల ♦ నుత్తమమగు
కన్యకావిత్తముగ నసం♦ఖ్య ధనమిచ్చె. ౯ 1798

క. ధనమిట్లొసఁగి దశరథ, మనుజేశు ననుజ్ఞను గొని ♦ మైథిలుఁ డంతం
దన నెలవు సేరె రాఘవుఁ, డనుమతుఁడై మహిమ నెసయు♦నట్టి కుమారుల్.

క. మునుకొను చతురంగబలం,బును సేవకులును నితాంత♦మోదము నొందం
జని యయోధ్యకు ముందుగ, మునులరుగుచునుండ నట్లు♦భూపతి యొలమిన్.

—పరశురామ సందర్శనము.—

సీ. తనయులతో మహా♦మునులతో నరుగంగ నాతని కెదురయి ♦ యంబరమున
నశుభసూచకముగ ♦ నతిభయదంబుగఁ బక్షులు గూసె వి♦శ్వంభరాత
లమున మృగంబులె♦ల్లను శుభమును జాలఁ గనఁబఱచెడునట్లు♦గాఁ బ్రదక్షి
ణముగఁ బోయెను భూమి♦నాయకుండా శకునాళిఁ గన్గొని పల్కె ♦ నట వసిష్ఠుఁ

తే. గాంచి క్రూరఖగంబులు ♦ కడుభయంక
రార్భటులఁ గూయుచున్నవి♦ యువియొ మృగము
లెల్లను బ్రదక్షిణమ్ముగ ♦ నేగుచున్న
వశుభములు శుభశకునమ్ము ♦ లగపడియెడి. ౧౦ 1801

చ. మునివర! యిద్దియేమనుచు ♦ బుద్ధి చలించెడు; శివ్వి మంగళం
బు నొసఁగునో? యమంగళముఁ ♦ బుట్టఁగఁ జేయునో? యన్ననిశ్చయం
బును గనలేక నామనము ♦ పూనెడు దుఃఖముఁ జెప్పవయ్య నా
కను నృపవాక్యముల్ విని మ♦హాముని మంజులవాక్కులొప్పఁగన్. ౧౧

చ. నరవరుతోడ నిట్లను; వి♦నందగు వీనిఫలంబు ఘోరమౌ
కరణిని గల్గనున్న భయ♦కారణముల్ దెలియంగనయ్యె నం
బరముననున్న పక్షిగణ♦వాక్కుల భీతియడంగునంచు నీ
ధరమృగముల్ గనంబఱచెఁ ♦ దాల్పకుమీ! పరితాపమో విభూ!. ౧౩ 1803

క. అనివారు పల్కుసమయం,బున భూమిఁ గదల్చుచుఁ ను♦భూరుహానారం
బును బడఁద్రోయుచువీచెఁ బ,వనుఁ డప్పుడు చీఁకటులును♦భాస్కరుఁగప్పెన్.
సీ. ఆశాసమూహంబు ♦ లప్రకాశములయ్యె భస్మసంవృతమయి ♦ పార్థివేంద్ర
సైన్యసమూహ ము♦త్సాహహీనంబయ్యె; నవ్వసిష్ఠుఁడుఁ దక్కి♦నట్టి మునులు
రాజు నాతనిపుత్ర♦రత్నంబులును దెల్విగల్గియుండిరి యంతె♦కాని తక్క
వారెల్లఁ దెల్విని ♦ బాసియుండిరి యంత నా చీఁకటులు గ్రమ్మ ♦ నచటిసైన్య
తే. మపుడు బూడిద గప్పిన♦యట్టులుండి
కనుఁగొనియె భీమరూపునిఁ ♦ గడుజడలగు
మిని ధరించిన జామద♦గ్న్యుని మహాత్ముఁ
బరశురాముని మర్దిత ♦ పార్థివేంద్రు. ౧౭౪ 1805
సీ. కైలాసభూధ్రంబు♦గతి దురతిక్రముఁ డాతఁడు కాలాగ్ని♦యట్లు దుస్స
హుఁడు భూరికాంతుల♦నొప్పుచుండుటఁ బామరాళికి దుర్నిరీ♦క్ష్యాకృతియును
నయి గొడ్డలిని మూఁపు♦నందిడుకొని తటిద్గణతుల్యమై తగు♦కాంతులలరఁ
గార్ముకంబును దీవ్ర♦కాండంబు ధరియించి త్రిపురంబులంగూల్చి ♦ తేజరిల్లు
తే. పరశివుండో యనంగఁ జూ♦పట్టె నంత
నతని జపహోమనిరతులై ♦ యలరు నవ్వ
సిష్ఠముఖులైన భూసురుల్ ♦ శిఖివిధమున
వెలుఁగు భయదాకృతిని గాంచి ♦ వెఱఁగుపడుచు. ౨౦ 1806
సీ. ఒక్కచోఁ గూడి వా♦రొకరితో నొకరిట్లు చెప్పుకొనిరి యితం ♦ డెప్పుడున్నృప
వితతిపైఁ గోపముఁ ♦ బెంచుచుండును దనతండ్రిని జంపె నీ♦ధరణిపతిని
కాయమంచును మును ♦ గడఁగి దానింజంపె; నక్కారణంబున ♦ నైననిపుడు
వారిఁ జంపఁడుకదా♦వసుధేశులన్ మున్నెచంపి కోపము మనో♦జ్వరముఁ బాసి
తే. యున్నవాఁడొట ననియిట్టు ♦ లొక్కమొగిని
వారు ప్రస్తావనలు సల్పి ♦ భార్గవునకు
భయదమూర్తికి నెదురేగి ♦ పరమభక్తి
నర్ఘ్యపాద్యంబు లొసఁగి తీ♦యనిపలుకుల. ౨౩౪ 1807
క. రామా! రామా! యని యిం,పొమాడ్కిని బిలిచి మిగుల ♦ నర్చింపఁగ ను
ద్దామపరాక్రమయుతుఁడౌ, రాముండా పూజలఁగొని ♦ రాఘవుతోడన్. ౨౪

డెబ్బదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౭౫ - వ సర్గము.

—ఃః శ్రీరాముని పరశురాముఁడు తిరస్కరించుట. ఃః—

క. పలికెను దీవ్రక్రోధో,జ్జ్వలుఁడై యోరామ! రామ! ♦ భవదీయంబై
వెలసెడు శౌర్యంబు జగం,బులనెల్లెడ నద్భుతముగఁ ♦ బొల్చి వినఁబడున్. ౪

చ. వినఁబడుచున్న వెంతయును ♦ వింతగ నీవటఁ దాటకాహ్వయన్
దునుముట శంభుచాపమును ♦ ద్రుంచుట లోనగువార్తలెల్ల నీ
వు నపరిచింత్యసారమునఁ ♦ బోల్చెడు నీశ్వరుకార్ముకంబుఁ ద్రుం
చిన ఘనవార్త యచ్చెరువు ♦ సెందఁగఁ జేసెడి నెన్నశక్యమే. ౧౫ 1810

చ. విని యలవార్త నేను బలు♦విల్లును వేఱొకదానినిప్పుడు గై
కొని యిట వచ్చినాఁడ నతి♦ఘోరముగాఁ దగునద్దె యిద్ది దీ
నిని జమదగ్ని నాకొసఁగె ♦ నిర్మలకీర్తి యతండు నాకునా
జనకుఁడు దీనియందు నొక♦సాయకవర్యముఁ గూర్పు మాపయిన్. ౩ 1811

క. నీబలముఁ జూపఁగాఁదగు, నీబలువింటను శరంబు ♦ నీవు దొడిగినన్
నీబలముఁ దెలిసికొని యీ, పై బలశాలివగు నీకు ♦ ద్వంద్వాహవమున్. ౪

క. నేనొసఁగువాఁడనని యీ, మానివరేణుక్యుండు పలుకు♦మాటలు విని యీ
భూనాథుఁడు దశరథుఁడప్పు, డాననమున దీనభావ ♦ మధికమ్ముగుటన్. ౪౫

క. వెలవెలఁ బాఱుచు నిట్లని, పలికెం జేతులు మొగిడ్చి ♦ వసుధేశులపైఁ
గలిగిన ప్రాక్క్రుధ విడి మిక్కిలి శాంతుఁడవైతి వార్య! ♦ క్షితిసురవర్యా!.

చ. అతులితకీర్తిశాలివి మ♦హాత్మక! యీపసికూనవైన నా
సుతులఁ గటాక్షదృష్టులను ♦ జూచుచు వే యభయంబొసంగ నీ
వు తగుదు వెల్ల వేదములఁ ♦ బూన్కిఁ బఠించుటలోనుగాఁగ స
ద్వ్రతములఁ జేసి పెంపలరు ♦ భార్గవవంశభవుండ వారయన్. ౬౫ 1815

క. శతముఖునిచెంత భార్గవ!, ప్రతిజ్ఞనొనరించి శస్త్ర♦పటలి విసర్జిం
చితివీవు ధర్మపరతన్, క్షితిఁ గాశ్యపమునికిఁ జెందఁ ♦ జేసితి వారా!. ౭౫ 1816

ఆ. ధరణి దారవోసి ♦ తరలి మహేంద్రాద్రి, కేగి యటనివాస ♦ మీవు సేసి
యున్నవాఁడవిప్పు ♦ డుద్ధతి మమ్మెల్లఁ, జంపవచ్చితిటకు ♦ సాధుమాని!. ౮౫

క. రామునికొఱకే వచ్చితి, రాముని వధియింతునని ప♦రశుధర! యనుదో
రామునినే చంపినచో, నేమెల్లం బ్రదుకఁజాల ♦ మిది నిక్కము సూ!. ౯ 1818

క. అని దశరథుండు పల్కఁగ, ఘనశౌర్యుఁడు భార్గవుండు ♦ కడునిర్లక్ష్యం
బున వానిలెక్కసేయక, యనియెన్ శ్రీరాముతోడ ♦ నబ్దధ్వనితోన్. ౧౦

సీ. దివ్యమ్ములై విశ్రు♦తిని గాంచి లోకమందెల్లడ శ్రేష్ఠత ♦ నెసఁగియున్న
కోదండములు రెండు ♦ కొమరారునవి దృఢసారమ్ములై ధను♦ర్వరములందు
ముఖ్యమ్ములగు; వాని♦మును విశ్వకర్మ యత్నంబున నిర్మించెఁ♦దద్వయమునఁ
ద్రిపురాసురులతోడఁ ♦ ద్రిణయనుఁ డనిసేయఁ దలఁచినతఱి దేవ♦దత్తమయ్యె

తే. నొకటి; యద్దియె యీరాక్ష♦సోత్కరంబుఁ
జంపె, విఱిచితివీవు త♦చ్చాపమునె మ

దీయకరగతధనువును ♦ దీనిహరికి
నమరులొసఁగిరి రెండవ♦దండునిద్ది. ౧౨ 1820

క. పరమప్రకాశమై తగు, నిరుపమ కోదండ మిద్ది ♦ నీరజనాభా
దరణార్హము సుము, రామా! హరచాపసమానసార♦మగుఁ గాకుత్స్థా!.

క. హరచాపతుల్యసారము, శరాసనముగాన నిద్ది ♦ నరకేయను ద్రో
ధరణీశపుత్ర!, వినిచితి, హరుచాపము వికలమగుట ♦ నద్దాని సభః. ౧౩

సీ. త్రిపురాసురులనెల్లఁ♦దెగటార్చి హరుఁడొప్పు తఱినిర్జరులునప్పి♦తామహుఁగని
వారాహముఖ్య శ♦రీరంబులం దాల్చి యుపకృతులను నెన్నొ♦యొనరుచుటను
హరి యెక్కుఁడగు నని ♦ యంటివి నీవిష్ణు హరిని సాధనముగ ♦ నంది శివుఁడు
తానె ముఖ్యుండయి ♦ దానవసంహారమును జేసెఁ గాదె? కా♦వున శివుండె
తే. యధికుఁడని మాకుఁదోఁచెడి ♦ నరయ వీరి
యందు నధికుండెవండు బ♦లాబలములఁ
దెలియఁ గోరితిమో దేవ! ♦ తెలుపవయ్య!
సందియము వీడఁగా నన ♦ శతధృతియును. ౧౪ 1823

క. సురల యభిప్రాయముఁ దా, నరసి యథార్థము నెఱుంగు ♦ నట్లొనరుచు స
త్పురుషవరేణ్యుఁడు గావున, హరిహరులకుఁ బగను గూర్ప♦నౌనని తలఁచెన్.

చ. మనమున నిట్టులెంచి సుర♦మాన్యుఁడు విష్ణువుఁ గాంచి "ధన్వివై
దనుజులఁ ద్రుంచినాఁడ విట ♦ దైత్యవిరోధియు సాధనంబుగాఁ
దనరుటచే నముఖ్యుఁడగు ♦ దానవయోధవధంబునందు ము
ఖ్యునిగ ననుం దలంపుఁ" డని ♦ యొప్పుగఁ బల్కె శివుండు చూచితే!. ౧౫

క. అనిపలికి శివునిపైఁ బగ, వనజాక్షున కెసఁగఁ జేసి ♦ ప్రమథాధిపునిం
గని "చక్రిశరాగ్రమ్మునఁ, దనరి జయించితిని గాన ♦ దైత్యవధమునన్. ౧౬

తే. నేనె ముఖ్యుండ నంతియ♦గాని శివుఁడు
కాఁడ" టంచనె నని యిట్లు ♦ కడఁగి వారి
కిరువురకుఁ బగఁ బుట్టించె ♦ నిట్లు పగయుఁ
గలుగఁగా యుద్ధమును జేయు♦కాంక్షఁ బూని. ౧౭ 1827

చ. హరిహరు లొండొరుల్ గెలువ ♦ నాత్మల నెంచి తదిచ్ఛచేత X
గ్గురు గదురంగ మార్కొనిరి ♦ క్రోధములన్ భయదంబుగాఁగ; శం
కరుని శరాసనం బపుడు ♦ గాంచె విసంజ్ఞతఁ జక్రి హుంకృతి
స్ఫురణను భీతిదంబగుచుఁ ♦ బొల్చెడు శక్తిని గల్గియుండియున్. ౧౮ 1828

క. తనకార్ముకంబు దూలినఁ, గని స్తంభితుఁడయ్యె నచటఁ ♦ గామారియుఁ; జ
య్యన సురచారణమానులు, చనుదెంచి నచించిరంత ♦ సంగ్రామ మిఁకన్.

తే. వలవదుడుగుఁడు ♦ మీరని ప్రార్థనమ్ము
సేయ శాంతిని బొందిరి ♦ శివ జనార్ద
నులు; మునీంద్రాదులప్పుడు ♦ జలజనయను
శౌర్యమున నీశుచాపంబు ♦ జడతఁ గనుట. ౧౮ 1830

చ. హరియె బలాధికుండనుచు ♦ నాత్మలనెంచిరి, కోపమొంది శం
కరుఁడు మహాయశుండు తన ♦ కార్ముకమిట్లు లసారమౌట ని
ర్జరులకు నీఁ దలంపఁగ సు♦రల్ గ్రహియింప భయంబు నొంది భూ
వరుఁడగు దేవరాతునకు ♦ బాణముతోడ నొసంగ వేఁడినన్. ౧౯ 1831

క. సురలడిగి నట్టులే దేవరాతుని కరంబునందు ♦ బాణముతోడన్
హరుఁడిడియె శరాసనమును, పరపురభంజనమిదౌను ♦ వైష్ణవము మునీ!.

తే. నాకరంబున నలరారు♦ నీకడింది
కార్ముకము రాఘవా! దీనిఁ ♦ గనులలోచ
నుఁడు ఋచీకునకిచ్చె నీ♦కడనె యుంచు
యుక్తమం బదియుంచుఁ ద♦ల్లోకత్సుకమున. ౨౧ 1833

తే. అస్త్రమహాతేజుఁ డప్రతి♦హతసమస్త
కామ్యుఁడగు జమదగ్నికిఁ ♦ గరుణ నాత్మ
జుఁ డొసంగె మహాత్ముఁడై ♦ శోభిలు నతఁ
డగుఁ జుమీ! నాకు జనకుఁ డ♦య్యనఘుఁడంత. ౨౨ 1834

సీ. సాధుతపోబల♦శక్తులనొప్పు మజ్జనకుఁ డాయుధములఁ ♦ గొనుట మాని
తపము సల్పుచునుండ♦ధరణివిభుండైన కార్తవీర్యుండు ని♦ష్కారణుఁడగుచుఁ
దామసబుద్ధియై ♦ నగవని యుంచక చంపె నీవిధముగ ♦ చావు లోక
మందెందుఁ గలుగునే?♦యతిదారుణముగదా యద్దాని విని రోష♦మడర నేను

ఆ. పాపజాతియైన ♦ పార్థివకులమని, తలఁచి చంపి మరల ♦ నిలఁ గలుగఁగ
దానిఁ బెక్కుమారు ♦ లేను జంపుచుఁ దద్ధీనమౌ ధరిత్రిఁ ♦ బూనుకొంటి.

క. ధరణి సమస్తంబును నా, కరతలమున నునిచికొని సు♦కర్ముఁడు గాని
ద్ధరఁ బరఁగు కాశ్యపున క,ధ్వరమందు నొసంగినాఁడ ♦ దక్షిణగాఁగన్. ౨౩

క. క్రతుపూర్తి సమయమున నీ, క్షితి నీవిధి నొసఁగి నేను ♦ జేరి మహేంద్ర
క్షితిధరమదియే నివాస, నతిగాఁ దప మొప్పఁ జేసి ♦ శక్తిఁ జెలఁగితిన్. ౨౪

క. [సురసేవితమై తగు న, ద్ధరణీధ్రమునందు నేను ♦ దపముల్ సౌఖ్యా
కరముగ సల్పుచు నొక్కట, నరుదగు వీర్యమున నీవు ♦ హరుశరవరమున్.]

క. తునిమితివని వింటినిగా, వున వేగము వచ్చినాఁడ ♦ బో రామా! నా
జనకుఁడుఁ దత్పిత యాతని, జనకుఁడు పూజింప వెలయు ♦ చక్రిధనువిదౌ.

ఆ. కాన దీని నీవు ♦ క్షత్రియకులజుండ, వౌట విప్రబాలు ♦ సట్లశక్తుఁ
డ నగుదునని పల్కి ♦ కర్హమా క్షత్రియ, ధర్మమూని పట్టఁ ♦ దగును జుమ్మి.

క. పరపురభంజకమగు నీ, శరాసనమునందుఁ గూర్పు ♦ శరమును శక్తిం
బరఁగుదువే, నవ్వలరఘు,వర! ద్వంద్వాహవము సల్పు ♦ వాఁడను నీతోఁ.

డెబ్బదియైదవ సర్గము సంపూర్ణము.

---

౭౬ - వ సర్గము.

పరశురాముని గర్వభంగము.

చ. అను జమదగ్నిసూనుని మ♦హాత్తరవాక్కుల నాలకించుచుఁ
జనకుని చెంతనుంట రఘు♦సత్తముఁ డప్పుడు తండ్రియందుఁ గ
ల్గిన మరియాదచే నెలుఁగు ♦ లీలఁగఁ బోవఁగనీక చాలస
న్నని గళనాదమొప్ప ముని♦నాథునితో వచియించె నీగతిఁ. ౧ 1842

సీ. తండ్రిదా ఋణమును ♦ దగినట్లు తీర్పంగఁ బలుమాఱు క్షత్రియ♦వంశమెల్లఁ
జెండాడి నీవు చే♦సిన కృత్యములనెల్ల వింటి శూరుఁడు పర♦వీరుఁ దునిమి
పగఁ బాపుకొనుట చే♦యఁగఁ దగుపని గదా కాన దానికిఁ బ్రతీ♦కార మీవు
చేయఁబూనితివి నీ♦చేష్టితమును నేను నంగీకరించితి ♦ నైన వీర్య

ఆ. హీనుఁగాఁ దలంచి ♦ యెంతయు నృపధర్మ, పద్ధతిని ధనుస్సుఁ ♦ బట్టఁ జాల
నట్టి వానిఁగాఁగ ♦ నవమానమును జేయు, చున్నవాఁడ విపుడు ♦ నన్నునీవు.

క. పరులు సహింపఁగఁ జాలని, యురు తేజశ్శౌర్యముల మ♦హోద్యమమున నీ
వరయుమటంచని పల్కుచు, గురుకోపము ప్రజ్వలింపఁ ♦ గోదండంబుఁ. ౩౪

క. శరమును భార్గవరాముని, కరమ్మునుండియె గ్రహించెఁ ♦ గడుఁ జులకనఁగా
శరచాపమ్ములతోడనె, *వరవైష్ణవకళను దుర్ని♦వార్యముఁ గొనియెఁ. ౪ 1845

చ. ధనువున బాణముం దొడిగి ♦ దానిని లీలఁగ నెక్కుపెట్టి రా
ముని భృగువంశజుం గని ప్ర♦భూతమహాత్తరరోష మొప్పఁగా

---

*మూలము. ఇత్యుక్త్వా రాఘవః క్రుద్ధో భార్గవస్య శరాసనమ్,
శరంచ ప్రతిజగ్రాహ హస్తా ల్లఘుపరాక్రమః. ౪. శ్లో.

ఈశ్లోకమున రామచంద్రుఁడు పరశురాముని హస్తమునుండి కోదండము బాణమును గ్రహించినట్లు చెప్పఁబడినది. మహేశ్వరతీర్థులవారు వ్యాఖ్య వ్రాయుచు "చాత్ భార్గవనిష్ఠాం వైష్ణవీం శక్తించ జగ్రాహ. తదుక్తం పాద్మే, ఇత్యుక్త్వాదేవి వైష్ణవ్యాశక్త్యా తద్గతయాసహ, జగ్రాహ వైష్ణవం చాపం వినయేనచ లీలయా ఇతి" అని వ్రాసిరి. గాన దాని ననుసరించి యీవిషయ మీపద్యమునఁ జేర్పఁబడినది. దీనిని సార్థకముచేయు శ్లో. 'నిర్వీర్యోజామదగ్న్యోఽసౌ' అను శ్లోకము ముందున్నది కానఁ బైయర్థము సార్థకమే యని తెలియఁదగును.

ననియె రఘూద్వహుండిటు ధ♦రామరవర్యుఁడవోట, గాధినం
దనుపయి నాకుస్నేహము ని♦తాంతము గల్గుటచేత నీవొగిన్. ౭ 1846

తే. పూజ్యుఁడవు గాన నీ యసు♦పుంజముఁ గొను
బాణమును వైవఁ జాల నీ♦పాదగమన
శక్తినైనఁ దపోబల♦సమధికార్జి
తాప్రతిమలోకజాలంబు ♦ నైన నిపుడు. ౮ 1847

క. తునిమెద దేనిం గోరుదు, పని మఱియుం బలికె నీ మ♦హాశర మరిప
త్తిన భంజకంబు వైష్ణవ, మను దివ్యమునొను గా య♦మోఘం బగుచున్.

తే. నీబలంబును దర్పంబు ♦ నీఱు సేయఁ
జాలు వీర్యంబు గలదియౌ ♦ స్వకరణీయ
మగు పనిని జేయ కూరక ♦ మగుడ దనుచుఁ
బలికె నప్పుడు మునులు, దే♦వతలు మఱియు. ౧౦ 1849

సీ. అచ్చరల్ చారణుల్ ♦ యక్షులు సిద్ధులు గంధర్వకిన్నరౌ♦ఘంబు రాక్ష
సులు నాగములును గుం♦పులుగఁ జతుర్ముఖు ముందిడుకొని వచ్చి♦భూరివైష్ణ
వంబగు దివ్యచా♦పంబును ధరియించి యలరారు రాముని ♦ నద్భుతనుగు
తత్కృత్యమును జూడఁ♦దమినిల్చిరంబరస్థలమున రాముఁడా♦ధనువుఁ దాల్పఁ

తే. గాఁ బ్రపంచమ్ము ప్రాప్పడి ♦ కదలకల్లె
నిలిచె వైష్ణవతేజంబు ♦ వెలికిఁ బోవ
వీర్యహీనతచే భృగు♦వర్యుఁడపుడు
రాము వీక్షించె దశరథ♦రాజతనయు. ౧౧ 1850

క. రాముని తేజంబిటు లు, ద్దామపరాక్రమము నొంపఁ ♦ దా జడతనుఁడై
తామరసదళాక్షుని నా, రామునిఁ గన్గొనుచుఁ బరశు♦రాముం డంతన్. ౧౨

క. మెలమెల్లగ నీరీతిం, బలికెం గాశ్యపున కేను ♦ వసుధాతలమె
ల్లలి నొసంగితి మునుప,య్యిలామరుఁడు నన్నుఁ గాంచి ♦ యిట్లని పలికెన్.

క. ఇది నాదేశం బయ్యెం, గద నీవిఁక నుండఁ దగదు♦గా నాభూమిన్
బద యన్న నతని వచనం,బు దగం బాలింపఁ బ్రతిన ♦ పూనితి రామా!.

క. గురువాక్య మవశ్యంబుగఁ, గరణీయం బౌట రాత్రి♦కాలమ్మున నీ
ధరణి వసియింపఁ గాశ్యప, నరమునిపై భూమియిద్ది ♦ వఱలుటచేతన్. ౧౪

తే. కాన రాఘవ! నాపాద♦గమనశక్తిఁ
జంపఁ బూనకు మే మనో♦జవము మీఱఁ
గా మహేంద్రాద్రికిని బోవ♦గాఁ జనుఁ గద
వినుము నాప్రార్థనముఁ దపో♦వీర్యశక్తి. ౧౫ 1855

సీ. అసదృశమైన లో♦కావళి నార్జించితిని వాని నీబాణ♦మున నడంపు
కాలనిలంబన ♦ మేల? పరంతపా! యీమహాచాపంబు ♦ నేచి యిట్లు
ధరియించుటం జేసి ♦ పరులచే నోడింపఁ బడని శౌర్యంబున ♦ వఱలువాఁడ
వనియు సురేశుండ ♦ వనియు శ్రీపతి వనియు నెఱింగితిని నేను ♦ ఘనుని నిన్ను
ఆ. నీకు శుభసమృద్ధి ♦ నెగడును గాక దే,వతలు గుంపుగూడి ♦ వచ్చి యిదిగొ
సమరభూమియందు ♦ సాటిలేక చెలంగు, నిన్ను వీరె కాంచు♦చున్నవారు.

క. ఎనలేని వీరకృత్యం,బును నీవొనరించుటరయఁ ♦ బోలుననుచు నిం
గిని నిలిచి యున్నవారిఁక, విను నాకిట సిగ్గు దోఁచె ♦ వింతగ రామా!. ౧౮౪

క. నాకిది తగునే తలఁపం,గాకుత్స్థా! నీవు ముజ్జ♦గంబుల పతివై
యీకరణి నన్ను గెలిచిన, నాకీ సిగ్గేల? దేవ ♦ నాథా! రామా!. ౧౮ 1858

సీ. అసదృశదివ్యసా♦యకమును వదలుమా సువ్రతా! రామ! యీ♦శుభశరంబు
విడువఁగాఁ గని యేను ♦ వెడలెద నమ్మహేంద్రాద్రివరంబున ♦ కనుచుఁ బరశు
రాముండు పలుకంగ♦రాఘవుండు ప్రతాపవంతుండు మఱియు శ్రీ♦మంతుఁడప్పు
డద్దివ్యమైనసా♦యకముఁ బ్రయోగించె బహుళతపంబునఁ ♦ బడసినట్టి
ఆ. లోకపంక్తులట్లు ♦ ప్రాకటశరమున, హతములై నఁగాంచి ♦ యతిజనమున
నరిగెఁ బరశురాముఁ ♦ డమ్మహేంద్రాద్రికి; నంతఁ దెలివి నొందె♦నఖిలదిశలు.

ఆ. మఱియు విదిశలెల్ల ♦ నెఱిఁ బ్రకాశించె దే
వతలు మునులు చాప♦వరముఁదాల్చి
యున్నరాము మిగుల ♦ నెన్నిరి; వలగొని
రాముఁ గొలిచి పరశు♦రాముఁ డరిగె. ౨౮ 1860

డెబ్బదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౭౭ - వ సర్గము.

దశరథాదు లయోధ్యకరుగుట.

చ. పరశుధరుండు రామునకు ♦ వందనముం బొనరించి యేగ భూ
వరతనయుండు రాముఁడు వి♦వర్జితకోపుఁడు శాంతచిత్తుఁడై
పరఁగి యదృశ్యుఁడై తగు న♦పాంపతిచేతికొసంగి చాపముఁ
శరమును నంత మానిగణ♦సత్తములం గని మ్రొక్కె భక్తితోఁ. ౧౪ 1861

క. గురువందన మిటులొనరిచి, కరము భయంబున మనంబు ♦ గలఁగంగా నా
తురుఁడై తగు తండ్రింగని, పరశుధరుం డేగె నాత్మ♦వసతికి నిపుడే. ౨ 1862

క. జనకా! నీపరిపాలన,మునఁ దగు చతురంగసైన్య♦ము నయోధ్యకునిం
కను బోవఁగాఁ దగుంగద, యని మఱియుం దండ్రి కిట్టు♦లనియెఁ భక్తిఁ. 3

క. |జలమును జాతకముల నుం,డలమాశించెడు విధంబు♦నన్ సైన్యము నీ
యలఘుతరాజ్ఞం గోరెడి,నిలాధిపా! యాజ్ఞయిమ్ము! ♦ యిఁకఁ బోవంగన్.|

చ. అని రఘురాముఁడాడిన ని♦లాధిపుఁ డల్లన నాలకించి వే
తనయుని దీర్ఘబాహువులఁ ♦ దద్దయుఁ బ్రేమను గౌఁగిలించి మూ
ర్కొనియె శిరస్సు నిట్లు నృప♦కుంజరుఁ డివ్విధి భార్గవుండు పో
యిన గతిఁ జెప్పఁగా మొదట ♦ నెంతయు భీతిని గుందియుండుటన్. ౮ 1865

క. వినకుండి చక్కఁగా మఱి,యును రాముండొత్తి చెప్ప ♦ నురుముదమునఁ ద
న్నను బుత్రుల ధర మరలన్, జనించినట్లెంచె నంత ♦ సైన్యమునెల్లన్. ౯

క. పురికేగ నాజ్ఞయిడె భూ,వరు నాజ్ఞం దలధరించి ♦ భటవారము స
త్వరగతి నడువం జేరెను, బురమున్ ధరణీశుఁ డాత్మఁ♦బొంగెడు వేడ్కన్. ౯౫

సీ. ఆయయోధ్యాపుర ♦ మప్పు సుందరపతాకాన్వితంబయి యొప్పి♦యలరుచున్న
భూరిధ్వజంబులఁ ♦ బొలుపొంది మంగళతూర్యఘోషంబుల♦తోఁ జెలంగి
పన్నీరు చల్లి పు♦ష్పములు పెల్లుగ నైచి రాజమార్గంబులు ♦ రంజిలంగఁ
జేయఁగా నెంతయుఁ ♦ జెలువారు చుండెఁ; నంతట రాజురాక ము♦దంబునింప

తే. మోముదమ్ములు వికసిల్ల ♦ ముఖ్యములగు
మంగళధ్వను లలరార ♦ మనుజులెల్ల
యెడల నిండుగ నిలిచిరి ♦ గడుమనోజ్ఞ
ముగ జనాకీర్ణమగు పుర♦మ్మును నృపుండు. ౭౫ 1868

క. తనయులతోడఁ బ్రవేశిం,చెను బురమున వెలయుచున్న ♦ క్షితిసురులును ప
క్కన పౌరులు దూరమునన్, మనుజేశ్వరు నెదురుకొనిరి ♦ మనము లలరఁగన్.

తే. అప్పుహాయశుఁ డతుల మ♦హావిభూతి
నలరి శ్రీమంతులౌ తన♦యాత్మజన్ము
లెల్లఁ గొలువఁ బ్రవేశించి ♦ హిమవదద్రి
వలె వెలింగెడు సౌధంబు ♦ భాసురంబు. ౯ 1870

క. జనులెల్ల నంతిపురమున, ఘనతరమోదంబు మీఱఁ ♦ గ్రాలిరి నృపుఁడున్
దనయంతఃపురమునఁ గలి,గిన కామపదార్థవితతిఁ ♦ గీల్కొను మదితోన్. ౯౫

తే. మోదమందుచునుండె నా♦భూదయితు క
ళత్రములగు కౌసల్యా సు♦మిత్రలును సు
మధ్యమయగు కైకేయియు ♦ మఱియుఁ గలుగు
నృపునికాంతలుఁ గోడం్రు♦కెల్లఁ బ్రీతి. ౧౦ 1872

సీ. ఉపచారములు చేసి ♦ యొప్పు నంతఃపురమునకుఁ గొంపోవంగఁ ♦ బూనిభాగ్య
గరిమచేఁ గ్రాలెడు ♦ ధరణీసుమారిత సముజ్జ్వలయశస్విని ♦ దైన మూర్తి

ళను గుశధ్వజకూఁతు♦లను మాండవీశ్రుతకీర్తులఁ గొని లోని♦కిని జనంగ
నాకాంతలెల్ల న♦త్యంతమంగళవేషములఁ జెలువారుచు ♦ లలితములగు
తే. క్షౌమవస్త్రంబులను గట్టి ♦ సకలగేహ, దేవతాలయములకు భ♦క్తిని సపర్య
లెల్ల నొనరించి యంతట ♦ నుల్లమలర, వంద్యులకు వందనమ్ములు♦వరుస సలిపి.
క. [ధనద భవనోపమస్వీ,య నికేతనములను జేరి ♦ యవనీసురులన్
ధనధాన్యగోప్రదానం,బునఁ దృప్తిం బొందునట్లు ♦ పూజించి రొగిన్.] 1874
క. సతులంతటఁ దమతమప్రియ, పతులం గూడుకొని మోద♦వార్ధి మునిఁగి య
ప్రతిమసుఖంబులఁ గాంచిరి, హితముగ నేకాంతమందు♦నిచ్ఛానుగతిన్. ౧౮౭౫
చ. క్షితిపతిపుత్రులెల్లరును ♦ స్వీయపరాక్రమ మీ ధరిత్రి న
ప్రతిమఁ జెలంగ రూపగుణ♦రాజితలై ప్రియపత్నులొప్ప; న
స్త్రతతివిలాసముం గని వి♦శాలధనం బలరారఁగా సుహృ
ద్వితతిని గూడి తండ్రికిని ♦ వేడుక సేవల సల్పిరెంతయున్. ౧౮
1876
తే. [మఱియుఁ గాలానుసరణిగ ♦ మంచినీతి
నెఱిఁగి స్వీయగుణంబుల ♦ నెంతొ సంత
సంబు నొనగూర్చుచుండిరి ♦ జనకునకును
బురుషసింహులునాఁ గీర్తిఁ ♦ బొల్పుమీఱి.] 1877
సీ. దశరథుండట్లు మో♦దంబున నొకకొంత కాలమేగంగఁ గే♦కయతనూజ
యందుఁ దాఁ గన్నట్టి♦యాత్మజు భరతునిఁగని పల్కెఁ బుత్ర! కే♦కయధరిత్రి
పాలకు ముద్దుల ♦ పట్టియు నీమేనమామయునై బహు♦మాన్యుఁడైన
యీ యుధాజిత్తుని ♦ న్నెలమిఁ దోడ్కొనిపోవ వచ్చియున్నాఁడు (వి♦వాహవేళ
తే. మిథిలకేతెంచి ననుఁ గాంచి♦మేదినీసు,రేంద్రమధ్యమునం బంప♦వే! మదీయ
భాగినేయుని నంచని ♦ ప్రార్థనంబు,చేసె ధర్మజ్ఞ! యతనికిఁ ♦ జేయు ప్రీతి.)
క. అని దశరథుండు పల్కిన, విని కైకసుతుండు భక్తి ♦ వినయంబులచే
(జనకునకు మ్రొక్కి శ్రీరా,ముని లక్ష్మణుఁ గౌఁగిలించి ♦ మోదంబలరన్.)
క. తనతమ్ముఁడైన శత్రు,ఘ్నునితోఁ బయనంబు సేయఁ♦గోరి యపుడు తం
డ్రిని, దుఃఖరహితకృత్యం,బును చేయు మహాత్ము రాఘు♦వుని వీడ్కొనుచున్.
క. నరపుంగవుఁడై తనరెడు, భరతుఁడు తల్లులను వేఁడి ♦ వారియనుమతిన్
యరిగెం గేకయరాట్పుర, వరమున; కిటు సోదరుండు ♦ పయనము సేయన్.
క. సౌమిత్రియును బలాఢ్యుఁడు, రాముండమరాళితోడఁ ♦ బ్రతియై తగు న
బ్జాభమండలపతిఁ దండ్రిని, నేమనంబునఁ బూజసేసి ♦ నిశ్చలభక్తిన్. ౨౦
ఆ. మోదమొందఁ జేసి ♦ రాపటరాముండు, ధర్మవేత్తగానఁ ♦ దండ్రియాజ్ఞఁ
బురజనులకు హితము ♦ లరయఁ బ్రియమ్ములు, నైన పనులనెల్ల ♦ నాచరించె.
క. శ్రుతులను స్మృతులు నెఱింగిన, మతివిభవము గల్గియున్న♦మాన్యుఁడు గాన

హితముగఁ దల్లులకును గురు,వితతికిఁ దాఁ జేయఁదగిన ♦ పృథుకృత్యములన్.

సీ. కాలంబులనెఱింగి ♦ కావించుచుండెఁ; నాతనివైన శీలవృ♦త్తముల నరసి
దశరథుండును భూమి ♦ దైవతంబులుఁ బౌరు లతనిదేశంబున ♦ నలరు ప్రజలు
ప్రీతులైరంత స♦ద్వృత్తశీలంబులనేకాక తక్కిన♦యెల్ల సుగుణ
ములను మహాయశం♦బున సత్యశౌర్యంబు ననునొప్పుభూపాగ్ర♦తనయుఁ డఖిల

తే. భూతములకు బ్రహ్మదేవుండు ♦ వోలె నెల్ల
వారికిం బ్రియతముఁడయి ♦ వారిలో గు
ణాధికుండయి తనరారె ♦ సవ్విధమున
నెల్లవారికిఁ బ్రియగతి ♦ నుల్లసిల్లి. ౨౨ 1885

*సీ. తండ్రికి శుశ్రూషఁ ♦ దాఁ జేయుచుండియుఁ గామవశుండయి ♦ కమ్రభోగ
రససమాస్వాదన ♦ రతచిత్తుఁడై సదా జానకీపరతంత్ర ♦ మానసుఁడయి
లలితస్వకృత్యజా♦లముల జానకి తనవశము గావించిన ♦ స్వాంతముగల
దగుట నెప్పుడు నామె ♦ యందె యాసక్తుఁడై నవనవాకృతిమీఱి♦నైజకామ

తే. మలరఁ జిరకాల మవిరత♦లలితభోగ
ములను సీతాసమేతుఁడై ♦ మోదమలర
ననుభవించుచు విహరించు♦చును జెలంగ
జానకియు రామునకు సంత♦సంబుఁ గూర్చె. ౨౩ 1886

ఆ. అతనితండ్రి గూర్చి♦నట్టి యిల్లాలుగా
వున మహీజపతికి ♦ ఘనతరప్రి
యయయి వెలసె; మఱియు ♦ నామె శుశ్రూషచే
నందమునను భూమి ♦ నతులయగుట. ౨౪ 1887

సీ. రాముండు ప్రీతుఁడై ♦ రంజిల్లఁజేసె నావనితను భర్తృపై ♦ నినుమడిగ, నె
సంగుప్రీతిని బొంది ♦ జానకి యలరారె భార్యచిత్తంబున ♦ వఱలునట్టి
యనురాగమును గూఢ♦మగు దానిరాముండు ననుభావములచేత ♦ నరసి తెలిసి
కొనుచుండె జనకనం♦దనయగు మైథిలి సూక్ష్మజ్ఞురాలౌట ♦ సురవనితల

తే. మించురూపంబు గలదౌట ♦ మేటి లక్ష్మి
వలె వెలుఁగునదియౌటచే ♦ భర్తమనసు
నతనికంటెను మిక్కిలి ♦ యరసి యెఱిఁగె
నిట్టు లొండొరుమనసుల ♦ నెఱిఁగి రొకట. ౨౫ 1888

*మూలము. రామస్తు సీతయా సార్ధం విజహార బహూన్ ఋతూన్, మనస్వీ తద్గతస్తస్యా నిత్యం హృది సమర్పితః. అనువాదానికి వ్యాఖ్యాతలుచేసిన విశేషార్థములనుబట్టి సీసపద్యము వ్రాయఁబడినదని తెలియునది.

క. ధరణీశర్మి కుమారుఁడు, వరపార్థివసుతయు రూప♦వైభవయును నై
పరఁగు మహీసుతతో శ్రీహరి లక్ష్మినిగూడి వెల్గు♦నట్టులు వెలసెఁ. ౨౯ 1889

డెబ్బదియేడవ సర్గము సంపూర్ణము.

కాండాంతపద్యము.

చ. హరిహయముఖ్యనిర్జరగ♦ణార్చిత దివ్యపదాంబుజా! మనో
హరతనువైభవా! భవము♦ఖాదినిరంతరసంస్తుతా! మునీ
శ్వరపరిగీయమానవర♦శాశ్వతముక్తిపదప్రదాహ్వయా!
నిరుపమనీలనీరద వి♦నిర్మల దివ్యతనూలతోజ్జ్వలా!. 1890

సీ. ఇది మహీసురకుల♦విదితకాశ్యపమానిగోత్రజాపస్తంబ♦సూత్ర, శ్రీత్రి
పురసుందరీవర♦కరుణాత్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ♦ప్రథితకీర్తి
జనమంచివంశాబ్ధి♦చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర, ♦ వినుతిపాత్ర
పండితగురుభక్త, తాండవకృష్ణాపరాభిధేయార్యజ♦నాళిభజన

తే. నిరతశేషాద్రిశర్మప్ర♦ణీతమైన
యాంధ్రరామాయణంబున ♦ నతిమనోజ్ఞ
పుణ్యకళ్యాణకథలచే ♦ భువిని బాల
కాండ మాచంద్రరవితార♦కముగ వెలయు.

బాలకాండము సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ ర స్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

అయోధ్యాకాండము - ౧-వ సర్గము.

క. శ్రీకంఠమంత్రజపరత, రాకాశీతాంశువక్త్ర♦రమ్యా విబుధా
నీకార్చిత పదకమలా, శ్రీకలితమనోజ్ఞ నామ ♦ శ్రీరఘురామా. 1

క. (వినిపింతు సర్వులన్ జర, గినగాథను రామచంద్ర ♦ కృతినాథా, యె
ట్లన], మేనమామయింటికిఁ, జనువాఁడై భరతుఁడపుడు ♦ సహజు ననఘునిన్.౫

క. సతతారిసూదనునిన్, హితునిం గొనిపోయెనన్న♦యెడ నెంతయుఁ బ్రీ
తి తనరువాఁడౌట నతం, డతనిన్ సేవించు చరిగె ♦ నట భరతుండున్. ౧ 3

తే. మేనమామ యుధాజిత్తు ♦ మేటిఘోట
కములు వస్త్రాదులిచ్చి నె♦య్యమునఁ దన్ను,
సత్కరించుచుఁ దనయాత్మ♦జన్మమాడ్కి
లాలనము సేయుచుండ ను♦ల్లమున నలరి. ౧౫ 4

క. తన తమ్ముఁడైన శత్రు, ఘ్నునితో నివసించె నందుఁ ♦ గోరినరీతిన్
గన నగు నుపచారంబుల, ననయము లాలింపఁబడుచు ♦ నందుచుఁ దృప్తిన్.

చ. అలరుచు నిట్టులుండియును ♦ నా సహజన్ములు వీరు లాత్మలోఁ
దలఁచిరి వృద్ధుఁడై పరఁగు ♦ తండ్రిని బల్మఱు; నెట్లు మోయఁగా
గలఁడొకో భూభరంబిఁక ని♦కామముదంబున రామచంద్రును
జ్జ్వలతర యౌవరాజ్యపద ♦ భారముఁ బూనఁగఁ జేయు టొప్పుఁగా. 3 6

క. ముదిసిన తండ్రికి శుశ్రూ, షఁ దగన్ సల్పంగఁ దగిన♦సమయ మరిగెడిం
గద దాన ధర్మలోపం, బౌదవుఁ గదా యనుచుఁ జింతఁ ♦ బూనిరి వారల్. 3

సీ. సత్పుత్రలాభైక♦సంపన్నితాంత తేజస్కుఁడౌ దశరథ♦క్ష్మావిభుండు
మనమునఁ బెఱదేశ♦మున నున్నవారి మహేంద్రవరుణులు నా♦నెసఁగుప్రీతి
గల యట్టివారల ♦ గాదిలితనయుల భరతశత్రుఘ్నుల ♦ నిరువురను ద
లంచుచుఁ దనయులు ♦ చెంతలేకుండుట యే లోప, మేమున్న ♦ నేమియనుచుఁ

తే. దలఁచుకొనుచుండె నతనికి ♦ నలువురు సుతు
లరయఁ బురుషర్షభులు గాన ♦ నాత్మదేహ

జనితబాహు చతుష్కంబు ♦ నరణిని బ్రియు
లైరి కాని భేదం బిసు♦మంత లేదు. ౮ 8

రామగుణవర్ణనము.

క. భూతములలోన శతధృతి, యేతీరున వెలయునట్టు ♦ లే రాముండున్
క్ష్మాతలపతిపుత్రులలో, ఖ్యాతగుణుం డధిక తేజు♦డై చెలఁగుటచేన్. ౯ 9

క. జనకున కెంతయుఁ బ్రీతిని, జనింపఁగాఁ జేసె మఱియు ♦ ననుధికగర్వం
బున విఱ్ఱవీఁగు రావణు, నని మొనఁ బొలియింపఁ గోరి ♦ యమరులు భక్తిన్.

మ. తనుఁ బ్రార్థింపఁగ నిత్యవస్తువగుచుం ♦ దా నొప్పు శ్రీచక్రియే
మనుజుల్ వాసముచేయు లోకమున రా♦మఖ్యాతనామంబునం
జనియించెంగద భూరితేజు సుతుఁ గౌ♦సల్యాంబ దాఁ గాంచి జి
ష్ణుని వజ్రాయుధుఁ గన్నయయ్యదితినా ♦ శోభిల్లె నత్యంతమున్. ౧౧ 11

సీ. రామచంద్రుండును ♦ రమణీయలావణ్యౌదార్యముఖములై ♦నట్టిగుణము
లలరనొప్పెడు; వీర్య♦కలితుండుఁ బరగుణ ముందు దోషముఁ జూప♦నరయునట్టి
నగునసూయయె లేని♦దగుచిత్తమున నొప్పు నటుగాన భూస్థలి♦యందు వెదకఁ
గౌసల్యయొక్కతె♦గాని తాదృశపుత్త్రుఁ గన్నవేఱొక కాంత ♦ గానరాదు

ఆ. సకలగుణములను ద♦శరథునితోఁ సాటి
యై చెలంగు మఱియు ♦ నతఁడు శుద్ధ
శాంతచిత్తుఁడగుచు ♦ నెంతయు మృదువుగఁ
బల్కుఁ; బల్కఁడెపుడు ♦ పరుషముగను. ౧౨ 12

క. తనతోఁ నెవరేఁ బరుషవచనములు వల్కినను వారి♦చందంబునఁ బ
ల్కను దలఁపఁడు మృదువుగనే, మనసుల రేఁడునట్లు బదులు♦మాటలుపల్కున్.

తే. [1]ఎవ్వరే నొకయుపకార ♦ మొట్టులేని
చేయనది యెంతయున్ స్వల్ప♦మే యయినను
సంతతామోదమునుగను; ♦ శతములయిన
యపకృతులఁ జేయ స్మరియింపఁ ♦ డాత్మయందు. ౧౪ 14

సీ. దీనికి హేతువే♦దానన మనమును స్వవశీకృతమ్మగు ♦ చందమునొ
నర్చిన జ్ఞానిగా♦నం దలంపకయుండు నపకారశతముల ♦ నైన మఱియు
నస్త్రశస్త్రంబుల ♦ నభ్యాసమును జేయు సమయంబునందును ♦ సజ్జనులగు
దేరఁగా వంశంబు ♦ నూరునే వేవని యరయక వారల♦యందు శీల

తే. వృద్ధులగు వారితోడనె♦న్నని సూక్ష్మ
ములగు నాచారములను, జ్ఞా♦నులగువృద్ధ

1 ఈసద్గుణములుండుట మహాపురుషలక్షణమని స్మృతికలదు.

వితతితోడ వేదాంతస♦ద్విషయములను
[1]జెప్పుచుండును బ్రీతిమై ♦ శ్రీరఘుపతి. ౧౫ 15

తే. సంతతపరంపరాగత♦సంప్రదాయ
విషయములను వయస్సుచే ♦ వృద్ధులయిన
వారితోఁ బల్కుచుండును ♦ బండితులను
విడిచి యొక క్షణమైనను ♦ విరతిఁగనఁడు. ౧౬ 16

సీ. మతిమంతుఁ డగుటచే ♦ మనమున లోకరక్షణచింతఁ బూనును♦స్వాంతమందు
మధురంబుగా నెప్డు ♦ మాటాడు; నీచునితోనైనఁ దా నె ముం♦దుగనుబల్కుఁ
బ్రియముగనేపల్కు;♦వీర్యవంతుఁడు నయ్యుఁ దనగొప్పవీర్యంబుఁ♦దలఁచి విస్మ
యంబు నొందక గర్వ♦మందక యిదియెంత యనియెతలంచు,స♦త్యములుగాని

తే. కథలఁ బలుకఁడు, మును పలు♦కంగఁబడిన
వృద్ధులరుదేర వారల ♦ కెదురుగఁ జని
పూజలందన్పుఁ, బ్రజలనుఁ ♦ బూని యలరఁ
జేయుఁ గావునఁ బ్రజలు రం♦జిల్లి యుంద్రు. ౧౭ 17

క. అనురాగము ప్రజలకు నా,తనియందును గల్గియుండు ♦ దయతో విప్రా
ళిని బూజించును, గ్రోధం,బును జంపి చెలంగుచుండు ♦ బుధజననుతుఁడై.

ఉ. దీనులఁ గాంచి ప్రేమను మ♦దింగని వారల కోర్కెఁదీర్పఁగాఁ
బూను సమస్తధర్మములఁ ♦ బోలనెఱుంగును; నెల్లవారికిన్
దాన భయంబొసంగు నియ♦తంబును సంతతమూని శుద్ధుఁడై
మానసమందునే నితర♦మానవవిత్తము గోరకే తగెన్. ౧౯ 19

సీ. [2]ఇక్ష్వాకుసద్వంశ ♦ వృత్తికిఁ దగినట్టి దాక్షిణ్యదీనాభి ♦ రక్షణాది
ధర్మనుందెప్పుడు ♦ దగిలియుండెడు బుద్ధి గలవాఁడు, దుష్టని♦గ్రహము శిష్ట
పరిపాలనమ్ముగ ♦ భాసిల్లు తనదగు క్షత్రధర్మమునె ప్ర♦శస్తముగను
భావించువాఁడు; త♦త్ఫలభూరికీర్తిచే భవ్యమౌ స్వర్లోక♦ఫలము గలుగు

తే. ననియెఱింగినవాఁడు, ఫ♦లాప్తిలేని, కర్మములయందు నాసక్తి♦గలుగకుండు
వాఁడు విద్వాంసుఁడై ధర్మ♦పదవిరుద్ధ,కథలయం దాదరము లేక♦క్రాలువాఁడు.

సీ. మఱియు నాభూపకు♦మారుండు లౌకిక, వైదికవిషయముల్ ♦ వాదమందుఁ
జర్చింపఁదగినట్టి ♦ సమయంబునం దుత్తరోత్తరంబుగ మంచి♦యుక్తిమీఱ
భవ్యమౌవాక్కులఁ♦బల్కుఁ బ్రమాణమ్ములను బృహస్పతి భంగి;♦ననవరతము
నారోగ్యముంగల్గి ♦ యతఁడుండు యౌవన మతులమౌ వాక్కును♦హారిదేహ

తే. మునుగలిగి దేశకాలమ్ము♦లను నెఱింగి
యలరుచుండును, నొక్కప♦ర్యాయ మొరులఁ

---

1 చెప్పుచుండును—కథయన్ అనిమూలము అనఁగాఁ జర్చించుచుండునని తాత్పర్యము.

2 కులోచితమతిః-అనిమూలము. దానివ్యాఖ్య కిది తెనుఁగని గ్రహింపవలయు.

గనినవారల హృత్సారమును నెఱుంగు
నంతఱితఁ డొక్కఁడేసాధు వని యెఱిఁగిరి. ౧౭ 21

మ. పరమానేక గుణాభియుక్తుఁ డగుచున్ భాసిల్లు నప్పార్థివే
శ్వరసూనుండు, స్వకీయసద్గుణములన్ సర్వప్రజామోదకా
ర్యరతుండై వెలినున్న ప్రాణములలన్ రాణించుచున్ స్వప్రజో
త్కరమెంతో ప్రియ మొప్పఁ జన్నుఁ గనుచుం దానం బ్రవర్తిల్లెఁ దాన్. ౧౮

సీ. వ్రతవిద్యలన్ శాస్త్రపద్ధతిగాఁ దీర్చి స్నాతకోర్తంబులు జరపి సాంగ
వేదార్థమును సాధుబృందముఖంబున నెఱిఁగి [1]సమంత్రము లేక యేప్రయోగ
మునకుపయోగించు ఘనతరేషువులను సమ్మంత్రయుక్తాస్త్రసంచయముల
దశరథభూపతి తల్లజునిన్ మించి భరతాగ్రజుండు తా వసుధ వెలసె

తే. మఱియు మంగళతరపితృమాతృసంశ
భానురుండు నిర్దోషియుఁ బరిచలనము
నొందనట్టి మనస్సున నొప్పువాఁడు
సత్యవచనుండు సద్వృత్తశాలి ఘనుఁడు. ౨౦ 23

సీ. [2]వయసునఁ బెద్దలై బహుధర్మవేత్తలై తగుభూసురులచేతఁ దాను శాస్త్ర
పద్ధతిశిక్షింపఁబడి ధర్మకామార్థములను నాయాకాలములను జేయఁ
దగినరీతి నెఱింగి తనమది మఱపను నదిలేక; యుపజ్ఞప్రతిభనముగ
వికసించు బుద్ధిచే వెలసి లోకంబున సంకేతితము లాచారములను

తే. దనరు న్యాయంబుఁ దెలిసి యద్దాని జేయు
శక్తి నలరారి వినయంబు చాలఁగల్గి
మనములందలి విషయంబులను దెలిసెడు
నట్టి వికృతుల నొందక యలరు నతఁడు. ౨౨ 24

క. తనయూహాఫలము నొందినఁ, దనునెం దెలియంగఁ బడక దైవాఱఁగ నా
ఘనుఁడలరు, మంత్రివర్యులు, తనుఁగొలువఁగ వెలయుచుండు దశరథసుతుఁడున్.

తే. అతనికోపంబు హర్షంబు సార్థకములె
గాని ఫలమును బొందక క్రమ్ముఱంగఁ
జనవు; దానార్జనములరీతి నతఁడెఱుంగు
సురగురువులందుఁ దద్భక్తి కరము దృఢము. ౨౩ 26

1 ఇష్వస్త్రేషు చ పితుః శ్రేష్ఠః -అని మూలము. ఇషువులనఁగా బాణములు, అస్త్రములనఁగా బ్రహ్మాద్యస్త్రములు.

2 ధర్మకామార్థతత్త్వజ్ఞః స్మృతిమాన్ ప్రతిభానవాన్, లౌకికే సమయాచారే కృతకల్పో విశారదః -అనిమూలము. దీనియర్థమును వ్యాఖ్యాతలు పలువిధముల వివరించిరి తాత్పర్యమున కిద్దియని తెలియఁదగు.

సీ. దృఢభక్తిజనితమా ◆ దివ్యవిజ్ఞానంబు స్థిరముగ నాతనిఁ ◆ జెందియుండు
నీచులయర్థంబు ◆ నీచసాంగత్యంబుఁ గైకొనఁ డాతఁడే◆కాలమందుఁ
బరుషంబుగా నేరిఁ ◆ బల్కఁడలసతలే కెప్పుడు శాస్త్రాళి◆నేఁచదువుచు
నప్రమత్తుఁడుగాక ◆ యాత్మదోషంబులఁ బరదోషములరీతి ◆ నరసి యెఱిఁగి
తే. తగినరీతిని శాస్త్రత◆త్వంబుఁ దెలిసి
యొరులుచేసిన యుపకృతి ◆ నొగి నెఱింగి
వారియెడఁ బ్రీతిఁ గలిగి యె◆వ్వారినేని
గనినఁ దద్గతభావంబు◆లను దెలియుచు. ౨౫ 27

సీ. పండితుండయి శాస్త్ర◆పటలి చెప్పినరీతి సఖులఁ గైకొనుటయు ◆ ననుతవారిఁ
బాలించుటయును నీ◆పద్ధతులందు నత్యంతచాతురిగల్గి ◆ యాతఁడలరు
సజ్జనవర్యుల ◆ సంగ్రహించుటయందు నవ్వారిఁ బాలించు◆టందుఁ జతురుఁ
డిల్లె దుష్టులనిగ్ర◆హించుటయందును గలిగిన యవకాశ◆ముల నెఱుంగఁ
తే. జాలు శ్రీరామచంద్రుండు ◆ పూలనుండి
తేనెఁ గైకొను భ్రమరంబు◆తీరునఁ దన
ప్రజలనుండి న్యాయంబుగ ◆ పన్ను గొనెడు
నట్టి యుపముల నెఱుఁగుమ◆హాత్ముఁ డతఁడు. ౨౬ 28

క. ధనమెట్లు వ్యయము చేయుఁగఁ, జనునో శాస్త్రోక్తమైన ◆ సరణినెఱుఁగు నిం
కను వేదములను వేదాం,గనికరములఁ దెలిసి యతఁడు ◆ క్రాలున్ ధరలోన్.

తే. సంస్కృతప్రాకృతాది భా◆షామయమ్ము
లైన కావ్యమ్ములను నాట◆కాదులను న
తండు తెలియును వాని తా◆త్పర్యములను
నద్విదులలోన శ్రేష్ఠుఁడై ◆ తనరుచుండు. ౨౭ 30

క. కామప్రధానుఁడేగా, కామహితగుణుండు ధర్మ◆మర్థము న్యాయం
బౌ మాడ్కి సంగ్రహించి ని,కామసుఖంబనుభవించుఁ ◆ గడునిచ్ఛమెయిన్.

సీ. కర్తవ్యములయిన◆కార్యములను జేయునుత్సాహమునఁబొల్చు◆చుండుమఱియు
లలితవిహారార్థ◆ములగు సంగీతాది శిల్పంబులను నేర్పుఁ◆జెందు నతఁడు [యు
ధనము వ్యయించు ప◆ద్ధతిఁ గార్యములయందుఁ జక్కఁగఁ దెలియునా◆సరసమతి
హస్త్యశ్వముల నెక్కు◆నట్టి కృత్యంబున వానిశిక్షించెడు ◆ పద్ధతులను
తే. మిగులసామర్థ్యములు గల్గి ◆ మించు మర్మ
సహితముగను ధనుర్వేద◆సరణి నెఱిఁగి
నట్టి వారలలో శ్రేష్ఠుఁ◆డై చెలంగు
నతిరథులచేఁ బూజితుం◆డై తనర్చు. ౨౮ 32

చ. [1]పరులు సహించి మాఱ్కొనిన ♦ వారల నొంచఁడు తా నెపోఁగు శ్రీ
కరరిపులుంచు చోటుఁగని ♦ కాపుసకాల్వలెఁ గోటచాటునన్
స్థిరముగ నిల్చి నొంచు ని♦ విస్త్రములగా నెదురేగి నొంచు ని
క్కరణిని దాన మాఱ్కొనుచు ♦ గాసిపరించుచు జేయుచుండెడున్. ౨౯ 33

క. తనసేన వెనుకటి వనక, యనుకూలము గాఁగ నిల్చి ♦ యరిసేన నొంచం
గను నగనవ్యూహములఁ బన్ని సితాంతము దానిఁ గాన♦ నేర్చు నతండున్. 34

ఆ. ఇట్టివాఁడు గాన ♦ నెప్పుడు జయశీలుఁ, డై చెలంగు నతఁడు సు♦రాసురులును
స్నేహమునఁ బెనంగి ♦ చేరి కోపంబున, నచ్చి తాఁకలేరు ♦ సాగసమున. ౨౯½

క. అనసూయుఁడు జితకోపుఁడు, మానమున నే గర్వమా నడు♦మాట నెఱుఁగకుం
డును బహుశ్రుతసంపదఁ, గని మాత్సర్యము నెట్టి ♦ కాలమునందున్. ౩౦

క. ఏరికి నవమానంబును, గూర్పఁడు ప్రజలాదిగా♦గుణవతుఁ డగు
కారసి కేవలసత్వ, ధ్యానంబులు గాంగిటులఁ ♦ దాండ్రులుఁగిడున్. ౩౦½ 37

తే. ఇట్టివో మంచిగుణములు ♦ నెల్లఁబొంది
దశరథక్షితినాథపు♦త్రకుఁడు త్రిజగ
ములను బూజితుఁడై యలి♦ ములెసె నతఁడు
మహికి సాటియు యగును, సు♦మాగుణమున. ౩౧½ 38

క. సురగురుతుల్యుఁడు బుద్ధిని, బరాక్రమమునందు నమర♦పతిసమఁడు నీ
మునుచిరగుణములు మనుజుఁ, డొక్కరుఁడ కొమరుపడములఁ ♦ గ్రాలుచు నతండున్.

క. తనయంతనె సుంపసుఁడై, మనుజేశాగ్రజుఁడు కాంతి♦మంచిలితేజ
వనజహితుండుల రడు గతి, ఘనగుణములచేతఁ దాఁ బ్ర♦కాశించు మహిన్. 33

చ. [2]స్తుతిహితసద్గుణాన్వితులు ♦ శోభిలునట్టులె యాత్రితానన
వ్రతమున నప్రధృష్యనిజ♦పౌరుషయుక్తిని బొల్చురామునం
స్తుతునిని లోకనాయకము♦తో చేయు, మానవు లోకగీతిగం
బతినిగఁ గోరి రక్షకుని ♦ భాగ్యవుఁడున్ నసయాంత్యజన్మునన్. ౩౪ 41

ఆ. అనుపమానసుగుణ♦హారియౌ రామునిఁ, గాంచి సగాలుచు నుంచి ♦ స్త్రాతలంబు
నేలి యలసి యుంట♦నెంతేయు వృద్ధుఁడై, యుంట నిట్లు తలఁచె♦నుల్లమందు.

క. చిరకాలజీవినై యుంటి, ధరణికి సీతుఁడసగుచుఁ ♦ దగ జీవములం
బరఁగుచు నుండఁగఁ గాఁడు కే, శరిసేని రాజగునో యని సి♦కాల్పతి తేన్. ౩౫½

క. పెనుచింతనొందె నిట్లా, తనికుదిఁ బ్రియుచింత యుప్పె♦ఘంబునఁ బుట్టం
గనుమతియుఁడలఁచె నాప్రియ, తనయుఁడు, శ్రీరాముమా ప్రభుతగొనంగఁ గనుఁడై.

1 ఉభయాతోప్రహార్యప- అని మూలము. దీనికి గోవిందరాజుల వ్యాఖ్యలోని యర్థము ననుస
రించి యీపద్యము వ్రాయఁబడినది. 2 నాథమకామయోహ మతిదిఁ-ఇందు వేదసిద్ధమైనది ఈశ్వ
రార్థమున మేదినిస్థితప్రజలుకూడ నర్థముని తెలిసియో వ్యాఖ్య ననుసరించి వ్రాయఁబడినది.

క. ధరణికిఁ బ్రభుఁడై, యభిషే,కరమాయుతుఁడగుచు నుండఁ♦గా నెప్పుడు ని
ర్భరమున మునఁ జూతునో? వాఁ,డరయఁగ లోకాభివృద్ధి ♦ నాత్మంగోరున్. 45
క. భూతౌఘసతతకరుణో,పేతుఁడు తలపోసిచూడ ♦ వృష్టిదుఁడయి వి
ఖ్యాతింగను పర్జన్యుని,భాతిన్ సంతాపహరుఁడు ♦ బహుదాతయునౌ. ౩౭ 46
క. లోకులకెల్లం బ్రియుఁడగు, నాకంటెను; యమసురాఘు♦నాథులతో శౌ
ర్యాకలనఁ దుల్యుఁడేయగుఁ, బ్రాకటమతియందు దేవ♦పతిగురుసముఁడౌ. ౩౮
క. గిరితో ధీరత్వంబున, సరియగు; నాకంటె సుగుణ♦సంపద వెలయన్
ధరనొప్పు నిట్టి సుగుణో,త్కరసుతుఁడీ వయసునందె ♦ క్ష్మాభరమూనన్. ౩౯
క. కనులారఁ గాంచి స్వర్గం,బును బొందఁగఁ జాలునట్టి ♦ భూరిసుకృతమొ
ప్పునె నాకు ననుచుఁ జింతిం,చెను దశరథభూమిపాల ♦ జిష్ణుం డాత్మన్. ౪౦
చ. ఇతరనరేంద్రదుర్లభము ♦ లెన్నఁ బ్రసిద్ధము లెల్లలోకసం
తతవినుతంబు లారయఁగ ♦ నైజములన్ గణనాప్రమేయముల్
హితములు శిష్టసంస్తవము ♦ నే గనియుండు గుణంబులొప్పఁగా
క్షితిపతిభూషణంబనుచుఁ ♦ జెప్పఁగ నప్పుని నాత్మసంభవున్. ౪౧ 50
తే. రామచంద్రుని జూచి యా♦రాజు మంత్రి
వరులతోఁగూడి యోజించి ♦ భవ్యయౌవ
రాజ్యమున కప్పునిం జేయ ♦ రమణనెంచె
నంత నుత్పాతములు దోఁచె ♦ నవని దివిని. ౪౨ 51
సీ. అంతరిక్షమ్మున ♦ నప్పుడు గల్గిన యుత్పాతములఁగాంచి ♦ యురుభయంక
రములౌటమతివైభ♦వమునఁ గ్రాలును గానఁ దన దేహమందుఁగా♦ననుజరను
దలపోసి వేగంబ ♦ తలఁచినపనిఁ దీర్ప నౌనని మంత్రుల ♦ కాత్మనిశ్చ
యంబును జెప్పి; యు♦య్యాదనునఁ దోఁచునుత్పాతభయంబును ♦ బాపఁజాలి
తే. పూర్ణచంద్రాననుండయి ♦ పొలిచి లోకు
లకును మిక్కిలి ప్రియుఁడయి ♦ లలిఁ జెలంగు
రాముఁ దలపోసి యుఁక యువ♦రాజుఁజేయ
వలయు నీసుహామతినని ♦ పార్థివుండు. ౪౪ 52
చ. తనమది వేగిరింపఁగను ♦ ధర్మవిదుత్తముఁడౌట నాతఁడున్
జనకును లోకసంతతికిఁ ♦ దప్పక మేలును బ్రీతియుం జెలం
గను దగినట్టి కాలమునఁ ♦ గాదిలిసూనుని బట్టభద్రుఁ జే
యను ద్వరనొందె నంత నతఁ ♦ డప్పురవాసులఁ బెద్దవారలన్. ౪౫ 53
చ. జనపదవాసులౌ నునుజ♦సత్తములన్ మఱియుం బ్రధానభూ
పనిచయభూమిపాలకులఁ ♦ బార్థివపుఁడు వేఱువేఱఁ బ్రీ

తెని బిలిపించెఁ గేకయప♦తిఁ జనకుం బిలిపించె నయ్యె న
[1]జ్జనపతు లున్న తావులను ♦ జాలఁగ దూరమునం దెలంగుటన్. ౫౪ 54

ఆ. వారు నచ్చునంత♦ పాటి యాలస్యంబు, లేమి నాగ్రహంబు ♦ లేక నోర్చ్
కార్యమ్ము నెపికింపఁ ♦ గనఁ బ్రియముగ దీని, విపులమగు నటంచు ♦ విశ్వసించి.

క. మాతలు వారలు దెలుపఁగ, భూతలపతి పంపఁడయ్యె; ♦ భూపాలురు లా
హూతులుగా రాఁగ వారల, కాతిథ్యము నొసఁగి ప్రీతి♦సత్కృత్యములన్.

క. కనఁబఱచి భూమహేంద్రుఁడు, మునువలె దగినట్టు వారిఁ ♦ బూజించి సునో
ష్ఠ నిఖిలభూషణములఁ దా, ను సాంత్వన నీతిఁ దేవగతిఁ ♦ నుంగొన వారిన్. ౫౭

క. తనస్వస్థనగు ప్రజలను, గనెడు పితామహునిరీతిఁ ♦ గాంచెడు నే
ప్రనిశమునుండి సజ్జనపతి సభఁ గేకయుండు ♦ నుమనమునందున్. ౫౮

క. జనపాలకులు గేకయభూపతి, యును పద్మం బట్టి ♦ యున్నొనలుగుల్
చని కాలవృక్షమును దెచ్చిన లోకాగ్రహము వారిఁ♦జెందఁ దేఁకన్. ౫౯

చ. తని ధరణీశుఁ డగ్రమునఁ ♦ గాంచపదస్థ మహాసనంబులం
గనఁబడువంగ నానిలయ ♦ క్షాత్త్రలనాగ్నులు సొంపుమంచి గా
తని దిటుటన్ యథార్హనిచయ♦తంబుగ; నివ్విధిఁ బుజలందుమన్
వినయముతోఁ జెలంగ నృప♦పీఠుని మాటలు నాలకింపఁగన్. ౬౦ 60

ఆ. మేదినీశుచెంత ♦ మూలముల్గాఁ జేరి
మాసుమన్నృపతి♦మూటనిర
జానపదనికాయ♦సహితులై నృపుఁ డొప్ప
సమరసహితులై సు♦రాధిపుగతి. ౬౧ 61

మొదటి సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

దశరథుఁడు ప్రజలతో రామాభిషేకవిషయమును ముచ్చటించుట.

క. తనువాత దశరథుండా, పరిషత్తును గనుచు హితముఁ ♦ బ్రథితము స్పష్టా
క్షరమును సగువాక్యంబును, బలికెంచి నదించి భేరి♦వలె స్వరములరన్. ౧ 62

సీ. గంభీరతాత్పర్య♦కలితమ్ము దిక్కుల మాఱు మ్రోయించును ♦ మానవేంద్రు
మహిమకుఁ దగినట్లు ♦ నుంజుళంబయి మృదుమనోహరగీతినొప్పి ర♦సములొల్కఁగఁ
గంభీరస్వరంబు ప్ర♦కాశింప మేఘంబుగతి దాను దెలుఁగును ♦ ప్రఖ్యాతలేంద్రు
లను గాంచి యప్పుడి♦ట్లనియె విశాలమ్ము యేలెడు రాజ్యమి♦య్యది తనుజా

---

1 నతు కేకయరాజానం జనకం వా నరాధిపః—అని మూ. గోవిందరాజీయవ్యాఖ్య ననుసరించి మూలస్థితి చెప్పఁబడియె.

తే. భంగి నాపూర్వులౌ రఘు♦ప్రభువు మొదల
యిన ధరేంద్రులచేతఁ బ్రీ♦తిని దగంగఁ
బాలనము సేయఁబడుట మీ♦భవ్యహృదయ
ములకుఁ దెలిసినయదె గద ♦ సులలితముగ. ౪ 63

చ. ఘనతరతత్కులోద్భవుఁడఁ ♦ గావున నేనును నాకుఁ బూర్వులై
తనరెడు రాజశేఖరులు ♦ ధర్మపథంబునఁ బ్రోవఁగా సుఖం
బునకిరవైన యీయమల♦భూతలరాజ్యము చాలసౌఖ్యముం
గనఁదగునంచు దీనికి సు♦ఖంబును గూర్పఁగఁ గోరితిం జుఁడీ. ౫ 64

క. అరయుచు నేనును బూర్వులు, చరియించిన మార్గముననె ♦ చరియించి ప్రమా
దరతింబొందక శక్త్యను,సరముగ రక్షించితిని బ్ర♦జలను సతతముఁ. ౬ 65

ఆ. అడ్డగింపరాని♦యట్టి శౌర్యమ్మునఁ, దెలిగొడుగును దాల్చి ♦ నిలిచి యేక
రీతి రాజ్యమేలి ♦ భూతలమునకెంతొ, హితముఁ గూర్చుచునె వ♦హించినాఁడ.

క. చిరకాలము జనులకు హిత,కరముగఁ బాలించినాఁడఁ ♦ గావుననె కళే
బరమాఛత్రచ్ఛాయనె, జరఁ బొందెం బూర్వపటిమ ♦ చనె దూరమునఁ. ౭

తే. పెక్కువేలేఁడు లాయుస్సు ♦ పెఱుగబ్రదికి
నాఁడ దానన తనువు జీ♦ర్ణత్వమొందెఁ
బని యొనర్పఁగఁ జాలదు ♦ గనుక నేను
నింక విశ్రాంతిఁ గోరెద ♦ నీడ్యులార. ౮ 68

మ. ధరణీశార్హములైన శౌర్యము మహా♦ధైర్యంబు లోనౌ గుణో
త్కరముం గల్గియె రాజ్యమేలవలయుం ♦ గాకవ్వి లేకున్నచో
సరిగా; దింద్రియనిగ్రహం బొదవదే ♦ శౌర్యాదులుం గల్గవే
కరణిం దాల్పగనౌ మహీభర; ముదాఁ♦గా దుర్భరం బెన్నఁగఁ. ౯ 69

క. జరనొందినాఁడఁ గావున, ధరణీభారంబుఁబూని ♦ తాల్ప నలసితిఁ
బరికించి నాదుతనయుని, ధరకొడయనిఁ జేసి నరహి♦తంబును గూర్పఁ. ౯½

ఆ. అంతరంగులైన♦యట్టి యీభూసుర, వర్యులనుమతించు ♦ భంగిఁ జేసి
భూమిభారవహన♦మును మాని విశ్రాంతి, నొంద నేను గోరు♦చున్నవాఁడ. ౧౦

ఉ. రాముఁడు నాకు జ్యేష్ఠసుత♦రత్నము శౌర్యమునందు సాటి సు
త్రామునితోడ, వైరులపు♦రంబుల గెల్వ సమర్థుఁడౌ మహో
ద్దామగుణాలి నాదు సమ♦తంగని గల్గినవాఁడు పూరుష
స్తోమలలాముఁడీ జగతిఁ ♦ దోఁచెడు ధార్మికులందు మేటియౌ. ౧౧½ 72

క. వినుఁడీ పుష్యర్క్షయుతిం, గను శీతమయూఖుగతిఁ బ్ర♦కాశించెడు రా
ముని యౌవరాజ్యమునఁ బ్రీ,తిని నిల్పఁగ నేను గోరి♦తిఁ బ్రజలారా. ౧౨

సీ. [1]బహునాయకంబులై ♦ పరఁగు ముజ్జగములెవ్వానిని బ్రభువుగాఁ♦బడసియధిక
ముగ నాథవంతమ్ము ♦ లగునో యట్టిసు తేజసుఁడు లక్ష్మణాగ్రజ♦న్ముఁడునయి తగు
నల రామచంద్రుండె♦యగుమీకుఁదగునాథుఁ; డేఁజాలకాలమీ♦యిల భరంబు
ధరియించి యుంటి న♦ద్దాని నగ్రాత్మజునందుంచి యిట్టి మే♦లవని కొనరఁ

తే. గూర్చి క్లేశము విడనాడఁ ♦ గోరువాఁడ
ధరణిభారంబుఁ దాల్చి వా♦ర్ధకమునొంది
యలసియున్నట్టి నాకు రా♦మాభిషేక
కార్యమనురూపఫలదమై ♦ క్రాలు నేని. ౧౩౪ 74

క. నేనిక్కార్యముఁ జక్కఁగ, మానసమునఁ దలఁచి చేయ ♦ మైకొనుటయు నిం
పైనగతి మీకుఁదోఁచున, యే నాకనుమతినొసంగుఁ ♦ డిప్పుడు మీరల్. ౧౫

క. అనుకూలమైనదే ని,ప్పని నాకు మఱొక్కదాని♦వలనగునే చే
యను; మీయనుమతిఁ గైకొన,క నేను మాత్రము చేయఁ♦గలుగుదుఁ జెపుఁడా.

క. [2]ఎదినీకుఁ బ్రియమొ యయ్యది, యొదగుం జేయంగ నందు♦రేని సుతున్ స
త్పదమం దభిషేకింపఁగ, నుదితప్రీతుండనైన ♦ నొగి మీరెల్లన్. ౧౬౭ 77

క. హితకార్యము వేఱొక్కటి, మతులం దోఁచినను జెప్పు ♦ మానక మఱి యీ
క్షితిఁ బక్షపాతియగు తా,నె తగన్ యోజించి చేయు ♦ కృత్యముకంటెన్.

తే. పక్షపాతంబు లేనట్టి ♦ పరమచిత్త
ములను దనరారు మధ్యస్థు ♦ లొగిని చేయు
నూహ యింకొకవిధముగ ♦ నుండునది వి
చారచర్చను సత్ఫల♦సారమొసఁగు. ౧౮ 79

క. అని దశరథుండు పల్కఁగ, విని యాసభనున్ననృపులు ♦ వృష్టిదుఁడగు మే
ఘుని గని నెమిళ్లు కేకలఁ, బొనరించెడురీతి నతనిఁ ♦ బొగడిరి మిగులన్. ౧౯

చ. జనులట నున్నవారు నృప♦సత్తముఁ డాడినవాక్కులన్ ముదం
బునఁ బెనుపొంది మంచిదని ♦ పొలవచింపఁగఁ దద్ధ్వనంబులై
త్రినిఁ జెలువారఁ దెల్పుచుఁ, బ్ర♦తిధ్వని కల్గఁగఁ జేయుచున్ గద
ల్చునొకొ సభావిమానమున ♦ శోభిలె నొక్కమొగిం బ్రవృద్ధమై. ౨౦ 81

సీ. తావృద్ధుఁడౌట నా♦త్మజు యువరాజుగా స్థాపింపఁదగునను ♦ ధర్మము మఱి
మనుజుల కర్థసా♦ధనమును దెలిసిన యవనీపతి వచించి♦నట్టిభావ
ము నెఱింగి బ్రాహ్మణుల్ ♦ మనుజేంద్రులును బౌరజానపదులతోఁడ♦సాధ్వసాధు
వులను యోజించి యి♦మ్ములనైకమత్యంబు నొందుచుమనముల♦నొక్కమాఱు

1 అనురూపస్సనై నాథః-అనిమూలము. దీనివ్యాఖ్యననుసరించి సంగ్రహించి యిట వ్రాయఁబడినది.

2 వ్యాఖ్యలోని అవతారికభావ మింతుఁ గనఁబడు.

తే. నిశ్చయము చేసికొని వృద్ధ♦నృపుని గాంచి
పల్కిరిట్లని రాజేంద్ర ♦ బహుసహస్ర
వత్సరంబులు జీవించి ♦ వార్ధకంబు
బొందితివి గాన నీజ్యేష్ఠ♦పుత్త్రునింక. ౨౦½ 82

క. యువరాజుగ నభిషేకో,త్సవమున నలరింపు మేము ♦ స్వాంతమ్ముల భూ
ధవవర్య, మహాబాహు, ర,ఘువరు మహాబలునిఁ బెద్ద♦కొడుకున్ రామున్.

చ. ద్విరదవరంబుపై నలరి ♦ తెల్లనిఛత్త్రము నీడ మోము సుం
దరముగ నొప్పిరాఁగఁ గను♦దమ్ముల విందుగఁ జూడఁజూడ ని
ర్భరమగు కాంక్షఁ గోరెదము ♦ పార్థివసత్తమ! యంచు సభ్యు,లా
దరమునఁ బల్క నానృపతి ♦ తద్ధృదయప్రముదం బెఱింగియున్. ౨౨½ 84

చ. తెలియనివాఁడు వోలెఁ బలు ♦ తీయనిమాటలఁ బల్కె నాశయం
బుల మఱి తన్ముఖంబుననె ♦ పొంకముగాఁ దెలియంగఁగోరి భూ
తలపతులార! మత్తనయు ♦ ధాత్రిని బూనఁగఁ జేయఁగోర్కె నా
కలరెడినన్న యంతనె ధ♦రాధిపుఁగా సుతు మీరుఁగోరుటల్. ౨౩½ 85

[1]సీ. హింసకుండైన యీ♦పృథివీశు పెనుబారి తప్పి మేమెల్లర ♦ మెప్పుడింక
రామునిదగు సుఖ♦రాజ్యపాలనమును గనుదుమా యనుచుఁబ♦ల్కినటు నాకుఁ
దోఁచెడి; నేలముం♦దును వెన్కలెన్నక పల్కితి రిటు మీరు ♦ పల్కుటరయ
మత్పాలనం బంత♦మంచిది గాదని యో, రాఘవుఁడు సుగు♦ణోత్కరుఁడయి

తే. నన్ను మీఱెడు ననియొ, నే ♦ నెన్నఁజాల
సందియము నాకుఁ గల్గెడి ♦ డెందమందు
నేల రామాభిషేకంబు ♦ నిచ్ఛగించి
తిరో యథార్థంబు యోజించి ♦ తెల్పవలయు. ౨౮ 86

క. నేనఱువదివేలేఁడులు, మానితసుఖమన్నమాట ♦ మఱచుచు ధర్మం
బూనియొ, పాలింపఁగ నా,సూనుని యువరాజుగాఁగఁ ♦ జూడఁగమీరల్. ౨౯

[2]క. కోరితిరో యపరాధము, చేరెనొ నాయందదెట్లు ♦ చెపుఁడా! నాకున్
మీరన్న నాథరేశులుఁ, బౌరులు జానపదులెల్లఁ ♦ బల్కి రతనితోన్. ౨౯½

తే. ఓమహాత్మ! నృపాల! బ♦హుశుభగుణము
లెన్నియో తేజరిల్లు నీ♦కన్నకొడుకు
నందు, దేవ, ప్రశస్తగు♦ణాళి గల్గి
దేవసంకాశుఁడయి సుబు♦ద్ధిం జెలంగి. ౩౬½ 89

---

1 తన్నిశ్లోకిభావము ననుసరించి యిందుఁ గొంత వ్రాయఁబడియె నని తెలియునది. 'రాజా నస్సంశయో౽యం మే కిమిదం బ్రూత తత్త్వతః' ౨౮. అని మూలము.

2 ఈపద్యము గోవిందరాజవ్యాఖ్యలోని సారాంశముగ వ్రాయఁబడినది.

చ. అల దిలీప రాముసందును, శ్రీ♦యంబులు ప్రీతిని బుట్టఁ జేయుఁగాఁ
గలిగియునే గుణంబులుగ నెగడె వచింపఁగరాదు తానిన్నిఁ; ని
స్తులమతి శౌర్యధైర్యముఖ♦సద్గుణంబులు దేవతాత్వముం
జెలఁగు పరాక్రమంబు ఘన♦వన్యమృగాతులఁ గోన మేటియగా. ౧౮ 90

క. ధరణిని రాముండు న,త్ప్రాగ్రహుండని చెప్ప నేను ♦ భూపాలా! ధ
ర్మరతుండు సత్యసంధుఁడు, నిరతుండునై నీయమమందు ♦ నెప్పు నతండున్.

తే. ఒక్క-రామునియందె ♦ యొప్పినముగ
ధర్మసంపత్తు లలరెడుఁ ♦ దాన యుగెర
మాహాత్మ్యమును గోరికే వాసి ♦ సంతరించు
నెప్పు భూపాలచంద్రమా! ♦ నీసుతుండు. ౧౯ 92

సీ. ప్రజలకును సుఖసం♦పత్తిని గూర్పంగఁ జంద్రుని [illegible] ♦ సాటి యతఁడు
క్షమయను గుణమున ♦ క్ష్మాదేవితోడ సాటి బుద్ధిబృహస్పతిఁ ♦ బోలు నెప్పు
వీర్యంబునందెన్న ♦ వృత్రారితో సాటి యగు; ధర్మనిష్ఠ స♦త్యనిరతుండు
సాధుశీలుఁడు, నమ♦స్యాహీనుఁ డాశ్రితు లాగాఘముగఁ జేయ♦సుదివ్య నిధికి;

తే. సేయక క్షమియించువాఁ డతి♦శీతలమ్ము
లయిన వాక్కులు, నవ్వారి♦స్థాన నూజ
డించుఁ; బ్రియనాది యితరులు ♦ కోపమేసి
యుపకృతం జేయఁ బట్టగ ♦ సూహాచేయు. ౨౧ 93

క. తనవశమున నింద్రియగణ,ము నుంచఁగాఁ జేసి యతఁడు ♦ ముదముండుఁ జామీ
తనయాశ్రితులను పీడఁగ, నెనుడీయు, మృదుత్వగుణుని ♦ నెలయు నతండున్.

తే. ఎట్టి యిక్కట్లువచ్చినఁ ♦ బట్టు విడువ
నట్టి స్థిరబుద్ధిఁ దనరారు; ♦ నతికుశలుఁడు
సతతము ననూయ లేకయే ♦ సంచరించు
భూతహితసత్యమునుబల్కు ♦ నాతఁడెపుడు. ౩౧ 95

*సీ. బహుశాస్త్రముల విని♦పండితుల్ [illegible] ♦ భూసురుల న♦నుసరించుఁడుగొలుచు
దాననే యతనికౌ♦దార్యాదిగుణజనితానుల కీర్తి, శౌ♦ర్యాదిజనిత
మౌ యశస్సును, శత్రు♦హాననజనకంబగు తేజస్సు నిరతంబుఁ ♦ దేజరిల్లు
ననుపమానంబుగ; ♦ సమురాసురమనుష్య లెక్కఁగిన యుత్కృష్ట♦నెలుఁగునతఁడు

* తేనాస్యేహాతులాకీర్తిర్యశ స్తేజశ్చ సద్ధతే-అనిమూలము. కీర్తి ఔదార్యాదిగుణనిమిత్తాప్ర
థా-యశః పరాక్రమాది నిబంధనాప్రథా-అని గోవిందరాజులు కీర్తిః శౌర్యాదినిబంధనాప్రసిద్ధిః-
యశః పరాక్రమాదివ్యాపారసంజనితాప్రసిద్ధిః-అని మాహేశ్వరతీర్థులు. రెండును అనితర్జ్ఞముచే
నిందు రక్షితములని తెలియఁదగు.

తే. సవిధిగా వేదములనేర్చి ♦ స్నాతకంబు
చేసికొని సంప్రదాయసం♦సిద్ధవేద
ములఁ దదంగాళితోఁగూడఁ ♦ గలయనెఱిఁగె
గీతమున నెల్లరన్ మించు ♦ క్షితితలమున. ౩౪౫ 96

క. జననీజనకులకులములు, జనసంస్తవనీయములగు ♦ సంతతిమాత్రం
బునఁగాక తనంతనపావనుఁ డెట్టి కలంతలందు ♦ భవ్యాత్ముఁడె యా. ౩౪౬ 97

క. మతిమంతుఁడు ధర్మార్థ, ప్రతిపాదనచతురులైన ♦ బ్రాహ్మణవర్యుల్
హితగతి శిక్షింపఁగ సం,స్తుతశీలము గల్గియుండు ♦ క్షోణీశవరా. ౩౪౭ 98

క. పురములకేనియు గ్రామో,త్కరమునకేనియును మేలు ♦ గలుగుటకై సం
గరకృత్యము గల్గిన సో,దరు లక్ష్మణుఁగూడి యేగి ♦ తత్కార్యమునన్. ౩౪౮

క. గెలుపొందియె మరలును, జయ, కలితుండయి పురికి వచ్చు ♦ కాలంబున ని
స్తులకరినే నరదమునే, నలంకరింపంగ నెక్కి ♦ యరుదెంచి తమిన్. ౩౪౯ 100

క. పురవాసులఁ దనజనముల, కరణిం గనుగొనుచుఁ, దండ్రి ♦ కన్నకొడుకులం
బరికించి కుశలవార్తల, నరసెడుగతిఁ బ్రశ్నచేయు ♦ నవనీశవరా. ౩౫౦ 101

చ. "తనయులకెల్ల సేమమె? స♦తంబును బావకకృత్యమెల్ల సా
గునె? ప్రియకాంతలెప్పుడును ♦ గూరిమినుందురె? భృత్యశిష్యులా
జ్ఞను జవదాటకే నడుపఁ ♦ జాలుదురే?" యని గౌరవక్రమం
బునఁ గుశలంబు నారయును ♦ బూరుషవర్యుఁ డతండు భూవరా.౩౫౧ 102

ఆ. మమ్ముఁ గాంచి యడుగుఁ ♦ జుమ్ము "మీశిష్యులు
మీరు పనుప నరిగి ♦ మీకు హితము
లైనపనులఁ దీర్చి ♦ యనవరతము గొల్చు
చున్నవారె చదువు♦చుందురె" యని. ౩౫౨ 103

*చ. మనుజవిభూత్తమా! పురుష♦నుండనుఁడా రఘురాముఁ డెప్పుడున్
ధనికుఁడు బీదవాఁడు ద్విజ♦శ్రేష్ఠుఁ డంఘ్రిజుఁ డన్నభేదముల్
మనమున నెంచకే యెడల ♦ మానవపంక్తుల కేరికేని యొ
ప్పని యిడుమంతకీడొదవ ♦ వారలకంటెను దుఃఖితుండగున్. ౩౫౩ 104

తే. ఎవరికేఁ బుత్రజననాదు♦లెల్ల యుత్స
వములు గలిగినఁ బుత్రోత్స♦వముల కలరు
తండ్రిపోలిక నెంతో మో♦దంబునొందు
సత్యవాదిమహాత్తర♦చాపధారి. ౩౫౪ 105

---

* వ్యసనేషుమనుష్యాణాం భృశం భవతి దుఃఖితః-అనిమూలము. గోవిందరాజవ్యాఖ్య నను
సరించి యిది వ్రాయఁబడినదని తెలియఁదగు.

సీ. విజితేంద్రియుండును ♦ వృద్ధసంసేవియు స్మితపూర్వముగ మాట♦చెప్పు మేటి
సర్వభంగుల ధర్మ♦సరణి నుపాసించి కష్టంబు లెన్నియేఁ ♦ గాని రాఁగ
దానిని విడువక ♦ తానుండఁజాలును శ్రేయస్సు నొసఁగూర్చుఁ ♦ జెప్పఁడెట్టి
కలహవాక్యములఁ ♦ గాని జల్పంబులఁ గాని యట్టివి యింపు ♦ గావు, వాద

తే. ముల నొనర్పంగ సమయంబు ♦ గలిగెనేని
నుత్తరోత్తరయుక్తుల ♦ నొగి సురేజ్య
కరణిఁ బలుకును; సొగసైన♦కనుబొమలును
నలర నాయతతామ్రాక్షుఁ♦డై చెలంగు. ౪౩ 106

తే. శౌర్యవీర్యపరాక్రమ♦శాలియైన
విష్ణువే మర్త్యతం బొంది ♦ వెలసెనో యన
రాముఁడెంతయు, లోకాభి♦రాముఁ డగుచుఁ
జెలఁగుచున్నాఁడు దశరథ♦క్షితిపమౌళి. ౪౩౻ 107

చ. మనుజుల రక్షణార్థమగు ♦ మానితధర్మమెఱుంగుఁ జక్కఁగాఁ
గను విజితేంద్రియత్వము జ♦గంబుల మూఁటిని నేల శక్తుఁడై
తనరు నొకండె; యెంతయని ♦ ధాత్రిని దీనిని గాచు కార్యమా
తనికి; సమర్థయుం గృపయుఁ ♦ దత్తననూనఫలంబు లిచ్చుచున్. ౪౪ 108

ఆ. సార్థకములుగాక ♦ యవి చన వొక్కప్పు, డైనఁగాని; మఱియు ♦ న్యాయరీతిఁ
జంపఁ దగినవారిఁ ♦ జంపి యెఱిగున, వధ్యజనులఁ గోప♦వశతఁ గనఁడు. ౪౪౻

క. కోరినదంతయు నొసఁగును, భూరమణా, యెవనియందుఁ♦బొందునో మోదం;
బారాముఁ డతని కెల్లరుఁ, గోరంగాఁ దగినయట్టి ♦ గుణము లలవడెన్. ౪౫

క. శాంతప్రధానములునై, యెంతయుఁ బ్రీతిదములౌన♦వెల్లజనుల క
త్యంతగ్రీష్మంబున రవి,కాంతులచేఁ బోలె సుగుణ♦గణమున వెలుఁగున్. ౪౬

క. ఏతాదృక్సుగుణగణో,పేతుని దిక్పాలకాభు ♦ వీర్యాధికు వి
ఖ్యాతుని రాముని ప్రభువుగ, భూతరుణి చెలంగి కోరె ♦ భూపాలమణీ. ౪౭

క. మనుజేశ నీయదృష్టం,బున మా శ్రేయస్సుకొఱకుఁ ♦ బుట్టెను నీకున్
దనయునకు వలయుగుణములఁ, గననౌ మారీచుఁడైన ♦ కాశ్యపుకరణిన్. ౪౮

సీ. సురలు దానవులు రాక్ష♦సులును గంధర్వులు సర్పమ్ము లితరదే♦శముల జనులుఁ
బౌరులంతఃపుర♦వాసంబు సేసెడివారుఁ, దక్కినచోట్ల ♦ వఱలువార
లీపురంబుననున్న ♦ యెల్లరు మనదేశముననున్నయందఱు ♦ ననఘశీలుఁ
డైనరామునకు బ♦లారోగ్యముల నాయువును సమకూడనౌ ♦ ననుచు వేఁడు

తే. చుందు రింకను వార్ధక♦మొందినట్టి
స్త్రీలుఁ బ్రాయముతో మించు ♦ చిగురుఁబోఁడు

లిష్టదులగు దైవంబుల♦కెల్ల రాము
యశమునుం గోరి మ్రొక్కుదు ♦ రహరహంబు. ౩౨ 114

క. వారలు ముదమునఁ గోరెడి, శ్రీరామునిఁ బట్టభద్రుఁ ♦ జేయు మహాత్మా
భూరమణా! నీకరుణా, సారమునన్ వేగిరంబ ♦ సఫలంబగుతన్. ౩౩ 115

చ. కలువలరీతి నల్లనయి ♦ గాత్రము మీఱఁగ శత్రుహంతయై
వెలసెడు నీకుమారు రఘు♦వీరుని రాముని యౌవరాజ్యసం
స్థలలితరూపుఁ బ్రీతిమెయిఁ ♦ జూతుము, భూవరమౌళి, నీవు కో
ర్కులఁదమిఁ దీర్చువాఁడవిదె ♦ కోరిక లోకహితంబుఁ గూర్పఁగన్. ౩౪ 116

చ. ధరణి జనించి నిర్జరవి♦తానవిభుండగు విష్ణుమూర్తికిన్
సరియయి, గొప్పబుద్ధియు, నె♦సంగఁగ నొప్పు భవత్కుమారునిన్
గరమనురాగమొప్పఁ ద్వర♦గా యువరాజుగఁ జేయవయ్య, మా
కరయ హితంబుగాఁ దగుట ♦ నయ్యభిషేకముఁ జేయఁగాఁదగున్. ౩౫ 117

రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

పట్టాభిషేకమునకు వలయువస్తువులం గూర్చుట.

క. సరసిజముకుళాకృతులం, బరఁగెడు నంజలులు మీఱఁ ♦ బ్రజలును ధాత్రీ
శ్వరులును జేయు నమస్కృతు, లరహిన్ గ్రహియించి వార♦లంగాంచితమిన్.

క. హితమును బ్రియముచుగా నా,క్షితిపతి దశరథుఁడు వల్కె ♦ జ్యేష్ఠుండగు నా
సుతునిం బ్రియయువరాజుగ, హితకరుఁ గోరితిరి ప్రీతి♦యెంతయుఁ దనరెన్.

తే. ఔర! నాభాగ్యమనమాన ♦ మాఁగద యని
సభ్యులా బ్రాహ్మణులవారి ♦ సరసవచన
ములనె యలరించి యాబ్రాహ్మ♦ణులు వినంగ
వామదేవు వసిష్ఠము♦హామునీంద్రు. 3 120

చ. [1]కనుగొని చైత్రమాస మిది ♦ కమ్రసుఖాకరమై సమస్తపు
ష్పనికర శోభితాటవిగ ♦ భాసిలి మంగళవాద్యసంతతిం
బొనరుచ నర్హమై మిగులఁ ♦ బుణ్యదమై తగియున్నదిందు రా
ముని ఘనయౌవరాజ్యమునఁ ♦ బూన్పఁగ నర్హము మీర లిత్తఱిన్. ౪ 121

క. వలసినయట్టి పదార్థం,బుల సమకూర్పుఁడని పలికి ♦ భూపతి విరమిం
ప లలిన్ జనఘోషమ్ములు, నెలసెన్ నిర్భయములగుచు ♦ వింతగ నంతన్. ౫

1 చైత్రశ్శ్రీమానయంమాసః పుణ్యః పుష్పితకాననః-అనిమూ. దీనివిశేషార్థము లిందు సంక్షి
ప్తములు.

క. జనఘోషము మెల్లఁగ శాంతిని బొందిన దశరథుండు ♦ నెమ్మి వసిష్ఠున్
మునిచంద్రు వామదేవునిఁ, గని యిట్లనిపల్కె వేడ్క ♦ గదలుకొనంగన్. ౫౪

క. మునివర్యులార! శ్రీరాముని యభిషేకార్థకర్మ♦ముల నెవ్వానిన్
బొనరుపఁ దగునో వానికి, ననువౌ పరికరము లేవొ ♦ యావిధమెల్లన్. ౬౪

తే. ఆనతియంగవలయు నా♦కనిన రాజు
పల్కు లాలించి బ్రాహ్మణ♦వర్యుఁడౌ వ
సిష్ఠుఁ డిట్లనిపల్కె నా♦క్షితిపు ద్వార
నిలిచినట్టి సుమంత్రము♦ఖ్యులను గాంచి. ౭ 125

సీ. అవనీశుకార్యంబు ♦ లాచరింప నియుక్తు లౌట వారలు రాజు ♦ నాజ్ఞ గీతి
మోఁగంగఁ దగునని ♦ నిలిచి యుండిరిగాన వారల కనియె బం♦గారులోను
గాఁగలవానిని ♦ గన్నరత్నంబుల వ్రీహిముద్గాదుల ♦ వివులములగు [ను
నుపహారములఁ బూజ ♦ కొప్పెడు వస్తువులను శ్వేతమాల్యంబు♦లను మఱియు

తే. లాజలను వేఱువేఱుగ ♦ లలితమధువు, నెయ్యి *నోక్కింతయుదికిన♦నిర్మలనవ
వస్త్రములు స్యందనమ్ము దివ్యాస్త్రములెస, యాయుధంబులఁ జతురంగ♦యైన సేన.

ఆ. మంచిలక్షణములు ♦ మించెడు నేనుఁగుఁ, జామరాకృతులు నె♦సంగు వీవ
నలను శ్వేతవర్ణ♦ములు; ధ్వజంబును, సితచ్ఛత్ర మతిరుచిప్ర♦శస్తతరము. ౧౦

చ. అనలుని రీతిగా మఱియు ♦ నట్టిహిరణ్మయకుంభముల్ శతం
బును; నవహేమశృంగములఁ ♦ బొల్పగు నెద్దును; వ్యాఘ్రచర్మమున్
దనయుఖిలాంగముల్ గలుగు ♦ దాని; మహీపతి యగ్నిమందిరం
బునఁ దగఁ జేర్పఁ డిన్నియును ♦ బూర్వగిరిన్ రవిచేరునంతలోన్ ౧౧౪ 128

చ. పరిమళగంధపుష్పముఖ ♦ భవ్యసువస్తువులన్ మఱివ్వికా
ర్యరతిని బొందునట్టి సదు♦ముంబునఁ గోరఁగనౌనొ వానినిన్
వరుసఁగఁ గూర్చఁడీ నృపుని♦భాసురసౌధమహాంగణంబులన్
సురుచిరగంధపుష్పముల ♦ శోభిలఁ జేయుఁడు ద్వారపంక్తులన్. ౧౨౪ 129

క. నగరద్వారంబుల నుంచిగంధము జిల్కరించి ♦ చెచ్చెఱ సుమహా
రగణములం గట్టింపుఁడు, సొగసగువాసనలు గల్గి ♦ సూడుక్కలవిందై. ౧౩ 130

క. తనరారు ధూపముల నెల్లను వేయం బనుపుఁడాద్యు♦లన్ భూసురులన్
ఘనులన్ లక్షలుగా వచ్చిననైనన్ భక్తిఁబూజ ♦ చేయింపఁదగున్. ౧౪

సీ. మఱియు వారలకెల్ల♦మనసులు తృప్తియౌ కరణిఁగా స్వాదుతఁ♦గ్రాలి,మిగుల
నందమై తగినట్టి ♦ యన్నంబు దధిపయస్సంస్కృతంబుగఁ జేసి ♦ సరసములగు

---

* అహానానిచవాసాంసి-అని. మూ. ఈషన్నఙ్క్లాంతం వసంశ్వేతం సదశం యన్న్యధారితం, అహతం తద్విజానీయాత్ దైవే పిత్ర్యేచ కర్మణీత్యుక్త జలప్రక్షాళనాదిసంయుక్తాని. అను వ్యాఖ్యకిది తెనుఁగు.

వ్యంజనంబులఁ గూర్చి ♦ వైళంబ యొల్లియే పెట్టింపుఁడీనెయ్యి ♦ పెరుగు,లాజ
లధికదక్షిణలను ♦ హర్షంబుఁ బొందంగ నిండు రేపు విభాక♦రుండు తూర్పు

తే. శైలయోగంబుఁ గాంచిన ♦ స్వస్తివాచ
నము జరగుఁ, గాన బ్రాహ్మణో♦త్తములఁ బిలువ
నంపుఁ డవ్వారికిందగు ♦ నాసనముల
నర్హతమములఁ గూర్పుఁడీ ♦ యతిరయమున. ౧౬ 132

క. టెక్కెంబులఁ గట్టింపుఁడీ, యొక్కొక్కగృహంబునందు ♦ నొగి జనములచేఁ
గ్రిక్కిరిసిన రాజ్మార్గం, బొక్కమొగిం దడుపఁబనుపుఁ ♦ డురుజలధారన్. ౧౬౫

క. మనుజపుసాధాంతఃకక్ష్యను [1]భూమీత్రిదశులెల్ల ♦ నభిషేకము చే
యను బూనియుండు రటుగా,వున రెండవకక్ష్యయందుఁ ♦ బొలుపగురీతిన్.

తే. నటులు గాయకులును వార♦నారులును ద
గంగఁ గై చేసికొని వచ్చి ♦ కాచియుండ
వలయు; నన్నముఁ బిండివం♦టలను బెట్టు
వారి దక్షిణలిచ్చెదు♦వారి మఱియు. ౧౭౫ 135

సీ. పూలహారములీయఁ ♦ బూనినవారిని వేఱువేఱుగఁ బంపి ♦ వివిధదేవ
తాలయంబులయందు ♦ నాలుగుత్రోవలు కలియు తావులయందు♦లలితరాజ
మార్గమందలి వృక్ష♦మండలమ్ముల కడ నిలిపి, వచ్చెదు బ్రాహ్మ♦ణులకు నితర
జాతులవారికిఁ ♦ బ్రీతిదక్షిణలిచ్చి యన్నముమొదలగు♦నట్టి భక్ష్య

ఆ. వస్తువుల నొసంగు ♦ భంగిఁ జేయఁగదగు
నిడుద ఖడ్గములను ♦ నడుమునందుఁ
గట్టి సుప్రయత్న♦కలితులై, ధౌతాంబ
రములఁ దాల్చి భటులు ♦ తుముల మడప. ౧౮౫ 136

క. రాముని యభిషేకోత్సవ, మామోదము మీఱ జరగు♦నట్టి దశరథ
క్ష్మారమణాలేశు గృహావర, సీమలఁ జొరవలయు నట్లు ♦ చేయుఁడు మీరల్.

చ. అని దృఢనిశ్చయంబు గల♦యట్టి వసిష్ఠుఁడు వామదేవుఁడో
య్యనఁ దమయాశయంబులకు ♦ నాదృతిఁ బొందఁగఁబల్కి యందుఁ దా
మును నొనరింపఁగాఁ దగిన ♦ భూరిశుభావహకృత్యరాశి నె
ల్లను సచివాళికిం దెలియు♦లాగునఁ జెప్పి యనంతరంబునన్. ౨౦౫ 138

క. మిగిలిన కార్యంబుల నా,జగతీశున కెఱుకపఱచి ♦ చయ్యనఁ జేయం
దగినట్టివాని నొనరిచి, జగతీశునిచెంత కరిగి ♦ సంతసమొప్పన్. ౨౧ 139

---

[1] భూమీత్రిదశులు - భూమీశబ్ద మీకారాంతముకలదు. కృదికారాద క్తినః ఇతిఙీష్. అని శబ్దకల్పద్రుమము.

తే. చేయఁదగువాని నెల్లను ♦ జేసినార
మనుచు మనమునఁ బొంగెడు ♦ హర్షమునను
గలుగు రోమాంచములతోడఁ ♦ బలికె మీాయ
నుమతి చొప్పున నైనద♦నుచు వచింప. ౨౧౪ 140

చ. మునివరులాడు పల్కులను ♦ మోదమునన్ విని యాసుమంత్రునిం
గనుగొని సంతసంబున వి♦కాసముఁ బొందిన మేనుతోడ ని
ట్లనియె సుశిక్షితాత్ముఁడగు♦నట్టి మనోహరరూపు రాముఁడో
డ్కొని త్వరితంబ రమ్మిటకుఁ ♦ గోరిక పుట్టెడుఁ బుత్త్రుఁ జూడఁగన్. ౨౨౪ 141

క. అన నట్లే యని మంత్రియు, జనపతి యనుమతిని బోయి ♦ స్యందనమున రా
ముని రథికవరున్ దోడ్కొని, చనుదెంచెను రాజుకడకు ♦ సరభసమొప్పన్.

సీ. సచివుండు రాముని ♦ సదనంబునకు నేగ నాసభలోనున్న♦యట్టి తూర్పు
దేశవిభుల్ యామ్య♦దిజ్నరపతులు పశ్చిమదేశవిభు లుత్త♦రమున నున్న
దేశపతుల్ మ్లేచ్ఛ♦దేశవిభుల్ మఱి వనపర్వతస్థలు♦లను వసించు
నాటవికులు నంద ♦ అమరులు దేవేంద్రుఁ గొలిచెడురీతి న♦క్కనలయపతి

తే. దశరథునిఁ గొల్చి రంతఁ ద్రి♦దశులనడును
వఱలుచున్నట్టి వాసవు♦భంగి వారి
యంతరమ్మున వెలయుచు♦న్నట్టి నృపుఁడు
మేడపై నుండి యరదంబు ♦ జాడఁ గనియె. ౨౬౪ 143

క. తరువాత స్యందనమ్మున, నరుదెంచెడు రామచంద్రు ♦ నాత్మజుఁ గాంచెన్
వరరూపవేషముల సుం,దరుఁడౌ గంధర్వపతికిఁ ♦ దా సముఁ డగుచున్. ౨౭

చ. తనరుచు రామచంద్రుఁడును ♦ ధాత్రిఁ బ్రసిద్ధిని గన్నపౌరుషం
బునఁ దగి దీర్ఘబాహువుల ♦ భూషితుఁడై సుమమార్దవంబునం
దనరియు గాఢసత్వమునఁ ♦ దద్దయుఁ జూడఁగనొప్పి, గర్వియు
క్తిని దగు హస్తిపోలె నతి♦ధీరతఁ గాంచు గతుల్ చెలంగఁగన్. ౨౮౪ 145

చ. హిమకరు బింబమో యనఁగ ♦ నెంతయుఁ గాంతిని బెంపుమీఱుచు
న్నమొగముతోడ నొప్పుచు న♦నారతముం గనినన్ మఱెంత చి
త్రముగఁ గనుంగొనం దగు వి♦ధంబునఁ గ్రాలుచు, రామచంద్రుఁ డొ
ప్పు మహితరూపసద్గుణ వి♦భూతులదాతృతఁ జెలువ్వమీఱుచున్. ౨౯ 146

తే. పూరుషులఁగూడ మోహిత♦బుద్ధులైన
వారిగాఁ జేసి దృష్టుల ♦ వారి మనసు
లను హరించి చెలంగెను; ♦ జనుల ఘర్మ
తప్తులను సేదదేర్చు న♦బ్దంబు భంగి. ౩౦ 147

క. జనులకుఁ జల్లందనమును, నయము గల్గించువాని ♦ నారాముని స్యం

దనముపయి వచ్చువానిని, గని తృప్తిం గాంచఁడయ్యె ♦ ధ్మావిభుఁ డంతన్.
క. అరదంబునుండి రాముని, గరదండ మొసంగి దించి ♦ గాదిలితండ్రిన్
బరమాదృతిని గనంబో,వురాము వెనువెంట మంత్రి♦పోయె వినతుఁడై. ౩౦౹
సీ. కైలాసశిఖరంబు♦కరణి శ్వేతాభమై పరఁగు రాజౌసధంబు ♦ పైకినెక్కి
సూతునితోఁ బోయి ♦ చేతులు ముకుళించి తండ్రిచెంతకుఁ జొచ్చి ♦ తగినరీతిఁ
బ్రాంజలియై, రాముఁ ♦ డాత్మనామము వర్మశబ్దాంతముగఁ జెప్పి ♦ చరణములకు
వందన మొనరించె ♦ వసుమతీశుఁడు తన కంజలిఁ బూని సా♦ష్టాంగవంద
ఆ. నమ్ము చేసి ప్రక్క♦న న్నిలుచున్నట్టి, ప్రియకుమారుఁ గాంచి ♦ ప్రీతినతని
యంజలిని గ్రహించి ♦ యతివేగ చేరంగఁ, దిగిచి కౌఁగిలించి ♦ దృప్తిమీఱ.
క. హారితరం బున్నతము మ,హారజత*మణీఖచితము ♦ నతిరుచిరము నౌ
భారంజిత దివ్యాసన, మారాముని గొసఁగె నాతఁ♦డటఁ గూర్చుండెన్. ౩౨౹
క. కనకాసనమున నొప్పుచుఁ, దనకాంతుల మేరుపర్వ♦తము రవియుదయం
బునఁ బొంది వెలయఁజేసెడు, ననువున స్వప్రభను దాని ♦ నట నలరించెన్.
క. శారద నిశ నమలగ్రహ, తారాన్వితమా నభంబు ♦ తారానాథుం
డేరీతిన్ వెలయించునొ, యారీతిన్ సభను దాని ♦ నతఁడలరించెన్. ౩౬౹
తే. తానలంకృతుఁ డగుచు న♦ద్దమున స్వీయ
బింబమును గాంచి ముదమందు ♦ విధమునఁ దన
ప్రియతనూజుని గని వృద్ధ♦విభుఁడు మదిని
నురు ముదమ్మందెఁ దనవలె ♦ నుండు ననుచు. ౩౭౹ 154
చ. అరయఁగ బుత్రవంతులగు♦నట్టి మనుష్యులలోన నెక్కుడై
పరఁగు మహీధవుం డతఁడు ♦ బాలక! రామ! యటంచు సుస్మితం
బు రమణఁ గ్రాలఁ బిల్చి సుర♦పూగవిభుండగు వజ్రితో మునీ
శ్వరుఁడగు కాశ్యపుండు మును ♦ వల్కినరీతి వచించె నివ్విధిన్. ౩౮౹ 155
క. రామా నాకనురూపిణి, యా మానిని పెద్దభార్య ♦ యలరుఁగదా యా
రామామణియందు నిన్, నామాడ్కిం జెలఁగువాని ♦ నాభాగ్యవిధిన్. ౩౯
క. కనినాఁడ నీవు సుగుణా, ళిని శ్రేష్ఠుఁడవైతి మఱి ల♦లితమతివి తనూ
జనికరమునఁ బ్రియుఁడవు నీ,వు నిజగుణావళిని బ్రజల♦భూరిముదంబున్. ౩౯౹
క. కనఁజేసితి; మేమెల్లను, మనసుల రంజిలితి మింక ♦ ధ్మాభారము పూ
ననగు సమయంబువచ్చెను, గనుకన్ యువరాజ్యపదముఁ ♦ గైకొనవలయున్.
తే. పుష్యనక్షత్రమును గూడు ♦ పుణ్యదివస
మందునన్ యౌవరాజ్యంబు ♦ నొందు; మీవు

* మణీశబ్దము గలదు. శబ్దకల్పద్రుమమునం దిట్లున్నది. మణీ. ఈ. స్త్రీ. కృదికారాద క్తినః
ఇతిఙీష్. జీష్.

నైజముగ వినయగుణంబు♦నం దసరుదు
వింకనుఁ గుణవంతుఁడ ♦ వెన్నిచూడ. ౪౧ 159

సీ. సరసగుణావళిఁ ♦ బరగుదు పటుకాన నుపదేశమొనరింప ♦ నొకటియుఁ గలు
గదుగాని స్నేహంబు♦గలుగుట నీకొక్క హితము చెప్పెద విను♦మెలమిఁబుత్ర
యింకను వినయంబు ♦ నేపొంది యెప్పుడు నింద్రియాళిజయించి♦యే చరింపు
కామగుణంబునఁ♦గలుగుస్త్రీద్యూతమ్ములను వేఁటయును, బాన♦మునుద్యజింపు
తే. పరుషవాగ్దండనాదులఁ ♦ బ్రబలములగు
వ్యసనములఁ గ్రోధజమ్ముల ♦ వెనఁ ద్యజింపు
మీవు సామాన్యులయినట్టి ♦ సేవకులకుఁ
గానరాక పరోక్షము♦గా వసించి. ౪౩ 160

ఆ. మంత్రిముఖ్యులైన ♦ మానితాధికృతుల
మూలముననె యాజ్ఞఁ ♦ బోలనొసఁగి
పనుల నెల్లఁ జేయఁ♦బనుపుము సచివాదు
లకును గాన నొచుఁ ♦ బ్రకటమైత్రి. ౪౩౧ 161
క. కలిసియె వర్తింపుచు నీ, వలసిన కార్యములఁ దగిన♦భంగిం జేయం
గలయట్లు చేయుచుఁ బ్రర్తిలు మెల్లగు మానసముందు♦రీతి మెలఁగుమా. ౪౩౪
తే. ప్రజలు నధికారులును బర♦స్పరము ప్రీతి
గలిగి యుండెడురీతిని ♦ మెలఁగవలయుఁ
గాన నారీతి నూల్కొని ♦ గడుఁ జనసత్క్రి
యను మెలంగుము గాదిలి♦తనయ! నీవు. ౪౩౫ 163

చ. పలువిధధాన్యరాసులను ♦ బాగుగఁ గొట్టులు, నాయుధాలయం
బుల వివిధాయుధావళులఁ ♦ బ్రోగుగఁ గూరిచి దానిచేఁ బ్రజా
వళికి ముదంబుఁ గూర్చుచును ♦ వారనురక్తులుగా నెసంగ ని
య్యల నెవఁడేలువానిఁ గని ♦ యెంతయు సంతస మొందుచుందు రు
ర్వీలసుధఁగన్న దేవతల♦భంగిని మిత్రులు గాన నీవొగిన్. ౪౩౬ 164
ఆ. మనసు నిగ్రహించి ♦ మానుగ నటుచేయు
మనియె; రామునకుఁ బ్రి♦యంబుఁ గూర్చు
సఖులు దానిని విని ♦ సరగఁ గౌసల్యను
గానఁ బోయి యచట ♦ కార్యరీతి, ౪౩౭ 165
క. తెలిపిరి యానారీమణి, యెలమిని బుట్టించువార్త ♦ నెఱిఁగించిన వా
రల కొసఁగె హేమరత్నంబుల గోవుల సంతసంబు ♦ పొంగుచు నుండన్.
క. జనకున కంతట రాముఁడు, వినయంబున మ్రొక్కి జనులు ♦ వేడుకఁబూజల్
తనకు నొసర్పఁగ స్యందనము నెక్కి తనదివ్యసౌధ♦మునకుం జనియెన్. ౪౩౯

చ. పురజను లవ్విధిం బలుకు ♦ భూవిభువాక్కుల నాలకించి ని
ర్భరహృదయేచ్ఛలం గనిన♦భంగిని మోదమునొందుచున్ నరే
శ్వరవరునొద్ద నాజ్ఞఁగొని ♦ సత్వర మాత్మగృహాళిఁ జేరి ని
ర్జరులను బూజఁ దన్విరి ప్ర♦శస్తముగా నభిషేక మాటకున్. ౪౯ 168

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

దశరథుఁడు రాము నభిషేకమునకుఁ బ్రోత్సాహపఱచుట.

క. పౌరులు చనినంతన యా,భూరమణుఁడు మరల మంత్రి♦పుంగవ యుతుఁడై
కోరికమెయి యోజించెఁ గు,మారున కభిషేకరూప ♦ మహము నొనర్పన్. ౧

తే. కార్యనిశ్చయకుశలుండు♦గాన నృపతి
యెల్లియే పుష్యనక్షత్ర ♦ మేగుదెంచుఁ
గాన రాజీవతామ్రాక్షు♦సూను రేపు
యౌవరాజ్యంబునం బూన్ప♦నగును జుండి. ౨ 170

క. అని నిశ్చయించి మంత్రులు, చన నంతఃపురముఁ జొచ్చి ♦ సచివు సుమంత్రుం
డను సూతుఁ గాంచి శ్రీరా,ముని మరలం దోడి తేరఁ ♦ బొమ్మా యిటకున్. 3

మహాస్రగ్ధర. అని యాజ్ఞాపింప సూతుం♦డధిపుని దగువా♦క్యంబు మన్నించి శ్రీరా
మునిఁ దోడ్తేరంగ వేగం♦బునఁ జనె మరలన్ ♦ బూన్కిఁ దత్సౌధరాజం
బున కంతన్ ద్వారదేశం♦బునఁ గల సుభటుల్ ♦ వోయి యవ్వార్త చెప్పం
గనె సూతుం డేలవచ్చెం ♦ గడువడి మరలం ♦ గారణం బేమియుండున్. ౪

చ. అని యనుమానమొంది మది ♦ నప్పుడ సూతునిఁ బిల్వఁబంచి యా
తనిఁగని రాముఁ డిట్లనియె ♦ దాఁపక చెప్పుమ యంతయున్ జవం
బున మరలన్ ద్వదాగమన♦మున్ దగ సూత యటన్న రామునిం
గని వచియించె రాజు నినుఁ ♦ గాంచఁ దలంచినవాఁడు రాఘవా. ౕ౫ 173

క. అనిపలికి సూతుఁ డవనీ,శుని వాక్యము వింటి వీవు ♦ శుభగుణధామా
చనుటకుఁగానీ మఱి డే,సిని జేయుటకైనఁగాని ♦ నీవె పతివి సూ. ౬ 174

క. అని యిటు కర్తృత్వంబును, దనపై నిడి యతఁడు పలుక ♦ దాని న్విని చ
య్యనఁ బోయె మరల రాజుం, గనుటకు రాముండు పిదపఁ ♦ గావలివారల్. ౭

క. లోపలికిం జని రాముఁడు, భూపాలక వచ్చి ద్వార♦భూమి నిలిచె నా
వే పిలువనంపెఁ దనయుని,త్మాపతి ప్రియవార్తఁ దెలుపు♦కాంక్షఁ బోలయుఁగన్.

క. సిరులలర నొప్పు రాముం, డురుభక్తిం దనదు తండ్రి ♦ యున్నగృహము స
త్వరగతిని జొచ్చుచునె యా,ధరణీశున కెరఁగి సుంత♦దవ్వున మఱియున్. ౧౦

క. కరయుగము మోడ్చి వినయము, కరంబు వెలయుంగఁ దండ్రిఁ ♦ గాంచెను బ్రీతిన్
ధరణీశుఁడు తనచేరువ, కరుడెంచి నమస్కరించు ♦ నాత్మజు నపుడే. ౧౦౪

ఆ. ఎత్తి కౌఁగిలించి ♦ యెంతయు సుచిరమా,పీఠ మొసఁగి మరలఁ ♦ బ్రియకుమారు
తోడఁ బలికె వేడ్క ♦ తో నాయనా! నేను, బ్రదికినాఁడఁ బెక్కు ♦ వత్సరములు.

క. జరనొందితి భోగంబుల, వరుసగ నేననుభవించి ♦ వాంఛానుగతిన్
బరితుష్టి నొందితిని న,ధ్వరశతముల శాస్త్రసరణి ♦ దప్పకయుండన్. ౧౧౪

క. నిరతాన్నదానముల ని,ర్భరతృప్తిని బొందఁజేయు ♦ బహుదక్షిణలన్
ధరణీసురు లలరఁగ ని,ర్జరులాదృతిఁ జూపుచుండ ♦ సాగించితిఁ జూ. ౧౨ 181

చ. తనయుఁడ వీవు గల్గితివి ♦ ధాత్రిసమానము లేనివాఁడ విం
కను బహుభంగి దానములఁ ♦ గాంక్షలరీతిని జేసినాఁడ వి
ద్యను గ్రహియించినాఁడను సు♦ఖావలి నిష్టమురీతి శాస్త్రనిం
దను గనకుండఁ బొందితిని ♦ ధాత్రిఁ గొఱంతయె లేదు నాకికన్. ౧౩౪ 182

సీ. క్రతుకరణంబునఁ ♦ గ్రతుభుజులఋణంబు నధ్యయన మొనర్చి ♦ నందుచేత
మునులఋణంబును ♦ నినుఁ గన్నకారణంబునఁ బితరులఋణ ♦ మును బహూప
యుక్తదానంబుల ♦ నొనరించినందున బ్రాహ్మణులఋణంబుఁ ♦ బాసె; నింక
భూరిసుఖంబులఁ ♦ బొందితిఁ గావునఁ దనువునకగు ఋణ ♦ మును దగంగఁ

తే. బాసె నన్నియు నెఱవేఱెఁ ♦ బట్టభద్రుఁ
గాఁగ నినుఁ జేయుటొక్కటి ♦ గాక తక్కు
కార్యములఁ జేయుటేమియుఁ ♦ గానరాదు
కాన నేనేమిచెప్పిన ♦ దానినీవు. ౧౫ 183

క. నాకొఱకుఁ గానె చేయుదు, గాక కుమారా! ప్రజాని♦కాయము నిన్నున్
క్ష్మాకాంతునిగాఁ గోరెడి, నాకారణమునను నిన్ను ♦ నభిషేకింతున్. ౧౬ 184

క. నిను యువరాజును జేయం,గ నున్నవాఁడన్ మఱొక్క ♦ కారణమును గ
ల్గినయది యిప్పుడు స్వప్నం,బునఁ దోఁచుచు నున్నవశుభ ♦ ములగు శకునముల్.

సీ. భయదంబులైన యు♦త్పాతముల్ గనుపించుచున్నవి దివమున ♦ నుండి యంబు
దములేని నిర్ఘాత♦తతులతో నిర్గతజ్వాలలతోడ ను♦ల్కాళి గొప్ప
చప్పుడుతోఁ బడ♦సాగె నాజన్మనక్షత్రమును క్రూరతరులైన ♦ యినకుజులును
రాహువునెడి యీ♦గ్రహములు మూఁడాక్రమించియున్నవియని ♦ యెంచి దైవ

తే. విదులు వచియించెదరు రామ ♦ వినుము యిట్టి
యపశకునములుగల్గిన ♦ నధిపుని మృతి
కల్గుఁ బ్రాయికముగ; నట్లు ♦ కాకయున్న
నెద్దియో గొప్పయాపద ♦ యేనికలుగు. ౧౭ 186

మ. వినుమా ప్రాణులబుద్ధి చంచలము నా♦వృత్తాంత మిట్లుండుఁగా
వున నిన్నిప్పుడు యౌవరాజ్యపదవిం ♦ బూన్పంగ నాబుద్ధి యొ
ప్పెను నాకుంగలయూహ యిద్ది, తనయా ♦ భేదం బిటం బొందకుం
డనె ముందే యభిషేకసంపదను, బూ♦నంగాఁ దగుౘ నీవోగిౘ. ౨౦ 187

ఆ. పుష్యపూర్వమగుచుఁ ♦ బొలుచు పునర్వసు
వందునేఁడు వెలయుఁ ♦ జందురుండు
మనము నిశ్చయించు♦కొనిన పుష్యర్క్షయో
గమ్ము రేపటంచు ♦ గణకు లనిరి. ౨౧ 188

సీ. కావునఁ బుష్యన♦క్షత్రంబునం దభిషిక్తుండ వగుము నా♦చిత్తమె ననుఁ
ద్వరపెట్టునట్లున్న♦దరయఁ బరంతపా! యౌవరాజ్యంబున♦యందు రేపు
నిన్నభిషేకింతు ♦ నేను గావున నియతాత్ముండవై యిపు♦డాదిగాఁగ
దర్భసెజ్జఁ బరుండి ♦ దారతో నీరాత్రి యంతయు నుపవాస ♦ మాశ్రయించి
తే. యుండవలయును శ్రేయస్సు ♦ నొసఁగు నిట్టి
గొప్పకార్యంబులకు నెన్నఁ ♦ దప్పకుండఁ
బలువిధములను విఘ్నముల్.♦ గలుగుఁగాన
నీదుసఖు లప్రమత్తులై ♦ నేఁడు నిన్ను. ౨౪ 189

క. నలువంకల నుండుచును స,కలవిధములఁ గాచుచుంద్రు ♦ గాక కుమారా
పలుకొక్కటి విను భరతుం, డలరుచు దేశాంతరమున ♦ కరిగెంగాదే. ౨౪

తే. ఈపురికి వాఁడు రాకుండు♦నెంతవఱకు, నంతదనుకనె యభిషేక♦మాచరింపఁ
దగినకాలము నీకని ♦ తలఁచువాఁడ, నిపుడు తోఁచెడి నామది ♦ నిట్లు రామ!.

*చ. అని మును తాను కేకయధ♦రాధిపుకూఁతును బెండ్లియాడ నెం
చినతఱి రాజ్యమానృపతి ♦ జిష్ణున కొలిగ నిచ్చి కైకనుం
గొనియెను భార్యఁగాఁగఁ దన♦కోరిక పెంపున నట్టిమాట నె
మ్మనమునఁ దోఁప నిట్టు లను♦మానము నొందుచు నాడి వెండియుౘ. ౨౫

చ. తనయున కేమితోఁచునొకొ ♦ తండ్రియె యిట్లనుశేటికంచు దా
నిని వెసఁ గప్పిపుచ్చఁదగు ♦ నేననిపల్కెను రామచంద్ర నీ
యనుఁగుసహోదరుండు భర♦తాహ్వయుఁ డెంతయు సజ్జనాళి మ
న్ననఁగను వృత్తమందునె మ♦నంబును నిల్పుచు నాచరించెడిౘ. ౨౫ 193

క. తనకంటెఁ బెద్దయగు ని,న్ననవరతము ననుసరించు ♦ నతిశయకరుణౘ
గనువాఁడు నిర్జితేంద్రియుఁ, డనఁబడఁదగు ధర్మమతియు ♦ నగును గుమారా!

---

* ఈపద్యమందలివృత్తాంత మిటఁ జెప్పఁబడకున్నను గోవిందరాజులవ్యాఖ్య ననుసరించి వ్రాయఁబడినది. ఈవిషయ మీ కాండమున నూటయేడవసర్గమున మూఁడవశ్లోకమున "పురాభ్రాతః పితాన స్స మాతరం తే సముద్వహౘ." అనుదానిచేఁ జెప్పఁబడినదని గ్రహింపఁదగు.

క. ఐనఁ బ్రామాణ్యముగా, మానవులమనంబు నొక్క♦మార్గము గనకే
నానాభంగులఁ జపలము, గా నుండునటంచు నమ్మ♦కము నాకెపుడున్. ౨౬౪

సీ. ధర్మమ్మునందె ని♦త్యమ్ముఁ బ్రవర్తించు సజ్జనవర్యుల ♦ స్వాంతమెన్నఁ
గాఁ బరస్పరముప♦కారము చేయుట దానినే తలపోయుఁ♦గాని భేద
మేమాత్రమె నొంద ♦ దీవును రఘువంశజనితుండవౌట దీ♦నినెఱుంగుదు వ
టంచు రేపటిదగు ♦ నభిషేకమునుగూర్చి యనుపదించి నరేంద్రుఁ♦డతనికింక

తే. నింటికిం జనుమని యాన♦తీయ రాముఁ
డతనికభివందనముచేసి ♦ యాత్మసదన
మునకుఁ జని సౌధమునుజొచ్చి ♦ తనజనకుఁడు
చేయఁదలఁచిన పట్టాభి♦షేకగీతి. ౨౮౫ 196

క. తనతల్లికి తెలియఁజేయఁ, జనుమని తత్క్షణము కదలి ♦ జననీసౌధం
బున కేగె నంత నట న,వ్వనితామణియున్ దుకూల♦వస్త్రములితక్షయ. ౨౯ 197

ఆ. దైవగృహమునందు ♦ ధ్యానంబున నభీష్ట, దైవమును వరించి ♦ తద్గతాత్మ
యగుచు మౌనమూని ♦ యాత్మజునకు సిరి,గలుగఁ బ్రార్థనంబు♦సలుపుచుండె.

తే. రాముఁడు రాకమున్నె యువ♦రాజుగ నాతనిఁ జేయువార్త నెం
తో ముదమొప్పుచుండ విని ♦ తొయ్యలిమిన్న సుమిత్ర యప్పుడే
యామహితోత్సవంబు గనఁగ ♦ నచ్చటి కొయ్యనవచ్చె లక్ష్మణుం
డామెయువచ్చెఁ జేరి యుల ♦ నంపినవచ్చును భూమిపుత్రియున్. ౩౧ 199

సీ. అపుడు కౌసల్యపు♦త్త్రయందుఁ దనపుత్త్రుయౌవరాజ్యాభిషే♦కాఖ్యమహము
జరగునంచని విని ♦ జానకియు సుమిత్రయును లక్ష్మణుండును ♦ దను గొలువఁగఁ
బూనిక్రఁ బ్రాణాయాను♦పూర్వకంబుగ భక్తిఁ బురుషసూక్తో క్తునిఁ♦బురుషశబ్ద
వాచ్యనారాయణు♦పనసధ్యానించుచుఁగనునమ్ములనుమూసి♦కొనియుండె

తే. నట్లు శుభనియమంబున ♦ నలరు తల్లి
యొద్దకుంబోయి శ్రీరాముఁ ♦ డుర్విమీను
సోఁకఁ బ్రణమిల్లి యామె క♦న్గొని మోద
మును గలుగఁజేయుచుంబల్కె ♦ జనని వినుము. ౩౪ 200

క. జనకుండు ప్రజారక్షణ, ఘనకృత్యమునందు మోఁగఁ♦గాఁ దగునని నా
కనుమతినిడె నాతనియాజ్ఞను రేపభిషేకమహము ♦ జరగఁగలదు సూ. ౩౫

క. జనకుని పుత్త్రియు నుపవా,సనియతి నీరాత్రిఁ బూనఁ♦జను నాతోడన్
జనకుఁడె ఋత్విగుపాధ్యా,యనికరయుతుండై వచించె♦నమ్మా! నాతోన్. ౩౬

1* ప్రాణాయామేనపురుషం-అనిమా. పురుషశబ్దమునకు గోవిందరాజవ్యాఖ్య ననుసరించి
యీయర్థము వ్రాయఁబడినది

తే. జనని! రేపటి యభిషేక♦మునకుఁ జేయఁ
దగిన మంగళకార్యబృం♦దంబు నాకు
జానకికిని జేయింపు మీ♦సమయమందె
యనినఁ గౌసల్య చిరకాల♦మాత్మలోన. ౧౮ 203

క. కోరుచునుండిన యీశుభ,సారసమాచారమును ని♦జశ్రుతిహితమున్
దా రయమున వినినంతనె, యారామునిఁ జూచి యనియె ♦ హర్షాశ్రువులన్.

క. తీయనిపలుకులు తగ నో,నాయన! రామా! ధరిత్రి ♦ నాదీవన, దీ
ర్ఘాయుష్యమలర బ్రదుకుము, నీయరితతి యడఁగుఁగాక ♦ నిను సిరిఁబొందున్.

క. ఈరాజ్యలక్ష్మితోఁ దన,రారుచు నాబంధువులను ♦ నలరించి సుమి
త్రారమణిబంధుజనులన్, గారవమున సంతసిల్లఁ♦గాఁ జేయుమికన్. 206

క. తనయా! శుభనక్షత్రం,బున నాకుదయించినాడ♦వుగదా నీవే
మనియెంతు నాప్రమోదం,బును, వినయాద్యమలసుగుణ♦ముల నీతండ్రిన్.

క. అలరించినాఁడ; విష్ణ్వా,కులలిత వంశీయరాజ♦కూటాగ్ర్యముగా
నలరెడు రాజ్యేందిరను,జ్జ్వలగతినినుఁ బొందఁగలదు♦సరగునఁ దనయా!. ౨౦½

తే. కాననేఁ బుండరీకాక్షుఁ ♦ గనకచేలు, నాదినారాయణునిఁగూర్చి ♦ యాచరించి
నట్టి యుపవాససాధువ్ర♦తాదులందు, నోర్చినట్టి శ్రమంబిపు♦డొందె ఫలము.

క. ఔరా! యని సంతసమున, నారామామణి వచింప ♦ నంత రఘుకులో
ద్ధారుఁడు చేతులుమొగిడిచి, చేరువనున్నట్టి సుగుణ♦సిద్ధుని ననుజున్. 210

క. వినయాన్వితు లక్ష్మణునిం, గని మోమున సుస్మితంబు ♦ గ్రాలఁగ ననుజా
ననుఁగూడి యీధరాస్థల,మును నీవును నేలుమికఁ బ్రమోదముమీఱన్. ౨౧½

క. తగుదువు రెండవప్రాణం,బుగ నాకున్ నీవుగానఁ ♦ బొందెదుగాదే
జగతీరమ యిఁక నిష్టం,బగు భోగనికాయమొందు ♦ మా సౌమిత్రీ. ౨౩½

ఆ. రాజ్యఫలములైన ♦ రత్నాభరణముఖ,ములను ననుభవింపు ♦ మెలమి నీకుఁ
గానె నాదురాజ్య♦కమలాలయను జీవి,తమును గోరువాఁడఁ ♦ దథ్యమిద్ది. ౨౨

క. అని తల్లుల కభివాదన,మొనరిచి తనభార్యనంప ♦ నూల్కొనుఁడని వా
రినివేఁడి సీతఁగూడియె, చనియెను రాముండు స్వీయ♦సౌధంబునకున్. ౨౫

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

వసిష్ఠుఁడు రాము నుపవాసముండుమని చెప్పుట.

తే. రేపు కానున్న యభిషేక♦రీతికిఁ దగి,నట్టి యుపవాసమాది కా♦ర్యములఁ జేయ
నాజ్ఞనిడి రామునకునంత♦నవనిపతి వ,సిష్ఠునిఁ బురోహితునిఁబిల్చి♦చెప్పెనిట్లు.

క. సిరియును రాజ్యముఁ గీర్తియు, దొరకొనఁగాకుత్స్థు సువ్ర♦తుని భూమిసుతన్
బరమమునీంద్రా! మీరిపు, డరుగుం డుపవాస మునుపుఁ♦డని పలుకుటయున్.

క. శ్రుతివిద్వరిష్ఠుం డామునిపతి వల్లే యనుచుఁ బలికి ♦ వసుధేశుని స
మ్మతినొంది రామునగరికి, నతిశయమోదమునఁ బోన ♦ నపుడు వ్వతుండై. 3

తే. మంత్రకోవిదుఁడౌట న♦మ్మౌనిరాముఁ
డర్థగతి నుపవాసంబు ♦ నాచరించు
నట్లు సేయంగఁబూని బ్రా♦హ్మణులకర్థ
ముగనె తురగాళిఁ బూన్చిన ♦ దగురథంబు. ౮ 218

సీ. ఎలమి నారోహించి నెక్కి♦యేగె నృశత్రస్తుఁ డొకరిఁబంపక తానె♦యుత్సవమునఁ
దెల్లని మేఘము♦ల్లుల్లసిల్లెడుకాంతి నలరారు రాముని ♦ హర్మ్యమునకుఁ
బోయి కక్ష్యాత్రయం♦బును రథమెక్కియే దాఁటిన నమ్ముని♦తెల్లజూండు
మానసీయుఁడు రాఁగఁ♦దాను గనుంగొని రాముఁడంతట నత్వ♦రముగ నతనిఁ

తే. బూజలం దృప్తినొందింపఁ ♦ బూని సంభ్ర
మంబున గృహంబునుండియే ♦ మౌని కెదురు
గాఁగ వేగను చని ముని♦కాంతుఁ డున్న
యరదమును జేరి యాతని♦కలరు భక్తి. ౯ 219

క. కరము నొసంగి వసిష్ఠుని, నరదము దిగునట్లు చేసె ♦ నమ్మౌనియు నా
నరమును విసయముఁ జూపునఁ, బరఁగెడు శ్రీరాముఁగాంచి ♦ పరమప్రీతిన్.

తే. ప్రియమునకుఁ దగువాఁడని ♦ విశదరీతి, త్వేనువానల్లునెల్లఁ బ్ర♦శ్నించి సుప్ర
సన్నునింజేసి పలికె నీ♦జనకునకును, గలిగె నీయొడ నత్కృప ♦ గానసీవు. ౧

క. పూనుదువు యౌవరాజ్యము, జానకితోఁ గూడి గాను♦చంద్రా! యుపవా
సానూనవ్రతమును నీ, వూనుము నీగంద్రిజి దశర♦థోర్వీపతియున్. ౧ 222

క. ప్రాతఃకాలమ్మున నె య,య్యాలికి నహులుష్యుండొసంగి ♦ నట్టిలె తగ నీ
కే తాను యౌవరాజ్యముఁ, బ్రీతిగ నీఁదాఁచె నుజన♦వినుతము గాఁగన్. ౯

సీ. అభిషేకమగు రేపె♦యనిమౌని యారాము నియతవ్రతునిభూత♦నయనుమంత్ర
యుక్తంబుగా నంత ♦ నుపవాసముండఁగఁ జేసె రాజగురుండు ♦ శ్రీరఘుకుల
వర్యుచేఁ బూజలఁ ♦ బడసి యథావిధిఁ బయనమ్ము వెంబడి ♦ వచ్చుచున్న
యాకుమారుని నిల్చు♦నట్లొడంబఱచి స్వీయని కేతనమ్మున ♦ కరిగె నచట

తే. రాముఁడెంతయుఁ బ్రియులయి ♦ రంజిలునటు
పల్కు మిత్రులతోఁగూడ ♦ వైభవమునఁ
గూరుచుండి యవ్వారలఁ ♦ గోర్కిదీఱ
నన్నివిధముల సంతృప్తి ♦ నలవరించి. ౧౩ 224

క. సెలవంది మిత్రసంతతి, వలనన్ సౌధంబుఁ జేరెఁ ♦ బ్రమదలు నరులుం
గలకలమాటల నెంతయు, నలరారుటఁ జూడ సౌధ ♦ మాతరుణమునన్. ౧౩½

తే. మత్తపతగావృతంబయి ♦ మానితముగఁ
బూచియున్నట్టి తామరల్ ♦ పొదలుచుండ
నింపుసొంపారుకొలను నా ♦ నెంతయు నుతి
పాత్రమై యలరారె న ♦ బ్భంగి నచట. ౧౪ 226

క. మునిపతి వసిష్ఠుఁ డారా,ముని సుందరదివ్యసౌధ ♦ మును వెల్వడి త్రో
వను గాంచెను జనసంవృత,మునుగాఁ జూపట్టుదాని ♦ మోదముపొదలన్. ౧౫

క. రామాభిషేకమును దమ, రామోదమునం గనంగ ♦ నౌనను త్వరతో
నామెయి గుంపులుగుంపులు, గా మలసినప్రజలతోడఁ ♦ గడునిబిడమ్మై. ౧౫½

సీ. అప్పురమునఁ గల్గు ♦ నట్టి ఘంటాపథములు గ్రిక్కిఱిసియుండె ♦ బలుపురు జను
లందందుఁ గెరటమ్ము ♦ లట్లు పైపయివచ్చి యొరసికొనుటచేత ♦ నురుముడమున
ఘంటాపథంబులఁ ♦ గల్గిన యాధ్వని సాగరభూరిని ♦ స్వనముఁ బోలి
యుండె; నయోధ్యయం ♦ దొప్పుమార్గమ్ములజనులూడ్చి జలమును ♦ జల్లి; యురఁటి

తే. స్తంభములఁ బోకమ్రాఁకులఁ ♦ జాలుతప్ప
కుండఁగాఁ గట్టి యింటింట ♦ నొగి ధ్వజంబు
లెత్తిరందున్న వనితలు ♦ నెల్లబాల
వృద్ధులును మొదలగుజను ♦ లేచిన తమి. ౧౮½ 229

క. ఎపుడభిషేకోత్సవమగు, నెప్పుడతులు మోదమంద ♦ నింపుగఁ గననౌ
నెపుడో సూర్యోదయమని, యపరిమితోత్సాహ మలర ♦ నందుండి రొగిన్.

ఆ. అప్పురంబునందు ♦ నగు నభిషేకోత్స,వంబు జనులకెల్లఁ ♦ బరమహర్ష
వర్ధనంబు మఱియు ♦ వరతరాలంకార, భూతమయ్యెఁ; జూడఁ ♦ బూని ప్రజలు.

సీ. ఆతురపడుచుండ ♦ రవ్వసిష్ఠుండిట్లు జనసంకులంబగు ♦ ఘనపథంబుఁ
గాంచుచు వేర్వేఱు ♦ గా జనవ్యూహంబు నొనరింపఁ బూనిన ♦ ట్లొప్పుగఁ జని
మెల్లమెల్లనఁ జెంత ♦ మేదినీశుని సౌధమును సితాభ్రమురీతి ♦ గనఁదగి సిత
పర్వతశిఖరంబు ♦ భాతిఁ జెలంగుచుఁ గన్పట్టుదానిని ♦ గడఁగి యెక్కి

తే. దేవగురుఁ డింద్రునింజేరఁ ♦ బోవునట్లు
తాను దశరథుకడకేగె ♦ మానిరాకఁ
గాంచి సింహాసనమునుండి ♦ క్ష్మాపతీంద్రుఁ
డప్పుడే లేచి యిట్లని ♦ యడిగె మునిని. ౨౨½ 232

క. తనయుని నుపవాసవ్రత,మును బూనఁగఁ జేసినారె ♦ మునివర, యన న
ట్లొనరించితిన నె, యర్ఘ్యా,సనముల నృపుతోడనున్న ♦ సభ్యులు వడిగన్. ౨౩½

క. నరవరుతోడనె లేచిరి, పురోహితునిం బూజసేయ ♦ భూపతి యంతన్
గురువరుని యాజ్ఞఁ గైకొని, పరిషత్తును వీడుకొలిపి ♦ ప్రాసాదంబున్. ౨౩౪

చ. [1]హరి, ధరణీధ్రకందరము ♦ నంతర మొందెడురీతిఁ జొచ్చి; నె
ల్లరమణు లగ్ర్యభూషణ వి♦లాసములం గనుపట్ట నింద్రమం
దిరమున కుద్దియౌ గృహము ♦ నెమ్మిని దారలతోఁ జెలంగు నం
బరమును జంద్రునట్లు ద్యుతి♦భాసురుఁడై ధరణీశుఁ డప్పుడున్. ౨౩ 235

ఐదవ సర్గము సంపూర్ణము.

౬. - వ సర్గము.

రామపట్టాభిషేక ప్రయత్నము.

సీ. తనపురోహితుఁ డిట్లు♦చనిన శ్రీరాముండు స్నాతుఁడై నిశ్చల♦స్వాంతుఁ డగుచు
విశాలాక్షి యైనట్టి ♦ జనకజతోడ [2]శ్రీరంగనాయకుని బ♦రాత్పరుని ను
పాసించె శాస్త్రోక్త♦పద్ధతి చొప్పున సతిఁ దాను హవిఃపాత్ర ♦ మధికభక్తి
శిరమున గ్రహియించి ♦ శిఖిముండుచుండంగ నందు దేవోత్తముఁ ♦ డైన విష్ణు

ఆ. దైవతంబుకొఱకుఁ ♦ బగ నేయితో హోమ
మాచరించె హోమ♦మందు మిగిలి
నట్టి యాహవిస్సు ♦ నాత్మప్రియంబుగాఁ
గొని భుజించి యిష్ట♦మును దలంచి. ౨౫ 236

క. శ్రీనారాయణమూర్తిని, మానుగ ధ్యానించి దర్భ♦మహిఁ బఱచుకొనెం
దానే యంతట సందున్, మానముతో నిశ్చలముగ ♦ సుదతి జానకితోన్. ౩౫

క. సిరి నెలయఁగఁ దనదగునుం, దిరమునఁ బూజకయి నిర్మితిం జేసిన శ్రీ
హరిదేవాలయమున భూ, వరతనయుఁడు పవ్వళించె ♦ భద్రాస్తీర్ణన్. ౮ 238

సీ. ఒకజామురాత్రియుం♦డుండఁగ మేల్కని తనయింట నెల్లెడఁ ♦ దగినయట్లు
గా నలంకారవి♦ధానంబు చేయించి సుఖకరంబుగఁ బల్కు ♦ సూతవంది
మాగధవాక్యము ♦ లాత్మనుతి వినుచునంతటఁ బూర్వసంధ్యాధి♦దైవమయిన
భాను నుపాసించి ♦ పరవిమయాయుష్యమును గాని మానసం♦బున జపించి

తే. త్రిపదగాయత్రి; లోకేశు ♦ దేవదేవు, శ్రీహరిని బ్రస్తుతించుచు ♦ శిరసు భూమి
సోఁక సంప్రణామంబు ♦ శుభకరంబుఁ, జేసినూరలను స్నానంబు♦ సేసియుతఁడు.

క. అగుడైన పట్టువస్త్రము, ధరియించి మహీసుపర్వ♦తతిచేతన్ మం
దిరమందు స్వస్తివాచన,ము రమణఁ జేయించె; విప్ర♦ముఖ్యులు శ్రద్ధన్. ౭

1 హరి=సింహము. అగ్ర్యము=శ్రేష్ఠము 2 సహపత్న్యా విశాలాక్ష్యా నారాయణ ముపాగమత్ -అనిమూ. ఇట గోవిందరాజవ్యాఖ్య గృహీతమని యెఱుంగవలయు.

తే. స్వస్తివాచనమంత్రముల్ ♦ చదువఁ, దన్ని
నదము గంభీరమధురమై ♦ యుదయమొంది
వాద్యఘోషంబులనుగూడి ♦ వరుసఁ జెలఁగి
యయ్యయోధ్యాపురంబెల్ల ♦ నావరించె. ౮ 241

క. పురమందలిజనబృందము, ధరణిజతో నుపవసించెఁ ♦ దా రాముఁడు నా
నరుదుగ విని ముదమందెను, దరువాతం బౌరులెల్లఁ ♦ దమిమీఱంగన్. ౯

క. రామాభిషేకవార్తను, దా నరుదుగ వినియె యుంటఁ ♦ దన్నిశగడువం
గా మోములు వికసిల్లన్, శ్రీమహితముగాఁ బురంబుఁ ♦ జేయఁ దలఁచుచున్.

క. సులలితపట్టణవీథుల, నలికించియుఁ దోరణముల ♦ నలరించి యనం
టులు గట్టించియుఁ జక్కఁగ, నలంకరించిరి గనంగ ♦ నందముగాఁగన్. ౧౦

సీ. *తెల్లమేఘంబుల ♦ తీరునఁ బర్వతశిఖరంబులట్టులు ♦ చెలువమీఱు
దేవాలయములందు ♦ దివ్యచతుష్పథములయందు రాజవీ♦థులను రచ్చ
మ్రాఁకులయందును♦నుఱి బురుజులయందుఁ బలువిధంబుల వస్తు♦వులుసమృద్ధి
గానున్నయట్టి యం♦గళ్లను, సంపత్తు లలరఁ గన్పడెడు గృ♦హస్థులవగు

తే. భవనముల నన్నిటన్ సభా♦భవనములను
నలుఁదెఱంగులఁ గన్పడు ♦ లలితవృక్ష
ములను భూమీశ్వరునిచిహ్న♦ములు గలిగిన
ధ్వజములెత్తిరి చిత్రప♦తాకలనొగి. ౧౩ 245

క. మనసునకుం గర్ణంబుల,కును సౌఖ్యము గలుగ నర్త♦కులు నటులును జ
క్కనిపాట పాడి రాడిరి, ఘనగానము చేసి రెల్ల♦గాయకులచటన్. ౧౪ 246

క. జను లాపాటల నాటల, విని కని పట్టాభిషేక♦విషయకథలనె
ల్లను జెప్పుకొనఁ దొడంగిరి, జనితోత్సాహముల నిండ్లఁ ♦ జత్వరములలోన్.

తే. ఉత్సవంబు సమీపింప ♦ నువిదలెల్ల
నిండ్లలోపల నిలుచుండి ♦ యెలమిఁ బల్కఁ
గాఁ దొడంగిరి గుంపులు♦గాఁ జెలఁగుచు
బాలకులు నాడుకొనుచును ♦ బల్కిరిట్లు. ౧౬ 248

చ. పురజనులెల్ల సంతసము ♦ పొంగఁగ రాముని యుత్సవంబునన్
ధరణివిభుండు పోయెడుప♦థంబులఁ బుష్పములెల్లఁ జల్లి సుం

---

* చతుష్పథేషు రథ్యాసు చైత్యేష్వట్టాలకేషు చ - అని మూ., ఇట చైత్యేషు అనుపదమునకు "బౌద్ధాలయేషు" అని గోవిందరాజు లర్థమును వ్రాసిరి. ఇట బౌద్ధశబ్దమునకు సిద్ధులని యర్థము చెప్పవలెనని కొందఱనుచున్నారు. బుద్ధమత మప్పటికిఁ గలదా యని శంకగలుగవచ్చు. పాషండులకు బౌద్ధశబ్ద ముపయోగింపఁబడు. ఇందు రచ్చమ్రాఁకులయందని తెనిఁగింపఁబడినదని తెలియ నగు.

దరముగఁ జూడజేసిరి ని♦తాంతసుఖావహగంధధూపని
ర్భరతరవాసనల్ వెలయ ♦ వైభవయుక్తము లయ్యె నవ్వియుఁన్. ౧౯ 249

సీ. పట్టాభిషిక్తుఁడై ♦ భాసిల్లి రాముండు కరినెక్కి వెడలెడు ♦ కాలమందు
నతనియలంకార♦మంతయుఁ గన్పడ నొకవేళ రాత్రియా♦నొకొ యటులగు
నేని యారాముని ♦ యెల్లభూషణములు గన్పడఁ దగియుండఁ♦గాన నెల్ల
రాజమార్గంబుల ♦ రంజిలు వృక్షంబులట్లు దీపముల స్తం♦భాళిఁ గట్టి

తే. రాపురంబున నున్నట్టి ♦ యఖిలజనులు, చక్కఁగా నగరంబును ♦ సంస్కరించి
యావత్రాజ్యాభిషేకపు♦హోమహంబు, నెదురుసూచుచునుండిరి♦పొదలు వేడ్క.

చ. జనులు గృహాంగణంబులను ♦ జాడుసభాస్థలులందు నిల్చి యీ
జనపతి సూర్యవంశమణి ♦ సాధుమనీషుఁడు తాను వృద్ధతం
గనుట నెఱింగి, రాజ్యమును ♦ గావఁగ రామునిఁ బట్టభద్రుఁ జే
యను దలపోసె దైవకృప♦నందితి మెల్లర మిప్పు డద్ధిరా. ౨౧ 251

సీ. రామచంద్రుం డింక ♦ రాజగు నాతండు సకలవస్తువులవౌ ♦ సాధ్వసాధు
గుణముల నెఱిఁగిన ♦ గురుబుద్ధి; యిట్టిఁడు ప్రభువు గావలెనని♦వాంఛనొందు
చుంటిమి మనమిప్పు ♦ డొదవె నాతండె పుణ్యంబున విభుఁడుగా;♦ నతనిమదిని
గర్వంబు పొడసూపఁ ♦ గారాదు విద్వాంసుఁ డస్మహానీయుఁ డ♦త్యమలధర్మ

తే. నిరతచిత్తుండు సోదర♦నిచయమందుఁ
గరుణ గలవాఁడు వారల ♦ కరణి మనల
నెయ్యమునఁ జూచు; దశరథుఁ ♦ డియ్యనఘునిఁ
బట్టభద్రునిఁగాఁ జేయ ♦ వాంఛనొందె. ౨౩ 252

చ. తనయుని రాజుఁజేసి తన♦ధర్మము వే నెఱవేర్పఁబూనె న
య్మనుజవిభుండు తన్మహము ♦ మానుఁగఁ జూతుమకాదె యిట్టి య
జ్జనపతి పాపదూరుఁడు ని♦జప్రియనందనుఁ జూచుచున్ సుఖం
బునఁ జిరకాల మాయుషముఁ ♦ బొంది యెసంగెడుఁగాక యిద్ధరన్. ౨౪ 253

క. అనుచుం బొగడిరి నానా, జనపదములనుండి రామ♦చంద్రుని యభిషే
కనిమిత్తోత్సవమగునని, వినివచ్చిన జనులు వినిరి ♦ పీరలపలుకుల్. ౨౫ 254

తే. జానపదులెల్ల రామును♦త్సవముఁ జూడ
నాయయోధ్యకుఁ జనుదెంచి ♦ రఖిలదిశల
నుండి; మఱినార లప్పురి ♦ నిండియుండి
రాత్మలం దుల్లసిల్లెడు ♦ నాదరమున. ౨౬ 255

చ. జనులరుదెంచువేళల వి♦శాలరవం బొకఁ డుద్భవిల్లి ప
ర్వనికరమందుఁ బెల్లెసఁగు ♦ రత్ననిధిధ్వనిపోలె మ్రోఁగె; నిం

ద్రునిభవనంబు తీరునఁ గ♦నుంగొన నొప్పుర మాయయోధ్య రా
ముని యభిషేకవైభవముఁ ♦ బోలఁ గనుంగొనవచ్చు వారిచేఁ. ౨౭౪ 256

ఆ. నిండియుండె జనులు ♦ నిఖిలమార్గంబులఁ, దిరుగుచుంట నపుడు ♦ తిమితిమింగి
లాది జంతువితతి ♦ నార్భటింప ధ్వనించు,నుదధివోలె వెలసి ♦ యుండె నంత.

ఆఱవ సర్గము సంపూర్ణము.

---

౭ - వ సర్గము.

—కైకకు మంథర దుర్బోధనము చేయుట.—

*చ. కల దొకదాసి కైకకది ♦ కాలము పుచ్చుచునుండు నామెతోఁ
గలసియె, జ్ఞాతిదాసి యగుఁ♦గాని వివాహపువేళ బంధువుల్
వెలయఁగ నిచ్చియుండి రెట ♦ వింతఁగఁ బుట్టెనో చెప్పరాదు త
త్కుల మెఱుఁగంగరాదు నృప♦కుంజర దారకుఁ బ్రీతిపాత్రమా. ౧ 258

క. తనయంతన శశివలె నొ,ప్పిన సౌధం బెక్కె నొకట ♦ వింతగఁ బురమె
ల్లను సిక్తరాజపథమై, తనరారి ప్రకీర్ణసుమవి♦తానంబగుచున్. ౧౪ 259

క. అలరుచు నుండఁగ సౌధం, బెలమి నధిష్ఠించి దాని♦నెల్లెడఁ గనియెన్
విలసిల్లు దివ్యకేతన,ములచే ధ్వజపంక్తిచే వి♦భూషిత మగుచున్. ౨౪ 260

చ. పురమది యమ్మహోత్సవముఁ ♦ బోల్పుగఁ జూడఁగవచ్చు సజ్జనో
త్కరములు స్వేచ్ఛఁగాఁ దిరుగఁ♦గాఁ దగినట్టులు చిన్నత్రోవలన్
వరుస రచింప నొప్పె; జన♦వారములుం దలయంటుస్నానమున్
బురపి యయోధ్య యంతటను ♦ సాంద్రముగాఁ దనరారె వెండియున్. 3 261

సీ. కానుకలర్పింపఁ♦గాఁ గుసుమంబుల హారముల్ భక్ష్యముల్ ♦ హస్తతతుల
ధరియించి బ్రాహ్మణో♦త్తము:లందుఁదిరుగుచు సంతోషపూర్వని♦స్వనములెల్లఁ
జేయఁగా, సున్నము ♦ పూయఁ దెల్లఁగ దేవతాలయములు గ్రాల♦నఖిలతూర్య
నాదముల్ వర్ధిల్ల ♦ మోదమ్మునన్ జను లందందు నిండుగ ♦ నలముకొనఁగ

తే. వేదపారాయణధ్వనుల్ ♦ విస్తరిల్ల
సంతసంబున నలరారు ♦ సామజములు
వాజివరములు చెలువార ♦ బలసియున్న
యట్టియాఁబోతు లందందు ♦ నార్భటింప. ౫ 262

క. కనుగొనఁగ నయ్యయోధ్యయుఁ, గనుపండువు చేయుచుండెఁ♦గడుసంతోషం

---

* జ్ఞాతిదాసీ యతోజాతా కైకేయ్యాస్తు సహోషితా" అనిమూ. యతోజాతా ఎచ్చటనో పుట్టినదనుటచే దానిపుట్టుక యేరికిం దెలియదు. దాని దేవతలే పంపిరనునర్థ మిట సూచితమని యొఱుంగునది. ఈయర్థము ఒకదాసి యనుమాటయం దిమిడియున్నది.

బుసఁ బుసఁ లెత్తుచుండఁగ, జనులెల్లప ధ్వజములె త్తఁ◆సాగిరి వేడ్కన్. ౨౬౩ 263

క. మిద్దెలఁ బురవరంబది, త్రాళ్ళఁగ మంథరయు నేడ్కఁ◆గాంచి నగరము
శ్శ్రేలోకగా శృంగారముగాం, దేలెడునని తలఁచుచుండెఁ◆ చేటునకు నేర్. ౬౪

ఉ. తెల్లనిచీర నెంతయును◆దేహమునిండ ధరించి ప్రీతి ను
త్ఫుల్లనృగబ్జముల్ పూలఁ◆బాంకముగా నొకనాటనుండ శ్రీ
వల్లభుఁడైన రాఘవుని◆ధన్యగృహంబున దాసియైన యా
పల్లవపాణి: మంథరయుఁ◆బాయక దానినిగాంచి దాపున. ౬౫ 265

క. ధనతృష్ణఁ గనెడు రాముని, జననియు సంతసమృద్ధి◆జనులెల్ల పృథ్వం
బు నొసంగుచున్నదా యేమి! నితాంతోత్సాహము జనులు◆గాంచిన నేడ్కన్. ౬౬

క. తెగుచు నున్నారేమో, తగునె మిమ్మునన్న ప్రశ్న◆తెల్లముగా ని
చ్చురతిం బొంకకయున్నం, దెగుచు నే యుత్సాహము◆తెలుపుము నాకున్. ౬౭

క. నాను చేతుం దేమి మా, తల్లి దాసత్వమునం తసంబు◆నన్నుఁగఁ జేయుం [నన్.
గను బూననా? నడిగెను, యని యడిగిన నమ్ము గాంధి మ◆నట్లె మునము

ఆ. అనుమానించుచు◆యూదాసికిం జెప్పె, గానిద్దనఁ జెప్పె◆రాఘవునకుఁ
గలుగనున్న పట్టె◆శ్రీరామ కీర్తిని, జనుల మది యుత్సవముగ నిట్లు. ౬౮

మ. తగునే పుష్యమునందు దేవ మునుని◆ధాత్రీశుఁడే యోనరా
జ్యనవామ్యయుస్తనిఁ జేయుఁబూనఁగనె యు◆త్సాహంబునన్ రామునిన్
గనుదానున్న ప్రతికోపఁ బ్రాపగిహింతున్◆గాడం బుదం బల్ల ని
ష్ఠగనన్ క్రోధితనందు దాసి పలికెన్◆నిట్లు రాజంబునన్. ౬౯ 270

క. గూనిది యయ్యును మంథర, తానప్పుడె నెంతపగ్గె◆తదుబు బాఁగా
మానితసౌధము దిగ నై, శ్వాసవనమునప్ప◆నెగ్గొంగయున్నై. ౭౦ 271

తే. పాపనస్కని యూట న◆ప్పనెడి సెజ్జ
మీను జేరిచి యున్న యా◆వ్యగవిశాల
నయనయును క కైకయు◆న్న యాచోటికి
నరిగి యుట్టులు పల్కె భ◆యంకరముగ. ౭౧ 272

క. ఓ కా! మూఢమనీషా, యాకరమేఁ బనిందరేమ◆యుఁగే తేలెన్నా
నీకాలకథయుంబు రాఁగ, దాకరించిన దుఃఖసమున◆నాం బులుముకొనుమ. ౭౨

క. ఈవిధ మోటుఁగవ యేమో, కావే ప్రియురాలు నీవు◆కాంతుని నతివా!
భూవిభుని మున్నసంగన, వావిధము గట్టికిత◆సుందరవు సుమా. ౭౪ 274

---

* రామమాత ప్రసంగ సేన్న—అని మూ. కౌసల్యయుండగా మూలములో మంథర కౌసల్య యని
పేరుచెప్పక రామమాత యున్నదని వ్యాఖ్యలబట్టి రాముని జనని యని చెప్పబడినదని
తెలియుచున్నది.

ఆ. భర్తనన్నుఁ బ్రీతి♦పాత్రగాఁ దలపోయుఁ, గాన నేనె భాగ్య♦కలిత ననుచుఁ
బొగడుకొనుదు వీవు ♦ పోయె నీసౌభాగ్య, మెండలం బ్రవాహ ♦ మింకురీతి.

క. అని యాగూనిది పాపం,బును గాంచు స్వభావమున నె ♦ పోలుచు రోషం
బునఁ బరుషంబుగఁ బల్కిన, విని మిగుల విషాదమంది ♦ వే యిటు పలికెన్.

తే. మంథరా! యేమి యిద్ది, క్షేమంబెగాదె
నాకు, నీమోము విన్నఁద♦నంబు గనుట
చూడ నేదియొ దుఃఖంబు ♦ గూడె నీక
టంచుఁ దలఁచెదఁ దెలుపుమా ♦ యవ్విధంబు. ౧౭ 277

చ. అనియిటు కైక యెంతొ మధు♦రాక్షరముల్ దగ మాటలాడఁగా
విని యిదియేమి యీవనిత ♦ విన్నదికాదొకొ రామువార్తయం
చును మదినెంచి యాగ్రహముఁ ♦ జూపుచు మాటలనేర్పు చాలఁగ
ల్గినయదికాన నిట్లనియెఁ ♦ గేకయరాజతనూజఁ గాంచుచున్. ౧౮ 278

సీ. కైకేయికి హితంబె ♦ కాంక్షించునదిగాన నభిషేకమును విన్న♦యంతనే వి
షాద మధికమాట♦చేఁ దాను సిరి జ్ఞాతివశమాటఁ దెల్పి య♦వ్వనితకెంతొ
దుఃఖమ్ముఁ గల్గింపఁ ♦ దొడరి యామెకుఁ గలతనయవాత్సల్యంబు♦ఘనతరంబు
వేఱుపఱచి మది ♦ వేగ విరోధంబుఁ గల్గింపఁగా నెంచెఁ ♦ గాన దేవి

ఆ. నిను నశింపఁజేయు ♦ ననువగు యత్నంబు, జరగుచున్నదద్ది ♦ సాగకుండఁ
బ్రతిక్రుతిని నొనర్ప ♦ రానియట్టిది యయ్యె, వినుము తద్విధంబు ♦ విన్నవింతు.

క. నీనాథుండగు దశరథ,భూనాథుఁడు యావరాజ్య♦మున శ్రీరాముం
బూని యభిషేకమొనరుపఁ, గా నున్నాఁడెల్లి వింటెఁ ♦ గా యవ్వార్తన్. ౨౦

క. సిరి రామునకుం దక్కెన్, ధరణీశుని కరుణ ననెడు ♦ తలఁపున దుఃఖం
బురుతరరాజ్యము తప్పెన్, భరతునకను శోకమును మ♦నంబునఁ గలుగన్.

క. పెనుభీతి మునిఁగి యిపుడే, ననలునిచేఁ గాల్పఁబడిన♦యట్లు బడలి నీ
కనయంబు మేలుఁగోరుచుఁ, జనుదెంచితి నిటకు మసలఁ ♦ జనునే నాకున్. ౨౧

*ఉ. ఏలొకొ నాకు నార్తి జని♦యించిన నీకును దుఃఖమందువే
యోలలితాంగి! నీదుమది ♦ నొయ్యన దుఃఖము నుంతకల్గ నా
తాళఁగరాని దుఃఖమతి♦దారుణరీతి జనించు నద్రియుం
బోలె సుదాత్మయందనుచు ♦ బుద్ధిఁ దలంపుము కేకయాత్మజా. ౨౧౪ 283

క. నీకుం బెంపుసెలంగిన, నాకున్ వృద్ధియె యొసంగు ♦ నారీమణిరో
యాకరణి ననంశయమని, యోకొమ్మా తలఁపవమ్మ ♦ యొక్కటి వినుమా. ౨౨

* నను మమసుఃఖాదిహేతౌ సతి కుతస్తే దుఃఖప్రసక్తి రిత్యతఆహ-అనుదాని కిది తెనుఁగని యూహింపవలయు.

చ. నరపతివంశమందు జన♦నంబయి యస్మదిలేశపత్నులం
దరయఁగ నుత్తమాఖ్యఁగని ♦ దైనను భూపతిధర్మముల్ నిరం
తరమును గ్రారతం గనియె ♦ ధాత్రిఁ గనంబడుచుండునంచు నో
తరుణి యెఱుంగవేమి; పతి ♦ ధర్మవచస్కునిరీతిఁ దోఁచెడున్. ౨౩ 285

*సీ. అరసినచో నృపుఁ ♦ డతిరహస్యంబుగ విప్రియకారియై ♦ వెలయుఁజుమ్ము
రసనాగ్రమున నతి♦రమణీయముగఁ బల్కుఁ గార్యంబులందును♦గనినఁ గ్రూరుఁ
డతివరో పరిశుద్ధ♦మైన స్వభావంబు గలదానవాట నీ♦కాంతునకు
నమలినచిత్తుగా ♦ నరసెద వక్కటా! యతనిచే నంచిత♦నైతి వీవు

ఆ. నీదుచెంతఁ జేరి ♦ నీకు హితంబుగ, నిచ్చకములు పలుకు ♦ నేమియైన
నుపకృతులను జేయఁ ♦ డొక్కప్పుడైనను, బుజ్జగించుచుండుఁ ♦ బోలఁతి నిన్ను.

చ. వినుమిఁక నిష్ఫలోక్తులను ♦ వేఁడుచు నిన్నును బుజ్జగించుచుం
దనితొలిభార్య కిప్పుడు ము♦దంబును గూర్చుచు నర్థవంతమౌ
ఘనమగు గొప్పకార్యమును ♦ గాంతరఁ గూర్పఁగ నున్నవాఁడు నా
కనిన విధంబునం బలుకఁ♦గాఁ దగు; వంచన యొట్టు లన్నచోన్. ౨౪ 287

చ. భరతుని దుష్టబుద్ధి నర♦పాలుఁడు మాతులుతోడఁ బంపెఁ ద
త్పురికిని బంధుదర్శనముఁ ♦ బోలును జేయుటంచుఁ బల్కి యు
బ్భరతుఁడె కంటకుండగద ♦ పాఱఁగఁదోలెను వాని నీ మగం
డరసియు జేల! రేపె తన♦యాత్మజు సద్గుణుని రామచంద్రునిన్. ౨౫ 288

తే. విగతకంటకమై, పెను♦వృద్ధిగలిగి
యున్న యీరాజ్యమునకుఁ దా ♦ నెన్ని ప్రభువు
గా నొనర్పఁగ నున్నాఁడు ♦ చాన నీవు
భావ్యనర్థముల నెఱుంగు ♦ ప్రౌఢి గనవు. ౨౬. 289

చ. మగఁడని పేరుపెట్టుకొని ♦ మానిని నీకగునున్న శత్రునే
యగుఁగద నీదుభర్త; యొక♦యంగన భోగికి లో విషంబునుం
డుఁగద యటంచెఱుంగక య♦నూనహితంబును దానికే యొన
ర్పఁగఁ దలపోసి తల్లివలెఁ ♦ బాముఁ బోషం గదియించి ప్రేమ పెం
చ్చఁగఁ దగఁ బెంచుభంగి నతి♦సాధ్వివి గావున నీవు నాథునిన్. ౨౭ 290

క. అంతశ్శాత్రవుఁడని నీ, వింతయుఁ దలఁపకయె సుదికి ♦ హితముగఁ దొడపై
నెంతయుఁ దమి లాలించెద, వింతీ! యిఁకనైన విడువ♦వేనిసతండున్. ౨౮ 291

క. కాకోదరమును శాత్రవు, భీకరగతిఁ జంపకెలమి ♦ విడిచినచో న
శ్లోకరణిఁ జేయునో యటు, నీకొడుకును నిన్నుఁ జేసె ♦ నృపుఁ డిపుడబలా.

---

* ధర్మవాదీ శఠో భర్తా శ్లక్ష్ణవాదీచ దారుణః- అనిమూ ఇందలి విశేషణములు వ్యాఖ్యాతలు చెప్పినయర్థ మిందనువాదితముకాని స్వకల్పితముకాదని యెఱుంగఁదగు.

క. కలకాలము సుఖముగ మనఁ, గలదానవు తెలివిలేని ♦ కాంతవు గావే
ఖలబుద్ధి నీవుగండని, తెలియవుగా నీవు, దానిఁ ♦ దెల్పెద వినుమా. ౨౮౹

సీ. ఇంతకాలము నిన్ను ♦ నిచ్చకములతోడ బుజ్జగించుచు నగ్ర♦పుత్రుఁడైన
రాముని కెలమిమై ♦ రాజ్యము గట్టి నిన్నును నీదు సంబంధు♦లను గడంగి
పాడుచేసెను గదే ♦ పడఁతి నీ విపుడైనఁ దగినరీతిఁగ నీ హి♦తమును జూచు
కొనుము నేనెట్టుల♦ప్పనిఁ జేయఁజాలుదు ననఁబోకు నీ తెల్వి ♦ యద్భుతంబు

తే. దాని నుపయోగపఱచి పు♦త్రకుని నిన్ను
నన్నుఁ గాపాడుమా యింక ♦ నన్నుఁ జారు
వదన శయనించి యుండియె ♦ యది వచించు
నట్టిమాటల విని హర్ష ♦ మతిశయిల్ల. ౩౦౹ 294

ఉ. శారదచంద్రరేఖవలెఁ ♦ జాన చెలంగుచు లేచి నెమ్మదిన్
స్ఫారముదంబు విస్మయము ♦ సారెకుసారెకుఁ బొంగుచుండ నా
నారికి గూనిదానికి మ♦నంబునఁ గుందెడుదాని కిచ్చె నం
భోరుహనేత్ర యాభరణ♦మున్ బరితోషఫలంబుగా వెసన్. ౩౨ 295

తే. గూనిదానికి నిట్టులా ♦ కోమలాంగి
యాభరణమిచ్చి మరల న♦య్యతివఁ జూచి
మంథరా! నిర్భరమగు స♦మ్మదముఁ గూర్చు
నిట్టివార్తను దెల్పితి ♦ వీవు నాకు. ౩౩౹ 296

*చ. మనమున కింపుఁ బెంపఁదగు ♦ మాటను జెప్పిన నీకు నేమి యి
య్యను గలదాన; నీసవతి♦యాత్మజుపై నిటు ప్రీతి యేలొకో
యని యెద వేము రాఘవుని♦యందును నాసుతునందు భేదమున్
గనుఁగొనఁజాల నిద్దఱును ♦ గాదిలిపుత్రులె నాకుఁ గావునన్. ౩౪౹ 297

చ. పతి యిపు డగ్రపుత్రునకుఁ ♦ బట్టము గట్టఁగలండటంచు స
మ్మతి విను నాకు నెంతయును ♦ మానిని సంతస మంకురించె నీ
వతిశయమైన నా ప్రియము ♦ నందఁగఁజాలినదాన వాటచే
హితము ప్రియంబునై తగిన ♦ యిట్టి సువార్తను మించువార్తలన్. ౩౫

తే. వేఱొకటి చెప్పఁజాలవో ♦ వెలఁది రామ
చంద్రు నభిషేకవార్తయె ♦ సంతసంబుఁ

* ఏతస్మై ప్రియ మాఖ్యాతుః కింవా భూయః కరోమి తే, రామేవా భరతే వాహం విశేషం నోపలక్షయే-అని మూలము. దీనిచే సింతదనుకఁ గైకకు రామునం దసూయ యిసుమంతయు లేదని తేలును. దేవతలు మంథరయం దావేశించినకతన దానిమాటలు నిష్కపటురాలగు కైకకు రుచించిన వనునర్థము దీనినుండి తేలును. నీసవతి యాత్మజుపై నిటు ప్రీతియేలొకో యన్నది యవతారికకుఁ దెనుఁగుఁగాని స్వకల్పితము గాదు.

కలుగఁజేయును గాన న♦ప్పలుకు పల్కి
తింతకంటెను ప్రియ మింక ♦ నేమిగలదు. ౨౯౯ 299

తే. అట్టివార్తను జెప్పితి ♦ వబలకానఁ
గోరఁ దగినట్టిదుండినఁ ♦ గోరు మిత్తు
సంశయము లేదు నావిని ♦ చారునేత్రఁ
గైకఁ గనుఁగొని యోర్వక ♦ కడుఁ జవమున. ౩౦౦ 300

ఏడవ సర్గము సంపూర్ణము.

౮-వ సర్గము.

మంథర కైకను దుర్బోధము చేయుట.

క. తనకాము ప్రీతిమై నిచ్చినహారముఁ దీసివైచి ♦ చెప్పినహితముల్
వినవయ్యె ననెడి కోపంబును గిడగు నన్నదుఃఖ♦మును మదిఁ దోఁపన్. ౧

చ. తెలివి గొంకింతయోఁ గనవు ♦ తెల్లము దుఃఖమునొందు కాలమాం
దలమిని గాంచ దీవు తగు♦నే యిటు సంతసమంద నీకుఁ, దా
య్యలి తెలియంగఁజాలవు మ♦హా స్తరశోకమహార్ణవంబులో
నాలయఁగ నున్న నిన్నుఁ గన♦వో మది రేఁచుణ యేమి సేయుదున్. ౨ 302

సీ. సంతోషమును గన్న ♦ చందంబుఁ జూపుచున్ దుఃఖమ్ము పీడించెఁ♦దోయజాక్షి
సమయమియ్యది సంత♦సము నొందఁ జేయునే యిట్టి కాలమున నీ♦విట్టులుంట
నేమనితలఁతునే ♦ యిట్టినీ యున్మాదమును గన్ననామన♦మ్మున జనించె
నవ్వ నీదుర్బుద్ధి ♦ నను దుఃఖపూరంబునను ముంచె; సపత్నికిఁ ♦ దనయుఁడన్న

తే. శత్రుభేగిన ! తద్వృద్ధి ♦ శమనుపోల్కి
రాఁగ మతిమంతులగుచు ♦ [illegible]
సంతసము నొందు ? రాజ్యంబు ♦ సమముగఁ గొను
నన్నవలె నీదుతనయుండు ♦ యధికృతుండు. ౩ 303

క. కనుకన్ రామునకున్ భయ, మనుజాతుండైన నీప్రి♦యాత్మజునకున్
గనగు, భయమతనికె నా, తనయునకున్ లేదనకుము ♦ తగునే వినుమా. ౪

క. మనలం గనినంతనె భీతిని బొందెడు వ్యాఘ్రముఖ్య ♦ దృష్టమృగములే
కనఁజేయుభీతి మనలన్, గనుకం దద్విధము తలఁచి ♦ కడుఁ జింతిలుదున్. ౫

*క. అనుజులు లక్ష్మణశత్రుఘ్ననామకులు గలరు గాద ♦ నాతనయునకే
గననగు నాథ యమట్టులె, యనుజులకిద్దరకురాదో ♦ యనుదువయేమో. ౬

---

* ఈపద్యము వ్యాఖ్యలోని యావతారికఁబోలెగా వ్రాయఁబడినది. మూలము దీనికి లేదు. ఈ యర్థమును గోవిందరాజమహేశ్వరతీర్థు లిరువురును వ్రాసియున్నారు.

తే. గొప్ప విలుకాఁడు లక్ష్మణుఁ ♦ డెప్పుడన్ని
విధములను రామునే గొల్చి ♦ వెలయుచుండు
నట్లె శత్రుఘ్నుఁడును నీప్రి♦యాత్మజన్ము
నాశ్రయించిన వాఁ డట్టు♦లౌట నువిద. ౫౪ 307

క. వారిరువురివలనన్ గనఁ,గారాదు భయంబు నెట్టి♦కాలమునందున్
శ్రీరామునకున్; భరతున, కోరమణీ యింక విను మ♦ఱొక్క విధంబున్. ౬

క. జననక్రమంబుఁ గన భర,తుని జన్మమె యగ్రజునకుఁ ♦ దోఁచును దాఁపై
కనుకన్ రాజ్యప్రాప్తియు, ననుకూలము రామువెనుక ♦ నబ్భరతునకున్. ౬౪

మ. అనుజాతద్వయ మింకనుం గలుగదే ♦ యన్నన్ నిజంబే యనై
నను వారల్ గడుఁ బిన్నవారు ధరణీ♦నాథత్వమో దూరమై
తనరున్, గావున నీదుపుత్రునకె యో♦తల్లీ భయంబంటు రా
మునివంకన్; వినుమింక నొక్కవచనం♦బున్ నిశ్చలస్వాంతవై. ౭ 310

క. తనయంతనె శ్రీరాముఁడు, ఘనబుద్ధియుతుండు మఱియుఁ ♦ గడుఁ బ్రాజ్ఞుండై
కనఁదగును రాజనీతిని, గనిచేయును సమయమెఱిఁగి ♦ కార్యములెల్లన్. ౭౪

చ. మనభరతుండు రాముని స♦మానముగాఁ డల సద్గుణాళిఁ గా
వున భవదాత్మజన్ముఁ దల♦పోసిన యప్పుడు రామువంకనే
మనితర సాధ్యసాధ్వసమ♦దంటునొ యంచు వడంకుచుండు నో
వనితరొ యాభయంబడఁగు ♦ భంగియె ముందుగఁ జేయనొఁ గదా. ౮ 312

తే. వినుము కౌసల్యకొడుకు స♦ద్విజులచేత
నధికతరమైన యావరా♦జ్యంబునందుఁ
జెలఁగి పుష్యర్క్షమునందభి♦షిక్తుఁడగును
గానఁ గౌసల్య సౌభాగ్య♦మాను ఘనము. ౯ 313

సీ. యువరాజుగాఁ దన♦యుండు పొల్చుటచేత నతిశయసంతోష ♦ మంది రాము
తల్లి విఖ్యాతిని ♦ ధాత్రిఁ బెంపుగఁ గాంచి సవతులు లోనగు ♦ శత్రువితతి
నడఁచి చెలంగెడు ♦ నప్పుడామెను నీవు దాసిపోలికనె హ♦స్తములుమోడ్చి
సేవించెదవు సుమ్ము ♦ సేవనీ విబ్భంగిఁ జేయఁగ మేమెల్ల ♦ సేవచేయఁ
తే. దగినవారమె కౌసల్య♦కగుదు మిట్లె
త్వత్తనూజుఁడు రాముని ♦ దాసుఁడగును
[1]రాముఁ డభిషిక్తుఁ డగుడు, నా♦రామచంద్రు
నుత్తమస్త్రీలు ప్రమదంబు ♦ నొందువారు. ౧౧౪ 314

[2]చ. భరతుఁడు రాముదాసుఁడయి ♦ భాగ్యవిహీనుఁడుకాఁగ నీస్నుషల్

1 హృష్టాఃఖలు భవిష్యంతి రామస్య పరమాస్త్రియః - ఇచట రాముని కేకపత్నీత్వము విష యమై వ్యాఖ్యాతలు విపులముగఁ జర్చించిరి. సారాంశము "సీతాసఖ్యః" అని తేల్చిరి. 2 స్నుషల్- అన్నచోలనుగూడ నట్లేయని గ్రహింపవలయును.

నిరతము మోహమున్ విడిచి ♦ నిర్గతభాగ్యులుగా నుండుచుం
దురు; వినవన్న నాస్తికవి ♦ తో యుపహాససమంచొరంగిరే నానో
హాసముగ బుద్ధిచెప్పుచును ♦ హార్దమువంబును లేని సుంధరా. ౧౨॥ 315

చ. కనుఁగొని రాముసద్గుణ సి♦కాయము నెన్నఁగఁ జొచ్చి కైక యి
ట్లనియెను సుంధరా! వినుము ♦ యారఘువీరుఁడు ధర్మవేత్త చే
సినయుపకారముం దలఁచు♦చిత్తమునన్ దలపోయువాఁడు చ
క్కనిగుణశీలుఁడొంది యెనఁ♦గందగువాఁడును సత్యవాదియున్. ౧౩॥ 316

క. పరిశుద్ధుఁడు మతియున్ భూ,నగసుతకుం దొలికొడుకు కాన ♦ వారకయతఁడే
యారయఁగ యువరాజుగఁ దాఁ, బాగుట సిద్ధుండు సుమ్ము ♦ పల్కులిఁ కేలా.

తే. అతఁడు తమ్ముల భృత్యుల ♦ నలముదమునఁ
దంత్రి పోలికఁ బాలించుఁ ♦ దగునె యతఁడు
ధరణి దీర్ఘాయువై యుండఁ ♦ దగును గాన
రాముఁ డభిషేకవిషయా♦ర్థమును వినియు. ౧౫॥ 318

క. సంతసమును బడక రాగిలిఁ, గంతించెదవేల యుట్ట♦చేటొప్పగ నాగన్
నంతయుఁ గారణముం దెనె, యింతి యెందున్ యార్తి ♦ నేటికిఁ గనుదో.

మ. ధరణీశాగ్రసుతుండు, నన్నుతము♦ద్వాభ్యస్తియుంబొప్ప ని
ద్ధరఁ బాలించి మీఁద నాతసయుఁడో ♦ తద్వంశజా! పూనమున్
తనుసన్ దాతలుఁ దం(త్రు) తెలిస మహీ♦భాగంబు సిద్ధాని ని
ట్లరయన్ రాముఁ ఉత్సవంబగుట యు♦క్తంబిప్పు డెట్లంతమున్. ౧౬॥ 320

ఆ. ఉచితమాక యట్లె ♦ యుత్సవంబిది కాఁగ, నుల్లసింప ధరణి♦యుత్సవంబు
జరగునట్టి శుభము ♦ నగునగ గాఁగనెట్లు, లుండఁ బరితపించు♦దోసి యబల.

క. తనతల్లిగ నెంచు నెంతో, ఘనముగ రాముండు సేవఁ♦గావించును నా
తన గాఁగ రాముఁ డే నా,త యనికొంచున్ చుంపఁ♦దగు మాన్యునిగన్. ౧౮

చ. అనుజుల రాఘవుండు తన♦యట్లు తలంచును గాన రాముఁడు
ర్విని భరియించునే భరత♦వీసు నయ్యది వచ్చినట్లు యాఁ
గనుక శతాబ్దములవ్వాడు ♦ తన్మాతలు మిన్నుచ నెందినట్లు తే
యన విని క్రన కపల్కులకు ♦ నార్తనిబొంది మదిం దపించుచున్. ౧౯॥ 323

తే. వేఁడి నిట్టూర్పు నించి బుచ్చి ♦ వెస సచించి
దాసి కైకేయితో నన♦ర్థమున మేలు
గాఁ దలంచెదు, తెల్వియే ♦ గాదు గాదు
నీదుచిత్తంబునం గన ♦ నేర వకట!. ౨౦॥ 324

సీ. పెనుదుఃఖసాగరం♦బునయందు శోకవ్యసనవిస్తృతంబున ♦ మునుఁగుచుండి
యును నిన్నును దెలిసి♦కొనఁజాలకున్నావు రాఘవుండైనచో ♦ రాజువాని
వెనుకఁ దత్సూనుండె♦పృథివీశుఁడగుఁగాని భరతుండు రాజ్యంబుఁ♦బడయఁజాలఁ
డొగి రాజవంశంబు♦నుండి నీతనయుండు తొలఁగింపఁబడినయ♦ట్టులెయగుఁజుమి

ఆ. రాజుతనయులెల్ల ♦ రాజ్యంబుఁ బాలింపఁ, బట్టభద్రులైనఁ ♦ బరమధర్మ
మంతరించు హాని♦యగుఁగాన నృపసుతు,లందఱెట్లు రాజ్య ♦ మందఁగలరు.

క. కనుకనె రాజులు గుణవ,త్తనయులు పెక్కండ్రు చెలఁగఁ ♦ దద్రాజ్యంపుం
బనులెల్ల నప్పగింతురు, తనయులలో జ్యేష్ఠుఁడెవఁడొ ♦ తగ నాతనికిన్. ౨౪

క. అనవద్యాంగీ! నీప్రియ, తనయునిపైఁ బ్రీతి నీకుఁ ♦ దనరునటే యే
మనియందు నింక భరతుం, డనాథుగతి భద్రహీనుఁ♦డై చనుఁ జుమ్మీ. ౨౪½

క. ధరణీశాన్వయగణనకుఁ, గరమునమీాపమ్ము నొందఁ♦గలవాఁడు గదా
ధరణిం బూనఁగ జ్యేష్ఠుఁడు, పరఁగన్ భరతునకదెట్లు ♦ వచ్చుననెదవో. ౨౫

క. ఈమార్గ మెఱింగిననే, నోమానిని నీదుసుతున ♦ కురుతరరాజ్యం
బేమాడ్కిఁగలుగు నయ్యది, యే మేలుగఁ జెప్ప నిచటి ♦ కేతెంచితిఁ జూ.

తే. సవతి కభివృద్ధి గల్గ నా♦సమయమందుఁ
బారితోషికమిచ్చియుఁ ♦ బారితోషి
కాంతరము నియ్యఁగోరితి ♦ వకట! నన్నుఁ
దెలియుదువె "వచ్చె నాహితా♦ర్థిని" యటంచు. ౨౬ 330

క. అరిజనరహితంబగు నీ, ధరణిన్ రాముండు పొంది ♦ తమ్ముని దేశాం
తరమునకైనం బంపును, మరణము నే నొందఁజేయు♦మాట నిజమిదా. ౨౭

చ. భరతుని బాలుఁడైనతఱిఁ ♦ బంపితి మాతులునింటి కప్పుడే
త్వరపడి నీవు కీడొదవు ♦ దాననె; చెప్పెద నాలకింపుమీా
తరువులు లోనుగాఁగలుగు ♦ స్థావరజాతులయందునుం బర
స్పరయుతిరూపమౌ చెలిమి ♦ వర్ధిలు దగ్గఱనుంట నెన్నఁగన్. ౨౮ 332

ఉ. కావున నీకుమారు నృప♦కాంతునిచెంత వసింపకుండఁగా
నీవె యొనర్చి తండ్రిదగు ♦ నెయ్యముఁ బాడొనరించి తిట్లు స
ద్భావమునం దదాత్మజునిఁ ♦ బాయక యేగె సుమిత్రపట్టియున్
భూవిభు నగ్రసూనుఁ బని ♦ పూనియె లక్ష్మణుఁ డాశ్రయించెఁ జూ. ౨౮½

తే. వినుము లక్ష్మణురీతి నీ♦తనయు గొల్చెఁ
గాదె శత్రుఘ్నుఁ డతఁడైనఁ ♦ గాని నృపుని
చెంతనుండిన నాతని ♦ స్నేహయుక్తి
నైన నృపునకు భరతుపై ♦ నలరుఁ బ్రీతి. ౨౯ 334

చ. వనమును నమ్మియే బ్రదుకు ♦ వ్యాధులు ఘోరవ్యాఘ్రమహోరగంబులుం
గని వెఱుకంగ రాఁగ నది ♦ కంటకగుల్మసమావృతంబుగాఁ
జనగుటఁ దన్మహాభయముఁ ♦ దా విడిపించుకొనంగ నేర్చునం
చని వినుచుండు మెల్లజను ♦ లాడుకొనంగ విశాలలోచనా. ౩౦ 335

సీ. ఆరీతి నీపుత్రుఁ ♦ డవనీశసన్నిధి నుండినఁ బ్రీతిచే ♦ నుసుభయంబు
నొందకుండఁగఁ గాచు♦చుండును; సౌమిత్రి శ్రీరాముని నెప్డు ర♦క్షించుచుండు
నట్ల శ్రీరాఘవుఁ ♦ డనుజుని రక్షించు నశ్వి దేవతలయు♦ట్లన్యోన్యమ్ము
కోట నిర్మలు వార ♦ లన్యోన్యమైత్రిచేఁ దగియుండుటయు విశ్రు♦తంబు గాదె

తే. కాన రాముండు సౌమిత్రిఁ ♦ గరుణఁ జూచి
యప్రియంబొందఁజేయఁడే♦యంబ నీదు
తనయునకు మాత్రమే కీడుఁ ♦ దలఁచుఁ జేయ
నెందులకు సంశయంబు లే♦దింత నిజము. ౩౧ 336

క. కనుకనె భరతుం డిట నుండ్డి రాముండు చంపఁజూచుఁ ♦ జెప్పుటి ననికిం
బనుప్రదు మాతులగేహంబునుండెదయే నీకుమారుఁడు ♦ బోలెఁ తి హితమా. ౩౨

క. నాయము కరిగిన ప్రదుకును, మనభరతుం డెఱుఁగు నాఁడు ♦ మనకిక హితంబై
కనుపట్టుడు నీకు హితంబు గాఁ డొంటంచేను గాంచుటకుఁ ♦ బో మానలోచనా. ౩౩ 338

చ. వనమున కేగు టొక్కటియు ♦ బాగుగఁ దోఁచదు; తాని రాజ్యముం
గనుఁగొను తీయఁగాఁ దగును ♦ గామిని! తండ్రియనుజ్ఞనొందు నీ
తనయుఁడు ధర్మసంగతిని ♦ ధారుణిఁ బూనిన బంధుసంతతుల్
గనుఁగొన శ్రేయముల్ సిరిని ♦ గాంచఁగ నీసుతుఁ డుండరాదు సుమ. ౩౪ 339

సీ. బాలుఁడే భరతుండు ♦ భవ్యసుఖంబుల ననుభవింపంబడగి♦నట్టివాఁడు
రాజ్యహీనుండయి ♦ రాముని వనమున నుండంగ సుఖములు ♦ నొందునెట్లు
నవతిపుత్రుఁడు రాము♦చంద్రుఁడు గావున సహజశత్రువుగ ♦ సకలభాగ్య
యుక్తుఁడై శ్రీరాముఁ ♦ డుండంగ నేమియు లేక నీయాత్మజుం ♦ డే గతిని

తే. జ్యేష్ఠు వశమున నుండి స్వ♦జీవనంబు
నిలుపుకొనఁ జాలు; వెన్నాడెఁ ♦ గలిగి సింహ
మడవిఁ దఱుమంగ మరణంబు♦నందనున్న
హస్తిపతిఁ బోలి నీపుత్రుఁ ♦ డతివ యిపుడు. ౩౫ 340

క. తనయున్నకుఁ జిక్కె మనంబున ఖేదమునొంది చావఁ ♦ బూనెను నీపు
త్రుని రక్షించుటదగు నొక, మనవిని వినవమ్మ యింక ♦ మధురాలాపా. ౩౬ 341

చ. పెనిమిటి యెల్లకాలమును ♦ ప్రీతిని జూపెడునట్టి భాగ్యముం
గనుదునటన్న గర్వమును ♦ గాంచి సపత్నిని రామతల్లి నీ

మునుపు నిరాకరించితివి ♦ మోదమునందిన యామె యిప్పుడే
తనపగఁ దీర్పకుండునె ని♦తంబిని నిన్నును దాసిగాఁ గొనున్. ౩౭ 342

సీ. సకలరత్నాకర ♦ శైలపట్టణముల రాజిల్లు భూమికి ♦ రాజు రాముఁ
డెప్పుడగునొ తప్ప♦కప్పుడే నీవు నీ తనయుండు దుస్సహం♦బును నమంగ
ళంబునౌ నవమాన♦ముంబొందుదురు రాముఁ డెప్పుడు ప్రభువగు♦నప్పుడే త్వ
దాత్మజుండు నశించు♦ననుటయు నిశ్చయ, మట్లౌట భరతున ♦ కవని రాజ్య
తే. మిపుడె గల్గుటకు న♦హితుఁడైన రామునిఁ, బట్టణమ్మునుండి ♦ పాఱఁదోలు
టకును దగు నుపాయ ♦ మకట యోజింపుమా, జాగుసేయరాదు♦సరసిజాక్షి.

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

౯ - వ సర్గము.

కైకేయి మంథరమాటలకు లోఁబడుట.

చ. అనవిని దాసినా యగుదు ♦ నంచు మదిం బ్రభవిల్లు పెన్ గ్రుధన్
దనముఖ మట్టె మండెడు వి♦ధంబున నెఱ్ఱఁగఁ గ్రాల వేఁడి యూ
ర్పునిగుడ మంథరంగనుచుఁ ♦ బూన్కి వచించెను నేను వేగమే
పనిపెద రామునిన్ వనికి ♦ బాలకునిన్ సుఖయుక్తుఁ జేసెదన్. ౧ 344

తే. యావరాజ్యంబునకుఁ బట్ట ♦ మాదరమునఁ
దనయునకుఁ గట్టఁ జేసెదఁ ♦ దగినభంగి
మంథరా ! యేయుపాయము ♦ మనభరతున
కిపుడు రాజ్యంబు రాఁదగు ♦ నెన్నుము మది. ౨ 345

క. రామునకీ గురురాజ్యం, బేమాడ్కిని లేకయుండు ♦ నిపుడే పూన్కిన్
నీమది నాలోచింపుము, నా మంథరపాపదర్శ♦ననిరత గానన్. ౩ 346

చ. ఘనుఁడగు రామచంద్రునకుఁ ♦ గాఁ దగు నయ్యభిషేకమెల్లనుం
దనఘనశక్తిచేఁ జెఱుపఁ ♦ దా నొగిఁ బూనివచించెఁ గైకతో
వినుము సెబాసు! నాపలుకుఁ ♦ బృథ్విని నీసుతుఁ డెట్లు పొందునో
యనువుగఁ దత్ప్రయోజనము♦నంతయుఁ జెప్పుదు వీవె పల్కఱున్. ౪ 347

ఆ. ఆప్రయోజనంబు ♦ నంతయు నానుండి
యే వినంగఁగోరె ♦ దిపుడు నీవు
మఱచితో క్కొ దాని ♦ మఱువక యుండియు
నేనె చెప్పవినఁగ ♦ నీకుఁ బ్రియమొ. ౫ 348

శా. నేనై చెప్పఁగ నో విలాసిని విన‌న్ ♦ నీకిచ్ఛయే గల్గనే
మో నావాక్యము నాలకింపు మదియున్ ♦ యుక్తంబొ కాదో మనో

జ్ఞానం బచ్చువడం బరామరికతో ♦ సాధింపుమా యన్న నా
సూనుఁడే నకరంపుఁబల్కు విని యా♦శుభ్రాంశుతుల్యాస్యయున్. ౮ 349

చ. ఒనరఁగ మెత్తఁగాఁ బఱచి ♦ యుండిన శయ్యఁ బరుండియుండి సుం
తనెలఁత లేచి దానిఁ గని ♦ దా వచియించె నదెట్టియుక్తిఁ బ
న్నిన భరతుండు రాజ్యమును ♦ నెమ్మిని బొందునొ యెట్టి భంగి రా
మునకది రాకయుండునొ ప్ర♦మోదము మీఱఁగఁ జెప్పు మంథరా. ౯ 350

తే. పాపమునె చేయఁగాఁ జూచు ♦ నానడంతి
కుబ్జ కైకేయి వచనముల్ ♦ గోర్కి వినుచు
రామునభిషేకమున కంత♦రాయ మొసరు
పఁగఁ దలంచి వచించె నా♦కపటి మొఱయు. ౧౦ 351

మ. మును దేవీ సురదైత్యసంగరమునన్ ♦ భూపాలకోపేతుఁడై
నిను వెంటంగొని దేవనాయకునకున్ ♦ నీభర్త సాహాయ్యమున్
జనుఁ జేయంగ నటంచు యామ్యదిశ సం♦చద్దండకారణ్యమం
దునఁ జూపట్టెడు వైజయంతపురికిన్ ♦ దోరంపువేడ్కన్ జనెన్. ౧౧ 352

క. ఆనగరిఁ దిమిధ్వజుఁడను, దానవపతియుండు నతఁడె ♦ ధరవిఖ్యాతిం
దానొందె శంబరుండన, నో నెలఁతా వాఁడెఱుంగు ♦ నొగి శతమాయల్

చ. సురలఁ బరాభవించి రణ♦శూరుఁడు గావున నింద్రుతోడ సం
గరమొనరించె; నయ్యెనిఁ బ♦గల్ శరశూలముఖవ్రణంబులన్
బరశుగదాభిఘాతములు ♦ వర్షములెల్లఁ దపించుచుండఁగా
బురుషులు నిద్రవోవ నిశిఁ♦బోయి వధించిరి వారి రక్కసుల్. ౧౩ 354

క. ఆ రేయి మహాభుజుఁడగు, భూరమణుఁడు దశరథుండు ♦ పూనికఁ జేసెన్
వారలతో నని; యట దు,ర్వారాయుధవితతి తనువు ♦ వ్రయ్యలు సేసెన్. ౧౪

శా. సారథ్యం బొనరించుచుంటి వపుడో ♦ చంద్రాననా నీవుగం
డారితిన్ శకలీకృతాంగుఁడయి మూ♦ర్ఛాధీనుఁడైనంత నీ
వాదాజిన్ గొని యేగి యవ్వలికి న♦త్యంతోపచారంబులం
గారుణ్యంబునఁ జేసి కాచితివి సం♦గ్రామోర్వికిం దవ్వులన్. ౧౫ 356

చ. దనుజవరేణ్యులచ్చటికిఁ ♦ దాఁగు వెసంజనుదెంచి నీదుభ
ర్తను నిఖిలాయుధాళులను ♦ దద్దయు నొంప మఱొక్కచోటికిన్
జనపతిఁ గొంచు నేగి యటఁ ♦ జల్లనివారి నొసంగి యాశ్రమం
బును వెసఁ బాపి తప్పటికిఁ ♦ బోలిన సేవలఁ జేసి నేర్పునన్. ౧౬ 357

క. ఇరుమాఱులు రక్షించుటఁ, బరికించి నుగండు నీకుఁ ♦ బద్మజనేత్రా
వరయుగ్మ మొసఁగె నెపుడవ,సరమో కోనుదాన నంటి ♦ జనపతితోడన్. ౧౭

క. నీవడిగినప్పు డిచ్చెద, నావరముల నిష్టమున్న ♦ యపుడడుగుమ నే
భూవర్యుఁ డప్పుడాత్మం, డీవృత్తాంతంబు జరుగ ♦ నేనెఱుఁగను జూ. ౧౭ 359

క. మును నీవె నాకు దీనిని, వినిపించితి గాన నిట్టి ♦ వృత్తాంతము నా
మనమున నుంచితి నీయం,దునఁ దగు నెయ్యమును బట్టి ♦ తోయరుహాక్షీ.

క. రామాభిషేకమునకై, నీమగఁడు మనోజ్ఞవస్తు♦నిచయముఁ గూర్పం
గా మనసు నిల్పియున్నాఁ, డీమాడ్కి నొనర్పకుండ ♦ నిపుడొనరుప నౌ. ౧౯

క. నిలుపుము యత్నము మానఁగ, బలవంతంబుగనె యట్టి♦వరయుగ్మమునం
దల రెడు నీరాజ్యంబున, నిలుపుము మనభరతు; రాము♦నిఁ వనమునకున్.

క. పనుపుము పదునాలుగు హా,యనములు ప్రాణేశ! యనుచు♦నడుగుమ చంద్రా
నన! రాముఁ డంతకాలము, వనమున నివసించెనేని ♦ భరతుం డిచటన్. ౨౦

క. జనభావగతస్నేహం,బును గాంచి స్థిరత్వమొంది ♦ పొల్చును రాజ్యం
బున నింక నీయుపాయం,బును సాగించెడు ప్రకార♦మున్ వినుమబలా. ౨౧

తే. ఇపుడె కోపగృహంబున ♦ కేగి నీవు
కోపమూనినచందంబు♦దోఁప మలిన
వస్త్రమును గట్టుకొని యటఁ ♦ బఱుపులేని
కఠినభూమిఁ బరుండు నీ♦కడకు మగఁడు. ౨౨ 365

క. చనుదెంచినఁ గని దుఃఖం,బున నేడ్చుచు నతనివంకఁ ♦ బొలఁతీ దృష్టిం
జననీయకుమా పల్కకు, ఘనతరశోకంబుఁ గనిన♦కరణి మెలఁగుమా. ౨౩ 366

చ. అనిశము నీమగండు నిను ♦ నర్మిలిఁగాంచెడు నిందు సందియం
బను నదిలేదు నాకు, భవ♦దర్థ మతండు కృశానుఁ జొచ్చెడున్
నినుఁ గనలింపఁగా నతఁడు ♦ నేరఁడు కోపము నొంది తేని నిన్
గనఁగలఁడే త్వదీయహిత♦కాంతను ప్రాణములం ద్యజించుఁ జూ. ౨౪ 367

సీ. నీమాట మీఱంగ ♦ నేరఁడు నీవెంతొ *మందబుద్ధివిగాన ♦ మాననీయ
తావకసౌందర్య♦తత్త్వమెఱుంగవు తెలియుమా యిపుడైన ♦ జలజనేత్ర!
యాతండు మణులము♦త్యములసువర్ణంబులను మేలివస్తువు♦లను వివిధము
లను నీకొసంగును ♦ మనసు నవ్వానియం దించుకేనియుఁ బోవ♦నీయకమ్మ!

తే. భాగ్యవతి! దేవ దైత్యాహ♦వమున రాజు
నీకొసంగిన వరముల♦నే కడంగి
తలఁపుమా నీవు పూనిన ♦ యలప్రయోజ
నమ్ము నిను మించి పోనీకు ♦ మమ్మ దాని. ౨౫ 368

---

* మందబుద్ధివిగాన అని తనమాట వినఁగోరుసమయమున మంథర పల్కినాయని శంక కలుగవచ్చు. "మందస్వభావే బుధ్యస్వ సౌభాగ్యబల మాత్మనః" అని మూ. కావున మరల నేమికైక ప్రమాదము నొందునో యని హెచ్చరించుచున్నదని గ్రహించుట సముచితేము.

క. ఎన్నెన్నివిధములం గని, నన్నిటి హితంబుగాఁ జ♦నన్నదొ యత్ని
సన్నుతమతి సాధింపుము, యన్నరపతి తేనవత్తి ♦ యాస్పతి నీకున్. ౨౬౯ 369

చ. వరమునుపడిన్నునో యనఘుఁడ ♦ సాధ్విప్రసత్యసంధంబునందు సు
స్థిరునిగ నిల్పి ప్రార్థన ♦ చెప్ప వరద్వయ మిప్పటంచు నా
వరము జనింప నిట్లనఁగు ♦ భూమిపనాథ మదీయసూనునిన్
[1]భరతుని భూమినాథునిగఁ ♦ బట్టముకట్టనిగా నొనర్పుమా. ౨౭౦ 370

తే. రాముఁ బదునాలుగేండ్లు అ♦రణ్యమందు
నుండఁగాఁ జేయుమాయని ♦ యొప్పనీవు
పల్కినం బల్కుమా యిప్డు ♦ పతియు నాఁగ
గట్టము లరణ్యమున రాముఁ ♦ గదిసెను. ౨౭౧ 371

చ. జనకుని తేని నీతనయుఁ ♦ డొందుఁ బ్రఖ్యాతి సుప్రసిద్ధియుం
గను నటకే సుస్థిరుండగును జ♦నంబున నిల్చి స్వయమాత్మనిశ్చయం
బనవరతము తగంగ నము♦కూలతి భూమిని ముండు కొప్ప త
క్కను నరయామునంబునను ♦ గనుగొట్టి భూనముమా నవున్. ౨౭౨ 372

క. భరతునకు రాజ్యమునేగను, నీరామునకు వనికేఁ బనుపఁ♦గను రాముని భూ
వర! యని యడుగుము నీవి, ట్లని నీ కేలనుమన నీ న♦నంతసంపదలున్. ౨౭౪

క. ననుకూలను భామినీ! నీ, యానాకు కీర్తిఁ బనులు ♦ నునుచనమో రా
గముసందు నుంట రనుడు, గడు రామునిప్పు డరించుఁ♦గా నుత్సాహమున్. ౨౭౬

క. జనులు ప్రేమానము నశింపం, చినవో ననహారియుఁ దగును ♦ సీనుంటిని [2]యు
వ్వనినొంటి నుండి రాముఁడు, మునిజనరంజకుండు నగును ♦ బుద్ధినుతుండున్.

క. మాతరిపుండ్ల భూపతియగు, నటునా వనినుండి రాముఁ♦డునందుండు న
ట్టి తెలుగుమునకు స్వేచ్ఛగు, నీయగుతి విధవుఁడగుట ♦ నిజ్యాల నామజులన్.

వ. తవనిరంగందు నుండుకాని ♦ తప్పకుండ్డ ప్రయమమిత్రయు గ్గడ
నుననిన రాజ్యమున్నతేఁ ♦ గాంచి రాంగగను; నీవారగ్గి రా
జ్యసమున నుంచి కాలముడ ♦ నున్నని నీవు సలంగు సాధ్వనం
బును బినాడి నీవగని♦బుద్ధి చమత్కృతి నియుక్తమండఁగన్. ౨౭౭ 377

తే. ఎంతయేని నిర్బంధించి ♦ యుపుచు చేయు
రాము నభిషేకయత్నంబు ♦ రమణి మాను
నట్లు సేయుము, దానికి♦యత్నముగ నుంచి
తనుజుని తెల్పి నాగునని ♦ దాసి పలికె. ౨౭౮ 378

---

1 దీనికి మూ. ను. "భరతః క్రియతాం రాజా ... " అని; రాజ్యమ్మే భూమి నాథునిగను, పట్టాభిషిక్తునిగ నగుట నరియగు నుగా. 2 "నిరం ప్రవ్రాజితే రామే నాయాం రామో భవిష్యతి" అనిమూలము. "నవాయ్యనంద మహీరామః ముని ..." అని మాకొంద్రర్ణ ప్రతి. కాన నిట్లు తెనిఁగింపఁబడియె నని యొఱుంగునది.

సీ. ప్రతికూలమైన య♦ర్థమ్ముల ననుకూలములుగ నమ్మంథర ♦ బోధసేయ
నారీతి గ్రహియించి♦యాకైకమును సద్విషయములఁ జూచు నై♦జంబుగలది
యయ్యును గుబ్జవా♦క్యముల కచ్చెరువంది భ్రాంతినొందిన [1]బడ♦బావిధమున
నపమార్గమును ద్రొక్కి ♦ నంత నాబోధకు సంతసమంది కు♦బ్జనటఁగాంచి
తే. పలికె నీవింత మేలైన ♦ పలుకుచెప్పు, దానపనియును మేలైన♦దానవనియు
నింతకాలమునుండి నే♦నెఱుఁగనైతిఁ, దెలిసె నిప్పుడు నీవగు♦తీరులెల్ల. 379

చ. ధరణిని గూనివారలకుఁ ♦ దక్కినవారలకంటె నెక్కుడై
పరఁగును బుద్ధితైక్ష్ణ్యమిఁక ♦ వారలలోపల నీవె మంథరా!
యరయఁగ బుద్ధినిశ్చయము♦నందుఁ బ్రధానపు మద్దితంబునే
నిరతము గోరుచుండుదువు ♦ నీకె మదర్థము సాగఁ గోర్కియా. ౩౯ 380

క. నీవే లేకుండినచో, భూవల్లభుఁ డిపుడు చేయఁ♦బూనుపనిని నే
నేవెఱవునఁ దెలియను జూ, భావింపఁగ గూనివారు ♦ పలువురు ధరణిన్. ౩౯½

సీ. వక్రంబులైన య♦వయవముల్ వికృతంబుగాఁ గూడుకొనిభయం♦కరముగాఁగ
గనుపట్టుచుండంగ ♦ గలరు నీవారీతి గాదు; వాయువు వీవఁ ♦ గమలమెట్లు
వంగునో యట్టులె ♦ వాతదోషంబునఁ దనువు వంగంగ సుం♦దరముగాఁగఁ
గనఁదగియున్నావు;♦కాంతనీయురముమూఁపులయున్నతింగాంచి♦పూన్కిమీఱ
తే. స్పర్ధఁ బూనుచుఁ బ్రక్కల ♦ సమముగాఁగ
బలిసి స్కంధమ్ములవఱకు ♦ వ్యాప్తమయ్యె
దానిక్రింద సునాభము♦దరము ఱొమ్ము
నున్నతింగని చిక్కి సి♦గ్గొందినట్లు. ౪౧½ 382

క. విను నీ జఘనము విఱివిగఁ, గనుపట్టుఁ బయోధరములు ♦ కడుఁబీనములై
తనరారు నిష్కళంక తు,హినకరుభంగిన్ ముఖంబు ♦ నెంతయుఁ బొలుచున్.

క. కనుఁగొన్నవారలు సెబా,సని చెప్పెడునట్లుగాఁగ ♦ నలరారుదు విం
కను గాంచీదామము చ,క్కనిధ్వనులను జేయ నీజ♦ఘన మొప్పారన్. ౪౩

సీ. ఒండొంటికిం జాల ♦ యొద్దిక గాఁ దీఱి పిఱుఁదులు వెలసెడు♦బెడఁగు గాఁగ
నున్నది నీపాద♦యుగళంబు నిడుపుగా; నిడుదలై యూరులు ♦ నెగడెఁ దెల్ల
పట్టుచీరను నీవు ♦ గట్టి నాముందఱ నలరాజహంసి య♦ట్లందముగను
దిరుగుచునున్నావు ♦ సురవైరియైన యాశంబరాసురునందు ♦ సహజములుగ
ఆ. నున్న వేయిమాయ ♦ లెన్నలోకంబునఁ, గలుగు నితరమాయ ♦ లోలసి వేన
వేలుగాఁగ నున్న ♦ వోలలనామణీ, యరయ నీశరీర♦మందు నిజము. ౪౪½

సీ. స్యందనచక్రంబు ♦ సన్నిధిఁ బొడవుగా ముక్కురీతినెసంగు ♦ నొక్కయవయ
వవిశేషమట్లు నీ♦వక్రతయందు నీమతులు క్షత్రియవిద్య ♦ లతిశయమ్మొ

1 బడబ=ఆఁడుగుఱ్ఱము.

త్రైన మాయలు నున్న♦వాసనముం జేసికొని; యింకవినుము యో♦కుబ్జ! భరతుఁ
నభిషిక్తుఁ జేసి రాముఁ ♦ నడవికిఁ బోనఁగ బంగరుహారంబు ♦ నైతు నీదు

తే. గూను పై; నెఱ నేఁటు♦యేని నాదు, వాంఛ, సంతుష్టనై పదా♦ర్వన్నమేలి
కనకమును గంచుకాకృతి♦గా నొసఁగి, పఱచి కైసేతు నీగూనుఁ♦బద్మనయన.

క. కనకము చందనపంకం, బున మదిపియె పూయుదానఁ ♦ బోలఁగ నీగూ
నున నింక నీముఖంబున, కనువుగఁ జేయింతుఁ దిలక ♦ మనురాగమునన్.

క. పలువిధ రత్నమ్మారం,గులు గల్గి శుభంబుగాఁ ద♦గు సువర్ణమునన్
దిలకము చేయించెద నా,మ్మూలనెన్నియొ నీకు నిత్తు ♦ మోదమ్మునఁగన్. ౪౯॥

తే. సుంచిదస్త్రమ్ము గట్టి స♦మంచితగతిఁ
నీవ నాముందు శృంగార♦సరసినగుచు
దేవతంబోలి చరియింతు ♦ వీవు నిజము
నాంథరా! పూర్ణచంద్ర స♦మానవదన!. ౫౦ 389

చ. అరుదుగఁ బూర్ణచంద్రుఁగని ♦ యోరిమి నీనను స్వప్నఁబూని నే
వననను సాటిలేక తగు♦ ... పలరాదు నీవు నన్
గగనము మత్సరమ్ములను ♦ గాంచినయప్పుడు తాల్చి వారి నే
నరిగెని లెక్క సేయనిదౌ ♦ నన్ను గతిం జరియింతుగా యికన్. ౫౧ 390

తే బహువిధాభరణంబుల ♦ భాసమాన
లగుచుఁ గుబ్జలు నీవు నా♦యంఘ్రియుగ్ములఁ గొలు
చుగతి నీపాదములను గొ♦లుచ్చు సతంబు
వర్తిలుదు రంచుఁ గైకేయి ♦ పలికె నంత. ౫౨ 391

క. అని తన్నుఁ బొగడుచుం దని గనఁదగు హారస్రు ♦ ... దు
ల్లనిశయ్యపైఁ బరుండిన, తన దేవిని గాంచి కుబ్జ♦తాను నిట్లనియెన్. ౫౩ 392

క. విను కల్యాణి! జలములు, చన సమ్మూల గట్టఁజేయఁ♦జనునే! కాలం
బును బుచ్చకింక లెమ్మా, చను కోపగృహంబునకు న♦చటఁ బతికోర్కెన్. ౫౪

క. కని పెట్టి యుండు మనుచున్, ననుఁ బురికొల్పంగఁ బలికెఁ ♦ దాన మిగులఁ ద్రి
ప్పని గర్గఁ జేయఁగాలుదు, నను గర్వము, లోచనముల ♦ యానందముఁ గాఁగన్.

సీ. కైకేయి కుబ్జతోఁ ♦ గదలుచుఁ గోపగృహంబునకుం బోయి ♦ యందు దాని
పలుకులలోఁ జిక్కు♦పడియున్న దగుటచే నవ్వరాంగన యమూ♦ల్యంబులైన
ముక్తికహారముల్ ♦ ముఖ్యము స్తనములు శుభకరములగు నా♦భరణములను
దనకప్పుడింపు గా♦మినిదీసి చి హేమాభరణమ్ము తనదు దే♦హంబు తనరఁ

* గతోదకే సేతుబంధో న కల్యాణి విధీయతే-అని మూలము. గతజలసేతుబంధనమను సామెత
యిదియే.

ఆ. బుడమిపైఁ బరుండి ♦ పొలఁతిని గనిపల్కెఁ, బతియు వచ్చి నాకు ♦ వాంఛఁదీర
వరము లీయఁడేని ♦ ప్రాణముల్ విడుతును, గాన మృతిని జెప్పఁ♦గలవు పతికి.

చ. పతి యనుదెంచి నాదయిన ♦ వాంఛను దీర్చునయేని భూమికిం
బతి భరతుండె యా నడవి♦పాలగు రాముఁడు, నిక్కమిద్ది భూ
పతి కనకంబు రత్నములు ♦ భాసురభూషణరాజి నిచ్చినన్
హితములు గావు నాకుఁ బృథి♦వీశుఁడు రాముఁడె యైనఁ జత్తుఁజూ. ౫౯ 396

చ. అనివచియించె మంథరయు ♦ నప్పుడు మిక్కిలి క్రూరవాక్యముల్
గనఁబఱుపందలంచి నృప♦కాంతను గ్రక్కను జూచిపల్కె రా
మున కహితంబు నామెకుఁ బ్ర♦మోదముఁ గల్గఁగఁ జేయఁబూని; యిం
కను విను రాముఁడీక్షితికిఁ ♦ గాంతుఁడుగా నభిషిక్తుఁడైనచోన్. ౬౦ 397

తే. నీవు నీతనయుండును ♦ నిజముమిగులఁ
జింతలంబొందుదురు కానఁ ♦ జేయవలయు
నీకొడుకునకుఁ బట్టాభి♦షేకమెట్టు
లగునొ కల్యాణి యట్టి ప్ర♦యత్నమీవు. ౬౧ 398

సీ. అనినఁ గుబ్జావాగ్భ♦యంకరాశుగములఁ బలుమాఱుఁగొట్టంగఁ♦బడి క్షితీశు
మహిషి సంతప్తయై♦క్ష్మాపతినాకెంతొ ప్రియుఁడయియుండి య♦ప్రియమిదిట్లు
సేయునే యంచెదఁ ♦ జేతులు చేరిచి యచ్చెరువందుచు ♦ నట్టిపనికిఁ
బలుమఱుఁ గినియుచుఁ♦బలికెనో మంథరా! యిటనుండి యమపురి♦కేనుబోవు

తే. వార్తవిని నీవు నృపతి కి♦వ్వార్తఁజెప్పఁ
గలవు; కాదేని రాముండు ♦ కానకేగ
భరతుఁ డీరాజ్యసుఖముల ♦ బహుశరత్తు
లొందుచు సమృద్ధకాముఁడై ♦ యుండఁగలఁడు. ౬3 399

చ. విను మిటనుండి రాఘవుఁడు ♦ వేగము కానలకేగఁడేని శ
య్యను శయనింపఁ బుష్పముల ♦ హారములం గొనఁ జందనంబుఁ బూ
యను, దలయంటుకొను, దిన ♦ నన్నముఁ, ద్రాగను నీరు, నేమియుం
గొన, నిఁక నాదుప్రాణములఁ ♦ గూడ భరింపఁగ నొల్ల మంథరా!. ౬౪ 400

చ. అనియిటు రాజకాంతయు భ♦యంకరరీతిని బల్కి వింతగాఁ
గనఁదగు నన్నిసొమ్ములను ♦ క్ష్మాస్థలి వైచుచు శయ్యలేనియు
ర్విని దనపుణ్యమెల్లఁ జెడ ♦ విచ్యుతయై దివినుండి కిన్నరాం
గన క్షితిఁ జేరినట్లు తన♦కాయము దూలఁ బరుండె నంతటన్. ౬౫ 401

చ. ఘనతరకోపమున్ తమము ♦ గ్రమ్మఁగ మోమున, మూల్య మెంతయో
యనివచియింపరాని మణి♦హారములం గుసుమస్రజంబులం

¹తనకయిఁదీసివైచి మలినంబగు చిత్రముగల్గియున్న య
వ్వనిత తమోవృతంబు ²గతభంబగు నంబరశ్రీలఁగాఁ దగెన్. ౬౬ 402

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦ - వ సర్గము.

దశరథుఁడు కైకేయిని జూడ వచ్చుట.

ఆ. పాపవిదగ్ధయైన భామిని విపరీత,మగను బోధసేయ సొగసులాడి
విషశరంబు దగులవేఁ బడు కిన్నరి, వలెఁ బరుండెఁ గైక వసుధమీఁద. ౧

క. తనమదిఁ జేయుంగాఁ దగు, పనులను దగ నిశ్చయించి భామిని కుబ్జం
గని చెప్పఁబూనె మెల్లగఁ, దనకహితముఁ జెప్ప ననుచుఁ దాఁ దెలియకనే.

సీ. మఱియు స్వకార్యమే మాడ్కి సిద్ధించునో యనుసంశయమునదీనాస్యయగుచు
దాసిపల్కులకును దా మోహితయునౌట వేఁడినిట్టూర్పులు విడుచుచు ఫణి
కన్యకవోలె నొక్కముహూర్తకాలంబు స్వసుఖావహంబగు పథము నెంచి
పరికించి నిశ్చయభావంబుతోఁ బల్కె నీవు చెప్పినదెల్ల నిజ మటంచు

తే. కుబ్జ కైకకు మేలునే కోరునదియు
నామె పనులందుఁ బూనిక నందునదియుఁ
గానఁ దన్నిశ్చయము విని మానసైక
వాంఛ సిద్ధించినట్లుకాంచెఁ బరమముదము. ౩ 405

క. మును జేసుపత్నికోపం,బును గని దాఁ జేయుకార్యమును మానక యుం
డను నిశ్చయించి మోమునఁ, గనుబొమ ముడివడఁగఁ జేసి భువిను బరుండెన్.

తే. చిత్రమాల్యంబులును సుచిరవిభూష
ణములఁ జిమ్మంగఁ బడియెఁ గ్రక్కను నరేంద్ర
పత్నిచేసంత నవి భూమిఁ బడియె నాల్గు
భాగములయందు విడివిడిగాఁగఁ దవ్వరగ. ౫ 407

క. ఆలేమ పాఱవైచిన, పూలసరులు రత్నహారపుంజము వసుధం
జాల నలరించెఁ దారా,జాలము లంబరమురీతి స్వప్రాభరుచిన్. ౬ 408

క. కురులెల్ల నేకవేణీ, కరణిన్ బంధించి గట్టిగా నతిమలినాం
బరము ధరియించి గుజ్జాం,దిరమునఁ బడియున్న కైక తేజము దూలెన్. ౭

క. గతసత్వయైన కిన్నర, నితంబిని వలెన్ వెలింగె; నృపుఁ డచ్చట న
గ్రతనయు నభిషేకముసేయు తలంపున నెల్లపనుల నొనరింపంగన్. ౮ 410

---

1 తనకయిన్=తనచేతితో. 2 గతభంబు=నక్షత్రములు మాసిపోఁగా.

చ. తనసచివాళి కాజ్ఞ యిడి ♦ తాను సదస్యుల యాజ్ఞ నొంది యా
త్మను దలపోసె నిప్పుడె క♦దా యభిషేకము సాగునన్న వా
ర్తను బురి విస్తరిల్లఁ దగు ♦ దానినిగా నొనరించినాఁడఁ గా
వున నిది యింతలోనఁ బుడుఁ♦బోఁడికిఁ గైకకుఁ దెల్ప మెట్లగున్. ౧౦ 411

క. అని తలఁచి యట్టి ప్రియవా, ర్తను వినిపింపంగఁ గైక ♦ తగియుండును గా
[1]వున దానిఁ దెల్ప సౌధం,బున కరిగె స్వతంత్రుఁడగుట♦భూపతి తమితోన్.

మ. తనుమ్రింగన్ గమనించు రాహువుదగన్ ♦ ధారాధరం బచ్ఛమై
కనుపట్టం దగియున్నయభ్రము నిశా♦కాంతుండు వేగంబ చొ
చ్చునటుల్ భూరియశుండు [2]బాధకసతీ ♦ శుభ్రాలయం బప్డు చొ
చ్చెను; క్రౌంచంబులు హంసపక్షులు ధ్వనుల్ ♦ సేయంగ రాణించుచున్.

సీ. శుకమయూరధ్వనుల్ ♦ శోభిల్లఁగాఁ జతుర్విధవాద్యముల ధ్వనుల్♦వివిధరీతు
లను జాల వ్యాపింప ♦ ననుకూలవాక్యంబులను మరుల్ గొలుపఁద♦గినవనితలు
కుబ్జలు వామనాం♦గులు నుల్లసిల్లంగఁ జంపకాశోకభూ♦జములతోడ
నలరు లతాగేహ♦ములుఁ జిత్రగృహములుఁ బొలుపారఁగా దంత♦ములనురజత

తే. కనకముల నిర్మితంబులై ♦ క్రాలునరుఁగు
లందముగ నొప్ప సతతపు♦ష్పాదికముల
నలరఁ జేసెడు దోహద♦మాచరింపఁ
బుష్పఫలముల భూరుహం♦బులు చెలంగ. ౧౩౹ 414

సీ. నపబావులందందుఁ ♦ గడుఁ జూడఁ దగియుండ దంతములన్ రజ♦తంబుచేత
బంగారమునఁ జేయఁ♦బడిన దివ్యాసనములునొప్ప మీఱంగఁ;♦బలువిధముల
నన్నపానీయంబు ♦ లెన్నొరీతులఁ జేయఁబడిన భక్ష్యంబులుఁ ♦ బ్రబలుచుండఁ
గా నమూల్యంబులై ♦కమనీయకాంతులఁ దగు భూషణంబులఁ♦దాల్చియున్న

తే. వనితలెల్లను జెలువార ♦ స్వర్గమెట్టుఁ
లప్సరసలను గూడిన♦దయి చెలంగు
నట్లు విలసిల్లి సంపద ♦ నతిశయిల్లు
కైకగృహమును జొచ్చె భూ♦కాంతుఁడపుడు. ౧౫ 415

చ. తనదగు మేలిపాన్పుపయిఁ ♦ దన్వి పరుండమిఁ గానఁడయ్యెఁ గై
కను; మనుజేశుఁ డందుఁ గనఁ♦గాఁదగు వస్తువులెల్ల మన్మథా
గ్నిని వెలయింపఁజేయుటయు ♦ నెమ్మికి నాసమయంబు నర్హమై
తనరుట దుస్సహంబయిన ♦ దర్పవికారము తన్నురేఁపఁగన్. ౧౬ 416

---

1 స్వతంత్రుఁడగుట=ఇది వ్యర్థపదముకాదు. మూలమున "వివేశాంతఃపురంవశీ" అనియు న్నది. సర్వమస్య వశేవర్తత ఇతి వశీస్వతంత్రః అనివ్యాఖ్య ॥ 2 బాధకసతీశుభ్రాలయము ఇందు బాధకశబ్దప్రయోగమున కాధారము వ్యాఖ్యయే యని తెలియునది.

క. రతికై పిలిచెను గైకను, సతి పలుకమిచేతఁ జేరి♦పాదము గనియెన్
బతి మున్నెన్నండుఁగని సుసిత యాకాలమున రతికి ♦ నృపుఁ డెదురేఁగెన్. ౧౭

ఆ. తను నలంకరించు♦కొని సంతసంబున, నుండుఁగాని యిట్లు ♦ లొక్క వేళఁ
దప్పినదియె కాదు ♦ ధారుణీశుఁడు ప్రియ, లేక యుండఁ బోవ♦లే దచటికి. ౧౮

సీ. వసుధేశుఁ డాలోన ♦ స్వప్రయోజనస క్తయనియు నాగామి కా♦ర్యానభిజ్ఞ
యనియుఁ దెలియంగఁడు ♦ కనుక సంతోషపూరమును బొంచ్చి ప్రేయసి♦ కనఁబడమిని
బ్రతిహారిణిం గని ♦ వామలోచన యెక్కడ యున్నదని ♦ యడుగఁ జెప్ప
మని యొప్పు దడిగిన ♦ యట్టులె యడిగ నాద్వారరక్షిణి యాతి♦భయమునొంది

తే. చేతులు మొగిడ్చి యోవిభూ ♦ చిత్తమందు
మిగుల గోపంబు దీపింప ♦ మానవయన
కోపగృహమును జేరెనా ♦ భూపుఁ డట్టి
వార్త విని బుద్ధి మిగుల ని♦భ్రాంతి నొంద. ౨౦ 419

చ. తనసకలేంద్రియంబులు ని♦తాంతము క్షోభము నొంది విభ్రమం
బున గనుచుండె దుఃఖమును ♦ బొంచు సుఖింపక సంతఁ దన్నినే
శయనమునకేగి యందు క్షితి♦ నయ్యెను జేరఁగ దాని దొప్ప సం
గనదగు వారి దేహమును ♦ క్ష్మాస్థలి నెచ్చి పాంసుల ప్రేయసిన్. ౨౧ 420

క. కని దుఃఖంబునఁ బొగులుచు, మనుజేశుండు నఘుచిత్త♦ముపహతుఁ డగుట రా
ముని నని యనుపంపగు నను, ననయముదు దుఃఖమునఁ దెలియఁ ♦ దగఁ జెప్పుటన్.

తే. తాను స్పృష్టుండు భాగ్యవిహీ♦నుండు గాన
ప్రాణములకంటె నక్కుత్తె ♦ పరఁగు భార్యఁ
గనియెఁ గనసంపు ♦ దనుపుఁ జేర్చి
పలుకరింపట్టి కైకను ♦ బతి పొగులుచు. ౨౩ 422

సీ. త్రెంపఁగాఁ బడినట్టి ♦ తీఁగవిధంబున మానినీలలామ ♦ నాశరించి
పుణ్యంబు తొలఁగంగ ♦ భూమినొందిన దేవతపోలెఁ స్వర్గాచ్యుత ♦ దిను జెలంగి
యుండుఁ దోషముఁగఁ బడి♦కొంగిన కిన్నరి యనుననుసరమునీయ ♦ మగువనొప్పి
యవనికి జారిన ♦ ముచ్చిచందానఁ బరినృత్త్వమానసూ♦నమునఁ దనరి

తే. మఱియు నిభ్రష్ట యైయట్టి ♦ మాయపొల్కిఁ
బన గ్రాంగిన వర్తతఁ ♦ బాఱఁగి యమునాఁ
జిక్కిన హారిణి కరణి ని♦శ్చేష్టతఁ దగి
యవనిఁ బడియున్న ప్రేయసి ♦ నచటఁ గనియె. ౨౪ 423

చ. వనమున వేటకాఁడు విష♦బాణము వేయఁగ మీసనాటి ను
ర్వనిఁ బడియున్నయక్కరిణిఁ ♦ బ్రీతిని గాంచి మహాగజంబు చ

య్యనఁ జనుదెంచి కైదడవు♦నట్టులు నెయ్యము మీఱఁగాఁ బ్రియాం
గనను రఘుక్షితీశకుల♦కాంతుఁడు తాఁ దడవెన్ వగన్ వగన్. ౨౬. 424

క. కాముకుఁడౌ దశరథుఁడపు, డామానిని యేమిపలుకు ♦ నాతురము దగం
గా నేమిచేయునో యని, దామది భీతిల్లిపలికెఁ ♦ దామరసాక్షిన్. ౨౭ 425

క. కరయుగళిఁ దనువుఁ దడవుచుఁ, దరుణీ కోపంబురాఁగఁ ♦ దగునే నాపై
నరయఁగఁ దత్కారణమును, బరికింపఁగ నేరకున్న♦వాఁడం జుమ్మీ. ౨౭॥ 426

చ. నినునెవరైనఁ దిట్టిరొకొ ♦ నీకవమానముఁ గల్గఁజేసిరో
వనితరో! చెప్పుమా సకల♦వార్తల మంగళమూర్తివైన నీ
వు నిటులు దుమ్మునన్ వ్యథను ♦ బూని పరుండఁగనేల? నిన్నునేఁ
గనుఁగొన దుఃఖమయ్యెడి నిఁ♦కన్ వచియింపుము సత్వరంబుగన్. ౨౮॥ 427

తే. నీకు శుభములె కోరుచు ♦ నిన్నుఁ గనిన
సంతసించుచు నపకృతి ♦ జరుగకుండఁ
గాచు నేనుండ నదికి దుః♦ఖమును గల్గఁ
జేయుచుఁ గలంచుచును నిట్లు ♦ క్షితితలమున. ౨౯ 428

చ. తనువును బాఱవైచి పెను♦దయ్యము పట్టినఁ జిత్తమెట్టితి
రునఁ దగునట్లు నీవును బ♦రుండుఁగ నేమొకొ వ్యాధి నీకుఁ గ
ల్గినయదియే వచింపుము స♦ఖీ వివిధామయరాజినిన్ క్షణం
బునఁ దొలఁగించు వైద్యులిటఁ ♦ బొల్తురు సత్కృతులంది తృప్తులై. 30

సీ. నీకున్న వ్యాధిని ♦ బోకార్చి సుఖమును గల్గఁజేయుదు రటు♦కానదాని
వినిపింపుమా, ప్రియం♦బును జేసె నీకెవ్వఁ డప్రియంబును నెవ్వఁ ♦ డాచరించె
బదులుగాఁ బ్రియము నె♦వ్వనికాచరింపఁగానగునో యప్రియమున♦ట్లధికముగ నె
వనికాచరింపఁగా ♦ వలయునో చెప్పు మట్లే యొనర్చెద దీని ♦ కేడ్వవలదు

తే. తనువు నాయాసముం బొందఁ ♦ దగదు చేయఁ
జంపఁదగ నట్టివానినేఁ ♦ జంపఁదగునో
వధ్యు నెవ్వని విడిపింప ♦ వలయునొక్కొ
చెప్పుమా యాప్రకారమే ♦ చేయువాఁడ. ౩౧॥ 430

చ. వనిత దరిద్రు నెవ్వనిని ♦ భాగ్యసమన్వితుఁ జేయఁగోర్కెయే
యనుపమ భాగ్యవంతునిగ ♦ నాతనిఁజేసెద; ద్రవ్యవంతు నె
వ్వనిని దరిద్రుఁజేయనగు ♦ వానికిఁ జేసెద నింతయేల? నా
జనులును నేను నీదగువ♦శంబున నుందు, మొనర్తు మానతిన్. ౩౩॥ 431

క. నాయసువులు పోయెడు విధ, మేర్పైనను నీవుగోరు ♦ నిష్టముఁ జెలుపన్
నీయాన యోఁ దలంపను, దోయజముఖి! ప్రాణమిత్తుఁ ♦ దొలఁగం జుమ్మీ. ౩౪

సీ. మనమున నెద్దికో♦రినను నాజీవితహానియైన నొనర్తు ♦ నేనుదాని
నీపైని నాకు నెం♦తే ప్రేమ సుధికమా సట్టి బలంబు నీ♦ పరసియుండి
యును నన్నడుగుటకే ♦ యనుమానమునుంబొంద యుక్తమే నీకోర్కి ♦ నొనరసఫల
మగునట్లొనర్చెదఁ ♦ దగదు సందేహింపఁ బుణ్యము సాక్షియో ♦ పూవుఁబోఁడి

తే. రవిరథాంగ మదెంతదూ♦రంబు చనునొ
యంతవఱకును నాదురా♦జ్యంబు వెలయు
నాదు నాజ్ఞయు సాగు సం♦తసరకబుల
కలవు దేశంబులెల్ల నీ♦ కొల్లలను నాకు. ౩౬ 433

సీ. సౌవీరమును సింధు♦సౌరాష్ట్రదక్షిణాపథములు వంగాంగ ♦ వంగమగధ
మత్స్యదేశంబులు ♦ మహితకాశీయుఁ గోసలములునుండఁగ ♦ గోమలాంగి
ధనధాన్యకంబులో ♦ దినిఖిల వస్తువుల్ గలనందు నీకుఁ గా♦వలయు నెవ్వి
మదినెంచి యడుగుమా ♦ యదియెల్ల నీకిచ్చెద; నీవెంతపలికిన ♦ నావిధమున

తే. నవనిని బరుండి యేమిటి ♦ నుండ దేల
మంగళాంగివి లెమ్ము ♦ మాన్కుమింకఁ
దగదు నీకిట్లుగలిగ సా♦ధ్వసము దానిఁ
జెప్పు, మాపెద రవి సంయుఁ ♦ జెందునట్లు. ౩౯ 434

క. అనియిటు లాశ్వాసింపఁగఁ, జనపతిభునకు సప్రియంబు ♦ దానిపచింపం
గను దలఁచి ప్రతినచేయుంగను నిర్బంధింపఁబూనెఁ ♦ గాంతామణియున్. 435

...యను సర్గము సంపూర్ణము.

౧౧ - వ సర్గము.

... కైకేయి వరము గోరుట.

చ. మనసిజబాణవిద్ధుఁడయి ♦ మాటికిఁ గామవశంవదుండు నా
జనపతి నాతసింగనుచు ♦ సాదసనేత్ర కఠోరమైన వా
క్కును బలుకంగఁ బూనుకొని ♦ కొంకక యిట్లనియెన్; నాయకా
ధనమును గోర; రాదు గుజ♦దర్పమునన్ నను నెవ్వఁడేనియున్. ౧ 436

క. అవమానింపఁడు, గలదొక్క నాంఛ మదిని నాకుఁ దీర్పఁ♦గాఁదగుదువు మా
నవనాథ నీవటంచు నొనరింపఁ గోరుదాన ♦ నైజప్రేమన్. ౨ 437

చ. ఒనరుప నిశ్చయించి మను♦జోత్తమ యట్లులెద చేయువాఁడ నే
ననుచుఁ బ్రతిజ్ఞ సేయు మిఁపు ♦ డాపట నాపుటఁ గల్గియున్నవాం
ఛను వినిపింతు నన్న సుయ♦శప్రతిభాసురుఁడై చెలంగు న
ష్టసపతి యాత్మనెంచ నిది ♦ చంచలచిత్తయి గాన నాత్మలోన్. ౩ 438

క. తనపై నాకుం గలిగిన, యనురాగముఁ గనియు, నమ్మ♦కయ్యారె! ప్రతి
జ్ఞను జేయింపంగోరెదు, నని యించుక నవ్వి సుస్మి♦తాననఁ గైకన్. ౩½

చ. కనుఁగొని కాముకుండగుటఁ ♦ గాంతశిరోజములంట్టి మెల్లఁగాఁ
దనకయిఁబట్టి యంకమునఁ ♦ దన్విని జేర్చి వచించె బేల! నా
వనితలయందు నిన్మిగులు ♦ పాటి ప్రియాంగన యొుక్తగల్గునే
కనఁ బురుషాళి రాఘవుని♦కంటెఁ బ్రియుండొకఁడుండఁ బోలునే. ౪ 440

క. మనుజలలాముఁడు రాముఁడు, వనజేక్షణ తెలియవేమి ♦ వరపుత్త్రుం డె
వ్వని కేని గెలువరాకయె, తనరుఁ జుమీ మేటిబలుఁడు ♦ ధన్యాత్మ్ముండున్. ౪½

తే. ప్రాణములకంటెఁ బూజ్యుఁడై ♦ పరఁగు నాతఁ
డట్టి రాముని తోడని ♦ గట్టి బాస
చేయువాఁడను నీదైన♦చిత్తమందుఁ
గల్గువాంఛను దెల్పుమీ ♦ కంజనయన. ౬ 442

క. వనితా యొకక్షణమైన నె,వనినిం గనకున్ననాడు ♦ ప్రాణమ్ములు వే
చనునో నిజముగ నారా,మునితోడు త్వదీయవాక్య♦మునె యొనరింతున్. ౭

మ. తరుణీ నాతనువైనఁ దక్కఁగల పు♦త్త్రవ్రాతముం బాంధవో
త్కరముం గూడఁ ద్యజించియేనిఁ గొని మో♦దంబొంది యేనుందు న
ప్పురుషశ్రేష్ఠుఁడు సాక్షిగా నొనరుతుం♦బో నీదు వాక్యంబదె
వ్వరుసం గన్పడినం దొలంగ కని నే ♦ వాగ్దానముం జేసెదన్. ౮ 444

సీ. కల్యాణి ప్రాణాళి♦కంటె నెక్కుడగు రామునితోడని ♦ ప్రతిన సేయు
నట్టి నాహృదయంబు ♦ నైనఁ గనుంగొని చెప్పినమాటను ♦ దప్పననుచు
మది నిశ్చయించి నీ♦మానసాభీష్టంబు నెఱిఁగించి కడతేర్పు ♦ మిట్టిదుఃఖ
మున నుండి; నీశోక♦మును జూచి యేరీతి బ్రదుకుదు నామనో♦వాక్యము లొక

తే. తీరుగా నుండుటను గాంచి ♦ తెలుపుమెద్ది
మంచిదని యెంతువో యట్టి♦మాట నింక
లలన నీపైనఁ గలప్రేమ ♦ బలమెఱిఁగియు
నన్ను శంకింపఁగా నీకుఁ ♦ జన్నె చెపుమ. ౯½ 445

క. ఒనరించెద నీవాంఛిత,మును గూర్చెద నీకు మోద♦మును నాపుణ్యం
బును దీనికొడ్డి నేను బ్ర,తినచేయుదు ననుచు భూప♦తియు వచియింపన్. ౧౦

సీ. కుబ్జ చెప్పిన పలు♦కులయందె తనచిత్త మానక్తమైయుంట ♦ నవనిపతియుఁ
దాఁగోరిన ప్రతిజ్ఞ ♦ బాగుగఁ జేయుటఁ గని ప్రమోదమునొంది♦తనకుమారు
పైఁ గల్గియున్నట్టి ♦ పక్షపాతంబున మోమోటమును మాని ♦ భీమశత్త్రు
వులకైన నోటను ♦ బలుకంగరానట్టి పల్కుఁ జెప్పఁగ నెంచెఁ ♦ బతియు నాత్మ

ఆ. వాంఛితంబు దీర్పు♦వాఁడనఁగ పలుకున
కెంతొ ప్రీతినొంగి ♦ యింతి యనదు
పలుకొనర్తు నన్ను ♦ ప్రాణేశుతో నెడు
ర్పడిన మృత్యువట్లు ♦ భయదమగుచు. ౧౨ 447

క. వినరానిపలుకుఁ జెప్పం,గను బూని మహీశ నీవు ♦ కడునియమమునన్
దనుజాత సుకృతములమీఁ,దను వదుసఁగ నొట్టుపెట్టి ♦ తగఁ బల్కుటయున్.

క. వరమును నాకొసఁగుటయును, సురలగ్నిపురోగములును ♦ శుభదులు వినుచుం
దురుగాక యంతటిప్పుడు, ధరణీశా! నీసుభాషి♦తంబున కింకన్. ౧౩ 449

సీ. రవిచంద్రులునునక్ష♦గ్రహములుసంబరమును రేయియునుబగ♦లును దెసలును
స్వర్గంబు పృథ్వియు ♦ సకలగంధర్వులు రాక్షసుల్ మఱియును♦రాత్రులందుఁ
జరియించు భూతముల్ ♦ సకలగృహాసురు లింకను గలభూత♦బృందమెల్ల
వినుచును సాక్షులై ♦ కనుచు నుందురుగాన సత్యసంధుఁడు మహా♦శౌర్యశాలి

తే. ధర్మవేత్తయు మఱి ప్రమా♦దరహితుండు
నగు నితం డిచ్చుచున్నవాఁ ♦ డరసి వరము
నిట్టివరమును వింద్రుగా ♦ కెల్ల దివిజు
లనుచు నబ్బలువిలుకాని ♦ ననఘునుతిని. ౧౬ 450

చ. వరదుని గామమోహితుని ♦ వాక్పరిపాటిని ధర్మమార్గసం
ధురవర పాశబద్ధునిగఁ ♦ దొయ్యలి తా నొనరించి శ్రావ్యసుం
దరవచనాళిచేఁ బొగడి ♦ దానికి దేవతలెల్ల సాక్షిగాఁ
బరఁగుదురంచుఁ జెప్పి, యలు♦పల్కను నాతనితోడ మెల్లఁగన్. ౧౭ 451

క. మును దేవాసురయుద్ధం,బున జరగినయట్టివార్త ♦ బుద్ధిఁ దలఁపుమా
మనుజేశ, రాత్రి యుద్ధం,బున నడుమన్ శంబరుండు ♦ పూనిక మీఱన్. ౧౮

తే. నిన్ను మాన్పుని యసువుల ♦ నిన్నుఁ బాప
కున్న మిగులఁ గలంచుచు ♦ నొగిని మూర్ఛ
మునుఁగఁగాఁ జేసె సారథ్య♦ము నొనరుచుచు
నట్టితఱి జాగరూకనై ♦ యత్నమూని. ౧౯ 453

క. నినుఁ జావకుండఁ గాచితిఁ, గనుకన్ వరయుగ్మమొసఁగి ♦ కనుఁగొంచితివో
మనుజేశ, వాని నీయొ,ద్దన దాఁచినదానఁ గోరఁ♦దలఁచితి నిపుడే. ౨౦ 454

సీ. సత్యసంధుండవు ♦ జగతీశ! నీయొద్ద దాఁచినవరములఁ ♦ దలఁచి యడుగు
దానఁ గావున నిత్తు ♦ నానిసంచుఁ ప్రతిజ్ఞ సేసి ధర్మంబును ♦ బాసి యాయ
కున్నచో నవమాన♦మొంది యిప్పుడె నాదు ప్రాణముల్ విడుతుఁజూ♦ప్రాణనాథ
యనియె; దానిచ్చిన ♦ యవ్వరంబుల జ్ఞాపకముసేసి చెప్పిన ♦ కైకవాక్య

తే. మునకె భ్రమియించి పతి,మృగ♦యుని కపటపు
స్వనమునకు బేలువోవుచు ♦ వలనుబడిన
హరిణివిధమునఁ దాఁ జెడ ♦ నప్పు డిత్తు
నన్న ధర్మపాశంబున ♦ నతఁడు చిక్కె. ౨౨ 455

చ. తరుణియుఁ గాను మోహితుని ♦ దద్వరదాన నితాంతయత్ను భూ
వరుఁగని యప్పు డిత్తునని ♦ పల్కినదానిని వేఱువేఱ ని
త్తరుణమునందు నీఁదగువి♦ధంబును జెప్పెద నిప్డె విభూ
త్వరపడ కాలకింపుము ని♦తాంతము నెమ్మది నట్లు చేయుమా. ౨౩½ 456

తే. జ్యేష్ఠపుత్త్రునిదా నభి♦షేకమునకు
వలసినటు కూర్చియున్నట్టి ♦ వస్తువులనె
భరతు నభిషిక్తుఁజేయఁగ♦వలయు నాకుఁ
గాఁగ నిది యొకవరము సం♦గరమునందు. ౨౪½ 457

క. అనురాగంబున నీవి,చ్చిన రెండవవరముఁగోర ♦ సిద్ధించె నిదో
మనుజేంద్రా సమయము దా,నిని దెల్పెద దండకావ♦నికి రాఘవుఁడుఁ. ౨౫½

సీ. చని యందు వల్కలా♦జినముల ధరియించి జడలఁ దాలిచి మౌని♦సత్తముండు
వసియించురీతిని ♦ బదునాలుగేఁడులు వసియింపఁదగును స♦త్వరము గాఁగ
నతనిని వరమున ♦ కంపి నిష్కంటక మైనట్టి యీరాజ్యము♦జ్యంబునందు
భరతుని నుంచుమా ♦ పరమాదరంబున వాంఛింపఁగాఁ దగు♦వరము లివియె

తే. మున్నొసంగిన వానినే ♦ ముదముమీఱ
నడుగుచున్నాను నూతన♦మైన దేది
యిందు లేదు రాముఁడు వని♦కేగుచుండ
నిపుడె చూడంగవలయు మ♦హీశ నేను. ౨౭ 459

మ. మనుజేంద్రుండవు, సత్యసంధుఁడవు నీ♦మాటల్ యథార్థంబుగాఁ
జను నిల్పం గులశీలజన్మములఁ ద♦త్సత్యంబునం గావఁగాఁ
జను మౌనుల్ పరలోకవాసమునకుఁ ♦ సత్యంబె యిష్టంబు దా
నిని మించందగు శ్రేష్ఠసాధనము గా♦న్పింపంగ రాదంద్రు సూ. ౨౮½ 460

ఆ. తపమె ధనముగాఁగఁ ♦ దగు మౌనివర్యులు, చెప్పుచున్నమాటఁ ♦ జిత్తగించి
యున్నవారె మీర ♦ లుర్వీశ గావున, నాడినట్టిపలుకు ♦ నరయవయ్య. ౨౯

పదకొండవ సర్గము సంపూర్ణము.

---

౧౨ - వ సర్గము.

కైకమాటలకు దశరథుఁడు శోకించుట.

చ ధరణివిభూత్తముండు తన♦దారవచించిన వజ్రపాతభీ
కరమగు వాక్యముఁ విని ని♦కామము చింతమునింగి మూర్ఛచే

నొరగె ముహూర్తకాలమటు♦లుండియు నేమిది కృకిసంటి న
ష్టపుచె వచించునే యిటులు ♦ దాగణాశీతని నిశ్చయంబుగన్. ౧ 462

చ. కలయగు నేమొ స్వప్నమును ♦ గాంచఁగ నే నిదురింపలేదు, గా
కలఁగ చిత్తవిభ్రమము ♦ దానికి హేతువుగానగాదు, ముం
దలిదగు జన్మసంచిత♦దార్థ నహోనుభవంబు వచ్చెనో
కలఁపు నేత్రమిట్టిదయొ ♦ దక్షిణియందును గన్గనచ్చెనే. ౨ 463

చ. అగయుఁగ నా మనస్సునకు ♦ నాయతనోగజనానికారణము
క్రొత్తగ జనించెనో, యిప్పుడు ♦ గల్గిన యిట్టిది యేమొ మానుమా భూ
వనుచఁ దదీయుల స్ఫురింపమిని ♦ సర్వంసహాంబును గాంచఁజేయు; ని
వ్వగనఁ బ్రియాంగనాథయుత♦నా స్మృతితాడితుండ నేసంగ్రహుండ. 3 464

క. ధరణిఁ బడియుండె యుష్మా,నరుఁ డంత కాలమునను ♦ నడచెను మూర్ఛా
స్ఫురణమును దెల్సి యొప్పటి,కరుదేని రా నాఁడుపుట్టిన ♦ గను చింతిలెన్. 3౫

సీ. వ్యధితుండ్డై చాల వి♦హ్వలుఁడగు శేముష్టి లేనట్టి ఘోరతలమున ♦ నప్పుడు కూరు
చుండి యొంటియు యంత్ర♦మంత్రములు మంత్రముగ్నిగట్టి పెట్టిన♦యాలుగరళ
యుక్తమా కాలన♦కొప్పడి నిట్టూర్పు నిడిచి వెడలించుచును ♦ ఘనసనుమతోగ
వరరఘుం జిష్ణుడై ♦ తగుని యిట్టులంచుఁ బలుకుచు నుండు మ♦ర్మ్యరముగాఁగ

తే. నంకురించిన శోకంబు ♦ సర్వతఃగాఁగ
మూర్ఛ నొందను దరికాల♦మునను దెలివి
గలుగ దుఃఖించి క్రోధాగ్ని♦వలన సొండు
కంటఁ గాంచెదు నెలఁత ♦ గద్గదగనుచు. ౬౫ 466

సీ. క్రూరవమాని! దుష్ట♦చారిత్ర! సత్కుల మర్యాదని గాంచెంగ ♦ వంచిపట్టి
ఘాతుకి! పాపసం♦కల్పరాలా! రాముఁ డేమనపర్తిఁ జేసె♦ నేమి నేను
జేసితిఁ? దల్లికిఁ ♦ జేసినయట్లు సేవలు సేయుచున్నవాఁ ♦ డెట్టి రాముఁ
డట్లు సేవించెడు♦వట్టి రాఘవుని కీ యొసగట్టితివి కీడు ♦ నోనగుచుంగ

ఆ. నిట్లు సేయనేల ♦ యేఁ దెల్పలేమి నే,నృపతిననుచు ♦ నెంచి తీవ,
గరళయుక్తఫణిని ♦ నరయక తెచ్చిన, భంగిఁ దెచ్చుకొంటి ♦ భయము లేక. ౯

క. నను నశియింపఁ జేయుట, కే నినుఁ బోషించినాఁడ ♦ గృహముననుఁ జం
తునికరము రాము గుణగణ,మును సంస్తుతిసేయుచుండు♦మునుకొని యిప్పుడున్.

తే. అట్టి రాముని నాముద్దు♦పట్టి నేమి,తప్పు చేసినవాఁడని ♦ చెప్పి విడుతు
మేటి కౌసల్య నేని సు♦మిత్ర నేని, రాజ్యరమ నేని నింక నా♦ప్రాణమేని. ౧౧

క. విడుతుర్ బితృవత్సలుఁడై, కడుఁ బ్రియుఁడౌ రాము విడువఁ♦గానోపను నే
విడువను విడువను వత్సజుఁ, గొడుకుం గన మిగులఁ బ్రీతి ♦ కొమరారుఁజుమీ.

చ. తనయునిఁ గాంచకున్నఁ జనుఁ ♦ దక్షణమే యసుపంచకంబు; సూ
ర్యుని విడనాడి యిజ్జగము ♦ నుండునుగాక జలంబులేక స
స్యనిచయముండుఁగాక తను♦జాతుని రాముని బాసినంత నా
తనువునఁ బ్రాణముండ; దిది ♦ తథ్యము పాపమతీ! తలంపుమా. ౧౩½ 471

క. నీపాపనిశ్చయంబిది, నీపతి యసుహానిఁ జేయ♦నేర్చును వినుమా
యోపడఁతీ! యిఁకఁజాలును, నీపంతము విడువు నన్ను ♦ నిల్పుము ధరణిన్.

చ. తలయిది కైక నీదగుప♦దంబులు సోఁక నమస్కరింతు నా
కలఁకఁ దయాజించి చూపు మను♦కంపను బాపమతీ యిదేలొకో
తలఁచితి విట్లుగాఁగ భయ♦దంబగు చింతితమిద్దియేమి? వే
కలరెడు నీదుపట్టిని బ్రి♦యంబునఁ గాంతునొ లేదొ చూచెదో. ౧౪ 473

చ. భరతునియందుఁ బ్రేమగల♦వాఁడనొ కానొ యెఱుంగఁగోర్కి నీ
కరుదుగ సంభవించినటు ♦ లైనను లెస్స; పరీక్షయందు నో
తరుణిరో! వాంఛయేని ప్రమ♦దంబునఁ బట్టముఁగట్టు మిప్పుడే
భరతునకంచు నీవడుగ ♦ వచ్చునుగాని మదగ్రసూనునిన్. ౧౪½ 474

సీ. వనమునకుం బంపు♦మని చెప్పఁజాలవు కనుకనే మున్ను రా♦మునిగుఱించి
చెప్పియుంటినిగదా♦జ్యేష్ఠపుత్త్రుఁడు రాముఁ డగునాకు శ్రీమంతుఁ♦డతఁడుధర్మ
మందును జ్యేష్ఠుఁడం♦చని యట్టిమాటలు ప్రియవాదినివి గానఁ ♦ బ్రీతి నాకుఁ
గలుగుటకైనను ♦ గాని నీయందు నా కెలమి యెప్పుడు నుంట♦కేని రాముఁ
తే. డలరి సేవలు నీకుఁ జే♦యంగ దానఁ
గాని చెప్పియె యుందువు ♦ కైక నీవు
ప్రస్తుతంబగు రామోత్స♦వంబు వినియు
దుఃఖసంతప్తవగుచు వృ♦ద్ధు ననుఁ బూని. ౧౬ 475

చ. కనికర మింతలేక యిటు ♦ కాఱియపెట్టుచు నున్నదాన వీ
వును బరబోధలం దగిలి ♦ పొంకము దప్పిన కోపసద్మమున్
జనరహితంబుఁ జొచ్చితివి ♦ చాన! పిశాచములేవొయంటె నిన్
గనఁబడకుండఁ గావుననె ♦ కాఁదగు నీవిటులాడితేమనన్. ౧౭ 476

తే.- ఇంతకాలము నీతిచే ♦ నెసఁగుచుండు, నీకు నిక్ష్వాకువంశంబు ♦ నీవిధమున
ద్రోహక్రియను విపరీతబు♦ద్ధులు జనించెఁ, గాన దీనికనర్థమే ♦ గలిగె మిగుల.

తే. స్థవిశాలాక్షి నీవు ము♦న్నొక్కమాఱుఁ
జేయ వింత యయుక్తంబుఁ ♦ జిత్తహితము
గానిదియు నిప్పు డప్రియ♦మే నహితము
గానిఁ జేయుదువనినమ్మ ♦ నేను జుమ్ము. ౨౦ 478

. గురుమతియై తనరారెడు, భరతునితో రాముఁడెల్ల ♦ భంగుల సముఁడై

పరఁగుఁగదా నీకో సుం,దరి పలుసులు సముతె యనుచుఁ♦దలఁచెద ననుచున్.

తే. పలుకుచుందువు గాదె కు♦టిలమతివయి
చెప్పి తనుటకుఁ గారణం ♦ బొప్పదెన్ని
సారులో చెప్పితివి గాన ♦ స్వాంతపూర్వ
కముగఁ బలుకంగ లేనన♦గాదు సుమ్ము. ౨౧ 480

క. దేవీ ధర్మంబును నీ,వేవిధమున నైన మీఱ ♦ నెంచవు భయమే
యూనహీలు నీకు నిత్తఱి, నావిధ మెటువోదెఁ జూరు♦యతునిన్ రాముణ్.

చ. అతిశయధర్మచిత్తుని సు♦దాత్మజునిం బదునాలుగేండ్లు దు
ర్గతిఁ గనునట్లు గానలను ♦ గాపురముండఁగఁ బంపనెట్లు లో
హితముగఁ దోఁచె నీకు మది♦రేక్షణ యూనుకుమారు ధర్మసం
గతదృఢచిత్తు గాద్రముగు ♦ కానవసింపుసటంచుఁ జెప్పఁగన్. ౨౨ 482

చ. మనమున నెట్లు తోఁచెనొకొ ♦ మంచిదిదంచు; శుభేక్షణా! మనో
జ్ఞుని రఘువంశభూషణుని ♦ జొక్కపు సేవలు నీకుఁ జేయువా
నిని బురినుండి తోలుటకు ♦ నీవడుగన్ గత మేమి చెప్పు నీ
తనయునికంటె నెక్కువగఁ ♦ దా నొగి సేవలు నీకుఁ జేయుఁగా. ౨౪ 483

క. కానన్ రామునికంటెన్, సూనుండగు భరతునందుఁ ♦ జూడ విశేషం
బే నేను; రాముఁడస నో, మానిని! సేవించు నధిక♦మర్యాదఁగనున్. ౨౫ 484

క. నినుఁ బూజించును నీచె,ప్పినపనులను జేయు మనుజ♦నృపభుని శ్రీరా
ముని విడిచిన నధికంబుగ, వనితా సేవించుచున్న♦వాఁ, డెవఁడొక్కో. ౨౬

క. కలరెన్నివేలొ స్త్రీపురు,షులు సేవకపదమునందు ♦ శోధించిన వా
రలలో నొకరును సుతుప్పిఁ, గలతప్పును విప్పిచెప్పఁ♦గల్గిర చెపుమా. ౨౭

క. పోనిమ్ము లేని నిందను,గానీ కల్పించి చెప్పఁ♦గల్గిరె; వినుమీ
మానిని పురుషలలాముం,డై నెగడుచు నిర్మలాత్ముఁ♦డగు, రాఘవుఁడున్. ౨౮

సీ. సర్వభూతంబుల ♦ సాంత్వనోక్తుల నుపలాలించు దేశస్థు♦లను నభీష్ట
కార్యము ల్సేయుచుఁ ♦ గడుఁబ్రీతి మన్నించు భూతహితాకృతిఁ♦బొలుచు సత్య
మునను స్వర్గాదుల♦ మునుకొని దాను జయించును మఱియు న♦భీష్టదాన
ముల నొసరించి బీ♦దలను స్వాధీనులఁ జేసికొనున్ భక్తి♦ సేవలెల్ల

తే. గురువులకు జేసి వారలు ♦ గూఢవిషయ,ములను దనకుపదేశింపఁ♦గలుగునట్లు
చేసికొను సంగరస్థలిఁ ♦ జేరినిల్చి, ధనువు నే మూసి శాత్రవు♦లను జయించు.

*సీ. సత్యము పరలోక♦సాధనదానముల్ తపమును నిజదేవ♦తాప్రియంబుఁ
గనఁ జేయు త్యాగంబు ♦ జనసంఘమందెల్ల మంచిమనస్సున ♦ మించియుండుఁ

---

* "సత్యం దానం తపస్త్యాగో మిత్రతా శౌచ మార్జవమ్, విద్యాచ గురుశుశ్రూషా ధ్రువా ణ్యేతాని రాఘవే" అనియూ. ఇందలి ప్రతిపదమునకు వ్యాఖ్యాతృనభిప్రాయము గొని యిది వ్రాయఁబడినదని యెఱుఁగవలయు.

చెలిమియు, లోపల ♦ వెలుపల శుద్ధియుఁ గపటరాహిత్యంబు ♦ గలిగియుంట
విద్యయు, గురులసే♦వించుటయు నను నీ గుణములు తప్పక ♦ గూడియుండు

తే. రామునం దెప్పుడు; మఱియు ♦ భామ యార్జ
వమను నుత్తమసుగుణసం♦పన్నుఁ డగుచు
దివిజసముఁడయి ఋషివలెఁ ♦ దేజరిల్లు
నతని వనమునకుం బంపు ♦ మనెద దెట్లు?. ౩౧ 489

చ. వనికిని బంపుపాతకము ♦ వారకచేయ నదెట్లుగల్గెనో
మనము కుమారుఁడందఱకు ♦ మంచిగ సేవచియించునట్టి రా
మునకును విప్రియంబెటుల ♦ బుద్ధి స్మరింపఁగనేర్తు? వింక నా
తనయుని నీకుఁగాఁగ నహి♦తంబులు వల్కఁగనేర్తుఁ జెప్పుమా. ౩౨ 490

తే. క్షమయుఁ దమమును ద్యాగంబు ♦ సత్యధర్మ
ములుఁ గృతజ్ఞత ప్రాణిస♦మూహములకు
హింససేయమి యనునివి ♦ యెవనియందుఁ
గలవో యాతఁడు దక్క నా♦గతి యిఁకేమి?. ౩౩ 491

క. విను కైకా! వృద్ధుఁడఁ జావునకున్ సిద్ధముగ నుందుఁ♦బో దీనుఁడనై
నినువేఁడి వేఁడి యడిగెదఁ, నను దయకుం బాత్రుఁ గాఁ గొ♦నంగందగుఁజూ.

చ. ననుఁ గనఁ జాలి పుట్టును మ♦నంబున నెవ్వరికైన; నింకనున్
వనధులె యెల్లగాఁగలిగి ♦ భాసిలు భూస్థలి నాకు నేదివ
చ్చునొ యదియెల్ల నీకిడెదఁ ♦ జూడుము సత్కృప, రామచంద్రు నీ
మనమునఁ గ్రోధభూతమును ♦ మాత్రము చేరఁగనీకు వేఁడెదన్. ౩౫ 493

సీ. అంజలి చేసెద ♦ నభిమతంబేని నీ పాదమ్ములను గూడఁ ♦ బట్టుకొందు
రాముని రక్షింపు ♦ ప్రతిన దప్పి యధర్మమునకు వశుండనై ♦ చనఁగ నన్నుఁ
జేయకు; మనుచు నా♦క్షితిపతి దుఃఖాభితప్తుఁడై పలవించి ♦ తత్క్షణంబ [గ్ర
మూర్ఛమునుంగుచు ♦ భూమిపైఁ దొరలుచు శోకంబున మునుంగు♦చున్ మహో

తే. శోకవారాశితీరంబుఁ ♦ జూడఁగల్గఁ
జేయుమా యని పలుమాఱుఁ ♦ జేతులొగ్గి
ప్రార్థనము చేయుచుండ న♦ప్పార్థివేంద్రుఁ
గడుభయంకరరూపయై ♦ కైకయపుడు. ౩౬ 494

చ. కనుఁగొని చాల భీకరము♦గాఁ బలికెన్ క్షితిపా! వరద్వయం
బును మునుపిచ్చి యందులకు ♦ భూర్యనుతాపముఁ బొందెదేల? యిం
కను ధరలోన. వీరుఁడవు ♦ గాఁ గనుపట్టుచు ధార్మికుండ నే
నని యెటుపల్కనేర్తువు? ధ♦రాధిప! మానులు పొల్తురెందఱో. ౩౭ 495

క. వారెప్పుడైన నీతోఁ, జేరినచో నొకటిగాఁగఁ ♦ జెప్పెఱ ధర్మో

క్షారప్రసంగ మ్మత్తఱి, నారంభము సేయునప్పు ♦ డా రాజన్యుల్. ౩౯౪ 496

క. మనుజేశా! నీకుపకృతి, నొనరించినశక్ర కప్పు ♦ డొసఁగితి వరముల్
వనితకు నేగతి నుపకృతి, నొనరించితి వన్న నేమి ♦ యుత్తరమిడుదో?. ౪౦ 497

ఆ ధర్మవేత్తవగుటఁ ♦ దగవారలడిగిన, దానికుత్తరంబు ♦ దగినరీతి
నెట్లు చెప్పఁగలవో ♦ "యేనుయుద్ధంబునఁ, దెలివి తప్ప రథము♦వలికిఁ దోలి.

సీ. శిశిరోపచారముల్ ♦ చేసి కాపాడెనో యెవ్వతె కరుణింప ♦ నిపుడు నేను
బ్రదికి యున్నాఁడనో ♦ వనితకా యుపకారిణికిని ముదంబున ♦ నేనొసంగి
నట్టి యవ్వరముల ♦ నలరుచు మిథ్యగావించితిగా" యని ♦ మించుపూన్కి
నచియింతువే? నీవు♦ప్రతిన తప్పకుము గూర్తఱి వరంబులనిచ్చి♦మఱియునిపుడె

తే. వేఱువిధమునఁ బల్కెదు ♦ పృథ్వీపతివి, నీవె యిట్లాడు దేని గూ♦భూవిభులకుఁ
గల్లలాడెడు వారను ♦ గాఢకిల్బిషంబుఁ గల్గింతు వీ యట్లు ♦ చనునె సేయ.

సీ. శైబ్యుని దానమే♦సరణిదో యని పరీక్షింపఁగా నెంచఁగా ♦ జిష్ణుఁడయ్యె
నగ్ని పావురమయ్యె ♦ నవి శ్యేనరముంబుగాని యొకదాని భక్షింప ♦ నొకటివెంట
నంటిరా నవి రెండు ♦ నపుడు శైబ్యునిచెంతఁ జేరఁ బావురమాది ♦ శిబినిగాంచి
శరణుచొచ్చె నతండు ♦ పరిరక్షణముసేయువాఁడ నటంచని ♦ పలికె నంత

తే. శ్యేన మరుదెంచి బ్రహ్మర్షి♦శ్రేష్ఠముస్మ్మ
నాకుఁ బావుర మాహార ♦ మీనెపుఁదగు
దాని నిమ్మన నాతండు ♦ దానికీయ
బదులుగా నన్యమాంసంబుఁ ♦ బడయఁగలవు. ౪౨౪ 500

చ. అనవిని యెంగ యిట్లనియె ♦ నట్లయినన్ ధనసంగమాంసమే
కొనఁగఁ దలంతు దాని నిటఁ ♦ గోసి యొసంగుము యన్న నాతఁడున్
దనదు శరీరమాంసము ము♦దంబునఁ గోసి యొసంగి యెంగ కా
ర్తిని బడియున్న పావురముఁ ♦ దృష్టినిఁ బ్రోంచఁగఁ గాచెనో విభూ. ౪౨౪

తే. మున్నలర్క్యాఖ్యవిప్రుండు ♦ కన్నులొసఁగ
బ్రాహ్మణున కిచ్చి తానొందెఁ ♦ బరమగతిని
సమిరు లఙ్ఘింపఁ దా సమ♦యంబునేసి
నేలఁ దాఁటఁడు సింధువే♦వేళనైన. ౪౩౪ 502

సీ. శైబ్యుండు మొదలగు ♦ క్ష్మాపాలకులదైన వృత్తాంతముల స్మరి♦యించి సైన
శపథంబు వృథ సేయ ♦ నిపుడు పూనక నిర్వహింపుమా దుర్బుద్ధి♦నీవు ధర్మ
హానికి నోర్చి రా♦జ్యంబున శ్రీరాము నభిషిక్తుఁగాఁ జేసి ♦ యతనితల్లిఁ
గౌసల్యఁగూడి సు♦ఖంబుగఁ గ్రీడింపఁ గోరుచున్నావు నీ♦కోర్కె తెలిసె

తే. నిపుడు నేఁగోరినది ధర్మ♦మే నధర్మ
మేని మంచిది యేఁజెడ్డ♦దేని గాని

నాకు నిప్పుడు నీవిచ్చి♦న వరయుగము
సార్థకము చేయఁగాఁ దగు ♦ నవనిపాల. ౮౬ 503

క. దానికి వ్యతిరేకమ్మే, మేనియు జరగంగరాదు ♦ హితమగు శపథం
బో నరపాలక విడిచియొ, సూనున కుత్సవము చేయఁ♦జూతువ యేమో. ౮౬౹

చ. పనివడి నీవు దాని జర♦పంగని యిప్పుడె నీదు ప్రోల నే
గనుఁగొనుచుండఁగా విషముఁ ♦ గ్రక్కున నెంతయుఁ ద్రాగిచత్తు; రా
ముని జనయిత్రి నాసవతి ♦ మోదమునన్ నృపుతల్లియాటచే
జను లొగిఁ జేతులొగ్గఁ గని ♦ సంతసమందుచుఁ బొంగుచుండఁగన్. ౮౭౹

తే. ఒక్కదినమైనఁ జూతునే ♦ నుర్విమీఁద
బ్రదికి యుండుటకంటె నా♦మదికి మృతియె
మేలుగాఁ దోఁచుచున్నది ♦ మేదినీశ
వనములకు జ్యేష్ఠపుత్త్రునిఁ ♦ బనుపకీవు. ౮౮ 506

క. దానికి బదులుగ నీవే,మేని మహోపకృతిఁ జేయ♦నెంచిన నే న
ద్దానన్ దృప్తింగొనసని, సూనునితో డాత్మసాక్షి ♦ చొక్కపుఁ బ్రతినన్.

క. ఒనరించుచున్నదానన్, వినుమని యీరీతిఁ బలికి ♦ విలపించుచు న
జ్జనపతి వేఁడిన నుత్తర,మును జెప్పక యూరకుండె; ♦ భూపతి యంతన్.

సీ. వనవాసమునకు రా♦మునిఁ బంపుటయుఁ దనతనయున కభిషేక♦మునుజరపుట
యును దనకిష్టంబు♦లని కైక మిక్కిలి యశుభకరంబులై ♦నట్టి వరము
లడుగఁగావినియింద్రి♦యంబులువ్యాకులములయిమార్గముతప్పఁ♦బలుకకొక్క
గడియకాలంబుండి ♦ కడు నప్రియము లాడినట్టిప్రేయసిఁ గేక♦యాత్మజఁ గను

తే. ఱెప్పవేయక కాంచుచు ♦ నప్పు డతివ
వనమునకు రామునింబంపు ♦ భరతుఁ బట్ట
భద్రునిం జేయుమనిన య♦ప్పలుకు శోక
దుఃఖములఁ గూర్చి వజ్రంబు♦తో, సమమయి. ౯౨౹ 509

చ. మనమున కప్రియంబగుచు ♦ మర్మవిభేదన మాచరింపఁగా
విని సుఖమొందఁడయ్యె రఘు♦వీరుఁడు ఘోరతదీయ నిశ్చయం
బును దనదౌ ప్రతిజ్ఞను స్వ♦బుద్ధిఁ దలంచి మఱేనుచెప్పఁగాఁ
దనకు స్ఫురింపమిన్ సుకృత♦ధాముని రామయటంచుఁ బిల్చెన్. ౯౩౹

సీ. నిట్టూర్పు విడుచుచు ♦ నెఱినఱుకంబడినట్టి మహీరుహ♦మట్లు గూలఁ
బడియెను; నష్టచి♦త్తుఁడగు నున్మాదిరీతిని రోగబలమునఁ ♦ దెలివి దప్పి
నట్టి రుగ్ణునిపోల్కి ♦ నహితుండికుని మంత్రబలమున వీర్యంబు ♦ వదలినట్టి
సర్పమ్మువీరున ♦ జగతీశుఁడపుడయ్యె; నంత దీనోక్తుల ♦ నతివఁగాంచి

తే. తగని యీ కార్యమును నీకుఁ ♦ దగిన దనుచుఁ
దోఁచునటు బోధ సేసె నే♦దుర్జనుండు
భూతమొక్కటి పట్టి నీ♦బుద్ధిఁ జెఱుపఁ
బల్కినట్టులు నాప్రోలఁ ♦ బల్కి దీవు. ౫౧౧॥ 511

మ. వనితా సిగ్గొకయింతలేదె; మును నీ♦బాల్యంబునన్ నీదు వృ
త్తిని నీతీరునఁ బాడుగాఁగఁ గన నీ♦దేహంబు ప్రౌఢత్వముం
గనఁగానే విపరీతమైనపగిదిం ♦ గాన్పించె నావృత్తి రా
మునిఁ గానన్ వసియింపఁ బంపు; భరతుం ♦ బూన్పందగున్ రాజుగాన్.

చ. అని యిటులేల క్రూరమగు♦నట్టి వరంబును గోరితీవు; నీ
మనమున నిట్టి భీతిదగె ♦ మానిని నీపతికిన్ నగన్ జగం
బునకును నీతనూజునకు ♦ బుద్ధిని మేలును గూర్పఁ గోరుదేఁ
దనయుని రాజుఁ జేయుటయు ♦ దాంతుని రాముని గాననుండఁగాన్. ౫౧౩॥

క. పనుచుటయు ననెడి యీ యఘ, జనకంబగు తలఁపు మానఁ♦జను నీకు మదు
క్తిని వినుమా సద్బుద్ధిని, గనుమా దుష్కార్యమిద్ది ♦ గాన నుడుగుమా.

సీ. కరుణమాలినదాన ♦ వరయఁ గాఁబట్టియే కానకుఁబంపు రా♦ఘవునినంటి
వల్పబుద్ధివి గావె ♦ యక్కాట నీకిట్టి పాపంపుఁ దలఁపులు ♦ పట్టువడియెఁ
బ్రాగ్జన్మమందును ♦ బాపమొనర్చితి కాన నల్పపుబుద్ధి ♦ కలిగె నీకు
రాముండు నేను నీ♦క్షేమప్రియముచేసి దుఃఖమ్ము నీమదిఁ ♦ దోఁపఁ జేసి

తే. తిమొ యెఱుంగము, నీవు మ♦దిం దలంచి
నట్లు రాముని విడిచి నీ♦యాత్మజుండు
రాజ్యమేలంగఁ బూను నా♦రాముమించు
ధర్మమున భరతుండని ♦ తలఁతు నేను. ౫౧౫॥ 515

క. వనములకుం జను మని నే, నన రాముని మోముకాంతి ♦ యప్పుడె యందం
బును దప్పఁగ రాహుగ్రస్తనిశాకరుఁ బోలియున్న ♦ తఱి నెటుచూతున్.

సీ. మంత్రులతోఁ గూడి ♦ మానుగఁ దలపోసి యేర్పఱించితి మఱి♦యెల్లహితుల
కును దెల్పి స్థిరముగాఁ ♦ గోరి నిశ్చయమును జేసి రాముని కభి♦షేకమొనరు
పంగ మంచిదియను ♦ భావంబుఁ గొంటిని దనసేనపగవారు♦తలఁపడి వధి
యించుచు నుండంగఁ ♦ గాంచినయట్టులు హర్షంబునన్ నిశ్చ♦యంబు చేసి

తే. నట్టి భావము తలక్రిందు♦లై చనంగ
నెట్లు చూతును? రాముని ♦ కెలమి నుత్స
వంబు సేసెదనని పిల్వఁ♦బంప నృపులు
పలుదెసల నుండి వచ్చిరి ♦ వార లిపుడు. ౫౧౭॥ 517

క. ననుఁగని యేమందురు? నీ,తనయుం డిక్ష్వాకుకుల ని♦ధానము రాజ్యం

బును జిరకాలము పాలిం,చెనె బాలుండిపుడు వనికిఁ ♦ జేరఁగ జన్నె. ౬౫

సీ. "బుద్ధిమాలిన వృద్ధ♦భూపుండు చిరకాల మేలెనుగాని యే♦మేనిఁ దెల్వి
యున్నచోఁ బుత్త్రకు ♦ నురుతరాటవికిట్లు పంపునే? యక్కటా! ♦ పాపమనక"
యని యందురేకదా ♦ ఘనగుణవంతులు వృద్ధులు విద్యచే ♦ వెలయువార
లెందఱో యరుదెంచి ♦ యెచ్చట నున్నాఁడు రాముఁడటన్న వా♦రలకు నేమి

తే. యుత్తరము చెప్పఁజాలుదు ♦ నొక్కమాఱు
వరయుగము కైక కిచ్చితి ♦ భరతుని యువ
రాజు సేయంగ వనికిని ♦ రామునంప
వలయునని కైక పీడింప ♦ బడలి నేను. ౬౬ 519

చ. వనికిని రామునంపితిని ♦ వారక యంచని సత్యమాడినన్
మునులు వినంగ రామునకు ♦ మోదము మీఱఁగ యావరాజ్యమి
త్తు ననిన నాదువాక్య మది ♦ దోఁపదొకో, యనృతం బటంచు; స
భ్యనిచయమెల్లనున్ వినఁగఁ ♦ బల్కితిఁగా సభలోన దుర్మతీ. ౬౬౹ 520

క. తనయుని వనమున కంపిన, విని యాకౌసల్య యెట్టి♦విధమునఁ బలుకున్
ననుఁజేరి యిట్టియపకృతి, నొనరిచి నేనేమి దాని♦కుత్తర మిత్తున్. ౬౭౹ 521

సీ. సతతంబు నాకుఁ గౌ♦సల్యప్రియంబునే కోరుచుండును, దన♦కొడుకునందుఁ
బ్రీతియుఁగలయది♦ప్రియభాషిణియుఁ గానఁ బరిచర్యలొనరించుఁ♦బరమనియతి
దాసిగా; మఱియు ద్యూ♦తమ్ము లోనగువినోదమ్ముల సఖివలెఁ ♦ దా నొనర్చు
ధర్మములను జేయు♦తఱి భార్యవలె సహాయముసేయునాకుహి♦తమును దెలుపు

ఆ. కాలమునఁ దోడఁబుట్టువు ♦ లీల నలరుఁ
దనువు పోషించుతఱిని దా ♦ జననిరీతి
నాదరము సూపుఁ బట్టంపు ♦ నతివ ననుచు
గర్వమును బూనియుండ దె♦క్కాలముననుం. ౬౮ 522

క. ఆయాయివిధంబుల నా,ప్రేయసి ననుఁ గొల్వఁదగిన ♦ విధమున నేనో
యాయా సత్కారంబులఁ, జేయఁగఁ దగువాఁడనయ్యుఁ ♦ జేయను జుమ్మీ.

క. నీమది కోపంబందునొ, యేమో యని సుంతయేని ♦ యేసత్కృతులం
గామిని నలరింపను గా,నే మును నీయందుఁ గలుగు ♦ నెమ్మికతమునన్. ౬౯౹

ఆ. తెలివిలేమి నీకుఁ ♦ దృప్తిఁగాఁ జేసిన, యుపకృతులు నవెల్ల ♦ నొగిఁ ద్వదుగ్ర
దుర్జనత్వమిపుడు ♦ తోఁచుట వ్యర్థంబు, లగుచుఁ దాపకరము ♦ లయ్యె నాకు.

ఆ. వ్యాధిపీడితునక♦పథ్యంబు లౌ వ్యంజ,నాదు లొప్ప నున్న♦యన్న మెట్లు
బాధసేయునట్లె ♦ బాధించుచున్నవి, నమ్మదిఁక సుమిత్ర ♦ నన్ను నిజము.

చ. పలికినమాటఁ ద్రిప్పుటయుఁ ♦ బంతముపట్టినరీతి రాముఁ గా
నలకును బాఱఁద్రోలుటయు ♦ నాతి కనుంగొని ప్రీతిపాత్రుఁడై

చెలఁగెడు రామచంద్రు నిటు ♦ చేసె మదాత్మజు నేమి సేయఁగాఁ
దలఁచెనొ యన్నభీతి దన ♦ ధైర్యము మాపఁగ నమ్మునేనన్. ౭౧౹ 527

ఉ. ఏను వ్రతుం బనాఁట హృద ♦ యేశుఁడు కానల కేగి యుంటఁ దా
దీనతఁ దోఁప నొక్కరితఁ ♦ దీవ్రతరాప్రియవార్తలన్ విను
జానకి యక్కటా! తుహిన ♦ సానుసదాయత పార్శ్వమందు నెం
తేని మనోజ్ఞఁ గిన్నరుని ♦ నెల్లెకొ పాసిన కిన్నరీగతిన్. ౭౩ 528

క. తనవిభు నెనెడఁబాపఁగ, వనితామణి సీత దుఃఖ ♦ వార్ధి మునుఁగుచున్
దనప్రాణంబుల వే విడు,చును గా! యకటకట! యేమ్చు ♦ చున్ బతికొఱకై.

క. పురివెడలి రాముఁ డడవికి, నరుగుచు నుండంగ నాస ♦ నుందుం జేయన్
ధరణిజ దానికి నేడ్వఁగఁ, జిరకాలము బ్రదుకఁ గలనె ♦ చెప్పుము కైకా.

తే. నేను జచ్చినతరువాత ♦ నీవు విధవ
వగుచుఁ బుత్రునితోఁ గూడి ♦ యవని నేలు
దువు; ప్రియాత్మజుఁ డడవికా ♦ త్రోవఁ బట్టి
పోవఁగాఁ బ్రాణముల నెట్లు ♦ పూననేర్తు. ౭౪౹ 531

సీ. క్షుణ్ణమైన బ్రదుక ని ♦ జంబిడ్డ నిన్నుఁ జక్కనిదానవని మున్ను ♦ గాంచి యింత
దనుక సాధ్వివటంచుఁ ♦ దలఁచితి నీదుర్గుణములు బయల్పడ ♦ నాఁటి నీవు
దుష్టురాలి వటంచుఁ ♦ దోఁచె స్త్రువమ్ముగాఁ; గన్నులకును బ్రీతి ♦ కరముగాఁగఁ
గన్పడు సుదన్యంబు ♦ గరళసంయుక్తంబుఁ బ్రాగి తర్వాతను ♦ దానిదుర్గు

తే. ణము ననుభవించు కుజనుచం ♦ దంబు నాకుఁ
బట్టియున్నది; నీవింత ♦ వఱకు మోస
పుచ్చఁగాఁ జాలు మాటలు ♦ ముచ్చటించి
నన్ను లాలించుచుంటివో ♦ వన్నెలాడి. ౭౭ 532

చ. హరిణము మోసపోవఁ దగు ♦ నట్టి స్వరంబును బాడి దాన నా
హరిణము చెంతఁ జేరఁ గుది ♦ యంగనుబట్టి వధించు వ్యాధుఁడే
కరణి; వధించితీవు నను ♦ గ్రామ్యసుఖార్థము పుత్రునబ్బి దు
ష్టరమణిఁ గోరునన్నుఁ గని ♦ సజ్జనులందఱు రాజవీథులన్. ౭౮ 533

ఆ. ఇతఁ డనార్యుఁడంచు ♦ నెంతయుఁ దూషింత్రు
సురను ద్రావు భూమి ♦ సురుని నింద
సేయుకరణి; నిజము ♦ హా యేమిదుఃఖంబు
కష్టమిట్టి దెపుడు ♦ కలుగలేదు. ౭౯౹ 534

క. వనములకంపుము శ్రీరా,ముని నని నీవన్నమాట ♦ మునుకొని యోర్వం
గనుజాలితి నేనంవిధ, ఘనదుఃఖము పూర్వజన్మ ♦ ము ఫలవిధమునన్. ౮౦౹ 535

తే. అప్రతీకారమై నాకు ♦ ననుభవింపఁ, దగినదై సంభవించె; నో♦తన్వి! దుష్ట
చిత్త పాపాత్ముఁడను గానఁ♦జిరతరాబ్ద,ములు సుఖంబుగ రక్షింపఁ♦గలిగినాఁడ.

క. తెలియక తనుబంధింపం, గల యురిత్రాటిని జెలంగి ♦ కాపాడుగతిః
లలిఁగాచితి నారజ్జువు,వలెఁ జంపం జూచితివిగ ♦ పాపి కిదితగుః. ౮౦౫ 537

క. ఏతావత్పర్యంతము, నీతోఁ గ్రీడించుచుంటి ♦ నిను మృత్యువుగా
నే తెలియఁజాలనైతిని, నీతఱిఁ దెలిసితిని జండి ♦ వీపసి మదిలోః. ౮౧ 538

క. తెలియక బాలుం డొంటిగ, నలరారుచుఁ గాలఫణిని ♦ నల్లనహస్తం
బులఁ బట్టురీతి నిన్నుం, జెలఁగి కరగ్రహణమేను♦సేసితి నకటా!. ౮౧౫ 539

సీ. ఆమహాత్ముఁడు రాముఁ ♦ డపితృకుఁడయ్యనే జీవించియుండుట ♦ చేతఁ బొందఁ
బడుసౌఖ్యములు లేమిఁ♦బాపాత్మునుఁగాంచి యిప్పురజనులుఫృ♦థ్వీశుఁడితఁడు
మూర్ఖుండు మిగులఁగా♦ముకుఁడునంచునిజంబుగాఁగనాక్రోశింత్రు♦కైకమాట
లను విని యిట్టి పు♦త్రుని వనంబుల కంపుచున్నాఁడు గావున ♦ నువిద కితఁడు

ఆ. వశ్యుఁడయ్యె నంచు♦బహువిధంబుల నన్నుఁ,బలుకువార; లింత♦వఱకురాముఁ
డఖిల సువ్రతముల ♦ నాచరించుచు బ్రహ్మ,చర్యనియతి గలిగి ♦ సాధువగుచు.

క. గురుశిక్షనొంది శ్రమపడి, నిరతము కాలంబుపుచ్చె ♦ నింతీ సుఖమం
దు రతిం గనియె యెఱుఁగఁడు, స్థిరసుఖముం గనెడువేళ ♦ జింతాశ్రమముల్.

తే. మరలఁ గల్గె నాపుత్త్రుండు ♦ మంచివాఁడు, గాన నడవికిఁ బొమ్మని ♦ నేను బలుక
బదులు రెండవమాటను♦బలుకకల్లె, చనెద మీయాజ్ఞ నను ని♦జంబుకైక.

క. వనమునకుం బొమ్మని నే, ననఁగా నతఁడట్లు పోక ♦ యాజ్ఞ కహితరీ
తిని నడచునేని నాకది, కనఁ బ్రియమగునట్లు సేయఁ ♦ గడఁగఁడతఁడు సూ.

క. తనయుఁడు శుద్ధమనస్కుఁడు, కనుకః ననునట్టివానిఁ ♦ గాఁ దలఁచి వనం
బున కేఁగు మన్నఁబోయెద, నను నాయది వేఱుభావ♦మని యెఱుఁగఁడుగా.

క. తనయుం డడవికిఁ బోయిన, జనులెల్లను ధిక్కరింత్రు ♦ చనునే యోర్వం
గనుదానిఁగడకుమృత్యువు, ననుఁగొనిచనుయమునిగ్రహము♦నకుశీఘ్రముగః.

తే. నేను మృతిఁగన సుతుఁడు వ♦నికి జనంగ
మిగిలినట్టి కౌసల్యలో♦నగు మదిష్ట
జనుల కింకేమి కష్టంబు ♦ సరఁగఁ జేయఁ
దలఁచితివో పాపచిత్తంబు ♦ గలిగియుంట. ౮౯౫ 546

చ. వనముల కాత్మజుం డరుగ ♦ వానిఁ దలంచుచుఁ దల్లిచచ్చు; రా
ముని నెడఁబాసి లక్ష్మణుఁడు ♦ మోహము గాంచఁడు గానఁబోవు నా
తని వెనువెంటనే వనికిఁ ♦ దప్పియుసోదరుఁ డేగఁగాదె నీ
తనయునివెంట నింక నృపు♦తద్వయ మింటను లేకయుంటచేః. ౯౦ 547

తే. మిగుల దుఃఖించి నాతో సు♦మిత్ర నచ్చు
యమునిపురమున కేగితి ♦ నాత్మజత్ర
యమును గౌసల్యను సుమిత్ర ♦ నట్లె నన్ను
దుఃఖమున ముంచి సుఖియింపు ♦ తోఁచినట్లు. ౯౬॥ 548

సీ. ఇక్ష్వాకువంశ ను♦త్తమనఁగు రాజ్యంబును శాశ్వతము సుగుణ♦సత్కృతంబు
గాదిలిపాటొంతఁ♦గాఁ జేయఁగానిదె తగు నేను రాముంపు ♦ దానివిడిచి
చనిన నాకులముగఁ ♦ దనయునితోఁ గూడి పాలించనవు నీవె ♦ ప్రభ్వివగుచు
నవనికి రాఘవుం ♦ డెగుగుట భరతున కిష్టమే యగునేని ♦ మృతుండనైన
తే. నాకుఁ బ్రేతకృత్యంబులు ♦ నీకొమరుఁడు
సేయఁగా రాదు; వినుము యో♦షి! దురాత్మ
రాలు! కటకట! నాశత్రు♦రాలు! నన!
వాంఛితముఁ దీర్చుకొన నింక ♦ నమ్ము నీవు. ౯౭॥ 549

చ. పురుషవరేణ్యుఁడైన సుర♦పుంగవుఁడున్ ననికేగ నేను భా
స్కరసుతపట్టణంబునకుఁ ♦ గాపురి నేగఁగ నిప్పుడిట్లు గ
ర్వమువుగ మంగళాకృతిని ♦ జెందిన నీవును భర్తృహీనవై
భరతుని గూడి రాజ్యమును ♦ బాగుగ నేలెదు లేవె రాక్షసీ!. ౯౮॥ 550

సీ. నృపపుత్రియును నొక♦నెపమున నాయింట నుండెడు నీవె నా♦కుగుతరాప
కీర్తి భువిని గ♦ల్గిన చిరస్కారంబు నీవె నీచంబయి ♦ నెగడునట్టి
యపహాసమును నీవె ♦ యిది పాపమతివైన నాకుఁ గల్గంగ♦ననిరా, యగును
బ్రభువు నాపుత్రుండు ♦ రాముఁడు వనసీమనొప్పుడు గథముల ♦ హాస్తిఘోట
తే. కములు నెక్కరో యిష్టంబు ♦ కరిణిఁ గినుగు
నట్టివాఁ డిప్పు డత్యుగ్ర♦మైన యడవి
సమిగుఁదమ్ముతో నెట్లు ♦ నడువఁగలఁడు
తాలుఁపుమా రాక్షసీ! వందు♦గలుగకున్న. ౯౯॥ 551

సీ. ఎలమి రాముఁడుభుజి♦యించను వేళలఁ గుండలములొప్పఁ బాచకు♦లమున వేస్త్ర
నేముందు నేముందు ♦ నేను ముందనుచును సాత్త్వికాహారముల్ ♦ సరసపాన
కములు పట్టింతురు♦గద యెట్టులా ముద్దుతనయుఁ డోగగును జే♦దునుగటుకము
నైన వన్యాహార ♦ మనుభోంకఁగాఁ దిని బ్రదుకు సతిశ్లాఘ్య♦వస్త్రములను
తే. గట్టి చిరకాల సుఖములఁ ♦ గలుగఁజేయు
శయ్యలఁ బరుండి యుండి యి♦సమయమందుఁ
గానఁ గాషాయవస్త్రముల్ ♦ గట్టి కటకు
నేలపైఁ బవ్వళింపంగ ♦ నేర్చునెట్లు. ౧౦౦॥ 552

క. వనమునకు రాముపంపుము, తనయున కీ రాజ్యమిమ్ము ♦ తగ నని ముందుల్
వెనుకయుఁ జక్కఁగఁ బరికింపని యీకొన్ర్పంపుఁబల్కుఁ ♦ బల్కుమటంచున్.

క. నీకెవ రుపదేశించిరో, నాకుం దెలియంగఁ జెపుమ ♦ నారులు తలఁపఁ
లోకమున స్వార్థపరతం, జేకొని గూఢముగఁ గీడు♦సేయుదు రస్సీ. ౧౦౨ 554

తే. వనితలెల్లను నిట్టివా♦రనుచుఁ జెప్ప
భరతుజననిని గూర్చియే ♦ పలుకువాఁడఁ
బరులకును నీకు నీయభి♦ప్రాయ మపకృ
తిని గలుగఁ జేయుచున్నది ♦ తెలియవేమి. ౧౦౩ 555

సీ. నీవు పూనినపని ♦ నెఱవేర్పఁ జూచెదు ఘాతకురాల దుః♦ఖములఁ బెట్టి
ననుఁ దపింపఁగఁ జేయఁ♦గను బూనితివె యిట్టి చెడుభావ మేనేమిఁ♦చెడ్డ నీకుఁ
జేసితి హితమునే ♦ చేయు రాముఁడు మాత్రమే మపకృతిచేసె♦నిపుడు చెపుమ
జనకుల ప్రేమించు ♦ తనయుల విడిచిన విడఁతురు పురుషులు ♦ ప్రీతిపాత్ర

తే. లైన భార్యల మానిన ♦ మానుకొంద్రు
భార్యలును బ్రాణవిభులను ♦ బాయుదు రిది
లోకులకుఁ గోపకారణ ♦ మేకరణిని
గాక యుండునుగాని యో ♦ కైక! యిపుడు. ౧౦౪ 556

క. వని కేనంపఁగ దుఃఖం,బున రాముఁడు మునిఁగియుండఁ ♦ బోలంగనె నా
నిను స్థావరజంగమములు, గొనకొని యో మూర్ఖురాల! ♦ కోపించుఁ జుమీ.

సీ. అందఱికంటె నా♦కధికమాత్మజునందుఁ బ్రేమ కావున రఘు♦రాముఁ డొకటి
దేవకుమారుని♦తీరున సహజమౌ సౌందర్యమునఁ బొల్చి ♦ సకలరత్న
భూషణావళులను ♦ భూషితుండై మత్తవారణగతి మీఱ ♦ వచ్చుచుండ
మనసునఁ జూచిన ♦ మఱియు దవ్వులఁ జూచినను సంతసంబు నా♦కనుపమాన

తే. ముగఁ జెలంగుచునుండుఁ జ♦క్కఁగ సమీప
మున నె రాఁ గంటినేని నా ♦ తనువునందు
నపుడె తారుణ్యమొదవిన ♦ యట్టులగును;
ఇనుఁడు లేకున్న లోకప్ర♦వృత్తి గలుగు. ౧౦౬ 558

క. సురపతి భూస్థలి వృష్టిఁ, గురియింపకయున్న బ్రదుకు ♦ గొనసాగునుగా
ని రఘువరుండు మహాటవి, కరుగుటఁ గనునేని లోక♦మందో కైకా!.

ఆ. ఒక్క జంతువేని ♦ యుర్విని మనఁజాల
దనుచుఁ దోఁచుచున్న ♦ దాత్మయందు;
నహితమే తలంచి ♦ యంతంబు నొందింపఁ
బూని పగతురాల ♦ వైన నిన్ను. ౧౦౮ 560

తే. మృత్యుదేవత కరణిని ♦ నిత్యమెలమిఁ
జూపుచుఁ నాగృహమున నుం♦చుకొని యుంటెఁ

చెనువిషముగలు ఫణినగు ♦ నినుఁ దెలియమి
నంకమున నిడుకొని ప్రీతి ♦ నరయుచుంటి. ౧౦౨ 561

క. ఆయుపకారమ్మునకై, యీయెడ ననుఁ గఱచి చంపి ♦ తిక నేనుందున్
నాయనుఁగుఁ బుత్త్రు రాఘవు, నాయనఘుని చిన్నితమ్ముఁ ♦ డగు లక్ష్మణునిన్.

చ. నను విడనాడి నీకొడుకు ♦ నాతిరొ! నిన్ను నె గూడి యీపురం
బును బ్రియబంధుసంతతిని ♦ బూజ్యతరంబగు రాజ్యమున్ వధిం
చి నిఖిలసంపదల్ పొదలఁ ♦ జేయునుగాక ప్రజాభిరక్షణం
బును; నిటుచేసి మానుక రి♦పుప్రతతిన్ ముదమందఁ జేయుమీ. ౧౦౪ 563

సీ. వ్రణముప్పైఁ బ్రహరించు♦భంగి నీయూపన మునిఁగియుండఁగ రా♦మునినిబంపు
వనమున కని నీవు ♦ పల్కుచుఁ బలుమారు కారించుచున్నావు ♦ కడఁగినాడు
స్త్రీలు స్వాతంత్ర్యంబుఁ♦బూని భార్యచరింపఁదగిన సద్గతిమాని♦దారుణంపుఁ
బల్కు వచించెదు ♦ పాపస్వభావ గాన నట్టి నీనోటియం ♦ దనరియున్న

తే. దంతములు వేయి ముసక్కై ♦ ధరణి నేలఁ
బడవొకో యీక్షణంబ రా♦ముఁడును నెంత
యప్రియాహితమైన వా♦క్యంబునొకఁడు
పల్కఁ డప్రియమును జెప్ప ♦ వాఁడెఱుఁగఁడు. ౧౧౦ 564

చ. జనహితభాషణుండు గుణ♦సాగరుఁడు రాముఁడటంచు నిత్యమున్
వినుతులఁ గాంచుచున్న రఘు♦వీరునియందును దోషజాలముల్
కనఁబడునంచు నెవ్విధము♦గా వచియింపఁగఁ జాలు దక్కటా
జనకుని వంశముం జెఱుప ♦ సంభవమందిన దుర్మతి యిఁకన్. ౧౧౦౪ 565

తే. తాపమొందుము, యతికోప♦వహ్నిశిఖలఁ
బడుము, నశియింపుమా, కాంచ♦ప్పై నుండి
వేయితునకలుగాఁ జెడి ♦ పృథ్విఁ బడుము
యింకనేమని దైయనానో ♦ యింతి నేను. ౧౧౧ 566

క. పరుషము నప్రియమును నయి, పరఁగెడు నీపల్కుగిటిఁ ♦ బనిఁజేయను జూ
తరుణీ తుఱకము వలెన్ ఛీ,కరచి త్రోవు నీవు సర్వ♦కాలము రయఁగన్. ౧౧౧౪ 567

సీ. మిథ్యాప్రియంబులు ♦ మేలుగఁ జెప్పుదు దుష్టస్వభావ వు♦త్కృష్టమైన
నాకులంబును గూల్చు ♦ నీకడఁ జేరితి నామనస్సును దహా♦న్ప్రకాశ
మటుతాపమునుబొందు♦నటు చేయు దానవు హృత్తాప్రణములడహి♦యింపఁగోరు
చున్న నీవొక్కక ♦ యెముగిఁ బ్రాణములనుండఁగాఁ జూడనోప నెక్కరణినైనఁ

తే. బ్రాణములు నిల్వవింక నె♦బ్బంగి సుఖము
గలుగుఁ గొముకునితోఁ గూడి ♦ యలరుచుండఁ

జాలనేని జీవించియు ♦ నేల గలుగు
రతియు నీపైనఁ గాననో ♦ రమణి యింక. ౧౧౩ 568

చ. పతినగు నాకుఁ గీడొనరు♦పం దగదిప్పుడె నీపదంబులన్
మతి ననుమాననమేఁ గొనక ♦ మానుగఁ బట్టుకొనంగనెంతు న
న్నతిశయమైన కూర్మిఁగను ♦ మంతియెచాలు; నటంచు నేడ్చుచున్
బతి మరియాదమీఱి చను ♦ భార్యకుఁ జిత్తము చిక్కిపోవఁగన్. ౧౧౪ 569

ఆ. దిక్కులేనివాని♦తీరునఁ దత్పద,ములను బడియె రోగి ♦ కలఁగిపడెడు
భంగిఁ గైక యొండు♦వలనును జూచుటఁ, దా స్పృశింపకట్టె♦ధరణిఁ బడియె.

పండ్రెండవ సర్గము సంపూర్ణము.

౧౩ - వ సర్గము.

దశరథుఁడు పరితాపము నొంది శోకించుట.

క. మనుజేశుఁ డట్టిశోకం,బున కర్హుఁడు గాఁడు మఱియు ♦ భూస్థలిఁ బడియుం
డనుగాని పదములంటం, గను గాని యనర్హుఁడగును♦గా దలపోయన్. ౧ 571

చ. నరపతి యట్టిఁడయ్యు లల♦నావరపాశపరీతుఁడౌటచే
ధరణితలంబునం బడి ని♦తాంతము శోకమునొంది పుణ్యమున్
గరమునశింప భూవసతి♦కై దివినుండియె వచ్చుచున్న శ్రీ
కరుఁడగు నయ్యయాతివలెఁ ♦ గన్పడు నాతనిఁ జూచి కైకయున్. ౨ 572

సీ. తనకార్యమును దీర్చు♦కొనఁ జూచి యదివ్యర్థమాటయు చాని నె♦క్లైనఁగాని
సాధించుకొనుటకై ♦ జననిందకైన భయమ్మునొందక యన♦ర్థాకృతిఁ దగి
పతికిఁ గల్గినయట్టి ♦ భయముఁ దలంపక భయమునె కలిగింపఁ ♦ బట్టుపట్టి
ప్రాగ్దత్తవరమె, కా♦వలయును నాకని యతనికిఁ దెల్పుచు ♦ ననియె నిట్లు

ఆ. నృపవరేణ్య! నీవు ♦ నేఁ గల్లలాఁడను, నియతసద్వ్రతుండ ♦ నిశ్చయముగ
ననుచుఁ బొగడుకొనెద ♦ వట్లని నాకిచ్చి, నట్టి వరమునీక ♦ పట్టుదలను. ౩

క. దానిని ఋణముగ నుంచం,గా నెంచెదవేల? యనినఁ ♦ గడు క్రోధంబున్
బూని ముహూర్తము మూర్ఛా,ధీనుం డయినట్టులుండి ♦ తెలివొంది తగన్. ౪

క. నేను మృతింగన రాముఁడు, గానల కరుగంగ నోసి ♦ కైకా! దుష్టా!
సూనునితో సుఖముం గను,మో నారిపుభూతులార ♦ యొప్పినకోర్కెన్. ౫

చ. సురపురికేనుబోవఁ బ్రియ♦సూనుని క్షేమముఁ బ్రశ్నచేయు ని
ర్జరులిదియేమి పత్నికయి ♦ రాముని గానలకేగుమన్న భీ
కరవచనంబునెట్లు కడ♦కన్ పచియించితి వంచు దూషణ
స్ఫురణముగాఁగఁ బల్కవినఁ ♦ జొప్పడునేగతి నక్కటక్కటా. ౬ 576

చ. ఋతమున నేను గట్టుపడి ♦ యెంతయుఁ గైకకొసంగినట్టి వా
గ్వ్రతయము సార్థకంబు గను ♦ తీరునఁ జేయఁగఁ బంపినాఁడ నా
దుతనయు నందునేని దమి♦తో యువరాజుగఁ జేయువాఁడ రే
పె తనయునన్న సత్యమది ♦ యెట్టు లసత్యముగాదొ చెప్పుమా. ౭ 577

సీ. తనయులు లేకుండు♦టను బహుభంగుల శ్రమమొంది పూజ్యుని♦సాధు దీర్ఘ
బాహువౌ రాముని ♦ బడసితిఁ బుత్త్రుగా నట్టి శ్రీరాముని ♦ నెట్టువిడుతు
సకలవిద్యలనేర్చి ♦ శౌర్యంబునం బొల్చి జితకోపుఁడై క్షమఁ ♦ జెందియున్న
కమలపత్త్రాక్షుని ♦ గారాబుకొమరు నెట్లడవికిఁ బంపుదు ♦ నతఁడు మఱియుఁ

తే. గనఁగ నిందీవరశ్యామ♦కాంతి వెలయు
బలయుతుఁడు దీర్ఘబాహువు ♦ లలితమూర్తి
యగుఁగదా యిట్టిఁడిని దండ♦కాటవులకు
నెట్లు పంపుదు చెప్పవే ♦ యింతినీవె. ౧౧ 578

చ. తనయుఁడు హాయిఁ జెందుటకె ♦ తాఁ దగి యుండునుగాని దుఃఖముల్
గనుటకు నష్టఁ జెట్లగును ♦ గాంతరొ సాధుమనీషుఁ డట్టి రా
మునకును దుఃఖముల్ గలుగఁ ♦ బోలఁ గనుంగొనఁజాలు దెట్లుగా
వినుమిఁక రామచంద్రు నట♦విస్థలవానని తాంతదుఃఖముల్. ౧౧ 579

తే. కలుగఁజేయక నేనిఁకఁ ♦ గాయముడిగి
పోవుదునయేని సుఖమును ♦ బొందువాఁడ
నప్పటికి నౌదు, దుఃఖమ్ము ♦ నంద నతఁడు
తగఁడుగా సుఖములను బొం♦దంగఁదగును. ౧౨ 580

సీ. క్రూరాత్మురాల, యో♦ఘోరమతీ సత్యవిక్రముఁడై నాకుఁ ♦ బ్రియముగూర్చు
రాముని దండకా♦రణ్యములకుఁ బంపునట్టి యప్రియముఁ జే♦యు నతఁడేమి
తప్పొనరించె నే♦తత్కార్యమున నాకు నపయశమువమతి ♦ యగు నిజంబు
గానంచు వచియించె ♦ భూనాథుఁ డీగతి భ్రమమొందినట్టి చి♦త్తమున నేడ్చు

తే. చుండఁగాఁ గ్రుంకెఁ బద్మమి♦త్రుండు రాత్రి
యరుగుదెంచె నా రేయియు ♦ నమృతకిరణ
మండలాలంకృతంబయ్యు ♦ మనుజపతికి
నేడ్చుచుండుటఁ గాదయ్యె ♦ హితము నుంత. ౧౩౪ 581

సీ. వృద్ధభూపతి యంత ♦ వేఁడినిట్టూర్పుల విడిచి యభ్రమునంకఁ ♦ గనులుకొలిపి
దృష్టిరోగార్తుని ♦ తీరున వినువారి కట్టిదుఃఖము గల్గు♦నట్టు లేడ్చి
తారాఘభూమణి♦యో రాత్రి నీవింకఁ దెల్లవాఱకు ప్రీతి ♦ యుల్లసిల్ల
నన్నుఁజూడుమయి దె♦నిన్నుఁ జేతులు మోడ్చి ప్రార్థించుచున్నాఁడ;♦రాత్రు లెకద

తే. వనితతోడి పొత్తు ♦ కనుక వేగమ తెల్ల
వాఱు మిట్టి యార్తి ♦ భయదమగుచు

నెవరివంకఁ గలిగె ♦ నెంతొ నిర్దయురాలు
ఘాతుకియును నైన ♦ కైకదాని. ౧౮౫ 582

క. కనుఁగొన నాకిష్టము లే,దనుచున్ విలపించి యంత ♦ నంజలిబంధం
బున నొప్పు రాజు మఱియును, దనభార్యకుఁ గరుణగొలుపు♦తలఁపునఁబలికెన్.

క. విను దేవి! కల్యాణీ!, జననుతశీలంబు గలిగి ♦ శరణము నీవే
యని నమ్మి దీనుఁడనె యై,మనఁ గాలము సుంత గలిగి ♦ మనుజేశుఁడనై. ౨౦౫

తే. యౌవరాజ్యంబునం గూర్తు♦నంచుఁ బలుక
లేదుగద? యోసి! సుశ్రోణి! ♦ మోదమలర
నెల్లవారును వినుచుండ ♦ నేవచించి
తిని గదా! కృప మదిఁజొన్పి ♦ దీనునన్ను. ౨౧ 585

క. పరికింపుము మోదంబున, ధరణీశునిఁ బతిని గనుము ♦ తరుణీ నీవే
వరములవలనం బొందిన, ధరణీతల మవ్యయమును ♦ దమిమీఱంగన్. ౨౨

సీ. రామునకిచ్చి ధ♦రాస్థలిసుయశంబు నొందుమా సుశ్రోణి ♦ సుందరాస్య
నయనాభిరామ, యో♦నారీమణీ యిట్లు చేసినచో నింకఁ ♦ జెప్పనేల
నాకును శ్రీరాము♦నకును లోకములకు గురులకు భరతున♦కు నిది ప్రియము
గాఁబొల్చు, నని యెని♦క్కరణిఁ బ్రలాపించి తామ్రేక్షణములొప్పఁ♦దాపమొంది

తే. యశ్రుజలపూర్ణనయనుఁడై ♦ యధిపుఁ డెంత
యేడ్చినను బెక్కుభంగుల ♦ నెంత వేఁడి
నను దురాత్మకురాలు గా♦వునను క్రూర
మైన తలఁపులు గలదియు ♦ నౌటఁ గైక. ౨౪ 587

చ. తనప్రియవాక్యముం గొనక ♦ తానపు డూరకయుండె; నంత న
జ్జనపతి యంతదాఁకఁ దన♦స్వాంతమురీతి మెలంగుచుం బ్రియాం
గనయుఁ బతివ్రతానియతిఁ ♦ గాంచియు నుండినకైక యప్డు రా
ముని వనికంపుమంచుఁ గడు ♦ మూర్ఖతచే వచియింపఁ జూచుచున్. ౨౫ 588

క. చిరపరిచితమా ప్రియమునఁ, దరుణీమణి ధిక్కరింపఁ ♦ దనప్రియసుతు, ని
ష్కరుణన్ విడువన్ నేరక, ధరణింబడె మూర్ఛ మరలఁ♦దనుముంచుటచేన్.

తే. శోకమున నిట్లు భూమిపై ♦ సోలియున్న
యమ్మనస్వి మహీశ్వరుఁ ♦ డతిభయంబు
గలుగునట్లు నిట్టూర్పులు ♦ వెలికిఁ బుచ్చు
చుండఁగా రాత్రి యంతంబు ♦ నొందె నంత. ౨౭ 590

తే. ప్రతిదినము నిద్రలేపంగఁ ♦ బరఁగునట్టి
శంఖపటహాదివాద్యముల్ ♦ సరసగీత

మూలను మేల్కొల్పఁ బూనంగ ♦ వలదు నన్ను
మేలుకొలుపంగ ననిశల్క ♦ నేలికయట. ౨౬॥ 591

పదుమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౪ - వ సర్గము.

—రాజు రాముని వనికిఁ బంప నిశ్చయించుట.—

క. సుతశోకార్త్తుని భూపతిఁ, బతితుని మూర్ఛితుని వసుధ ♦ వంబుల స్వప్రహత
స్థితగతిఁ ముఖముఁ దుకాలంగా, పతిదీనుతనున్న భర్తృ ♦ నటఁ గనుఁగొనుచున్.

క. పాపాత్ముఁడవు గావున, నాపలికితి నచింత వరము ♦ లప్పుడిచ్చితివో
భూపా! యని తప్పి సుహూ, పాపమునే చేసి భూమిఁ ♦ బడియున్నావే. ౧॥ 593

తే. ఇక్ష్వాకులో ముఖ్యులు యూడిన ♦ దత్తమూఁ
దానిఁ దప్పక యుండుట ♦ యొకను గాన
నంబు గద! యట్టి మర్యాద ♦ వదలుకొనెద
నిలుచు టిది న్యాయముగదా! యో ♦ నృపవరేణ్య. ౨ 594

క. ఋతమే పరధర్మంబని, క్షితిపులకెల్ల నెఱుఁగుజనము ♦ చెప్పుదురు గదా
ఋతమే యాశ్రయమని సంశ్రితసత్య ప్రతిజ్ఞ నీవు ♦ మానకుమనుచున్. ౩॥

సీ. నినుఁ బురికొల్పితి ♦ నేనె సాధర్మంబుఁ జేయను సుమ్ము; యో ♦ క్షితితలేంద్ర!
శిబిచక్రవర్తియుఁ ♦ జేసినప్రతిసర్గ శ్యేనంబునకుఁ దన♦దు తనువుఁ
గోసి యిచ్చెను గదా ♦ తా నుగతిం బొంద నతులతేజస్విరయు ♦ యలరుమాని
వస్త్రఁ బాలింపుము ♦ బ్రాహ్మణునకు నేత్రపారగునకు నీతి ♦ పరమధర్మ

తే. మనుచుఁ దలపోసి కన్నులఁ ♦ బడుగ నుంత
యేని యనుమాన మొందక ♦ యేమొనంగె
నయనయుగ్మంబుఁ జెలికి; దా ♦ నపమదయిన
సాగరుఁడు దేవతలు వేఁడ ♦ సంతసమున. ౪ 596

క. తనమాట ననుసరించియొ, తన వేలను సులభగతిని ♦ దాఁటఁగఁ దగు దా
నిని జెప్పినంతకాలము, చన నేరఁడు మీరిపోవ ♦ శక్తుండయ్యున్. ౫ 597

సీ. ప్రణవస్వరూపంబు ♦ పరమాత్మ బ్రహ్మము సత్యమే యగు; ధర్మ♦సముదయములు
సత్యమందే ప్రతి♦ష్ఠాపితములగు; నక్షయములౌ వేదముల్ ♦ సత్యమునె ప్ర
ధానమంచు వచించు ♦ సుకృతమూనియే మోక్షంబునొందనౌ ♦ నాతిమేల
కాన ధర్మమునందు ♦ మానసంబు నృపశంబుగా నీకు నుండు నేఁ ♦ గడఁగి సత్య

తే. మునె యనుసరింపు, నేను గో♦రినవరములు
సఫలములఁ జేయుదువుగాక! ♦ సాధుమతివి

తప్పక డిగినవారికిఁ ♦ దగువరముల
నిచ్చువాఁడ వుత్తముఁడవై ♦ యొసఁగు దీవు. ౮ 598
క. కనుకన్ ధర్మప్రతిపాలనమునకును, దానివృద్ధి ♦ లలినొందింపం
గను నేఁ బ్రేరించుటవల,నను నీసుతురామునిన్ వ♦నంబున కిపుడే. ౯ 599
క. పనుపుము త్రివారములు నీ,కును దీనిం జెప్పుదాన ♦ క్షోణీశ్వర! నీ
వనుపమ పూజ్యత్వమునం, దినవాఁడవు గనుక నీప్ర♦తిజ్ఞ నెఱపుమా. ౯౫
చ. పలికినమాటఁ దప్పి రఘు♦వర్యునిఁ గానకుఁ బంపవేని నా
పలుకు వృథాప్రయాసము గు ♦ భంగి నొనర్చిన నీదుమ్రోల నే
నిలుతు నె ప్రాణముల్ విడుతు ♦ నిశ్చయమిద్ది యటంచుఁబల్కె న
క్కలికి; యసంశయంబుగఁ ద♦గం దనుగూర్చియె ప్రశ్నచేయఁగన్. ౧౦౫ 601
మ. మును పింద్రానుజుఁడైన వామనుఁడు స♦మ్మోదంబు మీఱంగఁ బ
ల్కిన వైరోచను సత్యవాక్యమునఁ బం♦కేజాక్షుఁ డెంతో ముదం
బున బంధించెను వాక్యపాశమున స♦మ్మోదాంతరంగుం బలిన్
దను నింద్రానుజుఁ డిట్లు గట్ట బలియుం ♦ దాఁ బాశసంబద్ధుఁడై. ౧౧ 602
తే. వామనుఁడు గట్టినట్టి యా♦పాశములను
దాను విడిపించుకొనఁ డట్టి ♦ దనుజవిభుని
కరణి సత్యప్రతిజ్ఞుండు ♦ గాన నృపతి
సత్యపాశంబులను ద్రెంపఁ ♦ జాలఁడయ్యె. ౧౧ 603
సీ. కాఁడికి బండిచ♦క్రమునకు నడుమఁ జొచ్చిన వృషభంబురీ♦తిని మనంబు
సుడివడుచుండంగ ♦ సురుచిరముఖమట్టె వెలవెలఁబాఱఁగా ♦ విభుఁడు, కలఁత
నొందిననేత్రంబు ♦ లొప్ప నంధునివలె నేమియుఁ గనుఁగొన♦ కేయటుండి
యెట్టకేలకు ధృతి ♦ యించుక కలుగ క్షోభమునందు మనసును ♦ బట్టి నిల్పి
తే. కైకఁ జూచి వచించె; న♦ఘుప్రలుబ్ధ
చిత్తురాలా! యిఁ కేసుందు ♦ శిఖియెదుటను
మంత్రపూర్వమ్ముగాఁగొంటి ♦ మదిఁ దెలియక
నీకరము నిప్డు విడిచితి ♦ నేను దాని. ౧౩౫ 604
క. కనుకన్ భార్యవుగా విం,కను నాకు న్నీవు, నేను ♦ గన్నకుమారున్
నినుఁబోలె విడిచితిని, రే,చనియెడు, రవియుదయశిఖరి♦సరణికి రాఁగన్. ౧౪౫
చ. గురుజనులెల్ల రాఘవున♦కుం దమిచే నభిషేకమిప్పుడే
ధరణిప సేయఁగాఁ దగును ♦ దానికిఁగాను పదార్థసంచయం
బరుదుగ సేకరించితి మ♦టంచును దొందరపెట్టువార లో
తరుణి! ధ్రువంబు; నీవలన ♦ దానికి విఘ్నముగల్గి తీఱెనన్. ౧౫ 606
ఉ. ఏను యమాంతికంబునకు ♦ నేగుదుఁగాన మహోత్సవార్థమై
జానుగఁ గూర్చినట్టి శ్రమ♦సాధ్యపదార్థములన్ గ్రహించి నా

సూనుఁడు రామచంద్రుఁడే య♦సూన్యకరంబులఁ బాసియున్న భూ
జానికి నాకు సత్క్రియలు ♦ సల్పఁగలాఁడు నితాంతభక్తిచేన్. ౧౬ 607

క. నీయాచారము లశుభము,లై యుండుటగాన విష్ణు ♦ పద్దానికి నీ
వే యొసరింపక మానవు, నాయనుఁగుసుతుండు వృద్ధి ♦ నందుటలెల్లన్. ౧౬౫

ఆ. ఓర్వలేని దాన ♦ వోసి దుష్టా! నీవు, గాన దాని మాన్పఁ ♦ గడఁగుదింక
నీకొడుకును నీవు ♦ నాకునక్రియ, లాచరింపఁగాదు ♦ నీచురాల. ౧౭ 609

సీ. తాపసుల నభిషేక♦మును జేయుదు పటంచు మును నేనుబల్కంగ ♦ వినిమునవమున
బలురాగమున్న క♦న్నులు నిష్పాదారాముఁ బనవి కేగఁగ దుస్స♦హాపాగు దుఃఖ
మునంది యప్పటిదగు ♦ నాసంపముడిగి యజ్ఞనులు మౌనులు వంచి♦పనసుచుండ
నాటిని గనఁజాలఁ ♦ బాపబుద్ధియంచుఁ బలికె; మహాత్ముఁడ♦ప్పార్థివుఁ డిటు

తే. పల్కుచుండఁగఁ దారకా♦పటలి మెఱయఁ
జంద్రుఁడులరార నొప్పని♦శయును గడవఁ
దెల్లవారెడి నారాత్రి ♦ యెల్ల దామ
చింతనము గూటఁ బుణ్యాత్ముఁ ♦ జెలఁగె నంత. ౧౯ 610

చ. పరహితసాధుశీలయగు ♦ నెంచియు మాటలుపొందుపర్చి శ్రీ
ధరతలిని దేహముల్ సుఱచి ♦ దాసుగాచి త్రయీమ్మై తెలంగున
త్తమతి నకల నాద్యములు ♦ ధారుణినాయకుఁ గాంచి పల్కె; శీ
ఘ్రముగఁ గాలకూటమునఁ ♦ గల్గినరాగము భంగి నెంతయున్. ౨౦ 611

చ. తనువుపు గాల్చు పల్కులిటు ♦ ధర్మము నెన్నక పల్కదేల? నీ
తనయుని నంతపోవిడిచి ♦ తావకసన్నిధికంతలో వేగరాఁ
బనుపుము నాకుమారునకుఁ ♦ బట్టముగట్టి వనంబులందు రా
మునిఁ దిరుగంగఁబంపి నను ♦ భూస్థలి శత్రువిహీనఁ జేయుమన్. ౨౧ 612

చ. పలికినపల్కు సత్యమున ♦ వర్తిలునట్లొనరింతువేని నీ
విలఁ గృతకృత్యతంగనుదు ♦ విట్టు లొనర్పవయే ననత్యవుం
బలుకులు పల్కినట్టి గతిఁ ♦ బట్టుదువంచు వచింప; భూధవుం
డలఘుతరప్రతాపమున ♦ నంగము దూలఁగ మాటిమాటికిన్. ౨౨ 613

క. వనిత వచించెడు పల్కుల,కునొచ్చి హాయవరము బాధ ♦ గుదియుంచెడు న
మ్మునికోల దెబ్బలకునొ,చ్చినగతి గాసిలుచుఁ బల్కెఁ ♦ జంతాతునతన్. ౨౩

క. విను ధర్మపాశబద్ధుఁడ, వనితా నేన్నటి బుద్ధి♦వైఖరి నచేయుం
చెను ధర్మాత్ముఁడు ప్రియుఁడగు, తనయుని రాముని నె చూపఁ♦దలచెద నింకన్.

చ. అని వచియించి దీనుఁడయి ♦ యంతట నచ్చటఁ దెల్లవాఱఁగా
వనజహితుండు ప్రాక్శిఖరి ♦ భాగమునం బొడసూపఁ బుణ్యదం
బునియతమైన పుష్యయుత ♦ ముఖ్యముహూర్తము సన్నికృష్టమై
న, నపుడు సద్గుణుండు ముని♦నాథుఁడునైన వసిష్ఠుఁడాదృతిన్. ౨౬ 616

తే. శిష్యపరివృతుఁడై పురి♦చెంతనున్న
సరయువునఁ గ్రుంకి పురమున ♦ కరుగుదెంచె
సకలసంభారములఁగొని ♦ సంతసమునఁ
బట్టమును రాముసకుఁ గట్టు ♦ పంతమునను. ౨౬. 617

సీ. సలిలంబులం జల్లి ♦ చక్కఁగఁ దుడిపించి ఘంటాపథంబులఁ ♦ గ్రాలఁజేసి
మేలైనపడగలఁ ♦ జాల శృంగారించి వివిధచిత్రసుమాళి ♦ వెలయఁజల్లి
బహువిధసుమహార♦పటలిని వెలయించి జనులు గైసేసిరా ♦ ఘనపురంబు
నంత నానగరంబు ♦ హర్షజనోపేత మయి యంగడులనెల్ల ♦ నఖిలవస్తు

తే. వులు చెలంగఁగ భాసిలి ♦ లలితరీతిఁ
దనరునుత్సవములనొప్పి ♦ మనుజవిభుఁడు
రాముఁడగునంచు ♦ నతనికై రచన జేయు
నుత్సవంబుల జనులెల్ల ♦ నొప్పఁ జెలఁగి. ౨౭ 618

సీ. సురుచిరచందనా♦గరుధూపవాసనల్ బుగులుకొనుచునుండ ♦ సొగసుమీఱి
దేవేంద్రునమరావ♦తిని బోలి యొప్పార నందుఁ బ్రవేశించి ♦ యమ్మునీంద్రుఁ
డల్లనఁ జనిచని ♦ యమరు నంతఃపురమును బ్రవేశించె స♦మ్మదము మీఱఁ
బలువన్నెలలరుప♦క్షులు చెన్నుమీఱంగ గుమిగూడికోలకోలఁ♦గూయుచుండఁ

తే. బురజనులు జానపదులు వి♦ప్రులును నిండి
యుండ నలరారి, మఱి సద♦స్యులును యజ్ఞ
వేత్తలు నగు ధరామరుల్ ♦ వెలయ నద్ది
యొప్పులకుఁ గుప్పయైయుండ ♦ నప్పుడెలమి. ౩౦॥ 619

క. మునివరుఁడు వసిష్ఠుండా, జనులఁగడచి ద్వారమునకు ♦ సన్నిహితంబై
మనుజేంద్ర నిర్మితంబౌ, ఘనతరవేదికను జేరఁగాఁ ♦ జనె నచటన్. ౩౧॥ 620

చ. పురుషవరేణ్యుఁడై తనరు ♦ భూపతికిన్ రథచోదకుండుగాఁ
బరఁగినమంత్రిసత్తముఁడు ♦ భవ్యమహోత్సవదర్శనార్థమై
సురుచిరభూషణావళుల ♦ శోభిలుచున్న సుమంత్రుఁ డప్పుడే
నిరుపమలీలలోనికి జ♦నెన్ మఱి యచ్చటనుండి యత్తఱిన్. ౩౨॥ 621

తే. ద్వారసీమకు రాఁగఁ బ్ర♦భావిరాజి
తుఁడు వసిష్ఠమహామునీం♦ద్రుఁడు విశార
దుని సుమంత్రుని గాంచి రా♦జునకుఁ జెపుమ
త్వరగ నే నిందు నున్నట్టి♦వార్త నీవు. ౩౩॥ 622

క. గంగోదక పూరితములు, బంగరుఘటములును జలధి ♦ వారినిబిడముల్
బంగారు కలశములును వి,భంగనియతి దేఁబడియెను ♦ భవ్యమనీషా. ౩౪ 623

తే. భద్రపీఠంబు రామునిఁ ♦ బట్టభద్రుఁ
జేయుటకు మేఁడిమ్రానుసఁ ♦ జేయఁబడిన

దాని దెప్పించితిని సుగంధ♦ములు వివిధ
ధాన్యరత్నంబులెల్ల సి♦ద్ధంబులయ్యె. ౩౫ 624
సీ. పెరుగు నెయ్యియుఁ దేనె ♦ పేలాలు పువ్వులు పాలు సౌందర్యవై♦భవము గల్గు
కన్యక లెనమండ్రు ♦ కడుమదించినయట్టి గజములు రప్పింపఁ ♦ గాఁబడియెను
*జతురశ్వయుతము ♦ చారుకాంతిందగి యున్నరథంబు న♦త్యుత్తమమగు
ఖడ్గంబు నుత్తమ♦కార్ముకంబును మోచు జనులతోఁ బల్లకి♦యును శశివలెఁ
తే. దెల్లనౌ ఛత్రమును మఱి ♦ తెల్లనైన
చామరయుగంబునుం బ్ర్తు♦చారుకనక
రచితపాత్రముఁ బెనుమూఁపు♦రములు గల్గి
కనకరశ్మినిబద్ధమ్ము♦లును నయి తగి. ౩౭ 625
క. సితకాంతులు గల వృషభ, ప్రతతియుఁ, గేసరములొప్ప ♦ బలము మఱియుఁగా
జతలేక నాల్గునంతము,లు తగఁ జెలువారు వాజు♦లుం దేఁబడియెన్. ౩౮
తే. వ్యాఘ్రచర్మంబు మంచిసిం♦హాసనంబు
నగ్నిహోత్రము సిద్ధంబు♦లై చెలంగు
చున్నయవి సర్వవాద్యంబు ♦ లొప్పె సిద్ధ
ములుగ భూషితలైన వే♦శ్యలును మఱియు. ౩౯ 627
క. ఇతరస్త్రీలును సంభూ,షితలై రాచార్యవరులు ♦ క్షితిసురవర్య
ప్రతతులును వచ్చియున్నా, రతిశయపయసుదగుగోవు ♦ లాయత్తములై. ౪౦
తే. ఇదిగో యున్నవి పుణ్యమ్ము ♦ లితరమృగము
లాయితమ్ములయ్యెఁ బక్షులు ♦ నలరుచున్న
వదిగో పురజనులును జాన♦పదులు వర్త
కులును గుంపులుగావచ్చి ♦ రెలమి మిగుల. ౪౧ 629
సీ. ఇంకను బెక్కండ్రు♦హితమతుల్ మేముతోడ్కొని రాఁగ వచ్చిరి♦కుతుకమలరఁ
బ్రియభాషణులు మఱి ♦ పృథివీశులును రాము నభిషేకమీక్షింప♦ననుగు దెంచి
యున్నారు, శుభదమ్మ♦ యొప్పునీపగటియందునఁ బుష్యనక్షత్ర♦మున నెరాముఁ
డభిషిక్తుఁడగునట్లు ♦ లవనీశుఁ ద్వరపెట్టు మని యమ్మహాత్ముఁడి♦ట్లాడుటయును
తే. విని సుమంత్రుఁడు రాజసిం♦హునిఁ బొగడుచు
సౌధమును జొచ్చె నీతని ♦ సాధుమతిని
నడ్డగింపఁగ వలదని ♦ యాజ్ఞసేసి
యుండె రాజేంద్రుఁడేగాన ♦ నిండువేడ్క. ౪౩ 630
క. అంతఃపురమును జొచ్చెను, శాంతు సుమంత్రునిని వృద్ధు ♦ సచివోత్తముని
భ్యంతరమునఁ దగు సుభటులు, నుంతయు వలదనక విమఁ♦జొచ్చెనతండున్.

* గాయత్రి నాలుగవ యక్షరము ప్రారంభము. "చతురశ్వ" అనుచోటనున్న "చ" అను నది.

తే. ద్వారపాలకు లెల్లను ♦ ధారణీశు
నకుఁ బ్రియంబగు కార్యంబు♦నన్ సమాహి
తులుగదా వార లప్డాట ♦ పలుకకుండి
రంత నావృద్ధమంత్రి య♦భ్యంతరమున. ౨౨॥ 632

క. ధరణీశుం గని యాతని, పరిసరమున నిల్చి యతఁడు ♦ పడుచుండెడు నా
దురవస్థ నెఱుఁగమిని సుం,దరవాక్కులఁ బొగడఁ బూనె ♦ నరపతిని దమిన్.

తే. కరయుగము మోడ్చి యప్పటి ♦ కాలమునకుఁ
దగినగీతిని రాజసౌ♦ధమున నృపుని
మనమునన్ సంతసముఁ దోఁపఁ ♦ గనె యొనర్పు
పల్కులను వినుతించె ని♦బ్భంగి నతఁడు. ౨౩॥ 634

[1]చ. నిరుపమ తేజ మొప్ప ఘన♦నీరధి, పూర్ణశశాంకుఁ డల్లె ప్రా
గ్ధరణి ధరంబునం బొదలఁ ♦ దత్కరముల్ తనయందు వ్రాల మో
దరతిని గాంచునట్లు ఘన♦తంగను నీవు స్వతఃప్రమోదముం
గరము భజింపుమో మనుజ♦కాంతవరా! రఘువంశపుంగవా!. ౨౪॥ 635

క. మాతలి యింద్రు నుతించెను, నీతరుణమునందె యాతఁ ♦ డెల్ల దనుసుత
వ్రాతము జయించెఁ గద య, ట్లీతఱి మేల్కొల్పువాఁడ ♦ నేఁ బొగడినినున్.

తే. అంగభూతములైన శి♦క్షాదివిద్య
లను దగంగూడు వేదముల్ ♦ ఘనుఁడుఁ బ్రభువు
నగు విరించికి సృష్టికిఁ ♦ దగినయర్థ
ములను బోధించునటు నిన్ను ♦ వలయు పనుల. ౨౫॥ 637

[2]క. ఒనరించుటకై మేల్కొలు,పను వచ్చినవాఁడ నెల్ల♦ప్రాణుల ధరియిం
చిన శుభదధాత్రి శశియుత, వనజాప్తుం డిరుతఱులను ♦ బ్రాణిహితముకై.

ఆ. మేలుకొలుపునట్లు ♦ మేలుకొలుపుదు ని,న్నేను రాజరాజ! ♦ యింకఁ ద్వరగ
నుత్సవార్థ మిప్పు♦డొప్పు నలంకార, ములను దాల్చి సజ్జ♦నులకు నెల్ల. ౨౬॥

సీ. నయనోత్సవముసేయ♦నైజభావిలసిత మగు దేహమునఁ గ్రొత్త♦సొగసు వెలయ
మేరువునుండి య♦నూరుసారథి యుదయించురీతిని లెమ్ము ♦ యినకులేంద్ర

1 యథానందతి తేజస్వీ సాగరో భాస్కరోదయే. ఇచ్చట భాస్కరశబ్దమునకు సూర్యుఁ డర్థము గాదు. చంద్రుఁడర్థము. "భాసః కరోతీతివ్యుత్పత్త్యా భాస్కరః పూర్ణ చంద్రః" అని వ్యాఖ్య. "సాన్నిధ్యతః సిద్ధపదస్య బుద్ధాః" అన్న న్యాయము ననుసరించి యౌగికముగా భాస్కరశబ్దము నకుఁ జంద్రుఁడను యర్థము చెప్పవచ్చును.

2 ఆదిత్యస్సహచంద్రేణ యథాభూతధరాం శుభాం, బోధయ త్యద్య పృథివీం తథా త్వాం బోధయా మ్యహం. అని మూలము. రవిచంద్రులు రెండువేళల భూమిని మేలుకొలుపునట్లని యర్థము. ఇరుతఱులను=రెండువేళల ననఁగా నుదయాస్తమయములయందని భావము.

భాస్కరశీతాంశు♦పార్వతీశ్వరగణ శ్రవణహుతవహాశక ♦వరుణులు విజ
యంబు నిత్తురుగాక ♦ యాకృతి సభిషేక ముపయుక్తనుగుటచే♦నుత్తమమగు

తే. నీ త్రియామయుఁ గడచె నీ♦పింకఁ జేయు
నలయు కార్యము లన్నియు ♦ నగున నేము
సిద్ధపఱచి యున్నారము ♦ క్షితిపమౌళి!
యింక మేల్కొని యవ్వలి♦యుల్లసనుల. ౬౪౦ 640

క. ఒనరింపను యభిషేకం, బునకుం దగు ద్రవ్యజాల♦ములు సిద్ధములై
యున్నను బూజ్యుఁడు వసిష్ఠుఁడు, [1]జనపదవాసులును బౌర♦సంతతి వణిజుల్.

క. తనుఁగొలువఁ గృతాంజలులై, నను జేశా! భూసురాళి♦నుండితుఁడై యా
జ్ఞను గోరి గాచియున్నాఁ, డని మఱియుం బల్కె సూతుఁ♦డా దశరథుతోన్.

క. త్వరగా నుత్సవమ్మును, జరగింగా నాజ్ఞ యిమ్ము ♦ జననాథా కా
పరిలేని పతిసమూహము, నరనాథుఁడు లేని ♦ రాష్ట్ర స్వమును గీర్తిన్. ౬౪౩

చ. సరసిజమైత్రి లేని సిరి♦చంద్రముచేఁ వృషభంబు లేని సుం
దరమగు గోగణంబునల ♦ ధారుణిపాలుఁడు కారణానిదో
ధరణియు శోభనము జూలి చేయు ♦ దక్షసమిద్ధిక సజ్జనాళికిం
దు రఘుణ సంతరంగమును ♦ శోభిలఁజేయ నరుంద్రుఁ గోడిపె. ౬౪౪ 644

తే. సార్థకముగాఁగఁ గృప్తియు ♦ సమసమస్తు
చెప్పినట్టి యమ్మాటలు ♦ చెవుల సోఁక
శోకమాధికతరం బయ్యె ♦ క్షితీశపతికి
నురల; సంతోటనవోఁడు ను♦రుమంత్రుఁ జూచి. ౬౪౫ 645

తే. తనయునకుఁ గల్గనున్నదు♦ర్దశకు నగచి
సంతసము మాని ధార్మిక♦సత్తముండసు
గాన సూనృతమును సొప్పఁ♦గా వచించు
చున్న శ్రీమంతుఁ డపుడు శో♦కోత్కటముగ. ౬౪౬ 616

మ. అనఘాత్మంబులతోఁ దపించుచుదితో ♦ నానందు సల్కెం గటా
మరలం ద్రెంపెద నేఁటి గానవఱక నా♦మర్మంబులెల్లన్ భయం
పెరవాక్యంబులఁ ద్రుంచఁగాఁ బడియు ని♦త్యాకంబునన్ వాని నీ
వరుసన్ స్తోత్రములన్ మఱింతయిపుడుఁ ద్రుం♦పన్ బూనుచున్నాఁడవే. ౬౪౭ 641

క. అని జాలిం బుట్టించు వచనములు విని దీనుఁడైన ♦ జననాయకునిం
గని భీతిం గ్రముగుచ్చుచుఁ, జని దూరముగాఁగ నిల్చి ♦ సచివుం డుండెన్.

1 పౌరసంతతి వణిజుల్ అనుచోట పౌరసంతతి అన్నఁబొంద యనుసరించిన "పౌరజాన పదైః శ్రేణిః నైగమైశ్చ" అని మూలము. నైగమైః-వణిక్సంఘైః అని యర్థము గాన, యనరుక్తి కాదని సమాధానము.

క. మానవపతి దుఃఖంబునఁ, దానై మాటాడుశక్తి ♦ తఱిఁగి యటుండన్
దానపుడు మంత్రవేత్తయె, గాన్ సారథిని గాంచి ♦ కైక వచించెన్. ౬౧౫

సీ. క్షితిపతి రామాభి♦షేకసముత్సుకుం డయి రాత్రి మేల్కొని♦యలసి యిపుడు
నిద్రావశుండయ్యె ♦ నీవు వేగమపోయి యశముచే వెలయుచు♦న్నట్టి రాముఁ
దోడ్కొనిరమ్ము సం♦తోషంబు నీకగుఁగాక; నీవేమి యి♦క్కార్యమందు
యోజింపవలదని ♦ యొత్తిచెప్పినవిని శంకించుచున్నట్టి ♦ స్వాంతమందుఁ

తే. గైకమాటలు చొచ్చిన♦కారణమున
నింకఁ గల్యాణ మగు నని ♦ యెంచి సంత
సించి రాజానుమతి నిట్లు ♦ చెప్పె నీమె
యనుచు నుబ్బుచు వేగంబ ♦ యరిగె నతఁడు. ౬౪౫ 650

క. వనితయు రాముం దోడ్కొని, తనువేగమ రమ్మటంచుఁ ♦ ద్వరపెట్టుటయున్
మనమున ధర్మజ్ఞుఁడు రా, ట్తనయుం డభిషేకమునకె ♦ తానిచ్చటికిన్. ౬౫౫

తే. ఇపుడె రాఁబోవుచున్నాఁడు ♦ హితముకాదె
యని మనంబునఁ జింతించి ♦ యమితమోద
మలర నమ్మహాబాహు సీ♦తాధిపతిని
గనుఁగొనఁగఁగోరి పురమధ్య♦మునఁ దనరుట. ౬౬౫ 652

సీ. జలనిధి మధ్యసం♦స్థంబగు మడుగునాఁ దగునంతిపురినుండి ♦ తాను వెడలి
జనసంకులంబుగాఁ♦గనుపట్టు తద్ద్వారమును ముందుఁజూచి దా♦నినిఁగడచుచుఁ
జని ద్వారమునుజేరి ♦ క్ష్మాపతులను గాంచి పెక్కుధనంబులఁ ♦ బెక్కుకాను
కలను గైకొని రాజు ♦ నెలమిని జూడంగఁ గోరుచున్నట్టి యా♦ద్వారతీర

తే. మందు నిలిచినపౌరుల ♦ నల్లె జాన, పదుల వణిజుల బహుదేశ♦వాసులైన
శ్రోత్రజనులను జూచెను ♦ గూర్మితోడ, వేడుకలు సల్పువారల ♦ వింతజనుల.

పదునాలుగవ సర్గము సంపూర్ణము.

---

౧౫ - వ సర్గము.

పట్టాభిషేక సంభార వర్ణనము.

క. శ్రుతిసాగరపారగులయి, క్షితిఁ దగు నావిప్రవరులు ♦ క్షితివిభుని పురో
హితుఁ డగు వసిష్ఠసంయమి, పతితోఁ జేరిరట స♦భాభవనంబున్. ౧ 654

చ. మతి విభవంబునన్ దనరు ♦ మంత్రులు సైనికముఖ్యులల్లె పౌ
రతతులయందు మేటులును ♦ రాఘవునయ్యభిషేకదర్శనం
బతులముదంబుఁ గూర్చునను ♦ నాశల నచ్చటఁ జేరి భూసుర
ప్రతతిని గూడి; రంతటను ♦ భానుఁడు తోఁచెను నిర్మలాత్ముఁడై. ౨ 655

తే. పుష్యతారాన్వితంబయి ♦ పొలుచుపగటి
యందు రామునిజన్మగృహాంబగు కర్క-
టాఖ్య లగ్నముగాఁగఁ బట్టాభిషేక
మునకుఁ దగునన్నపానస్సుఁ ♦ టిని గణింగి. ౩ 656

క. ధరణీసురవర్యులు సామ్రద్ధి జలకుంభములు హేమ ♦ చిత్రితములు భా
సురము లలంకృతములు నవ, నవపీఠము రాజవరోగ్య ♦ శ్రీ భవనముఁ జేర్చెన్. ౪

తే. భానువాన్యశుభచన్ద్రంబు ♦ పడఁచినట్టి
యనివముఖము, నాఁటి బాహ్యాని ♦ యామినియును నిరి
యంగఁ గోనసముద్రస్థల ♦ మందునున్న
జలము, నిరతపవిత్రగ ♦ దాసలిలము. ౫ 658

సీ. పానపత్రాదములు ♦ ... నట్టికూర్పున్నది ♦ యాన నెన్ని
పగఁగు నవ్వానిదా ♦ పరిశోభవారియుఁ దెచ్చిరి నాఁటి తోరాన్ను ♦ దనకుఁ బోలు
గాతములు కలగు ♦ ప్రోతస్స్వములనుండి [1] యమూర్ధ్వముగాఁ బోలు ♦ నున్నయట్టి
సరసులనుండియు ♦ నుగతి నెక్కిలో స్థరముఖములు గాఁగ ♦ ధరణి నట్టి

తే. ముగను ప్రవహించు గంగకి ♦ మొకలగు నద
నదులనుండియు నతిపావ ♦ నమ్ములయిన
యుత్తరసరసులనుండియు ♦ నతిపవిత్ర
జలమునుం దెచ్చియుంచిరి ♦ శిష్టాదివిజులు. ౬ 659

సీ. పేలాలతోఁ గలి ♦ పాలు గారెడు రావి మొకలగు నెలపత్రములను గప్పఁ
బడి వద్ధమానల ♦ పత్రపుష్పయుతంబు లగు ధవ్యజలములు ♦ న గానియున్న
కాంచనజాత్ర ♦ ల్పైతదళములోల్ పేలాలు తెచ్చుఁ ♦ బాగగు నద్ది క్రింది
లునుసుంచిపుష్పంబు ♦ లును బోలునాయ ద్దములుయుయుండెను; బుష్ప ♦ ములధ

ఆ. యుంజనాదికములు ♦ నక్షత్రభూషణములుఁ, దాల్చి నేర్పుగాండుఁ ♦ నసరి గంతఁ
జంద్రకంములట్లు ♦ చాలమనోహర, ధంగి వెలసి రత్న ♦ సంగతిఁ గని. ౭

క. కనకనయంపంథమును గల, యనునును చామరము సిద్ధ ♦ మయియుండెను జం
ద్రునిగాంచెలంబువలెఁ దెల్లనిద్దై కనునీము కాంతు ♦ లం బొల్పఁ గగుమని. ౧౦

సీ. గంధపుష్పాదులఁ ♦ గనుగుదినంబున పట్టాభిషేకార్హ ♦ పంబుకొఱకుఁ
జేయఁగాఁ బడియున్న ♦ శ్వేతాతపత్రంబు నంసిద్ధమైయుండె; ♦ బాహుబలన
తెల్లనిశ్రమధంబు ♦ దేవళ్లునుండెఁ బొంగి గాశ్వంబులో ♦ బాఁగుమండె
గానుటెంద్రవాహ్యమ్ము ♦ సవజలసంసి గ్గ గంధిష్ఠంబయు ♦ కాంతి వెలయు

1 ... ధ్వనము గాఁ బోలుచున్న "... ధ్వని ..." అను ... వ్యాఖ్యానము
ననుసరించి వ్రాయఁబడినది. అనఁగా నదా ... పొంగిపోలునది యని గ్రహింపదగు.

తే. గజవరం బొండు చెలువారెఁ ♦ గమ్ర భూష
ణములఁ దాలిచి మంగళా♦ర్థము నియతము
గాఁగఁ గన్యక లెనమండ్రు ♦ కాచియుండి
రమలవీణాదివాద్యంబు ♦ లమరియుండె. ౧౨ 662

క. స్తుతిపాఠకులును మఱియును, నితరులునుం దమరుచేయు ♦ నెల్లపనుల నా
దృతిఁ గల్గి నిలిచియుండిరి, క్షితిపతులా రాఘవాభి♦షేకోత్సవముల్. ౧౩

సీ. కనుఁగొను వేడ్క ని♦క్ష్వాకువంశ్యుల కెల్లఁ బట్టాభిషేకోత్స♦వంబు జరుగు
సమయంబుల్ దదా♦చారము చొప్పున నెట్టెట్టివస్తువు ♦ లెల్లఁ గూర్ప
వలయునో యట్టి యా♦వెలలేని రత్నాది వస్తువులం గొని ♦ వారు రాజు
ననుమతి చొప్పున ♦ నంతఃపురద్వారమునఁ గూడి నరపతి ♦ కనఁబడమిని

తే. మనము వచ్చి యిందుండుట ♦ మనుజపతికిఁ
జెప్పువాఁడెవ్వఁడో యాతఁ ♦ డిప్పటికిని
గాన రాకున్నవాఁడు భా♦స్కరుఁడు పొడిచె
నింతకుల్ ముందె తల్లగ్న ♦ మిదిగొ వచ్చె. ౧౪ 664

క. అని తనులోఁ దారనుకొనుచునుండ నృపసత్కృతుండు ♦ శుభ్రమనీషం
దనరారు సుమంత్రుం డా, మనుజేశులఁ గాంచి పలికె ♦ మర్యాద దగన్.

క. నరపతి యాజ్ఞాపింపఁగ, నరిగెదఁ గొని తేర రాము ♦ నతివేగముగా
నరపతికి మీరు పూజ్యుల, రరయఁగ శ్రీరాఘవునకు ♦ నధికముగాఁగన్.

తే. ఆయురభివృద్ధి గలిగిన ♦ యట్టి మీవ
చనము చొప్పున నేనిప్డు ♦ మనుజపతియు
మేలుకొని యుండుఁ గానఁ బోఁ♦జాలువాఁడ
నరిగి మీకు సుఖంబె యం♦చడుగువాఁడ. ౧౭ 667

తే. భూపతుల కెల్ల దర్శనం♦బును దగంగ, నీయ బయటికి రాకుండు♦టేలొకో? య
నుచు నడిగెదను నేనని ♦ ప్రచురరాజ, పూర్వవృత్తాంతమెఱిఁగిన♦బుద్ధిశాలి.

సీ. అంతఃపురంబున ♦ కరిగి యడ్డము లేక తాఁ బ్రవేశింపఁగా ♦ దగును గాన
నందుఁ బ్రవేశించి ♦ యవనీశునిం గాంచి యాతనివంశంబు ♦ నభినుతించి
శయనగేహము సొచ్చి ♦ సన్నికృష్టమునకు నరిగియు యవనిక ♦ కవల నృపుఁడు
పడుకొనియుండ నీ♦వల నిల్చి గుణవంతములగు సదాశిష♦ముల నతండు

తే. రాజు వినుతించి పలికెఁ దా♦రావిభుండు
పద్మమిత్రుఁడు శంకర ♦ వైశ్రవణులు
వరుణుఁ డగ్నియు దేవతా ♦ పాలకుండు
నీకు విజయంబు నిత్తురు ♦ గాక భూప. ౧౯ 669

ఉ. మానితస్వస రాత్రిచర ♦ మానవనాయక నీవు సర్వఁగాఁ
బూనిన యెల్లకార్యములు ♦ పొల్పుగఁజేసితి మిత్రియానయుం
దానము మేల్కొనంగ నిఁక ♦ నొప్పుగఁ జేయఁగలట్టికార్యముల్
జానుగఁ జేయుదిరా నృపతి♦సత్తమ బ్రాహ్మణ ముఖ్యులందఱున్. ౨౩॥ 670

క. బలముఖ్యులు పట్టణమునం, గలిముఖ్యులు వచ్చి నీముఖా♦దర్శనముం
గలిఁ గోరుచున్నవారో, గుణాధిపా! మేలుకొనుము ♦ యిఁకనని పొగడన్.

క. తనుఁ బొగడుచున్న మంత్రివి,దునిసూతసుతునామంత్రిసశేర♦సుఁడు మేల్కొనుచుం
గనుఁగొని పలికెన్ శ్రీరా,ముఁడు దోడ్కొనిరమ్మటంచు ♦ మును నీతోడన్.

క. అలుగ నదియించెఁ గద యు, ష్కాలుకముల కష్టంబు నేను ♦ బలుకమి నావ
ప్పలుకుచొ యగు నాయానతి, నలుగనక నీవుంటి నేల ♦ సచివప్రవరా!. ౨౬॥

తే. నిదురలోనుంటి నేనప్పు ♦ డది మదాజ్ఞ
యగునొ? కాదొ? యటంచు సం♦శయము నొంది
నాఁడు నో! యిప్డు మేల్కొని♦నాఁడ నేను
సకల నీవేగ శ్రీరామ♦చంద్ర నిటుకు. ౨౭ 674

క. సూతా! తోడ్కొనిరమ్మని, భూతలపతి యాజ్ఞ సేసెఁ ♦ బొలఁతికొలను నా
నూతసుం డదివిని యప్పుడె, యాతనికి శిరస్సువంచి ♦ యాన్నతి బ్రొక్కెన్.

క. తనలో నిది మిక్కిలి నా, లని యెంచుచు సంతిపురము ♦ సల్లన దాఁటన్
సనసముసఁ గల్గునట్టు యోలుం,గనికతమున సంతసమ్ము ♦ గడలుకొనంగన్.

క. రోమాంచితగాత్రుండై, యామాంత్రినవంటు ధ్వజము ♦ లలరు నపగలు
ద్దామగతి మొఱయఁ గ్రాలెడు, నామార్గముఁ గనుచు నరిగ ♦ నతివేగమునన్.

క. చనుచుండి యతఁడు త్రోవను, వినియెను రామునిగుఱించి ♦ వింతకథలు స
జ్జనులు పఠింపఁగ నున్నవ,మును గూర్చినవాని మోద♦ముం బొసలంగన్. ౩౦॥

క. జనులు పఠించెడి గాథలు, విని యంతట వెంటికొంచు ♦ విధమున సీతన్
కనుపట్టి యింద్రభవనం,బును బోలి వెలుంగు రాఘ♦వునిగృహముఁ గనెన్.

సీసమాలిక.—

అతిసుచిరంబు మ♦హాకవాట యుతంబుగా నొప్పి శత వేది♦కలు చెలంగ
సందాతేక సువర్ణ♦సాలభంజికలతో బహుగ్ర సశిఖరముల్ ♦ వెలుగుచుండఁ
బగడముల్ మణులును ♦ సొగసుగఁ జెక్కిన వెలుపలిద్వారంబు ♦ వింతఁగులుక
నలరారుచుండె న♦య్యుద్ది శరత్కాలంబు సందలి తెలిమేఘ ♦ మట్లుకాంతి
విస్తరిల్లుచు మేరు♦పృథ్వీధరగుహానాఁ దేజరిల్లుచు నతి♦దివ్యపుష్ప
హారాంతరాళమై ♦ యందున్న మేలిమి మణుల కాంతుల నస♦మానరీతి
భాసిల్లుచున్ మహా♦ర్ఘకాసమరత్నాళి సంవ్యాప్తమై వర♦చందనాగ

రుముఖధూపాయ త్త♦సుమహితవాసనాభూయిష్ఠమై మఱి ♦ పొలుచునట్టి
మంచివాసనలఁ గ♦ల్పించుగంధంబుల నలరారుచుండుట ♦ మలయగిరికి
దాపుననున్నట్టి ♦ దర్దురగిరిశిఖరాకృతిఁ గనుపట్టి, ♦ యతిమనోజ్ఞ
బర్హిసారసమృదు♦స్వనరాజితంబయి ద్వారభిత్తులను స్తం♦భముల సొగసు
గాఁ జెక్కఁబడిన వృ♦కంబుల నొప్పుచుఁ జిత్రకారులు సూక్ష్మ♦చిత్రములను
జెక్కియుండుట సొంపుఁ♦జెందుచు సాంద్రమహా కాంతిచే నొప్పును♦గాన నెల్ల
ప్రాణులచూడ్కుల ♦ స్వాంతంబులంగడు నాకర్షణముచేయు ♦ నట్టులమరి
శశధరభాస్కర ♦ సదృశకాంతులమించి యింద్రకుబేరుల ♦ గృహములట్లు
సాటిలేకచెలంగి ♦ నీటుఁగుల్కుచు బహుపక్షియుతంబుగాఁ ♦ బరఁగి, మేరు
సానుమచ్ఛిఖరస♦మానమై తగియున్న రాముని దివ్యమహా ♦ ధామమును సు
మంత్రుఁడు గనియెను♦మఱియు నాసౌధంబు దాపున జనసము♦దాయమెల్లఁ
గరములు ముకుళించి ♦ కడుమోదమున నాల్గుదెసలఁ జూపట్టిరి ♦ దివ్యరామ
పట్టాభిషేకోత్స♦వంబగు నని జానపదులు ముఖంబులఁ ♦ బ్రమదమలర
నుత్సాహమధికమై ♦ యొప్పంగఁ గాన్కలఁ గైకొని సదమలా♦గారమునకు
నలుప్రక్కలందును ♦ నిలిచియుండిరి గాన సొంపారుచుండె నా♦శుభగృహంబు
భూరిమేఘమురీతిఁ ♦ బొలుపారి పొడవయి సమలంకృతంబయి ♦ సకలరత్న
లలితమై వెలసి, గు♦జ్జులు స్వల్పదేహులు లోనగు జనులును ♦ మానసములఁ

తే. బొదలుచుండ వినోదముల్ ♦ పూనిచూచు
చుండ నొప్పారె నామేడ ♦ నిండుమదిని
గాంచి యామంత్రియుం దురం♦గములఁ బూన్చి
మీఁదికప్పునఁ దగినయా♦మేటిరథము. ౬౦ 680

క. నరకులసంకులమగు రఘు,వరుగేహము వైపుఁదోలి ♦ పట్టణసుజనో
త్కరముల మనసులు రంజిల, వరుసగ నొనరించి మంత్రి♦వర్యుం డంతన్. ౬౧

చ. అనిశము విత్తవృద్ధి నల♦రారుచు బర్హిణముల్ మృగంబులుం
గనుఁగొనఁ జిత్రమై బలసి ♦ క్రమ్మఁగ శ్రేష్ఠపదార్థయోగ్యఁడై
తనరెడు రామచంద్రవర♦ధామము నొంది సురేంద్రమందిరం
బును గనినట్లు సంతసముఁ ♦ బొందుచు గగ్గురుపాటుఁ గాంచుచున్. ౬౨ 682

సీ. కైలాసగిరివలెఁ ♦ గడుఁదెల్లనై యలంకృతములై దేవతా♦యతగృహంబు
లట్లుగా మెఱసెడు♦నట్టి కక్ష్యలఁ బ్రవేశించి యాస్థలములఁ ♦ జెన్నుమీఱి
రామమతానుసా♦రంబుగ మెలఁగుచు నతనికిఁ బ్రియులగు♦నట్టి నరులఁ
జెక్కుంద్రుఁగని వారి ♦ వెసదాఁటి శుద్ధాంత సన్నికృష్టమునకుఁ♦జనియె నచట

తే. సంతసమ్మున రాము ను♦త్సవముఁ గూర్చి
యున్నివిధముల శుభముల♦య్యనఘుమతికిఁ

గలుగనలయు నటంచును ♦ బలుకుచున్న
జనులపల్కులు వినియెను ♦ సన్నుతమున. ౭౭ 683

చ. సురపతిమందిరంబువలెఁ ♦ జూడ మనోహరమ్మె సుమేరుభూ
ధరశిఖరంబుభాతి వితతంబయి పక్షిమృగాకులంబుగాఁ
బరఁగి ప్రభావిశేషమున ♦ భాసిలి చూడఁగ నొప్పియున్న సుం
దరరఘువీరమందిరముఁ ♦ దాఁ గనియెన్ సచివుండు పొంగుచున్. ౭౮ 684

చ. కరములు మోడ్చి భక్తిమెయిఁ ♦ గానుకలూని రథాళి డిగ్గి యా
దరమున రామునిం గనఁగఁ ♦ దత్తఱమందుచుఁ గోట్లసంఖ్యచే
నరసఁ బరార్థసంఖ్యలను ♦ బాగుగ లెక్కడరానిమాట్లు మం
దిరమున ద్వారసీమను మ♦తిస్థిరతం గనువారి నంతయున్. ౭౯ 685

తే. ఉత్సవంబును గనువేడ్క ♦ నున్నవారి
జానపదులను జూచె నా ♦ స్థలమునందు
భూరిజలసంబురీతి పెన్ ♦ భూధరంబు
భంగిఁ గనఁదగి చాలదు♦ర్భరమునగుచు. ౮౦ 686

తే. అంకుశమ్మును సరకు సే♦యక మదించి
రాముఁ డెక్కంగఁ దగియుండి ♦ రమ్యమగుచు
నున్నతాంగంబు గ్రాలంగ ♦ నొప్పుగజముఁ
గాంచె శత్రుంజయంబును ♦ మించు వేడ్క. ౮౧ 687

సీ. పాలికయు నాస్థలిని సు♦మంత్రుఁడలంకారకలితులై వందల♦కొలఁదినున్న
మంత్రిముఖ్యుల మహా♦మండలేశ్వరునకుఁ బ్రియులైన వారల ♦ వితతతురగ
గజరథకలితులై ♦ కడుముదంబునవచ్చి యెక్కటిగాఁగూడి ♦ యున్నవారి
నందఱిఁ గడచి భా♦గ్యంబులనిండిన యంతఃపురముఁ జేరి ♦ యభ్రశిఖర
మట్లు, చలింపని ♦ యంబుదరీతిని, గనఁగ నేడంతస్థు♦లను గనెంపఁ

తే. దగిన మిద్దెలతోడను ♦ సొగసుమీఱి
యుత్తమగృహసమూహంబు ♦ లొప్పనున్న
దానినే యుపమను లేక ♦ తానుబోల్చు
మహితరత్నాకరముఁబోల్చు ♦ మకరమట్లు. ౮౨ 688

పదునైదవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

—సుమంత్రుఁడు శ్రీరాముని యంతఃపురము ప్రవేశించుట.—

క. ధరణీశపూర్వచరితల, నరిణి యొఱంగిన సుమంత్ర♦సచివుండు జనో
త్కరసంకులమగు ద్వారము, నరగఁ గడచి యువలినతృ♦జనవినుతంబున్. ౧

క. జనసమ్మర్దము లేకయె, గనసొంపుగ నున్నదానిఁ ♦ గనఁబోవఁగనం
దును వయసుకాండ్రు పురుషులు, ఘనచాపప్రాసనియత♦కరులును నగుచున్.
తే. మంచికుండలములఁ దాల్చి ♦ చంచలించు
బుద్ధియే లేక పొరపాటు ♦ పొందకెప్డు
రామునందును గాఢాను♦రాగ మొలయ
ద్వారమును గాచుచుండఁగ ♦ వారిఁగనియె. ౨ 691
*సీ. రామునిమనసును ♦ రంజిలఁజేయంగఁ గాషాయవస్త్రసం♦కలితులగుచు
నంతఃపురాంతర♦మందుండఁదగినట్టి పంచనవతి శర♦ద్వయసు గలిగి
ధనువురాముండొగిఁ♦దాల్చి లోకముఁ బ్రోచుకరణి వేత్రంబుల♦వరుసఁదాల్చి
యాతనిఁబ్రోవంగ ♦ నాదరంబున మీఱి జానకీపతికృత♦స్నానుఁడగుచు
తే. భోజనముచేసి తనయంతి♦పురికిఁ బోవు,తఱి నతని నెత్తి ముద్దాడి♦తలను బ్రీతి
చేత మూర్కొని విడుచుట♦చేత నతని, గంధసంస్పర్శమున నలం♦కార మలర.
క. పనికత్తెల కధ్యక్షులు,గ నియోగింపంగఁబడిన ♦ క్రమ్రగుణులఁ గాం
చెను వారు రామునకుఁ బ్రియ,మును జేసెడువారు గాన ♦ ముఖ్యసచివునిన్.
ఆ. వచ్చుచున్నవాని ♦ ముచ్చట లూరంగఁ, గాంచి సంభ్రమించి ♦ కడురయమున
నాసనములవదిలి ♦ యాదృతి లేచిరి; యతఁడు నేర్పుగలిగి ♦ యలరుఁగాన. ౪
క. వినయమున వారలంగని, వినీతమతిఁ బల్కె మీరు ♦ వినిపింపుఁడు నే
నును వచ్చి ద్వారమందునఁ,గను వేడుకనుంట భూమి♦కాంతునితోడన్. ౫
చ. అనవిని ద్వారపాలకులు ♦ హర్షము తేనికిఁ గూర్చునట్టివా
పనులను జేయునిచ్ఛగల♦వారలుగావున స్వామియొద్దకుం
జని వనితాసహాయుఁడయి ♦ సంతసమొప్పఁగనున్న రాముని౦
గని సచివుండు ద్వారమునఁ ♦ గాచి వసించుట విన్నవింపఁగన్. ౬ 696
తే. వారివలన సుమంత్రుండు ♦ వచ్చుటెఱిఁగి
జనకునకు నంతరంగుఁడు ♦ గనుకఁ దనకు
నంతరంగుఁడె యానని ♦ యచటికే య
తనిని రప్పించె జనకమో♦దప్రియేచ్ఛ. ౭ 697
†సీసమాలిక. చనిసుమంత్రుఁడుకుబే♦రునివలెసమధికై శ్వర్యసంపన్నుఁడై ♦జాతరూప
మయమయి యొప్పి భ♦ర్మశిఖరినీలమేఘమునట్లు తనను బ్ర♦కాశయుక్తుఁ

* ఈపద్యమునకు "తత్ర కాషాయిణో వృద్ధాన్ వేత్రపాణీన్ స్వలంకృతాన్, దదర్శ విష్ఠితాన్ ద్వారి స్త్ర్యధ్యక్షాన్ సుసమాహితాన్" అని మూలము. దీనికి గోవిందరాజవ్యాఖ్య ననుసరించి ప్రతిపదమునకుఁ గల విశేషార్థములను జేర్చి యీపద్యము వ్రాయఁబడినదని తెలియవలయు. స్వకల్పిత మింత వొక్కమాటయైనను లేదని గ్రహింపఁదగు. † "తంవైశ్రవణసంకాశం......చిత్రయాశశినం యథా" అను శ్లోకత్రయమునకు గోవిందరాజకృతవ్యాఖ్యలోని భావమును సంగ్రహించి యీసీసమాలికలోఁ జేర్పఁబడినదని భావింపవలయు.

గాఁ జేయుచున్నది ♦ కస్తూరినుంబట్లు సుకుమారదేహంబు♦నకును దగిన
యట్టియాభరణంబు♦లనుపొందుచుండంగ నలరుమంచముమీఁద♦నాత్మసమధి
కైశ్వర్యమహిమకు♦ననురూపముగ నుండ నందుఁగూర్చుండి నా♦రాయణుఁబరు
నాత్మ ధ్యానించుచు ♦ ననులమాల్యాద్యలంకారవిశేషము ♦ గ్గలిగి వెలయు
నట్టి శ్రీరాఘవు ♦ నప్పుడు వర్ణించెఁ; గుంకుమపూవుతోఁ ♦ గూడియుంట
వారాహారిక్యంబు♦వలె నట్లనె సీతకరపద్మసంస్పర్శ♦కలితమగుట
వలనఁ బవిత్రము ♦ లలితసువాసనల్ గలిగి శ్రేష్ఠంబయి ♦ వెలయు చంద
నానులిప్తాంగుఁడై ♦యమలఁ బొలఁగఁ దోలుశక్తియు త్సండయి♦జానకియును
జానురహస్తయు♦సరసవాక్యంబులఁ బలరించుచుం బార్శ్వ♦మందు నిలిచి
యుండి దగ్గఱఁ జేరి♦యొప్పుగ నాలింగనము సేయఁగాఁ గోరి♦నగతి మెఱయఁ

తే. చిత్రనక్షత్రమును గూడి ♦ చెలఁగుచున్న
చంద్రునింబోలు శ్రీరాము♦చంద్రు దృష్టి
సఫలమ్ము సేయుచున్నట్లుగ ♦ సాంద్రభక్తిఁ
గనియె నాసూతుఁ డతిపుణ్య♦కలితుఁ డగుట. ౧౦ 698

*చ. తనయసమాన తేజమున ♦ దారుణభంగిఁ దపించఁజేయు సూ
ర్యనికరమట్లుగాఁ వెలయు ♦ రాఘవునిన్ వరదున్ సుమంత్రుఁడున్
వినయవిధుండు నందియును ♦ విశ్రుతరాజచరిత్రవేత్తయున్
గనుక వినీతుఁడై [1]నతిని♦కాయము నర్పణచేసె భక్తితోన్. ౧౧ 699

సీ. త్వత్పితృవిభుండు విహార♦శయనాసనంబుల దగ్గఱ నుండఁగఁ ♦ దగిన యంత
వను సంగినవాఁడు♦తనకుఁ గావున సూతుఁ డతనివిహారశ♦య్యాసనములఁ
జక్కఁ సుఖము యని ♦ సరసోక్తిఁ గుశలంబు నడిగి నీవంటి స♦దాత్ముఁ గాఁగన
సత్పుత్రయాయ్యెఁ గా♦సల్య శ్రీరాఘవా! కైకేయితోఁ గూడి ♦ త్వత్పితృవిభుండు
ఆ. నిన్నుఁ జూడఁగోరి ♦ యున్నవాఁ డచటికిఁ
బోవవలయు వేగ ♦ నా విని యపు
డతులదీప్తిమీఱు♦నప్పురుషవరేణ్యుఁ
డలరు మదిని సూతు ♦ నాదరించి. ౧౨ 700

క. జనకజఁ గనుఁగొని దేవీ!, జనకుఁడుఁ గైకేయి నాదు ♦ సాధుతరమహం
బునుగూర్చి యేమొకో యో,జనచేయుచు నున్నవారు ♦ సత్యమిది సుమీ.
క. విను మదిరాక్షీ! కేకయ, తనయ, ప్రియము గోరునదియుఁ ♦ దగు నామస్థ్యం

* తంతపంత మివాదిత్య ముపపన్నం స్వతేజసా, వవందే వరదం వందీ వినయజ్ఞో వినీతవత్. అనిమూలము. ఇందాదిత్యమ్మని యొకవచనము కవచ్చుటఁగా ఈనశ్లోకయందుఁ జెప్పఁబడినట్లు బహు సూర్యులని పద్యమున వ్రాయఁబడినదని తెలియవలెను. 1 నతినికాయము — నమస్కారసముదాయము.

బును గలదియు నోఁ గావున, మనుజేంద్రుని యాశయంబు♦మది నెఱిఁగినదై.

[1]క. భరతుండు రాకమును పే, ధరణీభారంబు మోయఁ♦దగు పనినాకున్
ద్వరపడి యీయఁగ రాజును, బురికొల్పుచు నున్నదిపుడు♦పూనిక మెఱయన్.

క. నాయందుఁ బ్రీతి గలదియు, నాయకునే యనుసరించు ♦ నైజము మఱియున్
బ్రాయికముగ లోకమునకుఁ, దా యశమును గోరునదియుఁ ♦ దామరసాక్షీ !.

క. కావునఁ గైకయు నాకై, భూవిభు నభిషేకకృత్య♦మును జేయంగన్
దావింతగఁ బురికొల్పెడు, క్ష్మావరుఁడు ప్రియాంగనయగు♦కైకయుఁ దానున్.

క. నామేలుగోరు సచివుని, ధీమహితునిఁ బంపిరిటకుఁ ♦ దీవ్రంబుగ నో
కోమలగాత్రీ ! యిది యు, ద్దామాదృష్టమగునాకుఁ ♦ దలపోసినచోన్. ౧౮

తే. ఎట్టి సభ చేరియున్నదో ♦ యిందువదన
యందు నట్టేఁడు దూతయే ♦ యరుగుదెంచె
నాకు నిప్పుడె పట్టాభి♦షేక మెలమిఁ
జేయఁగలఁడు మహీశుండు ♦ సిద్ధ మిద్ది. ౧౯ 707

క. ధరణీశుని గైకను స,త్వరముగ నేఁబోయి చూతుఁ ♦ బరిజనములతోఁ
దరుణీ సుఖమ్ముండు మనో, హరగీతాదులను మోద♦మందుము మిగులన్.

[2]సీసమాలిక. అనినన యోనిజ♦యైనయాజానకిప్రియుఁడుకంఠంబున♦వెలయుచున్న
మౌక్తికహారమా♦సక్తిచే నొసఁగితన్ గౌరవింపఁగఁ దమిఁ ♦ గ్రాలుచుఁ దన
ప్రాణనాయకునకు ♦ బదులుగ సొగసగు నీలోత్పలాక్షులు ♦ [3]నిగుడుచుటను
గువలయమాలికఁ ♦ గొసరి యిచ్చినలేమ వాకిలివఱకుఁ దా ♦ భర్తవెంటఁ
జనియెను మగనిడా ♦ సౌందర్యమున కేమి హానివచ్చునోయని♦యరసి శుభము
గలుగంగఁ గోరుచుఁ♦గమలసంభవుఁ డింద్రునకుఁబోలె ధరణీశ♦నాయకుండు
రాజసూయాఖ్యాధ్వ♦రములకు నభిషిక్తుఁడ వగు నట్లుగ నిన్ను♦జవమున నిపు
డలఘుచు యౌవరా♦జ్యమును విప్రానుజ్ఞఁ గైకొని నియమముయు♦క్తమగునట్టు
లభిషిక్తునింజేయ ♦ నగునంత నవనీతమునను నీవభ్యంగ♦మును బొనర్చి
కన్నులఁ గాటుక ♦ సన్నఁగాఁ బెట్టి యయ్యజమాన వేషంబు ♦ నంది మఱియు

1 భరతుండు రాకమును పే-అనునది మూలానుసారముగ వ్రాయఁబడలేదని తోఁచును. మూలమున "సుదక్షిణా. లక్షయిత్వా హ్యభిప్రాయం"=అనుపదములకు వ్యాఖ్యాతలు వ్రాసిన భావము ననుసరించి వ్రాయఁబడినదని తెలియవలయు.

2 ఈపద్యమునకు "పతిసంమానితా సీతాభర్తారమసితేక్షణా, ఆద్వార మనువవ్రాజ మంగళాన్యభిదధ్యుషీ" అని మూలము. పతిసమ్మానితా సీతా అసితేక్షణా అనుపదములకు గోవిందరాజకృత వ్యాఖ్య ననుసరించి యీపద్యము వ్రాయఁబడినదిగాని స్వకపోలకల్పితముగాదని యెఱుంగవలయు.
3 నిగుడుచుటను=నిగుడుచుట అను అని పదవిభాగము. నల్లఁగలువలను ప్రసరింపఁజేయుట.

వ్రతనియమంబుల ♦ వరుస భజించుచు నమలమౌ కృష్ణాజి♦నమునుదాల్చి
పరిశుద్ధమతివయి ♦ ధన్యకురంగశృంగంబును గరమునఁ ♦ గడఁగి తాల్చి

ఆ. యున్న నిన్ను నేను ♦ గన్నారఁ జూచుచుఁ
గొలుచుదాన నింద్రుఁ ♦ డెలమిఁ దూర్పు
నందు యముఁడు యామ్య♦మందును బడమర
వరుణుఁ డుత్తరమున ♦ వైశ్రవణుఁడు. ౧౮ 709

క. నిను సంరక్షింతురు గా, కని మనమునఁ దలఁచుచుఁ గా న♦హోహార్ద మునన్
జనియెన్ వాకిలి వఱకును, వనితామణి యంత నిలిపెఁ ♦ బరమాదృతితోన్.

క. కృతకౌతుకమంగళుఁడై, పతినిల్పి సుమంత్రుఁగూడి ♦ జనకునిఁ జూడన్
గుతుకమున నిల్లు వెలువడి, యతఁడా ద్వారమున నున్న ♦ యనుజుం గనియెన్.

చ. గిరిగుహలోవసించు ఘన♦కేసరి యచ్చటనుండి పోవున
ట్లరుదగు సౌధముల్ వెడలి ♦ యూరకటం జేతులు మోడ్చియున్న భ
క్తిరతుని లక్ష్మణుం గనియె ♦ దేవసమానుఁడు రాముఁడంత సుం
దరుఁడగు మధ్యకక్ష్యఁగని ♦ వైజనుహృష్టజనసంఘయుతుండై. ౧౯.౪ 712

చ. తనుఁ గనవచ్చియున్న గుణ♦ధాముల సంపదఁ గాంచి వారిఁ జే
రనరిగి సాధువాక్యముల ♦ రంజిలఁజేయుచు సన్నుతించి యం
తనతఁడు వహ్నిఁబోలిన ర♦థంబున నెక్కెను వ్యాఘ్రచర్మమం
దు సలుపుచుండె రాజతము ♦ నూత్నమునై కనుపట్టు నద్దియున్. ౨౦ 713

[1]సీ. ఘననాదసమమైన ♦ ధ్వనిఁ గల్గి విరివిగాఁ బొలుపారి మణిహేమ♦భూషితంబు
కనుచున్నవారల ♦ కన్నులను హరించునట్లు గానందగి ♦ యగ్గికాంతి [మిగుల
యుగరాగ, గున్నయే♦నుగులరీతిఁ దగుమేటి ఘోటకంబులఁ బూన్పఁ ♦ గొమరు
నడిఁ జనుచున్నట్టి ♦ నాజులఁ బూన్చిన యునదమెక్కెడు నింద్రు♦కరణి రాముఁ

తే. డారథంబెక్కి సంపద ♦ లలర వేగ, చనియె శ్రీమంతుఁ డాకాశ♦మున గభీర
రవముగల మేఘమట్లుత్త♦రథరవంబు, దెసల శబ్దింపఁ జేయంగ ♦ నసహ్యగతి.

సీ. పంకజారి మహేంద్ర♦పర్వతమ్మున నుండి వెడలునట్లు గ్రహంబు ♦ వెడలె నంత
సౌమిత్రి యొకచేత ♦ ఛత్రమ్ము వేఱొకకరమునఁ జామరా♦మరముఁ బట్టి
రథపృష్ఠమున నిల్చి ♦ రాముని కాతపాదులు తగులకయుండ ♦ నెలమిఁ గాచు
చుండె నిట్లారాముఁ ♦ డొయ్యన వెడలంగ సంతతిజనులచా ♦ హాలహాలయను

తే. శబ్దములు చాల వ్యాపించె ♦ సాధుకులము
గలుగు నశ్వాళి నెక్కియు ♦ త్రిస్థరాథ

1 ఘననాదము = మేఘధ్వని. ఈపద్యమున మేఘధ్వని యని యందుపాఠము చెప్పఁబడుట మూలము ననుసరించియేగాని పునరుక్తి కాదని యెఱుఁగవలయు.

కరులనెక్కియు నూర్లసం♦ఖ్యలుగ వేల, సంఖ్యగా భటవీరులు♦చనిరి వెనుక.

చ. అతనికి ముందుఁ జందనమ♦హాగరులిప్తశరీరముల్ దగన్
శితలసమానఖడ్గములు ♦ చేతులనొప్ప ధనుస్సులంది సం
తత శుభవృద్ధిఁ గోరుచు ము♦దంబున మైమఱువుల్ ధరించి శూ
రతఁ జెలువారు సద్భటులు ♦ రంజిలు మోములనేగి రెంతయున్. ౩౫॥ 716

తే. రాముఁ డివ్విధి వెడల మా♦ర్గమున వాద్య
శబ్దములు వందిజనుల సం♦స్తవరవములు
వీరసింహనాదంబులు ♦ వినఁగఁబడియె
నంత భూషణభూషిత ♦ లగుచు సతులు. ౩౬॥ 717

తే హర్మ్యవాతాయనంబుల♦యందు నిలిచి
యతనిపైఁ బూలు చల్లంగ ♦ నరి నిషూద
నుఁడగు శ్రీరాముఁడందుండి ♦ వెడలిపోయె
నపుడు సర్వాంగసౌందర్య ♦ మలరుస్త్రీలు. ౩౭॥ 718

సీ. కొందఱు మేడల♦యందు భూమిని గొంద ఱరుదుగ నిల్చియ♦య్యనఘమతికిఁ
బ్రీతిని గల్పింపఁ ♦ బ్రియవచనంబుల స్తుతియించి రిట్లని ♦ శుభగుణాఢ్య
జననికి నెప్పుడు ♦ సంతసంబును గల్గఁ జేయువాఁడవు రామ♦నీయెడ నినుఁ
గౌసల్య కన్గొని ♦ కడుసంతసమునొందు నీప్రయాణము ఫలి♦యించు నీకుఁ

తే. దండ్రి రాజ్యంబుఁ బొందిన ♦ దైవసముని
నిన్ను జనులెల్లఁ జూతురు ♦ కన్నులలర
నని నుతించుచుఁ [1]దద్హృద♦యప్రియయగు
నవనిజను నంగనామణి ♦ యని తలఁచిరి. ౪౦॥ 719

శా. తారాధీశునిఁ బొందు రోహిణివలెన్ ♦ దాసీత పద్మాక్షునిన్
శ్రీరామున్ గుణగణ్యుఁ బొందెఁగద యా♦సీమంతినీరత్నము
య్యారే చక్కఁగఁ బూర్వజన్మమునఁ బు♦ణ్యంబెంతయో చేసెఁగా
దే రాముండు లభించునే యనుచు నెం♦తేవేడ్క నాస్త్రీలొగిన్. ౪౧॥ 720

చ. పలికిరి సౌధవీథులను ♦ భాసిలుచున్ నరవర్యుఁడంత న
ప్పలుకుల రాజమార్గమున ♦ వైభవమొప్పఁగఁ బోవుచుండి తా
నెలమి యొసంగఁగా వినియె ♦ నెంతయుఁ బ్రీతిని వారుపల్కుటల్;
సులలితరీతిగాఁ జనుచు ♦ శూరశిఖామణి యాతఁ డంతటన్. ౪౨॥ 721

తే. వేడుకలు చూడవచ్చిన ♦ వింతజాన
పదులు హర్షంబునన్ గగు♦ర్పాటు నొందు

---

1 తద్హృదయప్రియ=రాముని మనస్సునకుఁ బ్రమోదము నిచ్చునది.

పౌరులును ద్రోవపోడుగునఁ ♦ బల్కుచున్న
పల్కులం దన్నుఁ గూర్చిన ♦ వాని వినియె. ౭౩ 722

క. తన యధికారము పెంపుం, గననలయు పటించు జనులు ♦ గారవమునఁ బ
ల్కినవాని వినియె మఱి యా, జను లిట్లని చెప్పుకొనిరి ♦ సంతోషములన్.

సీ. జనకు ననుగ్రహం♦బును బొంది యీతఁడు భూరిరాజ్యరమను♦బొందఁ బోవు
చున్నాఁడుమఱి మనకేఁ♦డొప్పుగ మనపైనఁ బరిపాలకత్వంబుఁ♦బడయఁగలఁడు
కావున మనమనః♦కాంక్షితములు సిద్ధి నందంగఁగలవు భూ♦వందితుఁడయి
యితఁడును జిరకాల♦మీరాజ్యమును బొందియుండుట పౌరుల♦కుత్తరమగు

తే. భాగ్యమే యనవచ్చు నీ♦భవ్యచిత్తుఁ, డీలకుఁ బాలకుఁడై యుండ ♦ నెవనికేని
యొప్పుకే నప్రియంబేని ♦ యెన్నదుఃఖ, మేని గలుగంగ నేరదో♦కింత యైన.

సీ. అనిరంతటమతంగ♦జాశ్వముల్ ధ్వనిసేయ "జయజయ" యనుచును♦సంస్తుతించు
వందిజనంబులు ♦ వరుసగా సూతులు మాగధులును శ్రుతి♦మధురవాద్య
వాదకుల్ తనముందు♦గాఁ దమిఁ జనుచుండ గౌరవంబునను గు♦బేరుభంగి
నలరుచు శ్రీరాముఁ ♦ డరుగుచుఁ గరిణులుఁ గరిహయరథములు♦గ్రాలుచుండ

తే. జనులు ముంగిళ్లనిండుగాఁ ♦ దనను గనఁగ
నిలిచియుండఁగ రత్నాళి ♦ నిబిడమగుచుఁ
బణ్యసంచయములు గల్గి ♦ పరఁగుచున్న
రాజమార్గంబుఁ గనియె నా♦రాముఁ డపుడు. ౭౬ 725

పదునాఱవ సర్గము సంపూర్ణము.

౧౭-వ సర్గము.

రాముఁడు తండ్రియొద్దకు వచ్చుట.

క. సిరి వెలయఁ దనదు నెచ్చెలు, లరుదుగ సంతోషమంద ♦ నగరంబు పయిం
బరఁగి పతాకాధ్వజనుం, దరమయి యొప్పారు పురవ♦తంసముఁ జూచెన్. ౧

క. మేలైన యగరుధూపము, లోలిన్ వ్యాపింప నగర ♦ ముత్సవ విలస
ద్వీథులం గనవచ్చిన జన, జాలసమాకలితమగుచు ♦ సంతసమిడియెన్. ౧౪ 727

క. జలదాభంబులు పాండుర,ములు నౌ గేహంబు లలర ♦ ముఖ్యాగరుధూ
పలలితవాననలోలయఁగ, విలసిల్లెడు వీథులం బ్ర♦వేశించెఁ దగన్. ౨౪ 728

సీ. మఱియు రాముఁడు రాజ♦మార్గమునం జందనాగరుశాఖల ♦ నరుదుగాఁగ
రాసులుగాఁ బోసి ♦ రమణీయతరసుగంధద్రవ్యముల విచి♦త్రముగ నెఱపి
తగినదుకూలవ♦స్త్రములను బట్టువసనములఁ బ్రోగుగా ♦ సంస్కరించి
వివరముల్ వేయని ♦ విమలమౌక్తికముల నచ్ఛస్ఫటికముల ♦ నందు నందుఁ

తే. గుప్పలుగఁ బోసి రుచులచే ♦ మెప్పుఁగాంచు
భక్ష్యములఁ బెక్కువిధములౌ ♦ పణ్యములను

సొంపుగాఁ గూర్చి యుండుటఁ ♦ జూడఁదగిన
యట్టు లున్నట్టి తావుల ♦ నందుఁ గాంచె. ౫ 729

చ. పెరుగును లాజలక్షతలు ♦ వేడుక నిచ్చు హవిస్సుఁ జందనా
గరుముఖధూపముల్ వివిధ♦కమ్రసువాసన లగ్గలంబుగాఁ
బరఁగెడు పుష్పమాలికలు ♦ బాగుగఁ జూడఁగ నొప్పుచున్న చ
త్వరములు గల్గి నిర్జరప♦థంబువలెన్ గనుపట్టె నద్దియున్. ౬౪ 730

తే. చెలఁగి మిత్రులుసేయు నా♦శిషములెల్ల
వినుచు వారలఁ దగినట్టి ♦ విధుల గౌర
వించుచున్ రాజమార్గంబు ♦ వింతగనుచు
జనకునిం జూడనేగె దా♦శరథి యంత. ౭౪ 731

క. ఈతఁడె నభిషిక్తుఁడవై, తాతలు ముత్తాతలే వి♦ధంబున రాజ్యం
బాతతముగఁ బాలించిరొ, యాతెఱఁగున మమ్ముఁ బ్రోవు♦మాదృతిరామా!.

తే. ఇతని తండ్రియుఁ దత్పూర్వు♦లెల్ల లాల
నముల మనకెంత యమలసౌ♦ఖ్యమును గల్గఁ
జేసిరో రాముఁ డితఁ డభి♦షిక్తుఁడైన
నంత కధికసుఖంబును ♦ గాంతుము గద. ౯౪ 733

[1]సీ. రాజ్యాభిషిక్తుఁడై ♦ రాముఁడు రాజమార్గంబునఁ జనుచుండఁ♦గాంతుమేని
దజ్జన్యసుఖమును ♦ దగఁ బొందుదుమయేని భుక్తి యేటికి? స్వర్గ♦ముఖములైన
పరమార్థములు దద్భ♦వములైన సుఖములు మన కేల? యమితకాం♦తిని జెలంగు
నట్టి శ్రీరాఘవుం ♦ డభిషిక్తుఁడగుట యేభంగిఁ బ్రియంబొ య♦వ్వరున నితర

తే. మెద్దియేనియుఁ బ్రియముకా ♦ దించుకేని
యనుచు నచ్చటఁ జేరిన♦జనులు శుభక
రముగఁ దన్ను నుతించుచుఁ ♦ బ్రమదమలర
నాడుమాటలు విని యుబ్బ ♦ కతఁడు చనియె. ౧౨౪ 734

[2]చ. ధరణికుమారికాధవుఁడు ♦ తమ్మును దాఁటి యదెంత దూరమో
యరిగి ననుం దదాకృతి మ♦హత్త్వమునం బరిసక్తమై మహ
త్తరమగు సంతసంబున ని♦తాంతము దేలెడు స్వీయనేత్రహృ
త్సరసిరుహంబులన్ బురుష♦తల్లజుఁ డెవ్వఁడుగాని పూనియే
మరలుపఁ జాలఁడయ్యె నిఁక ♦ మానిను లెవ్విధిఁ ద్రిప్పనేర్తురో. ౧౩౪ 735

1 ఇందు జనులకు శ్రీరామచంద్రునందుఁగల పరమామోదము చక్కఁగా సూచింపఁబడుట
తెలియునది.

2 నరశ్చక్షుశ్చిత్తమపాక్రష్టుమ్-అనిమూలము. మానిను లెవ్విధిఁ ద్రిప్ప నేర్తురో యనునది
"నార్యః కిముత" అను వ్యాఖ్యననుసరించి చేర్పఁబడినది.

[1]సీ. ఎంతవిలక్షణుఁ ♦ డైన నెవ్వఁడు దర్శించుతతిని సౌం♦దర్యపూర్ణ
పరము, సుధాసదో♦దరముగ ముంచెడునట్టి శ్రీరఘురాము! ♦ నాదరమున
సల్లాపముఖములతో ♦ సత్కారములఁ జేయఁ జాలకపోయినఁ ♦ జతురింద్రి
యములు సృష్టిం బొందు♦నట్టులు చూడఁడో కనుక నే దుర్దైవ♦మనుజునాద
రమునఁ గటాక్షించు ♦ సకలచిత్తుఁడుగాన రఘువీరుఁ డెవ్వని♦రమణఁ జూడఁ
డో యట్టిపాపాత్ము ♦ నుసుకృపారాశియు యపరోక్షపరమాత్మ ♦ యైనరామ
చంద్రుని వీక్షింపఁ ♦ జాలు భాగ్యములేనిమనుజుని లోకులెల్లను గర్హిం
[2]నిందలఁ గురియుంద్రు♦నిజముగ వానియాత్మయు వాని గర్హించుఁ♦దగనటంచు

తే. ధర్మచిత్తుండు రాముండు ♦ జయును జూపు
నాల్గుపక్షంబు లందున్న ♦ సగులమీఁద
వారి నయమున కనుష్ఠ న ♦ భంగి వాస
ననుసరించియు వర్తించు ♦ రతని సభ్యుఁడు. ౧౯ 736

క. క్షితిపతిసూనుం డంతటఁ, జతుష్పథంబులను దేవ♦సదనంబులఁ జై
త్యతతులను సభాస్థలములు, నతిసుమనములఁ జుట్టిపోయి ♦ యట నొకచోటన్.

సీ. మంగళకరములై ♦ శృంగారముల మీఱి జీమూతకూలాన♦శిఖరసన్ని
భములగు సులలిత♦ప్రాసాదశృంగంబు లాకాశతలమెల్ల ♦ నావరించి
సితవిమానములట్లు ♦ వెలుఁగొందుచుండంగ రత్నసంతతులచే ♦ రంజిలుచును
వర్ధమానమునాఁగఁ ♦ బరఁగు శిల్పంబున నిర్మితములగుచు ♦ నెగడు గృహము

తే. లలరుచుండంగ దేవేంద్రు ♦ నాలయంబు
భంగిఁ బృథ్వీతలంబున ♦ బరఁగు తండ్రి
సౌధమును జొచ్చి; సంపదల్ ♦ చాలఁ గ్రాల
ధన్విరక్షిత కక్ష్యత్ర♦యమును దాఁటి. ౨౦ 738

చ. అరదము నంత డిగ్గి యతఁ ♦ డవ్వలికక్ష్యలు రెండు పాదసం
చరణముతోడ నే గడచి ♦ సాధుగతిన్ దగ సన్నికక్ష్యలన్
వరుసఁగ దాఁటి తన్ గలిసి ♦ వచ్చినవారి మరల్చి యంతఁ దా
నరిగ నొకండ యంతిపురి ♦ కాదటఁ దండ్రిని జేరఁబోయినన్. ౨౧ 739

క. తనతో వచ్చిన జనములు, వననిధి రాకానిశాధి♦పతిరాకను గో
రునటుల శ్రీరాముని రాకను గోరుచు నుండి రచట ♦ గాఢిలిప్రేమన్. ౨౨

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

1 ఈసీసపద్యమును వ్యాఖ్యలోని భావముల సంగ్రహించి చేర్చి వ్రాయఁబడినది.
2 ఈసీసపాదమునర్థము మహేశ్వరతీర్థులుగారి వ్యాఖ్య ననుసరించినది.

౧౮ - వ సర్గము.

కైక రామునితోఁ దనయభిప్రాయమును జెప్పుట.

ఉ. వాఁడిన మోముతోడను శు♦భంబగు మంచముమీఁదఁ బ్రేయసిం
గూడి వసించి దీనుఁడయి ♦ కుందెడు తండ్రినిగాంచి భక్తితోఁ
గూడిన చిత్తమొప్ప రఘు♦కుంజరుఁ డెంతొ వినీతుఁడై వగం
దోడుగఁ గొంచు తండ్రిపద♦తోయజముల్ తలసోఁకునట్లుగన్. ౧½ 741

తే. మొదట మ్రొక్కిడి కైకేయి♦పదసరోజ
ములకుఁ దర్వాత వందన♦ములు పొసర్చె
నంత రాజు రామా! యని ♦ యవల బాష్ప
జలకణాకులనయనుఁడై ♦ పలుకలేక. ౨ 742

క. తనయునిఁ జూచుటకేనియు, మన మలరఁగఁ బుత్రుతోడ ♦ మాటాడుటకే
మనుజేశుఁ డశక్తుం డయ్యెను; రాముఁడు దుఃఖమునకు♦ హేతువెఱుఁగమిన్.

సీ. ఇంతకు మున్నెప్పు♦డేఁ గలుగని సాధ్వసావహదుఃఖము ♦ ట్లప్పు డతని
మనమున నేల క♦ల్గెనో యంచు నరపతి క్రొత్తరూపముగాంచి♦యత్తఱిభయ
కంపితగాత్రుఁడై ♦ కాలసర్పముఁ గాలఁ ద్రొక్కినవిధమున ♦ స్రుక్కి రాముఁ
డింద్రియాళికలంగ♦ నెంతయు దుఃఖమ్ము సంతాపమును దన్ గృ♦శత్వమొందఁ

తే. జేయ నిట్టూర్పుఁబుచ్చుచుఁ ♦ జెదరి చిత్త
మెంతొ కలఁతను బుట్టింప ♦ నుంతయేనిఁ
గలఁపరానిది యయ్యును ♦ గలఁగి యార్తి
సంతతులనొప్పు సంద్రంబు♦సరణి నృపుఁడు. ౫½ 744

క. తను రాహువు గ్రసియించిన, వనజాప్తుం డున్నరీతి ♦ భవ్యాత్ముం డ
య్యు నబద్ధములాడిన సన్మునికరణి నచింత్యదుఃఖ♦మును బొందెఁ దగన్. ౬

తే. ఇట్టి దుఃఖము నొందుట ♦ కేమి కార
ణమొ యెఱుంగమి రామున ♦ కమితభయము
కలిగెఁ; దండ్రికి నట్టిశో♦కంబు గలుగ
నేల యంచు విచారించె ♦ జాలి నొంది. ౬½ 746

సీ. పర్వకాలంబునఁ ♦ బాథోధిపోలికఁ గలవిలపాటొంది ♦ కడువిచార [ముఁగాన
మును బొంది యంతరా♦ముఁడు తండ్రి యిష్టంబు ఫలియింపఁ జేయంగఁ ♦ దలఁ
మనమునఁ జింతించె ♦ ననుఁగని యిప్పుడు సంతసమొందఁడు ♦ జనకుఁడేమొ
యతికోపమొందియు♦నపుడు నన్ జూచిన దాఁ బ్రసన్నుండగుఁ♦దనయునన్నుఁ

తే. గాంచి యిప్పు డాయాసంబుఁ ♦ గాంచుచున్న
వాఁడు కారణమేమొకో ♦ పలుకఁ డోఁప
ననుచు యోజించి శోకార్తుఁ ♦ డగుచు దీనుఁ
డగుచు ముఖకాంతి తఱుఁగంగ ♦ నాతఁ డపుడు. ౯½ 747

క. జనయిత్రికిఁ గైకకు వం,దనములు పొనరించి తెలివి♦తప్పి యపకృతిన్
జనకునియెడ నేనేమియు, నొనరింపనుగద యిదేల ♦ యో కోపించెన్. ౧౦౪

క. ఆకారణంబుఁ దెలుపుము, యో కైకా! నీవె తండ్రి ♦ యురుమోదంబుం
గైకొనెడునట్లు చేయుము, గాకరణి నితండు నొగుల ♦ నేమొకొ చెపుమా.

క. నాయెడ వాత్సల్యము నితఁ, డేయెడలం గలిగియుండు ♦ నిట్టియితఁడ యి
ష్టే యంతరాత్మ కలఁగఁగ, నీయనువున మోముకాంతి ♦ యొల్లఁ బలుగఁగన్.

[1]క. దీనుండై పలుకఁడు నా,తో నేమొకొ? తనువు వ్యాధి♦తోఁ గూడెనొకో?
మానస మాధిం గాంచెనొ?, నానాయస కివ్వి లేక ♦ నైజవిభూతిన్. ౧౨౪

క. అలరుచు నుండుంగద మను,జుల కెప్పుడు సుఖముఁ గల్గఁ♦జూచుట యరుదౌఁ;
బలుకుము ప్రియదర్శనుఁడై, చెలఁగెడు భరతుండు కీడు ♦ చెందఁడు గాఁడే.

క. ప్రకటబలుండగు శత్రు,ఘ్నకుమారునకేని మాతృ♦గణమందేమే
మి కలుగదుగదా యశుభం,బొకఁడును నాతండ్రి యిట్టు♦లుండఁగనేమో.

చ. జనకునిమానసంబునకు ♦ సంతసముం గలుగంగఁ జేయకేఁ
బని యతఁడేమిచెప్పినను ♦ బాగుగఁ జేయకయేని నేక్షణం
బును బ్రదుకంగనొల్ల నిఁక ♦ భూపతివర్యుఁడు కోపమొందునే
జనని! మదీయతాపమును ♦ బాలవచింపఁగ నుంతయేనియున్. ౧౫ 754

క. మనుజుఁడు తానీ లోకం,బునఁ బుట్టుట కెవఁడు మూల♦భూతుఁడని యెఱుం
గునొ సాక్షాద్దైవతమని, తనరారెడునట్టిఁడైన ♦ తండ్రికి వశుఁడై. ౧౬ 755

తే. ఎవఁడు వర్తింపనొల్లఁడో ♦ యెఱుఁగఁజాలఁ
గోపమునఁగాని గర్వంబు ♦ గూడఁగాని
నీవు నాతండ్రితోఁ ప♦ద్వ్యానమొల్లఁ
గలఁతనొందఁగఁ బరుషముల్ ♦ పలుకవుగద. ౧౭ 756

క. ఎన్నఁడు లేని వికారం, బెన్నఁగ నూతనము దోఁచె ♦ నృపునందేమో
యున్నది యున్నట్లుగ నా,కన్నియునుం జెప్పవమ్మ ♦ యడిగితిఁ గాసన్. 757

[2]చ. అని యడుగన్ మహాత్ముఁడగు ♦ నారఘువీరునితోడఁ గైక యి
ట్లనియె వచింపరాక హృద♦యప్రియుఁ గ్లేశమునొందఁ జేయు ప
ల్కు నెటులుచెప్పుదాన నను♦కొంకును లజ్జయు నుంతలేకయే

---

1 "శారీరో మానసో వాపి కచ్చి దేనం న బాధతే, సంతాపో వాభితాపో వా దుర్లభం వా సదాసుఖమ్" అనిమూలము. శరీరమునకుఁ గలుగు తాపము వ్యాధి. మనస్సునకుఁ గలుగు తాపము ఆధి. 2 "ఏవముక్తాతు కైకేయీ రాఘవేణ మహాత్మనా, ఉవాచేదం సునిర్లజ్జా ధృష్ట మాత్మహితం వచః" అని మూలము. 'సునిర్లజ్జా ధృష్ట మాత్మహిత' మనుపదములకు మహేశ్వరతీర్థులు వ్రాసిన యర్థము ననుసరించి యీపద్యము వ్రాయఁబడినది.

వనమున కేగుమీ వను న♦భవ్యపుఁబల్కును జెప్పనెట్టులో
నను గృపయింతలేక తన♦యాశయరీతిని బల్కె నివ్విధిన్. ౧౯ 758

క. మనుజేంద్రునకుం గోపం, బనునదియే లేదు వ్యసన♦ మలవడదు; మఱే
మనఁగలదు మనోభీష్టము, విని నీవేమందువో యను♦భీతి గలుగుటన్. ౨౦

ఆ. నీకుఁ జెప్పవెఱచి♦ యీకరణిం గుందు,చున్నవాఁడు ప్రీతిఁ♦ గన్న నీకు
నప్రియంబుఁ బలుక♦ నాడమి నాలుక, యూరకున్నవాఁడు♦ భూరమణుఁడు.

క. జనకుండేమి ప్రతిజ్ఞను, బొనరించెనో దానిఁ జేయఁ♦బోలును నీకున్
దనయా! తప్పక పితృహిత,మును జేయఁగవలయుఁ గాదె♦ మోదము మీఱన్.

చ. మును నను గౌరవించి వర♦ముందగనిచ్చి తదీయమాఫలం
బును గనుకాలమందిపుడు♦ భూపతి పామరురీతిఁ దాపముం
దనుఁ గుదియింప దుఃఖము ని♦తాంతమునొందెడు; నిచ్చితిన్ వరం
బు నని ప్రతిజ్ఞ చేసి జల♦ముల్ చనినం దరువాత సేతుబం
ధనమును గట్టఁగోరుగతిఁ♦ దా వెతఁగుందెడు స్వప్రతిజ్ఞకున్. ౨౩ 762

సీ. ధర్మమూలమ్ము స♦త్యము పెద్దలందఱు నిది యెఱింగియె పల్కి♦ రీవిధమునఁ
గావున రాఘవా♦భూవిభుం డిపుడు నీకొఱకు నామీఁదనె♦ కోపమొంది
సత్యము విడువక♦ నిత్య మద్దానియం దాసక్తుఁడై యుండు♦నట్లు సేయు
మితఁడు చెప్పెడు పల్కు♦ లిప్పుడు నీకు శుభంబుగానీ యశు♦భంబుఁగాని

తే. నీవు చేయుదువేని నే♦ నీకు దాని
విస్తరంబుగ వచియింతు♦ విభునిపలుకు
లరయ నీయందు వ్యర్థంబు♦లయి చెడకయె
యలరు నే నట్లు చేయుదు♦ నందువేని. ౨౪ 763

క. ఇతనికి బదులుగ నే వి,స్తృతముగ వచియించుదాన♦ నిప్పుడు నీతో
నితఁ డమ్మాటను జెప్పఁ డ,హితమౌ నీకద్ది యనుచు♦ నెఱుఁగుటకతనన్. ౨౫

చ. అనవిని నేను దండ్రిదగు♦ నాజ్ఞను జేయుదునో యొనర్పనో
యను ననుమానముం గలుగు♦నట్టిది యయ్యెఁగదా ప్రవృత్తి నా
దని వ్యసనంబు నొంది నృపు♦ నంతికమందె దయావిహీనఁ గై
కను గని యిస్సిరో! యనుచుఁ♦ గానరుఁడై వచియించె నీవిధిన్. ౨౬ 765

క. జననీ! నన్నిటు పల్కం, జనదు సుమీ, రాజునాజ్ఞ♦ జ్వలనునియందే
మనమునఁ గొంకకపడుదున్, దినువాఁడన్ విషమదెంత♦తీవ్రంబైనన్. ౨౭

క. గురుతరజలనిధి దుముకుదు, గురుఁడీతఁడు తండ్రి మేలు♦ కోరునృపుఁడు నాఁ
దరుణీ యీతఁడు చెప్పిన, కరణిం జేయుదు నదెట్టి♦కార్యంబైనన్. ౨౮ 767

క. ధరణీశుకోర్కి యేదో, పరికించి వచింపు, చేయు♦వాఁడఁ బ్రతినయున్
వరుస నొనర్తింతు రాముఁడు, స్థిరమతి తా నన్నమాట♦ ద్రిప్పఁడు సుమ్మీ. ౩౦

చ. అనిన ననార్య కేకయనృ♦పాత్మజ నిష్ఠురోక్తు సత్యవా
దిని రఘురాముఁ గాంచి యతి♦తీక్ష్ణముగా వచియించెఁ బుత్త్రకా
విను, మును దేవదైత్యులకు ♦ విగ్రహమైనపు డందులోన మీ
జనకుని దేహమంతయును ♦ సాయకబాధితమయ్యె నెంతయున్. ౩౧॥ 769

*చ. శరములు దీసివైచి గురు♦సాధ్వసమెల్లను బాపి కాచితిన్
వరములు రెండొసంగె నర♦పాలుఁ డదానికిఁ గాఁగ నేను న
వ్వరములు నిన్ను గోరితిని ♦ బట్టము గట్టఁగ నొప్పు నీసహో
దరుఁ డగు నాకుమారునకుఁ ♦ దప్పక కానకు నీవు పోఁదగున్. ౩౨॥ 770

తే. దండకారణ్యమునకు కిప్డె ♦ తరలి నీవు, చనవలయు నంచు నడిగితి ♦ జనపతి; నిట
జనకుని న్నిన్ను సత్యంబు ♦ జరపువారిఁ,గా నొనర్పఁగఁ దలఁచితి♦ నేని రామ!.

ఉ. నేను వచించు వాక్యమును ♦ నీవు వినందగుఁ దండ్రి యానతిం
బూని యొనర్పు మాతఁడును ♦ బూర్వము చెప్పినమాటఁ దీర్పఁగన్
గానలలోన నీవు పదు♦నాలుగువర్షము లుండఁగాఁ దగున్
జానుగ నీకుఁ గూర్చిన ప్ర♦శస్తపదార్థముల న్మదాత్మజున్. ౩౪॥ 772

తే. యౌవరాజ్యంబునన్ నిల్పు ♦ నోను నీవు
సరగునన్ దండకాటవి ♦ జడలుదాల్చి
యజినములఁ గట్టి వసియింప ♦ నోను రామ
[1]యిప్పుడు కాంబోవు నుత్సవ♦మెలమిమాని. ౩౬॥ 773

సీ. పదునాలుగేడులు ♦ వనవాసమును నీవు జరపు మయోధ్యలో ♦ భరతుఁ డుండి
బహువిధరత్నసం♦భరితమై హయరథగజసంయుతంబయి ♦ క్రాలుచున్న
యీరాజ్యమెల్ల న♦హీనమై భువనుఁ బాలించుఁగాక; యీ♦శ్వరయుగంబు
నిచ్చియున్నందున ♦ నిప్పుడు కారుణ్యంబు ననుమంప, గాఢసం♦తాపమొలయ
తే. మొగము వెలవెలఁబోవంగ ♦ మోహ మొంది
నిన్నుఁ గనలేక నీతండ్రి ♦ యున్నవాఁడు
[2]రఘుకులాంభోధిచంద్ర, యా♦రాజువచన
మనుసరించి యొనర్పుమా ♦ యాదరమున. ౩౭॥ 774

---

* ఈయుద్ధకథ యిట సంగ్రహముగాఁ గైకచేఁ జెప్పఁబడినది. దశరథు డడిగినప్పుడు చెప్పు టచే యామె కప్పటివిషయముగాని జరిగినయుద్ధమును సాకల్యముగాఁ జెప్పుట కాదని బుద్ధిమంతు లూహింతురుగాక.

1 ఎలమిమాని - అనఁగా సంతోషమున మానుకొమ్ము. ఇట్లు చేయవలసివచ్చెఁగదా యని వగచుచుఁ జేయకుమని హెచ్చరించుచున్నది, కైకయని యిట సూచింపఁబడినది. 2 రఘుకులాంభోధి చంద్ర యని కైక రాముని సంబోధించుట పూర్వుల సత్యవాక్యపాలనత్వము స్మృతికి వచ్చునట్లు చేయుటకని గ్రహింపవలయు.

క. గురుతరసత్యవ్రతమును, బరిపాలన మొప్పఁ జేసి ♦ పార్థివుసత్యే
తరదోషరహితు నొనరిచి, తరింపఁగాఁ జేయవయ్య ♦ తగినది కానన్. ౪౦

*చ. అని జనయిత్రి క్రూరముగ ♦ నవ్విధిఁ బల్కినశోకచిహ్నముల్
గనఁబడవయ్యె రాముని ము♦ఖంబున లోపలనైన దుఃఖమున్
గనినటు గానరాక రఘు♦కాంతుని మోము వెలింగెఁ బార్థివుం
డును మహనీయుఁడయ్యును ద♦నూజునిఁ బాయుట యెట్టులన్న యా
ఘనతరదుఃఖతప్తుఁడయి ♦ కంది వ్యథంగనె నంత రాముఁడున్. ౪౧ 776

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

—కైకతో రాముఁ డడవికిం బోయెదనని చెప్పుట.—

చ. అరినిచయాంతకుండగుట ♦ నప్రియమై తగి లోకదృష్టిచే
మరణసమానమైన యల♦మాటను గైక వచింప దుఃఖసా
గరమున మున్గ కిట్లనియె ♦ గారవ మొప్పఁ ద్వదుక్తిరీతిఁగా
భరతుఁడు యావరాజ్యమున ♦ బద్ధుఁడుగాఁ దనరారుఁ గావుతన్. ౧౫ 777

క. జననాథునిదౌ ప్రతినను, మనసార ఫలింపఁజేయ ♦ మానిని! కృష్ణా
జినమును జడలను దాలిచి, వనవాసముఁ జేయఁబోవు♦వాఁడను నేనున్. ౨

చ. అరిజనమర్దనుండయిన ♦ యట్టి మగండుగదా! మహీశుఁ డి
త్తరుణమునందు మున్నువలెఁ ♦ దానను నేలొకో గారవింప కి
క్కరణిఁ దపించు నాప్రకృతిఁ ♦ గానఁడొకో యిటులుండ నేలొకో
యరుదుగ నున్నదిద్ది తెలి♦యంగను గోరెద నంబ! చెప్పుమా. ౩ 779

సీ. దైన్యంబు నీవు పొం♦దఁగవలదోయంబ నీదు మ్రోల వచింతు ♦ నేను నార
చీరలు జడలును ♦ జెలువొందఁగాఁ దాల్చి యడవికిఁ బోయెద ♦ నధికముదము
నొంది నీవుండుమా♦యుర్వీశ్వరుఁడు నాకు నిష్టంబుఁగోరెడి♦హితుఁడు గురుఁడు
తండ్రి [1]కృతజ్ఞుండు♦తానగుఁ గద యిట్టి యితఁడు నియోగింప ♦ నెట్టిదైనఁ

తే. దండ్రికది ప్రియమైనచో ♦ దానిఁ జేయ
కుందునే శంకలన్ మాని; ♦ సందియంబు
మాని నాతోడ నేలొకో ♦ మానవపతి
భరతు నభిషేకవిషయంబు ♦ పలుక లేదు. ౪౫ 780

క. నానైజ మెఱిఁగి యుండియుఁ, దానై వచియింపఁడనెడి ♦ దారుణదుఃఖం

---

* ఈపద్యము మహేశ్వరతీర్థకృత వ్యాఖ్య ననుసరించి వ్రాయఁబడినదని తెలియందగు.

1 కృతజ్ఞుఁడు=స్వకృతవరదానాభిజ్ఞుఁడు.

బో నాజననీ! వ్రేఁచెదు; మానసమును గాల్చునట్టి ♦ మాడ్కి నిజముగన్.

¹క. నీ సత్ప్రియుమా మాటను, భూకాంతుం డెట్లు పల్కుఁ ♦ బూనును నీతో
నాకుం జెప్పినయట్లని, రాజ్ఞీకా! యందువేమొ ♦ యొక్కటి వినుమా.

తే. ఒకరి ప్రేరణమే లేక ♦ యకలుష మతి
గ్గొన నాసోదరునకు రా♦జ్యంబు ధనముఁ
బ్రియములౌ ప్రాణముల్నైన ♦ నేఁ దొఱంగఁ
గాంచియుండినఁ జాపథం♦బంబునందె. ౭ 783

క. జానకి నాసంగియుండును, మానిని యిట్టిదగు నేను ♦ మాతండ్రి యుటం
దాన్నీ యాజ్ఞాపించున, యే నీకది హితము గూర్పు ♦ నేనిట్టులైనన్. ౭౪ 784

క. ఒనరుచు నీసమ్మతముగఁ, బని దేనిని నైన సనుచుఁ ♦ బల్కిన నాప
ల్కున సార్థకముగఁ జేయుట,యును గల్గినఁ జేయఁ బూన♦కుందు నెచ్చెమా.

తే. ఇంక సంకోచమును బొంద ♦ కీవుఁ బెంపు
సూభిషింపుము ధరఁ జూచు♦చుండి శోక
భారమున నశ్రుబిందువుల్ ♦ నగుచు విడుచు
నున్న వాఁడిది యెటు ప్ర♦యోజనంబో. ౯ 786

సీ. వేగముగాఁ బోవు ♦ వింతహయంబులు నెక్కి దూతలు మను♦జేశు నాజ్ఞ
నిప్పు మాతులు♦నింటనుండిన భరతుని దోడుకొని రాఁగఁ ♦ జనగవలయు
వనమున కీవు పో♦వ్వుని తండ్రి చెప్పలేదను విచారము మాని ♦ యంబ! యిదిగో
పదునాలుగేడులు ♦ వననాసమును జేయ సంపకాటవికిపు ♦ తరలువాఁడ

తే. నవిన రామువాక్యంబులు ♦ విని ముఖంబుఁ
బొంగి యాతనిసయనంబు♦నందు శ్రేష్ఠ
గలిగి త్వరపెట్టుచున్ రఘు♦కులవరుఁ గని
యట్లు కానిమ్ము పాలింపు ♦ మన్నమాట. ౧౨ 787

ఉ. దూతలు శీఘ్రగాములయి ♦ తోరఘుశక్తిఁ జెలంగు ఘోటక
వ్రాతము నెక్కి మాతులుని ♦ వస్త్యముసన్ నివసించు నాతనిన్
జాతునిఁ దోడితెచ్చుటకుఁ ♦ జయ్యనఁ బోదురటంచుఁ బల్కి తాఁ
జేతమునం దలంచె నిఁక ♦ శీఘ్రము రాముఁడు పోవకుండినన్. ౧౩ 788

క. తనయున్నుఁ దండ్రికిం బట్, ఘనముగఁ గనుఁగొనును భక్తి♦గలవాఁడు సగుణ్
గనుకన్ వాఁ డగుపెంచిన, ననికిం బోకుండ రాముఁ ♦ బ్రార్థించు నగన్.

---

1 ఈ పద్యము వ్యాఖ్యలోని యభిప్రాయ మనుసరించి వ్రాయఁబడినదని యెఱుంగవలయును.
* అహం హి సీతాంరాజ్యం చ—అని మూలము. హరిఃసార్వ్యంగమం దనునది వ్యాఖ్యాయం దున్నది. అట్లు కానిచో అన్నభార్య తల్లివంటిది గాన నమ్మాట రామునిచే గవిబ్రహ్మ చెప్పింపఁడు.

క. చేసినయత్నంబంతయు, నీసమయమునందు భంగ♦మేయగు ననుచున్
ఆసుదతి యెంచి రాముని,తో సరగునఁ బల్కె నిట్లు ♦ తొందరపడుచున్.

క. వనమునకుం బోవఁగ నీ,వును సంభ్రమమొందుచున్న♦పోలిక గనన
య్యెను గాన జాగుసేయుట;యును నాకునయుక్తమనుచు♦నొయ్యనఁదోఁచెన్.

ఆ. కాన నడవికీవు ♦ కడువేగమునఁ బోవ,వలయుఁ బురుషవర్య ♦ పార్థివుండు
తనదువచన మీవు ♦ తథ్యంబు చేయుదో, చేయవో యనెడు♦సిగ్గుచేత.

చ. పలుకక యున్నవాఁడు రఘు♦వర్య మఱొక్కటి యేమిలేదు నీ
వెలమిఁ దృజించి చింతఁగొన ♦ నేల? విచారము మాని యిప్డు కా
నలకును బోవుటన్ మనుజ♦నాథుని లజ్జను దీనభావముం
దలఁగఁగఁ ద్రోయు; మీనగర♦తల్లజమున్ విడనాడి కాననున్. ౧౫ 793

క. నీవరుగునంతదనుకన్, భూవల్లభుఁ డితఁడు స్నాన♦భోజనముల ని
చ్ఛావిధిని గొనఁడు సుమ్మని, యేవెఱపును లేక కైక ♦ యీవిధిఁ బలుకన్.

క. విని వృద్ధరాజు కట్టా!, యని నిట్టూర్పులను బుచ్చి ♦ యతిశోకమునన్
మునిఁగి కనకపర్యంకం, బునఁ బడియెను బైకొనియెడు ♦ మూర్ఛావశతన్.

చ. జనకుని లేవనెత్తి రఘు♦సత్తముఁ డప్డు సపత్ని తన్నవే
వనమున కేఁగఁగావలయు ♦ వారకయంచని తొందరింప నొ
య్యనఁ గశచేతఁ గొట్టఁబడి♦నట్టి హయంబువలెన్ జవంబునన్
వని కరుగంగ నెంచె; నిటు ♦ పాపమనీషయుఁ గ్రూరభావయై. ౧౮ 796

ఆ. అడవికేగు మనుచు ♦ నాడిన కఠినంబు, లప్రియములునైన ♦ యప్పలుకుల
వినియు రాముఁ డంత ♦ విగతవ్యథుండయి, కైకతోడఁ బలికెఁ♦గమ్రభణితి.

*సీ. భరతుఁ డయోధ్యకు ♦ నరుదెంచినట్లైనఁ దనకురాజ్యంబిచ్చు♦ననుచు రాముఁ
డెంచె నటంచు నూ♦హించెఁ గైకయుఁగాననామెసందేహంబు♦నణఁపఁదలఁచి
తల్లిరో; విను నాకు ♦ ద్రవ్యాశయే లేదు జనులను నావశం♦బుననె యునుపఁ
గాని లోకంబున ♦ నే నుండఁగాఁగాని యభిమత మొక్కింత♦యైన లేదు

తే. నేను ఋషిసమానుండను♦గాన ధర్మ
మునె సతంబవలంబించి ♦ జనహితంబు
నెంచి యున్నాఁడ నాతండ్రి ♦ కెద్దిహితమొ
కార్య మదియెట్టిదైన నేఁ ♦ గడుముదమున. ౨౦ 798

చ. ఒనరుప నెంచువాఁడ నది ♦ యొక్కపుడెంచఁగఁ బ్రాణపంచకం
బును విడనాడి చేయఁగను ♦ బోలునదైనను జేసి తీఱెదన్

* నాహ మర్థపరో దేవి లోకమావస్తు ముత్సహే, విద్ధి మా మృషిభి స్తుల్యం కేవలం ధర్మ మాస్థితం॥ అనిమూలము. నేను ఋషిసమానుఁడనను మొదలగు మాటలను రాముఁడు చెప్పుట యాత్మస్తుతిగాదు. కైకపుఁ డా నడవికిం బోవుటయందు నమ్మకము పుట్టించుటకై యని తెలియవలయు.

బనియది చేయఁగాఁబడిరొ ♦ వారికి యంచుఁ దలంపుసేసెలన్
జనకుఁడు సంతసంబుఁ గనఁ♦జాలెడునట్టు లొనర్చి భక్తిచేన్. ౨౧ 799

తే. అనఘ చెప్పినయనిని జే♦యంగఁగలిగి
యుంట నీకార్యములు రెంటి♦కంటె నధిక
మైన ధర్మాచరణము లే♦దంట సుంత
యైన నొక్కట చెప్పెద ♦ నాలకింపు. ౨౨ 800

చ. తనయుఁడు కాన కెంచిపుడు ♦ తండ్రి వచింపక యున్న నీవు యీ
వని వసి నీవు పల్కెనను ♦ ... యిప్పుడె సిద్ధసంబుగాఁ
బదిగు నరణ్యవాసములను ♦ వాసముచేయఁగఁ బోవువాఁడ నం
దు రమణ నుండువాఁడను జ♦తుర్దశవర్షములాజ్ఞతీరునన్. ౨౩ 801

*సీ. కైకేయి వినుము యు♦క్కి...నక్కఁడఁగా నన్ను నియమింపఁ♦గలుగుశక్తి
గలదాన వట్టి నీ♦పలుకును మీఱకి చేయుట కేను సం♦సిద్ధయత్నుఁ
డనయి యుండంగ నీ ♦ తనయుని కభిషేకమును జేయఁగా వల♦యునని నీవు
భూపతితోఁ జెప్పఁ♦బోలునే యిటు సేసితివి గాన నాయందు ♦ స్థిరసుగుణము

తే. గలపటం చినుమంతయుఁ ♦ గల్గనట్టి;
వింక నాతల్లి సనుమతి ♦ నేను బొంది
సీత నొగి నూఱడించి వ♦చ్చెదను గాన
నంతపటి సనుమతి యున్న ♦ యన్ని యెడలు. ౨౪ 802

[1]చ. వనమునకే దండకావ్హయము ♦ వాసము సేయఁగ సర్వదానిందు నో
క్కనిముసమైన నిల్వ కిటఁ ♦ గ్రన్ననఁ బోయెద నింక మీఁద నీ
తనయుఁడు రాజ్యభారమును ♦ దాల్చును, దండ్రికి సేవ సేయున
ట్లనువుగఁ జూడఁగావలయు♦నట్టు లొనర్పుము నేర్పుమీఱఁగన్. ౨౫ 803

క. జనకునకు సేవసేయుట, యనునగ్గిసనాతనంబు ♦ నగు ధర్మనుటం
చనిసన్ రామునివచనం, బును విని దశరథుఁడు దుఃఖ♦మున మున్గి కడున్.

క. కన్నీరు నిలుపఁజాలక, మున్నీరుగ నడ్డిపాటి ♦ బోరున నేడ్చెన్
గ్రన్నన రాముం డపుడా, పన్నుండయి పడినయట్టి ♦ పార్థివపతికిన్. ౨౬ 805

ఆ. వందనమ్ము చేసి ♦ పాపాత్మురాలగు, కైకకెల్ల యొఱఁగి ♦ కాననేగు
నట్టి పుణ్యను... ♦ నముమునంబునఁ దేజ, మెసఁగుచుండ రాముఁ♦డిట్లు వెడలి.

క. జనకునకుం గైకేయికి, ఘనభక్తిఁ బ్రదక్షిణంబు ♦ గావించుచుఁ గై
కనివాసము వెడలి వెసం, గనియె న్నిజహితుల వేడ్కఁ ♦ గ్రాలెడివారిన్.

* వనవాసము ...మూలము. వ్యాఖ్యలయందలి సారము ఇం దిమిడియున్నది. 1 దండుఁడు ఇక్ష్వాకుపుత్రుఁడు. శుక్రశాపమున నతనిదేశము నశించి యరణ్యమై దండకారణ్యమని పిలువఁబడెను. ఈకథ యుత్తరకాండమునఁ జక్కఁగాఁ జెప్పఁబడినది.

సీ. సౌమిత్రి, తల్లికి ♦ సంతసంబును గూర్చు గుణశాలి రాముని ♦ గూడియున్న
వాఁడొట జరగిన ♦ వార్తల నెఱుఁగుట కతన బాష్పోదక ♦ కలితనయనుఁ
డయి చాలఁ గోపించి ♦ యన్నను వెన్నాడి యరిగెను; దేవాల ♦ యాదులకుఁ బ్ర
దక్షిణముగఁ బోవ ♦ దగునన్న శాస్త్రంబు ననుసరించుచు రాముఁ ♦ డచటనున్న

తే. యట్టి యభిషేకవస్తువు ♦ లరసి వాని
నెల్లను బ్రదక్షిణము సేసి ♦ యుల్లమందు
నిచ్ఛలేమిని వానిపై ♦ దృష్టిపఱుప
కనుజుఁ డభిషిక్తుఁ డౌఁగాక ♦ యని తలఁచుచు. ౩౦ 808

క. సురసాన్నిధ్యము గల్గుట, మరియాద న్నిలుపు వేడ్క ♦ మదిఁ గలుగుట నా
తరణికులతిలకుఁ డవ్వలి, కరిగెను మెలమెల్ల నామ ♦ హోత్సుం డంతన్. ౩౧ 809

సీ. జగమున కెల్లను ♦ సంతోషముం గూర్చు నతని మోము వికాస ♦ మసదృశంబు
నగుటను దఱుగని ♦ దగుటను రాతిరి యావరింపఁగఁ ద్రియా ♦ మాదినాథు
కాంతి తగ్గనియట్లు ♦ లెంతయు రాజ్యనాశము గల్గినను వికా ♦ సము నశింప
కలరారె; రాజ్యము ♦ నప్పుడె విడనాడి వని కేగఁ దలఁచు రా ♦ మునకు లోక

తే. మండలిని మించి మానావ ♦ మానములను
లెక్కసేయని యోగియ ♦ ట్లొక్క రీతి
నంతరంగంబు తనరె నే ♦ మైన వికృతి
నొందినటు గానరాకయె ♦ యుండె నపుడు. ౩౩ 810

చ. అరదము మాని పౌరతతి ♦ నాత్మజనంబుల వీడుచున్ శుభ
స్కరమగు ఛత్రమున్ వదలి ♦ చామరయుగ్మ మలంకృతంబుగాఁ
బరఁగెడుదానినిన్ విడిచి ♦ స్వాంతమునన్ వెతలేకపోయినన్
బరులకుఁ గల్గు దుఃఖమును ♦ భావమునందె యడంచి యంతటన్. ౩౪ 811

చ. తనవగు నింద్రియంబుల యు ♦ దారగతిన్ దగ నిగ్రహించి తా
జననికి నప్రియంబయిన ♦ చర్య సపత్నియనుజ్ఞఁ దెల్పఁగాఁ
జనియెను దల్లి యింటికి వి ♦ శాలమనస్థిరతం జెలంగు రా
ట్తనయుఁడు నిర్వికారముగఁ; ♦ దత్ప్రకృతుల్ శుభచిహ్నయుక్తులై. ౩౫

ఆ. సత్యసంధుఁడగుచు ♦ సరసలక్ష్మియుక్తుఁ,డగుచు వెలయు రాము ♦ నాస్యమందు
నెద కలంతఁ దెల్పు ♦ నెట్టివికారంబు, గానరైరి సుంత ♦ యైనఁ గాని. ౩౬ 813

సీ. అమ్మహాభుజుఁ డాత్మ ♦ హర్షంబు నైజంబు శారదరాత్రుల ♦ సముదితాత్మ
కాంతులఁ దగు నిశా ♦ కాంతుఁ డాత్మప్రభ విడువకుండినరీతి ♦ విడువఁడయ్యె
ధీరాత్ముఁడును భూరి ♦ దివ్యకీర్తియునగు నతఁ డంత మధురవా ♦ క్యముల జనుల
నలరించుచుం దల్లి ♦ యంతికమున కేగుచుండ సద్గుణగణ ♦ మండితుండు

తే. విపులవిక్రముఁడునయి ♦ వెలసియున్న
యా సుమిత్రాత్మజుఁడు రాము♦నన్ను దుఃఖ
కలితుఁడై యుంట గన్గొనఁ ♦ గలిగినట్టి
వెతలఁ గుందుచు వానిని ♦ వెలిపఱుపక. ౩౯ 814

కం. తనయగ్రజునిం గూడియె, చనియెను శ్రీరాముఁడంతఁ ♦ జననీగృహముం
గని చొచ్చి యందు నున్నవ,మును గాంచెడు కౌతుకమునఁ♦బొంగెడుజనులౕ.

చ. కనుఁగొని రాఁగ సిద్ధమయి ♦ కన్పడు రాజ్యవినాశనావహం
బగుపదినంచి తా నప్పుడు ♦ దాన వెతం గనినౕ సుహృజ్జనుల్
గనుదురు దుఃఖమంచు మది ♦ గాఢముగాఁగ సహించి దానినె
న్ననమున నేవిధంబు నణు♦మాత్రము తోఁపఁగనీక యేఁగెౕ. ౪౦ 816

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౨౦ - వ సర్గము.

—కౌసల్యతో వనమునకుఁ బోవుచున్నటుల రాముఁడు చెప్పుట.—

చ. పురుషవరేణ్యుఁడైన రఘు♦పుంగవుఁ డంజలిచేసి కైకను౯
ధరణిపతిం బ్రదక్షిణముఁ ♦ దాఁ బయనంబును సేయ నవ్వు భూ
వరుతనయుల్ మహాక్షితిగని ♦ పార్థివుచెంగట నేర్వ నొక్కటి
కరరవ ముప్పతిల్లె నట ♦ స్త్రీపతిభార్యలు పల్కిరివ్విధ౯. ౧ 817

చ జనకుఁడు చెప్పకున్న రఘు♦నన్దనుఁ డంతిపురంబునందు నే
నునులను జేసి తా నె దయ ♦ వర్ధిలఁగా మన కెల్ల దిక్కుగాఁ
గనఁబడుచుండెఁ గాదె యట ♦ కన్నగునాయకుఁడు కాపురంబుఁ దా
వనమునఁ జేయఁబోయెఁ బిత్రు♦వాక్యమటంచని కైక పల్కఁగ౯. ౨ 818

కం. జననం బాదిగ నిప్పిధి, జననికి శుశ్రూష సేయు ♦ నట్టి గుణి మా
కును జేయు సేవలెల్ల, యనుమానము లేక; యాతఁడు ♦ నడవికి నేఁగె౯. ౩ 819

చ. పరుషములెవ్వరేఁ దనను ♦ బల్కినఁ గోపము నొందఁ డింతయే
ని రుషను జేయుకృత్యముల ♦ నేర్పునఁ జేయఁగ మాను గ్రుద్ధుల౯
నరగున మంచిమాటలఁ బ్ర♦సన్నులఁ జేయు మహాత్ముఁ డట్టి భూ
వరసుతుఁ డేగుఁ గానలకు ♦ వారని దుఃఖముగాదె యక్కటా!. ౪ 820

తే. సకలభూతంబులకును ర♦క్షకుఁడు గాఁగ
నలరు రాముని గోసల ♦ కంపి జీవ
తతిని బొలియించుచున్నాఁడు ♦ ధరణివిభుఁడు
తాన నీతనిబుద్ధియుఁ ♦ గడు నశించె. ౫ 821

క. అని రాజపత్ను లార్తే,శుని దూఱుచు దూడలెందొ ♦ చొచ్చిన వానిం
గనకున్న ధేనువులవలెఁ, బెనువగ నేడ్చిరిటు లేడ్వఁ ♦ బృథ్వీశుండున్. ౬

తే. పుత్రదుఃఖమ్మునం జాలఁ ♦ బొక్కుచున్న
వాఁడు గావున నార్తని♦స్వనము వినిన
యంతనే దుఃఖభారంబు ♦ నాపలేక
మూర్ఛ మునుఁగుచు నాసనం♦బున నె పడియె. ౭ 823

సీ. అంతఃపురంబునం ♦ దార్తనిస్వనమిట్లు భీకరంబుగఁ బుట్ట ♦ వినుచు రాముఁ
డధికతాపము నంది ♦ హస్తిచందంబున నిట్టూర్పు విడుచుచు ♦ నిఖిలములగు
నింద్రియంబుల నిగ్ర♦హించి తమ్ముని గూడి జనని యంతఃపుర♦మునకుఁ జనియె
నందు మిక్కిలి పూజ్యుఁ♦డయి తండ్రిమన్ననఁ బడసిన ద్వారస్థ♦పాలకునిని

తే. వృద్ధపురుషునిఁ గాంచె న♦వ్వీరుఁ డచటఁ
గూరుచుండి భటావళిఁ ♦ గూడియుండె
నితరభటులందు నిలిచి స్వ♦కృత్యరతిని
బొందియుండఁగఁ గాంచె న♦ప్పురుషవరుఁడు. ౮ 824

క. వారందఱు వచ్చెడు నా, శ్రీరాముని విజయమహిత ♦ శీలుంగని పెం
పారఁగ దిగ్గున లేచి, మ,హీరమణా! "జయజయ" యని ♦ యెలమిఁబలుకుచున్.

క. దీవించిరి తొలి కక్ష్యను, భూవిభుతనయుండు దాఁటి ♦ పోయి యవల భూ
దేవుల వృద్ధుల శ్రుతివి,త్పావనమతులన్ నృపేంద్ర♦బహుసత్కృతులన్. ౧౧

క. కనుఁగొని వారికి వందన, మొనరిచి ద్వైతీయకక్ష్య ♦ నొగి దాఁటి ముదం
బున మూఁడవ కక్ష్యాంతర,మున ద్వారముఁ గాచు వృద్ధ♦ముగ్ధవనితలన్. ౧౨

క. పరికించె నంత నచ్చటి, తరుణులు దీవనల దశర♦థప్రియతనయున్
గరుణాత్మకు నలరించుచు, సరగున లోపలికి వేగ ♦ చని ప్రియవార్తన్. ౧౩

క. కౌసల్యకుఁ జెప్పిరి దమి, నాసాధ్వియు నిదురమాని ♦ యారేయి మనం
బాసగొనియుండ మేల్కొని, యాసప్తాశ్వుంబు పొడువ ♦ నాత్మనియతియై.

క. తనయునకు హితముఁ గోరుచు, వనజాక్షునిఁ గొల్చెఁ దమిఁ బ్ర♦భాతమునందున్
వనితామణి నిరతవ్రత, యనుతాపము మీఱఁ దనయుఁ ♦ డరుదెంచు తఱిన్.

క. తమి మీఱ క్షౌమవస్త్రం, బమరఁగ ధరియించి మంగ♦ళాలంకృతి చి
హ్నములం గైకొని విధిహో,మమునుం జేయించుచుండె ♦ ద్విజాదివిజులచేన్.

తే. రాముఁ డప్పుడు క్షేమక♦రముగు తల్లి, యంతిపురమును జొచ్చి వి♦ప్రాళిచేత
హోమకృత్యముఁ జేయించు♦చున్నతల్లి, దేవకార్యార్థవస్తుత♦తినిని గనియె.

సీ. దధ్యక్షతలును మో♦దకములు ఘృతహవిస్సులును బేలాలును♦దెలి సుమాఘ
హారముల్ కృసరపా♦యసములు సమిధలు జలపూర్ణకుంభముల్ ♦వెలయుచుండ

నాదరంబున రాముఁ ♦ డవ్వానిఁ గాంచె నంతటఁ దెల్లపట్టున ♦ సూత్రమును గట్టి
వ్రతనియమంబుల ♦ వపువెల్లఁ గృశియింప జలముల దేవత ♦ లెలమిఁ బొదలఁ

తే. దర్పణంబును సేయుచు ♦ దైవతంబు
వలె వెలింగెడు తల్లిని ♦ సన్న్యనియతఁ
గనియె శ్రీరాముఁ; డామెయుఁ ♦ గనులు మూసి
ధ్యానయోగమునందుండెఁ ♦ గానఁ దనయు. ౧౯ 833

క. చిరకాలమునకుఁ గని యతఁ, డరయఁగఁ దను మోహసాంద్ర ♦ సల్లాపనగుచుఁగా
ధర నవతరించెఁ గావునఁ, బరికించి కుమారు రాకఁ ♦ బ్రహసితముఖుఁడై. ౨౦

క. ఉల్లము రంజిలఁగాఁ దన, పిల్ల నెదుర్కొనెడు [1]బడబ ♦ విధ మొప్పఁగ సం
ఫుల్లనయనాబ్జ యగుచున్, మెల్ల నెదుర్కొనియె; సుతుఁడు ♦ మేదురభక్తిన్.

తే. ఎదురువచ్చెడు తల్లికి ♦ నెఱఁగి నిలిచి
నామె కరములు సాఁచి శ్రీ ♦ రాముఁ గౌఁగి
లించి శిరమును మూర్కొని ♦ లీల నారి
పుత్రవాత్సల్య మొప్పారఁ ♦ బొలఁతి యంత. ౨౧ 836

క. అగుల కజయ్యునిఁ దనయునిఁ, దరణికులాంభోధిచంద్రుఁ ♦ డాఁ గని హితమై
పరమప్రియమ్మును తగఁ బల్కె. రమణి రాఘవునిఁ జేరి ♦ లీలానుగతిన్. ౨౨ 837

సీ. ప్రియకుమారా! నీవు ♦ వృద్ధులు ధార్మికులును మహాత్ములునయి ♦ తనరునట్టి
రాజన్యులెల్ల దీ♦ర్ఘంబగు నాయువు శాశ్వతకీర్తిని ♦ సమధికాప్త
యోచితధర్మంబు ♦ నొందుమా! నీతండ్రి, సత్యప్రతిజ్ఞుండు ♦ సాధుశీలుఁ
డగుఁగాన నింకఁ బ♦ట్టాభిషేకోత్సవమును జేయ మొదలిడఁ ♦ డనెడు సంశ

తే. యంబు వల దాతఁ డిప్పుడు ధ♦ర్మాత్ముఁ డిపుడె
యౌవరాజ్యాభిషేకంబు ♦ నారి చేయు
ననుచుఁ గురువంగ నియమించి ♦ యాసనంబు
నీయఁ గరమున ముట్టుచు ♦ నాయనఘుఁడు. ౨౪ 838

చ. తనుఁ బ్రియమారఁగాఁ బలుకు ♦ తల్లికిఁ గానకుఁ బోదునన్న వా
ర్త నెటులఁ జెప్పవాఁడనని ♦ తా నొకయించుక సిగ్గునొంది యిం
కను వచియింపకుండుటయుఁ ♦ గానినచో యగు నంచు నంజలిం
బొనరిచి యామెయందుఁగల ♦ పూజ్యమతిన్ వినయంబు చూపుచున్. ౨౫

క. వినయంబె నైజముగ నొప్పినవాఁడగు నతఁడు ఘోర♦విపినంబులకున్
జనుటకు సెలవొందఁగ నిట్లని చెప్పంబూనెఁ దల్లి ♦ యార్తిం గనఁగాన్.

1 బడబ—ఆఁడుగుఱ్ఱము.

చ. జనని! మహత్తరంబయిన ♦ సాధ్వసమొందు ధ్రువంబుగా నె రాఁ
గను దలపెట్టియున్నదది ♦ గానవు నీవది చెప్పినంత నీ
కును సహజాతభూసుతల♦కున్ బెనుదుఃఖముఁ గల్గఁజేయునై
నను వచియించువాఁడను వ♦నంబులకేగెదఁ దండ్రియానతిన్. ౨౮ 841

క. విను మేను దండకాహ్వయ, వనమునకుం బోదునిపుడె ♦ వరమణిబహుళా
సనమిద్ది యేల? యింకమీఁఁ, దను మునులకు యోగ్యమైన ♦ దర్భాసనమే.

ఆ. నాకుఁ దగియె యుండు ♦ నాకాలమే యిపు
డరుగుదెంచియున్న ♦ దంబ! తేనె
మూలఫలములను బ్ర♦మోదంబునం దిని
పదియుమీఁద నాల్గు♦వత్సరములు. ౨౯ 843

క. మునివలె విజనంబగు న, వ్వనమున నివసింపఁబోవు♦వాఁడను మాంసం
బును వంటవాండ్రు పచనం,బును జేసినదానిఁ దినఁగఁ ♦ బోలదు సుమ్మీ!.

తే. యౌవరాజ్యంబు భరతున ♦ కవనినాథ
వర్యుఁ డొసఁగెను నన్నుఁ దా♦పసివిధమున
దండకాటవి నివసింపఁ ♦ దరలునట్లు
చేసె సత్యప్రతిజ్ఞుఁడై ♦ చెలఁగు కతన. 3౦ 845

క. జనకాజ్ఞను వానప్ర,స్థుని కర్మములను జేయు♦చున్ వన్యఫలా
శిని మూలంబులఁ దిని ని,ర్జనవనమునఁ గడుపువాఁడ ♦ సమయముఁ గడఁకన్.

చ. అనినఁ గుఠారధారఁ దెగి♦నట్టివనస్థిత భూజయష్టి నా
మనుజవరేణ్యు జ్యేష్ఠసతి♦మాట యొకండును బల్కఁజాలకో
య్యన దివినుండి భూమిఁ బడు♦నట్టి సురాంగనభంగి గాఁగఁ జ
య్యన నవనీస్థలిం బడియె; ♦ నవ్విధి మూర్ఛిలియున్న తల్లినిన్. 3౨ 847

తే. దుఃఖమొందంగఁ దగనియా♦తోయజాక్షిఁ
బతితకదళీవిధంబున ♦ క్షితితలమునఁ
బడినవిధమును గన్గొని ♦ పరమకరుణ
తనరఁగా లేవనెత్తె నా♦తండు వేగ. 33 848

సీ. భారంబు పూన్చుట ♦ బడలి యయ్యది పాపుకొనుటకై వేగంబ♦క్షోణిని బడి
పొరలాడి లేచి యు♦స్సురనుచు స్రుక్కిన యాఁడుగుఱ్ఱముభంగి ♦ నాదశరథు
రమణియు దుఃఖభా♦రమునకు నోర్వక క్షితిఁబడి పాంసుకుం♦ఠిత శరీర
యయి ప్రియాత్మజుఁడు త♦న్ననువున నెత్తఁగా మెలమెల్ల లేచెన♦మిత్రహరుఁడు

తే. తల్లి దేహము దీనతఁ ♦ దనకరమున, ధూళిపోయెడునట్లుగాఁ ♦ దుడిచె; నంత
సుఖమునే పొందుటకుఁ దగి♦క్షోణిదుఃఖ, భారపీడితయయి తన♦పరిసరమున.

క. పావనమతియై భక్తిని, సేవించుచునున్న పురుష♦సింహుని రామున్

దా వనికరుగఁగఁ గోరెదు, భావంబున నొప్పవానిఁ ♦ బరికించి వెసన్. ౩౫౭
క. సౌమిత్రి వినఁగ నిట్లను, రామా! నినుఁ గనుట దుర్భ♦రంబగు శోకం
బే మహిఁ బొందితి నది లే, దే మహిళాజాతివంధ్య♦నే యగుదుఁగదా. ౩౫౮
తే. అట్టులైనను సంతతి ♦ నంద లేక
పోతిఁగా యను దుఃఖంబుఁ ♦ బూనియుందుఁ
గాని యిక్కటమైన శో♦కంబు నాకుఁ
గలుగకుండుఁ గదా; ప్రజఁ ♦ గననిసతికి. ౩౫౯ 852
క. తనయులు లేరను దుఃఖం, బనునది యొక్కండె మనసు♦నందుండు నిటుల్
తనయు నెడఁబాసి దుఃఖం,బునఁ బొరలుచు నగచునట్టి ♦ భూరితరార్తిన్.
సీ. వేలొకదాని నా♦వెలఁది పొందదు గదా; పుత్రకా! నావల్ల♦భుండు చాల
ననురాగమున నన్ను ♦ నలరింపవలసిన తఱి జ్యేష్ఠపత్నికిఁ ♦ దగినయట్టి
యాభరణంబులు♦నైశ్వర్యమును మొదలగు నెట్టి శుభముఁ బ్రి♦యప్రమోద
ఫలభూతసమ్మాన♦కలితసుఖంబును గని యెఱుంగను నింత♦వనుక నేను
తే. ప్రియతనూజుఁడు పుట్టిన♦పిదపనైనఁ
దద్బలంబున సవ్వానిఁ ♦ దమినిఁ బొందఁ
గలనటంచుఁ దలంచుచుఁ ♦ గడపితిఁ జుమి
యింతకాలంబు రాఘవా! ♦ యెట్లొకాని. ౩౬౦ 854
*సీ. ఇంతకాలము సుఖ♦మే యెఱుంగనినేను బ్రియునిమనస్సును ♦ భేదముఁ గను
నట్టులొనర్చుచు ♦ నరయఁగ నాకన్నఁ దక్కువవారలై ♦ తనయ! నాకు
సవతులై యొప్పెడి ♦ జలజాక్షులింతకు మునుగొన్నిపల్కుచుఁ♦బూన్కినిపుడు
పెక్కులు వినుల ♦ విన సనహ్యములగు స్పష్టవాక్యంబులు ♦ పలుకుచుండ
ఆ. జ్యేష్ఠపత్నినయ్యుఁ ♦ జింతఁబూనుచు విన, నున్నదానను గద ♦ నన్ను వారు
మగని యెదుట నిలిచి ♦ మరలపొ మ్మింటికి, యిటకు రాకుమనఁగ♦నెట్టులోర్తు
చ. తరుణులకున్ సపత్నులు ని♦తాంతము కుత్సితవాక్యముల్ భయం
కరముగఁ బల్కఁగా వినుచుఁ ♦ గాలము పుచ్చుటకన్న నెక్కువై
పరఁగెడి దుఃఖమింకొకటి ♦ బాపురె! కల్గునె? కానఁ బుత్రకా!
యరయ మదీయశోకమున ♦ కంతము లేదు సుమీ! నిజంబుగన్. ౩౬౫ 856
తే. నావిలాపంబునకుఁ బ్రమా♦ణంబుఁ జెప్పఁ
దరము గాకుండు మఱియు నం♦తంబు లేదు
పుత్ర! నాదగు శోకమే♦ద్బును దలంపు
మపరిచింత్యములని, యవా♦చ్యములు ననియు. ౪౦ 857

* సా బహూన్యమనోజ్ఞాని వాక్యాని హృదయచ్ఛిదాం, అహం శ్రోష్యే సపత్నీనా మవరాణాం వరాసతీ-అనిమూలము. గోవిందరాజవ్యాఖ్యలోనిభావము లిట సంగ్రహింపఁబడినవి.

క. తనయా! బలవంతుఁడవై, తనరారెడు నీవె యిట్లు ♦ దగ్గఱనుండం
గనె నను దిరస్కరించుటఁ, గనినాఁడవు గాదె? నీవు ♦ కానలకరుగన్. ౪౦౫

క. ఏమి వచింపంగలదిఁక, భీమంబగు మృతియె కాని ♦ వేఱుగతియె తే
దీమాట నిక్కమము సుమి!, రామా! నీతండ్రిచే ని♦రాకృత నగుటన్. ౪౧

క. సతత మతంత్రితఁగా ననుఁ, బతిచేయుటఁ బత్నులందుఁ ♦ బరికింపఁగ నీ
చతనొందియుందుఁ గానన్, క్షితిపుని ప్రియపత్ని కైక ♦ చెలఁగెడు వేడ్కన్.

క. తనదాసీజనములతో, ననుఁ దుల్యనుగానొ! మఱి య♦నాదృతిచే నిం
కను వారికన్నఁ దక్కువ, గనొ! చూచును మదిఁ దలంపఁ♦గా నిటులైతిన్.

చ. వనముల కీవు పోవ నిటఁ ♦ బార్థివుఁడై భరతుండు మీఱఁగా
నను నెవఁడేని గొల్చుటకొ ♦ నాపలుకుల్ గ్రహియించి నేను జె
ప్పిన యటు సేయఁగానొ, రఘు♦వీర! చెలంగిన నట్టి భాగ్యముం
గన నగునేని కైకసుతుఁ♦గాంచి భయంబునఁ బల్కకుండుఁ జూ!. ౪౩ 862

చ. విను మలకైకయో యెపుడు ♦ ప్రీతిని బాసి క్రుధం జెలంగి న
న్గని పరుషంబులే పలుకుఁ ♦ గావున నీగతి దిక్కుమాలి యా
వెనుకఁ దదీయవక్త్రమును ♦ వీరకుమారక! చూచి యెట్టులో
ర్తును వినరాని యానుడుల ♦ యాత్మములన్ విని యెట్లు తాళుదున్. ౪౪ 863

*సీ. నీవు నాకుక్షి జ♦నించినది మొదలుగాఁ బదునేడేండ్లు♦గాఁ గుమార!
యువరాజవై సిరి ♦ యొప్పఁగ నీవుందు వంత నాదుఃఖము ♦ నంతమొందు
నని మదిఁ గోరుచు ♦ దినములు గడిపితి నవతులకథలకు ♦ సరియగు వయ
సును బలంబును క్షీణ♦మును బొందిననుసపత్నులుచేయునవమతి♦వలనఁబొందు

తే. నట్టి యక్షయఘోరదుః♦ఖామయంబు
నింకఁ జిరకాల మేను స♦హింపనొల్ల
రాఘవా! పూర్ణశశధర♦ప్రభల వెలుఁగు
నీదు మోమును జూడక ♦ నేఁ గుమార. ౪౬ 864

క. దీనతనొందుచు నేగతి, గానీ కృపణంపుబ్రతుకుఁ ♦ గలకాలమ్మున్
మానధననయ్యు బ్రతుకుదు, భానుకులాంభోధిచంద్ర! ♦ పరికింపుమిఁకన్. ౪౭

తే. మందభాగ్యను నేను రా♦మ నినుఁ బెక్కు
వ్రతములొనరించి మఱియుప♦వాసముండి
సురలను దలంచి పెంచిన ♦ సరణి యెల్లఁ
గష్టమును వ్యర్థమును గాంచెఁ♦గాదె యిపుడు. ౪౮ 866

* దశసప్తచ వర్షాణి తవజాతస్య రాఘవ-అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులు వ్యాఖ్య వ్రాయుచు వయఃకాలమును విస్తారముగా విమర్శించిరి. దానిసార మీపద్యమున నున్నదని గ్రహింపవలయు.

సీ. వర్షర్తువున నాత్మ♦వారిప్రవాహంబు తాఁకినఁ బెనునదీ♦తటము భగ్న
మైనట్టు లిట్టి మ♦హాదుఃఖవార్తను వినినతోడనె నాదు ♦ మనము వేయి
శకలంబులుగఁ గాక ♦ యింకను యథారీతి నున్నది కాన నే ♦ నూహ సేయఁ
దాన నియ్యది ఱాయి♦యౌనని; మృగరాజు వెతనొందు జింకను♦వెదకి యంత
తే. మ్రింగఁ జేసెడు గతి నన్ను ♦ నుగ్రమూర్తి
యముఁ డిపుడె చంపకుండుట ♦ నరయ నాకుఁ
జావు లేకుంట నిజమగు ♦ శ్రాద్ధదేవు
నింట నన్నుంపఁ జోటు లే♦దిద్ది ధ్రువము. ౫౦ 867

మ. తనుచిత్తంబులు రామ! యివ్విధిని బొం♦దన్ రానిదుఃఖంబునుం
గనియున్ భిన్నములై తృణాళిగతి భూ♦ఖండంబునం జేరకిం
కను బూర్ణాకృతులొందియున్న వివిగో! ♦ కానన్ గుమారా! తలం
తును నేనియ్యవి [1] యాయసంబులని, యెం♦తున్ ఱాలఁ గాఠినినిన్. ౫౦౪ 868
తే. దైవనిశ్చితమగు తఱిఁ ♦ దప్ప మృతియుఁ
గలుగదనుటయు నిజమగుఁ ♦ గాదె; రామ!
సంతతిని గోరి నే నాఁడు ♦ సలిపినట్టి
వ్రతములును ధ్యానదానముల్ ♦ ఫలము గనవు. ౫౧ 869

క. ఒనరించిన తపమెల్లను, దనయమణీ! చవుటినేలఁ ♦ జగనాటిన వి
త్తనముగతి మిగులవ్యర్థతఁ, గనియెఁగదా యెట్టులోర్వఁ ♦ గల నీ వ్యథకున్.

మ. పెనుదుఃఖంబు తపింపఁ జేయుతఱి నీ ♦ విశ్వంబునం దెవ్వఁడై
న నకాలంబున స్వేచ్ఛగా మృతిని బొం♦దంజాలువాఁడేని న
త్సను జూడంగను లేని యీవువలెఁ బు♦త్రశ్రేష్ఠ నిన్ బాయఁజా
లని నేనేగుదుఁ [2] బ్రేతరాట్సభను గా♦లంబుం దగం బుచ్చఁగాన్. ౫౩ 871

సీ. ఈరీతిఁ జేయఁగా♦నేని శక్యముగాక యున్న దేమందునే ♦ నోకుమార!
కలుగకయున్న న♦కాలమృత్యువు రామ! చంద్రనిభానన♦చ్ఛవిని మించు
నినుఁ జూచుటయు లేక♦మనమునఁ గుందుచుఁ గుత్సితంబగు బ్రతు♦కునిటఁ గనుచు
నుంటచే నేలాభ ♦ మొనఁగూడుఁ; గావున మిగుల డస్సిన గోవు♦మేదురకృప
తే. వత్స వెంబడిపోయెడు ♦ భంగి నేను, నిన్ను వెనుకొనివచ్చెద ♦ నిన్నుఁ బాసి
నిలువనోప; నటంచని ♦ నిబిడదుఃఖమునకుఁ దాళఁగఁజాలక ♦ మోముపంచి.

చ. వనితయు రాముఁ బాసిన స♦పత్నులవంకను గల్గఁ జొప్పు న
ప్పను వ్యసనంబునుం దలఁచి ♦ వెల్వలఁ బాఱుచుఁ బాశబద్ధయై

1 ఆయసంబులు=ఇనుముతోఁ జేయఁబడినవి. 2 ప్రేతరాట్సభ=యమునికొలువు.

తనయున కేడ్చు కిన్నరివి♦ధంబున సత్యనుమైకపాశబ
ద్ధుని౯ దనపుత్త్రునిం గనుచుఁ ♦ దోరపుదుఃఖమున౯ దపించె దా౯. ౫౫

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

---

౨౧ - వ సర్గము.

కౌసల్యను సౌమిత్రి యూఱడించుట.

క. ఈరీతి నాతలోదరి, శ్రీరాముని జనని యేడ్వఁ ♦ జిత్తము దూలం
గా రామసోదరుండా, నారీమణి దుఃఖమును న♦ణంపఁ దలఁచుచు౯. ౧ 874

క. మోమున దీనతతోఁపఁగ, నామాన్యుం డత్తఱిఁ దగి♦నట్లు పలికె; నా
ర్యా! మహిళావాక్యములకు, రాముఁడు లోనయి చనంగ♦రా దడవులకు౯.

*క. ఘనతరరాజ్యేందిర మన,మున నెన్నక పాసి వనికిఁ ♦ బోవుట నీకే
నన నేల నాకు నొప్పునె, మనుజేశుఁడు వృద్ధుఁడగుట ♦ మతిహీనుఁడగు౯. ౨

క. విను మతఁడు విషయలోలుఁడు, మనసిజవశుఁడై చెలంగు ♦ మతిసంపదలే
క నిరతముండును గావున, వనితయుఁ బ్రేరేపనేమి ♦ పలుకఁడు? చెపుమా. 3

తే. ఇద్ది రాముని దగు దోష♦మే యగునని
యందువేమో? యదియుఁగాదు ♦ సుందరమగు
రాజ్యమును మాని దుర్గమా♦రణ్యవాస
మునకుఁ బంపఁగఁదగు ద్రోహ♦మును మఱియును. ౩౻ 878

క. ఇతరములగు పాతకములు, వెతకిన మాయన్నయందు విను ♦ గానఁగలే
క తపించుచున్నవాఁడను, సతీమణీ! కాన వనికిఁ ♦ జననేల యిఁక౯. ౪ 879

[1]ఆ. [చాలవృద్ధుఁడైన ♦ జనకుండు కాముని, కారములకుఁ జిక్కి ♦ కాంతఁగూడి
సిగ్గులేక యిట్లు ♦ చేయుట నేఁ జంపు, వాఁడ ధర్మహీన♦పార్థివుక్రియ.] 880

సీ. అధికశత్రువుగాని ♦ యపరాధ మొనరించి రామునిచే నగా♦రవము చేయఁ
బడినయాతఁడు గాని,♦భామినీమణిరో! యెవ్వఁడుఁగాని రాముని♦పయినిదోష
మారోపణమును జే♦యఁగఁ బరోక్షమ్మున నేని నే వినలేదు ♦ గాన నింకఁ
బ్రత్యక్షమునఁ జెప్పు♦వాఁడుండునే లోకమున నట్టివానినే ♦ గనఁగలేదు

తే. సురసమత నొంది కుటిలత ♦ నరయ నించు
కంతయును లేక గురుశిక్ష ♦ నంది యరుల

---

* ఇందు లక్ష్మణుఁడు పితృదూషణము చేయుట కౌసల్య దుఃఖము నడఁపఁబూనియే కాని పితృభక్తి లేక కాదు. ఈసర్గారంభమున "తతో౽లసదృశం వచః" అత్తఱిఁ దగినట్లుపలికె అన్న మాటవలన నీయర్థము స్పష్టము. 1 ఈపద్యము "అహం హనిష్యే పితరమ్" అను నధికపాఠశ్లోకమునకు వ్రాయఁబడినది. దీనికి వ్యాఖ్య వ్రాయఁబడలేదు.

యందును౦ ద్రేను నులరార ♦ సనుల ధర్మ
మూర్తియై పొల్చువాఁడు రా♦ముండు గాన. ౫౪ 881

చ. తనయుని నట్టివానిఁ గుల♦తారకు నేయపరాధమేని చే
యని ఘనుఁ గారణంబొకటి ♦ యైనను లేకయె పీడువాఁడు గ
ల్గునె? జనకుండు ధర్మమును ♦ గోరనివాఁడగు నట్టివాని ప
ల్కును గ్రహియింపరాదు; నృప♦కుంజరుఁ డెంతయు వృద్ధుఁడై ననుఁ. ౬ 882

తే. మరల బాల్యమునొందిన♦మాడ్కిఁ గాదు
పరవశుండయ్యెఁ గావునఁ ♦ బతి వచించి
నట్టిపల్కును నృపనీతి ♦ నగయునేని
యేకుమారుఁడు మది గ్రహి♦యించుఁ జెపుము!. ౭ 883

చ. అని వచియించి యన్నఁ గని ♦ యాంతుఁడై వచియించె లక్ష్మణుం
డినకులతారకా! వనికి ♦ నిప్పుడు నిన్నును బంపువార్త నే
మనుజుఁ డెఱుంగకుండఁగనె ♦ నూనితరాజ్యమునుం గ్రహించి నీ
యనుమతి నుండఁ జేసికొను ♦ మంతట నన్నును గూడి రాఘవా. ౮ 884

క. ధనువును దాలిచి పార్శ్వం,బున నేఁ గాపగచునుండ ♦ మునసినయము భం
గిని బొల్చెడు నీకం జెను, ఘనసోదురవర్యకుండు ♦ గల్గునె? యెవఁడుఁ. ౯

తే. అట్టి నీమాట జనదాఁటు♦నట్టి వాఁడు
గల్గునే? పౌరులేదేని ♦ గాని నీకు
నపకృతినిఁ జేయఁబూనిన ♦ నాత్మ తీక్ష్ణ
శరములం జంపి యిపుడె యి♦ప్పురవరమున. ౧౦ 886

క. మనుజులు లేకుండఁగ నే, నొనరించెదఁ బురుషవర్య! ♦ యొగిఁ గైకేయిం
తనయుని పక్షంబునఁ గల, మనుజుల నద్భుతముఁ గోరు ♦ మనుజుల నెల్లన్. ౧౧

క. కనుఁగొని వధియించెద మొ, త్తని వారిని గ్రిందుసేయఁ ♦ దలఁతురు గాన
మన మింకఁ దీక్ష్ణంబుగ నే,పని నొనరుపవలయు నాదు ♦ పలుకును వినుమా!.

క. మనతండ్రి కైక పురికొ,ల్పినఁ దద్వచనమునఁ జాల ♦ విశ్వాసంబుం
గని మన కరియై యపకృతి, నొనరించునయేని యేమి ♦ యొనరింపకయే.

క. అతనిం బట్టి వధింతము, మతిసంతతటి కటుతనొంద ♦ మనుజర్షభ గో
గతినైనఁ గూడదే న, ప్పతినిం బంధంత మిపుడె ♦ పాపపాసకుమీ !. ౧౨

చ. జనకుని నిట్లు చేయుటకు ♦ శాస్త్రమదొప్పునె యందువేమొ? నే
వినినది చెప్పువాఁడ మృదు♦వృత్తము నూని మదించి యిద్ది చే
యను దగు నిద్దియుం దగద♦టంచు నెఱుంగక మేరమీఱిన
జనకునకేని దండనము ♦ సల్పుట న్యాయము, శాస్త్రముప్పడిన్. ౧౩ 891

చ. పురుషవరేణ్య! ధర్మమునఁ ♦ బొందిన నీవగు రాజ్యలక్ష్మినే
వరుసను నిన్నణంపఁదగు ♦ బాహుబలోద్ధతి యున్నదంచు; రా
డ్వరుఁ డిఁకనేమి హేతువును ♦ బట్టి తలంచి భవద్ధితంబుగాఁ
బరఁగెడు నిట్టిరాజ్యమును ♦ భామిని కీయఁగఁ గోరువాఁడొకో?. ౧౪ 892

సీ. అరిశాసకుండవై ♦ యలరు నీతోడను నాతోడఁ బలుపగ ♦ నాతఁ డంది
భరతునకుం బ్రియ♦భార్యమాటలవిని పెనురాజ్య మీయఁ♦జాలిన సుశక్తి
గలవాఁడె? యని పల్కి♦కౌసల్యఁ గనుఁగొని భరతునిమాడ్కినే♦నరయరాము
నకును దాయాదినై♦నను యథార్థంబుగా భావమందన్నపైఁ ♦ బరమమైన
తే. యట్టి యనురాగమే గల ♦ దంబ! నాకు
ననుచు నీమ్రోల ధనువు, స♦త్యమును దాన
దేవతార్చనముల నొడ్డి ♦ తీవ్రమైన
శపథమును జేయుచున్నాఁడ ♦ సంతసమున. ౧౫ 893

క. మండెడు నగ్నిని గానీ, దండకమను వనముఁగాని ♦ తండ్రి పలుక రా
ముండు ప్రవేశించిన నుద్దండతమును నేన చొత్తుఁ ♦ దప్పక తల్లీ!. ౧౬ 894

క. అని నీవు నిశ్చయింపుము, వనజాక్షుం డుదయమొంది ♦ స్వప్రభలఁ దమ
స్సు నశింపఁ జేయుగతి నో, జననీ! నీదుఃఖమణఁతు ♦ శౌర్యస్ఫూర్తిన్. ౧౭

ఆ. నాపరాక్రమమును ♦ నాజనయిత్రియు
సూర్యవంశమణియుఁ ♦ జూడ్కులలరఁ
జోద్యమంది యిపుడె ♦ చూతురు గాక యం
చనియె నంత నమ్మ♦హాత్ము పలుకు. ౧౯ 896

చ. విని జనయిత్రి యేడ్చుచును ♦ విస్తృతదుఃఖము తీఱునా యటం
చును మదిఁ గోరుచున్ దనయుఁ ♦ జూచి వచించెను బుత్రరత్నమా!
యనుజుఁడు లక్ష్మణుం డనిన ♦ దంతయు వింటివిగాదె! యద్ది నీ
మనమున కొప్పునేని మతి♦మంతుఁడవౌటను గృత్యమీవికన్. ౨౦ 897

క. ఒనరింపుము నాపై నీ,ర్ష్యను గొని యున్నట్టి సవతి ♦ సత్యేతరవా
క్కును జెప్ప దాని విని నన్, బెనువగలం గుందుదాని ♦ విడిచి యడవికిన్.

క. చనరాదు నీకునున్ ధ,ర్మనికరమును దెలియు దీవు ♦ రహీవరధర్మం
బును బూన్కి నాచరింపఁగ, మనమునఁ గోరుదవయేని ♦ మామకసేవన్.

క. నిరతము సేయుచు ననదృశ, వరధర్మము దీనినలువు ♦ పరఁగును శాస్త్రో
త్కరమునఁ దల్లిని గొల్చుట, పరమంబని దానిమించు ♦ పాటిది గలదే?. ౨౨

క. మును కశ్యపమానీశ్వర, తనయులలో నొకఁడు భక్తిఁ ♦ దల్లికి శుశ్రూ
షను జేయఁగోరి దానినె, యొనరిచి యింటనె వసించి ♦ యురుతపముఁ గనెన్.

క. తరువాతఁ దత్ఫలంబున, సురలోకము నొందెఁ గాదె? ♦ శుభగుణనిలయా!
ధరణీశుఁ డెట్లు గౌరవ,సరణిం బూజ్యుండొ నేను ♦ జననిని నగుటన్. ౨౩౪

తే. నీకుఁ బూజింపఁదగుదాన ♦ నే కద? రఘు
వంశభూషణ! కావునఁ ♦ బార్థివేంద్రు
పలుకువలె నొప్పఁదగు నాదు♦పలుకు, వనికిఁ
బోవ నే సమ్మతింపను ♦ బో నిజమ్ము. ౨౮ 903

క. వనమున కిటనుండి చనం,గను రాదు కుమార! నిన్నుఁ ♦ గానని చో నే
నును మననేలొకో సౌఖ్యం,బును బొందఁగ నేల; వనికిఁ ♦ బోయిన పిదపన్.

ఆ. ఇంటనుండి పుత్ర! ♦ యేనెల్ల సుఖముల, ననుభవించుచుండు ♦ నంతకంటె
నీదు వెంటవచ్చి ♦ నెమ్మిఁ దృణంబును, దినుచు నుంట మంచి♦ది యగు నాకు.

సీ. దుఃఖంబునం జాల ♦ దురపిల్లు నను నిట విడిచిపోయెదవేని ♦ విపినములకుఁ
బ్రాయోపవేశంబుఁ ♦ బాటించి యనశనవ్రతమున విడిచెదఁ ♦ బ్రాణములను
బ్రతుకలే నెంతమా♦త్రము; నీనిమిత్తమ్ము యసువుల విడుతునే ♦ నఖిలనదుల
కధిపుఁడౌ సంబుధి ♦ యాస్యుఁడౌ పిప్పలాదమునికిఁ జేసిన ♦ దారుణాప

తే. కృతికిగా బ్రహ్మహత్యకు ♦ నీడయి తగు
పాతకము నొందినట్లు, వి♦శ్వమునఁ బేరు
గల్గునట్లుగ నీవు దు♦ర్గతిని బొందఁ
గలవనియొ; నిట్లు దీనయై ♦ కడుఁ దపించి. ౨౭ 906

క. విలపించెడు కౌసల్య న,ఖిలధర్మవిదుండు చూచి ♦ కేవల ధర్మా
త్త లలితవచనము లలరఁగఁ, బలికెన్ రాముండు తల్లి♦బాధ నడఁపఁగన్. ౨౮

క. జననీ! నీవాక్యముచొ,ప్పున నడువఁగవలయు నైన ♦ భూపతివాక్యం
బును మొదటి దౌటఁ బ్రబలతఁ, గనుఁ గావున దాని మీఱఁ♦గాఁ జాలను జూ!.

చ. జనకునిమాట మీఱుటకు ♦ శక్తియె లేదు శిరస్సు సోఁక వం
దనము నొనర్చి వేఁడెదను ♦ దావకచిత్తమునందు నేమియుం
దనయునిపైని నాగ్రహము ♦ దారుణదుఃఖము నుండకుండెడున్
వని కరుగంగ వేఁడెదను ♦ బంపుము దీవనలిచ్చి నన్నిఁకన్. ౨౯ 909

చ. వ్రతముల నాచరించుచును ♦ బండితుఁడై బహుధర్మవేత్తయై
క్షితిఁ దగు కండుమౌని పితృ♦కీర్తితమార్గముఁ బూని గోవు న
గ్గతి వధియించెఁ గాదె! మును ♦ తల్లిరో! యస్మదుదారవంశమం
దతిశయవిక్రమక్రములు ♦ నై తగు సాగరులెల్ల నొక్కటన్. ౩౦౪ 910

చ. జనకునియాజ్ఞ భూమిని వి♦శాలఖనిత్రము లూని త్రవ్వి భీ
తిని గలిగించు మృత్యువునఁ ♦ ద్రెళ్లిరిగా; జమదగ్నిసూనుఁడున్

దన పితృనాజ్ఞ సేయఁదగుఁ ♦ దప్పకయంచును గన్నతల్లియై
తనరెడు రేణుకన్ నఱికెఁ ♦ దాను గుఠారమునన్ వనంబునన్. ౩౨ 911

చ. సురసములైన కండుముఖ♦సువ్రతులింకను బెక్కుమంది యే
వరుసగఁ దండ్రి యాశయము ♦ భంగి నొనర్చిరో? యట్లె నేనునున్
ధరణిపమౌళి కెంతయు, హి♦తంబుగ నాతని మాట వ్యర్థమై
పరఁగఁగఁ జేయఁ దద్ధితమె ♦ పంతమునన్ మఱి చేసితీఱదన్. ౩౩ 912

క. నేనొక్కఁడనే జనకుని, యానతి నొనరింపలేదు ♦ జ్యాస్థలి; నిపుడేఁ
బూని నచియించినట్టి మ,హానియతులు చేసియుండు ♦ టరయుము తల్లీ!. ౩౪

సీ. నేను శోకమ్మును ♦ నీకుఁ గల్గఁగఁ జేయవలెనని యింతటి♦వఱకు లేని
పూర్వుల యాచార♦పుంజవిరుద్ధమై తగిన యీనూతన♦ధర్మమిప్పు
డాచరింపఁగ వలె ♦ నంచుఁ బూనఁగలేదు తండ్రికంటెను దల్లి ♦ తలఁప నెన్ని
మడుఁగులో యెక్కువ♦మర్యాదఁ బొందఁగా నర్హయౌనైన ని♦యంత తండ్రి

తే. యాటఁ బూర్వులు సమ్మతి ♦ ననుసరించి
నట్టి యీపితృవాక్య స♦మాచరణము
నెడి మహాపద్ధతిని నేను ♦ గడుముదమున
ననుసరించెద నని యెంచు ♦ మంబ ! నీవు. ౩౫ 914

క. పితృవచన మవశ్యముగా, ఙ్కృతిఁ జేయందగును గానఁ ♦ జేయకయ యన
మ్మతి నూరకుండఁ జాలను, బితృహిత మొనరింప నెట్టి ♦ విప్రియమైనన్. ౩౬

క. కలుగదుగా! యని యీగతిఁ, బలుకుచు వాక్యవిదులందు ♦ బాణాసన ధా
రులయందు ముఖ్యుఁడౌ రఘు,కులతిలకుం డనుజుతోడఁ ♦ గూరిమిఁ బలికెన్.

తే. లక్ష్మణా ! నీకు నాపై న♦లరు చెలిమి యనుత్తమంబగు నీదు మ♦హాత్తరప్ర
తాపదుర్భర తేజముల్ ♦ దారుణంపు, బలము లెఱుఁగుదు లే వితరులకు నివ్వి.

క. నాతల్లి సత్యశమముల, వా తెఱఁగుల నెఱుఁగ దట్టు♦లౌటను శోకం
బాతతముగఁ బొందెను నీ, వా తెఱఁగులఁ దెలిసి యిట్టు ♦ లాడెదవేలా ?.

క. పురుషార్థావళి ధర్మము, పరమము భువి, ధర్మమందె ♦ పరఁగును సత్యం
బరయఁగ నుత్తమ పితృవా, క్పరిపాలనమునెడు నిద్ది ♦ పరికించినచోన్. ౩౯

తే. ధర్మమునె యాశ్రయించి ని♦తాంతమలరుఁ
గావునన్ ధర్మమూలమై ♦ క్రాలు దీని
వలన ధర్మము గలుగును; ♦ బరమధర్మ
ఫలమునే కోరునట్టి యె♦వ్వండు గాని. ౪౦ 920

క. జనకునకున్ జననికి వి,ప్రున కిచ్చిన బాస తప్పఁ♦బోలునె వ్యర్థం
బును బొంద దానిఁ జేసినఁ, గన నగునే సత్ఫలంబు ♦ కరుణగుణనిధీ !. ౪౧

క. విను మేనును జనకుని యాజ్ఞను దాటఁగఁజాలఁ బ్రతిన ♦ సల్పితిఁ గానన్

జనకాజ్ఞను గాని కద! కైక సనుం బురికొల్పఁ బోవఁ ♦ గానలకనుజా!. ౮౨

సీ. కావున జనకునిఁ ♦ గాలుని పురికొంపి రాజ్యముం గూర్చెద ♦ రామ! నీకు
ననెడి యాదుర్గ్రాహ్య♦మైన క్షత్రియధర్మమునె దగ నాశ్రయిం♦చిన కుబుద్ధి
దీనిని మానుము ♦ పూనుము కేవల రాజనీతిని గాక ♦ రమ్యమైన
ధర్మసంయుత నీతిఁ♦దగ నింకమీఁద నీవగిదిఁ గ్రాహ్యముఁ బూన♦వలదు; నాదు

ఆ. బుద్ధి ననుసరించి ♦ పూనుము పరుసంగ
ననుచు సౌమిత్రి పలుకు ♦ ననుజాతుఁ డిట్లు
పలికె మరల జననిఁ ♦ బరికించి తలపోఁక
ముక్క. కరయుగంబు ♦ మోడ్చి పలికె. ౮౩ 923

తే. అనుమతింపుము తల్లి! నా ♦ పనగమనము
నకును; బోవుచున్నాఁడ వ♦నికిని; నాదు
ప్రాణములతోడ నీవు ప్ర ♦ మాణపడుచు
మాతిమమ్మా నడుచేసు♦వమ్మ! కరుణ. ౮౪ 924

క. నామాటదీర్చి నెగ్గిలఁ, గామా! యని యాజ్ఞ సేయు ♦ గాకుము తల్లీ!
నామాటభంగిఁ గానక, నీకును జని ప్రతినఁ దీర్చి ♦ శీఘ్రము మరలన్. ౮౫

చ. మునుపు యయాతి స్వర్గపుర♦ముల్ విడనాడి యనంతరంబ దా
నిను తపముఁ బొందినట్లుగ న♦నిల్ నసియించి చతుర్దశాబ్దముల్
జననీ! యయోధ్యఁ జేరెదను ♦ సాంగముగనందె యుపంచియుంచుమా
ఘనతరదుఃఖ మిప్పగిదిఁ ♦ గాఁ గడు నేర్వకు భీతచిత్తవై. ౮౬ 926

క. జనకుని యాజ్ఞను తల్లి!, వనవాసము సలిపి పురికి ♦ వత్తు మరలి; భూ
పుని యాజ్ఞఁ దీర్చుటని నా, కనిశము నొక్కనికి కాదు సీత♦కున్ మఱి నాకున్.

తే. జనని! నీకును సౌమిత్రి♦కిని సుమిత్ర
కును సమానముగా నున్న♦దని యెఱుఁగుము
మానసదాహార మెల్లెడు ♦ నాదినుండి
యిపుడు ప్రత్యది గానని ♦ యెంచు మదిని. ౮౭ 928

సీ. అఖిలకమునకయి ♦ యమాకుల నర్చింప సమకూర్చినట్టి యా ♦ సకలవస్తు
పూజార్థవస్తువు♦లో జననీ! యింక విడువఁగాఁ దగు వీని ♦ విడిచి దుఃఖ
మంతరంగమునందె♦యుడఁచి భూపతియాజ్ఞ నొనరింపఁగా ధర్మ♦మును దలంచి
సేయ బూనినయట్టి ♦ కానన వాసార్థబుద్ధిని నీవును ♦ బూని నన్నుఁ

తే. బంపుమన; నిట్లు ధర్మ్యమై ♦ పరమధైర్య
సంయుతంబయి మిగుల ని♦శ్చయము దోఁపఁ
జేయఁజాలిననయి యొప్పు ♦ నాయనుంగు
సుతుని మాటల విని తల్లి ♦ శోకమడర. ౮౮ 929

క. పెనుమూర్ఛ మున్గినవిధం, బున నుండియుఁ గొంతవడికి ♦ బుద్ధిభ్రంశం
బును వదలి రామచంద్రునిఁ, గని యిట్లని పల్కెఁ బుత్ర♦కా విను మింకన్.

ఉ. పిన్నటనాటనుండి నినుఁ ♦ బెంచెడు ధర్మముఁ బట్టి గాఢమై
యున్న సుహృద్విశేషమును ♦ నూల్కొనియున్ దలపోసి చూడ నా
యన్నరో! నీకుఁ దండ్రియెటు ♦ లట్టులె నేనును బూజ్యురాలనై
యెన్నఁగ బెద్దనే యగుదు ♦ నిట్లగుటం బితృవాక్యరీతిగన్. ౫౦౧ 931

క. నామాట ద్రోసి వేయఁగ, రామా! ధర్మంబు గాదు ♦ రమణిపలుకులన్
ఈమాడ్కి నడవికేగఁగ, నే మది నంగీకరింప ♦ నీయ ననుజ్ఞన్. ౫౧ 932

క. ఘనశోకంబునఁ గుందెడు, నను నిటు విడనాడి పోవ ♦ న్యాయము గాదో!
తనయా! నీవే నాచెం,తను లేకయెయున్న జీవి♦తంబిల నేలా?. ౫౧। 933

క. పరలోకమేల? యింకఁ బి,తరులకు నాధారమగుచుఁ ♦ దగు పదమున నా
కు రహిన్ స్వధ లభియించిన, సురుచిరమగునే, యదేల? ♦ సుధ నాకింకన్.

ఆ. అమలమోదమిచ్చు♦నట్టి మహర్లోక
మాదియైన మీఁద ♦ నలరు లోక
తతిఁ జెలంగు ప్రాణి♦తతి ముందుఁ దోఁచిన
తృణము నిన్నుఁ గన్న ♦ చందమగునె!. ౫౨ 935

*మ. ద్విరదగ్రాహులు సాధనంబులను బం♦ధింపంగఁ దామెంచి య
క్కరి వారింపఁగఁ బూన్కి మైఁ దనదు మా♦ర్గంబుం దగం బొందు కుం
జర మెట్లెంతో తపించు తల్లి! కరుణా♦స్ఫారోక్తులాలించి భా
స్కరవంశాగ్రణి లొంగ పోక తనమా♦ర్గంబొందె సంరబ్ధుఁడై. ౫౩ 936

[1]చ. మనుజు లలాతముల్ గొనుచు ♦ మార్గముఁ దప్పఁగ నేఁచి యడ్డగిం
చినఁ దమమందుఁ జొచ్చి వెతఁ♦జెందు మహాగజమట్లు తమ్ముఁడున్
జననియు దీనవాక్యముల ♦ స్వాంతము దూలఁగఁ జెప్పి యేడ్వఁగా
వినియును జూచియున్ మదిని ♦ విహ్వలభావము నొంద కాతఁడా
ర్తిని గనకాత్మధర్మమునఁ ♦ దెంపున నిల్చెఁ దదేకనిష్ఠతోన్. ౫౩ 937

సీ. ఇంచుమించుగఁ బ్రజ్ఞ♦యే లేక శోకించు తల్లిని; దుఃఖాభి♦తప్తుఁడగుచు

* నర్తైరి వోల్కాభి రపోహ్యమానో మహాగజో ధ్యాన మనుప్రవిష్టః-అని గోవిందరాజులు గారి పాఠము ఉల్కాభి స్సాధనైః - ఉల్కలనఁగా సాధనములని వారియర్థము. దీని ననుసరించి యీపద్యము వ్రాయఁబడియె.

1 నర్తైరి వోల్కాభి రపోహ్యమానో మహాగజో ధ్వాంత మనుప్రవిష్టః-అని మహేశ్వర తీర్థులవారి పాఠము. 'ఉల్కాభిః అలాతైః' ఉల్కలనఁగాఁ గొఱువులు. గోవిందరాజులవారిపాఠమున 'అధ్వానం' మార్గమును అని. మహేశ్వరతీర్థపాఠమున, 'ధ్వాన్తం' చీకటిని అని సంబంధములేక రెండుపాఠము లున్నంగున రెండుపద్యములు వ్రాయఁబడినవని యెఱుంగునది.

నేడ్చుచు తమ్ముని ♦ నంతయుం జాలితోఁ గనుఁగొని ధర్మమా♦ర్గస్థితుండవు
గావున ధర్మసం♦కటమును నాతని క్లిష్టస మనుజుల♦ కే తగునటు
లొప్ప వాక్కులతోడ♦వేగఁ బల్కె లక్ష్మణా! నీకు నాయందున్న♦నిర్మలమగు
తే. భక్తియును నీప్రతాపంబు ♦ బాగుగ నెపు
డెనెఱుంగుదుఁ గాన నాయ♦భీష్టమిట్టుఁగ
కంతయుఁ బ్రీతితోఁ గొనుమి ♦ యిట్లు నాకుఁ
జింత గలుగఁగఁ జెప్పితిఁ ♦ జెందదీవు. ౯౩౮ 938

*సీ. వత్స! ధర్మమునకు♦ఫలభూతములగు సౌఖ్యాదుల నుదయంబు♦నంపఁ జేయుఁ
గాఁ గారణమ్ములు ♦ త్రైలు ధర్మార్థకామములని యిప్ప్రపం♦చమున నిశ్చి
తము లయ్యె; నవియునా♦ధర్మమునందె సంస్థితినొంది యుండుదో♦జంపధర్మ
మున్నిటి కాధార♦మయి యుండు నిందులకే సందియమ్ములే♦దింక నొక్క
భార్యయే వశ్యయై ♦ పరమధర్మంబును ననుకూలయయి కామ♦మును, సుపుత్ర
తే. వతియునయి యర్థము నొసంగె♦ ఘనతఁ గలుగఁ
జేయునో యొక్క ధర్మ మ♦ట్టి యనుష్ఠి
తమయి సౌఖ్యదమ్ములగు న♦ర్థంబుఁ గాను
ముఖ్యపురుషార్థములు సిద్ధిఁ ♦ బొందఁ జేయు. ౯౩౯ 939

సీ. కర్మంబు దద్దానఁ ♦ గలుగవో ధర్మార్థకామములను మూఁడు ♦ కర్మనుద్ధి
పూన నర్హము గాదు ♦ పూజ్యమౌ ధర్మంబు సిద్ధించు కర్మముఁ♦జేయఁబూన
వలయు; ధర్మంబులే ♦ కల యర్థకామముల్ పుట్టించు కార్యంబుఁ♦బూనరాదు
నేలాకో! యని యుండు♦నే లోకమునఁ గేవలార్థపరాయణుం♦డైన నరుఁడు
తే. ద్వేష్యుఁడగుఁ; గామపరతయు ♦ దీర్ఘముగఁ బ
లంపఁ బ్రశస్తమ్మునొంపదు ♦ లక్ష్మణా! నా
నకు గుణండును గాఁబ, జ♦నకుఁడతండు
నగును; వృద్ధుఁడు నగుఁ జెప్పు! ♦ యరసి చూడ. ౯౪౦ 940

క. అతఁడాగ్రహముననో నుతి, యతిమోదంబుననో కాము♦ఁడందియు తనదా
ప్రతిన నెఱవేర్పఁ దగునను, మతి నెవ్విధి నాజ్ఞసేయు ♦ మనమద్దానిన్. ౯౪౧

క. పనిఁ బూని చేయఁదగునే, మనుజుం డక్రూరుఁ డట్టి ♦ మాటను దాఁ జే
యను బూనకుండుఁ గ్రూరుం, డనుగానే యేనుఁ గావు♦నన్ బిత్రునాజ్ఞన్.

క. వనవాసము నేను బత్తునపాలన మనుజుఁ డానఁ ♦ దగునట్టుల నే
నొనరించి తండ్రిగారి ప్రతినను సఫలతఁ గాంచఁజేయ ♦ న్యాయము గానన్.

* ధర్మార్థకామాః ఖలు తాత లోకే సముత్థితా ధర్మఫలోదయేషు, యే తత్ర సర్వే స్యురసంశయం మే భార్యేవ వశ్యాభిమతా సుపుత్రా - అనిమూలము. దీనికి గోవిందరాజ మహేశ్వరతీర్థ వ్యాఖ్యలలోని యర్థము సంగ్రహించి యిది వ్రాయఁబడినది.

తే. అట్టులోనరింపఁ జాలకే ♦ నెట్టు లుండు
నాప్రతిజ్ఞయుఁ బూర్ణత ♦ నందునట్లు
చేయువాఁడను నాయనా ♦ క్షితివిభుండు
భరతునకు నాకు నొడయఁ డు♦త్తరువుచేయ. ౫౮ 944

క. పెనిమిటి కౌసల్యకుఁ గావున నాజ్ఞను మీఱరాదు ♦ పోల జనని కా
తని తోడిదె గతి ధర్మము, తనితో సహవాసమనుచుఁ ♦ దలఁపుము వత్సా!.

సీ. ధర్మప్రవర్తక♦త్వము నొంది పూర్వులకన్న విశేషించి ♦ క్షమను దనకు
నియతమౌ పథమున ♦ నిల్పి దిక్కయియున్నయట్టి ప్రాణేశ్వరుం♦డిట్టు లిపుడు
బ్రదికియే యున్నాఁడు ♦ పట్టపురాణివై తనరారుచున్నది ♦ జనని యిట్టు
లుండ నీకౌసల్య ♦ యురుతరకరుణచేఁ దనయునితోఁ గూడి ♦ వనికినేగు

తే. దిక్కులేనట్టి విధవదా♦తీరున నెటు
నన్ను విడనాడలేక కా♦నలకు రాఁగఁ
గలుగుఁ? గావున నాకుఁ గా♦నలకు నేగఁ
దల్లిరో! యాజ్ఞయిమ్ము ని♦తాంతకరుణ. ౬౦ 946

క. వినుమిఁక దౌహిత్రుఁడు చెప్పిన సత్యమ్మున యయాతి ♦ విబుధపురమునొం
దెనొ మరల నట్లె నేనును, వనిఁ బదునాల్గేండ్లు గడపి ♦ వత్తుం బురికిన్. ౬౦

క. పురికి సుఖంబుగ వచ్చెదు, కరణిని మాకాశిషములు ♦ గావింపుము ధ
ర్మరతిన్ మాని ధరం గోన, నురుఫలదయశంబు విడువ ♦ నోపం జుమ్మా!. ౬౧

తే. జీవితం బల్పకాలిక♦స్థితిని గాంచు
దానికొఱకు నధర్మంబుఁ ♦ బూని తుచ్ఛ
ధరణి నేఁ బొందఁగాఁ గోరఁ ♦ దలఁప ననుచుఁ
బలికి నరపుంగవుఁడు తల్లి ♦ కలఁక మాన్పి. ౬౨ 949

క. పినతల్లి ప్రేరణంబునఁ, బెనుదండకవనికిఁ బోవ ♦ వే నిశ్చయముం
గొని సోదరునకుఁ దనమత,మును జక్కఁగఁ దెలిపి దుఃఖ♦మును బోకార్చెన్.

తే. వారలిద్దఱు నీరీతిఁ ♦ బలికి యూఱ
డించి తల్లికి ముందు స♦ముంచితముగఁ
దాఁ బ్రదక్షిణమును జేయఁ ♦ దలఁచె మదిని
బయనమున కద్ది చాల శు♦భంబటంచు. ౬౩ 951

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౨౨ - వ సర్గము.

లక్ష్మణుని రోషమును రాముఁడు పోఁగొట్టుట.

క. అంతట దుఃఖంబున న,త్యంతము దీనుఁడయి యతిశ♦యంబుగ రోషా
క్రాంతుఁడయి భయదఫణివలె, నెంతయు నిశ్వాసవితతి♦నెసఁగ విడుచుచున్.

క. కోపంబున నేత్రంబులు, దీపింపుచు విఱివి గనఁగఁ ♦ దీక్ష్ణాకృతియై
తాపంబందు ప్రియానుజుఁ, బాపవిదూరుఁడు గని రాము♦భద్రుం డెలమిన్. ౧౪

చ. మనను విశుద్ధి నొందుచు న♦మానుషశక్తి దగన్ సమృద్ధమౌ
తనబలయుక్తి ధీవిస్ఫూర్తిఁ ♦ దద్దయు నాపుచు ధైర్యయుక్తుఁడై
తనరు రఘూద్వహుండు తన♦తమ్ముని దిక్కు మొగంబుచేసి యి
ట్లనియెఁ గుమార! నాకొఱకు ♦ సందిన శోకము నింకఁ బాయుమీ. ౨ 954

క. జనకాదులయెడ నీకుం, గనుపట్టిన రోషమును ద♦గన్ విడిచి మనం
బున ధైర్యమొంది యుత్సవ,ము నిలిచెనను సమ్మతిని ♦ బొందక యుంకన్.

క. ఉత్తమమగు హర్షముఁ గని, యిత్తఱిఁ బట్టాభిషేక♦మే యగు నిపుడీ
సత్తనమున నాకని నా,యుత్తమతిం గూర్చినట్టి ♦ యాభరణములన్. 3౪ 956

చ. త్వరగఁ బ్రజంపు మేపని న♦పాయము లేకయె చేయవచ్చునో
కరమనురాగమొంది యల ♦ కార్యము చేయఁగఁ బూనుమింక నే
నరుగఁగ స్వర్గమే యలసి♦నట్టి మహాటవి కిప్డు పోవ నే
నరికరసంక్తి గానలసి ♦ నచ్చునో దానిని గూర్పు మిత్తఱిన్. ౮ 957

క. నాయభిషేకమునకుఁ గా, నేయే వస్తువులఁ గూర్ప ♦ నీవొందిన నా
యాయుత్సాహంబుల నిట, నాయుత్సవమాపి, యడవి ♦ కరిగెడు పనికిన్. ౮౪

క. అనువైన వల్కలాదుల, నోసఁగూర్చెడు కార్యమందు ♦ నొగి నిల్పుము; నా
కునగునొకో యభిషేకం,బని మదిఁ దపియించు తల్లి ♦ కెలకైన కదన్. ౫౪

¹తే. నేను నీతోడ యోజించి ♦ పూని రాజ్య
మును గ్రహింతునో యరలసం♦చనెడు సంశ
యంబు గలుగక యుండఁ డీ♦యుని పలుకులు
ధైర్యములవడునటు చెప్పఁ♦దగుఁ గుమార!. ౬. 960

*క. జననికిఁ గౌసల్యకుఁ బిత్రు,సనుమతి విపినాడరాని ♦ దగుట నపివిశిం
జని వచ్చు రాముఁ డిచటికి, నని సందియమొందకుండ ♦నట్టులు చెపుమా. ౬

సీ. కౌసల్యకుంగాని ♦ కైకేయికిం గాని మనసులయందను♦మానమొందు
నంతదుఃఖము కల్గి ♦ నటులైన దానినే క్షణముపేక్షింపఁగాఁ ♦ జాల నింత
వఱకెప్పుడైన న♦ల్పంబగు నపకారమైనఁ దల్లులకేని ♦ యల్లు తండ్రి
కేనియుఁ దెలిసియె ♦ కాని యెఱుంగక కాని చేసినయట్లు ♦ నేనెఱుంగ

ఆ. నిజమె పలుకు, మాట ♦ నిలుకడ గలవాఁడు
సత్యశౌర్యయుతుఁడు ♦ జనకుఁ డిపుడు

1 మాతా మే సా యథా న స్యాత్సవిశంకా తథా కురు- అనిమూలము. దీనికి వ్యాఖ్యాత లిద్దఱు వేఱువేఱుగ వ్యాఖ్యానము లిచ్చినందున నందుకు ద్వయములు 1* ఈగుర్తులు గలవి వ్రాయఁబడినవి.

ప్రతినఁ దప్పునేని ♦ పరలోకమును బొంద
జాలననెడి సాధ్వ♦సంబు నొందె. ౮ 962

క. కనుకన్ నా ప్రియజనకున,కు నేమియు భయంబు గలుగఁ♦గూడదు వినుమో
యనుజా! యట్లగుఁ గాకి,ప్పని నిలుపకయున్న నతని ♦ స్వాంతంబునకున్. ౯

క. వరమొసఁగితిఁ గైకకు నా,వరమిటఁ జెడిపోయె సత్య♦వాక్యము పోయెన్
బరలోకముఁ గన నని మదిఁ, బరితాపము గలుగు నద్ది ♦ పరఁగునయేనిన్. ౧౦

తే. ఓర్వఁజాలక తపియింతు ♦ నుగ్రభంగిఁ
గాన సోదర! యీయలం♦కారవిధుల
విడిచి శీఘ్రమె యిటనుండి ♦ విపినములకు
నరుగఁ గోరుచు నున్నాఁడ ♦ నాత్మలోన. ౧౧ 965

చ. వనమున కేను బోవ నృప♦వర్యుని పుత్రిక కైక వ్యాకులం
బనునది లేకయే సఫలి♦తార్థయు నౌచుఁ బ్రియాత్మజాతు నా
యనుజునిఁ బట్టభద్రునిగ ♦ హర్షము మీఱఁగఁ జేయఁగల్గు; నిం
క నజినవల్కలంబులు ద♦గన్ జడలొప్పఁగ నేనుఁ గానకున్. ౧౨ 966

చ. అరిగిన వెన్కఁ గైకమది ♦ హాయిని బొందు నుపాయమెంతయో
యరసి మదుత్సవంబు చెడు♦నట్లుగఁ జేసినమంథరాదు లే
కరణిని జిత్తతాపమును ♦ గాంచఁగ రాదు కృతప్రతిజ్ఞుఁడై
ధరఁ దగు తండ్రిచిత్తమను♦తాపము నొందఁగరాదు లక్ష్మణా!. ౧౩ 967

క. వనముల కరుగం దగు నిఁక, ననుబుద్ధియు నాకుఁ గలిగె ♦ నద్దానిని జే
సినవాఁడ దృఢతరంబుగఁ, గనుకన్ శ్రమపఱుప రాదు♦గా యాబుద్ధిన్. ౧౪

క. త్వరితంబ యడవికేగెద, నరయుమ నీచిత్తమందు ♦ ననుజా! నన్నీ
పురవరమునుండి యడవికి, నరుగంగాఁ జేయు; దత్త♦మగు రాజ్యంబున్. ౧౫

తే. మరలఁ ద్రిప్పించుటకును స♦మస్తశక్తు
లలరు దైవంబె హేతువే ♦ యగునటంచుఁ
గైక యిందులకుం గాదు ♦ కారణంబు
ననియుఁ దలపోయువయ్య! కు♦శాగ్రబుద్ధి!. ౧౬ 970

సీ. కాలచోదితమె యా♦కైకకీ భావంబు కాదేని నాయందుఁ ♦ గరుణ గలుగు
నామెకు నన్నిటు ♦ లాపదఁ గుందింప బుద్ధి యెవ్విధిఁగల్గు? ♦ బుద్ధికుశల
తన మార్దవంబునఁ ♦ దగువాఁడ పీవాట యోజింపు మనమునం♦దొక్కసారి
యింతకు మును పెప్పు♦డేఁ గాని తల్లులయందు భేదము నాదు ♦ నాత్మయందుఁ

తే. గల్గియుండిన యదియె? యా♦కైకకుఁ దన
తనయునందును నాయందుఁ ♦ దలఁచి చూడఁ
గ్రోధముండినయదియె? నె♦క్కొనెడు దైవ
యత్నమేగాని వేఱు లే ♦ దని యెఱుఁగుమ. ౧౭ 971

చ. మునుపటినుండి యామునుఁ బ్ర♦మోదము మీఱఁగ దానినొందియు
న్న నను మహాభిషేకము య♦దృష్టము కానలకేగుట గ్రమా
నసుమఁ గఠోరవాక్యముల ♦ నాడుట మీఱఁగ దైన్యమంద తో
ప్ప నితరకారణంబు బహు♦ధంగుల నెన్నినఁ గాన లేను జూ!. ౯౭ 972

సీ. సాధుస్వభావంబు ♦ శస్త్రమయకులజన్మ, మహత్త్వసదయాది గుణావళియును
గలిగి యున్నట్టి యా♦కైకేయి యవిలేని యూన్చకాములనవలె ♦ నాత్మజీవి
తేశ్వరు నెదుటనే♦ యిట్లు నన్నుఁ బసింపఁగాఁ జేయుమాటలు♦నాడ్యయమెడలఁ
బలుకంగనేర్చునే! ♦ పలికెను గన యిట్లు గాన యోగింపఁగఁ ♦ గారణంబు

తే. దీనికగు దైవమే; వేఱు ♦ తెఱఁగు లేదు
దైవమహిమము నెఱుఁగంగఁ ♦ దగముగాదు
భూతజాలంబులం దది ♦ పూనిచేయు
పనికిఁ బ్రతిహతియే లేదు ♦ స్పష్టదృష్టి. ౯౭౩ 973

క. కరగతరాజ్యము తప్పను, వనవాసమునుండి యున్న ♦ సిరితొలగమగు తే
త్వగుణయు మాతలను మాఖము, లుమహృదివా గ్రహంబు తప్పె♦ యే పోయెఁగదా.

సీ. పౌరుషమున దాని ♦ వారింపఁగూడదా యనుమనేఁ? జెప్పెద ♦ నద్దికార్య
ఫలముఁ బట్టియే ♦ పరికింపఁ దగుఁ గాని వేఱువిధంబుల ♦ విశ్వసించఁ
దెలియఁగా రాదు మా ♦ ఫలమునకు ముమ్మందు నెవ్వనియోని ♦ యొప్పునాత్మ
నది ప్రతికూలమే ♦ యగునని యెంచిన ప్రతికారమును జేయ ♦ నొప్పుఁగాని

తే. ఫలమునకు ముందుగా నది ♦ తెలియరాక
వెనుకనే నెవ్వనికు దైవ♦మును గనంగ
ముందు మాయోద్ది వారింప ♦ బూను నెవఁడు?
కానఁ బౌరుషమున మాన్పఁ♦గాఁ దరంబె. ౯౭౫ 975

ఆ. జననమరణములును ♦ శాంతికోపంబులు
కష్టసుఖములెల్ల ♦ నష్టలాభ
ములును సుకృతియు నివియె ♦ మొదలుగాఁగల యావిం
త్యార్థములగు దైవ♦సంఘటితములు. ౯౭౬ 976

మ. దినము గ్రంబగు యోగనియని తగు స♦న్యాధేయముఖ్యల్ మునీ
శ్వరులాదైవము సంప్రపీడితులుగ్నా ♦ ప్రారబ్ధప్రవ్రతా
భిరతిన్ మానుమఁ గామముఖ్యవశులై ♦ సంసేది మానిత్వము

* కష్టద్వైత యోగసంస్త్రే యోగ్యముఖ్యమాత్రఫలము, యాస్య నగ్రహాణం సంకల్ప విభ్యన్ నత్ర ద్వ్య్తే-అని మూలము. దీనికి వ్యాఖ్యాతలు వ్రాయుంచిన భావమునంతయు సంగ్రహించి పఁబడుట సమంజసముగా వ్రాయఁబడినది. గ్రోలు తిన్నట్టు రాముఁడు దైవగతి దుర్లంఘ్యమనియుఁ బురుషప్రయత్నము దాని నాపలేదనియు బోధించుట దీనిసారాంశము.

ర్వరపైఁ బాయఁగఁ దూలిపోయిరిఁక దై♦వంబే సమర్థంబు సూ!. ౨౩ 977

క. ఆరంభించిన పనినీ, ధారణిలో మాని మున్ను ♦ దలఁపని పనియే
దో రహి నాకస్మికముగఁ, గోరనికోర్కిగ ఫలించి ♦ కొమరొందుఁగదా.

క. వినుమిద్ది దైవకృత్యం, బని యెఱుఁగుము నేను నీకు ♦ ననువుపడెడు భం
గిని జెప్పిన యీబుద్ధియె, యనుజ! యథార్థంబు దీని ♦ యవలంబమునన్.

తే. ఒకరి యుపదేశమే లేక ♦ యుద్ధతిఁ గన
కలగురీతిని నేనె నా♦యంత్మ నడఁచి
యున్నవాఁడను గాన నా♦యుత్సవంబు
నిలిచినను బరితాపంబు ♦ గలుగ దిపుడు. ౨౬ 980

క. కనుకన్ నే నుపదేశిం,చిన యీబుద్ధి బలమీవు ♦ చెంది నితాంతం
బును బరితాపము విడిచియె, యనువున నామతము నొంది♦యనుజా!యింకన్.

సీ. అభిషేకమునకుగా ♦ నమరింపఁబడు నలంకారాదిబహుళకా♦ర్యముల నిలుపు
మభిషేకమునకయి♦యనువొందఁ గూర్చిన యీకుంభగతజల♦మెల్ల నాకుఁ
బట్టాభిషేకోత్స♦వస్నానమునకుఁ గాకున్నను మానుల ♦ కెన్నఁదగిన
వ్రతకర్మమునకుఁ గా♦వలసినస్నానార్థ మగుఁగాక, లక్ష్మణా ♦ యానృపార్హ
తే. ములగు ద్రవ్యంబులను గూడి ♦ వెలయు నిద్ది
జలము నాకిది యేల? నే ♦ జలకమాడఁ
గైక యేమేని యనుమాన♦కలితయగునొ
చేఁదుకొని నీట స్నానంబు ♦ చేయువాఁడ. ౨౭ 982

చ. జలకమొనర్చి మన్నియతి ♦ జానుగ సార్థకమొందఁజేయుదున్
గలఁగకు, వ్యత్యయంపు గతిఁ ♦ గాంచెను లక్ష్మియటంచు లక్ష్మణా!
యలరును రాజ్యపాలనము♦నందును ధర్మము; సిద్ధినొందుఁ గా
నల నిలువం దపంబును; గ♦నన్ సదృశంబులె యివ్విరెండునున్. ౨౮ 983

తే. దూరదృష్టి విచారింపఁ ♦ దోఁచు వనని
వాసమే సత్ఫలప్రద♦మై సమధిక
శాంతికరమగు నంచు; ల♦క్ష్మణ! యొనర్పఁ
బూనినట్టి యీకార్యముఁ ♦ బోనడంప. ౨౯ 984

క. పినతల్లియె కారణమని, యనుమానము నొందఁ గూడ ♦ దామెయు దైవం
బునఁ బ్రోత్సాహితయై కడు, ననిష్టములు పలుకుచున్న♦దని తెలియఁదగున్.

తే. అట్టి పినతల్లిఁ బురికొల్పి♦నట్టి దైవ
మునకుఁ దాదృశమాహాత్మ్య♦ములు చెలంగు

ననుచు నెంచితి నేను నీవును నెఱుంగు
నట్లు గావునఁ గ్రూర నేమునఁగఁ దగదు. ౩౦ 986

ఇరువదియొంటవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

దైవబలముకన్నఁ బురుషకారము ప్రబలమని లక్ష్మణుఁడు చెప్పుట.

క. అని రాముఁ డిట్లు పలుకుటఁ, గని వింటఁగ లక్ష్మణుండు ♦ విధమది తనదా
మనమున కసహ్యతముగా, ఘన శీర్షము వంచి రాము♦బుద్ధియు మిగులన్. ౧

క. నిరతము ధర్మమునందే, చిరఁగఁ గనుగొని సంతసంబు ♦ వసుధ విడిచి భీ
కరనయనముల నిరసింపఁగ, నగనుఁగని భూమిదూఁఖ♦మూర్తం దోఁచెన్. ౧ 988

క. ఆ రెంటినడ్డనుస్థలిఁ, జేరనెంచు... కొంత ♦ సేవటికి నుహా
వేగమమున మోహంబును, జేరఁగ కొంచు నుదినిఁ ♦ జేసి యతంచున్. ౧౪

క. కనుబొమలు ముడిచినంతగా, ఘనరోషము దీప్తినొందఁ♦గాఁ బట్టు బిలం
బునఁ జిక్కిన ఫణిపుంగవంబును బోలుచు నూర్పుచు ♦ భూరితరముగన్.

సీ. కుపితసింహాస్యంబు♦కైవడిని రాముని చే భయంకరుఁడయి ♦ చేరి చూచు
రాముని యనుజుఁడు ♦ తాఁ ప్రచండము వలె ప్రజ్వరిల్లెను; హస్తి♦వరము తొండ
ముఁ గదలించునట్లు ♦ తనహస్తము వదలి శిరము ♦ గ్రుచ్చుచు ♦ సర్వశిరము నవ
దృష్టముగాఁ జూచి♦నట్లు క్రిందికి నుడువు స్వాంతము ♦ దిప్పి

తే. మైచి కనుగొంటిమాను♦వాఁడిగాఁగ
నష్టముగఁ బరువఁ జేయుచు ♦ నన్నలోన
బలికె; జనకుని సూన్రత♦పాలనంబు
ధర్మ సద్దానికిని హాని ♦ తగులునసుచు. ౭౫ 991

*చ. మనుజులు నీవు ధర్మమును ♦ మానినఁ, దామును దానిఁ జేయఁ కే
వనములపాలు సేయఁగల ♦ వారను శంకను లోఁ దలంచి యీ
వనము లేకగ సంభ్రమము ♦ వారికి యొందుట యిట్టి ధర్మమా
ట్లనిన సమర్థతం దనను♦నట్టి స్వపీడ నీవు రాఘవా!. ౫ 992

తే. ఇట్టి నీవును దుర్బల♦మే యనఁదగు
దైవమును బ్రబలంబని ♦ తగ నుడించు
టరయ భ్రాంతిని బొందిన♦యట్టులున్న
దనుచుఁ దోఁచె లేకున్న ని♦ట్లాడుటెట్లు. ౬ 993

---

* ధర్మదోషప్రసంగేన లోకస్యానపశంకయా - అని మూలము. ఈపద్యములోనున్న యర్థము వాల్మీకిలనుండి గ్రహింపఁబడినది.

క. బలహీనులకే దైవము, గలిగించును నమ్మకంబు ♦ గావున వారే
లలి గ్రహియింతురు పౌరుష, ములమానుచుమఱియుదైవ♦ము సదానిరతిన్.
ఆ. తనయపేక్షఁ దీర్చు♦కొనుచుండు వేఱొక, మనుజు నాశ్రయించి ♦ కనుక నద్ది
మిగుల దీనమైన♦దగు శక్తిలేనట్టి, దానినేల పొగడఁ ♦ బూనితీవు?. ౭ 995
క. పాపాత్ములైన కైకయు, భూపతియును బాపులనుచు ♦ బుద్ధిని రామా!
యేపారదొ యనుమానము, పాపులునగు వారిదైన ♦ పనుపు వదలినన్. ౭౺
* తే. ధర్మహానియు నెంతమా♦త్రంబు గలుగ;
దంబయును జనకుండు ధ♦ర్మాత్ములట్టి
వారి పాపాత్ములని యెట్టి♦భంగి సంశ
యించెదీవని యడుగుదు♦వేని? వినుము. ౮ 997
సీ. ధరణీతలంబున ♦ ధర్మంబు వెలుపల వ్యాజంబుగాఁ గనఁ♦బఱచి దానఁ
దమచెడుకార్యముల్♦తగునట్లు సాధించుకొనువారు, మఱి ధర్మ♦మునుసమాచ
రించెడు విధమున ♦ నంచితవేషంబు ధరియించి తమవగు ♦ తప్పులెల్ల
దాన నాచ్ఛాదింపఁ ♦ దలఁచి యట్లొనరించువారును, నెందఱో♦వఱలుచుంద
తే. రట్లె వీరును రామ, ప♦ట్టాభిషేక
మొగి నొనర్పఁగఁ బూనిన♦ట్లొప్ప మెఱయఁ
బైకి న్యాయంబుఁ జూపుచు ♦ వాస్తవమున
విప్రియము నీకుఁ జేసెడు ♦ వృత్తిగలిగి. ౮౺ 998
†క. నీయభిషేకము నిలుపఁగ, నే యెంచుచు నిట్టి దుష్ట♦వృత్తిం గనినా
రీయది తెలియదొకో? నీ,కోయనఘా! నాదుమాట ♦ నొక్కటి వినుమా!. ౮౺
సీ. అభిషేకమునకు ము♦న్నల తల్లిదండ్రులీ భంగి దుర్మంత్ర ము♦పాయముగను
జేయఁ బ్రయత్నించి♦యే యున్నవాగలు కాకున్నచో బహు♦కాలమునకుఁ
బూర్వమే వరమియ్యఁ♦బూని వచించెను గాన నాతండింత ♦ కాలమీయ
కుండునే? యిచ్చియే ♦ యుండు నీకైకయు నడుగకయుండునే?♦యరయు మిద్ది
ఆ. వరము నిప్పుడీయ♦వలసి వచ్చుటయును, గలుగదింక వీర♦త్మాతలమునఁ
బెద్దవానినిన్ను ♦ విడిచి నీతమ్మున, కతులరాజ్యమీయ ♦ ననువుపడునె?. ౧౦
ఉ. అన్నను మాని తమ్మునకు ♦ నాదృతి రాజ్యము నీయఁబూనఁగా
నెన్నుట లోకులందఱును ♦ నెంతయు ద్వేషముఁ జూపువారు; వా
రున్నతి మీఱ నిట్టిపని ♦ కొప్పిన వారిది యెంతమాత్రమో
యన్నరొ! యోర్వఁజాలఁ గృప ♦ నారసి నన్ను క్షమింపఁగాఁదగున్. ౧౦౺
చ. జనకునివాక్యపాలనము ♦ చక్కనిధర్మము గాదె? యంచు నీ
వనుదువయేని? సాధుమతి♦వైనను ధర్మము దేనిఁ బట్టియో

* దీనియుత్తరార్థము వ్యాఖ్యాతల యవతారిక కని తెలియవలయు.

† ఈపద్యమునకు మూలము వ్యాఖ్యానాభిప్రాయమే యని తెలియఁదగు.

మునుఁబడి నీకసంపదను ♦ బూనిన యాస్మృతి యిప్పు డివ్విధిన్
వనములఁ గేగుటాప్పునను ♦ భంగిని ఖేదము నొంది యున్నదో ?. ౧౧ 1002

తే. ఏల మోహము చెంది నీ♦విట్టులున్న, వాఁడవో నాకు మాత్రము ♦ వసుమతీశ
వాక్యపాలనధర్మమే ♦ పరున కైన, ద్వేష్యముగ నున్నదే కాని ♦ ప్రియముగాదు.

క. పౌరుషకృత్యంబునఁ బ్రతి, కారము సేయుంగ శక్తి ♦ గలవాఁడవు త్వ
ద్వైరమునఁ డిపుడు స్వప్రియ, దారపరింగతుఁడు గాన ♦ ధర్మముఁ బాసెన్.

తే. కాన నతినిందిత మధర్మ ♦ కారణంబు
నైన యాజ్ఞను జేసె న♦ద్దాని నీవు
చేయఁబూనిన నెట్లొకో ? ♦ సిద్ధమిపుడు
చెందియో మోహమిట్లుగఁ ♦ జేయఁ జనుట. ౧౫ 1005

సీ. కపటపరంబులఁ ♦ గల్పించి యభిషేక విఘ్నమొనర్చి రీ ♦ విధిని వార
లొనరించిరని నీదు ♦ మనమునఁ దోఁపక యున్నదే,వగదీని ♦ కెన్నిపుడు
కలుగుచున్నది నాకుఁ ♦ గాన ధర్మంబిదియును లోకగర్హితం ♦ బనఁగఁదగును
గాని యనుష్ఠింపఁ♦గాఁ దగినది కాదు; కామలోలత నవ్వు ♦ గాని నీకు

తే. నప్రకృతిని గోరి తలిదండ్రు ♦ లనెడు పేరఁ
దాల్చియున్న యమిత్రులు ♦ ధర్మకీర్తిఁ
జెప్పఁగా దానిఁ దీర్ప నీ♦చిత్తమందు
నైన నెట్లు తలంపనో ♦ నరసి చెప్పుము !. ౧౭ 1006

చ. జననికిఁ దండ్రికిట్టి విధ ♦ సంగతబుద్ధియుఁ బుట్టెనట్లు నా
ఘనతర దైవయత్నమగుఁ ♦ గాని యిదీయము గాపటందువో
వినుమట్లు దైన వారివగు ♦ విప్రియభాషము దైవసంగరా
దనఘ! విధిప్రమాణమును ♦ గూరియు నాకు సుచింప నంతయున్. ౧౮ 1007

తే. కాతరులు వీర్యహీనులు ♦ కడఁగి దైవ
మనుసరింతురు గాని, శౌ♦ర్యాధికులయి
చిత్తదార్ఢ్యంబుఁ జెందిన ♦ యుత్తమజను
లట్టి దైవముపాసింప ♦ రాత్మలందు. ౧౯ 1008

క. తమకార్యంబులఁ దాము, యత్నముచే సాధించుకొంద్రు ♦ పౌరుషమున దై
వము నడఁగఁ ద్రొక్కి నవ్వఁడు, సమర్థుఁడగు వాఁడు దైవ♦సమ్మతిఁగొనుచున్.

క. తనపనులఁ జెఱుచుకొని నష్టనమున శోకింపఁ డిపుడు ♦ మనుజులు దైవం
బున కెంతశక్తియో పురుషునిశక్తి యదెంతో కనులఁ ♦ జూతురుగాదే?. ౨౧

తే. పురుషకారమె యధికమో ♦ పుడమి దైవ
యత్నమే బలవంతమో ♦ యని యిపుడిటఁ
దారతమ్యంబు రెండింటఁ ♦ దగిన దాని
స్పష్టముగఁ జేయువాఁడ నీ♦సమ్ముఖమున. ౨౨ 101

క. నీదగు నీయభిషేకము, నేదైవము మాన్పినట్టు ♦ లెంచెదవో? మది౯
ఆదైవమె మత్పౌరుష, మేదిక్కుననుండకుండ♦నే చేయంగ౯. ౧౯ 1012
క. జనులెల్లఁ జూడఁగలరిదె, మనమున భయదాంకుశంబు ♦ మాట సరకుగాఁ
గొనకయె మదబలగర్వం,బున గని నిగళములఁ ద్రెంచి♦పోయెడు గజము౯.
క. కరము చమత్కృతి మావటి, మరలించెడురీతి నేను ♦ మరలించెద వి
స్ఫురదాత్మపౌరుషంబునఁ, బరికింపుము రామ! నాదు♦పౌరుషశక్తి౯. ౨౦
తే. ఎల్లదిక్పాలకులు వచ్చి♦రేని ముజ్జ
గములుఁ బైనెత్తివచ్చినఁ ♦ గడఁగి యిపుడు
జరగఁదగు రామునభిషేక♦గురుతరోత్స
వమును నిలుపంగఁ జాలవు ♦ పలుకులేల?. ౨౧ 1015
చ. జనకుని మాటయేటికిఁక ♦ క్ష్మాపతివైతివి నీవు రామ! యే
జనులు రహస్యచర్యల నె♦సంగి మహాటవి నుండునట్లు ని౯
బనుపఁగ నెంచిరో వినుము ♦ వారె చతుర్దశవత్సరంబు ల
వ్వని వసియింపఁగాఁ గలరు ♦ పంతముమీఱి నొనర్తు నాక్రియ౯. ౨౨
సీ. పట్టాభిషేకోత్స♦వము నీకుఁ గాకుండ భంగమొనర్చి, యె♦వ్వతె కుమారు
నకును రాజ్యము గట్టు♦టకుఁ గోరుచున్నదో యామెకుఁ దండ్రికి♦నాత్మలందుఁ
బొంగెడు పేరాసఁ ♦ బోకార్తు; నాపౌరుషమునకు ముందు దై♦వమును నిలువఁ
జాలదట్లాట నే♦జనుఁడైన నాతోడఁ బగఁగొనునేని య♦వ్వానికరయ
ఆ. నాదుపౌరుషమున ♦ నేదుఃఖమొనఁగూడు,నట్లు దైవమున సు♦ఖాప్తిలేదు
భయదరీతినాదు ♦ పౌరుషములరారు, వినుమ! యింకమీఁద ♦ విశ్వమెల్ల. ౨౪
క. శతదశకవత్సరములీ, వతులితగతి నేలి, పిదప ♦ నటవికిఁ జననీ
సుతులిద్ధరణిం బూనుదు, రితరులకీ రాజ్యసుఖము ♦ లేటికి గలుగు౯. ౨౫
క. జనులను బాలించుచు న,న్మనుజులఁ దనయాత్మభవుల ♦ మాడ్కిం గనఁగాఁ
దనయులకుఁ జెప్పి పిదప౯, మునుపటి రాజర్షివృత్త♦మునఁ గానలకు౯. ౨౬
క. అరుగందగునని శాస్త్రో,త్కరమాదేశించుఁ గాదె? ♦ ధర్మాత్మా! రా
డ్వరుమనసు చంచలమ్ముగఁ, బరఁగెడు నిపుడట్టులౌటఁ ♦ బంతము మీఱ౯.
సీ. రాజ్యంబు గ్రహియింప♦రాదు కైకొనినచో బహువిధభేదముల్♦ప్రబలునందు
నని శంకనొంది రా♦జ్యమును గైకొనవేని వీరుండవీవు నే ♦ విక్రమమున
నీకును దోడయి ♦ నిలిచి సాగరమును జెలియలికట్ట పో♦రలకయుండఁ
గాపాడుగతి నెట్టి ♦ కలఁత నొందకయుండఁ గాచెద నిటుచేయఁ ♦ గల్గనేని
తే. వీరలోకంబునకును, ద♦ప్పినమనుష్యు,వంటివాఁడనె యగుదునేఁ ♦ బ్రతిన నిట్లు
చేయువాఁడను; నీవు వ♦సిష్ఠముఖుల, నెల్లరం గూడి రాజ్యంబు♦నేలుపూన్కి.
సీ. మంగళద్రవ్యస♦మ్మానితజలముల నభిషిక్తుఁడ వగుమ! ♦ యప్పనికిని
బూనుమా! యెవ్వరైన ♦ మానవనాథులు పైకెత్తివచ్చిన ♦ వారినెల్ల

నారించుటకు సేన ♦ బలముసఁ జాలుదు నా యాకరద్వయి ♦ నాశరీర
భూషణాగ్రముగాదు ♦ భూరిధనున్నను బాహ్వలంకృతిగఁ, దా♦ల్పంగ లేదు
ఆ. సీరభూషణముగ ♦ నారంగ నడుమునఁ, గట్టినాఁడఁగాను ♦ గ ట్టిదీని
శరములివ్వి యురుల ♦ స్తంభింపఁగాఁ జేయు,నమునుపంగ లే♦నహాగ్య ధైర్య!. ౩౦౪
క. వినుమీ నాల్గాయుధములు, సనిలో శత్రువుల నెల్ల ♦ నణఁపఁగ ధరియిం
చిననాట నట్టిపని నే, యునరుపఁగాఁ జాలియుందు ♦ నుగుణరశక్తా. ౩౧ 1023
చ. అరియగు నాకనం దతని♦నట్లు సునంఘముఁగూడియుండ నీ
యు; నహీనతేంబు వాసవుఁడే ♦ ద్యునను వాడిమునం దెలంగి భీ
కరమయి విద్యుదాభమగు ♦ కాంతిని మీఱి యుడుంగులుల్ దగం
బరఁగఁగ నొప్పు ఖడ్గమున ♦ వ్రయ్యలుచేయక మాన నగ్రజా!. ౩౨౪ 1024
సీ. వితతమామకఖడ్గ ♦ హతులందంతానళి హయవరదనుల క♦రాంఘ్రులూరు
వులు శిరస్సులు తెగి♦భూమిపైఁ బొడిపోడియయి పడియుండఁగా♦నది భయంక
రాటవిగతిని ♦ సంతరం జేలేక సంచరింపఁగఁగూడఁ ♦ జాలకుండు
సిగగో మాండుము రామ! ♦ యుప్పుడే నాఖడ్గధారాహతంబులు ♦ భూరిదీప్తి
తే. యుతమగు శత్రువుల దంతి♦తతులు మండు
పర్వతములట్లు; విద్యుత్ప్ర♦భాయుతాంబు
దములరీతిని గనదగు ♦ ధరణిఁ గూలఁ
గలవు; వినుమింక నా, నాదు ♦ కార్యగతులు. ౩౬౪ 1025
సీ. ఉడుమును జంతువు ♦ యొక్కచర్మంబునఁ జేసినకవచంబు ♦ శింజనిదగు
త్రేటుతాఁకక యుండ ♦ వ్రేళ్లకుఁ దగిలించి బలువిల్లుదాల్చి నే♦నిలిచియుండఁ
బురుషుండు తానని ♦ బుద్ధిలోఁ దలఁచినవాఁడెవ్వఁడు నునగ్ర♦భాగమందు
నిలువఁజాలెడు?; మఱి ♦ నలఁతుల తీరుస నందలుఁ బగిగిడ♦నట్టివారి
తే. యొక్కబలవంతుని న్నేను ♦ నెక్కసాయ
కములఁ జెక్కంత్రజనుల నొ♦క్కబలు బాణ
మును బ్రయోగించి యొగఁజిమ్ము♦చు నిటు ద్విరద
హయనరుల మర్మముల నాటు♦నట్లు వైతు. ౩౬౪ 1026
క. విను నాయస్త్రమహాత్వం, బునిపుణమా తత్ప్రతాప♦ము విభూ! భూజా
నిని రిక్తవానిఁ జేయఁగ, నినుఁ బ్రభుతం గనఁగఁ జేయు♦నేర్పుం జూపా!.
సీ. చారుచందనపంక♦చర్చకుఁ గేయూర ధారణంబులకు వి♦త్తముల దాన
మొనరించుటకు మిత్ర♦జనులఁ బాలించుట కీనాభుజద్వయ ♦ మంత యుక్త
మయియుండ నిపుడిది ♦ యవ్వాని విడనాడి భవదభిషేకోత్స♦వమ్ముఁ జెఱుపఁ
గ ర్తలై తగువారి♦కర్మంబుఁ దొలఁగించు కార్యమునకుఁబూనఁ♦గలదు రామ!

* బద్ధగోధాంగుళిత్రాణే-అను దానికి సీసపాదద్వయము తెనుఁగని తెలియఁదగు.

తే. యరి యెవఁడు నీకు నవ్వాని♦యశము మిత్ర
తతి నసువులను దలుముదు ♦ ధరణియెల్లఁ
ద్వదప్వశంబును గాఁజేయఁ ♦ దమి ననుజ్ఞ
యిమ్ము నీకింకరుండనె ♦ యేను జమ్ము!. ౪౦ు 1028

చ. అనివచియింపఁగా రఘువ♦రాన్వయవర్ధనుఁడైన రాముఁడా
తనివచనంబుల న్వినుచుఁ ♦ దన్నయనాంబువులం గరాంబుజం
బున నెడఁబాపి తద్వచన♦ముల్ తనకిష్టము లేమిఁ జాలుస్వీ
యనయనబాష్పపూరముల ♦ నట్టులె వాపి మృదూక్తులొప్పఁగన్. ౪౧ 1029

తే. లక్ష్మణా! మృదుచిత్తవి♦లాసయుతుఁడ, వేల యీరీతిఁ బల్కెద ♦ వేను దండ్రి
పలుకులందె స్థిరంబుగ ♦ నిలుతుఁగాని, దాని మీఱెడువాఁడను♦గాను నిజము.

క. తనయుండెప్పుడు గానీ, జనకుని యాజ్ఞలమెలంగఁ♦జను; వరధర్మం
*బననిదియే యని యెఱుఁగుమ, యనుజా! యీరీతినేల♦యాడితొ చెపుమా!.

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

రాముఁ డడవులకుఁ బోవఁ గౌసల్య యంగీకరించుట.

క. జనకుని యాజ్ఞాపాలన,మునసే తనదృష్టి నిలిపె ♦ మురిపెపుఁదనయుం
డని నమ్మిన కౌసల్యయు, ఘనబాష్పోదకనిరుద్ధ ♦ కంఠస్వరయై. ౧ 1032

చ. తనయునిఁ గూర్చి యిట్లనియె ♦ ధర్మయుతంబుగ నింతదాఁకఁ జిం
తను గనకుండుఁ బ్రాణివిహి♦తంబుగఁ బల్కును ధర్మచింతతం
దనరు, మదీయగర్భమున ♦ ధారణిపాలమహేంద్రుఁడన్న కీ
ర్తినిగను ధర్మమూర్తికిని ♦ దేజునఁ బుట్టినవాఁడు చూడఁగన్. ౧౫ 1033

తే. ఇట్టి యీరాముఁ డెవ్విధి ♦ నిలను రాలి
నట్టి ధాన్యకణంబుల ♦ నరసి యేఱి
కొని యదెట్టులు జీవించుఁ ♦ గోరి యెవని
యనుచరులు భటులెల్ల మృ♦ష్టాన్నమెలమి. ౨౫ 1034

క. అనుదినముం దినుచుందురొ, తనయుం డీరాముఁడు వన♦తలమున మూలా
ళిని బండ్లను దినియుండం,గను జాలును; మిగుల సుగుణ♦గణయుతుఁడితఁడో.

చ. మనమున కింపుఁ బెంపఁగల ♦ మాన్యుఁడు రాముఁడు పుత్రుఁ డిట్టివా
నిని నృపుఁ డివ్విధంబున వ♦నిన్ వసియింపఁగఁ బంపుచున్నవాఁ

---

* ఈపద్యచతుర్థభావము మూలార్థసారభూతమని స్పష్టముచేయ వ్రాయఁబడినదని తెలియ
వలయు.

డనువచనంబు విన్న నెవ ♦ రాత్మలం నమ్ముదు రెన్న ఘోరమి
ప్పని తలంపంగ రానిదయి ♦ వర్గిలుఁ గావున నమ్మ రెవ్వరుణ్. ౩౫ 1036

తే. అట్లు నమ్ముదు రేని నీ♦యట్టివాని, కిట్టి భయము జనింపఁగ ♦ నింక నునకు
నిట్టు లేగతి గల్గునం ♦ చెన్ని నృపుని,వలన భయమును బొందెడు♦వారు వారు.

చ. జనములు కింపుఁ గూర్పుటకుఁ ♦ జాలిన నీవిటు ఘోరకాననం
బున నివసింపఁబోవుటకుఁ ♦ బూనితి విట్లగుటారయుణ్ జగం
బున సుఖదుఃఖసంతతులఁ ♦ బూనిక చే విధి యొగ్గుటించుఁగా
వున బలవత్తరంబది సదా ♦ యో యని పల్లముగా నెంచుంగనా. ౩౭ 1038

సీ. ననుఁ బాసి నీవేగ ♦ నా దేహమునఁ బుట్టుశోకాగ్ని యద్దాని ♦ నోకుమార!
త్వదనర్శనము యభి♦వర్ధితంబుగఁ జేయు వాయువు; నావిలా♦పములు దుఃఖ
మే సమిధలు; మఱి♦యేడ్పునేన్నిగ యయ్యగ్ని నేర్చెడునట్టి♦యాహుతియగు
నినుఁ గానకట్టిచిం♦తనుమసంబును నేను బాష్పమే ధూమమూ♦బహుళనుగుచు

తే. వెతలు నిట్టూర్పులే దాని ♦ వృద్ధినొందఁ
గలుగ, నేఁ జేయుయత్నము ♦ కడుభయంక
రాకృతిం దరికొన్న శో♦కాగ్ని నన్నుఁ
గార్శ్యమొందించి దహియింపఁ♦గలదు నిజము. ౭౫ 1039

క. ఘనశోకాగ్నియె శిశిరం,బున మంటనఁ దడిసియున్న♦పొదను వగనవా
డను జేసి యగ్ని కాల్చెను, ననువున ననుఁ గాల్చు నిశ్చ♦యంబిది పుత్రా!. ౮

క. తనవత్సంబును ధేనువు, వెనుకొని చనునట్లు నిన్ను ♦ వెనుకొని వత్తుణ్
దనయా! నీవెచ్చటికిం, జనియెదవో యచటికనుచు ♦ జనని వచింపణ్. ౯ 1041

క. విని యాపుమన్నభుఁ డిట్లనియెం గడువగలఁ బొగులు ♦ సంబను గని యో
జననీ కైకేయిగా వం,చనమున దురపిల్లువాఁడు ♦ జనకుఁడు మిగులణ్. ౧౦౫

క. వని కేనుం బోయెద నీ,వును దండ్రిని విడిచి రాఁగఁ ♦ బూనినచోఁ జ
చ్చునుగాని బ్రతుకఁడిది నిజ,మున నొప్పదె; పతిని విడుచు ♦ టతివకు మిగులణ్.

తే. క్రూరకార్యము సుమ్మి! యా♦క్రూరకృత్య
మీవు చేయంగరాదింక ♦ నెవఁ డలంప
రాదు బహునీచమైన కా♦ర్యంబు గాన;
జనకుఁ డినకులతిలకుండు ♦ క్ష్మావిభుండు. ౧౨ 1044

క. జీవించియుండు దనుకణ్, నీవతనికి సేవచేయు ♦ నిశ్చితమతివై
కావింపుము యప్పని యది,యే వనితకుఁ బరమధర్మ ♦ మిది జనసుతమా. ౧౩

క. అనుచుఁ గుమారుఁడు వినిపిం,చినఁ గౌసల్యయును ధర్మ ♦ జృంభితమతియై
టను సంతసపడి దుఃఖం,బునడఁచు రాముఁగని పల్కెఁ ♦ బూజ్యమనీషా. ౧౪

క. నీచెప్పినయట్టులుగా, నే చేసెద నేనటంచు ♦ హితముగఁ బలుకన్
[1]సూచకవిభేది, వినుత మ,హాచరితుఁడు ధార్మికప్ర♦జాగ్రేసరుఁడున్. ౧౪

క. కరుణానుతి రాముండా, పరమతపస్విని వచించు♦పల్కులను విని యా
తురమున సుతియుఁ దపించెడు, తరుణీరత్నమును గాంచి ♦ తగ నిటు పలికెన్.

క. నే నెట్లో నీవు నటులే, యానతి జవదాఁటకుండు♦నట్లుగఁ జేయం
[2]గా నౌ, నతండు భర్తయు, భూనాథుఁడు దేశికుఁడు ప్ర♦భువు శ్రేష్ఠుండున్.

ఆ. ఎల్లరకును ధర్మ ♦ మీరీతిఁ జేయఁగాఁ, దగునటంచుఁ జెప్పఁ♦దగును; గాన
నతని పంపుచేయు ♦ టర్హమే [3]యీనవ, పంచవత్సరములు ♦ వనమునందు. ౧౬

క. శ్రమముం బొందక విహరిం,చి మరలఁ గడుఁ దమిని నీవు ♦ చెప్పినయట్లే
సుమహితచరితా! నిలిచి సు,ఖముగన్ బురినుండు ననినఁ ♦ గౌసల్యమదిన్.

చ. తనయునియందు వత్సలత ♦ తద్దయుఁ గల్గినదౌట మోమునం
గనుఁగవనీరుచిమ్మి పెను♦కాలువగాఁ బ్రవహింపఁ జాలనా
ర్తినిగని యాప్రియాత్మజుని ♦ దివ్యతనూరుచిఁ బొల్చువాని నొ
య్యనఁగని శత్రుతంగనిన♦యట్టి సపత్నులయుండ నుండఁగన్. ౧౭ 1052

చ. అలవియెగాదు నాకు జన♦కానుమతిన్ వనికేగు నిశ్చయం
బొలయునయేని నీమదిని ♦ నొయ్యన వన్యమృగిన్ బలెన్ వన
స్థలముల నీకు సంతతము ♦ సంతసమే గలిగించు నన్ను భీ
తిలుదువటంచుఁ జెప్పకయె ♦ తెప్పునఁ దోడ్కొని పొమ్ము రాఘవా!. ౧౯

చ. అని వచియించి తన్నుఁగని ♦ యాతురయై కడునేడ్చుతల్లినిం
గని జననీమహార్తిని ద♦గన్ బెడవాపఁగ నెంచి ధీరుఁడై
తనరియు రాముఁడేడ్చుచును ♦ దల్లిరో! నాపలుకాలకింపుమా
వనితకదెంతదాఁక నను♦పంచకముండునొ యంతకాలమున్. ౨౦ 1054

క. పెనిమిటియే దైవంబౌ, పెనిమిటియే ప్రభువు, కాన ♦ విభుఁడే నాకొ
క్కనికేకాక నియామకుఁ, డనఁ జనుఁగా నీకు నాకు ♦ నతఁడు సతతమున్. ౨౧

సీ. పార్థివుం డతఁడు ప్ర♦పంచమునకునెల్ల నధిపుఁడై మతిమంతుఁ♦డయి చెలంగ
మనకుమాత్రమె విభుం♦డనఁబడకుండునే?యతఁడుండు పర్యంత♦మంబ!మనము
నాథులమే కాము; ♦ నాథుఁడెట్టిండైన నవతులవలనిదా ♦ సాధ్వసంబు
పాయునే యందువో ♦ ప్రభువగు భరతుండు ధర్మాత్ముఁడగును భూ♦తప్రియంవ

1 సూచకవిభేది=దుష్టసంహారకుఁడు, వినుతమహాచరితుఁడు=పొగడఁబడుచు శ్రేష్ఠమునగు చరిత్రము గలవాఁడు.

2 రాజా భర్తా గురుశ్శ్రేష్ఠ స్సర్వేషా మీశ్వరః ప్రభుః-అని మూలము. ఈవిశేషణములే పదమున ననుసరింపఁబడినవి గాని పద్యపూరణార్థము కావని యెఱుంగునది. 3 ఇమానితు మహారణ్యే విహృత్య నవపంచచ-అని మూలము. తొమ్మిదియైదు అనిచెప్పుట సంఖ్యకొలఁదిగఁ దోఁచుటకై యని యెఱుంగునది.

తే. డుండు నేఁ గానఁ దల్లివై ♦ యుండు నీకు
సత్ప్రియము సేయఁ జూచునే? ♦ యఖిలధర్మ
తత్త్వమెఱిఁగిన యాతండు ♦ తగినభంగి
నెప్పుడు సేవించుచుండును ♦ హితమెఱింగి;. ౨౨। 1056

క. వనములకేనుం బోయిన, యనంతరము లేశమైన ♦ నవనిపు విషయం
బున నీవు ప్రమాదంబును, గనకాత్మజ దుఃఖనుతఁడు ♦ గని మదియందున్.

క. ఆయాసంబును బొందక, యే యుండెడుగతిఁ గొలిచి♦యే జాగ్రతగా
నోయంబ! యుండుమా! విను,మా! యాతఁడు వృద్ధు, దుఃఖ♦మునిభయనంబా.

తే. కాన నాతని నురణంబుఁ ♦ గాంచఁజేయ
కుండ లాగున హితము లె♦న్నో యొసగ్చి
మానసు సంరించుచుండుమా ♦ యనవరతము
వ్రతము లుపవాసములు సల్పు ♦ వనితవైన. ౨౫ 1059

క. పరమోత్తమురాలని యిలా, ధరఁగీర్తి యుశేముందియున్ ని♦తాంతము ప్రాణే
శ్వరు ననుసరింప కుండిసఁ, బరఁగున్ భాసమతి యగుచు♦బహుదూషితయా.

*వ. పెనిమిటికాని విప్రునకు ♦ విస్తృతభక్తి నమస్కరింప కు
న్నను సురపూజలం దగి నో♦సర్వకయున్నను భర్తృసేవచే
సిసఁ బరమోత్తమంబయిన ♦ జిష్ణుని పత్తనమే లభించు న
వ్వనితకు; సర్వకాలమును ♦ భర్తృహితప్రియకార్యసంగతిన్. ౨౬। 1061

ఆ. వనితయుండవలయు ♦ పరధర్మమీయది
ముందుచుండి విప్ర♦ముఖ్యులఁ దగు
నాచరణములలన ♦ సరయంగఁబడియె వే
దములు, స్మృతులు, తెలుపు ♦ ధర్మమిదియె. ౨౭। 1062

క. క్షేమముగ నేను వచ్చుట,కై మానిని! శాంతికాది♦కములనఁబడు స
ద్ధోమములఁ, బుష్పముఖముల, నేమంబున దేవవరుల ♦ నిశ్చలభక్తిన్. ౨౮

క. అలరింపవలయుఁ బూజన,ముల సువ్రతులయిన విప్ర♦ముఖ్యులఁ బూజా
దుల ముదమొందఁగ జేయన్, వలయును నేవచ్చునంత♦వఱకుం దల్లీ!. ౨౯।

క. నాయాగమనముఁ గోరుచు, నోయంబా! నియమ నీతు ♦ లొప్పఁగ శాస్త్రం
బేయే పదార్థములఁ గొనఁ, బ్రాయికముగఁ గలుగుచుండుఁ ♦ బొపస్థనుచున్.

ఆ. ఆజ్ఞచేసియుండు ♦ నట్టి మాంసాదుల, వదలి సాత్త్వికములు ♦ వఱలునట్టి
భోజనంబుఁ గొనుచు ♦ నోజ నారాకకు, నెదురుచూచుచుండు ♦ మింక నీవు.

* పెనిమిటికాని విప్రునకు అనుదానికి గోవిందరాజీయవ్యాఖ్యలోఁ "భర్తృభిన్న ద్విజా
[illegible]

చ. వనములనుండి నే మరలి ♦ వచ్చినమీఁదట ధార్మికోత్తముం
డనఁబడు రాజు ప్రాణముల ♦ నంగమునన్ ధరియించియున్నచో
జనని! భవత్సుకాంక్షలను ♦ జాలఁగఁ బొందెద వీవటంచుఁ జె
ప్పిన యల రాము పల్కులను ♦ వీనులకింపగు వానినెంతయున్. ౩౧ 1067

చ. వినియును బుత్రశోకమున ♦ విహ్వలయై కడు బాష్పవారిచే
త నయనముల్ కలంగ గుణ♦ధాముని సూనునిఁగాంచి వీర! నీ
మనమున నిశ్చయించితివి ♦ మాటను దాఁటకపోవఁగాఁ దగున్
వనమునకంచు, దానినొక♦భంగిని ద్రిప్పఁగఁ జాలనే నిఁకన్. ౩౨ 1068

క. కాలప్రభావ మీయది; కాలంబు నతిక్రమింపఁ♦గా రాదుగదా?
యాలోచింపఁగ నిజమిది, యేల యిఁకం బలుకు లడవి ♦ కీవు చనఁదగున్.

క. ఏకాగ్రమానసుండవె, యై కానకుఁ బొమ్ము; పుత్ర! ♦ యఖిలశుభంబుల్
నీకగుఁ గాక ప్రభుత్వము, నీకలవడుఁగాక మరలి ♦ నీవిటురాఁగన్. ౩౩ 1070

క. శ్రమములు దీఱిన మఱి సౌఖ్యముగానే నుందు; భాగ్య♦కలితుండవు నీ
వమలినబుద్ధిం బితృవాక్యమునుం బాలించి తండ్రి ♦ యప్పు తొలఁగుటన్.

క. కృతకృత్యుఁడవై యిచ్చటి, కతిముదమున రాఁగఁ బరమ♦మగు సౌఖ్యంబున్
బ్రతిలేనిదాని నొందుదు, హితవచనా! రఘుకులాబ్ధి ♦ హిమకర! రామా!.

క. ధరణిని దైవముగతి యిక్కరణిం దగునంచు నెంచఁ♦గా నెవ్వరికిం
దరమే గాదు కనుకనే, పరమహితంబయి మదీయ♦వాక్యమలరినన్. ౩౫ 1073

ఆ. దానిఁ ద్రెంచివైచి ♦ కానకుఁ బోవనిన్
బురికొలుపుచునున్న ♦ వరయఁ బుత్ర!
భుజబలాఢ్య వనికిఁ ♦ బొమ్మిప్పుడే నీవు
మరలి రమ్ము క్షేమ ♦ మండనముగ. ౩౬ 1074

చ. పురి కరుదెంచి యింపయిన ♦ పొంకపుఁబల్కుల నాకు నీవొగిం
బరముముదంబుఁ గూర్పఁగల♦వాఁడవు; రామ! చతుర్దశాబ్దముల్
వరుసఁగ నేగఁగా జడలు ♦ వల్కలముల్ ధరియించి యింటికిన్
మరలి కుమార! రాఁగ నిను ♦ మాన్పుగఁ జూచెదు కాలమిప్పుడే. ౩౭ 1075

ఆ. నాకుఁ గలుగుఁ గాక ♦ నాకుమారా! యని
వనికి నేగ దృష్టమ♦గనె తలంచి
యుండు టెఱిఁగి యాదరో♦న్నతి శుభలక్ష
ణునకు నీయఁగోరె ♦ ఘనశుభాళి. ౩౮ 107

ఇరువదినాలవ సర్గము సంపూర్ణము.

౨౫ - వ సర్గము.

-- కౌసల్య శ్రీరాముని దీవించుట. --

సీ. అంతమనస్విని ♦ యగుచు కౌసల్య యాశోకంబు విడిచి తా ♦ శోకమందు
మునుఁగుటచేతఁగ ♦ ల్గిన యశుచిత్వంబు నుపశమింపఁగఁ జేయు ♦ నొకఁ దలంచి
యాచమనము చేసి ♦ యతనికి మంగళాశిషముల నాకృతిఁ ♦ జేసె నిట్లు
రఘువర్య! వనికిఁ బో ♦ రాదని నిలుపంగ నలవిగాదయ్యె నా ♦ కిపుడు కనుగు
తే. గనుపుత్రక వెంటనే ♦ కదలిరమ్ము, వచ్చి పూజ్యమహీపాల ♦ సుతుల వసునఁ.
వెలఁగుసత్ప్రశంసంబు ♦ చేసికొనుము; చిన్నతనమునుండి నీ ♦ వెన్ని నుదిని.

క. పరిపూర్ణముగాఁ బ్రియమునను, నరయుచు నే ధర్మమును స ♦ హర్నిశము తగం
బరిపాలించితివో యది, నిరతం బెల్లెడలఁ గాచు ♦ నినుఁ సత్పరతః. 3 1078

సీ. రఘుప్రవర! యేకాంత ♦ నిచ్చ దేవాలయములచెంత నే దేవ ♦ తలకు నీవు
వందనములు సేయు ♦ చుందువో వారలు కానలందు మహర్షి ♦ కులముఁ గూడుచు
సన్నిధిఁబులు ♦ నిను రక్షింతురు గాక, ధీమంతుఁడా ♦ కౌశికుండు
నీకొసంగినయట్టి ♦ దివ్యాస్త్రములు సద్గుణములకు నెలవగు నీకు ♦ సంతతంబు
తే. సర్వవిధముల నిను రక్ష ♦ ణము సేయుఁ, గాక జనకుని సేవయు ♦ నాదు సేవ
సేయు సేవయు సత్యంబుఁ ♦ జెప్పు వ్రతము, గావ జీవింపుమా! చిర ♦ కాలమీవు.
సీ. మనుజశార్దూల! కా ♦ ననములలోఁ జరియించుచుఁ దెలియక ♦ యున్నప్రత్య
వాయముల్ నిను నా ♦ వారినమ్ముచు నాశ్రమములయందున్నట్టి ♦ సమిధలుఁ గుశ
లును బవిత్రములు వ్యా ♦ సవేదికలు మఱి దేవతాస్థానముల్ ♦ దేవపూజ
కయియేర్పఱచినట్టి ♦ యుర్వీస్థలంబులు శైలములును మహావృక్ష ♦ ములును లతలుఁ
తే. జలచరంబులు మృగములు ♦ సింహములును
పక్షులును సర్పములును గా ♦ పాడుచుండుఁ
గాక! సాధ్యులు మునిసమ ♦ రంధిసహులు
మునుతమీలు విశ్వేదేవ ♦ గుణములును. ౮ 1080

క. మంగళములనే నీకు నొసంగుచు రక్షింత్రుగాక ♦ సతతము సుకుమా
రాంగా! ధాతృవిధాతలు, మంగళముల నొసఁగి ప్రీతి ♦ మనుతురుగాతః. ౮౧
సీ. అర్యము భగ పూషు ♦ లును ద్వాదశాదిత్యదేవతల్ మఱియును ♦ దేవవిభుఁడు
మొదలగు దిక్పతుల్ ♦ మునుమున శుభముల నిత్తురుగాక యా ♦ యుత్తమతులు
ఋతువులు పక్షమా ♦ సతతులు వత్సరములు రాత్రులును దినం ♦ బులు ముహూర్త
ములు నీకు మంగళం ♦ బుల నెప్పుడొసఁగుచుఁ గాపాడుచుండును ♦ గాక! పుత్ర!
తే. ధ్యానవిష్ణన్నయోగముల్ ♦ ధర్మము నిను
సరసి రక్షించుఁగాక! చందురుఁడు దేవ
వద్యుఁడగు స్కంధుఁడట్లు గీ ♦ ష్పతియు మఱి
సప్తకము నారదుఁడును రక్షకులు నీకు. ౧౧౪ 1082

సీ. అన్నితాఁవుల భూరి♦యశమొందు దిక్కులుఁ దదధిపుల్ నాదుస్తో♦త్రములకలరి
నీవేగు వని నెప్డు ♦ నెమ్మిఁ గాపాడుచుందురుగాక కులభూమి♦ధరములెల్ల
సాగరంబులును య♦క్షప్రభుండును వారిపతియు నాకాశంబు ♦ క్షితియు నెల్ల
నదులును బహువిధ♦నక్షత్రములు కుజాదిగ్రహములు వాని♦దేవతలును
తే. బగలు రాత్రులు సంధ్యలు ♦ వానిదేవ
తలును వనినున్న నినుఁగాతు ♦ రెలమిమీఱ
బావనర్తువిధిదేవతల్ ♦ వర్షమాస
పతులు గలలును గాష్ఠలు ♦ వనమునందు. ౧౫ 1083

క. నిరతంబు శుభములొఁగి ని,త్తురుగాక; కుమార! నీకుఁ ♦ దోరపుఁబ్రీతిన్
వరముని వేషంబున వనిఁ, దిరిగెడి నీకెలమి మీఱ ♦ దేవతలెల్లన్. ౧౬ 1084

క. దనుజులు శర్మదులయి ని, న్ననవరతము గాంచువార ♦ లాత్మజ! క్రోధం
బునఁ గ్రూరకృత్యములనే, యొనరించెడు రక్కసుల భ♦యోద్ధతినీకున్. ౧౭

ఆ. కలుగకుండుఁగాక! ♦ క్రౌర్యపిశాచభ,యంబు క్రూరమృగభ♦యంబు నీకుఁ
గలుగకుండుఁగాక! ♦ కానఁ గోఁతులుఁ దేళ్లు, నడవిమక్షికములు♦నంటకుండు.

తే. సర్పములు దోమలును గీట♦జాతులెల్ల
నంటకుండును గాక మ♦హాగజములు
సింహశార్దూలభల్లముల్ ♦ శితదశనల
నొప్పు మృగములు నీకుఁ గీ♦డొనరుప విఁక. ౧౯ 1087

క. కొమ్ములచేతనె కడుభయ,దమ్ములుగానున్న మహిష♦తతులవలన క్షే
మమ్మె దగుఁగాని సుంత భ,యమ్ము పొసంగకయె యుండు ♦ నాత్మజ! నీకున్.

క. నరమాంసముఁ దినుచు భయం,కరముగఁ దగు నితరమృగని♦కరము మదర్చా
పరితుష్టములై వని నినుఁ, గరుణన్ హింసింపకుండుఁ♦గాతం! బుత్రా!. ౨౦౺

క. తనయా! మార్గంబులు నీ,కనుకూలఫలాదులొప్ప ♦ నమలశుభములై
తనరారుఁ గాక సిద్ధిం,గనుఁగాక పరాక్రమములు ♦ కలకాలంబున్. ౨౧

క. చనుమింక శుభము లందుచు, వనమునకుం బుత్ర! వ్యోమ♦వర్త్మచరులు గాఁ
దనరెడి దివిజులవలనన్, గనుచుందువుగాక శుభని♦కాయమ్మెపుడున్. ౨౨

క. ధరణిం గ్రుమ్మరు దేవో,త్కరములవలనన్ శుభమ్ము ♦ గలుగుంగాతన్
అరితతివలనం గూడన్, బరమశుభంబులె చెలంగు ♦ భవ్యమనీషా!. ౨౨౺

క. గురు, శశి, రవి, యము, ధనదులు, వరమామకపూజలంది ♦ వనవాసిని నిన్
బరిరక్షసేయుదురు గా,క; రాఘవా! స్నానమాను♦కాలములందున్. ౨౩౺

తే. పవనుఁ డగ్ని తద్ధూమము ♦ పరమకరుణఁ
గౌశికుఁడు చెప్పినట్టి యా♦క్రమమంత్ర

గణము రక్షించుచుండును ♦ గాక! నిన్ను
వనమునకుఁ బోయిరావయ్య ♦ జనకునాజ్ఞ. ౨౮॥ 1094

సీ. సర్వలోకేశుఁడు ♦ సరసిజభవుఁడును సకలభూతవిభుఁడు ♦ సరసిజాక్షుఁ
డఖిలమహర్షులు ♦ నఖిల దేవతలును వనవాసియగు నిన్ను ♦ ననయమునరసి
కాపాడుచుందురు ♦ గాక యంచికీర్తి నాయశస్విని యాయ♦తాక్షి యుగళ
కౌసల్య ప్రీతిని ♦ గారాబుసుతునకు నాశీర్వచనములు ♦ పలికి నొసఁగి
తే. యఖిలసురలను గంధమా♦ల్యాదు లొసఁగి
యుచితవినుతుల నొనరించి♦యును గరంబు
పూజసేసి యనంతరం♦బునఁ గుమారు
నను శుభాప్తిని గోరి ధ♦నంజయు నట. ౨౯॥ 1095

క. కొని తేరఁ బంచి విమలా,గ్నను నగు బ్రాహ్మణునిచేత ♦ సుహితనియమము ప్పునటు యథావిధి చేయిం,చెను హోమము నంత హోమ♦సిద్ధికి నొకుగాఁ.
తే. శ్వేతమాల్యంబులును, ఘృత♦శ్వేతసర్ష
పములు సమిధలు నాయను ♦ పరమభక్తి
తనరఁ దెప్పించె బ్రాహ్మణో♦త్తముఁడు విధిని
బాధలుడఁగ నారోగ్యసం♦పత్తి గలుగ. ౩౦॥ 1097

తే. హోమ మొనరించి నేర్పుగా ♦ నుస్నయట్టి
మాంసవిన్నుసఁ జేసె బా♦హ్యబలికర్మ
మంత నాతన్వి దధిమధు ♦ ఘృతములును
నాజ్యముఁ బ్రాహ్మణుల కిచ్చి ♦ యుస్స్వకీతి. ౩౧॥ 1098

సీ. వారలచే స్వస్తి♦వచనములఁ జదివించి పనమున శ్రీరాఘ♦వునకు శుభము
లనుగూర్చు మంత్రంబు♦లను జదివించుచు యశమున పలరారు♦నట్టి రామ
జననీ యువిశ్వశ్రాత్త్ర♦మునకు బుత్విజనకుఁ దదభీష్టమునకును ♦ నగిన దక్షి
ణనొసంగి శ్రీరాముఁ ♦ గనుఁగొని పచియించె; దివిజనందితుఁడైన ♦ దేవపతికి
తే. వృత్రదానవనాశార్థ♦మే శుభంబు
గలిగెనో యట్టి శుభములు ♦ గలుగుఁగాక
నీకు, నమృతంబుఁ దేఁగోరి ♦ నింగి కరుగు
గరుడునకుఁ దల్లి వినత ప్రా♦ర్థ్యములనుండు. ౩౩ 1099

క. మనమునఁ బొంగుచు మంగళ,మును దేని ఘటించె సుగుణ♦ముల ప్రాగగు నీ
కును నట్టి మంగళమ్ములు, తనరారెడుఁ గాక; కీర్తి♦ధామా! రామా!. ౩౩॥
క. మునుపయ్యమృతోత్పాదన,మున నదితియు దనుజనికర♦ముం జంపెడు నిం
ద్రునకే మంగళమిడెనో, పావనం గాకట్టి శుభము ♦ పూర్వము నీకున్. ౩౪॥
ఆ. తగఁ ద్రివిక్రమావ♦తారమ్మునం బద,త్రయముఁ గొలుచునట్టి ♦ తఱి సహార

తేజ మొప్పు విష్ణు♦దేవున కేశుభ,మలరె నట్టి శుభము ♦ గలుగుఁగాక. ౩౪౫
*సీ. శుభమంగళములుగ♦శోభిల్లు బుతువులు సాగరంబులు ద్వీప♦సమితి శ్రుతులు
స్వర్గాదిలోకముల్ ♦ సకలదిక్కులు నీకు సకలమంగళముల ♦ సతత మొసఁగు
గాక, యంచీరీతిఁ ♦ గా భామినీమణి యాయతనేత్ర య♦య్యాత్మజన్ము
నాశీర్వదించుచు ♦ నతనిశిరంబున నక్షతలునిచి దే♦హమున గంధ
తే. మలఁది సిద్ధార్థమై శుభ♦ఫలదమగుచుఁ
గ్రాలెడు [1]విశల్యకరణి వి♦ఖ్యాతమూలి
కను దమిఁ రక్షగాఁ బుత్త్ర♦కరమునందుఁ
గట్టి దానిని మంత్రించెఁ ♦ గరము ప్రూన్కి. ౩౫ 1103
చ. కరము యశంబునం జెలఁగు ♦ కామిని దుఃఖవశంగతాత్మయై
పరఁగియు రాఘవుండు వన♦వాసము చేయఁగఁ బోవువేళ దుః
ఖరతిని బొందరాదు గను♦కన్ మనమందుల కొప్పుకున్న ని
ర్భరమగు శోకయోగమునఁ ♦ బల్కులు తొట్రిలుపాటు నొందఁగన్. ౩౬
తే. నోటమాత్రము మోదంబు ♦ గాటముగఁ జె
లంగునట్లు గనంబడ ♦ లలితతనయ
శిరమువంచి మూర్కొని వని♦కరుగుననుచుఁ
గాఁగిలించుకొనుచుఁ బల్కెఁ ♦ గరము వగను. ౪౦ 1105
క. తనయా! సిద్ధార్థుఁడవై, వనమునకుం బొమ్ము తండ్రి! ♦ వలసిన పనులె
ల్లను ఫలియింప నరోగం,బును గనుచున్ మరలి వేగ♦పురవరమునకున్. ౪౧
క. అరుదెంచి భూరిరాజ్యముఁ, బరిపాలించుచును రాజ♦పద్ధతి మీఱన్
స్థిరముగ నీవుండఁగ నేఁ, బరికింపం గలను నిన్ను ♦ భవ్యగుణనిధీ. ౪౧౫ 1107
చ. వనమున రాముఁ డేసగిది ♦ వాసము చేయుచు నున్నవాఁడొకో?
యని మదినొందు దుఃఖతతు♦లన్నియు క్షీణతనొంద సంతసం
బున మొగమున్ వెలుంగఁ బరి♦పూర్ణసుధాకరుఁ డేగుదెంచు రీ
తిని వనినుండి రాఁగ నినుఁ ♦ దృష్టిగఁ జూచెదఁ బుత్త్రరత్నమా!. ౪౨౫
క. జనకుని యానతిఁ దీరిచి, వనవాసము సేసి వచ్చి ♦ భద్రాసనమం
దునఁ గూరుచుండి యుండం,గను నినుఁ గనులారఁ జూడఁ♦గలను గుమారా!.
ఆ. అడవినుండి వచ్చి ♦ యవనీశ్వరార్హము, లైన భూషణాంబ♦రాదులను ద
నరుచు నెపుడు నీవు ♦ నాకోడలికి నాకు, వాంఛితముల నింప♦వలయుఁ జుమ్ము.
సీ. నేను బూజించిన ♦ నీలకంఠాదిదేవతలు మహర్షులు ♦ దితిజవితతి
భూతముల్ పెనుఫణి♦పుంజముల్ దిశలును సంతృప్తులై వన♦స్థలికిఁ బోవు

* "మంగళాని మహాబాహో దిశంతు శుభమంగళాః-అనిమూలము. శుభమంగళాః మంగళానామపి మంగళాః" అని వ్యాఖ్య. 1 విశల్యకరణి అనగా "అంతర్గతశల్యనిర్గమనకారిణీం మూలికామ్" అని వ్యాఖ్య. లోపలిశల్యములఁ దొలఁగించు నొకానొక యోషధివిశేషము.

చున్నట్టి నీకు నా ♦ యున్నరో! యెప్పుడు హితమునే నుదుటుంచు ♦ నంత్రుగా
యని యిట్లు కౌసల్య ♦ యుత్రులు కాల్వెలుగట్టఁగా విధిగ నుం ♦ గళము గలుగ
తే. నట్టి లాశీర్వదించి గ ♦ తోత్రమునని
చుట్టుఁ దిరిగి యాలింగన ♦ మట్టు పట్టు.
సాగలోచనించని నిట్టులా ♦ సాధ్వి తోసయు
[1]వలగొనిన రామఁ దుదశముగ ♦ వెలయు నతఁడు. ౪౯ 1111

క. జననిపదంబులు సొలకినుత, తనశిరముగ్ సోఁక [2]మ్రొక్కి ♦ [3]తల్లిగని నిజకాం
తిని వెలయుచు సీతాగృహముసకు గదిగెం దంత్రి వాక్యమును నిడియుంచుక్.

ఇది ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

౨౬.-వ సర్గము.

—రాముఁడు సీతకు వనగమనముఁ జెప్పఁబోవుట.—

[1]తే. జననిచే మంగళాశీర్వ ♦ చనము లొంది
భక్తిఁ గౌసల్య నానోని ♦ వందనములు
సలిపి రాజకుమారుండు ♦ వెలయు ధర్మ
పథమునే యాశ్రయించుచు ♦ సనికి నేఁగ. ౧ 1113

క. మనమునఁ దలంచి మార్గం,బునుఁ భాసిలఁ జేయుఁ, గాంతి ♦ పుంజమ్మునఁ జా
ల్చెను రాజమార్గమంతలి, జనులా రాఘవుని గనిరి ♦ సద్గుణనిలయుణ్. ౨౹

చ. కనుఁగొని నంతనే పినువి ♦ కారము వారికిఁ దోఁచ నంత రా
ముని యభిషేకసిద్ధికయి ♦ మోదమునన్ నిరూపితంబునన్ వ్రతం
బును నగఁ బూనియున్న క్షితి ♦ పుత్రిక, రాజసువార్త సుంతయు
వినఁబడకుండఁ గాన మది ♦ వేడుక యూరకఁ నుండెఁ బూన్కి తోఁగా. 3

[4]సీ. పట్టాభిషిక్తుఁడౌ ♦ పతి కెవ్విధంబునఁ బట్టపురాణియుఁ ♦ బాల్యసారథ్య
సుర్చనములు మొదలైన ♦ శిష్టాచారములఁ జేయఁదగునో యా ♦ లిబితవిధుఁ
గ్రమముగ నెఱుఁగున ♦ త్పూర్వాలనముఁ బూను పార్థివ్యఘనాగార ♦ వమును దెలుపు
[5]ఛత్రచామరముఖ్య ♦ సకలవిశేషలక్షణము లెబ్బంగిగాఁ ♦ గాంచఁదగునో

1 ప్రదక్షిణం చైవ చకార రాఘవమ్ -అని మూలము 2 ప్రజ్వలితః స్వయాశ్రియా -అని మూలము. 3 పూర్వార్థమునే మనలఁ జెప్పఁబడినది. కాన నిట షునను క్తమునకాదు. సర్గాదియందు లోపలి విషయమును జెప్పుట పెద్దలమాట. 4 ప్రతిపూజ్యాం ... చేత నా -అని మూలము. (అభిషిక్తస్య ప్రతివిపటమే పట్టమహిషీభిః గంధపుష్పాదినా ప్రతిపాద్యాదిసమాచారా అని వ్యాఖ్య. దీని ననుసరించే యిది వ్రాయఁబడినదిగాని కల్పితము కాదు. 5 అభిజ్ఞా రాజధర్మాణామ్ -అని మూలము. దీని వ్యాఖ్యననుసరించి యిది వ్రాయఁబడినది.

ఆ. యవ్విధం బెఱుంగు♦నట్లాట రాముని, యభ్యుదయము గోఱకు♦నమరపూజఁ
దానె యాచరించి♦తమి పొంగ నవ్విభుఁ, డెపుడు వచ్చుననుచు♦నెంచుచుండె.

ఉ. రాముఁడు వార్త దీనిని గ♦రంబు విచారము పుట్టఁజేయు నే
నేమని చెప్పువాఁడనొకో ♦ యింతికటంచును లజ్జ దోఁపఁగా
మోమును వంచి గేహమును ♦ మోదమునం జెలువారు సేవక
స్తోమము లొప్పు భూషణవి♦శోభితమై తగఁ జొచ్చె మెల్లఁగన్. ౬ 1117

*చ. జనకజ లేచి యాత్రముగ ♦ సాధ్వసచంచలితాంగయై వగం
గని తపియించుచున్ దనదు ♦ కాయము చింతఁ గలంగుచుండ వ
చ్చిన నిజనాథుఁగాంచె; నృప♦శీతమయూఖుఁడు రాఘవుండు సీ
తను గనినంతనే వగను ♦ దాల్పఁగఁ జాలకయుండె నాత్మలోన్. ౭ 1118

ఆ. ధర్మచిత్తుఁడయ్యుఁ ♦ దన విచారముచేత, నెట్లు గడుపుకాల ♦ మీకళత్ర
మనుచు నెంచెఁ గాన ♦ నాతని దుఃఖము, బయలుపడియెఁ బొంగి♦వచ్చుకతన.

క. తనమొగము వివర్ణంబై, తనువెల్లఁ జెమర్ప వగకుఁ ♦ దాళఁగ నే చా
లని యట్టులున్న నాథుని, గని దుఃఖమునం దపించి ♦ కామిని పలికెన్. ౯

సీ. ప్రాణేశ! చెపుమ యి♦ప్పట్టున నేమిది? తగ బృహస్పతి దేవ♦తాకమగుచుఁ
గార్యముల్ చేయఁగాఁ ♦ గడఁగిన నైశ్వర్య ఫలదమై యలరారు♦భవ్యపుష్య
తారవచ్చినదని ♦ ధరణీసురేంద్రులు ప్రాజ్ఞులు నాతోడఁ ♦ బలుకుచున్న
వారు నీవిట్టి శు♦భసత్కారసమయంబునను గుందనేలొకో? ♦ మనమునందు

తే. తావకంబగు రుచిరవ♦దనము [1] నూఱు
కమ్ములొప్పఁగ సలిలఫే♦నమ్ముతోడ
సమమయిన తెల్లగొడుగు ప♦ట్టమిని సొంపు
గలిగి యలరారదేమొకో ? ♦ కారణంబు. ౧౦ 1121

క. సరసిజపత్రేక్షణముగఁ, బరఁగెడు నీమోముపైనఁ ♦ [2]బరిపూర్ణసుధా
కరునివలె హంసవలె నుం, దరసిత చామరము లొలయఁ ♦ దనరవిదేమో ?.

[3]క. పలుకుల నేర్పెఱితనమునఁ, బొలుపారెడు వందిజనులు ♦ పూర్వచరిత్రం
బులఁ బలుకు సూతులన్వయ,ములఁబొగడెడి మాగధజన♦ములు పురుషవరా!.

క. నిను మంగళవచనంబుల, వినుతింప రిదేమొ? వేద♦విద్విప్రులు శు
ద్ధిని బొంది స్నానమొనరిం,చిన నీతలపైన శాస్త్ర♦సిద్ధపథమునన్. ౧౩

ఆ. తీర్థజలముతోడఁ ♦ దేనెయుఁ బెరుగును
హేతువేమొ? కాని ♦ యెఱుఁగఁ జాల

---

* అపశ్యచ్ఛోకసంతప్తం చింతావ్యాకులితేంద్రియమ్-అనిమూలము.

1 నతే శతశలాకేన జలఫేన నిభేనచ-అని మూలము. శతశలాకములు = నూఱుకమ్ములని మార్పు 2 చంద్రహంసప్రకాశాభ్యామ్-అని మూలము. 3 సూతనందిమాగధశబ్దములకు వ్యాఖ్యలోనియర్థమే యీపద్యమునఁ జెప్పఁబడినది.

నార్యవర్య! యింక ♦ నభిషేకమొనరింప
కున్నవారో? తెలుప♦కుంటఁ దగునె?. ౧౩ 1125

సీ. ఆ మూలబలములు ♦ ముందున్నవారిలోఁ బ్రముఖులు మంత్రులు ♦ పౌరజాన
పదులు భూషితులై ♦ పథసముదంబున నేలొకో? నినుఁగూడి♦యిపుడు రాదు
నెగసింహములు యి ♦ సితకాంచనభూషితములగు నాల్గు గుఱ్ఱములఁ బూన్చి
¹యున్నవనుమనోజ్ఞ ♦ నొగి సలంకృతమగు పుష్యరథంబేల ♦ పోకయున్న

తే. యిపుడు నీముందుగా రాఘ♦వేంద్ర! వీర!
కృష్ణమేఘంబుకేతని ♦ గిరివలెఁ దగి
నట్టి శుభలక్షణములనె♦సంగు పట్టె
పునుఁగేగముపంబున ♦ నేల గాదొ?. ౧౬ 1126

క. గతివరము నీదుముందట, సహజముగఁ జనవలయుఁ గాదె? ♦ యది లేదేమో?
వరమప్రియుపన్న భాసురకాంచనచిత్ర మగుచు ♦ సొంపుగులుకుచున్.

క. తెలుగారెడు సింహాసన, మును మున్నిడుకొనుచు నీదు ♦ ముందటఁ జనుటొ
ప్పును గాదె? నీభృత్యులు, గనఁబడ లేదేమి? చెపుమ ♦ కారణమేమో!.

ఆ. ఎంతసన్నాహమున ♦ నిపుడభిషేకోత్సవంబు సిద్ధమగుచుఁ ♦ బరఁగుచున్న
దో యపూర్వమగుచు♦నొకవిధమగు వర్ణ,మంతదుఃఖముగఁ దన్వి♦దాస్యమందు.

క. కనఁబడుచున్నది హీనం, బనుపది కనఁబడు దిదేమొ? ♦ యని యేడ్చెడు సీ
తను జూచి రాముఁ డిట్లను, వనితా! పూజ్యమతి తండ్రి ♦ వనికంపుటకై.

క. నను బంపుచున్నవాఁ డిదె, యని తా వచియింపఁబోవు ♦ నప్రియవార్తన్
విని దుఃఖమొందు దార్ఢ్యము, గనఁజేయన్ వలయునంచుఁ♦గ్రమ్మఱఁబలికెన్.

* తే. మంచికులమునఁ బుట్టి ధ♦ర్మము నెఱింగి
దానినే యాచరించుచుఁ ♦ దనరు దీవు
జానకీ! వనవాసమే ♦ చందమునను
గలిగెనో నాకుఁ దప్పకఁ ♦ గ్రమము దాని. ౨౦ 1132

క. తానాడిన పలుకింపుక, యోనియు మీఱని మహీశుఁ ♦ డీ దశరథుఁ డీ
నానాయనయోక్తకుఁ, దానిచ్చె వరద్వయంబుఁ ♦ దల్లికి మున్నే. ౨౧ 1133

క. జనకుఁడు నాకభిషేకం, బును జేయఁగ సిద్ధమగుటఁ ♦ బోలంగని నా
జననియు వరయుగ మడిగెను, గనుకన్ సూనృతహితుండు♦గాఁ దనగుటచేన్.

క. ధర్మమునకున్ లోఁబడి, నిర్మలమతి యాటఁ దండ్రి ♦ నెలఁతకుఁ జిక్కెం
గర్మాధీనము లోకము, ధర్మస్థైర్యమొనరుటంగఁ ♦ దగుఁ గద? సాధ్వి!. ౨౨

1 సుఖ్యః పుష్యరథో యుక్తః కిన్న గచ్ఛతి తేఽగ్రతః-అని మూలము. * కులే మహతి సంభూతే ధర్మజ్ఞే ధర్మచారిణీ-అని మూలము. ఇట్టి దుఃఖసమయమున సీతను స్తుతించుట పగనొందకుండఁజేయుటకని గ్రహింపఁదగు.

క. కానిమ్మట్లే యిపుడే, మైనది యని యడుగుదేమొ? ♦ యీవరములలో
నేనుండవలయు దండక, కాననమున [1]మనుసమాబ్ద♦కాలము తరుణీ!. ౨౨

క. వరమిది యొక్కటి వేఱొక, వరమున భరతుండు పట్ట♦భద్రుండగు ని
క్కరణిని జనకుఁడు శాసించె రమణి! జనకాజ్ఞఁ గనుట ♦ చేనే నిపుడే. ౨౩

క. మనుజవిహీనంబగు న, వ్వనమునకేఁ బోవఁ బూని ♦ వచ్చితి నిన్నుం
గనఁగా భరతుని కడ నీ, వినుతింపఁగ వల దదెట్టి ♦ వేళలనైనన్. ౨౪

[2]క. నిరుపమసంపదఁ గూడిన, పురుషులు తమ ప్రోలఁ బరులఁ ♦ బొగడంగ సహిం
పరు గాన నాగుణముల, భ్భరతుని యెదుటన్ నుతింప♦వలదు జనకజా!.

సీ. పదిమంది చుట్టాల ♦ పాటిగా నినుగూడఁ బోషించు భారంబుఁ ♦ బూనుఁగాని
భరతుఁ డండఁజేకన్న ♦ బహుమానముగ భరియింపఁబూనఁడు వాని♦కెన్నఁటట్టి
భారంబు లేదు నీ♦వంటికోడండ్రను మించి పోషణమును ♦ మీననేత్ర!
కోరకుమీ, యను♦కూలమ్ముగా వాని కడనుండఁ దగు, నట్లు ♦ కాకయున్న

ఆ. నుండఁ దరముగాక ♦ యుండుఁ గదా యేల
యుండవలయు నతని ♦ యొద్ద నేను
దగ్గి యనెదవేమొ? ♦ ధరణీశ్వరుఁడు సనా
తనము యౌవరాజ్య♦మును దగంగ. ౨౫ 1140

క. భరతున కొసఁగెం గానన్, దరుణి! విశేషించి నాదు ♦ తండ్రిఁ గొలువుమా,
భరతున్ గనుచున్ నేర్పుగఁ, జరింపుమా వారిమనసు♦సరణి నెఱుఁగుచున్.

క. జనకుని యాజ్ఞం బాలింపనేనిదే వనికిఁ బోవు♦వాఁడఁ గనుక నీ
[3]వునుపుము స్థిరానురాగంబును నాపై బుద్ధిదార్ఢ్య♦మునఁ దగుదువు గా.

క. మునిజనసేవితమగు న,వ్వనికేఁ గళ్యాణి! పోవ ♦ వ్రతములు నిరతం
బును సల్పుచు నుపవాసము, లొనరించుచు నుండవలయు ♦ నురుతరభక్తిన్.

క. ప్రతిదినము వేకువను లేచి తగన్ దివిజులకుఁ బూజ♦చేసి విధిగ భూ
పతికిన్ దశరథునకు నా, పితకున్ వందనము సల్పు ♦ విమలస్వాంతా!. ౩౦

క. తన ధర్మమునే ముందుగ, ననిచికొనుచు వగల స్రుక్కి ♦ యురు వార్ధక్యం
బున వెలసెడు కౌసల్యను, జననిన్ మర్యాదఁ జూడఁ♦జను నీకు సతీ!. ౩౧

ఆ. తక్కినట్టి నాదు ♦ తల్లులు నాయందు, నలరు నెయ్యమునను ♦ నధికమైన
ప్రేమయందు నన్ను ♦ వేడ్కఁ బాలించెడు, కార్యమందు సములు ♦ గాన నీవు.

క. వనితా! వారికి మ్రొక్కుం, జనుఁ బ్రాణాధికులు భరత♦శత్రుఘ్నులు నా

1 మనుసమాబ్దకాలము-మనుశబ్దమునకుఁ బదునాల్గని యర్థము. అనఁగా మనుసంఖ్యతో సమమగు సంవత్సరములు. 2 పై పద్యార్థమునే యిందు త్తరార్థమునమరలఁ జెప్పఁబడుట మూలానుసారముగనే యని యెఱుంగఁదగు. 3 స్థిరాభవమనస్వినీ-అని మూలము. ఈరెండు విశేషణములకు వ్యాఖ్యలలోనున్న యర్థమే యిటఁ జెప్పఁబడినది.

నను గాన నశ్రమముగ నీ, ¹తనయుని భ్రాతఁ గనునట్లు ♦ తగు వారిఁగనక.
²క. నాకింపారుమునకర్ణ దేశం, బునకును భరతుండు ప్రభువు ♦ పోలఁగ రాజౌఁ
గనుక నీ నప్రియము మాం, తనికి నొక్కప్పుడును జేయఁ♦దగదు ధరిత్రీ!. ౩౪
తే. రాజు లనుకూలురగు ప్రసన్నమను గల్గి
యుత్తములు నన్నుఁ గొలిచెదు ♦ నట్టివారి
యందు నన్నుఁగూడ ర♦క్షవిధ్యమున
మిగులఁ గోపింప్రి వినుమా దేవ ♦ మీనసేత్రి!. ౩౫ 1149
సీ. ధరణీశ్వరులు తమ♦ధర్మపత్నులయందుఁ గనునట్టి పుత్రులం♦దన్నఖుంద
నహితమ్ము చేసెదు ♦ నట్టివారి నహో వారిఁ ప్రేమింతురు ♦ బంధుజనులు
గాని సాధారణ♦మానవులను శక్తి నొప్పి హితంబు ♦ సెలుపఁ దలఁచి
తగుదురు మేమ వారిఁ ♦ ననుగ్రహింపుము; కళ్యాణి. భరతుండు ♦ త్వాదిభుండు
తే. గాన ననుకూలుముగ నీవు ♦ వానిఁ గొలుచు
చుండుమా, ధర్మనిరతులు ♦ నిందుమాదిని
సతతసత్యవ్రతంబులు ♦ సలుపుచు నిట
నుండుమా ప్రియసి! భయము♦నొందఁ జనదు. ౩౬ 1150
చ. వినుము మహావనంబునకు ♦ వేగమె పోయెద నింద యుండఁగాఁ
జనఁగదె? నీకు; నెవ్వరికి ♦ నప్రియమునందున నప్రియంబు దోఁ
³చనిగతిగా మెలంగఁదగు ♦ జానకి! నాతెచియించు మాట యిం
కనిది యీ దీనినీ మదిఁ ద♦లఁచి నిలుపంజనుఁ బోయివచ్చెదన్. ౩౭ 1151

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

౨౭ - వ సర్గము.

—రాముని నంగా రాదలఁచనఁగా సీత కోపించుట.—

⁴సీ. సీత యప్రియములు ♦ చెప్పినఁ ప్రియవాక్యతతుల తన్నాడెఁగాఁ ♦ దగినదగును
ప్రియములే తాఁ బల్కు ♦ విభుఁడట్టి తేనతోఁడ నప్రియములు పల్కి ♦ నాలకించి
స్నేహబంధమున ♦ నీ మహాత్మ్యంగత కోపమ్ము భర్తను ♦ గుందు మనసు
గలిగి పచించె రా♦ఘవ! నీవు నృపవరతనయుండవు విది నీచ♦తరమటంచుఁ

1 భ్రాతృపుత్రసమో భావ్యః-అని మూలము. తోఁబుట్టినవ్రి కొడుకు వలెతో సమానుగా నని యర్థము. 2 నహి రాజ్ఞః ప్రతికూలం చ కర్తవ్యం సంస్థితః-అని మూలము. 3 వ్యాహార్యమిదం వచో మమ-అని మూలము. ఇంక నదిది- ఇప్పుడు చెప్పిన మాటయే ప్రధానము. అనఁగా నెవరికి నప్రియము గానట్లు నడచుకొనుమనుట మే. అనియుండవలెనా? ను. పోయివచ్చెదన్-అను ప్రకృతోపయోగము చేర్పఁబడినది.

4 ప్రియార్హా ప్రియవాదినీ-అని మూలము. అప్రియవాదిన్యపి ప్రియార్హా ప్రియభాషిణ్యర్హా-అని వ్యాఖ్య. తాను అప్రియములాడినను విభుతో రాముఁడు ప్రియములే పల్కఁదగినవాఁడని భావము.

తే. నిశ్చయంబుగఁ దెలిసియు ♦ నేనుఁగూడ
విని నఁ బరిహాసమును జేయఁ♦గను దగు నిటు
వంటిమాట నదేమొకొ? ♦ పల్కుచున్న
వాఁడ విదియేమి చిత్రమో ♦ పలుకఁ జాల. ౨ 1152

క. [వీరులు శస్త్రాస్త్రౌఘవి,శారదులగు రాజపుత్ర♦సమితికనర్హం
బౌరయ నపకీర్తికరం,బౌ, రామా! వినఁగరాని♦దా నీనుడియుఁ.] 1153

ఆ. ఆర్యపుత్ర! తండ్రి ♦ యంబయుఁ దోఁబుట్టు
వాత్మజుండు స్నుషయు ♦ నాత్మపుణ్య
పాపజనితములగు ♦ ఫలములఁ బొందుచు
స్వస్వకర్మములను ♦ సలుపుచుండ్రు. 3 1154

తే. అవి శుభాశుభరూపమ్ము♦లగును జుమ్ము;
భర్తకర్ధశరీరమౌ ♦ భార్యయొకతె
భర్తృకృత భాగ్యఫలములఁ ♦ బడయుఁదానుఁ
గనుక వనినుండఁ దండ్రినిన్ ♦ బనిచె దాన. ౪ 1155

క. వనమున నీతో నుండం,గను నాకాజ్ఞ యిడినట్లు ♦ గాదే యయ్యెన్
వనితకు జననీజనకులుఁ, దనయసఖుల్ గతులుగారు ♦ దారుం దమకున్. ౪౫

క. కారు స్వతంత్రలు, స్త్రీలకు, నారయఁ బెనిమిటియె యిందు♦నందున్ గతియౌ
నో రాము! యెపుడు మఱి యె,వ్వారలునుం గతులు గారు ♦ పల్కులిఁ కేలా. ౫

క. ఓరామా! నీవిప్పుడె, ఘోరాటవి కరుగ మదిని ♦ గోరుదు వేనిన్
భూరి ముదంబునఁ జనియెద, నేరుపునన్ నీకు ముందు ♦ నేను జవమునన్. ౫౫

తే. దర్భముండ్లను ద్రొక్కుచుఁ ♦ దగ నవి తమ
వాడి విడనాడి వెనుకనె ♦ వచ్చుచున్న
నీకు మెత్తగ నుండును; ♦ నీవు శూర
వరుఁడవౌటను నాబోఁటి♦వనిత వనికి. ౬ 1159

క. కొనిపోవ నెట్టులోయని, మనమున భయపడఁగరాదు ♦ మానిని యిది నే
నును వలదనఁగా వచ్చెడి,నని గానీ నన్నుఁ గొలిచి ♦ యతివ! యనిశమున్. ౬౫

క. చరితార్థురాలె యగుచున్, బరఁగెడి ననిగాని యీర్ష్య♦వదలుము నాథా!
పరికింప కిది మదుక్తిని, నరుగంగాఁ దలఁచె వనికి ♦ నని రోషంబున్. ౬౫

ఆ. వదలవలయు నివ్వి ♦ వారక నీమనం,బునను గలిగియుండి♦నను మహాత్మ!
[1]భుక్తశిష్టహేయ♦భువనంబు వదలున;, ట్లటవి కేనువత్తు ♦ నార్యపుత్ర!. ౭

క. నను విశ్వసించి నీతోఁ, గొనిపొమ్మా! పాపలవము ♦ గూడన్ నాయం
దును గలుగకుండు; సౌధం,బున నుండుటకన్న మేలు♦పో వని నాకున్. 1163

1 భువనంబు=జలము.

సీ. అష్టసిద్ధులనొంది ♦ యాకసంబునఁ బ్రీతిగాసంచరించుట♦కంటె మఱి వి
మానసమూహంబు♦పై నెక్కియుండుటకన్న నెన్నఁగరాని ♦ కష్టములను
బొందియైనను బ్రాణ♦ములకీశుఁడై తగు పతిపాదసేవయే ♦ పరమగతియు
నన్నింటమించిన ♦ యదియునోఁ బతికడ వర్తింపఁదగినట్టి ♦ భంగి నాకుఁ

తే. తల్లిదండ్రు లనేకవి♦ధములఁ జెప్పి, యున్నవారలుగాన నీ ♦ సన్నిధాన
మందు నెట్లట్లు తిరుగంగ♦నగునొ దాని, నెవ్వగును నేర్పవలసిన♦దిపుడు లేదు.

క. జనవర్జితమయ్యుఁ జొరంగను రానిదియయ్యు బహుమృ♦గగణంబుల నిం
డినదయ్యుఁ బులులు వృకములు, గనఁబడ భయసంబద్ధమైనఁ♦గాననము తగ౯.

క. చనుదెంచెద నీతోడను, వినుము త్రిలోకాధిపతిత♦వెలసినచో దా
నిని లెక్కచేయకే భ,ర్తను సేవించుటయె గొప్ప♦వ్రతమని తలఁతు౯. ౧౧

క. జనకుని యింట౯ మెలఁగెడు, ననువున నీవెంట వచ్చి ♦ యడవులను సుఖం
బున వసియించెద రామా!, నిను సేవించుచును యుండ ♦ నేనెంతుఁ జుమీ!.

సీ. ఇంద్రియనియమంబు ♦ నేపొంది కామభోగంబుల విడనాడి ♦ కస్తురిపుష్ప
రసము విజృంభించు ♦ రమ్యవనంబుల నినుఁ గూడి క్రీడించె♦దను మహాత్మ!
మర్యాదఁ గాపాడు ♦ మానిసివీవు, కాననముల శరణుసొ♦చ్చిన యితరుల
నైనఁ గాపాడెదు ♦ నట్టి మేటివి గాన నన్నుఁ గాపాడుట♦నంగ నెంత!

తే. వత్తు నీతోడ వనికి ల♦వంబు సంశ,యంబులే దిట్టి పూనిక ♦ నందియున్న
నన్ను నిచ్చట నిలుపంగ ♦ నెన్నిగతుల, శక్యమేగాదు నీకు నో ♦ సాధుమాళి!.

చ. వనమునఁ బండ్లమూలముల ♦ బాగుగనే దినుచుండు సంశయం
బనునది లేదు భోజనము♦నందును బానమునందు నుంతయుఁ
నను శ్రమమేను గల్గునటు ♦ నాథ! యొనర్పక నిన్నుఁగూడి యుం
దును మతిమంతుఁడా ప్రియు ని♦నుఁ దగ సాయము నొంది పూన్కిచే౯.

తే. భయము నొందక యందలి ♦ పర్వతములఁ
బల్వలంబుల నదులను ♦ వననికాయ
మును దమిం జూడఁ గోరెద; ♦ ఘనపరాక్ర
మమునఁ దగు నిన్నుఁ గూడి సు♦ఖమును గనుచు. ౧౫ 1170

క. వరుసఁగఁ జక్కఁగఁ బూచిన, సరసిజముల నెలసి హంస♦జలకుక్కుట సం
భరితముగ నొప్పు కొలఁకుల, గురుతరమోదమునఁ జూడఁ♦గోరెద నాథా!.

క. అనిశము నియతవ్రతనై, తనరుచు నాకొలఁకులందుఁ ♦ దమిస్నానము నే
నొనరింతుఁ బరమమోదం,బున నిన్నుం గూడి కేళిఁ ♦ బొనరింతు నట౯.

తే. ఇట్లు వనముల నినుఁ గూడి ♦ యేను గాల
మును జరపుకొంటినేని య♦బ్జనిచయ మది

శతసహస్రసమంబైన ♦ స్వాంతమునకు
నాకుఁ దెలియద యిఁకఁ బదు♦నాలుగేంత. ౧౮౪ 1173

క. నిను విడనాడిన స్వర్గం, బును నేనొల్లన్ సురేంద్ర♦పురవాసము నా
కును లభియించిన నొల్లన్, నినుఁ గూడకయుందునేని ♦ నిశ్చయమిది సూ!.

క. చోరరాసిదైనను వా,నరములు కరిముఖ్య మృగగ♦ణములు వెలసిన౯
గరుణాకర! మనమది భీ,కరమై యుండినను భీతిఁ ♦ గనకే వత్తున్. ౨౦౪ 1175

ఆ. నియమములర నేను ♦ నీపాదములనమ్మి
జనకునింటనుండు ♦ చందముననె
యుండుదాన వనిని ♦ ఖండితముగ నిన్నుఁ
దక్క నితరు నాత్మఁ ♦ దలఁపఁ జుమ్ము. ౨౧ 1176

సీ. రాఘవా! నాయను♦రాగమె నీయందె తనరారునట్లాట ♦ ననుఁ ద్యజించి
నీవు పోయితివేని ♦ చావనిశ్చయమును జేసినదానను ♦ సిద్ధమిద్ది
కావున నన్నును ♦ గానకుఁ గొనిపొమ్ము ప్రార్థనం బిద్ది నా♦వలన నీకు
భారము గలుగ దం♦చీరీతిఁ బల్కిన నరవరుండును ధర్మ♦పరుఁడుగానఁ

ఆ. గష్టములను లెక్కఁ♦గాఁజేయ కిటువేఁడ
నాతఁ డొల్లఁడయ్యె ♦ నతివరాక
వనమునందుఁ గల్గు ♦ బహుదుఃఖములఁ జెప్పి
యామె నిలుపఁ దలఁచె ♦ నాత్మయందు. ౨౩ 1177

ఇరువదిఏడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

-ఀఀ సీతకు రాముఁడు వనవాసకష్టములఁ జెప్పుట. ఀఀ-

చ. జనకజ యిట్లు వేఁడుకొన ♦ శాశ్వతధర్మవిదుండు ధర్మమం
దనవరతంబు ప్రీతి గల♦యట్టి మహాత్ముఁడు గాన నాత్మలో
వనమునఁ గల్గుదుఃఖముల ♦ వారక యెంచుచు నామెఁగూడఁ దో
డ్కొని చన నించుకేనియును ♦ గోరక యిట్లని పల్కె మెల్లఁగన్. ౧ 1178

సీ. ధర్మాత్ముఁ డట్లు సీ♦తయు బాష్పసంపూర్ణనయనయై యుంటచే♦నయమువీాఱ
నూఱడించుచు నందె♦యొయ్యన నిలుపంగఁ దలఁచిసీతా!గొప్ప♦కులమునందు
జననమొందితి వీవు ♦ సతతంబు ధర్మాభిపరత నొప్పినయట్టి ♦ భవ్యమతివి
నిలువుమిందే ధర్మ♦మెలమిసమాచరించుచు నెయుండుమునన♦స్సునకుసుఖము

తే. మాత్రమే తలపోయకు ♦ మామకమగు
వచన మెల్లెట్లు మెలఁగంగ ♦ వలయు నీవు;

ఇందు ౨౧-౨౨ శ్లోకములకు గోవిందరాజవ్యాఖ్యలోనిసార మిందు సంక్షేపరూపమునఁ గనఁబట్టునని తెలియఁదగు.

ప్రేయసీ! నాదువచనంబు ♦ విడిచి యించు
కేని స్వాతంత్ర్యమును బొంద♦నోని యెపుడు. ౩౪ 1179

చ. వినుము వచింతు నయ్యటవిఁ ♦ బెక్కు క్రమంబులు గల్గియుండు న
వ్వనమున నుండనో ననెక్కి ♦ వాంఛను మానుము దుష్టవేశ్యహా
వనమునఁ జాలఁగష్టము ల♦వారిగఁ గల్గునటంచుఁ జెప్పుదుర్
జనులిది నీవెఱుంగవె? సు♦సాధ్వి! భవద్ధితమే తలంచుచున్. ౩౫ 1180

చ. పలికెదఁ గాని కావనిను ♦ భారము నాకని కాదు కానన
స్థలమునఁ జూడఁగా సుఖమె ♦ తప్పక కల్గదు దుఃఖమెప్పుడుం
గలుగు నటం చెఱుంగుదువు♦గా గిరినిర్ఝర సంభవధ్వనుల్
బలు గిరికందరంబులను ♦ వాసము చేసెడు సింహనాదముల్. ౩౬ 1181

చ. వినుట కశక్యమౌఁ గనుక ♦ వేయివిధంబులఁ గష్ట మవ్వనం
బున నివసించు, టో తరుణి! ♦ పూఁగుమవద్రితటా మహోవనం
బునఁ బలుతావులందు మద♦పూరితసింహతరక్షుముఖ్యముల్
మనముల నించుకేని యను♦మానము జంకును లేక స్వేచ్ఛఁగన్. ౩౭ 1182

చ. తిరుగుచు భీకరాకృతులఁ ♦ దెంపుమెయిన్ మనలం గనంగనే
యరుదుగ నంట భ్రాంతిపడి ♦ యార్చుచుఁ జంప నెదుర్కొనుం గదా
తరుణిరో! కానఁ గష్టమగుఁ ♦ దద్వనవాసము; పెన్మొసళ్లు భీ
కరగతి గ్రాలఁగా నదులు ♦ కర్దమయుక్తని దుస్తరంబులై. ౩౮ 1183

క. కనఁబడు దానిం దాఁటన్, మన కెట్టులు సాధ్యమగును? ♦ మత్తగజంబుల్
కనుపట్టునందు నిత్యం,బును గానం గష్టతరము♦పో వసియింకన్. ౩౯ 1184

సీ. కాలుసాగక యుండఁ♦గాఁ జుట్టుకొనుతీఁగ లందందు వేధించు♦నట్టి ముండ్లు
నిండుగాఁ గనుపట్టు♦చుండఁగ వనకుక్కుటములు సంతతము తో♦టనుభయంబు
గలుగఁ జేసెడు రీతిఁ♦గాఁ గూయఁ గ్రోవలో దుఃఖకరంబులై ♦ దోఁచునందు
జలము గానఁగ రాదు ♦ శక్యముగాకుండు నందుఁ బ్రవేశింప ♦ నట్లు గాన
తే. వననివాసంబు కష్టంబు ♦ పగలు పండ్ల
కై తిరిగి కష్టమునఁ గుంది ♦ కటికునేలఁ
బండి రాలినయాకులఁ ♦ బఱచుకొనుచు
రేయి యాశయ్యపై నిదు♦రింపవలయు. ౪౦ 1185

క. కావున వని కష్టము సు,మ్మో! వనితా! రేయుఁ బగలు ♦ మగు నియమమునన్
జేవచెడి వృక్షపతితము,లై వఱలెడు పండ్లఁ దినుచు ♦ నతిమోదమునన్. ౪౧

క. పొందఁగవలయుం గావున, నందుండుట కష్టమెయగు ♦ నతివా! వినుమా
యందుపవాసములుండం,గందగుఁ జూ శక్తికొలఁదిఁ♦గా నప్పుడప్పుడున్. ౪౨

తే. వల్కలంబులు ధరియించి ♦ వరుస జడలఁ
దాల్చి యుండఁగవలయు ని♦త్యమును దేవ
తలను బితరుల నపుడపు ♦ డెలమి వచ్చు
నతిథులను విధిఁబూజింప ♦ నగును దరుణి!. ౧౮ 1188

క. దినదిన ముదయము మధ్యం, దినమును సాయంతనంబు ♦ దిటవుచెడక సే
యనగుఁ స్నానత్రయమును, ఘననియమంబునఁ జరింపఁ♦గాఁ దగు సీతా!.

క. వనవాసము కష్టముగద, విను వానప్రస్థులైన ♦ విమలమునులు చే
యునటు తనంతనె పూవులఁ, గొని తెచ్చుచుఁ బ్రతిదినంబు♦కోమలి! నియతిఁ.

క. విను మగ్నివేదికఁ బలి, దినదినమీయంగవలయుఁ ♦ దృప్తిగ నటుగా
వున వని దుఃఖకరంబగు;, వనవాసులు నియతములగు ♦ వన్యఫలాదుల్.౧౯

క. తినుచుండవలయు మైథిలి!, కనుకఁ లభియించినన్ని ♦ కందఫలములఁ
గొని తృప్తినొందవలయుఁ, మనమున నెంచంగ వనము ♦ మాటయె కఱకొ.

సీ. గాలి యెప్పుడు హెచ్చు♦గా వీచుచుండును నిశలందుఁ దిమిరంబు♦నిండియుండు
నెల్లప్పుడాఁకలి ♦ హెచ్చుగఁ గన్పట్టు నిట్టివి పెనుభీతు ♦ లెన్నొకలవు
కావున విపినంబు ♦ కష్టతరంబగుఁ; బెద్దదేహంబుల ♦ వెలయు కొండ
చిలువలు పెక్కులు♦బలిసి ప్రాఁకుచునుండు దిగులొందఁగాఁ జేయ♦నగుఁగదవని

తే. నట్లుకావున నతికష్ట♦మగును గాదె;
నదులె యిండ్లుగ నొప్పంగ ♦ నదులఁ బోలి
వంకరగఁ బోవునట్టి స♦ర్పములు దారి
కడ్డముగఁ బండుకొనియుండుఁ ♦ గాన నటవి. ౨౦ 1193

సీ. శ్రమమీయఁగాఁజాలు;♦శలభముల్ తేళ్లునుబురుగులుదోమలు♦[1]ఖరమశకము
లెప్పుడు బాధించు ♦ నింతిరో! యోర్వంగఁజాలవీ వటుగాన ♦ శ్రమమె వనము
కంటకద్రుమములు ♦ కడునిండియుండును దర్భయు తెల్లును ♦ దమము గ్రమ్మఁ
బర్ణముల్ కలియఁగా ♦ బలిసియుండును గానఁ జరియింప నుంతయే♦సరిగ లేదు

తే. కాన మిగుల శ్రమమ్మగుఁ ♦ గాననంబు;
వని వసించెడువారికి ♦ ఘనశరీర
కష్టములు పెక్కుభయములు ♦ గానఁబడును
భయదమై కనుపట్టును ♦ వనము లేమ!. ౨౩ 1194

క. నిరతము క్రుధ లోభంబును, బరిత్యజింపంగఁ దగుఁ ద♦పంబున బుద్ధిం
బురికొల్పవలయు భయకృత్, రమ్యగముఖదర్శనమునఁ ♦ గాదు భయపడఁ.

క. కనుకఁ వనగమనంబిఁక, వనితా! చాలు నినుఁబోఁటి♦వారికిఁ దగ ద

1 ఖరమశకము=భయంకరమశకములు. ఇందు ఏనము అనుమాట పెక్కుతావులఁ గనుపట్టుట మూలానుసారమే యని యెఱుంగవలయు,

ష్వనమిందుఁ జాలయోజించినఁ గష్టతరంబై యగును ♦ సిద్ధము తన్వీ!. ౨౫

క. వనమునకుఁ దన్నుఁ దోడ్కొని, చనఁగ మహాత్ముఁడగు రామ♦చంద్రుండు మనం
బున నెంచకుంటఁ గని యా,తని వచనముఁ గొనక దుఃఖి♦తయయి వనితయున్.

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

సీత రామునితో నడవులకుఁ దప్పక వత్తునని చెప్పుట.

క. తన ప్రాణేశుం డీలాగున, వనమునకుం దన్ను రాఁగ ♦ వలదనియెఁ గటా
యని దుఃఖమొలయ నశ్రువులను మోము గ్రసింపఁ బల్కె♦లలితోక్షులచేన్.

క. వనమున నుండెడు విషయం,బున నేయే దోషములను ♦ భూమిపతీ! నీ
వనువాదముఁ జేసితివో, ఘనయున్న స్నేహమును జ♦గం గనునాకున్. ౧౪

తే. అవియెల్లను గుణములై ♦ యగును గాని
దోషములు కావు తెలియుమా ♦ తోయజాక్ష!
మృగతతియు సింహవితతియు ♦ నుఁగులుఁ బెద్ద
పులులు శరభంబులును బక్షి♦పూగములును. ౨౪ 1200

సీ. పెనుచమరంబులు ♦ వనినున్న తక్కిన మృగముఖంబులు పూర్వ♦మెప్పుడేని
నీరూపమును బోలు ♦ నిర్మలరూపంబుఁ జూచియుండవు, నిన్నుఁ ♦ జూచినంత
భయపడి దవ్వగఁ ♦ బాఱిపోవునుగాని బాధింపఁజాలవు ♦ భయము గలుగ
నంటఁజు సాధ్వసం ♦ బందుదు రెకదా; దశరథునాజ్ఞయే ♦ తాను నన్ను

తే. వనికిఁ బొమ్మనిచెప్పెడి ♦ వచ్చుదాన
నిన్నుఁ దనిఁగూడి, నీవును ♦ నన్నువిడిచి
చనుదువేఁ బ్రాణపంచక♦మును వదలుదు
నిదియె సద్ధర్మునగు నాకు ♦ నింతనిజము. ౫ 1201

క. నీసన్నిధి నేనుండఁగ, వాసవుఁ డమరాధిపుండు ♦ వచ్చి ప్రతాపో
ద్భాసితుఁడయి ధర్షింపఁగఁ, దా సామర్థ్యంబుఁ గనఁడు ♦ తగ నూహింపన్.

చ. వనగమనంబు మాన్పఁగను ♦ వర్ణితమయ్యెను గాదె యింతకున్
మును మదిఁ దోఁచినట్లుగ వి♦భూ! యటులైన నను నిన్ను జీవితే
శుని నెడఁబాసి నేఁ బ్రదుకు♦చొప్పు గనంబడ దింతనట్టు నేఁ
జనువునఁ బల్కితిన్ వినుము ♦ సారసలోచన! ప్రాజ్ఞపుంగవా!. ౭ 1203

చ. జనకునియింట నుండుతఱి ♦ సత్యవచస్కులు జ్యోతిషంబునే
ర్చిన ధరణీసురుల్ మును పె ♦ చెప్పిరి నాకు నరణ్యవాసమా
నని యలపల్కు వింటి నది ♦ యాను యథార్థము; దేహరేఖలం
గనుఁగొని వానికిన్ ఫలని♦కాయముఁ జెప్పవలంతులౌ ద్విజుల్. ౮ 1204

తే. బలవిభాసిత ! రామ ! కా♦నలవసింప, వలయు నీవనిచెప్పిరి♦ప్పటి వఱకును
నాటఁగోలె నేప్రొద్దుచ♦సంగనౌనో,యడవికంచునుత్సాహంబు♦నందుచుందు.
సీ. లక్షణవేత్తలి♦లాసురుల్ నాకాజ్ఞ యిడినట్లు వనమునం ♦ దేను గొంత
కాలంబు నివసింపఁ♦గాఁ దగునే కదా యట్టి నే నినుఁగూడి ♦ యడవి కేగఁ
జనుఁగాని వేఱుగాఁ ♦ జననెట్టులాఁ బండితా దేశమును బట్టి ♦ యడవి కిపుడు
వచ్చుదానను గాని ♦ స్వాంతమ్మునకుఁ దోఁచినట్లుగా నిచ్చచే ♦ నటకు వచ్చు
ఆ. దానఁగాను నేను ♦ ధరణీసురోక్తిని, నిజముసేయవత్తు ♦ నిన్నుఁ గూడి
దానికిప్పు డొదవెఁ ♦ దగినట్టికాలంబు, సత్యమగును గాక ♦ త్మాసురోక్తి.
మ. వనవాసంబునఁ బెక్కుకష్టములు రా♦వచ్చున్ యథార్థంబుగా
ననినాకుం దెలియుం జుమీ యయిన వీ♦రాగ్రేసరుండన్న కీ
ర్తిని బొల్పారెడి నీకుఁ గల్గవవియే♦రీతిన్ విచారించినన్
గననౌ నవ్వి విలోలచిత్తులకు ని♦క్కంబిద్ది శ్రీరాఘవా !. ౧౨ 1207
తే. కన్నెనై తండ్రియింట నే ♦ నున్నయపుడు
శీలసంపన్నయౌ ముని ♦ స్త్రీ యొకర్తు
కొంతకాలము వనవాస ♦ మింతి యిద్ది
యనుభవించు నటంచన ♦ వినినదాన. ౧౨౪ 1208
క. అత్తఱి జననికిఁ జెంతను, జిత్తము రంజిల్లుచుండి ♦ చెప్పఁగ వింటిన్
అత్తాపససతివాక్కుల, నిత్తఱి స్మరియించుదాన ♦ నేను మహాత్మా !. ౧౩
సీ. ఇచ్చటికే నేను ♦ వచ్చినతర్వాత గంగాతటంబునఁ ♦ గ్రాలుచున్న
యాతపోవనముల ♦ నాదృతి నినుఁ గూడి కోరిక వసియింపఁ ♦ గోరుచుందు
బహువిధంబుల నిన్నుఁ ♦ బ్రార్థించి సుప్రసన్నునిజేసికొని నెమ్మిఁ♦గనుచునుండు
వనికిఁ బోవుట నాకుఁ ♦ బండువుగా నున్నయది నీకు శుభమగు♦నఖిల శూర
తే. వరులలో మేటివగునిన్నుఁ ♦ బరమముదము
నను దగం గూడి సేవచే♦యను దలంతు
నీవసూయాదులే లేని ♦ నిర్మలాంత
రంగుఁడవు ప్రేమ భావంబు ♦ పొంగనేను. ౧౪ 1210
క. జనవర! నీవెంబడి నేఁ, జనుదెంచి మదీయపాప♦సంతతిఁ జెందన్
మనమునఁ దలంతు; గేహం,బునుండియె వంశదేవ♦పూజనమున నే. ౧౪౪
క. పాపములఁ దొలఁగఁజేయఁగ, నోపవో యని యందు వేమొ♦యొప్పఁగఁబతియే
శ్రీపతి సమదైవంబౌ, నేపగిదిన్ భర్తవిడిచి ♦ యేనిట నుందున్. ౧౬ 1212
క. పరలోకమందునన్ నా, కరయన్ నీతోడిపొందు ♦ హర్షప్రదమై
పరఁగున్ జుమ్మా! సుమతీ!, కరుణాకర! వినుము మఱియుఁ ♦ గాదిలిప్రేమన్.
సీ. ఈలోకమున నెట్టి ♦ యింతి స్వపితరులచేతనే పురుషున ♦ కాతతవిధి
తమతమ వర్ణాది♦ధర్మము రీతిగా నుదకపూర్వకముగ ♦ నొసఁగఁబడునొ

యామెకుఁ బరలోక♦మందు నాపురుషుఁడే పతియగున నెడి నీ♦పావనమగు
వేదవాక్యంబును ♦ విశ్రుతయశస్కులైన విప్రులుచెప్ప నే ♦ విన్నదాన
తే. సంగతులఁ విని యుంద్రు స♦దాచరణము
వెలయఁ బతియే వ్రతంబుగాఁ ♦ దెలఁగి యున్న
నను; నుదకపూర్వకంబుగఁ ♦ గొనిన దాని
వనికిఁ దోడ్కొనిపోనొల్ల ♦ ననెద వీవు. ౧౪॥ 1214

*క. దీనికిఁ గారణ మేమో, యే నెఱుఁగఁ గకుత్స్థవంశ! ♦ హితకర! నీయం
దే నిరతభక్తి గల్గిన, దానఁ బతివ్రతను దుఃఖి♦తఁ బ్రియభార్యన్. ౧౫॥

సీ. సుఖదుఃఖములు గల్గు♦చో సమముగ వాని నెంచెడుదాని నీ♦వెట్లొ యుజ్జి
సుఖదుఃఖములఁ బొందు♦చుఁ దృష్టిగనుదానినను నిందువిడిచిపోఁ♦జనదు తోడు
కొని పోవుటయె నీకు ♦ నొసఁగ ధర్మంబగు నిట్లు దుఃఖించు న♦న్నిందె విడిచి
వనికిఁ దోడ్కొని పోవ ♦ మనసమునఁ దలఁపక పోవుదువేని ని♦ష్ఫలను బడియు
[1]ఆ. విషముఁ దినియెదు నీళ్ల ♦ వెస దుముకియొ ప్రాణ
ములను విడుచుదాన ♦ మోహనాంగ!
యనుచుఁ బెక్కుగీతు♦లను నిట్లు వనికిఁ దో
డ్కొనుచుఁ బోవ్వుటంచుఁ ♦ దనను వేఁడ. ౨౧॥ 1216

తే. ఆమహాబాహుఁ డాసీత ♦ నడవికి విజ
నంబగుటఁ దోడుకొనిపోవ ♦ నైజబుద్ధి
నప్పటింపకయుండె; భూ♦జాతయు నిటు
తనవిభుఁడు తోడుకొనిపోవ ♦ ననిన నుడికి. ౨౨ 1217

క. కనుదమ్ముల వెలువడి యుం, తనరాక మహోష్ణబాష్ప♦ధారలఁ భూమిన్
దనతల్లిఁ దడుపునో యనఁ, దెను దుఃఖము నొందె నిట్టి ♦ విధమున నార్తన్.

క. పెనువగలఁ బొగులుచున్ [2]జెద, విని రక్తిమ పొదలనున్న ♦ వెలఁదిని రాముం
డును వనికి రాకయుండం, గను నిలుపుటకై మృదూక్తిఁ♦గడుఁ దనిఁ బలికెన్.

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

* భక్తాం పతివ్రతాం దీనాం మాం సమాం సుఖదుఃఖయోః-అనిమూలము. ఈవిశేషణము లన్నియుఁ బద్యమునఁ జేర్పఁబడినవేకాని క్రొత్తవి కావని తెలియుంగునది. 1 ఇందు మోహనాంగ యనుసంబుద్ధి క్రొత్తఁగాఁ జేర్పఁబడినది. నీవు నన్ను వనములకుఁ దీసుకొనిపోవేని ప్రాణముల విడుతు నన్నమాట నిది సార్థకము చేయును గాన సమంజసమే యని తెలియఁదగు. 2 పెదవిని రక్తిమ పొదలనున్న వెలఁదిని అనుదానికి మూలమున "తామ్రోష్ఠీం సీతాం" అని యుండుటయే హేతువు.

౩౦ - వ సర్గము.

సీత రాము నాక్షేపించుట.

చ. జనకమహీశపుత్రి పతి ♦ సాంత్వనవాక్యులు పల్కుచుండఁ దా
వనముల కేట్టులైనఁ జని ♦ భర్తను గూడి వసించుటొప్పునం
చని పనిపూని యెంతయును ♦ సంగము కంపము నొంద శూరుఁడై
తనరి విశాలవక్షము సు♦దారమనంబును గన్న రామునిన్. ౧౪ 1220

క. కనుఁగొని స్నేహము పెంపునఁ, దనవాఁడను నాశయమున ♦ దానించుకయే
ననుమానింపక ప్రాణే,శుని దానుఁ దిరస్కరింపఁ ♦ జొచ్చెన్ గడఁకన్. ౨

*సీ. ప్రాణేశ! నీయందుఁ ♦ బరమసౌందర్యంబు గలదు; భ్రమింతురు♦గాంచిదానిఁ
గావున మిథిలేశుఁ ♦ డీవు నన్నొకతుకఁ గావనేరక వీడి ♦ కాననొకఁడ
వేగితి వని విని ♦ నే నిట్టి నిన్ను నాజామాత వనిత ని♦జంబు పైకిఁ [యు
బురుష వేషముఁదాల్చి♦తరుణి గ్రహించె నంచాత్మ నెంచకయున్నె♦యకటమతి
బురుషవిగ్రహమునఁ ♦ బొల్చెడు నిను రామ జామాతనొందియుం♦త్స్వావిభుండు
తే. స్త్రీయటంచును దలఁచె నే♦మాయెఁ గాని
నన్ను విడనాడి నీవు కా♦నలకు నేగి
యేల దుఃఖింపఁజేసెద ♦ వెల్లరఁ; గట
ప్రజ్వల త్తీక్ష్ణకిరణుని ♦ భంగి నీకు. ౩ 1222

* కింత్వామన్యత వైదేహః పితా మే మిథిలాధిపః, రామ జామాతరం ప్రాప్య స్త్రియం పురుషవిగ్రహమ్-అనిమూలము. దీనికి గోవిందరాజు లిట్లు వ్యాఖ్యచేసియున్నారు. నన్ను వదలి పెట్టి వనములకరిగిన నిన్ను నాతండ్రి విన్నయెడల పురుషవేషమును ధరించిన యొకానొకవనిత నా పుత్రికను హరించెనని తలంచును. సౌందర్యమున నితరులకు భ్రాంతిని గల్పించువాఁడా (ఓరామా) విదేహకులమునఁ బుట్టి (అనఁగా నొకప్పుడైనను పత్నీవిరహము నెఱుఁగనివాఁడు) మిథిలాదేశాధిపతి యగునాతండ్రి (నన్నొకదానిని రక్షింపఁజాలని) నిన్నుఁ దెలిసికొని అంతస్స్త్రీస్వభావము గలిగి బహిఃపురుషవేషము గలజామాతనుగా తలంపఁడా, తప్పక తలంచునని తాత్పర్యము. అని యిట్లు పెక్కుభావముల వెలిపుచ్చిరి.

మహేశ్వరతీర్థులుగారు.

ఓరామా నిన్ను ఆకారమాత్రమునఁ బురుషుఁడవని యథార్థమున స్త్రీగానున్న యల్లునిగాంచి యేమితలంచును? తత్త్వమెఱుంగఁడు. తత్త్వమెఱింగినచో నన్ను నీకొఱకిచ్చియేయుండఁడు. లేక 'సఏవ వాసుదేవోయం సాక్షాత్పురుషఉచ్యతే, స్త్రీప్రాయ మేత త్తత్సర్వం జగద్బ్రహ్మ పురస్సరమ్.' అను విష్ణుపురాణోక్తిపలన వైదేహుఁడగు నాతండ్రి నిన్ను అల్లునిగాఁ బొంది లోకమున త్వద్వ్యతిరిక్తపురుషాకృతిని సర్వమును స్త్రీనిగాఁ దలఁచెనా యేమి? ఇట్టి భయస్వభావముగల నిన్ను అట్లు తలంచుచు భ్రాంతినొందెను. లేక రామజ! అమాతరం, ప్రాప్య, స్త్రియం,పురుష!విగ్రహమ్-అని పదవిభాగముచేసి రామజ=రమింపఁజేయుటకుఁ బుట్టినవాఁడా! పురుష=క్రీడార్థమవతరించిన పరమపురుషుఁడా! అమాతరంస్త్రియమ్ = సపత్నీమాతయైన కైకను, ప్రాప్య=ఉద్దేశించి, వైదేహో

క. ఘనతేజము విలసిల్లెడు, నని యజ్ఞానమున నందు ♦ రద్ది యసత్యం
బౌనఁగూడి యుండు నేనది, కనఁబడదే సూర్యునందుఁ ♦ గనఁబడు రీతిన్. ౪

క. ఒనరింపరాని కార్యము, లను శత మొనరించి స్థిమిన ♦ లలన భరింపం
జను నని చెప్పుదు రేలొకో?, ననుఁదోడ్కొని చను విషయము ♦ నన్నీ విచటన్.

ఆ. చేయరాని పనిని ♦ జేసిన ట్లల విపాప మొంది తీవు ♦ సాధ్వసంబు
నీకు నెట్లు గలుగు ♦ నీయుండె నుడిఁగట్లు, నన్ను విడిచి చనుట ♦ న్యాయ మెట్లొ?.

క. నను నింట విడిచి పోవం, గను గలకారణ మదేమొ? ♦ కానఁబడదు సూ!
మునుపు ద్యుమత్సేనాఖ్యుని, తనయుం డగు సత్యవంతుఁ ♦ దత్త్వసావంతున్.

తే. అనుసరించిన సావిత్రి ♦ యట్లు నన్ను, నిన్ననుసరించి వర్తించు ♦ చున్నదానిఁ
గా నెఱుంగుము, పుణ్యైక ♦ కలితచిత్త!, రామచంద్ర! విరాజిత ♦ రమ్యకీర్తి!.

క. కులమును జెఱుపఁగఁ బుట్టిన, [1]కులటచిత్తవిధంబునం ద ♦ గన్ నే నెపుడే
న లలితచిత్తంబున నొకఁ, దలఁపం గనఁ గాన నవనిఁ ♦ దరలుడు నీతోన్. ౭

[2]సీ. చిరకాలముగ నిన్నుఁ ♦ జెంది వసించుచుఁ గౌమారిక నగుచుఁ ♦ గాంతుఁడే వ్ర
తంబుగాఁ గాలంబుఁ ♦ దగినట్లు గడుపుచు భార్యనై నన్నును ♦ భార్యఁ బడుపు

మపితాఁజనకుఁడను పేరుగల నాతండ్రి, విగ్రహానుకూలమును, అనుమన్యతిరేకించఁ జేనా యేమి? కైయితో నిట్టికలహము రాఁగలదని తెలియని పోయినని భావము. ఐనను, నన్ను విడిచి వనములకు నీవు పోఁగూడదని తాత్పర్యము. అట్లుగాక, రామజామాతరమ్, పురుషవిగ్రహమ్ - అని పదవిభాగము. పురుషవిగ్రహమున్నస్త్రీని విశేషముగా గ్రహించినట్టి, రామజామాతృకనుపయోగమును రమింపఁజేయునట్టి యజ్ఞుని, ఆనందపుష్టుని, నిన్ను, తెలిసికొని నాతండ్రి, స్త్రీయాదిపుత్రమిత్రకళత్రాదికమును, ఆముష్మికమును, సర్వమును అనుమన్యతిరేకానుసారముగాఁ దలఁచినా యేమి? అనఁగా సర్వము తుచ్ఛమని యెంచి పరమానందప్రాప్తిఁజెందెను. ఇట్టి సంయమనందకుండునగు నీవు నన్నేల దుఃఖపెట్టెదవని భావము. ఇట్టి వ్యాఖ్యాతలిరువురును జెప్పిన విధములు కీర్తనసారమును దెలిఁబుచ్చిరి. కనుఁగున సీసపద్యమున మొదటి నాలుగుపాదములలో గోవిందరాజకృత వ్యాఖ్యానసారము, తక్కుంగల భాగమునందు మహేశ్వరతీర్థకృత వ్యాఖ్యానసారము చేర్పఁబడినదని పాఠకులూహింతురు గాక. పదములఁ దక్కురీతుల విభజించి యర్థములఁ గల్పించునపుడు వానినెల్లఁ దెనుఁగున నొకపద్యమున వ్రాయుట యసాధ్యము గాకున్నను బహుక్లేశమును దొలఁగించుటకుఁ దత్సారమును గ్రహించుట దోషముకాదని నిష్పక్షపాతబుద్ధిగలవారెఱుఁగఁగలరనుట విదితము.

1 "యథాన్యాయపలపాంసనీ" అని మూలము. అనఁగా నేను పతివ్రతను. సామాన్యురాలినిగాఁ దలంచితివా యని తనశక్తిని జూపుచున్నదని యుండవలెను స్వారస్యము.

2 స్వయంతు భార్యాం కౌమారీం చిర మధ్యుషితాం సతీం, శైలూష ఇవ మాం రామ పరేభ్యో దాతు మిచ్ఛసి - అని మూలము. దీనికి మహేశ్వరతీర్థులుగారు రహస్యార్థ మిదియని వ్రాసిరి. దాని ననుసరించి యీపద్యము వ్రాయఁబడినదని తెలియవలయును. ఇందు 'భార్యాం కౌమారీం చిర మధ్యుషితాం సతీం' అనుపదములకు వాస్తవార్థమును దెలుపు వానిని సార్థకము చేసి 'శైలూష ఇవ' యను దాని చమత్కృతి దెలుపఁబడినది. ఈవ్యాఖ్యసారమే యీపద్యమని పాఠకులు గ్రహింతురు గాక.

నకు సమర్పించి బ్ర♦మకువానివలె నీవె భరియింపఁగాఁ దగి ♦ పరమనుగుచుఁ
జిరకాలముగ వచ్చి♦చిఱుతప్రాయంబునఁ దగు నిన్నుఁ బొందఁగాఁ♦దగిన రాజ్య
ఆ. లలనవేషధారి♦వలె నొరులకు నీయఁ
దలఁచుచున్నవాఁడ; ♦ వెలమి నెవరి
కిని హితంబు సేయ ♦ నను నుండుమనియెదో ?
యెవరిసేవకొఱకు ♦ నిట నిలుపుదొ ?. ౮౫ 1223

*సీ. అట్టి తల్లులకీవె ♦ యనుకూలుఁడవగుచుఁ జెప్పినవిధమునఁ♦జేయుచుండు
మేను వచ్చెద వెంట ♦ నెవరికీలాగున హితము బోధించెదో? ♦ యెవరికొఱకు
శ్రమపడియెదవొ యా♦సాధ్వి నేనే కాన నామాట విని కాన♦నముల కిపుడు
కొనిపొమ్ము నాథ! యె♦వని విషయమునందు హితముగావర్తింపు♦సతతమనుచుఁ
తే. జెప్పుచున్నావొ ? యే యభి♦షేకమునకు
నిగ్రహింపఁగఁ బడితివొ ? ♦ నీవు రామ !
యట్టి భరతుని యనుమతి ♦ నంది యట్లె
చేయుమా ! నేను నీవెంటఁ ♦ జేరియుందు. ౮౬ 1230

ఉ. అంతియెకాని నాకు నిటు ♦ లయ్యయిరీతులఁ జేయుచుండు మం
చెంతయుఁ బ్రీతిఁ జెప్పకుము ♦ యిచ్చట నన్విడనాడి ఘోరమా
చింతఁ దపింపఁజేసి ననిఁ ♦ జేరుట యర్హముగాదు నీకు భూ
కాంతకుమారకా! తపమొ? ♦ కాననమొ? స్వర్గమొ! యేదియో? యిఁక౮౭.

క. నినుఁగూడిన నాకగుఁగా,క; నీవు లేకున్న నేది♦గాని వలదు నీ
వెనుకనె వచ్చెదు నాకిటు, వనమార్గశ్రమము గల్గ♦వచ్చునె? చెపుమా!. ౧౦౫

క. ప్రమదావనముల విహరించు మాడ్కి సుమశయ్యఁ జేరు♦చొప్పుననే శ
ర్మము గనె యుందును నీతోఁ, బ్రమదంబున వనికి నేను♦వచ్చినయెడలన్.

సీ. దారిలో మొలచిన ♦ దర్భలు ఱెల్లును ముండ్లపొదలు మఱి♦ముండ్లచెట్లు
నినుఁ గూడి పోవుత♦ఱిని నాకు నజినము, లట్లు తూలముభంగి♦నగు సుఖముగ
స్పృశియింప వనమున ♦ నేగెడువేళలఁ బెనుగాలి నెగిరిన ♦ ఘనరజంబు
వాసనామిళిత వి♦భాసురచందన రజముగఁ దలఁచెద ♦ రామచంద్ర!
ఆ. బాలతృణము లలరు ♦ పట్టులఁ బండుట, కన్న నిచటఁ జిత్ర♦కంబళముల
నిరుపమానవస్త్ర ♦ నిర్మలశయ్యల, పైఁ బరుంట సుఖమె? ♦ బాగె? చెపుమ!.

చ. వనముల నీవు మూలములఁ ♦ బత్రఫలంబులఁ గొంచెమైన నే
గొనకొని గొప్పయేని మదిఁ ♦ గోరిక మీఱఁగఁ దెచ్చి యిత్తువో

* యస్య పథ్యంచ రామాత్థ యస్య చార్థేఽవరుధ్యసే, త్వం తస్య భవవశ్యశ్చ విధేయశ్చ సదానఘ-అని మూలము. ఇందు యస్య అనుదానికి మాతృజనస్య అని భరతస్య అని యర్థము వ్రాయఁబడినది కాన నవి రెండును జేర్చి యీపద్యము వ్రాయఁబడియెనని యెఱుంగఁదగు.

విషము సుధారసంబువలె ♦ వేడ్క జనింపఁగఁ జేయునట్టి యా
వ్వని ఋతుమత్కుసుంభఁ జెలు♦వంబుగఁ బొంచెపి పూనినా స్మృతిన్. ౧౫
క. ధరియించి ఫలములం దిని, యుపనగు మోదంబునొంది ♦ యుంబను జనకున్
న్వరియింపగ్రహమున ననుం, గనుఁగొని దోడ్కొనుము సమ్మతి♦గానకుఁ జనినన్.
క. నీవచట నానిమిత్తం, బేవిధమున నైనఁ గష్ట♦మే శోకంబే
భావమున నైన నొందవు, గావున నట ప్రోమటచటఁ ♦ గష్టంబేటుగాన్. ౧౬
క. పలుమాటలేల నిను నేఁ, గలిసి వసించుటయె నాకుఁ♦గా స్వర్గము నిన్
గలియకయుంటయె నరకం, బారసి నీయందు నాకు ♦ నధిక ప్రీతుల్. ౧౭

ఆ. కాన నిన్ను విడువఁ ♦ గాఁ జాలనని సీత
యెక్కిఁగి పలువిధముల ♦ నెపుడు ప్రీతి
ననుభవించుచుండు ♦ వాటులోట నుఁ దోడు
కొనియె యడవికేగఁ ♦ జను రఘువర !. ౧౮ 1239
క. వనికేగుదేర భయమెుం,దని నను నిశ్చయముగన్న ♦ దాని నిపుడు తో
డ్కొని పోవవేని గరళం, బును ద్రావి త్యజింతుఁ బ్రాణ♦ములఁ బ్రాణేశా !.
చ. గరళముఁ ద్రావియైన నను♦కాంతను వీడనఁగాని రామ! నే
యరులవశంబు నొంద నిపు♦డే నను నీవటకేగి సంతన
న రహితజీవ నొందును ఘ♦నంబగు దుఃఖముచేత నమ్మరీ
తరుణమునందె చచ్చుటయె ♦ తథ్యము మంచిది నాతునీవు నా!. ౨౦ 1241
సీ. నినుఁబాసి యాదుఃఖ♦మును నుపొందుటకంటె నననీయుఁ గాంచుట ♦ సాధుచిత్త!
యాదిని బడి దాని♦కవ్వల నూఁడున మర్యాతనొందక ♦వనునగఁ బదు
నాల్గు వర్షములు వ♦నంబున నీవుండి నట సైన వశమునా న ♦ యేమి చెపుదు
నని సీత శోకంబు♦నను బురఫురఁ బొక్కి కనుగా గద్గదగతి♦గాఁగ నట్లు
తే. చాల విలపించి నాయకు ♦ సరసకేగి
దృఢతరాలింగనముచేసి ♦ దిగులుపుట్టు
నట్లు గట్టిగ నేడ్చె ని♦ట్లాము విభుఁడు
పల్కుమాటలు శ్రుతికటు♦త్వంబు గనుట. ౨౧ 1242
చ. తనువున నాటఁగా విషము ♦ తాపిన బాణము గ్రుచ్చుకొన్న భీ
తిని గను స్త్రీగజంబువలె ♦ దీనయునై యరుదెన్ మథింపఁగాఁ
దనువున దాఁగియున్న శుచి ♦ నద్దయుఁ గ్రక్కసయట్లు మాటలన్
వినుటఁ బరాకునొందియును ♦ విస్మృతబాష్పజలంబుఁ గార్చెఁ దాన్. ౨౩
తే. ఎడతెగక కాఱు కన్నీటఁ ♦ దడుపఁబడియె
వంజనం బటు గావున ♦ స్వచ్ఛమైన
స్ఫటికరీతిని దగు బాష్ప♦వారిజలజ
మునఁ బొడము మకరందరీ♦తిని దనర్చె. ౨౪ 1244

సీ. అకలంక శీతాంశు♦ననుకరించుచు విశాలాక్షుంబులం బొలు♦పారుచున్న
యాసీత నెమ్మొగం ♦ బధిక సంతాపాగ్ని జలములనుండి యీ♦వలికిఁ దీసి
నట్టి యబ్జముఁ బోలి ♦ యధికంబుగా వాడె; నప్పుడు రాఘవుం ♦ డవనిజాత
దుఃఖంబునన్ మూర్ఛ ♦ దొరలెడు నట్లున్నదాని బాహువుల నెం♦తేనిగాఁగి
తే. లించి విశ్వాస మెదకుఁ గ♦ల్పించు మృదుల,భాషణంబుల నిట్లని♦పల్కె; దేవి!
నీకు దుఃఖమ్ము గల్గునే ♦ నాకు నొకట, స్వర్గము లభించినను నొల్ల♦సత్యమిద్ది.
ఆ. భూతసంఘములను ♦ బుట్టించి పాలించి, నడచుచున్న నాస్వ♦యంభువునకు
దేనివలన భయము ♦ లేనట్లు నాకును, భయము లేదు దేని♦వలన నైన. ౨౭

క. మంగళవదనా! నే భీ,తింగనకుండియును గానఁ ♦ దెంపున నిన్నున్
జెంగట మెలఁగుచు రక్షిం,పంగందగు శక్తివెలయు♦వాఁడనె యయ్యున్.౨౭౪

క. నీదు మనోభావంబును, నేఁ దెలియక యుంటి వనికి ♦ నీ వరుదేరం
గాఁ దగ దంటిని మైథిలి!, నీదగు భావంబుఁ గంటి ♦ నిశ్చయము సుమీ!.౨౮

చ. వనమున నన్నుఁ గూడి తమి ♦ వాసముచేయఁగఁ బుట్టితీవు కా
వున దృఢచిత్తుఁడెవ్విధిని ♦ బొల్పగు కీర్తిని వీడఁజాలన
ట్లై నినుఁ బురంబునన్ విడిచి♦యే వనికేనును బోవఁజాల నిం
కను వెఱపేల [1]హస్తికర♦కల్పమృదూరువిలాసినీ సతీ!. ౨౯ 1249

క. వానప్రస్థోచితమా, మానితధర్మంబు లోక♦మాన్యులు మును రా
జ్ఞానులు సాధ్వీయుతులయి,యే నిర్మలమతుల నల్పి ♦ రిప్పుడు నేనున్. ౨౯౪

క. మునుపటి పెద్దల ధర్మం,బును బూనిక ననుసరించి ♦ పౌలఁతీ! నిన్నున్
వనికిం దోడ్కొని పోయెదఁ, గనుక సువర్చలయుఁ దీక్ష్ణ♦కరునిం బోలెన్. ౩౦

క. ననుఁ గూడి రమ్ము వనమున, కనుమానం బేల జనకు♦ననుఁగుఁ గుమారీ!
వనమునకేఁ బోకుండుట, యనునదియే లేదు పోదు ♦ నతివేగంబె. ౩౦౪ 1252

క. జనకుని వచనము సత్యం,బునఁ బొలుచును గాన నదియె♦పో లాగెడునన్
వనికిన్; సుశ్రోణీ! తన, జననీ జనకులకు లొంగి ♦ చను వర్తింపన్. ౩౧ 1253

క. నిరుపమ ధర్మంబదియే, పరఁగుంగద కానఁ, దండ్రి ♦ పలుకులు మీఱన్
మరియాదకాదు దానిన్, బరికింప కతిక్రమించి ♦ బ్రతుకం జాలన్. ౩౨ 1254

సీ. జనకాజ్ఞ సేయుట ♦ యననేల దైవముఁ గొలుచుచు నిందుండ♦వలయున నెదొ
ప్రత్యక్షముగ నాజ్ఞఁ ♦ బల్కు యారాధనంబులఁ గొని వశ్యులై ♦యలరు తల్లి
దండ్రులు గురువను ♦ దైవము విడనాడి ప్రత్యక్షమే గాక ♦ వఱలుచున్న
దైవమ్మును స్వతంత్ర♦తం గన్నదాని నాయాపిధంబుల నెట్టు ♦ లర్చనములఁ
ఆ. గొలువవచ్చుఁ జెపుమ ♦ కోమలాపాంగవి,భాసురా! వచించు♦వాఁడఁ దల్లి
దండ్రులట్లె గురువు ♦ తలఁపఁ ద్రిలోకముల్, వీరిసేవయెల్ల ♦ వారిసేవ. ౩౩౪

---

1 దీనికి మూలమున "గజనాసోరు" అనియున్నది.

క. వీరల సేవించిన సుర,వారము సేవించినట్టి ♦ ఫలము గలుగుఁ జు
మ్మారయఁగ వీరివలెనే, ధారుణిఁ బావనము వేఱు ♦ తనరదు తన్వీ!. ౩౪ 1256

ఉ. కావున వీరలం గొలిచి ♦ కాలముఁ ద్రోసెడివాఁడఁ దండ్రిదా
పావన సేన యెట్లు బల ♦ వర్ధనమౌనొ? సదంబునందు న
ట్లో వరవర్ణినీ! యిల ♦ నొప్పెడు సత్యము దానమానముల్
భూవినుతాత్తదక్షిణలఁ ♦ బొల్చెడు యాగములెన్ని యైనియున్. ౩౫ 1257

క. ధన, ధాన్య, నాక, విద్యలు, తనయసుఖంబులును మఱి యి♦తర మేదైనన్
గన నగు గురుసేవను జేసిన; దాని లభింపనట్టి ♦ సిద్ధియుఁ గలదే. ౩౬ 1258

తే. దేవలోకము గంధర్వ♦ధేనులోక
ములను జక్కన సత్పదం♦బులను బొంది
క్రమముగా బ్రహ్మలోకంబుఁ ♦ గాంచఁగలుగు
జనని జనకునిఁ బూజించు ♦ సాధుసుతులు. ౩౭ 1259

తే. సత్యధర్మపథంబు ని♦శ్చలతఁ గొన్న
తండ్రినాజ్ఞ యిడు నెట్లు ♦ తదనుసార
ముగనె వర్తింపఁ దలఁచెద ♦ మగువ! యరయ
నది సనాతన ధర్మమై ♦ యలరుఁజుమ్ము. ౩౮ 1260

క. ననుఁ గూడి దండకాటవి,ని నివాసము సేయఁగోరి ♦ నిశ్చయమతిఁ జే
సినదానవౌట నినుఁ దో,డ్కొని పోవఁగ బుద్ధిపుట్టె ♦ క్షోణీతనయా!. ౩౯

క. అనవద్యాంగీ! మోహముఁ,గనఁజేయు కనుల్ చెలంగఁ♦గా నెనఁగు సతీ!
నిను సృజియించెను దైవము, వనమున ననుఁ గూడి తమి, ని♦వాసము చేయన్.

ఆ. భయముఁ బొందునట్టి ♦ భావంబుగను నీవు,నన్నుఁ గూడిరమ్ము♦నావలె బహు
ధర్మముల నొనర్పఁ♦దలఁపుము ననుఁగూడి, జానకీ! ప్రశస్త♦సరణి యిదియె.

క. పతిననుసరింపఁ దగు నను,మతి నిశ్చయ మొనఁగె నీకు ♦ మానిని! యిది స
మ్మతముగదా మాకులమున, కతిశుభ ఫలదంబు నీదు ♦ నవ్వయమునకున్. ౪౦

సీ. కాంతరో! సుశ్రోణి! ♦ కానల వసియింపఁ దగినకార్యంబులఁ ♦ దగ నొనర్ప
మొదలిడుమా, యింక ♦ నెదుట నీవుండకపోయినచో స్వర్గ♦మేయయినను
నాకు రుచింపదు ♦ నలినాక్షి! విప్రుల కఖిలరత్నంబుల ♦ యతులకెల్ల
నన్నంబు నొసఁగుమా ♦ యర్థింతు రెద్దాని నద్ది వారలకిచ్చి ♦ యతిజవమున
తే. సకలయత్నంబులను నీవు ♦ సలుపు, జాగు,వలదు విప్రులకిచ్చి యా♦న్యవల ననర్ఘ
భూషణాంబరముల మంచి♦బొమ్మలను ద,గంగఁ గ్రీడింపఁదగు పరి♦కరములెల్ల.

క. పానుపులను రుచిరములగు, యానంబుల నావి నీవి ♦ యైనను మఱియే
వేని గనంబడు వానిని, మానక భృత్యుల కొసంగు ♦ మానిని! యనియెన్.

క. తన వనగమనము భర్తకు, ననుమోదం బౌటఁ దెలిసి ♦ యతిశయముదముం
గని వేగమ పెనిమిటి చెప్పినరీతిం జేయఁబూనె ♦ వెలఁది జవమునన్. ౪౬

చ. నిరుపమకీర్తిచే వెలసి ♦ నిశ్చితచిత్తమునం జెలంగు నా
తరుణియు భర్తృవాక్యము నె♦వం దలపోసి ప్రమోదమొంది ధ
ర్మరతని గన్నవారలకు ♦ రత్నధనంబులఁ గోరినట్లు దా
ను రమణనీయఁగా నపుడు ♦ నూల్కొనియెం ద్వరహెచ్చుచుండఁగన్. ౪౭

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

రాముఁడు వనములకు రావలదని లక్ష్మణునకుం జెప్పుట.

తే. ముందుగా వచ్చి జానకీ♦మందిరమును
జేరి యందుండి సౌమిత్రి ♦ సీత కన్న
కచట జరిగిన సంవాద ♦ మంతయు విని
తనదు గతియింక నేమని ♦ తలఁచి తలఁచి. ౧ 1269

*మ. తన యర్ధాంగినె యెంతొకష్టముగ రాఁ ♦ దానొప్పినాఁడింక ర
మ్మనునే నన్నను దుఃఖభారమున బా♦ష్పాంభస్సులన్ నిండి వే
కనులెంతో శ్రమమొంద దుర్భరపు శో♦కం బాపఁగాఁ జాలకా
య్యన రామాంఘ్రులఁ బట్టి గాఢముగ న♦త్యార్తిన్ మనంబొప్పఁగన్. ౨

సీ. పృథుయశంబున భూమి♦వెలసిన సౌమిత్రి పురుషకారార్థము ♦ ధరణితనయఁ
గనుఁగొని యామెయే ♦ గతి తనకిఁక వేఱుగతి యట్టి దొక్కటి ♦ గానరామి
నిశ్చయించుచు దీన ♦ నిచయంబు రక్షింతునను మహావ్రతమునఁ ♦ దనరియున్న
రామచంద్రునిఁ గాంచి♦రయమున వచియించె; వనికి నీవేగుట♦యనభిమతము

తే. నాకుఁ గానలకేగంగ ♦ నీకు బుద్ధి
పుట్టునే నందు గజములు ♦ భూరిభయద
మృగములును బొల్చుచుండు ని♦న్నేను గొల్చి
ధనువు ధరియించి ముందేగు♦దును మహాత్మ!. ౩ 1271

క. ననుఁగూడి పక్షిమృగనిచ,యనినాదసమాకులంబు ♦ లగు వనవులలో
ననుదినముఁ దిరుగఁగల వీ, యనుజునిఁ దోడ్కొనుచుఁ జనుము♦యాశ్రితవరదా!

---

* సభ్రాతు శ్చరణౌ గాఢం నిపీడ్య రఘునందనః, సీతా మువా చాతియశా రాఘవం చ మహావ్రతమ్ - అని మూలము. దీని కీపద్యమును, పైని సీసపద్యములోఁ గొంతభాగమును వ్రాయఁ బడినది. ఈశ్లోకమునకు గోవిందరాజులు శరణాగతియే ప్రధానమని యర్థము సారాంశమని వ్యాఖ్య చేసినారు. ఆసారమే యిం దిమిడియున్నదని యెఱుంగవలయును.

చ. నిను విడనాడి యావిమల♦నిర్జరలోకనివాసమేని యిం
కను త్రిదివత్వమేనిఁ గనఁ♦గా మది నిచ్చ జనింప దాశ్రితా
వనచణ! యీజగత్త్రయముఁ ♦ బాలనచేయుమటంచు నిచ్చినం
గొననిఁక ముక్తియేని దగఁ♦గోరను నీదగు సేవ దక్కఁగన్. 1273

చ. అని వచియించు లక్ష్మణుని ♦ యాశయమెల్ల నెఱింగి రాఘవుం
డనునయవాక్యముల్ పలికి ♦ యవ్విపినంబుల నుండరాకు మం
చన మరలన్ రఘూద్వహుని ♦ నాతఁడు గాంచి మహాత్మ! ముందె నే
వని కరుదేర నాజ్ఞను గృ♦పన్ దయచేసితి వీవు రాఘవన్. ౬ 1274

క. మును పవ్విధి నానతి యిడి, నను నిప్పుడు వనికి రాఁ జ♦నదని నిలుపఁగాఁ
గనఁజాల హేతువేమొకొ?, యనఘా! సీతోడఁ గాన ♦ కరుదేరంగాన్. ౭

చ. త్వరపడుచున్న నన్ను రఘు♦వర్య! యిదేటికి నిల్పెఁబూనెదో
వరుసగ దీనికారణము ♦ బాగుగ నే నెఱుఁగంగఁ గోరెదన్
గరుణవచింపు మేమి యప♦కారముచేసితినో యటన్న ని
ర్భరమగు సంశయంబు మది ♦ వర్తిలుచున్నది గాన నిత్తఱిన్. ౮ 1276

క. అన నంత మహాతేజుఁడు, తనముందట నిలిచి మోడ్చి ♦ తనకున్ మున్నే
వనికేగఁ బూని తోడ్కొని, చనుమని ప్రార్థించు వీరు ♦ సౌమిత్రి ఘనున్. ౯

సీ. కనుఁగొని పలికె ని♦ట్లని నీవు నాపైని ఘనమగు స్నేహంబు ♦ గలుగువాఁడ,
వఖిలధర్మంబుల♦యందు నిష్టము గల్గువాఁడవు శూరైక♦వరుఁడ వెపుడు
సత్పథవర్తివి ♦ సఖుఁడవు తమ్ముండ వతిశయప్రియుఁడవై ♦ యలరువాఁడ
వరయఁ బ్రాణసముండ ♦ వగుదువు వశ్యుండ వట్లాట నీరాక ♦ యగును శర్మ

ఆ. కరము నాకునైన ♦ గాదిలితమ్ముఁడా!, నాదువెంటఁ గాన♦నమున కీవు
వత్తువే సుమిత్ర ♦ బాగుగఁ గౌసల్య,నిట భరించువార ♦ లెవరొ చెపుమ?.

చ. జనపతియే భరింపఁగను ♦ జాలినవాఁడని యందువేని భూ
మిని దగ వృష్టిదేవతయు ♦ మిక్కిలివృష్టి నొసంగునట్లు కో
ర్కిని దగుభంగిఁగాఁ గురియు ♦ కీర్తిమనోజ్ఞుఁడు రాజు కైకదా
మనమునఁ జిక్కి యెంతయును ♦ మన్మథపాశవశంగతాత్ముఁడై. ౧౨ 1279

క. పరిచలితచిత్తుఁడై తగు, భరియింపఁ గలండె యట్టి ♦ పార్థివుఁ డనుజా!
[1]తురగపతిపుత్రి కైకయు, ధరాతలం బెల్లఁ బొంది ♦ తా నటమీఁదన్. ౧౪

క. తనసవతుల దుఃఖంబును, గనువారల కేమి మేలు ♦ గావించునొ? త [చోన్
త్తనయుఁడు భరతుఁడు రక్షణ,మొనరింపఁడె యనెద వేమొ! ♦ యూహించిన

తే. యౌవరాజ్యము పొందిన♦యంతఁ గైక
పలుకురీతిని వర్తించు ♦ వాఁడు కాన

1 తురగపతిపుత్రి=అశ్వపతికూఁతురు.

నించు కేని స్మరింపఁ డెం♦తేని దుఃఖ
మొందు కౌసల్యను సుమిత్ర ♦ డెందమందు. ౧౪ 1282

క. నేనేగతి భరియింపఁగ, లానో యనఁ బోకుమా యి♦లాపతికరుణ౯
జానుగ నొంది భరింపుము!, కానవయే దాని నీవె ♦ కడు శ్రమపడుచు౯. ౧౪౫

క. భరియింపుము కౌసల్యను, జరియింపుము నేను బలుకు♦చందంబున వే
సరియేమియుఁ బలుకకు సోదర! యని చెలువాఱఁ బలికి ♦ తమ్మునితోడ౯.

*సీ. కైంకర్యమే నాకుఁ ♦ గావలయును గాని వేఱొండువలదని ♦ వేఁడఁబోదు
వేమొ ధర్మంబుల ♦ నెల్ల నెఱుంగుదు నాయాజ్ఞచొప్పునఁ ♦ జేయుదేని
నీకు నాయందున్న ♦ నిర్మలభక్తిని గనఁబఱచినయట్లె ♦ గాఁ దగు మఱి
జనయిత్రి సేవించు♦టను మహాధర్మంబు గలుగును లక్ష్మణా! ♦ యలరి నీవు

ఆ. చేయుదేని యిట్లు ♦ క్షితిరఘుకులజులు
సంతసించువారు ♦ సాధువర్య!
కనుక నానిమిత్త ♦ మని యిట్లు చేయుమా
మనము లేకయున్న ♦ జనని బ్రోగులు. ౧౬౫ 1285

క. ఆమెకు సుఖతతి యిచ్చుట, నేమాత్రము గలుగ దనియె; ♦ నిటు వాగ్విదుఁడౌ
రాముఁడు పల్కిన నవ్విధిఁ, గా మాటాడంగ నేర్పు♦గల లక్ష్మణుఁడు౯. ౧౭౫

చ. తనమది కెక్కునట్లుగ సు♦దాహృతులెన్నియొ పల్కి చెప్పఁగా
విని రఘురాముఁ గాంచి యిల ♦ వీరుఁడ వీవు భవత్ప్రతాపముం
గని భయమంది నీజననిఁ ♦ గాచు మదంబను శ్రద్ధతోడ నీ
యనుజుఁడు సంశయం బిట ర♦వంతయుఁ గల్గదు చింతయేలకో?. ౧౮ 1287

చ. [భరతుఁడు యౌవరాజ్యమున ♦ వర్తిలి దుష్టమనీష నేని గ
ర్వరతిని బొందియేని రఘు♦వర్య! భవజ్జననిన్ భరింపఁడే
గురుతరకోపమొంది యల ♦ క్రూరుని దుర్మతిఁ జంపువాఁడ నా
భరతునిపక్షమందుఁ దగు♦వారల నింకను ముజ్జగంబుల౯. 1288

ఆ. ఇట్టి నాకుఁ గైక ♦ యేమాత్ర, మాకైక
యాజ్ఞ యనఁగ నెంత ♦ యార్యవర్య!
యిట్లు చేయువాఁడ ♦ నిందులకేమియు
సందియంబు లేదు ♦ సత్యమిద్ది.] 1289

సీ. కౌసల్యకిల వేఱొ♦కరిపోషణం బేల యామెను సేవించు♦నట్టి వారు
వేలకొలందిని ♦ విశ్రుతగ్రామముల్ వడసియున్నారట్టి ♦ పడఁతి యిపుడు
ననుఁ బోంట్లు వేవురై ♦నను గావఁదగుఁగాన సత్కీర్తిచేఁ దగు ♦ సాధ్వి తన్ను
నాతల్లిని సుమిత్ర ♦ నావంటివారల నెందఱనైనఁ దా♦నేభరించు

---

* ఏవం మమ చ తే భక్తిర్భవిష్యతి సుదర్శితా-అని మూలము. దీనివ్యాఖ్య ననుసరించి యీపద్యము వ్రాయఁబడినది. స్వకపోలకల్పనము లేదని యెఱుంగునది.

ఆ. నీదు పాదభక్తి ♦ నిరతము దగునను, ననుచరునిగఁ జేసి♦కొనుమ యిట్లు
చేయు దేని ధర్మ♦సిద్ధికి విపరీత,మేమి లేదు తలఁపు♦మా మనమున. ౨౪ 1290

క. నేనును గృతార్థుఁడ నగుదు, దానన్; ఫలమూలముల ని♦తాంతము శ్రద్ధం
బూని గొని తెచ్చియిచ్చుట,చే నీకుఁ బ్రయోజనంబు ♦ సిద్ధించుఁ జుమా!.

క. ఘనఘాతుక మృగగణముం, బొరిపుచ్చన్ సశరచాప♦మున్ మఱి మూలో
త్కరముఁ బెకలింప గుద్దలి, వరఫలములఁ దేరఁ బుటికె ♦ వరుసన్ గొనుచున్.

తే. నీకు ముందుగ మార్గంబు ♦ నేనుఁ జూపు
చును దగం బోవుచుందు, నీ♦కు ననిశమ్ము
ఫలములన్ మూలములఁ దప♦స్వులు గ్రహించు
తక్కు వన్యంబులం దెచ్చి ♦ దమి నొసఁగుదు. ౨౭ 1293

ఉ. జానకిఁ గూడి నీవు రఘు♦సత్తమ! సంతసమొప్ప భూమిభృ
త్సానుతలంబులం దెపుడు ♦ సల్పుచు నుండఁగలావు. క్రీడలన్
జానుగ నీవు మేల్కొనినఁ ♦ జక్కఁగ నిద్రను బొందియున్న నే
నూనిన శ్రద్ధ నెల్లపను ♦ లొప్పుగఁ జేయుచు నుందునంచనన్. ౨౮ 1294

మ. అనుజన్ముం డిటు పల్క రాముఁడు ప్రమో♦దాయత్తచేతస్కుఁడై
యనుజా! లక్ష్మణ! యట్టులైనఁ జని మి♦త్రాళిం దమిం గాంచి వే
వనయాత్రన్ వచియించి యాజ్ఞఁగొని రా♦వచ్చున్ జలాధీశుఁడే
జనకక్ష్మాపతి యజ్ఞమం దొసఁగె స♦చ్చాపంబులన్ రెంటినిన్. ౨౯ 1295

తే. అవ్వి చూడఁగ భయదంబు ♦ లగుచునుండుఁ
గవచయుగ్మ మభేద్య, మ♦క్షయశరముల
నలరు తూణీరయుగ్మమ్ము ♦ హైమములగు
ఖడ్గయుగళంబు భాస్కరు♦కరణి మెఱయు. ౩౦ 1296

తే. వీని నెల్లను వరుణుఁ డ♦వ్వేళ నొసఁగెఁ
గాదె వీనిని బూజించి ♦ నేఁ దగ గురు
వౌ వసిష్ఠుని గేహంబు♦నందు నునిచి
తిని గదా? నీవు పోయి, వా♦నిని గ్రహించి. ౩౧ 1297

క. చెలికాండ్రను వీడ్కొని రా,నలయును శీఘ్రంబె యనుచుఁ ♦ బలికిన విని య
త్యలఘుగతి నేగి లక్ష్మణుఁ, డల దివ్యమహాయుధముల ♦ నన్నిటిఁ గొనుచున్.

క. వనవాసనిశ్చితుండయి, తనమిత్రుల సమ్మతంబుఁ ♦ దానొంది వసి
ష్ఠుని యాజ్ఞనొంది రామునిఁ, గనవచ్చెన్ రాఘవుండు ♦ కడు ముదమొందన్.

క. క్షితిపతి శార్దూలక రా, ర్చితములు దివ్యములు వివిధ♦చిత్రసుమవిభూ
షితములు నగు నాయాయుధ, వితతుల రామునకుఁ జూపె ♦ వింతగ నంతన్.

క. ధనురాదికములఁ గొని తెచ్చిన లక్ష్మణుఁ గాంచి నృపతి♦శీతకిరణుఁ డి

ట్లనియెను జూచుచు నిలిచితి, ననుజా! వచ్చితివి వేళ ♦ యరుగకయుండఁ.
సీ. ఓయి! పరంతపా! ♦ యీయెడ నినుఁగూడి మద్ద్రవ్యమంతయు ♦ త్వాదివిజుల
కును దపస్వులకును ♦ గోరితి నీయంగ నిందుఁ బెద్దలయందు ♦ దృఢతమమగు
భక్తిచేఁ దగు విప్ర♦వర్యులు మఱి నన్నుఁ గొలిచియె జీవింపఁ ♦ గలుగువార
లెవ్వరున్నారో వా♦రెల్లర కెప్పటికన్న నెక్కువగ నీ ♦ నున్నవాఁడ
ఆ. క్షితిసురేజ్య నవ్వ♦సిష్ఠపుత్త్రు సుయజ్ఞు
నార్యుఁ దోడి తెమ్ము ♦ యతని మఱియు
శిష్టులైన యట్టి ♦ క్షితిసురులను భక్తిఁ
గొలిచి వనికి నేగ♦వలయు మనము. ౩౫ 1302

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౩౨ - వ సర్గము.

-- రాముఁడు దానములు సేయుట. --

చ. అన విని లక్ష్మణుండు శుభ♦మై ప్రియమై తనరారు రామునా
జ్ఞనుగొని వే సుయజ్ఞు శుభ♦సద్మముఁ జేరఁగఁబోయి యందున
గ్నిని బ్రణయించు గేహమునఁ ♦ గేవలభక్తి జపించుచున్న యా
తనిఁ గని మ్రొక్కి *మిత్ర! గుణ♦ధాముఁడు రాముఁడు కానకేగెడిఁ. ౧
క. నీవిపుడు రామునింటికి,వే వచ్చి సుదుష్కరముగ ♦ వెలసెడుపని నేఁ
డావలచి చేయురాముని, భూవల్లభుఁ జూడు మనిన ♦ భూమీసురుఁడుఁ. ౨
సీ. సంధ్యనుపాసించి ♦ జవమున లక్ష్మణసహితుఁడై చని రమా♦సదనమట్లు
సిరిఁ దగు రాముమం♦దిరముఁ బ్రవేశించె నర్చింపఁబడినట్టి ♦ యగ్నికరణి
వెలయుచు వచ్చిన ♦ వేదవేత్తకు నానుయజ్ఞునకా రాముఁ ♦ డతులభక్తి
నంజలి ఘటియించి ♦ యవనిజతోఁగూడి వలగొని హాటక♦విలసితముల
తే. నంగదంబుల సుందర♦మైన కుండ,లావళిని స్వర్ణసూత్రంబు ♦ లలర మెఱయు
రత్నహారంబులను రుచి♦రమ్ములైన, యట్టి కేయూరములనిచ్చె ♦ నతని కెలమి.
క. వలయంబుల రత్నాంచిత,ములగుచు మేలైన పెక్కు♦భూషణముల ను
జ్జ్వలమూర్తి కతనికిఁ మఱి, యలరుచు నొగి నిచ్చి రాముఁ♦డమ్మునితోడఁ.
క. జనకసుతా ప్రేరణమున, ననియెం బ్రియమిత్ర! నీప్రి♦యాంగనకిఁ గో
రెను సీత హారమును మఱి, కనకపుసూత్రంబు, వానిఁ ♦ గైకొని ప్రీతిఁ. ౭
క. చని నీ సాధ్వికి నిమ్మా, జనకజ వని కేగుఁగాన ♦ సంతసమున నీ
వనితకుఁ గా నీచేతికి, ఘనచిత్రాంగదములిచ్చుఁ ♦ గమనీయములఁ. ౭౫ 1308

---

* మిత్రశబ్ద మిటఁ బ్రయోగింపఁబడుట "సఖేభ్యాగచ్ఛ" యను మూలము ననుసరించియే యని తెలియఁదగు.

తే. లలితకేయూరముల నిచ్చు ♦ నెలమిఁ గొనుము
మంచిదుప్పటిపరుపున ♦ మించి వివిధ
మణివిభూషితమయి తగు ♦ మంచమును నొ
సంగఁ గోరెడి నీకును ♦ బొంగు వేడ్క. ౯ 1309

క. మాతులుఁ డొసంగె నాకుఁ, ఖ్యాతము శత్రుంజయాంఖ్య ♦ గజముఁ దానిన్
బ్రీతిని సహస్రనాగో,పేతంబుగ నిత్తు నీకు ♦ ద్విజవర! యిపుడే. ౧౦ 1310

చ. అని వచియింపఁగా విని సు♦యజ్ఞుఁడు వానిఁ బరిగ్రహించి రా
మునకు సుమిత్రపట్టికిని ♦ భూమితనూజకు మంగళాశిషం
బు నొసఁగె నంతటం బనులఁ ♦ బూని యొనర్చు ప్రియానుజన్మునిం
గని ప్రియవాది రాఘవుఁడు ♦ [1]కంజజుఁ డింద్రునిఁ బల్కు రీతిగన్. ౧౧ 1311

తే. పలికె లక్ష్మణ! నీవేగి ♦ బ్రాహ్మణోత్తముల [2]నగస్త్యజుఁ గౌశిక♦మునితనూజుఁ
దోడుకొనివచ్చి రుచిరవ♦స్తువులనిచ్చి, పైరు జలమునవలె సల్పు♦వలయుఁబూజ.

సీ. మానధనా! వారి ♦ మఱియు ధేనుసహస్రముల రుచిరస్వర్ణ♦ములను రజత
ముల రత్నములధనం♦బుల నిచ్చి సంతృప్తమతులఁ గావింపుమా!♦క్షితిసురుండు
తైత్తిరీయాచార్యుఁ ♦ డుత్తమగుణుఁడు వేదవిదుండు బుధుఁడును♦దానునాదు
తల్లిని గొలుచుచుఁ ♦ దగుభంగి దీవించుచుండు నాతనికిని ♦ నురుమనమునఁ

ఆ. దృష్టి గలుగుదనుకఁ ♦ దెలిపట్టు వస్త్రముల్, యానములను సేవ♦కర్హలైన
దాసిజనులనొసఁగఁ♦దగుఁ, జిత్రరథుఁడన, సారథి యొకఁడలరు♦జనకసఖుఁడు.

క. చిరకాలము మనయింటన్, జరపినవాఁడొట మేటి ♦ చారుమణుల నం
బరధనసహస్రగోవుల, సురుచిరముల మఱియునుం బ♦శువులన్ మిగులన్. ౧౨

క. తనివిం బొందెడు నట్లా,తనికిమ్ము ముదంబు నొందఁ♦దగు నాతండున్
గను మల్లవారె కఠశా,ఖను జదివెడివారు మఱియుఁ ♦ గాలాపులునున్. ౧౩

ఆ. పెక్కుమంది గలరు ♦ పృథులపలాశదం,డములఁ దాల్చి యుందె ♦ మమతనున్న
వారు బ్రహ్మచారు ♦ లారయ వీరెల్ల, శ్రుతులఁ జదువువారు ♦ శుభగుణాఢ్య!.

సీ. కావున నింక నే♦కార్యముఁ జేయరు మఱియును గొంతసో♦మరులు రుచిర
ములగు స్వాద్వాహార♦ములఁ గోరుచుందురు వారిఁ బెద్దలు కూడ♦గారవించు
చుందురు కావున ♦ నొగి నెనుబదిబండ్లనిండ రత్నమ్ముల ♦ నిర్మలమగు
శాలిధాన్యము మోయఁ ♦ జాలిన నెద్దులవేయింటిఁ గృషివిధి ♦ చేయనర్హ

---

1 కంజజుఁడు=కంజమనఁగ మలము. దానినుండి వెలువడినవాఁడు బ్రహ్మ. 2 అగస్త్యజుని-అగస్త్యపుత్రుని అనియర్థము. మూలమున "అగస్త్యం కౌశికంచైవ" అనియున్నది. వ్యాఖ్యలో అగస్త్యపుత్రం అనియున్నది. ఇట్లే కౌశికం అన్నచోటను గ్రహించునది.

తే. ములగు నెల్ల నిన్నాటిని ♦ ముదముమీఱ
నిమ్ము; పాలును దధిఘృత♦మింకఁ గలుగు
వానికొఱకొక్క వేయింటి ♦ ధేనువుల నొ
సంగుమా వటువులును గౌ♦సల్యయింట. ౨౦॥ 1317

క. మెలఁగుదురా తరుణీమణిఁ, గొలుచుచు నాబ్రహ్మచారి♦కూటమునకు గో
వులవేయింటి నొకొక్కరి, కెలమి మెఱయనిమ్ము! వారి♦కింపగు దానన్. ౨౧॥

క. మన మొసఁగునట్టి దక్షిణఁ, గని యాకౌసల్యమదిని ♦ గరము ముదంబుం
గననగునట్టి తెఱంగున, ననుజా! పూజింపు భక్తి ♦ నార్యుల నెల్లన్. ౨౨॥

చ. అని పలుకంగ నంతట మ♦హాత్ముఁడు లక్ష్మణుఁ డన్నయాజ్ఞచొ
ప్పున ధరణీసురేంద్రులకు ♦ భూరితరంబగు తద్ధనంబు ని
చ్చెను ధనదుండొసంగునటు ♦ చేతులకింపుగ; నంత రాముఁడున్
దనయెదుటన్ వగం బొగిలి ♦ తద్దయు నేడ్వఁగలేక యార్తిచేన్. ౨౩॥ 1320

తే. బాష్పజలముల విడుచుచుఁ ♦ బాయలేక
యున్న తనయాశ్రితులఁ గాంచి ♦ యెన్ని వారి
జీవనమునకుఁ జాలిన ♦ దావిధి బహు
ధనము నొక్కొకనికి నిచ్చి ♦ తగ వచించె. ౨౪॥ 1321

క. నాగేహము నాతమ్ముని, దాగేహము శూన్యగృహము ♦ లట్లనుపక నా
యాగనునము దనుకన్ మీ, రీగతి రక్షింపవలయు ♦ నెల్లవిధములన్. ౨౫॥

క. అనియిట్లు దుఃఖమొందెడు, తన యుపజీవులకుఁ జెప్పి ♦ ధనరాశిపతిం
గని ధనముఁ దీసికొని ర,మ్మని యానతిచేసె నంత ♦ నాసేవకులున్. ౨౬॥

చ. చని ధనరాశిఁ దెచ్చి రది ♦ చాలమహత్తరమై కనుంగొనం
గను దగియుండె; నంత నర♦కాంతుఁడు లక్ష్మణుతోడఁగూడి యా
ధనమును బీదవారలగు ♦ ధాత్రిసురార్భకవృద్ధరాశికిం
గొనఁదగినంత నిచ్చెఁ దమ♦కోరికతీఱిన వారలేగినన్. ౨౭॥ 1324

*సీ. అంతట నొకవిప్రుఁ ♦ డరుదెంచె నాతఁడు గర్గవంశ్యుండు పిం♦గళతనుండు
త్రిజటనాముఁడు కానఁ ♦ దిరుగుచు ధాన్యపుగింజలనేఱి కు♦క్షిని భరించు
కొనుచుండు మఱియును ♦ గొడ్డలి గుద్దలి దోఁటియు ధరియించి♦యాటవికుగ
తినిగందమూలాదు♦లనుద్రవ్వుకొనియుఁ గాయలుపండ్లుగైకొని♦యతఁడు బ్రతుకు

ఆ. నతనిభార్య భవ్య ♦ యావనవతి బీద,తనము గుందఁజేయ ♦ వనటనొంది
బాలకులుగ నున్న♦వారలఁ దనయులఁ, గొని నిజేశుఁ గానఁ♦జని వచించె.

---

* అయోధ్యలో నింతబీదబ్రాహ్మణుఁ డుండునా యని శంకవలదు. ఈతఁ డయాచకుఁడు. ఉంఛవృత్తిచే జీవించువాఁడు. భార్య త్వరపెట్టి విధిలేక బాలురఁ బోషింపఁజాలక రామునొద్దకు భుక్తిముక్తులు రెండును గలవని యొఱింగియే పోయెనని తెలియవలయు.

క. నామాటను విను గొడ్డలి, నేమూలనొ పాఱవై చి ♦ యీగ్రుద్దలి నీ
భూమిఁ ద్ధాపించుచు నా, రాముని ధర్మజ్ఞు దీన♦రంజకుఁ గనుమా. 3౧ 1326

క. ఘనుఁడతఁడు గాన నిన్నుం, గనినంత నొసంగు ననినఁ ♦ గాంతాసూక్తిన్
విన్న్ [1]కప్పుకొన నవర్ణం,బును శాటిని గప్పుకొని ప్ర♦భూతము నమునన్. 3౨

తే. చనియె రాముని గృహముందు ♦ చక్కటికిని
జనసమూహంబునందు నా♦ఘనుఁడు భృగువు
భంగి నంగిరసుని మాడ్కి ♦ బ్రహ్మతేజ
మున వెలుంగుట నాగేహ♦మును జొరంగ. 33 1328

సీ. అయిదవ కక్ష్యకు ♦ నాతఁడు పోయిన దనుక వారింపరా♦తని నెవరును
గాన రామునిఁ జేరఁ♦గాఁ జని త్రిజటుండు రాజపుత్రా! నీవు ♦ రమ్యయశుఁడ
వై యలరారెద ♦ వవనీస్థలిన్ ధనహీనుఁడఁ బెక్కండ్రు ♦ సూనులు గల
వాఁడ నే నుంఛై క♦వర్తనమున నింతకాలంబు బ్రతికితిఁ ♦ గరుణ నన్నుఁ

తే. గనుఁగొనుము ! యంచుఁ బ్రార్థింప ♦ ఘనుని నతని
హాస్యయుక్తాస్యుఁడై పల్కె ♦ నార్య పెక్కు
వేల ధేనువులున్నవి ♦ వేయిమాత్ర
మీయఁగోర నన్నింటి నీ♦కిత్తు నేను. 3౬ 1329

క. ధరణీసుర! దండము నీ, కరమున ధరియించి విసరఁ♦గా నది యెందున్
ధరణిఁ బడు నంతదూరము, నరసి యటం బట్టగలిగి ♦ నన్నిఁటి నిత్తున్. 3౬౻

చ. అన విని సత్వరంబుగ ధ♦రామరుఁ డాతురబుద్ధి వస్త్రముం
దనమొలకుం బిగించుకొని ♦ దండముఁ ద్రిప్పి స్వశక్తి యంతయుం
గనఁబడునంత పూన్కి వడి♦గాఁ దగవైచెను దత్కరచ్యుతిం
గని యలదండమట్లె చని ♦ గాఢమువంబున నెల్లరుం గనన్. 3౭ 1331

క. సరయువు నవ్వలిదగు న,ద్ధరణిని గోవ్రజము నట్టె ♦ దాఁటి వృషముచెం
త రయమునం బడియెన్ ధ,ర్మరతిం గని వెలయు విమల♦మతి రాముండున్.

ఆ. త్రిజటుఁ గౌఁగిలించి ♦ దివ్యనదీతీర,మందు నతని దండ♦మెందుఁ బడియె
నచటనుండి యప్పు♦డావుల నన్నింటి, నతని యాశ్రమమున ♦ కతిముదమున.

సీ. గోపాలకుల నెల్లఁ ♦ గొనిపోయి తోలంగ నానతిచేయ వా♦రట్లె చేసి
రంత నారాఘవుం♦డా గార్గ్యు గనుఁగొని యనునయించుచుఁ బల్కె ♦ నార్యవర్య!
క్రోధంబు నీవోంప♦కుము పరిహాసంబు గా నిట్లు చేసితిఁ♦గాని వేఱు
కాదు; నీ తేజంబు ♦ కడు నసమానంబుగా వెల్గుటం జక్కఁ♦గాఁ దెలియఁగఁ

తే. జిత్తమునఁ గోరి యీపనిఁ ♦ జెప్పినాఁడ
నింక నేమేని గోరంగ ♦ నెంచువాఁడ

---

1 శాటీ మాచ్ఛాద్య దుశ్ఛదామ్-అని మూలము.

వేని నాయభిలాషను ♦ మాన కడుగు
మిచ్చెదం బరిహాసమిం♦దేమి లేదు. ౨౧॥ 1334

మ. వినుమీ! సత్యముగా వచింతు నిట నో♦విప్రోత్తమా! నీకు నా
ధనమం దర్థములేక కోరుటకు స♦త్త్వంబున్నదీ మాట న
మ్మి నితాంతప్రియవస్తువుం గొనుమ భూ♦మి న్నాధనం బంతయుఁ
ఘనభూమీదివిజార్థమే పొనుపుగాఁ♦గం గూర్ప నయ్యెంగదా. ౨౨ 1335

క. మీవంటివారలందిది, యే విని యోగింపఁబడున♦యేని ప్రమోదం
బావహిలఁజేసి కీర్తిద, మై విలసిలు నార్జితార్థ ♦ మపుడు ఫలించుఁ. ౨౩॥

ఉ. నాతిని గూడి నా త్రిజట♦నామ మహాముని గోసమూహముఁ
బ్రీతిగఁ బుచ్చుకొంచు మది ♦ విస్తృతతృప్తిని బొంది యంతకే
ఖ్యాతయశోబలంబులు సు♦ఖంబును మోదముఁ గల్గుఁగాక యం
చాతఁడు రామచంద్రునకు ♦ నాశిషముల్ తగ నిచ్చె నంతటఁ. ౨౪॥ 1337

సీ. రాముఁడెంతయు ధర్మ♦రతిని బాయక బలంబున సేకరించిన ♦ ధనము నెల్లఁ
బరిపూర్ణమతితోడ ♦ వాంఛానుసారంబు గాఁగ మిత్రులకెల్ల ♦ గారవమున
వారివారికిఁ దగు ♦ భంగి సమ్మాన వాక్యంబులు పల్కుచు ♦ నప్పుడొసఁగ
నానతియిచ్చె; బ్రా♦హ్మణుఁడును మిత్రుండు భృత్యుండు మఱియును♦బిచ్చమెత్తి
కొని జీవనము సేయు ♦ మనుసంభవుఁడు నింక నెవ్వఁడేగాని యా♦నృపకుమా [రు

తే. వలనఁ దగినట్లు సమ్మాన♦వాక్యదాన
ములను సంతృప్తిఁ జక్కఁగఁ ♦ బొందనట్టి
మనుజుఁ డొకఁడైన లేఁడయ్యెఁ ♦ గనుక నవ్వి
యించుకంతయుఁ గొఱఁతలే♦కే చెలంగె. ౨౫॥ 1338

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము.

సీతాలక్ష్మణులం దోడ్కొని పోవ ననుజ్ఞ వేఁడ రాముఁడు తండ్రికడకుఁ బోవుట.

చ. జనకమహీశనందనయు ♦ క్ష్మాపతి పుత్రులు రామలక్ష్మణుల్
ధనము యథేష్టరీతి ద్విజ♦తల్లజు లుల్లములందుఁ బొంగ ని
చ్చిన పిదపఁ రఘూద్వహులు ♦ సీతను దోడ్కొని తండ్రిఁ గానఁగాఁ
జని రపుడా కుమారకులు ♦ చందనపంకవిలిప్తదేహులై. ౧ 1339

తే. పూలదండలు చుట్టి యెం♦తో లలితము
గాఁగఁ గనుపట్టు పరిమళ ♦ గంధమలఁది
గ్రాలఁజేసినచాప ఖ♦డ్గప్రముఖము
లను ధరించిరి యవ్వియు ♦ ఘనరుచులను. ౧॥ 1340

క. తనరారి తేఱి చూడం, గను రానివి యగుచుఁ జెంత ♦ క్ష్మాసుతయుంటన్
ఘనముగ వెలిఁగెను; హర్మ్యము, లను బ్రాసాదముల మిద్దె♦లన్ జనులెల్లన్.

సీ. మార్గంబులెల్లను ♦ దుర్గమములు గాఁగ నుండుట నెక్కు- యెం♦తో మనములు
సంతుష్టి నొందఁగాఁ ♦ జాలకయుండఁగ దీనులై చూచుచుఁ ♦ దృష్టిలేక
యుండిరి; శ్రీరాముఁ ♦ డొప్పగు ఛత్త్రంబు లేకయే కాల్నడ ♦ నీకరణిని
బోవుటఁ గని శోక♦పూరితచిత్తులై జనులెల్ల బహుభంగు♦లను బలికిరి

ఆ. యేకుమారరత్న ♦ మేగుచుండఁగఁ జతు
రంగబలము వెంబ♦డిం గదలునొ
యట్టి రాముఁ డొకఁడె ♦ యరుగ లక్ష్మణుఁడును
జానకియును వెంటఁ ♦ జనెదరదిగొ ?. ౬ 1342

క. కోరినవారలకోర్కుల, నేరుపునం దీర్పఁజాలి ♦ యెల్లెడ సంప
త్సారము నెఱింగి వెలసెడు, నీరాముం డిట్టి ప్రోడ♦యే యుర్వినిటన్. ౬౪

క. గురుశుశ్రూషాధర్మో, త్కరమున గౌరవము మిగులఁ ♦ గలవాఁడగుటన్
గురుశపథ మనృతమగుటకుఁ, గరమిష్టము నొందకుండుఁ♦గద యిపుడహహా.

క. సురపథమున స్వేచ్ఛాచరతిఁ, దిరిగెడు భూతములకే న♦దృశ్యయయిన యీ
తరుణిం బురమార్గంబులఁ, బరికింపుచు నున్నవారు ♦ పౌరులు పెలుచన్. ౭

తే. అంగరాగంబునకు నర్హ♦యగుచు రక్త
చందనముఁ బూసికొను భూమి♦జాతనింక
వర్షశీతోష్ణములు దేహ♦వర్ణమెల్ల
భేదతం గనఁ జేయును ♦ వేగ యకట. ౮ 1346

క. నరనాథుఁడు దశరథుఁ డి, త్తరుణమునఁ బిశాచమట్టె ♦ తనుఁ బొందిన య
ట్లరయక పలికెడు నిశ్చయ, మరయుఁడి యటులేకయున్న♦నాత్మజుఁ బ్రియునిన్.

క. వనమునకుఁ బంపఁగోరునె, తనయుఁడు గుణహీనుఁడైనఁ ♦ దానడవికిఁ బో
మ్మని చెప్పుటెట్లు? వృత్తం,బున నే యీజగము గెలిచెఁ♦బో యితఁడౌరా !.

క. దానాదినిఖిలగుణసం, తానము మాటను వచింపఁ ♦ దరమే యిట్టి
సూనునిఁ బంపుట యెట్లో, మానవపతియే యెఱుంగు ♦ మాటలికేలా ?.

ఆ. హింసచేయకుంట ♦ యెంతయుఁ గరుణయు
శమము విద్య శీల ♦ దమములనెడు
నాఱుగుణము లివ్వి ♦ యారాముఁ బురుషోత్త
ముని నలంకరించి ♦ తనరుచుండు. ౧౨ 1350

సీ. ఈయాఱుగుణముల ♦ నెసఁగు శ్రీరామున కించుక హింసయే ♦ నిపుడు చేయు
టను గ్రీష్మకాలంబు♦నను జలమింకఁగా జలజంతువులు కల♦విలము గనెడు

గతిఁ బ్రజలందఱుఁ ♦ గడు భీతులే వైరి జగదధిపతియయి ♦ పొగడఁబడెడు
నీరామునకు వని ♦ కేగుటయను పీడగలుగ, మూలము చెడఁ ♦ గాఁ బ్రసూన
ఆ. సత్ఫలములతోడ ♦ [1]శాఖి, క్షయంబందు, నట్లు లోకమెల్ల ♦ నార్తినొందె
ధర్మసారుఁ డితఁడు ♦ నిర్మలతేజస్వి, కనుకఁ బ్రాణివృక్ష ♦ మునకు వేఱు. ౧౭½
క. జను లితరు లా మహాద్రుమ,మునకుం బత్త్రములు పండ్లుఁ ♦ బూవులు శాఖల్
కనుకం బత్నిబాంధవు,లను గూడియె మనము వేగ ♦ లక్ష్మణుఁడు వలెన్. ౧౮½
క. శ్రీరాముఁ డరుగఁ బూనిన, దారిం బట్టుకొని పోవు ♦ దము వెంటనె; క్షే
త్రారామగృహములన్ విడి, యారాముని ధర్మచిత్తు ♦ నిపుడందఱముల్.
ఆ. ఏకదుఃఖసుఖుల ♦ మే యయిపోవుద, మిట్లు మనము వనికి ♦ నిండ్లు విడిచి
పోవ నంతమీఁద ♦ భూరినిక్షేపముల్, పెల్లగింపఁ బడి య ♦ వెల్లఁ బోవు. ౧౯½
సీ. ముంగిళ్లు చెడిపోవు ♦ ముందు సంపాదించి యుంచిన ధాన్యముల్ ♦ చంచలించు
శయ్యాసనాదిక ♦ సర్వపదార్థముల్ కొనిపోఁబడు, ధూళు ♦ లను గృహంబు
లెల్ల నిండును మఱి ♦ గృహదేవతలు వాని విడనాడి పోదు రి ♦ వ్విధిని సొంపు
చెడియున్నగృహములఁ ♦ జేరిమూషకములు బిలములఁ ద్రవ్విస్వే ♦ చ్ఛలనుదిరుగుఁ
తే. జిహ్మకలయంపి చల్లుట ♦ చేయఁబడవు
వంటయే లేమిఁ గప్పుల ♦ పైన ధూమ
ములు కనంబడకుండును ♦ బలులు యజ్ఞ
మంత్రరవజపములును హో ♦ మములు చెడును. ౨౦ 1355
తే. క్షామకాలంబునన్ వ్యథఁ ♦ గన్నవాని
భంగిఁ గనఁబడి పగిలిన ♦ భాజనముల
నొప్పు దప్పిన మనయిండ్లఁ ♦ దప్పకుండఁ
గైక చేకొని సుఖముండుఁ ♦ గాక యింక. ౨౧ 1356
క. ఏవనమునకున్ రాముఁడు, పోవునొ యదియౌనుగాక ♦ పురము మనము నీ
పావనమూర్తియు విడిచియె, పోవఁగ వనమౌనుగాక ♦ పురమిది యింకన్. ౨౨
సీ. మనము రామునితోడ ♦ వనమును జేరంగ భయపడి యందున్న ♦ పన్నగములు
బిలముల నార్తిమై ♦ విడనాడిపోవును బక్షులు మృగములు ♦ పర్వతముల
సానువులనుమాని ♦ చను, నేనుఁగులుసింహములు వనములఁ బాసి ♦ యలఘుగతులఁ
బాఱిపోవును, ఫణి ♦ పక్ష్యాదులీరీతి మనమేగి చేరిన ♦ వనములను వ
తే. దలి జవంబునఁ జని నితాం ♦ తవ్యథలను
మనము విడనాడినట్టి యా ♦ ఘనపురంబు
నందుఁ జక్కఁగఁ బ్రవేశించి ♦ డెందమలర
నింక నివసించుఁగాక సం ♦ తృప్తి మీఱ. ౨౩½ 1358

---

1 శాఖి=వృక్షము.

క. మనమరిగిన పిదపఁ దృణం,బును మాంసముఁ బండ్లు దినెడి♦పూతమృగములున్
బెనుపులులుఁ బక్షులును నిం,కను గలవి వసించు, నిందుఁ;♦గైకయు నెలమిన్.

చ. తనప్రియపుత్రబంధువు, లు♦దారత నుందురుగాక; రాముఁడున్
మనమును గానలోన నస♦మానసుఖంబులఁ బొందియుండ; మిం
కననుచు నిట్లుగాఁ బ్రజలు ♦ క్రందుగఁ గూడి వచించుచుండఁగా
వినియును జిత్తమందు నొక♦వింతయు మార్పును బొందఁడయ్యెఁ దాన్. ౨౬

క. నిరుపమ ధర్మాత్ముఁడు మద, కరిగమనము గల్గు భూమి♦కాంతకుమారుం
డరిగి యట దూరమున శం,కరపర్వతశిఖరమట్లు♦గా శుభ్రంబై. ౨౭ 1361

క. తనరారు తండ్రిసౌధముఁ, గని చెంతకు నరిగె నందుఁ ♦ గడువీరులుగాఁ
గనఁబడుచు వినీతులు నౌ, మనుజులు కాపుండి రట్టి ♦ మానితగృహమున్.

తే. తాను సౌమిత్రియును భూమి♦తనయయును బ్ర
వేశమొగిఁ జేసి దీనుఁడై ♦ పృథ్వీపతికి
నించుకంత దూరమ్మున ♦ నిలను గనుచు
నున్న యలసుమంత్రునిఁ జూచె ♦ నుద్యమమున. ౨౮ 1363

చ. జనపతి యాజ్ఞ చేయఁ జను ♦ శాస్త్రహితంబుగ నంచుఁ బూని యా
తనిఁ గనఁగోరి మార్గమునఁ ♦ దన్నుఁ గనుంగొని పౌరులెల్ల నిం
తనివచియింపరాని వ్యథ♦నందినఁ దాను రవంతయేని చిం
తను గనకుండియే చనియె ♦ నవ్వుమొగంబునఁ దోఁచునట్లుగన్. ౨౯ 1364

సీ. దశరథుతనయుండు ♦ ధైర్యశాలి మహాత్ముఁడునగు శ్రీరాముండు ♦ వనికిఁ బోవ
నెంచి మహీశ్వరుం ♦ డేగుమా యడవికి నని చెప్పినది మొద♦లార్తుఁడగుచు
నున్న సుమంత్రుని ♦ నురుకరుణాచిత్తుఁ గని తనరాకను ♦ జనకునకును
జెప్ప వానిని బ్రతీ♦క్షించుచు నిలిచి ధర్మాత్ముఁ డౌటను దండ్రి♦యాజ్ఞ యట్లె
ఆ. యడవి కరుగ నిశ్చ♦యముచేసి యామంత్రిఁ,గాంచి తాను వచ్చి♦కాచియున్న
యట్లు రాజవరున ♦ కనువదింపుము, యని,పలికె నతనితోడ ♦ లలితభంగి. ౩౦

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

రాముఁడు మరలఁ దండ్రికడ సెలవు పుచ్చుకొనుట.

*చ. సరసిజపత్రనేత్రుఁడును ♦ శ్యామలదేహుఁడు సూక్ష్మ మధ్యసుం
దరుఁడును బూజ్యుఁడౌ దశర♦థప్రియసూనుఁడు సూతుతోడ వే

---

* తతః కమలపత్రాక్షః శ్యామో నిరుదరో మహాన్-అనిమూలము. దీని ననుసరించియే యిందు విశేషణములు చేర్పఁబడినవి.

యరిగి వచింపుమా యనుచు ♦ నాడిన రాముని యాజ్ఞ రీతి దు
ర్భరమగు చింతచేఁ గలఁగఁ♦బాఱిన యింద్రియముల్ గనంబడన్. ౧౪ 136

తే. లోపలికిఁ బోయి నిట్టూర్పు♦లును విరతియె
లేకయుండఁగ విడుచుచు ♦ లీనమూర్తి
నున్నరాజు సుమంత్రుండు ♦ గన్నులశ్రు
పూర్ణములుగాఁగఁ గనియె; న♦ప్పుడు నృపతియు. ౨ 1367

ఆ. నివుఱు గప్పినట్టి ♦ నిప్పుపోలికఁ దమో,గ్రస్తుఁడైన భాను♦గతి నవాప్త
జలతటాకమట్లు ♦ వెలవెలపాఱంగ, నార్తుఁడగుచు సూతుఁ♦డచటఁ జూచి. 3

క. పరమాకులచిత్తుండయి, విరతియె లేకుండ రాముఁ ♦ బేర్కొనుచు నిరం
తరచింత నొందియున్న ద,శరథునిఁ గని ప్రాజ్ఞతముఁడు ♦ సారథియంతన్. ౪

చ. కరయుగ మొగ్గి సన్నిధికిఁ ♦ గ్రన్ననఁ బోయి జయంబు నొందుమీ
ధరణిప! యంచు దీవనలఁ ♦ దద్దయు నిచ్చి భయంబు నొందుటన్
సురుచిరవాక్కు లత్తఱిని ♦ సొంపును దక్కి తడంబడన్ మనో
హరముగ మెల్లఁగాఁ బలికె ♦ నార్య! వినందగు నాదుపల్కులన్. ౫ 1370

సీ. పురుషలలాముండు ♦ పుత్రుండు శ్రీరాముఁ డాత్మధనం బెల్ల ♦ నవనిసురుల
కును బరిజనముల♦కు నొసంగి నినుఁ జూడ ద్వారమ్మునందున్న♦వాఁడు; నీకు
శుభమగుఁగాత మా♦శూరున కిప్పుడు దర్శనమ్మొసఁగు మా♦తండు తనదు
[1]స్నిగ్ధబృందమునొద్ద ♦ సెలవంది నీయొద్ద సెలవందుటకు నిటఁ ♦ జేరి నిన్నుఁ

తే. గనుఁగొనం గోరుచున్నాఁడు ♦ క్ష్మాపతీశ!
[2]రశ్మిసంయుతుఁడౌ గ్రహ♦రాజు మాడ్కి
నఖిలరాజగుణంబుల ♦ నలరి యిప్పు
డడవి కేగఁగ నున్నట్టి ♦ యతనిఁ గనుమ!. ౬ 1371

క. [3]ఋతవాది ధర్మసంయుత, మతి యబ్ధిగభీరుఁ డమర♦మార్గముగతి వి
చ్యుతపంకుఁ డస్మహీపతి, యతనిం గని యోసుమంత్ర! ♦ యతివేగమునన్.౯

ఆ. ఇప్పు డిచటనున్న ♦ యెల్లర నాభార్య
లను గడంకఁ దోడు♦కొనుచు రమ్ము
దారయుతుఁడనగుచు ♦ ధార్మికు నారాముఁ
గనుఁగొనంగఁ దలఁతు ♦ ననిన నతఁడు. ౧౦ 1373

---

1 స్నిగ్ధబృందము=మిత్రులగుంపు. 2 ఇట్లు రామగుణము లిట వర్ణించుట యౌవరాజ్యపద మునకుఁ దగినరాము నడవులకుఁ బంపుచున్నావే యని సుమంత్రుఁడు తనమనోవ్యథను వెలిపుచ్చుకొనుట సూచితమని గ్రహించునది 3 ఈవిశేషణములు దశరథునకుఁ గల్పించుట అతనికిఁ దెలియక కాదనియు, సత్యపాశబద్ధుఁడై యీయకార్యమున కంగీకరించెననియు వాల్మీకిభావమని గ్రహింపవలయు.

సీ. అంతఃపురంబులఁ ♦ నప్పుడు గడచి వే చని రాజపత్నులఁ ♦ గని నరపతి
యమ్మలారా! మిమ్ము ♦ నందఱఁ బిలిచెడు నతివేగముగఁ బోవ♦నౌను జాగు
వలదన రాజాజ్ఞ ♦ గల సుమంత్రునిపల్కు లాలించి రాజాజ్ఞ ♦ నౌదలలను
ధరియించి నృపతి మం♦దిరమున కేగిరి మున్నూటయెనుబండ్రు ♦ సన్నుతవ్ర
తే. తలును నగు వారు; లారాముఁ ♦ డల నృపాజ్ఞ
నడవి కేగుటకై యేడ్చి ♦ యరుణనేత్ర
లగుచుఁ గౌసల్యతోఁగూడి ♦ యల్ల నల్ల
న నట కరిగిరి; వారు వ♦చ్చిన నృపుండు. ౧౩ 1374

క. ఓయి సుమంత్రా! రాముని, నాయనుఁగుఁ గుమారుఁ బిలువు♦మన నాతండున్
వే యరిగి వారిఁ దోడ్కొని, యాయవనీపాభిముఖుఁడు♦నై చనె నంతన్. ౧౪

క. నరపతి దూరమునుండియె, కరములు జోడించుకొనుచుఁ ♦ గడువినయముతో
నరుదెంచు పుత్రుఁ గని ని,ర్భరదుఃఖమునొంది తనదు ♦ రమణులతోడన్.

ఆ. ఆసనముననుండి ♦ యపుడు చివుక్కున
లేచె నట్లు నృపతి ♦ లేచి రాముఁ
గనుచు వేగ యెదురుఁ♦గాఁ బరుగెత్తెను
గాని బహుళదుఃఖ♦కలితుఁ డగుట! ౧౬ 1377

క. తనయునిఁ జేరఁగనే లే,క నడుమనే మూర్ఛమునిఁగి ♦ క్షమపైఁ బడియెన్;
ఘనదుఃఖమొంది తద్వశ,మునఁ జిక్కి విసంజ్ఞుఁడైన ♦ ముదుసలిఁ దండ్రిన్.

క. కనుఁగొనుచు మహారథుఁడై, తన రెడు రాముండు నతని♦తమ్ముండు జవం
బున లేవనెత్తఁ బాఱిరి, జనపతి పరిసరమున కల♦సౌధమునందున్. ౧౮

క. ధరణీశుని పత్నులు వే,వురు భూషణరవములొప్ప ♦ బోరున నయ్యో!
వరమతి రాముం డడవికి, నరుగు నటంచేడ్చి, రప్పు ♦ డత్యంతార్తిన్. ౧౯

తే. రామలక్ష్మణ భూసుత ♦ లామహీశుఁ
గరములం బ్రుచ్చి యెత్తి ని♦కామదుఃఖ
మున మునుంగుచు నాసనం♦బునను గూరు
చుండఁ బెట్టిరి; యొక్కము♦హూర్తమునకు. ౨౦ 1381

క. ఉపగతసంజ్ఞుండౌ ధర,ణిపతిని శోకాబ్ధిమగ్ను♦నిం గని కైమో
డుపు వెలయ రాముఁ డిట్లను, [1]విపులేశా! నీవు మాకు ♦ విభుఁడవు సుమ్మా!.

క. నీయనుమతి వేఁడెద ని,మ్మా! యనుమతి నేను దండ♦కాటవి కరుగం
గా యుష్మదంతికంబున, నీయెడ సెలవందఁగోరి ♦ యే వచ్చితిఁ జూ!. ౨౨

క. మంగళదృష్టిని నన్నుఁ ద,గం గనుమా! లక్ష్మణుండుఁ ♦ గానకు నాతో

1 విపులేశా=భూపాలా,

సం గదలు సీతయును వచ్చుం గావున సెలవు కరుణ ♦ శోభిలనిమ్మా!. ౨౫

సీ. తగినట్లుగా యథా♦ర్థములగు కారణంబుల నెన్నొ చెప్పితి ♦ నిలుపవలయు
వీరలనని; యెంత ♦ వారించినను వీర లిచ్చట నిలువంగ ♦ నిచ్చగింప
రైరి మాకును నీవె ♦ గౌరవప్రదుఁడవు గావున శోకంబుఁ ♦ గాంచకింక
నాకు లక్ష్మణునకు ♦ నీకోడలికిఁ గూడ బ్రహ్మాయుఁ బ్రజలకు♦వలె ననుజ్ఞ
ఆ. నొసఁగుమా యటన్న ♦ నుర్వీశుఁ డతివేగ
మున వనంబునకును ♦ జని వసింపఁ
దనయనుజ్ఞఁ గాంచఁ♦గను వేచియున్నట్టి
రాము సుగుణసంఘ♦ధాముఁ గాంచి. ౨౬ 1385

చ. కనులను నీరు కాలువలు ♦ గట్టఁగ నిట్లని పల్కె రాఘవా!
వనితకు నేవరంబిడుట ♦ వంచితచిత్తుఁడ నైతి నిప్డు నీ
వును నను నిగ్రహించి యిదె ♦ భూపతి వియ్యెడఁ గ మ్మయోధ్యకుఁ
జను నిటు చేయ; నన్న విని ♦ చక్కఁగ ధర్మవిదుండు గావునన్. ౨౭ 1386

చ. జనకునిఁ గాంచి యిట్లనియెఁ ♦ జయ్యనఁ బ్రాంజలియై మనోజ్ఞవా
క్యనిచయచాతురిం దనరు♦నట్టి రఘూద్వహుఁడో మహీశ! భూ
మిని బహువత్సరంబులు సు♦మీ! పరిపాలన మొప్పఁ జేసి తీ
వె నిను నసత్యవంతునిగ ♦ నిప్పుడు చేయఁగ నెంచ ధర్మమే. ౨౮ 1387

క. నేనును సత్యముఁ దప్పం, గా నినుఁ జేయుటయుఁ బాడి♦గాదు మహాత్మా!
కానం గానలకరిగెద, నే నటఁ బదునాలుగేండ్లు ♦ నిలిచి సుఖముగాన్.

తే. ప్రతిన తీఱిన తరువాత ♦ వచ్చి యిచట
నాశ్రయించెద మీపావ♦నాంఘ్రియుగము
ననిన దృఢసత్యపాశబ♦ద్ధాత్ముఁ డగుట
దశరథుం డేడ్చె దీనుఁడై ♦ తనయుఁ గాంచి. ౨౯ 1389

సీ. ఏమియుఁ జెప్పఁగాఁ ♦ బోయిన నోరాడ కప్పుడె కైక ర♦హస్యముగ భ
వత్కుమారుని నిప్డు ♦ వనమునకుం బంపుమని పురికొల్పఁ బ్రి♦యాత్మజన్ముఁ
గాంచి యోనాయనా! ♦ కానకుఁ బొమ్ము దానం బరలోకంబు♦నం గలిగెడి
ఫలము నైహిక వర♦ఫలమున మరల నీపురికి నీరాకయు ♦ నరిగఁ గలుగుఁ
ఆ. గాక; సుఖములొసఁగఁ♦గాఁ దగి యే జంతు
భయము లేకయున్న ♦ పథమునందె
పొమ్ము; రఘుకులాబ్ధి ♦ పూర్ణసోముఁడవు స
త్యాత్మకుఁడవు నీవె ♦ యమలమతివి. ౩౦ 1390

క. ఇట్టిఁడవు కాన నీకుం, బుట్టిన యీవననివాస♦బుద్ధి మరలుపన్
ఎట్టును సాధ్యము గా దిఁకఁ, బట్టీ! నామాటయొకటి ♦ వలయు వినంగన్.

తే. ఏవిధంబుననేఁ గాని ♦ యీదినమున
మాత్ర మరుగంగఁ దగదిదె ♦ రాత్రివచ్చు
సమయమయ్యెను గనుక ని♦శను మదంతి
కమునఁ గడుపుము యటులైనఁ ♦ గడుముదమున. ౩౨౪ 1392

క. దినమొకటనైన నిన్నుం, గనుచుఁ సుఖరీతి నుండుఁ ♦ గానఁ గుమారా!
జననిని నన్నుం గనుచుం, జను నీనిశ నిచటఁ గడుపఁ ♦ జక్కఁగఁ దండ్రీ!.

సీ. నీకోరికలఁ దీర్చి ♦ నిన్నుఁ దృప్తింబొందఁగాఁ జేయుదుము రేపు ♦ కాలమందె
పయనంబు చేయఁగా♦వచ్చుఁ బుత్రా! నాకుఁబరలోకహితము నీ♦నరసిప్రియము
లగువానిని ద్యజించి ♦ యటవి నిర్జన మని యెఱిఁగియుఁ బోవంగ♦నిష్టపడితి
విట్టి కృత్యంబులు ♦ నెట్టివారికి నైనఁ జేయఁదరము గాదు ♦ చేయఁబూని

తే. తివి గదా నిన్నుఁ గానల♦ను వసియింపఁ
బంపు టిష్టముగాదు నా♦స్వాంతమునకు
సత్యమును జూపి చేసెద ♦ శపథమేను
వినుము! చెప్పెద నింపలి♦విషయమెల్ల. ౩౫౪ 1394

ఆ. నివుఱు గప్పినట్టి ♦ నిప్పువలెం దన, మనసునఁ గల క్రౌర్య♦మును దెలుపక
కప్పియున్న దుష్ట♦కామిని చలియింపఁ జేసి నామనంబు ♦ మోసపుచ్చె ౩౬౪

క. ఆమోసమ్మును గూడన్, నీమదిని దలంప కిపుడు ♦ నిర్మలవృత్తం
బీమాడ్కిఁ బాడుసేసిన, యీామగువ వచించినట్టు ♦ లెల్లన్ వినుచున్. ౩౭

క. దాని నొనఁగూర్చి తీర్పం, గా నెంచితి వద్భుతంబు ♦గాదే రామా!
యీా నీసుగుణము స్తుత్యము, గానగు; జ్యేష్ఠాత్మజుఁడవు ♦ గావున నీకున్.

క. జనకు ననుఁ జెప్పి యటు చే,యని వానిగఁ జేయకయె య♦థార్థవచనుఁ జే
యనె కోరుట మంచిదియే, యని పలికిన నార్తమూర్తి♦యగు జనకుఁడిటుల్.

క. కనులశ్రువుల మునుంగన్, దనుఁ గాంచి వచింపఁగ విని ♦ తమ్ముఁడుఁ దానున్
మనములు చింతలఁ బొగులఁగ, జనకునితోఁ బలికె రామ♦చంద్రుఁడు భక్తిన్.

ఉ. కోరికలెల్ల నిప్పు డొనఁ♦గూరఁగఁ జేయుచుఁ దృప్తిఁగూర్తుమం
చీరు వచించినారు సరి♦యే తమరిచ్చిన సద్గుణాఢ్యమా
చారుత రేష్టసంతతిని ♦ జాలఁగఁ బొందెద నైన రేపు నా
కే రొసఁగం దలంతురొకో? ♦ యెన్నఁగ వ్యర్థమె గా యిదంతయున్. ౩౯౪

తే. వీనికెల్లను మాఱుగ ♦ నే నవతలి
కేగుటయె మంచి దద్దాని♦నేఁ దలంతు
జనపదాన్వితమయి మహా♦జనయుతమయి
ధనము ధాన్యంబు గలుగు ని♦ద్ధర వదలెద. ౪౦౪ 1401

క. దీనిని భరతున కొసఁగుము, కానల వసియించునట్లు ♦ గా నిశ్చితమా
మానసవాంఛ చలింపదు, మానధనా! వరదుఁడవు స♦మ స్తవిధములన్.
క. మును నీవు సంతసంబునఁ, గొను మిచ్చెదనంటి కైక♦కున్ వరముల వా
నిని బూర్ణంబుగ నిమ్మా, జననాయక! నీవు సత్య♦సంధుఁడవగుమా!. ౨౨౪
మ. జనకా! మీ యగునాజ్ఞ నించుకయు, నే♦చందంబునన్ లోటుపొం
దని యట్లేనును గాచుచున్, మునులతోఁ ♦ దథ్యంబుగా నుందుఁ జె
ప్పినరీతిన్ బదునాలుగేండ్లడవిలో ♦ విశ్వంభరాధీశ! రా
జును గమ్మంటివి నిగ్రహించి నిను నీ♦చొప్పున్ విడన్ బాడియా. ౨౩౪ 1404
క. అనుజునకిమ్మా రాజ్యము, మనమునకున్ సుఖము నేని ♦ మఱి దేనినినై
నను దలఁచి రాజ్యమును గోరను నీ వచియించినట్లు ♦ రఘువర! చేయన్.
సీ. తలఁచువాఁడను నాదు♦తలఁపట్టిదియె, యిట్టి పెనుదుఃఖమును ద్రోసి♦ వేయు మింక
విను బాష్పముల దేహ♦మును దడుపందగ దఖిలనదీనాథుఁ ♦ డగుచు నెవ్వ
రెదిరింపఁగా సాధ్యుఁ♦డే గాకయుండెడు నబ్ధినాథుఁడు క్షోభ♦మందఁడట్లె
యట్టివాఁడవుగదా ♦ యార్తినొందఁగరాదు రాజ్యంబు సుఖము నీ♦రమణి సీత
తే. స్వర్గలోకంబు నీకామ్య♦వస్తువితతి
జీవితంబును మఱి దేని ♦ నేవసుంధ
రాధిపా! కోరఁ జుమ్ము నా♦యాశయ మిది
కావలయు నాకు సత్యమొ♦క్కండె యెపుడు. ౨౬౪ 1406
క. అనృతముఁ గోరంజుమ్మీ, యనఘా! ప్రత్యక్షదైవ♦మగు నీయెదుటన్
ఘనసత్యసుకృతముల మీఁదను నేశపథంబుఁ జేసె♦దన్ దృఢమతితోన్.
క. మనుజలలామా! క్షణమైనను శక్యముగాదు నిలువ ♦ నాకుఁ గనుక నీ
దినమిందు నిలువఁగాలే, దని నీ వీశోక మొంద♦నగునె తలఁపుమా. ౨౮౪
క. నాసంకల్పమునకు నే, యెసరణినినైన మాఱు♦పే గలుగదు ను
మ్మీ! సాధ్వి కైక కానల, కే నరగునఁ బొమ్మటంచు ♦ నిటఁ బ్రార్థించెన్.
చ. వనముల కేగువాఁడనని ♦ పల్కితిఁ గావున నిట్టి సత్యమున్
జనవర! గాచుకొంటయును ♦ సత్యవచస్కుని గాఁగ నిన్ను నే
నొనరుపఁ బూనియుంటయును ♦ నొప్పుఁగదా? యిఁక నీమనంబునం
గనకుము దీనికై వ్యధను ♦ గానల కేగెద నాజ్ఞనీఁ గదే. ౩౦౪ 1410
చ. సురుచిరపక్షినాదముల ♦ సొంపుతనర్చుచు శాంతచిత్తతం
బరఁగెడి జింకలెల్లఁ జెలు♦వంబుగఁ గ్రిక్కిరియంగ నొప్పి సుం
దరముగఁ జూడనౌ వని ని♦తాంతము వేడుక నొందియుందుమో
ధరణిపతీ! సురాళికిని ♦ దండ్రియె దైవము శాస్త్రరీతిగన్. ౩౧౪ 1411
చ. మనుజులమాట యేటికిఁక ♦ మానసతృప్తిగ దైవతం బగున్
జనకుఁడె యంచు నెంచి పితృ♦శాసనముం దమిఁ జేయువాఁడఁ గా

వనమున శాంతరీతిఁ బదు♦నాలుగు వర్షము లేగ వత్తు న
న్ననుమరుగాక యిచ్చటనె ♦ క్రమ్మఱ నిప్పటి యట్లె యో విభూ!. ౪౨

క. సంతాపంబును దీనిని, జెంతకురాకుండ నింకఁ ♦ జేయు నరవరా!
యెంతయు వ్యథచే నేడ్చెడి, కాంతల వీరినిఁకఁ దేర్పఁ♦గలుగుదు వీవే!.

క. భారము దీనింబొందియు, నారయ నీవే వ్యథాత్ముఁ♦డవె నైతి విటం
గారణమేమో యిఁక నే, నీరాజ్యముఁ బురము భూమి♦నిప్పుడె విడుతున్.

చ. భరతునికిమ్ము వీని నర♦పాలక! నే భవదాజ్ఞఁ గాచుచున్
దరుణిని సోదరుంగలిసి ♦ తల్లి వనంబున కేగువాఁడఁ దొం
దరపడితాను జెప్పిన వి♦ధంబున నుండెద శైలసంతతుల్
పురము లరణ్యముల్ వెలయఁ ♦ బొల్పగు సీమల నొప్పి వెండియున్. ౪౪

క. సురుచిరమై తనరి శుభ,స్కరమయి యలరారుచున్న ♦ త్మాస్థలి నేనుం
బరమముదంబున విడిచెద, నరిగెదఁ గానకటమీఁద ♦ ననుజుఁడు దీనిన్.

క. కైకొని యంతయు మనిచెదఁ, గాక యిదంతయు మదిచ్ఛఁ♦గా దొనరుచుటో
భూకాంత! నీవుచెప్పిన, యాంకరణినె జరగు నిశ్చ♦యం బిది సుమ్మీ!. ౪౬

మ. అనఘా! శిష్టజనాదృతంబయిన నీ♦యాజ్ఞం దగం గావ నా
మనమేరీతి దృఢంబుగాఁ దగునొ య♦మ్మాడ్కిన్ మనోమోదముం
గనఁగాఁ జేసెడి కోర్కులందు నయినం ♦ గాదట్లు చిత్తంబు కా
వుననేఁ గానకు నేగువాఁడ నిఁక నీ♦వున్ శోకమున్ మానుమా. ౪౮ 1418

సీ. అనృతదోషంబు ని♦న్నంటఁ జేయుచు దానఁ గలుగుసమస్తసు♦ఖములుఁ గామ
ములు నాకుఁ బ్రీతిని ♦ గలుగంగఁ జేయవు భార్యను నాప్రాణ♦పంచకంబు
నఖయరాజ్యంబు ♦ నైన నొల్లను నీదు సత్యవ్రతమునకే ♦ చందమునను
హానిలేకుండ న♦య్యవి గల్గఁగాఁ దగు నాకు దుఃఖము గాన♦నమునఁ గల్గు
తే. ననుచు వెతనొందకుము ఫలా♦శిని మనోజ్ఞ
మూలములఁ దిని చిత్రవృ♦త్తాళి నొప్పు
వనమునం జేరి నదులను ♦ బర్వతముల
సరసులం గాంచుచు వసింతు ♦ శర్మ మలర. ౪౯ 1419

క. జనకా! సుఖముగ నుండఁగఁ, జనుఁగాకని పలుక రాజ♦చంద్రుఁడు కష్టం
బునఁ బడి పెనుశోకంబునఁ, దనువుఁ దపింపంగఁ బెన్వ♦తన్ మది గలఁగన్.

చ. తనయునిఁ గౌఁగిలించుకొని ♦ తద్దయుఁ బ్రజ్ఞ నశింప మూర్ఛచే
మునిఁగి శరీరచేష్టలును ♦ బోవఁ జలింపకయుండెఁ; గైక త
ప్ప నితరపత్నులెల్ల నొక♦భంగిగ నేడ్చిరి యాసుమంత్రుఁడున్
బెనుపగ నేడ్చి మూర్ఛఁగినెఁ ♦ బెల్లుగి సిండెను నార్తనాదముల్. ౫౧ 1421

ముప్పదినాలవ సర్గము సంపూర్ణము.

౩౫ - వ సర్గము.

సుమంత్రుఁడు కైకను నిందించుట.

కవిరాజవిరాజితము:—

ఘనతరకోపము ♦ గల్గ సుమంత్రుఁడు ♦ గంపమునం గనఁ♦గా స్వశిరం
బును వడిఁ ద్రిప్పుచు ♦ భూరిరవంబునఁ♦బుచ్చుచు నూర్పుగ♦ముల్ గయిఁగై
పెనుచుచు నార్తిని ♦ భీమతఁబండ్లను ♦ వింతగగీటుచు ♦ భీమరుషం
గను లరుణంబులు ♦ గా వెలయం దన♦గాత్రము నెఱ్ఱని♦కాంతిఁ గనన్. ౧½

సీ. కోపంబు వేగంబ ♦ గూడి తన్ బైకొనన తితీవ్రసంతాప ♦ మంది యధిపు
మనసును గైకయం ♦ దనురాగ రహితమౌటరసి తీక్ష్ణములైన ♦ యట్టి శరము
లను బోలువాక్యంబు♦లను గైక హృదయంబు వడఁకునట్లానరించు♦వానికితి.
వజ్రసమానమౌ ♦ వాగ్బాణవితతి నాకైక మర్మంబులఁ ♦ గడఁగి యపుడు
తే. తాను భేదించుగతిఁ బల్కెఁ ♦ దన్వి, యితఁడు
ప్రభువు స్థావరజంగమ ♦ ప్రాయమైన
జగమునకు నెల్ల భర్త, యీ♦జనపతీంద్రు
నిచ్చ కొలఁదిసి విడిచితి♦వే, కుబుద్ధి!. ౨ 1423

క. లోకమునఁ జేయరానిది, నీకిట్టి దురాత్మ కొండు ♦ నిజముగఁ గలదే
లేకుండు టబ్రమే యిఁక, నోకైకా! దశరథేంద్రుఁ ♦ దూహింపంగన్. ౨½

క. శతముఖురీతి నజయ్యుఁడు, క్షితిధర మట్లుగఁ జలింపఁ ♦ జేయఁ దగఁడు వి
శ్రుతవార్ధిపోల్కె నిశ్చలుఁ, డితనిం దపియింపఁజేసి ♦ తీ చెడుపనులన్. ౬½

తే. కాన నీవు పతిఘ్నివే♦గాక కులము
నెల్ల నశియింపఁజేయుదు ♦ విపుడు నాకు
స్పష్టముగఁ దోఁచుచున్నదీ ♦ సరణి; మఱియు
నితఁడు నెల్లరఁ బోషించుఁ ♦ బతియు నీకు. ౭ 1426

క. కానన్ భర్తను నీ వవ, మానింపకు మాత్మజులను ♦ మగువలు పూన్కిన్
మానిరయైనను బతిదగు, మానసమునె యనుసరించి ♦ మనలఁగ వలయున్.

ఆ. అద్దియే విశేష♦మగు రాజు సుగతికి
నరుగఁ బిదప నతని ♦ యాత్మజులొగి
వయసు క్రమముఁ బట్టి ♦ వహయు వారలు గదా
రాజ్యరమ; నిపుడు ధ♦రావరునకు. ౮½ 1428

క. తొలికొడుకు రామచంద్రుం, డిలఁ బొంపఁగ నర్హుఁడుగద! ♦ యిక్ష్వాకుమహా
కులపతి యీతఁడు ప్రాణం,బులతో నుండఁగనె ధర్మ♦మును నద్దానిన్. ౯

క. మాయింపఁగఁ దలఁచితివే, యీయెడనో కైక! భరతుఁ♦డే నీతనయుం
డే యానుగాక భూపతి, యీయుర్విని నేలఁగాక ♦ యేమందఱమున్. ౯½

క. ఎచ్చటి కేగునొ రాముం, డచ్చటికే పోవువార ♦ మతివా! వినుమా
సచ్చరితుఁడైన విప్రుం, డిచ్చట నొకఁడైన నుండఁ ♦ డీక నిజము సుమా.

తే. నీవు మర్యాద విడనాడి ♦ భూవిబుధులు
కాపురము లేచి పోఁదగు ♦ కార్య మిపుడు
చేయఁగాఁ బూని యున్నావు ♦ మాయలాడి
యిట్టి మర్యాదహీనమౌ ♦ వృత్తి నీవు. ౧౧ 1432

క. ఒనరింపఁ బూనియున్నం, దున కిప్పుడె భూమిపగిలి ♦ తునకలు గావ
చ్చును గాకున్నది యట్టులు, కనఁబడె నిది చిత్రముగుచుఁ ♦ గన్నుల కిచటన్.

మ. కనఁగా భీతిజనింపఁ జేయుచు ద్విజ♦క్ష్మాధీశ మానీంద్రులై
ఘనులై పొల్చు వసిష్ఠముఖ్యు లిసిరో ♦ కైకా! వినాశంబు వే
గనుమా యంచు వచింప వారలయమో♦ఘస్ఫారవాగ్దండముల్
వనికిన్ రాముని బంపనున్న నినునొం♦పం బూనవేమో యిటన్. ౧౩ 1434

క. జ్వలనాభంబులు నగునవి, కలవిలపాటొందఁ జేయఁ♦గా నేలొకొ లోఁ
దలఁపకయున్నవి; కట్టా,యిల నెవఁడే ఘనరసాల♦వృక్షముఁ బూన్కిన్. ౧౪

తే. నైజతీక్ష్ణకుఠారంబు♦నను దెగంగ
నఱికి నింబద్రుమంబును ♦ నెఱిఁ బెరుగఁగఁ
బాదులను గట్టి పెంచుచుఁ ♦ బాలుపోసి
తడుపునే? మంచిఫలములా ♦ తరువొసఁగునె?. ౧౫ 1436

చ. ఇలఘనవంశమందు జని♦యించియు నీజననీస్వభావమె
ట్లలఘుజనప్రదూష్య మగు♦నట్లుగ నొప్పెనొ నీస్వభావమ
ట్లలవడె నంచెఱింగితి మ♦దాత్మను నింబమునుండి యొందునే
సలలితమైన తేనె యొక♦సారియు జాఱుట విన్నవారమే. ౧౬ 1437

క. ఆరీతి దుష్టమతియగు, నారికి సత్పుత్రి యెటు జ♦ననమగుఁ గైకా!
ధారణిఁ ద్విజ్ఞనసీకృత, భూరితరాఘములు తెలియఁ♦బో యందఱికిన్. ౧౭

క. మేమెఱిఁగితి మిపుడశ్లే, నీమానసవృత్తి నెల్ల ♦ నీతండ్రికి ను
ద్దామవరదాతయగు నొక, భూమీసురుఁ డుత్తమవర♦మును దగ నిచ్చెన్. ౧౮

సీ. అద్దానివలననే ♦ యతఁడెల్ల ప్రాణుల పలుకులు చక్కఁగాఁ ♦ దెలిసికొనియెఁ
గానఁ దిర్యగ్జంతు♦కాండములుంగూడఁ జెప్పుకొనెడు నుడుల్ ♦ తప్పకెఱుఁగఁ
జాలియుండె నదొక్క♦సమయంబునన్ భూరివర్చస్వియైన యా♦వసుమతీశుఁ
డాత్మశయ్యాస్థల♦మందుఁ గ్రిందుగ జృంభమను నొకజాతిఁ జే♦రిన పిపీలి

తే. కంబు పలికినపలుకుఁ జ♦క్కఁగ నెఱింగి
దానిభావమ్ముఁ దెలిసి యా♦శంకు నవ్వెఁ

బెక్కుసారులు దాన నీ♦ ప్రియజననియుఁ
దన్నుఁగాంచియె నవ్వె నా♦తండటంచు. ౧౮ 1440
క. మృతిఁగోరునంత కోపో,ద్ధతిఁ బొంది నిజేశుతోడ ♦ ధాత్రీవర! శాం
తత నొప్పువాఁడ వీ వి,ట్లతిశయముగ నవ్వఁ గార♦ణాంతరమేమో. ౧౯ 1441
క. తెలియంగఁ గోరెదను నాఁ, గలభాషిణిఁ జూచి హాస♦కారణమును నేఁ
బలికితి నే మరణంబిటుఁ, గలుగును నిస్సంశయముగ ♦ క్షణమాత్రములోన్.
చ. అనవిని కేకయాధిపతి ♦ నాగ్రహమొప్పఁగఁ జూచి పల్కె నీ
జననియు, నీవు చచ్చినను ♦ జావకయున్నను నాకునేల న
వ్విన దిపుడేలయో చెపుము ♦ వేగమె కారణ మంత నీవు న
న్గని యుపహాస్యమున్ సలుపఁ♦గా మదినెన్నని యట్టులెంచెదన్. ౨౩ 1443
సీ. అన విని కేకయా♦వనిపాలకుఁడు తన కష్టంబులఁ దలంచి ♦ కడఁగి తనకు
విషయ మద్దాని మున్ ♦ వివరించి చెప్పిన యతనికిఁ జరగిన♦దంత తెలిపె
నంతట వరదాత ♦ యా కేకయాధిపుఁ గని రాజ! యద్ది చ♦చ్చినను జావ
నీయట్లు గాకయే ♦ నిన్నుఁ ద్యజించి పోఁదలఁచినఁ దలఁపనీ ♦ తా నిఁకేమి
తే. చేసిన నిదెంతమాత్రము ♦ చెప్పవలదు
సుమ్ము యన నిర్మలాత్ముఁడై ♦ క్షోణివిభుఁడు
గురువుచెప్పిన చొప్పునఁ ♦ దరుణి విడిచి
ధనపతి విధంబునన్ సుఖ♦మునఁ జెలంగె. ౨౪ 1444
క. వనితా నీవును బాపం,బున దృష్టిని నిలుపు తల్లి♦పోలిక మోహం
బున దుర్విషయములందు ని,శనిఁ జొన్పియె పాడుచేయఁ ♦ దలఁచెదు కట్టా!.
*క. జనకునివలెనే తనయులు, జననివలెం బుత్రికలును ♦ జనియింతురు వా
రిని బోలు గుణములం గని, యని లోకులు పలుకుచుందు ♦ రది యాతతినిన్.
ఆ. ఎన్న సత్యమనుచు ♦ నిప్పుడు తోఁచును, నున్న దట్టి దాన♦వో కృశాంగి
కాకు మింకనీదు ♦ కాంతుని సద్భావ, మెఱిఁగి యనుసరించి♦యే చెలంగు.
క. జనపతి రేపే శ్రీరా,మున కభిషేకంబు జరగు ♦ ముఖ్యంబుగ నం
చును జెప్పినట్టి మాటకు, ననుకూలింపుము; మహాగుణ♦లగు మనుజులకున్.
క. శరణమగుము పాపాత్ములు, పురికొలుపఁగ నింద్రురీతి ♦ బొల్చెడు లోకే
శ్వరు భర్తఁ జిన్నిసుతునకుఁ, బురమిడి జ్యేష్ఠు వనికంపఁ ♦ బూనుటవలనన్.
ఆ. శాస్త్రహీనమగు న♦సద్ధర్మమునకుఁ బ్రా,ల్పడినవానిఁ జేయఁ ♦ గడఁగ కమ్మ!
పాపదూరుఁ డగుచుఁ♦[1]బద్మాక్షుఁడైన యీ, దశరథుండు భూమి♦ధవవరుండు.
క. శ్రీమంతుఁ డొటఁ దానవు, డేమాటను జెప్పె దాని ♦ నిప్పు డనృతముం
గా మానిని! చేయండిఁక, నేమాడ్కిని నైనఁ దీర్పు ♦ నిది నిజముసుమా !.

---

* పితృన్ సమనుజాయంతే నరా మాతర మంగనాః-అని మూలము. 1 పద్మాక్షుఁడైన-ఇది
"దేవిరాజీవలోచనః" అను మూలము ననుసరించి వ్రాయఁబడినది.

సీ. రాముండు జ్యేష్ఠపు♦త్రకుఁడు సదాచారపరుఁ, డుదారుఁడు భూమి♦పాల ధర్మ
మును సముచితరీతిఁ ♦ గనె నెఱవేర్చు వాఁ డెల్ల జీవులఁ గావ♦నెంచువాఁడు
బలవంతుఁ డిట్టిఁడై ♦ యలరు రామునకుఁ బట్టాభిషేకమును జే♦యంగనిమ్ము;
పృథివీశుఁ దండ్రిని ♦ విడిచి రాముఁడు కాన కరుగునే లోకమం♦దురుతరాప
తే. వాదము జనించు నీకు య♦శోదయాస
మన్వితుండగు రాముఁడీ ♦ యవని నేలుఁ
గాక నీవును మనమునఁ ♦ గలుగు ఖేద
మును దగం బాయుమా నాదు ♦ మనవివినుమ. ౩౧౹ 1452

క. వనమున కీరాముండే, చనునే నిష్ఠురమునందు ♦ శక్తుఁడు లేఁ డా
తనికంటె నొరుఁడు కావున, ననుమానంబేల యితఁడె ♦ యర్హుఁడు సుమ్మా.

క. తనప్రియపుత్త్రుఁడు రాముఁడు, ఘనతరమగు [1]యౌవరాజ్య♦కమల ధరింపన్
వనికేగు మేటి చాపం,బును దాల్చిన దశరథుండు ♦ పూర్వుల భంగిన్. 33

ఆ. ఇట్టు లాసుమంత్రుఁ ♦ డట్టి మహాసభ, సాంత్వవచనములను ♦ జాలఁ గఠిన
ములగు వాక్యములను♦నలయించి కైకేయి, నవలఁగేలుమోడ్చి♦యట్టులుండె.

క. కలఁగకయె నొచ్చుకొనకయె, యలకైకయు నెట్టులైన ♦ నభ్యర్థింపన్
బలుకకయుండె ముఖోగ్రత, తలఁపఁగ నిసుమంతయేని ♦ తగ్గకయుండెన్.

ముప్పదియైదవ సర్గము సంపూర్ణము.

---

౩౬ - వ సర్గము.

దశరథుఁడు రాముని సపరివారముగా నడవికి బంపఁ దలంపఁ గైక కూడదనుట.

ఉ. కైకయు నిట్లసమ్మతిని ♦ గన్పడఁ జేయఁగ వృద్ధరాజు తా
నేకపటంబులేక మును♦పిచ్చిన తద్వరయుగ్మశాసనం
బాకలితాంతరంగుఁడయి ♦ యార్తిమునుంగుచుఁ బీడనొంది యెం
తో కఠినాత్మయైన ప్రియ ♦ నొక్కటఁ గాంచి యుదగ్రచిత్తుఁడై. ౧ 1457

తే. వేఁడి నిట్టూర్పులను బుచ్చి ♦ విహ్వలించి
సారథి సుమంత్రునిం గాంచి ♦ చేరఁ బిలిచి
మాటిమాటికిఁ బలికె సు♦మంత్ర! రాము
ననుసరించియె చనుటకై ♦ యతిజవమున. ౧౹ 1458

క. చతురంగబలాన్వితసై,న్యతతియు బహురత్నములును ♦ నర్హపదార్థ
ప్రతతియు సంపూర్ణముగా, నతులితముగ నిచ్చి పంప ♦ నగు నడవులకున్.

సీ. వెలయాండ్రు పరచిత్త♦ముల సమాకర్షించు పలుకులసాగసుగఁ♦బలుకుచుండ్రు
మితిలేని ధనముల ♦ మించువైశ్యులు శిబిరములచెంతనె వస్తు♦సముదయంబుఁ

[1] యౌవరాజ్యకమల=యౌవరాజ్యలక్ష్మిని.

బఱచియుంతురు కాన ♦ వరుస వీరందఱు శ్రీరాము సేనను ♦ జెలఁగునట్లు
చేయుచుందురు గాక ♦ నాయనుంగుఁ గుమారు సేవించి యెవ్వరు♦జీవనంబు
తే. చేయుచుందురో, రాముఁడు ♦ స్వీయబలప
రీక్షకయి యేరితో నుర♦రీకృతాభి
లాషఁ గ్రీడించుచుండునో ♦ లలితరత్న
కనకవస్త్రాదులను వారిఁ ♦ దనిపి పిదప. ౪ 1460
క. వారందఱు వేడుకమై, శ్రీరామునిఁ గూడి పోవఁ ♦ జేయుమ! యాజ్ఞన్
సారతరాయుధధరులగు, వారును, దైలాదులుండు ♦ బండ్లును బోవన్. ౪౻
క. వనమునకు న్నాతనయుని, వెనువెంటనె పోవవలయు ♦ వెస బోయలు న
వ్వనమార్గంబులఁ జూపఁగఁ, జనఁదగు; శ్రీరాముఁడిట్లు ♦ సైన్యాన్వితుఁడై.
చ. వనమున సంచరించు మద♦వారణపంక్తిని జెండి వన్యమై
తనరు మధుస్రవంతిఁ దమిఁ ♦ ద్రాగుచుఁ జెక్కునదీనదంబులం
గనుఁగొనుచుండు శర్మమునఁ ♦ గావున రాజ్యముఁ గూర్చినట్టి చిం
తను గనకుండు నాకుఁ గల♦ధాన్యతతుల్ ధనరాశియంతయున్. ౬౻ 1463
క. జనహీనమగు మహావనమున నుండును గాన నంపు ♦ ముద్దుకుమారుం
డు నటం బుణ్యక్షేత్రంబున యాగమ్ములనొనర్చి ♦ పొంగెడు గాంతన్. ౭౻
క. అనుపమదక్షిణలన్ విప్రనిచయమునకిచ్చి మౌని♦పరయుతుఁడై కా
నను సుఖముగను నివాసంబును జేయంగలఁడు; భూరి♦భుజుఁడు భరతుఁడున్.
క. పురవరమైన యయోధ్యను, బరిపాలించెడిని సిరుల ♦ భాసిలు రాముం
డురుకామితార్థవస్తూ, త్కరుఁడై చనునట్లు చేయఁ♦దగుఁ బయనమిఁకన్. ౯
క. అనిపలికె నిట్లు జనపతి, తనసారథితోడఁ జెప్పఁ ♦ దాఁ గైకయు వే
విని భయమునొందెఁ దన్ముఖమును శోషిల్లెను, నిరోధ♦మును స్వరమొందెన్.
తే. మఱియు నాకైక మిక్కిలి ♦ వెఱపునొంది
దుఃఖమున మోము శోషిల్లఁ ♦ దొందరపడి
పలికె నృపుదెస మొగమొప్పఁ ♦ బరమసాధు
సత్తమా! యిట్లు చెప్పంగఁ ♦ జనునె నీకు. ౧౧ 1468
క. గతసారమైన సురవలెఁ, బ్రతిలేని పదార్థవితతి ♦ పాడగుటను ని
ర్గతజనమగుటను మిగుల నహితమగు నీరాజ్యమేల ♦ యిఁక భరతునకున్.
క. వినుమిా! భరతుఁడు దీనిం, గొనునే? యని లజ్జవిడిచి ♦ కొంకువదలి కై
క నరేంద్రునితో మిక్కిలి, వినరాని గతిన్ వచింప; ♦ విహ్వాలమతియై. ౧౩౻
క. ఆయతలోచనయగు కైకేయిని గని దశరథుండు ♦ ఖిన్నతఁ బలికెన్
మోయఁగఁ జాలని బరువును, నీయెడ నెక్కించి మోయ♦నెంచుచునుండన్.
తే. అహితకారిణి వగుట నీ♦వరయక నను

మిగులఁ బీడించుచున్నావె ♦ తగునె నీక
నార్యురాలా ! రఘూత్తము♦నకు సహాయ
మగను సేనను బంప నేఁ ♦ బూనుటెఱఁగి. ౧౮ 1472

సీ. ముం దడ్డగింపక ♦ మునుకొని తరువాత వలదనుచున్నావు ♦ వరము నడుగు
కాలమందే యడు♦గక యుంటి వేలొకో? యడుగనిదాని నీ♦పుడు మరలను
నేనీయఁ గోరను ♦ నీకంచుఁ గ్రోధంబు పొంగ నాతండు చె♦ప్పుటయుఁ గైక
విని వరాంగనయె య♦య్యనుదనవాంఛితమును వేఱుకారణం♦బునఁ జెఱుపఁగ
ఆ. నితఁడు పూనె నంచు ♦ నెంచి యద్దానిచే
ద్విగుణమగుచుఁ గోప♦ము గడుఁ జెలఁగ
రాజుఁ గాంచి పలికె ♦ రాజ ! నీవంశమ్ము
నందె సగరుఁడనెడు ♦ నతఁడు మున్ను. ౧౫ 1473

క. తనపెద్దకొడుకు నసమం,జుని నడవికిఁ బంపినట్టి ♦ చొప్పుఁ దెలియుమా
తనిఁ బంపునపుడు సేనలఁ, గొనిపొమ్మని చెప్పలేదు ♦ క్షోణీశ్వరుఁడున్. ౧౫౪

క. వనమున కేగుట యనఁగా, ధనహీనుఁడె యంచుఁ దెలియఁ ♦ దగునట్లే పు
త్త్రుని నిర్ధనునిగఁ బంపుము, మునుపటి యాచారమె గద♦ముఖ్యము మనకున్.

చ. అనవిని చీ యటంచు మను♦జాధిపుఁ డామెను ధిక్కరించి యిం
కను బలుకంగ నెంచకయె ♦ కన్నులనీరు స్రవింప నుండె; న
జ్జనములు దానికిన్ వగచి ♦ చాల నసహ్యము గల్గియుండి ర
వ్వనితయు లేశమైనఁ దన♦వల్లభుభావము నెంచకుండెఁ దాన్. ౧౭ 1476

సిద్ధార్థుఁడు కైకకు నీతిఁ జెప్పుట.

సీ. అప్పుడు సిద్ధార్థుఁ ♦ డనుమంత్రివర్యుండు పార్థివు మన్ననఁ ♦ బడయు నతఁడు
వృద్ధుఁడు పరిశుద్ధ♦వృత్తిని దగువాఁడు తద్గోష్ఠి వినుచుండి ♦ తరుణిఁ గైకఁ
గనుఁగొని పల్కె నో♦కాంతరో! యసమంజుఁ డధికదుర్బుద్ధియై ♦ యర్భకులను
మార్గంబులను బ్రీతి ♦ మసలుచు నాడుచునుండఁగాఁ గని సర♦యూనదీజ
తే. లములఁ బడవైచి వారలం♦దు మునుఁగ నట
బుగ్గ లొకకొన్ని పుట్టినఁ ♦ బొంగి నగుచు
నిట్లు క్రీడించుచుండిన ♦ నెఱిఁగి పౌరు
లాతనిం గాంచి మిక్కిలి ♦ యాగ్రహించి. ౧౯ 1477

చ. సరగున లేచి యోసగర ! ♦ త్వత్స్థలి వర్ధిలఁ జేయువాఁడ వీ
వరయుమ యొక్కనీతనయు ♦ నైన గ్రహించుచు మమ్ముఁ బాయుమా
వరమతి! మమ్మునుంచుకొని ♦ వాని వెసన్ విడనాడుమా యనన్
ధరణిపుఁ డంత నిట్లనియెఁ ♦ దత్పురవాసులతోఁ విధిజ్ఞతన్. ౨౦౪ 1478

ఆ. పౌరులార ! యిట్లు ♦ భయమేల గల్గె మీ, కనిన వారలెల్ల ♦ నచటఁ గూడి

పలికిరిట్లు రాజ♦వర! యసమంజుండు, బుద్ధిమోహ మొంది ♦ పోగరువలన. ౨౧౺
క. బాలకులెల్లగూఁ ద్రోవలఁ, జాలఁగఁ గ్రీడింపఁగాంచి ♦ సరయూనదిలో
లీలఁ బడద్రైచి వారలు, దేలుచు మునుఁగుచును గుక్క♦త్రిప్పఁగ లేమిన్.
క. పలుబాములఁ బొందఁగ వా,రలఁ గని మూర్ఖుండు గాన ♦ రాజోత్తమ! మి
క్కిలి సంతసమ్ముఁ గాంచుచు, నలరును నున్నాఁ డసంగ ♦ నాతఁడువినితాన్.
చ. మనమున నెంచి పౌరజన♦మండలికిం బ్రియమెన్ని చేయఁగాఁ
దనయుని వేగమే విడిచె ♦ తద్ధరణీపతి భార్యతోడ నా
తని పరిచారసంగతిని ♦ ద్రవ్యముతోడను వాహనంబునన్
దనయుని జీవితాంతమును ♦ దత్పురిఁ జూడక కాననుండఁగన్. ౨౪ 1482
ఆ. ఆజ్ఞ చేసె నంత ♦ నతఁడు పాపాత్ముని
భంగి దెసలఁ దిరిగి ♦ ఫాలపిటక
ములను బూని గోత్ర♦మున దుర్గములయందుఁ
గందమూలములను ♦ గడఁగి త్రవ్వి. ౨౫ 1483
క. తినుచున్ జీవించెను; ధ,ర్మనిరతమతియైన సగర♦రాడ్వరుఁడు కుమా
రుని విడిచె నతని పాపము, కనుఁగొని యభ్భంగి రాముఁ ♦ గానలకనుపన్.
ఆ. ఏమి పాపమీతఁ ♦ డిపుడొనరించె నో, యవగుణంబు నితని ♦ యందు మేము
చూడలేదు నిజము ♦ సుంతయు మాలిన్య, మబ్జరిపునియందు ♦ నమరునట్లు.
క. రామునియందుఁ గనంబడ, దేమాత్రము దోషలేశ ♦ మిపుడో దేవీ!
రామునియందే దోషం,బేమేఁ గనఁబడినఁ దెలుపు ♦ మిప్పుడె దానిన్. ౨౭
క. వనమునకుం బంపుద మీ,తని; దుష్టుఁడు గాక సత్ప♦థంబున నాస
క్తిని గొనురాముని విడుచుట, యనునది ధర్మేతరంబ♦యగుఁ గద! తలఁపన్.
ఆ. చేయరాని యిట్టి ♦ చెడుకార్యమును జేయ, నింద్రునకును దేజ♦మెల్లఁ జెడును
రాము సిరిని జెఱుప ♦ నీమదినెంచుట, యింకఁ జాలు శుభస♦ముజ్జ్వవదన!.
సీ. జగమునఁ గలుగు వి♦స్తారాపవాదంబు నైన రాకుండెడు ♦ నట్లు నీకు
రక్షింపఁ దగుఁ గాదె ♦ రాజానవా! యని సిద్ధార్థుఁ డీరీతిఁ ♦ జెప్ప, రాజు
నెలుఁగు రాల్పడుచుండ ♦ నెంతయు శోకోపహతవచనుండయి♦యతివఁ గాంచి
పాపవృత్తి! యీతఁ♦డీ పగిదిం జెప్పినట్టి మాటలు మంచి♦వనుచు వాని
తే. నొప్పుకొనఁ జాలవా, నాకు ♦ నొప్పుమేలు
నీకుమేలును దెలియవు ♦ కేకయాత్మ
జాతవయ్యును గుపథంబు ♦ నీతఱిఁ గొని
యీకుచేష్టలు చేసెద ♦ వేమియందు. ३౧ 1489
క. వనితా! కుత్సితచేష్టయె, యనుమానంబేల సాధు♦హర్షితమార్గం
బున కది దూరమె యగుఁ గద, ధనసుఖరాజ్యముల మాని♦తరలెద వనికిన్.

చ. తనయుని వెంటఁ బోయెదను ♦ ధారణికిం బతియైనయట్టి నీ
తనయునితోడఁ గూడ సుఖ♦ధామము రాజ్యము వాంఛితార్థరీ
తిని జిరకాల మెంతయును ♦ తృప్తిగ నీవె భుజించుచుండుమా
వనమున రాముని౦ గలిసి ♦ వాసముచేసెద నీకుఁ దృప్తిగన్. 1491

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

32 - వ సర్గము.

—రామాదులు కైక యిచ్చిన నారచీరలు ధరించుట.—

క. వినయవిదుండగు దశరథ, తనయుఁడు సిద్ధార్థవాక్య♦తతి విని వినయం
బునఁ దండ్రితోడఁ బలికెన్, జననాథా: త్యక్తభోగ♦జాలుఁడ నగుచున్.

చ. వనమునఁ గందమూలము ల♦వారిగఁ దించు మనంగ నెంతు నిం
కను జనులందు భోగములు ♦ కార్శ్యము నొందిన సంగ ముండు నే
వినుము సమస్తసంగముల ♦ వీడినవాఁడను గాన నాకు నీ
వనుపఁ దలంచుసైన్యముల ♦ నారయ నేమి ప్రయోజనంబొకో?. ౨ 1493

చ. అనుపమకుంజరం బొసఁగి ♦ యాగజమధ్యమునందుఁ గట్టుమో
కున మనసుంచువాని కల♦కుంజరవర్యము నే త్యజించుచుం
డ నిఁకఁ దదీయరజ్జువు లి♦డంగను జాలక దాన నాసఁ గై
కొన ఫలమేమి? సత్పురుష♦కుంజర! ధారణినాయకోత్తమా!. 3 1494

[1]చ. కరిని ద్యజించు వాని కది ♦ కట్టుటకుం దగు త్రాటితో ఫలం
బరయఁగ లేనియట్లు భవ♦దర్పితరాజ్యసుఖాదికంబులం
బొరి విడనాడు నాకు ఫల♦ముం గలదే యనుమంత సేనతో
భరతున కిచ్చువాఁడ నిదె ♦ భవ్యమతిన్ సకలంబు భూవరా!. ర 1495

తే. నారచీరలు మాత్రమే ♦ నాకు వలయుఁ
గానఁ దెప్పింపుమా వేగ ♦ వాని నిటకుఁ
గానఁ బదునాలుగేండ్లు నేఁ ♦ గాపురంబు
చేయఁదగుఁ గాన నాహార♦సిద్ధికొఱకు. ౫ 1496

సీ. కందమూలాదులఁ ♦ గావలసినయప్డు త్రవ్వి తెచ్చుకొనఁగఁ♦దగు ఖనిత్ర
పిటకంబుల నిటఁ దె♦ప్పించి యిప్పించుఁడీ; యన విని కైక స్వ♦యముగ నేగి
జనసంఘ మం దుండఁ♦గనియు లజ్జయు లేక వల్కలాదులఁ దెచ్చి♦వానిఁజూపి
ధరియింపు రాఘవా! ♦ వచున వీని నటన్న నాపురుషోత్తముం ♦ డామె యొద్ద

---

1 తథా మమ సతాం శ్రేష్ఠ-అని మూలము. తథా యనుదానియర్థమే యిట విప్పితమని గ్రహింపఁదగు.

తే. నుండి యవ్వాని రెంటిని ♦ నిండుమదిని
గైకొనుచుఁ బూర్వమున్న సూ♦క్ష్మవసనముల
విడిచి మునిధార్యములవాని ♦ వే ధరించె;
నచటనే లక్ష్మణుఁడు తండ్రి ♦ యంతికమున. ౭౫ 1497

క. సురుచిరవస్త్రములన్ విడి, ధరియించెను వల్కలములఁ ♦ దాపసులెల్లన్
ధరియించు వానిరెంటిని, ధరణీపుత్రికయు నంతఁ ♦ దత్సభయందున్. ౮

తే. పట్టువస్త్రంబు రుచిరంబుఁ ♦ గట్టియున్న
దాటఁ దనకయి తెచ్చిన♦యట్టి నార
చీరఁ గనుఁగొని భీతిని ♦ జెందె వలనుఁ
గాంచి దిగులొందు మృగిభంగిఁ ♦ గఠినమగుట. ౯ 1499

సీ. శుభలక్షణంబుల ♦ శోభిల్లు జానకి సాధ్వీధర్మంబుల ♦ సరణి నెఱుఁగు
నదియును; దాఁ జేయు♦నట్టి కృత్యంబుల వనితల కెల్లను ♦ బరమధర్మ
మైన పాతివ్రత్య ♦ మూని తెల్పెడునదియును గాన ఖేదంబుఁ ♦ గను మదిగల
యది యయ్యు నత్తయు ♦ నప్పుడిచ్చిన నారచీరల మిక్కిలి ♦ సిగ్గునొంది
తే. యును గ్రహించి ధరించుచుఁ ♦ గనులనీరు
గ్రమ్ముచుండఁగ గంధర్వ♦కాంతుఁ బోలెఁ
బరఁగు భర్తను గని వన♦వాసులైన
మౌను లెట్లు ధరింతురో ♦ వినిఁ జెపుము. ౧౧౫ 1500

క. అనిపలికి చీర ధరియింపను నేరక తొఁపకాత్మఁ ♦ బలుమాఱును దా
నిని గని మ్రాన్పడియుండెను, జనకజఁ గనుఁగొనెడువారు♦సంకటపడఁగన్.

సీ. మఱియు నాసీత య♦మ్మౌనిధార్యములగు చీరలలో నొక్క♦చీరఁ గంఠ
మున వైచుకొని కరం♦బునను వేఱొకచీర గ్రహియించి దానిని♦గట్టుకొనఁగఁ
జాలక సిగ్గొంది ♦ సాంద్రఖేదమునొందు మనసుతో నిలుచుండఁ♦గని సుధార్మి
కుండగునట్టి రా♦ముండు శీఘ్రమవచ్చి పట్టువస్త్రముపైన ♦ వల్కలమును
తే. దానె కట్టెను; ధార్మికో♦త్తముఁడు చీరఁ
గట్టుచుండఁగఁ గాంచిన ♦ క్ష్మాతలేంద్రు
కాంతలెల్లను గన్నీరు ♦ గాఱ మిగుల
వగల నొందుచు నతనితోఁ ♦ బల్కిరిట్లు. ౧౩ 1502

క. జ్వలితప్రభ! వత్సా యీ, లలనామణి బుద్ధివిభవ ♦ లక్షణవతి కా
నల కేగవలయు నను నాజ్ఞ లేదుకద! నీకకాదె ♦ కావున వినుమా !. ౧౬

చ. జనకుని యాజ్ఞరీతి జన♦సంతతిశూన్యవనస్థలంబునం
దున వసియింప నీవు చనఁ ♦ దోయరుహానన నీవు వచ్చుదాఁ

కను నినుఁ గాంచినట్టులె త♦గం గనుచున్ సఫలంబు గాఁగ మా
కనులను జేసికొందుము వ♦గన్ లవమైనను బాసి పుత్రకా!. ౧౭ 1504

క. అనుజునితోడుగఁ జేకొని, వనమునకుం బొమ్ము మాని♦వలె నీకళ్యా
ణి నివాసము చేయ వనం,బునఁ దగదు కుమార! గేహ♦మున భూజాతన్.

తే. ఉనుపఁ దగునని వేఁడెద ♦ మో సుపుత్ర!
వేఁడికోలిద్ది సఫలమై ♦ వెలయునట్లు
చేయుమా! నిన్నుఁగూడ వ♦సింపవలయు
ననుచు వేఁడుదుమే గాని ♦ యనఘ! నీవు. ౧౮ 1506

చ. నిరతము ధర్మమార్గమున ♦ నిల్చి చలింపని యట్టి బుద్ధిచేఁ
బరఁగుదు వట్టులౌట నిట ♦ వాసముచేయఁగ నిప్పుడొప్ప వి
త్తరుణిని నైన నుంచుమను ♦ తల్లులమాటల నాలకించి య
బ్భరతుని తల్లి యొప్పుకొను♦భంగిని గాంచని కారణంబునన్. ౧౯ 1507

ఉ. ఊరక యాలకింపుచునె ♦ యుండి తనంతట శీలమొప్పు నా
ధారణిపుత్రి కంబరము ♦ దానిని గట్టెను; సీత యట్టులా
చీరను దాల్పఁగాఁ గని వ♦సిష్ఠుఁడు రాజగురుండు కట్టుకో
కూరకయుండుమా! యనుచు ♦ నుర్వితనూజను హెచ్చరించుచున్. ౨౧

సీ. కైకేయిఁ గని పల్కెఁ ♦ గడుఁగోపముడరంగ మర్యాదమీఱి దు♦ర్మతిని బూని
వర్తించుదానవు ♦ వంశవినాశనీ! క్షితిపతి మోసంబుఁ ♦ జెందఁజేయు
టయెకాక శాస్త్రంబుఁ ♦ గయికొన కిచ్చచేఁ దిరుగుచున్నావు శీ♦లరతిలేని
దానవు భూజాత ♦ కానలకేఁగఁగా వలదు రామునకని ♦ వైభవముల

తే. సిద్ధమై యున్న పీఠంబు ♦ సీతయెక్కఁ
గలదు స్త్రీరాజ్యపాలన ♦ ములరునె యని
యందువేమొ గృహస్థుల ♦ కందఱికిని
[1]భార్యయే యాత్మయనిగాదె ♦ పల్కు శ్రుతులు. ౨౩ 1509

చ. క్షితిసుత రామచంద్రునకు ♦ సిద్ధముగాఁ దగు నాత్మగాన నీ
క్షితి నతఁడేలునట్లు మతి♦సిద్ధిని బొందిన సీతయేలు న
య్యతివయు రాజ్యమొల్లకయె ♦ యాత్మవిభుం దమిఁ గూడి యేగినన్
గతి యిటు యేమటంచు విను ♦ కైకరో! మేమును బోదు మిప్పుడే. ౨౪

చ. పురమునఁ గల్గు నెల్లరును ♦ బోయెద రెక్కడ రాముఁడుండునో
తరుణిని గూడి యచ్చటికి ♦ దండపతుల్ చనువారలింకనున్
ధరణిపుఁ, డాతనిం గొలిచి ♦ ద్రవ్యముఁ దాను గణించు సేవకో
త్కరమును రాజ్యమందుఁ బుర♦తల్లజమం దలరారు నెల్లరున్. ౨౬ 1511

---

1 అర్ధో వా ఏష ఆత్మనో యత్పత్నీ-అని శ్రుతి.

తే. దాసదాసులు లోనగు ♦ తనదు పరిక
రములతోఁ గూడఁ బోదురు ♦ రాము వెంట
భరతశత్రుఘ్ను లిరువురు ♦ వల్కలములఁ
గట్టుకొని వనవాసైక♦కాంక్షఁ బూని. 26 1512

క. వనమున వసించు శ్రీ రా,ముని దమయన్నను బ్రియంబు ♦ మునుకొనుచుం గం
గను గొలిచి సంచరింతురు, జనసంఘాహితము నీవు ♦ సలుపఁ దలఁచుటన్.

తే. అతిదురాచారవగుట నీ♦వందఱుఁ జనఁ
బాడుపడియుండు నీపృథ్విఁ ♦ బాదపముల
తోడఁ గూడఁ బాలింపుమో ♦ దుర్మతీ ! యె
చటను రాముండు కాఁడో? భూ♦జాని యద్ది. 28 1514

క. కాదో? వనితా! రాజ్యము, శ్రీదయితుఁడు రాముఁడెట వ♦సించునో వనమే
నౌ దివ్యరాజ్య మద్దియు, నీదగు తనయుండు భూపు♦నికె సుతుఁడైనన్. 29

క. తనకుం దండ్రి మనః ప్రియ,మునఁ దగనీయని ధరిత్రి ♦ ముదమునఁ బాలిం
పను దగదు వినుము నీయం,దును బుత్రునిరీతి నడువఁ ♦ దొడరుటతనికిన్. 30

సీ. పాడిగాదని నొక్కి ♦ పలుకంగ వలయునే భూమినుండియె నీవు ♦ పోయియాక
సమునకుఁ దూఁకిన ♦ స్వజనకవంశము వారివర్తనమును ♦ భరతుఁ డెఱుఁగుఁ
గావున నీవలె ♦ నేవిధమున నైన మఱియొకరీతి ధ♦ర్మంబు దప్పి
నడుచుకొనండు శ్రీ♦నాథుని సాటియౌ రాముని నియతితో ♦ భూమినెందు

తే. ననుసరించి వర్తింపని ♦ యట్టివాఁడు
కలుగఁ డీకఁ బుత్రునందు మీ♦గులుప్రియంబు
నను రఘూద్వహు నెడఁబాపి♦కొనిన రాజ్య
మిది కుమారున కహితంబె ♦ యిప్పుడగును. 1517

క. కనుకం గొడుకున కప్రియ,మునె జేసిన దానవీవు ♦ బుద్ధివిహీనా!
కనుఁగొందు విపుడె రాముని, వెనుకొని చను పశుకరిమృగ♦విహగవితతులన్.

క. తరువులు రఘువీరవరుం, దరిగెడు దెస మొగముగాఁగ ♦ నాతని వెంటన్
గరమర్థిఁ జనెడు తెఱఁగునఁ, బరఁగంగాఁ జూతువీవు ♦ పాపస్వాంతా!. 33

చ. తరుణిరో! నీదు కోడలి క♦వారత రాభరణంబులిమ్ము నీ
వరుసను వల్కలంబు లిడఁ ♦ బాడియె గాదిటువంటి చీరలీ
ధరణిజ కీయనౌ ననెడు ♦ ధర్మమునుం గనుపించలేదు నా
కరసిన నంచు నమ్మునియు ♦ నావసనంబులఁ దీయఁ బంచుచున్. 34 1520

చ. మరల వచించెఁ గైక కిటు ♦ మానధనుండగు రాముఁ డొక్కఁడే
తరుణి! వనిన్ వసింపఁదగు ♦ దానినె కోరితి వీవు, సీతయున్

వరుని విధంబునన్ బొదలి ♦ వల్కలముల్ ధరియింప వేడవై
తి రహి నలంకరించుకొని ♦ తృప్తిగ నుండఁగ నీమె యర్హయా. ౩౪౹ 1521

చ. కనుక నలంకరించుకొని ♦ కానల రామునితోడ నుండుఁగా
క నృపకుమారి నీమెను ని♦కామమనోహరవాహనావళిన్
దనపరిచారికాళి వివి♦ధప్రియవస్తుమనోజ్ఞవస్తురా
జని గొని పోవనిమ్ము సర♦సీరుహలోచనయున్ వనంబునన్. ౩౫౹ 1522

చ. పెనిమిటితోడ నుండఁదగుఁ ♦ బెంపుదొఱంగఁగనంచు నీవు భూ
పుని వరదానకాలమునఁ ♦ బూనిక వేడఁగ లేదు సుమ్మటం
చనియెను; సాటిలేని మహి♦మాఘ్యుఁడు రాజగురుండు [1]బ్రాహ్మణౌ
ఘనముచిసూదనుం డిటుల ♦ గట్టిగఁ జెప్పుచునున్న సీతయున్. ౩౬౹ 1523

తే. భర్తవేషాదులనె తానుఁ ♦ బరిఢవిల్లి
యతని తోడనె వనమున ♦ కరుగఁ గోరు
నట్టిదియె కాన నామె క♦య్యంబరంబు
గట్టుకొను భావమేమియుఁ ♦ గదలదయ్యె. ౩౭ 1524

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

౩౮ - వ సర్గము.

దశరథుఁడు సీతకు నారచీరలు వలదని కైకను వేడుట.

చ. జనకజ లోకనాథుఁడగు ♦ చక్రధరుండు రఘూత్తముండు నా
థునిగఁ జెలంగుచుండియును ♦ దోరపుఁజింత ననాథరీతిఁ జీ
రను మునిసంఘధార్యమును ♦ రాముఁడు చూడ ధరించుచుండ స
జ్జనములు రాజుఁ గాంచుచు వి♦సంజ్ఞనిరీతి నిటుండనేలొకో?. ౧ 1525

క. ఛీ నీయీ బ్రదుకేలని, భూనాథుని దూఱి రాత్రిఁ ♦ బొగులుచు జనని
స్వానమును దాని విని భూ,జానియుఁ దన ప్రాణధర్మ♦సద్యశసులపై. ౨౹

క. తనకుండిన మునుపటి శ్రద్ధను దుఃఖమ్మునఁ దపించి ♦ తా విడనాడెన్
మనుజేశుఁ డంత భార్యను, గనుఁగొనుచున్ వెచ్చనూర్చి ♦ కడువగఁ బలికెన్.

సీ. ఈసీత వల్కల ♦ మిట్టులు ధరియించి పోనఁగఁ దగ దిట్టి ♦ పూవుఁబోడి
సుకుమార, బాలిక ♦ సుఖముగ నెప్పుడు నుండంగఁ దగినది♦యుఁ గద యట్టు
లౌట నీబాలిక ♦ యడవి నుండఁగరాదు మద్గురుం డిపుడన్న♦మాట నిజము
భూజాత జనకవి♦భుప్రియకన్యక యిట్టి దుఃఖంబుల ♦ నిప్పుడొంద

తే. నెవరికే నపకారమ్ము ♦ నెపుడుచేసె
నీమె వల్కలమును దాల్చి ♦ యిట్లు జనుల

1 బ్రాహ్మణౌఘనముచిసూధనుండు=బ్రాహ్మణేంద్రుఁడు.

నడుమ నొక బీదమాని క♦న్యక విధమున
నిలిచి యున్నదిఁ కేమందు ♦ నేను నకట!. ౩ 1528

చ. జనకమహీశకన్య యిఁక ♦ సత్వర మీకటినంపుఁజీర వి
చ్చి నృపకుమారికార్హమృదు♦చేలములన్ ధరియించుఁగాక యీ
వనితయు వల్కలంబులనె ♦ వారక దాల్చి వనంబుఁ జేరఁగాఁ
జనునని మున్ను నేఁ బ్రతిన ♦ సల్పినవాఁడను గాను దుర్మతీ!. ౪ 1529

క. కావున వస్త్రాలంకృత, యై వైభవములర మంచి♦వగు వస్తువులన్
దా వలచినన్ని గైకొని, పోవుంగాకడవి కింకఁ ♦ బొలఁతీ! వినుమా!. ౬ 1530

సీ. బ్రతుకంగఁ దగ దేను ♦ వసుధ నాకున్ మృతిచెంతఁ జేరినది యీ♦స్థితిని గన్న
నేను నీకోరిక ♦ నియమంబుగాఁ జేయువాఁడ నంచును జేసి♦నాఁడఁ బ్రతినఁ
గ్రూరంబుగా నీవు ♦ కోరితి వజ్ఞతచే రాము నడవికిఁ ♦ జేర్పునట్లు
భరతున కభిషేక ♦ వైభవంబును జేయునట్లు నింకేమిచే♦యంగఁ గలను
తే. వెదురుఁ బత్పుష్పమే కాల్చు♦విధిని మాను
క ప్రతిజ్ఞయె కాల్చెడుఁ♦గద నిజంబు
పాపబుద్ధీ! కుజాతి! నా♦పట్టి రాముఁ
డించుకే మపకృతిఁ జేసె♦నేని మున్ను. ౭ 1531

క. జనకజ నిట్లడవికి బం,ప నది యొనర్చిన యఘంబు ♦ వనితా! యేమై
నను దొరకినదే? చెప్పుము, ఘనమృగలోచన యుగాభి♦కాంతయిది సుమీ!. ౮

సీ. మృదుశీల జనకజ ♦ మిక్కిలి పతిభక్తి గలది యీలాంటి యి♦క్కాంత నీకు
నే యపకారంబు ♦ నిచటఁ జేయుచు నున్నదో పాపమతి నీకు ♦ నొక్క రాము
నడవికిం బంపిన ♦ యంతనె చాలదే? యిద్దియె నీయాత్మ ♦ యెంతదనుక
నుండునో యందాఁక ♦ నుగ్రతరనరకంబు లనుభవింపఁగఁ జాలు ♦ నధికదుఃఖ
తే. కరములగు పాపముల నింకఁ ♦ గడఁగి చేయ
నీకు నేమి ప్రయోజనం♦బో కదా యిఁ
కేమి యనుభవమునఁ గాంచ ♦ నెంచితొక్కొ?
యెఱుఁగఁజాలను నేనింక ♦ నేమి యందు. ౧౦ 1533

సీ. అభిషేకమునకయి ♦ యప్పుడిచ్చుటికి నాతనయుఁడు రాఁ జూచి ♦ తరుణి! నీవు
నారచీరలఁ బదు♦నాలుగేండ్లుండుమా వనమున నంటివే♦మనుఁ ద్వదీయ
వచనము విని యేమి ♦ పలుకకుంటిని గాన నంగీకరించిన ♦ యట్టులయ్యెఁ
గాని సీతను గూడఁ ♦ గానలకుం బంప నీవును గోరలే♦ దేను నొప్ప
ఆ. కొనఁగ లేదు సీత ♦ గూడ వల్కలములఁ, గట్టుకొనుచునుండఁ ♦ గన్నులారఁ
గాంచె దీవు నేను ♦ గావించిన ప్రతిజ్ఞ, దాఁటి సీతనిట్లు ♦ తగని పనుల. ౧౨

క. శ్రమపెట్టుచు నీగతిఁ బా,పమునకు నొడిగట్టి నరక♦ఫలముం గనఁగా

మమతం గోరెదవని న్యాయము చెప్పుచు భూవరుఁడు మహాత్ముం డంతన్. ౧౨౪
క. పెనువగ నేడ్చుచు దుఃఖం, బున కంతము సుంతయైనఁ బొందక మఱియుం
దనయుని దుఃఖముపైఁ గ్రమ్మిన నందున్ మునిఁగి పడియె మేదిని నాత్రిన్.
మ. తనపత్నిం బ్రతిమాలుచున్ శిరమునుం దావంచి కూర్చున్న య
జ్జనకుం గాంచి రఘూత్తముండు వనవాసంబున్ దగం జేయనెం
చిన చిత్తంబున నిట్లు పల్కెఁ గడఁకన్ శ్రీమద్ధరాధీశ ! నా
జననిం గాంచుము వృద్ధురాలు మఱియున్ సాధుస్వభావాఢ్యయున్. ౧౮౪
క. మిక్కిలి కీర్తిం గాంచిన, ది కౌసల్య యటుగాన నేమాత్రము ని
న్నక్కఱ మాలిన పల్కుల, నిక్కడనే నిందచేయ కిట్లున్నది సూ!. ౧౫ 1538
చ. వరదుఁడ వీవు కావుననె వాంఛిత మియ్యది నాది తీర్పఁగా
వరము నొసంగు జ్యేష్ఠసతి వర్ణితసద్గుణశీల యాట నో
ధరణిప! నీదు మున్ననను దాను గనం దగుఁ గాదె కానకే
నరుగఁగ నన్నుఁ బాసి శ్రమ నంది నిరంతరశోకవార్ధిలోన్. ౧౫౪ 1539
క. మునుఁగుచునుండును మునుపీ, పెనుదుఃఖమ్మెఱుఁగ దనుభవించియెఱుఁగదో
జననాథ! మిక్కిలియుఁ బ్రేమను జూపుచు నేలవలయు మత్ప్రార్థనచేన్.
సీ. పూజ్యుఁడవగు నీవు పూర్ణకృపం జూపఁ దగిన యీకౌసల్యఁ దనయదుఃఖ
మొందకుండెడు రీతి నురుతరసన్మానమునఁ జూతువేని నన్నును దలంచు
కొనుచు నీప్రాపునఁ గను జీవితంబును శక్రసమాన రాజవర ! నీవు
తనపుత్త్రునిం గనుఁగొనఁ గోరు నీమెను వనికేను బోయిన బహుళదుఃఖ
తే. మునఁ గృశించి యసువులును బోవ యముని
పురికిఁ బోకుండునట్టులు కరుణఁ గావఁ
దగును నాప్రార్థనమ్ము సార్థకము గాఁగఁ
జేయఁ దగునంచుఁ జెప్పెను న్యాయరీతి. ౧౮ 1541

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

—రాముని వనగమనమునకు దశరథుఁ డనుమతించుట; సుమంత్రుఁడు రథమును దెచ్చుట.—

క. మనుజాధీశుఁడు రాము వచనములు విని తానుఁ దనదు సతులును సుతుఁ డ
మ్ముని వేషంబున నుండుటఁ, గని మూర్ఛమునింగి రట్టి క్ష్మాపతివరునిన్. ౧
చ. పెనువగలొంది రాఘవుఁడు ప్రీతి చెలంగఁగఁ జూడఁడయ్యె నే
ర్పునఁ గనియున్ మనంబు వగపుం గని తల్లడమందుచుంట నా
తని వెతపోవునట్లు తగు ధర్మముఁ జూపెడు మాటఁ జెప్పఁడ
య్యెను ధరణీశుఁ డొక్కక్షణమిట్లు విసంజ్ఞత నంది యంతలోన్. ౨౪ 1543

క. తనయుని నే తలఁచుచు నిం, తనరాని వెతం గలంగి ♦ యతులభుజుఁ డతం
డనుకంప మీఱ నేడ్చెను, దనకృత్యమ్ములఁ దలంచెఁ ♦ దద్దుఃఖమునన్. 3

సీ. నేను మున్నెన్నియో ♦ ధేనువులకు వత్సములకు సంబంధము ♦ గలుగకుండఁ
జేసియుందును; లేక ♦ క్షితిఁ బ్రాణికోటిని హింసించి యుందు న♦ట్లేను జేసి
యుండుట నాకిప్పు ♦ డొదవెను బుత్రదుఃఖంబంచుఁ దోఁచెడిఁ♦గాయమెన్నఁ
దన్నుఁ గల్పించిన ♦ దైవకర్మము నశించినఁగాని తాను న♦శింపఁడట్టి
తే. కాలమే రాకయుండినఁ ♦ గాయమును ద్య
జించి ప్రాణాళి పోవదు ♦ సిద్ధమిద్ది
కానఁ గైకేయి యివ్విధిఁ ♦ గాఱియఁగనఁ
జేసినను మృత్యువేమొ నన్ ♦ జెందదకట. ౫ 1545

చ. అసలునిరీతి వెల్గెడు ప్రి♦యాత్మజుఁ డీతఁడు సూక్ష్మవస్త్రముల్
మనమున నించుకేని యను♦మానము లేక త్యజించి కానలో
మునులు ధరించు చీరలను ♦ మోదమునన్ ధరియించి ముందును
న్నను గని ప్రాణపంచకము ♦ నన్నెడఁ బాయదిదేమి చిత్రమో. ౬ 1546

తే. ఇట్టి మోసంబు పన్ని తా ♦ నెంచినట్టి
కార్యమును సార్థకము చేయఁ ♦ గడఁగుచున్న
కైకకొఱకయి మాత్రమే ♦ కడు వ్యథలను
వీరె ప్రజలిటఁ గాంచుచు♦న్నార లకట! ౭ 1547

చ. అని వినిపించి బాష్పపిహి♦తాక్షియుగుండయి రామ! యంచు న
జ్జనపతి యొక్కమాఱె యని ♦ సాంద్రతరంబగు దుఃఖమొంది ప
ల్కనె యటమీఁద నించుకయుఁ ♦ గానక శక్తిని నూరకుండె నో
క్కనిమున మట్టులుండియుఁ ద♦గం దెలివొంది సుమంత్రుఁ గాంచుచున్. ౮

కవిరాజవిరాజితము:—

కనులను బాష్పము ♦ గ్రమ్మఁగ నిట్లను ♦ గాఢరయంబుఁ ద♦గం జనున
శ్వనికరమొప్పెడు ♦ చారురథంబును ♦ సంతసమీయఁగఁ ♦ జాలిన దా
నిని గొనితెమ్మిఁక ♦ నీవె వెనం జని ♦ నిశ్చలభాగ్య వి♦నీతుని వే
కొని చని చక్కఁగఁ ♦ గోసలదేశపుఁ ♦ గుంభిని కవ్వలఁ ♦ గూర్పఁదగున్. ౧౦

సీ. జననియు జనకుండు ♦ సాధువు వీరుఁడౌ తనయుని వనమున ♦ కనుపుచున్న
వారు గదా గుణ♦వత్పురుషులకిట్టి ఫలము న్యాయమొకో? యీ♦ఫలమెవారి
కగునంచునెంచెద♦ను గనుక గుణములే వలదని పల్కె; న♦వ్వేల సుమంత్రుఁ
డతనియాజ్ఞను గొని♦యతిశీఘ్రమునఁబోయి యరదంబుఁ గైసేసి♦యశ్వములను
ఆ. బూన్చి తెచ్చి కనక♦భూషితమై మేటి
ఘోటకములఁ బూన్చి ♦ కొమరు మిగులు

నట్టి యరద మిదియె ♦ యాయ త్తమయ్యె నం
చతఁడు కై మొగిడ్చి ♦ యర్హ రీతి. ౧౩ 1550

క. మనుజేశు తనయునకుఁజె,ప్పెను; దశరథుఁ డంత వేగ ♦ పిలిపించెను గో
శనిచయగృహమున నలరెడు, ధననాయకు దేశకాల♦తత్వప్రవిదుక్. ౧౩౪

క. వెలుపల లోపల శుద్ధుం, డలఘుగుణాన్వితుఁడు నగుచు ♦ నాతండు పురిక్
వెలయు సమస్తపదార్థం,బుల మూల్యము లింత యనుచుఁ ♦ బోల వచింపక్.

చ. నరపతి వానిఁ జూచి నృప♦నందన సీత యరణ్యసీమఁ గా
పురమును జేయఁగాఁ దగిన♦భూరిభయంకరకాలమెన్ని య
త్తరుణికి నుత్తమాంబరవి♦తానము మేలగు భూషణంబులక్
ద్వరఁగ నొసంగుమా వని ని♦వాసముచేయఁ జతుర్దశాబ్దముల్. ౧౩౭ 1553

క. అనిపలికె; రాజు నానతి, ధనగృహమునకేగి యతఁడు ♦ తగిన విధమునక్
గొని తెచ్చి యంతకాలం,బునకుం జాలిన సువస్తు♦వుల నామెకిడెక్. ౧౩౮ 1554

తే. ఆసుజాతయు వనికిఁ బ♦యానముచేసి
శాస్త్రరీతినిఁ దగు తన ♦ సకలగాత్ర
ములను బహువిధభూషణ♦ముల నలంక
రించెఁ జిత్రంబుగాఁ దమి♦మించునట్లు. ౧౩౯ 1555

సీ. కాలంబునక్ దీక్ష్ణ♦కరుఁ డుదయించుచుఁ దనమయూఖాళి గ♦గనము నలరఁ
జేయుచందంబున ♦ సీతభూషణములఁ గై చేసికొని చక్కఁ♦గాఁ దదీయ
కాంతుల నలరించెఁ ♦ గమ్రసౌధంబును; దరువాతఁ గౌసల్య♦తనదుస్నుషను
నల్పకార్యంబుల ♦ నాచరింపని దానిఁ గరముల బిగిమీఱఁ ♦ గౌఁగిలించి

తే. శిరము మూర్కొని కులటలౌ ♦ స్త్రీలు భర్త
లడిగినవి యెల్ల నిచ్చి య♦త్యంతమెలమి
గౌరవించుచు నుండినఁ ♦ గష్టకాల
మరుగుదెంచి యాపదవియు ♦ నణఁగిపోవ. ౧౪౦ 1556

క. పెనిమిటుల లెక్కచేయక, మనములఁ గోపంబుఁ బూని ♦ మాటలఁ దూలం
గను జేయుదు రాదినిసుఖ,మునుగాంచుచు మగలఁ బ్రీతిఁ♦బూనికొలుచుచుక్.

క. అదనున నిస్వాదులు నా,పద లిసుమంతలుగ నైన ♦ వచ్చినచో వా
రి దిగక్ విడుతురు వనితల,కిది నైజ మసత్యమాడు♦టే తద్గతమా. ౧౪౨ 1558

సీ. మనసులు పలుమాఱు ♦ మాఱుచు నుండును వారిమనస్సుల♦పద్ధతి యిది[ప్ర
యని యెఱుంగుటకష్ట♦మఘుదాయకములగు కార్యంబులనిచేయఁ♦గడఁగుచుం
తలఁపులట్టివి యయి ♦ తగ నుండువారల ప్రేమయు స్థిరముగా ♦ దేమొకాని

క్షణము లోపల మాఱి♦సమసి పోవును; [1]గొప్పవంశంబుగాని యే♦వరుసనైన

తే. మునుపు చేసిన యుపకార♦ము మఱి విద్య
యగ్నిసాక్షిగ గ్రహియించి♦నట్టి మాట
యంబరాదుల నిచ్చుట ♦ యాదియైన
వేవియేగాని వారల ♦ హృదయములకు. ౨౨౹ 1559

తే. ఇంపు గూర్పంగఁజాల విం♦కేమటన్న
ధనమె వారికి హితము హృ♦దయములెంతొ
చపలములు సుమ్ము; వంశార్హ♦సాధుశీల
మునఁ జెలంగుచు సూనృత♦మును బలుకుచు. ౨౩ 1560

క. గురువుల యుపదేశమ్మును, వరుసం బాటించి శాంతి ♦ భాసిలి తగు న
త్తరుణులకుఁ బతివ్రతలకుఁ, బరమపవిత్రమగునట్టి ♦ వస్తువు పతియే. ౨౪ 1561

క. ఒరులెవ్వరు గారు సుమా, వరమతి నాపుత్త్రుఁడితఁడు ♦ ప్రవ్రాజితుఁడై
పరఁగెనని సంశయింపకు, తరుణీ! గతధనుఁడెయైన ♦ ధనయుతుఁడైనన్. ౨౫

క. నీవితనిఁ జూడుము పర, దైవముగా ననుచు మిగుల ♦ ధర్మార్థహితం
బై వఱలునట్లు పల్కిన, నావసుధాతనయ యెన్ని ♦ యల్లె మనసునన్. ౨౫౹

క. తనయెదుట నున్న యత్తకుఁ, దనకరములు మోడ్చి పలికెఁ♦జమినార్యా! మీ
రనుమతి యిడినట్టులె నే,నొనరించెద సంశయంబు ♦ నొందకుఁ డింకన్. ౨౬౹

క. పెనిమిటి యెడల నదెవ్విధి,గ నడుచుకొనవలెనొ తెలియఁ ♦ గల్గితి మున్నె
వినియున్నదాన, దుర్మతి, వనితలతో సాటిచేయ ♦ వలదిఁక నార్యా!. ౨౭౹

క. జలజారినుండి తత్ప్రభ, తొలంగి పోకుండునట్లు ♦ తొలఁగను ధర్మం
బులనుండి నేను సుంతయుఁ, బలుమాటలిఁకేల నాకుఁ ♦ బతియే హరి సూ!.

సీ. వాయింపనేరదు ♦ వల్లకితంత్రులు లేనిచోఁ జక్రంబు ♦ లేకయున్న
నరదంబు పోవ ద♦ట్లాత్మజ శతమున్నఁ గాంతుఁడే లేనిచోఁ♦గలుగదుసుఖ [డు
మంగనకుందండ్రి♦యైహికమునుసుంతయొసఁగుఁదల్లి యునట్లె♦యొసఁగుసుతుఁ
మితముగా నొసఁగు న♦మితముగా నైహికాముష్మికంబులనిచ్చు♦మోదమలర

తే. భర్త, కావున నెవ్వతె ♦ పతిని పూజ
నలరఁ జేయకయుండు ని♦య్యమలపథము
ననుసరించియె యున్నదా♦నను మఱియును
ధర్మములను బతివ్రతా ♦ తతులవలన. ౩౦౹ 1567

1 నకులం నకృతం విద్యా నదత్తం నాపి సంగ్రహం, స్త్రీణాం గృహ్ణాతి హృదయ మనిత్యహృదయా హితాః-అనిమూలము. దత్తమనఁగా సమ్మానపూర్వకవస్త్రాభరణాదిదానము. సంగ్రహమనఁగా నగ్నిసాక్షిక పాణిగ్రహణము ఈయర్థమే పద్యమున సంగ్రహముగ నున్నదని యెఱుంగఁదగు.

క. విని యున్నదాన శ్రేష్ఠం, బని పేరుం బొందినట్టి ♦ యాయాధర్మా
ళిని నెఱిఁగి యున్నదానను, గనుక న్నే నేల భర్తఁ ♦ గాంతు నవమతిన్. ౩౧

క. పరదైవము ప్రాణేశుఁడె, తరుణులకగుఁగాదె? యనినఁ ♦ దాశాంతమునన్
బరిపూర్ణయౌట దశరథ, వరపత్ని మహీజ యిట్టి ♦ భంగి హితముగన్. ౩౧½

చ. పలికిన పల్కులన్ వినుచుఁ ♦ బట్టి చనంగద కానకంచు ను
జ్జ్వలముగ నున్న దుఃఖమున, ♦ జానకిదా పతిభక్తి యిట్టిదే
సులలిత మన్నమోదమునఁ, ♦ జొక్కుచుఁ గన్నుల నీరునించె; మి
క్కిలియగు ధర్మచిత్తము న♦కృత్రిమభావము గల్గు రాముఁడున్. ౩౨½ 1570

సీ. [1]ఎల్లతల్లులు గొల్వ ♦ నెసఁగు తల్లిని వలగొని యంజలిని బట్టి ♦ యనియె నిట్లు
తల్లి! దుఃఖింపకు ♦ మల్లమునందు, నా [2]తండ్రిని జూడుము ♦ త్వరగఁ గాన
వసియించు కాలంబు♦పరిణతమౌ, నీవు నిదురించుచుండఁ దో♦మ్మిదియునైదు
సంవత్సరంబులు ♦ చను నివన్నియు నొకరాతిరిదైన ని♦ద్రవలెఁ బోవు
తే. నంత నిచ్చటి కరుదెంచి ♦ యాప్తయుతుఁడ
నయి సమగ్రమనోరథం ♦ బలర నున్న
నన్నుఁ జూడంగఁ గలవని ♦ యన్నివిషయ
ములను గుప్తముగాఁ దెల్పు ♦ పలుకుఁ బలికి. ౩౫½ 1571

ఆ. ముదముమీఱ నతఁడు ♦ మున్నూటయేఁబది,మంది తల్లులను వి♦మర్శనముగ
వేఱువేఱఁ జూచె; ♦ వెలఁదు లవ్వారును, దనజననిని బోలి ♦ వనటఁ గుంద.

క. కనుఁగొని రాముఁడు వారల, కనియెం బ్రాంజలియు నగుచు ♦ నతిశయధర్మం
బునఁగూడ నట్లు మీరలు, వినుఁడీ నా ప్రార్థనమును ♦ వితతప్రేమన్. ౩౭

సీ. ఒక్కచోటనె కూడి ♦ యుండి యాడుచునుంటఁగాని యజ్ఞతచేతఁ♦గాని యెద్ది
యే నపరాధంబు ♦ నేను జేసితినేని యద్దాని క్షమియింప ♦ ననుమతింప
వలయు నే సెలవందు♦వాఁడ నీఁకంచనె; ధర్మయుక్తంబుగఁ ♦ దగిన విషయ
మును గూర్చి యాడిన ♦ ముద్దుపల్కుల విని శోకోపహతచేత♦సులను వారు
తే. కుంది; [3]రంతటఁ గ్రౌంచశ♦కుని గళస్వ
నమునకున్ సాటియౌ గళ♦నాద మడర
వారలేడ్చిరి యాతని ♦ పల్కులు విని
వనికి నిఁకఁ బోవుఁగద యితఁ ♦ డనుచుఁ దలఁచి. ౪౦ 1574

ఆ. మురజపణవమేఘ♦ములు మొదలగు వాద్య
నిస్వనముల వెలయు ♦ నృపుని సౌధ

---

1 మాతృమధ్యేఽతిసత్కృతామ్ - అనిమూలము. అతిసత్కృతామ్ మాతృభిరితి శేషః అని మహేశ్వరతీర్థులు. 2 పశ్యత్వం పితరంమమ-అనిమూలము. 3 తాసాం సన్నాదః క్రౌంచీనామివ **నిస్వనః-అనిమూలము.**

మప్పుడయ్యె జనము ♦ లతిదుఃఖమున నేడ్చి
కైకఁ దిట్టఁ దత్పు♦రాకులంబు. ౪౧ 1575

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౪౦ - వ సర్గము.

రాముఁడు వనవాసమునకుఁ బ్రయాణమగుట.

క. తరువాత రామలక్ష్మణ, ధరణీజలు కై మొగిడ్చి ♦ దశరథపృథివీ
వరు పదములఁ బట్టి నమస్కరణముఁ గావించి జనని♦జనకునిఁ గొలువన్. ౫

చ. తరుణము గాకపోయెనని ♦ తద్దయు దీనత దోఁపఁ జుట్టునుం
దిరిగిరి ధర్మవేత్తయు మ♦తిస్థిరతంగను రాముఁడంత నా
ధరణిజ లక్ష్మణుల్ వనికిఁ ♦ దాఁ గొనిపోవఁగఁ దండ్రివేఁడి యా
తురపడు తల్లినిన్ విడిచి ♦ దూరము పోవఁగ వచ్చె నంచెదన్. ౧౫ 1577

క. ఘనదుఃఖమొంది దానన్, గని మోహము నంతఁ బ్రొక్కఁ ♦ గడుదీనత న
జ్జననికిఁ దోడనె యాతని, యనుజుండును బ్రొక్కి పిదప ♦ నాత్మజననికిన్.

క. చరణములం బట్టి నమస్కరణముఁ గావించె; మ్రొక్క ♦ గారాబుసుతున్
దరుణి కని దీర్ఘబాహుని, శిరంబు మూర్కొనుచు నేడ్వ♦చే వెతఁ గనుచున్.

*చ. అతనికి మేలు కోరినది ♦ యాట వచించెను; రాముతల్లి లో
కతతిని గాచుపొంటెఁ దన♦గాదిలి పుత్రకు నెట్లు గాంచెనో
హితమతియైన రాఘవున ♦ కెంతయుఁ గూర్చెడు నిన్ను నన్నసం
గతి వని కేగ నట్టులనె ♦ గంటిని నేనును బుత్రరత్నమా. ౪౫ 1580

---

* 'సృష్టస్త్వం వనవాసాయ స్వనురక్తస్సుహృజ్జనే, రామే ప్రమాదం మాకార్షీః పుత్ర భ్రాతరి గచ్ఛతి' అని మూలము. 'భ్రాతరి గచ్ఛతి' యనుచో సీతతోఁగూడ రాముఁడు పుష్పితకాననములఁ జూచుచు నాహారవశ్యమునఁ బోవుచుండ అనియు; 'ప్రమాదం మాకార్షీః' రామగమనసౌందర్యము నీచిత్తము నాకర్షింప నీ వతని రక్షించుపనియందుఁ బ్రమాదము నొందకు మనియు లేక రాముఁ డడవికిఁ బోవుచుండ నతఁడు పోనీయని పరాకున నయోధ్యయందే యుండకుమా యనియు నర్థాంతరమని గోవిందరాజులు వ్యాఖ్యలో సూచించిరి.

'సృష్టస్త్వం' రామ కైంకర్యార్థమే పుట్టింపఁబడినవాఁడవు. 'వనవాసాయ' రామసహాయ ప్రయోజనమునకే నాకడుపున నీవు పుట్టితివి. అట్టి నీ విపుడడవికిఁ బోదువేని నీపుట్టుకకుఁ బ్రయోజనము సిద్ధించిన దగును. 'రామే ప్రమాదం మాకార్షీః భ్రాతరి గచ్ఛతి' రాముఁడు పోవుచుండ నాతని గమనవిశేషమందే చూపు నుంచితివేని దాన నేదియేని కీడుమూడి యతనిని బోఁగొట్టుకొనవలసి వచ్చును గాన ప్రమాదమొందకుమా యని తనిశ్లోకి.

ఈయర్థములు వచ్చునట్లు ఇందు మూఁడుపద్యములు చెప్పఁబడినవని పాఠకులు గ్రహింప వలయు.

ఆ. దీనికొఱకె నిన్ను ♦ దేవుఁడు పుట్టించెఁ
గాన రాముఁ డటవిఁ♦గల విచిత్ర
ములను గనుచుఁ దనదు ♦ లలనతోఁ బరవశుఁ
డగుచుఁ బోవుచుండు ♦ నతని నీవు. ౪౫ 1581

క. కనుచుఁ దద్గతి సౌంద,ర్యనిహితమతివగుచు నద్రి ♦ యాకర్షింపం
గ నతని గాచెడు పనిలోఁ, దనయా! యేమఱకు మొక్క♦తఱినే నీవున్. ౪౬

క. అనఘా! రాముఁడు రాజ్యా,దినిఖిల సంపదలుపోయి ♦ దీనతఁ గనినన్
ఘనసంపదలన్ జెలఁగిన, విను మీతఁడె శరణమగును ♦ విధిగా నీకున్. ౪౭

క. అనుజుం డన్నకు లోఁబడు, టనయము సత్పురుష సముద♦యాచరితంబై
తనరారు ధర్మ మిజ్జగ,మున నింతియకాదు దాన♦మును మఖరతియున్. ౬

క. అనిలో దేహము వదలుట,యు నివన్నియు మీకులమున♦కొగి యోగ్యములై
తనరు సనాతనకాలం,బున నుండియె వచ్చు ధర్మ♦ములె పుత్రమణీ!. ౭

క. తనువే వదలఁగ వలసిన, పని యొక్కటఁ బ్రాప్తమైనఁ ♦ బరమప్రీతిం
గని యట్లు చేసి శ్రీరా,ముని గావుమటంచుఁ బలికి ♦ ముద్దుతనయుఁడున్. ౭౫

క. తనయున్నతప్పు నెద్దియుఁ, దనకప్రియమనుచు నాత్మఁ ♦ దలఁచు టెఱిఁగి యా
తనితోడఁ బొమ్ము పొమ్మిఁక, నని పలుమఱు పల్కి మరల ♦ నాతనితోడన్. ౮

*క. తనయుని మనస్సు చంచల,తను గాంచునో వననివాస♦తరుణమ్మునఁ ద
న్నను దండ్రిని నగరంబును, దనమది స్మరియించియనుచుఁ♦దగనిటుపల్కెన్.

†క. కనుమా రాముని దశరథుఁ, గనుమా మేల్ తెల్వి న జన♦కప్రభుపుత్రిన్
గనుమా యయోధ్యను నటవిఁ, జనుమయథాసుఖముగసుత♦సత్తమయింకన్.

---

* సుమిత్రాగచ్ఛ గచ్ఛేతి పునఃపున రువాచ తమ్-అని మూలము. గచ్ఛగచ్ఛేతి వీప్సయా సుమిత్రాయా అపి రామానుగమనే మహానాదరోద్యోత్యతే. వనవాసే పితృమాతృనగరస్మరణే మనశ్చాంచల్యం భవిష్యతీతి ధియా తత్రైవ పిత్రాది ప్రతినిధిం కల్పయతి. అనువ్యాఖ్య ననుసరించి యీపద్యము వ్రాయఁబడినదని యెఱుంగునది.

† రామం దశరథం విద్ధి మాం విద్ధి జనకాత్మజాం, అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛ తాత యథాసుఖమ్-అని మూలము. దీనికి గోవిందరాజాది వ్యాఖ్యాతలు పెక్కు అర్థములు వ్రాసిరి. ఈ పద్యమున శబ్దనిష్ఠములగు నాయర్థము లన్నియు నిమిడి యున్నవని యెఱుంగవలయు. ఎట్లనఁగా: రామునిన్=రామచంద్రుని, దశరథున్=దశరథుని గా-వనఁగాఁదండ్రినిగా,కనుమా=తెలిసికొనుమా. జనకప్రభుపుత్రిన్=సీతను, నన్=నన్నుగా, మేల్ తెల్విన్=చక్కని తెలివితో, కనుమా=తెలిసికొనుమా అటవిన్=అడవిని, అయోధ్యను=అయోధ్యనుగా (భోగస్థానముగా), కనుమా=తెలిసికొనుము సుతసత్తమ = ముద్దులకొడుకా! ఇంకన్, యథాసుఖముగన్=సుఖముగా, చనుమ=పొమ్మా నాయనా! రాముఁడే నీకుఁ దండ్రి. సీతయే తల్లి. అడవియే అయోధ్య కాఁగలదు. కాఁబట్టి మనస్సున దుఃఖమొందక రాముని వెంటఁ బొమ్మని తాత్పర్యము. మఱియు దశశబ్దమునకు పక్షి యని యర్థము. "దశః పక్షీ విహంగమః" అని హలాయుధనిఘంటువు. ప్రకరణబలమున నిచటఁ

క. అనియె సుమంత్రుం డప్పుడు, వినయవిదుండు గాన నెంతో ♦ వినయంబున నిం
ద్రునకుఁ మాతలిభంగిని, దనకరములు మోడ్చి పలికె ♦ దశరథసుతుతోఁ.

చ. అరదము నెక్కు మియ్యదె మ♦హాయశముంగను రాజపుత్ర! శ్రీ
కరశుభసంపదల్ పొదలుఁ♦గాక రఘూద్వహా! నీకు నింక ని
య్యరదము నెందుఁ దోలుమని ♦ యానతి నిత్తువొ యందుఁ జేర్తు స
త్వరముగ నిన్ను; నాల్గుపది♦వర్షములేకద కాననుండనౌ. ౧౧. 1591

పక్షి యనఁగా గరుడుఁడు దశరథుఁడనఁగా విష్ణువు. రాముని శ్రీవిష్ణువుగా నెఱుంగుము. సీతను మా=లక్ష్మిగా, కను=ఎఱుంగుము, కనుమా-అనుచోట కను-మా. అని పదవిభాగము. కనుము అనుచో మువర్ణము హల్లుపరమాట లోపించును. మాను అనుచో స్రుతము లోపించును. కాన సీతను గొప్ప తెలివితో లక్ష్మిగా భావింపుమా. అటవిని అయోధ్యను-అనఁగా భగవంతునకు నివాసయోగ్యమైన పరమపదముగా భావింపుము. ఐత్సా! నీవు కడుం జిన్నవాఁడవు. కాఁబట్టి భగవత్తత్వము నీకంతగాఁ దెలియదు. రాముఁడనఁగా అన్నయని యూహించి యిష్టానుసారముగఁ బ్రవర్తింతువేమో? అను శంక నాకుఁ గలదు. దానిచే నే నీ కీవాక్యము నుపదేశించుచున్నాను. రాముఁడు శ్రీమహావిష్ణువు, సీత శ్రీదేవి. అటవి ఏకాంతసేవ చేయుట కర్హమగు పరమపదము. కావున నిట్టిభావనతో సుఖముగాఁ బొమ్మా యని దీనితాత్పర్యము. మఱియు,

రాముని-దశరథుఁ-కనుమా=ఈయిరువురకుంగల తారతమ్యము నెఱుంగుము. నఁ - జనకప్రభుపుత్రిఁ-కనుమా=గుణములయందు మాయిరువురకుంగల తారతమ్యము నెఱుంగుము. అయోధ్యను-అటవిఁ-కనుమా = వానిరెండింటికింగల తారతమ్యము నెఱుంగుము. అనఁగా దండ్రిని, దల్లినగునన్నును, సుఖధామమగు పురమును వదలిపోవుచున్నవాఁడనే యని చలింపకుము. తండ్రికంటే శ్రీరామమూర్తి మిన్న. నాకంటె సీతాదేవి నీమేలుగోరునది. అయోధ్యకన్న నడవియే చక్కని కైంకర్యమునకు నేకాంతస్థానము. మఱియు,

చిన్నికుమారా! లక్ష్మణా! దశరథుఁ=నీతండ్రిని, రాముని=ఉడిగినవానినిగా, కనుమా. నఁ= నన్ను, జనకప్రభుపుత్రిఁ=ప్రభువగుతండ్రికిఁ బుత్రికగా, అనఁగా కైకేయిపెట్టు బాధపెట్టి పురమునుండి వెడలనంపఁగా భర్తయు నుండకపోగాఁ దండ్రియింటికేగి యటనుండుదానినిగా నెఱుంగుము. అయోధ్యను, అటవిఁ - కనుమా. ఈపట్టణము రాముఁడు వెడలఁగనే నిర్జనమై యడవికాఁ గలదు. అని తెలియుము. అనఁగా రాముఁడు పురము దాఁటగనే నీతండ్రి మృతినొందును. నేను దండ్రియింటికిం బోవుదును. ఈపురిలో నెవ్వరు నుండరని తాత్పర్యము. ఇంతియకాదు.

రాముని, దశరథుఁ, కనుమా. నాయనా! అన్న రాముఁడు, తండ్రి దశరథుఁడు. ఈయిద్దఱిని తెలిసికొనుము. తండ్రియొద్ద నిచ్ఛానుసారము ఉండవచ్చును. అన్నయొద్ద నట్లుండరాదు. ప్రమాదం పడుదువేమో జాగ్రత్త. నఁ, జనకప్రభుపుత్రిఁ, కనుమా. నేను దల్లిని, సీత వదినె. మాయిద్దఱిని దెలిసికొనుము. నాయొద్దఁ బ్రవర్తించిన ట్లన్నభార్యయొద్ద నడుచుకొందువేమో. దేహమునందెల్లఁ గన్నులుగా నడుచుకొనుమా. ఏమాత్రము ప్రమాదము నొందకుము. అయోధ్యను, అటవిఁ కనుమా. నీవున్నది పురము. మనయధికారమునకు లోఁబడినది. అరణ్యమో భయంకరమృగరాక్షసభూయిష్ఠము. తండ్రీ! జాగరూకుఁడవై ప్రవర్తింపుమా.

*ఆ. కైకయాజ్ఞ యిట్టు♦లేకద చేసెన, ట్లాట జాగిఁ గేల♦యందు నొక్క
దినము గడచిపోయి♦నను లాభమేగాన, నిపుడె దానిఁ దీర్ప♦నేగవలయు.
క. అని సీత యత్త యిచ్చిన, ఘనవస్త్రాభరణములను♦గైకొనుచుం దా
ల్చినదాట నుదిఁ దమింగని, యినకాంతినెసంగు నరద♦మెక్కెం దొలుతన్.
చ. కనకవిభూషితం బనల♦కాంతిసమాన మయూఖమైన స్యం
దనమును దాని రాముఁడును♦దమ్ముఁడు నెక్కిరి వేగ; మామ యా
జనకజకాననస్థితిని♦జక్క గణించుచు భూషణాళి వ
స్త్రనిచయ మంతకుం దగిన♦చందమునం దగ నిచ్చె నామెకున్. ౧౫౯౪ 1594
క. తనయుల కాయుధజాలం,బును గవచంబులను నిచ్చెఁ♦బూనిక నల్లే
మను జేశుఁ; డంత సారథి,యును మంత్రియునౌ సుమంత్రుఁ♦డుద్యమమలరన్.
సీ. భూజాతకిచ్చిన♦భూషణాంబరముల రామలక్ష్మణుల యు♦ద్దామకవచ
ములను దివ్యాయుధం♦బులఁ, బుట్ట, గుద్దలి రథమధ్యముననుంచి♦రమణితోడ
సహజులిద్దఱు లస♦త్స్యందనమెక్కినఁ గని వాయువేగంబు♦గాఁ జనియెడు
శ్రేష్ఠాశ్వముల నద♦ల్చి యతండు గట్టిగాఁ దోలె రాముండును♦జాలకాల
తే. మటవి వసియింపఁ బయనమై♦యరుగ నప్పు
డాయయోధ్యయు ఘోటక♦హస్తిముఖ్య
ములును జానపదులుఁ బెను♦మూర్ఛ మునిఁగి;
రంత నప్పురమున నున్న♦యఖిలజనులు. ౧౫౯౬ 1596
క. మనసులు కలంగఁ జేయం,గనేమియును దోఁపకుండఁ♦గా నింద్రియముల్
వనటం గుందఁగ శ్రీరా,ముని వెంటఁ జనంగ నప్పు♦పూనిరి త్వరతోన్. ౧౫౯౭
సీ. మదకరుల్ చాల న♦మర్షఘీంకారముల్ చేయంగఁ బరితపిం♦చెడు మనసుల
నటు నిటు పరుగెత్తు♦హయములభూషణంబులు మ్రోగుచుండ న♦ప్పురముభూరి
శబ్దమయం బయ్యె; ♦సత్వర మాపౌరు లర్భక వృద్ధము♦ఖ్యముగ రాము
నెడఁబాసి దుఃఖమ♦దెంతయుఁ బీడింప ఘర్మార్తు లెవ్విధి♦గా జలముల

ఇట్లు రామదశరథులను పదములను, మాశబ్దజనకప్రభుపుత్రీశబ్దములను ఎన్నెన్నిరీతులనో మార్చిమార్చి యర్థములు చెప్పియున్నారు. అన్నియర్థములు ఆపదములనే యిటఁ జేర్చితినిగాన నూహించుకొనవచ్చును. కనుమా-అనుచో లక్ష్మీపరమగు నర్థము కావలసినపుడు, కను-మా-అని పద విభజనము చేసికొన్నయెడల సరిపడును. మేల్ తెల్విన-అనుచో చక్కనిజ్ఞానముచేతనే అని యవ ధారణార్థము చెప్పుకొనవలయు. నన్ను అనుచో మేల్ తెల్విన్ - నన్-అని పదముల విభజింప వలయు. ద్రుతము లోపించును. కవిచంద్రుఁడగు వాల్మీకి అవేహిత్యాదిధాతువులం బ్రయోగింపక విద్ధి అనుదానిం బ్రయోగించుట చక్కనిజ్ఞానముతో తెలిసికొనుమను నర్థము తోఁచుటకై యని యెఱుంగునది. దానిచేతనే పద్యమున మేల్ తెల్వి నని ప్రయోగింపఁబడియె ననియు నెఱుంగునది.

* తాన్యుపక్రమితవ్యాని-అనిమూలము. చతుర్దశవర్షేషు ఏకదివసాపనయనమపి మహాన్ లాభఇతి-అను వ్యాఖ్యననుసరించి యిది వ్రాయఁబడినదని యెఱుంగవలయు.

తే. కొఱకుఁ బోదురో యబ్భంగిఁ ♦ గొమరు మిఁగుల
రామునింగూర్చి పరుగెత్తి ♦ రాము నరద
మునకుఁ బార్శ్వములం గొంద♦ఱును బిఱుందఁ
గొందఱును బట్టుకొని వ్రేలు♦చుం దమిమెయి. ౨౦ 1598

చ. శిరములనెత్తి యానృపుని ♦ జ్యేష్ఠకుమారుని మోముఁజూచుచున్
గరమనురాగభారమునఁ ♦ గన్నుల నీరు ముఖంబు నిండఁగా
నరదము దోలుసూతుని మ♦హాస్వనమొప్పఁగఁ గాంచి పల్కిరో
పరమకృపాత్మ! గుఱ్ఱముల ♦ పగ్గములన్ బిగఁబట్టుమా యిఁకన్. ౨౧ 1599

చ. అరదము మెల్లఁగా నడుపు ♦ మందఱమున్ గనువారమీ మనో
హరరఘువర్యవక్త్రము మ♦హాత్మక! యిప్పుడు తప్ప నింకనే
తరుణమునందుఁ జూతుమొకో ♦ దాని వచింపఁగలేము మేము ని
ర్జరసుతుసాటియౌ తనయ♦రత్నము రాముఁడు కానకేఁగఁగాన్. ౨౨ 1600

చ. జనని మనం బదెట్టిదొకొ? ♦ సత్వరమేలొకో చూర్ణితంబుగా
క నిలిచియున్నదీ మనసు♦కాదగు నాయసకల్పితంబె; యి
జ్జనకజ యేగుచున్నయది ♦ ఛాయగతిం బతితోడఁ గూడి కా
వునఁ గృతకృత్యయైన దిదె ♦ పూని పతిప్రియధర్మ మెంతయున్. ౨౩ 1601

ఆ. అట్టి ధర్మమునె య♦హర్నిశమును బూని, యున్నదార! భాను♦నుగ్రకాంతి
స్వర్ణపర్వతమును ♦ బాయని యట్టులో, యనఘ లక్ష్మణా! మ♦హాత్మ! నీవు.
క. నిరతము ప్రియవాదియు ని,ర్జరతుల్యుఁడు నైన యట్టి ♦ భ్రాతకుఁ బ్రీతిం
బరిచర్య చేయుచుందువు, పరికింపఁ గృతార్థుఁడ వనఁ ♦ బరఁగుదు వౌరా!.

క. ఇతనిన్ వెనుకొని పోవుట,యె తపస్సు మహాఫలంబు ♦ నిదె యభ్యుదయం
బు తలంప స్వర్గమార్గము, కృతార్థుఁడవు సుమ్ము వేయు ♦ నేలా పలుకుల్. ౨౬

చ. జనహితుఁడై చెలంగు రఘు♦సత్తముఁ దత్కులనందనున్ బ్రియం
బును గలిగించునాతనిని ♦ బూనికమీఱఁగ వెంబడించి య
జ్జనులొగిఁ బోవుచుండి తమ♦స్వాంతమునం గల భావమంతయుం
గనఁబడఁ బల్కుచున్ మరలఁ♦గా మనసొప్పమి నేడ్చిరందఱున్. ౨౭ 1605

చ. మనమునఁ గుందుచుం దనదు♦మానినులెల్లను దుఃఖితాత్మలై
తన వెనువెంట రాఁగ గుణ♦ధాముని బుత్రునిఁ జూచువాఁడ నే
నని నృపుఁ డంతటం గదలి ♦ హర్మ్యమునుండి ప్రయాణమయ్యె; నా
తనికి వినంబడెన్ వ్యధ ని♦తాంతముగుందు సతీనినాదముల్. ౨౮ 1606

క. ద్విరదము బంధించినచోఁ, గరేణువులు రోదనంబు ♦ గావించుగతిన్
దరుణులు రాముఁడు కానల, కరుగుట గనరాని నేడ్చి♦రని దశరథుఁడున్.

క. మనమునఁ దలంచి యట శ్రీ,ఘనుఁ డాతఁడు [1]రాహుఖగము ♦ గ్రసియించిన చం
ద్రునిరీతిఁ గుందె వారలు, వనరుట నాలించి శోక ♦ వార్ధి మునుఁగుచున్. ౩౦

క. శ్రీమంతుఁడైన దశరథ, రాముం డసమానధైర్య ♦ రాజితుఁ డగుటన్
దా మానిను లేడ్చుటఁ గని, యేమియుఁగలఁగక యెపల్కె ♦ నిటుసూతునితోన్.

క. త్వరితముగ రథముఁ దోలుము, తరుణులు వెనువెంట రాఁగఁ ♦ దగదని సూతుం
బురికొలుపుచుండ నందఱు, నరదము వేగంబ పోవు ♦ నని యార్తిమెయిన్. ౩౧

క. నిలుపుము నిలుపుమ యని వా,రలునుం దోల్తోలు మనుచు ♦ రాముండును వే
పలుకుట సూతుండపు డ,ప్పలుకుల రెండింటి నొనరు ♦ ప నశక్తుండై. ౩౨

తే. మార్గమున నేమితోఁచకే ♦ మాడ్కిఁ జేయఁ
జాలకుండె; మహాబాహు ♦ శాలి రాముఁ
డరుగ రథగమనంబున ♦ నడరు ధూళి
జనుల బాష్పాంబుసిక్తమై ♦ శాంతినొందె. 33 1612

సీ. రాముండుబయలు దే ♦ రంగఁబౌరులుదుఃఖమున నేడ్చుచుం బాష్ప ♦ ముల విడుచు
నార్తిహాహాకార ♦ మప్పుడు సేయుచు స్పృహాతప్పి పోయిన ♦ ట్లెంతొ సొమ్మ
సిల్లిరి; యటునిటు ♦ చేఁపలు క్షోభింపఁగదలుఁ దమ్ములనుండి ♦ కమ్రమధువు
కాఱుచందంబునఁ ♦ గాంతల దృష్టులనుండి దుఃఖజమయి ♦ యొప్పు జలము

తే. పాఱె; శ్రీమంతుఁడౌ నృప ♦ వరుఁడు నగర
మంతయును రాముఁడేగుట ♦ కార్తినొంది
యేకచిత్తంబునం గుందు ♦ టెఱిఁగి వగను
బడియె హతమూలవృక్షంబు ♦ భంగి నిలను. ౩౪ 1613

క. రాముని వెనుకొని జనులా, భూమీశుని దుఃఖమొంది ♦ పోఁగిలెడు వానిం
దాము గని కటకటా! యని, భీమంబుగ నేడ్చి రపుడు ♦ పెను దుఃఖమునన్.

క. హారామా! యని కొందఱు, హారాముని గన్నతల్లి! ♦ యని కొందఱునుం
బేరుకొని యార్చి యేడ్చిరి, పౌరులు శుద్ధాంతజనులుఁ ♦ బరమార్తులునై. ౩౬

తే. జనుల యాక్రోశముల విని ♦ వెనుకఁ దిరిగి
భ్రాంతచేతస్సునం గుంది ♦ వచ్చుచున్న
తల్లిదండ్రులఁ గనియె న ♦ ద్దాశరథియు
వారిముందుగ వచ్చెడి ♦ పౌరవితతి. ౩౭ 1616

ఆ. పాశబద్ధమైన ♦ వాజిశిశువు తల్లిఁ, గాంచుచున్నరీతిఁ ♦ గాఁగ ధర్మ
పాశబద్ధుఁడౌట ♦ స్పష్టముగాఁ దల్లి, జనకుఁ గనక కాంచెఁ ♦ గను తుదలను.

ఉ. యానము లెక్కి రాఁదగిన ♦ యంతటివారలె యయ్యొ నార్తిమై
సూనునిఁ గాంచఁ గాల్నడక ♦ సొక్కుచు వచ్చుచు నున్నవారిఁ దా

1 రాహుఖగము=రాహుగ్రహము.

జానుగఁ గాంచె శర్మమును ♦ సంతతముం గనఁజాలి దుఃఖమే
కానని వారలయ్యు నది ♦ గాసిలఁ జేయఁ దపించు వారలన్. ౪౧ 1618

క. జననీ జనకుల నివ్విధిఁ, గనుఁగొని యోసూత! నీవు ♦ కడువేగము స్యం
దనమును బోనిమ్మా యని,యనుజ్ఞ నిడెఁ బూరుషేజ్యుఁ♦డా రఘువరుఁడున్.

మ. బరిగోలం గొని ప్రేయ దానికి సహిం♦పన్ లేని దంతింద్రమ
ట్లురుదుఃఖార్దితులైన యప్పితరు ల♦య్యో. యంచు దుఃఖించుచుం
ద్వరతో వచ్చెడు రీతిఁగాంచి యపు డ♦వ్వారిం గనన్ దుఃఖమున్
భరియింపంగను జాలఁడయ్యెఁ గరుణా♦వారాశి తానొటచేన్. ౪౨ 1620

సీ. దూడయం దతిదయఁ ♦ గూడియుండుట నావు తద్బంధనాగార♦తల్లజమున
కతివేగ యరుదెంచు♦నట్లు కౌసల్యయుఁ దనయునిపైఁ గల్గు ♦ దయ నరదము
పోవుదిక్కునకు వా♦పోవుచుఁ బరువెత్తె హారామ! హాసీత! ♦ హాసుమిత్ర
తనయ! యటంచు నెం♦తయు నేడ్పుతో, వారికొందిన దుఃఖమ్ము ♦ నోర్వలేక

ఆ. కనులనుండి నీరు ♦ కాఱఁగా నటునిటు, తిరుగుచున్నతల్లి ♦ మరలి చూచె
సారెసారె కపుడు ♦ భూరిదుఃఖమ్మున, రాఘవుండు; పిదప ♦ రాజవరుఁడు.౪౪

క. నిలునిలు మని బిగ్గఱగాఁ, బిలిచెను రాముండు రథము ♦ వే పోనిమ్మా!
వలదిఁక నాలస్యమ్మని, పలికెన్ సూతుండు వారి♦పలుకులు వినుచున్. ౪౫

ఆ. నిలువఁ బోవఁ దోఁప ♦ కల చక్రముల యంత
రమున నున్నకరణి♦ని మనమూఁగు
చుండ నప్పు డూర♦కుండె రాముఁడు పల్కె
నతనితోడ నిట్లు ♦ హితముమీఱ. ౪౬ 1623

చ. మరలి పురంబుఁ జేర నిను ♦ మామకవాక్యమురీతిఁ జేయక
య్యరదముఁ దోలితే మనుచు ♦ నానృపవర్యుఁడు నింద సేసినన్
సరభస మొప్పఁ బౌరజన♦సంతతి చేయు మహాధ్వనిన్ మహీ
శ్వర! భవదుక్తి నేను వినఁ♦జాలకపోతి నటంచుఁ బల్కుమా!. ౪౭ 1624

ఆ. ఇట్టి యనృతమైన ♦ నీవాడవచ్చును
గాని యిపుడు వారు ♦ గాంచు దుఃఖ
మును సహింపరాదు ♦ కనుఁగొనఁగారాదు
సూతయంచుఁ జెప్పు♦చొప్పు తెలిసి. ౪౮ 1625

క. సారథి యంతఃపురజన,వారము రామాజ్ఞనొందు ♦ భంగిం జేసెన్
వారువములు చనుచున్నను, శ్రీరాముని యాజ్ఞనూని ♦ శీఘ్రము తోలెన్.౪౯

సీ. అవరోధజనులంత ♦ నారాముపలగొని వెనుకకు మరలిరై ♦నను మనుష్య
మాత్రు లెవ్వారికి ♦ మహనీయు విడిపోవఁ దరము గాకుంటచేఁ♦దనువు లెట్లొ

మరలినవేగాని ♦ మనసులు గన్నీరుమాత్రము సుంతయు ♦ మరలవయ్యె
నంతమంత్రులు రాజు♦నటఁగాంచియెవ్వఁడు సత్వరముగ రాఁగఁ♦జనునటంచు
తే. నీవు వాంఛింతువో యట్టి ♦ నీకుమారు
దవ్వెనువెంటఁ జనరాదు ♦ ధరణినాథ!
యనిరి; రాజును దీనుఁడై ♦ యార్తినొంది
యంతఁ బ్రస్విన్నగాత్రుఁడై ♦ యప్పలుకులు. ౫౦ 1627

క. సకలవిధంబులచేఁ బొం,దికఁ గని యుండుటను వినుచు ♦ దివిరి కొడుకుయా
త్రకు భంగమేల యని నిలి,చి కనుంగొనుచుండెఁ దనయు ♦ స్త్రీపరివృతుఁడై.

నలువదియవ సర్గము సంపూర్ణము.

---

౪౧ - వ సర్గము.

—రాముని వనగమనమునకై యంతఃపురస్త్రీలు శోకించుట.—

చ. పురుషలలాముఁడైన రఘు♦పుంగవుఁ డివ్విధి మాతృయుక్తుఁడై
పరఁగెడి తండ్రికంజలిని ♦ బట్టి వనంబునకేగ రాజుతో
మరలిన కాంతలెల్ల నొక♦మాటుగ నేడ్చిరి సౌధమెల్ల న
త్తరుణుల యార్తనాదములఁ ♦ దద్దయు ఘూర్ణిలె; నంతఁ గాంతలున్. ౧

సీ. దిక్కులేకయె యతి♦దీనతఁ గని దుర్బలులగు నీయిాజన♦ముల కెవండు
గతియు రక్షకుఁడునై ♦ క్రాలునో యానాథుఁ డలరాముఁ డవ్వన♦మందు నిప్పు
డెటుపోవుచున్నాఁడొ ♦యితరులు తనమిాఁదమిథ్యాపవాదముల్ ♦మిగులఁజెప్పి
నను గోపమందక ♦ జనులకుఁ గోపంబు గలిగించునట్టి ప♦నులను జేయ
తే. కెవ్వరైనను గోపించి♦రేని వారి
కలఁకఁ దేర్చుచుఁ దాను బ్ర♦జలవితతికి
సమముగాఁ గష్టములనొందు ♦ సరసధిషణుఁ
డెచటికోపోవుచున్నవాఁ ♦ డేమిఁకగతి. ౩ 1630

క. తన జననియెడల నెవ్విధ,మున వర్తిలుచుండునటు మ♦ముంగని వర్తిం
చును రాముఁ డమ్మహాత్ముఁడు, చనుచున్నాఁ డెచటికో, వి♦చారము గాదే?. ౪

తే. కైక బాధింపఁగా భూమి ♦ కాంతుఁ డటవి
కరుగుమని యానతీయ న♦య్యార్యజ్ఞ నెన్ని
మనకు జనులకు రక్షకుం ♦ డనఘుఁ డాతఁ
డెటకుఁ బోవుచునున్నాఁడొ ♦ యిప్పు డకట!. ౫ 1632

తే. ఎంతమతిహీనుఁడో మేది♦నీశుఁ డౌర!
జీవలోకప్రియుండయి ♦ చెలఁగి ధర్మ

నిరతుఁడయి సూనృతవ్రత♦పరుఁడయి తగు
తనయు వనికంపు చున్నాఁ డి♦తఁ డిపు డకట!. ౬ 1633

క. అని యందఱు నృపపత్నులు, తనయుని శ్రీరాము నెన్ని ♦ తా మేడ్చిరి వ
త్సను బాసిన గోతతివలెఁ, బెనువగ ఘోషించి రొక్క♦పెట్టున నందుఁ. ౭

తే. పుత్రశోకాభితప్తుఁడౌ ♦ భూవరుండు
నప్పు డంతఃపురంబున ♦ నతిభయంక
రముగ గల్గిన యాఘోష♦నమును విని ని
తాంతదుఃఖితుఁ డయ్యె న♦ త్తఱిని మఱియు. ౮ 1635

సీ. అడవికా రాఘవుం ♦ డరిగిన చింతచే నపుడు హోతలు వేల్వ♦రైరి జ్వలను;
నగ్ను లదృశ్యంబు ♦ లయ్యె, గృహస్థులు వండుట మానిరి ♦ ప్రజలు పనుల
విడిచిరి; సూర్యుండు ♦ కడువ్యసనము నంది ముందుగనస్తాద్రిఁ♦జెందెఁ;గరులు
నాహారకబళంబు ♦ లందుకొనఁగ నెంచవయ్యె; గోవులును బ♦యస్సు దూడ

తే. లకుఁ గుడుపవయ్యెఁ [1]ప్రథమపు♦త్రకుఁడు చెంత
కేగుదెంచినను దల్లి ♦ యిట్టిరాముఁ
డడవిపాలయ్యె నిఁకనేమ♦టన్న చింత
నంతసంబందదయ్యెను ♦ స్వాంతమందు. ౧౦ 1636

సీ. ఇక్ష్వాకుకులజుఁడై ♦ ఋక్షస్వామిపుఁడై యలరు త్రిశంకువు ♦ నవనిపుత్రుఁ
డైన యంగారకుం ♦ డల్లె బుధగురువు లితరపాపగ్రహ ♦ వితతి, కొన్ని
సంగంబునం, దృష్టి ♦ సంగతిఁ గొన్నియు వక్రగతింగొన్ని ♦ వనజవైరిఁ
బొందియుండినవప్డు ♦ పుష్కరమునఁ దారకలు కాంతులం బాసి♦వెలుఁగకుండె

తే. గ్రహములును గాంతిదూలంగఁ ♦ గాసినొందె
మఱియు నిక్ష్వాకువను రాజ♦మండనుఁడు [2]వి
శాఖయందు జనించె న♦క్షత్రమద్ది
ధూమసంవృతమయినట్లు ♦ తోఁచె నింగి. ౧౨ 1637

క. ఘనసంవృత పవనజవం,బునఁ బెనుసాగరము పొంగు♦పోలిక రాముం
డును వనికేగ నయోధ్యయుఁ, బెనుచలనమునొందె దిశలు ♦ వితతతమసులై.

ఆ. ఆవరింపఁబడిన♦యట్లు కనంబడి, యాకులంబులయ్యె ♦ నపుడు ఖేచ
రములుఁ దారకాళు♦లు మఱేది యైనను, గాంతిలేనియట్లు ♦ కానవయ్యె.

చ. పురజనులెల్లఁ గారణము ♦ పోలఁగలేకయె దుఃఖమొంది రె
వ్వరికిని భోజనంబునను ♦ భవ్యవిహారమునందుఁ జిత్తమా

---

1 పుత్రం ప్రథమజం లబ్ధ్వా జననీ నాభ్యనందత-అని మూలము.

2 విశాఖ యను నక్షత్రము ఇక్ష్వాకుదేశనక్షత్రము. అది పొగతోఁగూడినదనుటచే రానున్న రాజమరణము సూచింపఁబడినది.

తురతను గాంచవయ్యెఁ గడు♦దుఃఖపరంపరచేతఁ బొక్కుచుణ్
బురజను లెల్లవేళలను ♦ భూపతిఁ బేర్కొని మాటిమాటికిణ్. ౧౫౪ 1640

క. ఎకతెగక యూర్పులను వే, విడుచుచు దుఃఖించిరిట్టి ♦ విధమున జనుల
య్యెడఁ గన్నీరుముఖంబులఁ, దడుపఁగఁ బెను వీథులందుఁ ♦ దత్తఱపడుచుణ్.

క. తిరుగుచునుండిరి యందె,వ్వరికైనను గలుగకుండెఁ ♦ బరికించిన మో
దరతియె; శోకపరాయణ, పరులై యుండి రల గంధ♦వహుఁడుం బురిలోణ్.

సీ. చల్లఁగా వీచుటఁ ♦ జాలించె; నింపుగా శశికాంతరాఁడయ్యె ♦ సరసిజాప్తుఁ
డెండకాయుట మాని♦యుండెను;జగమెల్లఁ గలఁగినట్లుండెఁ,బు♦త్త్రులుజననుల
చనుఁబ్రాలు గోరక ♦ చనుచుండి రతివలయందు భర్తలు తమ♦కలరుచున్న
యనురాగమును మాని ♦ రన్నదమ్ములు తన నెయ్యము విడిచిరి ♦ నిఖిలజనులు
తే. నొండొరులపైని దమకు ముం♦దున్నప్రీతి
విడిచి రామునినే పలు♦విధములను ద
లంచుచుండిరి మఱియు స♦మంచితమతు
లయిన శ్రీరాఘవుని [1]స్నిగ్ధు ♦ లందఱపుడు. ౧౯ 1643

చ. అతిశయశోకభారమున ♦ నాక్రమితాత్ములు గాన నొక్కటణ్
మతివిభవంబు పోవుటను ♦ క్ష్మాధరవర్యముపైన వ్రాలనే
గతిఁ జలియింపఁ జాలక ని♦కామము తాపము నందువారొ యా
గతిశయనంబులణ్ విడువఁ♦గా నటఁ జాలకయుండి రంతటణ్. ౨౦ 1644

చ. సురపతిలేనిచో నెటుల ♦ క్షోణి సపర్వతయయ్యెఁ బ్రాపులే
కరహి దొఱంగి వ్యాకులతఁ ♦ గాంచు మహాత్ముఁడు రామచంద్రుఁ డొ
క్కరుఁడట లేమి దుఃఖభయ♦కంపితమై కరివాజిసైనికో
త్కరముగఁ జంచలించి పుర♦తల్లజమెల్ల ధ్వనించె నవ్విధిణ్. ౨౧ 1645

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

దశరథుని విలాపము.

చ. వనమున కేగుచున్న రఘు♦వర్యుని స్యందనచక్రఘట్టనం
బున జనియించి పెల్లెసఁగు ♦ భూరిరజం బదియెంత దాఁకఁగా
ననగుచునుండెనో మనుజ♦నాయకుఁ డాతఁడు నంతదాఁక దృ
ష్టిని మరలింప కాత్మజుని ♦ శ్రీగుణమాన్యునిఁ జూచుచుండెఁ దాణ్. ౧ 1646

క. తనప్రియసుతు నతిధార్మికు, మనుజేశుఁడు మిగుల ధూళి ♦ మార్గమ్మునఁ దాఁ

---

[1] స్నిగ్ధులు=మిత్త్రులు. స్నేహితులని వాడఁబడుపదము దుర్వికారము నొందింపఁబడినయీ పదమే.

గనుచుండు దాఁక ధూళియుఁ, గనఁబడుచునెయుండెఁ బ్రీతిఁ♦గలిగించువిధిన్.

తే. అంత రాముని రథధూళి ♦ యక్షి గోచ
రంబు గాక యడంగిన ♦ రాజు నార్తుఁ
డయి విషణ్ణుండునై యప్పు ♦ డవనిఁ బడియె
నతని నెత్తంగఁ గౌసల్య ♦ యతిజవమున. ౩ 1648

క. కుడిచేయిఁ బట్టుకొనియెం, దడయక; దా భరతునందె ♦ తమి గలదాటన్
ఎడమకయిఁ గైక బట్టక, పుడమిఁ గనుచు పార్శ్వమందుఁ♦బొందుగనిలిచెన్.

సీ. నీతిధర్మజ్ఞు వి♦ఖ్యాతసదాచార మతిశయమ్ముగఁ గల్గు♦నట్టి రాజు
తన సవ్యపార్శ్వంబు♦నను నిలుచున్నట్టి కైకను గనుఁగొని ♦ వ్యాకులేంద్రి
యుండయి వచియించె ♦ నోదుష్టచారిణీ! కైక మదంగాళిఁ ♦ దాఁకవలదు
నినుఁ జూడ నేనొల్ల ♦ నీవు భార్యవుగావు మనకు బంధుత్వంబు ♦ గనఁగ లేదు

తే. నినుఁ దమిం గొల్చి జీవించు ♦ జనులకేను
బ్రభువుఁ గానట్టి వారు సే♦వకులు గారు
నాకుఁ; గేవలమర్థాశ ♦ నీకుఁ గలదు
ధర్మరతి లేదు గాన నిన్ ♦ ద్వరవిడిచెద. ౭ 1650

చ. పరిణయమాడితీవు ననుఁ ♦ బావకుసాక్షిగఁ గాన భార్య నే
నరయఁగ నెట్లు కాననుచు ♦ నందువొయేమొ దురాత్మురాల! నీ
కరము గ్రహించుటగ్నికిఁ ద♦గన్ బ్రియమారఁ బ్రదక్షిణంబుగాఁ
దిరిగెడునట్లు చేయుటయుఁ ♦ దెంపునఁ జేసితినైన నే నికన్. ౭౪ 1651

ఆ. వీనివలన నాకు ♦ జానుగఁ గల్గిన, యిహపరములకెల్ల ♦ నిపుడ విడిచి
నాఁడ నైహికంబు ♦ బోడిగ విడుచుట, వలనఁ గ్రీడలెల్ల ♦ వదలినాఁడ. ౮

క. ఆముష్మికంబుఁ వదలుట,చే మహిఁ బరమార్థమొకటి ♦ సిద్ధింపఁగనే
నేమమునఁ జేయఁదగు శుచి, హోమాదులఁ జేయనిన్ను♦నొగిఁగూడియుఁకన్.

క. భరతుం డక్షయముగ నీ, ధరణీరాజ్యంబు నొంది ♦ దా ముదితుండై
పరగునయేఁ బిత్రర్థము, భరతుం డొనరించు కృత్య♦పటలంబెల్లన్. ౯ 1654

క. ననుఁ జేరకుండుఁ గాకని, మనుజేశుఁడు పలుకఁ బట్ట♦మహిషి మహార్తిం
గని స్రుక్కి ధూళి బ్రుంగిన, మనుజాధిపు లేవనెత్తి ♦ మరలె నతనితోన్.

క. అనుతాపము నొందెను వి,ప్రుని దానై చంపినట్లు ♦ పూని జ్వలను దాఁ
కినరీతిఁ గరమునన్ ధ,ర్మనిబద్ధాత్ముండు సుతుని ♦ మానిఁ దలఁచుచున్. ౧౧

సీ. అడుగడుగునకుఁ బ్రి♦యాత్మజు నరదంబు వడి నేగినట్టి త్రో♦వలను మరలి
మరలి చూచుచు రాజ♦మండనుఁ డెంతయు స్రుక్కుచు గ్రస్తుఁడౌ♦సూర్యురీతి
భాసిల్లకుండె రూ♦పంబున మిక్కిలి తన ప్రియపుత్రునిఁ ♦ దలఁచి దుఃఖ
మునఁ నార్తుఁడయి యేడ్చె♦మనుజేశుఁడప్పుడు తనయుండుపురమును♦దాఁటిపోవు

ఆ. టాత్మ నెంచి పలికె ♦ నాత్మజుఁ గొనిపోయి
నట్టి హాయపరముల ♦ యడుగులెల్లఁ
గనఁబడియెడిఁ ద్రోవఁ ♦ గానరాఁడు మహాత్ముఁ
డతఁడు మాత్రమేమొ ♦ యక్కటకట. ౧౪ 1657

చ. సురుచిరచందనం బలఁది ♦ సొంపలరారఁగ నుత్తమాంగనల్
కరముల వీవనల్ గొని సి♦కామము వీవ సుఖప్రదంబులై
పరఁగు మృదూపధానముల ♦ భాసిలునట్టి మదాత్మజన్ముఁ డి
త్తరుణమునం దదెక్కడనొ ♦ తాఁ దరుమూలతలంబునం దొగెన్. ౧౫

క. తరుశాఖగాని యొకని,ర్ఝరపాషాణమ్ము గాని ♦ పదిలంబుగఁ దాఁ
గరముపధానము గాఁగం, బరుండఁ గలఁ డిద్ది నిజము ♦ పల్కులిఁ కేలా. ౧౬

తే. కటకటా! దీనుఁడై పాంసు♦కలితదేహుఁ
డగుచు నిట్టూర్పు పుచ్చుచు ♦ సొగసు దూల
నొక్కసెలయేటి దాపున ♦ నుండి లేచు
వరగజమురీతిఁ దా లేచు ♦ వసుధనుండి. ౧౭ 1660

క. వనచరులు దీర్ఘభుజు లో,కనాయకు ననాథురీతిఁ ♦ గా లేచి వనం
బున కేగువాని నిజముగఁ, గనుఁగొనఁగాఁ గలరు నాడు ♦ గారాబుసుతున్.

చ. జనకుని కూర్మిపుత్రికయు ♦ శర్మము నే సతతంబు నొందఁజా
లినయది యట్టులయ్యు వన♦లేను వనంబునఁ గంటకాళిపైఁ
దనపదసారసంబు లిడి ♦ తద్దయుఁ గ్రుచ్చుకొనంగ నద్ది బా
ధను గనుచున్ జనంగలదు ♦ దైవకృతంబని నిశ్చయంబుగన్. ౧౯ 1662

క. వనముల నెప్పుడెఱుంగదు, కనకాంగి గభీరమగుచు ♦ గగురుం బుట్టిం
పనుజాలు క్రూరమృగముల,ధ్వనివిని భయమొందఁగలదు♦స్వాంతమునందున్.

క. ఫలితమనోరథవగు మా, కులపాంసకురాల! యింకఁ ♦ గోరికతో నీ
యిల విధవవగుచు నేలుము, ఖలహృదయుని విడిచి బ్రతుకఁ ♦ గా నేఁ జాలన్.

క. నేనెంతమాత్రమును బ్రియ,సూనుని విడనాడి బ్రతుకు ♦ చొప్పెల్లనటం
చానృపుఁడు పలికి యివ్విధి, మానవపతి వెంట రా వి♦మనసుం డగుచున్.

సీ. జానకి భయమొందు ♦ దానిమూలంబుగా నాపదవచ్చుఁ బ్రి♦యాత్మజునకు
నద్దానివలననే ♦ యాత్మవినాశనమును గల్గునని తన♦మనమునందు
శంకించి నీదుని♦ష్టముఁ దీఱఁ గా యని కైకతోఁ బల్కె యా♦కారణమునఁ
దనచావు శంకించి ♦ దానిని విధవను గమ్మని తిట్టుచు ♦ నమ్మహీశుఁ

తే. *డశుభముగ నున్న యాయయో♦ధ్యాపురంబు
నట మృతస్నానమును జేసి ♦ నట్టివాని

* అపస్నాతఇవారిష్టం ప్రవివేశ పురోత్తమమ్-అని మూలము. ఇట నశ్లీలదోషములేదు.
ఏలన దశరథునకుఁ బ్రపంచమే వెగటుగాఁ దోఁచినది. తా భయమునొందుటవలన సీతారాములకు

భంగిఁ దానుఁ బ్రవేశించెఁ; ♦ బట్టణమది
శూన్యచత్వర వేశ్మమై ♦ సొంపు దూలి. ౨౨౯ 1666

సీ. సంవృతాపణ దేవ ♦ సద్మకవాటమై బహలి దుర్బలులగు ♦ ప్రజలు దుఃఖ
మొందఁగానశుభమై♦యురుమార్గములయందుకొలఁదిమనుష్యులే♦కూడియుంట
నిశ్శబ్దమై తన ♦ నీటు పాఁడగుటచే నశుభకరంబుగ ♦ నప్పుడుండఁ
గనుఁగొని రాముని ♦ కలవిలపాటొందియును దలంచుచు నేడ్చు♦చును దినేశుఁ

తే. డంబుదంబుఁ బ్రవేశించు♦నట్లు రాజు
తనదు సౌధంబుఁ జేరె; సౌ♦ధమదియపుడు
పెనుమడుగు సర్పముంట క్షో♦భింపఁబడక
యలరి పాము గరుత్మంతుఁ ♦ డపహరింప. ౨౪౫ 1667

క. చొరఁగూడినదై యుండెడు, కరణిఁ రాముండు భూమి ♦ కన్య సుమిత్రా
వరసుతుఁడును లేకుండుటఁ, బరులకును జొరఁగఁ దగిన♦భంగిఁ గనఁబడెఁ.

క. తరువాత నృపుఁడు కంఠ,స్వరమతి హీనత్వమొందఁ ♦ బలవించుచు న
క్షరములు పెక్కుండియు నం, దరయఁగ నర్థంబుకొలఁది ♦ యై తగుపలుకుల్.

క. వినరాని యట్టి స్వరమునఁ, బెనుదైన్యము దోఁపఁబలికె ♦ వేగమె శ్రీరా
ముని తల్లి యింటికి న్ననుఁ, గొనిపోదురుగాక యిచటఁ♦గూడదు నిలువఁ.

తే. మఱి యెచటనైన నిప్డు నా♦మదికి నూఱ
టయె కలుగదని పల్క; మా♦ట వినినంత
ద్వారదర్శకు లారాము♦తల్లి సౌధ
మునకుఁ గొంపోయి చేర్చి ర♦మ్మనుజవిభుని. ౨౮౪ 1671

క. అతఁ డందు వినీతునివలె, నతిశయదుఃఖముననుండి ♦ యాసద్మమునఁ
వితతశయనంబు నొందియు, మతిశాంతియె లేక మిగుల♦మ్రాన్పడియుండెఁ.

క. తనయద్వయమును గోడలుఁ, గన రాముని సౌధమద్ది ♦ గతశశిభంబై
గనుపట్టు నాకసమువలెఁ, గనఁబడఁగా నతఁడు చూచి ♦ కలవిలమందెఁ.

క. ఆమందిరమును గనుచు, ద్దామపరాక్రమము గల్గు ♦ ధరణీశుఁ డయో
రామా! ననువిడి చనుదే, యీమాడ్కి నటంచుఁ జేయి ♦ యెత్తికడుధ్వనిఁ.

క. విలపించి మఱియు నిట్లని, పలికెఁ రాముండు రాఁగఁ ♦ పౌరజనశ్రే
ష్ఠులు కన్నులారఁ జూడం, గల రప్పటిదాఁక సుఖము♦గా మనుఁడు తగఁ.

తే. మరలి వచ్చిన రాముని ♦ మది ముదమునఁ
గాఁగిలించి పరస్పరాం♦గములఁ గన్ను
లలరఁగాఁ జూడఁ గలరట్టి ♦ యెలమి నాకుఁ
గలుగునే మందభాగ్యుండఁ♦గద కటకట! ౩౨ 1676

మరణము కల్గునని శంకించినాఁడు. కాఁబట్టి మృతస్నానము చేసినవానివలెనని వాల్మీకి చెప్పుట సముచితమే.

క. అని యేడ్చి ప్రళయకాల ని,శిని బోలి భయంకరముగఁ ♦ జిత్తమునకుఁ దోఁ
చిన రాత్రిరాఁగ దశరథ, జనపతి యాయర్ధరాత్ర♦సమయమునందున్. ౩౩

*సీ. కౌసల్యఁ గని పల్కెఁ ♦ గాంతామణీ! సుగుణాబ్ధియా రాముని♦ననుసరించి
చనిన నాదృష్టి యిం♦కను రాకయున్నది యాతనిఁ గనెడు భా♦గ్యంబులేక
యున్నను దన్నాత ♦ నిన్నును దర్శింపఁ దగు సమయంబయ్యె ♦ మగిడి రాక
యున్నది కనఁజాల♦కున్నాఁడ నిను సతీ! చక్కఁగా నన్ను హ♦స్తమున నంటు
మింద్రియావళులుంట♦యే లేకయుండుటయే వానిపనుల నే♦యెఱుఁగఁ దగును
తే. గనుక మన్నేత్రమిట రూప♦మును గ్రహించు
శక్తిలేకుంటఁ దెలిసెడి ♦ సమసెననుచు
నిఁకఁ ద్వగింద్రియమున్నదో ♦ యేగెనో యని
యెఱుఁగఁ జక్కఁగఁ దాఁకుమా ♦ యిపుడు వేగ. ౩౪ 1678

చ. అనుచును శయ్యపైని బడి ♦ యాత్మజునే తలపోసికొంచుఁ బొ
క్కు నృపతిఁ జూచి దాపున నె♦కుందుమనంబునఁ గూరుచుండి యా
తనిసతి వేడియూర్పుల ని♦తాంతము పుచ్చుచు నార్తరూపయై
కనుఁగొనరాని యంతవెతఁ ♦ గంది విలాపముచేసె దీనయై. ౩౫ 1679

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౪౩ - వ సర్గము.

కౌసల్య విలపించుట.

క. తనయాత్మజన్ము శోకం,బున బొక్కు సతీవతంస♦ము పతిని దుఃఖం
బునఁ బాన్పునఁ బడి కుందఁగఁ, గని యిట్లని పల్కె నాథ!♦కైక కుమతితోన్.

క. తనదగు కౌటిల్య విషం,బును బురుషవరేణ్యుఁడైన ♦ పుత్త్రున కిడి యెం
గనుక నీక ముక్తకంచుక, ఘనపన్నగురీతిఁ దిరుగఁ♦గలదు గద తమిన్. ౨

ఆ. సొగసుగత్తెయైన ♦ మగువ రామునిఁ గాన, పాలుచేసి లబ్ధ♦వాంఛ యగుచు
స్థిరత నొందె నింటఁ ♦ జేరినదుష్టాహి, కరణి నాకుభీతిఁ ♦ గలుగఁ జేయు. ౩

---

* రామం మేనుగతా దృష్టి రద్యాపి ననివర్తతే, నత్వాం పశ్యామి కౌసల్యే సాధు మాపాణినా స్పృశ-అని మూలము. దీనికి గోవిందరాజ మహేశ్వరతీర్థు లిరువురును శబ్దముల ననుసరించి చక్కని యర్థమును వ్రాసిరి. కౌసల్యా నీచేతితో నన్ను స్పృశింపుము. అని దశరథుఁడు పల్కుటచేఁ ద్వగింద్రియ మున్నదో లేదో యని సంశయించె నని భావ మూహింపఁబడినది. తనిశ్లోకిలో నాకాశమున మేడకట్టినట్లు ప్రతియక్షరమునకు నొకయర్థము కల్పింపఁబడినది. ఆయర్థము నీపద్యమునుండి కూడఁ జెప్పవచ్చును. దీనికి ముఖ్యార్థము, దానిమీఁద జమత్కారమునకై కల్పింపఁబడిన యర్థము ఇందుఁ గనఁబడునని గ్రహింపవలయును.

చ. భరతుఁడు రాజ్యమేలుట య♦వశ్యముయేని మదాత్మజన్ముని
భ్భరతుని దాసుఁగా నొనరు♦పం జగు నన్నముఁ బెట్టకంచు న
త్తరుణియుఁ గోరులే పరము ♦ తాఁ గొడుకప్పుడు భైక్షజీవియై
పురమున నిచ్చటం దిరుగుఁ ♦ బోలుఁ బ్రనింట వసించియుండుగా. ౪ 1683

సీ. వానిపదవినుండి ♦ పడఁద్రోసి రాముని నిచ్చచొప్పునఁ గైక ♦ కిచ్చితీవు
రాజ్యభాగమును ధ♦రానాథ! విను మాహితాగ్నిపర్వంబుల ♦ నమరతతికి
నీయఁగాఁ దగినట్టి ♦ దే యఁగునాహవిర్భాగంబు నసురుల ♦ భాగముగనొ
సంగినట్లిది న్యాయ♦సరణియే; గజరాజగమనుఁడై వీరుఁడై ♦ కార్ముకంబుఁ
తే. దాల్చి దీర్ఘభుజంబులు ♦ తనర వెలుఁగు
రాముఁ డనుజుని లక్ష్మణు ♦ రమణి సీతఁ
గూడి వనిఁ జొచ్చుచున్నాఁడు ♦ నేఁడు నిజము
కైకమాటనె పాటించి ♦ త్యాతలేంద్ర!. ౬ 1684

క. వనవాసకష్టముల నెఱుఁ,గనివారలఁ బంపితీవు ♦ కాన వసింపం
జనునంచు నేమిగతి యు,వ్వనమున నగునో తలంప ♦ వచ్చునె మదిలోన్. ౭

క. ఎలప్రాయంబున భోగం,బులఁ బొందఁగఁ దగినకాల♦మున రత్నాదుల్
తొలఁగ వనికీవు పంపఁగ, ఫలమూలంబులను దినుచు ♦ వసియింతురెటో. ౮

తే. దీనులై వారలెట్టి రీ♦తిని బ్రతిజ్ఞఁ
గడుపుదురొ? నాకుమారుండు ♦ కాంతఁ గూడి
తమ్మునిం గూడి యిట రాఁగఁ ♦ దగు శుభంబు
లొప్పు నాశోకము నశింప ♦ నొప్పు తనర. ౮౻ 1687

క. వానిం గన్నారఁగ నేఁ, గానందగునట్టి మహిత♦కాలంబిపుడే
భూనాథ! కలుగునా? నా,సూనులు కోడలును నొక్క♦చో లీలమెయిన్. ౯

తే. చెలఁగి నిదురించి లేచి వ♦చ్చినటు నడవి
నుండి వీరులు వచ్చుట ♦ నొగి నెఱింగి
యిప్పురంబునఁ గలవార ♦ లెల్లఁ దమిని
ధ్వజములెత్తి యలంకృతిఁ ♦ దగనొనర్ప. ౯౻ 1689

క. తనరారు నీయయోధ్యకుఁ, జనుదెంతురొ? వారలెపుడు; ♦ సరగున రాఁగా
మనుజవ్యాఘ్రులఁ బరలం, జనుదెంచినవారిఁ బౌర♦సంతతి గనుచున్. ౧౦౻

క. రాకానిశఁ బెనుసాగర, మేకరణిం బొంగునట్టు ♦ లెప్పుడు మదిలోఁ
బ్రాకట మోదము చెలఁగఁగ, వీరన్ గ్రాలెడినొ యెఱుఁగఁ♦బృథ్వీశవరా!.

తే. ఆమహాబాహు వావీరుఁ ♦ డారఘుప్ర
వర్యుఁ డాఁబోతు గోవుతో ♦ వచ్చునట్లు

జనకపుత్త్రిని మున్నిడు♦కొని రథమున
నీయయోధ్యఁ బ్రవేశించు ♦ టెప్పుడొక్కొ?. ౧౨ 1692

క. అరిమర్దనులౌ నాదు కొ,మరు లిప్పురిఁ జొరఁగ రాజ♦మార్గంబున ని
ప్పురజనసహస్రములు నే, తరుణమ్మునఁ జల్లుదురొకొ ♦ తమిమై లాజల్. ౧౩

సీ. శుభకుండలంబుల ♦ సొంపుగా ధరియించి కార్ముకఖడ్గముల్ ♦ కరము వెలుఁగ
శిఖరాన్వితములగు ♦ క్షితిధరంబులఁ బోలి యెప్పుడీప్పురమున ♦ కేగుదేరఁ
గాంతునో; బ్రాహ్మణ♦కన్యకలకుఁ బుష్పముల విప్రులకు ఫలం♦బులనొసఁగుచు
ముదమున నిప్పుర♦మునకు నెప్పుడు ప్రదక్షిణ మొనర్తురొ; శేము♦షీవిశేష

తే. మందు వృద్ధుఁడు నిర్జరు♦లట్లు లిరువ
దైదు వత్సరములవయ ♦ స్సలరువాని
భంగిఁ దగుపట్టి ధర్మత♦త్పరుఁడు వచ్చు
నెపుడు మూఁడేండ్ల శిశువట్లు ♦ లింపుమీఱ. ౧౬ 1694

చ. మునుపటి జన్మమందు రఘు♦ముఖ్య! పరాక్రమధుర్య! దుష్టబు
ద్ధిని వహియించి నేనుఁ దమి ♦ తీఱఁగ బిడ్డలు పాలుద్రావనె
న్న నడరి వారితల్లుల స్త♦నంబులఁ గోసినదాన సంశయం
బనునది లేదు; వత్సగల ♦ యావువలెన్ దనయప్రమోదతన్. ౧౭ 1695

చ. చెలఁగెడు నన్ను నో పురుష♦సింహమ! సింహము గోశిశూత్కరం
బుల వధియించి గోవులను ♦ బోల వివత్సలఁ జేసినట్లు కై
క లలితపుత్త్రహీనఁగను ♦ గావలె నంచును జేసె నక్కటా
యిలఁగల భద్రసద్గుణము ♦ లెల్లఁ గలాఁడు మదీయపుత్త్రుఁడో. ౧౮ 1696

ఆ. సకలశాస్త్రవేత్త ♦ సాధుమనీషుండు
నగుట నేకపుత్త్ర ♦ నగుట నేను
నట్టి కొడుకు విడిచి ♦ యసువుల భరియింప;
నొల్ల నిడుదభుజము ♦ లొప్ప నతఁడు. ౧౯ 1697

క. బలశాలి యగుచు నిలలో, వెలయఁగ నా ప్రియకుమారు ♦ వేడుకఁ జూడం
గల భాగ్యము లేకుండిన, నిలపై జీవించు శక్తి ♦ నేమాత్రంబున్. ౨౦

తే. నాకుఁ గలిగింపఁ జాలదు ♦ ప్రాకటంపు, శక్తిగల దైవమైనను ♦ జండకరుఁడు
సకలశక్తియుతుండు వే♦సవిని రుచుల,చేత భూమిని దపియింపఁ ♦ జేయునట్లు.

క. వర పుత్త్రదుఃఖజుం డీ, పరితాపహుతాశనుండు ♦ ప్రజ్వరిలి నన్నున్
బరితాప మొందఁ జేసెడుఁ, దరమే భరియింప ననుచుఁ ♦ దగ విలపించెన్.

నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

౪౪ - వ సర్గము.

కౌసల్యను సుమిత్ర యూఱడించుట.

మ. వనితారత్నము చింత మీఱ విలపిం♦పంగాంచి ధర్మస్వరూ
పునిగా నెవ్వని నార్యులెన్నుదురొ యా♦పుణ్యాత్ముఁడౌ రాముసం
దు నిబద్ధాత్మ సుమిత్ర యాటఁ బలికెన్ ♦ దుఃఖించు కౌసల్యతో
ఘనమై పొల్చు విశిష్టధర్మము తగం♦గా నిట్టు లార్యామణీ!. ౧ 1701

సీ. అనితరసాధ్య క♦ల్యాణగుణంబుల నలరు నీపుత్రకుం ♦ డఖిలలోక
సుప్రసిద్ధుండయి ♦ శోభిల్లు సత్పురుషోత్తముండౌట నీ♦వాక్కుమొగిని
విలపింపనేల యి♦ట్లలసి దీనముగాఁగ నేడ్చిన ఫలమేమి ♦ యిప్పుడమ్మ
హాబలుండగు నీదు ♦ నాత్మజుండెల్ల శిష్టులు పూన్కి నాచరిం♦చుచు నెసంగు
తే. నదియుఁ బరలోకమునను మ♦హాఫలంబుఁ
గలుగఁ జేసెడునదియునై ♦ క్రాలుధర్మ
మును దృఢంబుగఁ బూని దం♦డ్రిని మహాత్ము
ననృతదోషంబు పొందని♦యట్లు చేయ. ౩॥ 1702

క. ఋతవాదిని జేయఁగ నీ, క్షితిరాజ్యము విడిచి యడవి♦కిం జనియె మహా
మతి రాముఁ డట్టి ధర్మని,రతిఁగను నాతనికి నేడ్వ♦రాదు సుశీలా!. ౪ 1703

సీ. పాపరూపంబయి ♦ పరఁగు ప్రమాదంబు గావున నద్ది లే♦కయె సమస్త
జీవదయాళువై ♦ చెలఁగు లక్ష్మణుఁ డతిశయపరమార్థైక♦సాధనమగు
కైంకర్యవృత్తి నె♦క్కాలమందును దా సమాచరించుచు నన్న ♦ కధికభక్తి
శుశ్రూషలను సల్పు♦చును గాన *వర్తింపఁజనె నద్దియె సుబుద్ధి♦కిని నతనికి
తే. నధికలాభంబు గాన నీ ♦ వతని గుఱించి
చింత నొందఁగఁ బనిలేదు ♦ సీత సుఖము
లనుభవింపంగఁ దగినది ♦ యడవిఁ గలుగు
కష్టములనెల్ల నెఱిఁగియుఁ ♦ గడుముదమున. ౮॥ 1704

క. పతియే దైవంబనుచున్, మతిఁ దలఁచిన సాధ్వియగుట ♦ మహనీయంబై
క్షితిఁ దనరు ధర్మమున నే,రతిఁ గల్గు భవత్కుమారు ♦ రామునిఁ గనుచున్.

క. వెనుఁదగిలి పోవుచున్నది, వనికా కోడలిని గుఱిచి ♦ వంతఁ గనఁగరా
దనితరలభ్యయశంబు భు,వనమున ధ్వజమట్లు త్రిప్పి ♦ పర్వఁగఁ జేసెన్. ౯॥

ఆ. అట్టి ప్రభువు రాముఁ ♦ డతిశయధర్మస,త్యవ్రత ధనుఁడౌట ♦ నతనికెట్టి
మేలు గలుగకుండు ♦ నోలలనామణీ!, యతనిఁగూర్చి శోక♦మందవలదు.౧౦

*౨ శ్లో. "వర్తతే చోత్తమాం వృత్తిం" అనుశ్లోకమున నున్నవకారము గాయత్రి నైదవ
యక్షరము.

సీ. త్రికరణశుద్ధియు ♦ దివ్యమహాత్వంబు రామునియం దల♦రంగ నెఱిఁగి
కమలమిత్రుఁడు రాము♦కాయంబుఁ గిరణాళిఁ దపియింపఁ జేయఁడు♦తగినరీతి
శీతోష్ణములఁ గల్గఁ ♦ జేయుచు నెప్పుడు సుఖముగ శుభముగ ♦ శుభ్రములగు
కాననములనుండి ♦ గంధవహుం డరుదెంచి వీవఁగలండు ♦ తృప్తిమీఱ
తే. జనకుఁ డాలింగనము చేయు ♦ సరణి సీత
కరములను దాఁకుచున్ సుధా♦కరుఁడు పాప
వర్జితుని రాము రాత్రులఁ ♦ బండుకొనిన
వాని నాహ్లాదయుతుఁ జేయు ♦ వారిజాక్షి !. ౧౦ 1708

*సీ. అనిలోఁ దిమిధ్వజు ♦ నాత్మజుదనుజేంద్రు రాముఁడు చంపంగ♦బ్రహ్మఁగాంచి
యానుహాజసునకు ♦ నఖిలదివ్యాస్త్రంబు లిచ్చెఁ గాదే? మును♦పెన్నతఁడు
మనుజపంచాస్యుం డ♦మానుషవిక్రముం డాత్మబాహుబలంబు♦నాశ్రయించి
యలరుచుండును గాన ♦ నడవినున్నను భయంపడక గృహమ్మున ♦ గడపినట్లు
తే. కాలమెల్ల సుఖంబుగ ♦ గడుపుఁజుమ్ము
భరతుఁ డెల్లర ప్రీతికిఁ ♦ బాత్రుఁడైన
రామునకు నెట్లు దక్కును ♦ రాజ్యమనుచు
నందువేమొకో! యాసంది♦యము వదలుము. ౧౨ 1709

క. రామాస్త్రపథమునకు గుఱి, యై మహినేశత్రువైన ♦ యంతముఁ గనునా
రాముని యాజ్ఞకు లోనుగ, నేమాడ్కిం గాకయుండు ♦ నీరాజ్యమిఁకన్.
తే. సకలకళ్యాణలక్షణ♦సహితుఁడైన
రాము తనుకాంతి శూరతల్ ♦ ప్రబలబలముఁ
గాంచ నటవీనివాసంబు ♦ గడపి వచ్చి
ధరణిఁ బొందఁ గలండని ♦ తలఁచుదాన. ౧౪ 1711

సీ. సూర్యున కాతఁడు ♦ సూర్యుఁ, డగ్నికినగ్ని,ప్రభువుల కెల్లఁదాఁ♦బ్రభువినుము
సంపదలకు నెల్ల ♦ సంపత్తు, కీర్తికిఁ గీర్తి, యోర్పున కోర్పు, ♦ కేవలంబు
దేవతలకుఁ జూడ ♦ దేవత, భూతాళి కాదిభూతము, దేవి! ♦ యట్టి రాము
నకు దేశమునఁగాని♦నగరంబునం గాని యేగుణమ్ము లెట్లు క♦లుగునో తలఁపు
తే. మెవఁడు వనికేగఁగాఁ జూచి ♦ యిచటిజనులు
వెతలఁ బడి బాష్పపూరంబు ♦ విడుచుచున్న
వారో యాపురుషవరుండు ♦ వరుస [1]భూమి
ధరణిజా లక్ష్మణులఁగూడి ♦ తగు విభూతి. ౧౮ 1712

---

* ఇందలికథ పూర్వము చెప్పఁబడకున్నను బ్రసక్తినిబట్టి యిటఁ జెప్పఁబడియె నని గ్రహింపఁదగు 1 భూమిధరణిజాలక్ష్మణులఁగూడి-దీనికి "పృథివ్యాసహ వైదేహ్యా శ్రియాచ పురుషర్షభః" అని మూలమున్నది గాన భూమిశబ్దము వ్యర్థముగాదని యెఱుంగఁదగు.

క. తరుణీ! యభిషేకంబును, స్థిరముగఁ బొందంగఁగలఁడు ♦ చీరలును గుశా
స్తరణమును దాల్చి శ్రీరఘు,వరుఁ డపరాజితుఁడు ప్రీతి ♦ వనముల కరుగన్.

[1]క. సీతారూపంబున వి,ఖ్యాతమహీరాజ్యలక్ష్మి ♦ యాతనివెంటన్
బ్రీతిగఁ జనియెను వానికి, భూతలమున దుర్లభంబు ♦ పోలంగలదే. ౧౯

చ. ధనువులఁ బట్టు వీరులను ♦ దాను బురోగమునుండు లక్ష్మణుం
డనుచరుఁడై కటారుఁ గొని ♦ యంబకముఖ్యములన్ ధరించి తా
వనమున కన్నతోడ నిజ♦బాహుబలం బడరంగ ముందుగాఁ
జనియెడు నట్టి రామునకు ♦ సాధ్వి! యిఁకెయ్యది దుర్లభంబిలన్. ౨౦ 1715

క. వనవాసంబు యథాక్రమ,మునఁ దీర్చి యతండు రాఁగ ♦ మోదంబునఁ జూ
డను గలవు దేవి! మోహం,బును శోకము వదలు సత్య♦మును వచియింతున్.

సీ. కళ్యాణి! యపకీర్తిఁ ♦ గానని సాధ్విని వనినుండి రాముఁడు ♦ వచ్చి నీదు
చరణాంబుజములకు ♦ శాస్త్రోక్తవిధి నమస్కారంబు గావించు ♦ కాలమందు
నుదయచంద్రుని పోల్కి♦నున్న రామునిఁ జూడఁగలవు శీఘ్రంబె మ♦రలియతండు
వచ్చి యిప్పురమున ♦ వైభవంబున నభిషిక్తుఁడై మిగులు రు♦చిన్ వెలుంగఁ
తే. గాంచి యానందబాష్పంబు ♦ లంచిత గతి
విడువఁ గలవట్టి రాముని ♦ విషయమందు
నశుభ మింతయు గలిగెడు ♦ నని తలంపఁ
జనదు కనరావు దానిల♦క్షణము లెవ్వి. ౨౩౪ 1717

*క. కానన్ శోకము దుఃఖముఁ, బూనుట సరిగాదు దేవి! ♦ పుత్రుఁ డనుజుతో
జానకితో వేగమ రాఁ,గా నీవే చూడఁగలవు ♦ కడు నెయ్యమునన్. ౨౪

క. అనఘమతి వీవు దేవీ, నిను నీవే కాక పౌర♦నిచయము శోకం
బును బొందకుండఁ జెప్పుట, చను నిక్కాలమున వగవఁ ♦ జనునే నీకున్. ౨౫

క. తనయుని శ్రీరాముని గాఁ, గను భాగ్యము గల్గె నీకుఁ ♦ గావున శోకం
బును బూనఁదగదు సత్పథ,మున వర్తిలువాఁడు లోక♦మున నెవఁడైనన్.

క. రాముని కన్నను గలఁడే, తా మిత్రులఁగూడి సుతుఁడు ♦ తమి వందనముల్
కామిని నీకుం జేయం,గా మనుతం గాంచి శతమ♦ఖప్రతిమానున్. ౨౬

క. ఆనందబాష్పసంతతి, వానతతిన్ మేఘపంక్తి ♦ వారివిడుచు న
ట్లో నారిమణి విడుతువు, సూనుఁడు పాదముల వ్రాలి ♦ శోభిలుచుండన్. ౨౭

క. వరదుఁడు రాముఁ డయోధ్యా,పురి మరలంబొంది మృదుతఁ♦బూనిపృథువులై
పరఁగెడు తనచేతుల నీ, చరణంబులఁ బిసుకఁగలఁడు ♦ స్వాంతమలరఁగన్.

---

1 సీతే వానుగతా లక్ష్మీః-అని మూలము. సీతాత్మనా అని మహేశ్వరతీర్థులభావ మిట వ్యక్తము. * మాశోకో దేవిదుఃఖం వా-అని మూలము.

సీ. శూరుఁడై నఖులతో ♦ శ్రీరాముఁ డరుదెంచి ప్రవరపూర్వకముగఁ ♦ బ్రణతిసేయ
నంబుదావళియెట్టు ♦ లద్రిని దడుపునో యట్లు దడుపుదు; వ ♦ య్యాత్మజన్మ
నానందవారి నం ♦ చయ్యనవద్యాత్మ వాక్యోపచార భ ♦ వ్యప్రవీణు
రాలగు నాసుమి ♦ త్రా లలనామణి పలుభంగులైన వా ♦ క్కులు వచించి

ఆ. యామె నూఱడించి ♦ యంత నూఱకయుండె;
నవ్వచనములఁ దగ ♦ నాలకించు
చున్న రాజపత్ని ♦ కౌగి దేహజనితమై
యధికమైన దుఃఖ ♦ మయ్యెదనున. ౩౦ 1724

ఆ అల్పజలము గలిగి ♦ యలరి శరత్తున
నంబుదంబు వేగ ♦ యంతమొందు
నట్లు లతిజవమున ♦ నంతయు నశియించె
నంత నచట రాముఁ ♦ డరుగుచుండ. ౩౧ 1725

నలువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

రాముఁడు తన వెంటవచ్చు పౌరుల నూఱడించుట.

సీ. సత్యపరాక్రము ♦ సరసచిత్తుని రాము ననురాగమునఁ బౌర ♦ జనపదనరు
లనుసరించిరి వనం ♦ బున కేగుచుండంగ మఱియు రాముని మిత్ర ♦ మండలంబు
నంతఃపురజనంబు ♦ నధిపతియును బలాత్కారంబున మరల్పఁ ♦ గాఁ బడి చని
రంతియకాని య ♦ య్యరదంబు వెంటనె చనుచున్న మానవ ♦ సంఘమతని

ఆ. వదలి మరలరైరి; ♦ వరకీర్తి సద్గుణ,యుతుఁడు రాముఁ డయ్యె ♦ యోధ్యనున్న
జనులకెల్లఁ బూర్ణ ♦ చంద్రుని భంగిని, బ్రియుఁడుగాఁ జెలంగి ♦ వెలయుచుండె.

చ. తన ప్రజలెల్లఁ బోవలదు ♦ దండకకాననసీమ కంచుఁ ద
న్ననుపమయుక్తివాక్యముల ♦ నాదృతి వేఁడినఁ గన్నతండ్రి స
త్యనియతుఁ జేయఁ బూని తన ♦ యంగనయుఁ సహజుండు వెంటరాఁ
జనియెను రాముఁ డవ్వనికె ♦ సత్యధనుండయి యొప్పుచుండుటన్ ౪ 1727

*చ. తనరథయుక్తివచ్చు పుర ♦ తల్లజవాసుల స్నేహయుక్తిమైఁ
గనులభితృప్తినొందఁ దన ♦ కన్న కుమారులభంగిఁ జూచి యి
ట్లని వచియించె స్నేహమున ♦ నాతఁ డయోధ్యయె కాపురంబుగాఁ
దనరెడు వారికెంత ప్రమ ♦ దం బలరారునో నాపయిం దగన్. ౫ 1728

---

* అవేక్ష్యమాణ స్సస్నేహం, ఉవాచ రామ స్స్నేహేన-అని మూలమున రెండుసారులు స్నేహశబ్ద ముపయోగింపఁబడుట యర్థభేదమునకని యెఱుంగునది.

తే. ఎట్టి బహుమానబుద్ధియు ♦ నెసఁగుచుండు
నో యవెల్లను మత్ప్రీతి♦కై యధికము
గాఁగ భరతునియం దుంచఁ♦గాఁ దగు నిఁక
నతఁడు కళ్యాణశీలుఁడై ♦ యలరువాఁడు. ౭ 1729

సీ. జనయిత్రి కానంద♦మును వృద్ధి చేసెడువాఁడు కావున మీకు ♦ వలసినట్లు
ప్రియముల హితముల ♦ వేగ న్యాయమురీతిఁ జేయఁగలండు నేఁ ♦ జెప్పనేల
వయసున బాలుఁడై ♦ వఱలిన భరతుండు జ్ఞానవృద్ధుఁడు మృదు♦మానసుండు
వీర్యగుణాఢ్యుఁడై ♦ వెలయును గావున మీభయంబులఁ బాపి♦మీకుఁ దగిన
ఆ. రాజు కాఁగలండు ♦ రాజులకుం దగు
నఖిల సద్గుణముల ♦ నమరియుండు
రాజుచేతను యువ♦రాజుఁగా నొనరింపఁ
బడినవాఁడు గాఁడె? ♦ భరతుఁ డిపుడు. ౮ 1730

క. నేనును మీరు సుమిత్రా, సూనులు దశరథుని యాజ్ఞ♦చొప్పున నడవం
గా నగుఁ గాదే? యిప్పుడు, భూనేతగ భరతు నొప్పఁ♦బోలును సుండీ. ౯

క. వనవాసము చేయఁగ నేఁ, జనినపిదప మీరలద్ద♦శరథక్షోణీ
పుని దాప మొందకుండం,గను వర్తింపంగ వలయుఁ♦గా నాకొఱకై. ౧౦

క. నామేలు చేయఁ గోరిన, నీమాడ్కి నొనర్పఁ డనియె; ♦ నిటు ధర్మరతిన్
రాముం డొందినకోలఁ దిని, భూమీశుఁడు నిన్నె మొదటఁ♦బూన్కి దలిర్పన్.

తే. మాకు యువరాజుగాఁ జేసె ♦ నీకు మాకుఁ
బ్రభువు నానతిఁ జేయుట ♦ పాడియె యని
రాముఁడే తమకున్ యువ♦రాజుగాఁగ
వలయునని యెంతయేఁ గోరి ♦ రెలమి మిగుల. ౧౧ 1734

చ. కనుల జలమ్ము గ్రమ్మ ముఖ♦కాంతు లడంగఁగ దీనులౌచు న
జ్జను లల రామలక్ష్మణులు ♦ చాల వచించిన నాదరింపకే
వినకయె వెంటఁ బోవుటది ♦ వింతగ వారి గుణాళిపాశముల్
తనువులఁ బట్టి యీడ్చిన వి♦ధంబునఁ జూడఁగ నయ్యె నయ్యెడన్. ౧౨ 1735

తే. జ్ఞానవయసుల బ్రహ్మవ♦ర్చస్సునను ద్రి
విధములను వృద్ధులైన యా♦విప్రవరులు
వార్ధకంబున శిరసులు ♦ వడఁక దూర
మునవె నిలుచుండి పల్కిరి ♦ వనటఁ గుంది. ౧౩ 1736

సీ. సత్కులంబునఁ బుట్టి♦జవమునఁ బేరొంది యరదంబునన్ రాముఁ♦డధివసింపఁ
గొనిపోవుచున్న యో♦ఘోటకరత్నంబులార! మరలుఁడింక ♦ దూరమేగ
వలదు వినుండు మీ ♦ ప్రభువునకెంతయు హితులు కండు! ధరిత్రి♦నెన్న జంతు

వులనెల్ల ఘోటక♦ములకుఁ గర్ణంబులు మిగులఁ గలవు గాన ♦ మేము చేయు
తే. యాచనలు వినవచ్చుఁ గ♦ర్ణాంతరముల
కట్లు గావున మరలుఁ డ♦త్యంతధర్మ
విదుఁడు శుద్ధాంతరంగుఁడు ♦ వీరుఁడు శుభ
తమదృఢవ్రతుఁ డగును మీ♦ధరణివిభుఁడు. ౧౪ 1737

క. కనుకన్ రాముండు పురం,బునకుం గొనిపోవఁ దగును ♦ బురినుండి వనం
బునకుఁ గొనిపోవఁ దగఁడని, వనటం బలవించి పల్కు ♦ బ్రాహ్మణవరులన్.

క. కనుఁగొని యావృద్ధుల స్యం,దనమ్ము నుండియె జవంబు♦నం దిగియె మహీ
తనయాపతి తద్వచనము, విని రథమున నేగఁ గల్గు ♦ వితతాఘంబుల్. ౧౬

క. అని తలఁచి విప్రవర్యుల, మనముల నూఱడిలఁ బలుక ♦ మరలినచో నాఁ
దన వ్రతభంగ మటం చతఁ, డనుజునితో సీతతోడ ♦ నంప్రీగతులచేన్. ౧౭

క. వారలు తనదు సమీపము, చేరెడు గతి మెల్లమెల్ల ♦ క్షితి నడుగుల గం
భీరమతిఁ బెట్టుచుండెను, జారిత్రప్రియుఁడు రామ♦చంద్రుం డంతన్. ౧౮

క. కరుణాదృష్టి యగుటచే, నరదంబుననుండి తాను ♦ వ్యథచే నడుగుల్
ధరణిం బెట్టుచు వచ్చెడు, ధరణీసురపుంగవులను ♦ దగు వాక్యములన్. ౧౯

ఆ. ఊఱడింపఁ జాల ♦ కొగిఁ గాలినడకలఁ
దానుఁ బోవుచుండె; ♦ ధరణిసురులు
రాముఁ డేగుచుండ ♦ భ్రాంతచిత్తంబులఁ
గాంచి మిగులఁ బొక్కి ♦ కలఁగి యనిరి. ౨౦ 1743

సీ. శ్రీరామ! బ్రాహ్మణ♦సేవ చక్కఁగఁ జేయువాఁడవు కాన వి♦ప్రవరులెల్ల
నిను వెంబడించిరి ♦ విను మరణులయందు నారోపితములగు ♦ నగ్నులెల్ల
నివ్వారి మూఁపుల ♦ నెక్కి నీవెంటనె వచ్చుచున్నవి శర♦ద్వారిదముల
మాడ్కిఁ దెల్లగనుండు♦మాఛత్రములువాజపేయమునందుఁ బ్రా♦ప్తించినవియె
తే. యగు నివియుఁ గూడ నీవెంట ♦ నరుగుదెంచు
చున్న విటు చూడు ఛత్రసం♦పన్నుఁడవయి
యరుగ కీవెండబాధల ♦ నందు నపుడు
కాంచి యోర్వఁగఁ జాలము ♦ కాన మేము. ౨౨ 1744

క. విను వాజపేయసత్క్రతు,వున లబ్ధము లైన యిట్టి ♦ భూరిసితచ్ఛ
త్రనికరముల వలనన్ నీ,కును ఛాయను గల్గఁ జేయఁ♦గోరితిమి సుమీ!. ౨౩

తే. ఇంతదాఁక నేచింతయు ♦ నెఱుఁగకుండ
శ్రుతుల వర్తించుచుండు మా♦మతి యిపుడొగి
నిన్నుఁ బట్టియె వనినుండ ♦ నెన్నికొన్న
దయి చలించెను భూపవ♦రాత్మజన్మ!. ౨౪ 1746

చ. ధనముగు మీకు వేదతతి ♦ దానిని దారలనం త్యజించి సౌ
వెనుకొని వచ్చు టొప్పునొకొ? ♦ విప్రశిఖామణులార! యంచు నీ
వనుదువయేమొ! శ్రేష్ఠధన♦మా శ్రుతిబృందము మామనంబులం
దునె యలరారుఁ గాచెడిని ♦ దొయ్యలులం దదుదారశీలమే. ౨౪ 1747

క. కనుకన్ దారలు గృహముల,నె నివాసముచేయుచుండు ♦ రింకను మత్ప్రా
ర్థన ననుసరించి మరలుం, డనుదువయేమో! మహాత్మ! ♦ యదిపొసఁగదిఁకన్.

చ నిను మరలించి తోడుకొని ♦ నెమ్మి గృహంబుల కేగ మేము మా
మనసుల నిశ్చయించితిమి ♦ మానితచిత్త! వనిం జొరంగ నిం
కను దలపోయఁగాఁ జనదు ♦ కానకు నేగుట తండ్రియాజ్ఞయన్
ఘనతరధర్మరక్షణము ♦ గావున మాన నటంచుఁ బోయినన్. ౨౬ 1749

సీ. మాకిందు నింక ధ♦ర్మమును బాలింపంగఁ దగు నిమిత్తంబుండెఁ♦దగునె కాన
ధర్మంబు విడువఁగఁ♦దగియుండఁగద! విప్రసంప్రార్థనముచేయఁ♦జనునది యగు
ధర్మంబు దానిని ♦ ధర్మపరుఁడవగు నీవె తలంపవే♦ని యిఁకఁ గోర
నింతకంటెను ధర్మ♦మే మధికంబుండు నియతధర్మంబునె ♦ నీవుచేయు
తే. చుండువాఁడవు; హంసల ♦ పిండుగతిని
శ్వేతములగు శిరోజముల్ ♦ వెలయనున్న
†మాశిరస్సులు క్షితిసోఁక ♦ మన్నుగప్పు
నట్లు మ్రొక్కి ప్రార్థించెద ♦ మనఘ! నిన్ను. ౨౭ 1750

క. మరలుము యిఁకనైనను భూ,సురు లిదె నీవెంట వచ్చు♦చున్ ఘనశోకా
తురులైన వారనేకులు, గురుతరయజ్ఞములఁ జేయఁ ♦ గోరికమీఱన్. ౨౮

క. పరికరములఁ గూర్చిరి య,ధ్వరములు వని కరుగకున్నఁ ♦ దప్పక సాగున్
గరుణింపక నీవరిగిన, జరగవు కావునఁ బురంబుఁ ♦ జనుఁ జేరంగన్. ౨౯

సీ. మావలెనే జంగ♦మములైన యట్టి తిర్యగ్జంతువులు స్థావ♦రంబులైన
భూరుహాదులుఁ భక్తిఁ ♦ బూని యున్నవిగాన నీరాకఁ గోరెడు♦నిశ్చయముగఁ
గానఁ బ్రార్థించు భ♦క్తవ్రాతమునస్నేహమునుజూపినఫలంబు♦గ నొనరుపుము
వృక్షంబులును నీదు ♦ వెంబడి రాఁ బూనెఁ గాని తదంఘ్రులై♦క్రాలు మూల
తే. ములు చలింపని కారణ♦మున హతజవ
ములయి పవనజవంబునఁ ♦ జెలఁగి లేచి
నట్టి కొమ్మలతో మ్రోయు♦టరయఁ గరము
లెత్తి మొఱపెట్టుకొను చంద ♦ మిపుడు తోఁచె. ౩౦ 1753

† బ్రాహ్మణోత్తములు క్షత్రియకుమారునకు నమస్కరించుట పరత్వబుద్ధిచే నని గోవిందరాజులు.

చ. పతగములున్ స్వచేష్టలను ♦ బాసి చరించుట మాని భుక్తికై
జతనము చేయుటే విడిచి ♦ క్ష్మారుహశాఖల నెందొయుండి జీ
వతతిపయిన్ దయాపరత ♦ భాసిలు నిన్నదె వేఁడుచున్న వీ
గతి వనికేగరాదనుచుఁ ♦ గ్రమ్మఱుమా యని పెక్కురీతులన్. 1754

క. అని రాముని మరలింపం, గను మొఱలిడు నాద్విజన్మ♦గణముంగని *తా
నును రాము నాపునట్లుగఁ, గనఁబడెఁ దమసాఖ్య నిమ్న♦గామణి యచటన్.

తే. అంత సారథి బడలిన ♦ యశ్వవితతి
నరదమున నుండి విప్పి య♦య్యలపుదీఱ
నిలను వే పొరలించి స♦లిలముఁ ద్రాగ
వానిఁ గడిగి మేయఁగఁ ద్రిప్పె ♦ దానిచెంత. 1756

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౪౬ - వ సర్గము.

రాముఁడు తమసానదియొద్దున విశ్రమించుట.

క. తరువాత రమ్యతమసా, తరంగిణీతీర్థమొంది ♦ ధాత్రీతనయం
బరికించుచు ననుజునితోఁ, దరణికులోద్దీపకుండు ♦ తా నిట్లనియెన్. ౧ 1757

క. వనినుండఁ దగినకాలం,బునఁ దొలిరాత్రి యిదె! విపిన♦మునఁ దోఁచెడినో
యనుజా! నీవు గృహాదుల, మనమున స్మరియించికొని, ♦ మగువన్ దీనిన్. ౧

క. వనవాసమ్మునఁ గుందెడు, ననికాని తలంచి ఖేద♦ముందకు మిదిగో
కనుమా యడవుల; రాతిరి, చనుదెంచుట మృగపతత్రి♦సంఘము లెల్లన్. ౨

తే. ఎల్ల దిక్కులనుండి తా ♦ మేగుదెంచి
స్వస్వనిలయంబులం జొచ్చె ♦ వరుసఁ గాన
నీవనులు శూన్యములయి యా♦మృగపతత్రి
శబ్దముల రోదనముచేయు♦సరణిఁ దోఁచు. ౩ 1760

చ. అని మఱియున్ వచించెఁ బుర ♦ మప్పుడు జ్ఞప్తికి రాఁగ నిప్డు నా
జనకుని రాజధాని యను♦జన్మ! వనంబున నుండఁ గోర్కిచే
మనమిటు రాఁగ స్త్రీపురుష♦మండలి చెన్నుతొఱంగి యేడ్వఁ దా
నును వెత నొందుచుండును గ♦నుంగొనరాని తెఱంగు తోఁచఁగన్. ౪ 1761

మ. అనుమానం బొకయింతలేదు పురుష♦వ్యాఘ్రా! తలంపంగ నా
జనముల్ పెక్కుగుణంబులన్ భరతునిన్ ♦ శత్రుఘ్ను నిన్నున్ ననున్
జననాథున్ గనుచుందు రెంతయుఁ జుమీ ♦ సాంద్రానురాగంబునన్
జననిం దండ్రినిఁ గీర్తిరాజితుల నా♦స్వాంతంబునం దిత్తఱిన్. ౫ 1762

తే. తలఁచు చున్నాఁడఁ గాన నెం♦తయును దుఃఖ
మావరించె మనంబున ♦ నచట వార
లధికముగ నేడ్చి గుఱ్ఱివా ♦ రగుదురేమొ?
యైన నూఱట తోఁచె నా♦యాత్మ నిపుడు. ౬ 1763

క. భరతుఁడు ధర్మాత్ముఁడు గద, పరికింప నతండు ధర్మ♦భంగిని గామా
ర్థరతింగను వాక్యములఁ బి,తరులం దమి నూఱడించుఁ♦దగు సమయములన్.

క. అనుజా! భరతుఁడు క్రూరతఁ, గొనఁడని పలుమాఱుఁ దలఁచు♦కొనఁగా నాకున్
జననీజనకుల విషయం,బున దుఃఖము కలుగ దిపుడుఁ ♦ బురుషవరేణ్యా!. ౮

క. నను ననుసరించి వచ్చుట, ఘనకార్యము చేసితీవు ♦ కానకు నీవే
చను దేరవే సహాయం,బును వెదుకవలసియె యుండు ♦ భూసుతఁ గావన్. ౯

సీ. వనవాసమునకు ను♦పక్రమించిన దినమిది తమసాతీర ♦ మిద్ది యాటఁ
బావనక్షేత్రంబు ♦ కావున నుపవాస మొనరింపఁగాఁ దగి♦యుండు నట్టు
లాట నీరాత్రియం ♦ దంభస్సులం ద్రాగియుండెద నీవని ♦ నొగి సమస్త
వన్యఫలంబులు ♦ పరిఢవిల్లును గాని జలమె రుచించె నీ♦సమయమునకు
తే. ననుచుఁ దమ్మునకుం జెప్పి ♦ యల సుమంత్రుఁ
గాంచి సౌమ్యా! పతాకులే♦కయె మెలంగు
మశ్వముల విషయంబున ♦ ననియె; సూర్యుఁ
డస్తమింప సుమంత్రుఁ డ♦శ్వాళిఁ గట్టి. ౧౦ 1767

క. సురుచిర తృణాళి వేయుచుఁ, దనువాతం జేయఁదగిన♦దానిఁ దెలిసి భూ
వరపుత్త్రుచెంత నుండెను, హరిదశ్వుండరుగ రాత్రి ♦ యరుదేరంగన్. ౧౧

సీ. సతతమంగళదయా ♦ సంధ్య నుపాసించి సౌమిత్రినిం గూడి ♦ రామచంద్రు
నకు రాత్రికై శయ♦నంబును నిర్మించెఁ దమసాతరంగిణీ ♦ తటమునందుఁ;
బాదపపత్రని♦వహముల నిర్మింపఁబడిన యాశయ్య రా♦ముఁడు కనుఁగొని
భ్రాతతోడను దన♦భార్యతోడను దానియందుఁ బరుండె; న♦ట్లున్న యతని
తే. యనుఁగుఁ బత్నియు నిదురింప ♦ నపుడు గాంచి
రామునకుఁ గల సద్గుణ♦రాజినెన్ని
తగ సుమంత్రునితో సుమి♦త్రాతనూజుఁ
డమలరీతి వర్ణించె స♦త్యము హితముగ. ౧౨ 1769

క. ఆనదిగట్టున సారథి, కానరవరు సద్గుణాళి ♦ నటు చెప్పుచుఁ దా
నానిశి మేల్కొనియె సుమి,త్రానందనుఁ డుండఁదోఁచె ♦ రవి తూరుపునన్.

క. తనవెంటం జనుదెంచిన, జనములతోఁ గూడ రామ♦చంద్రుఁడు గోవ్యా
హానిబిడమా [1]తమసా ప్రాం,దిని చెంత వసించె రాత్రి ♦ తృప్తిగ నంతన్. ౧౪

---

1 తమసా ప్రాందిని=తమసానది.

సీ. అమ్మహా తేజుఁ డో♦య్యనఁ బాన్పు విడనాడి లేచి యా జనులను♦జూచియనుజుఁ
బుణ్యలక్ష్మణుఁడయి♦పొలుచు లక్ష్మణుఁగాంచి పలికెను దమ్ముఁడా!♦ప్రజలుస్వీయ
సదనంబులందు నా♦శనుమానిమనయందుఁగలయ పేక్షనువృత్తు♦ములకుఁ గ్రింద
నిప్పుడు నిద్రపో♦యెడు వారు చూడుమా! మనల మరల్ప నీ♦జనులు పూని
తే. యున్న నియమంబుఁ బరికింపఁ ♦ గ్రన్ననఁ దమ
యసువులనునైన వదలుదు ♦ రంతెకాని
వదల రేమాత్రమైనను ♦ బట్టుదలను
గాన వీరలు నిద్రను ♦ బూనియుండ. ౨౦ 1772
చ. అరదము నెక్కి చుల్కఁగ భ♦యంబను మాటయె లేని దారినిం
దరుగుట లెస్స, యట్లయిన ♦ నందఱు వీరలు నన్నుఁగూర్చి భూ
మిరుహాకఠోరమూలముల ♦ మించిన యార్తిఁ బరుండకుందు రీ
తరుణమునందుఁ బోలెను, ని♦తాంతము నాపయిఁ గల్గు ప్రీతిచేన్. ౨౨ 1773
క. తమవలనన్ జనులకు దుఃఖము కల్గునయేనిఁ బాపఁ♦గాఁ దగుఁగా రా
కొమరులకున్, బౌరులకుం, దమదుఃఖము గల్గఁజేయఁ ♦ దగదెప్పటికిన్. ౨౩
క. అన సాక్షాద్ధర్మాకృతి, యనఁదగు నా రాముఁ గాంచి ♦ యనుజుఁడు నీచె
ప్పినదెల్ల నాకు నిష్టమె, యనుమానంబేల? యెక్కు ♦ మరదము ప్రాజ్ఞా!.
తే. అనియె నంత శ్రీమంతుఁడా ♦ యర్కకులుఁడు
పలికె సారథితో నీవు ♦ బలుసమర్థుఁ
డవు గదా తేరు వే సిద్ధ♦మవుగతిఁ దగ
నొనపుము యెక్కిపోయెద ♦ వనములకును. ౨౫ 1776
చ. చనఁదగు నిందునుండి యిఁక ♦ సత్వరమే యని చెప్ప స్యందనం
బునకు హయోత్తమంబులను ♦ బూన్చి జవంబున నాయితంబుగా
నొనరిచి దోసిలొగ్గి రథి♦కోత్తమ! దీర్ఘభుజా! మహాత్మ! స్యం
దన మిదె సిద్ధమయ్యె నిఁకఁ ♦ దమ్ముని సీతను గూడి యెక్కుమా!. ౨౬
క. తనరుంగాక శుభోత్కర, మనియె; సుమంత్రుండు పరిక♦రావళితో స్యం
దన మెక్కి రాముఁ డతిజవ,మునుసుడులును వెలయమిగులఁ♦బొల్చెడుతమసన్.
ఆ. దాఁటె నంత సిరిని ♦ దనరారు నమ్మహా,భుజుఁడు రథమునుండి ♦ పూజ్యతటిని
దాఁటి యవలఁ జేరి ♦ తగ శుభస్కరమయి, కంటకములు లేని♦క్రమపథము.
సీ. కనుఁగొని పోవుచుఁ ♦ దనవెంట వచ్చిన జనముల కెల్లను ♦ దనదు సంగ
తిని గల్గు నానంద♦మును గాంచి యద్దియున్నస్తకమైనచో ♦ మరల వారి
కునికియే లేకుండు♦నొగి సుసాక్ష్యానుభవముఁ గూర్పఁగాఁదగు♦వరుస ననుచు
వనవాసమును వ్యాజ♦మునను విశ్లేషంబుఁ గలిగింప నెంచుచుఁ ♦ బలికె నపుడు
తే. సూత! నీవొక్కఁడవె యెక్కి ♦ శుభరథంబు
నుత్తరంబునకుం బొమ్మ♦యోధ్యకేను

బోయితినటంచు నెంతురు ♦ పురజనులటు
గడియమాత్రమె పోయి, వే♦గముగ నీవు. ౩౦౪ 1789

క. అరదము మరల్చుకొని యె,న్వరు నెఱుఁగని వేఱుత్రోవ ♦ వచ్చి సుమున్ స
త్వరముగఁ గలిసికొనుమ నే, నరుగుట జనులెఱుఁగకుండు♦నట్టులు గాఁగన్.

క. పని దీని సమాహితమన,సునఁ జేయుమటన్న రాము ♦ శుభవచనములన్
విని యట్లె యాసుమంత్రుం, డొనరిచి యరదంబుఁదెచ్చి♦యునుగతిమీఱన్.

ఆ. అప్పనంబు చేసె ♦ నంతట రఘుకుల, వర్ధనులును జనక♦వంశమౌక్తి
కంబనంగ నొప్పు♦ క్ష్మాపుత్రికయు నెక్కి; రంతటన్ సుమంత్రుఁ♦డా రథమును.

క. మునులు తపం బొనరించెడు, వనమునకుం బోవు దారిఁ♦బట్టి హయములన్
జనునటు తోలెఁ బ్రయాణం,బునశుభశకునములఁగాంచు♦పొంటెన్ద్వరగన్.

తే. ఉత్తరమునకుఁ బోనిచ్చి ♦ నొక్కకొంత
దవ్వు నంతమహారథుఁ ♦ డవ్విభుండు
రథము నద్దాని నెక్కి సా♦రథిని గూడి
చనియెను దపోవనంబున♦కును ముదమున. ౩౪ 1785

నలువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౪౭ - వ సర్గము.

—పౌరులు రామునిం గానక యయోధ్యకు మరలి పోవుట.—

చ. పురజనులంత రాఘవుని ♦ పోకడఁ గానక తెల్లవాఱ ని
ర్భరమగు శోకవహ్నిహతి ♦ [1]స్వాంతకుజంబులు స్రుక్క స్రుగ్గి యే
వరుసను రాముజాడఁగను ♦ భంగి మనంబులఁ దోఁపకుంట నం
దరయుచు మూఢచిత్తముల ♦ నార్తిఁ జరించుచు నుండి యవ్వలన్. ౧ 1786

క. ఘనశోకంబునఁ గన్నీ,టను దోఁగుచు నంత నలుఁగ♦డలఁ గాంచుచు రా
ముని గుర్తుఁ దెలుపురథరజ,మునైనఁ గనకెంతొ దుఃఖ♦మును గని పిదపన్.

సీ. ధీశాలి రాముండు ♦ దిగనాడి పోవుటవలన వారాతని♦పయి మనంబు
గలవారు గాన దుఃఖమున మోములువాడి కాంతిదప్పఁగ నెంతొ ♦ కరుణగల్గఁ
గాఁ జేయు పలుకులఁ♦గడఁగి యొండొరులతోఁబలుకఁగాజొచ్చి; రి♦ప్పాడునిద్ర
యక్కటా! మనసుల♦హరియించె నిస్సిరో! నిద్రాపహృతమతి♦నిపుణులమయి

ఆ. యవ్విశాలవక్షు ♦ నామహాబాహుని
గనఁగఁ జాలమైతి ♦ మనఘుఁ డతఁడు
సార్థకక్రియుండు ♦ నయ్యు భక్తులమగు
మనల విడిచి యెట్లు ♦ వనికి నరిగె. ౫ 1788

---

1 స్వాంతకుజంబులు=మనస్సులను వృక్షములు.

క. జనకుం డౌరసపుత్త్రునిఁ, గనికరమునఁ గాచురీతిఁ ♦ గా మమ్మును గా
చునతం డా రఘువర్యుఁడు, వనికరిగెనొ యెట్లు మమ్ముఁ ♦ బాసి కటకటా. ౬

క. ప్రాయోపవేశ మొనరిచి, యీయెడఁ బ్రాణముల విడువ♦మే కాకున్నన్
న్యాయముగ మరణ దీక్షం, జేయుచు నుత్తరముఁ బట్టి ♦ స్థిరబుద్ధులమై. ౭

క. అరుగుదమే; కాకున్నన్, వరగుణ రత్నమగు రాముఁ ♦ బాసి యిఁక నిలన్
మరణింపక మననేలొకొ, వరుసఁగ శుష్కేంధనములు ♦ వని నిటఁ గననొ. ౮

ఆ. వలసినన్ని తెచ్చి ♦ వానితోఁ జితిఁ బేర్చి
యగ్ని రగులఁ జేసి ♦ యందు మనము
ప్రజ్వలించి వేగ ♦ ప్రాణాళి విడుతమా;
మనము పురికిఁ బోవ ♦ జనులు మనల. ౯ 1792

క. రాముని వార్తల నడిగిన, నామహితభుజాఢ్యు సుప్రి♦యంవదు ననఘా
యామాన్యు విడిచి వచ్చితి, మేమందఱ మవ్వని నని ♦ యెటు చెప్పనగున్.

క. మనమా రాముఁడు లేకయె, చన స్త్రీ శిశు వృద్ధ ముఖ్య♦జను లార్తిమెయిన్
వనటం గుందుట నిజమగు;, ననయము విజితేంద్రియుఁడగు♦ నా రాఘవునిన్.

సీ. కలిసియే పురము వె♦డలితి మిప్పుడు రాము విడనాడి నగర మె♦వ్విధిని జొత్తు
మెభ్భంగిఁ జూతుమం ♦ చివ్విధిఁ బలుకుచు వత్సలఁ బాసిన ♦ భవ్యధేను
వుల చందమునఁ గరం♦బులను బైకెత్తి దుఃఖార్తులై పలవించి! ♦ రంత వార
లరద మేగిన జాడ ♦ నరయుచు నొకకొంతకాలంబు పోయి మా♦ర్గంబు గానఁ
తే. బడమి కెంతయుఁ జింతిల్లి ♦ పౌరులెల్ల
దారి యెటు పోయె నిఁకఁ జేయు♦వార మేమి
మనము దైవోపహతులమే ♦ యనుచు నేడ్చు
చును మరలి రాత్మలెల్లఁ గుం♦దినకతమున. ౧౨ 1795

క. అరుదెంచిన త్రోవలనే, మరలి యయోధ్యాపురో♦త్త♦మముఁ జేరిరి స
త్పురుషులు దుఃఖింపఁగ నప్పురమల తారకయె యుండెఁ♦బొంకము చెడుటన్.

సీ. సమ్మార్జనాది సం♦స్కారవిహీనమా పురమును గని గత♦బుద్ధులగుచు
హ్రదమున నున్న స♦ర్పమును గరుత్మంతుఁ డపహరింపఁగ లఘు♦వైనయట్లు
రాముండు లేమిఁ బు♦రంబిద్ది శోభావిహీనమైన దటంచు ♦ నెంచి వగలఁ
బొగిలి కన్నీటను ♦ భూమిని దడిపిరి; యానందరహితమై ♦ యప్పురంబు
తే. శోకహతచిత్తమా పౌర♦లోకమునకుఁ
జంద్రపరిహీనమా నాక♦సంబు పోల్కి
జలవిహీనసముద్రంబు ♦ సరణిఁ గాన
నయ్యె వారలు దుఃఖ ను♦త్యధికమగుట. ౧౪ 1797

చ. మనమునఁ గల్గు సంతసము ♦ మాయుపిధంబునఁ బోవ నంతటన్
ధనపరిజుష్టమౌ గృహవి♦తానము నెట్టులొ చొచ్చుచున్ మహా
ర్తిని గనుచుంటచే నెదుట ♦ దీనత నిల్పినవారు స్వీయులౌ
జనులొ మఱెవ్వరో యెఱుఁగఁ ♦ జాలక పోయిరి చూచుచుండియున్. ౧౭

నలువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౪౮ - వ సర్గము.

—రాముని గూర్చి పౌరులు దుఃఖించుట.—

చ. పురజను లివ్విధిన్ మరలి ♦ భూపతి పుత్త్రుని గానమిన్ నిరం
తరగురుదుఃఖపీడల ని♦తాంతము నొందుచు బాష్పవారియున్
దొరుఁగఁగ నేడ్చుచున్ మృతిని ♦ దొందరఁగాఁ గనఁగోరుచున్ మతి
స్థిరత దొలంగఁ బ్రాణవిత♦తిన్ విడినట్లుగఁ ద్రెళ్లి రుర్విపై. ౨ 1799

సీ. ఆమీఁద వారు గృ♦హంబులకుం బోయి కొడుకుల భార్యలఁ ♦ గూడి బాష్ప
పిహితాస్యులై చాల♦విధముల నేడ్చిరి స్నిగ్ధు లట్లరుగు డెం♦చినను వారిఁ
గని ప్రమోదంబును ♦ గాంచక, యపుడూప వస్తుసంతతి లభిం♦పఁగ నలరక
యుండిరి; వణిజులు ♦ నుపయుక్తనస్తువుల్ పఱచి యంగళ్లను ♦ బయలుపఱుప
తే. రైరి, పుణ్యవ్రతంబుల ♦ నాచరింప
రైరి, గృహమేధులున్ బచ♦నాదికములఁ
జేయమానిరి మణిసము♦దాయ మెంతొ
కాలమున నుండి ♦ దొరకక కానఁబడిన. ౪ 1800

క. పరిహృష్టమనస్కులు గా, కురునిధిలాభంబు గలుగ ♦ నుండిన మోద
స్ఫురణను బొందక యుండిరి,తరుణులు తొలికొడుకురా ము♦దంబూనరునూ!.

సీ. ప్రతిగేహమున స్త్రీలు ♦ వితతదుఃఖము నొంది భర్తలింటికి రాఁగ♦వారణముల
నంకుశమ్ములఁ గ్రుచ్చు♦నట్లు యూక్తో క్తులఁ బల్కి నిందించి; రా♦ప్రమద లెల్ల
భర్తలఁ గని రఘు♦వర్యుఁ జూడఁగ లేనివారల కిండ్లేల ♦ భార్య లేల
ద్రవ్య ముండిన నేల ♦ తనయు లుండిన నేమి శర్మ మేటికి? వన♦స్థలమునందు
తే. జనకజాయుక్తుఁడౌ రామ♦చంద్రునకును
భక్తిఁ బరిచర్య చేయ వెం♦బడిని జనిన
యల్ల లక్ష్మణుఁ డొక్కఁడే ♦ యగును లోక
మందు సత్పురుషుండు, ధ♦న్యమతి యతఁడె. ౮ 1802

క. వని రాముం డేయే నదు,లను [1]దామరకొలఁకులం గొ♦లంకులఁ దిగి యం

---

1 పద్మిన్యశ్చ సరాంసిచ-అనిమూలము. పద్మిన్యః=తామరపూవులుగల కొలఁకులు. సరాంసిచ =సా మాన్యసరస్సులు అర్థమని గ్రహింపునది.

దనుపమశుచి వారి మునుం,గనొ యవికృతపుణ్యములెయ♦గున్ సత్యముగన్.

చ. ఘనమున కింపుఁ బెంచెడు ద్రు♦మంబులు గల్గు నరణ్యసీమలున్
ఘనజలధారలన్ శుచితఁ ♦ గ్రాలు నదుల్ వరసానుసంతతుల్
దనరఁగ నొప్పు పర్వతవి♦తానము రాముని సంతసంబునున్
గనునటుచేయఁగాఁ గలవు♦గా, యతఁడాదృతి మీఱునట్లుగన్. ౧౦ 1804

క. వనికేనియు భూమిధరం,బునకేనియుఁ బోవ నవియుఁ ♦ బొంగెడు కాంక్షన్
జనుదెంచు ప్రియాతిథివలెఁ, గని యర్చనచేయకుండఁ♦గలవే తమితోన్. ౧౧

*చ. సురుచిరచిత్రపుష్పపరి♦శోభితశీర్షములౌచుఁ గొమ్మలం
దరుదుగఁ బుష్పమంజరుల ♦ నందముగా ధరియించి షట్పదో
త్కరము ధ్వనించుచుండ గుణ♦ధామునకుం గనుపట్టి యాతనిం
బరునిగ నెంచి యర్చనల ♦ బాగుగఁ జేయు మహీజముల్ వనిన్. ౧౨ 1806

సీ. రామునందలి యాద♦రమున నకాలంబునను బుష్పలన్ ఫలా♦ళిని మహీధ
రము లాతనికిఁ జూపి♦రమణఁ బుట్టఁగఁ జేయు; మఱియుఁ గోరినతఱి♦ మమతఁ బుట్టఁ
గాఁ జేయు సెలయేళ్లఁ♦గడువిచిత్రమ్ముగఁ గనఁబఱచుచుఁ దీయఁ♦దనమునిర్మ
లతయుఁ గల్గిన సలి♦లంబు నీయంగల వాభూధ్రశిఖరాళి♦యందుఁ జెలఁగు.

ఆ. పాదపములు రామ♦భద్రునకుం బ్రీతి,వఱలఁ జేయఁ గలవు ♦ భయముగలుగ
దాతఁడుండుచోట ♦ నవమానముండదు, రాముఁ డెచటనుండు ♦ రాజమాళి.

క. శూరుండు మహాబాహువు, శ్రీరాముఁడు సుమ్మతండు ♦ చెచ్చెఱఁ బోవున్
దూరముగఁ గానఁ బోవుద, మా రామునిచెంత కిపుడె ♦ యతిజవమొప్పన్.

తే. ఆమహాత్ముఁడు ప్రభువగు ♦ నతనిపాద
సేవ శర్మప్రదమ్మని ♦ చెప్పనేల ?
యతఁడె నాథుఁడాధారంబు ♦ గతియు, మేము
జనకజంగొల్వ మీరు రా♦మునిఁ గొలువుఁడు. ౧౫ 1809

సీ. అనుచుఁ బౌరాంగన ♦ లధికదుఃఖార్తలై పతులతో నివ్విధిఁ♦బల్కి మఱియుఁ
గాన రాముండు యో♦గక్షేమముల మీకు జనకజ మాకును♦నొనరఁ గూర్చు
జానకీపతి లేమి♦చే నివాసార్హముగాక శోకంబునఁ ♦ గ్రందుచున్న
జనుల సంగతిఁ గాంచి♦యనురాగ మొదవింప కాత్మదూలించెడు♦నట్టియాయ

తే. యోధ్యయందు వసింపఁగ ♦ నొప్పుఁ బ్రీతి
యెవనికిందున ధర్మంబు ♦ నెసఁగుచుంట

* విచిత్రకుసుమాపీడా బహుమంజరిధారిణః, రాఘవం దర్శయిష్యంతి నగాభ్రమరశాలినః- అనిమూలము. అయంభావః నగాః రామం పరమాత్మానం మత్వా స్వనిష్ఠభ్రమరఝంకారరూపమంత్రోచ్చారణపూర్వకం స్వశాఖాకరోద్ధృత మంజరీరూపపుష్పాంజలిభిః రాఘవమర్చయిష్యంతీతి- అని మహేశ్వరతీర్థులు. దీనిభావమే యిట సూచితమని తెలియందగు.

నిది యనాథయువలెఁ గైక♦యదియె యయ్యె
నేని మాకేల ప్రాణమ్ము ♦ లేల సుతులు. ౨౧ 1810

క. ధనమేటికిఁ దనకొడుకును, ధనకారణముననె భర్తఁ ♦ దగ విడిచినయా
వనితయు దుర్మతి కులపాం,సని కైక త్యజింపకుండు ♦ క్షమ మఱియెవరిన్. ౨౨

ఆ. కైక రాజ్యమందుఁ ♦ గైకేయి జీవించి, యుండ మేన నసువు ♦ లుండువఱకు
మేము భృత్యులవలె ♦ మెలఁగ మొకప్పుడు, నేవసించియుండ ♦ మిద్ది నిజము.

క. తనయులపై శపథంబును, నొనరిచి వచియింతు మిట్టు ♦ లుండ మనుచు, జ్యే
ష్ఠుని రాముఁ గరుణ లేకయె, వనికంపుచునున్న దేమి ♦ వచియింప నగున్.

సీ. దుష్టచారిణియు వి♦శిష్టధర్మత్యాగచిత్తయు నగు కైక ♦ చెంతఁ జేరి
బ్రతుకఁగాఁ గలరొ యె♦వ్వరుసుఖంబుగ;నింకనీరాజ్యమాధార♦హీనమగుచుఁ
బతిలేని దగుచు ను♦పద్రవముల నొందియున్న దీకైకయే ♦ యొక్క హేతు
వగుట వినాశంబు♦నంద సిద్ధంబయియున్నదీక్షితి యెల్ల ♦ నురుగుణాఢ్యుఁ
తే. డైన రాముఁడు వనికేగ ♦ నవని బ్రతుకఁ
జాలఁడు గదా తలంప ద♦శరథుఁ డతఁడు
చనిన సంతయు నశియించు ♦ ననుట స్పష్ట
మేగదా సుకృతమెల్ల క్షయించె మాకు. ౨౬ 1814

సీ. మీరు తలంపఁగా ♦ మిగుల దరిద్రులు గాన సీవిషయంబుఁ ♦ గడఁగి యెంచి
విషమైనఁ ద్రావుఁడు ♦ వెస రామునైనను జేరఁబోం డివ్విధిఁ ♦ జేయఁ జేతఁ
గాదేని మీపేరు ♦ గాని వినంబడనట్టి దేశంబున ♦ కరుగుఁ డింక
జనకు నాజ్ఞను గైక♦యనుమతిఁ గొనిపోయె నాతఁడు దోషమే♦మందు రేమొ
తే. కపటమతి యాచు దశరథ♦త్మోవరుండు, జనకజాలక్ష్మణులతోడఁ♦దనయునంపె
వనికి; బోయని చెంతకుఁ ♦ బశువు లనుపు,నట్లు మనలను భరతున♦కప్పగించె.

సీ. పూర్ణశశాంకునిఁ ♦ బోలు మొగమువాఁడు గూఢజత్రువు, శత్రు♦కూటహంత
శ్యామలదేహుఁ, డా♦జానుబాహుఁడు పంకజాక్షుండు సౌమిత్రి♦కన్న,యెందు
ముందు తానే మాట♦లందముగా నాడు సుందరాంగుఁడు నిత్య♦సూనృతవచ
నుండును భూరిబ♦లుండును లోకులకందఱికనుకూలుఁ ♦ డై మెలంగు
తే. వాఁడు శశిరీతిఁ గన్నుల ♦ పండువగుచుఁ
గానఁబడువాఁడు మత్తనా♦గంబు పోల్కిఁ
దనరు నడకలు గలవాఁడు ♦ మనుజసింహుఁ
డరయ రాముండు చెలఁగు మ♦హారథుండు. ౩౦ 1816

క. వినుఁ డల రాముఁడు తిరుగుట, వనములు శోభిల్లఁ గలవు ♦ పలుకిది నిజమే
యని నాగరకాంతలునే,డ్పునఁబల్కుచుఁబలువిధములఁ♦బొగడుచుమఱియున్.

చ. మృతిఁ గను వేళయందు వలె ♦ మిక్కిలిదుఃఖము తమ్ముఁనేఁచ న
య్యతివలు భూరినాదముల ♦ నార్తిని బొందుచు నేడ్చి రిట్లు గే
హాతతులఁ గాంతలెల్లఁ గరు♦ణాత్ముని రాముని గూర్చి చింతలన్;
గృతదినకృత్యుఁడై తపనుఁ ♦ డేగెను బశ్చిమశైలసీమకున్. ౩౩ 1818

చ. అరుణగభస్తి యస్తగిరి ♦ నందఁగ రాత్రియు వచ్చెఁ బౌరుల
త్తరుణమునందు నగ్నులను ♦ దా రొనరించెడు నిత్యకృత్యముల్
జరపుట మానిరెల్లెడల ♦ సస్వరవేదరవంబు సత్పురా
ణరవముగాని యించుక వి♦నంబడకుండె నయోధ్యయందొగిన్. ౩౪ 1819

తే. కటికిచీఁకటి గ్రమ్మిన ♦ కరణి నుండె
వర్తకులు నంగడులఁ బెట్టు ♦ వాంఛఁ బూన
రైరి సంతోషమే సున్న ♦ యయ్యె నందు
దిక్కు తోఁచకయుండె నా ♦ తీరుఁ గనుట !. ౩౫ 1820

సీ. ఆయయోధ్యాపుర ♦ మపగత నక్షత్రమైన యాకాశంబు ♦ నట్టులుండెఁ
గాంతలు తమసుతుఁ ♦ గాని తోఁబుట్టువుఁ గాని వనంబునఁ ♦ గాపురంబు
చేయఁ బంపిన నట్లు ♦ చింతింతురో యన్న, యాతురులై పార్థి♦వాత్మజన్ము
శ్రీరామునిం గూర్చి ♦ చిత్తంబు లార్తిచేఁ దపియింప దీనత ♦ ధైర్య మెడల
తే. నేడ్చి రెన్నఁగ రాముఁ డ♦య్యింతులకును
సుతులకంటెను సహజాత ♦ వితతికంటె
నధికుఁడై యుండె; మఱి యయో♦ధ్యాపురమున
నాటపాటలు దేవోత్స♦వాదులెల్ల. ౩౬ 1821

క. ఒనరింపఁ బడక వాద్య, ధ్వనులే వినఁబడక యుండె ♦ వరుసఁగ నంగ
ళ్లును మూఁతలు పడియుండెను, దనరదు సంతోష మట్టి ♦ తఱి నెందేనిన్.

క. సలిలంబు క్షీణమైనన్, జలనిధి గన్పడెడు నట్టి ♦ చందంబున ను
జ్జ్వలనగర మద్ది యత్తఱిఁ, గలవిలపాటొంది వెతలఁ ♦ గంది కనఁబడెన్.

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - వ సర్గము.

వేదశ్రుతి, గోమతు లను నదుల రాముఁడు దాఁటుట.

చ. పురుషవరేణ్యుఁ డాజనక♦భూపతియల్లుఁడు రాముఁడంత న
ప్పురజనులెల్లఁ దన్విడిచి ♦ పోయినరాత్రి విశిష్టభాగమున్
ద్వరపడి చాలదూరము ని♦తాంతము నెమ్మదిఁ దండ్రియాజ్ఞ నే
స్మరణము చేయుచుం జనియె ♦ జానకియున్ సహజుండు వెంటరాన్. ౧

క. వని నతఁడటు చనుచుండం, గనె శుభముగ రాత్రియెల్ల ♦ గడిచె శుభదమై

తనరెడు సందె నుపాసించెను రాముండంత సహజ♦సీతలతోడన్. ౧౹ 1825

సీ. మమత నుత్తరకోస♦లము నంతమును జేరె మార్గంబునందు గ్రా♦మములచుట్టుఁ
బొలముల విత్తనం♦బులు చల్లుటకు సరిహద్దుల గొనదాఁక ♦ ననువుమీఱ
సజ్జీకృతంబులై ♦ చక్కఁగాఁ గనఁబడె వనములు పుష్పించి ♦ వఱలె రాముఁ
డవ్వాని గాంచుచు ♦ నతిముదమందుచుఁ [1]బెనుగ్రామములఁబల్లె♦లనువసించు

తే. జనులు పలికెడు మాటల ♦ వినుచు ఘోట
కములు వే పోవుచున్నఁ ద♦ద్గతివిలాస
మునను దత్తద్విశేషంబు♦లను గనుటను
మందగతివలె దూరంబె ♦ చెందె నతఁడు. ౩౹ 1826

చ. అరుగుచునున్న రాముఁ గని ♦ యచ్చటి మానవులెల్ల నిస్సిరో
ధరణివరుండు వృద్ధుఁడయి ♦ తా విషయేచ్ఛకు లొంగినాఁడయో
యరయ నృశంస కేకయనృ♦పాత్మజ పాపమునీష యెప్పుడున్
గురుతరపాపకృత్యములఁ ♦ గోరికఁ జేయుచు నుండుగా, కటా!. ౪౹ 1827

చ. అనవరతంబు ధర్మమతి ♦ యై కరుణాపరుఁడౌచుఁ బ్రాజ్ఞుఁడై
తనరి జితేంద్రియుండగుచు ♦ ధాత్రిఁ జెలంగెడు రాముఁ డట్టిఁడౌ
తనయునిఁ గానలం దనుపఁ ♦ దా మదిఁ గోరి పురంబు వెల్వడం
బనిచెను క్రూరురాలు గద ♦ పాపమతిన్ మరియాదఁ బాసెఁగా. ౫౹ 1828

క. అనయము క్రూరంబగు నప్పనియందె మెలంగు; నింక ♦ భాగ్యాతిశయం
బున నలరి యధికసౌఖ్యంబునఁ దగి యున్నట్టి జనక♦భూవరపుత్రిన్. ౬౹

తే. కఠినవనవాసజనిత దుః♦ఖంబు నొందఁ
జేసె నాతన్వి యేరీతిఁ ♦ జెందు నిడుమ
నెట్లనుభవించు నక్కటా ♦ యీముదుసలి
నృపుఁడు స్నేహంబెఱుంగఁ డో♦కించుకేని. ౭ 1830

క. కనుకనె ప్రజలకుఁ బ్రియుఁడై, యనఘుండగు తనకుమారు ♦ నడవులకుం బం
పినవాఁడు రాముసంగతి, జననాథుఁడు విడువఁగోరె ♦ సత్యం బిదియా. ౮

చ. అని యిటులాడు వారి వచ♦నాళిని వీరుఁడు కోసలేశుఁడై
యనఘమతిం జెలంగు దిన♦పాన్వయవార్ధిశశాంకుఁ డెంతయున్
వినుచును గోసలంబనఁగ ♦ విస్తృతమై తగు దేశమంతలోఁ
జనియెను దాఁటి యవ్వలను ♦ స్వచ్ఛజలంబుల నొప్పు నిమ్నగన్. ౯ 1832

క. వేదశ్రుతి యను దానిని, వే దాఁటి యగస్త్యమౌని♦వీరనివాసం
బౌ దక్షిణమున కభిముఖుఁడై దా రాముండు చనియె ♦ నతిశయగతితోన్.

---

1 గ్రామసంవాసవాసినాః-అని మూలము. గ్రామాః మహాగ్రామాః సంవాసాః స్వల్పగ్రామాః-అని వ్యాఖ్య. దీని ననుసరించి చెప్పఁబడినది.

తే. కొంతసేపిట్లు పయనమై ♦ గోమతియను
శైవలిని గాంచె నయ్యది ♦ స్వచ్ఛజలము
గలిగి యలరారు నద్దాని ♦ కడను జవుకు
నేలలఁ గోవులు వసించు ♦ వేలకొలఁది. ౧౧ 1834

క. వననిధిగామినియగు నా, ఘననది హాయవేగమునఁ ద♦గఁ దాఁటి మయూ
రనినాదములను హంస,ధ్వనులం దగు స్యందికాఖ్య♦తటినిని దాఁటెన్. ౧౨

సీ. ఇక్ష్వాకునకు మను ♦ విచ్చె నద్దానిని మునుపు, విశాలమై ♦ జనపదముల
నలరారు కోసలం♦బను దాని రాముండు చూపెను జనకుని ♦ సుతకుఁ బ్రీతి
శ్రీమంతుఁడౌ నర♦సింహుఁడు మదహంస సమనినాదంబున ♦ సత్వరముగ
సూతా! యటంచుఁబి♦ల్చుచు సుమంత్రునిఁజూచియిం కెప్డు మరలి,నే♦ నేగుదెంచి

తే. తల్లిదండ్రులతోఁ బుష్పి♦తవనములను
వెలయు సరయూతటంబున ♦ వేఁటలాడు
చును విహారంబు చేయఁగ♦లనొ? యెటుంగ
వేఁటలాడుట పెద్దల ♦ విధమె యనెదొ. ౧౩ 1836

చ. వనమున వేఁటలాడుట నృ♦పప్రకరంబున కీజగంబునం
దనుపమమోదముం గలుగు ♦ నట్లుగఁ జేయును గాదె యింక స
జ్జనులొగి శ్రాద్ధముఖ్యముల ♦ స్వాదుఫలార్థము వేఁట గోరుటన్
వినమె ధనుర్ధరుల్ సతము ♦ వేఁటఁ దలంతురు లక్ష్యశుద్ధికై. ౧౪ 1837

చ. అనయము నేను దీనినె మ♦హత్తర మంచును గోరకీ సరి
ద్వనమున నించుకే నలువు ♦ వాంఛను బూనినవాఁడ నెప్డు, చే
సిన జనియించుపాతకము ♦ చెందదొకించుక వేఁటనల్ప నిం
కను దగునట్టి వేళల మృ♦గవ్యవిహారము సమ్మతంబె యా. ౧౫ 1838

తే. ఇద్ది రాజర్షిసమ్మతి ♦ నెసఁగు దీని
వంటి క్రీడ మఱొక్కటి ♦ వారి కుండ
దనియె నాయాయి విషయంబు♦లను మృదూక్తు
లను వచించుచు సూతుతోఁ ♦ జనియె నతఁడు. ౧౬ 1839

నలువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

రాముఁడు గంగాతీరముఁ జేరుట.

సీ. ధీమంతుఁడైన [1]యా♦సౌమిత్రిసోదరుం డభిరమ్యములు విశా♦లావనీత
లములగు నాకోస♦లములను దాఁటి యక్కడ నిల్చి తాఁ బూను♦కాననప్ర

1 లక్ష్మణపూర్వజః-అని మూలము.

తము విఘ్నములను బొం♦దక సాగుటకుఁ బెద్ద లనుసరించెడు పద్ధ♦తినిబు రాధి
దేవతలకుఁ జేయఁ♦గావలసిన నమస్కారమప్పుడు చేయఁ ♦ గార్యసంక

ఆ. టములవలన నిలుచు♦టను దాని నిప్పుడు
చేయఁ దలఁచి సాధు♦చిత్తమలర
నాయయోధ్య దిక్కు ♦ నతిభక్తిఁ జూచుచుఁ
గరయుగంబు మోడ్చి ♦ క్రమభణితి. ౧ 1840

క. నిరతము కాకుత్స్థులచేఁ, బరిపాలిత మగుచు వెలయు ♦ పత్తన వరమా!
వరుసగ నిను నీదేవో,త్కరమును బౌరుల ననుజ్ఞఁ ♦ గాంక్షింతుఁ దమిన్. ౨

క. వనవాసనియతి గడుపుచు, జనకునిదౌ ఋణముఁ దీర్చి ♦ జననిం దండ్రిన్
మనమలరఁ గూడి మరలన్, నినుఁ జూచెదనంచు వేఁడి ♦ నృపసుతుఁ డంతన్.

సీ. తనుఁ జూడవచ్చిన ♦ జనపదవాసులు రథవేగమునను దూ♦రస్థులగుటఁ
దలపోసికొని రక్త♦తామ్రాక్షుఁడై వారిఁ బిలువఁ గోరిక పుట్ట ♦ లలితమైన
దక్షిణహస్తంబుఁ ♦ దానెత్తి వారల కనుల నీటిని గనుఁ♦గొనుచుఁ దనదు
వక్త్రంబునన్ దుఃఖ♦వారి వ్యాపింపఁగ దీనుఁడై వారితో ♦ మానసీయ

తే. వచనములఁ బల్కె నేను మీ♦స్వామి నగుట
కును దగినయట్లు నాయెడ♦లను మహాద
రమును దయయును జూపితి ♦ రమలచిత్తు
లార! ననుఁ జూడ నిఁక మీఁగ♦భీరమతుల. ౪ 1843

చ. పెనువగ వృద్ధినొందు దుర♦పిల్లుట మంచిది గాదు గావునం
జనుఁడిఁక మేముఁ గృత్యమును ♦ సల్పఁగఁ బోయెద మింతనుజ్ఞ నా
విని తమి నమ్మహాత్మునకు ♦ విశ్రుతభక్తిఁ బ్రదక్షిణంబులం
బొనరిచి మ్రొక్కి వారు వగఁ ♦ బూని విలాపముచేసి యార్తులై. ౫ 1844

ఆ. నిలిచి నిలిచి యతని ♦ నిర్మలరూపంబుఁ, గనుచుఁ గనుచుఁ బోవఁ♦గాళ్లు రామి
మెల్లమెల్లఁ బోయి ♦ రుల్లముల్ దపియింప, నిట్లు తనివిలేక ♦ యెల్ల జనులు. ౬

క. తనుఁ గనుచున్ విలపించుచుఁ, జనుచుండఁగ నంతరామ♦చంద్రుఁడుసూర్యుం
డు నిశి పొడసూపఁ గ్రుంకెడు, ననువున దూరముగ నేగె ♦ నతిజవమొప్పన్.

సీ. ధనధాన్యసంపత్తిఁ ♦ దనరారి దాతలౌ జనములచేఁ దగి ♦ సతతమంగ
ళములచే నొప్పుచు ♦ రమణీయమై దేనివలన భయములేక ♦ భవ్యదేవ
తాలయసంతతి ♦ యాగపశువులను గట్టు యూపస్తంభ♦కముల నావృ
తంబయి, యుద్యాన♦తతులచే నలరుచుఁ జూతవనంబుల ♦ సొంపు గనుచు

ఆ. జలసమృద్ధి గలుగు ♦ సలిలాశయంబులు
వెలయఁ బుష్టిఁ దుష్టి ♦ గలుగు జనులు

నిండియుండ, ధేను♦మండలములు నొప్పు
గోసలములు సొంపుఁ ♦ గూర్చుచుండు. ౯ 1847

చ. పురములు పోలె గ్రామములు ♦ పొల్పుగఁ గన్పడుచుండఁగా ధరా
వసులకుఁ జూడ యోగ్యమయి ♦ భాసిలు, వేదనినాదమెల్లెడం
బరఁగుఁ; దదీయగ్రామములు ♦ బాగుగఁ జూచుచు దాఁటిపోయె న
ప్పురుషలలాముఁ డప్డు రథ♦భూరిగతిన్ క్షణమాత్రమట్లుగన్. ౧౦ 1848

మ. పరమామోదమునం జెలంగి యధిక♦ప్రాగల్భ్యముం గాంచి సుం
దర రమ్యద్రుమముఖ్య భూషితమహో♦ద్యానంబులన్ నిండి భూ
వరయోగ్యంబయి యొప్పు కోసలములన్ ♦ భాసిల్లు మధ్యాధ్వమం
దు రయం బొప్పఁగ నేగుచుం దలఁపఁడం♦దుం గల్గు శర్మంబులన్. ౧౧ 1849

క. ధీరవరుండగుటన్ రఘు,వీరుఁడు తత్తద్విశేష ♦ విసరము మదిలో
నారయ కరిగెన్ దక్షిణ,తీరంబున వెలయు నట్టి ♦ త్రిపథగఁ గనియెన్. ౧౧౫

ఆ. పాఁచిలేక స్వచ్ఛ♦పయసుల దివ్యమై
పావనమయి మౌని ♦ వారిసేవి
తమయి త్రిజగములను ♦ దగఁ జరింపఁగఁ జాలి
త్రాలుచున్న గంగఁ ♦ గనియె నతఁడు. ౧౨ 1851

క. దానికి దాపున ధర్మ, శ్రీనియతములగుచు మౌని ♦ జిష్ణాశ్రమముల్
జానుగ వెలయున్ నిర్జర, మానినులందున్న పెద్ద♦మడుఁగుల నీటన్. ౧౩

క. ఆయాయి కాలములఁ గ్రీ,డాయత్తత వచ్చి యందు ♦ నాడుదురు దమిన్
బాయక సురగంధర్వ ని,కాయము కిన్నరులు దనుజ♦గణ ముం దలరన్. ౧౩౫

క. పలు తెగల నొప్పు గంధ,ర్వుల భార్యలు వచ్చి యందుఁ ♦ బొలుపుగ జలకే
ళులఁ దేలుచుండు రది ని,ర్మలజలమై శుభదమగుచు ♦ మహిమం దనరున్.

చ. సురతతి కేళి సల్పఁదగు ♦ సుందరశైల శతంబులందునుం
బరఁగును దద్విహారవన♦వారము చెన్నలరారుచుండు ని
ర్జరులను బూజసేయుటకె ♦ సంతత మయ్యది నింగి యందు సం
చరణము చేయుచుండును వి♦శాలయశంబును గాంచి యొప్పెడున్. ౧౫

క. సురపూజార్థము సుందర, సరసీజములందు లో నె♦సంగుచు నుండున్
బరుషశిలలపైఁ బడు జల,మె రహిన్ వెస నవ్వగాఁగ♦నొసఁగెడి నొకచోన్.

సీసమాలిక:—

అందలి ఫేనమే ♦ యతినిర్మలంబగు హాసమ్ముగాఁ దగి ♦ యలరుచుండు
నొక్కచో మిట్టల ♦ నుండి పల్లమునకు దిగి పాఱు జలధార ♦ సొగసు మీఱు
జడలపోలికనుండు;♦నుడు లొక్క యెడ సొంపు నింపుచునుండు నొ♦క్కెడగభీర
ముగ నిశ్చలంబయి♦పొగడొందఁ దగియుండు; నొక్కెడజలధార♦లురవడిఁ జను

చుండు; మఱొక్కచో ♦ నురు మర్దళములట్లు గంభీరశబ్ద సం♦కలితమగును;
వేఱొక్కచోటను♦విడుగులగతి భయంకరముగ మ్రోగు; నొ♦క్కయెడ దేవ
తలు జలంబులఁ గ్రుంక♦లలితమైతగియుండు;నిర్మలోత్పలములు♦నెగడుచుండు
నొక్కచోఁబరిపూర్తి♦నొప్పెడుపులినముల్ కనఁదగియుండు; నొ♦క్కయెడవిమల
సైకతము చెలంగు ♦ సారసపక్షులు హంసలు స్వనముల ♦ నలరి చేయు
చుండును; చక్రవా♦కోరునినాదముల్ చెలువారుచుండును ♦ లలిత గతులఁ
బరఁగి మత్తిల్లిన ♦ పక్షు లందందు నిస్వనములు చేయుచుఁ ♦ బ్రబలుచుండు;
నొక్కచో నానది♦యొడ్డుల వరుసఁగా నలరారు భూరుహం♦బులఁ జెలఁగుటఁ
గుసుమమాలల వేసి♦కొన్నట్లు కనఁబడుచుండు; నుత్పలపంక్తి♦యొక్కచోటఁ
బుష్పించి తజ్జలం♦బునుగప్పియుండునొక్కెడఁ బద్మవనములు♦బెడఁగుఁ జూపు
చుండు; నొక్కెడ మనో♦జ్ఞోన్నతిఁ దగుతెల్లఁగలువల కుట్మల♦ములుచెలంగు;
నందొక్కతావున ♦ నన్నితెఱంగులపుప్పొడు లెల్లెడఁ ♦ బొలయుచుంట
వర్ణాంతరమునొంది ♦ భయదరక్తచ్ఛాయఁ గని మదించిన దాని♦కరణి నుండు
మలినమన్నది లేక♦చెలఁగుట వైదూర్యమణిభంగి నెంతొ ని♦ర్మలముగాఁగఁ
గనుపట్టుచుండుఁ; ద♦ద్గంగాతటంబున నలరు వనాంతర♦ములను మత్త
దిగ్గజంబులు వన♦స్థితగజేంద్రంబులు దేవోపవాహ్య దం♦తివ్రజంబు
పలుమాఱుఘీంకృతి♦ధ్వనులుచేయఁగఁబ్రతిధ్వనిచేయువనరాజి♦పరఁగుచుండు
ఫలపుష్ప కిసలయ ♦ లలిత భూషణముల నలరుట మంచిసొ♦మ్ముల ధరించి
నట్టి కామిని పోలె♦నందమ్ముగాఁ గనఁదగియుండు; మఱియు న♦ద్దాని లతలు
చివురు జొంపమ్ములు ♦ చిత్రపతత్రులు గప్పియుండును; భుజం♦గములు నీరు

తే. కోఁతులు మొసళ్లు, సతతంబు ♦ కొమరు మిగులు
చుండు; హరిపాదకమలంబు ♦ నుండి యద్ది
దిగిన యది కాన నాకృతి ♦ దివ్యమగుచు
ననఘమై పాపదూరయు ♦ నగుచుఁ బొలుచు. ౨౮౪ 1857

క. [అనుపమ భగీరథుని తపమున నీశ జటాసమూహ♦మున నుండి ధరి
త్రిని బొంద నవతరించెను, ననుపమ విఖ్యాతి మెఱయ ♦ నానది తనరున్.]

తే. సారసక్రౌంచముఖపక్షి ♦ సరసనాద
ముఖరితంబయి భూభాగ♦మునఁ బ్రవాహ
ముగఁ జెలంగుచుఁ బాఱి స♦ముద్రపత్ని
యగుచు నాదేవగంగ ప్ర♦ఖ్యాతి నందు. ౨౫ 1859

క. అరదమున శృంగిబేర న,గరమునకుం జనుచుఁ జెంతఁ ♦ గనుపట్టెడు నా
సురనది జేరెను శ్రీరఘు,వరుఁడు మహాబాహువెంతొ ♦ భక్తి చెలంగన్. ౨౫౪

క. కని యంత నమ్మహారథుఁ, డనయమ్మూర్మికల నుడుల ♦ నత్యుచ్ఛ్రియమై

కనుపట్ట నిప్పు డిచ్చట, నె నివాసము చేయుదమని♦యోన్ సూతునితోన్. ౨౬

క. ఈనది చెంతనె బహువు, ష్పానూనసుపల్లవాళి ♦ నలరుచు నదిగో
గాననగు గారచెట్టొక,డా నిర్మలవిటపిచెంత ♦ నరదముతోడన్. ౨౭ 1862

క. నివసించి యుందమో మం,త్రివరా! గంధర్వదనుజ ♦ దేవమృగపత
త్రివితతికే యుదకము గా,రవింపఁగాఁ దగినదియగు ♦ రమ్యము శివమా. ౨౮

క. కనుకనె యీసరిదుత్తమ,మును గనుఁగొందమని పలికె ♦ మోదంబున నా
యనుజుఁడు సారథి వల్లే,యని ఘోటకములను దోలి ♦ స్యందనవరమున్. ౨౯

క. కొనిపోయి రింగుదీతరు,వు నికటమున కంత రాఘు♦వుఁడు సూర్యకులం
బునకున్ సంతసమిడు నా,ఘనుఁడా రమ్యద్రుమంబు ♦ కడ రథము దిగెన్. 3౦

క. అనుజునితో జానకితోఁ, గన రమ్యముగా నెసంగు ♦ త్స్థాస్థలి విడియం
గని సూతుఁడు తాను దిగి, ఘనఘోటకములను విప్పి ♦ కట్టె జవమునన్.

క. తరుమూలగతుండగు రఘు,వరుచెంతకుఁ బోయి భక్తి ♦ బద్ధాంజలియై
పరమాత్మునిగాఁ దలఁచుచుఁ, బరాకు లేకుండెను; జన♦పదమున నందున్. 3౨

చ. అలరు గుహుండు నా వినుతి ♦ నందిన రాజు నిషాదవంశ్యుఁడున్
బలయుతుఁడా నిషాదులకుఁ ♦ బార్థివుఁ డుత్తముఁడౌచు నెంతయుం
జెలఁగు నతండు రామునకు ♦ క్షేమము గోరెడి ప్రాణమిత్రుఁ డు
జ్జ్వలతరకీర్తి యప్పురుష♦వర్యుఁడు రాముఁడు వచ్చెనం చొగిన్. 33 1868

క. విని తన దేశము పావన,మని తలఁచుచు వృద్ధవితతి ♦ నాత్మసచివులం
దనజాతిఁ గూడి శ్రీరా,మునికడ కేతెంచె భక్త♦ముఖ్యుఁడు గానన్. 3౪

సీ. అంత నిషాదేశుఁ♦డరుగుదెంచుట దూరమున నుండియే గాంచి♦యనుజుతోడ
రాముఁడా బోయభూ♦రమణున కెదురుగాఁబోయియాతనిఁగూడె;♦బోయరాజు
వల్కలధారియై♦వఱలు రాముని గాంచి యార్తుఁడై బిగియార♦నతనిఁ గౌఁగి
లించి యోరాఘవా!♦యెంచ నయోధ్యయట్లనె నాపురమిది♦యగును స్వీయ

తే. మింక నేఁ జేయవలసిన ♦ దేమి నీకు
నో మహాభుజ! యతిథిప్రి♦యుండు దొరఁకు
నిట్టిఁ డెవ్వని కని యంత ♦ నింపుఁగులుకు
బహువిధాన్నాదులను దెచ్చి ♦ భక్తిమెఱయ. 3౬ 1870

సీ. అర్ఘ్యంబు వేగంబ ♦ యచటికిఁ దెప్పించి నీకు స్వాగతము లో♦కైకవీర!
యస్మదీయంబగు ♦ నటవి రాజ్యంబిద్ది యంతయు నీదియే ♦ యగును మేము
నీకు సేవకులము ♦ నీవు మాయొడయుండ వింక నీయిచ్చనె ♦ యీవిశాల
రాజ్యంబుఁ బాలింపు ♦ రమణీయగతి నీవె పిండివంటలు నతి♦ప్రియములైన

తే. యన్నపానకములు రసా♦యన ముఖంబు
లైన లేహ్యాదులెల్ల నిం ♦ దమరుచున్న

వారగింపుము; శయనముఖ్యంబు లివిగో
యిదిగో గుఱ్ఱములకు గడ్డి సదమలాత్మ!. ౩౯ 1871

చ. అని వచియించు నాగుహుని నాదృతిఁ గాంచి వచించె రాఘవుం
డనఘమతీ! ప్రియంబు తగునట్లడుగుల్ ధరమోపి నీవు వ
చ్చినయది చాలదే! మఱియుఁ జెప్పితి వీవు మదీయరాజ్యముం
గొనుమని స్నేహభావమును గూడను జూపితి వింతచాలదే!. ౪౦ 1872

తే. ఇంతమాత్రంబునకె మాకు నెల్లరీతు
లను సమర్చనమును జేసి లలితభంగి
నలరఁ జేసిన యట్లయ్యె నని బలాఢ్య
బాహువులఁ గౌఁగిలించి యిప్పగిదిఁ బలికె. ౪౧ 1873

క. వినుమ యదృష్టవశంబునఁ, గనఁ గల్గితి నిన్ను బంధుకలితుని శర్మం
బున నున్నవాని నోగుహ!, ధనమును రాజ్యంబు గుశలతం గనఁ గాదే!.

క. చెలికాండ్రు కుశలయుక్తిని, నలరారెడు వారె; ప్రీతి నందుచు నేదే
ని లలి సమకూర్చితివో మిత్రలలామా! నాకు గా ముదంబున నేనుౘ.

తే. అన్నియును జక్కఁగా నబ్బె నంచుఁ దలఁచి
మరల నిచ్చెద నీకె యుత్తరుణమందు
మానినాఁడఁ బ్రతిగ్రహం బేను హేతు
వనువదించెద వినుము నెయ్యమున దాని. ౪౩ 1876

చ. జనకుని యానతి న్నెఱప స్వాంతము ధర్మమునం జెలంగు న
ట్లునిచి కుశాత్తమేఖలము నొప్పుగఁ దాల్చి నారచీరలం
గొని ఫలమూలముల్ దినుచుఁ గొండలయందు వనాళినుండుచుౘ
ఘనతపమేను జేయుటకుఁ గాఁ దగువాఁడ నటంచు నెంచుమా!. ౪౪

క. తురగములకు ఘాసమె యీ, తరుణమునం గోరువాఁడ దాని వదలి యే
పరికరములఁ గోరను జూ!, పరికింపఁగ నింతమాత్ర పరమాదృతిచేౘ. ౪౪౫

క. నను నీవు సత్కరించిన, ఘనమతివే యగుదు ఘోటకము లివ్వియు నా
జనకునకుం బ్రియములు గావున వీనిం దనుపుట ననుఁ బూజించుటయే.

సీ. అనియె నంతట గుహుం డప్పుడె తనసేవకులఁ బిల్చి వేగంబ ఘోటకముల
[1]కనువగు పాలు నీరును మీఱుత్రాగించియాహారమొసఁగుఁడీయనుచు నాజ్ఞ
యిడె రాముఁ డామీఁద గడుదమి నారచీరనె యుత్తరీయమట్లునిచినియతిఁ
బశ్చిమ సంధ్యనుపాసించి తమ్ముఁడు తా నేగితెచ్చిన మానసీయ

1 అశ్వానాం ప్రతిపానంచ ఖాదనం చైవ సోఽన్వశాత్-అని మూలము. ప్రతిపానం క్షీరాదికంచ-అని వ్యాఖ్య.

తే. గాంగవారిని గొని పద♦క్షాళనంబు
చేసికొని వార్చి నేలపై ♦ సీతతోడఁ
బవ్వళింపఁగ సౌమిత్రి ♦ యవ్వనపతి
యున్న కడ కేగి తరుమూల ♦ మొంది యుండె. ౪౯ 1880

క. వనరాజ్యపతియు సూతుఁడుఁ, దన చెంగటనుండ రాము♦తమ్మునిచే రా
ముని గుణములఁ జెప్పించుచు, ధనువుంగొని జాగరూక♦తన్ నృపుఁ గావన్.

*తే. రాత్రియంతయు మేల్కొని ♦ రాము ననుజు
నందు సంశయమును గాంచి ♦ యాతఁడుండె;
నామహాత్ముఁడు మతిమంతుఁ ♦ డతులకీర్తి
యైన రాముఁడు శయ్యపై ♦ నటఁ బరుండె. ౫౦ 1882

క. కలలోనైనను గష్టంబుల నెఱుఁగక సుఖసమృద్ధిఁ ♦ బొందఁగఁ దగన
ట్టిలఁ బవ్వళించుటన్ నిశ, యలఘువుగన్ గడచినట్టి ♦ దయ్యె నతనికిన్. ౫౧

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

౫౧ - వ సర్గము.

గుహుఁడు లక్ష్మణునితో సంభాషించుట.

క. తన యన్న నకుటిలంబగు, మనమునఁ గావంగఁ బూని ♦ మానితచాపం
బును దాల్చి లక్ష్మణుఁడు మేల్కొనియుంటకువగఁదపించి♦గుహుఁడిట్లనియెన్.

చ. నరపతిముద్దుకుఱ్ఱఁడవు ♦ నాయన! నీకయియే సుఖంబుగాఁ
బరఁగెడు శయ్య యియ్యదియె ♦ బాగుగ నిందమరింప నయ్యె నిం
దు రమణఁ బవ్వళించి ప్రవి♦ధూతపథశ్రమ రూపశర్మ మి
త్తరుణమునందుఁ బొందుము, ప♦థశ్రమ మెన్నఁగ దుస్సహంబు సూ!. ౨

సీ. ఇందున్నయట్టి మే♦మందఱ మాటవికులము గావునఁ గష్ట♦ముల సహించు
వారము; సుఖమునే ♦ పడయంగఁ జాలినవాఁడవు నీవెన్న ♦ వసుమతీశుఁ
గావ నీరాత్రియుఁ♦గడచును దనుక మేల్కొనియుందు మేమెల్ల♦వినుము నాకు
త్మాస్థలి రాముని♦కంటెను బ్రియతముం డెవఁడును లేఁడు సు♦మిద్ది సత్య

ఆ. మిట్టి వార్త సత్య♦మే తోడుగాఁ జెప్పుచున్నవాఁడ నీకు ♦ నొక్క రాము
సుప్రసాదముఁ గొని ♦ క్షోణి వితతయశో, ధర్మధనములొందఁ♦దలఁచుచుందు.

క. ఆ నేను రాముఁ బ్రియసఖు, జానకితోఁ బవ్వళించు ♦ సరసమతిని గైఁ
బూని ధనుస్సును బంధులతో నెల్లెడఁ గాచుచుండు♦దున్ సౌమిత్రీ!. ౪

చ నిరతము నీవనంబుననె ♦ నేఁ జరియించుచు నుంటఁ గ్రొత్త దె

---

* రామ స్సుప్తమత్తో ధనుర్ధరః-అని మూలము. ధనుర్ధర ఇత్యనేన లక్ష్మణే ప్యతిశంకా గుహస్య ద్యోత్యతే-అని వ్యాఖ్య. దీనిననుసరించియే సంశయమును గాంచి అని తెనిఁగింపఁబడినది.

క్కురణిని గల్గు? నంతయుఁ ద♦గం గని నద్దియె కాన శత్రువె
వ్వరుసను వచ్చునే నతని ♦ భంగి నెఱుంగఁగ వచ్చు నింక న
య్యరిచతురంగసైన్యతతి ♦ యంతయు వచ్చిన నోర్తు మే మొగిన్. ౭ 1888
చ. అన విని లక్ష్మణుండనియె ♦ నార్యవరా! యనఘాత్మ! ధర్మమే
కనుఁగొనఁ జాలుదీవు కను♦కన్ వని నిందు భవత్సురక్షణం
బును గను మాకు సాధ్వసముఁ ♦ బొందుట యెట్లు పొసంగు నద్ది లే
మిని నిదురింపవేల యని ♦ మిక్కిలిప్రేమను బ్రశ్నసేయుదో. ౮ 1889
క. విను దశరథు ప్రియపుత్త్రుం, డనఘుం డీతండు భూమి ♦ నవనిజతోఁ బం
డినవాఁడు చూచి యీతనిఁ, గనఁ జాలుదునెట్లు నిద్రఁ ♦ గడునెయ్యుండా.
క. నిలుచునె యీఱటఁ బ్రాణం,బులు శర్మం బెట్లు గల్గుఁ ♦ బోరఁ ద్రిదశదై
త్యులు నెవనిఁ దాఁకి నిల్వరో, యలరాముఁడు సీతతోమ♦హాశ్రమ మొప్పన్.
క. పచ్చికనేలను సుఖముగ, నిచ్చటనె పరుండి యుండు ♦ టిదె చూడుము చం
చచ్చటులమంత్రతపములు, సచ్చరితుఁడు దశరథుండు ♦ సలుపుచు భక్తిన్.
ఆ. అధ్వరాదులైన ♦ యఖిలశ్రమములను
బొంది యెవనిఁ గాంచెఁ ♦ బోలఁ దంత్రి
సాటి లక్షణముల ♦ జాలంబు గలిగి పు
త్త్రులను మేటియగుచుఁ ♦ జెలఁగు నెవఁడో. ౧౧ 1893
క. అతఁడీ రాముఁడు వనికిని, జతనంబుగఁ బోవనింక ♦ క్ష్మాపతి ప్రాణ
ప్రతతింగని చిరకాలము, క్షితి బ్రతుకం డిల యనాథ ♦ శీఘ్రమె కానా. ౧౨
క. ఋత మిది రాజగృహంబున, నతివలు గురునాద మొప్పు♦నక్లేడ్చుచు ని
ర్గతశక్తులగుచు నలయుచు, గతియేది వినాథలగుచుఁ ♦ గడు నార్తిమెయిన్.
తే. ఊరకుందురు సౌధంబు ♦ నొప్పు దప్పి
యుండు నిశ్శబ్దముగ నంచు ♦ నూహసేయు
వాఁడఁ గౌసల్యయును జన♦వరుఁడు నాదు
తల్లియుం బ్రాణములఁ బాయఁ ♦ దలఁచి యుంద్రు. ౧౪ 1896
క. మృతినొందకుందురనియో, మతిఁ దలఁపను నేను, వారు ♦ మఱి బ్రతికినచో
క్షితిపా! యీరాత్రియె జీవితములఁ గనువారు గాని ♦ పిదపఁ గనరు సూ!.
సీ. శత్రుఘ్నుఁడను నాత్మ♦జన్ముఁడింకొకఁడుంటనతనియందున్న నె♦య్యమున నాదు
జనని సుమిత్ర యా♦తని మఱిమఱి చూచుకొనుచు జీవింపవ♦చ్చును; రఘుప్ర
వీరునంతటి సత్కు♦మారుని గన్నట్టి కౌసల్య బ్రతుకదు ♦ గాన నాకు
నీదుఃఖమే సహిం♦యింపరాకున్నది యధిపునందనురక్తు♦లైన ప్రజలు
తే. బలసియుండఁ బ్రియంబుగ ♦ నలరి చూడఁ
దగి సుఖాస్పదమయి యొప్పి ♦ సొగసు గులుకు

నయ్యయోధ్య నృపుం డంత♦మంద దుఃఖ
మంది నశియింపఁ గలదని ♦ యాత్మ నెంతు. ౧౬ 1898

క. జనపతియు మహాత్ముండగు, తనపెద్దకుమారు రాముఁ ♦ డాఁ గానక యుం
డిన నతని ప్రాణములు త, త్తనువున నెట్లుండఁ గలవు ♦ ధరణీనాథా !. ౧౭

క. నరవరుఁడు మృతిని గాంచిన, నరుసగఁ గౌసల్య విడుచుఁ ♦ బ్రాణంబుల న
త్తరుణమున నాదుజననియుఁ, బరలోకముఁ జేరుఁ జుమ్ము! ♦ పార్థివవర్యా !.

తే. మించిపోయెను గార్యంబు ♦ మించిపోయె
రామునకుఁ బట్టముం గట్టి ♦ రాజు తనదు
వాంఛ నీడేర్చుకొనకయె ♦ పరమగతికి
నేగఁ గలఁడికఁ జింతింప ♦ నేమిఫలము?. ౧౯ 1901

చ. జనకుఁడు చచ్చుచో నపుడు ♦ శక్తికొలందిని ప్రేతకృత్యముల్
తనయులు చేయనోను గద ♦ ధన్యులుగాఁ దగు రాజపుత్రుల
ప్పని నొనరింపఁగాఁ గలుగు ♦ భాగ్యముఁ గాంతురు; మేమొ యట్టి భా
గ్యనియతిఁ గానమైతి మకృ♦తార్థులమాటను బల్కులేటికిన్. ౨౦ 1902

సీ. రమ్యచత్వరములు ♦ రంజిల్లఁ జక్కఁగఁ బెనురాజమార్గముల్ ♦ వెలయుచుండ
ధనికుల హర్మ్యముల్ ♦ ధరణీశ సౌధముల్ వెలయుచునుండంగ♦విమలరూప
వతులగు వెలయాండ్రు ♦ పరిఢవిల్లఁగ, రథహయగజసముదాయ ♦ మతిశయిల్ల
బహుళతూర్యధ్వనుల్ ♦ ప్రతినాదములఁ బుట్టఁజేయ,భవ్యోత్సవ♦సిద్ధులలర

తే. హృష్టపుష్టజనవ్యూహ ♦ మెసఁగుచుండ
నలరు క్రీడావనోద్యాన♦ములు తగంగ
జనుల సంఘంబు లెప్పు డు♦త్సవము లలరి
చేయ నలరారుచుండుఁ జు♦మ్మా యయోధ్య. ౨౧ 1903

ఆ. అట్టి రాజధాని ♦ యందు సుఖాత్ములౌ, వార లుండఁగలరు ♦ గారవమునఁ
దండ్రి బ్రతుకునేని ♦ తగ వనవాసంబు, గడపి మరలి వచ్చి ♦ కడుముదమున.

తే. అమ్మహాత్ముని సువ్రతు ♦ నపుడు చూతు
మిట్టి భాగ్యంబు గలుగునే ♦ యెలమి నతనిఁ
గాంచఁ జాలుదుమే; ప్రతి♦జ్ఞను దగంగ
జరపు మాతండ్రి కుశలియై ♦ పురి వసింప. ౨౩ 1905

క. వనవాసంబును జరపిన, వెనుకన్ మేమెల్ల నల్ల ♦ పృథ్వీశునితో
డను గూడి యాయయోధ్యను, బెనువేడుకఁ జేరఁగలము ♦ పెంపెనలారన్.

క. నిరుపమమగు భాగ్యంబిది, నరునన్ లభియించు టెపుడొ ♦ పార్థివ! యని యి
క్కరణి మహాత్ముండగు భూ,వరతనయుఁడు లక్ష్మణుండు ♦ పలుకుచు వగతోన్.

క. విలపించుచు మేల్కొని యే, యల గుహునింగూడి యుండ♦నారాత్రి చనెన్

విలసిల్లి గుణాళిని మను,జులకు హితుండైన రాజ♦సూనుఁ డిటు వలెన్. ౨౬
క. తనయన్నయందు నర్మై, జనకునిపైఁ గల్గు స్నేహ♦సరణిఁ బలుకు చ
క్కనిపలుకుల విని యప్పుడు,వనరాజ్యవిభుండుగుహుఁడు♦వ్యసనముగనుచున్.
తే. వగఁ బొగులుచు జ్వరబాధ ♦ తగులఁ గ్రాఁగు
హ_స్తిచందంబునన్ రాము♦నందుఁ గల్గు
స్నేహభావాధికమునఁ గ♦న్నీరు విడిచె
నిట్టి కష్టంబు రావచ్చు♦నే యటంచు. ౨౭ 1910

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

—రాముఁడు గంగను దాఁటఁ బ్రయత్నించుట.—

సీ. తెల్లవాఱినతఱి ♦ నుల్లసత్ స్థిరయశుండురు పృథువక్షుఁడై ♦ యొప్పు రాముఁ
డఖిలమంగళచిహ్నుఁ♦డౌ సుమిత్రాపుత్రుఁగని పల్కె-వత్స! భా♦స్కరునియుదయ
కాలమియ్యదియె భ♦గవతి రాత్రి గతించెఁ బికభరద్వాజాఖ్య♦విహగములవె
కూయుచున్నవి; యవె♦కూయు మయూరారవంబులు వినవయ్యె♦వనములందు
తే. సౌమ్య! యతిశీఘ్రగామిని ♦ సాగరంగ
మయగు గంగను దాఁటుద♦మొ! యని పల్క
మిత్రసంతోషదుఁడగు సౌ♦మిత్రి యతని
పల్కు విని తన్నిగూఢ భా♦వం బెఱింగి. ౩౪ 1911
క. ఏ దేని సాధనముఁ గొని,యే దీనిని దాఁటనౌను ♦ హితముగ ననుచున్
సోదరుఁడు చెప్పెనని మదిఁ, దాఁ దలఁచి సుమంత్రు, గుహుని♦ధరణీశ్వరునిన్.
క. రాముని యాశయ మెఱిఁగితి;రే! మానితులార! యనుచు ♦ నింపు దగంగాఁ
దా మాటలాడి యన్నను, నేమంబునఁ గొలిచియుండె♦నృపుఁడుగుహుండున్.
తే. రామునానతి విని దా శి♦రంబునం బ
రిగ్రహించుచు గుహధరి♦త్రీవిభుండు
సచివులం బిల్వఁ బంచి యా♦జ్ఞ యిడె నిట్టు
లఖిలసాధనములతోడ ♦ నమరఁ జేసి. ౫ 1914
సీ. కర్ణధారునిఁ గూడి♦గడు సులభంబుగాఁ దరియింపఁ జేయఁగాఁ♦దగి దృఢమగు
నోడ నొక్కటిని దెం♦డొప్పుగ రేవున కతివేగమున, నన ♦ నమలబుద్ధు
లగు వారలాతని ♦ యానతి చొప్పున నతిసుందరంబుగ ♦ నమరు నౌక
నొకదాని రేవున ♦ నుంచి తెల్పిరి ఱేని కవ్వా_ర్త నంతట ♦ నతఁడు కరయు
తే గంబు ముకుళించి రామునిఁ ♦ గాంచి దేవ!
నౌక యిదె వచ్చె నింకేమి ♦ నాకు నాజ్ఞ

పురుషపుంగవ! నిర్జర♦వరకుమార
సన్నిభా! సువ్రతా! సాధు♦జనగణనుత!. ౮ 1915

క. సాగరగామిని యయి తగు, నీగంగానదిని దాఁటు ♦ మీ నౌకపయిన్
వే గూరుచుండు మనఁగా, నాగుహునిం గాంచి యస్మ♦హా తేజుండున్. ౯

చ అలరి వచించె నిట్టు లిపు ♦ డాదృతి నాదగు వాంఛఁ దీర్చి తీ
వల వనసాధనంబులను ♦ నంగన యాభరణాంబరంబులన్
గలిగిన తక్కువస్తువులఁ ♦ గ్రన్నన నౌకను జేర్పు మంచొగిం
బలికె ననంతరంబ యల ♦ భానుకులీనులు రామలక్ష్మణుల్. ౧౦ 1917

—సుమంత్రునికిఁ జెప్పఁదగు సందేశముల రాముండు చెప్పుట.—

సీ కవచంబులను దాల్చి ♦ ఖడ్గతూణీరముల్ ధనువులు వెలయ సీ♦తయును రాఁగ
గంగానదికిఁ బోవఁ♦గాఁ దగు త్రోవను బట్టి పోయిరి తరు♦వాత సూతుఁ
డాత్మభృత్యుల ధర్మ ♦ మరసి పొల్చెడు నట్టిరామునిఁ జేరి క♦రద్వయంబు
ముకుళించి యడఁకువ♦ముందు నే నేమి చేయందగు నని పల్కె♦నంతరాముఁ
తే. డాత్మదక్షిణకరమున ♦ నతనిఁ దడవి, సూత! శీఘ్రము మరలి రా♦జుకడకరుగు
మప్రమత్తుఁడవై యుండు ♦ మతని చెంత, నీరథంబునఁ దెచ్చితి ♦ వింతదనుక.

క. పరమముదంబును బొందితి, నరదము విడనాడి యింక ♦ నరిగెద వనికిన్
త్వరితముగఁ గాలి నడకనె, పురమున కీవింక మీఁదఁ ♦ బొమ్మా యనినన్. ౧౨

క. తన కధిపునొద్ద కరుగుట, కనుమతి యిడె రాముఁడంచు ♦ నతఁ డెఱఁగి వనం
బునకుం దోడ్కొని పోఁడ, య్యెనని విచారంబునొంది ♦ యిట్లని పలికెన్. ౧౩

చ. పురుషలలామ! సోదరుని ♦ భూమితనూజను గూడి క్షుద్రుఁడౌ
పురుషునిభంగిఁ గానలకుఁ ♦ బోయి వసించుట యన్నవార్త యె
వ్వరికి ననన్మతంబె యిల ♦ వారక నాకని చెప్పనేల? యె
వ్వరుసను దీనిఁ దీర్పఁదగు ♦ వారలు లేరుగదా జగంబులన్. ౧౪ 1921

సీ. బ్రహ్మచర్యంబును ♦ బాటించి వేదాళిఁ బఠియించి దయయను♦భవ్యగుణము
గలిగి యార్జవమున ♦ నలరారు నీకిట్టి వ్యసనంబు వచ్చునే ♦ బ్రహ్మచర్య
ముఖములఁ బాటింప♦ముజ్జగంబులయందు ఫలముగల్గునటంచుఁ♦దలఁపనెంత
మాత్రము; నోవీర♦మండన! సీతను దమ్మునిఁ గూడి వ♦నమ్మునందు
తే. వాసమును జేయుచు న్నీవు ♦ వరయశమ్ము
ముజ్జగంబులఁ గనఁగల ♦ విజ్జగములఁ
దగ జయించుచు సద్గతి♦ని గనఁగలవు
వినుము మాదురవస్థ వి♦వేకధుర్య!. ౧౫ 1922

సీ. అభిషేకవిఘ్నంబు ♦ నాచరించిన కైక యొకతె వచించె మ♦మ్మొక్కసారి
యంచుఁ జెప్పఁగనేల? ♦ యాదృతి నీవెంటఁ జనుదేరఁగాఁ బుర♦జనుల నమ్ము

నిదురించుచుండంగ ♦ నేర్పున విడనాడి వంచించితివి నీవు ♦ వనికిఁ దోడు
కొనిపోవునట్టు ల♦భినయించితివి గదా యిఁక దుఃఖభాగుల♦మే యయి యల

తే. పాపమతియైన కేకయి♦పాలఁ జిక్కి
యుండఁ గలవార మంచని ♦ యొక్కరీతి
బాష్పములు రాలుచుండంగఁ ♦ బలికి యంతఁ
బ్రాణతుల్యుని శ్రీరఘు♦రాముఁ గాంచి. ౧౯ 1923

తే. చాలదూరంబునకు నేగఁ ♦ జనుఁ గదయని
యెఱిఁగి దుఃఖాబ్ధి మునుఁగుచు ♦ నేడ్చెఁ జాల
సేపు; బాష్పోదకము విడి♦చిన కతమున
సూతుఁ డప్పుడు వార్చి సం♦శుద్ధుఁ డయ్యె. ౨౦ 1924

చ. కనుఁగొని సూర్యవంశ్యనృప♦కాంతుఁడు తీయని పల్కులొప్ప ని
ట్లనువుగ సారెసారె కతి♦హర్షము మీఱ వచించె నిట్టులో
యనఘమనీష! నీసదృశుఁ ♦ డౌ సుహృదుత్తము నస్మదన్వయం
బునఁ గల రాజసంతతిని ♦ బోలఁగ నేఁ గనలే దదెప్పుడున్. ౨౧ 1925

క. జనపతి యాదశరథుఁడాత్మను నను దలపోసికొని వ్య♦థం గనకుండన్
అనుదినము చేయుమా! యన్నను జేశుఁడు వగలఁ బొగులు♦మదిఁ దల్లడిలున్.

క. తలపోయఁగ వృద్ధుఁడు మిక్కిలి కామవశంగతుం డ♦కృత్రిముఁడును నై
జెలఁగును గావునఁ జెప్పఁగ, వలసె న్నీతోడ నింత♦వట్టు హితమతీ!. ౨౩

క. తన ప్రియపత్నికిఁ గైకకు, మన మలరఁగఁ జేయఁగోరి ♦ మహితాత్ముం డ
జ్జనపతి యేమేమిగ నాజ్ఞను జేసిన ఇదులు పల్క♦కయె చేయఁదగున్. ౨౪

తే. మనుజనాయకు లెల్లఁ గా♦నుమునఁ గ్రోధ
కలన నెట్టిట్టి పనులఁ ద♦గులునో చిత్త
మవ్వియన్నియుఁ దమవాంఛ ♦ కప్రతిహత
ముగ లభించుటకే రాజ్య♦మును మనుచుట. ౨౫ 1929

క. ఏకార్య మెట్లు చేసిన, భూకాంతుం డప్రియమును ♦ బొందఁడో, మఱి దుః
ఖాకలనఁ దపింపఁడో నీ,వాకరణిని జేయవలయు ♦ నార్యవతంసా!. ౨౬

ఆ. ఇంతదనుక దుఃఖ♦మెఱుఁగక వృద్ధుఁడై, నిర్జితేంద్రియుఁడయి♦నిఖిలపూజ్యుఁ
డయిన నృపతి దుఃఖ ♦ మందినవాఁ డిప్డు, గాన నాకుమాఱు♦గా సుమంత్ర!.

క. నీ వభివాదన మొనరిచి, యీవిధమునఁ బల్కు మయ్య! ♦ యీపురివిడువం
గా వలసె నంచుఁ గానీ, యీవనముల నుండవలసె♦నే యని గానీ. ౨౮

క. నేనును సౌమిత్రియు నీ, జానకియును వెతలఁ గనము; ♦ సరగునఁ బదియుం
బై నాలుగేండ్లు చనఁగా, జానకి సౌమిత్రి నేను ♦ సన్మన మలరన్. ౨౯

క. ఒక్కింత తపవు చేయక, యుక్కడకుఁ రాఁగ మమ్ము ♦ నింపుగఁ బలుమా
ఱిక్కడనె చూపఁగలవని, మ్రొక్కి వచించితినటంచు ♦ ముదమునఁ జెపుమా!.

సీ. ఈరీతి నమ్మను ♦ జేశ్వరునకు నాదు తల్లికిఁ దక్కిన ♦ తల్లులకును
గైకకుఁ బలుమాఱు ♦ గౌరవంబునఁ బల్కి తరువాత నేనును ♦ ధరణిజాత
యును [1]నార్యుఁడైన నా ♦ యనుజుండునుం బల్కినటులఁ గౌసల్యకు ♦ నస్మదీయ
మైన యారోగ్యవా ♦ దాభివందనములఁ జెప్పుము నృపతితో ♦ శీఘ్రముగనె

తే. భరతుఁ బిలిపించి యాతఁడు ♦ వచ్చినంత
నీదు నభిమతరీతిని ♦ నెమ్మి యౌవ
రాజ్యపదమున నిల్పి భ ♦ రతుని గాఁగి
లింపుమా! శర్మమునఁ గను ♦ పింపదు వ్యథ. ౩౭ 1935

చ. వనముల మేము బాధపడు ♦ వారమటంచని నీకుఁ దోఁచు న
ప్పనువెత దోఁపకుండు; నని ♦ ప్రీతి వచించితి మంచుఁ బల్కుమా;
యనుజునితోడ రాజవిష ♦ యంబున నెట్టులు సంచరింతువో!
జనులయం దభేదగతి ♦ జానుగ వర్తిలుమంచుఁ జెప్పుమా!. ౩౮ 1936

సీ. కైక నీకెవ్విధి ♦ గౌరవింపఁగఁ దగు శత్రుఘ్నునందున్న ♦ సంతసమును
బట్టి సుమిత్రయు ♦ నట్టులె మన్నింపఁ దగుఁ గాదె? నాకును ♦ దల్లి యగుటఁ
బట్టి కౌసల్యయుఁ ♦ బరమాదరంబున గారవింపందగు ♦ క్ష్మాపతి హిత
కాముఁడవై నీవు ♦ గైకొనుదువు గద యౌవరాజ్యము నట్టు ♦ లౌట నైహి

తే. కమున నాముష్మికమ్మునఁ ♦ గలుగు సుఖము
జనులకును రాజునకుఁ గూర్పఁ ♦ జాలుదెప్పు
డంచుఁ జెప్పితి మను మని ♦ యతఁడు పల్కె;
నంత సారథి తన్నయో ♦ ధ్యకుఁ జను మన. ౩౯ 1937

మ. పెనుశోకంబున స్రుక్కి రాముని వచో ♦ బృందంబు నాలించి యి
ట్లనియెన్ రామునితోడ; స్నేహమున శం ♦ కాతంకముల్ మాని, యే
మని నేఁ జెప్పుదునో యదెల్ల విను స్నే ♦ హంబూనియే పల్కుదుం
గనుక న్నీ వపచార మంచుఁ దలఁపం ♦ గారాదు శ్రీరాఘవా!. ౪౦ 1938

తే. భయము మాని సేవాధర్మ ♦ పద్ధతులను
దప్పి నేఁ జెప్పుమాటలఁ ♦ దమిని భక్తుఁ
డని తలంచియె మన్నింప ♦ వయ్య నిన్ను
విడిచి పురికెట్లు పోవుదు ♦ విమలహృదయ. ౪౧ 1939

---

1 సీతాయా మమచార్యస్య వచనా ల్లక్ష్మణస్యచ-అనిమూలము. ఇటఁ దమ్ముని విషయమున నుపదేశించిన యార్యశబ్దము విధివిహితజ్యేష్ఠానువర్తనరూపపరమధర్మమును దెలిసినవాఁడని తెలుపుటకని గోవిందరాజులు.

క. నిను విడనాడుటచేఁ బుత్త్రునిఁ బాసి వగం దపించు ♦ తొయ్యలి పోల్కిం
గనుపట్టు నాయయోధ్యకుఁ, జనువాఁడ నదెట్లు! నీదు ♦ సంగతిలేమిన్. ౩౯

క. జనులును బురిఁ గల పశుపక్షినికరము నరామరథముఁ ♦ జెందిన వేడ్కం
గని యిష్టరామమగు స్యందనమును గని నంతనే వ్య♦థం ¹బగులు నొకో?.

క. హతవీరంబగు తమసై,న్యతతిం గని దుఃఖమొందు ♦ నటు నీలేమిన్
హిత మెసలి సూతశిష్టము, శతాంగమును దీనిఁ జూచి ♦ జనులు వగవరే?.

క. వినవయ్య! యిపు డయోధ్యా, జను లెల్లన్ దూరభూమిఁ♦జను నిన్నపుడున్
మనములఁ దలఁచుటఁ దమచెం,తనెయున్నటులెంచి భోజ♦నమువిడుతురు సూ.

చ. వనమున కీవు పోనదగు ♦ భంగిఁ బ్రయాణముచేసి నప్పుడ
జ్జనులు త్వదీయమైన సుఖ♦సంగతిఁ బాయుట దుఃఖమొందు నె
మ్మనముల నెట్టి క్షోభమున ♦ మ్రాన్పడి యుండిరొ చూచినాఁడ వీ
వును గనులార నెవ్విధిని ♦ బోవుదు, నొంటిగ నేను జెప్పుమా. ౪౩ 1914

క. వని కీవు వెడలుతఱిఁ బుర, జనులెల్లం జేయు నార్త♦శబ్దము లెట్టుల్
వినఁబడెనొ శతగుణంబులఁ, గని యీశూన్యరథ ముట్టి♦గావింపఁబడున్. ౪౪

సీ. ఏను మీతల్లితో ♦ నేమని చెప్పుదు మానినీ! తనమేన♦మామయింట
నీకొమరుని నుంచి ♦ నే వచ్చితిని గాన సంతాప మొందఁగఁ ♦ జన దటంచు
నందునా! యీయస♦త్యపుఁ బల్కునుం దగ నేను జెప్పుట కెట్లు♦నేర్తు? నడవి
విడిచి వచ్చితి నని ♦ వెలఁదితో సత్యంబు పచియింతునా? తలం♦పంగ నిద్ది

ఆ. యప్రియంబు గాదె? ♦ యనృతంబు గాకున్న
నప్రియంబుఁ బలుక ♦ నొ నదెట్లు
పలికినంత నామె ♦ ప్రాణముల్ విడుచునే
యేమిచేయువాఁడ ♦ నింక రామ!. ౪౫ 1946

క. నిను నీబంధువులగు సీ,తను లక్ష్మణునిన్ వహించి ♦ తగ నాయాజ్ఞం
గని పోవు నీవరాశ్వము, లనువుగ నీవిచట నుండ ♦ నాతురపడుచున్. ౪౬

క. ఈరథమును నేఁ దోలిన, నేరీతిగ నీడ్వఁ గలవొ ♦ యెఱుఁగ మహాత్మా!
శ్రీరామా! పురి కేగఁగ, నేరఁ జుమీ! నిన్ను విడిచి ♦ నే నెబ్భంగిన్. ౪౭

క. నినుఁ గూడి వని వసించుట, కనుమతి యిమ్మిట్లు నేను ♦ యాచించినను
ననుఁ దోడ్కొని పోవకయే, చనియెదవే నంతమాత్ర ♦ నరథుఁడ నగుచున్.

క. అనలునిలోఁ బడియెద ని,వ్వనమున నే నిశ్చయమిది; ♦ త్వత్తపమున కీ
వని నంతరాయమును జే,యునిఖిల జంతువుల నేమ♦హోద్ధతి మీఱన్. ౪౯

క. అరదంబును సాధనమునఁ, దిరుగాడుచుఁ జంపువాఁడ ♦ దినదినమును; నీ

1 విదీర్యేత సాపురీ-అనిమూలము.

*కరదము నభిషిక్తుఁడవై, పరఁగం దోలఁగల యట్టి♦భాగ్యము నాకున్. ౫౦

తే. కలుగ దిద్ది లేకుండినఁ ♦ గానలందుఁ
దిరుగఁ గల నీకు నే సార♦థినిగ నుండి
సేవచేయంగలట్టి య♦ప్పావనసుఖ
మైనఁ గలుగు నటంచును ♦ నేను దలఁతు. ౫౧ 1952

సీ. ఈకులంబునఁ బుట్టు♦దీనని తెలిసియే యరదంబుఁ దోలుభా♦గ్యంబు నాకుఁ
గలుగు నంచని యెంచి ♦ కడు నింద్యమైన నీసారథికృత్యమ్ము ♦ భూరిముదము
నను మంత్రిసత్తముం ♦ డనయియుఁ దగ నేను గైకొంటి నీసేవ♦గలిగె నాకు
నిఁక వనములనుండి♦యే సేవల నొనర్చి యాసుఖముం బొంద ♦ నభిలషింతు
ఆ. నడవి నీసమీప♦మందు వర్తింపంగ, నిచ్ఛయింతు నేను ♦ నిద్ది నాక
నుగ్రహింపుమీ న♦నుం జెంతనుండుమా!,యని దమినివచింప♦విన దలఁచెద.

క. తురగము లివ్వియు వనవా,సరతిం గనుచున్న నీకు ♦ సతతము సేవల్
పరఁగం జేసినఁ బొందును, బరమగతి; న్నేనుఁ గాన ♦ వఱలెదు నీతోన్. ౫౩

క. వనమున వసియించుచు సే,వను శిరసునఁ దాల్చి చేయు♦వాఁడ; వినుమయో
ధ్యను గాని స్వర్గలోకం,బును గానీ నేనుఁ బొందఁ♦బూన నిజముగన్. ౫౪

క. నిను విడిచి నే నయోధ్యకుఁ, జనఁ జాలన్ ఘోరకర్మ♦సముదయమును జే
సినవాఁడు స్వర్గపురికిం, జనఁజాలని యట్లు రామ! ♦ సద్గుణధామా!. ౫౫

క. వనవాసము తీఱిన పిద,ప నిను న్నే నీరథంబు♦పైఁ గూర్చుండం
గను జేసి మరలఁ బురికిం, గొనిపోఁదగునంచునాకుఁ♦గోరిక సుమ్మీ!. ౫౬

క. వినుమీ పదునాల్గేండ్లును, వని నీతోనుందునేని ♦ స్వల్పప్రాయం
బని తోఁచి గడచు లేకు,న్న నవే నూఱేంతలగును ♦ నాపాలిటికిన్. ౫౭ [త్య

సీ. భృత్యవాత్సల్యంబు♦వెలయువాఁడవు భక్తుఁడనుభృత్యుఁడను నేను♦గనుక భృ
మర్యాదఁ దప్పక ♦ మత్ప్రభుతనయుఁడవౌ నిన్నుఁ గూడి తా ♦ నభిలషించు
వాఁడ ననపరాధిఁ ♦ గూడు నే నన్నిట్టి వానిని విడుచుట ♦ సూనృతాత్మ!
యన భృత్యవత్సలుం ♦ డగు రాముఁ డిట్లను బెక్కువిధంబుల ♦ దిక్కులేని
ఆ. వాని యట్లు వేఁడు♦వాని నాతనిఁగాంచి, భర్తృవత్సలతను ♦ బరఁగు దీవు

---

* త్వత్కృతేన మయా ప్రాప్తం రథచర్యాకృతం సుఖం, ఆశంసే త్వత్కృతే నాహం వన వాసకృతం సుఖమ్-అని మూలము. దీనికి మహేశ్వరతీర్థులు "అస్యాయంభావః. త్వ మస్మిన్ కులే అవతరిష్యసీతి జ్ఞాత్వైవ మంత్రి ప్రధానోఽప్యహం త్వద్రథచర్యాసేవాభాగ్యం మమ భవిష్యసీతి నింద్యమపి సూతకృత్యం మయా అంగీకృతం. తేన భాగ్యవశాత్ త్వత్సేవాసుఖం ప్రాప్తమేవ. ఇతఃపరం వనవాసకృతం సుఖం వనవాసేపి త్వత్సేవాకృతం సుఖం ఆశంసే ప్రార్థయే" అని విశేషార్థమును వ్రాసిరి. ఈయర్థము రామావతారమహిమను దెలుపును గాన వదలఁజాలక మూఁడు పద్యములలో వ్రాయఁబడినదని పాఠకు లాదృతి నంగీకరింపఁదగు.

భక్తి ననిచితీవు ♦ ప్రభువగు నాయందు నెఱుఁగు దేను దీని ♦ నింక వినుము
క. నిను నిప్పుడు పురి కంపుట, కనువగు కారణము దేమి! ♦ యన నీవు పురం
బున కేగఁ గేకయేశ్వరు, తనయామణి నాదు పిన్న♦తల్లి మనమునన్. ౬౦౻
క. అడవులకుం జనియెను రా,ముఁడనుచు నస్మకము నొంది ♦ ముదమందును జు
మ్మడవుల కేనుం బోవుట, దడయక నీవలన వినిన ♦ తరువాత మదిన్. ౬౧౻
ఆ. ధర్మచిత్తుఁడైన ♦ దశరథునింగూడి, కల్లలాడఁ డనుచు ♦ నుల్ల మలర
సందియంబు మాను ♦ సరసాత్మ! సారథీ!, పిన్నతల్లికొడుకు ♦ పృథ్వినేల. ౬౨౻
క. స్ఫీతంబగు రాజ్యంబును, బ్రీతిగఁ బొందుటయె నీకు ♦ వివరించెద నా
కీతఱి ముఖ్యంబనియే, చేతంబున నెంచువాఁడ ♦ సిద్ధము సుమ్మా!. ౬౩ 1963
తే. క్ష్మాపతికి నాకునుం బ్రీతి ♦ గల్గుటకయి
యరదమును గాంచు; నీవిపు ♦ డా యయోధ్య
కేగు మేయేవిషయముల ♦ నెట్టులెట్లు
చెప్పుమంటినో యట్లట్లె ♦ చెప్పుమీవు. ౬౪ 1964
క. ధీరుండగు శ్రీరాముం, డీరీతి సుమంత్రుతోడ ♦ హితము పలికి యా
సారథి యూఱడిలం బలు,సారులు నోదార్చి గుహుని ♦ సరసమనీషున్. ౬౫
చ. కనుఁగొని యుక్తియుక్తముగఁ ♦ గప్రవచోభణితిన్ వచించె నీ
వనుదిన మిందె యుండుమని ♦ యంటివి నేను జనంబులుండు ని
వ్వనమున నుండుటన్నయది ♦ బాగుగ లేదు సదాశ్రమంబులం
దె నిలువనౌను దండ్రియపు♦డేర్పడఁ బల్కిన యాజ్ఞ యట్టిదే. ౬౬ 1966
సీ. జనకుని యిట్టి యా♦జ్ఞను గలవాఁడను గావున మునిజన♦కాంతులకును
దగినట్టి సాధువ్ర♦తంబును బూని నాతండ్రికి మఱియు నా♦తమ్మునకును
సీతకు మేలుకై ♦ చిత్తహితము వారికౌటనే జటల నె♦య్యమునఁ దాల్చి
వనమున కేగెదఁ ♦ గనుక నీవును మఱ్ఱిపాలను దెమ్మని ♦ పలుక గుహుఁడు
ఆ. వానిఁ దెచ్చియిచ్చె ♦ వడి రాజసుతునకు, నంతఁ దమ్ముఁడా ప♦యస్సుతోడ
జటలు దాల్పఁ జేసి ♦ జటలఁ దాను ధరించె, నస్మహాభుజుండు ♦ హర్షమలర.
క. ఈరీతి జటలఁ దాలిచెఁ, బూరుషసింహుండు పిదపఁ ♦ బూనిక జటలన్
[1]జీరాంబరములఁ దాలిచి, వారలు సోదరులు మునుల♦వలె భాసిలఁగాన్. ౭౦
ఆ. సంతసించె గుహుఁడు ♦ సరగున శ్రీరాముఁ
డాటవికులు పూను♦నట్టి వ్రతము
పూని యాసుమిత్ర ♦ పుత్రునితోఁ గూడి
పలికె సాయపడిన ♦ వ్యాధపతికి. ౭౧ 1969

1 తౌ తదా ' చీరవసనౌ - అనిమూలము,

క. వనరాజ్యనాథ! రాజ్యం,బును నేలుట మిగులఁ గష్ట♦ము సుమీ యటుగా
వున దుర్గకోశబలములఁ, గనుచుండు ప్రమాదమొంద♦కయె నీ వెపుడున్!. ౭౨

మ. అని యిక్ష్వాకుకులాభినందనుఁడు నె♦య్యంబొప్ప మాటాడి యా
తని వీడ్కొల్పి విచారమొందకయె సీ♦తన్ లక్ష్మణుంగూడి పో
యెను వేగంబ సురాపగం గనఁగ న♦ల్లంతో త్వరంబోయి గం
గను భక్తిం గని దానిదా తటమునం ♦ గాంచెన్ మహానౌకనున్. ౭౩ 1971

క. ఆనది వడిగాఁ బాఱెడుఁ, గానం దన్నౌక నెక్కి ♦ గంగను దాఁటం
గా నెంచి లక్ష్మణుని గని, తా నిట్లనిపల్కె గుణని♦ధానా! వత్సా!. ౭౪ 1972

క. ఇదె యోడవచ్చి యిచ్చటఁ, గదలక నిలుచున్న దింకఁ ♦ గడువడి నెక్కం
గఁ దగున్ నీకు, భయంపడు, ముదితం గైఁ బట్టి చేర్పు♦ము గదలకుండన్. ౭౫

చ. అనియెను; లక్ష్మణుండు తన♦యగ్రజునాజ్ఞను నాలకించి సీ
తను దొలిఁజేర్పు నావపయిఁ ♦ దమ్ముఁడ! యంచని చెప్పినట్లె స
న్మనసున నొప్పువాఁడగుట ♦ మానుగ నెంచి తదాజ్ఞ యెట్లో య
ట్లనువుగ నావపైకి జన♦కాత్మజఁ జేరిచి తాను బిమ్మటన్. ౭౬ 1974

ఆ. ఓడనెక్కె నంత ♦ నురుతర తేజస్వి, యైన రాముఁడెక్కె ♦ నచటి యోడ;
నంత గుహుఁడు బంధు♦సంతతితో నౌక, నవలిగట్టుఁ జేర్ప ♦ నాజ్ఞ చేసె. ౭౭

సీ. అతుల తేజంబున ♦ నలరారు శ్రీరాముఁ డయ్యోడపై నెక్కి ♦ యవల విప్ర
భూవరులకు జపం♦బుం జేయ నర్హమౌ నట్టి "దైవీంనావ" ♦ మనెడి మంత్ర
మాత్మహితార్థమై ♦ యప్పుడు జపియించి సీతతోఁ గూడ వా♦ర్చి పరమముద
మున మేను పొంగ వి♦ధిని నమస్కారంబు గంగకుఁ జేసె; ల♦క్ష్మణుఁడు విమల

తే. తనురుచిస్ఫారుఁ డల్లె వం♦దనము చేసె
నధిపుఁడంత సుమంత్రుని ♦ నఖిలబలము
తోడ గుహునిని బ్రీతిమై ♦ వీడుకొలిపి
నౌక నడప నాజ్ఞాపించె ♦ నావికులకు. ౭౮ 1976

క. తరువాత నావికులు హెచ్చరికలతో మంచితెడ్లు ♦ సారించుచుఁ ద్రో
యు రయంబున నదిజలములఁ, దరించి దరిఁజేరె నౌక ♦ తత్సమయమునన్.

ఆ. నిష్కళంకకీర్తి ♦ నెగడు జానకి నౌక, గంగ నడుమఁ జేరఁ♦గానె భక్తిఁ
గరయుగంబు మోడ్చి♦గంగానదిని గాంచి, పలికె నిట్లు లలిత♦భంగి మెఱయ.

సీ. జ్ఞానియై తగిన ద♦శరథభూకాంతుని తనయుఁడీ శ్రీరాముఁ ♦ డనఘచిత్తుఁ
డో జాహ్నవీ! ప్రీతి ♦ నొగి నీవు రక్షింపఁ బదునాలుగేడులు ♦ కొదువపడక
యుంపఁ గాననముల ♦ నుండి జనకునాజ్ఞ నంతరాయము నొంద♦కట్లు తీర్చి
యనుజుని నన్నుఁగూడి ♦ యంబ! యిచ్చటికిని మరల వచ్చినయప్డు♦మంగళముగ

తే. వచ్చినందులకయి మదిఁ ♦ బ్రమదమంది
సర్వకామసమృద్ధినీ! ♦ చారుకీర్తి
శాలినీ! నిన్నుఁ బూజింతు ♦ సాంద్రభక్తిఁ
ద్రిపథగవు గావె? సతతంబు ♦ దేవి! నీవు. ౮౫ 1979

చ. కనుకనె బ్రహ్మలోకమును ♦ గాంచిన దానవె నీవు భూస్థలం
బునను సముద్రపత్నివయి ♦ పొల్చిన దానవు మంగళాంగి! నీ
కు నెలమి వందనం బిడెదఁ ♦ గోర్కి నుతించెదఁ బూరుషేజ్యుఁడై
తనరు నితండు క్షేమముగఁ ♦ దా నిటఁ జేరి స్వరాజ్యమొందినన్. ౮౬ 1980

క. నే నీకుఁ బ్రియముఁ గోరుచు, ధేనువు లొకలక్ష సంఖ్య ♦ దివ్యాన్నము మే
లైనట్టి వస్త్రములు ధా,త్రీనిర్జరవరుల కిత్తు ♦ దేవీ! మఱియున్. ౮౭ 1981

సీ. పురవర్యమునకు నే♦మరలవచ్చిన యంతఁ బ్రియతచిత్తముతోను♦రాఘటముల
వేయింటి నొసఁగెద ♦ విపులమాంసంబన్నమునకు మాఱుగ నిచ్చి♦నినుసమర్చ
నము చేయుదాన; నీ విమలతీరంబున వసియించునట్టి దే♦వతల నెల్లఁ
బూజింతుఁ ద్వత్తటం♦బునఁ గల మణికర్ణికా ప్రయాగాది స♦కలసుతీర్థ
తే. ములను గాశ్యాది సురగేహ♦ములను భక్తిఁ
బూజలం దన్పుదాన; నో♦పుణ్యనిలయ
యనఘుఁడీ దీర్ఘబాహువు ♦ వని వసించి
దాని విడిచి ననుం గూడి ♦ తమ్ముతోడ. ౯౦౪ 1982

క. మరలం గుశలంబున న,ప్పురవరముం జేరుఁగాక ♦ పొంగుచు; నని యా
కరణి ననిందిత; యగుచుం, గరణీయములందు నేర్పు♦గల జానకియున్. ౯౧౪

క. సురశైవలినిం బలుకుచుఁ, ద్వరగా దక్షిణతటంబుఁ ♦ దాఁ జేరఁగ న
ప్పురుషలలాముఁడు శత్రుని, కరభయదుఁడు రాముఁడంత ♦ గంగాతటమున్.

ఆ. చేరి నంత నొకఁ ♦ జెచ్చెఱ విడిచి య,న్వాలి తటంబు నొంది ♦ భ్రాతతనదు
పత్ని వెంట రాఁగఁ ♦ బయనమ్ము చేయుచు, నమ్మహాభుజుండు ♦ ననుజుఁ గాంచి.

చ. విను జనులుండు చోట జన♦బృందము లేని మహిన్ సురక్షణం
బునఁ బ్రయతాత్మతన్ మెలఁగఁ ♦ బోలును నీకు నదృష్టపూర్వని
ర్జనవనముంగనంగ నిఁక ♦ సత్వరఁ బోవుచునున్నవార మం
దునసె ప్రమాదముం గనక ♦ తోరఁపుశక్తిని గాచుటొప్పుఁజూ. ౯౪౪ 1986

క. అనుజా! ముందుగ నీవును, జనుమా! నీవెంట వచ్చు ♦ జానకి నిను సీ
తను గాచుచు మీయిద్దఱి, వెనుకనె నే వచ్చువాఁడ ♦ విధ మిది చనఁగన్.

క. పురుషలలామా! మనమొ,క్కరి కొక్కరు గాచుచుండఁ♦గాఁ జను నిఁకనే
వరుస నదే పనిగా నీ, తరుణము గడచనిన మరల ♦ దానిం గూర్పన్. ౯౬౪

క. సులభంబు గాదు; గావున, నలయక తగినట్టి కాల♦మం దెచ్చరికం

గలిగియె యుండందగు; నీ, యిలాత్మజయుఁ గష్టమొందు ♦ నీవనభూమిన్.

సీ. విజనసమ్మర్దమై ♦ విగతసస్యక్షేత్రపుష్పవనంబయి ♦ పొలుపు దప్పి
విషమమార్గంబయి ♦ పెనులోఁతుగల్గిన స్థలములు గల యీ♦విశాలవనము
సీత యిద్దియె ప్రవే♦శించెడుఁ గనుక నీ వనవాసదుఃఖంపు♦భంగి నెఱుఁగఁ
గలదని రాముండు ♦ పలికిన విని సుమిత్రానందనుఁడు ముందు ♦ తాను బోయె
తే. నతని వెనుకనె సీతయు ♦ నామె వెనుక
రఘుకులానందదుండగు ♦ రాముఁ డరిగె
జాలిఁ బుట్టింపఁదగిన ద♦శను గను నల
సారథియు రాముఁ డద్దరిఁ ♦ జేరుదనుక. ౯౯ 1990

క. కనుఱెప్ప వేయకాదృతిఁ, గనుచునె నిలుచుండి దూర♦గతుఁడై యంతం
జనుటన్ రాముఁడు తనకుం, గనఁబడమిన్ దృష్టిసురలఁ♦గాఁ జేసి వగన్.

క. మనమునఁ గుందుచు విడిచెన్, గనుగవ గలఁగంగ బాష్ప♦కణముల నంతన్
దనమహిమ లోకపాలుర,కు నిభంబై చెలఁగ నెల్ల♦కోర్కు లొసఁగుచున్.

సీ. మహితాత్ముఁడై జన♦మండల హితుఁడునౌ రాముఁడాసురనది♦రయమువీఱ
దాఁటి ప్రయాణమై ♦ తగు సస్యములు గల్గి సంతసంబిడుచున్న ♦ జనపదంబు
వత్సనామకమును ♦ వరుసఁ జేరెను నటవార లాఁకలి గొని ♦ వారిజాక్షి
నొకచోటఁ జక్కఁగ♦నునిచి వేఁటకుఁ జని మనుఁబోతుఁ బంది దు♦ప్పినిని నల్ల
తే. చాఱలలరారు దుప్పి నీ♦జంతువులను
జంపి తచ్ఛుద్ధమాంసంబు ♦ సంగ్రహించి
జానకిం గూడి శీఘ్రము ♦ మ్రానుకడకు
నిలువఁ బోయిరి రవిక్రుంకఁ ♦ గలతఱిఁ దగ. ౧౦౨ 1993

ఏఁబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౫౩ - వ సర్గము.

—రాముఁడు పరితపించుచు లక్ష్మణుని నింటికిఁ బొమ్మనుట—

క. మనసుల రంజిలఁ జేసెడు, మనుజులలో మేటి రాజ♦మండనుఁ డగు న
జ్జనపతి కుమారచంద్రుఁడు, చని తరుమూలమున రాత్రి ♦ సంధ్యను భక్తిన్.
తే. తగ నుపాసించి తనముద్దు♦తమ్మునిఁ గని
పలికె నాత్మీయరాజ్యంబు ♦ వెలుపలను సు
మంత్రు విడనాడి యడవుల ♦ మనము జరపు
రాత్రులం దిద్దియే తొలి♦రాత్రి సుమ్ము. ౧౪ 1995

క. దీనిం గుఱించి దుఃఖముఁ, బూనం దగ దింక నేఁడు ♦ మొదలుగ నిశలం
ధ్యానిన శ్రద్ధన్ మేల్కొనఁ, గానే తగు వినుము దాని ♦ కారణమెల్లన్. ౨౪

క. సీతాయోగక్షేమము, లీతఱి మన యిరువురందు ♦ నే యేర్పడియెం
గా తమ్ముఁడ! యీరాత్రిని, నేతీఱునవో శ్రమించి♦యే గడుపఁదగున్. ౩౫

క. తొలిఁజేయికానఁ గష్టం,బులనే సూచించు నైనఁ ♦ బుత్తమెటులో యీ
యిల గుడిసె వేసికొని యి,మ్ముల నిద్రింపంగఁ గాల♦ము గడిచి చనియెన్. ౪

క. మునుపే తృణపర్ణాదులఁ, గొనిపఱచి పంరుడి యెట్లొ ♦ ఘోరంబగు రే
యిని దీనిఁ బుత్తమని మె,త్తనిశయ్యఁ బరుండ మిగులఁ ♦ దగు నాతండున్. ౪౫

చ. ధరణిఁ బరుండి లక్ష్మణునిఁ ♦ దాఁ గని మంగళవాక్కులొప్పఁగాఁ
గరుణచెలంగఁగాఁ బలికె ♦ క్ష్మాపతివశ్యుఁడు తండ్రి చింత ని
త్తరుణమునందె నిద్రఁగనఁ ♦ దానుఁ బరుండును గాని నిద్ర యె
క్కరణిని బట్టు? నిద్దురను ♦ గానకయే యతఁడుంట సత్యమా. ౫౫ 2000

చ. తనదగు వాంఛయే ఫలముఁ ♦ దద్దయుఁ గాంచెను గానఁ గైక తు
ష్టినిఁ గనఁజాలియుండుఁ దన♦చిన్నికుమారుఁడు రాఁగఁ గాంచి యా
తని కభిషేకమున్ జరపఁ ♦ దద్గతరాజ్యము సుస్థిరంబుగాఁ
దనర నొనర్పఁగోరి యల ♦ తండ్రిని జంపకయుండునే కదా. ౬ 2001

*సీ. పురుషార్థనిస్పృహుం♦డరయ మహాత్ముఁడై క్రాలియుఁదారాజ్య♦కారణమునఁ
గైకను నిందింపఁ ♦ గడఁగుట న్యాయము గాదని యెఱిఁగియు ♦ గాదిలి యను
జాతు నయోధ్యకుఁ ♦ జనుమని మునుముందుఁ జెప్పఁగఁ బూని త♦చ్చిత్తకోప
మును శాంతి నొందించి ♦ పనుపఁగా నెంచుచు నాతని మతము నె♦యనుసరించి
తే. నింద చేయుచు మఱియును ♦ నేర్పుమీఱఁ
బలికెఁ దండ్రి యనాథుఁడు ♦ వార్ధకమునఁ
బీడితుఁడు నైనవాఁడు, నే ♦ విడిచి వచ్చి
తినిగదా లక్ష్మణా! యెట్టి♦తీరుఁ గనునొ. ౬౫ 2002

క. విను మాతఁడు కామాత్ముఁడు, గనుకన్ గైకేయి వశముఁ ♦ గని యుండునిఁకే
పని చేయఁగలండాతఁడు, మన యిప్పటి శ్రమము రాజు♦మది విభ్రమమున్.

క. కనఁగా ధర్మార్థములను, ఘనమై కామంబె మించఁ♦గాఁ జాలును సు
మ్మని నాకుఁ దోఁచుచున్నది;, విను. లక్ష్మణ! యెవ్వఁడే న♦విద్వాంసుండున్. ౭

చ. తనదగు నిచ్చరీతి సత♦తంబుఁ జరించు కుమారు నొక్కకాం
తను బ్రియమొందఁ జేయ ననుఁ ♦ దండ్రి త్యజించినయట్లు భూస్థలం
బున విడనాడునే విడువఁ ♦ బూనఁడు సుమ్మల కైకయీసుతుం
డనుదిన మొక్కఁడే క్షితిపుఁ♦డై తగఁ గోసలదేశమంతయున్. ౧౦౫ 2005

* అనాథశ్చ హి వృద్ధశ్చ మయాచైవ వినాకృతః-అనిమూలము. దీనికి గోవిందరాజవ్యాఖ్య ననుసరించి సీసపద్యము వ్రాయఁబడినది గాని స్వకల్పితము గాదని తెలియందగు.

తే. అలరుచుండఁ బాలింపఁగాఁ ♦ గలఁడు వాఁడె
భార్యతోడ సుఖంబుండు ♦ వాఁడు సుమ్ము
కటకటా! యీడుచెల్లిన ♦ కాలమునిటు
దంష్ట్రి పొంద నే నడవులఁ ♦ దగ వసింప. ౧౪ 2006

క. అతఁ డొక్కండే సర్వ,క్షితిఁ దొక్కి మొగంబె యగుచుఁ ♦ జెలువారుఁ గదా
క్షితి నర్థధర్మముల విడిచి తగం గామంబు నెవఁడు ♦ చెందునొ మదిలోన్.

తే. అతఁడు దశరథుపోలిక ♦ నాపదలను, నిట్లు పొందు శీఘ్రంబుగ; ♦ నింటఁ గైక
పతి మృతికి నాదు వనసన్ని ♦ వాసమునకు, భరతునకు రాజ్యసిద్ధికి ♦ వచ్చిచేరె.

క. అని నాకుఁ దోఁచుచున్నది, విను సౌమ్యా! కైక తనకు ♦ వెలసిన సౌభా
గ్యనిరతిమదమోహితయై, కనికరమును విడిచి యిపుడు ♦ కౌసల్యను దాన్.

క. ననుఁ బట్టి సుమిత్రను బాధను బొందఁగఁ జేయకున్నె ♦ తమ్ముఁడ! వారిన్
దనచేతనైన దనుకన్, వనటం బొందించు నేమి ♦ పలుకుదు నింకన్. ౧౫

క. ననుఁ గూర్చి సుమిత్రాంబయు, ఘనకష్టము లొందకుండుఁ ♦ గాక; యిటకుఁ జెం
తనె యున్న దయోధ్యాపుర,మనుజా! వేకువనె లేచి ♦ యరుగుము పురికిన్.

క. నేనొక్కఁడనే పోయెద, జానకితో నడవి కింక ♦ సద్మమున వగం
బూని యనాథగ నుండిన, మానిని నాతల్లిఁ గనుము ♦ మంజులహృదయా!.

క. నీ వామెకుఁ బెనుప్రాపై, పావనరీతులను దేర్పు ♦ వగఁ గుందని య
ట్లో వరహృదయా! కైకయు, భావింపఁగ నీచకర్మ ♦ పరమతి సుమ్మీ!. ౧౬

క. తనకుం గల పగఁ దీర్పఁగ, ననువు పడెంగా యటంచు ♦ నవమతి నేదే
నొనరింపవచ్చు నాప్రియ,జననికి నటుచేయకుండఁ ♦ జయ్యనఁ జనుమా! ౧౭

క. భరతుఁడు ధర్మజ్ఞుండగు, సరగున నీవరిగి నాదు ♦ జననీ రక్షా
పరతంత్రుఁడౌ విధంబున, భరతునకుం జెప్పి యతని ♦ వశమున నుండన్. ౧౮

చ. జననికిఁ జెప్పి యప్పనము ♦ సల్పుము; లక్ష్మణ! నాదు తల్లి యే
జననమునందొ యెవ్వరినొ ♦ చానల వారి తనూజసంతతిం
గనుఁగొనకుండఁ జేసె నన ♦ గా నది యబ్బురమే నిజంబయాఁ
గనుకనె యిట్టి యాపదలఁ ♦ గాంచెను దప్పునె యిద్ది యేరికిన్. ౧౯ 2016

తే. చాలకాలము నన్నుఁ గౌ ♦ సల్య కరుణఁ
గష్టముల కోర్చి పెంచె నిఁ ♦ కను మదీయ
సేవలోనగు ఫలములఁ ♦ జెందఁదగిన
తఱిని విడనాడి వచ్చితిఁ ♦ దల్లి నేను. ౨౦ 2017

ఆ. ఇట్టి నాదు జన్మ ♦ మేటికి లక్ష్మణా!, యేను గన్నతల్లి ♦ కిటు లనంత
శోక మొసఁగినాఁడ ♦ క్షోణి నేకాంతకుఁ, బుట్టకుండుఁ గాక ♦ యిట్టికొడుకు.

*సీ. అంబ రక్షించు తి♦ర్యగ్జంతు వొనరించునంతమాత్రము మో♦మైనఁగలుగఁ
జేయంగఁ బడదు నా♦చేతనంచుఁ దలంచి యప్పుడు పల్కెఁ బ్రి♦యానుజన్మ
మద పేక్షచే నధి♦కదయావిశిష్టయౌఁ బోషిత శారిక ♦ పూజ్యజనని
యందంచుఁ దలఁచెద ♦ నమలమతీ! దానినుండి వినంబడు♦చుండును "శుక
పాదమారేర్దశ♦పరమప్రయత్నతో" యని యట్టి సద్వాక్య♦మునను దోఁచు

తే. నర్థము లమూల్యములు గావె ♦ యట్టివాక్య
మునను నాతల్లికిం గల్గు ♦ ముదములో ర
వంతయేని యొసంగలే♦నైతిఁ గాన
నిష్ఫలంబగు నాజని ♦ నిశ్చయమిది. ౨౨ 2019

సీ. అని తలంచెదను బ్రి♦యానుజా! మందభాగ్యమ్మున నొప్పుచు ♦ నాత్మజన్మఁ
గనియు గార్యములేక ♦ కడువగఁ గుందుచు నున్న నాతల్లికి ♦ నొక్కకొంత
యేనుపకారంబు ♦ నిపుడు చేయని నన్నువంటికుమారుని ♦ వలన నేమి
యుపయోగముండునో♦యూహింపఁగాఁజాల; నదిలేకయున్న నే♦మాయెఁగాని

ఆ. మందభాగ్యయగుట ♦ మానిని కౌసల్య,ననుఁ దొఱంగి దుఃఖ♦మునఁగృశించి
పడియె శోకజలధిఁ ♦ బరజనమర్దనా!, నేను గోపగింతు ♦ నే నొకఁడనె. ౨౩

చ. కడఁగి యయోధ్యయన్ పురినె ♦ కాదు ధరాస్థలినెల్లఁ దూపులన్
వడివడి నాక్రమింపఁగల♦వాఁడనె; యైన నహేతుశౌర్యముం

---

* మన్యే ప్రీతివిశిష్టా సా మత్తో లక్ష్మణశారికా, యస్యా స్తమ్మ్రాచ్ఛ్రియతే వాక్యం శుక పాద మరే ర్దశ-అనిమూలము. నాతల్లిచే రక్షింపఁబడిన తిర్యగ్జంతు వామెకుఁ గల్గించినంత ప్రీతి నైనను నేఁ గల్గింపలేకపోతిఁగదా యని చెప్పుచున్నాఁడు. అని ప్రారంభించి శ్రీగోవిందరాజులు విశేషార్థములు వ్రాసిరి. నాతల్లియగు కౌసల్య పెంచిన శారిక సమీపముననున్న చిలుకను గాంచి యోశుకమా! శత్రువగు పిల్లి పాదము కొఱుకుము. అని చెప్పఁగా నామె యందులకు సంతసిల్లినది. తిర్యగ్జాతియగు నాపిట్ట తన్నుఁ గాపాడిన నాతల్లికిఁ జేసినంత ప్రీతినిగూడ నామెకుఁ బుత్త్రుఁడనై మనుష్యుఁడనైన నేను జేయఁజాలక పోతినే. కాఁబట్టి యాపిట్టయే యీవిషయమున నాకంటె మేలని తలంచెదను. అని సారాంశము. విశేషార్థసారాంశమేమనఁగా: యస్యాః-అనునది పంచమావిభక్తి. యస్మాత్-అని లింగపరిణామము గావించి యేయాచార్యునినుండి వాక్యం=రహస్యమంత్రరూపవాక్యము, హేశుక=శుకసమానవర్ణుఁడవగు నోభగవానుఁడా! అరేః=విరోధిభూతమగు సంసారముయొక్క, పాదం=ఆధారమును (సంసారబీజభూతాహంకారమమకారములను), దశ=నివర్తింపఁజేయుమా. అనునది శ్రూయతే=వినఁబడుచున్నదో; అని యిట్లు ప్రకరణబలమున నర్థముల వ్రాసిరి. ఈయర్థమును దెనుఁగున వ్రాయుచు నాపదములనే యనుకరణముగా నుంచితి. ఇంతకన్నఁ బెంచి వ్రాసినచో రసమొదవదని నాకుం దోఁచినది. తక్కినవ్యాఖ్యాత లీ విషయమున వదలిరి. కాన పైవ్యాఖ్య కిది ఛాయవంటిదగునని నాభావము పాఠకులు గ్రహించి మన్నింపఁదగు.

గడువెలయింపరాదుగద? ♦ కాన నధర్మజలోకనింద క
ప్పుడు పరలోకహానికిని ♦ భూరిభయంబును గంటి లక్ష్మణా!. ౨౬ 2021

తే. కాన నభిషేకకృత్యంబు ♦ నేనుఁ బూన
కున్నవాఁడనటం చని ♦ యొగిని విజన
మైనయట్టి వనంబున ♦ నాస్యమందు
బాష్పములు గ్రమ్మ మఱి యెన్నొ ♦ పలికి మఱియు. ౨౭ 2022

క. ఆరాత్రి యంత వగచుచు, నారాముఁడు పలుక నాల్క ♦ యాడక యట్లే
యూరకయుండె; ననంతర, మారాముఁడు తనకుఁ దానె ♦ యట్లుండుటచేన్.

ఆ. మంటలేని యగ్ని ♦ మాడ్కి నిర్వేగాబ్ధి, వలెఁ జెలంగఁ గాంచి ♦ లలితభణితి
నతని నూఱడించు ♦ చనియె లక్ష్మణుఁ డిట్టు, లస్త్రధరులమేటి ♦ వరయరామ!.

క. నరపతివి నీవయోధ్యా, పురమును విడనాడి రాఁగఁ ♦ బొంక మెడలఁ జం
ద్రరహితరాత్రివలెన్ రుచి, విరచితమై యుంట నిజము ♦ వినుమో రామా!.

చ. పురుషవరుండవయ్యు నిటు ♦ పోలని పద్ధతిఁ దాపమొందఁగాఁ
దరుణమె యిద్ది యుక్తమొకొ ♦ తావకచింతయు నన్ను జానకిన్
బురికొలిపెన్ విచారమున ♦ మున్గఁగఁ జేయఁగఁ గాన నిప్పుడి
క్కరణి విచారముం గొనుట ♦ కార్యము గాదని యెన్నుమా మదిన్. ౩౦

సీ. తెల్లవాఱఁగనె న ♦ న్నల్లనఁ జనుమంటి వయ్యయోధ్యకు విన ♦ వయ్య మనవి
నినుఁ బాసి జానకి ♦ నిల్వఁ జాలదు, సీతవలె నేను నిన్నెడఁ ♦ బాయఁజాల
జలములనుండియె ♦ వెలువరించిన మత్స్యములపోల్కి నిద్దఱ ♦ మునుముహూర్త
కాలమైనను మనఁ ♦ జాలము జనకాదులను గావఁ జనునని ♦ యనువదించి

తే. తీవు శత్రునిషూదనా! ♦ యిపుడు నిన్ను
వదలి జననీజనకులను ♦ భ్రాత, మఱియు
స్వర్గమును నైనఁ జూడంగఁ ♦ జనుట కొల్ల
ననియె; నంతట నాస్థాన ♦ మందె యతఁడు. ౩౨ 2027

చ. జనకజఁ గూడి నెమ్మదికి ♦ శర్మముగాఁ దగఁ గూరుచుండి చెం
తనె వటమూలమందు సుఖ ♦ ధామముగాఁ గయిచేసినట్టి శ
య్యను గని చిన్నతమ్ముని న ♦ హోయనిమెచ్చుచు నందుఁ జేరి యా
జనకజతోడ ధర్మమతి ♦ చక్కఁ బరుండె ననంతరంబునన్. ౩౩ 2028

*సీ. అరినిషూదనుఁడగు ♦ నారాముఁ డవ్విధి వనవాసమును గూర్చి ♦ తనకు నాదృ
తిని న్యాయరీతిని ♦ ననుజుఁడు చెప్పిన వచనంబులన్ విని ♦ పలుకకుండి

---

* సమా స్సమస్తా విదధే పరంతపః ప్రపద్య ధర్మం సుచిరాయ రాఘవః-అని మూలము. రాముఁడు లక్ష్మణోక్తమగు నాదరోక్తిని విని చాల యోజించి తమ్మునకుఁ దనతో నన్ని సంవత్సరములు వనవాసముచేయ ననుమతి యిచ్చెనని మహేశ్వరతీర్థాభిప్రాయము.

చాలసేపటికి యో♦జనచేసి ధర్మంబుఁ బూని లక్ష్మణుఁ దన♦తోన యన్ని
వత్సరంబులు వన♦వాసంబుచేయుట కాజ్ఞనొసంగె న♦య్యవసరమున
తే. రఘుకులార్ణవచంద్రులా ♦ రామలక్ష్మ
ణులు విజనమైన వని మహా♦బలము మీఱి
గిరుల సానుతటంబులఁ ♦ దిరుగు సింగ
ములవలెఁ గనరైరి తో♦ట్రిలుట భీతి. ౩౪ 2029

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౪ - వ సర్గము.

రాముఁడు భరద్వాజాశ్రమమున కరుగుట.

క. ఈరీతి ముప్వురా శుభ,మౌ రాత్రి మహాద్రు,మూల♦మందె గడిపి యా
నీరజబంధుపు పొడువఁగ,నే రయమునఁ దరలి రడవి♦కేగు తలఁపుమై. ౧ 203

చ. సురుచిరకీర్తిఁ గన్న యల♦శూరులు జానకితో మహావనం
బరుదుగఁ దోఁపఁ జొచ్చి, వని ♦ నచ్చట నీవలకెన్నఁడేని దృ
క్సరణిఁ గనంగరాని వన♦సంధుల మంజులదేశసంతతిన్
బరమముదంబునం గనుచు ♦ స్వర్ధునియున్ యమునాప్రవాహమున్. ౨-౩ 2031

ఆ. ఒక్కచోటఁ గూడి ♦ యుండుస్థలంబున, కరిగిరంత రాముఁ ♦ డడవిఁ గష్ట
ములను గాంచరాని♦లలితమార్గంబునఁ, జనుచు వివిధతరులఁ♦గనుచుఁ బోయి.

క. సురపథమధ్యస్థలి భా,స్కరుఁ డల్లన దాఁట ననుజుఁ ♦ గని యిట్లనియెన్
ధరనిందె ప్రయాగాహ్వయ, పరమక్షేత్రంబు గలదు ♦ పరికింపు మిదే. ౪

తే. దీనిచుట్టును భగవంతుఁ♦డైన యగ్ని
ధ్వజము ధూమము లేచె ను♦జ్జ్వలముగాఁగఁ
జూడుమా! భరద్వాజుఁడు♦న్నాఁడు చెంత
ననుచుఁ దలఁచెద జాహ్నవి ♦ యమునయు నిట. ౫ 2034

క. కలిసెను గావున సంగ,స్థలమునకున్ వచ్చితిమి ని♦జంబుగ నదిగో
సలిలము లురవడిఁ దాఁకుట, వలనం గల్గెడు రవంబు ♦ వరుసఁగ వినవో. ౬

క. వినుమా! యాశబ్దంబును, వనమున జీవించునట్టి ♦ వారు నఱికివై
చిన దారువులంతటఁ గ,న్గొనన య్యె మునీంద్రచంద్రు ♦ [1]కువలయసీమన్. ౭

క. చెలువారెడు వివిధద్రు,మములు గన్పడుచున్నవనియె; ♦ మోదంబున న
వ్వీలుకాండ్రిద్దఱును సుఖము,గ లలితమార్గమ్మునడచి ♦ [2]గ్రహపతి వ్రాలన్.

---

1 కువలయసీమన్=భూభాగమునందు. 2 గ్రహపతి=సూర్యుఁడు.

తే. జాహ్నవీనది యమునయు ♦ సంగమించు
నెచట నందున్న మునిదగు ♦ నుచితపర్ణ
శాల కంతికమునఁ దగు ♦ సాధువనముఁ
జేరి, రయ్యాశ్రమముఁ బ్రవే♦శింపఁ దలఁచి. ౮ 2038

సీ. తనుఁ జూచి మృగపక్షి♦తతులు భీతిల్లంగ గడియ సేపేగి య♦ప్పుడమిసురుని
చెంత కేగఁగఁ దన ♦ చిన్నితమ్ముఁడు సీతయును వెంటనడచిరి ♦ ముని వనంబు
చేరి మానిని జూడఁ ♦ గోరుచు సాయాహ్నమగుటచే నగ్నికృ♦త్యంబుఁ దీరు
టను బ్రతీక్షించుచు ♦ మునికి దూరంబుననే యుండి రమ్మౌని ♦ యెంతో తీవ్ర
తే. నియమమున నొప్పి యోగైక♦నిరతిఁ గాంచి
తపము బలిమిని జ్ఞాననే♦త్రంబుఁ బడసి
కృత్యములఁ దీర్చి శిష్యసం♦కీర్ణుఁ డగుచు
నుండ నంతట నతని రా♦ముండు గాంచి. ౧౧ 2039

చ. కరములు మోడ్చి లక్ష్మణుఁడు ♦ కాంతయు నంజలులొప్ప రాఁగ మా
నిరమణుఁ జేరి మ్రొక్కి రతి♦నిశ్చలభక్తుల; నంత రాముఁడా
ధరణిసురేంద్రుతోఁ బలికెఁ ♦ దమ్మెఱిఁగింపఁగఁగోరి యోమునీ
శ్వర! రఘువంశజాతులము ♦ వచ్చితి మీవనికిప్పుడే తగన్. ౧౨౺ 2040

సీ. దశరథభూజాని ♦ తనయులమగు మేము రామలక్ష్మణులను ♦ నామకులము
కల్యాణి యగు నిది ♦ కాంత నాకగు సీతయని పిల్వఁబడుచుండు♦జనకపుత్రి
యిది యనిందితశీల♦యే గాన విజనమౌ వనమున కేతెంచె ♦ నను గుఱించి
దృఢనియముండయి♦యెసఁగు నాప్రియసోదరుఁడువీడెయీలక్ష్మ♦ణుఁడును నేను
తే. దండ్రిపంపున వనికేగఁ ♦ దలఁపఁ దాను
వచ్చినాఁడు మహాత్మ! యా♦వసుమతీశ
చంద్రునాజ్ఞఁ దపోవన♦స్థలికి మేము
పోవుదుము; తండ్రియాజ్ఞఁ, ద♦పోవనమున. ౧౩౺ 2041

క. ఫలమూలంబులఁ దినుచున్, గలుషహారంబైన వ్రతముఁ ♦ గాంచి జనకునా
జ్ఞ లలిన్ బాలించుచు ని,మ్ముల ధర్మముఁ బూని యుందు♦ము మునీశ! తగన్.
చ. అని రఘురాముఁ డాత్మవిధ♦మంతయుఁ జెప్పఁగ ధర్మచిత్తుఁడా
మునియును బుద్ధివైభవముఁ ♦ బూనిన రామున కాతిథేయముం
గొనకొని చేయ శీఘ్రముగ ♦ గోవును నర్ఘ్యజలంబుఁ బ్రీతిఁ దె
చ్చెను ఫలమూలకల్పితవి♦చిత్రరసాన్నము నిచ్చి వారలన్. ౧౬౺ 2043

తే. గారవింప నివాసంబు ♦ కమ్రరీతి
నేర్పఱిచెను; దర్వాత ♦ నెలమిఁ బక్షి
మృగములెల్లను దనచుట్టు ♦ మిగులు తనదు
శక్తి రామునిశక్తిని ♦ సరగఁ గొలువ. ౧౮౺ 2044

క. మునులను గూడియె శ్రీరా,ముని రాకకు నలరి మౌని♦ముఖ్యుఁడు ప్రీతిం
గనిపూజించుచు స్వాగత,ము నడిగె రాముండు దమిని ♦ మునిపూజఁ గొనెన్.

సీ. తనపూజ గ్రహియించి ♦ తగఁ గూరుచున్నరా
మునిఁ గాంచి యమ్మౌని ♦ యనియె ధర్మ
సంయుక్తముగ రామ♦చంద్ర! నీవిచటికిఁ
జిరకాలమునకు వ♦చ్చితివి చూడఁ
గలిగితి నిన్ను ని♦ష్కారణంబుగ వన
మునకుఁ బంపుటయును ♦ వినినవాఁడ
మనమున ధ్యానించు♦చునె యుంటిఁ గన్నుల
నెదుట నిప్పుడు కంటి ♦ నేమి చెప్ప

తే. వాఁడ, నాభాగ్య మియ్యది ♦ భవ్యపుణ్య
నదులు కలిసెడు స్థలము జ♦ననికరవిర
హితము రమణీయమునగు నీ♦విందు సుఖము
గా వసింపుము రామ! శ్రీ♦కలితధామ!. ౨౨ 2046

క. అనుచు భరద్వాజుఁడు చె,ప్పిన వాక్యము నాలకించి ♦ వితతజనహితం
బును గోరు రాముఁ డమ్ముని, కనియెన్ శుభవాక్కులొప్ప♦నటుమహితాత్మా!.

*క. పురజనపదవాసులకీ, ధరణీస్థల మంతికముగఁ ♦ దనరారెడు ని
త్తరుణిన్ ననుఁ గనఁ గోరెడు,పురుషులునులభముగఁజూడఁ♦బోలునటంచున్.

*ఆ. తలఁచి సత్తురనుచుఁ ♦ దలఁచెద నిచటికిఁ, గాన నిందు నుంట ♦ మానసమున
కింపుగాదు జనుల ♦ కేరికిఁ దెలియని,దా రహస్థలంబు♦నందె యెలమి. ౨౫

*క. జనకజ సుఖమునె పొందం,గను జాలినదౌట సుఖము♦గా విహరింపం
గను దగిన యాశ్రమస్థల,మును జెప్పుము మదిని నెన్ని ♦ మునిగణతిలకా!. ౨౬

సీ. సకలమెఱింగిన ♦ జాణవు రావణుఁ జంప గూఢమ్ముగ ♦ క్షమ జనించి
నట్టి నారీతుల ♦ నందఱకుం దెల్పి తేని విష్ణువుగ న♦న్నెఱిఁగి సీతఁ
బద్మజగానెంచి ♦ పరికింప వత్తురు కానఁ బ్రసిద్ధంబు♦గా వసింప
నొల్లను; గావున ♦ నురుతరమహిముఁడనైన నాయందు నీ♦జానకి తగు
జగముల కాధార♦ముగ నొప్పి బ్రహ్మరుద్రాదులకంటె న♦త్యధికతఁ దగి

ఆ. యున్న నన్ను నీవ ♦ యొక్కఁడవే యతి
ప్రియుఁడ వగుట నొంట♦రిగనె దెలిసి
కొనుము భూసురేంద్ర! ♦ గుహ్యరూపమ్మును
దెలియపఱపఁ బూన♦వలదు సుమ్ము!. 2051

* ౨౪, ౨౫, ౨౬ శ్లోకములకు. మహేశ్వరతీర్థులవారు సామాన్యార్థమును వ్రాసి "వాస్తవార్థస్తు" అని వ్రాసినందునఁ బ్రత్యేకముగా నిట సీసపద్యము చెప్పఁబడినదని యెఱుంగవలయు.

క. అనియె, భరద్వాజుఁడు రా,ముని శుభవచనముల విని ప్ర♦మోదంబున రా
మునితో నర్ఘ్యగ్రాహక,మునయి తగం బల్కె విను సు♦ముఖముగ వత్సా!. ౨౭

సీ. మునిజన సేవితం♦బును బవిత్రమునయి కనుఁగొనఁగ సుఖదం♦బునయి యిచటి
కిని బదిక్రోసులఁ ♦ గనఁబడు గిరియొండు చిత్రకూటాహ్వము♦చేఁ జెలంగుఁ
గోఁతు లెలుంగులుఁ ♦ గొండముచ్చులు నందు గల వమ్మహాగిరి ♦ గంధమాద
నాద్రికిఁ దుల్యమై ♦ యలరారునది నీకు వాసయోగ్యంబయి♦వఱలు, నరుఁడు

ఆ. చిత్రకూటశిఖరి♦శృంగంబులను నెప్డు
గనునొ యపుడె యతని♦మనము పాప
చింతఁ బూనకుండుఁ; ♦ జెచ్చెఱ శుభకార్య
మందె యతనిబుద్ధి ♦ యలరుచుండు. ౩౦ 2053

క. మునివరులెందఱో యచ్చట, మన మలరం గ్రీడ సల్పు♦మాడ్కిఁ బెనుతపం
బును శతవత్సరములు భ,క్తిని సల్పి తదీయమహిమ ♦ దీపించుటచేన్. ౩౧

తే. పట్టుదలచేఁ గపాలాఖ్యుఁ ♦ బరఁగు నాస
నమును వేయుటఁ జర్మకే♦శములు వీడి
యొక కపాలమె మిగుల, గా♦త్రకలితులయి
స్వర్గమును జేరినారు పా♦వనమునీమ!. ౩౨ 2055

క. జనసంకుల విరహితమై, కనుపట్టును జుమ్ము! యద్రి♦గావున నట నీ
వు నివాసము చేయఁగ వ,చ్చునని మదిన్ నాకుఁ దోఁచె ♦ శుభగుణనిలయా!.

తే. ఇందునైనను నాతోడ♦నే వసించి
నీదు వనవాసనియమంబు ♦ నిశ్చలముగఁ
దీర్చుకొనుమని పల్కె యా♦దివ్యమౌని
ధర్మవిదుఁడౌట రామభూ♦తనయలకును. ౩౪ 2057

క. అతని ప్రియానుజునకు వే, యతిథి ప్రియకృత్యవితతి ♦ నాదరమునఁ జే
సి తగన్ వారల వశ్యుల, నతిముదితులఁ జేసికొనియె ♦ నాక్షేత్రమునన్. 33

క. మునిచెంత వసించియె య,జ్జనకసుతాభర్త మిగులఁ ♦ జతురకథలనె
ల్లను జెప్పుచుండఁగాఁ బా,వననిశ యరుదెంచె నంత ♦ వారలు మువురున్.

క. అనిశము సుఖమునె పొందం,గను దగియున్ బడలి మిగులఁ ♦ గాంతం బగున
మ్మునియాశ్రమమున నారా,త్రిని సుఖముగఁ బుచ్చి రెంతొ♦తృప్తిసరఁగన్.

చ. పురుషలలాముఁడైన రఘు♦పుంగవుఁ డంతటఁ దెల్లవాఱఁగా
ధరణిసురర్షి తేజున ని♦తాంతము వెల్గఁగఁ గాంచి మౌనిదా
పరిసరమొంది యిట్లనియెఁ ♦ బావనశీల! మహాత్మ! మీకృపం
బరమసుఖంబుగా నిశను ♦ వాసముచేసితి మిందుఁ జక్కఁగన్. ౩౬ 2061

క. మునివర! మీరానతిని,చ్చిన నింకను వసతి నిపుడె ♦ చేరెద మాజ్ఞన్

గొనుదు మొసంగుమయనఁగా, మునియును నిశయదుగభవ్య♦మూర్తి నిరాముఁ.

సీ. కనుఁగొని పల్కెఁ దీ♦యని ఫలంబులు మూల
ములును దేనెయు నందు ♦ నలరుచుండుఁ
గాన నీవచటికి♦క్కడ నుండి పొమ్ము మ
హాబలా! వాసమ♦య్యదియె నీకుఁ
దగియుండఁ గలదని ♦ తలఁచెద నయ్యద్రి
బహువృక్షయుక్తమై ♦ పరఁగు; గిన్న
రోరగసేవ్యమై ♦ యొప్పి మయూరని
స్వనములఁ దనరారి ♦ సామజేంద్ర

తే. సేవితంబయి ధరలోనఁ ♦ బావనమయి
రమ్యఫలమూలయుక్తమై ♦ రాజిలుఁ గదు
నట్టి యాచిత్రకూటాద్రి ♦ కరుగవయ్య
రామ! సుగుణాభిరామ! శ్రీ♦రమ్యధామ!. ౪౦౪ 2063

చ. అతిరమణీయ భూధరవ♦నాంతరసీమలఁ గుంజరావళుల్
సతతము సంచరించు మృగ♦జాలములుం దిరుగాడుచుండు సం
తతమును జూడఁగాఁ గలవు ♦ తద్గతి వైఖరులెల్ల నిర్ఝర
ప్రతతి, ప్రవాహముల్ చఱులు ♦ బండలు కూడెడు పట్టు లొప్పెడుఁ. ౪౧

తే. గుహలు పాషాణసంధులు ♦ కొమరు మీఱి
యుండు జానకితోఁగూడి ♦ నిండుమదిని
దిరుగుచుం జూచునప్పుడు ♦ దివ్యశిఖరి
వైభవము నీదు మదికిని ♦ భవ్యమగును. ౪౨౪ 2065

చ. వినుమటఁ గొక్కెరల్ సమద♦వృత్తినెసంగు పికంబు లట్టె ని
స్వనములు చేయఁగా బహుళ♦సామజముల్ మృగముల్ చరించి సొం
పును గలిగింప నొప్పు శుభ♦భూధరవర్యముఁ జేరి యందు సీ
తను ననుజన్ముఁ గూడి సుఖ♦ధాముఁడవై వసియింపు రాఘవా!. ౪౩౪ 2066

ఏఁబదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము

చిత్రకూటాశ్రమ గమనము, యమునానదిని దాఁటుట.

క. అరిదర్పభంజనులు భూ,వరపుత్రులు వారు రాత్రి ♦ వసుధామరు మం
దిరమున వసించి వేగిన, తరుణమ్మున మునికి మ్రొక్కి ♦ తద్గిరిఁ గనఁగన్. ౧

క. అరిగిరి మహర్షి మంగళ, కరవాక్కుల నాశిషములఁ ♦ గావించి ప్రయా
ణరతిని వారలు పొందఁగఁ, బరికించి ముదంబు పేర్మి ♦ వారలతోడన్. ౧౪

క. తనయులను వెంబడించెడు, జనకునిగతి వెంటఁబోయె ♦ సమధిక తేజం
బున నలరు భరద్వాజుం, డనియెన్ సార్థకపరాక్ర♦మాఢ్యులతోడన్. ౩ 2069

సీ. మనుజసింహములార! ♦ మహితగంగానదీ యమునలు గలిసియు♦న్నట్టి చోటి
కరుగుఁడు తొలుదొల్త ♦ నచ్చటనుండి మీరలు జహ్నుపుత్రికా ♦ సలిలవేగ
మునఁ ద్రోయఁబడినంత♦ వెనుకకుఁబశ్చిమమునకుఁ బాఱెడుయము♦నను దగంగ
ననుసరించుచుఁ బోయి♦యమున వేగమ్ముగఁ బ్రవహించుచున్నట్టి ♦ వసుధ కేగి

తే. జనులు పూర్వమునుండి య♦మునను దాఁటు
చుండు తీరంబుఁ జేరి యం♦దొక్క తెప్పఁ
గట్టుకొని దాఁటుఁడీ! రఘు♦కాంతులార!
యవలనందొక్క వటవృక్ష ♦ మలరుచుండు. ౬ 2070

సీ. పచ్చనియాకులఁ ♦ బరిఢవిల్లుచుఁ బెక్కు పాదపంబులు చుట్టు ♦ బలిసియుండ
సిద్ధసేవితమయి ♦ చెలఁగు శ్యామాహ్వయమున నొప్పు నయ్యది♦ఘనతరంబు
సీత యద్దానికిఁ ♦ జేతులు ముకుళించి వాంఛాప్రపూర్తికై ♦ ప్రార్థనములు
సలుపఁగాఁ దగు; సీత ♦ యలసి యుండునయేని యందు వసింప నొ♦నట్లు లేక

తే. పోయినన్ మీరలవ్వలఁ ♦ బోవనచ్చ
నచ్చటికిఁ గ్రోశమాత్రంబు ♦ నరిగినంత
నచటఁ గన్పడు నల్లని ♦ యడవి యొండు;
మోదుగులు రేఁగుచెట్లును ♦ మొనసియుండు. ౮౪ 2071

క. వినుఁడీ యమునాతీరం,బునఁ బుట్టిన వెదురుజొంప♦ములు ముచ్చటగాఁ
గనఁబడుచుండును బర్వత,మున కేగెడు మార్గమదియె ♦ ముఖ్యము సుండీ!. ౯

క. పలుసారులు నేఁ బోయితి, నలమార్గము నాశ్రయించి ♦ యద్రికడకు ని
మ్ములఁ జూడ రమ్యమై తగు, సులలితమై యుండు నడువఁ♦జొచ్చినవేళన్. ౯౪

క. వనవహ్ని బాధలుండవు, చనుఁ డమ్మార్గమున నంచు ♦ సాధుమునియు రా
మునకున్ మార్గముఁ జెప్పుచుఁ, దనయాశ్రమమునకుమరలఁ♦దాఁగనిభక్తిన్.

క. మునిపతికి మ్రొక్కి యింటికిఁ, జనుఁ డల్లే పోదమనుచుఁ ♦ జతురోక్తులతో
ననుపఁగ ఘూనియుఁ జనఁగా, ననుజునిఁగని రాముఁడిట్టు♦లనియె మనమిఁకన్.

తే. పుణ్యచిత్తులమే మాని ♦ భూవిభుండు
మనల దయనాదరించెఁగా ♦ యనియె నిట్లు
మానసస్థైర్యమున నొప్పు ♦ మనుజపుంగ
వులగు వారలు యోచించి ♦ యలఘుగతిని. ౧౨ 2076

చ. జనకజ ముందుఁ బోఁ బనిచి ♦ సాధ్విపిఱుందనె పోయి సూర్యపు
త్రిని గని భూరివేగమునఁ ♦ దేఁకువ మీఱఁగఁ బాఱుచుండుఁ గా

వున నీఁక నెట్లు దాఁటనగుఁ ♦ బొంకముగా ననుచింత దోఁప రా
ట్తనయులు వారలిద్దరును ♦ దారువులం గొని వచ్చి వానితోఁ. ౧౩ 2077

తే. ఎండిన వెదుళ్లనుంగూర్చి ♦ యెట్లు కట్ట
నగునో యని వట్టివేళ్లతో ♦ నపుడు గట్టి
పెద్దతెప్ప నిర్మించిరి ♦ వీర్యవంతుఁ
డైన సౌమిత్రి మదిలోన ♦ నరసియంత. ౧౪ 2078

క. చని ప్రబ్బలితీగలనుం, గొని నేరెడు చెట్ల లేఁత♦కొమ్మలఁ గొన్నిం
టిని నతికి తెచ్చి పఱచుచు, జనకజకు సుఖాసనంబు ♦ సమకూర్చె నటన్.

క. సరసీజాలయవలె నిర్భరలావణ్యమున వెల్గు ♦ భార్యను దనదా
కరమూఁతఁగ గొనమందా, తురతిన్ సుంతగొనుదానిఁ ♦ గని రాముండున్.

క. మానినిని దెప్పపయికిన్, దా నెక్కించెను దదీయ♦తతభూషణముల్
భూనాథుఁడు వస్త్రమ్ముల, జానకి పార్శ్వమున నునిచెఁ ♦ జతురత దోఁపన్.

తే. మఱియు గుద్దలి, మేకచ♦ర్మమునఁ గప్పఁ
బడిన పుటికను నాయుధ♦వారములను
సీతచెంతనె యునిచె; నా♦భూతలాధి
పాత్మజులు వీరులగుట నో♦య్యనఁ బ్లవంబు. ౧౮ 2082

ఉ. చక్కఁగఁ బట్టి దానిపయి ♦ జానకి నెక్కఁగఁజేసి యంతఁ దా
మెక్కి ప్రయత్నమొప్పనటు ♦ లేర్పడఁగా నడిపించి దానిఁ; దా
రక్కడ నొడ్డుఁజేరిరి యి♦లాత్మజ యానదిమధ్యభాగమం
దక్కటికంబుతో నదికి ♦ నంతట వందనముల్ ఘొనర్చుచున్ . ౧౯ 2083

సీ. యమునాంబికా! నేను ♦ సుమహితవౌ నిన్నుదాఁటుచున్నాను నా♦దైవతమగు
పతి వనవాసస♦త్వ్రతముఁ దీరుచునేని చక్కఁగా నిక్ష్వాకు♦సాధునృపులు
పాలించినట్టి యా♦పత్తనంబును క్షేమముగఁ జేరినంత నే ♦ మోదమొప్ప
గోసహస్రము నిత్తుఁ ♦ గుంభినీసురులకు శతఘట మద్యంబు ♦ సమధికముగు

తే. భక్తి నైవేద్యముగ నిచ్చి ♦ ప్రణుతిచేయు
దాన నిన్నని ప్రార్థించి ♦ తనకరములు
మోడ్చి మ్రొక్కుచు దక్షిణ♦మునఁ జెలంగు
గట్టుఁ జేరెను మిగుల సు♦ఖముగ నంత. ౨౨ 2084

క. అతివేగంబునఁ బాఱుచు, నతులితభంగములమించి ♦ యవనీజములు
ద్గతి నిరుగట్టులఁ దగనున్నతి మించెడు యమునఁ బ్లవము♦నన్ దాఁటి రొగిన్.

ఉ. వారలు సూర్యపుత్రిక న♦భంగవిలాసము మీఱి దాఁటి త
త్తీరమునం బ్లవంబు నిడి ♦ ద్వీపవతీవనసీమలం బ్రియం

బారఁ బ్రయాణమై చనుచు ♦ శ్యాను మనం జను మఱ్ఱివృక్షమున్
హారితరంబు శీతలము ♦ నై తగు దానిని జేరి రంతటన్. ౨౩౪ 2086

తే. హరితపర్ణంబులం బెక్కు♦గారుదాని, చెంతకుం బోయి భక్తిచే ♦ సీతపలికె
నో మహావటవృక్షమా! ♦ నేనుమలర, నా నమస్కారములఁ గైకొ♦నంగవలయు.

క. వనవాసవ్రతమును నెమ్మిని నాపతి జరుపుఁ గాక ♦ మిగులఁ దమిని నే
నును గౌసల్య సుమిత్రను, ఘనకీర్తిని ద్వరఁగఁ గాంతుఁ ♦ గాక సుఖముగన్.

క. అని కైమోడ్చి ప్రదక్షిణము,ను జేసెను దాని; కంత ♦ మునుకొని తనయా
జ్ఞను మీఱక మెలఁగెడు సీతను సన్నుతచరిత వాంఛి♦తముఁ గోరుసతిన్.

చ. కనుఁగొని రాముఁ డాదయిత ♦ కాననసీమలఁ గష్టమొందెనో
యని పరికించి లక్ష్మణున ♦ కయ్యెడ నిట్లని చెప్పెఁ దమ్ముఁడా!
వనితను వెంటఁ బెట్టుకొని ♦ భవ్యగతిం దగ ముందు పొమ్ము మీ
వెనుకనె సాయుధుండనయి ♦ వేగమ వచ్చెదఁ బూరుషోత్తమా!. ౨౭౪ 2090

క. జనకజ ఫలంబుఁ బుష్పం,బును దేనిని గోరునొక్కొ ♦ పొలఁతి మనసు దే
నిని జూడ నింపుఁ గనునో, యనుజా! యద్దానిఁ దెచ్చి ♦ యాదృతి నిమ్మా!.

క. అనియె నట వారలిర్వురు, చనుచుండఁగ వారినడుమ ♦ జనకాత్మజ యొ
ప్పెను మదగజముల నడుమన్, గనుపట్టు శుభద్విపేంద్ర♦కామిని వోలెన్.

సీ. జానకి ముందెప్డు ♦ తాను జూడని వృక్షమును గాని, చిఱువృక్ష♦ములను గాని
పుష్పంబులం జాలఁ ♦ బొలుపొందు లతఁగాని చూచినయప్పుడు♦సొక్కి రాము
నదియేమి? యిదియేమి? ♦ యనుచుఁ బ్రశ్నించును జానకి కోరిన♦దాని నెల్ల
వెంటనే సౌమిత్రి ♦ విమలపుష్పోత్కట బహుభూజశాఖలఁ ♦ బరమముదము
తే. మీఱఁగాఁ దెచ్చి యిచ్చును ♦ మించుఁ బూన్కి
వారుపోవుచునుండఁ ద♦త్తీరముననె
చిత్రసికతాజలంబులఁ ♦ జెలఁగి హంస
సారసస్వనముల నొప్పు ♦ శైవలినిని. ౩౨౪ 2093

క. కనుఁగొని సీతయు మోదముఁ, గనుచుండెను సోదరు లిటు♦గడువడి యమునా
[1]వనమున నొకక్రోశంబును, జని [2]మేధ్యమృగాళిఁ జంపి ♦ జానకితోడన్.

చ. తిని రిటు తీవ్రకష్టవిత♦తిం గనుచుండియు దీనభావముం
గనని మొగంబు లొప్ప శిఖి♦కమ్రరవంబులు మ్రోయఁ గోఁతులున్
ఘనగజముల్ తగం దిరుగఁ♦గాఁ గనపట్టు వనిన్ జరించి య
జ్జనకజ మెప్పుఁ బొందఁదగు ♦ చక్కని భూమి వసించి రొక్కటన్. ౩౮౪

ఏఁబదియైదవ సర్గము సంపూర్ణము.

---

1 వనము=నీరు. 2 మేధ్యమృగాళిని=పవిత్రమృగసంఘములను.

౫౬ - వ సర్గము.

-----రామాదులు వాల్మీకి యాశ్రమమునకుం బోవుట.-----

క. ఆరేయి గడువ నంతట, శ్రీరాముఁడు నిద్ర లేచి ♦ చెచ్చెఱఁ జెలుని
ద్రారతుని ననుజు మెల్లఁగ, నేరుపునన్ మేలుకొలిపి ♦ [1]నిఖిలరిపుహరా!. ౧

క. వినుమా [2]శుకపికశారికలను వన్యపతత్త్రులెల్ల ♦ హాయిగఁ గూయం
గను దొడఁగెఁ బయనమున కిది, యనుకూలముగాన నింక ♦ నరుగుదమనియెన్.

ఆ. నిద్ర వోవుచుండి ♦ నెమ్మిని రాముండు, కాలమగుటఁ దన్ను ♦ మేలుకొలుపఁ
దెలిసి లక్ష్మణుండు ♦ గలిగిన ప్రాల్మాలి,కను సుషుప్తిశ్రమను ♦ గడఁగి విడిచె. ౩

సీ. తరువాత వారలం ♦ దఱు లేచి యమునా శుభజలంబులను బ్రొద్దు ♦ నజరపఁదగు
స్నానాదులం దీర్చి ♦ సాధు భరద్వాజముని చెప్పినట్టి త్రో ♦ వను దగంగఁ
జిత్రకూటమునకుఁ ♦ జేరంగఁ బోయిరి; తగిన కాలమ్మునఁ ♦ దాను రాముఁ
డరుగుచు ననుజుతో ♦ నబ్జాక్షి సీతతోఁ దొలిబులుతువునను మో ♦ దుగులునాల్గు

తే. తట్ల నెఱ్ఱఁగఁ బూచి ని ♦ తాంతవహ్ని
తమ్ముఁ దగులంగ మాడు చం ♦ దమున నొప్పి
స్వీయపుష్పంబులనె పూసి ♦ చెలఁగ హార
ములను ధరియించి యున్నట్లు ♦ చెలఁగెఁ గనుమ!. ౬ 2099

చ. కనుమవె జీడిచెట్లు సుమ ♦ కాండములెల్లెడ నిండనొప్పి యే
జనులకు దుర్గమంబులయి ♦ సారఫలావళి పత్త్రభార యు
క్తిని దగ వంగి యున్నయవి ♦ తెల్లముగా నివియన్ని యీస్థలం
బునఁ గననయ్యె నాకు నిటఁ ♦ బొందుగ జీవిక సాగుఁ గోమలీ!. ౭ 2100

క. అనుమానమె లేదని తన, యనుజుం గని పల్కె నో ప్రి ♦ యానుజ! యిదిగో
కనుమా! [3]నలుదూములకొలఁదిని మించుచునున్న తేనె ♦ తెట్టె లలరెడున్.

తే. తేనెటీఁగలు గూర్చె నీ ♦ వానిని నివ్వి
ప్రతిమహీరుహమందును ♦ బలసి వ్రేలు
చున్నయవి, పుష్పములు రాలి ♦ యొప్పు మీఁజఁ
బరపువలె నుండ నలరు నీ ♦ వనతలమున. ౮ 2102

తే. వానకోయిల కూసెడు ♦ దానికిఁ బ్రతి
గాఁగ నెమిలియుఁ గూసెడుఁ ♦ గనుమ! యదిగొ
యిద్దియే చిత్రకూట మి ♦ దేనుఁగుల స
మూహ మెల్లెడ వ్యాపించెఁ ♦ బోలుఁ గనఁగ. ౯ 2103

---

1 ప్రస్థానస్య పరంతప-అనిమూలము. 2 వన్యానాం వల్గు వ్యాహరతాం స్వనమ్-అనిమూలము. వన్యానాం శుకపికశారికాదీనాం-అని వ్యాఖ్య. 3 పశ్య ద్రోణప్రమాణాని-ద్రోణమ్ ఆఢకచతుష్టయం అని వ్యాఖ్య.

క. కలవరము లొప్పఁ జేయుచు, విలసిల్లెడు పక్షిగముల ♦ విను మున్నతిచేఁ
జెలఁగెడు నీగిరిశిఖరము, శిలాతలం బిందు సమమె♦యే యయి తనరెన్. ౧౨

సీ. అతిరమ్యమయి యొప్పు♦వితతభూధరమున బహువిధవృక్షముల్ ♦బలసియుండుఁ
బావనంబునునగుఁ ♦ గావున మన మందు విహరించుచుందము ♦ వింతగాఁగ
ననియె; నంతట వార ♦ లవనిజతోఁ గూడఁ గాల్నడఁ జనుచును♦గాంతమమల
మునగు నగ్గిరిఁ జేరి ♦ రనఘమా భూధ్రమయ్యది బహుపక్షిగ♦ణాన్వితమయి

తే. వివిధఫలమూలములతోడ ♦ వెలసి రమ్య
మగుచు సంపన్నమయి సర♦సాంబువు నయి
తనరుచుండును, సహజులు ♦ ధాత్రిపుత్రి
యును బ్రవేశించి రందు నె♦మ్మనము లలర. ౧౩ 2105

క. ఈగిరి చూడఁ జూడన్, బాగై కనుపట్టె నిందు ♦ బహుభూమీరు [త్రెన్.
ట్పూగము లతలును బెడఁగై, మూఁగెన్ ఫలమూలములును♦మొనయురుచిర

క. ఈగతిని మనోజ్ఞతమము,గాఁ గనుపట్టెడిని సుఖము♦గా నిందే నిం
పౌగతి ఘనవచ్చునుగా?, యోగాదిలి లక్ష్మణా! మ♦దుద్యమ మిదియే. ౧౪

క. విను మఱియు నీమహీధ్రం,బున నుహితాత్ములయి పొల్చు♦మునులు గలరు కా
వున మన కిద్ది నివాసం,బునకుం దగి యుండఁ జాలుఁ♦బో మనమింకన్. ౧౫

తే. క్రీడసేయుచు నుంద మీ♦గిరివనముల
ననుచు నొండొరులకుఁ జెప్పు♦కొనుచు ముగురు
నచట [1]వాల్మీకి మునియున్న ♦ యాశ్రమమున
కరిగి చేమోడ్పులను మ్రొక్కి ♦ రతని కెలమి. ౧౬ 2109

చ. అతఁడును ధర్మవేత్తయు ను♦హర్షియుఁ గావున వారి రాక కు
న్నతముద మొంది వారలను ♦ నైజవిభూతికి నీడుగాఁగ న
ర్చితులును జేసి స్వాగతము ♦ చెప్పి యొనర్చెను గూరుచుండఁగా;
నతిదృఢదీర్ఘబాహుఁడగు ♦ నారఘువీరుఁడు నంత మౌనితోన్. ౧౭ 2110

మ. తనవృత్తాంతము నెల్ల సక్రమముగాఁ ♦ దాఁ జెప్పి సౌమిత్రినిం
గని సౌమ్యా! దృఢవృక్షశాఖలఁ దగం♦గాఁ దెమ్ము, శ్రేష్ఠంబులై
కనుపట్టం దగు నవ్వి సద్మముపయిం ♦ గాంక్షల్ చెలంగెన్ జవం
బున నవ్వానిని దెచ్చి గట్టుము గృహం♦బుం గాపురం బుండఁగాన్. ౧౮ 2112

చ. అరినికరాంతకుండయిన ♦ యట్టి సుమిత్రకుమారుఁ డన్న య
క్కరణిని జెప్పఁగా విని త♦గం బలుమ్రాకులఁ గొట్టి తెచ్చి కా
పురమున కెంతొ యోగ్యమయి ♦ పొల్చు మనోహరపర్ణశాలనుం

---

1 వాల్మీకి తొలుతఁ జిత్రకూటమున నుండెను. తర్వాతఁ దమసానదీతీరమున నివసించెనని వ్యాఖ్యాతలభావము.

గరమరుదైన పద్ధతిని ♦ గట్టెను రాఘవుఁడంత నాకృతిన్. ౨౦ 2112

సీ. వర్షవాతాదికో ♦ పద్రవములఁ గూడ నచలమై యావర ♦ ణచయ మలరఁ
గడుమనోహరమయి ♦ కన్పడు నాపర్ణశాలను గని పరి ♦ చర్య సేయు
చుండియుఁ దనకన్న ♦ యుత్తరు వేమిచ్చునో యన్న శ్రద్ధయు ♦ నుల్లసిల్ల
నలరు లక్ష్మణుఁ జూచి ♦ యనియె; నైణేయమాంసముఁ దెచ్చి యీపర్ణ ♦ శాలనున్న

తే. దేవతలనెల్ల నర్చింత ♦ మావిధమును
జేయఁగాఁ బూనుచుం జిరం ♦ జీవితఁ గనఁ
గోరువారలు గృహమును ♦ జేరకమును
పాదృతిని వాస్తుశాంతిఁ జే ♦ యఁదగుఁ జుమ్ము. ౨౨ 2113

తే. ఓశుభేక్షణ! లక్ష్మణా! ♦ యురుజవమునఁ
బోయి యానల్లయిఱ్ఱిని ♦ బూని చంపి
తెమ్ము పశువధసేయ దో ♦ షమ్మటంచు
శంకఁ బూనకు మెద్ది శా ♦ స్త్రము విధించు. ౨౨౹ 2114

క. ఆపని చేయుట లెస్సయె, వే పల్కులిఁ కేల శాస్త్ర ♦ విధిధర్మము సు
వ్యాపద్ధతికిం దగు శాస్త్రము, నే పరికింపుమని పల్కె ♦ నింపు దనరఁగన్. ౨౩

క. పరవీరకాలుఁడగు రఘువరు ననుజుం, డన్న యప్డు ♦ పల్కినరీతిన్
ద్వరపడి నల్లని యిఱ్ఱిని, బరిమార్చి యొసంగె; రామ ♦ భద్రుఁడు మరలన్. ౨౩౹

క. అనుజున కిట్లను మాంసంబును బచనము సేయు దీని ♦ మునుకొని గృహముం
గనిపెట్టి యుండుదివిజుల, మన మొగి సేవింత మిద్ది ♦ మంచి సమయమా. ౨౪౹

క. స్థిరమైన ముహూర్తము సుస్థిరమైనది యీదినంబు ♦ చెచ్చెఱఁ బచనం
బు రమణఁ గావింపుము నాఁ, బరాక్రమసమగ్రుఁ డతఁడు ♦ బాణౌఘములన్.

తే. భక్ష్యమృగపంక్తిఁ జేరిన ♦ పావనమగు
నల్లయిఱ్ఱిని వధియించి ♦ యుల్లమలర
దాని మాంసముఁ బ్రజ్వల ♦ ద్దహనునందు
వైచి వండెను దత్వాతఁ ♦ బలలమెల్ల. ౨౬ 2119

క. విరహితరక్తంబై మఱి, పరిపక్వంబౌట నెఱిఁగి ♦ భ్రాతను బురుషో
త్కరవర్యుఁ గాంచి యిట్లను, సురసన్నిభ! రామచంద్ర! ♦ శుభగుణసాంద్రా!.

తే. *అవయవంబులతో దీని ♦ నగ్నివైచి
పచనముం జేసినాఁడ న ♦ వయవపంక్తిఁ
గలిసి పాకంబునన్ నల్ల ♦ గాఁ జెలంగు
ట నిది కృష్ణమృగాభమై ♦ కనఁబడియెడి. ౨౭౹ 2121

క. నీవింక వాస్తునిర్జర, సేవ యొనర్పంగవలయు ♦ శ్రేష్ఠుండవు త

---

* అయంకృష్ణ స్సమాప్తాంగః-అని మూలము

త్పావనకృత్యము చేయఁగ, నీవే యన సుగుణశాలి ♦ నియమము మీఱన్.

సీ. జపియింపఁదగు మంత్ర♦సమితి నెఱింగిన పండితుండగుటచేఁ ♦ బరమభక్తి
స్నానంబొనర్చి త♦చ్ఛాంతికర్మము సమాప్తము నౌట కనువగు♦భవ్యమంత్ర
గణము సంక్షేపమ్ము♦గా జపించుచు వాస్తుకర్మమ్ములం జేసెఁ; ♦ గడఁగి యిట్లు
వాస్తుదేవతలను ♦ వరుసగాఁ బూజించి పరిశుద్ధుఁడై చేరెఁ ♦ బర్ణశాల
తే. నమితతేజంబునన్ వెల్గు ♦ నతని మదికి
దానివలననె గలిగె సం♦తసము; పిదప
వైశ్వదేవంబునం దగు ♦ బలిని రుద్ర
బలిని మఱి వైష్ణవం బగు ♦ బలినొనర్చి. ౩౨ 2123

సీ. వాస్తుశాంతికి గ్రహో♦పద్రవశాంతికిఁ దగి శుభకరములై ♦ తనరునట్టి
పుణ్యాహవాచనం♦బుల శాంతిజపముఖముల నొనర్చుచుఁ గ్రమ♦మ్ముగనుభక్తి
మంత్రంబుల జపించి ♦ మరల యథావిధి నదికేగి యందు స్నా♦నం బొనర్చి
సకలపాపౌఘప్ర♦శాంతికై సర్వభూతవిషయమైన యు♦త్తమ బలినొగి
తే. నాచరించుచు బలిహర♦ణాదులైన
వేదికల దేవతాస్థాన♦వితతి నగ్ని
మందిరంబుల నాయాశ్ర♦మమునకుండఁ
దగినరీతిగఁ జేయించెఁ ♦ దరణికులుఁడు. ౩౩ 2124

చ. అలరెడు సాధులక్షణగ♦ణాంగులు రాఘవు లిద్దఱంతటన్
ఫలములఁ గందమూలముల ♦ వన్యసుమాయతహారపంక్తి ని
చ్చలుఁ బరిపక్వమాంసముల ♦ సాధుతరామృతతర్పణంబులన్
సలలితవేదమంత్రజప♦సంగతిఁ జారుసమిత్కుశాదులన్. ౩౪ 2125

క. న్యాయము తప్పక యుండఁగ, నాయాభూతములఁ దృప్తి ♦ నందించుచు సీ
తాయుతులై తచ్ఛాలను, గేయంబును జేరి రదియుఁ ♦ గేవల మింపై. ౩౫

సీ. అవనీజ పర్ణస♦మాచ్ఛాదితంబయి యతిమనోజ్ఞంబయి ♦ యర్హరీతి
శాస్త్రోక్తముగఁ బాక♦శాలాదు లేర్పఱుపఁబడుట నందమై ♦ పవనుబాధ
నందకుండందగి ♦ యలరారు నాపర్ణశాల సుధర్మయన్ ♦ సభను దేవ
తలు ప్రవేశించు చం♦దమున వసింపంగ వారు చొచ్చిరి; తరు♦వాత నిర్జి
తే. తేంద్రియులగు నామువ్వురు ♦ హితబహువిధ
పక్షిసంకులమై చిత్ర♦భవ్యకుసుమ
గుచ్ఛ రాజద్ద్రుమంబులఁ ♦ గూడి కరిమృ
గస్వనంబుల మ్రోయుచుఁ ♦ గ్రాలు దాని. ౩౬ 2127

క. ఆయుత్తమమగు వనమున, న్యాయంబగు రీతి సుఖవి♦హారంబులచే
నాయన్నదమ్ములును మఱి, యాయతివయ్యు ముదము నొంది♦రల రాముండున్.

తే. అందమగు చిత్రకూటంబు♦నందుఁ జేరి
మంచి రేవున మించు న♦మ్మాల్యవతిని
గనుచు ముదమంది పురివిడి♦చిన వగలను
బాసి విహరించుచుండెను ♦ భార్యఁ గూడి. ౩౮ 2129

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౫౭ - వ సర్గము.

సుమంత్రుఁ డయోధ్యఁ జేరుట.

సీ. భాగీరథీ యామ్య♦భాగంబు రాముండు
చేరఁగ మిక్కిలి ♦ చింతనొంది
రాముండు చూపుమే♦రను దాఁటి చనుదాఁక
నందె యుండి రఘూద్వ♦హామలగుణ
ములను సుమంత్రుతో ♦ ముచ్చటించుచు వానిఁ
దోడ్కొని గుహుఁడును ♦ దుఃఖమున నె
యిలు సేరె; రామము♦ఖ్యులు భరద్వాజుని
యాశ్రమంబున కేగి ♦ యా ప్రయాగ
తే. యందు నమ్మునితోఁ గూడి ♦ యలరుచుండు
టాదిగాఁ జిత్రకూటమ♦హాద్రి కడకు
నరుగువఱకును జరగిన ♦ యఖిలవిషయ
ములను వేగులు నతనికిఁ ♦ దెలిపి రందు. ౨ 2130

క. తరువాత సుమంత్రుఁడు గుహు, పరిసరమున సెలవునొంది ♦ వాజులనపుడా
యరదమ్మునకుం బూనిచి, పురమునకుల్లంబు వగలఁ ♦ బొందం జనియెన్. ౩

క. కనుచుం ద్రోవను సుమవా,సనలం జెలువారు వనుల ♦ శైవలినుల, గ్రా
మనికరములఁ బురములఁ జ,ల్లని నీటఁ జెలంగు సరసు♦లం గనుఁగొనుచున్. ౪

*క. వానిని దాఁటి సుమంత్రుఁడు, తానా గుహునగరి విడిచి ♦ తరలినపిదపన్
గానంజనియె నయోధ్యని,రానందఁ దృతీయదినప♦రార్ధమునందున్.

చ. కనుఁగొని యాత్మయందున వ♦గన్ గడుఁ గుందినవాఁడుగాన ని
స్వనరహితంబుగాఁ గనఁగఁ ♦ బాడుపడం దగియున్న యప్పురం
బునకు మఱింతగా వగచి ♦ బుద్ధిఁ దలంచె; గజాశ్వయుక్తమై

---

*మొదటినాఁడు గంగాసంతరణము, రెండవనాఁడు భరద్వాజాశ్రమ నివాసము. మూఁడవ నాఁడు యమునాతీరనివాసము. నాల్గవదినమునఁ జిత్రకూటగమనము. ఐదవదినమున చారులువచ్చి వార్తలను దెల్పుట యని సంబంధము.

జన జననాథయుక్తమగు ♦ సాధుపురం బిది రామదుఃఖసం
జనితమహార్తిశోకశుచి♦శాఖల దగ్ధముగాక యుండునే. ౮ 2134

క. అని చింతించుచు నీవ,త్తన మివ్విధి శబ్దవిరహి♦తం బయి కనుప
ట్టెను రాజేమయ్యెనో? యని, తనమదిఁ దలపోసి వేగ ♦ దా గుబ్బములన్. ౯

ఆ. నడుచునట్లు తోలి ♦ నగరపరద్వార,మునను జేరి వేగ♦ముగఁ బ్రవేశ
నంబు చేసె నచటి ♦ నరు లాతఁడిటు రాఁగఁ, గాంచి వేలకొలఁది♦గాఁగఁ జేరి.

సీ. శ్రీరాముఁ డెక్కడఁ ♦ జెలఁగె నంచడుగుచు నతనికి నెదురుగ♦నంద ఱొక్క
మొగిఁ బరుగెత్తిరి; ♦ తగ వారితో నాతఁ డిట్లని పల్కె నే♦నేమి చెప్ప
వాఁడ జాహ్నవియొద్ద ♦ వరగుణచిత్తుని రాముని ధర్మని♦రతుని వీడు
కొని యామహాత్ముని ♦ పనుపున వచ్చితి మరలి యన్నన్ విని ♦ మనుజులెల్ల

ఆ. గంగ దాఁటిపోయెఁ ♦ గద రాముఁ డని విని
కనుల నీరు మోము♦లను దగంగ
నావరింప నిసిరొ ♦ యయ్యయో యని యూర్పు
లెసఁగ రామచంద్రు ♦ నెన్నికొనుచు. ౧౧ 2137

క. పలువిధముల నేడ్చిరి వా,రలు గుంపులుగాఁగఁ గూడి ♦ రథమున నిందున్
జెలువారు రాముఁ గాంచం, గల భాగ్యము లేకపోయెఁ♦గా మన కింకన్.

సీ. అతనిఁ జూడఁగ నోచ♦కందఱముం జచ్చినట్టివారమె యైతి ♦ మరయ నింక
యజ్ఞదానంబుల♦యందు, వివాహంబునన్ గొప్పసభలందు ♦ నైజబుద్ధి
వైభవంబున వచ్చి ♦ పనులవ్వి చక్కఁగా జరపునాతని నొక్క♦సమయమందుఁ
గనుఁగొనమేమొ? యా♦తని నట్టిపనులందు మన కాజ్ఞ చేసియి♦మ్మాడిక్కఁ జేయఁ
దగునంచుఁ దెలుపంగఁ ♦ దనివితీఱఁగఁ జూడఁ జాలమేమో? మఱి♦జనుల కేది

ఆ. మంచి దెద్ది ప్రియము ♦ మఱి యేది సుఖదంబు
నౌనటంచు మదిని ♦ నరసి తండ్రి
సుతులఁ గాచునట్లు ♦ హితముగ నీపురిఁ
గాచుచుండె నెపుడు ♦ కరుణమెఱయ. ౧౩ 2139

క. అని యొండొరులకుఁ జెప్పుచుఁ, గనుఁగవ నీటన్ మునుంగఁ♦గా నేడ్చెడు న
జ్జనములవచనావళులన్, వినియె సుమంత్రుండు, జాత♦విస్మయుఁ డగుచున్.

క. అరుగుచు నంగడివీథుల, నిరుపార్శ్వములందు మగువ♦లెల్లను దుఃఖా
తురతన్ దపించి యేడ్చుచు, గురువాతాయనములందుఁ♦గూడుటఁ గనియెన్.

క. తనుఁ గాంచి యిట్టులేడ్చెడు, వనితలదుఃఖారవముల ♦ వనరుచు వినుచున్
జనులన్ దుఃఖార్తులఁ దాఁ, గనుఁగొనలేకతఁడు తన మొ♦గము నటువంచెన్.

క. తనమోము నాజనంబులు, గనఁ జాలనియట్లు చేసి ♦ కడువడిఁ బెను వీ
థినడుమఁ దానేగుచు న,జ్జనపతి నివసించు గృహము♦చక్కటి కరిగెన్. ౧౭

చ. అరదము డిగ్గి శీఘ్రముగ ♦ నంత సుమంత్రుఁడు లోనఁ జొచ్చి భూ
వరునిఁ గనుంగొనంగ నర♦వారము మూఁగిన యేడుకక్ష్యలన్
ద్వరపడి దాఁటె నంత నృపు♦దారలు హర్మ్యవిమానముఖ్యమం
దిరములనుండి సారథిని ♦ దీనుని గాంచిరి తొట్రుపాటునన్. ౧౯ 2144

క. శ్రీరాముని గానక యా, నారీమణులెల్ల వేద♦నం బొక్కుచు హా
హారవములు చేసిరి మఱి, యారమణులు దుఃఖబాధ♦నందుచు మిగులన్. ౨౦

ఆ. అతివిశాలములగు ♦ నత్తెలిగన్నులు
బాష్పవారిఁ దడిసి ♦ బడలియుంట
నొండొరులను జూడ ♦ నోపక చక్కఁగ
నెటులొ చూచుచుండి ♦ రెంతొ వగల. ౨౧ 2146

సీ. అంతసుమంత్రుఁ డ♦య్యవనీశదారలు ప్రాసాదములనుండి ♦ పరమదుఃఖ
పరితప్తహృదయలై ♦ పలుకులు తిన్నగా నమర "సుమంత్రుఁడీ♦యరదమున నె
రామునితోఁ గూడి♦రయమునఁబోయెఁగా నిపుడు రామునిఁబాసి♦యిచటఁ జేరెఁ
గొడుకుశోకంబునఁ ♦ గుందు కౌసల్యతో నేమని చెప్పునో ♦ యీతఁడింకఁ

తే. దనయుఁ దరిగినఁ గౌసల్య ♦ తానదెట్లొ
బ్రదికియున్నది కష్టమై ♦ పరఁగునిద్ది
యిట్టి కష్టంపు బ్రదుకు మ♦ఱెవ్వరికిని
దరము గాదని తోఁచె స♦త్యముగ నాకు." ౨౨ 2147

చ. అని మెలమెల్లఁ జెప్పుకొను♦నట్టి మహాకఠినంపుఁబల్కులన్
విని యవి సత్యవాక్యములె ♦ యింతలు గావని లోఁ దలంచుచున్
వనితలశోకవహ్నివగు ♦ జ్వాలల మండుచు నున్నయట్లుగాఁ
గనఁబడు వేంద్రమా మనుజ♦కాంతుని సౌధముఁ జొచ్చె వేగమే. ౨౩ 2148

తే. ఎనిమిదవ కక్ష్యఁ జేరి తె♦ల్లనగు సౌధ
మందు సుతదుఃఖమునఁ గడుఁ ♦ గుంది దీనుఁ
డగుచు నారాటమొందెడు ♦ నవనిపతినిఁ
గాంచి కూర్చున్నయాతని ♦ కడకు నేగి. ౨౪ 2149

చ. వలగొని మ్రొక్కి రాఘవుఁడు ♦ పల్కినదంతయుఁ ద్రోసిపుచ్చకే
కలఁగుచుఁ జెప్పె; నమ్మనుజ♦కాంతుఁడు మిన్నక వించునుండి య
ప్పలుకుల కుత్తరం బిడక ♦ భ్రాంతిని బొంది సుతవ్యథన్ మహా
కులమతియాచు మూర్ఛఁ గని ♦ క్షోణిపయింబడె నంతఁ దత్సతుల్. ౨౫

క. పతి మూర్ఛ మున్గినంతనె, వితతంబగు దుఃఖమొంది ♦ పృథ్వీపయిన్ భూ
పతి పడినఁ జేతులెత్తి వి,గతధీరతనేడ్చిరంతఁ ♦ గౌసల్య త్వరన్. ౨౬ 2151

క. తనకు సుమిత్రయుఁ దోడ్పడఁ, దనపతి భూపతితునెత్తి ♦ తగ నిట్లనియెన్

మనుజేశ! మహాభాగా, ఘనతరదుష్కార్య మొనరఁ♦గా జేసి వనిన్. ౨౮

తే. కాపురంబుండ నీచేతఁ ♦ గడఁగి పంపఁ, బడిన నీతనయుండు పం♦పంగ నతని
కాస్పదంబగు వనినుండి ♦ యరుగుదెంచి,నట్టి యీదూతతో మాట♦లాడ వేల.

క. నీతనయుని వని కంపితి, నీతిం దప్పితివి దాన ♦ నీవిటు లజ్జం
జేతంబునఁ బొందెద విది, యీతఱిఁ దగ దింక లెమ్ము ♦ పృథ్వీనాథా!. ౨౯

తే. పలికి బొంకని పుణ్యంబుఁ ♦ గలుగుఁ గాక
నీకు; నేలాటి లాభ మీ♦శోకమునను
గలుగ, దో దేవ! యెవతెకు ♦ నులికిపాటు
నొంది నీపుత్త్రువృత్తాంత ♦ మొక్కటైన. ౩౦ 2155

క. ఇతనింగని యడుగకయే, వెతలం బడుచుంటివో సు♦వృత్త యల కృపా
మతి కైక యిందు మెలఁగదు, గతసంశయమునను బలుకఁ♦గాఁ జనునింకన్.

క. అని పలికి శోకభారం,బునఁ గన్నుల నీరు గ్రమ్మఁ ♦ బొంకమెడలు వా
క్యనిచయము చెప్పి భూపతిఁ, గనుచున్ భూస్థలికి నొఱగెఁ ♦ గౌసల్య త్వరన్.

క. విలపించుచు ధరకొఱగిన, లలనన్ మూర్ఛిల్లి భూస్థ♦లంబునఁ దగు భూ
పలలామునిఁ గాంచి తత్కాం,తలు పేరెలుఁగొప్ప రోద♦నము చేసి రొగిన్.33

తే. అంతిపురమున నేడుపు ♦ లట్లు కలుగ
విని పురింగల తరుణులు ♦ వృద్ధులైన
పురుషులును స్త్రీలు రోదనం♦బుల నొనర్చి
రప్డు పురమెల్ల దుఃఖమ♦యంబ యయ్యె. ౩౪ 2159

ఏఁబదియేఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

రాముని వార్తల సుమంత్రుఁడు దశరథునకుఁ జెప్పుట.

క. వనితోపచారముల న,మ్మనుజేశుఁడు మూర్ఛఁ దేఱి ♦ మమత సుమంత్రుం
గని యతని దిక్కు మొగమై, తనసుతువృత్తాంత మడుగఁ♦దలఁచి యతనితోన్.

సీ. పలుకుట కుంకించి♦పిలిచె సూతుని; నంతఁ దనయుని శ్రీరాముఁ♦దలఁచుకొనుచు
నేడ్చుచు దుఃఖంబు♦నే పొంది క్రొత్తగా బంధింపఁబడిన ద్వి♦పంబు భంగిఁ [గు
బరితాపమొందుచుఁ♦బలుమాఱునిట్టూర్పులనుబుచ్చుచున్ ధ్యాన♦మునఁ జెలం
నట్టు లేమియు దోఁప ♦ కార్తినొందిన హస్తివిధమున వ్యాకుల♦వృత్తిఁ గనిన

తే. వృద్ధ నరపతిచెంతకు ♦ నేగుదెంచి
కరయుగము మోడ్చి నిలుచుండె ♦ నరపతియును

ధూళిగప్పిన యంగమ్ము♦తోడ బాష్ప
కలితముఖమున దీనతఁ ♦ గన్నయతని. ౩౹ 2161
క. నిలుచున్నవాని సూతుని, గలవిలపాటొంది చూచి ♦ కడుఁ బూన్కి తగం
బలికె సుమంత్రా! విను సుఖ,ముల నెంతయుఁ బొంది ధర్మ♦పూర్ణమతియునై
క. తనరారుచున్న రాముఁడు, వనమున నేచెట్లక్రింద ♦ వాసముచేసెన్
దినుచున్నవాఁడు వేనిని, విను మాతఁడు దుఃఖమనుభ♦వింపఁ దగఁడుగా!. ౫౹
సీ. తగినశయ్యఁ బరుండఁ♦దగినవాఁడాతండుగద, యట్టి భూమీశ♦కాంతసుతుఁడు
తా ననాథునిఁ బోలి ♦ ధరణిపై నెవ్విధి శయనించుచున్నాఁడు? ♦శత్రుదమనుఁ
డెవ్వఁడు చనుచుండ ♦ నెల్లపదాతులు గజరథంబులు వెన్కఁ♦గదలి చనునొ
యట్టి రాముండిప్పు ♦ డానిర్జనాటవి నెట్లున్నవాఁడు? నా ♦ కెఱుఁగఁజెపుము!
తే. కొండచిలువలు నల్లని ♦ ఘోరఫణులు
సింహముఖఘోరజంతువుల్ ♦ చెలఁగి తిరుగు
నవ్వనమ్మున కెట్లు నా♦యాత్మజన్ము
లిరువురును సీతతోఁ గూడి ♦ యేగిరిపుడు. ౮ 2164
క. వినుము సుమంత్రా! భూమీ, తనయయు సుకుమారురాలు ♦ దానిఁ దలంపం
గనె జాలికలుగు నెవ్వరి,కిని, దానిం దోడుకొనుచుఁ ♦ గృపణత తోఁపన్. ౮౹
క. ఇరువురు నాప్రియపుత్త్రకు, లరదము దిగి నడచి యెట్టు ♦ లరిగిరో? సూతా!
పరికింప మందరాచల, మరుదుగ నశ్వినులొందు♦నట్లు కుమారుల్. ౯౹
క. వనమధ్యభాగమొందం, గనులలరఁగ నీవు చూడఁ♦గలిగితి వటు కా
వున నె కృతార్థుండవుగా; వనిఁ జేరిన పిదప రామ♦భద్రుఁడు సీతోన్. ౧౦
తే. ఏమిచెప్పెను లక్ష్మణుం ♦ డేమి పలికె
సీత యప్పుడు నేమేమి ♦ చెప్పె నెందు
నెందుఁ గూర్చుండె రాఘవుఁ ♦ డెందు నెందుఁ
బండుకొనెఁ దినె నేమేమి ♦ వచుసమీరా. ౧౦౹ 2168
క. అవియన్నియు వర్ణించుచు, వివరింపుము నాకు మును ది♦విని బాసి యయా
తి, వసుధపైఁ బడుతఱిఁ ద్రిద,శవిభుంగని సజ్జనాళి ♦ సహవాసంబున్. ౧౨
క. తనకీయవలయునని ప్రా,ర్థనమొగి నొనరించి దానఁ ♦ దా స్వర్గభ్రం
శన దుఃఖమ్మును బాసెను, గనుక న్నేనట్లె రాముఁ ♦ గానని వెతలన్. ౧౨
తే. పొందియున్నను రాముని ♦ పుణ్యచరిత
మును వినెడుభాగ్యమును, బొంది ♦ వనటఁ బాసి
దాని వినుచునె ప్రాణాళిఁ ♦ దాల్చియుందు
ననియె; రాజిట్లు పలుకంగ ♦ నాలకించి. ౧౨౹ 2171
క. కన్నుదోయి సలిలపూర్ణం,బున నిండఁగఁ దొట్రుపాటు ♦ బూను పలుకులన్

మనుజేశుఁ గాంచి సారథి, యనియె మహారాజ నీప్రి♦యాత్మజుఁ డచటన్.

క. నిను మదిని దలఁచి ధర్మం,బును బాలింపంగఁ దానుఁ ♦ బూని కరయుగం
బును మోడ్చి శిరము సోఁకం,గ నమస్కారంబుచేసి ♦ కమ్రమృదూక్తిన్.

క. ననుఁ గాంచి పలికె సూతా!, వినుమా! నాజనకుఁ డాత్మ♦వేత్త సుమీ! కా
వున శిరము సోఁక మ్రొక్కం,గను దగు నే మ్రొక్కినట్లు♦గాఁ జెప్పు తగన్.

తే. అమ్మహాత్ముని పావనాం♦ఘ్ర్యంబుజాత
యుగమునకు నీవు నాబదు♦లుగ శిరంబు
సోఁక మ్రొక్కంగ వలయు; నో♦సూత! యంతి
పురమునంగల యంబలు ♦ నరసి నీవు. ౧౫ 2175

క. నా వచియించినరీతిగ, నీ వచ్చటఁ బలికి వారి♦కెల్లఁ దెలియఁగా
నా [1]వర్ష్మారోగ్యము సరి,గా వర్ణింపంగవలయుఁ ♦ గడుఁ దమిమీఱన్. ౧౬

తే. వారివారికిఁ దగినట్టి ♦ గౌరవమున
కుం దగినరీతి నాదు మ్రొ♦క్కును వచింపు
క్షేమమును మ్రొక్కు నాతల్లి♦చెంతఁ జేరి
యేప్రమాదంబు నొందక ♦ యెఱుఁగఁ జెపుము!. ౧౭ 2177

సీ. పతియందు ధర్మత♦త్పరతయం దప్రమాదము నొందఁదగు నంచుఁ♦దల్లితోడ
వచియించి యివ్విధిఁ ♦ బల్కుమా దేవి! నీవెప్పుడు ధర్మంబు ♦ నేమఱకయె
కాలంబులకు సరి♦గా నగ్నిగృహముల కుపచారములు చేయు♦చుండు మెలమిఁ
బతిపాదములకు దై♦వమునకువలెఁ బరిచర్య సేయుము నీకు ♦ సవతులైన

తే. నాదు తల్లులయెడ నోజ♦నని [2]కులాభి
మానమునుగాని, నేనె కా ♦ మహిషి ననెడు
నున్నతిం గాని వదలి నీ♦వొక్కరీతి
గానె వర్తించుచుండుమా! ♦ కడు వినీతి. ౧౮ 2178

చ. ధరణిపతీంద్రుఁ బూజ్యయగు ♦ తత్ప్రియకాంతను గైకనెంతొ యా
దరమునఁ గాంచుచుం దిరుగ ♦ ధర్మము; భూపతివెన్కఁ గైకయే
పరఁగును బూజ్యయై యనుచు ♦ భావమునం దలపోసి యట్టులే
జరపుము మానసంబునను ♦ శాంతము నూని చరింపు తల్లిరో!. ౧౯ 2179

క. తనయుండగు భరతుండని, మనమునఁ దలపోయ కతని ♦ క్ష్మాపతి యని యా
తనియెడల నడుచుకొనవల,యును ధనమునఁ బెద్దలగుదు ♦ రుర్వీనాథుల్.

తే. అంతెకాని వయస్సున ♦ నధికులౌట
జగమునన్ లేదు; భరతుండు ♦ జగదధిపుఁడు

---

1 వర్ష్మారోగ్యము=దేహారోగ్యము. 2 అభిమానంచ మానంచ త్యక్త్వా-అనిమాలము.

ధనసమృద్ధిని రాజగు♦ననుచు రాజ
ధర్మమును స్మరియింపుము ♦ తల్లి ! నీవు. ౨౦ 2181

చ. అని వచియించి నన్నుఁ గని ♦ యంతటనే వచియించినట్లు రా
ట్తనయునితోడఁ బల్కుమని ♦ తా వచియించెను రామచంద్రుఁడే
మనిన; సుమంత్ర! నాకుశల ♦ మాదృతి మీఱఁగఁ జెప్పు కైక పు
త్రునకు నభేదరీతిఁగని ♦ తొల్లిఁటి పద్ధతిఁ దల్లులం దొగిన్. ౨౦౺ 2182

సీ. న్యాయము దొప్పన♦నడుచుచుండుము యని వచియింపు మిక్ష్వాకు♦వంశమెల్ల
నలరింపఁ జేయు మ♦హాభుజుండగు భరతునితోడ మఱినెయ్య♦మునను బల్కు
యువరాజవై యుండి♦యునురాజ్యమందుఁ బ్రధానమ్ముగాఁదండ్రి♦దలఁచియతని
యాజ్ఞను బాలింపు ♦ మమ్మహీధవునాజ్ఞ దాఁటరా దతఁడు వా♦ర్ధకము గన్న
తే. వాఁడు కావున నాతని♦పలుకు మీఱఁ
జన దదెప్పుడు, యావరా♦జ్యమున నుండి
తండ్రి యానతి జరుపుచుఁ ♦ దగిన భోగ
ముల ననుభవించి బ్రదుకుము ♦ సులలితగతి. ౨౩ 2183

చ. అని వచియించి యోదశర♦థావనినాయక! నన్నుఁగాంచి యిం
కను వచియించె బాష్పములు ♦ క్రమ్మెడు కన్నులతోడఁ దమ్ముఁడా
తనయునియందు మిక్కిలి ము♦దంబును గల్గిన నాదుతల్లి నీ
జననిని బోలెఁ జూచుకొను ♦ సంతతముం దమి నాకు మీఱఁగన్. ౨౪

క. అని పలికి మహారాజా!, ఘనకీర్తియుతుం డతండు ♦ కడువగఁ గనులె
ఱ్ఱని దామరలవలెం దగ, ననుచుం గన్నీరు విడిచె ♦ నత్యధికముగన్. ౨౫

సీ. అంతట నానుమి♦త్రాత్మజన్ముఁడు మాత్రమెంతయుఁ గ్రుద్ధుఁడై ♦యెసఁగు వేఁడి
నిట్టూర్పులను బుచ్చి ♦ నిలిచి యిట్లనియె; నీరాట్సుతుండే యప♦రాధమూని
యొనరించినాఁడని ♦ యూరినుండి వెడలఁగొట్టఁగాఁ బడియెనో♦క్షోణిపతియు
నతినీచమగు కైక ♦ యాజ్ఞకు లోఁబడి యీయకృత్యము గార్య♦మేయటంచు
తే. జేసినాఁడు గదా దీని♦చేత మేము, బాధలను బొందుచున్నాము♦వనములందు
నవనినాథుఁడు తాఁజేసి♦నట్టి ప్రతిన, సార్థకము చేసె నెట్లు త♦ప్పందు వేని.

తే. కైక రాజ్యలోభంబున ♦ భూకళత్రుఁ
డాత్మజుని రాము నడవికి ♦ నంపునట్లు
చెప్పె నాతండు నట్టులె ♦ చేసెఁ గానఁ
బాపకార్యమిదంచని ♦ పలుకఁ జనదె. ౨౭ 2187

క. తన పత్నికి వరదానం,బును జేయుటఁ బట్టి యట్లు ♦ భూపతి యొనరిం
చిన నెన్నిభంగులం గని, నను దుష్కార్యంబెకాని ♦ నయమెట్టులగున్. ౨౮

క. వనములకు రామునిం బ,త్తనముననే భరతు ననుపఁ♦దగు నునుపఁగ నా

నను నియమము లేదుగదా, కనుకన్ దుష్కార్యమొయగుఁ♦గా యెట్లైనన్.

*సీ. రాముని విడువఁ గా♦రణమేదియును గానరాక యున్నది కాన♦రాజు తాను
ప్రభువని తలపోసి ♦ స్వాతంత్ర్యమున మించి యిచ్చవచ్చినరీతి♦నిపుడు చేసె
నీకార్యమును; మఱి ♦ యిట్లు నమ్మెఁచుట దైవసంప్రేరితుం♦డై విభుండు
కావించెఁ దగ యథా♦కామంబుగా నని యన్న దైవప్రేర♦ణాయతమతి

తే. యైన దోషమ్ము ముందుగా ♦ మానసమునఁ
దలఁచి కనులారఁ జూచియె ♦ త్యాగ మొనరఁ
జేయఁ దగు నిప్పుడీలాగు ♦ చేయుటకును
గారణం బిసుమంతయుఁ ♦ గానరాదు. ౨౯ 2190

క. వనములకు రాముఁ బంపుట, యనునదియె విరుద్ధకార్య♦మైనను మతిలే
మిని దలపోయక భూపతి, యొనరిచె ననుతాప మాతఁ♦డొందె నిపుడు సూ!.

క. జనకుని దూఱుట తప్పని, యనుదువో నాకింక రాజు♦నందుఁ బితృత్వం
బనునది కనఁబడకున్నది, జనకుఁడు బంధువును భ్రాత♦స్వామి యితఁడె సూ!.

సీ. సర్వలోకహితుండు ♦ సకలలోకప్రియుండగు రాము విడిచితి♦విగద యిట్టి
క్రూరకర్మంబున♦కుం గడంగినయట్టి నీయందుఁ దలపోయ ♦ నీతనూజుఁ
డగు భరతునివంటి ♦ యల్పబుద్ధికిఁ దక్కఁ దక్కిన మనుజవి♦తతి నెవరికిఁ
గాని పుట్టదు ప్రీతి ♦ కడు సర్వజనహితుఁ డభిరాముఁడును నయి♦యతులధర్మ

తే. చిత్తుఁడగు రాము నడవికిఁ ♦ జేర్చి యెల్ల
వారితోడ విరోధించి ♦ వసుధ కెట్లు
రాజుగా నుండఁగలవో యో♦రాజ! యనుచుఁ
జెప్పు నాతండ్రితోనని ♦ చెప్పెఁ జుమ్ము!. ౩౩ 2193

చ. జనకజయందు లక్ష్మణుని♦చందము లేవియులేవు గాని నె
మ్మనమునఁ గల్గు శోకమున ♦ మానిని యూర్పులుపుచ్చి చిత్తశు
ద్ధిని దగుఁగాన భూతము మ♦దిన్ వసియించినయట్లు నిల్కడన్
మును గని విస్మయంబుననె ♦ పోలఁగఁ జూచుచు నూరకుండెఁ జూ!. ౩౪

సీ. దుఃఖ మెప్పుడెఱుంగ♦దు మహీశపుత్రిక యపుడైనఁ గైక నే♦మనని మాన
వతి యశస్విని సీత ♦ భర్తదుఃఖముఁగాంచి తనకు దుఃఖముగల్గ♦దాను నేడ్చు
చుండెను; నాతోడ ♦ నొకమాటయైనను బలుకదు తనదు నీ♦శ్వరుని జూచు
చుండి మహాతాప ♦ మొందుట మోమెల్లవాడ నేఁ బయనమై♦వచ్చుచుంటఁ

* ఇదం తావ ద్యథాకామ మీశ్వరస్య కృతే కృతమ్, రామస్య తు పరిత్యాగే న హేతు
మూపలక్షయే-అనిమూలము. దీనివ్యాఖ్యలోనున్న యర్థమంతయు సంగ్రహించి యీసీసపద్యము
వ్రాయఁబడినదని యెఱుంగవలయు.

తే. గానఁబడినంతనే పోయెఁ ♦ గా రథంబు
పతియుఁ కెవ్విధి నడుచు నం ♦ చతిశయార్తి
బాష్పజలముల విడిచె; న ♦ ప్పుడి ననుజుఁ
డలరి సేవలుచేసి త ♦ న్నరయుచుండె. ౩౬ 2195

క. శ్రీరాముఁ డాస్యమునఁ గ, న్నీరొలుకఁగ నూరకుండె ♦ నిజ దివ్యకరాం
భోరుహముల ముకుళించియె, యీరథమును నన్నుఁగనుచు ♦ నింతియునగచెన్.

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

సుమంత్రుఁ డయోధ్యాపురజనులచింత రాజునకుం జెప్పుట.

[చ. ననుఁ గని దుఃఖమొందుచునె ♦ నాతి మఱేమియుఁ బల్కకుండె నం
చని సచివోత్తముండు విన ♦ యంబునఁ బల్కఁగ నాలకించి యిం
కను గల వార్తలన్నిఁటిఁ ద ♦ గన్ వచియింపు సుమంత్ర! యంచు న
జ్జనపతి పల్కె దాని విని ♦ సంతతబాష్పపరిప్లుతాస్యుఁడై. 2197

క. మరలన్ రాముని వార్తల, ధరణీశున కెఱుఁగఁ జెప్పెఁ ♦ దా సారథి వి
స్తరముగ రాజా! విను మ, య్యిరువురు రాఘవులు జడల ♦ నే తాల్చి తగన్.

తే. నారచీరలు గట్టి జా ♦ హ్నవిఁ దరించి
పోయిరంతఁ బ్రయాగముఁ ♦ బోవుదారిఁ
బట్టి; లక్ష్మణుఁ డప్పుడుఁ ♦ భ్రాత నరయు
చుం జనియె ముందు, వెన్క, భూ ♦ సుతయు నరిగె. 2199

క, వారలవెనుకం జనియెన్, శ్రీరాముం డిట్లు వారు ♦ చెలఁగుచుఁ జనఁగా
భూరమణ! పరాధీనుఁడ, నై రామునివెంటఁ బోక ♦ యరుదెంచితిఁ జూ!.] 2200

చ. వనికిటు రాముఁడేగఁగనె ♦ వచ్చితి బుద్ధిమరల్చికొంచు నే
జనవర! నాదుగుఱ్ఱములు ♦ సంతతరాఘవశోకభారముం
గనుచునె వేఁడిబాష్పములు ♦ గన్నులనుండి స్రవింపఁ ద్రోవఁ జ
క్కనిగతి రాక తొట్రుపడె; ♦ క్ష్మాపతిపుత్రులకేను బ్రీతితోన్. ౧౪ 2201

*క. అంజలిఁ గావించి రథం, బుం జయ్యన నెక్కి దుఃఖ ♦ ముఁ మ్రింగుచు రాఁ

---

* గుహేన సార్థం తత్రైవ స్థితోఽస్మి దివసాన్ బహూన్-అని మూలము. ఇట దివసాన్ బహూన్-అను బహువచనమునకు మూఁడుదినములే యర్థమని చర్చచేసి గోవిందరాజమహేశ్వరతీర్థులిరువురును సిద్ధాంతము చేసిరి. రామవియోగముచే నొక్కొక్కదినమే కల్పముగఁ దోఁచినందున దివసాన్ బహూన్ అని సుమంత్రుఁడు చెప్పెనని గోవిందరాజులును, రాముఁడు గంగను దాఁటిన దినము మొదలు చారులు వచ్చినదినముదాఁక మూఁడుదినము లగును. ఇదియే యిట బహూన్

గంజాలక దివసత్త్రయ,ముం జరపితి శృంగిబేర♦మున గుహునింటన్. ౨ 2202

క. చాపల మూలంబున నే, యారాముఁడు మరలఁ బిలువ♦నంపునొ యను న
ప్పేరాశనుంటి; నోరఘు,వీరా! కైకేయికొఱకు ♦ విమలాత్మ సుతున్. 3

చ. వనమున కంపినాఁడ విది ♦ వారకసర్వజగత్ప్రతాపకం
బని యెఱుఁగంగఁబోలు నెటు♦లన్నను దావకదేశమందు వృ
క్షనికరముల్ రఘూద్వహుఁడు ♦ కానలకేగె నటన్న చింతచే
తను బ్రసవాంకురాదిసహి♦తంబుగ మ్లానతనొందె నెంతయున్. ౪ 2204

క. మనుజుల మాటను జెప్పం,గను వలెనే నదులయందుఁ ♦ గమ్రసరసులం
దును బల్వలములఁ గల[1]జీ,వనమెల్లం ద్రాఁగి పోయె ♦ వసుధాధీశా!. ౫ 2205

సీ. ఉద్యానములయందు ♦ నొగి నాకులెల్లను శుష్కంబులై పోయె ♦ శోభదప్పి
వనములు నల్లయ్యె ♦ విను మడవులయందు జంతువుల్ దిరుగుట ♦ సన్నగిల్లెఁ
గ్రూరమృగమ్ము లా♦హారమ్ము గూర్పంగనైనఁ జరించుట ♦ మానియున్న
వల రాము దుఃఖమ్ము♦వలన వనంబెల్ల నిర్గతశబ్దమై ♦ నిలిచియున్న;

తే. దింకనున్ వినవయ్య! రా♦జేంద్ర! పద్మ
పత్త్రములు నీట మున్గఁగ ♦ వారి చెడియెఁ
బద్మములు వాడెఁ జేఁపలు ♦ వారిపక్షు
లెల్లఁ దిరుగమిఁ గొలఁకులు ♦ నెల్లఁ గలఁగె. ౬ 2206

క. జలములఁ బూచెడి పుష్పం,బులు బుడమిని గలుగునట్టి ♦ పూవులు మఱియున్
ఫలములు లఘువాసనలం, గలిగి ప్రకాశింప విట్టి ♦ కాలమునఁ గటా!. ౭

క. ఈనగరంబునఁ గల యు,ద్యానములున్ శుకపికాది ♦ హారిరవములన్
హీనములై శూన్యములై, కానంబడె మనుజవర్య! ♦ కాంతివిరహితన్. ౮

క. ఏయుద్యానములైనను, నీయెడఁ గనరావు నాకు ♦ నెలమిఁ గలుగఁగాఁ
జేయుచుఁ నే నిప్పురిఁ జొర,నేయెడ సంతుష్టుఁడగుచు ♦ నెవఁడుండఁడు సూ!.

క. జనులెల్లరు శ్రీరామునిఁ, గనమిన్ దుఃఖమున మున్గి ♦ కడు నిట్టూర్పుల్
జననాథ! విడుచుచున్నా,రనియతగతిఁ బెక్కుసారు ♦ లార్తముఖములన్. ౧౦

క. విను దేవా! శ్రీరఘురా,ముని విడి యిట వచ్చిన రథ♦ముం గని, పెను త్రో
వను నిలిచిన మనుజులకా,ర్తిని మోముల బాష్పజలము♦తీవ్రతఁ గమ్మెన్. ౧౧

తే. వనితలెల్ల విమానంబు♦లను సులలిత
హర్మ్యసౌధంబులను నెక్కి ♦ యరద మొంటి

దివసాన్ అని చెప్పఁబడియె నని మహేశ్వరతీర్థులును జేసిన వ్యాఖ్యానసారము ఆసారతరార్థము ననుసరించియే యిట దివసత్త్రయమని తెనిఁగింపఁబడియె నని యెఱుంగఁదగు.

1 జీవనము=జలము.

గాఁగ రాముఁడు లేకయె ♦ రాఁగఁ గాంచి
యార్తి నాహాకృతులఁ జేసి ♦ రధిపమాళి!. ౧౨ 2212

క. పెనువగఁ గుందుచు వనితలు, కనులఁ బాష్పములు వేగ ♦ గ్రమ్ముటచే సం
జనమెల్లఁ గరఁగి పోవుట, ఘనములు నిర్మలములునగు ♦ ఘనుదమ్ములతోఁ.

క. కనఁజాలక స్పష్టంబుగఁ, గనుచుండిరి యొకరినొకరు ♦ గాఢవ్యథనే
మిని బలుక కూరకే; రా,ముని విషయము గుఱిచి దుఃఖ♦ముం బొందుతఱిఁ.

క. అరిజనులయందు మిత్రో,త్కరమందును దలఁపఁగా న♦దాసీనులయం
దరయఁగ భేదము కన్పడ,దు రాజవర! యొక్క రీతి ♦ దుఃఖించిరి సూ!. ౧౪

సీ. సంతోషవిరహిత ♦ జనసంకులంబయి యతిదీనదంతావ♦శాశ్వమగుచు
నార్తస్వరమ్లాన♦మై [1]వినిశ్వసితనిస్వనమాచు నిర్గత♦సమ్మదంబు
నై రామవనగమ♦నాతురంబయి యోమహారాజ! యీయయో♦ధ్యాపురంబు
గన్పడుచున్నది♦గద? పుత్రుఁబాసిన కౌసల్యపగిది; దుః♦ఖమున నునుచుఁ

తే. బలుక సూతుని దీనవా♦క్కులను వినుచు
బాష్పసలిలోపహత దీన♦భాషణముల
నతనిఁ గని పల్కె దశరథుం ♦ డార్తుఁడగుచుఁ
గైక తలఁపెల్లఁ బాపని♦కాయ్య మకట!. ౧౭ 2216

క. జననస్థలంబు పాపం,బున కిల్లయియుంట దానిఁ♦బోలు స్వభావం
బున నొప్పుఁ గైక సూతా!, వనమునకుం దనయుఁ బంపఁ♦బ్రార్థించుతఱిఁ.

ఆ. మంత్రకుశలులైన ♦ మహితాత్ములం గూడి
యపుడు నేను వనికి ♦ నంపు పనిని
దగినరీతిగాఁగఁ ♦ దలపోయనైతి మి
త్రులను సచివపురజ♦నులను జేర్చి. ౧౮ 2218

చ. తనయునిఁ బంపుకార్య మిది ♦ ధర్మవె చేయఁగ నిట్టులంచు నె
మ్మనమున నెంచనైతి; నొక♦మానిని మోహమునం బెనంగి యే
మనితలపోయ కాతురము♦నంది యొనర్చితిఁ గాకయున్న నా
యొనరిచినట్టి పాపమున ♦ నుద్ధతదైవము నెంచురీతిగఁ. ౧౯ 2219

ఆ. ఇట్లు జరగవలసి♦యే యుంట నీదుఃఖ, మితరకారణమ్ము ♦ లేవిలేక
తనకుఁ దానె వంశ♦మును బాడుచేయంగ, వచ్చియుండుఁ జమ్ము ♦పలుకులేల.

క. నే నీ కెపుడైనను నే,దే నుపకారంబు చేసి♦యే యుండినచో
దానిని బాటించియె నా, సూనునికడఁ జేర్పు నన్ను ♦ సూతా! త్వరగఁ.

చ. తనువును బాసి ప్రాణములు ♦ తా రరుగం దగినట్లు లున్నవ
వ్వె ననుఁ ద్వరం గనంగ నిపు♦డే యొనరించెడు నాదునాజ్ఞ యు

1 వినిశ్వసితనిస్వనా-అని మూలము.

ర్వ నిపుడు సాగునేని రఘు♦వీరు మరల్చియొ తోడి తెమ్ము. రా
ముని నెడఁబాసి యొక్క-క్షణ♦మున్ బ్రదుకంగను జాల నేనిఁకన్. ౨౨ 2222

తే. ఆమహాబాహుఁడగు రాముఁ ♦ డడవిఁ జాల
దవ్వు చని యుండవచ్చు సూ♦త! రథమందు
[1]నన్నె యెక్కించుకొని వే వ♦నమున కరిగి
చూపుమా రామమూర్తికి ♦ శుభనిధికిని. ౨౩ 2223

తే. కుందకుట్మలరదనుండు ♦ కూర్మిసుతుఁడు
పెద్దవిలుకాఁడు శ్రీరఘు♦వీరుఁ డిప్పు
డెచట నున్నాఁడు? వానిని ♦ నింతి సీతఁ
గనఁగఁ గలనేని బ్రదుకంగఁ ♦ గలను నేను. ౨౪ 2224

సీ. లోహితాక్షుని మహా♦బాహుని భాసుర మణికుండలుని నాకు♦మారు రాముఁ
గనకయుండితినేని ♦ గాలుని వీటికి నతిథిగాఁ బోవుదు ♦ నకట ! యిట్టి
యధికదుఃఖావస్థ ♦ ననుభవించెదు నేను నిక్ష్వాకుకులవారి♦ధీందుతుల్యు
రామునిఁ గన్నులా♦రంగఁ జూడకయున్నవాఁడనే నావంటి ♦ వానికింత

తే. కన్న దుఃఖమ్ము మఱియు నే♦మున్న దింక
నయ్యయో ! రామ ! లక్ష్మణా ! ♦ యధికతాప
మందుచున్నట్టి జానకీ ! ♦ యధికదుఃఖ
మున ననాథునివలె మృతిఁ ♦ గనెదు వాఁడ. ౨౫ 2225

క. ఇది మీకెల్లను తెలియదు, గద యని విలపించి భూమి♦కాంతుఁడు వగచే
మది తత్తఱిల్లుచుండఁగఁ, దుదలేని వ్యథాంబురాశిఁ ♦ దోఁగుచు నంతన్.

సీ. కౌసల్యఁ గని దేవి! ♦ కడు రామదుఃఖ మహాభోగమై వసు♦ధాత్మజా వి
యోగపారగమయి ♦ యురుతరశ్వసితోర్మి వితతతరావర్త♦విస్తృతమయి
బాష్పఫేనోదక ♦ బహుమలినంబయి హస్తవిక్షేప మీ♦నాళియగుచు
నాక్రందనస్వనా♦త్యంతనిస్వనమయి ప్రవికీర్ణకేశశై♦వాలమగుచుఁ

---

1 మామేవ రథ మారోప్య శీఘ్రం రామాయ దర్శయ-అని మూలము. ఇట నాకు రామునిం జూపుమా యనక నన్ను రామునకుం జూపుమా యనుటచే నా ప్రాణములుండునో లేదో కాఁబట్టి వేగముగా రథముపై నెక్కించుకొని పొమ్ము. ప్రాణములున్నచో నన్ను రాముఁడు చూచి మాట లాడఁగలఁడు. లేనిచో నాదేహమునైనను రాముఁడు చూడఁగలఁడని దశరథుని భావముని గ్రహింపవలయు. లోపల రాజభార్యయగు కైకతో నింక నీవు నాకు భార్యవు గావు. భరతుఁడు నాకుఁ బారలౌకికక్రియలు చేయ నర్హుండు గాఁడని చెప్పుట యీయర్థమునకు మూలమని గ్రహింపవల యును. "నహి త్వాం ద్రష్టుమిచ్ఛామి నభార్యా నచ బాంధవీ. ఉ భరతశ్చే త్ప్రతీతస్స్యా ద్రాజ్యం ప్రాప్యేద మవ్యయమ్, యన్మే సదద్యా త్పిత్రర్థం మాం మా తద్దత్త మాగమత్." ౯ అయోధ్యాకాండము - ౪౨ వ సర్గము.

తే. బాపమతియుత కేకయ♦పాలకాత్మ
జా మహాబడబాగ్నియై ♦ [1]సాధ్వసావ
హాస్యకుబ్జావచోగ్రాహ ♦ మగుచు మామ
కాశ్రువేగ ప్రభూతమై ♦ యతిశయిల్లి. ౩౦½ 2227

తే. పాపమతియైన కైకేయి ♦ వరమె సలిల
వృద్ధిగా నొప్పి, శ్రీరాము ♦ వెడలనంపు
టయె విరివిగాఁ జెలఁగిన క♦ట్టడి వగయను
సంద్రమున మున్గినాఁడఁ గౌ♦సల్య! నేను ౩౧½ 2228

క. తనయుఁడు రాముఁడు లేకే, ఘనమగు నీదుఃఖవార్ధిఁ ♦ గడవంజాలన్
వనితా! రాముని లక్ష్మణుఁ, గనఁగోరియు వారిఁ గాంచఁ♦గాఁజాల సుమీ!.

తే. ఇంతకంటె నమంగళ ♦ మెద్ది కలదు
చెప్పుమా యంచుఁ బలికె నా ♦ క్షితివిభుండు;
భూరియశుఁడైన దశరథుం ♦ డారఘూత్త
మునిఁ దలంచుచు నేడ్చుచు ♦ మూర్ఛపోయి. ౩౩ 2230

ఆ. శయ్యపైనఁ బడియె ♦ క్ష్మాపతి సుతుఁ గూర్చి
కరుణఁ గలుగ నేడ్చి ♦ విరహితాత్మ
భూతి యగుచు మూర్ఛ♦పోయినఁ బట్టపు
దేవి యప్పలుకులు ♦ భావ మేఁచ. ౩౩½ 2231

తే. వాని నాలించి సుతునకే♦మేని ముందు
భయము గలుగునో యని చింత♦వలనఁ గుందు
చుండియును భర్తకేమి యు♦ద్దండభీతి
కలుగునో యిప్పుడని భీతిఁ ♦ గాంచె మరల. ౩౪ 2232

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౬౦ - వ సర్గము.

కౌసల్య శోకింపఁగా సుమంత్రుఁ డూఱడించుట.

క. తరువాతం గౌసల్యయు, ధరణిం బడి మరల మరల ♦ దయ్యము సోఁకన్
బొరలెడు మాడ్కిం బొరలుచు, విరహితచేతనయుఁ బోలె ♦ వే మూర్ఛిల్లెన్.

క. స్మృతినొంది యంత సూతుని, నతిదుఃఖముతోడఁ గాంచి♦యనియెన్ భూమీ

1 కుబ్జావాక్యమహాగ్రాహః-అని మూలము. ఇట సాధ్వసావహాస్యకుబ్జావచోగ్రాహమని తెనిఁగింపఁబడినది. భయముఁ బుట్టించు మోముగలది, యనునది హెచ్చుగాఁ జేర్పఁబడుట మంథరయందుఁగల క్రోధాతిశయమును దెలుపుటకని గ్రహించి మన్నింపఁదగు

సుతయును రాముఁడు లక్ష్మణుఁ, డితరులు గననట్టి వెతల♦నే గడుఁ గనుచున్.

క. ఎందున్నవారొ? యచ్చటి,కిం దగ ననుఁ గొంచుఁ బొమ్ము ♦ కృత్రిమమనఁగా
డెందములం దెలియనివా,రిం దమి లేకేను విడి పు♦రిన్ క్షణమైనన్. ౨ 2235

క. నిలువం గలనే బ్రదుకం, గలనే యరదము మరల్చి ♦ కడువడి నక్కా
నలకుం దోడ్కొని పొమ్మా, యల వారలచెంతఁ జేరు♦నటు నీవు ననున్. ౨౺

క. కొనిపోవవేని నేనా, తనయులఁ గోడలినిఁ జూడఁ ♦ దగు పుణ్యముఁ జే
యనయేని [1]యమునిలోకం,బున కేగుదు నన్న మంత్రి♦ముఖ్యుఁడు కరుణన్.3

క. కరయుగము మోడ్చి బాష్పా,త్కరవేగహతస్వవాక్య♦తతులొప్పఁగ ని
ర్భరదుఃఖ మాపుకొని యా, తరుణీమణి నూఱడించి ♦ దగ నిట్లనియెన్. ౪

క. తనయున కట నే మగునో, యను మోహము శోకసంభ్ర♦మాదుల దుఃఖం
బునఁ గల్గువాని నెల్లను, జను విడువఁగ దేవి! నీకు ♦ సంతాపంబున్. ౪౺

క. వని సంతాపము లేకయె, యనఘుఁడు శ్రీరామచంద్రుఁ ♦ డతిసుఖములచేఁ
దనతారు వాఁడు సుమ్మీ, తనధర్మమెఱింగినట్టి ♦ ధన్యుఁడు గానన్. ౫౺ 2240

తే. లక్ష్మణుం డింద్రియసుఖంబు♦లం దగులక
యన్నపాదార్చనము సేయు♦చున్నవాఁడు
దానఁ బరలోకసాధన ♦ మూని చేయు
చున్నవాఁడు తలోదరి! ♦ యుర్విసుతయు. ౬ 2241

క. జనరహితంబయి యొప్పెడు, వనమున యందైన దివ్య♦భవనమున వలెన్
మనమున భీతిలకయె ప్రీ,తిని గని మది రాముఁ జేర్చి ♦ తిరిగెడుఁ గానన్. ౭

క. వనవాసదుఃఖమించుక,యును సీతకుఁ గలుగ దట్టు♦లొప్పుటఁ దోఁచెన్
వనవాసమునకుఁ దగినదె, వనితామణియంచు నాదు ♦ స్వాంతంబునకున్. ౮

క. వనితయు మున్నిటఁ బ్రమదా, వనమునఁ గ్రీడించుచుండు ♦ భంగి నిపుడు ని
ర్జనవనములఁ గ్రీడించెడు, వినుమా పూర్ణేందువదన ♦ విభ్రమ మలరన్. ౯

క. పతివశగతమానసయై, హితమతియగు సుందరాంగి ♦ యెందు మనుజసం
తతిలేని వనుల శిశువుల, గతి నాటల మరిగియుండఁ♦గాఁ జూచితిఁ జూ!. ౧౦

క. రాముఁడె సీతకుఁ గననా, రామము వనినుండిన, నల ♦ రామునియందే
తా మనసునిలుపుటన్ వగ,యేమాత్రమునొంద;దామె♦హృదయమసువులున్.

తే. పతి యధీనంబులే కాన ♦ భర్త లేని,యెడల నీయయోధ్యాపురి♦యే వనంబు
సీత పాలిటికగు; వన♦సీమలందుఁ, బోవునప్పుడు సీతయుఁ ♦ బొంగు వేడ్క.౧౧

క. పురికిం దీనికిఁ గ్రోసున, వరమతి విహరించుచుండు♦భంగి ముదమునం

---

1 గమిష్యామి యమక్షయమ్-అని మూలము. క్షయ మనఁగా గృహము. ఇట లోకశబ్దము తత్సాదృశ్యముచేఁ బ్రయోగింపఁబడినది.

బరఁగుచు గ్రామనగరములఁ, దరువుల నానావిధములఁ♦దాఁగనుఁగొనుచున్.

క. ఏమిది యేమది యనుచున్, రామునినో లక్ష్మణునినో ♦ రమణ నడుగుచున్
దామదిఁ దెలిసికొనుం దన్నామములను వేఱు వేఱు ♦ నారీమణియున్. ౧౩

*సీ. ఈచెప్పినంతయే ♦ యిపుడు జ్ఞప్తికి వచ్చుచున్నది నాకప్పు ♦ డుర్వితనయ
కైకేయిఁ గూర్చి యా♦కస్మికముగ నొకవాక్యము చెప్పె న♦వ్వచన మిపుడు
స్మృతికిరాకున్నది♦యే మొయంచునుమంత్రుఁడటఁ బ్రమాదంబున♦ననువదింపఁ
బూనిన యావాక్య♦మును జాఱవిడిచి కౌసల్య మనస్సున ♦ సంతసంబుఁ
తే. గలుగఁ జేయుచు మధురమై ♦ క్రాలునట్లు
చెప్పె నీరీతి; వినవమ్మ ♦ సీత దారి
నడచినను వాతవేగము♦నన్ బడలిన
వ్యాఘ్రముఖమృగములఁ గని ♦ భయపడినను. ౧౪ 2250

క. ఆతపమునఁ గడుబడలిన, శీతాంశునికాంతి సమతఁ ♦ జెందు మహీపు
త్రీ తనుకాంతియు సుంతయు, నేతఱినే మార్పు నొంద ♦ దిది యబ్బురమా.

చ. సరసిజసామ్యమొంది రుచి♦జాలసమగ్రత నొప్పు చంద్రుతో
సరియయి చెల్వుమీఱు సర♦సప్రియభాషిణియైన సీత సుం
దరవదనంబు కష్టములఁ ♦ దాఁ గనినన్ నిజసుందరత్వయు
క్తిరహి వెలుంగుచున్నయది ♦ దివ్యపతిప్రియదర్శనంబునన్. ౧౬ 2252

సీ. లత్తుకరసమట్లు ♦ లలనపాదంబులు సాంద్రారుణచ్ఛాయఁ ♦ జానుమీఱు
నవ్వి లత్తుకపూఁత ♦ నందక యిపుడున్న నడవిలోఁ దిరిగిన ♦ నబ్జకుట్మ
లాభంబులై సొంపు ♦ నందుచు నున్నవి; యడవిలోఁ జరియించు♦నపుడునతివ
భూషణావళిపైనఁ ♦ బోలుపారు నాశచే నందెలు లోనగు ♦ నఖిలభూష
తే. ణములఁ దాల్చుచుఁ దన్నిస్వ♦నముల ననుస
రించు దానివలెన్ లీల ♦ సంచరించు
చున్న దాత్మేశునిం గూడి ♦ యొప్పుమీఱ
నతివ పతిభక్తి నేమని ♦ యనువదింతు. ౧౭ 2253

---

* ఇదమేవ స్మరామ్యస్యా స్సహసైవోపజల్పితమ్, కైకేయీ సంశ్రితం వాక్యం నేదానీం ప్రతిభాతిమా. ధ్వంసయిత్వాతు తద్వాక్యం ప్రమాదాత్పర్యుపస్థితం, హ్లాదనం వచనం సూతో దేవ్యా మధుర మబ్రవీత్ -అని మూలము. దీనికి గోవిందరాజులు పెంచి వ్యాఖ్య వ్రాసిరి ప్రమాదమునఁ దోఁచిన యామాటను జాఱవిడిచి యనఁగా నేమాట తోఁచినది? అని ప్రశ్నించుకొని "సకామాభవ కైకేయి హతోఽయం కులనందనః" అని ముందుకాండమునఁ జెప్పఁబోవు శ్లోకార్థమును సీత యిట సూచించియుండఁగా దానిని జెప్పక సుమంత్రుఁడు తత్కాలోచితముగాఁ జెప్పెనని సూచించిరి. ఆయర్థము నిటఁ జెప్పఁగూడనిది గాన మాని శ్లోకార్థము మాత్రమే చెప్పఁబడినదని తెలియునది.

చ. వనమున సీత రాఘవుని ♦ బాహువులం దగ నాశ్రయించి చూ
చిన భయమొందఁగా నెపుడు ♦ చేయుశరీరముగల్గు హ_స్తినో
ఘనమృగనాథునో మిగుల ♦ ఘాతుకమౌ పులినో తనంతటం
గనినను భీకరాటవులఁ ♦ గాంచినను౯ భయమొంద దాత్మలో౯. ౨౦ 2254

తే. జనకవాక్యపాలనరూప♦చరిత మిద్ది, జగతి శాశ్వతమై ప్రతి♦ష్ఠలఁ జెలంగుఁ
గాన లక్ష్మణ రాఘవ♦జానకులను, మనల నృపుఁ గూర్చి కాని త♦గు నె వగవఁగ.

చ. పెనువగఁ బాఱఁదోలి ముని♦వృ_త్తములం గడు సంగ్రహించి నె
. మ్మనముల మోదముం బొదల ♦ మానితవన్యఫలాళిఁ దించు న
వ్వనముల సంచరించుచును ♦ బాగుగఁ దండ్రియొనర్చినట్టి య
ప్పెనుశపథంబుఁ గాచుచును ♦ బెంపు తగం జరియించు వారొగి౯. ౨౨

చ. వనితయుఁ బుత్రశోకమున ♦ వందురుట౯ సచివో_త్తముండు నే
ర్పునఁ దగ నెంతయూఱడిలు ♦ పోల్కి వచించిన నాప్రియాత్మజా!
యినకులవార్ధిశీతకర! ♦ యీగతిఁ గానలనుండినాఁడవే
యని నిరతంబు నార్చుచు నె ♦ యా_ర్తిని బొందుచునుండె నాత్మలో౯. ౨౩

అఱువదియవ సర్గము సంపూర్ణము.

---

౬౧ - వ సర్గము.

-ం- రామవనవాసమును గూర్చి కౌసల్య భ_ర్తతోఁ జెప్పి దుఃఖించుట. -ం-

క. పరులను రంజించుచు ధర్మరతింగని చెలఁగునట్టి ♦ రాముఁడు వని క
ట్లరుగుట కెంతయుఁ బొక్కుచుఁ, దరుణీమణియేడ్పుతోడఁ♦దాఁ బతికనియె౯.

సీ. రఘువంశ్యుఁడగు దశ♦రథుఁడు దయాళువు దాతలలో శ్రేష్ఠ♦తముఁడుమఱియుఁ
బ్రియవాది యనెడు నీ♦పెనుకీ_ర్తి ముజ్జగంబులఁ బ్రథితంబయి♦పొలిచియున్న
దైన నేమాయె న♦ద్దానికన్నను వపయశమొసంగెడు కార్య ♦ మరయకీవు
చేసితివే రాజ♦శీతకరా! సుఖసంపదల్ వెలయఁగా ♦ సదనమందుఁ

తే. బెరిగినట్టి కుమారులు ♦ వెలఁదియు నిపు
డా_ర్తిఁ బొందుచు వనముల♦యందుఁ గలుగు
కష్టముల నెట్టులోర్వంగఁ ♦ గలరొ చెపుము
చేయరానట్టి కార్యంబుఁ ♦ జేసితీవు. 3 2259

మ. ధరణీశా! సుకుమారి యౌవనపుమ♦ధ్యస్థానముం బొంది ని
ర్భరభోగోచితయై వెలుంగుసతి యా♦రాజాస్య ఘోరాటవిం
జరియింపం జని యుష్ణశీతముల కే♦చందంబునం దాళు? మం
దిరమం దవ్విపులాక్షి నంజుకొనఁ దృ♦_ప్తిం గొల్చు వస్త్రావళితో౯.॥ర్ఘ4 2260

క. అలరెడు దివ్యాన్నంబుల, నెలమిం దినుచుండి యడవిఁ ♦ దృణధాన్యాన్నం
బుల నెట్లు దినఁగఁ గలుగుఁ, దలమే నాకింక దుఃఖ♦తతి భరియింపన్. ౫

చ. వినుతచరిత్ర సీత శుభ♦వృద్ధి నొసంగెడు గీతవాద్య ని
స్వనముల వించునుండి యిఁక ♦ సాంద్రతరాటవులందు నెవ్విధిన్
వినఁగలదెంతయున్ భయద♦వృత్తిఁ జెలంగెడు క్రూరసింహము
ఖ్యనిఖిలసత్వనాదముల ♦ క్ష్మాపతివర్య! యమంగళంబులన్. ౬ 2262

సీ. ఇంద్రధ్వజముభంగి♦నెసఁగు మహాభుజుండతిబలుండగు రాముఁ♦డాయసమగు
పరిఘసంకాశమై ♦ పరఁగు భుజంబునేయుపధానముగఁ దానె ♦ యొనరిచికొని
శయనించినాఁడో యే♦స్థలమున నడవిలోఁ బద్మపత్రాక్షముల్ ♦ భాసిలంగ;
సురుచిరకేశముల్ ♦ శోభిల్ల నింపైన నెత్తమ్మివాసనల్ ♦ నిగుడఁ బద్మ

తే. వర్ణ మెంతయు వెలయంగఁ ♦ బ్రబలుచున్న
రాము నుత్తమవదన మో ♦ రాజచంద్ర!
యెపుడు చూడంగఁగలను నా♦హృదయ మతనిఁ
దనివిఁదీరఁగఁ గనకున్న♦తఱిని నిపుడు. ౭ 2263

క. ఇలఁ బగులదేమొ వేయి శకలములుగా వజ్రసార♦కలితమ్ముగ ని
మ్ములఁ జేయఁబడియె ననుటకుఁ, గలదే సంశయము చూడఁ♦గా ధరణీశా!. ౮

ఆ. శర్మ మనుభవింప ♦ జన్మించినట్టి నా, బాంధవులగు పుత్ర ♦వరులు సీత
యును భవత్తిరస్కృ♦తిని గని పురిఁబాసి, దీనులగుచు వనులఁ♦దిరుగుచుంద్రు.

సీ. రఘురాముఁ డురుతరా♦రణ్యసీమలనుండి పదునయిదవయేట ♦ వచ్చునదో
యిచటికి వచ్చిన ♦ నింతకాలము కైకతనయుండు స్వేచ్ఛఁ దా ♦ ననుభవించి
నట్టి కోశంబు రా♦జ్యంబును వదలునంచని నాకుఁ దోఁపదే ♦ దల్ల రాముఁ
డీరాజ్యకోశంబు ♦ లిన్నేండ్లు తనతమ్ముఁ డనుభవించినవని ♦ యాత్మనెంచి

తే. వానిఁగొనకుండుఁ; గొందఱు ♦ బ్రాహ్మణులును
శ్రాద్ధకృత్యంబు సాగించు ♦ సమయమందు
సాధుభూసురులున్నను ♦ స్వజనులకె యొ
సంగు దక్షిణ లందఱ♦జేయంగ నెంచి ౧౧౺ 2266

క. వరమతుల విడిచి బంధూ, త్కరమునె భుజియింపఁ జేయఁ♦దలఁచెదరు గదా
తరువాత నిష్టపంక్తికి, వరవిప్రులఁ బిలిచి కుడువఁ ♦ బ్రార్థింతురు నూ!. ౧౨

సీ. వారిలో సద్గుణ♦భాసురుల్ విద్వాంసు లమరసంకాశులు ♦ నైన విప్రు
లట్టిష్టపంక్తిలో ♦ నమృతమ్మొసంగిన నైన ముందుగ వార ♦ లాచరించి
నట్టి యవమతిచే ♦ నద్దానికై సమ్మతింపరు; తొలిపంక్తిఁ ♦ దిననివారు
ధరణీసురులె యైనఁ♦నరువాతి విప్రోత్తములు, వృషభేంద్రముల్ ♦పొలుచునాత్మ

తే. శృంగభంగమ్మునకు సహిం♦యింపనట్లు
పిదప భుజియింప నెంచరు ♦ పిన్నతమ్ముఁ
డిట్లనుభవించు రాజ్యంబు ♦ నెల్ల సుగుణ
గణుఁడు జ్యేష్ఠుఁడు రాముఁ డో♦క్ష్మాతలేశ !. ౧౮॥ 2269

క. ఏటికి నిరాకరింపఁడు?, సాటి మృగంబొండు తినిన ♦ నరసాహారం
బేటికని శిష్టమగుటను, బాటించి త్యజించుఁ జుమ్ము ♦ వ్యాఘ్రము భూపా!.

క. పురుషోత్తముండు రాముఁడు, పరులాస్వాదించినట్టి ♦ వైభవమును దాఁ
బరికించి వెలికిఁ బుచ్చక, పరిగ్రహించునె యుదార♦భావుఁడు కాఁడే?. ౧౬ [దు

సీ. క్షితిఁ బురోడాశముల్♦ఘృతహవిస్సులుఁగుశల్ ఖాదిరయూపముల్♦క్రతువునం
నొకసారి యెచటనే ♦ నుపయోగపఱుపంగఁ బడెనేని మరల న♦వ్వాని నితర
యాగంబులన్ వినిం♦యోగింప రట్టులే రాముండు మరల నీ♦రాజ్యము తన
పాలికి వచ్చిన ♦ నోలి సారముఁగొన్న సురవలెఁ బరపీత ♦ సోమమైన
తే. యాగమట్లింతమాత్ర మ♦య్యనఘచిత్తుఁ
డిచ్చగింపఁ జాలండు మ♦హీతలేశ !
[యాతఁడెంతయు నాగ్రహ ♦ మందునేని
యల తిరస్కృతియే పొందఁ ♦ డపుడు సుమ్ము !. ౧౭ 2271

క. అతఁడే కోపించినచో, శితశరముల మందరాద్రిఁ ♦ జెండుఁ బగులఁగాఁ
బితృగౌరవంబునన్ సన్మతియాట నినున్ వధింప ♦ నుది నెంచఁడు నూ !.

చ. తనయుఁడు కోపమొందిననె ♦ తారలతో గ్రహరాజితోడ న
య్యినతుహినాంశుయుక్తముగ ♦ నెన్నఁగరాని మహత్త్వయుక్తితోఁ
గనఁబడు నాకసంబు సుర♦కాంతనివాసమునో దివంబునో
య్యనఁ బడఁద్రోయఁజాలును శ♦తాచలయుద్ధరణిం గలంపనో. 2273

ఆ. మఱియు భూమినతఁడు ♦ మహితశక్తిని నరి,కట్ట నేర్చునట్టి ♦ జెట్టి నిన్ను
మాత్ర మాత్మనున్న♦మరియాద మీఱఁగాఁ, జాలకున్నవాఁడు♦క్ష్మాతలేంద్ర.]

క. బలవంతమగుచుఁ దగు బె,బ్బులివాలస్పర్శనంబుఁ ♦ బోలె సహింపం
డల రాముఁ డిట్టి యపమతి, కలుగఁగ నిసుమంతయైనఁ ♦ గాని నిజముగన్.

సీ. నేనేమి చేయుదుఁ ♦ దాన పౌరుషధర్మహీనుఁడై చనియెను ♦ గానక నెదొ
జగములన్నియుఘోర♦సమరంబునందొక్కటిగఁగూడివచ్చి తాఁ♦కఁగ నతండు
భయమునొందఁడు ధర్మ♦పథమున వర్తించుఁ గాన నధర్మమా♦ర్గమునఁ బోవు
జగమును ధర్మైక♦సరణిఁ బ్రవర్తింపఁ జేయుచు నున్నాఁడు ♦ క్షితితలేంద్ర !
తే. కానఁ బౌరుషధర్మముల్ ♦ మానిపోవ
ననుట యొప్పదు; వీర్యవ♦దగ్రగణ్యుఁ

డమ్మహాబాహుఁడు యుగాంత♦మునందుఁ గాలుఁ
డై మభూతంబులం గాల్చు♦నట్లు చెలఁగి. ౨౦॥ 2276

చ. నిరుపమధర్మబాణముల ♦ నీరనిధిప్రకరంబునైన ని
ర్భరనిజపౌరుషంబునను ♦ భస్మము సేయఁ జుమా నరర్షభుం
డురుభుజుఁడై మృగేంద్రబల♦మొప్ప వృషాయత నేత్రశోభలం
బరఁగెడు నాతనిం దనయు♦వర్గము మత్స్యము చంపునట్లుగన్. ౨౨ 2277

క. జనకుండె తనంతన చం,పెను; ధర్మపరాయణుఁడగు ♦ ప్రియపుత్రకునిన్
వనికిం బంపితివే నీ, వనుమానములేక భూత♦లాధిప! పూన్కిన్. ౨౨॥ 2278

ఆ. ఇట్టి నీకు విప్రు♦లెల్ల నాదృతిఁ జేయు,నదియు శాస్త్రవిహిత♦మైన యదియు
నగు సనాతనంబు♦నైన ధర్మము గల,దా? యదెట్లు గలుగు ♦ నకట! నీకు.

సీ. పతియె కాంతకుముఖ్య♦గతితొలుదొల్త రెండవగతిసుతుఁడుమూఁ♦డవగతియగు
జ్ఞాతులు నాల్గవ♦దై తగు స్వాతంత్ర్యమనుగతి, యిజ్జగ♦మందు లేదు
తొలిగతియగు నీవు ♦ దుష్టమనీషయా నానపత్నికి లొంగి♦నావు గాన
నాకు లేని విధంబ♦యే కాదె; రెండవగతియైన రాముండు ♦ కానకేగె

తే. భర్తకలదానఁ గాన, నిన్ ♦ వదలి తనయు
వెంట వనికేగఁ దలఁపరా ♦ దింట నుండ
వలయు, జ్ఞాతులు దవ్వగా ♦ నలరుచుంట
వారు లేనట్టె తలఁపంగ ♦ వచ్చు నాథ!. ౨౪॥ 2280

తే. అన్నివిధముల నాశన ♦ మందఁ జేసి,తివి నను న్నీవు; నన్నొక్క♦తెనె నశింపఁ
జేసినాఁడవు కావు సం♦సిద్ధవిభవ, మైన యీరాజ్య మితరరా♦జ్యముల నెల్ల.

క. పనిఁ బూని నాశమొందం, గను జేసితి నఖిలసచివ♦కాంతుల నాశం
బును గనఁ జేసితి నిన్నే, వినాశమును జేసికొంటి♦వి గద మహీశా!. ౨౬॥

—దశరథుఁడు మూర్ఛపోవుట.—

సీ. నన్ను నాపుత్త్రుని ♦ నశియింపఁ జేసితి పురజనముల నెల్ల ♦ పొలియఁ జేసి
తివి నీదు ప్రియసుతుం♦డు వనితయుం గడుసంతసంబుననున్నఁ ♦ జాలునట్టె
యున్నవారలటంచు♦నొగిఁ బల్కెఁ గౌసల్య; యిట్లుదారుణరీతి♦నెనఁగుచున్న
యమ్మాటలన్ విని ♦ యారాజు దుఃఖితుఁడై మూర్ఛమున్గి శ♦య్యను బరుండి

ఆ. కొంతవడికిఁ దెలిసి ♦ యంతటఁ దద్దుఃఖ
కారణమగు పూర్వ♦కర్మ దుష్కృ
తమును దలఁచుకొనుచుఁ ♦ దా మరలన్ శోక
మొంది పడియెఁ బాన్పు♦నం దతండు. ౨౭ 2283

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

౬౨ - వ సర్గము.

కౌసల్య భర్త నూఱడించి మన్నింపుమని వేఁడుకొనుట.

చ. అతిశయకోపమొంది యిటు♦లాతరుణీమణి దుఃఖితాత్మయై
సుతవిషయంబుగాఁ బలుక ♦ క్షోణివిభుం డల దారుణాంబక
ప్రతతివిధంబుగాఁ జెలఁగు♦పల్కులు వీనుల సోఁక దుఃఖమొం
ది తగ విచారమొందె నటు ♦ దీనతఁ బొందుచుఁ జింతసేయుచున్. ౧ 2284

తే. ఆపరంతపుఁ డాత్మేంద్రి♦యములు కలఁగఁ
బాఱ మూర్ఛిలి యొకకొంత ♦ వడికిఁ దెలిసి
వేఁడి నిట్టూర్పులను జాల ♦ విడుచుచుఁ దన
ప్రక్కనిలుచున్న కౌసల్యఁ ♦ బాఱఁ జూచి. ౨ 2285

క. మరలం దలఁచెన్ మదిలో, నురుదుఃఖము నిట్లు పొంద ♦ నొక్కొమ్మడి దు
ష్కరపాపమేమి చేసితి, నరయంగాఁ జాలననుచు ♦ నతఁడు తలంపన్. ౩

క. మును లక్ష్యము తెలియక పో,యిననున్ శబ్దమును బట్టి♦యే గుఱిగానే
యును గాన నట్టి కౌశల, మునఁ జేసిన పాపకృత్య♦ము మదిం దోఁచెన్. ౪

తే. ఎట్టికృత్యంబుఁ జేసెనో ♦ యెఱుకపడిన
నతఁడు తచ్ఛోకమును దన♦యాత్మజన్మ
విషయశోకంబు రెండును ♦ వేఱు వేఱఁ
బైకొనం దాపమందెను ♦ స్వాంతమందు. ౫ 2288

క. మనుజేంద్రుఁడు శోకద్వయ,మునఁ బురపురఁ బొక్కి వడఁకి♦మోమును మెల్లం
గను వంచి మోడ్చి కరముల, ననుగ్రహముఁ గోరి యతివ♦కనియెన్ వగతోన్.

ఉ. ఇంతి! ప్రసన్నురాలవగు ♦ మెట్టులో యాగతి వేఁడువాఁడ నో
క్కింత మరల్పు చూడ్కి నిట ♦ కేర్పడఁ జేతులు మోడ్చినాఁడ నీ
వెంతయు [1]దాయలందుఁ గృప♦నే తగఁ జూపెడుదాన వెంతో సు
స్వాంతవు; దేవి! ధర్మమును ♦ జక్క విమర్శ మొనర్చువారికిన్. ౭ 2290

క. గుణవంతుండైనను మఱి, గుణహీనుండైనఁ బతియె ♦ కోమలుల కిలన్
గణుతింప దైవతం బని, గుణవంతులు పల్కువారు ♦ కోరి మృగాక్షీ!. ౮

ఆ. ధర్మములఁ బరీక్షఁ ♦ దగఁ జేయుదానవు
దైవతములు గాంచఁ ♦ దగరు భువిని
బ్రాణనాథుఁడన్నఁ ♦ బ్రత్యక్షదైవతం
బిద్దియెఱుఁగు దీవు ♦ హితము మెఱయ. ౯ 2292

చ. అనవరతంబు ధర్మమున♦యందె ప్రియంబును గన్నదాన విం
కను ధర హెచ్చుతగ్గులను ♦ గన్గొనుచుందువుగాన నిట్టి నీ

---

1 దాయలందున్=శత్రువులయందుఁ గూడ.

కును వగ యెంత గల్గినను ♦ గోమలి! మిక్కిలి దుఃఖమొందున
న్నినిటుల నప్రియంబులను ♦ నొంపఁ దలంచుట న్యాయమౌనొకో!. ౯

చ. అని వచియించెఁ దీనుఁడయి ♦ యన్నరనాథుఁడు జాలిపుట్టఁ జె
ప్పిన వచనంబులన్ విని సు♦వృత్తయె కావున నీరుపాఱఁగా
ననువుగఁ గట్టినట్టి సలి♦లాధ్వము నూతనవృష్టివారి నొ
య్యన వెలిఁబుచ్చునట్లు నయ♦నాంబువులం గురిపించెఁ జింతతోన్. ౧౦

సీ. పతి నిట్లు బెడిదంపుఁ♦బలుకుల నొంచితి నని ధర్మమునకు భ♦యంబు నొంది
యేడ్పుతో రాజుచే♦మోడ్పును బద్మంబు వలెఁ జేతులం బిగఁ♦బట్టి శిరము
పై నుంచుకొనుచు సం♦భ్రమమునఁ గలగుండఁ♦బడినపల్కులతోడఁ♦బలికెనిట్లు
నాథ! దేవా! ప్రస♦న్నతఁ గనవయ్య నిన్ దలఁపోఁక ధరఁబడి ♦ దండమిడుచు
తే. వేఁడుచున్నాను నాప్రాణ♦విభుఁడవైన
నీవు నను వేఁడఁ జేసితిఁ ♦ గావున నఘ
శీల నైతినిగాన దా♦సివలె నేను
దండనము సేయఁగాఁ దగు♦దాన నైతి ౧౨ 2295

సీ. శ్లాఘనీయుండయి ♦ సరసచిత్తుండగు పతి తన్నుఁ బ్రార్థించి ♦ భావమలరఁ
జేయు నల్లెవ్వతె ♦ చేసికొనునొ యూనితంబిని రెండు లో♦కంబులకును
గొఱగాదు సుమ్ము; నే ♦ నెఱుఁగుదు ధర్మము ధర్మజ్ఞ! వీర! స♦త్యంబె పలుకు
వాఁడ వంచెఱుఁగుదు ♦ వరపుత్రశోకసంపీడితనై యేమొ ♦ వెఱ్ఱివెఱ్ఱి
తే. పలుకులాడితి మన్నింప♦వలయు నన్ను
శోకమున ధైర్యమెల్లను ♦ శూన్యమగును
విద్యయుం జెడు నన్నియు ♦ విపులశోక
హతములౌఁ గానఁ [1]దత్సమా♦నారి లేఁడు. ౧౪ 2296

క. తనదాయ తటాలున వేసినదెబ్బను నోర్వవచ్చు ♦ సిద్ధము శోకం
బనునది తటాలునం బైకొనెనా లఘువైన నోర్వఁ♦గూడదు దానిన్. ౧౬

తే. [ధర్మవేత్తలు వేదవే♦త్తలును సుంత
యైన సంశయమే లేక ♦ యఖిలధర్మ
ముల నెఱింగినవారునౌ ♦ మునులుగూడ
మోసపోదురు శోకస♦మ్మోహు లగుచు.] 2298

సీ. నాముద్దుసుతుఁడు వ♦నంబునం జరియింపమొదలిడియయ్యె [2]న♦యిదుదినములు
దుఃఖమునం దమి ♦ దూలియున్నట్టినాకవ్వి యైదేండ్లుగా ♦ నగపడియెడి

---

1 తత్సమానారి=ఆశోకముతో సమానమగు శత్రువు.

2 ఇట నైదుదినము లనుటకు వ్యాఖ్యాతలు వేఱువేఱుగాఁ జర్చచేసిరి. ఆసారము సుమంత్రుఁ డయోధ్యను బ్రవేశించినపుడు వ్రాయఁబడినది. అట్టిదే యిదియునని తెలియవలయు.

వానిఁ దలఁచుచుండఁ ♦ గానె నదీవేగమున నబ్ధిజలరీతి ♦ మనమునందు
నాశోకమే వృద్ధి ♦ నందుచున్నది యని కౌసల్య యూఱట ♦ గలుగునట్టి
తే. లలితవాక్యంబులం దగఁ ♦ బలుకుచుండఁ
గనె సరోజాప్తుఁ డస్తాద్రి ♦ గాననేగె
రాత్రియును వచ్చె నంతట ♦ రాజు తచ్ఛ
భోక్తులం దేఱి వగచియు ♦ నొందె నిద్ర. ౨౦ 2299

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬3 - వ సర్గము.

{ రాజు కౌసల్యతోఁ దాను మున్ను మునికుమారునిం బ్రమాదంబునం జంపినవార్తఁ జెప్పుట. }

క. ఒకగడియకు మేల్కని దుః,ఖకలనమది దల్లడిల్లఁ♦గా దశరథుఁడా
సుకుమారు రాముఁ గూఱిచి, యకటా! యని చింతనొందె ♦ నతివలతోడన్.

క. సురపతితుల్యుండగు భూ,వరుఁడా రాఘవుల వనికిఁ ♦ బంపుటచే భా
స్కరుఁడు తమోగ్రస్తుండగు, కరణి నుపద్రవమునొందెఁ ♦ గడుశోకమునన్. ౨

క. తరుణీయుతుఁడై రాముం, డరణ్యముల కరుగఁ గోస♦లాధిపుఁడు స్వదు
ష్కరపాపము నసితాపాం,గరమ్యయగు సతికిఁ జెప్పఁ♦గా మదిఁ దలఁచెన్. 3

క. వనికిన్ రాముం డరిగిన, దినమాదిగ నాఱవదగు ♦ దినమున నడిరే
యిని రాజు మున్నుఁ దాఁ జే,సినపాపముఁ దలఁచుకొనుచుఁ♦జింతిలుచుండెన్.

క. మనుజేంద్రుఁడు సుతశోకం,బునఁ బొక్కుచుఁబూర్వపాప♦మును దలఁచుచుఁబు
త్రునకయి పొక్కుడు కౌస,ల్యను గని యిట్లనియె గద్గ♦దార్తధ్వనితోన్. ౫

సీ. కల్యాణి! యెవఁడైనఁ ♦ గాని యితరులకునశుభమోశుభమొ, యే♦దైనకర్మ
మును జేయునో యిత♦రునకుఁ దత్కర్మంబువలనఁ గలుగునట్టి♦ఫలముఁ దానె
పొందుఁ; గార్యంబులఁ♦బూని చేయఁగనున్నతఱి నెవ్వఁ డవ్వాని♦ తగ్గుహెచ్చు
లను గాని యట్టిఫ♦లములఁ బుట్టెడుదుఃఖమును సుఖంబునుగాని♦మనమునందుఁ
తే. దెలియఁడో మూఢుఁ డవ్వాఁడె ♦ లలన! వినుము
యెంతపూవుండునో ఫల ♦ మంతె యుండు
ననుచుఁ బుష్పంబుఁ గని ఫలం♦బున దురాశ
గన్నవాఁ డెవ్వఁడైనను ♦ గలుగునేని. ౭ 2305

*సీ. వాఁడును జూతపు♦ష్పంబు సూక్ష్మంబును వర్ణహీనముగాన ♦ ఫలము గూడఁ
జిన్నదిగానె యా♦చెట్టునఁ బుట్టునంచును, బెద్దవియు వర్ణ♦మున ఘనత్వ

---

* పుష్పం దృష్ట్వా ఫలే గృధ్నుః స్సోచతి ఫలాగమే-అని మూలము.

మొందినవియు నయి ♦ సుందరములు నగు మోదుగుపూలను ♦ దాఁ దలంచి
కని దానిఫలములు ♦ ఘనతరాకృతులను గల్గియె యుండును♦గా, యటంచు

తే. నెంచి మామిడితోఁట ఛే♦దించి ప్రీతి
మోదుగులకు జలంబును ♦ బోసి పెంచు
నేని ఫలకాలమునఁ దాను ♦ నెన్నినట్టి
ఫలముఁ గానక శోకించు ♦ వెలఁది! నిజము. ౮ 2306

తే. ఎవఁడు రాఁగలఫలముల ♦ నెఱుఁగ కాత్మ
సంస్ఫురించినరీతిని ♦ నరగఁ గార్య
ముల నొనర్చునో; వాడు మా♦వులను నఱికి
తాఁ బలాశంబులం బెంచఁ ♦ దలఁచి పెంచి. ౯ 2307

క. ఫలకాలంబున సురుచిర, ఫలములఁ గనఁజాలనట్టి ♦ వాని విధమునన్
ఫలము లభియించు వేళల, లలనా! దుఃఖమును గనఁగ♦లఁడు వాఁడు సుమీ!.

క. తనయుని నభిషేకింపక, వనమునకుం బంపి చిన్న♦భార్యకును బ్రియం
బును జేయు నేను మామిడి, వనము నఱికి మోదుగులను♦వారిఁ దడుపుచున్.

తే. ఫలము గాంచని మనుజుని ♦ వంటివాఁడ
నైతి మతి చెడిపోయె నో♦యతివ కాన
దుష్కృతము నేను జేసినం♦దులకుఁ దగిన
చెడుఫలముఁ బొందుచున్నాఁడఁ ♦ జెప్పనేల!. ౧౦ 2310

క. వినుమో కౌసల్యా! నే, మును కౌమారంబునందు ♦ మొనగాఁ డితఁడే
ఘనుఁడు ధనుష్మంతులలో, నని పిలువంబడుచు ఖ్యాతి ♦ నలరుచు నుంటిన్.

తే. శబ్దమే గుఱిగాఁ గొని ♦ శరము నేయు
[1]నీకుమారుండు నాఖ్యాతి ♦ నెసఁగి యుంటి
నట్టిదశఁ జేసినాఁడ నీ♦యఘము; కర్మ
ఫలమదెప్పుడో తప్పక ♦ గలుగుఁ గాన. ౧౧ 2312

క. బాలుం డజ్ఞానంబున, నీలోకమునన్ విషంబ♦దెట్టులో తినెనే
బాలున కది యపుడే దుఃఖాలయమయి ఫలము నిచ్చు♦నట్టులు నాకున్.

క. తెలియక నాయంతట నిమ్ముల నే నొనరించినట్టి ♦ మునివధపాపం
బలఘుతర మాట దానికి, ఫలముగ నీదుఃఖ మిపుడె ♦ పైకొనె నన్నున్. ౧౨

*సీ. జగమునసామాన్య♦జనుఁడొక్కఁడును మాళివలెనె ఫలంబులు♦వఱలుచుండు
నని యెంచి కింశుకా♦వనిజాతసుమములు సొగసుగ నుండుటఁ ♦ జూచి వాని

1 కుమారశ్శబ్దవేధీతి-అని మూలము. * యథాన్యః పురుషః కశ్చి త్పలాశై ర్మోహితో భవేత్, ఏవం మమాప్య విజ్ఞాతం శబ్దవేధ్యమయం ఫలమ్-అని మూలము. దీనియర్థము నిట విస్తృతముగా వ్రాయఁబడియెనని తెలియునది.

ఫలములు నట్టులె ♦ వెలయు నంచని భ్రాంతి నంది నన్నేను మృ♦గాళి శబ్ద
ములనె లక్ష్యంబుగాఁ ♦ దలఁచి బాణంబుల వాని వధించుట♦వలనఁ గలుగు
తే. ఖ్యాతినిం గాంచి తత్ఫల ♦ మట్లె లోక
హితముగా నుండునని మది ♦ నెంచి దానఁ
గలుగునట్టి యనర్థంబుఁ ♦ దెలియనైతి
దేవి ! యప్పటికిం గన్య♦వీవు సుమ్ము!. ౧౩ 2315
క. నే నప్పుడు యువరాజును, గా నుంటిని నంత ముదముఁ ♦ గామంబును బెం
పూనఁగఁ జేయంగాఁ దగి, జానగు వర్షర్తువలరె ♦ జగతీస్థలిపై. ౧౪ 2316
ఆ. భానుఁ డాత్మకిరణ♦వారంబునన్ భూర, సంబునెల్లఁ జక్క ♦ సంగ్రహించి
యిలఁ దపింపఁజేసి ♦ [1]యలప్రేతసంచార, భయదయామ్యదిశను ♦ బరిఢవిల్లె.
చ. ఖరకిరణుండు యామ్యమునఁ ♦ గన్పడ వేఁడిమి యంతరించె [2]వా
ర్ధరములు చల్లనై యలరె ♦ రమ్యమయూరములంతఁ జాతకో
త్కరమును గప్పలుం బొదలి ♦ గాఢరవంబులు చేయసాగె; నం
బరమునఁ దిర్గు పక్షులును ♦ వానకు ఱెక్కలపైని భాగముల్. ౧౬ 2318
క. తడియుట స్నానము చేసిన, వడువునఁ గన్పడుచుఁ గురియు ♦ వానకు ఘనమా
బెడిదపుగాలికిఁ గొనలుం, గడుఁ గదలెడు చెట్లపైకిఁ ♦ గార్కొను పూనిక్.
తే. ఎవ్విధంబుననో చని ♦ యెట్లొ వ్రాలెఁ
గురిసియుం గురియుచునున్న ♦ ఘోరవృష్టి
ధారలం గప్పఁబడి మత్త♦దంతుఱార్శి
గణవిహీనసముద్రంబు ♦ కరణిఁ దనరె. ౧౮ 2320
తే. సలిలపూరంబులెల్ల స్వ♦చ్ఛములె యైన
క్షోణిధరధాతుగణములఁ ♦ గూడియుంటఁ
బాండురారుణములుగఁ గ♦న్పడుచు భస్మ
సంయుతిం బెక్కురంగుల ♦ సర్పవితతి. ౧౯ 2321
తే. అనుకరించుచు, వంకర♦గనె స్రవించు,చుండె, [నదులెల్ల స్వచ్ఛత♦నొందినట్టి
వైన వృష్టిని దామెల్ల♦నైక్య మొంది, యెఱ్ఱనై మిట్టభూముల♦కెక్కెపాఱె.]
చ. అతిసుఖమిచ్చు తత్సమయ♦మందును నేనును వేఁటలాడ ని
శ్చితమతినై శరాసనవి♦చిత్రశరంబులఁ దాల్చి యంత సా
యితమగు తేరునెక్కి మన♦మెంతయు మోదము నొందుచుండఁ బో
యితి సరయూతటంబునకు♦నింతిరో! నే [3]నజితేంద్రియుండఁ జూ!. ౨౦ 2323
క. కనుకన్ జలపానము చేయను వచ్చిన తటిని రేయి♦యందు నరసి నే

---

[1] పరేతచరితాం భీమాం-అని మూలము. [2] వార్ధరములు=మేఘములు. [3] జిఘాంసు రజితేంద్రియః-అనిమూలము.

నెనుఁబోతుఁ గరిని మఱియుం,కను గలవానిఁ వధింపఁ♦గాఁ గోరితిఁ జూ!.

సీ. [సరయువుగట్టున ♦ జలముఁ ద్రావఁగనున్న యట్టి రేవునవే ర♦హస్యముగను
ధనువు నెక్కిడి రాత్రి♦తగఁ బొంచియుండి శ్రోత్రంబులఁ బడినశ♦బ్దంబు వినుచు
గుఱిచేసి వన్యమా ♦ క్రూరమృగంబును జంపితిఁ బిదప హింఁ♦ స్రమగు నన్య
వన్యమృగంబును ♦ వసుధపైఁ బడ నేసితిని శబ్దవేధన♦మునఁ దరుణిరో!]

ఆ. యంధకారమందు ♦ నతులు గనరాని, యట్టిచోట నొక్క♦హస్తి గర్ద
నమ్ముఁ బోలె నీట ♦ నదిని గుండను ముంచు, శబ్ద మొండు వింటి♦నారసాక్షి!.

చ. విను నుటమీఁదఁ బాముపలె ♦ వెల్గుశరంబును నెత్తి దానిఁజం
పనుగలకోర్కిఁ దద్ద్రివము ♦ వచ్చినజాడను బట్టి యింతలో
వనగజముండునం చెఱిఁగి ♦ బాగుగ లక్ష్యముచేసి యేసితిఁ
ఘనశర మేగినట్టి దెస ♦ గాఢతరంబుగ మర్మమేఁచుటకు. ౨౩॥ 2326

చ. మునితనయుం డొకండు వగఁ ♦ బూని నదీజలమందు వ్రాలుచుఁ
బెనురవ మయ్యయో! యనుచు ♦ వీనుల నిండఁగ నార్చుచుఁ వచిం
చిన పలుకుల్ ప్రభాతమునఁ ♦ జెచ్చెఱ నామదిఁ జింతనొందఁగా
వినఁబడె; నేను బాణమును ♦ వేయఁగనే యది తాఁక నంతటన్. ౨౪॥ 2327

సీ. ఆతఁ డిట్లనియె నే♦మన్యాయ మిది నేఁ దపస్వినే నాకిలఁ ♦ బగతుఁ డెవ్వఁ
డుండు? శత్రువె లేక♦యుండు నాపైని నీ కఠినరూపంబు మా♦ర్గణ మిదిప్పు
డేరీతిఁ బడియెనో ♦ యే నర్ధరాత్రమం దెవ్వఁడైనను లేని ♦ యిప్పుడిటకు
జలమును గొనిపోవఁ ♦ జనుదెంచినాఁడ నన్నెవ్వఁడు మార్గణ♦మేసి కొట్టె

తే. నెవరికే యపకారమ్ము ♦ నేను జేసి
తిని? మనోవాక్తనుత్రయ♦మునఁ బరులకు
హింసచేయక వనమందు ♦ నేమి గలవొ
యట్టివానిని దినుచు నే ♦ యడవియందు. ౨౫ 2328

సీ. వాసంబుచేయుచు♦వరుసఁగాలముఁబుచ్చునను బోఁటిఋషిని బా♦ణమునఁ జంపు
టిల నెట్లు గలిగె? జ♦టలసమూహంబును ధరియించి వల్కల ♦ ధారణంబు
చేసి యొక్కెడఁ బ్రీతి♦జింకతోళ్లను గట్టుకొనియున్ననునుఁ జంపి♦జనుఁడెవండు
కార్య మెద్దానిని ♦ గాంక్షించెఁ బొందంగ; నవ్వాని కేనేమి♦యపకృతి నొన

తే. రించితిని? జెడ్డపనియు జ♦రిగిన దిట్లు, దీన వాని కనర్థమే♦గాని యితర
ఫలమ దెద్దియు నిసుమంత♦గలుగ దరయ, నిట్టివాని నుతింతురే♦యెవ్వరైన.

చ. గురుసతిఁ బొందినట్టి యల♦క్రూరమతిన్ గురుపాపచిత్తు నెం
తురు గద మేనఁ బ్రాణములు ♦ తూఁగుచునున్నవి నిల్వ వింక నే
మరణము నొందఁగా వెఱవ ♦ మాతయుఁ దండ్రియు నేను జావఁగా
ధరణిని దిక్కులేక వగఁ ♦ దల్లడమందుదురంచు నేడ్చెదన్. ౩౦॥ 2330

క. చిరకాలం బీవృద్ధుల, నరయుచుఁ బోషించినాఁడ ♦ నకటా! నే నీ
తరుణమునన్ మృతినొందిన, ధరనెవ్విధి బ్రదుకఁ గలరు ♦ తలిదండ్రు లిఁకన్.

సీ. తెలివియించుక లేక ♦ తీవ్ర బాల్యము గన్న యెవ్వఁడో క్రూరశరంబు♦నేసి నన్ను
నతివృద్ధులైన నా♦యనుఁగుఁ దండ్రిని దల్లి వధియించె? ననునొక్క♦పలుకు నాకు
వినఁబడె; నతికరు♦ణను గల్గఁ జేయు నా వాక్యంబు విని నేను ♦ బరమధర్మ
కాంక్షుండఁ గావునఁ ♦ గరము దుఃఖించితి నంత నా చేతుల ♦ నలరుచున్న
తే. సశరచాపము పడిపోయె ♦ క్ష్మాతలమున
బహువిధంబుల దీనత ♦ ప్రబల రేయి
నట్లు విలపించు [1]మునిపుత్త్రు ♦ నప్పలుకులు
విని మహాదుఃఖమున, మది ♦ వివశమగుట. ౩౨ 2332

క. స్మృతిచెడి యుండితి నంతట, నతివా! దీనతను గన్న♦యాత్మ వగపునం
దతిశయముగఁ దల్లడిలన్, జతనంబునఁ బోయినాఁడ ♦ సరయూనదికిన్. ౩౩

ఆ. అరిగి దాని చెంత ♦ నమ్ముని హతుఁడై
భూమిఁ బడియున్న ♦ మునికుమారుఁ
గంటి; జడలగుంపు ♦ క్షమపైని జెదరి వ్యా
పింపఁ గుండ నీరు ♦ వెలికిఁ బాఱ. ౩౪ 2334

సీ. పాంసుశోణితములు ♦ బహుఘోరభంగి నంగమ్ముల నెంతయుఁ♦ గ్రమ్మియుండ
బాణాగ్రమున మేను ♦ బాధింపఁ బడుచుండ నాతండు పడియుండె; ♦నంత నేను
నచటికిఁ బోయిన ♦ నమ్మునితనయుండు భయపడి మదిలోనఁ ♦ బరితపించు
చున్న నన్నుం గాల్చు ♦ నున్నవాఁడుం బోలెఁ దేజంబునన్ వెల్గు ♦ తీవ్రదృష్టు
తే. లరుదుగాఁ బర్వఁ జూచుచు ♦ నతికఠినము
గా వచించె ధరాధిపా! ♦ పావనజల
ములను దలిదండ్రుల నిమిత్త♦ము గొని చనఁగ
వచ్చినట్టి ననుం దీవ్ర♦బాణమేసి. ౩౫ 2335

క. ధరణిం బడఁగూల్చితివే, సరియేనా యిద్ది నీకు ♦ సాంద్రాటవిలోఁ
దిరుగుచుఁ గాలము పుచ్చుచు, వరవృత్తిని నున్నవాఁడ ♦ వసుధాధీశా!. ౩౬

తే. ఇట్టినే నీకు నపకార♦మేమి చేసి
తిని? గఠోరాంబకము మర్మ♦మునను నాఁట
నేను జచ్చుటయే గాక ♦ మాననీయు
లగుచు వృద్ధులునయి యంధు ♦ లగుచు నున్న. ౩౭ 2337

కవిరాజవిరాజితము:—

జననియుఁ దండ్రియుఁ ♦ జత్తురు వారలు ♦ చాలఁగ నిర్గత ♦ శక్తులునై

---

1 మునిపుత్త్రు నప్పలుకులు=మునికుమారుని యామాటలను.

గనులును బోవుటఁ ♦ గాఱియ నొందుచు ♦ గాఢపిపాసను ♦ గాంచుచునే
వనములఁ గైకొని ♦ పత్తునో యెప్పుడు ♦ వారికయంచని ♦ వాంఛతగం
దనయుఁడు వారిని ♦ దాఁ ద్వరఁ దెచ్చును ♦ ద్రావుద మంచను♦తాపమునన్.

ఆ. ఓర్వరాని దప్పి ♦ నొక్కవిధంబున
నోర్చియుందు రిచట ♦ నుర్విని బడి
నేను బొరలుచుంట ♦ నానాయనకు నెట్లు
తెలియఁగలదు? చెపుమ? ♦ దృప్తచిత్త!. ౪౧ 2339

తే. చదువు చదివియుఁ దపమును ♦ సలిపియు నిటఁ
దండ్రికిఁ దెలియ నట్లుగ ♦ ధరణిఁ గూలి
యున్నవాఁడను గానసే ♦ నొగిఁ దెలిసితి
ఫలము లేదని విద్యఁ ద♦పంబున నిఁక. ౪౧౹ 2340

సీ. నడువంగఁ జాలని ♦ నాతండ్రి నాగతి నెఱిఁగియుఁ దానేమి ♦ యిపుడు చేయఁ
గలఁడు? వాతాదుల ♦ నిలభూరుహంబొండు పడఁజూచినను నన్య♦పాదపంబు
దానిఁ గాపాడంగఁ ♦ దా సమర్థంబగు నే కాదుకద; రాఘు♦వా! కడంగి
త్వరగ నాతండ్రియో♦ద్దకు నీవె చని నాదు గతి నెల్లఁ జెప్పుమా♦కడు జ్వలించు
ఆ. దావవహ్ని యడవి ♦ దహియించుగతి నిన్నుఁ
గ్రుధరహింపఁడతఁడు ♦ క్షోణినాథ!
యట్లుచేయవేని ♦ యాతఁడు నినుఁ గాల్చు
నిదియొ దారి, పోయి♦తేని యిపుడె ౪౩౹ 2341

చ. జనకుని యాశ్రమంబునకుఁ ♦ జక్కఁగఁ బోఁగలవట్లు పోయి యా
యనను గలంకఁ దేర్పు మతఁ ♦ డాగ్రహమూని శపింపకుండునా
తనువున నున్నబాణమును ♦ దక్షణమే వెడలింపవయ్య యో
ర్వను గడుఁ జాలనేనిఁకఁ బ్ర♦వాహము సైకతమార్దవస్థలం
బును బొడవైనదాని, జవ♦ముం దగఁ గోసెడునట్టు లేఁచెడిన్. ౪౫౹ 2342

చ. అన విని యేను నీతఁడు శ♦రాగ్రముతోడనె యుండెనేని బా
ధను గను శల్యముం బెఱుకఁ ♦ దాను నశించునటంచు నెంచి దా
నిని వెడలించుచో మదిని ♦ నేర్పుతొలంగుట నేమితోఁప కా
త్మను బెనుచింతనొందితిని ♦ దారుణకృత్యముఁ జేసియుండుటన్. ౪౬౹ 2343

తే. ఆత్మదుఃఖించి బ్రహ్మహ♦త్యయుఁ గలుగునో
యనెడుశోకంబు మీఱంగ ♦ నాతురుండ
నగుచుఁ జింతించుచుండుట ♦ నమ్మునీంద్ర
తనయుఁ డూహించుకొనియె నో ♦ వనజనయన!. ౪౭౹ 2344

చ. విను మతఁడెంతయే నలసి ♦ వేయివిధంబుల బాధనొందుచున్

దనతనువెల్ల స్రుక్కఁ బెను♦తాపము పైకొన నంగరాశియె
ల్లను దగ హ్రాస్వతం గని వి♦లాసముఁ బాయఁగ భూమిఁ దొర్లుచున్
దనమృతికాల మప్పటికి ♦ దాపునఁ జేరుట నిశ్చయించుచున్. ४౮ 2345

చ. ననుఁ గని ధైర్యమూనుచు ఘ♦నంబగు దుఃఖము లో నడంచి నె
మ్మనమును జాయిగాఁగఁ దగు♦మాటల నిట్లనియెన్ నరేశ్వరా!
బెనువగఁ బాఱఁదోలితిని ♦ విచ్యుతధైర్యము నిల్పుకొంటిఁగా
వున నిఁక నీవు ధైర్యమును ♦ బూనుము చింతను బాఱఁదోలుమీ. ४౯

క. ననుఁ జంపినందులకు నీ,కును బ్రాహ్మణహత్య యిదియె ♦ కూడెఁగదా యం
చనుమాన మొందకుము నా, జననము వినిపింతు వినుము ♦ క్ష్మాతలనాథా!.

సీ. బ్రాహ్మణుండను గాను ♦ వైశ్యునకున్ శూద్రతరుణికిఁ బుట్టిన ♦ కరణుఁడ నిఁకఁ
దాప మొందకు మని♦దారుణబాణంబు తనమర్మములఁ గ్రుచ్చు♦కొనుటబాధ
నంది యేమాటయు ♦ ననఁ నేరకయె యుండియును గష్టముననిట్టు♦లొప్పఁబల్కి
గడగడవడఁకుచుఁ ♦ గడుస్మృతిఁ దప్పుచు భూమిమీఁదం బడి ♦ పొందరాని
బాధల నందుచు ♦ బాణప్రవేదన నవయవముల నెల్ల ♦ హ్రాస్వములుగఁ
తే. జేసికొని యార్చుచును మదిఁ ♦ జింతనొందు
చును మునీంద్రకుమారుఁడు ♦ సారిదిఁ గాంచు
బాధలం గని యేనును ♦ బాణ మూడఁ
దీసితిం దత్తనువునుండి ♦ తెంపుచేసి. ५౧ 2348

క. శరమూడఁదీసినంతనె, తరుణీ! సంతప్తుఁడగుచుఁ ♦ దపమె ధనముగాఁ
బరఁగు నతఁడు ననుఁ గనుచునె, పరలోకము నొందె నేమి♦పల్కఁడు నింకన్.

ఆ. వ్రణితమర్ముఁడగుచుఁ ♦ బలవించి శ్రమముచే
బడలి నిశ్వాసనము ♦ లడలివిడిచి
తనువు నీటఁ దడియఁ ♦ దత్తీరమున నేలఁ
బడిన యతనిఁ జూచి ♦ వ్యథలఁ గంటి. ५३ 2350

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬४ - వ సర్గము.

దశరథుఁడు రాముని దలఁచుకొనుచు మృతినొందుట.

తే. ధర్మమతియైన దశరథ ♦ ధరణిపతియు
నమ్మునికుమారు నెవరు చే♦యనివిధమున
దా వధించుటఁ దలఁచుచు ♦ దనయుఁ దలఁచు
కొనుచుఁ బలవించి కౌసల్య ♦ కనియె నిట్లు. ౧ 2351

క. మనమునఁ దెలియక యట్లా, పెనుబాపము చేసి యంత ♦ వెస నాహృదయం
బును వగలఁ బొగుల నేనే, పనిచేసినఁ బుణ్యమబ్బు ♦ బాగుగ ననుచున్. ౧

క. ఆలోచించితి నొంటిగ, నాలో నేనంత నతఁడు ♦ నాతో ననిన
ట్లాలస్యము చేయకయే, మేలుగదా చేయుటనుచు ♦ మించిన ప్రాన్కన్. ౨

క. పరమోదక పూర్ణఘటం,బు రహిన్ నేనెత్తికొనుచు ♦ మునితనయుని యు
త్తరువును దలఁచుచుఁ జెప్పిన, సరణిం జని వారి పర్ణ♦శాలం గంటిన్. 3

చ. కని యట దుర్బలాకృతులఁ ♦ గన్నులఁ గానక, చేయిపట్టి తో
డ్కొని చనువారు లేమికిని ♦ గుందుచు ఱెక్కలుపోవఁ బక్షులే
యనువున నుండునట్లు లట ♦ నాతురతం దగువారిఁ దండ్రినిన్
జననిని గాంచితిన్; నడుమఁ ♦ జాలరు గావున వార లొక్కెడన్. ౪ 2355

చ. తనయునిఁ గూర్చి ముచ్చటలఁ ♦ దారె ముదంబునఁ జెప్పుకొంచు నా
తనికయి కూరుచుండుటయె ♦ తప్ప మఱొక్క ప్రయత్నమించుకే
నొనరుపలే, కనాథులటు ♦ లుండిరి; కాంతరో. యేమియందు నిం
కను విను నానిమిత్తమున ♦ గాదిలిపుత్త్రుఁడు వచ్చునంచుఁ బా
వనసలిలంబుఁ దెచ్చునని ♦ వారికి నాశయు లేక యుండెఁ జూ!. ౫ 2356

చ. తొలుతనె బాలుఁ జంపుటకు ♦ దుఃఖము నామది మీఱుచుండె ని
మ్ముల భయమంకురించుటయు ♦ బుద్ధియుఁ జింతలఁగుందుచుండె నే
గలఁగుచుఁ బోయి వారలను ♦ గాంచఁగనే ఘనశోక మట్టె మి
క్కిలి నను నొంచె నేమనుదుఁ; ♦ గేవలవృద్ధులు వారు కోమలీ!. ౬ 2357

*క. ముని యంత నాపదధ్వని, వినఁగానే నాదుపట్టి! ♦ వెస రాకయె యే
ల నదిన్ జా గొనరించితి, వనుమానం బేల తెమ్ము ♦ యంబువుల వెసన్. ౭

తే. నాయనా! యింతకాలమా ♦ నదిని నీట
నేల తమిమీఱుచుండఁగ ♦ నీఁదులాడు
చుంటివో చెప్పవయ్య! యిం♦దొప్పు నీదు
నంబ నీరాకకై యిదె ♦ యాత్రపడెడు. ౮ 2359

క. చనుదెమ్మా! లోపలికిన్, జనకుఁడనగు నేనుఁ గాని ♦ జననియుఁ గానీ
తనయా! యప్రియ మపకృతి,యు నేమిచేసినను మదిని ♦ నుంపకు మింకన్.

తే. నీవు తాపసివౌట దా♦ని నిసుమంత, యైనఁ దలపోయవలదు ది♦క్కనఁగ నీవె
యగతికులమైన మాకు; న♦యనవిహీను,లమగు మాకక్షులన నీవె♦విమలశీల!.

క. మాయసువులు నీయందే, పాయక యున్నయవి యేల ♦ పలుకవు మాతో
నాయన! యనఁగా నమ్ముని, నాయకు నేఁ గాంచి భయము♦నన్ మతిచెడఁగన్.

---

* ఇందు వెసరాక, వెసన్-అని రెండుపర్యాయములు ప్రయోగింపఁబడుట "కించిరాయసి
మే పుత్ర పానీయం క్షిప్ర మానయ" అనుమూలము ననుసరించియే యని తెలియవలయు.

క. పలుకులు తొట్రిల నక్షర,ములు స్పష్టముగాక యుండ ♦ మునుకొని వినఁగాఁ
గలిగినఁ దెలియని మాటల, బలవంతముగా మనస్సుఁ ♦ బట్టి నిలుపుచున్. ౧౦½

సీ. ఆలోచనయు మది ♦ నంకురింపఁగఁ జేసి చేష్టలఁ జక్కఁగఁ ♦ జేసికొనుచు
నతనికి మదిని భ♦యంబును గల్గించు తనయ మరణవిప♦త్తును వచింపఁ
బూని యిట్లంటి నే ♦ భూపాలకుండను దశరథుండను పేరఁ ♦ దనరువాఁడ
నో మహాత్మక! నీకు♦నురు మోద మీఁజాలు తనయుఁడఁగాను బ్రా♦హ్మణినొనర్చి

ఆ. నట్టికర్మమున నె ♦ యార్యనిందితమైన, యట్టి దుఃఖమిద్ది ♦ యలముకొనియె
జలముఁ ద్రావునట్టి ♦ స్థలమున కరుదెంచు, దంతిఁగాని శ్వాప♦దమును గాని.

క. మృతినొందఁ జేయఁగోరుచు, జతనంబునఁ జాపమూని ♦ సరయూతీరం
బతిజవమునఁ బొందితి సం,యతచిత్తా! యంత నేను ♦ నానదిలోనన్. ౧౪

చ. జలమునఁ గుండముంచు నొక♦శబ్దము వింటిని దన్నినాదముం
గలయది యేన్గు గావలయుఁ ♦ గాకని యెంచి శరంబునేసియ
వ్వల నది చెంతకేగి కన♦బాణము వక్షము వ్రక్కలింపఁగా
నిల గతజీవుఁడై పడిన ♦ హీనతరాయుషుఁ గంటిఁ దాపసున్. ౧౬ 2366

తే. శబ్దవేధనశక్తిచే ♦ సామజమును
జంపఁ దలపోసి నే నీట ♦ శరము విడువ
దాన నీపుత్త్రుఁ డొందె నం♦తము మహాత్మ;
యంత నచ్చోటికేగితి ♦ నచట నతఁడు. ౧౭ 2367

క. శరవేదనంబు దుస్సహ, తరమౌటం దాళలేక ♦ తపియించెడు నీ
వరసుతుఁడు చెప్పఁగా విని, శరమున్ మర్మముననుండి ♦ సరగున నేనున్. ౧౭½

క. వెడలించి నంతనే యా,తఁడు వగపున నాదుతల్లి ♦ దండ్రులు వృద్ధుల్
గడు నంధులింక వారల, నుడుగక పోషింతు రెవ్వ ♦ రుర్వి నటంచున్. ౧౮½

క. విలపించుచు దివినొందెను, దెలియమి మీకొడుకు నేనుఁ ♦ దెగటార్చితి ని
ట్టులు వేగమె; యిఁకఁ జేయం,గలకృత్యముఁ జేయుఁ డిట్లు♦ కార్యము జరగెన్.

క. శాపంబో యనుగ్రహమో, యేపనిచేయంగఁ దగునొ ♦ యిఁక దయసేయుం
డో పరమతపస్వీ! యని, యీపగిదిం బలుక నమ్ము♦నీశుండంతన్. ౨౦ 2371

తే. ఇట్లు నా దుఃఖమును వేగ ♦ యెఱుకపఱుపఁ
గ్రూరవాక్యంబు వినుచుఁ బై ♦కొనెడు దుస్స
హమగు నాయాసమును నిల్ప ♦ నతఁ డశక్తుఁ
డయ్యె; నురుతేజుఁడౌ ముని ♦ యంత నార్తి. ౨౧ 2372

సీ. బాష్పపూర్ణాస్యుఁడై ♦బహుళనిశ్వాసముల్ పుచ్చుచువగపునఁ♦బొక్కుచుఁగర
ములు మోడ్చితనముందు♦నిలుచున్ననునుఁగూర్చిపలికె; రాజా! నీవె♦ తెలుపవేని

మఱియొకరీతి ని♦మ్మాటయే తెలియునే భవదీయశిర మురివ్వఁ ♦ బహును లక్ష
శకలంబులై; ధరా♦శాసకుఁడగు రాజు తాను వానప్రస్థు ♦ నేని నైనఁ
తే. దెలియకయె చంపునేనియు ♦ దేవనాథుఁ
డైన విచ్యుతపదుఁడగు ♦ ననినఁ దెలిసి
యట్లు చంపునయేని య♦య్యదను నందె
కలుగుఁ బదనాశనంబు ని♦క్కంబు సుమ్ము!. ౨౭ 2373

సీ. బ్రహ్మవిదుఁడయి త♦పము సల్పు మునిపైని [1]జ్ఞానంబునన్ సాయ♦కంబునైన
నట్టివాని శిరంబ♦దప్పకే బహుశకలంబులై పడును గా♦ర్యంబు దీనిఁ
దెలియకయే చేసి♦తివి నీవు కావున బ్రదికియున్నాఁడ వి♦ప్పటికి; దెలిసి
యే చేసియుంటివ ♦ యేని నీకులమెల్ల నిపుడు లేకయె యుండు♦నేకద యిఁక
ఆ. నీవనంగ నెంత ♦ నృప! నాదుతనయునిఁ
గనుట కిదియె కట్ట♦కడ యిఁక సుతుఁ
గాంచలేము మేము ♦ కావున నిప్పుడ
మమ్ముచటికిఁ గొంచుఁ ♦ బొమ్ము నీవు. ౨౮ 2374

చ. తను విల నెత్తుటం దడియఁ ♦ దా నజినాంబర మెట్లొచిమ్మ జీ
వనిచయహీనుఁడై ధరణి ♦ వ్రాలి కృతాంతు వశంబునందుఁ జి
క్కిన ప్రియపుత్రు రక్షకునిఁ ♦ గేవలభక్తునిఁ జూడఁగోర్కి యో
మనుజపతీ! జనించెడిని ♦ మ మ్మలచోటికిఁ జేర్పు మం చనన్. ౨౯ 2375

సీ. అంత నే నొక్కఁడ ♦ నయ్యు మిక్కిలి గుందువారి నిద్దఱి నదీ♦తీరమునకుఁ
గొనిపోయి వారికిఁ ♦ గనులు గన్పడకుండుఁ గనుక నేనే తప♦స్వినికి మాని
కిని వారి కొడుకుఁ దాఁ♦కించితి వారిద్ద ఱాతని స్పృశియించి ♦ యంతికమున
కరిగి యాపఁగరాని♦యార్తి నాతని శరీరము పైని బడి; రందు♦మమతమీఱఁ
తే. దండ్రి కొమరునిఁ గరములఁ ♦ దడవి యిట్లు
పలికె వత్సా! ననుం గని ♦ పరమభక్తి
వందనము చేయవేమి? యే♦పలుకు పలుక
వేమి? నాపైనఁ గోపమా ♦ యేమి? నీకు. ౩౦ 2376

క. ఏమిలఁ బడుకొన్నావే, యీమాడ్కిన్; ధర్మచిత్త! ♦ యెంతయు నాపైఁ
బ్రేమము లేదేఁ జూడకు, మీ, మాతను జూడు మిచట♦నే యున్న దిదో!.

క. మమ్మేల కౌఁగిలింపవు?, నెమ్మది భాషింపు మింక ♦ నీవు హితముగాఁ
గమ్మని తేనియపల్కుల, సమ్మదమున నర్ధరాత్ర♦సమయమునందున్. ౩౧

1 ఇందు "జ్ఞ" అనుదానికి "క" యతిగాఁ జెప్పఁబడుట విశేషయతి యను నప్పకవిమతము ననుసరించి యని యూహింపనగు. "జ్ఞానికి నుపదేశవిధిప్రకాశముచేయన్" అని కవిబ్రహ్మ యగు తిక్కనసోమయాజి ప్రయోగించెను.

తే. ఎవ్వఁ డింక లేచి శ్రుతులనో ♦ స్మృతిపురాణ
ములనో శాస్త్రంబులనో తగఁ ♦ బలుకుచుండు
మదికి నింపైనయట్టి య♦మ్మధురనినద
మేను వినఁగల? నింకమీఁద ♦ నెవఁడు నియతి. 33 2379

సీ. స్నానం బొనర్చి సం♦ధ్యను గొల్చియగ్నిహోత్రంబుల హోమకృ♦త్యంబుసల్పి
నా చెంతఁ గూర్చుండి♦ననుఁ బుత్రదుఃఖంబునన్ దిగులొంది మ♦నంబుగలఁగఁ
బాఱిన వానిని ♦ బరిచర్య యొనరించి సంతోషపఱచు? నే♦జనుఁడు కర్మ
ముల ననుష్ఠింపంగఁ ♦ గలిగిన శక్తి లే కల తృణధాన్యము♦ఖ్యములఁ గూర్చ
ఆ. నలవిగాక కత్తి♦నైనఁ జేతులఁ బట్టి, ననుఁ గొనిచను దిక్కుఁ ♦ గనకయున్న
యట్టి నాకు నింక ♦ నల కందమూలఫలాళిఁ బెట్టుఁ దినఁగ ♦ నతిథికివలె. 3౪

మ. తనయా! నీపయిఁ బ్రీతిగల్గి జరచే♦తం జిక్కి యంధత్వముం
గని దైన్యంబును గాంచి పుత్రమృతిచే ♦ గాసిల్లుచున్ దుస్థితిం
గనియున్నట్టి త్వదంబ నెవ్విధి నికన్ ♦ గావంగ నేర్తున్ జవం
బునఁ బోవం జనదింక నన్గుఱిచియే ♦ పోఁగూడ దీ వాగుమా!. 3౬ 2481

చ. జననియు నేనుఁ గూడ నిదె ♦ సంయమినిం గనవత్తు మెల్లి నీ
వును మముఁ గూడి పోవఁదగుఁ ♦ బుత్రక! యీవని నిన్నుఁ బాసి చిం
తను గని దీనతం బడలి ♦ తాళఁగఁజాలము సుంతయైన ది
క్కనునది లేదు నిన్గలిసి ♦ యా యముపీటికి వత్తు మిప్పుడే. 3౭ 2382

చ. శమనునిఁ గాంచి యీసుతుఁడు ♦ చక్కఁగ దల్లిని దండ్రిఁ గాచువాఁ
డమలమనీషుఁ డంచు మరి♦యాదను గన్గొనువాఁడటంచు వా
క్యము నిదె చెప్పుడన్; దగ మ♦దాత్మజుఁ డించుక జాగొనర్చిరా
యముఁడు క్షమించుఁ గాక సుమ♦హాయశుఁ డాతఁడు ధర్మచిత్తుఁడౌ. 3౯

చ. కనుకనె నాకనాథునకు ♦ గారవముం దగ నక్షయాకృతిం
గను నభయప్రదానము నొ♦కం డొగి దక్షిణగా నొసంగనోఁ
దనయ! దురాత్ముఁడై తగుని♦తం డఘకర్ముఁడు నిన్నుఁ జంపెఁగా
ననె భవదీయపాతకము ♦ నాశముఁ గాంచెను నిశ్చయంబుగన్. ౪౦ 2384

క. తనయా! నాసత్యము బలమున యుద్ధము సేయు వీర♦ముఖ్యుల కేలో
కనివాన మలరు దానిని, గనుమా! వేగంబ; వీర♦కాండ మని మొనన్. ౪౧

క. వెనుకకు మరలక మార్గము నిడకయే మాఱుకొనుచుఁ ♦ బొంగెడుశౌర్యం
బునఁ బోరుచుండి మృత్యువుఁ గన నేగతి దాని కబ్బుఁ ♦ గనుమా సుగతిన్.

సీ. సగరశైబ్యదిలీప ♦ జనమేజయులు దుందుమారుఁడు నహుషుఁడే♦మహితగతిని
బొందిరో యాగతిఁ ♦ బొందుము నీవును; సుజనవర్యులకును♦శ్రుతులఁ జదువు

వారికి మునులగు ♦ వారికి నేగతులలరునో; భూదాన ♦ మాచరించు
వారికి యజ్వల ♦ కారయ నేకపత్నీవ్రతులకును సి♦ద్ధించు నెట్టి
తే. గతులు, మఱి వేయియావులఁ ♦ గడఁగి యిచ్చు
వార లేగతిఁ గొందురో, ♦ భక్తి గురువు
లకును సేవలఁజేయు వా♦రికి నదెట్టి
గతియొ యాగతినే నీవు ♦ కనుము తనయ!. ౮౩ 2387

క. గంగాయమునాతటినీ, సంగమమునఁ గాని యట్టి ♦ స్థలముల మఱి య
గ్నింగాని నియమ మొప్పఁగ, నంగము విడువారి గతియె♦యగు నీకు సుతా!.

క. మనకులము తపోనిష్ఠలఁ, గనువారిది గాన నిందుఁ ♦ గల్గిన యాన
జ్ఞనుఁ డెవఁడు గాని దుర్గతిఁ, గనఁడు గదా; నాకుఁ దార♦కంబగు నిన్నున్.

క. అతితీక్ష్ణసాయకంబున, మృతిఁ గనఁ జేసిన యతండు ♦ మిక్కిలియున్ దు
ష్కృతిగాన నతఁడుమాత్రము,గతి దానింబొందుననుచుఁ♦గడునార్తిమెయిన్.

క. దీనముగ మాటిమాటికి, మాని యతం డేడ్చె నంత ♦ మానినితోడన్
సూనున కుదకక్రియ లా,మాని యొనర్పంగఁ బూనె ♦ మానస మగులన్.౮౭

తే. ధర్మవిదుఁడగు నమ్ముని♦తనయుఁడు తన,పుణ్యకర్మవశంబున ♦ బుధనుతమగు
దివ్యతనువును ధరియించి ♦ దేవవిభుఁడు, వెంటఁ జనుదేర సురపురి♦వేగ చేరె.

క. సురపతితో మునితనయుఁడు, నరుగుచు వృద్ధులగువారి ♦ నమ్మునిని సతిన్
బరికించి యొకముహూర్తము, సరసోక్తుల నూఱడించి ♦ చంచద్భాతిన్. ౮౯

తే. మిమ్ముఁ గొలుచుటచేత సు♦ఖమ్ముగు స్థితిఁ
బొందితిని మీరునున్ శీఘ్ర♦ముగనె నాని
వాసమును జేరఁగలరని ♦ పలికి నిర్జి
తేంద్రియుండగు నతఁడు దే♦వేంద్రుఁగూడి. ౯౦ 2394

క. తలిదండ్రుల కివ్విధమునఁ, బలుకుచు నసమానరూప♦భాసురమగు ని
స్తుల దివ్యవిమానము నెక్కి, లలిన్ దివమొందె సురలు ♦ గీర్తింపఁ ద్వరన్.

తే. నిరుపమానప్రభావంబు ♦ నెగడు మునియు
భార్యతో నాత్మజునకుఁ ద♦ర్పణము చేసి
కరయుగము మోడ్చి తనచెంతఁ ♦ బరఁగు నన్నుఁ
గాంచి యిట్లని పలికె; నో ♦ క్ష్మాతలేంద్ర!. ౯౨ 2396

క. ననుఁ జంపు మిపుడె చచ్చిన, యనూనమగు నిట్టిబాధ ♦ యాత్మ గనదు; నా
తనయుని నొక్కని బాణం,బునఁ జంపి యొనర్చితి వ♦పుత్రకు నన్నున్. ౯౩

క. ఈదుఃఖంబును మించం,గాఁ దగు బాధయు నికొండు♦గలదే? మాఘ్యం
బూది వధించితి నాసుతు, మేదిని లేఁ డట్టి విమల♦మృదుచిత్తుఁడు సూ!. ౯౪

క. కనుకన్ నిను నే భస్మం,బును జేయుట మాని దుఃఖ♦మును మిక్కిలి పొం
దను జేయఁజాలి దారుణ,మును నగు శాపమ్ము నిడుదు ♦ మునుకొని వినుమా.

సీ. అంత్యకాలమ్మున ♦ యందున నాత్మజమృతిచేత నాకును ♦ మృతిని గల్గఁ
గను జేయఁజాలు దుః♦ఖమును గల్గించితి కావున నీవు ని♦ష్కారణేఁ బుత్ర
మరణదుఃఖమ్మున ♦ మరణింతు వోభూప క్షత్రియుఁడవయియుఁ ♦ జంపితి విటఁ
దెలియక నాపుత్రు ♦ లలితగుణాఢ్యునిఁ దాననె బ్రహ్మహ♦త్యకు సమాన

తే. మైన పాపము గల్గ దీ♦యంతకరము
నయిన యీయవస్థను నాకు ♦ నందఁజేసి
తివి గదా దక్షిణలనిచ్చు ♦ నెవఁడతండు
ప్రతిఫలంబును సరిగాఁగఁ ♦ బడయునట్లు. ౨౬౪ 24 0

మ. అతిఘోరంబగు నీయవస్థనె మను♦ష్యాధీశ! యీజన్మమం
దె తగం బొందఁగలావటంచుఁ గ్రుధచే ♦ నిట్లాడి శాపంబు ను
ద్ధతి నాయందిడె; నంత నయ్యిరువురున్ ♦ దాపంబు పుట్టించు న
ట్లతిదైన్యంబున నేడ్చి యొక్కటిగ, దే♦హాద్వంద్వముం ద్రాళులన్. ౨౬౫

తే. కట్టుకొని చితిపై నెక్కి ♦ గాఢవహ్ని
శిఖల భస్మంబునై యంతఁ ♦ జేరిరి సుర
పురిని; దేవీ! మహాఘోర♦తరమునైన
యిట్టి శోకమునకు హేతు♦వేది యనుచు. ౨౬౬ 2402

చ. మనమున నెంచుచుండ మును ♦ మానక బాల్యమునందు శబ్దవే
ధనమున నేర్పునం జెలఁగి ♦ దర్పమునం దగు కాలమందు న
మ్మునిసుతుఁ జంపినట్టి యఘ♦ముల్ తగఁ దోఁచెఁ గృతాఘరూప మా
పనికి ఫలంబు గల్గిన ద♦భవ్య సుదుస్సహ దుఃఖరూపతన్. ౨౬౭ 2403

ఆ. విను మపథ్యవస్తు♦వితతితో నన్నంబు, దినిన వ్యాధివచ్చు ♦ తీరున నిపు
డిట్టి దుష్ఫలంబు ♦ నింతిరో ప్రాప్తించెఁ, బడఁతి! చావనున్న♦వాఁడ దాన.

క. ఘనుఁడగు నమ్ముని వచియిం,చిన శాపవచఃఫలంబు ♦ సిద్ధంబుగఁ గ
ల్గినయది నాకిప్పుడు కా,వున నీసుతశోకముననె ♦ పోయెద దివికిన్. ౭౧ 2405

క. విను! కంటిచూపు తప్పిన,ది నేత్రములఁ గానలేను ♦ దేవీ! నిన్నున్
ననుఁ జక్కఁగాస్పృశింపుము!,యనిపలుకుచు భయముగదుర♦నార్తివగచుచున్.

క. మరలన్ భార్యను గన్గొని, నరపతి వచియించెఁ బుత్రు♦నకుఁ జేసిన దు
ష్కరకార్యము నాకుం దగు, గురుపాతకబుద్ధినోటఁ ♦ గోమలి! కంటే. ౭౨

చ. తనయుఁడు నాదునాజ్ఞను ము♦దంబున నేమియుఁ బల్కకేగె న
వ్వనముల కద్ది యాతనికె ♦ బాగుగ నర్హము; సాధుచిత్తుఁడై

తనరుట దుష్పథంబున ని♦తాంతము పోవుచునున్నఁ బుత్రకున్
జనకుఁ డెవండు పండితుఁడు ♦ చానరో! పాయును భూస్థలంబునన్. ౬౩

క. జనకుఁడు వెడలం బంపఁగఁ, దనయుం డెవఁ డతనిపైని ♦ దానీర్ష్యను వే
కనఁ బఱుపకుండు? రాముఁడు, నను నిపుడు స్పృశించునేని ♦ నాకగపడునే.

క. జీవింతును; యమపురిలో, నావాసము చేయఁజనిన ♦ యవ్వల నెవరేఁ
గావలసిన బంధువుల న, దేవిధమునైనఁ గనుదు♦రే యెప్పుడైనన్. ౬౫ 2410

క. కనుకన్ బ్రాణములుండం, గనె రామునిఁ జూడఁ దలఁతుఁ ♦ గౌసల్యా! నిన్
గనులారఁ జూడఁజాలను, విను; స్మృతియును సడలఁజొచ్చె ♦ వింతగ నాకున్.

క. లలనా! వీరే యమదూతలు వే రమ్మనుచు నను ని♦తాంతము చిత్తా
విలతం గనఁజేయుచు నిమ్ములఁ బిల్చుచునున్నవారు ♦ మోములఁ గ్రుధచేన్.

సీ. మరణకాలమున ధ♦ర్మజ్ఞుఁడు సత్యపరాక్రముండును నగు ♦ రాముఁ జూడ
కున్నాఁడ నేనింత♦కన్న దుఃఖము మఱి యేమున్నదా రాముఁ ♦ డెట్టిపనిని
బూనిన దానికి ♦ భూమి నష్టముచేయఁ జాలరెవ్వరు నిట్టి ♦ సత్కుమారుఁ
గనలేమి నాకిప్డు ♦ గల్గిన పెనుదుఃఖ మెండ యల్లోపదక ♦ మెట్లు పీల్చు
ఆ. కొనునొ యట్లు వేగ ♦ వనితామణీ! నాదు
ప్రాణపంచకమును ♦ వరుసఁ బీల్చు
చున్న దింకనేమి ♦ యొనరుతుఁ బదునాల్గు
హాయనములు దాఁట ♦ నవలఁ దమిని. ౬౭ 2413

చ. సురుచిరమంగళాకృతుల ♦ శోభిలు కుండలముల్ చెలంగ సుం
దరగమనంబు మీఱఁగను ♦ దా రఘురాముఁడు రాఁగఁ దన్ముఖం
బరుమగఁ జూడఁ గల్గుదురొ ♦ యానుకృతుల్ సురతే తలంపఁగా
నరులుగ నుండఁ జాల రిది ♦ నాతిరో! నిశ్చయ మంచు నమ్ముమీ! ౬౮ 2411

సీ. పద్మపత్రాక్షముల్ ♦ భాసిల్ల నందమౌ కనుబొమజంట త♦గంగ దంత
పంక్తియు నొప్పఁగా ♦ భవ్యనాసికమెంతొ వింతగ నలరార ♦ విమలరూప
మలరఁజంద్రునిఁబోలి♦యానందమొసఁగురాముని మోముధన్యులౌ♦మనుజులె
గలరు; శరత్కాల♦శుభ్రచంద్రునిరీతిఁ బూచినతామర♦పువ్వుభంగి [కనఁ
తే. నలరి హారినువాసనల్ ♦ చెలఁగనున్న
నాకు దిక్కగు శ్రీరఘు♦నాథు మోము
గాఢపుణ్యులె చూడంగఁ ♦ గలరు; వనని
వాసనియమంబుఁ దీరిచి ♦ వాసిమించి. ౭౦ 2415

క. మరలి యయోధ్యకు వచ్చిన, వరగుణధాముని రాము ♦ భానుని చెంతం
దిరుగుచు గతతేజుండై, వరుసన్ మార్గమున కేగు ♦ భార్గవుభంగిన్. ౭౧

ఆ. వెలయుచున్నరాము ♦ వీక్షింపఁ గలుగుదు
రెంతొ సుఖముగన్న ♦ యిద్ధచరితు;
లింతి! వినుము చిత్త ♦ మెంతయు మోహంబు
గనెడి దాన హృదయ♦గరిమ తొలఁగె. ౭౭ 2417

సీ. వెలఁది నాయింద్రియం♦బులతోడ శబ్దము స్పర్శము రసము సం♦బంధమునను
దగియున్న నిపుడు శ♦బ్దస్పర్శరసము లింద్రియములు చెడుటచేఁ ♦ దెలియరాక
యున్న వింద్రియరాశి♦యొగిఁ జెడుటకు గారణంబును వినుము తై♦లంబుపోవ
దీపంబుతో నెడ♦తెగక సంబంధించి యున్న కిరణము లె♦ట్లొప్పఁ బాసి

ఆ. యంత మొందునట్లు ♦ లస్మచ్ఛరీరసా,న్నవము తప్పఁ జెడియె ♦ స్వాంత;మంత
నింద్రియములు చెడియె♦నిం కేమి పల్కుదుఁ, జాన కర్మఫలము♦గానవయ్యె.

క. వినుము నదీరయమే గట్టును గోసెడురీతిగాఁ గొ♦డుకు శోక మనా
ఘుని నప్రజ్ఞుని నను వే, దనఁ బొందఁగఁ జేయు నిపుడు ♦ దారుణరీతిన్. ౭౯

సీ. హా మహాబాహూ! సు♦దాత్మజా! హా రామ! హా శోకనాశనా! ♦ హా పితృప్రి
యా! మద్గతీ! యిపు ♦ డరిగితి వెచ్చటి కయ్యో నితంబినీ! ♦ హా తపస్వి
నీ! సుమిత్రా! శత్రు ♦ నృపకుమారీ! క్రూరమానసా! కైక! యు♦స్మత్కులంబు
నశియింపఁ జేయ జ♦నసమందితివె? యని కౌసల్యను సుమిత్రఁ ♦ గనుచు వారి

ఆ. సన్నిధానమందె ♦ క్ష్మాపతి యేడ్చుచుఁ
గార్యదృష్టి మిగులఁ ♦ గలిగియు సుతు
వనికిఁ బంపి దాన ♦ వనట నొందుచు దీనుఁ
డగుచు మృతిని గాంచె ♦ నార్తుఁ డగుచు. ౮౦ 2420

ఆ. అర్ధరాత్రమరుగ ♦ నతిదీనుఁడై దుఃఖ
మాత్మ వనటనొందు♦నట్లు చేయ
నోర్వలేక రాము ♦ నొగిఁ దలంచుచుఁ బ్రాణ
ములను వదలె నాత్మ ♦ గలఁగుచుండ. ౮౧ 2421

అఱువదినాలవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

—రాజపత్నులు దశరథుమృతికై విలపించుట.—

సీ. అంతఁ ద్రియామయు ♦ నల్లనఁ జన మఱుదినము ప్రొద్దున వంది♦జనులు వంశ
చరితంబుఁ గీర్తింపఁ ♦ జాలు సూతులు, శుభ పాఠకులగుచు నా♦బాలగోప
విదితమా గాంధర్వ♦విద్యయం దుత్తీర్ణులైన గాయకులు ని♦ట్లంద ఱొకట
వ్యాకరణాదిక ♦ భవ్యసంస్కరణంబు లొంది స్తోత్రంబుల ♦ నొగి రచింపఁ

తే. జాలుచును వచ్చి వేర్వేఱ ♦ సహితకృత్య
ములను జేయుచుఁ బార్థివ♦ముఖ్యు సౌధ
మునను జేరిరి వారప్డు ♦ జనవరుఁ దగ
స్తోత్రములఁ జక్కఁగా నుతిం♦చుచును వేక. ౨। 2422

క. ప్రచురధ్వనితో నాశీ,ర్వచనంబులు చేయుచుండ ♦ వారలదా స్తో
త్రచయనినాదము రాజౌ,ధచతుర్భాగముల మించి ♦ తనరిన దయ్యెన్. 3

ఉ. అంతట సూతులా దశర♦థావనిపాలు నుతింపుచుండఁగా
సంతస మొప్పఁ దాళముల ♦ సాధుచమత్కృతి మీఱ వేయు వా
రెంతయుఁ బూర్వరాజులు జ♦నేశుఁడు చేసిన మంచికార్యముల్
వింతగ నెత్తి చెప్పుచును ♦ వేసిరి తాళము లింపుమీఱఁగన్. ౪ 2424

చ. నరవరు సౌధమం దుపవ♦నంబున భూరుహశాఖలందుఁ బం
జరములనున్న యావిహగ♦సంతతి తద్ధ్వని మేలుకాంచి చ
క్కరవము లొప్పఁ జేసె; ద్విజ♦కాండనుతాయత పుణ్యపూరుషో
త్కరవరకీర్తనంబులును ♦ క్ష్మాపతివంశచరిత్రగానముల్. ౫। 2425

క. చారువిపంచీనాదము, లారాజగృహంబునందు ♦ నంతట బెడఁగై
పూరించె; నంత విమలా,చారులు సేవైకకృత్య♦చతురులు నగుచున్. ౬।

క. పరఁగెడు సేవకులంతః,పురమునఁ జరియించుచున్న ♦ పొలఁతులతోడన్
దరుణీపురుషాకృతులం, గరమరుదుగఁ గల్గు షండ♦గణములతోడన్. ౭ 2427

క. కలిసికొని ముందువలె న,య్యిలాధిపుని గొల్వవచ్చి ♦ రెంతయుఁ బూన్కిన్
లలితంబగు స్నానవిధిన్, గలిగిన పాండిత్య మలరఁ ♦ గాఁ దగు భృత్యుల్.

క. తరుణంబున విధియుతముగ, హరిచందనయుక్తజలము ♦ హాటకకలశో
త్కరములఁ గొని తెచ్చిరి; పెక్కరు వయసున నలరుచున్న♦కోమలు లచటన్.

సీ. నలుఁగుఁబిండులు తైల♦ములు మున్నుగాఁగల శుభలేపనమ్ముల♦స్తోమములును
దంతధావనమైన ♦ తరువాత గండూషమునకు యుక్తంబగు ♦ ముఖ్యవస్తు
వులును, సమ్యక్ప్రిష్ట♦తిల నారికేళ జీరాదికౌషధముల ♦ నద్ద మాభ
రణములు మంచివ♦స్త్రములుఁ లోనగు నలంకారపరికరమ్ము ♦ లారసి, కొని

తే. తెచ్చి; రంతట నృపునకుఁ ♦ దెల్లవాఱె
నతఁడె మంగళార్థంబుగ ♦ నయము మీఱఁ
దేఁదగిన వస్తువులవెల్ల ♦ దివ్యలక్ష
ణాభియుక్తములై యథా♦ర్హముగ నలరి. ౯। 2430

సీ. ఎక్కువగుణముల ♦ నెసఁగి ప్రకాశించె నాపరిజనులెల్ల ♦ నవనినాథుఁ
గొలువ నుత్సుకులయి♦యలరుచు నచట సూర్యోదయపర్యంత♦ముండి యంత

పర్యంత మాజన♦పతి రాకయుంటచే నేమి యాపదగల్గె ♦ నింకనేల
రాక యున్నాఁడో? యీ♦రా జని శంకించుచుండిరా భూమిపా♦లోరుశయ్య

తే. కనతిదూరమ్మునందున్న ♦ యంతిపురిని
గల్గు స్త్రీలేగుదెంచి యా♦కాంతుని మృదు
వినయభాషణములను మె♦ల్లనఁ దగంగ
మేలుకొల్పిరి వారట్లు ♦ మేలుకొలుప. ౧౨ 2431

చ. జనపతి లేవకుండుటను ♦ జానలు నప్పటి కర్హరీతిగా
నొనరుపఁ జాలుకృత్యముల ♦ నొయ్యనఁ జేయుచు యుక్తిమీఱఁగా
వినయముతోడ శయ్యనొగి ♦ వేయివిధంబులఁ దాఁకి నిద్రలోఁ
గనఁబడు జాడలేవియును ♦ గానమి నంతట [illegible]రు పూన్కితోన్. ౧౩ 2432

తే. స్వప్నశీలజ్ఞు లౌట నా ♦ జనపతీంద్రు
నందుఁ గరపదచలన చే♦ష్టాదికముల
యందు నెద్దానిఁ గనఁజాల ♦ కతని ప్రాణ
ములు గలవో? లేవో? యనెడు శం♦కల వడంకి. ౧౪ 2433

తే. వారిపూరంబునం దెదు♦ర్పడినయట్టి
ప్రబ్బలియె లోనుగాఁ గల ♦ బాధకతృణ
ముల కొనలు వోలెఁ జూపట్టి ♦ లలనలెల్ల
నార్తిఁ గని; రంత వడఁకుచు♦న్నట్టి స్త్రీల. ౧౫ 2434

క. జననాథుని యునికిని దగఁ, గనుఁగొనఁగా రాజు మృతిని♦గనె నని యచటన్
జనులకు మును గలిగిన యా,యనుమానము నిశ్చయంబె♦యనిదృఢపడియెన్.

తే. తనయదుఃఖమ్మునం జాలఁ ♦ దాపమంది
యున్న కౌసల్యయు సుమిత్ర♦యును వినశత
నంది నిదురించియుంటచే ♦ నంతమొంది
నట్లు మేల్కొనకుండి రా ♦ యదనునందు. ౧౬ 2436

మ. తనుకాంతుల్ తఱుఁగంగ వర్ణము నితాం♦తం బన్యరీతిం గనన్
ఘనదుఃఖంబునఁ జిక్కి నమ్రతను నా♦కార్శ్యంబునం గాంచి ప్రా
ణినికాయంబును ద్రుంచువేళఁ గననౌ ♦ నిర్ణిద్రధూమంబు గ
ప్పిన భాసిల్లనితారకాకృతిని నొ♦ప్పెం జూడఁ గౌసల్య తాన్. ౧౭ 2437

సీ. తొలుత భూవిభుఁడు మృ♦తుండౌటభాసిల్లకుండెఁ; గౌసల్యాంబ♦యుం బిఱుందఁ
దరువాత నాసుమి♦త్రయును గన్నుల నీళ్లు వర్షింప మోముల ♦ బాగు దప్పి
యుంటఁ బ్రకాశింప ♦ కుండి; రా కాంతల ట్లలసి నిద్రించు న♦య్యంగనామ
ణుల నిద్దఱిని జూచి ♦ విలపించి నిదురించుచునె గతాసువుఁడగు ♦ మనుజపతిని

తే. గాంచి కాంతామణులు వారు ♦ కాన యూధ
మును ధొలంగిన స్త్రీగజ♦మువలె దీన

లగుచుఁ గంఠము లెత్తి య♦త్యంతరవము
లస్లై వ్యాపింపనేడ్చిరి ♦ యార్తలగుచు. ౨౦॥ 2438

క. వారల రోదననిస్వన, మారీతిఁ దగంగ నిద్ర♦నందిన కౌస
ల్యారమణియును సుమిత్రయు, బోరని నిద్రం దొఱంగి ♦ పొరలెడు వగచేన్.

క. పతినిం జూచియుఁ దాఁకియు, మృతుఁడయ్యె నటంచుఁ దెలిసి♦మిక్కిలి వగచే
మతిచెడ హానాథా! యని, క్షితిఁ బడి రేడ్చుచునె యంతఁ♦జిత్తము కలఁగన్.

సీ. కోసలేంద్రుని ముద్దు♦కొమరిత యారీతి ధరఁ బడి పొరలుచుఁ ♦ దనువునందు
నెల్ల దుమ్మొలయఁగా ♦ నిలపైకి దివినుండి పడిన తారాకృతి ♦ బాగు దప్పి
యుండె; దేహంబున ♦ నుష్ణాదిగుణములు నశియించి మరణంబు♦నరపతి గన
ధరపైని బడిన యా♦తరుణి హతంబయి పుడమిపైఁ బడినట్టి ♦ భూరినాగ
తే. తరుణినిం బోలెఁ గాంచిరా ♦ తరుణులు; నృపు
భార్యలందఱు కేకయ♦పార్థివేంద్ర
పుత్రికాదులు పతిమృతిఁ ♦ బోల నెఱిఁగి
శోకసంతప్తలై వగ♦చుచుఁ బొరలుచు. ౨౩॥ 2441

క. గతచేతనలై పడి రా, యతివలు కౌసల్యయాది♦యగు వారల యు
ద్ధతరోదన నిస్వన మొక్కతెఱంగునఁ బూర్వనృపతి♦కాంతల రొదతోన్.

ఆ. కలిసి కుమురుకొనుచు ♦ నలసౌధమెల్లను
నిండి ప్రబలమగుచు ♦ నిర్భరప్ర
తిధ్వనులను జేసె; ♦ దివ్యమై యుత్సాహ
భరితజనము నగుచుఁ ♦ బరఁగు గృహము. ౨౫॥ 2443

సీ. నరపతి మృతినొంది♦న పిఱుందనే కడు సంభ్రాంతజనమును ♦ సతతతాప
భరితజనాలాప♦భరితమ్మునయి తుములాక్రందనము నయి ♦ యార్తబాంధ
వంబయి గతసమ్మ♦దంబయియుండె నెవ్వరిని జూచిన దీన♦భావమె కనఁ
బడుచుండె; నద్యశో♦భరితుఁడౌ భూకాంతుఁడంత మొందుటెఱింగి♦నంతనతనిఁ
ఆ. జుట్టు ముట్టి సతులు ♦ శోకమునన్ మున్గి, జాలిపుట్ట నేడ్చి ♦ క్ష్మాస్థలిఁ బడి
పొరలి లేచి యొకరొ♦కరి చేతులం గొని, యేడ్చి రపుడనాథ♦లెటులొ యట్లు.

అఱువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౬౬ - వ సర్గము.

కౌసల్య విలపించుట.

చ. నరపతి యట్లు మృత్యువద♦నంబునఁ జిక్కి పయోవిహీనసా
గరమటు నిష్ప్రభానలుని♦కైవడి కాంతివిహీనుఁడైన భా

స్కరుని తెఱంగున్ విగత♦కాంతిని గన్పడుచుంటఁ జూచి ని
ర్భరమగు శోకమొందుచును ♦ బాష్పజలావిలనేత్రయుగ్మయై. ౧౪ 2445

క. కడునడిఁ బతిశిరమును దొడ, నిడుకొని కౌసల్యచెంత ♦ నిలిచిన కైకన్
బెడిదపుఁ జూపులఁ గని యో, పడఁతీ! పాపమతీ! దుస్స్వ♦భావా! కైకా!.

సీ. నీవు సకామవై ♦ నెగడుము కడుఁ బూన్కి నీప్రతిజ్ఞను దగ ♦ నెఱపితి విఁక
భర్తను విడిచితి ♦ బహుసుహృదంబుల విగతకంటకమయి ♦ వెలయు రాజ్య
మనుభవింపుము రాముఁ♦డడవికి నను దిగ విడిచిపోయెను బ్రాణ♦విభుఁడుస్వర్గ
మునకేగెఁ జెడుమార్గ♦మును బొంది కూడవచ్చిన బిడారును విడి♦చిన సతివలె

తే. దుష్టచారిణులున్న య♦నిష్టమైన, యీప్రదేశంబునందుఁ బ్రా♦ణేశు సుతుని
బాసి బ్రదుకంగ నే నొల్లఁ;♦బాపచిత్త, త్యక్తధర్మయునగు కైక♦తప్ప జగతి.

తే. మఱి యిఁకెవ్వతె దైవస♦మానుఁడైన
భర్త విడనాడి బ్రదుకంగ ♦ వాంఛనొందు?
విషఫలంబును దినఁగోర్కి ♦ వెలయువాని
కందువలని దోషము తెలి♦యని విధమున. ౫౪ 2448

తే. లుబ్ధుఁడగు వానికిం దన♦లోభగుణము
వలన రానున్న దోషముల్ ♦ తెలియ వోక
గూని దానిని బట్టి యె♦గ్గును దలంప
కీసువంశముఁ గైకయే ♦ యిపుడు కాల్చె. ౬ 2449

చ. వరముల మున్నొసంగు తఱి ♦ వానివిధంబును నిశ్చయింప కి
త్తరుణమునం దదర్థముగ ♦ దారయుతంబుగ రామచంద్రు స
త్వరముగఁ గానకుం బనిపి ♦ ధారణికిం బతిచేయఁగా దగున్
భరతుని నంచుఁ గైక నృప♦వర్యుని కాజ్ఞయిడంగ నాతఁడున్. ౬౪ 2450

మ. తనవాక్యంబుఁ దలంచి రాము వనికిం ♦ దాఁ బంపె నీవార్త న
జ్జనకక్ష్మాపతి విన్న నావలెఁ గనున్ ♦ సంతాప మిందుండమిన్
వని జీవించియు రామచంద్రుఁడు గత♦ప్రాణుండె యయ్యెన్ గదా
గనుకన్ ధార్మికుఁ డబ్జనేత్రుఁడగు నా ♦ గారాబుపుత్రుం డెదన్. ౭౪ 2451

ఆ. ఇపుడు నే ననాథ♦నే కాక విధవతఁ, గనుట నెఱుఁగఁడు గద! ♦ వనములందు
వగలఁ బొందఁదగిన ♦ వనజాక్షి నాస్నుష, వాని బాఱిని బడి♦వనట నొందు.

సీ. బాహుజపుత్రి త♦పస్వినియై భయమొందుచుండంగల ♦ దుత్పలాక్షి
రాత్రులందు భయంక♦రధ్వను లొనరించుమృగపక్షులఱవ, దా♦నిఁగడు వినుచు
భయమొంది ప్రాణేశు♦ప్రక్కకు నొదుగఁగాఁ గలదు నిక్కము; జన♦కక్షితీశుఁ
డును జాల వృద్ధుఁడై ♦తనయులు లేకుండు వాఁడు గావున సీత♦వనటఁ దలఁచు

తే. కొని నితాంతము శోకము ♦ తనను ముంపఁ
బ్రాణములఁ బాయకుండునే; ♦ పతిని బాయఁ

జాలఁ గావున నేను నీ ♦ సమయమందె
ప్రాణములఁ బాయుదాన నె♦ప్పగిదినైన. ౧౧ 2453

క. పతితనువుఁ గౌఁగిలించుకొని తగన్ హుతవహునియందు ♦ నేఁ జొచ్చెద నం
చతిశయముగఁ బలవింపఁగ, నితంబినులు వచ్చి సుదతి♦నిం బట్టి వెసన్. ౧౨

తే. తొలఁగఁ దీసిరి ప్రేమచే ♦ నలమృతపతి
తనువునుం బట్టికొని యార్త♦నినద మడర
నేడ్చుచుండంగ దవ్వున ♦ కెంతొ పూన్కి;
నంతిపురమును గావ న♦య్యతివలుంట. ౧౩ 2455

సీ. అంతమంత్రులు వసి♦ష్ఠాదుల యానతి భూపకళేబరం♦బును దగంగఁ
తైల పూరితపాత్ర♦తలమున నుంచి యా పిదపఁ జేయందగు ♦ వివిధరాజ
కార్యంబులను యథా♦క్రమమున జరపుచు నుండిరి; ధర్మాళి ♦ నొగి నెఱింగి
నట్టివారలు గాన ♦ నా సచివేంద్రులు తనయుఁడు లేకుండఁ ♦ దండ్రికి దహ

తే. నాదికృత్యంబులను జేయ ♦ ననువుపడమి
నెంచి యవ్వానిఁ జేయక♦యే శరీర
మెట్టిరీతిని జెడకుండు ♦ నట్టిభంగిఁ
గాచుచుండిరి; దశరథు♦కాయ మచట. ౧౪ 2456

—రాజపత్నుల విలాపము.—

క. తైలద్రోణిం బెట్టుట, నాలలనలు చూచి భూత♦లాధీశుఁడు తాఁ
గాలుని వీటికిఁ జనె నే, యీలాగున నంచు నంద ♦ ఱేడ్చిరి మిగులన్. ౧౫

చ. కరములు పైకినెత్తి వెతఁ♦గాంచుచు దీనతఁ గంటినీరు వే
వరుసలఁ గాఱుచుండ బహు♦భంగుల నేడ్చుచు హా క్షితీశ్వరా!
పరమకృపాత్ముఁడై ప్రియము ♦ పల్కెడు రాముఁడు సత్యవాది యి
త్తరుణమునందుఁ బాసిచనెఁ ♦ దమ్ముల మమ్ము వనాళి కక్కటా! ౧౬ 2458

తే. ఏల విడిచెద వీభంగి ♦ నిట్టి మమ్ము
వనికి రాముండు పోవ నీ♦వును దివంబు
నకుఁ జనంగ నిఁకన్ బ్రాణ♦నాథ ఘాతు
కియును దుష్టాత్మయునగు కై ♦ కేయి చెంత. ౧౭ 2459

క. పతిహీనలమై యెంతయు, వెతలంబడియుందు మెట్లు? ♦ వివిధసుగుణసం
తతినొప్పు రాముఁడెంతయు, గతి నీకును మాకుఁ బ్రభువు♦గా దలపోయన్.

సీ. ఆత్మవిజ్ఞానంబు ♦ ననువొందఁ గలవాఁడు శ్రీమంతుఁ డల రామ♦శీతరశ్మి
రాజ్యలక్ష్మిని బాసి ♦ రమణిఁ గానలకేగెఁ గాదె యవ్వీరునిఁ ♦ గాంతు నిన్నుఁ
బాసి యీఘోరమౌ ♦ వ్యసనంబుచేత మై మఱచియున్నారమి♦మ్మాడ్కినుండి
యును రాజ్యగర్వంబు♦ననుఁ గైక దూషింప నెట్లుండఁగలమొ? యు♦వెల్లనోర్చి

తే. పతిని వీరైకవీరులై ♦ పరఁగు రామ
లక్ష్మణుల భూమి గారాబు♦లలన నెవతె
తాఁ ద్యజించెనో యట్టిదా ♦ తరుణి యిఁక నె
వరిని ద్యజియింప? దని యేడ్చి ♦ పలికి రాత్రి. ౨౨ 2461
క. మనుజేంద్రపత్నులెల్లను, గనుఁదమ్ముల నీరు గ్రమ్మ ♦ ఘనశోకము త
మ్మును ముంప గతానందత, ననరుచుఁ బొర్లాడి రవనిఁ ♦ బడి యొక్కమొగిన్.
చ. పురుషుఁడు లేని నాతివలెఁ ♦ బూర్ణశశాంకుఁడు లేని రాత్రి రీ
తి రమణుఁడో మహాత్ముఁడు క్షి♦తిప్రభుఁడుండమి నాయయోధ్య య
త్తరుణమునందు భాసిలక ♦ తత్తటిలెన్ జనులెల్ల నందు భూ
వరస్మృతికై విచారమున ♦ బాష్పములం గడునించి రశ్రులన్. ౨౪ 2463
క. కులకాంతలు హాహారవ,ములు సేయుచు నుండి; రంత ♦ ముంగిళ్లును లో
పలిభాగంబులు శూన్యం,బులుగాఁ గనుపట్టెఁ గానఁ ♦ బురవర మదియున్.
క. మునుపటిరీతి వెలుంగక, యనూన శోకమున మున్గి♦నట్లుండెను; బు
త్రునికై శోకించుచు న,మ్మనుజేంద్రుఁడు స్వర్గమొంద ♦ మానినులెల్లన్.
చ. ధరఁబడి యేడ్చుచుండ రుచి♦ధాముఁడు భానుఁడు నైజతీవ్రభో
త్కరమును జేరఁదీసికొని ♦ క్రన్నన నస్తమయంబు నొందె, రా
తిరియుఁ దమఃప్రభావమును ♦ దిక్కులఁ బిక్కటిలంగఁ జేయుచున్
బరఁగెను; గొంద ఱచ్చటికి ♦ వచ్చి నరేంద్రుని గాంచి యార్తులై. ౨౬
సీ. దశరథునకు బల♦దర్పసముగ్రులౌ తనయులున్నను నొక్క♦తనయుఁడైన
నిత్తఱిఁ జెంతలేఁ ♦ డిటు మనమూరక యుండుట తలపోయ ♦ నుచితమగునె
యేరీతిగానైన ♦ నిష్మహీశునకు సంస్కారమ్ము చేయుట ♦ కార్యమనుచు
యత్నింప బంధువు♦లాత్మజుండును లేక సంస్కారములు చేయఁ♦జనదటంచుఁ
తే. బలికె రామాటయే సత్య♦వాక్యమయ్యె;
నంతట నచింత్య దర్శనుం♦డైన రాజు
తనువు నుంచిరి తైలపా♦త్రంబునందు;
రాజు మరణంబు నొందఁ బు♦రంబు కుందె. ౨౭ 2467
క. అరుణుని బాసి వికాంతిం, బరఁగెడు నాకసమురీతి ♦ భగణరహితయై
యరుదుగ వెలుఁగని రాతిరి, కరణిని బతిమృతిని బొందఁ♦గాఁ బురమంతన్.
తే. చదుకములయందుఁ ద్రోవల ♦ జనులు నిండి
వెతలఁ గుందుచు నుండంగ ♦ వెలయకుండెఁ
బురుషులును స్త్రీలు గుమిగూడి ♦ భరతు తల్లిఁ
దిట్టి రూఱటఁ జెందక ♦ దీనవృత్తి. ౨౯ 2469

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

౬౭ - వ సర్గము.

—౦౦౦— మార్కండేయులు వసిష్ఠునితో నరాజకమును జెప్పి వేఁడుట —౦౦౦—

చ. పురజనులెల్ల దుఃఖమునఁ ♦ బొక్కుచు సంతస మింతలేక ని
ర్భర నయనాంబుపూరగళ ♦ రావము క్రుంగఁగ నేడ్చుచుండ రా
త్రిరి కడు దీర్ఘమై పురస ♦ తీసుశికిన్ నగఁ గూర్చుచున్ జనెన్
సరసిజమిత్రుఁ డయ్యుదయ ♦ శైలము నెక్కెను రాత్రి యేఁగఁగన్. ౧౪ 2471

సీ. రాజాభిషేక క ♦ ర్తలు విప్రులరుదెంచి సభయందు జేరి రా ♦ సభఁ జెలంగు
చున్న మార్కండేయుఁ ♦ డున్నతమహిముతో మౌద్గల్య వామన ♦ మానులట్లె
గౌతమ కాశ్యప ♦ కాత్యాయనులుమహాయశుఁడై నజాబాలి ♦ యను మునియును
రాజకర్తలు వీరు ♦ బ్రాహ్మణోత్తములు మంత్రులఁ గూడివచ్చియం ♦ దలరుచున్న
తే. యవ్వసిష్ఠుఁ బురోహితు ♦ నగ్రుఁ గాంచి
యతని కభిముఖులై యిట్టు ♦ లనిరి వేఱు
వేఱ మనరాజు మృతిఁబొందె ♦ విపులపుత్ర
శోకమున దానిచేతనే ♦ యాకరణిని ౭ 2471

క. మనకీ రాత్రి శతాబ్దము, లనువుగ గడచినటులగుచు ♦ నతికష్టముగాఁ
గనుపట్టి యెట్లొ చనియెన్, జనపతి దివికరిగె రామ ♦ చంద్రుం డన్నన్. ౫

క. వనములకేగెను దేజో, ఘనుఁడగు లక్ష్మణుఁడు నిల్వ ♦ కయె రామునితోఁ
జనియెఁ బరంతపుఁడగుచుం, దనరెడు భరతుఁడు సుమిత్ర ♦ తనయునితోడన్.

క. చనియెను గేకయదేశం, బున కా రాజగృహమునఁగఁ ♦ బొల్చెడు పురిలోఁ
దనమేనమామగేహం, బున నున్నాఁ డిపుడు లేఁడు ♦ భూపతి యిచటన్. ౭

క. విను మిక్ష్వాకుకులంబున, జనియించినవారిలోనఁ ♦ జయ్యన, నెవనే
ని నృపునిఁ జేయఁగవలయును, జనపతిలేకున్నఁ జెడదె ♦ జనపదమెల్లన్. ౮ 2475

సీ. జనపతిలేని రా ♦ ష్ట్రంబున విద్యుద్వ్రజంబునఁ దగి మహా ♦ స్వనము నిగుడ
జలదము దివ్యస ♦ లిలముల వర్షింప; దింక శిలావృష్టి ♦ నే యొసంగు
క్ష్మాపతి లేమిని ♦ సస్యముల్ ఫలియించినను జోరజనులపా ♦ లను పెనుభయ
మున విత్తనములను ♦ మనుజులు చల్లరు నృపతి లేకున్నఁ దం ♦ డ్రికి సుతుండు
తే. గాని పతికిని వనితయె ♦ గాని వశత
నుండి వర్తింప నొల్ల రా ♦ యుర్విపతియు
లేనితావున దొంగపా ♦ లౌను గాన
ధనము గలుగదు మఱి బంధు ♦ తయును లేదు. ౧౦౪ 2476

క. కలుగదు భార్యయుఁ; బెనుభీ, తులు పుట్టు నవేవియున్నఁ ♦ దొలుతనె సస్యం
బులఁ గొనుట నమ్ముట యనం, బెలఁగెడు సత్య మలభూమి ♦ సిద్ధించుటెటో.

క. దీనికి మించిన భయమే, మే మున్నదె? స్వస్థమనసు ♦ లేపారంగా
మానవులుండమి సభలన్, మానుగఁ గూడరిఁక జనులు ♦ మర్యాద చెడున్.

సీ. పడఁగూల్తురను పెను♦భయమున సుందరోద్యానమ్ములను నిల్పఁ ♦ దలఁప రెవరు
దుష్టమతుల్ దాఁగ ♦ దుర్గములగునని దేవాలయాది మం♦దిరముల నతి
పుణ్యమ్ములను గట్టఁ ♦ బూనరు తమిమీఱ; రాజు లేకున్నను ♦ గ్రతువులెపుడు
చేయఁబూనరుగదా ♦ క్షితిదేవతలు వేదపఠనంబు సేయరు ♦ వ్రతము లాచ
రింపరుమఱిజితేం♦ద్రియులయిమహనీయులగుభూసురశ్రేష్ఠు♦లొగిఁ బ్రియమున
తే. నంతరాయభయంబున ♦ నమ్మహాక్ర
తువులఁ జేయరు; మఱియుఁ గ్ర♦తువులఁ జేయు
బ్రాహ్మణులుఁ జాల విత్తసం♦పన్నులైన
దండన భయమ్మునన్ మహా♦ధ్వరములందు. ౧౩౪ 2479

క. ఈయరు దక్షిణలను శక్త్యాయతులై యుండియును, మ♦హాత్మా! విను భూ
నాయకుఁడు లేని క్షితిలో, నీయెడ నటనర్తకాదు♦లెల్లఁ జెలఁగియున్. ౧౮

క. ధనమిచ్చువార లుండమిఁ, దనరవు సుమ్ముత్సవములు ♦ ధాత్రిని వృద్ధిం
గనఁ జేయ సమర్థముల,య్యును యాత్రలు సమసిపోవ ♦ కుండునె యింకన్.

సీ. ఏదియేఁ గార్యంబు ♦ నెంచి వాదించెడువారికి మఱియు వ్యా♦పారజీవ
నులకు నియంతయు♦లలిఁదీర్పరియునౌనుజనుఁడుండమినిబ్రయో♦జనముగలుగ
దితిహాసముఖకథ♦లెల్లఁ జెప్పెడువారు వానిని వినునాసఁ ♦ బూనువారి [డ
కవిచెప్పి బహుమతు♦లమరఁ బొందెడునట్లు చేయురాజులు లేమిఁ♦జెలఁగియుం
తే. రింక నేమని చెప్పుదు ♦ మిలను రాజు
లేకయుండినఁ దస్కరా♦నీకభీతిఁ
గలిగి యుంటను గన్నెలు ♦ కనకభూష
ణాలిఁ దాలిచి సాయాహ్న♦మందు నెలమి. ౧౬౪ 2482

క. ఆడుకొనం జేడియలం, గూడి మహోద్యానతతుల♦కుం బోరుసుమీ
కీడొనరింతురు కుజనులు, కూడి యటం జెంచి కాము♦కులు పురుషవరుల్.

క. తమతమకాంతామణులం, దమిఁ గూడి జవంబునఁ జనఁ♦దగు రథములపై
గమనము చేయరు విహరిం,ప మహోద్యానముల కవని♦పతి లేకున్నన్. ౧౭

తే. ధనము గల్గిన వైశ్యులు ♦ తస్కరభయ
మునను గాలికిగాఁ దల్పు♦లను దగంగఁ
దెఱచుకొని సుఖముగను, రా♦తిరులయందుఁ
బండుకొన నేర రేమని ♦ పలుకవచ్చు. ౧౯ 2485

తే. విను మరాజకదేశంబు♦నను మనోజ్ఞ
దంతములు వన్నెచూప బ♦ద్ధవరఘంట

లలరి మ్రోయంగ నఱువది ♦ హాయనముల
కరులు రాజ్యమార్గములయందుఁ ♦ దిరుగ వెలమి. ౨౦ 2486

సీ. విను మరాజకమగు ♦ విషయంబునం దమంత్రకసమంత్రకములై ♦తనరు నిషువు
లను బాణములఁ దగ ♦ నలవాటు చేసికొనుతఱి వానిని వేయు ♦ వితతశూర
వరుల జ్యానిర్ఘోష ♦ మరసిన వినఁబడదట్టిదేశమునఁ గ్ర♦యార్థ వస్తు
వితతిని గొని దూర♦విషయంబునకుఁ బోవు వణిజులకెల్లను ♦ బథము కుశల
తే. ముగఁ గనంబడకుండును; ♦ బ్రొద్దుక్రుంకు
నెచట నద్దియె వాసమా ♦ నెవనికట్టి
[1]వశికి ముని కన్నమిడఁ దగు♦వారు లేమి
నాత్మ నాత్మఁ దలంచుచు ♦ నరుగరాదు. ౨౩ 2487

క. మునివర్యా! యా దేశం,బున యోగక్షేమములును ♦ బొలుపొందవు; సై
న్యనిచయమరుల జయింపదు, ఘనశక్తిఁ జెలంగు సైన్య♦కాంతుఁడు లేమిన్.

చ. మనముల సంతసంబలర ♦ మానవు లంబరభూషణాదులం
దనువు నలంకరించుకొని ♦ తారు రథంబుల నుత్తమాశ్వసం
క్తిని దమి నెక్కి వేచన మ♦దిం దలపోయరు చోరభీతిచే;
జనులటు దుష్టభీతి ఘన♦శాస్త్రవిదుత్తములయ్యుఁ దారొగిన్. ౨౫ 2489

క, మునులుండు వనంబుల నె,న్నిన శాస్త్రార్థముల నెల్ల ♦ నేర్పునఁ జేయం
గను బూన, రుపవనంబులఁ, గనఁజాలరు దుష్టు లచటఁ ♦ గనఁబడుచుంటన్.

సీ. అంతరాయము గల్గు♦నను భీతి జనులందు నమకుల నియతులై ♦ యర్చనముల
నలరింపఁగోరి మా♦ల్యముల మోదకదక్షిణలను సంపాదింప♦రెలమి మిగులఁ;
జందనాగరువుల ♦ సంతసమునఁ బూసికొని వసంతర్తువు♦నను మహీజ
ములపోల్కి రాజసు♦తులు ప్రకాశింపరు; జలములేనట్టి న♦దులును దృణము
తే. లేని వనములుఁ గాఁపరి ♦ లేని ధేను
వులును రంజిల్లనట్లుగఁ ♦ బుడమిఱేఁడు
లేని రాష్ట్రము వెలుగొంద ♦ లేదు సుమ్ము
స్యందనజ్ఞాపకాంకమా ♦ ధ్వజము, మౌని!. ౨౮ 2491

క. అనలున కరయఁగ ధూమం, బనునద్ది ప్రకాశకాంక♦మగు నారీతిన్
మనకెల్ల రాజు ధ్వజమగుఁ, గనుక నిటన్ రాజు స్వర్గ♦గతి నొందెఁ గదా!.

చ. జనపతి లేనిదేశమున ♦ సాధుమునీశ్వర! యేరికేని యా
తని ధనమెల్ల భద్రముగ ♦ దాఁపఁ దరంబును గాకయుండు; మ
త్స్యనికరరీతి నొండొరులఁ ♦ జంపుకొనం దగి యుందు రెల్లరున్
మనుజులు నాశ్రమోచిత స♦మస్తవిధుల్ విడనాడి యెంతయున్. ౩౦ 2493

1 వశికి=జితేంద్రియునకు.

తే. విగతసందేహులై యెందు ♦ విధియె లేద
నుచు నచింపుచుఁ దగఁ దిరు♦గుచుఁ జెలంగు
నాస్తికులు భూపుఁడుండ దం♦డనభయంబు
వలన సాధువులుగను గాఁ♦గలరు సుమ్ము. ౩౨ 2494

క. తనువున కహితచ్ఛేదన,మున హితమును గూర్చి కనులు ♦ ముదమునఁ దగురీ
తిని సత్యధర్మముల న,న్మనుజేశుఁడు ప్రబలఁ జేయు ♦ మహిని సతతముౕ. ౩౩

సీ. సత్యంబు ధర్మంబు ♦ జనపతియే సుమ్ము సత్కులమునఁ బుట్టు ♦ జనులకెల్ల
సత్కులాచారముల్ ♦ సతతంబు వర్ధిల్లఁ జేయువాఁ డాతఁడే ♦ సిద్ధబుద్ధి
జనపతియే తల్లి ♦ జనకుఁ డాతఁడె హితకరుఁ డతండే ముని♦కాంత! యముఁడు
దండించు నక్కుబే♦రుండు ధనంబిచ్చు సురపతి పాలించు ♦ వరుణుఁడు తగ
తే. మంచి యాచారముల నేర్పు ♦ మనుజపతియె
యిన్నిఁటిని గూర్చుఁ గావున ♦ నిందతికిని
గలఁప నధికుండె యగుఁ; జెడుఁ♦గులను మంచి
నేర్పఱించెడు ఘనతమ♦నృపుఁడు క్షితిని. ౩౪ 2496

ఆ. లేకయున్న నకట! ♦ లోక మిదంతయుఁ
దమసు గ్రమ్మినట్లు ♦ తనరుగాని
తగిన దిద్ది యిదియె ♦ తగదని యేదియుఁ
దెలియ దిదియు మీకుఁ ♦ దెలిసినదియె. ౩౫ 2497

క. జననాథుఁడు జీవితమును, గని యున్నపుడేము తావ♦కంబగు నాజ్ఞౕ
వననిధివేలోల్లంఘన,మును జేయనిరీతి దాఁట♦ముగదా మానీ!. ౩౬ 2498

ఆ. ఇంక నిప్పుడట్టు♦లే యుండుమని వేఱ, చెప్పనేల? వేగ ♦ క్షితిసురేంద్ర!
పతిని నిలుపఁ దగిన♦పని మనదని యెంచి, నిలుపు మొకని నెంచి♦నృపుని నీవు.

క. జనపతి లేఁడే మాకుం, గనుపట్టు ననర్థములను ♦ గడునెంచి మదిౕ
వనతుల్యమగును రాజ్య, మ్మునియును దలపోసి, భూత♦లాధిపు నిపుడే. ౩౭

క. ముని! యీయిక్ష్వాకుకులం,బునఁబుట్టిన రాజపుత్ర♦ముఖ్యుని నొకనిం
గనుఁగొని యభిషేకింపుము, చనదిఁక నాలస్య మీవు ♦ సల్పుట యనుచుౕ.

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - వ సర్గము.

—భరతునిఁ దోడ్కొనివచ్చుటకై వసిష్ఠముని దూతలం బంపుట.—

క. వినయమున వారు వచియిం,చిన పలుకుల వినుచుఁ దగ వ♦సిష్ఠమునియు వే
తన మిత్రులైన సచివుల, మునివర్యుల వారిఁగాంచి ♦ మునుకొని పలికెౕ. ౧

సీ. భరతుఁ డిప్పుడు సహో♦దరుని శత్రుఘ్నుని గలిసి రాజగృహాఖ్య♦వెలయుపురిని
మాతులగృహమున ♦ మమతసుఖంబున నున్నాఁడు వీరుల ♦ నన్నదమ్ము
లనువారినిపుడుదో♦డ్కొనిరాఁగ వేగంబచనుదూతలనుదఁ త్వరఁ♦జనెడు హయము
లను నెక్కి పొండింక ♦ నని పంచెదను; రాజె భరతున కిచ్చె నీ♦ధరణి నింక
తే. మనము యోజింపఁ దగినదే♦మనియె; నంత
సచివముఖ్యులు మీయాజ్ఞఁ ♦ జనెదు వారు
దూతలని పల్కి, రామని♦తోడ; నతఁడు
వారు పల్కిన మాటల♦భంగి వినుచు. ౪ 2503

*తే. పిలిచె దూతల సిద్ధార్థ♦విజయులను జ
యంతుని నశోకు, నందను ♦ నపుడె వారు
వచ్చి నిల్చిరి వారితోఁ ♦ బలికె నేమి
చేయవలయునో వినుఁడు నేఁ ♦ జెప్పువాఁడ. ౫ 2504

క. రండిట వేగము చనఁగల, గండుఁ దురంగముల నెక్కి ♦ కడువడి భరతుం
డుండెడు రాజగృహపురికి, దండివగల్ మాని పోయి ♦ తగ భరతునితోన్.

క. నాయాజ్ఞఁ బల్కుఁ డివ్విధి,"మీయనుఁగుఁబురోహితుండు♦మీమంత్రులు మ
న్నీయెడఁ బంచిరి వారల, వా యోగక్షేమములను ♦ నాదృతిఁ దెలుపన్.

తే. మించిపోయెడుఁ గాలంబు ♦ మిగులకుండ
నొక్కకార్యంబు మీరిపు ♦ డొనరుపఁ దగి
యున్న దాలస్యమును జేయ♦కుండ నిపుడె
రమ్మనుచుఁ జెప్పె" ననుఁడు, భ♦రతునితోడ. ౭ 2507

చ. వనములకేగె రాఘవుఁడు ♦ పార్థివుఁ డంతము నొందెనంచు నిం
కను రఘునాథవంశమున ♦ గాఢముగాఁ దగినట్టి యీాత్యయం
బును వచియింపఁ బోకుఁ డల ♦ భూపతికిన్ రఘురాముపిన్నత
మ్మునకును బట్టువస్త్రములు ♦ ముఖ్యవిభూషణరాజిఁ గాన్కగాన్. ౮౺ 2508

చ. త్వరపడి కొంచుఁ బొండనుచు ♦ దారికి బత్తెము లిచ్చి పంపఁగా
ధరణిసురేంద్రునాజ్ఞఁ గొని ♦ తత్క్షణమే పయనంబుచేసి స
త్తురగములన్ బ్రయాణమునఁ ♦ దొరపువేగమునం జనంగ నే
ర్చి రహిఁ జెలంగు వానిఁగొని ♦ చేరిరి దూతలు గేహసీమలన్. ౧౦ 2509

సీసమాలిక:—

తరుణీసుతాదుల ♦ కరుగుటకుం దగు కారణములఁ దెల్పి ♦ కావలసిన
పాథేయముల నెల్ల ♦ బాగుగ సమకూర్చుకొని కార్యశేషంబు♦లను గనుఁగొని

* సిద్ధార్థాదయో మంత్రిసమాన నామానో దూతాః నమంత్రిణః-అని వ్యాఖ్య. సిద్ధార్థాదులు దూతలు. మంత్రులపేరులుమాత్రము వీరికిం గలవని యెఱుంగఁదగు.

యవ్వసిష్ఠునిచెంత ♦ కరుదెంచి యనుమతి నంది సత్వరముగ ♦ నరిగి; రంత
*వారయోధ్యకు ముందు♦బడమరదెసయందు దక్షిణోత్తరముగ♦దనరుచున్న
యవతాల పర్వత ♦ మద్దానికిం బశ్చిమమునఁ బ్రలంబశై♦లమది దక్షి
ణోత్తరవ్యాప్తమై ♦ యొకరీతి వంపుగాఁ దిరిగి ప్రాక్పశ్చిమ ♦ దిశలఁ జెంది
యుండుటఁ బయనమై ♦ యురుగతిఁ బడమరగా నవతాలశి♦ఖరికిఁ బశ్చి
మముగఁ బోవుచుఁ బశ్చి♦మమునందుఁ దగు ప్రలంబాద్రికి దీనికి♦నంతరమున
మాలినీ తీరస్థ♦మార్గమునం గొంత దారినుత్తరముగఁ ♦ దరలిపోయి
యంతట నాప్రలం♦బాద్రికుత్తరమందె పడమరఁగాఁ బోయి ♦ వారు హస్తి
నాఖ్యపురప్రాంత♦మందు గంగను దాఁటి పడమరదెసఁ గూర్చి♦పయనమగుచుఁ
జనిచని కురుదేశ♦మునకు జాంగలదేశమునకు మధ్యమమునఁ ♦ దనరు త్రోవ
నాశ్రయించుచుఁ బోయి ♦ యందలరారెడు పాంచాలమన జన♦పదముఁ జేరి
యందు సరస్సుల ♦ నంభస్సు పూర్ణంబులను, నిర్మలోదక ♦ లలితనదులఁ
గాంచుచుఁ గార్యవే♦గమున నాలస్యంబు చేయక పోయిరి ♦ శీఘ్రగతుల;
నంతవారలు నిర్మ♦లాంభస్సులం బొల్చి బహుపక్షి సేవ్యమై ♦ పరఁగి భక్త
జననిబిడంబయి ♦ తనరారు దివ్యమౌ శరదండయనునట్టి ♦ శైవలినిని
గనఁబోయి యట నిల్వ♦కయె దానినిఁ దాఁటి తత్పశ్చిమంబగు♦తటమునందు
దివ్యమై కోర్కుల ♦ భవ్యరీతి ఫలింపఁ గను జేయుచుండుటఁ ♦ దనకుఁ గల్గు
సత్యోపయాచన ♦ సాధునామము సార్థకము చేయుచున్న వృ♦క్షమును జేరి
వందనీయంబగు ♦ పాదపంబును గాంచి వలగొని మ్రొక్కి య♦వ్వలఁ గులింగ
యనుపురినిం జేరి ♦ యద్దాని కవ్వల నభికాళమను గ్రామ♦మందు నున్న
యా బోధిభవన నా♦మాద్రి సంభవమైన యిక్షుమతీనది ♦ నెలమి దాఁటి
దశరథవంశ్యులౌ ♦ ధరణినాథులచేతఁ దండ్రి తాతలనుండి ♦ తగినభంగి
ననుభవింపంబడు♦నట్టి గ్రామంబులఁ గనుఁగొని యీయేటి♦కడల నొక్క
యంజలి జలమునే♦యాహారముగఁ గొని తపము సల్పుచును వే♦దముల పార
ముల నెఱింగిన భూసు♦రులఁ గాంచి, బాహ్లీక జనపదమధ్యమ♦మునఁ జనుపథ
మునెయాశ్రయించుచుఁ♦జనిసుదామమహీధ్ర♦మునకుఁబోయిరివారు ♦ కనకచే
డగు విష్ణుమూర్తి పా♦దాంకితమైనట్టి పుణ్యస్థలంబును ♦ భూధ్రనికట [లఁ
మందు విపాశాహ్వ♦యంబగు నదిని నందలిశాల్మలీవృక్ష ♦ తల్లజంబుఁ
గనుచు నయ్యైతావు♦లను గల్గు నదులను వాపీతటాకప♦ల్వల సరస్సు
లను బహుభంగులఁ ♦ గనుపట్టు సింహశార్దూలాదికమృగసం♦దోహములను

* న్యంతేనాపరతాలస్య ప్రలంబ స్యోత్తరంప్రతి, నిషేవమాణా స్తే జగ్ము ర్నదీం మధ్యేన మాలినీం-అనిమూలము. దీనివ్యాఖ్యలో నున్నభావము ననుసరించి యీపద్యము వ్రాయఁబడినదియే కాని కల్పితవిషయము లిందు లేవని యెఱుంగవలయు.

గజబృందముల వేడ్కఁ ♦ గనుచు రాజాజ్ఞచే నతిదూరమార్గంబు♦నరిగి;రంతఁ
గడుదూరమార్గంబు ♦ నడచుట గుఱ్ఱముల్ బడలిక నొందఁగా ♦ వారు శీఘ్ర
మున గిరివ్రజనామ♦మునఁ దగు కేకయ రాజపురంబును ♦ రమ్యతమముఁ
జేరిరి భరతుని ♦ శీఘ్రంబ తోడ్కొని వచ్చి భూపతికిని ♦ బారలౌకి
తే. కక్రియలనెల్లఁ జేయించి ♦ కమ్రపదముఁ
గలుగఁజేయుటకును రాజ♦కులము నెల్లఁ
గాచుటకు భూపవంశ్యులై ♦ క్రాలు భరత
ముఖులు నృపులౌటఁ దగు నను♦మోదమునను. ౨౧౪ 2510
తే. త్వరగ వారలు చిత్తమో♦దంబు మీఱఁ
బ్రొద్దు గ్రుంకిన మానక♦పోయి రాత్రి
యందు దూరంబు నడుచుచు ♦ నా[1] త్రియామ
యందె యారాజగేహంబు ♦ నొందిరెట్లొ. ౨౨ 2511

అఱువదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౬౯ - వ సర్గము.

భరతుఁడు తనదుస్స్వప్నమును మిత్రులతోఁ జెప్పుట.

క. ఏరాత్రి గిరివ్రజపురిఁ, జేరిరొ సందేశహారులు ♦ చిత్తభయదమై
యారేయి భరతునకుఁ జేకూరెఁ స్వప్నంబు దానఁ ♦ గొందలపడుచుఁ౯. ౧
క. తెలతెలవేగిన నప్రియ,ములఁ గూర్పంజాలు స్వప్న♦మును దాని మదిం
దలఁచుచు రాట్పతిపుత్రుఁడు, ఫలించునేమొ యిపుడనుచు♦బలువిడి వగచెఁ౯.
క. భరతుని మిత్రులు ప్రియవా, దరతు లతం డేమొ మిగులఁ♦దపియించెడు నం
చరసి తదీయక్లేశం, బు రహిం బాపంగఁ గథల ♦ మొదలిడిరి సభ౯. ౩ 2514
తే. పలువిధంబుల గాథలఁ ♦ బలికిః రందుఁ
గొందఱు విపంచికల మీటఁ ♦ గొందఱు తగ
నాడిరింకను గొందఱు ♦ హాస్యనాట
కములఁ జదివిరి భరతుని ♦ కలఁతఁ జెఱుప. ౩౪ 2515
క. స్మితమును బుట్టించెడు వా, క్యతులం గొందఱు వచింపఁ ♦ దరణికులభవుం
డతఁడు ప్రియవాది మిత్రులు,చిత్రగాథల హాస్యములను ♦ జెప్పుచు నుండ౯.
తే. సంతసము నొందఁడయ్యె నొ♦క్కింతయైన
మిత్రపరివృతు భరతుని ♦ మిగుల వగచు
వానిఁ గని ముఖ్యమిత్రుండు ♦ పలికె నొకఁడు
ప్రాణమిత్రుఁడ! సఖులిట్లు ♦ బహువిధముల. ౭౪ 2517

---

1 త్రియామయందె=ఆరాత్రియందే.

క. కొలుచుచు నింపు జనింపఁగఁ, బలుకుచునున్నను ముదంబుఁ♦బడయక యుండం
గల కారణమేమో యిటఁ, బలుకుమనన్ వానికిట్లు ♦ భరతుం డనియెన్. ౬౫
క. దేనన్ నాకిత్తఱి నీ, దీనత చేకూరెఁ దద్వి♦ధిని వచియింతున్
మానక, రాతిరి కలలో, నానాయనఁ గంటిని మలి♦నముగు తనువుతోన్. ౭౫
తే. కేశపాశంబు వదల నా ♦ క్షితివిభుండు
కలుషమౌ పేఁడమడుఁగున ♦ శైలాధరశిఖ
రమున నుండియె పడుచుండ ♦ రాత్రిఁ గంటి
స్వప్నమున నేమిచెప్పుదుఁ ♦ బ్రాణమిత్ర !. ౮ 2520
సీ. మఱియునాతండుగో♦మయమయమగుమడుఁగునఁగప్పవలెఁదేలు♦చునుదనదగు
నంజలిఁ దైలంబు ♦ ననువునఁ ద్రావుచుఁ బలుమాఱు వికృతి న♦వ్వంగఁగంటిఁ
దైలసిక్తాంగుఁడై ♦ తైలమ్మునందు నె తలక్రిందుగా మున్గెఁ ♦ దిలలు గలిసి
నట్టి యన్నముఁ దించు♦నతఁ;డేమి చెప్పుదు నాస్వప్నమునయందె♦యబ్ధియెండి
తే. పోవుటయు శీతకిరణుండు ♦ భూమిపైనఁ
బడుటయుం జీఁకటులు గ్రమ్మఁ ♦ బుడమి యెల్ల
నగపడకయుండుటయు భద్ర♦హస్తి దంత
మెల్ల శకలంబులగుటయు ♦ నేను గంటి. ౧౧౫ 2521
క. హుతవహుఁడు ప్రజ్వరిలుచుం,డి తటాలున శాంతమొంద ♦ నేఁగంటి సఖా!
క్షితి బ్రద్దలు వాఱుట వివి,ధ తరుప్రకరంబు లెండి ♦ ధరకొరగుటయున్.
చ. ధరణిధరంబు లన్నియును ♦ ధ్వంసమునొంది తమస్సమావృతిం
బరఁగుచు నుంటఁ జూచితిని ♦ బార్థివుఁడున్ ధృతనీలచేలుఁడై
తరుణులు కృష్ణపింగళ ని♦తాంతరుచుల్ తగి నన్నుఁ జూచి న
వ్వ రహితతేజుఁడై మొగము ♦ వంచియె యాయసపీఠసంస్థితిన్. ౧౪ 2523
ఆ. చింతచేయఁ గంటి ♦ క్షితిపతి ధర్మాత్ముఁ
డతఁడు మఱియుఁ గలప ♦ మలఁది రక్త
కుసుమముల ధరించి ♦ వెస యమదిశకేగ
గార్దభాశ్వరథముఁ ♦ గడఁగి యెక్కి. ౧౫ 2524
సీ. అరుణాంబరముఁదాల్చి♦యతివికృతాస్యయైతరుణిరాక్షసియోర్తు♦దారుణముగ
నవ్వుచు నాభూమి ♦ నాయకునిం బట్టి యీగి నీడ్చుకొనిపోవు♦చుండఁ గంటి;
నీరీతి నీరాత్రి ♦ నిట్టి భయంకరమైన స్వప్నముఁగంటిఁ ♦ గాన నాకొ
రాజేంద్రునకొ లేక ♦ రామలక్ష్మణులకొ చావుగల్గుటయె ని♦శ్చయము మిత్ర!
తే. కలను నెవ్వఁడు ఖరములఁ ♦ గట్టినట్టి
యరదమున నెక్కి పోయిన ♦ యట్లు గానఁ
బడునొ చితిఁ దత్తనువునుండి ♦ వాడి ధూమ
శిఖలు వెడలుట కన్పడు ♦ శీఘ్రముగనె. ౧౬ 2525

క. కానఁ గిమ్ము నలరింపం, గానైతిని దీనుఁడనయి ♦ కడుఁ గుందుట; మి
త్రా! నాకంతము శుష్కం,బౌ నిపుడని తోఁచుచున్న ♦ దాత్మన్ నాకున్. ౧౯

తే. స్వస్థ మనునదియే లేదు ♦ భయముఁ గలుగఁ
జేయఁ గారణ మేమియుఁ ♦ జిత్తమందుఁ
గనఁబడదు నాకు లోఁబడ♦కయె భయంబె
మించె గళరవ మట్టె న♦శించె నిపుడు. ౧౯ 2527

క. తనుకాంతి చెడియె నన్నే, కని నేనె యసహ్యపడెదు ♦ గతినున్నది యే
మని దీనిహేతువెన్నఁగఁ, గనఁబడదు మనంబునందు ♦ గాదిలిమిత్రా!. ౨౦

చ. కలయిది దుష్టమే యగును♦గా యిఁక దీని విధంబు పెక్కుత్రో
వలఁ దగు; నెప్పుడిట్టికల ♦ బాగుగ యోజన చేయలేదు; క
న్నులకును విందుగా నృపుఁ గ♦నుంగొనఁగోరెద లోఁదలంప నా
కలవియె గాని భీతి మది ♦ నాతురపెట్టుచు నున్నదెంతయున్. ౨౧ 2529

అఱువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౭౦ - వ సర్గము.

భరతుఁ డయోధ్యకుఁ బ్రయాణమగుట.

సీ. భరతుఁడు సఖునితో ♦ స్వప్నవృత్తాంతంబుఁ జెప్పుచుండఁగ దూత♦లప్పు డధిక
విశ్రాంతిఁ గొనఁదగు ♦ విపులాశ్వములతోడవచ్చి దాఁటఁగరాని ♦ పరిఘపంక్తి
రమణీయమైనట్టి ♦ రాజగృహాభిఖ్య పురముఁ బ్రవేశించి ♦ ధరణిపతిని
క్షితిపపుత్రుని యుధా♦జిత్తు నెదుర్కొని వారి మన్ననలంది ♦ భరతుకడకు

తే. నరిగి పాదములకు మ్రొక్కి ♦ యతని కిట్లు
లనిరి; నీతోఁ బురోహితుం ♦ డాత్మకుశల
మును దగం జెప్పుమనె మంత్రు♦లును దమతమ
క్షేమములఁ జెప్పుమనిరి యో ♦ క్షితిసుతనయ!. ౨౨ 2530

క. కాలము మించుచునున్నది, యాలస్యం బేల కార్య♦మది, యొక్కటి నీ
పాలఁ బడియున్న దొనరుపఁ,గా లెమ్మా! రమ్ము వేగ ♦ కదలుమ పురికిన్. 3

తే. ఓవిశాలాక్ష! మేలైన ♦ యీవసనము
లాభరణరాజిఁ గైకొని ♦ యీవృతిఁ దగఁ
దాతకును మేనమామకుఁ ♦ దగినరీతి
వేగ యిప్పింపుమా విను ♦ విన్నపంబు. ౪ 2532

సీ. నీకు మాతామహుండు ♦ డౌ కేకయేశునకిచ్చు కానుకలెల్ల♦ నివె యిరువది
కోట్లు విలువఁదగి ♦ కొమరారు, నీమేనమామకుఁ బదికోట్ల ♦ మంచికాను

కలఁ దెచ్చినారము ♦ కాన లోపంబనకీవె యొసఁగవచ్చు ♦ నింకననుచుఁ
బలికి రంత సుహృజ్జ♦నుల కనురక్తుఁడౌ భరతుండు కాన్కల ♦ భవ్యమతిని
తే. దీసికొని వారలకు నిచ్చి ♦ తృప్తిమీఱ
నభిమతములైన యట్టి ద్ర♦వ్యాదు లిచ్చి
దూతలను దన్పి వారల♦తో మదీయ
జనకునకు క్షేమమే కద ♦ సంతతంబు. ౬౫ 2533

క. శ్రీరాముఁడు సౌమిత్రియు, నారోగ్యము గల్గువారె ♦ యతిశయమతి యా
శ్రీరామునికిం దల్లియు, నారాధసుధర్మవేత్త ♦ యై పూజ్యయు నై. ౭౫

సీ. ధర్మపరాయణా♦త్మయునైన కౌసల్యప్రజల నెప్పుడు ధర్మ♦పథమునందె
వర్తింపఁగాఁ జేయు ♦ వనితామతల్లిక యారోగ్యభాగ్యంబు ♦ నందియున్నె
లక్ష్మణశత్రుఘ్ను♦లకుఁ దల్లి ధర్మజ్ఞయగు సుమిత్రాదేవి ♦ యామయరహి
తగ నున్నదే కదా ♦ తనకార్యమే ముఖ్యమని తలంచుచు నుగ్ర♦మనసు తనర
తే. కోపభూషితయై యెప్డు ♦ కోరి తనను
బ్రాజ్ఞురాలుగ నెంచుచుఁ ♦ బరిఢవిల్లు
చున్న నాతల్లి కైకేయి ♦ యున్నది కద!
యామయములేక నాకేమి ♦ యనువదించె. ౧౦ 2535

క. అని యెల్లవారి కుశలం,బును నారసి తల్లి యేమొ ♦ బుధగర్హ్యంబౌ
పని చేసియుంట దూతలు, చనుదెంచుటవలన నరసి ♦ స్వాంతమునందున్.

తే. అమ్మహాత్ముఁడు భరతుఁ డ♦త్యాదరమునఁ
బలికె నమ్మాటల విని దూ♦తలు వినీతు
లగుచుఁ బురుషవతంసమా! ♦ యనఘ! యెవరి
కుశలమును గోరుదువొ వారు ♦ కుశలులె సుమి!. ౧౧౫ 2537

ఆ. పద్మహస్త యగుచు ♦ భాసిల్లు శ్రీదేవి
నిను వరించుచున్న ♦ దనిరి రాజె
యగును భరతుఁ డనెడు ♦ నాశయమున వారు
తనదు వినుతి యనుచుఁ ♦ దలఁచె నతఁడు. ౧౨ 2538

క. అనువుగ దూతలు భరతున, కని రరదముఁ బన్నఁ బంపు ♦ మనఁ గేకయభూ
పునితో దూతలు నను ర,మ్మని తొందఱ చేయువార ♦ లని తెల్పి వెసన్.

క. చనుదెంతునని వచింపుచుఁ, జన మాతామహుని సన్ని♦ధానమ్మునకున్
జని దూతల ప్రేరణమున, జనకుని కడనుండి యిపుడె ♦ సందేశహరుల్. ౧౪

ఆ. వచ్చి పిలుచుచున్న♦వారు నన్నిపుడేను, దండ్రి చెంతకరుగఁ ♦ దలఁతు మీరు
ననుఁ దలంతు రపుడె ♦ చనుదెంతు మీకడ, కనిన భరతునుడుల ♦ నాలకించి.

క. ఆరఘువంశ్యుని శిరమును, మూరుకొనుచుఁ బల్కెను శుభ♦ముల్ తగునుడులన్

వైరి నిషూదన! వత్సా!, గౌరవమునఁ బోయి మరలఁ ♦ గడువడి రమ్మా!. ౧౬

క. సెలవిచ్చితి నీ వరుగఁగ, నల కైక సుపుత్త్రవతియె ♦ యగు నినుఁ గనుటన్
లలితగుణా! క్షేమంబును, దలిదండ్రులతోడఁ జెప్పఁ♦దగు నీవింకన్. ౧౭ 2543

క. మునికిం బురోహితునకిం,కను గల భూసురవరులకుఁ ♦ గడు విలుకాండ్రౌ
తనరారు రామలక్ష్మణు,లను నీభ్రాతలకు క్షేమ ♦ మాదృతిఁ జెపుమా. ౧౮

చ. అని వచియించి కేకయధ♦రాధిపుఁడాతని కెంతొ సత్కృతిం
దనరఁగఁ జిత్రకంబళ వి♦తానము సాధుమహాజినంబులన్
ఘనకరులన్ ధనంబు నిడి ♦ కైకకుమారుని సత్కరించి యా
తనికి నురస్థ్సలోచిత సు♦తప్తహిరణ్మయభూషణంబులన్. ౧౯ 2545

క. ఇచ్చెను సహస్రయుగ్మము, ముచ్చట షోడశశతాశ్వ♦ముల ద్రవ్యంబున్
బెచ్చుగ నిడి సేవకులన్, సచ్చరితుల రాజభక్తి♦సాంద్రుల నిచ్చెన్. ౨౦

ఆ. వారు సుగుణరాశి ♦ వర్ధిలి నమ్మంగఁ, దగి శుభోక్తు లలరఁ ♦ సత్కుమారు
వెంటఁ జనిరి; మఱియు ♦ వేడుక భరతుని, మేనమామ యతనిఁ ♦ గానవచ్చి.

సీ. ఇంద్రశిరంబున ♦ నెసఁగు నిరావంతమను కొండయందు బు♦ట్టినవియుఁ గన
నందంబులై తగు ♦ హస్తివరంబుల, శీఘ్రగతుల్ దగఁ ♦ జెలఁగి బరువు
మోయఁగ నలవడి ♦ కాయముల్ బలసి యున్నట్టి *గాడిదలను ♦ నధికవిత్త
ము నొసంగె; నంతిపు♦రిని బెంపఁగాఁ బడి వ్యాఘ్ర వీర్యబలంబు♦లలరుచుండ

తే. దంష్ట్రలే యాయుధములుగఁ ♦ దనర దీర్ఘ
కాయముల నొప్పియున్న కు♦క్కలను గాన్క
గా నొసంగెను భరతుండు ♦ గమనవేగ
మునను వానికిఁ గనఁడయ్యె ♦ ముదమునపుడు. ౨౧ 2548

క. దూతలు త్వరపడుచుండుటఁ, జేతము దుస్స్వప్నభీతిఁ ♦ జెందుటఁ బురినే
దో తగనిపనియె జరగెను, గా తప్పకయని యతండు ♦ కలవల మందెన్. ౨౨

సీ. హస్త్యశ్వనరయుత ♦ మైనట్టి స్వగృహము వెడలి పెద్దది యయి ♦ విమలమైన
రాజమార్గమున భ♦రతుఁడు శ్రీమంతుఁడు చని దానిగడచి కాం♦చెను సమీప
మందలి రాజ్గేహ ♦ మంత నానుతిమంతుఁ డడ్డము లేక యా♦యంతిపురము
శత్రుఘ్నుతోఁ జొచ్చి♦సత్వరముగఁ దాత మేనమామను గొల్చి♦మిగులు ప్రీతి

తే. వారి యాశిషముల నంది ♦ వారలనుప
నరద మెక్కి ప్రయాణమై ♦ యరుగుచుండ
మండలాకారచక్రముల్ ♦ గండు మిగుల
నలరు రథముల బహుశతం♦బులను గొనుచు. ౨౩ 2550

* ఖరాన్ శునశ్చోపాయనం దదౌ-అని మూలము.

తే. వృషభముల లొట్టియల నశ్వ♦వితతి నరద
ములకుఁ బూనిచి యతని భృ♦త్యులు వెనుకొని
చనిరి మహితాత్ముఁడైన యా♦త్మాపతిసుతుఁ
డంబజనకుండు పంపు సై♦న్యములు గావ. ౨౯ 2551

క. అనుజుఁడు తనవంటి సహా,యనికరములు వెంటరాఁగ ♦ నపగతరిపుఁడై
ఘనసిద్ధుఁడు దివి వెడలెడు, ననువున గృహసీమ వెడలె ♦ నతివేగమునన్. ౩౦

డెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - వ సర్గము.

భరతుఁ డయోధ్యఁ జేరి తండ్రియింటికిఁ బోవుట.

సీసమాలిక:—

అంత నిక్ష్వాకువం♦శాభినందనుఁడును గాంతిమంతుఁడును శ్రీ♦మంతుఁడు నగు
భరతుఁడా గేహంబు♦వదలి తూర్పున కేగి యందుసుదామాహ్వ♦యమునఁదనరు
తటినిఁ గనుంగొని ♦ దాఁటి యద్దాని కవ్వలితట్టు దవ్వునఁ ♦ బరఁగి పొడవు
గానున్న హ్లాదినిఁ ♦ గడుభక్తి సేవించి యద్దానిఁ దరియించి ♦ యవలఁ బశ్చి
మాభిముఖంబుగా ♦ నరుగు శతద్రూనదిని గాంచి దానిచెం♦తను జెలంగు
నట్టి యేలాధాన♦మను గ్రామమునకుఁ జెంతను దాని దరియించి♦తనదుమార్గ
కష్టముల్ దొలఁగింపఁ ♦ గా నెంచి యపరపర్వటమను గ్రామంబు♦రమ్యతరముఁ
జేరి యామీఁదట ♦ శిలల నాకర్షించు నాశిలావహయను ♦ నమలనదిని
దరియించి యాగ్నేయ♦ధరణిని నున్నట్టి శల్యకర్తన మనఁ♦జను పురంబుఁ
గనుఁగొని యాగ్నేయ♦మను పురమును జూచి పరిశుద్ధమతియున♦త్యరతుఁడోట
నచ్చటివారల ♦ యార్తి వాసెడురీతిఁ బలుకుచు భూరిప♦ర్వతనికాయ
మును దాఁటి యవ్వలఁ♦జని చైత్రరథమను వనమును గని సర♦స్వతియు సింధు
శైవలినియు నెందు♦సంగమించునొ యందుఁ జని వీరమత్స్యాఖ్య♦జనపదముల
కుత్తరభాగమం♦దున్న భారుండమన్ వనమును జేరె; న♦వ్వలజవమునఁ
బ్రవహించుచున్ భూరి♦పర్వతావృతమయి సంతసంబుల నీయఁ♦జాలి యలరు
చున్న కుళింగాఖ్య ♦ నొప్పెడు నదిఁ గని యమునాసమీపంబు♦నందు దానిఁ
దరియించి భాస్కరా♦తపమున కలసిన సైన్యంబు విడియ నా♦జ్ఞయొసఁగంగ
నందు సైన్యము దిగి ♦ యశ్వమ్ములకు శ్రమమును బాపి శీతవా♦రిని దడుపుచు
విశ్రాంతి నొందించి ♦ విమలోదకంబులఁ దారు స్నానముచేసి ♦ తజ్జలములఁ
ద్రాగి గంతవ్యమా ♦ స్థలము నిర్జలమౌటఁ దత్సలిలంబులఁ ♦ దగిన యంతఁ
గైకొని; రంత మం♦గళశీలయుక్తుఁడౌ భరతుండు భద్రకుం♦జరము నెక్కి—

మనుజసంచారంబుఁ♦గనని యాపెనువనమును వాయువాకాశ♦మును నతిక్ర
మించెడు గతిఁ దరి♦యించి యంతట నంశుధానపురంబు చెం♦తను మహాన
దియగు నాభాగీర♦థిని దాఁట రాకుంటఁ బ్రాగ్వటపురికడఁ ♦ బరఁగు గంగఁ
దరియింప సాధ్యమా ♦ టరసి యప్పురి దానికయి ప్రసిద్ధంబుగఁ♦గ్రాలుచుంట
నచ్చటికిం బోయి ♦ యద్దాని నట దాఁటి కుటికోష్ఠికానదిఁ ♦ గోర్కెఁ జేరి
సబలుఁడై యానది ♦ సరఁగునఁ దరియించి ధర్మవర్ధన మనఁ ♦ దనరు గ్రామ
మును జేరి యట నుండి♦చని తోరణగ్రామమునుగాంచిదక్షిణం♦బునకుఁ బోయి
యందు జంబూప్రస్థ♦మను గ్రామమును దాఁటి యట వరూథంబను♦నందమైన
గ్రామమునకుఁ బోయి♦రమణీయవన మొండు దాని చెంతఁ జెలంగఁ♦దానురాత్రి
వసియించి వేకువఁ ♦ బ్రాఙ్ముఖుండయి పోయి యుజ్జిహానాపురి ♦ యుపవనంబుఁ
దాను బ్రవేశించి ♦ దానిచుంచలి కదంబావనీజంబుల ♦ నరసి యింక
రాఁబోవు జనపద♦రాజి స్వదేశంబె కావున భయము లే♦కయె శ్రమంబు
తొలఁగించుకొనుచు మీ♦రలయిక మెల్లఁగాఁ జనుదెంచుటంచు స్వ♦జనుల కెల్ల
నాజ్ఞ చేయుచు వడి ♦ నరుగు గుఱ్ఱంబుల గట్టిన రథమెక్కి ♦ కడువడిఁ జనె
నంతట భరతుఁడా ♦ చెంతనుండెడు సర్వతీర్థమన్ పల్లి రా♦త్రి వసించి
యుత్తానికానది♦నొయ్యనఁ దరియించి యవ్వల బహువిధా♦హ్వయములొప్పఁ
బరఁగెడు నదులను ♦ బర్వతదేశీయ గంధర్వముల నెక్కి ♦ కడచి పోయి
గంభీరమా కుటి♦కానది మెల్లఁగ హస్తిపృష్ఠము నెక్కి ♦ యంత దాఁటి
నరవర్యుఁడై నట్టి ♦ భరతుఁడు లౌహిత్యమను నగరము చెంత ♦ ఘనకపీవ
తీనదినిం దాఁటి ♦ దివ్యమై తగు నేకసాలమన్ గ్రామంబు ♦ లీలఁ గాంచి
స్థాణుమతీనది ♦ సరగునఁ దరియించి వినతాఖ్య నగరంబు♦నను జెలంగు
నట్టి గోమతినది ♦ నాతండు తరియించి యశ్వముల్ బడలిక♦లంది యుంటఁ
గనుచు గళింగ న♦గరము చెంతం దగు సాలవనంబు వి♦శ్రాంతి కొఱకుఁ
గాఁ జేరి యటనల్ప♦కాలం బె వసియించి వడిఁబోవఁదలఁచిసూ♦ర్యుఁడు దయగిరిఁ
జేరు తరుణమునఁ♦జేరె వైవస్వత మనునిర్మితంబయి ♦ ఘనతరంబు
నగు నయోధ్యాపురి ♦ నాతఁడు సప్తరాత్రములు మార్గంబునఁ♦దగ వసించి
యెనిమిదవదినమం♦దేయయోధ్యనుముందుఁగనుపట్టుచుండఁగఁ♦గాంచి తనదు

తే. సారథిం గాంచి పలికె నో♦సారథీ! ప
విత్రములగు నుద్యానముల్ ♦ వెలయు ఖ్యాతిఁ
గన్న సితమృత్తికయు వింత ♦ వన్నెలొసఁగ
నదిగొ కనఁబడుచున్నది ♦ యతులరీతి. ౧౯ 2553

క. సురుచిరశమాదియుతు ల,ధ్వరముల నొనరించి మిగుల ♦ ధనవంతులు నై
పరఁగు మహీసురు లిట దు,స్తర వేదాంభోధి పార♦సారజ్ఞులుగాన్. ౨౦ 2554

క. తనరారుచు నుందురు సు, మ్మనయము రాజర్షివర్యు ♦ లాదృతిఁ బాలిం
ప నెగడుచుండును దీనిని, గన నిందలి నరుల కిపుడు ♦ గడుమోదంబుల్. ౨౦౪

క. కలిగిన యటుగాఁ దోఁచదు, నలుఁగడలను మున్ను పురుష♦నారీకృత ని
స్తులనాదము తుములంబై, చెలఁగుచునుండు నిపుడద్ది ♦ చెవులఁ బడదు సూ!.

క. మును మనుజులెల్ల సాయం,తనమున నుద్యానములకుఁ ♦ దమి వచ్చి యటన్
మనమారఁ గ్రీడసల్పుచుఁ, జనుదురు చీఁకటులు గ్రమ్మ ♦ సద్మ్ములకున్.

క. వనవితతు లవ్వి యొకవిధ,మున వెలయుచునుండుఁ బ్రమద♦మునఁ గాముకులె
ల్లను రామి నేడ్చుచున్న వి,ధి నిప్పుడూహింపనయ్యెఁ ♦ దెలియం జాలన్ ౨౩

ఆ. అడవిరీతి నగర ♦ మగపడుచున్నది, నాకు నిపుడు; సార♦థీ! కలంత
గలుగఁ జొచ్చె మదిని ♦ గడఁగి మున్నరదంబు, లను గజాళినెక్కి ♦ లలితరీతి.

క. తురగముల నెక్కి చనువా, రరుదుగఁ బురిఁ జేరువార ♦ లకటా యిపుడె
వ్వరు గానరారు కారణ, మరయంగాఁ దోఁచదయ్యె ♦ నాత్మను నాకున్. ౨౮౪

క. విను ముద్యానంబులు తగ, మును ఫలములఁ దిని కిసలయ♦ములమెక్కిముదం
బునఁ దేనె ద్రావి మత్తతఁ, గని తగు శుకశారికాది ♦ కాండము లలరన్.

తే. సొంపుగాఁ గనుపట్టుచు ♦ సురతకేళి
సల్ప వచ్చెడు కాముక♦జనులకెల్లఁ
బూలపందిరుల నొసంగి ♦ పొలుచుచుండు
నట్టి యెల దోఁట లిత్తఱి ♦ నంద మొసలి. ౨౫౪ 2562

క. చ్యుతపర్ణములై యేడ్చెడు, గతిఁ దగు వృక్షముల నాల్గుఁ ♦ గడల నిరానం
దత నాకుఁ గానఁబడియెడుఁ, గతమే మొ యెఱుంగరాదు♦గా సూతవరా !.

క. అరుణోదయ మయ్యెడు నీ, తరుణము నందైన జనులు ♦ తమిఁబెంచుమృగో
త్కరము పతత్రులు మత్తతఁ, గరమనురాగమునఁ జేయు ♦ కలనిస్వనముల్.

క. వినరాకున్నవి; మును చం,దనాగరు సువాసనాత్త♦తత ధూపములం
గను పవమానుఁడు వీచెడుఁ, గన నతఁ డిపుడేల వీవఁ♦గా నూల్కొనఁడో.

క. [1]కరముఖముల వాయింపం, బరఁగెడు భేరీమృదంగ ♦ వరవీణాభీ
కరమృదునినదం బిత్తఱి, విరతిం గనె నిట్టులౌట ♦ వింతయు గాదే. ౨౯౪

ఆ. కన ననిష్టసూచ♦కములుఁ గ్రూరములునై
పగలఁ గల్గఁ జేయు ♦ బహువిధావ
శకునము లివె పెక్కు♦చందములం గనఁ
బడెడు దాన మనసు ♦ వగలఁ గనియె. ౩౦౪ 2567

ఉ. కారణమింత లేదు వెత♦గల్గఁగ నైనను నాదుచిత్త మి
ట్లూరక యార్తిఁ బొందెడి న♦యో యెట్లైనను నాదుబంధువుల్

1 కరముఖముల=చేతులచేతను, కొయ్యలచేతను.

వారక క్షేమముం గనెడు ♦ భంగియె దుర్లభమంచుఁ దోఁచె నం
చా రఘువీరుఁ డార్తుఁడయి ♦ యాత్మయు నెంతయుఁ దల్లడిల్లఁగన్. ౩౧

క. వికలేంద్రియుఁడై యిక్ష్వాకుకులమహీశాళిచేతఁ ♦ గొమరుగ ధర్మ
ప్రకటితమతిఁ బాలింపఁగ, నకలంకఖ్యాతి వెలయు ♦ నప్పురిఁ జొచ్చెన్. ౩౨

క. దూరము నడుచుటచే వెతఁ, గూరిన తనయుత్తమకుల♦ఘోటకములతో
నారఘువీరుఁ డయోధ్యను, జేరెన్ హృదయంబు కలఁతఁ♦జెందుచునుండన్.

ఆ. వైజయంత మనెడు ♦ ద్వారమ్మునం బురి, నృపవ*రేణ్యుఁ డొందె♦యెల్లద్వార
పాలకులును లేచి ♦ భవ్యవిజయముల, నడిగి వెంబడింప ♦ నరిగె నంత. ౩౩

క. మనసొకచోటన్ నిలువమిఁ, దనమనమునఁ గూర్చునట్టి ♦ తత్సారథినిం
గని పల్కె నచట భరతుం, డనుమానమున న్మునింగి ♦ యాతురపడుచున్.

ఆ. ద్వారపాలకులను ♦ దగురీతి మన్నించి, యనఘ! యన్వసిష్ఠుఁ ♦ డాతురముగఁ
గారణంబు లేక ♦ యీరీతిఁ బిలిపింప, నేల? యశుభవార్త ♦ యేమియొయని.

చ. మనసున శంక దోఁచెడిని ♦ మామకశీలము దూలుచున్నయ
ట్లనువుగఁ దోఁచెఁ బూర్వము న♦రాధిపు లంతము నొందువేళలం
గనఁబడు నెట్టి గుర్తులు వి♦కారముగాఁ దగునంచు వింటిమో
కనఁబడుచున్న విప్పుడవి ♦ కన్నులకున్ గడు నాకు సారథీ!. ౩౬ 2574

సీ. ఇందు గృహస్థుల ♦ గృహములు సమ్మార్జనంబు చేయమిఁ బరు♦షంబు గాఁగ
నగపడుచున్నవి ♦ యవ్వానితలుపులుమూయఁగాఁబడవేమి♦మాయ యొక్క-
యెందుఁ జూచిన శ్రీవి♦హీనంబులై యున్న వెచ్చోట బలికర్మ♦మే యొనర్చి
నట్లుగాఁ గనఁబడ ♦ దక్కట! ధూపవాసనలెవ్వి వ్యాపింప ♦ వనఘ! యెందు
తే. నెవరినిం జూచినను భుక్తి♦యే యెఱుంగ
నట్లు కనఁబడుచున్నవా ♦ రమలకాంతి
చెడిన ముఖములు నాకుఁ గ♦న్బడియె సిరియు
తొలఁగినట్లుగ గృహములు ♦ తోఁచె నిపుడు. ౩౮ 2575

సీ. సురగృహద్వారముల్ ♦ సుమమాలికాశోభ నందకున్నవి వాని ♦ ముందుభాగ
ములు విసమ్మార్జన♦ములుగ నున్నవి పూజకులు పరిచారకు ♦ లలరకుంటఁ
బాడుగృహంబుల♦భంగి నున్నవి మును పిట్టులుండునె యెన్నఁ♦డేనిఁ గనఁగ
దేవపూజలు యజ్ఞ♦పావనసభలును నిలిచి పోయినవి పూ♦వులను సమ్మ
తే. నంగడులయందు సత్సుమ♦హారములును
భాసిలకయున్న విందలి♦వర్తకులును
జింతలేక మనస్సులు ♦ స్థిరతఁ దప్పఁ
గ్రయము విక్రయముసు జేయు ♦ క్రమము మాని. ౪౧ 2576

* "శ్రే" అను అక్షరము గాయత్రి యా అవిష్టము.

క. ఎంచగ సంకోచముఁ గని, రించుకయే మోములందు ♦ నే శుభకాంతుల్
మించవు మునుపటివలెఁ గా, న్పించరు కారణమి దేమొ ♦ విధికృతమేమో.

సీ. అమరాలయములఁ జై♦త్యములనుండిన పక్షులతిదీనముఖముల♦నార్తినొగులు
చున్నవి పురియందు ♦ నున్నస్త్రీపురుషులు మలినగాత్రములఁ గ♦న్నులనునిండ
జలము స్రవింప దీ♦నులయి చింతిల్లుచుఁ గృశియించి కలవర♦మేర్పడు ముఖ
ముల నుండుటం బురి♦నలుఁగడలంజూచుచున్నాఁడనని చెప్పి♦యొగిఁబురమునఁ
తే. గానఁబడు నవశకునాళిఁ ♦ గని కలంగి
దీనమానసుఁ డయి, సార♦థికిని గానఁ
బడు గుఱుతులను జూపుచుఁ ♦ బార్థివేంద్రు
సౌధమునకేగె ముందేమి ♦ జరగునో యని. ౮౮ 2578

సీ. అమరావతినిఁ బోలు♦సాయయోధ్యాపురమపుడు చత్వరములు♦నాలయములు
రాజమార్గములుని♦ర్జనములై సంస్కారములు లేమినరుణధూ♦ళులను బ్రుంగుచె
ద్వారకవాటయం♦త్రములుగల్గియునుండనతఁడుదుఃఖాక్రాంతుఁ♦డగుచుఁగాం
నమ్మహాత్ముండు ము♦న్నరయని యాలక్షణముల నప్రియముల♦నన్నిచోట్లఁ
తే. బలువిధంబులఁ గని తల♦వాంచి మనసు
కలవరము నొంద దీనతఁ ♦ గానుపింపఁ
దండ్రిగృహమున కేగె స♦త్వరముగాఁగ
సారథియుఁ దోలె రథము వి♦చారపరత. ౮౯ 2579

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౭౨ - వ సర్గము.

-ఀఀ కైక భరతునితో జరగిన వృత్తాంతముం జెప్పి రాజ్యమును బూనుమనుట. ఀఀ-

క. జనకుని సౌధంబున నిజ, జనకునిఁ గానకయె త్వరగ ♦ జనని గృహమునుం
గనఁ జని కైకేయిని జూ,చెను భరతుం; డంత నామె ♦ చిత్తము పొంగన్. ౧

క. పరదేశంబున కేగిన, వరతనయుఁడు రాఁగఁ జూచి ♦ వనితామణి య
బ్బురపడి దిగ్గున లేచెను, హిరణ్మయాసనమునుండి ♦ యెంతయుఁ బ్రీతిన్. ౨

తే. ధర్మమతి భరతుండు గ♦తప్రకాశ
సంపదలనున్న తల్లిదా ♦ సదనమునకుఁ
బోయి శుభజననీపదాం♦భోజములను
బట్టుకొని వందనము చేసె ♦ భక్తి మెఱయ. ౩ 25౮౨

క. ఆనారీమణి కీర్తిని, జానుగఁ గనిసట్టి భరతుఁ ♦ జయ్యనఁ జేరం
గా నెమ్మి దిగిచి కౌఁగిట, వానిన్ బంధించి [1]తొడల♦పై నిడుకొనియెన్. ౩౪

---

1 అంకే భరత మారోప్య ప్రష్టుం సముపచక్రమే-అని మూలము.

తే. శిరము మూర్కొని వార్తలఁ ♦ జెప్పు మనుచు
నడుగ మొదలిడె; నాయనా! ♦ యార్యవర్యుఁ
డైన మాతామహుని యిల్లు ♦ మాని యింత
దనుక గతియించెఁ గొన్నిరా♦త్రములు ద్రోవ. ౫ 2584

చ. అరదము నెక్కి వేగముగ ♦ నధ్వపరిశ్రమ మొంది వచ్చితే
వరతనయా! పథశ్రమము ♦ బల్విడిఁ గల్గఁగ లేదె? తాతయున్
గరుణఁ జెలంగు మాతులుఁడు ♦ గాఢసుఖంబులఁ బొందువారె సో
దరుఁడును నీవు నెమ్మదిని ♦ దాతగృహంబున నుందురే కదా. ౬ 2585

క. వినుపింపు మెల్లవార్తల, నన భరతుం డనియెఁ; దాత ♦ యాశీస్సులనేఁ
గని బయలువెడల నేఁటికి, జననీ! త్రోవను గతించె ♦ సప్తాహంబుల్. ౭

సీ. మాతామహుఁడు మేన♦మామయుఁ గుశలులే
కేకయేంద్రుఁడు నాకుఁ ♦ గేరి యొసఁగి
నట్టి ధనంబు ర♦త్నాదికంబులఁ గొని
వచ్చువాహనములు ♦ బంట్లు బడలి
యుండుటచే దారి ♦ నునిచి ముందుగ నేను
వచ్చినాఁడను; రాజ♦వాక్యములను
గొనివచ్చినట్టి దూ♦తనికరములు నన్నుఁ
ద్వర చేయ నిచటికి ♦ వచ్చినాఁడ
తే. నంబ! నావిన్నపమునకు ♦ నర్హమైన
యుత్తరం బీయఁగాఁ దగు ♦ నున్నతంబు
[1]హైమమున్ శయనీయంబు ♦ నైన నీదు
శయ్య పాడ్వడియెడి నాదు ♦ జనకవిరతి. ౧౦ 2587

క. జనకుని జనులెల్లను బ్రీతిని గాంచకయుండునట్లు ♦ తెల్లం బయ్యెన్
మనుజేశ్వరుఁ డిచ్చట, నో, జననీ! నివసించియుండుఁ ♦ జాలదినంబుల్. ౧౧

క. అని తలఁచి తండ్రిఁ జూడంగను గోరిక నిచటి కేను ♦ గడు వడి మీఱం
జనుదెంచినాఁడ నిచ్చటఁ, గనఁ జాలం దండ్రి నేమి ♦ కారణ మంబా!. ౧౨

చ. జనకుని పాదపద్మములఁ ♦ జక్కఁగఁ గొల్వ నమస్కరింపఁ గో
ర్కొని నిటు ప్రశ్నచేసెదను ♦ క్షిత్యధిపుం డెటనుండు జ్యేష్ఠప
త్నినిఁ గనఁగోరి నాజనని ♦ దివ్యగృహంబున నున్నవాఁడొ నా
విని యల రాజ్యలోభమున ♦ విభ్రమమొందిన దాటఁ గైకయున్. ౧౩

---

1 శూన్యోఽయం శయనీయ స్తే పర్యంకో హేమభూషితః-అని మూలము. శూన్యః=పితృశూన్యః. అని వ్యాఖ్య. దీనిననుసరించియే "జనకవిరతి" అని తెనిఁగింపఁబడియెనని యెఱుంగఁ

తే. దారుణం బప్రియమునగు ♦ తత్ప్రవృత్తిఁ
బ్రియముగా నెంచి రాజ్యప్ర♦వృత్తి నెఱుఁగ
నట్టి తనయునిఁ గాంచి యి♦ట్లనియె; సర్వ
భూతములు తప్పకేగతిఁ ♦ బొందుచుండు. ౧౪ 2591

తే. యజ్ఞములఁ జేసి సాధుజ♦నాళికి గతి
యయి మహాత్ముఁడు రాజేంద్రుఁ ♦ డైనయట్టి
నీదు జనకుండు తద్గతి♦నిఁ గనె ననఁగ
ధర్మమతి సత్కులుండును ♦ నిర్మలుండు. ౧౫ 2592

క. జనకునియెడ భక్తిం దగు, ననఘుఁడు భరతుండు వార్త ♦ నద్దాని వినం
గనె పితృశోకబలంబున, మనము గలఁగ వేగ పడియె ♦ మహిపై నంతన్.

తే. అమ్మహాబాహువతుల వీ♦ర్యాన్వితుండు
[1]చచ్చినాఁడ, నయో! యని ♦ వెచ్చనూర్చి
దీనవాక్యంబుఁ బలుకుచుఁ ♦ దెల్లవోయి
కరములు విదుర్చుచుం బడె ♦ క్ష్మాతలమున. ౧౭ 2594

క. జనకుని మృతిశోకముపైఁ, గొన దుఃఖించుచు మనంబు ♦ కుందఁగఁ దబ్బి
బ్బున నిటు లేడ్చె శరన్నిశి, వనజారిప్రభవిమల ది♦వము వెలయుగతిన్. ౧౮

తే. మున్ను నాతండ్రి శయనించి ♦ యున్నపాను
పిది ప్రకాశించుచుండె న♦య్యది యతండు
ధీయుతుఁడు లేమి గగనంబు ♦ తోయజారి
లేక వెలుఁగని గతినున్న♦ది కరణిని. ౧౯ 2596

క. జలహీన సాగరము నట్టులు సొంపును దూలుటం గ♦డుం బాడయిన
ట్టులు గనఁబడుచున్నది యని, విలపించెను బాష్పజలము♦ వెసఁ బ్రవహింపన్.

సీ. జయశాలురగు శూర♦జనులందు మేటియా భరతుండు గొంతెత్తి♦పరమదుఃఖ
పీడితుండై యేడ్చె ♦ వింతగ భాసిల్లువక్త్రంబుపై గుడ్డ ♦ వైచుకొనుచుఁ
గలవిలపడుచుండె; ♦ నిలఁబడియుండిన యమరసన్నిభు మహ♦హస్తితుల్యు
భరతునిఁ దనయునిఁ ♦ బరశుధారాహత భూజప్రకాండంబు ♦ వోలె నున్న

ఆ. వాని లేవనెత్తి ♦ భాస్కరశీతాంశు, సముని నతని దుఃఖ♦శరధిమగ్నుఁ
గాంచి పలికె నిట్లు; ♦ క్ష్మాపతిపుత్ర! మ, హాయశా! విచార ♦ మంద నేల. ౨౩

*క. లేలెమ్ము కుమారా! యిల, నీలీలఁ బరుండియుండె ♦ దిప్పుడు నిన్నుం
బోలు సభాపూజ్యులు సచ్ఛీలురు శోకింపరిద్ది ♦ సిద్ధము సుమ్మీ!. ౨౪ 2599

క. మతిమంతా! నీమది సత్క్రతువుల దానముల మిగుల ♦ రంజిలు శీల

---

1 హా హతోఽస్మీతి కృపణాం దీనాం వాచ ముదీరయన్-అని మూలము.

* సంత స్సదసి సమ్మతాః-అని మూలము.

శ్రుతివాక్యములను వర్తిలు, నతిశయరవిపుచులు మంద♦రాద్రిపయివలెన్. ౨౫

చ. అనియె నతండు గొంతవడి ♦ నార్తి విలాపము చేయుచున్ ధరన్
వనటను దూలుచుండియె య♦వార్యమనోవ్యథ లెన్నియేని పై
కొనఁగ వచించెఁ దల్లిఁ గని; ♦ క్షోణివిభుం డిటు పిల్వనంపె రా
మున కభిషేకముం జరప ♦ మోదమునొందెనొ యంచు నెంచితిన్. ౨౬

క. తానే యజ్ఞము చేయం,గా నెంచెనొ యంచుఁ దలఁచి ♦ గాఢప్రముదం
బూని ప్రయాణంబయి యిపు, డేనిటకున్ వచ్చినాఁడ ♦ నిట నిటు లయ్యెన్:

క. ఆనా యూహలు మాఱిన, వే నేమందు నికఁ దండ్రి ♦ నిటఁ జూడనినా
మానసము పగులకున్నది, నేనేమనిచెప్పవాఁడ ♦ నీకుం దల్లీ!. ౨౮॥ 2603

క. అనవరతము ప్రియము నెనా,కును గూర్చుచు హితము జేయఁ♦గోరుచుఁ దగునా
జనకుఁడు మృతుఁడయ్యెను నా,తనిఁ గను భాగ్యంబు లేదు ♦ తల్లీ! నాకున్.

సీ. ఏను రాకున్నప్పు ♦ డేవ్యాధిచేఁ దండ్రి మరణింపఁ దారె రా♦మప్రభృతులు
సంస్కారములు చేయఁ♦జాలు భాగ్యముఁ గాంచిరటుగానపుణ్యాత్ము♦లై రివార
లతిశయముగ ధన్యు ♦ లగుదురు కీర్తిచేఁ దనరారు భూపాల ♦ తల్లజుండు
నే నిట వచ్చియు♦న్నానని యెఱుఁగఁడు నిజమిది యెఱుఁగు నే♦ని జవమొప్ప
ఆ. నరుగుదెంచి వంచి ♦ యాదృతి నాశిర,మును దగంగ మూరు♦కొనును గాదె
పాపరహితకార్య♦పరుఁడైన నాతండ్రి, ధూళిఁ బెనఁగు నన్నుఁ♦దుడుచుఁగాదె.

క. అతులసుఖస్పర్శంబై, యతని కరం బలరునట్టి ♦ హస్తమిపుడు పెం
పు తగంగా నెటనున్నది, మతిదూలెడుఁ జెప్పవమ్మ! ♦ మానితశీలా!. ౩౦ 2606

సీ. ఎవఁడు తండ్రియును బం♦ధువు భ్రాత నాకగు; నెవనికి దాసుండ♦నేనగుదునొ
యక్లిష్టకర్ముఁడై ♦నట్టి యారామున కస్మదాగమన మి♦య్యదనునందె
తెలుపుమా! ధర్మముల్ ♦ తెలిసినయార్యునకగుఁగద జ్యేష్ఠుండె♦యరయఁదండ్రి
కావునఁ దత్పాద♦కమలంబులం బట్టుకొని వందనముచేయఁ ♦ గోరువాఁడ
తే. నిపుడు గతి నాకు నాతండె ♦ యిది నిజమ్ము
ధర్మనిత్యుండు ధర్మవే♦త్తయును సత్య
సంధుఁడు దృఢవ్రతుండును ♦ సత్యశౌర్యుఁ
డార్యుఁడు నగు నాతండ్రి యే ♦ మనుచుఁ జెప్పె. ౩౪ 2607

క. నరపతి నన్నుం గూరిచి, మరణించెడు తఱి నదెట్టి♦మాట పలికెనో
కర మద్దానిన్ విన నా,తుర మొందుచు నున్నవాఁడఁ ♦ దోడ్తోఁ జెపుమా.

చ. అన విని పుత్రుమానసము♦నందుఁ జెలంగెడు తాతమైత్రి మె
ల్లనఁ దొలఁగింప నెంచుచు ని♦లాపతి [1]సద్గతికాళినర్యుఁడై

1 గతిమతాం వరః-అని మూలము.

తనరు మహాత్ముఁ డాతఁడు, ని♦తాంతము హా! రఘురామ, లక్ష్మణా,
యనియును భూమిజా! యనియు ♦ నార్తి విలాపముఁ జేయుచుం జనెన్. ౩౬

*క. తనయా! విను పరలోకం,బున కేగుచు నిన్నుఁ దలఁపఁ♦బోఁడు; మఱి నీ
జనకుండు పాశవశమూ, ఘనసుపగజమట్లు, కాల♦గతి పైకొనఁగన్. ౩౬౹ 2610

తే. సీతతోఁ గూడి మరలి వ♦చ్చిన రఘుప్ర
వీరు రాముని నెవ్వరు ♦ శూరు లక్ష్మ
ణుని గనుంగొనఁగలరో పు♦ణ్యులుఁ గృతార్థు
లట్టివారే యటంచు నీ♦యయ్య పలికె. ౩౭౹ 2611

ఆ. మరణకాలమందు ♦ మాట నిద్దాని నె, మందలించె వేఱు ♦ మాట లనఁడు
నాఁగ నన్నపట్ట♦ణంబున లేఁడను, నాద్వితీయవార్త ♦ నప్రియంబు. ౩౮౹

క. వినుటన్ మొగము విషణ్ణతఁ, గన వనటం గుంది మరలఁ ♦ గైకను గని యి
ట్లనియెం గౌసల్యకు న,త్యనుపమసంతోష మిచ్చు ♦ నారాఘవుఁడున్. ౩౯౹

తే. ధర్మమతి తాను సీతను ♦ దమ్మునిఁ దగఁ
గూడి యెచటికిఁ బోయి యు♦న్నాఁడు చెపుమ
యిప్పు డన విని యప్రియ ♦ మే యనంగఁ
దగిన యామాటనుం బ్రియ♦ముగ భ్రమించి. ౪౦౹ 2614

క. జరగిన వృత్తాంతంబును, జరగిన యటులే వచింపఁ ♦ జాన తలఁచి యా
భరతున కనియెన్; దనయా!, ధరణీశకుమారుఁ డనుజుఁ♦డయుణిం గొనుచున్.

తే. నారచీరలు గట్టి దం♦డకవనంబు
నకుఁ జనియె నంచుఁ గైక ప♦లికిన యంత
స్వకులమునకు సదాచార♦పరతవలనఁ
గలిగినట్టి మాహాత్మ్యంబుఁ ♦ దలఁచి యతఁడు. ౪౨౹ 2616

క. తనయన్న యేమితప్పును, గనఁజాలక చేసినాఁడో ♦ కానలపాలై
చనుట కని యతనిదౌ చరితను దలఁచుచు సందియమునఁ ♦ దత్తరపడుచున్.

క. భీతుండై మఱి యడిగెను, నోతల్లీ! రాముఁడేమి ♦ యుర్వీసురు సొ
మ్మాతఱి హరింపఁడే గద, పాతక మేమేని చేయఁ ♦ బాల్పడఁడు గదా. ౪౩౹

క. ధనికుఁడు దరిద్రుఁ డేయఘ,మును జేయనివాఁడు రామ♦మూర్తి నిహతుఁడై
తనప్రాణంబులఁ గోల్పో,యెనె యిట్టి యఘంబుఁ జేయు♦నెటు రాఘవుఁడున్.

క. పరదారను గోరఁడు కద, ధరణీశ సుతుండు చెపుము ♦ తల్లీ! వేదో
త్కరశాఖాధ్యాయిని వే, మరణము నొందించువాని ♦ మాడ్కి రఘువరున్.

---

* భరతం ప్రతి త్వాం రాజాన స్మృతవాన్ కింతు రామమేవ స్మరన్ స్వర్గ మగాత్-అను వ్యాఖ్యననుసరించి యీపద్యపూర్వార్థము వ్రాయఁబడినది.

తే. దండకారణ్యమున కేల ♦ తండ్రి పంపె?
ననుచు వెతఁ గుంది యడిగిన ♦ నామె చపల
చిత్తగావున మును రాజుఁ ♦ జేరి వరము
లడుగుతఱి నున్న వృత్తినే ♦ యాశ్రయించి. ౨౫॥ 2621
క. తనకృత్య మెల్లఁ జెప్పం,గను దలఁచుచు నున్న దున్న ♦ కరణి వచింపం
బనిఁ బూని పలికె నిట్లని, తనయుండు మహాత్ముఁ డట్లు ♦ తనుఁ బ్రశ్నింపన్.
తే. తాను బండితురాలని ♦ తలఁచుచుండు
గావునన్ మూఢురాలును ♦ గాన సంత
సమునఁ గైకేయి చెప్పె నీ ♦ సరణి రాముఁ
డే మహీసురువిత్తంబు ♦ నేని గొనఁడు. ౨౭॥ 2623
సీ. ధనికునింగాని ని ♦ స్స్వనిగాని యేపాపమును జేయనట్టి యే ♦ మనుజుఁగాని
హింసింప లే దాతఁ ♦ డెవరి భార్యను గాని కనులారఁ గనుఁగొనఁ ♦ గాఁ దలంప
లేదు; కుమారకా! ♦ భూదయితుఁడు నీదు తండ్రి రాఘవునకు ♦ ధాత్రి నొసఁగి
యభిషేకమును జేయ ♦ నాదృతి నుండుట విని నీకు రాజ్యమి ♦ మ్మనియు, రాము
ఆ. వనికిఁ బంపుమనియు ♦ వరముల నీ రెంటి, వేఁడితిని బ్రతిజ్ఞ ♦ వెలయఁ జేయు
తనదువృత్తిఁ బూని ♦ ధాత్రీశుఁ డట్లె నే, నడిగినట్లు చేసె ♦ [1]ననుఁగుఁగుఱ్ఱ!.
చ. జనకుని యాజ్ఞఁ బూని రఘు ♦ సత్తముఁ డింతిని గూడి తమ్ముతో
వనముల కేగ సద్యశము ♦ భాసిల నొప్పు మహీశ్వరుండు రా
మునిఁ బ్రియపుత్రుఁ గానక స ♦ ముద్రముతోఁ సరివచ్చు దుఃఖముం
గని యట మగ్నుఁడై మృతిని ♦ గాంచెఁ దపించుచు రాము నెన్నుచున్. ౩౧॥
ఆ. నీవు నిఖిలరాజ ♦ నీతుల నెఱిఁగిన, వాఁడవౌటఁ గొనుము ♦ పార్థివత్వ
మిపుడె నీకయి కద ♦ యే నిదంతయు నిట్లు, చేసితిని కుమార! ♦ క్షితిని గొనుము.
క. తనయా! శోకింపకుమా, మనమున సంతాపమంది ♦ మ్రాన్పడకుమ నీ
వును ధైర్య మూనుమా! ప, త్తన మిది వశమయ్యె నీకుఁ ♦ దనకుం దానే.
క. నిరుపద్రవ మీరాజ్యము, కరగతమయ్యె నిట నీకుఁ ♦ గాన వసిష్ఠా
ద్యురుమానుల శాస్త్రజ్ఞులఁ, బరమాదృతిఁ బిల్వఁ బంచి ♦ వారియనుమతిన్.
క. జనకున కదీనసత్త్వన, కనువగు శాస్త్రప్రకార ♦ మతివేగమ నీ
వొనరిచి సంస్కారమ్ములఁ, దనయా! యభిషేకమొందఁ ♦ దగు మోదమునన్.

ఢెబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

భరతుఁడు కైక నాక్షేపించుట.

క. జనకుని మరణము భ్రాతల, వనవాసము విన్నయంత ♦ భరతుఁడు దుఃఖం

---

1 అనుఁగుఁగుఱ్ఱా-ఇది కైక కపటియుత్సాహముఁ దెలుపన ట్లుంచఁబడియె.

బునఁ దపియించుచుఁ బల్కెను, జనకునిఁ దత్సముని రామ♦చంద్రుని నన్నన్.

క. విశనాడి దూరగతభా,గ్యుఁడనయి శోకించునాకు ♦ నూహింపఁగ నీ
పుడమి యిఁక నేమిపనికో, తడయక విభుఁ జంపి రాముఁ♦దాపసిఁగాఁగన్. ౩౧

సీ. ఒనరించితివె దుఃఖ♦మున మీఁది దుఃఖమ్ముఁ గల్గించితివె పుండు♦కలఁచుచుండ
లవణంబునుం జల్లి♦న వడువునను నీవు మాయన్వయము పేరు♦మాపఁ బ్రళయ
కాలోత్థితంబగు ♦ కడుదుష్టశక్తియ ట్లరుగుదెంచితివె నా ♦ యయ్య నిన్నుఁ
గౌఁగిటనిడె నగ్నిఁ♦గౌఁగిలించుకొనిన కరణి; నేమియు నెఱుం♦గఁడుమహీశుఁ
డోపాపదర్శినీ! ♦ యుర్వీశుఁ జంపితే కులపాంసనీ! నాదు♦కులము నిట్టి

ఆ. గతిని బొందఁజేసి ♦ కడుమోహమున నిందు
సుఖమొ లేకయుండు♦చొప్పు వెదకి
యట్లు చేసితివె ధ♦రాధీశుఁ డతియశుఁ
డధికసత్యసంధుఁ♦డౌ నతండు. ౩౨ 2632

క. నినుఁ బెండ్లియాడి కద మృతిఁ, గనియెన్ దుఃఖమునఁబొగిలి♦కందుచువినునా
జనకుండు ధర్మవత్సలుఁ, డనుపమగుణుఁ జంపితేల ♦ యతనిం బూన్కిన్. ౩౩

క. ఏటికి రామునిఁ బురముం, దాఁటించితి వడవినుండు ♦ తాపసిగా ని
ట్లేటికిఁ జేసితి వకరుణ, నోటక్కరి! తల్లి వగుచు ♦ నొగి నీవిచటన్. ౩౪ 2634

తే. బ్రదికి యుండఁటఁ గౌసల్య ♦ పరమనియత
యైన యాసుమిత్రయు సుతా♦త్యంతశోక
ములను గుందుట బ్రదుకరు ♦ దలఁప నొక్క
వేళ బ్రతికిన వెతల జీ♦వింత్రు వారు. ౩౫ 2635

క. గురువృత్తివేత్త, యార్యుం, డురుధర్మవిదుండు రాముఁ ♦ డొక్క తెఱఁగునన్
బరికించి తల్లియందె, క్కరణిన్ వర్తిల్లునట్లు♦గా నీయందున్. ౩౬ 2636

క. అనుపమశుశ్రూషావృ,త్తిని బూనియె నడచుఁగాదె ♦ తెలియదె నీకున్
విను ముందుగ రాఁదగు న,య్యనర్థముల నెఱుఁగునట్టి♦దయి గుణమణియై.

క. అలరెడు నాపెదతల్లియు, నలఘులసద్ధర్మమూని ♦ యత్యాదృతిచేఁ
జెలియలివలె నినుఁ గనుఁ గద, తెలియదె నీకీ విధము మ♦దిన్ దుష్టమతీ!.

ఆ. అట్టి న్యాయబుద్ధి ♦ కాత్మజుం డగు బుద్ధి,మంతు రామచంద్రు ♦ మౌనివృత్తి
వల్కలములఁ గట్టి ♦ వనినుండఁ బంపి పా,పాత్మురాల! శోక♦మంద వెట్లు. ౩౯

ఉ. రాముఁ డపాపదర్శనుఁడు ♦ రమ్యయశోధనుఁ డాత్మవేత్త యీ
భూమిని శూరవర్యుఁడయి ♦ పొల్చెడువాఁడుగదా తలంప కీ
వా మహితాత్ముఁ జీరవస♦నాంగునిగా నొనరించి పంపితే
యేమి సుహేతు విందులకు ♦ నింపుగ నీమదిఁ దోఁచె? నక్కటా!. ౪౦ 2

తే. ఏమిఫల మబ్బె దీన నీ♦కిపుడు రామ
చంద్రునెడ నెప్డు నేనెట్టి♦సరణి నడచు

వాఁడనో లుబ్ధవోటఁ బాపమతి! నీకుఁ
దెలిసియే యుండదని మదిఁ ♦ దలఁచువాఁడ. ౧౨౪ 2641

క. కనుకనె రాజ్యము నాకుం, దనివారఁగఁ గల్గుటకు మ♦నంబునఁ దలపో
యని నీవు పూనుకొంటివి, ఘనమైన యనర్థమునకుఁ ♦ గడు నింద్యమతీ!.

*క. పురుషవ్యాఘ్రుల వారిరు,పురమును జూడకయె భూమిఁ♦బూనుదుఁ దాల్పన్
వరశక్తి యెద్ది గల్గుటఁ, దరమే పాలింప నాకు ♦ ధర్మవిహీనా!. ౧౨౮ 2643

ఆ. ఒక్కనాకె యాశ్ర♦యుఁడు కాఁడతండు మ,హాబలుండు; భూత♦లాధిపుండు
మేరు వాత్మవనముఁ ♦ గోరికచే నాశ్ర,యించునట్టు లాశ్ర♦యించు రాము.

క. బలవంతుఁడౌట రాముం, డిలాధిపునకైన నాశ్ర♦యింపందగు వాఁ
డలఘుభరంబును మోవం, గల వృషభము పూని మోయఁ♦గల భారంబున్.

తే. తరుణవత్సంబులై మోపఁ ♦ దలఁచినట్లు
ప్రబలుఁడౌ రాజుచేఁ దాల్పఁ♦బడిన రాజ్య
భారమును దీని నేశక్తి ♦ బాలుఁడనగు
నేను భరియింపఁగలను? నీ♦వే వచింపు. ౧౩౬ 2646

†సీ. గ్రహణధారణముఖాం♦గప్రయుక్తంబగుమతిబలంబుననుసా♦మము మొదలగు
చతురుపాయంబుల ♦ క్ష్మాపతితనయుండ నౌటను భూపాల ♦ నాదికముల
యందు నాకొకవేళ ♦నలరు సామర్థ్యంబు గలిగినఁ గొడుకునం♦దలి ప్రమోద
మున నిమ్మహానర్థ♦మును జేసినట్టి నీవాంఛితమును నే స♦ఫలముగాఁగఁ

తే. జేయనీయను వ్యర్థంబె ♦ చేయువాఁడ
జననిపైఁ బోలె శ్రీరామ♦చంద్రునకును
భక్తిపూర్వకదృష్టి నీ♦పైఁ జెలంగ
దేవి పాపమనీషను ♦ బూను నిన్ను. ౧౭౪ 2647

తే. విడువఁ గోరిక గలిగి యె♦ప్పుడు చెలంగు
నతఁడు నీయందు నునిచిన ♦ యాదరమును
బట్టి విడువంగఁ జాలక ♦ యిట్టులున్న
వాఁడనో పాపదర్శినీ! ♦ పాపచిత్త!. ౧౮ 2648

క. అరయఁగ సజ్జనవర్ణిత, చరితము విడనాడి తీవు ♦ సరగున నస్మ
ద్వరవంశపూర్వవిలస, ద్ధరణీశవినిందితాత్మ ♦ తగ నెటు లబ్బెన్. ౧౯౪ 2649

క. మాయిాకులమున జ్యేష్ఠుని, కే యర్హము రాజ్య మిద్ది ♦ యొప్పు నతనికే
చేయుదురభిషేకంబటు,లే యాచారమగు నతని ♦ యెల్ల సహజులున్. ౧౯౫

* అహంహి పురుషవ్యాఘ్రౌ వపశ్యన్ రామలక్ష్మణౌ, కేనశక్తిప్రభావేన రాజ్యం రక్షితు ముత్సహే-అని మూలము. † అథవా మే భవే చ్ఛక్తి ర్యోగై ర్బుద్ధిబలేనవా-అనిమూలము. వ్యాఖ్యకర్త వ్రాసినయర్థము ననుసరించి యిది వ్రాయఁబడినదని యెఱుఁగఁదగు.

వాఁడనో లుబ్ధవౌటఁ బాపమతి! నీకుఁ
దెలిసియే యుండదని మదిఁ దలఁచువాఁడ. ౧౩౹ 2641

క. కనుకనె రాజ్యము నాకుం, దనివారఁగఁ గల్గుటకు మనంబునఁ దలపో
యని నీవు పూనుకొంటివి, ఘనమైన యనర్థమునకుఁ గడు నింద్యమతీ!.

*క. పురుషవ్యాఘ్రులు వారిరు,పురనుం జూడకయె భూమిఁబూనుదుఁ దాల్పన్
వరశక్తి యెద్ది గల్గుటఁ, దరమే పాలింప నాకు ధర్మవిహీనా!. ౧౮ 2643

ఆ. ఒక్కనాకె యాశ్రయుఁడు కాఁడతండు మ,హాబలుండు; భూతలాధిపుండు
మేరు వాత్మవనముఁ గోరికచే నాశ్ర,యించునట్టు లాశ్రయించు రాము.

క. బలవంతుఁడౌట రాముం, డిలాధిపునకైన నాశ్రయింపందగు వాఁ
డలఘుభరంబును మోవం, గల వృషభము పూనిమోయఁగల భారంబున్.

తే. తరుణవత్సంబులై మోపఁ దలఁచినట్లు
ప్రబలుఁడౌ రాజుచేఁ దాల్పఁబడిన రాజ్య
భారమును దీని నేశక్తి బాలుఁడనగు
నేను భరియింపఁగలను? నీవే వచింపు. ౧౬ 2646

†సీ. గ్రహణధారణముఖాంగప్రయుక్తంబగుమతిబలంబుననుసామము మొదలగు
చతురుపాయంబుల క్ష్మాపతితనయుండ నౌటను భూపాల నాదికముల
యందు నాకొక వేళనలరు సామర్థ్యంబు గలిగినఁ గొడుకునందలి ప్రమోద
మున నిమ్మహానర్థమును జేసినట్టి నీవాంఛితమును నే సఫలముగాఁగఁ
తే. జేయనీయను వ్యర్థంబె చేయువాఁడ
జననిపైఁ బోలె శ్రీరామచంద్రునకును
భక్తిపూర్వకదృష్టి నీపైఁ జెలంగ
దేవి పాపమనీమను బూను నిన్ను. ౧౭౹ 2647

తే. విడువఁ గోరిక గలిగి యెప్పుడు చెలంగు
నతఁడు నీయందు నునిచిన యాదరమును
బట్టి విడువంగఁ జాలక యిట్టులున్న
వాఁడనో పాపదర్శినీ! పాపచిత్త!. ౧౮ 2648

క. అరయఁగ సజ్జనవర్ణిత, చరితము విడనాడి తీవు సరగున నస్మ
ద్వరవంశపూర్వవిలస, ద్ధరణీశవినిందితాత్మ తగ నెటు లబ్బెన్. ౧౮౹ 2649

క. మాయిాకులమున జ్యేష్ఠుని, కే యర్హము రాజ్య మిద్ది యొప్పు డతనికే
చేయుదురభిషేకంబటు,లే యాచారమగు నతని యెల్ల సహజులున్. ౧౯౹

---

* అహంహి పురుషవ్యాఘ్రౌ నపశ్యన్ రామలక్ష్మణౌ, కేనశక్తిప్రభావేన రాజ్యం రక్షితు ముత్సహే-అని మూలము. † అథవా మే భవే చ్ఛక్తి ర్యోగై ర్బుద్ధిబలేనవా-అనిమూలము. వ్యాఖ్యకర్త వ్రాసినయర్థము ననుసరించి యిది వ్రాయఁబడినదని యెఱుఁగఁదగు.

క. అనువర్తింతురు జ్యేష్ఠుని, మనమెఱిఁగి సమాహితాత్మ ♦ మండితులగుచున్
జననింద్యచిత్తురాలా!, మనుజేశ్వర ధర్మ మొక్క♦మాఱును మదిలోన్.

సీ. పరికించునట్టి స్వ♦భావమే లేకుండునట్టి దానవనియు ♦ నఖిలరాజ
వరులకనాదిగా ♦ వచ్చు ననుల్లంఘ్య మగు సదాచారమి♦ట్లనియు నెఱుఁగ
నట్టి దానవనియు ♦ నాత్మకు నాకిప్డు తోఁచుచున్నది శ్రద్ధ♦తోఁ దలంప
జ్యేష్ఠుఁడే రాజ్యాభి♦షిక్తుఁడై వెలయును గద యిద్ది సమమెయా♦క్ష్మావిభులకు
తే. నందఱకు నందు విఖ్యాతి ♦ నలరుచున్న
యట్టి యిక్ష్వాకుకులజులై ♦ యమరు రాజు
లకు విశేషించి యిద్ది యి♦లం జెలంగుఁ
గాదె వీరల చరితవి♦ఖ్యాతమె కద. ౨౩ 2652

సీ. ధర్మంబె తమకు సం♦తతరక్షణంబుగా గ్రహియించి వంశప♦రంపరాగ
తమగు చరిత్రంబుఁ♦ద్యజియింపకయె యాచరించువారలు కద♦యంచితముగ
నట్టివారలకు స♦దాచారగర్వము నీవు వచ్చుటఁ జేసి ♦ పోవసాగెఁ
గద యస్మదన్వయ♦క్రమమిటులుండంగ నీవుపుట్టిన యింటి ♦ భూవిభులును
తే. జ్యేష్ఠతనయునకే యభి♦షేకకృత్య
మొనరిచెడువారు మహితాత్మ ♦ లురుతరయశు
లట్టివారి వంశంబునఁ ♦ బుట్టినట్టి
నీకు నిటు లేల నింద్యమ♦నీష గలిగె. ౨౪ 2653

సీ. పాపనిశ్చయురాల♦వై పరఁగెడు నీదు వాంఛితమేను దీ♦ర్పంగఁ దలఁప
బ్రాణాంతకరమగు ♦ వ్యసనమ్ము నీవు నా కిట్లు గల్గఁగఁ జేయ ♦ నెంచి దాని
మొదలు పెట్టితివి నీ♦మదిఁ గలదానిని జేయకుండుటె కాక ♦ పాయకిపుడ
నీకు ననిష్టంబు♦నేఁ జేయఁ బూనెద నిదిగో యిప్పుడె చని ♦ యెందునున్న
తే. స్వజనహితుఁ బాపరహితుని ♦ భ్రాతరాము
నడవినుండి మరల్చెద ♦ నట్లు తెచ్చి
దీప్తతేజున కతనికి ♦ [1] స్తిమితమతిని
దాసభూతుఁడనై యుందుఁ ♦ దత్పరతను. ౨౫ 2654

చ. అనుచు మహాత్ముఁడా భరతుఁ ♦ డాజనయిత్రిని నప్రియోక్తులన్
మనమగులంగఁ బల్కి వగ ♦ మానసమంతయు వ్రయ్యలింప న
య్యనఘుని రామునిం దలఁచి ♦ యద్రిగుహాందగు సింహమట్టు లా
ర్తనినద మొప్ప నేడ్చె రఘు♦రాముని నే స్మరియించుచుం గడున్. ౨౬ 2655

డెబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

1 స్తిమితమతిని=నిశ్చలమనస్సుతో. 'సుస్థితేనాంతరాత్మనా' అనిమూలము.

౭౮ - వ సర్గము.

-భరతుఁడు కైకను నిందించుట.-

క. భరతుండిటు జనయిత్రిని, బరుషేతరభాషణములఁ ♦ బలికి యిక్షీ! యం
చురుతరరోషము పైకొన, నురలం గైకేయిఁ జూచి ♦ మది తత్తఱిలన్. ౧

సీ. ఓదుష్టచారిణీ! ♦ యోక్రూరమతి! సమంచితధర్మమున్ విడి♦చితివిగాన
నీతల్లి విధమున ♦ నీవు [1]రాజ్యభ్రష్టురాలవు గమ్ము నీ♦వేళ నన్నుఁ
జచ్చినవానిఁగా ♦ స్వాంతంబునం దెంచి యేడ్చుచుండుము పృథి♦వీశ్వరునకు
మరణంబు శ్రీరఘు♦వరునకు వనవాసమును సమానముగఁ జే♦సిన కఠోర
తే. హృదయవు గదా ధరాధీశుఁ♦డేని పరమ
ధార్మికుఁడు రాముఁడే రవం♦తయును నిన్ను
నిందచేసిరె? వినుమిఁక ♦ నీవె యీకు
లము నశింపఁగఁ జేసితి ♦ విమతబుద్ధి!. ౩౹ 2657

చ. కనుకనె భ్రూణహత్యయును ♦ గాఢతరాఘముఁ జేసినంతదా
ఘనతరపాతకంబు నినుఁ ♦ గాఱియ పెట్టెడుఁ గాన నారకం
బునకె చనంగ నీకుఁ దగుఁ ♦ బూజ్యము భర్తృసమానలోకమున్
గనుఁగొనఁ జాలవింక నది ♦ గల్గదు నీకెటుభంగిఁ జూచినన్. ౪ 265

తే. ఘోరకర్మంబునకుఁ బూని ♦ యారఘువరుఁ
గానకుం బంపునంత య♦ఘంబుఁ జేసి
తీర్చితివిగద! కైకేయి! ♦ దీనివలన
నపకృతియు నాకెయయ్యె నే♦మంటివేని. ౪౹ 2659

తే. సర్వలోకప్రియుండగు ♦ సరసమతిని, భ్రాతనెడఁబాసి యాతని ♦ ప్రావులేమి
భయము నాకును గల్గె నీ♦వలననైన, ఫలమిదే గాని రాజ్యలా♦భంబు గాదు.

క. నినుఁ బట్టి తండ్రి మృత్యువుఁ, గనియెన్ రాముండు చనియెఁ♦గానకు; నాకున్
జననిందితమగు నయశము, జననీ! నీవలన నిపుడు ♦ సంప్రాప్తించెన్. ౬ 2661

తే. తల్లిరూపంబునన్ నాకు ♦ దాపరించి, నట్టి యోశత్రువా! క్రూర♦మైనబుద్ధి
గల్గి దుర్వృత్తి యమరంగఁ ♦ గాంతుఁ జంపి,నట్టి పాపమతీ! యింక♦నైన నీవు.

క. నాతోడఁ బలుకవలదిట, నీతఱి రాజ్యైకకాంక్ష ♦ యొనఁగెఁగదా నీ
చేతస్సున నామాటను, నీతనయుఁడనంచుఁ దలఁప ♦ నీకుఁ జనదునూ!. ౭

క. కులదూషిణివై తగు నీ, వలనం గౌసల్య వెతలఁ♦బడియె సుమిత్రా
లలనయుఁ దక్కినరాజన,నులు దుఃఖముఁ గనిరి నేను♦నుం గనినాఁడన్. ౮

సీ. ధర్మముఖ్యుండయి ♦ తగి మతిమంతుఁడౌ కేకయభూపతి♦కిన్ జనించి
నట్టిదానవు గావు ♦ నెట్టన నచ్చటఁ బుట్టి తత్కులమును ♦ బూదిచేయ

1 రాజ్యాద్భ్రంశస్వ-అనిమూలము. నీతల్లివలె నీవు నడవులపాలు కమ్మనిభావము.

నెంచిన రాక్షసి ♦ వీవు నిశ్చయ మిద్ది కావున సత్యసం♦కల్పు రాము
నడవికిఁ బంపితి♦వా దుఃఖమున నాదు జనకునిఁ బరలోక♦మునకు సాగ
తే. నంపితివి నీవుఁ బాపకా♦ర్యం బె ముఖ్య
మద్ది యొనరించినందుల♦కైన ఫలము
నాకుఁ బ్రాప్తించె నేను జ♦నకునిఁ జంపు
కొని సహోదరు లెడఁబాయ ♦ జనులు దిట్ట. ౧౦౹ 2665

క. జనవితతి కప్రియుఁడనై, తిని నీవో యఘముఁ జేసి ♦ తీరెడు భావం
బున నొప్పుదానవౌటను, జనుదువు నరకమునకెన్ని ♦ సరణులఁ గనినన్. ౧౧౹

తే. ధర్మమతికిఁ గౌసల్యకుఁ ♦ దనయవిరహ
మును గలుగఁజేసి యేలోక♦మును గనెదవొ
దుష్టురాలా! సమస్తబం♦ధువుల కాశ్ర
యుఁడని పరిశుద్ధసద్వర్త♦నుఁడని రాము. ౧౨౹ 2667

క. కనఁ జాల వేమొకో జ్యేష్ఠుని నాకుం దండ్రివోలె ♦ శుభదుండని నీ
మనమున నొకమాత్రైనను;, బెనుపాపమె నీదు చిత్త♦వృత్తియగుఁ జుమీ!. ౧౩

సీ. తనయుండు జననివ♦క్త్రగళవక్షఃకుక్షిపాదంబులను నాసి♦కాదులైన
ప్రత్యంగములను సం♦భవమందుటయెగాక ప్రత్యగాత్మకు సదా♦వాసమునయి
యనురాగసంస్థాన♦మునగు హృదయమున నుండియుఁ బుట్టిన ♦ట్లొప్పువాఁడు
కనుకనే యందఱి♦కంటెను దల్లికిఁ దనయుండు ప్రియతముం ♦డనఁగఁబరఁగు
తే. బంధువుల్ ప్రియులగుదురు ♦ బహుళధర్మ
ముల నెఱిఁగి దేవతల సత్కృ♦తులను బడసి
ఖ్యాతిగను కామధేను వొ♦క్కపుడు మున్ను
వృషభయుగళంబుఁ గాంచెను ♦ బృథివియందు. ౧౪౹ 2669

క. తనకులమున జనియించుటఁ, దనయులునై హాలము మోసి♦ధర దున్నుచు మూ
ర్ఛను బొందియున్నవానిని, గనె నవి మధ్యాహ్నము దను♦కన్ హాలభరమున్.

ఆ. మోసి దున్ని బడలి ♦ మూర్ఛిల్లుటం గాంచి
పుత్రదుఃఖమునను ♦ బొగిలి బాష్ప
జలసమాకులాక్షి ♦ జలజాతయగుచు రో
దనము చేసె నట్టి ♦ తరుణమందు. ౧౬ 2671

క. దానికిఁ గ్రిందుగ విబుధవి,తానాధిపుఁ డింద్రుఁ డేటకో ♦ తాఁ జనుచుండం
గా నతని తనువుసోఁకెను, దానికనుల నీళ్లు బిందు♦తతిగా నంతన్. ౧౬౹ 2672

క. సురుచిరగంధములై యీ, కరణిం దద్బాష్పసలిల♦కణములు పడఁగా
సురపతి పావనసురభియె, కరమున్ దుఃఖించె ననుచు ♦ గ్రహియించె మదిన్.

సీ. నాలుగుప్రక్కల ♦ నాకాధిపతిచూచి యాకసంబున దీన♦మైన కరంబు
వెతలఁగుందుచుఁ బలు♦విధముల నేడ్చుచు నున్నయాసురభిని ♦ నొకటఁగాంచి
వజ్రపాణియగుచు ♦ వాసవుఁ డార్తినిఁ గుందు యశస్వినిఁ ♦ గోర్కెలొసఁగు
నాకాను ధేనువు ♦ నవ్విధినుండంగ నుద్విగ్నుఁడై కర♦యుగము మోడ్చి
తే. పలికె నీరీతి మావారి♦వలన నీకుఁ, బెనుభయము గల్గలేదుగా ♦ వెతలఁబడియె
దేల? నీవిట్టులందఱి ♦ మేలు కోరు,దానవుగదా వచింపుమా! ♦ మానకింక.

క. అని మతిమంతుఁడు సురపతి, యనుకంపం బల్కినట్టి ♦ యప్పలుకులకున్
మనమలర వాగ్విశారదుఁ, డనఁదగు నింద్రునకు ధీర♦యై యా వనియెన్.

క. అనఘా! యిట్టి యమంగళ, మనునది లేకుండుఁగాక ♦ యసురసమూహం
బున నెవరివలననున్ భయ, మనునదియే కల్గదెప్పు♦డైన సురేశా. ౨౪

క. తనయులు కష్టావస్థం, గనుచుండుట ధరణియందుఁ ♦ గాంచితి దానం
గనియెద శోకము తెలిపెద, వినుమా కర్షకుఁడు పూన్కి ♦ వివిధవిధములన్.

క. పీడించుచుండఁగాఁ బై, వేఁడివెలుఁగు నాతపమ్ము ♦ వెలయఁగ దానన్
వాడి కృశించుచు వెతలం, గూడిన నాయీ కుమార♦కులకు వగచెదన్. ౨౬

క. ఈయిద్దఱు పుట్టిరి నా,కాయమ్మునుండి యట్లు ♦ కావున బరువున్
మోయఁగఁ జాలక పీడితు,లై యార్తిని బొగులుచుంట ♦ కాత్మఁ దపింతున్.

క. తనయునకు సమముగాఁ బ్రియుఁ, డనఁదగువాఁడెవ్వఁడు గలఁ ♦ డపనినిజంబం
చును బల్కెఁ; బెక్కువేలగు, తనయులు లోకమున నిండఁ♦దాఁ గనియుండున్.

తే. కొడుకు లిద్దఱు కష్టముల్ ♦ గుడుచువార
లని తపించుచు నేడ్చు న♦య్యావుచర్యఁ
గాంచఁగాఁ బుత్రకునికంటె ♦ నెంచ నధికుఁ
డితరుఁడెవ్వఁడు లేఁడని ♦ యింద్రుఁ డెంచె. ౨౭ 2681

సీ. అసమశీలంబున ♦ నలరి సమృద్ధిచేఁ దనరి శాశ్వత సుగు♦ణనికరమున
నొప్పి సృజింపంగ ♦ నూహించినంతనె యద్దానిఁ జేయు శ♦క్త్యతిశయమున
నమరిన యా నిర్జ♦రార్చితధేనువు భామినీపురుషస్వ ♦ భావమైన
వ్యాపారమున జగ♦ద్వ్యాపారమును గోరి వేనవేలుగఁ దాను ♦ సూనులఁగని
తే. ఫరఁగునది యయ్యు నాత్మజ♦ద్వయము వెతఁ
బడుటఁగని యేడ్చుచున్నదే ♦ పరమసుగుణ
ఖనియయిన రామచంద్రు నొ♦క్కసుతుఁ గనిన
యట్టి కౌసల్యసుతుఁ బాసి ♦ యడలకున్నె? ౨౮ 2682

క. ఇది చెప్పవలెనె వేఱుగ, సుదతీమణి నామె విగత♦సుత నొనరిచితీ
వదయతఁ గావునఁ గైకా!, యిది వినుమా! వెతలఁగందు♦విహాపరములలోన్.

క. నాయన్నను రాముని నా, నాయన నీరీతిఁ బూజ♦నములఁ దనుపుచుఁ
 వే యశము వర్ధిలంగాఁ, జేయుదు నే నింకమీఁద ♦ సిద్ధమిది సుమీ!. ౩౦

క. [1]విను పూజావిధిఁ జెప్పెద, వనికిం జని రాము మహిత♦బలుఁ గౌసల్యా
 తనయునిఁ దోడ్తెచ్చెద నా,తని మాఱుగ మునినిషేవి♦తము వనిఁ జొత్తుఁ.

తే. పాపసంకల్పురాల! యీ ♦ పౌరులెల్ల
 నశ్రుకంఠంబులఁ నన్ను ♦ నార్తిఁ జూడ
 నిట్లు నీవొనరించిన ♦ యిన్మహాఘ
 మును భరించుచు నుండంగ♦లనె పురమున. ౩౨ 2686

తే. అగ్నియందైనఁ బడు దండ♦కాటవికిని
 జను మటులు కాకయున్న గొం♦తునకుఁ ద్రాడుఁ
 గట్టుకొని మృతిఁ బొందు మిం♦క నివి తప్ప
 వేఱు గతిలేదు చూడఁ బా♦పివగు నీకు. ౩౩ 2687

క. నేనో సత్యపరాక్రముఁ,డో నాయన్నరఘురాముఁ ♦ డననిం బొందం
 గా నపగతపాపుఁడనై, నానిశ్చయసిద్ధినిఁ మ♦నంబునఁ గాంతుఁ. ౩౪ 2688

చ. అని వచియించి యాతఁడు మ♦హాత్తరకోపమునొంది యూర్పులఁ
 ఘనముగఁ బుచ్చుచుఁ భుజగ♦కల్పుఁడుగాఁ గనుపట్టి యంతటఁ
 వనమునఁ దోముదాంకుశవి♦బాధితమై ఘనగర్తపాతముం
 గను గజమట్లు నేలఁబడి ♦ క్ష్మాపతిపుత్రుఁడు రక్తనేత్రుఁడై. ౩౫ 2689

తే. అంబరమువీడ నాభర♦ణంబులెల్ల, నవనిపైఁ బడె నుత్సవ♦మైన వెనుక
 క్షమను ద్రెళ్లెడు నింద్రధ్వ♦జంబురీతి, నవనినుండెఁ బరంతపుఁ♦డౌ భరతుఁడు.

డెబ్బదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౭౫ - వ సర్గము.

భరతశత్రుఘ్నులు కౌసల్యను జూడఁబోవుట.

శా. ఎంతో సేపటి కెట్లొ తెల్విఁగని యిం♦కేముందునం చశ్రుసం
 క్రాంతాక్షుండయి వీర్యవంతుఁడగు నా♦క్ష్మానాథపుత్రుండు న
 త్యంతంబుఁ వెతఁబొంది [2]దీనయగుచుం ♦ దానున్న కైకఁ గ్రుధా
 స్వాంతుండై కని [3]మంత్రులెల్ల వినఁగాఁ ♦ బల్కెఁ గఠోరోక్తులఁ. ౧౪

ఉ. కోరఁగలేదు రాజ్యమును ♦ గోర్కినొకప్పుడు, నేను రాజ్యముం
 జేరఁగ యోజనల్ జనని♦చెంత నొకప్పుడు సేయలేదు త

---

1 విను పూజావిధిఁ జెప్పెద - అనునది 'భ్రాతురపచితిమాహ' అను వ్యాఖ్యకుఁ దెనుఁగని యెఱుఁగవలయు. 2 దీనా ముద్వీక్ష్య మాతరమ్-అని మూలము. 3భరతాగమనమును విని యచ్చటికి సుమంత్రాదులు వచ్చిరనుట వ్యాఖ్యానాభిప్రాయమని తెలియఁదగు.

ద్భారమణుండు రాజ్యరమఁ ♦ బొందెడు నట్లుగ నన్నుఁ జేయఁగా
సారవిచారమేకరణి ♦ నల్పెనొ దానినెఱుంగ నేమియున్. ౨ 2692

చ. అనుజునితోడ దూరమగు ♦ నట్టి యొకానొకదేశమందు నుం
టను దమరే యెఱుంగుదుర ♦ టన్ వసియించుటయే మహాత్ముఁడై
తనరెడు రామచంద్రునకు ♦ దారుణకాననవాస మబ్బుటల్
మనమున నేనెఱుంగ నొక ♦ మాటును నిశ్చయ మిద్ది చెప్పెదన్. 3 2693

క. సీతకు లక్ష్మణునకు నే, రీతిగ వనవాసమబ్బె ♦ రీతిం దానిన్
జేతస్సున నేఁ దెలియను, నీతల్లి యె కారణమగు ♦ నిన్నిటి కిచటన్. ౪ 2694

చ. అని మహితాత్ముఁడౌ భరతుఁ ♦ డార్తి విలాపముచేయుచుండఁ ద
త్స్వనమును రాముమాత విని ♦ సాధ్వి సుమిత్రను గాంచి యిట్లనున్;
వినుమదె క్రూరకృత్యమును ♦ వింతగఁ జేసిన కైకపుత్రుని
స్వనమును, వచ్చినాఁడతఁడు ♦ వాఁడు తలంపఁగ దీర్ఘదర్శియా! ౫ 2695

క. కనుఁగొనఁ గోరెద నాతని, ననుచున్ వ్యథ వన్నె మాఱె ♦ యతిమలినాంగం
బునఁ జిక్కియున్న రాముని, జనని సుమిత్రకును జెప్పి ♦ చయ్యన [1]వడఁకెన్.

తే. వడవడవణంకుచున్ దన ♦ స్వాంత మట్టె
సొమ్మసిల్లఁగఁ దాఁ బయ ♦ నమ్ము చేసె
నపుడు శత్రుఘ్నుతోడ రా ♦ మానుజుండు
చనియెఁ గౌసల్యయింటికి ♦ సత్వరముగ. ౭ 2697

సీ. భరతశత్రుఘ్నులు ♦ పరమదుఃఖార్తయై క్షితిపైనిఁ బడి నష్ట ♦ చేతనయయి
విలపించు నమ్మన ♦ స్విని నార్యఁ గౌసల్యఁ గని చేరఁబోయి దుః ♦ ఖమునఁ గుంది
యేడ్చుచు నాభ్రాత ♦ లిద్దఱు కౌఁగిటఁ బొదిగి రా కౌసల్య ♦ పొగులుచుండి
భరతుని గని యిట్లు ♦ పల్కె రాజ్యముఁగోరి తత్ప్రాప్తికై మదిఁ ♦ దాపమొందు

ఆ. నీకు రాజ్యమిదిగొ ♦ నిష్కంటకంబయి, కైకదైన క్రూర ♦ కర్మమునను
శీఘ్రకాలముననె ♦ సిద్ధించె నక్కటా!, క్రూరకృత్యము గనఁ ♦ గోరు కైక.

క. శ్రీరాముని నాప్రియసుతుఁ, జీరాంబరముల ధరింపఁ ♦ జేసి యెలమితోఁ
గ్రూరారణ్యములం దగఁ, జేరం జేసె నిఁక ఫలము ♦ చెప్పుము దానన్.

క. ఈపనిచేయకయుండియు, నీపగిదిన్ రాజ్యమొంద ♦ నేల దగదొ? వ
న్నేపగిదినైన నటవికి, [2]వే పంపం దగును నృపత ♦ వెలయుటకతనన్. ౧౫

క. కనకమయాంగుఁడు సుయశం, బునఁ దనరెడు నాసుతుండు ♦ పొదలు నెచటన
వ్వనికిన్ ననుఁ బంపందగు, విను నేనె సుమిత్రఁ గూడి ♦ వెడలెద వనికిన్.

---

1 వేపమానా-అనిమూలము. రామవిషయకదుఃఖమునను, కైకవలనిభయమునను, ముందేమి భరతునివలనఁ జేటు వాటిల్లునో యనువిచారమునను వడఁకెనని భావము. 2 వే-వేగ-అనునివి ద్రుతాంతములు గావని యెఱుంగఁదగు. ఇప్పటివారిలోఁ గొందఱు ద్రుతాంతము లనుచున్నారు.

*తే. దశరథేశుని యగ్నిహో♦త్రములఁ దనువు
వారక గ్రహించి సుఖముగఁ ♦ జేరఁబోదుఁ
దనయుఁ డున్నట్టి చోటికిఁ ♦ దడయ కిపుడె
యనుచు భరతునకధిపు దే♦హంబునందు. ౧౪ 270

క. ఏమే నధికారము లే, దేమాడ్కిం గనిన నంచు ♦ నీయర్థమ్మున్
దా మనసులోనఁ దలఁచుచు, నీమాడ్కిం బల్కి మఱియు ♦ నిట్లని పల్కెన్.

క. పురుషవ్యాఘ్రము రాముం, డరణ్యముల నెందుఁ దపము ♦ నతినిష్ఠం జే
యు రతిఁ గని యున్నవాఁడో, భరతా! నీవైనఁ జేర్పు ♦ వని నద్దానిన్. ౧౬

క. వితతంబై ధాన్యసమం,చితమై హ స్త్యశ్వరథవి♦చిత్రతరంబై
యతిశయమగు నీరాజ్యము, హితముగఁ గైకేయి నీకు ♦ నిప్పించెఁ జుమీ!.

మ. అని యీలాటి కఠోరవాక్యతతి నా♦యాసంబునన్ దూఱఁగా
విని యేపాపమెఱుంగకుండుటను వే♦వే దుఃఖవార్తావళిన్
వినుటన్ దుఃఖితుఁడైన వాఁడగుట ను♦వ్వ్రత్తవ్రణాగ్రంబు [1]సూ
చిని నొక్కంబడినట్టు లప్పలుకులన్ ♦ జిత్తమ్ము శోషిల్లఁగన్. ౧౭ 2706

క. మనమున నేమియుఁ దోఁపమిఁ, జని యల కౌసల్యపాద♦సరసిజములపై
వనటం బొందుచుఁ బడి [2]చే,తన తప్పట నల్లె యుండి ♦ తనకుం దానే.

తే. తెలివి వచ్చుటచే నంతఁ ♦ దెప్పిఱిల్లి
బహువిధంబుల నేడ్చు న♦ప్పావనమతిఁ
గాంచి కైమోడ్పు నుదుటఁ గీ♦లించి యార్తిఁ
బలికె నిట్లని తల్లితో ♦ వ్యసనపడుచు. ౧౯ 2708

తే. ఆర్య! రామునియందు నా♦కధికభక్తి
ప్రీతియును గల్గుటెఱుఁగవే ♦ యీతఱి నభి
షేకమును నేనెఱుంగనేఁ ♦ జేయనేమి
పాపము నిఁకేల నిందించె ♦ దీ పగిదిని. ౨౦ 2709

భరతుఁడు శపథములు చేయుట.

చ. వనమునకున్ రఘూత్తముఁడు ♦ పండితవర్యుఁడు సత్యసంధతం
దనరెడువాఁడు పోవఁగ నె♦దన్ దగ నెవ్వఁడు సమ్మతించెనో
జనని! యతండు దేశికుని ♦ సన్నిధి సద్విధి నేర్చినట్టి బు
ద్ధిని దగువాఁడు గాక కుమ♦తిం దగువాఁ డగుఁగాక యెప్పుడున్. ౨౧ 2710

* ఇందు నగ్నిహోత్రము పెద్దభార్య యధీనమున నుండఁదగినది. భరతునితోఁ గౌసల్య సంస్కారముకూడ నీవు తండ్రికిఁ జేయఁగూడదని చెప్పుట కైకసంబంధముచే భరతుఁడుగూడఁ బాపాత్ముఁడే యగునని సూచించుట కని తెలియనగు. 1 సూచిని=సూదితో. 2 చేతన (ఇది యాకారాంత స్త్రీలింగము)=తెలివి.

సీ. ఎవఁడు రాముఁడు వని♦కేఁగ సమ్మతి నొందె నాతఁడెంతయు నీచ♦జాతులకును
సేవకుండును; నర♦సీరుహామిత్రున కభిముఖుఁడై మూత్ర♦మటు పురీష
మును విడిచినవాఁడుఁ;♦[1]దనపదంబుననావు నిదురించుచుండఁద♦న్నినదురాత్ముఁ
డునగుఁ గాక; యెవండు♦మనమున రాముని వనవాసమున కాద్ర♦తినిగనునతఁ

తే. డాత్మభృత్యునిచేఁ బెద్ద♦దైన పనిని
జక్కఁ జేయించుకొని భృతి ♦ సరిగ నియ్య
కతని కష్టంబు వ్యర్థమా♦నట్లు చేయు
భర్తకగు పాపముం బొందుఁ ♦ బల్కు లేల. ౨౩ 2711

సీ. మనుజులనెల్లను ♦ దన పుత్రకులభంగి మనుచు పతికి ద్రోహ♦మును నొనరుచు
వానికిఁ గల్గు పా♦పము గల్గుఁగాక; షడ్భాగము కప్పముఁ♦దాఁ గొని మను
జులఁ గావకుండు రా♦జునకుఁ గల్గెడునట్టి యఘము గల్గుంగాక;♦యజ్ఞమందు
సాధువ్రతోపవా♦సములఁ జేసెడు ఋత్విజులకు దక్షిణ లియ్యఁ♦గలనటంచు

తే. శపథమును జేసి కార్యంబు ♦ జరగిన తరు
వాత లేదని చెప్పెడు ♦ వానికొదవు
నఘము గలుగును గాక; యో♦యంబ! రాముఁ
డడవి కేగుట కెంచిన ♦ యతని కిపుడ. ౨౬ 2712

క. కరిహయరథ సంకులమై, శరవితతుల నాకులమగు ♦ సమరంబున నే
పురుషుండు వీరధర్మ, స్ఫురణము విడి పాఱునతనిఁ ♦ బోలు నితఁడు సూ!.

మ. మతిమంతుండగు దేశికుండు వరసూ♦క్ష్మస్ఫారతాత్పర్యసం
యుతవేదాంతరహస్యశాస్త్రము శ్రమం♦బొప్పంగ బోధింప నిం
దితచిత్తంబున దానిమానెడు కుబు♦ద్ధింబోలు, నేవాఁడు రా
ముఁ నతుఁ డిప్పట్టునఁ గానకుం జనఁ దలం♦చుఁ వాఁడు నిక్కంబుగన్. ౨౮

సీ. ఎవఁడు రాముఁడు వని♦కేగఁదలంచునో యతనికిఁబృథుల బా♦హ్వంసుఁడగుచుఁ
జంద్రార్కతుల్య తే♦జస్కుఁడై రాజ్యంబుఁ గైకొని వేదోల♦గమున యందు
సింహాసనంబునఁ ♦ జేరిన శ్రీరామచంద్రునిఁ గను నదృ♦ష్టంబు గలుగ
కుండునుగాక; యె♦వ్వండుపాయసమును మఱితిలాన్నముఛాగ♦మాంసగుడము

తే. లను బితరులకు దేవత♦లకు నతిథుల
కును సమర్పణముం జేయఁ♦గోరకె తను
వ్యర్థముగ నిర్దయుండయి ♦ వరుసఁ దినెడు
వానికిం గల్గునట్టి పా♦పంబు గలుగు. ౨౯ 2715

క. తలిదండ్రులు లోనగు పెద్దల నవమానించినట్టి ♦ దారుణపాపం
బులఁ బొందు రామునిం గానల కేగఁ దలంచునట్టి ♦ నరుఁడు జననిరో!. ౩౦

1 తనపదంబున కెట్టి పేయుఁ స్థలమున.

సీసమాలిక:—

అడవికి రాఘవుం ♦ డరుగుట కెవ్వాఁడు సమ్మతించునో యట్టి ♦ జనుఁడు ధేను
వులఁ బాదమునఁ దన్ను ♦ బుద్ధిహీనునివంటివాఁడును; దానయి♦స్వగురువులను
నిందఁ జేసినయట్టి ♦ నీచనముండును, [1]స్నిగ్ధులకుం జెడ్డ♦చేయఁ దలఁచి [న
నట్టివాఁడునగుఁగా; ♦కంబరో! మఱియునుదనతోడఁబ్రియపుత్రుఁ♦డనునయము
విశ్వాసమున నొక్క ♦ విషమాపవాదంబు నేకతంబునఁ జెప్పఁ ♦ నేర్పడంగ
దానిని వెలిపుచ్చు ♦ దారుణకర్మునివంటివాఁడగు; మఱి ♦ పరులుచేయు
నుపకారమునకుఁ బ్ర♦త్యుపకృతి నొనరింప నట్టివాఁడును; బరు♦లరసి చేయు
నుపకృతి మఱచిన ♦ యురుపాపి సముఁడును; సజ్జనవర్జిత♦జనునివంటి
వాఁడును; దుర్మతిఁ ♦ బడసిన యట్టిఁడౌ మనుజసముండును; ♦ ఘనతరాఘ
మాచరించియు దాని♦కయిన ప్రాయశ్చిత్తమును జేసికొనక, సి♦గ్గును ద్యజించి
చరియించు నరునకు ♦ సముఁడును నయి, యెల్లవారిచే ద్వేషింపఁ♦బడినవాఁడు
నగు; మఱియును స్వగే♦హమునఁ బుత్రకళత్ర భృత్యయుతుండయి♦ప్రీతినిడక
తాను మాత్రమె సమృ♦ద్ధంబగు నన్నంబుఁదినునొయవ్వానికిఁ♦గనఁదగునఘ
మొందు; సద్వంశంబు♦నందుఁ బుట్టిన కన్యకను బెండ్లియాడక♦ఘనతరాగ్ని
హోత్రాదిధర్మకా♦ర్యోన్నతి మానుచు ననపత్యుఁడయి మృతుం♦డగునుగాక;
మఱియును భూమిజా ♦ మండితుండౌ రాముఁ డడవికిఁబోవంగ ♦ నాత్మనెవ్వఁ
డాదృతిఁ గనునట్టిఁ♦డల్పాయువును బొంది కడుదుఃఖితుండయి♦కాంతయందు
సంతతిం బడయఁగాఁ ♦ జాలకుండును గాక; పార్థివు వనితను ♦ బాలు వృద్ధు
నెవ్వనిఁ జంపిన ♦ నే పాపమొదవునో సేవకుఁ బోషింప♦కే విడిచిన [ను
నేయఘమంటునో♦యాయఘమ్మును బొందుఁగాక; మాంసము లత్తు♦కను,విషము
మద్యలోహాదిస♦మస్త దుర్వస్తువులను నమ్మి యాద్రవ్య♦మునఁ గుటుంబ
పోషణమును జేయు ♦ భూరిపాపాత్ముని వంటివాఁడగుఁగాక; ♦ పగతురదగు
పక్షమ్మునం గడు♦భయదయుద్ధముచెల్ల భయపడి తానొగిఁ ♦ బాఱునపుడు
చంపంగఁ బడుఁగాక; ♦ సారహీనంబగు తలపుత్రైఁ గరమునఁ ♦ దాల్చి మలిన
జీర్ణవస్త్రముఁ గట్టి ♦ క్షితిపయి నున్మత్తువలె బిచ్చమెత్తుచు ♦ నెలమి దూల
సంచరించును గాక; ♦సారాయిఁ ద్రావుచుఁ గామాదులకుఁ జిక్కి♦కాంతలందు
సతతంబు లోలుఁడై ♦ సాధ్వసమ్మతమగు జూదమాడుచుఁ బరి♦శుద్ధవృత్తి
హీనుఁడై చనుఁగాక; ♦ మానితధర్మంబునను మది నిలుపక ♦ యనుదినంబు
ధర్మంబుఁ జేయుచుఁ ♦ దగిన ప్రతిగ్రహీతలకు నీయక యపా♦త్రులకు భూరి
దానమ్ము చేయుచుఁ ♦ దానుండువాఁడగుఁ గాక; శ్రీరాముండు ♦ కానకేగ

1 స్నిగ్ధులు=మిత్రులు. ఈస్నిగ్ధశబ్దమే యిపుడు స్నేహితుఁ డనుపేరఁ బరఁగుచున్నది. దీనిని సాధించుటకుఁ గ్రొత్తపాణిని ధరణిఁ బుట్టవలయునేమొ.

సమ్మతించినవాని ♦ సకలవిత్తంబులు చిరసమార్జితములు ♦ చిత్తతృప్తి
కరములు చోరుల ♦ కరగతములు నగుఁగాక; సూర్యోదయ♦కాలమందు
నస్తమించెడు తఱి ♦ నాదృతి నిద్రించు నట్టివానికిఁ గల్గు ♦ నఘము గలుగుఁ
గాక; గేహంబులు ♦ గాల్చినవానికి గురుకళత్రంబును ♦ గూడువాని,
కత్యంతమిత్రుని ♦ కపకృతిఁ జేసిన వానికిఁ, గలుగు పా♦పంబు గలుగుఁ
గాక; దేవతలకుఁ ♦ గడుభక్తిఁ బితరుల కంబకుఁ దండ్రికి ♦ నరసి సేవఁ

ఆ. జేయనట్టి జనున♦కే యఘమబ్బునో, దానిఁ బొందుఁగాక; ♦ తాను వేగ
సాధుజనులచేత ♦ సంత్యజింపంబడుఁ, గాక; సాధువినుతిఁ ♦ గనక యతఁడు.

క. సుమతులు చేసెడు సత్కర్మములకు దూరుండు నగుచు ♦ మహి నుండుంగా
క; మఱియు దీర్ఘభుజుండయి, సుమహితవత్సుఁడగు రాము♦శుభగుణనిలయున్.

క. వనికిం బంపఁగ సమ్మతిఁ, గనునో యవ్వాఁడు తనను ♦ గనుతల్లికి సే
వను మాని యధర్మంబును, గనుచుండుంగాక పృథ్విఁ ♦ గడుదూష్యుండై.

చ. తనయులఁ బెక్కురం గనుచు ♦ ద్రవ్య మొకించుక లేకయే జ్వరా
దినిఖిలరోగయుక్తుఁడయి ♦ తెల్లముగా సతతంబు దుఃఖముం
గనుచుఁ గృశించుఁగాక; మఱి ♦ కమ్రమహాసనమందునుండి త
న్ననులను బైకి నెత్తికని ♦ గాఢనుతుల్ దగఁ జేసి దీనతం
గనుచును వేఁడుయాచకుల ♦ కాంక్షల వ్యర్థముచేసి నట్టిఁడో. ౫౦ 2720

చ. అనిశ మధర్మమార్గమున ♦ యందుఁ జెలంగుచు దుష్టుఁడౌచు వం
చనమున నొప్పి శీలమును ♦ జయ్యనఁ బాసి నృపాలభీతితో
మనము వగం గనం బ్రదుకు ♦ మర్త్యునితో సముఁడౌ; రఘూద్వహున్
వని కనుపంగ నెంచునో యె♦వండు నిజంబుగ నాతఁ డంబరో!. ౫౧ 2721

క. అతివ ఋతుస్నాత పతివ్రత ఋతునియమముల నెన్ని ♦ వచ్చి నిలువ దు
ర్మతి నెవఁడు కలయికం దత్పతిఁ దన్పఁడో యమ్మనుష్య♦సముఁడౌ నితఁడున్.

ఆ. ధర్మనిరతి మాని ♦ తా మూఢుఁడై ధర్మ
పత్ని మాని యొరుని♦పత్నిఁ గూడు
నట్టి వాఁడె యగు మ♦హాత్ముఁడు రాముఁడు
వనికిఁ బోవఁ బ్రీతిఁ ♦ బరఁగునతఁడు. ౫౩ 2723

తే. నష్టసంతానుఁడౌ విప్రు♦నకును గలుగు
పాపముం బొందు శ్రీరాము♦వననివాస
మునకు సమ్మతి నొందిన♦యనుజుఁ; డమల
పానయోగ్యజలంబులఁ ♦ బాడుచేయ. ౫౪ 2724

క. ఒరులకు విషముం బెట్టఁగ, నురుతరపాప మెది యబ్బు ♦ నొగిదానింబొం
దు; రఘూద్వహుండు వనముల, కరుగుటకున్ సమ్మతించు♦నట్టి కుమతియున్.

క. కలుషేంద్రియుఁడై సద్విప్రులకుం జేయుటకుఁ దగిన♦పూజఁ జెఱచును
జ్జ్వలపాపియగును బదిదినములు వెళ్లని దూడయావు♦మోదము తనరన్.

ఆ. పట్టి పాలు పిదుకు ♦ పాపాత్ముఁడో; నంబ!
తన గృహంబునందుఁ ♦ ద్రాఁగఁ దగిన
జలములుండి దప్పిఁ ♦ గలవిలపడువాని
కిడక మోసపుచ్చు ♦ జడుఁడగుఁ జుమి!. ౫౮ 2727

క. ఇరువురు వాదించెడు తఱి, సరిగాఁ దత్కలహామూర్పు ♦ శక్తి గలిగి య
త్తరుణమున దానిఁ దీర్పని, పురుషుఁడు పొందెడునఘంబుఁ♦బొందెదుఁజుమ్మా!.

క. అని పలికి రాజపుత్రుఁడు, తనయుని నెడఁబాసి పతిని ♦ దాఁ బాసి తగన్
వనటం గుందెడు కౌసల్యను దేర్చుచునే మహార్తి ♦ నవనిం బడియెన్. ౫౯

ఆ. ఆతఁ డిట్లు దుస్స♦హములగు శపథంబు
లాడుచున్ మహార్తి ♦ నలజడిఁబడి
చేతనంబులేక ♦ క్షితినుండఁ గౌసల్య
భరతుఁ గాంచి యిట్లు ♦ పలికె నపుడు. ౬౦ 2730

క. భరతా! శపథంబుల నీ, కరణిన్ నీవొనరుపంగఁ ♦ గనుచుండిన నా
కురుతర మయ్యెను దుఃఖ,[1]మ్మరిగెడు ప్రాణముల నిల్పి ♦ యలరెద వీవున్. ౬౧

తే. భాగ్యవశమున నీదగు ♦ స్వాంత మిప్పు
డన్ననే యనువర్తించు♦నట్టి సాధు
ధర్మముననుండి చంచల♦తం బొరయదు
సత్యశపథుండవీవు ల♦క్ష్మణుని భంగి. ౬౨ 2732

క. కనుకన్ సత్పురుషులకగు, ఘనలోకము నొందఁగలవు ♦ గాదిలిపుత్రా!
యని పలికి భ్రాతృవత్సలుఁ, దనయు మహాబాహు నంక♦తలమునఁ జేర్చెన్.

తే. అంకమునఁ జేర్చి కౌఁగిట ♦ నదిమి పరమ
దుఃఖమొందుచు నేడ్చె నా♦తోయజాక్షి;
యిట్లు శపథంబులాడుచు ♦ నెంతొ శోక
మునఁ దపించుచు నేడ్చు నా♦ఘనమతి కట. ౬౪ 2734

తే. శోకసంరోధమున మూర్ఛ ♦ నాకరణిని
గనుటవలనను జిత్తంబు ♦ కలఁతనొందె
నతఁడు పలవించి స్పృహతప్పి ♦ యాత్మశక్తిఁ
బోవ క్షితిఁబడి వగఁ గుందఁ♦బోయె రాత్రి. ౬౫ 2735

డెబ్బదియైదవ సర్గము సంపూర్ణము.

---

1 ప్రాణానుసరణాత్త్వే-అనిమూలము. పోవుప్రాణముల నిల్పుచున్నావే యనిభావము.

౭౬ - వ సర్గము.

—భరతుఁడు తండ్రికి సంస్కారము చేయుట.—

*క. పలికెడు వారలలో నే,ర్పలవడ శుభవాక్యములను ♦ బలుకు వసిష్ఠుం
డల భరతు శోకతాపం,బులఁ బొగిలెడు వానిఁ గాంచి ♦ పూజ్యభణితులన్.

చ. పలికె మహాయశా! మనుజ♦పాలకపుత్త్ర! నితాంతచింతచేఁ
[1]బొలుపడనేల చాలు నిటు♦పోలునె, దుఃఖముఁ బాయవయ్య మం
గళ మగుఁగాక నీకు; నృప♦కాంతుఁడు స్వర్గముఁ జేరుదేన ని
ర్మలతరతత్క్రియావితతి ♦ మానితరీతిని జేయు మింకన్. ౨ 2737

చ. అనియె సమస్తధర్మవిదుఁ♦డా భరతుండు వసిష్ఠుపల్కులన్
విని మది ధైర్యమొంది పృథి♦వీపతి కంతటఁ బ్రేతకృత్యముల్
మునివరు నాజ్ఞఁ జేసె; నృప♦ముఖ్యుని నంతట నూనెతొట్టినుం
చినకతనన్ యథాస్థితిని ♦ జెందినవానిని నెత్తి భూమిపై. ౩౪ 2738

చ. ఉనిచిరి నూనెనుంచుటనె ♦ యొప్పుగఁ బచ్చనిచాయ మోముతోఁ
గనఁబడి దేహభాగములు ♦ గాఁటియ నొందకయుంట నిద్రవో
యినగతినుండఁగా నతని ♦ నెంతయు రత్నము లొప్పు పాన్పునం
దునిచిరి భృత్యు; లాజనకు ♦ నొయ్యనఁ గాంచి నితాంతచింతచేన్. ౫ 2739

చ. భరతుఁడు దుస్సహార్తిఁ గని ♦ పల్కెను రోదనవాక్కులొప్ప భూ
వర పరదేశముం గనఁగఁ ♦ బంపిన నే నటనుండి యిప్పురీ
వరమును జేరకుండఁగనె ♦ భావుకధర్మవిదున్ రఘూత్తమున్
గురుబలశాలి లక్ష్మణుని ♦ గూడ వనంబుల కంపి యివ్విధిన్. ౬ 2740

క. సురపురి కేగఁగ నీవును, గరణీయంబంచు పూను ♦ కారణమే మో
ధరణీశా! శుభకార్యము,ల రతిం గను పురుషసింహా ♦ లలితమనస్కా. ౬౪

తే. రామచంద్రుని విడిచి ని♦ర్భరవిచార
మగ్నులమయి తపించెడి ♦ మమ్మునెల్ల
విడిచి యెటుపోయితివి? తండ్రి ♦ విశ్వపతివి
గాఁ జెలంగెడి నీవు స్వ♦ర్గమున కరుగ. ౭ 2742

క. వనములకున్ శ్రీరాముఁడు, చన యోగక్షేమములను ♦ సంతత మిప్ప
త్తనమునఁ గనుఁగొనువార లిఁ,క నెవ్వరున్నారు? నిన్నుఁ ♦ గానమి నిచటన్.

క. ధరణి యిది విధవయై యే,కరణిని రంజిలక చూడఁ♦గాఁదగ, దీపూ
ర్వరమును శశిఁ బాసినరా,తిరివలె నినుఁ బాసియున్న♦ది యనుచుఁ దోఁచెన్.

క. అని విలపించుచు దీనతఁ, గను మనమున నున్న భరతుఁ ♦ గని పల్కె మహా

* ఉవాచ వదతాం శ్రేష్ఠో వసిష్ఠ శ్శ్రేష్ఠవా గృషిః-అనిమూలము. 1 పొలుపడనేల=తలఁ
గనేల అనియర్థము.

మునియగు వసిష్ఠుఁ డిట్లని, ఘనబాహూ! యిపుడు రాజ♦కాంతునకీవుర్. ౧౦

తే. ప్రేతకార్యంబు లెవ్వెవ్వి ♦ విధిహితముగఁ
జేయఁగాఁ దగునో వానిఁ ♦ జింతమాని
త్వరగ నేమఱకయ చేయఁ ♦ దలఁపు మనిన
నట్లె యని వానిఁ బాటించి ♦ యాతఁ డంత. ౧౧ 2746

సీ. వేగంబు మీఱ ఋ♦త్విక్పురోహితులనాచార్యులఁ గృత్యముల్ ♦జరపుఁడంచుఁ
ద్వరపెట్టె రాజసౌ♦ధంబున లోపల శవముంట వెలుపలి ♦ స్థలమునకును
దెచ్చి యుంపంబడు ♦ దివ్యాగ్నిహోత్రమ్ములను గార్హపత్యాదు♦లను బురోహి
తులును ఋత్విజులును ♦ విలసిల్లు విధిరీతిఁ గొనితెచ్చి రంతఁ జే♦తనములేని
తే. భూమిపాలకు సేవకుల్ ♦ పూన్కి శిబిక
యందు నునిచి మనస్సులు ♦ కొందలపడ
బాష్పకంఠంబులొప్ప నె♦ప్పటివిధంబు
గాక యేడ్చుచు మోసిరి ♦ కడుఁ బడలుచు. ౧౨ 2747

క. జనులొగి రాజతనువముల, గనకపుఁ బుష్పముల వివిధ♦కమ్రాంబరరా
జిని జల్లుచుఁ ద్రోవల భూ,పుని ముందుగ వగలుమిగులఁ♦బోయిరిమఱియుఁ.

సీ. కొందఱారీతిని ♦ జందనాగరుచూర్ణముల గుగ్గిలమును స♦రళమనఁబడు
నట్టి ధూపముఁ బద్మ♦కాహ్వయపరిమళ దారువు మఱి దేవ♦దారువులను
జల్లుచు నడిచిర♦చ్ఛత్రంబులొ ధూపసద్వస్తువులఁ జాల ♦ జనులు కొంద
ఱల్లనఁ జల్లుచు ♦ నరిగి; రచ్చటికేగినతఱి ఋత్విజులు భూ♦నాథు తనువు
ఆ. శిబికనుండి యెత్తి ♦ చితిపయిని బరుండఁ,బెట్టి రంత భరతుఁ ♦ డుట్టిపడెడు
చింతఁ బూని రాజ♦శేఖరునకును ద్రే,తాగ్ను లిచ్చె వారి ♦ యనుమతిఁగొని.

క. జనకున కిట్లగ్నుల ని,చ్చినఁ బైతృకమేధమును వి♦శేషంబుల నా
ఘనులు జపించిరి సామగు, లనూనవిధి గానములను ♦ నట సల్పి రొగిన్. ౧౫

చ. సరగున వృద్ధులైన పరి♦చారకులెల్లను జుట్టురాఁగ నా
ధరణిపు భార్య లర్హవిధిఁ ♦ దారుపురిన్ విడనాడి వాహనో
త్కరముల నట్లె చారుశిబి♦కంబుల నచ్చటికేగి రంత దు
ర్భరమగు చింతఁ బూను నృపు♦పత్నులు ఋత్విజులక్కుమారుఁడున్. ౧౬
గీ. అఖిలయాగములను ♦ నగ్నిచయనమును, జేసినట్టి నృపతి ♦ శేఖరునకు
నప్రదక్షిణముల ♦ నపుడు ప్రదక్షిణ,ముల నొనర్చి; రంత ♦ వెలఁదు లెల్ల.
చ. మునుకొని క్రౌంచిరీతి నృప♦ముఖ్యుఁ జితాస్థితుఁ గాంచి జాలినే
డ్చినఁ బెనునాద మొక్కుమొగిఁ ♦ జేరువనుండినవారికెల్లనున్
వినఁబడె నిట్టులేడ్చుచును ♦ వేయివిధంబుల వాహనాళిపైఁ
జని సరయూతటంబునను ♦ స్నానముచేయఁగ నిల్చి రార్తలై. ౨౦ 2753

క. నరవరు పత్నులు మంత్రులుఁ, బురోహితుల్ భరతుఁ గూడి ♦ భూపతికా ర్తి
స్ఫురణమున నుదకదానము, సరిగా నొనరించి వగలఁ ♦ జాలఁ బొగులుచున్.

తే. పట్టణముఁ జేరి కన్నులు ♦ బాష్పపూర్ణ
ములుగ నుండఁగ నేడ్చుచు ♦ నిలఁ బరుండు
చును దశాహము లాశౌచ♦మున గడపిరి
పనుల వేనిని జేయక ♦ వగలు మిగుల. ౨౩ 2755

డెబ్బదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౭౭ - వ సర్గము.

భరతుఁడు శ్రాద్ధములఁ జేయుట.

సీ. అంతటఁ బదునొకం♦డవ దిన మరుదేరఁ బుణ్యాహవాచనం♦బుల నొనర్చి
నాఁ డొనర్పఁగ దగి♦న పనుల నొనరించి యాశౌచముం దీర్చి♦యవల ద్వాద
శాహస్నపనం జేయ♦నైన షోడశమాసికముల నెల్లను యథా♦క్రమముగాఁగ
నొనరించి భూమిసు♦రోత్తములకు రత్నముల ధనంబుల నన్న♦మును నమూల్య

ఆ. వస్త్రములఁగటు మేటి♦వస్తువులను, మేఁక, గుంపు, రజతరాశి ♦ గోశతముల
దాసజనుల నుఱియు ♦ దాసీజనంబుల, వాహనాలయముల ♦ వసుస నిచ్చె. ౧

క. జనకుని గుఱించి భరతుం, డనూనవిధి వలసినట్టు ♦ లవనీసురులో
య్యనఁ దృప్తినొంద నిచ్చెను, దనివిం గని వారు పోవఁ ♦ దా నామీఁదన్.

క. పదుమూఁడవదివసంబున, నుదయంబున నస్థిజాల ♦ మొగి గ్రహియింపం
గఁ దగం దత్స్థానమునకు, మది తల్లడ మంద వచ్చె ♦ మానియుతుండై. ౪

క. చనుదెంచి శోకమున మూర్ఛను గని యటు తెప్పిరిల్లి ♦ చాలస్వనంబున్
వినఁబడ నేడ్చెను; మఱియున్, జనకుని చితిఁ జేరి దుఃఖ♦నరణిం బలికెన్.

క. జనకా! నను నెవ్వరి కీ, వనునయమున నప్పగించి ♦ యరుగవలయునో
ఘనుఁ డన్న యతఁడు చనియెన్, వని కీవును నన్ను శూన్య♦వసుధ విడిచి తే.

తే. విను మనాథకుఁ గౌసల్య♦కును గతియగు
నట్టి రాముని నడవికి ♦ నంపితీవు
తనయునిం బాసి దిక్కులే♦ని నెలఁతవిడి
యెందుఁ బోయితివో తండ్రి ♦ యిపుడు నీవు. ౭

క. అని తండ్రిశరీరము కాల్చినదయి యెత్తనయి భూతి♦చేఁ దగి దగ్ధా
స్థినికరముల నొప్పిన స్థలమును గని బిగ్గఱఁగ నేడ్చె ♦ మోము కలంగన్.

తే. అంతఁ జితిఁ గని దీనుఁడై ♦ యతఁడు రోద
నంబు చేయుచుఁ దంతుసం♦తతిని బైకి

నెత్తఁబడుతఱి సడలుట ♦ నింద్రుధ్వజము
ధరణిఁ బడునట్లు పడియెను ♦ ధైర్యమెడల. ౯౪ 2763

ఉ. ఆతనిపాటుఁ జూచి సుకృ♦తాంతమునం బడు నయ్యయాతివి
ఖ్యాతునిఁ [1]బుత్రికాతనయు♦లైన మునీశులు లేవనెత్తు న
ట్లాతఱి జ్ఞాతులందఱును ♦ నాతని లేపఁగఁ జెంతఁజేరి; రా
భూతలనాథపుత్రకుఁడు ♦ పొక్కుచు నేలను వ్రాలఁగాంచుచున్. ౧౦౪ 2764

[2]తే. ధైర్యమొప్ప శత్రుఘ్నుఁ డిం♦తవఱకుండి
యన్నశోకంబునం బ్రుంగి ♦ యట్లుపడుటఁ
గని మహీశునిఁ దలపోసి♦కొనుచుఁ బరవ
శత్వమున భూమిఁ బడియె, వి♦సంజ్ఞుఁ డగుచు. ౧౧౪ 2765

క. భరతుని తమ్ముఁడు జనకుని, యరుదగు సద్గుణగణంబు ♦ నవయవముల సం
స్మరియించుచు నున్మత్తుని, కరణిన్ దుఃఖమునఁ బల్కెఁ ♦ గళవళపడుచున్.

సీ. అక్షోభ్యమై మంథ♦రాంగంబునం బుట్టి కైకయన్ దుర్గ్రాహ♦కలితమగుచు
వరదానజలముల ♦ వర్ధిలి శోకమను గల దుఃఖభూరిసా♦గరము మమ్ము [డు
ముంచెఁ; దండ్రీ! యెప్డు♦ముదమున లాలించు సుకుమారుఁడును బాలుఁ♦డకుటిలుం
డగు భరతుఁడు చాల ♦ వగఁ గుంది యేడ్వంగ నాతని విడిచి నీ ♦ వరిగితివెట

ఆ. కయ్య! భోజ్యపాన♦కాంబరాభరణాది, వస్తువులను మీకు ♦ వలయు దాని
లలి గ్రహింపుఁడనుచు ♦ బలవంతపెట్టి చేకొనఁగఁ జేయుదీవు♦కోర్కి మమ్ము.

క. జనకా! యిఁక నెవ్వరు మ, మ్మనునయమున నట్లు చేయ ♦ నర్హులు? ధర్మ
జ్ఞుని మహాత్ముని నిను విడి,చిన యీధర పగుల కిట్లు ♦ స్థిరతం గనునే!. ౧౬

ఆ. కనుక నిద్ది ప్రళయ♦కాలంబునం గూడఁ, బగుల కుండు నేమొ; ♦పరమపదముఁ
దండ్రి పొంద నన్న ♦ దారుణాటవి కేగ, [3]నేమి బ్రతుకశక్తి ♦ యింక నాకు.

క. కనుక హుతాశనుఁ జొచ్చెద, జనకభ్రాతలను మాని ♦ సమధికలక్ష్మిం
గన నిక్ష్వాకుసుపాలిత, మనఁబడు నీపురము శూన్య♦మై యిట్లుండన్. ౧౮

క. నేనెంతమాత్ర మయ్యెడ, దీనిం జొరఁబూన ననుచు ♦ దీనత నేడ్చెన్:
భూనాథతనయు లిద్దఱు, మానక పలవింపఁ గాంచి ♦ మనసులు కలఁగన్.

[illegible]రిని [illegible]కొని వచ్చిన, వారందఱు మరల దుఃఖ♦వార్ధి మునిఁగి రీ
తిరున సోదరు [illegible]రు, భూరితరార్తిం దపించి ♦ పొంగెడు వగచేన్. ౨౦

క. పలవించుచుఁ గడు[illegible]ని, నలసి ధరంబడిరి కొమ్ము ♦ లల్లన విఱుగన్

---

1 దౌహిత్రమ్మ[illegible] యా[illegible]-అనిమూలము. ఋషయః దౌహిత్రభూతాః-అని వ్యాఖ్య. [illegible] ననుసరించియే వ్రాయఁబడినది. 2 [illegible]రతపతనావధి శత్రుఘ్నస్య ధైర్యం స్థితం-అని వ్యాఖ్య. [illegible] కిం మే జీవితసామర్థ్యమ్-అనిమూలము.

క. అంతఃపురమునఁ గల జన, సంతతినిం జూచి పలికె ♦ సక్రోధుండై
యింతటి దుఃఖం బిపుడే, యింతి[illegible] నన్నఁ♦కిటు జనకునకున్. ౧౦౹

క. ఆయింతి క్రూరకృత్యము, నీ[illegible]సెఁ గాన ♦ నిద్దానికిఁ గా
నే యల్పఘఫలము తుల్య మొ, [illegible]సంబొందుఁగాక; ♦ హితముగ దానిన్.

క. అని పలికి యతఁడు నెచ్చెలులను [illegible] కుబ్జఁ గాంచి ♦ లలన యనక దా
నిని బలవంతముగా బట్టిన నిల్లు ధ్వ[illegible] నార్భ♦టించెం బెలుచన్. ౧౨

తే. దాని చెలికత్తెఁ [illegible]దట ♦ తండు క్రుద్ధు
డగుటఁ గనుఁగొని సంత[illegible]♦లగుచు ది[illegible]
త్రోఁచకెల్లెడలకు బా[illegible] ♦ [illegible] ప
డితర లలనలతోఁ బలి[illegible] ♦ [illegible] ౧౩౹ 2792

క. ఇతఁ డారంభి[illegible] [illegible] మనల నెల్లఁ ♦ గడువడి ని[illegible]
మత నొం[illegible] యుఁగలఁడి [illegible]గతి యేమొకో రాము తల్లి♦గల దాదాధ్యన్.

[illegible] నదాన్యన[illegible] కీర్తి [illegible]వితతి ♦ [illegible]
తల్లిని, [illegible] మపుడామె [illegible] గావన్. ౧౪

[illegible] లేదు [illegible]
[illegible] ♦ [illegible]లుండ
[illegible] ♦ [illegible]
[illegible] ౧౫ 2795

ఆ. వెలసి; రశ్రు సలిల♦ము[illegible]
వాలుకనులతో [illegible] బట్టి
ములను బలుకు రా[illegible]♦ [illegible]చుఁ
దగినపనుల జరప[illegible] [illegible]దునుండంగ
[illegible] ౧౬౹ 2796

[illegible] భూస్థలి నందు నందు ♦ మునుకొని రాలెన్
మణివి[illegible] [illegible]రెదు నారాజసౌధ ♦ మానమయమునన్. ౧౭౹

[illegible] ♦ [illegible]యు శార
[illegible]త్యతివ నిట్లు
క. అపరక్రియలం దీ[illegible] [illegible] డాతఁ
న్నపరిసరమునకు ♦ [illegible]ఁ గైక. ౧౮౹ 2798

[illegible] [illegible]షోక్తులచే నదల్చి ♦ పలికెను దానం
[illegible]ర [illegible]తనిభయంబు నొంపఁ♦గాఁ బడఁబడుచున్. ౨౦
[illegible] గనుఁగొని భరతుండు తల్లిఁ♦గడుఁ గ్రుద్ధుండై
[illegible] నియోగ భాతృప్రజంబు ♦ నం దరయంగన్. ౨౦౹

1 ఉత్తమయుగ్మ[illegible]
ప్రశస్తస్వభావః-అని.
మధ్యే శాస్త్రవిహితం
మాత్రం కృత మిత్యా[illegible]
జన్మమృతులు.

చ. వనితలఁ జంపరాదు కుమ ♦ ... ... జేయుము చిత్తమలో
ననుజ! సమస్తధర్మవిదు♦... ...రాముఁడు నేను దల్లిఁ జ...
పిన విని మాతృహంతనని ♦ ... ...డంగఁగ ... ... తిట్టు న
య్యనఘుఁడు తిట్టఁడేనియుఁ ... ♦ ... ఘును దుష్టను గైక నోర్తునే. ౨౨ 2801
క. నేనే చంపుదు నెపుడో, కానఁ ... ... భూనవయ్యె ♦ గాదిలి యనుజా!
చానను గు...నామూలము,గా నే ... ...డు కుబ్జ ... ♦గానే లనెదో?. ౨౨౪
క. ఈమంథరఁ జంపితి మని, రాము... ...ఁగినను ధర్మ ♦ ...నెఱుఁగుటఁ
దా మానినిఁ జంపితినని, యే మనల... దిరస్కరించు ♦ ...కఁ బలుకఁడు సూ. ౨౩
చ. అన విని [1]లక్ష్మణానుజని ♦ యాతని భాషల నాలకించి యొ
య్యనఁ గ్రుధమాని వే విడిచె ♦ న...త్యతివఁ భయ... ...యున్న య
వ్వనితయుఁ గైకపాదముల♦పైఁ బడి ... ...ర్తిని బొక్కి... ...చ్చెఁ జ
య్యనఁ గడునూర్పులఁ విడిచి ♦ యా... ...ప జాలియుఁ ... ...ుగఁ. ౨౫
ఆ. అట్లుతం... ...చి ... ...ు విడ వ విసంజ్ఞ
యగుచు, వ... ... ♦ యా...ర్తి దెసలఁ
గనెడు క్రూ...రీతి ♦ ... ...ఁ గుందెడు కుబ్జఁ
గైక యా... ♦ ...రవమున. ౨౬

...యునిమిదవ సర్గము సంపూర్ణ...

---

౭౯ - వ సర్గము.

భరతుఁడు రామునియొద్దకుఁ బోవ మార్గములు చక్కఁజేయ న... ...ంతసమున ...ం♦దనమలంది ...ు దూర్పు ...ములను

సీ. అంతటఁ బదునాలు♦గవ దివసంబునఁ బ్రొద్దున గాజను ♦
భద్రునిగాఁ జేయ♦వలసిన యధికారమునఁ బొల్చు వా...
గనుఁగొనఁగా వచ్చి ♦ మనకెల్లరకు గురువై...డైన దశరథ♦
చంద్రుండు శ్రీరామ♦చంద్రుని జ్యేష్ఠుని ఘనబలుండగు ల...
తే. నందు నుండంగఁ బనిపి తా ♦ నరిగె స్వర్గ ...ి జవం
మునకు; రాజకుమారకా! ♦ ఘనయశుండ ...! రా
వయిన నీవిప్డు భూపతి ♦ వగుము మాకుఁ;
బ్రభువు లేకుండఁ గూడ దీ♦వసుధ యెపుడు ... ...త యిదియె యి
క. దైవవశంబున రాజ్యం, [2]బీవలి కి దనాయక...బ♦... ...యె ... ...! ... 2787
గావింప దీజనవ్రజ, మేవిధి నపరాధలేశ♦మేని మ... ...త్మా!. ౩...
క. ...యభిషేకంబున కిప్డు, డేయే వస్తువులు వల...ు ♦ ...ల్లఁ వా...తుఁడై .

---

[1] ...ణానుజని=శత్రుఘ్నుఁడు. [2] దశరథమృతి ...

బాయక కైకొని నెక్కి …యూరెదఁ [1]చె… …ను మంత్రు ♦ లెల్ల జనములున్.

తే. …చుము సున్న… …రినకులేంద్ర!
తం… …తలనుండి ని…్యము పరంప
రాగ…ంబయి వచ్చిన ♦ …రాజ్య
మిద్ది కావున దీని గ్ర…హింపవలయు. 2809

క. నీ వభిషేకంబును ద… గ్గావించుకొన… వలయుఁ ♦ గాపాడ ము మ
…విశ్వంబును దాలి… …విని దృఢ… …తుండైన ♦ నరపతిసుతుండున్. ౭

క. … నభిషేకింపఁగఁ …చ్చిన మంగళ… …తతికిఁ ♦ జిత్తము వ్యథనొం
…సదాటచేఁ బ్రదక్షి…ణము నొనరిచి …రిఁ గాంచి ♦ మునుకొని పలికెన్. ౬

క. మాకులమున జే… …తుండే కద! …గుట యుచిత ♦ మిట్లుండంగా
నీకరణి [2]సర్వము… …, మీకుం … …ంగఁ దగదు ♦ [3]మించెడు వేడ్కన్. ౭

క. మన కెల్ల జ్యేష్ఠ… …ఁ, దనూనగు… …ంగు ♦ నారాముండే
…నే, వనిఁ బడి … …లుండు ♦ వాఁడ…వనికై. 2813

క. కరుణాన్వాంత… నాయన్నను ద… …జనము ♦ …? …రంగం
బరిగ నెఱింగిన… …గు నా హీని … …నవికి ♦ నిప్పుడ పోవన్. 2814

తే. బందు శరణా… …ము ♦ …
మనలఁ బరిమా… … …
శత్రుతాపనుఁ… …యి ♦ …నంబు
ముడరఁ గను… …చున్నాఁడ ♦ …గతి. ౧౦ 2815

ఆ. అఱచుచున్న… …సత్పురుష ♦ …నిపుని బూజ్య రామచం
యిలను బడ… …కీయుగుఁ, గ్ర… …మఖశాలనుండి య
బోయె; న… …రీతి నిపు ♦ …తని … …ని వచ్చెరన్ వనం
దాని సౌమ్య… …నదె ♦ ముంగఱిఁ దల్లిరొ యన్న పేరుచేన్. ౧౧ 2816

క. పలువిధము… …కొర్కిని, … …నపాగం జేయఁ జుండి ♦ ఘోరారణ్యం
బలితవిభూ… …చగ …ముని రాజుం జేయువాఁడ ♦ ముదమలరారన్. ౧౨

తే. విమలతా…ద్ర… …లను నే, …పునఁ జక్కం జేయవలయుఁ ♦ బో, కావున న
దాంబరవ… …పుగల …రిసి బంపుఁడు వారలిపుడ ♦ రిగి విషమములన్. ౧౩
బలమునం ద… …యుంచి …ను మనమురుగుటకును మున్నె ♦ నూతనదుర్గ
డిద్చుకొనిపో…సి మార్గ… మనకుఁ జూపంగఁ దగిన ♦ ప్రోడల నిపుడె. ౧౩

క. అరుదెంచె …
దరుణీమణి …
తనయుని శ…
యనుజన్ము…

… మాట. 'స్వజనః అమాత్యాదయః శ్రేణయః-నైగమాః' అని
…లము. 3 మించెడువేడ్కన్- భరతునిభాషణము ప్రజలు సంతోష
…స్తుతి-అనఁగా నీమాట యుపచారార్థము గాదు. నిశ్చయమని

క. పనుపుఁడు కొందఱు మనవెంట నెవ్వరు ? కయని యనుఁడంచుచు వగ నె
మ్మనమున; రాముని విషయం,బున భక్త్యనురాగము లనుఁ బూని పలుకుచుఁగా.

క. తన రెడు భరతుని శుభవచనముని గని పరివాదు లెల్ల నూత్సాహం
బునఁ బల్కి రిట్లు జ్యేష్ఠుని, మనమునఁ గోరుదువు నృపుని నుమతం జేయన్.

క. భరతా! మనమునఁ గోరితి, వరయుఁగ నిట్టిండ పౌట నవయుము [1]పద్మా
కరయగు శ్రీదేవియు ని,న్నరయుచు నివసించుఁగాక యని రాపిదపన్. ౧౫

సీ. రామునిఁ గొనివచ్చి రాజ్యంబొసంగెదనను విషయంబున నాభరతుఁడు
పల్కిన యాశుభవాక్యముల్ విని యాప్తులౌ మంత్రులెంతయు నలరి రంత
వారికన్నులనుండి పరమసంతోషాశ్రుజలములు దొరఁగె నాసచివముఖ్యు
లాతఁడు చెప్పిన యవల దుఃఖము మాని పల్కి; రో పూరుషవర్య! నీదు

తే. నాజ్ఞచొప్పున నృపభక్తులైన భృత్యు
లెల్ల మార్గము రక్షింప నెందుఁ ద్రోవ
లరసి చక్కఁ జేయుంగ నియ్యదనునం ద
దిట్టపఱచితి మంతయు మదిం జెలంగె. ౧౭ 2823

నెబ్బదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౮౦-వ సర్గము.

వనమార్గమును జక్కఁజేయుట.

సీ. తదనంతరంబున ధరణిభాగస్వభావముల నెఱింగిన ప్రజలు, కూప
వాపీజలంబులఁ బడయంగఁదగుసూత్రములనేయుతంతువాయులును,స్వీయ
కార్యమా మార్గరక్షణము చేయంగను వలతుటా రూరులు వసుధఁ ద్రవ్వ
వారలు, యంత్రజీవనులును భృతిజీవనులు శిల్పు లధ్యక్షులగు రాజ

తే. పురుషు లోడలు నడుపంగఁ బూనఁదగిన
యంత్రములుచేయ నేర్పరులైనవారు
[2]వర్ధకులు మార్గరక్షణపరులు వృక్ష
ములను దెగఁగొట్టువారును ముందు చనిరి. ౨ 2824

తే. బావులం ద్రవ్వవారును వైణకార్య
తత్పరులు సున్నమును బూయఁదగినవారు
తక్కుపనులందు నేర్పునఁ దగినవారు
చనిరి ముందుగ మార్గముల్ చక్కఁజేయ. 3 2825

---

1 పద్మాశ్రీ రుపతిష్ఠతామ్-అని మూలము. 'పద్మా=పద్మాలయా' యని వ్యాఖ్య. 2 వర్ధకులు=
వడ్రంగులు.

క. జను లవ్వారలు లెక్కిం,పను శక్యముగాక రామ♦భద్రునిఁ గను వే
డ్కను వెలసి ¹రతని కానన,మునకై పోవుతఱిఁ బర్వ♦మునఁ గంథివలెన్. ౫

సీ. మార్గముల్ సరిచేయ ♦ మంచినేర్పును గల్గువారలెల్లను దమ♦భాగములను
నిర్ణయించుకొనుచు ♦ నియతిచేఁ బరికరములను గైకొని చని♦రెలమి ముందు;
వారు మార్గమ్మున ♦ ఘోరమ్ముగా నడ్డపడియుండు కొమ్మల ♦ వల్లులఁ దగ
గుల్మంబులను శూన్య♦కుజముల జాల నిల్కను బెక్కువృక్షంబు♦లను గుఠార
తే. ధారలం ద్రుంచి పోవంగఁ ♦ దగనిపట్ల
నేర్పఱిచిరి మార్గంబుల ♦ నేగి కొంద
ఱెందుఁ జెట్లు లేకుండునో ♦ యందు వానిఁ
జక్కఁగా నాటి కైచేసి ♦ రొక్కమొగిని. ౬½ 2827

సీ. అందందు దారుల ♦ కడ్డంబుగానున్న చెట్లు మున్నగువానిఁ ♦ జెలఁగి తీవ్ర
తమకుఠారముల ఱం♦పములఁ బాఱలఁగొని త్రుంచిరి; కొందఱం♦దున్ బలాఢ్యు
లగువారు బలముగా ♦ నగపడు నవురుగంటలను గాలిచి, పోవ ♦ నలవిగాని
విషమస్థలంబుల ♦ విమలరీతులఁ జక్కపఱిచిరి కొందఱు ♦ ²పద్ధతికిని
తే. నడ్డముగనున్న బావుల ♦ నతివిశాల
రంధ్రముల మృత్తికం ద్రోసి ♦ రటు మార్గ
ములను జేసిరి; నిమ్నభూ♦ముల సమాన
తలములుగఁ జేసి కైసేసి♦ రలఘుగతుల. ౮ 2828

క. సేనలు దాఁటుట కనువుగ, వే నదులకు వంతెనలను ♦ వెలయించిరి రా
ట్సూనుఁడు వచ్చెడు త్రోవను, బానుగఁ బాషాణములర♦జంబుగఁ బూన్కిన్.

క. ఒనరించి జలములూఱుట, గనుపట్టెడు చోటులందుఁ ♦ గడఁగి జలము పో
వను జేయఁ ద్రవ్విరంతట, జను లవ్వారలొగి నల్ప♦జల³నిమ్నగలన్. ౧౦

ఆ. అచిరకాలముననె ♦ యధికజలంబులు, గలుగఁ గట్టలను ద♦గంగఁ గట్టి
దిగుట కనువుగాఁగ ♦ సొగసుగ రేవులు, మెట్లు గలిగి కడలి ♦ మించఁ జేసి.

సీ. వెలయించి యంతట ♦ సలిలంబులే లేని స్థలముల నరులకు ♦ సామజముల
కశ్వాదులకుఁ ద్రావ ♦ ననువగు తీరున నడబావులం ద్రవ్వి ♦ బడలివచ్చి
సలిలంబులం ద్రావి ♦ శ్రమవాయునట్లుగ విశ్రమించుటకయి ♦ వేదికలను
నిర్మించి; రంతట ♦ నిఖిలసేనలు వచ్చుఁ ద్రోవల నున్నంబు♦తోడ జాలఁ
తే. బఱచి గట్టనచేసి, రం♦భస్సు లెపుడు
పొఱుచుండుట వృక్షముల్ ♦ బహుళకుసుమ
యుతములై యప్పుడొప్పారెఁ; ♦ బతగములును
బలసి కూయుచునుండెను ♦ లలితరీతి. ౧౨½ 2832

1 అతనికాననము=ఆరాముఁడుండువనము. 2 పద్ధతి=మార్గము. 3 నిమ్నగలు=నదులు.

క. అందందు; నంత వారలు, క్రందుగఁ గేతనములెత్తి ♦ కడురమ్యంబౌ
చందనసలిలముఁ జల్లిర, మందానందదములగు సు♦మంబులను దమిన్. ౧౩౪

క. వారలు మార్గంబున నీ, తీరునఁ గై సేసియుంట ♦ దేవపథముల
ట్లారమ్యమార్గములు తగి, యారూఢ రుచిన్ వెలింగె; ♦ నంతట నొకచోన్.

సీ. శిబిరాదులం గట్టఁ ♦ జెచ్చెఱఁ బంపిన వారెల్లరుం గూడి ♦ వన్యరుచిర
ఫలసంయుతస్థలం♦బుల మహాత్ముం♦డగు భరతున కింపుగాఁ ♦ బరఁగునట్లు
తమయంతనే ప్రకా♦శము నొందునట్లుగ బంగరుకలశముల్ ♦ పడగగములు
వెలయునట్లుగ నేర్పు ♦ లలవడ నిర్మించి వాస్తుశాస్త్రమెఱుంగు♦వారు శుభద
తే. ములగు నక్షత్రములయందు ♦ లలిత గాను
లందు భరతుండు దిగుటకై ♦ యర్హ ములగు
శిబిరములఁ గట్టి యందు నుం♦చిరి; స స్త
పరికరంబులతో నవ్వి ♦ పరఁగునట్లు. 2835

సీ. రమణీయసికతాత♦లములచే విలసిల్లి పరిఖ సమావృతి ♦ భాసురముగఁ
దగి యింద్రకీల భూ♦ధరము నాఁ దగి యు యలదారెనందువీ♦థులు చెలంగెఁ
బ్రాసాదపంక్తులు ♦ ప్రబలియుండెను సు కలితమ్ములైన ప్రా♦కారములును
బ్రబలియుండెను; నెఱిఁ♦బడగలు వెల య రాజవీథులు సుంద♦రములుగాఁగ
తే. నలరె నేడు నిలువుల మే♦డలు మహో
తము లగుటచేత నాకాశ♦తలము నొరయు
చున్నరీతిఁ గనంబడి ♦ యొగిఁ దుదలను
బతులుండెడు గూండ్లచేఁ ♦ బ్రబలుచుండె. ౧౯౫ 2836

క. ఈకరణి నవ్వి వెలయుట, నాకేశుని దివ్యసత్త♦నమునకు సమతన్
వే కాంచి వెలసె; మఱియును, శ్రీకలితప్రశస్తైన చెట్ల♦చే విలసిలుచున్. ౨౦

క. వనవితతుల భాసిలి చల్లని జలముల నొప్పియుంట ♦ లలితములగుచున్
బెను [1]ఝషములఁ దగు గంగా, ధునిపర్యంతంబు నింపు♦తో నవి తనరెన్.

క. చుక్కలగుమితో శశితో, నెక్కరణి దివంబు వెలయు ♦ నెంతో కుశలుతా
చక్కని శిల్పులు గట్టుట, నక్కడి యా భరతు త్రోవ ♦ యలరారెఁ గడున్.

ఎనుబదియవ సర్గము సంపూర్ణము.

---

౮౧ - వ సర్గము.

-భరతుఁడు శోకించుట.-

క. అరుదుగ రాముని దోడ్కొని, యరుదెంచెద ననెడు నిశ్చయము ♦ నారంభింపం
బరఁగెడు నాయుపరనిశన్, [2]వరరాజ్ఞిపుణులు ♦ వందిజనంబుల్. ౫

---

1 ఝషములు=చేఁపలు. 2 తుష్టువు ర్వాగ్విశేషజ్ఞాః-అని మూలము.

తే. మాగధులు ... స♦మ్మానితంబు
లైన స్తవము ... భరతుని ♦ నలరి పొగడి
రంత జామును దెలిపెడు♦నట్టి భేరి
[1]స్వర్ణదండాభిహతమయి ♦ సగ ... ౧॥ 2841

క. జనములు వేలకొలందిని, ... త్తి ♦ కాహళముఖవా
ద్యనికరముల వాయించిరి, ... గి యభ్ర♦తలమందలరెన్. ౨

క. సురపథ మంతట వ్యాపించి ... ఘనంతో ♦ చెందిన మదితోఁ
బురపురఁ బొక్కెడు నృపసుతు, భర ... దూట్లు♦వాఱం జేసెన్.

క. భరతుండంతట మేల్కని, ... ♦ ... వనికి నేనీ
శ్వరుఁడంగాను మహీశుని, ... ♦ ... కకుఁ డనుచున్. ౩॥

క. ధ్వని సద్దానిని మానిపి, ... ♦ యవనీరాజ్యం
బున కెంత యపకృతిం ... యు నేమి♦చెప్పఁగలుగుదున్.

క. జనకుఁడు దుఃఖశతంబుల ... చనియెఁ ♦ గాలవశుండై
విను మహితుఁడైన ధర్మాత్ముని ... ♦ [2]ద్రుతగతి మెఱయన్. ౪॥

ఆ. ధరణిపతిక వెనుకఁ ♦ ... ందునట్టి ధర్మ♦మందె నిలిచి
యున్న దట్టి దిప్పు♦ ... కుండు లేని♦తరి విధమున. ౬

క. చలియించుచున్న దేమని, ... వాఁడు మనకుఁ ♦ బ్రాపై సతమున్
నిలుచునొ యాశ్రీరా ... యగు కైక పలుకఁ ♦ గాసు కేగెన్.

క. జననియు ధర్మము ... శ్రీరామచంద్రుఁ ♦ గానల కిరి
తిని బంపి ననుచు ... కను దప్పి యతఁడు♦తల్లడపడఁగన్.

క. భరతునిఁ గని దీన ... ప్పి రశ్లె ♦ ధ్వని గలుగంగా
భరతుం డిటు వి ... సుయశుఁడు నృప♦ధర్మజ్ఞుండున్. ౮॥

క. మునివరుఁడునె ... ష్ఠుఁడు, ఘ ... జనస్థానలమును ♦ గాంగేయమయం
బును రమ్యము ... మణిభూషిత, ... నయి విలసిల్లుదాని ♦ మునిపుత్రులతోన్.

తే. తాఁ బ్ర ... నమలసు♦ధ ...
దేవసభవ ... ల్పారి ♦ పావనమయి—
తనరు దా ... వేదవే♦త్తయగు నతఁడు 2852
ధర్మమఁ ... మున నంతఁ ♦ బరిఢవిల్లె. ౧౦॥

క. అదియు ... స్తరణంబునఁ, గుదిరింపంబడి చెలంగఁ ♦ గూర్చుండి మహీ
త్రిదశప ... దూతలఁ గాంచి దగన్ శాసించె నిట్లు ♦ చెందిన శ్రద్ధన్. ౧౧

క. శ్రనుస ... మైన యొక కార్యము మీకుం గలదు సత్వ♦రంబుగఁ జని యు
త్తమపి ... భూపవైశ్యుల, నమాత్యసైన్యాధిపతుల ♦ నందఱఁ గడఁకన్. ౧౨॥

1 ... లము. 2 ద్రుతగతి=వేగముగా.

క. రాజాంతరంగభృత్యుల, నోజః శత్రుఘ్ను గీర్తి♦యుతునిఁ భరతుఁ
దేజస్వి [1]యుధాజిత్తును, రాజన్నతినిఁ సుమంత్రు♦ రమ్యగుణనిధిఁ. ౧

తే. మఱియు రాజ్యమునకు ... గోరు
వార లెవ్వరు గలరో య♦...
నిటకుఁ దోడ్కొని రండు ... యనుచు 28
నాజ్ఞ ... వారు త♦దా... 3

క. చని చెప్పఁగ మునియూ... దమకుఁ దగిన♦చందంబున వా
హనముల రథగజ... వచ్చుచు నుండఁగలిగె♦గురురవముచటఁ

చ. భరతుఁడు రాఁగ ... కాంచి శచీపతిఁ సురో
త్కరములు వోలె నా... ని మున్ను సన్నుతిం
బరిముద మొందఁజేయు... భవ...ంబుల సన్నుతించి రా
భరతుఁడు తమ్మునిం గలిసి ... భవనంబుఁ జేరఁ బోఁ. ౧౫ 285

మ. పెనుమత్స్యంబులు నీటియేమ... బెంపారఁ జాంచల్యముం
గననట్లొప్పు జలంబులం బరఁ... మరత్నాళిచే
తను జెలువారుచు సైకతం... ప్రాంత[2]రాజద్ధిరం
బన రాట్పుత్రముఖాన్వితం... స్థానయు ...ంబునై
తనరారెఁ సభ పూర్వరీతిగనె... ...కాశం...నఁ. ౧౬ 2859

ఎనుబదియొక...

భరతుఁడు పౌరులతోఁ గూడి ... నుగుట.

తే. ఆర్యజనగణపూర్ణమై♦యలరు నా...
భను మతివిలాసుఁడౌ రాజ♦తనయుఁడు...
శుక్రముఖఖేచరావళి♦సొంపగు నిశ... 2860
బూర్ణశశి కనుతీరునఁ♦బూని చూచె.

వ. అలరెడు నాసనంబుల య♦థార్థముగా నుపవిష్టు...
ర్యుల వసనాంగరాగముల♦యొప్పగు కాంతుల చె...
జెలఁగెను సత్సభాస్థలము♦చిత్తములెంతేయుఁ బల్లవింప ...
డ్కలఁదగు పండితోత్తములు♦క్రందుగనుండిరి చూచు ...
. అప్పుడాసభ విలసిల్లె♦నమలరీతిఁ
...గా శరత్కాలమున నిశా♦కాంతుఁ గలిసి ... విజయాఖ్య

1 యుధాజిత్తును-ఈపేరు విజయా...సుమంత్రి కి మాఱుపేరు. "యు...
త్రిణో నామాంతరమ్" అని వ్యాఖ్య. 2 రాజద్ధిదము ...కాశించుచున్నదు

వెలయు రాతిరి వోలెను ♦ విద్వదగ్ర్య శ్రీ
భూషితంబౌట నెంతయుఁ ♦ బొలుచు టరుదె. ౩ 2862

చ. ధరణి సమస్తధర్మముల ♦ తత్త్వమెఱిఁ … పురోహితుం
డురుసభఁ గాంచి సర్వజను ♦ లొప్పు … ంది చక్కఁగా
భరతునిఁ గాంచి హారితర♦వాక్కుల … ; నాయనా!
నిరతము సత్యధర్మమును ♦ నిర్మలరీతిఁ … చుచుండె. ౪ 2863

చ. జనములనెల్ల నెంతయును ♦ సంతసమం … మన్న నీ
జనకుఁడు [1]విత్తధాన్యముల ♦ జానుగ … నీ వశం
బున నిడి స్వర్గముం గనఁగఁ♦బోయెను … రాముఁడుం
జనకునిరీతి సత్పురుష ♦ సంతతపాలి … ౫ 2864

తే. ఉదితుఁడౌ చందురుఁడు రుచి♦నొప్పఁ …
బాయకుండెడు లాగున ♦ నాయన
నాజ్ఞ మీఱక యడవుల ♦ కరిగె;
కంటకంబయి సుఖదమై ♦ క్రాలుదీ … 2865

క. జనకుం డన్నయు నొసఁగిరి, ఘన … పట్లు ♦ కావున నీవిం
కను ననుభవింపుమీ, ముదము … వగునను♦[2]ముదితహితుఁడవై.

సీ. ఉత్తరంబున నున్న ♦ యుర్వీశు … రాజులు ♦ … పూర్వ
దక్షిణంబుల నున్న ♦ ధాత్రీశ … పరాంతదేశస్థ ♦ యవనుల్
సాగరద్వీపవా♦స్తవ్యులౌ రా … ంది నీ♦కుఁ … మణులను
గానుక లిత్తురు♦గాక; యుం … ండు మానీశ♦వాక్యము విని

తే. దుఃఖమున్ మున్గి [4]ధర్మవి♦ …
జ్యేష్ఠునకు భక్తిచే సేవ ♦ …
నన్న ధర్మంబుఁ గోరుచు …
సంస్మరించెను దనః … 2867

[5]మ. కలహంసస్వరవ … గ్రాలంగ నాతండు ను
జ్జ్వలమా … , రా♦జ్యశ్రీసుఖంబుల్ మదిం
దలపోయ … ను … ధర్మంబునే యెంచి వా

1 ధనధాన్యంబు … తుఁడవై - ఇది 'ముదితామాత్యః' అనుమూలము
ననుసరించి వ్రాయఁ … మూలము. 'అపరాంతదేశవాసినో యవనాః' అని
వ్యాఖ్య. 4 ధర్మ … కి వ్యాఖ్య ననుసరించి యిట్లర్థము వ్రాయఁబడి
యెనని యెంచుంగు … చా కలహంసస్వరో యువా, విలలాప సభామధ్యే
జగర్హే చ పురోహి … వ్యాఖ్యాతః వ్రాసినయర్థము సంగ్రహించి యిం
దిముడింప …

657

క్కులు దుఃఖంబునఁ దొట్రుపాటుఁ గనఁగా ♦ గోర్కి రఘూత్తంసునిఁ
దలఁచి వెంటనె యేడ్చి బిగ్గఱ సభా ♦ స్థానాంతరాళంబునన్. ౯౪ 2868

2312

తే. ఇట్లు విలపించి యాపురో ♦ హితుని దూఱి
[1] బ్రహ్మచర్యవ్రతం బూని ♦ బ్రహ్మవిద్య
నభ్యసించి స్నాతకకర్మ ♦ మంది శ్రుతుల
యర్థము నెఱింగి తద్రీతి ♦ ననుసరించి. ౧౦౫ 2869

క. తన రెడు రాముని రాజ్యం,బును శాస్త్రవశంబునందుఁ ♦ బొలుచు ననుం బో
లినవాఁ డెవఁడు హరించును?, ఘనుఁ డా దశరథుని [illegible] ♦ గల్గినవాఁడే. ౧౧

*సీ. రామునికిం దగు ♦ రాజ్యంబును హరించునే; రాముఁ డడవికి ♦ నేగినపుడె
మృతి నొందె నాతండ్రి ♦ యతని కుక్షిని బుట్టినట్టి నా [illegible] ట్లు రా ♦ జ్యంబుఁ గోరు?
నీరాజ్య మతనిదే ♦ యేనును రాముని వాఁడనే యిట్లు [illegible] ♦ వరుసయందు
ధర్మమ్మునే చెప్పఁ ♦ దగువాఁడు [illegible] పెద్దగి జ్యేష్ఠుండు సద్గుణ ♦ శ్రేష్ఠుఁ డఖిల

7 54 572

తే. ధర్మవేత్త దిలీపభూ ♦ ధవ [illegible] నహుషుల
సాటి యగువాఁడునై యిట్టి ♦ సకలసుగుణ
మండితుఁ డగు కాకుత్స్థకు ♦ [illegible] రాముఁ
డవనిఁ బొందఁగఁ దగుఁ దా ♦ యిట్టు లిపుడు. [illegible] 2871

SES

క. విను [illegible] నార్యజుష్టం, బును స్వర్గసుఖైకనాశ ♦ మును [illegible] రఘుమ దీ
నిని జేయుదునె నీకుల,మును [illegible] బుట్టినట్లు ♦ [illegible] దలఁపనొ. ౧౮

సీ. నాతల్లియుం జేసి ♦ న గురుపాతకమును నే నొల్ల [illegible] నిలిచియే, చొ
రంగరానట్టి య ♦ రణ్యమ్మునందున్న యున్నకుఁ గై [illegible] ♦ యాదరమున
వందనంబులు చేయు ♦ వాఁడ; నే రాము నేయనుసరించుచున్న [illegible] దు ♦ మనుజసింహుఁ
డై నరాముఁడె భూపుఁ ♦ డగు మూఁడులోకంబులను [illegible] లింపఁ ♦ గనుదగునతఁ

తే. డనియె; ధర్మసమేతమై ♦ యలరు నతని
పలుకు విని సభ్యులెల్ల మి ♦ క్కిలి ముదంబు
నంది రామనివిహితబుద్ధు ♦ లగుచు బా
ములను విడిచిరి; భరతుఁ డ ♦ ర్మిలి వచిం 2873

క. వనినుండి పూజ్యుఁడౌ రా,ముని మరలిచి [illegible] నుకొని తేనే
రనయేని యార్య లక్ష్మణు,నిని గూడి [illegible] సింతుఁ జూఁడీ!.

---

1 బ్రహ్మచర్యంబూని యను నీమొదలగు విశేష [illegible] చెప్పుట స్మృతిగాదనియు,
రాజ్యమును బాలింప రాముఁడే యర్హుఁడుగాని ధర్మము [illegible] నాఁ డద్దాని హరింపఁ
బూనునా యనునభిప్రాయమును వెల్లడించుటకే యనియు [illegible] ఈపద్యమునకు మూల
మైన "కథం దశరథా జ్జాతః" అనుదాని వ్యాఖ్యలో నిభా [illegible] ంచి యిది వ్రాయఁబడియె
నని యెఱుంగఁదగు.

శ్రీరస్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

అరణ్య, కిష్కింధా, సుందర కాండములు.

[illegible]

[illegible]

102/5

ప్రకాశకులు:

[illegible]

వారిచే ప్రకటితము.

1924.

All Rights Reserved.

విషయసూచిక.

అరణ్యకాండము.

శ్రీరాముఁడు మునులయాశ్రమములఁ జూచుట	...	705
రాఘవులు విరాధునితో సంభాషించుట	...	708
విరాధునితో యుద్ధము	...	711
సీత శోకించుట, రామలక్ష్మణులు విరాధుని బాహువుల నఱకుట	...	714
విరాధుని పూర్వవృత్తాంతము	...	715
శరభంగాశ్రమ గమనము	...	717
శరభంగుఁ డగ్నిప్రవేశముఁ జేసి బ్రహ్మలోకమున కరుగుట	...	719
మునులు రాముని శరణుఁజొచ్చుట, దనుజులం జంప రాముఁడు పూనుట	...	721
రాముఁడు సుతీక్ష్ణమునిం జూచుట	...	724
రాముఁడు మునులయాశ్రమములఁజూడఁ బ్రయాణమగుట	...	726
సీత రామునితో రాక్షసులఁ జంప మానుఁడని మనవి చేయుట	...	728
రాముఁడు సీతప్రశ్నలకు నుత్తరమిచ్చుట	...	732
మాండకర్ణివృత్తాంతము	...	735
రాముండు మరల సుతీక్ష్ణాశ్రమమునకు వచ్చుట	...	737
అగస్త్యముని యిల్వలవాతాపులం జంపుట	...	739
శ్రీరాముఁ డగస్త్యాశ్రమమును బ్రవేశించుట	...	742
అగస్త్యుఁడు రామునకు దివ్యాస్త్రము లిచ్చుట	...	745
రాముఁ డగస్త్యాశ్రమమునుండి పంచవటికి బయలుదేరుట	...	,,
జటాయుదర్శనము, అతఁడు రామునకుఁ దనవృత్తాంతమును దెల్పుట	...	748
రాముఁడు పంచవటియందు నివాసము చేయుట	...	751
హేమంతర్తువర్ణనము	...	754
శూ[illegible]చ్చుట, సంభాషణము	...	760
[illegible]క్ష్మణుఁడు [illegible]ల సంవాదము	...	763
శూర్పణఖ ఖరునకు రామునివృత్తాంతమును దెల్పుట	...	766
పదునల్వురు రాక్షసవీరుల రాముఁడు పొలియించుట	...	768
పదునల్వురు రాక్షసులచావును శూర్పణఖ ఖరునకుఁ జెప్పుట	...	771
ఖరుఁడు యుద్ధమునకుం బయనమగుట	...	773
ఖరునకు దుశ్శకునము లగుట	...	776
రాముఁడు యుద్ధసన్నద్ధుఁడగుట	...	779

విషయము.

రాముఁడు ఖరునిసేనతోఁ బోరుట ...
శ్రీరాముఁడు గాంధర్వాస్త్రమున రాక్షసులఁ దునుముట ...
రాముఁడు దూషణాదులఁ జంపుట ...
రాముఁడు త్రిశిరుని వధించుట ...
ఖరుని రథాదిపరికరముల రాముఁడు కూల్చుట ...
రాముఁడు ఖరునితోఁ జతురోక్తులుగఁ బరుషము లాడుట ...
రాముఁడు ఖరునిం జంపుట ...
అకంపనుఁడు ఖరాదులమృతిని రావణునకుం దెల్పుట ...
శూర్పణఖ లంకకుం బోవుట ...
శూర్పణఖ రావణుని దూఱుట ...
రావణునితో రామాదుల సౌందర్యములను వర్ణించి సీత నపహరింపఁ బురికొల్పుట ...
రావణుండు మారీచునిఁ జూడఁబోవుట ...
రావణుఁడు మారీచుని సహాయము కోరుట ...
మారీచుఁడు రావణునకు హితము నుపదేశించుట ...
మారీచుఁడు రావణునితో రామునకుఁ దనకు బాల్యముననైన యుద్ధమును జెప్పుట ...
మారీచుఁడు రావణునకు రామునిచరిత్రమును జెప్పుట ...
మారీచునిపల్కుల నిరాకరించి రావణుఁడు సహాయముగ రమ్మని నియమించుట ...
మారీచుఁడు రావణునకు మరల హితోపదేశము చేయుట ...
రావణుతోఁ గూడిపోయి మారీచుఁడు మాయామృగమగుట ...
సీత మృగమును బట్టియిమ్మని రామలక్ష్మణుల నడుగుట ...
రాముఁడు మృగమును బట్టుకొనఁ బయన మగుట ...
మారీచవధకథ ...
లక్ష్మణుని రామునొద్దకుం బొమ్మని సీత పురికొల్పుట ...
రావణుఁడు సన్న్యాసివేషమునఁ బర్ణశాల కరుదెంచుట ...
సీత తనవృత్తాంతమును రావణునకుం జెప్పుట ...
రావణుఁడు సీతకు నిజరూపమును గనఁబఱచుట, సీత దూషించుట ...
సీతాపహరణము ...
జటాయువు రావణునకు హితోపదేశము చేయుట ...
జటాయువు రావణునితోఁ బోరి నేలఁ గూలుట ...
రావణుఁడు సీత నెత్తుకొనిపోవుచుండ నామెసొమ్ములు మొదలగునవి క్రిందఁబడుట ...
సీత రావణుని నిందించుట ...
సీత తనసొమ్ములను గొంగులోముడిచి వానరులదగ్గఱ విసరివైచుట ...
రావణుఁడు సీతకుఁ దనవైభవముఁ జూపుట ...
సీత రావణుని నిందించుట, రావణుఁడు సీత నశోకమున నుంచుట ...
రాముఁడు మారీచునిం జంపి వచ్చుచు దుశ్శకునములం గాంచి వగచుట ...

విషయము. పుట.

రాముఁడు శోకమున విలపించుట ... 899
రాముఁడు లక్ష్మణునిరాకకుం గారణ మడుగుట, లక్ష్మణుఁ డాసంగతి రామునకుం జెప్పుట 901
పర్ణశాలయందు సీతం గానక రాముఁడు దుఃఖించుట ... 904
రాముఁడు విలపింప లక్ష్మణుఁ డోదార్చుట ... 909
రాముఁడు సీతనుగూర్చి మరల విలపించుట ... 912
రాముఁడు మరల విలపించుట ... 914
రామలక్ష్మణులు వెదకుచుఁ ద్రోవలోఁగనఁబడినగుఱుతులచే సీత గొనిపోఁబడెనని యెఱుంగుట 916
లక్ష్మణుఁడు రామచంద్రు నాశ్వాసించుట ... 923
లక్ష్మణుఁడు రామునకుఁ గర్తవ్యముఁ దెలుపుట ... 925
రాముఁడు జటాయువుం గని శోకించుట ... 927
జటాయువునకు రాముం డగ్నిసంస్కారాదులను జేయుట ... 930
అయోముఖిని విరూపనుగాఁ జేయుట ... 934
కబంధదర్శనము ... 937
రామలక్ష్మణులు కబంధునిహస్తములను ఖండించుట ... 939
కబంధుని పూర్వవృత్తాంతము ... 941
కబంధుఁడు నిజరూపమునొంది తగినమిత్రుని రామునకుఁ దెల్పుట ... 945
కబంధుఁడు రామునకుఁ ద్రోవజూపిపోవుట ... 948
రామలక్ష్మణులు శబరిని జూడఁబోవుట ... 953
రామలక్ష్మణులు పంపాసరస్సునకుం బోవుట ... 957

కిష్కింధాకాండము.

పంపాసరోవర్ణనము ... 961
రామలక్ష్మణులకడకు హనుమంతుని సుగ్రీవుఁడు పంపుట ... 974
రామలక్ష్మణులతో హనుమంతుఁడు సంభాషించుట ... 977
లక్ష్మణుఁడు తమవృత్తాంతమును హనుమతోఁ జెప్పుట ... 981
రామసుగ్రీవసమాగమము ... 985
రామునికార్యము నెఱవేర్చెద నని సుగ్రీవుఁడు ప్రతిజ్ఞచేయుట ... 988
సుగ్రీవుఁడు సీతయాభరణములఁ జూపుట ... 989
రాముఁడు వాలిని జంపెద నని సుగ్రీవునితోఁ బల్కుట ... 991
సుగ్రీవుఁడు రామునితోఁ దనవృత్తాంతమును జెప్పుట ... 993
వాలి తనకుఁ జేసినయపకారము రామునితో సుగ్రీవుఁడు చెప్పుట ... 998
సుగ్రీవుఁడు వేఁడుకొన్నను వాలి యతని నిగ్రహించుట ... 1000
సుగ్రీవుఁడు వాలిపరాక్రమమును రామున కెఱింగించుట ... 1004
రాముఁడు సప్తసాలముల ఛేదించుట ... 1013
వాలిసుగ్రీవుల మొదటియుద్ధము ... 1014

విషయము.		పుట.
ద్వితీయయుద్ధమునకై రామాదులు కిష్కింధ కరుగుట	...	1016
రాముఁడు సుగ్రీవుని భయము పోవునట్లు పల్కుట	...	1019
వాలి యుద్ధమునకుఁ బోవఁ బ్రయత్నింపఁ దార హితము చెప్పుట	...	1022
వాలి తారకు సమాధానముచెప్పి యుద్ధమునకు బయలువెడలుట	...	1025
వాలి సుగ్రీవుల రెండవసంగరము	...	1026
వాలి రాముని దూఱుట	...	1029
వాలిప్రశ్నములకు రాముఁడు తగిన ట్లుత్తర మిచ్చుట	...	1035
వాలి మృతుం డగుట, తార వాలికడకు వచ్చుట	...	1043
తార విలపించుట	...	1047
హనుమంతుఁడు తార నోదార్చుట	...	1050
వాలి తెలివినొంది కర్తవ్యముఁ దెలుపుట	...	1052
వాలి పరలోకమున కేగుట	...	1054
వాలి మృతిం గని తార విలపించుట	...	1055
దుఃఖితుఁ డగుసుగ్రీవుని రాముఁ డాశ్వాసించుట	...	1059
వాలికి సంస్కారము చేయుట	...	1065
సుగ్రీవపట్టాభిషేకమహోత్సవము	...	1071
రామలక్ష్మణులు గుహయందు నివాసము చేయుట	...	1075
రాముఁడు వర్షర్తువును వర్ణించుట	...	1080
రామకార్యము చేయఁదగునని హనుమ సుగ్రీవునకుఁ జెప్పుట	...	1089
శరదృతుసమాగమము - రాముఁడు సుగ్రీవునిపై నాగ్రహించుట	...	1093
లక్ష్మణుఁడు కోపముతో వచ్చుచున్నాఁడని యంగదుఁడు సుగ్రీవునకుం దెల్పుట	...	1102
హనుమ సుగ్రీవునకు హితము చెప్పుట	...	1108
అంతఃపురమున లక్ష్మణుని దార ప్రసన్నునిఁ జేయుట	...	1110
లక్ష్మణుఁడు సుగ్రీవునకు రామునానతి నెఱింగించుట	...	1117
తార లక్ష్మణు నూఱడించుట	...	1119
లక్ష్మణుఁడు సుగ్రీవునితో సరసముగ మాటలాడుట	...	1122
సుగ్రీవుఁడు వానరుల రావించుట	...	1124
లక్ష్మణసుగ్రీవులు రామునొద్దకుఁ బోవుట	...	1127
వానరసైన్యములు గూడుట	...	1130
సుగ్రీవుఁడు సీతను వెదకుటకై వినతుని దూర్పునకుం బంపుట	...	1133
దక్షిణదిశకు హనుమదాదులఁ బంపుట	...	1141
సుషేణాదులఁ బడమరకుం బంపుట	...	1145
శతబలి మొదలగువానరుల నుత్తరమునకుఁ బంపుట	...	1151
రాముఁడు హనుమంతున కంగుళీయక మొసఁగుట	...	1157
వానరసేనాసన్నాహము	...	1159

విషయము.		పుట.
సుగ్రీవుఁడు భూమండలజ్ఞానము తనకుఁ గల్గినరీతి రామునితోఁ జెప్పుట	...	1160
హనుమదాదులు తప్పఁ దక్కినకపులెల్లను గిష్కింధకు వచ్చుట	...	1163
హనుమదాదులు దక్షిణమున సీతను వెదకుట	...	1164
హనుమంతుఁడు పెక్కుచోట్ల వెదకుట	...	1166
హనుమదాదులు స్వయంప్రభను జూచుట	...	1168
ఋక్షబిలవృత్తాంతము స్వయంప్రభ వానరులకుం దెల్పుట	...	1171
స్వయంప్రభకు హనుమ తమువచ్చినకార్యమును దెలుపుట	...	1173
వానరుల స్వయంప్రభ తనగుహను వెడలించుట	...	1175
హనుమంతుఁ డంగదుని యభిప్రాయమును దూలనాడుట	...	1178
అంగదాదులు ప్రాయోపవేశము చేయుట	...	1181
సంపాతి వచ్చుట, వానరుల కలవరము	...	1184
సంపాతి వానరులతో మాటలాడుట	...	1186
సంపాతి సీత యున్నచోటు వానరులకుం దెల్పుట	...	1188
సంపాతి జాంబవంతునితో సీతవార్తను దానెఱింగినవిధముఁ జెప్పుట	...	1191
సంపాతి తనవృత్తాంతమును వానరులకుం జెప్పుట	...	1194
సంపాతి తనవృత్తాంతమును నిశాకరమునికిఁ జెప్పుట	...	1196
నిశాకరముని సంపాతికి ఱెక్కలు వచ్చురీతిని నెఱింగించుట	...	1198
సంపాతి పక్షములు రాఁగా వానరులకుఁ గర్తవ్యముఁ జెప్పిపోవుట	...	1199
వానరులు సముద్రముచెంత కరుగుట	...	1201
కోఁతులు తమతమసామర్థ్యంబులఁ జెప్పుట	...	1201
జాంబవంతుఁడు లంక కరుగ హనుమంతునిఁ బ్రోత్సాహపఱచుట	...	1207
హనుమంతుఁడు వానరుల కుత్సాహమును గల్పించి సముద్రము దాఁటఁ బూనుట	...	1210

సుందరకాండము.

హనుమంతుఁడు సముద్రమును లంఘించుట	...	1
హనుమంతుఁడు సూక్ష్మాకృతి లంకాసమీపమున కరుగుట	...	21
లంకాధిదేవతను జయించి హనుమ లంకలోఁ బ్రవేశింప ననుమతిని బొందుట	...	27
హనుమ లంకలోనికిం బోయి వెదకుట	...	32
హనుమంతుఁడు వెన్నెలలో సీతను వెదకి కానక దుఃఖించుట	...	35
హనుమ రావణుఁడున్న సౌధమును బరీక్షించుట	...	40
హనుమ పుష్పకవిమానమును గాంచుట	...	44
హనుమ విమానముం గాంచి పొగడుట	...	46
పుష్పకవిమానవర్ణనము	...	48
అంతఃపురకాంతలం జూచి మందోదరిని సీత యని హనుమ ప్రమాదంబు నొందుట	...	58
మందోదరిని సీత గాదని హనుమ నిశ్చయించి పానభూమియందు వెదకుట	...	64

విషయము.		పుట.
సీతఁ గానక హనుమంతుఁడు విచారించి మరల సంతఃపురమున వెదకుట	...	69
హనుమంతుఁ డశోక ప్రాకారము నెక్కి బహువిధంబులఁ జింతించుట	...	71
హనుమంతుఁ డశోకవనమును జొచ్చుట	...	79
హనుమంతుఁడు జానకిని సందర్శించుట	...	84
హనుమంతుఁడు సీతదుర్దశకుఁ జింతించుట	...	91
హనుమంతుఁడు కావలియున్న రాక్షసాంగనలం జూచుట	...	95
రావణుం డశోకవనమునకు వచ్చుట	...	98
సీత రావణుఁ జూచి భయపడుట	...	101
రావణుఁడు సీతను బ్రార్థించుట	...	104
సీత రావణుమాటలకుఁ దగినరీతి నుత్తర మిచ్చుట	...	108
సీతారావణులు పరస్పరము కఠినముగ సంభాషించుట	...	113
సీతను రాక్షసస్త్రీలు బెదరించుట	...	118
రాక్షసాంగనలు బాధింప సీత రోదనము చేయుట	...	120
సీత మిక్కిలి విలపించుట	...	125
సీత చావ నిశ్చయించుట	...	127
త్రిజట తనస్వప్నవృత్తాంతము రాక్షసస్త్రీలకుం జెప్పుట	...	133
సీత మిక్కిలి చింతించుట, శుభనిమిత్తములు తోఁచుట	...	138
సీతకు శుభశకునములు తోఁచుట	...	141
హనుమంతుఁడు మొదట రాముని గీర్తింప నిశ్చయించుకొనుట	...	142
హనుమంతుఁడు సీతకుమాత్రమే వినఁబడునట్లు రామువార్తఁ దెలుప సీత తలయెత్తి యాతనిం గనుట	...	146
సీత హనుమదుక్తుల విని భ్రమించుట	...	148
హనుమంతుఁడు సీతవృత్తాంత మడుగుట	...	150
సీత హనుమంతుని నమ్ముటకై రామునిగుణములు చెప్పుమనుట	...	153
హనుమంతుఁడు రామునిలక్షణములఁ జెప్పి సీతను నమ్మించుట	...	157
హనుమంతుఁడు సీతకు రామాంగుళీయకము నిచ్చుట	...	169
సీత హనుమతోఁ దనకున్నగడువు చెప్పుట	...	176
హనుమంతుఁ డానవాలిమ్మనఁగా సీత కాకాసురవృత్తాంతమును దెల్పి చూడామణి నిచ్చుట.		182
సీతప్రశ్నములకు హనుమంతుఁడు తగినయుత్తర మిచ్చుట	...	190
సీత యింక నొకగుఱుతు రామునకుం జెప్పి పంపుట, హనుమ మీఁదికార్యము నాలోచించుట.		195
హనుమంతుఁ డశోకవనభంగ మొనర్చుట	...	197
వనభంగవార్త విని రావణుఁడు సేనలఁ బంపుట	...	200
హనుమంతుఁడు చైత్యప్రాసాదమందున్న రక్కసులం ద్రుంచుట	...	204
ప్రహస్తపుత్త్రుఁడు జంబుమాలి హనుమంతునిచేఁ దెగుట	...	207
మంత్రిపుత్త్రసప్తకము హతమగుట	...	208

విషయము.		పుట.
విరూపాక్షుఁడు లోనగు సేనాపతులు హనుమంతునిచేఁ జెడుట	...	210
హనుమంతుఁ డక్షకుమారుని బొలియించుట	...	214
రావణుం డాంజనేయుమీఁదికి నింద్రజిత్తుం బంపుట	...	219
బ్రహ్మాస్త్రమున హనుమ బంధింపఁబడుట	...	224
హనుమంతుఁడు రావణుని తేజోవిశేషములఁ జూచి మెచ్చుకొనుట	...	227
హనుమ ద్రావణులసంభాషణము	...	229
హనుమంతుఁడు రావణునకుఁ గర్తవ్య ముపదేశించుట	...	231
దూత యవధ్యుఁడని విభీషణుఁడు రావణునకు హితము చెప్పుట	...	237
రాక్షసులు హనుమంతునితోఁకను గాల్చుట	...	240
లంకాదహనము	...	244
హనుమంతుఁడు సీతసెలవొంది పయనమున కభిముఖుఁ డగుట	...	249
హనుమంతుఁడు సీతయనుమతిం గైకొని పయనము చేయఁబూనుట	...	253
హనుమంతుఁడు సముద్రము దాఁటి జాంబవదాదులను గనుఁగొనుట	...	256
అంగదాదులతో హనుమ లంకావృత్తాంతమును దెల్పుట	...	261
హనుమంతుఁడు స్వబలాదులఁ గొంచెము చెప్పుట	...	275
అంగదాదులు సీతను దెత్తుమన జాంబవంతుఁడు వలదనుట	...	278
హనుమదాదులు కిష్కింధకుఁ బోవుచు మధువనమునఁ దేనెఁ ద్రావ దధిముఖుఁ డాక్షేపించుట	...	279
దధిముఖుఁడు వానరబాధితుఁడై సుగ్రీవునికడకుఁ బోవుట	...	281
దధిముఖుఁడు వనభంగము చెప్పఁగా సుగ్రీవుఁ డతని నాశ్వాసించి వారలఁ దోడ్కొని రమ్మని పంపుట	...	285
అంగదాదులు కిష్కింధకు వచ్చుట, హనుమ కాంచితిని సీతనని రామునితో చెప్పుట	...	287
సీతావృత్తాంతమును జెప్పి హనుమంతుఁడు రామునకుఁ జూడామణి నొసంగుట	...	291
రాముఁడు చూడామణిం గాంచి సీతవృత్తాంతమంతయు వినఁగోరుట	...	294
హనుమంతుఁడు రామునకు సీతపలుకులు చక్కఁగా వినిపించుట	...	296
హనుమంతుఁడు సీతను గుఱించిన వాక్యముల మఱికొన్నిటిని రామునకుం దెల్పుట	...	300

శ్రీ ర స్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

అరణ్యకాండము - ౧-వ సర్గము.

శ్రీరాముఁడు మునులయాశ్రమములఁ జూచుట.

క. శ్రీనయగుణవిభవాఢ్యా, జ్ఞానలసన్నిహ్నపయ ♦ చారుసరసిజ
స్థాన నిరంతరవాసా, శ్రీనిర్జితరూపమహిమ ♦ శ్రీరఘురామా. 1

ఆ. అవధరింపవయ్య ♦ యన్వాల్మికి దెనసీ, దివ్యచరితమెల్ల ♦ దేవతలకుఁ
దెలియరానిదాని ♦ దివ్యమునీంద్రుని, వాక్యసరణిఁ దెలుపు♦వాఁడ భక్తి. 2

[1]క. శ్రీరాముఁ డతులధైర్య, స్ఫూర్తుఁడు దుర్ధర్షుఁడాతఁ ♦ బరదుర్గమమౌ
ఘోరారణ్యముఁ జొచ్చి మ,హారమ్యమ్మునైన మునుల ♦ యాశ్రమవితతిన్. ౧

సీ. కనియె నయ్యెడ యజ్ఞ♦కార్యార్థ మానీతములగు దర్భలునాశ్రమ♦ములుగు నల్క-
లము లాతపమునకు♦లలినారఁగట్టఁగాఁబడియుండు నవియందుఁ బరఁగుచుండెఁ
దపము సల్పుటయు వే♦దములఁ బఠించుట మొదలగువానిచే ♦ నొక్కవిశిష్ట
తేజోవిశేషంబు ♦ దీపించుచుండుట నాకసంబునఁ బ్రదీ♦ప్తార్కమండ

తే. లము వలెన్ భూరిరాక్షసు♦లకును దేఱి
చూడ రానిదిగా వెల్గు♦చున్ నితాంత
కాంతి నలరారుచుండె, స♦కలములైన
ప్రాణులకు వాసయోగ్యమై ♦ పరఁగుచుండె. ౨-౪ 4

క. ముంగిలి తెప్పుడు నంగణ, కంగంబడి యుండె మృగని♦కాయము, లెన్నన్
సంగులుగల పక్షులు చా,లంగల్గు నొప్పఁ గడు వి♦లాసముమీఱన్. ౩

క. అతిరమణీయముగా స్థల, వితతులు కన్పట్టు దేవ♦వేశ్యలు గుంపుల్
సతతము నృత్యము సేయుచు, స్తుతిచేయుచు నుండు, దాని♦సొంపువిధముగన్.

సీ. అట విశాలములగు ♦ నగ్నిగృహంబులు, మఱి స్రుక్స్రువాదిక♦ముఖ పరికర
ములును, కృష్ణాజిన♦ములును దర్భాసనములు సమిధలు జల♦కలశములును

1 పూర్వకాండమునఁ బితృవాక్యపరిపాలన పరమార్థము సర్వములకు నశ్యాచరణీయమని తెలుపఁబడినది. ఇపుడు సజ్జనసంరక్షణరూప పరమధర్మమును తెలుపను రాముదండకారణ్యయాత్రాక్రమముల విస్తరించి చెప్పుట కీకాండ మారంభింపఁబడియె నని యెఱుంగవలయు.

ఫలమూలములును మి♦క్కిలి యొప్పుచుండెను; స్వాదుఫలంబులై ♦ పావనంబు
లౌ భూరివనమహీ♦జావళి తగియుండె; బలిహోమముఖములఁ ♦ బరఁగి పూజి

ఆ. తంబు నగుచుఁ బావ♦నంబయి శ్రుతినినా
దములఁ బ్రతినినాది♦తంబు నగుచు
దేవతార్చనలకుఁ ♦ దేఁబడు వన్యకు
సుమము లొప్ప నుండె ♦ సొంపు గులుక. ౮౫ 7

క. సరసీరుహములఁ జెన్నగు, సరసులు తనరారుచుండె; ♦ స్వాదుఫలములన్
వరమూలములనుదినుచుం, గరముజితేంద్రియులు నోచుఁ♦గ్రాలుమునీంద్రుల్.

తే. నారచీరలఁ గృష్ణాజి♦నములఁ దాల్చి
భానువహ్నిసమానతఁ ♦ బరఁగి వృద్ధు
లగుచు నంతటఁ గాపుండి ♦ రట్టి మునుల
చేతఁ బూజింపఁ బడుచు వి♦ఖ్యాతు లగుచు. ౯౫ 9

క. వెలయుచు నియతాహారం, బులఁ గొనుచుఁ బవిత్రులయిన ♦ మునివర్యులు శో
భిలుచుండి; రట్టు లాశ్రమ, ములు[1] విధి లోకోపమాన♦ములగుచు మఱియున్.

సీ. కర్మము లొనరించు♦కాలంబులన్ శ్రుతి మంత్రఘోషంబుల♦మహితములయి
బ్రహ్మవేత్తలు మహా♦భాగులునగు విప్రవరులచే నెంతయు ♦ వఱల, భూరి
తేజుండు శ్రీమంతుఁ♦డౌ జగన్నాథుండు రాముఁడు గాంచి [2]యు♦ద్దామచాప
మునుండి జ్యాలతి♦కనుడించియాయాశ్రమములఁ జూడఁగఁ బోయె ♦ మానివరు [లు

[3]తే. వార లంత దివ్యజ్ఞాన♦వైభవులు న
లౌకికములగు విషయంబు♦లను గనంగఁ
జేయుశక్తియుఁ గలవార♦లై యలరెడు
వారు గావున వచ్చిన♦వాఁ డితండు. ౧౦ 11

క. నారాయణు నవతారం, బౌ రమణీయు లక్ష్మణుఁడు మ♦హాత్ములనుచుఁ బెం
పార నెఱింగిన వారగు, టారసి ముదమంది యప్పు ♦ డాదృతి మీఱన్. ౧౦౫

క. శ్రీరాముని సౌమిత్రిని, జారుయశోరాజితయగు ♦ క్ష్మాపుత్రిని దా
రారసి యెదురుగఁ జని యిం, పారఁగ వారలను గాంచి ♦ యలరిరి ప్రీతిన్.

సీ. ధార్మికుల్ మఱి నియ♦తవ్రతులునగు మహాముని లుదయించు♦నట్టి చంద్రు
భంగి నుండెడు రఘు♦వరుని సౌమిత్రిని గీర్తిమతిన్ సీతఁ ♦ గేవలంపు
భక్తిచేఁ గనుఁగొని ♦ వారికి మంగళములగుఁగాకనుచును ♦ బలికి రాము

---

1 విధిలోకోపమానములు=బ్రహ్మలోకతుల్యములు. 2 విజ్యం కృత్వా మహద్ధనుః-అనిమూలము 3 దివ్యజ్ఞానోపపన్నాస్తే రామం దృష్ట్వా, మహర్షయః-అనిమూలము. దీనికి గోవిందరాజ వ్యాఖ్యయందును, తనిశ్లోకియందును జెప్పఁబడినయర్థమే యనువదింపఁబడెనని యెఱుంగునది.

నిష్టదైవముగనె ♦ యెంచి గ్రహించిరి; భూషణములె లేక ♦ పొదలుచున్న
రాముని రూపంబు ♦ రమణీయసౌందర్యమును దివ్యమయిన కాం♦తిని సువేష
తే. తను దగఁ వనవాసు లు♦దార విస్మి
తాకృతులనొప్పి చూచి; ర♦[1]య్యటవి నున్న
పశుపతత్త్రిముఖంబులు ♦ వారి రాము
సీతనుఁ లక్ష్మణుని సువి♦చిత్రతనుల. ౧౪ 14

క. కనుఁగొని మున్నెన్నఁడు చూ,చినవారలలోన నట్టి ♦ చిత్రాకృతులం
దనరారు వారు లేమిని, ననిమేషేక్షణము లొప్పు♦నట్లుగఁ గనియెన్. ౧౫ 15

క. అంతట నందుం దగు ముని,కాంతులు భూతహితమును ద♦గంగోరిన భూ
కాంతుఁడు రాముం డతిథిగ, వింతఁగ రా నుటజములకు ♦ వేడుక లలరన్.

క. కొనిపోయి నిలుపుకొని ర,మ్మును [2]లనలోపములు ధర్మ♦మును బూనినవా
రును నౌట రాము సత్కృతిఁ, దనిపి పవిత్రోదకమును ♦ దమిఁ దెచ్చి వెసన్.

సీ. ధర్మవిదుల్ మాని♦తల్లజు ల్మహనీయుఁ డగు రామచంద్రుతో ♦ నటవిఁ గల్గు
మూలంబులను ఫల♦పుష్పంబులను నాశ్రమంబుల నీవిగా ♦ మది నెఱింగి
యిచ్చవచ్చిన యట్లు ♦ లివ్వాని నుపయోగపఱచుకొమ్మా యని ♦ భక్తిఁ బలికి
కరములు ముకుళించి ♦ ఘనభణితిం బల్కు రతుల విఖ్యాతిచే ♦ నలరు నీవు
తే. ధర్మపాలకుఁడవు గాన ♦ ధరణి నిందు
నార్తులగు నీజనులకు న♦త్యంతరక్ష
కుండ వమరులవలెను బూ♦జ్యుండ వధిపు
గాఁ దలంచుచు మన్నింపఁ♦గాఁ దగుదువు. ౧౮ 18

క. క్షితిపతిదండధరుండగు, నతఁడే గురుఁడగు; నదెట్టు♦లని యడుగుదువో?
క్షితి నింద్రు చతుర్థాంశం, బితరదిగీశాంశములును ♦ నెల్లఁ దనరుటన్. ౧౯

క. మనుజుల రక్షించును జూ,కను కనె దివ్యముల భోగ♦కాండంబులనుం
గనుచున్నవాఁడు మఱి లో,కనమస్కృతుఁడగుచు నుండు; ♦ క్ష్మాపతి తనయా.

సీ. ఇట్లార్తులైన మే♦మెల్లర మార్తరక్షణదీక్షఁగల నీదు♦సాయముననె
జీవింపఁగలము ర♦క్షింపంగఁబడుటకు నీదేశమున నుంట ♦ గాదె హేతు
[3]వగు; నేను బరిపాల♦కాధికారంబున నుండినఁగద గాచు♦టొప్పు నంచుఁ
బలికెదవో యేమొ? ♦ పట్టణమున నున్నఁ గానలో నుండినఁ ♦ గాని మాకు

---

1 ఆశ్చర్యభూతా దదృశు స్సర్వే తే వనచారిణః-అని మూలము. దీనికి వ్యాఖ్యానచతుష్టయము వేఱువే ఱర్థముల నుపపాదించినది. దానిసారమే యిందుఁ జెప్పఁబడినది. 2 అనలోపమాది విశేషణంబులును, దీని తరువాతిపద్యమున ధర్మవిదుల్ అను మొదలగు విశేషణంబులు మూలానుసారమే యనుసఁబడినవని యెఱుంగఁదగు. 3 ఇందు నవతారికలోని మాటలు చేర్పఁబడియెనని తెలియవలయు.

ఆ. రక్షకుండ వీవె ♦ రాజవు గావునఁ
దపము బలిమి మీఱె ♦ తగినరీతిఁ
గాచుకొనఁగఁ దగును ♦ గా యనుదువయేని
వినుము యుత్తరంబు ♦ ఘనమనీష!. ౨౦ 21

సీ. విజితేంద్రియులమయి ♦ వెలయుచుండుముగాన నింద్రియవ్యాప్తికి ♦ నెల్లమూల
మయిన కోపమ్ముండ ♦ దంతియకాక సామర్థ్యముండియు మేమె ♦ నుమ్ముఁ గాచు
కొనరాదు, తపమె మా ♦ ధనమగు, నీపుత్రసములము గాన ర ♦ క్షణముచేయఁ
దగుమమ్ము నీవు సం ♦ తతము గావుమ యని యమ్మహర్షులుపల్కి ♦ యడవిఁగలుగు
తే. సుమఫలంబులు మూలమ్ము ♦ లు మఱి యితర
ములయి సంకల్పసంసిద్ధ ♦ ములయి తనరు
పలువిధాహారముల రాఘ ♦ వులను బూజ
చేసి రెంతయు మోక్షేచ్ఛ ♦ చేత నెలమి. ౨౧ 22

క. అనలాభులు సిద్ధులు నగు, మును లితరులు న్యాయమార్గ ♦ మునఁ దగు వృత్తిం
గనువారు న్యాయమున విభు, ఘనురాముని దనిపి రెలమి ♦ గ్రాలన్ నుతులన్.

మొదటి సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

రాఘవులు విరాధునితో సంభాషించుట.

క. మునివరు లిటు లతిథిసమ,ర్చనమును గావింప రామ ♦ చంద్రుఁడు పిదపన్
వనజాప్తుం డుదయించిన, నొనరిచి కృత్యముల మునుల ♦ నొగి వీడ్కొనుచున్.

క. వనమున జొచ్చెను వివిధమృ,గనికాయవ్యాప్తమగుచు ♦ గండుఁబులులచే
తను వృకతతిచే సేవిత,మునగుచు నవ్వనము ఘోర ♦ ముగ నపు డుండెన్. ౧౪

సీ. లతలు గుల్మములు వృ ♦ క్షతతులు చిందఱ వందఱలై కాన ♦ బడియె; నచటి
సలిలాశయములు న ♦ సహ్యములై చూడఁ దగకుండె వివిధప ♦ తత్రిచయము
భయముననేమియుఁ ♦ బలుకక చలియింపకుండె నెల్లెడఁ గూయు ♦ చుండె నీల
పురుగులు; తనసహో ♦ దరుఁడు వెంబడిరాఁగఁ జనుచువనాంతర ♦ మును రఘువరుఁ
తే. డచటఁ గాంచెను ఘోరమృ ♦ గాన్వితమగు
నవ్వనంబున సీతతో ♦ నరుగుచుండి
భూధ్రశిఖరము వలెఁ గడుఁ ♦ బొడవుగాఁగఁ
గానఁబడుచున్న యొక్క రా ♦ క్షసునిఁ గనియె. ౪ 26

క. వెనునాదంబును జేయుచు, గను యుగ్మము లోఁతుగాఁగఁ ♦ గన్పడ వక్త్రం
బును బెద్దదగుచుఁ దగఁగాఁ,దను వధికవిశాలనగుచుఁ ♦ దగి యుండంగన్. ౪౫

క. దనుజుఁడు విషమోదరుఁడై, కనఁబడినయొక రక్తమాంస♦కలితమగుట రోఁ
తను గలిగించుచు నాతని, తనువుండెన్ విషమదీర్ఘ♦తను వికృతంబై. ౫ 28

చ. కనుఁగొన ఘోరమై యతని♦కాయము నిక్కుచునుండె; రక్తమాం
సనిచయ సంతతార్ద్రమయి♦సాధ్వసదంబగు వ్యాఘ్రచర్మముం
దనువునఁ గప్పి భూతభయ♦దంబగు నాకృతి విస్తృతాస్యుఁడై
కనఁబడు కాలుచందమునఁ♦గన్పడుచుండెను దద్వనంబునన్. ౬ 29

సీ. వ్యాఘ్రచతుష్కంబుఁ♦బంచాననత్రితయము వృకయుగ్మంబు♦సమదహరిణ
దశకము, మాంసయు♦క్తంబయి దంతంబు లొప్పఁగాఁ దగు నొక♦గొప్పహస్తి
శిరము, నాయససమయి♦చెలఁగు శూలంబునఁ దగఁ గ్రుచ్చి పట్టి ని♦తాంతనాద
మడరంగ నార్చుచు♦నాదనుజుఁడు పొల్చుచుండె; వాఁ డంతట♦నుద్యానమున

తే. రామునిన్ లక్ష్మణుని రాము♦రమణి సీతఁ
గాంచి కోపంబునన్ లయ♦కాలయముఁడు
ప్రజలపయి కేగుదెంచెడు♦భంగి వారి
పయికి నొక్కుమ్మడిగ వడిఁ♦బాఱె నంత. ౮౪ 30

క. సురవైరి ధరఁ గదల్చెడు, కరణిన్ భయదారవంబుఁ♦గావించుచు న
త్తరుణిన్ జంకన నిడుకొని, సరగున నవ్వలికిఁ దొలఁగి♦చని రాఘవులన్. ౯౪

సీ. కని వచించెను జడ♦లను నారచీరల ధరియించి మీరొక్క♦తరుణితోడ
శరచాపములఁ బూని♦వరఖడ్గములఁ బట్టుకొని యాయువునశించు♦టనుదగంగ
నీదండకాటవి♦కేతెంచుటనె యింక బ్రదుకుట కష్ట మే♦పల్కు వినుఁడు
మీరు తాపసులె యీ♦నారితో నెట్లుగాఁ గాఁపున్నవార లి♦క్కరణిఁ దపసి
వేషముం జేకొని♦వృత్తికి భిన్నంబుగా శరచాపముల్♦ఖడ్గములును

తే. దాల్చి యీరీతి గాఁగ న♦ధర్మ మాచ
రించుచున్నట్టి పాపాత్ము♦లెంచ మీర
లెవ్వ రేను విరాధుండ♦నిచట నుండు
వాఁడ రాక్షసుఁడను భూరి♦బలుఁడఁ జుండి!. ౧౨ 32

క. నే నాయుధములఁ దాల్చుచు, మానుల వధియించి వారి♦మాంసముఁదినుచున్
బూనికచే దుర్గమమగు, కాన నిటం దిరుగుచుండుఁ♦గడు స్వేచ్ఛమెయిన్.

* తే. ఈవరారోహ నారి నా♦కింతి కాఁగ
లదు రణంబునఁ బాపాత్ము♦లను మిముఁ దగఁ
జంపి త్రాగుదు మీదేహ♦సంగతమయి
తనరు రక్తంబు ననిపల్కి♦దనుజుఁ డపుడు. ౧౩౪ 34

* ఇయం నారీ వరారోహా-అనిమూలము.

చ. అని యిటు దుష్టచిత్తుఁడగు ♦ నట్టి విరాధుఁడు దుష్టరీతిఁ బ
లి్కన గరువంపుఁబల్కుల ల♦లిఁ విని జానకి తోట్రుపాటు భీ
తిని గొని [1]యూరుగాలి దగు♦దెబ్బకు భీతిలి కంపమొందు చ
క్కనికదళీద్రుమంబువలెఁ ♦ గంపమునొందెను; రాముఁ డంతటన్. ౧౫ 35

చ. దనుజుని చంకఁ జిక్కిన ని♦తంబిని మంగళచిత్తఁ గాంచి వే
దనఁ గని వక్త్రమెండఁ దన♦తమ్ముని లక్ష్మణుఁ గాంచి పల్కె ని
ట్లని; యిదె సౌమ్య! యాజనకు♦నాత్మజయై సుఖసంపదల్ దగం
గను బ్రియమారఁగాఁ బెరిఁగి ♦ ఖ్యాతిని గాంచి నృపాలపుత్రియై. ౧౬ 36

క. సురుచిరమగు నాచార, స్ఫురణముఁ గని నన్నుఁ బతిగఁ ♦ బొందియలరు నీ
తరుణి విరాధాంకంబునఁ, గరము విచారముగఁ జిక్కెఁ ♦ గనుమా సీతన్.

సీ. మనవిషయంబయి♦మదిఁ జక్కఁగా నెంచి యే యభిప్రాయ మా♦యింతికై క
గలిగియుండెనొ వర♦ముల నెపమునదేనిఁ బ్రియమార నడిగెనో ♦ వేగ యద్ది
యంతయు ఫలియించె ♦ నామెకు దూరపుఁజూపును గల యట్టి ♦ సుదతి యప్పు
తనయునకై రాజ్య♦మును బొందుటనె తృప్తినొందదో సంతృప్తి♦నొందకామె
తే. [2]సర్వభూతహితుండనై ♦ జననిమాట
కష్టమును జెప్పకయె యున్న♦యట్టి నన్ను
వనికిఁ బంపెనో మధ్యమ♦జనని కోర్కి-
[3]యిపుడె నేఁడే ఫలించిన ♦ దివ్విధమున. ౨౦ 38

క. అనుజా! పరపురుషుఁడు సీ,తను దాఁకుటవలన నా కె♦దం గల్గిన చిం
తను బోలినంతవెత నా,జనకు వియోగముననైన ♦ జ్యాచ్యుతినైనన్. ౨౧ 39

ఆ. కలుగలే దటంచుఁ ♦ గాకుత్స్థుతుఁ డెంతయు
వగలఁ గుంది బాష్ప♦వారివిడుచు
చును వచింప నతని♦శోకముఁ గని క్రుద్ధుఁ
డగుచు మంత్రరుద్ధ♦మగు నహివలె. ౨౪ 40

క. పలికెన్ లక్ష్మణుఁ డూర్పులఁ, గలఁగుచుఁ గాకుత్స్థ! ముజ్జ♦గములకుఁ బతివై
యలవాసవతుల్యుఁడవై, యలరెదునీవే లనాథు♦నటులు మహార్తిన్. ౨౨

సీ. కనియెదవీవు చె♦ప్పినయటుచేయంగ నున్నాఁడ నేనిందె ♦ యుద్యమమున
నేల యనాథుని♦పోలికఁ బరితాప మందుచున్నాఁడ వో♦యన్న చెపుమ
యిపుడు క్రుద్ధుఁడనగు ♦ నేను శరంబున నీవిరాధుని వధి♦యింప వీని
రక్తంబు భూకాంత ♦ ద్రాగును దృప్తిఁగా రాజ్యంబుఁ గోరు భ♦రతునిపైన

1 సీతా ప్రావేపతోద్వేగా ప్రవాతే కదళీయథా-అనిమూలము. 2 యయాహం సర్వభూతానాం హితః ప్రస్థాపితో వనమ్-అనిమూలము. 3 ఇపుడె నేఁడే యనుపదములు వ్యర్థములు కావు. అద్యేదానీం సకామాసా-అనుమూలము ననుసరించినవనియే తెలియవలయు.

తే. నాకుఁ గల్గినకోప మం♦తయును వజ్రి, పర్వతముపైన వజ్రంబు ♦ వైచుకరణి
నీవిరాధాసురునిపైన ♦ నిపుడె విడుచు, వాఁడఁ జూడుము శ్రీరఘు♦వర్య! నీవు.

క. కనుమా భుజబలవేగం,బున నారిం బట్టి తిగిచి ♦ మునుకొని నే వై
చిన శరము వెడఁదయగా నీ,తనిఱొమ్మును జీల్చి ప్రాణ♦తతి వెకలించున్. ౨౫

క. శరఘాతంబునఁ బ్రాణో,త్కరము చనన్ బింకమెడలఁ♦గా గిఱగిఱగాఁ
దిరుగుచు నిలఁబడుఁగా వే, పరితాపము మానవయ్య ♦ పల్కులిఁకేలా. ౨౬

రెండవ సర్గము సంపూర్ణము.

3 - వ సర్గము

విరాధునితో యుద్ధము.

క. [అని శ్రీమంతుఁడు లక్ష్మణుఁ, డనఘునితోఁ బలికి యసుర ♦ నంతటఁ గని యీ
వనిలో సుఖముగఁ దిరిగెడు, దనుజుఁడ వెవ్వఁడవొ చెప్పు ♦ తగునటు లనినన్.]

క. దనుజుం డంతట నవ్వన,మునఁ బ్రతిశబ్దంబు పుట్ట ♦ మూల్గుచు మీరీ
తిని యడుగుచు నున్నానే, వినిపింపుఁడు మీర లెవరొ ♦ వివరము గాఁగన్. ౧

క. చనుచున్నా రెక్కడికో, యనఁ గడుఁ దేజమున నొప్పు ♦ నారాఘవుఁ డా
దనుజుని జ్వలితాననుఁ డ,న్గని యడిగెడువాని నపుడు ♦ గని తనవార్తన్. ౨

క. తెలుపం దలంచి యిట్లని, పలికెన్ క్షత్రియుల మేము ♦ భవ్యాచారం
బులు గలవారము విపినం, బులఁ దిరిగెడువారమనుచుఁ♦బోల నెఱుఁగుమా.

చ. నినుఁ దెలియంగఁ గోరెదము ♦ నీవిట దండకకాననంబులన్
బనివడి సంచరించెద వె♦వండవు నాఁగ విరాధుఁ డంత రా
ముని ఘను సత్యశౌర్యుఁ గని ♦ మోమున గర్వము చిందులాడ ని
ట్లనియెను; నాదువార్తవిన ♦ నౌ వినిపించెద [1]భూమిపాలకా!. ౪ 49

సీ. నాతండ్రి జయుఁడు జ♦ననియు శతహ్రద నన్నుఁ గ్రవ్యాదు లం♦దఱువిరాధుఁ
డని పిల్చుచుందు ర♦వనియందు మఱి నేనుఁ దపమొనర్చి విరించి♦దయనుగంటి
దానిచే నన్ను శ♦స్త్రములఁ జంప నశక్య మల్లె ఛేదింపంగ ♦ నలవిగాదు
భేదింప శక్యమే♦గాదు మీరీనారిపై నాశ వదలి యి♦ప్పుడఁతి విడిచి

ఆ. వచ్చినట్టిదారిఁ ♦ బట్టి వే పొఱుఁడు
లలన చిక్కినందు♦వలన మిమ్ముఁ
బ్రాణములను గొనక ♦ వదలెద నసఁ గోప
రక్తనేత్రుఁ డగుచు ♦ రాముఁ డపుడు. ౫ 50

క. కనుఁగొని వికృతాకారుని, దనుజుని బాపాత్ము నతని ♦ ధైర్యంబున ని

1 నిబోధ మమ రాఘవ-అనిమూలము.

ట్లనియెను నిస్సీ! నీచా!, పనియిది యతినీచ మిట్టిపనిఁ బూనితివే ?. ౮౪ 51

క. విను నీ మరణము నిశ్చయ, మున నీవే వెదకె దిపుడు మూర్ఖా! యుద్ధం
బున నీకోర్కి ఫలించును, నను మార్కొని బ్రదికి యే చనన్ లేవుసుమా!.

చ. అని వచియించి చాపమున నప్పుడె నారిని గూర్చి తీక్ష్ణబా
ణనికర మల్లె చేర్చి పటునాదము పర్వఁగ వానిమీఁద వై
చెను దగ నేడు బాణములఁ జెచ్చెఱఁ బోయెడువానిఁ దార్క్ష్య న
య్యనిలుని బోలు వేగము నహార్యపటుత్వము నొప్పువానినిన్. ౧౦౪ 53

తే. అవ్వి బంగారు పిడులతో నమరుపఁబడి
యుండెను మయూరపత్రసంయుక్తములయి
యగ్నితో సాటియై యొప్పు నాశరములు
దనుజు దేహంబు భేదించుకొని జవమున. ౧౧౪ 54

సీ. అతని దేహమునుండి యంత రక్తము ప్రవాహముగను వెడలని యంతలోన
వెడలి వచ్చుటచేత విపులసాయకములు కొంతనెత్తుటఁదోఁగి కువలయమునఁ
బడియె; బాణములుచ్చిపాఱనొచ్చియతండుమిగులఁగోపమునొంది సొగసులా
నట డించి వేగ శూలాయుధమును నెత్తికొని రామలక్ష్మణులను వధింపఁ [డి

ఆ. బాఱు తెంచె; వాఁడు పటునాదమునుజేయు
చును మహేంద్రుధ్వజము సొంపునఁ దగు
చును జెలంగు శూలమును బట్టుకొని నోరు
దెఱచుకొనిన యముని తీరు దోఁప. ౧౩౪ 55

క. కనుఁగొనువారికిఁ గన్పడె, దనుజుఁడు జానకిని డించి తమపైకి వెసం
జనుదేర రామలక్ష్మణు, లనూనగతి వానిపైన నంబకవితతుల్. ౧౪౪ 56

[1] తే. జీవితచ్ఛేదమును వెసఁజేయు కాలు
పగిదిఁ, బ్రాణాపహారణతత్పరతఁ గనిన
యంతకునిరీతిఁ, బుణ్యపాపాళిభేద
మును నిరీక్షించు యముగతిఁ దనరువాని. ౧౫౪ 57

క. దనుజునిఁ గని తీక్ష్ణంబుగ, ననుపమగతి వర్షమట్లు లప్పుడు గురిపిం
చినఁ గడు రౌద్రుండగు నా, దనుజుఁడు వీరనఁగ నెంత తలఁపఁగ నాకున్.

క. అని నవ్వి యావులించుచుఁ,దన దేహము విఱుచుకొనియెఁ దత్సమయమునన్

1 విరాధే రాక్షసే తస్మిన్ కాలాంతకయమోపమే-అనిమూలము. 'కాలః అంతకో యమ శ్చేతి త్రయో మారణాధికారిణః. తత్ర కాలస్యాధికారో జీవితవిచ్ఛేదే అంతకస్య ప్రాణాపహారే యమస్య పుణ్యాపుణ్యవివేక ఇతిభేదః' అను మహేశ్వరతీర్థులవారిభావ మిటఁ బద్యమునఁ జేర్పఁ బడియెనని తెలియవలయు.

దనుజుని కాయమునుండియు, ఘనశరములు వీడిపడియె ♦ క్ష్మాస్థలి నంతన్.

తే. వేగవంతము లయ్యు న♦వ్విశిఖములొగిఁ
ద్రుళ్లి పడియెను; మఱి విరా♦ధుండు తనదు
వరమహిమమునఁ బ్రాణాళిఁ ♦ బట్టి యుంచు
కొని కరంబున శూలంబుఁ ♦ గొని జవమున. ౧౯ 60

క. ఆరఘువీరుల మార్కొన, నారావముమీఱఁ బాఱె ♦ నాయుధధరులం
దారయ మేటిగ నొప్పెడు, నారాముఁడు జ్వలను మాడ్కి ♦ నగపడుదానిన్.

సీ. వజ్రాయుధముఁబోలి ♦ వచ్చుదానిని శూలమును గని గరయుగ్మ♦మున నెత్రుంచెఁ
దద్బాణభిన్నమై ♦ దనుజుని శూలమ్ము వజ్రంబుచేఁ ద్రుంపఁ♦బడిన మేరు
నగశిలాతలము చం♦దమ్మునఁ దత్కరముననుండి ధరఁబడి♦యెను; విరాధుఁ
డంత వారలపైకి ♦ నరుదెంచె నదిగని వార లిద్దఱు కృష్ణ♦ఫణులరీతి
తే. నలరు వరఖడ్గములఁ బూని ♦ యతనిబలిమి
వెలయఁ బ్రహరించి రంతట ♦ విపులరౌద్ర
మూర్తి యయి వాఁడు వారిచే ♦ మోఁదఁబడియుఁ
బట్టువదలక కదలింపఁ ♦ బడనివారి. ౨౦ 62

క. పురుషవరేణ్యుల నారఘు, వరులను బిగఁబట్టి తనదు ♦ బాహువులను భీ
కరరీతిఁ గౌఁగిలించెడు, కరణినిగా నెత్తుకొని త♦గం బోఁ గోరెన్. ౨౧ 63

సీ. దనుజుఁడు మఱియొక♦వనమునకుం దమ్ముఁ గొనిపోవ నున్నరీ♦తిని నెఱింగి
రామచంద్రుఁడు సుమి♦త్రానందనుంగని యూరకుండుముసుంత♦యూరసమున
నీతఁడు మనమేగ♦నెంచిన యీమార్గముననె చక్కఁగ మోచి♦కొనిచనియెడుఁ
గాక; స్వాభీష్టమా♦ర్గమున నే కొనిపోవుఁ గాక యీవనమధ్య♦గతపథమున
తే. జనఁగ నెంచితిమిగద; యీ♦దనుజుఁ డరుగు
మార్గమే మనమేగనౌ ♦ మార్గమగును
దాళుమా యేమియనక యీ♦తనిని ననియె
నంత బలవీర్యములను మ♦హాసురుండు. ౨౩ 64

క. బలయుతుల వారినిర్వుర, నలయక వాఁడూరకుంట ♦ నర్భకయుగమున్
బలె నెత్తికొనుచుఁ దనమూఁపులపై నిడుకొనియె దనుజ♦పుంగవుఁ డంతన్.

సీ. మూఁపులపైఁ జేర్చి ♦ వే పరుగిడుచు భయంకరంబుగ నార్చి♦యాత్మ నెంచి
నట్టి వనిం గూర్చి ♦ యరిగె; మహామేఘసన్నిభంబయి సుంత ♦ సందులేక
బహువిధవనవృక్ష♦వారయుతంబయి పలువన్నెలం దగు♦పక్షి నికర
ములచేతఁ జిత్రమై♦యలరుచు నక్కలువ్యాఘ్రముల్ మొదలగు♦భయదమృగని
తే. కాయములతోడ సందులే♦కయె చెలంగు
చున్న ఘోరవనంబును ♦ నన్నదమ్ము

లను జవంబునఁ గొని మహా♦దనుజుఁ డతఁడు
చొచ్చెఁ దనమదిఁ దోఁచిన♦చొప్పునఁ దగ. ౨౬ 66

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

సీత శోకించుట, రామలక్ష్మణులు విరాధుని బాహువుల నఱకుట.

చ. జనకజ రామలక్ష్మణులఁ ♦ జయ్యన నాదనుజుండు స్వేచ్ఛఁగాఁ
గొని చనుచుండుటం గనుచుఁ ♦ గోమలబాహువులన్ విదుర్చుచున్
ఘనరవమొప్ప నేడ్చె; నృప♦కాంతునిసూనుఁ డితండు సత్యవా
క్కునఁ దగువాఁడు, [1]శీలమునఁ ♦ గూడిన సాధుమనీషుఁడొఁ గదా. ౧౻ 67
క. మతిమంతుఁ డిట్టి శ్రీరఘు,పతి లక్ష్మణుతోడ మిగుల ♦ భయదంబగు నా
కృతిఁ గల్గు దనుజుచే నీ, గతిఁ గొనిపోవంగఁబడెడుఁ ♦ గద యేమందున్. ౨
క. దనుజోత్తమా! నమస్కృతి, [2]నొనరించెదనిదిగొ వృకము♦లొగిఁ బెబ్బులులున్
దిను నన్నుఁ జిఱుతపులులును, గనుక న్ననుఁ గొనుమ వీరిఁ♦గరుణ విడువుమా
చ. అని జనకాత్మజాత కరు♦ణాతురయై విలపింప వీరులై
తనరెడు రామలక్ష్మణులు ♦ దానవుఁ ద్రుంచుట యర్థమంచు నె
మ్మనముల నెంచి; రాత్రపడి ♦ మానితఖడ్గము నెత్తి యావిరా
ధుని దగు సవ్యహస్తమును ♦ ద్రుంచెను లక్ష్మణుఁ డొక్కవ్రేటునన్. ౪౻ 70
క. దనుజుని కుడిచేతిని వే, తునుమాడెను రాఘవుండు ♦ తోరపుబలిమిన్
[3]ఘనతుల్యుఁ డతఁడు పవిచే,తను ద్రుంపంబడిన పర్వ♦తమువలె నిలపై. ౫
క. కరములు విఱుగుటఁ బడియెన్, త్వరగా సంవిగ్నుఁడగుచుఁ; ♦ దద్దనుజుని వే
ధరనైచి జానువులనున్, జరణంబులఁ బిడికిళులను ♦ సముదగ్రగతిన్. ౬౻ 72
ఆ. ఎత్తియెత్తి తన్ని ♦ యత్తఱిఁ బిసుకుచు, ముద్దగా నొనర్చె; ♦ రద్దనుజుఁడు
పెక్కుబాణములను ♦ నిక్కడనక్కడఁ, బొడువఁబడియుఁ గత్తి♦పోట్లఁ గనియు.
క. ధరపై బహుభంగుల భీ,కరగతి ముద్దవలెఁ జేయఁ♦గాఁ బడియును దా
మరణమ్ము నొందఁడయ్యెను, దరణికులాంభోధితుహిన♦ధాముండంతన్. ౮ 74
సీ. భయకాలములయందు ♦ భయదుఁడౌ టనుబర్వతా కారుఁడై నయ♦య్యసురునెట్టి
శస్త్రాస్త్రములనైనఁ ♦ జంప శక్యముగామిఁ దలపోసి చక్కఁగాఁ♦దమ్మునిఁ గని
పలికెఁ బూరుషవర్య!♦ఖలుఁ డీతఁడెంతయుఁ దపమొనర్చినవాఁడు ♦ దాన వీని
నని నాయుధములచే♦తను జంప శక్యమ్ము గాకయున్నది యట్లు♦గాన వీని

---

1 శీలవాం చ్ఛుచిః-అనిమూలము. శీలవాన్=సదాచారసంపన్నః శుచిః ఋజుబుద్ధిః-అని వ్యాఖ్య. 2 మాం హరోత్సృజ్య కాకుత్స్థౌ నమస్తే రాక్షసోత్తమ-అనిమూలము. 3 ధరణ్యాం మేఘసంకాశః-అనిమూలము.

ఆ. ధరణిఁ బాఁతిపెట్టఁ♦దగునట్లు చేయుద
మనియె; దనుజుఁడంత ♦ మనుజవిభుని
పల్కు విని నరేంద్రుఁ ♦ బరమాత్ము రాముని
గాంచి వినయ మొప్పఁ♦గా వచించె. ౧౧ 75

—విరాధుని పూర్వవృత్తాంతము.—

క. పురుషవరా! శక్రునితో, సరియగు బలమలరు నీవు ♦ సమయించితి వి
క్కరణిఁ నను నజ్ఞాన, స్ఫురణంబున నేను నిన్నుఁ ♦ బురుషోత్తముఁగన్.
ఆ. మున్నె తెలియనైతి ♦ సన్నుత కౌసల్య, సుప్రజయె యెసంగు ♦ సురహితంబు
చేయఁబూని నీవు ♦ శ్రీపతి విటు రాముఁ, డనఁగఁ బుట్టినాఁడ♦వని యెఱిఁగితి.
క. సరసిజనిలయయె సీతయు, నిరుపమ సద్యశముచేత ♦ నెగడు సుమిత్రా
వరసుతుఁడు నీదు కళయని, పరికించితిఁ దత్త్వమెల్ల ♦ బాగుగఁ దెలిసెన్. ౧౩
క. విను మేను దుంబురుండనఁ, దనరెడు గంధర్వుఁడ నొక♦తఱుణమునఁ గుబే
రుని శాపమొంది భయకృ,ద్దనుజాంగముఁ బొందినాఁడ ♦ ధరణీనాథా. 79
సీ. అనఘాత్మ! రంభపై ♦ ననురాగముం బొంది యక్షేశుకొలువుచే♦యమికినతఁడు
మిగులఁ గోపమునొంది♦తగనిరాక్షసతనుబొందుమాయనిపల్కఁ♦బొంక మెడలి
యతనిఁ బ్రసన్నుఁజే♦యఁగ నమ్మహాయశుం డాదృతి ననుఁ గాంచి♦యనసిదశర
థాత్మజుండగు రాముఁ ♦ డని నెప్డు నినుఁ జంపు నప్పుడె నీరూప♦మంది స్వర్గ
ఆ. మొందఁగల వటంచు ♦ నొయ్యన వచియించె;
నిచట నీదు కరుణ ♦ నేను భయద
మగుచు నొప్పునట్టి ♦ యలశాపమునుండి
ముక్తిఁ గాంచినాఁడ ♦ ముదముఁ గంటి. ౧౬ 80
క. చనియెద నిఁక నాలోకం, బునకున్ శుభమగుత మీకు; ♦ బుధసన్నుత! యి
వ్వనినుండి సార్ధయోజన, మునఁ దగుదూరమునఁ గలఁడు♦మునినాథుఁడునా.
ఆ. అధికధర్మయుక్తుఁ ♦ డతుల తపశ్శాలి, యర్కతుల్యతేజుఁ ♦ డయి చెలంగు
ధరణిసురవరుండు ♦ శరభంగనామకుఁ, డతనిచెంత కరుగ♦వయ్య వేగ. ౧౮
క. ముని యతఁడు నీకు మేలును, బొనరించును బ్రహ్మపదముఁ♦బొందును నిన్నుం
గని యింక నన్నుఁ బల్లం, బునఁ బూడిచి యవల నేమ♦మున వే పొమ్మా.
క. అసువుల విడనాడిన రాక్షసులకు నిటు పూడ్వఁబడుట ♦ సమధికధర్మం
బు సుమా; భూస్థలి నే రాక్షసుల శరీరములు పూడ్వఁ♦గాఁ బడునో తగన్.
క. వారికి శాశ్వతలోకము, లారూఢిగఁ గలుగునని మ♦హాబలుఁ డతఁ డిం
పారఁగఁ బల్కుచు రాము గభీరశరావళులచేతఁ ♦ బీడితుఁ డగుచున్. ౨౧
క. తనతనువు విడిచి స్వర్గం, బును బొందినవానిరీతిఁ ♦ బొలిచెన్; రాముం
డును వాని వాక్యమున్ విని, యనుజాతునిఁ గాంచి యిట్టు♦లను నాదృతిమై.

సీ. రౌద్రగజంబు క♦రణి భయంకరకర్ముఁ డైన యీతనికి ని♦క్కానసమునఁ
దగినంతబిలమును♦ద్రవ్వుమా యనిపల్కి వీర్యంబు చెలువార♦వెలయు రాముఁ
డవ్విరాధుని కంఠ♦మందుఁ బాదమ్మూంచి నిలుచుండి యుండెన♦ప్పలుకువినుచు
నత్యుత్తమ ఖనిత్ర♦మప్పుడె కైకొని యమితదేహము గల్గు♦నతనిపార్శ్వ
తే. ముననె గొప్పబిలంబుఁ ద్ర♦వ్వెను; రఘుపతి
యతని కంఠంబునందున్న♦యంఘ్రిఁ దీసి
కొనినవాఁ డట్టె యార్చుచుఁ♦గుంజరంబు
కరణి మేకులవలెఁ జెవు♦లురుతఁ జూప. ౨౫ 87

క. వని నెల్ల మాఱుమ్రోయం, గను జేయఁగ నతనిఁబట్టి♦కడఁకన్ బల్లం
బున నందుం బడవైచిరి, ఘనబల మేర్పడఁగ భూమి♦కాంత తనూజుల్. ౨౬

చ. అతిశయశౌర్యవేగముల♦నాహవమందు జయంబుఁ గాంచు నా
క్షితిపకుమారు లిద్దఱును♦గేవలమోదమునంది భీకరా
కృతిగల యావిరాధుని జ♦యించి యతండొగి నార్భటింప ను
ద్ధతి బిలమందు వైచిరి ని♦తాంతము దోర్బలసారముల్ దగన్. ౨౭ 89

సీ. ఎట్టి కార్యంబుల♦నేని చేయంగల నైపుణ్యములఁ దగు♦భూపతనయు
లాపురుషర్షభు♦లాదనుజుని మహాకాయు శస్త్రాభేద్యుఁ♦గా నెఱింగి
యిదియె వానివధింపఁ♦గఁదగు నుపాయము చెంతయు యోజించి♦యింతరీతి
బిలమునఁ బూడ్చి యా♦భీకరతనువును విడువంగఁ జేసి; రీ♦విధిని గాన
తే. నమునఁ జరియించు రాముఁడు♦నైజమృతిని
గోరి బిలమునఁ బూడ్పఁద♦గున్ దగునని
యాయుధావధ్యతనుఁ దెల్పి♦యట్టి పనిని
దానె యసురుఁడుఁ దెల్పఁగాఁ♦దాను నట్లె. ౨౮ 90

క. ఒనరుప నెంచెను నట బిల,మున బలమునఁ బూడ్చు తరుణ♦మున వాఁడెంతో
ఘనరవము నిగుడ నఱచెను, వనమెల్లను మాఱుమ్రోఁగ♦భయద గళమునన్.

చ. మనముల మోదమంది యణు♦మాత్రము భీతియనంగ లేక య
వ్వనమునఁ దచ్ఛరీరమును♦[1]శ్వభ్రమునం దగఁ జావవైచి యా
తనితను వెల్లఁ బ్రస్తరవి♦తానముచేతనె గప్పిపుచ్చి యొ
య్యనఁ బులకావృతాంగులయి♦హాటకచిత్రితచాపధారులై. ౩౦ 92

క. దనుజుని ననిఁ జంపి ధరా, తనయం జేకొని మహాము♦దంబున నభ్రం
బున నున్న రవినిశాకరు, లనఁగా విహరించుచుండి♦రవ్వనసీమన్. ౩౧ 93

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

1 శ్వభ్రము=రంధ్రము.

౫ - వ సర్గము.

శరభంగాశ్రమ గమనము.

క. తరువాత రామచంద్రుఁడు, పరాక్రమోపేతుఁ డగుట ♦ భయకృద్దనుజున్
మరణము నొందించి వసుం,ధరతనయన్ గౌఁగిలించి ♦ తగుమాటలచేన్. ౧

క. కలఁకం దేర్చి తేజో, జ్జ్వలితుండగు తమ్మునిఁ గని ♦ వనమిది కష్టం
బులకాకరంబు దుర్గమ,ములు తావులు; వన్యకష్ట♦ముల మనమెపుడున్. ౨ 95

క. అనుభవమున నెఱుఁగము కా,వున శరభంగుండు మాని ♦ భూపతి వసియిం
చిన వనమున కతివేగమ, చనుదము పయనంబు చేయుఁ♦జను మన కనుచున్.

క. వరతపముబలిమి పరమే,శ్వరు సాక్షాత్కారమొంది ♦ శక్రు ప్రభావ
స్ఫురణమున వెలయుచుండిన, శరభంగునివాసమునకుఁ♦జనియెన్ త్వరఁగాన్.

క. శరభంగాశ్రమమునకుం, బరిసరమున మిగులఁ గాంతి ♦ వఱలు తనువుతో
నరుణశశాంకులభంగిగ, నరుదుగఁ గన్పడెడు వస్తు♦వలరన్ గనియెన్. ౫ 98

సీ. అద్ది గొప్పది యయి ♦ యగపడె నంతట రాముఁ డచ్చటికిఁ జే♦రంగఁ బోయి
స్యందనంబును దిగి ♦ క్ష్మాస్థలిముట్టక విబుధులు గొలుచుచు ♦ వెంట రాఁగ
నాశ్రమపరిసర♦మందున్న దివిజేశుఁ గాంచె; నయ్యింద్రుండు ♦ కాంతివెలయు
నాభరణంబుల ♦ నంగంబు చెలువార భాసిలి నిర్మలాం♦బరములఁ దగఁ

తే. గట్టుకొనియుండె నారీతిఁ♦గాఁగ వెలయు
సురలు మహిమాధికులు కొంద ♦ ఱురుతరముగ
నతనిఁ బూజించుచుండి ర♦య్యాశ్రమపరి
సరముననె నింగిఁ గన్పడె ♦ స్యందనంబు. ౬ 99

క. హరిదశ్వంబులు మెఱయఁగ, నరదం బది తరుణభాస్క♦రాభంబయి యం
బరమున వెలయఁగఁ గాంచెన్, సురుచిరమగు ఛత్ర మచట♦శోభిలుచుండెన్.

తే. పాండురాభ్రమువలె గొప్ప♦ప్రభలు తనరఁ
జంద్రమండలతుల్యమై ♦ సాధుచిత్ర
మాల్యపరిశోభితంబయి ♦ మహిమ వెలయ
నుండె శ్వేతాతపత్ర మొ♦క్కండు దివిని. ౮ 101

తే. చామరవ్యజనంబులు; ♦ చారుదివ్య
హైమదండంబులును సమా♦ల్యమ్ము లుత్త
మాంగనలు వజ్రి శిరముపై ♦ నల్లనల్ల
నం జలింపంగఁ జేయ నెం♦తయుఁ జెలంగె. ౯ 102

క. వినుతించిరి గంధర్వులు, మునివర్యులు సిద్ధదేవ♦ముఖ్యులు దివిను
న్న నముచిసూదను శ్రుతివా,క్యనికరముల నంత నిర్జ♦రాధిపుఁ డెలమిన్.

సీ. శరభంగమౌనితో ♦ సరసంపుఁ బల్కులఁ బల్కుచుండఁగ రామ ♦ భద్రుఁ డతనిఁ
గని లక్ష్మణునకు నా ♦ తని రథమ్మును జూపి యిట్లనిపల్కె నీ ♦ వి దె నభంబు
నందు నర్చిష్మంత ♦ మై సిరిపెంపున నలరి యద్భుతమయి ♦ యతిశయముగ
భాసిల్లు మధ్యాహ్న ♦ భాస్కరుగతి నొప్పు నరదంబుఁ జూడుమా ♦ యాగకర్త
తే. లలరి పలుమఱు వాసవు ♦ నశ్వములను
బిలువ వినియున్నవార, మె ♦ వ్విధిగ నుండు
నో యటంచివిగో యవ్వి ♦ యే యిట నభ
మందు నున్నవి ధ్రువముగ ♦ సుందరముగ. ౧౮ 104

సీ. పురుషవర్యులు వీరె ♦ సురుచిరకుండలంబులను దాలిచి వయ ♦ స్సులఁ జెలంగి
బహువిశాలములైన ♦ వక్షస్థలంబులు పరిఘాయతములగు ♦ బాహువులును
వెలయు రక్తాంబరం ♦ బులఁ గట్టి వ్యాఘ్రంబు లట్లు చేరఁగ రాక ♦ యతులఖడ్గ
ములు కరంబులఁదాల్చి ♦ యలస్యందనముచుట్టుఁ బ్రతిదిక్కునందును ♦ శతపరిమిత
తే. ముగను నిలుచున్నవా రన ♦ లుగతి వెలుఁగు
హారములు వక్షములనెల్ల ♦ వారికిఁ గల
వరయ వీరెల్ల నిరువది ♦ యైదు వత్స
రముల ప్రాయంబు గల్గు వా ♦ రలు ధ్రువంబు. ౧౯ 105

క. అనవరత మీవయస్సే, కనఁబడు దేవతలయందుఁ ♦ గన్మాభరణా
దినిఖిల [1]కలాపములఁ దగి, కనుపండువు గాఁగ వీరు ♦ కనఁబడురీతిన్. ౧౯¼

క. సురలు కనుపట్టుచుందురు, ధరాసుతను గూడి యిచటఁ ♦ దగ నిల్వు సహో
దర! యొకముహూర్తమాత్ర, స్మరి గెదఁ దేజస్వి యెవ్వఁ ♦ డాతఁడొ తెలియన్.

చ. అరదమునందు నున్న సుమ ♦ హాత్ముని స్పష్టముగా నెఱింగి నీ
పరిసర మేను జేరెద జ ♦ వంబున; నంచు వచించి [2]పీడ కా
దరమున వెంటవచ్చు తన ♦ తమ్ముని నుండుమటంచుఁ బల్కి తా
దరలి మునీశ్వరా[3]వసథ ♦ తల్లజ ముండెడుచోటి కేఁగఁగన్. ౨౦ 108

చ. సురపతి రాముఁ డాశ్రమముఁ ♦ జొచ్చుటఁ గాంచి జవంబునన్ మునీ
శ్వరుశరభంగుఁ జేరఁజని ♦ సంతసమొప్ప రహస్యరీతి మా
నిరమణ! యల్లవాఁడె వ్రత ♦ నిష్ఠుఁడు రాముఁడు వచ్చుచున్నవాఁ
డరయ నితండు స్వీయవిధి ♦ నంతయుఁ దీరిచి యాదటం దగన్. ౨౦¼ 109

క. ననుఁ గాంచి మాటలాడం, జనుఁ దన కార్యములనెల్లఁ ♦ జక్కఁగఁ దీర్పం

---

1 కలాపములు=భూషణములు. 2 తమేవముక్త్వా సౌమిత్రి మిహైవ స్థీయతా మితి-అని మూలము. 'విరహాసహిష్ణుతయానువ్రజంతం లక్ష్మణం పునః ప్రదిశ్య జగా మేత్యాహ తమేవమితి.' అనివ్యాఖ్య. దీనియర్థమే "పీడ కాదరమున వెంటవచ్చు" అని తెనిఁగింపఁబడినది. 3 ఆవసథము=ఆశ్రమము.

జనుఁ గాన నిప్డు చూడం,గను దగ దాడటను జూచుఁ♦గాకని మఱియున్. ౨౨

చ. దనుజునిఁ జంపి నిర్జరహి♦తంబగు కార్యముఁ దీర్చి యాతఁడుం
డినతఱి నీతనిన్ సుకృతి ♦ నేనుఁ గనంగల; నెంతమాత్ర మే
మనుజులకే నసాధ్యమగు ♦ మానితకార్య మితండు చేయఁగాఁ
జనుఁగద దానిఁ దీర్చి మఱి ♦ సంతసమొప్పఁగ నన్నుఁ జూచెడిన్. ౨౩ 111

క. అరిసూదనుఁ డా త్రిదశే,శ్వరుఁ డివ్విధి గారవించి ♦ జానకినాథున్
శరభంగునిఁ బూజించి స్వ,పురికరిగెన్ సాశ్వమగుచుఁ ♦ బొలుచు రథముపై.

శరభంగుఁ డగ్నిప్రవేశముఁ జేసి బ్రహ్మలోకమున కరుగుట.

క. దేవాధీశుం డివ్విధిఁ, బోవన్ రాఘవుఁడు జనక♦పుత్త్రిని ననుజున్
రావించి వారితో ముని, భూవిభునిం గనెడు వేడ్కఁ ♦ బోయె నచటికిన్. ౨౫

క. జ్వలను నుపాసించుచు నా, జ్వలనుం జొచ్చుటకు నున్న ♦ శరభంగునిఁ దో
య్యలియును రాముఁడు లక్ష్మణుఁ,డలరుచుఁ బాదములఁబట్టి♦యతిశయభక్తిన్.

ఆ. వందనములు సలుప ♦ వారలఁ గూర్చుండఁ
బనిచి సత్కరించె ♦ మునివరుండు
వార లతనియాజ్ఞఁ ♦ గూరుచుండిరి; రాముఁ
డంత నింద్రువార్త ♦ నడిగె మునిని. ౨౭ 115

సీ. శరభంగుఁ డంతట ♦ జంభారి వృత్తాంత మెల్లఁ జెప్పంగఁ దా ♦ నెంచి రామ!
వరదుఁ డీనిర్జర ♦ వల్లభుఁ డేఁ జేసినట్టి యుగ్రతపోని♦యతిని నాకుఁ
బ్రాప్తించి యాత్మవి♦ద్వర్యులకేఁ గాని యన్యుల కలవిగా♦నట్టి బ్రహ్మ
పదమునకుం బ్రీతి♦గదుర నన్ దోడ్కొని చనఁగోరుచున్నాఁడు♦మనుజవర్య!
తే. వినుము నీవిందు నికటంబు♦ననె మెలంగు
వాఁడ వనియే యెఱింగి నిన్ ♦ జూడకిట్టు
లేగరాదు ప్రియాతిథి ♦ వెన్న నీవ
టంచుఁ దలపోసి మానితి ♦ నచటి కరుగ. ౨౯ 116

సీ. పురుషవర్యుఁడవయి♦పాలిచి ధార్మికుఁడవై జగముల కాధార♦ముగఁ జెలంగు
వాఁడవై నిర్జర♦వల్లభుఁడవు నయి పరమప్రమోదరూ♦పమున నెసఁగు
నీతోటికూడిక♦చేత బ్రహ్మానంద మనుభవించుచు స్వీయ♦మైన కర్మ
వశమునఁ బొందనౌ ♦ బ్రహ్మలోకమ్మును సురసేవితంబును ♦ జొచ్చువాఁడ;
తే. నరవరా! బ్రహ్మలోకము♦నను సురపురి
నక్షయములయి భోగసా♦ధ్యంబు లౌ ప్ర
దేశములనెల్ల నేను సా♦ధించినాఁడ
వాని నర్పింతు గ్రహియింప ♦ వలయు నీవు. ౩౦ 117

చ. అనుటయు శాస్త్రసంతతుల ♦ నన్నిఁటి నేర్చి నరేంద్రుఁడైన య
య్యనఘుఁడు రామచంద్రుఁ డిటు ♦ లమ్ముని పల్కిన నాలకించి యా
తనిఁ గని మానివర్య! ప్రమ♦దంబున మీర లొసంగినట్టి లో
కనిచయ మేన పూన్కి తగఁ♦గాఁ దమిఁ జేకొనువాఁడ నెంతయున్. ౩౩ 118

క. అలరుచు నిట నీచూపెడు, స్థలమునె యావాసమునకుఁ ♦ జక్కనిదిగ ని
మ్ములఁ జేసికొనఁగఁ గోరెదఁ, దెలుపుమ యన మానినికర♦దేవేంద్రుండున్.

క. సరసమతి, ప్రాజ్ఞవర్యుఁడు, శరభంగుఁడు దేవనాథ ♦ సమబలుఁడౌ రా
డ్వరుఁడిట్లు పల్కి నిట్లనుఁ, గర మనురాగమ్ము పొంగఁ♦గా రఘువర్యా!. ౩౪౹

క. వనమున నిందు సమీపం,బున నే ధర్మమతి తేజ♦మున మించెడు పా
వనమూర్తి సుతీక్ష్ణుండను, మునిగలఁ డాతండు శ్రేయ♦మును మీకొసఁగున్.

చ. చనుమల మానినాయకుని ♦ సన్నిధి కీవతఁ డంత నీకు ని
వ్వనమునఁ జాల నందమయి ♦ పావనమైన ప్రదేశమెన్ని నీ
కనువగు వాసభూమిగ మ♦హాత్మ! రఘూద్వహ నిర్ణయించు *గం
గను గను మిద్ది తూర్పుదెసఁ♦గాఁ బ్రవహించెడుఁగాన నిత్తఱిన్. ౩౬౹ 122

క. విను దీనికెదురుగా నీ,వును బశ్చిమదిశకు సరిగఁ ♦ బోవు పథమునన్
జనుమా! యొకపరి నదిచెం,తను మఱియొకచోట దూర♦తలమున జననౌ. ౩౭

సీ. పూవులు తెప్పల ♦ పోలిక నీనదిఁ దేలుచుండును జూడఁ ♦ జాలవింత
గానుండు నందందు;♦మానవనాయకా! యిదిగొ పోయెడుమార్గ♦మిందుసుంత
నిలిచి న న్గనుచుండు ♦ మెలమి మీఱఁగ నీవు ఫణి కుబుసంబును ♦ వదలునట్టు
లీ జీర్ణకోశంబు ♦ నేను విడిచెదనం చీరీతిఁ బల్కి యా♦యిద్ధతేజుఁ

తే. డంతటన్ బ్రహ్మమేధమం♦త్రాళిఁ జదువు
చును శుచిన్ ఘృతమును వేల్చి ♦ చొచ్చె నగ్ని
నంతఁ దత్కేశములు జీర్ణ♦మైనచర్మ
మస్థులున్ రక్తయుతమాంస ♦ మనలునందు. ౪౦౹ 124

తే. దగ్ధమయ్యెను ధీరుఁడై ♦ తనరు రాముఁ, డవనిజాతయు లక్ష్మణుఁ ♦ డధికవిస్మ
యంబు నొందిరి; శరభంగుఁ ♦ డగ్నిరీతి, నలరి ముప్పదియేండ్లవ♦యస్సుగలిగి.

చ. అనలునినుండి లేచి విమ♦లాయత తేజముతో వెలింగె న
మ్మునివరుఁ డాహితాగ్నిగణ♦ముఖ్యులు, మానిశిఖామణుల్ సురల్
గనఁదగునట్టి లోకములఁ ♦ గ్రన్నన మీఱుచు బ్రహ్మలోక మొ
య్యనఁ జని పొంది యందుఁ గనె ♦ నబ్జభవున్ బరివారయుక్తునిన్. ౪౩ 126

---

* ఇమాం మందాకినీం రామ ప్రతిస్రోతా మనువ్రజ-అని మూలము. 'మందాకినీశబ్దః పుణ్య
నదీమాత్రే మునిభి రుపచర్యతే.' అని గోవిందరాజులు.

తే. పుణ్యకర్ముఁడు బ్రాహ్మణ♦పుంగవుండు
నైన శరభంగుఁ గాంచి యా♦యబ్జయోని
యధికముదమంది స్వాగత ♦ మడిగి తగిన
భంగిఁ బూజించి యలరించె ♦ బహువిధముల. ౪౪ 127

ఐదవ సర్గము సంపూర్ణము.

---

౬ - వ సర్గము.

మునులు రాముని శరణుఁ జొచ్చుట, దనుజులం జంప రాముఁడు పూనుట.

క. శరభంగ మౌనినాథుఁడు, సరసిజభవు లోకమునకుఁ ♦ జన నందలి మౌ
నిరమణు లొక్కటిగా వచ్చిరి తేజశ్శాలి రామ♦శీతాంశుఁ గనన్. ౧ 128

సీ. వైఖానసులు మఱి ♦ వాలఖిల్యులు శరీరాంతరభాగంబు ♦ లరసి కడిగి
పరిశుద్ధముగఁ జేయు♦పరమర్షులును, సూర్యచంద్రకాంతులఁ ద్రాగి♦సమయమెట్లొ
గడుపువారును, శిలా♦కాండంబుచే దేహమును గొట్టుకొనునట్టి♦మునులు, పత్ర
ములఁ దిని జీవించు ♦ మునులును, పద్మ మొదలగువానిని గొని♦దంతముల నె
తే. నమలి జీవించువా రుద♦కమును గంఠ
దఘ్నముగఁ జేసికొని నిష్ఠఁ ♦ దపముచేయు
వారు భుజములపయిఁగాని ♦ వక్షమందుఁ
గాని తలలుంచి నిదురింపఁ ♦ గల్గు మునులు. ౨-౪ 129

సీ. నిదురయే యెఱుఁగక ♦ నిష్ఠ నుండెడివారు బయలనుండియె చలి♦వలని బాధ
లనుభవించుచుఁ దపం♦బును జేయువారును జలభక్షకులు వాయు♦వులను గ్రోలు
వార లాకాశ మా♦ధారంబుగా నిల్చి యుండువా రిలను బ♦రుండువారు
వ్రతమునకయి యుప♦వాసంబు నిత్యంబు సల్పువా రార్ద్రవ♦స్త్రముల నెపుడు
తే. గట్టువారును దాంతులు ♦ కడఁగి వివిధ
మంత్రముల జపియించు స♦న్మతులు వేద
పాఠకులు గ్రీష్మమున నగ్ని♦పంచకాంత
రముననుండి తపంబు సే♦యు మును లపుడు. ౫ 130

క. వారెల్ల బ్రహ్మతేజం, బారూఢిగ వెలయ యోగ♦మందు దృఢరతిన్
జేరిన మనముల సుస్థితులై రయమున నచట నున్న ♦ యారఘురామున్. ౬

క. కనఁబోయిరి ధర్మజ్ఞులు, ఘనమతులును నైన మౌని♦కాంతులు ధర్మం
బు నెఱింగి చాపధరులం, దును మేటిగ నున్న యతని♦తోఁ గడుఁ బూన్కిన్.

సీ. పలికి రిట్లని భక్తి పరులయి యోరామ! యోమహారథ! సుర♦వ్యూహముఖకు
శక్రునిరీతి ని♦క్ష్వాకుకులంబునకును భూమికిని నాయ♦కుఁడవు నీవు

కావు సుమీ! లోక♦కాండరక్షణధారణములకు నీవె న్యా♦యముగఁ గర్త
నగుటచేఁ గీర్తి శౌ♦ర్యములచే సకల జగంబుల విఖ్యాతిఁ ♦ గాంచినాఁడ
విట్టి లోకేశుఁడు ♦ నీవు క్షత్రియరూపమున భూస్థలంబున ♦ జననమంది
తే. నాఁడ వటులౌట జగముల ♦ న్యాయబోధ
మునకు సూనృతవచనత్వ♦మును బిత్యార్తి
పాలకత్వము ధర్మమీ ♦ వరుస నివ్వి
గానఁబడియెడు నీయందు ♦ మానివరద!. ౯ 133

క. శరణాగత రక్షణమును, బరికించి యెఱింగి దానిఁ ♦ బరిపాటిగఁ జే
యురతిం గని యున్న కృపా, కరచిత్తుఁడ వీవు నాథ! ♦ కావున నెలమిన్. ౯౪

క. నినుఁ గాంచి శరణుఁజొచ్చుట, యనూనమగు కార్యసిద్ధి ♦ కాధారంబౌ
మనముల నార్తియె మిక్కిలి, కనుకన్ వేఁడెదము దాని♦క్షమియింపఁదగున్.

క. బలిగా షడ్భాగముఁ గొని, యిలాధిపతి యెవఁడు ప్రజల♦నెల్లఁ గొడుకులన్
వలెఁ గావకుండునో యి,మ్ముల నతని కధర్మ మొదవు ♦ మునిజనవరదా!. ౧౧

మ. ధరణీశుం డెవఁ డెల్లకాలము ప్రయ♦త్నంబూని ప్రాణాళి నె
వ్వరునం గాచునొ యంతకంటె ముదమున్ ♦ వర్ధిల్లఁగాఁ జేయు భా
సురపుత్రావళి నెట్లుగాచునొ మహా♦శూరత్వ మేపార న
క్కరణిన్ స్వీయధరన్ వసించు ప్రజలం ♦ గావందగున్ రాఘవా!. ౧౨౪

క. విను మీ రీతిం గాచెడు, జనపతి చిరకాల ముండఁ♦జాలిన కీర్తిం
గనుఁ బిదప బ్రహ్మలోకం, బును బొంది సమర్చితుఁడయి ♦ పొల్చుం జుమ్మీ.

సీ. పన్నిచ్చుప్రజల నే♦ప్రభువు రక్షింపనొ బలియీయలేని మా♦నుల నదెట్లు
రక్షింపఁదగునని ♦ రాఘవా! యందువో? ఫలమూలముఖముల ♦ భక్షణంబు
సేయు మానివరుండు ♦ చేయు మహాధర్మమునను ధర్మంబున♦జనులఁ గాచు
పతికి నాలవదగు ♦ భాగంబు గలదు, కావున వీరిఁగూడఁ బ్రో♦వనగుఁ జుమ్ము
తే. వచ్చినారు వానప్రస్థ♦వరులు వీరె
బ్రాహ్మణులు, వీరియం దెక్కు♦వగఁ జెలంగు
వారు, వీరలకెల్లను ♦ బ్రభుఁడ వీవ
యిట్టులుండి యనాథుల♦యట్టు వీరు. ౧౫ 139

క. పలుభంగుల రాక్షసబా,ధలఁ బొందుచు నున్నవారు; ♦ తగనటు రమ్మా
యలయక యాత్మధ్యానం, బులు సేయు మునీంద్రసంఘు♦ముల దేహంబుల్.

క. దనుజులు దునుమఁగ నెల్లెడ, వనమునఁ బడియున్న వెన్కొ♦వసుధానాథా
కనుమా! పంపాతీరం,బున గంగాతీరమందుఁ ♦ బొల్చెడు మునులన్. ౧౬౪

ఆ. చిత్రకూటనామ♦శిఖరంబునం గల, మునుల దనుజులెల్ల ♦ వనటఁ గుంద
హింస చేయుచుందు ♦ రెప్పు డీరీతి భ,యంకరమ్ములైన ♦ యట్టిపనుల. ౧౭

ఆ. పట్టుపట్టి యిట్లు ♦ వనముల దనుజులు
మునుల కార్తిఁ గూర్పఁ ♦ గనుచు నున్న
మాకు నేమి యోర్వఁ♦గాక యున్నది రామ!
శరణుఁ జొచ్చినాము ♦ సరగ నిన్ను. ౧౮ 143

క. విను సర్వశరణ్యుండవు, గనుకన్ దనుజాళి మమ్ముఁ ♦ గడఁక వధింపన్
వనటన్ బొందుచు నున్నా, మనఘా! కాపాడవయ్య! ♦ యార్తశరణ్యా. ౧౯

క. నరపతితనయా! వీరా, ధరణిన్ నీకంటెఁ గలదె ♦ తగుగతి మాకున్
సురరిపులనుండి మమ్మున్, గరుణన్ రక్షింపవయ్య! ♦ కరుణామూర్తీ!. ౨౦

చ. అని వచియింప ధర్మమతి ♦ యా రఘురాముఁడు గొప్పదౌ తపం
బునఁ జెలువారు నమ్మునులు ♦ భూరితరార్తిని నిట్లుపల్కఁగా
విని తమి వారితో ననియె ♦ విశ్రుతనిష్ఠుల నున్న మీరు న
న్ననియిటు పల్కఁగాఁ దగునె ♦ కారుణికోత్తములార! చెప్పరే. ౨౧ 146

[1]సీ. నన్ను నాజ్ఞాపించు♦టన్న న్యాయము మీకుఁ గాని ప్రార్థింపంగ♦గాదునిజము
దనుజబాధలనుండి ♦ తలఁగించి కాపాడు పని నాయదియె యట్టి ♦ పనికిబట్టి
యే నేను వనమున ♦ కేగుదెంచితిఁ, బితృవాక్పాలనముచేయ ♦ వచ్చినాఁడ
నందురా పితృవాక్య ♦ మనునది వ్యాజమే భక్తుల రక్షించు♦పనియె నాది

తే. కాన మీ కార్యములనెల్లఁ ♦ గడఁగి చేయ
వచ్చినాఁడను రాక్షస♦వ్రజముఁ ద్రుంతు
మీకు సౌఖ్యముఁ గల్గింతు ♦ నాకు నిదియె
చేయఁదగినట్టి కార్యంబు ♦ సిద్ధమిద్ది. ౨౩ 147

క. మనమున మీపని నెఱవేర్పను దలఁచియె వచ్చినాఁడ ♦ స్వచ్ఛందముగాఁ
గనుక వనవాస మిది నా, కనుపమఫలదాయకంబె ♦ యగు మునులారా!.

చ. మునులకు వైరులౌ దనుజ♦ముఖ్యుల నెల్ల ననిన్ వధించువాం
ఛను గనుచుండు నామనము ♦ సత్తపమే ధనరాశిగా మనం
బునఁ దలపోయు మీరలిదె ♦ భూరిపరాక్రమ మస్మదీయ మీ
యనుజునిశౌర్యసారమును ♦ నాదృతిఁ జూతురుగాక చక్కఁగన్. ౨౫ 149

చ. అనిహతవిక్రముండు మహి♦మాఢ్యుఁడు ధర్మమునందె పూనికతోఁ
దనరెడు రాఘవుండు ముని♦తల్లజపూజ్యసువృత్తి గల్గుఁ గా
వున నభయమ్ము మౌనులకుఁ ♦ బొంగుచు నిచ్చి సహోదరుండు రాఁ
జనియె సుతీక్ష్ణమౌనిపతి ♦ సన్నిధికెంతయు వేడ్క మీఱఁగన్. ౨౬ 150

ఆఱవ సర్గము సంపూర్ణము.

---

1 ఈఘట్టమున రాముని యుత్తరమునఁ గల యర్థచమత్కారము వ్యాఖ్యానుసారమని తెలియఁదగు.

౭ - వ సర్గము.

-- రాముఁడు సుతీక్ష్ణమునిం జూచుట. --

చ. పరభయదుండు రాఘవుఁడు ♦ భ్రాతను సీతను గూడి బ్రాహ్మణో
త్కరములు వెంటరాఁ గదలి ♦ క్రమ్రగతు ల్దగఁగా సుతీక్ష్ణభూ
సురముని యాశ్రమస్థలముఁ ♦ జూడఁగఁ బోయెను; దూరమేగి పు
ష్కరములఁ బూర్ణమై పరఁగు ♦ శైవలినీమణి జాహ్నవీనదిన్. ౧౪ 151

తే. పెక్కుతావులఁ దరియించి ♦ యొక్కచోటఁ
బర్వతంబును, దానిపా♦ర్శ్వమున వెలసి
యంబుదమురీతిఁ గార్కొన్న ♦ యడవిఁ గాంచె,
నంత భ్రాతలు సీతయు ♦ నవ్వనమ్ము. ౨ 152

చ. పలువిధవృక్షసంతతుల ♦ భాసిలు దానిని జొచ్చి; రంత న
య్యలఘుబలుండు రామవిభుఁ ♦ డప్పుడు పూవులుఁ బండ్లు గల్గు శా
ఖలు గల చెట్లు భీతిదము♦గాఁ దగు నవ్వనిఁ జొచ్చి యందు వ
ల్కలములఁ జాలుగా నిడఁగఁ ♦ గన్నుల కింపగు నత్కుటీరమున్. ౩ 153

సీ. ఏకాంతముననుండి ♦ యెసఁగు దానింగాంచె; నందుఁ దపోవృద్ధుఁ♦డై సుతీక్ష్ణుఁ
డనునామమున నొప్పి♦యభ్యంజనాదులు కలుగమి మలపంక♦కలితుఁ డగుచు
జడలు దాలిచియున్న ♦ యమ్మౌని నాసీనుఁ గనియె వృద్ధుండౌటఁ ♦ గానఁ జాల
కున్న యాతనితోడ ♦ నోమహాత్మా! నీవు ధర్మవేత్తవు మహా♦త్తరతపోవి

తే. భూతి గలవాఁడ వే రఘు♦భూపకులజుఁ
డనుగదా రాముఁడనువాఁడ ♦ నినుఁ గనంగ
[1]వచ్చినాఁడను మ్రొక్కెద ♦ బదులు మ్రొక్కు
మనుచుఁ బ్రార్థించె; నంత మ♦హర్షి యతఁడు. ౬ 154

క. వీరుఁడు ధార్మికసత్తముఁ, డా రామునిఁ గౌఁగిలించి ♦ యతిదృఢముగ నో
వీరాగ్రణి! స్వాగత మి,ట్లో రామా నీవు ధార్మి♦కోత్తముఁడవు సూ. ౭ 155

తే. నీవు వచ్చుటచేతనే ♦ పావనముగఁ
దనరు నీయాశ్రమము సనా♦థంబు నగుచు
వెలయుచున్నది; నేనును ♦ వీరుఁడవగు
నిన్ను దర్శింపఁగోరుచు ♦ నున్నవాఁడ. ౮ 156

[2]సీ. రావణుఁ జంప ధ♦రాస్థలి నవతార మందినాఁడవు, తండ్రి♦యాజ్ఞ రాజ్య

---

1 త్వం మాభివద ధర్మజ్ఞ మహర్షే సత్యవిక్రమ-అనిమూలము. 'అభివద=ప్రత్యభివాదనం కురు' అని వ్యాఖ్య. 2 ప్రతీక్షమాణ స్త్వామేవ నారోహేఽహం మహాయశాః, దేవలోకమితో వీర దేహం త్యక్త్వా మహీతలే-అని మూలము. 'ఏస్తుతస్తు రావణవధార్థం రఘుకులే అవతీర్ణస్య తవ రాజ్యభ్రంశః' అని మహేశ్వరతీర్థులు. దీని ననుసరించియే యీపద్యము వ్రాయఁబడినది. గోవింద రాజు లీ శ్లోకమునకు విశేషార్థము వ్రాయకపోవ నేలొకో యని శంక కలుగుచున్నది.

మును విడనాడి యి♦మ్ముగఁ జిత్రకూటంబునకు వచ్చినది మొద♦లుగొని యెల్ల
వార్తల విన్నాఁడ ♦ వత్తు వీత్రోవనే యని నీదురాకనే ♦ మనమునందు
వాంఛించి దానికై ♦ పరముదంబున వేచియున్నాఁడ; నా♦విబుధపురము
తే. పరమపురుషార్థదంబయి ♦ పరఁగు నీదు
దర్శనమునకు విఘ్నమై ♦ తగును గానఁ
దనువు వదలి యచటికి నేఁ ♦ జనుట మాని
యిందె యున్నాఁడ నినుఁ జూడ ♦ నెంచి రామ. ౯౪ 157

క. సురపురి కే నరిగెదు తెలిఁ, గరయుము శరభంగమునికి♦నై శతముఖుఁ డా
సురపతి వచ్చి తనంతన, యరుగుచు నిట వచ్చి నన్ను ♦ నాదృతి మెఱయన్.

[1]చ. కనుఁగొని నేను బుణ్యమగు ♦ కర్మముచేత సమస్తలోకముల్
పనివడి గెల్చినాఁడ నని ♦ పల్కుచ నేన్; దివిజర్షి సన్నుతిం
గని ఘనయోగనిష్ఠమెయిఁ ♦ గాంచిన మామకలోకపాళి స్వే
చ్ఛను గని మత్ప్రసాదమున ♦ శర్మముగా విహరింపు రాఘవా. ౧౧ 159

క. అనుజన్ముని ధరణీజా,తను గూడి మదీయలోక♦తతి విహరింపం
జను నీకుఁ గరుణమెయిఁ దగ, ననఁగా రాముండు మదిని ♦ నాదృతి దోఁపన్.

సీ. కాశ్యపమునిపతి ♦ కమలయోనిం గాంచి పలికినగతి సత్త♦పమున మించి
సత్యవాదియునగు ♦ సాధుమునీంద్రుతోఁ బలికె నిట్లని లోక♦పటల మేనె
సంగ్రహించుకొనెద ♦ సంతోషమయ్యె నీవచనంబులకు నిట ♦ వనమునందు
నావాసయోగ్యమై♦నట్టి చోటును మాత్రమును జెప్పఁ బ్రార్థించె♦దనుమహాత్మ
తే. పరమచిత్తుండు గౌతమ♦వంశజాతుఁ, డైనశరభంగమునియు, మ♦హాత్ముఁడ వని
భూతహితమతి వని నీదు♦ఖ్యాతి నెల్లఁ, బలికియున్నాఁడు గావునఁ♦దెలిసికొంటి.

క. అని రాముఁడు పల్కు జగం,బునఁ గడుఁ బ్రఖ్యాతినొందు♦ముని ముఖ్యుం డా
తనిమాట కతులహర్షం,బున మున్గుచు మధురవాక్య♦ముల రామునితోన్.౧౬

క. మునుతెందఱో యీయాశ్రమ,మున నున్నారిచటఁ గంద♦మూలఫలాళుల్
కనుపట్టు సమృద్ధముగాఁ, గనుకన్ గుణవంతమగుచుఁ ♦ గ్రాలునిది సుమా.

సీ. నివసింపుమా యిందు;♦నిర్మలవిఖ్యాతిసాంద్రా! మృగంబులు♦సంఘములుగఁ
జనుదెంచి దేనికి ♦ జడియక యీయాశ్రమమునఁ జరించుచు ♦ మహితగతి వి
శేషాదులను జూపి ♦ చిత్తసమాధికి భంగంబు గలిగించి ♦ పాఱిపోవు
చున్న పీమృగముల ♦ యుగ్రబాధయె తప్ప నితరదోషంబెద్ది♦యేని లేద
తే. టంచు నెఱుఁగుము; నావిని ♦ యధికధైర్య
మునఁ జెలంగెడు శ్రీరామ♦మూర్తి వింట

1 సర్వాన్ కామాన్ జితా నాహ మమపుణ్యేన కర్మణా-అని మూలము.

నారి సంధించి యోముని♦నాథ! నేను
దావకాజ్ఞను శిరమునఁ ♦ దాల్చి యుందు. ౧౯½ 164

క. మునులం గొల్చి వసించిన, వనయము మృగసంతతి సము♦యంజేసెద వ
చ్చినదానినెల్లఁ బవిసమ, ఘనశితధారాంబకముల ♦ గణములచేతన్. ౨౦½

క. వనమృగముల నిటు చంపం,గ నీకును విషాదమబ్బె ♦ గలుగు నపకృతిన్
మునినాథ! నీకు నేఁ జే,సినవాఁడనె యగుదుఁ గాదె ♦ చెప్పఁగవలెనే. ౨౧

ఆ. అంతకంటెఁ గష్ట♦మున నున్నదే నాకుఁ
గాన నిందుఁ జాల♦కాల మేను
నుండఁజాల నవ్వి♦యును గంటఁ బడుదాఁక
ననుచు రాముఁ డతని ♦ యాజ్ఞ నొంది. ౨౧½ 167

చ. సరసుతటంబుఁ జేరి యట ♦ సందెను వార్చి జపించుచుండి య
త్తరుణము పోవఁగా మరలి ♦ తన్మునివాసము రమ్యమాట రా
తిరి యట నిల్వఁగోరుచు స♦తిం దనతమ్మునిఁ గూడి వాస మా
దరము చెలంగఁ జేసె; ముని♦తల్లజుఁడైన సుతీక్ష్ణుఁ డంతటన్. ౨౩ 168

ఆ. సందె గడచిపోయెఁ ♦ జనుదెంచె రాతిరి
యనుచు నమ్మహాత్ముఁ ♦ డాదరమునఁ
బురుషవర్యులగుచుఁ ♦ బొలుచు రాఘవులను
శాస్త్రరీతి మిగుల ♦ సత్కరించి. ౨౩½ 169

క. ఫలములు దుంపలు మొదలుగఁ, గలవానిని మునుల కింపు♦గాఁ దగు వానిన్
గలయంజేరిచి నాఁటికి, లలితాహారమును దాఁ జె♦లంగుచు నొసఁగెన్. ౨౪

ఏడవ సర్గము సంపూర్ణము.

---

౮ - వ సర్గము.

రాముఁడు మునుల యాశ్రమములఁ జూడఁ బ్రయాణమగుట.

క. అనుజునితో రాముం డ,మ్మునివరుచేఁ బూజితుఁడయి ♦ మునియాశ్రమమం
దు నిశం గడపి ప్రభాతం,బున మేల్కొనెఁ దగినకాల♦మున నాపిదపన్. ౧

తే. కలువతావులఁ బొలుచు శీ♦తలజలముల
జానకిం గూడి కావించె ♦ స్నానకృత్య
మంతకున్ ముందె లక్ష్మణుం ♦ డప్పని నొన
రించియే యుండెఁ; దరువాత ♦ నంచితముగ. ౨ 172

సీ. మునిశరణ్యంబయి ♦ తనరు నరణ్యంబునం దఘుదూరులై ♦నట్టి జనక
జారామలక్ష్మణుల్ ♦ సాంధ్యకృత్యంబగు నగ్నికార్యము యథా♦ర్థముగఁ జేసి

దేవతాయుతుఁడగు ♦ [1]నావాసుదేవునిఁ జక్క నుపాసించి ♦ సరసిజాప్తుఁ [న
డుదయమౌటను గాంచి ♦ యొగి సుతీక్ష్ణుని చెంతకరిగి యెంతయు మనో ♦ హరములై

తే. పలుకులొప్ప మహాత్మకా! ♦ పరమపూజ్యుఁ
డవగు నీచేతఁ బూజల ♦ నంది రాత్రి
యంతయుం బుచ్చినారము ♦ హాయిగ నిటఁ
జెప్పి పోవఁగ నిపుడు వ♦చ్చితిమి మేము. ౭౪ 173

క. త్వరపెట్టుచున్నవారీ, పరమమునుల్ మమ్ము భూరి♦వనమున నిటఁ గా
పురముండి పుణ్యశీలతఁ, బరఁగెడు మునులుండు నుటజ♦పంక్తిం జూడన్. ౭౫

క. మేముం ద్వరపడుచున్నా, మీ మానులు తపము పేర్మి ♦ నెసఁగుచు దాంతిన్
గామవిహీనతఁ దగుచున్, దా మగ్నులరీతి గుప్త♦తరమహిమఁ దగన్. ౭౬

క. వెలయుచు మీ సమ్మతి నిమ్ములఁ గోరుచు నున్నవారు ♦ మునిగణనాథా!
సెలవిమ్మా! మేమరుగం, గలవారము ప్రొద్దుపొడిచెఁ ♦ గావున నింకన్. ౭ 176

చ. మునివర! దుష్టవంశమునఁ ♦ బుట్టి మహాత్ముల మైత్రి లేని య
మ్మనుజవిభుండు న్యాయమును ♦ మాని విభూతిని సేకరించి పే
ర్మిని గరువంబు గాంచునటు ♦ మిక్కిలి తాపముఁ గల్గఁజేయు నీ
వనజహితుండు గాయఁగల♦వాఁడిఁక నెండను గాన ముందుగన్. ౮ 177

క. చనఁగోరెద మని రాముఁడు, వనజాక్షియు లక్ష్మణుండు ♦ బ్రాహ్మణమానీ
శునిచరణములకు మ్రొక్కిరి, ముని మ్రొక్కుచునున్నవారి ♦ ముదమునఁ గనుచున్.

ఆ. లేవనెత్తి స్నేహ♦భావంబు వెలయంగఁ, గౌఁగిలించుకొనుచు ♦ గారవమునఁ
బలికె ననుజు [2]నీడ♦వలె వెంబడించు నీ, జనకతనయఁగూడి ♦ చనుము రామ!.

క. సరణి యిఁక నీకు నెంతయు, నిరుపద్రవమగును గాక ♦ నిర్మలయోగ
స్థిరబుద్ధులగుచు నొప్పుచు, నరణ్యమున నిందు నున్న ♦ యమ్మునివర్యుల్. ౧౧౪

క. అనవరతము నివసించుటఁ, గన రమణీయంబు లగుచుఁ ♦ గ్రాలు స్థలములన్
గనుఁగొనుమా మఱి యందలి, వనములు ఫలమూలములును ♦ భాసిలుచుండున్.

సీ. కుసుమాకరంబులై ♦ కొమరొప్పు మఱి యందు సన్నుతికిం దగు ♦ సాధుమృగము
లెల్ల గుంపులుగూడి ♦ యుల్లసిల్లుచు నుండు నిర్వైరములతోడ ♦ నిఖిలపక్షు
లధికశాంతము గల్గి ♦ యలరుచు నుండును బూచిన సరసిజ ♦ పూగములయి
స్వాదుతరంబైన ♦ జలము చెలంగఁగఁ గారండవంబులు ♦ గలయఁదిరుగ

తే. నందలి తటాకములు సరో♦బృందములును
వెలయుచుండును, మదికెంతొ ♦ వేడ్కగలుగ

---

1 అథతేఽగ్నిన్ సురాంశ్చైవ-అని మూలము. 'సురాన్ నారాయణం పరివారాపేక్షయా బహువచనమ్' అని గోవిందరాజులు. 2 సీతయాచానయా సార్థం ఛాయయే వానువృత్తయా-అని మూలము.

దృష్టిరమ్యములగు సెల ♦ యేళ్లు బర్హి
నినదములమించు నడవులు ♦ తనరు నందు. ౧౫ 182

క. చనుమా సౌమిత్రీ! నీవును రామా! యరుగుమింకఁ ♦ బోదలు కరుణ న
న్ననుఁగొన నొకపరి నాయీ, వనమునకున్ రావలయును ♦ వదలక వత్సా! ౧౬

చ. అనిముని చెప్పఁగా రఘువ ♦ రాన్వయుఁ డట్లె యటంచుఁ బల్కి త
మ్మునిఁ దగఁ గూడి భక్తిమెయి ♦ మ్రొక్కి మునీంద్రునకుం బ్రదక్షిణం
బొనరిచి తాఁ బ్రయాణమున ♦ కుద్యమ మొప్పఁగఁ జేసె; నంత భూ
తనయయు సొంపు నింపు కను ♦ సమ్ములతోఁ వెలుంగుచుండఁగన్. ౧౭ 184

క. ఇరువుర కమ్ములపొదలను, నిరుపమచాపములఁ గాంతి ♦ నెగడుచుఁ దగు న
క్కరవాలముల నొసంగెను, ధరణీసురు నాశ్రమమున ♦ దాఁచినవానిన్. ౧౮

ఆ. అంత వారలిర్వు ♦ రమ్ములపొదలను, మూఁపులను ధరించి ♦ మొరయుచున్న
ధనువులను గరంబు ♦ లను బట్టుకొని మాని, యాశ్రమంబు నుండి ♦ యరిగి రంత.

క. సిరి యలరఁగ సౌందర్యము, పరఁగన్ నిజతేజములను ♦ భాసిలుచున్ దు
ర్భరధనువులఁ దాల్చినవా, రిరువురు జానకిని గూడి ♦ యేగిరి వనికిన్. ౨౦ 187

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯ - వ సర్గము.

*సీత రామునితో రాక్షసులఁ జంప మానుఁ డని మనవి చేయుట.

సీ. ఈవిధమునఁ దాప ♦ సేశ్వరు ననుమతిఁ బడసి యరుగుచున్న ♦ పతినిఁ జూచి
హృదయంగమంబయి ♦ యెంతయు మైత్రికి నాకరంబయి యొప్పు ♦ నట్టి పలుకు
లలరంగ నిట్లని ♦ పలికె నీవూనిన యీమునిధర్మమెం ♦ తే మహితము
మిగుల సూక్ష్మంబయి ♦ తగినమార్గమున విచారమొనర్చి యీ ♦ సమధికమగు
ధర్మంబుఁ బురుషులు ♦ ధర్మకాములు పొందుదురు; తనయిచ్ఛ చే ♦ సరిగఁగలుగు

ఆ. వ్యసనములఁ ద్యజింప ♦ వలయు నెవ్వరు వాని
మానుదురో తలంప ♦ దీని వారు

---

* రామా ! నీవాయుధములఁ దాల్చి వనములోఁ జొచ్చిన రాక్షసులు విరోధింతురు. దాన మనకిరువురకు వియోగము వియోగమహాక్లేశము గలుగును. కాఁబట్టి నిరాయుధుఁడవై యుండుట మంచిదని సీత యీసర్గమున బోధించుచున్నదని గోవిందరాజులు. రాక్షసవధప్రతిజ్ఞను మునులకొసఁగుటఁ జేయు భర్తను గాంచి "అహింసా పరమో ధర్మః" అను న్యాయమును మనమున నిడుకొని హింసానివృత్తిని దెలుపఁగోరి లోకదృష్టాంతముగా సీత రాములతో విన్నవించుచున్నదని మహేశ్వరతీర్థులు. ఈయిరువురి భావములలో నేది యుత్తమమను విషయము పాఠకులే నిర్ణయించుకొనఁగలరు.

పొందఁదగినవారు ♦ పుడమిని గామజం
బులగు వ్యసనములును ♦ గలవు మూఁడు. ౨౫ 188

క. వ్యసనము లన్నిఁటికంటెను, నసత్యమును జెప్పుటరయ ♦ నతిశయతరమా
వ్యసనము దానికిఁ మించుఁ బరసతీసంగమము దుస్త♦రంబగు నఘమా. ౩

ఆ. పగయె లేకయుండఁ ♦ బరుల హింసించుట
తత్సమానమగును; ♦ ధారణీశ!
యనృతవాక్యమింత♦కును బూర్వమీవాడి
నదియె లేదు ముందు ♦ నాఁడఁబోవు. ౪ 190

క. ధరధర్మనాశకరమా, పరదారం గవయనెంచు ♦ వాంఛ గలుగు నె
క్కరణికిఁ నీమది; విను భూవర! యన్యకళత్ర విషయ♦వాంఛయె నీకుఁ. ౪౫

తే. ఇప్పుడును లేదు పూర్వము♦దెప్పుడేని, కలిగినదిలేదు మనసునఁ♦గాని యద్ది
యెప్పుడుం గల్గఁబోదది ♦ యిట్టులుండఁ, గారణము లేకపోలేదు ♦ ధారణీశ.

క. అనయము స్వభార్యయందే, యనురక్తిం గల్గువాఁడ ♦ వతిశయముగ ధ
ర్మనిరతి గలవాఁడవు సత్యనియతిచేఁ జెలఁగువాఁడ ♦ వౌదువు రామా!.

క. కనుకనె జనకుని యానతి, యన దాఁటక చేసితిట్టు ♦ లతిశయధర్మం
బున సిరిని సత్యమున నొప్పినవాఁడవు రామచంద్ర! ♦ వినుతమునీంద్రా! ౭

క. నెలకొని యున్నది నీయం, దలఘుతరంబైన ధర్మ ♦ మట్లె యుతంబుకా
నెలకొని యున్నది సుగుణం, బులు వైరాగ్యాదులెల్లఁ ♦ బొలిచి యెసంగుకా.

సీ. ఓమహాబాహూ! మ♦దుక్తంబులౌ సత్య సంధత్వముఖములౌ ♦ సకలసుగుణ
ములు జితేంద్రియులకు♦నలవడియుండు నితరులయం దుండంగఁ♦దగవటంచు
నెఱుఁగుదుఁ జూ; విజి♦తేంద్రియుండవు నీవు తగినసాక్ష్యము శుభ♦దర్శనంబె
పగయునునది లేక ♦ పరుల హింసించుట యతిరౌద్రమైనట్టి ♦ వ్యసన మగును

తే. దీనిఁ బామరులే చేయఁ ♦ బూనుచుందు
రజ్ఞులౌటను నదిచేయు♦నట్టి సమయ
మిపుడు సమకూరె నీకు న♦దెట్లొ చెపుదు
నాలకింపుము ప్రాణేశ! ♦ యాదరమున. ౯౫ 196

క. వీరవరా! దండకమునఁ, జేరిన మునివరులఁ గావఁ ♦ జెచ్చెఱ రక్షో
వీరుల ననిఁ గూల్పంగాఁ, బౌరుషమున శపథ మిందుఁ ♦ బల్కితివిగదా. ౧౦౫

సీ. మునులయభ్యర్థన♦ముం బట్టియే కాక యనుజునితోడ నీ ♦ వరయ నిందు
లకె చాపబాణంబు♦లం దాల్చి దండకారణ్యమ్మునకు రఘు♦రామ! పయన
మై వచ్చితివిగాదె ♦ యీవిధి వచ్చుటఁ గని సత్యశపథాది ♦ వినుతసకల
తావకసద్గుణ♦తతిఁ గని యీకష్టములు పోయి సుఖములై ♦ ట్లలనడునొకొ

తే. నీకటంచును నాధనం ♦ బేకరణియొ
దీనికంచుఁ దలంప నా ♦ మానసమ్ము
మిగులఁ జింతాకులమ్మయి ♦ మించె నిపుడు
గాన నాభావమును జెప్పు♦దాన మీకు. ౧౭౫ 198

తే. దండకారణ్యమునకుఁ బోఁ♦దలఁచు విషయ
మునను నాకిష్టమే లేదు ♦ వినుము హేతు
వును వచించెదఁ గోదండ♦మును శరములఁ
దాల్చి తమ్మునితోఁగూడి ♦ తరలివచ్చి. ౧౭౮ 199

క. వని నిందు నీవు చేరఁగ, వనచరులగు రాక్షసులు భ♦వద్దృష్టిపథం
బునఁ బడఁగ వారిపై విశిఖనికరమును విడుతుగాదె ♦ క్ష్మాపతితనయా!. ౧౭౯

క. అనలున కింధనములు చెం,తనున్నఁ దేజంబు బలిమి ♦ తగ హెచ్చుగున
ట్లు నరపతులకు సమీపం,బునఁ జాపంబున్న తేజ♦ముఁ బలమట్లా. ౧౮౦

క. వినుము మహాబాహూ! [1]గా,థను దీనికుదాహరణముఁ ♦ దగ వచియింతుఁ
మును మృగపక్షులు మెలఁగెడు, వన మొకఁ డతిపావనముగ♦భాసిలుచుండెఁ.

చ. వనమున నందు సత్యమును ♦ బల్కుచు శుద్ధమతిం జెలంగు స
న్ముని వసియించియుండఁ దప♦ముం జెఱుపం దలపోసి యింద్రుఁ డా
తనిదగు పర్ణశాలకును ♦ దా నరుదెంచె భటాకృతిం గరం
బున నొకఖడ్గమూని యటఁ ♦ బుణ్యతపం బొనరించు మానికిఁ. ౧౮౨ 203

తే. ఉత్తమము తీక్ష్ణముఁ నయి ♦ యొప్పుచున్న
కత్తి దాఁపుడు ద్రవ్యమ్ము♦గా నొసంగి
చనియె నమ్ముని దాఁపుడు ♦ ధనముఁ గావఁ
దత్పరుండౌటఁ గత్తిని ♦ దానిఁ గొనుచు. ౧౮౩ 204

క. తనపైఁగల విశ్వాసం, బున నుంచిన దానిఁ గాఁగ ♦ బుద్ధిఁ దలఁచి తా
వనమునఁ దిరుగుచుఁ బదిలంబు, గనెఁ దానిం గాచుచుండెఁ♦గడు శ్రద్ధమెయిఁ.

క. మునివరుఁ డాతఁడు ఖడ్గం, బును గావ సమాదరంబుఁ ♦ బూనుటచేఁ దాఁ
దినఫలమూలాదుల దేఁ, జనినపుడెల్లను సఖడ్గ♦చంచత్కరుఁడై. ౨౦౫ 206

క. అరుగుచునుండును దానిఁ, ధరించుచుండంగ నంతఁ ♦ దన్మానితప
శ్చరణసమాదృతిగను మతి, వరుసఁ విడనాడెఁ గంటె ♦ వజ్రి కుపథముఁ.

క. పరహింసాకరము భయం, కరమును నగు బుద్ధి మాని♦కాంతున కంతఁ
బరఁగెఁ దత్సంబంధము, నిరతము గల్గుటను ధర్మ♦నియతి చెడుటచేఁ. ౨౦౮

క. తనువే తెలియక ధర్మం, బునఁ బీడితుఁ డగుచుఁ దుదకుఁ ♦ బొందె నరకముఁ

1 పురాకిల మహాబాహో-అనిమూలము.

మనుజేశ! ఖడ్గయోగం, బున నీవృత్తాంతమయ్యెఁ ♦ బూర్వమని బుధుల్.

సీ. పలుకుదు; రగ్నిసం♦బంధమెట్లో యట్లె యాయుధసంబంధ ♦ మనవరతము
వైకారికంబని ♦ వర్ణింతు రార్యులు నీయందు నాకున్న ♦ స్నేహమునను
నాయందు నీకును♦న్న బహుమానంబునఁ దెలిసిన విషయమే ♦ తెలఁపునకును
నేఁ దెచ్చుచున్నాను ♦ నీకు నింతేకాని తెలియనివిషయంబుఁ ♦ దెలుపలేదు

తే. దండకారణ్యవాసులౌ ♦ దనుజవరుల
వైరమేలేక విలుపూని ♦ మారణంబు
సేయుబుద్ధిని బూనఁగ ♦ నేయుపాయ
మునను మానుము తగదది ♦ యనఘ నీకు. ౨౫ 210

క. విను నుపకారము లేకయె, ఘనవీరా; ప్రాణిహింస ♦ గావింపఁగ నే
నును సమ్మతింప నట్లే, జనపతు లిఁకఁ బట్టనేల ♦ చాపం బనెదో. ౨౬ 211

చ. వనముల సంచరించు ముని♦వర్యులు లోనగువారి కాపదల్
పొనరుపనెంచు వారలను ♦ బోవఁగఁ జేయుచు వారిఁ గాంచుటే
యొనరుప నర్హమైనపని ♦ యుత్తమవీర్యము గల్గి పొల్చు న
జ్జనపతివర్య సంతతికిఁ ♦ జాపము పట్టుట యిందుకే సుమా. ౨౭ 212

[1]క. ఆపనికై నను జేతం, జాపమ్మును బూనవలదె ♦ జానకి యనెదో
భూపరిపాలనమునఁ దగుఁ, జాపము; వనమేడ నేడ ♦ శస్త్రవితతియున్. ౨౮

తే. క్షాత్రమెక్కడఁ దపమ♦దెక్కడఁ దలంప
నివి పరస్పరభేదంబు♦లే యగుఁ జుము
కనుక దేశధర్మంబునె ♦ మనము పూని
యాచరింపఁగఁ దగిన దో ♦ యార్యవర్య!. ౨౯ 214

క. వనికిం దగినది తపమే, యనుమానంబేల దాని ♦ నాదృతిఁ జేయం
గనుఁదగు; స్వధర్మమెట్లో, చనుఁగద యని యందువేమొ♦శస్త్రము పూనన్.

చ. మతిచెడుఁ గాన నట్టి పని ♦ మాను మయోధ్యకుఁ బోయినంత భూ
పతిహితధర్మముం గొను; త♦పంబులె చేయుచు రాజ్యవాంఛ సం
తతము త్యజించి సన్మునివి♦ధంబున నుండువయేని గైక భూ
పతియును నక్షయప్రమద♦భారము పూనుదు రాత్మలం దగన్. ౩౧ 216

సీ. నీనుది ధర్మైక♦నియతమై యుండును ధర్మంబువలన న♦ర్థంబు సుఖము
గలుగు నివ్వవి యని ♦ పలుకంగనేల ధర్మంబుననే సక♦లంబు గలుగుఁ
గాన ధర్మంబె జ♦గంబున సారము నిపుణత గలవార ♦ లపరిమితము
లగు ప్రయత్నములచే ♦ నగణితవ్రతముల నాచరించుటచేత ♦ నాత్మదేహ

1 ఇందలిపూర్వార్థము వ్యాఖ్యలోని యవతారికకని తెలియునది.

తే. మును గ్రహింపఁగఁజేసి యో యనఘ! ధర్మ
మును గ్రహింతురు యోజింపఁగను సుఖమున
సుఖము లభియింప దెందును సూనృతమిది
గాన నిత్యము నిత్తపః కాననమున. ౩౧ 217

తే. విమలచిత్తుండ వగుచు ధర్మము సమాచ
రింపుమా; ముజ్జగంబుల రీతి యెల్ల
నున్న దున్నట్లు తెలిసియే యుండఁగాదె
నీకు రఘురామ! సద్గుణనిచయధామ!. ౩౨ 218

చ. వనితల కెల్ల నుండిన స్వభావపుఁ జాపల మూఁది చెప్పితిన్
మనుజవరేణ్య! యీభువి సమస్తమెఱింగిన నీకు ధర్మమున్
గనఁబఱుపంగ నేర్పడియుఁ గల్గునె యన్యుఁడు బుద్ధినెంచి నీ
యనుజునితోడఁ బల్కుకొని యవ్వల నెయ్యది యిష్టమానో దా
నినె యొనరింపు కాలమును నీ విఁకఁ బుచ్చక ప్రాణనాయకా. ౩౩ 219

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౧౦-వ సర్గము.

రాముఁడు సీతప్రశ్నలకు నుత్తర మిచ్చుట.

చ. జనకజ భర్తపైనిఁ గల చక్కని ప్రీతిని నిట్లు పల్కఁగా
విని రఘురాముఁ డెంతయును విశ్రుతధర్మమునందె చిత్తము
ప్పిన మతిమంతుఁడౌటఁ దన ప్రేయసిఁ గాంచి వచించె దేవి! యో
జనకునిపుత్త్రి పీవు మతి శాశ్వతధర్మ మెఱుంగు దెంతయున్. ౧ 220

తే. నీకు నాయందుఁ గల్గిన స్నేహభావ
మునకుఁ దగినట్లు హితవాక్యమును వచించి
తివి భవద్దివ్యవంశంబు తెఱఁగు దీన
వెల్లడించితి వెంతయు వేడ్కఁ గంటి. ౨ 221

క. నామాట హితమె యగుచో, నామాడ్కిం జేయుమనెదో యందులకే నే
మేమి వచింపఁగఁదగునో, యామాటం జెప్పువాఁడ ననురాగమునన్. ౩

చ. నరపతు లార్తశబ్దము వినం దగదంచు శరాసనంబుఁ దా
ల్తురు గద యంచుఁ జెప్పితివి తోయరుహానన! నీవె జానకీ
నిరతము సంశ్రితవ్రతులు నెమ్మిని గావఁగఁ బాత్రులై మహా
త్తరవనమందు నిందుఁగల ధర్మవిదుత్తము లా మునీశ్వరుల్. ౪ 223

క. అరుదెంచి తారె నన్నున్, శరణుం దగఁ జొచ్చినారు సర్వజ్ఞులు భూ

సురపుంగవు లవ్వారలు, నరణ్యమున మూలఫలము ♦ లాహారముగన్. ౮౪

క. తినుచుండియుఁ గ్రూరులుగా,వనిఁ దిరుగు సురారికోటి♦వలన భయంబున్
గని సుఖముఁబడయకున్నా,రనయము మాంసంబుఁదినెడు♦నసురులుభయదుల్.

సీ. వనమున నెప్పుడు ♦ బహువిధవ్రతములఁ గావించుచు నదెట్లొ ♦ కాల మొక్క
విధమునఁ బుచ్చు భూ♦విబుధమునీశుల భక్షించుచున్నారు ♦ పడఁతి వినుము
దండకారణ్యమం♦దుండు నమ్మును లట్లు దనుజులు భక్షింపఁ ♦ దాళలేక
నాయొద్ద కరుదెంచి ♦ నాయనా మముఁ గావు మని వేఁడిరేను న♦మ్మునులపలుకు

తే. లాలకించుచు వారల ♦ యంఘ్రులకును
వందనముచేసి యిట్లంటిఁ ♦ బరమ కరుణ
నన్ను మీరు క్షమింపుఁడు ♦ సన్నుతులరు
గాన నేవచ్చి సేవింపఁ♦గాఁ దగుఁ గద. ౭౪ 226

సీ. ఇట్టి యార్యులు మీర♦లే నన్నుఁ గనవచ్చి ప్రార్థించుచుండుట ♦ నరయ నాకు;
జెప్పంగఁ దగనంత ♦ సిగ్గు గల్గించె; నేనేమిచేయుంజను ♦ నిపుడె చెప్పుఁ
డని వారియెదుటనే ♦ నాడితి నీమాట నంత నమ్మునివర్య ♦ లందఱు ననుఁ
గాంచి రామా! దండ♦కంబునఁ గామరూపులగు రాక్షసు లనే♦కులు చెలంగు

తే. చుందు రవ్వార లరుదెంచి ♦ యురుతరార్తిఁ
బొందఁగాఁ జేయుచున్నారు ♦ పూన్కి మీఱ
నట్టి బాధలు లేకుండ ♦ నాదరమునఁ
గావుమా వారి నెదిరింపఁ♦గాదు మాకు. ౧౧ 227

చ. దనుజులు మాంసభక్షకు లు♦దగ్రులు హోమము సేయువేళలం
దును మఱి పర్వకాలములఁ ♦ దోరపువేడుక మీఱ వచ్చి మ
మ్మును భయపెట్టుచుందురు స♦మూహముగా నరుదెంచువారిచేఁ
బెనువగ లొందఁజేయఁబడి ♦ వేఱొకదిక్కును లేని మానులన్. 228

చ. అనయము సంశ్రితవ్రతుల ♦ నార్తుల దిక్కుఁక నెవ్వరంచు నె
మ్మనముల నెంచువారలను ♦ మమ్మును గావఁగ నీవె యాశ్రితా
వనచణ! రామ! యర్హుఁడవు ♦ భవ్యతపంబున రాక్షసోత్కరం
బును హరియింపఁ జాలుదుము ♦ పొంగుచు మేమె తలంచి చూచినన్. ౧౩౪

క. సురవైరులఁ బొలియించినఁ, జిరకాలతపంబు తఱుఁగుఁ ♦ జిత్తమ్మున న
క్కరణి నొనర్పఁ దలంపము, పురుషోత్తమ! తపము కష్ట♦పుంజాకరమా. ౧౮౪

ఉ. దానికి నంతరాయ సము♦దాయము లెప్పుడు నుండుఁగాన న
ద్దాని వ్యయింపఁజాలకయె ♦ తప్పక వారలు చంపుచుండినన్
దానవులన్ శపింపక ని♦తాంతశమంబును బూనినాము పెం
పూనిన నీవు లక్ష్మణుఁడు ♦ నుగ్రవనంబున నున్న మమ్ములన్. ౧౫౪ 231

తే. అసురపీడితులను గావ ♦ నౌను జుమ్ము
దండకారణ్యమున మీరు ♦ దక్క దిక్కు
వేఱెవ్వరు లేరని ♦ వివిధవిధము
లను మునీంద్రులు పల్కి రో ♦ జనకపుత్త్రి!. ౧౬ 232

క. మునివరుల మాటలెల్లను, విని యీవనినున్న మౌని♦బృందము గష్టం
బును బొందకుండఁ గాచెద, నని శపథము చేసినాఁడ ♦ నవనీతనయా. ౧౭ 233

క. తనువునఁ బ్రాణములుండం,గను మౌనినిమిత్త మొప్పఁ♦గాఁ జెప్పిన ప
ల్కును దప్పఁజాల సత్యం,బనవరతము నాకు నిష్ట♦మని యెఱుఁగవొకో. ౧౮

[1]సీ. దనకళత్త్రములకం♦టెను హెచ్చుగా నున్న ప్రాణంబునైనను ♦ వదలువాఁడఁ
దనదు రెండవమూర్తి ♦ యనుజాతు, మఱి శరీరార్ధభాగంబుగా ♦ నలరు నిన్ను
వదలువాఁడంగాని ♦ ప్రతిన మాత్రము తప్పఁ జాలను వాస్తవ♦జ్ఞానవేత్త
లైన బ్రాహ్మణులకై ♦ నేను జేసినప్రతిజ్ఞను దప్పుదునె గాన ♦ జనకపుత్త్రి
తే. మునులు ప్రార్థింపకే పోయి♦నను దనుజుల
నే నవశ్యము పొలియింప ♦ నౌను మునులఁ
గావఁగాఁ దగు వారు న♦న్గని వచింపఁ
బ్రతినవట్టితి నన వేఱు ♦ పలుకవలెనె. ౨౦ 235

క. అనఘమతీ! నీపై నా,కును గల స్నేహంపుబలిమిఁ ♦ గువలయనేత్రా
ఘనముగ నాపై నీకుం, దనరెడు సౌహార్దమునను ♦ దగినవిధమునన్. ౨౧

తే. ఇట్లుపల్కితి సంతోష ♦ మెసఁగ నాకు
నప్రియున కెవ్వఁడైనఁ బ్రి♦యంబుఁ జెప్ప
నెంచునే నీవు చెప్పిన ♦ హితవచనము
[2]త్వన్మనోవంశములకును ♦ దగును జుమ్ము. ౨౧½ 237

క. జలజాక్షి! నాదుప్రాణం,బులకంటెను నెక్కువయయి ♦ పొల్తువు నీ వ
ట్టులెయైనను నే ధర్మం,బుల నేఁ బూనుదునొ చేయఁ ♦ బోలఁతీ వానిన్. ౨౨

చ. ఒనరుపఁ బూనఁగా వలయు ♦ నొక్కవిధంబున నంచు రాముఁ డా
జనకజఁ బ్రేయసిన్ మదికి ♦ సంతసమొప్పఁగఁ గాంచి పల్కె చ
య్యన ననుజన్మతోడను శ♦రాసనమున్ ధరియించి మించు వే
డ్కను రమణీయమై తనరు ♦ కాననునేగె విచారహీనుఁడై. ౨౩ 239

పదియవ సర్గము సంపూర్ణము.

---

1 అప్యహం జీవితం జహ్యాం త్వాంవా సీతే సలక్ష్మణామ్-అనిమూలము. దీనికి గోవిందరాజులు తన్శ్లోకి వీనియందుఁగల భావ మీపద్యమున సారభూతముగా నిమిడింపఁబడినదని తెలియవలెను. 2 సదృశం చానురూపంచ కులస్య తవ చాత్మనః-అనిమూలము.

౧౧ - వ సర్గము.

-- మాండకర్ణివృత్తాంతము. --

క. రాముఁడు ముందుగఁ జనఁగా, భూమిజ సొగసైననడుము♦పొంక మలరఁగా
రామునివెంటం జనియెను, సౌమిత్రియు ధనువుఁదాల్చి♦చనియెఁ బిఱుందన్.

చంపకమాలిక:—

ఇరువురు సోదరుల్ చనుచు ♦ నింపుగఁ గన్పడు శైలసానుపం
క్తి, రహిఁ జెలంగు సద్వసత♦తిన్ బహుభంగుల నొప్పుచున్ మనో,
హరములు నౌతరంగిణుల♦నప్పులినంబుల మీఁద నింపుగాఁ
దిరిగెడుసారసంబులను ♦ దివ్యములై తగుచక్రవాకసుం
దరఖగపంక్తులన్, జలప♦తత్రులు పద్మములొప్పమించు బల్
సరసుల; గుంపుగాఁ దిరుగఁ♦జాలిన దుప్పులనున్, మదించి కా
వరమున వాఁడికొమ్ముల జ♦వంబునఁ బోవఁగఁ జాలుశక్తిచేఁ
బరఁగెడు కారుదున్నలను; ♦ బందులఁ, జెట్లనుగూల్చునట్టి కుం
జరములఁ జూచుచున్ జనక♦జాతనుగూడియె పోయి; రిట్లు వా
రరిగిరి దూర మంత నినుఁ ♦ డస్తమయాద్రికిఁ బోవనుండ సుం
దరముగ నాల్గుదిక్కులను ♦ దప్పక యోజనమాత్రమానమా
విరివిగలట్టిపుష్కరిణి ♦ వింతఁగఁ గాంచిరి వార లొక్కటన్. ౫ 241

సీ. సితరక్తపద్మముల్♦చెలఁగియుండఁగ గజయూథముల్ సొంపుగ♦నొప్పియుండఁ
గలహంస రాజహం♦సలును సారసములు జలములఁ గలయంగ ♦ సంచరింప
నందమై నిర్మల♦మగుజలం బొప్పంగఁదగు దానినుండి గీ♦తముల ధ్వనియు
వాద్యస్వనము విన♦వచ్చెను గాని యందొక్కరుఁడును జూడ ♦ నుద్యమింపఁ
తే. గనఁబడకయుండె; రాముండు ♦ కౌతుకమునఁ
దమ్ముఁడున్ వినఁగాఁగోరి ♦ తత్తటాక
విధము నెల్లను ముని దమ♦వెంట వచ్చి
నట్టి ధర్మభృతుం గని♦యిట్టు లనియె. 242

చ. మునివర! చాల నద్భుతముఁ ♦ బుట్టఁగఁజేసెడు నీమహాస్వనం
బును వినినంత దీనివిధ♦ముం దెలియందగు నన్న సంతసం
బు నెగడెఁ గానఁ జెప్పఁదగుఁ ♦ బొందుగ నంతయుఁ జెప్పవచ్చునే
ఘనుఁడవు నీవు చెప్పుటకు ♦ త్మాదివిజ్ఞోత్తను! యానతీయుమా. ౯ 243

క. పరమరహస్యము చెప్పం,గరానియంతటిది యిద్ది ♦ గాకుండినదోఁ
గరుణాత్మ! యనఁగ ధర్మ,స్థిరమతి యాధర్మభృతుఁడు ♦ చిత్తం బలరన్. ౧౦

తే. ఆదరంబున శ్రీరాముఁ ♦ డడిగె నిట్టు
లనుచు నది పుట్టినవిధంబు♦నందు గీత,

నిస్వనము వినఁబడురీతి ♦ నెమ్మి తనరఁ
జెప్పఁగాఁ బూని యిటు పల్కె ♦ శ్రీరఘువర!. ౧౦౪ 245

సీ. వినుము పంచాప్సరం ♦ బనఁబడు నీతటాకము సర్వకాల మి♦క్కరణి గీత,
వాద్యనిస్వనముల♦ భాసిల్లుచుండును మాండకర్ణియనెడు♦మౌని తపము
బలిమి నిర్మించె నీ♦వరతటాకంబును; బదివేలయేం డ్లొగి ♦ వాయుభక్షు
కుండయి యానీట♦నుండి తీవ్రతపంబు, నతఁ డొనరింపంగ ♦ నగ్నిముఖ్యు

తే. లైన దేవతలెల్లను ♦ వ్యథితచిత్తు
లగుచు నొండొరులం గూడి ♦ యతిరహస్య
మగుస్థలంబునఁ దమలోన ♦ నన ఘుఁ డితఁడు
మనస్థలంబులలో నొండు♦గ నెడు వేడ్క. ౧౩౪ 246

క. ఘోరతపం బీలాగున, నాఁహాక్షిగఁ జేయుచుండు♦నని యార్తిని నీ
తీరునఁ జెప్పుకొనుచు నసు,రారులు సంవిగ్నచిత్తు♦లై; యాపిదపన్. ౧౮౪ 247

సీ. మెఱుపుఁదీవియలట్లు ♦ మించు దేహచ్ఛాయ లెల్లెడ వ్యాపింప ♦ నుల్లసిల్లు
నట్టి యప్సరసల ♦ నైదుగురను మౌని,తప మడంపఁగ దేవ♦తలు పనుపఁగ
నావధూమణు లేగి ♦ యమ్మునిఁదత్వంబు నెఱిఁగినవాని న♦దెట్లొ మోహ
పరవశునిగఁ జేసి ♦ వశముగావించుకొనిరి దేవకార్యంబు ♦ సరిగఁ జేయ,

తే. నంతవార లమ్మౌనికి ♦ ననుఁగుఁబత్ను
లైరి వారల కీతటా♦కాంతరమున,
నాలయమ్ము నిర్మింపంగ♦నయ్యె వార,
లిందలిగృహమ్మునన్ నిల్చి♦యెలమి మిగుల. ౧౯ 248

క. మునిని దపోబలమున యౌ,వనమును దగఁ బొందినట్టి♦వానిన్ మిగులన్
మనసిజుకేళులఁ దేల్చుచుఁ, గనుచున్నా రిందులో సు♦ఖంబును రామా!. ౧౯౪

మ. వనితాపంచక మిట్లు కేళి మెలఁగన్ ♦ వాదిత్రసంగీతని
స్వన మవార్వరల భూషణధ్వనులతో; ♦ సంయుక్తమై యీవిధం
బునఁ జెల్వారి వినంబడున్ శ్రుతిహితం♦బుం జేయుచున్ రాఘవా
యని యాధర్మభృతుండు జ్ఞాని యనఁగా ♦ నాలించి యారాఘవుల్. ౨౦

క. విన నిది యాశ్చర్యంబౌ,నని తగ నంగీకరించి; ♦ రప్పుడె కుశచీ
రనిచయరంజితమై వి,ప్రనికరసంపదల మిగుల ♦ భాసిలుదానిన్. ౨౦౪ 251

ఆ. ఆశ్రమవ్రజంబు♦నటఁ గాంచి; రాసోద,రులు మహాయశమున ♦ వెలయు రాముఁ
డవనిజాతతోడ ♦ ననుజునితోడ నా,యాశ్రమములఁ జొచ్చె ♦ నంత మునులు.

క. అతిథిగ రాముఁడు వచ్చెను, గృతకృత్యులమైతి మంచు ♦ నెలమిని భక్తిన్
హితపూజ లాచరించిరి, క్షితిసురమునిగణముతోవ♦సించె నతఁ డటన్. ౨౨౪

సీ. సకలమహాస్త్రశ♦స్త్రంబుల నెఱిఁగిన శ్రీరామచంద్రుండు ♦ సీకుల వెలయు
నాశ్రమమండలం♦బందు మహామునుల్ పూజించు చుండంగఁ♦బొదల సుఖము
వసియించియుండి య♦వ్వారియాశ్రమముల మునుపొకపర్యాయ♦ము నివసించి
యుండియు మఱియు న♦య్యెప్పుడుతావుల కఖలరాక్షసబాధ♦లడఁపఁబోయి
తే. యుండె నివసించె నొకచోట ♦ నతఁడు మూఁడు
పదియు నొకచోటఁ బండ్రెండు ♦ వాసిమీఱ
మఱొకతావున నాలుగు ♦ మఱొకనెలవు
నందు నివసించె మాసము ♦ లైదతంఁడు. ౨౫॥ 254

ఆ. ఆఱు నేడు నొకటి ♦ యాపైని బాదము
మూఁడుపాదములును ♦ మూఁడునెలలు
నష్టమాసములుమ♦హాశ్రమములయందు
నందు నాతఁ డుండె ♦ హాయి తనర. ౨౬॥ 255

క. మునుల కుటీరంబుల ని, ట్లనువుగ నివసించి మిగుల ♦ హాయిగ నుండం
గను బదిసంవత్సరములు, వనవాసమునందుఁ గడచె ♦ వసుసఁగ నంతన్. ౨౭॥

—రాముండు మరల సుతీక్ష్ణాశ్రమమునకు వచ్చుట.—

క. రాముఁడు ధర్మవిదుత్తముఁ, డా మానుల యాశ్రమముల ♦ నన్నిఁట వాసం
బీమాడ్కి సేసి మరలన్, భూమిజతోఁ దగ సుతీక్ష్ణ♦మునిఁ గనవచ్చెన్. ౨౮॥
క. అరిసూదనుఁ డా శ్రీరఘు,వరుఁ డా యాశ్రమముఁ జేరి ♦ బ్రహ్మమునులచేఁ
బరిపూజితుఁడై యం దా, దరమునఁ గొన్నాళ్లు గడపెఁ ♦ బద్దయుఁ బ్రీతిన్.
చ. శ్రమ మనఁగా నెఱుంగకయె ♦ రాఘవుఁ డందు వసించి యొక్కనాఁ
డమలతపఃప్రభావుఁడగు ♦ నమ్మునిఁ గాంచి వినీతుఁడై వచిం
చె మునివరేణ్యుఁడై తనరు ♦ సిద్ధతపస్వి యగస్త్యుఁ డీయర
ణ్యమున వసించు నంచుఁ గథ ♦ లాదృతిఁ గొందఱు చెప్పుచుండఁగన్. ౩౦॥
క. వినుచున్నవాఁడ మునివర, వన మిది కడుగొప్ప దాట ♦ బ్రహ్మము నివసిం
చినచో టదెద్దియో యెఱుఁగను జ్ఞానధనుం డతం డ♦గస్త్యుఁడు వేడ్కన్.
తే. ఏప్రదేశమునం దుండు ♦ నెందు నతని
పావనాశ్రమ మలరారు ♦ బ్రహ్మమౌని
తమ రనుగ్రహమునిచి యా♦స్థలముఁ దెలిపి
పంపఁ బరివారయుతుఁడనై ♦ పయన మగుదు. 33 261
క. మునిపతి కభివాదనముల, నొనరుపఁబోయెద; నగస్త్యు ♦ నొగి సేవింపం
గను గోర్కి పెద్దదిగ నా, మనమునఁ జిరకాలముగ న♦మరియుండుఁ జుమీ.
క. ఆమునిపతి శుశ్రూషల, నేమమునం జేయఁజాలు ♦ నిర్మలభాగ్యం
బీమేని కున్న బాగని, యోమౌనీ! తలఁచువాఁడ ♦ నుల్లమునందున్. 3౪॥

మ. అని ధర్మాత్ముఁడు రామభద్రుఁ డనఁగా ♦ నమ్మాట లాలించి య
మ్మునినాథుండు సుతీక్ష్ణుఁ డెంతయును స♦మ్మోదంబునం బల్కె నా
తనితో; జానకితోడ నీవును సుమి♦త్రానందనుం డయ్యగ
స్త్యునిఁ గానం జనుఁ డంచు నేఁ బలుకఁగా ♦ నూహించుచుండందగన్.

క. దైవికముగ నీవేనను, నీవిషయము నడిగినాఁడ ♦ విఁక వత్సా! నీ
కావిషయమ్మును జెప్పెద, నావరముని యాశ్రమము ను♦దాశ్రమమునకున్.

తే. యామ్యభాగంబున న్నాలు♦గామడలను
జనినఁ గన్పడు నాసుద♦ర్శనుని వసతి
యాయగస్త్యుని యనుజాతుఁ ♦ డాతఁ డతని
వనము మిక్కిలి యున్నతిఁ ♦ దనరుచుండు. ౩౮౪ 266

సీ. అది బహుపుష్పఫ♦లాన్వితంబయి బహుపక్షినినాదసం♦భరిత మగుచుఁ
బిప్పలివనముగ ♦ వెలయుచు వేఱొక్క వనమునం దున్న ద♦వ్వనమునందుఁ
బలు తెఱంగుల తామ♦రల వన్నెమీఱెడు కొలఁకులు నిర్మల♦జలము వెలయు
నుండును హంసకా♦రండవములు చక్రవాకముల్ తనరారు ♦ వనమున నట

తే. నొక్కరాత్రి వసించి సూ♦ర్యుండు పొడువ
నవలఁ బయనంబుచేయు మ♦య్యాశ్రమమున
నుండి దక్షిణదిక్కున ♦ నురుతరవన
సంతతికిఁ బ్రక్కగ నొకయో♦జనము పోవ. ౨౧౪ 267

క. తనరెడు నగస్త్యు నాశ్రమ, వనమట బహువృక్షతతులు ♦ నళుల మనోజ్ఞం
బునగుఁ దదాశ్రమమున నీ,వును సీతయు లక్ష్మణుఁడును ♦ బొదలెడు కాంక్షన్.

క. అలరుచు నట విహరింపం, గల; రావనసీమయందుఁ ♦ గడు రమ్యములై
పలు తెఱఁగులభూరుహములు, వెలయుఁ జుమీ యాయగస్త్య♦ద్విజమునినాథున్.

క. కనుఁగొనఁ గోరిక కలదే, ననుపముకీర్తి! ప్రయాణ♦మయి యుత్తరుణం
బున నే చనుమా! యని య, మ్మునిపల్కిన నాలకించి ♦ ముద మలరంగన్.

చ. అనుజునితోడ రాముఁ డపు ♦ డమ్మునిఱేనికి మ్రొక్కి సీతతో
ననుజునితోడ నమ్మునికు♦లాధిపుఁ జూడఁ బ్రయాణమయ్యెఁ ద్రో
వను రమణీయభూరివన♦వారము మేఘమురీతి నున్న భూ
ధ్రనికరముం గొలంకులను ♦ రమ్యనదీతతిఁ బ్రీతిఁ జూచుచున్. ౨౬ 271

చ. అరిగె సుతీక్ష్ణమౌనిపతి ♦ యాదృతిఁ జూపిన దారిఁ బట్టి భూ
వరసుతుఁ డెంతయో సుఖము ♦ వర్ధిల మోదముతోడ; నంత సో
దరుఁ గని యిట్లుపల్కె సుకృ♦తంబులఁ జేయుచు మాన్యచిత్తుఁ డై
పరఁగు [1]నగస్త్యభ్రాతదగు ♦ వాసపకం బిదియే చెలంగెడున్. ౨౭ 272

---

1 అగస్త్యభ్రాతనామధేయము సుదర్శనముని యని యెఱుంగఁదగు.

ఆ. సందియంబె లేదు ♦ సహజ! సుతీక్ష్ణుండు, చెప్పినట్లె త్రోవ ♦ చిహ్నములును
గానవయ్యెఁ జక్కఁ♦గా ఫలభారంబు, వలన వంగి పిప్ప♦లులు తనరెడి. ౪౯

సీ. ఈవనంబులనుండి ♦ యెంతయుఁ బండిన పిప్పలి పండ్లదై ♦ యొప్పు కటుక
వాసన యిదె గాలి♦వలన వ్యాపించెడు నందందు మునులు హో♦మాదికార్య
ములకుఁ గాఁ గూర్చి రా♦సులుగా నమర్చిన యింధనములు పెక్కు♦లివిగొ యున్న
వి త్రోవ మునివర్యు♦ లెల్ల ఛేదింపంగ నై డూర్యమణికాంతి ♦ వఱలు దర్భ
తే. లివిగొ కనఁబడుచున్నవి ♦ కృష్ణమేఘ
శిఖర సంకాశమగుచు లే♦చిన మునీంద్రు
నాశ్రమాగ్నిశిఖల్ కన♦నయ్యె నివిగొ
యతనియాశ్రమమధ్యమ ♦ మగును నిదియె ౫౦ 274

సీ. పావనజలముల ♦ భూవిబుధులు స్నానమాడి స్వార్జితకుసు♦మావళులను
బుష్పబలిన్ భక్తిఁ♦బూన్కిఁ జేయుచునున్నవారు; సౌమ్య! మునీ♦శ్వరుఁడు చెప్ప
విన్న మాటలరీతి ♦ విపినమం దిట నగస్త్యానుజు నాశ్రమ ♦ మలరు; నిశ్చ
య మిమ్మునీంద్రుని ♦ యన్నయుఁ బుణ్యకర్మాభిరతుండయి ♦ యలరు నయ్య
తే. గస్త్యముని లోకహితమందుఁ ♦ గాంక్షఁ బూని
*తనకుఁ గలిగిన మృత్యువుఁ ♦ దపము బలిమి
నిగ్రహించి యీదిక్కును ♦ నిఖిలజనుల
కుండఁ దగినదిగాఁ జేసె ♦ నుద్యమమున. ౫౧ 275

ఆగస్త్యముని యిల్వలవాతాపులం జంపుట

క. మును పిట నిల్వల వాతాపినామకులు సహజు లుర్వి ♦ విబుధాంతకు లు
ర్విని వెలసిరి రాక్షసు లందు నిల్వలుఁడు నిర్ఘృణాత్మ♦తో నపుడపుడున్. 276

చ. ధరణిసురేంద్రరూపమును ♦ దాల్చి సుపర్వులభాష పల్కుచున్
గర మనురక్తి శ్రాద్ధమని ♦ బ్రాహ్మణులం దగఁ బిల్చుచుండు; సో
దరుఁడును మేషరూపమును ♦ దాల్చును వానివధించి వండి భూ
సురులకు శ్రాద్ధకర్మమును ♦ జొప్పు దొలంగక యుండఁ జేయుచున్. ౫౨ 277

సీ. భుజియింపఁగాఁ జేయు ♦ భూదివిజేంద్రుల నంత భుజించి బ్రా♦హ్మణులు మిగుల
సంతృప్తులై యుండ ♦ సహజుని వాతాపి నిల్వలుం డెంతయు ♦ నెలుఁగు తనర
వాతాపి! రమ్ము జ♦వంబున నని పిల్వ నతనివాక్యము విన్న♦యంత మేఁక
వలె నఱచుచు విప్ర♦వర్యుల కుక్షుల ఛేదించుకొనివచ్చుఁ ♦ జిత్రరీతిఁ
తే. గామరూపులు మాంసభ♦క్షకులు నైన, వార లిర్వురు గలిసి దు♦ర్వారరీతి
వేలకొలఁదిగ నిత్యము ♦ విప్రవరులఁ, జంపియున్నారు సుంతయు ♦ శంక లేక.

క. సుర లంత నగస్త్యమునీశ్వరునిం బ్రార్థించి రతఁడు ♦ చని యిల్వలుఁ డా

* వాతాపి ఇల్వలుఁడు అను రక్కసులవలనఁ గలిగిన మరణమునని గ్రాహ్యము.

దరమునఁ బిలువఁగ నంగీకరించి వాతాపిఁ గుడిచెఁ ♦ గరినాత్ముఁ దమిన్. ౬౨

క. అంతట శ్రాద్ధము ముగియఁగ, సంతృప్తియె మీకు మాని♦చంద్రా! యని దు
స్స్వాంతుం డిల్వలుఁ డడుగన్, సంతృప్తియె నాకుననుచు♦త్మానురుఁడనియెన్.

తే. ఉత్తరాపోశనం బిచ్చి ♦ యురునినాద, మడర సోదరు రమ్మని ♦ యఱచె; నంత
మునియు ధీమంతుఁ డౌటఁ ద♦మ్మునిని బిలుచు, విప్రఘాతకునిల్వలు♦ వేగచూచి.

క. అలరుచుఁ బ్రహాస మొనరిచి, పలికెన్ మేషతనువొంది ♦ త్వద్భ్రాత మహా
బలశాలి నాదు కుక్షిస్థలమున జీర్ణించి [1]యమని♦శాంతము నొందెన్. ౬౪

క. అనుజుం డతఁ డేలాగున, దనుజా! వెడలంగ నేర్చుఁ ♦ దప్పెం గార్యం
బని తమ్మునిమృతిఁ దెల్పెడు, మునివాక్యము వినుచు రోష♦మునసిల్వలుఁడున్.

చ. ముని వధియింపఁ బూని ద్విజ♦ముఖ్యునిపైకిఁ జనంగఁ బ్రజ్వల
ద్ఘనతరతేజమొప్ప శుచి♦కల్పముగాఁ దగు కంటఁ జూచె న
ద్దనుజుఁడు దానిచే మడిసెఁ ♦ దన్మునిసోదరు నాశ్రమం బిదా
వనములు సత్తటాకములు ♦ వర్ణ్యములై తగియున్న వీస్థలిన్. ౬౬ 284

క. అనుజా! విను బ్రాహ్మణులం, దనుకంపన్ దుష్కరం బె ♦ యగుకార్యం బీ
మునియన్న చేసె నాతని,యనుజుఁడె యీయాశ్రమమున ♦ నలరుంజుమ్మా. ౬౭

క. అనియిట్లు శ్రీరఘూద్వహుఁ, డనుజునితోఁ బల్కుచుండు ♦ నంతట సూర్యుం
డును జనియె నస్తగిరిదా,పునకున్ సంధ్యాసమయము ♦ పొలిచెన్ ద్వరఁగన్.

తే. అపుడు వారిద్ద రచ్చట ♦ నపరసంధ్య
శాస్త్రవిధివార్చి మునివరా♦శ్రమముఁ జొచ్చి
యతని కభివాదనముసేసి; ♦ రంత రాముఁ
డతనిచేఁ బూజితుం డయ్యె ♦ నమ్మునియును ౭౦ 287

క. ఫలమూలము లిడినం దిని, యలఘుముదంబొప్ప, నాత్రి♦యామ నచట ని
మ్ములఁ బుచ్చి తెల్లవాఱిన, జలజహితుం డచ్చకాంతి ♦ సాంద్రుం డగుచున్.

క. తనదారఁగ రాముం డమ్ముని వీడ్కొనిపోవఁ దలఁచి ♦ మ్రొక్కి మహాత్మా!
చనియెన్ రాత్రి సుఖంబుగఁ, జనఁదలఁచితి నీదు నగ్ర♦జన్ముని కడకున్. ౭౨

క. గురుఁడుగదా! మీకమ్ముని,వరుఁ డికఁ బోవలయుఁ బోయి ♦ వచ్చెద నాజ్ఞన్
గరుణింపు మన్న నట్లే, గురుఁ గానంజను మటన్నఁ ♦ గోరిక లలరన్. ౭౩ 290

క. మునుపు సుతీక్ష్ణుఁడు చెప్పిన,వనిఁ జూచుచు నాపథమున ♦ భార్యాయుతుఁడై
యనుజుఁడు వెఱుంద రాఁగాఁ, జనియెన్ మునిచంద్రుఁ గాంచు♦సంతసమలరన్.

సీ. వనమునం దచట నీ♦వారముల్ పనసలు తాళముల్ తిమిశాఖ్య ♦ తరువరములు
వకుళముల్ ఖదిరముల్ ♦ వరుసఁ గానుఁగుచెట్లు నిప్పలుబిల్వమ్ము♦లొప్పుమిగులు

1 గతస్య యమసాదనమ్-అనిమూలము.

తిందుకద్రుమములు ♦ పొందుగ వెలయుచుఁ బుష్పితాగ్రలతలు ♦ పూచియున్న
శాఖాగ్రములనెల్ల ♦ సందు లేకుండఁగ వ్యాపించియును దగ ♦ నతఁడు చూచె;
తే. మఱియు బహువిధభూరుహ ♦ మండలములు
పందలకొలంది నింపుగా ♦ వఱలుచుండఁ
గాంచె నందొక కొన్నివృ ♦ క్షమ్ములు కరి
కరవిసిప్ర్పాతితములయి ♦ కానఁబడియె. ౭౬ 292

క. తరువులఁ గొన్నిటఁ గోఁతులు, చరియించుచు నుండెఁ బక్షి ♦ సంతతి మదవి
స్ఫురితంబై శతసంఖ్యఁగఁ, దరువుల ధ్వనిఁ జేయుచుండెఁ ♦ దమితోసంతన్.

క. తనవెంట వచ్చు శ్రీవర్ధను లక్ష్మణుఁ గాంచి [1] తెల్లఁ ♦ దామరలవలెన్
దనరారు నయనములు గల, వనజాప్తకులాభరణము ♦ పలికెం దమితోన్.

చ. తరువులు స్నిగ్ధపత్రసము ♦ దాయమనోజ్ఞములై చెలంగుటన్
గరువము మాని పక్షిమృగ ♦ కాండము శాంతము గల్గియుంట నిం
దరయఁగ భావితాత్ముఁడగు ♦ నట్టి యగస్త్యమునీంద్రువాస మి
ప్పరిసరసీమ నున్నదని ♦ బాగుగఁ దోఁచెడి నాకుఁ దమ్ముఁడా. ౭౯ 295

సీ. వింధ్యభూధ్రమును స్తం ♦ భించి యద్దాననే జగతి నగస్త్యుఁడన్ ♦ సద్యశంబుఁ
బడసెనో యామునీ ♦ శ్వరుని యాశ్రమమిదే కనఁబడియెడి; మార్గ ♦ మునజనించు
కష్టములం దొలఁ ♦ గంజేయుచుండుఁ జూ హోమాగ్నిధూమమే ♦ యొక్కరీతి
నిందు వ్యాపించియే ♦ యొసఁగెవల్కలములు వరుసఁ జెట్లకుఁ గట్టఁ ♦ బడియెమృగవి
తే. తతులు శాంతంబులై యున్న ♦ వతులరీతిఁ
బక్షు లఱచుచు నున్నవి ♦ [బ్రహ్మమాని
సుప్రభావమ్మునన్ రాక్ష ♦ సులును దీనిఁ
గాంతు రేకాని చొరనేర ♦ రింతయేని] ౮౧ 296

తే. అట్టి మునినాయకుని దగు ♦ నాశ్రమ మిదె
యీమహాపుణ్యకర్ముఁ ♦ డీదెసఁ గయి
కొనిన యప్పటినుండి యీ ♦ దనుజులు పగ
మాని శాంతగుణంబును ♦ బూని రిందు. ౮౩ 297

క. వినుమా యగస్త్యుఁ డిక్కని, మునిపేరిట నామధేయ ♦ మును బొంది ప్రసి
ద్ధిని గాంచెఁ గ్రూరతరులగు, దనుజులకుం జూడరాక ♦ తా లోకములన్.

క. గిరిపతివింధ్యమ్ము దివాకరుమార్గం బడ్డగింపఁ ♦ గాఁ బూనియు నే
పరమర్షి యాజ్ఞఁ గొనుటం, బెరుగక నిల్చినదొ చూడ ♦ వింతఁగ ననుజా.

తే. లోకవిఖ్యాతకర్ముఁడై ♦ శ్రీకలితుఁడు
నగుచు దీర్ఘాయువును బొందు ♦ నాయగస్త్య

1 శాం. మో. రాజీవలోచనః-అనిమూలము.

మునిది సుమ్మా వినీతస♦జ్జన నిషేవి
తంబయిన యాశ్రమంబిది ♦ [1]తగియెడి సిరి. ౮౬ 300

మ. ఇతఁడే లోకసుపూజ్యుఁడై సుజనుఁడై ♦ యెల్లప్పుడున్ సాధుసం
తతికిన్ మేలె యొనర్పఁగోరు మనమీ ♦ ధన్యాత్మునిం జేరినన్
గృతకృత్యాత్ములఁ జేయు లోకమున స♦త్కీర్తిం దగంజేయుఁ జు
ష్మతులంబై తగ నిందె యుండి ముని నీ♦యారాధ్యు సేవించుచున్. ౮౭౪

క. వనవాసశేషమును నీ, తనిచెంతనె పుచ్చువాఁడ ♦ ధన్యమతీ! యీ
తని నిర్జరగంధర్వులు, మునిసిద్ధులు గొల్చువారు ♦ ముద మలరారన్. 302

సీ. ఆహారనియతిచే ♦ నమరితపస్సును గావించునతఁ డిందుఁ ♦ గల్లలాడు
వాఁడును క్రూరుండు ♦ వంచకుండును ఘాతకుఁడు శాస్త్రమార్గంబు ♦ విడిచి స్వేచ్ఛ
వర్తించువాఁడును ♦ బ్రదుకంగనేర రిమ్ముని మహత్వం బిట్టి♦దని యెఱుఁగుము
క్రతుభుజుల్ యక్షులు ♦ కాకోదరంబులు పక్షులు భోజనా♦పేక్షనియతిఁ

ఆ. గనఁగఁ జేసి ధర్మ♦మునె యాచరింపుచు, దానిఁ గొల్వ నిచటఁ♦దమి నివాస
మొప్పఁ జేసికొనుచు ♦ నిప్పుడు నున్నట్లు, వినినవాఁడ నిందుఁ ♦ గనెద నిట్లు.

చ. వినుమిట సాధుచిత్తులగు ♦ విప్రులు భక్తిఁ దపంబు సేసి సి
ద్ధినిఁ గని మానుషంబయిన♦దేహముఁ దాల్చి దివాకరాభమై
తనరెడి వ్యోమయానసము♦దాయము నెక్కి దివంబు నొంది, రి
మ్మునివరు నాశ్రమస్థలిని ♦ మోదమునం దముఁ గొల్చువారికిన్. ౯౨౪ 304

తే. కరుణ దివిజులు దేవయ♦క్షత్వములను
బహువిధములగు రాజ్యాధి♦పత్యములను
నిత్తు రిటఁ జేరితిమి నీవు ♦ నిపుడె మునికిఁ
జెప్పు నే సీతతోడ వ♦చ్చినతెఱంగు. ౯౮ 305

పదునొకండవ సర్గము సంపూర్ణము.

౧౨-వ సర్గము.

శ్రీరాముఁ డగస్త్యాశ్రమమును బ్రవేశించుట.

చ. అనవిని రాఘవానుజుఁ డ♦హార్యతపోధనుఁడైన యాయగ
స్త్యునిదగు నాశ్రమస్థలిని ♦ జొచ్చి మునీంద్రునిశిష్యు నొక్కనిం
గని నికటంబుఁ జేరి నృప♦కాంతుఁడు పంక్తిరథుండు భూస్థలిన్
దనరు దదగ్రసూనుఁడు [2]ని♦తాంతబలాఢ్యుఁడు రాముఁ డిత్తఱిన్. ౧౪ 306

క. మునినాథు నగస్త్యునిఁ దాఁ, గనఁ గోరి కళత్రమైన ♦ క్ష్మాపుత్రికతో

---

1 శ్రీమాన్ వినీతజనసేవితః-అనిమూలము. 2 జ్యేష్ఠస్తస్య సుతో బలీ-అనిమూలము

డను వచ్చినాఁడు లక్ష్మణుఁ, డనువాఁడను నేను రాము ♦ననుజుఁడ హితుఁడన్.
క. [1]అనుకూలుఁడ భక్తుండను, మునిపుత్త్రా! రాఘవునకు ♦ ముద మొనఁగూర్పం
గను జాలిన కృత్యంబుల, నొనరుచుచుందును సతంబు ♦ నొక్కవిధమునన్.
క. జనకునియానతి మునివర, మును మే మీ భయదవిపిన♦మును జొచ్చితి మి
మ్మునిచంద్రుని మహితాత్ముని, గనఁదలఁచితి మివ్విధంబుఁ♦గరుణఁ దెలుపుమా.
చ. అనవిని యాతపోధనుఁడు ♦ హర్షముపొంగఁగ నట్లె యంచు నా
యనకలవార్తలం దెలుప ♦ నగ్నిగృహంబున కేగె; నాయగ
స్త్యునిమది కెంతొ సమ్మతిని ♦ నొప్పుగఁ గూర్పఁగఁజాలుశిష్యుఁ డో
య్యన నటుచొచ్చి మానినివ♦హాధిపు దుష్ప్రసహున్ దపోధనున్. ౯౪ 310
క. కని లక్ష్మణుండు చెప్పిన, యనువున రఘురామురాక ♦ నతనికిఁ దెల్పన్
మనమునఁ దలంచి కరయుగ,మును మోడ్చి వచించె వినయ♦మున మునివర్యా.
సీ. దశరథభూనాథ♦తనయులు రామలక్ష్మణులు నా జనకభూ♦కాంతుతనయ
యగు సీతయును మన♦యాశ్రమంబును జొచ్చి రయ్యరిసూదను♦లనఘ!నిన్నుఁ
గనఁగోరి యున్నారు ♦ గావున నీకిఁక జేయవలసినకార్యంపు♦భంగి నెల్ల
నానతి యిం డన ♦ నాతనివలన రాఘవుఁడు సౌమిత్త్రి భా♦గ్యవతి సీత
తే. వచ్చుట నెఱింగి యాతని♦వలను చూచి
నాయదృష్టవశంబున ♦ నన్నుఁ జూడఁ
జాలకాలంబునకు రఘు♦సత్తముండు
వచ్చినాఁ డాతఁడు నిట రా♦వలయు ననుచు. ౧౦ 312
క. చిరకాలమునుండి హృదం,తరమునఁ గోరుచునె యుంటిఁ ♦ దవ్వరఁగాఁ బొమ్మా
తరుణీమణి భూపుత్త్రియు, నిరువురు సోదరులుఁ బూజ్య♦లే యగుదురు సూ.౧౧
క. త్వరితముగ వారి నాసరి,సరమునకుం దోడితెమ్ము ♦ జాగేల మహీ
వరులను బూర్వమె చేర్పక, విరామముం జేసితేల ♦ విప్రకుమారా. ౧౧౪ 314
చ. అనియిటు ధర్మవేత్తయగు ♦ నమ్మునిపల్కిన జాగుసేసినం
దునఁ గయిదమ్మిమోడ్చి యిదె ♦ తోడ్కొనివచ్చెద నంచు భక్తిమైఁ
దనకరయుగ్మమున్ ముడిచి ♦ తత్క్షణమే చని రాముతమ్మునిం
గని రఘురాముఁడేడ? ముని♦కాంతునిఁ జూడఁగ నిష్టరాఁ దగున్. ౧౩ 315
క. తానే లోపలికేగం,గా నొ నని పల్కి వినుచుఁ ♦ గడువడిఁ జని య
మ్మానికుమారునితో నృపసూనుఁడు కనిపెట్టి యున్న♦చోటికి నచటన్. ౧౪
చ. జనకజఁ గూడియున్న నృప♦సత్తముఁ జూపెను బ్రహ్మచారికం
త నతఁడు ప్రశ్రయం బలరఁ ♦ దద్రఘువర్యునిఁ బూజనీయుఁ జ

1 భార్యా త్వవరజో హితః, అనుకూల శ్చ భక్త శ్చ-అనిమూలము.

క్కనివిధిఁ బూజలం దనిపి ♦ గ్రన్నన లోనికిఁ దోడుకొంచుఁ బో
యెను; సహజన్ముతోడ మిథి ♦ లేశునిపుత్త్రికతోడ రాముఁడున్. ౧౯ 317

సీ. తాను బ్రవేశించెఁ ♦ దత్స్థలంబున శాంతమును గన్న హరిణాళిఁ ♦ గనుచు నంత
నయ్యాశ్రమమున బ్ర ♦ హ్మస్థానమును, నగ్ని విష్ణుశతక్రతు ♦ విధుదివాక
రులస్థానములఁ గుబే ♦ రునిస్థానమును, భగుండను దేవతాస్థాన ♦ మును మఱియును
ధాతృవిధాతృవా ♦ తస్థానములను శేషస్థానమును బ్రభా ♦ శాలియైన
తే. యయ్యనంతుని స్థలము గా ♦ యత్త్రి స్థలము
వసునివాసంబు, మహితుండు ♦ పాశహస్తుఁ
డైన వరుణుని స్థలము ష ♦ డాననుని ని
వాసమట్టులె ధర్మని ♦ వాసముఁ దగ. ౨౦॥ 318

చ. కనుచును బోవుచుండఁగ న ♦ గస్త్యమహర్షియు శిష్యసంఘముల్
వెనుకనె రాఁగ రాముఁ గను ♦ వేడ్క నెదుర్కొనె, రాముఁ డంతటన్
ఘనతరతేజము ల్వెలయుఁ ♦ గ్రాలు మునీంద్రులముందు వచ్చు న
మ్మునిపతి నయ్యగస్త్య నతి ♦ మోదము మీఱఁగఁ గాంచి యంతటన్. ౨౧॥
చ. సిరి వెలయంగనున్న తన ♦ చిన్నిసహోదరుఁ గాంచి లక్ష్మణా !
పరమతపస్వి వచ్చెడిని ♦ భవ్యతమాయతకాంతి రూపవి
స్ఫురితుని నీతనిన్ సుకృతి ♦ పుంజతపంబులకెల్ల స్థానమై
పరఁగు నటంచుఁ జూచెదను ♦ భద్రములెల్లఁ జెలంగు నింతటన్. ౨౩ 320

చ. అనుచు మహాభుజుండు దివ ♦ సాధిపవర్చసు నయ్యగస్త్యునిన్
గని పరమప్రమోదము త ♦ గం జని యాతనిపాదపంకజం
బును గరమర్థిఁ బట్టుకొని ♦ భూరితరంబగు భక్తి మ్రొక్కె *శ
త్రునికరకాలుఁ డా రఘువ ♦ రుండును ధర్మవిదుత్తముం డొగిన్. ౨౪॥ 321
క. కరములు మోడిచి నిలిచెన్, దరణీమణితో సుమిత్ర ♦ తనయునితోడన్;
ధరణీసురమౌనియు రఘువరు నాతిథ్యమునఁ గొనుచుఁ ♦ బరవస మలరన్. ౨౫
ఆ. ఆసనం బొసంగి ♦ యర్ఘ్యపాద్యము లిచ్చి, కుశలమడిగి యుచితఁ ♦ గూరుచుండఁ
డని వచించి యంత ♦ నగ్నికృత్యంబుల, జరపి వారికెల్ల ♦ సలిపెఁ బూజ. ౨౬॥
క. వానప్రస్థులధర్మముఁ, బూని ఫలంబులను మూల ♦ ముల భుక్తికి నై
మాని యొసంగెను బిదపన్, దానే తొలిఁ గూరుచుండె ♦ ధర్మ మెఱుఁగుటన్.
తే. హస్తములు మోడ్చి కూర్చుండి ♦ నట్టి రాము
ధర్మకోవిదుఁ గని పల్కెఁ ♦ దమి మునీశుఁ
డార్య వైశ్వదేవమ్ము స ♦ మాచరించి
యర్ఘ్యము నొసంగి పూజింప ♦ నౌ నతిథిని. ౨౭॥ 325

* తస్యపాదౌ పరంతపః-అనిమూలము.

క. కాకుత్థ్సా! మునియగువాఁ, డీకరణి సమాచరింప ♦ కిం కొక రీతిం
గైకొని యతిథికిఁ దగు పూజాకృత్యము తోఁచినట్లు ♦ సల్పనయేనిన్. ౨౯

-ఆగస్త్యుఁడు రామునకు దివ్యాస్త్రము లిచ్చుట.-

*క. అనృతపు సాక్ష్యముఁ బల్కిన, మనుజునికరణిన్ స్వకీయ♦మాంసమ్మునె తాఁ
దినుఁ బరలోకంబునఁ గావున నిట్టులె యతిథిపూజఁ ♦ బోలును జేయన్. ౩౦

సీ. నీవు రాజవు లోక♦నిచయంబునకు మహారథుఁడవు ధర్మాచ♦రణపటిష్ఠుఁ
డవు పూజఁ గొనఁదగు♦దువు మాన్యుఁడవు రామ యిట్టి ప్రియాతిథి♦వెన్న నీవు
ప్రాప్తించితివి నాకుఁ ♦ బరమభాగ్యంబున నని పల్కి దివ్యఫ♦లాళిమూల
ముల సుమంబుల వనం♦బులఁ గల్గు నితరపదార్థంబులను విధి ♦ తప్పకుండ
తే. రామునకు నిచ్చి పూజించి ♦ ప్రేమ మఱియుఁ
బలికె నరపుంగవా! దివ్య♦భర్మరత్న
భూషితం బిది చాపంబు ♦ భూరితరము
వైష్ణవము విశ్వకర్మసం♦భవము సుమ్ము. ౩౧ 328

క. హరిదశ్వకరణి వెలిఁగెడు, శరమియ్య దమోఘమగును ♦ శతధృతిదత్తం
బురుతరముసుమ్ము మఱి శిత, శరసంపూర్ణములు వహ్ని♦సమభాసురముల్. ౩౨

తే. శరము లక్షయము లగుచు ♦ సతము గ్రాల
నున్న తూణీరయుగ మిది ♦ మున్ను జంభ
శత్రు విచ్చెను స్వర్ణకో♦శంబు భర్మ
భాసురము ఖడ్గ మిది జంభ♦వైరి యొసఁగె. ౩౩ 330

చ. సరసిజనేత్రుఁ డీమహిత♦చాపముఁ బూని రణంబునందు దే
వరిపుల సంహరించి సుర♦వర్యుల కుజ్జ్వలసంపదల్ మనో
హరగతి నిచ్చెఁ దొల్లి జయ♦మందఁగ నీ ధనువున్ శరంబు భీ
కరవరఖడ్గతూణములు ♦ గైకొను మింద్రుఁడు వజ్రముఁ బలెన్. ౩౪ 331

క. అనిపల్కి మహాతేజుఁడు, ఘనశక్తి యగస్త్యమౌని♦కాంతుఁడు శ్రీరా
మున కవ్వరాయుధంబులఁ, గొనుమా యని యిచ్చి మరలఁ♦గూర్మిం బలికెన్.

పండ్రెండవ సర్గము సంపూర్ణము.

౧౩-వ సర్గము.

-రాముఁ డగస్త్యాశ్రమమునుండి పంచవటికి బయలుదేరుట-

క. రామా! సౌమిత్రీ! మీ, రీమానినితోడఁ గూడి ♦ యిటు మ్రొక్కఁగ నేం
తేమది భక్తిని వచ్చితి, రీ మన్నన కలరినాఁడ ♦ నెంతయుఁ బ్రీతిన్. ౧ 333

---

* దుస్సాక్షీవ పరే లోకే స్వాని మాంసాని భక్షయేత్-అనిమూలము.

సీ. మార్గంబు నడుచు శ్ర♦మంబున మేను స్వేదము పోసి మిగుల బా♦ధలఁ గనంగఁ
జేయుచున్నది యిదె♦సీతయు సుకుమారి శ్రమముకోర్వక యె వి♦శ్రాంతిఁ గోరు
చున్న దియ్యెడ నను♦టూహింప స్పష్టమై కనుపట్టుచున్నదీ ♦ కాంత మిగుల
సుకుమారి కష్టముల్ ♦ సోఁకఁగా బాధల నందినయది గాదు ♦ సుందరాంగి
తే. పతిపయింగల నెయ్యంబు♦వలనఁ దాను
బురికొలుపఁబడి బహుదోష♦పుంజములకు
వాసమగు విపినమునకు ♦ వచ్చియున్న
దీమె యిందెట్టు లలరునో ♦ యింపుమీఱ. 334

క. నీ వవ్విధమును దమితోఁ, గావింపుము దుష్కరము ♦ కార్యము నీతో
నీవిపినమునకు వచ్చుట, నీవిమలాంగియె యొనర్చె ♦ నెంతయుఁ బూన్కిన్. ౩

క. పెనిమిటి భాగ్యాదులతోఁ, దనరిన నలరింతు రతని ♦ దశ మాఱినచో
వనితలు దిగవిడుతురు సూ, గన రామా! సృష్టిమొదలు♦గా నెలఁతలకున్. ౩౬

ఆ. ఇది స్వభావకర్మ♦మే యగు వనితల, మనసు మెఱుపుఁదీఁగె♦మాడ్కిఁ జంచ
లతను గాంచుఁ బ్రేమ♦లత నశ్రై పదలును, గానఁ గత్తివాఁడి♦కరణినుండు. ౩౭

క. వెనుకకుఁ ముందుం జూడక, పని దేనిని గాని చేయఁ ♦ బాటుపడును గా
వున గరుడానిలులకు మించిన వేగము గల్గియుండు ♦ సిద్ధము రామా. ౮

సీ. నీభార్యకన్ననో ♦ నిఖిలదోషమ్ముల యం దొక్కఁడైన లే♦దరయ నీమె
శ్లాఘింపఁదగినది ♦ సాధ్వీశిరోమణి యని యరుంధతిరీతి ♦ ననఁగఁదగును
శత్రునిషూదనా! ♦ సరసమతీ! రామ! సౌమిత్రితోడ నీ♦సాధ్వితోడ
వచ్చి యీస్థలమున ♦ వసియించుటం జేసి యీయాశ్రమస్థల ♦ మెల్ల నిపుడు
తే. భూషితంబయ్యె నని ముని♦పుంగవుండు
పల్కఁ గరములు ముకుళించి ♦ ప్రజ్వరిల్లు
చున్న శుచిరీతి వెలుఁగుచు ♦ నున్నమౌనిఁ
గాంచి రాముఁడు వినయంబు ♦ గ్రాలఁ బలికె. ౯ 339

క. అనుజునిగుణములు భార్యా, ఘనగుణములఁ జూచి మౌని♦కాంతుఁడు వరదుం
డనఁబడు నీ వలరెతి కావున ధన్యుఁడ సుకృతమతిని ♦ బోలఁగ నైతిన్. ౧౦

తే. అనుగృహీతుండనైతి నెం ♦ దాశ్రమంబు
గట్టుకొన సుఖమెంతయుఁ ♦ గాన నగునొ
యట్టిస్థలమును జెప్పు మ♦య్యాది వనాళిఁ
దనరి యాపన్నవృద్ధిఁ బొం♦దనగుఁ జుమ్ము. ౧౧ 341

చ. అనవిని ధర్మచిత్తుఁడగు ♦ నమ్ముని యొక్కముహూర్త మాత్రలో
నన తలపోసి సర్వము మ♦నంబునఁ దోఁచుట ధీరుఁడై వచిం
చెను ఫలమూలసంతతిని ♦ శీతజలంబుల నొప్పి రెండుయో
జనములదూరమందు మృగ♦సంఘయుతంబగుచోటు రాజిలున్. ౧౨ 342

క. సిరులం దులఁ దూఁగుచు నా, ధరణియుఁ బంచవటి యనఁగఁ ♦ దనరారుమహీ
శ్వర! నీవు వీరిఁ దోడ్కొని, యరిగి సుఖాశ్రమపదంబు ♦ నందాకచోటన్.

తే. కట్టుకొని తండ్రి చెప్పిన ♦ కరణి వాక్య
పాలనము చేయుచుఁ మనో ♦ వాంఛ తీఱ
నందుఁ గ్రీడించుచుండుమా ♦ యాస్థలంబు
నీకు సుఖహేతువై యుండుఁ ♦ గాక రామ. ౧౪ 341

సీ. రాఘవా! యద్దశ ♦ రథుఁడు కావించిన సమయమురీతి వ ♦ నమున నుండఁ
దగినట్టి యాచతు ♦ ర్దశవత్సరంబులయం దించు మించుగా ♦ నరిగెఁ జాల
కాలంబు ప్రతిన చ ♦ క్కఁగఁదీర్చుకొని నీవు రాజ్యంబునొంది మ ♦ రలసుఖంబు
గా నుండఁగలవు రా ♦ ఘవ! యా యయాతిచందమున నీజనకుండు ♦ తనకుఁ బెద్ద

తే. తనయుఁ డైనట్టి నీచేతఁ ♦ దనప్రతిజ్ఞఁ
దీర్చుకొనియెనుగాన క్షి ♦ తిప్రభుండు
ధన్యుఁ డయ్యెను; విను నాకు ♦ దశరథుపయిఁ
గల్గు నెయ్యంబునం దప ♦ కలితమహిమ. ౧౫ 345

క. జరగిన యా వృత్తాంతముఁ, బరిపూర్ణముగా నెఱుంగఁ ♦ బడియెం జుమ్మీ
పరమకృపాకర! శ్రీరఘువర! యింకొకమాటఁ జెప్ప ♦ వలసె న్నాకున్. ౧౬

చ విసుము తపఃప్రభావమున ♦ వేడుకతోడఁ ద్వదాశయంబు నేఁ
గనుఁగొనినాఁడ సర్వమును ♦ గావున నిందును నన్నుఁగూడి యుం
డను దగ సమ్మతించి రఘు ♦ నాథ! త్వదాశయ మెల్లఁ గాంచి పొ
మ్మని వచియించినాఁడను సు ♦ ఖార్హముగాఁ దగుచోటి కిత్తఱిన్. ౧౭ 347

ఆ. ఆవనప్రదేశ ♦ మత్యంతరమణీయ, మగును వేడ్క నందు ♦ నవనితనయ
విమలచిత్తమున ♦ విహరింపఁ గలదు శ్లాఘ్యంబు దాపునం దె ♦ యలరునదియు.

సీ. ఆపంచవటికి న ♦ త్యంతసమీపంబునందు గోదావరి ♦ యనునదియును
బ్రవహించుఁ గావున ♦ వనజాతనేత్ర సీతయు నదిదాపునఁ ♦ దాను క్రీడ
సేయంగవచ్చు; నా ♦ క్షితి మూలఫలములు సర్వకాలం బుండు ♦ సకలపక్షి
జాతులు గలవు ని ♦ ర్జనముగా విలసిల్లు నో దీర్ఘబాహూ! య ♦ దొప్పుఁ బుణ్య

తే. మగుచు రమణీయమై గాన ♦ ననుఁగుఁబత్ని
యుతముగా నీవు వసియింప ♦ నొప్పు నందు
నార్తరక్షణశక్తుండ ♦ వైననీవు
పంచవటియందె నివసింప ♦ వలయుఁ జుమ్ము. ౨౨ 349

క. వినుమా! యట వసియించుచు, మునివర్యులఁ బ్రోవఁగలవు ♦ ముందిదిగో య
వ్వనమలరు నిప్పచెట్లటఁ, గనఁబడు నో వీర! చూడఁ ♦ గల వవ్వానిన్. ౨౩

ఆ. ఆవనంబునుండి ♦ యరుగు ముత్తరమున, కందు వటమహీరు ♦ హంబు గలదు

దానికడకుఁబోవఁ ♦ దరువాత నాదారి, నాశ్రయించి ముందు♦నరిగి తేని. ౨౩౪
క. ఉన్నతభూమియుఁ గన్పడు, నన్నెలవును నెక్కి నొక్క♦యద్రివరము నీ
కన్నులకెదుటం దోఁచు న,మున్నతసుగుణా! యనంత♦రోర్వికిఁ జెంతన్. ౨౮
క. విలసిల్లుఁ బంచవటి యను, స్థలమందలి వనములెల్ల ♦ సమధికపుష్పం
బుల నొప్పుచుండునని ముని, పలుకన్ విని రఘువరుండు ♦ ప్రమదం బలరన్.
క. ఋతవాదియైన యమ్ముని, శతముఖుఁ బూజించి పాద♦సరసిజముల కు
న్నతభక్తి మ్రొక్కి లక్ష్మణు, సతిఁ గూడి యనుజ్ఞవడసి ♦ సత్వరగతితోన్.
తే. పంచవటి కేగె నంత భూ♦పతికుమారు, లిరువు రమ్ములపొదుల నెం♦తేనిపూన్కిఁ
దాల్చి ధనువులఁ బట్టి య♦త్తపసి చెప్పి, నట్టి త్రోవ హెచ్చరికల♦నరిగి రంత.

పదమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౪ - వ సర్గము.

జటాయుదర్శనము. అతఁడు రామునకుఁ దనవృత్తాంతమును దెల్పుట.

చ. అరుగుచు నంత రాముఁడు [1]భ♦యంకర శౌర్యము దీర్ఘకాయముఁన్
బరఁగఁగ నున్నగృధ్రమును ♦ బంచవటీనికటంబునందుఁ గాం
చె; రఘుకులైకవీరు లోక ♦ సిద్ధవటద్రుమసంస్థుఁ గాంచి భీ
కరసురవైరిగాఁ దలఁచి ♦ గాఢరవంబునఁ బల్కి రిద్విధిన్. ౧౪ 356
చ. ఎవఁడవు నీవు మత్త్రిపయి ♦ నేల వసించెద వన్న వారిగృ
ధ్రవరము గాంచి చాలమధు♦రంబగు వాక్కతిఁ బ్రీతిఁ బుట్టఁజే
యువిధమునన్ రఘూత్తముని ♦ నోయన్య వత్స! యటంచుఁ బిల్చి భూ
పవరుఁడు మీకుఁ దండ్రియయి ♦ భాసిలు [2]నాజికి నేను మిత్రుఁడన్. 3 357
క. జనకునకు వయస్యునిఁగా, నను నెఱుఁగుము వేఱుగా మ♦నంబునఁ దలఁపం
జన దనఁ బితృసఖునిఁగ నా,తనిఁ దలఁచుచుఁ బూజచేసి ♦ దా నెచ్చరికన్.
క. కులనామంబుల నడుగన్, దొలినుండియు భూతసంత♦తులు పుట్టుట ని
మ్ములఁ జెప్పఁదలఁచి తనదా, కులమును జెప్పంగఁబూని ♦ కోరికఁ బల్కెన్.
క. విను మాదినుండి యిజ్జగ, మున దీర్ఘభుజా! ప్రజేశ♦ముఖ్యులుగా నుం
డినవార లెవ్వరెవరో, వినిపించెద దాని విన్న ♦ వేడుక కలుగున్. ౬ 360
సీ. వారిలోఁ గర్దమా♦హ్వయుఁ డాద్యుఁడగునంత విక్రీతశేషులు ♦ [3]వితతపుత్రుఁ
డయి శౌర్యశాలియు ♦ నగు సంశ్రయుండను స్థాణు మరీచ్యత్రి♦సంజ్ఞలు మఱి
యతిబలుండగు క్రతు♦వనువాఁడును బులస్త్యుఁ డంగిరసుండును♦నటు ప్రచేత
సుఁడు పులహుండు ద♦క్షుఁడు వివస్వతుఁడు ప్రజాపతులైరి; తే♦జమున వెలయు

---

1 గృధ్రం భీమపరాక్రమమ్-అని మూలము. 2 ఆజి=అజమహారాజుకొడుకు దశరథుఁడు.
3 వితతపుత్రుఁడు=బహుపుత్రులు కలవాఁడు. బహుపుత్రశ్చ వీర్యవాన్-అనిమూలము.

ఆ. చును నరిష్టనేమి ♦ యను మఱి యొకపేరఁ
బరఁగు కాశ్యపుండు ♦ పతియు నయ్యె
దక్షునకును గీర్తిఁ ♦ దనరు వారఱువది
మంది తనయలౌట ♦ మనమెఱుఁగమె. ౬౫ 361

సీ. శుభమధ్యములుగాఁగ ♦ శోభిల్లుచుండిరి వారిలోఁ గశ్యప♦బ్రహ్మ ప్రేమ
నదితిని దితి దను♦వనుదానిఁ గాళికఁ దామ్రను మఱియుఁ గ్రో♦ధవశ మనువు
ననలను నెనమండ్ర ♦ నంతటఁ బెండ్లాడి; యాకన్యకలఁ గాంచి ♦ యతిశయప్ర
మదమునఁ బల్కె నో ♦ మానినులార! మత్సములను సుతుల ము♦జ్జగము లేలు
తే. శక్తిగలవారిఁ గనుఁడని ♦ సరసమతిని
బలుక నమ్మాట కదితి యర్థ♦వనిత దితియుఁ
గాళికయు సమ్మతించిరి ♦ గాని తక్కు
గల్గువారలు సమ్మతిఁ ♦ గాంచరైరి. ౬౬ 362

[1]క. పురుషవరా! గురుబాహూ!, పరజనసూదన! మహాత్మ! ♦ వరుస నదితి భా
స్కరులను బన్నిద్దఱ భీ,కరతేజుల శక్తియుతులఁ ♦ గాంచె న్మఱియున్. ౬౭

సీ. వసువుల నెనమండ్రఁ ♦ బదునొక్కరిని రుద్రులను నశ్విదేవత♦లను నిరువురిఁ
గనియె ముప్పదిముగ్గు♦రను దేవవర్యుల నీరీతి; దితియును ♦ భూరికీర్తి [?]బు
యుతులదైత్యులఁగాంచె♦నొగిమున్ను వనసముద్రములఁగూడినయాధ♦రాతలం
దైత్యులవశమునఁ ♦ దనరారుచుండెను; బరనిషూదన! హయ♦వదనుఁ డనెడు
తే. తనయునిం గాంచె దనువను♦తరుణి కాళి
కయును నరకునిఁ గాలకుఁ ♦ గాంచెఁ దామ్ర
యనెడు నాతియుఁ [2]క్రౌంచి భా♦సిని మఱి శుకి
శ్యేని ధృతరాష్ట్రినిం గాంచె ♦ మానినులను. ౬౮ 364

క. ఈయైదుగురును జగమున, నేయెడ విఖ్యాతిఁ గాంచి ♦ యెసఁగిరె రామా!
యా యేవురలోఁ గ్రౌంచియుఁ, గూయిడు గూబలను గాంచెఁ♦గోరికమీఱన్.

సీ. భాసపక్షులఁ గాంచె ♦ భాసియు శ్యేనియు మంచివీర్యంబున ♦ మించు డేగ
లను గృధ్రములను గాం♦చెను ధృతరాష్ట్రియు హంసలమఱికల♦హంసలఁ గనె
నామెయే [3]చక్రవా♦కాహ్వయపక్షులఁ గనియె శుభంబగుఁ♦గాక నీకు
రాఘవా! శుకియను♦రమణియు నతఁగాంచె నామెయు వినతను♦నాత్మజాతఁ
తే. గనియెఁ; గ్రోధవశ యనెడు♦కాంత మృగిని
నట్లె మృగమంద యనుదాని ♦ హరిని భద్ర

---

1 ఈపద్యమందలి రామవిశేషములన్నియు మూలోక్తములే యని తెలియఁదగు. 2 క్రౌంచి, భాసిని, శుకి, శ్యేని, ధృతరాష్ట్రి=ఈయైదుగురుకన్యలు తామ్ర యనుదానిపుత్రికలు. 3 చక్రవాకాంశ్చ భద్రం తే-అనిమూలము. అప్రసక్తవృత్తాంతానాదరప్రతిషేధాయ మధ్యే భద్రంతే ఇత్యుక్తిః-అనివ్యాఖ్య.

మదను మాతంగి శార్దూలి ♦ మఱియు శ్వేత
సురభిఁ గద్రువఁ గాంతయా ♦ సురసఁ గనియె. ౨౧౪ 366

సీ. నరవరా! యీపదు♦గురిలోన మృగకిని హరిణగణంబెల్ల ♦ నాత్మజత్వ
మొందెను; మఱి మృగ♦మందకు భల్లూకములుచమరాహ్వయం♦బులుజనించె
హరి యనుదానికి ♦ నతివేగమునఁ బాఱు వానరంబులు సింహ♦వార మట్లె
జనియించె నవ్వేల ♦ విను భద్రమద కిరావతి యను కాంత సం♦భవముగాంచె
తే. నామె కేలోకమున మేటి♦యై తనరెడు
నాగ మైరావతంబను ♦ నాము మలరఁ
బుట్టె మాతంగికిం గరుల్ ♦ పుట్టెఁ బురుష
సింహ! రఘువర్య! యవ్వేలఁ ♦ జెప్పువాఁడ. ౨౫ 367

క. తనయుల శార్దూలియుఁ దాఁ, గనె గోలాంగూలములను ♦ గడుభయదములై
తనరెడు వ్యాఘ్రంబుల; శ్వే,తనామ్నిగనె దిగ్గజముల ♦ దశరథతనయా. ౨౬

క. సురభికి రోహిణియు యశో,గరిమం దగుచున్నయట్టి ♦ గంధర్వియు ని
ద్దర్వురు పుత్రిక లుదయించిరి, *పరమశుభం బలరుఁగాక ♦ వరగుణ! నీకున్. ౨౭

సీ. అందు రోహిణి గాంచె♦నావుల, గంధర్వి హయరత్నములఁ గాంచె♦నంత సురస
పెక్కుశిరస్సుల ♦ వెలయు నాగంబులఁ గనియెఁ గద్రువయును ♦ గాంచెఁ బన్న
గంబుల, మనువను ♦ కాశ్యపునిల్లాలు, బ్రాహ్మణక్షత్రియ♦వైశ్యశూద్రు
లని ప్రశస్తిని గన్న ♦ మనుజులఁ గాంచెను ననలయుఁ బుణ్యఫ♦లాళిఁ దనరు
తే. వృక్షములఁ గాంచె; శుకికి న♦వ్వినత పౌత్రి
యగును, గద్రువ సురసకు ♦ నగును జెల్లె
లందుఁ గద్రువ శీర్షస♦హస్ర మలర
ధరణి భరియించు శేషుని ♦ దాను గనియె. ౩౦౪ 370

క. వినత కనూరుఁడు గరుడుఁడు, తనయులు ఖలగర్వహరణ ♦ ధాత్రీరమణా!
వినుమ య్యనూరునకు నేఁ, దనయుండను శ్యేని నాదు♦తల్లి యగుఁ జుమీ.

తే. అగ్రజుండగు సంపాతి ♦ యనెడుపక్షి
వర్యుఁడు; జటాయు వనుపేరఁ ♦ బరఁగువాఁడ
నేను వనవాసమందును ♦ నీవు కోరు
దేని సాయమొనర్చెద ♦ మాననీయ. ౩౨౪ 372

చ. వనమున నిందుఁ గ్రూరమృగ♦వారము రాక్షసు లుండువారు గా
వున నిది దుర్గమంబు నను♦బోఁటి సహాయుఁడు గల్గియున్న ని

---

* రోహిణీం నామ భద్రం తే-అని మూలము. ఇది పాఠకులకుం గూడ శుభప్రదమను నభి
ప్రాయము వాల్మీకిదని వ్యాఖ్యాత లందందు వ్రాసిరి.

వ్వనమున నీకు మేలు, రఘు♦వర్య! సహోదరుతోడ నీవు నెం
దును జనినన్ ధరాత్మజను ♦ దోరపుశక్తిని గాచుచుండెదన్. ౩౩ 373

చ. అనవిని యాజటాయువును ♦ హర్షము మీఱఁగఁ గౌఁగిలించి యా
తనిఁ దమి సత్కరించి వివి♦ధప్రియభాషలఁ దండ్రికిం దగన్
దనకును గల్గుసఖ్యము సు♦దారమతిన్ వచియించునప్పుడె
ల్లను వినుచున్ నమస్కృతి ని♦లాపతి బాంధవయుక్తిఁ జేసెఁ దాన్. ౩౪

ఆ. ఆత్మవేత్త యయిన ♦ యారాముఁ డంత భూ,తనయ నాజటాయు♦వునకు రక్ష
ణార్థ మప్పగించి ♦ యతులబలాఢ్యుఁడై, తనరు నతనితోడ ♦ ననుజుఁ గూడి.

క. వనితామణితో శలభము, ననలుండు దహించునట్లు ♦ లరులం గూల్పం
గను గోరి పంచవటికిం, జని యందుం జొచ్చె నతుల ♦ సాహస మలరన్. ౩౫

పదునాలవ సర్గము సంపూర్ణము.

---

౧౫ - వ సర్గము.

రాముఁడు పంచవటియందు నివాసము చేయుట.

తే. అంత రాముఁడు బహువిధా♦త్యంతకుటిల
భుజగమృగసంకులంబయి ♦ పొలుచు పంచ
వటిని జేరి తేజంబున ♦ వఱలు ననుజుఁ
గాంచి పలికెను, సౌమ్య! యి♦క్కడకు మనము. ౧ 377

క. మునిపతి చెప్పినచొప్పునఁ, జనుదెంచితి మీఁదిగో కుసుమ♦జాలావృతకా
ననములు గలయీభాగమె, తనరుం బంచవటి యనఁగ ♦ ధన్యతమంబై. ౨

క. వనమును నెల్లెడఁ జక్కఁగఁ, గనుఁగొనుమా! యాశ్రమంబుఁ♦గట్టఁగఁదగునెం
దని చూచు నేర్పు నీకును, [1]జనితోఁ బుట్టినదిగాదె ♦ సౌమిత్రి యిఁకన్. ౨

తే. ఏ ప్రదేశమ్మునన్ మన♦కెల్లరకును
సమ్మతంబుగ నాశ్రమ♦స్థలము గుదురు
నద్ది వైదేహికిని నాకు ♦ ననుజ! నీకు
సంతసము పుట్టఁజేయఁగాఁ ♦ జాల వలయు. ౩ 380

[2]సీ. సన్నికృష్టంబున ♦ సరసులుండం దగు నందుఁ జాతాదివృ♦తాలియలరు
చుండంగవలయు సం ♦ దోష్పువనంబులు రామణీయకమున ♦ రాజిలంగ
వలయుసీతయును బూ♦వులఁ గోసికొని వేడ్కఁగనదగియుండంగఁ♦గ్రాలవలయు
నిమ్నోన్నతంబయి ♦ నేల యుండక సుఖశయనాదులకుఁ దగి ♦ శర్మదాయ

---

1 జనితోన్=పుట్టుకతో. 2 వన మారణ్యకం యత్ర స్థలరామణ్యకం యథా, సన్నికృష్టం చ యత్ర స్యా త్సమిత్పుష్పకుశోదకమ్ - అనిమూలము. దీనికి గోవిందరాజులు వ్రాసినయర్థమే యీపద్యమునఁ జెప్పఁబడినది.

ఆ. కముగ నుండవలయుఁ♦గడుమెత్తగా నిసు,కయును గ్రాలవలయుఁ♦గమ్రకుసుమ
దర్భలును జలంబుఁ♦దన్నికటంబున, సమిధలుండవలయు ♦ సరసధిషణ! ౪
క. అనుజా! యీలాటిస్థలం,బును వెదకుమ యనిమె రామ ♦ భూవిభుఁ డిటు వ
ల్కిన లక్ష్మణుండు కరయుగ,మును మోడిచి యవనిజాత ♦ మ్రోల వచించెన్.
[1]సీ. నీకును సీతకు ♦ నెమ్మిఁ బుట్టించెడు స్థలమునయందె యా♦శ్రమముఁ గట్టు
మని చెప్పఁదగు నాకు♦ననుభావమలరంగఁబరతంత్రుఁడనయి యేఁ♦బరఁగువాఁడఁ
గాని స్వతంత్రుండఁ ♦ గాను నే నెప్పుడు శతవత్సరములైన ♦ హితమతివయి
యివ్వనంబున నుందు♦వేని నీదాసుఁడ నై యుండువాఁడ న♦ట్లౌట నాకు
ఆ. నింపుఁ గూర్చునట్టి ♦ యిలపయి ననక నీ,కింపుఁ గూర్చుచోట ♦ నిపుడె కట్టు
మాశ్రమం బటంచు ♦ నానతియిమ్ము నే,పాదసేవకుండఁ ♦ గాదె నీకు. ౬ 383
క. అనిన మహాత్ముఁడు లక్ష్మణుఁ,డను నప్పల్కులకు మోద♦మలరఁగఁ జక్కం
గను నందు విమర్శించుచు, ననుపమగుణసంఘయుక్త ♦ మైనస్థలంబున్. ౭
ఆ. ఒక్కచోటఁ గాంచి ♦ యురుతరరమణీయ
మయిన యాప్రదేశ♦మందు నాశ్ర
మంబుఁ దనకుఁ గాఁగ ♦ మమతఁ గట్టింపంగఁ
దలఁచి యతనిహస్త♦ములను బ్రీతి. ౮ 385
[2]క తనకయిఁ బట్టుకొనుచు నిటు, ననురాగముతోడ సౌమ్య! ♦ యనిపల్కె నిటన్
గన నిమ్నోన్నతహీనము,గ నున్న దీ స్థలము సిరులఁ ♦ గమనీయంబై. ౯ 386
క. తరువులు పుష్పోత్కరముల, నరుదుగఁ జూపట్టి యున్న ♦ వాశ్రమమిందున్
బరికించి శాస్త్రహితముగ, వరుస న్నిర్మింపవయ్య! ♦ బాగుగ నింకన్. ౧౦
చ. సరసిజమిత్రురీతి రుచి♦జాలము పర్వుచునుండఁ దామరల్
వరుస సువాసనల్ వెలయ ♦ భాసిలఁగా సిరి కాలవాలమై
యరుదుగ సంతసంబిడుచు ♦ నల్లదె చెంతనె పంకజాకరం
బు రమణ గానుపించెడిని ♦ బొంకముగాఁగఁ బ్రియానుజా! యిదే. ౧౧ 388
సీ. భావితాత్ముండయి ♦ వఱలు నగస్త్యుండు పలికినరీతి నీ ♦ పరిసరమున
గోదావరీనది ♦ గొమరారుచున్నది పూచి చెలంగెడు ♦ భూరుహాళు
లంతట వెలయంగ ♦ హంసకారండవపక్షు లెల్లెడలను ♦ బలసియుండఁ
జక్రవాకంబులు ♦ సరసతఁ గ్రీడింప నలరారుచున్నది ♦ యనుజకంబె;
నంత దూరముగాక ♦ యంతికమునుగాక పర్వతతతి కను♦పట్టుచున్న
తే. దందు మృగయూథములు చెర♦లాడుచున్న
వవియె కేకులు కూసెడు ♦ హారికంద

---

1 పతవా నస్మి కాకుత్స్థ త్వయి వర్షశతం స్థితే, స్వయంతు రుచిరే దేశే క్రియతా మితి మాం వద-అని మూలము. దీనివ్యాఖ్యలో నిభావసారమే యీపద్యమునఁ జెప్పఁబడినదని గ్రాహ్యము. 2 హస్తౌ గృహీత్వా హస్తేన-అనిమూలము.

రాళి కనుపట్టుచున్నది ♦ యమలకుసుమ
నిబిడతరువులు వెలసెడు ♦ సొబగుమీఱ. ౧౪ 389

సీ. ఆయాయి దేశంబు ♦ లందుఁ గన్పడునట్టి రజతసువర్ణతా ♦ మ్రమయధాతు
వులు చాలఁ దోఁచుట ♦ వలన గవాక్షము లట్లు చిత్రించిన ♦ హస్తిబృంద
మట్లు శోభిలుచున్న ♦ వవియె సాలతమాలతాలఖర్జూరామ్ర ♦ తరువు లవియె
పనసలు జలకదం ♦ బకములు దిమిశముల్ పున్నాగము లశోక ♦ భూరుహములు
తే. తిలకకేతకచంపక ♦ ములును బుష్ప
గుల్మలతలెల్లఁ దముఁ జుట్టు ♦ కొనఁగ నొప్ప
పలువిధములగు వృక్షముల్ ♦ బలసియుండఁ
బర్వతము లవ్వి యెంతయు ♦ భాసిలుఁ దగ. ౧౫ 390

తే. చందనకదంబవృక్షముల్ ♦ స్పందనాఖ్య
ములును బనసలు మఱియు ని ♦ మ్మలు ఖదిరము
లుఁ దగు నినుమద్దులుఁ జమ్మ ♦ లును బలాశ
పాటలములు నుమ్మెత్తలు ♦ పరఁగు నవిగో. ౧౬ 391

క. అనుజా! యీదేశము పా,వనమును బుణ్యదమునగును ♦ బహుమృగపక్షుల్
గనఁబడుచున్నవి కావున, వనమున నీపక్షితోడ ♦ వసియింతుఁ జుమీ. ౧౭

క. అనవిని పరవీరాంతకుఁ, డనుపమబలుఁడై చెలంగు ♦ నాలక్ష్మణుఁ డో
య్యనఁ గట్టె నందు నాశ్రమ,మును నన్నకు మదికి నెక్క ♦ మునమిడుదానిన్.

సీ. అనలసగతి గాన ♦ నతఁ డాస్థలంబునఁ ద్రవ్వి గోడలు పెట్టి ♦ స్తంభములుగ
వెదురుల నిలుపుచు ♦ వెన్నుగాఁడిని వానిపయి నడ్డముగఁ దీర్చి ♦ పరఁగ దాని
కిరుప్రక్కలను నడ్డ ♦ మేగఁగ వెదురుల నలవరించుచు వాని ♦ యందు జమ్మి
శాఖలఁ దిర్యక్ప్ర ♦ సారితంబులఁ జేసి వానిరెండింటిని ♦ వల్కలశక
తే. లములు మొదలగు గట్టిత్రా ♦ ళ్లను నుపాయ
మలర బంధించి యందు ద ♦ ర్భలును బెల్లు
మొదలయిన యాకులను సొగ ♦ సుఁదన మొప్పఁ
గప్పి నేలను సమముగఁ ♦ గ్రాఁచేసి. ౨౧ 394

క. కనుఁగొనఁగాఁ దగి రమ్యం,బును నయి తగు నాశ్రమమును ♦ బొలుపగుదానిం
దనయన్నకొఱకు నిర్మిం,చెను వాసార్హమును నతఁడు ♦ శీఘ్రమ పూన్కిన్.

ఆ. అతివిశాలబాహు ♦ నయ్యది పొలుపారె, నంత సిరులమించు ♦ నయ్యనుజుఁడు
గౌతమికిని బోయి ♦ కడువడి జలకంబు,లాడి పద్మఫలము ♦ లాదరమున. ౨౩

క. కొని యతివేగమ మరలం, జనుదెంచెను వాస్తుకల్ప ♦ సరణి నచటఁ బూ
జను జేసి శాంతికర్మం,బును నిర్వర్తించి రాఘ ♦ వున కది చూపెన్. ౨౫ 397

క. జనకజతో శ్రీరాముం, డనుజుఁడు నిర్మించినట్టి ♦ యాయాశ్రమమున్

గని దాని సౌష్ఠవమునకు, మనమున నరుదంది సుఖని♦మగ్నుం డయ్యెన్. ౨౬

మ. పరమామోదమునంది రాఘవుఁడు త♦త్పర్ణాలయశ్రీకి ని
ర్భరమైత్రిం దగ బాఱసాచి యనుజున్ ♦ భవ్యాత్ము నాలింగన
స్ఫురదుద్యత్క్రియఁ బ్రీతుఁజేసి రసమున్ ♦ శోభిల్ల రమ్యంబునై
పరఁగం బల్కెను నీచమత్కృతికి నా♦స్వాంతంబు రంజిల్లెఁ జూ. ౨౭ 399

ఆ. గొప్పకార్య మిద్ది ♦ కోరి యొనర్చితి, విప్రునికిని మోద ♦ మెసఁగె నాకు
దాన నీకు నియ్యఁ♦దగిన కానికకుఁగాఁ, గాఁగిలించుకొంటిఁ ♦ గరము సహజ.

*సీసమాలిక:—

చెప్పకయున్న నా♦చిత్తవృత్తి నెఱింగి క్రీడకు యోగ్యమౌ ♦ గృహము గట్టి
తివిగాన భావజ్ఞుఁ♦డవు నీవు లక్ష్మణ! చంద్రతారాబల♦సరణి మీఱ,
జనకుండు గట్టిన ♦ సద్మమురీతిని, వరుస నెఱుంగుట♦వలన నీవె
యగుదు కృతజ్ఞుఁడ ♦ వవనీశపుత్త్రుఁడ వయ్యు నీకొక్క గృ♦హంబుఁ దగిన
యట్లు నిర్మింపక ♦ యన్న కానందమె ట్లగునో యట్లె రచించి ♦ యనవరతము
కైంకర్యమునకు నై ♦ గాచియుండుట ధర్మవేత్తవు నీవిట్టి ♦ యుత్తముఁడవు
కానఁ బున్నామకా♦ఖ్యను బొల్చు నిరయంబునుండి కాపాడుట♦నొప్పఁ బుత్త్ర
శబ్ద మర్థానికి ♦ సరిగ నీవుండుట ధర్మాత్ముఁడైన నా♦తండ్రి మృతుఁడు

తే. కాఁడు జీవించియే యున్న♦వాఁడటంచు
నాకుఁ దోఁచుచు నున్నద♦నంగ లక్ష్మి
వర్ధనుండగు రాముండు ♦ పలుకునట్టి
వాక్యముల వినుచుండె నా♦భక్తుఁ డంత. ౨౯ 401

చ అనుజున కిట్లు చెప్పి బహు♦శాఖల సత్ఫలరమ్యమైన య
వ్వనమున నాప్రదేశమున ♦ స్వాంతము నిశ్చలవృత్తినొప్ప నె
మ్మనమున కెంతొ ప్రీతి రఘు♦నుండనుఁ డందు వసించియుండె న
య్యనుజుఁడు ధర్మపత్నియు మ♦హాదరణంబునఁ దన్నుఁ గొల్వఁగన్. ౩౦ 402

క. నిరతము ధర్మస్వాంత, స్ఫురణం బెంపొందు రామ♦భూపతి యట ని
ర్జరలోకమందు నింద్రుని, కరణిన్ సుఖరీతిఁ గొంత♦కాలం బుండెన్. ౩౧ 403

పదునైదవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

హేమన్తర్తు వర్ణనము.

క. అచ్చట నిట్లు మహాత్ముఁడు, ముచ్చటగ వసించి యుండ ♦ మోదంబును దా

---

* భావజ్ఞేన కృతజ్ఞేన ధర్మజ్ఞేన చ లక్ష్మణ, త్వయా పుత్రేణ ధర్మాత్మా నసంవృత్తః పితా మమ- అని మూలము. దీనికి గోవిందరాజులు వ్రాసినభావములన్నియు నిటఁ జేర్పఁబడినవని యెఱుంగునది.

హెచ్చుగ నిడు హేమంతము, వచ్చె శరత్కాల మేగ ♦ వైభవ మెసఁగన్. ౧

క. తెలతెలవాఱఁగ నొకనాఁ, డలరఘునందనుఁడు రమ్య♦మా గౌతమికి
మ్ములనేగె స్నాన మొనరుప, నలఘుపరాక్రముఁడు రాము♦ననుజుఁ డడఁకువన్.

చ. కలశము చేతఁ బూని యల♦త్క్ష్మాసుతయుం జనుదేర రమ్యశై
వలినికిఁ బోవుచుండి రఘు♦వర్యునితోఁ బ్రియమార నిట్లుగాఁ
బలికెఁ బ్రియంవదా! యెది భ♦వన్మతికిం బ్రియమౌ నొ దేనిచే
త లలి నలంకృతంబగు వి♦ధంబున నబ్దము వెల్గుచుండునో
యల తుహినర్తు విప్పు డల♦రారె మనోహరరీతి రాఘవా. ౪ 406

చ. జనుల శరీరముల్ తుహిన♦సంగమ మొప్పుట గట్టివాఱి యుం
డును, బృథివీతలంబు కడు♦నూతనసస్యమనోహరంబుగాఁ
గనఁబడు, ముట్టసాధ్యములు ♦ గాక జలంబులు శైత్యమొందు, న
య్యనలుఁడు సర్వసమ్మతము♦నంది చెలంగెడు నిష్టుఁడై తగన్. ౫ 407

సీ. నవధాన్యముల సుజ♦నస్తోమము భుజింపఁదలఁచి ముందుగఁ జేయ♦వలసినట్టి
యాగ్రయణములచే ♦ నలపితృదేవతలను బూజసేసి, కా♦లమున నాగ్ర
యణము నిర్వర్తించి ♦ యపగతపాపులై యుందురు జానప♦దోత్కరంబు
మిగులఁ గామోద్రేక♦ము గలిగియును రుచిగోక్షీరములఁ దారు ♦ కోరినట్లు
తే. పడయుచుందురు, రాజులు ♦ పరుల గెలువఁ
గోరి రణయాత్రయందును ♦ భూరికుతుక
ములరఁ దిరుగుచునుందు ర♦హర్పతియును
దక్షిణంబున నివసించి ♦ తాఁ జెలఁగుట. ౭ 408

*క. తిలకము మోమునఁ బెట్టని, లలనామణివోలె భాసి♦లకయున్నది యి
మ్ముల నుత్తరదిక్సతి; యో,యలఘుగుణా! రామచంద్ర! ♦ యార్తశరణ్యా. ౮

సీ. ప్రకృతిచేతనె మంచు♦బలసియుండును నిప్పు డది దక్షిణాయన♦మందు సూర్యుఁ
డతిదూరగతుఁ డౌట ♦ నతిశయముగ హెచ్చి హిమవంతమనునాము♦మెల్లభంగు
లను సార్థకమ్ముగాఁ ♦ దనరెనదా నిది సువ్యక్తమే యగుఁ ♦ జుమ్ము రామ!
యీదివసంబుల ♦ నిపుడు మధ్యాహ్నము లింపుగా వేఁడిమి ♦ యెల్లచోట్ల
తే. సోఁకుచుండుట మిక్కిలి ♦ సొంపుఁగూర్చు
చుండుఁ గావున నెండలో ♦ నొగిఁ దిరుగుట
హాయిగా నుండు దివసంబు ♦ లరుగఁ డంత
తీవ్రముగ నుండమిని సుఖ♦తృప్తిఁ జేయు. ౧౧ 410

క. జలములు నీడలు తగ నిం,పులఁ గల్గింపకయే యుండుఁ ♦ బోలఁగ శీతం
బలవడుటవలన; నీదిన,ములయం దర్కుండు మృదుత♦ముండయి వెలయున్.

---

* విహీనతిలకేవ స్త్రీ నోత్తరా దిక్ప్రకాశతే-అనిమూలము.

ఆ. మంచుఁగురియుచున్న ♦ దించుక సందులే,నట్లు చలియు హెచ్చ ♦ నమలమారు
తాళి వీచుచున్న ♦ కడవులలో నున్న,వారు చలికిఁ జివికి ♦ బయటరాక. ౧౦౪

ఆ. ఎచట నున్నవార ♦ లచటనే యుందురు, గాన శూన్యములయి ♦ కానలెల్లఁ
గానఁబడెను, సందుఁ ♦ గాపురమున్నట్టి, జనులు తుహినబాధఁ ♦ గనెదువారు.

సీ. బయల నీరాత్రులఁ ♦ బండియుండరు జనుల్ పుష్యతారక గల ♦ పున్నమ యిటఁ
బ్రప్రధానము సుమ్ము ♦ ప్రాలేయమున రాత్రికాలము బూడిదఁ ♦ గప్పినట్టి
వన్నెఁ జెలంగును; ♦ వాయువుల్ శైత్యముగా వీచుచున్న వి ♦ క్కాలమందు
జానులు పొడవులై ♦ సాగుచున్నవి; చంద్రునకుఁగలయట్టి సౌం ♦ దర్యమెల్ల

ఆ. భాస్కరునకుఁ జిక్కెఁ ♦ బరమహిమావృత,మగుచు నెట్టఁబాటి ♦ యాత్మబింబ
ముండుటను దలంప ♦ నొగిని నిశ్వాసాంధ,మైన యద్దమట్లు ♦ లలరఁడు శశి.

చ. హిమమునఁ గప్పఁగాఁ బడిన ♦ దే యగుటం దలపోయఁ జంద్రికా
సుమహితపూర్ణిమానిశయు ♦ శోభిలకున్నది కాన నిద్దియ
ర్యముని మరీచులం గనలి ♦ యారయ నల్లఁదనంబుఁ గన్నయా
క్షమసుతవోలెఁ గన్పడెడిఁ ♦ గాని యొకింతయుఁ గ్రాలదిత్తతన్. ౧౪ 415

సీ. పడమటిగాలి స్వ ♦ భావంబుచేతనే
చల్లఁగాఁ దనరు నీ ♦ సమయమందుఁ
దుహినశీకరములఁ ♦ దోఁగుట నీప్రభా
తమునందు ద్విగుణశై ♦ త్యమున మించి
పొలయుచున్నది; యడ ♦ వులు బాష్పసంఛన్న
ములయి గోధుమలు య ♦ వలు సమృద్ధిఁ
దనరఁగాఁ గ్రౌంచప ♦ క్షినికరములు సార
సములును గూయ భా ♦ స్కరుఁడు తూర్పు

ఆ. పర్వతమును జేరు ♦ పట్టున సొంపుగఁ, గానఁబడెడుఁ; జక్కఁ ♦ గా ఫలించి
స్వర్ణకాంతి మించి ♦ సంపూర్ణతండుల,ములను గూడి యగ్ర ♦ ములును వెలయు.

క. వరిపైరులు ఖర్జూరకు, సరమ్యకుసుమప్రభలకు ♦ సామ్యము గనుచున్
బరువున వంగుచు నెంతయు, నరుదుగఁ గన్పట్టుచున్న ♦ వార్యమహేంద్రా.

క. అతిశీతలతుహినకణ, ప్రతతియుతంబయి మయూఖ ♦ వార మలరఁ దీ
క్ష్ణతమాని యొంతకు నిశా,పతివలెఁ జల్లఁగనె తోఁచు ♦ భానుఁడు కంటే. 418

సీ అగ్రాహ్యరూపమై ♦ యాతపము దినపూర్వాహ్ణమునందొప్పి ♦ యంగమునకు
హాయిగా మధ్యాహ్న ♦ మందుమండి యుంచుక యెఱ్ఱఁగాఁ దెల్లఁగా ♦ నెసఁగి ధరణిఁ
గనఁబడుచున్నది ♦ కాననంబుల నేల ప్రాలేయసిక్తశా ♦ ద్వలయుతంబు
నయి తేఁత యెండపై ♦ వ్యాపింప వెలయుచునున్నది, వనగజ ♦ ములు తృషార్త

ఆ. మగుచు మిగుల శీత ♦ ముగ నున్న తెలినీటి
మెలపు మీఁటఁ దాఁకి ♦ మిగులఁ జల్లఁ

దనమునకు సహింపఁ ♦ దగకు శక్యము గామిఁ
గరము నీడ్చుకొ నెడుఁ ♦ గనుము రామ. ౨౧ 419

ఆ. అప్రగల్భలెల్ల ♦ వనికిఁ బూనినయట్లు
జలపతత్రులివ్వి ♦ సలిలనికట
మందుఁ గూరుచుండి ♦ యతిశీతమున కులిక్క
యుదకమందు దిగక ♦ యున్నవిచట. ౨౨ 420

చ. వనతతు లంధకారముల ♦ వైఖరి సాంద్రముగా హిమాంబువృ
ష్టి నిగుడ నిశ్చలత్వమును ♦ జెంది తుషారతమస్సమాయుతిం
గని కుసుమాళిలేక పయి ♦ గట్టిగ దుప్పటి గప్పి నిద్రపో
వునరుని రీతి నున్నయవి ♦ భూరికృపాయతచిత్తపంకజా. ౨౩ 421

సీ. శైవలినీగత♦సలిల మావిరిచేతఁ గప్పఁగాఁ బడినది ♦ కడుఁ దుహినము
గ్రమ్ము సారసపంక్తి♦కాండముల్ కూఁతలవలననే తెలియంగ ♦ వలసియున్న
వవ్వానితీరంబు ♦ లంగలియిసుకయు హిమసమాసిక్తమై ♦ యొసఁగె నిపుడు
హిమపతనంబున ♦ నినుఁడు మార్దవమును బొందుట శీతంబు ♦ పొదలుచుంటఁ
తే. బర్వతంబులపయినున్న ♦ ప్రస్తరముల
యందుఁగల నీరుకూడ వి♦షాభమగుచుఁ
ద్రాగుట కశక్యమై యున్న ♦ దీగతి నిటఁ
జూడుమా రామజనపాల! ♦ శుభదశీల!. ౨౪ 422

క. జరచే జర్జరితములై, యరవిందము లొప్పకుంట ♦ నపగతమృదుకే
సరకర్ణికమ్ము లౌటన్, గరము హిమధ్వస్తనాళ♦కాండము మిగులన్. ౨౫॥

*సీసమాలిక:—
సరసులు గ్రాలక ♦ విరహితశోభ చే
నున్నవి; యని యిట్టు ♦ లోగి సమస్త
దనుజపీడయు, సాధు♦జనసంక్షయంబును
శతమఖుబాధ య♦చ్చరలపీడ
రామునికరుణయు ♦ రాముని రాకచే
వేదఘోషములును ♦ వెలయుచుంట
యును, వృద్ధులును రాఘు♦వునకు మ్రొక్కఁగ నెంచు
టయును రాక్షసుల యా♦టంకము లిఁక
నోర్చుట యేలని♦యును దానవులశక్తి
యడఁప కూరకయుండ ♦ నగునె యనెడు

* నభాంతి కమలాకరాః-అనిమూలము. దీనికి ముందు హేమంతఋతువును వర్ణించు శ్లోకముల కన్నింటికి గోవిందరాజులు వ్రాసిన యభిప్రాయములన్నియు నీసీసమాలికయందుఁ జెప్పఁబడినవని యెఱుంగవలయు.

భావము రాముకృ♦పారస మతిశయ
　　మనియును దివిజసం♦ఘాధినేత
భయమంది భోగ్నైక♦పరత మానుటయును
　　మునుల తపోభంగ♦మును వనచర
దైన్యము, మానుల♦దైన్యము, తపసుల
　　స్వాంతదుఃఖమ్మును ♦ వరుసఁ దుహీన

తే. కాలవర్ణనరూపంబు♦గా నెఱుంగఁ
జెప్పి యవ్వేళ నిట్లని ♦ చెప్పె మరల;
నిట్టితఱి ధర్మవేత్తయై ♦ యెసఁగి పురుష
తిలకుఁడును నగు భరతుండు ♦ దీప్తమూర్తి. ౨౩ 424

చ. నిను నెడఁబాసి దానసగు ♦ నిర్భరదుఃఖమునన్ ద్వదార్తభ
క్తిని బురమందుఁ దాను నియ♦తిం దపముం బొనరించుచున్నవాఁ
డని మఱియున్ వచించె, నతఁ ♦ డప్పురియందు నృపత్వ, మేను రా
జున నెడు మానమున్ వివిధ♦శూరజనార్హసుఖాళి మానుచున్. ౨౪ 425

క. మునివేషంబున వల్కలము,లను జటలను దాల్చి సత్ఫ♦లంబుల మూలా
ళిని దినుచు వట్టిబయలన్, ఘనశీతనుహిం బరుండు ♦ క్ష్మాపతితిలకా. ౨౫ 426

క. అనుదిన మీవేళకుఁ దా, మునుఁగుటకై సరయువునకు ♦ ముఖ్యప్రకృతుల్
తనుఁ గొలిచి రాఁగఁ బోవును, బని పూనియె, భక్తిమీఱ ♦ భరతుఁడు రామా.

సీ. తండ్రియు నీవు నా♦తని నుపలాలింప నత్యంతసుఖవృద్ధి ♦ నమరి, నీదు
కనుఁబాటునకుఁ దాళఁ♦గాలేని సౌకుమార్యము దగ నినుఁ గూడి♦పోయిగాఁగ
వసియింపఁదగి, యిట్టి♦వాఁడగు భరతుఁడు *నవవిధవతఁ గల♦నారు లితర
జనముఖంబులఁ గనుఁ♦గొనకుండ నదికెట్లు చనుదురో కైకకుఁ ♦ దనయుఁడౌట
నితనిమూలముననే ♦ యిన్ని యనర్థముల్ కలిగె నంచని జనుల్ ♦ పలుకుదురని

తే. వెఱచి వేకువనేపోయి ♦ విహ్వలమతి
సరయువున నెల్ల మున్గునో ♦ సరసిజేక్ష
ణుఁడును వీరుఁడు శ్యామత♦నుఁడును సింహ
మధ్యముఁడు, పూజనీయుఁడు ♦ మానధనుఁడు. ౩౦ 428

క. పలువిధములైన ధర్మం,బుల నెఱిఁగినవాఁడు సత్య♦ముం బల్కెడువాఁ
డల భరతుండు నిషేధం,బులగు క్రియల్ సేయ సిగ్గుఁ♦బూని చరించున్. ౩౧

---

* నవవైధవ్యాః స్త్రియః మనుష్యసంచారాత్పూర్వమేవ మనుష్యముఖ మనవలోకయంత్యో గచ్ఛంతి తథాయమపి కైకేయీపుత్రోఽయం ఏతన్నిమిత్తోఽనర్థ ఇతి జనావక్ష్యంతీతి భీత్యా అపరాత్రే ష్వేవగచ్ఛతి-అని గోవిందరాజులు వ్రాసినభావమే యిటఁ జేర్పఁబడినదని తెలియఁ దగు.

సీ. ఇంద్రియాళిజయించి ♦ యింపుగాఁ బల్కుచు సుందరదేహుఁడై ♦ శుభదదీర్ఘ
బాహుఁడై, పరవీర♦పౌరుషాంతకుఁడయి తనరారు నిట్టి యి♦తండు సకల
భోగంబులను వీటిఁ ♦ బుచ్చి, జ్యేష్ఠుఁడవగు నిన్నెల్లవిధముల ♦ నిశ్చయముగ
ననుసరించినవాఁడు; ♦ ఘనమనీషుండగు త్వత్సోదరుఁడు నీవు ♦ వనిఁ దపస్వి
తే. వేషమును బూని యున్ననీ♦విధమున నతఁ
డాదరంబున మునివేష ♦ మలవరించు
కొనుటచే స్వర్గమును గొల్ల♦గొన్నవాఁడె
యగుఁ జుమీ, రామచంద్ర, యా♦ర్యగుణసాంద్ర. ౩౩ 430
క. జననీస్వభావమును వే, జను లొగిఁ బూనుదురు కాని ♦ జనకుస్వభావం
బును బూనరనెడు నానుడి, వినఁబడుఁగద యెల్లచోట్లఁ ♦ బృథ్వీస్థలిలోన్. ౩౪
క. జనకుస్వభావంబునె నీ, యనుజుఁడు పూనుటను లోక♦మందలి యామా
టను జేసె నసత్యముగా, వినుమా యొకమాట రామ! ♦ విమలగుణమణీ.
సీ. దశరథపృథ్వీశ♦తల్లజుం డెవతికి భర్తయో నాథువౌ ♦ భరతుఁ డెవతి
కిని దనూజాతుఁడై ♦ తనరునో యాకైక కిట్టిదుశ్శీలము♦దెట్లు గలిగె
నని ధార్మికుండగు ♦ ననుజుఁడు లక్ష్మణుం డన్నయందున్న స్నే♦హమున నిట్లు
పల్కుచుండఁగ రఘు♦వరుఁ డంబదూషించుటనుసైఁపఁజాలక♦యనుజుఁగాంచి
తే. వత్స! మధ్యమజననిని ♦ బల్కరాదు
సుంతయును నిట్లు; పూర్వము ♦ శుభదలీలఁ
బల్కుచున్నట్టి యిక్ష్వాకు♦వరుని భరతు
వార్తనే చెప్పుమా! యదె ♦ భవ్యతరము. ౩౭ 433
క. వనవాసమున దృఢవ్రత,మును బూనిన నైన నేను ♦ మునుకొని యనుజా
తునియందలి స్నేహమున న,తనిఁ దలఁచుకొనినతఱి మది ♦ తల్లడమందున్. ౩౮
చ. భరతుని చారువాక్యములు ♦ భవ్యములై మధురంబులై మనో
హరములునై సుధాసమత ♦ నంది ప్రమోదము నిచ్చుచుండు నే
నరుదుగ వానినేఁ దలఁతు ♦ నయ్యవి చిత్తముఁ బల్లవింపఁజే
యు, రఘుకుమారకా! విను మ♦ఱొక్కటి చెప్పెద నాదుభావమున్. ౩౯ 435
*క. భరతుని మఱి శత్రుఘ్నుని, నిరుపమవీరుండవైన ♦ నిన్నును సీతా
తరుణిని నందఱ నెపుడె,క్కరణిని దమిఁగూడి యుండఁ ♦ గలనో యెఱుంగన్.
సీ. అనియిటు భరతుని ♦ యందలి స్నేహంబునను బెక్కురీతుల ♦ వనటఁ గుంది
పలవించుచును రఘు♦వరుఁడు గోదావరి కేగి సౌమిత్రిని ♦ సీతఁ గూడి
యభిషేక మొనరించె ♦ నంతటఁ బితరులకును దేవతలకును ♦ మనములు ప్రియ
మును బొందుచుండంగ ♦ ననుపమవిధి మీఱ జలతర్పణమ్ములు ♦ సల్పియుదయ

* భరతేన మహాత్మనా, శత్రుఘ్నేన చ వీరేణ త్వయా చ రఘునందన-అని మూలము. చకారేణ సీతా సముచ్చయః-అని తనిశ్లోకి. దీని ననుసరించియే సీతాశబ్దము ప్రయోగింపఁబడినది.

ఆ. మందినట్టి భానుఁ♦నట్లె సంధ్యాదిదే,వతల సాధుభక్తి ♦ వరుసమంత్ర
ముల నుతించి రంత ♦ నలరాముఁ డింతిని, ననుజుఁగూడి యమ్మ♦హానదిఁ దగ.
*క. కృతమజ్జనుఁడై గిరిరా,ట్సుత నందినిఁ గూడి సకల♦శుభగణయుతుఁడై
ప్రతిలేనిశంకరునివలె, నతిశయముగ వెలిఁగె సజ్జ♦నాళిప్రియుఁడై. ౪౩ 438

పదునాఱవ సర్గము సంపూర్ణము.

౧౭-వ సర్గము.

-శూర్పణఖ వచ్చుట, సంభాషణము.-

క. సీతయు రాముండు సుమి,త్రాతనయుఁడు స్నానమాడి ♦ తరువాతను శ్రీ
గౌతమితటమున నుండియె, ఖ్యాతాత్మతపోవనమున ♦ కరిగిరి వేడ్కన్. ౧
సీ. ఆశ్రమంబున కేగి ♦ యనుజయుతుండయి బ్రహ్మాయజ్ఞాదులై ♦ పరఁగునట్టి
పూర్వాహ్ణకర్మముల్ ♦ పొందుగ నొనరించి పర్ణశాలను రఘు♦వరుఁడుచొచ్చి;
యచట మహామునీం♦ద్రార్చితుఁడై తనతమ్మునితోఁ గూడి ♦ తమిసుఖముగ [ముఁ
నుండి యాయాయిపూ♦ర్వోదంతములఁ బల్కుచుండెను; దీర్ఘబా♦హుఁడగురా
తే. డందు సీతాసమేతుండు ♦ నగుచుఁ జిత్ర
యనెడుతారకతోఁ గూడి♦నట్టి చంద్రు
వలెఁ బ్రకాశించె నాయాయి♦భవ్యగాథ
లందుఁ దగిలినమది నాతఁ ♦ డందు నుండ. ౪౫ 440
క. అక్కడికి స్వేచ్ఛమీఱఁగ, రక్కసి యొక్కతుక వచ్చె ♦ రక్షోవిభుఁడై
యుక్కునఁదగు రావణునకు, నక్కామిని భగిని శూర్ప♦ణాహ్వయ యదియౌ.
క. సురసన్నిభుఁడౌ శ్రీరఘు,వరుఁ గని చేరంగ నదియు ♦ వచ్చి నిడుదయౌ
నురమున, దీర్ఘభుజంబుల, సరసిజపత్రేక్షణములఁ ♦ జంచద్ద్యుతిచేన్. ౬౫ 442
సీ. ఆజానుభుజముల, ♦ నతిసుందరంబగు మోమున, వెలసి స♦మ్మోదమొసఁగు
దర్శనంబున నొప్పి ♦ దర్పగజాభవిక్రాంతయానంబులఁ ♦ గ్రాలి జటల
గుంపును ధరియించి ♦ కోమలగాత్రుఁడై బలవిశేషంబునఁ ♦ బరఁగి రాజ
లక్షణసముదయ♦లక్షితుండయి నల్లఁగలువరేకులవంటి ♦ కాంతిమదన
తే. సమసుతేజస్సు వెలయంగ ♦ శక్రుఁబోలి
యున్న శ్రీరాముఁ గాంచి యా♦యుగ్రదనుజ
కాంత మదిలోన నెంతయుఁ ♦ గామ మడర
మోహమందెను, మదిలోని ♦ యూహపాలయ. ౯ 443
చంపకమాలిక:—
కనఁదగుమోమువాఁడు రఘు♦కాంతుఁడు దుర్ముఖి యద్ది గుండ్రనై
ననడుము, పొగకన్నులు క♦నంగలవాఁ డతఁ డామెయో కనుం

---

* కృతాభిషేకో గిరిరాజపుత్ర్యా రుద్రస్సనందీ భగణానివేశః-అని మూలము.

గోనఁ బెనుపొట్టయున్ వికృతిఁ ♦ గొల్పెడు కన్నులు గల్గియుండు, మె
త్తని నునువెండ్రుకల్ వెలయఁ ♦ దా నలరారు నతండు రాక్షసాం
గనయును దామ్రమూర్ధజని ♦ కాయము గల్గిన దెంతొ సంతసం
బును దగ నిచ్చు నాకృతిని ♦ బొందినవాఁ డతఁ; డద్ది క్రూరమౌ
తనువున నొప్పుఁ జారునిన ♦ దంబునఁ బొల్చెడువాఁడు రాముఁ; డా
దనుజకుమారి భీనునిన ♦ దంబున నొప్పుచునుండు రాఘవుం
డనుపమయౌవనస్ఫురణ ♦ నొందినవాఁ; డది దారుణాకృతిం
గని జరతావిశీర్ణతను ♦ గాంచిన; దాతఁడు మంజుభాషి, యం
గనయు వికారభాషిణి, ని ♦ కామసుశీలము గల్గువాఁ డతం
డనుదిన మెన్నదుష్టమగు ♦ నాచరణంబును బూను నద్ది; యిం
పునిడెడుదర్శనంబుగల ♦ భూపతి యాతఁ డసహ్యదర్శనం
బునఁ దగునద్ది యిట్లు కనఁ ♦ బోలని యాసురపుత్రి యెంతయున్
గనఁదగి యున్న రాఘవునిఁ ♦ గాంచి యనంగవశంగతాత్మయై
చని నికటంబుఁ జేరి మది ♦ సంతస మొప్పఁగఁ బల్కె నివ్విధిన్. ౧౨ 444

క. మునివేషంబున జటలం, దనరుచుఁ గాముకునిరీతిఁ ♦ దారయుతుఁడవై
మనుజేంద్రరూపమున నీ, ఘనశరచాపములఁ దాల్చి ♦ క్రాలెద విచటన్. ౧౩

క. దనుజులు మెలఁగెడు నిచటికిఁ, జనుదెంచితి వెట్లు నీవు ♦ సరగున నిట రాఁ
బని యేమి? యిద్దియంతయు, వినుపింపుము నాకుఁ దత్త్వ ♦ వృత్తాంతంబున్.

క. అనినఁ బరంతపుఁ డతఁడా, వనితోక్తుల నాలకించి ♦ భవ్యమనీషం
దనరారుఁ గానఁ దనవా, ర్త నంతయుం జెప్పఁబూని ♦ దా నిట్లనియెన్. ౧౫

సీ. అనృతమెప్పుడు రాఘ ♦ వున కిష్టముగ నుండనేరదు గన ముని ♦ నియతవృత్తి
నాశ్రయించి తపోవ ♦ నాంతరమున నున్నతఁడని స్త్రీజనము చెం ♦ తను వసత్య
మది విశేషించి నా ♦ కప్రీతికరమంచుఁ జెప్పంగవలయు నే ♦ క్షితితలమున
నమరవిక్రముఁ డైన ♦ యట్టి దశరథుఁడన్ ధరణీశుఁడుండె న ♦ తనికి నేను

తే. నగ్రపుత్రకుఁడను రాముఁ ♦ డనుచు నన్ను
జనులు పిలుతు రితఁడు నాకు ♦ ననుజుఁ డగును
నితనినామము లక్ష్మణుఁ ♦ డెపుడు నన్ను
ననుసరించియె వర్తించు ♦ నాదరమున. ౧౬ 418

క. తరుణి యిది నాకళత్రము, పరఁగును సీతాహ్వయమున ♦ వైదేహియె సూ
తరుణి! నాజనకుండగు, ధరణీశుం డాజ్ఞ సేయఁ ♦ దల్లియుఁ బలుకన్. ౧౭

చ. జనకుని వాక్యపాలనమె ♦ చక్కనిధర్మమటంచుఁ జేయఁగా
మనమున నిర్ణయించుకొని ♦ మానితమౌ మునివర్తనాకృతిం
గనఁదగుధర్మముం బడయఁ ♦ గా నిటువచ్చితి నిన్నెఱుంగఁ గో
ర్కెని గనువాఁడ నీ వెవరి ♦ కిం దనుజాతవొ తల్లి యెవ్వతో. ౧౮ 450

సీ. ఇంతగా సొగసైన ♦ యీయంగమునఁ బొల్చు నీవు రాక్షసివని ♦ నిర్ణయింపఁ
గాఁ జాలకున్నాఁడఁ ♦ గాంతరో! యిచటికి నేలవచ్చితివి నీ♦వీవిషయము
సర్వము నిజముగా ♦ సరగునఁ జెప్పుమా యనిన రాముని వాక్య ♦ మాలకించి
కామార్తినిం బొంది ♦ కరఁగినమదితోడ నద్ది యిట్లనిపల్కె ♦ నాలకింపు
తే. మున్నదున్నట్లు చెప్పెద ♦ నోరఘువర!
విషయమంతయు నాయది ♦ వేడ్క మీఱ
రాక్షసాంగన నేను శూ♦ర్పణఖ పేరు
కామరూపిణి నాపేరు ♦ కడు భయదము. ౨౨ 451

చ. వనమున నిందు నొక్కతినె ♦ వారక నేఁ జరియించుచుందు స్వే
చ్ఛను బలశాలి విశ్రవసు♦సత్తనయుండయి విక్రమంబునన్
దనరిన రావణుం డసుర♦తల్లజుఁ డన్నయె సుమ్ము, నీవు నా
తని విని యుండవచ్చు; సత♦తంబును నిద్రను జెంది వీరుఁడై. ౨౩ 452
క. బలియునగు కుంభకర్ణుం, డలఘుగుణా! తోడఁబుట్టు♦వగు నా కసురా
ఖిలచేష్టలు లేకయె యిమ్ముల ధర్మమునందుఁ జిత్త♦ము దనరుచుండన్. ౨౪
తే. పొదలుచున్న విభీషణుం♦డు దగు నాకుఁ
దోడఁబుట్టువుగా ఖర♦దూషణాదు
లతులవీర్యంబునం దగు♦నట్టివారు
భ్రాతలగుదురు వారికై ♦ భయపడకుము. ౨౫ 454
క. వారల నందఱ మీఱుచుఁ, గోరికకుం దగినరీతిఁ ♦ గొంకుఁగనక నే
నే రయమున వర్తింతును, శ్రీరామా! యట్లుగానఁ ♦ జిత్తమునందున్. ౨౬
క. పురుషోత్తముండవగు నినుఁ, గరమనురాగమున భర్తఁ♦గాఁ గోరితి నె
త్తరుణమునఁ గన నిదర్శన, మరయఁగ నిపుడొట నాదు♦నాత్మను రామా.
చ వనితయు నాకు నున్నదని ♦ పల్కకు మేను మహాప్రభావముం
గనుచును స్వేచ్ఛకుం దగిన♦గాఢబలంబున వెల్గుదాన, ని
చ్ఛను జరియించుదాన, రఘు♦సత్తమ! నీవును జాలకాల మొ
య్యనఁ బతిగాఁగ నుండు మిఁక ♦ హర్షముపొంగఁగ నాకు నీమెతోన్. ౨౭
*క. పనియేమి? నీకు వికృతయుఁ, గనుఁగొనఁగఁ గురూపయునయి ♦ కానంబడునీ
వనిత యిది నీకుఁ దగదిఁకఁ, దనుమధ్యను నేనె తగిన♦దానను నీకున్. ౨౮
తే. భార్యగా నన్నుఁ జూడుము ♦ పడఁతి యిద్ది
యసతి వికృతాంగి, భీతిద ♦ యయి మహోద
రమునఁ దగుఁ గాన దీనిమ♦ర్త్యప్రమదను
ననుజునిం గూడ భక్షించె♦దను దగంగ. ౨౯ 459

* వికృతాచ విరూపాచ-అనిమూలము.

క. కాంతా! నీవును నాతో, నంతట ధరశిఖరములను ♦ నఖిలవనములన్
సంతసమునఁ జూచుచు నీ, కాంతారమునం జరింపఁ ♦ గలవని పలికెన్. ౨౫

క. పలుకులయెడ నేర్పఱితన, మలవడు నారాముఁ డట్టు ♦ లారాక్షసియుం
బలుకన్ దానిం గని యిట్టు, పలికెన్ సుస్మితము దోఁప ♦ బరవశ మలరన్.

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

రామ శూర్పణఖల సంవాదము.

క. స్మరపాశవశంగతయా, తరుణిన్ శూర్పణఖఁ గాంచి ♦ తగుభావము వి
స్ఫురణముగఁ దోఁప మృదుతం, బరఁగెడు పల్కులను స్మితము♦పర్వఁగ నంతన్.

క. పలికె నిటు రాముఁ; డమ్మా!, యలవనిత నొకర్తుఁ బెండ్లి ♦ యాడితి నది మి
క్కిలి ప్రేమఁ గూర్చునదిగా,న లలిన్ విడనంగరాదు ♦ నాకున్ దీనిన్. ౧౫

చ. వనితలు పెక్కునుంది చెలు♦వంబుగ నుండిననేమి యందువో
విను నినుబోఁటికాంతలకు ♦ వేఱొకయింతి సపత్ని యుంటయున్
జనదు; సుశీలుఁడై తగిన♦చక్కఁదనంబునఁ బొల్చి శ్రీయుతిం
దనరి పరాక్రమంబున ని♦తాంతము నొప్పినవాఁడు చూడుమా. 3 464

*సీ. అకృతదారుఁడు విను ♦ మతఁడిష్ట భార్యాసుఖంబు నెఱుంగఁడు ♦ గానఁబత్ని
నర్థించువాఁడు నా♦యనుజుఁడు లక్ష్మణుం డతఁడభర్తయె సుమ్మి♦యన్నుమిన్న;
యిట్టిరూపమునకు ♦ నిష్టుఁ డాతఁడు తగకుండునా యని మఱి♦యును వచించె
నోవిశాలాక్షిరో ♦ యోనరారోహ! సుమేరుభూధరమును ♦ మిత్రకాంతి

తే. పొందినట్లుగ నీవును ♦ బొందు మనఘు
నానహోదరు దాన నీ♦యర్థమెల్ల
ఫలము నొందును నీ వస♦పత్ని వగుచు
శర్మమందుమ యని రామ♦చంద్రుఁ డనిన. ౫ 465

---

* శ్రీమానకృతదారశ్చ లక్ష్మణో మమ వీర్యవాన్, అపూర్వీ భార్యయా చార్థీ తరుణః ప్రియదర్శనః, అనురూపశ్చ తే భర్తా రూపస్యాస్య భవిష్యతి-అని మూలము. ఈశ్లోకములకు గోవిందరాజమహేశ్వరతీర్థులు వ్రాసినయర్థవిశేషము లిముడుటకై యందలిపదము లట్లే యిం దుపయోగింపఁబడియె. తే౽భర్తా భవిష్యతి=నీకు భర్తగాఁడని యర్థము విశేషార్థముగా వ్రాయుటచేత నాయర్థము వచ్చుటకై పద్యమున 'ఇతఁడభర్తయె సుమ్ము' అని వ్రాయఁబడినది ప్రాతీతికార్థము. ఇతఁడ = ఈనాసోదరుఁడే, భర్తయె. నీకు భర్తయగునని నిశ్చయార్థము. ఇతఁడు= ఈలక్ష్మణుఁడు, అభర్తయె = భర్తకానేకాఁడని యంతరార్థము. ఇట్లు కొన్నిమార్పులతో వ్యాఖ్యానసార మిందుఁ గలదని తెలియఁదగు.

చ. వనితయుఁ గామమోహిత య♦భవ్యమనస్కయుఁ గాన రాఘవో
క్తిని విని యాతనిన్ వదలి ♦ తెప్పున లక్ష్మణుచెంత కేగి యా
తనిఁ గని యుష్ణకాలమునఁ ♦ దద్దయుఁ జల్లఁగ, శీతమందు వేఁ
డిని గలిగింపఁగాఁదగిన ♦ శీవిని బొందును జూ! మదంగముల్. ౬౫ 466

క. పెనిమిటియం దనురాగం,బునఁ దగి వర్తింతు రూప♦మున నీకుం జ
క్కనిదాన నౌటఁ దగియుం,దును సుఖములఁ గాంచు మీవు♦తోరపు వేడ్కన్.

క. ననుఁగూడి దండకాటవి,ని నెల్లెడం దిరుగఁగలవ♦నిన రాక్షసినిం
గనుచున్ వాఙ్నైపుణ్యం,బునఁదగు సౌమిత్రి స్మితము♦మోమునఁ దోఁపన్.

తే. యుక్తమగురీతిఁ బలికె నో♦యుత్పలాక్షి
కమలవర్ణిని! దాసుండఁ ♦ గాదె యన్న
కతఁడె నాథుఁడు నాకు భా♦ర్యవయి నీవు
దాసిగా నుండవలదె యీ♦తలఁపిఁ కేల. ౯ 469

*సీ. ఓవిశాలాక్షి నీ♦వాగి నెల్లయర్థముల్ నిండారఁ గల్గిన ♦ నృపవరేణ్యు
నకు నార్యునకు రాము♦నకు శూర్పణఖ నీవ ముదితవై విమలమై♦పొదలు వర్ణ
మలర రెండవభార్య ♦ వగుము, విరూపయై యసతికరాళయు ♦ నగుచు నిర్ణ
తోదరి యయి వృద్ధ♦యునగుచుఁ దగుసీత విడనాడి నిన్నె యీ♦తఁడునుభార్య

తే. గా భజించును; శ్రేష్ఠమై ♦ క్రాలు నట్టి
నీదురూపంబు వరవర్ణి♦నీ! యెవండు
తెలివిగలవాఁడు విడిచి తా ♦ నెలమి పొందు
మనుజవనిత వరారోహ ♦ మనమునందు. ౧౨ 470

చ. అనియిటు లక్ష్మణుండు పరి♦హాసముగా వచియింపఁగా భయం
బును గలిగించు నాకృతియు ♦ భూర్యుదరంబును గల్గినట్టి యా
వనితయు వేడ్క మాటలను ♦ వాని నెఱుంగనిదాట వానినె
ల్లను దగ సత్యరీతిగఁ ద♦లంచుచుఁ గామవిమోహితాత్మయై. ౧౩ 471

ఆ. పర్ణశాలయందుఁ ♦ బద్మాయతాక్షుని, గలిసి కూరుచున్న ♦ లలితమూర్తిఁ
దేఱిచూడరాని ♦ దివ్యతేజస్కుని, శత్రుహరుని రాము♦చంద్రుఁ గాంచి. ౧౪

ఆ. ఈవిరూప నసతి ♦ నీకరాళను లంబ, మానకుక్షి వృద్ధ ♦ మనుజనారి
నాశ్రయించి యాస♦హాయంబునన్ నన్ను, గారవింప వీవు ♦ కామరూప ౧౫

క. ఈనరకామిని నిపుడే, యోనాథా! నీవు చూచు♦చుండఁగఁ దినెదన్
నేనంత సవతిపోరున్, గానక విహరింతు హాయి♦గా నీతోడన్. ౧౬ 471

* ఆర్యస్య త్వం విశాలాక్షి భార్యాభవయవీయసీ, యేనాం విరూపా మసతీం కరాళాం నిర్ణతోదరీం, భార్యాం వృద్ధాం పరిత్యజ్య త్వామేవైషభజిష్యతి-అనిమూలము. ఈశ్లోకములకు వ్యాఖ్యాతలు వ్రాసిన యర్థచమత్కారము లీపద్యమున నిమిడియున్నవని గ్రహింపఁదగు.

క. అనిపల్కి యలాతేక్షణ, ఘనకోపము గదురఁ బ్రళయ♦కాలోల్క నభం
బునఁ గ్రాలు రోహిణిపయిం, జనుగతి హరిణేక్షణపయిఁ♦జనెఁ ద్వరమీఱన్.

చ. అతిబలశాలియై చెలఁగు ♦ నాతఁడు ధర్మనిపాశమట్లు భూ
సుతపయి కేగుదెంచు నల♦శూర్పణఖం గని కోపమొప్ప ను
ద్ధతగురుహుంకృతిన్ నిలిపి ♦ దాని సహోదరుఁగాంచి [1]క్రూరు లు
ద్ధతులగువారితోడ సత♦తంబును జేయఁగరాదు వేడుకల్. ౧౮౪ 476

క. కనుమా! సౌమ్యా! లక్ష్మణ, వనితామణి సీత దనుజ♦భామిని క్రౌర్యం
బును గనియు నెట్లొ తనమున,సును నిలుపుచు నున్నదిదిగో♦చూడుము దీనిన్.

చ పురుషవరేణ్య! క్రూరయయి ♦ పొల్చి విరూపయునై ప్రమత్తయై
కర ముదరంబు నొప్పఁ, గనఁ♦గాఁ దగకున్న సురారినారి ని
త్తరుణమునందు నింకను ని♦తాంతవిరూపగఁ జేయుమన్న భీ
కరబలశాలి లక్ష్మణుఁడు ♦ క్రన్నన రాముని వాక్యరీతిఁగన్. ౨౧౪ 478

సీ. అతికుపితుండయి ♦ యన్నప్రక్కనున్న ఖడ్గంబుఁ జేకొని ♦ కఠినరాక్ష
సిని బట్టి దాని నా♦సికయుఁ గర్ణంబులు ఛేదించె; ముక్కును ♦ జెవులుఁ గోయ
భయదరూపంబునఁ ♦ బరఁగు శూర్పణఖ వికారస్వరంబున ♦ నారవంబుఁ
గావించుచున్ యథా♦గతముగ నడవికిఁ బాఱిపోయెను; విరూ♦పయు భయంక
రాంగియు నగు దను♦జాంగన రక్తంబు గాఱుచుండఁగ వృష్టి♦కాలమందు
తే. జలధరం బట్లు బహువిధ♦ములుగ నఱచె;
నంత రుధిరంబు మేదిని♦యందుఁ బాఱ
భయదరూపంబు గన్పడ ♦ బాహుయుగళ
మెత్తుకొని యార్చుచున్ వని♦కేగి యచట. ౨౮ 479

చ. దనుజసమూహసంవృతు ని♦తాంతభయంకరమూర్తి భ్రాతయై
తనరు ఖరాఖ్యుఁ జేరి వివి♦తంబగు నాదము పర్వ నంబరం
బును విడనాడినట్టి పవి ♦ భూమిపయిం బడునట్లు వ్రాలె, నా
తనిసముఖంబునన్ వికృతి♦తం గనినట్టిది కాన నేడ్చుచున్. ౨౪ 480

క. పెనుభీతి విసంజ్ఞం గని, దనుజాంగన రక్తసిక్త♦తనువునఁ దనయ
న్నను ఖరుని జనస్థానం, బునఁ జెలఁగెడువానిఁ గాంచి ♦ పొగులుచు నంతన్.

క. తరుణీయుతుఁడై శ్రీరఘు,వరుఁ డడవికి వచ్చుటయును ♦ వదలక తన్నున్
గరము విరూపఁగఁ జేయుట, వరుసగ వినిపించె నచటి♦వార్తలఁ బూన్కిన్.

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

1 క్రూరై రనార్యై స్సౌమిత్రే పరిహాసః కథంచన-అనిమూలము. క్రూరానార్యశబ్దములు స్త్రీపుంశబ్దసమానార్థకములని యెఱుఁగవలయు.

౧౯ - వ సర్గము.

శూర్పణఖ ఖరునకు రామునివృత్తాంతమును దెల్పుట.

క. విరహితనానాభరణయు, ధరపతితయు రక్తసిక్త♦తనుయష్టియు నై
పరఁగెడుభగినిం గన్గొని, ఖరుఁ డుత్కటకోపతాప♦కలితుం డగుచున్. ౧ 483

తే. పలికె లేలెమ్ము ముందు నీ♦వార్తఁ జెప్పు
మూర్ఛ మునుఁగుటయును మాను♦ము మది సంభ్ర
మమును విడువుము నిను విరూ♦పమునఁ దిరుగఁ
గా నొనర్చిన దెవ్వఁడో ♦ కాంత! చెపుమ. ౨ 484

సీ. విస్పష్టముగఁ జెప్పు ♦ వినియెద నెవ్వండు దంష్ట్రలయందు ను♦ద్ధతవిషంబు
క్రాలఁగా నున్నట్టి ♦ కాలభుజంగంబు తన్ను బాధింపంగఁ♦దలఁప కెదురు
వచ్చి నిశ్చలముగ ♦ వసుధ నుండఁగ దాని వేడుకగా నెత్తి ♦ వ్రేలితుదను
గారించుచున్నాఁడు? ♦ కాలపాశంబు న దెవ్వండు తెలియక ♦ యొగళంబు

తే. నకును దగిలించుకొని దాని ♦ నైజమెఱుఁగ
కున్నవాఁ డెవ్వఁ డివ్విధి ♦ నిన్నుఁ జెనకి
భయదవిషమును ద్రావిన♦వాఁడు? చెప్పు
బలపరాక్రమయుక్తవై ♦ పరఁగు దీవు. ౩ 485

తే. కామరూపిణివి మఱియుఁ ♦ గామగమన, వంతకప్రతిమాన వో♦యమ్మ యిట్టి
నీకు నీలాటిదురవస్థ ♦ నెమ్మిఁ గల్గఁ, జేసినాఁ డెవ్వఁడో వానిఁ ♦ జెప్పు మిపుడు.

క. సురగంధర్వుల నతిభీ,కరభూతసమూహమునందుఁ ♦ గానియతుల సు
స్థిరమహిమ మొప్పు రాజిలు, వరమునిగణమందు వీర్య♦వంతుం డెవఁడో. ౫

క. నిను నిట్లు విరూపఁగఁ జే,సినవాఁడు? జగంబునందుఁ ♦ జెప్పెదఁ బాకా
ఖ్యుని దనుజుఁ జంపి వేయి న,యనములఁదగు వజ్రితప్పు ♦ నపకృతి నాకున్.

క. ఒనరించు వాఁడికెవ్వఁడు, కనఁబడఁడు సుమీ తలంపఁ♦గా [1]నంబుయుతిం
గనినట్టిపాల హంసము, తనశక్తిం ద్రావునట్లు ♦ దారుణరీతిన్. ౭ 489

క. కనుమా యిదిగో యసువులఁ, గొనఁజాలిన తీవ్రవిశిఖ♦కూటమ్మున వా
నినిజంపువాఁడ శరముల,కును నాహారమ్ము నేను ♦ గూర్తుం దరుణీ. ౮ 490

తే. మచ్ఛిలీముఖసంకృత్త ♦ మర్మఁడగుచు
నురుగుతో నెఱ్ఱగా రక్త♦మొగిఁ దొరుగఁగ
నెవఁడు హతుఁడయి పడునో యీ♦యిల తదీయ
రక్తమును శీఘ్రముగఁ దమిఁ ♦ ద్రాగఁగలదు. ౯ 491

క. అని నాచే నిహతుండగు, మనుజునికాయంబునుండి ♦ మాంసమ్మును బ
క్షినికరము పెఱికి ముదమునఁ, దినఁ గలదిఁకఁ బిండుగట్టి ♦ తృప్తిగ వినుమా.

---

1 అంబుయుతిఁ గనినట్టిపాల౯=నీళ్లతోఁ గూడినపాలను.

క. అని మొన కిదిగో నాచేఁత నీవ్వఁబడినట్టివానిఁ ♦ దగ దీనునిగా
వను గంధర్వులు దివిజులు, దనుజపిశాచములు శక్తి♦తం దనరవు సూ. ౧౧
క. వనమున నే యవినీతుఁడు, తనవిక్రమ మేర్పడంగఁ ♦ దగనివిధమునన్
నినునిట్లు చేసెనో తెల్పిని మెల్లఁగఁ బొందిచెప్పు ♦ వినియెద వానిన్. ౧౨
క. అని మిక్కిలి కుపితుండై, తనసోదరుఁ డిట్లు పలుకఁ ♦ దా విని యంతం
గనులజలంబులు గాఱఁగ, ఘనరవ మెసఁగంగఁ బలికెఁ ♦ గ్రవ్యాది తగన్. ౧౩
[1]సీ. దశరథపుత్త్రు లు♦దారులు రామలక్ష్మణులను నాఖ్యలఁ ♦ గ్రాలువారు.
భ్రాతలు, నిండుజ♦వ్వనమునఁ దగువారు చక్కఁదనంబున ♦ నిక్కువారు
ప్రకటబలంబున ♦ భాసిల్లువారును బుండరీకవిశాల♦పూజ్యనయను
లగుదురు; చీరకృ♦ష్ణాజినధారులు ఫలమూలభక్షకుల్ ♦ [2]పరమదాంతు
తే. లగుదు రవ్వారు మునివృత్తి ♦ నాశ్రయించి
ధర్మముల నాచరించుచుఁ ♦ దనరువారు;
వారు గంధర్వవిభునకుఁ ♦ బ్రతియొనర్పఁ
దగి మహీధవలక్షణ♦తతులు గ్రాల. ౧౪ 496
క. అలరుదు రాయిద్దఱు త్రిదశులో మానవులో యెఱుంగఁ ♦ జొప్పడ దేని
మ్ములఁ దర్కించితి నచ్చటఁ, గలవనిత తెఱంగు వినుము ♦ క్రవ్యాదేశా. ౧౬
చ. అనుపమయౌవనంబు చెలు♦వారఁగఁ జక్కఁదనంబు గ్రాలఁగా
ఘనతరరత్నభూషణని♦కాయము దేహ మలంకరింప న
న్నని నడుమొప్పఁ బొల్పెసఁగు ♦ నాతియు వారలయంతరంబునం
గనఁబడెఁ దన్నిమిత్తమయి ♦ కాదె సహోదరు లిద్దఱేకమై. ౧౭ 498
తే. కులటభంగి ననాథయు♦వలెను నన్ను
నిట్టి దుర్గతిఁ బొందించి ♦ రేమి చెప్ప
దాన నీఁకనని తా నన్న♦దమ్ముల నుతి
సేయుట ఖరుండు తనదగు ♦ చిత్తమందు. ౧౮ 499
సీ. ఇద్ది కాముకి యని ♦ యెంచునేమో యని దానిఁ బాపఁగనెంచి♦దారుణముగఁ
బలికె దుశ్శీలయా ♦ పడఁతి రక్తము రణాగ్రమునందు హతులగు ♦ క్ష్మాపతిసుత
యుగళరక్తము ఫేన♦యుక్తంబుగాఁ ద్రావఁగోరెదఁ; దండ్రి నా♦కోర్కి యిదియె
మొదటిది దీని నీ♦వు దయను దీర్పఁగవలయును నట్టివా♦రలరుధిరము
ఆ. ద్రాగ తీఱవలయు ♦ దానవనాథ! నీ, వట్లు సేయకున్న ♦ ననశనవ్ర
తమును బూని నాదు ♦ తనువును విడిచెద, నవనుతికిని నోర్వ ♦ నగు నదెట్లు.
క. అనిభగిని చెప్పుచుండఁగ, విని ఖరుఁ డతికోప మెసఁగ ♦ వితతబలమునన్
దనరి యమప్రతిములుగాఁ, గనఁబడుచున్నట్టివారిఁ ♦ గ్రవ్యాదులనున్. ౨౦

1 వ్యాఖ్యాతల విశేషార్థముల సారాంశమును జేర్చి యీపద్యము వ్రాయఁబడినదని యెఱుం
గవలయు. 2 ఫలమూలాశనౌ దాంతౌ-అనిమూలము.

క. పదునల్వురఁ గని యిట్లని, యొఁ దగఁ నరు లిద్ద ఱటవి♦నిం దాయుధభీ
తిదకరులై కృష్ణాజిన, మృదువల్కలధారులగుచు ♦ మెలఁగెదరు సుఁడీ. ౨౧౪
చ. వనిత నొకర్తు వెంటఁగొని ♦ వచ్చి భయంకరదండకాటవిఁ
గనుఁగొని వాసయోగ్యమని ♦ కాపురముం దమి నున్నవారల
మ్మనుజుల దుష్టవృత్తయగు ♦ మానిని నిఁ వధియించి తెండు నా
యనుజయు నిద్ది తద్రుధిర ♦ మాదృతిఁ ద్రాగును దృప్తిమీఱఁగఁ. ౨౩ 503
సీ. ఈనాభగిని మాన♦సేష్టము నాకును సన్నుతంబేయగు ♦ శౌర్యమడరఁ
జని రాఘవులఁ జంపి♦జనకజఁ బొలియించి సత్వరంబుగ నీమె♦స్వాంతవాంఛ
నొనఁగూర్పుఁడని రాక్ష♦సోత్తములకుఁ జెప్ప నంత నాపదునల్వు♦రసురవరులు
ఖరునియాజ్ఞనుగొని♦సరగశూర్పణఖయుఁదమకుమార్గముచూపఁ♦దరలి రాఁగఁ
తే. బవనసంప్రేరితములగు ♦ వారిదముల
భంగి నతివేగమున రామ♦భద్రుఁ డున్న
కడకుఁ బోయిరి; రాక్షస♦కాంతు లంత
భయదనారాచధరులయ్యు ♦ బరవసమున. ౨౫ 504
క. అనుపమతేజంబునఁ దగు, ఘనవిక్రము రామచంద్రుఁ ♦ గని దీప్తాగ్నిఁ
గని వనగజములు భీతిం, గనురీతిం గొట్టఁజాల♦కయె యుండంగఁ. ౨౬ 505

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౨౦ - వ సర్గము.

పదునల్వురు రాక్షసవీరుల రాముఁడు పొలియించుట.

క. ఘోరాకారంబునఁ దగు, నారాక్షసకాంత యంత ♦ నయ్యాశ్రమముం
జేరి రఘూత్తములను దగ, నారాక్షసులకును జూపె ♦ నవనిజఁ గూడన్. ౧
చ. నిరుపమపర్ణగేహమున ♦ నిల్చిన జానకి రామునిఁ సహో
దరుఁ దమిఁగూడి పీఠమునఁ ♦ దద్దయుఁ బొల్చెడు వానిఁ గాంచి; రా
సిరి మెఱయంగనున్న నృప♦సింహుఁడు రాక్షసి దానితోడ భీ
కరగతివచ్చు రాక్షసులఁ ♦ గాంచి సహోదరుఁ దీప్తతేజసుఁ. 507
క. కనుఁగొని యిట్లను లక్ష్మణ, జనకజపరిసరమునందు ♦ [1]క్షణ ముండుము నే
నును శూర్పణఖామార్గం, బును ద్రొక్కియె దీనిఁ గావఁ ♦ బూనినవీరిఁ. ౩౪
తే. ఇపుడె వధియించి వచ్చెద ♦ నిచటి కనిన
సువిదితాత్ముని రాముని ♦ శుభవచనము
విని తదాజ్ఞను బాటించి ♦ జనకజకడ
నిలిచె; ధర్మాత్ముఁడగు రాముఁ ♦ డలఘుగతిని. ౫ 509

---

1 క్షణముండు మనుటచే వీరిం బొలియించుట గొప్పకార్యము కాదనుట గ్రాహ్యము.

చ. కనకవిభూషితంబయిన ♦ కమ్రశరాసన మెక్కుపెట్టి య
ద్దనుజులఁ గాంచి యాదశరథ♦క్షితిపాలుని యాత్మజత్వముం
గని రఘురామలక్ష్మణులఁ ♦ గా జనులెల్లను మమ్ముఁ బిల్వఁగాఁ
దనరుచు నుందు మేము వని♦తామణి సీతను గూడి యిమ్ములన్. ౯ 510

[1]క. చరియింప నసాధ్యంబయి, పరఁగెడు నీదండకాఖ్య♦వనమున నిందున్
దిరుగన్ వచ్చితి మేమీ, ధరణిం గల మూలఫలవి♦తానముఁ దినుచున్. ౭॥

సీ. [2]అంతరింద్రియనిగ్ర♦హంబునఁ దగి తపంబును సల్పుచున్ ధర్మ♦మును సమాచ
రించుచున్ భీకర♦రీతిగానున్న యీ దండకారణ్యంబె ♦ తగినవసతి
యని యిందు నున్నార♦మనఘవ్రతుల మమ్ము [3]నేలహింసించెద,♦ రేనుమునుల
యానతి వారల ♦ నందఱ హింసించునట్టి పాపాత్ముల ♦ నసురుల నిమ
తే. నని వధించుటకై విశి♦ఖాయుధములఁ
దాల్చి యిచటికి వచ్చితి; ♦ దనుజులార!
యందె నిలువుఁడు పరువెత్త ♦ నర్హమెట్టు
లగును బ్రాణాళి వలచిన ♦ మగుడి చనుఁడు. ౧౦ 512

క. అనిపలుకన్ విప్రఘ్నులు, దనుజులు పదునల్వు రిట్లు ♦ తముఁగూర్చి వచిం
చిన రామువాక్యముల విని, యనంతకోపమున శూల♦హస్తులు నగుచున్.

ఆ. [కన్నులెఱ్ఱఁ బాఱఁ♦గా మధురాభాషుఁ
డయి యపూర్వశౌర్య ♦ మడర రాముఁ
డతు లెఱ్ఱఁబాఱ ♦ నట్లు చెప్పుట నెంచి
భయదరూపులగుచుఁ ♦ బలికి రిట్లు.] 514

[4]సీ. సుమహాత్మునకు ఖరా♦సురునకు మాప్రభువునకు మహాగ్రహం♦బును జనింపఁ
జేసితి వీవు మా♦చేత సంగరమున వధియింపఁబడుదు వే♦వరుసనైన
నొక్కండవేనీవు ♦ పెక్కండ్రముగద మేమని మొన మాముంద♦అనునిలువఁగఁ
జాలినంతటి మహా♦శక్తి నీకున్నదే మాతోడ నింక స♦మరము సేయు
ఆ. టను వచింపనేల? ♦ యనిచేయుటకు రమ్ము, మాభుజప్రయుక్త ♦ మహితశూల
పరిఘపట్టిసముల ♦ బలిమికిఁ బ్రాణాళి, విడువఁగలవె; భూరి♦వీర్యమెడల. ౧౩॥

---

1 దుశ్చరం దండకావనమ్-అనిమూలము. 2 దాంతా తాపసా-అనిమూలము. 3 కిమర్థ ముప హింసథ-అనిమూలము. 4 క్రోధ ముత్పాద్య నోభర్తుః ఖరస్య సుమహాత్మనః, త్వమేవ హాస్యసే ప్రాణా నద్యాస్మాభి ర్హతో యుధి.....పట్టిసైః-అనునీసార్ధశ్లోకమునకు మహేశ్వరతీర్థులవారి విశే షార్థ మిట గర్భితమని యెఱుంగవలయు. ఎట్లనఁగా: వధియింపఁబడుదువే వరుసనైన=వరుసనీవొక్క మే మెంతయుద్ధము చేసినను మాచేఁ జంపఁబడుదువా? లేదనుట. మహాశక్తి నీకున్నదే-అనుచోట మాయెదుట నిల్వ నీకు శక్తిగలదు అనుట. ప్రాణాళి విడువఁగలవె-అనుచోట మాయాయుద్ధసాధన ముల బలిమికి నీప్రాణములు పోవునా? పోవనుట. ఇట్లు వాస్తవార్థము తెలియఁదగు.

క. కరమునఁ బట్టిన భీకర, శరాసనము శక్తి యిట్టి ♦ సమరమునఁ జెడన్
దరమే జయింపనని యిటు, సురవైరులు పలికి చాల ♦ శూరత్వమునన్. ౧౪

తే. కోప మడరంగ రాఘవ♦క్షోణిపాలు
పైన దుర్జయుఁడని యెంచ♦కానిశాటు
లెల్ల శూలంబులను వైచి ♦ రుల్ల మలర
నడుమ ఖండించెఁ గనకబా♦ణములవాని. ౧౫॥ 517

క. సమసంఖ్యసాయకంబుల, సుమహితములవైచి యట్టి ♦ శూలంబులఁ ద్రుం
చె మహితశౌర్యంబున న,య్యమరారులమీఁదఁ దేజ♦మలరఁగ మరలన్.

చ. ఖరకరసన్నిభంబులయి ♦ గండశిలాతతులం బగుల్చు భీ
కరశితధారలన్ వెలసి ♦ క్రాలు చతుర్దశసాయకంబులన్
గరమున సంగ్రహించి తగఁ ♦ గర్ణముదాఁక ధనుస్సులాగి యా
సురులను జక్కఁగా గుఱుతు ♦ చూచి భయంకరకోప మొప్పఁగన్. ౧౭॥

క. హరిహయుఁడు వజ్రసాయక,ము రహిఁ బ్రయోగించురీతి ♦ మూర్ఛలపయి భీ
కరగతి నార్చి ప్రయోగిం,చె రయం బొప్పార నంత ♦ శితసాయకముల్. ౧౮

ఆ. కనకభూషితములు ♦ కడుదీప్తములు రుక్మ
పుంఖములును నగుచుఁ ♦ బొలిచి వారి
వక్షములను జీల్చి ♦ వడి రక్తసిక్తము
లగుచు నవలికేగి ♦ యశనులవలె. ౧౯॥ 521

క. ఘనరవమడరఁగఁ జొచ్చె న,వని; నారక్కసులు భూరి♦వక్షము లగలం
గను నెత్తుటఁ దోఁగినయం, గనిచయ మొప్పంగ వికృత♦గాత్రము లొప్పన్.

సీ. ప్రాణముల్ విడిచి వి♦శ్వంభరపై వ్రేళ్లు తెగినంతమాత్రన ♦ త్రెళ్లు వృక్ష
ములభంగిఁ బడిరి; వా♦రలునేల నవ్విధిఁ బడుటఁ గనుంగొని ♦ భయదకోప
మడరంగఁ జేయంగ ♦ నగునట్టిదేలేక భయపడి భయదని ♦ స్వనము లడర
నతివేగమునఁ దన♦యన్నయొద్దకుఁ బోయి యుంచుకగా రక్త♦మొంపియుండ

తే. నార్త యయి బంకతోఁ గూడి♦నట్టి సల్ల
కీమహీజముపోల్కిఁ దా ♦ భూమి వ్రాలె;
నంత నాశూర్పణఖ ఖరు♦నంతికమునఁ
బలువిధంబులఁ బలుమాఱు ♦ వనటఁ గుంది. ౨౩॥ 523

ఆ. మోమువాంచి దుఃఖ♦మున నార్చియేడ్చుచు, విడిచెఁ గంటనీరు♦విపులబాహు
శౌర్యులైన దనుజ♦సత్తము లీరీతి, నని విరోధిచేత ♦ నట్లు తెగుట. ౨౪॥ 524

క. కనుఁగొనినది కావున నం,దును నిలుచుట కనువుపడమి ♦ ధూర్తుఁడగు ఖరుం
గనఁబోయి యచటివార్తల, ననువుగ నెఱిఁగించెనిగులు♦నార్తిఁగనలుచున్.

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

౨౧ - వ సర్గము.

పదునల్వురు రాక్షసులచావును శూర్పణఖ ఖరునకుఁ జెప్పుట.

చ. ఖరుఁ డటువచ్చి శూర్పణఖ ♦ త్రస్థలిపైఁ బడియుండఁ గాంచి యా
సురమృతిఁ గోరి యచ్చటికి ♦ శూరులనుం గొనిపోవవచ్చిన
ట్టి రమణితోడఁ గోపమున ♦ ఠీవిగఁ బల్కెను; నీకుఁ బ్రీతిఁగా
గరువముఁ దేజముల్ గలుగు ♦ గాఢరణోగ్రుల శూరవర్యులన్. ౧౹ 526

క. పనిచితిఁ గద నే రక్తా, శనులను, నేడ్చెదవు మరలఁ ♦ జనుదెంచి జవం
బున వినఁగోరెదఁ గారణ, మని మఱియుం బలికె; నేను ♦ నంపినదనుజుల్. ౨

సీ. భక్తులు నాకను♦రక్తులు హితులును నయి యెట్టిపగవారి♦నైనఁ జంపఁ
జాలి యేవారికి ♦ సమరరంగమ్మున నెదిరింపరానట్టి ♦ యుద్ధశౌర్య
మేపారఁగా నుందు ♦ రేను జెప్పినపని చేసి తీరుదురు వా♦రీసరణిని
మరల నీవేతెంచి ♦ మానిని యేలొకో యక్కటా! నాథుఁడా! ♦యనిమిగులఁగ

తే. నేడ్చుచున్ సర్పమట్లుగ ♦ నిలపయిఁ బడి
పొరలుచున్నావు; కారణం♦బును వచింపు
మేదియో వినఁగోరెద ♦ నేను దాని
దిక్కుగా నేనుఁ గ్రాలంగ ♦ నిక్కరణిని. ౩౹ 528

క. వనితా! పలవించెద వి, ట్లనాథవలెనేల చాలు ♦ నమ్మా తేలె
మ్మనయము భయలేశంబును, గనకుము దీనతయు మానఁ♦గాఁ దగు నీకున్.

చ. అని పలుభంగులన్ ఖరను♦హాసురుఁ డూఱడిలంగఁబల్క [1]మా
ర్కొనఁ దగనంత ధైర్యమున ♦ దూషిగ నొప్పెడు నామె బాష్పముల్
కనులను గ్రమ్మఁగాఁ దుడిచి ♦ గాదిలి యన్నను గాంచి పల్కె నో
దనుజవరేణ్య! యిప్పుడె వి♦దారితకర్ణయుఁగోసనాసనై. ౫౹ 530

తే. రక్తసిక్తాంగినై నేను ♦ రయముమీఱ
వచ్చితిని నూఱడించితి ♦ విచ్చట నను
వీర! నీవును గ్రుద్ధ రఘు♦వీరయుగముఁ
జంపఁ బదునల్వురను దను♦జవరులఁ దగ. ౬౹ 531

క. నాకొఱకుఁ బంపితివి వా, రాకోసలపతిని గోప ♦ మడరఁగఁ గనుచున్
వీఁకన్ శూలంబులఁ గొని, వేకదిసిన నతఁడు మర్మ♦భేదిశరములన్. ౭౹ 532

క. అనిమొనఁ జంపెను నంగల, ననుపమబలులయ్యు వార ♦ లటుపడుటయు రా
ముని శౌర్యకృత్యమును నేఁ, గనుటయు భయమంకురించె ♦ గాఢముగాఁగన్.

చ. దనుజవరేణ్య! నేనును ని♦తాంతభయంబును బొంది దుఃఖముం
గనితిని జెప్పనేల? యమ♦కల్పుని రాముని యంతటన్ గనుం

1 దుర్ధర్షా ఖరేణ పరిసాంత్వితా-అనిమూలము.

గొనుచును నీవెదిక్కనుచు ♦ గొబ్బున వచ్చితి దీననైతి నీ
వనుపమ శౌర్యయుక్తుఁడ వ♦హార్యబలుండవు గానఁ గావుమా. ౧౧ 534

తే. వ్యథయనెడు నక్రమంతర♦మందు నొప్ప
భయతరంగావళుల్ నిండఁ ♦ బర్వ వెలయు
భూరితరశోకసాగరం♦బున మునిఁగితి
[1]నిట్టి ననుఁగావఁ బూనవా ♦ యేమి వీర!. ౧౨ 535

క. నా వెంటం జనుదెంచిన, యావీరపలాశను లని ♦ నా రాఘవుచేఁ
జేవ యడంగఁగ శితశర, పావకశిఖలన్ దహింపఁ♦బడి మ్రందిరిగా. ౧౩ 536

చ. దనుజవరేణ్య! నాపయిని ♦ దత్సురవైరులపైఁ గృపారసం
బును గలవాఁడవేని రఘు♦భూపకులాభరణోపమానమై
తనరెడుశక్తిశౌర్యమును ♦ దప్పక నీకును గల్గునేని యి
వ్వని దనుజాంతకుం డయిన♦వానిని రామునిఁ జంపుమా తగన్. ౧౪ 537

క. నాపగవానిన్ రాముని, వేపట్టి వధింపవేని ♦ వినుతకృతశ్రీ
వ్యాపాదితనై యిపుడే, నీపరిసర మందె విడుతు ♦ నేఁ బ్రాణములన్. ౧౫

సీ. మహితాత్ముఁడైన రా♦మశశాంకు నంతికంబున సంగరమున నీ♦వును బలాళిఁ
గలిసియు నిలువంగఁ ♦ గలుగు దిట్టతనంబు గలవాఁడవను నమ్మ♦కంబు నాకుఁ
గలుగదే; దాసోద♦రులు మనుష్యులుగదా యట్టివారి వధింప ♦ కిట్టులున్న
వాఁడవే నిను నీవె ♦ బాహుశౌర్యంబులు గలవానిఁగా మదిఁ ♦ దలఁచువానిఁ

తే. గాఁ దలంతుము, సత్యంబు♦గాఁ దలంప
శూరుఁడవు గావు, పట్టిదా ♦ శూరతను బ
యుని దగన్ బెట్టుకొంటివి ♦ [2]దనుజకులముఁ
బాడుచేయంగఁ బుట్టిన♦వాఁడ వీవు. ౧౬ 539

క. రామునితో సమమగు ను,ద్దామపరాక్రమము నీకుఁ ♦ దనరున యేనిన్
భీమాహవమున నివ్వని, రాముని వధియింపు దివిజ♦రాజప్రతిమున్. ౧౭

తే. సత్వహీనుఁడ వీవు నీ♦శౌర్య మల్ప, మిట్టి నీకిందు నివసింప ♦ నెట్లు తగును?
గాన వే బంధువులఁ గూడి♦కదలు మిచట, నుండఁగూడదు నీవిట♦నుండు దేని.

తే. రామతేజోభిభూతుఁడ♦వై మహోగ్ర
శౌర్య మడఁగంగ నశియింపఁ ♦ జాలు దీవు
త్వరగ; రాముండు దశరథా♦త్మజుఁడు శక్తి
సంయుతుఁడు సుమ్మి; యాతని♦సహజుఁ డిపుడు. ౨౦ 542

క. నన్ను విరూపఁగఁ జేసిన, సన్నుతబలశాలియైన ♦ సౌమిత్రియు ను

---

1 కిం మాం నత్రాయసే మగ్నాం-అనిమూలము. 2 దండకారణ్యనిలయం జహితం కులపాంసన-అనిమూలము.

త్పన్నపరాక్రముఁ డనుచున్, విన్నఁదనం బొప్ప నేడ్చె ♦ వితతోదరియున్.

తే. ఇట్టు లాశూర్పణఖ యప్పు ♦ డెంతొ దుఃఖ
మట్టె యభివృద్ధినొంద స్వ ♦ హస్తముల ను
దరము మోఁదుకొనుచును రో ♦ దనముచేసి
[ఖరునిచెంతనె మూర్ఛిల్లెఁ ♦ గళవళించి.] ౨౨ 544

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౨౨ - వ సర్గము.

ఖరుఁడు యుద్ధమునకుం బయన మగుట.

క. ఖరుఁ డిట్లు రాక్షసౌఘాం,తరమున శూర్పణఖచేతఁ ♦ దా ధర్షితుఁడై
నిరుపమశూరుఁడు గావున, [1]ఖరతరవచనంబుఁ బల్కెఁ ♦ గడుఁ గ్రౌర్యమునన్.

తే. నీకుఁ గల్గినయవమతి ♦ నాకు నిపుడు
తీవ్రకోపంబు గల్గిన ♦ ది విను మద్ది
పర్వమునఁ బొంగినట్టి [2]ల ♦ వణజలనిధి
కరణి భరియింప నలవిగా ♦ కయె యెసంగె. ౨ 546

సీ. క్షణజీవితుండయి ♦ శౌర్యము గలవానిఁగాఁ దన్నుఁ దానె ని ♦ క్కముగఁదలఁచు
చున్నరాముని మను ♦ ష్యుని వీర్యమున నేను గణియింప నాతఁడి ♦ క్కాలమందుఁ
దా నొనర్చిన దుష్కృ ♦ తములకు ఫలముగ నాచేత నిహతుఁడై ♦ నైజపంచ
కాసువులను వీడఁ ♦ గా సిద్ధముగ నున్నవాఁడు నీవిఁక మీఁద ♦ బాష్పములను

తే. దుడుచుకొమ్ము సహోదరి ♦ తొందరను వ
దలుము నే రాఘవుని వాని ♦ తమ్ముని యమ
పురికిఁ బంపెద రాక్షసీ! ♦ దురమున నత
నిని [3]గుఠారంబునం ద్రుంచె ♦ దను నిజంబు. ౪ 547

క. క్రమముగ నాతనివౌ ప్రాణములును మందగిలుచుండ ♦ నారీమణిరో
మమతం ద్రాగంగల వుష్ణముగాఁ దగువాని రక్త ♦ సారముఁ ద్వరలోన్. ౫

చ. అనవిని తన్ముఖచ్యుతమ ♦ హావచనంబుల నిక్కమంచు నె
మ్మనమున నమ్మి యుబ్బి కడు ♦ మూర్ఖ్యమునన్ దనుజేంద్రు నన్ననా
తని మరలం దగంబొగడెఁ ♦ దన్వి తనున్ మునుదిట్టి యవ్వలన్
మనమలరారఁగాఁ బొగడ ♦ మందమతిత్వముచేత నొప్పుటన్. ౬ 549

క. సేనాపతియగు దూషణుఁ, దాసప్పుడు చూచి ఖరుఁడు ♦ పతరవయుక్తిన్
మానిని విన నిట్లనియెన్, దానవులన్ విపులసమర ♦ దర్పుల హితులన్. ౭ 550

---

1 ఖరః ఖరతరం వచః-అనిమూలము. 2 లవణాంభ ఇవోత్థితమ్-అనిమూలము. 3 పరశ్వధహతస్యాద్య-అనిమూలము.

సీ. పదునాల్గువేవుర ♦ భయదవేగుల నామదిని నెఱింగియె ప్రవ♦ర్తించువారి
నీలమేఘాంగులఁ ♦ జాలఁ గ్రూరులఁ, గ్రూరకర్ముల మఱియు లో♦కములకెల్ల
హింసఁ గూర్చుచుఁదమి♦నెసఁగఁ గ్రుమ్మరువారి బలవంతులనుదగ్ర♦పౌరుషంబుఁ
గలవారి శార్దూల♦గణసమదర్పులఁ బెనుమోముగలవారి ♦ వినయవిరహి
తే. తులను గర్వితులను గొని ♦ వలయు సర్వ
కలహాయత్నంబులను ద్వర♦గా నొనర్పఁ
బంపుమా, సౌమ్య! నా రథ♦వరముఁ జాప
ములను ఖడ్గంబులను బాణ♦ములను వేగ. ౧౦౪ 551

క. పలువిధశక్తులఁ దీక్ష్ణం,బుల నాయత్తంబుచేసి ♦ పొలుపుగఁ దెమ్మా
కలహామిదె వచ్చె మనకుఁ, గులపౌరుష మలరఁబోవఁ ♦ గోరెద ననికిన్.౧౧

*ఆ. విను పులస్త్యవంశ♦మునఁ బుట్టి మహితాత్ము
లైనవారిముందు ♦ నేను యుద్ధ
కోవిదత్వ మలరఁ ♦ గోరెదఁ బోవంగ
వారిఁ జంపనె మదిఁ ♦ గోరి కోరి. ౧౨ 553

ఆ. దుర్వినీతులయిన ♦ ధూర్తులఁ జంపుటే, నాదుకోర్కి; యనిన ♦ నాదనుజుని
పలుకు వినినయంతఁ ♦ బలురంగులం దగు, నుత్తమాశ్వవితతి ♦ యుక్తరథము.
క. కైసేసియె తెప్పించెను, నాసేనాపతియు నంత ♦ స్యందన మదియున్
భాసురమై రవివలెఁ దగఁ,గా సేనాపతియు వచ్చెఁ♦గా రథ మనియెన్.౧౩ 555
సీ. అది మేరుగిరిశిఖ♦రాకారమై తప్తకాంచనభూషణ♦కలిత మగుచు
వైదూర్యకూబరం♦బై దగఁ గాంచనచక్రమై విపులమై ♦ జాతరూప
మయపుష్పభూరుహ♦మత్స్యపర్వతచంద్రభానుపక్షితతులు ♦ పరఁగఁ దార
కలు నాల్గువంకలఁ ♦ గలిగి శుభంబయి ధ్వజఖడ్గయుక్తమై ♦ భవ్యకింకి
తే ణీకసంపన్నమై వాజి♦నిచయయుక్త
మగుచుఁ దనరారె, సామర్షుఁ ♦ డగుచు ఖరుఁడు

---

* అగ్రే నిర్యాతు మిచ్ఛామి పౌలస్త్యానాం మహాత్మనామ్, వధార్థం దుర్వినీతస్య రామస్య రణకోవిదః - అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులు "వస్తుతస్తు దుర్వినీతస్య దుష్టేషు వినీతస్య రామస్య అగ్రే పౌలస్త్యానాం రాక్షసానాం వధార్థం నిర్యాతు మిచ్ఛామీతి సంబంధః" అని వ్రాసిరి. అనఁగా దుష్టజనుల కంతకుం డగు రామునియెదుట రాక్షసుల వధనిమిత్తమై బయలుదేరఁ గోరుచున్నానని యర్థము. ఈవిశేషార్థము ఈపద్యమున నిమిడింపఁబడినదని తెలియవలయు. ఇందు మహాత్ములనఁగా ముక్తికిఁ బోఁజాలిన పులస్త్యవంశజనితులయిన మాజాతివారికి ముందే నేను దుష్టసంహారకుండగు రాము నెదుట యుద్ధము చేయఁబోవుచున్నానని ఖరుని మనోభావమనుట నిట ముఖ్యముగా గ్రహింపఁదగినది. ఖరాదిరాక్షసు లెంతమూర్ఖులవలె నితరులకుఁ దోఁచినను వారు ముక్తికాములై భగవంతునితో యుద్ధముచేసినఁగాని మృత్యువు లభించి ముక్తిదొరకదని తెలిసినవారని స్పష్టమగుచున్నది.

దానినెక్కెను; ఖరుఁ డర♦దంబు నెక్కఁ
గాంచి వానిని దూషణు ♦ నంచితబలు. ౧౬॥ 556

క. భీమపరాక్రములగు సు,త్రామారులు గొలిచియుండ ♦ దానవపతియు
ద్దామధనుర్ధరులను గవ,చామండితతనుల నాయు♦ధాయతకరులన్. ౧౭॥ 557

సీ. పెనుధ్వజంబులుగల్గి ♦ వెలయు నారాక్షసవీరులఁ గనిపల్కెఁ ♦ దా రథంబు
నందునుండియె, యిఁక ♦ నరుదెంచనికి నంచు నాజ్ఞ యిచ్చిన భీతి♦దాయుధధ్వ
జములను సత్కవ♦చంబులఁ దాల్చిన యాసైన్యమంతయు ♦ నతిభయంక
రారవంబులు తగ ♦ నప్పుడె యాజనస్థానంబునుండి చం♦చద్గతులను

ఆ. బయనమయ్యె; నంత ♦ బలశాలురగు పదు, నాల్గువేవు రపుడు ♦ నైజతీవ్ర
నుడర వెలయు ముద్గ♦రాళిఁ బట్టిన శూల, శితపరశ్వథములఁ ♦ జిత్రగతుల.

ఆ. చక్రఖడ్గములను ♦ జంచదాకృతులగు, తోమరముల మిగుల ♦ ధూర్తతఁ దగు
పరిఘములను శక్తి♦పటలములను బలు,చాపములను గదల ♦ సరగఁ బూని.

[1]క. నిరుపమతరాసు లొప్పఁగ, వరపవిముసలములఁ దాల్చి ♦ పౌరుషమలరన్
ఖరుచిత్తమునకు సరిగాఁ, జరియించుచు బయలువెడలి ♦ చని రనిసేయన్. ౨౨

తే. భీమవిక్రములగు దైత్య♦వీరు లనికి
బరవసంబునఁ బోవుట ♦ ఖరుఁడు గాంచి
సైన్యసమ్మర్దమునఁ దన♦స్యందనమును
[2]వారివెనుకనె పోనిచ్చెఁ ♦ ద్వరను మాని. ౨౩ 561

సీ. అంత సారథి ఖరు ♦ నభిమతరీతిని దప్తకాంచనభూషి♦తములు చిత్ర
వర్ణములు నగు న♦శ్వములశీఘ్రుచుతోలె; నరికాలుఁడగు ఖరా♦సురునిరథముఁ
ద్వరఁగ సారథితోలఁ ♦ దద్ధ్వనంబునదిక్కులునువిదిక్కులునిండె♦ఘనబలుఁడగు
ఖరుఁడంతఁ బరుషంబు♦గా నార్చుచున్ వృద్ధియగుకోపమునఁ దన♦పగతుర వధి

తే. యింప యమురీతి నడరుచు ♦ నెసఁగు వాయు
వట్టి పురికొల్ప నొకభంగి ♦ నశ్మవృష్టి
గురియ నుద్యుక్తమగు జల♦ధరము తన్ను
నావరించిన ఘనముఁబో ♦ నడచుభంగి. ౨౫॥ 562

క. పెనునాద మడర సారథిఁ, గని యరదముఁ దోలుమింకఁ ♦ గడువడి నని యా
జ్ఞనిడెన్; శూర్పణఖావా,క్యనికరములు తొందరింప ♦ నతిగర్వమునన్. ౨౬

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

1 నిరుపమతరాసులు=నిరుపమతర, అసులు అని విభజింపవలయు. 2 ఖరస్యాపి రథఃకించి జ్జ
గామ తదనంతరమ్-అనిమూలము.

౨౩ - వ సర్గము.

ఖరునకు దుశ్శకునము లగుట.

ఆ. అసురసేన లిట్టు ♦ లాజనస్థానంబు, నుండి వెడలు నంత ♦ నొక్కరీతి
గర్దభారుణమగు ♦ కడిఁదిమేఘమువాని, పై నమంగళ మగు♦భంగి మెఱయ.
క. కురిసెన్ రక్తోదకమును, ఖరురథమునఁ గట్టియున్న ♦ గంధర్వములున్
ద్వరఁగాఁ జనునవి యయ్యును, సురుచిరపుష్పాంచితమయి ♦ శోభిలుత్రోవన్.
క. దైవగతిం బడియెను నా, భూవిభుమార్గంబు సమము ♦ పుష్పాంచితమై
యేవిధముగ నైనన్ శ్రమ, నావాజుల కియ్యఁజాల ♦ నట్టిదియైనన్. ౨ 566
క. ఖరకరుచుట్టును బర్వెను, బరివేష మలాతచక్ర♦భంగిఁ [1]దుదలయం
దరయఁగ రక్తద్యుతియై, సరగున నీలమ్ముగాఁగ ♦ సాంద్రద్యుతితోన్. 567
క. పెనుకాయము భయదంబుగఁ, గనఁబడఁగా గృధ్రమొండు ♦ కాంచనదండం
బున నుచ్ఛ్రితమగు కేతన,మును ద్వరఁగా నావరించి ♦ మునుకొని నిలిచెన్.
సీ. పలలంబె తిను మృగ♦పక్షిసంతతి జనస్థానాంతికముఁ జేరి ♦ తగసియట్లు
పలురీతుల వికార♦ములు పరుషంబులు నగు నారవంబుల ♦ నార్భటించె;
నర్కుండు వెలయుచు♦న్నట్టి దిక్కును జేరి ఘోర[2]శివావళి ♦ కుమతులైన
యసురవీరులకెల్ల ♦ ననభిమతంబుగా నఱచె బ్రద్దలువాఱి♦నట్టి గిరుల
తే. కరణి భయదంబులై పొల్చి ♦ కడురవంబు
సేయుచున్ రక్త మట్టిదా ♦ తోయమునటు
గురియుచున్ మేఘబృందంబు ♦ నిరవకాశ
ముగను గావించె నాకాశ♦మును క్షణమున. ౭ 569
తే. భయదమై రోమహర్షణ♦మయి తగు తిమి
రము క్షణంబున నిండె నీ♦రంధ్రమగుచు;
వెలయ దిసుమంతయును విది♦శలును దిశలు
సంధ్యరాకయె యెఱ్ఱని ♦ సంజ యలరె. ౮ 570
క. దనుజేంద్రు దిక్కుమొగమై, పెనుభీతిని గలుగఁజేయు ♦ వివిధమృగమ్ముల్
ఘనపక్షికంకగోమా, యునికరములు గృధ్రములును ♦ నొక్క తెఱఁగునన్.
క. భీతిని గలుగన్ జేయుచు, నాతతరీతిం దగంగ ♦ నఱచెన్ మఱి యే
వేతఱిఁ దోఁచిన నశుభం, బాతఱి నే గలుగు భీతి ♦ యసురునొ యనిలోన్.
తే. అట్టినక్కలు ఖరుసేన ♦ కప్పుడెదురు
గాఁగ నాస్యంబులన్ నిప్పు♦కణము లురుల
నఱచె; రవిచెంతఁ [3]బరిఘోప♦మాంగము దగు
నరుని మొండెము చూపట్టె ♦ నల్లనగుచు. ౧౧ 573

1 శ్యామం రుధిరపర్యంతమ్-అనిమూలము. 2 శివంబులు=నక్కలు. 3 కబంధం పరిఘాభాసో దృశ్యతే-అనిమూలము.

క. దినకరు నపర్వకాలం,బున రాహువు సంగ్రసించె ♦ భూరిక్రోధం
బున; వాయువు ప్రతికూలగ,ఘనమునఁజరియించెఁగాంతి♦మాసెన్ రవియున్.

క. కనఁబడెఁ దారలు ఖద్యో,తనిభప్రభ లొప్పఁ బగటఁ ♦ దామరకొలఁకుల్
ఘనమత్స్యజలపతత్త్రులు, [1]వనముల నడఁగంగ నెండఁ ♦ బంకజచయముల్.

తే. కాంతిహీనములై యుండె ♦ క్ష్మారుహములు
పుష్పఫలరహితంబులై ♦ పొదలకుండె;
గాలిలేకయె జలదంబు♦కరణి ధూస
రమగు రేణువు రేఁగె నా♦సమయమందు. ౧౮ 576

క. పరుషముగ శారికోత్కర,ము రాక్షసులపైని దిరిగి ♦ మునుకొని కూసెన్
గరువమున [2]వీచి కూచి య,నురావమేర్పడఁగ నటఁ గ♦నుంగొన నసద్దై.

క. చూపఱకు భీతినొసఁగుచు, వే పిడుగులు విషమకాంతి♦వెలయఁగఁ బడియెన్;
ఆపట్టున వనగిరియుత, భూపద్మాక్షియు వడంకె ♦ భూరితరాత్రిన్. ౧౮½ 578

సీ. ధీమంతుఁడయి రథ♦స్థితుఁడయి ఖరుఁడంత గర్జించుచుండఁ ద♦ద్గర్వ మడఁప
సవ్యభుజంబు చం♦చద్గతి నదరెను వానికంఠధ్వని ♦ వరుసఁ దగ్గి
తడఁబడసాగె; నా♦తఁడు నలుప్రక్కలఁ గనునప్పు డాతని ♦ కనులనుండి
జలము గాఱఁగసాగెఁ♦దలయందు నొకవ్యాధియంకురించెనుగాని♦యనినొనర్ప

ఆ. వలయు ననెడు మోహ♦భావంబు మాత్రము
విడువకుండె; నతఁడు ♦ విషనుము లగు
నవశకునము లట్టు ♦ లగపడుటఁ దలంచి
భయదములనియెంచి ♦ పౌరుషమున. ౧౮¾ 579

క. పకపకనవ్వుచు రాక్షస, నికరముఁ గని పల్కె భీతి ♦ నిం బుట్టఁగఁ జే
యుకడింది మహోత్పాత, ప్రకరము గనఁబడెడి నైన♦వానిన్ నేనున్. ౧౯

తే. పౌరుషంబున బలహీను ♦ బలయుతుండు
సరకుఁగొననట్లు లేశంబు ♦ సరకుసేయ;
నాగ్రహించితి నామహో♦గ్రాంబకముల
నంబరమునుండి తారల ♦ నవనిఁ గూల్తు. ౨౦ 581

క. మరణము మృత్యువునకు నే, సరగునఁ గల్పింతు రామ♦చంద్రు బలమునన్
గరువము గాంచినవానిన్, నిరుపమతీక్ష్ణాంబకములు ♦ నిగిడించి క్రుధన్. ౨౧

తే. అతని తమ్ముని లక్ష్మణు ♦ ననివధించి
కాని మరలంగ నెంచి; రా♦ఘువుల రక్త
మాదరంబునఁ ద్రావి నా♦యనుఁగుభగిని
యభిమతముఁ దీర్చుకొనుఁగాక ♦ యటవి నిందు. ౨౨ 583

1 వనములన్=నీటియందు. 2 వీచికూచీతి వాశ్యంతః-అనిమూలము. వీచికూచి యను నుచ్చారణము గలశబ్దములు.

క. నాసోదరికొఱకే కద, యాసీతారాములకును ♦ నాయతబలుఁడౌ
నాసౌమిత్రికి నాపద, యీసరణిన్ సంభవించె ♦ నీసమయమునన్. ౨౨౪ 584

క. నాకిదివఱ కెన్నండే, నేకడలఁ బరాజయం బ♦దేరీతిని తే
దీకథ మీకుం దెలిసిన, దేకద [1]సత్యేతరంబు ♦ నేఁ జెప్పను జూ. ౨౩౪ 585

సీ. నేను కోపింతున♦యేని మదించిన యైరావతము నెక్కి♦నట్టి బలుని
వజ్రహస్తుని దేవ♦పతినేని చంపుదు నని నీకుఁ గుత్సిత♦మనుజులకథ
వచియింపఁగా నేల? ♦ బలయుతులార! నా దనుజులు ఖరుని యు♦దారవాక్య
లను విని మృత్యువు ♦ ఘనపాశములఁ జిక్కి నట్టివారలు గాన ♦ నతులహర్ష
తే. మునను బొదలిరి; యుద్ధంబుఁ ♦ గనుఁగొనంగఁ
దలఁచి మహితాత్ములగు సిద్ధ♦ములును మునులు
చారణులు సిద్ధగంధర్వ♦సత్తములును
వచ్చి రచటికి మదిలోని♦వాంఛ లెసఁగ. ౨౬౪ 586

ఆ. పుణ్యకర్ములగుచుఁ ♦ బొలుచు నవ్వార లొం
డొరులతోఁ బలుకుకొ♦నిరి దగంగ
గోధరామరులకుఁ ♦ గోర్కి జగంబుల
కెల్ల మేలుసేయు ♦ హితమతులకు. ౨౭౪ 587

క. మంగళమగుఁగాక; సదా, భంగురచక్రంబుఁ దాల్చి ♦ వనజాక్షుఁడు తా
సంగరమున భీమాసుర, పుంగవుల జయించినట్లు ♦ భుజబలమలరన్. ౨౮౪

క. శ్రీరాముఁడు పౌలస్త్యుల, నీరాత్రిచరవర్యులన్ జ♦యించుత మనుచున్
బోరునఁ జెప్పుకొనుచు సుర, వీరులు మానులును గాంచు ♦ వేడుక లలరన్.

ఆ. వ్యోమయానములను ♦ దా ముండి విగతాయు
షులగు దనుజభటవ♦రులను గనిరి;
భయదయోధవీర ♦ పటలావృతుండయి
ఖరుఁడు వెడలె ననికిఁ ♦ గడుజవమున. ౩౦౪ 590

చ. అరదమునెక్కి తానటు ఖ♦రాసురవర్యుఁడు పోవఁగాంచి యా
సురవరు లెల్లఁ దారు రణ♦శూరత మీఱఁగఁ బోయి; రంత నా
ఖరుని రథంబువెంటఁ దమ♦గాఢపరాక్రమ ముల్లసిల్లఁగాఁ
బరుషుఁడు, కాలకార్ముకుఁడు, ♦ భాస్కరకల్పుఁడు శ్యేనగామియున్. ౩౧౪ 591

సీ. యజ్ఞశత్రుండు, వి♦హంగముఁడును, బృథుగ్రీవుండు దుర్జయుం ♦ డావిధమునఁ
గరవీరనయనుండు ♦ కడుశౌర్యవంతుఁడౌ నట్టి మహామాలి ♦ యహిముఖుండు
నమ్మేఘమాలియు ♦ నట్టులె రుధిరాశనుఁ డను నీశూరులు ♦ నూత్న బలము
లలరఁగాఁ బన్నిద్ద ♦ ఱెలమి వెళ్లిరి; ఖరు ననుసరించుచు నమ్మ♦హాకపాలి

1 సత్యేతరంబు=అసత్యము.

తే. త్రిశిరుఁ డతిధీరుఁ డౌ ప్రమా♦థియును స్థూల
నయనుఁడను నల్వురున్ సైన్య♦నాయకు లొగి
దూషణుం బరివేష్టించి ♦ తోడన చని;
రంత సాధ్వసకరవేగు♦లై తనర్చి. ౩౪ 592

క. నిరుపమబలములఁ బొల్చెడు, సురవైరులు సమరమెల్లఁ ♦ జూచెడు కాంతిన్
¹ధరణీసుతముఖు లావిధు, తరణులవలెఁ బొంది రచటఁ ♦ దత్సోదరులన్. ౩౫

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

రాముఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట.

క. ఖరతరశౌర్యుండగు నా, ఖరుఁడా శ్రీరామునకెదిఁ ♦ గనఁ బయనంబై
యరుగుచు నుండన్ రఘువరు, లరసిరి దుశ్శకునముల మ♦హాఘనసీమన్. ౧

సీ. అంత రాముండు భ♦యంకరములు, రోమహర్షణములు ²మను♦జాళి కహిత
ములగు మహోత్పాత♦ములు గనఁబడుటను దమ్మునిఁ గని యాయ♦తభుజ! వినుము
సకలదైతేయుల ♦ సంహరింపఁగ నీమహోత్పాతపుంజంబు ♦ లొగి సమస్త
భూతసంహారకం♦బుగఁ గనుపట్టిన 'విదె చూడుమా యిట ♦ నివియె మేఘ
తే. ములు కటువులయి గార్దభం♦బులద్యుతి తగ
రక్తధారలు గురియుచు ♦ రవము మిగులఁ
గలుగునట్లుగ నార్చుచు ♦ గగనమందుఁ
దిరుగుచున్నవి గమనంబు ♦ స్థిరత మాన. ౪ 595

క. అనుజా! నాశరములు ధూ,మనిచయసంవృతములౌచు ♦ మానక యుద్ధం
బును గోరుచున్న వివిగో, ధనువులు కనకంపుఁబిడులఁ ♦ దగ రాజిలుచున్. ౫

క. కలహముఁ గోరుచు నెంతయుఁ, జలియించుచు నున్నవిపుడు; ♦ శబ్దించెడు ప
క్షులవన్యంబులఁ గనఁగాఁ, గలిగెడు³ మును భయమటంచుఁ ♦ గడుమదిఁ దోఁచెన్.

⁴ఆ. ప్రాణసంశయంబు ♦ వాటిల్లు ననియును
దోఁచె నిపుడు మనకుఁ ♦ దుముల మొండు
జరగనున్నదిందు ♦ సంశయమే లేదు
మామకోక్తి వినుము ♦ మఱొకదాని. ౭ 598

క. మరలన్ మరలన్ దక్షిణ, కరమదరుట నిద్ది తెలియఁ ♦ గానయ్యెఁ జుమీ
త్వరఁగా శూరా! మనకున్, జరగెడు యుద్ధమునయందు ♦ జయము గలిగెడున్.

---

1 మాలాగ్రహాణా మివ చంద్రసూర్యౌ - అనిమూలము. 2 ప్రజానా మహితాన్ - అనిమూలము. 3 అగ్రతో నోభయం ప్రాప్తమ్-అనిమూలము. 4 సంశయో జీవితస్య చ-అనిమూలము.

క. పరిపంథుల కపజయముర్, జరగును [1]దద్వక్త్రముఖముకాంతి ♦ సంపన్నంబై
యరుదుగఁ బ్రసన్నమగుచున్, బరికింపఁగ నయ్యెఁగాన ♦ భద్రము గలుగున్.
క. సమరము వచ్చినతఱి నెవ,రిముఖమ్మునఁ గాంతి హీన♦రీతిం గను న
ట్టి మనుజునకుఁ బ్రాణక్షయ, మమరుఁ జుమీ తప్పదిద్ది ♦ యమలగుణాఢ్యా!.
చ. దనుజుల సింహనాదము లు♦దాత్తము లై తగు భూరిభేరికా
ధ్వనులును భీతిదంబులయి ♦ దారుణరీతి వినంగ నయ్యె న
ద్దనుజులు క్రూరకర్ములు గ♦దా; మఱి యాపదవచ్చునంచు భీ
తిని గనువాఁడు మేలును మ♦దిం దగఁ గోరెడువాఁడు పాండితిం
గనఁదగువాఁడు నౌ నరుఁడు ♦ కార్యములం దలపోసి నెమ్మదిన్. ౧౦౪ 602
క. ఆపదవచ్చుటకున్ మును,పే పరఁగఁ బ్రతిక్రియన్ వి♦హితరీతిని గా
నాపట్టునఁ జేయఁగ నౌఁ, గాపురుషుం డట్లు సేయఁ ♦ గడఁగఁడు సుమ్మీ. ౧౧
క. కావున్ శరచాపమ్ములుఁ, బూని తగన్ నీవు వేగ ♦ భూసుతఁ గొనుచున్
నానాతరుగణదుర్గను, మై నీరంధ్రమగు ధరగు♦హం జేరి యటన్. ౧౨ 604
చ. వనితను గాచియుండు మిఁకఁ ♦ బల్కిన కష్టముచెప్పఁబోకు మో
యనుజ! మదీయపాదముల ♦ యానసుమీ త్వరతోడ సీతతోఁ
జను; బలశాలి వీవు రణ♦శౌర్యము గల్గినవాఁడవౌట ని
ద్దనుజులఁ జంపఁజాలుదువు ♦ తప్పక; సందియ మిందు లేదుగా. ౧౩౪ 605
క. ఈదనుజాతులనెల్లర, నేదర్పమునన్ వధింప ♦ నిశ్చయము మదిన్
గాదిలియనుజా! చేసితిఁ, గాదన కిఁకఁబొమ్ము యనినఁ ♦ గడు భక్తిమెయిన్.
క. శరచాపంబులు తాలిచి, ధరణిసుతం దోడుకొనుచుఁ ♦ దద్వర దుర్గమమై
పరఁగెడు గుహఁ జేరెను న,క్కరణిన్ లక్ష్మణుఁడు వెళ్లఁ♦గా రాఘవుఁడున్ .౧౫
క. ఆ! మంచియుపమ తోఁచిన, దీమాడ్కిన్ లక్ష్మణుండు ♦ హితకృత్యము నే
నామాటరీతిఁ జేసెను,గా మానక యనుచుఁ దొడిగెఁ ♦ గవచము తానున్.౧౬

సీ. అగ్నిసమానమై ♦ యలరు నాకవచంబు ధరియించి రాముండు ♦ ధ్వాంతమందు
నపగతధూమమై♦నట్టి యగ్నింబోలి వెలసె; వీర్యంబున ♦ నలరు రాముఁ
డాత్మమహాచాప ♦ మతులశరంబులఁ గైకొని జ్యానాద♦కలన నెల్ల
దిశల నింపుచు నందె ♦ దితిజుల రాకకై వేచియుండఁగ నంత ♦ విబుధసిద్ధ
చారణగంధర్వ♦సమితి యుద్ధముఁ జూచు కాంక్షలతో వచ్చి ♦ కలిసియుండి
ఆ. రంబరంబున; లోకత్ర♦యంబునందుఁ
గలమహాత్ములు పావన♦కర్మనిరతు
లయిన [2]బ్రహ్మర్షివర్యులు ♦ నైనమునులు
వచ్చి యచ్చటఁ జేరి సు♦స్వాంతులగుచు. ౨౦ 609

1 సప్రభం చ ప్రసన్నం చ తవవక్త్రం హి లక్ష్యతే-అనిమూలము. 2 ఋషయశ్చ మహా
త్మానో లోకే బ్రహ్మర్షిసత్తమాః-అనిమూలము.

తే. విప్రులకు గోవులకు జగ♦ద్విపుల శుభముఁ, గోరు సజ్జనవర్యుల♦కుఁ శుభంబు
గలుగుఁగాక; సుదర్శన♦కరుఁడు విష్ణు, వనిని దానవవీరుల ♦ ఘనబలమున. ౨౧

క. తాను జయించినరీతిని, దానవులఁ బులస్త్యవంశ♦తల్లజులఁ జలం
బూని జయించు తనుని తను,లోనఁ దృఢరీతిగాఁ బ♦లుకుచుఁ సురలన్. ౨౨

తే. భీమకర్ముల బదునాల్గు♦వేవుర, దను
జులను వీరిని ధర్మైక♦విలసితమతి
యైన రాఘవుఁ డొక్కఁడే♦యని నదెట్లు
వేఁటసల్పునో, యుద్ధ మె♦వ్విధి జరగునో. ౨౩ 612

క. కనుఁగొంద మనుచు నొండొరు,లను జూచుచుఁ జెప్పుకొనుచు ♦ లలివారెల్లన్
ఘనమార్గమున రణంబును, గనువేడ్క విమానములను ♦ గ్రాలుచు నుండన్.

సీ. ఆవిష్టతేజుఁడై ♦ యనిమొననున్న రాఘవుఁగని భూతాళి ♦ కడుభయమునఁ
గలవిలపాటొందెఁ ♦ గడఁగి యెవ్వరికైన నపకృతిఁ గల్గింప ♦ నట్టి నైజ
మునఁ దగు రాముని♦యనుపమాకారంబుఁ బ్రళయంబునం గ్రోధ♦పరిణతిఁగను
నట్టి రుద్రునిరూప ♦ మట్లు భీషణముగ నలరు రుద్రునిచిహ్న♦ములను రాము

తే. నందు గంధర్వముఖ్యు ల♦య్యదనునఁ గని
[రంత దివిజాదు లీరీతి ♦ నంబరమునఁ
బలుకుచుండంగ] నంతలో ♦ భయదసింహ
నినదములు తగ ధ్వజవర్మ♦నిచయ మలర. ౨౬ 614

క. సురవైరులు దివ్యాయుధ, పరికరములఁ దాల్చి యొల్ల ♦ భాగంబులఁ గ్ర
మ్మి రయంబున వచ్చిరి; వా, రరుదుగఁ బంచాస్యనిస్వ♦నావళి నిగుడన్. ౨౭

సీ. నేను జయించెద ♦ నేను జయించెద ననుచు నొండొరులతో ♦ ఘనరవంబు
గలుగ గర్జించుచుఁ♦గాండాసనంబుల మ్రోయించుచుఁ గర్వ♦మున నెసఁగుచు
ఘనముగ [1]గుంజన♦ధ్వనులు గావించుచు దుందుభులను గొట్టి ♦ తోఁచకుండ
ధ్వనుల నింపుచుఁ గ్రమ్మఁ ♦ దత్తుములధ్వని యావనం బంతట ♦ నావరింప

తే. వనచరములగు క్రూరస♦త్త్వములు దాన
బెదరి తిరిగియు చూడక ♦ వెసఁ బఱచుచు
స్వస్థలంబుల కేగె ని♦శ్శబ్దముగను;
సైన్యమది వేగమునఁ దీక్ష్ణ♦శరము లూని. ౩౧ 616

క. ఇతరాప్రవేశమై యు,ద్ధతసాగరమట్లు రాము ♦ దరిఁ జేరె; నతం
డు తగన్ రణపండితుఁడై, క్షితివెలయున్ గాన నాల్గు♦కెలఁకులఁ గనుచున్.

క. అనికై సన్నద్ధంబై, తనుడాయన్ వచ్చియున్న ♦ దానవపతి సే
నను జూచి భయదనిస్వన,మునఁ దగు చాపంబుఁ బట్టి ♦ మునుకొని కినుకన్.

---

1 విప్రఘుష్టస్వనానాంచ-అనిమూలము. ఘోషః గుంజనాఖ్యవాద్యవిశేషః-అనివ్యాఖ్య.

తే. త్వరగఁ దూణీరములనుండి ♦ వాడిబాణ
ములను గైకొని రక్షస్సు♦మూహములను
జంపఁగాఁ దీవ్రకోపంబు ♦ సంశ్రయించె;
నట్లు రాముఁడు కోపంబు ♦ నాశ్రయించి. 33 619

క. ప్రళయాగ్నిపగిదిఁ జూడఁగ, నలవియె గాకుండ వెలయ ♦ నాతనిఁ దేజో
విలసితునిఁ గాంచి వనమునఁ, గల దైవతవితతి పఱచెఁ ♦ గడు రయ మమరన్.

క. దనుజవధార్థము కోపం,బును బూనినరాముదేహ♦ము మునుపు దక్షుం
డొనరుచు జన్నముఁ జెఱుపం,గను గ్రుద్ధుండౌ పినాకి♦కాయమురీతిన్. 35

ఆ. అతిభయంకరముగ ♦ నప్పుడు కన్పట్టె, నటు రణాగ్రమందు ♦ నతులతేజ
మలర నిలిచియున్న ♦ నారాముఁ గని సర్వ,భూతములును బాఱె ♦ భీతి నిగుడ.

చ. ధనువులఁ గేతనంబులను ♦ దాల్చి మహాభరణంబు లొప్పఁగా
ననలునిఁ బోలి వెల్గెడు మ♦హాకవచంబులఁ దొడ్గి యామహా
దనుజుని సైన్యమయ్యది ని♦తాంతము రవ్యుదయంబునందు న
ల్లని ఘనబృందమట్టులు వి♦లాసము మీఱఁగ నొప్పె నయ్యెడన్. 37 623

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - వ సర్గము.

రాముఁడు ఖరుని సేనతోఁ బోరుట.

క. ధనువుం గైకొని క్రోధం,బును దాల్చి రిపువ్రజంబుఁ ♦ బోకార్చెడు శూ
రుని రాముని సైన్యముతోఁ, జనియాశ్రమ మొందిఖరుఁడు♦చక్కంగనియెన్.

క. ఖరుఁ డంత రామునిం గని, పరుషజ్యానాద మడర ♦ బాణముఁ దగఁ గూ
ర్చి రయమున వైరికెదురుగ, నరదముఁ బోనీయనిచ్చె ♦ నాజ్ఞం గడఁకన్. ౨

క. సారథియు ఖరునియాజ్ఞన్, దా రయమున ఘోటకముల ♦ ధనువు చలింపన్
గా రాముఁడు దీర్ఘభుజుం, డారయుచును నొకఁడె యున్న♦యచటికిఁదోలెన్.

చ. ఖరుఁ డటు రాముపై నడరఁ ♦ గాఁ గని యాతనిమంత్రులౌ నిశా
చరులు [1]మహాస్వనంబొలయ ♦ సాంద్రముగాఁ గడుసింహనాదముల్
పరఁగ ఖరాసురుం గొలిచి ♦ బాహుబలంబులఁ బోయి; రంత నా
ఖరుఁడు నిశాటసంఘమునఁ ♦ గ్రాలెను [2]భాంతరభూసుతుండు నాన్. ౪

క. అరదంబుననుండి యతం, డురుదీప్తుల నిట్లు వెలసి ♦ యుగ్రప్రభలన్
గరము విరాజిల్లెడు రఘు,వరు వేయిశరంబు లేసి ♦ బాధించి క్రుధన్. ౫

---

1 నర్దమానా మహానాదం సచివాః పర్యవారయన్ - అనిమూలము. 2 బభూవ మధ్యే తారాణాం లోహితాంగ ఇవోదితః-అనిమూలము. భాంతరభూసుతుండు - భా=నక్షత్రములయొక్క, అంతర=నడుమనున్న, భూసుతుండు=అంగారకుఁడు.

క. కలహమున కాయితుండై, జలదార్భటి మించనార్చె; ◆ సత్వరముగ న
బ్బలమెల్లఁ; గుపితమై భీ,తిలఁజేయు ధనుస్సుఁ దాల్చి ◆ తీవ్రప్రభలన్ ౬౹

ఆ. తనరుచున్న దుర్జ◆యుని రాముఁ గని బహు
శరము లొక్కమొగిని ◆ గురియఁ జేసి
ప్రాసశూలములఁ బ◆రశ్వథముద్గర
పట్టసముల, ఖడ్గ◆వారములను. ౭౹ 630

క. అనిమొనఁ గోపం బడరఁగ, దనుజోత్తము లమ్మహోత్కుఁ ◆ దగ నొంచి జవం
బున శౌర్యములర వారలు, ఘననినదం బట్టు లార్చి ◆ కాకుత్థుఁడగన్. ౯౹

ఉ. కాలునివీటికిం బనుచు ◆ కాంక్షలతోడ రథాశ్వసంస్థితిం
గ్రాలుచు శైలకూటములఁ ◆ గాదను హస్తిగణంబు నెక్కి యా
భీలముగాఁ బయింబడిరి ◆ విక్రము మొప్పఁగ నంత వారు మే
ఘాళి మహీధరంబుపయి ◆ నాయతవృష్టి నిగుడ్చునట్లుగన్. ౧౦౹ 632

తే. బాణవర్షంబు గురిసి; రా◆భయదరాక్ష
సాళి తనుఁ గ్రమ్ముకొన రాముఁ ◆ డలరుచుండె
నబ్ధిశైవలినీప్రవా◆హములు మాయు
నట్లు దనుజుల ఘోరశ◆స్త్రాళి యపుడు. ౧౧౹ 633

సీ. రాముని ఘోరశ◆స్త్రవ్రజంబును దాఁకి నశియించె; రాముఁ డా ◆ నిశితదనుజ
బాణఘాతంబునఁ ◆ బరఁగ భిన్నాంగుఁడయ్యును బ్రజ్వరిల్లు న◆శనిగణమ్ము
పడినను గదలని ◆ పర్వతరాజమట్టులు బాధనొందియుఁ ◆ గలవిలపడఁ
డయ్యె; నంతటఁ దన◆యవయవములనెల్ల బాణముల్ నాటఁగా ◆ భయదరీతి

తే. నెత్తుటను దోఁగి సంధ్యాభ్ర◆నిచయపరివృ
తార్కకరణిఁ బ్రకాశించె; ◆ నపుడు దేవ
సిద్ధగంధర్వ పరమర్షి ◆ శేఖరులును
రాముఁ డొక్కఁడు వేవురు ◆ రక్కసులను ౧౪ 634

క. తలపడి పోరాడుటఁ గని, కలవిలపాటొంది; రంతఁ ◆ గడుఁ గోపమునన్
జ్వలనాభుఁ డగుచు రఘువర, కులదీపకుఁ డంత దివ్య◆కోదండంబున్. ౧౫౹

తే. మండలాకారముగ వంచి ◆ చండసాయ
కములు శతసంఖ్యలుగ సహ◆స్రములు గాఁగ
నర్ధచంద్రాగ్రములుగ న◆య్యసురవరుల
పైఁ బ్రయోగించె నాహవ◆పరత మెఱయ. ౧౬ 636

క. అని దుర్నివారముల నో,ర్వను రాకయుఁ గాలదండ◆భంగిఁగ గుఱిద
ప్పనిబాణంబుల నవలీ,లను వైచెను రాముఁ డనుదు◆లపయిం బెలుచన్. ౧౭

తే. శరవరము లవ్వి ధర్మరా◆జప్రయుక్త
పాశములఁ బోలి దానవ ◆ ప్రాణములను

గొనియె నవలీల రాముండు ♦ కుమతహరణ
వాంఛ వైచుట నెంతయు ♦ బరవసమున. ౧౮ 638

క. ఘనశరము లవియు రాక్షస, తనువుల భేదించి రక్త♦ధారలలోనన్
మునిఁగి దివంబున కెగయుచుఁ, గనదుద్యజ్జ్వాలను భంగిఁ♦గా రుచి వెలిఁగెన్.

తే. మండలాకార మా రాము♦చండకార్ము
కంబు నుండి యుగ్రమ్ములై ♦ గణనచేయ
నలవియేగాక శరములు ♦ వెలసి వెడలి
యసురసంతతి యసువుల ♦ నపహరించె. ౨౦ 640

సీ. దనుజుల ధనువుల ♦ ధ్వజశిఖరంబుల వర్మాళి శిరముల ♦ భవ్యకంక
ణాలంకృతములగు ♦ హస్తములం గరికరసన్నిభములుగఁ ♦ గ్రాలుతొడల
శతసహస్రములుగ ♦ సరగున ఖండించెఁ గాంచనసన్నాహ♦కలితములయి
సారథితోఁ గూడి ♦ యారథంబులఁ గట్టఁబడిన ఘోటకముల ♦ పటలములను

తే. మావటీలనుగూడిన ♦ మత్తహస్తి
తతుల రౌతులతోడిగం♦ధర్వములను
భటుల దునుమాడి ధర్ముని ♦ పత్తనమున
కనిపెఁ దనశౌర్యమును గని ♦ మునులు పొగడ. ౨౩ 641

క. దనుజులు తీక్ష్ణోగ్రములయి, తనరెడు [1]నాళీకబాణ♦తతి నాయసబా
ణానికరమునఁ గర్ణశరా,ళిని గడుభిన్నాంగులయి వి♦లీన స్ఫూర్తిన్. ౨౩౹ 642

తే. భిన్నతనులయి యంతట ♦ భీమనాద
మార్తిఁ దెలుపంగ నఱచి; ర♦య్యసురసేన
యంతఁ దీక్ష్ణాంబకముల, మ♦ర్మాళి చెడుట
నార్తిఁ గనె నగ్నితప్తశు♦ష్కాటవి వలె. ౨౪౹ 643

క. ఇనకులునివలన నించుక,యును సుఖమును గాంచదయ్యె;♦నొగిఁ గొందఱుశూ
రనిశాచరు లాతనిమా,ర్గ్గన నెదురునఁబోయి తీవ్ర♦కోపం బడరన్. ౨౫౹

సీ. ఖడ్గశూలములను ♦ గడఁగి పరశ్వధములను నాతని నొంచి ♦ రలఘుబాహుఁ
డగురాముఁ డప్పు డ♦య్యసురులు వైచినయాయుధంబులనుది♦వ్యాంబకముల
నడుమనే నిలిపి తీ♦క్ష్ణశరంబులన్ వైచి వారికంఠంబుల ♦ వరుస నఱికి
కొనియెఁ బ్రాణముల; నా♦దనుజులు శిరములు తెగియును జాపవ♦ర్మగణమెల్లఁ

తే. దునిసియున్ దార్క్ష్యపక్షైక♦జనితవాయు
వునను ద్రెళ్లిన భూరుహం♦బులవడువున
ధరణిఁ గూలిరి మిగిలిన ♦ దనుజులెల్ల
రాముశరముల ఛిన్నమ♦ర్మముల వగల. ౨౮౹ 645

1 తతో నాళీకనారాచైః-అనిమూలము.

చ. ఖరుఁ గని కావు కావు మని ♦ గాఢరవంబుల నార్చి యాతనిన్
శరణమటంచుఁ జుట్టుకొనఁ ♦ జయ్యన దూషణుఁ డట్టి వారలన్
మరలను గూర్చి తోడుకొని ♦ మంచిసువాక్కుల నూఱడించి ¹ఈ
శ్వరుపయి కేగు క్రుద్ధసమ♦వర్తివిధంబున రామచంద్రుపై. ౩౦ 646

ఆ. ఉరవడించి చాల ♦ నూర్పులు విడుచుచుఁ, దలపడియెను; నంత ♦ దనుజులెల్ల
దూషణాశ్రయమున ♦ ధూతసాధ్వసులయి, సాలతాళములను ♦ జాలవైచి.

క. జనకాత్మజాపతిన్ మూర్ఖానఁజని; రారాక్షసులును ♦ గోపంబుఁ దగన్
ధనువుల ముద్గరశూలము, లనుగరములఁ దాల్చి పృథుబ♦లంబులు గ్రాలన్.

క. శరవర్షంబును శ్రీరఘువరుపైఁ గురియించి వృక్ష♦వర్షంబును బ్ర
స్తరవృష్టి బాణవృష్టిని, గురిపించిరి యుద్ధ మద్ది ♦ ఘోరము గాఁగన్. ౩౨½

క. దనుజులకు రాఘవునకున్, గన నద్భుతదాయకంబు♦గా గగుఱు జనిం
పను జేయునదిగ జరగెను, మనములఁ గోపములు మిగుల♦మార్కొనియంతన్.

క. నలుఁగడలఁ జుట్టుముట్టిరి, ఖలులగు రాక్షసులు; బలము ♦ గ్రాలఁగ రాముం
డలయక ప్రాసాంబకవృష్టులఁ గురియుచు నెల్లచోట్లఁ ♦ జుట్టుకొనంగన్. ౩౪½

క. కనుఁగొని వారల నిఁక నీ, దనుజానీకములఁ జంపఁ♦దగు వేగ యటం
చును మదిని దలఁచి సింహా,స్వన మొనరిచి తీవ్రశౌర్య♦సారము పొంగన్.

శ్రీరాముఁడు గాంధర్వాస్త్రమున రాక్షసులఁ దునుముట.

తే. భాస్వరంబగు గాంధర్వ♦బాణమేయఁ
దలఁచి ధనువునఁ గూర్చి వా♦రల నడంప
వైచె; నట నుండలాకృతిఁ ♦ బరిఢవిల్లు
ధనువునుండి సహస్రబా♦ణనిచయంబు. ౩౬½ 653

చ. వెలువడె; దానినుండి తగ ♦ వేలశరంబులు నిష్క్రమింప న
య్యలఘుశరాళిచేత దిశ♦లన్నియుఁ గప్పఁబడెన్; దదంబకం
బులఁ బరిపీడితాంగులయి ♦ భూరిబలంబులఁ గ్రాలు దానవుల్
చలమునఁ దీయుటన్ విడుచు ♦ జాడఁ గనుంగొనరైరి దీనతన్. ౩౭½ 654

తే. నారి లాగుటఁగాని బా♦ణముల వైచు
సరణియేగాని యెఱుఁగంగఁ ♦ జాలకుండి;
రాశరావళిచే నార్తి ♦ నందుచుండి
రంత శరములఁ జీఁకటు ♦ లావరించి. ౩౮½ 655

చ. ఖరకరుతోడ నంబరము ♦ గ్రన్ననఁ గప్పెను; రాముఁ డంత నా
శరములఁ గ్రక్కుచున్నగతిఁ ♦ జాలఁగఁ దోఁపఁగఁ జేయుచుండె; నా

---

¹ క్రుద్ధో రుద్ర ఇవాంతకః-అనిమూలము.

శరతతు లేక కాలమున ♦ క్ష్మాస్థలి వ్రాలుట వానిచే మహా
సురులు వధింపఁగాఁ బడుట ♦ చూడఁగనయ్యె సమానరీతిగన్. ౩౯॥ 656

క. ధరవ్రాలు శిరము లప్పుడె, శిరములు పగులంగ వేగ ♦ క్షితిఁ బడు దనుజో
త్కరముం గలుగుటచే సం,గరరంగముఁ జూడనయ్యెఁ ♦ గడుభయదముగన్.

సీ. ఆయుద్ధరంగంబు♦నం దచ్చటచ్చటఁ
జంపంగఁబడియు న♦శనపతనభ
యమున నేలంబడి♦నట్లు త్రెళ్లియుఁ గంఠ
గతములౌ ప్రాణముల్ ♦ గలిగియుఁ దను
వులు రెండుగాఁ ద్రుంపఁ♦బోరలుచుండియు నవ
యవములు ఖండింప ♦ నార్తిఁ గనియుఁ
గంఠంబుదనుక నొ♦క్కవిధంబునం జీల్పఁ
బడియును బెక్కురు ♦ పుడమిఁ ద్రెళ్లి

తే. కనఁబడుచు నుండి రాఘోర♦దనుజులందు
దాశరథితీవ్రబాణహ♦తంబులగుచుఁ
జెలఁగు నక్షీణములతోడి ♦ శిరములు మఱి
వట్టితలలును సాంగద♦బాహువులును. ౪౧॥ 658

సీ. బహువిధాలంకార♦వస్త్రాళిగల్గిన యూరువుల్, కటకంబు ♦ లొప్పఁ జెలఁగు
జానువుల్ భిన్నము♦లైన సామజఘోటకస్యందనములును, ♦ గడువిభిన్న
ములగు సచ్చామర♦ములు వ్యజనంబులు ఛత్రధ్వజంబులు ♦ శతసహస్ర
భిన్నమ్ములగు శూల♦విసరంబులునుబట్టసములుఖడ్గములుప్రా♦సములు మఱియుఁ

తే. దగిన గొడ్డండ్లు శిలలు చి♦త్రమ్ములైన
తనువులును యుద్ధభూమియం♦దును గనఁబడ
నద్ది చూడంగ నతిభయ♦దాకృతిగను
దోఁచె సకలాంగముల వ్యాప్త♦మై చెలంగె. ౪౨ 659

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

౨౬-వ సర్గము.

రాముఁడు దూషణాదులఁ జంపుట.

చ. ఘనభుజుఁ డైనదూషణుఁ డ♦ఖండబలంబును రాముఁ డొక్కఁడే
తునుముచు నుంటఁ గాంచి యటఁ ♦ దోరఁపుశౌర్యమునన్ జయింప నోం
పను దగినట్టివారిని జ♦వంబును గల్గినవారి నైదువే
లను వెనుదీయనట్టి బల♦లాఘవముల్ తగుదైత్యులన్ ద్వరన్. ౧॥ 660

క. తలపడుఁడీ రాముని నని, కలఁగని మది నాజ్ఞసేసెఁ ♦ గ్రవ్యాదులు వా
రలు శూలఖడ్గపట్టస,ములను శిలావృక్షవృష్టి♦ముంచిరి రామున్. ౨ 661

క. శరవృష్టి నిగుడఁగాఁ జే,సిరి నాలుగుదెసలఁ గ్రమ్మి ♦ చెచ్చెఱ విచ్ఛి
త్తిరహితముగ; నంతట రఘు,వరుఁ డెప్పుడు ధర్మయుద్ధ♦పరుఁడౌటఁ దగన్. ౩

తే. ప్రాణహరమైన యాశిలా♦వర్షవృక్ష
వర్షములఁ దీవ్రసాయక♦పటలమునను
నడఁచె; నాఁబోతు కనుమూసి ♦ యరిగి వృష్టి
సరకుసేయనిగతిని, రా♦క్షసశరముల. ౪ 663

క. మనమున లక్ష్యముచేయక, దనుజుల వధియింపఁగాఁ గ్రు♦ధంబూనెను పై
కొనుకోపంబున రాముం, డనలునిగతి దీప్తతేజుఁ♦డై యుగ్రుండై. ౫ 664

క. సేనాపతియగు దూషణు,తో నాసైన్యంబు నెల్లఁ ♦ దోడ్తోన భయం
బూన నలుదిక్కులకు భయ,దానూనశరాళి ముంచె ♦ నాసమయమునన్. ౬

క. అరిదూషణుఁడగు దూషణుఁ, డురుకోపము మీఱఁ బిడుగు♦లోయన నతిభీ
కరములగు బాణములఁ బఱ,పె రయం బొప్పంగ రామ♦పృథ్వీశునిపై. ౭

క. అనిఁ గత్తివాతియమ్మున, ఘనవీరుఁడు రాముఁ డతని♦కార్ముకవర మొ
య్యనఁ ద్రుంచి నాల్గుశరములఁ, బనిపెన్ గుఱ్ఱముల యమని♦పత్తనమునకున్.

సీ. ఇట్లు హయంబుల ♦ నేపునఁ బొలియించి యర్ధచంద్రశరంబు ♦ నంది దాన
నతనిసారథిఁ ద్రుంచి♦యంతఁ బోవక దూషణుని వక్షమును జాల♦నొవ్వఁ జేసె
బాణత్రయంబున ♦ బాణాసనము చెడి యరదంబు విఱిగి హ♦యాళి మడిసి
సారథి హతుఁడౌట ♦ నారసి దూషణుఁ డద్రిశృంగమువలె ♦ నతిశయముగ

తే. గగురుపుట్టించు పరిఘంబుఁ ♦ గై ధరించె
నదియు బంగారుకట్లచే ♦ నమరి యినుప
మేకులను గల్గి వజ్రము ♦ లేకరణిని
దాఁకునట్లుగఁ బగతురఁ ♦ దాఁకుచుఁ గడు. ౧౦ 668

చ. కులిశమురీతి నొప్పి సుర♦కూటము నొవ్వఁగఁ జేసి శత్రుసే
నల నలయించుచున్ మెదడు♦నం దగ ముగ్గుచు శత్రుగోపురం
బుల బడలించి యొప్పు; నటఁ ♦ బూనిక నాతఁడు క్రూరకర్మముల్
లలి నొనరించువాఁ డగుట ♦ లాఘవ మొప్పఁగ దానిఁ గైకొనెన్. ౧౧ 669

చ. ఉరగముఁ బోని యాపరిఘ ♦ ముద్ధతిఁ జేకొని రామభద్రుపై
కరిగెను; రాముఁ డట్లుడర ♦ నాతనిఁ గాంచి శరద్వయంబుచే
[1]బిరుదకలాపసంతతిని ♦ బెంపువహించు తదీయహస్తముల్
సరగునఁ ద్రుంచె హస్తములు ♦ క్ష్మాస్థలి వ్రాలిన నంత వేగమే. ౧౩ 670

1 సహస్తాభరణౌ భుజౌ - అని మూలము. సహస్తాభరణా విత్యనేన శౌర్యబిరుదవత్త్వం లక్ష్యతే-అనివ్యాఖ్య.

మ. పెనుకాయంబున నొప్పు నాపరిఘ ము♦ర్వీన్ వ్రాలె నింద్రధ్వజం
బనఁగా జాతి; కరద్వయంబు దెగ సై♦న్యాధీశ్వరుం డంత నా
య్యాన దంతద్వయ మంతరింపఁబడు ధీ♦రానూననాగంబురీ
తిని నేలంబడెఁ జంపఁగాఁ బడి ధరి♦త్రిం ద్రెళ్లు నాదూషణున్. ౧౫ 671

క. కని సర్వభూతములు రా,ముని మేల్మేలనుచుఁ బొగడె; ♦ మునుకొను కోపం
బున సైన్యశత్రితయ మ,తనిచావుం గాంచి భయద♦దర్పస్ఫూర్తిన్. ౧౬

సీ. రామునిపైఁ బడె ♦ రయమున నందు మహాకపాలుండు స్థూ♦లాక్షుఁడును మ
హాబలుండు ప్రమాథి ♦ యనువారలుండిరి వారలు యమపాశ♦బద్ధు లగుచు
నడరి రామునిఁ దాఁకి ♦ రందు మహాకపాలాఖ్యుఁడు పెద్దశూ♦లాయుధమును
స్థూలాక్షుఁడును మహా♦స్థూలపట్టసమును నా ప్రమాథి పరశ్వ♦థాయుధంబుఁ
తే. గరములం దాల్చి దాఁక రా♦ఘవుఁడు వారిఁ
గాంచి యతిథికి నర్ఘ్యాది♦కల్పనంబుఁ
జేయురీతి నవ్వారిఁ జె♦చ్చెఱ సుతీక్ష్ణ
శరములన్ మూఁడిటన్ వైచి ♦ సంగ్రహించె. ౧౭ 673

క. కినుకన్ మహాకపాలుని, కనదుగ్రశిరంబు సాయ♦కంబుల వే త్రుం
చెను నా ప్రమాథిమస్తక,మును నగణితశరములేసి♦మునుకొని త్రుంపన్. ౨౦

క. వాఁడును బలుకొమ్మలతోఁ, గూడిన పెనువృక్షమట్లు ♦ కూలె నవనిపైఁ
దోడనె స్థూలాక్షు కనుల్, గాడఁగ శితశరములేసెఁ ♦ గాకుత్థ్సుండున్. 675

చ. అనితరసహ్యకోపమున ♦ నాతఁడు దూషణు వెంబడించి వ
చ్చిన దనుజావళిం గనుచుఁ ♦ జెచ్చెఱ వారల నైదువేల న
న్ని నిశితసాయకంబుల న♦నిన్ క్షణమాత్రమున న్వధించె; నం
త నిటుల దూషణున్ సమద♦తత్పరివారముఁ ద్రుంచి యార్వఁగన్. ౨౩ 676

క. కనుఁగొని ఖరుండు కోపం,బునఁ దనసేనాధిపతుల ♦ భూరిబలులఁ గాం
చి నృపతిసుతుఁ డీ దూషణు,నిని బరివారమును జంపె ♦ నేర్పున నిచటన్. ౨౪

చ. దనుజవరేణ్యులార! వివి♦ధంబులుగాఁ దగురూపముల్ దగం
గనఁబడు నాయుధంబులను ♦ గ్రన్ననఁ బోయి కుమర్త్యుఁడైన రా
ముని నెదిరించి పోరుచు య♦ముం గనఁబోవఁగఁ జేయుఁడంచు నా
జ్ఞను గ్రుధఁ జేసి; తాను రణ♦శౌర్యమునన్ జనె రాముమీఁదికిన్. ౨౫ 678

సీ. యజ్ఞశత్రుండు వి♦హంగముండును బృథుగ్రీవుండు దుర్జయుం ♦ డావిధమునఁ
గరవీరనయనుండు ♦ కడుశౌర్యవంతుఁడౌనట్టి మహామాలి ♦ యహిముఖుండు
నమ్మేఘమాలియు ♦ నట్టులె రుధిరాశనుండును మఱి పరు♦షుండు శ్యేన
గామియు మఱి కాల♦కార్ముకుఁడను వీరు పన్నిద్ద ఱంతయు ♦ బలయుతు లొగి

తే. సైన్యనాయకు లాత్మీయ♦సైన్యములను
గలిసి పృథుబాణములఁ గ్రూర♦ములను వైచు
చును రఘూత్తమునిమీఁదికిఁ ♦ జనిరి; పిదప
నతులతేజస్వి రాఘవుఁ ♦ డాగ్రహించి. ౨౮ 679

చ. అలరుచు దివ్యవజ్రకన♦కాంచితరూపములొప్పఁ దీక్ష్ణుఁడౌ
జ్వలనుని బోలియున్న శిత♦సాయకము ల్పఱిగించి వేగమె
గలనను మృత్యువక్త్రమును ♦ గానక యుండినవారిఁ జంపె దో
ర్బలమున దరంగ నట్టి ఖర♦బాణము లేగి నితాంతశక్తిచేన్. ౨౯ 680

1 తే. వజ్రములు భూరి భూరుహ♦వారములను
జీల్చునట్లుగ వారలఁ ♦ జీల్చి రాముఁ
డపుడు కర్ణాకృతిం దగు ♦ నంబకములు
శతము పఱగించి యందఱ ♦ సమయఁజేసె. ౩౦ 681

క. దనుజుల వేవుర నన్నిఁట, ఘనశరములఁ జంపె; నంతఁ ♦ గ్రవ్యాదులు వే
తునిసిన కవచంబులఁ బో,యినసొమ్ముల భిన్నములగు ♦ నెల్లధనువులన్. ౩౧

క. నెత్తుటఁ దోఁగినతనువుల, నుత్తలపాటొంది నేల ♦ కొరగిరి; మఱియున్
మెత్తనివెండ్రుకలటు విడి, నెత్తుట మునుఁగంగ నున్న ♦ నిఖిలదనుజులన్.

ఆ. కనుఁగొనంగ నపుడు ♦ క్ష్మాస్థలి దర్భల,చేతఁ గప్పఁగఁబడి ♦ చెలఁగుచున్న
యజ్ఞవేదికవలె ♦ నారయఁగా నయ్యె, నంత భీతిదమగు ♦ నావనంబు. ౩౩

క. దనుజన్ములు క్షణమాత్రం,బున హతులౌటను దలంపఁ ♦ బొదలెడు రక్తం
బును మాంసము రొంపిగ నొ,ప్పు నిరయమును బోలియుండె♦భూతభయదమై.

క. పదునాల్గువేలదనుజులఁ, బదాతి మనుజుండు నొచ్చుఁ ♦ బరఁగు రఘువరుం
డుదితక్రోధంబునఁ జం,పెఁ దగన్ బలమలర నొకఁడె ♦ పృథుశౌర్యమునన్.

సీ. అమ్మహాసైన్యమం♦దతిబలుండయి మహారథుఁడైనఖరుఁడుశౌ♦ర్యమున వెలయు
త్రిశిరుండు మఱియు న♦రినిషూదనుండగు నట్టి శ్రీరాఘవుం ♦ డంత మిగిలి
రీమువ్వురే; బలో♦ద్వృత్తిచేఁ దగి భయంకరమూర్తులొప్ప సం♦గరమునందు
మార్కొనరానట్టి ♦ మానవంతులు దనుజులు లక్ష్మణాగ్రజు ♦ నలఘుబాణ

తే. ములను జచ్చిరి కొందఱు ♦ బలవిహీను
లగు పదాతులు మిగిలి ర♦య్యని మొనఁ దన
భీమబలమంతయును మహో♦ద్దామశక్తి
నలరు రామునిచే హత♦మగుటఁ జూచి. ౩౬ 687

క. ఖరుఁడపుడు మహత్తరమగు, నరదముపై నెక్కి తీవ్ర♦మగు వజ్రమునుం
గరమునఁ దాల్చిన యింద్రుని, కరణిన్ రఘువర్యుపైని ♦ గవిసెన్ గడిమిన్.

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

1 నిజఘ్నుస్తాని రక్షాంసి వజ్రా ఇవ మహాద్రుమాన్ - అనిమూలము.

౨౭ - వ సర్గము.

—రాముఁడు త్రిశిరుని వధించుట.—

క. ఖరుఁ డిటు రఘువర్యునిపై, నరుగుటఁ గని త్రిశిరుఁ డనెడు ♦ నఖిలచమూనే
త రయమున నతనిపాలికి, నరిగి నియోగింపు నన్ను ♦ నాహవమునకున్. ౧

*సీ. శౌర్యనిధీ! నీవు ♦ సాహసంబును బూనఁ కేఁక వేగ మరలుమా; ♦యిదిగో సర్వ
సైన్యముఁ జంపిన ♦ శౌర్యఘనున్ రాముని వధించెదఁ జూడ ♦వయ్య యిపుడె
సర్వమహాసుర♦సంతతికిన్ వధ్యుఁ డౌ రాము వధియింతు ♦ నని నిజముగ
నాయుధమ్ములఁ దాఁకి ♦ యతులప్రతిజ్ఞను గావించెదను నేను♦గడఁగి యతనిఁ
ఆ. జంపువాఁడనట్లు ♦ సమయింప లేనేని, యతఁడె చంపుఁగాక ♦ యనిమొన నను
సమరమొనరుపంగ ♦సమధికోత్సాహంబు, వదలి సాక్షి గాఁగఁ♦బరఁగు మీవు.

---

* మాం నియోజయ విక్రాంత సన్నివర్తస్వ సాహసాత్, పశ్య రామం మహాబాహుం సంయుగే వినిపాతితం. ప్రతిజానామి తే సత్య మాయుధం చాహ మాలభే, యథారామం వధిష్యామి వధార్హం సర్వరక్షసామ్. అహం వాస్యరణే మృత్యు రేషవా సమరే మమ, వినివృత్య రణోత్సాహాన్ముహూర్తం ప్రాశ్నికోభవ. ప్రహృష్టో వాహతే రామే జనస్థానం ప్రయాస్యసి, మయి వానిహతే రామం సంయుగాయోపయాస్యసి-అనిమూలము. ఇందు 'వధార్హాం సర్వరక్షసా' మ్మని గోవిందరాజుల పాఠము. ఈశ్లోకములకు మహేశ్వరతీర్థులు విశేషార్థమును వ్రాసిరి. ఆయర్థమునకే యీసీసమాలిక వ్రాయఁబడియె.

సీ. శౌర్యనిధి! ఖరా! ♦ సమరరంగంబున వినిపాతితబలరా♦ముని గనుము
సాహస మిఁక నేల? ♦ సమరమునకు నన్నుఁ బనుపుము; నీవు రా♦ముని వధింపఁ
గలవా యటంచును ♦ బలుకఁబూనుదువేమొ దనుజవధార్హుని ♦ మనుజనాథుఁ
జక్కఁగా నెఱుఁగుదు ♦ నిక్క మిదని యాయుధముఁ దాఁకి నేశప♦థంబు చేయు
వాఁడ, నారాముఁ జం♦పఁగల నేనేనని; వేఱొకవల్కును ♦ వినుము తేఁడ
యీరామచంద్రున ♦ కీమహాభుజునకు నే మృత్యువగుదునే ♦ యెట్లు? లతఁడె
నాకు మృత్యువె యగు ♦ నీకడ నొకముహూర్తము విజయాపజ♦యాముల నిర్ణ
యించువాఁడవు కమ్ము ♦ మించి యాతఁ డహతుఁ డగు నేనె నిహతుఁడ ♦ నగుట గలుగ
తే. సంతసంబున నే జన♦స్థానమునకుఁ, బోవుటో యుద్ధమును జేయఁ♦బూనుటో యు
వల మదిన్ దలపోయు నా ♦ బలిమి ననెడు, త్రిశిరఃప్రార్థనఁ జక్కఁగాఁ ♦ దెలిసికొనుచు.

ఈ పైశ్లోకములకు విశేషార్థములసారాంశము రామునిచేఁ జంపఁబడినసేనను జూడుము సకలరాక్షసహంత యగురాము నెఱుంగుదును ఆయనను నేఁ జంపఁజాలను. నన్నె యాతఁడు వధించును. అని ఈయర్థము సీసమాలికనుండి తేలును. ఎట్లన: వినిపాతితబలరామునిని-వినిపాతిత=చంపఁబడిన, బల=సేనలుగలరామునినని యు; దనుజవధార్హుని=రాక్షసనాశనమే ప్రయోజనముగాఁగలవాని ననియు ఆరాము జంపఁగలనే; నేనని=ఆరాముని నేఁ జంపఁగలనాయనియు, నేనేఁ జంపఁగల ననియు, నేమృత్యువగుదునే=అగుదునా? కాను అనియు, ఇట్లు గ్రహింపవలయు.

ఆ. ఒకముహూర్త మిట్టులుండుము రాముండు, చచ్చునేని చాల ♦ సంతసమునఁ
జనఁగఁగలవు నీవు ♦ సరగ జనస్థానమునకు లేక నేనె ♦ యని సనుసిన. ౮౫

క. తలపడుమా యనిసేయఁగ, నలరాఘవుతోడ ననుచు ♦ నాత్రిశిరుండుఁ
బలికిన ఖరుఁ డంతట నుజ్జ్వలతేజుం డాతఁడిట్లు ♦ వడిఁ బ్రార్థింపన్. ౯౫ 692

క. తనకున్ మృత్యువు పుట్టించిన సంగరలోభ ముడిగి ♦ చెచ్చెఱఁ బొమ్మా
యనిసేయఁగ నని యంతట, ననుమతి నిడ రాముపైకి ♦ నాతఁడు వోయెన్. ౬

క. తురగంబులఁ బూన్చినది, వ్యరథంబును నెక్కి త్రిశిరుఁ ♦ డారామునిపై
కరిగెం ద్రిశిఖర భూధ్రము, కరణిన్ శౌర్యంబు మెఱయఁ ♦ గా గర్వమునన్.

క. శరవర్షమ్మును ధారాధరములు జలవృష్టి నిడు వి♦ధంబునఁ గురిపిం
చి రహిన్ జలసిక్తభయం,కరదుందుభినాదమట్లు♦గాఁ; గడునార్చెన్. ౮ 695

చ. త్రిశిరుఁడు వచ్చుటం గనుచుఁ ♦ దీక్ష్ణశరంబులు వింటఁ గూర్చి యా
దశరథరాజనందనుఁడు ♦ దారుణరీతిగ వైచుచున్ మహో
త్రిశమనుఁ బోలి యాతని మ♦దిం గలిగించెను; నంత రాఘవ
త్రిశిరసు లాత్మబాహుబల♦తీవ్రతలుం జెలువారఁ బోరఁగన్. ౯౫ 696

క. కరిసింహములకుఁ దీవ్రసమరము గునటు ఘోరమా స♦మరమయ్యెను నా
యిరువురకంతటఁ గోపస్ఫురణంబున దానవుండు ♦ శూరత మెఱయన్. ౧౦

తే. రామునొసటను మూఁడుశ♦రంబులేసి
నొంచె; రాముఁడు క్రుధచేతఁ ♦ జంచలించి
పలికె నయ్యారె! శౌర్యంబు ♦ ప్రౌఢవిక్ర
మంబు గలరాక్షసునిదా బ♦లంబు గనఁగ ౧౧౫ 698

క. అతిశయముగ నున్నది యే, యతుల విశిఖనికర మిద్ది ♦ యారా పుష్ప
కృతిగా నున్నది యిఁక న,ప్రతిమ మదీయాంబకముల ♦ జ్వలనాభములన్.

తే. ప్రతిగ గ్రహియించి చూడుమా ♦ వితతచాప
గుణవిముక్తము లివియని ♦ కోపమునరఁ
బలికి క్రూరాహులన్ వలె ♦ నలరి నాల్గు
పదియునగు బాణముల ఱొమ్ము ♦ పగులనేసె. ౧౩౫ 700

చ. అనుపమశౌర్యసారుఁ డగు♦నట్టి రఘూత్తముఁ డంత దానవే
శునివగు నాల్గుగుఱ్ఱముల ♦ శోభిలు పర్వము లొప్పునున్న చ
క్కనిబలుసాయకంబులను ♦ గ్రన్నన నన్నియె నాటి కూల్చె న
శ్లెనిమిది తీవ్రబాణముల ♦ నేసి పొరిన్ బొలియించె సారథిన్. ౧౪ 701

చ. అరదముపైఁ జెలంగు ధ్వజ ♦ మల్లన నొక్కశరంబుచేతనే
ధరణిని ద్రెళ్లఁజేసె; నర♦దంబు వివాజికమాటచే వసుం

ధరపయి కుద్ధమించు బలు♦దానవుఁ గాంచి రఘూత్తముండు స
చ్ఛరముల వానివక్షమును ♦ జక్కఁగ నాటగ వాఁడు మూర్ఛిలెన్. ౧౬ 702
తే. అప్రమేయాత్ముఁడగు రాముఁ ♦ డంత రోష
మడరఁగా వేగవంతంబు ♦ లైన మూఁడు
వాఁడిశరములఁ ద్రిశిరుని ♦ మూఁడు తలల
నవనిపైఁ ద్రెళ్లనేసె; న♦య్యసురుఁ డపుడు. ౧౭ 703
క. శిరములు మూఁడును రాముని, శరములఁ దెగ నల్లఁ గ్రక్కు♦త్స్థలిఁబడియెన్
శిరసులతోఁ గూడఁగ; నా,తరుణమునన్ జావునుండి ♦ తప్పినయోధుల్. ౧౮
ఆ. పెద్దపులికి నులికి ♦ వే పాఱు మృగముల, భంగి భీతినొంది ♦ పఱచిరట్లు
పాఱుచున్న దనుజ♦పటలంబుఁ గని క్రుధ, ఖరుఁడు వారిభయము♦నురలఁబలికి.
క. మరలించి త్రిశిరుఁ జంపిన, విరోధి యగు రామభద్రు ♦ వెస మార్కొనియెన్
సరసిజరిపుని పయింబడ, నరిగెడు స్వర్భానువట్టు ♦ లతిజవ మొప్పన్. ౨౦

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

ఖరుని రథాదిపరికరముల రాముఁడు కూల్చుట

క. త్వర దూషణుఁ ద్రిశిరునిసం,గరమున రాముండు త్రుంపఁ♦గా ఖరునకు భీ
కర రామవిక్రమమునకు, గరువము చెడి భయము మదిని ♦ గానంబడియెన్. ౧
చ. బల మధికంబుగాఁ గలిగి ♦ బాలిశుఁడౌ ఖరుఁ డొక్క రాముచే
నిలపయి దుర్జయంబయిన ♦ యెల్లసురారిబలంబు దూషణుం
డల త్రిశిరుండునుం బడుట ♦ నప్పుడు కాంచి బలాధికాసురా
వళి నశియించు టెంచి తన♦వారని గర్వముదూలి యంతటన్. ౨ 708
క. పురుహూతునిపై నముచియుఁ, బరువడిఁ జనునట్లు రామ♦భద్రునిపైకిన్
బరువెత్తి పోయి మార్కొని, ఖరుఁ డాత్మబలంబు కొలఁది♦గాఁ జాపంబున్.
తే. లాగి క్రుద్ధంబులగు ఫణు♦లను నితాంత
మును సమానము సేయఁజా♦లినశరముల
[1]నల్లఁ ద్రాగెడు గతి విల♦సిల్లువాని
రాముపయిని బ్రయోగించె ♦ రయము మెఱయ. ౪ 710
సీ. అరదంబుపైనుండి ♦ యాఖరుండును ధనుర్వేదంబుఁ గఱచిన ♦ విపులకౌశ
లం బేర్పడంగ జ్యా♦లతవిదుల్చుచు బహువిధములౌ నారాచ♦వితతి వైచు
పాటవంబును గనఁ♦బఱచుచు నేర్పును బ్రకటించె; నతిరథ♦వర్యుఁడైన
దాశరథియుఁ బర♦దానవుఁ డీరీతిఁ దనపైకిఁ గవియుటఁ ♦ గని నితాంత

---

1 నారాచాన్ రక్తభోజనాన్-అనిమూలము.

తే. శక్తిచే దివ్యమయినట్టి ♦ చాపమందు, శరములఁ గూర్చి వానిచే ♦ సకలదిగ్వి
దిశల నిండంగ నిగుడించె ♦ దీప్తవహ్ని, విస్ఫులింగంబులంబోలి ♦ వెలిసియవియు.
క. పరులకు సహింపరాకయె, పరఁగె; ఖరుం డిట్లు బాణ ♦ వర్షము ధారా
ధర మతివృష్టిని నభమం, తరశూన్యము చేయునట్లు ♦ తాఁ గురిపించెన్. ౭
చ. ఖరుఁడు రఘుప్రవీరుఁ డిటు ♦ గాఢపరాక్రమముల్ చెలంగ నొం
డొరులవయిన్ వెసన్ విడుచు ♦ నుగ్రశరంబులు నిండియుండ నం
బరము నిరంతరం బగుచు ♦ భాసిలె; నొండొరులన్ జయింప నా
తురులయి వారు పోర నటఁ ♦ దోయజమిత్రుని మండలంబాగెన్. ౮ 713
క. శరజాలావృతమై భా,సురముగఁ జెలువారకుండె; ♦ సురవైరియు భీ
కరనాళీకవికర్ణిక, శరములఁ దీక్ష్ణాగ్రములను ♦ శౌర్యం బలరన్. ౯ 714
క. బరిగోలలఁ గరిఁ బొడిచెడు, కరణిం బ్రహరించె; నట్లు ♦ కమనీయంబౌ
[1]నరదమునను౦డిచాపముఁ, గరమున ధరియించి యునికి ♦ ఖరుఁడుపొలుచుటన్.
క. కని యతని బాణములఁ దా,ల్చిన యంతకుఁ గీర్తి భీతిఁ ♦ జెందించెడు వా
నిని నాభూతగణంబులు, కనియెన్ వదనంతరంబ ♦ ఖరుఁ డిటు తలఁచెన్.
చ. బలమున నెక్కుడై యతుల ♦ పౌరుషముం గనుపట్టి నొప్పియున్
జలమున గొప్పసైన్యమును ♦ జంపుట నప్పుడు డస్సియున్నవాఁ
డలఘుభుజుండు రాముఁ డని ♦ యాత్మఁ దలంచుచు నుండె; రాముఁ డు
జ్జ్వలగతి సింహమట్లడరి ♦ శౌర్యము పొంగుచు నుండఁ బొల్చుచున్. ౧౨
తే. సింహముం జెటిబీరంబు ♦ చెలఁగ వచ్చు
ఖరునిఁ గని క్షుద్రజంతువు ♦ హరికనుగతిఁ
దాఁ జలింపక నిలిచె; నం ♦ తట ఖరుండు
భానునిభమా మహారథ ♦ వరమునందు. ౧౩ 718
చ. పొలిచి రణంబు సేయుటకుఁ ♦ బూని పతంగము నిప్పుమీఁది కు
జ్జ్వలగతి మీఱఁ బోవుగతి ♦ [2]భార్గవరామముదాపహారియై
యలరెడు రామచంద్రుపయి ♦ కాతురమొప్పఁగఁబోయి యమ్మహా
త్ములలితచాపమున్ సశర ♦ మున్ గరకౌశల ముల్లసిల్లఁగన్. ౧౪ 719
తే. లస్తకమునకుఁ జెంత వి ♦ లాసమడరఁ
దునిమి మఱియును గోపంబు ♦ తోడ శక్రు
వజ్రమున కుద్దియా సప్త ♦ బాణములను
గవచమున నాటనేసె వి ♦ క్రమము పొంగ. ౧౫ 720
సీ. సాధుపర్వమ్ములఁ ♦ జక్కఁగ మెఱసెడు ఖరముక్తబాణముల్ ♦ కవచవరము
భేదింప నాదిత్య ♦ విధమున వెల్గురాముని కవచంబు భూ ♦ మినిఁ బడియెను

1 తం రథస్థం ధనుష్పాణిమ్-అనిమూలము. 2 భార్గవరామముదాపహారియై-ఇది రామపరాక్రమాతిశయద్యోతకముగాఁ బ్రయోగింపఁబడియె నని గ్రహింపవలయు.

బ్రతిలేనితేజంబు ♦ భాసిల్లఁదగు రాము ఖరుఁడు సమీపించి ♦ శరసహస్ర
మున నొంచి పెనునాద♦మును జేసె; రాముఁడట్లనిఁదన దేహంబు♦నను శరములు
తే. నాఁటఁగాఁ గ్రోధమొంది యెం♦తయు విధూమ
హుతవహునిరీతి వెలిఁగె; న♦ట్లొప్పి యతఁడు
వైరికాలుఁడు గావునఁ ♦ బగతునణఁపఁ
బెనురవంబునఁ దగు క్రొత్త♦ధనువరంబు. ౨౦ 721
చ. కరమునఁ బట్టి యెక్కిడియెఁ ♦ గమ్రధనుస్సది యాయగస్త్యమా
నిరమణదత్తమై వెలయు ♦ నిర్భరవైష్ణవమై చెలంగు; నా
ఖరుపయి కాశరాసనముఁ ♦ గైకొని రాముఁడు విక్రమించి క
ర్బురమయపుంఖముల్ తనరఁ ♦ బొల్చిన సన్నతపర్వబాణముల్. ౨౧౫ 722
క. పరగించి సంగరంబున, ఖరునిధ్వజం బవనిఁ గూల ♦ ఖండించెఁ గనన్
సురుచిరమై తగు కాంచన, వర కేతన మద్ది చెదరి ♦ వసుధన్ బడుచున్. ౨౨౧
క. సురశాపంబున భూమిని, సరసిజమిత్రుండు పడిన♦చాడ్పునఁ గననై
యరుదై యుండెను; ఖరుఁడున్, బరమర్షణుండు గానఁ ♦ బటుశౌర్యమునన్.
క. పెనుమార్గణముల శ్రీరాముని యంగములెల్ల నార్తిఁ ♦ బొందఁగ నాటెన్
ఘనతోమరముల ద్విరదంబును బొడిచెడురీతిఁ దీవ్ర♦ముగ నాల్గింటన్. ౨౪
పంచచామరము. ఖరాసురోగ్రభూరిచాప ♦ గాఢముక్తబాణముల్
త్వరన్ శరీరమందు నాటి ♦ బాగుగాఁ జొరన్ భయం
కరంబుగాఁగ నల్లయట్టె ♦ కాఱుచుండఁగా మహా
త్తరక్రుధాత్తచిత్తుఁడయ్యెఁ ♦ దా రఘూత్తముం డనిన్. ౨౫
క. విలుకాండ్రలోన మేటిగ, విలసిల్లుచు నొండుమేటి ♦ విలుదాలిచి మి
క్కిలి వెడదలైన సాయకముల నాఱేటిఁ గొనుచు లక్ష్య♦ము దనరుచుండన్.
చ. ఖరుశిర మొక్కటన్ భుజయు♦గంబును రెంటను సాయకత్రయం
బరుదుగ నర్ధచంద్రు లస♦దాకృతి నొప్పినదానివైచి భీ
కరముగ నున్నవక్షమును ♦ గాఢముగాఁ బరితాప మొందఁ జే
సె రఘుకులుండు తేజమునఁ ♦ జెన్ను వహించుచుఁ గ్రోధచిత్తుఁడై. ౨౭ 728
చ. దనుజునిఁ జంపఁగాఁదలఁచి ♦ [1]ధామనిధిం బురుడించి చాల మిం
చిన పదుమూఁడుబాణములఁ ♦ జెచ్చెఱఁ దీసి మహేంద్రతుల్యమై
తనరు బలంబు పెంపెసఁగఁ ♦ దచ్ఛరపంక్తిని నవ్వుచున్నరీ
తిని వెలయించుచున్ మిగులఁ ♦ దీవ్రముగాఁ దగు నొక్కకోలచేన్. ౨౮ 729
సీ. అరదముకాఁడిని ♦ నశ్వపంక్తిని నాల్గుశరముల సారథి♦శిరము నొకట
సాయకత్రయమున ♦ స్యందనవేణువు నడ్డకమ్మిని రెంట ♦ నపుడె త్రుంచి

1 ధామనిధిన్=సూర్యుని.

వజ్రాయుధంబన భాసిల్లు నొకసాయకంబున సశరమౌ కార్ముకంబు
ఖండించి యొకసాయకమునఁ దదంగంబుఁబగులించె; ఖరుఁడంత భవ్యధనువు
తే. రథము తురగోత్తమములు సారథియుఁ బోవ
గదను గరమున ధరియించి కడురయమున
స్యందనమునుండి లంఘించి యవని నిలిచె
దివి విమానాగ్రములనున్న దేవవితతి. ౩౨ 730
చ. మునులు మహారథుండు రఘుముఖ్యుఁ డొనర్చిన గొప్పకృత్యముం
గని కడు సంతసించి తమకంబున నంజలులొప్ప నంద జా
తని నొకరీతిఁ గూడి ఖరదానవుపాటునకైన యుబ్బునెం
పున వినుతించి భక్తిమెయిఁ బూజ లొనర్చిరి పూన్కి మీఱఁగన్. ౩౩ 731

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

రాముఁడు ఖరునితోఁ జతురోక్తులఁగఁ బరుషము లాడుట.

క. ఘనతేజుఁడు రాముఁడు స్యందనవిరహితుఁ డగుచు గదను దాల్చి నిలిచియు
న్న నిలింపవైరిఖరునిం, గని నయమూనుటను మృదువుగాఁ గ్రాలి తగన్. ౧
తే. మర్మములనెత్తి పొడుచుట మానకెంతొ
పరుషములయి చెలంగెడు పల్కులలర
ఖరునితో నిట్టులనియెను; ద్విరదతురగ
రథసమన్వితబలమెల్లఁ గ్రాలుచుండ. ౧ 733
క. దానికి నధిపతివై పెం, పూనుచు నీవెల్లజగము లొగిని జుగుప్సం
బూనఁగ దారుణకర్మము, మానక చేసితివిగాదె మానము దూలన్. ౨ 734
తే. ఆర్తిఁ బ్రాణులకుం గల్గునట్లు చేసి, ఘాతుకుండయి పాపైకకార్యములను
జేయుచుండున యేని యాక్షితివరుండు, త్రిజగదీశ్వరుఁడైనను దెగునిజంబు.
చ. ఇఁక నినుబోఁటివాని పలుకేటికి? రాక్షస! [1]దుష్టసర్ప మొం
డు కనఁబడంగ దానిని గడున్ దయఁగల్గినవారలైనఁ జం
పుకరణి లోకనింద్యమయి పోల విరుద్ధమునైనకర్మ మ
త్యకుటిలబుద్ధిఁ జేసెడు దురాత్ముని జంపుదు రెల్లవారలున్. ౪ 736
[2]సీ. ప్రాప్తవస్తువులను వదలనోపని లోభమునఁగాని మఱి లభింపనిపదార్థ
ములు కావలయునని పలుతెఱంగులఁ గోరు కామమునంగాని కలుషములను
నాచరించుచు వాని నఘములుగాఁ దరువాత నెఱింగియు స్వాంతమందుఁ
బరితాపపడక యెవ్వఁడు సుఖముండునో భ్రష్టుఁడై వడిఁ గల్గురాయిఁ దిన్న

---

1 సర్వం దుష్ట మివాగతమ్-అనిమూలము. 2 లోభా త్పాపాని కుర్వాణః కామా ద్వాయో నబుధ్యతే-అనిమూలము. అప్రాప్తస్య ప్రాప్త్యాశా కామః. ప్రాప్తస్యాశా లోభః-అనివ్యాఖ్య.

తే. యట్టి నలిగండ్ల సర్పంబు♦నట్లు దాని
ఫలముఁ బొందును; నేనేమి♦పాప మొనరి
చితి నటంచెంతువా ధర్మ♦చింతనున్న
దండకారణ్యవాసులఁ ♦ దత్త్వవిదుల. ౫౭ 737

చ. మునుల వధించితీవు ద్విజ♦ముఖ్యులఁ జంపి ఫలం బదేమి నీ
వును దమిఁ బొందినాఁడవొకొ ♦ భూమినిఁ బాపులు పెక్కుమంది జీ
వనమును గాంచలేదె యని ♦ పల్కెదవేమొ యఘంబుచేయు న
మ్మనుజులు వేఱుజన్మమున ♦ మానక తత్ఫలమొందువారు సూ. ౬౮ 738

తే. క్రూరులయి లోకములకును ♦ రోఁతబుట్టు
నట్లు సేసెడు వారన్న ♦ నాత్మసుకృత
వేళమున నుంతయైశ్వర్య ♦ మాశగొలుఁదిఁ
బొందియున్నను జిరసిద్ధిఁ ♦ బొందరిలను. ౬౯ 739

క. వారును విచ్యుతమూలమహీరుహములభంగి నాశ♦మే పొందుదు; రో
రీ! రాక్షస! ఋతుకాలము, చేరం దదుచితముగాఁగఁ ♦ జెల్లెల్లెడలన్. ౭౦

చ. సుమములఁ బొందునట్లు మను♦జుల్ కడు రోసెడు పాపమాపక
ర్మము నొనరించి సత్వరము ♦ మానక దుఃఖఫలంబు గాంత్రు సు
మ్ము; మఱియు క్ష్వేళయుక్తబళ♦ముల్ దినువాఁడును దత్ఫలంబు వే
గమ గనునట్లు మిక్కిలి య♦ఘంబులు సేసినవాఁడు రాక్షసా. ౭౧ 741

తే. దానిఫలమును వేగమె ♦ తాను బొందు; దానవా! ఘోరపాపవి♦తానములను
జేయుచున్ లోకులకుఁ గీడు♦చేయఁగోరు, చున్న దుష్టులప్రాణాళి♦నుక్కడంప.

క. జనపతియౌ దశరథునా,జ్ఞను నేనిట వచ్చినాఁడ ♦ స్వర్ణాంబకముల్
గొనివైవ నవ్వి నిగుడుచు, నిను జీలిచి పుట్టలో ఫ♦ణిప్రభుభంగిన్. ౧౦౪

క. ధరణిం జొచ్చును జుమ్మీ, యరణ్యమున నిందు ధర్మ ♦ మాచరణముగాఁ
బరఁగు మునీంద్రుల నెవరె,వ్వరి భక్షించితివో మున్ను ♦ పౌరుష మలరన్.

క. అని నాచేఁ జంపఁగఁబడి, ఘనసేనలఁ గూడి నీవు ♦ కదలి యల మునీం
ద్రనికరము కడకుఁ బోఁగల, వనుమానము లేదు వినుము♦యసుర మదుక్తిన్.

సీ. పూర్వము నీచేతఁ ♦ బొలియింపఁబడినట్టి పరమమునీంద్రు లి♦ప్పట్టునందు
వ్యోమయానంబుల ♦ నొప్పుచు నాకాశమందుండి నీవు నా♦యంబకములఁ
బడి నరకంబున ♦ బహుళదుఃఖములందఁ గనుదురుగాక యో♦దనుజవంశ
పాంసనా! యిష్టము ♦ వచ్చినట్లుగ నీవు ప్రహరింపుమా నను ♦ వలసినట్లు

తే. యత్న మొనరించి చూడు మీ♦యదనునందుఁ
దాళఫలమట్లు గూల్తు నీ♦తలలను నేలఁ
బడఁగ నన విని కోపంబు ♦ ప్రబల ఖరుఁడు
కనుయుగం బెఱ్ఱవాఱ ని♦ట్లనియె నగుచు. ౧౫ 746

సీ. దశరథాత్మజ ! ప్రవి♦దారణంబున నీవు సామాన్యులయిన రా♦క్షసులఁ గొంద
ఱిని జంపి దాననే ♦ నినునీవ వినుతికిఁ దగనివానిని గడుఁ ♦ బొగడుకొనుచు
నున్నాఁడ వేమి యి♦ట్లొప్పు నీకిది యుక్తమగునె నీవంటిశౌ♦ర్యఘనులౌచు
బలవంతులైన రా♦జులు తమవిక్రమమునకు గర్వించి త♦మ్ముఁ దమరిట్టు
లెంతమాత్రము నుతి♦యించుకొనరుసుమా యట్టివారలు కొంద♦ఱగుదురిలను

తే. రామ దుర్బలులగుచు ధై♦ర్యమ్ముగ నని
క్షత్రియాధములెల్ల ని♦ష్ఫలముగాఁగఁ
దమ్ము నుతియించు కొందురు ♦ తారె యట్లు
నిన్ను నుతియించుకొనెదవు ♦ నీవె దగునె. ౧౮ 747

క. ధర నెవ్వఁడు వీరుఁడు సం,గరమున మృతి వచ్చునపుడు ♦ గాని యవసరం
బరుదేర నపుడుగానీ, వరమా స్వకులీనతను న♦భంగురరీతిన్. ౧౯ 748

సీ. ప్రకటించుకొనుచు స్వ♦పౌరుషంబును గొనియాడునో; యెఱుఁగుమీ♦వట్టులేల
చేసికొనెదవో; యో♦క్షితిపకుమారకా నిను నీవె నుతిచేసి♦కొనుటచేత
నీయల్పతయె యిట ♦ నిర్మలముగ నెఱుఁగంగనయ్యెను దర్భ♦గంట రాఁజు
కొనునట్టి యగ్నికాం♦చనమట్లు త్వరగాఁ బ్రకాశించి మండినఁ ♦ గడురయమున
తే. నాటి వేఱొకవస్తువు ♦ నది దహింపఁ, జాలనట్లుగఁ దన్నుదా ♦ స్తవముచేసి
కొనినవాఁ డందులకు సరి♦గను బరాక్ర,మమునుజూపంగఁజాలఁడు♦మాటలేల.

చ. విను భవదగ్రమం దచల♦వృత్తిని నిల్చి రిపువ్రజంబు నొం
చినదగు నీగదాయుధముఁ ♦ జేత ధరించిననన్ను ధాతుపుం
జనియుతపర్వతంబువలెఁ ♦ జంచలతం గనఁజేయఁగాఁ బొసం
గనిఘనుఁగాఁ గనుంగొనవు ♦ కాననె యానుతిఁ జేసికొంటయున్. ౨౦ 750

చ. కరమున నీగదాయుధము ♦ క్రాలఁగఁ బాశముకైధరించి భీ
కరగతి నున్న యవ్విలయ♦కాలునిరీతిని నీదుప్రాణముల్
త్వరగ జగత్త్రయానువులఁ ♦ బాపఁగ నేన యొకండఁ జాలుదున్
బరుషముగా నిజస్తుతిని ♦ బల్కఁగఁజాలఁగ నున్నవీ నుడుల్. ౨౧ 751

సీ. ఐన నిప్పుడు చెప్పి♦నట్లు చెప్పఁగఁ బూన నర్కుఁ డస్తాద్రికి ♦ నరుగుఁదానఁ
గదనంబునకును వి♦ఘ్నము గల్గు నీవును బదునాల్గువేల దే♦వద్విషులను
వధియించితివి నిన్ను ♦ వధియించి యిపుడేను వారిబంధ్వశ్రుల ♦ వారిఁ దుడిచి
కార్యసంసిద్ధిని ♦ గాంచెద ననిపల్కి పరమాంగదుండగు ♦ ఖరుఁడు కోప

తే. మదర వజ్రమువలెఁ బ్రదీ♦ప్తాంగ మలర
నున్న యాభీల గదఁ ద్రిప్పి ♦ యూచివైచె
జానకీపతిపై నంత ♦ మానితగద
యద్ది మిగులన్ వెలుంగుచు ♦ నడరి వేగ. ౨౨ 752

క. దారికి నడుమం దగునా, భూరుహముల గుల్మములను ♦ బోరిఁబోరి బూదిన్
గా రయమున నొనరించుచు, శ్రీరాముని సన్నిధికిని ♦ జేరెన్ గడఁకన్. ౨౬

ఆ. మృత్యుపాశమట్లు ♦ మిఱుమిట్లు గొలుపుచు
వచ్చుచున్నగదను ♦ బార్థివుండు
గాంచి యాకసమున ♦ ఖరబాణములచేతఁ
దునిమెఁ బెక్కులైన ♦ తునియలుగను. ౨౭ 754

క. శరములచే నాగద యి,క్కరణిన్ దుత్తునుకలగుచు ♦ క్ష్మాస్థలిఁ బడియెన్
పరమంత్రౌషధబలమున, ధరఁ ద్రోయంబడిన ఫణివి♦ధంబున నచటన్. ౨౮

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

30 - వ సర్గము.

రాముఁడు ఖరునిం జంపుట.

చ. ఖరుని గదాయుధంబు నిటు ♦ గాఢశరంబులఁ ద్రుంచివైచి ధ
ర్మరతుఁడు గాన నాఖరు ని♦రస్త్రమహాయుధు నేయనొల్లకే
పరిహాసనంబు సేయ స్మిత♦భాసురవక్త్రము సొంపునింప సం
గరమునఁ దొట్రుపాటుఁగను ♦ కర్బురవర్యునితోడ నిట్లనున్. ౧ 756

క. దనుజాధమ! నీదుబలం,బునంతయుం జూపితివిఁకఁ ♦ బూనిక నేయే
పనుల నొనర్పంగలవో, కన నెంచితి, మదిఁ దలంపఁ♦గా నాకంటెన్. ౧౫ 757

క. బలహీనుఁడవయ్యు వృథా,పలుకులు ప్రేలితివి వట్టి♦పలుకుల నాడం
గలవాఁడ వందుఁ బొండితి, గలవాఁడవె వైరినడచు♦గద నీగదయున్. ౨౪

సీ. ఆగద యిదిగో నా♦యతులబాణంబుల శకలంబులై పడె ♦ క్ష్మాతలమున;
నింతకు మును పల్కి ♦ తీవు నన్నుం జంపి నాచేతహతులైన ♦ నాకిరిపుల
బంధువులకు నేత్ర♦వారిని దుడిచెద ననిగద యామాట ♦ వ్యర్థమయ్యెఁ
గద యిప్పు; డాచార♦కలితుండవునుగాక హీనస్వభావుఁడ♦వే యయి మఱి
తే. యల్పుఁడవు నయి దనుజుండ ♦ వైన నీదు
ప్రాణములనెల్ల నమృతంబు ♦ వైన తేయుఁ
డపహరించినవడువున ♦ నపహరింతుఁ
గనుఁగొనుమ నాదుసాహస♦మును రణమున. ౫ 759

చ. దనుజ! మదీయబాణములఁ ♦ దావకవక్షము బ్రద్దలై గళం
బును దెగి కాఱురక్తమును ♦ బుద్బుదఫేనవిభూషితమ్ముఁ జ
క్కనిగతిఁ ద్రావఁగాఁగలదు ♦ క్ష్మాస్థలి యోకులపాంసనా! జవం
బుననె త్వదంగసంతతులు ♦ ఘూమిరజంబున బ్రుంగియుండఁగన్. ౬౪ 760

తే. కరయుగమ్మును జాపుగా ♦ ధరణిపై చి
దుర్లభాంగనం బోలెఁ ♦ దొడరి భూమిఁ
గౌఁగిలించుకొనుచుఁ బెద్ద♦గా నిదురను
బోవఁగల విద్ది సత్యంబు ♦ పోత్రిశుద్ధి. ౭ 761

తే. దనుజకులపాంసనా! నీవు ♦ పెను నిదురను
బొంది శయనించినపిదప ♦ మునుల కగతి
కులకు నీదండకాటవి ♦ లలితసుఖ ని
వాసమగుఁగాక; పెక్కులు ♦ పలుకు లేల. ౮ 762

క. వినుము జనస్థానమునం, దనరారెడు దనుజవాస♦తతి మచ్ఛరవ
హ్నిని గూల మౌను లీవన,మున నిర్భయముగను దిరుగఁ ♦ బూనఁగలరు సూ.

చ. దనుజకులాధమా! మునుపు ♦ తద్దయు భీతిని నెల్లవారికిన్
మనమున నించుకేని యను♦మానము లేకయె కల్గఁజేయు మీ
వనితలు బాంధవు ల్దెగిన ♦ బాష్పసుసంభృతవక్త్రలై భయం
బును గలిగింప కార్తలయి ♦ పొంది భయంబుఁ జరింతు రెల్లెడన్. ౧౦ 761

సీ. త్వత్తుల్యదుర్వృత్తి ♦ బాగుగా నలవడఁ
బాపివౌ నిన్నును ♦ భర్తఁగాఁగ
గ్రహియించినట్టి రా♦క్షసకాంత లింతకు
మును దుఃఖమెఱుఁగకుం♦డినను నిపుడు
దుఃఖరసంబును ♦ దోరంబుగా నెఱిం
గినవారలై కామ ♦ మనఁగఁ బరఁగు
పురుషార్థమును మాని ♦ పొగులుచుందురు; నీచ
ఘాతుకా! క్షుద్రాత్మ! ♦ క్ష్మామరేంద్ర
తే. కంటకా! మౌను లగ్నులఁ ♦ గడఁగి వేల్చి
నపుడు నినుఁ బట్టి యే విఘ్న ♦ మనురునో యని
సతతశంకితు లగుచునే ♦ సాధ్వసమున
నగ్నివైతురు గాదె యా♦హవిసులార్తి. ౧౨ 765

సీ. రణమున నిట్లు సం♦రంభించి పలుకు రామునిఁగాంచి ఖరుఁడు ప్ర♦భూతరోష
మడరఁగాఁ బరుషమై♦నట్టి నిస్వనమునఁ బలికె నిట్లని రామ♦భద్ర! నీవు
గర్వితమతివైతి ♦ కడు నిశ్చయంబిది కావున సాధ్వస♦కారణములు
పొడసూపుచున్నను ♦ బొందక భయమును గాలవశ్యుండవై ♦ యోలి నిద్ది
తే. వాచ్య మిద్ది యవాచ్యపుఁ♦బలుకటంచుఁ
దెలియఁజాలక ప్రేలెద; ♦ విలను గాల
పాశబద్ధులు పురుషులై♦వ్వారో వార
లఘగతషడింద్రియార్థులై ♦ యల్పమతులు. ౧౪ 766

క. తెలియరు కార్యాకార్యం,బుల నించుక యేనియనుచు ♦ భూరిధ్వనితోఁ
బలుకుచు బొమముడి పెట్టుచుఁ,గలహామునకు నాయుధములఁ ♦ గానకత్వరతోన్.

క. కనుఁగొని నాలుగుదిక్కులఁ, గనియెం దాపునను జూడఁ ♦ గడు భయదంబై
తనరెడు పెనువృక్షంబును, దనపూనికకద్ది మిగులఁ ♦ దగియుండుటచేన్.

తే. పెకలిఁగొలుకుచు దానిని ♦ బెల్లగించి
యంత నద్ది మహాస్థూలమై ♦ యెసఁగుట
నతిబలుండగు ఖరుఁడల్లి ♦ యారవంబు
చెలఁగఁగా నెత్తుకొనె రెండు ♦ చేతులఁ గడు. ౧౭ 769

చ. కరములఁ బైకి నెత్తుకొని ♦ గాఢబలంబడరంగ వైచి ని
ర్భరమగు దీనఁ జచ్చితివి ♦ రామ యటంచును బల్కి; విక్రమ
స్ఫురణమునం దనర్చు రఘు♦భూపకులాభరణుండు పైకి స
త్వరముగ వచ్చు నాద్రుమము ♦ బాణములన్ వడిఁ ద్రుంచె లీలతోన్. ౧౮

క. ఖరుఁ డొగి రణసాధనతతి, విరహితుఁడై సాధుభావ♦విరహితుఁడౌటన్
బరికించి తీవ్రకోపము, ధరియించెన్ మదిని దద్వ♦ధంబును జేయన్. 771

క. అంతట రాముఁడు రోషా,క్రాంతుండయి స్వేదబిందు♦గణవృతతనుఁడై
యంతట రక్తిమ కనులను, వింతఁగ నెలకొనఁగఁ గూర్చె ♦ వేయిశరంబుల్.

చ. ధనువున వేయిబాణముల ♦ దానొగిఁ గూర్చి సురారి నొంచె, న
ప్పెనువిశిఖంబులం గలుగు ♦ విస్తృతమౌ వివరంబునుండి యె
య్యనబహుఫేనిలావృతమ♦హారుధిరంబులు వే స్రవించెఁ బెం
పునఁ దనరారు ప్రస్రవణ♦భూధ్రమునుండి ప్రవాహములవలెన్. ౨౧ 773

క. అని రాముం జేసిన బా,ణనికరముల సంగములు వ♦నటఁ బొందంగన్
బెనుమదమున నెత్తుగువా,నన గ్రమ్మఁగ నురవడించె ♦ జానకిపతిపై. ౨౨ 774

*సీ. ఖరుఁ డట్లు జృంభించి♦కార్ముకమున సాయకము గూర్చుటకుఁగాని♦కడఁగి దాని
విడుచుటకుంగాని ♦ తడవు లేకుండఁగఁ దనమీఁదఁ బడివచ్చు♦టను రఘూత్త

---

* తమాపతంతం సంరబ్ధం కృతాస్త్రో రుధిరాప్లుతం, అపాసర్పత్ప్రతిపదం కించిత్త్వరిత విక్రమః-అనిమూలము. దీనికి వ్యాఖ్యానకర్తలు వ్రాసిన యర్థమంతయు నీసీసపద్యమున నిమిడి యున్నది. ఇందు శ్రీరాముఁడు వెనుకకుఁ గొంచెము జరగెనని యుండుట గన్పట్టు. ఈవిషయమై గోవిందరాజులు "యద్యపి రణే కించి దపసర్పణం శూరస్యాయుక్తం. తథాపి సర్వతో బలవతీహ్యాన్యథానుపపత్తి రితిన్యాయే నాపసర్పణం వినా తత్సంహారహేత్వలాభా దపసర్పణం నదోషఇతి హృదయమ్" అని వ్రాసిరి. మహేశ్వరతీర్థులు "క్వచి దతిసంకటదేశకాలయోః వీరధురంధరాణామపి సమ్మత మిద మపసర్పణ మితి భావః" అని వ్రాసిరి. ఈభావము పద్యమునఁ గనఁబడకుండుటకుఁ గారణ మిట్టిని ప్రశ్నోత్తరములు చమత్కారముగా వ్రాయఁబడునవి. వానిని దెనుఁగునఁ జేర్చరాదని నాభావమని గ్రహింపవలయు. ఈకార్యము రాముఁడు చేయుటనుగూర్చి భవభూతిమహా

ముఁడు చూచితా నప్డు♦తోడిగినయాసాయకముపై చుటకుసందుఁ♦గల్గుటకును
దనుజునిమేనిర♦క్తము తనతనువును నంటునో యను నన♦హ్యమున నడుగు

తే. లిడుచు నొకకొంత వెనుకకు♦ నేగె; నంత
ఖరునిఁ జంపంగఁ బూని వి♦క్రమము మెఱయ
నగ్నివలె మండుచున్ బోల్చి ♦ యపరమైన
బ్రహ్మదండమువలె నున్న♦బాణముఁ గొని. ౨౪ 775

క. నారిం గూర్చెను మును జం,భారియు మతివిభవయుక్తుఁ ♦ డై రామునకున్
దారాఁదగు కాలస్థితి, నారసి యాశరమగస్త్యుఁ ♦ డను మునివలనన్. ౨౫

ఆ. కలుగునట్లు చేసెఁ ♦ గాన నాశరమును, ఖరునిపైనివైచె ♦ ఖరశర మది
చాపముక్త మగుచు ♦ సరభసగతి వజ్ర,పాత మట్లు ఘనర♦వంబు సెలఁగ. ౨౬

క. ఖరువక్షంబున నాటెను, సురారియును రామబాణ♦శుచిదగ్ధుండై
చు రయమునఁ బడియెనప్పుడె, ధరణిన్ విగతాసుఁడగుచుఁ ♦ దల్లడపడుచున్.

*క. మును వల శ్వేతారణ్యం,బున రుద్రుని నేత్రవహ్నిఁ ♦ బొలిసిన భయకృ
ద్ఘనవిక్రముఁ డగు నంతకు, ననువున ఖరుఁ డట్టెకూలె ♦ నవనీస్థలిపై. ౨౮ 779

చ. హరిహయవజ్రభిన్నతనుఁ♦డై పడు వృత్రునిభంగిఁ, జాల భీ
కరుఁడయి యొప్పియున్ నురుగు ♦ గాడినమాత్రనె చచ్చినట్టి యా
సురరిపువర్యుఁడౌ నముచి♦చొప్పున, నింద్రునివజ్రసాయక
స్ఫురణమునన్ మృతుండయిన ♦ ఘోరబలాసురురీతిఁగాఁ బడెన్. ౨౯ 780

సీ. అంత బ్రహ్మర్షులా ♦ యవనీశమానులు పరమసంతుష్టులై ♦ వచ్చి కూడి
రఘురాముఁ బూజించి ♦ రమణ నిట్లనిపల్కి రతుల తేజుండు పా♦కాదిదనుజ
శాసకుండయిన ని♦ర్జరనాథుఁడీ ఖరవధమునకై శర♦భంగునాశ్ర
మమునకు వచ్చెను ♦ క్రమము దప్పి నటించు పాపకర్ములు క్రూరు♦లై పరఁగెడు

తే. నీసురారులఁ జంపింప ♦ నెల్లవారి
వరు లుపాయములను జాలఁ ♦ బన్ని యిందుఁ
గలుగు నాయాయి యాశ్రమం♦బులఁ గనునెప
మున నె నిన్నిస్థలంబును ♦ బొందఁ జేసి. ౩౦ 781

కవి చమత్కారముగా నుత్తరరామచరిత్రమున

"వృద్ధాస్తే న విచారణీయచరితాస్తిష్ఠంతు కిం వర్ణ్యతే
సుందస్త్రీదమనే ప్యఖండయశసో లోకే మహాంతో హి తే
యాని త్రీ ణ్యపరాఙ్ముఖాన్యపి పదాన్యాసన్ ఖరాయోధనే
యద్వా కౌశల మింద్రసూనునిధనే తత్రాప్యభిజ్ఞో జనః."

అని లవకుమారునినోటఁ జెప్పించిరి. ఇట్టివి చమత్కారమునకేకాని కథకు సంబంధించినవి కావు.

* రుద్రేణేవ వినిర్దగ్ధః శ్వేతారణ్యే యథాంతకః-అని మూలము.

క. కృతకృత్యులైరి; దశరథ, సుతవర్యా! నీవు మాకు ♦ శూరత మెఱయన్
క్షితినోనరుపఁ దగు పనియిది, యతులమ్ముగఁ జేసినాఁడ ♦ వప్పుని పూనిన్.

క. పరమర్షు లింకమీఁదట, నరణ్యమున నిందు శర్మ ♦ ములరఁగ ధర్మో
త్కరకృత్యములం జేయుచు, నిరతము నివసింపఁగలరు ♦ నెమ్మింగనుచున్. 32

చ. అని వచియింపుచున్న సమ♦యంబున నిర్జరచారణుల్ దివం
బునఁ బరిహర్షముం గనుచుఁ ♦ బొల్చుచు భేరుల మ్రోయఁజేసి, రా
మునిఁ దమిఁ బుష్పవర్షమున ♦ ముంచిరి విస్మయమొప్పుచుండ నొ
య్యన విబుధేశ్వరుల్ గలిసి ♦ యాదృతిఁ బల్కిరి వ్యోమమం దొగిన్. 33 784

సీ. సార్ధముహూర్తమం ♦ దతిభయంకరమగు నీయాహవంబున ♦ నెంతొ ఘోర
విక్రములయి లోక♦భీకరులగు ఖరదూషణాదులును జ♦తుర్దశసమ
సంఖ్యాసహస్రముల్ ♦ సమసిరి రాముచే నిశితబాణములచే ♦ నియతశక్తి
నేమియద్భుతకృత్య ♦ మిది విదితాత్ముఁడౌ మన రాముఁ డెంతటి♦మహితకార్య

ఆ. మును నొనర్చెనొర! ♦ భూరివిక్రమ మేమి?
యితనిశక్తి యేమి? ♦ యిద్ది యంత
యును దలంపఁ గేశ♦వుని శక్తిసామర్థ్య
ములవలెను నచింత్య♦ముగను దనరె. 34 785

చ. అని వచియించి దేవవరు ♦ లందఱు వచ్చినదారిఁబోవ న
జ్జనకజతోడ లక్ష్మణుఁడు ♦ శౌర్యఘనుండు మహీధ్రకంధరం
బును విడనాడి రాఘవుని ♦ భూతగణస్తవకార్యమెంచి వ
చ్చెను దనయాశ్రమంబునకుఁ ♦ జెచ్చెఱ నంతట రామమూర్తియున్. 35

మ. ఘనశౌర్యం బలరారఁగా విజయుఁడై ♦ త్వష్టా దేవమానీంద్రపూ
జను మోదంబునఁ గాంచి లక్ష్మణుఁడు తా ♦ సంతోష మేపార రాఁ
గని తత్పూజను గాంచి యాశ్రమము ను♦త్కంఠంబునం జొచ్చె; న
జ్జనకక్ష్మాపతిపుత్త్రి యాత్మవిభుఁ జం♦చత్తేజు లోకేశ్వరున్. 36 787

సీసమాలిక:—

*పదునాల్గువేలతో ♦ వసుధాపతికుమారుఁ
డొక్కఁడే మారొ్కని ♦ యుద్ధమెట్లు
చేయఁగాఁ గలఁడని ♦ చిత్తంబునన్ భీతి
నందుచున్నది గాన ♦ నపుడు రాముఁ
డసురులఁ జంపి జ♦యంబును బొందఁగా
వీరకులంబున ♦ విశ్రుతమగు

* తందృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహమ్-అనిమూలము. దీనికి గోవిందరాజమహేశ్వరతీర్థులు వ్రాసినయర్థ మీసీసమాలికలో నిమిడింపఁబడినదని గ్రహింతురుగాక.

జననంబుఁ గాంచిన ♦ వనితాశిరోమణి
కావున శ్రీరాముఁ ♦ గాంచె; మఱియుఁ
బెనుసంగరమునందుఁ ♦ గనఁబడకయె యుండి
యపుడు చెంతనెయున్న ♦ యమ్మహాత్ముఁ
గనులపండువుగాఁగఁ ♦ గనుఁగొనియెను; రక్త
సిక్తాంగ మెంతయుఁ ♦ జెలఁగుచుండ
స్వేదబిందువులొప్పఁ ♦ బ్రియుఁడైన రాముఁడు
బడలియుండఁగఁ గాంచెఁ ♦ బంకజాక్షి;
జనకజాలక్ష్మణుల్ ♦ చనుదెంతురా యని
యాదిక్కు చూచుచు ♦ న్నట్టి రాముఁ
గనుఁగొనియెను; మఱి ♦ దనుజులెందఱో తాను
నన్నిరూపంబుల ♦ నమరి దివ్య
మంగళవిగ్రహా ♦ భంగసౌందర్యంబు
తనరార నున్నట్టి ♦ ఘనునిఁ గాంచె;
నింద్రాదులకు నెల్ల ♦ నెదిరింపఁగారాని
ఖరదూషణాది రా ♦ క్షసనివహము
నొక్కఁడె పొలియించి ♦ యురుతరజయ మొంది
యవలీలఁగా నట ♦ నలరు నాథుఁ
గనుఁగొనియెను; బురు ♦ షుని యాకృతిం బొంది
వనితయె యైనయ ♦ ల్లునిని నిన్నుఁ
బొంది నాతండ్రి యె ♦ ప్పోల్కిఁ దలంచునో
యని యవివేకంబు ♦ నను మును మదిఁ
దానుఁ దలంచిన ♦ వాని మహాత్ముని
గనుఁగొనియెను; శత్రు ♦ కాండములను
క్షణమాత్రమునఁ బ్రౌఢ ♦ శౌర్యంబునం జంపి
తమకు రక్షకుఁడని ♦ తలఁచి తనదు
రక్షకరూపమే ♦ రహిఁ జెలంగఁగవలె
నంచు నెంచెడు ముని ♦ సంచయముల
కఖిలసుఖమ్ములు ♦ నమరు నట్లొనరించు
కరుణాస్వరూపునిఁ ♦ గాంచి యంత
వైదేహి సంతోష ♦ వార్ధిఁ దెప్పలఁదేలి
బిగియఁ గౌఁగిటఁజేర్చి ♦ వితతదనుజ
తతి హతమాటకుఁ ♦ దనమది మిగులంగ
హర్షముంబొంది యా ♦ యనిమొన నిను

తే. మంతయును గాసిఁబొందక ♦ యాత్మమహిమ
మలర నుండుటఁ గనుచు న♦త్యంతముదము
మఱియుఁ బొందెను; రాక్షస♦మండలంబుఁ
జంపినందుల కలరి మ♦హోమును లోఁగి. ౮౧ 788

క. తనుఁ బూజింపఁగ రాజిలు, తనభర్తను జూచి శశివ♦దన జానకి రా
ముని మఱి బిగ్గరఁ గౌఁగిట, నునుచుకొనుచుఁ జాలహర్ష♦మొందెన్ మదిలోన్.

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

అకంపనుఁడు ఖరాదుల మృతిని రావణునకుం దెల్పుట.

తే. ఖరుఁడు తెగినంత రావణా♦సురుని చారుఁ
డగు నకంపనుఁడను దైత్యుఁ ♦ డపుడె పోయి
లంకలోనున్న రావణు ♦ లలితశర్మ
పరుని గనిపల్కెఁ, దొందర♦పడుచు మిగుల. ౧ 790

క. విను రాజ! జనస్థానం,బుననున్న సురారినివహ♦ములు హతమయ్యెన్
ఘనబలులు ఖరముఖుల్ ధ,ర్మనివీటికిఁ బోయి రేను ♦ మునుకొని యొట్లో. ౨

క. శ్రమపడి వచ్చితిఁ జావక, మిముఁజూడగ నన్న వినుచు ♦ మిగులం గ్రోధం
బమరన్ రక్తాంతాక్షము, లమరఁగఁ గనులన్ దహించు♦నట్లు జగములన్. ౩

చ. పలికె నకంపనుం గనుచుఁ ♦ బౌరుష ముట్టిపడంగ బాపురే
పొలిసె నెవండు? రాక్షసుల♦పుంజముతోఁ దగి రమ్యమౌచు ని
మ్ములఁదగు నాజనస్థలము ♦ మూర్ఖుఁ డెవండు హరించె నిజ్జగం
బుల నతఁ డుండఁగాఁ గలదె ♦ పోలఁ దలంచినఁ జోటు రాక్షసా. ౪ 793

క. వినుమా! నాకపకారం, బొనరిచె నేనింద్రుఁడైన ♦ నురుబలుఁడగు య
క్షనృపుండైనన్ యముఁడై,నను గేశవుఁడైన సుఖము♦నం బొదలఁడు సూ. ౫

సీ. నేనన్ననో యము♦నికి యముఁడను నగ్నినిం గూడ దహియింతు♦నిముసమునను
మృత్యువునకుఁ గూడ ♦ మృతిని గూర్పఁగ నేర్తుఁ గ్రుద్ధుండనైతినే♦గోరి నాదు
తేజమ్మునన్ దగఁ ♦ దీక్ష్ణదీధితి నగ్ని దహియింతు జవమునఁ ♦ దనరు వాయు
వునుగూడ నాపనే♦ర్తునటంచుఁ గ్రుద్ధుఁడై పలుకు దశగ్రీవు ♦ పౌరుషంబుఁ
ఆ. గని యకంపనుండు ♦ కరములు మోడిచి
భయమువలనఁ దొట్రు♦పడెడుపలుకు
లను వచించె నిట్టు♦లను గోరువాఁడ నే
నభయ మనిన రాక్ష♦సాధిపుండు. ౬ 795

క. వానికి నభయం బొసఁగిన, దానవుఁ డా భయము మాని ♦ దనుజేంద్రునిపై
నూనిన విశ్వాసంబునఁ, దానిట్లని పల్కె మదిని ♦ దత్తఱ తోలఁగన్. ౯ 796

సీ. దశరథభూజాని ♦ తనయుండు రాముఁ డన్వాఁడు గలండు రూ♦పమున నతఁడు
సాటిలేక చెలంగు ♦ సన్నుతింపందగు ప్రాయంబు చెలఁగు వీ♦ర్యమున నతని
కిలసమానులు లే ర♦హీనవృషస్కంధుఁ డగుచు వృత్తాయతం♦బగు భుజద్వ
యంబు చెన్నారంగ♦నాతఁడు పొలుపొందుఁ దత్కీర్తి యసమాన♦తం జెలంగు
తే. సిరిని దులఁదూఁగు ననదృశ♦స్థిరబలంబు
శౌర్యమును దగియుండ నె♦సంగునతఁడె
మనజనస్థాన మంతయు ♦ దనుజవితతి
నని నశింపఁగ దాను జే♦సెను గడంక. ౧౧ 797

క. ఖరదూషణముఖ్యులు చచ్చిరి; నా రాక్షసవిభుండు ♦ చెచ్చెఱ విని భీ
కరకృష్ణసర్పమట్లుగఁ, గర ముచ్ఛ్వాసములు పొలయఁ♦గా నాతనితోన్. ౧౨
తే. విను మకంపన! రాముఁడు ♦ విబుధవర్య
ననురులను నందఱింగూడి ♦ యాజనస్థ
లమునకున్ వచ్చునాయేమి? ♦ యమరులఁ దగు
చెలిమి లేకున్న నొకఁడేమి ♦ చేయఁగలఁడు?. ౧౩ 799

క. అన, మరలఁ బల్కె రావణు, ననూనశౌర్యోక్తులెల్ల ♦ నాలించి యకం
పనుఁడు మహాత్ముని రాముని, ఘనబలశౌర్యములఁ జెప్పఁ♦గాఁ దలఁచి మదిన్.
ఆ. పలికె ధనువుఁ బట్టు ♦ వారలలో నగ్రగణ్యుఁ డమలశస్త్ర♦గణవిదుండు
సర్వసుగుణనిధియుఁ ♦ జారు తేజస్వియు, నగును జమ్ము రాముఁ♦ డసదృశుండు.

సీ. అనిఁ బురందరసముం♦డగు మఱి బలవంతుఁ డయి రక్తనయనుఁడై ♦యతిగభీర
దుందుభినిధ్వాన ♦ తుల్యకంఠస్వనుం డయి చంద్రబింబాస్యుఁ♦డై చెలంగు
ననుజుఁడు లక్ష్మణా♦హ్వయుఁ డాతనికిఁ గలఁ డట్టిశ్రీమంతుఁడై ♦యలరు రాముఁ
డవనీశవర్యుఁ డా♦యనుజునితోఁ గూడి వాయుదేవుఁడు హుత♦వహునిఁగూడి
తే. నట్లు చనుదెంచి దనుజుల ♦ కాశ్రయమగు
నాజనస్థానమును వేగ ♦ నాతముసేసె
నతనికిన్ మాన్యులౌ సుర♦లనఁగ నెవరుఁ
గాని యటవచ్చి తోడ్పడఁ♦గాఁ దలఁపరు. ౧౪ 802

మ. అనుమానం బినుమంతలేదిఁకను గ్ర♦వ్యాదాధిపా! స్వర్ణపుం
ఖనితాంతోగ్రములైన తచ్ఛరము లు♦గ్రవ్యాత్తవక్త్రాహులై
దనుజేంద్రాళి గ్రసించె; సాధ్వసమునం ♦ దారెంతయుం దూలి య
ద్దనుజవ్రాతము లెన్నిత్రోవలను ను♦ద్దామార్తిచేఁ బాఱెనో. ౧౫ 803

1సీ. శ్రీరాముఁడే మీఱి ♦ వారికాయాయి త్రోవలముందుగా నిల్చి ♦ వరుసఁ గానఁ
బడుచుండెః ననఘాత్మ! ♦ ప్రబలుఁడై తగు రాముఁ డిట్లు జనస్థాన♦మెల్లనంత
మొందించె; ననిపల్క ♦ నుగ్రవార్తను దాని విని యాజనస్థాన♦మునకు నేను
జనియెద; రామల♦క్ష్మణులను జంపంగ ననిపల్క నయ్యకం♦పనుఁడు దనుజ
తే. పతిని గని పల్కె రాముని♦బలముఁ బౌరు
షమును నట వారివారికి ♦ సమముగాఁగఁ
గనఁబడినరీతి విడువకే♦ను నిటుఁ జెప్ప
వాఁడ వినవయ్య రాక్షస♦వర్య! యిపుడు. ౨౨ 804

2సీ. రామచంద్రుండు మ♦ర్యాద మీఱుటచేతఁగోపమొందునయేని♦గుతలమందు
నతనిసాధింపలే ♦ రన్యులెవ్వరుగాని యతులితయశుఁడయి ♦ యమితవిక్ర
మము గల్గి సలిలపూ♦ర్ణముగాఁగ నొప్పిన ఘననదీవేగంబు ♦ ననుపమాన
శరముల నత్యుగ్ర♦శక్తిని నిలుపఁగాఁ గలఁడు; గ్రహాళి న♦క్షత్రవితతిఁ
గ్రాలు నభంబును♦గలవిలపాటొందఁ జేయఁగాఁ దగియుండు♦శ్రీయుతుఁడగు
తే. నతఁడు సంద్రమున్ భూమి ♦ యంతరించు
నేని దగ నుద్ధరింపఁగాఁ ♦ బూనఁగలఁడ
టంచు వామనునవతార ♦ మటు వరాహ
మూర్తియవతారమును దెల్ల♦ముగఁ దెలియఁగ. ౨౩ 805

క. పలికి యకంపనుఁ డిట్లని, పలికెన్ మరలన్ మహాను♦భావుం డతఁ డు
జ్జ్వలశక్తిగాన సంద్రము, చెలియలికట్టను దగంగఁ ♦ జెండి జగములన్. ౨౪
తే. దాని నీటను ముంచు ను♦ద్దామశరము
లను బ్రయోగించి యంబుధి♦కిని ననిలున
కును జెలంగెడు వేగముఁ ♦ గూడ నడపఁ
జాలునని పల్కి మఱియును ♦ లీలఁ బలికె. ౨౫ 807

3సీ. సురుచిరయశుఁడైన్♦పురుషసింహుఁడతండు శౌర్యంబునన్ లోక♦సమితిఁద్రుంచి
మరలఁ గ్రమంబున ♦ మనుజుల సృజియింపఁగను గూడ శక్తుఁడై ♦తనరుచుండు
దశవదనా! స్వర్గ♦తలము పాపులకెల్లఁ బడయరానట్లుగఁ ♦ గడఁగి నీకుఁ
గాని రాక్షసులకుఁ♦గాని యుద్ధంబున నతని జయింపంగ ♦ నలవిగాదు
దివిజదానవు లొక్క♦తీరున వచ్చిన నతని వధింపంగ ♦ నలవి గాద

---

1 యేనయేన చ గచ్ఛంతి రాక్షసాభయకర్శితాః, తేనతేన స్మ పశ్యంతి రామమేవాగ్రతః స్థితః-అనిమూలము. 'అనేన ప్రతిరాక్షసం స్వేచ్ఛాగృహీతదేహత్వం వ్యజ్యతే' అను మహేశ్వరతీర్థాభిప్రాయము తనిశ్లోకిభావము నిటఁ గనఁబఱుపఁబడినది గ్రహింపఁదగు. 2 శృణు రాజన్ యథావృత్తం రామస్య బలపౌరుషమ్......విభుః-అనిమూలము. ఈశ్లోకములకు మహేశ్వరతీర్థుల వారియు, తనిశ్లోకియు భావము నిట నిమిడింపఁబడినదని తెలియఁదగు. 3 ఈపద్యములలో మహేశ్వరతీర్థాద్యభిప్రాయము సంక్షిప్తము.

తే. టంచు సృష్టిస్థితులకు సం♦హారమునకు
నెల్ల వేళల నవతార ♦ మెత్తినట్టి
పరుఁడయిన రాముఁడే యను♦భావమొసఁగు
పలుకులను మెల్లఁగా నకం♦పనుఁడు పలికి ౨౭ 808

క. దనుజేశా! నాయాశయ,మును జెప్పితి నింక రామ♦మూర్తి వధింపం
గను దగు నుపాయమును నే, వినిపించెద నేకమతిని ♦ వినుమూ వరుసన్. ౨౮

సీ. కలదాతనికి భార్య ♦ విలసితమధ్యను యౌవనమధ్యస్థ; ♦ యనన్యశసుగు
ణాభిసేవిత సీత ♦ యనఁగఁ జెలంగెడు సాధ్వీమతల్లిక ♦ సమవిభక్త
సకలాంగసుందరి ♦ జగతిలోఁ గల్గిన కాంతలలో మేలు♦బంతి రత్న
భూషితమృదుదేహ ♦ పొలుచుచుండును; దేవతలలోన గంధర్వ♦తతులలోన
తే. నచ్చరలలోన దనుజసం♦హతిని నామె, కీడుసేయఁగఁ దగినట్టి ♦ యింతి లేదు
మనుజులందెట్లు గలదను♦మాట పలుక,వచ్చు? గావున దనుజేంద్ర♦వైరి మీవు.

క. చని యావనమున నంతటఁ, గనుఁగొని యారాముభార్యఁ ♦ గని బలిమిమెయిన్
గొనిరమ్మా, రఘురాముఁడు, వనితామణియందుఁ గామ♦పరతం గనుఁ జూ.౩౦

*చ. కనుకనె సీతఁబాసి క్షణ♦కాలము తా బ్రదుకంగఁజాలకా
మనుజవరుండు ప్రాణముల ♦ మానునటంచు వచింప నంతటన్
దనుజవిభుండు దీర్ఘభుజ♦దర్పుఁడు రావణుఁ డయ్యకంపనో
క్తిని విని మున్ను తాను ముని♦కీర్తిత వార్తనెఱుంగుఁ గావునన్. ౩౧ 812

తే. మదిని జక్కఁగ యోజించి ♦ మంచిదనుచు
నయ్యకంపనుతోఁ బల్కె ♦ నల్లె నేనొ
కఁడనె ప్రొద్దున సారథిఁ ♦ గలిసి పోయి
సంతసంబున నీవన్న♦చందముననె. ౩౨ 813

తే. రాముపత్నిని గొనితెత్తు ♦ రమణ నిమ్మ,హాపురంబున కనిపల్కి ♦ యక్కరీతి
వెలసి యశ్వతరంబుల ♦ బలితభంగిఁ, బూన్చియున్నరథంబుపైఁ♦బూన్కినెక్కి.

---

* చింతయిత్వా మహాబాహు రకంపన మువాచహ-అనిమూలము. దీనికి గోవిందరాజులు ముక్కస్యముక్తార్థః అనునట్లు వ్రాసిరి. మహేశ్వరతీర్థులవారు చక్కఁగా దీనిభావమును వివరించిరి. రావణుఁడు బోధార్థియై సనత్కుమారునియొద్దకుంబోయి మునీంద్రా! "దైత్యదానవరక్షాంసి యే హతా స్సురేఽరయః, కాంగతిం ప్రతిపద్యంతే కేన తే హరిణాహతాః" అని ప్రశ్నించెను. మహర్షియు, "యేయేహతా శ్చక్రధరేణ రాజన్ త్రైలోక్యనాథేన జనార్దనేన, తేతే గతా స్తన్నిలయం నరేంద్రాః క్రోధోఽపి దేవస్య వరేణతుల్యః. శ్రుత్వా తత స్తద్వచనం నిశాచర స్సనత్కుమారస్య ముఖా ద్వినిర్గతం, తదా ప్రహృష్ట స్సబభూవ విస్మితః కథంను యాస్యామి హరిం మహాహవే". ఇత్యాదిప్రమాణముల ననుసరించి దశకంధరుఁడు సీతను గొంగిలించుట తనకు భగవత్సాన్నిధ్యప్రాప్తికొఱకే కాని యింకొక హేతువునకుఁ గాదని స్పష్టపఱచిరి. ఆభావమే యిట

క. దిక్కుల వెలిఁగించుచుఁ జనె, నక్కరణిన్ దనుజనాథుఁ ♦ డారథ మెక్కం
జక్కనియరదం బడి పెం,పెక్కనగతి నభమునందు ♦ నెసఁగుచుఁ జనుచున్.

చ. జలధరమందు వెల్గు శశి♦చందమునన్ వెలుగొందుచుండె ని
ట్లలరుచుఁ దాటకాతనయు ♦ నాశ్రమ మొయ్యనఁ జేరి యందు ను
జ్జ్వలమగు తేజు డిగ్గి సుర♦సంఘము భీతిల లోని కేగె; ని
శ్చలహృదయంబునన్ దపము ♦ సల్పెడు నాతఁడు ప్రీతిమీఱఁగన్. ౩౫ 816

చ. దనుజవరేణ్యు రాకఁ గని ♦ తాను నెదుర్కొని స్వాగతోక్తులన్
మనుజుల కందరానివగు ♦ మంచిపదార్థములన్ సురారి రా
జును నలరించి యాసనము ♦ చూపి యథావిధి నర్ఘ్యముఖ్యపూ
జనము లొనర్చి యిట్లనియెఁ ♦ జక్కనియర్థము గల్గు మాటలన్. ౩౬ 817

క. దనుజేంద్రా! కుశలమె కద, దనుజుల కందఱికి నిప్డు ♦ తమరిటు వేగం
బున వచ్చుటచే సంశయ,మును బొందితి నాదుస్వాంత♦మున నని పలుకన్.

సీ. మారీచుఁ డన్న య♦మ్మాటల నాలించి వాక్యకోవిదుఁడయి ♦ భవ్యతేజుఁ
డగు రావణుం డిట్టు ♦ లనియె నాతనితోడ నక్లిష్టకర్ముఁడై ♦నట్టి రాముఁ
డకట! నాకారత్యుఁ♦డైన ఖరాసురుఁ జంపెఁగా వధియింప ♦ సాధ్యపడని
యాజనస్థానంబు♦నందున్న దనుజుల నందఱ వధియించె ♦ నాహవమున

ఆ. నతనిభార్య నేను ♦ నపహరింపఁగ నున్న,వాఁడ బంధుజనుల ♦ వైరికొసఁగి
యొంటినున్న నాకు ♦ నుద్ధతి సాహాయ్య, మీవు చేయవలయు ♦ నిట్టిపనికి ౪౦౫

క. అని దనుజేంద్రుం డాడిన, విని మారీచుండు పలికె ♦ వినవయ్యా! మి
త్రునిరీతి నున్నశత్రువు, జనకజ యనుమాట నెవఁడు ♦ చక్కఁగఁ జెప్పెన్.

ఆ. నిన్ను మాపుమాప ♦ నిక్కంబుగా నెంచి, నట్టి డాయ యెవ్వఁ ♦ డామె పేరు
నీకుఁ జెప్పె? నెవఁడు ♦ నీచేఁ దిరస్కృతుం,డగుచు నోర్వఁ డెవ్వఁ♦డసురనాథ.

సీ. నీమహైశ్వర్యంబు ♦ నిశ్చలమగుటకు నెవఁడోర్వకున్నవాఁ ♦ డిపుడు చెప్పు
సీతనిచ్చుటికిఁ దె♦మ్మీతఱి నని నీకుఁ జెప్పువాఁ డెవ్వఁడో ♦ చెప్పు నాకు
దనుజనాయకుల సం♦తతికెల్ల శృంగంబ వే యగు నినుఁ జంప♦నెవఁడు తలఁచె
నికార్యమునకు ని♦న్నెవ్వఁడు పురికొల్పెనో యతండే నీకు ♦ నుగ్రవైరి

ఆ. సంశయంబు లేదు ♦ సమధిక క్రూరస,ర్పంబునోటినుండి ♦ ప్రౌఢదంష్ట్ర
నిక్క మెవఁడు చెపుము ♦ నీచేతఁ బెఱికించు,చున్నవాఁడు? తేఁడ♦సన్నుతయశ.

క. నిను నెవ్వఁ డిట్టికార్యం,బునఁ జెడు మార్గంబు నిపుడు ♦ పూనఁగఁ జేసెన్
దనుజేంద్ర సుఖముగా ని,ద్రను బొందెడు నీశిరస్సుఁ ♦ దగ నెవఁ డడఁచెన్.

సీ. పరిశుద్ధసద్యశో♦వంశప్రసూతియే యగ్రహస్తంబుగ ♦ నతిశయిల్లు
నతులితంబైన శౌ♦ర్యంబె మదోదకమట్లు పొసంగఁగా ♦ హరిదీర్ఘ

బాహుయుగంబె వి♦భాసురదంతంబులుగ వన్నెగులుకఁ జె♦లువ్వఁ జెలంగు
నట్టి శ్రీరాఘవుం♦డను గంధగజముండు దాని నీదేశయు♦ద్ధములఁ దేఱి
తే. చూడనైన నశక్యమే ♦ సుమ్ము యుద్ధ
మింక నెవ్విధిఁ జేయనో ♦ శంకవలదు
రామగంధద్విపేంద్రము♦రాతిసైన్య
తృణములం జిమ్మివైచు నూ♦నృతము సుమ్ము. ౨౯ 824

సీ. అనిమొన నిల్చుట ♦ యనునదియే సంధి వాలాగ్రముగఁ గ్రాల ♦ బాణతతియె
వితతనఖాద్యంగ♦వితతియై వెలయంగ నిశితాసిదంష్ట్రలు ♦ నిక్కుచుండఁ
బటుతరదానవ♦పంక్తిమృగావళిఁ జంపెడి శ్రీరామ♦చంద్రసింహ
మిప్పుడు నిద్రించి♦యే యున్న దద్దాని బోధింపఁదగదు వి♦భూ! శరాస
నాయతగ్రాహవి♦హారమై భుజవిచ్యుతాంబకవేగపం♦కాన్వితమయి
తే. శరతరంగసమూహమై ♦ సమరరూప
సలిలసంపూర్ణమై సాధ్వ♦సంబు గలుగ
నమరు రఘురామ బిలముఖ♦మందుఁ బడుట
తగదు తగదిది తగదయ్య ♦ దనుజవర్య! ౩౦ 825

సీ. లంకాధినాథ! క♦లఁతను మానుము రాఘవునియెడ నింక నో♦దనుజనాథ
లంకకు శుభమగు ♦ నింకఁ గలఁతను మానుము లెస్స పొమ్ము, పు♦రమున నీవు
దారలఁ గూడి ని♦త్యము క్రీడసల్పుము భార్యాన్వితుండయి ♦ వనములందు
విహరించుఁగాక యా♦పృథ్వీశసూనుండు; రాముఁడంచనిపల్క ♦ రావణుండు
తే. తాటకాసుతుమాటలఁ ♦ దగినవనుచు, విని జవంబున మరలిపు♦రిని గనఁజని
తనగృహోత్తమముంబొంది ♦ ఘనసుఖైక, నిష్ఠతో నుండె జానకీ♦నిరతి మాని.

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

౩౨-వ సర్గము.

శూర్పణఖ లంకకుం బోవుట.

క. తరువాత శూర్పణఖ రఘువరుఁ డొక్కఁడె దూషణాది ♦ వరరాక్షసులన్
నిరుపమభీకరశౌర్యులఁ, బరజనకాలాంతకులగు ♦ వారల నెల్లన్. ౧ 827

క. పదునాల్గువేలమందిని, గదనమునం ద్రుంచివైవఁ♦గాఁ గన్గొని వా
రిద మట్లుగ గర్జిల్లెను, మదిఁదలఁచెన్ భీకరాంగి ♦ మఱియున్ వగతోన్. ౨

క. ఒరుల కసాధ్యంబగు భీకరకృత్యముఁ జేసెఁగాదె ♦ క్ష్మాకాంతుఁ డిఁకే
కరణిం బ్రతికృతిఁ జేయఁగఁ, దరమగునని భయమునొంది ♦ తత్తఱపడుచున్. 3

క. దనుజేంద్రపాలితంబయి, తనరారెడు లంక కరిగి ♦ తాఁ బుష్పకమం
దున నున్న దీప్తతేజుని, గనియెన్ రావణుని దనుజ♦కాంతుని నచటన్. ౪

ఉ. చేరువ మంత్రిసత్తములు ♦ చేరి సువార్తలఁ జెప్పుచుండ గం
భీరనినాదము ల్వెలయ ♦ భీకరదైత్యులు కాల్చుచుండ దై
త్యారిగణంబుతోడి యమ♦రాధిపుచందమునన్ వెలుంగు లం
కారమణున్ దశాననుని ♦ గంజసఖప్రతిమాన తేజునిన్. ౮౪ 831

సీ. కనకదివ్యాసనం♦బునఁ గూరుచుండి సువర్ణవేదికయందు ♦ బరవసమున
నాజ్యము వేల్వఁగాఁ ♦ బ్రాజ్యతేజంబునఁ బ్రజ్వలించెడు మహిత♦వహ్నిరీతి
వెలుఁగుచు దేవతా♦వితతులకుంగాని గంధర్వతతులకుఁ ♦ గాని భూత
ములకుఁగాని మహర్షి♦తులగు మానులకును గాని జయింపంగఁ ♦ గాక యనిని
తే. శౌర్యమున మించి వ్యాత్తాస్య♦శమనురీతి
భయదరూపంబునం బొల్చి ♦ బవరమందు
నింద్రవజ్రకృతంబులై ♦ యొసఁగు వ్రణము
లంగమునఁ బొల్పుమీఱంగ ♦ నమరువాని. ౮౫ 832

క. శతమఖగజదంతాగ్ర, క్షతకిణవక్షుని మఱియుఁ ♦ గరములు తగ విం
శతి యొప్ప దశశిరస్సులు, జతగా నొప్పాఱ ఛత్ర♦చామరములతోన్. ౮౬ 833

చ. అలరి విశాలవక్షమున ♦ నందముఁ జూపుచు, రాజలక్షణం
బులఁ దగి, పీరుఁడై, కరగి ♦ పోసిన బంగరుకుండలంబులన్
జెలఁగి, విదూరదేశమునఁ ♦ జెన్నగు రత్నములొప్పు హారపం
క్తులు చెలువార, బాహువుల ♦ కూటము వింతగఁ గ్రాలుచుండఁగన్. ౮౭ 834

సీ. శుక్లదంతంబులు ♦ శోభిల్ల, వివృతాస్య మరుదుగాఁ గన్పడ, ♦ నద్రిపోల్కి
నాయామము విశాల♦మైన యంగము తగ, దేవయుద్ధంబున ♦ దేవదేవు
చక్రక్షతంబులు ♦ శతవారములు తాఁకఁ బెక్కుసంగరములఁ ♦ బృథుతరాయు
ధక్షతంబులు సోఁకఁ ♦ దాళినధైర్యంబు వెలయఁగా దేవతా♦వితతశస్త్ర
తే. బాణవివిధక్షతంబులఁ ♦ బటుతఁ గనిన
తనువు వెలయఁగఁ గలఁతను ♦ గనఁగఁజేయఁ
దరముగాని సముద్రసం♦తతిని గలఁచి
పుచ్చఁగలశక్తి యుక్తులు ♦ పొలుపుమీఱ. ౮౮ 835

క. మనసునఁ దలఁచిన కార్యం,బును దోడనె తీర్చుశక్తి ♦ పొలయఁగ; భూధ్రా
ళిని నెగఁజిమ్ము పరాక్రమ,మున వెలయుచు సురలఁ గొట్టి♦ముదముంగనుచున్.

తే. ధర్మములఁ గూల్చి యన్యుల ♦ దారలఁ జెఱ
బట్టి వివిధాస్త్రములఁ బట్టి ♦ వైవ నేర్చి
యజ్ఞములకెల్ల విఘ్నంబు ♦ లాచరింపఁ
జాలి భోగవతీపురి ♦ లీలఁజేరి. ౯౦ 837

సీ. వాసుకి నోడించి ♦ వఱలు తక్షకుప్రియ భార్య హరించి య♦బ్బంగి వెండి
కొండకుఁ జని యందుఁ ♦ గూడఁ గుబేరుని గెలిచి కామగమయి♦వెలయుపుష్ప
కవిమానవర్యంబుఁ ♦ గైకొని కౌబేర మగు చైత్రరథమును ♦ నతనిసరసు
నింద్రునందనమును ♦ నితరామరులవగు నుద్యానములనెల్ల ♦ నొక్కరీతి
తే. వీర్య మలరారఁ గోపంబు ♦ విస్తృతిఁగనఁ
జెండి, మఱియును భూధర♦శిఖరము వలెఁ
గ్రాలుచుఁ బరంతపులు జగ♦త్కారణులగు
[1]పుష్పవంతులు పొడసూపఁ ♦ బోయి యపుడు. ౧౬ 838

క. కరములఁ బట్టుచు నిల్పుచు, నిరుపమధైర్యమున నున్న ♦ నిఖిలదనుజరా
డ్వరునిం గనియెన్ మఱియున్, సురవైరి యతండు మున్ను ♦ ఘోరత్వమునన్.
క. పదివేలవత్సరమ్ములు, సవమలతప మాచరించి ♦ స్వశిరంబులఁ దా
నె దగం ద్రుంచుచు వానిన, సదయుని నజుఁ బూజచేసెఁ ♦ జక్కనిభక్తిన్.

తే. మనుజు నొక్కనివలనఁ ద♦ప్పనితరసుర
దనుజ గంధర్వ భోగి ప♦తంగవితతి
వలన మఱియుఁ బిశాచాళి♦వలన మృతియుఁ
గలుగదని లోన నతని కె♦క్కరణినైన. ౧౯ 841

సీ. ఆమహాబలశాలి ♦ యజ్ఞమ్ములందు బ్రాహ్మణులచే మంత్రాళి ♦ నమరుపఁబడి
పావనంబయి యతి♦భవ్యమౌ సోమము పాడుచేయును; మహా♦ధ్వరములు విధి
వంతంబులుగ సాగి ♦ బ్రాహ్మణులకు దక్షిణల నిచ్చుతఱి వాని ♦ నాశమొందఁ
జేయుఁ, గ్రూరుండయి ♦ చెలఁగుచు బ్రహ్మహత్యలు చేయుదుష్టవృ♦త్తమునఁ దిరుగు
తే. నిర్దయుఁడు గర్కశుండునై ♦ నిఖిలజనుల
కెపుడు హానియె చేయంగ ♦ నెంచు, భూత
వితతి నేడ్పించుచుండును ♦ వెఱపు సకల
జగములకుఁ గల్గఁజేయును ♦ సతత మతఁడు. ౨౦ 842

క. శూరుండయి పృథుబలుఁడై, యేరీతిని సాటిలేక ♦ యెసఁగు నతనిలం
కారాజ్యపాలకుని దగ, నారావణుఁ గనియె నచట ♦ నన్నను వగతోన్. ౨౧
చ. సురుచిరవస్త్రమాల్యపరి♦శోభితుఁడై నవరత్నభూషణో
త్కరముల మించి పీఠమునఁ ♦ దద్దయు వేడుకఁ గూరుచుండి సం
హారణమునందు నొప్పు యము♦నాకృతిమీఱఁగ మంత్రిపుంగవుల్
నిరతము గొల్వఁగా నలరు ♦ నిస్తులశౌర్యుని రాక్షసాధిపున్. ౨౩ 844

చ. అలరు పులస్త్యవంశమున ♦ కందముఁ గూర్చినవాని శత్రుసం
తతులఁ బొలియించువాని రణ♦కోవిదు రావణుఁ గాంచి చెంత కి

---

1 పుష్పవంతులు = చంద్రసూర్యులు.

మ్ములఁ జని భీతి విహ్వలతఁ ♦ బూని వచించె; సురారికాంత! యె
వ్వలనను భీతిలేకయె య♦వార్యగతిన్ జరియింపఁ జాలియున్. ౨౮ 845

ఆ. అనుపమానచిత్తుఁ ♦ డగు లక్ష్మణునిచేతఁ, గృతవికార యగుచు ♦ నెసఁగుభీతి
మోహములను సోలి♦యూహింప బెడిదమా, విధమునన్ వచించె♦వింతనుడుల

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము.

శూర్పణఖ రావణుని దూఱుట.

క. దనుజాంగనయు విరూపిత,యు నగుచు దుఃఖమున మంత్రు♦లొప్ప నడుమలో
కనిచయభీకరుఁ డగు న,ద్దనుజేశుని జూచి క్రోధ♦దర్పిత యగుచున్. ౧ 847

క. పరుషోక్తుల నిట్లనియెన్, నిరంకుశత్వమున జగతి ♦ నీవు ముదమునన్
బరఁగుచు నిష్టముగొలఁదిగ, స్మరసుఖములఁ జిక్కియుందు ♦ సతతము లంకన్.

క. పెనుభయము రాఁ గడంగెడు, మనచారులవలన దాని♦మాట విరివిగాఁ
గనుఁగొనఁదగి యుండిన నో,య్యనఁ దెలిసికొనకయె యుంటి♦వతిమత్తుఁడవై.

తే. గ్రామ్యసుఖములకుం జిక్కి ♦ కామవృత్తుఁ
డగుచు లుబ్ధుఁడునై యున్న ♦ యవనిపతిని
ప్రజలు మర్యాదఁజూపక ♦ వల్లకాటి
యగ్నివలెఁ జూతు రెప్పు డో♦యన్న వినుము. 3 850

ఆ తగినకాలమందుఁ ♦ దనకార్యములఁ దానె
చేసికొననిరాజు ♦ చేయఁదగిన
కార్యములనె గాంక్షు ♦ క్షమగూడఁ బోఁగొట్టు
కొనుచుఁ దా నశించు ♦ దనుజనాథ. ౪ 851

సీ. నదియందు మొలఁగరా♦నిది యయి లోకువ కానిదై కంటికిఁ ♦ గానఁబడని
దై యున్నకర్దము ♦ మందుఁ జిక్కుదుమని దానిదూరముననె ♦ దంతిగణము
వదలునట్లుగఁ జార♦వర్గంబు నియమింపకయు యుక్తమైనట్టి ♦ కాలమందుఁ
బ్రజలకుఁ గొల్వీన ♦ భవ్యదర్శన మీయకయె వనితాది సం♦గతిని జిక్కి

తే. బుద్ధిమాలిన రాజును ♦ బూని విడుతు
రెల్లప్రజలును దారు న♦శ్లే నశింతు
మనుభయంబున స్త్రీవశ్య ♦ లగుచు సరిగ
రాజ్యముల నేలలేని ధ♦రారమణులు. ౫ 852

క. పరివృద్ధిఁ బొందుచున్నను, నపుడుగ నబ్ధిన్ మునింగి♦నట్టి మహీధ్రో
త్కరమువలెన్ భాసిల్లరు; సురగంధర్వులను రాక్ష♦సులు నీకెపుడున్. ౬ 853

క. ప్రతికారము సేయుటకే, సతతముఁ దలపోయుచుంద్రు ♦ చారుల నాయా

హితకృత్యముల నియోగించి తగఁ సంగతులనెల్లఁ ♦ జిత్తం బలరఁ. ౬౺
తే. తెలిసికొనకయె విషయవాం♦ఛలమునింగి
యున్నవాఁడవు నీవెట్టు ♦ లుర్వినాయ
కత్వమును నిల్పుకొనెదవో ♦ కాని యొఱుఁగఁ
జాలకున్నాను; దనుజేశ! ♦ సతతమీవు, ౭ 855
క, బాలస్వభావ మలరఁగ, నీలీలఁ బుద్ధిలేక ♦ యే తెలియంగాఁ
జాలిన ముఖ్యాంశమునఁ, బాలిశ! నొఱుఁగకయె యున్న♦వాఁడ విదేమో.
క. ఏరీతిరాజుగాఁ ద్రిద,శారి! నీవుండఁగలవో ♦ యవనీపతు లె
వ్వారలు కోశము నీతినిఁ, జారులఁ దమపనుల నిల్పఁ♦జాలరొ వారల్.౮౺ 857
సీ. జయశీల! సామాన్య♦జనతుల్యులగుదురు; చారులవలననే ♦ దూరమందు
జరగినవిషయాళి ♦ నిరతము రాజులు కనుచుంద్రు గాననే ♦ క్షమను [1]దీర్ఘ
చక్షువు లనుపేర♦నక్షయంబగు ఖ్యాతిఁ బడయుచుందురు; నీవు♦బంధువులగు
ఖరదూషణాదిరా♦క్షసులు జనస్థానవాసులు హతులైన♦వార్త నెఱుఁగ
తే. కున్నవాఁడవు కావున ♦ నన్న! నీవు
చారులను నిర్ణయింపక ♦ సచివవితతిఁ
బ్రాకృతంబును గూడిన♦వాఁడ వనుచుఁ
దలఁచుచున్నాను బెక్కులు ♦ పలుకుటేల. ౧౧ 858
చ. నిరతము క్రూరకర్ములగు ♦ నీజనముల్ పదునాల్గువేలు, నా
ఖరుఁడును దూషణుండు నొక♦క్ష్మాపతిపుత్త్రునిచేతఁ జచ్చిరో
సురరిపునాథ! రాఘవుఁడు ♦ శోభనకర్మరతుండు మౌనిభూ
వరులకు మాటయిచ్చి యొక♦భంగి భయం బిఁక లేదటం చొసఁగెఁ. ౧౨౺ 859
తే మఱి జనస్థానమంతయు ♦ మహితశక్తిఁ
జెండి దండకమెల్లను ♦ క్షేమకరము
గా నొనర్చెను; జాశాది♦గణమునకును
వాంఛితములీయ ద్రవ్యలో♦భమునఁ జిక్కి. ౧౩ 860
క. అతిశయముగ మత్తుఁడవై, నితంబినుల కట్టె చిక్కి ♦ నీవుండుట స్వ
స్థితివిషయజభయము సముద్ధతి రానున్నదని గూడఁ ♦ దగ నెఱుఁగవు నూ.
సీ. అల్పదాతను గ్రూరు ♦ నధికమత్తుని గర్వితుని శఠు నిట్టిరా♦జును సమస్త
పరిజనుల్ ఘోరవి♦పత్తు వచ్చినతఱి రక్షింపఁబూనరు ♦ రాక్షసేశ!
యతిమాని నగ్రాహ్యు ♦ నాత్మసంభావితు నతిశయక్రోధుని ♦ నవనినాథు
నాపదలందును ♦ నతనిజనుల్ వానినే సంహరింతురు ♦ హితము మాని
ఆ. ధరణినాథుఁ డెవఁడు ♦ తగిన కాలములందుఁ
గార్యములను జేయ♦కయె భయంబు

1 రాజానో దీర్ఘచక్షుషః-అనిమూలము.

వచ్చుతఱిని భీతి♦పడకయుండునొ యాతఁ
డాత్మగర్వ ముడిగి ♦ యవనిఁ బాసి. ౧౬ 862

క. తలఁపఁగఁ దృణతుల్యుండై, యిల గౌరవహీనుఁడగును ♦ నెండినకాష్ఠం
బుల, లోష్ఠంబుల, రజనులఁ, గలుగం దగియుండు నొక్క♦కార్యంబైనన్. ౧౭

ఉ. అంతియకాని రాజ్యరమ ♦ నంతయుఁ బాసినయట్టి యాధరా
కాంతులచేత నల్పమగు ♦ కార్యము గల్గదు; మున్ను తాల్చి తా
రంతటఁ బ్రీతిమాని విడి♦నట్టి స్వవస్త్రము వాడిమోడ్పుచే
సుంతయుఁ గాంతిలేకునికి ♦ సొంపువహింపని పుష్పసంతతుల్. ౧౮ 864

ఆ. పనికిరానియట్లు ♦ భ్రష్టరాజ్యుండగు, పతియు శక్తిఁ జాలఁ ♦ బ్రబలియున్నఁ
బనికి రాకయుండుఁ; ♦ బార్థివుం డెవ్వండు, తాఁ బ్రమాదపడక♦తత్త్వమెఱిఁగి.

క. కృతమెఱిఁగి నిర్జితేంద్రియ, రతియయి ధర్మస్వభావ♦తం డగునో యా
క్షితిపతి బహుకాలము సుఖవితతిగ రాజ్యంబునేలు ♦ విక్రమధుర్యా. ౨౦

సీ. జనపతి యెవఁడు మాం♦సపుఁజక్షువుల మూసి నిదురించుచున్నను ♦ నీతినయన
మును మూయ కద్దానఁ♦గనుచుండునో వ్యక్తకోపప్రసాదుఁడై ♦ కోమరుమిగుల
నలరునో యాతండ♦ఖిలమానవులచేతఁ బూజితుండగు సర్వ♦భూతనాథ!
యాజనస్థానంబు♦నందలి దనుజాళి వధియింపఁబడుట సే♦వకులవలన
తే. నింకఁ దెలియకయున్నాఁడ ♦ వీవు కాన
దుష్టమతివగు నీకిష్టు ♦ శిష్టయోగ్య
గుణము లివి లేవు; ప్రతిపక్ష♦కూటమం దు
పేక్షఁ గనువాఁడ వనుటయు ♦ విదితమయ్యె. ౨౧ 867

క. పరులను నవమానింతువు, నిరతము విషయేచ్ఛలందు ♦ నీవు తగిలి త
త్త్వరతిని సమయవిషయముల, గురుబుద్ధిం బొంద కీవు ♦ గుణహీనుఁడవై. 868

తే. తారతమ్యమెఱుంగక ♦ భూరిసుఖము
లందుచున్నాఁడ వటుకాన ♦ నధిక వేగ
మున నె రాజ్యంబుఁ బోఁగొట్టు♦కొని యిడుమలఁ
బడఁగఁగలవని సోదరి ♦ పలుకుటయును. ౨౩ 869

క. ధనదర్పబలము లలరెడు, దనుజాధీశుఁడు స్వదోష♦తతుల నిటులు చె
ప్పినవాని బుద్ధినెంచుచు, *ఘనముగ యోజించెఁ జాల♦కాలము పూన్కిన్.

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

* విచింతయామాస చిరం సరావణః-అనిమూలము.

౩౮ - వ సర్గము.

{ రావణునితో రామాదుల సౌందర్యములను వర్ణించి శూర్పణఖ సీత నపహరింపఁ బురికొల్పుట. }

చ. ఖరముఖదానవాత్యయముఁ ♦ గామిని చెప్పఁగ నాలకించి భీ
కరమగు కోపమూని దశ♦కంఠుఁడు కోపము మించుచుండఁగాఁ
బరుషతరోక్తులాడుచును ♦ బంతముఁ దీర్పఁగఁ బూనియున్న సో
దరిఁ గని మంత్రులెల్ల వినఁ ♦ దాను వచించెను ఘోరభంగిఁగన్. ౧ 871

మ. ఎవఁ డారాముఁడు వీర్యరూపము లవే ♦ యేరీతిఁగాఁ బొల్చు నె
ట్టివిధంబై తగుఁ దత్పరాక్రమము లె♦ట్టిండ్రైనఁ జేరంగరా
నివిధంబై యలరారు దండకము దా♦నిం జొచ్చెనో యేల? యే
[1]మివరాస్త్రంబును బట్టి దానవులఁ, దా ♦ మించన్ వధించెన్ గడున్. ౨

క. ఖరునిం ద్రిశిరుని దూషణుఁ, బరిమార్చె నె? బాహువీర్య♦పటుశౌర్యములన్
దరుణీ! చెపుమా యనఁగాఁ, బరుషతరక్రోధ మొప్ప ♦ బరవసమలరన్. ౩

క. రామునిఁ గలరూపున ను,ద్దామధ్వని వెలయఁజెప్పఁ♦దలఁచి పలికె; నా
రాముఁడు దశరథసూనుం, డామహితసుదీర్ఘబాహు ♦ వయి తగుఁ జుమ్మీ. ౪

చ. కనులు విశాలముల్ రుచిర♦కామునిరూపముఁ బోలి యందమా
తనువు చెలంగు వల్కలవి♦తానముఁ గృష్ణమృగాజినంబుఁ దా
ల్చును గనకాంగదంబు నగు♦చున్ సురరాజు ధనుస్సుఁ బోలి యొ
ప్పిన ఘనచాప మెక్కిడుచు ♦ వేడుకలాగి మహాబలంబునన్. ౫ 875

క. పెనుగరళ మొప్పు సర్పము,లను బోలిన దీప్తశరము♦లన్ విడుచును జు
మ్మని ఘోరశరగ్రహణం,బును దన్మోచనము చాప♦మును వంచుటయున్. ౬

క. కనఁబడ దెవ్వరికైనన్, [2]విను మింద్రుఁడు గురియు నశ్మ♦వృష్టియు సస్యం
బును మాడ్చునట్లు శరవృ,ష్టిని సైన్యముఁ జంపుచుంట ♦ చిత్రము గాఁగన్.

చ. కనఁబడుచుండె నాకు విను ♦ గాదిలిసోదరుఁడా! పదాతియై
తనరెడు రాముఁ డొక్కఁడె ని♦తాంతభయంకరమార్గణాళి పెం
పునఁ బదునాల్గువేల దితి♦పుత్త్రుల భీకరరూపులన్ వధిం
చెను, ఖరదూషణాదులను ♦ జిత్రముగా ననిఁ జంపె నక్కటా. ౮ 878

[3]క. అలయక రెండున్నఱగడి,యలలో నీకార్యమెల్ల ♦ నాతఁడు చేసెన్
బలుపల్కు వేల మునిగణ,ముల కభయం బొసఁగి గహన♦మును నభయముగన్.

క. ఒనరించినాఁడు స్త్రీవధ,మున దోషంబంచుఁ గొంకి ♦ మునుకొని మహితం
బనఘమునగు నాత్మను బొ,ల్చినరాముఁడు విడిచె నన్నుఁ ♦ జెప్పన్ సిగ్గా. ౧౦

1 ఆయుధం కించ రామస్య నిహతా యేన రాక్షసాః-అనిమూలము. 2 ఇంద్రేణైవోత్తమం సస్య మాహతం త్వశ్మవృష్టిభిః-అనిమూలము. 3 అర్ధాధికముహూర్తేన-అనిమూలము.

క. శ్రమపడి యెట్లో వచ్చితి, సుమహితతేజుండు చాల♦శూరుఁడు గలఁడో
కృ సుహాత్ముఁడు తమ్ముండు గుణమండితుఁడు లక్ష్మణుం డ♦నన్ విశ్రుతుఁడున్.

క. అనురక్తుఁడు భక్తుఁడు ను, న్ననఘుం డతఁ డసురనాథ! ♦ యతిశయకోపం
బున నొప్పి దుర్జయుండయి, ఘనశౌర్యము మీఱఁ బొల్చుఁ♦గమ్రగుణుండౌ

తే. విజయశీలుఁడు బలశాలి ♦ విమతహరుఁడు
భ్రాతకున్ గుడిబుజమును ♦ బాహ్యమైన
ప్రాణమును నగు నిత్యంబు ♦ భక్తినల్పు
చుండు నాతని తెఱఁగిట్టు ♦ లొప్పుచుండు. ౧౩ 883

సీ. కలదాతనికిఁ బ్రియ♦కాంత విశాలాక్షి పూర్ణేందుసదృశాస్య ♦ పూతశీల
భర్తృప్రియంబునె ♦ పాటించు నిల్లాలు సొగసైన నెఱికురుల్ ♦ సొంపునింప
సురుచిరనాసిక ♦ శోభిల్ల నూరువుల్ బెడగుసూపఁగ నుత♦ప్రియసురూప
మలరార విఖ్యాతి ♦ నందుచు నాదండకారణ్యదేవత ♦ యనఁగ నపర

ఆ. లక్ష్మియనఁగ విమల♦లక్షణములచేత, వెలయుచుండుఁ బుటము ♦ పెట్టినట్టి
కనకవర్ణ మలర♦గను నరుణోన్నత, నఖములొప్పఁ జెలఁగు ♦ నాతిమిన్న. ౧౪

క. వనిత యది సీతయనఁగాఁ, దనరారు విదేహవిభుఁడు ♦ తనయఁగఁ బెంచెన్
గనుకన్ వైదేహి యనం,గను విఖ్యాతిం దనర్చుఁ ♦ గ్రవ్యాదపతీ. ౧౫ 885

తే. యక్షగంధర్వసురకిన్న♦రాంగనావి, తతిని జానకిఁ బోలిన♦దానిఁ జూడ
లేదు; మఱి భూతలంబున ♦ లేదటంచుఁ, జెప్పవలయునె? యిదివఱ ♦ కెప్పుడేని.

చ. మనుజులలోనఁ గంటి నను♦మాటను జెప్పఁగ నోరురాదు సూ
జనకజఁ గౌఁగిలించుకొన ♦ సమ్మతినొందకయున్నమానె నె
వ్వనికిఁ గళత్రమానొ యల♦భవ్యమనీషుఁడు లోకపంక్తిమిం
చినవరశర్మముల్ వడయు; ♦ సీతయు భార్యయొ గాకపోయినన్. ౧౭ 887

తే. ఎవనినొకమాఱు కౌఁగిట ♦ నెలమినుంచు
కొనునొ వాఁడు శచీపతిఁ♦గూడ మించి
బ్రదుకు, నాసీత సాధుస్వ♦భావయుక్త
యాపె దేహము శ్లాఘ్యమై ♦ యలరియుండు. ౧౮ 888

సీ. తత్తుల్యమైన సౌం♦దర్యంబు భూలోకమందు లే దట్టిదా ♦ సుందరి తగి
నట్టిభార్యయె నీకు ♦ నగుఁజుమ్ము నీవును దగినభర్తవె యల ♦ తరుణికరయ
విస్తీర్ణజఘనయై ♦ [1]పృథుతరశ్రోణీపయోధరయయి చెలు♦వొప్పు మోము
భాసిల్ల వెలయు నా♦పడఁతిని నీకు భార్యఁగ నుండునని తేఁ బ్ర♦యత్నమేను

తే. జేసితిని రావణా! యేమి♦చెప్పుదాన, నట్లు యత్నింపఁబోవఁ గ్రూ♦రాత్ముఁడైన
లక్ష్మణుఁడు నన్ను నిట్లు వి♦లక్షణవతిఁ, జేసెఁగాదె విరూపఁగా ♦ నీసుపూని.

---

1 పీనశ్రోణీపయోధరామ్-అనిమూలము.

క. పరిపూర్ణశశినిభాననఁ, దరుణీతిలకము సు జనక♦తనయను నీవుఁ
బరికింతు వేని మన్మథ,శరముల బారింబడుదువు ♦ చంచలమతివై. ౨౧ 890

క. ఆవనిత నీకు భార్యయె, గావలయునటన్న కోర్కి ♦ గలుగునయేనిఁ
బూవనుల వారి నోర్వఁగ, నీవరదక్షిణపదంబు ♦ నిర్భయమతివై. ౨౨ 891

క. ముందెత్తిపెట్టుమా; రఘు,నందనుఁ డాఘాతుకుఁడు జ♦నస్థానము నీ
చందమునఁ జెంది యుటజము, లందుఁ గాపుండుఁగాన ♦ నాతని నిపుడే. ౨౩

తే. చంపి యారాఘవుఁడు మును ♦ చంపినట్టి
యసురులకు నెల్లరకును బ్రి♦యంబుఁ గూర్పు;
మాతనిఁ, దమ్ముఁడగుచు మ♦హారథుండగు
లక్ష్మణుం దీవ్రబాణముఁ♦లఁ వధించి. ౨౪ 893

క. తరువాత ననాథయుఁ గాఁ, బరఁగెడు జానకిని సులభ♦పద్ధతిఁ గొని ని
ర్భరభోగముల యథేచ్ఛను, గరమరుదుగఁ బొందఁగలవు ♦ క్రవ్యాదవరా!

చ. దనుజవరేణ్య! నాపలుకుఁ ♦ దావకచిత్తహితంబుగాఁ దన
ర్చినయెడఁ గొంకుమాలి యిటుఁ ♦ జెప్పినచొప్పున నిర్వహింపు మి
ప్పుని; నెద నాత్మశక్తులను ♦ బాగుగ నెంచి కళంకలేశమై
నను గనరానియంగము త♦నర్పఁగ నొప్పెడు సీత నిప్పుడే. ౨౬ 895

క. దనుజేంద్ర బలాత్కారం,బున భార్యఁగఁ దెచ్చుకొమ్ము ♦ భూపతి యచటఁ
ఘనశరవిషసర్పంబుల, దనుజాళిని జంపుట విని ♦ దనుజేంద్రుఁ ఖరుఁ. ౨౭ 896

తే. దూషణుని జంపుటయు విని ♦ తొందఱపడి
చేయవలసినపని నెల్లఁ ♦ జిత్తమందు
నిద్ది యని నిశ్చయింపంగ ♦ నిపుడు నీకుఁ
దగును పౌరుషమున నీవు ♦ తగుదు కాన. ౨౮ 897

ముప్పదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౩౫ - వ సర్గము.

రావణుండు మారీచునిఁ జూడఁబోవుట.

క. అని శూర్పణఖ వచించిన, వినుచు గగుర్పాటునొంది ♦ వేగమ నృపకా
ర్యనికర మమాత్యులెన్నఁగఁ, దనమదిని నెఱింగి వారిఁ ♦ దగ వీడ్కొలిపెఁ.

క. అంతట వారలు చనఁగా, నంతగపురమునకుఁ బోయి ♦ యందొకచో నే
కాంతమున జానకిఁ బల,వంతంబునఁ దెచ్చునట్టి♦పనిఁ దాఁ బూనెఁ. ౧౫

సీ తనలోన యోజించి♦పని నిట్లు చేయఁగా వలయు నం చని తోలు♦దొలుతనిశ్చ
యించి యయ్యది చాల ♦ దృఢమగుటకు దాని నెఱవేర్పవలసిన ♦ నిఖలమార్గ

ములయందు దోషంబు ♦ తలఁపఁగ నెందల్ప మెందుగుణంబుల ♦ శ్లైక్కువయని
వానియందలిబలా♦బలములనెల్ల విమర్శించి కడపట ♦ మదిని జేయ
ఆ. వలసినట్టి పని యి♦టులని నిశ్చయమును, జేసికొనుచు మిగుల ♦ స్థిరమతియయి
యచటనుండి రమ్య♦మైన ఘోటకశాల, కరిగి యంత రాక్ష♦సాధిపుండు. 3

క. తానొగిఁ జక్కఁగఁ జేయం,[1]బూనినకార్యమును దనదు♦పౌలఁతియు సచివుల్
జానుగ నెఱిఁగినచో నే,మేనియు వచియింతు రనుచు ♦ నెఱుఁగక యుండన్.

క. అరదము సిద్ధము చేయుము, త్వరగా సూతా! యటంచుఁ ♦ బలుకఁగ నాతం
డరిగి క్షణంబున దనుజే,శ్వరునకు సమ్మతముగాఁగఁ ♦ జను నరదంబున్. ౮౪

తే. ఉత్తమంబును సిద్ధమై ♦ యొప్పఁజేసి
తనదువిక్రమ మలరంగఁ ♦ దత్క్షణంబ
తెచ్చి నిల్పిన నాతని ♦ మెచ్చుకొనుచు
[2]ధనదుసహజుండు సిరియును ♦ దనరుచుండ ౫ 903

సీ. కామగంబయి రత్న♦కాంచనాలంకృతం బయి తగు నరదంబు, ♦ నమలకాంచ
నాలంకృతములయి ♦ యరయఁ బిశాచవదనము లై తగుగాడి♦దలను బూన్చి
నట్టిదానిని, జల♦దార్భటి వెలయఁగా నెక్కి సంద్రముచెంత ♦ కేగె; నంత
సురశత్రులై మునీ♦శ్వరఘాతుకుండగు దనుజేశ్వరుండు శ్వే♦తంబులైన
తే. వీవనలు ఛత్రమును గాంతి ♦ వెలయ స్నిగ్ధ
మైన వైడూర్యమణికాంతి ♦ నలరి దర్శ
నీయసుపరిచ్ఛదుండయి ♦ నెఱి [3]నిరువది
కరములుం బది శిరసులు ♦ గ్రాలుచుండ. ౮౫ 904

సీ. పదిశిఖరంబులఁ ♦ బరఁగు పర్వతరాజ మట్లు వెలుంగుచు ♦ నమలకనక
కుండలంబులఁ దాల్చి ♦ కోరినగతిఁ బాఱు నరదంబుపై నెక్కి♦యపుడు మెఱపుఁ
బిండులతో హాంసి ♦ మండలితోఁగూడి నట్టిమేఘముభంగి ♦ నమలకాంతి
యసమమ్ముగా నొప్పి ♦ యఖిలజనస్తుత్య మగువిధంబునఁ బోలు♦పాఱుచుండ
తే. వెలిఁగెఁ బర్వతములఁగూడి ♦ వివిధపుష్ప
ఫలయుతానేకభూరుహ♦పటలనిబిడ
మగు సరిత్పతితీరంబు♦ను గనుచుఁ దమి
నరిగె నావీర్యవంతుఁ డు♦దగ్రముగ తనర. ౧౧ 90?

క. ఆతీరంబున మంగళ, శీతలతోయముల ఖ్యాతిఁ ♦ జెందిన సరసుల్
పూతవిశాల సువేది, వ్రాతము గల యాశ్రమములు ♦ భాసిలుచుండున్. ౧౨

---

1 ప్రచ్ఛన్నో రాక్షసాధిపః-అనిమూలము. 'ప్రకాశశ్చే ద్వ్యద్ధా, మందోదర్యాదయశ్చ వారయిష్యంతీతిభావః' అనివ్యాఖ్య. 2 ధనదానుజః-అనిమూలము. 3 వింశద్భుజో దశగ్రీవో దర్శనీయపరిచ్ఛదః-అనిమూలము.

[1]చ. అరఁటులు కందళితోఁగెలును ♦ నంతట నిండఁగ నాళికేరముల్
నిరతము వన్నెఁజూపఁ గడు ♦ నిర్మలసాలతమాలముఖ్యస
త్తరువులు పూచి యొప్పఁగఁ బృథా♦కువులున్ గరుడుల్ చెలంగఁ గి
న్నరముఖదేవయోనుల గ♦ణంబులు నంతట నిండియుండఁగన్. ౧౫ 907

సీ. మఱి యయోనిజులయి ♦ మహితులౌ వైఖాన
సులు [2]మాషగోత్రభ♦వులయి సూర్య
చంద్రులకాంతులై ♦ సతత మాహారంబు
గల వాలఖిల్యులుఁ ♦ గడునియతము
గాఁ దగు నాహార♦కలితులౌ పరమర్షు
లలరుచుండిరి కామ♦ములను గెల్చి
నట్టిసిద్ధులు చార♦ణాదులు శోభిల్లి
రమలదివ్యాభర♦ణాభిరామ
తే. లగుచు దివ్యాకృతులనొప్పి ♦ సొగసుఁగుల్కు
నట్టి క్రీడారతులనెల్ల ♦ నాత్మల నెఱిఁ
గిన సురాంగన లెంతయో ♦ తనరుచుండి
రమరసతు లొప్పుచుండి ర♦య్యబ్ధిదరిని. ౧౬ 908

క. సిరు లలరారఁగ నంబుధి, దరియది శోభిల్లుచుండెఁ ♦ దగినవిధమునన్
సుర లమృతాస్వాదనమునఁ, బరఁగి యటన్ సంతతంబు ♦ భాసిల దితిజుల్.

సీ. దేవతలును గ్రీడఁ♦ దేలుచు నుండంగ జలకుక్కుటములు క్రౌం♦చములు హంస
లందుఁ గ్రీడింపంగ♦నల్లె సారసవిహంగములు కూయఁగసొంపు♦లమరఁజెలఁగె;
వైడూర్యరత్నముల్ ♦ భాసిల్ల నందమై సాగరకాంతి నె♦సంగి మించి
యుండె;నంతటరావ♦ణుండుపాండరములునాయతంబులునుది♦వ్యములునగుచు
మాల్యయుక్తంబులై ♦ మఱియుఁ దూర్యధ్వనుల్ సంగీతసాధుని♦స్వనములొప్ప
తే. నందముగఁ జూడఁగాఁ దగి♦నట్టివగుచుఁ
గామగమనంబులై తపో♦ఘనబలమున
దివ్యలోకంబు సాధింప ♦ వెలసినట్టి
పురుషులెక్కు విమానముల్ ♦ పొదలుచుండ. ౧౯ 910

క. కనియెన్ గంధర్వగణం,బును నప్సరసలను మఱియుఁ ♦ బొలుపారెడు వ
స్తునికరమును దశవదనుఁడు, కనియెన్ సంద్రంబుదరిని ♦ గడురమ్యముగన్. ౨౦

సీ. చారునిర్యాస ర♦సంబుతోఁ గూడు మూలములను, నోషధు♦లను; మనోజ్ఞ
ములు ఘ్రాణతృప్తిద♦ములగు వాసనలను జల్లుచుఁ జందన♦స్థూరుహమ్ము
లలరార నొప్పు వ♦నాళిని మేలైన యగరుతక్కోలవృ♦క్షాళులు మఱి
మేటివాసనలను ♦ మించెడిఫలయుతజాతిభూమీరుహ♦సమితి వెలయు

---

1 కదళ్యాఢకిసంబాధమ్-అనిమూలము. 2 వైఖానసై ర్మాషైః-అనిమూలము.

తే. వనసమూహములను నుప♦వనములఁ గను
చును జనెఁ రావణుఁడు; తీర♦మునఁ దమాల
పుష్పములమిరియముల సొం♦పుగఁ జెలంగు
తీఁగెలం జూచుచుం బోయె ♦ దితిజవరుఁడు. ౨౨ 912

ఉ. తీరమునందుఁ జూలి రవి♦దీప్తుల నెండిన మౌక్తికంబులన్
జారుతరంబులై పరఁగు ♦ శంఖములం బగడంపురాసులన్
భూరిసువర్ణశైలములఁ ♦ బొంకము గుల్కెడు వెండికొండలన్
సౌరునఁ దోఁచు భూమిధర♦శైవలినీప్రపదపంక్తి నెల్లెడన్. ౨౮ 913

క. కనియెన్; ధనధాన్యంబుల, వనితారత్నముల దంతి♦వాజిరథగణం
బున నిండియున్న నగరము,లను గనుచుం బోయెఁ దమిని ♦ లంకేశుఁ డటన్.

క. రమణీయంబయి యంతట, ననుమై మృదువుగను సోఁకు ♦ శ్వసనయుతంబై
యమరేంద్రనగరసమమగు, సముద్రతీరమును జూచె ♦ సంతసమలరన్. ౨౬

క. మునిజనసమావృతంబయి, ఘనభంగిని దోఁచుచున్న ♦ ఘనవటవృక్షం
బును జూచె నందు నొకచో, దనుజేశ్వరుఁ డద్ది చూడఁ ♦ దగి పొలుపారెన్.

సీ. సర్వదిక్కులదాని ♦ శాఖలు శతయోజనాయతంబులు గాఁగ ♦ నమరియుండె
నతిబలవంతుఁడై ♦నట్టి గరుత్మంతుఁ డద్దానిపై మును ♦ నతివిశాల
కాయముఁ గల్గిన ♦ గజమును దాఁబేలుఁ జేకొని వాని భ♦క్షింపఁగోరి
వ్రాలె; నంతటఁ బెను ♦ బలశాలియా గరుడునిభారమునకు నో♦ర్వను నశక్త

తే. మైనకతమునఁ దచ్ఛాఖ ♦ యపుడె పర్ణ
వితతి నెసఁగుచు నుండియు ♦ విఱిగె; దాని
యందు రవిచంద్రకిరణాళి ♦ ననుదినంబుఁ
ద్రాగుచున్ ధూమజాలంబుఁ ♦ ద్రావుచుఁ గడు. ౩౦ 917

ఆ. [1]యోనిభవులుగాక ♦ యొప్పు వైఖానసుల్
వాలఖిల్య[2]మాష♦పరమమునులు
తపము చేయుచుండఁ ♦ దాఁ గని గరుడుండు
కరుణ నూని వారిఁ ♦ గావఁ బూని. ౩౧ 918

క. శతయోజనవిస్తృతి గల, వితతమహాశాఖదాని ♦ వెసఁ గొని త్రిదశ
ప్రతతులు వెఱఁగుపడన్ బో,యి తగన్ ధర్మాత్ముఁడౌట ♦ నిల నొకచోటన్.

క. ఒకపాదమూని మునులకు, నొకకీడుం గల్గకుండ ♦ నొగి హానిం జం
పి కడుపుఁజిచ్చున్ మాన్పుచు, నొకచోటనిషాదవిషయ♦ముంటఁ దెలియుచున్.

---

1 అజాబభూవుః-అనిమూలము. 2 మాషా వాలఖిల్యాశ్చ-అనిమూలము. మాషాః=పూతిమాష
గోత్రజాః-అనివ్యాఖ్య.

చ. ఘనవటశాఖ దానిపయిఁ ♦ గ్రక్కున వైచి నిషాదపల్లిఁ బెం
పున నుఱుమాడి యందుఁ గల♦బోయల నంపఱి నారగించి య
మ్మునులను మెల్లఁగా వదలి ♦ మోదము పొంగఁగఁ బోయి యప్పనిన్
దనదగు పౌరుషంబు ద్విగు♦ణంబుగ నొప్పఁగఁ జిత్తసీమలోన్. ౩౩౹ 921
క. అమృతముఁ దేఁ దగునని యెం,చి మహామతిమంతుఁడౌటఁ ♦ జెచ్చెఱఁ జని స్వ
ర్గముఁ గని యందు నయోజా,లములన్ ఛేదించి రత్న♦లలితగృహంబున్. ౩౪
క. కని దానిఁ జెండి యింద్రస,దనమున రక్షింపఁబడు సు♦ధం దెచ్చెను; స
న్మునిజనులు తన్నుఁ గొల్వఁగ, ననుపమరీతిన్ వెలుంగు ♦ నావటతరువున్. ౩౫
క. గరుడుఁడు విఱిచినశాఖను, బరికింపఁగఁ దగినగుఱుతు ♦ భాసిల్లఁగ సుం
దరమయి సుభద్రనామము, పరఁగన్ జెల్వారునట్టి ♦ వటముం గనియెన్. ౩౬
క. ధనదానుజుఁ డిటు లర్ణవ,మును దాఁటి తటంబుఁ జేరి ♦ మునులవనమునన్
గనియె నొకచోట నాశ్రమ,మును రమణీయముఁ బవిత్ర ♦మును నగు దానిన్.
చ. సరగున నందుఁ గృష్ణమృగ♦చర్మజటామృదువల్కలంబులన్
నిరతముఁ దాల్చి శాస్త్రవిధి ♦ నిశ్చితమై తగుభుక్తిఁ గొంచు మా
నిరమణుమాడ్కిఁ జూడఁదగి ♦ నిశ్చలభంగిఁ దపంబుచేయు నా
సురరిపుఁ దాటకాతనయుఁ ♦ జూచెను గోర్కులు నిండినట్లుగన్. ౩౮ 926
క. ఆరావణుఁ డంతట న,మ్మారీచుని యొద్దకేగ ♦ మనుత నతం డ
వ్వారిజభవపౌత్రున క,వ్వారిగ శాస్త్రోక్తమైన♦పద్ధతి మీఱన్. ౩౯ 927
సీ. అర్చించె భక్తిచే ♦ నతని నమానుషసర్వకామంబుల ♦ సమధికముగ;
నంత మారీచుఁ డ♦ట్లర్ఘ్యపాద్యాదుల నాహారమునఁ దృప్తి ♦ నందఁ జేసి
యతనితో మిక్కిలి ♦ యర్థవంతంబుగఁ బలికె; రాక్షసనాథ! ♦ ప్రభుమహేంద్ర!
లంకలోనున్న యె♦ల్లరకు క్షేమమెకదా? యేపనికై మీర ♦ లిట్టు లిచటి
ఆ. కేగుదెంచినారొ ♦ యిపు; డన విని మహా
తేజమలర మాట ♦ తీరు వెలయఁ
దాటకాతనూజుఁ ♦ దమిఁగని యిట్లని
పలికె రావణుండు ♦ ప్రౌఢభణితి ౪౦ 928

ముప్పదియైదవ సర్గము సంపూర్ణము.

---

౩౬ - వ సర్గము.

రావణుఁడు మారీచుని సహాయము కోరుట.

*ఉ. నేను వచించుపల్కులను ♦ నెయ్యమునన్ వినవయ్య నాయనా!
నే నిపు డార్తినొందితిని ♦ నీవె సుమా పెనుదిక్కు తజ్జన

---

*రావణుం డింతకుముందే మారీచునిచెంతకుం బోయివచ్చెను. మరల నాతనియొద్దికేపోయి ప్రాఁత వృత్తాంతమును జెప్పఁబూనుట సీతావ్యామోహమున మనస్థైర్యము లేకయే యని యెఱుంగునది.

స్థానమునందు భ్రాతయయి ♦ శౌర్యఘనుండగు నాఖరుండు నా
జానుభుజుండు దూషణుఁడు ♦ సంతతముం బొలుపాఱుచుండ్రుగా. ౧౪ 929
సీ. నాదుచెల్లెలు శూర్ప♦ణఖయు మహాతేజుఁ డయి పిశితాశనుం ♦ డైన త్రిశిరుఁ
డింకను శూరులై ♦ యెప్పుడెప్పుడు యుద్ధ మగునని యెంచెడు♦నట్టి యితర
దానవుల్ పెక్కురు ♦ దండకారణ్యమ్మునందు నాయాజ్ఞచే ♦ నఖిలమునుల
ధర్మచారులను బా♦ధల నందఁజేయుచు ననవరతంబు స్వే♦చ్ఛానుకూల
తే. మగువిధంబున నుండుట ♦ నాత్మనీకుఁ
దెలిసియేయున్నదిగద; సం♦దీప్తశౌర్యు
లయి భయంకరకర్ములై ♦ యనిని ఘోరి
ఖరునిచిత్తము నెప్పుడు ♦ గనుచు భక్తి. ౧౫ 930
తే. అరయఁ బదునాల్గువేలు క్ర♦వ్యాదు లచటఁ
గాపురం బుండ్రుగాదె?; య♦క్కడ వసించు
నధికబలశాలులైన య♦య్యసురులెల్ల
ఖరముఖులు గుంపుగాఁగూడి ♦ కడిమిమెఱయ. ౧౬ 931
క. పలువిధములైనయాయుధ,ములఁ గొని సన్నద్ధులగుచు ♦ మునుకొని యనికిన్
దలఁపడిరి రాఘవునితోఁ, గలితక్రోధుఁడయి భూమి♦కాంతుఁ డతండున్. ౧౭ 932
చ. పరుషములించుకేనియును ♦ బల్కక జ్యాలత మీఁటి యుగ్రహా
శరనికరంబుఁ గూర్చి తన♦సాహస మంతయుఁ జూపె; నొక్కఁడై
ధరణిని నిల్చి మానవతఁ ♦ దాల్చిన యాతఁడె యుగ్రవిక్రమ
స్ఫురణమునం జెలంగు రణ♦శూరులనున్ బదునాల్గువేల యా
సురులను జంపెఁ దీక్ష్ణశర♦శుంభదవక్రపరాక్రమంబునన్. ౧౮ 933
క. ఖరదూషణులును ద్రిశిరుఁడు, దురమున హతులైరి; భీతిఁ ♦ దోఁపఁగఁదగునా
సురవైరి నివాసంబగు, నరణ్యమది నిర్భయముగ ♦ నయ్యెం గట్టా! ౧౯ 934
*సీ. క్రుద్ధుఁడౌ తండ్రిచేఁ ♦ గొంకకపురినుండి
తఱుమంగఁ బడుటయు ♦ తథ్యమెగద
యంతసభార్యుఁడై ♦ యసురేశ! క్షీణజీ
వితుఁ డనఁ దత్సైన్య♦వితతిహాంత

---

* పిత్రా నిరస్తః క్రుద్ధేన సభార్యః క్షీణజీవితః, సహన్తా తస్యసైన్యస్య రామః క్షత్రియపాంసనః. దుశ్శీలః కర్కశస్తీక్ష్ణో మూర్ఖో లుబ్ధో జితేంద్రియః, త్యక్తధర్మో హ్యధర్మాత్మా భూతానామహితేరతః.-అనిమూలము దీనికి మహేశ్వరతీర్థులు రాముఁడు శ్రీమహావిష్ణువే యని రావణు తాత్పర్యమైనట్లు వ్రాసిరి. ఆయర్థమునుగూడ నీపద్యమున నిమిడియున్నది. మూర్ఖోలుబ్ధః-అనుచో మూర్ఖః అలుబ్ధః అని పదవిభాగము. ఆయర్థమిట. "తీక్ష్ణుఁడట్లమూర్ఖుఁ" డనుచో అట్లు అమూర్ఖుఁ డని పదముల విభజించుకొనినఁ దేలఁగలదు. కాన నంతట నిట్లే యన్వయించుకొనవలయు నని తెలియనగు.

యనఁగ నపూర్వవి♦ఖ్యాతిని గనుచు క్ష
త్త్రియకులపాంసనుఁ♦డ యయి యతఁడ
దుశ్శీలుఁడేయని ♦ తోఁపఁగఁ జేయుచుఁ
బరకర్కశుండనఁ ♦ బరఁగి తీక్ష్ణుఁ
డ ల్లమూర్ఖుఁ డలుబ్ధుఁ ♦ డజితేంద్రియుఁడు త్యక్త
విమతధర్ముఁడునయి ♦ వెలసి మఱియు

తే. సకలభూతాహితారతిఁ ♦ జాలఁ గాంచి
యున్నవాఁ డౌట దోర్దర్ప ♦ మొప్ప ఖరము
ఖులను జంపెను; బగలేక ♦ యలఘుధర్మ
మును దలంపక తనసత్త్వ♦మునె దలంచి. ౧౨॥ 935

క. విను నాచెలియలి ఘ్రాణ,మ్మును జెవులను గోసి రూప♦మును జెఱిచెఁ గదా!
మనుజాధముఁ డగు నాతని, వనితను సురవనితఁబోలి ♦ పరఁగెడుసీతన్. ౧౩

తే. విక్రమించి జనస్థాన♦విపిన దేశ
మునకుఁ జని తేఁ దలంచెదఁ ♦ గనుక నీవు
సాయపడఁదగు నిక్కార్య♦సరణి కిచట
బలయుతుండవు నీవు కాఁ♦బట్టి యిపుడు. ౧౪ 937

క. పనిఁ బూని వేగ నాదగు, మనుజులతోఁ బార్శ్వసీమ♦యందు నిలిచి యుం
డినసంగరమున దివిజుల, మనమున లెక్కింపఁజుమ్ము ♦ మారీచ! యిఁకన్. ౧౫

క. దనుజోత్తమా! సహాయం,బును జేయుము నీవు కార్య♦ములసామర్థ్యం
బునఁ జేయువాఁడవుగదా, యని వీర్యమునందు దర్ప♦మందును జగతిన్.

తే. సాటి యెవ్వండు నీకెన్న ♦ సకలములగు
నుపనులన్నియుఁ దెలియు నీ ♦ వుర్విఁ గలుగు
మాయలన్నింటి నేర్చిన ♦ మహితమతివి
కానవచ్చితి నీయొద్ద♦కేను బూని. ౧౬ 940

క. ఏకార్య మీవు తోడ్పడి, నాకుం జేయంగవలెనొ ♦ నయగతి వినుమా
యీకార్య మెట్లుసాగునొ, యేకరణి నొనర్పఁ గృత్య♦మెల్లఁ జెలఁగునో. ౧౭

సీ. వెండిబిందువులతో ♦ వింతవన్నెలుగల బంగారుజింకరూ♦పంబుఁ దాల్చి
యారామచంద్రుని ♦ యాశ్రమమున కీవు చని సంచరింపుము ♦ జనకజాత
ముందఱ; సీతయు ♦ నందుఁ జరించెడు నినుఁ గాంచఁగానె "దీ♦నిని జవమున
బట్టి నాకిం" డని ♦ భర్తతో మఱఁదితోఁ దప్పక పలుమాఱు ♦ చెప్పఁగలదు
తే. వారలంతటఁ దరలిపో♦వంగ నితరు, లెవ్వరును లేక శూన్యమై ♦ నివ్వటిల్లు
నాశ్రమం బప్పు డేయడ్డి♦యరయ లేక, యుండఁగా నేనుఁబోయి యు♦ద్దండరీతి.

క, సులభముగ రావఘు వెవ్విధి, జలజారిని బట్టు నట్లె ♦ జానకి నిటఁ దేఁ

గల నంతట శ్రీరాముఁడు, జలజాక్షీ విరహమునఁగృ♦శత్వముఁ గాంచున్. ౨౨

సీ. కావున నతఁడు సం♦గరమున కేతెంచినను నేనును గృతార్థుఁ♦డనయి సంశ
యము లేక యోడించి♦యతుల శర్మపదంబు జూఱఁగొందు నటంచు♦శూరతఁదగఁ
బలుకఁగా శ్రీరాము♦వార్త విన్నంతనే బలశాలి మారీచుఁ♦డెలమి దూల
నాస్యమెండఁగ దేహ♦మంతయు వడఁకంగ నెండిన పెదవుల♦నెట్లొ తడుపు
తే. కొనుచు ననిమేషములగు లో♦చనము లొప్ప
శవము వలె నార్తుఁడై దను♦జాతవిభుని
గనియె; నాతఁడు మున్దె య♦వ్వనమునందు
రామచంద్రుని ఘనపరా♦క్రమ మెఱుఁగుట. ౨౩ 944

చ. దనుజునినుండి రామునిక♦థారసవార్త వినంబడంగనే
మనసు చలింపఁ గుంది పలు♦మాఱు వడంకుచుఁ గేలుమోడ్చి య
ద్దనుజుని గాంచి వానికి హి♦తంబును గోరుచు నాత్మకున్ హితం
బును గలుగన్ యథార్థముగఁ♦బొల్చెడు వాక్యముఁ బల్కె నివ్విధిన్. ౨౪

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

---

32 - వ సర్గము.

మారీచుఁడు రావణునకు హితము నుపదేశించుట

ఉ. మాటలయందు నేర్పఱియు♦మానితమై తగు ప్రజ్ఞయుం దగన్
దాటకపుత్త్రుఁ డద్దనుజ♦తల్లజుఁ డాడిన పల్కులెన్నియే
పాటియు ధైర్యమూనకయె♦పల్కె సురారివిభూ! జగాన నే
మాటను గాని యందఱును♦మంచిగఁ బల్కుచు నుంద్రు తృప్తికై. ౧ 946

[1]క. నరపతి కాపద వచ్చిన, తరుణంబున నైన నుంత♦ధర్మ మెఱుఁగకే
నిరతము నిచ్చక మాడెదు, పురుషులు దొరకుదురు మిగుల♦బుద్ధిఁ దలంపన్.
తే. అప్పటికి నప్రియంబైన♦నవల హితము
గాఁ దగినదానిఁ జెప్పంగఁ♦గడఁగువారు
వారిహితబోధమును విను♦వారు దొరకు
టరుదు; నీవన్ననో భావ♦మలయునట్లు. ౨ 948

సీ. చారులఁ బంపించి♦శత్రువుల విధంబులను నెఱుంగుటలేదు♦విను చపలుఁడ
వట్లు కావున రాము♦నతుల పరాక్రమశాలి యనియును శ్రే♦ష్ఠగుణయుక్తుఁ
డనియు మహేంద్రుతో♦నావరుణునితోడ సముఁడనియు మది ని♦జముగ నీకుఁ
దెలియకున్నది; [2]తాత♦యిల దనుజులకింక క్షేమము గల్గునో?♦యామహీశుఁ

---

1 సులభాః పురుషా రాజన్ సతతం ప్రియవాదినః-అప్రియస్య తు పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః-అనిమూలము. 2 అపి స్వస్తి భవే త్తాత సర్వేషాం భువి రక్షసామ్-అనిమూలము.

ఆ. డాగ్రహించి లోక♦మందు రాక్షసుల లే,కుండునట్లు చేయ♦కుండునా? మ
హీజ, నీయసువుల ♦ నెల్లను దీయఁగా,నగ్నిఁ బుట్టదుగద ♦ యూహసేయ. ౭౻
ఆ. [1]జానకీనిమిత్త; ♦ మైనట్టి వ్యసనము, నాకుఁ గలుగకుండు♦నా? కడంగి
యెట్టి యడ్డులేక ♦ యిచ్చవచ్చినయట్లు, తిరుగునిన్ను భూప♦తిగను బొంది. ౫౻
క. దనుజావళితో సీతో, ఘనలంకాపురము చ్యుతిని ♦ గనక యెసఁగునా?
దనుజాధీశా! యెవ్వఁడు, మనమ్మునఁ సంశయంబు ♦ మాని యపృచ్ఛన్. ౬౻
క. నినుఁబోలి కామవృత్తం,బునుగొని దుర్మంత్రి యగుచుఁ♦బొలుచునొ యలదు
ర్మనసుండు తనను బంధువు,లను రాజ్యముఁ జెఱుచుకొను ని♦లాస్థలిలోనన్. ౭
సీ. జనకుఁడు తఱుమఁగాఁ♦జనుదెంచెఁ గానల కనిపల్కితివి గాదె♦మును?మహాత్మ!
వినుము రాముఁడు జన♦కునిచేత వెడలింపఁబడినవాఁడే కాఁడు, ♦ పరివిహీన
మర్యాదుఁడును గాఁడు,♦మఱియు లుబ్ధుండునుగాఁడు,దుశ్శీలుండు♦కాఁడు,ధర్మ
మునను సద్గుణములఁ♦గననివాఁడునుగాఁడు,క్షత్రియాధముఁడును♦గాఁడు,క్రూర
ఆ. మతియుఁ గాడు, మహిని ♦ మానవతీమణి,యైన తల్లి కెంతొ ♦ యమలసమ్మ
దంబుఁ బెంచు భూత♦తతులకు నహితంబుఁ, జేయ నెంచఁడమల♦శీలుఁడతఁడు.

చ. జనకుఁడు కైకవంచనకుఁ ♦ జాలఁగ లోఁబడియుండఁ గాంచి యా
జనని మనోరథంబుఁ దమి ♦ సల్పి పితన్ ధర సత్యవాదిగా
నొనరుతు నంచు ధర్మమతి ♦ యూరును మాని యరణ్యసీమకున్
వనితను సోదరున్ గలిసి ♦ వచ్చెను గాదె? తలంప నాయనా. ౧౦ 954

తే. కైకప్రియవాంఛితముఁ దండ్రి ♦ కాంక్షఁ దీర్ప
భోగముల రాజ్యలక్ష్మిని ♦ బూన్కి విడిచి
దండకావనమునకు నెం♦తయు ముదమున
వచ్చినాఁడు సుమా దశ♦వదన! యిపుడు. ౧౧ 955

సీ. కఠినుండు మూర్ఖుండు♦గాఁడు రాముం డజితేంద్రియుండునుగాఁడ♦హీనమతివి
నీవిట్లు పూని య♦నృతము దుశ్శ్రుతమును వచియింపఁగారాదు ♦ వలసినట్లు;
[2]తనువుదాల్చినయట్టి ♦ ధర్మమే రాముండు, సత్యశౌర్యుండును ♦ సాధువతఁడు
త్రిదశుల కింద్రుని ♦ తీరున నెల్లర కతఁడు విభుండగు ♦ నతనిభార్య
ఆ. తనసతీత్వతేజ♦మున నె సురక్షిత
యైన దట్టిసాధ్వి ♦ నామె నెట్లు
ప్రసభమున హరింప ♦ వాంఛించెదో? [3]రవి
ప్రభ హరింప వలను♦పడు నె చెప్పుము. ౧౨ 956

క. శరఖడ్గధారలెల్లెడఁ, బరఁగెడు జ్వాలలుగ విల్లు ♦ వాలును గాష్ఠో

1 అపి సీతానిమిత్తంచ నభవే ద్వ్యసనం మమ - అనిమూలము. 2 రామో విగ్రహవాన్ ధర్మః-అనిమూలము. 3 ప్రభామివ వివస్వతః-అనిమూలము.

త్కారముగ నధృష్యమై తగు, వరరాఘవదీప్తవహ్నిఁ ♦ బడఁదగదు సుమీ. ౧౫౭

చ. ధనువును లాగి దానినె ని♦తాంతము వంగినవిల్లె వ్యాప్తమై
కనఁబడి మండువక్త్రముగ ♦ గాఢశరంబులె జ్వాలలట్లుగాఁ
దనరఁగ లోకసంహృతికిఁ ♦ దద్దయుఁ గోపమునంది కార్ముకం
బను ఘనపాశముఁ గొనుచుఁ ♦ బొల్చినవీరుని శత్రుసైన్యహం
తను రఘురాముఁడన్ యముని ♦ దారుణమూర్తిని గూర్చి రావణా. ౧౫౮ 958

క. మనమున కింపగుజీవిత,మును, రాజ్యము, సుఖము మాని ♦ మునుకొని యిపుడే
చనవలదు; జానకీపతి, ఘన తేజం బసహ్యశముగఁ ♦ గ్రాలుం జుమ్మీ. ౧౫౯ 959

చ. ఘనుఁడగునట్టి రాఘవుని♦కార్ముకమే పెనుప్రాపుగాఁగ నొ
ప్పిన యలజానకిన్ బలిమిఁ ♦ బెంపునఁ దేఁ దగుశక్తి నీయెడన్
గనఁబడ; దింక మానవశి♦ఖామణి సింహవిశాలవక్షుఁ డా
ఘనుఁ డొగి సీతఁ బ్రాణములఁ♦కంటెఁ బ్రియంబుగఁ జూచుచుండుఁజూ. ౧౬౦

క. జనకజయు భర్త నెప్పుడు, ననువర్తించుచునె యుండు; ♦ నధికజ్వాలా
ఘను నగ్నిఁ జెనకరా నటు, లనుపమ తేజమున నొప్పు ♦ నాతనిభార్యన్. ౧౬౧

క. జనకజనుమధ్యమను సా,ధ్విని జెనకఁ దరంబుగాదు ♦ విను దనుజేంద్రా!
మనమున నెంచఁ బ్రయోజన,మును గాంచనియీప్రయత్న♦మున ఫలమేమో.

క. అని శ్రీరాముని దృక్పథ,మునఁ బడుదువయేని ప్రాణ♦ముల కంత నుదే
యనుకొనుమా యీయత్నం,బును మానుము చాలు నింకఁ♦బోలదు చేయన్.

సీ. దనుజేంద్ర! జీవితం♦బును శర్మమును దుర్లభమగురాజ్యంబును♦బడయఁగోర్కి
గల్గి వానిని జిర♦కాలము ననుభవింపగఁ గోరుదే, రఘు♦పతికి నప్రి
యము చేయకుండు మీ♦వరిగి ధర్మాత్ములైనట్టి విభీషణుఁ ♦ డాదియైన
సచివులఁ గూడి యో♦జనచేసి యొంటిగా నిశ్చయించి పిదప ♦ నీవుగుణము
లను దోషముల మిగు♦ల బలాబలంబులఁ జక్క విమర్శించి ♦ స్వబల మట్లె

తే. వైరిబలమును జర్చించి ♦ వానిభేద
ముల నెఱింగి హితాహిత♦ములను నిర్ణ
యించుకొని యేదియుక్తమో ♦ యెఱిఁగి దానిఁ
జేయుమా! రాక్షసేశ్వరా! ♦ న్యాయబుద్ధి. ౨౬౫ 964

[1] తే. నాకుఁజూడఁగ దశరథ♦నందను ఘను
నని మొనన్ దగ మార్కొను ♦ టర్హమనుచుఁ
దోఁపకున్నది; [2]పలుసారు ♦ లీపలుకునె
యొత్తిచెప్పెద వినవయ్య ♦ యుద్యమమున. ౨౬౭ 965

---

1 అహం తు మన్యే తవ నక్షమం రణే - అనిమూలము. 2 ఇదం హి భూయ శ్శృణు-అని మూలము.

తే. యుక్తియుక్తము దేశకా♦లోచితంబు
నైన నాయీసువాక్యము ♦ నాత్మయందు
మంచిదని యెంచి వినవయ్య ♦ మానసీయ
చరిత! దనుజాధినాథ! చం♦చద్గుణాఢ్య!. 966

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

—

౩౮ - వ సర్గము.

మారీచుఁడు రావణునితో రాముననుఁ దనకు బాల్యముననైన యుద్ధమును జెప్పుట.

*చ. విను మొకసారి నేను మును ♦ వేయిగజంబులదౌ బలంబు పెం
పునఁ దగి పర్వతాకృతిని ♦ బొల్చుచు నీలఘనంబురీతిగాఁ
గనఁబడుచున్ మృదుప్రకట♦కాంచనకుండలమండితుండనై
జనులకు భీతిఁ గొల్పుచును ♦ శౌర్యము పొంగఁ గిరీటధారినై. ౧౺ 967

చ. పరిఘముఁ గేలఁ బూని ముని♦వర్యుల మాంసమునందుఁ గోర్కి నీ
ధరణిఁ జరించుచుండి ప్రమ♦దంబున దండకకాననంబునం
దిరుగుచునుంటి; ధర్మమతి ♦ ధీరుఁడు నై తగు కౌశికుండు మా
నిరమణుఁ డంత నాభయము ♦ నిశ్చలచిత్తముఁ దూలఁబుచ్చఁగన్.3 968

క. తానై దశరథుఁడను నొక, భూనాథునిచెంత కపుడ ♦ పోయి యతనితో
దానవుఁడగు మారీచుఁడు, తానెంతయుఁ బౌరుషమున ♦ దారుణరీతిన్. ౪

తే. మమ్ము భయపెట్టుచున్నాఁడు ♦ మానవేంద్ర!
వాని బాధలఁ జెప్పంగ ♦ వశముగాదు
కాన నీపుత్త్రుఁడైన రా♦ఘవుఁడు వచ్చి
పర్వకాలంబులందుఁ గా♦పాడఁగాక. ౪౺ 970

చ. అని మునిపల్కఁ ధర్మమతి ♦ యా ధరణీశుఁడు యోగనిష్ఠయే
ధనముగ నొప్పు కౌశికుని ♦ దద్దయు భీతిని గాంచి పల్కె నా
తనయుఁడు బాలుఁడై తనరు ♦ ద్వాదశవర్షవయస్కుఁ డెన్నఁగా
ఘనమగు నస్త్రవిద్యఁ దగఁ ♦ గాంచఁడు పాండితి సత్యమిద్ది సూ. ౬ 971

తే. తమరు కోరినచో సైన్య♦తతిని గొనుచు, నేనె వచ్చెద మునివర్య!♦నేనె దనుజులను భవన్మనమును గాంచి ♦ వనిఁ దిరిగెడు, నట్టి రిపుల వధించెదఁ♦బట్టి వారి.

క. చతురంగంబులతో సం,గతిఁ బాయక వత్తు నిపుడె ♦ కౌశిక! యనఁగా
నతనిం గని ముని పల్కె జ,గతి రాముఁడు దప్ప దనుజ♦కాంతుని నతనిన్. ౮

తే. ఎంతబలమైన దీర్పలే ♦ దిద్ది నిజము
నీవు సామాన్యుఁడవుగావు ♦ నిర్జరులను

* బలం నాగసహస్రస్య ధారయన్ పర్వతోపమః.అనిమూలము.

నని మొనర్ గాచినాఁడవే ♦ యవనినాథ!
త్వత్కృతంబగు కృత్యాళి ♦ వరుస వినమె. ౯౪ 974

సీ. ముల్లోకములయందు ♦ మ్రోగుచుండును గాదె
గొప్పసైన్యములు నీ♦కుంగలుగుట
నిశ్చయమే యైన ♦ నీదుసైన్యమ్ములు
దనుజుని నాతనిఁ ♦ జెనకఁజాల
వవ్వి యన్నియు నిందె ♦ యమరి యుండుంగాక
యీకుమారుఁడు బాలుఁ♦డేయయినను
మహనీయతేజుండు ♦ మారీచు నోర్చుఁ బ
రంతపా! కావున ♦ రాముఁ దోడు
తే. కొనుచు నేఁ బోవువాఁడ నీ♦కుర్ శుభనుగుఁ
గాక; యని పల్కి రామునిఁ ♦ గౌశికుండు
వెంటఁ దోడ్కొని మదిని సు♦ప్రీతి యలర
స్వాశ్రమమునకుఁ బోయె న♦య్యవసరమున ౧౨ 975

చ. మునిపతి దండకాటవిని ♦ మోదము పొంగ మఖైకదీక్షనుం
గొని తనయాశ్రమంబుననె ♦ కూర్చొని యుండుటఁ గాంచి చిత్రమా
ధనువును దీటుచున్ మునివ♦తంసుని చెంతనె కాచుచుండె; యౌ
[1]వనగుణముల్ కనంబడవు ♦ బాల్యమునందగు రామునం దొగిన్.౧౩ 976

చ. సిరి తనరారఁ గమ్రసర♦సీరుహపత్త్రనిభేక్షణంబులున్
బరఁగఁగ బ్రహ్మచారియయి ♦ వస్త్రమొకండు ధరించి చాపముం
గరమునఁ దాల్చి [2]కూఁకటియుఁ ♦ గాంచనమాలికచే వెలుంగ, వి
స్ఫురదురుదేహకాంతి వన♦భూమిని భాసిలఁ జేయుచున్ గడున్. ౧౪ 977

తే. అపుడు పొడిచిన బాలశ♦శాంకురీతి, నయనపర్వముగాఁగఁ గ♦నంబడియెను;
నంత నేనును నీలమే♦ఘాభుఁ దప్త, కనకకుండలుగా జనుల్ ♦ నను గనంగ.

క. వరములఁ గాంచిన గర్వ,స్ఫురణంబున బలము మిగులఁ ♦ బొల్చుచు మానీ
శ్వరు నాశ్రమంబుఁ జొచ్చితిఁ, గరముల నాయుధములొప్పఁ♦గాఁ జిత్రముగన్.

చ. త్వరపడి నేను జొచ్చుటను ♦ వారక రాముఁడు చూచి సుంతయున్
బరిచలనంబు నొందకయె ♦ స్వాంతము భాసిల వింటి నెక్కిడెన్
గరువము మోహముం గలిసి ♦ కాటియపెట్టుట వానిబాలుఁగా
నరసి యలక్ష్యబుద్ధి ముని ♦ యధ్వరవేదికపైకిఁ బోయితిన్. ౧౭ 980

చ. పరుల నడంచు బాణమును ♦ వైచె నతం డురుశక్తి మీఱ భీ
కరమగు నాశరంబు వడి ♦ గాఁడఁగ నే శతయోజనంబు లం

1 అజాతవ్యంజన శ్మశ్రుమాన్-అనిమూలము. అనుత్పన్నయౌవనలక్షణః-అనివ్యాఖ్య. 2 శిఖీ కనకమాలయా-అనిమూలము. శిఖీ కాకపక్షధరః అనివ్యాఖ్య.

బరమునఁ బోయి యబ్ధిఁబడి ♦ ప్రాణము లుండుట నెట్లొ వచ్చితిన్
మరలి, యతండు వీరుఁడయి ♦ మానె వధింపఁగ భీతుఁడంచొగిన్. ౧౯ 981

తే. నాయనా! రావణా! విను ♦ నన్నతండు
చంపనొల్లక దయఁబూని ♦ సాగరమునఁ
బడఁగ బాణంబువైచె నా ♦ బాణవేగ
ముననె యంబుధిఁ బడి మూర్ఛ ♦ మునిఁగినాఁడ. ౨౦ 982

[1]మ. శరవేగంబునఁ బోయి వోఁతయిన యా♦సంద్రంబునన్ నీట నా
తురతం బొందుచు భీతిమీఱఁ బడి భ్రాం♦తుల్ చాల బాధింపఁగాఁ
జిరకాలంబున నేను దెప్పిరిలి యా♦చింతన్ భవత్పాలిత
స్థిరలంకాపురిఁ జేరితిన్; మదిని యో♦జింపంగఁ జిత్రంబగున్. ౨౧ 983

సీ. బాలుఁడు రాముఁడ♦ప్పటి కకృతాస్త్రుండు నక్లిష్టకర్ముఁడౌ ♦ నట్టులుండి
యే ననుబోఁటినే ♦ యెంతయుశక్తిచే నట్లెగఁజిమ్మె స♦హాయులైన
దనుజులఁ బడఁగూల్చెఁ ♦ గనుక నే వలదని వారించుచున్నాఁడఁ ♦ బలుకుదీని
వినక రామునితోడ ♦ వే పగఁ గొనుదువయేని భూరివిపత్తు ♦ నిపుడె పొందఁ
తే. గలవు; [2]క్రీడారతుల్ మీఱఁ♦గా సభలను
గూడుచుం బండుగులు చేసి ♦ కూర్మిఁ గనుచు
శర్మములఁ దేలుచున్న రా♦క్షసులకెల్ల
సకలకష్టములం గూర్పఁ♦జాలు దీవు. ౨౨ 984

సీ. ప్రాసాదములు హర్మ్య♦పటలముల్వెలయంగ ద్వారంబులందుర♦త్నములతోడఁ
దగు నలంకారముల్ ♦ తనరార నున్నలంకాపురి రాముని♦కాంతకైన
హేతువుచే నశి♦యింపఁగఁ జూడఁగాఁ గలవు; రావణ! సర్ప♦ములు చెలంగు
మడుఁగున నుంటచే ♦ మత్స్యములుంగూడ గరుడభక్షితములై ♦ కడునశించు
తే. కరణిఁ బాపము లొనరింపఁ♦గాఁ దలంప
నట్టి శుద్ధాత్ములునుగూడ ♦ నకట! పాపు
లను దగం గూడుటన్ వార♦ల యఘదోష
మునను దారు నశింతురు ♦ ఘనులు నయ్యు. ౨౩ 985

చ. ఘనతమభూషణంబులను ♦ గ్రాలుచు దివ్యసుచందనంబు మే
న నలఁది మించు రాక్షసులు ♦ నాథ! భవత్కృతదోషయుక్తి నా
తని శరసంహతిం గనుచుఁ ♦ దద్దయుఁ గూలుదు రీవు చూడఁగా;
దనుజులు చావఁగా మిగిలి ♦ తమ్మొగిఁ బ్రోచెడువారు లేమిచేన్. ౨౪ 986

1 పాతితోఽహం తదా తేన గంభీరే సాగరాంభసి - అనిమూలము. 2 క్రీడారతివిధిజ్ఞానాం సమాజోత్సవశాలినామ్- అనిమూలము.

చ. వనితలఁ బాసి కొందఱును ♦ భార్యలతోడనె కొందఱున్ భయం
బున దశదిక్కులం బఱువఁ ♦ బూనఁ గనంగల వీవు రావణా
మనపురమెల్ల రామశర♦మండలసంవృతమై కృశానుదీ
ప్తినికరసంయుతంబగుచుఁ ♦ దెప్పున మండెడు నిండ్లతోఁ గనుం
గొనభయదంబుగా వెలయుఁ ♦ గుంది కనంగల వీవు చక్కఁగాన్. ౨౯ 987

ఉ. ఇందును సంశయంబు గల♦దే విను రాజ! పరాంగనామణిం
బొందుటకంటె వేఱొకటి ♦ భూరితరాఘము లేదు సుమ్ము నీ
కుం దలఁపంగఁ బెండ్లియయి ♦ కూరిమిఁ బాయక వేయిమంది యా
సుందరు లున్నవారు గద! ♦ చొక్కి రమింపుము స్వేచ్ఛవారితోన్. ౩౦ 988

క. దనుజేంద్ర పరస్త్రీరతిఁ, గనకుము వంశమును నీదు ♦ గౌరవమును భూ
మిని సంపదఁ బ్రియజీవిత,మును గాచుకొనంగఁ దగును ♦ బూనిక మీఱన్.

క. చిరకాలము సుభగతచేఁ, బరఁగెడు భార్యలను గూడి ♦ బహుభోగములన్
గర మనుభవింపు మిత్రో,త్కరములతో సుఖముఁ బొందఁ♦గాఁ గోరినచోన్.

క. రాముని కపకారం బిఁక, నేమాత్రము చేయవల ద♦హీనగుణాఢ్యా!
నీమేలు గోరి చెప్పెదు, నామాటను వినక రాము♦నాతిన్ బలిమిన్. ౩౨

ఆ. పట్టుకొనుదువేని ♦ బాంధవులను నీదు, బలము నాయు వతని ♦ బాణములకు
నప్పగించి యముని ♦ యాలయమును జేరఁ,గలవు నమ్ము నాదు♦పలుకు దీని.౩౩

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

మారీచుఁడు రావణునకు రామునిచరిత్రమును జెప్పుట.

సీ. అపుడు రాముఁడు బాల్య♦మందు నన్నునదెట్లొ విడిచెనాతనికిని♦ప్పుడువయస్సు
వచ్చిన దీవలి♦వార్తను జెప్పెద *మాఱాడకుండ నా♦మాట వినుము;
బాలుఁడౌ రాముని ♦ బాణఘాతము నొంది యంత నూరకయుండ♦కట్టె నేను
మరలను మృగరూప♦ధరులైన యిద్దఱు దనుజులతోఁ గూడి ♦ దండకాట
తే. విని బ్రవేశించితిని; దీప్త♦వివృతజిహ్వ
గ్రాలఁ బెనుకాయమును బూని ♦ ఘనభయంక
రముగ దంష్ట్రలు మెఱయ బ♦లము దనరఁగఁ
బలలభక్షకమృగమైతి ♦ వనిఁ దిరుగఁగ. ౩ 993

చ. అనలునియొద్దఁ బావనము♦లై తగు తీర్థములందుఁ జైత్యభూ
జనికరసన్నికృష్టమున ♦ సాధ్వసరూపముఁ దాల్చి యెంతయున్

---

* తచ్ఛ్రుణుష్వ నిరుత్తరం-అనిమూలము.

మునుల నదల్చుచున్ దిరుగఁ ♦ బూనితి నివ్వనమందు ధర్మని
ష్ఠను జరియించు మౌనులను ♦ జంపుచుఁ దద్రుధిరంబుఁ ద్రావుచున్.౪॥ 994
క. పలలంబుల భక్షించుచు, ఖలమతిఁ గ్రూరుండ నగుచు ♦ భూసురమౌనీ
శుల మాంసమె యశనముగా, బలువిడి వనచరుల నెల్ల ♦ బాధించుతమిన్. ౫॥
తే. నెత్తురునె త్రావి మిక్కిలి ♦ మత్తుఁడనయి
ధర్మములఁ బాడుసేయుచుఁ ♦ దగ నొకతఱి
మౌనియాకృతిఁ బూని ధ♦ర్మమునె యాచ
రించుచుండిన రాము న♦రిందముని. ౬॥ 996
క. జనకజను మహాభాగను, ఘనుఁడు మహారథుఁడు నోచుఁ ♦ గ్రాలు సుమిత్రా
తనయునిని జేరఁబోయితి, దనుజేంద్రా! మృగతనువును ♦ దాల్చిన నేనున్. ౭
సీ. కఱకుఁగొమ్ములు గ్రాలఁ ♦ గా మున్ను గొట్టిన దెబ్బను మదినిఁ జిం♦తించిమిగుల
నాగ్రహంబును బొంది♦యావైరమును నెన్ని బుద్ధిసంపద లేమి♦బుధనుతుఁడయి
తాపసుండయి నియ♦తంబగు నాహారమును గొని భూతాళి♦కిని హితంబుఁ
గోరుచు బలశాలి ♦ యా రాముఁ గని వీఁడు తాపసివేషమ్ము ♦ దాల్చినాఁడు
తే. కాన నన్నేమిచేయఁగాఁ ♦ గలఁడటంచు
జంపఁగాఁ బూని యురవడి ♦ సాహసంబుఁ
జూపఁగాఁబోయితిని; నన్నుఁ ♦ జూచి యతఁడు
ధనువు సారించి బలమునఁ ♦ గనలుచు వడి. ౮॥ 998
క. గరుడానిలనాదంబున, బరుగిడునస్త్రత్రయంబుఁ ♦ బగవారిని వే
పరిమార్చుదాని విడిచెను, బరమక్రోధమున నన్ను ♦ భంజించుతమిన్. ౧౦॥
క. కులిశంబురీతిఁ గఠినం,బులు గాఁ దగి రక్తపాన♦మును జేయునవై
యలఘుగతిన్ నతపర్వం,బులునయి యామూఁడు బాణ♦ములు నొక్కమొగిన్.
క. చనుదెంచ నంత నేనును, మును రాముని తీవ్రబాణ♦ములఁ జిక్కి భయం
బును గన్నవాఁడఁ గాన న,తనిశౌర్య మెఱింగి యుండఁ ♦ దగఁదని పెలుచన్.
క. పరుగెత్తితి శ్రీరాముని, శరము పలాయితునిఁ జంపఁ ♦ జనదను నియతిం
బరఁగుటఁ దద్బాధను గన,క రయంబునఁ బాఱినాఁడఁ ♦ గ్రవ్యాదేశా. ౧౨॥
చ. దనుజులు వారలిద్దఱును ♦ దద్భుజశౌర్య మెఱుంగకుంట మా
ర్కొని హతులైరి; నేను నటఁ ♦ గ్రూరశిలీముఖముక్తి నెట్టులో
గని యనుసంతతుల్ నిలువఁ♦గాఁ జెడుకార్యములెల్ల మాని యో
గనిరతిఁ గాంచి మౌనినయి ♦ కాలముపుచ్చుచు నున్నవాఁడఁజూ. ౧౩॥ 1003
సీ. ప్రతిభూరుహంబున ♦ వల్కలంబులను గృష్ణాజినంబును దాల్చి ♦ యతులచాప
హస్తుఁడౌ శ్రీరాముఁ ♦ డత్యుగ్రపాశముల్ హస్తంబునం బట్టి♦నట్టి యముని
కరణి నాకింకను ♦ గనఁబడుచున్నాఁడు; రాముఁ డొక్కఁడె తరు♦వ్రజముచెంతఁ
గనఁబడుచుండుట ♦ గాదు భీతుండనౌ నాకు వేలుగ రామ♦నామధరులు

తే. కనఁబడుచు నున్నహారలీ ♦ కాననంబు
తన్మయంబుగఁ దోఁచెడి ♦ దనుజనాథ
యిదియుఁ దన్మాయఁగల్గిన ♦ యదియొగా ద
తండు లేనట్టితావునఁ ♦ దగ నతండె. ౧౭ 1004
చ. కనఁబడుచున్నవాఁడు స్మృతి ♦ గల్గిన యప్పుడెకాదు స్వప్నమం
దును రఘురాముఁడే యెదుటఁ ♦ దోఁచును గావున భీతిఁ జెంది యిం
కను బహుభంగులన్ వెతలఁ ♦ గాంచుచుఁ బల్కుచునుందు రావణా
వినుమిట రామభీతిఁ గని ♦ వ్రేఁగెడు నేనును భ్రాంతినొందుటన్. ౧౮ 1005
సీ. ఆదిరేఫమ్మను ♦ నక్షరము గలరత్నరథాదులైన ప♦దములఁ గూడఁ
బ్రథమాక్షరము వినఁ♦బడినతోడనె రాము నాహ్వయమే చెప్ప♦నగునొయనెడు
భయముతోఁ చెదుఁ;దరు♦వాతివర్ణము విన్నయంత నేయాభయ♦మడఁగుచున్న;
దేను రాముని శక్తి ♦ నెంతయు నెఱుఁగుదుఁ గాన నాతనితోడఁ ♦ గలహమీవు
తే. సేయుటది మేలుగాదు నీ♦చేతఁగాదు, బలిని నముచిని నని వధిం♦పంగఁ జాలు
బలముగలవాఁడు సూ రఘు♦వరుఁడు నీవు, పగను దీర్పంగఁగోరిన♦వాఁడవైన.
క. ఆయనను మాఱుకొని యని, చేయుము కాకున్న సఖులఁ ♦ జెండినకృత్యం
బే యెడలఁ దలఁపకుండుము, [1]నాయన! ప్రాణయుతుఁజూడ♦ననుఁగోరుదు వేన్.
తే. అతనిముచ్చట నాచెంత ♦ ననవలదిఁక
జగమునన్ యోగ్యులై ధర్మ♦సాధనమ్ముఁ
జేయుచున్ దగు సజ్జనుల్ ♦ చెంతనున్న
యొరుల యపరాధములచేత ♦ నొక్కొమొగిని. ౨౦ 1008
క. పరిజనులతోడఁ దారును, గరము వినాశంబు నొందఁ♦గాఁ దగుదురునూ
పరికింప సాధువృత్తిని, శరణ్యమున నున్న నేఁ ద్వ♦దపరాధమునన్. ౨౧ 1009
తే. నాశమొందుదు; నేది మ♦నంబునందు
యుక్తమని తోఁచునో యట్లె ♦ యొనరుచుకొను
మింక నాజోలికిని రాన♦దేమి యైన
[2]నేను నీవెంట రా నిది ♦ నిశ్చయంబు. ౨౧౪ 1010
క. గురుతేజోధైర్యబల, స్ఫురణంబులు గల్గు రామ♦శుభ్రాంశునియం;
దరయఁగ నతఁడే దనుజో,త్కరమునకుం గాలసముఁడు ♦ కాకున్నె యిఁకన్?.
సీ. ఒకరికిఁ గష్టంబు ♦ లొదవించు కార్యముల్ చేయఁడు రాముండు ♦ సిద్ధమిద్ది
శూర్పణఖ విరూప ♦ నేర్పడఁ జేసినకతన యుద్ధముచేయఁ♦గా నచటికి
వచ్చిన ఖరుని జం♦పఁగ లేదె యందువే వినుము శూర్పణఖ సీ♦తను వధింపఁ
బోవ నట్లొనరించెఁ♦బూని దానికినయి ఖరుఁడు మార్కొనఁబోవఁ♦గావధించె

1 యది మాం ద్రష్టు మిచ్ఛసి-అనిమూలము. జీవితు మిచ్ఛ సీత్యర్థః అనివ్యాఖ్య. 2 అహం త్వా నానుయా మిహ-అనిమూలము. దీనియర్థమే యిట విస్తృతము.

తే. నిందు రఘురాము నపరాధ ♦ మేమియున్న
ది? నిజముగఁ జెప్పుమా; నేను ♦ దివిరి బంధు
హితముఁ గోరినవాఁడను ♦ సతతముగుటఁ
బరమహితవాక్యమును దీనిఁ ♦ బలికినాఁడ. ౨౮ 1012

తే. ఇట్టిపల్కుల గొనవేని ♦ యెల్లబంధు
వులను గూడి రణంబున ♦ నలఘురాము
శరములకుఁ జిక్కి నీయసు♦సంతతులను
విడువఁగల విది నిక్కమా ♦ వినుము దీని. ౨౯ 1013

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౪౦-వ సర్గము.

మారీచుని పల్కుల నిరాకరించి రావణుఁడు సహాయముగ రమ్మని నియమించుట.

మ. అని మారీచుఁడు యుక్తియుక్తముగ నె♦ల్లైనన్ మరల్పంగ నే
యనుమానంబును లేక చెప్పినను దై♦త్యాధీశుఁ డవ్వాక్యమున్
వినఁడయ్యెన్ మరణింపఁ గోరునతఁ డు♦న్మత్తిన్ దగన్ మందుఁ గై
కొననట్లే మఱి కాలచోదితుఁడునై ♦ గోపంబు నిండారఁగన్. ౧ 1014

క. అనపాయముగాఁగ సుఖం,బును గల్గఁగఁ జేయునదిగఁ ♦ బొల్చెడు వాక్యం
బును మారీచుఁడు పల్కఁగ, వినియు నతనితోడఁ బరుష♦వృత్తి తగంగన్.

తే. ఎంతయు నయుక్తముగఁ బల్కె ♦ నిట్టు లనుచు;
నోరి మారీచ! రాజుగా ♦ నొప్పు నావి
షయమునన్ నీవనుచిత ని♦స్సారవచన
మును దగం బల్కితివిగ భీ♦తిని ద్యజించి. ౨ 1016

తే. అట్టివాక్యంబు లూషర♦మందు నాటి,నట్టి బీజంబువలె ఫల ♦ మందఁజాల;
వతఁడు నిష్కారణముగ ఖ♦రాదిదనుజు,లనువధించిన దుశ్శీలుఁ♦డనఁగఁదగఁడె.

క. అరయఁగ మూర్ఖుఁడు మఱియున్, నరుఁడగుఁజు మ్మతనితోడ ♦ నాకుండగునే
దురమొనరించుట కానం, దరుణీమణి బలిమిఁగొనఁగఁ ♦ దప్పదు నాకున్. ౩

సీ. అంగనామణ్యప♦హరణమునుండి నన్ మరలించి యతనితో ♦ దురముసేయఁ
బురికొల్పుటను నది ♦ పోల నీమాటల కెంతమాత్రము శక్య ♦ మెట్టు లగును!
గాన నాతని కిటఁ ♦ గాంతాపహరణమే తగినట్టి ప్రతికృతి♦యగు; నతండు
మూర్ఖుఁడెట్లని ప్రశ్న♦మును జేయుదో యొక్క ప్రాకృతకామినీ♦వాక్యమువిని
తే. సఖుల రాజ్యంబు జననిని ♦ జనకు విడిచి
వనముఁ జేరెను గద; ఖర♦దనుజుఁ జంపి

నట్టి యారాఘువునకుఁ బ్రా♦ణాళికంటె
నింపుగా నున్నసీతను ♦ నిపుడె తెత్తు. ౧౯ 1019

క. కనుఁగొనుచుండ నీవుండఁగఁ, జని తెచ్చెద బలిమి మెఱయ ♦ సాధ్వీమణినం
చని ప్రతినచేయువాఁడను, వినుమా! మారీచ! తీవ్ర♦విషయము దీనిన్. ౨౦

చ. మనమున నిశ్చయించుకొని ♦ మార్పు నొనర్పకయుండఁ జేయఁబూ
నిన నను నిర్జరేంద్రుఁడును ♦ నిర్జరదైత్యులు వచ్చినన్ మర
ల్పను గడుఁజాల; రే నిపుడు ♦ పట్టినకార్యము నిశ్చయింపుమా!
దనుజవతంసమా! యెటులు ♦ తప్పక తీర్పఁగనౌనొ పూనికన్. ౨౧ 1021

తే. ఇందు గుణమేది? దోష మ♦దేది? దాని
నెట్లు సాధింపవచ్చు నిం♦దే దపాయ
మనుచు నిన్నేను బ్రశ్నించి♦నట్టులైన
నిట్లు చెప్పంగవచ్చు నీ ♦ వింతసేపు. ౨౨ 1022

సీ. సంపత్తిఁ బడయు వాం♦ఛను గల్గియున్నట్టి పండితుండౌ మంత్రి♦వరుఁడు తనను
బ్రభువు ప్రశ్నించిన♦భక్తిఁ జేతులు మోడ్చి మదికిఁ దోఁచినయట్టి♦మాటఁ జెప్ప
కొనవలయును భూమి♦పునకు హితంబును జెప్పునప్పుడుగూడ ♦ క్షితిపుమదికి
నొగి విరుద్ధముగాక ♦ యుండునట్లుగ నుపచారపూర్వకముగ ♦ శ్రావ్యముగను
ఆ. హితముగను జెలంగు ♦ నింపైనమాటలు, పలుకవలయు విహిత♦వాక్యమైన
నది తిరస్కృతిగను ♦ ననువదింపంబడు, నేని గౌరవార్హుఁ ♦ డైనరాజు. ౨౩

క. మానవివర్జిత మగుటన్, దానిన్ మెచ్చుకొనఁ డమిత♦దర్పముగల యా
మానితులగు నృపతులు వైశ్వానర దేవేంద్ర వారి♦పతిరూపములన్. ౨౪

తే. చంద్ర యమరూపములఁ దాల్చి ♦ యుంద్రు, దనుజ!
యగ్నివేఁడిమి, నింద్రు శౌ♦ర్యంబు, వారి
పతి ప్రసన్నత, సరసిజ♦వైరి చల్లఁ
దనము, యమునిదండమ్మును ♦ దాల్చియుంద్రు. ౨౫ 1025

క. కావున నేమఱకయె సర్వావస్థలయందు మిగుల ♦ నాదృతి మీఱన్
భూవిభుల గౌరవించుచు, వేవిధులం బూజచేయ ♦ విహితము సుమ్మీ. ౨౬

క. తెలియక పార్థివధర్మంబుం నీ వజ్ఞానమందు ♦ మునిఁగి కుమతితం
జెలఁగి త్వదాశ్రమమున కిమ్ములవచ్చిన నన్నుఁ బరుష♦ములఁ బల్కుదువా.

చ. పరుషము లాడఁగోరుటిది ♦ పాడియె; యిందిపుడేదిదోషమో?
పరమగుణంబదేదొ? తగఁ ♦ బల్కు మటంచు వచింపలేదు; ని
న్నరసి యొనర్పఁగాఁదగునె ♦ యంచును నే నడుగంగఁబూన నీ
తరుణమునందు నింతపనిఁ ♦ దప్పక చెప్పితి దాని నీవిఁకన్. ౨౮ 1028

ఆ. అమితవిక్రమంబు ♦ నందినవాఁడవు, గాన నాడుమాటఁ ♦ గాదనకయె

చేసి తీఱవలయుఁ ♦ జిత్తవిభ్రాంతిచే, మాఱుపల్కరాదు ♦ మాననీయ!. ౧౯౺

సీ. ఆకార్యమేమని ♦ యడిగెదో? యీమహా
కార్యంబునందీవు ♦ కడఁగి నాకు
సాహాయ్యముం జేయఁ♦జనుఁ దద్విధానంబు
వచియింతు వినవయ్య! ♦ ప్రచురధైర్య!
వెండిచుక్కలచేత ♦ వింతఁగాఁ జిత్రింపఁ
బడిన బంగరుజింక♦వపువుఁ దాల్చి
యతనియాశ్రమసీమ ♦ కరిగి జానకిమ్రోలఁ
జరియింపుమా యంతఁ ♦ దరుణికెట్లు

తే. మిగుల నాసక్తి నీపయి ♦ మించునో యటు
వంటి యాశను గల్గించి ♦ వలసినట్టు
లంత నీదారిఁబట్టిను ♦ యరుగవచ్చుఁ
గనకమయమైన మాయామృ♦గమగు నిన్ను. ౧౮౺ 1030

క. కనినంత జాతవిస్మయ,మున సీతయు "దీనివేగ♦ముగఁ దెచ్చి ముదం
బున నాకిమ్మా" నాథా!, యని రాముని నడుగఁగలదు ♦ హరిణాక్షి! తమిన్.

మ. నినుఁ బట్టన్ రఘునాయకుం డనుజు నిం♦తిన్ వేగమే పాసి వ
చ్చినమీఁదన్ గడుదూరమేగి యకటా ♦ సీతా! సుమిత్రాత్మజా!
యని యారాముని కంఠనాదముగనే ♦ యారావముం జేయుమా
విని యప్పల్కను లక్ష్మణుండు మదిలో ♦ విభ్రాంతి యానన్ ద్వరన్. ౨౦౺

క. జనకజతన్ బురికొల్పఁగ, ఘనమతియతఁ డన్నయందుఁ♦గల మైత్రిని నా
తని దారిఁబట్టి పోవును;, జన నవ్వారలిటు దూర♦సరణికి నంతన్. ౨౧౺ 1033

క. సురపతి శచినిం దెచ్చిన, కరణిన్ సుఖరీతి రాము♦కాంతను దెత్తున్
సరిగా నాయీచెప్పిన, సరణిన్ నెఱవేర్చి దీని ♦ స్వచ్ఛందగతిన్. ౨౨౺ 1034

తే. అరుగుమా! సువ్రతా! రాజ్య♦మందు సగము
నేను నీకు నొసంగుదు ♦ దీనిఁ దీర్ప
నందమగు మృగరూపంబు ♦ నంది దండ
కాటవికిఁ బొమ్ము సౌమ్య! నే ♦ నరదమెక్కి. ౨౩౺ 1035

క. నిను వెంటనంటి వచ్చెద, ననిసేయక యెట్టితిశు ♦ నాత్మజకాంతం
గొని బలిమి రాము వంచిం,చి నినుం గూడుకొని కార్య♦సిద్ధిం గనుచున్. ౨౪

క. పురమునకు మరలి పోయెదఁ, ద్వరపడి యీకార్యమీవు ♦ తగ నొనరుపవే
నిరయమున నిన్నుఁ జంపుదుఁ, గరుణం బూన నిఁక నిన్నుఁ ♦ గావఁగ దనుజా!.

క. బలవంతంబుననైనను, దొలఁగక యుండంగ నిన్నుఁ ♦ దోరవుశక్తుల్
తొలఁగఁగ బంధించియు నిమ్ములఁ జేయించెదను గార్య♦ముం దీనిఁ జుమీ.

క. జనపతికి విరుద్ధముగాఁ, బనిచేసెడు నాతఁ డెట్టి ♦ పట్టునను సుఖం
బును గాంచలేఁడుగద! రా,మునియొద్దకు నీవు పోవఁ ♦ బూనుదు వేనిన్. ౨౬
క. నిలిచిన నిలుచును బ్రాణం,బు లొక్కతఱి, సంశయంబె ♦ పో మృత్యువు; నీ
వలయక నాతోఁ బగఁగొనఁ, దలఁచితివా మరణ మిపుడె ♦ తప్పదు సుమ్మీ.
క. ఇదియిట్లై జరగఁగలదని, మది నూఢిగ నిశ్చయించి ♦ మఱి యాద్వయి నీ
కెది హితమని తోఁచునొ య,య్యది చేయుము మేలుగీళ్ల ♦ నరయుచు దనుజా.

నలుబదియవ సర్గము సంపూర్ణము.

---

౪౧ - వ సర్గము.

మారీచుఁడు రావణునకు మఱల హితోపదేశము చేయుట.

చ. అని యిటు లాదశాననుఁ డ♦హంకృతి మీఱఁ బ్రభుత్వచిహ్నముల్
గనఁబడఁ జేసి తీఱఁదగుఁ ♦ గార్యమటంచు విరుద్ధరీతి నా
జ్ఞను వడిఁ జేయఁగా మది వి♦చారము మీఱఁగఁ దాటకాసుతుం
డనియెను రాక్షసేంద్రుఁగని ♦ యత్తఱిఁ దీవ్రతరోక్తు లొప్పఁగన్. ౧ 1042
సీ. ఏపాపకర్ముఁడో ♦ భూపాల! నీకు నీతనయులకును రాజ్య♦మునకు మంత్రు
లకు వినాశనము గ♦ల్గఁగఁజేయు నీయుపాయము నీకు నుపదేశ ♦ మాదరమున
నిచ్చినాఁడో? దను♦జేంద్ర! నీవు సుఖంబుగా నుండుటను బాప♦కర్ముఁ డెవఁడు
కనఁజాలకున్నాఁడొ? ♦ కాలుపురమునకు ద్వారమువంటి యీ♦తగనికార్య
తే. మునకు బోధించెనో పూను♦కొనఁగ నెవఁడు
శౌర్యహీను లదెవ్వరో ♦ శత్రువులుగ
దనుజులుందురు నిజమిది ♦ తలఁప బలము
గల్గు రామునిచేతిలోఁ ♦ గరము చిక్కి. ౨ 1043
క. నీవు నశింపఁగఁ జూడం,గా వారలు కోరుచుంద్రు♦గద? దశవదనా!
కేవలవైరియు నివ్విధి, గావింపం డందు నీచ♦కర్ముం డెవఁడో. ౩ 1044
తే. ఇట్టియత్నంబు నీకు నీ♦వే యొనర్చి
నాశమొందంగవలెనను ♦ నాశయమున
నహితవాదియునై యిట్టి ♦ యపథమునఁ ద
గంగ నుపదేశమిచ్చెను ♦ గాదె చెపుమ. ౪ 1045
తే. శాస్త్రలోకవిరుద్ధమా♦ర్గమునఁ జనెడు, నిన్ను నీమంత్రు లెవ్వరు ♦ నిగ్రహింప
కున్నవా రేకదా! కాన♦నొక్కమొగిని, వారలందఱు నిక్కంబ♦వధ్యు లిపుడు.
చ. ధరణిపుఁ డిచ్చవచ్చిన వి♦ధంబునఁ బోవుచుఁ గాపథంబునం
దిరుగఁగఁ బూనునేని సుమ♦తిం దగు మంత్రిసమూహ మాతనిన్
బరిపరి నిగ్రహింపఁదగు ♦ వారలు దుష్పథమొంది స్వేచ్ఛనం
చరణము సేయు నిన్నడఁపఁ♦జాలక యూరకయుండు టేలొకో?. ౬ 1047

క. దనుజేంద్ర! విజయశీలా!, విను రాజు సమస్తదోష♦విరహితుఁడై యుం
డినఁ దన్మంత్రులు ధర్మం,బును గామముఁ గీర్తి నెపుడు ♦ పొందుదురు సుమీ.

సీ. నృపతి దుర్గుణయుక్తుఁ♦డేని మంత్రులకు ధర్మాదులం దొక్కటి ♦ యైనఁగలుగ
దవ్వియన్నియుఁ జూడ ♦ వ్యర్థంబులే రాజు నిర్గుణుఁడైనచో ♦ నిఖిలజనులు
వ్యసనంబులం గాంత్రు;♦వసుమతీశుఁడె ధర్మ,జయమూలమును సుమీ; వి♦జయసుశీల
యట్లాటచేత స♦ర్వావస్థలందును బార్థివు రక్షింప♦వలయుఁ గ్రూరుఁ

ఆ. డైనఁగాని ప్రజల ♦ కండఱకుం బ్రతి,కూలుఁడైనఁగాని ♦ కుటిలుఁ డగుచు
నింద్రియాళిఁ గెలువ♦నే లేకయుండినఁ,గాని ధరణిఁ గావ♦గలఁడె ? నృపుఁడు.

తే. తురగములు మందసారథి ♦ తోల విషమ
భూమి వేగంబు మీఱంగఁ ♦ బోయి యచట
నతనితోఁ గూలునట్టు ల♦త్యంతతీవ్ర
యోజనలుగల మంత్రులుఁ ♦ నుర్వి విభుఁడు. ౧౧౹ 1050

సీ. అసమర్థుఁడగుటచే ♦ నన్నివిధంబులఁ దమ భాషములు వినఁ ♦ దలఁచునేని
యతనితోఁ గూడి న♦ష్టాశయులగుదురు; నీతిమార్గమునందు ♦ నిష్ఠతనర
ధర్మము నెఱపుచుఁ ♦ దగు సాధువులు పెక్కుమంది యన్యుల నమ్మి♦యట్టివారి
యపరాధములచేత ♦ నఖిలపరిచ్ఛదయుక్తంబుగాఁ దాను ♦ నొక్కరీతి

ఆ. వరుస నాశమొందు; ♦ రరయ మేఁకలు తమ
వైరియైన నక్క♦పాలనమున
నుండునేని నాశ ♦ మొందునట్లుగఁ గ్రూరుఁ
డయి విరోధియయిన ♦ యధిపుఁ గొలిచి. ౧౪ 1051

క. పాలింపఁబడదు రేని మ,హాలక్షణహీన! పెంపు ♦ నందక నాశం
బేలికవలనం గాంతురు, కూళవు నీ వింద్రియముల♦కున్ లోఁబడుచున్. ౧౪౹

క. కుమతివయి యుంట నీదువ,శమునం దగు దనుజులెల్ల ♦ క్షయముఁ గనుదు; రీ
సమయమునఁ గాకతాళీ,యముగా నాకీవిపత్తు ♦ హా! కలిగెఁ గదా. ౧౫౹

ఆ. అతిభయంకరమగు♦నట్టి యీకార్యము, పొసఁగెఁ గాన నేను ♦ బొగులవలసి
నట్టిదేమి లేద ♦ యైనఁ గావలెనని, పృథువిపత్తుఁ దెచ్చి♦పెట్టుకొనుట. ౧౬

క. నీవే బంధుయుతంబుగఁ, జావంగల విట్టి నిన్ను ♦ స్వాంతంబుననే
భావించి దుఃఖమొందం, గావలసియె యున్న దిపుడు ♦ క్రవ్యాదవరా!. ౧౬

క. నీ వుండ లేదె యనినన్, భూవిభుఁ డాతండు నన్నుఁ ♦ బొలియించి తగన్
రావణ! నిను శీఘ్రంబుగ, నే వధియించున్ నిజంబ ♦ యిదె నీరిపుచేన్. ౧౬౹

క. పొలియింపఁబడుదుఁ గావున, నిలఁ గృతకృత్యుండ నగుదు;♦నిఁక రాముని గ
న్నులఁ గాంచినంత నన్నుం, బొలిసినవానిగనె యెంచఁ♦బోలును నీకున్. ౧౭౹

క. జనకజ హరించినంతనె, నిను బాంధవగణముతో న♦సిం బొలిసినవా

నినిగనె తెలియుము; నీవిఁక, ననుఁగూడి తదాశ్రమంబు♦నకు నేగి వెసన్.
క. సీతను దెత్తువయే నిఁక,భూతలమున బ్రదికి యుండఁ♦బోవు టసృత మా
నీతో నేనుం దెగుదును, ఖ్యాతిం దగు లంకగూడ ♦ నష్టే చెడుఁ జూ. ౧౯
క. దనుజులు జీవింపరు; దైత్యనికాయేశా! భవద్ధి♦తంబును మదిలో
ననిశముఁ గోరుచు వలదని, వినయంబునఁ బల్కుచున్న ♦ వినవిదియేమో?.
తే. పలుకులియ్యవి, పాలింపఁ♦బడకయున్న, వకట! నీచే గతాయుషు♦లౌమనుజులు
ప్రేతకల్పులె కావునఁ ♦ బీనుఁగువలె, మిత్రవాక్యంబు వినరిది ♦ మేలటంచు.

నలుబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

-రావణుతోఁ గూడిపోయి మారీచుఁడు మాయామృగ మగుట.-

క. అని మారీచుఁడు దనుజేంద్రునితోడం బల్కి రావ♦ణునివలని భయం
బున దుఃఖితుఁడై పోవుద,ముని మఱియుం బల్కె నార్తుఁ♦డై తడఁబడుచున్.
క. శరచాపంబుల ఖడ్గము, ధరించి ననుఁ జంప నాయు♦ధముఁ దొడిగిన భూ
వరుకంటఁ బడఁగవలసెన్, మరలన్ దానన్ దనంత ♦ మాయు నసువులున్.
క. కనినంతనె నా ప్రాణము, లనుమానము లేకపోవు; ♦ నతని యెదుటికిం
జని పౌరుషమును జూపుచుఁ, దనయసువులతోడ మరలు ♦ ధన్యుఁడు గలఁడే.
తే. ఎట్టివాఁడైన మరలలేఁ ♦ డిద్ది నిజము;
యమునిదండహతుండవై ♦ యంతమొంద
నున్నవాఁడవు నీవు నే ♦ నొక్కఁడను భ
వాదృశుండను నిన్నేమి ♦ పలుకుదు నిఁక. ౩ 1065
క. కానిపథంబునఁ బోవం, బూనిన యీదుష్టబుద్ధి ♦ పుట్టిన నిన్నున్
నే నేమందుం బోయెద, *నేనిదిగో నీకు శుభము ♦ లెసఁగుంగాఁతన్. ౪ 1066
క. అని మారీచుఁడు పల్కఁగ, విని మిక్కిలి సంతసిల్లి ♦ బిగ్గఁ గరములం
దనివారఁ గౌఁగిలించుచు, ననియెన్ రావణుఁడు తృప్తి ♦ యలరుచు నుండన్.
క. నీవిట్లు వీరధర్మము, భావించి వచించినట్టి ♦ వాక్యముఁ గనఁగా
నావంటివాఁడు పల్కిన, నేవిధమున నుండునట్టు♦లే యున్నది సూ. ౫౪ 1068
తే. ఇపుడు నీవు మారీచుఁడ ♦ వింతకు మును
మఱొక దనుజకుమారుని♦మాడ్కి నుంటి
వమల రత్నాభిమండితం♦బై పిశాచ
వక్త్రఖరములఁ బూన్చిన ♦ పరరథంబు. ౬౪ 1069

---

* స్వస్తితేస్తు నిశాకర-అనిమూలము.

క. తనరారెడు నీయరదం,బును నాతోఁ గూడి శీఘ్ర♦ముగ నెక్కుము; చ
యన సీత కాసఁ గొలిపిన, యనంతరమె నీవు స్వేచ్ఛ ♦ నరుగుము సఖా!.
క. నే నారాఘవు లిర్వురు, జానకి విడనాడి తొలఁగి ♦ చన నెవ్వరునుం
గానంబడనితఱిఁ వే, మానినిఁ గొని తెచ్చువాఁడ ♦ మారీచ! తమిన్. ౧
తే. అనియె; మారీచరావణు ♦ లంతవోవ్వను
యాన మట్లున్న దివ్యమా ♦ స్యందనంబు
నెక్కి యాయాశ్రమము వీడి ♦ యెలమి మీఱఁ
జనిరి వేగముగా నట్లు ♦ దనుజయుగము. ౯ 1072
క. కనుఁగొనుచుఁ బత్తనంబుల, వనముల, శైలముల, ద్వీప♦వతులన్, రాష్ట్రా
ళిని, నగరంబులఁ బోయిరి;, దనుజేంద్రుం డిట్లు దనుజ♦తల్లజుతోడన్. ౧౦౪
క. అరుదెంచి దండకాటవి, కరుదా రామాశ్రమంబు ♦ నందుం గనియెన్
సురవైరి కనకమయమగు, నరదంబును డిగ్గి ప్రీతి ♦ యలరఁగ నంతన్. ౧౧౪
తే. తాటకాసుతుహస్తంబుఁ ♦ దనకరములఁ
బట్టుకొని ప్రియమిత్ర! రం♦భాద్రుమాభి
వృతముగానున్న యాశ్రమ♦మిదిగో యిందె
జానకీపతి యుండును ♦ దీనిఁ గనుము ౧౨౪ 1075
క. మన మేటికి వచ్చితిమో, పని దానిన్ వేగ తీర్ప♦వలయుం జుమ్మీ;
యని పలుకన్ మారీచుఁడు, విని మృగరూపంబుఁ దాల్చి ♦ వింతగతులతోన్.
క. శ్రీరాముని యాహాస, ద్వారంబునఁ దిరుగుచుండెఁ; ♦ దన్మృగరూపం
బారయ నద్భుతదర్శన,మై రమ్యం బగుచుఁ జూడ ♦ నమువుగ నుండెన్. ౧౪౪

సీసమాలిక:—

ఇంద్రనీలాకృతి ♦ నెసఁగు శృంగాగ్రముల్ వెలయంగ మోమున♦విమలరుచిర
సితనీలరేఖలు ♦ చెలఁగుచు నుండంగ నాస్యపుటద్వయ♦మందు నొకటి
యరుణపద్మాకృతి ♦ నమర వేఱొకటి యుత్పలవర్ణమగుచు నం♦దంబు గులుక
నింద్రనీలోత్పలా♦కృతిఁ గర్ణయుగ మొప్పఁ గించిదభ్యున్నత♦గ్రీవ మలర
హరినీలదళసమా♦నాధర మొప్పంగ శశికుండవజ్రైక♦సన్నిభోద
రము పొల్పు మీఱఁగ ♦ రమ్యమధూకపుష్పాభమై యొకపార్శ్వ♦మలరుచుండఁ
దక్కునంగంబులు ♦ తామరసవిలోల కేసరసములై ♦ భాసురముగ
నమరవైడూర్యర♦త్నాకృతిఖురములు మెఱయంగ జంఘలు ♦ మిగులఁ దనుతఁ
తే. దనరి వెలయంగ సంధిబం♦ధములు దృఢము
లగుచు విలసిల్లఁ బుచ్ఛోర్ధ్వ ♦ మమరనాథ
ధనువువలెఁ బలురంగులఁ ♦ దనరుచుండఁ
గనుఁగొనంగ మనోజ్ఞమై ♦ కాంతి వలరి. ౧౫ 1078

క. పలురంగుల రత్నంబుల, నలరుచు బిందువులు తనరు♦నట్లు మృగంబై
యల మారీచుం డుటజ,స్థలమున రమణీయరీతిఁ ♦ జయ్యనఁ దోఁచెన్. ౧౯

క. వనమును దానిన్ భాసుర,మునుగా నొనరించుచున్ బ్ర♦మోదముఁ గూర్పం
గనుజాలి దర్శనీయం,బు నగుచుఁ బలురంగులొప్పఁ ♦ బోలుచు తనువుతోన్.

క. జనకజకు నాస పుట్టం,గను జేయఁగఁ బూని పచ్చి♦కను మేయుచు మె
ల్లన నిందు నందుఁ బాఱుచుఁ,గనఁబడుచున్ బోవుచుండెఁ♦గడుఁ జిత్రముగన్.

చ. తనువున రూప్యబిందుసము♦దాయము చిత్రముగాఁగ నుండుటన్
గనుఁగొన నింపుగాఁ దనరి ♦ క్ష్మారుహకోమలపల్లవాళి నో
య్యన మునిపంక్తిచేఁ గొఱికి ♦ యాఁకలిచేఁ దినుచున్ జరించె; నిం
కను గృహరీతిగా నమరి ♦ క్రాలు ననంట్లకుఁ బోయి యవ్వలన్. ౨౨ 1082

ఆ. కొండగోఁగుచెట్ల♦కుం బోయి నిలుచుచు, మందగతులు మీఱ♦సుందరముగఁ
గానఁబడుచు సీతఁ ♦ గనఁదగు స్థలమున, కరిగి తిరుగుచుండె ♦ నందు నిందు.

చ. సరసిజకేసరప్రభల♦చందమునం దగు పృష్ఠకాంతితోఁ
బరఁగుచు నామహామృగము ♦ భద్రగతుల్ దగ రాము[1]నాశ్రమ
స్థిరఁ గడుదాపునన్ సుఖముఁ ♦ జెందినమాడ్కిఁ జరించుచుండె; ని
ర్భరణిఁ జరించి కొంతవడిఁ ♦ గన్పడకుండఁగఁ బోయి యంతలోన్. ౨౪

క. మరలం జనుదెంచి మహో,దరమునఁ జరియించు నొక్క♦తఱి నెచ్చటికో
యరిగి మఱికొంతవడి కా,ధరణికె తా మరలివచ్చుఁ ♦ దగునటు తిరుగున్. ౨౫

క. ఈరీతిన్ విహరించుచు, మారీచుఁడు గొంతసేపు ♦ మహిఁ గూర్చుండున్
గౌరవము తనర నుటజ,ద్వారంబున కరిగి యందుఁ ♦ దగు మృగగణమున్.

క. చేరఁగఁ జూచున్ మృగతను, ధారి మహారాక్షసుండు ♦ తన్ను మృగగణం
బారసి వెంటన్ రాఁగా, శ్రీరాముని పత్నిఁజూడఁ ♦ జెచ్చెఱ మరలున్. ౨౭

చ. అరుదుగ మండలాకృతుల ♦ నందుఁ జరించుచు నుండె; నావనిన్
దిరుగు మృగంబులెల్లఁ జను♦దెంచి మహాద్భుతరీతి నున్నదా
ని రమణఁ జేరఁ బోయి కరు♦ణించిన[2]మాడ్కిని మూరుకొంచు భీ
కరుఁడగు రాక్షసుం డితఁడు ♦ కాదు మృగంబని తా రెఱుంగుటన్. ౨౮

సీ. ఎల్లదిక్కులకేగె ♦ నీరీతి నవి పాఱ నాతఁడు మృగవధ♦మందు నిరతుఁ
డయ్యును దనభావ♦మప్పు డాచ్ఛాదింప నామృగంబులఁ దాఁకి♦యంత విడిచెఁ
గాని భక్షింపఁగఁ ♦ బూనఁడయ్యెను నప్డు భవ్యలోచనములఁ ♦ బరఁగుసీత
యంత నప్పుడె కుసు♦మాపచయంబునఁ దగులుకోరికమీఱఁ ♦ దరువుల పరి

1 ఆశ్రమస్థిరన్=ఆశ్రమభూమియందు. 2 ఉపాగమ్య సమాఘ్రాయ విద్రవంతి దిశోదశ. అనిమాలము. రాక్షసుం డితఁ డనునది భావము.

తే. సరమునకు వచ్చె సురుచిరా♦స్యయును మదిర
నయనయునునయి చెలువారు ♦ నాతిమిన్న
కర్ణికారద్రుమాశోక♦కమ్రచూత
ముఖ్యతరువులకడకును ♦ బోయెఁ గమిని. 3౧ 1089

క. పరమప్రమదారత్నం, [1]బరణ్యమున నుండఁగని ♦ యాజానకిచి
త్తరువువలె రత్నమయమై, వరమౌక్తికబిందుచిత్ర♦భవ్యతనువుతోఁ. 3౨

క. కనసందమైన యామృగ,మును గాంచెను; రుచిరదంత♦ముల నోష్ఠములం
దనరారు సీత విస్మయ,మున విచ్చిన కన్నుఁగవయు ♦ మోము వెలయఁగన్.33

తే. ధాతురూప్యమయంబులై ♦ తనరు వెండ్రు
కలను ముద్దులుగులుకు జిం♦కను విచిత్ర
ముగఁ గనంబడఁగా స్నేహ♦మునఁ గనియెను;
నంత మాయామృగంబు రా♦మాంగనఁ గని. 3౪ 1092

చ వనమును దాని దేహరుచి ♦ భాసిలఁ జేయుచుఁ జిత్రరీతిగాఁ
గనఁబడి సంచరించె; జ♦నకప్రభుకన్య యదృష్టపూర్వమై
కనదురురత్నబిందువులఁ ♦ గాంతినిఁ జూపుచునున్న యామృగం
బును గని చాలవిస్మయముఁ ♦ బొందెఁ [2]దదీయవిచిత్రసృష్టికిన్. 3౫ 1093

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౪౩ - వ సర్గము.

సీత మృగమును బట్టియిమ్మని రామలక్ష్మణుల నడుగుట.

చ. సురుచిరహాటకాభరుచి ♦ శోభిలఁగా ననవద్యగాత్రయై
వరకటిభాగమెంతొ రుచి♦వర్ధిల నొప్పెడు సీత పూవులా
దరమునఁ గోయుచుండి యిరు♦తట్టుల హాటకరూప్యకాంతులన్
బరఁగుచు నున్న యామృగము ♦ బాగుగఁ గాంచి ప్రమోదచిత్తయై. ౧౪

క. పెనిమిటిని రామచంద్రుఁ ద,నుజుని లక్ష్మణుని నాయు♦ధాళిం గొనిరం
డని పిలిచె గట్టిగా న,జ్జనకజ యిటు పిల్వఁ బురుష♦సత్తము లంతన్. ౨౪

తే రామలక్ష్మణు లరుదెంచి ♦ రమ్యమైన
యాస్థలంబున నెల్లెడ ♦ నరసి యొక్క
ప్రక్కనున్న మృగంబును ♦ భవ్యతరముఁ
గనిరి సౌమిత్రిమాత్ర మ♦క్కజమునొంది. 3౪ 1096

---

1 అనర్ఘారణ్యవాసస్య-అనిమూలము. 2 తదీయవిచిత్రసృష్టికిన్-అనునది సమయానుగుణ్య ముగుటఁ జేర్పఁబడినదని తెలియవలయు.

క. మనమున సందియమందుచు, ననియెన్ శ్రీరాముతోడ ♦ నలమారీచుం
డను దనుజుఁడె యీమృగతను,వును దాల్చె నటంచు నాదు♦బుద్ధిఁ దలంతున్.
చ. వనముల వేఁటలాడుటకు ♦ వచ్చినరాజులఁ గామరూపి యీ
దనుజుఁడె యీమృగాకృతిని ♦ దాల్చి యఘప్రదమైన దీనిచే
తనె పొలియించెఁ బూరుషవ♦రంసమ! మాయలెఱుంగుఁ బెక్కుఁగాఁ
[1]గనుకనె వానిమాయయె ని♦కామరుచుల్ తగు జింకయయ్యెఁజూ. ౫౪ 1098
తే. వినుము గంధర్వపురము భం♦గిని విచిత్ర
మగుచుఁ గనఁబడుచున్నది; ♦ జగతి నిట్టి
రత్నబిందుసమూహచి♦త్రమగు మృగము
లేదు వెదకిన నెందును ♦ మేదినీశ!. ౬౪ 1099
క. కనుక నిది మాయయే యగు, ననుమానము లేదటంచు ♦ న్యాయముగాఁ బ
ల్కిన లక్ష్మణు వారించుచు, జనకజ సుస్మితము గ్రాల ♦ సంతస మలరన్. ౭౪
క. సురుచిర మా మృగచర్మము, గరము మనంబును హరింపఁ♦గా రామునిఁ గాం
చి రమణఁ బల్కెను మృగమిది, హరించె నామదిని సుంద♦రాకృతిచేతన్. ౮౪
తే. ఆర్యపుత్రా! మృగంబిది ♦ యాటలాడు
కొనుట కుపయోగపడును గా♦వునను దీని
బట్టి తెమ్మా! మనంబున ♦ వాంఛ యలరె;
[2]దీర్ఘబాహూ! మనోహర! ♦ ధీర! శూర!. ౯ 1102
సీ. మనయాశ్రమపదంబు♦నను మనోజ్ఞములయి సుందరాంగమ్ముల ♦ సొంపునింపు
మృగములు సృమరంబు♦లెల్లెడఁజమరమ్ము వెలుఁగుబంట్లును బిందు♦మృగములల్లె
వానరంబులు తను♦వైభవమునఁ బొంగునట్టి [3]కిన్నరసమూ♦హములు గుంపు
గాఁగూడి పావన♦గాత్రంబులం జూడఁ దగ సంచరించెడు ♦ ధరణినాథ!
తే. యీమృగమ్మునఁ గన్పడు ♦ నెల్లవిషయ
ములను బోలిన మృగగణ♦ములు మదీయ
నయనపథమున మును పడి♦నయది లేదు
కాన నీలాటిమృగమునుఁ ♦ గాననిందు. ౧౧౪ 1103
క. ఘన తేజము క్షమదీప్తియుఁ, దనరారం దిరుగు, దీని♦తనుగుణములలోఁ
గనఁజాల నితరమృగగణ,మున నొక్కండైనఁ గాన ♦ మోదంబలరెన్. ౧౨
క. పలువర్ణంబులఁ జిత్రం,బులైన యంగముల రత్న♦పుంబొట్టులచే
వెలిఁగించుచుఁ గానందగు, లలితమృగం బిద్ది శశివి♦లాసమురీతిన్. ౧౩౪ 1105
క. కనఁబడుచున్నది చల్లఁగఁ, గనులకు నోరార! యేమి♦గాత్రం బది యే

---

1 అస్యమాయాదిదో మాయామృగరూప మిదం కృతమ్-అనిమూలము. 2 ధీరశూర=ఈవిశేష ణద్వయ మర్థపోషకమగుటఁ జేర్పఁబడినది. 3 కిన్నరాః మృగవిశేషాః-అని వ్యాఖ్య.

మని చెప్పవచ్చుఁ గాంతియు, వినఁదగు కంఠస్వరంబు ♦ వింతయి దేమో. ౧౪
తే. అద్భుతంబుగఁ జూపట్టు ♦ నవయవముల
సంపద యిదేమొ? చూడ నా♦శ్చర్యమయ్యె
దీనివైభవమెల్ల నా♦మానసమును
లాగుచున్నది తనవైపు ♦ లలితమగుట ౧౫ 1107
క. రామా! ప్రాణంబులతో, నీమృగమిట నీకుఁ జిక్కె♦నేని మనకు స
త్యామోదము నాశ్చర్యముఁ, దా మించఁగఁ జేయకున్నె ♦ ధరణీశవరా. ౧౬
క. వనవాసనియతి దీరిన, వెనుకను రాజ్యమునను సుఖ♦వృద్ధిం గనుచుం
డినతఱిని విస్మయంబును, జనియింపంజేయు దీని♦చక్కఁదనము సూ. ౧౭
తే. అంతిపురమున కిద్ది భూ♦షార్థ మనుపఁ
దగినదియుఁ గాఁగలదు; ప్రభూ! ♦ పాగడఁదగిన
యీమృగాకృతి భరతున ♦ కెలమి నీకు
నాకు నాయత్తలకును సం♦తతముదంబు. ౧౮ 1110
క. కలిగింపఁగలదు విస్మయ, మలరారెడు నెల్ల వేళ♦లందును; ప్రాణం
బులతో నీమృగవర మిమ్ములఁ జిక్కకయున్నఁ జర్మ♦మును వింతనిడుక్. ౧౯
సీ. దీనిని జంపియే ♦ తెత్తువేని మహాత్మ! బంగరురంగుచే ♦ వఱలు దీని
చర్మము లేఁతప♦చ్చనిగడ్డిచే వేయఁబడిన మున్యాసన♦వరముపైని
జక్కఁగాఁ బఱచి నీ♦సంగతితో నేను దానిపైఁ గూర్చుండఁ♦దలఁతుఁ జుమ్ము
కాంత లిమ్విధి స్వేచ్ఛఁ♦గా భర్తలను బురికొల్పు వృత్తమ్మది ♦ క్రూరమగును
తే. దగ దిదేమాత్రమైన నా♦థ! యటులైన
దీనితనువును జూడ నెం♦తేని విస్మ
యంబు గలుగుచు నున్నదే ♦ యరిగి తెమ్ము
యనుట తగదిది నీకిష్ట♦మైనఁ దెమ్ము!. ౨౦ 1112
చ. అలరుచు నిట్లు పల్కె జన♦కాత్మజ! యంతట నింద్రనీలరో
చులు గలకొమ్ములం జెలఁగు♦చుక్ గనకాభములైన రోమముల్
వెలయఁగ బాలభాస్కరుని ♦ వింతరుచు ల్దగ మించుచున్నచు
క్కలవలె నున్నమచ్చలను ♦ గ్రాలెడుదాని మృగంబుఁ జూడఁగాక్. ౨౧
క. రాముని మనమును నచ్చెడు, వామాక్షిం బోవలె నిట్టు ♦ లంగనవేఁడం
గా ననుత వినియుఁ దానై, యామృగమును జూచియును మ♦హాద్భుతమగుటక్.
తే. దానిరూపంబునందాశ ♦ తనర సీత
యట్టె పురికొల్ప సంతుష్టుఁ♦డగుచు ననుజు
నాదృతిం గాంచి పల్కె ని♦ట్లనుచు; ననుజ!
జనకజకు దీనిపై నెంత ♦ మనసు గలదొ. ౨౩ 1115

క. కనుఁగొనుమా యీచందం,బునఁ దగురూపమున మిగులఁ♦బొల్చెడు మృగమెం
దును లేదిల మఱియొక్కటి, వనమున నింపరసినఁ గనఁ♦బడ దెచ్చోటన్. ౨౮

క. విను లక్ష్మణ! నందనమం,దును జైత్రరథంబునందుఁ ♦ దోఁపవు గన దీ
నిని బోలిన మృగములు; ధా,త్రిని దొరకుట లేదనుటయుఁ ♦ దెల్లముకాదే.

సీ. ఎదురుమొగంబుగాఁ ♦ గుదురుగఁ దిరిగియు
నొకమొగంబుగఁ జాఁగి♦యును జెలంగు
చున్నట్టి వెండ్రుక ♦ లొగి భర్మబిందువు
లను జిత్రితములయి ♦ తనువునకును
జక్కఁదనంబును ♦ సమకూర్చుచున్న వి
య్యది యావులించు న♦య్యదనునందు
నాలుకయును వద♦నమునుండి వెడలి వై
శ్వానరజ్వాలల♦వలె వెలుఁగుచు

తే. జలధరమునుండి వెడలెడు ♦ చంచలవలె
వెలయుచున్నది; చూడుమా ♦ విబుధనాథ
నీలపుంగిన్నెవలెఁ జాల ♦ మేలిమోము
ముట్టె యందంబుగాఁ గను♦పట్టుచుండ. 1118

ఆ. శంఖ,మౌక్తిక,ముల ♦ చందంబునం దెల్ల,నైన కడుపువెలయ ♦ నందమగుచు
నున్న యీమృగంబు ♦ నుర్వి యెవ్వరిచి త్త,మును హరింపకుండు?♦ననుజతలఁపు.

చ. కనకమయంబు రత్నచయ♦కాంతి మనోహరబిందుసంయుతం
బును నయి చాల నందముగఁ ♦ బొల్చెడుదీని మనోహరాంగముం
గనినపు డేరిచి త్తము ని♦కామము విస్మయమందకుండు? [నీ
జనకజ, ముగ్ధ, నారి, గనఁ♦జాలక యుండునె విస్మయంబిఁకన్.] ౨౯ 1120

క. మనుజేశులు మాంసముకొఱ,కును మఱి విహరించుకొఱకు ♦ ఘోరవిపినమం
దును వేఁటయందు మృగగణ,మును జంపుదు రిట్టిదానిఁ ♦ బోనిత్తురొకో?. ౩౦

తే. వేఁట యనుపని నెపమున ♦ వింతమణుల
రత్నకనకాదులను నిచ్చు ♦ రమ్యధాతు
వులను మృగరూపధనమును ♦ నెలమిఁ జేర్చు
కొందు రటుగాన దీనిఁ గై♦కొనుట తగదె?. ౩౧ 1122

చ. మనుజులు వ్యర్థరీతిఁ దమ♦మానససీములఁ గోరుద్రవ్యమె
ల్లను దగ శుక్రకోశము వి♦లాసము మీఱఁగ నిండఁజేయురీ
తిని వనమందుఁ జిక్కఁదగు ♦ దివ్యపదార్థము లుర్వినాథు చ
క్కనిదగు బొక్కసంబును ని♦కామము నిండఁగఁ జేయు లక్ష్మణా. ౩౨౪ 1123

తే. ఐన యోజించి యేపని♦నైనఁ జేయఁ
దగు ననుచుఁ బల్కు దోపదా♦ర్థంబుఁ గోరు

వాఁడ దేవస్తువితతలో♦భమున నేమి
యును విచారింప కర్గానిఁ ♦ గొనఁదలఁచునొ. 3౨॥ 1124

తే. దానినే నీతిశాస్త్రవే♦త్తలును నర్థ,వంతులును నర్థమందుచ; ♦ భవ్యచరిత!
యర్థమనఁగ నాశింపఁగ ♦ నర్హమైన. వస్తువేగద! యిద్ది యా♦భంగిగాదె!. 33

సీ. మృగరత్నమున దీన ♦ మిక్కిలి మూల్యమౌ కనకచర్మంబదె ♦ గలదు గాన
శుభమధ్యమ యగు నీ♦త్రోణీకుమారిక యాచర్మమందు న♦త్యాదరమున
ననుఁగూడి కూర్చుండ ♦ ననువగునటు సేయఁ గల; దిఁక నల్లచా♦ఱలను దనరు
నిఱ్ఱియు నుఱిబొట్ల ♦ యిఱ్ఱియు నాలిమృగంబుఁ బ్రవేణీమృ♦గంబుఁగాని
తే. మృదువుగా స్పృశియించిన ♦ నెట్టిసుఖము
గలుగునో దాన దీనికిఁ ♦ గాదు సాటి
యనుచుఁ దోఁచెడు నాకు; నో♦యనుజ! మఱియు
నొక్కమాట వచించెదఁ ♦ జక్కవినుము. 3४ 1126

చ. కరమరుదౌ ప్రకాశమునఁ ♦ గ్రాలెడు నీమృగ మంబరంబునం
దిరుగుచుఁ జంద్రదైవతము ♦ దివ్యమునౌ మృగశీర్షమౌ మృగం
బరయఁగ నీధరామృగము ♦ సంబరమం దలరారు నామృగం
బు రమణఁ గ్రాలు రెం డివియె ♦ పో సరిలేనిమృగంబు లెన్నఁగన్. 3౬

తే. అనుజ! నాతోడ నీవు ప♦ల్కినవిధంబు
గా నిదియుఁ దాటకానుతు ♦ కామరూప
మగునయేని వధింపంగ ♦ నర్హమెకద
తప్పకుండఁగ నిప్పుడే ♦ దారుణముగ. 32 1128

క. క్రూరుఁడు దుశ్శీలుం డీ,మారీచుఁడె యిందుఁ దిరిగి ♦ మానులనెల్లన్
ఘోరముగాఁ జంపెను మును; భూరమణులు మేటిచాప♦ములఁ బూని యిటన్.

క. చరియించుచు మృగయారతి, నరసి భయంకరమృగాళి ♦ నంతయుఁ దునుమన్
గరువమున నీతఁడే, యానరపతులం బట్టి చంపి♦నాఁడు కుమారా!. 3౯

క. కనుకన్ వీని నవశ్యము, పని పూని వధింపవలయు; ♦ వాతాపియు ని
ర్వ్వనినుండి మున్ను భూసుర,మునులకుఁ దా మేఁకరూప♦మున భోజ్యంబై.

తే. వారియుదరంబులందునె ♦ చేరి యశ్వ,
*తరియుఁ బ్రసవించువేళ వ♦త్స మ్ముదరముఁ
జీల్చుకొని వచ్చి దానిని ♦ జెండినట్లు
వారికుక్షులఁ జీల్చి య♦వార్యరీతి. ४० 1132

క. పనిపూని చంపుచుండెన్, దనుజుం డతఁ డట్లు చంపి ♦ దగ నొకకాలం
బున మాంసలోభముననే, చనియె నగస్త్యుఁడను ఘాని♦చంద్రుని దరికిన్.

* స్వగర్భోఽశ్వతరీమివ-అనిమూలము.

సీ. తేజఃప్రభావసం♦దీప్తుఁ డాతండని యెఱుఁగక భోజ్యమ♦య్యెను నతనికె
భగవంతుఁ డమ్ముని♦వరుఁడు శ్రాద్ధాంతమ్మునందును దనకుక్షి ♦ నాగ్రహమున
ద్రచ్చి యాతఁడు స్వరూ♦పముఁదాల్పఁగోరఁగఁగనినవ్విహానితోఁ♦గడిమిపలికె
వాతాపి! భూమిఁ బా♦పంబని యెంచక పెక్కంత్ర శాంతులా ♦ విప్రవరులఁ
తే. జంపితివిగాదె దద్దోష♦శాంతికొఱకు
నాదుకుక్షిని జీర్ణించి♦నాఁడ వనియె;
[1]ధర్మనిరతు జితేంద్రియు ♦ నిర్మలమతి
నైన నను మించునేని యీ♦యసురుఁ డిచట. ౪౩ 1134

క. వాతాపిభంగి నుండఁడు, భూతలమున నయ్యగస్త్య♦మునివరుచేతన్
వాతాపి తెగినగతి నా,చేతన్ వధియింపఁబడును ♦ శీఘ్రమె యిందున్. ౪౪

రాముఁడు మృగమును బట్టుకొనఁ బయనమగుట.

క. నీ విచ్చట సన్నద్ధుఁడ,వై వారిజనేత్ర సీత ♦ నరయుచు నుండం
గావలయు మనముచేయం,గావలసినపను లవెల్ల ♦ క్ష్మాసుతయందే. ౪౫ 1136
క. ఆయత్తములై యున్నవి, నాయన! యీసీతరక్ష♦ణంబే మనకుం
జేయందగు కృత్యంబగుఁ, బాయక యీమృగము నేను ♦ బట్టెద నొండేన్.
ఆ. పట్టుపడకయున్న ♦ వధియింతు నొండె నే, నిదిగొ మృగముఁ బట్ట ♦ నేగువాఁడ
దీనిచర్మమందు ♦ మానిని కాశయుఁ, గలిగియుంట నీవు ♦ కనుమ యిపుడు. ౪౭
క. కనుకం జర్మమె ముఖ్యము,గ నుండుటంబట్టి యీమృ♦గము బ్రదుకదు నూ;
ఘనబాణమ్మున నొకటన్, బనిపూని మృగంబు దీని ♦ వధియించి వెసన్.
ఆ. వచ్చువఱకు నీవు ♦ వసుమతీపుత్త్రిక, కయియె యాశ్రమమునఁ ♦ గదలకుండి
యప్రమత్తతను మ♦హాదరమునఁ గాంచి, యుండవలయు నేను ♦ నురుజవమున.
క. సురుచిరమౌ మృగచర్మము, తరుణీప్రీతికయి తెత్తుఁ; ♦ దతబలమున భీ
కరశక్తి బుద్ధిబలమునఁ, బరఁగు జటాయువను పక్షి♦వర్యునితోడన్. ౪౯
క. జతగూడి నీవు భూమీ,సుత నలుదిక్కులను గాచు♦చున్ రాక్షసనం
తతిబాధ గల్గునో యని, ప్రతిక్షణం బెన్నికొనుచు ♦ వలయుం గావన్. ౫౦

నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪౪ - వ సర్గము.

మారీచవధ కథ.

క. అనుపమతేజుఁడు రాముం, డనుజున కిట్లానతిచ్చి ♦ [2]హాటకమయమై
తనరుపిడిం దగు పెనుక, త్తిని నడుమునఁ గట్టుకొనియె ♦ దీప్తాకృతియై. ౧

---

1 మద్విధం యోఽతిమన్యేత ధర్మనిత్యం జితేంద్రియమ్-అనిమూలము. 2 బబంధాసిం మహాతేజా జాంబూనదమయం త్సరుమ్-అనిమూలము త్సరు పనఁగాఁ గత్తిపిడి.

ఆ. పిదప దుస్సహోగ్ర ♦ విక్రముండు తనకు
భూషణముగఁ బొలిచి ♦ [1]మూఁడువంక
లుగల చాపవరముఁ ♦ దగఁ దీసికొని నిషం
గద్వయంబు వెనుకఁ ♦ గట్టుకొనుచు. ౨ 1144

క. చనియెన్ నృపవరుఁ డాతఁడు, తనపైఁ గరుదేరఁ జూచి ♦ తాటకసుతుఁడా
తని మోసపుచ్చు భయమునఁ, గనఁబడక యొయుండి మరలఁ ♦ గనఁబడియెడఁగన్.

చ. ధనువును జేతఁబట్టుకొని ♦ దారుణఖడ్గముఁ దాల్చి యామృగం
బును గ్రహియించువేడ్క నది ♦ పోయిన మార్గముపట్టి పర్వినం
జనియెను; దేహకాంతిని వి♦శాలవనస్థలిముం పఱన్ గనుం
గొన బెడఁగై మృగం బదియు ♦ ఘోరధనుర్ధరుఁడైన రామునిన్. ౪౬ 1146

క. కనుచుం గనుచుం గానన,మునఁ బాఱుచు నొక్కటి భయ♦మున జంకుచు రా
మునిశరము దగులకుండఁగ, ననువునఁ దప్పించుకొనఁగ♦నవలఁ దొలఁగుచున్.

క. కరమునకుఁ జిక్కునట్టులు, పరిసరమును జేరి యాశ♦పడఁజేయుచు స
త్వరగతి నుద్భ్రాంతిం గని, పరుగిడుచున్ దివికి నెగయు ♦ పగిది నెగయుచున్.

చ. [2]ఘనశకలాంతరాళమునఁ ♦ గప్పు శరత్తున నప్పుడప్పు డొ
య్యనఁ గననౌచుఁ గానఁబడ ♦ కట్టె నుఱుంగున కేగు పూర్ణచం
ద్రునిదగు మండలంబువలెఁ ♦ దోఁచుచుఁ గాననమందుఁ గొన్నిటన్
గనఁబడకుండ నుండెను మృ♦గంబది రామునిమ్రోల లీలచేన్. ౬౪ 1149

సీ. అది యొక్కక్షణమున♦కంతికంబునఁ గనఁబడు నొక్కక్షణమునఁ♦గడఁగి దూర
మున కేగికన్పడు; ♦ వనమున మారీచుఁ డారఘునందను♦నట్లు దర్శ
నాదర్శనంబుల ♦ నాశ్రమమునుండి చాల దూరముగొని ♦ చనియె; నంత
దానిచేష్టలకుఁ గ్రో♦ధమునొందు నొకక్షణ మామృగరూపంబు♦నచ్చెరువుగఁ
తే. గనఁబడుటచేత మోహించి ♦ కాననమున
వివశుఁడగు నిట్లతండును ♦ వేగపోయి
యంత సంభ్రాంతుఁడై యొక్క ♦ యవనిరుహము
ఛాయ నిలుచుండెఁ దోఁపక ♦ [3]శాద్వలమున. ౯ 1150

చ. దనుజుఁడు మాయలేడియయి ♦ తా రఘువర్యుని దూరభూమికిం
గొని చని తన్నునంబు వెతఁ♦గుందఁగఁ జేయుచు నంతలోననే
వనమృగసంవృతుండగుచు ♦ బాగుగ నంతికమందె తానయై
కనఁబడె రాముఁ డాశపడి ♦ క్రన్ననవచ్చు నటన్న యూహచేన్. ౧౦ 1151

---

1 తత స్త్ర్యవనతం చాపమ్-అనిమూలము. 2 ఘనశకలము=మేఘముతునుకలు. 3 శాద్వలము=పచ్చికభూమి.

చ. పరిసరమందు నుంటఁ దనుఁ ♦ బట్టఁగ రాముఁడు రాఁగ వేగమే
పరుగిడె నంతలో బెదరి ♦ పాఱి యదృశ్యతఁ గాంచె; నంత స
త్వరముగ వృక్షషండమున ♦ దాపున వెల్వడి వచ్చుచుండె; నా
యుకుతర తేజుఁ డాపగిది ♦ నుండుటఁ గాంచి వధింప నెంచుచున్. ౧౨ 1152

చ శరమొకదాని నెత్తి యిఁకఁ ♦ జంపక యూరకయుండరాదు కా
వరమున నున్న దీమృగము ♦ బాణవిమోచనమే పొసంగు ని
త్తరుణమునందు నంచు మది ♦ దారుణకోపమునొంది యంత న
[1]య్యరిశమనుండు భానురుచి♦యట్లు జ్వలించెడు దివ్యబాణమున్. ౧౩ 1153

తే. అధికదృఢమైన చాపంబు♦నందుఁ గూర్చి
[2]బలముకొలఁది నాకర్షించి ♦ బలముమెఱయ
భుజగరీతి నిట్టూర్పులు ♦ పుచ్చుచున్న
యామృగంబును గుఱివెట్టి ♦ యాగ్రహమున. ౧౪ 1154

క. సరసిజభవనిర్మితమై, కరము భయంకరము గాఁగఁ ♦ గ్రాలెడుదానిన్
బరికించి ప్రయోగించెన్; శరమది కులిశంబుభాతి ♦ జ్వాలలు మెఱయన్.౧౫

క. దనుజుఁడు తాల్చిన యామృగ,తనువున్ భేదించి యంత ♦ దానినడుమ ను
న్ననిశాచరహృదయంబును, జని భేదించెన్ గరంబు ♦ క్షణమాత్రమునన్.

సీ. అంతట వాఁడు శ♦రార్దితుండయి తాళభూరుహంబంతదా ♦ పొడవు మీఁది
కెగసి భైరవనాద ♦ మెంతయుఁ జేయుచు నల్పజీవితుఁడయి ♦ యవనిఁబడియె;
మరణమొందఁగనుండి♦మారీచుఁ డప్పుడె, [కృత్రిమమైన యా♦మృగతనువును
విడిచి రావణుఁడు చె♦ప్పినమాటలెల్లను స్మరియించుకొనుచు] లక్ష్మణుని సీత

తే. [3]యిచటికిన్ వేగ పంపుట ♦ కే యుపాయ?
మట్లు పంపఁగ నెవరు లే♦నట్టి తఱిని
గాంత నసురుండు హరియింపఁ ♦ గలుగు టెట్లొ?
యనుచు యోజించి సమయ మి♦య్యదియె యనుచు. ౧౭ 1157

తే. కడఁగి పరికించి రాముని ♦ కంఠరవము
నట్టిరవమున హా! సీత! ♦ యయ్యొ! లక్ష్మ
ణా! యటంచును నఱచె; న♦ట్లాయమోఘ
శరము మర్మము నాటఁగఁ ♦ ద్వరితగతిని. ౧౮ 1158

క. పెనుకాయమ్మున మెఱసెడు, దనుజుం డతఁ డామృగంబు ♦ తనువువిడిచి స్వీ
యనిశాచరరూపంబును, గొని ప్రాణమ్ములను విడిచెఁ ♦ గుందుచు నార్తిన్.

సీ. శరసమాహతుఁడగు ♦ సురవైరి మారీచుఁ డురుతరచిత్రకే♦యూరయుగము
పరఁగుచుండఁగ మహా♦భరణభూషితుఁడయి కనకహారముఁ దాల్చి♦కఱకుదంష్ట్ర

---

1 అరిశమనుండు=శత్రువుల నశింపఁజేయువాఁడు. 2 వికృష్య బలవ ద్బలీ .. అనిమూలము.
3 దక్ష్యే కేనతు లక్ష్మణమ్, ఇహ ప్రస్థాపయే త్సీతా శూన్యే తాం రావణో హరేత్-అనిమూలము.

లరుదుగఁ గన్పడ ♦ నసురుఁడయ్యెను; ఘోరదర్శను రుధిరసి♦క్తతను నేప
మానాంగు భూగతు ♦ దానవు రాముండు కన్గొని యచట ల♦క్ష్మణుఁడు పల్కి

తే. నట్టి పలుకుల స్మరియించి ♦ యంత సీత
పైకిఁ జిత్తము పొలయు ని♦ష్పగిది నెంచె;
నిద్ది మారీచు మాయయే ♦ యింక నొకటి
కాదనుచు లక్ష్మణుఁడు చెప్పెఁ ♦ గాదె మున్ను ౨౩ 1160

క. [1]ఆవచన మల్లె యైనది, యోవధియించిన సురారి ♦ యితఁ డాతండే
యా వీఁడు నాగళస్వన, మేవిధమున నుండునట్టు ♦ లే బిగ్గరగాన్. ౨౩౹

క. అయ్యో! యోసీతా! యని, యయ్యో! యోలక్ష్మణా! య♦టంచును నార్తిన్
గుయ్యిడుచుఁ బ్రాణపంచక, మియ్యెడ విడనాడె నందు ♦ నిది వినఁబడినన్.

చ. జనకజ యెంతచింతిలునొ ♦ సారభుజుండగు లక్ష్మణుండునుం
బెనుదురవస్థ నెట్లు గని ♦ భీతిలునో యని చింతసేయు రా
మునకు భయంబుచే నపుడు ♦ పొల్చెను గగ్గురుపాటు చాల; నం
త నతఁడు మాయలేఁడియగు ♦ దానవుఁ జంపుట యార్తనాదము
న్వినుటయు నెంచి యిట్లగుట ♦ భీతివిషాదనిదానమంచెదన్. ౨౬౹ 1163

క. తలపోసె నంత నతనికిఁ, గలిగె మహాభయము పిదప ♦ త్ర్యాపతి వేఱొ
[2]క్కలలితమృగంబు శరమున, నిలఁబడఁగానేసి మాంస♦మెల్లం గొనుచున్.

క. త్వరపడుచు జనస్థానము, నరయుచుఁ దనపర్ణశాల ♦ కరిగెడు త్రోవం
బరికించి తదభిముఖుఁడై, యరిగెను దత్తఱము మనసు♦నందుం దోఁపన్.౨౭౹

నలుబదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

లక్ష్మణుని రామునొద్దకుం బొమ్మని సీత పురికొల్పుట.

క. పెనిమిటి కంఠరవంబున, కనుకూలముగాఁ జెలంగు ♦ నాయార్తరవం
బును విని జనకజ లక్ష్మణుఁ, గని పొమ్మా తెలిసికొనుము ♦ కాంతునవస్థన్. ౧

క. పరమార్తుండై శ్రీరఘు,వరుఁ డఱచుచు నున్న గళర♦వంబున్ వింటిన్
గరుణాకర! మత్ప్రాణో,త్కరమున్ మది కుదుట నుండఁ ♦ గల్గునె?యింకన్.

క. వనమున నాక్రందించెడు, ననఘుని నీయన్న నిప్పు ♦ డార్తుని గావం
జను నీకున్; బంచాస్యం,బునకున్ జిక్కినవృషంబు ♦ పోలిక నొకఁడే. ౨౹

చ. దనుజులచేతఁ జిక్కి యటుఁ ♦ దన్నొగిఁ గాచెడువారు లేక దీ
నునిగతిఁ గావ నర్థ్యుని ఘు♦నున్ మదిఁ గోరుచునున్న యన్న నొ

---

1 తత్తథా హ్యభవ చ్చాద్య-అనిమూలము. 2 నిహత్య పృషతం చాన్యం మాంస మాదాయ రాఘవః-అనిమూలము.

య్యనఁ గరుణించి కావ వడి ♦ నచ్చటికిం బరుగెత్తవయ్య యం
చనినను రామునాజ్ఞ నతఁ ♦ డచ్చటికేగక యుండె; నంతటన్. ౮ 1169

*క. తనమాటను విని వనికిం, జనకుండిన మఱఁదిఁ గాంచి ♦ జనకజ క్రోధం
బునఁ బలికె నిట్లు లక్ష్మణ!, వనమున దురవస్థ నిట్లు ♦ వందురు భ్రాతన్. ౮౪

క. పాలింపఁబోవకున్నా, వీలాటి యవస్థయందె ♦ యెంతయు మదిలో
జాలిం బొందందగుఁ గద?, యేలొక్కో పోకున్నవాఁడ ♦ విత్తరుణమునన్. ౫౬

[1]తే. కాన నీయన్న కీవు ని♦క్కముగఁ బయికి
మిత్రునివిధంబునం బొల్చి ♦ మిగులఁ గూర్చు
వానిపగిదిగ నున్నావు ♦ కాని, శాత్ర
వుఁడవె; లక్ష్మణ! యింకేమి ♦ పోలుఁ జేయ. ౫౪ 1172

[2]సీ. నాకుఁగా రాముఁడు ♦ నశియింపవలెనని వాంఛింతు వీవు నా♦పైని లోభ
మొంది యున్నాఁడ వ♦ట్లుండుట ననుఁబట్టి యన్నజాడను జెలి♦యంగఁ బోవ
కున్నావు, నిజమిద్ది ♦ యురుతరాపద రామునకు వచ్చుటే నీకు ♦ సకలవిధము
లను బ్రియంబనుచు నా♦కును దోఁచుచున్నదిసహజునియందు వా♦త్సల్యమేమి
తే. యైన నీకును లేదు మ♦హాద్యుతియగు
నన్న కాపదగల్గిన ♦ నందుచేతఁ
బోయి రక్షింపకున్నాఁడ; ♦ వీయరణ్య
మందు నినుఁగావ కెటుపోదు ♦ నందువేమొ. ౭౪ 1173

సీ. నీవు ముఖ్యంబుగా ♦ నీయన్నఁబట్టియే వచ్చినాఁడవు నన్నుఁ ♦ బట్టి కాదు
కద, యట్టి శ్రీరఘు♦కాంతునకే ప్రాణసంశయ మగు దేర ♦ సాధుబుద్ధి
తరువాత నేనిందుఁ ♦ దగ నివసించి చేయఁగఁ దగినట్టి కా♦ర్యంబదేమి
గలదు? కావున నన్నుఁ ♦ గావ నీవిటనుండ వలసినపని లేదు ♦ ప్రాణవిభునిఁ

---

* శ్రీరామావతారఫలముగుకథ యిటనుండియే ప్రారంభమయినది. పరమపతివ్రత యగుసీత క్రోధమున లక్ష్మణుఁడు సకలసద్గుణగరిష్ఠుఁడని తెలిసియుండియు ననరానిమాటలనుచున్నది. ఆమె కిది తగునా యని ప్రశ్నింపరాదు. అట్లా భూపుత్రి పలుకకున్న నవతారఫలమే కలుగదు. లోకుల ముప్పు తప్పదు. కాన భగవంతుఁడగు రామచంద్రుఁడే యట్లు మాట్లాడుట కాసాధ్విని బ్రోత్స హించెనని తెలియవలయు. బాహ్యదృష్టికి రామచంద్రుఁడు మనుష్యునివలె గోచరించినను ఆంతర దృష్టికి శ్రీనారాయణమూర్తి గావున సర్వకార్యసాక్షిభూతుండగుట నెవరెవరిచే నేయేపనులు చేయింపవలెనో యాయాయికార్యములు వారినలనఁ జేయించుచుండును. కాఁబట్టి సీత పతివ్రతగదా యిట్లు పలుకుట న్యాయమా యనిగాని, ఆమెనోట మహాకవి వాల్మీకి యిట్లు పలికింపనచ్చునా యని గాని సందియ మందరాదు. 1 సౌమిత్రే మిత్రరూపేణ భ్రాతుస్త్వమసి శత్రువత్ - అని మూలము. 2 ఇచ్ఛసి త్వం వినశ్యంతం రామం లక్ష్మణ మత్కృతే, లోభాన్మమకృతే నూనం నానుగచ్ఛసి రాఘవమ్-అనిమూలము.

తే. బాసి యొకక్షణమైన జీ♦వముల నిలుప
నేర; నని పల్కుచుఁ బాష్ప♦వారి దొఁగి
[1]యేడ్చుచుఁ జింకకై వడి ♦ నెంతయు భయ
మున వడంకెడు సీతను ♦ గని యతండు. ౯౪ 1171

క. వినుమా! తల్లి పన్నగు,లును గంధర్వాదితేయు♦లుఁ రాక్షసులుఁ
దనుజులు మనుజులు నీభ,ర్తను రాము జయింపలేరు ♦ తథ్య మ్మిదిసూ. ౧౦౫

సీ. మంగళరూపిణీ! ♦ మానినీ! వాసవోపముఁడైన శ్రీరామ♦భద్రు ననిని
మార్కొనఁదగువాఁడ♦మరులలోఁ గాని మానవులలోఁగాని గం♦ధర్వవితతిఁ
గాని, పక్షులలోనఁ ♦ గాని, రాక్షసులలోఁ గాని, పిశాచాళిఁ ♦ గాని, కిన్న
రావళిలోఁ గాని ♦ యట్లె మృగాళిలోఁ గాని భీకరులగు ♦ దానవులను
తే. గాని యొకఁడైన వెదకినఁ ♦ గలుగఁ డరయ;
యుద్ధమున రాముఁడగు నవ♦ధ్యుండు గాన
నిట్లు పలుకంగ వలదు నీ♦వింక; రాముఁ
డుండ నప్పుడీవని నిన్ను ♦ నొంటి విడిచి. ౧౬ 1176

క. అరుగుటకుఁ దెంపు గలుగదు;, తరుణీమణి! బలముతో ని♦తాంతబలాఢ్యుల్
పరికింపక వచ్చిన రఘు,వరుబల మాపంగరాదు ♦ బవరమునందుఁ. ౧౭ 1177

తే. ఇంత యేటికి దివిజుల ♦ నింద్రుఁగూడి
ముజ్జగంబులు సన్నద్ధ♦ములయి వచ్చి
నిలిచినను రాము నోడింప ♦ నలవిగాదు;
[2]నీమనంబూఱడిలుఁగాక ♦ భూమిపుత్త్రి!. ౧౮ 1178

క. అడలకుమీ, సంతాపము, విడువుము, మృగవరముఁ జంపి ♦ వే నీప్రాణే
శుఁడు వచ్చుఁ దల్లిరో! య,ప్పుడు వినఁబడినట్టి స్వరము ♦ పోలఁ దలఁచినఁ.
క. కాదమ్మా! రామునిధ్వని, యేదైత్యుఁడో యొకఁడు మాయ♦యే పన్నుచు నీ
నాదమును జేసె నిశ్చయ;, మేదైత్యుఁడో కాఁడువినుమ♦యిఁక నెఱిఁగింతుఁ.

సీ. అంబుదాదులయందు♦నారోపితములగు ప్రాసాదముఖములు♦వఱలుచుఁ గడుఁ
జిత్రంబులుగఁ దోఁచుఁ ♦ జెచ్చెఱ నశియించు నట్టిగంధర్వపు♦రాళిభంగి
వ్యామోహమును బుట్టు♦నట్టుగ నలరెడునద్ది మారీచుని ♦ దైనమాయ
యేయగు; [3]నీవు నా♦కిల్లడవైతివి వైదేహి! నన్ను నె♦వ్వరిట నీకు
నిల్లడపెట్టిరో ♦ యిట్లని యందువా మహితాత్ముఁడో రఘు♦మండనుండు
తే. నిన్ను నిల్లడఁగా నుంచె ♦ నన్నుతాంగి, కాన నిన్నిట నే నొంటి♦గానె విడిచి
పోవఁజాలను నిందలి♦పూర్వదివిజు, లందఱుఁ ఖరుఁ జంపిన ♦ దాదిగాఁగ.

---

1 సీతాం మృగవధూమివ-అనిమూలము. 2 హృదయం నిర్వృతం తేఽస్తు - అనిమూలము.
3 న్యాసభూతాసి వైదేహి న్యస్తామయి మహాత్మనా-అనిమూలము.

క. దనుజుల నందఱను వధిం, చినదానిం గూర్చి మనలఁ ♦ జెఱుపఁదలఁచి తా
రనుదినము విరోధంబును, గొనియున్నారమ్మ! హింస♦కులు వారగుటన్. ౧౭౪

తే. మనల హింసింపఁగోరి యి♦ప్పనికి నెట్లొ
మోసపుచ్చుట కివ్వన♦మునను బలువి
ధములయిన వాక్యములను వ♦దలుచున్న
వారు దీనినిఁ దలఁపోయ♦వలదె తల్లి. ౧౮౪ 1183

క. అనినన్ సంరక్తాక్షుల, జనకజ తగి కుపితయగుచు ♦ సత్యంబునె ప
ల్కినవాని సుమిత్రాసుతుఁ, గని పరుషోక్తులను బల్కెఁ ♦ గళవళపడుచున్.

తే. క్రూర! కులపాంసనా! చేయఁ♦గూడనిపనిఁ
జేయఁబూనితివా, వన♦క్షితిని గొప్ప
వ్యసన మారామునకుఁ గల్గి♦నదియు నీకుఁ
బ్రియమె యని తోఁచుచున్న ది♦వ్వేళనాకు. ౨౧౪ 1185

చ. కనుకనె రామచంద్రునకుఁ ♦ గల్గినకష్టముఁ గాంచియున్ జవం
బునఁ జని కావఁబూనకయె ♦ పోలినరీతిగ నిట్టిమాట లా
య్యన వచియించె దీవు; విన♦వయ్య! కనుంగొన మిత్రునట్లుగాఁ
గనఁబడి దుష్టవృత్తులను ♦ గప్పి చరించుచు దాయలౌచు నొ
ప్పిన మిముబోఁటి క్రూరులకు ♦ వింతయె నీయఘబుద్ధి పుట్టుటల్. ౨౩ 1186

సీ. మిగుల దుష్టాత్ముఁడ ♦ వగుదువు నీవు నీయంతనో భరతుని ♦ యాజ్ఞవలన
నో నానిమిత్తమై ♦ యొగి నిట్టికపటాకృతినిఁబూని బంధువు♦లను వదలియు
నీవొక్కఁడవె యొక్క♦నిని రాముననుసరించుచు వచ్చుచున్నావు♦సూ సుమిత్ర
తనయా! వనంబున ♦ ననుఁబొందఁ దగునను నిశ్చయమిద్దియు ♦ నీకుఁగాని

తే. భరతునకుఁగాని సిద్ధింప ♦ దరయ నుత్ప
లాభకాంతిని దగి పంక♦జాయ తేక్ష
ణములఁ బొలుపొందు [1]రాముని ♦ నాథుఁగా వ
రించి యితరుని నెట్లు కా♦మించుదాన. ౨౪ 1187

క. నీయెదుటనె నా ప్రాణము, లీయెడ నే విడుతునయ్య! ♦ యికార్యంబున్
జేయుటకు సందియము లే, దా యాత్మేశ్వరుని బాసి ♦ యవనిస్థలిలోన్. ౨౫

తే. ఒక్కక్షణమైన జీవించి♦యుండఁ జుమ్మి
యనుచు గద్గదపాటున♦ట్లాడుచున్న
జనకజాఘోరవాక్యముల్ ♦ వినియు నిర్జి
తేంద్రియుండగు సౌమిత్రి ♦ హితముఖిూఱ. ౨౬ 1189

క. కలఁగక ప్రాంజలియై యిటు, పలికెన్; నే నుత్తరంబు ♦ పలుకంబూనన్

1 ఈపసంశ్రిత్య భర్తారం కామయేయం పృథగ్జనమ్-అనిమూలము.

దలఁపఁగ దేవత నాకిమ్ముల నగుదువు నీవు జనక♦భూపకుమారీ!· ౨౮ 1190

[1]చ. అనుచితమై వినంబడని♦యట్లుగఁ బల్కుట స్త్రీలయందుఁ జూ
చిన ధరణీతలంబున వి♦చిత్రముగా దినుమంతయైన; నే
మనుదును నైజమే యగు ని♦దారయ స్త్రీలకునెల్ల మైథిలీ!
కనఁబడుచున్నదిట్టులె జ♦గంబున నంతట నెంచిచూచినన్. ౨౯ 1191

సీ. తరుణులు వినయాది ♦ ధర్మము లొదలినవారు చంచలమతు ♦ ల్క్రూరహృదయ
లెట్టిమిత్రులకైన ♦ నట్టె విరోధంబు గల్గింతురో జన♦కనృపపుత్త్రి
వై దేహివయ్యు ని♦బ్బంగిఁ బల్కినపల్కు తప్తనారాచవి♦ధంబుఁ గాఁగ
నా శ్రోత్రయుగ్మంబు♦నకు నున్న దీలాటి పరుషవాక్యంబు నో♦ర్వంగఁజాల
ఆ. న్యాయవాదినైన ♦ నను గని యన్యాయ
ములును బరుషములగు ♦ పలుకులెట్టు
లొక్కరీతిఁ బల్కు♦చున్నావొ సాక్షులై
వనచరులగు దివిజ♦వరులు వీని. ౩౧ 1192

[2]చ. వినుదురు గాక; యెంతయును ♦ బెద్దయు నన్నయునైన రామునా
జ్ఞను దలఁదాల్చి యున్ననను ♦ సాధుమతిం దలపోయకిట్టు లీ
యనుచితరీతి సందియము ♦ నందితివా యిసిరో! నశింపుమా
వనితలభావమే తగు స్వ♦భావముచేతనె దుష్టమై యిలన్. ౩౨ 1193

క. చనియెద రాముం డున్నెడ,కు నీకు శుభమౌనుగాక! ♦ [3]కువలయమిత్రా
నన! యోవిశాలనయనా!, వనదేవతలెల్ల నిన్నుఁ ♦ బ్రాభవ మలరన్. 33

క. పరిరక్షింతురుగా కీ, తరుణంబున జనకరాజ♦తనయా! యిట భీ
కరములగు నిమిత్తంబు ల,పరిమితములుగాఁ గనంగఁ♦బడియెడు నాచేన్. ౩౪

ఆ. [4]కనుక నేను మరలి ♦ కాననమునసుండి
యన్నతోడఁగూడి ♦ యరుగుదెంచి
పర్ణశాలయందుఁ ♦ బరికింతునో నిన్నుఁ
[గనఁగలేనొ యెఱుఁగఁ ♦ గమలనయన!]. ౩౫ 1196

చ. అనుచు వచించు లక్ష్మణుని ♦ నార్తి మునుంగుచు నేడ్చుచున్ వచిం
చెను జనకాత్మజాత కడుఁ♦జిమ్మెడు బాష్పజలంబులందొగి
మ్మునుఁగుచు నాతనిం గనుచు ♦ నొక్క భయంకరరీతి నిట్లు రా
ముని నెకఁబాసి నా యసుస♦మూహము నిల్పఁగఁజాల నంతయున్. ౩౬

1 వాక్య మప్రతిరూపం తు నచిత్రం స్త్రీషు మైథిలి, స్వభావ స్త్వేష నారీణా మేవం లోకేషు దృశ్యతే - అనిమూలము. 2 ఉపశృణ్వన్తు మే సర్వే ... న్యాయవాదీ యథా వాక్యం ... ప్రాణశ్యాత్త్వం యన్నామేవం విశంకసే - అనిమూలము. 3 వరాననే విశాలాక్షి యను విశేషణములు రెండు మూలమున నున్నవి. 4 అపి త్వాం సహ రామేణ పశ్యేయం పున రాగతః.-అనిమూలము.

సీ. గౌతమీనదిలోన ♦ క్షణమాత్రమునఁ బడి ప్రాణముల్ విడిచెద ♦ వారిఁబడఁగ
నవకాశముండని ♦ యట్లైన గొంతున కురిఁబోసికొనియెద ♦ నొండె నెత్తు
నుండి క్రిందంబడి ♦ యొగి మేను విడిచెద నొండెఁ; దీక్ష్ణవిషంబు ♦ నొకటఁద్రావి
చచ్చెద నొండె వై ♦ శ్వానరులోనైన నుఱికి మృతిం గాంతు ♦ నొండెఁ గాని
తే. నసువులం దాల్చి జీవింప ♦ నకట! నేను
నాపతిం దక్క నితరుని ♦ నంఘ్రిఁ గల్గు
వ్రేలితోనైన స్పృశియింప ♦ వినుమటంచుఁ
బలికి లక్ష్మణు నిందించి ♦ పడఁతి మిగుల. ౩౮ 1198

క. మనమున దుఃఖము మించఁగ, వనటం గని యేడ్చుచున్ స్వ♦భావప్రేమం
బునఁ గరయుగమునఁ దనకడు, పునుగొట్టుకొనెన్ మహార్తిఁ ♦ బొగులుచు; నంతన్.

సీ. విపులాశ్రులంజాల ♦ వెలయు నాజానకి యార్తయై చూపట్టి ♦ యట్లె యేడ్చు
చుండుటం గని చిత్త ♦ మెయ్యన వికలమై యడలంగ నాసుమి ♦ త్రాత్మజన్ముఁ
డాదృతి నోదార్చ ♦ నామె యానెపమునఁ గాంతునికడ కేగ ♦ కయె విలంబ
నము చేయుచున్నవాఁ ♦ డుమఱఁదియనికోపమందియేమియుఁబల్క ♦ కయ్యెనవల
ఆ. నతఁడు సీతఁ గాంచి ♦ *యభివందనముసేసి
హస్తయుగము మోడ్చి ♦ యాగ్రహమున
నుంత వ్రొక్కి యామెఁ ♦ జూచుచుఁ బలుమాఱు
లన్నచెంతకరిగె ♦ నార్తుఁడగుచు ౪౦ 1200

నలుబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౪౬ - వ సర్గము.

రావణుఁడు సన్న్యాసివేషమునఁ బర్ణశాల కరుదెంచుట.

క. రామునితమ్ముఁడు లక్ష్మణుఁ, డామానిని కఠినవాక్కు ♦ లటుపల్కంగా
నేమాత్రము విడిచి చనం,గా మది లేకుండియున్ ని♦కామత్వరతోన్. ౧

ఆ. అన్నకొఱకుఁ బయన♦మయ్యె; దశగ్రీవుఁ
డెపుడు తఱి యటంచు ♦ నెదురుచూచు
చుండెఁ గాన నపుడె ♦ యొంటిగా జనకజ
యుంటఁ గాంచి మదిని ♦ నుత్సుకమున. ౨ 1202

సీ. వేగమ సన్న్యాసి ♦ వేషంబు ధరియించి వైదేహి కడ కేగె ♦ వాఁడు మృదుల
కాషాయవస్త్రంబుఁ ♦ గడుఁబూన్కి ధరియించి సొగసైన సిగముడి ♦ శోభిలంగ
ఛత్త్రంబునుంబట్టి ♦ చక్కనిపాదుక లనువుగాఁ దొడిగి స♦వ్యాంసతలము
పయిఁ ద్రిదండమునకుఁ ♦ బరమకమండలువును దగిలించి గొ♦బ్బున నిటువలె

* తత స్తు సీతా మభివాద్య లక్ష్మణః కృతాంజలిః కించి దభిప్రణమ్య చ - అనిమూలము.

తే. భిక్షువేషంబునన్ రఘు♦వీరపత్ని, యొద్దకుం బోయె రవిచంద్రు♦లుండనితఱిఁ
గటికచీఁకటి సంధ్యను ♦ గ్రమ్మినట్లు, లన్నదమ్ములు లేకయు♦న్నట్టితఱిని. ౪

క. బలశాలియైన రావణుఁ, డలరుచు నాపర్ణశాల ♦ కరిగెఁ బిదప మి
క్కిలి క్రూరులైన కుజశను, లలచంద్రునిఁ బాసియున్న ♦ యారోహిణినిన్. ౫

చ. కనెడు విధంబునన్ మిగులఁ ♦ గ్రౌర్యము కలిగిన రావణుండు భ
ర్తను నెడఁబాసి యున్నవని♦తామణి భిక్షువు నాయశస్వినిన్
గనియె ననర్థముల్ జగతిఁ ♦ గల్గఁగ; భీకర తేజుఁ బాపక
ర్ముని నతనిం గనంగ భయ♦ముం గని యచ్చటివృక్షజాలముల్. ౬ 1205

క. చలియింపనోడె శ్వసనుం, డలరుచు వీవంగమానె; ♦ నతివేగముగా
నిలఁబాఱు గౌతమీనది, ఖలుఁ డాతఁడు రక్తములగు ♦ కనులం జూడన్. ౭

ఆ. భయమునొంది యతనిఁ ♦ బరికించి నిశ్చల
ముగను మెలమెలన న♦రుగ మొదలిడె;
నంత రాముఁడరుగు♦నట్టి తఱిం గని
పెట్టియున్నదనుజుఁ ♦ డట్టె లేచి. ౮ 1207

క. సమయమిదేయని యతిరూ,పమునన్ సీతాసమీప♦పదముం జేరెన్;
సుమతియగు నతఁడు నరవే,షమునన్ జానకిని జూచు ♦ సంతసమలరన్. ౯

చ. పెనిమిటిఁగూర్చి చింతిలెడు ♦ ప్రేయసియొద్దకుఁ జిత్రచెంతకుం
జను శనియట్లు పోయెఁ దృణ♦సంతతి గ్రమ్ముటఁ గూపమెవ్విధిం
గనఁబడకుండునో యటులు ♦ కల్మషచిత్తుఁడె యయ్యుఁ బైకిఁ జ
క్కనిదగు వేషమూని కడు♦ఖ్యాతిని గ్రాలెడు సీతఁ జూచుచున్. ౧౦ 1209

క. నిలుచుండె; మంగళాకృతి, నలరుచుఁ బలువరుస మోవి♦యందము మిగులన్
గులుకన్ బున్నమచందురు,వలె మోముచెలంగఁ బద్మ♦పత్రాక్షియునై. ౧౧

ఉ. పచ్చనిపట్టువస్త్రమును ♦ బాగుగఁ గట్టి ప్రియార్తనాద మ
ట్లచ్చటనుండి కర్ణముల♦యందుఁ జొరంబడ భీతచిత్తయై
హెచ్చగుచున్న శోకమున ♦ దృష్టులనుండి జలంబు గాఱఁగా
నచ్చటి వార్త లేమొ యని ♦ యారయుచున్ దృణగేహసీమలోన్. ౧౨ 1211

ఆ. కూరుచున్నసీతఁ ♦ గూరిమిఁ గనఁబోయె;, దుష్టచిత్తుఁడై య♦నిష్టుఁడగు
దనుజుఁ డాతఁ డపుడు ♦ దర్పక శరవిద్ధుఁ, డగుచు బ్రహ్మఘోష♦మట్టె చెలఁగ.

చ. వనితయు నొంటి నుండఁగని ♦ వాఁడు మహావినయంబుమీఱ ని
ట్లనిపలుకంగఁబూనె; నపు♦డామెయు లోకములందునున్న యా
వనితలకెల్ల లక్ష్యముగ ♦ భాసిలియున్ బతిఁ బాసియుంటఁ జ
*క్కని కమలంబుసంగతిని ♦ గానని లక్ష్మివలెం గనంగనై. ౧౪ 1213

* పద్మహీనామివ శ్రియమ్ - అని మూలము.

మ. తనుకాంతిం జెలువారుచుంటc గని యా♦తన్వంగి వర్ణింపcగా
మనమందెంచి వచింపc జొచ్చె నిటు ప్రే♦మన్ స్వర్ణశుభ్రచ్ఛవిం
గని కౌశేయముc గట్టినట్టి లలనా! ♦ కంజాభమైనట్టి మో
మును నేత్రంబులు దోఃపదంబు లలరం ♦ బొల్పారుట న్నీవిలన్. ౧౬ 1214

సీ. కమలమాలధరించు ♦ కమలినివలె నున్నదానవు; నీవెవ్వ♦తవు? శుభాస్య!
భూదేవతవొ లేక ♦ పొలుపారు కీర్తివో మంగళదేవివో ♦ మహితకాంతి
కాధారదేవత ♦ యైనట్టి లక్ష్మివో యచ్చరమిన్నవో ♦ యిచ్చవచ్చి
చరియించు భూత్యధి♦ష్ఠానదేవతవొకొ స్వైరచారిణి! రతీ♦సరసిజాక్షి
తే. వో వరారోహ! నీవైన ♦ పావనతర
[1]దంతములు కుందకుట్మల ♦ సంతతివలె
నలరు మొనలc జెలంగుచు ♦ నన్నిసమతc
గ్రాలి నునుపై సితచ్ఛవిc ♦ గ్రాలు నహహ. ౧౭ 1215

క. లలనా! విశాలములు నిర్మలములునై రక్తకాంతి ♦ రాజిలు కొలుకుల్
గలిగి యతినీలతారక, లలరcగ నీకన్నులొప్పు ♦ నందము లగుచున్. ౧౮

తే. జఘన మెన్న విశాలమై ♦ సారమగుచుc
గ్రాలుచున్నది నీతొడల్ ♦ కరికరోప
మములుగా నున్న వింతి! నీ♦మానితస్త
నములు వృత్తములై యున్న♦తములు నగుచు. ౧౯ 1217

సీ. ఒండొంటితో స్పర్ధ ♦ నొరసికొనుచుc గడుబరువులై నిక్కు♦టవలన నుంత
కదలుచున్నట్టుగc ♦ గన్పట్టుచున్ బృథులోన్నతాస్యములయి ♦ యొప్పి తాళ
ఫలసమానములయి ♦ సులలితమణిహార భూషితమ్ములునయి ♦ పొలుపుగులుకు
చున్నవి; చిరునవ్వు ♦ లొప్పcగ శుభదంతములు గ్రాల సుందరా♦క్షులు చెలంగ
తే. నున్నకాంతామణీ! ప్రవా♦హోన్నతి నది
తటము హరియించునటు చక్కc♦దనముచేత
[2]నామనంబు హరించుచు♦న్నావు నీవు;
నడుము పిడికిటికొలcదియై ♦ కడుc జెలంగు. ౨౦ 1218

క. తలవెండ్రుకలును నీలం,బులుగాc దనరారె బలిత♦పుంజమ్ములునున్
లలితములు సంహతములై, యలరారెడు నిట్టిరూప ♦ మహహా! తనరున్. ౨౧

క. సురగంధర్వులలోc గిన్నరతరుణులలోన యక్ష♦నారులలోనన్
ధరణింగల తరుణులలోc, బరికింపను బూర్వ మిట్టి♦పడcతిని నేనున్. ౨౨

తే. జగములందెల్ల వర్ణింపc♦దగినరూప
మింతి యీసౌకుమార్య మి♦ట్లింతితో తనరు

1 సమా శ్శిఖరిణ స్స్నిగ్ధాః పాండురా దశనా స్తవ - అనిమూలము. 2 మనోహరసి మే కాంతే-అనిమూలము.

వయసు దగ నొప్పు నీవిట్లు ♦ వని వసించు
పద్ధతిం జూడఁ జిత్తవి♦భ్రమము గలిగె. ౨౩ 1221

[1]ఆ. నీకు శుభము గలుగుఁ♦గాక నీ విటనుండఁ, దగదు మరలిపొమ్ము ♦ దనుజులకిది
కామరూపులకును ♦ గడుఘోరచిత్తుల, కునికిపట్టు సుమ్మి ♦ యుత్పలాక్షి. ౨౪

క. సురుచిరగంధములు మనో,హారములు సుసమృద్ధములును ♦ నగు ప్రాసాదో
త్కరముల తుదల న్నివొగిఁ, బురముల నుపవనములందుఁ ♦ బోలు వసింపన్.

చ. నిరుపమమాల్యభోజ్యములు ♦ నిర్మలవస్త్రము లెందుఁజూడ సుం
దరుఁడగు ప్రాణనాథుఁడు ని♦తాంతము నీకును నుండఁగాఁ దగున్
సురుచిరవక్త్రపద్మ! నినుఁ ♦ జూడగ నిర్జరనారియంచు నా
కరయఁగఁ దోఁచుచున్నయది ♦ యాత్మకు నిక్కము చెప్పుమా యిఁకన్. ౨౬

సీ. వనిత! రుద్రులకు సం♦బంధించి యున్నావొ నీవు మరుత్తుల ♦ నిచయమునకుఁ
జేరినదానవో ♦ చెప్పుమా వసువుల కాంతలలోన నొ♦క్కతెవొ యిట్టి
కానకు విబుధులు ♦ గాని గంధర్వులు గాని కిన్నరులును ♦ గాని రారు
దనుజనివాసమై ♦ తగునిది; నీవెట్లు వచ్చితి విచటికి ♦ వారిజాక్షి

తే. మఱియుఁ గోఁతులు సింహముల్ ♦ చిఱుతపులులు
పులులు జింకలు బెబ్బులు ♦ లెలుఁగుబంట్లు
కంకములు సంచరించునో ♦ కంబుకంఠి!
వానిఁ గని భీతి గల్గ దె♦బ్బంగి నీకు. ౨౯ 1225

క. పెనుకాన నిందుఁ దగఁ గ్రొ,వ్వినయేన్గులు భయదములును ♦ విపులబలమునన్
దనరారు; వానివలనన్, గనకున్నా వెట్లు భీతిఁ ♦ గాంతా! చెపుమా. ౩౦

సీ. ఎవ్వతెవీవు? పే♦ రెయ్యది? యెవ్వరిదానవు? కల్యాణి! ♦ తలఁపు దేనిఁ
బూని వచ్చితి వదే♦భూమినుండి యిటకు? దనుజసేవితము సా♦ధ్వసకరంబు
నగు దండకారణ్య♦ముం దొంటిగా నేల చరియించుచున్నావు? ♦ సరగఁ జెపుమ
యనియె; దురాత్ముఁడౌ ♦ దనుజుఁ డిట్లడిగినఁ గర్మందివేషంబు ♦ త్మానురజనిఁ

తే. గాంచి వచ్చిన రావణుఁ ♦ గాంచి యతియె
యని భ్రమించి సమస్తపూ♦జార్హవస్తు
కాండమునవాని కతిథిస♦త్కారములను
జేసె నిటుతొల్త పీఠంబుఁ ♦ జేర్చి యంత. ౩౨ 1227

క. యతికిం బాద్యము నొసఁగుచు, నతిశాంతాకృతిని బొల్చు ♦ నాతనితో నో
[2]యతివర! యన్నముసిద్ధమె,హితముగ భుజియింపుఁడనియె♦ నెంతయు భక్తిన్.

సీ. ధరణీసురాకృతిఁ ♦ దాల్చి కమండలు కాషాయవస్త్రము ♦ ల్గాలుచుండ
వచ్చినరావణు ♦ నిచ్చలోఁ దనుఁ బట్టుకొనిపోవనెంచిన ♦ కుటిలు నతని

---

1 రాక్షసానా మయం వాసో ఘోరాణాం కామరూపిణాం-అనిమూలము. 2 అబ్రవీ త్సిద్ధ మిత్యేవ-అనిమూలము. పక్వాన్నం సిద్ధ మి త్యబ్రవీత్-అని వ్యాఖ్య.

నాచారమెఱింగిన ♦ యన్వయంబునఁ బుట్టినట్టి సీతకు భుక్తి ♦ ననునయింప
నలవికాదైన నా ♦ లలన బ్రాహ్మణుఁబోలె భుజియింపఁబిలిచెను♦బూని యిట్లు;

తే. త్స్మాసురా! యిదె మునులయా♦సనము దీని
యందు నీయిచ్ఛఁగొలఁది నె♦య్యమునఁ గూరు
చుండు మిదె పాద్య మిద్దాని ♦ నొగి గ్రహింపు
మిదియొ నీకయి సిద్ధమ♦య్యెఁ దగ భుక్తి. ౩౪ 1229

క. వనమునఁ బుట్టినవస్తువు, లనువుగఁ గొనితెచ్చి భుక్తి ♦ కర్హముగాఁ జే
సినదానఁ బలువిధంబుల, ననుమానము లేకగొనుమ ♦ యాఁకలితీఱన్. ౩౫

చ. అని యిటు సిద్ధమయ్యె నిదె ♦ యన్నమటంచు వచించుచున్ మహా
వినయమునం దనుం బిలుచు ♦ విశ్రుతకీర్తిని రాముపత్నిఁ జ
క్కనిదగు దృష్టిఁ జూచి ధృతిఁ ♦ గాంచి స్వనాశముఁ గోరుచున్ మనం
బున బలిమిం దగంగఁ గొని♦పోవఁగ నెంచె నెఱుంగకెంతయున్. ౩౬ 1231

చ. వనమున వేఁటకై చనిన ♦ భవ్యతరాంగునిఁ బ్రాణనాథు నా
తనియనుజుం గనుంగొన ని♦తాంతము చూచుచు నెల్లదిక్కులం
దనవిభురాకఁ గోరు వని♦తామణి కామెకు నాయరణ్యమే
కనఁబడెఁగాని రాఘవులు ♦ కన్పడరై రటు లెంతచూచినన్. ౩౭ 1232

నలుబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౪౭ - వ సర్గము.

—సీత తనవృత్తాంతమును రావణునకుం జెప్పుట.—

చ. జనకజతన్ హరింపఁగను ♦ స్వాంతమునం దలపోయు రావణుం
డనునయమొప్ప నట్లడుగ ♦ నాయతివేషముఁ బట్టి స్వీయవా
ర్తను వచియింపఁ బూని; మదిఁ ♦ దాను దలంచె నితండు విప్రుఁ డం
దు నతిథి చెప్పకున్నఁ గ్రుధ♦తో శపియించునటంచుఁ జక్కఁగాన్. ౧

తే. [1]ఒకముహూర్తము చింతించి ♦ యిఁకవచింపఁ
దగుననుచు నెంచి పల్కెనో ♦ ధరణిదేవ
వర్య! నేను మహాత్ముఁడై ♦ వఱలు మిథిల
జనపదేశ్వరుఁడౌ జన♦కునకుఁ దనయ. ౨ 1234

క. నాకగు [2]సీతానామము, నీకు శుభంబౌను గాక ♦ నేరాముసతిన్
బ్రాకటకీర్తినిదగు నిక్ష్వాకులయింటన్ వివాహ♦కార్యమువెనుకన్. ౩ 1235

---

1 ఇతి ధ్యాత్వా ముహూర్తంతు-అనిమూలము. ఇట ముహూర్తమనఁగా క్షణకాలము
2 సీతానామాస్మి భద్రంతే-అనిమూలము.

సీ. పండ్రెండువర్షముల్ ♦ బహువిధకామముల్ ప్రాభవమునఁ బొంది ♦ పతినిఁ గూడి
[1]నే నమానుషభోగ ♦ నివహంబులం దమి ననుభవించుచునుంట ♦ నంతటం ద్ర
యోదశవత్సర ♦ మొయ్యనఁ జనుదేర దశరథభూపాల ♦ తల్లజుండు
రాజమంత్రులఁ గూడి ♦ రామునకుం దగఁ బట్టాభిషేకోత్స ♦ వంబు సేయ
తే. వలయునని పూని యోజించె ♦ వైభవమున
నట్లు దానిని నెఱవేర్ప ♦ నమరుపంగ
నత్తగారగు కైకేయి ♦ యార్య! తనదు
భర్త నడిగెను వరమును ♦ బట్టుపట్టి. ౬ 1236

సీ. సత్యసంధుని నృప ♦ సత్తము నామామ నాకైక తాఁ జేసి ♦ నట్టి మేలు
నకుఁగా వశంబు చే ♦ సికొనుచు నాభర్త వనమునకుం బంపఁ ♦ దనతనయుని
భరతునిఁ దగఁ బట్ట ♦ భద్రుని జేయంగ వలయునం చిరితి ♦ వరములడిగి
యంతటఁ బోనీక ♦ యాత్మేశుతో నిప్పు డిటు సేయకున్నచో ♦ నేభుజింపఁ
తే. గన్నుమూయను నీటిచు ♦ క్కను గ్రహింప
జ్యేష్ఠజున కభిషేకంబు ♦ చేయు దేని
యిపుడె ప్రాణాలి విడిచెద ♦ నిది యథార్థ
మనుచుఁ గైకేయి పల్కంగ ♦ ననునయించి. ౭౪ 1237

క. అనుపమబహుమానప్రదుఁ, డనఘుఁడునగు దశరథేంద్రుఁ ♦ డన్వర్థములై
తనరారు సువర్ణాదుల, ఘనతరవస్తువులనిచ్చి ♦ కరుణామతియై. ౯ 1238

ఆ. ఎంతవేఁడుకొనిన ♦ నినుమంతయైనను, గైక తా గ్రహింపఁ ♦ గాఁ దలంప
దయ్యె; మిగులఁ దేజ ♦ మలరఁగ వెల్గు నా, [2]భర్త కిరువదైదు ♦ వత్సరములు.

ఆ. అవనిఁ బుట్టి నేను ♦ నప్పటికిం బదు, నెనిమిదేండ్లు సంఖ్య ♦ నెసఁగుచుండె;
వినుము రాముఁడనెడు ♦ పేరున నాపతి, సుప్రసిద్ధుఁడగును ♦ జుమ్ము మౌని. ౧౦౪

క. పరిశుద్ధుఁడు గుణవంతుం, డరయఁగ సూనృతవచస్కుఁ ♦ డగు యతివర్యా!
సురుచిరవిశాలనయనుఁడు, నిరతము భూతహితరతుఁడు ♦ నిక్కము సుమ్మీ.

తే. దీర్ఘబాహుఁడు నిరుపమ ♦ దివ్యరూప
మునఁ జెలంగెడువాఁ, డిట్టి ♦ తనయుఁ దండ్రి
కామపీడితుఁ డగుటచేఁ ♦ గైకహితముఁ
జేయఁగాఁ గోరి పట్టాభి ♦ షేకమపుడు. ౧౨౪ 1242

---

1 భుంజానా మానుషాన్ భోగాన్ - అనిమూలము. మానుషాన్ భోగాన్-అనియు, అమానుషాన్ భోగాన్-అనియు పదవిభాగము. తెనుఁగున "నే నమానుషభోగనివహంబు" అనుచో నేన, మానుష-అనియు, నేను అమానుష-అనియు విభజనము చేసినచో నాయర్థద్వయము లభించు నని గ్రహింపఁదగు. 2 భర్త అనుచో "భ" అను నక్షరమునుండి తొమ్మిదవ సహస్రమాకంఠము, మమభర్తా మహాతేజాః-అనిమూలము.

క. ఒనరింపఁడయ్యె; నుత్సవ,మునకై పితృసన్నిధాన♦మునకుం దమివ
చ్చిన నాభర్తను గైకయుఁ, గని సాహసమూని యిట్లు♦గా వచియించెన్.
సీ. నీజనకుఁడు రాజు ♦ నీకుఁ జెప్పఁగఁదగు పల్కుల వచియింప♦వలయు ననుచు
నాకు నాజ్ఞాపించి♦నాఁడు వానివచింతు విను రాఘవా ! రాజ్య♦మును నకంట
కము దీనిభరతున ♦ కమరంగ నీఁదగు నీవుమాత్రము దండ♦కావనమునఁ
బదునాలుగేండ్లు ని♦వాసము సేయఁగా వలయును గావున ♦ బయలువెడలి
తే. యడవి కరుగుము నీతండ్రి ♦ ననృతరూప
పాపమునునుండి విడిపింపు ♦ మీపలుకుల
వినినతోడనె యని పల్కెఁ ♦ దనయు మేలుఁ
గోరి కైకేయి యిటుపల్క ♦ నారముఁనుఁడు. ౧౫॥ 1244
[1]క. అకుతోభయుండు దృఢనియ, మకలాపుఁడు నోటచేత ♦ మానినితో న
ట్లె కడంగి చేసెదను దప్పక యని యాపల్కురీతి ♦ వనికేతెంచెన్. ౧౬॥
చ. ఇతరుల కిచ్చుఁగాని గ్రహి♦యింపఁడు సత్యమె పల్కుఁగాని సుం
త తగనిపల్కు పల్కఁడు ని♦తాంతదృఢవ్రత మిద్ది బ్రాహ్మణా!
వ్రతమును దీని మానఁ డెటు♦వంటి శ్రమంబులు వచ్చినన్ దృఢ
వ్రతుఁ డిఁకఁ గాకయేమి? విను ♦ రామునితమ్ముఁడు వీర్యశాలియా. ౧౭॥
తే. సవతితల్లి కుమారుండు ♦ సమరములను
బగతురం గెల్చువాఁడు న♦వార్యబలుఁడు
లక్ష్మణుం డనుపేరుగ♦లాఁడు రాఘ
వునకుఁ దాను సహాయుఁడై ♦ తనరుచుండు. ౧౮॥ 1247
చ. అనుపమధార్మికుం డగుచు ♦ నట్టి దృఢవ్రతమూని యున్న యా
యనుజుఁడు లక్ష్మణుండు వని ♦ కన్నను నన్నును గూడి రాఁగఁ దా
ధనువును దాల్చి వచ్చె; నృప♦తల్లజుఁడా రఘునందనుండు తా
ననిశము ధర్మతత్పరుఁడు ♦ నై విజితేంద్రియుఁడై చెలంగుచున్. ౧౯॥ 1248
క. మునివేషమూనుచున్ జట,లను దాలిచి యనుజుఁడైన ♦ లక్ష్మణుఁడును నే
నును వెంటరాఁగ నీవన,మునకున్ జనుదెంచె విప్ర♦ముఖ్యా! వినుమా. ౨౦॥
క, ఈరీతిఁ గైకహేతువు,గా రాజ్యభ్రష్టులమయి ♦ కడు నిడుములు చే
కూరిన మువురము మేము గ,భీరంబగు నీవనిం బ్ర♦వేశించి తగన్. ౨౧॥ 1250
[2]క. చరియించుచున్నవారము, సరిలేని ప్రతాపమొప్ప ♦ శ్రమముల్ పాయన్
ధరణీదివిజా! క్షణమిా, ధరణిన్ నివసింపు మిద్ది ♦ తగు నివసింపన్. ౨౨ 1251
తే. వన్యవస్తువులను ♦ వలసినన్నిఁటిఁ గొని
నాప్రియుండు వే వ♦నంబునుండి

---

1 కైకేయీమకుతోభయః - అనిమూలము. 2 సమాశ్వసముహూర్తంతు శక్యం వస్తు మిహ
ర్హయా-అనిమూలము.

వచ్చుఁజుమ్ము [తెచ్చుఁ ♦ బందుల జింకల
నుడుములను వధించి ♦ యురుపలలము.] ౨౨౫ 1252

క. నీ వింక గోత్రాహ్వయముల, భూవిబుధా ! చెప్పు దాఁపఁ♦బూనకుమా యి
ట్లీవనమున నొంటరిగా, నీవేల చరించుచుందు ♦ విపుడని పలికెన్. ౨౩౫

క. శ్రీరాముపత్ని జనకజ, యీరీతిఁగఁ బల్క రాక్ష♦సేంద్రుఁడు మిగులన్
భూరిబలుండగు రావణుఁ, డా రమణికి నుత్తరంబు ♦ నత్యుగ్రముగాన్. ౨४౫

తే. పలికె; సీతా! సురాసురుల్ ♦ పన్నగులును, సర్వలోకులు నెవనికి ♦ జంకువారొ
యట్టి రక్షోగణేశ్వరుం♦డైన రావ,ణాహ్వయుండను నేను బ♦ద్మాయతాక్షి.

[1]చ. కనకసమాన దివ్యతను♦కాంతిని మీఱుచుఁ బట్టుపుట్ట మొ
య్యన ధరియించి యొప్పు నిను ♦ నన్నులమిన్నరో! చూచినంత నా
వనితలయందు నిక్కముగ ♦ వాంఛయె కల్గకయున్న దేమియున్
నినునిపు డిష్టదేవతగ ♦ నేను దలంచుచు మోదమందుటన్. ౨౬౫ 1256

తే. ఇచ్చటచ్చట నుండి నే ♦ నమరఁ బట్టి
తెచ్చిన వధూమణులకెల్లఁ ♦ దెఱవ యెవతె
మేఱయో దానికిని నాకు ♦ మించువేడ్క
నధిరాలివిగమ్ము నీ♦కగు శుభంబు. ౨౭౫ 1257

చ. సరిదపాంతరస్థలిని ♦ శైలాధరమూర్ధమునందు లంకనాఁ
బరఁగుపురీలలాము మతి♦భాసురమై తనరారుచుండు నా
పురమట దానిఁ జుట్టుకొని ♦ పొల్చును సాగర, మందు నన్ను నా
దరమున గూడి నీవు ప్రము♦దావనరాజిని సర్వకాలమున్. ౨౮ 1258

క. జనకజ విహరింపంగల, వనుదిన మటుచేయుదేని ♦ యంతట నీవీ
వనమున వసింప నొల్లవు;, వనితారత్నంబ నాకు ♦ [2]భార్యవె యైనన్. ౨౯౫

తే. ఎల్లయాభరణంబుల ♦ నింపుఁగుల్క, నట్టి పరిచారికలు నీకు ♦ నైదువేల
వంది పరిచర్యచేయుచు ♦ నుందు రెప్పు, డనిన రావణుపల్కుల ♦ నాలకించి.

క. అనవద్యాంగియు జనకుని, తనయయు నగు సీత యపుడె ♦ దారుణకోపం
బునుగాంచి పల్కె నిట్లా, దనుజుని లెక్కింప కాత్మ♦ధైర్యస్ఫూర్తిన్. ౩౦౫

క. గురుగిరిరీతి నకంప్యుఁడు, హరిహయసముఁ డబ్ధిరీతి ♦ నక్షోభ్యుండై

---

1 త్వాంతు కాంచనవర్ణాభాం దృష్ట్వా కౌశేయవాసినీం, రతిం స్వకీషు దారేషు నాధిగచ్ఛా మ్యనిందితే-అనిమూలము. వమేష్వి దేవతాయా స్త్వదర్శనే నానందపూర్ణోఽహం సర్వతో నివ్భా తోఽస్మీతి భావః. అని బుధేశ్వరతీర్థులు. ఈయభిప్రాయమే పద్యమున సంక్షిప్తము. ఇదిమొ దలు సీతనెత్తుకొనిరావణుఁడుపోవుదాఁకఁగల విశేషార్థములు తీర్థులవారియాశయములే యని తెలియఁ దగు. 2 భార్యా భవసి మే యాది-అనిమూలము. భయాకాంత్యా ఆర్యాపూజ్యా భవసీతి సంబంధః-అనితీర్థులు.

పరఁగెడు రాముఁడు నాపతి, నిరత మనువ్రతను గాఁగ ♦ నేనుందుఁ జుమీ.
[1]సీ. వటభూమిరుహమట్లు ♦ బంధుతతిం గూడి సర్వజనులకును ♦ సంతతాశ్ర
యుండయి శుభలక్ష♦ణోపేతుఁడై సత్యసంధుఁడై మఱి యదృ♦ష్టమున వెలసి
వఱలు రాముని కను♦వ్రతనైనదానను; మఱి మహాబాహుఁడు♦మహితవక్షుఁ
డతులితపంచాన♦నాత్యంతగామియు సింహనిభుండు నృ♦సింహుఁడు నగు
రామునికే నను♦వ్రత నైనదానను; బూర్ణచంద్రాస్యంబు ♦ పోలుపుమీఱ
తే. నిర్జితేంద్రియుఁడయి కీర్తి ♦ నెగడి మహిమ
వెలయు నున్నట్టి శ్రీరామ♦విభుని కేను
విను మనువ్రతనైన దా♦నను దురాత్మ
యేల యీలాటిపల్కుల ♦ నిచటఁ బలుక. ౩౫ 126
క. దనుజా! నీవన నక్కవు, నను నెవ్విధినైనఁ గనుఁగొ♦నఁ జాలవు సాధ్యముకా
ని నెలంత నాఁడుసింగం, బన నొప్పినదానిఁ గోర ♦ నగునే తులువా. ౩౬
క. ఖరకరుని ఛాయ పాయని, కరణిఁ బతిఁ బాయనట్టి♦కాంతను నన్నుఁ
గరముల స్పృశింపనైనం, దరమగునే చాలు నింకఁ ♦ దరలుము పురికిన్.
క. శ్రీరాముని ప్రియసతి ననుఁ, గోరెదవే భాగ్యహీన! ♦ క్షోణి యమపురిన్
జేరఁగలట్టి మనుష్యులు, భూరుహముల హాటకమయ♦ములఁ జూచుగదా. ౩౭
క. ననుఁ గోరినవాఁడవు కను,కనె యింక సువర్ణతరులఁ ♦ గనఁగలవు సుమీ;
విను మూఁకటఁ దూలుచు జవ,మున ఘూర్ణిలు సింహవక్త్ర♦మునఁ గుకోరల్.
తే. ఆతురంబుగఁ జెలరేఁగు♦నట్టి సర్ప
వదనమున నున్నకోఱలు ♦ పట్టి పెఱుకఁ
గోరుచున్నాఁడ; వుత్తమ♦క్షోణిధరము
మందరముఁ జే గ్రహింపఁగ ♦ మదిఁ దలఁచితె. ౩౮ 1268
చ. అలవియె గానియట్లె యివి ♦ యన్నియు, నన్ను గ్రహించి నీవు స
జెలఁగెద వంటయుండ్; మఱియు ♦ శీఘ్రమె చంపెడు కాలకూటమి
మ్ములఁ గొని త్రాగి నీదుగృహ♦ముం గనఁగా సుఖరీతిఁ బోవఁగాఁ
దలఁచెదవో దురాత్మ గురు♦దానవ యీయభిలాష మేలరా. ౪౦ 269
సీ. కంటిని సూదితోఁ♦గడుఁ బూన్కిఁ దుడుచుకొన్నావు నాల్కనుగ త్తి♦నాఁకుచున్న
వాఁడవు వచ్చువి♦పత్తు నెఱుంగవు, రామునిపత్నిఁ గో♦రంగఁ దగునె;
కఱకు రాతిని గుత్తు♦కకుఁ గట్టుకొని సముద్రము దాఁటఁగా నీవు ♦ తలఁచినావు
రవిచంద్రులను వే క♦రంబున గ్రహియించి కొనిపోవఁగా మదిఁ ♦ గోరినాఁడ
తే. వెట్టులివ్వి యసాధ్యమో, ♦ యట్టులె రఘు
వరునిపత్నిని నిరసింప ♦ వచ్చుటనఁగ;

1 సీత భార్యాశబ్దమునకుఁ బ్రాతీతికార్థమె గ్రహించి యా గ్రహించి పల్కెను. రావణుఁడు తల్లి యనునర్థమును గ్రహించి యానందించు ననుట యిట సారాంశము.

సదమలాచార యగు రాము♦సతి హరింపఁ
దలఁచుచుండుటఁ జూడఁగా ♦ [1]దనుజవత్స!. ౪౯ 1270

ఉ. జ్వాలలమించు ఘోరశిఖి♦వక్త్రములో నిమిడించుకొంచుఁ బోఁ
జాలనె యన్నయట్లిదియు; ♦ సాధ్యముగాదు దురాశయా! కడున్
శ్రీలఁ జెలంగు రామసతిఁ ♦ జెందఁగ నెంతు నధోముఖంబుగాఁ
గ్రాలెడు శూలధారపయిఁ ♦ గాల్లిడిపోవఁ దలంచినట్లు నూ. ౫౦ 1271

క. వనిసింహజంబుకములకు, వననిధికిన్ జెలమ కల్లె ♦ వరమగు మద్యం
బునకు మఱి కడుగునీళ్లకుఁ, గన నెంతటి యంతరంబు ♦ కలదో దనుజా. ౫౧

ఆ. అంత తారతమ్య ♦ మారామునకు నీకుఁ, గలదు సీసమునకుఁ ♦ గనకమునకుఁ
జందనమునకల్లె ♦ జలపంకమున కేనుఁ,గునకుఁ బిల్లికరయఁ ♦ దనరువాసి.

క. కలదంతతారతమ్యము, జలజాక్షకులుం డనంగఁ ♦ జను రామునకున్
గలుపాత్ముఁడవగు నీకున్;, బలుమాటలిఁకేల దుష్ట♦వర్తన! నీతోన్. ౫౨

సీ. వాయసంబునకును ♦ వైనతేయునకును నీరుకాకికిని మ♦యూరమునకు
గ్రద్దకు హంసకుఁ ♦ గలభేద మెంతయో యంతభేదము నీకు ♦ నవనిపతికిఁ
గలదు; దేవేంద్రుని♦పతినొప్పు మహిమచేవఱలు రాముఁడు ధను♦ర్బాణములను
గరమునఁదాల్చి యు♦గ్రముగనుండఁగనన్ను నపహరించినను బి♦య్యవుకకలము

ఆ. గా భ్రమించి యీఁగ ♦ కడఁగి వజ్రము మ్రింగ
నదియు దానికుక్షి ♦ నఱుగనట్లు
నేను నీవశంబు ♦ గాను జావే నీకుఁ
గలుగఁజేయుదానఁ ♦ గలుషధిషణ!. ౫౩ 1275

చ. అని పరిశుద్ధభావయగు ♦ నాజనకాత్మజ పల్కి భీతిచే
ననిలునిచేఁ గదల్పఁబడి♦నట్టి యరంటినిబోలి యెంతయుం
దనువువడంకఁ దోఁపనివి♦ధంబున నుండెను ధీరయయ్యు; న
ద్దనుజుఁడు మృత్యుతుల్యమగు ♦ దర్పమునం బొలుపొందుఁ గావునన్. ౫౪

క. జనకజ భీతి వడంకెడు, నని యెఱిఁగి మహాభయంబు ♦ నామెకుఁ గల్గిం
పను బూని స్వకులమును బలమును బేరు స్వకృత్యములను♦బూనె వచింపన్.

నలువది యేడవ సర్గము సంపూర్ణము.

౪౮ - వ సర్గము.

రావణుఁడు సీతకు నిజరూపమును గనఁబఱచుట : సీత దూషించుట.

చ. జనకజ యిట్లు చెప్పఁగ ని♦శాచరుఁ డెంతయు నాగ్రహించి యొ
య్యన భ్రుకుటిన్ లలాటమున ♦ నప్డు పొసంగఁగఁ గ్రూరవాక్కులన్

1 దనుజవత్స=ఇది రావణుని సీత లెక్కపెట్టలేదనుభావమును దెలుపునని ప్రయోగింపఁబడినది.

వినుు వరవర్ణినీ! యలకు♦బేరునకుఁ సహాజుండ నేను మా
జననులు విశ్రవస్సుతులు ♦ శౌర్యము మీాఱెడునాకు నెంతయుఁ. ౧౫ 1278

తే. తలలు పది యొప్పు నాకు నఁ ♦ బిలుచువారు
రావణుండని నీకు భ♦ద్రమగుఁ గాక;
మృత్యువును గాంచి జనులెల్ల ♦ మిగుల భీతిఁ
బాఱునట్లు ననుంగాంచి ♦ వడఁకుచుఁ గడు. ౨౫ 1279

క. సురగంధర్వపిశాచో,త్కరములు గరుడోరగులును ♦ గడుభయ మడరఁ
బరుగెత్తుచుంద్రు; మున్నొక, తరుణంబున నాకు సనతి♦తల్లి సుతునకుఁ. 3

ఆ. కారణాంతరమునఁ ♦ గల్గెను యుద్ధ ము, త్తఱిని గోపమడరఁ ♦ దఱిమినాఁడ
నతని; నంత భీతి ♦ నాకుబేరుం డా_ర్తి, సకలభాగ్యములను ♦ సరగ వదలి. ౪౫

చ. తనపురమైన లంక, వని♦తామణిరో! విడనాడి వెండికొం
డను శివవాసమంచు నచ♦టఁ భయమేమియు లేదటంచు న
ప్పెనుగిరి నున్నవాఁడు; విను ♦ విశ్రుతలోచన! యిప్డు నేను దే
నిని దమినెక్కి స్వేచ్ఛమెయి ♦ నింగి సదా చరియించువాఁడనో. ౫౫ 1282

తే. కామగనునంబు శుభదంబు ♦ క్రమ్రతరము
నైన యాపుష్పకవిమాన ♦ మతని నేను
వీర్యమున గెల్చి పడసితి; ♦ విబుధు లింద్రుఁ
డాగ్రహముఁ బూనియున్న నా♦యాననముల. ౬౫ 1283

చ. కనుఁగొని నంతనే భయము ♦ కాఱియపెట్టఁగఁ బాఱిపోదు; రో
జనకజ! నేవసించు క్షితి ♦ శంకితుఁడై పవనుండు వీచు మె
ల్లన రవి తీవ్రరశ్ములఁ జె♦లంగియు శీతకరంబులఁ నిగు
డ్చును భయమొంది నే నిలుచు♦చోటుల నేఁ జరియించుతావులఁ. ౭ 1284

సీ. తరువులు స్వీయప♦త్రంబులఁ గదలక యుండఁగాఁ జేసి తా♦రుండుఁ జుమ్ము
నదులు నిశ్చలజీవ♦నములయి యుండును సంద్రంబునకుఁ బార ♦ సదృశమైన
యాత్రికూటాద్రిపై ♦ నతిభయంకరదనుజాళి పూర్ణంబయి ♦ యమరు లంక
యను శుభపట్టణం ♦ బమరేశునకు నెట్టు లమరావతియొ యట్టు♦లమరియుండు

తే. దానిచుట్టును దగ రజ♦తమయమగుచుఁ
బాండురంబయి ప్రాకార♦వరము వెలయు
నార్కశ్యముఖములు హేమమ♦యంబు లగుచుఁ
దనరు వైడూర్యతోరణ♦తతులు చెలఁగు. ౧౧ 1285

చ. కరులు హయంబులుఁ రథని♦కాయము నిండి చెలంగ నెప్పుడుఁ
ధరుణిరో! వాద్యనాదములు ♦ తన్మయతం గనఁజేయుచుండ, నె

త్తరుణమునందుఁ బండు తరు♦తల్లజముల్ ఫలుపొందఁగా మనో
హరములు గాఁ గనంబడిన ♦ యౌవనరాజిఁ బురంబు భాసిలున్. ౧౨ 1286

[1]క. నరపతిపుత్త్రీ! నీవా, పురమున ననుఁ గూడి మనము ♦ పొదల వసింపం
గ రతిం బొందినచో మది, స్మరింపకుండుదువు మర్త్య♦మహిళామణులన్. ౧౩

సీ. వరవర్ణినీ! నాదు♦పురమున నివసించి మత్సమర్పితదివ్య♦మనుజభోగ
ములఁ బొందుచుండి, కే♦వలమనుజాకృతి నొప్పు రామునిగతా♦యువును నతని
స్మరియింపకుందువే; ♦ మఱు స్మరింతువే; దశరథభూపతి ♦ తన ప్రియసుతు
భరతుని రాజ్యంబుఁ ♦ బాలింపఁగా నిల్పుకొని మందవీర్యుఁడై ♦ తనకు సత్ర
ఆ. తనయుఁడైన రామ ♦ ధరణిఁ బాలింపంగఁ, దగఁడటంచు వనికిఁ♦దానుబంపె;
భ్రష్టరాజ్యుఁ డగుచుఁ ♦ బరిగతచేతనుఁ, డయిన రాముతోడ ♦ నగున దేమొ.

క. అతనిచరిత్రము శోచ్యం, బతనిం జేపట్టి యాయ♦తాక్షీ! శర్మం
బు తమిం బొందెదవే మో;, దితితనయులకెల్ల నేఁ బ♦తిని లోకములన్. ౧౫

క. స్మరబాణపీడితుఁడనై, పరికాంక్షన్ నేనె యిటకు ♦ వచ్చితి లేమా
సురపతితుల్యుని నన్నున్, నిరాకరింపంగఁదగదు ♦ నీకు నిజముగన్. ౧౬ 1290

తే. చరణపతితుఁ బురూరవు ♦ శ్శాపతిం ద్రుఁ
గాలఁదన్ని యూర్వశి వెను♦కనె తదాత్త
చిత్తయై వానిఁబొందఁ గాం♦క్షించినట్లు
రామువలని భయంబున ♦ రమణి నీవు. ౧౭ 1291

క. నను నిటుఁ దిరస్కరించిన, వెనుకం బరితాపపడెదు ♦ వెఱ్ఱినగుచుఁ బో
మ్మనితిం గనయుని చిత్తం,బునఁ; దన్వీ నాదుపల్కుఁ ♦ బొల్పుగ వినుమా. ౧౮

[2]క. అని వ్రేలికే సముం డతఁ, డనఁదగునే మనుజరూపుఁ ♦ డగురాముని నా
తనిఁ గనినను భాగ్యయుతుం,గని యరసి భజింపు మింకఁ♦గనకాంగి! తమిన్.

చ. అనియిటు రావణుండు తమి ♦ నాడినఁ గ్రోధవిఘూర్ణనేత్రయై
జనకజ నిర్జనస్థలిని ♦ శౌర్యఘనుండగు వాని దానవుం
గని పరుషోక్తులం బలికె ♦ గర్వితచిత్త! సమస్తభూతముల్
దనకు నమస్కరింపఁదగు ♦ దైవము నీశ్వరమిత్త్రు దిక్పతిన్. ౨౦ 1294

---

1 తత్ర త్వం వసతీ సీతే రాజపుత్త్రి మయా సహ, న స్మరిష్యసి నారీణాం మానుషీణాం మన స్వినీ, భుంజానా మానుషాన్ భోగాన్ దివ్యాంశ్చ వరవర్ణిని, న స్మరిష్యసి రామస్య మానుషస్య గతాయుషః-అనిమూలము. ఈశ్లోకములకు మహేశ్వరతీర్థులు వ్రాసిన విశేషార్థము లిటఁ బద్యద్వయమున సంక్షిప్తములని యొఱుంగవలయు. 2 అంగుళ్యా న సమో రామో మమ యుద్ధేషు మానుష, తవ భాగ్యేన సంప్రాప్తం భజస్వ వరవర్ణిని-అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులవారు వ్రాసిన విశేషార్థ మీకందపద్యమున గర్భితమని గ్రహింపవలయు.

ఆ. అన్నయనుచుఁ బల్కి ♦ యాతని కెట్లప,కార మీవు చేయఁ♦గాఁ దలఁచితి
వకట! దుష్టబుద్ధి ♦ వతికర్కశుఁడ వజి, తేంద్రియుఁడవు నైన♦యిట్టి నీవు. ౨౧౻
క. దనుజుల కధిపతి వగుటన్, దనుజా! నీదోషమునను ♦ దానవులెల్లన్
గనువారు మృత్యువును వే,గ నిజంబిది; యసురనాథు ♦ కాంతను శచినిన్.
ఆ. అపహరించియైన ♦ నసువులతో నుండ, వచ్చుఁగాని రాము♦భార్య నన్ను
నపహరించినట్టు♦లైన జీవితము ద,క్కదు ప్రపంచమందుఁ ♦ గఱకుదనుజ!.
చ. అనుపమరూపయై తనరు ♦ నాశచి నింక యొనర్చి వజ్రహ
స్తునివలనన్ మృతింగనక ♦ దూరముగాఁ జని చాలకాలమున్
మనఁదగు నన్నుఁబోలు సతి♦మానిని ౦ద యొనర్చి యాసుధం
గొని తగఁ ద్రావియే బ్రదుకఁ♦గోరుట నిష్ఫలమెన్న నీకిఁకన్. ౨౮ 1298

నలుబదియేనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - వ సర్గము.

సీ తా ప హ ర ణ ము.

క. అతులపరాక్రమమునఁ దగు, దితిసుతనాయకుఁడు సీత ♦ తెంపునఁ బల్కన్
మితిలేనికోపమున విని, సతిఁ గని కై గరముఁ గొట్టి ♦ సంభ్రమొప్పన్. ౧
క. కనుఁగొనరానిభయంకర, తనువును ధరియించె; నంతఁ ♦ దా మరల మహీ
తనయంగని పరుషముగా, ననియెన్ మైథిలి! మనంబు ♦ నస్థిర మగుటన్. ౧౻
తే. వెఱ్ఱియెత్తినదాన వీ ♦ విపినమందు
నట్టులౌటను నాదువీ♦ర్యమును శౌర్య
మును వచించిన యప్పుడు ♦ విననె లేక
టంచుఁ దోఁచుచు నున్న దో♦చంచలాక్షి!. ౨ 1301
చ. స్థిరముగ నంబరంబున వ♦సించి కరంబుల రెంటనే వసుం
ధరఁ బయికెత్తఁజాలుదు ని♦తాంతము సంద్రముఁ ద్రావివైతు సం
గరమున మృత్యుదేవతను ♦ గ్రక్కునఁ జంపుదుఁ దీవ్రసాయకో
త్కరమున నడ్డగింతు రవి ♦ క్ష్మాతల మెల్లను జించి చెండుదున్. ౩౻ 1302
క. వినుమా! యున్మత్తా! నే, ననఁగా నిచ్ఛానురూప♦ముగు తనువు గ్రహిం
తును గామదుండఁ జుమ్మీ, యనురూపుఁడనైన *భర్త♦నగుదున్ నీకున్. ౪
సీ. అని రావణుఁడు పల్కి♦నంతనే యాతనికన్నులు భానుని♦కరణి వెలిఁగి
యనలునివలె జ్వాల ♦ లటు నిటు వ్యాపింపఁ బింగళవర్ణంబు ♦ వెలయు తుదల
నుగ్రంబులయి క్రుధ ♦ నొగి నెఱ్ఱఁబాఱెను; నరవాహనునిసహో♦దరుఁడురావ
ణాసురుఁ డప్పుడే ♦ యతిసౌమ్యమై యొప్పు భిక్షురూపంబును ♦ విడిచి కాలు

---

* ఇట భర్తయనుచోట నంతటను భృత్యుఁడనియే యర్థమని తీర్థులు.

తే. నాకృతిం బోలి భయదమై ♦ యట్టి దుర్ని
రీక్ష్యమగు నిజతనువు ధ♦రించెఁ; జిత్ర
శక్తిసంపన్నుఁడగు రాక్ష♦స ప్రభుండు
కోప మగ్గలమయి పయి♦కొనఁగ నపుడు. ౬౫ 1304

తే. భయదరక్తాక్షుఁడై తప్త♦భర్మకుండ
లములు వెలుగొంద, నీలమే♦ఘము కరణిని
వెలయు ఛాయయుఁ దనరంగఁ; ♦ దలలు పదియు
నొప్ప శరచాపములు దాల్చి ♦ యొప్పె నెదుట. ౭౫ 1305

చ. పెనుతనువొప్ప నాదనుజ♦వీరుఁడు భిక్షుతఁ బాసి నైజమా
తనువును దాల్చి కోపమునఁ ♦ దగ్ధయు రక్తములైననేత్రముల్
తనర ఘనాభకాంతి తగ ♦ దారుణమై యరుణంబునొచు నొ
ప్పిన వసనంబుఁ గట్టి కడు♦నింతఁగఁ దోఁచెడు సీతఁ గాంచుచుఙ్. ౯౫ 1306

క. ఈతనువుఁ గాంచియైనను, సీత ననుం బతినిగాఁగఁ ♦ జేపట్టునటం
చాతఁడి నిలుచుండి; మహా,ఖ్యాతిం దగి యసితవాలు♦కాంతము లలరఙ్. ౧౦

క. ఖరకరురీతిం జూడం, దరంబు గాకుండి వస్త్ర♦తల్లజ మమరఙ్
వరదివ్యాభరణంబుల, ధరించి యున్నట్టి భూసు♦తం గని పలికెఙ్. ౧౦౫ 1308

*సీ. లోకత్రయంబునఁ ♦ బ్రాకట యశమొప్పునట్లుగాఁ దగు భర్త ♦ నరయుదేని
సుశ్రోణిరో నీకు ♦ సుఖసంస్థితిం గూర్చునన్ను భర్త గ్రహింపు ♦ మెన్ని; నీకుఁ
జాలకాలమునకు ♦ శ్లాఘ్యుఁడౌ ప్రియుఁడను గా నేను దొరకితిఁ ♦ గాన సంశ
యింపక యంగీక♦రింపు; కళ్యాణిరో యప్రియమే నొక♦యపుడుగాని
చేయను; మనుజుఁగాం♦క్షించిన నీభావమింకమార్పఁగఁజను♦హితమదియగుఁ;
"బండితమానిని ♦ పరమమూఢేమయిభావఃప్రణీయతామ్ ♦ పరిమితాయు

* త్రిషు లోకేషు విఖ్యాతం యది భర్తార మిచ్ఛసి, మా మాశ్రయవరారోహే తవాహం సదృశఃపతిః. మాం భజస్వ చిరాయత్వ మహం శ్లాఘ్యః ప్రియ స్తవ, నైవచాహం క్వచి ద్భద్రే కరిష్యే తవ విప్రియం. త్యజ్యతాం మానుషే భావో మయి భావః ప్రణీయతామ్, రాజ్యాచ్చ్యుత మసిద్ధార్థమ్ రామం పరిమితాయుషమ్. కైర్గుణై రనురక్తాసి మూఢే పండితమానిని, యస్త్రియావచనా ద్రాజ్యం విహాయ ససుహృజ్జనమ్. అస్మి న్వ్యాళానుచరితే వనే వసతి దుర్మతిః-అనిమూలము. ఈశ్లోకములకు మహేశ్వరతీర్థులు వ్రాసిన విశేషార్థము వచ్చునట్లు ప్రాతీతికార్థముతోఁ గలిపిచెప్ప వీలు కానేకాదు. ఏలనః మూఢే పండితమానిని=ఇవి సీతనుగుఱించిన సంబోధనపదములు. వీనిని సప్తమ్యంతములుగా "మూఢేపండితమానిని మయి" యని యన్వయించిరి. అసిద్ధార్థమ్. అశ్చాసౌ సిద్ధార్థశ్చ-అని సమాసమును జెప్పి విష్ణుపరముగా నన్వయించిరి. కాఁబట్టి యిట్టితావుల రెండర్థములు గలుగునట్లు పద్యము చెప్పుట నావంటిమందమతికి శక్యము గాకపోయినది. కాఁబట్టి యనుకరణముగా నాపదముల నట్లేయుంచి పద్యమల్లుట సరసమని తోఁచినందున నట్లే కావించితి. పాఠకు లీయవిజ్ఞతను మన్నింతురుగాక.

షం రాజ్యవిచ్యుతం ♦ త్యాపాలకకుమారకం త ముసిద్ధార్థ♦కం రఘుప్ర
వీరంతు కైర్గుణై ♦ శ్చారుతరం త్వనురక్తాసి" యనునాదు♦రమ్యభావ

తే. మాత్మ నెఱుఁగుము దుర్మతి ♦ యతఁడు కాన
వనితపల్కును బట్టియె ♦ వసుమతిని, సు
హృజ్జనుల విడి వ్యాళసం♦వృతవనంబు
నందు నివసించియున్నవాఁ ♦ డట్టివాని. ౧౫ 1309

తే. రామునిఁ జూచుచుఁ నీవు ♦ రమ్యగాత్రి
సంతసము నొందుచున్నావు ♦ వింతయనుచు
నర్థగాంభీర్యములగు వా♦క్యములు పలికి;
[1] ప్రియములాడి ప్రియార్హయా ♦ వెలఁది నామె. ౧౫౪ 1310

[2]క. దనుజుండు సుదుష్టాత్ముఁడు, కనుక నె యీలాటి భావ♦గర్భోక్తుల నె
మ్మినిఁబల్కి యంతఁ గామం,బున మోహితుఁడగుచుఁ జేరఁ♦బోయి తెగువచేఁ.

[3] తే. అంబరంబున బుధుఁ డొగి ♦ హాయిఁ దిరుగు
నట్టి రోహిణిఁ దనతండ్రి ♦ యనుఁగుఁబత్నిఁ
బట్టునట్లుగ సీతఁ దాఁ ♦ బట్టుకొనియెఁ
దనదుమరణంబుఁ దాఁ దెచ్చు కొనఁగఁ దలఁచి. ౧౬౪ 1312

సీ. తనకుఁగల్గిన శాప♦మును దలంచి యతండు జనకజదేహంబు ♦ తనకుఁ దగుల
కుండ వామకరంబు♦నొయ్యనఁ జాఁచి యాపద్మాక్షివెండ్రుకల్ ♦ పట్టుకొనియె
దక్షిణకరమునఁ ♦ దగినట్టు లూరువుల్ పట్టుకొనియె; నంతఁ ♦ బర్వతంబు
వలెనిక్కి మృత్యువు♦భంగిభీకరుఁడయి భయదదంష్ట్రలు మహా♦బాహువులును

తే. వెలయనొప్పిన దనుజుండు ♦ లలనఁ బట్టి
కొనుచు నుండుటఁ గన్గొని ♦ వనదివిజులు
భయమునఁ గలంగి వేగమ ♦ పాఱిపోయి;
రంత మాయామయంబు ది♦వ్యంబునగుచు. ౧౭ 1313

క. ఖరయుక్తమగుచు భీకర, ఖరనిస్వనమగుచుఁ దప్త♦కనకాంగంబై
పరఁగుచు రావణుస్యందన, మరుదుగఁ గన్పడియెఁ బూర్వ♦మట గుప్తమదా.

చ. దనుజుఁడు భీకరధ్వనిని ♦ దారుణవాక్యములన్ సతీమణిన్
గని బెదరించుచున్ గరుణఁ ♦ గాంచక యూరువు లట్టిపట్టి స్యం

---

1 ప్రియార్హాం ప్రియవాదినీమ్-అనిమూలము. ప్రియములాడి ప్రియార్హయునగు సీతనని అర్థము. 2 అభిగమ్య సుదుష్టాత్మా-అనిమూలము. 3 బుధః ఖే రోహిణీమివ-అనిమూలము. బుధస్స్వమాతరం యథాపూజార్థం గృహ్ణాతి తథా రావణోపి సీతాం జగ్రాహ. అని మహేశ్వరతీర్థులు. ఈయర్థమును సూచించుటకై తనతండ్రియనుఁగుఁబత్నిఁ యని తెనుఁగున ననువదింపఁబడియె నని యెఱుంగునది.

దనమును నెక్కఁజేసె; వని♦తామణి యంతట ధర్మనిష్ఠఁ గీ
ర్తిని గని యుండియుఁ దనుజ♦ధీరుఁడు తఁ బలిమిఁ గ్రహింపఁగఁ. ౨౧
క. వనమున దూరంబుగఁ దన, పనికై పోయిన మహాత్ము♦ బలశాలిని రా
మునిగూర్చి చాలవిలపిం,చెను రామా! యంచు నడలు ♦ చిత్తముతోడఁ.
సీ. కామార్తుఁడైన యా♦క్రవ్యాదనాథుండు తనపైని ప్రేమ సుం♦తయును లేక
తనతోడ రానొల్ల♦క నితాంతము రథంబుపైఁ బొరలాడుచు ♦ ఫణివిభుసుత
వలెనున్న జానకి ♦ లలిఁ దొడలంబట్టుకొని యెత్తుకొని రథ♦ముననె పదిల
ముగనుంచియాశకా♦మున కుద్గమించెను; దనుజేంద్రుఁడిబ్భంగిఁ♦దనను వ్యోమ
తే. మునను దొంగిలికొనిపోవ ♦ వనిత భ్రాంత
చిత్తయై యాతురతనొంది ♦ మత్తుగొన్న
యట్లు దుఃఖంబు మీఱ ని♦ట్లనుచు నేడ్చె;
నక్కటా! దీర్ఘబాహూ! మ♦హాత్మ! రమ్ము. ౨౩౹ 1317
క. గురుచిత్త సుప్రసాదక!, వరగుణ! సౌమిత్రి! దనుజ♦వధమున నీభీ
కరదనుజుఁడు క్రుద్ధుండై, యరణ్యమున నొంటి నున్న ♦ యబలను నన్నుఁ.
తే. ఇప్పుడే దొంగిలించి యి ♦ ట్లేగుననుచు
నీకుఁ దెలియదె; రాఘవా! ♦ నీవు ధర్మ
మునకుఁగాఁ బ్రాణసుఖముల ♦ ధనము విడుచు
నట్టివాఁడవుగద! యిప్పు ♦ డిట్టిచోట. ౨౫ 1319
క. దనుజుఁ డధర్మంబున నను, గొనిపోవుచు నుండఁగఁ గనుఁ♦గొనకున్నావే;
యనఘ! పరంతప! దుర్జను,లను శిక్షించుటయె నీవి♦లాసమ్ముగదా. ౨౬ 1320
ఆ. ఇట్టివాఁడవయ్యు ♦ నీలాటిపాపిని, రావణాసురునిని ♦ రామ నీవు
శిక్షసేయవేమి? ♦ చెప్పుమా హేతువు?, నౌను! శిక్షయెట్టు ♦ లపుడె కలుగు.
సీ. ఓరిదుర్మార్గుఁడా! ♦ యీరీతిఁ బాపంబు నొనరించినకైన ♦ నురుతరమగు
నిట్టికర్మమునకు ♦ నెట్టన ఫలము తోడనె కల్గ దరయఁ బై♦రును ఫలింప
దప్పుడే తగు సమ♦యము వచ్చినని పరిపక్వమా సస్య మ♦బ్భంగి నిదియుఁ
బరిపక్వమగుటకుఁ ♦ దరుణము హేతువౌ నదియె చేకూరిన ♦ నదియుఁ బండు;
ఆ. నట్టి కర్మకర్త ♦ వగుదీవు కాలోప, హతమనీషుఁడవయి ♦ యఘము నిట్టి
దానిఁజేసితి విటు ♦ కానఁ బ్రాణాంతక,రమగు గొప్ప వ్యసన ♦ మమరు నీకు.
చ. అరయఁగ ధర్మకాముఁడు మ♦హాత్తర కీర్తియుతుండు రాముఁడౌ
ధరఁ దగునట్టివాని వని♦తామణినౌ నను బల్మిఁబట్టి కా
వరమున వీఁడు దోడుకొని ♦ బాహుబలంబున నేగుచున్నవాఁ
డురుగతి నింక బంధుతతి ♦ నొప్పెడు కైకయు వాంఛితంబు లె
ల్ల రమణఁ దీరఁగా మది వి♦లాసముఁ గాంచెదుఁగాక యక్కటా. ౨౯౹ 1323

సీ. ఈజనస్థానమం ♦ దెసఁగు వేడుకమీఱఁ గుసుమయుతంబుగఁ ♦ గొమరుమీఱు
కర్ణికారములార! ♦ కడుదీననై మిమ్ముఁ బిలిచి ప్రార్థించెద ♦ ఖలుఁడు రావ
ణాఖ్యుఁడు జానకి ♦ నపహరించుకొనిపోయెదునని చెప్పఁడీ ♦ యిపుడె రాఘ
వునకు; నెత్తావిపూ♦వులమీఱి శిఖరముల్ వఱల నొప్పెదు ప్రస్ర♦వణమహీధ్ర
తే.వర్యమా! నీకు మ్రొక్కెద ♦ బలిమి సీత
ఘోరదనుజుఁడు తనవెంటఁ ♦ గొనుచుఁ బోవు
చున్నవాఁడని రామున ♦ కున్నరీతిఁ
బల్కుమా శీఘ్రమే మఱు♦వకయె నీవు ౩౧౪ 1324

క. కారండవములు హంసలు, చేరి తమిం గూయుచుండఁ ♦ జెలఁగెడు నీకున్
గోరిక గౌతమి! వందన, వార మ్మొనరించుదాన ♦ భక్తిఁ దలిర్పన్.౩౨ 1325

క. రామునితో గోదావరి!, నీమానిని రావణుండు ♦ నింగిని బలిమిన్
దా మీఱికొనుచుఁ బోయెను, రామా! కాపాడుమనుచు♦రయమునఁ జెపుమా.

క. పలువిధములైన వృక్షం,బులఁదగు నీవనిని గల వి♦బుధులారా! యి
మ్ముల మ్రొక్కెద నపహృతనై, కలఁగుచుఁజనుచున్నదానఁ♦గదయీవార్తన్.

క. కరుణమెయిన్ నాభర్తకుఁ, దర్వరఁగాఁ జెప్పుదురుగాక; ♦ వనినిండుఁ దగం
జరియించు మృగపత్త్రిని, కరజంతువుల మఱుఁగునిటఁ ♦ గడఁకంజొత్తున్.

క. పెనిమిటి కెంతయుఁ బ్రియురా,లను బ్రాణాధికను నగుచు ♦ లలినొప్పియు నీ
దనుజునిచేఁ జిక్కితి ననుఁ, గొనిపోవుచు నున్నవాఁడు ♦ క్రూరుం డగుచున్.

ఆ. ఇట్టి నన్నుఁగూర్చి ♦ "యెంతయు వివశయై, జనకతనయ క్రూర♦దనుజుచేత
నపహరింపఁబడియె" నని చెప్పఁడీ మీర,లిపుడె రాముకడకు ♦ నేగి కాంచి.

తే. అమ్మహాబాహుఁ డతులితా♦యతబలుండు
నాదువృత్తాంతమున్ విన్న♦మీఁద నతఁడు
స్వర్గమున నున్న నంతకా♦పహృతనైనఁ
దెచ్చుకొను నన్ను విక్రమ ♦ మచ్చుపడఁగ. ౩౬౪ 1331

చ. అని యెలుఁగెత్తి యేడ్చి జన♦కాత్మజయుం గరుణంబుగాఁ గడున్
వినఁదగుమాటలం బలికి ♦ విస్తృతదుఃఖముతోడఁ బోవుచున్
గనుఁగొనె నాయతాక్షి యొక♦గృద్ధ్రను వృక్షమునందు నొక్కెడన్;
దనుజునిచేతఁ జిక్కుపడి ♦ తామరసాక్షియు దానిఁ జూచుచున్. ౩౮ 1332

తే. భయముపైకొన వెతచేతఁ ♦ బలుకులెల్ల
వింతగాఁ దోఁప నో యని ♦ పేరుకొనుచు
నార్యవర్యా! జటాయువా! ♦ యాదరమునఁ
గాంచుమా నన్ను శ్రీరాము♦కాంత నిచట. ౩౯ 1333

సీ. ఈపాపకర్ముఁడు ♦ హీనవంశ్యుఁడు వీఁడు కనుఁగొనినంతనె ♦ కరుణపుట్టు
నట్టి నన్నును బల్మి ♦ బట్టి కొంపోయెడు దిక్కు లేనట్టి యు♦విదను బోలె;
సత్త్వవంతుఁడు జయ♦శాలి క్రూరుండును సాయుధహస్తుఁ ♦ డల్పబుద్ధి
యీనిశాచరుఁడగు ♦ నీతనివారింప నీకు శక్యముగాదు ♦ నీవు పోయి;
ఆ. యనుచుఁ డితఁడు నన్ను ♦ నపహరించినవార్త
నున్న దున్నయట్లు ♦ లోగిని రామ
లక్ష్మణులకు వేవ♦లయుఁ జెప్పఁగా నుంత
యైన విడువకుండ ♦ నార్యవర్య. ౪౧౪ 1334

నలుబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

జటాయువు రావణునకు హితోపదేశము చేయుట.

చ. ఉరుతరవృక్షశాఖపయి ♦ నొక్కఁడె యించుక నిద్రపోవుచుం
డి రమణి తన్నుఁ బేర్కొనఁగ ♦ నింగిని నుండిన మాటవించు స
త్వరముగ మేలుకాంచి రఘు♦వర్యునిపత్ని విలాపవాక్యముల్
వరుసఁగ నాలకించి సుర♦వైరిని వే గని యంత జానకిన్. ౧ 1335
చ. కనుఁగొని యాజటాయువు ము♦ఖం బతితీక్ష్ణముగాఁ జెలంగఁగా
ఘనగిరికూటతుల్యమగు ♦ కాయము పొంగఁగఁ బక్షినాథుఁ డొ
య్యనఁ దరుశాఖనుండియె మ♦హోత్తరభక్తి రమావిలానుఁడై
యనుపమమంగళోక్తులను ♦ నాదనుజోత్తముతోడ నిట్లనున్. ౨ 1336
మ. దనుజాధీశపురాణధర్మముల న♦త్యంతంబు నాసక్తి యొ
ప్పినవాఁడన్ మఱి సత్యసంశ్రయుఁడ నా ♦ పేరో జగంబందు నొ
ప్పును జుమ్మీ వినుమీ జటాయువని పెం♦పుం జేవయుం గల్గువాఁ
డను గృధ్రేశుఁడ నాదున్యాయమగుమా♦టల్ సుంత యాలింపుమా. ౩
సీ. సర్వలోకముల కీ♦శ్వరుఁడు నిర్జరనాథ వరుణులతో సరి♦వచ్చువాఁడు
సకలలోకహితుండు ♦ సత్త్వయుతుండును దశరథభూపాల ♦ తనయుఁ డగును
రాముండు; వినవయ్య ♦ రాక్షసరాజ! నీ వపహరింపఁ దలంచి♦నట్టి యామె
యాసర్వలోకేశు♦ననుఁగుఁబత్నియె యగు నతులయశస్స్ఫూర్తి♦నలరుఁ జుమ్ము
తే. సీత యననొప్పు; దనుజేంద్ర! ♦ ఖ్యాతధర్మ
ముననె వర్తించు నీవంటి ♦ ఘనుఁడు రాజు
పరులదారల స్పృశియింప ♦ వచ్చునెట్లు?
మఱియు భూపతి నరపతి ♦ మానినులను ౪ 1338
క. పనిఁబూని కావవలయును, మనుజేశుఁడె రాముఁ డన్న ♦ మతి గల్గినచో

విను పరునిభార్యఁ దాఁకుట, యనువగునే దానిఁజేయ ♦ నది నీచము యా.
ఆ. అట్టినీచబుద్ధి ♦ నవ్వలఁ ద్రోయుము, పండితుండు తనను ♦ బరులు నింద
చేయునట్టిపనులఁ ♦ జేయఁడు సుంతయుఁ, దనదుపత్ని నొరుఁడు ♦ తాఁకకుండ.
క. తానెట్లు కావఁదగునో, పూని పరాంగనలఁ గావఁ ♦ బూనందగు న
ట్లే; నీవును పౌలస్త్యుని, సూనుండవు బాహుశౌర్య♦శోభితుఁడవు సూ. ౭౪
ఆ. శిష్టులైనయట్టి ♦ క్షితిపతుల్ శాస్త్రము
లందుఁ జెప్పఁబడని ♦ యట్టి ధర్మ
మును నధర్మము మఱి♦యును గామమును వీనిఁ
గోర రెంతమాత్ర ♦ మారయంగ. ౮౪ 1342
[1]సీ. ఇతరులయందిది ♦ యెట్టులున్నను నినుబోటి రాజుల కిది ♦ బుద్ధిఁ దలఁప
ననుచితంబే యగు ♦ నవనీపతియె ధర్మకామప్రవర్తకుఁ♦డౌ మహిఁ దగ
నర్థంబులకు నిధి ♦ యగు; ధర్మమునకును శుభపాపములకును ♦ క్షోణివిభుఁడె
యాధారమగు నవ్వి ♦ యాతనిచలననే వర్తించుచుండు న♦వ్వసుమతీంద్రుఁ
తే. గనుచునే ధర్మముఖముల ♦ జనులు తిరుగు
వారు, నరపతియో తన్నుఁ ♦ బట్టి కాక
పోయినను లోకమును బట్టి♦యే యయినను
బాపమును మాని ధర్మముఁ ♦ బడయవలయు. ౯౪ 1343
క. దనుజేంద్ర! విషయలోలతఁ, గని యఘమె స్వభావముగఁ ద♦గం బొల్చిననీ
కును దుష్కృతికి [2]విమానము, నయుపుపడనియట్లు భాగ్య ♦ మర్హం బెటులౌ.
క. జనినుండి యేస్వభావ మెవనికిఁ వచ్చునో మనోజ్ఞ♦వాక్యంబుల దా
నినిఁ బోఁగొట్టుట కేరికిని శక్యముగాదు దనుజ ♦ తెల్లమిదియె నూ. ౧౧
తే. సదుపదేశము దుర్మతి ♦ స్వాంతమందుఁ
జాలకాలము నివసింపఁ♦జాల దరయ;
శత్రుభార్యాపహరణ మ♦స్మత్స్వభావ
మనుచుఁ బల్కుదువేని య♦ట్లైన వినుము. ౧౧౪ 1346
చ. అతిబలశాలి ధర్మమతి ♦ యారఘువీరుఁడు నీదురాజ్యసం
తతికినిగాని నీనగర♦తల్లజమై తగు లంకకేని దు
ర్మతి! యపరాధమేమి యణు♦మాత్రము చేయఁడు గాదె శత్రువే
యితఁడనరాని రామునకు ♦ నిట్లపకార మిదేల చేయఁగఁ. ౧౨౪ 1347
సీ. ఖరవధమే నాకుఁ ♦ గావించినట్టి యపకృతి యందువయేమొ ♦ వనమునందు
మును శూర్పణఖహేతు♦వున జనస్థానమునం దతిస్పృత్తుఁడై ♦ యాఖరుండు;

1 రాజాధర్మశ్చ కామశ్చ ద్రవ్యాణాం చోత్తమో నిధిః, ధర్మశ్శుభం వా పాపం వా రాజమూలం ప్రవర్తతే - అనిమూలము. దీనియర్థమే యిట విస్తృతము. 2 విమానమివ దుష్కృతిః-అనిమూలము.

రాము మాఱొక్కని సంగ♦రమున నక్లిష్టకర్మునిచేత మడిసె రా♦ముని యకృత్య
మిందేమి యున్నదో♦యెఱింగింపుమా తత్త్వముగ లోకనాథుఁడై ♦తగినరాము

ఆ. పత్నిఁ బల్మిఁబట్టి ♦ పరుగెత్తుచున్నావె;, విడువు మిపుడె జనక♦విభునితనయ
నశనివృత్రుఁ జంపి♦నట్లతఁడు నిను దృ,గుగ్రవహ్నిఁ గాల్పఁ ♦ కుండుఁగాక.

క. ఘనవిషఫణివస్త్రాంతం,బునఁ గట్టుకొనియును దాని♦పోలికను గనుం
గొన కున్నావే; కంఠం,బునఁ దగిలిన యమునిపాశ♦ముం గనవు గదా. ౧౬౹

సీ. ఎంతభారము మోయ♦నేమియుఁ బీడలు కలుగవో మోయంగ♦వలయునంతె
యామయంబును బుట్టు♦నట్లు చేయక యేది జీర్ణించునదియె భు♦జింపఁదగిన
యన్నమా; దేనిఁ జే♦యంగఁ గీర్తియుఁగాని ధర్మముగాని నుం♦తయును గల్గ
దో దేహమునకును ♦ ఖేదముమాత్రము గల్గునో యెవ్వఁడా ♦ కార్యమూని
చేయును? మూఢుఁడే ♦ చేయును దానిని; దానవా! నేఁ బుట్టి ♦ తండ్రితాత

తే. లెల్ల నేలుచు వచ్చిన ♦ యీయనూన
గృధ్రరాజ్యముఁ గ్రమముగా ♦ నేలుచుండి
షష్టివర్షసహస్రముల్ ♦ జరగె నింత
దనుక; నాయుధములు లేవు ♦ వినుము నాకు. ౧౯౹ 1350

క. జరయను నామయమొందిన, దరయఁగ నాయందుఁ బ్రాయ♦మలరెడు నీకున్
శరచాపాదులు బహువిధ, పరికరములు దాల్చియున్న♦వాఁడవు దనుజా. ౨౦

తే. కవచధారివి స్యందన♦కలితుఁడవు ని
జంబుగా నిట్టులైన నీ♦జనకతనయఁ
జేకొనుచు క్షేమముగ లంకఁ ♦ జేరఁజాల
విపుడు నినుఁ బోవనీయ నే ♦ నిచటినుండి. ౨౦౹ 1352

సీ. వేదవిదుండైన ♦ విద్వాంసుఁ డొక్కఁడు చక్కఁగన్గొన న్యాయ♦శాస్త్రసిద్ధ
ములయిన యనుమాన♦ముఖములచేతను జలనమొందింప న♦శక్యమైన
ప్రామాణ్యము గలిగి ♦ వఱలు వేదశ్రుతిఁ బ్రతిపక్షి కన్యప♦రముగ నర్థ
మొనరించి గ్రహియింపఁ♦గ నశక్యమైనట్లు నేను జూచుచు నుండఁ♦గానె నీవు

తే. భూమిపుత్రిక బలవంత♦ముగ గ్రహించి
చనఁగ శక్యముగాదు; రా♦క్షసవరేణ్య!
కడఁగి యుద్ధముచేయు శూ♦రుఁడవె యైన
నట్లు లేకున్నఁ గొంతసే ♦ పాఁగు మిచట. ౨౨ 1353

క. సీతాపతి యరుదెంచును, నాతనిచే మున్ను ఖరుఁడు ♦ హతుఁడైనటు నీ
వీతఱి ధరను బఱుండుదు;, వోతులువా! యెవఁడు మున్ను♦యుద్ధమునందున్.

క. దనుజుల దైత్యుల వధియిం,చెనొ వల్కలధారి యతఁడే ♦ శీఘ్రముగా ని
న్నని మొనబలియిచ్చుఁ జుమీ;,మనుజేంద్రులఁ బిల్వమనుచు♦మాఱుపలికెదో,

సీ. పాఱిపోయెదవేమి ♦ పరమనీచాత్ముఁడా! రాజకుమారులు ♦ రాఘవు లిపు
డివ్వని బహుదూర ♦ మేగి యున్నారు నేనేమి చేయంగల ♦ నింకమీఁద
నచటికిం బోయి యీ ♦యన్నదమ్ములఁ దోడుకొని వేగ రాఁజాల ♦ దనుజ ! నీవు
వారిభయంబునఁ ♦ బాఱుదు వింతలో సంశయమే లేదు ♦ జనకజఁ గొని
ఆ. పోవు నిన్ను నేనుఁ ♦ బోనిత్తునే; ప్రాణ,ముల ధరించి నేను ♦ నిలఁ జరింప
లలితకమలపత్ర ♦ములఁబోలు కన్నులఁ, దనరు రాముని ప్రియ ♦ వనిత నీవు. ౨౫

క. పరమశుభాకృతి మీఱెడు, తరుణీరత్నము గ్రహించి ♦ తరలంగలవే
సురవైరి! యేమిచేయుం, దరమా నీ నుచుఁ బల్కుఁ ♦ దలఁచెదవేమో. ౨౫॥

ఉ. జీవితమైన నిచ్చి వన♦సీనుఁ జెలంగెడు రామమూర్తికిన్
బావనచిత్తుఁడై మనుజ♦పాలకుఁడై ఘను రాముతండ్రికిన్
జేవఁ దలిర్పఁగాఁ బ్రియము ♦ సేయఁదగున్ గడుఁ బాపచిత్తుఁడా
రావణ! నిల్వు, నిల్వు, చన♦రాదు ముహూర్తము చూడు నన్ననిన్. ౨౭

తే. సంగరాతిథ్య మొసఁగెద ♦ శక్తికొలఁదిఁ
బండు వృంతమునుండి యె♦ప్పగిదిఁ గూలు
నట్లు నిన్నేను బడఁద్రోతు ♦ నవని నిర
థోత్తమమునుండి బలిమిమై ♦ నుగ్రశక్తి. ౨౮ 1359

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము.

జటాయువు రావణునితోఁ బోరి నేలఁ గూలుట.

క. అనియిట్లు జటాయువు చెప్పిన న్యాయోక్తులను నెల్ల ♦ వినఁగానే య
ద్దనుజుని యిరువదికన్నులు, ధనంజయునిరీతి వెలిఁగెఁ ♦ దగఁ గోపమునన్. ౧

క. దనుజేంద్రుఁడు కోపంబునఁ, గను లరుణంబులుగ నొప్పఁ♦గాఁ దప్తంబౌ
కనకంబునఁ దగు పోఁగులు, తనరన్ దద్వాక్యములకుఁ ♦ దాళఁగలేమిన్. ౨

తే. ఉరవడించెను బక్షీంద్రు ♦ నొకటఁ జంపఁ;
జండవాతోద్ధతాంబుద♦సంఘములాగి
నంబరమున నొండొంటితో ♦ నార్భటించి
తాఁకునట్లుగ వారలి♦ద్దఱును బూనిక. ౨౫ 1362

తే. [1]ఆయరణ్యానియందు న♦త్యంతభీక
రార్భటుల మారుకొని పోరి ♦ రతితుములము
గాఁగ; నప్పక్షిరాజరా♦క్షసులు యుగ్మ
పక్షసహితంబులగు మాల్య♦వద్గిరులాగి. ౩౫ 1368

---

1 అరణ్యాని=పెద్దయడవి.

క. ఇతరేతరంబు పోరెదు, గతి యుద్ధముసేసి; రంత ♦ గాఢబలుండై
దితితనయరాజు భయదా,కృతి మించుచు వాఁడిమొనల ♦ నెసఁగు శరములన్.

సీ. వైచె గృధ్రేశుని♦పై నవి నాళమాత్రంబులై పరఁగె నం♦తటను మీఁఱి
యినుపబాణంబుల ♦ నేసె నంతటఁ బోక నంకుశాగ్రశరాళి ♦ నమితవర్ష
మట్లు ప్రయోగించె; ♦ నా గృధ్రరాజును రావణప్రహితశ♦రసముదయము
సరకుసేయక తాను ♦ సంగరమ్మున సహించెను; బలశాలి ప♦క్షిప్రభుండు

తే. హాని దేహంబునంతయు ♦ వాఁడి నఖర
ములను దగుకాళ్లతో గీఱి ♦ వెలయఁజేసె
వ్రణములను; దరువాత రా♦వణుఁడు క్రుద్ధుఁ
డై పరుంజంపుకాంక్షచే ♦ నార్భటించె. ౭ 1365

క. కాలుని దండాకృతిచేఁ, గ్రాలుచు ఘోరంబులైన ♦ కాండదశకమున్
లీలం గైకొని వీర్యము, చాలఁగ నొప్పంగ నారి ♦ సారించి వెసన్. ౮ 1366

తే. కర్ణములదాఁక లాగి భీ♦కరము లౌచుఁ
జక్కఁగా గుఱి దాఁకంగఁ ♦ జనెడువాని
వైచి యాతని ఛేదించెఁ ♦ బక్షిరాజు
వానిబాధ సహించి రా♦వణురథమున. ౯ 1367

క. జనకజను బాష్పలోచనఁ, గని దనుజున్ మరలఁ దాఁకి; ♦ కాండయుతధను
స్సును ముక్తామణిభూషిత,మును విఱిచెను గాళ్లఁ దేజ♦ము పొదలుచుండన్.

క. కని రావణుండు కోపం,బున దేహము మఱచి చాప♦మును వేఱొకదా
నిని గొని నూఱుగ వేలుగ, ఘనశరములఁ గురిసెఁ బక్షి♦కాంతునిమీఁదన్.

చ. అనిమొన రావణాసురుని ♦ యమ్ములు తన్నొగిఁ జుట్టుముట్ట వా
నినడుమ గూటిలోఁ దనరు ♦ నీడజముంబలె నాజటాయువొ
ప్పెను; గురుతేజుఁడా పతగ♦వీరుఁడు తోడనె తచ్ఛరాళిఁ బ
క్షనియతశక్తిఁ దూల్చి పెను♦గాళ్లను ద్రుంచెఁ దదుగ్రచాపమున్. ౧౨

చ. అనుపమవీర్యుఁడై తనరు ♦ నండజవల్లభుఁ డంతఁబోక య
ద్దనుజుని యుజ్జ్వలత్కవచ♦తల్లజమున్ జ్వలనాభమున్ బలం
బునఁ దనఱెక్కలం జదిపి ♦ భూస్థలిపైఁ బడఁ జిమ్మివైచె; నిం
కను బలవంతుఁడై రణము♦ఖంబున నాతఁడు మచ్ఛరంబునన్. ౧౩ 1371

తే. కనకకవచంబు లొప్పంగఁ ♦ గమ్రములయి
తగి పిశాచాననంబులు ♦ సొగసుగులుక
వేగవంతములయి గడు ♦ వింతదోఁపఁ
గనఁబడెడువాని ఖరముల ♦ నెనసి చంపె. ౧౪ 1372

క. అరుదగు నొగతో వెలయుచు, వరమై కామగతినొప్పి ♦ వహ్నిసమరుచిం

బరఁగి మణిహేమచక్రో,త్కరమయి తగు తన్మహారథంబును ద్రుంచెన్. ౧౭

సీ. పున్నమచంద్రునిఁ ♦ బోలినయట్టి శ్వేతచ్ఛత్రమును గాంతిఁ ♦ దనరు చామ
రముల వానింబట్టు♦రాక్షసులను దుండమున వేగ ధరఁ గూల్చె;♦ఘనబలుండు
శ్రీమంతుఁడునగు ప♦క్షిస్వామి మరల నాతుండంబుచేతనే ♦ తొందరపడి
రాక్షసేశ్వరుని సా♦రథిశిరంబును గూల్చె; నంత హతస్యంద♦నాశ్వచాప
సారథియై నిర్జ♦రారియు జనకజఁ దా నెత్తుకొని నేల♦పైని దుమికె;

తే. భగ్నవాహానుఁడై యిట్లు ♦ పంక్తికంఠుఁ
డిలను బడుటను భూతంబు♦లెల్లఁ గాంచి
మేలుమేలని పక్షీంద్రుఁ ♦ జాలఁబొగడి
యాత్మలం బూజనల్పె న♦య్యవసరమున. ౨౧ 1374

క. జరచే నలసిన పక్షీ,శ్వరు రావణుఁ డంతఁ గాంచి ♦ సంతసపడి తా
మరలన్ జానకిఁగొని యం,బరమున కపు డుద్గమించెఁ ♦ బక్షీంద్రుండున్. ౨౨

క. ఘన తేజంబునఁ బొల్చెడు, తను జీరికిఁగొనక సమ్మ♦దంబున సీతం
గొనిపోవుచున్న రావణుఁ, గని తాను నుకి నెగిరి ♦ కడువడి నతనిన్. ౨౩

ఆ. అడ్డగించి పలికె ♦ నల్పబుద్ధీ! వజ్ర, సన్నిభాంబకముల ♦ సంఘములరఁ
దగినరామచంద్రు ♦ దార సీమెను దను,జాళి చావుకొఱకె ♦ యపహరించి ౨౪

క. కొనిపోవుచున్నవాఁడవు;, దనుజేంద్ర! పిపాసితుం డు♦దకముం బగఁ ద్రా
వినగతి నీదుష్కార్యం, బనువిషముం ద్రాగి తిప్పు ♦ డది మృతికరమా. ౨౫

ఆ. నీవు త్రాగుచున్న ♦ యీవిషంబే నీకు, సచివమిత్రబంధు♦సైన్యసేవ
కాళికెల్ల మృత్యు♦వౌఁ జుమ్ము మానుము, సకలనాశనంబుఁ ♦ జనదుచేయ.

క. ఇలఁ దారుచేయు కార్యం,బులకున్ వెనువెంటను ఫల♦ములు వచ్చునటం
చల మూర్ఖ తెలియఁగఁజాలక, ఖలమతివగు నీవు వోలెఁ♦గడుఁ జెడుదురు సూ.

క. తనుఁ జంపుటకై యెరఁగు,చ్చిన గాలము మ్రింగి యొటకొ♦చెచ్చెడఁ జని దా
నిని వీడలేకయే చ,చ్చిన మత్స్యముభంగి దనుజ♦సింహా! నీవున్. ౨౭ 1381

ఆ. కాలపాశబద్ధ♦గళుఁడవై యుండియు, నెచటికేగిన నది ♦ యచటఁ జేరి
చంపుఁగాని నిన్నుఁ♦జక్కఁగా విడిపోదు;, దనుజ యొక్కపల్కు♦వినుమయింక.

చ. ఇరువురు రామలక్ష్మణు ల♦దెవ్వరినే నెదిరింపరాక యి
ద్ధరఁ దగువారు నీవిచటఁ ♦ దమ్మవమానము నొందఁజేయ నె
వ్వరున క్షమింపఁబూనరిఁకఁ ♦ బట్టి వధింతురు సుమ్ము; భీతి నె
వ్వరు నట లేనికాలమున ♦ వారికిఁ గీడొనరించి తివ్విధిన్. ౨౯ 1383

క. జననిందిత మిప్పని నీ, వొనరించితి విదియె చోరు ♦ లొనరించునదే
విను మిప్పని వీరులు చ,క్కనిదని చేయంగరారు♦గద యెవ్విధినిన్. ౩౦

క. దానవవర! శూరుఁడవే, యైనఁ సంగరమొనర్పు ♦ మటు లేకున్నన్
జానకిపతి యరుదెంచెదుఁ, గాన ముహూర్తంబు నిల్వు ♦ కదనము పొసఁగన్.

క. సీతమ్ముఁడు ఖరదానవుఁ, డేతీరునఁ దెగియె నట్టు ♦ లే నీవును నా
భూతలమున శయనింతువు, చూతము నీబాహుశక్తి ♦ సురగణవైరీ. ౩౦॥

క. మరణంబు సమీపించినఁ, బురుషుఁడు స్వవినాశమునకుఁ ♦ బూని యదేక
ర్మరతి మెలంగునో నీవ,క్కరణిన్ దుష్కార్య మిద్ది ♦ కడఁగితి సేయన్. ౩౧॥

చ. మరణము నీదుచెంత నను ♦ మానములేక చెలంగుచున్న ది
త్తరుణమునందు; నేపనికి ♦ దారుణపాపఫలంబు యుక్తమై
పరఁగునో? యట్టికృత్యము నె ♦ వం డొనరించును? లోకనాథుఁడా
[1]సరసిజసూతిగూడ నది ♦ సల్పఁడు నూ భగవంతుఁ డయ్యుఁ దాన్. ౩౨॥

చ. అని హితవాక్యము ల్పలికి ♦ యాతఁడు వానిఁ దృణీకరించి చ
య్యనఁ బరుగెత్తుచుంటఁ గని ♦ యాతనివీఁపునవ్రాలె వీర్యమున్
గనఁబడఁబోయి; యంతట ని ♦ కామరుడుద్ధతి వాని నిల్పి చ
క్కనిగతి మావటీఁడు మద ♦ గండగజంబును నెక్కి. యా[2]సృణిన్. ౩౪ 1389

క. పరిపరివిధములఁ బొడిచెదు, కరఁశిన్ రావణునివీఁపు ♦ ఖరనఖరముఖో
త్కరమున నంతట జక్కన్; ద్వరపడి యాపక్షినికర ♦ తల్లజుఁ డంతన్. ౩౫॥

తే. తాను నఖపక్షతుండ ని ♦ తాంతసాధ
నుండె యాటను దనఘోర ♦ తుండ మతని
వీఁపుపై నిగుడించుచు ♦ వెంట్రుకలను
నఖములం బీఁకివైచె నెం ♦ తయును బూని. ౩౬॥ 1391

చ. దనుజుఁడు మాటిమాటికిని ♦ దన్నిటు లండజనాథుఁ డేఁచఁగాఁ
గని మదిఁ దాళఁజాలక ప్ర ♦ కంపితఘోరతరోష్ఠుఁడౌచు నా
తని మడియింపఁగా మరలి ♦ దారుణకోపము తన్ను ముంపఁగా
జనకజసవ్యపార్శ్వమునఁ ♦ జక్కఁగ నిల్పి బలంబు మీఱఁగాన్. ౩౭ 1392

క. త్వరపడి యఱచేతనె పక్షిరాజునుం గొట్టె; వైరి ♦ శిక్షకుఁ డగుచుం
బరఁగెడు జటాయు వంతటఁ, దిరిగి తఱిం గాంచి తనదు ♦ తీవ్రాస్యముచేన్.

క. [3]అలదనుజ సవ్యదశకర,ముల వేగమ చెండివైచె; ♦ ముఖహతిచేఁ జే
తులు దెగి యిల నిటుపడఁగా, మొలిచెన్ మరలం గరౌఘ ♦ ములునూత్నములై.

తే. విషపుజ్వాలలవంక్తితో ♦ విషధరములు
పుట్టలోనుండి వెడలెడు ♦ పోల్కి నాయు

1 స్వయంభూ ర్భగవా నపి-అనిమూలము. 2 సృణి=అంకుశము. 3 వామబాహూన్ దశ
తదా వ్యపాహర దరిందమః-అనిమూలము.

ధాటితోఁ గ్రొత్తచేతు లొ♦య్యనఁ జెలంగె;
నంత జానకి విడిచి ద♦శాననుండు. ౪౦ 1395

క. అతిశయమగు కోపంబునఁ, బతత్రిఁ బిడికిళ్లఁ గ్రుమ్మి ♦ పాదంబుల ను
ద్ధతిఁ దన్నె; రాక్షసేశ్వర, పతగేశుల కొకముహూర్త♦పర్యంత మటన్. ౪౧

క. దురమయ్యె ఘోరరీతిఁగఁ;, గరముద్ధతి రామచంద్రు♦కార్యార్థం బి
క్కరణి జటాయువు పోరఁగ, నరగున ఖడ్గంబునెత్తి ♦ చండక్రుధ చేన్. ౪౨

చ. దనుజుఁడు వానిపక్షములఁ ♦ దచ్చరణంబులఁ బ్రక్కలన్ జవం
బునఁ దగఁ ద్రుంచె; నిక్కరణి ♦ భూరిభయంకరకర్ముఁడైన య
ద్దనుజవరుండు పక్షముల ♦ దారుణఖడ్గముచేతఁ ద్రుంపఁ జ
య్యన హతుఁడై జటాయు వపు ♦ డల్పతరాసువునై ధరంబడెన్. ౪౩ 1398

సీ. ధరణిపై నిటులు ర♦క్తంబునఁ దోఁగుచుఁ బడియున్న యప్పక్షి♦వరునిఁ గాంచి
తనబంధు వొకఁడు చ♦చ్చినపగిదిని జింత నొందుచు నాతని♦యొద్ది కవని
జాతయుఁ బరుగెత్తె; ♦ సాంద్రనీలాంబుదకాంతిఁ బొల్పారుచుఁ ♦ గడుసితమగు
నురముచేఁ దనరారి ♦ యురువీర్యమున నొప్పి కనుపట్టు నప్పక్షి♦కాంతుఁ డవనిఁ
ద్రెళ్లి శాంతించిన ♦ దీప్తాగ్నిభంగిని దనుజన కచ్చటఁ ♦ గనఁబడియెను;

తే. నంత రావణు నురవడి ♦ నలఁగి యిలను
బండియున్న జటాయువుఁ ♦ బ్రౌఢచంద్ర
బింబసమవక్త్రజనకజ ♦ వెతఁ గనుఁగొని
కౌఁగిటం జేర్చి విలపించెఁ ♦ గరుణ యలర. ౪౪ 1399

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

రావణుఁడు సీత నెత్తుకొనిపోవుచుండ నామెసొమ్ములు మొదలగునవి క్రిందఁబడుట.

క. దనుజేంద్రుఁ డల్పజీవితు, ఘనకాయుని ధరణిబడి ♦ కదలెడువానిన్
గనెఁ బక్షీంద్రుని శ్రీరాముని యాశ్రమసన్నికృష్ట♦మున నుండంగన్. ౧

క. దనుజహతుండౌ గృధ్రేశునిఁ దారాధీశవదన ♦ చూచుచు మిగులన్
మనసుగలంగఁగ నేడ్చెను, గనుఁగవ నీరొలుకుచుండఁ ♦ గా దుఃఖితయై. ౨

క. బలశాలియైన రక్కసుఁ, డలఘుతరంబైన భీక♦రాయుధధారన్
బలువిడిఁ ద్రుంపఁగ ధరణీస్థలిపైఁ బడి యుండఁ జూచి ♦ తా విలపించెన్. ౩

సీ. అక్షిసంచలనాదు♦లైన లక్షణముల
గ్రహియించుటయుఁ బత♦గస్వరములు
పింగళిమొదలుగా ♦ వెలయునాడులఁ దెలి
యుటయు నియ్యవియెల్ల ♦ నొక్కరీతి

సుఖదుఃఖముల మను♦ష్యులకు సూచకములు
గా నుండుటయుఁ గాన♦గాఁ బడియెడుఁ
బ్రాణేశ నీకు ని♦ప్పట్టునఁ గల్గిన
యీమహావ్యసనంబు ♦ నింక నెఱుఁగ
తే. కున్నవాఁడవె నాకొఱ ♦ కురుతరగతి
నీమృగంబులు నీపక్షు♦లెల్ల నీకుఁ
దెలుపఁ బరుగిడుచున్నవే; ♦ తివిరి నన్నుఁ
గావవచ్చిన యిప్పక్షి♦కాంతుఁ డిపుడు. ౫ 1403
క. నాదురదృష్టవశంబున, నీదైత్యునిచేతఁ బాప♦హృదయునిచేతన్
మేదినిపైఁ గూల్పంబడి;, యేదిక్కును దనకు లేక♦యే యిట రామా. ౬
ఆ. పండియున్నవాఁడు ♦ ప్రాణేశ! రాఘవా!
యోసుమిత్రతనయ! ♦ యుద్యమమున
నిపుడు వచ్చి కాచు♦టెంతయు యుక్తంబు
ననుచు జనకతనయ ♦ వనటఁగుంది. ౬౫ 1405
క. వినుచున్నవారిముందటఁ, దనుఁ గావుఁడటంచు దీన♦తం బల్కు క్రియన్
వని దూరమునం దగురా,ముని లక్ష్మణుఁ గూర్చి యేడ్చె♦మునుకొను వగచేన్.
క. సుమమాల్యంబులు భూషణ, సముదాయము నలఁగి కాచు♦జనములు లేన
ట్టి మహిళవలె విలపించెడు, ప్రమదామణి చెంతకరిగె ♦ రావణుఁడు త్వరన్.
చ. చని యమసన్నిభుం డతఁడు ♦ చారులతాకృతి భూమిఁ దొర్లుచున్
ఘనతరుసంతతుల్ దనదు ♦ కౌఁగిట నుండఁగ రాముఁబాసి య
వ్వనమున నొంటిగా నిలిచి ♦ వారక రాఘవ! రామ! యంచు నొ
య్యనఁ బతిఁ జీరుచున్నజన♦కాత్మజచెంతను జేరి యాసతిన్. ౯౫ 1408
[1]క. వనితా! విడువుము విడువుము, యని పలుభంగులను జెప్పి ♦ యంతముకొఱకే
జనకజ కొప్పును గరముల, దనుజేంద్రుఁడు పట్టుకొనియె ♦ ధైర్యస్ఫూర్తిన్.
సీ. దనుజుఁడు సీత న♦ త్తఱి నిట్టులవమానపఱచిన నంతఁ బ్ర♦పంచమెల్ల
సత్వప్రకృతిమాని ♦ సాంద్రాంధకారంబు గ్రమ్మి తోఁచకయుండె; ♦ గాలివీవ
దయ్యె; భాస్కరుఁడును♦నాత్మప్రభంబాసి కనుపట్టె శ్రీమంతుఁ♦డనఘుఁడునగు
[2]బ్రహ్మయు రాక్షసా♦పహృతయై దీనయై జనకజ యుండుటఁ ♦ దనదు దివ్య
తే. దృష్టిచేఁ గాంచి కార్యమ♦య్యెనని పల్కె;
దండకారణ్యవాసులౌ ♦ తపసులెల్ల
దనుజునకు నాశకాలంబు ♦ దాపరించె
ననుముదంబును సీతఁ గై♦కొనుట కాంచి. ౧౩౫ 1410

---

1 ముంచముంచేతి బహుశః - అనిమూలము. 2 కృతం కార్య మితి శ్రీమాన్ వ్యాజహార పితామహః-అనిమూలము.

క. కని రంత; రామరామా, యని లక్ష్మణ యనుచుఁ జీరి ♦ యార్తి వగచు సీ
తను జేకొని యంబరమున,కును నెగసెను దనుజవిభుఁ డ♦కుంఠితశక్తిన్. ౧౧

సీ. వరభర్మవర్ణాంగి ♦ నిరుపమ మృదుచిత్త వరపీతకౌశేయ♦వాసినియును
నయి చెన్నమీఱునా♦యవనీకుమారిక యంబుదంబునఁగాంతి ♦ నలరుమెఱుపు
వలె రావణుని యంక♦తలమున వెలయుచు నతనిచెంగట క్షణ♦మైననుండ
ననుమాటఁ దెల్పెడు ♦ నట్లుండె; నత్తన్వి ధరియించినట్టి పీ♦తవసనంబు
తే. గాలిచేఁ బైకి నెగురఁగఁ ♦ గర్బురేంద్రుఁ
డగ్ని రాఁజిఁ బ్రకాశించు ♦ నద్రిభంగి
నెంతయును వెల్గి సంతాప♦మే కననగు
ననుటఁ దెల్పెడునట్లుండె ♦ నంబరమున. ౧౨ 1412

తే. పరమకల్యాణియగు రామ♦భద్రువనిత
తనువునుండియె తావులు ♦ తనరఁ దామ్ర
వర్ణసరసిజపత్త్రముల్ ♦ వానియంక
భాగమునఁ జుట్టునప్పుడ ♦ పడియెనంత. ౧౩ 1413

[1] చ. కనకరుచిం దనర్చి దివి ♦ గాలినిఁ జిమ్మిన పట్టుచీర సూ
ర్యనిరుచి నెఱ్ఱఁగాఁ దనరు♦చున్న దినాంతరమేఘ మట్లు వె
ల్గెను నిది రావణాంతమును ♦ లీలగఁ జేయు నటంచుఁ దెల్పరీ
తిని; వరనాసికంబుగల ♦ దివ్యతరానన మత్తఱిం గడున్. ౧౪ 1414

క. దనుజేంద్రుని యంకస్థల,మునఁ జిక్కి విభుండు లేమి ♦ ముదముఁ గొలుపకుం
డెను దూఁడులేని పంకజ,మును బోలుచు వైరిదుఃఖ♦మును దెల్పక్రియన్.

సీ. [2]సులలాటఫలకమై ♦ సుందరకేశాంత
మై పద్మగర్భాభ♦మై రవంత
యైనఁ గందును బొంద ♦ కచ్ఛతరంబుగాఁ
దనరి నిర్మలసిత♦దంతరాజి
విలసిల్లి మహితమై ♦ విమలమై వెలయునా
యవనిజాస్యము రావ♦ణాంకమొంది
నల్లమబ్బును జెంది ♦ యుల్లసిల్లెడు చంద్రు
భంగిఁ జూపట్టె రా♦వణుని నాశ
మును నెఱుంగఁగఁ జేయు♦చును; మఱియును మంచి
ముక్కుఁ దామ్రోష్ఠముల్ ♦ చక్కనగుచుఁ

---

1 ఇందు వ్యాఖ్యానాభిప్రాయము సంక్షిప్తము. ఇఁక ముందుఁజెప్పఁబోవు నుత్ప్రేక్షము లన్నియు వ్యాఖ్యానుసారమే వ్రాయఁబడినవని యెఱుంగవలయును. 2 సులలాటం సుకేశాంతం- ఆనిమూలము.

తే. గనకవర్ణము వెలయంగఁ ♦ గంజవైరి
భంగిఁ గనుటకు నింపయి ♦ పరఁగునామె
వక్త్రమత్తఱి నేడుపు♦వలన బాష్ప
కలితమై యుంటఁ బ్రభవాయఁ ♦ గందియుండె. ౨౩ 1416

చ. దనుజభయంబునన్ వడఁకు ♦ తచ్ఛుభవక్త్రము రాఘవుండు చెం
తను జెలువారకుండుట ని♦తాంతము కాంతివిహీనమయ్యెఁ జం
ద్రునిశుభబింబ మభ్రమునఁ ♦ దోఁచినచోఁ బగటన్ వికాంతియై
గనఁబడునేగదా యటులు ♦ గానఁగ నయ్యెను జూచువారికిన్. ౨౪ 1417

సీ. హాటకవర్ణాంగి♦యై తగు జానకి యతినీలదేహుఁడౌ ♦ నసురునంక
*మున నుండుటను గజం♦బును జేరి యున్నట్టి బంగరు మొలనూలు♦భంగి వెలయు
కుండెను; మఱియుఁ ద♦ప్తోజ్జ్వలహాటకవర్ణమై సురుచిర♦పంకజాత
గౌరవర్ణముగల్గి ♦ కాంచనాభరణాళిఁ దాల్చినజానకి ♦ దనుజునంక
తే. తలమునందుండి నీలాంబు♦దంబునందుఁ
దనరు విద్యుల్లతాకృతిఁ ♦ గనఁబడియెను;
భూజపల్లవితాంగ♦మునఁ దగు సతి
నీలవర్ణాంగు రాక్షసు♦పాలుఁ జేరి. ౨౫ 1418

క. కరినడుమునకుం గట్టిన, సురుచిరకనకంపుఁగక్ష్య♦చొప్పున వానిన్
గరము వెలయంగఁ జేసెను;, సురవైరియు జనకరాజ♦సుతనంకమునన్. ౨౭

క. ధరియించియుఁ దద్భూషణ, వరఘోషము లొప్పుచుండ ♦ భాసిల్లియు నం
బరమున విద్యుద్గర్జిత, పరియుతనీలాంబుదంబు♦వలె రాజిల్లెన్. ౨౮ 1420

క. దనుజుఁడు సీతం దొంగిలి,కొనిపోవుచు నుండుతఱిని ♦ గోమలిమూర్ధం
బుననుండి జాఱి పూవులు, వని వర్షముభాతి నచటఁ ♦ బడియెన్ బెలుచన్.

సీ. ఆపుష్పవృష్టియు ♦ నతఁడు పోయెడు నురవడికి నంతటఁ జిమ్మఁ♦బడియు నాతఁ
డతివేగమునఁ జెంత ♦ కరిగిన నాతనిచుట్టును బొడకట్టె ♦ శుభదమగుచు
నత్యున్నతంబగు♦నట్టి మేరువుచుట్టు విమలతారామాల ♦ వెలసి యావ
రించు భంగిని సురా♦రిని బుష్పసంక్తియు నావరించెను జన♦కాత్మజాత
తే. వామచరణంబునుండి యు♦ద్దామరత్న
ఖచితమై విద్యుదాభమై ♦ క్రాలునందె
యూడి మధురస్వరంబుతో ♦ నుర్విఁబడియె;
వైశ్రవణసోదరుండు రా♦వణుఁడు నంత. ౩౨ 1422

క. సురమార్గంబున రాముని, తరుణి మహోల్కవలె వెలయు♦దానిం గొనుచున్

* మహేశ్వరతీర్థులపాఠము "నీలం గజమివాశ్రితా" అని దీనిననుసరించియే యిట వ్రాయఁ
బడినదని తెలియఁదగు.

బరుగిడెఁ దేజస్ఫూర్తిం, గరము ప్రకాశించుచున్ వ♦గం జనె నతియున్.

చ. అనలునిబోలికాంతిఁ దగు♦నట్టి తదాభరణంబు లప్డు చ
క్కనిధ్వనితోడ భూమిపయిఁ ♦ గ్రన్నన వ్రాలె దివంబునుండి యు
ర్వినిఁబడు తారకాకృతిని; ♦ వింతగ నామెకుచద్వయాంతరం
బునఁదగు మౌక్తికస్రజము ♦ ముగ్ధశశాంకునిరీతిఁ బొల్చుచున్. ౩౪ 1424

ఆ. అట్టి జాతిపడియె ♦ నాకాశమునుండి, యుర్విఁబడెడు గంగ ♦ యొప్పుఁదోఁప;
నంతఁ బాదపంబు ♦ లాతనియురవడిఁ, గలుగు గాలిచేతఁ ♦ గదలుపఁబడి. ౩౫

[1]క. శిరములఁ గదలించుచుఁ బక్షిరవంబులతోడఁగూడి ♦ సీతను దనుజే
శ్వరుఁ గని భీతిలవలదని, పరిపరిఁ బల్కునటుగానఁ♦బడియె వనమునన్. ౩౬

చ. సరసులు ధ్వస్తపంకరుహ♦సంచయవక్త్రములై భయంబుచేఁ
దర్రపడుచున్న నక్రఝుష♦వారము నేత్రములై చెలంగ నా
తురమునఁ [2]బ్రాణహీనయనఁ ♦ దోఁచెడు సీతను నెచ్చెలిన్ బలెన్
బరిపరి చూచి దుఃఖపడు♦భంగిఁ గనంబడుచుండె నయ్యెడన్. ౩౭ 1427

తే. వ్యాఘ్రపంచాస్య మృగపక్షి♦వారములును
బక్షులన్నియు నొకపరి ♦ వచ్చి రోష
మడర ఛాయానుగాములై ♦ యతివవెంటఁ
బరుగువాఱిన వత్తఱిఁ ♦ బలువగలను. ౩౮ 1428

సీ. అద్రులప్పుడు మోము♦లందుఁ గన్నీళ్లు నాజలపూరములు పొంగ♦వెలసి పయికి
నెత్తంబడినచేతు ♦ లెట్లట్లు శిఖరముల్ కనఁబడ శ్రీరాము♦కాంత నపహ
రించుకొనుచు స్వపు♦రికిఁ బోవుటం గాంచి యేడ్చెడునట్లుగా ♦ నెల్ల యెడలఁ
గానంబడియె; సీతఁ ♦ గైకొనిపోవుటఁ గనుచు శ్రీమంతుఁడౌ ♦ కమలమిత్రుఁ

తే. డెంతయును దీనుఁడై కాంతు♦లెల్లఁ దూలఁ
బాండుమండలుఁడై కానఁ♦బడియె; సర్వ
భూతములు పిండుగాఁ గూడి ♦ సీత రాము
పత్ని దొంగిలికొనిపోవు ♦ పాపిని గని. ౪౦ 1429

చ. దనుజుఁడు పోయెడుం బురికి ♦ ధాత్రి నిఁకం గన ధర్మసత్యముల్
కనఁబడ వింక నార్జవము ♦ గన్పడ దట్లె కృపావిశేషముల్
గనఁబడ వంచు నేడ్చె; భయ♦కంపితవక్త్రము లొప్పుచుండఁ జ
క్కనిమృగపోతముల్ వగలఁ ♦ గన్నుల నీరు స్రవింప దీనతన్. ౪౨ 1430

క. కలఁగిన చూపులతోఁ దొయ్యలిఁ గని రోదనముసేసె; ♦ నతిదుఃఖమునన్
గలఁగి ఘనధ్వనినేడ్చుచుఁ, బలువిధముల నోసుమిత్ర♦పట్టీ రమ్మా. ౪౩ 1431

---

1 మాభైరితి విధూతాగ్రా వ్యాజహ్రు రివ పాదపాః-అనిమూలము. 2 గతోచ్ఛ్వాసాః-అనిమూలము. త్యక్తప్రాణాః-అనివ్యాఖ్య.

తే. రాఘవా! వేగరమ్ము ఘో♦రసురవైరి
బలిమిఁ గొనిపోయెడు ననుచు ♦ వాకు వత్తు
రో యనుచు మాటిమాటికి ♦ మఱ్ఱిఁ గాంచు
చున్నసీతను గని వని♦నున్న సురలు. ౪౪ 1432

క. మేనులు గడగడవడఁకఁగ, జానకిఁ గని యేడ్చి; రంత ♦ నాం,ద్రాలకసం
తానము చెదరఁగ మోమున, జానగుతిలకంబు మాయ ♦ సాధ్వి వసంకర్.

క. తననాశనమునకే సీ,తను దెలియక రావణుండు ♦ తా హరియించెర్
దనబంధువులకు నెడమై, దనవిభుని మఱందిఁ బాసి ♦ ధరణీసుతయుర్. ౪౬

తే. చారుదంతవిరాజిత ♦ సరస సుస్మి
తాస్యపంకజశ్రీరాము ♦ నతివ యపుడుం
భయవిశేషంబునర్ మేను ♦ వడఁక వక్త్ర
మట్టి వెలవెలనై యుండ ♦ నార్తిఁ గుందె ౪౭॥ 1435

ఏఁబదిరెండవ సర్గము సంపూర్ణము

---

౫౩ - వ సర్గము.

సీత రావణుని నిందించుట.

చ. జనకజ రావణుండు తనుఁ ♦ జయ్యనఁ గైకొని యంబరంబునం
జనుటను గాంచి భీతిఁగని ♦ స్వాంతము దూలఁగ నేడ్చె; నంత న
వ్వనితయు శ్రోత్రసంఘములు ♦ బాపురె యంచుఁ దపించునట్లుగా
వనరుచు రోషతామ్రమయి ♦ వక్త్రము గన్పడ భీకరాత్మునిర్. ౧॥ 1436

క. దనుజునిఁ గని యిట్లనియెర్;, విను రావణ! నీచశీల! ♦ విభుఁడు మఱఁది యిం
టను లేని తరుణముం గని, వనిత ననుం బలిమిఁ గొనుచుఁ ♦ ద్వరపడి పురికిర్.

క. పరుగెత్తుచున్నవాఁడవు, పురుషుఁడవే లజ్జనీకుఁ ♦ బొడముగ లేదా!
సురవైరీ! దుష్టాత్మా!, హరింపఁగాఁ గోరి నన్ను ♦ నతిభయ మడరర్. ౩॥ 1438

క. మాయామృగరూపంబున, మాయాశ్రమమునకు వచ్చి ♦ మఱియును మోసం
బే యగపఱచుచు నను న,న్యాయంబునఁ దోలఁగఁదీసి♦నాఁడవు నీచా. ౪

సీ. నన్నుఁగావఁగ వచ్చి♦న మహాత్ము గృధ్రేశు
నాతని వృద్ధుని ♦ నని వధించి
నాఁడవుగద శూర♦నాథుఁడవే నీవు
*మెచ్చఁగా వచ్చు నీ♦సచ్చరితము
నతఁడు నామామకు ♦ ననుఁగుమిత్రుఁడు సుమా;
దనుజాధమా! నాము♦మును వచించి

---

* పరమం ఖలు తే వీర్యమ్-అనిమూలము.

నను యుద్ధమున గెల్చినాఁడవుగద నీదు
శౌర్యంబు పరమమై జగతి వెలయుఁ

ఆ. గాదె, పొగడఁదగిన ఖ్యాతియే యగు నిది
నీచ! యొంటి నున్న నెలఁత నొరుని
భార్యఁ దొంగిలితివి బాపురే! యిట్టి నీ
చంపుఁగార్యమునకు స్వాంతమందు. ౫ 1440

క. దనుజా! సిగ్గుం బొందక, ఘనకార్యం బనుచు నెన్నఁగా నేలొకో? లే
దని శంక నొందవింతయు, నిను నీవే శూరుఁడనని నెమ్మిఁ దలఁచుచున్. ౬

క. అతినింద్యము ధర్మేతర, మతిఘోరము హేయము నగు నట్టిపని నొన
ర్చితివే యని లోకమునన్, సతతము చెప్పుకొనఁగలరు జనులెల్లరొగిన్. ౭

క. నను నపహరించుతఱి నే, విన నీవే పొగడుకొనిన విక్రమబలముల్
దనుజా! యిస్సీ! నాశం,బును గాంచుంగాక వేగముగ నియ్యదనన్. ౮

క. కులమున కయశం బెంతయు, గలుగంగాఁ జేయుచరిత కడు వడిగా ని
మ్ములఁ జెడుఁగాక; దురాత్మా, బలమునఁ బరుగిడుదు వేని త్వర నీరీతిన్. ౯

క. ఎవ రేమి చేయ శక్యం,బవు; నీవొకగడియకాలమైన నిలువుమా
యవలం బ్రాణంబులఁ బో,దువె, చచ్చియ నీవు తీరుదువు కఠినాత్మా. ౧౦

క. ఆరాజసుతుల కన్నుల, బారింబడి దనుజసైన్యవారముతోఁ శం
జేరినను నొకముహూర్తము, నేరవు జీవింప నీవు నిశ్చయ మిది సూ. ౧౧

చ. వనమునఁ బ్రజ్వలించు గురుపావకు స్పర్శముఁ బక్షిసైఁపఁజా
లనిగతి రామలక్ష్మణ[1]కలంబవితానపుస్పర్శమున్ సహిం
పను క్షణమైనఁ జాల వెటువంటి ప్రయత్నముచేతనైన; నో
దనుజ! భవద్ధితంబు మదిఁ దాల్మిఁ దలంచుచు జీవితార్థివై. ౧౨ 1447

క. నను విడిచిపెట్టు మయ్యది,యె నీకు హితమౌను జుమ్మి; యిట నామాటల్
విని నన్ను విడిచిపెట్టక, చనియెదవే నిట్టివార్త శ్రవణములఁ బడన్. ౧౩

క. నను నవమానించితి వని, మనమున రోషంబు పొంగ క్ష్మాపాలుఁడు నా
పెనిమిటి తమ్మునితోడన్, నినుఁజంపఁగఁబూనుఁ జుమ్ము నెక్కొనుపూన్కిన్.

క. ఏమైనను గానీ యని, యీమొండితనంబె విడువ కీవుండినచో
నేమి మదింగోరుచు నను, నీమాడ్కిం దెచ్చినావొ హితమని యదియున్.

తే. వ్యర్థమేగాని నీచాత్మ! సార్థకంబు, గాదదెబ్బంగినైన, శక్రప్రతిముని
నాదుభర్తను రాముఁ గానకయె వైరి, పాలనిత్తఱి, నించుక బ్రదికియున్న.

క. చిరకాలము జీవింపం, దరమగునే బ్రదుకను జుమి; దనుజాధముఁ డా
నరుఁడు మరణంబుతఱిని వి,పరీతకృత్యములు చేయుభంగిని నీవున్. ౧౬

---

1 కలంబము = బాణము.

క. హిత మెదియో మే లెదియో, మతి నెఱుఁగవు దాన నీయ♦మంగళకృత్య
ప్రతతి నొనరించువాఁడవు, మృతిఁగను వారలకు నెల్ల ♦ హితకృత్యంబుల్.
క. మనమున రుచింపకుండును, గనుకనె యిత్తఱిని నిన్నుఁ ♦ [1]గాలునిపాశం
బునకుం జిక్కినకంఠం,బున నుండం జూచుదానఁ ♦ బూర్వాదిత్యా. ౧౭౪
సీ. దశకంఠ! యిదిభయ♦స్థానంబు నీవును భయపడకున్నావు ♦ బలిమి మెఱయఁ
గావున నీకిఁకఁ ♦ జావు సమీపంబుననె యుండుటను వేగ♦ముననె మృత్యు
సూచకమ్ములయిన ♦ క్షోణీరుహంబుల [2]స్వర్ణమయంబులఁ ♦ జక్కఁజూడఁ
గలవని యూహింతుఁ; ♦ గడుఘోరమై రుధిరాభిపూర్ణంబగు♦నట్టి వైత
ఆ. రణిని నది భయంక♦రంబగు నసిపత్ర
వనముఁ జూడఁగలవు; ♦ వసుసఁ గాఁచఁ
బడుచుఁ గ్రాఁగుచున్న ♦ స్వర్ణపుష్పంబుల
నతిభయంకరముగ ♦ మతికిఁ దోఁచి. ౨౦ 1455

తే. మఱియు వైడూర్యమణిపత్ర♦మండలములు
గలిగి యాయసకంటకా♦వలుల నిండి
తీక్ష్ణమయి యొప్పి నరకమే ♦ దినిఁ జెలంగు
శాల్మలినిఁ జూడఁగలవు రా♦క్షస! దురాత్మ. ౨౦౫ 1456

చ. ఫలమిది యెప్పుడో కలుగ♦వచ్చుఁగదా యటులైనఁగాని యి
మ్ములఁ సుఖమబ్బెఁగాదె యని ♦ మూర్ఖ! తలంతువొ యేమొ నిర్ఘృణా
యలమహితాత్ముఁడై రఘుకు♦లాధిపుఁడై తగు రామమూర్తికి
ట్టు లపకృతిం బొనర్చితి క♦డుంగడుఁ దుచ్ఛపుబుద్ధివౌటచేన్. ౨౧ 1457
క. కనుక నిఁకం జిరకాలము, మనఁజాలవు; నిన్నుఁ బలిమి♦మైఁ గొని శీఘ్రం
బునఁ బరదేశముఁ జేరెద, నని నను నతఁడేమి సేయు ♦ నని తలఁతువొకో. ౨౧౪

సీ. విను రావణా! జగ♦ద్వీరుఁడై మహనీయుఁడగు నావిభుండుండ ♦ నవలఁ దీయఁ
గారాక భయదమౌ♦కాలపాశము గళంబునకుఁ జక్కఁగఁ గట్టు♦కొనినయట్టు
లయ్యెఁగదా యెందు ♦ నరిగి సుఖింతువు! తమ్ముఁడు లేకయే ♦ తా నెవండు
నిమిషమాత్రంబున ♦ నిర్జరుల్ పొగడంగఁ బదునాల్గువేవురఁ ♦ బ్రౌఢదనుజు
ఆ. లను మహావనంబు♦ననుఁ జెండివైచెనో, యట్టివీరవర్యుఁ ♦ డఖిలశస్త్ర
వేత్త బలియుఁ డట్టి♦వీరరామునిపత్ని, నపహరించినట్టి ♦ కపటి నిన్ను. ౨౮
క. వరతీక్ష్ణబాణములచేఁ, బొరివుచ్చక విడుచునా? వి♦భుండని దనుజే
శ్వరు నంకగ యా సీతయుఁ, గరము భయంబూని దుఃఖ♦కలితహృదయయై.

1 పశ్యా మ్యద్య హి కంఠే త్వాం కాలపాశావపాశితమ్ - అనిమూలము. 2 వ్యక్తం హిరణ్మయాన్ హిత్వాం సంపశ్యసి మహీరుహాన్ - అనిమూలము. హిరణ్మయవృక్షదర్శనం మృత్యుచిహ్నమ్-అనివ్యాఖ్య.

క. కరుణముగాఁ బలవించుచుఁ, బరుషోక్తుల వీని మఱియుఁ ♦ బల్కెను, దదనం
తరమున బహుళార్తిం గని, పరిపరిరీతులను దీన♦వదనము తోఁపన్. ౨౫
క. తనదురవస్థం దెల్పెడు, ననూనవాక్యములఁ బల్కి ♦ యంగము వడఁకన్
దనుఁజూచు సీత దీనను, ఘనపాపనిశాచరుండు ♦ గైకొని చనియెన్. ౨౬

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౪ - వ సర్గము.

సీత తనసొమ్ములను గొంగులో ముడిచి వానరులదగ్గఱ విసరివైచుట.

క. దనుజుఁడు తన్నున్ ముచ్చిలి, కొనిపోవుచునుండఁ జనకు♦కూఁతురు వనిలోఁ
దనుఁ గాచువారిఁ గానక, ఘనగిరిశృంగమున నొకటఁ ♦ గనియెం గపులన్. ౧

[1] తే. వారలైదుగు రసదృశ♦బాహుబలులు
కూడియుండఁగఁ గాంచి యా♦కువలయాక్షి
యావరారోహ వీరలు ♦ నావిధంబుఁ
బతికి నొకవేళఁ దెలుపంగ ♦ వచ్చు ననుచు. ౧౪ 1464

చ. మనమున నెంచి స్వర్ణరుచి♦మానితమౌ తనయుత్తరీయమం
దనుపమ రత్నభూషణము ♦ లల్లన మూటఁగఁ గట్టి వేగ వై
చెను హరిమధ్యభాగమునఁ ♦ జిత్రముగాఁ బడునట్లు; రావణుం
డనుపమభూషణంబులను ♦ సంశుక మొయ్యనఁ జించి సీతయున్. 3 1465

ఆ. [2]మూఁటఁగట్టి మార్గ♦మున వైచినది సీతఁ
గొనుచుఁ బోవు మోద♦మున నెఱుంగఁ
డయ్యెఁ; బింగళాక్షు♦లై తగువారలు
కారు కపులుమాత్ర ♦ మారయుంగ. ౪ 1466

సీ. వానరశ్రేష్ఠులై ♦ వఱలుదు రవ్వారు రామరామాయను ♦ రవము నిగుడ
విలపించుచున్నట్టి ♦ విపులాక్షి సీతను నిర్నిమేషాక్షుల ♦ నిలిచి చూచు
చుండి; రంతట నేడ్చు♦చున్న సీతంగొని పంపాసరస్సును ♦ వరుసఁ గడచి
రామభద్రుని మహా♦శ్రమమువైపును జూచుచున్నదృష్టి మరల్చి ♦ క్రన్ననఁదన
తే. పురము వైపును జూచుచుఁ ♦ బోయెఁ; దనకు
మరణహేతువుగా నున్న♦తరుణిఁ దీక్ష్ణ
దంష్ట్రయై విషముం గ్రక్కు♦దారుణభుజ
గినివలెం జంకలోఁ గొని ♦ చనియెఁ బ్రీతి. ౬౪ 1467

క. దనుజుఁడు చాపచ్యుతమౌ, ఘనబాణం బట్లు వేగ ♦ గగనపథమునన్

---

1 ఋష్యమూక యాది రామాయ శంసేయు రితి మైథిలీ - అనిమూలము. 2 సంభ్రమా త్తు దశ గ్రీవ స్తత్కర్మ న చ బుద్ధవాన్-అనిమూలము.

వనశైలసరిత్సరసులఁ, గనుచును దగ వానిగడచి ♦ కడఁకం జనియెన్. ౭౻

క. వరతిమివక్త్రాలయమై, వరుణాలయమెల్ల ద్వీప♦వతులకు నతమున్
శరణము నక్షయమును నౌ, సరిత్పతిని జేరి దాఁటె ♦ సత్వరమంతన్. ౮౻

క. జనకసుతం గొనిపోయెడు, దనుజునిఁగని సంభ్రమమునఁ ♦ దరఁగ లడఁగఁగాఁ
బెనుఫణులు మత్స్యములు లో,నన యుండెఁగ నాధ్వసంబు♦నం గంధి తగన్.

క. చారణులు ఖచరు లత్తఱి, నారావణుఁ గాంచి యీద♦శాస్యుఁడు తెగునం
చారసి పలికిరి సిద్ధులు, నాహూఢిగ నట్లె పలికి ♦ రాతని మృతినిన్. ౧౦౻ 1471

క. దనుజుఁడు రూపముఁ దాల్చిన, తనమృత్యువుగాఁ జెలంగు ♦ తరుణిని గంపం
బును గాంచుదాని నంకం,బునఁ దాలిచి లంకఁజొచ్చెఁ ♦ బొంగెడు కాంక్షన్.

తే. రాజమార్గంబు లెన్నఁగ ♦ రమ్యగతిని
జక్కఁగా నేర్పడంగఁ బెం♦పెక్కుపురిని
జేరి సేవకనిబిడవి♦స్తృతసుకక్ష్య
లను దగం బొల్చు నంతిపు♦రిని ముదమున. ౧౨౻ 1473

సీ. అంతఁ బ్రవేశించె ♦ నప్పుడా దనుజుఁడు మహితశక్తిస్ఫూర్తి ♦ రహిఁ జెలంగు
చున్న స్వయంప్రభ ♦ నొకట బిలంబున మయుఁడుంచినట్టు ల♦మ్మానవతిని
శోకమోహంబుల ♦ స్రుక్కినదానిని [1]నసితలోచన సీత ♦ నసురమాయ
వలె నుండి నిజముగా ♦ నచ్చినయట్టులే కనఁబడి తానగ్నిఁ ♦ గడఁకఁజొచ్చి

తే. యున్నదాని నెఱుంగక ♦ యుంచె నచట;
నంతటఁ బిశాచములరీతి ♦ నతిభయంక
రముగఁ గన్పడుచున్నట్టి ♦ రాక్షసాంగ
నలను గని యీమెఁ బురుషుఁడే ♦ నారియేని. 1474

క. నాయనుమతినిం బొందక, యేయెడలం జూడఁగూడ ♦ దిఁకననుచు వినుం
డీయంగన మౌక్తికసము,దాయంబును రత్నములను ♦ హాటకరాశిన్. ౧౫

తే. అంబరాభరణంబుల ♦ నరసి దేని
నెంతగోరునొ నాకు మీ♦రిచ్చునట్లె
యీబిడకు నీయవలయు; నిం ♦ దెవతిగాని
తెలియకయొ లేక తెలిసియో ♦ లలన కిచట. ౧౬ 1476

చ వినుఁ డిసుమంత యప్రియము ♦ వేడ్క నొనర్చునొ దానిప్రాణముల్
చనునని యెన్నఁగాఁదగును ♦ సారసలోచనలార యంచు న

---

1 ఇందలియర్థము తిలకవ్యాఖ్యానుసారమని తెలియునది. మాయారూపైవైషా సీతాయా లంకా మాగతేతి ధ్వనితమ్. ముఖ్యమాతాత్వగ్నిం ప్రవిష్టేతి పూర్వమేవ ధ్వనితమ్, అతఏవ రావణస్య హానిర్యైపాజాతా మయాత్వాదేవ రావణస్య తదజ్ఞానమ్-అని తిలకవ్యాఖ్య.

ద్దనుజుఁడు శౌర్యవంతుఁడు ని♦తాంతముదంబున నంత సౌధ మె
య్యన విడనాడి యేమియుఁక ♦ నొనొక్కొ కృత్యమటంచు నెంచుచున్. ౧౭

క. దనుజుల మాంసాహారుల, ఘనవీర్యుల నష్టసంఖ్యఁ ♦ గ్రాలెడువారిం
గని యంత మహావీర్యం,బునను వరదానగర్వ♦మున మోహితుఁడై. ౧౮

క. వారల భూరిబలంబును, బౌరుషమును బొగడి పొగడి ♦ పలికెం బ్రీతిన్
మీరలు నానాయుధముల, నారూఢిగఁ బ్రబలి తరలి ♦ యతివేగమునన్. ౧౯

సీ. చనుఁడు పూర్వము జన♦స్థానంబు ఖరునకు నావాసమై యుండె ♦ నద్ది యిపుడు
సన్నివేశంబుల ♦ సంతతి చెడిపోవ శూన్యమై యున్నది; ♦ పొరిది మీర
లచటికిఁ బోయి యం ♦ దసురులు లేమి శూన్యంబుగా నుండుట ♦ నరసి భీతిఁ
గనక దానిం దూర♦మునకుఁ దోలుచు బలపౌరుషంబులఁ గ్రాలు♦వారలౌటఁ

తే. గాపురంబుండుఁ డందు; న♦క్కడను బౌరు
షబలముల నేల మేమొగిఁ ♦ జక్క నాశ్ర
యింపవలెనని పల్కుడు♦రేని నేను
ఖరుని దూషణు ముఖ్యులఁ ♦ గా నొనర్చి ౨౧ 1480

క. పెనుసైన్యమందు నునిచితి, నని ఖరదూషణులతోడ ♦ నయ్యది శ్రీరా
ముని సాయకముల గ్రుందెను;, గనుకఁ దదర్థంబె యూర్వఁ♦గారామి మదిన్.

తే. ధైర్యమును మించి నాకుఁ గ్రో♦ధంబు వెలయు
చున్నయది; దాన నేను బో♦కుంట భీతి
వలనఁ గా దవకాశంబు ♦ గలుగ కున్న
దట్టి రామునిపయి వైర ♦ మతిశయిల్ల. ౨౩ 1482

క. దారుణవైరము నిరత ము,దారంబుగ రగిలెడున్ ని♦తాంతము దానిన్
వైరిపయిం దీర్చుకొనం, గోరుచు నున్నాఁడ; వైరిఁ ♦ గూల్పక యున్నన్.

తే. నిద్రపట్టదుగద కంటి♦నిండ నాకు
ఖరముఖుల సంహరించిన ♦ పరుని నేను
జంపుదునయేని పొందుదు ♦ శర్మమెంతొ
బీదకున్ నిధి దొరకిన♦విధము తోఁప. ౨౫ 1484

తే. మీర లందుండి నాదు న♦మిత్రువలని
పోకడలనెల్ల నిశ్చయం♦బుగ నెఱింగి
వానిఁ బంపుచు నుండంగ♦వలయు నాకు;
నప్రమత్తులరై యట ♦ కరుగవలయు. ౨౬ 1485

క. రామునిఁ జంపఁగ యత్నం, బేమాడ్కిన్ సాగుదాని ♦ నే నిరతంబున్
మీనుదులఁ దలఁపఁగాఁ జను, నేమెట్లు ఖరాదివసతి ♦ కేగుదుమనినన్. ౨౭

క. పలుసారు లనిమొనన్ మీ, బలముల నేఁ జూచి యున్న♦వాఁడఁ గనుకనే
నలరు జనస్థానంబున, నిలువగ మిముఁ బంచినాఁడ ♦ నేర్పరు లనుచున్. ౨౮

చ. దనుజు లవశ్యకార్యములఁ ♦ దద్దయుఁ బల్కి ప్రియోక్తులన్ దమున్
వినుతి యొనర్ప రావణుని ♦ విక్రమధుర్యునిఁ గాంచి మ్రొక్కి యా
తనిదగు నాజ్ఞనొంది పుర♦తల్లజమై తగు లంకనుండి యె
వ్వనికిని గానరానిగతి ♦ వర్ధిల నచ్చటికేగి రంతటన్. ౨౯ 1488
తే. రావణుండును శ్రీరాము ♦ రమణిఁ జూచి
సంప్రహృష్టాంతరంగుఁడై ♦ సాధ్విఁ దెచ్చి
దాన రామునితో వైర ♦ మూనినందు
లకును దా వగఁ బూన వ♦లసియు నతఁడు. ౩౦ 1189
క. జ్ఞానము లేనికతంబునఁ, దానెంతయు మోదమందెఁ; ♦ *వద్వైరము లో
లోనన్ మిథ్యయె యని యా, దానవుఁ డెఱుఁగుటనుజాల♦ధైర్యమునఁదగెన్.

ఏఁబదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము.

రావణుఁడు సీతకుఁ దనవైభవముఁ జూపుట.

క. ఘనబలుల ఘోరదనుజుల, నెనమండ్రను బంపి రాక్ష♦సేశుఁడు విపరీ
తనిజస్వాంతుండౌటను, దననుం గృతకృత్యుఁ గాఁగఁ ♦ దలఁచెం బిదపన్. ౧
క. స్మరబాణపీడితుండై, త్వరపడి యంతిపురిఁ జొచ్చె ♦ వైదేహిని జూ
చురతిని; రాక్షసవనితా, పరివృతయై వగలఁ బొగులు ♦ పడఁతిని గనియెన్. 3
సీ. అశ్రుపూర్ణాస్యయై ♦ యతిదీనయై శోకభారాభిపీడిత♦స్వాంతయగుచు
వాయువేగము తనుఁ ♦ బైకొనఁ గడలిని మునుఁగునౌకనుబోలి; ♦వనటఁగుంది
మృగయూథములఁ బాసి♦మించు శ్వానంబులయంతరంబునఁ జిక్కి ♦నట్టి లేడి
చందంబునన్ స్వశీ♦ర్షము వంచి యున్నట్టి జనకజఁ జేరి యా♦సాధ్వి వనటఁ
తే. గుందుచున్ దీనయై తన♦కున్ సుక్షేమ
మలదనుచు నెంతచెప్పిన ♦ బలిమిఁ గొనుచుఁ
బోయి దేవగృహోపమం♦బై యలరెడు
తనదుసౌధంబుఁ జూపె మో♦దమున నతఁడు. ౬ 1493
సీ. కుట్టుచలై పొడవులై ♦ నెఱిఁ బొల్చెడు విమాన
ములు కొన్ని యందుఁ జె♦న్నలరుచుండె
స్త్రీసహస్రంబులు ♦ చెలఁగుచుండెను బహు
విధములౌ పక్షులు ♦ వెలయుచుండె

* వస్తుతస్తు రావణస్య శ్రీరామేణసహ వైరం లోకదృష్ట్యా అనర్థఏ త్యాతీయమానమపి సీతాహరణద్వారా శ్రీరామహస్తా త్స్వవధస్యేష్టతమత్వా ద్ధార్మిమేణవైరం ప్రాప్య ముముద ఇతిభావః- అని మహేశ్వరతీర్థులు. దీనిసారమే పద్యోత్తరార్థమునఁ గనఁబడునని తెలియవలెను.

నానాప్రకారర♦త్నంబులు నొప్పుచుం
డెను దంతములతోడఁ ♦ గనకమునకు
స్ఫటికంబులను వజ్ర♦వైడూర్యములతోడ
రజతంబునను జక్క ♦ రచితములయి
తే. వింతఁగాఁ జూడఁదగి దృష్టి ♦ విమలములయి
యలరు స్తంభంబులందు సొం♦పులఁ గులుకుచు
వెలయుచుండెను, దానవ♦వీరుఁ డట్టి
హర్మ్యమును జూపి సీతతో ♦ నరిగి యొకట. ౮ 1494
క. ఘనదుందుభినిస్వనముల, మనోహరంబై చెలంగి ♦ మంచిసువర్ణం
బున మించు ద్వారమునఁ దగు, కనకపుసోపానమెక్కఁ♦గడు వేడ్క మెయిన్.
సీ. అందు దంతపుగవా♦క్షావళి, వెండిగవాక్షంబులును బెక్కు ♦ వఱలుచుండె
నందుమీఁదంబోవ ♦ హాటకజాలావృతములగు ప్రాసాద♦తతులు నలరె
నాగవాక్షములచే ♦ నందు సుధాలిప్తములును రత్నఖచితం♦బులు నయి తగి
చిత్రంబులైన యా♦క్షితితలంబుల నెల్లఁ దనయింట జనకజా♦తకును జూపె
తే. భూరితరశోకమునఁ జాలఁ ♦ బొగులు వనిత
కంత నడబావులను భూరు♦హములతోడ
నలరు సరసులఁ జూపె న♦య్యసురరాజు;
పాపమతిగాన దివ్యభ♦వనముఁ జూపి. ౧౭౫ 1496
క. తనయందుఁ బ్రీతిఁబుట్టం,గను జేయందలఁచి పలికెఁ ♦ గాంతామణిరో
విను పదికోటులు క్రూరులు, దనుజులు భయదాకృతులను♦దనరుదు రెపుడున్.
చ. ఇరువదిరెండుకోట్ల దను♦జేంద్రులు పొల్తురు భీమకర్ములై
పరఁగెడు వారికేన పరి♦పాలకుఁడన్; మఱి బాలవృద్ధులా
సురరిపులన్ దగన్ విడిచి ♦ శూరసహస్రసురారులొక్కనా
కె రమణసేవకుల్ గల ర♦హీనబలుండను జుమ్ము కామినీ. ౧౯౭ 1498
క. ఏదేది రాజతంత్రము, నాదై తనరారుదాని ♦ నారీమణిరో
నీదై యుండ నొనర్చెద, నాదగు ప్రాణావళియు న♦నవరత మెన్నన్. ౧౯౮
తే. నీయధీనమె శతపత్ర♦నేత్ర వినుత
గంగ నీవనఁగా నధి♦కంబె నాదు
ప్రాణములకంటె నగుదు వి♦ప్పలుకు నిజము;
చెప్పువాఁడ మఱొక్కటి ♦ చిత్తగింపు. ౧౬౫ 1500
*సీ. సంతసంబును గూర్చు ♦ చానరో భార్యవై తనరారు నీవె యం♦తఃపురమునఁ

* బహూనాం స్త్రీసహస్రాణాం మమయోఽసౌ పరిగ్రహః, తాసాం త్వ మీశ్వరాసీతే మమ భార్యా భవప్రియే. సాధు కిం తేఽన్యయా బుద్ధ్యా రోచయస్వ వచో మమ, భజస్వ మాభి తప్తస్య ప్రసాదం కర్తు మర్హసి - అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులు జ్ఞానపరమగు నర్థమును

గల పెక్కుమంది కాం♦తలలోన నాభార్య లెవ్వరెవ్వరో వారి♦కెల్ల నిక్క
మీశ్వరివగుము; నే♦నిపుడు చెప్పినపల్కుఁ గైకొనుమిదె యు♦క్తంబు; రాముఁ
డని వేఱుబుద్ధి నీ♦కలరిన ఫలమేమి? సఫలాంతరంగుఁగా ♦ నాథ్వ నన్నుఁ
తే. జేయుమా తీవ్రవాంఛల♦చేఁ దపించు
చున్న నామీఁదనే కృప ♦ యునుపఁదగును
నాపురోత్తమ మీలంక ♦ నారి! వినుము
విఱివి శతయోజనములచే ♦ వెలయుచుండు. ౧౮ 1501

క. జలనిధిపరివేష్టితమై, యలరెడు దీనిఁ సురేంద్రుఁ ♦ డమరాసురులం
గలిసి చనుదెంచినను ద్రొ,య్యలి మార్కొన నలవిగాక ♦ హార్వెందుఁజుమీ.

క. సురయక్షపక్షిగణముం, దరముఁగ వీర్యమున లోక♦ముం దెచ్చుట నా
సరియగువాఁడు కనంబడఁ,డుదోర్బలశాలినగుచు ♦ నొప్పుదుఁ దరుణీ. ౨౦

*సీ. అతివ రాజ్యభ్రష్టుఁ ♦ డగుచు నదీనుఁడై
యురుతాపసుఁడు గతా♦యువును నగుచు
మనుజలక్షణమొంది ♦ మఱి యల్పతేజసుం
డును నయి తనరు రా♦ముని మదినిడు
కొని యేల దుఃఖింప ♦ వనితామతల్లిరో
బాల్యయౌవనములు ♦ వార్ధకమును
క్షణభంగురము లౌట ♦ సత్యమట్లౌటచే
సతతంబు త్వత్సేవ♦గతి యటంచుఁ
జేయఁగాఁ దగి భర్త♦యే యనుశబ్దంబు
సార్థకమన నొప్పు♦నట్టి నన్ను
గ్రహియింపుమా ప్రీతిఁ ♦ గావుమా యిట "మయా
సహ" యన్న శబ్దార్థ♦సంగతిఁ గని
విహరింపుమా; నాదు ♦ విపులభావంబును
మది నుంత యోజించి ♦ మఱొకమాట
మనమునఁ గీలింపు ♦ మహిళావతంసమా
రామదర్శనకాంక్ష ♦ ప్రజ్ఞయందుఁ
తే. బొడమఁ దహాతహాపడనేల ♦ పుడమిపట్టి
నీవిభుం డీపురిం గన ♦ రావలయున

వ్రాసిరి. భార్యా అభవ ప్రియే-అని పదము విభజించి మోక్షప్రియమైనతల్లీ భార్యా చిత్రా పిణీ-
శ్రేష్ఠురాలా యని యర్థము చేసిరి. ఆ యర్థమే యిందుఁ గనుపట్టునని యెఱుంగవలయు.

* ఇది మొదలుకొని మహేశ్వరతీర్థుల యభిప్రాయముగాఁ బద్యములయం దిమిడియుండు
టను పాఠకులు గ్రహింపఁదగు.

టంచు మదిఁ గోరినన్ ఫలి♦యించుననుట
యబ్బురమె యట్టిశక్తియు ♦ నలరునెట్లు. ౨౩ 1504

చ. అనుపమవేగముం గలుగు♦నట్టి సదాగతిఁ ద్రాళ్లఁ గట్టరా
దనితరసాధ్యదీప్తిగల♦యట్టి ధనంజయు స్వచ్ఛమౌ శిఖన్
గని గ్రహియింపఁగాఁ దరము♦గాదు మదుగ్రభుజాసురక్షితన్
నిను నిట నుండి శౌర్యమున ♦ నెట్టనఁ గైకొని పోవువానినేఁ
గనుఁగొన మూఁడులోకములఁ ♦ గాంతరొ! యేవిధినైనఁ జూచినన్. ౨౪

క. విను నీవీ లంకాపుర,మున నుండియె గొప్పరాజ్య♦మును దీనిని నె
ల్లను బాలింపుము సతి! యిం,కను మాదృశు లఖిలదేవ♦గణములు మఱియున్.

తే. జంగమస్థావరములు ని♦శ్చయముగాఁగ
సేవకుల మౌదు మింకమీఁద ♦ నీవు ప్రీతిఁ
జారుతరమగు నభిషేక♦వారిఁ దోఁగి
నన్ను ముదమొందఁ జేయుమా ♦ సన్నతాంగి! ౨౬ 1507

క. మునుచేసిన దుష్కృతములు, వనవాసముచేతఁ దీఱెఁ ♦ బ్రాకృతధర్మం
బునఁ గనఁదగుఫలమునుగై,కొనుమా సంప్రీతిమీఱఁ♦గువలయనయనా. ౨౭

తే. ఇందు మైథిలి! నే నీకు ♦ నిచ్చు సకల
మాల్యముల దివ్యమగుచు న♦మూల్యమైన
చందనంబును భూషణ♦సమితి నొకట
ననుభవింపుము ననుమోద♦మునను దేల్చి. ౨౮ 1509

సీ. భ్రాతయై తగు నాకు ♦ వైశ్రవణుం డాతనికిఁ బుష్పకవిమాన ♦ మొకటి గలదు
సూర్యప్రకాశమై ♦ సొంపారు సుశ్రోణి! దానిజయించితి ♦ నేను బలిమి
నదియు విశాలమై ♦ యతిరమ్యమై యనుపమమయి తనరారుఁ ♦ బరమమోద
మున నీకొసంగెద ♦ జనకజా! యద్దానిపయి యథాసుఖముగ ♦ వైభవముల

తే. నలరి విహరింపుమా; పంక♦జాభమగుచుఁ
జారుదర్శనమగుచు స్వ♦చ్ఛంబునగుచు
నలరు నీమోము పెనువెతఁ ♦ గలఁగి వెలయ
కున్నదిగదా వరారోహ! ♦ యొప్పు దప్పి. ౩౦ 1510

క. అని రావణుండు పల్కిన, విని వస్త్రాంతమునఁ బూర్ణ♦విధునిభవదనం
బును గప్పుకొనుచు నశ్రువు,లను విడుచుచు నుండె రామ♦లలనయు నంతన్.

చ. దనుజవిభుండు పాపమతి ♦ దత్పరతన్ బతినే దలంచుచున్
వనటఁ గృశించి భూతమొగిఁ ♦ బట్టిన రీతిని జంచలాత్మయై

---

౨౭ శ్లోకమునకు వ్యాఖ్యాతృద్వయాభిప్రాయ మొకపద్యముననే యున్నది. ౨౯ మొదలు ౩౦ వఱకుఁగల శ్లోకద్వయమునకు నిరువురవ్యాఖ్యాతల యభిప్రాయము నొకపద్యముననే యిమిడింపఁబడినది.

ఘనతరచింతచేతఁ దను♦కాంతియు మాయఁగ నున్న జానకిం
గని వచియించె నివ్విధి న♦గాధమనోవిభవంబు పొంగఁగన్. ౩౩౹ 1512

సీ. నిన్ను సేవింపఁ జిం♦తించు నన్నేలిన ధర్మలోపము లేదు ♦ నిర్మలాంగి
యిఁక సిగ్గుపడ నేల? ♦ యీమనయిరువురకును దైవసిద్ధమై ♦ తనరుచున్న
సంబంధ మిద్ది యా♦ర్షంబగు; సుందరతావకచరణముల్ ♦ తలలు సోఁకి
యలఁకువఁ గనునట్లు ♦ నభివాదనము సేసినాఁడను బలుమాఱు♦నాపయినిఁకఁ
తే. గరుణనుంచుము నే నీకు ♦ నరయ దాసుఁ
డనుజుమీ నీకు లోనయి♦తిని స్మరార్తి
నంది నాగౌరవమునకు ♦ ననువుగాని
యిట్టిపల్కులఁ జెప్పితి ♦ నెన్నియేని. ౩౬ 15 3

క. ఈరావణుఁ డింతకు మును, పేరమణికినైన నెత్తు ♦ లిఁబోఁక నమ
స్కారము చేసి యెఱుంగఁడు,గా! రమణీ! యనుచు జనక♦కన్యకతోడన్. ౩౭
తే. పలికి కాలునిబారికి ♦ వశుఁడుగాన
నామె నెల్లెనఁ దనదిగా ♦ నపుడు చేసి
కొనఁ దలంచెను దనకుఁ గ♦ల్గినజడతను
గనుఁగొనఁగలేని కారణ♦మున నతండు. ౩౭౹ 1515

ఏఁబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౫౬ - వ సర్గము.

సీత రావణుని నిందించుట : రావణుఁడు సీత నశోకమున నుంచుట.

క. వెతఁగుందిన మైథిలి యిటు, దితితనయుఁడు చెప్పఁగ విని ♦ ధీరతతోఁ బర
సతిపరపురుషునితోడన్, జతనంబున మాటలాడఁ ♦ జనదనుటాత్మన్. ౧
క. తలపోసి నడుమఁ దృణమి,మ్ముల నిడి రావణునితోడ ♦ మోమోటమినిం
దలఁగి వచియించె వినుమీ,యిల దశరథభూపచంద్రుఁ ♦ డెనఁగెను ఖ్యాతిన్.
ఆ. ధర్మసేతు వగుచుఁ ♦ దగువాఁడు స్థిరుఁడగు, సత్యసంధుఁ డనఁగ ♦ నతతకీర్తిఁ
గన్నవాఁ డతనికి ♦ గాదిలిపుత్రుండు, రాముఁ డయ్యె వినుము ♦ రాక్షసేంద్ర. ౨
క. ఆరాముఁడు ధర్మాత్ముం, డాహూథజగద్విశాల♦యశుఁడు కమలప
త్రారమ్యాక్షుఁడు గురుభుజుఁ, డారయ దైవతము నాకు ♦ నాతఁడె పతియా.
సీ. అట్టి భర్తను జెట్ట♦పట్టిన తన్వియు నిచ్చఁ జరించునే ♦ యెన్నఁడైన
నట్టి నా ప్రాణేశుఁ ♦ డతికీర్తిఁ గన్న యిక్ష్వాకుకులంబునఁ ♦ గల్గినాఁడు

౩౮౹ శ్లోకమున కిరువురువ్యాఖ్యాతల యభిప్రాయము సీసపద్యమున మూఁడుపాదములలోఁ జెప్పఁబడియె.

సింహాసన్నిభ భుజ♦శిఖరముల్ గలవాఁడు గురుతేజుఁడగు సహో♦దరునిఁ గూడి
యాతఁడే యరుదెంచి♦యనిమొన నీప్రాణముల హరియింపఁగఁ♦గలఁడుసుమ్ము

ఆ. అట్టివాఁడె యైన ♦ ననిచేయ కూరక
యున్నవాఁ డదేమి♦యో యనుదువో
యతనియెదుట నన్ను ♦ నట నీవు బలవంత
మున హరించియున్న ♦ దనుజ! యపుడె ౭౪ 1520

క. ఖరుఁబోలె హతుఁడవై సం,గరమున నవ్వనమునందె ♦ కంఠములు తెగన్
ధరణిఁ బరుండెదొ యుందువు;, సురవైరులు వీరు బలులు ♦శూరులునగుచున్.

క. పరఁగుదురు ఘోరరూప, స్ఫురణంబున నంటి నీవు ♦ భుజగవిషంబా
గరుడుని యెడ నిష్ఫలమా, కరణిని వీరలబలాధి♦కంబులు వృథయౌ. ౮ 1522

చ. అరయ గుణచ్యుతంబులగు ♦ హాటకభూషితతీవ్రబాణముల్
తరఁగలు జాహ్నవీతటము ♦ దారుణరీతిఁ గలంచునట్లు భీ
కరమగు నీశరీరమును ♦ గైకొని చీల్చును జుమ్ము రావణా!
సురలకు దానవాళికిని ♦ జూడ నవధ్యుఁడవై చెలంగియున్. ౮౪ 1523

తే. వైరమా రాఘవునకు నీ♦పైఁ బొసంగు
నట్లుగాఁ జేసికొంటి వ♦ట్లాట నీవు
ప్రాణముల నిల్పుకొని యింక ♦ బ్రదుకఁజాల
విద్ది నిశ్చయమగు నసు♦రేశ వినుము. ౯ 1524

క. జీవితశేషదినంబులు, రావణ నీకుండునేని ♦ రాముఁడె వానిన్
జేవం దుద ముట్టించును, భావింపన్ యూపబద్ధ♦పశువున కవనిన్. ౯౪ 1525

తే. బ్రదుకునం దాశ లేనట్లు ♦ బ్రదుకఁజాల, వింక నీవును; రాఘవుం♦డెసఁగురోష
దీప్తచక్షుస్సుచే నిన్ను ♦ దితితనూజ!, కనినచో దగ్ధుఁడ వగుచు ♦ గండడంగి.

క. అవమానము నొందుదువే;, దివమునునుండి హిమకిరణుఁ ♦ దెంపునభూమిన్
జవమునఁ బడవైవన్ రా,ఘవుఁ డెంతయు శక్తిచేతఁ ♦ గ్రాలుంజుమ్మీ. ౧౦౪

తే. నాశమొందింపఁ జాలు న♦ర్ణవము నుగ్ర
శక్తి శోషిల్లఁగాఁ జేయఁ♦జాలు నతఁడు
తనప్రియాంగన నిటనుండి ♦ కొని చనఁగలఁ
డనుచుఁ జెప్పఁగవలయునే ♦ దనుజ యింక. ౧౧ 1528

క. నీయాయువు క్షీణించెను, నీయైశ్వర్యంబు తొలఁగె ♦ నీబలమెల్లన్
బోయె నశియించునింకన్, నీయింద్రియములును; నీచ! ♦ నీవు బలిమిమై. ౧౧౪

క. పరవనితాస్పర్శంబున, గురుపాతక మిపుడు తెచ్చు♦కొంటివి దానన్
సిరిఁ గ్రాలు నీదులంకా,పురమును వైధవ్యదుఃఖ♦పూరితమగుఁ జూ. ౧౨

క. వని నను బతిపార్శ్వస్థల,మున నుండి తొలంగఁదీయఁ♦బోలునె నీక

ష్పని నొనరించితి వీయఘ,ము నీకు సుఖమీయ కధిక♦ముగ దుఃఖ మిడున్.
క. వినుమా దీనుఁడు తాపసి, యని నా ప్రాణేశు నంటి ♦ వాతఁడు దైవం
బును గూడి మహాద్యుతియై, తనరుచు వీర్యమున వెలసి ♦ తా నిర్భయుఁడై.
క. జనరహితమైన యవ్వన,మున నున్నాఁ డతఁడు యుద్ధ♦మున శరవర్షం
బును బరపి నీదు దర్పం,బునుఁ బల ముత్సేకవీర్య♦ములుఁ బోకార్చున్. ౧౫
తే. భూతములకు వినాశంబు ♦ వొదలు దైవ
యత్నమున నప్డు మనుజు లొ♦య్యన విధివశ
మొంది కార్యంబులందు దా♦రొందువారు
దనుజకులపాంసనా! ప్రమా♦దంబు మిగుల. ౧౬ 1534
క. నను నిట్లవమానించితి, గనుకనె యంతఃపురంబు ♦ క్రవ్యాదులు నీ
వును బొలియునట్టికాలము, కననౌను సమీపమందె ♦ కానవు దానిన్. ౧౭
సీ. యజ్ఞశాలాంతర♦మందు స్రుగాద్యుపకరణయుక్తంబయి ♦ త్మాసురేంద్ర
మంత్రపూతంబయి♦మహితంబునగు వేదికనుమాలఁ డంఘ్రిఁదో♦క్కఁగఁగలఁడె
పరమధార్మికుఁడయి ♦ భాసిల్లు శ్రీరాముధర్మపత్ని పతివ్ర♦తయునగు ననుఁ
బాపచిత్తుండవ♦పయశంబు గాంచినవాఁడ వౌ నీవదె♦బ్బంగినైన
తే. దాఁకనేరవు సుమ్ము; ప♦ద్మవనమందు
సంతతము రాజహంసతో ♦ సాంద్రకేళి
నలరు హంసియుఁ దృణషండ♦మందుఁ దిరుగు
నీరుకాకిని జూడంగ ♦ నేర్చునెట్లు. ౨౦ 1536
క. తనువిది జడమైనది దీ,నిని బంధించినను నల్లె ♦ నీకొనరింపం
జను దిసినన్ దినఁగాఁ జను, దనుజా! యీతుచ్ఛమైన♦తనువు నసువులన్. ౨౧
తే. ఎంతమాత్రము రక్షింప ♦ నిద్ది తగదు, నాకు నాలాటిభావంబు ♦ లేకయుండు
గాని నే నపవాదంబు ♦ క్ష్మాతలమున, నిలుపఁగా నొర్వఁజాలను ♦ నిశ్చయమిది.
చ. అని ధరణీజకోపమున ♦ నాతనితోఁ బరుషోక్తులాడి యిం
కను వచియింప మాని తన♦కాంతుఁ దలంచుచు నుండె; సీతచె
ప్పిన పరుషోక్తిజాలముల ♦ విన్న సురారియు రోమహర్షణం
బునఁ దనువెల్ల నిండ భయ♦ముం గలిగించెడు వాక్కు లొప్పఁగన్. ౨౩౪
*సీ. రావణుండు వచించె♦రమణీ! శుచిస్మితా! నీదయఁ గాంచఁ బం♦డ్రెండునెలలు
గాచియుండెద నంత ♦ కాలంబునకునైనఁ గాంక్షఁ దీర్పవయేని ♦ గడఁగి వంట
వాండ్రె, యమ్మఱునాటి ♦ ప్రాతరాశార్థమై యింతవింతలుగాఁగ ♦ నెల్లతనువు
ఛేదింతురని శత్రు♦సూదనుఁ డాతండు పరుషంబుగా నిట్లు ♦ పలికి క్రుద్ధుఁ

---

* శృణు మైథిలి మద్వాక్యం మాసాన్ ద్వాదశ భామిని, కాలే నానేన నాభ్యేషి యది మాం చారుహాసిని, తత స్త్వాం ప్రాతరాశార్థం సూదాశ్ఛేత్స్యంతి వేశశః - అనిమూలము. దీనికి ఘహేశ్వరతీర్థులు వ్రాసినయర్థముగూడ నిందే యిమిడింపఁబడుట యెఱుంగఁదగినది.

తే. డగుచు దనుజాంగనలఁ గాంచి ♦ యునియె నిట్లు
పలలరక్తాశనలగుచుఁ ♦ బరుషదర్శ
నలగు నంగనలార! యెం♦తయును బూని
నీవనితసన్నిధిన్ మీర♦లెల్లఁ జేరి. ౨౬ 1540

తే. వేగ దర్పము మాని నా♦వేఁడుకోలు, మదిని నంగీకరించెడు♦మాడ్కిఁ జేయుఁ
డనియె; భీకరదర్శన♦లైన వార, లతని గురువాక్యముననె కృ♦తాంజలులయి.

క. జనకజఁ బరివేష్టించిరి;, దనుజేంద్రుం డతిభయప్ర♦దంబగు దేహం
బున నొప్పి భూమివ్రయ్యలు, గను జేయు తెఱంగుదోఁపఁ ♦ గాఁ జరణములన్.

క. ధరణిని దాటించుచు నా, తరుణులఁ గని యిట్లుపలికెఁ ♦ దరుణిని దీనిన్
ద్వరగా నశోకవనికాం, తరమున నుంపుండు మీ ర♦తంద్రితమతులై. ౨౯

క. దీనిం బరివేష్టించియె, మానక రక్షింపవలయు ♦ మఱి గూఢముగా;
నీనెలఁత నీయశోకో, ద్యానంబునయందె నిలిపి ♦ యనవరతంబున్. ౩౦ 1544

క. ఘోరమ్ములుగాఁ గన్పడి, చారుతరము లైనవాక్య♦సరణుల నెంతో
భూరిభయంబును గనఁగా, మీరలు చేయుచును నొకట ♦ మెలఁకువమీఱన్.

క. తిన్ననిమాటలఁ దేర్చుచు, నన్నుం గైకొను విధంబు♦నం బల్కుచు మీ
రిన్నాతి వనగజాంగన, సన్నుతగతి వశమొనర్చు ♦ సరణిం బూన్కిన్. ౩౧

తే. నాకు లోనైన మెలంగ నె♦న్నటికైనఁ
జేయుఁడీ యంచు నెట్టనఁ ♦ జెప్పె; నంత
వార లాతనియానతి ♦ వారిజాక్షి
సీతఁగొని యవ్వనంబును ♦ జేరఁజనిరి. ౩౨ 1547

క. అనవరతము ఫలసుమములఁ, దనరారుచు నచటి భూరి♦తరువులు వెలయున్
ఘనముదమునఁ దగి పక్షులు, నినాదములఁజేయుచుండు ♦ నిరతముఁ దమిచేన్.

చ. జనకజ రాక్షసాంగనల ♦ సంఘము నంతరమందుఁ జిక్కి య
వ్వనమున వ్యాఘ్రిమధ్యమున ♦ వారకి చిక్కిన లేడిపోలె నా
త్రిని దనువెల్లఁ దూలఁగ మ♦దిం దురపిల్లుచు నుండె; నిట్టు ల
జ్జనకకుమారి భీరువు వి♦శాలవిపన్నది మున్గి యెంతయున్. ౩౪ 1549

ఆ. పాశబద్ధహారిణి ♦ భంగి రవంతయు, శర్మమొందదయ్యె; ♦ సాధ్వసంబుఁ
గలుగఁ జేయు నేత్ర♦ముల నొప్పు రాక్షస, వనితలెల్ల భయద♦వాక్కు లెపుడు.

క. పలుకంగ శర్మమొందక, కలఁగుచు దైవతమునగుచుఁ ♦ గ్రాలెడు పతినిన్
దలఁచుచు నతిభయశోకం, బులు దూలఁగఁ జేయ మూర్ఛఁ♦బొందెన్ మిగులన్.

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

౫౭ - వ సర్గము.

-❀❀ రాముఁడు మారీచునిం జంపి వచ్చుచు దుశ్శకునములం గాంచి వగచుట. ❀❀-

చ. వనమున రామచంద్రుఁడును ♦ బాణములన్ మృగరూపుఁడై చరిం
చిన యలకామరూపునిని ♦ జెచ్చెఱఁ జంపి నివాసభూమికిం
జనియెను వేగ; యిట్లతఁడు ♦ జానకిఁ జూడఁగ సత్వరంబుగాఁ
జనుచును వెన్కఁ దా వినియె ♦ సాధ్వసదంబగు నక్కయాఱువున్. ౧ 1552

సీ. మునుపె మారీచుని♦స్వనమున నేమౌనొ యని శంక నొందెను ♦ గనుక రోమ
హర్షణంబగు జంబు♦కారావమును ఘోరమును విని చింతించె♦మనమున నిటు;
జంబుకారావంబు ♦ సరణిని జూడఁగా నేవియో యశుభంబు ♦ లింకఁ గలుగు
నని తోఁచుచున్నది♦యక్కటా! వైదేహి యాకోమలాంగి క్రూ♦రాసురులకుఁ

తే. జిక్కి వారలచేత భ♦క్షింపఁబడక
క్షేమముగ నుండునా మృగా♦కృతినిఁ బూని
తాటకాత్మజుఁ డెట్టులో ♦ తాను నాదు
స్వర మెఱింగి యారీతినే ♦ పలికెఁ గాదె. ౨ 1553

క. అనుజుఁడు దానిన్ వినునే, వనమున జానకిని విడిచి ♦ వచ్చును స్వరమున్
విని సీతయుఁ బొమ్మనునం,తనె తమ్ముఁడు రాఁ గలండు ♦ నను నరయుటకై. ౩

సీ. కాంచనమృగమయి♦కడఁగిమారీచుండు ననునాశ్రమమునుండి♦కొనుచుఁబోయె
నతిదూరమున కంత ♦ నతఁడు శరాహతుఁ డయి పడి మరల స్వీ♦యదనుజత్వ
మొందిచచ్చుచు నూర♦కుండక క్రూరాత్ముఁ డక్కటా! సౌమిత్రి!♦హతుఁడనైతి
నని నాదు నిస్వన♦మట్లుగాఁ బల్కె నికారణమునను రా♦క్షసులు చేరి

తే. జనకజను జంపఁగాఁ దగు♦ననుచుఁ గోరి
యున్నవారనుటొప్పు నీ♦యూహ నిక్క
మగు జనస్థానమున నున్న ♦ యందువలన
దనుజులకు నాకుఁ బగయుఁ గ♦ల్గెను మిగులఁగ. ౪ 1555

క. జనశూన్యమగు మహావన,మునఁ దగు మైథిలియు మోద♦ముం గూర్చెడు నా
యనుజుండును క్షేమంబును, గనుచుందురొ లేక వారు ♦ కష్టము గనిరో. ౬

క. కనఁబడుచున్నవి దుష్టశ, కునములు బహురీతులగుచు ♦ ఘోరంబులుగా
నని రాముఁడు చింతించుచు, వని నటగోమాయుగురుర♦వంబును వినుచున్. ౬౫

క. హరిణాకృతి మారీచుం, డురుగతిచే నాశ్రమంబు♦నుండి కడఁగి భీ
కరవనమునకుం దెచ్చుట, నరసి మదిన్ సంశయంబు♦నందుచుఁ ద్వరగాన్ ౧౦౫

క. చనుదెంచె జనస్థానం,బుననున్న స్వకీయవాస♦మును గూర్చి; వనం
బునఁగల మృగపక్షిగణం,బును మనమున దైన్యమొదవ♦భూరితరార్తిన్. ౧౧౫

తే దీనుఁడై మాన్యుఁడౌ నృప♦సూనుచుట్టు
నవ్యగతిమీఱఁ దిరుగుచు ♦ సాధ్వసంబు

కలుగఁజేయుచుఁ గూసె; న♦బ్బలుమగండు
దారి నతిఘోరశకునవి♦తానముఁ గని. ౧౨ 1560

క. త్వరఁ గనుమదితో నాశ్రమ, మరయుచు నాదారిఁబట్టి ♦ యరుగం జొచ్చెన్
[1]గురుకటి రాజిలు సీతను, నిరుపమబలు లక్ష్మణఘను♦నెమ్మిఁ దలఁచుచున్. ౧౩

క. తనయాశ్రమంబు గనఁగాఁ, జనుదెంచుచు నుండెఁ; దనదు♦చాయ తఱుఁగఁగాఁ
దనయొద్ద కరుగుదెంచెడు, ననుజుని లక్ష్మణునిఁ గనియె; ♦ నాలక్ష్మణుఁడున్. ౧౪

తే. [2]దీనుఁడై దుఃఖమొందుచుఁ ♦ దాను బోలె
దీనుఁడై దుఃఖమొందుచుఁ ♦ దిరిగి వచ్చు
చున్న యన్నను జేరె; ని♦ట్లొప్పు దప్పి
వచ్చుచున్నట్టి యారామ♦భద్రుఁ డంత. ౧౫ 1563

చ. జనరహితంబు క్రూరదను♦జవ్రజసేవిత మార్తిదంబు నౌ
వనమున జానకిన్ విడిచి ♦ వచ్చిన లక్ష్మణుఁ గాంచి యిట్టు లౌ
[3]ప్పవిపనిఁ జేసినందులకు ♦ బాగుగ నిందయొనర్చి; నంత న
[4]య్యనుజుని సవ్యహస్తము ♦ నాప్యాయిమీఱ గ్రహించి రాముఁడున్. ౧౬

క. మొదటం బరమంబుగ నా, పిదపన్ మధురముగ నార్తి ♦ విస్తృతిఁ గనఁగా
మదిఁ దాపమ్మునఁ బల్కెను, విదితగునే యకట నిన్ను ♦ నేనుండ నిఁకన్. ౧౭

క. అనుజా! లక్ష్మణ! నీవట, జనకజ నొంటిగను విడిచి ♦ సత్వరముగ న
న్గనవచ్చితివే యిప్పు!, డనఁదగుపనిఁ జేసినాఁడ ♦ వరయక మదిలోన్. ౧౮

క. మనకిందు క్షేమము గుఁగద;, విను సౌమిత్రీ! వీర! యిచటఁ ♦ బెక్కులు నాకున్
గనఁబడుచున్నవి దుష్టశకునములె పలుమాఱు నాదు♦కోరిక లడఁగన్. ౧౯

క. వీనిం గనఁగాఁ దమ్ముఁడ, జానకి నేభంగినైన ♦ సాంద్రాటవిలోఁ
బూని చరించు దురాత్ములు, దానవులే యపహరించి ♦ తమ నెలవులకున్. ౧౯

క. కొనిపోయి యుందురొండెన్, దినివేసియొ యుందురొండెఁ ♦ దృప్తిఁగ నని నా
కును దోఁచెడి నిస్సంశయ, మనియును సమ్మతముగదై ♦ ననుజా! యిచటన్. ౨౦

సీ. జనకుని ప్రియపుత్త్రి! ♦ వనితాశిరోమణి బ్రదికి క్షేమమ్ముగాఁ ♦ బరఁగుచుంట
మనము చూతుముగద! ♦ మనుజవరేణ్య! జింకలగుంపు మఱి జం♦బుకంబుపక్షి

---

1 సతు సీతాం వరారోహామ్-అనిమూలము 2 విషణ్ణ స్సువిషణ్ణేన దుఃఖితో దుఃఖభాగినా-అనిమూ. 3 సంజగర్హేఽథ తం భ్రాతా - అనిమూ. 4 గృహీత్వా చ కరం సవ్యం లక్ష్మణం రఘునందనః-అనిమూ. అనఁగా లక్ష్మణుని యెడమచేయిని బట్టుకొని యాదృతిమీఱ నిట్లు పలికెనని భావము. ఇటఁ గొందఱు నవనాగరికులు "ఇప్పటివలె కరము కరమునఁ బెనుచు నాచారము పూర్వమునఁ గలదనియుఁ గ్రొత్తయాచార మిదిగా"దనియుఁ బలుకుచుందురు. సవ్యహస్త మనఁగా: ఎడమచేయి యని వారికిఁ దోఁచలేదేమో. రామునికుడిచేతికి నెదురుగా వచ్చు లక్ష్మణుని యెడమచేయి సరిగా నుండినదని గ్రహింపఁదగును.

గణములు సూర్యప్ర♦కాశితదిఙ్ముఖంబుగ భయంకరముగ ♦ భూరిరవము
లొగినొనర్చుచునున్న; ♦వో మహాబాహు! యాసృపాత్మజకుఁ క్షేమ♦మలరుచుండుఁ
ఆ. గాదె? మున్ను మృగము♦ గాఁదోఁచినట్టియా, దానవుండు నేను ♦ దను వెనుకొని
వచ్చుటరసి మోస♦ పుచ్చిదూరముగొని,పోయెఁ జాలశ్రమముఁ♦ బొందినేను. ౨౩
క. చిక్కదు మృగ మిఁకనని యే, నొక్కశరం బేసినాఁడ ♦ నుగ్రశరహతిఁ
బొక్కిమృతినొందుచు నెవాఁ, డక్కట! దనుజత్వమొందె♦నాతురుఁ డగుచున్.
చ. జనకజఁగూర్చి నామనము ♦ సాధ్వసముం డెడి సవ్యనేత్ర మొ
య్యనఁ జలియించుచున్నది ప్రి♦యానుజ! జానకి దానవాళిచే
త నపహరింపఁగాఁబడెనొ ♦ తా మృతినొందెనొ మార్గమందుఁ దో
డ్కొని చనఁబోవుచున్నదియొ ♦ దూరముగా నట లేదు, సంశయం
బనునది లేదు దీనికని ♦ యార్తిని రాముఁడు పల్కె వెండియున్. ౨౮౫ 1572

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

రాముఁడు శోకమున విలపించుట.

తే. దాశరథి యంత జనరహి♦తమగు వనిని
జానకిని డించి వచ్చిన♦వాని విన్న
నైన లక్ష్మణుఁ గాంచి, ధ♦ర్మానువర్తి
యగుచు నిట్లనిపల్కె మ♦హార్తిఁ గనుచు. ౧ 1573
క. అనుజా! భయదాటవికేఁ, జనఁదలఁపఁగ నన్నుఁ బాయఁ♦జాలక నాతో
డనె వచ్చినదే యాసీ,తను డించియె వచ్చితివె ని♦తాంతజవమునన్. ౧౻ 1574
క. ఆసీత యెచటనున్నది?, యీసమయమునందు రాజ్య♦మెల్లను బోవం
గా సకలహీనుఁడనై యే, వేసరి దీనుండ నగుచు ♦ విపులాటవిలోన్. ౨౻ 1575
క. చరియించుచుండ నాతో, సరిగా దుఃఖములఁబొంది ♦ సతతము దోడై
చరియించు నాపతివ్రత, *సురుచిరతనుమధ్యమాభి♦శోభిత యెందో. ౩ 1576
తే. ఎవ్వతను బాసి క్షణమైన ♦ నేను బ్రదుక
నొల్లనో వీర! ప్రాణాళి♦ కెల్లఁ దోడు
గాఁ జెలంగెడు నాప్రియ♦కాంత దేవ
కన్యఁబోలిననతి యెందుఁ ♦ గ్రాలు నిపుడు. ౪ 1577
క. కనకచ్ఛాయఁ జెలంగెడు, తనువున శోభిల్లు జనక♦తనయయె లేదే
మనుజపతిత్వము సురపా, లనతను నేనొల్లఁజుమ్ము ♦ లక్ష్మణ! యింకన్. ౫ 1578
సీ. ప్రాణాళికంటెను ♦ బరమప్రియంబుగాఁ దగు నాప్రియాంగన ♦ తనదు ప్రాణ
ములఁగూడి యాశ్రమ♦మున నున్న దేగదా? యిట్టిసీతను బాసి♦నట్టులైన

---

* శ్యసా దుఃఖసహాయా మే వైదేహీ తనుమధ్యమా-అనిమా.

నిపుడె చత్తునుగాన ♦ నిఁక వనవాసవ్రతముఁ బదునాల్గేండ్లు ♦ తగువిధమున
జరపకపోదును ♦ సాధుమతీ! యావ్రతము మిథ్యగాదుగ♦వ! తలఁపంగ;
తే. జానకి నశింప దానితో ♦ నేనుఁ జావ
నీ వయోధ్యకుఁ బోయిన ♦ నిన్నుఁ గాంచి
[1]కైక తనకోర్కి యీడేఱఁ♦గా సుఖించు
చుండునే గద? లక్ష్మణ! ♦ యెక్కరీతి. ౭ 1579
క. తనయుఁడనగు నే మృతిఁబొం,దిన నెంతయు నగలఁబొగిలి ♦ దీనతతో నా
జనని సుతరాజ్యములతోఁ, దనరెడు కైకేయిఁ గొల్వ ♦ దగినదియె కదా. ౮
క. జానకి బ్రదికియె యుండిన, నే నాశ్రమమునకు వత్తు ♦ నిటనుండి తగన్
మానిని సువృత్త యాసతి, తానే మృతినొందెనేని ♦ తప్పక చత్తున్. ౯ 1581
క. నేనాశ్రమసీమకు రాఁ,గానే చిఱునవ్వుతోఁ బ♦గాఁ బల్కుచు నా
జానకి యెదురుగ రాదే, నేనపుడె నశింతు నుండ♦నేర్తునె యిఁకలోన్. ౧౦
క. అనుజా! లక్ష్మణ! జానకి, వనమున మనయాశ్రమమునఁ ♦ బ్రాణంబులతో
డను గలదా లేదా? లే,క నీవును బరాకు నొందఁ♦గాఁ గని యసురుల్. ౧౧
క. వనటం గుందెడు జానకిఁ, బనివడి తినివైచిరా? జ♦పమునఁ బలుకుమా
జనకజసుకుమారియుఁ బసి, తనమునఁ దగి దుఃఖమునఁగఁ♦దానెఱుఁగదు సూ.
తే. మద్వియోగంబునకుఁ దన♦మనము గుందఁ
దల్లడిలుచుండు నిజమిది; ♦ దానవుం డ
తండు కపటియు దుష్టచి♦త్తుండు నకట
నక్కటా! లక్ష్మణా! యంచు ♦ నఱచె దాన. ౧౩ 1585
క. నీవంటి శూరునకునున్, భావంబునఁ దోఁచె భూరి♦భయము; సహజ! త
ద్ద్రావము నాగళరవము,ల్లే వఱలుట దానివినఁగ♦నే నీవు వెసన్. ౧౪ 1586
క. చనుదెంచితివా! నిస్వన,మును సీతయు వినియె యుండు ♦ మునుకొను భీతిన్
నినుఁ బంపియుండుఁ గావున, ననుఁజూడఁగ నిపుడు వచ్చి♦నాఁడ విచటికిన్.
క. ఇది యిట్లే యయియుండును, గద యని శంకించువాఁడఁ; ♦ గాననమున నా
సుదతిని విడిచియె వచ్చితి, విదె గాన నకృత్యమెంతో ♦ యెల్లవిధములన్. ౧౬
క. ఒనరించినాఁడ విప్పుడు, దనుజులు ఘాతుకులు సర్వ♦థా గావున నే
మనపైఁ బగఁ దీర్చుకొనం,గను దలఁచుచునుండఁగ నవ♦కాశమొసఁగితే. ౧౭
చ. ఖరునివధించినందులకుఁ ♦ గా మిగులన్ వగఁ బూని రాక్షసుల్
నిరతము మాంసముం దినఁగ ♦ నెమ్మదులం దలపోయుచుంద్రు భీ

---

1 కచ్చిత్సకామా సుఖితా కైకేయీ సా భవిష్యతి-అనిమూలము. సకామేత్యనేన రామస్య హృదయే కైకేయీ స్వవినాశార్థమేవ వనం ప్రేషితవతీతి సదావర్తతే తదిదానీం సంప్రవృత్తమపి. తానాం భావజ్ఞానం దృష్టమితి న్యాయేన వ్యక్తీకృతమ్-అని గోవిందరాజులు.

కరులును నోట వారలటఁ ♦ గాంతను జంపియెయుండ్రు సంశయం
బరసిన లేదు; వైరినివ♦హాంతక! నే నిపు డెల్లభంగులన్. ౧౬ 1590

[1]ఆ. మునిఁగినాఁడ దుఃఖ♦ములలోన నింకేమి, చేయఁగలను నేను ♦ నీయపార
వ్యసనములను మునుఁగ♦వలయునంచని విధి, యున్నదనితలంచు♦చున్నవాఁడ.

క. అనియిట్లు వరారోహను, జనకసుతం దలఁచుకొనుచు ♦ సరగున ననుజా
తునిఁగూడి జనస్థానం, బునకుం బోయెను; నితాంత♦మును దుఃఖితుఁడై. ౧౮

సీ. అంతవీరుండగు ♦ నారాముఁ డెంతయు నార్తరూపుండగు ♦ ననుజునింద
చేయుచు నాఁకలి♦చేతను దప్పిచే నిట్టూర్పు లెసఁగంగ ♦ నిజముఖంబు
శుష్కమై కాంతిచే ♦ శోభిల్లకెంతయు వెలవెలఁ బాఱఁగా ♦ వెసఁ జనిచని
తనయాశ్రమంబు చెం♦తకుఁ బోయి యట సీతఁ గానక లోనికిఁ♦బూని యరిగి

తే. యందునన్ సీతఁగానక ♦ యామెతిరుగు
స్థలములకు నేగి కేళికా♦స్థలమున నిది
యిట్టి దది యట్టి దనుచును ♦ నట్టె మేను
గగురుపొడువంగఁ జాల దుః♦ఖంబు నొందె. ౨౦ 1593

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణుని రాకకుం గారణ మడుగుట. లక్ష్మణుఁ డాసంగతిని రామునకుం జెప్పుట.

తే. [2]అంత రఘునందనుండును ♦ స్వాశ్రమంబు
నుండి చనుదెంచి యార్తుఁడై ♦ యొప్పుదప్పి
యున్న లక్ష్మణుఁ బ్రోవలో ♦ నొకటఁ గాంచి
మరల నీరీతి నడిగె నె♦మ్మనము కలఁగ. ౧ 1594

తే. నీవు గాపున్నవాఁడ విం♦కేవిధమున
హానిలేదను విశ్వాస♦మూని నేను
గాంత నట డించిరాఁగ న♦య్యింతివిడిచి
యెందుకిట వచ్చినాఁడవో ♦ యెఱుఁగఁ జెపుమ. ౨ 1595

చ. వనమున జానకిన్ వదలి ♦ వచ్చిన నిన్నిటఁ గాంచినంతనే
జనకజ కేమొ కీడొదవె ♦ నక్కమునందని జంకునొంది నా
మనము నిజంబుగా వెతల ♦ మాఁడుచునున్నది; లక్ష్మణా! వనం
బున ధరణీజనున్ విడిచి ♦ పోక్కుచు వచ్చెదు నిన్ను దప్పులన్. ౩ 1596

---

1 కిన్విదానీం కరిష్యామి శంకే ప్రాప్తవ్య మీదృశమ్-అనిమూలము. 2 అథ విస్తారేణమార్గ మధ్యకృతాం కథామాహ-అని మహేశ్వరతీర్థులు. రామలక్ష్మణుల సమాగమవృత్తకథను విశేషించి యిటఁ జెప్పుచున్నాఁడు.

క. కనినంతనె సవ్యభుజం, బును సవ్యాక్షియును హృదయముఁ గూడ వ్యథం
గని యదరుచు నున్నవి; నా, విని శుభలక్షణుఁడతండు వెతలఁగలఁగుచున్. ౮౫
క. తనుఁగూర్చి రాముఁ డిట్లు త,గనిపని చేసితివె యనెడు గాఢోక్తిని నిం
కను దుఃఖితుఁడై దుఃఖం,బునఁ గూలెడు నన్నతోడఁ బొగులుచుఁ బలికెన్. ౮౬
క. జానకి నేనై స్వేచ్ఛగఁ, గాననమున నొంటి విడిచి కడు నవివేకం
బూని యిటువచ్చినాఁడం, గానుజుమీ యుగ్రవాజ్ని కాయము మిగులన్. ౮౭
తే. పలికి యామెయె త్వరపెట్ట వచ్చినాఁడఁ
ద్వత్సమీపంబునకు; నల దానవుండు
నటవి హా లక్ష్మణా! యని యకట సీత!
యనియు రక్షింపుమా యనియును గడువడి. ౮౮ 1600
క. రామా! నీగళరవమున, నేమాడ్కిఁ వెడలుశబ్ద మెల్లవిధములఁ
ఆమాడ్కి నఱచె నాస్వన, మామానిని చెవులసోఁకె నది వినినంతన్. ౮౯
సీ. నీయందు నలరారు స్నేహంబునఁ భయవిహ్వలయై చాల వెతలఁ గుంది
యేడ్చుచుఁ బొమ్ముపొమ్మిపుడె నీయన్నను గావఁగా ననిపల్కె; నావిధమునఁ
బలుమాఱు నన్నుఁ బొవలయు నంచీరీతి బలవంతపెట్ట నీబలముఖముల
యందు నాకుంగల యతిశయవిశ్వాసమునుబట్టి యిట్లంటి జనని! లోక
తే. మందు రామునకుఁ భయ మావహిల్లఁ
గా నొనర్పఁగఁజాలు రాక్షసుని నేను
గాననే లేదు నిర్వృతిఁ గాంచు మింక
నిద్ది రాముని గళరవ మేటికగును?. ౯౦ 1602
క. దనుజుం డెవఁడో యీరీ,తిని మనకు భయంబు గల్గుతీరున నఱచెఁ;
జననీ! రాముఁడు దివిజుల,కును గల భయమాపి కాచుఁ గోరికమీఱఁ. ౧౦౫
క. సీతా! రక్షింపుమ యని, యీతీరున నీచమగుచు నెందును హేయం
బై తగు నీపలుకెవ్విధి, నాతఁడు వచియించు నమ్మ కమ్మా యంటిన్. ౧౧ 1604
తే. ఎందుకోగాని దానవుఁ డెవఁడో నాస
హోదరుని కంఠనాదము ట్లొప్పు ధ్వనిని
గావుమా కావుమా యని యీవిధమున
నఱచెనేగాని వేఱు లేదమ్మ యంటి. ౧౨ 1605
క. ననుఁగావు లక్ష్మణా! యిపు, డనిచెప్పిన మాటధ్వనియు నరయఁగ వేత్రై
వినఁబడినది కావున రా, మునిస్వరమే కాదు శంకఁ బూనకు మింకన్. ౧౨౫
క. మనమునఁ జింతిలవల దో,ప్పనివనితలు చింతనొందు భంగిని; జాలఁ
వనటఁ బొందకుతల్లీ', ననుఁబంపుటకై మనంబునం ద్వరయేలా. ౧౩ 1607
సీ. నెమ్మదినుండుమా యమ్మరో యనిలోన రాముజయించు పరాక్రమంబు
గలపూరుషుఁడు ముజ్జగములలో నెచ్చట మును పుట్టినది లేదిఁ కనుజనింపఁ

బోఁడు దేవేంద్రుని ♦ ముందిడుకొని దేవతలు పైకివచ్చిన♦గెలువఁజాల
రని మొన; నని యంటి♦నంత నామాటల కాసీత పరిమోహి♦తాత్మయగుచు
తే. వంతఁ గన్నీరు విడుచుచుఁ ♦ బలికె నిట్లు
దారుణంబుగ నను౯జూచి ♦ తగనిరీతి:
నన్న నశియింప నను౯బొందు ♦ నాశ నీకుఁ
బుట్టె నెంతయుఁ బాపపు♦బుద్ధివలన. ౧౬౪ 1608
క. మనమున నీపాపాశయ,మును నుంపందగును కాని ♦ ముసుకొని ననుఁ గై
కొనలేవు సుమ్ము: భీతిం, గని రాముం డిట్టులఱవఁ♦గా నీకొఱకై. ౧౭ 1609
చ. వినియును నన్నుఁ గావఁజను ♦ వృత్తిని బూనక యున్నవాఁడ వి
ప్పని గనఁదోఁచెడిన్ భరతు♦పంపున నేమియొ దుష్టబుద్ధిచే
వని సమయంబుఁ గాంచి క్రుధ♦భ్రాతను జంపఁగ వచ్చినాఁడ విం
క నొకటిగాదు: శత్రుఁడవు ♦ గాని హితుండవుగావు లక్ష్మణా. ౧౮ 1610
తే. కపటవేషంబుఁ గైకొని ♦ కానకీవు, నాదుప్రాణేశు వెనువెంట ♦ నన్నుఁ గోరి
వచ్చినాఁడవు కాన నా♦భర్తయందు,నంతరముచూచుచున్నాఁడ♦వకట!సతము.
సీ. ఆయవకాశ మిఁ♦ద్యనునఁ జిక్కెను గాఁబట్టి రామునిఁ ♦ గావఁబోవ
కున్నవాఁడ వటంచు ♦ నొక్కరీతిని బల్కఁ [1]ద్వరపడి కనులెఱ్ఱఁ♦బాఱఁ గోప
మున నోష్ఠములు కంప♦మును బొందనాశ్రమమునునుండినిన్నుఁజూ♦డనిటవచ్చి
నాఁడ నంచు సుమిత్ర♦నందనుఁ డాడంగసంతాపమోహిత♦స్వాంతుఁడగుచుఁ
తే. దమ్మునింజూచి సౌమ్య! భూ♦తనయ విడిచి
నీవు వచ్చుట దగదు సూ ♦ నేను దనుజు
లను నివారింప శక్తుండ ♦ నని యెఱిఁగియు
వనిత క్రోధోక్తులాడంగ ♦ వచ్చితి వయొ!. ౨౧ 1612
క. జనకసుత డించి ననుఁ గన, వనికిట నీవరుగు దేరఁ ♦ బరితోషము నా
కును గల్గలేదు; [2]స్త్రీయనఁ, గనె యవివేకంబు సహజ♦కర్మముగాదే. ౨౨౪
తే. ఎఱుఁగవే యింతమాత్ర మ♦య్యింతియందు
మీఁదఁ గోపంబు నొందెను ♦ గాదె యట్టి
దేమొ పరుషంబుగాఁ బల్క ♦ నీవు దాని
విడిచి వచ్చితివే ఘోర♦విపినసీమ. ౨౩ 1614
క. వనితయుఁ బొమ్మని పల్కఁగఁ, జనుదెంచుట యుక్తమగునె ♦ సహజా! వానిన్
వినియోర్చుకొనందగున, [3]ప్పని సాధ్యముగాక యున్న ♦ వనమం దొకచోన్.

---

1 ఏవముక్తో హి వైదేహ్యా సంరబ్ధో రక్తలోచనః, క్రోధాత్ప్రస్ఫురమాణోష్ఠ ఆశ్ర మా దభినిర్గతః-అనిమాలము. 2 స్త్రియా ఇత్యవివేకసంభావనా సూచకమ్-అనివ్యాఖ్య. 3 కథంచి దసహనే బహిరాగత్యాంతర్హితో భూత్వా తత్పాలనం కర్తవ్యమ్-అనివ్యాఖ్య.

క. కనఁబడనిచోట నిలిచి యొ,నని వలనఁ బాధ లేని♦భంగిని గావం
జనుఁ గాని పొమ్మనం దె,ప్పునఁ గ్రోధవశంబు నొందఁ ♦ బోలునె చెపుమా.
సీ. దానిచే నాయాజ్ఞ ♦ దాఁటితివే యన్నివిధములఁ జూచిన ♦ విడువరాని
యపనీతినీమీఁద♦నలముకొన్నదిసుమా! మృగరూపమును దాల్చి♦యెవఁడు నన్ను
వంచించి యటనుండి ♦ వరుసఁగ దవ్వులఁ గొని తెచ్చెనో యల♦క్రూరదనుజుఁ
డిదె నాశరంబుల ♦ మృతిఁగని ధరణిపైఁ బడియున్నవాఁ డేను ♦ గడిఁదిచాప
తే మందు లీలఁగ బాణమ్ము ♦ నలవరించి
లాగి యవలీల నేయఁ గ♦లంబ తాఁడి
తుఁడయి మృగరూప మొయ్యన ♦ విడిచి వాఁడు
దనుజుఁ డయ్యెను గేయూర♦ధారియగుచు. ౨౬ 1617
క. శర మంగమ్మున నాటఁగఁ, బరమార్తిని నాదుగళర♦వముఁ గైకొని ని
ర్జరవైరి దూరసంశ్రవ, మరయం బరుషమును నైన ♦ యార్తధ్వనితోఁ.
ఆ. అఱచినాఁడు దాని ♦ నాలించి వెతఁగుంది
దానితత్త్వ మరయఁ ♦ దలఁప కొంటి
సీతవిడిచి నన్నుఁ ♦ బ్రీతి గావఁగ నిట
[1]వచ్చినాఁడ వేమి ♦ పల్కువాఁడ. ౨౭ 1619

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - వ సర్గము.

పర్ణశాలయందు సీతం గానక రాముఁడు దుఃఖించుట.

సీ. అట్లు రాముఁడు తన♦యాశ్రమసీమకు వచ్చుచుండంగఁ ద♦దాశ్వమనయన
మునఁ గ్రిందిఱెప్పయుఁ♦గనెఁ జంచలత్వమ్మునడకయునటఁదొట్రు♦పడియెఁగంప
మునయించె; నామహా♦త్ముఁడు పలుమాఱులు దుర్నిమిత్తములిట్లు♦తోఁపఁగాంచి
సీత యాశ్రమమున♦క్షేమమ్ముగా నుండునా యని తలఁచె ని♦ట్లా యనుంగుఁ
తే. బత్నిఁ జూడఁగవలెనని ♦ త్వరపడుచునె
జవమునం బోయి శూన్యవా♦సంబుఁ గాంచి
యాతఁ డుద్విగ్నమానసుం ♦ డయ్యె నంత
నెగురుచున్నట్లు నంగంబు♦లెల్లఁ ద్రిప్పి 3 1620
క. అందందు మున్ను జనకుని, నందన యున్నట్టిచోట్లు ♦ నైజభ్రాంతిం
గుందుచుఁ గలయంజూచెను, నెందును దనవనిత లేమి ♦ కెంతయు నార్తిన్ .౪
తే. వగచె నప్పుడు రాముని♦వసతి మంచు, కాఱునన్ సిరిమాలిన ♦ కమలవనము
పోల్కిఁ గనుపట్టె; నందలి♦భూరుహాముల, యందుహీనస్వరంబుల♦నళిగణంబు.

---

1 ఏమిపల్కువాఁడ=ఇది మీఁదియభిప్రాయమును బోషించును గాన నెక్కువఁగాఁ జేర్పఁబడినదని తెలియవలయు.

క. ధ్వనిచేయుచుండ నేడ్చెడు, ననుటకుఁ దగినట్టులుండె ♦ నందలివృక్షా
ళిని బూవులు మ్లానత్వము, గనియెన్ మృగపక్షులెల్లఁ ♦ గాఱియ నొందెన్.
క. సిరి దూలి పెంపు విడి యే,వురుసను దగనట్టులుండు ♦ వాసముఁ గనియెన్
నిరతము వసించు వననిర్జరులెల్లం బాఱిపోవఁ ♦ బాడుగనుండన్. ౬ 1624

[1]సీ. జానకి యతిరూప♦దానవుకొఱకుఁగాఁ దెచ్చి వైచుటచేత ♦ నచ్చటచట
దర్భలు నజినంబు♦ధరణిపైఁ బడియుండెదనుజుఁడామెను బట్టు♦కొనుతఱిఁ బెనఁ
గొనుచు మున్యాసనం♦బును జాపనుం బట్టుకొనుటచే నల్లడ♦లను నవిపడి
యుండె; నిట్టులుదోఁచు♦చున్నశూన్యోటజంబును గాంచి విలపించె♦భూరిశోక
తే. తప్తుఁడై సీత భీరువు ♦ దనుజగణము
వలన దొంగిలికొనిపోవఁ ♦ బడెనొ మృతిని
గాంచెనో లేక తానుగాఁ ♦ గానరాక
యున్నదో తినఁబడినదో ♦ యుగ్రభంగి. ౭ 1625

తే. అట్లులేక వేడుకకుఁగా ♦ నతివ తానె
మఱిఁగి యున్నదొ భయపడి ♦ మాన్యచరిత
గూఢముగ వనికేతానె ♦ కోర్కిఁ జనెనొ
యెఱుఁగఁజాలక యున్నాఁడ ♦ నిపుడు నేను. ౮ 1626

చ. సుమములఁ గోయఁబోయెనొకొ ♦ శుభ్రఫలంబులఁ దేఁగఁబోయెనో
కమలనికాయపూర్ణమయి ♦ క్రాలు సరస్సున స్నానమాడఁగా
మమతచెలంగఁ బోయెనొకొ ♦ మానిని నీళ్లకు నేటికేగెనో
రమణ నటంచు నేడ్చె రఘు♦రాముఁడు తాపము వెల్లిముంపఁగన్. ౯ 1627

చ. వనమున నెంతకష్టపడి ♦ వారిజనేత్రను గాంచఁబోయినన్
గనఁబడదయ్యె; శోకమునఁ ♦ గన్నులు రెండును నెఱ్ఱఁబాఱ న
య్యనఘుఁడు వెఱ్ఱివానివలె ♦ నావ్యథచేఁ గననయ్యె నయ్యెడన్
జనిచని యాశ్రమస్థలుల ♦ సర్వవిధంబులఁ గాంచి యార్తుఁడై. ౧౦ 1628

[2]సీ. ఒకచెట్టునుండి వే♦ఱొకభూరుహమునకు నొకకొండనుండి వే♦ఱొక్కగిరికి
నొకనదినుండి వే♦ఱొకద్వీపవతికిని బఱుగెత్తుచున్ వెతఁ♦బడుచు నేడ్చు
చును శోకపంకోగ్ర♦ఘనసాగరమ్మున మునిఁగె నొక్కొకవృక్ష♦ముకడ కరిగి
యోకదంబమ! నాప్రి♦యాంగన సీతనాఁబరఁగు నొక్కర్తుక ♦ వనమునందుఁ
తే. గంటివా భూమితనయకుఁ ♦ గడిమి పూవు
లందు నత్యధికప్రీతి ♦ యులరుఁ గాన

---

1 విప్రకీర్ణాజినకుశమ్......భవిష్యతి-అనిమూలము. దీనివ్యాఖ్యానాభిప్రాయ మీపద్యమునఁ జేర్పఁబడినది 2 శోకరక్తేక్షణ శ్శోకాత్ - అనుశ్లోకమునకు మహేశ్వరతీర్థులయభిప్రాయ మిట సంక్షిప్తమని యెఱుంగఁదగు.

వచ్చియుండును నీచెంత ♦ కిచ్చ దనరఁ
గనుఁగొనియె యుండవచ్చు న♦కాంత నీవు. ౧౧౪ 1629

క. జనకసుతఁ శుభ్రాననఁ, గనియుండిన నెఱుఁగఁజెపుమ ♦ కాంతకిసలయా
భనిజాంగిని గౌశేయం,బును గట్టినదాని బిల్వ♦భూజమ! కనవా. ౧౨౪ 1630

తే. నీఫలంబులఁబోలిన ♦ నెఱికుచముల
వఱలు సీతను గనియున్నఁ ♦ బలుకు మెచట
నున్నదో; మద్దివృక్షమా! ♦ సన్నుత⋯రి
తయగు భూజాత నీపై ము♦దంబు ⋯ది. ౧౩ 1631

సీ. కాన నీచెంత కా♦కామినివచ్చియె⋯ండును గనుక నీ♦వుగ్వశనయ
వార్తను జెప్పుమా ♦ భయశీలురా⋯ జనకకుమారి యి♦చ్వనమునందు
జీవించియున్నదా ♦ జీవములంబాసిపోయెనా కకుభాఖ్య♦భూరుహమిది
పల్లవకుసుమసం♦భరితమై యలరెడుఁ దనవంటి యూరువుల్ ♦ తనరవెలయు

తే. సీతవృత్తాంతముం దెలి♦సికొనియుండ,వచ్చు; నీతిలకాహ్వయ♦పాదపంబు
భ్రమరగీతంబులను జాలఁ♦బరిఢవిల్లుచున్నయది వృక్షరాజమై♦యొప్పునిదియె.

క. తిలకప్రియయా నాసతి, తిలకంబిది యానుగానఁ ♦ దెలిసియె యుండం
గలదీ వృక్షమునకు నా,లలనావృత్తాంత మిమ్ము♦లఁ జెప్పఁదగుఁ. ౧౬ 1633

సీ. ఓయశోకమ, శోక ♦ మేయెడలం గల్గకుండంగఁ జేయుదు ♦ వుర్వినీవు
కాన శోకాగ్ని ♦ గ్రాఁగెడు మదిగలనన్నుఁ బ్రియాదర్శ♦నమున దుఃఖ
హీనుఁగాఁ జేయుమా ♦ యిప్పుడే; యోతాళవృక్షమా పరిపక్వ♦విమలతాళ
ఫలకుచయుగు నాదు♦లలన నీవెందైనఁ గనియున్నచో నీకుఁ ♦ గరుణయించు

తే. కైన నాయందుఁ గల్గిన ♦ నానితంబ
సుందరి నివాసమును నాకుఁ ♦ జూపుమా త
గంగ; నోజంబువృక్షమా ♦ కాంత జంబు
ఫలములంబోలు మేనునఁ ♦ బరిఢవిల్లు. ౧౮౪ 1634

క. కావున నీచిహ్నంబున, నావెలఁదిని జూచియున్న ♦ నఱమఱ లేకే
నీవిపుడు నాకుఁ దెల్పుచు, యేవిధమున నీవనమున ♦ నెందున్నదియో. ౧౯

సీ. ఓకర్ణికారమా! ♦ యొప్పైనపూవుల నయ్యారె! సొగసుగ ♦ నలరుచున్న
దానవు సాధ్వియా ♦ తరుణి నాప్రేయసి నీపుష్పముల పైని ♦ నెమ్మిగలది
గాన నీచెంతకుఁ ♦ గడువేడ్క వచ్చియె యుండును నీవాత♦లోదరిఁ గని
యుండినఁ జెప్పుమా ♦ యొకమాఱు నాకని ప్రతివృక్షమున కేగి ♦ పడఁతినడిగె

తే. నామహాయశుఁ డీరీతి ♦ నామ్రనీప
ముల మహాసాలములఁ బన♦సలఁ గురవక
ఖదిరదాడిమాననసనము♦ఖములకడకు
నరిగి యడుగుచు నడుగుచు ♦ నాతురమున. ౨౧ 1636

తే. మల్లికా కేతకీగుల్మ♦మాధవీసు
చంపకంబుల కడ కేగి ♦ జానకీవి
ధమును వేడుచుఁ జిత్తవి♦భ్రమముగల్గు
వానివలె సంచరించుచుఁ ♦ గానఁబడియె. ౨౨ 1637

క. వని రాముఁడు మరలన్ మృగ,మును గని హరిణంబ! వృక్ష♦ములివి పలుకవే
మని యడిగినను హరిణన,యనను న్నాపత్ని నీవ♦నాంతరసీమన్. ౨౨½ 1638

క. కనియుందువు మృగనేత్రయె, గనుక న్నాభార్య హరిణ♦గణములతో నుం
డును దానివార్తఁ దెల్పుము, వనగజరాజంబ నాదు♦భార్యను గనవా. ౨౩

క. కరికరతుల్యోరువు నా, తరుణీమణి చిహ్నమిద్ది ♦ తగు నీవెఱుఁగన్
గరుణం జెప్పుము చూచినఁ, దరక్షువా! నీకుఁ దెలియఁ♦దగు నాసతియున్.

చ. సురుచిరచంద్రబింబముఖ♦శోభిత నాప్రియురాలు తద్విధం
బరయఁదలంచి నేనడుగ ♦ నంగనచందము నీమృగాళి దు
ర్భరభయమంది చెప్ప దిఁక ♦ రాజమృగంబవు నీవు భీతి యే
సరణిని లేదు నీకు గురు♦శౌర్యయుతుండవుగానఁ జెప్పుమా. ౨౪ 1641

తే. ప్రేయసీ! యేలపరుగిడ ♦ విమలపద్మ
నయన! దూరమునం జూచి♦నాఁడ నిన్నుఁ
జెట్లచాటునఁ గన్పడ ♦ కిట్లు నిలిచి
యేల నాతోడ మాటాడ♦వే సుగాత్రి!. ౨౬ 1642

క. నిలునిలుము వరారోహా!, గలుగదు నాపైని నీకుఁ ♦ గరుణ యిపుడు న
వ్వులమాట లాడుదానవు, చెలియా యిపు డిట్లుపేక్ష♦చేత నను నిటన్. ౨౭

తే. ఏలయాడించుచున్నావు? ♦ బాల! నీవు
వేగ పరుగిడుచున్న నీ♦పీతవర్ణ
మైన కౌశేయవస్త్రమీ♦వనుచుఁ దెలిపెఁ
గాన నినుఁగంటి మోదంబుఁ ♦ గంటి నుంత. ౨౭½ 1644

క. నాయందు సౌహృదము నీ, కోయింతీ! కల్గునేని ♦ యుండుము యచ్చోఁ;
బాయక చారుస్మితయా, నాయనుఁగుంబత్ని యీవ♦నంబున లేదే. 1645

తే. నిశ్చయం బిది యెవ్వరో ♦ నెలఁతఁ జంపి
యుందు రటులేక యీవని ♦ నుండునేని
గష్టములఁ గుంది నేనుండఁ ♦ గానరాక
న న్నుపేక్షించియుండునా ♦ యన్నుమిన్న. ౨౯ 1646

క. నే నింటలేని యప్పుడు, దానవులే మాంసమందు ♦ దమిఁ గల్గినవా
రై నెలఁత యవయవమ్ములఁ, బూనిక విభజించి తినిరి♦పో యిది నిజమా. ౩౦

క. సురుచిరదంతోష్ఠంబై, యొప్పరుదగు కుండలములొప్ప ♦ నలనాసిక య

చ్చెరువుగ వెలయఁగ రాకా,సరసిజరిపుభంగిఁ దనరు ♦ సతిమోము చటన్.

క. దనుజులు మ్రింగఁగఁ దేజం,బును బాసి యడంగియుండుఁ♦బో; చంపకపు
ష్పనిభచ్ఛాయ వెలుంగన్, ఘనకంఠాభరణవితతి ♦ గ్రాలుచు నుండన్. ౩౨

సీ. సుకుమారమై మెఱి ♦ శుభలక్షణంబయి తగు సీతకంఠంబు ♦ తరుణి యేడ్చు
చుండఁగాఁ గ్రవ్యాదు♦లొగిఁదినియుందురు; దనుజులుభక్షింతు♦రనుభయమున
విక్షిప్యమాణమై ♦ వేపమానాగ్రమై పల్లవకోమల♦త్వము చెలంగఁ
గంకణాంగదములఁ♦గ్రాలుచు నలరారు పొలతి బాహుద్వయం♦బునుదనుజులు
తే. తినిరొ యుందురు; రక్కసుల్ ♦ తినుటకొఱకె
బాల నొంటిగ విడిచి నే ♦ వనికి నేగి
నట్టులయ్యెనె యక్కటా ♦ సార్థవాహు
లొంటి విడువఁగ బహుబంధు♦యుక్తయయ్యు. ౩౩ 1650

క. ఏకాకియైన యొకసతి, భీకరమృగభక్షిత యగు ♦ విధమున వనిలో
నాకాంత దనుజభక్షిత, యై కూలెన్ లేకయున్న ♦ నగపడదొక్కొ. ౩౪

క. అనుజాత! మహాబాహూ!, జనకజ నెందైనఁ జూడఁ♦జాలితివా భూ
తనయా! కల్యాణీ! యే,వనికిం బోయితివె యకట! ♦ పలుకవె నాతోన్. ౩౫

చ. అని పలుమాఱు పల్కుచు ని♦జాంగనఁ బేర్కొని యేడ్చుచున్ జవం
బున నొకకాననుండి వగఁ ♦ బూని మఱొక్కవనంబుఁ జేరఁగాఁ
జనుచును దానుఁ జూచినది ♦ సాధ్వియె యంచు భ్రమించుచున్ వనం
బున నొకచోట భూతనయ♦పోలిక నున్న లతాదులన్ దగన్. ౩౬ 1653

క. కని యాఁగుఱుతుల బలిమిని, జనకజ యని భ్రమయుచున్ ని♦జప్రియవెదుకం
జనుచు మఱొక్కవనస్థల,మున మత్తునిరీతి భ్రాంతి ♦ మునిఁగియె యుండెన్.

సీ. అస్వస్థుఁడై రాముఁ ♦ డట వనంబుల నదులను నిర్ఝరముల శై♦లముల భూరి
కాననములఁ ద్వరఁ ♦ గనుచును దిరుగును నట విపులంబగు ♦ నతిభయంక
రారణ్యమును బొంది ♦ యందెల్లతావులఁ బలుమాఱు తిరుగుచు♦భార్యఁగాన
కడలుచు నింక నా♦పడఁతి గన్పడునను నాశయే తోఁపమి ♦ నార్తిఁ గుంది
తే. మరలఁ బ్రియురాలి వెదుక శ్ర♦మమ్ముఁ గొనుచుఁ
దమ్మునిం గూడి యిట్టట్టు ♦ తరుణిజాడఁ
గనుఁగొనంబూనె మదినెంతొ ♦ కలఁతనూని
తమ్మునిం జూచి యడుగుచుఁ ♦ దత్తఱమున. ౩౮ 1655

అఱువదియవ సర్గము సంపూర్ణము.

౬౧ - వ సర్గము.

రాముఁడు విలపింప లక్ష్మణుఁ డోదార్చుట.

ఉ. జానకి లేమిఁ బాడువడి ♦ సర్వవిధంబుల శూన్యమైన య
క్కాననమందిరంబుఁ గని ♦ క్ష్మాపతిపుత్త్రుఁడు స్వాసనంబులం
గానక యిందు నందుఁ బడి ♦ కాంతిఁ దొలంగియె యప్పుడుండ న
వ్వానినిఁ గాంచి యెచ్చటను ♦ భార్యను గానక దుఃఖితాత్ముఁడై. ౧౪ 1656

తే. కంఠమెత్తి సీతా ! యని ♦ కడురవంబు
గలుగ నఱచుచు నార్తిని ♦ [1]కరములెత్తి
పిసికికొనుచును లక్ష్మణా! ♦ వెలఁది యెందు
నున్న దిటనుండి యెచటికి ♦ నువిద యేగె. ౨౪ 1657

ఆ. ఎవ్వఁ డపహరించె? ♦ నెవ్వఁడు భక్షించెఁ?, జెప్పవయ్య! యిపుడు ♦ సీత! నీవు
తరువుమఱుఁగునందు ♦ దాఁగి నన్నెఱుఁగంగఁ, జాలవైతి వనుచు♦లీలఁబలుక.

క. తలపోయుదువో మది న,వ్వులాట లిఁకఁ జాలుఁజాలుఁ ♦ బొగిలెద నార్తిన్
లలనా యిచటికి రమ్మా, పొలఁతీ! సౌమ్యస్వభావ ♦ పూజ్యా! యిచటన్. ౪

క. చిరకాలము లాలించుట, కరమనురాగమున జంకు♦గనకయె నీయా
దరమునకుం బాత్రములగు, హరిణశిశువు లిప్డు నిన్ను ♦ నాశ్రమమందున్. ౫

క. కనుఁగొన కెంతయు నార్తిన్, గనుదమ్ములనుండి నీరు ♦ గాఱఁగ నిన్నే
మనమునఁ దలంచుచున్నవి;, యనుజా! బ్రదుకంగఁజాల ♦ నంగన లేమిన్. ౫౪

ఆ. జనకజాపహరణ♦జనితమహాదుఃఖ,ముననె నేనుఁ జావ ♦ నను సురపురి
తండ్రి దశరథుండు ♦ ధరణీశ్వరుఁడు చూడఁ, గలఁడు నిశ్చయమిది♦పలుకులేల.

సీ. నేనాజ్ఞ చేయఁగా ♦ నానతిచొప్పునఁ బదునాల్గువర్షముల్ ♦ వని వసింతు
నని శపథము పల్కి ♦యాకాలమెల్లను బూర్తియౌటకు ముని♦ముందె యిచటి
కెట్లువచ్చితివి నీ ♦ విచ్చఁ జరించెడువాఁడ వసత్యంబు ♦ పలుకువాఁడ
వార్యుండవే కా వ♦నార్యుండవే యాదు వని నన్ను బరలోక♦మునను దండ్రి
తే. కాంచి ఛీఛీ యటంచు ని♦క్కముగ నింద
చేయునే లక్ష్మణా! యేమి♦సేయువాఁడ;
[2]సుందరనితంబమధ్యమ♦శోభితాంగి
జనకజా! యీవనంబున ♦ వనరు నన్ను. ౮ 1663

క. పరవశునిన్ దుఃఖార్తుని, బరిభగ్నమనోరథున్ వి♦భంగమతిని న
న్నరయక దీనునిఁ గపటా, చరణుని సిరి విడుచునట్లు ♦ సాధ్వి వీవున్. ౧౦

---

1 ప్రగృహ్య రుచిరౌ భుజౌ-అనిమూలము. భుజగ్రహణం శోకకృతవికారవిశేషః-అని వ్యాఖ్య. 2 క్వ గచ్ఛసి వరారోహే మా ముత్సృజ సుమధ్యమే-అనిమూలము.

తే. ఎచటి కేఁ బోవుచున్నా వ♦హీనదుఃఖ
మునను గుందెడు ననుడించి ♦ చనఁగవలదు;
నిన్ను విడిచి నిమేషమే♦ని మనఁజాలఁ
బ్రాణములఁ బాయువాఁడనో ♦ పద్మనయన. ౧౩ 1665

క. అని విలపించుచు సీతం, గనఁగాఁ ద్వరపడుచు మిగులఁ♦గందుచు దుఃఖం
బున నేడ్చుచు నుండియు సీ,తను గానం డయ్యె నట న♦తం డచ్చోటన్. ౧౪

క. గురుపంకనిమగ్నంబగు, కరివలె జానకిని గాన♦కయె; దుఃఖసరి
ద్వరమున మునుంగు శ్రీరఘు, వరుఁగని లక్ష్మణుఁడు తాను♦వ్యథలంబడియున్.

చ. అతని హితంబె కోరుచు మ♦హామతి దీర్ఘభుజా! నితాంతమున్
వెతలఁ గనంగ నేల? యిఁక ♦ విక్రమ మొప్పఁగ నన్నుఁగూడి యా
క్షితిసుతఁ గాంచు యత్నమును ♦ జేయుము కానన మిద్దియున్ గుహా
ప్రతిమలతాగృహంబులను ♦ భాసిలుఁ గావున నెందునుండనో. ౧౬ 1668

మ. వనసంచారము చేయు ప్రీతి యలరన్ ♦ వాఃపూరకేళీరతుల్
దనరన్ జానకియుండుఁగాన వనికిం ♦ దాఁబోయెనో లేక చ
క్కనిపుష్పంబుల నొప్పు పద్మవనముం ♦ గానంగనో పోయియుం
డును; లేకున్నను స్నానకృత్యమునకై ♦ నూత్నోద్యమం బొప్పఁగన్. ౧౭

తే. మీనవంజుళసేవితం ♦ బైన నదికిఁ
బోయియుండును వనమున ♦ నేయెడలనో
నవ్వులాటకుఁగా భూత♦నయ క్షణంబు
డాఁగియుండును గానఁ గ♦డంగి మనము. ౧౮ 1670

క. వెదకుదమో పురుషవరా, సుదతి మనల భీతిచేత ♦ స్రుక్కింపఁగఁ గో
ర్కి దగంగనో మనశ్శక్తిన్, మది నెఱుఁగఁగఁదలఁచిరో వి♦మానుజస్థలిలోన్.

క. వని నొకట డాఁగియుండును, గనుకన్ శ్రీమంతుఁడా! ని♦కామము ధాత్రీ
తనయన్ వెదుకఁ బ్రయత్నం, బును జేయుద మింక శీఘ్ర♦మునఁగడు వ్రాన్కిన్.

సీ. నీకిష్టముండిన ♦ నీకాననం బెల్ల జానకియుండెడు ♦ స్థలము నెఱుఁగ
వెదకుదమో రామ!♦మది దుఃఖమూనకు; మనుచు స్నేహంబున♦ననుజుఁడాడ
విని యుక్తమే యిది ♦ యని మదినెంచుచు లక్ష్మణుతోఁగూడి ♦ లలన వెదుకఁ
బూనె; నద్దశరథ♦సూను లిద్దఱు నంత వననదీగిరిసరో♦వరములందు

తే. నెల్లతావుల వెదకుచు ♦ నుల్ల మడల
నందుఁ గల ప్రస్రవణగిరి ♦ నలరు సాను
వులను గుహలను శిఖరావ♦ళులను వెదకి
సీతఁగానక దుఃఖంబుఁ ♦ జెంది రవల. ౨౧ 1673

చ. గిరివరమందు నందు బరి♦కించి తలోదరి గానరామికిన్
బరిపరిఁ బొక్కి రాఘవుఁడు ♦ పల్కెను లక్ష్మణుఁ గాంచి తమ్ముఁడా

[1]ధరవరమందు నెల్లెడలఁ ♦ దాల్మినిఁ జూచితిఁగాని యాశుభాం
గి! రమణి గానరా దొకటఁ ♦ గీడు పొసంగెనొయుండు సీతకున్. ౨౦౪ 1674

చ. అనవిని దండకాటవిని ♦ నంతటనుం బరికించుచున్ మనం
బునఁ గడు దుఃఖమొంది రఘు♦పుంగవు నన్నను దీప్తతేజనుం
గని యిటుపల్కె లక్ష్మణుఁడు; ♦ కాంచనచేలుఁడు పూర్వ మాబలిన్
దనుజునిఁ గట్టి యాధరణిఁ ♦ దాఁ గొనినట్టుల నీవు జానకిన్
గొని చనినట్టివాని ననిఁ♦గూల్చి సతిం గొనఁజాలు దెంతయున్ ౨౦౫ 1675

తే. ఓమహాప్రాజ్ఞ! నిక్కమై ♦ యొప్పునిదియు
ననుచు సౌహార్దమొప్పంగ ♦ ననుజుఁ డనిన
వినియు దుఃఖాభిహతచిత్త♦మున నతండు
పలికె దైన్యముతోఁ ప ని♦ట్టులని యపుడు. ౨౦౬ 1676

సీ. వనినిందుఁజూచిన ♦ వారిజములు గలసరసుల; బహుళకం♦దరము లొప్పు
నిర్ఝరంబులు దగ ♦ నెఱినొప్పు నీగిరినంతట వెదకితి ♦ మింతినాదు
ప్రాణాధికను జూడ♦వచ్చునన్నట్టి యాశనుగాని గానరా ♦ దనుజ నాకు
ననుచు రాముండు సీ♦తాపహరణదుఃఖకర్శితుఁడై యేడ్చి ♦ కడువగలను

తే. గలఁగుచున్ మూర్ఛ మునిఁగెను ♦ క్షణము; తాప
మంది యంగాళి కృశియింప ♦ డెందమందు
సంజ్ఞ నశియింపఁ జేష్టలు ♦ చాలఁ దూల
నాతురుండయి దుఃఖార్తుఁ♦డై యతండు. ౨౦౭ 1677

తే. వేఁడినిట్టూర్పులను బుచ్చి ♦ విహ్వలమతి
యగుచుఁ జదికిలఁబడియెఁ బ♦ద్మాయతాక్షుఁ
డైన రాఘవుఁ డూర్పుల ♦ నట్లు పుచ్చి
బాష్పగద్గదుఁడై దుఃఖ♦పరవశుఁ డయి. ౨౦౮ 1678

క. అయ్యో! ప్రియురాలా! యని, నెయ్యమ్మునఁ బలికి యేడ్చె; ♦ నిర్మలమతియై
[2]యెయ్యెడలబంధుహితమునె,యొయ్యనఁదలఁచుచునుబుద్ధి♦యొప్పవెలయఁగన్.

తే. ధర్మవేత్తయునగు సుమి♦త్రాసుతుండు
ప్రశ్రితాంజలియయి బహు♦భంగులన్ వి
నయము పొలుపొందుచుండ న♦న్నను హితోక్తు
లను దగంబల్కి యూఱడి♦ల్లఁగను జేసె. ౩౧ 1680

క. [3]అనుజుఁడు చెప్పిన యాసాం,త్వనవచనము లట్టె త్రోసి ♦ భార్యను జూడం
గను లేమికి మరలన్ మర,లను రోదన మొకటఁ జేసె♦లక్ష్మణుఁ గనుచున్. ౩౨

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

1 ధరవరమందు=పర్వతశ్రేష్ఠమునందు. 2 లక్ష్మణః ప్రియబాంధవః-అనిమా. 3 అనాదృత్య తు తద్వాక్యమ్ లక్ష్మణోష్ఠపుటాచ్యుతమ్-అనిమా.

౬౨ - వ సర్గము.

రాముఁడు సీతనుగూర్చి మరల విలపించుట.

చ. జనకజ గాన కవ్విరహ♦సంతతతాపవితప్తచిత్తుఁడై
¹వనరుహలోచనుండు గురు♦బాహుఁడు ధర్మవిదుత్తముండు స
జ్జనపరిరక్షకుండు రఘు♦సత్తముఁ డెంతయు నార్తి నేఁడ్చె; న
వ్వనితను జూడకున్న స్మర♦బాణవశంగతుఁ డౌట నెంతయున్. ౧॥ 1682

క. దారను గనుచున్నట్లే, భూరివిలాపాశ్రయమునఁ ♦ బొందూనక గం
భీరతఁ బాసిన వాక్కుల, శ్రీరాముం డిట్లు పల్కెఁ; ♦ ప్రేయసి! సీతా! ౨ 1683

సీ. ²పూవులపైఁ బ్రేమఁ ♦ బూనియుందువు నీవు పుష్పితాశోకాఖ్య♦భూజశాఖ
లను నీదు మృదుదేహ♦మును నాకు దుఃఖమ్ము వృద్ధిచేయుచు నేల♦యిట్లు గప్పు
కొనుచున్నదానవు; ♦ కనినాఁడ నినుఁ గదా యాచ్ఛాదనంబేల? ♦ యవనిపుత్త్రి!
కదళికాకాండసం♦కాశోరువులు నీకుఁ గలవు వానిని నీవు ♦ కదళికాంత

తే. రమున దాఁచిన నవిరెండు ♦ రమణి! నాకుఁ
గనఁబడుచునున్నవే; చక్కఁ♦గా మఱుంగుఁ
జేసికొన నేర; విదె పరి♦హాసమునకుఁ
గర్ణికారవనంబునఁ ♦ గడఁగి నీవు. ౩॥ 1684

క. చరియించుచున్నదానవు, తరుణీ! పరిహాసమిద్ది ♦ తగ బాధను నా
కు రయంబునఁ గల్గించెడుఁ, బరిహాసంబేల? చాలుఁ ♦ బద్మాక్షి యిఁకన్. ౪

క. ధరణిసుతా! ప్రాణప్రియ, వరయుఁగ నాకీవుగాదె ♦ యట్లాట నిఁకం
బరిహాసమేల చేసెదు, తరుణీ! శ్రమమొందినాఁడఁ ♦ ద్వద్విరహమునన్. ౫॥

తే. అట్టి నాకిట్టి పరిహాస ♦ మంతయింపు
గాఁ జెలంగక యున్న ది♦క్కాలమందు
సీత! పరిహాస మిది విశే♦షించి యాశ్ర
మములయం దప్రశస్తమా ♦ మదిఁ దలంప. ౬॥ 1687

క. పరిహాసప్రియశీలవు, తరుణీ! నీవౌట నిపుడు ♦ తగ నెఱిఁగితిఁ జూ
సురుచిరవిశాలనయనా, పరికింపఁగఁ బర్ణశాల ♦ త్వద్విరహమునన్. ౭ 1688

సీ శూన్యమైయున్నది♦చూ్చటికి నిఁకరమ్ము; దనుజులు లక్ష్మణా! ♦ ధరణిపుత్త్రి
భక్షించియుందు ర♦పహరించుకొనిపోయి యైననుందురు నిశ్చ♦యంబె యిద్ది
కాకున్న నేనెంత♦గా విలపించిన సీత రాక యుపేక్షఁ ♦ జెందియున్న
దే యిట్టులుండునా; ♦యీామృగయూధముల్ కన్నీరువిడుచుచుం♦గలఁతనొంది

1 ఈపద్యమందుఁ జేర్పఁబడిన విశేషణములన్నియు మూలానుసారములే యని యెఱుంగఁదగు.
2 ఈపద్యమందలి భావములన్నియు గోవిందరాజుల యభిప్రాయానుసరణములే యని తెలియవలయు.

తే. యుండుటం జూడ జానకి ♦ నుగ్రదనుజు
లెవరో భక్షించిరని తోఁచె ♦ నిట్లె యయ్యె
ననుచు నిది చెప్పుచున్నట్లు ♦ లగపడియెడి;
యక్కటా! ప్రేయసీ! సాధ్వి! ♦ యువనితనయ. ౧౦ 1689

క. వరవర్ణిని పూజ్యమతీ, యరణ్యమున నీవు నాశ♦మందుటచే నా
[1]పురమునఁ గైకేయియు సత్వరముగ నానేసకామ♦ధన్యమతియునో. ౧౧

చ. జనకజఁ గూడివచ్చి యిట ♦ జానకి పోవఁగ నొంటిగాఁ బురం
బునకును బోయి శూన్యమయి ♦ పొంకమువాసిన పౌధమెట్లు చొ
త్తును; నను వీర్యహీనుఁడని ♦ దుష్టుఁడటంచు దయావిహీనుఁడం
చును జను లాడువారుగద; ♦ క్షోణితనూజ తొలంగిపోవఁగన్. ౧౨ 1691

తే. బ్రదికియుండఁగనోప నా♦భార్యఁ బాసి
కాన నాకాతరత్వము ♦ కడుఁబ్రకాశ
మయ్యెఁగాదే యరణ్యంబు♦నందు నుండు
పనిని నెఱవేర్చి నేఁ బుర♦మునకుఁ బోవ. ౧౩ 1692

క. జనకుఁడు మిథిలేశుఁడు వే, చనుదెంచి ననుం దమిం గు♦శల మడుగుతఱిన్
గనువాఁడ నెట్లు తన్ముఖ, మును జనకుఁడు తనదు కూర్మి♦పుత్త్రిక సీతన్. ౧౪

క. కనుఁగొనక సీత లేకయె, చనుదెంచిన నన్నుఁ జూచి ♦ స్వదుహితపై నె
య్యను స్నేహంబున మూర్ఛన్, మునుఁగుఁగదా దుఃఖపూర♦మునమున్గుటచేన్.

తే. నిశ్చయంబిది భరతుండు ♦ నెమ్మినేల, భవ్యరీతిగ నొప్పిన ♦ పత్తనమున
కేను బోనోప సీతయె ♦ లేనియెడల, స్వర్గమున్ శూన్యమేయగుఁ♦బల్కు లేల.

చ. వని నను లక్ష్మణా! విడిచి ♦ భవ్యతమంబగు నయ్యయోధ్యకున్
జనుము మహీజఁ బాసి మనఁ♦జాల నదెవ్విధినైన; నీవు ప
త్తనమున కేగి యుబ్భరతుఁ ♦ దత్పరతం బిగియారఁ గౌఁగిటం
గొని మదుదీరితంబనుచుఁ ♦ గోరికఁ బల్కుమ తప్పకుండఁగన్. ౧౮ 1696

క. అనుమతి నిచ్చెన్ రాముం, డనఘా! పాలింపు మింక ♦ నవనిం దమితో
నని చెప్పి నాయనుజ్ఞన్, జననులకున్ వందనములు♦సలుపు ముగురకున్. ౧౯

ఆ. చెప్పినట్లు నీవు ♦ చేయువాఁడవు గాన, సత్ప్రియత్నమునను ♦ జనని నెమ్మిఁ
గాచుచుండవలయుఁ ♦ గడుశత్త్రుకర్శనా, సీతయిట్లు వని న♦శించు టెల్ల. ౧౯

క. జననికిఁ గౌసల్యకు నీ, వనుమానము లేక చెప్పు♦నగు నని యేడ్చెన్;
[2]వనజాక్షి సుకేశిని సీతను గానక వనిని వెదకి ♦ దైన్యముతోఁపన్. ౨౦

క. ఘనుఁడగు రాముం డేడ్వం, గని లక్ష్మణుఁ డంత భీతిఁ ♦ గని మోము కలం
కను బొంద నాతురుండై, [3]మనమునవ్యథమిగులుచుండ♦మ్రాన్పడియుండెన్.

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

1 హాసకామా త్వయా దేవీ కైకేయీ సా భవిష్యతి-అని మూ. 2 తథావినా సుకేశ్యా-అని మూ. 3 భృశ మాతురో బభూవ-అనిమూ.

౬౩ - వ సర్గము.

—రాముఁడు మరల విలపించుట.—

*చ. నరపతిపుత్త్రుఁ డాతఁడు మ♦నంబునఁ బ్రేయసినిం దలంపఁగాఁ
బరఁగెడు మోహముఁ జనకు♦పట్టిని బాయుటచేతఁ గల్గుదు
స్తరమగు దుఃఖముఁ దనను ♦ జాలఁగ బాధయొనర్చుచుండ సో
దరునకు ఖేదముఁ మది ని♦తాంతముఁ బుట్టఁగఁ జేయుచుఁ ఘనిన్. ౧ 1701

ఆ. ఆర్తరూపుఁడగుచు ♦ నత్యంతఖేదమ్ము, మరలఁబొందె శోక ♦ మురుతరముగ
నంది స్రుక్కుచున్న ♦ యాలక్ష్మణునిఁ జూచి, దారశోక మధిక♦తరముగాఁగ.

సీ. రాముఁ డాశోకపా♦రావారమున మున్గి వ్యసనానురూపమౌ ♦ పలుకులొప్ప
వేఁడినిట్టూర్పులు ♦ విడుచుచు నేడ్చుచు దుఃఖవాక్యంబుల♦తో సహోద
రునిఁ గని యిటుపల్కె; ♦ వినవయ్య లక్ష్మణా! పాపకృత్యములునా♦వలెనొనర్చి
నట్టివాఁ డింకొకఁ ♦ డవనిలో నేఁదప్ప నుండఁడంచుఁ దలంచు♦చున్నవాఁడ

తే. వరుసశోకంబు వెంటనే ♦ వచ్చు శోక
మస్మదీయహృదంతర ♦ మల్లె మనసుఁ
గడఁగి భేదించుచున్నది ♦ కదలకుండఁ
బాదుకొనుచున్నదేమని ♦ పలుకువాఁడ. ౩ 1703

క. తొలిజన్మంబున నేఁ గా, వలయు ననుచుఁ గోరికోరి ♦ పాపపుఁగార్యం
బులు పెక్కు చేసినాఁడను, దొలఁగక దుఃఖములవెంట ♦ దుఃఖము లిటటన్.

క. కనఁబడుచున్నవి నిజమిది, యనుజా! తత్పాపఫలమె ♦ యగు నిప్పుడు దా
నినె యనుభవించుకాలము, చనుదెంచెఁ గినుము దుఃఖ♦సంతతిరీతిన్. ౫

తే. రాజ్యనాశము బంధువా♦రములవీడి
వచ్చుటయుఁ, దండ్రిమరణంబు ♦ వఱలు జనని
విడిచివచ్చుట యివియెల్లఁ ♦ గడఁగి వరుసఁ
దలఁచుకొన నిండఁజేసె వ్య♦థావితతిని. ౬ 1706

క. జనశూన్యవనికి వచ్చి య,వనిజం గనుఁగొనుచు నవయ♦వంబుల కష్టం
బును గనుచు నట్టి దుఃఖం,బును మఱచియొయుంటి; నిపుడు ♦ భూసుతనిందుఁ.

సీ. ఎడఁబాసితిని గాన♦వడిఁ గాష్ఠములనుండియగ్నిహోత్రుఁడుమండు♦నట్లు మరల
నాదుఃఖ మతితీవ్ర♦మై ప్రజ్వరిల్లెను; భీరువు నార్యయుఁ ♦ బ్రియయునైన
నాభార్య బలిమిని ♦ నభమునఁ గొనిపోవఁ బలవించుచుం బెను♦భయమువలన
వికృతస్వరంబుగా ♦ విలపించియుండును మిక్కుటంబుగఁ దన♦మేలగు స్వర

---

* కామేన శోకేన చ పీడ్యమానః-అనిమూ. ఇష్టవియోగజ శ్శోకః, కామజం చిత్తవివశత్వం మోహః-అనివ్యాఖ్య.

తే. మంతరింపఁగ నిశ్చయం ♦ బౌనిదియును;
[1]గన్నులకు విందు చేయుచుఁ ♦ గమ్రరక్త
చందనమునకుఁ దగినవై ♦ సతము వృత్త
ములయి తనరు ప్రియాకుచ♦మ్ములివు డకట. ౭½ 1708

క. దనుజుఁడు తినుటకుఁ ద్రెంపఁగ, ఘనశోణితపంకమందుఁ ♦ గడుమున్గుచుఁ బెం
పును బాసి యొప్పకుండును, వినుమా! నిజమిద్ది; దైవ♦విధి యిటులున్నే. ౮

చ. అనయము తీయనై మదికి ♦ హర్షము నింపుచు మెత్తనైన వా
క్యనికరమొప్పఁ గేశభర ♦ మందముగాఁ బరికుంచితంబుగాఁ
గనఁబడ వెల్గు భూసుతము♦ఖం బిపు డాసురవైరి దావశం
బునఁ దగియుంట రాహుముఖ♦ముం దగఁ జొచ్చిన చంద్రరీతిఁగన్. ౯

క. ఏమాత్రము భాసిల్లదు, సౌమిత్రీ! నిశ్చయమిది; ♦ సతతము నన్నే
వేమాఱు ముట్టఁగోరు మ, ఱేమానవు ముట్టఁ దలఁప ♦ దెత్తఱినైనన్. ౯½

ఆ అట్టి సాధ్వికంఠ ♦ మనయము హారాళి, నలరు నట్టిదాని ♦ నసురు లిపుడు
విజనవనమునందు ♦ విఱిచి రక్తంబులఁ, ద్రావియుందురే ము♦దంబు మీఱ.

క. జనస్థాన్యాటవి నేనుం, గనఁబడమిని దనుజగణము ♦ కడువడిఁ జౌర్యం
బునఁ దనుఁ గొనిపోవఁగఁ జ,క్కనివిపులాక్షులను విచ్చి ♦ కనుచున్ ద్రోవన్.

సీ. [2]క్రౌంచపిట్టవలెనె ♦ యంచితధ్వనిమీఱ విలపించియుండునే; ♦వినుమ! యనుజ!
గొప్పస్వభావమ్ముఁ ♦ గూడి కాంతస్మితయై తనరారు నా♦సీత యీ వి
జనమాస్థలంబున ♦ మును నీశిలాతలంబున నన్నుఁగూడి దా♦పుననె గూరు
చుండి నవ్వులుచాల♦నొప్పఁగానినుఁజూచి హాస్యోక్తులనుమీఱ♦లాత్మఁదలఁచు
కొన్నది చేయఁగఁ ♦ గోరుదురాశక్తి కలవార లనునిట్టి ♦ కమ్రవాక్య
ఆ. ములను జెప్పుచుండె; ♦ నిలఁగల నదుల గో,దావరియె వరిష్ఠ♦యై వఱలెడు
దానియందు భూమి♦తనయకు సంప్రీతి, కలదు పోయియున్నె ♦ కాంత నదికి.

క. అనితలఁచెద ననువిడిచియె, వనిత యెపుడు గాని యొంటి♦వరనదికిం బో
యినదే లేదు కదా కా,వున నట్లు తలంపరాదు ♦ బుద్ధిని నేనున్. ౧౩ 1715

చ. సరసిజవక్త్ర పంకజవి♦శాలసునేత్ర ధరిత్రిపుత్త్రి యా
సరసిజముల్ గ్రహింప నొక♦చందమునం జనియుండునేమొ య
క్కరణిఁ దలంపరాదు ననుఁ♦గామిని యెప్పుడుగాని వాసి యా
సరసిజసంగ్రహార్థమయి ♦ శైవలినీస్థలి కేగ లేదుగా. ౧౪ 1716

చ. వనమిది పూచియున్న బహు♦పావనవృక్షము లొప్పుచుండఁ జ
క్కనిపలుపక్షిగుంపులొగిఁ ♦ గ్రాలుచు నుంచఁగ నొప్పుచున్న దీ

---

1 తా లోహితస్య ప్రియదర్శనస్య సదోచితా వుత్తమచందనస్య, వృత్తా స్తనౌ శోణితపంక దిగ్ధౌ-అనిమూలము. 2 అస్మిన్ మయా సార్థ ముదారశీలా ... బహువాక్యజాలమ్-అనిమూలము. దీనికి గోవిందరాజులు వ్రాసిన యర్థమంతయు నిట సంక్షిప్తమని యెఱుంగవలయు.

వనమున కేగియుండునో? పల్కఁగ నిట్టు లయుక్త మింతి భీ
తిని దగియుండు నొంటి వనితిక్ క్షణమైనను నుండ భీతిలుక్. ౧౫ 1717

సీ. ఆదిత్యుఁడా! లోకమం దేమి జరగుచు నున్నదో యేమి కానున్నదో యది
యంతయు నెఱుఁగుదు వంతియె కాక లోకులు చేయుపుణ్యాఘములకు సాక్షి
వౌదువు; నాసాధ్వియరిగె నెక్కడి? కెవ్వరైన హింసించిరా యనిశమొక్క
శోకమే నాపాలు నాకిఁక సీతవార్తలఁ జెప్పుమా జగత్ప్రాణ! నీకు

తే. సకలలోకంబులందును జరుగువార్త
లెవ్వియైన నెఱుంగనౌ నెపుడుగాని
నీకుఁ దెలియనివార్తయే లేకయుండు
సాధుకులభవ యాశ్రిత చనిన తెఱఁగు. ౧౬ 1718

తే. ఎఱుఁగఁజెప్పుమ దానిని నెవ్వరైన
బలిమిమైఁ గొనిపోయిరో లలనతాన
మృతిని బొందెనో యేదారి నేని గలదొ
యనుచు విలపించుచుక్ రాముఁ డడుగుచుండె. ౧౭ 1719

క. విలపించి శోకవశుఁడై, కలవిలపాటొంది మూర్ఛఁగాంచిన రాముం
గలఁగుచుఁ గని లక్ష్మణుఁ డిమ్ముల ధైర్యము గల్గి న్యాయమును బూనితగక్.

క. అప్పటికిం దగువార్తల, నొప్పుగ నిట్లనుచుఁ బల్కె నోరామా! నీ
విప్పుడు శోకము విడువుము, గొప్పగ ధైర్యమును దెచ్చుకొనుమా యింకక్.

క. రమణిని వెదుకఁగ నుత్సాహము గైకొనుమా, ధరిత్రియందును నుత్సా
హముగల మనుష్యు లతికష్టముచే సాధింపఁదగిన చక్కనిపనులక్ ౧౯

క. సులభమ్ముగ సాధించుచుఁ, గలఁగని మదిఁ బ్రాలువారు గద యని యిట్లు
జ్జ్వలశౌర్యుఁడైన లక్ష్మణుఁ, డలఘుప్రక్రమము మీఱ నట్లు పలికినక్. ౧౯౹

[1] తే. ఆర్తుఁడై రాఘవుఁడు వాని నాత్మఁగొనక
ధైర్యమును బాఱఁదోలి నితాంతదుఃఖ
మున మునింగెను దనశక్తిఁ గని యితరులు
భ్రాంతినొందక యుండఁగా వలయు ననుచు. ౨౦ 1724

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

రామలక్ష్మణులు వెదకుచుఁ ద్రోవలోఁ గనఁబడిన గుఱుతులచే సీత కొనిపోవఁబడెనని యెఱుంగుట.

క. దీనుండై శ్రీరాముఁడు, దీనోక్తుల ననుజుఁ గాంచి తెప్పున నిటఁ బెం
పూనిన గోదావరిలో, జానకి కలదేమొ యరసి చక్కఁగ రమ్మా. ౧ 1725

---

1 ఈభాగమును మహేశ్వరతీర్థులు ఇతరపురాణమునుండి యుదహరించిన ప్రమాణములు. తద్భాష్యము తెనిఁగింపులో నవసరమని వ్రాయఁబడలేదని పాఠకులు గ్రహింపవలయును.

క. సరసీరుహములఁ గోయఁగ, సరసిజముఖి యరిగియుండుఁ ♦ జనునందులకే
యరిగినదేమో గోదా,వరికిం జని చూచిరమ్ము ♦ త్వరఁగా ననియెన్. ౧౪ 1726
క. అరివీరనిషూదనుఁడై, పరఁగెడు సౌమిత్రి రాము♦పల్కులఁ గొని స
త్వరగతిఁ జని యాగోదా,వరిలోఁ గలరేవులందు ♦ వరుస వెదకుచున్. ౨౪
క. చనుదెంచి రామచంద్రున, కనియెన్ దీర్ఘములయందు ♦ నగపడ లే దా
మెను బిలిచినాఁడ నాని,న్వన మామెకు వినఁగఁబడిన♦జాడ నెఱుఁగఁ జూ. ౩౪
క. జనకజ క్లేశవినాశిని, యనుమానము లేక యెచటి ♦ కరిగెనొ యానా
ధ్వనిగూడి యున్న దేశం,బును దెలియక యున్నవాఁడ ♦ బుధనుతచరితా. ౪౪
చ. అనియనుజుండు చెప్ప విని ♦ యారఘురాముఁడు తాపమోహముం
గనుటను దీనుఁడై యపుడు ♦ గౌతమిలో వెదుకంగఁ దానె వే
చనియె; నదీవతంసమును ♦ జయ్యనఁ జెంతను గాంచి యెచ్చటన్
జనకజ యున్నదంచడిగె; ♦ సాంద్రవనంబున నున్నసత్త్వముల్. ౬ 1730
ఆ. చంపఁదగిన రాక్ష♦సప్రభుఁడా రావ,ణుండు బలిమి సీత♦నుం గొనిచనె
ననుచుఁ జెప్పవయ్యె ♦ నల్లె గోదావరి, పలుకదయ్యె సీత♦వార్త నపుడు. ౭
సీ. రాముఁ డీరీతిగా ♦ రమణికై శోకింప నానది యతనితోఁ ♦ దానుగాను
చెప్పకుండుటెగాక♦యప్పుడా భూతముల్ మాకుఁగాఁ జెప్పుమా♦మానిని తెఱఁ
గని యెంతపురికొల్పి♦నను జెప్పదయ్యె; నానది రావణుని భీష♦ణమగు తనువు
నాదురాత్మునివగు ♦ నతిదుష్టకర్మంబులను జూచి తలఁచి నె♦మ్మనమునందు
తే. భయమునొందిన దగుటచేఁ ♦ బలుకదయ్యె
సీతచనినట్టిరీతిని; ♦ నాతఁడనతిఁ
గానమికిఁ జాల ప్రుక్కుచు ♦ నానది తన
కేమియుం జెప్పకుండుట ♦ నెంచి యతఁడు. ౯౪ 1732

క. జనకజఁ గనుఁగొనువిషయం,బున మదిని నిరాశుఁ డగుచుఁ♦బొక్కుచు ననుజుం
గని పల్కె నిట్లు; సౌమిత్రీ!, వినుమీ గౌతమియు నెంత ♦ వేఁడిన నాకున్.
క. బదులిడకున్నది నేనిఁక, ముదితం దిగవిడిచి జనక♦భూపతిఁ గాన
ల్యఁ దగంగని యప్రియముగ, మదిఁ దూలఁగ నేమియనుదు♦మానినివార్తన్.
తే. నేను రాజ్యము పోవ నీ♦కాన వన్య
వస్తువులఁ దిని మిక్కిలి ♦ వంతఁ గుందు
చుండ నాసీత నావ్యథఁ ♦ జెందుచుండుఁ
గాదె యా లేమ యిప్పు డె♦క్కడికి నేగె?. ౧౨౪ 1735
క. నిరతసుసహాయబంధూ,త్కరమును విడనాడి జనక♦కన్యను గనుచుం
దు రమణియుఁ గానఁబడ ది,త్తరుణంబున నిద్ర నెవ్వి♦ధంబునఁ గనుదున్. ౧౩
తే. నిద్రపట్టని నాకు సీ♦నిశలు చాల, దీర్ఘములె యానటంచు మ♦దిం దలంతుఁ

గనఁబడునయేని సీత య♦క్కాంతఁగూడి, యిచటి మందాకినీనది♦నివ్వనులను.

తే. ఇందుఁగల ప్రస్రవణగిరి♦యందు స్వేచ్ఛ
నేను విహరింతునే? మృగ♦నిచయ మిద్ది
యోమహావీర్య! ననుఁ జూచు♦చున్న దిప్డు
పెక్కుసారులు జానకి♦విధము నాకు. ౧౫ 1738

క. తెలుపంగఁ బూనియున్నట్టులె [1]యింగితములవలనఁ గ♦డుఁ నిజముగనే
తెలియఁగవచ్చెడు ననుచుఁ, బలుకుచు నరపుంగవుండు ♦ వానిం గనియెఁ.

తే. బాష్పసంరుద్ధదృష్టుల ♦ వానిఁజూచి
సీత యెక్కడనున్నదో ♦ చెపుఁడ నాకు
ననుచుఁ బ్రశ్నించె నివ్విధి ♦ నడుగ నవ్వి
యన్నియుం దోడనే లేచి ♦ యామ్యదిశను. ౧౬ 1740

క. కనుఁగొనుచు నభస్థ్సలమును, గనుచు నదేపథమునందుఁ ♦ గాంతబలిమిమై
దనుజునిచే నపహృతయై, చనియెనొ యాత్రోవఁబట్టి ♦ సత్వరగతులఁ. ౧౭

క. పరుగెత్తుచు శ్రీరామునిఁ, బరికించుచునుండె, నెట్టి ♦ పథమున నవి యం
బరమును దక్షిణభూమిని, బరికించుచు నట్లె పోవ ♦ వాంఛించుటచేఁ. ౧౮

[2] తే. వానిచేష్టలవలన న♦వ్వానిభావ
ములను లక్ష్మణుఁ డెఱిఁగెను ♦ బుద్ధిమహిమ
గన్నవాఁడౌట మృగములు ♦ గనఁబఱచిన
చేష్టలను బట్టి మాటలు ♦ చెప్పినట్లె. ౨౦ 1743

క. తలపోసి యింగితంబుల,వలన నభిప్రాయమెల్లఁ ♦ బరికించి మదిం
దెలిసికొని యార్తితోనే, పలికెఁ జ్యేష్ఠుఁగని దీన♦వాక్కులలరఁగఁ. ౨౦౪

క. దేవా! జానకి యెందని, నీవడుగఁగ నీమృగములు ♦ నింగిం గనుచుఁ
వేవేగ లేచి యామ్యది,శావసుధం జూపఁజొచ్చెఁ ♦ జక్కఁగ మనకుఁ. ౨౧౪

ఆ. కనుక మనము వేగ ♦ కదలి నైరృతిదిక్కుఁ, బట్టి చక్కఁజనుద ♦ మట్టులైన
సీతఁ గాంచువార్తఁ ♦ జెవిసోఁకవచ్చును, గాకయున్న నార్యఁ ♦ గనఁగనగును.

క. అనవిని యాశ్రీమంతుఁడు, చనుదము వేగంబె యనుచు ♦ సహజునితోడం
జనియెఁ భూమినిజక్కఁగఁ, గనుచుఁ దక్షిణముఁబట్టి ♦ కాంతాకాంక్షఁ.

క. ఆయన్నదమ్ము లిద్దఱు, నాయడవిం గష్టరీతు ♦ లన్నియుఁ దమలో
వేయివిధంబుల ననుకొను, చాయాసము లెక్కచేయ ♦ కరుగుచు నొకచోఁ.

క. ధరణిపయి రాలియుండిన, తరుణి ధరించినసుమాళిఁ ♦ దగఁ గని రంతఁ
ధరపయి వృష్టివిధంబునఁ, దొరఁగిన యాపూలఁగాంచి ♦ తోరఁపువగతోఁ.

---

1 వస్తుకామా ఇవ హి మే ఇంగితాన్యుపలక్షయే-అనిమూలము. 2 తేషాం వచనసర్వస్వం లక్షయామాస చేంగితమ్-అనిమూలము.

క. వీరుండో రఘువంశప,యోరాశి విధుండు తనస♦హోదరు వగఁ గ
న్నీరును నించెడువానిన్, దా రయమునఁ గాంచి పల్కెఁ ♦ దమ్ముఁడ! కంటే.
సీ. ఈపుష్పములగుబ్బ ♦ తేనెఱుంగుదు నేనె కాన వీనిం గోసి ♦ కాంతకొసఁగ
నా లేమకొప్పున ♦ నవ్వానిధరియించె; నా ప్రియంబును గోరి ♦ నళినమిత్రుఁ
డనిలుఁడు మిగుల వి♦ఖ్యాతి మించినభూమి వాఁడనీయక చిమ్మి♦వైవ కెంతొ
యాదృతిఁ దాల్చుచు ♦ నరసి రక్షించుచు నున్నారని తలంచు♦చున్నవాఁడ
తే. ననుచుఁ బురుషర్షభుండగు ♦ నామహాను
భావుఁ డాధార్మికుఁడు మహా♦బాహుఁ డైన
యనుజునకుఁ జెప్పి ప్రస్రవ♦ణాద్రిఁ గాంచి
పలికె నోక్షితిభృద్వర్య! ♦ వనమునందు. ౨౮ 1751
చ. నను విడనాడి కుందు లల♦నామణి యోత్తుక సుందరాంగముం
దనరఁగఁ బోవుచుండఁ గని♦నాఁడవె యంచనఁ బర్వతంబు రా
మునకొగి నుత్తరంబిడక ♦ ముందువలెం జెలువారుచుండె; నా
తనివిధమెల్లఁ గాంచి రణ♦దర్పుఁడు రాముఁడు క్రోధయుక్తుఁడై. ౨౯ 1752
క. హరి క్షుద్రజంతువును భీ,కరముగ నదలించునట్లు ♦ క్ష్మాధరమును గా
వరమును గాంచినదానిన్, గర మదలించుచును బల్కె ♦ గ్రావమ! యింకన్.
క. విను నీసానువులను నేఁ, దునుమాడక మును పె నాదు♦తొయ్యలిహేమా
భను హేమప్రతిమను నా,కును జూపుము లేకయున్నఁ ♦ గ్రొవ్వడఁగింతున్.
సీ. అని రాఘవుఁడు పల్కె ♦ నాయద్రి విని ప్రతిధ్వనిచేత జనకపు♦త్త్రినిగుఱించి
చెప్పినట్లేయుండె ♦ శ్రీరఘుపతి తాను పల్కినమాటల ♦ బదులుపల్కి
త న్ననాదృతిఁజేసె ♦ నన్న యూహనుగాంచి యుండుటచేతనా♦యుర్వితనయఁ
జూపకయేపోయెఁ;♦గోపంబునన్ రాముఁ డాపర్వతముఁ గాంచి♦యనియె నాదు
తే. బాణశిఖిఁ గాల్చి నిన్నిప్డు ♦ భస్మరూపుఁ
జేయువాఁడను బిదప ని♦స్తృణమహీజ
పల్లవుండవె యగుదు వె♦వ్వరును నిన్నుఁ
గొలువకుందురు సూ యని ♦ పలికి మరల. ౩౩ 1755
శా. తారేశాననయై సుపూజ్యయగుసీ♦తం జెప్పకేయుండినన్
సారాస్త్రంబుల శోషిలంగ నది నే ♦ శౌర్యంబునన్ జేయుదున్
శూరా! లక్ష్మణ! యంచుఁ బల్కె రుషతోఁ ♦ జూడ్కుల్ విజృంభింప వి
స్ఫారజ్వాలలఁ గాల్పఁ జూచుగతి నొ♦ప్పం గ్రాలుచున్నంతలోన్. ౩౪ 1756
చ. దనుజుని భూరిపాదములు ♦ తద్గతభీతిని రామునాశ్రమం
బున కరుగంగఁగోరి యల♦పుణ్యజనుండును వెంటనంటిరాఁ
గని పలుచోట్లకుం దరుమఁ♦గాఁబడి పాఱిన సీతపాదముల్
గనఁబడెఁ బైకి నుబ్బినటు; ♦ గాంతపదంబులఁ గాంచి రాముఁడున్. ౩౫

క. దనుజుని పాదంబులనుం, గని భగ్నధనుస్సుఁ దూణ♦కంబుల మఱియు
య్యనఁ బెక్కురీతులన్ విఱిగినరథమును గాంచి దుఃఖ♦కీర్ణహృదయుఁడై.

తే. ప్రియసహోదరుఁగాంచి యీ♦విధము చూడు
లక్ష్మణా! సీతవో సొమ్ము♦లను వెలుంగు
కనకబిందువు లిందు రా♦లినవి వివిధ
మాల్యములు రాలియున్న వి♦మ్మహినిగంటె. ౪౨ 1759

సీ. కనకబిందువులవ♦లెను మించి చిత్రంబు లౌరక్తబిందువు♦లందు నిందు
భూమినంతటఁ గ్రమ్మి ♦ పొడకట్టుచున్నవి కనుమా, సహోదరా! ♦ కామరూపు
లగు రాక్షసులు సీత♦యంగంబు ఛేదించి ఛేదించి వారలు ♦ చెఱిసగముగఁ
బంచుకొనియొ లేక♦భక్షించిరో యుందు రన్నాతికొఱకు నా♦యసురులిరువు

ఆ. రిట వివాదమాడి ♦ యెంతో భయంకర,మైన యని నొనర్చి; ♦ రమలమౌక్తి
కమణిమయము తప్త♦కనకభూషితమునై, ధరణి విఱిగిపడిన ♦ ధను వెవరిదొ.

క. పెనువిల్లిది యెవ్వరిదో, కను సౌమ్యా! తరుణరవిని♦కాశము వరకాం
చనమయమును వైదూర్యమ,ణినికరఖచితమ్మునగుచు ♦ నెగడుకవచమున్. ౪౪

తే. ఇద్ది యెవ్వరిదో భూమి ♦ నిచటఁ ద్రెళ్లి
యున్నదిదె నూఱుకమ్ముల ♦ నొప్పి దివ్య
మాలికాంచితమౌ ఛత్ర♦మహితదండ
మల్లె శతధావిభగ్నమై ♦ యవనికొరఁగె. ౪౫ 1762

క. కనుమా యిది యెవ్వనిదో, కనకతనుత్రాణములను ♦ గ్రాలి పిశాచా
ననములఁ దగి భయదాకృతు,లనొప్పు ఖరవాహనము లి♦లన్ నిహతములై.

క. ఇవిగో యిందున్నవియే, యివి యెవ్వనివగునో? కాంతి♦నెసఁగుచు దీప్తా
గ్నివలెన్ ధగధగలాడెడు, [1]ప్రవిదారణకేతనమిదె ♦ పడియున్నదిలన్. ౪౭

క. ఇది యపవిద్ధంబయ్యెం,గద సాంగ్రామికరథంబు ♦ కడుభగ్నంబై
యిదె కూలియున్న దిచ్చట, నిది యెవ్వరిదో వచింపు ♦ మిప్పుడు సహజా. ౪౮

సీ. కనకాంచితములయి♦కాఁడియంతవిశాలములయియొప్పెడి బాణ♦ములివెయెల్ల
తావులఁ బడియున్న♦వే విశ్వభయదకర్ముని వగునో యివ్వి ♦ యనుజ కనుము
శరపూర్ణములగు ని♦షంగముల్ రెండును విధ్వస్తములగుచుఁ♦బృథ్విఁ బడియెఁ
గనుము పగ్గంబుల ♦ మునికోలఁ గైధరియించి మృతుండయి ♦ యిలను బడిన

తే. యీతఁ డెవ్వనిసారథి♦యో తలంపఁ
బురుషకుంజర! యోసౌమ్య ♦ యిరువురమణి
కుండలోష్ణీషములనొప్పి ♦ కూలియున్న
[2]చామరగ్రాహులను నిట ♦ సరగఁ గనుమ. ౫౦ 1766

---

1 సమరధ్వజః-అనిమూలము. 2 చామరగ్రాహిణౌ సౌమ్య సోష్ణీషమణికుండలౌ-అనిమూలము.

క. వీరెవ్వనివారో; యీ, దారియు నొకరాక్షసునిదె ♦ తథ్యమ్మిది యా
ఘోరసురారులపై మును, వైరము నాకుదిని లేదు ♦ వారియపకృతుల్. ౧౦౫
ఆ. ఇంతవఱకు నోర్చి ♦ యేయుంటి నావైర,మిపుడు శతగుణముగ ♦ నెసఁగెఁ జుమ్ము
కాన వారియసుని ♦ కాయముఁ దునుముట్టఁ, జేయువాఁడఁ జూడఁ ♦ జెల్లు నీకు.
తే. జనకపుత్త్రిఁ దపస్విని ♦ సంతతోగ్ర
హృదయులై కామరూపులై ♦ పొదలు దనుజు
లపహరించిరొ చంపిరొ ♦ యాశఁ దినిరొ
యుందు; రీయుగ్ర కానన ♦ మందు సీత. ౧౩ 1769
క. దనుజులచే నపహృతయై, చనుచుండఁగ నాపదలను ♦ జనులం బ్రోచుఘ
ఘనధర్మ మందు రదియై,నను గావం దలఁపదయ్యె ♦ నాసతి నకటా. ౧౩౫
క. దనుజులు తినిరో బలిమిం, గొని చనిరో సీతనుండఁ ♦ గూరిమి నిఁకనా
కును గూర్పఁజాలుదురొ యే, దనుజారులు లక్ష్మణా! య ♦ థావిధిఁ జెపుమా.
క. ప్రియమును జేయం గోరిక,యె యమర్త్యులకుండు నేని ♦ యింతిం గాపా
డియె యుందురుగా; యోనా, ప్రియసోదర! వినుము లోక ♦ వితతులశక్తిఁ.
సీ. సృజియించు నంతవాఁ ♦ డే యైనశూరుండె
యైనను వాఁడు ద ♦ యాళువైన
నతనిసామర్థ్యమ్ము ♦ నరయమి భూతాళి
యవమానముం గల్గు ♦ నట్లుచేయు
నివి స్వభావమె యగు; ♦ నే లోకహితమందు
నాసక్తిఁ గలవాఁడ ♦ నగుటచేత
మృదుచిత్తుఁడనె యయి ♦ సదయుండనై దాంతుఁ
డనె యయియుండుటఁ ♦ గని యమరులు
తే. వీర్యహీనునిగా నన్ను ♦ విశ్వసించు
చున్నవారిది నిశ్చయ ♦ మోసుమిత్ర
తనయ! నన్నొగిఁ జెందిన ♦ వినయముఖను
గుణములుఘ దోషములె యయ్యె ♦ గణనసేయ. ౧౬ 1773
క. దనుజులకును భూతాళికి, వినాశమునకే మదీయ ♦ వితతగుణంబ
య్యెను దోషముగా నిప్పుడు;,గనుకఘ దయవిడిచి క్రోధ ♦ కలితుఁడ నగుదుఘ.
చ. ఖరకరుఁ డున్నతుండయియుఁ ♦ గంజవిరోధి మరీచులఘ భయం
కరగతి స్వీయకాంతులను ♦ గాటముగా నుపసంహరించి యొ
క్కరణి వెలుంగు నట్టులె ని ♦ కామము నాదగు తేజముఘ గుణో
త్కరము నడంగఁ ద్రొక్కుచుఁ ద ♦ గం జెలువారెడు నుజ్జ్వలంబుగాఘ. ౧౮౫
సీ. యక్షగంధర్వదై ♦ త్యపిశాచకిన్నరమనుజులలో నెవ్వ ♦ రును సుఖంబు
గాంచరు సుమ్ము ల ♦ క్ష్మణ! యస్త్రబాణముల్ నిగిడించి వేవేగ ♦ జగమునెల్లఁ

గప్పెదఁ జూడు; జ♦గత్త్రయవాసుల కెవ్వరికింగాని ♦ యింకమీఁద
సంచారమే లేని ♦ సరణి నొనర్చెద గ్రహగణచారంబు ♦ గలుగకుండఁ
తే. జేసి శశధరునిం గప్పి ♦ శిఖిని వాయు,వును నశింపఁగఁ జేసి, సూ♦ర్యునిని విరుచి
గా నొనర్చి, మహీధర♦కాండవిశిఖ,ములను ఖండించి సరసుల♦జలమునడఁచి.

క. తరువుల లతలన్ గుల్మో,త్కరముల నశియింపఁ జేసి ♦ కంధిమహిమ ని
ర్భరశక్తి నాపి లోకో,త్కరమును నాశంబు నొందఁ♦గాఁ జేయుదుఁ జూ. ౬౨

క. కనుఁగొను మిప్పుడు దివిజులు, జనకజకుశలమునను౦డ ♦ సరగున నాకిం
కను నీయకున్నవారు గ,ద నేను ఘటికాద్వయమున ♦ దారుణరీతిన్. ౬౩

ఆ. పౌరుషంబుఁ జూప ♦ వారలు చూడంగఁ,గలరు; సహజ! కార్ము♦కగుణావరము
నుండి విడువఁబడిన ♦ యుగ్రబాణౌఘ మా,కసము నెల్లఁ జక్కఁ ♦ గప్పివైవ.

క. విను భూతౌఘం బంబర,మునకుం దప్పించుకొనఁగ ♦ మునుకొని యెగురం
గనుజాలవు; సౌమిత్రీ!, ఘనతర మచ్ఛరవితాన♦కంబులచేతన్. ౬౪ 1780

సీ. బాధింపఁబడి మృగ♦పక్షులు సంభ్రాంతములయి తక్కినవెల్లఁ ♦ గలఁతఁ జెంది
తమతమమర్యాద ♦ దప్పి నశింపఁగాఁ గలవు చూడుము; జన♦కజకుగాను
ననివార్యశరముల ♦ నాకర్ణముగ విలు దివిచి ప్రయోగించి ♦ తెంపుమీఱ
బ్రహ్మాండమును గోణ♦పపిశాచహీనమ్ముగా నొనర్చెద నిప్డు ♦ కడఁగి రోష
తే. మునను నేను బ్రయోగింప ♦ ఘనజవమునఁ
జాల దూరంబు పోవంగఁ ♦ జాలు నాదు
బాణములబల్మి నిర్జర♦వరులు పూన్కిఁ
జూడఁగలరిదె లక్ష్మణా! ♦ చోద్యమంది. ౬౫ 1781

మ. విను నాక్రోధవశంబునం ద్రిజగముల్ ♦ పెంపేదికూలంగ దే
వనికాయం బసురుల్ పిశాచదితిజ♦వ్రాతంబు చూపట్ట కొ
య్యన నాశంబును గాంచు; నాత్రిదశదై♦త్యావాసముల్ భీతికృ
ద్దనుజావాసము యక్షలోకము మద♦స్త్రస్తోమపాతంబునన్. ౬౬ 1782

సీ. శకలీకృతంబులై ♦ చయ్యన నశియించుఁగాని శిష్టంబులై ♦ గానఁబడవు;
సౌమిత్రి! వినుము ని♦ర్జరులు జానకి యపహృతయైన మృత్యువు ♦ నింటనున్నఁ
గాని యామెను దెచ్చి ♦ మానుగ నాకొసంగకయున్న నిప్డె ♦ కఱకుసాయ
కముల నీలోకజా♦లమును మేరలు దప్పునట్లు గావించెద; ♦ నదియు నెట్టి
తే. గతిని బొందిననైనను ♦ గాంత నాకొ
సంగ కాదిత్యు లుండిన ♦ జంగమముల
స్థావరంబుల నిప్డు ము♦జ్జగములందుఁ
గల్గువానిని ద్రుంచెదఁ♦గాని విడువ. ౬౭ 1783

చ. అని వచియించి శత్రునగ♦రాంతకుఁడౌ రఘురాముఁ డాగ్రహం
బునఁ గనువెఱ్ఱఁబాఱ ధను♦వుఁ గొని ఘోరసుదీప్తసాయకం
బును భుజగాకృతిన్ మిగులఁ ♦ బోలినదాని గ్రహించి కార్ముకం
బునఁ దగఁ గూర్చి క్రోధమున ♦ మున్గుచు లక్ష్మణుఁ దేరిచూచుచున్. ౭౩

తే. ప్రళయకాలధనంజయు♦భంగిఁ బలికె
సకలభూతంబులందును ♦ జరయు మృత్యు
వట్లె కాల మదృష్టము ♦ నాపఁజాల
కుండునో యట్లె నేను గృ♦ద్ధుండనైన. ౭౮ 1785

క. నను వారింపఁగ నెవ్వరి,కిని సాధ్యముగాదు; సుదతిఁ ♦ గృత్రిమరహితన్
జనకప్రియపుత్రిక న,య్యనిందితను మున్నువోలె ♦ నలరెడు సాధ్విన్. ౭౯

ఆ సురలు తోడితెచ్చి ♦ త్వరగ నాకీయర, యేని మనుజపన్న♦గేంద్రదివిజ
గణముతోడ నెల్ల ♦ గంధర్వయుతముగ, శైలయుక్తి జగము ♦ లీలఁ గూల్తు.

అఱువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

లక్ష్మణుఁడు రామచంద్రు నాశ్వాసించుట.

సీ. సీతాపహరణక♦ర్శితు లయకాలాగ్నికరణి జగన్నాశ♦కరణయత్ను
సజ్యచాపముఁ బలు♦సారులు వీక్షించువాని నిట్టూర్పులు ♦ వరుస విడుచు
వాని యుగాంత మం♦దైనరుద్రునిభంగి జగమును దహియింపఁ ♦ జాలువాని
నిదివఱకెన్నఁడే ♦ నిట్టులుండని మహాభయదాకృతిం దాల్చి ♦ పరమకోప

తే. మడర నిలుచున్న శ్రీరాము ♦ నంతఁ గాంచి
తనముఖం బెండఁ గేల్మోడ్చి ♦ తగినవాక్య
ములను లక్ష్మణుఁ డిట్లను; ♦ ముందు నీవు
దాంతుఁడవు సర్వభూతహి♦తరతమతివి. ౩ 1788

క. విను నీస్వభావ మతిమృదు, వని చెప్పఁగ నొప్పుచుండు ♦ నట్టిండవు నై
తనరియు నిప్పుడు కోపం,బునఁ జిక్కుచు నీస్వభావ♦మును విడఁజనునే. ౪

చ. సరసిజమిత్రునందుఁ బ్రభ; ♦ చంద్రునియందును గాంతి వాతమం
దురుగతి భూమియందు క్షమ ♦ యొక్కొకటొక్కొకభూతమం దొగిన్
నిరతము నిల్చియుండుఁగద ♦ నిశ్చలరీతిని నివ్వియన్నియున్
బరినుతమౌ యశస్సును భ♦వన్నియతంబులు సుమ్ము రాఘవా. ౫ 1790

సీ. ఒక్కరథం బిందు ♦ నుగ్రరణంబున శకలంబులై యున్న♦జాడఁ గాన
నయ్యెడిఁ గాన నీ ♦ కరయఁగ నొక్కఁడే యపరాధమును జేసె♦ననుటఁ దెలిసె

నొక్కనితప్పునఁ ♦ దక్కిన యనపకారకములై తగు లోక♦నికరములను
నశియింపఁగా జేయ♦న్యాయమే యాయుధంబులతోడమఱియుద్ధ♦మునకుఁ దగిన

తే. పరికరంబులతోడను ♦ ధరణి విఱిగి
పడిన యీయుద్ధరథమి దె♦వ్వనిదొ యొవఁడు
విఱిచెనో యిది యేలొకో ♦ విపులముగను
దెలియకున్నాఁడ నేనును ♦ దీని తెఱఁగు. ౬౪ 1791

క. ఖురనేమిక్షతమై యీ, ధరణి యసృగ్బిందువులను ♦ దడిసి మహాభీ
కరముగ నుండెను నిట మును, దురమయ్యెనటంచు మదికిఁ♦దోఁచెడి రామా.

తే. వాగ్విశారద! యిందలి ♦ ప్రథనమొక్క
రథికునిదిగానె యున్నది; ♦ రథికయుగము
నకును జరగనె లేదని ♦ ప్రకటముగనె
కానవచ్చెడి గొప్పదా ♦ సేన యిందు. ౮ 1793

క. చరియించినట్లు వారల, చరణంబులజాడ యిచటి ♦ క్ష్మాస్థలిఁ గనరా
దరయఁగ నొక్కనికై నీ, వురుజగములఁ ద్రుంపఁబూను ♦ టుచితం బగునే.

క. మనుజేశులు తగు దండన, మునె యొనరించుచును శాంత♦మును మార్దవముఁ
గనియుందురుగద నీవో, యనిశము భూతాళికెల్ల ♦ నాశ్రయుఁడవు సూ. ౯౪

ఆ. పరపరమగతివి రాము! ♦ పరఁగెడు నిట్టినీ
భార్య నాశమొంద♦వలయు ననుచు
నెవఁడు తలచు! మఱియు ♦ నవ మొనరింప దీ
క్షితుఁడుఁగాఁ జెలంగు ♦ క్షితిసురునకు. ౧౦౪ 1796

సీ. యజ్ఞప్రవర్తకు ♦ లపకారమును జేయ యజ్ఞంబు చెడుటయు ♦ నంతఁ బోక
తమకపకారంబు ♦ తప్పక కలుగునం చనుభయంబునఁ జేయ♦రట్లె రక్ష
కుఁడవైన నీకును ♦ గూడ నద్యుదధులు పర్వతంబులు దేవ♦పతులు మఱియు
గంధర్వదానవుల్ ♦కడుఁ దారె చెడుదురుఁ భయమునసుంత య♦పకృతిఁ జేయఁ

తే. జాల రో భూమిపాలక! ♦ సాధుమునులు
సాయపడ నన్నుఁగూడి వి♦స్ఫారచాప
ధారివై జానకీదేవి ♦ బలిమిఁగొనుచుఁ
జనినవానిని వెదుకంగఁ ♦ జనుట యొప్పు. ౧౩ 1797

క. వనశైలసాగరంబుల, ఘనభయదగుహౌఘములను ♦ గంజవనములఁ
జనకజ నదులఁ వెదకుద,ము నిర్జరపదంబులందుఁ ♦ బూనిక మీఱఁ. ౧౩౪

తే. అట్లె గంధర్వలోకంబు♦లందుఁ గూడఁ, దవ్వత్సతీమణి దొంగిలి ♦ పాఱినట్టి
యధముఁడెవ్వఁడొ చిక్కిన♦యంతదనుక, వెదకుదముపట్టుదలఁబూని♦విశ్వమెల్ల.

క. కోసలదేశాధిపతీ!, యీమనసులెల్లఁ గూడి ♦ యవనీపుత్రిఁ
వే సామోపాయంబున, నీసమ్మతి నూనరేని ♦ యెంతయుఁ బూన్కిఁ. ౧౫

క. దండోపాయము హితమయి, యుండుంగడ యప్పు డద్ది ♦ యొప్పఁగ జేయన్
భండనభీమా! రామా!, ఖండితశివచాప! నీతి♦కలనన్ భువిలోన్. ౧౯౪
ఆ. సామశీలవినయ♦సరణుల జనకజ, దొరకకుండు నేని ♦ సురపతి కులి
శమున కుద్ది యగుచు ♦ శాతకుంభాంచిత, శరవితతిని గాల్పు ♦ జగముల నన.

అఱువదియైదవ సర్గము సంపూర్ణము

---

౬౬ - వ సర్గము.

—లక్ష్మణుఁడు రామునకుఁ గర్తవ్యముఁ దెలుపుట.—

క. ఆరీతిని శోకంబున, నారాముఁడు పొగిలి పొగిలి ♦ యాతురుఁడగుచున్
భూరివిమోహంబునఁ బడి, ధీరత విడనాడి యేడ్చె ♦ దీనునిపగిదిన్. ౧ 1803
క. మనమునఁ దగు స్థైర్యము విడిచి నితాంతము సీతగుఱిచి ♦ చింతించెడు రా
ముని నొక్కముహూర్తమ్మున, ననువుగఁ దా నూఱడించి♦యాలక్ష్మణుఁడున్.
క. చరణములఁ బట్టుకొని రఘు,వరుఁ గని యిటుపల్కె భూమి♦పతి దశరథుఁడున్
నిరతవ్రతములు బహుళా, ధ్వరములు గావించి సుగుణ♦వరునిన్ ఘనునిన్.
క. సురలెల్లను సుధఁ బడసిన, కరణి న్నినుఁ గనియె; రాజ♦కాంతుఁ డతఁడు నీ
వరగుణముల బద్ధుండై, విరహమునకుఁ దాళలేక ♦ విబుధత నొందెన్. ౩౪
ఆ. భరతువలన విన్న♦భంగిని నేఁ జెప్పి,నాఁడ; నాకకుత్థ్స♦నాథవంశ
జనితుఁడవగు నీవు ♦ సత్త్వయుతుండ వ, ప్రాకృతుఁడవు రామ♦భద్ర వినుము.
ఆ. ఇపుడు గల్గినట్టి ♦ యీదుఃఖమును నీవె
యోర్వఁజాలవేని ♦ యుర్వి నల్ప
బలుఁడు క్షుద్రుఁ డెవ్వఁ ♦ డలఘుదుఃఖము నోర్వఁ
గలఁడో? యెఱుఁగఁజాల ♦ నలఘుశౌర్య!. ౫ 1808
చ పురుషవరేణ్య! నీవె యిటు ♦ భూరివిపత్తునఁ గల్గు దుఃఖవి
స్ఫురణమునం దపించి సరి♦పోల్పగరాని స్వపౌరుషంబునం
బరిపరిలోకజాలముల ♦ భస్మముచేయుదువేని దాన దు
ర్భరమగు పీడనొంది నర♦వార మదెక్కడి కేగఁజాలునో. ౬ 1809
క. వినుమెందు నిర్వృతిం దగఁ, గనువారు మనుష్యు లిట్లు♦గా నర్థాన
ర్థనికరములఁ బొందుట లోకనైజమగుఁ గాని క్రొత్తఁ♦గా గాదు సుమా. ౭౪
*సీ. నహుషపుత్త్రుండయి ♦ నరవిభూత్తముఁడగు నాయయాతియు నన♦యంబువలన
స్వర్గంబు నొందియు♦శక్రాగ్రహమునకుఁ బాత్రుఁడై యటనుండి♦భ్రష్టుఁడగుచు

---

* సహి స్వర్గతోపి ఇంద్రేణానూయాకలుషేణ భవద్వారిణ్యే కోవా శ్రేష్ఠ ఇతిపృష్టస్సత్య వాదితయాహమే వేత్యుక్త్వా నింద్రేణాత్మశ్లాఘిత్వం నస్వర్గార్హా ఇతి పాతిత ఇతి-గోవిందరాజులు. గీనిపాఠమే ౧౨ట సూచితము.

నార్తినొందెనుగా;మ♦హర్షియెవ్వఁడో మనపితకు నెవ్వఁడుపురో♦హితుఁడో యట్టి
క్షితిసురేజ్యునకు వ♦సిష్ఠునకుం బుట్టినట్టి శతాత్మజు ♦ లనుపమాన
ఆ. కౌశికాగ్రహమునఁ ♦ గంది యొక్కదినంబు
నందె కూలి; రట్లె ♦ యఖిలజగము
లకును దల్లి హరికి ♦ లలన యెవ్వతో లోక
వంద్యయైన యట్టి ♦ వసుమతికిని. ౧౦ 1811
క. [1]చలనము కనఁబడుచున్నది, యలఘుగుణా! సత్యశపథ! ♦ యాదృతి నీవే
తెలియంజెప్పితివి గదా, పలికితి నమ్మాట నీవు ♦ పల్కినరీతిన్. ౧౧ 1812
సీ. ధర్మప్రవర్తకుల్ ♦ ధరణియం దెవ్వరో కాలవిభాగాది♦కారణముల
జగముల నెవ్వరు ♦ చక్కఁగ వర్తింపఁ జేయుచుందురో జగ♦త్సిద్ధనేత్రు
లెవ్వరో జగమెల్ల ♦ నెవ్వరియందున నెలకొనియున్నదో ♦ యలఘుబలుల
కాచంద్రసూర్యుల ♦ కపుడష్ట గ్రహణము గలుగుచున్నది వేళ ♦ పలుకులేల?
తే. సర్వభూతాదిదేహియౌ ♦ స్వామియెట్లు
మదిని సంకల్పమును జేయు ♦ మహిమవెలయు
[2]నట్టి మాంధాత లోనగు ♦ నలఘుభూత
ములును దానిని మీఱంగఁ ♦ గలవె రామ. ౧౧ 1813
చ. సురపతిముఖ్యులౌ దివిజ♦శూరులయందు నయానయంబులై
పరఁగు సుఖాసుఖంబులొగిఁ ♦ బర్వుచు నుండునటంచు విందుమో
పురుషవరేణ్య! కాన వగఁ♦బొందఁగ నర్హముగాదు నీకు; ని
ద్ధరణిని వీరుఁడం చనఘు♦తల్లజుఁ డంచుఁ బ్రసిద్ధిఁ గాంచితో. ౧౨ 1814
క. [3]జనకజ నశియించినను౯, దనుజాహృతయైనను౯ ని♦తాంతము తుద్రుం
డనఁబడు నరుచందంబున, వనటం బొందంగఁ దగదు ♦ వరగుణసాంద్రా. ౧౩
తే. సత్యదర్శనులై మహా♦శాంతమూని, ఘోరకష్టంబులందును ♦ గుందకుండు
నట్టి నీవంటివార ల♦త్యంతకష్ట, ములును గల్గినను౯ దుఃఖ♦మున మునుఁగరు.
క. ఘనబుద్ధి శుభాశుభములఁ, గనుఁగొనుమా మనుజసింహ ♦ కష్టంబిది నీ
కును నేలవచ్చెనో నీ, మనమున యోజింపవయ్య ♦ మానితనియతిన్. ౧౪

---

1 భూమే శ్చలనం కదాచి దితిశేషః-అని మహేశ్వరతీర్థులు. దీనిచే నొకానొకప్పుడు భూకంపము గలుగునని సూచితము. భూకంపాదులు గణితగమ్యములు కావనియు, నవి యుత్పాతములనియు మనపూర్వులు సిద్ధాంతము చేసిరి. కాని యీకాలములో తెలియకపోయినను దెలిసినట్లు నటించు పండితమ్మన్యులవలె నటించువారుగారని యెఱుంగుటయే విధి. 2 సుమహాం త్యపిభూతాని-అనిమూలము. సుమహాంతి భూతాని=మాంధాతృనళప్రభృతిమహాజనా అపి-అని వ్యాఖ్య. ఇట లోనగు నలఘుభూతములని యమహద్వాచకము గాఁ బ్రయోగించుట మనుష్యజాతి యనునర్థము ప్రధానముగా భావించి యని యెఱుంగవలయు. 3 నష్టాయా మపి వైదేహ్యాం హృతాయామపి చానఘ, శోచితుం నార్హసే వీర యథాన్యః ప్రాకృత స్తథా-అని మూలము.

తే. ప్రాజ్ఞు లప్పటికిందగు ♦ ప్రజ్ఞవలనఁ
గలుగనున్న శుభాశుభం♦బులను దెలిసి
కొనుదు; రింతకుమున్న చే♦సినశుభాశు
భములయిన కర్మముల గుణా♦ఘములనెల్ల. ౧౫ 1818

క. కనులను జూడ నశక్యము, విను మయ్యవి చేసినట్టి ♦ విధ మిది యనియున్
గన శక్యముగాదు ఫలము, లనుబట్టియె తెలియనగు ని♦లాస్థలి వానిన్. ౧౬

సీ. మునుచేయకున్నచోఁ♦దనరవు ఫలములు తొలిజన్మమునఁ జేయఁ♦గలుగుటనె త
గంగఁ దత్ఫలము లి♦క్కాలంబునం బొందవలసి యున్నవి గాన ♦ వగవ నేల?
మును రామ! నీవె నా♦కును వీనిని బహుభంగులన్ దెల్పిన♦వాఁడ విట్టి
సర్వజ్ఞుఁడవగు నీ♦కుర్వి నెవ్వండిఁక బోధింపఁగలఁడు? వి♦బుధగురుండు

తే. నైన బోధింపఁజాలునే ♦ యసదృశమగు
నీదుబుద్ధి మహాప్రాజ్ఞ! ♦ నిర్జరులకు
నైనఁ గలుగంగఁజాలునే; ♦ యైన నిప్డు
[1]నీదుజ్ఞానము దుఃఖాబ్ధి♦నిన్ మునింగె. ౧౭ 1820

క. కనుకన్ దానిన్ నేనున్, మునుపటివలెఁ బ్రజ్వరిల్లి ♦ పొలయఁగ జేయం
గను బూనినాఁడ నింతియె;, మనువంశవరేణ్య! దివిజ♦మండలినెల్లన్. 1821

ఆ. సాత్త్వికం బటంచు, ♦ దైత్యాసురముఖ్యులా
మనుజలోకనిలయు♦లను గృహార్హు
లనుగ నెఱుఁగు జగము♦లను మాపఁజాలు నీ
విక్రమంబుఁ గనుము ♦ విమల ధిషణ! ౧౯ 1822

క. సురముఖ్యులందు నింకన్, బరాక్రమముఁ జూపుటరయ ♦ బాగెటులని నీ
వరమతిఁ దోఁచును నిఁక నీ, [2]పరులెవరొ ప్రయత్నపడుమ ♦ వారింజంపన్.

క. మనుజవరా! సర్వధ్వంసనమునఁ దగు లాభమేమి ♦ సమకూడున్? బా
పునివైరి నెఱిఁగి వానిన్, వినాశమును బొందఁజేయు♦వృత్తిఁ దగుఁ జుమీ.

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

రాముఁడు జటాయువుం గని శోకించుట.

క. అని తమ్ముఁడు లక్ష్మణుఁ డొ,య్యన సారతరంబుగాఁగ ♦ నవుడాడినమా
టను సారగ్రాహియెగా,వున జ్యేష్ఠుండైన రాఘ♦వుఁడు గైకొనియెన్. ౧

తే. అమ్మహాబాహుఁడో రాముఁ ♦ [3]డాత్మకోప
మడఁచుకొని చిత్రమైన శ♦రాసనంబుఁ

---

1 శోకేనాభిప్రసుప్తం తే జ్ఞానమ్-అనిమూలము. 2 ఇక్ష్వాకువృషభావేక్ష్య యతస్వద్విష తాం వధే-అనిమూలము. 3 ప్రవృత్తం కోప మాత్మనః-అనిమూలము.

బట్టి లక్ష్మణుతోఁ బల్కె ♦ వత్స! యింక
నేమిచేయుద మెచ్చటి ♦ కేగుద మిఁక. ౨౪ 1826

ఉ. జానకి నేయుపాయమునఁ ♦ జక్కఁగఁ జూడఁగలామొ యిమ్మహా
కాననమందు నెన్నమని ♦ కాంతనుగూర్చి మహార్తి నొందుచుః
దీనతనొందు రాఘవు న♦తిస్థిరబుద్ధి సుమిత్రపట్టి పెం
పూనిన దృష్టిఁజూచి వగ♦నొందియు నిట్లనిపల్కె; రాఘవా. ౩౪ 1827

క. కాననమిదె సుమ్ము జన,స్థానం బన నొప్పు బహువి♦ధద్రుమవల్లీ
మానితము దీనియందే, దానవనికరములు తిరుగుఁ ♦ దగు నిటు వెదుకః. ౪౪

సీ. పర్వతదుర్గమ♦భాగముల్ పాషాణసంధులు భిన్నపా♦షాణభాగ
ములు బహువిధమృగ♦ముల నిండిభయదంబులగుగుహాలునుమఱి♦యములకిన్న
రావాసములు బహు♦శాయతగంధర్వభవనముల్ గలవిందు ♦ వానినెల్ల
ననుఁ గూడి వెదకఁద♦గును నీకుఁ బురుషవృషభ! నిన్నుఁ బోలిన♦సాధుబుద్ధి

తే. యుతులు సుమహాత్ములా వార ♦ లురుసమీర
వేగములకు మహీధర♦వితతి గదల
నట్లు లాపదలకుఁ జంచ♦లాత్మకులును
గారు రామా! యటంచు ల♦క్ష్మణుఁడు పలుక. ౬౪ 1829

ఉ. జానకి కానరామికి నె♦సంగెడుకోపముతోడఁ దమ్ముఁ డెం
తో నయమొప్పఁ బల్కె విని ♦ యుగ్రతరంబగు కర్తివాతియ
మ్మూని శరాసనంబున మ♦హోగ్రముగాఁ గడుఁగూర్చి వేగ యా
కాననమంతయుం దిరిగెఁ ♦ గాంతను జూచెడువేడ్కఁ దమ్ముతోః. ౭౪ 1830

చ. వనమున నొక్కచో నతఁడు ♦ పర్వతకూటముభంగి నెత్తుటః
దనువు మునుంగ భూమిఁ బడి ♦ తద్దయు నార్తినిఁ బొందియున్న ప
క్షినికరనాథు నుత్తమునిఁ ♦ గేవలపీడితునిః జటాయువుం
గనియె; గిరీంద్రశృంగమనఁ♦గాఁ దగునాతనిఁ గాంచి యుగ్రుఁడై. ౧౦ 1831

చ. అనుజునిఁ గాంచి యిట్లనియె ♦ నాజనకాత్మజ వీనిచేతనే
తినఁబడియుండు నిశ్చయము; ♦ దృప్తుఁడు దైత్యుఁడు గృధ్రరూపముం
గొని యిట నున్నవాఁ డిది త♦గుః జలజాయతనేత్ర జానకిః
దిని సుఖరీతి నిందుఁ దమిఁ♦దీరఁ జెలంగెడువాఁడు లక్ష్మణా!. ౧౧౪ 1832

క. విను మిప్పు డజిహ్మగములు, గనదాస్యము లుగ్రములగు ♦ కాండంబుల వీ
నిని జంపెద నని పలుకుచు, ఘనతరకోపమున త్వరని♦కాశశరంబుః. ౧౨౪

క. ధనువున సంధించి మహా, వననిధిపర్యంతమైన♦వసుధః వడఁకం
గను జేయునటు జటాయువుఁ, గనుచుం బరుగిడియెఁ; బక్షి♦కాంతుం డంతః,

సీ. దీనుఁడౌ దశరథ♦సూనుని వీక్షించి ఫేనరక్తంబులు ♦ వెడలఁ గ్రక్కు
చును దీనవాక్యంబు♦లను బల్కె; నోయియాయుష్మంతుఁడాయిట♦నోషధివలె
నెవ్వతె వెదకుచు ♦ నిందువచ్చితివో యాసాధ్వి నాయసువుల ♦ సమదవృత్తుఁ
డై నరావణుఁడు తాఁ ♦ బూని హరించెను మీరలిద్దఱు లేని♦కారణమున

తే. బలము మిగులంగఁ గలిగిన ♦ యలసురారి
యవనిజాతను గొనిపోవ ♦ నరసి చూచి
నాఁడ నపహృతయయిపోవు ♦ నాతిఁ గాంచి
యామె కెదురుగఁబోయి క♦య్యమున దనుజ. ౧౬॥ 1835

క. నిలిపి యిటం దద్రథమును, బలుశకలంబులుగఁ జేసి ♦ వానిని ధరణీ
స్థలికిం దిగునటుచేసితిఁ, గలనన్ నే విఱిచినట్టి♦కార్ముక మిదిగో. ౧౭॥ 1836

క. నే విఱిచినకవచం బిది, యావానిదె యనికిఁ దగిన♦యరదం బిదిగో
నే విఱువఁ బడమిఁబడినది, రావణునిదె సుమ్ము యుద్ధ♦రథ మోరామా. ౧౮

క. నాపక్షస్పర్శంబున, నీపగిదిం బడినయాతఁ♦డే సారథియా
నాపాపాత్ముం డలసిన, నాపక్షంబులను గృధను ♦ నఱికెం గత్తిన్. ౧౯ 1838

క. పక్షచ్ఛేదంబున నే, నీక్షితిఁ బడియుండఁ జూచి ♦ యింతింగొని యా
రక్షోనాథుఁడు నింగికి, నాక్షణమే యెగిరిపోయె; ♦ నాతఁడు నన్నున్. ౧౯॥

క. మునుపే వధియించెం గా,వున నీవున్ మరల నన్నుఁ ♦ బొలియింపకుమా
యన నప్డు జటాయువు సీ,తనుగూర్చి వచించినట్టి ♦ తత్ప్రియవార్తన్. ౨౦॥

క. వినినంత బాష్పపూర్ణా, ననుఁడై ద్విగుణీకృతార్తి ♦ నాతికినై పొం
దెను; నంత గృధ్రరాజును, దనివారఁగఁ గౌఁగిలించి ♦ తద్ధనువరమున్. ౨౧॥

క. ధరణిం బడవైచి వగం, బరవశుఁడై మూర్ఛమున్గె ♦ వసుధంబడి సో
దరుఁడును దానును విలపిం,చిరి; రాముం డంత నొంటిఁ ♦ జిక్కి యటవిలోన్.

[1]సీ. వల్లువెల్లను నల్లి♦బిల్లిగ నల్లుట నెవరును బోరాని♦యిఱుకుదారిఁ
గరుణతోఁ దోడ్పడఁ♦గాఁ దగు మహనీయు లొక్కరైనను లేక♦యుగ్రదనుజు
మారొక్కనిహతుఁడయి♦మహిఁబడియతికష్టమునను నిట్టూర్పుగ♦ములనువిడుచు
చున్నజటాయువు♦నొగిఁగాంచి రాముండు పెనుదుఃఖమునలక్ష్మ♦ణునిఁగనుఁగొని

తే. పలికె రాజ్యముపోయెను ♦ వననివాస
మయ్యె, సీతయుఁ జనియె, ద్వి♦జాధిపుఁడు ని
[2]హతుఁడె యయ్యెం దౌర్భాగ్య మి♦య్యది మదీయ
మగ్నినైనను గాల్చునే ♦ యక్కటకట. ౨౨ 1843

1 ఏక మేకాయనే దుర్గే-అనిమూలము. దుర్గే = లతాకంటకసంకీర్ణతయా కేనాపి ప్రవేష్టు
మశక్యే-అనివ్యాఖ్య. 2 ఈదృశీయం మమాలక్ష్మీ ర్నిర్దహే దపి పావకమ్-అనిమూలము.

క. వినుమీ తాపము పోవ భు,వనపూర్ణమహాబ్ధిలోనఁ ♦ బడితినయేనిన్
వనరాశియు దౌర్భాగ్యం,బున నే తా నెండిపోవుఁ♦బో నిజ మిఁదియా. ౨౫

క. పెనుదుఃఖము లనువలలన్, బనివడి చిక్కితిని నీయ♦భవ్యుండగు న
న్నును మించిన నిర్భాగ్యుఁడు, కనరాఁడు చరాచరములు ♦ గలజగమందున్.

క. జనకునిమిత్రుండగు నీ, ఘనమూర్తి ద్విజోత్తముండు ♦ కానన్ ముదిమిన్
గనియును నాదురదృష్టం,బున హతుఁడై యున్నవాఁడు ♦ భూస్థలి నకటా. ౨౭

చ. అని పలుభంగులం బలికి ♦ యాతఁడు తమ్మునితో జటాయువున్
జనకునియందుఁ జూపఁదగు ♦ చక్కనిమైత్రిని జూపుచుం గరం
బునఁ దడవెన్; స్వపక్షములు ♦ పోవఁగ నెత్తుటదోఁగి భూస్థలం
బునఁ బడియున్నగృధ్రవిభుఁ ♦ బొక్కుచుఁ గౌఁగిటఁజేర్చి యంతటన్. ౨౮

తే. నాకుఁ బ్రాణసమానయా ♦ నాతి యెచట
నున్నదో చెప్పుమా యని ♦ యురుతరమగు
దుఃఖమునఁ బల్కుచున్ మాట♦తోనపడియె
భూతలంబున రఘువంశ♦భూషణుండు. ౨౯ 1848

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - వ సర్గము.

జటాయువునకు రాముం డగ్నిసంస్కారాదులను జేయుట.

క. శ్రీరాముఁడు భయదుండగు, నారావణుఖడ్గధార ♦ నవనిఁబడినయా
కారుణికిని బక్షీంద్రునిఁ, [1]గూరిమిఁ గని మైత్రి నెప్పు ♦ కూర్చు ననుజుతోన్.

క. [2]ఈపక్షీంద్రుఁడు నిజముగ, నాపనికై పూని యనిమొ♦నన్ సురరిపుచే
నాపాపాత్మునిచే హతుఁ,డై పడి విడువంగ రాని♦యసువుల నిచటన్. ౨ 1850

ఆ. విడువనున్నవాఁ డి♦పుడు; లక్ష్మణా! వీని, తనువునందు నిదిగొ ♦ కనఁబడియెడు
నల్పమైనప్రాణ♦మందున నితఁ డల్ప, మౌస్వరమున బాధ♦నంది యిపుడు. ౩

చ. కనఁబడుచున్నవాఁడు వెతఁ♦గాంచినయట్లును విహ్వలించురీ
తిని నని పల్కి పక్షివర! ♦ తెల్పుము వాక్యము చెప్పశక్తి నీ
తనువున నుండెనేని వని♦తామణివార్త శుభంబు నీకగున్
దనుజుఁడు నిన్నుఁ జంపినవి♦ధంబును జెప్పుము మెల్లమెల్లఁగన్. ౪ 1852

క. జనకజ నేటికి దొంగిలి,కొనిపోయెన్ రావణుండు ♦ కోమలి బలిమిన్
గొనిపోవునంత యపకృతి, నొనరించితినేమి యతని ♦ కుగ్రత నేనున్. ౫ 1853

---

1 సౌమిత్రిం మిత్రసంపన్నమ్ - అనిమూలము. 2 ప్రాణాం స్త్యక్ష్యతి దుస్త్యజాన్-అని మూలము.

క. పతగోత్తమ శశిబింబము, గతి సింహగుసీతనెమ్మొ♦గం బప్పుడదే
గతినుండె? నేమిచెప్పెను, సతి యాకాలమునఁ జెపుము ♦ సరగున్ నాకున్. ౬

సీ. [1]తండ్రి! యాతనివీర్య♦తత్త్వ మెట్టిది? వానియాకారమెట్టిది? ♦ యతనికర్మ
జాల మెట్టిది? తన్వి♦సతి యెందునుండును? నడుగుచున్నాఁడ నా ♦ కవ్విధంబుఁ
జెప్పుమా; యని దీన♦చిత్తుఁడై యెప్పుడు పలవించుచున్నభూ♦పవరుఁ రాముఁ
గని జటాయువుగళ♦స్వనమెంతొ హీనమై వినఁబడఁబల్కెను ♦ వినుము రామ;
తే. దనుజపతి రావణుఁడు మాయఁ♦గొనుచుఁ బెద్ద
గాలి మబ్బులఁ బుట్టించి ♦ లీల నంధ
కారమును గ్రమ్మఁజేసి యా♦కాశమార్గ
మునను సీతను దొంగిలి♦కొని చనియెను. ౯ 1855

క. విను మేను బడలియుండం, గని నాపక్షద్వయము దె♦గన్ నఱికి వెసన్
దనుజుండు నాయనా! సీతను జేకొని పూనిక్కఁ జనియె ♦ దక్షిణదిశకున్. ౧౦

సీ. నాప్రాణములు మర♦ణంపువేదనఁ గుంది తత్తఱపడియెడి ♦ నిత్తరుణము
నందె నాదృష్టియు ♦ నందెడి భ్రాంతిని [2]వట్టివేళ్లను జేయఁ♦బడిన యగ్ర
ములుగలబంగారు♦భూరుహంబులు మృతికాలంబుఁదెలుపుచుఁ♦గనఁబడియెడి;
నే ముహూర్తమ్మున ♦ నింతిని దనుజుఁడు కొనిపోయె నాలగ్న♦మున వినష్ట
తే. విత్త మతివేగముగఁ దన♦విభుని జేరు;
విందమని యాముహూర్తము ♦ పిల్వఁబడును
నతని కీరితి తెలియ ద♦క్లాట మరల
సీతనుం బొందుదువు తండ్రి ♦ సిద్ధమిద్ది. ౧౨౼ 1857

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ తన్వి హరించి తొలంగిపోయినం
తనె బ్రదుకంగనేర్చునొకొ ♦ తాను ను గాలముమ్రింగినట్టి మ
త్స్యనికరమట్లు నాశనము♦నందును వేగమె; సీతఁగూర్చి నీ
మనమునఁ జింతనొందకుము ♦ మానధనా! యని వానిఁగూల్చుచున్. ౧౪౼

చ. తరుణినిబొంది యట్టిప్రము♦దామణితో విహరింతు వీవు భూ
వర యని తెల్పి దప్పకయె ♦ పల్కెను పక్షివరుండు నత్తఱిన్
మరణము జేరువన్ మెలఁగ ♦ మాటలు రాకయె నోటినుండి నె
త్తురుపలలంబుతోఁ దొరిఁగెఁ ♦ దోడనె పక్షివరుండు పూనిక్తోన్. ౧౫౼

తే. విశ్రవసునకు నాదైత్య♦పిసుఁ డౌర
సుండు వైశ్రవణునకుఁ ద♦మ్ముం డటంచు
నింతమాత్రమె పల్కి యా♦మృత్యుబాధ
నేమియును బల్కఁజాలక ♦ రాముఁ గనుచు. ౧౬ 1860

1 క్వచాస్య భవనం తాత - అనిమూ. 2 పశ్యామి వృక్షాన్ సౌవర్ణా నుశీరకృతమూర్ధజాన్ - అనిమూ.

తే. [1]దుర్లభములగు ప్రాణత♦తులను విడిచెఁ;
గరయుగము మోడ్చి యోపక్షి♦కాంత! చెపుమ
చెపుమ యని రాఘవుఁడు వేఁడు♦నపుడె యతని
యసువు లంగము విడి యేగె♦ నంబరమున. ౧౯ 1861

సీ. పతగేంద్రుఁ డప్పుడు ♦ మృతిబాధచేఁ దలధరనుంచి తనదుపా♦దములు సాఁచి
తనువును విదులుచు♦చును సీతకృపచేత నింతకాలము భరి♦యించియుండి
నట్టి ప్రాణమ్ముల ♦ నప్పుడె వదలి భూమినిఁ బడియుండెను ♦ దనశిరంబు
వాల్చుటచే నెఱ్ఱఁ♦బాఱిన కన్నులు గలిగి మృతుండయి ♦ యిలనుబడిన
తే. పర్వతాకారు నాపక్షి♦పతిజటాయు
వును గనుంగొని చాల వ♦గను బొగులుచుఁ
దమ్మునింగని యిటువల్కె ♦ దనుజవాస
మైన యీదండకారణ్య♦మందు నితఁడు ౨౦ 1862

క. [2]అనుజా! బహువత్సరములు, మనమునకుఁ హాయిగాఁ గ్ర♦మంబున నుండెన్
గనుమా యిచటనె మృతినిం, గనియెన్ బహువత్సరముల♦కాలము బ్రదికెన్.

ఆ. ఇంతవయసు గలిగి ♦ యింతకాలము శుభ,వృద్ధినుండి యిప్పు ♦ డితఁడు కూడ
చచ్చి నేలమీఁద ♦ శయనించియున్నాఁడు, [3]కాల మెవ్వరికిని ♦ గడవరాదు.

క. కను మీజటాయు వాసి,తను గాచు మహోపకార♦తత్పరుఁడై వే
చని బలవంతుండగు న, ద్దనుజునిచే నిహతుఁ డగుచు ♦ ధరణింబడియెన్.౨౨

తే. తండ్రితాతలనుండియుఁ ♦ దమకులమున
కంతరములేక వచ్చెడు ♦ నధికమైన
గృధ్రరాజ్యంబు విడిచి నా♦కే యుపకృతిఁ
జేయఁగాఁబూని యాపక్షి ♦ చెందె మృతిని. ౨౩ 1866

[4]తే. పక్షిమృగజాతులందును ♦ బరమధార్మి
కులు శరణ్యులు మఱియు శూ♦రులునునైన
సాధువులు భూమి నెల్లెడ ♦ సహజ! కానఁ
బడుచు నున్నారుగద పరో♦పకృతిఁ జేయ. ౨౪ 1867

క. ప్రమదాహరణజమగుదుః, ఖము సౌమ్య! జటాయు మృతిని ♦ గల్గెడునీదుః
ఖమువలె దుస్సహముగ నా, దు మదికి నిటఁ దోఁపలేదు ♦ ధూర్తయమనిభా.

సీ. నాపనికనియె మీ♦నయగుణసాంద్రుండు పాలిసెఁగా; శ్రీమంతుఁ♦ డలఘుకీర్తి
మంతుఁడౌ దశరథ♦క్ష్మాపతి యెట్టులో యీపక్షినాథుఁ డ♦ట్లే సుపూజ్యుఁ

1 ఇత్యుక్త్వా దుర్లభాన్ ప్రాణాన్-అనిమా. 2 బహూని రక్షసాం వాసే వర్షాణి వసతా సుఖమ్, అనేన దండకారణ్యే విశీర్ణమిహ పక్షిణా-అనిమా 3 కాలోహి దురతిక్రమః-అనిమా. 4 సర్వత్ర ఖలు దృశ్యంతే సాధవో ధర్మచారిణః, శూరా శ్శరణ్యా స్సౌమిత్రే తిర్యగ్యోనిగతే ష్వపి=అనిమా

డగు మాన్యుఁడగు నాకు; ♦ ననుజా!జవంబునఁగాష్ఠంబులందెమ్ము;♦కడఁగివాని
మథియించి యిప్పుడె ♦ మహితాగ్నిహోత్రుని సేకరించి మహాత్ము ♦ నాకుఁగానె
తే. మరణమొందిన యాగృధ్ర♦వరున కిచట
నగ్నిసంస్కార మొనరింప ♦ నాత్మఁ గోరు
వాఁడ; రౌద్రసురారిచేఁ ♦ బడినయితనిఁ
బక్షినాథునిఁ జితిఁజేర్చి ♦ పరమభక్తి. ౨౮ 1869

[1]సీ. దహనముచేయఁగా ♦ దలఁచెద; నోమహాసత్త్వ! గృధ్రేశ్వర! ♦ సాధుచిత్త!
సతతము క్రత్వను♦ష్ఠానమందాసక్తి గలగృహస్థులకు లో♦కమదియేదో
పంచాగ్నులకు మధ్య♦భాగంబునన్ సదా తపము మహాభక్తి ♦ తనరఁజేయు
నయమార్గమూను వా♦నప్రస్థునకు నేది కనఁదగు లోకమో ♦ కానకేగ
వలయు నందుండి మ♦రలుచు రానేగూడ దనిచెప్పఁబడినట్టి ♦ యతుల, కట్టి
భూభోగముల నెల్లఁ ♦ బోవిడిచిన నైష్ఠికులకు, నేలోకమో ♦ కోర్కిమీఱ
నయ్యనుత్తమము ల♦త్యంతసుఖాస్పదములు నగునాలోక♦ములను నీవు
మత్సంస్కృతుండవై ♦ మదనుజ్ఞనుం బొందిపొందుమా యనిపల్కి ♦ భూరిధర్మ
తే. చిత్తుఁడౌ రాఘవుం డిట్లు ♦ చెప్పి పక్షి
పతిని దీపనార్థంబయి ♦ పరఁగుచితిని
జేర్చి దుఃఖితుఁడై ప్రియ♦స్వీయబంధు
వునువలెన్ దహియించెఁ జ♦క్కనివిధిగతి. ౩౧ 1570

క. తరువాత వీర్యయుతుఁడయి, పరఁగెడురాముండు వేగ ♦ వనమునకు సహో
దరుతోడ నరిగి పెనుకే, సరి మృగములఁ బక్షికొఱకుఁ ♦ జంపి యొకభువిన్.

తే. పిండదానము చేసెడు ♦ వేడ్క దర్భ
లను విధిం బఱచెను; మఱి ♦ యనఘచిత్తుఁ
డమలయశుఁ డామృగంబుల ♦ నచటఁ గోసి
పలలములఁ దీసి పిండాకృ♦తులుగఁ జేసి. 33 1872

[2]క. హారితంబగు శాద్వలమయ, ధరణిం బక్షీంద్రునకు ని♦తాంతము తృప్తిం
బరమాదరము నొసంగం,గ రాముఁ డవ్వాని నొసఁగె ♦ గౌరవ మలరన్.

---

1 యాగతి ర్యజ్ఞశీలానా మాహితాగ్నే శ్చ యాగతిః, అపరావర్తినాం యాచ యాచ భూమిప్రదాయినాం, మయా త్వం స మనుజ్ఞాతో గచ్ఛ లోకా ననుత్తమాన్, గృధ్రరాజమహాసత్త్వ సంస్కృతశ్చ మయావ్రజ-అనిమూలము. దీనికి వ్యాఖ్యాతలు పెంచిపెంచి యర్థమును వ్రాసిరి. దానిసారమే యిటఁ గనవచ్చును. పశుపక్ష్యాదులకుఁ గర్మముచేయు నధికారము లేకుండి నను నాయాజ్ఞచే సకలమహోత్తమకర్మములను జేసినవారికిం గల్గుపుణ్యలోకంబులం బొందుమని శ్రీరామమూర్తి తనసర్వేశ్వరత్వమును దెలిపె ననుట దీనినుండి పాఠకులు గ్రహింపవలయును.
2 రమ్యే హారితశాద్వలే-అనిమూలము.

తే. మరణ మొందినవారికి ♦ ధరణిసురులు
స్వర్గదంబని జపియించు ♦ సముధికపితృ
దేవతాకముగాఁ దగు ♦ దివ్యమంత్ర
మును జటాయువునకుఁగ రా♦ముఁడు జపించె. ౩౪ 1874
క. నరవసుసుతు లాయిర్వురు, తరువాతఁ గౌతమికిని ♦ దగఁ జని పక్షీ
శ్వరునకు జలతర్పణము నొ,నరించి రెంతయును దమ మ♦నము లడలంగన్.
సీ. రామలక్ష్మణులు శా♦స్త్రంబునఁ జెప్పంగఁ బడినరీతిని బక్షి♦పతినిగూర్చి
గోదావరీ నదిఁ ♦ గ్రుంకి తర్పణములఁ గావించి; రతఁడును ♦ గ్రద్ధయయ్యు
నతిభక్తుఁ డౌటచే ♦ నత్యంతపరిశుద్ధుఁడై వైదికంబుగ ♦ నలరుకర్మ
మునకుఁ బాత్రుండయ్యె; ♦ జనకసుతానిమిత్తమయి యుద్ధముచేసి♦దనుజు చేత
తే. మడిసెఁ గాన దుష్కరమని ♦ మహిఁ జెలంగు
కర్మమును జేసి సత్కీర్తిఁ ♦ గాంచె మఱి మ
హర్షి సముఁడగు రాఘవుం ♦ డట్లు ప్రీతి
నగ్నిసంస్కారముఖముల ♦ నాచరింప. ౩౫ 1876
క. ఆబలమున నాతఁడు మే, యాబలిముఖ్యులును బొంద♦నట్టి పదంబుం
దాఁ బొందెఁ; ద్రిదశనాథులు, గాఁ బొల్చిన విష్ణుశక్ర♦కల్పులు సహజుల్.
తే. పతగమునకుఁ బిండోదక♦ప్రముఖకార్య
ములు నొనర్చుచు నాతని♦పలుకు నమ్మి
యంత సీతను వెదకుట ♦ కాత్మనిలిపి
వనమునకుఁ బోయి రెంతయు ♦ వనటఁ గుంది. ౩౬ 1878

అఱువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౬౯ - వ సర్గము.

అయోముఖిని విరూపనుగాఁ జేయుట.

క. జలతర్పణములు పక్షికి, సలిపి సహోదరులు వారు ♦ సరగున సీతం
గలయన్ వెదకుచుఁ జనిరి, మ్ములఁ [1]దక్షిణపశ్చిమముగఁ ♦ బొలిచెడు దిశకున్.
క. శరచాపఖడ్గములనున్, ధరియించి సురారిదెసకుఁ ♦ దరలి చనుచు నె
వ్వరు నడువనిత్రోవను బో,యిరి పిదపన్ భూరిబలస♦మృద్ధులు వారల్. ౨
సీ. తరుగుల్మసంవేష్టి♦తంబయి లతలచే నావృతంబయి యున్న♦యమ్మహాట
విని దాఁటిపోయి రా♦వన మెల్లతావులఁ జన నశక్యంబయి ♦ కన భయంక
రంబయి వెలసెఘో♦రంబులౌ వ్యాళముల్ సింహంబులునునందుఁ♦జెలఁగుచుండె
మిగుల భీమంబుగాఁ ♦ దగుదాని గడచిన తరువాత వారు ని♦తాంత తేజు

---

[1] పశ్చిమాం జగ్మతు ర్దిశమ్-అనిమూలము. పశ్చిమాం దక్షిణపశ్చిమా మిత్యర్థః-అనివ్యాఖ్య.

తే. లాజనస్థానమును దాఁటి ♦ యవల మూఁడు
క్రోశములుపోయి యందొక ♦ గూఢవనముఁ
గ్రౌంచనామంబుఁ జొచ్చిరి ♦ కడు నగమ్య
మగుచు నొప్పెను వనమది ♦ యందువారు. ౫ 1881

క. వనితాపహృతికి స్రుక్కుచు, వనటంబొందుచును బోయి ♦ పలువన్నెలచేఁ
దనరు జలదౌఘమట్టులు, కనఁబడి సంతుష్టమైన ♦ కరణిఁ బొలుచుచుణ్. ౫½

క. నానాపక్షిగణంబుల, నానామృగసర్పతతిపి ♦ నద్ధంబయి పెం
పూనిన యవ్వనమంతయు, జానుగ భాసిల్లె నందు ♦ క్ష్మాపతితనయుల్. ౬½

క. జనకజఁ జూడంగోరుచు, వనమంతట వెదకి వెదకి ♦ వనితంగన క
వ్వనమును దాఁటి మతంగుం, డనుమునియాశ్రమమునందు ♦ నడుగుచు నంతణ్.

తే. తూర్పుగా మూఁడుకోసుల ♦ దూర మరిగి
యాశ్రమక్రౌంచవనముల ♦ యంతరమున
భయదముగఁ గానఁబడు నొక ♦ వనముఁ గాంచి
రది భయంకరమృగపత ♦ గాళిఁ గూడి. ౮½ 1885

క. పలువిధసత్త్వంబులతోఁ, జెలఁగుచుఁ జొరరానియట్టి ♦ క్షితిరుహములతో
వెలయుచునుండెను దానం, గలయణ్ వెదకుచును వారు ♦ క్ష్మాస్థలి నొకచోణ్.

సీ. పాతాళలోకంబు ♦ భంగిని లోఁత్రైన
గుహఁగాంచి రయ్యది ♦ గొప్పతిమిర
మునఁ గప్పఁబడి యొప్పు ♦ కనరాకయుండు; న
ప్పురుషవరేణ్యులా ♦ భూస్థలంబుఁ
గనఁబోయి దానిచెం ♦ తను బృహత్కాయంబు
వికృతాస్యమును గల ♦ యొకసురారి
వనితను జూచి రా ♦ దనుజాంగనయు నల్ప
సత్త్వులకెంతయు ♦ సాధ్వసంబు

తే. గలుగఁజేయుచు నేవను ♦ గల్గఁజేయు
నట్టిరూపంబునం బొల్చి ♦ యధికరౌద్ర
నయనములతోడఁ దీక్ష్ణదం ♦ తములతోడ
లంబమానోదరముతోడ ♦ లలిఁ జెలఁగుచు ౧౨ 1887

క. తనువెత్తుగాఁ గనంబడఁ, గను జర్మము బిఱుసువాఱఁ ♦ గా భీమమృగా
ళిని దినుచు వికటయై విరి, సినవెండ్రుక లొప్ప వెలసి ♦ క్షితి నటనుండెణ్. ౧౨½

క. సోదరు లిద్దరు గుహయం, దాదైత్యాంగనను గాంచి ♦ రది గని వారిణ్
గాదిలియన్నకు ముందట, నే దగఁ జను లక్ష్మణునిని ♦ నెదుటం గనియెణ్. ౧౩½

క. మనమిద్దఱము రమింతము, చను దెమ్మని లక్ష్మణునిని ♦ సరగునఁ బట్టెణ్
వనిత యది మఱియు నాతనిఁ, దనివారఁగఁ గౌఁగిలించి ♦ తమి నిట్లనియెణ్,

తే. నే నయోముఖి యనఁబడు♦దాన నీకు
నిట లభించితి నీవు నా♦కిటఁ బ్రియుఁడవు
దొరకితివి నాయకా! వీర♦వర! యలరుచు
బ్రదికియుండినదనుక వై♦భవముమీఱ. ౧౫ 1891

చ. ధరశిఖరంబులందుఁ బ్రమ♦దంబున శైవలినీవతంసకాం
తరముల వెల్గుచున్న సిక♦తాస్థలమండలమందు నన్ను నా
దరమునఁ గూడి సంతతము ♦ దర్పకకేళులఁ దేలుచుండు మి
ట్లరుగఁగనేల యన్నదను♦జాంగనపల్కులు నాలకించుచున్. ౧౬ 1892

క. అరిసూదనుఁడు సుమిత్రా,వరపుత్త్రుఁడు కుపితుఁడగుచు ♦ భాసిలుఖడ్గం
బు రయమున నెత్తియొక్కటఁ, దరుణీశ్రుతినాసికలను♦ స్తనములఁ ద్రెంచెన్.

ఆ. శ్రవణనాసికలొగి ♦ సరగున ఖండింపఁ, బడినయంత భయద♦వపువు గ్రాల
దనుజనారి వికృత♦నినదంబుచేయుచు, వచ్చినట్టిదారిఁ ♦ బట్టిపోయె. ౧౮ 1894

చ. ఇరువురు సోదరుల్ వనిత ♦ యేగినయంతనె శౌర్యమూని భీ
కరముగ నవ్వనంబునకుఁ ♦ గాంతకునై చన దుర్నిమిత్తముల్
వరుసఁ గనంబడెన్ శుచిత♦భాసిలఁ దేజము సొంపుమీఱఁగా
నిరుపమసత్త్వమున్ వెలయ ♦ నిర్మలశీలము చెల్వుమీఱఁగాఁ
బరఁగు సుమిత్త్రనందనుఁడు ♦ భ్రాతను భాసురతేజుఁ గాంచుచున్. ౧౯

చ. కరములుమోడ్చి యిట్లనియెఁ ♦ గారణమేమొ యొఱుంగ నవ్యమా
కరము చలించుచున్నయది ♦ గాఢతరంబుగ నామనంబు ని
ర్భరమగుకంపముం గనియె ♦ వారక పెక్కులు దుర్నిమిత్తముల్
కరము భయంకరంబులుగఁ ♦ గన్పడుచున్నవి మీఁదమీఁదఁగాన్. ౨౧ 1896

క. కావున నార్యా! వేగమ, నీవాయత్తపడియుండు ♦ నేఁ జెప్పినయ
ట్లీవు హితంబుగఁ జేయుము, భావింపఁగ దుర్నిమిత్త♦పటల మిది యిఁకన్.

ఆ. భయము నాకె కల్గ♦వచ్చునటంచును
దెలుపుచున్నయది; యి♦టులనె మిగుల
[1]భయముఁగొలుపుచున్న♦పక్షి వంచులక మి
య్యది ధ్వనించుచుంట ♦ నరయ మనకు. ౨౨ 1898

క. అని జయము కలుగునని చ,క్కనిరీతిని దెల్పునట్లు♦గాఁ గన్పడెడిన్
వినుమా యనె; వారిరువురు, వనినందుఁ బరాక్రమమున ♦ వనితవెదకుచున్.

క. చనుచుండ నంత నట నా, వనమును భంజించునట్లు ♦ పర్వెఁ బెనురవం
బనిలుండు నభమునంతటఁ, జెనుగతి వ్యాపించునట్టి♦విధమున నచటన్. ౨౪

క. వనమునఁ గల్గినధ్వని యది,యును నభమును నిండఁజేయు♦నోజం జెలఁగెన్;
నినదం బది యెచ్చటిదో, యని తెలియఁగఁ గోరి రాముఁ ♦ డనుజాన్వితుఁడై.

1 విషవంచులకో నామ పక్షీ పరమదారుణః-అనిమూలము.

-- కబంధదర్శనము. --

చ. చని యొకగుల్మమందున వి♦శాలతరంబగు వక్షమొప్పఁగాఁ
బెనుతను వుగ్రరీతిఁ దగ ♦ వింతఁగఁదోఁచు నిశాచరుం గనెన్
గనుఁగొనినంత సోదరులు ♦ క్రన్నన ముందట నున్నయాదురా
త్ముని కడకేగి; రాతఁడును ♦ ధూర్తతఁ గంఠశిరోవిహీనుఁడై. ౨౬ 1902

తే. పొడవుగా నిక్కి నోరును ♦ గడుపునందె
యలరఁగా మొండెమట్లుగ ♦ నమరియుండె;
మఱియుఁ దీక్ష్ణములైన రో♦మములు గలిగి
భూరిభూధరమట్లుగాఁ ♦ బొలిచి యతఁడు. ౨౭ 1903

సీ. నీలమేఘమువలెఁ ♦ గ్రాలుచు రౌద్రుఁడై యుఱుమునాఁదగుస్వర♦మొప్పవెలసె
వక్షమ్మునందున్న ♦వదనంబున న్నేత్ర మొక్కటి కనఁబడె ♦ నుగ్రదహను
శిఖవలెమండుచుఁ ♦ జెలఁగుచుఁ బెనుఱెప్పగలిగిపింగచ్ఛాయ ♦ నెలయ విఱివి
నిడుపును నయి మఱి ♦ వడిగలచూపులు పర్వఁజేయుచు నది ♦ వఱలుచుండెఁ;

తే. బెద్దదంష్ట్రలు వెలయంగఁ ♦ బెదవులవడి
నాకుచుండెను, దద్వద♦నంబు విఱివి
యయి కనంబడుచుండె; నా♦యసురుఁ డెల్ల
భయదభల్లూకసింహద్వి♦పములఁ దినుచు. ౩౦ 1904

తే. మృగములం దమి నములుచు ♦ మిగుల భీతి
దములు నామడనిడివిగా ♦ నమరు రెండు
హస్తముల ద్రిప్పుచున్ బెద్ద♦వైన యెలుఁగు
బంట్లఁ బక్షివితతులను ♦ బహుమృగముల. ౩౧ 1905

తే మఱియు మృగయూథపముల న♦మర గ్రహించి
చెంతకున్ లాగికొనుచు భ♦క్షించుచుఁ దన
మదికి నిష్టములేనివా♦నిఁ దగ విడిచి
పెట్టుచుండెను నించుక ♦ వెఱపులేక. ౩౨ 1906

క. దనుజుం డిటుచేయుచుఁ జెం,తను జేరఁగ మార్గవశము♦నన్ వచ్చిన యా
యనఘుల సోదరులం గొనఁ, దనలావున నడ్డగించి ♦ దారిని నిలిచెన్. ౩౪

తే. రామలక్ష్మణు లాఘోర♦రాక్షసాంతి
కమున నొకక్రోశమాత్రము♦గాఁ జని యట
దారుణాకృతి భీమాస్య ♦ దారుణాక్షు
బాహుమర్దితమృగునిఁ గ♦బంధుఁ గనిరి. ౩౩ 1908

క. తనురీతిఁ బట్టిచూడఁగ, దనుజునకుం దలయె లేక ♦ దారుణరీతిం
గనఁబడ మొండెమె కలదని, మనములకుం దోఁచె; నంత♦మనుజాశనుఁడున్.

చ. కరములు దీర్ఘరూపములఁ ♦ గ్రాలును గావున వానిఁ జూఁచి యా
యిరువుర రామలక్ష్మణుల ♦ నెంతయు బల్మిని నొక్కరీతిఁగా
వగున నడంచి పట్టుకొనె; ♦ వారలు ఖడ్గము లొప్పుచుండ భీ
కరదృఢచాపముల్ వెలయ ♦ గాఢతరోజ్జ్వలతేజ మొప్పఁగన్. ౩౪ 1910

క. తనువులు రాజిల్లఁగ బలమున మిక్కిలి యొప్పియున్ బ్ర♦భూతబలమునం
దనరు కబంధుఁడు కరముల, ఘనబలమున నొక్కి యాడ్వఁ♦గాఁ బరవశులై.

తే. చేయునదిలేక యుండెఁ; దా♦స్థిరబలుండు
శూరుఁడగు రాముఁ డెంతయు ♦ ధీరతఁ గని
వ్యథను బొందక యే యుండె ♦ బాలుఁడౌట
నానుమిత్రాత్మజుఁడు మాత్ర ♦ మపుడు మిగుల. ౩౬ 1912

తే. ధైర్యమును బూనకుండుటఁ ♦ దత్తఱిల్లె;
నంతట విషణ్ణుఁడై రాఘ♦వానుజుండు
రామునిం గని పల్కె; వీ♦రవర! నేను
దనుజునకుఁ జిక్కి పరవశ♦త్వమును గంటి. ౩౮ 1913

క. కనుమా యిట నను వదలుము, నిను విడిపించుకొనుమింక ♦ నీవీభూతం
బునకు న్నను బలి యిడి యీ,దనుజుని వంచించి యెటకొ♦త్వరఁ బరుగిడుమా.

తే. శర్మముగఁ బొమ్ము; వేగమే ♦ జనకతనయఁ
గాంచఁగలవని నే నెంతుఁ ♦ గానఁ బొమ్ము;
జనకపైతామహంబగు ♦ క్ష్మాతలంబుఁ
[1]బడసి పాలించుచున్ స్మృతి♦పథమునందు. ౪౦ 1915

క. నను నెప్పుడు మఱువకుమా, యనుచున్ సౌమిత్రి పలుక ♦ నగ్రజుఁ డతనిం
గని యిట్లనియెన్ వీరా!,మనమున భయమొందవలదు♦మహిమ తొలఁగఁగన్.

క. నీవంటివాఁడు ధైర్యం, బేవిషయంబునను విడిచి ♦ యిట్లు విషాదం
బేవరుసఁ బొందఁడే యునె, నీవిధమునఁ బలుకుచుండ ♦ నింతటిలోనన్. ౪౧

సీ. క్రూరుఁడౌ రాక్షస♦కుంజరుండు కబంధుఁ డాయన్నదమ్ముల ♦ నపుడు గాంచి
యంబుదధ్వని మీఱు♦నట్టి పేరెలుఁగునఁ బ్రశ్నించె మీరలె♦వ్వరొ యిరువురు
వితతఖడ్గంబుల ♦ విపులశరాసనంబులఁ దాల్చి వృషభంబు♦మూఁపులట్టి
మొగుభుజంబులు గల్గి ♦ యీభయంకరకాననస్థలంబును జేరి ♦ నాకు భక్ష్య

తే. భూతులైతిరి, మీరు చె♦ప్పుఁ డిట మీకు
నేమిపనియున్న? దిచ్చటి♦కేలవచ్చి
తిరి? క్షుధార్తుఁడనై యిటఁ ♦ దిరుగుచున్న
నాక్షుధం దీర్పఁగావచ్చి♦నారొ యేమొ. ౪౪ 1918

1 తత్ర మాం రామరాజ్యస్థః స్మర్తుమర్హాసి సర్వదా-అనిమూ.

క. శరచాపఖడ్గధరులయి, యరుదుగఁ గన్పడుచు, వాఁడి♦వగు శృంగములం
బరఁగు వృషభములటులనియీ, రిరువురు నగియున్నవార♦లిఁక నెక్లైనన్. ౬౫

క. నానోటం బడిపోతిరి, కానన్ మీ ప్రాణపంచ♦కము నక్కుటయే
కానఁగ దుర్లభమే యని, దానవుఁ డాదుష్టబుద్ధి ♦ తగఁ బల్కుటయున్. ౬౬

[1]క. విని రాముఁడు నోరెండఁగ, ననుజునితో నిట్టులనియె ♦ నవితథశౌర్యా!
వినురాజ్యచ్యుతిమొదలగు, ననిష్టములు మీఁదమీఁద ♦ నలయింపంగన్. ౬౭

క. శ్రమపడుచు నింతకును నా,ప్రమదాతిలకమును మనము ♦ పడయఁగలేమై
తిమి మనకు నిట్టితఱిఁ బ్రాణములంగొను కష్టమిది త♦నంతన వచ్చెన్. ౬౮

[2]చ. పురుషవరేణ్య! లోకమున ♦ భూతగణంబులయందుఁ గాలమే
పరఁగును వీర్యమంతమయి ♦ బాగుగ నెన్నఁగ దాని కడ్డమే
ధరణిని లేదు; చూడు మిదె ♦ దర్పబలంబుల సాటిలేక ని
ర్భరశరచాపము ల్వెలయ ♦ భాసిలు నిన్నును నన్ను నిత్తఱిన్. ౬౯ 1923

తే. కాల మియ్యది వ్యసనాళిఁ ♦ గష్టపెట్టి
మోహపెట్టెడుగాదె త♦మ్ముండ! కాన
సర్వవిధభూతవితతివి♦షయమునందుఁ
[3]గాలమును మించినది యేది ♦ కానరాదు. ౭౦ 1924

సీ. అనిమొనశూరులు ♦ నతిబలవంతులు న స్త్రవిద్యావిదు ♦ లతిదృఢాంగు
లును నగువారును ♦ ఘనవిధిగతిమీఱఁ గాలంబురాఁగ నై♦కతపుసేతు
వునుబోలి నశియింతు♦రనిపల్కె; దృఢసత్యవిక్రముండయి లస♦ద్విపులకీర్తి
మంతుఁడై పౌరుష♦వంతుఁడై తగు రాముఁ డతిపౌరుషమ్మున ♦ నలరు లక్ష్మ
తే. ణుండు దీనుఁడుగా నప్పు ♦ డుండుటఁ గని
తనదుబుద్ధిని దా ధైర్య♦మున నె స్థిరతఁ
గాంచి దీనతఁబొందక ♦ క్రాలునట్లు
చేసికొని మీఁదికార్యంబుఁ ♦ జేయఁదలఁచె. ౭౧ 1925

అఱువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౭౦ - వ సర్గము.

రామలక్ష్మణులు కబంధుని హస్తములను ఖండించుట.

క. ఘనబాహుపాశములచేఁ, బెనచి తగం బట్టుకొనఁగఁ ♦ బృథ్వీశసుతుల్
తనుఁజూచుచు నయ్యిరువురు, తనచెంగట నూరకుంటఁ ♦ దగఁగని యంతన్. ౧

1 ముఖేన పరిశుష్యతా-అనిమూలము. 2 కాలస్య సుమహ ద్వీర్యం సర్వభూతేషు లక్ష్మణ-అనిమూలము. 3 నాతిభారోస్తి దైవస్య సర్వభూతేషు లక్ష్మణ-అనిమూలము.

క. దనుజుం డతఁ డిట్లనియెన్, మనుజేశకుమారులార! ♦ మానుగ మిము నా
కును దైవం బాహారము, గను జూపె, క్షుధార్తు నన్నుఁ ♦ గనుచున్ మీరల్.

క. మతి దప్పి యున్నవారే, మృతిఁబొందక యున్నవార♦దేలొకొ, మీప్రా
ణతతి యిఁకం దక్కుట యే, గతినైనన్ లేదనుచును ♦ గర్వము మీఱన్. ౨

తే. ఆకబంధుఁడు పల్కిన ♦ నాలకించి
యార్తినొందియుఁ దుదకు ధై♦ర్యంబునొంది
పౌరుషముఁ జూపనెంచి య♦ప్పటికిఁ దగిన
యట్లు హితముగ సౌమిత్రి ♦ యనియె; రామ. ౩ 1929

క. నిను నను నిఁక శీఘ్రంబున, దనుజాధముఁ డితఁడు మ్రింగుఁ ♦ దప్పక కానన్
జెనుబాహువులను రెంటిని, బనివడి నఱకుదము వేగ♦వరఖడ్గములన్. ౪ 1930

సీ. పెద్దదేహము గల్గి ♦ భీషణుండయి వీఁడు బాహువిక్రమమున ♦ వఱలి లోక
మంతయుఁ దనవశ♦మందె యుండంజేసికొనుటయేగాక యీ ♦ మనలఁగూడ
వధియింపఁగోరెడు ♦ వసుమతీశ్వర! విను [1]యశ్వమేధమునకు ♦ నంతరంబు
నుండి యవ్వలికిని ♦ నొప్పుగఁ గొనిపోవఁ బడినట్టిపశువులఁ ♦ బట్టి చంపఁ

ఆ. దగనియట్లు మనకు ♦ దర్పంబునన్ బదు, లేమిచేయలేని ♦ యిట్టివారిఁ
జంపరాదు రాజ♦సత్తమా! యనిపల్క, వారలిరువురిట్లు ♦ పలుకుకొనఁగ. ౬

క. విని కుపితుఁడై కబంధుఁడు, తనవదనము విప్పి వేగ ♦ దాశరథుల మ్రిం
గను దలఁచి లాగుకొనియెన్, ఘనబాహువు లట్టె సాఁచి ♦ గర్వము మీఱన్.

తే. దేశకాలవిధానముల్ ♦ తెలిసినట్టి
వారు గావున హృష్టులై ♦ వార లతని
బాహువుల నంసదేశంబు♦వఱకు ఖడ్గ
ధారలన్ ద్రుంచి రాఘవో♦త్తముఁడు మిగిలి. ౮ 1933

క. తనశక్తి మెఱసి యడ్డం, బన లేకయె కుడిబుజంబు ♦ నవలీలగఁ ద్రెం
చెను వీరుఁడు లక్ష్మణుఁ డా,దనుజునిదౌ సవ్యకరముఁ ♦ దా ఖండించెన్. ౯

ఆ. అమ్మహాబాహుఁ డవ్విధి ♦ హస్తయుగము
తెగుటచేఁ బెద్దయెలుఁగున ♦ దిశలు భూమి
యంబరము మాఱుమ్రోగంగ ♦ నంబుదంబు
వలెను నఱచుచు నేలపైఁ ♦ బడియె నంత. 1935

చ. దనుజుఁడు రక్తపూరమునఁ ♦ దద్దయు మున్గుచు హస్తయుగ్మమున్
దునిమినవారి దీనుఁడయి ♦ తోడనె బాగుగఁ జూచి వారి ని

---

1 క్రతుమధ్యోపనీతానాం పశూనామివ రాఘవ-అనిమూలము. అశ్వమేధక్రతావుపనీతానామరణ్యపశూనాం వధః కుత్సితఏవ-అనివ్యాఖ్య. క్రతుబాహ్యానాం క్రత్వనంగభూతానామితి యావత్-అని మహేశ్వరతీర్థులు.

ట్లని యడిగెఁ మదీయగురు♦హ_స్తములం దెగవ్రేసినట్టి మీ
రన నెవరో వచింపుఁడని ♦ యాదనుజేశ్వరుఁ డిట్లు పల్కఁగన్. ౧౧ 1936
క. విలసితశుభలక్షణముల, వెలయు సుమిత్రాత్మజుండు ♦ వినిపించెను రా
ముల చరిత మిట్లు లీతం, డలఘుత రేక్ష్వాకువంశ్యుఁ♦డై_ సత్కీ_ర్తిన్. ౧౨
క. కని మించిన దశరథునకుఁ, దనయుఁడు శ్రీరాముఁడని యి♦తనిజనులెల్లన్
మనమలరఁ బిలుతురే నీ,తనితమ్ముఁడ లక్ష్మణాఖ్యుఁ ♦ దన రెడివాఁడన్. ౧౩
క. అని యెఱుఁగుము; దనుజా! ని,ర్జనవనమున దేవశ_క్తి♦శాలియయిన యీ
ఘనుఁడుండ నితనిభార్యను, దనుజుం డొకఁ డపహరించి ♦ తరలి చనంగన్.
సీ. ఇరువుర మామె నే ♦ యిందందు వెదకుచు నిచటఁ జేరితిమి నీ♦వెవఁడ విందు
[1]తలయు జంఘలు లేక ♦ యల కబంధమువలె వక్షస్థలంబున ♦ భాసురాస్య
మమర నివ్వనమున♦యందుఁ బొర్లాడెద వేలయంచని రాఘ♦వేంద్రుననుజుఁ
డడిగినఁ బూర్వ మ♦య్యసురేంద్రుఁ డాడిన పల్కుల స్మరియించి ♦ పరమసమ్మ
తే. దమున శాపంబుతీరు కా♦లముగదా యి
దనుచుఁ బల్కెను; మీకును ♦ స్వాగతంబు
పురుషవరులార! మిమ్ము నా♦పూర్వపుణ్య
వశమునం గంటి మీరు నా♦భాగ్యమునసె. ౧౬ 1940
క. కరయుగమును ఖండించితి, రరసియె యంసములదాఁక; ♦ నవినయమున నే
పరఁగెను నాకు విరూపము, పురుషో_త్తములార! వినుఁడు ♦ పూర్వపువా_ర్తన్.

దెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - వ సర్గము.

కబంధుని పూర్వవృత్తాంతము.

క. ఓ రామ! మహాబాహూ!, సారబలా! శౌర్యసార! ♦ చంద్రేంద్రులకున్
సారసబాంధవునకు వలె,[2]నే రమ్యమచింత్యమునయి ♦ యాత్రిజగములన్. ౧
తే. విశ్రుతంబగురూపంబు ♦ వెలసియుండె
మున్ను నాకు; రఘూ_త్తమా♦ముగ్రరూప
మమరునేఁ బూర్వమీరీతి ♦ నఖిలలోక
భయదవిపులాంగమును దాల్చి ♦ వనములందు. ౨ 1943
క. తిరుగుచు వనవసతుల నా, పరమర్షుల నిందునందు ♦ భయపెట్టుచు నే
గరువముననుంటి; నొకతఱి, నరణ్యమున బహువిధంబు♦లగు మూలములన్.
తే. సేకరించుకొనన్ స్థూల♦శిరుఁడు నాఁగ
మునివరుం డొక్కఁ డరుదేర ♦ ముని గ్రహించి

---

1 భగ్నజంఘో వివేష్టసే-అనిమూలము. 2 త్రిషు లోకేషు విశ్రుతమ్-అనిమూలము.

నట్టివాని దొంగిలి నేను ♦ నతని నిట్టి
తనువుఁ బూని తిరస్కార♦మును నొనర్ప 3 1945

చ. మునిపతి కోపమూని తన♦ముందటనున్న ననుꣳ మహోగ్రభీ
తిని గలిగించు శాపమునఁ ♦ దెప్పున దగ్ధము చేయనెంచి న
న్గని యిటుపల్కెఁ గ్రూరము ని♦కామము హేయము నైనరూపమే
యనిశము నీకు నియ్యదియె ♦ యయ్యెడుఁగాక యటన్న నేనునుꣳ. ౪౫ 1946

క. మునిపతిఁ గని యిటు వేఁడితి, ననఘా! యవమతినిఁ జేసి ♦ యద్దానికిఁ బొం
దిన యీశాపమునకుఁ దుద, ననుగ్రహము చేయువలయు ♦ నార్యాయనుచుꣳ.

సీ. ప్రార్థింపఁగా ముని♦పల్కె రాముండెప్డు విజనాటవిని నీదు♦వితతబాహు
వులఁ ద్రుంచి నిన్ను ను♦జ్వలనున కాహుతి సేయునో యప్పుడు ♦ చిత్రమైన
నీశుభరూపమ్ము ♦ నెమ్మిఁ బొందంగలవనియు; నీఘోరత♦రాకృతి యెటు
వచ్చె నీకందు వా♦పల్కెద వినవయ్య [2]దనువంశజుఁడయి శ్రీ♦యనఁగఁబరఁగు

తే. వానికేఁ బుత్రకుఁడఁ జుమ్ము ♦ మానిశాప
మునను గల్గిన యీఘోర♦తనువె కాక
పరఁగె నిట్టికబంధరూ♦పము మహేంద్రు
కోపమున యుద్ధభూమి నా♦పాపముననె. ౭౫ 1948

క. సురపతితో మార్కొను ని,ర్భరశక్తియు నాకు నెట్లు ♦ ప్రాప్తించెనొ య
త్తరుణమునఁ దెల్పెదꣳ విను, పరమముని ప్రాప్తశాప♦వశమున నేనుꣳ. ౮౦

క. ఘోరాకారమును గని బ,లారాతి మదవ్యయారి ♦ యగుట నతనివే
ఘోరరణంబున నొంపఁగ, సారసజనిగుఱిచి తపము ♦ సల్పితి నంతꣳ. ౮౧

క. ఉగ్రతపంబున మోదస,మగ్రుని గావింప విధియు ♦ నమితాయువు నా
యుగ్రతపఃఫలముగ నిడె, నాగ్రహాచారంబువలన ♦ నాకుం బిదపꣳ. ౮౫

తే. కలిగె నజ్ఞానగర్వముల్ ♦ బలరిపుండు
నన్నిఁ కేమియొనర్చెడు ♦ నన్నయూహ
మదినిఁ బొంద వెసం జని ♦ మారుకొంటి
నతని నంతట నింద్రుఁ డ♦త్యాగ్రహమున. ౯౫ 1952

క. శతపర్వముల నెసంగుచుఁ, బ్రతిలేక చెలంగుచున్న ♦ వజ్రాయుధ ము
ద్ధతి వైవఁ దొడలు తలయును, జతనమునం గుక్షినురము ♦ సరగునఁ జొచ్చెꣳ.

సీ. అంతఁ గబంధుఁడ♦నై యేను జంపుమా యని యెంత వేఁడిన ♦ నమరవిభుఁడు
నిన్నుఁ జంపను బ్రహ్మ♦యన్నయమ్మాటయే సత్యమగుంగాక ♦ సంతత మన

* శ్రియా విరాజితం పుత్రం దనో స్త్వం విద్ధి లక్ష్మణ-అని మూలము. దనోః దనువంశజస్య శ్రియః శ్రీనామ్నః పుత్రం విద్ధి- శ్లో. దనుర్నామ శ్రియః పుత్ర శ్శాపా ద్రాక్షసతాం గతః-ఇతి కిష్కింధాకాండే వక్ష్యమాణత్వాత్-అని మహేశ్వరతీర్థులు.

వజ్రాయుధనిహతి ♦ బడలితిఁ దొడలును దలయు భగ్నములయ్యె ♦ లలితవదన
మట్లె యయ్యెను గాన ♦ నాహార మింకనాకు నెట్లుచిక్కును నేనిఁ ♦ కెట్లుచాల
తే. కాల మాహారమే లేక ♦ గడపనేర్తు
ననుచు వేఁడితి నామాట ♦ నాలకించి
యోజనాయతబాహువు ♦ లొసఁగె నాకుఁ
గఠినదంష్ట్రాస్య మొనరించెఁ ♦ గడుపునందె. ౧౩౪ 1954

క. ఆనేను దీర్ఘబాహులఁ, గాననమున నిందుఁ దిరుగు ♦ కరిసింహములన్
నానామృగములఁ బులులన్, నానాదిగ్గతుల నీడ్చి ♦ నములుచు నుందున్.

క. పురుహూతుఁ డప్పు డిట్లనె, నరణ్యమున కెపుడు లక్ష్మ♦ణాన్వితుఁడయి భూ
వరమణియగు శ్రీరాముం, డరుదెంచి త్వదీయవితత♦హ స్తముల నరిన్. ౧౫

క. నఱకునొ యప్పుడు స్వర్గము, నెఱిఁజేరంగలవటంచు ♦ నెమ్మిఁ బలికె ని
వ్వెఱఁ గాంచి యంతనే నీ, కఱకువనిం జొచ్చినాఁడ ♦ క్ష్మావిభువర్యా. ౧౬

ఆ. ఇట్టి వికృతవేష ♦ మేను బొంది వనంబు
నందు నిందు నేది ♦ యగపడు మది
దానిఁ బట్టుకొనియుఁ ♦ దమిమీఱఁ దినఁదగు
ననుచుఁ దలఁచుచుందు ♦ ననవరతము. ౧౬౪ 1958

సీ. మౌనివాక్యము నమ్మి ♦ కాననమున నిందుఁ దప్పక శ్రీరాముఁ ♦డెప్పుడొయొక
తఱిఁ జిక్కఁగలఁడని ♦ తలఁచుచు నుందును దీని లెక్కించుచు ♦ నేనిటఁ గడు
నీచమౌ తనువు దీ♦నిం బాయుటకు నెంచి దొరకినదానినిఁ ♦ గరము పట్టి
తినుచుందు నిష్టమై ♦ తనరుట నిట్లున్నవాఁడ; నీవారఘు♦వరుఁడవె యగు
తే. దువు; శుభంబగుఁగాక నీ♦కు వసుధేశ
యిట్టులేటికి నమ్మితి ♦ వీనటంచుఁ
దలఁతువేమొ ననుంజంప ♦ నలవిగాదు
మఱియొకని కంచు నిజముగ ♦ మౌని పలికె. ౧౭౪ 1959

క. మీఁరిద్దఱు హుతవహసం,స్కారము చేసితిరెయేని ♦ గడఁగి యవల నో
పూరుషసింహా! చక్కఁగ, నారసి మతిచేతఁ జేయ♦నగు సాయంబున్. ౧౯

క. ఒనరింతు నంతియేకా,క నేను మిత్రునిని గూడఁ ♦ గరముపదేశం
బును జేయువాఁడ మీకని, దనువంశ్యుఁడు పలుక నంత ♦ ధర్మాత్ముండున్.

క. తనతమ్ముఁడు వినుచుండం, గనె దానిం జూచి పలికెఁ; ♦ గాననమున నిం
దును గల్గు జనస్థానం, బుననుండి మఱొక్కయెడకుఁ ♦ బోతిమి మేమున్.

చ. ఇరువుర మింటలేనితఱి ♦ నెంచి దురాత్ముఁడు రావణుండు సు
స్థిరయశమొప్పు నాసతిని ♦ దెంపున గైకొనిపోయె నట్టిని

ర్జరరిపుపేరుమాత్ర మొక♦చక్కనిమిత్రునినుండి వింటి మా
పరునిస్వరూప మాతనిప్ర♦భావము వాసము నెంతమాత్రమున్. ౨౨ 1963

క. వినలేదు మేము; దుఃఖంబునఁ బొక్కుచు దిక్కులేక ♦ పొరిపొరి నిందం
దును దిరుగుచున్నవారము, వినుము పరోపకృతిఁబూని ♦ వెలయుదుముసుమా.

తే. ఇట్టి మాయందుఁ గృపయుంచు♦చే హితంబు
చాలదినములక్రిందట ♦ సామజములు
విఱుచుటం జక్కనెండిన ♦ పృథుమహీజ
శాఖలం దెచ్చి యొకచోట ♦ శ్వభ్రమొండు. ౨౪ 1965

క. లోఁతుగఁ ద్రవ్వి విధిం దగ, నీతనువు దహించెద మొగి; ♦ నీకు నిజముగా
సీతాప్రవృత్తి తెలిసిన, నే తెఱఁగున నెవ్వఁడెచటి ♦ కింతిం గొనుచున్. ౨౫

క. చనియెనొ తెలియంజెప్పుము, వనితావృత్తాంతమీవు ♦ వదలక చెప్పన్
జనుదాన నాకు శుభమౌ; [1]ఘనమూర్తి! యట్టిశుభము ♦ గావింపు మనన్.

క. దనువంశ్యుఁడౌ కబంధుఁడు, విని వాక్నైపుణిమఁ దనరు ♦ విపులేశునితో
డను మాటలాడఁ జతురుఁడు, గనుకన్ సరసోక్తు లలరఁ♦గా నిట్లనియెన్.

చ. జనవర! దివ్యమై తనరు ♦ జ్ఞానము నాకిపుడేమిలేదు కా
వున మిథిలేంద్రపుత్రికయుఁ ♦ బోయినజాడ నెఱుంగఁజాల నా
తనువు దహింపుఁ డంతటను ♦ దత్త్వశరీరము గాంచి మీకు న
జ్జనకజఁ జక్కఁగా నెఱుఁగఁ♦జాలినవాని నెఱుంగఁజెప్పెదన్. ౨౮ 1969

ఆ. కాల్పఁబడకమున్న ♦ కాంతను హరియించి
నట్టి పృథులవీర్యు ♦ నసురుఁ దెలిసి
కొనఁ దరంబుగాదు ♦ క్షోణీంద్ర! శాపదో
షమున నంతరించె ♦ జ్ఞానమహిమ. ౨౯ 1970

క. విను మస్మత్కృతపాపంబున నే యిటు లోకనింద్య♦ముగ నొప్పెడు నీ
తనువును బొందితి రామా, [2]వనజాప్తుఁడు శ్రాంతములగు♦వాహనములతోన్.

ఆ. అస్తమయము నొంద ♦ నరుగకమునుపె నన్
బల్లమందు నునిచి ♦ వహ్నిదగ్ధుఁ
జేయుఁ డవల నేను ♦ సీతహరించిన
దనుజు నెఱుఁగఁజాలు ♦ ఘను వచింతు. ౩౧ 1972

ఆ. న్యాయయుక్తమైన ♦ నడవడి గలవాఁ డ,తండు కాన నీవ♦తనిని మిత్రుఁ
గాఁ దలంపవలయుఁ ♦ గడుఁబరాక్రమశాలి,యతఁడు గాన నీకు♦నతిముదమున.

క. అనుపమసాహాయ్యంబును, బొనరుచుఁజూ; యాతఁడెఱుఁగఁ♦బోలనిస్థలముల్

---

1 శుభ కల్యాణ మత్యర్థమ్-అనిమూలము. 2 కింతు యావన్నయాత్యస్తం సవితా శ్రాంత
వాహనః-అనిమూలము.

కనఁబడవి లోకత్రయు, మున నాతఁడు మున్ను తిరిగె ◆ ముల్లోకములన్. 33

క. తనయన్నతో విరోధం,బునుగొని యెల్లెడఁ జరించెఁ ◆ బోల నతండా
దనుజుని నెఱుంగుఁజు మ్మా,తనితోడన్ మైత్రి సేయఁ ◆ దగు నీకనఘా. 34

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౭౨ - వ సర్గము.

కబంధుఁడు నిజరూపము నొంది తగినమిత్త్రుని రామునకుఁ జెప్పుట.

క. అనుచుఁ గబంధుం డాడిన, విని యావీరోత్తములు సు◆విస్తృతమౌ త
త్తనువు గిరిప్రదరంబున, కనువుగఁ దోడ్తెచ్చి చేర్చి ◆ రద్దానిఁ దగన్. ౧

క. అనలున కాహుతి చేసిరి;, దనుజుని దేహమును నాల్గు◆తట్టులఁ గాలం
గను మండుపెద్దకొఱవులఁ, గొనిచితి సంతటను రగులు◆కొనఁ జేయంగన్. ౧౫

క. లక్ష్మణుండు చేసె ◆ లలి నది యంతటఁ, జక్కఁగా జ్వలింప◆సాగె; దనుజు
మూర్తి యపుడు నేతి◆ముద్దవలెం దగి,యున్నమెదడు మిగుల ◆ నున్నకతన. ౨౫

చ. [1]అనలుఁడు మెల్లమెల్లఁగను ◆ నాతనిదేహముఁ గాల్చె నమ్మహో
దనుజుఁడు భూరిబాహుబల◆దర్పితుఁ డాచితినుండి లేచి పా
వనతరమాల్యవస్త్రముల ◆ భాసిలి ధూమవిహీనవహ్నినాఁ
దనరుచు సుందరాకృతిని ◆ దద్దయుఁ జూడ్కులకింపుఁ బెంపుచున్. ౪ 1979

చ. వెలయుచు లేచె నెంతయును ◆ వెల్గుచు నచ్ఛవిభాసురాంబరం
బుల ధరియించి యంతటను ◆ భూషణముల్ వెలయంగ హృష్టుఁడై
యలరుచు నందునుండి జవ◆మారఁగఁ బైకెగసెన్; గబంధుఁ డు
జ్జ్వలమయి హంసయుక్తమయి ◆ సాంద్రయశంబున మించుచున్న ని
ర్మలమగు వ్యోమయానమున ◆ రాజిలి దిక్కుల వెల్గఁజేయుచున్. ౫ 1980

క. తన రారుచు నాకాశం,బుననుండియె రాముఁ గాంచి ◆ ముదమునఁ బలికెన్
జనకజ యేగతి దొరకునొ, విను రామా యావిధంబు ◆ వివరింతు నీకన్. ౬

సీ. షడుపాయములు నాఁగ◆సంధివిగ్రహయానములునాసనద్వైధ◆ములుసమాశ్ర
యము నివ్వి చెలఁగు; క్ష◆మాధిపులో రామ!యవ్వానిఁబట్టియే◆యాత్మకృత్య
ములఁ జక్కపెట్టుచు ◆ నిల నేలుచుందు; రుపాయమ్ములను నేమి◆పని గల దివు
డని యందువా విన◆వయ్య యింకన్ దురవస్థ నొందినవాఁడు ◆ న్వనిభునొకనిఁ

---

1 మేదసా పచ్యమానస్య మందం దహతి పావకః. అనిమూలము.

తే. గూడికొని యంత సాధించు♦కొనుము గార్య;
మట్లె రాఘవ! నీవు భా♦ర్యాపహరణ
రూపదురవస్థ నొందుచు ♦ నీపగిదిని
నార్తి నొందినవాఁడ వ♦ట్లౌట విపుడు. ౮½ 1982

క. అనుజునితోడ మహార్తిం, గని యున్నా విట్టినీవు ♦ కడు నిడుములనుం
గని యున్నవాని సఖునిగ, నొనరుచుకొనవలయు నట్లు ♦ లొనరుపకున్నన్. ౯½

ఆ. కార్యసిద్ధి నీకుఁ ♦ గల్గునంచని యెంత, మాత్రమేని నాదు♦మదికిఁ దోఁప
కున్నయది సుమిత్ర; ♦ యొగి నట్టివానిని, జెప్పువాఁడ నింకఁ ♦ జిత్తగింపు.

క. కలఁ డొక్క వానరుఁడు ని, స్తులరూపుం డొక్కచోట ♦ సుగ్రీవుఁ డనం
జెలఁగునతం డింతకుమును, పల శక్రాత్మజుఁడు వాలి♦యను వానరుచేన్. ౧౧

ఆ. వెడలఁగొట్టఁబడియె ♦ గడుఁగోపమున; వాలి
యతనియగ్రజుండె ♦ యగునుజుమ్ము
బలయుతుండు వీరుఁ ♦ డలఘుసాహసుఁడు సు
గ్రీవుఁ డతఁడు చాలఁ ♦ గీడు నొంది. ౧౧½ 1986

సీ. పంపాసరోవర♦ప్రాంతంబునన్ వెల్గు ఋశ్యమూకాఖ్యగి♦రిన్ వసించు
చున్నాఁడు శాఖామృ♦గోత్తముల్ నల్వురు సేవింప;వీరుఁడై ♦చెలఁగుఁ గాంతి
మంతుఁడు తేజస్వి ♦ మతిమంతుఁ డతిధైర్యవంతుఁడు వినయసం♦పన్నుఁడధికుఁ
డనవరతము సత్య♦మునె పల్కునాతఁడు దక్షుఁడు ప్రాఘుఁడు ♦ దర్పబలయు
తే. తుఁడు మహత్తరకాంతియు♦తుఁడును నగును
భ్రాతయగు వాలి రాజ్యకా♦రణముఁ బూని
యతనిబలశాలిఁ బురినుండి ♦ యవలికేగఁ
దఱుము నీవలె దురవస్థఁ ♦ దత్తఱిలుచు. ౧౨ 1987

క. గిరి నివసించుచు నున్నాఁ, డరయఁగ నీకతఁడు మిత్ర♦మగుఁ జుము; రామా!
తరుణిన్ వెదకుటకును నీ, కురుహితమును గూర్చుటకును ♦ నొప్పు నతండున్.

తే. తోడు మిత్రుండు గాఁగల♦వాఁడు కాన
[1]వంతఁ గుందకు మదిని నే♦వరుస నేది
కావలసియుండునో యట్లె ♦ కార్యమగును
గాని దానిని మార్పంగఁ ♦ గాదెవరికి. ౧౩½ 1989

క. కాలము దాఁటగ నెవ్వరు, చాలరు శ్రీరాము! నీవు ♦ సరగునఁ బయనం
బై లలితగిరీంద్రంబునఁ, గ్రాలెడు సుగ్రీవుకడకుఁ ♦ గడువడిఁ బొమ్మా. ౧౪

1 భవితవ్యం హి యచ్చాపి న తచ్ఛక్య మిహాన్యథా-అనిమా.

సీ. ఇటనుండి యరిగి య♦ద్రీంద్రంబునందున్నసుగ్రీవుఁజేరి మీ♦శుభచరిత్ర
ములకు దోషంబేమి♦కలుగకుండుటకునై జ్వలియించుహుతవహు♦సన్నిధిని న
తండె సాక్షిగ నీవ♦తనితోడ సఖ్యము చేసికొనుము వానిఁ ♦ జిత్తమందు
వానరమని యవ♦మానింపరాదు సూ; వానరేశుఁడు చాల ♦ బలముగలుగు
తే. వాఁడు చేసినమేల్ మఱు♦వనిమహాత్ముఁ
డతఁడు మఱి కామరూపియు♦నార్యవర్య!
యాపదలఁ జిక్కి యితరస♦హాయమును ద
గంగఁగోరుచు నున్నాఁడు ♦ గాన నింక. ౧౮॥ 1991

క. మీరిరువు రిప్పు డాతఁడు, గోరినకార్యంబుఁ జక్కఁ ♦ గూర్పఁగలరుగా
దే; రామ యతఁడు కార్యము, తీరినను దీరకున్నఁ ♦ దీరుచు హితమున్.

ఆ. ఋక్షరజుని కాతఁ♦డౌ క్షేత్రజుఁడు రవి
కౌరసుండు వాలి ♦ వైర మూని
తఱుమ భయమునొంది ♦ తత్తఱిల్లుచుఁ బంప
చెంతనున్నవాఁడు ♦ శ్రీరఘుపతి!. ౨౦॥ 1993

క. వినవయ్య! ఋశ్యమూకం,బునఁ గాపురమున్నవాఁడు ♦ పో నీవు జవం
బునఁబోయి వనచరునితో, ధనంజయునిసాక్షి యాయు♦ధముసాక్షిగనున్.

క. శపథంబు చేసికొని యా, కపినాథునితోడ మైత్రిఁ ♦ గావింపు; మను
ష్యపలలమును దినురక్కసు, లెపుడుండెడుచోటులన్ని♦యతఁడెఱుఁగుఁ జుమీ.

క. తనబుద్ధికౌశలంబున, దనుజస్థానముల నెల్లఁ ♦ దానే యెఱుఁగున్;
వనజాప్తుఁ డెంతదనుకన్, దనకాంతులఁ బర్వఁజేయు ♦ ధరణీస్థలిపై. ౨౩॥

తే. అంతవఱకును నీలోక♦మందు నాతఁ, డెఱుఁగనట్టిప్రదేశము ♦ లెన్నలేవు;
వానరులతోడఁ గూడి ప♦ర్వతవరముల, నదులదుర్గముగుహాల నం♦తటను వెదకి.

చ. జనకజ యున్నతావుఁ గనఁ♦జాలును జుమ్మతఁ; డెంతయేని ని
న్ననుఁగొన కార్తిఁగుందు జన♦కప్రియపుత్త్రిని గాంచి రాఁగఁ బం
పును బృథుకాయులై పుడమిఁ ♦ బొల్చెడువానరులన్ సమస్తభూ
వనగిరియుక్తదిక్కులకు; ♦ వానరు లాతనియాజ్ఞఁ బూనుచున్. ౨౬॥ 1998

తే. రావణునియింట నిర్మల♦భావమలర, నున్నయట్టివరారోహ ♦ నన్నుతాంగిఁ
గాంచి వత్తురు; వానర♦కాంతుఁ డతఁడు, నీప్రియాంగనపతిభక్తి ♦ నిరతసీత.

క. విను మేరువు శిఖరాగ్రం,బునఁగాని ఫణీంద్రలోక♦మునఁగాని వసిం
చిన నేగి చంపి దనుజుల, జనకజ నీకొసఁగఁగలఁడు ♦ నరగున మరలన్. ౨౭

డెబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

౭౩ - వ సర్గము.

కబంధుఁడు రామునకుఁ ద్రోవచూపి పోవుట.

సీ. కార్యతత్త్వజ్ఞుఁడై ♦ క్రాలుకబంధుండు జనకజఁ జూడఁగాఁ ♦ జాలునట్టి
మార్గముం దెలిసి రా♦మశశాంకునకు నిట్టు లర్థయుక్తంబుగ ♦ ననియె మరల;
నిదె పశ్చిమంబున ♦ నింపగు నేరేళ్లు పనసప్రియాళువుల్ ♦ ప్లక్షవటము
లశ్వత్థకర్ణికా♦రామ్రతిందుకములు పొన్నలు చంద్రలు ♦ బొట్టుగులును
గానుగల్ మఱి యశో♦కములును గరవీరములు కదంబము *లగ్ని♦ముఖ్య, రక్త
తే. చందనంబులు వేఁపలు ♦ సరసనీల
వర్ణయుక్తంబులై చూడ ♦ భవ్యములగు
నయ్యశోకంబు లెంతయు ♦ నందముగను
గ్రాలుచున్నవి చూడు రా♦ఘవ ముదమున. ౪౫ 2001

క. ఘనశుభమార్గం బిదియే, చనునప్పుడు మీర లాకు♦జంబుల నెలమిం
గొని యెక్కిగాని బలమును, గనఁబఱచుచుఁ ద్రుంచికాని ♦ కమ్రఫలములన్.

తే. అమృతతుల్యంబు లగువాని ♦ నాశతీఱఁ
దినుచుఁ బోవంగలరు రామ! ♦ వనము దాని
దాఁటినంతటఁ బుష్పిత♦తరువరమయి
నందనారామతుల్యమై ♦ యందమగుచు. ౫ 2003

క. ఉత్తరకురుదేశమునాఁ, జిత్తమునకు నింపుఁ బెంపఁ ♦ జేయువనము ద
ళ్కొత్తెడు వేఱొక్కటి యట;, నెత్తఱినే నచటి తరువు♦లెల్ల ననిశమున్. ౫౫

సీ. సర్వకామఫలప్ర♦జంబులై మధువును గుఱియుచునుండు నె♦క్కువఁగ; ధనదు
నుద్యానమునఁబోలె♦నొగి ఋతుషట్కంబు వెలయుచునుండును♦వృక్షతతులు
భూరిశాఖలమీఱి ♦ సారఫలంబుల భారంబునన్ వంగి ♦ వారిదముల
వలెఁ బర్వతంబుల♦వలె నెల్లతావుల వఱలుచునుండు నీ♦భ్రాత యితఁడు
ఆ. వాని నెక్కికాని ♦ వసుధపైఁ బడఁద్రోసి
కాని యమృతకల్ప♦మైన ఫలని
కరముఁ గోసి నీకుఁ ♦ గడుఁబ్రీతి నీయఁగాఁ
గలఁడు; రామ! మీర ♦ లెలమి మిగుల. ౬౫ 2005

క. వనినుండి వనికిఁ బర్వత,మునుండి పర్వతమునకును ♦ బోవుచు మిగులం
గనఁదగిన యాస్థలమ్ములఁ, గనుచు నటం బోయిపోయి ♦ కడుదూరమునన్.

---

* అగ్నిముఖ్యము=జీడిచెట్టు.

తే. పంప యనుపుష్కరిణికిఁ బో♦వంగఁగలరు;
మొరపరాలందుఁ జెలువాఁరు ♦ దరులు చక్క
వెలయుచుండును [1]రేవులు ♦ లలితములయి
హెచ్చుతగ్గులు లేకయె ♦ యెసఁగుచుండు. ౧౧ 2007

క. విను మందుఁ బాఁచియుండదు, వనజోత్పలనికర మెంతొ ♦ బాగుగనుండున్
దనరారు సైకతము చక్కనిదిగ [2]హంసప్లవములు ♦ క్రౌంచకురరముల్. ౧౨

క. ఇంపగు నినదంబులచే, సొంపావహిలంగఁ దిరుగు♦చున్ గ్రీడించున్
బంపాపుష్కరిణిన్ నుతి, యింపం గలరే సుపర్వు♦లేని రఘువరా. ౧౩। 2009

చ. సురుచిరపక్షులవ్వి జల♦శుభ్రతలంబుల స్వేచ్ఛనెప్డు సం
చరణము చేయుచున్ ముదము ♦ చాలఁగఁ గాంచి వధంబనంగ నె
క్కరణియొ తామెఱుంగమిని ♦ గాంచవు మర్త్యులనుండి భీతి; నా
గురుతరపక్షివారము ర♦ఘుప్రవరా! [3]ఘృతపిండతుల్యముల్. ౧౩। 2010

క. ఇరువురు భక్షింపంగల, రరయుచు లక్ష్మణుఁడు పంప♦యందు బలమునం
బరఁగుచు బహువిధ[4]కంటక,విరహితములు నగుచు నెప్డు♦వెలయుఝషములన్.

సీ. చొఱమీలనదములం♦చుం బరంగిన మీలబాణములం జంపి ♦ త్వక్పలాశ
ములఁ బుచ్చి యాయసం♦బులగుసాధనములఁ గ్రుచ్చిపక్వముచేసి♦కూర్మితోడ
[5]భక్తితోడను భుజియిం♦పం బెట్టఁగలవాఁడు నీవు యథేచ్ఛము♦నెఱి భుజించు
చుండఁగా నీతఁడు ♦ నొగిఁ బుష్పసంచయంబులపయి వ్యాపించి ♦ నళినవాస
తే. నలుగుబాళింపఁ బాపవి♦నాశకమయి, నాతిశీతలమయి రోగ♦భీతి నడఁచి
స్వచ్ఛరౌప్యస్ఫటికముల ♦ ట్లలరుచున్న, పంపజలమును సరసిజ♦పత్త్రములను.

క. కొనివచ్చి యీయఁగలఁ; డో, మనుజేంద్రా! స్థూలములయి ♦ క్ష్మాభృద్గుహాలం
దును శయనించుచుఁ దిరుగుచు, వనముల వృషభములరీతి ♦ ధ్వనులలరంగన్.

ఆ. సుందరంబు లయిన♦పందులు జలపాన
మునకుఁ బంప కెలమిఁ ♦ గనుచు రాఁగఁ
గాంచఁగలవు! స్వేచ్ఛఁ♦గా నీవు సాయాహ్న
మందుఁ దిరుగుచుండి ♦ యాతరువులు. ౧౫। 2014

---

1 సమతీర్థా మశైవలామ్ - అనిమూలము. సమతీర్థాం = సమానతీరప్రదేశాం-అని వ్యాఖ్య.
2 తత్రహంసాః ప్లవాః క్రౌంచాః-అనిమూలము. ప్లవాః మండూకాః హంసభేదాః-అనివ్యాఖ్య.
3 ఘృతపిండోపమాన్ స్థూలాన్-అనిమూలము. 4 కంటకవిరహితములు = ముండ్లులేక మన్న
గా నున్నచేఁపలు. 5 తవ భక్త్యా సమాయుక్తో లక్ష్మణః-అనిమూలము.

క. విరిసిన పుష్పచయంబుల, ధరియింపఁగ వానిఁజూడఁ ♦ దత్పుష్కరిణీ
నిరుపమశీతలజలములఁ, బరికింపఁగ దుఃఖమడఁగు ♦ భద్రము గలుగున్. ౨౦

క. తిలకముల నక్తమాలక, ములఁ బుష్పసుశోభితముల ♦ ముగ్ధసరసిజం
బుల మఱియు వివిధపుష్పం, బుల నుత్పలములను జూడఁ♦బోవున్ వెతలున్.

క. విను రామ! యచటిపూవులఁ, దనివారఁగఁ గోసి తాల్పఁ♦ దగువాఁడెవఁడున్
గనఁబడఁడు [1]వాఁడ వవి యు,ర్విని రాలవు క్రొత్తపూల♦విధమున నుండున్.

సీ. అచట మతంగమ♦హర్షికి శిష్యులౌ మునిసత్తములు సమా♦ధిని గనుచును
దగువారలుండి రా♦తాపసుల్ గురునిమిత్తము వన్యవస్తువి♦తతిని గొనుచుఁ
జను నప్డు తద్భార♦మున శ్రమమొందంగఁ దద్దేహములనుండి ♦ ధరణిఁబడిన
స్వేదబిందువులెల్ల ♦ విమలతపోబలంబున నప్పుడయ్యెను ♦ బుష్పములుగ
తే. వాయువశమున బిందువుల్ ♦ పాదపములఁ
బడి సుమంబులుగానయి ♦ వారిమహిమ
చేత నశియింపకున్నవి; ♦ క్షితిని బాసి
వారు సురపురి కరిగిరి ♦ శ్రీరఘువర!. ౨౩ 2018

క. విను వారలపరిచారిక, యును జిరజీవినియు నియత♦యును నయి మహిమన్
దనరారు శబరి యనుసతి, కనఁబడియెడు నందు నీకుఁ ♦ గమ్రగుణాఢ్యా. ౨౪

క. గురుసేవాధర్మంబున, నిరతము సంసక్తిగలిగి ♦ నెఱిఁ దగునదియున్
సురపతిసము భూతాళికిఁ, బరివంద్యుని నిన్నుఁ గాంచి ♦ స్వర్గముఁ జేరున్.

క. ఓరఘువర! యాపంపా, తీరమునం బశ్చిమంపుఁ♦దెరువునఁ జనుదే
నారయఁ గల వృత్తమ్మై, యేరికిఁ గనఁబడక యున్న ♦ యింతియుటజమున్.

క. వని నందు ఋశ్యమూకం, బనుపర్వతమందు బహువి♦ధాయతగజముల్
దనరెడు నాద్విరదము లా, వనమును జొరఁజాల వెట్టి♦భంగిని నైనన్. ౨౭

చ. వనము మతంగుశక్తివిభ♦వంబునఁ గల్పితమయ్యెఁ గాన న
వ్వనిఁ జొరఁజాల వేనుఁగులు ♦ వాసవునందనసన్నిభంబుగాఁ
దనరుచు నిర్ఝరోపవన♦ధర్మములం దగి పెక్కుపక్షులొ
ప్ప నెగడు నావనంబునను ♦ బాయుచు దుఃఖము హాయిఁ గాంచుచున్. ౩౦

క. నీవుండఁగలవు రామా;, యావని విహరింపఁగలవు ♦ హర్షంబున నీ

1 నచలైర్మ్లానతాం యాంతి-అనిమూలము.

[1]తావర! పంపకు ముందటఁ, బావనమా ఋశ్యమూక♦పర్వత మలరున్. 30½

ఆ. అందు భూరుహంబు♦లమలపుష్పంబుల
నలరుచుండు; మఱియు♦ [2]హస్తిశిశువు
లరసి కాచుచుంట♦ నారోహణమునకు
మిగులఁ గష్ప మద్ది♦ మేదినీశ. 31 2025

సీ. పూర్వకాలంబున♦ భువననిర్మాతయా బ్రహ్మయు నీదివ్య♦పర్వతవర
మెక్కి హేతువుఁ బట్టి♦ యుర్విఁ బ్రఖ్యాతినిఁ గాంచునం దనుదాన♦చించె నద్ది
యేదందువా? విను♦ మెవ్వఁ డయ్యద్రిశిఖరముపై నిదురించు♦కాలమందు
ధనము నెద్దానిఁ బొం♦దినయట్లు కలఁగాంచు దానిని మేల్కాన్న♦తరుణమందుఁ
ఆ. దష్పకుండఁ బొందు♦ నప్పర్వతంబున
మఱొకమహిమ గలదు♦ మానవేంద్ర!
యఘయుతుండు విషమ♦మైనయాచారంబు
గలుగునాతఁ డెక్కఁ♦గాఁ దగండు. 33 2026

క. పాపిష్ఠుఁడు విషమంబయి, యేపగిదిన్ మెచ్చుకొనఁగ♦నే దగక ధరన్
గాపురుషహితముగాఁ దగి, చూపట్టెడు నాచరణము♦ శోభనమనుచున్. 33½

తే. ఎవఁ డనుష్ఠించునో యాతఁ♦ డీయిరువురు
దాని నెక్కినవారి ని♦ద్రగనునప్డు
దానవులు పట్టి వధియింత్రు;♦ జానకీశ!
మానివనమునఁ గల ద్విప♦మండలంబు 34 2028

క. పంపాసరసునఁ బమిఁ గ్రీ, డింపం బర్వతము నచ్చ♦టికిఁ జేరువయై
పెంపారుట నాధ్వని యట, నింపుగ వినఁబడుచునుండు♦ నెల్లెడ రామా. 35

క. జలధరవర్ణంబులఁ దగి, బలవంతములైన యచటి♦వారణములు మా
ర్మలయుచు నన్యోన్యహతిం, గలఁగుచు రక్తమ్ము ధార♦గాఁ గాఱంగన్. 35½

తే. వేఱువేఱుగఁ బోవుచు♦ విహారణంబు
నలుపుచుండును నావన♦స్థలులఁ దిరుగు;
నాగజంబులు పంపయం♦దమలమగుచు
నవ్యయము శీతమును నగు♦ నప్పు లాని. 36½ 2031

1 ఋశ్యమూకశ్చ పంపాయాః పురస్తా త్పుష్పితద్రుమః. అనిమూలము. 2 శిశునాగాభి రక్షితః-అనిమూలము.

క. వనముల కేగు సుఖంబుగఁ; గనఁబడు ఋక్షతతి వ్యాఘ్ర♦గణమును *నీలం
బునుబోలి కాంతినొప్పుచు, ననయము జయశీలము నగు ♦ నారురుగణముల్.

చ. కనుఁగొన శోకముల్ వదలి ♦ కాంతువు శర్మము; రామ! యాగిరిన్
బెనుశిలచేతఁ గప్పఁబడి ♦ పెద్దదిగా గుహయొండు వెల్గు నె
వ్వనికిని నందుఁ జొచ్చుటది ♦ భారము; దానికిఁ దూర్పువాకిటన్
గనఁబడుచుండెడిన్ స్వాద మ♦ఖండఫలద్రుమతీరభూమియై. ౩౯ 2033

తే. మృగగణంబులు పెల్లుగ ♦ మెలఁగుచుండ
శీతలోదక మెంతయుఁ ♦ జెలువు గులుక
నొప్పుచుండును మడుఁగది ♦ యురుతరమయి
యాగుహన్ వానరచతుష్క ♦ మాశ్రయింప. ౪౦ 2034

క. ఉన్నాఁడొగి సుగ్రీవుం, డున్నతగిరిశృంగమందు ♦ నొకవేళ సతం
డన్నలుగురతోఁ దిరుగును, గ్రన్నన నీవేగు మనియెఁ ♦ గమ్రోక్తులతోన్.

సీ. బలశాలియైన క♦బంధుఁ డిట్లారామలక్ష్మణులకుఁ జెప్పి ♦ లలితపుష్ప
మాలికాయుతుఁడయి♦ మార్తండునింబోలి వెలుఁగుచు శ్రీరామ♦విభుననుజ్ఞఁ
గొన నాకసంబునఁ ♦ గొంత నిల్చి వెలింగె; రామలక్ష్మణులంత ♦ నామహాట
వినిఁ గాంచఁ బయనమై ♦ వియదంతరంబున నున్నమహాభాగు♦నురుకృపాఢ్యు
తే. నాకబంధు సమీపించి ♦ యరుగవచ్చు, నింక నీవని; రప్పుడా ♦ యిరువురఁ గని
కార్యసిద్ధ్యర్థమై మీరు ♦ గదలుఁ డనుచు, బలికి ప్రీతిననుజ్ఞ వా♦రలునొసంగ.

క. అరుగందలఁచి కబంధుం, డురుదివ్యాకృతిని మిగుల ♦ నొంది తనురుచిన్
సరసిజమిత్రునిఁ బోలుచు, సురపథమునఁ గొంతయరిగి ♦ సుగ్రీవునితోన్. ౪౧

తే. మైత్రిఁ దప్పక సేయుమా ♦ మానవేంద్ర
యనుచు రామునిఁగాంచి యా♦యద్రికరుగఁ
దగినమార్గంబుఁ జూపి యో♦ధన్యచిత్త!
సఖ్యమును జేయుమనిచెప్పె ♦ సరసరీతి. ౪౨ 3038

డెబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

* నీలకోమలకప్రభాన్, రురూనపేతాపజయాన్-అని మూలము. నీలకోమలకప్రభాన్= నీలరత్నవన్నోజ్జ్వలప్రభాన్-అని వ్యాఖ్య.

౭౪ - వ సర్గము.

-రామలక్ష్మణులు శబరిని జూడఁబోవుట.-

చ. ధరణివరాత్మజన్ము లటఁ ♦ దాను కబంధుఁడు చూపుఁ ద్రోవ స
త్వరముగఁ బశ్చిమంపుదెసఁ ♦ బట్టియె పంపను గూర్చిపోయి; రా
ధరణిధరంబులం బెరసి ♦ తద్దయుఁ దేవియఁబోలె నొప్పు నుం
దరఫలరాజితో నెనఁగు ♦ తద్వనవృక్షగణంబుఁ జూచుచుక్. ౧ 2039

ఉ. వాలిసహోదరుం గనెడు ♦ వాంఛయె పైకొనఁబోయి; రంత నా
శైలములందుఁ బోవుచును ♦ జయ్యనఁ బంపకుఁ బశ్చిమంబునక్
ప్రాలినభూతి నొప్పుశట ♦ వర్యముచేరి యటం ద్రియామనుం
జాలశ్రమంబునం గడపి ♦ చయ్యన లేచి యొకింత దవ్వునక్. ౩౪ 2040

ఆ. శబరి యాశ్రమంబుఁ ♦ జక్కఁగ నొప్పెడు
దానిఁ గాంచి వృక్ష♦తతులు నిండ
వెలయుచుండ మిగుల ♦ వింతగఁ దగుదానిఁ
గనుచుఁ బోయి శబరిఁ ♦ గాంచి రంత. ౫ 2041

సీ. యోగసిద్ధింబొంది ♦ యున్నయాశబరియు వారలఁ గని లేచి ♦ భక్తిమీఱ
నంజలి ఘటియించి ♦ యారాముపాదారవిందములకు మ్రొక్కి ♦ *వేడ్కబుద్ధి
విభవంబు మించఁగ ♦ వెలయులక్ష్మణునకు నభివాదనముసేసి ♦ యర్ఘ్యపాద్య
ములను నాచమనీయ♦మును యథావిధి నిచ్చె; నంత వ్రతంబుల ♦ నాచరించు
తే. చున్నసన్న్యాసిని శబరి ♦ నొక్కరీతిఁ
గాంచి రాముండు పల్కె ని♦కాను మోద
మలరుచుండఁ దపస్వినీ ♦ యఖిలనియమ
విఘ్నములను జయించితి♦వి గద నీవు. ౭౫ 2042

క. నీతపము వృద్ధినొందుచుఁ, జేతోముద మలరుచుండఁ ♦ జేసెదుఁగాదే
యాతతకోపాహారము, వేతతి బాధింపకుండ ♦ నే గడుఁబూన్కిక్. ౮ 2043

ఆ. నిగ్రహించుకొంటి♦వా గ్రమంబున సువ్ర
తములఁ జేసినావె ♦ తన్వి! లలిత
భాషిణీ! మనంబు ♦ భవ్యసుఖమ్మున
నలరుచుండుఁగాదె ♦ యనవరతము. ౯౫ 2044

క. గురుశుశ్రూషయు సఫలతఁ, బరఁగుంగదయనుచు నడిగె;♦భవ్యమతియు యో

---

* లక్ష్మణస్య చ ధీమతః-అనిమూలము.

గరతపస్వాంతయు సిద్ధయు, నిరతము సిద్ధాభినుతుల ♦ నెగడుచు భక్తిన్. ౧౪

తే. పూర్ణముగ నుండుమనమునఁ ♦ బొలుచుచున్న
శబరి రామునిముందట ♦ సంతసమున
నిలిచి రాముండు తన్నిటు ♦ పలుక మరలఁ
బలికె; రాఘవ నినుఁజూడఁ ♦ గలిగెఁ గాన. ౧౦ 2046

[1]సీ. నాతపస్సుఫలించె ♦ నాయొసర్చినతపంబంతయు సఫలమై ♦ యలరె నిపుడు
గురువులు నాచేతఁ ♦ బరిపూజితులెమైరి పురుషకుంజర! దేవ♦పుంజమందు
నుత్తముఁ డగువిష్ణు ♦ వి త్తతి నీవౌట నిన్నుఁ బూజించుట ♦ నెఱీనుదీయ
జన్మ మియ్యదనున ♦ సఫలమైనది బ్రహ్మపదము సిద్ధింపఁగ ♦లదు మహాత్మ!
తే. శత్రుసూదన! నీదగు♦సౌమ్యవీక్ష
ణమునఁ బరిశుద్ధనైతిని ♦ నమఃతావ
కప్రసాదమునఁ దగ న♦క్షయములైన
లోకములఁ బొందెదనుసర్వ♦లోకవిదుత. ౧౩ 2047

క. నీయాచార్యులతోడుత, నే యేలొకా పోవనైతి ♦ వీనని యనుదో
నాయాచార్యులు మత్సే, వాయత్తులు చిత్రకూట♦మం దీవు తగన్. ౧౩౪

తే. వాసమొనరింపవచ్చిన♦యానమయము
నందె యతులప్రకాశంబు♦నంది వెలయు
వ్యోమయానంబులను నెక్కి ♦ యుద్గమించి
రిచటనుండి దివంబున ♦ కెలమి మిగుల. ౧౮ 2049

తే. బహుళధర్మజ్ఞులయి మహా♦భాగులైన
యామహార్షులు ననుఁ గాంచి ♦ యనిరి; రాముఁ
డింతిరో నినుఁజూడఁగ ♦ నెంతొపావ
నమగు నీయాశ్రమమునకు ♦ నమలకరుణ. ౧౫ 2050

సీ. రాఁగలం డప్పుడా ♦ రాముని లక్ష్మణు నతిథిసత్కృతులను ♦ నాశ్రమంబు
నందుండునట్లు చే♦యంగనౌ నీవంత నామహాత్ముని రాము ♦ నమరపూజ్యుఁ
గనుఁగొని నిరుపమ ♦ మనఁబడులోకాళి నొందఁగాఁ గలవని ♦ యొప్పఁబలికి
చనిరి; పూరుషసింహా! ♦ విను నేను నీకొఱకై పంపయొడ్డుల ♦ నలరుచున్న
ఫలమూలములు నింకఁ ♦ గల వన్యవస్తువులను వానిమాధుర్య♦మును దగంగ
ఆ. ననుభవమున నెఱిఁగి ♦ యాసక్తిఁ బదిలంబు
గాఁగ నుంచినాను ♦ నాఁగ; ధర్మ

1 అద్య ప్రాప్తా తపస్సిద్ధి స్తవ సందర్శనా న్మయా, అద్య మే సఫలం తప్తమ్-అనిమూలము.

మతి రఘుప్రవీరుఁ ♦ డతివ విజ్ఞానము
నకును వెలియెగాక ♦ ప్రకటమతిని. ౧౮ 2051

క. తనరారుచుండుటం డగఁ, గనుఁగొని యిట్లనియె; నేను ♦ గానఁ గబంధుం
డనువానివలన మహిమం,బునఁడగు నీగురునిశక్తిఁ ♦ బోలఁగ వింటిన్. ౧౯౼

క. దానిం బ్రత్యక్షంబునఁ, గానం గోరెదను జూపఁ♦గా నీవు మతిం
బూనినఁ జూచెద ననఁగా, నా నెలఁతయు రామునోట ♦ నప్పలుకిటులే. ౧౯౼

తే. వెడలినంతనె వారిక♦ప్పుడు మహావ
నమును నంతయుఁ జూపె; నె♦య్యమున నంత
రామునిం గాంచి పలికె నా♦రమణి, రామ
ఘనజలదమట్లు నల్లఁగాఁ ♦ గానఁబడుచు. ౨౦ 2054

క. మృగపక్షిసమాకులమై, పొగడొందంబడెడుదీనిఁ ♦ బొలుపుగఁ గనుమా
సొగసుగఁ దగు నీకానన,ము గణింపంబడు మతంగ♦మునివనమనుచున్. ౨౧

తే. మంత్రవన్మానిమంత్రస♦మ్మానితమగు
యజ్ఞమును నాగురూత్తము ♦ లమలధిషణు
లిచ్చుటం జేసియున్నార; ♦ లివిగొ దేవ
పూజకుందగు స్థానముల్ ♦ పూజ్యములయి. ౨౨ 2056

ఆ. పశ్చిమంపుదెసను ♦ బరఁగు మిట్టఁగఁజూడ
వయ్య! నేను మిగుల ♦ నాదరమున
సేవసేయుచున్న ♦ నావరమానులు
[1]శ్రమవికంపహస్త♦జలజములను. ౨౨౼ 2057

క. వీనిం బూజలఁ దన్పిరి;, భూనాథా! వారితపము ♦ పొలుపున నవి యీమా
మానులు చనినను నిప్పటి, కైనను బ్రతిలేనికాంతి ♦ నఖిలహరితముల్. ౨౩౼

క. తమకాంతి వెలయఁజేయుచు, విమలములై కానఁబడెడు♦వేద్కుం గనుమా
యమలవ్రతముల నుపవా, సములను గడునలసి పోవ ♦ శక్తియె లేమిన్. ౨౪౼

క. గురువులు మనసునఁ దలఁపన్, సరిత్పతుల సప్తకంబు ♦ సరగునఁ దానే
పరుగెత్తి వచ్చియున్నది, సరసిజమిత్రాన్వవాయ♦జలధిశశాంకా. ౨౫ 2060

క. కనుమా సప్తాబ్ధులలో, మునింగి వృక్షములమీఁద ♦ మునులాఱఁగ వై
చినవల్కలములు వారల, తనుసంగతివలన నింత♦దనుకను నక్లే. ౨౫౼ 2061

తే. ఎండకున్నవి చూడుమా ♦ యిదిగొ వారు
సురలఁ బూజింప నుత్పల♦సుమము లితర

---

1 శ్రమా దుద్వేపిభిః కరైః-అనిమూలము.

పుష్పములు చేర్చికట్టిన ♦ పూలదండ
లిప్పటికి వాఁడకున్నవో ♦ యినకులేశ. ౨౭ 2062

చ. వనమును దీనినంతయును ♦ బాగుగఁ గంటివి దేవసన్నుతా
వినఁదగుదానినంతయును ♦ వింటివి దేహము దీనినింక నీ
యనుమతిఁగాంచి వే విడువ ♦ నాత్మను గోరెద; నాశ్రమంబిదే
మునులదొ నేను నెట్టిముని♦ముఖ్యులసేవలొనర్చుచుంటినో. ౨౮ 2063

ఆ. ఆత్మవేత్తలైన ♦ యామానివర్యుల
చెంతకరుగఁదలఁతుఁ ♦ జిత్తమందు
ననుచు ధర్మయుక్త♦మును సమంచితమునౌ
శబరివాక్యము విని ♦ స్వాంతమందు. ౨౯ 2064

ఆ. మాయయేమిలేక ♦ మానిని పల్కుటా
శ్చర్యమనుచు నెంచి ♦ సంతసమ్ముఁ
గాంచె రాముఁ డనుజ♦కలితుఁడై యంతట
సంశ్రితవ్రతయగు ♦ శబరిఁ గాంచి. ३० 2065

క. పలికెను రాముం డిట్లని, విలసితభక్త్యతిశయమున ♦ విధిగా ననుఁ బూ
జలఁ దన్పితి వికఁ నీమదిఁ, గలచోటికిఁ బొమ్ము హాయి♦గా నోశ్రమణీ. ३१ 2066

సీ. అనిరాముఁడాడిన ♦ నంతట జడలను దాలిచి వల్కల♦ధారణమ్ము
గావించి యజినముల్ ♦ గైకొనియున్న యావృద్ధనారీమణి ♦ యెలమి రాము
ననుమతిఁగొని, యట ♦ నాముహూర్తమునందె జీర్ణశరీరంబు ♦ క్షితిని విడువఁ
దలఁచి యగ్నిని వేల్చి ♦ తదవసరంబున జ్వలియించుచున్నట్టి ♦ జాతవేద

తే. సునివలెఁ దివ్యమౌదేహ♦మును ధరించి
దివ్యలోకము నొందెను; ♦ దివ్యభూష
ణాళి ధరియించి దివ్యమా♦ల్యముల గంధ
మునఁ జెలంగుచు దివ్యవ♦సనముఁ గట్టి. ३३ 2067

క. కనుఁగొనఁగాఁ దగి విద్యుత్తును బోలి ప్రదేశమద్ది ♦ తోడనె వెలుఁగం
గను బొలిచె; నంత శబరియు, ఘనపుణ్యాత్ములగు మాని♦కాంతులు వారల్.

ఆ. విహరణంబుసేయు ♦ విమలసంస్థానంబుఁ
దా సమాధియోగ♦భాసమాన
మహిమఁ జూఱఁగొనియె ♦ మానిని శ్రీరామ
భక్తిపరత మాని♦భక్తినిరతి. ३४ 2069

డెబ్బదినాలుగవ సర్గము సంపూర్ణము.

౭౫ - వ సర్గము.

-ఞ్ఞ రామలక్ష్మణులు పంపాసరస్సునకుం బోవుట. ఞ్ఞ-

క. తన తేజంబున వెలుఁగుచు, వనితామణి శబరి దేవ♦వాసాప్తంబై
తనరారు లోకమునకుం, జనినంతనె యనుజుతోడ ♦ క్ష్మాపతి మదిలోన్. ౧

క. చింతించె; ధర్మమతి య,త్యంతమహాత్ము లగువారి♦తల్లజుల మహో
దంతంబుఁ దలఁచి యేక,స్వాంతుఁడు హితవాదియునగు ♦ సహజునిఁ గనుచున్.

సీ. పలికె నిట్లని సౌమ్య! ♦ పరమాద్భుతములగు
పుష్పఫలాదులు ♦ పొదల నఖిల
తీర్థసమాగమ♦దివ్యదర్శనములు
వెలయ నాశ్చర్యంబుఁ ♦ గొలుపుచున్న
యీయాత్మవిదులదై ♦ యెసఁగునాశ్రమమును
గంటి మీయది మృగ♦గణము పులులు
విశ్వాసమును బొంది ♦ వేడుక విహరింప
బహువిధవిహగముల్ ♦ పరఁగుచుండఁ

ఆ. జెన్నుమీఱుచున్న ♦ దెన్నదానివిభూతి
సాగరౌఘరూప♦చారుతీర్థ
ములను నిందు శాస్త్ర♦మునఁ జెప్పినట్టులే
మునిఁగితిమి ప్రియంబు♦గను విధిగను. ౪ 2072

క. పితృతర్పణ మొనరించితి, మతిశయశుభమలరు నింక ♦ నాయాయశుభ
ప్రతతి నశించెను లక్ష్మణ!, కృతకృత్యంబైనయట్లు ♦ హృదయంబలరెన్. ౫

క. నరకుంజర! విను మిత్రని, కరలాభాదికము తోఁపఁ♦గాఁ జొచ్చె మదిం
గరము జవంబున రమ్మా, పరికింపం బ్రియము నొసఁగు♦పంపకు నింకన్. ౬

క. చనవలయు ఋశ్యమూకం, బను శైలము దానిచెంత ♦ నలరెడు నందే
వనజాప్తపుత్త్రుఁడును ధ,ర్మనిరతుఁడౌ కపిసమూహ♦రాజు వసించున్. ౭ 2075

క. అగ్రజువలని భయమ్మున, సుగ్రీవుఁడు కపిసమూహ♦శూరచతుష్కం
బుగ్రాకృతి వెలయంగ స,మగ్రప్రేమమునఁ గొలువ ♦ ననిశంబుండున్. ౮

క. వానరవృషభునినాతనిఁ, గానం ద్వరపడెడు మదియుఁ ♦ గావలయుఁగదా
జానకి వెదకెడుపని యా,వానరపతివలన ననుచుఁ ♦ బలుకఁగఁ బిదపన్. ౯

సీ. ధీరుఁడౌ రాముఁడీ♦తీరునఁ జెప్ప లక్ష్మణుఁ డాతనిం జూచి ♦ నరగ మనము
పంపాసరస్సు ని♦లింపవర్ణితమును గనఁగఁబోవుదము నా♦మనముఁగూడఁ

ద్వేడపడియెడునని ♦ పలికె; నంతట నరిసూదనుండగు రామ♦మేదినీశుఁ
రనుజునిఁగూడి యా♦యాశ్రమంబుననుండి వెడలి పంపకుఁబోయె ♦ వేడుకలర

తే. నంతరాముఁ డుదారజ♦నాళిసేవి
తమయి నానామహీజల♦తాప్రకీర్ణ
మగుచుఁ బానీయజలపూర్ణ ♦ మగుచు నలరు
పంపఁ గనుఁగొనె దూరభూ♦భాగమందు. ౧౧౪ 2078

సీ రక్తపద్మంబుల ♦ రక్తసౌగంధికంబుల నెఱ్ఱనై తెల్ల♦గలువగములఁ
దెల్లనై, కువలయ♦దీప్తుల నల్లనై, బహువర్ణచిత్రకం♦బళమురీతిఁ
బలువన్నె లొప్పాఱ ♦ వెలయుచు నుండె; నాపంపను దూరభూ♦భాగమందె
కని దానిచెంతనే ♦ క్రాలునుతంగసరస్సునాఁ దనరారు ♦ హ్రదమునందు

తే. స్నానమును జేసె నుత్పల♦సరసిజముల
నరుణపంకజకువలయా♦ద్యమలసుమవి
తతిని జెన్నారి కుసుమితా♦యతరసాల
వనములందగు పంపను ♦ గనియె మఱియు. ౧౧౫ 2079

సీ. బర్హినాదప్రతి♦ధ్వనితమై తిలకముల్ దానిమ్మచెట్లును ♦ దంతధావ
నము లేఱుమద్దులు♦సుమయుక్తకరవీరములునుబున్నాగముల్ ♦ముదముఁగూర్చు
మాలతీకుందగు♦ల్మములు వటద్రుమములు నిచుళాశోక♦ములును సప్త
పర్ణముల్ కేతక♦పాదపంబులు పూవుగురివిందలును మఱి ♦ తరువులెన్నొ

ఆ. తను నలంకరింపఁ ♦ దగుభూషణంబుల
వెలయు నొక్కరమణి♦విధముతోఁప
నలరు పంపఁ గాంచి ♦ యారామలక్ష్మణుల్
దానిచుట్టునున్న♦తరునికరము. ౧౧౬ 2080

క. కనుచుఁ దానిం జేరిన, వనముం గని; రద్దిపూల♦వరుసలచేతన్
గననై విపులద్రుమమై, తనరారుచునుండెఁ గిర♦తతులెల్లెడలన్. ౧౧౭ 2081

తే. పలుకుచుండెఁ గోయష్టిక♦ములు నెమిళ్లు
బెగ్గురులు నింకనుం బెక్కు♦విధములైన
పక్షులుం గూయుచుండె; గో♦ప్పకును దగిన
*వనముఁ గని తత్తఱిలకయె ♦ వారు వేగ. ౧౧౮ 2082

క, హెచ్చరికలతోఁ బోయిర, దెచ్చటఁ బంపాసర స్స♦హీనజలములన్
ముచ్చటఁ గొలుపుచుఁ జల్లఁగ, నచ్చరలకుఁ బ్రీతికొలుపు♦నట్టులె యమరున్.

* తతో జగ్మతు రవ్యగ్రా-అనిమూలము.

సీ. అచ్చటికేగి [రం♦కవనీజరత్నముల్ తిలకపున్నాగవ♦కుళకుజములు
మఱియు నశోకద్రు♦మంబులు చెలఁగంగ] నానాపత్త్రిస్వ♦నంబు లోలయ
హార్షదమై యుండ ♦ నద్దానిఁ గాంచిరి రాముఁ డంతట వృక్ష♦రాజి వెలసి
సరసులఁ జెలువాఱి♦పరఁగు భూమినిఁ గాంచి కామాభితప్తుఁడై ♦కడుజవమునఁ
తే. బంపకేగెను నది పుష్ప♦వారవితత
వనములను సాలచంపక♦వ్రజములను ద
గంగఁ గ్రాలుచు షట్పదౌ♦ఘములు మూఁగి
యుండ సిరులొప్ప నతులప్ర♦భోజ్జ్వలమయి. ౨౨ 2084

తే. స్వచ్ఛమై స్ఫటికంబునాఁ ♦ బరఁగునీట
నొప్పుచున్ మృదువాలుక ♦ యొప్పుగులుకఁ
బద్మసౌగంధికంబులు ♦ పర్వ యలర
నందమైయుండఁ గాంచి పం♦పాహ్వయమును ౨౩ 2085

క. ఋతవిక్రముఁడౌ రాముం, డతులమనీషం జెలంగు ♦ ననుజునితో ని
ట్లు తగం బల్కెను; ధాతు,ప్రతతి నలంకృతము పుణ్య♦పర్వత మిచటన్. ౨౪

క. వరపుష్పితపాదపమై, యరుదుగఁ దా ఋశ్యమూక ♦ మనుపేరున భా
సురరూప మలరఁ గలదని, పరమస్వాంతంబుఁ దగఁ గ♦బంధుఁడు పలికెన్. ౨౫

సీ. ఇట ఋక్షరజుఁడన ♦ నెసఁగుమహామతి వానరుతనయుఁ డ♦వక్రవిక్ర
మాఢ్యుఁడు సుగ్రీవుఁ♦డనువాఁడువసియించుఁబురుషకుంజర! నీవు♦ పొమ్ము వాన
రేంద్రునిచెంత కం♦చిరితిఁ బల్కుచు; సత్యవిక్రముఁడగు ♦ సహజు మరలఁ
గాంచి యిట్లనియెను; ♦స్త్రీ రాజ్యమెల్లను బోఁగొట్టుకొని దైన్య♦పూర్ణుఁడనయి
ఆ. జనకజాతఁ జూచు♦కొని వానిమఱచియొ
యుంటి నట్టిసీత ♦ జంటఁ బాసి
యసువులెట్లు నిలుప♦నగు లక్ష్మణా! యిఁక
ననియె నిట్లు మన్మ♦థార్తినొంది. ౨౬ 2088

క. ఘనతరశోకంబునఁ దన, తనువెల్లన్ వడఁకుచుండఁ ♦ దాఁ బలికెడువా
క్యనిచయము వినెడులక్ష్మణుఁ, గని చెప్పి మనోజ్ఞమగుచుఁ ♦ గనఁబడుదానిన్.

చ. సరసును బంపనాఁగ ముని♦సన్నుతిఁ గాంచినదానిఁ జూడఁగా
నరిగెను స్నానమాడ; వితత♦తావనినుండియె వచ్చి చాల భీ
కరపథ మొప్పఁగా జలము ♦ కన్పడనట్టి కబంధకాననం
బరుదుగ దాఁటి కాననము ♦ లందముగాఁ దగుపక్షివారముల్. ౨౭ 2090

తే. వెలయుచుండఁగఁ జూడంగ ♦ లలితమగుచు
శీతలాంభస్సుల౯ మించి ♦ చెలఁగి భద్ర
దాయకంబగు పంపాఖ్యఁ ♦ దగుసరస్సుఁ
గాంచె రాముఁడు కొంతదుః♦ఖము తొలంగ. 30

డెబ్బదియొకవ సర్గము సంపూర్ణము.

శా. ఓంకారప్రియరూప, యోగనిరతో♦ద్యోగ్రైకసమ్మోదకృ
చ్ఛంకాలేశవిహీనభాసురపదా, ♦ శక్రాదిసంస్తుత్యము
క్త్యంకానుత్తమనామ, నిర్జితరతీ♦శాదిత్యరూపప్రభా,
పంకేజాసనముఖ్యపూజితలస♦త్పాదాంబుజాతద్వయా.

సీ. ఇది మహీసురకుల♦విదితకాశ్యపమానిగోత్ర, ఆపస్తంబ♦సూత్ర, శ్రీత్రి
పురసుందరీవర♦కరుణాత్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ, ♦ ప్రథితకీర్తి
జనమంచివంశాబ్ధి♦చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర, ♦ వినుతిపాత్ర
పండితగురుభక్త♦తాండవకృష్ణాపరాభిధేయార్యజ♦నాళిభజన
తే. నిరతశేషాద్రిశర్మప్ర♦ణీతమైన
యాంధ్రరామాయణమునఁ బా♦టవవిహా
రణధనంజయమైన య♦రణ్యకాండ
మవని నాచంద్రరవితార♦మై చెలంగు.

ఆరణ్యకాండము సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీరస్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

కిష్కింధాకాండము - ౧-వ సర్గము.

క. శ్రీమన్మంగళరూపా, కామితవరదానదక్ష ♦ కమ్రాలాపా
సామశ్రుతిహితనామా ప్రేమాస్పదహృదయధామ ♦ శ్రీకరరామా. 1

క. వినవయ్యా కృతినాథా, వనరుహమిత్రాన్వవాయ♦వార్ధిశశాంకా
జనహితకృత్యా! యవ్వలి, ఘనకథ వినుపింతు భక్తి♦కలితుండ నగుచున్. 2

పంపాసరోవరవర్ణనము.

*చ. అనుజునితోడ రామవిభుఁ ♦ డందుఁ జెలంగెడు పంప కేఁగి దా
న నెఱసియున్న తామరల ♦ నల్లనికల్వల జెల్వుఁ జేఁపలం
గని తగవానితో సమతఁ♦గాంచిన సీతముఖాక్షిదృష్టులా
యున మదిఁ దోఁప నింద్రియము ♦ లాకులతం గన నేడ్చె నెంతయున్. ౧ 3

చ. సరసును దానిఁ గాంచఁగనె ♦ సంతస మొక్కటఁ గల్గ దానిచే
ధరణిపతీంద్రియంబులును ♦ దద్దయుఁ గంపమునొందె; సంతటం
దరుణిఁ దలంచి యాతఁడును ♦ దర్పకవశ్యుఁడునై సహోదరున్
బరమమనీషుఁ గాంచి యిటు ♦ పల్కెను లక్ష్మణ! పంపయెంతయున్. ౨ 4

క. కననౌ వైదూర్యమువలెఁ, గనదచ్ఛజలంబు వెలయఁ♦గాఁ జక్కఁగఁ బూ
చినపద్మము లుత్పలములు, తనరున్ వన్నెనిడ వివిధ♦తరువులు దరులన్. ౩ 5

క. తనరారఁగ రాణించెడు; ననుజా! పంపాతటంబు♦నం దడవియుఁ జ
క్కనివిధమునఁ గనఁబడియెడుఁ, గనుమా! యవ్విపినతరుని♦కాయము బెడఁగై.

ఆ. అతివిశాలశాఖ ♦ లలరార శిఖరాభి, వృతమహాద్రివోలె ♦ నెసఁగుచున్న
యది; పురంబు వెడలి♦యాభరతుండు నా, కరణిఁ గష్టపడెడుఁ♦గాయటంచు.

క. జనకజపరాపహృతయై, చనియెఁ గదా యనియు, నాదు♦స్వాంతము దుఃఖం
బునఁ బొక్కుచుండ మాధవుఁ, డనుకంపన్ విడిచి యిట్టు♦లార్తిఁ గనునన్

* పురుషధౌరేయాణామపీష్టజనవియోగినాం కామోద్దీపకదర్శనేన చిత్తవిభ్రమో భవతీతి సూచనాయ పంపావర్ణనముఖేన రామస్య చిత్తవిభ్రమం దర్శయితు ముపక్రమతే-అని టీకాశిరోమణిభావము. అట్లే యీకిష్కింధాకాండమున రాముని విరహవ్యథయు, సుగ్రీవసఖ్యము, వాలివధాదులు, సీతాన్వేషణప్రయత్నము వర్ణింపఁబడునని యెఱుంగవలయు.

సీ. పీడించువటులున్న ♦ దోషక; దుఃఖించునట్టి నాకుంగూడ ♦ నతివిచిత్ర
కాననోపేతమై; ♦ కమనీయబహుపుష్పపరివృతమై శీత♦పయసు వెలయు
మంగళాకృతిమీఱి ♦ మానితరీతి నీ పంపయు రమ్యమై ♦ పరఁగుచున్న
[1]యది; యిందుఁ బెనుఫణు♦లల్లైసర్పంబులు చరియించుచున్నను♦సరసిజములు
ఆ. నిండనుంట మదికి ♦ నెమ్మిని బుట్టించి
కాననగుచుఁ గ్రాలుఁ ♦ గమ్రపక్షు
లల్లై మృగము లిందు ♦ వ్యాపించియున్నవి;
నలువు పసిమి మిగుల ♦ వెలయుచుండ. ౮ 9
క. అరుదైన శాద్వలము లివి, తరునికరమునుండి సుమవి♦తతి రాలి తగం
బరఁగుటఁ గంబళముపయిం, గరము పఱచినట్లు వెలయుఁ♦గాదే సహజా!. ౯
చ. తరువులయగ్రముల్ సుమవి♦తానసమృద్ధిని గాంచి యొప్పె సుం
దరకుసుమాగ్రశోభితల♦తల్ తరుపుంజము నావరించి సో
దర! కననయ్యె నింపుగ ము♦దంబున వచ్చె వసంతకాల మీ
తరుణమునందు హాయిగ స♦దాగతి వీచెడు మెల్లమెల్లఁగన్. ౧౦ 11
క. మనసిజతాపము హెచ్చఁగఁ, గనఁబడియెడు; వాసనలును ♦ గడువ్యాపించెన్
గనుమా! తరువులు సుమఫల, ఘనతం బొల్పారెఁ జుమ్ము ♦ గననై యిచటన్.
క. జలముల వర్షించెడు [2]మ,బ్బులవలెఁ బుష్పములఁ బొల్చి ♦ పూవులవానన్
జెలఁగి కురిపించు నీవన, ముల రూపుం జూడవయ్య! ♦ ముద్దులకుఱ్ఱా!. ౧౧ 13
సీ. రమణీయములయిన ♦ ప్రస్తరములయందు వివిధకానన లస♦ద్వృక్షవితతి
వాయువేగంబున ♦ బాగుగఁ గదలుచు ధరణిపై నెల్లెడఁ ♦ దగినపుష్ప
ములఁ జల్లుచున్న ద♦నిలవశంబునఁగొన్ని పుడమిపైఁబడియును♦బూవులొక్క
కొన్నియుఁ బడుచును ♦ గొన్నివృక్షములందె నిలిచియు నున్నవి♦నలుఁగడలను
తే. వాయువీపుష్పములతోడ ♦ వరుసఁ గేళి
సల్పునట్లుగఁ గన్పడుఁ ♦ శ్వసనుఁడు సుమ
వితతిచే నిండియున్నట్టి ♦ వృక్షశాఖ
లను గదల్చుచు నుండ మె♦ల్లగను దేంట్లు. ౧౩ 14
క. సుమముల చోటులనుండియె, తమిమీఱఁగ లేచి యా స♦దాగతి నెంతో
సుమహితనాదంబుల గా,నము చేసెడు; వాయువల్లె ♦ నైజమహిమచేన్. ౧౪
సీ. నర్తకగాయక♦నర్తనమును గను వానివలెన్ వృక్ష♦వారములను
నాడించుటకుఁ బూని ♦ యామదకోకిలధ్వనిగానములను బ♦ర్వఁగ నొనర్చు
చును గిరిగుహనుండి♦సారిదివచ్చెడుఁజూడు [3]మనిలుఁడెంతయువీచి♦యలమహీజ

---

1 సర్వవ్యాళానుచరితా-అనిమూలము. సర్పాః బహుఫణాః తదన్యేవ్యాళాః - అనివ్యాఖ్య.
2 వనానాం పుష్పశాలినాం, సృజతాం పుష్పవర్షాణి-అనిమూలము. 3 అమీసంసక్తశాఖాగ్రాః గ్ర
థితా ఇవ పాదపాః-అనిమూలము,

శాఖలఁ గదలింప ♦ సంసక్తసకలశాఖలఁ బాదపంబులు ♦ గలయఁగ్రుచ్చఁ
ఆ. బడిన హారమట్లు ♦ పరికింపనయ్యెఁ జూ
యిదిగో వాయువిద్ది ♦ యెంతొసుఖము
గాఁగ సోఁకుచు నొగిఁ ♦ గ మ్రమలయగంధ
శీతలమున మిగులఁ ♦ జెలఁగి చెలఁగి. ౧౬॥ 16

క. ఘనపరిమళములఁ బూన్కిం, గొనివచ్చుచు శ్రమముఁ బాపఁ♦గోరి ప్రభావం
బును గనఁబఱచుచు వీచెడు, ననుజా! యీపంపసొంపు ♦ నగునె నుతింపన్.

క. తేనియవాసనలం దగు, కాననములయందు వృక్ష♦గణము శ్వసనుఁడే
పూనికఁ గదల్ప భృంగ, స్వానమ్మునఁ గూయుచున్న ♦ వైఖరి వెలసెన్. ౧౮

తే. పర్వతంబులు తమసాను♦పటలి రాల
మొలిచి పుష్పవ్రజంబులఁ ♦ బొలిచి రమ్య
ములుగఁ దగుచెట్ల శిఖరముల్ ♦ మొనసి గలిసి
కొనఁగ నలరారుచున్న వో♦యనుజ! కనుమ!. ౧౯ 19

సీ. క్షితిజంబు లివి తమ♦శిఖరములందుఁ బూవులు గ్రమ్ముకొన గాలి♦వలనఁ గదలు
చును నగ్రములఁ దేంట్లు ♦ సొంపుగా ముసరుట [1]నల్లనితలగుడ్డ ♦ యుల్లసిల్లఁ
గట్టి శిరస్సును ♦ గదలించుచుం బాడుచున్నగాయకువలె ♦ నొప్పుమెఱయ
నున్నవి; చక్కఁగా ♦ నుపరిభాగంబునఁ బుష్పించి యింపుగాఁ ♦ బొలుచు కర్ణి
తే. కారములు స్వర్ణభూషణ♦కలితు లగుచు
విమలపీతాంబరముఁ గట్టి ♦ వెలయు నరుల
వలెను నాలుగుప్రక్కల ♦ లలితరీతిఁ
గానఁబడుచున్న వివనిఁ ♦ గనుమ! యనుజ!. ౨౦ 20

క. ఈమధుకాలంబున నో, సౌమిత్రీ! బహుపతత్త్రి♦సరసధ్వను లు
ద్దామగతిన్ వినఁబడుటన్, భూమిజ విడియున్ననాకు ♦ భూరితరార్తుల్. ౨౨

క. వరుసఁగ వృద్ధింగాంచెడు, స్మరుఁడును శోకైకపరవ♦శస్వాంతు నన్
నిరతముఁ దపింపఁజేసెడుఁ, బరభృతము ముదంబునొంది♦పలుకుచు మిగులన్.

[2]క. నను మచ్చరించి పిల్చెడు, నని తోఁచెడుకరణి నుల్ల♦మందుబ్బుచుఁ గొం
కును బాసి పిల్చుచున్నది;, మనోజ్ఞవననిర్ఝరమున ♦ మదనార్తు నన్. ౨౪

ఆ. నీరుకోడి యిద్ది ♦ భూరిరవంబును, బర్వఁజేయుచుఁ దగఁ ♦ బ్రమదమునను
మిగులఁ గష్టపెట్టఁ ♦ దగియున్నదిప్పుడు;, జనకజాత పర్ణ♦శాల మున్ను. ౨౫

---

1 అమీ మధుకరోత్తంసాః ప్రగీతాఇవ పాళపాః=అనిమూలము. పుష్పావృతశిఖోపరి నీలోష్ణీషధారిణ స్సగీతికం నృత్యంతఇవ భాంతీత్యర్థః - అనివ్యాఖ్య. దీనియర్థమే పద్యమునమండుట తెలియునది. 2 హృష్టః ప్రవదమానశ్చ మామాహ్వయతి కోకిలః-అనిమూ.

క. ఈనీరుకోడిధ్వనివిని, మానసమునఁ బ్రియముపొంది ♦ మన్మథకేళిన్
జానుగ ననుఁ దేల్చెఁగదా, తానై ననుఁ బిల్చి పలువి♦ధంబుల ననుజా!. ౨౫

సీ. పలువిధంబులఁ జిత్ర♦ములగు పక్షిసంఘంబు లిట్లు నానాధ్వను ♦ లెసఁగఁజేయు
చును వృక్షగుల్మము♦లను దీఁగెలను నెల్లతావుల వ్రాలెడు ♦ నీవు చూడు;
మాఁడుపిట్టలు [1]పురు♦షాండజాశ్లేషము లంది స్వపక్షు ల♦ర్హప్రియునినె
పొందితివీవని ♦ పొగడఁగా భృంగరాజధ్వనులకు సంత♦సంబు నొంది
తే. విమలరతికూజితంబుల ♦ వెలయఁజేయు, చున్న వోలక్ష్మణా! చూడ♦వన్న; నీరు
కోళ్లకూతలచే మగ♦కోకిలముల, ధ్వనులచే నీమహీజముల్ ♦ ఘనతమీఱు.

క. ధ్వనిచేయుచున్నరీతిం, గనుపట్టుచు మన్మథార్తి ♦ గలుగంజేయం
గను జాలియున్న వియ్యెడ;, ననుజాతా! యీవసంత ♦ మగ్నియె సుమ్మా!.

సీ. ఈవసంతాగ్నికి ♦ నెఱ్ఱనిచిగురుశోకపుఁబూలగు ♦ త్తియం♦గార, మళిని
నాదమే యగ్నిని♦నాదమౌఁ బల్లవములె మంటలగు నిట్టి♦జ్వలనుఁడు నను
దహియింపఁగలఁడు ని♦తాంతసూక్ష్మములగుపక్ష్మము లొప్పుగాఁ ♦ బరఁగనున్న
కన్నులు గలిగి సొ♦గసుగాఁ జెలంగు కేశములొప్ప మధురభా♦షణము లలర
తే. [2]నున్నయాజానకిని జూడ♦కున్ననాకు
బ్రదుకుతో నేవిధమున లా♦భంబు గలదు;
రమ్యకాంతారమగుచుఁ బ♦రభృతనికర
నిస్వనాయతసీమమై ♦ నెగడు మధువు. ౨౮ 28

క. అనుజా! నాప్రియురాలికి, ననుపమమోదంబు గూర్చు♦నట్టిది సుమ్మీ!
వినుమీ! దుఃఖాగ్నిస్మరా, ర్తిని గల్గి వసంతనుగుణ♦దీప్తిం బెరిగెన్. ౨౯ 29

క. కనుకనె యిఁక శీఘ్రముగా, [3]ననుఁ గాల్పంగలదు, భూత♦నయ నద్దానిం
గనఁజాలక రుచిరమహీ, జనికర మిద్దానిఁ జూడఁ♦జాలిననాకున్. ౩౦ 30

క. స్మరతాపం బిది హెచ్చఁగఁ, బెరుఁగంగల దామహీజ ♦ వెసఁ గనఁబడమిన్
నిరతము స్వేదము నార్చుచు, స్మరకేళ్యాయాసమడఁచు ♦ మధువెల్లెడలన్.

క. సురుచిరసుమరూపంబున, నరుదుగఁ గన్పడుట నాదు♦నార్తియు వృద్ధిం
బొరయుచునున్నది; ప్రియసోదర! యీవనిఁ బొలయు మధున♦దాగతిఁ గంటే.

క. హరిణాక్షీచింతాదుః,ఖరతిం దగఁ జిక్కి నన్నుఁ ♦ గరుణయె లేకే
నిరతము తపింపఁజేసెడుఁ, దరుణీమణి విరహమెంతొ ♦ దారుణము సుమీ. ౩౩

తే. ఇందునందు మయూరంబు ♦ లివ్వి స్వీయ
పక్షములు పవనాహతిఁ ♦ బైకినెగురు
నట్లు చిమ్మఁగ స్ఫటికమ♦యంబు లగుగ
వాక్షములరీతి నొప్పు వై♦భవముమీఱు. ౩౪ 34

1 పురుషాండజాశ్లేషము = మగపిట్టలకౌఁగిలింతను. 2 అపశ్యతో మే సౌమిత్రే జీవితే నాస్తి ప్రయోజనమ్-అనిమూలము. 3 అపశ్యత స్తాం దయితాం-అనిమూలము.

సీ. ఆడుచు నెంతయు ♦ నలరారుచున్నవి నలుదట్ల నాఁడునె♦మిళులు చుట్టు
కొన నీమయూరంబు♦లును మదమూర్ఛితములునయి మన్మథా♦ర్తులనుగుందు
చున్నట్టి నాకు మ♦హోగ్ర తాపంబును గలుగఁజేయుచునున్న ♦ వలుకఁబూని;
గిరిసానువుల సహో♦దర నర్తనముచేయు తనప్రియు నెమిలిని♦గనుచు నిదియె
ఆ. యాఁడునెమలి మోద♦మందుచు రతికినై, భర్తఁ బిలువఁగోరి ♦ పరిసరమున
నాడుచున్న; దదియు ♦ నాత్మరుచిరపక్షములను విప్పి యలరు♦ మోముతోడ.
క. పరిహాసం బొనరించెడు, కరణిన్ దనప్రియను గూర్చి ♦ కడుఁ దమి మదిలో
నరుగం గోరుచునున్నది, యరణ్యమున నాఁడునెమలి ♦ ననుదుఁడు క్రుధచేన్.
ఆ. అపహరించి బలిమి ♦ నరుగంగలేదు నిశ్చయము కాన నీభు♦జంగభుక్కు
తనదుకాంతతోడఁ ♦ దనివితీరఁగ రమ్య, వనములందు నాట్య♦మును సలిపెడు.
ఉ. మానిని చెంతలేక మధు♦మాసమునందు మనోహరంబుతా
కాననసీమలందుఁ దగఁ ♦ గాపురముండుట నాకు దుస్సహం
బౌ నిఁక లక్ష్మణా! జగతి♦యందు నరుండు ప్రతీపదర్శినిం
జానుగ వెంబడించుటయు ♦ సాజము చూడుమ యిట్టు లీదెసన్. ౪౧ 38
క. తనకుం దానై కామం, బున నీశిఖినియును బ్రియుని ♦ ముందట రతికే
ళిని సల్పఁ డాసెఁ బశుపక్షినికరములయందుఁ గూడ ♦ స్త్రీలకుఁ దమియున్.
తే. కలిగియున్నది చూడుమా ♦ కాంతలకును
నిట్టి రాగంబుఁ బుట్టించు♦నట్టి శక్తి
గలుగు నీమధువైభవం♦బులను బొగడఁ
దరమె యేరికినైన సో♦దర! తలంపు. ౪౧౹ 40
చ. సురుచిరనేత్ర నాసతియు ♦ సొంపగు నీమధుమాసమందు ని
ర్జరరిపుఁ జేగుదెంచి తను ♦ శౌర్యమునన్ హరియింపకున్న స
త్వరముగ నన్నెదుర్కొనఁగ ♦ వచ్చుఁగదా మధుమాసమందు ని
ట్లరుదుగఁ బూలజొంపముల ♦ నందము గాంచియు నీయరణ్యముల్. ౪౩ 41
క. అనుజా! నాకేమాత్రం, బును బ్రీతిని గల్గఁజేయ♦వు గదా నీవు
ష్పనికరము నిష్ఫలముగాఁ, గనఁబడియెడి నాదుమదికిఁ ♦ గామినిలేమిన్. ౪౩౹
సీ. భూరుహంబులయందుఁ ♦ బొలుచునీపుష్పలు మిక్కిలికాంతిచే ♦ నక్కజముగఁ
గనఁబడి యింపుగాఁ ♦ దనరారుచుండియు మనకునిష్ఫలములై ♦మదికిఁదోఁచు
చుండుటఁ దుమ్మెద♦పిండుతోఁగూడ వ్యర్థమ్ముగా రాలెడు♦ధాత్రిమీఁదఁ
బక్షులు నాకు ద♦ర్పకభూరితాపంబుఁ గలిగింప గుమిఁగూడఁ♦గాఁ బరస్ప
తే. రముఁ బిలుచుకొనుచున్న చం♦దమునఁ దమిని
హాయిగా ధ్వనిచేయుచు ♦ నలరుచున్న
వెందు నాప్రియురాలుండు ♦ నందుఁగూడ
నీమధువు చెలరేఁగిన ♦ నింతియు నట. ౪౬ 43

క. పరవశమై నావలెనే, పరితాపము నొందుఁ జుమ్ము; ♦ పడఁతిని గొంపో
యి రహస్యస్థలినేయుం, తురు గావున నచట నీమ♦ధువు పొలయదుసూ!. ౪౪

తే. నిశ్చయం బిదియైన నా♦నీరజాక్షి
నన్ను విడనాడి యెట్లుండు ♦ నైజరీతి
మధువు చెలరేఁగియున్న న♦మ్మానవతియు
సుకటి యింకేమిచేయు? న♦నురులు మిగుల. ౪౫ 45

క. తను బాధించుచునుండఁగ, మనమునఁగుందుచునె యుండు♦మధురముగ నెముం
దొనరం బల్కుచు శ్యామయు, వనజాక్షియునైన సీత ♦ వనటం గనుచున్.

క. ననుఁ జూడలేమి మధువును, గని సైపఁగలేమి నను ని♦కాయము విడుచున్
వినుమా! నిశ్చయమిది; యా, జనకమహీజానితనయ ♦ సాధ్వియె యగుటన్.

చ. నను నెడఁబాసియుంట నిఁక ♦ నన్గన కుల్లము దల్లడిల్ల నే
యనువున నైనఁ దా బ్రదుక ♦ దచ్చటనంచు దృఢంబుగా మనం
బున నిటఁ దోఁచుచున్నయది; ♦ పొందుగ నాపయిఁ బూర్ణమైన ప్రే
మను మది నిల్పి యున్న దల♦మానిని సత్యముగాఁగ నేనునన్. ౪౮ 48

క. జనకజ నెల్లవిధంబుల, ననురాగము మీఱఁ జూతు ♦ ననవరత మ్మీ
యనిలుఁడు పూవులతావులఁ,గొనియింపుగఁదాఁకిచలువఁ♦గూర్చుచునున్నన్.

క. నాకుం జూడఁగ హుతవహు, నాకృతిగా నున్నవాఁడు; ♦ హాయిగ మును నే
నాకాంతఁ గూడియుండఁగ, నాకెయ్యది హాయియా మ♦నంబున కనుచున్.

తే. తలఁచుచుందునో యిట్టియీ♦మలయవాయు
విపుడు సీతను విడుచుట ♦ నెంతో యార్తిఁ
బెంచుచున్నది; సీతను ♦ విడువకున్న
తఱిని నే కాకి యంబర♦తలము నొందె. ౫౧ 51

క. బిఱుసుగ నాపరిసరమున, నఱచుచు సీతావిరహము ♦ నటఁ దెల్పెనో యి
త్తఱి నదియె తరుణిఁ బాయఁగ, నెఱివృతాగ్రమునయందు♦నిల్చిముదమునన్.

క. ధ్వనిచేయుచు నుబ్బుచు నా, వనితాసంయోగమును ధ్రు♦వంబుగఁ దెల్పెన్
విను మీ కాకియె యప్పుడు, జనకజ నెడఁబాపె నిపుడు ♦ చాననికటమున్.

సీ. ననుఁ జేర్పఁగలదు సూ! ♦ విను లక్ష్మణా! వనమందు నగ్రంబుల ♦ నమలరీతిఁ
బుష్పించియున్న యీ♦భూరుహంబులపయిఁ బక్షులు మధురశ♦బ్దములుచేయు
చున్నవి చూడుమా ♦ యురుమన్మథార్తిని నాధ్వని గల్గించె ♦ ననుజ! షట్ప
దమిది వాయువుచేఁ గ♦దల్పఁగఁబడినయీ తిలకమంజరినెక్కి♦దృప్తమగుచుఁ

తే. గదలుచున్నట్టి తనప్రియ♦కాంతనుబలె;
సహజముగఁ గాముకులయిన ♦ జనులకార్తిఁ

గల్గఁజేసెడు నీయశో♦కంబు గాలి
కాఁకుగుమినుండి వెలుపలి ♦ కరుగుదెంచి. ౫౮ 54

క. చలియించెడు నెఱ్ఱనివూ, వులగుత్తుల "నిన్నుఁ జంపఁ♦బూని మదనుఁ డు
జ్జ్వలబాణములను వీనిని, వెలయించెను నిందు ననుచు ♦ బెదరించు క్రియన్.

క. కనఁబడుచున్నది;" లక్ష్మణ!, ఘనసుమయుక్తామ్రములివి ♦ కాయము నిండం
దనరారు దివ్యచందన, మును బూసి విలాసగర్వ♦ములుగల మదులన్. ౫౯

క. తిరిగెడు కాముకులట్టులు, పరికింపఁగనయ్యె; నిచటి♦పంపాఖ్యసరో
వరతీరంబున నరుదగు, వరణ్యములయందుఁ గిన్న♦రావళి యొలమిన్. ౬౦ 57

క. అందందు సంచరించెడు, సుందరగతి మీఱునట్లు ♦ చూడుము! యనుజా!
డెందము నలరించుచు నీ, సుందరపద్మములు తావి♦సొంపలరంగన్. ౬౧ 58

[1]క. జలముల నెల్లెడఁ గన్పడు, నలలందుం దోఁచుచున్న ♦ యాబాలార్కుల్
వలె వెలయుచున్న వసుదుగ, నలుదెసలం జూడవయ్య ♦ నరశార్దూలా!. ౬౧౺

క. అమలజలంబులఁ దగి పద్మముల సితోత్పలము లొప్పఁ ♦ దగు హల్లకముల్
కమనీయములై రాజిలఁ,గ మరాళగళంబులొప్పఁ ♦ గారండవముల్. ౬౨ 60

క. తనరారఁగ నీపంపయుఁ, గన వర్ణింపంగఁ దగుచుఁ ♦ గ్రాలెడుఁ గంటే!
తనజలములఁ బ్రతిబింబిం,చిన బాలార్కులను బోలి ♦ చెలఁగుచు నళులన్.

తే. కేసరంబులయందు మూ♦గి వెలయంగ
నలరు సరసిజములు నెల్లె♦డలను గలుగ
ముద్దుగాఁ జూడఁబడియెడు ♦ మోదమలరెఁ
బంప యిది చక్రవాకాఖ్య♦పక్షులొప్ప ౬౩౺ 62

సీ. కట్టువుట్టమువలెఁ ♦ గడుఁజిత్రవనములు తనతీరములయందుఁ ♦ గనఁబడంగ
జలపానమునకయి ♦ చనుదెంచుగజముల నితరమృగాళుల ♦ నెంతోయుల్ల
సిల్లుచున్నది; సర♦సీజముల్ నిర్మలజలముల వాయువ♦శమున వచ్చు
నలలు గొట్టుచునుండ ♦ నమ్మునికోలచేతను గొట్టఁబడినట్టి ♦ మనుజురీతిఁ

తే. దగియెయున్నది; పద్మప♦త్రములరీతి
నాయతాక్షులు వెలయంగ ♦ నబ్జములను
నెపుడు గోరుచునుండు నా♦యింతిఁ గాన
కిటు బ్రదికియుంట రుచియింప ♦ దించు కేని. ౬౬౺ 63

శా. ఔరా! కామునివక్రమార్గమిటులే ♦ యానే మనోజ్ఞాంగి నెం
తో రమ్యంబుగ మాటలాడునతి నెం♦తోదూరభూమిస్థితిన్
క్రూరాచారవశాంగినై మరల నా♦కుం బొందరాకున్న నా
నారీరత్నము నాతలంపునకు వి♦న్నాణంబుగాఁ దెచ్చెడిన్. ౬౭౺ 64

---

1 జలే తరుణసూర్యవత్-అనిమా. ప్రతితరంగం ప్రతిఫలితబాలసూర్యవత్-అనివ్యాఖ్య.

క. కుసుమితవృక్షములం, దగు వసంతమిది నన్ను మరల ♦ బాధింపదయే
ని సమధికకష్టమున నీ, యసమస్మరతాప మెట్టు♦లైన సహింతున్. ౬౫॥ 65

క. జనకజ నాతోఁగూడన్, వనినున్నపు డేపదార్థ♦వారము బెడఁగై
కనఁబడెనో యవియే యిట, వనితామణి లేమిఁ దోఁచె ♦ బాధకములుగాన్.

తే. పద్మకోశపలాశముల్ ♦ పరఁగఁ జూచి
నంతనే నాదుచూడ్కి త♦నంతసీత
నయనపత్మ్ములకు సమా♦నమని తలఁచు
చున్నదే చూడు లక్ష్మణా! ♦ యుద్యమమున. ౭౦॥ 67

సీ. [1]సరసిజకేసర♦సంస్పృష్టమగుచు వృక్షాంతరనిస్సృతం ♦ బగుచు సీత
నిశ్వాసమువలెనె ♦ నిరతమనోహరం బగుచు నీవాయువో♦య్యనఁ జరించు
చున్నది; లక్ష్మణా! ♦ యొప్పు నీపంపకు దక్షిణపార్శ్వసం♦స్థగిరిసాను
వునఁ బూచియున్నయా♦ఘనకర్ణికారలతను సొంపుఁగూర్చెడు♦దానిఁ గనుము

తే. ధాతుపుంజవిభూషిత♦ధరణిధరవు
హేంద్రమిది వేగముగ వాయు ♦ వెసఁగి వీవ
దానితాఁకున లేచి విం♦తగఁ గనఁబడు
రజము విడుచుచునున్నది ♦ రమణమిగుల. ౭౩॥ 68

క. గిరిసానువులను గింశుక, తరువులు మిగులంగఁ బూచి ♦ దళములు లేకే
సురుచిరములుగా నెల్లెడఁ, బరికింపఁగ నై చెలంగు ♦ బాగుగఁ గనుమా!.

సీసమాలిక:—
వానిచేఁ బర్వత♦సానువుల్ పెక్కుగుజ్వాలలు గలయట్లు ♦ వఱలుచున్న;
పీపంపతీరంబు♦నే యాశ్రయించుచు మకరందధారల♦మానితంబు
లయి మాలతులు మల్లె ♦ లల్లె గన్నేరులు పుష్పించియున్న వీ♦పోల్కి మొగలి
భూరుహంబులు సింధు♦వారముల్ వాసంతికలు కుందగుల్మముల్♦గంధపూర్ణ
మాగధీగుల్మముల్ ♦ మఱియుఁగానుగుచెట్లుపొగడలిప్ప,లశోక♦భూరుహములు
చంపకతిలకముల్ ♦ సొంపగునాగవృక్షమ్ములు నీపవృ♦క్షములు వరణ
ములును ఖర్జూరముల్ ♦ లలితపద్మకములు నలరు నీలాశోక♦ములును వెలయు
చున్నవి; శైలశృం♦గోర్వుల సింహకేసరముల పింజర♦చ్ఛాయ గలిగి [యు
యులరులొద్దుగువృక్ష♦ములును బూచినయట్టి యూడుగుల్గోరింట ♦ లొప్పుమెఱ
పూర్ణకములు నింబ♦భూజమ్ము లామ్రపాటలకోవిదారముల్ ♦ వెలయుచున్న

---

1 పద్మకేసరసంస్పృష్టో వృక్షాంతరవినిస్సృతః, నిశ్వాసఇవ సీతాయా వాతివాయు ర్మనోహరః-అనిమూ. దీనికి గోవిందరాజు లౌచిత్యమును జూపుచు ప్రాసినవిశేషార్థము లిందాపదములే వాడుటచే నిమిడియున్నవని యెఱుంగవలయు.

వల్లి నారింజస్నృ♦తావళియర్జున కేతకోద్దాలక♦ఖ్యాతభూజ
ములు, శిరీషద్రుమ♦ములు శింశుపంబులు చంద్రలు పర్వత♦సానువులను
గనఁబడుచున్నవి ♦ వినుము బూరుగులు రక్తకురవక పలాశ♦తరువులు మఱి
తినిశ చందనములు ♦ దివ్యతమాలముల్ స్పందనములు కానఁ♦బడుచునున్న
వనుజ! చక్కఁగను బూ♦చినవియుఁబుష్పితాగ్రములునునైనతీఁ♦గలొగిఁదమ్ము
నల్లుకొనఁగ సిరి ♦ యుల్లసిల్లఁగ నొప్పు బహుభూరుహముల నీ♦పంపదరిని
తే. గనుము పవమానవిక్షిప్త♦కమ్రశాఖ,లలర స్పృశియింప ననుకూల♦మైనయట్టు
లమరినట్టి యీచెట్లను ♦ నాత్మవిభుని, మదపతులయిన పతులట్లు♦మంజులతలు.

క. అనిశము సమాశ్రయించియె, తనరారుచునున్న వీట స♦దాగతి వృక్షం
బుననుండి వృక్షమునకుఁ, వనినుండి వనంబునకును ♦ వైభవ మలరన్. ౧౭౪

ఆ. కొండనుండి మఱొక♦కొండకుఁ దిరుగుచుఁ, గమ్రరసములాని ♦ కడఁగి తృప్తి
నందినట్టి వాని♦చందమునఁ మందముగనె వీచుచున్న♦ది గనుఁగొనుము.

చ. తరువులు కొన్ని సత్పనువి♦తానముతోఁ దగి పుష్పగంధస
త్పరిమళ మొప్పనున్నయవి ♦ పాదపముల్ మఱికొన్ని మొగ్గలే
యరుదుగ నంతటన్ వెలయ ♦ శ్యామలవర్ణముతో చెలంగి సో
దర! కననొచుచున్నవి మఁ♦దంబునఁ జూడుము వీనిసౌరులన్. ౧౭౬ 73

క. ఇదియగు రమణీయతరం, బిది రసవంతమయి యొప్పు ♦ నిది వికసితమం
చు దితసుమరాగమునఁ దు,మ్మెద మత్తిలి పూలయందె ♦ మెలఁకువ మీఱన్.

తే. వ్రాలుచున్నది దేనిని ♦ వదలఁజాల;
కిదియు నిటు మకరందాశ ♦ యెసఁగ నొక్క
తరువునన్ వ్రాలి యించుక♦తడవు గడపి
మరలనెగయుచు వేఱొక్క♦తరువుకడకు. ౧౭౮ 75

క. చని వ్రాలుచు నీతటగత, వనవృక్షములందు నెలమి ♦ వ్రాలుచు మఱియుం
జనుచున్ వ్రాలుచునున్నది; వినుమీ భూమిపయి పుష్ప♦వితతులు మిగులన్.

సీ. అతిసుకుమారంబు ♦ లగుటఁ దమంతనే రాలియుండుట నిది ♦ రమ్యశయ్య
లను వేసినట్టి రీ♦తిని హాయిగా శయనింపఁగాఁ దగ నమ♦రింపఁబడియెఁ;
బర్వతశృంగాళి♦పయి వింతవింతవన్నెలుగల సత్సుమ♦నిచయమిందు
నందుఁ దమంతనే ♦ యవనిపయిన్ రాలఁ గొన్ని పచ్చఁగ మఱి♦కొన్ని యెఱ్ఱ
తే. గను జెలంగుట నిట్టికాం♦తిని వెలసెడు
శయ్య లేర్పడియున్నవి ♦ సరసధిషణ!
యీవసంతర్తువున నెల్ల ♦ వృక్షములకుఁ
బుష్పజంబగు సౌభాగ్య♦పుంజ మిదియె. ౧౮౦ 77

క. కనఁబడుచున్నది చూడుము!, ఘనతరమగు నీవసంత♦కాలంబున వృ

క్షనికరములు సంఘూర్ణమానవలెఁ బుష్పించి భ్రమర♦ముల ఝంకృతులన్.

[1] తే. మీరు మావలెఁ బుష్పింప♦లేరటంచుఁ
బూని యితరేతంబుఁ జె♦ప్పుకొనుచున్న
యట్లు నిండుగఁ బూచిన♦యానుమాళి
గూడి పెంపారుచున్నవి ♦ చూడవయ్య!. ౯౨ 79

క. కారండవ మియ్యది తన, నారీమణిఁ గూడి [2]సుభువ♦నంబులలోనం
జేరి విహరించుచున్నది, మారవికారంబు నాకు ♦ మఱియుం గలుగన్. ౯౩ 80

[3]క. ఈపంపవంటి సురుచిర, రూపము మందాకినికిని ♦ రూఢంబగునే
నాపట్టునఁ గమ్రగుణం,బై పరఁగునటన్న ఖ్యాతి♦కర్హమది యగున్. ౯౪ 81

క. జానకి పరాపహృతయే, యైనంతనె యేమి? సాధ్వి ♦ యా బేల యిటన్
గానంబడునే మరలన్, దానిం దమిఁ గూడి యిచటఁ ♦ దగ నందఱమున్. ౯౫

క. నివసించియుందుమే; నే, దివమును మదిలోన మంచి♦ది యనుచుఁ దలఁపన్
భువినున్న నయోధ్యను నిం,క వలఁతునే! [4]రఘుకులాగ్ర♦గణ్యా! యనుజా!.

చ. అతిరమణీయశాద్వలము♦లందు మహీసుతఁ గూడి హాయిగా
రతి యొనరింతునేని స్వపు♦రంబున నుండఁగ నోచనైతి నా
వితతవిచారమే మదికి ♦ వింతగఁ దోఁపదు శక్రవైభవం
బతిశయమైనదానిఁ గోను♦నాశయుఁ గల్గదు నాకు లక్ష్మణా!. ౯౬ 84

చ. వనమున నిందు భవ్యసుమ♦వారముతో వరపత్రసంతతిఁ
గనఁబడుచున్న యీతరుని♦కాయము కాంతను బాసియున్న నా
మనమును వెత్తియెత్తునటు ♦ మానక చేయుచునున్న; దిచ్చటం
గనుము సుశీతవారిఁ దగి ♦ కంజయుతంబుగ నున్న పంపనున్. ౯౭ 85

సీ. చక్రవాకశ్రేణి ♦ సాధుకారండవప్లవములు క్రౌంచముల్ ♦ పరఁగుచున్న
వీపంపదరులను ♦ మృగవరాహంబులు కలయఁ గ్రుమ్మరుచును ♦ గానఁబడెడు;
నెన్నియో పక్షులు ♦ హితముగ ధ్వనియించుచుండఁగా నీపంప♦యొప్పుమెఱయు
చున్నది; చంద్రని♦భోజ్జ్వలాస్యము గల్గి ప్రౌఢయై పద్మని♦భంబులైన

తే. కన్నులలరారఁదగిన నా♦కాంతఁ దలఁచు
కొనుచునున్నాఁడ నిట్టినా♦కును మనోజ్ఞ
నిస్వనములను జేయునీ♦నిఖిలపక్షు
లరసి కామము హెచ్చించు♦నట్టు లలరు. ౧౦౦ 86

క. గిరిసానువులను మృగములు, తరుణులతోఁ గూడి కేళిఁ ♦ దమి సల్పెడునే

---

1 ఆహ్వయంతఇ వాన్యోన్యం నగా షట్పదనాదితాః - అనిమూలము. 2 విగాహ్య సలిలం శుభమ్-అనిమూలము. 3 మందాకిన్యా స్తత్ప్రసిద్ధరూపం ఏవం మనోహరం యది భవేత్ - అని మహేశ్వరతీర్థులు. 4 నాయోధ్యాయై రఘూత్తమ-అనిమూలము.

*హరిణకిశోరాక్షి నుం,డరిఁ బాసి కృశించువాఁడ ♦ ధైర్యము దూలన్.

తే. మృగములను బక్షులను గూడి ♦ మెలఁగుచుంట
నందములు గాఁగ నున్నయా♦యద్రిశిఖల
యందు నందంద చరియించు♦నఖిలమృగము
లార్తి నింపుచునున్న వీ♦యాత్మ కిపుడు. ౧౦౩ 88

క. నేనాప్రేయసిఁ జూతున, యే నప్పటికిన్ శుభంబు ♦ లెసఁగు న్నాకున్;
మానిని సురుచిరమధ్యను, జానకి ననుఁగూడి దివ్య♦సరసున నిందున్. ౧౦౪

క. తనరారు మందమారుత, మును హోయిగఁ బొందునేని ♦ ముదము దలిర్పం
గను నేను బ్రదుకుదునుగా, యనుజా! శోకము నడంచి ♦ యఖిలశుభదమై.

క. సరసిజహల్లకగంధో,త్కరములు వెలయంగఁ బంప♦కడఁ దగు వనులం
బరఁగుచుఁ బొలయుసమీరముఁ,దరుణులతోఁ గూడియున్న♦ధన్యులెనతమున్.

తే. అనుభవింతురు మించుప్రా♦యంబు పద్మ
దళవిశాలాక్షముల్ తగు ♦ శేసి నన్ను
విడిచి తనప్రాణముల నల్లె ♦ విడువఁజాల
కెట్లు నిల్పుకొనం జాలి ♦ యిల బ్రదుకునో!. ౧౦౫ 92

క. జనపుంజములకు సభలో, జనకోర్వినాయకుండు ♦ సత్యవచనుఁ డా
య్యన సీత సేమమడుగన్, విని యేమని యుత్తరంబు ♦ వినిపింతు నిఁకన్.

చ. వనముల కేగుమంచు నృప♦వర్యుఁడు తండ్రియె యాజ్ఞ చేయ నేఁ
జనఁ దలఁపంగ నిట్టినను ♦ సంతతభాగ్యవిహీనుఁ గూడి యా
జనకజ సత్పథంబుగొని ♦ చయ్యన వచ్చెఁ గదా సుమిత్రనం
దన యలతన్వి యెందిపుడు ♦ తాను వసించెడినో వచింపుమా!. ౧౦౭ 94

తే. వికలహృదయు రాజ్యభ్రష్టు ♦ సకలహీను
నన్నుఁ దమిఁగూడి వచ్చిన ♦ నన్నుతాంగిఁ
బాసి కృపణుఁడనై యను♦పంచకమ్ము
నిలుపుకొనియుండ నేనెట్లు ♦ నేర్తు నింక. ౧౦౮ 95

క. సురుచిరపక్ష్మాక్షంబై, వరగంధము వెలయఁగా శు♦భం బవ్రణమై
నిరుపమమునౌ తదాస్యముఁ, బరికింపక నామనంబు ♦ పరమార్తిఁ గనున్.

సీ. సహజసుస్మితమవ♦సరమును బట్టివచ్చిన హాస్యమలరఁ దీ♦యనయి, గుణము
గలిగి హితంబు న♦తులమును నగు సీత పలుకుల నే విన♦గలనొ యెపుడు;
ప్రాయము తనరు నా♦ప్రేయసితా దుఃఖమును వనమునఁబొంది♦యునుస్మరార్తిఁ
గనుచున్న నన్నును ♦ గాంచి తానును దుఃఖవిరహితయైనట్లు ♦ విమలసమ్మ

* మాం పునర్మృగశాబాక్ష్యా-అనిమూలము.

తే. దమును బొందినయట్లు ని♦తాంతసరస
వాక్యములు పల్కి సంతోష♦వార్ధిఁ దేలఁ
గా ననుం జేయు; లక్ష్మణా! ♦ నేనయోధ్య
కరుగ మతివిభవంబున ♦ నలరుతల్లి. ౧౧౨ 97

[1]చ. ననుఁ గని కోడలెక్కడ? మ♦నస్విని యాజనకాత్మజాత య
వ్వనమున నెట్టులుండెనని ♦ వారక ప్రశ్నమొనర్ప నేమిప
ల్కనుగలనో? ప్రియానుజ! యిఁ♦కం జని నీవును భ్రాతృవత్సలున్
మనభరతుం గనుంగొనుము ♦ మానిని సీతను బాసి నే నిఁకన్. ౧౧౩ 98

క. జీవింపఁజాలనని మా, భూవిభుఁ డవు డెచ్చె నిటు వి♦భుండు సనాథుం
డేవిధమున విలపించునొ, యావిధమున నేడ్వ నమ్మ♦హాత్ముని నన్నన్. ౧౧౪

చ. కనుఁగొని లక్ష్మణుండు ప్రతి♦గానక యుక్తమునైనవాక్యముం
దనరఁగ నిట్లు పల్కె; జన♦నాథ మనంబున ధైర్యమూను నీ
కనుపమమంగళంబు లిపు♦డయ్యెడుఁగాక వగం గృశింపఁగాఁ
జనునె త్యజింపు దానినిఁకఁ ♦ జక్కఁగ ధర్మవిదుల్ భవాదృశుల్. ౧౧౫ 100

క. మనములు మందతఁగనఁగాఁ, గనఁజాలరు స్నేహము నధి♦కముగా నునుపన్
వెనుకన్ వియోగ మలవడఁ, గను దుఃఖము గలుగు నను జ♦గద్వాక్యంబున్.

క. స్మరియించి ప్రియజనులయం, దు రయంబున స్నేహమింకఁ♦దొలఁగింపుము భూ
వర! యధికస్నేహంబున, వరుసం దడిసినదియైన ♦ వత్తియుఁ గాలున్. ౧౧౬

క. బలిసద్మమ్మున కేగిన, నలఘుతరంబైన యెట్టి♦యునవనికిఁ జనినన్
ఖలుఁడగు రావణుఁడేమో, యిల నుండఁడు ప్రాణయుక్తి ♦ నిఁక శ్రీరామా!.

క. ఆపాపమతి దశాస్యుం, డేపట్టున నున్నవాఁడొ ♦ యెఱుఁగంబడు నా
భూపుత్త్రి నీయువలె నీ, నోపఁడయేఁ జావవలయు ♦ నొగి మనచేతన్. ౧౧౮

క. జనకజఁ జేకొని యసురుఁడు, చని యదితి యనూనకుక్షి♦సరఁగునఁ దాఁ జొ
చ్చిన నచటఁ గూడ జానకి, మనకీయఁడయేని నేను ♦ మహిమ వధింతున్.

తే. భద్రదంబగు స్వాస్థ్యంబుఁ ♦ బడయవయ్య!
[2]కృపణయగు బుద్ధి విడువుమా ♦ యెపుడు ధైర్య
మూనకే యత్నమును జేయఁ♦కుండువారి
కించుకయుఁ గార్యసంసిద్ధి♦యే కలుగదు. ౧౨౦ 106

సీ. ఆర్య! యుత్సాహమే ♦ యతిబలవంతమౌ నద్దానిమించిన♦యట్టి బలము
ధరలేదు రామ! యు♦త్సాహము గలవాని కెన్న దుర్లభమైన ♦ దేదిలేదు
పురుషు లుత్సాహంబుఁ ♦ బూనినవారలు కార్యంబులందు నే♦కష్టమూన
రట్లౌట మనమిపు ♦ డట్టి యుత్సాహంబుఁ బూనుదుమేని యా♦భూమిపుత్త్రి

1 కథం చాతిమనస్వినీమ్-అనిమూలము. 2 త్యజ్యతాం కృపణామతిః-అనిమూలము.

తే. మరలఁ బొందంగఁగలము మ♦న్మనఃప్రవృత్తి
నిట్టిదాని జయింపుమా ♦ యూమనోవ్య
థను జవంబున వెనుకకుఁ ♦ దఱిమివేయు
మార్య! సుకృతాత్ము మఱియు మ♦హాత్ము నిన్ను. ౧౨౬ 107

క. నీవే యిటుమఱచితొ యు,న్నావే! యని మందలించ; ♦ నైజవిభూతిన్
బోవిడిచి వగల మతిచెడి, యీవిధమునఁ గుందియున్న♦యారాఘవుఁడున్.

క. అనుజుం డిటు బోధింపం, దనశోకము మోహమును ని♦తాంతము విడిచెన్
మనమున ధైర్యముఁ బొందెను;, జనపతియు నచింత్యశౌర్య♦నాఢ్యుం డంతన్.

[1]క. సురుచిరమై చంచలభూ, మిరుహావళియగుచు నొప్పు ♦ మిగులం బగునా
సరసును బంపాహ్వయము నె,చ్చరికను దప్పక యతండు ♦ సరగున గడచెన్.

చ. అనుజునితో మహాత్ముఁ డగు♦నారఘువీరుఁడు కాననంబు దా
నిని గనుఁగొంచుఁ గందరవి♦నిర్మలనిర్ఝరపంక్తి నెల్లెడం
గనుచును బూన్కిమై వెదకి ♦ కాంతను గానక చిత్తమందుఁ బై
కొను వగ పెంపునన్ బొగిలి ♦ కుందుచుఁ బోయెను దీనుఁడై తగన్. ౧౨౭

సీ. మదదంతిలలితగ♦మనుఁడయి యవ్యగ్రచిత్తుఁడై రాఘవా♦యత్తుఁ డగుచు
నప్రమత్తుండు నగు♦నాలక్ష్మణుఁడు రాము [2]ధర్మవాక్యములబో♦ధముల నేన
దశకంఠుఁ జంపుదుఁ ♦ దప్పకయని తనబలమును దెల్పుచు ♦ నలరునట్లు
చేయుచుఁ జనుచున్న ♦ శ్రీరామురక్షించుచుండె; నంతట బల♦మొప్పుచుండ

తే. వానరేంద్రుఁడు సుగ్రీవుఁ ♦ డానగంబు
చెంతఁ దనయన్నయగు వాలి♦చేతఁ జంపఁ
బడుదు ననుభీతిఁ జరియించుఁ ♦ బంపచెంత
నొక్కదినమునఁ దిరుగుచు♦నుండె యతఁడు. ౧౨౮ 112

చ. కనుఁగొన నద్భుతాకృతులఁ ♦ గ్రాలెడురాజకుమారవర్యులన్
గనుఁగొని భీతినొంది యటఁ ♦ గార్యముతోఁపక యట్టె మ్రాన్పడెన్;
వనగజమందగామి యగు♦వాఁడు మహాత్ముఁడు పంపచెంత నొ
య్యనఁ జరియించు రాఘవుల♦నంతటఁ గాంచి విషాద మొందుచున్. ౧౨౯

తే. చింత పెనఁగొన భీతిని♦జెంది తద్భ
రమున మునిఁగెను; వానిమి♦త్రములు వాన
రులును దేజోవిభూతిచే ♦ వెలయురాఘ
వులను గని వాలి పంప వీ♦రలు నిచటికి. ౧౩౦ 114

---

1 రామః పంపాం సురుచిరాం రమ్యపారిప్లవద్రుమామ్ - అనిమూలము. పారిప్లవద్రుమాం= చంచలద్రుమాం-అనివ్యాఖ్య. 2 రక్షకు ధర్మేణ బలేనచైవ - అనిమూలము. సంస్తంభరామశ్చద్రంతి ఇత్యాదిరాజనీతియూపస్థర్మకథనేన తత్రైవైనం హనిష్యామీత్యాది స్వబలకథనేన చేత్యర్థః- అనివ్యాఖ్య.

తే. మునులవేషము లూని వ♦చ్చినటు లెఱిఁగి
దిగులుపడి పావనము ముని♦దేవవాన
యోగ్యమును శర్కరమునై ♦ యొప్పి నడుమ
వానరులు నుండు నుటజంబు♦లోనికరిగి. ౧౩౦౪ 115

ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

రామలక్ష్మణులకడకు హనుమంతుని సుగ్రీవుఁడు పంపుట.

క. మునిపర్ణశాల దాఁగిరి, యనుపమరూపముల నుత్త♦మాయుధములఁ దా
ల్చినవీరుల రాఘవులను, గని సుగ్రీవుండు మదిని ♦ గాంచెన్ శంకన్. ౧ 116

ఉ. వానరపుంగవుం డతఁడు ♦ వారలఁ జూచి భయార్తిఁ జెందుచున్
మానసధైర్యమెల్లఁ జెడ ♦ మ్రాన్పడి యంతట సర్వదిక్కులన్
దా నొగిఁ జూచుచున్ గడువ్య♦థం గని యొక్కస్థలంబునందుఁ గా
లూనుచు నిల్వఁడయ్యె మఱి♦యున్ బలసాహుల వారినిర్వరన్. ౨ 117

క. కనినంతనె కపివర్యుని, మనసొకచో నిల్వదయ్యె ♦ మఱియును భీతి
ల్లినవాఁడు గాన దుఃఖం,బునఁ బరవశచిత్తుఁడయ్యె ♦ ముగ్ధుండౌటన్. ౩ 118

సీ. రాజధర్మంబుల ♦ నోజనెఱింగినవాఁడౌట నతఁడు నా♦వసుధనిల్చి
యుండంగవచ్చునో ♦ యురు వేగమునఁ బాఱవలయునో యిం దేద♦వశ్యమనుచు
గురులాఘవంబుల ♦ నరగునఁ దనమంత్రులనుగూడి యోజించి♦మనమునందు
నతిశయంబుగ భయ♦మందెను వానరపతి; యంత వారలఁ ♦ బరమరూపు
తే. లను గనుచుఁ జాలఁగా భయ♦మునను మంత్రి
గణముతో నిట్లు పల్కె; ని♦క్కడకు వచ్చి
నట్టివీరలు నాయన్న ♦ యనుప వచ్చి
నారు చారులు నిజమిది ♦ వీరలిటకు. ౫ 119

క. మునివేష మనెడు వ్యాజం,బున వల్కలములను గట్టి ♦ మొనసి తిరుగుచున్
వనమీదుర్గమమును మెల్లనఁ జొచ్చిరి నన్నుఁ జంప ♦ లలితాకృతులన్. ౬

క. అనవిని యాతనిమంత్రులు, ఘనచాపమ్ములను దాల్చి ♦ కనఁబడువారిం
గని రాజవచనమే హితమని యెన్నుచు నచటినుండి ♦ యవ్వల నొకచోన్.

తే. ఉత్తమంబగు నొకమహీ♦ధ్రోరుశృంగ
మునకుఁ బోయిరి; వారలు ♦ మొనసి వేగ
యెల్లదిక్కులకుం బాఱి ♦ యెల్లరొక్క
చోట మరలను జేరి యా♦శుగతి మాని. ౭ 122

క. వానరపతి సుగ్రీవుని,తో నందఱుఁ గూరుచుండి ♦ తోరపుభక్తిన్

జానుగ సేవించిరి మఱి, వానరులును బిఱికిఁ గూడి ♦ భయమును గనుచున్. ౧౦

సీ. ఆపర్వతమునుండి ♦ యాపర్వతమునకు నెగురుచు భూధర♦శృంగములను ద్రుం
గంపింపఁ జేయుచుఁ ♦ గ్రమముగా నందఱు నొక్కచోటను గుమిఁ గూడి ♦ యుండి భయము
బరఁగెత్తియున్న యా♦వానరేంద్రునిఁ గూడుకొని; రంతేఘనబల♦ముఁ గలిగెలంగు
వానరులందఱు ♦ వరుసగా నెగురుచు భూధరంబులఁ బుష్ప♦భూరుహముల
తే. విఱిచి రాకొండ నంతట ♦ వృక్షచయము
దాఁట్లు వైచుచు మార్గాల♦తతుల వృక్షము
లను బులులు లోనగు మృగంబు♦లను భయంబు
నందఁ జేయుచుఁ బోయి ర♦త్యార్తులగుచు. ౧౧ 124

చ. వనచరముంత్రు లందఱును ♦ బర్వతపర్వము చుట్టుఁబట్టులం
దును వడి సంచరించి వెత♦తో మరలం జనుదెంచి యద్రి ది
క్కనుచును జేరి సూర్యసుతు♦నంతటఁ గూడి కరాళిమోడ్చి యా
తని కడ నుండి రాకట స♦దాగతిపుత్రుఁడు వాక్యనైపుణిన్. ౧౨ 125

క. తనయన్న యేమొ కిల్బిష, మొనరించినవాఁడటంచు ♦ నురుభీతిని గుం
దినవాని వానరేంద్రునిఁ, గని యిట్లనిపల్కె; నయము ♦ గడలుకొనంగన్.

తే. వాలికయి సంభ్రమము మీఱు ♦ వదలవలయు
నద్రి యిది ఋశ్యమూకాహ్వ♦యంబు గాని
మలయకపర్వతమే కాదు ♦ మనకు వాలి
వలన నిట నించుకంతయు ♦ భయములేదు ౧౪ 127

క. హరిపుంగవా! శతక్రతు, వరపుత్రుఁడె యిట్టులిటకు ♦ వచ్చెనదో యె
వ్వరిఁ గాంచి దిగులుపడి యిక్కరణిని బాఱెదవో క్రూరక♦కర్ముఁడు ఖలుఁడున్.

క. ఐనట్టి వాలిగుఱుతులు, నే నిటఁ గనఁజాల; సౌమ్య! ♦ నీయిల్లాలిన్
దానై బలిమింగొనిన [1]మహాహీనునివలన భయము♦నందెదో యిచటన్.

తే. అట్టి దుష్టాత్ముఁడైన నీ♦యన్న వాలి
గుఱుతు లిట లేవు భయమునఁ ♦ గుందవలదు
భయము కలుగునటంచు నా♦స్వాంతమునకుఁ
గానఁబడలేదు నుంతయుఁ ♦ గారణంబు. ౧౬ 130

[2]చ. చలకని బుద్ధిగల్గి బహు♦సంభ్రమమునఁ దలపోసి నెమ్మదిన్
గలఁగని యట్లు చేసికొనఁ♦గాఁ దగుశక్తియె లేక యిట్టు లా
కులతను గాంచె దార! కపి♦కుంజర! నీకగు వానరత్వ మి
మ్ములఁ దెలియంగనయ్యె; నిఁక ♦ ముందును బుద్ధియు జ్ఞానముం దగన్. ౧౭

1 పూర్వజా త్వాపకర్తా॥-అనిమూలము. 2 అహో శాఖామృగత్వం తే వ్యక్తమేవ ప్లవం
గమ-అనిమూలము.

క. ఇతరుల భావంబుల నిం,గితములచేఁ జక్కనెఱిఁగి ♦ కృతకార్యుఁడవై
హితముం గనుమా భ్రాత, ప్రతతిని మతివిభవ మెడలు ♦ రాజెటులేలున్.

[1] చ. అని హనుమంతుఁ డాడెడు శు♦భాధికవాక్యము లాలకించి యా
తనివచనాళికంబె శుభ♦దంబగు వార్తతి పొల్పుమీఱ ని
ట్లనియెను వాయుసూనుఁ గని ♦ యాయతబాహువు లొప్పుచుండఁగా
వనజసమాననేత్రములు ♦ భాసిలఁ జాపశరాసిధారుఁడై. ౧౯ 133

చ. సురనుతులట్లుగా వెలయు♦శూరుల వీరలఁ జూచినంత నె
వ్వరికి భయంబు పుట్టదొకొ? ♦ బాగుగఁ జెప్పుము; వాలివచ్చెనం
చురుభయమొందలే దతఁడె ♦ యొప్పెడువీరల నన్నుఁ గూల్ప ని
త్తరుణమునందుఁ బంపెనని ♦ తాల్చెద శంక మదాత్మ నోసఖా!. ౨౦ 134

తే. ఇట్టి పురుషులు వాలికి ♦ నెట్లు దొరకి
రనియెదవొయెమొ? రాజుల ♦ కవనిఁ బెక్కు
మంది మిత్రులుందురుగాన ♦ త్యాగతులవి
షయమునందుంచరాదు వి♦శ్వాసమెపుడు. ౨౧ 135

సీ. మనుజుఁడు తనమీఁదఁ ♦ దనవైరులెల్లైనఁ బగఁదీర్చుకొనుటకై ♦ పరమగూఢ
వృత్తులఁ గొని దరి♦యింతురంచు నెఱింగి యట్టివారిని గని♦పెట్టి తెలిసి
కొనఁదగు; వారల♦తని నెట్లో నమ్మించి తాను నమ్మకయుండి ♦ తఱినివేచి
ప్రహరింతు; రావాలి ♦ వలసిన కార్యముల్ నెఱవేర్పు పనియందు♦నేర్పు దూర

తే. దృష్టియును జాలఁగల్గు బు♦ద్ధిగలవాఁడు;
బహువిధోపాయములుచేసి ♦ పగతుర నృపు
లెట్టులేఁ జంపఁగా మది♦నెంతు రట్టు
లౌట మనుజులు వారినె♦ల్లైనఁగాని. ౨౨ 136

[2] తే. దీనవేషంబులం దాల్చి ♦ తెలియవలయు
వారిభావంబులను; గపి♦వర్య! నీవు
సర్వసామాన్యమైన వే♦షమునఁ బోయి
యెఱుఁగవలయును దద్విధ ♦ మెట్టులనిన. ౨౩ 137

సీసమాలిక.—

భావసూచకతను ♦ వ్యాపారముల నెల్లఁ బరికించి మఱియు న♦వ్వాని భేద
ములను బట్టియు సౌమ్య♦ము లసౌమ్యములగు నాకారములను మఱి♦వారిభాష
ణములను వారల ♦ నయము చక్కనెఱుంగవలయు; హర్యుత్తమా!♦వారిభావ
మును గుర్తెఱుంగుము ♦ మనసుల వారికిఁ జెడుతలంపున్నఁ ద♦చ్చింతపోవ

---

1 తత శ్శ్లక్ష్ణతరం వాక్యమ్-అనిమూలము. 2 తే జ్ఞేయాః ప్రాకృతై ర్నరైః-అనిమూలము. తే ప్రాకృతైః దీనవేషధారిభిః-అనివ్యాఖ్య.

నెన్నిమాటలు పల్క ♦ నింపగు నటుపల్కి నమ్మిక ప్రట్టించి ♦ నాకు మిగుల
ననుకూలముగ నుండు♦నట్లొనరింపుచుఁ దనువాత చాపముల్ ♦ దాల్చియుచటి
కే తేరఁ బనిమీకు ♦ నేమని ప్రశ్నింపు మన్నారిచి త్తంబు♦లందు నాదు
భావంబు గన్పడు♦నేవారి నావారిఁ గా నొనరించి నా♦కోను హేతు
తే. వేమి? యని ప్రశ్నచేసియే ♦ యెఱిఁగికొనుము
వారిమాటలచేతను ♦ వారు దుష్టు
లో మహాత్ములో యెఱుఁగంగ♦నొప్పు ననిన
బవనసూనుఁడు సుగ్రీవు♦పల్కులు విని. ౨౭ 138
చ. తను నటకేగుమా యనుచుఁ ♦ దత్ప్రకతం బ్రభు వాజ్ఞ చేయ ని
ప్పనియును మంచిదేయనుచు ♦ భావమునం దలపోసి పోవనెం
చెను నలరామలక్ష్మణులు ♦ చేరినచోటికి; శత్రుభీముఁడై
తనదరిఁ జేరరానియటు ♦ దారుణరూపము నొందియున్న య
ర్కునినుతునాజ్ఞఁ జేయఁగను ♦ గోరి మహాత్ముఁడు వాయుసూనుఁడున్. ౨౮
తే. పతిని గొనియాడి నీవన్న♦పలుకునట్లె
చేయువాఁడను దప్పక ♦ చిత్తమలర
[1]ననుచు విన్నపమును జేసి ♦ యరిగె రాముఁ
డతిబలుఁడు లక్ష్మణుం డున్న♦యవని కపుడు. ౨౯ 140

రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

—రామలక్ష్మణులతో హనుమంతుఁడు సంభాషించుట.—

తే. అమ్మహాత్ముఁడు సుగ్రీవుఁ ♦ డట్లు పలుకి
నతనిభావ మెఱింగి యా♦హనుమ ఋశ్య
మూకముననుండి రాఘవు♦లేకడఁగల
[2]రచటికెగురుచుఁ బోయె న♦ద్యమలరఁగ. ౧ 141
చ. అనిలతనూజుఁ డాహనుడు ♦ యంకట [3]వంచనచేయుబుద్ధితోఁ
దనకపిరూపమున్ వదలి ♦ తా యతిరూపమునొంది యప్పుడా
య్యున రఘువీరు లున్నయెడ ♦ కర్మిలిఁ బోయి [4]నమస్కరించి స
ద్వినయముమీఱ శ్లక్ష్ణుయి ♦ వేడుక నించెడుపల్కుపల్కి వా
రిని దగినట్లుగాఁ బొగడు♦కీర్తిని మోదమునందఁజేయుచున్. ౨ 142

---

1 యత్ర రామోఽతిబలశ్చ లక్ష్మణః-అనిమూ. 2 ఋశ్యమూకా త్తు ప్లుత్వే యత్ర రాఘవౌ-అనిమూ. 3 శఠబుద్ధితయా కపిః-అనిమూ. 4 హనుమాన్ రూపమేవాస్య మహిమానం వ్యాచష్ట ఇతిన్యాయేన తయో ర్దర్శనమాత్రేణైవ తౌ సుగ్రీవవిరోధినిరసనే క్షమా వితి జ్ఞాత్వా గృహీతవేషాంతరస్య స్వచారత్వం ప్రకటయితుం ప్రణామేతి నవిరోధః-అనివ్యాఖ్య.

క. వీరవరుండై తగు న, మ్మారుతసూనుండు శాస్త్ర♦మర్యాదను వే
వారలను సత్యశౌర్యుల, గారవమునఁ బూజఁదన్పి ♦ కడుభక్తిమెయిన్. ౮౪

సీ. మధురతరంబులౌ ♦ మాటలనిటుపల్కి మృగగణంబుల నజి♦యెల్లవనచ
రములను వెఱపించు♦చు, సుహితపంపాసరఃప్రాంతభూరుహ♦రాజిఁ గనుచు
స్తుతిపాత్రరూపముల్ ♦ శోభిల్ల రాజర్షులట్లు సుపర్వుల♦యట్లు తనరి
సంశ్రితవ్రతులయి ♦ సాధుతపస్వివేషములను దాల్చి ఘో♦రముగునిట్టి
తే. వనమునకు వచ్చితిరదెట్లు! ♦ వల్గుసలిల, ములఁ జెలంగెడునీపంప ♦ వెలుఁగునట్లు
భవ్యతేజంబులం జేసి♦పరమమౌని, వేషములఁ దాల్చియున్నారు♦వినెదఁ జెప్పుఁడు.

చ. నిరుపమధైర్యయుక్తులయి ♦ సిద్ధపుబంగరుఛాయఁ తోడ సుం
దరతనువుల్ చెలంగియును ♦ నారను నేసిన చీరలొప్పఁగా
వరభుజులై విచిత్రనిజ♦వర్మములం గని యిందునున్న భా
సురమృగపక్షులున్ వడఁకఁ ♦ జూడ్కులు సింహమురీతి నొప్పఁగన్. 145

క. వనసంచరణజఖేదం, బున నిట్టూర్పును చెలంగఁ ♦ బొల్చుచు సింహం
బును మించినశౌర్యము బల, మును దగ నున్నారు చిత్ర♦ముగఁ జూడఁగనై.

చ. హరిహయచాపసన్నిభము♦లై తగు చాపములన్ ధరించుచున్
బరజనహంతలై ద్యుతిని ♦ భాసిలుచున్ ఘనరూపయుక్తులై
వరవృషభంబులట్లు తగు♦వర్ణితచారుగతుల్ చెలంగఁగాఁ
గరికరతుల్యబాహువులు ♦ గ్రాలఁగఁ దేజము లొప్పనూపఁగన్. ౯౪ 147

క. విలసిల్లు మీరలెవ్వరు?, తెలుపుఁడు మీదివ్యదేహ♦దీప్తుల నీశై
లలలామము చిత్రంబుగ, వెలుఁగుచు నున్నయది క్రొత్త♦విధమునఁ జూడన్.

సీ. అమరసన్నిభశౌర్య ♦ మలరార వీరులై సరసిజేక్షణములు ♦ వరుసఁ దనర
జటలఁ దాలిచి పర♦స్పరతుల్యసౌందర్యములఁ దగి దైవిక♦ముగను స్వేచ్ఛ
ధరణికి వచ్చిన♦తరణిశశాంకులవలె నొప్పుచున్ వక్ష♦ములు విశాల [గుల
ములయి పొల్పఁగసింగ♦ములకుఁ బోలెన్ స్కంధములువిశాలమ్ములై ♦పొలయమి
నుత్సాహములఁ దగి ♦ యురుమదవృషభంబులట్లు దేవతలట్టి ♦ యాకృతులను
తే. దాల్చినమనుష్యవీరులై ♦ తనరుమీరు
సకలరాజన్యలక్షణ♦సహితులగుట
మనుజపతితకుఁ దగియు నీ♦వనమునకు న
దేలవచ్చితిరో చెప్పుఁ ♦ డిపుడు నాకు. ౧౩౪ 149

తే. ఆయతములు సువృత్తము♦లయి పరిఘము
లను దగం బోలి వరభూష♦లకును భూష
లగుచు నొప్పారుభుజముల ♦ నమలభూష
ణములనేల కై సేయరో ♦ నాకుఁ జెప్పుఁడ. ౧౮౪ 150

చ. అరయఁగ మీరలిర్వురు మ♦హాంబుధి వేష్టితమై సువర్ణభూ
ధరవరవింధ్యశైలములఁ ♦ దద్దయు రాజిలు భూస్థలంబు నుం
దరముగ నేల వచ్చిరని ♦ నాకును దోఁచెడు; సుందరమ్ములై
పరమవిచిత్రరీతిఁ గని ♦ బంగరుపూఁతల వింతగుల్కుచున్. ౧౬ 151

క. విలసిల్లు నీధనుర్వర, ములు హేమవిభూషితములఁ ♦ బోలుచు శచీరా
ఘులలితవజ్రములట్టుల, నలరారుచునున్న వివి మ♦హారుచిరములై. ౧౭ 152

తే. బుసలుకొట్టెడు దుర్భర♦భుజగముల వి
ధమునఁ బ్రాణాంతకరములై ♦ తనరుఘోర
నిశితబాణవ్రజంబుల ♦ నిండి చూడ
నందముగ నొప్పుచున్నవి♦యంపపొదలు. ౧౮ 153

ఆ. మిగులఁ బొడవు నిడివి ♦ తగ మృదుభర్మతే, పనమునం జెలంగి ♦ పన్నగములు
కుబుసము వొలంగి ♦ కొమరారుకీతి నీ, ఖడ్గములు నితాంత♦కాంతి నలరు.

[1]క. నేనిట్లు మాటిమాటికి, మీనామచరిత్రములను ♦ మించెడువేడ్కన్
బూని యడిగినను బదులే, మో నాకును మీరు చెప్ప♦కున్నారింకన్. ౧౯ 155

క. వినుఁడీ ధర్మయుతంబగు, మనమున వీరత్వమునను ♦ మహిసుగ్రీవుం
డనువాఁడు ఘనుఁడు కపిగణ,మునకున్నాథుండు నగుచుఁ ♦ బొలుచున్ మిగులన్.

తే. అన్న వంచించి తఱుముఁగా ♦ నవని దుఃఖ
పరవశుండయి కుందుచుఁ ♦ దిరుగుచున్న
వాఁడు వానరవరులకుఁ ♦ బ్రభువు మహిత
చిత్తుఁడును నైన సుగ్రీవుఁ ♦ డిత్తఱి నను. ౨౦ 157

క. మీయొద్దకుఁ బంపఁగ నే, నీయెడకున్ వచ్చినాఁడ ♦ నిపుడు హనుమనా
నాయాహ్వయంబు పరఁగును, వేయేల మహాత్ములార! ♦ [2]వినుఁడేఁ గపిఁ జూ!.

క. మీతో సఖ్యముచేయఁగ, నీతఱి ధర్మాత్ముఁడగు క♦పీంద్రుఁడు మిగులన్
జేతమునఁ గోరెడున్ నను, నాతనిమంత్రిగ నెఱుంగుఁ ♦ డనిలాత్మజుఁగన్.

సీ. సన్న్యాసివై తివే♦చంద్రాననని యన్న సుగ్రీవునకుఁ జాల♦శుభముఁ బ్రియముఁ
జేయఁగాఁ గోరి యీ♦మాయరూపముఁ దాల్చి యీపర్వతము నుండి♦యిచటి కేను
వచ్చితి; నే నన్ని♦వలసినచోటికిఁ [3]బోఁజాలుదును గలం♦పునకుఁ దగిన
యట్టి రూపము నెత్త ♦ నర్హుఁడనని మీర లెఱుఁగుఁడీ! యని [4]పల్కి♦ యెల్లతద్వి

తే. ధము నెఱింగిన మారుత♦తనయుఁ డెలమి
వాగ్విదుత్తములగు రఘు♦వరులతోడ

---

1 ఏవంమాం పరిభాషంతం కస్మాద్వై నాభిభాషథః - అనిమూ. 2 హనుమాన్నామ వానరః- అనిమూ. 3 కామగం కామరూపిణం-అనిమూ. 4 వాక్యకుశలః పునర్నోవాచ కించన-అనిమూ.

నిట్లుగాఁబల్కి యవ్వల ♦ నేమిపలుక
కూరకుండె; నప్పలుకుల ♦ నొనర వినుచు. ౨౮ 160
క. శ్రీమంతుఁడైన యారఘు, రాముఁడు మోమునను మిగుల ♦ రంజిలుతమిచే
సౌమిత్రిఁ బార్శ్వగతుఁ గని, యీమాడ్కిం బల్కె ననుజ! ♦ యీతనిఁ గంటే.
[1]క. ఈతఁడు మహాత్ముఁడౌ కపి, నేతకు సచివుండు మఱని ♦ నేఁగోరెడు వి
ఖ్యాతుఁడు సుగ్రీవుం డిపు, డీతనిరూపమునవచ్చె ♦ నిచటికిఁ దానే. ౨౯ 162
చ. అరిగణసూదనా! కపిగ♦ణాధిపుమంత్రియు వాక్యవేత్తయుం
బరమహితుండునై తనరు ♦ వానరు సీతని స్నేహయుక్తు నా
దరమునఁ గాంచి మార్దవయు♦తంబగు వాక్కతి మాటలాడుమీ
నిరుపమమూర్తి యెంతయును ♦ నిర్మలచిత్తుఁడటంచుఁ దోఁచెడిన్. ౨౭ 163
[2]సీ. అనుజ! ఋగ్వేదంబు♦నను శిక్షితుఁడుగాక విపులమై తగు యజు♦ర్వేదమందు
ధారణము జేయఁ♦దగక, సామమ్మును దెలియకయున్నవాఁ ♦ డిల నిటువలె
భాషింపనేరఁడు ♦ బహువాక్యములఁ బల్కినను నితండొకస్థలం♦బునను దగని
యట్లపశబ్దంబు ♦ ననువదింపఁడు గాన వ్యాకరణముఁ బెక్కు♦వారము లితఁ
తే. డెంతొ పూనికతోఁ బఠి♦యించె నిజము
వక్త్రదృగ్భ్రూలలాటముల్ ♦ వరుస నితర
ములగు నవయవములు వికృ♦తులను గనక
పలుకుతఱి స్వచ్ఛముగురీతి ♦ నలరెఁ గంటె. ౩౦ 164
సీ. శబ్దవిస్తృతిలేక ♦ సందిగ్ధపదవర్ణముగ లేక కుటిలమై ♦ తగక వేగ
[3]మునుబొంద కురమున♦జనియించిమంద్రమై గళమున జననంబు♦గాంచిమధ్య
మమయి యొప్పెడి యిది ♦ మధ్యమస్వరమున నీతనివాక్య మి♦ట్లెసఁగుచున్న
దీతఁడు మఱియు వ్యా♦కృతిశాస్త్రసంస్కారమున శబ్దసంశుద్ధి♦తనరఁ బదము
లొగి వ్యక్తముగ మఱి♦యును వర్ణములుస్పష్టముగ నొప్పఁగను వేగ♦ముగనుగాని
తే. కుటిలముగఁ గాని లేక త♦క్కుసుగుణముల
నలరి మనసునకుం బ్రీతి ♦ చెలఁగ మధుర
ముగను బొల్పారఁగా వాక్య♦మును వచించు
చున్నవాఁ డిద్దిచూడ నా♦కొప్పె ముదము. ౩౨ 165
[4]సీ. ఉత్తమాంగంబున ♦ నురమున గళమునఁ దగునుదాత్తానుదా♦త్తస్వరితము
లనుగూడి చిత్రమై ♦ తనరారు నీతనిపలుకుల వినినఁ జం♦పంగఁ గత్తి

1 తమేవ కాంక్షమాణస్య మమాంతిక ముపాగతః-అనిమూ. 2 నానృగ్వేదవినీత స్య-అను శ్లోకవ్యాఖ్యానభావ మిందు సంక్షిప్తమని యెఱుంగవలయు. 3 ఉరస్థం కంఠగం వాక్యం వర్తతే మధ్యమే స్వరే, సంస్కారక్రమసంపన్నా మద్రుతా మవిలంబితాం, ఉచ్చారయంతి కల్యాణీం వాచం హృదయహారిణీం - అనిమూ. 4 అనయా చిత్రయా వాచా త్రిస్థానవ్యంజనస్థయా, కస్య నారాధ్యతే చిత్త ముద్యతాసేరరేరపి-అనిమూ. దీనివ్యాఖ్యానాభిప్రాయ మిట విస్తృతమని తెలియఁదగు.

నెత్తినపగవాని♦కేని చిత్తము సంతసము గాంచునన నెట్టి♦జనునిమదికి
సంతోషమలరదు? ♦ సరసమానస! విను మనల నుతించుచురీ♦తినినె మనల
తే. వంశగోత్రాదు లడిగిన♦వాఁడె యిట్టి, శక్తియుక్తుఁడు దూత యే♦త్క్ష్మాపతికిని
దూతగాకుండునో యట్టి♦భూతలపతి, కెట్లు సిద్ధించుఁ గార్యంబు♦లెల్ల! ననుజ!.
క. విను మిట్టి సుగుణనికరం,బును గూడి సమస్తకార్య♦ముల సాధింపం
గను శక్తి గలుగుదూత ల,వనిపతి కెవ్వాని కుండు♦భాగ్యము గలదో. ౩౪
క. అతనికిఁ గార్యములన్నియు, క్షతిలేక శ్రమంబుఁగనక ♦ సరగున దూత
ప్రతతి సుసాధితములు నై, క్షితిసిద్ధిం బొందు ననుచుఁ ♦ జెప్పెన్ గరుణన్.౩౫
చ. అని రఘురాముఁ డాడ విని ♦ యాకపినాథునిమంత్రి వాగ్విదుం
గని తనవాక్యకౌశలము ♦ గ్రాలఁగ నిట్లనిపల్కెఁ; బండితా!
విను మహనీయుఁడైన కపి♦వీరుని సాధుగుణంబులెల్ల మా
కును దెలియంగనయ్యెఁ గపి♦కుంజరు నాతనినే ముదంబునన్. ౩౬ 169
తే. వెదకుచున్నార మియ్యెడ ♦ విమలచిత్త!
యిపుడు నీప్రభునాజ్ఞ చే ♦ నేమిపల్కె
నాఁడవో మేము నీచెప్పి♦న విధముగనె
చేయువారము మఱియొక♦చింతలేక. ౩౭ 170
చ. అనియెను వాయుసూనుఁ డపు♦డారఘువీరుని సాధువాక్యముల్
విని మది హృష్టుఁడై ప్లవగ♦వీరుని వాలిని నోర్వవచ్చు నిం
కని మది నిశ్చయించి యొటు♦లైనను వారలతోడ సూర్యపు
త్రునకును మైత్రిఁ గూర్చుటకుఁ ♦ దోరపువేడుకఁ గోరె నాత్మలోన్. ౩౮ 171

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము

లక్ష్మణుఁడు తమవృత్తాంతమును హనుమతోఁ జెప్పుట.

క. హనుమంతుఁ డంతమృదువుగఁ, దనయన్నయనుజ్ఞరీతిఁ ♦ దమిఁ బలికినయా
తనిమాటల విని సుగ్రీ,వుని సఖ్యముగోరె రాఘు♦వుండని వినుటన్. ౧ 172
క. మనమునఁ బ్రమోద మందుచుఁ, దనవిభునిం గూర్చి యిట్లు♦తలఁచెమదిని;నా
జనపతితో శ్రీరాముఁడు, పని గలిగియె వచ్చినాఁడు ♦ బాగుగఁ గానన్. ౨
సీ. మహనీయుఁడైనట్టి ♦ మార్తండసుతునకు మరల రాజ్యప్రాప్తి ♦ మానితగతి
లభియింపఁగలదిట్లు ♦ లలిరాజ్యలాభకృత్యంబును నొనఁగూడి♦నట్టిదయ్యె;
ననుచు హృష్టుండయి ♦ యాప్లవం*గర్షభుం డగుహనుమంతుఁ డ♦ప్డాత్మవాగ్వి
శారదత్వము మీఱ ♦ జనపతి శ్రీరాముఁ గని పల్కె నీవు త♦మ్మునిని గూడి

---

* 'గ' యను యక్షరము గాయత్రీదశమాక్షరము.

తే. భయదమై వ్యాళమృగసమ♦వాయమైన, దండకారణ్యమునకు ను♦ద్దండరీతిఁ
బరఁగు పంపాసరోవర♦ప్రాంత కాన, నాభిమండితమైన యీ♦యవనికిపుడు. ౪

తే. ఏల వచ్చితివనియెఁ; గ♦పీంద్రుఁ డిట్టు
లడుగ లక్ష్మణుఁ డాలించి♦ యపుడు రాముఁ
డుత్తరము చెప్పుమనఁగ దా♦నుదయమున
దశరథాత్మజుఁ గూర్చి యెం♦తయును బలికె. ౫ 175

క. కలఁడిల దశరథుఁడను ని,ర్మలదీప్తియుతుండు ధర్మ♦మహితుండును రా
జులలోన మేటి; యాతం, డలయక ధర్మమునఁ బ్రజల ♦ నందఱఁ దమిచేఁ.

క. పరిపాలించెను నిరతం, బరయుచు వర్ణములు నాల్గు ♦ హర్షమునొందఁ
[1]ధరలేఁడు ద్వేషి యతనికి, నొరుపై ద్వేషంబతనికి ♦ నుండ దదెపుడుఁ. ౭

చ. అతఁడు సమస్తభూతముల♦యందుఁ బితామహునట్లు శ్రేష్ఠుఁడై
క్షితిఁ జెలువారె దక్షిణలఁ♦జెప్పినయట్లు లొసంగి పెక్కు స
త్క్రతువులఁ జేసె; నీతఁ డల♦రాజునకుం దొలిపుత్రుఁడయ్యెఁ జు
మ్మితనిని రాముఁడండ్రు జను♦లెల్ల శరణ్యుఁడు భూతకోటికిఁ. ౮ 178

చ. జనకునియాజ్ఞ యొప్పుకొన♦సాగఁగఁ జేయుచు నుండువీరుఁడై
తనరుఁ; దశాత్మజావళి ని♦తాంతముఁ దా గుణవంతుఁడై తగుఁ
ఘనతరరాజలక్షణని♦కాయయుతుండును రాజసంపదం
గని యలరారుచుండు నొక♦కారణమూని యితండు నాత్మలోఁ. ౯ 179

తే. తనదురాజ్యంబు విడనాడి ♦ వనమునందు
వాసమును జేయుటకుఁగాను ♦ వచ్చె నన్నుఁ
గలిసి యిచ్చటికిని; మహా♦కాంతినిధిని
భాస్కరుని సంజయందుఁ ద♦ద్భార్య ఛాయ. ౧౦ 180

క. విడువక యె వెంబడించెడు, వడువున గురుతేజు, నితని♦వశగతచిత్తుఁ
విడువక యె భార్యసీతయుఁ, గడునిడుముల నిడఁగఁజాలు ♦ కానకు వచ్చెఁ. ౧౧

సీ. తమ్ముఁడ నేను నీ♦తనికి లక్ష్మణుఁడని నన్నుఁ బిల్తురు [2]విన♦వన్న; రాముఁ
డితరులు తనకు సే♦యు మేలుచేసిన దానిని హెచ్చుగాఁ ♦ దలఁచుచుండు
వాఁడు,సుఖార్హుఁడై ♦శ్వర్యసంపన్నుఁడై;సర్వభూతహితకృ♦తాన్వితయుతుఁడు
విభవహీనుండయి ♦ విపినంబునందుండ వచ్చుచుండఁగ గుణ♦వశుఁడ నగుచు
తే. నితనికిఁ దాసుఁడనయి నే♦నిచటికేగు
దెంచితిని; గానురూపియా ♦ దితిజుఁ డొకఁడు

1 నద్వేష్టా విద్యతే తస్య సచ నద్వేష్టి కంచన-అనిమూలము. 2 వినవన్న-అనుచో 'అన్న' యనునది లక్ష్మణునకు హనుమయందుఁగల సౌభ్రాతృత్వమును దెలుపునని ప్రయోగింపఁబడినదని యెఱింగి క్షమింపఁదగు.

వనములకు మే మిరువురము ♦ చనినయుష్ప
డితనిభార్యను దొంగిలె ♦ నెఱుఁగ మతని. ౧౪ 182
క. దనుసంశోత్పన్నుఁడు శ్రీ, [1]యనువాని సుతుండు దితికి ♦ నాత్మజుకరణిం
దనరారువాఁడు శాపం,బున రాక్షసభావమూని ♦ పొలిచెన్ వనిలోన్. ౧౫
క. అతఁ డొగి సుగ్రీవుఁ గపి, ప్రతతికి నాథుఁడని శక్తి♦ రాజితుఁ డనుచున్
హితముగఁ జెప్పెను; మఱియా, దితిజాకృతి నున్నయతఁడు ♦ తివిరియిటులనెన్.
క. "సీపత్ని నపహరించిన, యాపాపమునీషునెన్ మ♦హోవిక్రమునుం
జేపట్టిన సుగ్రీవుం, జే పలుకంగలఁడు తెలిసి ♦ హితముగ మీకున్." ౧౭
చ. అని వచియించి యాదనుక♦ళాత్మజుఁడా సురవైరిరూప మొ
య్యన విడనాడి దివ్యసుగు♦ణంగముతోడ వెలుంగుచున్ సుఖం
బున సురపత్తనంబునకుఁ ♦ బోయెను; నన్నదుసంతమున్ వినం
గను మదిఁగోరి నీవడుగఁ♦గా వినిపించితి సర్వవృత్తమున్. ౧౮ 186
క. నేనును శ్రీరాఘవుఁడును, వానరపతి శరణుఁబొంద ♦ వచ్చితి మిటకున్;
భూనాథుఁ డేమహాత్ముఁడు, తానొగి నర్థులకు వివిధ♦ధనము లొసఁగియున్.
క. అనుపమయశమును బొందియు, మును లోకాధిపతిగాఁగఁ ♦ బొలిచియు సుగ్రీ
వునిఁ దనకున్ నాథునిగాఁ, గను గోరుచునున్నవాఁడుఁ♦గా యియ్యెడనన్.
[2]తే. ఎవనిజనకుండు దశరథో♦ర్వీశుఁడు మును
దాశరణ్యుఁడు ధర్మవ♦త్సలుఁడు నగుచు
నుండెనో తత్సుతుఁడు శర♦ణ్యుండు రాఘ
వుఁడిట సుగ్రీవుశరణంబుఁ ♦ బొందినాఁడు. ౧౯ 189
ఆ. మున్ను సకలలోక♦మునకుఁ బ్రాపుఁడు రక్ష
కుఁడయి ధర్మమతిని ♦ గోమరు మీఱు
నట్టి రాఘవుఁడు మ♦నగ్రజుం డిప్పు సు
గ్రీవు శరణమొందె ♦ నీవిధమున. ౨౦ 190
సీ. ఎవఁడు ప్రసన్నాత్ముఁ♦డై యెనసీప్రజ లందఱు వరపురు♦షార్థములను
బొంది ప్రసన్నులై ♦ పొల్తురో యట్టిశ్రీరాముఁడు వానర♦రాజు సుప్ర
సాదముఁ గోరెడు; ♦ క్ష్మాతలమందున్న యెల్లపార్థివులను ♦ నెవఁడు సకల
విధముల నుపచార♦భేదములను గౌరవించుచుండెనో యట్టి♦విశ్వపతికి
ఆ. దశరథునకు జ్యేష్ఠ♦తనయుఁడై భువనత్ర,యమునఖ్యాతిఁగాంచి♦యలరురాముఁ
[3]డిపుడు కపికులమున♦కేపతియైన సు,గ్రీవు శరణమొందె ♦ నీవిధమున. ౨౩

1 దనుర్నామదితేః పుత్రః-అనిమూలము. పుత్రః=పుత్రప్రాయః-అనివ్యాఖ్య. 2 తస్యపుత్రశ్శరణ్యశ్చ సుగ్రీవం శరణంగతః-అనిమూలము. 3 సుగ్రీవం వానరేంద్రం తు రామః శరణ మాగతః-అనిమూలము.

తే. శోకపరతంత్రుఁడై యిట్లు ♦ శోకపీడి
తుఁడయి శరణంబు సొచ్చిన ♦ పుడమివిభుని
యందు హరియూధపతియగు ♦ నర్కపుత్రుఁ
డాదృతిం జూపవలయు నీ♦యదనునందు. ౨౪ 192

చ. అనియిటు సాశ్రునేత్రుఁడయి ♦ యన్నను గూరిచి జాలిపుట్టఁగా
ననుపమరీతిఁ బల్కునృపు ♦ నాత్మజు లక్ష్మణుఁగాంచి యిట్లనెన్
హనుమయు వాక్యపాండితియు ♦ నచ్చుపడన్; మతిమంతులై యమ
ర్షను విడనాడి చిత్తము వ♦శంబున నుంపఁజెలంగు మిమ్ముఁగన్. ౨౫ 193

[1]క. తానై వెదకుచు వచ్చియె, వానరపతి ప్రేమఁ జూడ♦వలయున్ మీరే
కానఁగ వచ్చితి రిదియే, వానరపతిపూర్వభాగ్య♦వైఖరి చూఁడీ!. ౨౬ 194

చ. అతఁడును భ్రాతయైన యమ♦రాధిపపుత్రునితో విరోధము
ద్ధతిఁ గొని వాలియున్ బలిమి ♦ దారను గైకొని కానకేగ, ను
న్నతవిభవంబు పోవఁగ నొ♦నర్పఁగ వంచితుఁడై స్వరాజ్యవి
చ్యుతిఁ గనియున్నవాఁ డిచట ♦ నొక్కవిధంబునఁ గాలమేగఁగన్. ౨౭ 195

చ. వనజహితాత్మజుండు పరి♦వారజనంబుల మమ్ముఁగూడి సీ
తను వెదకంగ సాయము ని♦తాంతము చేయఁగలండు మీకు నం
[2]చనియె; మనోజ్ఞవాక్యముల ♦ నాహనుమంతుఁడు పల్కు రామునిన్
గని మరలన్ వచించెఁ గపి♦కాంతునియొద్దకుఁ బోవ మొయ్యనన్. ౨౮ 196

సీ. అనుచుండునట్టి యా♦హనుమంతునిన్ ధర్మపరుఁడైన లక్ష్మణుఁ♦డురుముదమున
న్యాయరీతిని బూజ ♦ నలరించు రామున కిట్లనియెను నార్య ♦ హృష్టుఁడగుచు
నీవాయుపుత్రకుఁ ♦ డిటు యథార్థంబుగఁ బల్కుచున్నాఁడు ♦ వానరేంద్రుఁ
డును మనవలనను ♦ బనిగలవాఁడయి యే వేచియున్నవాఁ ♦ డిట్టులౌట
తే. నీవు కృతకృత్యుఁడవె యింక ♦ నేవిధమున
నైనఁ; బవమానపుత్రుఁ డ♦త్యంతవీరుఁ
డితఁడును [3]బ్రసన్నముఖకాంతి ♦ నెసఁగి హృష్టుఁ
డగుచు మాటాడుచున్నవాఁ ♦ డట్టులౌట. ౩౨ 197

క. అనృతము వచియింపఁడు సు,మ్మనియె; మహాప్రాజ్ఞుఁడైన ♦ యాహనుమంతుం
డును వీరుల రాఘవులను, గొని సుగ్రీవునిఁ గనంగ ♦ గొబ్బునఁ బోయెన్.

క. హనుమంతుఁ డంత మస్కరి, తనువును విడనాడి కీశ♦తనువొంది జవం
బున నావీరుల వీఁపున, నునుచుకొనుచుఁ బాఱె రాజు♦నొద్దకుఁ బ్రీతిన్. ౩౪

1 ద్రష్టవ్యో వానరేంద్రేణ దిష్ట్యా దర్శన మాగతౌ - అనిమూలము. 2 శ్లక్ష్ణం మధురయా గిరా-అనిమూలము. దీనికి మనోజ్ఞవాక్యముల అని తెనిఁగింపఁబడినది. 3 ప్రసన్నముఖవర్ణశ్చ వ్యక్తం హృష్టశ్చ భాషతే-అనిమూలము.

చ. నిరుపమ దేవతానికర♦నిత్యవరప్రతిలబ్ధకీర్తియై
యురుతరవిక్రమంబు చెలు♦వొందఁగ వానరవీరవర్యుఁడై
పరఁగి శుభాత్మకుండగుచు ♦ భాసిలునాహనుమంతుఁ డాత్మ వా
నరపతికార్యముల్ వెలసె ♦ న్యాయముగా నని సంప్రహృష్టుఁడై
గిరిపతిపైకిఁ బోయె నురు♦కీర్తులతోఁ దగువారితోఁ గ్రమిన్. ౩౫ 200

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

రామసుగ్రీవసమాగమము.

ఆ. హనుమ ఋష్యమూక♦మునసుండి తత్ప్రదే, శాంతరస్థమైన ♦ యట్టి మలయ
గిరికిఁ బోయి కేశ♦వరునకు నావీర, వరులఁ జూపి యిట్లు ♦ వలికె నెలమి. ౧
క. అనితరసాధ్యపరాక్రమ, ఘనుఁడు మహాప్రాజ్ఞుఁడునయి ♦ గ్రాలెడు రాముం
డనుజుండగు లక్ష్మణుతోఁ, జనుదెంచెను నేనువేఁడ ♦ సంతసములరన్. ౨ 202
ఆ. సత్యవిక్రముండు ♦ సహజదయాళువు
నైన రాముఁ డితఁడు ♦ మానవేంద్రుఁ
డైన దశరథునకు ♦ నాత్మజుఁ డిక్ష్వాకు
వంశభవుఁడు ధర్మ♦వశగతమతి. ౩ 203
చ. జనకునియాజ్ఞఁ దీర్పఁ గల♦సద్వ్రతుఁ డిట్టిమహాత్ముఁడైన యా
యనఘుఁడు రామమూర్తి నియ♦మాన్వితుఁడై వనసీమనుండ నీ
తనిసతి రావణాసురుఁడు ♦ దౌష్ట్యము మీఱఁగ దొంగిలించెఁ గా
వున శరణంబు చొచ్చె నిను ♦ భూపతిసూనుఁ డితండు చయ్యనన్. ౪ 204
సీ. అంచితరాజసూ♦యాశ్వమేధాధ్వరముల నగ్నికిం దృప్తిఁ ♦ గలుగఁజేసి
లక్షసంఖ్యలగోవు♦లను దక్షిణలనిచ్చి తపమును సత్యంబు ♦ దప్పకుండ
ధరణిఁ బాలించిన ♦ దశరథునకు మహాత్మునకుఁ దనూజుఁడై ♦ యనఘుఁడైన
యితఁడు స్త్రీకొఱకునై ♦యిప్పుడునిన్నును శరణుచొచ్చినవాఁడు;♦సరసమతులు
తే. వీరు శ్రీరామలక్ష్మణుల్ ♦ వీరవర్య
నీదుసఖ్యంబు గోరుచు ♦ నిన్నుఁ జూడ
వచ్చియున్నారు పూజ్యులై ♦ వఱలు వీరిఁ
[1]గైకొనుచుఁ బూజసేయుమా ♦ కరుణమెఱయ. ౫ 205
చ. అని హనుమంతుఁ డాడ విని ♦ యాత్మను సంతసమంది యెంతయున్
మనమున నేఁచుతాపమును ♦ మాని రఘూత్తమునుండి గల్గు న
ప్పెనుభయమున్ దగన్ విడిచె ♦ వేగమ యాప్లవగేశ్వరుండు తా

---

1 ప్రతిగృహ్యార్చయస్వైతౌ పూజనీయతమా వుభౌ-అనిమూ.

[1]మనుజనిరూప ♦ మొంది హనుమంతునితోఁ గపిఁ బల్కె నివ్విధిగన్. ౮ 206

క. వారలఁ దోడ్కొని రమ్మీఁక, భూరిమనస్తాపమెల్లఁ ♦ బోరొనెనిన నా
మారుతిఁ దోడ్తెచ్చెను రఘు, వీరుల నచ్చటికిఁ; గీశ ♦ వీరుం డంతన్. ౮౪ 207

చ. కనులకు విందుఁ గూర్చుచును ♦ గన్పడు రూపముతోడ రామునిం
గనుఁగొని యిట్లు పల్కె రఘు ♦ కాంత! సమస్తములైన ధర్మముల్
ఘనముగ నేర్చి శౌర్యమునఁ ♦ గ్రాలుచు భూతములందు నెంతయుం
గనికరముంచి యొప్పు తమ ♦ ఖ్యాతిని వింటిని వేడ్క మీఱఁగన్. ౯౪ 208

క. తమగుణములెల్ల నాకీ, సమీరనందనుఁడు చెప్పె ♦ క్ష్మాపాలక! చి
త్తము సమ్మోదరసాయ, త్తముగా భాసిల్లె; మిగుల ♦ ధన్యుఁడనైతిన్. ౧౦

సీ. వానరుఁడనగు నా ♦ తో నీవు చెలిమి చేయంగఁ గోరితి విది ♦ యరయ నాకె
సత్కారమును మనో ♦ జ్ఞమగు లాభంబును నగుచున్న; దింక స ♦ ఖ్యంబు నీకు
నభిమతంబే నిదె ♦ హస్తము చాఁచితిఁ గరమున గ్రహియింపు ♦ కరుణ మెఱయ
సఖ్యమియ్యది యెట్టి ♦ సరణిని మీఱరాకుండు నాపద్ధతి ♦ నొగి నొనర్పు;

తే. మనుచు సుగ్రీవుఁడెంతయు ♦ నాదరమునఁ
బలుక దానిని విన్నంతఁ ♦ బరమహర్ష
మంది యాతని కరమును ♦ నాత్మ కరము
చేత గ్రహియించె [2]నీమైత్రి ♦ స్థిరమటంచు. ౧౩ 210

క. అమలమతి రాఘవుఁడు సఖ్యముఁ బూని కపీంద్రు నతని ♦ నతిదృఢముగ మో
దమునం గౌఁగిటఁ జేర్చెను;, నమిత్రసూదనుఁడు శ్వసను ♦ నాత్మజుఁ డంతన్.

సీ. రామలక్ష్మణులను ♦ రయమునఁ దోడ్కొని యరిగిన పిమ్మట ♦ యతితనువును
వదలి స్వీయాకృతి ♦ భాసిలి [3]యరణులౌ జమ్మికొమ్మలనుండి ♦ జ్వలను బుట్టు
నట్లుగఁ జేసి; దీ ♦ ప్తాగ్నిని దానినిఁ బూలచేఁ జక్కఁగఁ ♦ బూజ చేసి
సమ్మోదరసభర ♦ స్వాంతుఁడై యయ్యగ్ని వారలనడుమను ♦ వసుధ నునిచె;

తే. నంత రాముఁడు సుగ్రీవుఁ ♦ డాదరములఁ
జేతులం బట్టుకొని జ్వల ♦ చ్ఛిఖికిఁ దమిఁ బ్ర
దక్షిణము చేసి యాయగ్ని ♦ సాక్షిగాఁగ
స్నేహ మొనరించి రాత్మలు ♦ చెలఁగుచుండ. ౧౬౪ 212

---

1 హనుమద్వచనశ్రవణానంతరమేవ సుగ్రీవస్య మానుషరూపపరిగ్రహాభిధానాత్ హనుమాన్ రామలక్ష్మణౌ స్థలాంతరే నివేశ్య తయో రాగమనం సుగ్రీవాయ నివేదితవా నిత్యవగమ్యతే- అని మహేశ్వరతీర్థులు. సుగ్రీవుఁడు హనుమంతునిపల్కు విన్నతోడనే మనుష్యరూపమును గ్రహించెనని యిట చెప్పఁబడినది. అనుటచే హనుమ రామలక్ష్మణులను వేఱొకచోటనుంచి వారిరాకను సుగ్రీవునకుం దెల్పెనని దీనిచే దెలియవచ్చుచున్నదని తెలియవలయును 2 స్థిరమటంచు=అను నది ప్రకృతార్థ దార్ఢ్యార్థము ప్రయోగింపఁబడినదని మన్నింపవలయు. 3 కాష్ఠయో స్స్వేనరూపేణ- అనిమా. కాష్ఠయోః అరణిభూతశమీకాష్ఠయోః-అనివ్యాఖ్య.

క. రాముఁడు సుగ్రీవుండును, బ్రేమ దలిర్పంగ నంత ♦ వినువు గనరియు
ద్రామములగు దృష్టులతో, నేమియుఁ జూచినను ¹తృప్తి ♦ నే గన రంతన్. ౧౪

క. వానరపతి రామునితో, భూనాయక ప్రియసఖత్వ ♦ మును బూనితి నే
కానన్ నీసుఖదుఃఖము,లే నావియు ననుచుఁ బలికి ♦ యనుచుతుఁ డనలన్.

ఆ. పర్ణబహులమగుచు ♦ భవ్యపుష్పాన్విత
మగుచు వెలయుచున్న ♦ యట్టి యొద్ది
కొమ్మ విఱిచి పఱచు ♦ కొని రాముఁడును దాను
నందుఁ గూరుచుండి ♦ రంత హనుమ. ౧౫ 215

క. పరమముదంబునఁ బుష్పోత్కరమునఁ దగు చందనాఖ్య ♦ తరుశాఖను దె
చ్చి రయమున లక్ష్మణున కిడెఁ, దరుచరవిభుఁ డంత సప్త ♦ దళం బలరారన్. ౨౦

క. కనుయుగ్మము బాష్పోదక,మున మునుఁగ మృదువు మధుర ♦ మును నగువాక్యం
బున నిట్లనియెను రాముం, గని రామ! మదగ్రజుండు ♦ కఠినాత్ముండై. ౨౧

క. నను మోసపుచ్చి నాభా,ర్యను బలిమింగొనియె నేను ♦ నతనిభయమునన్
మనము గలంగఁగ దుర్గమ, వనమున నిందున్నవాఁడ ♦ ²పారుషమాఱన్.

చ వినుమిటు లన్న నన్నుఁ గడు ♦ భీతునిగా నొనరించి వంచనం
గొని పగఁబూని భార్యఁ గయి ♦ కొంటను నే భయమంది నామనం
బును స్థిరతం దరఁగ విడువ ♦ భూరివనంబున నిందునున్నవాఁ
డను మహనీయవిక్రమ! క ♦ దంక ననుఁ దయఁ గావఁగాఁ దగున్. ౨౩ 219

తే. అన్నభయమునఁ గుండెడు ♦ నట్టినాకు
నభయ మొసఁగుము, కాకుత్స్థ! ♦ యనుపమకరుణ!
భీతి లేకుండునట్లు గా ♦ వింపవలయు
ననిన సుగ్రీవుమాటల ♦ నాలకించి. ౨౪ 220

క. నిరుపమతేజము ధర్మము, వరభూషలుగఁ దగ ధర్మ ♦ వత్సలుఁ డగుచున్
బరఁగు రఘురాముఁ ³డిప్పని, భరమే యనునట్లు నవ్వి ♦ పలికె నతనితోన్.

క. విను మైత్రికిఁ బ్రత్యుపకృతి, యొనరించుట ఫలమటంచు ♦ నోకపివర! నా
కును దెలిసియె యున్నది కా,వున నీభార్యాపహర్తఁ ♦ బొలియింతు నికన్.

చ. ఘనతరమామక ప్రదర ♦ కాండ మమోఘము సూర్యసన్నిభం
బును మఱి కంకపత్రయుత ♦ మున్ నిశితాశనితుల్యమున్ శితా
గ్రనికరమున్ సుపర్వము స ♦ ఖండమునోచు సరోషసర్పసం
త్తిని సరిపోలి వేగమున ♦ దృప్తుఁ గుదృత్తుని వాలి నేఁచెదన్. ౨౫ 223

1 న తృప్తి ముపజగ్మతుః-అనిమూలము. 2 పారుషమాఱన్=అనునది యర్థపుష్టిని సమయాను గుణ్యముగ నిట నిచ్చునుగాన నధికముగఁ జేర్పఁబడినదని యెఱుంగఁదగు. 3 ప్రహసన్నివ-అని మూలము. కియన్మాత్ర మేతదితి హసిత్వా-అనివ్యాఖ్య.

క. అలయక వాలిపయిం బడఁ, గాఁ విప్పుడె వాలి క్రూర♦కాలాహినిభం
బులయిన యచ్ఛరములచే, నిలఁ బర్వతమట్లు ద్రెళ్లు ♦ నింకం గనుమా!. ౨౯౹

చ. అని రఘువీరుఁ డెంతయును ♦ నాత్మహితంబుగఁ జెప్పినట్టివా
క్యనిచయ మాలకించి కపి♦కాంతుఁడు చాలముదంబు నొంది యి
ట్లనియెను; గొప్పగా రఘువ♦రాన్వయవార్ధిశశాంక! రామ! నీ
యనుపమసత్కటాక్షమున ♦ నందెదఁ బ్రేయసి రాజ్యముం దగన్. ౩౦ 225

ఆ. కాన నీవు నన్నుఁ ♦ గారణంబె లేక
వైరమూని చంపు♦వాంఛఁ బూని
యున్న వాలిఁ జంపు ♦ నుద్యమ మొనరింప
వయ్య మనుజసింహ! ♦ యాశుగతిని. ౩౧౹ 226

తే. అనియె నంతట వారు స♦ఖ్యంబుచేయు
సమయమునఁ బంకజస్వర్ణ♦జాతదేవ
సులను బోలిన [1]సీతేంద్ర♦సూను రావ
ణాసురుల వామనయనంబు ♦ లదరె నొకట. ౩౨౹ 227

ఐదవ సర్గము సంపూర్ణము.

ఆరవ సర్గము.

రామునికార్యము నెఱవేర్చెదనని సుగ్రీవుఁడు ప్రతిజ్ఞచేయుట.

క. మరలన్ సుగ్రీవుఁడు రఘు, వరునిం గని ప్రీతుఁడగుచుఁ ♦ బలికెన్ భూమీ
శ్వర నామంత్రియు మంత్రి, శ్వరుఁడును నగు నీహనుమయ ♦ బరవస మలరన్.

క. జనరహితమైన యీవన, మునకున్ నీవేల వాస♦మును జేయంగాఁ
జనుదెంచితివో తెల్పను;, జననుత! నీ వనుజఁగూడి ♦ జనకాజ్ఞఁ దగన్. ౨

క. వనమున వసియించినతఱి, దనుజుం డారావణుండు ♦ తఱివేచి గృహం
బున నీవు మతివిభూతిం, గను లక్ష్మణుఁడుండ నట్టి♦కాలమునందున్. ౨౹ 230

తే. వఱ్చుచున్నట్టి నీసతి ♦ నృపతివర్యుఁ
డైన జనకుని సత్పుత్రి ♦ నపహరించి
యడ్డపడిన జటాయువు ♦ నని వధించి
సీతఁ గొనిపోయి తనపురిఁ ♦ జేరె రామ!. ౩౹ 231

క. తరుణీవియోగదుఃఖము, త్వరగా నిను వదలిపోవు; ♦ దనుజులు వేదో
త్కరమును హరింపఁ బూనిక, హరి మత్స్యాకృతిని దెచ్చి♦నట్లుగ నేనున్. ౪

చ. జనకజఁ దెచ్చియిచ్చెదను; ♦ సాధ్వి యధోభువనంబునన్ నభం
బున మఱియెందునుండినను ♦ బూనిక నేఁగొనివచ్చి యిచ్చెదన్

---

1 సీతాకపీంద్రక్షణదాచరాణామ్-అనిమూలము.

వినుమరిభీమ! తప్పదిది ♦ వేయివిధంబుల నాదువాక్యమం
చని తలపోయవయ్య; గర♦ళాన్వితభక్ష్యము దిన్నయట్లుగన్. ౬ 233

[1]క. నీరమణి నపహరించి సురారులు దేవతలు శతమ♦ఖాదులు నైనన్
భూరిబలంబున జీర్ణము, గా రమణిని జేసికొనఁగఁ ♦ గలరే! [2]సుభుజా!. ౭ 234

[3]సీ. గురుభుజా! వెతలను ♦ గుందకు మవ్వాని వదలుమా తెచ్చియి♦చ్చెదను సీతఁ
గ్రూరకర్ముండును ♦ కుమతియునో రావణాసురుం డామెను ♦ నార్తఁ బట్టి
కొనిపోవుచుండఁగా ♦ వనటచే రామ రామా! యని యొలక్ష్మ♦ణా! యటంచు
వికృతస్వరంబున ♦ వింతగ నఱచుచు నేడ్చుచు నాభుజ♦గేంద్రకన్య
తే. వలెనె దనుజుని తొడపైన ♦ నలజడిఁ గను
చున్నసాధ్విని గంటి నా♦యువిదయె జన
కాత్మజ యనుచు నూహచే ♦ నరయుచున్న
వాఁడ; సంశయమేల? యా♦పడఁతి సీత. ౮ 235

సుగ్రీవుఁడు సీతయాభరణములఁ జూపుట.

చ. నలుగురు వానరోత్తములు ♦ నన్గొలువన్ మహీభృత్తటంబునం
దనరుచునున్న నన్నుఁ గని ♦ యాబిడయుం దనయుత్తరీయ మి
మ్ముల విడఁదీసి యాభరణ♦ముల్ దగ నందును గట్టి వైచెని
య్యిలఁ బడ వానిఁ దీసికొని ♦ యే మిటఁ జక్కఁగ నుంచినాము సూ!. ౯

క. వానిం దెచ్చెద రామా!, నేనే యవ్వానిఁ జూచి ♦ నీ వెవరివో
జానుగ గుఱుతింపుమనం, గా నాతని సువిహితోక్తి♦కాండము వినుచున్.

క. అతనిం గని పల్కెను రఘుపతి యోసుగ్రీవ! మిత్ర! ♦ వరమాభరణ
ప్రతతిని వే తెప్పింపుము!, హితముగ నేఁ గనెద జాగిఁ♦ కేల యటన్నన్.

క. విని సుగ్రీవుం డాతని, కిని బ్రియమును జేయఁగోరి ♦ కృతవేగుండై
చని కొండ[4]గహనగుహఁజొచ్చెను నంతట వెదకి వాని ♦ శీఘ్రమ తెచ్చెన్.

తే. ఉత్తరీయంబు శుభములై ♦ యొప్పు గుల్కు
నాభరణములఁ గొనివచ్చి ♦ యంత నివిగొ
కనుఁగొనుమ యని చూపె రా♦మునకు వాని;
నంత నవ్వానిఁ గైకొని ♦ యార్తినొంది. ౧౩ 240

క. హిమరుద్ధచంద్రువలె బాష్పములన్ మోమెల్లఁ గప్పఁ♦బడఁగాఁ బోగిలెన్;
గ్రమముగ సతిపైఁ గలస్నేహమునం బొంగెడు మహాత్త♦రాశ్రుజలములన్.

క. మనసెల్లఁ గలఁగుచుండం, [5]గ నోప్రియా! యంచు నేడ్చె♦క్రమముగధైర్యం

---

1 సేంద్రైర్వి స్సురాసురైః-అనిమూలము. 2 తవభార్యా మహాబాహో-అనిమూలము. 3 త్యజ శోకం మహాబాహో-అనిమూలము. 4 గహనాం గుహాం-అనిమూలము. 5 హా ప్రియేతిరుదన్-అనిమూలము.

బును వీడి నేలపైఁ బడి,యెను; నిస్తులములగువాని • నెల్లం గనుచున్. ౧౭ 212

క. వనటం గుందుచు వానిన్, దనఱొమ్మున నిడికొనుచు ని • తాంతము బలిమిన్
దను నావంగా రోషం,బున బుసకొట్టెడు బిలస్థ • భుజగముభంగిన్. ౧౮ 243

తే. మిగుల నిట్టూర్పులం బుచ్చి • మించువగల
బాష్పధార లవిచ్ఛిన్న • భంగి దొరఁగఁ
[1] పార్శ్వమున నున్నలక్ష్మణుఁ • బాఱఁజూచి
దీనముగ నేడ్వసాగె న • తిం దలంచి. ౧౯ 244

చ. దనుజుఁడు సీతఁ బట్టుకొని • తాఁ బురికేఁగఁగ నుత్తరీయమున్
గనదురురత్నభూషణని • కాయము దేహమునుండి దీసి యా
జనకజ భూమివైచె సహ • జన్మ! కనుంగొనుమా! దశాస్యుఁ డా
య్యనఁ దనుఁగొంచుఁ బోవునపు • డాభరణంబులు శాద్వలస్థలిన్. ౨౦ 245

తే. పాఱవైచియె యుండు ధ్రు • వంబు కాన
నెంతమాత్రము నలఁగక • యే మునుపటి
వలెనె యున్నవటన్న న • ప్పలుకుల విని
యతనితో లక్ష్మణుం డిట్టు • లనియె నార్తి. ౨౧ 246

[2]క. కానం గేయూరంబులఁ, గానను కుండలయుగంబుఁ • గాంతామణియా
జానకినూపురములనే, నెఱుఁగుదు మ్రొక్కుచుంట • నిత్యము రామా!.

క. అనవిని సుగ్రీవున కి, ట్లనియెన్ రాముండు దీనుఁ • డై రౌద్రుండై
దనుజుఁడు మత్ప్రాణప్రియ, వనితామణి జనకపుత్త్రి • బలిమిం గొనుచున్.

ఆ. ఎచటి కేగుచుండ • నిటనున్న నీవును
గాంచినావొ చెపుము • కపివరేణ్య!
ఘనతమవ్యసనముఁ • గలిగించినట్టి యా
దనుజుఁ డెందునుండు • దానిఁ జెపుము!. ౨౪ 249

క. వానినిమిత్తమునన్ నే, దానవులను నెల్లఁ జంపఁ • దలఁచితి నింకన్
జానకి హరించి యాతఁడు, మాననికోపంబు నాదు • మదిఁ గల్గించెన్. ౨౫

క. కనుకం దన ప్రాణాంతం,బునకై యమునింటిద్వార • మును బూనికతో
డను దానె తెఱచుకొనియెన్;, వనాంతరమునుండి ప్రాణ • వల్లభ సీతన్. ౨౬

ఆ. బలిమిమెఱయఁ గొనుచుఁ • బాఱిననావైరి
యాసురారి యెందు • నధివసించు

1 సౌమిత్రిం వీక్ష్య పార్శ్వతః, పరిదేవయితుం దీనం రామ స్సముపచక్రమే-అనిమూలము.
2 నాహం జానామి కేయూరే నాహం జానామి కుండలే, నూపురే త్వభిజానామి నిత్యం పాదాభివందనాత్-అనిమూలము.

నింకఁ జెప్పుము! వాని ♦ నిప్పుడె యముపుర
మునకుఁ బంపువాఁడ ♦ ననియె నంత. ౩౬౪ 252

ఆఱవ సర్గము సంపూర్ణము.

---

౭ - వ సర్గము.

¹ రాముఁడు వాలిని జంపెదనని సుగ్రీవునితోఁ బల్కుట.

క. ఈరీతిగ నార్తుండై, శ్రీరాముఁడు పలుకఁ గపివరేణ్యుఁడు వగచే
ధారగ బాష్పము లురలం,గా రయమున మాటరామిఁ ♦ గడుదీనుండై. ౧

చ. కరములు మోడ్చి బాష్పములు ♦ కాఱఁగనున్న మహీశుఁ గాంచి యో
¹తరణికులాబ్ధిశీతకర! ♦ ధన్యమతీ వినవయ్య నీవమై
పరఁగుకులంబునం గలిగి ♦ భామను బల్మిహరించినట్టి యా
పరమకుబుద్ధిరాక్షసుఁడు ♦ పాపుఁడు వాసముచేయు ద్వీపముల్. ౦౨ 254

² తే. అతని సామర్థ్యశౌర్యవం♦శాదు లెవ్వి
యును నెఱుంగఁగ నోప నే♦నొగి నరింద
వా! నితాంతము శోకంబు ♦ మానవయ్య!
సత్యముగఁ జేయువాఁడ నే ♦ శపథ మిప్పుడు. ౩ 255

³ చ. జనకజ నీవు పొందుటకుఁ ♦ జాలినయంత ప్రయత్నమేను నిం
కను నొనరింతుఁ బౌరుషము ♦ గ్రాలఁగ బంధుయుతంబుగాఁగ న
ద్దనుజుని రావణాసురునిఁ ♦ దప్పక చంపి ముదంబునొంది నీ
వును దనరార యత్నమును ♦ బూనెదఁ జేయఁగ సత్వరంబుగాన్. ౪ 256

క. దీనత్వ మీవిధంబునఁ, బూనిన దే చాలు: సహజ♦ముగ నీకాత్మన్
గానంబడు ధైర్యంబును, మానక స్మరియింపు మింక ♦ మహితవిచారా!. ౪౪

క. నినుబోఁటికి లాఘవమిది, గొనుటయె సరికాదు నాకుఁ♦గూడ నితరుఁ డం
గనఁ గైకొనుటను గలిగిన, ఘనమా వ్యసనంబు మిగులఁ ♦ గలిగెం గాదే.

---

1 రౌఘ్యతేయస్య వా కులమ్-అని మూలము. 2 సుగ్రీవుఁడు రావణాసురునిగుఱించి తనకే దియుఁ దెలియదనుట స్వకార్యము తొలుదొలుత నిర్వర్తించుకొనుట కని వ్యాఖ్యాతల ముఖ్యాశ యము. అదియే సమంజసము. అనృతదోషములేదు. లంకాదులు చెప్పినచో నిప్పుడే పయనమై పోవుద మని రాముఁ డనుననియు, నప్పుడు తా నంగీకరింపక తప్పదనియు, దానిచేఁ దనసహాయము రామమూ ర్తికిఁ జక్కఁగాఁ జేయునవకాశము రాజ్యము తనకు లేనందున లేకుండుననియు సుగ్రీవునితాత్పర్య ము. తొలుతఁ దనకార్యసిద్ధియైనచోఁ గప్పం నందఱిని బిలుచుకొని తానై యీగొప్పకార్యమును సాధించెనన్న ఖ్యాతిని బొందుకోర్కి సుగ్రీవునకుఁ గలదనుటయు సమంజసమని యెఱుంగందగు. 3 ఇందుఁ బ్రయత్నమేను జేయుదునని రెండుపర్యాయములు చెప్పుట మూలానుసారమే యని యెఱుంగందగు.

క. ఐనను నీవలె దుఃఖముఁ, బూనంగాలేదు ధైర్యమును నేవిడువం
గానెంచలేదు; ప్రాకృత, వానరుఁడను నైననేను భార్యకొఱకుఁగాఁ. ౬౫
ఆ. ఆర్తినొంద కిట్టు లద్రినున్నాఁడనే
యిఁక మహాత్ముఁడవగు నీవు గురువు
లను దగంగఁ గొలిచి ఘనశిక్షులం దేఱి
యున్నధీరుఁడవు సమున్నతుఁడవు. ౭ 260
క. వగవఁగరాదని నేఁజెప్పఁగవలెనే; యశ్రువులను బరమధృతిని ని
ల్పఁగఁదగు సత్వయుతులకును, దగుధైర్యము దానివిడువఁ దగునే నీకుఁ.
సీ. ధృతిమంతుఁడైనవాఁ డెంతదుఃఖముగాని ధననాశనముగాని తనయసువుల
కంతముచేయు భయంబునుగాని కల్గినను స్వబుద్ధిచేతనె తగంగఁ
గృత్యమా! యిద్ది యకృత్యమా?యనియెంచిపరితాపమొందఁడెవ్వండుబాలి
శుఁడయి దీనత్వ మెప్పుడు పొందుచుండునో యాతఁడు బరువెక్కినట్టియోడ
తే. జలముల మునుంగునట్లుగఁ గలవిలపడి
శోకమున మున్గు; నిదిగొ నేనీకుఁ గరయు
గంబు మోడ్చితిఁ బ్రేమచేఁ గడఁగి నిన్నుఁ
గలఁతనుండి మరల్చెదఁ గా దితరము. ౧౦౫ 262
క. పౌరుషము నాశ్రయింపుము, శ్రీరామా! శోకమునకుఁ జిత్తంబున నీ
వారయక యంతరంబిడఁ, గారా; దెవరైననుఁ వగం బూనుదురో.౧౧ 263
క. వారికి సుఖమబ్బదు సూ!, వారలతేజము క్షయించు భవ్యమతీ! యో
శ్రీరఘువర! శోకంబును, నీరమ్యమనంబునందు నెఱి విడువఁ దగుఁ. ౧౨
సీ. రాజేంద్ర! శోకభరంబును గనువాని కనుసంశయముగూడ నమరుఁజుమ్ము
కావున నీవు శోకంబునువదలుమాదృఢధైర్యమునెయాశ్రయింపుమ! యిఁక
మిత్రుఁడనై నేను మేలు నీకుం జెప్పుచున్నాఁడఁగాని యింకొక్కరీతి
దేశికువలె నుపదేశము చేయలే దిట్టి నాదగుమైత్రినేని గార
ఆ. వించియైన నీవు విడువుము శోకంబు
ననుచు మధురవాక్కులను గపీంద్రుఁ
డూఱడింప రాముఁ డొయ్యన వస్త్రాంత
మునను బాష్పపూర్ణముఖముఁ బూని. ౧౫ 265
ఆ. తుడుచుకొనియె రాఘవుఁడు; నంత సుగ్రీవు
పలుకుగముల ధైర్య మలవడుటను
గూర్మిఁ గౌఁగిలించుకొని కపీశ్వరునితోఁ
బలికె నిట్లు మధురభంగి మీఱ. ౧౬ 266
[1]క. అనుపమమిత్రము క్షేమం, బును గోరెడునట్టివాఁడు పూని యదేమే

1 కర్తవ్యం యద్వయస్యేన స్నిగ్ధేన చ హితేన చ-అనిమూలము.

మొనరింపవలయునో య, ట్లనుమానము యుక్తమునగు ♦ సత్కార్యంబుల్.
క. సరిగ నొనరించితివి; వా, నరపాలక! మిత్రవర్గ ♦ నము జక్కఁగ నీ
వరసి యిటు తేర్ప సహజ, స్థిరధైర్యము నొందినాఁడ ♦ క్షితిపై నెచటన్. ౧౭౪
ఆ. నిన్నుఁబోలు బంధు ♦ వెన్న విశేషించి, మానితత్వసంప ♦ న్నిటుల లభింప
టఁగ దుర్లభంబె ♦ మునుఁజుమీ; యిఁకనేమి, యన్నకీర్తి వెంద ♦ యన్న దనుచు.
క. దనుజుఁడు దురాత్ముఁ డతిఖలుని గల్లంజేయునట్టి ♦ దృశ్యుఁడు వాఁడెం
దును నివసించునో యదియుం, గనుఁగొనెదు ప్రయత్నమింకఁ ♦ గావింపఁదగున్.
క. నే నే మొనరుపఁదగునో, దానిన్ విశ్వాసముంచి ♦ త్వరగాఁ జెపుమా
వానరనాథా! వినుమా, మానితమగు క్షేత్రమందు ♦ వృష్టికతనన్.
తే. సర్వము ఫలించునట్లుగ ♦ సకలకార్య
ములును నీకొఱ్కకనురూప ♦ ములుగ మిగుల
సిద్ధినొందును నాయందుఁ; ♦ జెప్పవయ్య
యిప్పుడభిమానమున నేన ♦ యిట్లునీకు. ౨౦౪ 272
క. [1]పలికితిఁగద యోవానర, తెలకొ! యిప్పల్కు నిమ ♦ దిని సత్యముగాఁ
దలఁపుము; నే నిదివఱకుం, బలికినదే లేదసత్య ♦ వాక్యాల నెపుడున్. ౨౧౪ 273
ఆ. ఇంకముందుఁ జెప్ప ♦ నెంచను; నే వాలిఁ
జంపువాఁడ ననుచు ♦ సత్యశపథ
ము నొనర్చువాఁడ ♦ ననియె; నంతటఁ గపి
వరుఁడు వానిమంత్రి ♦ వరులు గపులు. ౨౨౪ 274
[2]చ. అనుపమరామవాక్యమును ♦ నందును దచ్ఛపథంబుఁ జక్కఁగా
విని ముదమొంది రిట్లు పృథి ♦ వీపతి వానరనాథు లొంటి నె
మ్మనములు ప్రీతినొందఁ దగు ♦ మైత్రినిఁ గూడి పరస్పరంబు నొ
య్యన సుఖదుఃఖముల్ దగపు ♦ లాడఁగఁ బల్కుకొనంగ నంతటన్. ౨౪ 275
తే. ఎఱుకగల్గిన సుగ్రీవుఁ ♦ డిటు మహాను
భావుఁడై పూరుషేజ్యుఁడై ♦ పరఁగురాముఁ
డిట్లు పల్కఁగ విని తన ♦ హృదయమందుఁ
గార్య మొనఁగూడినట్లు త ♦ గం దలంచె. ౨౫౪ 276

ఏడవ సర్గము సంపూర్ణము.

---

౮ - వ సర్గము.

సుగ్రీవుఁడు రామునితోఁ దనవృత్తాంతము జెప్పుట.

చ. తనమది నిట్టు లెంచుచు ము ♦ దంబున లక్ష్మణుముందటన్ మహా

---

1 అన్పతం నోక్తపూర్వం మే నచ వక్ష్యే కదాచన.-అనియూ. 2 రాఘవస్య వచ శ్రుత్వా ప్రతిజ్ఞాతం విశేషతః-అనియూ.

త్మని రఘురాముఁ గాంచి మదిఁ ♦ దోరప్రభక్తి చెలంగ నిట్లుగా
ననియె; నృపార్హశౌర్యముఖ♦హారిగుణోన్నతిఁ గాంచినట్టినీ
వును జెలికాఁడవైతి వికఁ ♦ బోలఁ గృతార్థుఁడనైతి నో ప్రభూ!. ౧౫ 277

క. సకలవిధంబుల సురకరు,ణకుఁ బాత్రుఁడనైతి నిజము ♦ నాఁబోటికి నో
యకలంకమతీ! విను తా,వకమగు సాయమున దేవ♦వరరాజ్యంబుల్. ౨౫

క. పొందంగ నలవియొకదా, సందియమా! యింకనాకు ♦ స్వప్రభుతలభిం
పంపగ; రఘువంశజనిం, బొందిన యొకశూరనికర♦ముఖ్యుం డిచటన్. ౩౫

ఆ. అగ్నిసాక్షికముగ ♦ ననుఁగుసఖుండవయి, మించెఁ గాన నేను ♦ మిత్రబంధు
తతికిఁ బూజ్యుఁడనయి ♦ తనరితి నే నీకుఁ, దగినసఖుఁడ ననుచుఁ♦దవ్వనమున.

క. మెలమెల్లనఁ దెలిసికొనం, గలవీవే నాదనుగుణ♦కాండము నేనే
పలుకసమర్థుఁడగా నో, యిలాధిపా! తెలియనా న♦దే నీమదిలోన్. ౫ 281

సీ. చెప్పినమాటను ♦ జెల్లించుకొను మహాత్ములగు నీయట్టివా♦రలకుఁ గల్గు
ప్రీతి యాత్మజ్ఞాన♦వేత్తలకుం గల్గునట్టి ధైర్యమువలె ♦ నతిశయముగ
నిశ్చలాకృతిఁ బూని ♦ నిల్చుచు సాధువు లగువారు రజతంబు ♦ హాటకంబు
వస్త్రాభరణములు ♦ వరుస నొండొరులవి యవిభక్తము లనియె♦యాత్మలందుఁ

తే. దలఁతురేగాని యొండుగాఁ ♦ దలఁపరు సుము;
ధని దరిద్రుఁడు దుఃఖి య♦త్యంతము సుఖి
దోషి నిర్దోషి యిందు మి♦త్రుం డదెట్టి
వాఁడె యైనను వాఁడెయాఁ ♦ బరమగతియు. ౬ 282

చ. తనకు సమానుఁడౌసఖునిఁ ♦ దారు గనుంగొనిరేని సజ్జనుల్
ధనము సుఖంబునుం దనువుఁ ♦ దప్పక వానికినై త్యజింతు రం
చనియెను; బుద్ధిమంతుఁడయి ♦ యచ్ఛవుఁగాంతిని నింద్రతుల్యుఁడై
తనరు సుమిత్రపట్టి వినఁ ♦ దా రఘురాముఁడు వానరేశ్వరున్. ౯౫ 283

ఆ ప్రియము పలుకు నక్క♦పిం గని నీవన్న, పలుకు సత్యమనియె ♦ నెలమి నంతఁ
గపివరుండు జనక♦కన్యభూషణములఁ, గనినయంతనుండి ♦ యినకులుండు. ౧౦

క. బలమునఁ దగు లక్ష్మణుఁడును, నిలువంబడియుంటఁ గాంచి ♦ నిర్మలతరుశా
ఖలకై నాలుగుప్రక్కల, వెలయించెన్ స్వీయదృష్టి ♦ వింతగ నంతన్. ౧౧

[1] చ. హరిపతిచెంత సాధుకుసు♦మాఢ్యము పల్లవసాంద్రముల్ మనో
హరదళసంచయాల్పమును ♦ నై భ్రమరావళిశోభితంబునై
పరఁగు మహీజముం గనియె ♦ భవ్యముగాఁ దగు దానియందు సుం
దరకుసుమాఢ్యశాఖ నొక♦దానిని వే గ్రహియించి దానిపై. ౧౨౫ 286

1 ఆస్తీర్యేతి పునరాసనప్రదానకథనేన అచుంపరేస్య ర్వ ప్రత్తాంత ఇత్యవగమ్యతే-అని వ్యాఖ్య.

తే. తాను రాముఁడుఁ గూర్చుండెఁ ♦ దగినయట్లు
వారు కూర్చుండుటం గని ♦ వాయుసుతుఁడు
వినయమున లక్ష్మణుం డందు♦నను వసింప
మిని మహోత్కృష్టమహీజశా♦ఖను గ్రహించె. ౨౮ 257

క. ఘనమతిఁ గూర్చుండం జే,సెను గుసుమఫలాన్వితాగ్ర♦శిఖరమ్మున నం
దును సుఖముగఁ గూర్చుండిన, వనధిగంభీరు రామ♦భద్రుఁ బ్రసన్నున్. ౨౯

క. కని సుగ్రీవుఁడు మధురం,బును మృదువును నైన వాక్య♦మున సంతోషం
బునఁ బల్కులు తొట్రిల ని,ట్లనియెన్ వంచించి నన్ను ♦ నన్నయు బలిమిన్.

ఆ. దార నపహరింప ♦ భూరిదుఃఖంబును, గనుచు భయముచేత ♦ మనసు గలఁగఁ
బర్వతమున నిందుఁ ♦ బడి చరియించుచు, నున్నవాఁడ రామ! ♦ యొంట నిప్పు.

క. నను మోసపుచ్చి వైరం,బును నాతోఁ గొనుచు వాలి♦పొలుచుట భీతిం
గొని యుద్భ్రాంతంబగు నా,మనమునఁ దోఁచక యెయిట్లు♦ మ్రాన్పడియుందున్.

క. లోకంబుల కభయంబును, నో కాకుత్స్థా! యొసంగు♦చున్నాఁడవు నీ
వీకరణి వాలిభయమున, నీకూటమునందు నున్న ♦ యీదీను ననున్. ౧౮

క. కరుణించి యనాథునిఁ బ్రత్యరతం గాపాడవలయు ♦ ధర్మ విది సఖుం
బరికించి కాచు టన ని,ర్భర తేజము గల్గి ధర్మ♦పక్షుండఁ డగుచున్. ౧౯ 293

ఆ. ధర్మవేత్త యగుచుఁ ♦ దగురాముఁ డప్పాలు, లాలకించి మరల ♦ నడుగ నేల
యప్పుడాడినట్టి ♦ యప్పల్కు చాలదే!, యనుచు నుస్మితమున ♦ ననియె నిట్లు.

క. వినుమా! యుపకారంబును, నొనరుచుటయె ఫలము మైత్రి♦కొగి నపకారం
బును జేయుట యరిలక్షణ, మనఘా! యటుకాన నిన్ను ♦ ననుజుని నుగుణున్.

సీ. బాధించి నీభార్యఁ ♦ బలిమి మీఱి హరించినట్టి వాలిని నిప్పు ♦ డని వధింతు;
భయద తేజంబున ♦ బహుజవంబునఁ గూడి *శరవణంబునఁ బుట్టి ♦ స్వర్ణభూషి
తములయి కంకప♦త్ర ప్రతిచ్ఛన్నంబు లయి యింద్రవజ్రంబు ♦ ననుకరించు
నవియయి పర్వమ్ము ♦ లందమ్ముగాఁ దగఁ గఠినతరంబులై ♦ క్రాలి రోష

ఆ. యుక్తసర్పములన ♦ నొప్పారుచున్ననా
సాయకంబు లివిగొ; ♦ న్యాయమెడలి
యన్నపేరనున్న ♦ యదిఁ గృతకిల్బిషు
వాలి నింక జంపు♦వాఁడఁ జుమ్ము. ౨౩ 296

చ. వినుమిఁక వాలి నావిశిఖ♦బృంహతుండయి భిన్నపర్వతం
బన ధరఁగూలఁగాఁ గలఁడు ♦ హర్షము మీఱఁగఁ జూతుగాక; నా
విని కపినాయకుండు రఘు♦వీరుని హర్షమునొంది మేలుమే
లని కొనియాడి రామ యిటు♦లార్తిని బొందితి శోకబాధచేన్. ౨౫ 297

* కార్తికేయవనోద్భూతా శ్శరా హేమవిభూషితాః-అనిమూలము.

క. అరయఁగ శోకార్తులకుం, బరగతివన నీవె కావె ♦ పరమాప్తుఁడనై
పరఁగుట నే నివ్విధి నీ, పరిసరమున మొఱ్ఱవెట్టు♦వాఁడం జుమ్మీ!. ౨౬ 298

క. కరమునఁ గరమిడి వైశ్వా,నరసాక్షిగ సఖ్యమీవు ♦ నాతోఁ జేయం
గరుణించితి వప్లాటను, నరయంగా నతిశయుఁడవె ♦ యసువులకంటెన్. ౨౬౫

తే. సత్యసాక్షిగ వచియింతు ♦ క్ష్మాపతీంద్ర!
సఖుఁడ వగుటను జెప్పెద ♦ నతత మంత
రంగమును దుఃఖ మధికత♦రంబు గాఁగఁ
గాల్చుచున్నది యింకేమి♦గలదు పలుక. ౨౮ 300

మ. అని యీమాత్రము పల్కి బాష్పజలరు♦ద్ధాత్ముండునై కంటినీ
టను డగ్గుత్తికనొంది యుక్తముగ మా♦టల్ రామిచే గట్టిగాఁ
దనదుఃఖమ్మును బల్కనేరక నితాం♦తస్ఫారదుఃఖాంబుధిన్
మునిఁగెన్; జయ్యన నాతఁ డశ్రుసలిలం♦బున్ ధైర్యవేగంబునన్. ౨౯౫ 301

తే. ఆపగాపూరమట్టు లో♦ యన వెలువడు
దాని రామునిసన్నిధిఁ ♦ దాఁ గపీంద్రుఁ
డడఁచుకొనె; నిట్లు తేజస్వి♦యైనయాతఁ
డట్లు కన్నీటి నాపి శు♦భాక్షియుగము. ౩౦౫ 302

తే. తుడుచుకొనుచు నిట్టూర్పుల♦తోడ రాముఁ
గాంచి యిట్లని పల్కె ని♦కామబలము
పరఁగు నవ్వాలియువరాజ♦పదమునుండి
నన్నుఁ దొలఁగించి తిట్టి క్ర♦న్ననఁ దఱిమెను. ౩౨ 303

క. అంతటఁ బోవక మఱి నా,కాంతను బ్రాణాధికను ద♦గన్ హరియించెన్
బంతంబున నాదుసుహృ,త్సంతానముఁ జెఱనుబెట్టె ♦ సాహసమలరన్. ౩౩

క. కనికరము లేక దుర్బు,ద్ధిని నన్నుం జంపఁదలఁచి ♦ తెగువఁ బ్రయత్నా
ళిని జేసినాఁడు వాఁడం,పిన వానరతతిని జముని♦పీటికనిపితిన్. ౩౪ 305

క. నిను వాలి పంపెనను శం,కనె నిన్నుం జూచినపుడు ♦ కడు భీతిలి చెం
తను జేరను నే రానై,తిని భయకారణములే మ♦దిం దోఁచినచోన్. ౩౫ 306

క. జనులెల్లను భయపడుదురు, హనుమంతుం డీతఁడాది♦యైనకపులె నా
కును సాయపడెడువా రిం,క నెవ్వరును లేరు వెదకి♦కనిన వసుధలోన్. ౩౫౫

ఉ. వీరల సాయముం గొనియె ♦ వీరవరా! యెటువంటికష్టముల్
చేరిననైన దేహమున ♦ జీవములన్ నిలుపంగఁజాలితిన్
భూరిబలాఢ్యు లీఘునక♦పుల్ సతతంబును నెయ్యముంచి నన్
గారవ మొప్పఁ గాచుచుఁ ద♦గన్ ననుఁ గూడి చరించువా రొగిన్!. ౩౬౫

సీ. ఎచటికి నేఁబోవ♦నెంచిన నీకును గూడవత్తును నేనుఁ ♦ గూరుచున్న
స్థలమున నుండుదు ♦ తారాపాలచంద్రమా! బహుభాషణముల నీ♦పరిసరమునఁ
బలుకంగనేల క్లి♦ ష్టంబుగఁ జెప్పెద విశ్రుతమైనట్టి ♦ విక్రమమున
వఱలి నాకన్నయా ♦ వాలి నాశత్రువౌ, నతఁడు నశించిన♦యవల నాదు
తే. శోకమెల్లను వే నశిం♦చును; సుఖంబు
జీవితంబును నతఁడు న♦శింపఁగలుగ
వలయునేకాని వేఱొక♦భంగిఁ గలుగ
విదియె సంక్షేపకథన మో♦యినకులేశ!. ౩౯ 309

క. శోకార్తుండం గావున, నీకడనేఁ జెప్పుకొంటి ♦ నేటి కనిన దుః
ఖాకులుఁడైనను సుఖముం, జేకూరినవాఁడెయైనఁ ♦ జెలికాఁడె తగన్. ౩౯½

తే. మిత్రునకు దిక్కు; నా విని ♦ మిహిరవంశ
రత్న మాతనితోఁ బల్కెఁ ♦ [1] క్రతుభుగీశ్వ
రాత్మజుండగువాలి నీ ♦ కన్నగాదె
యతనికిని నీకు వైరమె ♦ట్లమరెనొక్కొ. ౪౦½ 311

క. వినఁగోరెద వాస్తవవా,ర్తను; వైరంబునకు ముందుఁ ♦ దగు కారణముల్
విని పగ బలీయమా! యిం,[2]కను బగకారణమె హెచ్చు♦గాఁ గనఁబడునా!.

చ. అని మదినెంచి యంజలిబ♦లాబలముల్ పరికించి తప్పనీ
వొనరిచినట్టి దల్పమయి ♦ యొప్పని వైరమె పెద్దదైన నా
తని వధియింతుఁ; గారణమె ♦ దారుణమై పగ స్వల్పమైన నా
తనికిని నీకు సఖ్యమును ♦ దప్పక కూర్చి సుఖంబుగల్గున
ట్లొనరుతు నీకు నిశ్చయమె ♦ యోడక చెప్పుము దీర్తుఁ గోరికన్. ౪౧ 313

[3]సీ. అవమాన మిట్లు నీ♦కాతఁడు నమకూర్చె నని విన్నయంత నా♦కధికకోప
మట్టె వర్షాకాల♦మందు జలప్రవాహంబుతీరున హృద♦యంబునెల్లఁ
జలియింపఁజేయుచు ♦ సంచరించెడి నేను ధనువెక్కుపెట్టినం♦తనె యతండు
మరణించు నవల శో♦కరతిని బొందక యుండఁగాఁ దగునట్టు ♦ లుండఁగలవె
యటులైన సుగ్రీవ! ♦ యంతటివిశ్వాసమును బూని చెప్పు మ♦ల్లనవచింతు

---

1 క్రతుభుగీశ్వరాత్మజుండు=ఇంద్రపుత్రుఁడు. 2 సుఖంహి కారణం శ్రుత్వా వైరస్య తవ వానర, ఆనంతర్యం విధాస్యామి సంప్రధార్య బలాబలమ్.-అనిమూలము. స్వల్పేపరాధే ప్రబలవైరం తేన కృతంచేత్ తం హత్వా తవ సుఖం విధాస్యామి. అనల్పాపరాధే స్వల్పవైరంచేత్ సమాధానముఖేన సుఖం విధాస్యామీతి భావః-అని వ్యాఖ్య. ఈభావము శ్లోకార్థమునందు ముఖ్యముగాన నీపద్యపాదము పైపద్యము వ్రాసి వివరింపఁబడినదని తెలియఁదగు. 3 సార్ధశ్లోకద్వయమున కీసీసపద్యము వ్రాయఁబడినది. మూలార్థము విస్తరించి వ్రాయఁబడక యున్నదున్నట్లే వ్రాయఁబడినదని యెఱుంగఁదగు.

తే. నందువో యేమొ నేను ఘో♦రాంబకంబు
వదలుటయు నీదుశత్రు వ♦వనిఁ బడుటయు
నేకకాలికములె యని ♦ యెంచవయ్య
యని మహాత్ముఁడు రాముఁ డి♦ట్లాడుటయును. ౨౨౹ 314

[1]చ. తరణిసుతుండు మంత్రులును ♦ దద్దయు హర్షమునొంది రంత భా
స్కరజని మోమునందున ని♦కామముగంబలరార వాలితో
జరగిన వైరముం దెలుప ♦ సాంతమునందుఁ దలంచి రామభూ
వరుఁ గని యిట్లుపల్కె నొక♦భంగిని దాఁపకచెప్పు నిచ్ఛతోఁ. ౨౬ 315

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

౯-వ సర్గము.

వాలి తనకుఁ జేసిన యపకారము రామునితో సుగ్రీవుఁడు చెప్పుట.

చ. అరిజనకాలరుద్రుఁ డగు♦నట్టి మదగ్రజు వాలినెంతో యా
దరమునఁ జూచుచుండె మును ♦ తండ్రియు నేనును నట్లె జ్యేష్ఠసో
దరుఁడని పెద్దచేయుచునె ♦ తద్దయు గారవముంచియుంటి; న
త్తరుణమునఁ మృతింగనియెఁ ♦ దండ్రియు సంతట మంత్రు లందఱుఁ. ౧౹

తే. జ్యేష్ఠుఁడని వాలిఁ బట్టాభి♦షిక్తుఁ జేసి
రికపీశతకుఁ; వాలి ♦ యెంతో నీతిఁ
దండ్రితాతలనుండి యెం♦తయు నెసంగు
కీశరాజ్యముఁ బాలించె ♦ నీశుఁ డగుచు. ౨౹ 317

క. ఘనరాజ్యం బతఁడేల న,తని కేనును సేవకుని వి♦ధంబున నెపుడుఁ
గనఁబడుచుంటిని; దుందుభి, యనువానికి జ్యేష్ఠపుత్రుఁ♦డై యూరుండై. ౩౹

క. తనరుచు మాయావి యనఁ, దనుజుం డొకఁడుండె నట్టి♦దానవుతోడఁ
[2]జనియించె స్త్రీనిమిత్తం,బున వైరము వాలికిం బ్ర♦భూతం బగుచుఁ. ౪

క. జగమెఱిఁగిన వృత్తాంతం, బగునిది; మాయావి యాతఁ ♦ డాగ్రహమును ని
ల్వఁగలేక యందఱును ని,ద్రఁ గాంచుతఱి నగము రేయి♦తఱి వచ్చి తగఁ.

సీ. అలరు కిష్కింధామ♦హాద్వారమును జేరి సంరంభ మొప్పార ♦ సమరమునకు
వాలిని బిల్చుచుఁ ♦ బరుషగర్జనముల నొనరించె; నిదురించు♦చున్నవాలి

---

1 సార్థశ్లోకమందు "ప్రహర్ష మతులం లేభే, ప్రహృష్టవదనః" అని యుండుటంబట్టి యాయర్థమే "తద్దయు హర్షము, మోమునందున నికామముదంబు" అని వ్రాయఁబడినది. 2 తేన తస్య మహద్వైరం స్త్రీకృతం విశ్రుతం పురా-అనిమూలము. విశ్రుతం పురా అనునర్థమే "జగమెఱిఁగినవృత్తాంతంబగు" నని తెనిఁగింపఁబడియె.

వాని భయంకర♦నాదము విని యోర్వ కప్పుడె వేగమ్మున ♦ నతనిమీఁది
[1]కరిగె; స్త్రీలును నేను ♦ నరివినయంబున నెంతవారించిన ♦ నంతనిలువ

ఆ. కాగ్రహమున వాని ♦ ననురపించఁ జంప
బయలువెడలి యతుల♦బలము మెఱయ
నర్గించుచున్ను ♦ ననతలికిం ద్రోసి
యనికి నేగె; నెయ్య♦మునను నేను. ౭౪ 321

చ. అరి వధియింప నొంటిఁ జను♦నాతనివెంబడిఁ బోవ; నంత నా
శరుఁ డోగి వాలి దూరమునఁ ♦ జయ్యన పచ్చెడునన్నుఁ గాంచి యా
తురుఁడయి భీతిఁబాఱ వడి♦తో భయమంది, యతండు పాఱ మే
మిరువుర మంతకంటె వడి ♦ నేగితి మాతనివెంబడించుచున్. ౯౫ 322

క. వనజారి తోఁచుచుండెను, గనుకన్ మార్గంబు చక్కఁ♦గాఁ గనఁబడియెన్;
దనుజుం డిలఁదృణపిహితం,బును దుర్గమమునగు వివర♦మును భీకరమున్. ౧౦౬

చ. కనుఁగొని దానిఁ జూఱను న♦గం జని వాకిట పేముఁజేర, న
ద్దనుజుఁడు దానిలోఁ జనుటఁ ♦ దప్పక చూచినవాలి రోషమూ
ర్తిని గొని యింద్రియంబు లోక♦కితిఁ జలింపఁగ నన్నుఁగాంచి యి
ట్లనియెఁ బ్రియానుజా! బిలము♦నందుఁ జొరంబడి నేను శత్రువున్. ౧౨ 324

తే. శీఘ్రముగ నే వధించి వ♦చ్చెదను నంత
దనుక సుసమాహితుండవై ♦ కనుచు నిందు
ద్వారమున నుండుమా! యని ♦ వలుక నేను
నప్పరంతపుఁగూడియే ♦ యురుగఁదలఁచి. ౧౩ 325

క. బ్రతిమాలుకొంటి నైనను, నతఁడందుల కిష్టపడక ♦ యాత్మాంఘ్రిలపై
జతనమున నొట్టుపెడి యుత్కతిఁ దూఱె మహాబిలంబు ♦ దనుజుం జంపన్. ౧౪

ఆ. అమ్మహాబిలంబు ♦ నాతఁడు చొచ్చిన, యవల నొక్కవర్ష ♦ మట్లె నిండె;
నంతదనుక నేను ♦ నాబిలద్వారమం, దోర్చియుంటి నెట్లొ ♦ యుద్యమమున.

సీ. వర్షమెల్లను నాకు ♦ వాలి కన్పడమిని స్నేహంబునం దగఁ ♦ జిత్తమందు [దు
సంభ్రమం బుదయింప♦సాగె;నన్నయుఁగానఁబడఁడయ్యెఁగానవా♦సావంతమం
నతఁడుమృత్యువునొందె♦ననుశంకయుదయించెనాబిలంబుననుండి♦యంతఁజాల
కాలంబునకు ఫేన♦కలితమై యెఱ్ఱనిరక్తము వెల్వడె ♦ రామచంద్ర!

ఆ. దానిఁజూచి వగలఁ ♦ దత్తఱిల్లితి నేను;
[2]ననురు లఱచుచున్న♦యట్టి ధ్వనియు

---

1 వార్యమాణ స్తత స్త్రీభి ర్మయాచ ప్రణతాత్మనా-అనిమూలము. 2 నర్దతా మసురాణాం చ ధ్వని శ్శే శ్రోత్ర మాగతః, నిర స్తస్య చ సంగ్రామే క్రోశతో నిస్వనో గురోః-అనిమూలము.

ననిఁ బరాజయంబు♦నంది నాయన్నయు
నఱచుధ్వనియు వినఁగ♦నయ్యె నంత. ౧౮ 328

క. అరయుము మిత్రమ! నేనీ, మరణాంకంబులను జూచి ♦ మాయన్న యనిన్
మరణించె నంచుఁ దలఁచుచు, ధరణీధ్రసమానశిలను ♦ దద్వారంబున్. ౧౮½

ఉ. గట్టిగ మూసి దుఃఖమును ♦ గాంచుచు నార్తినిగుంది యన్న క
ప్పట్టునఁ దర్పణంబిడి జ♦వంబున నింటికి వచ్చినాఁడ నే
నెట్టులు దాఁచినన్ సచివు♦లెల్లను యత్నముమీఱ వాలియున్
గిట్టినవార్తలం దెలిసి ♦ ఖేదమునొంది యనంతరంబునన్. ౨౦ 330

[1] తే. మంత్రులెల్లను గూడి స♦మ్మతిని నన్నుఁ
బట్టభద్రుని జేసి ర♦వ్వలను న్యాయ
మునవె రాజ్యంబు నేలుచుం♦డ నట వాలి
శత్రువగు నసుగోత్తముఁ ♦ జంపి ప్రాన్కి. ౨౧½ 331

క. చనుదెంచెను గిష్కింధకుఁ; గనుఁగొనె ననుఁ బట్టభద్రు♦గా వాలియు దా
ననె కుపితుండై మిగులం, గనులెఱ్ఱంబాఱ మంత్రి♦గణమును నన్నున్. ౨౨

ఆ. గట్టివైచి నన్నుఁ ♦ గాంచి రోషంబునఁ, బరుషవాక్యములను♦బల్కె; నేనుఁ
[2]బ్రకృతిబలము గలిగి ♦ వఱలుటఁ బాపిష్ఠు, నతని నిగ్రహింప♦ననువుపడియు.

క. అన్నయను గౌరవంబున, నన్నున్ బాధించినను మ♦నం బాతనినిన్
గ్రన్ననఁ ద్రోపాడఁగలే, కున్నందున నూరకుంటి ♦ నో శ్రీరామా!. ౨౩½ 331

చ. అరి వధియించి వాలియు మ♦హాత్ముఁడు పట్టణమొందు వేళ నే
నరిగి నమస్కరించితిని ♦ న్యాయముచొప్పున గౌరవించుచున్
గరము ప్రసన్నబుద్ధి ననుఁ♦గాంచి యతండును నాశిషంబులం
బొరి నొనరింపఁడయ్యె; మదిఁ ♦ బొంగుచు నే మరలన్ బ్రియంబునన్. ౨౪

తే. అతనియడుగులపైఁ గిరీ♦టాన్వితముగ
శిరము సోఁక నమస్కరిం♦చితిని నైన
వాలి నాపైనఁ గోపంబు ♦ వదలి సుప్ర
సన్నమతి గాఁడు శ్రీరఘు♦క్ష్మాపతీంద్ర!. ౨౬ 336

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦ - వ సర్గము.

సుగ్రీవుఁడు వేఁడుకొన్నను వాలి యతని నిగ్రహించుట.

సీ. అంత వాలియుఁ గ్రోధ♦ముప్పైకొన సత్వరముగ వచ్చుటఁ గాంచి♦రామ! నే న
తని ముదితునిఁ జేయఁ♦దలఁచి యిట్లంటిని బ్రార్థనాపూర్వక♦భణితు లలర

---

1 సమ్మత్యై రభిషేచితః-అనిమా. 2 నిగ్రహేపి సమర్థస్య తం పాపం ప్రతి రాఘవ-అనిమా. ప్రకృతిబలసంపన్నత్వా దితిభావః-అనివ్యాఖ్య.

నాయదృష్టమున దానవు వైరి వధియించి క్షేమంబుగాఁగ వచ్చితివి నీ వ
నాథుల మోదమందఁ జేయువాఁడవు నే ననాథుండనే కాన నాకు
తే. నొక్కఁడవె నీవు తలఁపఁగ దిక్కుగాదె
శతశలాకలు దగఁ బూర్ణచంద్రుఁ డుదయ
మందినట్లు వెలుంగుచు నమలమగు సి
తాతపత్రము నిద్దాని నన్న నీకు. ౩౭ 337

క. నేనెత్తి పట్టుకొనియెద;, మానుగ వింజామరలఁ బ్రమద మొప్పఁగ నీ
కేనే వీచెదఁ గొనుమా!, శ్రీనాథ! బిలంబునందె యేకంబున నేనున్. ౩ 338

క. కనిపెట్టి యుంటి వత్సర, మనంతరము రక్తపూర మద్దానన న
చ్చెను నీవు గానఁబడమిన్, గొనకొని యార్తుండనగుచుఁ గుందితినార్యా!.

క. మనసు వగం గంపింపం, గ నింద్రియములెల్ల వ్యథను గాంచఁగ నట నీ
కును గన్పడినవిధంబున, ఘనగిరిశిఖరమున బిలముఁ గప్పితి నంతన్. ౩౯

క. స్థలమున నటనుండక నే, తలంగి వచ్చి పురిఁ జొచ్చి తద్దుఃఖమునన్
గలఁగుచునుండఁగ మంత్రులు, కలఁగెడు ననుఁజూచి పౌరకలితులు నగుచున్.

క. ధరణీరాజ్యము చెడు ని, ట్లురుదుఃఖమునన్ మునుంగ నొప్పునె! విడువన్
ధరణి నని యెంచుచుం జేసిరి నాకభిషేక మేనుఁ జేకొంటిఁ బ్రభూ!. ౬౧

ఆ. కోరలేదు నేనుఁ గుందుచునే యుంటిఁ
దప్పెయైన నిద్ది తమి క్షమింప
వలయుఁ బూజ్యుఁడవును బ్రభువవు నీవె నే
మున్నువలెనె భక్తి నిన్నుఁ గొలుతు. ౬౨ 343

క. యువరాజ నగుదు; నిన్నున్, సవినయముగఁ గొలుతు నీ యసన్నిధి నేనే
యవనిం బాలించితి; నీ, [1]యవనియు నిల్లడఁగ నున్న దని యెంచి మదిన్.

ఆ. సచివపౌరనగరసహితమౌ రాజ్యంబు, దీని నింతదనుక నే నకంట
కముగఁ గాచినాఁడఁ గ్రక్కున నీయది, యప్పగించువాఁడ నధికభక్తి. ౬౪

క. అరిసూదన! సౌమ్యా! యో, ధరణీశ్వర! నాపయిం గ్రుధం బూనకు నా
శిరము స్పృశింపంగ నమస్కరణము గావించి కరయుగము మోడ్చి యిదే.

క. నినుఁ బ్రార్థించెద; మంత్రులు, [2]ననుఁ బౌరులఁ గూడి యాజ్ఞనపద మనాథం
బనుమాటను దొలఁగింపఁగఁ, గొనకొని బలవంతముగనె కూర్చిరి నృపుగన్.

చ అనియిటు స్నేహభావమున నన్నను గూర్చి నయంబు మీఱ నే
మనవి యొనర్చినం గినుకనై నతఁడెంతయు నన్నదల్చి "నీ"

1 న్యాసభూత మిదం రాజ్యమ్-అనిమూలము. 2 సామాన్యదేశజనపదయా-అనిమూలము. దేశస్య రాజశూన్యత్వాపనిషయేత్యర్థః-అనివ్యాఖ్య.

యని వచియించి చెప్పఁ దగ ♦ నట్టి విధంబున మాటలాడి పౌ
రనికరముల్ స్వసమ్మతుల ♦ రాఘవ! మంత్రులఁ గూర్చి యంతటన్. ౧౨

క. విను రామ! సుహృన్మధ్యం, బున నన్నుం గూర్చి మంత్రి ♦ పురజనబృందం
బున కిట్లని చెప్పెను; న, ద్దనుజుఁడు మాయావి క్రూర ♦ ధర్మముఁ గొనుచున్.

సీ. ఒకనాఁటిరాత్రిని ♦ యుద్ధంబునకు నన్నుఁ బిలిచినవార్తయుఁ ♦ దెలిసినదియె
కాదె! మీకెల్ల న ♦ క్కఱకు రాక్షసుఁ డిట్లు నను బిల్వఁ బురినుండి ♦ చనితి నేను
నంతట దారుణుం ♦ డైన నాతమ్ముండు వీఁడును జనుదెంచె ♦ వెంటనంటి
బలమున మించు నా ♦ పలలాశనుఁడు రాత్రి నేను మఱొక్కఁడు ♦ తానుఁ బిల్వ

తే. వచ్చుటం జూచి పాఱెను ♦ భయము మిగుల
మేము నవ్వానివెంటనె ♦ మిగులు పూన్కిఁ
బరుగువాఱితి మాతఁ డి ♦ భ్భంగిఁ జూచి
పెనుబిలమ్మును బూన్కిఁ జొ ♦ చ్చెను జవమున. ౧౬ 350

చ. దనుజుఁడు ఘోరమై చొరఁగ ♦ దారుణమైన బిలంబుఁ జొచ్చుటం
గనుఁగొని నేనుఁ గ్రూరమతి ♦ గాఁగఁ గనంబడు వీని దమ్మునిం
గని యిటులంటి; నీయసుర ♦ కాంతునిఁ జంపక యిందునుండి ప
త్తనమున కేఁగఁజాల విను ♦ దానవునిం బొలియించి నేనునున్. ౧౭ 351

క. చనుదెంచునంతవఱకో, యనుజా! సుషిరంపుద్వార ♦ మందీవును గా
చి నిలువుమా! యని చెప్పితి, ననుజుం డాద్వారసీమ ♦ యం దెచ్చరికన్. ౧౮

ఆ. కాచియుండు ననుచుఁ ♦ గడు నెంచియే నేను
జొరఁగరాని బిలముఁ ♦ జొచ్చి దనుజు
నరయుచుండ నంత ♦ నబ్దమొక్కఁడు చనె
నట భయంకరుఁడగు ♦ నతనిఁ గంటి. ౧౯ 353

క. శ్రమమేమియు లేకయె యు, ద్ధమునం దద్బంధుజనులఁ ♦ దగఁ జంపితి; రం
ధ్రమున నట నాదునుద్ధతి, శమియింపఁగ రామ యతఁడు ♦ శబ్దించె నెతన్.

ఆ. వానినోటినుండి ♦ భయకర క్తప్రవా, హమ్ము వెడలె దాన ♦ నాబిలంబు
నిండియుండె నందు ♦ నిర్వసాధ్యము గాక, యుండె నేను నంత ♦ నుద్యమమున.

క. పౌరుషవంతుని దుందుభి, గారాబుకుమారు నతనిఁ ♦ గాలునిగేహ
ద్వారమున కనిపి సుషిర, ద్వారము వెలువడఁగ నెంచ ♦ ద్వారముఖమునన్.

క. శిలయొకటి యడ్డమై యు, మ్ముల నుండుట ద్వారభాగ ♦ ము గనఁబడమి రా
నలవియెు గామిన్ నేనుం, *బిలిచితి సుగ్రీవ! యనుచుఁ ♦ బేర్కొని యితనిన్.

తే. ఎన్నిమాఱులు పిలిచిన ♦ నేమి మాఱు
పలుకె లేకుండెఁ గాన నే ♦ నలవి గాని

* విక్రోశమానస్య తు మే సుగ్రీవేతి పునఃపునః - అనిమూలము.

నగలఁ బొగులుచు బలిమిమైఁ ♦ బొడనిహాతిఁ
జెక్కుసారుల కాళిల♦యుక్కు నణఁచి. ౨౫ 358

క. వగులంగొట్టితి నంతటి, బిగువగు నాశిలను ద్రోసి ♦ వెలుపలి దేశం
బుఁ గని యథాపూర్వంబుగ, నగుడి యిటం జేరినాఁడ ♦ నత్యుత్కృతముగన్.

క. క్రూరుండగు సుగ్రీవుం, డీరాజ్యముఁ గోరి యున్న♦యే యనుమైత్రిన్
గోరక బిలమున నుండియె, నే రాకుండఁగ నెల నంచు ♦ నేర్పున బిలమున్. ౨౭

[1]చ. ఘనశిలఁ గప్పివచ్చెనని ♦ కాఱులు పల్కి తదంతరంబునన్
నను నిసుమంతయేనియు మ♦నంబున సంశయమూన కప్పుడే
తనపురి నుండఁగూడదని ♦ తప్పు కనుంగొన కొక్కగుడ్డతోఁ
జనుమని పాఱఁదోలె; గుణ♦సాంద్ర! రఘూత్తమ! యేమిచెప్పుదున్. ౨౮

ఉ. అంతట నూరకుండక భ♦యార్తుని నన్ను నెన్న తన్ని నా
కాంతనుగూడఁ గైకొనియెఁ ♦ గావున నాతని భీతినొందియే
యంతట నీధరాస్థలిని ♦ నర్ణవకాననరాజినెల్ల న
త్యంతజవంబునం దిరిగి ♦ యంగనపోవుట కాత్మఁ గుందుచున్. ౨౯ 362

ఆ. కారణాంతరమున ♦ ఋష్యమూకధరమియ్యది, వాలి కెక్కరాని ♦ భయము మాని
యిందునున్నవాఁడ ♦ వృత్తాంత మిట్లైర, కారణంబు రామ! ♦ ఘోరతరము.

క. ఐనను సర్వముఁ జెప్పితి, నేనే యపరాధలేశ♦మేఁ జేయకయే
మానని యీవ్యథ నొందితిఁ, [2]గానంగాఁ దగును నీకుఁ ♦ గరుణామూర్తీ!.

సీ. సర్వలోకములకు ♦ శాశ్వతాభయము నొసంగువాఁడవు శూర♦సత్తముఁడవు
వాలిభయంబున ♦ వగనొందునాకు నాతని నిగ్రహించి వే ♦ యనుపమకృప
నభయదానము చేయ♦నగునని ప్రార్థింప ధర్మజ్ఞుఁడును శూర♦తల్లజుండు
నగురాముఁ డమ్మాట ♦ లాలకించి మొగంబునందు సుస్మితమొప్ప♦నక్కపివరుఁ

ఆ. గనుచు ధర్మయుక్త ♦ మనుపమమునగు వా
క్యంబు పల్కె నిట్టు; ♦ లర్కనిభము
లై యమోఘములయి ♦ యతితీక్ష్ణములగు నీ
మచ్ఛిలీముఖములు ♦ మహితగతులు. ౩౧ 365

క. అతిశయజవమునఁ బరుగిడి, యతిదుర్వృత్తుఁడగు నీదు♦నగ్రజుపై ను
గ్రతమీఱం బడఁగల; వృద్ధతుఁడును బాపమతి దుష్ట♦తం దగునతఁడున్.

క. అనుజుఁడ వగునీభార్యను, గొనిన మహాద్రోహి వాలి ♦ క్రూరుఁడు నాకం
టను బడకుండినవఱకే, [3]తనపెద్దలపేరు చెఱుపఁ♦దగు నతఁడుండున్. 33

1 నిర్వాసయామాస తదా వాలీ విగతసాధ్వసః-అనిమూలము. ఇట సాధ్వసశబ్దమునకు సంశయార్థము చెప్పవలయును. 2 వ్యసనం పశ్య రాఘవ - అనిమూలము. 3 వాలీ చారిత్రదూషకః-అనిమూలము.

సీ. ఆత్మదుఃఖముఁ బట్టి ♦ యనుమానమును జేయ ఘనశోకసాగరం♦బునను నీవు
మునిఁగినాఁడవటంచుఁ♦గనుఁగొనుచున్నాఁడఁ దరియింపఁజేసెదఁ♦ద్వరగ నిన్నుఁ
బుష్కలాభీష్టంబుఁ ♦ బొందుదు వీ వింక నని రాఘవుండు కృ♦పాయతమతి
తనకు హితంబుగాఁ ♦ దగ వచియించినపల్కులు విని కీశ♦పతి మహాము
ఆ. దంబునొంది రామ♦ధరణీశచంద్రుఁ డా
డినయమోఘవాక్య♦ములకు నలరి
యతని సన్నుతించె ♦ నాత్మకార్యము కొన
సాగు నన్నవాంఛ ♦ స్వాంత మలర. ౩౫ 368

పదియవ సర్గము సంపూర్ణము.

---

౧౧ - వ సర్గము.

సుగ్రీవుఁడు వాలిపరాక్రమమును రామున కెఱింగించుట.

క. జనపతి హర్షము పౌరుష,మును వృద్ధిం జేయు వాక్య♦మును బల్కఁగ న
వ్వనచరపతి విని కైమో,డ్పున రామునిఁ బూజచేసి ♦ పొగడం దొడఁగెన్. ౧

మ. ప్రళయార్కప్రతిమానతేజ మలరన్ ♦ భాసిల్లుచు న్నీవు ప్ర
జ్వలితంబుల్ పరమర్మభేదనపటు♦త్వంబుల్ సుతీక్ష్ణాగ్రముల్
పలురూపంబులు నైనబాణములఁ గో♦పం బూనుదేనిన్ జగం
బులనెల్లన్ దహియింతు సంశయము నా♦బుద్ధిం దొలంగెన్ విభూ!. ౨ 370

తే. వాలిబలశౌర్యవీర్యంబు♦లోలి ధైర్య
మును యథారీతి నేఁ జెప్ప ♦ మునుకొని విని
యవలఁ జేయఁగఁ దగినకా♦ర్యమును జేయు
బ్రాహ్మమను ముహూర్తమ్మున ♦ వాలి లేచి. ౩ 371

సీ. సప్తాశ్వుఁ డుదయించు♦సమయంబునకుముందె సంధ్యనుపాసింప♦సాంద్రభక్తిఁ
బశ్చిమాంబుధినుండి ♦ ప్రాక్సముద్రమునకు యామ్యవారిధినుండి♦యట్లె యుత్త
రాబ్ధికి నిట్లు కా♦నంతయు శ్రమమొంద కరుగుచునుండు వీ♦ర్యమునఁ బొలిచి
పర్వతాగ్రములెక్కి ♦ పరమపర్వతశిఖరాళిఁ గందుకముల♦యట్లు జనము
ఆ. తగఁగ నెగురవేసి ♦ తనహస్తమున వానిఁ
బట్టుకొనును; దనదు♦బలము నెఱప
వనములందు సార♦వంతంబులౌ వివి
ధద్రుమముల విఱుచుఁ ♦ దనకరముల ౬ 372

చ. అతిశయవీర్యమొప్ప మహి♦షాకృతిఁ దాలిచియుండు నొక్కచో
దితిజుఁడు దుందుభిప్రకట♦వృత్తసమాఖ్యుఁడు వెండికొండతోఁ

ప్రతియగు కాయ మొప్పఁగు ♦ వాఁడు సహస్రగజోగ్రసాహసం
బు తనరువెల్లుఁ; నిల్లతఁడు ♦ భూరిశరీరము గల్గి యుగ్రుఁడై. ౭ 373

ఆ. కుసుతి యతఁడు పౌరు♦షమున గర్వించుచు
వరము లందియుంట♦వలన నొకలు
మఱచి పెుక్కనాఁడు ♦ నెఱి సరిత్పతికడ
కరిగె నాక్రమింప ♦ నతనిఁ బూన్కి. ౮ 374

క. అసుదుగఁ దరంగములతోఁ, గురుతరరత్నములతోడఁ ♦ గొమరారెడు సా
గరపతి! నాకీఁ వే సంగరమొసఁగుము యనుచు నడిగె♦గర్వముపొంగన్. ౯

క. జనవర! ధర్మాత్ముండును, ఘనబలుఁడౌ సాగరుండు ♦ కడుపడి మీఱన్
మనుజాకృతి లేచుచు దను, జునిఁ గాలవశంగతాత్ముఁ ♦ జూచి యిటులనెన్.

చ. కలహవిశారదుండవయి ♦ క్రాలెడునీకును యుద్ధభిక్ష నీ
వలసినయంత శక్తిగల♦వాఁడనె? నే నన నెంతవాఁడ? ని
మ్ముల రణభిక్ష నీకొసఁగఁ♦బోలినవాని వచింతుఁ జక్కఁగా
[1]వలయు వినంగ; గొప్పవన♦భాగమునన్ గిరిరాజు భాసిలున్. ౧౧ 377

క. మునిజనశరణ్యుఁ డెంతయు, విను శంకరునకును మామ ♦ విశ్రుతనామం
బున హిమవంతుం డన నొ, ప్పును గుహలను నిర్ఝరములు♦పొలుచునతనిపై.

సీ. బహుకందరమ్ములఁ ♦ బాషాణసంధుల నలరారు నయ్యద్రి ♦ యతఁడు నీకు
సంగరంబునయందు ♦ సాటిలేనట్టితృప్తిని జేయఁగలఁడు నా♦విని సురారి
పతి సముద్రుని మది ♦ భయకంపితునిగాఁగఁ దలఁచిధనుర్విచ్యు♦తమగు శరము
వలె హిమభూధర♦వనమున కరిగెను; నంత దుందుభి యందు ♦ దంతినివహ

తే. మంతపెద్దవి యగుచు న♦త్యంతసితప
చులను నొప్పెడుపాషాణ♦ములను నిచ్చ
కొలఁదిఁ గొమ్ముల నెగఁజిమ్మి ♦ కోయటంచు
నార్చె; నయ్యద్రి శ్వేతాంబు♦దాకృతిఁగొని. ౧౩ 379

క. కనుఁగొనఁ బ్రీతింగొల్పెడు, తనువున సౌమ్యుండు నగుచుఁ ♦ దనశిఖరమునం
దె నిలిచి వానింగని యి,ట్లనె దుందుభి! ధర్మగుణయు♦తాత్మా! వీరా!. ౧౪

క. ననుఁ గ్లేశము నొందింపం, జన దేనో యుద్ధవిహిత♦సత్త్వుఁడఁగానో
దనుజేంద్రా! నాయందున్, మునిజనము వసించు యుద్ధ♦మున కెటు లనువౌ.

చ. అని యిటు బుద్ధిమంతుఁడగు ♦ నాగిరినాథుఁడు పల్కువాక్యముల్
విని క్రుద్ధుఁ గన్నులెఱ్ఱవడ ♦ విక్రమమొప్పఁగఁబల్కె సంగరం
బున కగుశక్తి చాలకయె ♦ పోయిన నీకును బోవుఁగాక న

---

1 శైలరాజో మహారణ్యే-అనిమూ.

స్గని భయమొంది యివ్విధము♦గా వచియింతువుగాక భూధరా!. ౧౮౪ 382
మ. నిను నొప్పింపనుగాని సంగరమునే♦నేఁ జేయఁ గాంక్షింతుఁ గా
వున నాతోఁ బని చేయఁజాలుఘనునిన్ ♦ బుద్ధిన్ విచారించి చె
ప్పినఁ జాలుం జనువాఁడ నంచనిన భూ♦భృద్వర్యుఁ డాలించి యి
[1]ట్లను ధర్మాత్ముఁడు వాగ్విశారదుఁడు నై ♦ హర్షింపుటన్ వానితోన్. ౧౯౪
ఆ. ఇంతదనుక నెవ్వ♦రేని చెప్పనియట్టి, వాక్యమును దలంచి ♦ పరమకోప
మంకురింప దాన♦వాధీశ. యాలింపు, భూతలంబునందుఁ ♦ బొలుపుఁగాంచి.
క. సరిలేనిప్రభల నెంతేయుఁ, బరఁగెడు కిష్కింధయందు ♦ వానరవరుఁడై
సురపతిసమవిక్రముఁడై, నిరుపమమగు ప్రజ్ఞయలర ♦ నెగడుచు ఘనుఁడై. ౨౧
క. శ్రీమంతుండగు వాలియు, నావాదం బలర నుండు ♦ ననఘుం డతఁడెం
తే మహితప్రజ్ఞను ను, ద్దామరణప్రక్రమమునఁ ♦ దనరాపట చేన్. ౨౧ 386
క. సురనాథుఁడు నముచికి సం,గరభిక్ష నొసంగినట్లు♦గా వాలియు నీ
కురుముదమున ద్వంద్వాహవ,ము రయంబున నిచ్చు నరుగు♦ము దనుజనాథా!.
చ. అని యొనరించు నిచ్ఛ మది♦యందును నీకుఁ జెలంగునేని వే
చను మన వాలిసన్నిధికి ♦ సంతత మాతఁడు దుష్ప్రధర్షణుం
డని మొనశూరుఁడై మెలఁగు; ♦ నంచు వచించిన నాలకించి యిం
తనియసరానికోపమున ♦ నప్పుడె దుందుభి సంగరేచ్ఛచేన్. ౨౩౪ 388
సీ. వాలి సంరక్షింప ♦ వఱలు కిష్కింధకుఁ జనియెను మహిషాకృ♦తిని ధరించి
తీక్ష్ణశృంగంబుల ♦ తీరు భయావహం బై యొప్ప వర్షర్తు♦వందు నింగి
జలపూర్ణమగు నీల♦జలదంబువలె వెల్గి యతులబలంబున ♦ నతఁడు వాలి
పురము ద్వారంబున ♦ భూస్థలి వడఁకంగ భేరిచండంబున ♦ భీమరవ
ఆ. మావరింపఁ జేసి ♦ యంతికవృక్షాళి, విఱిచి ఖురఖురములఁ ♦ బృథ్విఁ బగులఁ
జేసి ద్వారములను ♦ శృంగంబులం జెండి, మదగజంబురీతి ♦ మసలుచుండె. ౨౭
క. అంతఃపురగతుఁడగు కపి, కాంతుం డాధ్వనిని విని ని♦కామామర్షా
క్రాంతస్వాంతుండై తన, కాంతలతో వెడలె [2]భగణకలిత♦శశివలెన్. ౨౮ 390
[2]చ. వనచరవానరాధిపతి ♦ వాలి స్ఫుటాక్షరముల్ పదంబులొ
ప్ప నతని దుందుభిం గనుచుఁ ♦ బల్కె మితంబుగ నోయిదుందుభీ!
ఘనబలశాలివీవు ననుఁ ♦ గాంచినవాఁడవె మున్ను నేను నిన్
విననె యెఱుంగనే యిపుడు ♦ విక్రమమొప్పఁగ నీవు పొంగుచున్. ౨౯౪ 391
తే. కారణంబేమొ నాపుర♦ద్వారమందు, నడ్డముగ నిల్చి యార్చెద ♦ వాత్మజీవి
తమును గాపాడుకొనుము ని♦ త్తఱిని ననుచు, ధీవిశారదుఁడగుకపి♦భూవిభుండు.

---

1 శ్రుత్వా వాక్యవిశారదః, అనుక్తపూర్వం ధర్మాత్మా-అనిమూ. 2 తారాభిరివ చంద్రమాః-అనిమూ. భగణములు = నక్షత్రపంక్తులు. 3 హరీణా మీశ్వరో వాలీ సర్వేషాం వనచారిణామ్-అనిమూ. వనచారిణాం భల్లూకానామ్-అనివ్యాఖ్య.

చ. పలికిన నాలకించి క్రుధ ♦ మైకొన నేత్రము లెఱ్ఱవాఱ నా
ఖిలదనుజాంతు పల్కెఁ గపి♦కాంతః! పరాక్రమసార! యెంత కాం
తలు నిలువంగ నిట్లనుట ♦ ధర్మమె? ధీరము తేల? చాలు ని
మ్ముల రణభీరు నాకొసఁగు ♦ ముందఱ నవ్వెల నీపలంబునన్. ౩౨ 393

తే. తెలిసికొనియెఁ గాదేని ♦ దీవ్రకోప
మూపుకొని యాత్రియామయా♦మ్యాంతమందు
గదపువాఁడను; మదనభో♦గములకొఱకు
నవధి నిచ్చెద నే నుద♦యంబుదనుక. ౩౩ 394

సీ. స్వేచ్ఛఁగా విహరింపు ♦ మింతులతోఁగూడి సకలవానరుల కీ♦శ్వరుఁడవీవు
కాన బంధువులను ♦ గౌఁగిటఁ జేరిచి యంత్యకాలమున నీ♦యంగఁ దగిన
వస్తుజాలంబెల్ల ♦ వారికివారికిఁ దగినట్టులిచ్చి బు♦త్రతతిఁ గలిసి
యించుకసేపుండు ♦ మీపురంబెల్లను జక్కఁగఁ గనుఁగొను ♦ మొక్కమాఱు
తే. నిన్నుఁబోలు వేఱొక్కని ♦ నృపునిఁ జేయు
కాంతలంగూడి విహరింపు ♦ కడుముదమున
నవల నీదర్ప మడఁగింతు; ♦ నని నెవండు
మత్తుఁ బరికరహీనుఁ బ్ర♦మత్తు నుప్పు. ౩౪ 395

క. నీవున్నట్లే యెవ్వం, డే వరవర్ణినుల నడుమ ♦ నెనఁగుతమిని బెం
పానహిలన్ మైఁ దెలియక, తావఱలునొ వానిఁ జంపు♦ధర్మము తూలన్.

ఆ. వాఁడు భూరిణహత్యఁ ♦ బోడిమి చేసిన, యఘము నొందునసిన;♦నంత వాలి
తార లోనుగాఁగఁ ♦ దనకాంతలను నంత్తి, పురికిఁ బంపి దనుజ♦పుంగవు నట!.

క. కనుఁగొని కోపంబునఁ ద్రి, న్నని నవ్వునఁ బలికె దనుజ♦నాయక! యుద్ధం
బున భయరహితుఁడవేనిన్, దనుఁ గలఁచకు మత్తునిగ మ♦దంబున నింకన్.

*తే. మదమిదియె చేయఁబోవుస♦మరమునకును
వీరపానంబటంచు నో♦భూరిదనుజ!
తలఁపుమని పల్కి మిగులు క్రో♦ధమున నంత
దనకు మును తండ్రియొసఁగిన♦కనకమాల. ౩౮ 399

క. త్వరఁగా భుజశిఖరాంతర, సరశికిఁ బోఁ గ్రోచికొనుచు ♦ సరభసముగ వం
గరమునకున్ వెడలెను; న, త్తఱుణమునను వాలి భూమి♦ధరనము దనుజున్.

మ. ఘనశృంగంబులఁ బట్టి యార్చుచు నినుం ♦ గ్రవ్యాద! పోనిత్తునే
యనుచుం ద్రిప్పి మహిస్థలింబడఁగ శౌ♦ర్యంబొప్పఁగాఁ దన్నె సిం
హనినాదం బడరించె భూపతిసుఁడో ♦ నాదైత్యశ్రోత్రద్వయం
బున రక్తంబు స్రవించె నంతట జదుం♦బుం గోసవా రిద్వరున్. ౪౧ 401

* మదో౽యం సంప్రహారేస్మి న్వీరపానం సమర్థ్యతామ్-అనిమూలము.

క. తలపడి రాగ్రహమున నిస్తులయుద్ధము భయదరీతి ♦ దోఁప జరగె; న
బ్బలరిపుశౌర్యుఁడు వాలియుఁ, బలుముష్టిప్రహారములను ♦ బాషాణములన్.

సీ. జానుఘాతముల వృ♦క్షంబులఁ బోరాడె; నిట్లు లిద్దఱు విజ♦యేచ్ఛ లెసఁగఁ
బెనఁగుచుండఁగఁ గ్రమం♦బున సురరిపుబల మంతకంతకుఁ గార్శ్య♦మందెవాలి
బలము వృద్ధింబొందె; ♦ బవరంబునన్ బలశౌర్యధైర్యంబులు ♦ సమరయత్న
ములు తగ్గిపోవ వాఁ ♦ డలసియుండుటఁ జూచి వానిఁ బైకెత్తి య♦వ్వాలినేలఁ

ఆ. బడఁగవేసి కొట్టెఁ ♦ బ్రాణహరంబైన
యట్టియుద్ధమందు ♦ నతులకాయుఁ
డైనదనుజుఁ డంగ♦మంతయు నలఁగుచుఁ
[1]బిండియైనఁ జచ్చెఁ ♦ బృథ్విఁ బడుచు. ౪౮ 403

చ. ఘనబలుఁడైనవాలి మృతిఁ ♦ గాంచి ధరంబడియున్నవానిదా
తనువును గేలనెత్తి తన♦దర్పము పొంగఁగ నూఁచియూఁచి యో
జనమున నేలపైఁ బడఁగ ♦ సత్వరమొప్పఁగఁ జిమ్మివైచె; నా
దనుజుఁడు చిమ్మఁగాఁ బడుచు ♦ దారుణరక్తము చిమ్ముచుండఁగాన్. ౪౯ 404

ఆ. దూరభూమిఁ బడియె ♦ దుందుభివదనంబు
నుండి [2]నల్లచుక్క ♦ లొగి మతంగ
మౌనియాశ్రమమున ♦ మారుతవశమునఁ
బడియె; నంత మౌని♦వరుఁడు ఘనుఁడు. ౫౦ 405

చ. తనయుటజంబునం బడిన♦తద్రుధిరాయతబిందుసంతతిం
గని క్రుధనొంది యాచెడుగుఁ♦గార్యముచేసిన యాతఁడెవ్వఁడో?
యని మది నూహచేసి యిటు ♦ లారయ కిత్తఱి నల్లచుక్కలన్
మునినగు నాపయిం బడఁగ ♦ మూర్ఖతఁ జేసిన దుష్టుఁ డెవ్వఁడో?. ౫౧

తే. దుస్స్వభావుఁడు మఱియును ♦ దుష్టబుద్ధి
యవశచిత్తుఁ డతండెవ్వఁ ♦ డగునో యనుచుఁ
బలికి మునిపుంగవుఁడును ♦ వెలికి వచ్చి
భువిని బడియున్నవానిని ♦ భూధరాంగు. ౫౨ 407

క. దనుజుని దుందుభినాముని, ఘనమహిషాకృతిని బ్రీతిఁ ♦ గాంచినవానిన్
గని మౌని తపోదృష్టి న,తనిఁ జంపినవాఁడు కీశ♦తతిపతి యనుచున్. ౫౩

క. మనమున నెంచుచు నట్లా, దనుజుని నెగఁజిమ్మినట్టి ♦ దర్పాంధునిపై
న నొకట గురుతరశాపం, బును వైవఁగఁ దలఁచి యిట్లు ♦ మునిపతి పలికెన్.

సీ. ఎవనిచే నే వసి♦యించినయీతపోవనమెల్ల రుధిరబిం♦దునికరముల
నపవిత్రముగను జే♦యంబడి యిట్లయ్యె వృక్షమ్ము లియ్యవి ♦ విఱుగునట్లు

. 1 పపాత చ మహాకాయః క్షితౌ పంచత్వ మాగతః- అనిమూలము. 2 నల్లచుక్కలు=రక్త
బిందువులు.

దనుజకళేబరం♦బును జిమ్మఁబడియెనో యాతఁడివ్వనిఁ జొర♦నర్హుఁడెట్టు
లిఁకనగుఁ? జొచ్చున♦యేని చచ్చును దుష్టబుద్ధియా వాలియా♦ఘామిమట్టు

ఆ. యోజనంబు దూర♦మొక్కనాఁడేనియుఁ
జొరఁగరాదు పూన్కిఁ♦జొచ్చునేని
బ్రదుకఁడతఁడు సత్య♦వాక్య మియ్యది; మఱి
యతనిసచివు లీవ♦నాంతరమున. ౪౧౦ 110

*క. ఎవరున్నారో వారలు, జనముఁ బోవంగవలయుఁ♦జక్కఁగ నీమా
టవిని సుఖంబుగ వేగం,బ వనము నిర్ద్దానివిడిచి♦యరుగం దగుఁజూ! ౪౧౧

చ. తనయునిభంగి నీవనముఁ♦దర్దయుఁ బెంచుచునున్నవాఁడఁ బ
త్రనికరముల్ జిగుళ్ల ఫల♦రాజిని మూలములన్ గృశింపఁజే
య నిలిచిరేని యీకపుల♦నాతనివారల నేశపింతు నిం
కను దినమొం డొసంగితిని♦గాలము వారలు వెళ్లిపోవఁగన్. ౪౧౨ 412

ఆ. ఇట్టి గడువుమీఱి♦యెవ్వఁడైనను రేపు
నాదుకంటఁబడున♦యేఁ దగ నతఁ
డవనిధరము నగుచు♦నచలుఁడై బహుసహ
స్రాబ్దములు వసింప♦నగును జుమ్ము!. ౪౧౩ 413

క. అని మునిశాపం బిచ్చిన, విని వారలు వనమునుండి♦వెడలి శచీనా
థునిపుత్త్రుకడకుఁ బోయినఁ, గని వాలియు వారితోడఁ♦గడఁగి యిట్టులనెన్.

క. వనచరులార! మతంగుని, వనమున గాపున్నమీరు♦వచ్చుట కేమో
గనరాదు హేతువిట న, గ్గనవచ్చుట కేమిగలదొ?♦కారణమనుచున్. ౪౧౫

తే. మఱియు నిట్లనె వానర♦మండలమున
కెల్ల క్షేమమె గద! యన♦నెల్లకపులు
కనకమాలను దాల్చిన♦కపివరునకు
దనుజమరణంబు మొదలు మ♦తంగమౌని. ౪౧౬ 416

తే. శాపమొసఁగిన దనుక న♦చ్చుట జరగిన
వార్తలను దమరాకకు♦వలయుహేతు
వును సమగ్రముగాఁ జెప్ప♦విని యతండు
మౌనిసన్నిధి కేగి బ్ర♦హ్మమునిఁ గాంచి. ౪౧౭ 417

చ. కరములు మోడ్చి శాపమిది♦క్రమ్మఱఁ జేయవె యంచు వేఁడె; న
ప్పరమమునీంద్రుఁ డాతనిని♦భవ్యమతిం దలపోయ కే గృహాం

* యేచాపి సచివా స్తస్య సంశ్రితా మామకం వనం, నచ తై రిహ వస్తవ్యం శ్రుత్వా యాంతు యథాసుఖమ్-అనిమూలము. అనపరాధులైనను కుస్సహవాసము గలవారగుట నిలు వంద రాదని మునిభావము.

తరమున కేగె; వాలియును ♦ దద్దుష శాపముపొంద కింక నె
వ్వరుసను దీఅపం చెఱఁగి ♦ పల్కక విహ్వలుఁడై చనెం బురిన్. ౬౩ 418

క. జననాథా! యకారణమున వాలియు శాపభీతిఁ ♦ బొందుట శైలం
బును దీని ఋశ్యమూకం, బును జొరనొల్లండు చూడఁ♦బూనఁడు మదిలోన్.

చ. వనమున నిందుఁ జొచ్చుటకు ♦ వాలికి సాధ్యముగామి నెంచి మం
త్రినికరయుక్తి నేను న♦దింగలచింతను బాసి స్వేచ్ఛ నీ
వనిఁ జరియించుచుందు; బల♦పౌరుషముల్ దగ వాలి పేచినై
చిన యలదానవాంగమదె ♦ చెంతనె కన్పడు శుష్కభూతమై. ౬౫ 420

చ. ఎముకలుమాత్రమే మిగిలి ♦ యెన్నఁగ భూధరకూటతుల్యమై
శుమఁ బడియున్న దల్లదిగో! ♦ కన్గొనుమా! యివె సప్తసాలవృ
క్షములు మహోన్నతంబులయి ♦ శాఖలు మిక్కిలి నిండియుండ నిం
పమరఁగ నున్న విందు నమ♦రాధిపపుత్రకుఁ డొక్కవృక్షమున్. ౬౬ 421

1 తే. పటుబలంబునఁ జీలిచి ♦ బాణమొండు
దానిపత్రములెల్లను ♦ దగ నశింప,
వెడలి వేఱొండుతరువును ♦ వేగనాటు
కొనఁగ, నాగండిలోపలఁ ♦ గ్రుచ్చఁగలుగు. ౬౭ 422

క. మనుజేంద్ర! వాలిశౌర్యం, బన నిటు లసమాన మగుచు ♦ నలరును దానిన్
బనిపూని చెప్పితిని నా,తనినెట్లు వధింపఁగలవో? ♦ దర్పబలములన్. ౬౮ 423

చ. అని వచియించు సూర్యసుతు ♦ నప్పుడు లక్ష్మణుఁ డట్టెచూచి యి
ట్లనియె స్మితంబు పొంగ; మను♦జాధిపుఁ డెప్పనిఁ జేయ వాలి నీ
ఘనుఁడు వధింపఁజాలు నను♦గాఢపునమ్మిక నీకుఁ గల్గునో
యనఘ! వచింపుమన్న నతఁ♦డాతని కిట్లను; మున్ను వాలియున్. ౬౯ 424

2 సీ. ఈసాలతరువుల ♦ నేడింటియందొక్కతరువును మును చీల్చి ♦ దానియందు
శరమును నాటి యా♦శరమును లాగి యాగండినే వేఱొక్క♦గాఢబాణ
మును నాటి యాశరం♦బును గూడఁదీసి యీవిధమునఁ బలుసార్లు♦విక్రమమున
నొనరించి రంధ్రంబు ♦ లొప్పునట్లుగఁ జేసి యున్నాఁడు గాన నీ♦యన్న వీని

---

1 యత్రైకం ఘటతే వాలీ నిష్పత్రయితు మోజసా-అనిమూలము. యత్రయేషు సాలేషు ఏకంసాలం నిష్పత్రయితుం నిర్గతశరపత్రం కర్తుం ఘటతే సమర్థో భవతీతి. ఏకంసాలం భిత్వా శరో నిష్పత్రం యథా నిర్గచ్ఛతి తథా వేద్ధుం సమర్థ ఇత్యర్థః-అనితీర్థులు. ఏకంసాలం భిత్వా శరో నిష్పత్రం యథా తథా వృక్షాంతరాసక్తమూలం గచ్ఛతి తథావేద్ధుం సమర్థ ఇత్యర్థః-అని గోవిందరాజులు. ఈయర్థమే యిటఁ గనఁబడునని యెఱుఁగనగు. 2 ఈపద్యార్థమే యీయధ్యాయమున నలువదియేడవశ్లోకమునఁ జెప్పఁబడినది. మరల నిటఁజెప్పుట విస్తరించునభిప్రాయముచేతనేగాని పునరుక్తము గాదని యెఱుంగవలయు.

తే. యందు నొకదాని నొక్కతీ♦వ్రాంబకమునఁ
జీల్చునేని, మృతుండయి ♦ క్షితిని బొంది
యున్నదుందుభియస్థుల ♦ నొక్కపాద
మునన యెత్తి పరాక్రమం♦బును జెలంగ. ౨౧½ 425

క. అమరఁగ ద్విశతధనుర్ద్వారమునకుఁ జని పటువిధముల ♦ రహిఁ జిమ్మునయే
సుమహితరఘువరు గురుశౌర్యముఁ గని నాయన్న చచ్చెనని నేఁ దలఁతున్.

తే. అనుచు వచియించి సుగ్రీవుఁ ♦ డంతఁ గొంత
[1]దనుక ధ్యానించి మరల ర♦క్తసమరేఖ
లక్షిచివరల నగపడ ♦ నలఘు రాము
ఘనునిఁ గాకుత్స్థకులమణిఁ ♦ గాంచి పలికె. ౨౩ 427

[2]సీ. వాలి శూరుఁడు బల♦వంతులవధియించియున్నాఁడు బలవిక్ర♦మోగ్రుఁ డతఁడు
బలవంతుఁడగు నింత♦నజుకు నెవ్వం డెట్టిసంగరంబులఁ బరా♦జయము నొంద
కలదను, సురలకు♦నైనఁ జేయఁగరాని కర్మంబుల నతండు ♦ ఘనతరముగఁ
గావించియున్నాఁడు ♦ గానంబడెడునవ్వి వాని కన్నిఁటినెంచి ♦ యేను భీతిఁ

తే. బర్వతము దీనిఁ జేరితిఁ ♦ బరులకెపుడు
గెలువరాకయ మార్కొని ♦ నిలువరాక
యలరువాలి నమర్షణు ♦ నక్కపీంద్రుఁ
దలఁచియే నేను విడువంగఁ ♦ దలఁప దీని. ౨౬ 429

క. అనురక్తులైన యూథప, వని ముఖసచివాళిఁ గూడి ♦ వనమున నిందే
నును జంకును గొంకును గను, చు నెదిరుగుచున్నవాఁడఁ♦జూ! రఘురామా!.

క. నిను శ్లాఘనీయు సన్మి, త్రునిఁ బొందితి నేమికొఱఁత ♦ దోఁపదిఁక విభూ!
ఘనమిత్రవత్సలా! యో, మనుజర్షభ హిమనగంబు♦మాడ్కిని నిన్నున్. ౨౮

తే. ఆశ్రయించితి; బలశాలి♦వైననాదు
దుష్టసోదరుబలము నా♦దుమదికెల్లఁ
దెలియు; [3]నీవీర్యమన్ననో ♦ తెలిసినదియె
కాదు సంగరముల నేను ♦ గానఁ గాన, ౨౯ 431

క. మును వాలియొనర్చిన కార్యనిచయ మతిభీషణంబ ♦ యగుటన్ దానిం
గొని భయము గల్గి నేని, ట్లనినాఁడంగాని నీకు ♦ నాత్మచలనమున్. ౨౯½ 432

[4]క. కలిగింపవలయు ననియును, బలుకుల నవమతిని జేయ♦వలయుననియు భీ

---

1 రామం రక్తాంతలోచనమ్, ధ్యాత్వా ముహూర్తమ్ - అనిమూలము. 2 శూరశ్చ శూర ఘాతీ చ ప్రఖ్యాతబలపౌరుషః, బలవాన్-అనిమూలము. ఇందలి విశేషణములు పద్యమునఁ గలవు. 3 అప్రత్యక్షం తు మే వీర్యం సమరే తవ రాఘవ-అనిమూలము. 4 నఖల్వహం త్వాం తులయే నావమన్యే నభీషయే-అనిమూలము.

తిలఁ జేయవలయుననియును, బలుకుట లేదనుచుఁ దలఁప♦వలయు మహాత్మా.

సీ. ఏకరూపంబుగ ♦ నెసఁగు నీపల్కులు ధైర్యంబు బుద్ధియుఁ ♦ దనువిలాస
మును భస్మసంవృతిఁ ♦ గను నగ్నిపోలికఁ దవ్వఁగు తేజంబు ♦ వరుసఁ దెలుపు
చున్నవి చక్కఁగా ♦ నోరాఘవా!; యని పలికినఁ బ్రభువయి ♦ పరమసత్వ
హృదయుఁడౌ రఘువీరుఁ ♦ డిట్లనిపల్కె సుస్మితమొప్ప సుగ్రీవు♦చింత మాన్ప;

తే. ననఘ! [1]నీకు మాశౌర్యంబు♦నందు నమ్మ
కమ్ము లేదేని నేను సం♦గరమునందుఁ
దగినప్రత్యయమును నీకుఁ ♦ దత్పరమతి
నగుచుఁ గలుగంగఁజేసెద ♦ ననుచు నతని. ౮౩ 434

క. మన మూఱడిలం జేయుచు, దనుజకళేబరము లీలఁ ♦ దనదగుపాదం
బును గదలింపకయే బొ, ట్టనవ్రేలనె యెత్తి వే క♦డంగి బలమునన్. ౮౪ 435

ఆ. ఊఁచియూఁచియట్టె ♦ యోజనదశకంబు, నంతదూరమేగు♦నట్లు చిమ్మె;
నంతఁ గపివరుండు ♦ నసురకాయ మ్మెండి, యల్పమగుటఁ గాల♦నతఁడు చిమ్మ.

క. కనుఁగొని మరల నతనితో, ననుజుఁడు వినుచుండ నిట్టు♦లనియె; సఖా! యీ
తనువు మును రక్తసిక్తం,బును నవ్యము మాంసయుక్త♦మును నయియుండెన్.

ఆ. విసరివైచె వాలి ♦ విను మిప్పు డది యెండి
విగతమాంసమగుచుఁ ♦ దగఁ దృణంబు
[2]భంగి నుండ విసరి♦వైచితి వావాలి
మిగుల నలసియుండె ♦ మించుబలిమి. ౮౭ 438

క. తనకాలం జిమ్మెను నీ, వన సంతోషమునఁగూడి ♦ పాదాంగుష్ఠం
బున నెగఁజిమ్మితి విందునఁ, గనజాల న్నీబలంబె ♦ ఘనమో? కాదో?. ౮౮

క. ఇరువురబలముల తెఱఁగుల, వరున న్నేనిర్ణయింప♦వలనుపడదు; భూ
వర! యార్ద్రము శుష్కంబనఁ, బరఁగెడుకారణమెయొక్క♦పరితలఁచిన చోన్.

తే. తారతమ్యము గలదిగాఁ ♦ దనరుఁ గాన
మీబలంబులయం దేది ♦ మించు నేది
తగ్గు నద్దాని నెఱుఁగ నిం♦తకును గాన
ముందు గలిగినసందియ♦ము విడ కుండు. ౯౦ 441

చ. శరమొకఁ డంది యిప్పు డొక♦సాలమహీరుహముల్ బలంబునన్
ధరణిఁబడంగ నేయుము ని♦తాంతము నాకు బలాబలంబు లీ
తరుణమునందుఁ దేటపడు♦దంతికరాయతమైన యీధను
ర్వరమును నెక్కుపెట్టి రఘు♦రామ! భవద్బల మొప్పునట్లుగన్. ౯౧ 442

1 యది నప్రత్యయోస్తాసు-అనిమూలము. అస్మచ్ఛబ్దము ప్రయోగించుటంబట్టి యిట "మాశౌర్య మ్మ"ని తెనిఁగింపఁబడినదని యెఱుంగునది. 2 పరిశ్రాంతేన మత్తేన భ్రామితాని మే వాలినా తదా-అనిమూ.

మ. శ్రుతిపర్యంతము లాగి భూరిశరముఁ ♦ దూఢంబుగా వైవుమా!
క్షితినాథేంద్రకుమార! నీవిటు ప్రయో♦గింపంగ నాహించు న
ద్ధతమౌ బాణము సాలవృక్షమును వే ♦ ధాత్రిం బడంజేయున
ప్రతిమంబౌటను సంశయంబు గలదే ♦ భావింప నేమాత్రముఁ. ౯౧౪ 443

సీ. మరల నెందుకు న♦మ్మకము పుట్టింపఁజంచని యెంచవలదు మ♦హాత్మ! నాకు
సంతోషమునకె యీ♦సారి ప్రార్థించితి నినుఁ బరీక్షింపఁగ ♦ నేఁ దలంచి
కాదు; నిశ్చయమిది ♦ కడుఁబూన్కి నిట్లని యొట్టుపెట్టెద నీకు ♦ నుర్వియందుఁ
గాంతిదాతులయందుఁ ♦ గమలమిత్రుండును నద్రివర్యముల హి♦మాద్రి నాల్గు
తే. కాళ్లజంతువులందు సిం♦గంబుమేటి
యైనవిధమున విక్రమ ♦ మలరునరుల
యందు నీవె వరిష్ఠుండ ♦ వగుదు వనుచుఁ
బలికెఁ దనపూన్కి నెఱవేర్పఁ ♦ దలఁచి యంత. ౯౩ 444

పదునొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౨ - వ సర్గము.

రాముఁడు సప్తసాలముల ఛేదించుట.

క. గురుతేజుఁడు రాముఁడు కపి, వరుపల్కుల నాలకించి ♦ ప్రత్యయము హృదం
తరమున నతనికిఁ గల్గఁగ, శరాసనము కై గ్రహించె ♦ సరభస మొప్పఁ. ౧

తే. మానదుండగు రఘుకుల♦మండనుండు
ఘోరసాయక మొక్కండు ♦ కూర్చి చాప
మందు జ్యానాదమున దిక్కు♦లద్రువ సాల
వృక్షమును లక్ష్యముగఁ జేసి ♦ యేసె దాని. ౨ 446

క. బలవంతుఁడైన రాముం, డలసాలము నొక్కదాని ♦ నరసి ప్రయోగిం
ప లలితకనకాంచితమౌ, బలుసాయక మద్ది వేగ ♦ పరుగిడి లీలఁ. ౩౪ 447

సీ. ఏడుసాలంబుల ♦ నిలఁ ద్రెళ్ల భేదించి యాకొండనెత్తమ్ము♦నందుఁ దాఁటి
ధరణిఁ జొచ్చెను; నిట్లు ♦ ధాత్రిభేదించిన యాబాణ మతివేగ ♦ మలరుచున్న
యదిగాన క్షణమున♦నందుండియురదెంచిమునుపటివలెఁదూణ♦మునను జొచ్చె;
వానరపతి రఘు♦వరుబాణజవమున నేడుసాలంబు లి♦ట్లిలను బడుటఁ
తే. గాంచి గురువిస్మయంబును ♦ గాంచె; నంతఁ
బరమసంతుష్టుఁడై కపి♦ప్రభువు రాఘ
వునకుఁ జేమోడ్పుఁగేలించి ♦ తనశిరంబు
[1]ధరణిసోఁక ప్రేలాడు నా♦భరణములను. ౬ 448

---

1 ప్రలంబీకృతభూషణః - అని మూలము.

క. అరుదెంచుచు భక్తి నమస్కరణము గావించె; నట్టి♦కార్యమునకు హ
ర్షరతిం గని ధర్మజ్ఞుఁడు, పరసర్వామిత్రవిదుఁడగుచు ♦ వఱలెడు రాముఁడు. ౬౪
తే. శూరుఁడటు నిలుచుండఁగఁ ♦ జూచి యిట్లు
పలికెఁ బురుషర్షభా! దేవ♦వరులతోడ
వాసవుం డెత్తివచ్చినఁ ♦ బ్రథనమందు
బాణములఁ గూల్పఁ దగుదువు ♦ వాలి యెంత. ౬౫ 450
క. శరమున నొక్కట సాలో, త్కరమును బర్వతము భూమిఁ ♦ గడులీలను ని
ర్భరశక్తిఁ భేదించితి, వరయఁగ నీయెదుట నెవ్వఁ♦డని నిల్చు నిఁకన్. ౬౬ 451
క. పురుహూతసలిలపతులకు, సరియగు నిను సుహృదుఁ బొందఁ♦జాలితిఁ గానన్
ద్వరగా నావెతదీఱెను, నిరుపమసంప్రీతి యెసఁగె ♦ నిక్కము రామా!. ౧౦
క. విను తోఁబుట్టువు రూపం,బునఁ దగు నావైరి నింద్ర♦పుత్త్రుని నిపుడే
యనఘా చంపుముకైమో,డ్పునుగొనుమిదె యనుచు వగలఁ♦బొగులుచుఁ బలుకన్.
క. వినియంత మహాప్రాజ్ఞుం, డనఘుం డగు రామచంద్రుఁ ♦ డనుజహితముగాఁ
దనమిత్త్రు రవిసుతున్ జ,య్యనఁ గౌఁగిటఁ జేర్చి యిట్టు♦లనియెం బ్రీతిన్. ౧౨
సీ. ఇక్కడనుండియే ♦ యిపుడె కిష్కింధకుఁ జనుదము ముందు వే♦చనుము నీవు
చని సహోదరునేఁచు♦శతముఖనందను వాలిని బిల్వుమా ♦ బవరమునకు
ననియె; నంతట వార♦లంద ఱు కిష్కింధ కతిజవంబునఁబోయి♦యందునొక్క
గహనవనంబున ♦ గ్రాురుహాంతరమునఁ గనఁబడకుండి; రం♦త నినపుత్త్రుఁ
తే. డంబరము గట్టిగాఁగ మ♦ధ్యమునఁ జుట్టి
పౌరుషమ్మున వాలిఁ బి♦ల్వంగఁ గడుర
వమున నంబర మొయ్యనఁ ♦ బగులునట్లు
భయదముగ నార్చె; నట మహా♦బలుఁడు వాలి. 455
చ. అనుజుని ఘోరరావమును ♦ నంతటఁ గ్రోధము మీఱుచుండఁగా
విని జవమొప్ప నాత్మపురి ♦ వెల్వడి వచ్చెను జెంతనే మృతిం
గనఁదగు కారణంబునను ♦ గంజహితుండెటు లస్తశైల మె
య్యన విడివచ్చులాగున మ♦హత్తరసంగరకాంక్ష పొంగఁగన్. ౧౬ 456

—వాలి సుగ్రీవుల మొదటియుద్ధము.—

క. అంతట దివి కుజబుధు ల,త్యంతము పోరాడునట్టు ♦ లవ్వాలియు ని
శ్చింతమతియైన ఛాయా,కాంతునిపుత్త్రుండు పోరఁ♦గాఁ దొడఁగి రనిన్. ౧౭
స్రగ్ధర. భ్రాతృద్వంద్వంబు తీవ్ర♦ప్రబలతరరుషన్ ♦ పౌరుషం బొప్పఁ బూనిక్రం
జేతస్సుల్ పెంపుమీఱన్ ♦ శితపవిసమము♦ష్టిప్రచారంబు లొప్పన్
భీతిం గల్పించు మేలౌ ♦ పిడుగులవలెనే ♦ వీరతం దెల్పనౌ కై
ఘాతంబుల్ గ్రాలఁగా సం♦గరము నొనరిచెన్ ♦ గర్వముం బూని మించన్.

చ. కని యట రాఘవుండు కర♦కంజమునన్ విలుఁ దాల్చి, వీరులై
తనకెదు వార లిద్దఱు ని♦తాంతము నశ్విసమానరూపులై
కనఁబడ వీఁడు సూర్యజుఁడు ♦ కాఁడనుకొండగు నిర్ణయం బటం
చును గుఱుతింపఁజాలమిని ♦ జూచుచునుండెను గృత్యమెంచుచున్. ౧౯

ఆ. అంతెకాని పగఱ ♦ ననువుల నెడఁబాపు, శరము విడువఁడయ్యె ♦ సంశయమున
నిట్లు శంకనొంది ♦ యిట రాఘవుం డుండ, నచట సూర్యతనయుఁ♦డన్న చేత.

క. పలుభంగుల భంగముఁ గని, యిలఁ దనకున్ రక్షకుఁడగు ♦ నినకులజుని నేఁ
దలఁపక చూడక తనదగు, నెలవునకుం బాఱె; మేను ♦ నెత్తురుఁ దడియన్.

సీ. అలసి దెబ్బలచేత ♦ నంగమెల్లను వాయఁ దన వెంట వాలి క్రో*♦ధమునఁ దఱుము
కొనిరా మతంగుని♦వనమును జొచ్చెను; దేజంబు నిండారఁ ♦ దేజరిల్లు
వాలియు మునిశాప♦భయమున కలుకుచుఁ దమ్ముఁ డవ్వనిఁ జొరఁ ♦ దాను నోరి
తప్పించుకొంటివి పో♦తరుణమునన్ మృతినుండి యంచని పల్కి ♦ యూరికేగె;
ఆ. నంత రాఘవుండు ♦ ననుజుండు హనుమంతుఁ, డాతురమున వెంట♦నరుగుదేరఁ
గపివరుండు చనిన♦కడకె పోయిరి సుమి,త్రాత్మజుండు రాముఁ ♦ డరుగుదేర.

క. కని సుగ్రీవుఁడు సిగ్గును, గని నేలం గనుచు దీన♦కరణిం బలికెన్;
విను రామా! నీవిక్రమ,మును నాకుం జూపి యుద్ధ♦మున కవ్వాలిన్. ౨౫

క. పిలువుము! యని నాతోడం, బలికి ననున్ వాలిచేతఁ ♦ బలు భంగులుగా
నిలఁబడఁ గొట్టించితివే, పలుకుము నీవేమిచేయ ♦ హాంఫించితివో!. ౨౬ 464

క. నినుఁ బ్రతిమాలినయప్పుడె, యని వాలిని నేను జంప♦నని సత్యముగాఁ
గనె చెప్పియుండఁదగుఁగద, చనకుందును గాదె యట్లు ♦ నలిపియె యున్నన్.

సీ. అనుచు మహాత్ముఁ డా♦యార్కియుఁ గరుణముగా దీనవాక్కులఁ♦గలఁగుమదిని
బల్కుచుండఁగ రఘు♦వర్యుఁ డాతనితోడఁ బలికె నిట్లని: కపి♦వర్య! వినుము
బాణమ్ము నేనటు ♦ వదలనికారణంబును జెప్పెదను గోప♦మును విడువుము
గమనవేషప్రమా♦ణముల నలంకారమున నీవు వాలియుఁ♦గనఁగ నొక్క
తే. భంగి నున్నార లిరువుర ♦ వాని యెఱుఁగఁ
జాలనట్లుగ; వర్చస్సు ♦ స్వరము చూడ్క
విక్రమము వాక్కు ననియెడు♦వీనియందు
భేదమింతయు నగపడ♦లేదు నాకు. ౩౧ 466

క. కనుకనె మీయిద్దఱకును, దనువు లొకవిధంబుగానె ♦ తనరుట మిగులం
గని నేను మోసపోతిని, విను మిక్కారణముచేత ♦ విశిఖముఁ గొనియున్.౩౧

సీ. మనకు నిద్దఱకును ♦ మైత్రియటుండఁగా మూలఘాతమెయగు ♦ నోలినట్లు
కాకుండుఁ గాకని ♦ భీకరంబై మహావేగవంతంబయి ♦ విమతనాశ

* క్రోధశ్చ వ్యపనీయతామ్-అనిమూలము.

కరమయి ప్రాణాంతకరమును నగుబాణమును బ్రయోగింపఁగఁ బూనన్నైతి
నింతియకాని యింకేమియులేదు సూ! హరివర్య! నాదగు నజ్ఞతను ద
తే. గంగ లాఘవమునను నీసంగరమున, నేదియే నీకు నాపద యించు కేని
సంభవించునయేని నీజగమునందు, [1]నాదుబాల్యముమాఢ్యము పైఁదగులదె.
క. విను మెవని కభయదానం,బును జేసితి మతని మృతినిఁబొందించుట యిం
తనరానిపాపమని స,జ్జనులందురు; నే నితండు జనకాత్మజయుఁ. ౩౫ 469
క. అనయమ్ము నీయధీనుల, మని యెఱుఁగుము కాన నిందు హరివర! మాక
న్నను నీవె శరణ మటు కా,వున మరలం బోయి వాసవుని సుతుతోఁడన్. ౩౬
చ. అని యొనరింపు నాపయిని నాత్మను సంశయ ముంపఁబోకు; నా
తని నొకసాయకంబుననె ధాత్రిపయిం బొరలాడఁ జేసెదన్
గను మొకరీతి నిత్తఱినె క్రమ్మఱఁ జేసెడుయుద్ధమందు ని
న్గనునటు లెద్దియే గుఱుతుగా ధరియింపుము వానరేశ్వరా!. ౩౭ 471
క. అనుజా! సౌమిత్రీ! చెం,తనె పూచిన రమ్యమగు లతన్ గజపుష్పిన్
గొని యీమహాత్మకంఠం, బున వేయుము! విజయ మబ్బుఁబో యద్దానన్.
చ. అనవిని లక్ష్మణుం డవుడె యద్రితటంబునఁ బుట్టి చక్కఁబూ
చిన గజపుష్పికం బెఱికి సిద్ధము మేలని తద్గళంబునం
దునిచెను తానిచే సిరుల నొప్పెడునారవినూనుఁ డాలతన్
దనగళమందుఁ దాల్చి రవితారలమాలిక యావరింప నె
ట్లనువుగ వెల్గు నప్పగిది నప్పుడు భాసిలెఁ జూడ నొప్పుచున్. ౪౧ 473
తే. దాన సాంధ్యాంబుదము క్రౌంచతతి వెలింగి
నట్లు మేను ప్రకాశింప నారఘువరు
పల్కులం జిత్తధైర్యము వఱల నతని
వెనుకఁ దాఁ బోయెఁ గిష్కింధకును జవమున. ౪౨ 474

పండ్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౩ - వ సర్గము.

ద్వితీయయుద్ధమునకై రామాదులు కిష్కింధ కరుగుట.

క. సురపతిసుతపాలితమగు, పురికిం ధర్మాత్ముఁడగుచుఁ బోలుచు రఘువరుం
డురుగతిఁ బోయెను వానర, వరుఁడుం దనవెంటరాఁగ బలశౌర్యములన్. ౧
చ. కనకవిభూషితంబయిన కార్ముకవర్యముఁ గేలనంది సూ
[2]ర్యునివలెఁ దేజరిల్లుచును యుద్ధమునన్ జయమీయఁజాలు బా

---

1 మాధ్యంచ మమబాల్యంచ ఖ్యాపితం స్యాద్ధరీశ్వర - అనిమూలము. 2 గృహీత్వాశర
పాదకాన్-అనిమూలము.

ణాళిచయముఁ గ్రహించి రఘు♦నాథుఁడు పోవఁగ నమ్మహాత్మునిం
దనుపమునకంటెఁ దైనతప♦నాత్మజుఁ డాతని వెంటనంటుచున్. ౭౧ 476

క. జలశాలి లక్ష్మణుఁడు నుజ్జ్వల తేజుఁడు వెనుక; నంత ♦ బలుపిదుంటై
వెలయు హనుమంతుఁ డట్లే, నలనీలులు వానరాధి♦నాథుం డగుచున్. ౭౨

క. గురు తేజుఁడు నగుతారుఁడు, పరమ ప్రమదమున రామ♦భద్రుని వెనుకన్
నిరుపమవిక్రమములఁ బోయిరి; [1]వారలు పూలనెత్తు ♦ లెసఁగు తరువులన్.

చ. కనుఁగొనుచున్ బ్రసన్నతర♦కాండములై జలరాశిఁ బొందె పెం
పునఁ దగునత్తరంగిణుల ♦ భూరిగృహంబులరీతి నొప్పుచుం
గనఁబడుకందరంబులను ♦ క్ష్మాధరసంతతిని భూధ్రరంధ్రరా
జిని దయయంతనేర్పడిన♦చిత్రగుహాళిని గూటసంతతిన్. ౭౪ 479

సీ. కనుఁగొన నింపుగాఁ ♦ గ్రాలుగుహావిశేషంబుల గాంచుచుఁ ♦ జనిరి; మఱియు
వైడూర్యములవలె ♦ వఱలుపత్రంబులఁ గొమరొందు యాకోశ♦కుట్మలముల
నలరుపద్మంబుల ♦ నందంబుఁగుల్కెడు సలిలపూర్ణతటాక♦సముదయములఁ
గారండవంబుల ♦ సారసంబుల హంస జలకుక్కుటంబులఁ ♦ జక్రవాక
తే. ములను బహువిధజలపత♦త్త్రులను గూయు
వానిఁ గాంచుచుఁ బోయిరి ♦ వారు మఱియు;
లేఁతపచ్చిక మేయుచు ♦ భీతిలేక
వనములందెల్లఁ దిరుగుచు ♦ వఱలువాని. ౭౫ 480

క. నిలువంబడి యిచ్ఛాగతి, నలుఁగడలం జూచెడుహరి♦ణంబులఁ గనుచున్
జెలఁగుచుఁ జనుచున్ మఱియును,బలమునభీతిదములగుచు♦భయరహితములై.

సీ. వనతటాకములకు ♦ వైరులై శుక్లదంతవిభూషితంబులై ♦ తటములెల్లఁ [గు
గూలునట్లుగ స్వేచ్ఛఁ♦గోరాడుచునుముదంబులమీఱియొంటిగాఁ♦బొలిచితిరు
చును శైలతటములఁ ♦ గనుఁగొని డాయుచు జంగమాద్రులవలె♦జలదములవి
ధంబున నొప్పుచు ♦ ధరణీపరాగంబునను బ్రుంగియున్నట్టి ♦ వనగజముల
తే. వనచరములగు నన్యమృ♦గనికరముల
నంబరంబునఁ దిరుగువి♦హంగమములఁ
గనుచుఁ ద్వరపడిపోయి; రా♦కపివరేణ్య
వెంట హనుమన్ముఖులు మహా♦విక్రమముల. ౧౨ 482

క. చనుచున్నతఱిని దశరథ, తనయుఁడు తరుపుంజముల ని♦తాంతము బెడఁగై
కనఁబడువనముం గని యి, ట్లనియెన్ సుగ్రీవుతోడ ♦ నాశ్చర్యమునన్. ౧౩

చ. ఘనతతినావిశాలమయి ♦ కమ్రతరంబయి యగ్రభాగమం
దనుపమరీతిగా నరటు ♦ లందముగాఁ గనుపట్ట వెల్గునీ

1 పుష్పభారావలంబినః-అనిమూలము.

వనమిది మేఘ మభ్రమున ♦ భాసిలునట్లు వెలుంగుచున్న దీ
వనము తెఱంగు నే వినఁగ ♦ వాంఛను గాంచితి మిత్రమా! యిఁకన్. ౧౮౫

క. కోరిక దీనిం దీర్పుము, నేరుపునన్ వానరేంద్ర! ♦ నీవిపుడన్నన్,
శ్రీరాము వాక్యమును విని, తా రయమునఁ జనుచుఁ బలికెఁ ♦ దద్వనవార్తన్.

సీ. ఇది యొకయాశ్రమ ♦ మిది విశాలంబయి శ్రమములఁ బోఁగొట్టఁ♦జాలియుండు
నుద్యానవనముల ♦ నొప్పుచు సుస్వాదుమూలఫలోదకం♦బులఁ జెలంగు;
*మును సప్తజను లను♦మును లేడుగురు నియతవ్రతంబులఁ దమ♦తలలఁ గ్రిందు
గా నిల్పి నియతంబు♦గా జలంబులనుండి తపము చేయుచు నుం ద్రు♦తన్మునులిట

తే. సప్తరాత్రములకు నొక్క♦సారి పూని
వాయు వాహారముగఁ గొని ♦ వరుస సప్త
శతశరత్తులు తపమును ♦ సల్పి తనుయు
తులయి స్వర్గమునొంది రో♦యలఘుశౌర్య!. ౧౯ 486

చ. వినుమిటు సుప్రభావముని♦విపుల యాశ్రమ మిద్ది భూమిరు
ఘనతరసాల మొప్ప సుర♦కాంతుఁడు దేవతలెత్తివచ్చినన్
దను నెదిరింపరానిగతి ♦ ధాత్రిఁ జెలంగును; బక్షిజాలముల్
వనమున నున్నయన్యమృగ♦వారములోనికిఁ బోవకుండెడున్. ౨౦౫ 487

ఆ. ఏవియేని దెలియ ♦ కివ్వనంబును జొచ్చు
మరలిరావు సుమ్ము ♦ మ్రుందునందె
యాశ్రమమున నిందు ♦ నాడు నచ్చరల యా
భరణరవములు వినఁ♦బడును రామ. ౨౧౫ 488

క. అమలాక్షరగీతధ్వను, లమలతరస్వాదువాద్య♦హారిధ్వను లే
సమయమునను వినఁగాఁబడు, సుమహితగంధంబు వెలయుఁ♦జుమ్ము రఘువరా!.

క. త్రేతాగ్నులు భాసిలు నిట, నేతఱుణమునందునైన ♦ నిందులకుఁ దగన్
హేతువుగా నీధూమము, నీతరువుల కొసలనల్లి ♦ యిదె కనఁబడెడిన్. ౨౨౫

ఆ ఇది కపోతదేహ ♦ మెట్టులో యట్లెత్తి
నగుచుఁ గానఁబడెడు ♦ నతినిబిడము
గాఁగ; వృక్షము లివి ♦ కడు ధూమసంసక్త
శీర్షములయి యెపుడు ♦ చెలఁగుచుంట. ౨౩౫ 491

క. ఘనతతిచేఁ గప్పంబడి, కనఁబడు వైదూర్యగిరుల♦కైవడి నివిగో
తనరారెడు ధర్మాత్మా, యనుజుఁడు నీవును దమిం బ్ర♦యతచిత్తులరై. ౨౪౫

చ. మనముల నెద్దియే ఫలము ♦ మానక గోరుచు వందనంబు ల
మ్మునులగు ఱించి చేయుఁ డల♦ముఖ్యమునీంద్రులు భావితాత్ములా

* అత్ర సప్తజనా నామ మునయ స్సంశ్రితవ్రతాః-అనిమూలము.

టను నెవ రమ్మహాత్ముల యొ♦క్క దమి భక్తియు నప్తిలంగ వం
దనములు చేయువారో యల♦ఘన్యుల యంగములందు రాఘవా!. ౨౫.

తే. వ్యాధిమొదలగుబాధ లె♦న్నైనఁ జెందు
కంతయును నంటఁజాలవు; ♦ సంతసమున
వందనము చేయుమా! యన ♦ భక్తి నంత
ననుజునిం గూడి రాఘవుఁ ♦ డాదరమున. ౨౬. 494

క. అనఘాత్ములైన యలమునిఁ, వనజాక్షులఁ గూర్చి మదిని ♦ వారిమహిమముఁ
గనుచుఁ వందనమిడెఁ గర,వనజంబుల మోడ్చి; యంతఁ ♦ బార్థివనుతియుఁ.

చ. అనుజుఁడు వానరేంద్ర పవ♦నాత్మజముఖ్యులు వెంటరాఁగఁ బో
యెను బరమప్రమోదమున ♦ నెంతయుఁ జిత్తము పల్లవింప, న
మ్మునుల వనంబునుండి జవ♦ముం దగ దూరముపోయి యింద్రనం
దనపరిపాలితంబగుచుఁ ♦ దార్కొనరాక చెలంగుదానికిఁ. ౨౭. 496

క. పురవర మనఁబడుదానికిఁ, వరమహిమను నొప్పుదాని ♦ భవ్యమనములఁ
బరికించిరెల్ల రంతటఁ, ద్వరపడి రాముండు నతని♦తమ్ముఁడు ప్రాన్కిఁ. ౨౮.

చ. వనజహితాత్మజుండు మఱి ♦ వానరులుఁ సరిలేని తేజముల్
గనఁబడశస్త్రముల్ గొనుచుఁ ♦ గ్రాలెడు శత్రువధార్థమింద్రనం
దనపరమప్రతాపమునఁ ♦ దద్దయుఁ బాలితమైన పత్తనం
బును గని యేకకాలమునఁ ♦ బోయిరి చేరఁగఁ బూన్కి మీఱఁగఁ. ౩౦ 498

పదమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౪ - వ సర్గము.

రాముఁడు సుగ్రీవుని భయము పోవునట్లు పల్కుట.

చ. చనియిటు వారలందఱును ♦ శక్రసుతుప్రియపాలితంబుగాఁ
దనరు పురంబుఁజేరి యటఁ ♦ దమ్మెవరైనను జూడకుండ నొ
ప్పినవనమందు దట్టమగు♦వృక్షసమూహముచెంతనుండి; రా
వనములయందుఁ బ్రీతిపడ ♦ భవ్యగభీరుండగు నర్కజుం డొగిఁ. ౧. 499

క. వనమున నాలుగుదెసలం, దనచూడ్కి నిగుడ్చి తగఁ గ్రు♦ధం బూనెను నం
త నతఁడు హనుమత్ప్రముఖులు, వనచరులెల్లరును జుట్టు ♦ బలసి కొలువఁగఁ.

సీ. అనిలవేగపురస్స♦రాయతమేఘమ ట్లభ్రము భేదించు♦నట్లు సింహ
నాదమొనర్చు చ♦న్నను యుద్ధమును జేయ వెడలి రమ్మనిపూన్కిఁ♦బిలిచె;నంత
బాలార్కతుల్యుఁడై ♦ భాసిల్లి దృప్తసింహాగతి యై తగినట్టి ♦ యర్కజుండు
కార్యదక్షుండగు ♦ క్ష్మాపతి శ్రీరాముఁ గని పల్కె; వాలిన♦గరమునకును

తే. వచ్చితిమినుమ్ము హరిబృంద♦వాగురముల
భయదమై తప్తమగుభవ్య♦భర్మతోర
ణాంచితంబయి ధ్వజముల♦యంత్రములను
దట్టమై యున్న దియ్యది ♦ దస్యుహారము. ౫౪ 501

క. మును నీవు వాలిఁ జంపుదు, నని శపథ మొనర్చితివి మ♦హావీరా! చ
క్కనికాలము లతనువలెఁ, మునుపటిశపథమును జేయు♦ము ఫలయుతముగఁ.

చ. అనవిని ధర్మచిత్తుఁడగు ♦ నయ్యరినూదనుఁ డారఘూద్వహుం
డినజునిఁ గాంచి యిట్లనియె ♦ నిప్పుడె యీగజపుష్పియఁ లతఁ
ఘనుఁడగులక్ష్మణుండు నినుఁ ♦ గన్గొనఁగాఁ బెకలించి తెచ్చి వై
చెనుగద! నీగళమ్మునను ♦ శీఘ్రము నిన్గుఱుతింప నౌ నిఁకఁ. ౮౪ 503

సీ. వీరోత్తమా! నీవు ♦ విమలకంఠంబున గజపుష్పిలతను జ♦క్కఁగ ధరించి
[1]యాకాశమునఁ దార♦కాయతమాలికా విపరీతసూర్యుని♦విధముగాఁగ
భాసిల్లుచున్నావు ♦ బాగుగ సుగ్రీవ! వాలివలన నీకుఁ ♦ బ్రాప్తమైన
భయమును నీయందు ♦ వాలికిఁ గల్గిన వైరము నేనిప్డు ♦ బవరమందు

తే. నొక్కశరమునఁ దీర్తు స♦హోదరాక్ష
తిని జెలంగెడు నీశత్రు♦వును మదక్షి
గోచరునిఁ జేయు మప్పుడే ♦ కూలి యతఁడు
పాంసువేష్టితుఁ డగుఁజుమ్ము ♦ వనమున నిట. ౧౧౪ 504

చ. వనమున నిందు నాయెదుట ♦ వాలి కనంబడి ప్రాణయుక్తుఁడై
చనునటు సంభవించినను ♦ సత్వరమే యరుదెంచి దోషినౌ
ననుఁ దగ నిందచేయు హరి♦నందనుఁ డాతఁడు ప్రాణయుక్తిఁ బ
త్తనమున కేగకుండిన ని♦తాంత మదోషిగ నన్నునెంచి నే
మనకుము; సప్తసాలముల ♦ నప్పుడు నేనొకబాణమేసియే. ౧౨౪ 505

తే. చీల్చినది నీకుఁ బ్రత్యక్ష♦సిద్ధమెకద!, యబ్బలంబుననే వాలి ♦ నని వధించి
నాఁడనే యంచుఁ దెలిసికొ♦నం దగుఁ జుము, కష్ట మెట్టిది వచ్చినఁ♦గాని నేను.

[2]చ. అనృతము పూర్వమెట్టినమ♦యంబున నైనను ధర్మలోపభీ
తిని బలుకంగ లే దిఁకను ♦ దెంపునఁ బల్కను జుమ్ము భూమిమొ
ల్చిన నవసస్యముం దమిని ♦ జిష్ణుఁడు వర్షముచే ఫలింపఁ జే
యునటుల నా ప్రతిజ్ఞ నిపు ♦ డుగ్రపరాక్రమ మొప్పుచుండఁగాఁ. ౧౫ 507

---

1 ఇట "విపరీత ఇ వాకాశే సూర్యో నక్షత్రమాలయా-అని మూలము. ఇందలి యర్థ విశేషములన్నియు విపరీతపదమునుండి యేర్పడినవిగా నెఱుంగునది. 2 అనృతం నోక్తపూర్వం మే-అని మూ. ఈ రామోక్తియే రామాయణమునుండి నిరంతరము స్మరించి నేర్చుకొనఁదగినది. శ్రీరామప్రత్తము సర్వోత్తమ మనుట కిదియే ప్రధానము.

క. ఫలవంతముఁ గావింతు వ,పలుమా! సంభ్రమము; నీశ♦ధాత్రీపా! యి
మ్ముల నా కాంచనమాలిని, బలుపఁగ శైలాటిసృష్టిక ♦ వే మొనరింపక. ౧౬

క. ఆవాలి వచ్చునో యా, రావము గావింపు మింక న♦రాతిభయదుఁడై
యేవేళల విజయఫలం, బావహిలక జలము వెలయ ♦ నతఁ డొప్పఁగదా.

చ. అనియన మోదమందు మను ♦ నాతనినీవును మాఱుకొంటి పం
దున నతఁ డాగ్రహంబునసె ♦ తోడనె నీస్వన మాలకించినం
తనె పయికేగుడెంచు; విను ♦ ధాత్రిని శూరులు శత్రుభక్షణం
బును సమరంబునం గొనరు ♦ హో; మఱి స్వీయపరాక్రమంబు నె
మ్మనమున నెక్కుడంచుఁ బలు♦మాఱు తలంతురు వారలింకనుక. ౧౮ 510

చ. వనితలచెంగటక్ మెలఁగు♦వారలెవ్వైన సహింపలేరు; నా
[1]విని కనకంబుభంగిగను ♦ బింగళవర్ణము పెంపుమీఱఁ గీ
శనిచయనాయకుండును వి♦శాలరవంబున నభ్రముం బగు
ల్పను దలపోయునట్లఱచె; ♦ ధ్వనమదుజ్జ్వలమై చెలంగఁగక. ౧౯ 511

సీ. నృపతియాజ్ఞ యెలేమి ♦ నేమిది యనువారు లేకుండుటను భీతి♦లేక పరపు
రుషులెల్ల స్వేచ్ఛఁ ది♦రుగుచుఁ గులస్త్రీల నెఱికురులను లాగు♦తఱిని వారు
పోదగుస్థలికిని ♦ బోలేక యాకులపడునట్లు సుగ్రీవు♦ధ్వనికి గోవు
లెల్లను బెదరుచు ♦ నుల్లము లుడుఁబడ ముఖకాంతిచన దుఃఖ♦మునఁ గలంగె
తే. ననిని భగ్నాంగములయిన ♦ హయములట్లు
మృగములెల్లను వే పరు♦గెత్తఁజాల
[2]వయ్యె గతపుణ్యపూరుషు ♦ లంబరమున
నుండి పడునట్లు పతగంబు ♦ లుర్విఁ బడియె. ౨౧ 512

చ. అనిలవిచంచలోర్మియగు ♦ నబ్ధివిధంబున నాత్మవిక్రమం
బున నురుతేజమొప్ప స్వన♦ముం బొనరింపఁగ నేర్పుకాఁడె కా
వున జలదవ్రజంబులటు ♦ భూరిరవంబున నెల్లరుం భయం
బును గనునట్లు చేసి రవి♦పుత్రుఁడు పొల్చెను నంతనంబునక. ౨౨ 513

పదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

1 సుగ్రీవో హేమపింగళః-అభిరామము. 2 క్షీణపుణ్యా ఇవ గ్రహాః-అభిరామము. ఇట గ్రహశబ్దమునకుఁ బూరుషులని యర్థము చెప్పవలయు. గ్రహములు కొంతకాలము నభంబుననుండి భూపతితు లగుట యసంభవము గావునను, పుణ్యము క్షీణింపఁగాఁ బ్రాణులు భూపతితులగుట ప్రత్యక్ష మగుటయుఁ గారణములుగా నీయర్థము సుసంగతమే.

౧౫ - వ సర్గము.

-ఁఁ వాలి యుద్ధమునకుఁ బోవఁ బ్రయత్నింపఁ దార హితము చెప్పుట. ఁఁ-

చ. అనుజుఁడు ధైర్యమొప్ప నటు♦లార్చిన యాపెనునాదముల్ ముదం
బునఁ దనకాంతలం గలిసి ♦ పొల్చెడునంతిపురంబునందు నుం
డినయలవాలి యప్పుడు క♦డిందిమగంటిమిఁ బొల్చువాఁడుగా
వున సహియింపలేక విని ♦ భూతలముల్ వడకించు నాధ్వనిన్. ౧౪ 514

క. వినినంతనె యొకసారిగ, ననంగమదమెల్లఁబోయె ♦ నతిశయకోపం
బును గాంచె నతనిమది; యం,త నతఁడుకోపమునఁదనదు♦నయనములోకటన్.

తే. ఎఱ్ఱఁబాఱఁగ సంధ్యయం ♦ దెట్టియాత
పము చెలంగునో యట్టిదై ♦ పరఁగుకాంతి
తనువునన్ మించ నప్పుడ♦తండు రాహు
వట్టె గ్రసియింపనున్నట్టి ♦ యర్కురీతి. 3 516

సీ. కాంతిహీనుండయ్యెఁ ♦ గడుఁగ్రోధమునవాలిదంష్ట్రికరాళుఁడై ♦తగ జ్వలించు
నగ్నివిధంబున ♦ నంగము వెలయంగ మదగజోత్పాటిత♦మంజుపంక
జములతోడను మృణా♦ళములతోడను నొప్పుహ్రదమట్లువెలసె; ని♦ట్లనుజరవము
శూరునకెంతయు ♦ నోరువరాకుండుఁ గావున వాలి వే♦గమున భూమిఁ

ఆ. బగులఁ గొట్టురీతిఁ ♦ బదముల నిడుచు యు
ద్ధమున కేగుచుండెఁ ♦ దార యపుడు
భయమునొంది త్వరగఁ ♦ బరుగిడి నెమ్మి న
తనిని గాఁగిలించు♦కొని దృఢముగ. ౫౪ 517

క. మదిఁ గలసౌహార్దమటు ల, య్యదనునఁ గన్పడఁగ ముందు ♦ నధికశుభంబే
పొదలఁగఁ జేసెడుపల్కుల, మదిరాక్షియుఁ బల్కె నిట్లు;♦మహితోత్సాహా!.

[1]క. వినుము నదీవేగమువలె, ననివార్యంబగుచు వృద్ధి♦యగునీక్రోధం
బును వేకువ శయనస్థల,మునుండి లేచుచును భుక్త♦ముల్ బూమాలన్. 2

ఆ. విసరివైచునట్లు ♦ విడువుమా; నిశ్శేష,ముగను; ననుజుతోడఁ ♦ దగసమరము
జేయఁగోర్కె నీకుఁ ♦ జిత్తమునం గల,దేని రేపు పోరు ♦ మిపుడు వలదు.

ఉ. వీరుఁడవౌట నీవిటుల ♦ విక్రమమొప్పఁగ రేపుయుద్ధముల్
గోరికఁజేయ లాఘవము ♦ గొబ్బున రాదు త్వదీయవైరికిన్
[2]గౌరవ మబ్బఁబోదు త్వర♦గా నిపుడేగుట నామనంబునం
దారయ మేలటంచు నిసు♦మంతయుఁ దోఁపఁగలేదు నాయకా!. ౮౪ 521

క. వలదని నేఁ జెప్పుటకుం, గలకారణమెల్ల వినుము ♦ కపివీరుఁడు నిన్
గలహమ్మునకున్ బూర్వము, పిలిచెను గద నీవు నపుడె ♦ పృథుకోపమునన్.

---

1 శయనా దుత్థితః కాల్యం త్యజ భుక్తామివ స్రజమ్-అనిమూ. 2 సహసా తవ నిష్క్రామో మమ తావ న్నరోచతే-అనిమూ.

చ. వెలువడి యాతనిం గనుచు ♦ విక్రమమొప్పుచు నుండ నీవొగిం
దలపడి సంగరంబున ని♦తాంతము పైఁబడి శస్త్ర తోల దె
బ్బలు దిని దిక్కులం గనుచుఁ ♦ బాఱె నతం డిటు నిన్నుఁ జేరి యి
మ్ములఁ బెనుపీడనొంది యట ♦ ముష్టిహతుల్ తనునొవ్వఁజేయఁగన్. ౧౦

చ. చనియెనుగాదె యట్టికపి♦సత్తముఁడే మరలన్ జవంబునన్
నిను నని చేయఁగాఁ బిలువ ♦ నెమ్మిని వచ్చినజాడఁ జూడ నా
తనికి మహాసహాయము ని♦తాంతము గల్గెనో యేమొ? యంచు నా
మనమున శంక గల్గెడిని ♦ మానక యింకొకమాటఁ జెప్పెదన్. ౧౧ 524

సీ. అతనినాదం బేను ♦ నాలకింపఁగఁ దోఁచె నతనిదర్పము ప్రయ♦త్నాతిశయము
ధ్వనియు నాటోపంబు ♦ దలపోయ నొకగొప్పకారణంబుండక♦గలుగఁదనుచు,
నిపుడిటవచ్చుట ♦ నెంచఁగా నాయకా! యతఁ డసహాయుఁడై ♦యరుగుదెంచె
నని తలంపఁగరాదు ♦ తనకు నమ్మికపుట్టునట్టి సహాయమే ♦ యాశ్రయించి
ఆ. యున్నవాఁడు గాన ♦ నురుగర్జనములిట్లు, చేయుచున్నవాఁడు ♦ చెపుమయెట్లు
పెనుసహాయ మతని♦కిని గల్గెనని నీకు, నెట్లు తెలిసెనందు♦వేమొ నీవు. ౧౩

క. ఆతఁడు స్వభావనిపుణుఁడు, చేతోగరిమంబు గలిగి ♦ చెలఁగును గానన్
ఈతఁడి సహాయబలమును, ఖ్యాతంబని నమ్మకుండ ♦ నతఁడిటువచ్చున్. ౧౪

క. ఊరక మదినూహించుచు, వీరా! యిటు పల్కలేదు ♦ వినుమా! మునుపే
యారసి కొడు కంగదుఁడే, కోరి నను గాంచి చెప్పెఁ ♦ గొంకక నేనున్.

క. వినియున్నదాన నీకున్, గన మేలొనఁగూర్చునదియుఁ ♦ గాన వచింతున్
మనపుత్త్రుం డీయంగదుఁ, డనయము చనినట్లె తా వి♦హారముచేయన్. ౧౫

క. వనమధ్యమునకుఁ జని వచ్చెను నచ్చట నాప్తులగుచుఁ ♦ జెలఁగెడుచారుల్
వినిపించినవార్తల నా,కును జెప్పెను విను; మయోధ్య♦కుం బ్రభు వగుచున్.

చ. నిరుపమశౌర్యసారుఁడయి ♦ నిర్జితశత్త్రువునైన భూమిభృ
ద్వరునకుఁ బుత్త్రులిద్దఱును ♦ బాహుపరాక్రమయుక్తులౌచు సం
గరమున నోటమిం గనక ♦ గ్రాలెడువారలు రామలక్ష్మణుల్
వరయశులై ప్రసిద్ధిఁగని ♦ వారలు పొల్తురు సాటిలేకయే. ౧౬ 530

సీ. ఇక్ష్వాకుకులమున ♦ నిరువురు పుట్టినవారు దురాసదుల్ ♦ భాస్కరాత్మ
జునకుసాయముచేయఁ♦గనుఋశ్యమూకాద్రి కరుదెంచినారఁట♦యందు రాముఁ
డిప్డు నీతమ్మున♦కే సహాయముచేయువాఁడట, యాతఁ డీ♦వఱకె దనుజ
వరుల వధించుచుఁ ♦ బ్రఖ్యాతిఁ గన్నవాఁ డాయోధనమ్ముల♦యం దతండు
*తే. కర్కశుండయి పరబల♦కాండనాశ
నము నొనర్చి యుగాంతధ♦నంజయువలె

---

* రామః పరబలా మర్దీ యుగాంతాగ్నిరి వోత్థితః-అనిమూలము.

న ప్రతిహతుండుగాఁ బొల్చి ♦ యనుపమాన
శౌర్యసాహసములఁ గన్న♦చతురుఁ డంట. ౨౧ 531

[1]సీ. విను మమ్మహాత్ముండు ♦ ఘనశాంతులై నట్టి సాధువర్యులకెల్ల ♦ సాంద్రవిమల
తరమగుఛాయ సం♦తతమిచ్చి తాపమ్ము నడఁచి పొల్చెడునివా♦సార్హమైన
వృక్షంబుపోలిక ♦ వెలయు, దయాళు వాపన్నుల కెల్లను ♦ బరమగతియు
సంశ్రయంబార్తులౌ♦జనులకెల్లను యశోముఖ్యభాజనమును♦మ్ము; మఱియతఁడు
శాస్త్రజన్యంబగు ♦ జ్ఞానము లౌకికజ్ఞానము గలయట్టి♦చతురుఁ డగ్లె
జనకునాజ్ఞను శిర♦సావహించి యొనర్చుభక్తుండు హిమధామ♦పర్వతంబు
ధాతువులకువలె ♦ ఖ్యాతగుణంబులకెల్ల నాకరమయి ♦ యొసఁగువాఁడు
కావుననే [2]యనీ♦కములందు దుర్జయుండై యప్రమేయుఁడై ♦ యలరు వమ్మ
ఆ. హాత్ముతోడ నించు♦కంతయుఁ బగ మన
కేల? తగదు మనకు; ♦ నింక నొక్క
పలుకుఁ జెప్పుదు శూర! ♦ పరికించి యొకదోష
మేని నీకుఁ బూన్పు ♦ నెంచనుగద!. ౨౨ 532

క. విను నీకున్ హితమెద్దియొ, గని దాని వచింతు నేను ♦ గావున దానిన్
విని యట్లె యాచరింపుము, [3]వనజహితాత్మజుని వీర♦వర! వేగముగన్. ౨౩
తే. యౌవరాజ్యమందు ♦ నభిషేక మొనరింపు, బలము గలుగునట్టి♦యలసహాజుని
తోడ యుద్ధమీవు ♦ తొందఱపడి తల,పెట్టుకొనకు మిదియె ♦ ప్రియము నీకు.
క. జనపతి యగురామునితో,డను సఖ్యము చేయుటయుఁ ద♦డయకయొ సుగ్రీ
వునితో వైరముదూర,మ్మునఁ దోలుచు మిత్రభావ♦మును బొందుటయున్.౨౪
ఆ. నీకు యుక్తమనుచు ♦ నాకుఁ దోఁచుచునున్న
దలసహోదరుండు ♦ చెలిమి లాల
నమునఁ దన్పఁదగిన♦ప్రముఖుఁడౌ కద; యాతఁ
డద్రినున్నఁ బురము♦నందు నున్న. ౨౫ 536
క. మనమునఁ దలఁపుము బంధువ,గునెకద యన్యుం డదెటు ల♦గున్ నీకును నా
తనివంటిబంధు విల నెం,దును గనఁబడఁ డింక నొకఁడు ♦ ధూతపరజనా. ౨౬
చ. ధనము నొసంగి గౌరవము ♦ తప్పక చేయుచు నీయనంతరం
బున రవిసూను రెండవవి♦భుం దగఁ జేయుము నీకు బంధువై
యనుజుఁడు పొల్చుఁగాదె యటు♦లౌట విరోధము మాని మిత్రుఁగాఁ
గ నతని నెంచి పార్శ్వమునఁ ♦ గాపుగ నుండెడునట్లు చేయుమా. ౨౭ 538
ఆ. ఇప్పు డింతకంటె ♦ నెన్నఁగా వేఱొక్క, గతియె నీకు లేదు ♦ గాన నతని

1 ఈసీసమాలిక వ్యాఖ్యానార్థప్రకారము వ్రాయఁబడినదని యెఱుంగునది. 2 అనీకము లందు=యుద్ధములందు. 3 వనజహితాత్మజుని=సుగ్రీవుని.

నఖుని గాఁగఁ జేయు♦శౌర్యసారా! నాకుఁ, బ్రియముచేయ నీకు♦వేక్కయేని.

సీ. హితముఁ గోరుదును నీ♦కేనని నన్నును దలఁచితివేని య♦త్నమున నేను
ప్రార్థించినందున ♦ భవదీయహితమునె గలిగించు నావగు♦పలుకు దీనిఁ
బాటించి యారీతిఁ ♦ బంతమువిడనాడి కార్యమొనర్పు; మా♦గ్రహము వదలి
సుప్రసన్నుఁడవయి♦శుభతరవాక్యమువినవయ్య! క్రుధఁబూను♦టనఁగఁదగదు

ఆ. శక్రతుల్యుఁడగుచు ♦ శౌర్యసారుండైన
కోసలాధినాథు♦కొడుకుతోడ
విగ్రహంబు చేయ ♦ వేడ్క నొందుట నీకుఁ
దగదు శాంతమూనఁ ♦ దగుదు వీవు. ౩౦ 540

చ. అని యిటు తార నాథునకు ♦ హర్షము చేయఁగఁ జాలువాక్యముల్
మనమున నెంచి యట్టితఱి ♦ మన్నన తోఁపఁగఁబల్కెఁ గాదె నా
తనిమది మృత్యుసంగతము ♦ తత్సమయంబున నౌట నంత నా
తని కలపథ్యవాక్కులు హి♦తంబులుగా వినరాకపోయెఁ జూ!. ౩౧ 541

పదునైదవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

వాలి తారకు సమాధానము చెప్పి యుద్ధమునకు బయలువెడలుట.

క. తారాధీశనిభానన, తార హితంబట్లు చెప్పఁ ♦ దా వాలియు నా
దార వదలించి యిట్లనెఁ, జారుముఖీ! యార్భటించు♦సహజుని వీనిన్. ౧ 542

తే. మీఁదుమిక్కిలి శత్రువై ♦ మించువాని
నెట్లు సైరింతు సంరంభ ♦ మెట్టులోర్తు;
భీరువవుగాన నెఱుఁగవు ♦ శూరులయి య
ధర్షితులయి యప్రతిహత♦దర్పు లగుచు. ౨౩ 543

చ. చెలఁగెడువారి ధిక్కృతిని ♦ జేయుదురే నెవరేని దాని ని
మ్ముల సహియించు టెట్లు? మృతిఁ ♦ బొందుటయే యగు మేలు నాకును
గలహమునందుఁ బ్రీతిగద! ♦ కావున హీనగళుండు వీఁడు నన్
గలహముచేయ రమ్మనుచు ♦ గర్జిలుచుండఁగ వీనిశౌర్యముల్. ౩౪ 544

క. కని యెట్టులోర్చియుందును;, వనితా! రాముండు నన్ను ♦ బాధించునటం
చనుఖేదమొందకుముధ,ర్మనిశ్చయుఁడుకృతమునెఱుఁగు♦మహితుఁడతఁడునూ.

క. కనుకనె యేయపరాధం, బును జేయనినాకుఁ బాప♦మును బొందెడునే
పనినైనఁ జేయఁగలఁడే, వనజాక్షీ! మరలు మింక ♦ వనితలతోడన్. ౪౫ 546

చ. చనుమని పల్కుచుండ ననుఁ ♦ జానరో! యింకను వెంబడించి వ
చ్చినఫలమేమి? నావయిని ♦ జెందినసౌహృదభక్తులం దగం

గనఁబడఁ జేసితి విదియ♦కాదె ముఖంబును గూర్చ; నాదుత
[1]మ్మునికడ కేగి నేను రణ♦ముం బొనరించెద సంభ్రమంబు నీ
వును విడనాడు మాతనిని ♦ బోరుచుఁ గ్రొవ్వడఁగింతుఁ జంపఁజా!. ౭ 547
సీ. ద్వంద్వయుద్ధంబుసం♦దడిలోనఁ బ్రాణముల్ తియకుండఁగఁ బోరు♦ తెఱఁగ డెట్లొ
యనకుమా, సంగరం♦బున వానిప్రాణముల్ తీయకుండఁగఁగాచు ♦ తీవ్రశక్తి
గలవాఁడఁ గాన వృ♦క్షంబుల ముష్టిప్రహారంబులను నొచ్చు♦నట్లు చేయఁ
బీడితుండయి పోవు♦వేగ యాదుర్మార్గరతచిత్తుఁ డని నాదు♦నతులగర్వ
తే. మును బ్రయత్నంబు సహియింపఁ♦గను గలండె
తరుణి! యుక్తంబుఁ దెలిపి యెం♦తయు సహాయ
మును నొనర్చితి స్నేహంబుఁ ♦ గనఁబఱచితి
వింక నాప్రాణములతోడు ♦ పంకజాక్షి!. ౯ 548
క. చనుమా! నేవిజయంబును, [2]గనున ట్లాశిషములిచ్చి ♦ కదలుము నేనా
యనుజుని సుగ్రీవుని నని, మొన గెల్చియె మరలివత్తు ♦ ముదమునఁ బురికిన్.
[3]క. అనవిని ప్రియవాదిని యా, వనితామణి తార యంత ♦ స్వపరవిషయమం
దున మోమోటము గలదియె, గనుకన్ బదు లేమిపల్క♦కయె ప్రాణేశున్.

— వాలి సుగ్రీవుల రెండవసంగరము. —

[4]క. తనివారఁగ నాలింగన, మును జేసికొనుచును మంద♦ముగ నేడ్చుచు నా
తనికిఁ బ్రదక్షిణ మొనరిచి, తనవిభునకు స్వస్త్యయనము♦తగఁ గలుగుటకై.
క. తనకున్ వచింపఁదగుమం,త్రనికరమున జయముగోరి ♦ తద్దయుఁ బూన్కిన్
బనిదాని నొనర్చుచు వగ,[5]పున నేమియుఁ దోఁప కేడు♦పున నంతిపురిన్. ౧౨
క. తరుణులతోఁ జొచ్చెను ని, వ్వరుసన్ దారయును దోడి♦వనితలతోఁ బో
వ రయంబున నావాలియు, నురుతరకోపమును బొంది ♦ యుగ్రఫణివలెన్.
తే. దీర్ఘనిశ్వాసములతోడఁ ♦ దెంపుమెఱయ
నగరముననుండి వెడలెను; ♦ నైజమహిత
తేజుఁ డురుకోపి యగువాలి♦తీవ్రనినద
మడర నిట్టూర్పు లొలయఁగ ♦ నరిఁ గనంగ. ౧౩౫ 554
క. నలుదెసలం బరికించుచుఁ, బలుభంగుల నెంచుచుఁ గపి♦వరుఁ డాతఁడు శ్రీ
విలసిల్ల హేమపింగళు, జ్వలదనలాభుని ననీక♦సంసిద్ధుఁ బరున్. ౧౪౫ 555
[6]తే. వలువ గట్టిగ బిగియించి ♦వఱలువానిఁ
గనియె గురుకోపుఁడౌ వాలి ♦ క్రాలుశౌర్య

1 దర్పమాత్రం వినేష్యామి నచ ప్రాణై ర్విమోక్ష్యతే-అనిమూలము. 2 నివర్తస్వజయేనచ-అనిమూ. జయాశిషా-అని పాఠాంతరము. జయాశిషం కృత్వా నివర్తస్వేత్యర్థః-అని తీర్థులు. 3 వాలినం ప్రియవాదినీ-అనిమూ. 4 చకార రుదతీ మందమ్-అనిమూ. 5 ప్రవిష్టా శోకమోహితా-అనిమూ. 6 సుసంవీత మవష్టబ్ధమ్-అనిమూ. వాసపానుష్ఠుపరివీతమ్-అనివ్యాఖ్య.

మునను నిలిచిన సుగ్రీవుఁ ♦ గని వసనముఁ
దాను గట్టిగ బిగియించి ♦ పూనె ననికి. ౧౬ 556

చ. అనుపమవీర్యయుక్తుఁ డగు♦నాకపినాథుఁడు వాలి యంబరం
బును బిగియించి కట్టి యనిఁ ♦ బూనినయుత్సవ మొప్ప ముష్టిఁ గై
కొని యనుజాతుపై కరిగెఁ; ♦ గ్రోధము పొంగఁగ సూర్యపుత్త్రుఁ డా
యుగ్రనఁ దనముష్టి నెత్తుకొని ♦ యాతుర మొప్పఁగ వేడ్క మీఱఁగన్. ౧౭½

తే. కనకమాలిక ధరియించి ♦ క్రాలువాలి
పైకిఁ బోయెను; వాలి కో♦పమున నరుణ
నయనుఁడై తనపైకి ర♦ణంబుచేయ
నిపుణుఁడై వేగమున వచ్చుఁ ♦ దపనజుఁ గని. ౧౮½ 558

చ. అనుజనియుద్యమంబునకు ♦ నాత్మ సహింపక యిట్లుపల్కెఁ; ము
ష్టిని గనుమోరి యియ్యదియె ♦ చేరిచి వ్రేళ్లను బాస్కిమీఱ దీ
నిని బిగియించి పట్టుకొని ♦ నిల్చినవాఁడను జుమ్ము దీనితో
నిను జవమొప్ప గ్రుద్దగనె ♦ నీయసువుల్ గొనిపోవు వేగమే. ౨౦ 559

చ. మరుదధినాథుపుత్త్రుఁ డిటు ♦ మాటల నొవ్వఁగఁజేయ సూర్యజుం
డురుతరకోపమొప్ప నిదె ♦ యుద్ధతి నాఘనముష్టి వేగ నీ
శిరమున వ్రాలి ప్రాణములఁ ♦ జేకొని పోవును జూడు దుర్మతీ!
త్వరపడ నేల యంచనియె ♦ వాలియుఁ బైకొన సూర్యపుత్త్రునిన్. ౨౧½ 560

క. పిడికిట వేగము మీఱఁగఁ, బొడువఁగ సుగ్రీవుఁ డుగ్ర♦భూరిక్రుధచేఁ
గడువడి నఱుకాయు నత్తఱి, నొడలంతయు రక్తతటిని ♦ నొగి మునుఁగంగన్.

క. సెలయేళ్లఁ గూడుశైలము, వలె నొప్పి యతండు మిగుల ♦ త్వరఁగా మూలం
బులతోడి సాలవృక్షము, బలమునఁ బెకలించి వీచి ♦ వైచెం గడఁకన్. ౨౩

తే. వజ్రమున గొప్పకొండను ♦ బగులఁగొట్టి
నట్లు లద్దానిచే వాలి♦యవయవముల
విఱిగిపడునట్లు కొట్టెఁ; నా♦వ్రేటున కతఁ
డంగవిహ్వలతం బొంది ♦ యార్తుఁ డగుచు. ౨౩½ 563

క. గురుభారసంయుతంబయి, పరఁగెడువర్తకుల నావ♦భంగిఁ జలించెన్
గురుభీమశౌర్యబలులై, గరుడునియంతటిజవంబు ♦ గలిగి యసములై. ౨౪½

చ. అతిభయదాకృతుల్ దనర ♦ నాసహజన్ములు పూర్ణిమానిశా
పతిదిననాయకుల్ బలెను ♦ బైకొని; రంతట శత్రుహంతలై
క్షితిఁ దగువార లిర్వురును ♦ ఛిద్రములన్ వెదకంగఁ జొచ్చిరే
పుతగఁ బరస్పరంబు బల♦పూర్ణుఁడు శౌర్యయుతుండు వాలియున్. 565

క. వరుసగ బలయుక్తుండై, పరఁగె మహావీర్యుఁ డైన♦భానుసుతుండున్

బరిపూర్ణబలము తగ్గుటఁ, బరాక్రమవిహీనుఁ డయ్యె ♦ వాలియు నంతన్.

క. తనదర్పంబున సుగ్రీ, వునిదర్పము నడఁపఁ జ్యోతిని ♦ బొందినదర్పం
బున సుగ్రీవుఁడు శౌర్యం,బునఁ దగ్గియు నత్యమర్ష♦మున లాఘవమున్. ౨౯

[1]క. కనఁబఱచె; నంత వారలు, ఘనభూజము లందుకొనుచుఁ ♦ గ్రాలెడు శాఖల్
గొనుచుం గొసలం గైకొను, చును దృష్టిం బొందక మఱి ♦ శుంభద్బలులై.

సీ. వజ్రకోటిసమాన♦వరనఖంబుల ముష్టిఘాతంబులను జాను♦ఘాతములను
గాళ్లఁజేతుల నెంతొ ♦ క్రౌర్యంబునం గొట్టుకొనుచువృత్రుండును♦దనుజవైరి
యగునింద్రుఁడున్ వలె ♦ నతిభయంకరముగ నని చేసి; రావన♦మునఁ జరించు
వానరు లాయిద్ధ ♦ ఊనినక్రుధ రక్తసిక్తాంగులై ధ్వని♦చేయుమేఘ
తే. ములవలెనె యితరేతర♦మును భయంక
రార్భటుల నదలించుచు ♦ నని నొనర్చి:
రంత రాముఁడు వానర♦కాంతుఁ డినజుఁ
డాత్మబలమున క్షీణించి ♦ యన్నయెదుట. ౩౦॥ 569

క. నిలువఁగఁజాలక నలుదిక్కుల నాత్మాశయము తెలుపఁ♦గోరుచుఁ జూడం
గ లలిం గనె రాముం డుజ్జ్వల తేజుఁడు పిరుఁ డంత ♦ వానరపతినిన్. ౩౧॥

తే. ఆర్తునిం గాంచి యింద్రజు ♦ నదరి చంపఁ
దగినశరమేదియో యని ♦ తలఁచె మదిని;
బిదప ఘోరవిషార్తద♦ర్వీకరంబు
వలె వెలింగెడు నతిఘోర♦బాణమొండు. ౩౨॥ 571

చ. ధనువునఁ గూర్చి జ్యాలతికఁ ♦ దద్దయు మ్రోయఁగఁజేసి కాలుఁ డో
య్యనఁ దనకాలచక్రమును ♦ నార్భటి మీఱఁగ లాగుమాడ్కి నా
ధనువును శ్రోత్రరంధ్రమును ♦ దాఁకఁగ నీడ్చెను దానిఘోషమున్
విని పతగేంద్రముల్ మిగుల ♦ భీతిని బొంది మహార్తిఁ గుందుచున్. ౩౩॥

ఆ. పిటయకాలరవము ♦ వినినట్లు తోఁచక
పఱచె మృగగణంబు ♦ భయమునొంది
దెసలకేగె నంత ♦ వెస రాముఁ డాశర
మట్టి విడువ బాణ ♦ మతిజవమున. ౩౪॥ 573

చ. కులిశముఖంగి మండుచును ♦ గోయని యార్చుచుఁ జంచలాకృతిన్
వెలుఁగుచు వాలివక్షమున ♦ వేగమ చొచ్చెను; భూరి తేజుఁడై
బలమున విక్రమంబునను ♦ భాసిలు నాకపికుంజరుండు ని
[2]స్తులశరవేగఘాతమునఁ ♦ దోడనె భూస్థలిఁ ద్రెళ్లె నార్తుఁడై. ౩౫ 574

---

1 వృక్షైః సశాఖైః సశిఖైః వజ్రకోటినిభైః నఖైః-అనిమూ. 2 వేగే నాభిహతో వాలీ నిపపాత మహీతలే-అనిమూ.

సీ. కాంతివిహీనుఁడై ♦ కపివరేణ్యుఁడు స్రప్రహతప్పి యాశ్వయుజమం♦దొప్పుపూర్ణి
మను నుత్సవాంతంబు♦నను నిలఁ ద్రోయఁగఁ బడెడుసింద్రధ్వజ♦మెడలిపుడమిఁ
బడునట్లు నేలపైఁ ♦ బడియె; నిర్ల్లాజాముఁ డాపురుషోత్తముం ♦ డంత్యకాల
మున నీశ్వరుం డాత్మ♦ముఖముననుండి ధూమమాయతాగ్నిఁ గ్రక్కు♦నట్లువిలయ

తే. కాలమృత్యుసమంబయి ♦ కనకరూప్య
భూషితంబయి పగతురఁ ♦ బొలియఁజేయఁ
జాలి మెఱయుచు నున్నట్టి♦శరము వాలి
పైన వైచెను; బిదప నా♦వానరపతి. ౩౮ 575

చ. అనిఁ దనువెల్ల రక్తమయ♦మై పసఁగుందుటఁ దెల్విదప్పి పు
ష్పనికరమండితం బగుచు ♦ భాసిలునట్టి యశోకభూరుహం
బనిలునితాఁకునం బడెడు♦నట్లుగ నుత్సవమైనమీఁద గొ
బ్బునఁ బడునింద్రకేతనము♦పోల్కిని భూమిని వ్రాలె నార్తుఁడై. ౩౯ 576

పదునాఱవ సర్గము సంపూర్ణము.

౧౭-వ సర్గము.

వాలి రాముని దూఱుట.

చ. అనిమొనఁ బౌరుషంబు గల♦యాకపినాథుఁడు రామబాణతా
డనమున ఛిన్నుఁడై ధరఁ గ♦డంకను ద్రెళ్లగఁ గొట్టఁగూలు శా
ఖిని దురుకించుచుఁ బడియెఁ ♦ గేవలతప్తసువర్ణభూషణా
ళిని ధరియించి చెల్వనను ♦ లీలఁగఁ గ్రాలుమహేంద్రజుం డటన్. ౧౫ 577

ఆ. ముక్తరశ్మి యగుచుఁ ♦ బుడమినిబడు శక్ర
ధ్వజమురీతి నవయ♦వములు ధరణిఁ
దాఁకునట్లు పడియె ♦ నాకపిగణపతి
నవనిపైనఁ బడిన ♦ యంతలోన. ౨౫ 578

క. వనజారిలేని యాకస,మును బోలుచు భూమి తేజ♦మును బాసెను; భూ
మిని బడినయమ్మహాత్ముని, తనువును గాంతియును బ్రాణ♦తతిశౌర్యంబుల్. ౩౫

క. విడువఁగఁజాలక యెప్పటి, వడువున నలరారుచుండె ♦ వజ్రంబులచేఁ
గడువెలయుచు నింద్రుం డొకఁ,పుడొసంగిన స్వర్ణమాల ♦ పొదలుచు శక్తిన్.

క. హరినాథునితనువును ని,ర్భరతేజము ప్రాణములును ♦ బాయకయుండం
గ రహిం నొనర్చెను వానగ,వరుఁ డావీరుండు దేవ♦వరుఁ డనుకంపన్. ౪౫

క. తన కిచ్చియున్నయాకాం,చనమాలను దాల్చియుంట ♦ సంధ్యారాగం
బున నంతట నావృతమా, ఘనమట్లుగఁ జూడనొప్పెఁ ♦ గడునందముగన్. ౬

సీ. నేలపైఁ గూలిన♦వాలిదేహంబును గాంచనమాలయుఁ ♦ గాయఘాతి
యగురాముశరమును♦ననుమూఁడువెలయుచునుండుటంజూచుట♦నురుతరమగు
నతని తేజము త్రివి♦ధాకృతులను జేయఁబడినయట్లు వెలింగెఁ ♦ గడిఁదిబాణ
మయ్యది తనచేత ♦ నంతంబునొందిన వారికెల్లను దాను ♦ స్వర్గమార్గ
తే. మును గలుగఁజేయు రాముని♦ధనువునుండి
విడువఁబడుటకు మహితుఁడై ♦ వీరుఁడైన
యాశతక్రతుపుత్త్రున ♦ కవుడు పరమ
గతిని ననదృశమా దానిఁ ♦ గలుగఁజేసె. ౮ 583

చ. అని యిటు నేలఁ గూలి సెగ♦యాఱినయగ్నివలెన్ వెలుంగుచున్
ఘనశర మేసెనంచు నల♦కమ్రశరంబును వైచినట్టివీ
రుని నుతియించి యిట్లు తను ♦ మూక్షశరంబునఁ గొట్టినట్టి యా
తని దెలియంగ నల్గడలఁ ♦ దా మెఱమెల్లనఁ జూడ్కిఁ ద్రిప్పుచున్. ౯ 584

క. సురలోకంబున నుండియె, ధరఁణికిఁ బుణ్యము నశింపఁ ♦ దా దిగుభూమీ
శ్వరుఁ డగుయయాతికరణిన్, బరఁగుచుఁ బ్రళయంబునందుఁ♦బరమేశ్వరుచేన్.

సీ. పుడమికిఁ ద్రోయఁగాఁ ♦ బడినసూర్యునివలె; గ్రాలుచు నింద్రుని♦కరణి ననిని
మార్కొనరాక య♦మరనాథువలె దుస్సహుఁడయివిశాలబా♦హుండునగుచు
హరికిఁబోలె విశాల♦మైనవక్షము గ్రాల మోమువెలుంగ సు♦ద్దామకపిల
నయనముల్ చెలువార ♦ నైజపౌరుషమొప్ప ధరణిపైఁ బడియును♦దత్తకనక
తే. మాలి యగువాలినిన్ రాజ♦మండనుండు
గాంచి లక్ష్మణుఁడును దాను ♦ గడువడిగ న
తనిసమీపంబునకుఁ బోయె ♦ వినయమొప్ప
వాలి యాబలయుక్తులఁ ♦ బార్థివులను. ౧౨౪ 586

చ. కని పరుషంబు ధర్మము ద♦గం గనుచుం దగునట్టు లొప్పఁగా
ననియెను నీవు రాట్సుతుఁడ ♦ వౌదువు ఖ్యాతిని గన్నవాఁడ వు
ర్విని మహనీయవంశమున ♦ విశ్రుతికెక్క జనించినావు శా
స్త్రనికరమందుఁ బ్రీతిఁగల♦సాధుమనస్కుఁడ వెన్నిచూచినన్. ౧౩౪ 587

చ. బలవిభవంబునం జెలఁగు♦వాఁడవు తేజము గల్గువాఁడ వి
ష్ణుల సకలవ్రతంబులను ♦ బొందుగఁ జేసినవాఁడ విప్పు డీ
కలహమునందు మార్కొనను♦గా నిను వేఱొకవైరితోడ నా
బలమును జూపి సంగరము ♦ బాగుగఁజేయుచు నుండునంతటన్. ౧౪౪ 588

తే. నాదువక్షంబునందు బా♦ణంబుఁ దగుల
నేసితివిగా; పరాఙ్ముఖు ♦ నిట్లు చంపి

యేమి ప్రఖ్యాతి నొందితి ♦ విచట నీవు
*కరుణ నెఱిఁగినవాఁడు భూ♦వరుఁడు ఘనుఁడు. ౧౬౪ 589

సీ. ప్రజలహితంబునె ♦ బాగుగ నొనరించు నయఁగలవాఁడు న♦త్యాహవమును జ
యించినవాఁడును ♦ కృతకరప్రతుఁడు సుజనమిత్రుఁడగురామ♦చంద్రుఁడనుచు
సకలభూతంబులు ♦ సంతసంబున నీ యశము బాడుచున్నవి♦శమము దమము
క్షమ ధర్మములు మఱి ♦ సత్యపరాక్రమంబులు నపరాధుల ♦ దండనంబు
తే. వర్ణమగు దండనము నివి ♦ యవనిపతుల
గుణములందురు రాజ! స♦ద్గుణము లివ్వి
యెల్ల నీయందు నుండుట ♦ నెఱిఁగి నీదు
సత్కులప్రభవంబును ♦ సమతఁ దలఁచి. ౧౭ 590

చ. అని కరుదెంచుచుండఁగఁ బ్రి♦యాంగన తారయుఁ బోవనేలయం
చని హితముల్ వచించినను ♦ నవ్వి మనంబున లెక్కచేయకే
యనుజునితోడఁ బోరఁగ భ♦యంబనలేకయె వచ్చినాఁడ ని
న్ననితరజేత మఱొక్కరుని ♦ గాంచుచు యుద్ధమొనర్చుచుం బరా
కున నిటులున్నయప్పుడును; ♦ క్షోణివిభుం డగురాముఁ డీయెడన్. ౧౯ 591

క. నను నేమిచేయఁడని మన, మునఁ దలఁచియె యుంటి నైజ♦మును భవదీయం
బును గంటి నిపుడు; రామా!, వినిహతమతి వీవు ధర్మ♦విరహితుఁడవు నూ!.

ఆ. ధర్మచిహ్న మొకటి ♦ ధరియించి కుత్సితా
చారుఁడవయి తృణము ♦ సాంద్రముగను
బైని గప్పనొప్పు ♦ బావివిధంబున
నున్నవాఁడ విట్టి ♦ నిన్ను నేను. ౨౧ 593

క. తెలియంగనైతి; సజ్జను, వలె వేషముఁ దాల్చి వాని♦వ్యాజంబున నీ
కలరూపు తెలియకుండఁగ, బలిమిం జేసితొని ఘన్న♦పావకుమాడ్కిన్. ౨౧౪

క. కనఁబడెదునిన్నుఁ బాపా,త్ముని నెఱుఁగకపోతి దేశ♦మునఁ బట్టణమం
దును నీకు నేమి యపకృతి,యును జేయఁగలేదు నుంత♦యును నే నెపుడున్.

క. నిను నే నవమానంబును, గనఁజేసినదియును లేదు♦గద; వనమునఁ బం
డ్లను మూలంబులఁ దినుచున్, వనిఁ దిరుగుచు నుండునట్టి♦వానరు నన్నున్.

క. నిను మాఱొక్కని సంగరమును, నొనరుప కున్నట్టివాని ♦ నొరునిం గనువా
నిని బాప మొందెఱుంగని, నను నేటికిఁ జంపి తివుడు ♦ నరవర! యిచటన్.

ఆ. ధర్మ మభినయించు♦దారుణకపటంబు, నీకు నైజమగుట ♦ నేఁడు కానఁ
బడియె నిచట; నృపుని♦వంశసంభవమొంది, చదువు నేర్చినట్టి♦జనుఁ డెవండు.

* రామః కరుణవేదీచ-అనిమూ.

సీ. ధర్మవేషంబునఁ ♦ దన్ను నాచ్ఛాదించుకొని మది సంశయం♦బును దగంగ
విడనాడి క్రూరమై ♦ కడునింద్య మగునట్టి పాపకర్మ మొనర్పఁ♦బాలుపడును?
రాజకులంబున ♦ రాఘవా! నీవును జనియించితివి ధర్మ♦మును నొనర్చు
వాఁడవంచుఁ బ్రసిద్ధి ♦ వఱలితి విట్లుండియును నభవ్యుండవ♦య్యును బరులను
వంచింప నీరీతి ♦ భవ్యరూపంబున నేలచరించెద ♦ విట్లు నీవు
ఆ. సామదానములును ♦ క్షమయు ధర్మంబును
సత్యధైర్యములును ♦ శౌర్యమల్లె
తప్పుఁ జేయువారి♦దండించు చుంటయు
రాజగుణములండ్రు ♦ రామ! యివ్వి. ౨౭ 599
క. వినుమా! ఫలమూలంబులఁ, దినుచుఁ గాననములందుఁ ♦ దిరుగుచుఁ గాలం
బునుగడపుమృగములము మే,మనయంబది ప్రకృతిమాకు♦ననియెఱుఁగఁదగున్.
క. పురుషుఁడవు రాజవగుదువు, ధరణియుఁ దపనీయము రజ♦తము నను మూఁడే
దురమునకుఁ గారణములో, ధరణీశా! వీనియందుఁ ♦ దమిఁ గల్గినదో. ౨౮౪
క. వనమున నిచ్చట దొరకెదు, ననుపమఫలరాశియందు ♦ నధికాశయు నీ
కును గల్గినదో చెపుమా, యనుగ్రహము నీతి యివ్వి ♦ యార్యనృపులకున్.
*సీ. ఆచరింపఁగఁ దగు♦నట్టిధర్మంబులో నవి నీతినిగ్రహ ♦ మనెడునివ్వి
దుష్టమహీశుల ♦ క్లిష్టధర్మంబులో నిల నిట్లు భూపవృ♦త్తులను వేఱు
వేఱుగా నున్నయ♦వియెగాని యొండొంటిఁగలిసియుండంగలే♦దిలననియెఱుఁ
గంగనౌఁ దనస్వేచ్ఛ♦గా నయానయములనటునిగ్రహానుగ్ర♦హములఁ జేయఁ
ఆ. దగదు కాన నృపులు ♦ తమయిచ్చమెయిఁ బ్రవ, ర్తింపరాదు;నీదు♦రీతి తెలిసెఁ
గామమే ప్రధాన ♦ మోమహీశా! నీకు, గౌరవమును నీవు ♦ గోర వెపుడు. ౩౦
క. కోపస్వభావుఁడవు మఱి, భూపాలక! క్రమము తప్పి ♦ పొందుగఁ జేయం
జూపట్టుదాని వదలుచుఁ, గాపురుషులరీతి వేఱు♦కార్య మొనరుపన్. ౩౦౪
క. తలఁతువు గావున రామా!, యలరాజులవృత్తి స్థైర్య♦మందక నీయం
దొలయుచు వ్యత్యస్తంబై, చెలఁగుచు నున్నయది యిట్లు ♦ చేయందగునే.
క. ధనువును శరములఁ గొని యి,చ్చను బోవుచు వేటపైని ♦ సంతసమున దే
నినినైనఁ జంపుచున్నా, వనయము ధర్మమున శ్రద్ధ♦యలరదు నీకున్. ౩౧౪
చ. పరధన మిద్ది కూడదను♦పద్ధతి నీమతియందు లేదు గా
వరమున నింద్రియాళి చను♦భంగిని స్వేచ్ఛఁగఁ బోవుచుందు వో
ధరణిప! కానఁ గామమునఁ ♦ దప్పఁగరానివ్యవస్థ లేదు భీ
కరశర మేసి యొట్టి యప♦కారముచేయని నన్ను వానరున్. ౩౨౪ 607

---

* నయశ్చ వినయశ్చోభౌ నిగ్రహానుగ్రహావపి, రాజవృత్తిరసంకీర్ణా ననృపాః కామవృత్తయః-అనిమూ. దీనివ్యాఖ్యానార్థ మిట విస్తృతమని యెఱుంగవలయు.

క. పరిమార్చితి కాకుత్స్థా!, పరముజుగుప్సితముగాఁగఁ ♦ బరఁగుపనిఁ ని
ట్లరయక యొనరిచి యిఁక సత్పురుషులకడ నేమిపలుకఁగఁ ♦ బోలుఁ బలుకఁజితో.

*సీ. రాజహంతయు మఱి ♦ బ్రాహ్మణహంతయు గోహత్య చేసిన ♦ కుమతి చోరుఁ
డెల్లప్పుడును బ్రాణ♦హింసయే కోరెడునతఁడు నాస్తికుఁడును ♦ నగ్రజుకంటె
ముందు పెండ్లాడిన♦మూర్ఖుఁడు వీరెల్ల నరకంబునకుఁ బోవు♦దురు; మఱియును
సఖునిఁ జంపినవాఁడు♦చాడిచెప్పెడువాఁడు గురుతల్పగుఁడు లుబ్ధ♦కుండు వీరు

తే. పాపమతు లొందుజగములఁ ♦ బరమనీచ
ములను బొందుదు; రనుమాన♦ము గనలేదు;
వేఁట యనునాట మావంటి♦పృథ్వీపతుల
కరయసహజమె యఘ మిసు♦మంతలేదు. ౩౬ 610

క. ననునేటికి నిందించెద, వనఁబోదువా? యేమొ ధర్మ♦ముం దాపత్తిం
గని వఱలుభవాదృశు లగు, జనులకు నాకుత్సితంపు♦జర్మ మిది తగన్. ౩౭

ఆ. జింకచర్మమువలెఁ ♦ బొంకముగా ధరి
యింపఁ దగదు మఱియు ♦ నీమదీయ
ములగు రోమజాల♦ములు పట్టువలెఁ బవి
త్రములు గావు నాదు♦నెముకగమియు. ౩౭ 611

సీ. దంత్యస్థివలెఁ బవి♦త్రత నొందకుండును మామకాంగభవమా♦మాంసమట్లె
భక్ష్యంబు గాదుగా ♦ పంచనఖంబులౌ మృగములలోపల ♦ మించునేఁడు
పంది, యడవిముండ్ల♦పందియు నుడుమును శశకకూర్మంబు లీ♦సంఖ్యగలవి
మాత్రమే బ్రాహ్మణ♦క్ష్మానాథవైశ్యుల కర్హముల్ భక్షింప ♦ నన్యపంచ

తే. నఖమృగంబు లభక్ష్యముల్ ♦ నరపతిసుత
పండితులు మామకాంగభ♦వంబులైన
యస్థిచర్మములను దాఁక ♦ రట్లె మాంస
మును గ్రహింపరు సుమ్మిది ♦ జనవిదితమె. ౩౮ 612

క. తినఁదగనిపంచనఖమృగ, జనిఁ గాంచిన నేను నిట్లు ♦ చంపఁబడితి; నే
నునువాఁడను సర్వం బెఱిఁగినతారయు హితతరంబుఁ ♦ గీర్త్యము నగుచున్.

ఆ. సత్యమైనవాక్య♦సముదయమున నాకుఁ
దెలిపె మోహమునను ♦ దెఱవమాట
దాఁటి మృత్యువశముఁ ♦ దగ నందితిని గటా!
యేమివగచిన నిఁక ♦ నేమిఫలము?. ౩౯ 614

సీ. శీలసంపన్నయా♦చెలువ ధూర్తుండగుపతి గల్గియుండియు ♦ భర్తలేని
యట్టులే యగునట్టు ♦ లవనియధర్మాత్మ నినుఁ బతిగాఁ బొందియును ననాథ

* రాజహా బ్రహ్మహా గోఘ్నశ్చోరః ప్రాణివధే రతః, నాస్తికః పరివేత్తాచ సర్వే నిరయ
గామినః-అనిమూలము.

యేయగు, నితరుల ♦ కెల్లఁగూఢంబుగ నపకృతిఁ గావించు♦నట్టివాఁడ
వింతె కాదు శఠుండ ♦ వీవు క్షుద్రుండవు మిథ్యావినయమును ♦ మేలుగాఁగ
ఆ. నభినయించువాఁడ ♦ వఘరూపుఁడవుగాన
మహితచిత్తుఁ డగుచు ♦ క్ష్మాపతివరుఁ
డైనదశరథునకు ♦ నాత్మజుం డవదెట్టు
లైతివో యెఱుంగ♦నయ్య! నేను. ౬౧ 615

చ. తనవగుకట్టుత్రాడుల ను♦దాత్తబలంబునఁ ద్రెంచివైచి ధ
ర్మనిరతిఁ బాసి యంకుశము ♦ మానుగ లక్ష్యముచేయ కెవ్వరై
నను గనరాఁగ వారలను ♦ నాశముచేయుచు హస్తిపోల్కిన
ట్లనువగు సచ్చరిత్రమును ♦ నారయ కే యపరాధియో జనుం
గని తగుశిక్షచేయఁదగుఁ♦గా యనుపెద్దల ధర్మమార్గముం
గొనకయె ధర్మమార్గమున♦కుం దగ లోఁబడ కిట్లు నన్ను ని
ర్వనచరునిన్ వధించితి వ♦భవ్య మయుక్తము నొచ్చుఁ బెద్దలౌ
జనులకు నిందితంబయిన♦సాహసకార్యము చేసి నీవిఁకన్. ౬౨ 616

తే. సజ్జనులతోడఁ గలియుట ♦ సంభవించు,నేని వారలతో నీయ♦కృత్య మేను
జేసినాఁడ నటంచని ♦ చెప్పవలసి, యుండ నేమనిచెప్పుదు ♦ వోయి కుమతి!.

తే. అనపకారులమైన మా♦యందు నీవు, గనఁబఱచినట్టి యీపరా♦క్రమము నీకు
నపకృతిం జేసినట్టిదై♦త్యాధిపతుల,యందుఁ జూపఁగఁగాన మో♦యవనినాథ.

క. నాముందట నిలువంబడి, రామా! నాతోడ సంగ♦రముచేసితివే
నామహితబలముచేఁ దగి, యామిత్త్రాత్మజునిఁ గనుదు ♦ వది తప్పెగదా!. ౬౩

*క. కనఁబడుచు నీవు సంగర,మును నాతోఁ జేయుదేని ♦ భూపా! నాచెం
తను జేర నశక్యమె నూ;, విను పానవశంగతుఁడయి ♦ విస్మృతిఁ గనుచున్.

క. నిదురించువాని భుజగం, బద నిది యని కఱచిచంపు♦న ట్లీవు ననుం
బొదచాటున నిల్చి కనం,గఁ దగక వధియించితివి ప♦గంగొని రామా!. ౬౪

సీ. తొలుదొల్త నాసీత ♦ నిలనెల్ల వెదకి యీయవలెనంచని నన్నె ♦ యడిగియున్న
నేనొక్కదినమున ♦ నెలఁత యెచ్చటనున్నఁ దెచ్చి నీసన్నిధి ♦ నిచ్చియుందు
నేకదా; నీయాజ్ఞ♦నేఁ జేయుభాగ్యము కలుగక యేపోయెఁ♦గా యటన్న
యాశయమ్మును దెల్పు♦నట్టు లింకను బల్కె; నినజునకే ప్రియ♦మెన్ని చేయఁ
దలఁచి రావణునివ♦ధమునకుఁ గద నన్నుఁ జంపితి వీవు నా♦సాయమడిగి
యుందువే నాతని♦యుద్ధంబునం జంపి త్రాడుకంఠంబునఁ ♦ దగిలిచికొని
యీడిచి తెచ్చి నీ ♦ కిచ్చియేయుందునే నీయాజ్ఞయేయైన ♦ నేను మున్ను
మధుకైటభులు భుజ♦మహితబలంబునఁ బాతాళముననె క♦న్పడకయుండు

* వరప్రదానా దాభిముఖ్యేన నయుద్ధకరణమ్-అని మహేశ్వరతీర్థులు.

రీతిని నుఱిచిన ♦ శ్వేతాశ్వతరి యనుహూపమొందినయట్టి ♦ శ్రుతిని బలిమి
హాయవదనుండు నా♦యసురుల నోర్చి తెచ్చినయట్లు వనుజాండు ♦ సీత జలధి
జలమధ్యమున మఱె♦చ్చటనైన నుఱిచిన సాధించి తెచ్చి యొ♦సంగి యుందు;
రాజ్యమందున్నట్టి♦కపిసుతునేటికి వెడలఁగొట్టితి వని ♦ తనయు కతఁడు
తన్నడుగంగ దాఁ ♦ దలఁచునేమోయని తాను తర్కం బేయఁ♦దలఁచినట్టి
పల్కులురాఁగ ని♦ప్పగిది మఱియుఁబల్కె నేనుమృత్యువును బొం♦దినయపతఁ
నతఁడు కీశాధిప♦త్యంబు పూనుట తగు నను జంపిరాజ్యంబు♦నునతఁడొందఁ
దగుఁ; గాని యొకరితో ♦దారుణకలహంబుఁ జేయుచుండఁగధర్మ♦చింతమాని
యి ట్లధర్మమున న♦హీనాంబకమున నన్ బడవేయుటయు నిది ♦ పాడిగాదు
నిరపరాధిని వాలి ♦ నేనేల చంపితి నని రాఘవుఁడు చింత♦నందు ననుచుఁ
దలపోసి పల్కెడు♦పలుకుల నిట్లను బుట్టినవాఁడెల్లఁ ♦ బొలియుటనఁగ
సహజమే కావున ♦ జనులిట్లు కాలముచేనైన మరణంబుఁ ♦ జెందుటనఁగ

ఆ. సహజ మగుచునుండఁ ♦ జనునద్ది యట్లుండఁ
గాక; నీవు నాకుఁ ♦ గానఁబడక
నను వధించినది యిఁ♦కను నీకు యుక్తంబె
యనుచుఁ దోఁచునేని ♦ యందుల కిట. ౯౦౪ 622

క. పలుకుము సదుత్తరంబో, యిలేశసుత! యనుచు వాలి ♦ యిట్ల ప్రహారార్తిన్
బొలియింపఁజాలువేదనఁ, గలఁగుచు మహాత్ముఁ డతఁడు ♦ కడుఁబడితుండై.

ఆ. అంతకంటె మిగుల ♦ నధికంబుగాఁ బల్కె
వదన మెండ నంత ♦ భానుమూర్తి
పగిది వెలుఁగుచున్న♦పరమాత్ము రాముని
గనుచు నూరకుండె ♦ మన మడలఁగ. ౯౦౭ 623

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

వాలిప్రశ్నమునకు రాముఁడు తగిన ప్రత్యుత్తర మిచ్చుట.

చ. శరహతుఁడై మనస్థితియుఁ ♦ జాలఁగఁ బోవఁగ వాలి రామభూ
వరు వినయంబు ధర్మమును ♦ భావముఁ గల్గి హితంబునై తగం
బరుషమునైనవాక్యతతిఁ ♦ బల్కెను; రాముఁడు నిష్ప్రభుండుగాఁ
బరఁగుదివాకరుండువలె ♦ వారిని బాసినయబ్దరీతిగన్. ౧౪ 625

సీ. ఉపశాంతుఁ డగునగ్ని♦యొప్పుననిష్ప్రభుండగుచు నిశ్చేష్టుఁడై ♦యమలకాంతిఁ
బాసియుండిన హరీ♦శ్వరుఁ గని ధర్మార్థగుణయుక్తమై సీతిఁ ♦ గొమరుమీఱు

వాక్యమొప్పఁగ నిట్లు ♦ పల్కెను జక్కఁగా ధర్మముఁ గాను మ♦ర్థంబు లౌకి
కాచారములఁ దెలి♦యక విరుద్ధంబుగాఁ జరియించియుండి య♦జ్ఞానమువల

తే. నను నదోషు నిందించెద ♦ వనయరీతి, సౌమ్య! బుద్ధిసంపన్ను లా♦చారవేత్త
లయినవృద్ధుల నడిగి ధ♦ర్మాదికములఁ, *దెలియకే కపిచపలత♦వలన నిట్లు. ౫౺

క. నను నిందింపఁగఁ బూనితి, వనకానన శైలయుక్త♦వసుధ యిది తగఁగా
ఘనులయి యిక్ష్వాకుకులం, బునఁ బుట్టినన్రుపులదగుచుఁ♦బోలు పాఱఁజుమీ!.

క. మనుజుల మృగపక్షిగణం, బును గాచుట తప్పు గల్గఁ ♦ బూనిక శిక్షం
గనఁ జేయుటయును వారల, కనయము దగియుండునట్టి ♦ యధికారములే. ౬

చ. ధరణిని దాని ధర్మమతి ♦ తథ్యవచస్కుఁడు సాధుమార్గత
త్పరుఁడును నైనయాభరత♦పార్థివుఁ డేలెడునాతఁ డెన్నఁగా
నిరతము ధర్మకామముల ♦ నిశ్చయభావము నర్థతత్త్వముం
బరమతిచే నెఱుంగునర♦వర్యుఁడు సుమ్ము కపిప్రజాధిపా. ౬౺ 629

తే. నిగ్రహానుగ్రహంబుల♦నియతి నెఱిఁగ
పాలనము చేయుచున్నాఁడు ♦ భవ్యనీతి
దండనము లివ్విరెండు స♦త్యంబు శాస్త్ర
విహితమౌ విక్రమంబు నే♦వీరునందు. ౭౺ 630

క. స్థిరముగ నిల్చి చెలంగునొ, ధరణీశుఁడు భరతుఁ డతఁడు ♦ తగినపగిదిఁగా
నరయునొ దేశము కాలము, సరిగా నిపుణతఁడె సుమ్ము ♦ క్ష్మాపతి, వాలీ!. ౮

సీ. ఆభరతుండు నృ♦పార్హధర్మంబును ననుసరించి యొసంగి♦నట్టియాజ్ఞ
వహియించి మేము మా♦వలె నితరమహీశు లీభూమి నంతట ♦ నిట్లు ధర్మ
వృద్ధిని మదిఁగోరి ♦ యిద్ధధర్మంబునఁ జరియించుచున్నాము; ♦ నరపతివరుఁ
డయి ధర్మవత్సలుం ♦ డయినయాభరతుండు ధర్మాభిరతిఁగని ♦ ధరణినెల్లఁ

తే. బాలనము చేయుచుండ నె♦వ్వండు ధర్మ
హాని సేయంగలండు? మే♦మందఱము స్వ
ధర్మనిరతులమయి భూమి♦ధవునియాజ్ఞ
ముందు నిడుకొని కానన♦ములఁ దిరుగుచు. ౧౦౺ 632

చ. తనదగుధర్మమార్గమును ♦ దప్పి చరించెడువాని నర్హదం
డనమును బొందఁజేయుచు వ♦నంబున నిచ్చట నున్నవార మో
వనచర! ధర్మమార్గమును ♦ బాసినవాఁడవు నీవు చేయుకా
ర్యనిచయముం గనుంగొనిన♦నైనను నిందను బొందువాఁడవే. ౧౧౺ 633

క. కామవ్యాపారమె నీ, కౌముఖ్యము కాన భూధ♦వార్హపథమునం
దేమాత్ర ముండలే దను, నీమాట యథార్థము సుమి! ♦ యిది తగునొక్కొ.

---

* సౌమ్య వానరచాపల్యాత్ -అనిమూ.

¹క. తనుగన్నతండ్రి యన్నయుఁ, దనకున్ విద్యయు నొసంగి ♦ ధన్యునిఁగాఁ జే
సినవాఁడు పితృముర్వీశ, జనకులు సుము శాస్త్రవిహిత♦సరణి యిదియు యరా.

తే. ధర్మమును జరియింపఁగఁ ♦ దలఁచువార
లిట్లు భావింపవలయు ♦ ధర్మేచ్ఛయున్న
ననుజ పుత్రులు సుగుణాళి ♦ నలఘుశిష్యుఁ
డీముగురు పుత్రులనుచునే ♦ యెన్నవలయు. ౧౪ 636

క. వానర! ధర్మము సూక్ష్మం, బై నెగడు నతీంద్రియంబె ♦ యగు నెవ్వరికిన్
గానన్ సుజనులకును నది, కానంగ నసాధ్య మగుచుఁ ♦ గ్రాలును జుమ్మీ!.

క. నినుఁబోఁటికెట్లు తెలియును?, విను! భూతవ్రజమునందు ♦ వెలయుమనములం
దును నిండియుండి సకలం,బును నాపరమాత్మ యొకఁడె ♦ పోలం దెలియున్.

తే. శుభము నశుభంబు నెఱుఁగు నా♦శుభతముండు
వినుము జనుమాంధుఁ డాత్మతు♦ల్యనసులఁ గొని
మంతనము చేయునట్లు దు♦ష్ప్రాప్యంతులైన
చపలకపులను గూడి చం♦చలుఁడ వీవు. ౧౫ 639

క. ఎంతగ నాలోచించిన, నెంతయు నెఱుఁగంగఁదగునె ♦ శుభమార్గము; నే
నింతకు మును శిష్యానుజ, సంతతులను బుత్రులనుచుఁ ♦ జాటితిఁ గాదే. ౧౬

తే. దానిభావమె స్పష్టమై ♦ తనరునట్లు
చెప్పువాఁడ రోషంబున ♦ నిప్పటివలె
నన్ను నిందింపఁదగదు వా♦నర! మనంబు
నందుఁ దలపోయుమా! తెలి♦యంగనగును. ౧౭ 641

క. నిను నేటికిఁ జంపితినో, వినవయ్యా! కారణంబు ♦ వివరింతు సనా
తనధర్మము విడిచియె యను,జునిభార్యను బొందెదీ వ♦శుభమార్గమిదా. ౧౮

క. నినుఁ జంపుట కిదె కారణ, మని తలఁపుము; రవితనూజుఁ ♦ డనుజాతుఁడుగా
వునఁ బుత్రతుల్యుఁడగు నా,తనిపత్నియుఁ గోడలగును ♦ దలఁపఁగ నీకున్.

క. వనచర! మహాత్ముఁడగు నీ, యనుజుఁడు జీవించియుండ ♦ నఘునంబగు ని
ష్పనికిం జొరఁబడి కామం, బున నాతనివనిత రుమను ♦ బొందితివి కటా!. ౧౯

తే. ధర్మమార్గంబు విడనాడి ♦ తలఁచినట్లు
లెల్ల వర్తించుచును వాన♦రేంద్ర! యనుజు
పత్నితోడ సుఖించె ది♦ప్పాపమునకె
శిక్ష యిది నీకు నాచేతఁ ♦ జేయఁబడియె ౨౦ 645

1 జ్యేష్ఠో భ్రాతా పితా చైవ యశ్చ విద్యాం ప్రయచ్ఛతి, త్రయ స్తే పితరో జ్ఞేయా ధర్మ్యే పథి హి వర్తినః-అనిమా.

సీ. శిక్షదీనికి నీవు ♦ చేయవచ్చునుగాని వధియింపనేలని ♦ పలికెదవొకో?
కపియూథనాథ! లో♦కవిరుద్ధమైనట్టి యాచారమును బూని ♦ యర్హమైన
యాచారమును మాని ♦ యమలధర్మమునకు వ్యతిరేకముగ నున్న♦యతనిశిక్ష
సేయంగఁ దగుఁగాని ♦ చిత్తమునందెన్న నింతకన్నను నిగ్ర♦హింపవే ఋ
ఆ. పాయమనఁగ లేదు ♦ పరమభూధవకుల, మందుఁ బుట్టినాఁడ ♦ నట్టులౌట
నీవొనర్చినట్టి♦నిరయదమౌ పాపమునకు శిక్షచేసి♦తిని దగినటు. ౨౧౺ 646

[1]క. తనయ సహోదరి యనుజుని, వనితను గామాతురత నె♦వండు గలియునో
విను మతనిఁ జంపుటయె చక్కనిశిక్ష యటంచుఁ బల్కుఁ♦గా స్మృతులెల్లన్.

చ. భరతుఁడు రాజు మే మతని♦వారము పార్థివునాజ్ఞ చేయు నా
దరమును గన్నవారము స్వ♦తంత్రము మా కిసుమంత లేదు నీ
వరయక ధర్మమార్గము న♦హంకృతి మీఱితి విట్టు నిన్ను నే
కరణి నుపేక్షచేయనగుఁ? ♦ గావున శిక్షయొనర్పఁగాఁబడెన్. ౨౩౺ 648

చ. ధరణివుఁ డౌటచే గురు వ♦తండగుఁ బ్రాజ్ఞుఁడుగాన ధర్మమా
ర్గరతిని వీడకుండఁగఁ ద♦గం బ్రజలం గనిపెట్టి యుండున
బ్భరతుఁడు స్వేచ్ఛఁగాఁ దిరుగు♦వారల శిక్షయొనర్చు కృత్యమం
దరసి సహస్రనేత్రుఁడయి ♦ యందఱిఁ గాంచుచునుండు వానరా!. ౨౪౺

చ. క్షితిపతి నాజ్ఞ నేవిధిగఁ ♦ జేకొని మేమును ధర్మమార్గవి
చ్యుతిఁ గను త్వత్సమానుల మ♦హోద్యమ మొప్పఁగ శిక్షచేయునా
దృతి గలవారమై వనుల♦నెల్లఁ జరించుచు నున్నవార మ
ప్రతియని చెప్పఁగాఁ దగిన♦పాప మొనర్చితి వీవు వానరా!. ౨౫౺ 650

సీ. వినుము! సుగ్రీవున♦కును నాకుఁ గలమైత్రి సౌమిత్రికిని నాకు ♦ సఖ్యమెట్లు
దృఢతమమో యట్టి♦దేయగు దారకై రాజ్యమునొఱకు మి♦త్రత్వ మలరె
నతఁడు నాక్షేమము♦నందె యాసక్తుఁడై యున్నాఁడు గావున ♦ నూరకుండ
వచ్చునే నేనును ♦ బ్రతినచేసితి వానరులసన్నిధిని నిన్నుఁ ♦ గలనఁ గూల్తు
తే. ననియుఁ గావున నాబోఁటి♦మనుజుఁ డెట్టు
లాడి తప్పఁగవచ్చు? న♦ట్లౌట నిన్ని
కారణంబుల ధర్మయు♦క్తముగ శిక్ష
చేసినాఁడను దగినట్లు ♦ బాసఁ గావ. ౨౬ 651

క. అనుజునిభార్యను బలిమిని, గొనినట్టిమహాఘమునకుఁ ♦ గొదువపడనిశి
క్షను బొందినాఁడ విది తగు, నని నీవంగీకరింప♦నగు నిద్దానిన్. ౨౭౺ 652

క. కనుక న్నిను శిక్షించుట, యనునది యేరీతినైన ♦ నరసినధర్మం

---

1 ఔరసీం భగినీం వాపి భార్యాం వా ప్యనుజస్యయః, ప్రచరేత నరః కామా త్తస్య దం
డో వధ స్స్మృతః-అనిమూ.

బనఁదగునుగాని యక్రమ,మని చెప్పఁగరాదటంచు ♦ నరయుము మదిలోన్.

[1]క. వినుమా! ధర్మంబున నొ చక్కనిగతిఁ బాలించుచున్న ♦ నాదిలిసఖుఁ డున్
దనమిత్రునిశత్రువు దొరకిన నిరసింపంగవలయుఁ ♦ గీశవరేణ్యా!. ౨౯ 654

క. నీవా ధర్మమునే గొను,దే! వానర! నిన్ను నిగ్ర ♦ హించిన కార్యం
బేవొనరించిన యఘమున, గావలసినదే యటంచుఁ ♦ గనఁకొఁ దలఁచెనొ. ౩౦

క. మును మనువు సదాచారం,బును గూర్చియె రెండుశ్లోక ♦ ముల వివరించెన్
ఘనధర్మనిపుణు లవ్వా,నిని గైకొనియున్నవారు ♦ నేనును వానిన్. ౩౧ 656

క. పరికించియె తద్రీతిగ, వరుసం బనిచేసినాఁడ ♦ వానిఁ దెలిపెదన్
"నరు లఘుము చేయువారలు, ధరణీశ్వర శిక్షనొందఁ ♦ దగుదురయేనిన్. ౩౨

చ. మును పొనరించినట్టియఘ ♦ ముల్ నశియింపఁగఁ బుణ్యవంతులై
జనులవిధంబునం దనరి ♦ స్వర్గమునందుదు; రాన్నృపుండు శి
క్షను గనునట్లుచేసినను ♦ జక్కఁగ వానికి శిక్ష చేయకే
చనుఁడని పంపినన్ జనుఁడు ♦ చౌర్యసమార్జితపాపహీనుఁడౌ. ౩౩ 658

క. నరవరుఁడుమాత్ర మాతనిఁ, బరికింపక వదలినందు ♦ వలనన్ దాఁ ద
స్కరుపాపమొందు" నని మను,పరికీర్తితధర్మము లివి ♦ ప్రథితము లుర్విన్. ౩౪

సీ. ఉరుతరపాప మిం ♦ ట్లొనరించినట్లీవు మును శ్రమణుం డఘ ♦ ము నొనరించె
నత్తఱి మత్కులుల ♦ యందుదయించినయార్యుఁడౌ మాంధాత ♦ యతని కతిభ
యంకరశిక్షనొ ♦ య్యన విధించెను నృపు లేమఱియున్నప్పు ♦ డితరు లఘము
లను జేసియున్నారు ♦ జనపాలు రంతట నప్రమత్తులు నౌచు ♦ నర్హశిక్ష

తే. లను విధింతురు వానిచే ♦ త నఘమద్ది, యంతరించు నిప్పటికిని ♦ నవని నట్లు
జరగుచున్నది; వానర ♦ నామజేంద్ర!, కాన నిందులకయి తాప ♦ మూనవలదు.

క. వనచర! పరితాపంబును, గనినన్ ఫలమేమి గలదిఁ ♦ కంజాలును నీ
కొనరింపఁబడినశిక్షయు, విను ధర్మము ననుసరించి ♦ విధియింపఁబడెన్. ౩౬

[2]క. మేమును స్వతంత్రులమునుం, గామునుమా, శాస్త్రములకుఁ ♦ గలకాలము లో
నై మెలఁగుచుండువారము;,భూమీశులనుయ్యు స్వేచ్ఛఁ ♦ బూనమువినుమీ!.

[3]క. వనచర! వీరా! కారణ,మును వేఱొకదాని వివర ♦ ముగఁ జెప్పెద నీ
కును నదియు హేతుయుక్తము,గనుండుఁ గావునను జక్కఁ ♦ గా నద్దానిన్.

---

1 వయస్యస్యాపి కర్తవ్యం ధర్మమేవానుపశ్యతః-అనిమూలము. శత్రుం ధర్మమేవానుపశ్యతో వయస్యస్యాపి స్వమిత్రశత్రునిరసనం కర్తవ్యమ్ - అని వ్యాఖ్య. 2 నవయం స్వవశే స్థితాః-అనిమూలము. స్వవశే స్థితాః, శాస్త్రవశ్యా ఇత్యర్థః-అని వ్యాఖ్య. ఈపద్యచతుర్థపాదము సందర్భానుసారము స్పష్టార్థప్రతిపాదనమని వ్రాయఁబడినది. 3 కారణం వారిప్యంగ యచ్ఛ్రీత్వా హేతుమ ద్వీర-అనిమూలము.

క. వినుమీవు విడువఁ గోపం,బును నాపైఁ బూనకుండు♦వు ననున్ యమునిం
టిని జూడఁబంపుదు ననుచు, మును పల్కితి,దాఁగియుండి♦ ముచ్చువిధమునన్.

క. ననుఁ జంపినాఁడ వంటివి, వనచర! నీవిట్టు లన్న♦వాక్కుల కస్మ
న్మనమునఁ బరితాపము లే,దని, కోపము కల్గదనుచు ♦ నాత్మ నెఱుఁగుమా!.

సీ. మనుజులు పొదలయం♦దును డాఁగియుండియో
కనఁబడుచుండియో ♦ వనులనుండి
బహువిధమృగముల ♦ వలలు పన్నియొ పాశ
ములు వైచియో, మోస♦ము లగుపెక్కు
వ్యాపారములచేతఁ ♦ బట్టుచు నున్నారు;
మఱియు మాంసార్థులౌ ♦ మానవులొగిఁ
బరుగెత్తుచున్నను ♦ భయపడియున్నను
బాధించువార లె♦వ్వరును లేరు

తే. గదయటంచు భయంబేమి ♦ గనకయున్న
నేమఱియొయున్న మత్తత ♦ నెఱుఁగకున్నఁ
జంపుచున్నారు మృగములఁ ♦ దెంపుఁబూని
దీన నేదోషలేశంబు ♦ గానఁబడదు. ౪౦ 666

క. విను ధర్మకౌశలంబునఁ, దనరెడు రాజర్షులును ని♦తాంతముదమునన్
వనములకు వేఁటలాడఁగఁ, జనుచున్నారిద్ది జగతి ♦ సాజము కాదే!. ౪౧ 667

క. నీవన శాఖామృగమవు, కావున మృగగణమునందుఁ ♦ గలుపఁదగుదు వో
యీ వానర! నాతోడను, నీవని యొనరించు చెదుట ♦ నిలిచియె యున్నన్.

క. అని చేయకున్న ఖేదం, బనునది యూహింపనేల ♦ యనుజునితో నీ
వని చేయుచుండ బాణం,బునఁ జంపితి దీననేల ♦ పొగిలెద వింకన్. ౪౧

తే. వానరేశ్వర! శుభము, జీ♦వనము, దుర్ల
భముగుధర్మంబు, రాజులే ♦ ప్రజలకెల్లఁ
గలుగఁజేయుచు నుందు రిం♦దులకు సంశ
యంబు లే దెంతమాత్రమే ♦ నాత్మఁగనిన. ౪౨ 670

క. నురలే భూస్థలమున నర, శరీరములఁ దాల్చి ధర్మ♦సంరక్షణత
త్పరులై నరపాలకులై, తిరుగుదు రక్లాటచే క్షి♦తిపతుల వాలీ!. ౪౩ 671

సీ. అప్రియంబులు పల్క ♦ నర్హ మేమాత్రముగాదు నిందింపఁగ♦రాదు హింస
చేయ రాదల్లె యా♦క్షేపింపరాదు నీవన్న ధర్మమ్ము ర♦వంతయైనఁ
దెలియకయుండి కే♦వలము రోషముఁ బూని తండ్రి తాతలనుండి ♦ తప్పకుండ
వచ్చుధర్మంబును ♦ వదలకయున్నట్టినన్ను దూషించెద ♦ విన్నిసారు

ఆ. లనియొ; రాముఁడిట్టు ♦ లాడినపల్కును, సార్థకంబుచేయ ♦ నతనిఁ జంపి

ధర్మమార్గముల నతని కుపదేశింప, వాలి వానినెల్ల ♦ నాలకించి. ౪౫ 672

చ. మనమున ధర్మహాసము సమంబుగఁ దోఁచుటఁ దన్నుఁ జంపున
ప్పని హితమే యటంచెఱిఁగి ♦ పార్థివపుంగవుఁ డందు దోషమే
గనఁబడ దంచు నెంచి యటు ♦ గర్వమునన్ రఘురాము నింద సే
సిన యవివేకముం దలఁచి ♦ చింతిలి చేతులు మోడ్చి యంతటన్. ౪౬ 673

క. పరమాత్ముఁడైన శ్రీరఘువరుఁ గాంచి మనంబునందు ♦ భక్తితనర నో
పురుషోత్తమా! ననుం గని, కరుణన్ నీవన్నవాక్య♦గణమది హితమౌ. ౪౭

క. ఆపల్కులెల్ల సత్యము,లే పరికింపంగ శంక♦యే లే దనఘా!
భూపా! ధర్మపథంబది, యేపగిదిం గనిన సూక్ష్మ♦మే యగుఁ జుమ్మా!. ౪౮

ఆ. గొప్పవిషయమందుఁ ♦ గొంకక యల్పుండ
బదులు చెప్పఁబూను♦పని యహితము
సర్వవిదుఁడ వీవు ♦ సర్వహితుండను
నేను బదులు చెప్ప ♦ నేర్తు నెట్లు?. ౪౯ 676

చ. తెలివియొ లేక యుక్తముగఁ ♦ దెంపున నాడిననాదుమాటలం
గలఁగక నాదుదోషమును ♦ గాదిలి ప్రేమఁ బ్రమాద మంచు లోఁ
దలఁచి క్షమింపఁగావలయుఁ ♦ దత్త్వవిదుండవు సర్వధర్మముల్
తెలిసినవాఁడ వెంతయును ♦ దీనులఁ బ్రోచెడువాఁడ వోవిభూ. ౫౦ 677

చ. జనులకు మేలుచేయుటకె ♦ సంతతముం దలపోయువాఁడ వా
య్యైన సకలార్థముల్ గనిన♦యట్టిమహాత్ముఁడ వెన్న నీవు దం
డనమిది దానికారణము♦నందగుపాప మిదంచునెంచు న
ప్పని భవదీయబుద్ధి యొక♦భంగిని గాంచి ప్రసన్నమై తగున్. ౫౧ 678

సీ. ధర్మజ్ఞ! రామ! క♦ర్తవ్యంబు చేసినవాఁడఁగాను నొనర్ప♦వలనుపడని
యక్రమమును జేసి♦నట్టివాఁడను గాన ధర్మయుక్తంబుగాఁ ♦ దగినయట్టి
పల్కున "నీదుపా♦పమ్ముల క్షమియించితి" నటంచుఁ బల్కు మీ♦దీను నన్నుఁ
గాపాడుమా! మృతిఁ ♦ గాంచితివని నన్నుఁ గూర్చి శోకింపను ♦ గోమలాంగి

ఆ. యైన తారఁ గూర్చి ♦ యఖిలబంధువులను,గూర్చి వగవఁగాని ♦ గుణగరిష్ఠుఁ
డగుచు హాటకాంగ♦దాభిరాముండగు, నంగదునిగుఱించి ♦ యడలువాఁడ.

చ. జనిమొదలింతదాఁక సుత♦సత్తముఁడాతఁడు లాలితుండుగాఁ
దనరినవాఁడు గావునఁ బి♦తన్ ననుఁ గానక దీనుఁడై మనం
బున వగనొంది కార్శ్యమును ♦ బొందఁగలండు తటాకమెట్లు వీ
తనిఖిలవారియై కృశతఁ ♦ దాఁ గనునట్టులె శ్రీరఘూత్తమా!. ౫౩ 680

క. ఏమియుఁ దెలియనిబాలుఁడు, రామా! తారాత్మజుఁడు ని♦రంతర మతనిన్
గోమునఁ బెంచితి నొకఁడే, యామహితబలుఁడు నాకు♦నాత్మజుఁడు సుమీ!.

క. కరుణను వానిని నీవును, బరమాత్మా! కావ వలయు ♦ భాస్కరసుతు నా
పరసుతు నిరువుర సమమతిఁ, బరికింపుము యొక్క రీతిఁ ♦ బార్థివముఖ్యా!. ౬౮౩

క. కృత్యాకృత్యంబులలో, నిత్యము తప్పేమియున్న ♦ నీవేగద యే
వ్యత్యయ మెన్నక గావఁగ, నత్యయమొందింపనైన ♦ నధిపతి వింకన్. ౬౮౪

తే. భరతలక్ష్మణులందు నో ♦ పార్థివేంద్ర!
యెట్టిప్రీతియుఁ గలదో యీ ♦ యిరువురందు
నట్టిప్రీతియె యుంచుమా! ♦ యనవరతము
తార యేదోష మెఱుఁగని ♦ తస్వి యయ్యు. ౬౮౫ 684

క. నా నెలఁతగాన దానం, గానందగు దోషమున ని ♦ కామము వ్యథలం
బూనినతారను భాస్కరసూనుం డవమతిని జేయఁ ♦ జూడకయుండన్. ౬౮౬

తే. కట్టుదిట్టము చేయుమా! ♦ క్ష్మాతలేంద్ర!
నీయనుగ్రహమొందుచు ♦ నీకు లోను
గాఁ బ్రవర్తిల్లుచున్ భవ ♦ త్కమ్రుచిత్త
మునకుఁ దగినట్టులుండునే ♦ ననిశమేను. ౬౮౭ 686

క. ధరణిం బాలింపందగు, నురుశక్తిం గాంచియుందు ♦ నొకజగమేకా
దరయఁగ సురరాజ్యము, నా,కరస్థముగఁ జేసికొనఁగఁ ♦ గలుగుదు రామా!.

సీ. అటులైననేల నా ♦ యనుకంపనొందక యిట్లొనర్చితి వను ♦ దేని నాకు
నీవలనన్ మృతి ♦ నేవిధినైనను బొందఁగాఁదగునను ♦ బుద్ధి గలదు
గావున నాసాధ్వి ♦ కడఁగి వారించిన ననుజునితోడ ద్వం ♦ ద్వాహవంబు
చేయఁగా వచ్చితి ♦ నీయెడకని యిట్లు హరినాయకుఁడు విన ♦ యమునఁ బల్కి
ఆ. యూరకుండె; నంత ♦ నురుతరజ్ఞానంబు, గలిగి పలుకుచున్న ♦ కపివరుఁ గని
ధర్మతత్త్వమెల్లఁ ♦ దగినట్లు *సామసం,పన్నవాక్కులలరఁ ♦ బలికె నృపతి.

చ. తనయునిపాలనంబున వ్య ♦ థం గనఁబోకుము సుంతయేని మే
మనయముఁ బూని చేయఁదగ ♦ నట్టియఘావహమైనకృత్యముం
బొనరిచినారమంచును మ ♦ ముం దలపోయుచుఁ జింతనొందఁగాఁ
జనదు భవత్కృతాఘమును ♦ స్వాంతమునందుఁ దలంచి వానరా!. ౬౯౧ 689

తే. చింతనొందకు నీవొన ♦ ర్చినయఘమును
బట్టి ప్రాచితమును శిక్ష ♦ వలన మేము
నీకును విధించినారము ♦ నిశ్చయముగ
ధర్మమే యది యని మదిఁ ♦ దలఁచినాము. ౬౯౧ 690

సీ. ధరణీశుఁ డెవ్వఁడు ♦ దండింపఁదగువాని దండించునో మఱి ♦ దండ్యుఁ డెవఁడు
దండితుండగునో యి ♦ ద్దఱు వారు దండన మొనరించుటను శిక్ష ♦ ననుభవించు

* సామసంపన్నయా వాచా-అనిమూలము,

టను సమకృత్యంబు♦లను నెఱవేర్చుటఁ బాపంబునన్ బాధఁ ♦ బడయ రెవ్వఁడు,
కాన శాస్త్రోక్తప్ర♦కారమే నీవును దండనంబును బొంది ♦ దాన నిగత

తే. పాపజాలుండవై ధర్మ♦మ్మై పరంగెడు
నైజరూపంబునుం బొంది♦నాఁడ విప్రుడు
వనచరోత్తమ! మదిఁగల♦భయవిమోహ
శోకములనెల్ల వదలుదు♦గాక యింక. ౬౮ 691

[1]క. ప్రారబ్ధకర్మరూపము, గా రాజిలు విధిని మీఱఁ♦గా శక్యంబే
యేరీతినైన నీకున్, బ్రారబ్ధము దాఁటరాదు ♦ బ్రహ్మకునైనన్. ౬౯ 692

చ. వనచర! యంగదుండు పితృ♦భక్తిని నీయెడఁగల్గి యింతదాఁ
క నెటులు దాను వర్తిలెనొ ♦ కంజహితాత్మజు నందునట్టి క్రీ
తిని యిడి తప్పియుండయి య♦దీనతవర్తిలు నన్నుఁ దండ్రిగాఁ
గనుచు మదీయవత్సలతఁ ♦ గాంచి సుఖించెడుఁగాక యెప్పుడున్. ౭౦ 693

చ. అని యిటు ధర్మమార్గరతుఁ♦డై మహితాత్ముఁడునై రణావనిన్
దనుజులఁ ద్రుంచు మేటియగు ♦ ధారణినాథుఁడు చక్కఁగా వచిం
చినమధురోక్తుల న్విను చుఁ ♦ జిత్తము జ్ఞానపదాగ్రమొంద ని
ట్లనియెను యుక్తమై తనర ♦ నాకపినాథుఁడు భక్తియుక్తుఁడై. ౭౧ 694

[2]చ. అతిభయదప్రతాప, దివి♦జాధిపతుల్య, భవచ్ఛరాభిపీ
డితుఁడనుగాన నిన్నును గ♦ణింపక ప్రజ్ఞయె లేమి దూఱితిన్
క్షితిపవరేణ్య! దీని మదిఁ ♦ జేర్పక నైపుము నీమనంబునం
దతిశయమైనప్రేమ చెలు♦వారెడుఁ గావుత నాపయిం దగన్. ౭౨ 695

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

వాలి మృతుండగుట - తార వాలికడకు వచ్చుట.

చ. నరపతిబాణఘాతము మ♦నంబుఁ బగుల్పఁగ నేలపైని దా
నొరఁగినయక్కపీశ్వరుఁడు ♦ యుక్తిచెలంగఁగఁ జెప్పినట్టియా
ధరణిపువాక్యముల్ విని ని♦తాంతము నన్ను క్షమింపు మంచు వి
స్వరమునఁ బల్కి యేమియును ♦ బల్కక యూరకయుండె నంతటన్. ౧ 696

మ. మును సుగ్రీవుఁడు వైచినట్టియుపలం♦బుల్ దేహముం జీల్ప వృ
క్షునికాయాహతిఁ జాలనొచ్చి రఘుభూ♦కాంతాంబకస్ఫారవే

---

1 త్వయా విధానం హర్యగ్ర్య-అని మూ. విధానం విధిః ప్రారబ్ధం కర్మేతి యావత్-అని వ్యాఖ్య. 2 ఇదం మహేంద్రోపమభీమవిక్రమ-అనిమూ.

దనచేఁ జిత్తముఁ దూల నింద్రసుతుఁ; డం♦తన్ మృత్యువుం బొందుచో
ఘనమూర్ఛన్ మునిఁగెన్ రఘూత్తము శరా♦ఘాతంబునన్ భూమిపై. ౨౹

చ. వనచరనాయకుండు వడి♦స్వర్గము నొందెనటంచు నక్కపీ
శుసినతి తార తా వినియె♦సూనుఁడు నీపతి రాముచేతఁ దా
నని మొనఁ జంపఁగాఁబడియె♦నంచొగి నప్రియమై భయంకరం
బును నగుమాట వే వినుచుఁ♦బొక్కుచు భీతిలి యాత్మజన్ముతోన్. ౩౹ 698

తే. పలువిధములగు కక్ష్యలఁ♦బర్వతగుహా
వలెను జెల్వారు కిష్కింధ♦లలన వెడలి
వచ్చె నంగదు సేవించు♦వనచరేంద్రు
లతిభయంకరవిక్రము♦లైనవారు. ౪౹ 699

చ. ధనువును దాల్చియున్న నృప♦తల్లజు రామునిఁ గాంచినంతనే
పెనుభయమంది వేచనిరి♦వెన్కకు; మేటిమృగంబు చావఁగాఁ
గనినమృగాళి వ్యూహమును♦గ్రన్ననఁ బాసి భయంబు పైకొనం
గను జనునట్లు వాలి మృతిఁ♦గాంచఁగ భీతిలి పాఱిపోవు న
వ్వనచరులన్ భయాతురుల♦వారిజలోచన చూచెఁ ద్రోవలోన్. ౫ 700

సీ. పగఁ గుంది నృపునకు♦భయపడి తద్బాణములు వెంట నంటఁగాఁ♦గలఁగిపాఱు
చున్నవారో యన♦సురుజవమునఁ బాఱుచున్న వారలఁ జూచి♦యువిద పొగిలి
వారికిట్లనిపల్కె♦వనచరులార! రౌద్రాకారుఁడై తమ్ముఁ♦డై నరవిజుఁ
డన్నను, వాలిరా♦జ్యంబుఁ జేకొనుటకై రామునిచేత దూ♦రంబుచనెడు

తే. భయదబాణము వేయంగఁ♦బంచి మృతినిఁ
బొందఁగాఁ జేసె మీకెన్న♦భూమిలేదు
గాదె భయమేల మీకింకఁ♦గానమీర
లెవనియనుచరులో యక్క♦పీంద్రువాలి. ౬౹ 701

క. విడనాడి దిక్కుమాలిన, వడువున భయమొంది యేల♦పాఱుచు నున్నా
రుడుగుఁడు చెప్పుఁడటంచని, యడిగెను; దగఁ గామరూపు♦లగు నాకపులన్.

చ. వనచరనాథుపత్ని యిటు♦వల్కినమాటల నాలకించి యి
ట్లనిరి సయుక్తికంబగుచు♦నప్పటికిన్ హితమైనయట్లు; నీ
తనయుఁడు జీవయుక్తుఁడయి♦తండ్రికి క్రియం దగియున్నవాఁడు కా
వున నిఁక వెన్కకేగు సుఖ♦భూతుని నంగదుఁ బుత్రరత్నమున్. ౧౦౹ 703

క. కాపాడుకొనుము రఘువరు, రూపంబున యముఁడు వచ్చి♦రూక్షతరబలో
ద్దీపకునిఁ జంపి కైకొని, వే పోవుచు నున్నవాఁడు♦విబుధనగరికిన్. ౧౧ 704

క. అనుజుఁడు వైచినతరువులఁ, బెనుపాషాణముల వాలి♦విక్రమమొప్పం
గను బోవఁద్రోచి శ్రీరాముని వజ్రసమానబాణ♦ముల నిహతుండై. ౧౨

ఆ. పడినవాఁడు, దివిజ♦పతిసముండగు వాలి, పడినఁ బురమునుండి ♦ వెడలి వచ్చి
నట్టి యాభటాళి ♦ యంతయు భయమునఁ, బాఱుచున్న దిప్పుడ♦స్వపురికేగ.

క. నగరమహాద్వారంబును, బిగియించి దృఢంబుగాఁగ ♦ విక్రమమునఁ గా
వఁగవలయు నంగదుని రా,జుగ నభిషేకింపవలయు ♦ శుభలగ్నమునన్. ౧౩

క. నరపతిపదమును నంగదుఁ,డు రహిన్ వహియింపఁగాఁ గ♦డుం బ్రీతిని వా
నరులెల్లఁ గొల్చియుండఁగ,లరు గావున నిట్లుచేయు ♦ లలనామణిరో!. ౧౪

క. ఓరుచిరానన! తారా!, యీరీతిం జేయవేని ♦ నీపురినుండం
గోరము సుమ్మీ! యిప్పుడ, వైరులు కపులెల్లఁ బురికి ♦ వచ్చి కడంకన్. ౧౫

క. మనవసతులు తప్పం ద, క్కినదుర్గంబులను నెల్లఁ ♦ గినుకమెఱయఁ గై
కొనుదురు; చేకొనఁగా నే, మనియందువయేని వాలి ♦ యాగ్రహాయుతుఁడై.

సీ. వనచరులను గొంద♦ఱను బురివెడలించె మును వారిలోఁగొంద♦ఱనయమాత్ర
భార్యల నెడఁబాసి♦వందురువారును మఱికొంద ఱితరుల♦మహిళలను స్వ
భార్యలుగా నెంచి ♦ వారిఁ గైకొనియుండువారును వారికై ♦ వాంఛనొందు
వారును జ్ఞాతులౌ ♦ భాస్కరపుత్త్రాదులును రాఁగ వారి♦వలన మనకును

ఆ. సతతసాధ్వసంబు ♦ సమకూడుచునె యుండు, ననిరి; వారలిట్లు♦తనకుఁ బలుక
నంతరం బొసంగ ♦ నయ్యల్పబుద్ధుల, పలుకు లాలకించి ♦ వెలఁది యంత.

క. సురుచిరహాసము తోఁపఁగ, బరికించి స్వబుద్ధివై భ♦వమునకు సరిగాఁ
బరమజ్ఞానముతో వన,చరులార! వినుండు నాదు♦స్వాంతేష్టంబున్. ౧౮ 712

చ. వనచరసింహుఁడై యతుల♦భాగ్యము పొల్పసలార నొప్పు నిం
ద్రునితనయుండు నాప్రియుఁడె ♦ ధూర్తహతుండయి పోవుచుండ నిం
కను సుతుఁడేల? రాజ్యమనఁ♦గా నిఁకనేమిటి? కీశరీరముం
గనినఫలం బిఁకేల? రఘు♦కాంతుని బాణము సోఁకినందునన్. ౧౯ 713

చ. ధరణిఁ బరుండియున్నమహి♦తప్రియుచిత్తుని పాదయుగ్మసం
కరుహసమీప మేను గనఁ♦గా వడినేగెద; నంచుఁ బల్కు దు
ర్భరతరశోకవేగమునఁ ♦ బాఱుచు నేడ్చుచుఁ గంది యంతటన్
శిరము నురంబు నొక్కమొగి ♦ జేతులతో నవిరామభంగిగన్. ౨౦ 714

*తే. మోఁదుకొనుచును బోయె నా♦మేదినిఁ గన;
నట్లు పరుగునఁ బోయి మా♦యావిముఖ్య
దనుజవరులయుద్ధంబులఁ ♦ దమకు నపజ
యంబె యెఱుఁగనివారల ♦ నడచి మించి. ౨౧ 715

సీ. అనిమొన శతముఖుఁ ♦ డతులవజ్రము వైచు పోలికఁ బర్వతం♦బులను వైచు
శూరుఁడై వాతముల్ ♦ సొరిది నొక్కటఁ జేరి నంతటి వేగము ♦ నన్నిమేఘ

---

* హంతారం దానవేంద్రాణాం సమరే ష్వనివర్తినామ్-అనిమా.

ముల పెనుగర్జిత♦ములకు సమానమగా ధ్వనియును శతమఖ♦పౌరుషసమ
పౌరుషంబును గల్గి ♦ వఱలి యొక్కవిధంబు గాఁగ వర్షించి ని♦కామవిరతిఁ
[1]తే. జెందినట్టి మేఘమువలె ♦ నొంది శాంతి
వఱచువారలలోఁ జక్క ♦ నఱచుశక్తి
గలిగి శూరుఁడునయి శూర♦కల్పితాంబ
కమున హతుఁడయి యిలఁబడి ♦ క్రాలువాలి. ౨౩ 716

క. తనపతిని దారఁ గాంచెను, ఘనుఁడాతఁడు మఱియుఁ బలల♦ఖండమునం దా
[2]శను బూని సింహహతమగా, ఘనపంచాస్యంబురీతిఁ ♦ గనఁబడుచుండెన్.

సీ. శౌర్యాదిసద్గుణ♦సంపత్తిచేఁ బూజ్యుఁ డయ్యును సోదరు ♦ నతివఁగొనిన
యఘమున శ్రీరాము ♦ నంబకహతుఁడయి యుండుట సర్వలో♦కోత్తరమయి
యర్చనీయంబయి ♦ యమలధ్వజాలంకృతంబయి విశ్రమా♦ర్థంబు వెలయు
వేదికాన్వితమయి ♦ విషధరవాసకారణమున గరుడప♦రాక్రమమున
తే. నున్మథిత మగుచైత్యము ♦ ట్లుర్వినుండె;
నంతఁ దారయుఁ బతిచెంత ♦ నాయతధను
వూని నిలుచున్నరాముని ♦ వానియనుజుఁ
దనవిభుని సోదరునిని గాం♦చెను సరగున. ౨౫ 718

చ. వనితయు నంత భర్తృరిపు♦వర్గము దాఁటి జవంబు మీఱఁగాఁ
జని రణసీమఁ జంపఁబడి ♦ క్ష్మాస్థలిపైఁ బడియున్నప్రాణనా
థునిఁ గని చెంతకేగి వగ♦తోఁ గని చచ్చె నటం చెఱింగి మూ
ర్ఛను మునిఁగెన్ మహాతురత ♦ క్ష్మాస్థలిపైఁ బడియెన్ శవాకృతిన్. ౨౬

[3]ఆ తరుణి నిదురనొంది ♦ తగ మేలుకొనినట్టు, లపుడు లేచి పతిని ♦ నార్యపుత్ర!
యనుచు జీరి యేడ్చె;♦[4]నంతట మృత్యుపా,శములఁ గట్టఁబడిన♦స్వప్రియుఁ గని.

చ. పెనురవమొప్ప నేడ్చె నిటు ♦ భీరువు శారికవోలె నేడ్చుచున్
దనపతిఁ బిల్చుచున్నయల♦తారను నచ్చట కేగుదెంచి వే
జనకునిఁ గాంచి దీనుఁడయి ♦ సత్త్వముఁ బాసినయంగదుం గనుం
గొని రవిసూనుఁ డాత్మఁగల♦కోపముఁ బాసి [5]విషాదమొందెఁ దాన్. ౨౭

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

1 వర్ధంతం వర్ధతాం భీమం-అనిమూ. 2 శార్దూలే నామిష స్యార్థే మృగరాజం హతం యథా-అనిమూ. శార్దూలేన సింహేన-అని వ్యాఖ్య. శార్దూలశబ్దమునకు వైజయంతినిఘంటువున సింహమర్థమని యున్నది. 3 సుప్త్వేవ పున రుత్థాయ-అనిమూ. 4 సందితం మృత్యుదామభిః - అనిమూ. 5 విషాద మగమ త్కష్టం దృష్ట్వా చాంగద మాగతమ్-అనిమూ. ఇట "నాత్మఁగలకోపముఁ బాసి" యనునది మూలమున లేనిది. ఐన నిది పద్యార్థమును జక్కఁగాఁ బోషించును గాన నిట నుండఁదగినదేయని యెఱుంగునది.

౨౦ - వ సర్గము.

—తార విలాపము.—

క. తారాధీశాననయా, తారయు శ్రీరామదివ్య♦ధనుర్భవదశి యొం
తోరయమున విడువంబడి, ఘోరంబయి యంతకంబు♦ గాఁ బ్రదియునై.

క. పరఁగెడుశరమున హతుఁడై, ధరణిం బడియున్నవిభునిఁ♦ దాఁ గని మిగులం
బరిసరము చేరి పైఁబడి, తరుణియు బాహావ్రుఁ జాఁపి♦ తమిమీఱంగన్. ౧

ఆ. కౌఁగిలించుకొనియెఁ ♦ గరిభంగిఁ బొల్చుచు, వజ్రతుల్యుఁడైన♦వానరేంద్రు
శరసమాభిహతునిఁ ♦ బరశువిచ్ఛేదిత, మూలవృక్షమట్లు ♦ నేలఁగూలి. ౨ 724

క. తనతోఁ బలుకకయుండిన, వనచరపతిఁ గాంచి తార ♦ పరమాతురయై
వనటం దూలుచు శోకిం,చెను వీరాగ్రణివి ప్లవగ♦జిష్ణుఁడవుగదా. ౩ 725

చ. అనిమొన నీదువిక్రమ మ♦హార్యము గాదె తలంప నాయకా!
మనమున నేని వప్పు నొక♦మాఱును జేసియెఱుంగ దీననై
కనఁబడునన్నుఁ జూచి పలు♦కం దలపోయవిదేల? యిప్పుడో
వనచరనాథ! తావకృశులు ♦ పార్థివసత్తము లిట్టు భూస్థలిన్. ౪ 726

క. శయనింపదు నూ! నీవిటు, శయనించు టయుక్త మింకఁ ♦ జాలును లెమ్మా
శయనోత్తమమున నీవిఁక, శయనింపుము భూమినుండఁ ♦ జనునే నాథా!. ౫

తే. నీకు నాకన్న భూమియే ♦ నెమ్మిఁగూర్చు
కాంతయాఁ గద; రాజేంద్ర! ♦ గతవిచేత
నుండవయ్యును నవయస♦మండలిధరఁ
గౌఁగిటం జేర్చియున్నావు ♦ గదలకుండ. ౬ 728

సీ. వీరోత్తమా! నీవు ♦ భూరితావకధర్మ, మాహాత్మ్యమున స్వర్గ♦మార్గమందుఁ
గిష్కింధవలెఁ బరి♦కీర్తనీయంబగు మఱియొకనగరంబు ♦ నెఱిఁ దగంగ
నిర్మించుకొనినట్లు ♦ నిశ్చయంబుగఁ దెలియంగవచ్చెడుఁ గాన ♦ నవలఁ జనఁగఁ
దలఁచితి వీవు ని♦ర్మలరీతిఁ బొల్చుచు మధుగంధముల మీఱు♦మహితవనము

తే. లందు మముఁగూడి తగునను♦యంబులందు
సలుపుచుండిన కేళుల♦నమయఁ జేసి
తివిగదా!; హరియూథప♦తివి బలాఢ్యుఁ
డవుగదా! యిట్టినీవు త♦నువును వదల. ౭ 729

క. నేనివు డానందంబును, గానను మఱియొక్కతఱిని ♦ గానీ నిన్నుం
గానఁ జనునన్న యాశయు, మానసమున లేదుగాదె ♦ మహితవిచారా!. ౮

క. కనుకన్ దుఃఖమహార్ణవ,మున మునిఁగితి; నీవు బాణ♦మున నిహతుఁడవై
కనుమూసి ధరణిఁగూలఁగఁ, గనులంజూచియును నాదు♦కఠినహృదయమున్.

క. వగపెల్లున వేయిగ నిదె, పగులక యున్నయది కానఁ ♦ బాషాణంబే
యగునని చెప్పంజను నో, యగధైర్యా! యనుజభార్య♦యగు రుమ నీవున్.

తే. అపహరించితి వాతని ♦ నతికఠినతఁ, బురము వెడలంగ నడచితి ♦ వరయ దాని
ఫలమె నీకును నిప్పుడు♦గలిగెఁగాదె?, వనచరేశ్వర! నీహిత♦మును దలఁచుచు.

క. హితములు వల్కితి నప్పుడు, హితభాషిణి నంచు నెఱుఁగ♦కే నను నీ వ
జ్ఞత దూషించితివిగదా!, మతిమంతా! వీరలభ్య♦మంజులపదమున్. ౧౨ 734

క. కరగతము చేసికొంటివి, సురపురి యౌవనవిలాస♦శుభరూపములన్
స్వరతంత్రంబుల నేర్పునఁ, బరఁగినయచ్చరల మదులఁ ♦ బ్రమథించెదునా!. ౧౩

[1]చ. ఒరులకుఁ జిక్కనట్టి మహి♦మోన్నతి మించినవాని నిన్ను ని
ర్భరబలసంపదన్ వివశు ♦ వారకచేయుచు నంతఁబోక సో
దరవశమొందఁ జేసినది ♦ తావకజీవితమృత్యురూపమై
పరఁగినకాలమే సుము! ధ్రు♦వంబిది యెవ్విధినైనఁ జూచినన్. ౧౪ 736

క. మును దుఃఖమే యెఱుంగక, మనమున సంతోషములర ♦ మనుదాననె యి
య్యును వైధవ్యంబున దీననౌచు వగనొందఁగలను ♦ నాథా! యింకన్. ౧౫

సీ. వీరుఁడై మఱిసుకు♦మారుఁడై సుఖమొందనర్హుఁడై యున్నయీ♦యంగదుండు
నీచేతఁ బ్రీతిచే ♦ నిత్యోపలాలితుం డగుచుండు నికమీఁద ♦ నవనిఁ బిన్న
తండ్రి సుగ్రీవుండు ♦ దారుణక్రోధాభిమూర్ఛితుండయి క్రూర♦ముగఁ గనంగ
నే దేశమందునో♦యేమియుఁ దోఁపక నశియించుఁగాదె? యో♦నాథ! యనుచుఁ

తే. బలికి వచ్చినయంగదు ♦ లలనచూచి
ధర్మవత్సలు నినుఁగన్న♦తండ్రి దర్శ
[2]నీయు నిప్పుడె చూడుమా ♦ నాయనా! యిఁ
కను జనకుఁ జూడ నెవ్విధిఁ ♦ గాదు నిజము. ౧౬ 738

[3]చ. అని పతిఁ గాంచి దూరగత♦మానగరంబున కేగ నీవు వాం
ఛను గొనియున్నవాఁడవు వి♦శాలభుజా! సుతరత్నముం గరం
బునఁ దెమలించి మస్తకము ♦ మూర్కొని యూఱడిలంగఁ బల్కి మిం
కను వచియింపఁగాఁ దగిన♦కమ్రమృదూక్తులఁ జెప్పుమా! దయన్. ౧౭ 739

---

1 కాలో నిస్సంశయో నూనం జీవితాంతకరస్తవ, బలాద్యేనావపన్నోసి సుగ్రీవస్యావశో వశం-అనిమూలము. 2 దుర్లభం దర్శనం వత్స తవ తస్య భవిష్యతి - అనిమూలము. ఎవ్విధిఁగాదు నిజము-అనుదానిని రసపుష్టిచేయఁగలదనుతలంపున హెచ్చుగాఁ జేర్పఁబడినది. 3 సా సమాసాద్య భర్తారం పరిష్వజత భామినీ, ఇషుణాభిహతం దృష్ట్వా వాలినం కుంజరోపమం-అనుశ్లోక మధిక పాఠముగా నిటఁ జేర్పఁబడినది. ఇది ప్రకృతార్థబాధకమని గోవిందరాజమహేశతీర్థులు వ్యాఖ్య చేయక వదలిరి. నేను నట్లే వదలితినని తెలియందగు.

సీ. అనపరాధిని నన్ను ♦ ననిసేయువానిని జంపి రాముండు జన♦సమ్మతముగు
వీరకార్యముచేసె ♦ నారాఘవుండు రవిపుత్రునియొదుటం దాం ♦ బూనినట్టి
శపథంబు నెఱవేర్చె ♦ నరగ ఋణంబును బాసినాండయ్యె ♦ నీసమయము
నందనిపల్కు య♦ర్కాత్మజుం గని యిదే సుగ్రీవ! నీవైర♦శుభచరితుండు
తే. నీకు నన్న హతుండయ్యె ♦ నీదుకోర్కు
లను నిండం దీర్చుకొమ్ము రు♦మను గ్రహింపుం
గలవు నిష్కంటకంబగు ♦ కపులరాజ్య
మే దిగులు లేక హాయిగా ♦ నేలుమింక. ౨౦ 740

క. అనిపలికి మరల వాలిం, గని వానరనాథ యిట్లు♦గా నేడ్చెదున
న్ననుకంపం బిలిచి పల్కవ, ననునయ మొందంగం జేయ ♦ వదియేమొకటా.

క. కనుమా యిదె నీభార్యలు, వనటం గుందుచును నిటకు ♦ వచ్చినవా శ్రీ
వనితలం బెక్కండ్రను నొక్కనిముసమైనను గనంద♦గదె ప్రాణేశా!. ౨౧

క. అని తారయేడ్వంగా విని, వనచరపతిభార్యలెల్ల ♦ వగం గుందుచు నా
తనిసుతు నంగదు దీనుని, గని కౌంగిటం జేర్చుకొనుచుం ♦ గడుదైన్యమునన్.

క. విలపించి రిట్లు తారయు, పలుగాం గలవారలెల్లం ♦ దపనీయమహో
జ్జ్వలచార్వంగద! శౌర్యను,విలాసబాహూ! మహాత్మ ♦ విమతహర! యిదే.

చ. తనయుని నంగదు న్విడిచి ♦ తద్దయు దూరమునందు నున్న దే
శనివసతిన్ మదింగొనుచుం ♦ జాల శరత్తులు కాపురంబుచే
యను జననేలపోయెదు! ప్రి♦యాత్మజు సద్గుణజాలమందు నీ
కును సరివచ్చువాని విడి ♦ గొబ్బునం బోవుట యుక్త మెట్లగున్. ౨౩ 745

[1]చ. మనమున కింపుంగూర్పం దగు♦మంజులరూపము గల్గునో ప్రియా
తనయుని నంగదాఖ్యు నను ♦ దారుణకీర్తిని వీడి దూరమా
జనపదమందునుండుటకు ♦ స్వాంతమునం దొగి నిశ్చయించి పో
వను బయనంబు చేసితివె ♦ పల్కుము నే యపరాధ మేము చే
సినయది యున్నదో కరుణం ♦ జేకొని కావుము సైపు దానినిన్. ౨౪ 746

చ. అనితరశక్తి! దీర్ఘభుజ ♦ యాత్మనెఱుంగక యప్రియంబు దే
నినయినం జేసియున్న నిట ♦ నీపదయుగ్మముసోంక నాశిరం
బును వమిం వంచి మ్రొక్కెదను ♦ భూరితరంబగుతప్పయైన దా
నిని క్షమియింపంగావలయు ♦ [2]నేర్పన నిట్టిదె కాదె నాయకా!. ౨౫ 747

1 ఇటం బైపద్యార్థమే మరలం జాలభాగము చెప్పంబడినది. ఇది మూలానుసారమే కాని స్వకల్పితము గాదని యెఱుంగవలయు. 2 నేర్పననిట్టిదె కాదె-అనునిది వసహోషకమని చెప్పంబడినది.

తే. అనుచు విలపించె నిట్లనిం♦ద్యాంగిమైన
తార వానరకాంతలు ♦ దైన్యమొంది
యేడ్చుచుండిరి; తార క♦పీశుఁ డున్న
కడనె ప్రాయోపవేశంబుఁ ♦ బూననెంచె. ౨౬ 748

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

---

౨౧ - వ సర్గము.

హనుమంతుఁడు తార నోదార్చుట.

చ. తనపతిపాదపద్మముల♦దాపున భూమిని ద్రెళ్లి యంబరం
బును విడనాడి భూమిఁ బడి ♦ భూతి దొరంగినతారవోలె నొ
ప్పినయుల తారదగ్గరకు ♦ వెళ్లి హరిప్రజముఖ్యుఁడైనయా
హనుమ వచించె దుఃఖమును ♦ నార్పెడుపల్కుల మెల్లమెల్లనన్. ౧ 749

[1]సీ. ప్రతిప్రాణియును స్వక♦ర్మములవాసనలను బట్టి జ్ఞానాజ్ఞాన♦భవములయిన
యట్టిశుభాశుభా♦త్యాయతకర్మ్ములకును ఫలంబులై ♦ ప్రకటములగు
సుఖదుఃఖములఁ బొందు♦చుం బుట్టుచును జచ్చుచుండునుగాని మ♦ఱొక్కరీతి
నితరునిచే మంచి♦యేఁ జెడ్డయేనియుఁ గలుగదు తానె యాఁ ♦ గారణంబు

ఆ. ఎట్టికర్మమున న♦దెట్టిలోకము నేనుఁ
బొందఁగలనో యనుచుఁ ♦ బొగులవలసి
యున్నదాన వీవె ♦ యొగి నినుఁ గూర్చియే
యిట్టిసీవితరుని ♦ నెవనిఁగూర్చి. ౨! 750

[2]క. వనితా! శోకించెద వీ,వును దీనతనొందియుందు♦వుగదా మఱి దీ
నుని నెవనిగాంచి జాలిం, గనియెదవో చెపుము వగకుఁ ♦ గారణ మిచటన్. ౨౪

క. తనువిది బుద్బుదతుల్యము, వనజాక్షీ! యందఱట్టి♦వరుసను దమవౌ
తనవులఁ దగియుందురుగా,వున నెవ్వనిఁ జూచి వగను ♦ బొందనెవనికొ. 3

క. కొమరుఁడు నీకుండుట సహ,గమనము చేయంగరాదు♦గా యంగదునిన్
మమతం బోషింపందగుఁ, బ్రమదా! యిఁకముందుఁ జేయ♦వలసినహితముల్.

చ. మనమున నెంచఁగాఁదగును; ♦ మానిని పాండితిఁ గన్నదానవై
తనరుదుగాదె భూతసము♦దాయగతాగతముల్ స్థిరత్వముం
గనని వెయాట తెల్లమగుఁ♦గాదె శుభంబగుప్రేతకృత్యమున్
బొనరుపఁగాఁదగున్ వగను ♦ బొందుచు నేడ్చుట మానఁగాఁదగున్. ౫ 754

---

[1] ఇది మూలవిరుద్ధము కాదు. మూలమున సంగ్రహముగ నున్నయర్థ మిట విస్తృతమని మాత్రము గ్రహించి మన్నింపఁదగు. 2 శోచ్యాశోచసికం శోచ్యం దీనం దీనానుకంపసే-అనిమూలము.

సీ. హరిసహస్రములకు ♦ నయుతలక్షల కర్బుదములకు నధిపుగా ♦ నమరియున్న
కపులకు భాగముల్ ♦ కల్పించి మనుగడ గలుగఁ జేయుచున్న ♦ యామహాత్ముఁ
డీవాలి మరణించె ♦ నిప్పుడు తాఁ జేసికొన్నపుణ్యఫలాళి ♦ ననుభవింపఁ
బోయియుండఁగ నీవు ♦ పొగులుట తగదింక శాస్త్రములం జక్కఁ ♦ జదివి వాని
ఆ. తత్త్వముల నెఱింగి ♦ తగ సామదానక్షమాదులం దగుచు ♦ మహితధర్మ
మును జయించినట్టి ♦ మనుజులకుం దగు, పుణ్యలోకములకుఁ ♦ బోయె వాలి.

చ. కనుకనె యాతనిన్ గుఱిచి ♦ కామిని! యిక నొందరాదు నీ
తనయున కీకపీశము ♦ దాయమునంతటి కీవె దిక్కుగా
వునఁ గపిభల్లరాజ్యములు ♦ పొందుగ నీవను దిక్కుగల్గియే
తనరుచునుండు నీరగను ♦ దగ్ధయుఁ డాపము నీవు మెల్లనన్. ౮౪ 756

ఆ. నీదుసాయముననె ♦ నీసుతుఁ డంగదుం
డీకపీంద్రరాజ్య ♦ మిప్పుడేలుఁ
గాక యెందుకొఱకుఁ ♦ గా సంతతియుఁ గనఁ
బడినదయ్యెఁ జేయ ♦ వలయు నేదొ. ౮౫ 757

ఆ. అట్టి యూర్ధ్వదైహి ♦ కామలకృత్యంబు,లను యథోక్తములుగఁ ♦ దనయుచేత
వాలికిప్డు చేయఁ ♦ బడునట్లు చేయుమిా, యిపుడు చేయఁదగిన ♦ దిదియె సుమ్మీ.

క. వనచరపతి సంస్కారము, గనఁజేయుము రాజ్యమందు ♦ ద్వారపతిగా నీ
తనయుని నభిషేకింపుము, వనితా! సింహాసనముచె ♦ బరఁగుకుమారున్. ౧౦౫

క. కనుఁగొనినప్పుడు శాంతిం, గనఁగల్గుదు నీవటంచుఁ ♦ గాంతమనము శాం
తిని గనఁబల్కెను దారవి,భుని దుఃఖముచేత మిగులఁ ♦ బొగులుచు నంతన్.

క. హనుమంతునివాక్యములన్, విని పలికెన్ దనదుమాట ♦ వినఁగాఁ గాంక్షిం
చి నిలిచినయతనితో నా, తనిమాటల కుత్తరముగఁ ♦ దగినవిధమునన్. ౧౭

చ. తనయులు సద్గుణాఢ్యులు శ♦తంబులు నంగదతుల్యు లొక్క ప్ర
క్కను, హతుఁడై పరాక్రమము ♦ గ్రాలెడుమేటియు నైన యిమ్మహా
ఘనుని సుఖాలయంబయిన ♦ కౌఁగిలి యొక్క దెసం జెలంగ నా
కును బతి కౌఁగిలింతయె త♦గున్ సతతం బధికంబుగాఁ గపీ. ౧౩ 762

సీ. పతికి సంస్కారంబుఁ ♦ బాటించి యంగదు నభిషిక్తుఁగాఁ జేయు ♦ మంటివీవు
కార్యములన్ వీనిఁ ♦ గడఁగి చేయుటకు స్వాతంత్ర్యము గలిగిన ♦ దానఁగాను
వాలికిఁ బిదప నర్వంబును నెఱవేర్పఁ బినతండ్రి సుగ్రీవుఁ ♦ దనఘుఁ డర్హుఁ
డగు హరిసత్తమా! ♦ యంగదువిషయమై యోజింప నర్హత ♦ నొందుదాన
తే. నేనుగాఁ దలపోసితి ♦ వీనియతని
కైకొనన్ రాదు కొమరునిఁ ♦ గాచుపనికిఁ

[1]దండ్రియే యిష్టుఁడగుఁ గాని ♦ తల్లి బంధు
వెంతమాత్రము గాదని ♦ యెఱుఁగవలయు. ౧౫ 763

చ. తనపగవానికే యెదురు ♦ తానయిపోరి శరీర ముర్వి నీ
యనిమొనవీడి వీరశయ ♦ నాదరుఁడై పడియున్న యామహా
త్మునిశయనంబె నాకు నగుఁ ♦ దోఁపదు నావిభునాశ్రయంబుక
న్నను నిహమందుఁ బైనను గ ♦ నంగను నెక్కువ యొండు మారుతీ!. ౧౬ 764

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౨౨ - వ సర్గము.

వాలి తెలివినొంది కర్తవ్యముఁ దెలుపుట.

క. చనుచున్నప్రాణపంచక, మున వాలియు నూర్పుగములఁ ♦ బుచ్చుచు మెలమె
ల్లన నాలుగుదిక్కులనుం, గనుచుఁ దొలుదొల్తనుజుఁ ♦ గనెఁ దనయయుతున్.

చ. వనచరకుంజరుండయిన ♦ వాలి జయంబును గాంచియున్న యా
యనుజునిఁ జూచి యెంతయును ♦ వ్యక్తములౌ పలుకుల్ తగంగ ని
ట్లనియెను స్నేహయుక్తముగ ♦ నల్లనఁ జెంతకుఁ బిల్చి; తమ్ముఁడా!
నిను వనభూమికిన్ దఱిమి ♦ నీసతిఁ గైకొని నిర్భయంబుగన్. ౨౫ 766

తే. పాపమొనరించితినని నా ♦ పై నఘంబు
నెన్నకుము, భావికాలమం ♦ దిట్టిఫలము
గలుగవలసియె యున్నది ♦ గాన నాదు
బుద్ధికిన్ మోహము దయించి ♦ పూన్కి మెఱయు. 3 767

క. బలమలర లాఁగి కృత్యం, బుల నాచే నిట్టివానిఁ ♦ బొందుగఁ జేయిం
చె లలి నటంచుం దెలియుము, పలుకొక్కటి వినుము వత్స! ♦ బరవస మలరన్.

క. మనకిర్వురకున్ రాజ్యం, బున గల్గెడుసుఖము తోడఁ ♦ బుట్టుల కుండం
గనగు హితంబును నొక్కట, దసరం గూడదని తలఁచె ♦ దైవం బనుచున్.

[2]చ. మనమున నెంతు దైవగతి ♦ మానదు తప్పక యట్లెయౌను నేఁ
జనియెద నిప్పుడే యముని ♦ సద్మముఁ జేరఁగ నీవు చక్క నీ
వనచరరాజ్యముం గొనుచుఁ ♦ బాలనచేయుము ప్రాణరాజ్యముల్
ఘనతరసంపదల్ భువిని ♦ గల్గిన నాదగునచ్ఛకీర్తియున్. ౨౫ 770

క. నను వదలి పోవుచున్నవి;, వనచరనాథా! తగం బ్ర ♦ పంచము విడువం
గను దగు నీసమయంబున, ననుమానము లేక చెప్పు ♦ నట్టి మదుక్తుల్. ౬౫

---

1 పితాహి బంధుః పుత్రస్య నమాతా హరిసత్తమ-అనియు. 2 మా శుచ్యదైవాద్గచ్ఛంతం విద్ధి వైవస్వతక్షయమ్-అనియు. క్షయ మనఁగా గృహము.

ఆ. అనుసరించియట్లె ♦ యొనరింపఁ గష్టము,గాఁగఁ గానఁబడినఁ ♦ గాదనకయె
వానిఁ జేసితేని ♦ వలయు నీయంగదుఁ, డనయము సుఖవృద్ధి ♦ నంది పెరిగె. ౭

క. వినుమా! సుఖముల కష్టం, బనయంబగు, వయసునందు ♦ నడచినబాలుం
డనవచ్చుఁగాని బుద్ధిం,గన బాలుఁడు గాఁడు వీఁడు ♦ ప్రాజ్ఞలి నివటన్. ౭½

తే. బాష్పపూర్ణాస్యుఁడై యడె ♦ పడియె యున్న
వాఁడు వానిని జూడుమా ♦ వీఁడు నాకుఁ
బ్రాణములకంటెఁ బ్రియుఁడయి ♦ వఱలు నీవు
కన్నకొడుకని పేనిఁ ♦ గావలయు. ౮½ 774

సీ. నేనేగుచున్నాఁడఁ ♦ గానఁ దండ్రియులేనికొఱఁతచే నీతఁడు ♦ కుందకుండ
నన్నివిధంబుల ♦ నరసి పెనిం గావవలయు నోవనచర♦వర్య, వీని
కిఁకమీఁద నాపలె ♦ నేమిగోరినవాని నెల్లనిచ్చుచుదాత ♦ వెల్లవేళలఁ
బోఁదోలి కాపాడఁ♦బూనుకకుఁడవు భయములు గల్గ న♦భయము నొసఁగు
ఆ. వాఁడ వీవెకాక ♦ వసుధ మఱెవ్వఁడు, గలఁడు? క్రియుతుఁడయి ♦ క్రాలుతార
కొమరుఁ డితఁడు విక్ర♦మమున నీసాటియై, దనుజులనువధించు♦తఱినిబూని.

క. నీముందునిలువఁగాఁ గలఁ, డీసుత్పుతుఁ డంగదాఖ్యుఁ ♦ డెన్నఁగ నిపు డు
ద్దామవయస్కుఁడు నై, భీమాయతబలుఁడు నగుచుఁ ♦ బెంపొందుఁజుమీ.

క. అతిజవనంతుఁడు గావున, నితఁ డని మొన విక్రమంబు♦నే నెఱుపుచు ను
ద్ధతిమీఱఁ దనకుఁ దగుకృ,త్యతతులఁ గావింపఁగలఁడు ♦ హరికులనాథా!. ౧౨

సీ. వినుము సుషేణుని♦తనయ యాతార సూక్ష్మార్థనిశ్చయముల♦యందు భావి
వివిధాపకలయందు ♦ సువిహితబుద్ధియై తనరుఁ జుమ్మా! యాని♦తంబిని యొక
యాశయంబును జెప్ప♦నదియట్లయగుఁగాని మార్పునొందదు గాన♦మాన కీమె
చెప్పినయట్టులే ♦ చేయఁగా వలయును సంశయమొందఁగాఁ ♦ జనదు నీవు
తే. రామకార్యమునందుమా♦త్రము విశంక
నొందకప్పుడె పూనిక ♦ నొనరుపఁదగుఁ
జేయవేని యధర్మంబు ♦ చేకురుటయె
కాక యవమానితుండయి ♦ కరుణవీడి. ౧౪½ 775

క. నినుఁ జంపుఁ జుమ్ము రాముఁడు, వనచర! దేవేంద్రదత్త♦భర్మాంచితమా
లను దీని నిపుడె కొనుమా, ఘన తేజఃకలితమగుచుఁ ♦ గ్రాలెడునిదియున్.

క. నే మృతినొందిన నవ్వల, నీమాలిక యసమకాంతి♦హీనతఁ గనుఁ జూ
నే మృతినొందకమునుపే, తాఁ సురసనఖాత్మజన్మ ♦ తగఁ గైకొనుమా!. ౧౬

చ. అనియిటు వాలిపల్కుటయు ♦ నయ్యనసూనుఁడు భ్రాతృసౌహృదం
బునఁ బ్రనుదంబు వీడి వగఁ♦బొంది తమోగ్రసితాబ్జబింబ మ

ట్లనుదితకాంతివక్త్రుఁడయి ♦ యార్తిని గుందె; నవంతరంబ య
[1]వ్వనచరనాథునాజ్ఞ గత♦వైరుఁడు గావున సూర్యపుత్రుఁడున్. ౧౭౪ 781

చ. అనుమతుఁడై సువర్ణమయ♦మై తగుమాలికఁ దా గ్రహించె వే
వనచరరాజు వాలి తన♦భర్మమయంబగు నైంద్రమాల న
య్యనుజున కిచ్చి మృత్యుముఖ♦మందుఁ జొరంబడనున్నయట్టిఁడౌ
తనకుఁ బురస్థలి న్నిలిచి ♦ తద్దయుఁ దూలెడుపుత్త్రు నంగదున్. ౧౯ 782

[2]చ. కనుఁగొని పల్కెఁ స్నేహమునఁ ♦ గాలము దేశమెఱింగి యప్రియం
బును బ్రియముం దలంచుకొని ♦ భూపతి పల్కినయేని యప్రియం
బును బ్రియమట్లు లోర్చుకొని ♦ పూనిక దుఃఖమునందు శర్మముఁ
ఘనతరశర్మమందును వ♦గన్ సహియించుచుఁ బిన్నతండ్రికే
యనిశము లోనుగాఁ దిరుగు ♦ మర్భక! నే మృతి నొంద నవ్వలన్. ౨౦ 783

క. ఆయతబాహూ! నే నో, నాయన! దన్నితినో లాల♦నముల నటులనే
నాయనుజుఁడు సుగ్రీవుఁడు, నాయట్లే నిన్ను లాల♦నంబులఁ దనుపున్. ౨౦౪

[3]క. కనుక న్నాయెడలను నీ, వనయము వర్తించినట్లె ♦ యాతనియెడలన్
దనువెల్లఁ గన్నులుగ నా, తనయా! వర్తింపుచుండఁ ♦ దగు నేమఱకే. ౨౧

క. అరిసూదన! సుగ్రీవుని, యరిసంగతినున్నపురుషు ♦ నరయు మితని కే
పురుషుఁడు శత్రువో యతనిన్, బరికింపుము చేరఁబోకు ♦ వారల నెపుడున్.

తే. నీకుఁ బ్రభువగుసుగ్రీవు ♦ నిఖిలకార్య
ములను నాసక్తి గలిగియొ ♦ వలయుఁ జేయ
నింద్రియములకు లోఁబడ♦కేమెలఁగుము
పతికి నాజ్ఞానువర్తివై ♦ పరఁగు మింక. ౨౨ 787

క. అతిమైత్రియు నప్రణయము, క్షితి దోషతమంబులనుచుఁ ♦ జిత్తమునఁ దలం
చి తగన్ వానిన్ వదలుము, [4]సుత! మధ్యమతన్ మెలంగు♦శుభగుణనిలయా!

వాలి పరలోకమున కేగుట.

చ. అని వచియించి యంతట న♦హార్యశరోత్తమపీడితాత్ముఁడై
కనులకుఁ జీఁకటుల్ గలుగఁ♦గా దశనంబులు పైకి వచ్చి భీ
తిని గలిగించునట్లుమరఁ ♦ దెప్పునఁ బ్రాణములం ద్యజించె; నం
త నచటివానరోత్తములు ♦ తన్మృతికై విలపించి రొక్కటన్. ౨౮౪ 789

---

1 తద్వాలివచనాచ్ఛాంతః - అనిమూలము. 2 దేశకాలౌ భజస్వాద్య క్షమమాణః ప్రియాప్రియే, సుఖదుఃఖసహః కాలే సుగ్రీవవశగో భవ-అనిమూలము దీనియర్థమే పద్యమున నిట విస్తృతము. 3 తనువెల్లఁ గన్నులుగ-అనునది జాగరూకత యనునర్థము నిచ్చును. 4 తస్మాదంతరదృగ్భవ-అనిమూలము. మధ్యమభావ మవలంబ స్వేత్యర్థః-అని వ్యాఖ్య.

క. వనచరులున్ హరియూథపు, లనూనముగ నేడ్చి రిట్టు ♦ లని; రిత్తతి నే
వనచరనాథుఁడు మృతిఁ గనఁ, గ నగర మిది శూన్యమైన ♦ కరణిఁ దనరెనే. ౨౫

తే. పర్వతోద్యానకానన ♦ పటలమెల్ల
శూన్యముగ నయ్యె వానర ♦ శూరుఁ డితఁడు
హతుఁడయిన వానరోత్తము ♦ లమలకాంతి
హీనులుగ నైరి చెప్ప నిం ♦ కేమిగలదు ౨౬ 791

చ. వనచరనాయకుండు గతి ♦ వైభవమొప్పఁగఁ బోవుచుండ నా
తని గతివేగఘాతమున ♦ దారుణకాననముల్ వనంబు లో
య్యన సుమయుక్తి నామహితు ♦ నాకృతిమీఱఁగ వెంబడించు నే
ఘనుఁ డెవఁ డిప్పుడట్టిదగు ♦ కార్యముఁ జేయఁగఁ జాలు నక్కటా! ౨౭ 792

సీ. ఆయతభుజుఁడు మ ♦ హాత్ముఁడా గోలభగంధర్వతో డ నీ ♦ ఘనుఁడు వాలి
దశపంచవర్షముల్ ♦ దారుణయుద్ధంబు గావించె సందులే ♦ కయె చెలంగి
నది రేయిపగలను ♦ నట్టిభేదము లేక, తగనంత షోడశా ♦ బ్దమున నతని
వధియించె దుష్టుఁడా ♦ వైరి నిర్విధిఁ జంపి దంష్ట్రాకరాళవ ♦ క్త్రంబు చెలఁగ
ఆ. మాకు నభయమిచ్చె ♦ నీకడిందిబలుండు, బవరమందుఁ జంపఁ ♦ బడియె నెట్టు
[1]లిప్పుడనుచు నేడ్చె ♦ రెల్ల; రప్పుడు సింహ, మున్న గోప్రవనిని ♦ నుగ్రభంగి.

క. గోపతి వధింపఁబడఁగా, గోపటలము భీతినొంది ♦ కుందుపగిది గా
నాపాకవైరితనయుం, డీపగిది వధింపఁబడఁగ ♦ నెల్లకపివరుల్. ౩౦ 794

[2]తే. రాముఁ డున్నవనంబున ♦ నేమియేని
సుఖముఁ గానక మిక్కిలి ♦ స్రుక్కి రంతఁ
దార మృతుఁడయియున్న భ ♦ ర్తముఖమట్టె
కనుచు దుఃఖార్ణవంబున ♦ మునిఁగి యపుడు. ౩౨ 795

క. తరుసంగతిఁ గనులత యా, తరువొగి ఛేదింపఁబడఁగఁ ♦ దా క్షితిఁబడు న
ట్లురవడి వాలిని గౌఁగిటఁ, గరము నమిం జేర్చుకొనుచు ♦ ధరాస్థలిఁ బడియెన్.

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

వాలి మృతిం గని తార విలపించుట.

క. వనితామణి యంతట న,వ్వనచరవరుఁడైన వాలి ♦ వదనముఁ దమి మూ
ర్కొని యీలోకము విడిచియె, చనినట్టిపతిం దలంచి ♦ సరగ వచించెన్. ౧

[3]క. వీరా! నాపలుకుల్ విన, కిరీతిని గ్రావయుక్తి ♦ నెంతో కఠినమౌ
ధారణి నిట ననమస్థలి, ఘోరగతిఁ బరుండినావె ♦ కూడున నీకున్. ౨ 797

---

1 వనేచరా స్సింహయుతే మహావనే యథాహి గావో నిహతే గవాంపతౌ-అనిమూ. 2 సింహస్థానీయో రామః-అని వ్యాఖ్య. 3 ఉపలోపచితే వీర సుదుఃఖే వసుధాస్థలే-అనిమూ.

క. వనచరులున్ హరియూథపు, లనాథముగ జేసి యిట్టు ♦ లని; రిత్తజీ నే
వనచరనాథుఁడు మృతిఁగనఁగ నగర మిది శూన్యమైన ♦ కరణిఁ దనరెనే. ౨౭
తే. పర్వతోద్యానకానన ♦ పటలమెల్ల
శూన్యముగ నయ్యె వానర ♦ శూరుఁ డితఁడు
హతుఁడయిన వానరోత్తము ♦ లమలకాంతి
హీనులుగ నైరి చెప్ప నిం ♦ కేమిగలదు ౨౮ 791
చ. వనచరనాయకుండు గతి ♦ వైభవమొప్పఁగఁ బోవుచుండ నా
తని గతివేగఘాతమున ♦ దారుణకాననముల్ వనంబులో
య్యన సుమయుక్తి నామహితు ♦ నాకృతిమీఱఁగ వెంబడించు నే
ఘనుఁ డెవఁ డిప్పుడట్టిదగు ♦ కార్యముఁ జేయఁగఁ జాలు నక్కటా! ౨౯ 792
సీ. ఆయతభుజుఁడు మ ♦ హాత్ముఁడా గోలభగంధర్వుతోడ నీ ♦ ఘనుఁడు వాలి
దశపంచవర్షముల్ ♦ దారుణయుద్ధంబు గావించె సందులే ♦ కయె చెలంగి
నది రేయిపగలను ♦ నట్టిభేదము లేక, తగనంత షోడశా ♦ బ్దమున నతని
వధియించె దుష్టుఁడౌ ♦ వైరి నివ్విధిఁ జంపి దంష్ట్రాకరాళవ ♦ క్త్రంబు చెలఁగ
ఆ. మాకు నభయమిచ్చె ♦ నీకడిందిబలుండు, బవరమందుఁ జంపఁ ♦ బడియె నెట్టు
[1]లిప్పుడనుచు నేడ్చి ♦ రెల్ల; రప్పుడు సింహ, మున్నగొప్పవనిని ♦ నుగ్రభంగి.
క. గోపతి వధింపఁబడఁగా, గోపటలము భీతినొంది ♦ కుందుపగిది గా
నాపాకవైరితనయుం, డీపగిది వధింపఁబడఁగ ♦ నెల్లకపివరుల్. ౩౦ 794
[2]తే. రాముఁ డున్నవనంబున ♦ నేమియేని
సుఖముఁ గానక మిక్కిలి ♦ స్రుక్కి రంతఁ
దార మృతుఁడయియున్న భ ♦ ర్తముఖమట్టె
కనుచు దుఃఖార్ణవంబున ♦ మునిఁగి యపుడు. ౩౧ 795
క. తరుసంగతిఁ గనులత యా, తరువొగి ఛేదింపఁబడఁగఁ ♦ దా క్షితిఁబడు న
ట్లురవడి వాలిని గౌఁగిటఁ, గరము నమిం జేర్చుకొనుచు ♦ క్ష్మాస్థలిఁ బడియెన్.

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

వాలి మృతిం గని తార విలపించుట.

క. వనితామణి యంతట నవ్వనచరవరుఁడైన వాలి ♦ వదనముఁ దమి మూ
ర్కొని యీలోకము విడిచియొ, చనినట్టిపతిం దలంచి ♦ నరగ వచించెన్. ౧
[3]క. వీరా! నాపలుకుల్ విన, కీరీతిని గ్రావయుక్తి ♦ నెంతోకఠినమౌ
ధారణి నిట ననమస్థలి, ఘోరగతిఁ బరుండినావె ♦ కూడున నీకున్. ౨ 793

---

1 వనేచరా స్సింహయుతే మహావనే యథాహి గావో నిహతే గవాంపతౌ-అనిమూ. 2 సింహస్థానీయో రామః-అని వ్యాఖ్య. 3 ఉపలోపచితే వీర సుదుఃఖే వసుధాస్థలే-అనిమూ.

[1]చ. వనచరనాథ! నీకుఁ బ్రియ♦భామిని భూమియె యంట నిక్కమా
ననుఁగని మాటలాడక య♦నంతను గౌఁగిటఁ జేర్చి పండియుం
టను గనుఁగొన్నఁ దోఁచె నిటు ♦ నన్నును మీఱియె భూమి కూర్మినిం
గనియెను; వీరవర్యుఁడవు ♦ క్ష్మాస్థలి సాహసికప్రియుండవై
తనరుదు వీవు నిన్ను ననిఁ ♦ దాఁకి పరాజయమందినట్టి యా
యినజుని కిట్లు చిక్కితివె ♦ యాతఁడె యిప్పుడు విక్రమాఢ్యుఁడ
య్యెనె విధికృత్య మిద్ది యిఁక ♦ నేమనవచ్చును దీనినోర! నిన్
ఘనబలు భల్లవానరని♦కాయము గొల్చుచు నున్న దెంతయున్. ౪౧ 799
ఉ. వీరలరోదనధ్వనుల, ♦ వీతగతిన్ వగనొందు నంగద
స్ఫారవిలాపనాదమును ♦ సాధ్వినినైన తగు నాదు రోదనం
బారసి చక్కఁగా విని య♦హార్యబలాఢ్య! మహాత్మ! లేవకీ
ధారణిపైఁ బరుండు టిది ♦ ధర్మమె! యేమన నేర్తు నిన్నిఁకన్. ౪౨ 800
చ. మునుపరులన్ వధించి చల♦ముం దగ నెందుఁ బరుండఁజేసి తో
వనచరనాథ! శౌర్యగుణ♦భాసుర యిప్పుడు వీరశయ్య దా
నినె బవరంబునందు మృతి♦నింగని పొందితివీవు సంగరం
బున ననురక్తినిన్ మిగులఁ ♦ బొందెద వీ వటుగాన నీకనిన్. ౪౩ 801
చ. మరణము సంభవించినది ♦ మాన్య! భవద్బలమున్ గుయుద్ధమం
దరయక వెల్లడింప వటు♦లౌట మహాపరిశుద్ధమయ్యె స
త్పరినుతిఁ గాంచె నీకులము ♦ బాహుబలాఢ్య! సమీకసమ్మదా
గురుతరమానదా! సతిని♦గూడనె తోడ్కొనిపోవ కీగతిన్. ౪౪ 802
[2]తే. నను ననాథను నొక్కదా♦నినిటు డించి
పోయితివె పండితుండిఁక ♦ భూమియందుఁ
గన్య శూరున కీదాదు♦గద! యిదేల
యనిన శూరునకున్ భార్య♦నైననేను. ౪౫ 803
క. గతభర్తృకనై చెడితిన్, క్షితి నిటు గనవయ్య యింకఁ ♦ జెడియొంగద వి
చ్యుతిలేదనఁదగు మానము, సతమగు నాభర్తృసేవ ♦ సమసియెపోయెన్.
ఆ. వితతమై గభీర ♦ మతిదురంతమునయి, వెలయు దుఃఖజలధి♦విగతి నగుచు
మునిఁగితిని; నిజేశు♦నిను మృతునిం గనుఁ,గొనియు నాహృదయము♦కుందికంది.
క. శతలేశంబులుగా నీ, క్షితిపైఁ బడకున్నదేమొ ♦ కేవల మిది [3]గ్రా
వతతి ప్రసారమాఁ గద, హితుఁడు స్వభావమున నాకు♦నెంతయుఁ బ్రియుఁడున్.
తే. ప్రాణనాథుఁడు ననిమొన ♦ బాహుశౌర్య
మునఁ దగినవాఁడు శూరుండు♦ను నగునితఁడు

---

1 వృత్తః ప్రియతరానూనం వానరేంద్ర మహీతవ-అనిమూ. 2 శూరాయ నప్రదాతవ్యా కన్యా ఖలు విపశ్చితా-అనిమూ. 3 అశ్మసార మియం నూనమ్-అనిమూ.

మరణముం గాంచెఁగా యిఁక ♦ ను తావ రిలను
గలిగియున్నను నాకేమిఁ♦కలదు సుఖము. ౧౨॥ 807

చ. పెనిమిటి పోయినంత నల♦భీరువు పుత్త్రులు గల్గినట్టిదై
ధనముఖసంపదల్ వెలయఁ ♦ దద్దయు నొప్పినదానిఁ గాంచియే
యనుదురు పండితుల్ విధవ♦యా యిది యందు మహాత్మ! వీర! నీ
తనువుననుండియే పడిన♦దారుణరక్తము కూడ నీక్షలిక్. ౧౩ 808

సీ. శయనించి యుండుటఁ ♦ జక్కఁగాఁ గాంచిన నిల లత్తుకంబోలి ♦ యొఱ్ఱనైన
పఱుపుగల్గినయట్టి ♦ పడకనై శయనించినట్లె యున్నది; వాన♦రాధినాథ
ధూళిశోణితముల ♦ దోఁగిన నీదేహమును మత్కరంబుల ♦ ననునయమునఁ
గాఁగిలింపఁగఁజాల♦కయె యున్నదానను జూచుచుండుటను భా♦స్కరతనూజు
తే. నకును నీకును విద్వేష♦ణము పొసంగ
బాణ మొక్కట శ్రీరఘు♦వరుఁడు వాపె
భయము సుగ్రీవునకుఁ గాన ♦ వసుధ నిప్పు
డర్కతనయుండు కృతకృత్యుఁ ♦ డయ్యెనయ్య. ౧౪॥ 809

చ. సురపురికీవుపోవ నర! ♦ శూర! భవత్పరిరంభకృత్యముల్
జరుపుటకైనఁ జాలక వి♦శాలభవద్వరవక్షమందు ని
ర్భరముగ నాటియున్న రఘు♦రామశరంబిపుడడ్డగింపఁ ద
త్పరతను జూచుచుక్ నిలిచి ♦ దారుణశోకము నొందితిం గటా. ౧౫॥ 810

చ. అని పలవించుచుండె సతి ♦ యప్పుడు నీలుఁడు శైలగహ్వరం
బున నొగి దాఁగి దీప్తమగు♦భోగిని లాగువిధంబునక్ గపీ
శుని తనువందు నాటినవి♦శుద్ధశరంబును లాగివైచె న
ప్పుని నొనరించునప్పు డల♦బాణఘనద్యుతి చెన్నుమీఱుచుక్. ౧౬॥ 811

క. దినకరునినుండి వెడలుచుఁ, జని యస్తగిరీంద్రశిఖర♦నరణి నిరోధం
బును గనురవిదీప్తివిధం, బునఁ గ్రాలెను వాలి దేహ♦మున నెల్లెడలక్. ౧౭॥

చ. దినకరపుత్త్రుతో ననిని ♦ దెంపునఁ జేసినయుద్ధ రాముఁడే
సినకఠినాంబకంబునను ♦ జెందిన*యా వ్రణపంక్తినుండి తె
ప్పున బహురక్తధారలొగి ♦ భూమిని బొందెను ధాతుగైరికా
ళిని గలయంగ నెఱ్ఱనయి ♦ లీలను శైలమునుండి యొక్కరీ
తిని బడునీటిధార లటు♦తీవ్రముగాఁ గనుపట్టుచుండఁగక్. ౧౮॥ 813

చ. శరహతుఁడై పరాగమునఁ ♦ జక్కనియంగములెల్ల మున్గఁగా
ధరఁబడియున్నభర్తఁ గని ♦ తారయు నశ్రుజలంబుచేత వా

---

* వ్రణేభ్య స్తస్య సర్వశః-అనిమూలము. ఇట బహువచనము యుద్ధమున సుగ్రీవకృత వ్రణబోధకమని యెఱుంగునది.

నరపతి దేహాభూళియుఁ జ♦నంగడిగెన్; మఱి తాను బ్రుంగి భూ
వరశరమర్దితుండయిన♦భర్తను శోణితసిక్తదేహునిన్. ౨౧ 814

క. కని తార పింగళాక్షునిఁ, దనయుని నంగదునిఁ బిల్చి ♦ తనయా! భీతిం
గనఁజేయుచుఁ గడపటిదా, జనకుని యవసానకష్ట♦సంతతిఁ గనుమా!. ౨౨

తే. పాపకర్మమువలననే ♦ ప్రభవమైన
వైరమిప్పుడు తుదిఁ గాంచె ♦ వనచరేంద్రుఁ
డగుచు మానదుఁ డగుచు బా♦లార్కునుదయ
మట్లు వెలసెడు దేహంబు ♦ నలసుచుండె. ౨౩ 816

¹క. తనసాటిలేక వెలసెడు, జనకునకున్ ధర్మరాజ♦సద్మమునకున్
జనువానికి మ్రొక్కుము ప్రియ,తనయా! యని పల్కె నిట్లు ♦ తల్లి వచింపన్.

ఆ. భక్తి తనరలేచి ♦ బలిసి వట్రువులయి
యలరుభుజములెత్తి ♦ యంగదుండ
నేను దండ్రి! యనుచు ♦ నిజనామమును జెప్పి
తండ్రిపాదములకు ♦ దండ మిడియె. ౨౪ 818

చ. తనపతిఁ గాంచి తారయు ని♦తాంతము దుఃఖముపొంగఁ బల్కె నీ
తనయుఁడు మ్రొక్కె మున్వలె ము♦దంబున నో ప్రియపుత్ర! దీర్ఘమై
తనరెడునాయువుం గనుము ♦ ధారుణి వర్ధిలుమంచుఁ బల్కవే
మొ! నిను మృతు న్విచేతనుని ♦ నుజ్జ్వలపౌరుషశాలి నిత్తఱిన్. ౨౫ 819

²క. తనయుఁడు నేనునుఁ గొల్చుచుఁ,గనుచున్నామపుడె వృషముఁ♦గడురయమొప్పం
గను సింహము చంపఁగ నా,వును దూడయుఁ గొల్చురీతిఁ♦బొగులుచు నాథా!.

సీ. అనియనునధ్వరం♦బును నీవిట యజించి భూపతిశరజలం♦బునను నవభృ
థాహ్వయస్నానంబు♦నాచరించితె భార్యనగునన్నుఁ బాసియే♦మయ్య! తగునె?
వాసవుం డనిమొనఁ ♦ బరమసంతుష్టుఁడై దయచేసినట్టి యా♦తప్తకనక
మాల నీఱొమ్మున ♦ నేల యిప్పుడు నాకుఁ గనఁబడకున్న దో♦కపికులేంద్ర!

తే. మానదా! సూర్యుఁడెప్పుడు ♦ తాను జుట్టు
దిరుగుచుండుట నతనికాం♦తియు సుమేరు
పర్వతంబును వదలని♦భంగి నీవు
చచ్చినను రాజ్యలక్ష్మియుఁ ♦ జనఁదలఁపదు. ౨౬ 821

చ. వనచరనాథ! నాదుహిత♦వాక్యముఁ గైకొన కీవు వచ్చి తీ
పని తగదంచు నిన్ను నిలు♦పందగుశక్తియు నాకు లేకపో

---

1 ప్రయాంతం యమసాదనమ్-అనిమూలము. 2 సింహేన నిహతం సద్యో గౌ స్స వత్సేవ గోవృషమ్-అనిమూలము.

యెను, రణభూమిఁ నీవిచట ♦ నివ్విధిఁగాఁ బడియుండఁ జచ్చితిం
దనయునితోడ రాజ్యరమ ♦ తా నమఁ బాసిపోయె నిక్షితిన్. 822

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

—సుగ్రీవుఁ డగును శ్రీరాముఁ డాశ్వాసించుట.—

చ. అనిమిలపింప వాల్యనుజుఁ ♦ డాయతబాహుబలుండు బాష్పపూ
ర్ణనయనుఁడై భరింపఁగను ♦ రాని నిజేశ్వరదుఃఖసాగరం
బునను మునింగియున్న సతిఁ ♦ బోలఁగఁ గాంచి మహెందు లేనికీ
తిని దనయున్న భూస్థలిని ♦ డ్రెళ్ళఁగనేయఁగఁ బంచినంతటన్. ౧ 823

క. కరము తపించెను; మఱి వన,చరరాజతఁ డాత్మబుద్ధి♦చాతుర్యమునన్
బరఁగెడుఁగావున మోహమున, వికలియొతే కన్నీటిజలము ♦ వెలికింబాఱన్. ౧½

ఉ. తారను గాంచి యాక్షణమ ♦ తానును భ్రాతృవధోత్థదుఃఖగం
భీరజలాబ్ధిమగ్నుఁడయి ♦ భృత్యులు వెంటనె రాఁగ మెల్లఁగా
శ్రీరఘువీరుసన్నిధిని ♦ జేరెను చాపము చేతఁబట్టి దు
ర్వారఘనేంద్రతుల్యగురు♦బాణము లొప్పఁగఁ జారుకీర్తియై. ౨½ 825

ఆ. ఉత్తముండు నగుచు ♦ నురుశుభలక్షణ,కలితతనుఁడు నగుచుఁ ♦ గ్రాలు రాముఁ
గాంచి పలికె భూమి♦కాంత! నీచేసిన, ప్రతిన యట్లు కార్య ♦ మతిశయముగ.

క. ఒనరిచినాఁడవు, ప్రతిఫల, మునగు మహారాజ్యసుపద♦మును బొందఁగ న
న్నును జేసినాఁడ విప్పుడు, మనుజేంద్రా! నాకు భోగ♦మండలమందున్. ౩½

క. జీవితమందును మానస, మేవిధముననైన నిష్ట♦మేపొందదు సూ!
యీ వెలఁది పట్టమహిషియె, గావునఁ బూజ్యయగునట్టి♦కాంత యిపుడిటన్.

తే. ఏడ్చుచున్నది పురిఁగల♦యెల్లవారు
వగలఁ బొగులుచు నున్నారు ♦ వాలి యగ్ర
జన్ముఁడిట హతుఁడయ్యెను ♦ జనకుమృతికి
నంగదుండు జీవించునా ♦ యనుచుఁ దోఁచె. ౪½ 829

క. ఇవియన్నియు నిట్లుండఁగ, భువిపై రాజ్యంబు నేలఁ ♦ బూనదు మది యో
రవివంశతిలక! యిట్టి, కువిభూ! నిష్కారణముగఁ ♦ గ్రోధముఁ గొనుచున్.

[1]చ. నను పురినుండకుండఁగనె ♦ నాదునహోదరుఁడే యొనర్చెనం
చును గ్రుధఁ బూనినందునను ♦ నూరత మీఱఁగ నీచవాక్కులన్

---

1 క్రోధాదపుర్ద్ధా దతివిప్రకృష్టా ద్భ్రాతు స్వధో మేఽనుమతః పురస్తాత్ - అనిమూ. దీనికి వ్యాఖ్యలో నున్నయర్థ మిట విహితమని తెలియునది.

నను బలుకంగ నోర్వకయు ♦ నన్నును వెంటనె వచ్చి త్రోలుటన్
మనము సహింపకుండుటను ♦ మాన్యుని నన్నువధించుకృత్యముల్. ౫౪ 831

క. మనమునకున్ సమ్మతముగఁ, గనఁబడుచునెయుండె నీవు ♦ కడఁగి వధింపన్
గనినంతనుండి తీవ్రము, గను మనము తపింపఁజొచ్చెఁ ♦ గాకుత్థ్సపతీ. ౬ 832

సీ. పరితాప మెంతయు ♦ బాధించుచున్నదేవిధంబుననైన ♦ నింక నాదు
జాతికిఁ దగువృత్తి ♦ శైలోత్తమంబగు నలఋశ్యమూకంబు♦నందు బ్రదికి
యున్నంతకాలమే ♦ యుండుటయేశ్రేయముగఁ దోఁచుచున్నదీ♦యగసుధైర్యు
వాలివధించి యా♦స్వర్గము లభియించినను గీర్తిలేమిఁ గో♦రను మనమున
తే. మనుజనాయక! యీమతి♦మంతుఁ డీను
హాత్ముఁ డీవాలి ననుఁగాంచి ♦ యనుజ! నిన్నుఁ
జంప నాకిష్టమేలేదు ♦ సరగ నిచ్చ
వచ్చినట్లుగఁ జనుమని ♦ ముచ్చటించె. ౭౪ 833

చ. పలుకదీ యీమహాత్మునికె ♦ బాగుగ నున్నది దుష్టబుద్ధినై
చెలఁగెడునాకు నిట్లతనిఁ ♦ జిత్రముగా మృతినొందఁజేయుటే
యిలఁ దగియున్న; దన్న వధి♦యించుటచే లభియించురాజ్యమే
తలఁపఁగ నెక్కువో పిదప ♦ దాపరమావగయే ఘనంబొకో?. ౮౪ 834

చ. అనితలపోయకే యనుజుఁ♦డై తగువాఁడెవఁడైన సద్గుణా
ఢ్యునిఁ దనయన్నఁ జంపుటకు ♦ నుర్విని గోరునె యొక్కకామమే
తనమది నెన్నకొంచు గుణ♦ధాముఁడు గావున వాలిస్వీయమా
ఘనమహిమంబు దాఁటకయె ♦ క్రౌర్యముఁ బూనక నన్వధింపఁగన్. ౯౪

తే. తలఁపఁడయ్యెను; దుర్మతిఁ ♦ దగినవాఁడఁ
గాన మర్యాదనే మీఱి ♦ కడఁగి యన్న
ప్రాణములఁ దీయునంతటి♦పనికిఁ బూని
తినిగదా! నేను యుద్ధంబు♦నను బెనంగ. ౧౦ 836

సీ. తరుశాఖలను గొట్టి ♦ దారుణభంగి నేబాధలనొందుచుఁ ♦ బలుతరముగ
నార్తనాదముచేయ ♦ నరసి నన్నుం గాంచి యీఆడిలంబల్కి ♦ యుద్ధమిట్లు
చేయఁగ మరల నీ♦వేయెడలను రాఁగ వలదంచుఁ బల్కెను ♦ లలితమైన
భ్రాతృత్వ మార్యస్వ♦భావంబుధర్మంబుఁదలఁచియాతఁడుచంపఁ♦దలఁపఁడయ్యె
తే. నేను క్రోధంబు కామంబు ♦ వానరత్వ
మూని యన్యాయముగ భ్రాతృ♦ముఖ్యు నిట్లు
పాలియఁజేసితి నరపాల♦పుంగవ! మును
విశ్వరూపునిఁ జంపి త్రి♦విష్టపపతి. ౧౨ 837

క. ఘనపాపమొందిన ట్లన్నను నేఁ జంపించి సజ్జ♦నవ్రజముల మ

న్నఁగాంచక చింతింపం, గనుగానిది యగుచుఁ గోరఁ•గాఁ దగ దెప్పుడున్.

క. కన నేమాత్రము యోగ్యం, బును గానిదియైన పాప•మును బొందితి నో
యనఘా! యింద్రుఁడు వరముల, ననుకంప నొసంగు నన్ను•యాశగఁ గుటన్.

తే. అతని పాపము భూమియు • నంబువులును
దరువులును గాంతలును గ్రహిం•చి రిఁక నేనొ
వనచరుఁడమాత్రమే గను•కను మదీయ
పాపము నెవండు గ్రహియింప • వాంఛనొందు. ౧౩ 840

చ. ఇనకులవర్య! ధర్మపరి•హీనము వంశవినాశకంబు నొ
ప్పనిదగు పాపకార్యమును • బాగని చేసితిఁ గాన నేను నిం
కను బ్రజలెల్లఁ జేయునృప•గౌరవమొందఁగ యౌవరాజ్యమున్
గొనఁదగ నేల? రాజ్యమున•కున్ దగ నంచు వచింప నీయొపన్. ౧౪ 841

ఆ. సుజనగర్హితంబు • క్షుద్రంబు లోకాప,కృతము నైనయఘము • నేను జేసి
నాఁడ వర్షజీవ•నప్రవాహము వల్లముసకుఁ బాఱినట్లు•గను రఘువర!. ౧౫

క. ఘనశోక మిద్ది నసుఁ బొం,దెను నుత్తద్వారద మేటి•తీరంబుల నే
వునఁ జిమ్మివైచునట్టులె, వినుమా! శ్రీరామచంద్ర! • విశ్రుతకీర్తీ!. ౧౬ 843

*సీ. అన్నను జంపుట • యనునదియే తను పృష్ఠభాగము వాల•మేయయి, తగ,
నన్నకు సంతాప • మున్నతంబుగఁ గల్గునట్లు చేయుటయె హ•స్తాక్షిశిర
ములయి యొప్పఁగఁ బాప•ము మహాద్విరదమయి నన్ను నేహింసించు•చున్నదివుడు
జ్ఞానబలమున శో•కంబు నదంపుమా యనుదు వేమో నీవు • మనుజతిలక!

తే. యగ్నియందు వివర్ణత • నందు కనక, మెల్లు కాచుతఱిని మల•మే తను నిను
మంతయంటకయుండఁ ద•న్నవలకనుపు,నట్టులే సాధువృత్తమే•మైనమదిని.

తే. కలిగియుండిన నది తనుఁ • గలిసియున్న
యీమహాపాపమునకుఁ దా•నే సహింపఁ
జాలకయ పాఱిపోవును; • జనకమృతికి
నంగదుఁడు వీఁడు పరితాప • మందుచుండ. ౧౮ 845

క. కనుఁగొని గురుతరవా బల,మునఁ దగు నీకపినయూహ•ముఖ్యులు నగమే
చనఁగా మిగిలినప్రాణము,ల నున్నవారనుచుఁ దోఁచె • లలితగుణాఢ్యా!. ౧౯

క. వినుమిద్ది మన్నిమిత్తము,గనె సాగెను వీర! యీ•జగంబున సుజనున్
జనకుండు చెప్పిన ట్లే,పనినైన నొనర్చువానిఁ • బరమగుణాఢ్యున్. ౨౦ 847

చ. తనయుని నశ్రమంబుగనె • తప్పక పొందఁగ వచ్చుఁగాని యీ
యనఘుని నంగదోషముని • నాత్మజుగా ధరఁ బొంద దుర్లభం

* సోదర్యగాత్రాపరగాత్రవాల స్సంతాపహస్తాక్షిశిరో విషాణః, ఏనోమయో మా మభిహంతి హస్తీ దృప్తో నదీకూలమివ ప్రవృద్ధః-అనిమూలము.

బనియె వచింపనౌ; జనప♦దాళికి నెచ్చటికేనిపోయినన్
దనసహజన్మసన్నిధియుఁ ♦ దాఁ గన శక్యముగాదు రాఘవా!. ౨౦ 849

క. తనయుం డీతఁడు జీవిం,చినఁ దద్రక్షణముఁ దాను ♦ జేయఁగ జీవిం
చునొ యేమొ తార, వీరా!, తనయుఁడె జీవింపఁడేని ♦ దద్దుఃఖమునన్. ౨౦౹

క. జీవించియుండదనియే, వావిరిఁ దలపోయువాఁడ ♦ వసుధేశా! ని
ట్లీవిధిఁ బాపమొనర్చిన, నే వాలిని దత్తనూజు ♦ నెయ్యముచేశన్. ౨౧౹ 850

క. తనియంజేయఁగ మంశుద,హనుఁ జొత్తును వనచరేంద్రు♦లందఱు వీరల్
మనుజేంద్రా నీయానతిఁ, జని సీతను వెదుకఁగలరు, ♦ సర్వస్థలులన్. ౨౨ 851

చ. మనుజవిభూ! స్వశక్తిమహి♦మంబున నొప్పినవాఁడవౌటనేఁ
గనుఁగొనరానిలోకమునఁ ♦ గాపురముండఁగఁబోయినన్ స్వశ
క్తినిఁ గొని సర్వకార్యములఁ ♦ దృప్తిగఁ జేసికొనంగనేర్తు వి
ట్లనుపమపాపకార్యముల ♦ నారయ కే నొనరించి తెంపునన్. ౨౨౹ 852

ఆ. కులము నెల్లఁ జంపు♦కొని ప్రాణయుతుఁడనై
దన్పుండఁదగక యిట్టు♦లున్ననేను
నగ్నిఁ జొరఁగ రామ! ♦ యానతి నిమ్ము; నాఁ
బరుల నడఁచు రాజ♦వరుఁ డతండు. ౨౩ 853

చ. వనచరనాథుఁ డార్తుఁడయి ♦ పల్కుటఁ దా విని బాష్పపూరమొ
య్యనఁ బ్రవహింప నేమియును ♦ నప్పుడు తోఁపమి నూరకుండె; నొ
క్కనిముస మంత భూమివలె ♦ గాఢతరక్షమనందు వాఁడు లో
కనిచయరక్షకుండు రఘు♦కాంతుఁడు తన్గను వాలిపత్నినిన్. ౨౪౹ 854

తే. వ్యసనమగ్నను నేడ్చెడు♦వామనయనఁ
గాంచి తద్దుఃఖమును దీర్పఁ♦గాఁ దలంచి
యామెచెంతకుఁ బోయె న♦య్యదనునందుఁ
జారునేత్రయు సద్బుద్ధి♦శాలినియయి. ౨౫ 855

చ. అలరెడుతార కీశపతి♦యా తనజీవితనాథు వాలి ని
మ్ములఁ దమిఁ గౌఁగిలించుకొని ♦ భూమిపయింబడియుండ నంత మం
త్రులు రఘురామురాకఁ గని ♦ తొయ్యలి నావృతి లేపి రామెయున్
బలువిడి దుఃఖభారమున ♦ భర్తను గౌఁగిటఁ జేర్చి యేడ్చుచున్. ౨౬ 856

ఆ. వదలలేక మంత్రి♦వారము బలవంత,ముగను లేవనెత్తి ♦ తగదిదంచు
నవలికిఁ గొనిరాఁగ ♦ నపుడామె శరచాప,ములను దాల్చి తేజ♦మున రవివలె.

క. భాసిల్లు రామచంద్రునిఁ, దా సరగునఁ గాంచె; నాసు♦దతి బాలమృగో
ద్భాసురనయనయు రాజ,శ్రీసంయుతు రాజచిహ్న♦సేవితదేహున్. ౨౬౹ 858

సీ. చాపనేత్రంబులు ♦ సరసంబులై క్రాలు నిడిదలౌ కెన్నులే ♦ నెఱుఁగఁగల్గి
కనుఁగొనఁబడకుట్టి ♦ కమనీయరూపుని బురుషోత్తముని గాంచి♦పొలుపుమీఱు
నితఁడె కాకుత్స్థుండొ♦నెన్నఁగా నది యెఱింగినదయ్యె; నాన్నరూ♦నాతయంత
వ్యసనాభిపన్నయై ♦ పలుమాఱు మూర్ఛను బొందుచు నింద్రునిఁ♦బోలియొప్పి
ఆ. కేనవాథ్యుఁ డగుచు ♦ మానితరూపుఁడై, పరఁగు రామచంద్రు ♦పరిసరమున
కరిగె జవముమీఱ; ♦ నతిశోకభరమునఁ, దన్నుఁదా నెఱుఁగక ♦ తరుణిదిని.

క. శరమొక్కట గుఱితప్పక, మరణము నొందించినట్టి♦మహా పతిదహ రా
పరిసరముఁ జేరి రాముని, బరుషము లాడంగఁదలఁచి ♦ పరమునిమహితుఁ.

[1]సీ. కలుషముల్ తొలఁగుటఁ♦గడుచి త్రైతపద్ధియు వెలయంగ నిల్లని♦పలికె నుతుల;
నప్రమేయుండవు నీ♦వరయ సాధారణజనుల కే మునులకే ♦ శక్రముఖ్య
సురపతులాదియా ♦ పురుషోత్తముల కేని నినుఁబొందనలవిగా ♦ దనఘ! నాథ!
విజితేంద్రియుఁడవయి ♦ వెలయుచునుందు వుత్తమధార్మికుఁడ వనం♦తవరకీర్తి
ఆ. పతినమర్థుఁడవు మ♦హాత్ముఁడ వవనితో, సమతఁ గాంచునట్టి♦క్షమను గలిగి
యరుణనయనుఁడవయి♦యలరారుచుందువు, నిన్నుఁ బొగడ నెల్లు♦నేత్రరామ!.

క. శరచాపపాణివై ని, ర్భరభీమబలంబు వెలయ ♦ రాజదవమునో
త్కరము తగఁ దనరారుదు, వరయఁగ నీగుణములెల్ల ♦ నంరజియందుఁ.

క. కనఁబడఁజాలవు మానవ, తనుసంపద విడిచి దివ్య♦తనుసౌభాగ్యం
బును గూడియున్నవాఁడవు, విను రామా! బాణమొకఁడు♦విడిచి జవమునఁ.

క. నాపతి ననిఁ జంపితి కద, యాపటుశర మేసి నన్ను ♦ నబలమరణముఁ
వే పొందఁజేయు మృతనయి, నాపతిఁ గన నపుడుదాన ♦ నయగుణనిలయా!.

క. ధీరా! నీవిపనిచే, నారమణు రమింపఁజేయు ♦ నాపతి నేనే
చేరకయుండిన శర్మము, నేరీతిగఁ గాంచుఁ గాన ♦ నేయుము నన్నుఁ. 33 865

చ. సరసిజపత్రనేత్రుఁ డగు♦శక్రతనూజుఁడు స్వర్గమందు న
చ్చరలనుగూడి యుందు నను♦ జక్కఁగఁ గానఁడయేని వింతగా
[2]నరుణములైన పూవులశి♦ఖాగ్రములఁ ధరియించి చిత్రమై
పరఁగ నలంకరించుకొని ♦ భాసిలువారలఁ గూడకుండుఁ జూ!. 34 866

---

1 త్వ మప్రమేయ శ్చ దురాసద శ్చ జితేంద్రియ శ్చోత్తమధార్మికశ్చ, అక్షయ్యకీర్తి శ్చ విచక్షణ శ్చ క్షితిక్షమావాన్ క్షతజోపమాక్షః-అనిమూ. దీనికి గోవిందరాజులు పెద్దవ్యాఖ్యవ్రాసిరి. అవి శబ్దములపైఁ బన్నినయూహలు. ఆశబ్దములే యిందుపయోగింపఁబడినవికాన నాయర్థములు దీనినుండి తేలును ఒక్కయుదాహరణము చూపెద. అప్రమేయః-వేదాహమిత్యుపక్రమ్య మహాంతక ఇత్యావేదేతి వేదైరప్యపరిచ్ఛేద్యః త్వ మప్రమేయః, శరచాపధరోపి త్వం శంఖచక్రధరోపి-ఇట్టివి. అన్నియు నిట్లే యుని గ్రహింపనలయు. 2 ఉచ్చావచతామ్రచూడాః-అనిమూ. వివిధతామ్రకుసుమైః కృతశేఖరాః-అనివ్యాఖ్య.

క. వీరా! యీగిరివరమున, నారూఢములై మనోహ♦రాకృతులను జె
లా్వరెడుతటముల జనకమ, హీరమణకుమారిఁ బాసి ♦ యెట్లు వగతువో.

తే. అక్క వాలియు స్వర్గంబు ♦ నందియు నట
నేను లేనందునన్ వగ♦నూని చాల
వెలవెలంబోవుచుండును; ♦ బృథ్విఁ దరుణ
పురుషుఁ డాత్మాంగనం బాసి ♦ పొగులు ననుచు. ౩౯౪ 868

క. తెలియుదు వీవాదుఃఖం, బులఁ బొందినవాఁడవుగద ♦ భూపా! కానన్
బలమున ననుఁ జంపుము నే, నలయుచుఁ జన నతఁడు దుఃఖ♦మందకయుండున్.

సీ. ఓమహాత్మా! నీవు ♦ సీమంతినిం జంప నఘమని తలఁతువో ♦ యది యయుక్త
మీాతారయుఁ దదాత్మ♦యేయని తలఁచి నన్ జంపుమా! వనితను ♦ జంపినట్టి
యఘము నిన్నంటక♦యడఁగును,మనుజేంద్ర! శాస్త్రప్రయోగముల్ ♦సకలవేద
సిద్ధాంతములు తగఁ ♦ జెలువ భర్తకు నాత్మయేకాని వేఱుకా♦దేయటంచుఁ
దెలుపుచున్నవి నను ♦ విలయమొందించుట వాలివధంబులో♦పలనె చేరుఁ

ఆ. గాన నీకు నన్నుఁ ♦ గొంతను జంపినఁ, గలుగునఘము నుంత ♦ గలుగకుండు
[1]మఱియుఁబుణ్యమబ్బు♦మహి దారదానము,మించుదానమున్న♦దంచుబుధులు.

క. తెలియఁగ లే దీవఱకును, నిలాధిపా! మేము సుఖము ♦ నేపొందుటచేఁ
గలిగెడుపుణ్యముకాకే, తలఁప న్నాప్రాణవిభుప♦దంబును నన్నున్. ౩౮౪ 871

క. కనుఁగొనఁజేయుటచే ధ,ర్మనిరతినిం జక్కఁగలిగి ♦ మహి దానిని బా
లనముం జేయుట గననో, వినుమిా దానమున నీవు ♦ వీరవరేణ్యా!. ౩౯ 872

తే. ధర్మలోపభయంబు నుం♦తయును గాంచ
విద్ది నిశ్చయమగు నన్ను ♦ నిట్లు పతికి
దాన మొసఁగుట వాలివ♦ధంబువలనఁ
గలుగఁదగు వీరహత్యయుఁ ♦ గలుగకుండు. ౮౦ 873

క. విను మే నార్తననాథను, బెనిమిటికడనుండి యిపుడు ♦ వేఱుపడితిఁ గా
వునఁ జంపఁదగును నన్నున్, [2]మనుజేంద్రా! మత్తగజగ♦మనుఁడై మఱియున్.

ఉ. ఉత్తమహేమమాల మహి♦మోన్నతిఁ గ్రాలఁగఁ దాల్చి కేళసం
ఘోత్తముఁడై తనర్చెడుగు♦ణోత్తరు వాలిని బాసి భూమిపై
నుత్తలమందుచున్ నిలువ♦నోపను బ్రాణముల న్భరించి నే
నిత్తఱిఁ జచ్చుటే నిజ మ♦హీనగుణా! రఘువంశభూషణా!. ౮౦౪ 875

చ. అని యిటు తారపల్కు విని ♦ యాధరణీశుఁడు రామచంద్రుఁ డా
వనితను నూఱడించి హిత♦వాక్యము నిట్లనిపల్కె మెల్లఁగా;

---

1 దారదానము-భార్యాదానము. 2 మాతంగవిలాసగామినా-అనిమూ.

వినుమిఁక వీరపత్నివయి ♦ విశ్రుతిఁ గాంచితి వీవు చెలిసెం
బును పిననాఁడుదాన వని ♦ పొక్కుచుఁ బల్కుట యుక్తమెల్లగన్. ౪౧ 876

సీ. త్రైలోక్యమంతయు ♦ హేమగర్భునిచేత నిర్మింపఁబడియుండు ♦ నిశ్చితంబె
కద! యాతఁడే ప్రాణి♦గణమునకెల్ల సుఖంబును దుఃఖంబుఁ ♦ గలుగఁజేసి
నాఁడని యెల్లవా♦రాడుదు రా బ్రహ్మ విధియించినట్టి యా♦విధిని మీరఁ
గారాదు మూఁడులో♦కములకు నంతయు నావిధికిని లోకు♦లై మెలంగుఁ

తే. గాన దుఃఖింపకుండుమా! ♦ కాంతుఁడిట్టు
తఱిని వలెనె సుఖమును సం♦తసము నొందఁ
గలవు నీపుత్త్రరత్న మం♦గదుఁడు యావ
ద్రాజ్యమును బొందఁగలవాఁడు ♦ రాజవదన. ౪౨ 877

చ. వనచరనాయకుండయిన ♦ వాలి మహాత్ముఁడుగుణ్యమాగు విధిం
చెను మునుపే విరించి యది♦చేకురె దానికిఁ జింతనొందినన్
వనితరో! యేమిలాభమొ భ♦వత్సదృశుల్ తగు శాస్త్రతత్త్వులో
ప్పనిపని నిట్లు చేయుదురె ♦ భర్తకునై వగ మానుమా! యనెన్. ౪౩ 878

క. అని యిట్లు సుప్రభాతం, బున రాజులు రామచంద్ర♦మూర్తి హితోక్తుల్
తనుఁగూర్చి పలుక వినుని, వనితామణియూఁటఁ దార♦బాష్పహిమమునన్.

[1] తే. తనరిన రవిరహాంతయా♦మునుఁడు రాముఁ
డంచుఁ జక్కని రూపంబు ♦ మించుచుండ
నాఁడిలి యేడ్చుటను మాని ♦ యూరకుండె
నంత శోకార్తులై పట్టి ♦ యక్కపులను. ౪౫ 880

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - వ సర్గము.

—వాలికి సంస్కారము చేయుట.—

క. హరిదశ్వతనయు నంగదుఁ, దరుణేందుముఖియైన యట్టి♦తార నిజసహో
దరు నూఱడిలంజేయుచు, దురంతశోకమునఁ దానుఁ♦దోఁగుచుఁ బలికెన్. ౧

తే. ఎంతదుఃఖమునం దపి♦యించినన్ మృతు
నకును దాసను మంచియౌ♦న్నటికిఁ గలుగ
దిపు డనంతరమా కృత్య♦మేమొ నరుప
దగిన దద్దానిఁ జేయుఁడు ♦ తఱియెఱింగి. ౨ 882

---

1 సువేషరూపా-అనిమూ. స్వలంకారయుక్తకరీత్యర్థః-అనివ్యాఖ్య.

[1]సీ. కర్మిరు విడుచుట ♦ కలదు లోకాచార మందు మీరును దాని♦నాచరించి
నారుగదా చాలు ♦ మీర లవ్వాలికిఁ బారలౌకికకృత్య♦పటలిఁ జేయఁ
గడఁగుఁ డెట్టితఱిని ♦ గర్మము విహితమో యాకాలమందె చే♦యఁదగుఁగాని
కాలము తప్పినఁ ♦ గర్మము చేసియు నుపయోగముండక♦యుండు నీశ్వ

తే. రాజ్ఞ మీఱుచుఁ దాని యే♦దైనఁ జేయ
నలవిగాకుండు నీశుఁడే ♦ యఖిలలోక
కారణము కార్యములకెల్ల ♦ నారయ నతఁ
డగును సహకారిసాధన ♦ మనవరతము. ౩౪ 883

తే. మించి భూతావళుల నియ♦మించునతఁడె
యీశ్వరుని మీఱునట్టి దే♦దేని లేదు
కార్యమున కెట్టిదానికేఁ ♦ గర్త యెవఁడు
గాని కాఁడు నియోక్తయుఁ ♦ గాఁడు తాను. ౩౫ 884

క. వినుఁ డీస్వభావమునసే, యనఁగాఁ గాలానుగతమె ♦ యయి లోకము తా
ననిశము వర్తించెడుఁ గా,వునఁ గాలమె గతియు సర్వ♦భూతముల కెపుడున్. ౩౬

సీ. కాలస్వరూపుఁడై ♦ క్రాలునీశుఁడు కాలమును దాను మీఱఁ డ♦తనికి నాశ
మే లేదు ప్రతిబంధ♦మే లేకయుండుస్వభావంబునే పొంది ♦ వఱలుచుండుఁ
గాని తాఁ జేసిన♦కట్టుదిట్టంబులఁ దాను మీఱకయుండుఁ ♦ దనకు బంధు
భావమే లేకుంటఁ ♦ బక్షపాతమె లేక యలరారుచుండు న♦య్యనఘునకును

తే. హేతువే లేదు శౌర్యము♦న్యాయశు గెలువఁ
జాలునది లేదు గావున ♦ శౌర్యమతని
కనవసరమయి యుండు, మి♦త్రాళి జ్ఞాతి
యనెడుసంబంధమే లేక ♦ యాతఁడొప్పు. ౩౭ 886

తే. కాన సర్వంబునకుఁ దానుఁ ♦ గారణుఁడయి
పురుషునకుఁ బరతంత్రుఁ డె♦ప్పొల్కుఁగాక
యుండు శ్రేయస్సుఁ గనఁజాలి♦యుండు బుద్ధి
గలుగువాఁ డంతయును గాల♦గతియె యనుచు. ౩౮ 887

క. తలఁపంజను నేకార్యం, బులఁ జేసిన శోకమొందఁ♦బూనక మనకున్
గలుగంజేయు హితంబే, పలుమరు భగవంతుఁడనుచు ♦ భావింపఁదగున్. ౩౯

తే. ధర్మమర్థకామంబులు ♦ తలఁపఁ గాల
కృతమయినయట్టి మర్యాద ♦ నతిశయింప
కల్లై కలుగుచునుండుఁ గీ♦శాధిపుఁడగు
వాలి నాబాణమున నిలఁ ♦ గూలి యిపుడు. ౪౦ 889

---

1 కాలాద్విహితాత్ కాలాదుత్తరం ఉత్తరస్మిన్ కాలే కించిత్కర్మ కిమపి కర్మ ఉపాసి తు మనుష్ఠాతుం నశక్యం-అని మహేశ్వరతీర్థులు. ఈభావమే యిటఁ జేర్పఁబడినది.

సీ. ప్రాచిత మొందుటఁ ◆ బాపవిముక్తుఁడయి తాఁ జేసి యున్నట్టి ◆ ధర్మమునకు
నర్థకామములకు ◆ నర్థకాలకృతంబులకు ఫలంబగు సురా◆లయమునొంద
నిచటనుండియె పోయె ◆ హితబుద్ధియగు వాలి విహితకర్తవ్యముల ◆ విడువకుండఁ
జేయుట లక్ష్యంబు ◆ చేయక ప్రాణాళి నని మొనరించుట ◆ నతఁడు స్వర్గ
తే. మునువశగతముగాఁ జేసి◆కొనియె వనచ,రాధిపుండేనియతిని దా◆నాశ్రయించె
నదియె మిక్కిలి శ్రేష్ఠమై ◆ యమునఁ గానఁ, బరితపించిన దేహాలు ◆ వలదిఁక.

క. చేయంగాఁ దగుకృత్యముఁ, జేయంగాఁ బూనుఁ డింకఁ ◆ జెప్పిఁ జనని యా
న్యాయవిదుం డగురఘుపతి, యాయదనునఁ బలికె నంత ◆ నాలక్ష్మణుఁడున్.

క. వగ పెల్లిన మతివిభ్రమ,ము గనుచు నిలుచున్న కీశ◆ముఖ్యుని కపిపు
త్రుఁ గనుచు వినయంబున నో, యగచరనాథా! జవమున ◆ నన్నకు భక్తిన్.

తే. పారలౌకికకృత్యముల్ ◆ పరగఁ జేయు
మీవు తారాంగదులఁ గూడి ◆ యాకపీంద్రు
నకు మహితాశనసంస్కార ◆ మకలుషముగ
నొనరుచుటకయి కాష్ఠంబు ◆ లొగిని గూర్పు. ౧౩ 893

క. వనచరులఁ బిల్చి యిఁక జం,గనముఖకాష్ఠముల శుష్క◆తరుధనముల నె
ల్లనుఁ గూర్పవలయునని యా,జ్ఞను జేయుము; దీనచేత◆సమున జనకునిన్. ౧౪

క. కని దుఃఖించెడునంగదు, మనమున నూఱడిలఁ బల్కి ◆ మఱియిఁకఁ దఱియా
టను వంద్రికి సంస్కారము, నొనరుప నాల్కాలువు నగరి◆మొగి నీయదియై.

క. రక్షింపఁ గోరుచుండుట, నీక్షణమాదిగను దాని◆కేవిధమున యో
గక్షేమములను గూర్పఁగ, నా క్షతి లేకుండ వాని◆నగుఁ గూర్పంగన్. ౧౫

క. బాలిశువలె దుఃఖించుట, మేలొనే యంగదుండు ◆ మేలగు సుమమా
లాళిని బహువస్త్రంబులఁ, దైలాజ్యంబుల సుగంధ◆తతుల న్మఱియున్. ౧౬

క. ఎప్పుడు కావలసినయటు, లొప్పినవస్తువుల నెల్ల ◆ నొగిఁ దెచ్చుంగా;
కిప్పుడు [1]తారా! వేగమె, యప్పురమున కేగి శిబిక ◆ నిటఁ జేర్పు మిఁకన్.

క. త్వరపడుట గుణయుతంబై, పరఁగుచు యుక్తంబునగుచుఁ◆బ్రకృతవుఁబనియం
దరయ విశేషించియె యు,త్తరుణమునన్ గుణము గల్గి ◆ తగుఁ గపివర్యా!.

క. బలవంతులును సమర్థులు, బలశాలిని వానరాధి◆పతినిన్ మోయం
గలవానరులను సన్నద్ధులఁ గావింపుమని పల్కఁ ◆ దోంపుత్రద్రష్టన్. ౧౮ 900

క. అరిహంతయగా సుమిత్రా,వరపుత్రుం డిట్లు పల్కి ◆ భ్రాతృసమీప
స్థిరఁ జేరె; నంత లక్ష్మణుఁ, బరికించి తదీయవాక్య◆భంగిం జేయన్. ౧౯ 901

చ. మనమునఁ దొట్రుపాటుఁ గని ◆ మాటను జేయఁగఁ బూని తారుఁ డా
య్యన నగరంబుఁ జేరె శిబి◆కానయనత్వరఁ బూని; యంతఁ జ

1 తారా-అనునో నిట "తారుఁ" డనువానరుఁ డర్థము.

యౌన నతఁడేగుదెంచె శిబి♦కాన్వితుఁడై వరవిక్రమంబునుం
గనినకపీంద్రు లాశిబికఁ ♦ గ్రన్నన మోయుచుఁ దెచ్చి రంతటన్. ౨౦౺ 902

సీ. భద్రాసనంబున ♦ భవ్యమై స్యందనభంగిగా నయ్యది ♦ పరఁగుచుండెఁ
గృత్రిమపక్షులం ♦ దెల్లెడఁ జిత్రింపఁబడియుండెఁ దరువుల♦భంగి నున్న
చిత్రశిల్పములుండెఁ ♦ జిత్రపదాతులవలె నున్న ప్రతిమలు ♦ బహువిధముల
నందందుఁ దగియుండె ♦ నాకాశమునఁ బోవు సిద్ధవిమానాళి ♦ చెలువుతోఁపఁ
తే. జిన్నవియుఁ బెద్దవియు నయి ♦ చిత్రములగు
చున్నయట్టిగవాక్షంబు ♦ లొప్పుచుండె
సంధిబంధంబు లెల్లెడఁ ♦ జక్క నమరు
పంగఁబడియుండె నయ్యది ♦ బాగుమెఱయ. ౨౩ 903

క. సురశిల్పి తనచమత్కృతి, సరిగా నంతయును జూపి ♦ చారుతరముగా
నరసి యొనర్చె విశాల, స్ఫురణంబునఁ జెలువుమీఱి ♦ శోభిలుచుండన్. ౨౩౺

[1]క. తరునిర్మితకేళీభూ,ధరములు వెలయుంగఁ జారు♦తండగుపనిచేఁ
బరినుతిఁ గాంచుచు దివ్యా,భరణములును హారములును ♦ బ్రబలుచు నుండన్.

ఆ. చిత్రమాలికలును ♦ జెలఁగుచుండఁగఁ గృత్రి
మమ్ములయిన గుహలు ♦ మఱియుఁ గాన
నములు వెలయుచుండ ♦ సుమహితరక్తచం
దనపుఁబూత లమరఁ ♦ గనుఁగొనఁ దగి. ౨౪ 906

సీ. పుష్పౌఘములు నిండఁ ♦ బొల్పారుచుండంగ బాలసూర్యునివలె ♦ భాసిలునరు
ణాంబుజమాలిక ♦ లందందుఁ గ్రాలంగ, వెలయుచున్నశి♦బికను దానిఁ
గనుఁగొని రాఘవుం ♦ డనుజునితోఁ బల్కె; నిఁక వేగముగ వాలి♦నెత్తి శిబిక
యందుంచి ప్రేతకా♦ర్యంబుల సాగింపఁ దగునట్లు చేయుమా ♦ తడవుచేయ
తే. కనిమె; నంతట సుగ్రీవుఁ ♦ డన్నకొఱకు
నేడ్చుచును నంగదునితోడ ♦ నెట్లొ వాలి
నెత్తి యాశిబికను జేర్చె ♦ నెల్లవనచ
రాళికధిపతియై తగు♦నాతఁ డంత. ౨౫ 907

చ. మరణము నొందినట్టికపి♦ముండను వాలిని నందుఁ జేర్చి యం
బరములఁ బుష్పమాలికల ♦ భవ్యతరంబగు భూషణావళిం
బరఁగఁగఁ జేసి కీశసమ♦వాయముఁ గాంచి వచించె నిట్లు; వా
నరపతియై మహాత్ముఁడయి ♦ నాదుసహోదరుఁ డైనవాలికిన్. ౨౬ 908

క. కావింపుఁ డుత్తరక్రియ, లేవిధమున శాస్త్రరీతి ♦ యేర్పడియెనో మీ
రావిధమున నని యాజ్ఞం, గావించె ననంతరంబ ♦ కపు లాయాజ్ఞన్. ౨౬౺

---

1 దారుపర్వతకోపేతామ్-అనిమూలము.

క. శిరసావహించి రఘూత్తముశాసనమును వెనుజల్లుచున్ ♦ నగర మ్ముందఱఁ బో
యిరి వెంట శిబికఁ గానఁగను, దరువాత న్నృపాలసూనుఁ ♦ డగుపడ్డ నతఁడున్. ౩౧

ఆ. భాగ్యమునకుఁ దగిన♦భంగి నుత్తరవిధు, లెవియెవియుఁ బూర్తి ♦ నిరవుకేఁ
క్రొత్తనేకయుండఁ ♦ గోరి సుగ్రీవుడు, లక్ష్మి కెన్ని గోనదిచ్చి ♦ పంత; నదట.౩౨

క. తారుండు మొదలగువనచర, వీరులు నంగదునిఁ గాంచి ♦ విలపించుచు న
న్వీరునకు బంధులగుటన్, గోరిక లడఁగంగఁ జరిఁ ♦ కుందుచు నంతన్. ౩౩

క. వారికి వశవర్తినులై, మారితుఁడయి వనచరాళి ♦ మందమందగు నా
శోకమునకు నాప్తులగు నాథ్యుడవు లెల్లరును వీర! ♦ వీరా! యనుచున్. ౩౪

తే. వాలిఁ జేర్కొనుచుం గడు♦వగలఁ బొగులు
చును జనంబున నేగిరి ♦ వనచరేంద్రు
పత్నులగు తారలోనగు♦పడఁతులెల్లఁ
గరుణపుట్టఁగ నేడ్చుచు ♦ గదలి చనిరి. ౩౫ 914

క. వనమధ్యమమున నచ్చట, వనటం గుందుచును నేడ్చు♦వానరకాంతా
ఘనరోదనరవమున నా, వనగిరు లన్నియును నేడ్చు♦భంగిగ నుండెన్. ౩౬ 915

క. గిరిశైవలినికిఁ జెంతను, బరికీర్ణజలంబునగుచు ♦ భాసిలుపులినాం
తరమున నేకాంతముగాఁ, జరికింపం దగినచోట ♦ వానరులెల్లన్. ౩౭ 916

చ. వనటఁ గృశించుచున్ జితిని ♦ వాలికిఁ జేర్చిరి వాహకుల్ కపుల్
చని తమమూఁపులందుఁ దగి ♦ చారుతరంబగుయానమమ్మెటి దిం
చినఁ గపులెల్ల దుఃఖమును ♦ జెందుచు నాస్థలమందు నిల్చి; రం
త నపుడు తార యానమునఁ ♦ దద్గతు నిద్దురవోంది నట్లుగన్. ౩౮ 917

తే. పండఁబోని యున్న తనప్రియ♦భర్తఁ గాంచి
యతనిశిర మంకమునఁ జేర్చి ♦ యతివిషాద
మడర నిట్లని విలపించె ♦ హా కపీంద్ర!
హా మహారాజ! మత్ప్రియ! ♦ హా సుపూజ్య!. ౩౯ 918

తే. దీర్ఘబాహూ! ననుం గన్ను ♦ దెఱచి చూడ
వేల! యిటుశోకమునఁ గంది ♦ యేడ్చుచున్న
నీప్రియాంగన నన్నుఁ గ♦న్నెత్తియైనఁ
జూడకున్నా విదేమొకో? ♦ చోద్యమయ్యె. ౪౦ 919

చ. వనచరనాయకా! మృతిని ♦ బాణవిధిం గనియున్న నీముఖం
బును గన జీవముం గనిన♦పోలిక నస్తమయార్కవర్ణమై
తనరెడు నంతనంబునను ♦ ధర్ముఁడె రాఘవుఁ డూపమొంది యి
వ్వనమున కేగుదెంచి యొక♦బాణము వైచి కఠోరరీతిఁగన్. ౪౧ 920

తే. మమ్ము విధవలఁ జేయుచు ♦ మిమ్ము వెంటఁ
గొనుచుఁ బోవుచు నున్నాఁడు ♦ వనచరేంద్ర!
సంతతము నీకుఁ బ్రియులయి ♦ చారుగాత్ర
లైన యీవానరస్త్రీలు ♦ మాననీవగ. ౯౩ 921

క. చరణగతుల్ మీఱఁగ వచ్చిరిగాదే! తెలియదేఁ? ♦ శీతాంశువలెన్
గర మందమైన మోములఁ, బఱఁగెడువీరెల్ల నీకు ♦ వల్లభలెగదా?. ౯౩½ 922

క. వీరిట్లు నిన్నుఁ గాంచెదు, కోరికలన్ నడచివచ్చి ♦ కుందుచునుండన్
వీరా! యూరకయుండెద, వే? రాజా! సహజుఁడైన ♦ యీసుగ్రీవున్. ౯౪½

చ. కనుఁగొనవేలొకో? సచివ♦కాంతులు తారముఖుల్ పురంబునం
గనఁదగుపెద్దలందఱును ♦ గానఁగవచ్చి నినున్ మహాత్ముఁ బ్రీ
తిని నలుదిక్కులం గొలిచి ♦ దీనతనుండుటఁ జూడవయ్య శ
త్రునిచయసూదనా! కపులఁ ♦ దోరపువేడుకఁ గొల్చువారలన్. ౯౫½ 924

తే. వారివారికిఁ దగినట్లు ♦ పలికి సెలవొ, సంగి పనుపుము వీరల; ♦ సమ్మదమున
నంత నెల్లర మిచ్చమై ♦ నతులమదన, కేళులన్ విహరింతమీ♦క్షితితలముల.

చ. అనియిటు భర్తృశోకమున ♦ నాతురయై తపియించుచున్న తా
రను గపికాంత లావనచ♦రప్రభుసన్నిధినుండి లేపి శో
కనిరతచిత్తలై యువతి♦త్వాస్థలిఁ జేర్చిరి; వాలిసూనుఁ డా
ర్తిని సకలేంద్రియంబు లతి♦దీనములై తగనేడ్చుచుం గడున్. ౯౬ 926

[1]చ. తనదుపితృవ్యుఁ గూడుకొని ♦ తండ్రిఁ జితిన్ శయనింపఁజేసె; న
జ్జనకునికంత నంగదుఁడు ♦ శాస్త్రవిధింగొని వ్యాకులేంద్రియుం
డునునయి యగ్నినిచ్చుచుఁ గ♦డున్ వగమీఱఁగ నప్రదక్షిణం
బును నొనరించె నాకపులు ♦ పొక్కుచు నట్లు మహేంద్రసూనునిన్. ౯౭½

తే. దహనసంస్కృతుఁ జేసి యు♦దకము లిడఁగ
శీతలాంభోయుతంబయి ♦ శివదమగుచు.
నొప్పు నేటికిఁ జని; రంత ♦ నొగి వనచరు
లర్కసూనునిఁ దారను ♦ నాశ్రయించి. ౯౮ 928

క. అంగదు మున్నిడుకొని హే,మాంగదుఁడగువాలికెంతొ ♦ యార్తిఁ బొగులుచున్
[2]దుంగాజలములఁ దర్పణ,ముం గావించిరి; రఘూత్త♦ముఁడు వారివలెన్.

క. తానును దుఃఖించుచు రవి, సూనునిచే దేవరాజ♦సూనునికటశా
స్త్రానుసరణముగఁ జేయం, గానొ కృత్యములఁ జరపెఁ ♦ గడుశ్రద్ధమెయిన్.

---

1 సోపసవ్యం చకార హ-అనిమూ. 2 తుంగాజలములన్=తుంగానదీసలిలములచే.

¹ చ. అనుపమపౌరుషంబు తగ ♦ ఖ్యాతి చెలంగఁగఁ బ్రజ్వలత్కృతా
శనునిభంబునం దగిన ♦ వారతరంబగు తేజమొప్ప రా
ముని శరమబ్బి ప్రాణములఁ ♦ బోవఁగఁ జేయఁగఁ బడ్డినట్టియ
వ్విగచరసంఘనాథునకు ♦ వాలికిఁ గర్మము లాచరించి త
మ్ముఁడగు నన్నరాముఁ గనఁ ♦ బోయెను సూర్యసుతుండు చయ్యనన్. ౯౩౧

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬ - వ సర్గము.

సుగ్రీవపట్టాభిషేకమహోత్సవము.

తే. ఉత్తరక్రియ లావాలి ♦ కొప్పఁజేసి
స్నాన మొనరించి యార్ద్రవ ♦ స్త్రములతోడ
వగలఁ బొగులుచు సుగ్రీవుఁ ♦ డగముచెంత
నుండ సేవించి రాసచి ♦ వోత్తము లొగి. ౧ 932

సీ. అక్లిష్టకారి మ ♦ హాబాహుఁడై తగు రామునొద్దకు వాన ♦ రప్రభుండు
వాయునందనుఁడాదిగ ♦ బ్రహ్మచెంతను ఋషులట్లు చేతులు మోడ్చి ♦ యతిశయమగు
భక్తినిల్చిరి; స్వర్ణ ♦ పర్వతాభుఁడు బాలవనజబాంధవనిభ ♦ వక్త్రుఁ డనిల మలరఁ
తనయుఁ డాహనుమ యం ♦ తటఁ బ్రాంజలియయి రామున కిట్లువల్కెను ♦ వినయ
తే. ప్రభువతంసమ! మీయను ♦ గ్రహముచేతఁ
బొందరానిదియై కుల ♦ పూర్వలబ్ధ
మైన యాగొప్పకపిరాజ్య ♦ మర్కతనయుఁ
డిపుడు పొందెను, గావున ♦ నింక నితఁడు. ౨ 933

క. భవదనుమతి నొంది శుభం,బు విభవదమంబునైన ♦ పుర మొంది స్వకీ
యవిభూతి మెఱయ సఖిబాం,ధవయుతుఁడై కృత్యములను ♦ దగుఁ జేయంగన్.

సీ. బహువిధగంధద్రవ్య ♦ వారముచేత నోషధులచేతను యథా ♦ శాస్త్రరీతి
నభిషిక్తుఁడై భక్తి ♦ యలరఁగా నిను విశేషించి మాల్యమ్ముల ♦ చేత రత్న
ములచేత నర్చింపఁ ♦ గలఁడు; మీరిటనుండి కిష్కింధకున్ వచ్చి ♦ కీశవితతి
కానంద మలరంగ ♦ నర్కజుఁ బట్టాభిషిక్తునిఁ జేయుఁడీ ♦ శ్రీసమృద్ధి
తే. ననినఁ బరవీరహంతయు ♦ నమలబుద్ధి
వైభవంబును గనువాఁడు ♦ శ్రీభరితుఁడు

---

1 తత స్తు తం వాలిన మగ్ర్యపౌరుషం ప్రకాశ మిక్ష్వాకువరేషుణా హతం, ప్రదీప్య దీప్తాగ్నిసమౌజసం తదా సలక్ష్మణం రామ ముపేయివాన్ హరిః - అని మూ. దీనిభావ మే యిట వివరించుటచేఁ బంచపాదిగా నైనది యెఱుంగునది.

నైన రాముఁడు పల్కె వా♦క్యములఁ గోవి
దుండు గావున; సౌమ్య! వి♦ధూతపాప! ౮ 935

చ. జనకునియాజ్ఞ నెల్లపుడు ♦ నల్పుఁగఁ బూనినవాఁడనౌట నా
తనిదగుమాటరీతిఁ బుర♦తల్లజమందును గ్రామమందు నే
ననిని జతుర్దశాబ్దములు ♦ పావనిరో! చొరరాదు మీరలీ
వనచరనాథు వీరవరు ♦ భాస్కరపుత్త్రుని సంతసంబునన్. ౯౪ 936

తే. సంపదలచేతఁ బూర్ణమై ♦ చారుకీర్తి
నలరు కిష్కింధఁ జేరిచి ♦ యతిజవమునఁ
బట్టభద్రునిఁ జేయుఁడు ♦ వైభవమున
విధిగ ననిపల్కి కపిసంఘు♦వీక్షఁ గాంచి. ౧౦౪ 937

[1]తే. చక్కఁగా వృత్తములనెల్ల ♦ స్వాంతమందు
నెఱిఁగిన మహానుభావుఁడై ♦ యెసఁగు రాముఁ
డతిబలుండయి వృత్తజ్ఞుఁ♦డైనసూర్య
తనయునకుఁ బల్కె వీర! యా♦తారతనయు. ౧౧ 938

ఆ. యౌవరాజ్యమందు ♦ నభిషిక్తునిం జేయు, మితఁడు సుమ్ము నీకు♦జ్యేష్ఠుఁడైన
వాలి కగ్రసుతుఁడు ♦ బలపరాక్రమముల, నీకు సాటి యగుచు♦నెగడువాఁడు.

ఆ. ఇతఁ డదీనచిత్తుఁ ♦ డీయౌవరాజ్యము
నకును దగినవాఁడు ♦ ప్రకటశక్తి
వానకాలమిదియె ♦ వచ్చె నం దిది తొలి
నెలయె శ్రావణాఖ్య ♦ నెగడుఁ జుమ్ము. ౧౩ 940

[2]క. విను మాషాఢము మొదలుగఁ, దనరున్ మాసములు నాల్గు ♦ ధర వార్షికసం
జ్ఞను గాన నిందు యుద్ధం, బునకున్ యత్నంబుచేయఁ♦బోలదు సుమ్మీ. ౧౪

క. పురమునకున్ శుభదంబున, కరుగుము సౌమిత్త్రితోడ ♦ నద్రిని నిటనే
జరపెద నీకాలము భూ,ధరగుహాలివి రమ్యములు ని♦తాంతము సౌమ్యా!.

తే. అతివిశాలమ్ములయి తగి♦నంత గాలి, గలిగియున్నవి వీనిచెం♦గట జలములు
సద్మకైరవములును బెం♦పఁబడినట్లు, గ్రాలుచున్నవి వాసయో♦గ్య మిట నాకు.

క. విను కార్తికమ్ము వచ్చిన, దనుజేశ్వరువధముకొఱకుఁ ♦ దగుయత్నమొన
[3]ర్పను జను సౌమ్యా! నీవిఁకఁ, జనుమా! నగరమున కిద్ది♦సమయము మనకున్.

---

1 వృత్తజ్ఞో వృత్తసంపన్నమ్-అనిమూ. 2 ప్రవృత్తా సౌమ్య చత్వారో మాసా వార్షికసంజ్ఞితాః-అని మూ. వార్షికసంజ్ఞితా శ్చత్వారో మాసా ఇతి. ఆశ్వయుజాషాఢాభ్యాం చతుష్ట్వమితి జ్ఞేయమ్. ఛత్రిన్యాయాత్ వర్ష ముఖత్వా ద్వర్షానంతరకాలత్వా చ్చ చత్వారోపి యుద్ధయోగ్యా నభవంతి-అని గోవిందరాజులు. 3 ఏష న స్సమయ స్సౌమ్య-అని మూ. సమయ స్సంకేతః-అని వ్యాఖ్య. మనకిద్దఱి కిదియే మాటపట్టు. అని యర్థము.

క. వనచరరాజ్యంబునకెల్లను నీవే యధిపతివయి ♦ యలికగతిం బా
లన మొనరుప నభిషేకం, బును గైకొని మిత్రతతికి ♦ ముద మొసఁగుమయా!

చ. అనిరపు రాముఁ డాజ్ఞ యిడ ♦ నారవిసూనుఁడు రామువాక్కతిం
గొని చని వాలిపాలితను♦కుంతితసైన్యమునైన పత్తనం
బును దమిఁ జొచ్చి తద్విభవ♦ముం గని మెచ్చుచునుండ వానరే
శునిఁ బురిఁ జొచ్చువానిఁ గని ♦ శూరకపీశసహస్రముల్ తగన్. ౧౮౹ 946

తే. అతనితోడఁ బ్రవేశించి ♦ యాదరమున
వందనము సల్పి చుట్టును ♦ బలసి కొలిచి;
రంతఁ బౌరులు కేశసం♦ఘాధినాథుఁ
డైన సుగ్రీవు దర్శించి ♦ యతనిచెంత. ౧౯౹ 947

చ. శిరములు సోఁక భూమిఁ బడి ♦ చెచ్చెర మ్రొక్కి సమాహితాత్ములై
ధరణిపుఁడయ్యె నేఁటికని ♦ తాము ముదంబునఁ గ్రాలిరంత; న
ప్పురజనసంతతిం గరుణఁ ♦ బోలఁగ నెత్తి కృపారసోక్తులన్
గర మలరంగఁ జేసి యటుఁ ♦ దారకు దుఃఖము వాపు కోరికన్. ౨౦౹ 948

క. తనవశము చేసికొనుటకుఁ, జని యెను వే వాలియుండు♦సౌధంబునకున్;
వనచరపతియు మహాబల, మునఁ గ్రాలుచుఁ బోయి రాఁగ ♦ ముఖ్యప్రకృతుల్.

క. సురపతిని నిర్జరులువలెఁ, బరమానందమునఁ బట్ట♦భద్రుని గాఁ జే
సిరి వానరు లత్తఱిఁ దెచ్చిరి శ్వేతచ్ఛత్రవరముఁ ♦ జెల్వమరంగన్. ౨౨౹

చ. కనకమయంబుగా నదియుఁ ♦ గ్రాలెను దత్తనువర్ణదండముల్
తనర యశస్సునించెడు వి♦ధంబున మించుచుఁ దెల్లనై చెలం
గిన వరచామరద్వయముఁ ♦ గృత్రిమ మింతయు లేని రత్నపం
క్తిని వరబీజసంతతిని ♦ దివ్యతరౌషధులన్ గ్రమంబుగన్. ౨౩౹ 951

సీ. క్షీరముల్ గల్గిన ♦ చెట్లచిగుళ్లను సాధుసుమంబుల ♦ సంతసంబు
నింపు శ్వేతాంబర♦నిచయంబు శ్వేతాంగరాగంబు వాసనల్ ♦ రాజిలఁ దగు
కుసుమమాలికలను ♦ *గుతలంబునం దగుతామరలను సుగం♦ధవరచంద
నంబును మఱియు నా♦నావిధపరిమళద్రవ్యంబులను హరి♦ద్రాసమన్వి
తే. తాక్షతల సూక్ష్మధాన్యంబు ♦ నమలఘృతము
మధువుఁ బెరుగును వ్యాఘ్రచ♦ర్మమును వనవ
రాహచర్మమునం జేయ ♦ రంగుఁగులుకు
పాదరక్షలఁ దెచ్చి ర♦ప్పట్టునందు. ౨౬౹ 952

సీ. షోడశకన్యలు ♦ సొంపు చెలంగ మైపూఁతయు మణిశిలఁ ♦ బొందుపఱచి
నట్టి గోరోచన ♦ మచటికిఁ దెచ్చిరి; సంతసంబున మంత్ర♦నమితి నెఱిఁగి

* మెట్టదామర

నట్టివానరవరు ♦ లప్పుడు యాజనార్థము పిలిపించిన ♦ బ్రాహ్మణోత్త
ములకు రత్నంబుల ♦ లలితవస్త్రంబుల బహువిధసురుచిర ♦ భక్ష్యముల నొ

తే. సంగి సంతుష్టులం జేసి ♦ జాతవేద
సుని జ్వలింపఁగఁ జేయుచుఁ ♦ జుట్టు కుశల
వెలయఁగాఁ జేసి శాస్త్రోక్త ♦ విధిని నర్హ
కాలమున వేల్చిరి హవిస్సుఁ ♦ గమ్రతరము. ౨౯ 953

క. కనకాంఘ్రులబెడఁగై మఱి, ఘనాస్తరణసంవృతంబు ♦ గాఁ గ్రాలెడునా
సనమున నాసుగ్రీవుని, నునిచిరి దివ్యాసనమది ♦ యొప్పె న్మిగులన్. ౩౦ 954

తే. వివిధమాల్యాభిమండిత ♦ విమలసౌధ
శిఖరమునఁ బైని బేర్కొన్న ♦ చిత్రపదము
నందు సుగ్రీవుఁ బ్రాఙ్ముఖు ♦ నమలమంత్ర
ములను గూర్చుండఁబెట్టి స ♦ దులసదముల. ౩౧ 955

క. వరతీర్థంబుల ఘనసా, గరములఁ జెలువారుజలముఁ ♦ గలశంబులతోఁ
బరమాదరమునఁ దెప్పిం, చిరి పిదపన్ దానినెల్లఁ ♦ జేర్చి యొకటిగాన్. ౩౨

క. కనకమయకుంభముల నుం, చినపిదప ముహూర్తమందుఁ ♦ జెలఁగుచు శాస్త్రం
బునఁ గనఁబడునట్లుగ సూ, త్రనిచయములఁ జెప్పినట్టి ♦ క్రమమునఁ బూన్కిన్.

సీ. గజుఁడు గవాక్షుండు ♦ గవయుండు శరభుండు మైంద,ద్వివిద,గంధ ♦ మాదనులును
హనుమంతుఁడును నలుం ♦ డా జాంబవంతుండు సుప్రసన్నంబయి ♦ సుపరిమళము
గలుగు నాజలము మం ♦ గళకరవృషశృంగములతోడ హాటక ♦ కలశనిచయ
ములతోడఁ దమినెత్తి ♦ మును వసువులు సహస్రాక్షుఁడై తగినట్టి ♦ యమరపతికి

తే. నలరి యభిషేక మొనరించి ♦ నట్లు వనచ
రేంద్రునకు నభిషేకంబు ♦ నెసఁగఁ జేసి;
రంత నప్పని కాఁగ మ ♦ హాత్ములైన
వనచరేంద్రులు గుమిఁగూడి ♦ ఘనముదముల. ౩౪ 956

క. పలికిరి జయజయశబ్దం, బుల, సుగ్రీవుండు రాఘ ♦ వునియాజ్ఞను ని
మ్ములఁ జేయనెంచి యంగదుఁ, బిలిచి తమిం గౌఁగిలించి ♦ విధియుక్తముగన్.

ఆ. యౌవరాజ్యపదము ♦ నందుఁ బట్టముఁ గట్టె; నంత నంగదునకు ♦ నప్పదంబు
గలుగఁ జూచి *కరుణ ♦ గలుగు వానరులు సు, గ్రీవుఁ బొగడి రిదియె ♦ భావుకమని.

క. ఆరీతిని శుభకార్యము, గారవమున జరగుచుండఁ ♦ గా నచ్చటియ
ద్వారలు ప్రీతిం దనరుచు, శ్రీరాము మహాత్ము నతని ♦ చిన్నిసహజునిన్. ౩౮

క. పలుసారులు నుతియించిరి, విలసిల్లు మహోత్సవమిటు ♦ వెలయఁగ మోదం
బులఁ బొంగుజనులు గ్రాలఁగ, నిలేశచిహ్నములు గలుగు ♦ నెల్లధ్వజంబుల్.

* సానుక్రోశాః ప్లవంగమాః - అనిమూలము.

తే. వెలయుచుండఁ బతాకలు ♦ గలయఁ గ్రాలు
వేదికల మించుచుండెను ♦ బృథ్వినగరు
హం జెలంగు కిష్కింధయు ♦ నపుడు మిగుల
నంత పెర్యపంతుండగు ♦ నాకపికతి. ౪౦ 963

[1]చ. ఘనతరచిత్తుఁడైన రఘు♦కాంతునిచెంతకు నేఁగి యుత్సవం
బును వివరించి చెప్పి తన♦పొందు మదిం దగఁ గోరుచున్నభా
ర్యను రుమఁ గూడి యాత్రిదశ♦రాజ్యము పాకనిషూదనుండు పొం
దినగతిఁ గీశరాజ్యము మ♦దింగలక్ష్మీతిని బొందె నంతటన్. ౪౧ 964

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౨౭ - వ సర్గము.

–రామలక్ష్మణులు గుహయందు నివాసము చేయుట.–

క. వనచరపతి యాకీతిని, దనరాజ్యపదంబు నొంది ♦ తమిఁ గిష్కింధన్
గొని యందుఁ జేర రాముం, డనుజునితోఁ బ్రస్రవణము♦హాగిరికేగెన్. ౧ 965

సీ. శార్దూలమృగగణ♦సంఘుష్టమై సింహభయదనాదంబులు ♦ పరఁగుచుండ
వెలసి నానాగుల్మ♦వితతిలతాపుంజగూఢమై బహువిధ♦కుజసమన్వి
తంబయి భల్లూక♦తతి వానరశ్రేణి [2]నిచయమై గోపుచ్ఛ♦నిచయ, మూష
కాంతకయుతమయి ♦ యంబుదాకృతినున్న నల్లనిశిలలచే ♦ నల్లసిల్లి

తే. నిర్మలజలాశ్రయంబయి ♦ నెగడుచున్న
ప్రస్రవణశైలశృంగైక♦భాగమందుఁ
[3]బొడవు వెడలుపు తగనున్న ♦ భూరిగుహను
గాపురముగా గ్రహించె రా♦ఘువుఁడు కోర్కి. ౨ 966

క. అనఘుఁడు శాంతుఁడు నగునా, జనపతి గీశేశుతోడ ♦ సమయమ్మును దా
నొనరుచుకొని; చూపితపన్, వినయంబునఁ దనరి సిరికి ♦ వృద్ధికరుండై. ౩

[4]క. తనపయి భక్తియుఁ గూర్మియుఁ,గనివెలయుసుమిత్రకొడుకుఁ♦గనియుక్కాలం
బునకుం దగినట్లుగ ని, ట్లనియెన్ బహ్వర్థ మలరు♦నట్లుగ నొకటన్. ౪

క. అరిగణనిషూదనా! యీ, ధరణీధరగుహా విశాల♦తం దగుచు మనో
హారమై యుక్తశ్వసనా, కరమై తగియున్న దట్లు♦గావున నిందున్. ౬ 969

[5]క. ఈవర్షరాత్రముల నిం, దేవాసము చేయుదము మ♦హీపకుమారా!
గ్రావోత్తమశృంగంబిది, పావన మున్నతము నగుచు ♦ భవ్యము నయ్యెన్. ౭

---

1 నివేద్య రామాయ తదా మహాత్మనే-అనిమూలము. 2 మార్జారైశ్చ నిషేవితమ్-అని మూ
3 మహతీ మాయతాం గుహామ్-అనిమూలము. 4 కాలయుక్తం మహద్వాక్యమ్-అనిమూ. కాలయు
క్తం తత్కాలోచితమ్-అని వ్యాఖ్య. 5 సౌమిత్రే వర్షరాత్ర మరిందమ-అని మూ.

సీ. ఎఱ్ఱనై నల్లనై ♦ యిందుఁ బాషాణముల్ శోభిల్లుచున్నవి ♦ పొగసుఁ దనర
బహువిధధాతువుల్ ♦ భాసిల్లుచున్నవి గుహాలును సెలయేళ్లుఁ♦గొమరుమిగుల
నున్నవి పలురీతు ♦ లొప్ప వృక్షాళియుఁ గాంతచిత్రలతాని♦కాయమొప్పు
చున్నది బహువిహ♦గోత్తమధ్వానముల్ వినఁబడుచున్నవి ♦ విమలకేకి
తే రవము లొప్పుచునున్నవి ♦ రమ్యవికచ
మాలతీకుందగుల్మముల్ ♦ మఱియు సింధు
వారకురవకములు సర్జ♦భూరుహాములు
మద్దులల్లై కదంబముల్ ♦ మలయు నిందు. ౧౦ 971

క. నరవరనందన! యల్లదె, సరోవరము వికచరమ్య♦సరసిజయుతమై
పరఁగుచు నీదినములలోఁ, బరికింపఁగ మనగుహాకును ♦ బరిసరమందున్. ౧౦।

తే. వెలయునట్లుగ వ్యాపింపఁ♦గలదు సుమ్ము
ప్రాగుదగ్భాగమందును ♦ బల్లమైన
ధరణి నీగుహ తనరుచు ♦ ద్వారభాగ
మందు నైరృతి యొప్పఁగ ♦ నమరియుంట. ౧౧। 973

తే. ఈశుదెసనుండి వచ్చెడు♦వృష్టిలోనఁ
బడకయుండుఁ బశ్చిమమగు♦భాగ మున్న
తం బగుటచేతఁ దూర్పువా♦తమ్ము చొరక
శర్మదాయకమై యుండు♦సౌమ్య! యిద్ది. ౧౨ 974

క. కనుమా! యీగుహవాకిటఁ, గనఁబడు నీశిలయు సమము♦గాఁ దగి శుభమై
నునుపయి వెడలుపునయి విరి, సిన కాటుకరాశివలెనె ♦ చెన్నగుఁ జుమ్మా!. ౧౩

చ. కనుమిదె యుత్తరక్షితిని ♦ గన్పడునీశిఖరంబు రమ్యమై
తనరెడు లేచినట్టి జల♦దంబుక్రియన్ మఱి భిన్నమై చెలం
గిన రుచిరాంజనంబువలెఁ ♦ గేవలచిత్రముగాఁ గనంబడున్,
గనఁబడునట్లై యామ్యదిశఁ ♦ [1]గామహారక్షితిభృత్సమానమై. ౧౪ 976

క. నానాధాతువిభూషిత, మై నాయన! మఱియొకండు ♦ హరిశిఖరమున్
గానంబగు శ్వేతంబగు, దాని; న్మఱి యీగుహాకును ♦ దగుఁదూర్పుదెసన్. ౧౫

ఆ. అటఁ ద్రికూటనుండు ♦ నలరు జాహ్నవివలెఁ
బాఱుచున్నయీశు♦భ నదిఁ జూడు
మిది యకర్దమముగ ♦ నెసఁగుచుఁ దూర్పుగాఁ
బాఱుచున్నదెంతొ ♦ భవ్యరీతి. ౧౬ 978

సీ. తాలతమాలప♦ద్మకములు నతిముక్తచంపకతిలకముల్ ♦ సరళములును
వఱలు నశోకముల్ ♦ వానీరతిమిశముల్ వకుళకేతకములు ♦ ప్రకటములగు

---

1 కామహారక్షితిభృత్సమానమై=కైలాసగిరితుల్యమై.

చంద్రలు హింతాల♦సంఘముల్ లొద్దుగుల్ నీపవేత్రకవృక్ష♦నిచయముల్లొ
కృతమాలకంబులు ♦ వితతశాఖలచేత నొప్ప శోభిల్లుచు ♦ నున్నదిద్ది

తే. తటమునం గలబహువిధ♦తరువరములఁ, గలిసి యుంటచే నిది ♦ లలితవస్త్ర
భూషణమ్ముల శోభిల్లు ♦ పొలఁతివోలె, నెంతయునుబొల్చుచున్నద♦హీనధైర్య.

క. పతగంబులు గుంపులుగా, శతసంఖ్యలు గూడి వితత♦చాటురవంబుల్
సతతము చేయఁగ నీగుహ, యతిశయమోదముఁ జెలఁగ ♦ నలరెడుఁగంటే!.

క. జక్కవ లొండొంటిని బెన్మక్కువమీఱంగఁ గలిసి ♦ మధురధ్వనులన్
ప్రొక్కి చేయఁజేయుచున్నవి, దిక్కులఁగనుఁగొనుమువాని♦ తెఱఁగుశుభగుణా!.

తే. హంససారసనికురుంబ ♦ ములర రమ్య
ములగు సైకతభూములు ♦ వెలయుచుంట
నిద్ది భూషణరమ్యయై ♦ యింపుగులుక
నవ్వు నారీమణింబోలి ♦ నివ్వటిల్లె. ౨౧ 982

తే. ఒకట నీలోత్పలములు వే♦ఱొక్కచోట
నెఱ్ఱగలువలు మఱొకట ♦ నెసఁగి తెల్ల
గలువ లింకొకచోట ని♦కామరమ్య
కుముదకుట్మలములు గల్గ ♦ సమరుఁ గంటె. ౨౨ 983

సీ. జలపక్షిశతములు ♦ వెలయ బర్హిక్రౌంచనినదముల్ విలసిల్ల ♦ మునిసమూహ
సేవితంబు నగుట♦చేత నీనదియెంతొ రమణీయమగుచున్న ♦ దమలచిత్త!
చందనభూరుహ♦సముదయమిదె చాలుగా మాలికను దమిఁ ♦ గట్టినట్లు
వెలయు నర్జునవృక్ష♦వితతి మనస్సున నూహించి యొకమాఱు ♦ యుర్విఁబుట్టఁ

తే. జేసిన ట్లొప్పుచున్నది ♦ చిత్రమిద్ది
యరినిషూదన! యీదేశ ♦ మతిమనోజ్ఞ
మౌట ముదమునఁ జక్కఁగా ♦ నార్య! కేళి
చేయఁగావచ్చుఁ గాన వ♦సింత మిందు. ౨౩ 984

క. విను! రాజతనయ! చిత్రవ, ననిచయ మగుచున్న కీశ♦నాథపురముచెం
తనె యుండఁగలదు గావున, మనమీరమ్యస్థలమున ♦ మమత చెలంగన్.౨౪

సీ నివసింత మోశూర♦నికరాగ్రణీ! యవె గీతవాదిత్రవి♦ఖ్యాతరవము
లల్లె మృదంగాళి ♦ యాడంబరంబులతోడ ధ్వనించుకోఁ♦తులరవములు
వినవచ్చుచున్నవి ♦ విజయశీలా! వానరేశుఁడు సుగ్రీవుఁ ♦ డెలమిఁ దనదు
పత్నిని రాజ్యంబు♦బహుసంపదలఁబొంది స్వసుహృద్వృతుండయి♦సంతసంబు

తే. నొందియున్నాఁడు, నిజమని ♦ యొప్పఁ బలికి
కనఁగ నందముగానున్న ♦ ఘనగుహాలను

గుంజపుంజంబులను జాలఁ ♦ గూడి యున్న
యగ్గిరింగల గుహాయందు ♦ ననుజుఁగూడి. ౨౯ 987

క. నివసించి యుండె; నా ప్రస్రవణగిరీంద్రంబు మిగుల ♦ ద్రవ్యంబులతో
డ వఱలుచుఁ సుఖదంబయి, యువనిం జెల్వారుచుండు♦నట్టి గిరిపయిన్. ౩౦

[1]చ. అనుజునితోడ నారఘుకు♦లాబ్ధిశశాంకుఁడు వాసమొప్పఁజే
సినను మహీకుమారికయుఁ ♦ జెంతను లేమియె కాక యెవ్వఁడో
దనుజుఁడు దొంగిలించుకొని ♦ తాఁ జనుటం దనప్రాణరాజికం
టెను ఘనమైన యామెదగు♦తివిని బల్మఱు నెంచుచుండుటన్. ౩౧ 988

తే. అతని కాపంతయైనను ♦ నందు సుఖము
నొందవదయ్యెను; బ్రాగద్రి ♦ నుదయమందు
చంద్రునిం గాంచి మిగులంగ ♦ సంతపించు
చుంట రాత్రుల నిద్రను ♦ నొందఁడయ్యె. ౩౨ 989

చ. జనకజఁ దాఁ దలంచుకొని ♦ స్వాంతమునం గనుపట్టుచున్నచిం
తను గడునశ్రుపూరము లు♦దాత్తమనస్సును జంచలింపఁజే
య నిరతదుఃఖభాగుఁడయి ♦ యారఘురాముఁడు కుందఁ గాంచి యా
తనికి సమానమా వగను ♦ దాఁ గనియున్ సహజుండు రామునిన్. ౩౩ 990

తే. ఊఱడించుచు నిట్లను ♦ నోమహాత్మ
వీర! నీవిట్లు వగఁ గుందు ♦ టారయంగ
[2]యుక్తమా నెట్లు ? దుఃఖించు♦చున్నవాని
కెల్లపనులును జెడునని ♦ యెఱుఁగుదుగద!. ౩౪ 991

క. ధరనీవె పురుషకారము, పరఁగం గార్యములు చేయు♦వాఁడవుగా శ్రీ
కర! దైవపరాయణుఁడవు, పరమాస్తికుఁడవు స్వధర్మ♦పరుఁడవు తలఁపన్.

క. నిరతప్రయత్నములఁ ద,త్పరుఁడవు నీవిట్లు చాల ♦ వగఁ గుంది మన
స్థిరతం బొందకయున్నన్, బరునెవ్వనిఁ గాని యోర్వఁ ♦ బ్రౌఢతఁ గనుదే!.

తే. అందును విశేషముగఁ గప♦టాత్మ దనుజు
నని వధింపఁగఁ జాలవే ♦ కనుక శోక
మును దొలంగఁగఁ జేయుమా! ♦ మునుకొని స్థిర
తను గ్రహింపుము వ్యవసాయ♦మును నొనర్పు. ౩౬ 994

క. దనుజునిఁ బరివారముతో, నని నిర్మూలమును జేయు ♦ మతిపౌరుషమొ
ప్ప నితాంతము సాగరగిరి, వనయుతభూమండలమును ♦ బాహుబలమునన్.

క. తలక్రిందు చేయఁజాలుదు;, వల రావణుఁ జంపుటెంత ♦ యనఘా! యిదె యి

---

1 హృతాం హి భార్యాం స్మరతః ప్రాణేభ్యోపి గరీయసీమ్ - అనిమా. 2 శోచతో వ్యవసీదంతి సర్వార్థావిదితం హి తే-అనిమా.

మ్ములవర్షాకాలము వచ్చె నలి శరత్కాల మొప్పుడు ♦ చేసెనో యిలపై. ౩౯

క. అని దానికెదురు చూచుచు, ననుజుని రాముఁడు గనుంగొని ♦ దర్పాంధవృషల
గొనకొని యాతని తనయుల, ఘనసైన్యముతోడఁ జంపఁ♦గల వీవు విభూ!.

ఆ. నిపుణు గప్పినట్టి ♦ నిప్పును బ్రీత్యాహ్వ, తులను పంపఁజేయఁ ♦ గలుగుకీర్తి
నిదురవోవుచుండు ♦ నీపరాక్రమమున, మేలుకొలుపువాఁడ ♦ మేలినుడుల. ౪౦

క. అని హితము శుభముచగుకీ,ర్తిని బల్కిన లక్ష్మణోక్తిఁ ♦ దృప్తిగ విని దా
నిని గైకొని సమ్మతిమై, యనయము నెయ్యమున బలుచు ♦ ననుజున కనియెన్.

క. అనురక్తియు స్నేహము హిత, మును గోరుచు సత్యశౌర్య♦ముల నొప్పెడువాఁ
డనఁదగిన పల్కులన్నియు, ననఘా! చెప్పితివి నాకు ♦ నాదర మొప్పన్. ౪౨

ఆ. అఖిలకార్యములకు ♦ నంతక మగుకోక
మిపుడె దీనిఁ బాయ ♦ నెంచినాఁడ
వదలినాఁడఁ జుమ్ము ♦ పతిలేని తేజంబు
విక్రమావహంబు ♦ వెలయఁగొంటి. ౪౩ 1001

క. అనుజా! నీవాక్యముచొ,ప్పున నిందు శరత్సముదము ♦ పొలయఁగ నదులె
ల్లను విమలములై యొప్పఁగ, వనచరపతికరుణ నొందు♦వఱకుందు నిటన్. ౪౪

క. వీరుఁ డగువాఁడు తనకుప,కార మ్మొనరించినట్టి ♦ ఘనులకు మేలున్
గారవమున నొనరించును, నాకీతం డాక చేసి♦నట్టి యుపకృతిన్. ౪౫ 1003

తే. మఱచి ప్రత్యుపకార మ♦మ్మనుజనకును
జేయకుండినచో శాంత♦చిత్తుల మది
నొచ్చువారలు దూషింత్రు ♦ సచ్చరితులు
నింద చేయుదురనిశ్చైన ♦ నెఱి రవిజుఁడు. ౪౬ 1004

క. మనకుపకారము చేయును, ఘనపదమును బొందినాఁడు ♦ గావున ననియెన్;
విని రామువాక్యమంతట, వినయంబునఁ గై మొగుడ్చి ♦ విస్తృతభక్తిన్. 1005

సీ. సౌమిత్రి శ్రీరఘు♦సత్తముపల్కును గారవించుచుఁ జేయఁ♦గా ననువగు
కార్యమును దలంచి ♦ కడుశుభంబగుతనమతము వెల్లడియయి ♦ హితమగుగతి
నభిరామదర్శనుం ♦ డైన రామునిఁ గాంచి పలికె; నవ్వనచర♦పతియు నీదు
వాంఛితంబును దీర్చు♦వాఁడ నేనన్నయప్పలుకును దప్పక ♦ త్వరపడి తన

తే. యత్నమును జేయఁ బగతుర ♦ నడఁప ధైర్య
మూని నీవు శరత్కాల ♦ మొగిఁ గనఁబడు
నంతదనుకఁ బ్రావృట్కాల♦మందుఁ గలుగు
తాపమును నోర్చి యుండుమా ♦ భూపవర్య!. ౪౭ 1006

క. మనమునఁ గలప్రభుకోపం,బు నడఁచుకొని యాశరత్తు♦భూమిఁ బొలయుదాఁ
కను నోర్చియుండుమా, యె,య్యన నీమానములు నాలు ♦ గతిధైర్యమునన్.

క. మృగరాజసేవ్య మగునీ, యగమున శత్రువులఁ జంపు♦యత్నంబునఁ జెం
పుఁగను మహోత్సాహంబును, దగ నొనరించుచు నితాంత♦ధైర్యస్ఫూర్తిన్.

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

రాముఁడు వర్షర్తువును వర్ణించుట.

క. శ్రీరాముం డీరీతిగ, నారసమున నొకట నవ్వ♦నచరేశునినా
ధీరుని వధించి రవిజున, కారాజ్య మొసంగి ప్రీతి ♦ నభిషేకంబున్. ౧ 1009

[1]చ. ఒనరిచి మాల్యవంతమన ♦ నొప్పుగిరిన్ వసియించి లక్ష్మణుం
గనుఁగొని యిట్లుపల్కెఁ గపి♦కాంతుఁడు స్వస్థలమందు నుండఁగా
మనమిట నుండఁగా నియతి♦మై సమయంబును జేసికొన్నయ
ట్లనువగు వానకాలమిదె ♦ యల్లన వచ్చెను జూడు లక్ష్మణా!. ౨ 1010

క. గిరితుల్యములై మేఘో,త్కరములు వ్యోమమున నిండఁ ♦ గ్రమ్ముకొనియె; న
క్కరణిం జూడుము మఱి యం,బరతరుణీమణియు రవిగ♦భస్తులవలనన్. ౩

సీ. సాగరాంతస్థర♦సంబును ద్రావి యూర్జము మొదలాషాఢ♦ము మహిఁ దనరు
నందాఁకఁగల్గిన♦యా నవమాసముల్ గర్భంబుఁ దాల్చి యి♦క్కాలమందు
సకలరసంబుల ♦ కకలంకకారణ మగుజలంబును దాను ♦ సొగసుగులుకఁ
బ్రసవించుచున్నది ♦ పర్వతప్రాంతమునందు వ్యాపించిన♦యంబుదమ్ము
తే. లనెడు సోపానముల నెక్కి ♦ యాకసమున
కరిగి కుటజార్జునోత్ఫుల్ల♦హారికుసుమ
[2]మాలికలచే దివాకర♦మండలాంత
రస్థునారాయణుని సమ♦ర్చనముచేయ. ౪ 1012

క. మనకిట శక్యంబగుఁ జూ!, ఘనసంధ్యారాగనిబిడ♦కలితములయి యె
ఱ్ఱనిచాయ యొప్పఁగాఁ దె,ల్లనిచాయయు నగ్రతలము♦లన్ జెలువారన్. ౫

తే. జలముచేఁ గొంతతడిగ నె♦సంగి మేఘ
ములు వియత్తలమున నెల్ల ♦ వెలయుచుంటఁ
దెల్ల[3]వస్త్రంబు వ్రణమున♦కెల్లఁ గట్టి
నట్టులున్నది కంటివే ♦ యంబరమున. ౬ 1014

తే. మందమారుతనిశ్శ్వాస♦మండితంబు
సందెయను చందనమ్మున ♦ సాంద్రమగుచు

---

1 వసన్ మాల్యవతః పృష్ఠే-అనిమూలము. పూర్వం ప్రస్రవణాఖ్యతయోక్తస్య గిరేః - అని వ్యాఖ్య. 2 మాలాభిరలంకర్తుం దివాకరమ్ - అని మూలము. అస్తు స్వలగురుభూతసూర్యమధ్యే సదాధ్యేయం విష్ణుమ్-అని వ్యాఖ్య. 3 స్నిగ్ధైరభ్రపటచ్ఛేదైర్బద్ధవ్రణ మివాంబరమ్-అనిమూలము,

సంతతం బ్రాలుచున్న మే♦ఘాళివలనఁ
దెల్లనయి యున్నయాకస♦మల్లయదిగొ! ౯. 1018

క. కామాతురఁ బైనట్లుగ, నానతముఖ కీవృషఁ డీరేనె ♦ నయనాకాశవయొ!;
సౌమిత్రి! మన్మథుఁగ, భూమి సకర్దమమునాగ నుఁ ♦ బొక్కులు మెఁగుఁ౯. ౧౦

క. సవస్త్రవారిఁ దడియుచు, నడరెడు నిటకూట్రఁగ గంధ ♦ యడ క్రొత్తయము లా
యడవిజ విడుమడి ఫెంబున, జనమున బాష్పములఁ దారుఁ♦దయ్యెన విడిచె౯.

సీ. అంబుదోదరమున♦యందుండి నెనలుట మెల్లఁగా కదులఁగ ♦ మల్లెపిల్లఁ
జేయుచుఁ గర్పూర♦శీతలవ్యాప్తించి వమ్ములచే నైతేన ♦ సమ్మునకిగ
గలసను మొగలిపూ♦వులవాసనలఁగూడి యుండుట నాసమున♦కొసముదంబుఁ
గల్గఁజేయుచు మంచు♦గాడ్పులు దోసిళ్లఁ బట్టి త్రాగఁదగిన ♦ గాలిఁజుమ్ము

తే. వికసితార్జునభూజమై ♦ విమలకేత, కాధివాసితమైన యా♦యుత్తరాంత
శైలము పట్టభద్రత ♦ నలరు రవిజు, కరణి జలధారలం దడి♦గ్రాలు నిపుడు.

సీ. ధరణీధరంబు ల♦బ్జప్రాయకృష్ణాజినంబుల ధరియించి ♦ వింబువారా
[1]ధారోపవీతముల్ ♦ తగ మారుతాపూరితగుహాళివెుప్పగ♦ధ్వనియన మొనరఁ
జేయఁబూనినయట్లు ♦ చెలఁగుచున్నవి; విద్యుత్కనకకశా♦విఘటితాసి
తము మేఘభయదర♦వమునగు నాకాశ మంతర్మహాతాప ♦ మనుభవించు
వడుగకీతిని గానఁ♦బడియెడుఁ గనుపడి నిచ్చలుఁ జక్కఁగా ♦ నెన్నిమాడ

తే. నసితమేఘారాత్రితం బగు♦నట్టిమెఱపు, రావణాంకస్థంబునఁ ♦ జేనవీరాఱఁ
బెనఁగులాడుచు వేదనఁ ♦ గనుచునున్న, సీతవలె నాకుఁదోఁచెడు♦భ్రాతృవర్య!.

చ జలదములెల్ల నట్టముగ ♦ సంతతముం దగ పూఁతపూసిన
ట్లులముకొనంగఁ దారకల♦యట్లు చెలంగ గ్రహంబు [2]లబ్బుఁడుఁ౯
దెలియఁగ రాకయుండ [3]నిది ♦ దిక్కుగఁ దూరుపు పశ్చిమంబిదే
యలని నటంచు నేర్పడమి ♦ నంగనలం దమిఁ గూడియున్నకా
ములకు సుఖంబుగా దెసలు♦బోలఁగ నొప్పెడుఁ గంటె లక్ష్మణా!. ౧౩ 1020

సీ. అద్రిసానువులయం♦దందందుఁ గొండవాగులు వృష్టికాలంబు ♦ లలిఁ జెలంగఁ
దత్సమాగమమునఁ ♦ దగినట్లు లాస్యాయతములై నృత్యమ్ము♦తక్షణములను
బాష్పసంరుద్ధతఁ ♦ బరఁగుచుఁ బుష్పించి శోకాభిభూతుఁడ♦నైన కలంత
నొందునాకును గామ♦ముద్దీప్తినొందఁగాఁ జేయుచున్నవిచూడు♦మీయెడలను;

తే. ధరరజమ్ము ప్రశాంతించె ♦ మరుదధీశుఁ
డెంతొ హిమయుక్తుఁడై వీవ ♦ నిప్పుడుఁ దొడఁగె
నెండవేఁడిమి మొదలగు ♦ నెల్లదోవ
ములను నశియించె దండయా♦త్రలు ధరిత్రి. ౧౪ 1021

---

1 ధారాయజ్ఞోపవీతినః-అనిమూ. 2 బుధుఁడు=చంద్రుఁడు. 3 ప్రతిహతాదిశః-అనిమూ. ప్రతిహతాః అజ్ఞాతప్రాచ్యుదీచ్యాదిదిశావిభాగాః-అని వ్యాఖ్య.

క. నరపతు లానరింపక నిల్చిరి దేశాంతరములందు ♦ వెలయుజనులు పో
దురు స్వస్వదేశములకున్, గరము ప్రశాంతంబునగుచుఁ ♦ గాలంబొప్పెన్.
క. మానససరోవరంబున, మానససంతృప్తిమీఱ ♦ సుమతవసింపన్
గా నిశ్చయించి హంసలు, జానుగఁ బయనంబు చేసె ♦ సహజా! కంటే?. ౧౬
ఆ. ప్రియలతోడఁగూడి ♦ వెలసెను జక్రవా
కములు మిగుల వర్ష ♦ గాఢసలిల
ములను ద్రోవలెల్లఁ ♦ బొంకంబు చెడియుంట
[1]బండ్లు మొదలగునవి ♦ బయటఁ జనవు. ౧౭ 1024
సీ. ఆకాశ మందందు ♦ నంబుధరవ్యాప్త మాట నొక్కొకచోట ♦ నరయఁ దెలియఁ
బడుచు నొక్కొకచోటఁ ♦ గడునదృశ్యంబయి యున్నది కావున ♦ నొక్కచోటఁ
బర్వతంబులు నడ్డ ♦ పడఁ గానరాకయు నితరస్థలంబుల ♦ నెఱుకపడుచు
శాంతమై తగు మహా ♦ సాగరప్రతిమమై వెలయుచున్నది కంటె? ♦ విమలసర్జ
ఆ. కుసుమములు కదంబ ♦ కుసుమముల్ వ్యాపింప, సద్రిధాతుతామ్ర ♦ మైననవ్య
సలిలమొప్ప బర్హి ♦ సంతతకేకార, వములు వెలయ నిర్ఝ ♦ రములు వేగ. ౧౮
తే. పాఱుచున్నవి స్వారస్య ♦ పరిణతములు
షట్పదాభంబులును నగు ♦ జంబుఫలము
లను భుజింతురు మిక్కిలి ♦ మనుజు లిపుడు;
సరసబహువర్ణయుక్తసం ♦ స్తవ్యములయి. ౧౯ 1026
క. పరిపక్వమ్ములుగాఁ దగి, మరుదవధూతమ్ములు నగు ♦ మామిడిపండ్లీ
ధరణిం బడుచున్నవి; నిర్భరవిద్యుద్ధ్వజములెల్ల ♦ భాసిలుచుండన్. ౧౯ 1027
సీ. నబలాకమాలికా ♦ జాలంబులై గిరిశిఖరాకృతిం దగి ♦ చెలఁగుమేఘ
ములు మదదంతీంద్ర ♦ ములు కేతనము లొప్ప హారము ల్వ్రేలయంగ ♦ నద్రిశిఖర
తనువులు మిన్నంద ♦ ననిచేయుచున్నట్లు పెనునాద మడరెడు ♦ స్తనిత మొప్పఁ
జేయుచున్నవి; కంటె? ♦ చిత్రవనంబులు వర్షోదకంబుల ♦ వలన వఱలు
తే. శాద్వలము లొప్పఁగా బర్హి ♦ సాధునృత్య
ములర వర్షించుమేఘముల్ ♦ వెలయుచుండఁ
గ నపరాహ్ణంబులందుఁ జ ♦ క్కఁగఁ బ్రకాశ
మందుచున్నవి చూడుమా! ♦ యనుజ! యిందు. ౨౦ 1028
చ. జలదగణంబు కొక్కెరల ♦ సంఘముఁ గూడి యపారమైన యా
జలభరమున్ వహించుటను ♦ క్ష్మాధరపంక్తుల నెక్కువేళ ని
మ్నాల గురుగర్భభారమున ♦ ముగ్ధలు మూలుగునట్టు లార్చుచుం
గలఁగుచుఁ గొండనెత్తములఁ ♦ గ్రందుగ నిల్చుచుఁ బోవు మెల్లఁగన్. ౨౧

1 యానానిమార్గేషు నసంపతంతి-అనిమూ. యానాని శకటరథాదీని-అనివ్యాఖ్య.

చ. ఘనములఁ గోరుచుఙ్ మిగుల ♦ గష్టము నొందుటకై ఘనాళిపైం
ద నచటికేఁగుదెంచి భ్రమ♦రంబున మీఱి బలాకపంక్తి ఖం
బునఁ దగ వ్రేలవేయఁబడి ♦ భూమిసమీరపుఁ దాఁకునం జవం
బునఁ జలియించుచుఙ్ వెలయు♦ఫుల్లసితాంబుజమాల నాఁదగెఙ్. ౨౬

సీ. ధరణియెంతయును నా♦తతశాద్వలము మించ నసమానసుమము♦నవ్యములగు
నాకుక్రపుడుగుల ♦ నంకంబుగాఁగఁ జిత్రింపఁగాఁ బడియుంట ♦ దివ్యమైన
లత్తుకరసముచే ♦ లలిమీఱ నందందు చనులిప్త మగుచుఁ జి♦త్రాక్షతులుగ
వ్రాయఁగఁబడి శుక♦ప్రభ నొప్పు కంబళివృష్టంబుఁ గట్టిన♦పోలఁతిపోల్కి

ఆ. నలరుచున్న దిప్పు ♦ డాచక్రధరుని, యోగనిద్రఁ బొందు♦చున్న దట్టె
యాపగయును గంధి♦నతివేగమునఁబొందు,చున్న దెంతొ మోద♦మొప్పుచుండ.

క. ఘనముల బలాకపొందెడు, వనితలు కామాతురముగ ♦ బ్రాణేశుల నొ
య్యనఁ బొందుదారు; కేకులు, వనముల నృత్యంబు చేయఁ ♦ బ్రారంభించెఙ్.

క. కనుమా! నీపద్రుమములు, ఘనశాఖాంతములఁ జక్కఁ♦గాఁ బూచిన వ
ల్లన నాఁబోతులు గోవులఁ, గని కామాతురము నొంద♦గాఁ గల్గెఁ జుమీ!.

క. ధరణియు బహువిధసస్య,త్కరముల రమణీయముగను ♦ గనుపట్టెడు సో
దర! యీనదులెల్లను స,త్వరముగఁ బ్రవహింపఁదొడఁగె ♦ బరవసములఙ్.

క. ఘనములు వర్షించెడుమద,మునఁ దగు దంతీంద్రములును ♦ మునుకొని ఘీంకా
రవినాదంబులఁ జేసెడు, వనములు విలసిల్లెడుం బ్ర♦భాసము తోఁచఙ్. ౨౭

క. వనితాగుణులం బాసిన, మనుజులు వారలఁ దలంచి ♦ మదిఁ గలఁగుచుఁ జిం
తను బూనియున్నవారికిఁ, గనుఁగొనఁగ నెమిల్లు నాడఁ♦గాఁ జొచ్చె నిటఙ్.

క. వనచరులెల్లరును సుఖం,బును గనుచున్నారు సూర్య♦పుత్రుఁడు రాజ్యం
బును బొందుట; వర్షమునకు, మునుపే ప్రాప్తంబులైన ♦ భూరిమదకరుల్. ౨౮

సీ. మొగిలిపూవులతావు♦లఁ గడు మూర్కొని మఱి
యును మోదమందుచు ♦ వనమునఁగల
సెలయేళ్లయందును ♦ జలములు పైనుండి
యిలపయిఁ బడుటచేఁ ♦ గలుగుశబ్ద
మునకుఁ గలంగుచు ♦ వనమయూరాళితో
నఱచుచున్నవి: కదం♦బావనీజ
సుమగతమధువును ♦ సారెదిఁ ద్రావుచు నవ్వా
మదమునొందుచు వృష్టి♦ని దడియుటను

తే. వాని విడనాడి శాఖల ♦ వ్రాలి యామ
దమును మెలమెల్లనఙ్ మట్ప♦దములు విడుచు
చున్న; వవె బొగ్గుపొడికుప్ప♦లో యనునటు
నల్లనై రసపూర్ణత ♦ యుల్లసిల్ల. ౨౯

క. ఫలనిబిడములై యెంతయు, బలసిలు జంబూద్రుమముల ♦ విస్తృతశాఖల్
చెలఁగెడుషట్పదయుక్తం,బులునయినవిధంబు దోఁపఁ ♦ బొల్పారెడుఁ జూ!.

చ. ఘనములు విద్యుదోఘమునఁ ♦ గ్రాలుచుఁ జాలగభీరనిస్వనం
బును వెలయించుచుఌ మిగులఁ ♦ బొల్పుటఁ గేతనసంయుతంబులై
ఘననినదంబుఁ జేయుచు ని♦కామము యుద్ధముచేయనున్నదం
తినికరమట్లుగా వెలసె ♦ దేవపథంబునఁ జూడు లక్ష్మణా!. ౩౧౪ 1040

[1]చ. ధరణిధరాటవీస్థలికిఁ ♦ దాఁ బయనంబయి త్రోవనేగు చం
బరమున మేఘగర్జనము ♦ పర్వ వినంబడ మత్తదంతి భీ
కరరిపుదంతినాదమును♦గా మది సందియమంది పోరు సే
యురమణ వెన్కకుం దిరిగె ♦ నుద్ధతి మీఱఁగఁ జూడు లక్ష్మణా!. ౩౨౪ 1041

సీ. ఒక్కచోటను షట్ప♦దోద్గానముఖరితంబులుగ, నొక్కెడ నెమి♦ళులమనోజ్ఞ
నృత్తసాంద్రములుగ ♦ నెఱి నొక్కయెడ భూరిగజమదధారాభి♦కలితములుగ
నివ్వనభాగమ్ము ♦ లెన్నెన్నొ విషయంబులకు నాటపట్టులై ♦ ప్రకటశోభ
నందుచున్నవి; కదం♦బార్జునసర్జకందళపుష్పసాంద్రమై ♦ యలరుక్రొత్త

[2]ఆ. యెఱ్ఱనీరు వెలయ ♦ నెల్లచోఁ గేకిను,త్తారవముల నర్త♦నాతిశయము
లను జెలంగుచుండు♦టను గను నాపాన,భూమిసామ్యమొంది♦పొలిచెనహహ.

చ. అనుజ! విచిత్రవర్ణముల ♦ నందముగాఁ గనుపట్టుపక్షుల్
తనరఁగ నొప్పుచాతకప♦తత్త్రులు దాహము పెల్లునఌ ముదం
బున నలవృష్టిదైవమయి ♦ పొల్చిన యింద్రుఁ డొసంగ నంబరం
బును విడనాడి పత్రపుట♦పూగమునం బడి ముత్తియంబునాఁ
దనరు వినిర్మలోదకముఁ ♦ ద్రావుచునున్నవి తృప్తిమీఱఁగఌ. ౩౫౪ 1043

తే. భ్రమరఝంకారమే తంత్రి♦స్వనముగాఁగఁ
బ్లవగనాదమె కంఠతా♦ళంబుగాఁగ
జలదరవమె మృదంగని♦స్వనముగాఁగ
నలరుచున్నది సంగీత ♦ మడవులందు ౩౬౪ 1044

సీ. క్రేలాడుబర్హముల్ ♦ విమలాభరణములు
గా నొప్పు నెమిళులొ♦క్కయెడఁ గొన్ని
యాడుచుండఁగఁ గొన్ని ♦ యలరుచుఁ గూయంగఁ
గొన్ని వృక్షంబుల♦కొసలయందుఁ

---

1 మార్గానుగ శ్శైలవనానుసారీ సంప్రస్థితో మేఘరవం నిశమ్య, యుద్ధాభికామః ప్రతినాగ శంకీ మత్తో గజేంద్రః ప్రతి సన్నివృత్తః-అనిమూలము. 2 కదంబసర్జార్జునకందలాఢ్యా వనాంత భూమి ర్నవవారిపూర్ణా, మయూరమత్తాభిరుతప్రనృత్తై రాపానభూమిప్రతిమావిభాతి-అని మూలము. దీనియర్థమే యీసీసపద్యమున విస్తృతము.

వనవృల నై వియోః ♦ వనియుఁ జేయుకయుండః
గనఁగ నరంబున ♦ గానసభ నైః
పరఁగునట్లున్నది; ♦ బహువిధాకారముల్
దర్మముల్ ధ్వనులును ♦ భాసిలంగఁ

తే. గప్పతెల్లను జలధర♦గర్జనములఁ, జాలకాలముఁడుండియు ♦ సకలకార్య
ములను నిల్పిన నిద్ర♦నలును మేలుకొని నవోదకధారలఁ ♦ గొట్టఁబడుచు.

క. ధ్వనిఁ లోఁగరించుచున్నవి; మనసిజుని వికార నుల్లె ♦ మానుగ నధికం
బగు తోఁపంగ నవయువతులు, ఘనమానసగర్వమున ని♦కాముము లజ్జన్.

[1]చ. పరిజనసంతతిన్ ముసలి♦వాకల లక్ష్యము చేయకట్టి ని
ర్భరకుచము ల్వోలాసముల ♦ భాసిలఁగాఁ దగు బజ్జ పిడి నుం
దరఫలముఖ్యముల్ గొనుచు ♦ నన్యసుచందనపిటికాదులన్
దొరపడుచున్ గ్రహించి తను♦భర్తలచెంతకుఁ బోవునట్లుగా
ధరఁగల యానదుల్ జలము ♦ దర్దము మించఁగఁ దేలియాడుచుం
దరవరచక్రవాకసము♦దాయము మిక్కిలి మించి యొప్పఁ బు
ష్కరములతాఁకున న్వెలికిఁ ♦ గన్నన వచ్చిన పుష్పముఖ్యముల్
గరము గ్రహించి భర్తయగు♦కంధిని బొందుచునున్న వెంతయున్. ౩౯

సీ. వనవహ్నిచేఁ గాలి ♦ తగ నల్లనై యుండు పర్వతంబుల నధో♦భాగమందు
నితరేతరంబుగా ♦ నెంతయు సంబద్ధములయి కార్చిచ్చున ♦ మొనసి కాలి
నల్లనౌ భూధ్రంబు ♦ లుల్లసిల్లెడుభంగి నసితాభ్రములయందు♦ననఁగి పెనఁగి
నవజలంబులఁ గూడి ♦ నల్లవిరుబ్బులు భాసిల్లుచున్నవి; ♦ బర్హిగణము
సంతోషమున నుబ్బి♦నృత్యములఁ జేయంగ నాపద్రవృష్టులో♦య్యనఁ జెలంగి

తే. పచ్చికబయళ్లు వెలయ నీ♦పములు మద్ది
భూరుహంబులు పుష్పించి ♦ భూరివాస
నలఁ జెలంగఁగ నొప్పు న♦నంబులందు
నేనుఁగులు సంచరించెడు ♦ నెల్లయెడల. ౪౧ 1048

చ. నవజలధారలెల్లఁ బడి♦నన్ హతకేసరసంతతిగాఁగ నొ
ప్పు వనజరాజి వే వదలి ♦ పొందగు కేసరముల్ వెలుంగ నీ
పవరసుమంబు లత్తఱిని ♦ భాసిలఁ దుమ్మెదపిండు వానిపై
జపమున వ్రాలుచున్నయది ♦ సంతసమొప్పఁగఁ జూడు లక్ష్మణా!. ౪౨ 1049

చ. కరులు మదించెడి న్మదముఁ ♦ గాంచెడుమేటి వృషోత్కరంబులున్
హరులు విరాజమునుం గనెడు ♦ నౌర! వనంబులయందు భూరిభూ

---

1 సద్య స్సముద్వాహితచక్రవాకాః-అనుశ్లోకమునకుఁ గల యర్థద్వయము నిటఁ జంపక మాలికయందు విస్తృతముని యొనరించినది.

ధరములు పల్లవాదుల ని♦తాంతము చూడఁగ నొప్పుమీఱెడున్
ధరణిపు లెల్ల యుద్ధములఁ ♦ దారొనరింపఁగ మానియున్నవా
రరుదుగ నిర్జరాధిపతి ♦ యంబుదపంక్తిని గూడి యాడెడున్. ౪౩ 1050

చ. జలదము లంబరస్థలి వి♦శాలముగాఁ దగి సాగరంబు లి
మ్ముల ధ్వనిచేయఁ దన్నినద♦ముల్ వడిఁ జిమ్మెడు నార్భటిన్ దగన్
జలముల ధార లెల్లయెడ ♦ సంతతముం గలుగంగ భూరివృ
ష్టుల నదులుం దటాకసర♦సుల్ నడబావులు భూమియున్ జలం
బులను మునుంగఁజేసి తమ♦పొంకము చూపెడుఁ జూడు లక్ష్మణా!. ౪౪

క. నిరతము పెనువర్షమ్ములె, యురవడిగాఁ బృథ్విఁ గురియు♦చున్నవి కడుభీ
కరనాద మడర వీచెడుఁ, గరువలి నదు లెల్ల నీటఁ ♦ గ్రాలుచు మిగులన్. ౪౫

తే. తటము లెల్లను దెగిపోవ ♦ దారు లెల్లఁ, దప్పి వెల్లువల న్మించి ♦ యొప్పుగులుక
వేగ ప్రవహించుచున్నవి ♦ విశ్వమెల్ల, నావరించెడుకోరిక ♦ లతిశయిల్ల. ౪౬

క. ఘనజలకుంభంబులచే, మనుజులు నభిషేకము నెడు ♦ మహమునఁ దమ్ముం
దనుపన్ రాజులు తమలక్ష్మిని జూపెడునట్లు భూరి♦శిఖరులు మిగులన్. ౪౭

తే. అమరనాయకుఁ డొసఁగంగ ♦ ననిలనిహతి
[1]జలదజలకుంభములచేత ♦ సంతతాభి
షిక్తములు నయి నైర్మల్య♦యుక్తమైన
యాత్మరూపముఁ జూపెడు ♦ నద్భుతముగ. ౪౮ 1055

సీ. మేఘంబు లెల్లను ♦ మించి పర్వుటచేత నాకాశమునఁ దార♦కాళిఁ గాని
పగలు సూర్యుఁడుగాని ♦ భాసిల్లుటయె లేదు నవవర్షధారల ♦ భువియుఁ గ్రమ్మ
కొనఁబడియెడు, మఱి♦యును గాఢతమ మెల్లఁ బూతపూసినయట్లు♦పొదలుచుంట
దిక్కులు తెలియరా ♦ కొక్కరీతిగనున్న; వత్యున్నతములగు ♦ నద్రిశిఖర
ములు వర్షసలిలధా♦రలఁ దెల్లనై గురుమానవిస్తృతుల స♦మతఁ జెలంగు

తే. నట్టి నిర్ఝరములఁ గూడి ♦ యమలమౌక్తి
కమణిహారాళి వ్రేలాడఁ♦గాఁ జెలంగి
నట్టు లలరారుచున్న వీ♦యవని నెల్ల
తావులం గంటివే! సుమి♦త్రాతనూజ!. ౪౯ 1056

చ. పెనుధరణీధరాళిపయిఁ ♦ బెంపగు నిర్ఝరముల్ శిలావ్రజం
బునఁ బడి వేగమెల్లఁ జెడ ♦ భూరిమయూరనినాదయుక్తి నిం
పునఁ దగు కందరప్రతతిఁ ♦ బొందుతఱిన్ వరమౌక్తికవ్రజం
బునఁ దగుహారముల్ చెదరి♦పోయి ధరంబడునట్టు లొప్పెడున్. ౫౦ 1057

1 ఘనాంబుకుంభై రభిషిచ్యమానాః-అని మూ.

సీ. పర్వతంబులయందు ♦ బహువేగమునఁ జాలు విపులనిర్ఝరములు ♦ వెలయుఁగొండ
శిఖరాంతికంబులఁ ♦ జెలఁగి స్వచ్ఛములగు నీటఁ దిరుగుచుండె జాలు ♦ మనుమనోజ్ఞ
మౌక్తికహారాళి ♦ మాడ్కిఁ గ్రందికొఁ బడుచుఁ బెద్దహాళున ♦ వర్షించుభాగ
ములయందుఁ గ్రాలెడు; ♦ బలినాకపము నుండి దెసల నెల్లెడఁ జలు ♦ దెఱఁగులఁ బడు
తే. సలిలధారలు సుకతకే♦సులను గాఁగ
లింతలను దెగిపడు సుర♦కాంతలపగు
హారముక్తికవితతులో ♦ యనఁగ నొప్పి
యున్న వెల్లెడలను జూడ♦వన్న యనుజ!. ౫౧౪ 1058

[1]క. పతగములు గూండ్లఁ జేరుట, శతపత్త్రము లెల్లయెడల ♦ సంకోచంబే
గతిగాఁగ నుంట మాలతి, లత పూయుట భాస్కరాస్త♦లక్షణ మనుచుల్.

క. తెలియంబడియెడు ధరణీశుల రణయాత్ర లొగి నిల్చె ♦ ఘోరభటగణం
బిల దండయాత్ర జరప బయలు వెడలిన పటమునుండి ♦ యల్లన మరలెన్. ౫౩

ఆ. జలము లద్దుపడుట ♦ సాంపరాయికమున
కనువు లేమి వైర ♦ మడఁగెఁ; ద్రోవ
లందు జలములుంట ♦ సదా యిదో యని తెలి
యమిని నొక్క కీర్తి ♦ నమరె భువిని. ౫౩౪ 1061

తే. భాద్రపదమాసమందు స♦ద్బ్రాహ్మణులొగి
సామవేదముఁ జదువంగఁ ♦ జనుసమయము
సహజ! సంప్రాప్తమయ్యె నీ♦సమయమందు
హస్తనక్షత్రములరారె ♦ నర్కకీర్తి. ౫౪౪ 1062

సీ. కోసలాధీశుఁడ♦గు భరతుం డీవృష్టికాలము వేళ్ళోప♦కరణములను
నితరవస్తువులను ♦ నెబ్భంగినైనను సంగ్రహించుటయుఁ గ♦ష్టంబె కాన
నాషాఢపూర్ణిమ ♦ యల్లన రాకుండ మునుపె యన్నియుఁ గూర్చు♦కొనినమస్త
వస్తుధనంబుల ♦ వరుసఁ గ్రహియించియీపూర్ణిమను సువ్ర♦తాంగముగ నె
తే. స్వీకరించియె యుండు; నే♦నేకడకో జ
వంబునం బోయివచ్చినఁ ♦ బౌరు లయ్యె
యోధ్యలో నన్నుఁ గాంచి య♦త్యుఛ్ఛ్రయముగఁ
గలకలము చేయునట్టి లి♦క్కాలమందు. ౫౬ 1063

క. పెనువృష్టిచేత నెల్లెడ, ఘనజలసంభరితమగుచుఁ ♦ గ్రాలుసరయు వా
ప్పిన నీటివేగమున నొ,య్యన వృద్ధిం గాంచుచుండు ♦ ననుజ! నిజముగన్.

క. అరి గెల్చి భార్యఁ గైకొని, గురురాజ్యపదంబు నొంది ♦ కోరిక లెల్లన్
గరము ఫలించుట నిత్తఱి, వరసుఖములఁ బొందుచున్న♦వాఁడు రవిజుఁడున్.

---

1 నిలీయమానై ర్విహగై ర్నిమీలద్భిశ్చ పంకజైః, వికసంత్యా చ మాలత్యా గతోఽస్తం జ్ఞాయతే రవిః-అనిమూ.

క. అనుజా! నేనో సద్భార్యను వనిఁ గోల్పోయి రాజ్య♦మంతయుఁ బోవన్
వనితాపహారకుని వైరిని గెల్వక యిట్టులుండు♦రీతిం దలఁచినన్, ౫౮ 1066

ఆ. తడిసినట్టి యేటి♦తటమువలెం గృశి, యించుచున్నవాఁడ ♦ నిప్డు శోక
మధికమగుచు నున్న ♦ దనుజ! యీవృష్టిస, మయము చాలదుర్గ♦మమ్ము సుమ్ము.

క. దనుజుం డగురావణుఁడో, ఘనశత్రువు వీనిమూఁటి♦గడచు, టశక్యం
బని నాకుఁ దోఁచుచున్నది, కనఁగా నరపతుల కిపుడు ♦ గా దని చేయన్. ౬౧

క. మార్గంబు లిపుడు మిక్కిలి, దుర్గమములు రాక్షసేంద్రు♦తో నిప్పుడె నే
దోర్గర్వంబున మార్కొని, దుర్గమమగులంకఁ గడఁక♦తో నశియింపన్. ౬౦౫

[1]ఆ. చేయువాఁడ నిపుడె; ♦ సీతఁ దెచ్చుప్రయత్న
మును నొనర్చువాఁడ ♦ నని రవిసుతుఁ
డెంతవేఁడుకొనిన ♦ నించుకయైనను
సరియె యిదని పలుకఁ ♦ జాలనైతి. ౬౦౫ 1070

[2]చ. వనచరరాజు కష్టముల♦పాలయి నేఁటికి భార్యనొందె నీ
మనపనియన్న నొప్పుది స♦మస్తవిధంబుల గొప్పయత్నమున్
బనివడి చేసినట్లయిన ♦ భద్రము లబ్బును గాని లేనిచోఁ
బని ఫలియింప దట్లగుటఁ ♦ బల్కుట మానితి నాత్మకృత్యమున్. ౬౧౫ 1071

ఆ. వృష్టికాలమందు ♦ విశ్రాంతిఁ గొని యాతఁ, డటశరత్సమయము♦నందుఁ దెలిసి
నేను జేసినట్టి ♦ నిఖిలోపకారముల్, [3]గార్యములను జేయఁ♦గలఁడు నిజము.

క. కనుక శరత్సమయము వ, చ్చినదనుక న్నేను వగలఁ ♦ జెందియు నదులున్
వనచరపతియుఁ బ్రసన్నతఁ, గనుదాఁకం గాచియుందుఁ ♦ గమ్రశుభగుణా!

క. వీరుఁడు పురుషుఁడు తనకుప, కారమ్మొనరించునట్టి ♦ ఘనచిత్తులకున్
నేరుపునం దాఁ బ్రత్యుప, కారము చేయును ధ్రువంబు♦గాఁ బూనికతోన్.

క. కృత మెఱుఁగక తాఁ బ్రత్యుప, కృతి సేయనివానియందు ♦ నిలఁగల బుధసం
తతిచిత్తము నొచ్చును న, [4]గ్గతి తప్పను దీనినెఱుఁగుఁ ♦ గపికులపతియున్.

చ. అనవిని లక్ష్మణుండు తగ ♦ నంజలిఁ బట్టి తదీయవాక్యమున్
బనివడి గారవించుచు శు♦భంబగు స్వాశయ మచ్ఛరీతిగాఁ
[5]గనఁబడునట్లు మోదమును ♦ గల్గఁగఁజేయు మనోహరాంగు రా
మునిఁ గని యిట్లుపల్కెఁ గపి♦ముఖ్యుఁడు సూర్యసుతుండు పూనికన్. ౬౫౪

1 ప్రణతే చైవ సుగ్రీవే న మయా కించి దీరితమ్-అని మూ. 2 ఆత్మకార్యగరీయ స్త్వా ద్వక్తుం నేచ్ఛామి వానరమ్-అని మూ. 3 వేత్స్యతే నాత్ర సంశయః-అని మూ. నాత్ర సంశయః అనవర్థమునే నిజము అనుపదము బోధించును. 4 సుగ్రీవో ప్యేవంవిధత్వా త్ప్రత్యుపకారం కరో తీతిభావః-అని వ్యాఖ్య. 5 ఉవాచ రామం స్వభిరామదర్శనమ్-అని మూ.

చ. తనవచియించినట్లు శర్వరి♦తంబుగ నీకగుకోర్కియంతయుం
బనివడి చేసితేఱు; రిపు♦వారముఁ జెందుఁ బ్రతాపమూని నీ
వును సమయాభిలాషివయి ♦ పోలఁగ నీఘనవృష్టికాల మొ
య్యన సహియించి యుండు మెటు♦లైనను భాస్కరవంశదీపకా. ౬౬ 1077

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

—రామకార్యము చేయఁదగునని హనుమ సుగ్రీవునకుఁ జెప్పుట—

సీ. విగతవలాహక♦విద్యుల్లతౌఘంబు విమలంబు సారస♦విహగనినద
సంఘుష్ట, మతిమనో♦జ్ఞస్ఫారచంద్రికాసముపలేపనమును ♦ జారుతరము
నయి యాకసంబెల్ల ♦ నలరారుచుండెను; భాస్కరతనయుండు ♦ వైరిహరణ
కృత్యంబు నెఱవేర్చి ♦ క్షితిపదంబును బొంది ధర్మార్థసంగ్రహ♦తత్పరత్వ
మును మాని సకలార్థ♦ములఁ బొంది భోగైకసాధనములగు చం♦చత్సువర్ణ
ముఖ్యవస్తువులను ♦ ముదమునఁ బొందుచుఁ దన ప్రియమైన రు♦మను మనంబు
నందు నితాంతము ♦ నాసక్తిఁ గోరెడుతారను దమిమీఱఁ ♦ దానుగూడి
కాముకమార్గంబు♦నే మదిఁ గనఁజేసి దానియందాసక్తి ♦ నూని యెవుడు

ఆ. వనితలందె తనదు♦వాంఛ మీఱఁగనుండె, ధనసమృద్ధిమిగుల♦మనమునందుఁ
గొఱఁతలేక శతమ♦ఖుఁడు నందనమునందు, నచ్చరలను గూడి♦యలరునట్లు.

క. తనకుం బగలును రేయును, వనితాసంగతియె యా శు♦భంబను తలఁపుం
గొని విహరించుచు రాజ్యపుఁ, బనులెల్లను మంత్రులపయి ♦ నైచి యథేచ్ఛన్.

* తే. మంత్రులేమి యొనర్చిన ♦ మాఱుపలుక
కాత్మరాజ్యంబునకు క్షేమ ♦ మలరుచున్న
దో యనియు, లేదొ యనియుఁ దా ♦ నూహచేయ
కతనువీడితుఁడయియుండె ♦ నర్కసుతుఁడు. ౭౯ 1080

చ. హనుమయుఁ గాలధర్మము ♦ నారయువాఁ డవు డర్కజుం డొన
ర్పను దగియున్నకార్యమును ♦ బాగుగఁ గాంచి యతండు కామతం
త్రనిరతచిత్తుఁడౌటఁ గని ♦ ధర్మముగా దిటులుంటనంచు నె
మ్మనమున నిశ్చయించుకొని ♦ మంజులవాక్పటుండు కావునన్. ౮౦ 1081

తే. వాక్యములరీతి నెఱిఁగిన♦వానరేంద్రు
పరిసరంబున కేగి మ♦ధురతమంబు

---

* మంత్రిణా మన వేక్షకమ్-అనిమూలము.

లగుచు యుక్తియుక్తంబులు ♦ నగుచు మదికి
నింపు గలుగంగఁ జేయుచు ♦ హితములగుచు. ౭ 1082

క. అలరెడు గభీరవాక్యం,బుల నతనిఁ బ్రసన్నుఁ జేసి ♦ భూరిస్నేహం
బలరారఁ బ్రేమజగ సు,మ్ములఁ దనవాక్యంబునందు ♦ ముదము గలుగుటన్.

క. మనమున నెఱింగి నిశ్చయ,మును జేసికొనుచును దత్త్వ♦మును బథ్యంబున్
గొనియాడఁదగినదియు నీ,తిని సామము నొక్క రీతిఁ ♦ దెల్పెడునదియున్. ౮

తే. ధర్మకలితంబు నర్థసం♦దర్భ మలరు
నదియు నగువాక్యమును బల్కె ♦ హరికులేశ్వ
రునికిడం జేరి తనపాండి♦తిని గనంగఁ
జేయుచున్ భాస్కరాత్మజ! ♦ క్షితిపుకరుణ ౮౹ 1085

క. ధరణీరాజ్యముఁ బడసితి, వురుయశమును గంటి వట్లె ♦ యుత్తమవంశా
చరణక్రమాగతమ్మగు, సిరినిం బొందితివి వృద్ధిఁ♦జేసితి దానిన్. ౯ 1086

క. వనచరనాథా! యిఁక మి,త్రనివహమున్ గారవించి ♦ తత్కృత్యంబున్
మనసారఁ జేయఁగాఁ దగు,పనియే మిగిలినది దానిఁ ♦ బాటింపఁదగున్. ౯౹

తే. ఎవఁడు మిత్రులఁ గూర్పంగ ♦ నెంచి యట్టి
కాలముల లక్షణంబులఁ ♦ గడునెఱింగి
వారియెడఁ బరతంత్రుఁడై ♦ వఱలునో భువి
నతనిరాజ్యయశఃప్రతా♦పాదికములు. ౧౦౹ 1088

క. నిరతము వృద్ధిం బొందును;, ధరణీశుని కెవనికెన్ని♦ధన సైన్యములున్
వరమిత్రు లాత్మరాజ్యముఁ, బరస్పరము మైత్రిగలిగ ♦ వర్ధిల్లెడునో. ౧౧ 1089

క. అతఁడు మహారాజ్యమునకుఁ, బతియగు, నక్కారణమున ♦ భవ్యాచార
స్థితిఁ గాంచి చారువృత్తము, సతతము చెలువారుచున్న♦చతురుఁడ వౌటన్.

తే. ప్రతిన చేసిన చొప్పునఁ ♦ బరమమిత్ర
కార్యమును సార్థకంబగు♦కరణిఁ జేయు
మెవఁడు తనకార్యజాలంబు♦నెల్ల వదలి
సంతతోత్సాహియై కడు♦సంభ్రమమున. ౧౩ 1091

తే. మిత్రకార్యంబులనె పూన్కి ♦ మిగులఁ జేయు
చుండునో వానికాపద ♦ లొందవెపుడు;
సఖులకృత్యంబుల నెవండు ♦ సరిగఁ గాల
మునకుఁ దప్పక చేయఁడో ♦ మనుజుఁ డతఁడు. ౧౮ 1092

క. ఘనకార్యములను జేసియు, నొనరింపనివాఁడె యగును ♦ నొగి మిత్రులవా
పనులెల్లను నెఱవేఱవు, కనుకం జేసియు నసార్థ♦కంబె యగుఁ జుమీ!. ౧౮౹

క. అరిసూదన! వీరా యి,త్తరుణంబున మనకు మిగులఁ ♦ దగినసఖుఁడు భూ

నరుఁడగు రాముఁడే కద? యా,దరమున నా రాముఁడని నీ♦తాంతము పూనితిన్.

క. ఒకరింతవలయు; నది కీ,శకు శాశకించుటలు గాకఁ ♦ శ్వేరపడి తిప్పం
జనుదాని, నోరిపుఘ్నా!, నిను మిత్రుంజైనదానిఁ♦నిభుక్త్యకృత్యంబుల్. ౧౫, 1095

తే. నిర్వహించుటలు కిప్పుడే ♦ నృపవరేణ్య
గడచెఁ గాలంబు; రాముండు ♦ కాలవేత్త
యయ్యుఁ ద్వరపడవలసిన ♦ ట్లనుచియుండి
యును భవద్వృత్తికై తానె ♦ యుంటఁ గోరి. ౧౬, 1096

క. త్వరపడి పనిచేయును, యి,త్తరుణమునం దనుమఁ బలుకఁ♦దలఁచెదు, హరి
శ్వర! రాముఁడు సత్కులజుఁడు, సరిసిజమిత్రాన్వవాయ♦సాగరశశిమా. ౧౭,

చ. మనకును ముఖ్యబంధు వన♦మాననుడాకడఁ డన్ప్రమేయపా
వనమహిమాఢ్యుఁడై తనదు♦వానరనాయక. నీవుకూడ న
న్వన కనువైన సద్గుణగ♦ణంబులఁ గాంచినవాఁడవౌదు వా
తని కవి వేగ తీర్పుము? యు♦తంఁడును నీ కుపకర్తయౌఁ గదా!. ౧౮, 1098

చ. కనుకనె వానరోత్తముని♦కాయము జానకి తా నెఱింగి రా
ననుమతినిమ్ము రామవిభుఁ ♦ డల్లనఁ దెల్పకమున్నె కార్యముం
గని యొనరించినట్లయినఁ ♦ గాలము దాఁటిన తప్పుగల్గ దా
తనివచనంబు నూఁతఁగొని ♦ తద్గతిఁ జేసితిమే హరీశ్వరా!. ౧౯, 1099

క. కాలాతిక్రమదోషము, వాలాయము గల్గి తేఱు♦వనచరలక్ష్మీ
పాలక! యుపకర్తయె కాఁ, జాలనివానికిని నీవు ♦ నాయపడుదువా!. ౨౦,

చ ధనమును రాజ్యసంపద ము♦దంబున నీకు నొసంగినట్టిరా
మునిపని చేయుదీవనుచుఁ ♦ బొంకముగాఁ బలుకంగనేల! యో
వనచర భల్లుకేశ! రఘు♦వర్యుని కార్యముఁ దీర్పశక్తి నీ
కును గల దట్లె పౌరుష మ♦కుంఠముగాఁ దగునట్టి నీవిటన్. ౨౧, 1101

తే. దాశరథిప్రీతికై భూమి♦తనయ వెదుక
వానరులఁ బంపఁగాఁ ♦ ద్వరపడకయున్న
వాఁడవేల? సురాసుర♦వ్యాళపతుల
శరములం జెండి రఘువంశ♦జలధిశశియు. ౨౨, 1102

చ. తనవశమందు నుంచుకొనఁ ♦ దాను సమర్థుఁడు గాదె యైననీ
వొనరిచినట్టి యా ప్రతిన ♦ యొప్పిరమై తనరార నీవె చే
యయను దగునంచుఁ గోరెడిని ♦ ప్రాణసుగణంబును నైనఁ దాఁ ద్యజిం
పను ననుమాన మొందకయె ♦ వాలి వధించె భవత్ప్రియార్థమై. ౨౩, 1103

తే. అట్టి శ్రీరాముదేవి నీ♦యవనియందు,నైన నాకాశమువనైన ♦ నరయుద మిఁక;

* ప్రాణత్యాగాదికంకేన-అనిమూలము.

నమరదైత్యగంధర్వులు ♦ యక్షవాయు, గణములతనికిభయమును♦గల్గఁజేయ
తే. శక్తిగలవారు గారిఁక ♦ సంతతంబు, నీచతం డగురక్కసుల్ ♦ నృపతి కతని
కెంతమాత్రము? చెప్పంగ♦నేల వారి, నట్లు గావున ఘనశక్తి ♦ కవనిపతికి. ౨౫
క. మును నీకుఁ బ్రియమొనర్చిన, ఘనునకు రామునకుఁ బ్రీతి♦గాఁ దత్కార్యం
బును సర్వవిధములం జే,యను జనుఁ; గపినాథ! యుష్మ♦దాజ్ఞయెయైనన్.
*మ. ధరఁ బాతాళమునందు నీటఁ బయినం ♦ దర్వాత నాకాశమం
దరయంగా నిఁక నెందునైనఁ జనలే♦నట్లొప్పుచోట్లున్నవే
చరియింపంగలఁ డెవ్వఁడైనఁ గపియు♦స్మత్సైన్యమం దోహరీ
శ్వర! పుణ్యాత్ములు నప్రధృష్యులును నో♦చంచత్కపీశుల్ తగన్. ౨౭ 1107
తే. కోట్యధికసంఖ్యగలరు నీ♦కున్ వశంగ
తులుగ నేపనిచేయంగ♦వలెనో నీకు
నెట్టికార్యంబునం బూన ♦ నిపుడు తగునొ
యాజ్ఞచేయుము; జరగుకా♦ర్యం బటన్న. ౨౮ 1108
చ. హనుమయుఁ గాలవేత్తయయి ♦ యాదరమొప్ప హితంబు నిట్లు చె
ప్పిన విని సత్వయుక్తుఁడయి ♦ పెంపెసలారఁగ నొప్పు సూర్యజుం
డనఘుఁడు మిత్రకార్యహిత♦మంతయుఁ దీర్పఁగనౌ నటంచు బు
ద్ధిని గొని యిష్టుఁడై తనకుఁ ♦ దృప్తిగఁ గార్యము చేయువానరున్. ౨౯
తే. నలునిఁగని యెల్లదిక్కుల ♦ నిలిచియున్న
సైన్యమును వేగ రావించి ♦ చక్కఁగూర్పు
వలయునని యాజ్ఞచేయంగఁ ♦ దలఁచి పలికె
సైన్యనాయక! వనచర♦సముదయములు. ౩౦ 1110
సీ. యూథపాలకులయి ♦ యొప్పువానరులును సైన్యయుక్తంబుగ ♦ సరగ నిటకు
వచ్చి చేరెడునట్లు ♦ వారకచేయుమా, యత్నంబునం బూని ♦ యలరి శీఘ్ర
గమనంబు చెలువారఁ♦గా నొప్పు సైన్యపర్యంతపాలకులగు♦నట్టి కపులు
తమతమసేనలఁ ♦ ద్వరితంబుగాఁ గొనివత్తురు గాక యా♦యత్తమడర
తే. నస్మదీయాజ్ఞ నీచెంత ♦ నమరియున్న
సైన్యమును నీవె కనుఁగొని ♦ సపరికరము
గాఁగ రావింపు నేఁడాది♦గాఁగఁ బంచ
దశనిశల కవ్వల నెవండు ♦ తరలి యిటకు. ౩౧ 1111
తే. వచ్చి చేరకయుండునో ♦ వాని కంత
కరమయిన దండమేచేయఁ ♦ గాఁ బడుఁ జుమి!
సందియమె లేదు దీనికి ♦ స్వామియాజ్ఞఁ
బూని నీ వంగదునితోడఁ ♦ బోయి వేగ. ౩౨ 1112

---

* గతిర్నో పరిచాంబరే-అనిమూ.

చ. వనచరపంక్తిఁ జేరఁ బని ♦ భల్లూకవర్యుఁడు జాంబవంతుఁ డు
న్న నెలవుఁ జేరి శాసనము ♦ నాయది వారికిఁ జెప్పి రమ్ము వే
యని హరిపుంగవుండు తే♦నల్లు వ్యవస్థను జేసి యంతఁ బో
యెను దనసౌధసీమకు న♦భీష్టసుఖంబులఁ బొందుకోరికన్. ౩౮౪ 1113

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౩౦ - వ సర్గము.

శరదృతుసమాగమము - రాముఁడు సుగ్రీవునిపై నాగ్రహించుట.

క. వనచరనాథుఁడు కిష్కింధను జేరఁగ నంత నిచట ♦ దాశరథియు వృ
ష్టిని గలకాలం బెల్ల ను, దనవేదనచేతఁ గుంది ♦ తత్తఱపడుచున్. ౧ 1114
ఆ. ఎట్టో గడిపి యంత ♦ నెల్లమేఘంబులు, చనఁగ విమలమయి గ♦గనతలంబు
పాండురమయి వెలయ ♦ భవ్యమై విమలమై, యిందుమండలంబు♦ నెసఁగుచుండ.
సీ. చంద్రికాలేపనా♦చ్ఛంబయి శారదరాత్రియుఁ గన నభి♦రామమగుచుఁ
దనరఁగాఁ గామవృ♦త్తంబున సుగ్రీవుఁ డఖిలసుఖంబుల ♦ ననుభవించు
చుంటయు; జనకజ♦యు నశోకములఁ గుందుచును జెంత లేకుంట♦యును నియమిత
కాలంబు మెల్లన ♦ గడచుటయును నాత్మఁ దలపోసి యపు డనం♦తమగు శోక
ఆ. మొంది మూర్ఛనొందె ♦ నొకముహూర్తమునకు
మరలఁ దెలివినొంది ♦ మతివిభవము
గలరఘూత్తముండు ♦ కాంత మనస్సున
నున్నదామె గుఱిచి ♦ యొక్కరీతి. ౪ 1116
క. తలపోయసాగె; నారఘు,కులదీపకుఁ డచట శిఖరి♦కూటంబున సి
స్తుల హేమధాతుమయమునఁ, గలఁగినమదిఁ గూరుచుండి ♦ గగనతలంబున్.
క. శారదమున స్వచ్ఛంబయి, చారుతరం బగుచు వెలయు ♦ స్వాంతమునందున్
గోరికఁ బ్రేయసిఁ దలఁచెను, ధారాధరములు తటిద్వి♦తానము లేమిన్. ౬
*క. సురమార్గము నిర్మలమై, వరసారసవిహాగనినద♦వరఘుష్టంబై
పరఁగ న్విలపించెను రఘు,వరుఁ డార్తుండగుచు నార్త♦వాక్యంబులతోన్. ౭
చ. మునుపిట నాశ్రమంబునఁ బ్ర♦మోదము పొంగఁగ సారసారవం
బనఁదగు కంఠనాదమున ♦ నాజనకప్రియపుత్రి యుండి యిం
పును గలిగించు బెగ్గురుల ♦ పొల్పగునాదములన్ రమించుచుం
డును గద యిప్పు దైత్యులు క♦ఠున్ భయపెట్టఁగ నెట్టులున్నదో. ౮ 1120
సీ. బంగారుపూవుల♦భంగి రంగారుచుఁ బూచిన వేగిస♦పూలఁ గాంచి
యాబాలికామణి ♦ యాసక్తి ననుఁగాంచి కనఁబడకున్న నె♦క్కరణి మోద

---

* విలలాపార్తయాగిరా. అనిమూ.

మును బొందఁజాలు;? నా♦యనవద్యసర్వాంగి కలభాషిణి ధరిత్రి♦కన్య సీత
కలహంస మృదురవ♦ములకు మేల్కొనుగద యిపుడెట్లు మేల్కొను?♦నెల్ల వేళ
తే లందు సహచరములగు నె♦య్యంపుఁజక్ర
వాకములపల్కులన్ విని ♦ వనిత నన్నుఁ
గానఁగాఁ గోరి పుండరీ♦కవిపులాక్షి
నాదురాకను జూచునే ♦ యాదరమున. ౯౪ 1121

క. ఇపుడెట్లు ప్రాణములఁ దన, వపువున ధరియించి దనుజ♦వసతిని నుండున్?
విపినమున నిందు భూమిజ, యిపు డామృగశాబనయన♦యింపు గులుకఁగన్.

క. పరిసరమున లేకుండుట, సరసుల బావులను వనుల ♦ శైవలినులఁ గ్రు
మ్మరుచున్న నాకు సౌఖ్యము, పరికించిననైనఁ గానఁ♦బడదు కటకటా!. ౧౧

క. స్మరుఁడెంతయును శరద్గుణ, నిరంతరుఁడు నన్నుఁ బాసి ♦ నెలఁత యలరునం
చురసౌకుమార్యమున నొ,ప్పరనుఃశి యనుచుం దలంచి ♦ పొంగెడుకాంక్షన్.

క. వనితామణి ప్రాణాత్యయ,ము నొందువఱ కార్తిజలధి ♦ మునుఁగన్ బాధిం
చునొ యేమొ? విడువఁ డతఁ డ,ప్పని చేయక; నిర్దయుండు♦ప్రద్యుమ్నుఁడునూ!

చ. అనియిటు రామచంద్రుఁ డను♦రాధిపుఁగూఱిచి చాతకంబు నీ
టిని గొనఁగోరి యేడ్చుగతి ♦ తీవిని బాసి మహీకుమారి సీ
తను దలపోసి యేడ్చె; సత♦తంబును లక్ష్మి చెలంగనున్నయా
తనియనుజుండు లక్ష్మణుఁడు ♦ తద్గిరిసానువులన్ ఫలార్థియై ౧౩౪ 1126

తే. కుటిలమార్గంబులన్ బండ్లు ♦ కోయఁ దిరిగి
రమ్యసానుతటంబుల ♦ రయమువిూఱ
ఫలములం గోసికొనివచ్చి ♦ భవ్యమూర్తి
నన్నయగురాముని౦ గాంచె ♦ నద్రిపయిని. ౧౮ 1127

క. కరుణాంతరంగుఁడగు రఘు, వరసహజుం డట్లు వగల ♦ భరియింపఁగలే
క రమణిఁ దలఁచుచు నిర్జన, ధరభాగమ్మున నొకండె ♦ దారుణపీడన్. ౧౮౪

క. పరిపీడితుఁడగుచుఁ గళె, బరముపయిన్ స్మృతియె లేక ♦ వగఁగుందెడు శ్రీ
వరుఁ గాంచి తానునెంతయుఁ, బరితాపమునొంది దైన్య♦పరతంత్రుండై. ౧౫

సీ. పలికె నిట్లని; యార్య♦పరమధార్మిక! విను మేకాలమున మన♦స్సెంతో దిటవు
గా నుండఁదగునొ యా♦కాలముందే కామవశమునఁ జిక్కినఁ ♦ బౌరుషంబు
వదలిన నుత్సాహ♦పరతమానిన నేమిఫలము? కార్యము చేయు♦పట్టుదలను
బూనుట స్థిరమగు♦బుద్ధిని గొనుటయుఁ గాలానుసారివై ♦ క్రాలుధైర్య
తే. మును నుపాయము నొందుట ♦ మనకు సాయ
పడెడుసుగ్రీవముఖులను ♦ బటుబలాఢ్య

లను గ్రహించుట దేవత♦లను బ్రియమున
వేడుటయు నిష్ఠ సాధన♦నితతిగాఁగ. ౧౬. 1130

క. మనమున గ్రహించి కార్యం, బును నీదేమకొనుము ని♦భూ! ఘనసత్వా!
మనుజేంద్ర! తత్ఫలాశను, జనకజ నక్కింముకొనఁగ♦జాలఁ దొడఁగు నూ!.

క. కరమున నగ్నిజ్వాలలు, వరవీరా. పట్టుకొని యె♦వం డయిన ని
ష్ఠురవహ్నిశిఖలఁ గాలక, ధరణి నిల్వఁగలఁడె ♦ దర్పసమగ్రా. ౧౮ 1132

చ. అనియిటు లప్రధృష్యుఁడయి ♦ యారయఁగా హితమై స్వభావజం
బునయి ప్రస్తుతస్థితికి ♦ భూరిసుఖాకరమై మహీశ నీ
తిని దగఁగూడి సాంత్వనము ♦ స్ఫూర్తిని నిమ్ముచు ధర్మయుక్తమై
తనరుచు నర్థవంతమయి ♦ శక్తియు నొప్పుచువాక్య మెన్ని చె
ప్పిన శుభలక్షణుణ్ సహజుఁ ♦ బ్రీతినిఁ గాంచి మహీశుఁ డిట్లనుణ్. ౧౯ 1133

చ. అనఘ! కుమార! నీవనిన♦దంతయు నిశ్చయమౌను గార్యముణ్
మనమున నెంచి దానికి న♦మానుషశౌర్యము నొంది సంశయం
బును గనకుండఁ జూచుకొనఁ♦బోలును గొప్పగ సాహసంబునుం
గొనఁదగు నియ్యెడణ్ మనము ♦ గోరినదుర్ఘటకార్యమారయుణ్. ౧౯ 1134

క. జనకసుతాప్రాప్తిని గనఁ, గను జేసి ఫలించునా త♦నంగా నని నె
మ్మనమున నెన్నఁగఁ దగిన దె, యని యప్పుడు ఫుల్లపంక♦జాక్షిని సీతణ్. ౨౦

*క. తలపోసి వగల నొరెం, న లక్ష్మణుం గాంచి పలికె; ♦ నముచిరిపుం డి
మ్ముల భూమికిఁ గావలసిన, యలయుతరనువృష్టిఁ గురిసి ♦ యలరిచి తృప్తిణ్.

తే. సస్యములఁ బండఁజేసి వే ♦ స్వహితకృత్య
మిట్టు లొనరిచి తాఁ గృత♦కృత్యుఁడయ్యె;
స్నిగ్ధగంభీరఘోషంబు ♦ చెలఁగ శిఖరి
తరువులపయిని బోవుచుఁ ♦ దత్పరతను. ౨౨ 1137

సీ. జలములవర్షించి ♦ శ్రమము నొందినయట్లు లున్నవి; మఱియు నీ♦లోత్పలముల
పత్రములంబోలి ♦ పరఁగు మేఘంబులు శ్యామీకృతదశది♦శలయి తవరి
శాంతవేగములయి ♦ సాంద్రమదంబును వీడిన నాగేంద్ర♦బృందమట్లు
లున్నవి; సౌమ్య! యు♦త్కృష్టయవృష్టిశ్రీదావాతము లనిలగ♦ర్భంబు లగుచు

తే. నర్జునకుటజసాధువు♦ష్పాళిపరిమ
ళముల నింపయి యధిక వే♦గమున వీచి
యవుడు నిలిచిన; విత్తతి ♦ నేడుగులయు
జలదశిఖినిర్ఝరములయు ♦ స్వనము డిగె. ౨౬ 1138

* ముఖేన పరిశుష్యతా-అనిమూలము.

చ. ధరములు మేఘదత్తజల♦ధారలనిర్మలరీతి నొప్పి సుం
దరబహువర్ణసానువులు ♦ తద్దయుఁ బొల్పెసలారఁగా మనో
హరతిరచిత్రదీప్తులను ♦ నారయఁగా వరకుంకుమాదిస
త్పరిమళయుక్తిఁ గన్నగతి ♦ భాసిలుచున్నవి; చూడు! లక్ష్మణా!. ౨౭ 1139

[1] తే. నవ్యసంగమమునయందు ♦ నాతులెల్ల
లజ్జపెంపున మెల్లమె♦ల్లఁగ జఘనము
లను వెలికిఁ బుచ్చునట్లుగ ♦ [2]ధునులు పులిన
ముల శరత్కాలమునను బ♦యలుపఱచెడు. ౨౮ 1140

చ. శరదయు స్వీయమై పరఁగు♦సంపద సప్తపత్త్రశాఖులన్
అరుణశశాంకతారకల ♦ యచ్ఛమరీచులయందు మత్తకుం
జరసువిలాసమందు నిటు♦చాల విభాగముచేసి వ్యాప్తిచేఁ
బరఁగుచునున్న దెంతయును ♦ భవ్యతమంబుగ నేత్రపర్వమై. ౨౯ 1141

సీ. అరుణుని ప్రాథమి♦కాయతకాంతులఁ జక్కఁగాఁ బూచిన♦సరసులందు
బహువర్ణరమణీయ♦పంకజాశ్రయమునఁ జిత్రకాంతులచేతఁ ♦ జెలఁగి యీ శ
రద్గుణమునఁ గల్గి ♦ రంజిల్లులక్ష్మియు నలరారుచున్నది ♦ యధికమగుచు;
నేడాకులరఁటుల ♦ నెసఁగుఁబుష్పంబుల పరిమళమును బొంది ♦ భ్రమరపంక్తి

తే. యలరి పాడుచు వెంటరా ♦ నడవులందుఁ
బవనుఁ డెంతయుఁ బ్రసరించు♦వాఁడు గాన
మదగజంబులకెల్లను ♦ మఱియు దర్ప
వృద్ధినిం జేయుచున్నాఁడు ♦ నిచ్చతనర. ౩౧ 1142

చ. సురుచిరపక్షము ల్మిగుల ♦ శోభిలఁగా మిథునంబులౌట నొం
డొరులకు నాభిముఖ్యముగ ♦ నొప్పుచుఁ బంకజరేణువు ల్కళే
బరములనిండ హంససమ♦వాయము జక్కవలున్ సరఃప్రియం
బరుదుగఁ గల్గియున్నయవి ♦ యీట మహానదులందు హాయిగాఁ
బరఁగెడుసైకతస్థలుల ♦ బాగుగఁ గేళియొనర్చెడుం జుమీ!. ౩౨ 1143

చ. సరసిజవాస మత్తకరి♦సంతతియందు మదించియున్న గో
వరములయందు స్వచ్ఛతర♦వారిఁ జెలంగెడు సత్స్రవంతికో
త్కరమున నీశరత్తలరు♦కాలమున న్మిగుల న్విభక్తమై
నిరుపమకాంతిమై వెలసె ♦ నెమ్మి చెలంగఁగ నోప్రియానుజా! ౩౩ 1144

చ. ఘనములఁ బాసి శుభ్రముగఁ ♦ గన్పడువ్యోమముఁ గాంచి కాననం
బున నెమిళుల్ స్వబర్హములఁ ♦ బొంకముగాఁ దగుభూషణంబులన్
గొవకొని విప్పమాని తమ♦కోమలులం దనురక్తిమాని కాం

---

1 నవ్యసంగమసవ్రీడా జఘనానీవ యోషితామ్-అనిమూలము. 2 ధునులు=నదులు

తిని విడనాడి యుత్సవగ♦తిం దగఁ బాయుచు ధ్యానమందుఁ బెం
పుసు గనుచున్నవానివలెఁ ♦ బొల్చెడుహర్షము మాలి వెంతయున్. ౩౮

సీసమాలిక:—

మంజులవాసన ♦ మల్లియంగ గొప్పవై పుష్పగుచ్ఛంబుల ♦ భూరిభార
మునను శాఖాగ్రము ♦ ల్లోనకొని వంగఁగ బంగరుచాయయు ♦ రంగుమీఱఁ
గన్నులపండువు♦గానున్న వేఁగిసవృక్షము ల్వనసీమ ♦ వెలయుచుంట
దీపమ్ము లుంచిన♦తెఱఁగున నున్న; నిప్పుడు ద్విరేంద్రమ్ములు ♦ పొరలుచున్న
యేడాకులరఁటుల ♦ నెసఁగుఁబూవులవాసనలకు మదంబులు ♦ చెలఁగి కటత
టముల భేదింప న♦ట్టిమదమున స్త్రీసమానాసక్తి పోసముఁ బ్రి♦యాస్వితమ్ము
లయి సరోవరముల♦యందు వనంబులయందును విహరింప ♦ నడుగుచుండి
గతులు మందంబులు♦గాఁగఁ బోవుచునున్న; వాకాశము నిరభ్ర♦మైతనరుచుఁ
జక్కఁగాఁ దుడిచిన ♦ శస్త్రవర్ణంబును గాంచుచున్నది, నిమ్న♦గాజలప్ర
వాహ మడఁగినది ♦ వాయువు ల్కహ్లారశీతలమ్ము లగుచుఁ ♦ జెలఁగి వీచు
చున్నవి, దిక్కులు ♦ సోదరా! తమములు విచ్చి పోవుటఁ జాల ♦ విమలములయి
కనఁబడుచున్నవి; ♦ క్ష్మాస్థలమంతయు రవిరశ్మిసోఁకఁ బు♦రదలదంగ
స్థూలరేణువులుగాఁ♦దోఁచుదుమ్మును గొంతగల్గియున్నది, మహీ♦కాంతులకును
నితరేతరము చాల ♦ నెక్కువపగయు ననూయయుఁ గలవారి♦కీయదనున
దండయాత్రలు సల్పఁ♦దగు, దాని కీకాల మనుకూలమై యున్న♦దరయనిపుడు
కామదారునీరద♦ద్గుణవర్ధితాంగసౌష్ఠవకాంతులొప్ప వృ♦షభములెల్ల
బలిసియుఁ బాంసుసం♦కలితాంగములు దగమదమున నొండొంటి♦మార్కొనంగ
బూని యావులమధ్య♦మున కేగి యార్చుచు నున్నవి, వనములం♦దొగిఁ గరిణులు
కామంబు గొని తమ♦కదుపులతోఁగూడి యనురాగభరమున ♦ నతిశయించి
మదమెంతో యధికమై♦పొరలంగ మందగమనమునఁ జనుచున్న♦పెనిమిటులను
వెంబడించియె ప్రీతి♦విలసిల్లఁ జనుచున్న; వరయ మయూరంబు♦లాయతాభ
రణములై నట్టి బ♦ర్హములెల్లఁ దూలంగ నేరుల దరులకు ♦ నేగ నచట
నలరుచున్నట్టి యా♦హంసలు దమ్మును బెదరించునట్లుగ ♦ వింతగులుకఁ
గూయంగ మదమును♦గోల్పోయి దీనములై పోవుచున్న; వి♦య్యెడనునందు;
మదభిన్నకటములై ♦ మలయుగజేంద్రముల్ ఘనరవంబులు మీఱఁ♦గానదమ్ము
లను జొచ్చి జక్కవ♦లను గన్నెలెల్లను భయపెట్టుచున్ ఫుల్ల♦పంకజాత
ముల భూషితములగు♦కొలఁకుల క్షోభిల్లఁ జేయుచు జలములఁ ♦ జిమ్మిచిమ్మి
త్రాగుచున్నవి వికర్దమములై సైకతస్థలులు చెన్నార ని♦ర్మలజలములు
విలసిల్ల నాలమం♦దలు పొల్పుమీఱఁగా గంభీరజలనాద♦కలితములయి
యొప్పారునదులందు♦నొగినంచలును సారసపతత్రులను సంత♦సమునఁ జొచ్చు

చున్నవి; నదుల య♦త్యుద్ధతజలపూరరవములు సెలయేళ్ల♦రవములల్లై
ఘనతరానిలభూరి♦నినదము ల్నెమిళుల కేకారవంబులు ♦ ప్రాకటంబు
లగుకప్పకూతలు ♦ నడఁగిన వియ్యెడ; వానకాలమురాఁగ ♦ వారిధరము
లార్భటింపంగ బ♦యల్లఁ దిరుగలేక యొందొవసించుచు ♦ నెంతోచిక్కి
తనువులు కృశియింప ♦ దమపెంపు సశియింప నాఁకలిబాధయు ♦ నతిశయింప
ఘోరవిషంబులు ♦ భూరినాదంబులు బహువర్ణములు గల♦పాములెల్ల
బిలముల వెలువడి ♦ మెలమెల్లన౯ సంచరించుచున్నవి చూడు ♦ మంచితముగ;
నతిశయంబుగ వెల్గు♦నబ్జకరంబులు ప్రసరించి తారకా♦పటలమెల్లఁ
గనఁబడ సాంధ్యరా♦గము తానె యాకార! యాకసంబుగ నుండి♦యట్టె తీసి
పోవుచున్నది; నిశా♦భూపాలమృదువక్త్రమై, తారకాసమూ♦హములె వికసి
తాక్షులు వెలయంగ♦నమలమౌ జ్యోత్స్నాంశుకప్రావరణము ద♦గంగరాత్రి
శశివదనంబును ♦ జక్కనికన్నులు శ్వేతాంబరము గప్పి ♦ చెలఁగుఁ జెలువ
వలె నొప్పుచున్నది ♦ చెలువంపుబెగ్గురుపక్షులు చక్కఁగాఁ ♦ బండినట్టి
వరిగింజలను మెక్కి ♦ నిరుపమోత్సాహంబు గనుచు బారులుగట్టి♦ఘనజవమున
గ్రథితమాలిక యెట్లు ♦ గాలికి నెగురునో యట్టులాకాశము♦నందు నెగురు
చున్నవి; లోఁతుగా ♦ నొప్పుహ్రదంబునఁ దెల్లనియొకయంచ ♦ యుల్లసిల్లి
నిదురింపుచుండఁ గు♦ముదములు వెలయంగ నందలి తెలినీర ♦ మంబుదములు
కనఁబడకుండంగఁ ♦ గడురమ్యమై పూర్ణశశిఁగూడి తారకా♦సముదయములఁ
గ్రాలెడురాత్రి నా♦కాశంబువలె నొప్పుచున్నది; గుంపుగ ♦ నొప్పుహంస
కాండమే మొలనూలు♦గా వికసించినయంబుజోత్పలములె ♦ యమలపుష్ప
హారంబులుగ నొప్పు♦నట్టిబావులు భూషణాళిచేఁ బూలచే ♦ నలరు నుత్త
మాంగనలవలెఁ జె♦న్నలరుచున్నవి; ప్రొద్దునె గోపికలు పెరు♦గునుజిలుకఁగఁ
గలుగుచప్పుళ్లు, నా♦వులు దూడలకుగాను ధ్వనిచేయునంబార♦వములు,వృషభ
ఘననాదములు, వేణు♦నినదమ్ములనుగూడి ప్రాతస్సమయమున ♦ వఱలువాయు
వున నెక్కువయి యంత♦టను దగ వ్యాపించియొండొంటితోఁ జేరి♦యొక్కరీతి
వృద్ధినొందుచునున్న ♦ వీయెడ; నిమ్నగాతటములు మృదుమారు♦తమున నలరు
చును గ్రొత్తపూలచే♦తను విలసిల్లుచు ధౌతకౌశేయవ♦స్త్రములరీతి
నలరు తెల్లుపొదల ♦ నావృతములయి తెల్లనిపట్టుపుట్టంబు ♦ తనరనున్న
వనితల జంఘల♦వలె నొప్పుచున్నవి; వనులనడ్డము లేక ♦ పరుగులిడుచు
మధుపానమును జేసి ♦ మత్తిల్లి ధూర్తంబులై ప్రియలంగూడి♦యబ్జములయు
బంధూకమృదులపు♦ష్పములయుఁబుప్పొళ్లఁ బొరలాడిపచ్చఁగాఁ♦బొలుచువన్నె
గలుగఁ దుమ్మెదలొగి ♦ గాలివాసనలకై దానివెం౯దగిలియె ♦ తారు పోవు
చున్నవి; శుభ్రమా♦నుదకముల్ వికసితకుముదముల్ క్రౌంచస్వ♦నములుపక్వ
శాలిసస్యమ్ములు ♦ లీలఁ గ్రాలెడుగాలి యతివిమలంబగు♦నబ్జబింబ

తే. మివ్వియెల్లను వర్షర్తు ♦ వేగి యిపుడు
వచ్చెఁ జుమ్ము శరత్తని ♦ పలుకుచున్న
యట్లు తెల్పెడు; మఱియు నీ♦యుదన మీన
వితతియే మొలనూళ్లగా ♦ వెలయునదులు. ౪౭ 1146

క. అనురక్తి నిశలఁ గాంతుల, ఘనకేళులఁ దేలి యుదయ♦కాలంబున మె
ల్లనిగతులఁ బోవుసుందర, వనితలగతి మందగతులఁ ♦ బాఱెడుఁ గంటే ౪౮

చ. కనుమవె చక్రవాకముల♦కాండము లొప్పఁగఁ బాఁచి గల్గి చ
క్కనిదగు తెల్లుగప్పుకొనఁ♦గా నలరారు నదీముఖంబు లో
య్యనఁదగు రోచనంబు చెలు♦వారఁగఁ బత్రవిలాసయుక్తిమైఁ
దనరి దుకూలసంవృతని ♦ దద్దయు రాజిలు స్త్రీలమోమునాఁ
గనదురుకాంతిచే వెలయు ♦ గాదిలితమ్ముఁడ! సద్గుణాకరా! ౪౯ 1148

తే. నల్లగోరంటపూవుల ♦ నుల్ల సులరఁ, జేయు వేగిసపూవులఁ ♦ జిత్రితమ్ము
లగుచుఁ గ్రొవ్వినమత్పద♦హారిఝంకృ,తులను వెలసెడువనభాగ♦ముల న్నరుండు.

చ. శరములఁ జాపముం గొనుచు ♦ సాధ్వసరీతిగ మాఱులేక యే
తిరుగుచున్నవాఁడు, సుమ♦తిన్ జలదంబులు మంచివృష్టిచే
ధరఁగల మానవప్రతతిఁ ♦ దద్దయు సంతసిలంగఁ జేయుచున్
సరసులనుం దటాకముల ♦ శైవలినీనికరంబునిండ న
త్వరముగఁ జేసి సస్యములఁ ♦ బండఁగఁ జేసి నభంబు వీడెఁ జూ!. ౫౦ 1150

క. సలిలాశయములు నిర్మల,ములగు జలంబులను వెలసి ♦ ముదమునఁ గ్రౌంచం
బుల కూజితములచేతం, జెలఁగుచు జక్కవలపిండు♦చేతం దనరున్. ౫౧ 1151

తే. సప్తపర్ణంబులును, వేగి♦సములు దేవ
కాంచనంబులు మఱియుఁ బ్రేం♦కణపుఁజెట్లు
మంకెనలు సానువులయందు ♦ మంచిపూలఁ
గానఁబడుచున్నయవి సౌమ్య! ♦ కంటె వాని. ౫౨ 1152

క. కనుమా! లక్ష్మణ! పులినా,వనులన్ జక్కవలు హంస♦పక్షులు మఱి క్రౌం
చనికాయము సారసములు, దనివారెడు కేళినుండుఁ ♦ దమకదుపులతోన్ ౫౩

క. నరపతిపుత్రా! సౌమ్యా!, పరస్పరజిగీషువులయి ♦ పైపై వైరం
బరయుచునుండు నృపాలో,త్కర మనికై యుద్యమించు ♦ తరుణము వచ్చెన్.

చ. అని నొనరింపఁగాఁ దొలిప్ర♦యాణము రాజులు చేయుకాల మొ
య్యనఁ జనుదెంచె నిప్పుడు నృ♦పాత్మజ! సూర్యతనూజుఁడన్ననో
కనఁబడఁ డట్టియత్నమును ♦ గాని యొనర్చిన జాడ లేదు; సీ
తను గన కార్తిఁ గుందుచు ని♦తాంతము నేడ్చెదు నాకుఁ జూడఁగన్. ౫౪

తే. వానకాలంపుమాసముల్ ♦ వరగుణాఢ్య
నాల్గునూఱేండ్లుగా నాగి♦నయవి; జనక
తనయ యది, చక్రవాకి భ♦ర్తయగుచక్ర
వాకమును వెంబడించెడు♦పగిది తోఁప. ౬౮౹ 1156

క. తనప్రాణేశ్వరు వెంబడి, చనుదెంచెను నుపవనంబు ♦ సంతసమునఁ జూ
డను బోవురీతి దండక,వనమున కినుమంతయేని ♦ వనటఁ గనకయే. ౬౯ 1157

క. అనుజా! హృతరాజ్యుఁడనై, జనకజనుం బాసి శోక♦సంతప్తుఁడనై
స్వనగరవిచ్యుతి నెంతయుఁ, గను నాపై రవిజునకును ♦ గల్గదు దయయుఁ.

మ. వినుమా. సౌమ్య! పరంతపా! కుమతి, పృ♦థ్వీపాలుఁ డానూర్యజుం
డు ననాథుఁ హృతరాజ్య, దూరగృహు దీ♦నుం గాముకుఁ భీతునిఁ
దనుజేంద్రాపహృతాంగనుం గనఁగఁ జి♦త్తంబందు భావించుచుఁ
దనునే రక్షకుగాఁ దలంచి తన చెం♦తం జేరి నర్లించుచుఁ. ౬౭౹ 1159

తే. ఇన్నియు మనంబునం దిడి ♦ నన్ను నాద
రింప కవమానితుం జేసె ♦ రీతి యిద్ది
యొప్పునే! లక్ష్మణా! శర♦త్తొగిని రాఁగ
సీత వెదకంగఁ బంపుదుఁ ♦ గోఁతులనని. ౬౮౹ 1160

క. సమయంబుఁ జేసికొని దుష్టమతియుఁ గావునవె దాని♦సరణి మఱచి కా
ర్యముతీఱ నాకిఁ కేమని, సమదుండై తెలియఁడు నను ♦ స్వాంతమునందుఁ.

క. చనుమా! కిష్కింధకు నీ, వనిశము గ్రామ్యసుఖముల నె ♦ యాసించెడు మూ
ర్ఖుని సుగ్రీవునిఁ గని నే, ననినట్లుగ నిట్టులనుమ ♦ యాతనితోడఁ. ౭౦ 1162

సీ. "తనకు మున్నుపకార♦మును జేసి తన్నును శరణుచొచ్చియుఁదన♦సాయమున నె
కార్యముఁ ఫలియింపఁ♦గాఁ జేసికొనఁగోరి యున్నవారల కెవ్వఁ♦డుర్విఁగార్య
మును దీర్చియిచ్చెద ♦ నని ప్రతిజ్ఞను జేసి యాశఁ గల్పించి ని♦రర్థకంబు
గా దానిఁ జేయునో♦కపటి యాతఁడె పురుషాధముండగు నెవ్వఁ♦డైనఁగాని

తే. మంచిదో చెడ్డదో తన♦మాట తప్ప
కుండ సత్యముగాఁ దీర్చు♦నో యతండు
పురుషరత్నంబు వీరుండు ♦ పూజ్యుఁడునగు;
నెవరు మిత్రులవలన స్వ♦కృత్య మెల్ల. ౭౨ 1163

చ. ఒనరుచుకొంచు మేలుగని ♦ *స్వోపకృతుల్ తమకార్యమించుకై
నను గొనసాగమిం బొగుల ♦ నైజహితంబును జేయమాని వా
రిని గనకుందురో గుణద♦రిద్రులు వారలు మృత్యువొందఁగాఁ
దినవు తదీయమాంసము మ♦దిం గడురోయుచు మాంసభుక్తతుల్." ౭౩

---

* స్వోపకృతుల్ = తమకుపకృతి చేసినవారు.

చ. అనివచియింపు మేను సమ♦రాంగణమందు సువర్ణపృష్ఠమౌ
ధనువును లాగునప్పుడు సి♦తాంతతటిత్తతిం బోలుదానికా
ఘనతరహాసముం గనఁగఁ♦ గాంచుసహించెడునేమొ! *తీవ్రరు
క్తనయుఁడు నిశ్చయింబిది; క్రు♦ధంగని నేను యుద్ధభూమిలోన్. ౭౫ 1165

క. ధనువును లాగఁగ జ్యాలత, ఘనభీకరఘోషమును స♦గన్ వజ్రమహా
ధ్వనిసమమును మరలన్ రవి,తనయుఁడు వినఁడలఁచెనేమొ!♦తనమదిగలఁగన్.

క. నరవరపుత్రా! వీరా!, గురునాలద్రుమగణంబుఁ♦గూల్చుట వాలిన్
దురమునఁ జంపుటచే నా, పరాక్రమము నెఱిఁగి సూర్య♦పట్టి మనమునన్.

తే. నీవు పెనుప్రావుగా నుంట♦ నెఱి నెఱింగి
యును బ్రతిజ్ఞను దప్పిన♦ నను వధించు
రాముఁ డంచును దా విచా♦రమును బూన
కున్నవాఁడేమొకో? చెప్పు♦మన్న యనుజ. ౭౬ 1168

చ. పరపురభంజనా! యమర♦పాలకపుత్త్రుని జంపి సఖ్యముం
గరమునఁ జేయిపెట్టి తమిఁ♦ గ్రాల నొనర్చుటయన్న యిట్టికా
ర్యరతికిఁ బూనుటెందులకొ!♦ యావిధ మిప్పుడు తాఁ గృతార్థుఁడై
సరసిజమిత్రపుత్రుఁ డిట♦ స్వాంతమునందు నెఱుంగఁ డక్కటా!. ౭౭ 1169

క. వనచరపతి వర్షర్తువు, చనినంతనె వత్తుననుచు♦ సత్యము వచియిం
చెనుగాని నాల్గునెలలుగ, వనితాకేళులను దేలి♦ వారనితృప్తిన్. ౭౮ 1170

తే. ప్రతిన తప్పుట నెఱుఁగఁడు♦ బంధుసచివ
సంయుతుండయి త్రాగి యి♦చ్ఛావిహార
కలితుఁ డయ్యెనుగాని శో♦కమునఁ దత్త
మనసులం గుందు మనలను♦ గనఁడు కరుణ. ౭౯ 1171

క. కనుకన్ వత్స! మహాబల!, చనుమా! కిష్కింధ కీవు♦ సరగునఁ జని నా
ఘనరోషహాసమును నా,తనికిం దెల్పుచు మదుక్తిఁ♦ దగ నిట్లనుమా ౮౦

క. "వినుమా! సుగ్రీవా! నా,ఘనశరహతుఁ డౌచు వాలి♦ కడువడి మీఱన్
జనెనో యేమార్గంబున, వినాశమును బొంద దదియు♦ వివృతమయి తగున్.

చ. కనుకనె యగ్నిసాక్షికము♦గా నొనరించినసఖ్యముం బ్రతి
జ్ఞను మఱువంగఁబోకు, మటు♦కాక ప్రతిజ్ఞను దప్పి వాలియే
గినగతిఁ బట్టిపోకు; మనిఁ♦ గేవల మొక్కని వాలినే శరం
బునఁ బడవేసినాఁడ మును♦ పూనిక నిప్పుడు నేను నిన్ననిన్. ౮౧ 1174

తే. సత్యవాక్యము వదలుట♦ శరమువైచి
బంధుయుతముగ వధియింతుఁ♦ బౌరుషమున;"

---

* తీవ్రరుక్తనయుఁడు=సూర్యపుత్రుఁడైనసుగ్రీవుఁడు.

నని వచింపుము పురుషవ♦ర్యా! మఱియును
గార్యరీతిని బట్టి యి♦కాలమునకు. ౧౨౺ 1175

క. హితమగు నేయేవాక్యము, మతివిభవము తోఁపఁ బలుకు ♦ మఱి సమయమ్మా
[1]గతి మీఱరాదు, త్వరపడు,ము తగం జని వానరౌఘ♦ముఖ్యునితోడన్. ౧౩

చ. వనచరనాథ! నాకొఱకు ♦ వారక చేసెదనంచు నీవొన
ర్చిన ప్రతినన్ దృఢంబుగను ♦ జేయుట శాశ్వతధర్మమం చొగిం
గనుఁగొని సత్యమార్గమునఁ ♦ గార్య మొనర్పుము; చేయకున్న నే
నని మొనవైచు బాణముల ♦ నార్తిని బొందుచుఁ గూలి వాలిని. ౧౩౺ 1177

ఆ. ఇవుడె చూడఁగలవు ♦ తపనపుత్రునిలోక,మొంది యట్టిగతిని ♦ బొందఁబోకు;
మని వచింపుమనుమ ♦ నాడినరాముని, నతివివృద్ధకోపు ♦ నన్నఁగాంచి. ౧౪౺

క. దీనుండై పలవింపఁగ, మానసమునఁ జింతనొంది ♦ మనుజేంద్రునిస
త్పూనుఁడు లక్ష్మణుఁ డుగ్రత,వానరపతియందుఁ దాల్చె♦బహుళాగ్రహమున్.

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

లక్ష్మణుఁడు కోపముతో వచ్చుచున్నాఁడని యంగదుఁడు సుగ్రీవునకుం దెల్పుట.

సీ. నర[2]దేవపుత్రుండు ♦ సురసంఘపూజితుం డైనరాఘవుఁ డిట్టు ♦ లతిశయమగు
కామంబుచేఁ బీడఁ♦గాంచి దీనుండయి శోకాభిపన్నుఁడై ♦ సాక్కు తీవ్ర
కోపంబుఁ దాల్చి వి♦గూఢసత్వుండయి యుండుటఁ గనుఁగొని ♦ యుగ్రతేజుఁ
డగులక్ష్మణుం డప్పు ♦ డన్నతో నిట్లను; మిత్రసమానమై ♦ మెలఁగుచున్న
తే. కష్టసుఖములు తానును ♦ గాంచియుంట
సజ్జనాచారమగుదాని♦పజ్జ నతఁడు
నిలిచి యుండఁడు రాముతో ♦ నెమ్మిగనుట
వలనఁగద కపిరాజ్యము ♦ వచ్చెననుచు. ౧౺ 1180

క. వనితాసమాగమాదు ల,తనికృపచేఁ గల్గె ననెడు♦తలఁపుఁ గనఁడు నూ;
మనయం దనుకూలముగా, దనవర్తన ముంచి నడువఁ♦దగు ననుబుద్ధిన్. ౨

తే. తాను బూనఁడు గావున ♦ వానికింక
వానరేశ్వరరాజ్యము ♦ వైభవంబు
దక్కు దోవీర! మఱిలేక♦తండు తుచ్ఛ
సౌఖ్యములఁ బొంది నీవు రా♦జ్యం బొనఁగుట. ౩౺ 1182

---

1 త్వరకాలవ్యతిక్రమః-అనిమూలము. 2 "దే" యను యక్షరము గాయత్రియం దేకాదశాక్షరము.

క. వనితను నిప్పించుటయున్, గనఁజాలఁడు నీదుకృపకుఁ♦గాఁ బ్రత్యుపకా
రనిరతి బొందఁదగునని, యును దలఁపఁడు గాన నిప్పు♦డొగి నాచేతన్. ౨౪

క. మాతుఁడై తనయన్నను నా, శతముఖసుతుఁ జూచుఁగాక: ♦ త్త్యారాజ్యం బీ
కృతమెఱుఁగని దుర్గుణునకు, మతిఁ గరుణను నీయరాదు ♦ మాటలిఁ కేలా. ౩

క. సముదీర్ణభూరిరుషన్, గము నే భరియింపఁజాలఁ ♦ గావున నే స
త్యము దప్పిన సుగ్రీవుని, యముపాలికిఁ బుత్తు వాలి♦యాత్మజుఁ డిపుడే. ౩౫

చ. వనచరవీరులం గలిసి ♦ వారిజలోచన సీత జాడనుం
గనుఁగొన నేగుఁగాక; యని ♦ క్రన్ననఁ బల్కిన శత్రుహాంతయై
ఘనకరుణాకరుండనఁగఁ ♦ గ్రాలెడురాముఁడు తమ్ముఁడట్లుగా
నని నొనరింపఁ దీవ్రతర♦మా క్రుధఁబూనుచు సజ్యచాపుఁడై. ౪౫ 1186

[1]ఉ. తానొనరింపఁబోవుపని ♦ దారుణరీతిని బల్కి పోవఁగా
మానసమందు నెంచి యన♦మానపరాక్రమ మొప్పనున్న యా
మానితు లక్ష్మణుం గనుచు ♦ మంగళదాయకసామవాక్యముల్
తానిటుపల్కె రాఘవుఁడు ♦ తమ్ముఁడ! త్వద్విధవీరుఁ డిద్ధరన్. ౫ 1187

తే. ఎవ్వఁడైనను జూడుమా! ♦ యిట్టిమిత్ర
వధసమాగతపాపంబు ♦ వార నొనరఁ
జేయనెంచునె! యివ్విధిఁ ♦ జేసి యఘముఁ
బొందుట తటస్థపడినయ♦ప్పుడు హితమతి. ౫౫ 1188

ఆ. తనవివేకమహిమ ♦ దానిని దొలఁగించు, నొనునో యట్టివీర♦కుంజరుండె
పురుషసత్తముఁడగుఁ ♦ బూజ్యవృత్తిని గల్గు, నీవె యిట్టిపనికిఁ ♦ బోవరాదు.

క. మును చేసిన యానఖ్యం, బును జక్కఁగ ననుసరించి ♦ ముందటి ప్రీతిన్
వనచరపతిపై నునుపుము; వనజాప్తునితుతుఁడు తనదు♦పనిఁ దరుణమునన్. ౭

క. ఒనరింపఁడు కావున నా, తనితోఁ బరుషోక్తులాడఁ ♦ దలఁపక సామం
బును హితమునైన వాక్తతి, మనమునఁ గ్రుధమాని పలుకు♦మహితవిచారా!.

[2]క. అనియిట్లు లగ్రజునిచే, నను శిష్టార్థుఁడయి పోయె ♦ నాకిష్కింధన్
గనుఁగొనఁ బరవీరసమూ, హనిరాకరణోగ్రశౌర్యుఁ ♦ డగులక్ష్మణుఁడున్. ౯

క. పురిఁ జేరి శుభమనీషుఁడు, నిరుపమమతివైభవుండు ♦ నిర్మలగుణుఁడున్
బరమాప్తుఁడునై తగు నా, స్థిరశౌర్యుఁడు కోపముడిగి ♦ స్థిరతరశాంతిన్. ౧౦

క. వనచరనాథుని సౌధం, బునకేగెను; బ్రళయకాల♦మున యముఁడనఁగాఁ
దనరారు లక్ష్మణుఁడు శక్రనిచాపముఁ బోలి శైల♦కూటాభంబై. ౧౦౫

---

1 ఉవాచ రామః పరవీరహంతా స్వవేక్షితం సానునయంచ వాక్యమ్-అనియా. పరవీరహంతా-అనుదానియర్థము లోపలిపద్యమునఁ జెప్పఁబడినది 2 ప్రవివేశ పురీం వీరో లక్ష్మణః పరవీరహా. అనియా.

క. కనఁబడుచాపము దాలిచి, ఘనసానువు లొప్పుచుండఁ♦గాఁ దగు శైలం
బును మందరమును బోలుచుఁ, గనఁబడియెను జూచువారు♦కడుభయమందన్.

[1]సీ. మఱియందు నాబృహ♦స్పతితుల్యుఁడౌ సుమిత్రాత్మజుం డగ్రజు♦నాజ్ఞయందు
నించుకేనియు మీఱ♦కే యొనరించెడువాఁడయి కపినాథు♦తోడఁ దాను
జెప్పఁగాఁ దగి రాముఁ♦డప్పుడు చెప్పినమాటల వానికి ♦ మరలఁ గీశ
పుఁడు చెప్పు నుత్తరం♦బుఁ దగఁ దానునువానికొనరనీఁదగినప్ర♦త్యుత్తరంబుఁ

ఆ. దలఁచుకొనుచుఁ బోయె; ♦ నలరామునకుఁ గామ
మునను గ్రోధమునను ♦ జననమంది
నట్టికోపవహ్ని ♦ యపుడు తన్ బైకొన
ననిలుభంగిఁ గుపితుఁ ♦ డగుచుఁ జనియె. ౧౩ 1196

ఆ. అతఁడు మఱియు దారి ♦ కడ్డముగా నున్న, మద్దితాటుల నిను♦మద్దిచెట్ల
నితరవృక్షములను ♦ వితతబాహువులను, ద్రోసి కొండకొనలఁ♦ద్రోసిమఱియు

చ. పలువిధవృక్షజాతులను ♦ బాడొనరించుచుఁ గాళ్లచేతఁ బెన్
శిలలను నుగ్గొనర్చుచును ♦ జెచ్చెఱఁ బోవుగజంబురీతి నా
కులమతియౌచు నాత్రమునఁ ♦ గోపమునం దనయగ్రపాద మి
మ్ముల నొకకొంతదూరమునఁ ♦ బోవఁగఁ జిమ్ముచుఁ బెక్కురీతులన్. ౧౫ 1198

తే. కార్యవశమునఁ జేసి వే♦గముగఁ బోయె;
నిట్టు లిక్ష్వాకుకులసింహుఁ ♦ డేగి శైల
మధ్యభాగంబునన్ దుర్గ♦మంబు నగుచు
వానరబలాన్వితంబయి ♦ వఱలుదాని. ౧౬ 1199

క. హరిగణరాజమహాపుర, వరమును గనుఁగొనియె; నంత ♦ వనచరపతిపైఁ
బరఁగెడురోషమునం బ్రస్ఫురమాణోష్ఠుఁడయి యప్డు ♦ పురబాహ్యమునన్.

క. చరియించువారలన్ భీకరరూపులఁ గీశవరులఁ ♦ గనియెన్; వారున్
బురబాహ్యస్థలిఁ దిరుగుచుఁ, గరిపతిరూపములఁ బోలి ♦ క్రాలుచు నంతన్.

చ. పురుషవరేణ్యు లక్ష్మణుని ♦ బోలఁగఁ గాంచి యితండు శత్రువో
నరయఁగ నంచు నెంచి యట ♦ నగ్గిరిమధ్యతలంబునందు భూ
ధరఘనశృంగముల్ తరువి♦తానము నూఱులసంఖ్యఁగొంచు సం
గరమున కాయితంబయిరి; ♦ కారణ మేమియులేక వానరుల్. ౧౯ 1202

తే. ఆయుధంబులఁ గైకొను ♦ టరసి కోప
మినుమడింపఁగ లక్ష్మణుఁ ♦ డింధనములు
మిగులఁ గలయగ్నిహోత్రుఁడు ♦ మించునట్లు
ప్రజ్వలించెను; నంతఁ గో♦పమున నతఁడు. ౨౦ 1203

---

1 ఈపద్యమున మూలార్థమే వ్యాఖ్యాభిప్రాయమున విస్తృతమని తెలియునది.

క. ప్రళయాంతకునివలెఁ గననై, జ్వలితాగ్నిసమానుఁ డౌట ♦ సౌగురుఁ గని వా
నలు భయకంపితతనువులఁ, గలఁగుచు గుమిగూడి నాల్గు♦కడలఁ జెదరెన్.

క. పరుగిడి యాకపులందఱు, హరిపతినాథుంబుఁ జొచ్చి ♦ యతులాక్రోశా
తురముగఁ గ్రోధంబున మఱి, పురమున కేతెంచె ననుచుఁ ♦ బొందుగఁ దెలుపన్.

చ. వనచరనాథుఁ డత్తఱిని ♦ బంధురకామిని గూడి మిక్కుటం
బనప్రియురాలితోఁ గాదను ని♦తాంతముకంబునఁ గూడి కేళిచేఁ
[1]దనువెఱుఁగండు కానఁ గపి♦తల్లజు లాడినపల్కు లేమియున్
వినకయె యుండెఁ; నంతఁ గపి♦సేనినియంత్రులు ఘోరరూపులై. ౨౨ 1206

[2]ఆ. అరసి రంపు వార్త ♦ ననిపంపఁగా రోమ,హర్షణములఁ గూడు♦కట్టి కపులు
హస్తిరై లనేక♦దాకృతులం గనఁ, బడుచుఁ బురమునుండి ♦ వెడలి రంత. ౨౩

సీ. దంతానఖరాయు♦ధములుగా నొప్పఁదు భయదాకారంబులఁ ♦ బరఁగి వికృత
దర్శనులై, వ్యాఘ్ర♦దర్పులై విస్తృతాస్యములు నొప్పి యుండఁగఁ ♦ జెలఁగి రందు
దశహస్తిబలులు కొం♦దఱు, మఱికొందఱు శతనాగబలులు, స♦హస్రనాగ
బలులు కొందఱునయి ♦ పరఁగుచునుండిరి; కోపంబునన్ స్ఫుట♦కంజనుండు

తే. బలయుతులు వృక్షహస్తులు ♦ పరమునవిరు,లైన వానరనాయకు ♦ లంతటను జె
లంగుచుండఁగ నెట్టిబ♦లయుతులకును, [3]జేరరాకున్న కి♦ష్కింధఁ గనిరి.

తే. చండబలులైన యావన♦చరవరు లొగి
రమణఁ బ్రాకారపరిఘాంత♦రమునునుండి
వెడలి లక్ష్మణునకు నగ్ర♦భాగమున
నిలిచి రంతట; సుమిత్రి ♦ వెలయునతఁడు. ౨౮ 1209

క. వనచరనాథుప్రమాదంబును జ్యేష్ఠుండైన రామ♦భూపతి యార్తిం
గని యుంటయుఁ దలఁచుచుఁ గో,పనిరతిమరలంగనియెను♦బహుధంగులుగన్.

తే. కోపమున దీర్ఘముగు ము ♦ గొప్పనియగు
వేఁడినిట్టూర్పుగములను ♦ విడిచి యతఁడు
లెక్కఁదొఱఁగఁ బొగతోడ ♦ నెసఁగువహ్ని
కరణి లక్ష్మణుఁడొప్పె నా♦కాలమందు. ౨౯ 1211

[4]క. శరశల్యచలజ్జిహ్వుఁడు, శరాసనఫణుండు స్వీయ♦చంచత్తేజో
గరళుఁడు నయి పంచాననసరీసృపముపోలె వెలసె ♦ సౌమిత్రి యటన్. ౩౦

క. జ్వలితప్రళయమహానలు,వలెఁ, గుపితుండైన శేషు♦వలెఁ దగునాథా
[5]పలలాముచెంత కంగదుఁ, డలుకుచుఁ జని దుఃఖమొందె ♦ నాత్మ న్నిగులన్.

---

1 న తేషాం కపివీరాణాం శుశ్రావ వచనం తదా-అనిమూలము. 2 హరయో రోమహర్షణాః-అనిమూలము. 3 అపశ్యల్లక్ష్మణః క్రుద్ధః కిష్కింధాం తాం మహాపురామ్-అనిమూలము. 4 పంచాస్య ఇవ పన్నగః-అనిమూలము. 5 సమాసాద్యాంగదస్త్రాసా ద్విషాద మనసు దుఃఖితమ్-అనిమూలము.

చ. ఘనయశుఁడైన లక్ష్మణుఁ డ♦ఖండరుషావిలనేత్రయుగ్ముఁడై
వనచరనాయకాత్మజుఁడు ♦ వచ్చుటఁ దాఁ గని వత్స! యల్లరా
మునియనుజుండు శాత్రవస♦మూహయముండు సుమిత్రసూనుఁ డా
య్యన నిదె వచ్చినాఁ డనుచు ♦ నాకపినాథునితోడఁ జెప్పుమా!. ౩౩ 1214

క. రామునకుం గలవ్యసనము,చే మదితపియింప ద్వార♦సీమ నిలిచియే
సౌమిత్రియున్నవాఁ డని, నామాటల నిట్లు తెలుపు ♦ నగచరపతికిన్. ౩౩½

తే. అతనిమాటలయందు నీ♦కభిమతంబు, గలినట్లైన నతనిచెం♦గటికి నీవు
చనుటయో నీదుసన్నిధి♦కిని నతనిని, వచ్చునట్లొనరించుటో ♦ భవ్యరీతి. ౩౪

క, మనసున కెయ్యది యుక్తం, బని తోఁచునొ యట్లుచేయు♦మని యీవాక్యం
బును జెప్పి యరిందమ వత్స! నీవు వేగంబ రమ్ము ♦ తడయకు మచటన్. ౩౪½

చ. అనియిటు లక్ష్మణుండు క్రుధ♦వాడినమాటల నాలకించి వే
చని పయికొన్నశోకమున ♦ స్వాంతము దూలఁగఁ బిన్నతండ్రినిం
గని యిదె లక్ష్మణుం డలుకఁ ♦ గందుమనంబున వచ్చియున్నవాఁ
డని వచియించె; నంతట బ♦లాధికుఁ డంగదుఁ డాత్మ దూలఁగన్. ౩౫½ 1218

తే. లక్ష్మణునివాక్యములకు ను♦ల్లమునఁ జింత
పొడమ సంభ్రాంతుఁడై తెల్లఁ♦బోవుమోము
తోడ వేచని భక్తితోఁ ♦ గూడి యతని
చరణముల కట్టె మ్రొక్కుచు ♦ జనని కెరఁగి. ౩౬ 1219

క. పినతల్లియైన రుమ పద, వనజములకు నట్లె మ్రొక్కి ♦ వచ్చినపనిఁ దె
ల్పెను బూసగ్రుచ్చినట్టుగ;, వనచరపతి నిద్రముబ్బు♦వలన న్మఱియున్. ౩౬½

ఆ. మద్యపానజనిత♦మదమువలనను నైన, మఱచియుంటవలన ♦ మరులుగొనుచు
బుద్ధి చెడుటవలనఁ ♦ బూనిననిద్రను, వసలకుండె నంత ♦ వానరులట. ౩౭½

చ. అనఘుని లక్ష్మణుం గని భ♦యాతురులై క్రుధ నూని యున్నయా
తనిని బ్రసన్నుఁ జేయుటకుఁ ♦ దారు కిలార్భటు లొప్పఁజేసి; రం
*త నతఁడు గొప్పప్రోదినిభ♦ంబున నడ్డములేక వచ్చుటం
గని గుమిఁగూడి యెక్కుమొగి♦గా ఘననాదము పెల్లురేఁగఁగన్. ౪౦ 1222

తే. అశనివజ్రంబులను బోని♦యట్టి సింహ
నాదమును జేసి రతనిచెం♦తను గపీంద్రుఁ
డాధ్వనికి మత్తుచేతఁ దా♦మ్రాక్షుఁడగుచు
వ్యాకులస్రగ్విభూషణుం ♦ డగుచు బెదరి ౪౧½ 1223

ఆ. మేలుకొనియె; నంత ♦ మిగుల మంత్రాలోచ
నమున నేర్పుగలిగి ♦ నయమతులయి

---

* తే మహౌఘనిభం దృష్ట్వా-అనిమూలము. మహాప్రవాహతుల్యమ్-అని వ్యాఖ్య.

యర్కజునకు మిగుల ♦ ననుకూలులయి యుంతి
పురికి నేగఁదగ ♦ భూజన్యకేఁ ద?. ౨౩ 1224

తే. తనదు ప్రకృతప్రభావులౌ ♦ నను వచింపఁగా, వాలితనయుఁడు చెప్పిన ♦ వాక్యము విని
యనిలతనయుఁ గూడి సుగ్రీవ ♦ సంతిపురమును, జొచ్చి యక్షతర్కంబుల ♦ నవ్యాదితము.

క. వినిపింపఁగ బహుళంగుల, ననుఁడు శ్రీరామచంద్రు ♦ ననుజుఁడు వే వ
చ్చినవాఁడని సుగ్రీవున, కనుమానము మాని పలికి ♦ రంగట వారల్. ౨౩౪

సీ. అమరనాథునివలె ♦ నమలసింహాసనమునఁ గూర్చుండిన ♦ నరచంద్రు
నామనశ్చింతను వా ♦ క్యముంబునఁ బ్రసన్నుఁ గావించి ♦ సన్నిధాన
మునఁ గూర్చుండి యుం ♦ ట్లనిపల్కి; రాఘవులు మహామతిని దే ♦ వులు మనశ్య
సంఘులు సోదరుల్ ♦ సఖులు రాజ్యంబును బాలింప నర్హులు ♦ వానరేంద్ర!

తే. వారు రాజ్యంబు నీకు నొ ♦ సఁగిన నిచ్చి
నట్టివారుగదా! వారి ♦ యందు నొక్కఁ
డైన లక్ష్మణుఁ డిదె ధను ♦ ర్హస్తుఁ డగుచు
వచ్చి నిలిచియు న్నాఁడు ♦ ద్వారమందు. ౨౬ 1227

చ. వనచరు లాతనిం గనుచు ♦ వాంతమువెల్లను గంపమొంద నా
నినదము సేయువా; రతఁడు ♦ నీకడకుఁ గ్రమవిరువాక్యమే
దనకును నారథిత్వమునఁ ♦ దద్దయు నొప్పఁగ వైరినాశనం
బనురథమెక్కి వచ్చెఁ దన ♦ యగ్రజుశాసన మూని యోనృపా!. ౨౭ 1228

క. అనఘా! తారాప్రియపుత్రుని నంగదు, నితనిఁ గూడఁ ♦ దోంటరపడి రా
మునితమ్ముఁడు నీయొద్దకు, ననిచిన వాఁ డగచరేంద్ర! ♦ మూలక్ష్మణుఁడుఁ గ్రమ ౨౮

క. నిరుపమవీర్యంబునఁ దగి, పరఁగెడు రోషంబు నేత్ర ♦ పద్మంబులఁ దోఁ
ప రయమున గృష్టి నీదన, చరులఁ బిహియించుచితి ♦ శౌర్యము పొంగన్.

తే. ద్వారమునఁ గాచియున్నాఁడు ♦ త్వరఁగ నీవు
తనయబాంధవయుతుఁడవై ♦ చని యతనికి
శిరము సోఁకఁగ మ్రొక్కి యొ ♦ క్కరణి నైన
నతనిరోషము నార్పుమా ♦ యగచరేంద్ర!. ౩౦ 1231

తే. ధర్మమతియైన యారాముఁ ♦ డెక్కలి దగ
నేమిచెప్పెనో యద్దాని ♦ నిపుడె తప్ప
కొనరఁ జేయుము నీప్రతి ♦ జ్ఞను నెఱవుము
గౌరవముఁ గామకోనుము నే ♦ ముఁ జనుము. ౩౧ 1232

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

---

* లక్ష్మణో వాక్యసారథిః వ్యవసాయరథః ప్రాప్తః - అనిమాలము.

౩౨ - వ సర్గము.

-ఇఇ హనుమ సుగ్రీవునకు హితము చెప్పుట. ఇఇ-

క. అనవిని మతిమంతుండగు, వనచరపతి పుత్రమంత్రి ♦ వాక్యవిశ్రుతుండై
విని లక్ష్మణుండు కుపితుం, డని యెఱిఁగి వసించియున్న ♦ యాసనము దిగెన్. ౧

తే. మంత్రకుశలుఁడు గావున ♦ మంత్రవేత్త
లగుచు మంత్రంబులందె యా♦త్యంతనిష్ఠ
గలిగి గురులాఘవంబులఁ ♦ దెలియఁజాలు
మంత్రులం గాంచి యిట్లని ♦ మాటలాడె. ౨ 1234

చ. పరుషములాడలేదు గరు♦వంబునఁ దప్పి సుమంత యేని యే
నరయుక చేయలేదు క్రుధ ♦ నందగనేలొకో లక్ష్మణుండు దా
శరథిసహోదరుం డనుచు ♦ స్వాంతమునం దలపోయువాఁడ; నం
తరముల సర్వదా వెదకఁ ♦ దత్పరులైన మదీయశత్రువుల్. ౩౹ 1235

క. నిరతము దురాత్ములొటం, దరుణం బిదె యనుచు దోష♦తతుల న్నాయం
దరసినవైనను గానం, దరంబుగానట్టివాని ♦ దాశరథికినిన్. ౪ 1236

క. తెలియంజెప్పిరె యుందురు;, తలపోయుఁడు ముందుముందె ♦ తగ నీవిషయం
బుల బుద్ధినైపుణంబుల, గొలఁదిన్ సక్రమముగాఁగఁ ♦ గ్రుధకారణమున్. ౪౹

తే. దానికెయ్యది పరిహార♦మూని చేయఁ
దగునొ మనమిప్పు డివియెల్లఁ ♦ దథ్యముగను
దెలిసికొనఁదగు; లక్ష్మణు♦వలనఁగాని
రామువలననుగాని నా♦కేమియైన. ౫౹ 1238

క. కలుగునో భయమని నే నా,కులపాటొందంగలేదు ♦ కుందును దానన్
గలుగదు రవంతభయమును;, జెలికాఁడగువాఁ డహేతు♦సిద్ధాగ్రహమున్. ౬

ఆ. కలిగి యున్నయెడలఁ ♦ గలుగకయుండునే, యెట్టివారికైన ♦ నెదను సంభ్ర
మంబు; మిత్రుఁ డొకని ♦ మహిని సంపాదించు, టధికసులభమైన♦యట్టిపనియె.

క. ఆమైత్రిని రక్షించుట, యేమాత్రము దుష్కరము ♦ నెన్న హృదయముల్
భూమి నొకరీతి నుండక, వేమఱు చపలంబు లగుచు ♦ వింతగ నుండున్. ౬౹

సీ. కాన నొక్కించుక ♦ యైన వైషమ్యంబు గలిగిన నయ్యది ♦ విలయ మొందు;
మహితాత్ముఁడగు రఘు♦నందనుం డనురక్తి నాకుఁ గావించిన♦ప్రాకటోప
కారమునకుఁ బ్రతీ♦కారము చేయంగ శక్యమేగాదు ని♦శ్చయము నేను
నీహేతువునకయి ♦ యే భీతినొందెద; నని చెప్పువనచరే♦శుని పలుకుల

తే. విని హరీంద్రుఁడు హనుమంతుఁ ♦ డనియె సచివ
మధ్యమంబునఁ దనయూహ ♦ మండితంబు

గాఁగ; సన్మిత్రుఁడయి యుప♦కారకర్త
యైనరాముని నీయట్టి♦యనఘుఁ డెప్డు. ౯. 1242

క. మనమున మఱువకయుండుట, యనునది యుచితంబైన ♦ నాశ్చర్యము గా
దు నృపా! వినుమిదియె నా, జనపతి రామునకు నిష్ట♦నము నొందకుమీ. ౧౦.

తే. త్వత్ప్రియార్థము శక్రుని♦వంటి శౌర్య,వంతు వాలిఁ జంపె నీ♦కై సమస్త
విధములం బ్రణయంబున ♦ వింతకీఁవు, మాని కృతఘ్నుని ప్రభ♦ఁగాకదు నిల.

క. నీవొక్కరుఁ బుత్తెంచెను, చేయనుమానంబులేదు ♦ శీఘ్రగణాధ్యక్షా!
యోయనచరనాథా! విను, మీయవసరం గాలవిదుల ♦ కీవ యతిథి నూ!. ౧౩

క. ఐనఁ బ్రమత్తుఁడ వగుటన్, గానవు కాలంబుఁ జక్కఁ♦గాఁ బూచుచుఁ జెం
పూనిన సప్తచ్ఛదసం,తానంబున శ్యామమగుచుఁ ♦ దగువిధవమునన్. ౧౪

సీ. అలరు శరత్సమ♦యంబు వచ్చినయది వర్షములు మేఘసం♦తతి వలించె
సిక్తలకాంతుల♦నెగడెఁ దారాగ్రహంబులు దిక్కులును విది♦క్కులు నదులును
సరసులుఁ జాలఁ బ్ర♦సన్నములై యున్న వోహరిప్రంగవా! ♦ యుద్ధమునకు
యత్నము సేయంగ ♦ నగు తఱివచ్చెను దెలియకున్నావు సం♦తృప్తిఁ బొంది

తే. యున్ననిన్నుఁ బ్రమత్తుగా ♦ నెన్ని లక్ష్మ
ణుండు వచ్చినవాఁడు గ♦నుంగొన నిను
స్పష్టమిది, యార్తుఁడై హృ♦తభార్యుఁ డగుచు
రాముఁ డమ్మహానీయుఁ డ♦రాతియముఁడు. ౧౫ 1247

క. పురుషాంతరమునఁ బంపిన, పరుషోక్తుల నీవు సైప♦వలయుం జుమ్మీ!
గురుతరమగు నపకార మొ,నరిచితివి వి వప్పటివచ♦నము దప్పుటచేన్. ౧౬

తే. కాన నంజలిఁ గీలించి ♦ మానినీయు
నతనిని బ్రసన్నునిగఁ జేయు♦నంతకంటెఁ
దగిన ప్రాచిత మొక్కటి ♦ యగపడదిఁక;
[1]హీనకృత్యము చేయుట ♦ యెట్లనదనో!. ౧౭ 1249

సీ. అవనిపాలనియుక్తు ♦ లైనమంత్రులు పతికెంతయు హితమునే ♦ యెపుడు ప్రీతి
బోధింప వలయుఁ గా♦వున నే నిపుడు భీతి వదలి తోఁచినరీతి ♦ వదరినాఁడఁ
జాపము కైఁదాల్చి ♦ భూపతి క్రుద్ధుండె యైనచో గంధర్వ♦లమరు లసురు
లమరఁ బొల్చెడు జగం♦బంతయుఁ దనవశంబయి యుండునట్లు చే♦యంగఁగలఁడు

[2]తే. వనచరేశ్వర! యెవఁడు కో♦పంబు నొందు
నప్పుడు ప్రసన్నుగాఁ జేయ ♦ నశ్యుఁడగునో
యట్టిమహానీయుఁ గోపంబు ♦ నందఁ జేయ
రాదు; పూర్వోపకారస్మ♦రణమువలన. ౧౮ 1250

1 ఈపాదము వ్యాఖ్యయందున్న యనాతాకిదెఁ దెలుఁగు 2 నశక్యః కోపయితుం యః ప్రసాద్యః పునశ్శకేత్ - అనిమూలము.

క. ధరణిం గృతజ్ఞుం డనఁగాఁ, బరఁగెడువాఁ డట్టివానిఁ ♦ బరికించి క్రుధం
ద్వరపడవానికిఁగఁ జేయం,గ రాదు; వానరవిభూ! త♦గ నీవెలమిన్. ౨౦

క. తనయునితో బంధులతోఁ, జని యాతనిపాదములను ♦ స్వశిరము సోఁకం
గ నమస్కారము చేయుము;, పెనిమిటిఁ శమందు భార్య ♦ ప్రియ మలరారన్.

క. ఉండెడుగతిఁ దన్వశమున, నుండ.ము నీప్రతినఁ దప్పఁ♦కుండుము విద్వ
న్మండలము మెచ్చఁ దీర్పుము, దండితరిపువార! సూర్య♦తనయా! వినుమా!.

క. రాముని వాక్యము గానీ, రామానుజవాక్యమైన ♦ రాజా! మదిలో
నేమాత్రమైన మీఱం,గా నుంచిదిగాదు భూప♦కాంతుండగుచున్. ౨౧

తే. శక్రవర్చసుఁడౌ రఘు♦సత్తమునియు
నతనియనుజునియును మహా♦స్త్రాళిబలము
మానుషంబగుబలమును ♦ మదిని నీకె
తెలిసియేయున్నయదిగద ♦ తృప్తిమీఱ. ౨౨ 1255

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము

అంతఃపురమున లక్ష్మణుని తార ప్రసన్నునిఁ జేయుట.

చ. అనిపలుకంగ నంతట స♦హస్రకరాత్మజుఁ డంగదాహ్వయుం
దనయునిఁ బంప రాఘవుని♦తమ్ముఁడు రామునిశాసనంబునన్
జని భయదంబుగాఁ దగి గి♦రాలగుహాకృతి నున్నయప్పురం
బును ద్వరఁ జొచ్చె; ద్వారమునఁ ♦ బొల్చిరి భూరిబలుల్ మహాతనుల్. ౧౫

క. ఆవనచరు లాలక్ష్మణు, వావిరిఁ గని ప్రాంజలులయి ♦ భక్తి సిలిచి ర
ట్లావిధిఁ గ్రుద్ధుండై రఘు, భూవరపతిసోదరుండు ♦ పొంగెడు క్రుధచేన్. ౨

క. నిట్టూర్పులఁ బుచ్చుచుఁ బద, ఘట్టనముల ధరణి యద్రువఁ♦గా రాఁగని యా
దిట్టరిఁ గని భయపడి వా, రట్టె నిలిచి రతనిచెంత ♦ కరుగగ లేమిన్. 3 1258

సీసమాలిక:—

శ్రీమంతుఁడైన యా♦క్షితిపపుత్రుం డప్డు రత్ననిర్మితమయి ♦ రత్నమయము
లైన యంగళ్లతో ♦ నతిరమణీయమై పుష్పితకానన♦పుంజ మగుచు
భూరికందరమును ♦ బోలి చెన్నారెడు కిష్కింధఁ గాంచెఁ గ్రి♦క్కిరిసి యందు
*హర్మ్యసౌధంబులు ♦ నలరారుచుండెను విపణివీథులు చాల ♦ వెలసియుండె;
సర్వకామంబుల ♦ సతతంబుఁ దీర్చెడు ఫలవృక్షములు పుష్ప♦భారరమ్య
ములగు భూరుహములు ♦ విలసిల్లుచుండెను; దేవగంధర్వత♦తికి జనించి

---

* హర్మ్యప్రాసాదసంబాధామ్-అనిమూలము.

నట్టివా రగుటచే ♦ నాత్మకాంతానమ్ముల గంధంబులఁ ♦ బొలుచువారు
దివ్యమాల్యాంబర♦భవ్యభూషలు శ్రీయుక్తులగు భవ♦నస్థులగువారలు
తే. లునగు వానరు లందందుఁ ♦ గనఁబడి రా
నంకమైయుండెఁ; జందనం♦బగరు సల్లి
పద్మనామవిశేషన♦భవ్యవస్తు
వులు సువాసన లీయంగఁ ♦ బొలిచెఁ బురము. ౯౪ 1259

సీసమాలిక:—

మైరేయనామక♦మద్యంబులయు మధూ కాహ్వయములగు మ♦ద్యములయు ఘన
వాసనల్ ప్రోవలఁ ♦ బరిణమించుచునుండె, వివిధజాతంబుల ♦ వెలయు శైల
సదుపల్లఁ గ్రాలంగఁ ♦ బొదలుచుండెను నట్టిపురమును జూచె; న♦ప్పుడు సుమిత్ర
తనయుఁ డంతట నంగ♦దునియు మైందద్వివిదులయు గవయగవా♦క్షులయు శరభ
గజులయు సంపాతి ♦ కపిదియు నల్ల విద్యున్మాలి పింబా♦హులయు మరియు
సూర్యాక్ష, కేసరి♦సుత సుబాహులయు మహాత్ములై నలునియు♦నల్ల కుముద
జాంబవద్వివిధ♦సత్తములయు సుషేణునియుఁ, దారునియు నీ♦లునియు సంత
దధివక్త్రునియు సునే♦త్ర సుపాటలులయు గేహంబులఁ గాంచె; మ♦హాత్ములగుచుఁ
గపిముఖ్యులును నయి ♦ క్రాలెడు వీరికి రాజమార్గంబుల ♦ రమ్యములయి
యతులసారములయి♦యుండంబులును నగు నాలయంబులు చెలు♦వారుచుండ
నతఁడు గనుంగొనె ♦ నయ్యవి పాండురజలదంబులట్లు ప్ర♦శస్తిఁ గాంచి
భవ్యమాలికలను ♦ భాసిల్లి ధనధాన్యరాశికంబులయి, తరు♦ణీమణిప్ర
కీర్ణంబులయియుండెఁ; ♦ గిష్కింధనడుమను బాండురప్రాకార♦పాలయితమయి
యితరదురాపమై ♦ యింద్రసౌధాభమై రమ్యమై తగు కపి♦రాజసౌధ
మును గాంచె నయ్యది ♦ ఘనతరకైలాసశిఖరాభములు గాఁగఁ ♦ దెలఁగుచున్న
ప్రాసాదశిఖరముల్ ♦ భాసిల్లుచుండంగఁ దెల్లనై వెలయుచు ♦ నుల్లములరఁ
జేయుచునుండెఁ; గాం♦క్షితముల నీఁజాలు ఫలపుష్పవృక్షముల్ ♦ పరఁగుచుండ
నందమై కనఁబడి ♦ యంతమాత్రమె కాక యమరేంద్రుఁ డిచ్చిన♦యట్టివృక్ష
ములు నీలమేఘముల♦ బోలిచినీలాబ్దంబులను బోలికనుమంబు♦లను ఫలములఁ
గ్రాలి శీతచ్ఛాయ ♦ గలిగి రమ్యములయి భాసిల్ల నాసౌధ♦వరము వెలయు
చుండెను; బలముల ♦ నొప్పి శస్త్రంబులఁ గరములఁ దాల్చి ♦ కపులు దాని
ద్వారంబుఁ గాచుచుఁ♦బరరాజుచుండిరి; మఱియు నయ్యదిదివ్య♦మాల్యములను
భాసిల్లుచుం దప్త♦భర్మతోరణమున నలరారుచుండె మ♦హాబలుఁడగు
లక్ష్మణుం డాతఁడే ♦ లలితమై తగు కపివరుని సౌధంబు న♦వార్యమాణుఁ
తే. డగుచు సూర్యుఁడు జలదంబు♦నందుఁ జొచ్చు
కరణి నందుఁ బ్రవేశించె; ♦ నరగఁ గక్ష్య

లేడు గడచుచు సౌమిత్రి ♦ గూడి యందు
నున్న జనసంఘములఁ గాంచు ♦ చురుజవమున. ౧౮ 1260

క. సంతతధర్మాత్ముఁ డతం, డంతట సంరక్షితమయి ♦ యరుదుగఁ గననౌ
నంతఃపురమును గాంచెను;, వింతగ నాసౌధమందు ♦ వెలయు స్థలములన్.

తే. హైమరాజతశయనంబు ♦ లనుపమాన
ములగు పఱపులుపఱచిన ♦ సులలితా స్త
రణము లెన్నెన్నొ మిక్కిలి ♦ రాజిలంగ
సౌధమది యద్భుతాకృతి ♦ జానుమీఱె. ౧౯ 1262

చ. త్వరపడి లోనఁ జొచ్చుచునె ♦ భవ్యనినాదముతోఁ జెలంగుచుం
గరమరుదైనవీణియలు ♦ క్రమగతుల్ దగ మీటుచు న్ననో
హరమగు తాళముల్ శ్రుతియు ♦ నంకముగా వినవాటచే సమా
క్షరపదగీతము ల్వెలయఁ♦గా నదియుంటఁ గడుం బ్రియంబుగాఁ
బరఁగుచు వీనులం బడియెఁ ♦ బావనగీతము శ్రోత్రపాత్రమై. ౨౦॥ 1263

చ. వరబలుఁడైన లక్ష్మణుఁడు ♦ వానరరాజని కేతనంబునన్
సురుచిరవేషభూషలను ♦ శోభిలుచుం దగ రూపయౌవన
స్ఫురణము నంది చెన్నెసఁగు♦సుందరులం బలుమందిఁ గాంచె; భూ
వరసుతుఁడంత సాధుతమ♦వంశమునన్ జనియించి మించుచున్. ౨౨ 1264

[1]ఆ. చిత్రమాల్యములను ♦ సిగలనిండ ధరించి
మేటిభూషణముల ♦ మించి పండ్లఁ
గొనుటయందు మఱియుఁ ♦ గుసుమాళిఁ గట్టుట
యందు నేర్పు గలుగు ♦ సతివలఁ గనె. ౨౨॥ 1265

క. ధనధాన్యాదులఁ దృప్తిం, గని తమతమపనులయందుఁ ♦ గడు జాగ్రతనుం
గని వరభూషణధరులై, తన రెడు రాజానుచరులఁ ♦ దగ నటఁ గాంచెన్. ౨౩

క. సిరివెలయు లక్ష్మణుఁడు నూ, పురములకూజితము ముదముఁ ♦ బొందించెడు శ్రీ
కరకాంచీనాదంబును, బరిపరి విని [2]లజ్జ నొందెఁ ♦ బ్రాజ్ఞుఁడు కానన్. ౨౪॥

క. విని యాభరణస్వనముల, వనచరపతి సౌఖ్యవార్ధిఁ ♦ బరఁగుచు నున్నాఁ
డని యెఱిఁగి రోషవేగం, బున జ్యానినదంబు దెసల ♦ మ్రోగంజేసెన్. ౨౫॥

సీ. అమ్మహాబాహుఁ డ♦య్యదనున రామశోకసమన్వితుండయి ♦ కరము శీల
మున నపకృష్టుఁడై ♦ వనితలుండెడుస్థలమునకుఁ బోరాదని ♦ మనమునందుఁ
దలపోసి యేకాంత♦ధరణీస్థలంబున నుండె నంతటఁ గపీం♦ద్రుండు త్వరగ
నాచాపటంకృతి ♦ నరసి లక్ష్మణురాక యెఱిఁగి భీతింగొని ♦ నెఱిఁ దగు తన

---

1 ఫలమాల్యకృతవ్యగ్రాః-అనిమూ. 2 సౌమిత్రి ర్లజ్జితోఽభవత్-అనిమూ.

తే. యుత్తమాసనమున నుండి ♦ తత్తఱిల్లి
చలనమును గాంచె; సంకటం ♦ గలఁచె నిట్లు
పూర్వమునఁగమఁ దన్నట్టి ♦ పొల్కి భ్రాతృ
వత్సలుండగుసౌమిత్రి ♦ వచ్చె నిదిగొ. ౨౯ 1269

క. తలఁచఁగ నువ్వ్రత్తంబిది, కలదే చేయంగఁదగని ♦ కార్యం బిఁక ని
మ్ములు గని యమకొనుమం గపి,కులపతి యంగదుఁడుసుదన ♦ కుఁగామునుమం దే.

తే. లక్ష్మణుని రాక వేగతుల ♦ వర్ణింపఁ, దెలిసికొనఁదగిదియొగాక ♦ కీర్తనాక
శింజనీనిస్వనంబునఁ ♦ జిత్తమందు, దెలిసికొని నోటఁ బడితేక ♦ కలఁగె నతఁడు.

చ. హరికులపుంగవుండయిన ♦ యార్క్షతనరాజుఁడు భీతిచేతఁ దాం
దరపడుచుం బ్రమాదము ని ♦ తాంతము వీడి సమీపమందు ను
న్నరమణిఁ దారఁ గాంచి వచ ♦ నంబు హితంబుగ నొప్పఁజెప్పె; నో
సరసిజనేత్ర! లక్ష్మణుని ♦ స్వాంతము నైజమ్ముదుత్వమై తనరు. ౩౧ 1272

ఉ. కారణమేమొ కోపయుతుఁ ♦ గాంచి యతం డిట వచ్చినాఁడుగా
యారయ నేమితోఁ జెడిని ♦ నాత్మకు నీకు; నరిందితాంగి! యా
శ్రీరఘురాముతమ్మునకుఁ ♦ జిత్తమునందు నకారణంబుగాఁ
జేరదు కోప మేయదన ♦ శ్రేష్ఠుఁడు పూరుషులందు నాతఁడౌ. ౩౨ 1273

క. ఏమైన నప్రియంబును, రామానుజునట్లు నే వి ♦ రహితజ్ఞుఁడనై
యేమఱి చేసితయట్లే, నీమదికిం దోఁచె నొక్కొ! ♦ నీరజనయనా!. ౩౩ 1274

క. దీనిని బ్వరపడి నీవే, మానసమున నరసి చెప్పు ♦ మంజులచిత్తా!
వే నీవె పోయి యాతని, మానుగఁ గనుఁగొనుట నిపుడు ♦ మంచిది సుమ్మా!.

చ. కనుఁగొని సామవాక్యములఁ ♦ గామిని! యాతనిను ప్రసన్నుఁగా
నొనరుపు; నిన్నుఁ జూడఁగనె ♦ యుద్ధతి వీడి ప్రసన్నచిత్తుఁడై
మనమునఁ గోపము న్మఱచు ♦ మానినులందు మహాత్ము లెత్తఱిం
గనరు మహోగ్రహంబు నటు ♦ గావున నే చనుమా! మదర్థమై. ౩౫ 1276

సీ. తొలుదొల్త నీవేగి ♦ యల లక్ష్మణునితోడ సామవాక్యము లాడఁ ♦ జనును దాని
వలన నాతనిప్రియ ♦ స్వాంత మింద్రియములు సుప్రసన్నము లగు ♦ శోభనాంగి
కమలపత్రాక్షుని ♦ క్ష్మాపతిపుత్రుని శత్రుహంతను గనఁ ♦ జాలువాఁడ;
ననిన నాతారయు ♦ నడుగులు దతివడవశతఁ దొట్రిలుచుండఁ ♦ బానముదము
వలన నేత్రములు వి ♦ హ్వలములై యొప్పంగఁ గాంచీగుణంబును ♦ గనకసూత్ర

తే. మును గ్రమంబున వ్రేలాడ ♦ మనసిజసుఖ
కేళిచిహ్నము లొప్పంగ ♦ లీల వినమి
తాంగయష్టికయయి రాఘు ♦ వానుజన్ము
చెంత కరిగెను; భయమునఁ ♦ జిత్తమదర. ౩౬ 1277

చ. మనుజపతీంద్రపుత్త్రుఁడయి ♦ మానితచిత్తుఁడు నౌట లక్ష్మణుం
డనుగతభోగచిహ్నముల ♦ నల్లనవచ్చిన వానరేంద్రభా
ర్యను గని మోమువాంచి యిత♦రాంగన సన్నిధియౌటఁ గోపముం
గొనక, తదీయచిహ్నములఁ ♦ గొంచెమెయైనను జూడ కచ్చటన్. ౩౮౫ 1278

తే. తా నుదాసీనుఁడై యుండెఁ; ♦ దరుణి కేళి
చిహ్నములతోడఁ దాను వ♦చ్చియును మద్య
పానమదమున లజ్జను ♦ వదలి యతని
దృష్టితనరాకచేఁ గడుఁ♦ దేట యగుట. ౩౯ 1279

చ. మునుమును సాంత్వనోక్తులఁ బ్ర♦మోదము శాంతము నందఁజేయుచున్
ఘనతరమైత్రిచేఁ గడుఁ బ్ర♦గల్భమునై విపులార్థయుక్తమై
కనఁబడుమాట యొప్పఁ బలు♦కం దగఁ బూనె; నరేంద్రపుత్త్ర! నీ
కు నిపుడు కోపమూనుటకుఁ ♦ గూడినకారణమేదొ తెల్పుమా!. ౪౦౫ 1280

క. నీమాట నెవఁడుమీఱెను, దాముందును వెనుకఁగనక ♦ తగ నెవ్వం డు
ద్దామవిశుష్కమహీరుహా, మై మించెడు నడవిలోన ♦ నతితీవ్రముగన్. ౪౧

తే. మండుదావాగ్నికడకు న♦ఖండరీతిఁ
బోవఁగలఁడని పల్కె నా♦ప్లావుబోడి
*సాంత్వపూర్వముగాఁగ ని♦శ్శంకఁ బ్రణయ
దర్శితార్థంబుగాఁ బల్కె ♦ దాశరథియు. ౪౧౫ 1282

క. విని తారఁ జూచి యిట్లను, వనితా! పతిహితమునందె ♦ వర్తిల్లెదుగా
వునఁ బని యిదియని యెఱుఁగవు, వనచరపతి నీదుభర్త ♦ వైభవములరన్.

తే. కామవృత్తంబునందు ని♦కామమెలమి
తనరఁగా లుప్తధర్మార్థ♦తతియయి యిపు
డున్నవాఁ డిద్ది తెలియక ♦ యున్నదాన
వేమొ? తారా! భవత్పతి ♦ యించుకేని. ౪౨౫ 1284

క. తలపోయఁడు రాజ్యార్థం,బుల దుఃఖపరాయణత్వ♦మునఁ గుందు మమున్
గలనైనం దలపోయం, డెలమిన్ సామాత్యుఁడగుచు ♦ నెల్లప్పుడు తాన్. ౪౩

క. తనబంధుజనంబులతో, మనమలరఁగఁ బానమునె స♦మస్తవిధములం
దనకుం బరమార్థమమా, నని సేవించుచుఁ జెలంగు ♦ నతిగర్వమునన్. ౪౩౫

చ. వనచరనాయకుండు గరు♦వంబున జానకిఁ జూడనంపు న
ప్పనికయి నాల్గుమాసములు ♦ పంతముమీఱఁ బ్రతిజ్ఞసేసి యొ
య్యన నవి దాఁటిపోయినను ♦ నాత్మ నెఱుంగకయున్నవాఁడు సూ;
వనితరో! యర్థధర్మముల♦పద్ధతి సిద్ధిని గోరియున్నచోన్. ౪౪౫ 1287

* మహార్థం పరిసాంత్వపూర్వమ్-అనిమూలము.

ఆ. ఇట్లు మహోపకార ♦ మెలమిఁ జేయుచునుంట, మెచ్చఁదగదు దాన ♦ మిగుల నర్థ
ధర్మకామములను ♦ దమయందె నెఱిఁగెదముఁ, దనకు నవ్విధంబుఁ ♦ దెలియదయ్యె.

క. వానికిఁ బ్రత్యుపకారము, మానక చేయుటను దాను ♦ మానినఁ బోఁ జెం
పూనినధర్మమునకుఁ గడుఁ, గానఁగల్గు లోప మవనిఁ ♦ గాంతామణిరో! ౨౬

[1]సీ. ప్రత్యుపకారము ♦ పరమధర్మంబగు టరయక తాను జే♦యుని యొసలను
గుణవంతుఁడగునట్టి ♦ కూరిమిమిత్త్రుండు నశియించినప్పుడు ♦ నారి! మిగుల
నర్థకామంబులు ♦ నల్లన లోపించు ధర్మంబునందు స♦త్వంబునందు
స్థిరనిష్ఠ గలిగిన♦చెలికాఁడు ధర్మార్థములకు మూలంబయి ♦ యలరుచుంట

తే. వానికంటెను నెక్కుడౌఁ ♦ గానఁ బట్టి, సఖుని వినశించినాఁడు కీ♦శపతిగాన
నితని కర్థంబు కామంబు ♦ నిట్లె ధర్మముదు నశించును నిక్కమో♦నృపజనయన!.

తే. కార్యతత్త్వజ్ఞురాలవు ♦ గాన నీవు
ప్రకృతకార్యంబునందు నె♦ప్పుడది మేము
చేయవలయునో యోచనఁ ♦ జెప్పనేర్తు
వీవె తలపోసి చెప్పుమా! ♦ యింకమీఁద. ౨౭ 1291

మ. అని ధర్మార్థయుతంబు నైజముగనే ♦ యత్యంతమాధుర్యముం
గన న్యాయంబును నైన లక్ష్మణునివా♦క్యం బట్టె యాలించి త
మ్ముని రాముం డనుపంగ హేతువును వే ♦ బుద్ధిస్థిరత్వంబునం
గని విశ్వాసము పుట్టునట్లు పలికెం ♦ గాంతోక్తి సౌమిత్రితోఁ. ౨౮ 1292

క. భూపకుమారా! వీరా!, నాపతి కామార్తుఁడయి మ♦నస్స్థైర్యంబుఁ
జూపట్టమి నుండుటచేఁ, గోపం బూనంగ నిపుడు ♦ గూడదు నీకుఁ. ౩౦

క. అతికోపము స్వజనునియం, దితరునిపై నెట్టులట్టు ♦ లిపు డుంపఁగనె
ట్లు తగుఁ!; మఱియును నాపతి, సతతము మీకార్యములనె ♦ సాధింపంగఁ.

క. మనమున నాసక్తుండై, కనుఁగొనుచున్నాఁడు దాని♦క్రమముల నోరిఁ గా
వునఁ గామవశుండయి యు,న్న నాప్రమాదముల నోర్వ♦న్యాయము మీకుఁ.

[2]సీ. వినుము రాజకుమార! ♦ వీర్యాదిగుణముల మిన్నయై తగువాఁడు♦మిగులహీన
సత్త్వుఁడౌ వానిపై ♦ సాధ్వసం బొనఁగూర్చు కోపంబుఁ బొందఁద♦గు నె తలంప
నత్వావరుద్ధుఁడై ♦ శాంతియుఁ దపమున కాకరంబైన మ♦హాపురుషుఁడు
నీవంటివాఁడు కో♦పావేశవశుఁడగు నెవ్వఁడు "నాకోప♦మే యెఱింగి

ఆ. దాని నాప నీవు ♦ పూనితి వేకాని, యయ్యమర్షమునకు ♦ నాకరంబు
లైనకారణముల ♦ నరయవుగా మది, ననకు" భూరినత్వ! ♦ యార్యవర్య!. ౩౩

---

1 అప్రతికుర్వతః, అర్థలోపశ్చ మిత్రస్య నాశే సుఃవతో మహాన్, మిత్రం హ్యర్థగుణ
శ్రేష్ఠం సత్యధర్మపరాయణమ్, తద్ద్వయంతు పరిత్యక్తం నతు ధర్మే వ్యవస్థితమ్.-అనిమూ. దీనియర్థమే
యిట వివృతమని యెఱుఁగునది. 2 మూలార్థము వ్యాఖ్యాభిప్రాయముతో నిట వివృతము.

చ. హరికులపుంగవుండయిన ♦ యర్కతనూజునకెంతొ మిత్రుఁడై
పరఁగు రఘుక్షితీశు మదిఁ ♦ బర్విన కోపము తత్స్వరూపముం
బరిపరి నేనెఱుంగుదును ♦ వానరనాథుఁడు సీతజాడ నె
క్కరణినినైనఁ గన్గొనఁగఁ ♦ గల్గిన కోఁతులఁ బంపకీగతిన్. ౹౹౨౨ 1297

తే. వ్యర్థముగఁ బుచ్చెఁ గాలంబు ♦ నందువలనఁ
గల్గెఁ గోపమటంచుఁ ద♦త్కారణంబు
నెఱుఁగుదును; నీవు మాకుగా ♦ నేమహోప
కృతిని గావించినాఁడవో ♦ యే నెఱుఁగుదు. ౹౹౨౩ 1298

క. దానికిఁ బ్రతికృతిగా నే, మే నొనరింపంగఁదగునొ ♦ యెఱుఁగుదు దానిన్
మానవతిలకా! వినుమా!, మేనం బుట్టుచుఁ దగంగ ♦ మించుచుఁ గడఁకన్.

చ. తనరెడు కామవేదనకుఁ ♦ దాళఁగ రామియు నేనెఱుంగుదున్
మనసిజునార్తిచేతఁ గపి♦ముండను డిప్పుడు సర్వకాల మే
వనితలఁ గూడియుండెడినొ ♦ వారి నెఱుంగుదు; 'నీవు కోపముం
గనుటను జూడ మావలెనె ♦ కామవిహారములందు జ్ఞానముం
డినయటు తోఁపలేదు మది ♦ నీకు మహాత్మక! యాలకింపుమా!. ౹౹౨౪ 1300

సీ. కామతంత్రజ్ఞాన♦కలితుఁడనైనచో ద్వేషించియుండ వీ♦తీరున ధరఁ
గామలోలునకును ♦ గాలము దేశము ధర్మార్థములు లేవ♦తండు వానిఁ
గనఁడు సుమా! శత్రు♦గణకాలరూప! నాచెంతనె యుండుచుఁ ♦ జిత్తమందుఁ
గామవృత్తంబునె ♦ కాంచుచు దానిచే సిగ్గైనలేక ని♦శ్చింతనున్న

తే. నీసహోదరుఁ గపిరాజు ♦ నెమ్మిమీఱ
సైపుమా! ధర్మతపసులఁ ♦ జాల నాచ
రించు పరమర్షులే కామ♦సంచలితహృ
దయులునై కామినుల నెప్డు ♦ దగిలియుంద్రు. ౹౹౨౬ 1301

క. ఎపుడును నైజంబుగనే, చపలుండయి రాజునయిన ♦ సప్తాశ్వసుతుం
డపరిమితకామవృత్త, వ్యపగతచిత్తుఁడగుటేమి ♦ యాశ్చర్యమిఁకన్. ౹౹౨౬౹

చ. అని యిటు లప్రమేయుఁడగు ♦ నాతనితోడ మహార్థమైనవా
క్యనిచయ మాడి వే మరల ♦ త్స్మాపతిపుత్రునిఁ గాంచి లీలఁగా
ననియెను; బానగర్వమున ♦ నంగముఁ దూలఁగ భర్తకున్ హితం
బును గలిగించునట్లు నర♦పుంగవ! సూర్యసుతుండు పూనికన్. ౹౹౨౭౹ 1303

తే. కామపరతంత్రుఁడయ్యు మీ♦కార్యసాధ
నవిషయంబున సత్ప్రయ♦త్నమును మున్నె

న కామతంత్రే తవబుద్ధి రస్తి త్వం వై యథా మన్యువశం ప్రపన్నః-అనియూ.

చేసి వానరులకు నాజ్ఞ ♦ చేసినాఁడు
పటుపరాక్రమశాలురౌ ♦ ప్లవగవరులు. ౨౯ 1304

తే. కామరూపులు నానాగ ♦ నివసతులు, నియుతకోటుల సంఖ్యల ♦ నెప్పమీఱ
వచ్చియున్నారు; లోపలి ♦ కిచ్చగమ్ము, రాజవాసమునకుఁ బోవ ♦ నరటంచు.

చ. మనమున నెన్ని కీలమును ♦ మన్నన మీఱఁగఁ గాముకోంచు మీ
యనుపమనాథునర్తనము ♦ నంతయుఁ జెల్పితి చిద్దినాట్యమై
నను మనకున్నసఖ్యము మనంబున నెన్నుచు మిత్రదారలం
గనుట యఘంబుగా దనుట ♦ గాదిలి ప్రేమఁ దలంపుమా విభూ. ౩౧ 1306

క. అనియె నరిందముఁడగు నా, ఘనభుజుఁ డాలక్ష్మణుండు ♦ కాంతానుజ ర
మ్మని పిలుచుట శ్రీరాముని,పని త్వరపెట్టుటను బోయెఁ ♦ బ్రమదం బలరెన్.

చ. చని యటఁ దత్తదర్హమగు ♦ చారువరాస్తరణాభిశోభితా
సనమునఁ గూరుచుండి తెగఁ ♦ జందనచర్చితుఁ బోలియున్నయ
వ్వనచరనాథుఁ గాంచె; నవ ♦ భవ్యవరాభరణంబు లొప్పఁ ద
త్యనుపమరత్నచిత్రితసు ♦ హాంగదముల్ పొలుపారుచుండఁగన్. ౩౩ 1308

చ. అరుదగురూపమొప్ప నతఁ ♦ డాయతకీర్తియుఁ జెన్నుమీఱ నం
బరములు మాల్యముల్ రుచిర ♦ భాయుతి నెంతయు వెల్గుచుండ ని
ర్జరపతిబోలె దుర్జయుఁడు ♦ చారుతరాభరణాళిమాల్యవి
స్ఫురదసమానగాత్రలయి ♦ శోభిలు స్త్రీతతి సంయుతుండునై
పరఁగుచు నుండఁ గాంచె, రఘు ♦ వర్యసహోదరుఁ డంత నాతనిన్. ౩౪ 1309

క. వనితాసంగతి నుండిన, వనచరపతిఁ గాంచి కోప ♦ భరమున మిగులం
గనులెఱ్ఱఁబాఱఁగా ధ,న్వనిబోలి భయంకరస్వ ♦ రూపుం డయ్యెన్. ౩౫

చ. నిరుపమహేమవర్ణుఁడయి ♦ నెమ్మి రుమం దగఁ గౌఁగిలించుకొం
చరుదయి దివ్యమైన పర ♦ మాసనమం దుపవిష్టుఁడై మనో
హరసువిశాలనేత్రుఁడయి ♦ యారవిపుత్రకుఁ డాయతాత్ముఁడై
పరఁగు రఘూత్తమానుజుని ♦ బాణశరాసనహస్తుఁ గాంచెఁ దాన్. ౩౬

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

—లక్ష్మణుఁడు సుగ్రీవునకు రాము నానతి నెఱింగించుట.—

ఆ. అంతిపురముఁ జొచ్చి ♦ యప్రతిహతగతి, వచ్చియున్న పురుష ♦ వర్యు రాము
ననుజుఁ గాంచి వనచ ♦ రాధీశుఁ డెంతయు, వ్యథితచిత్తుఁ డయ్యె ♦ నంతలోన. ౧

సీ. అన్నకుఁ గలిగిన ♦ యధికవ్యసనమునఁ బరితపించుచుఁ గోప ♦ పరవశుఁడయి
*నిశ్శ్వసమానుఁడై ♦ నిజతేజమునఁ బ్రజ్వలించెడులక్ష్మణుఁ ♦ గాంచి యుప్ప

---

* క్రుద్ధం నిశ్వసమానంతం-అనిమూలము.

సుగ్రీవుఁ డెంతయు ♦ శోభిల్లు కనకాసనమునుండి యుఱికి యిం♦ద్రధ్వజంబు
వలె నిలుచుండె; న♦భంబున సంపూర్ణశశి యుదయింప న♦క్షత్రగణము

తే. లతనివెంటనె యుదయించు♦నట్టు లినజుఁ
డాసనమునుండి లేవఁగ ♦ నతనివెంట
రుమయు మొదలుగఁ గల్గు భీ♦రువులు లేచి;
రంత మధుపానమదమున ♦ నర్కజుండు. ౪ 1313

క. కనులెఱ్ఱఁబాఱ సంపద, తనరారఁ గృతాంజలియయి ♦ దాశరథి నెదు
రొక్కని గురుకల్పద్రుమభం,గిని నిలుచుండెను మనంబు ♦ కీడ్పడుచుండన్. ౫

క. వనితాసమూహమధ్యమ,మున రుమతోఁ గూడి భగణ♦ముల యంతరమం
దున నున్నచంద్రువలె నొ,ప్పిన సుగ్రీవుఁ గని యంతఁ ♦ బెనుకోపమునన్. ౬

క. పలికెన్ లక్ష్మణుఁ డిట్లని, బలవంతుఁడు సత్కులమునఁ ♦ బ్రభవిల్లి మహా
ర్తులయెడఁ గరుణచెలంగఁగ,నలరుచు విజితేంద్రియుండు♦నయి కృతవిదుఁడై.

క. ఋతవచనుండయి పొల్చెడు, క్షితిపతి పూజ్యుండు సుమ్ము ♦ స్థిరపై నేభూ
పతి ధర్మేతరమార్గ,స్థితుఁడై యుపకర్తలైన ♦ చెలికాండ్రకుగాన్. ౫ 1317

క. అనృతప్రతిజ్ఞ సేయునొ, మనుజేంద్రుని కతని కన్న♦మఱి పాపిష్ఠుం
డనఁదగినవాఁడు మేదిని, గనరాఁ డొకగుఱ్ఱమునకుఁ♦గా నెవఁడైనన్. ౬ 1318

చ. అనృతము పల్కెనేని యతఁ ♦ డశ్వశతంబు వధింపఁగల్గు నా
ఘనతరదోష మొందును నిఁ♦కన్ ధర గోవిషయంబునందు నే
మనుజుఁ డసత్యమాడునొ ♦ క్రమంబున ధేనుసహస్రము న్వధిం
చినయఘ మొందు, నేనరుఁడు ♦ చిత్తమునందుఁ దలంప కొయ్యనన్. ౭

క. నరువిషయంబున ననృతము, పరఁగించునొ యాత్మహత్య ♦ స్వజనహననమున్
నిరతిం జేసినపాపము, నరుఁడాతఁడు గాంచు; రాము♦నకు సుగ్రీవా!. ౮ 1320

క. అనృతప్రతిజ్ఞ సేసినఁ, గననొ పానమును జెప్పఁ♦గాఁ దరమానే;
వనచరనాథా! మును తన, పని నొనరించుకొని మిత్ర♦పటలికి మరలన్. ౯

తే. మాటచొప్పున వారిన♦మ్మతముఁ దీర్ప
కుండునో యట్టిమనుజుఁడె ♦ యుర్విలోఁ గృ
తఘ్నుఁ డనఁబడు సర్వభూ♦తములు వానిఁ
జంపఁగావచ్చు దోషలే♦శంబు లేదు. ౧౦ 1322

క. మును స్వాయంభువమను వో, వనచరనాథా! కృతఘ్ను♦వారక కని లో
కనిచయపూజిత మగుచుం, దనరెడు నీశ్లోకమును గ్రం♦థం బఠియించెన్. ౧౧

*సీ. వినుము పఠించెద ♦ మనువు జెప్పినశ్లోకమును నేను; "బ్రహ్మహ♦త్య నొనరించి
నట్టివానికిని, మ♦ద్యంబుఁ ద్రాగినవాని కట్లె స్వర్ణంబును ♦ నపహరించి

* శ్లోకార్థ మీసీసపద్యమున విస్తృతమని యెఱుంగవలయు.

నట్టివానికిని, గుఱ్ఱంగనాసంగను మొనరించినట్టి యు♦గ్రుఁజూనకును
వ్రతభంగ మొనరించు♦వానికిఁ బ్రావిత మార్యులచేతనే ♦ యనువదింపఁ
ఆ. బడినయదియోగాని ♦ వృకమిఁ గృతఘ్నున, కెన్నఁ బ్రాయశ్చిత్త ♦ మొప్పరింపఁ
బడఁగ లేదు;" మనువు♦వాక్యమిద్దియె సుమ్ము, వనచరేంద్ర! రాము♦వలన నీవు.
క. మును కార్యంబులఁ దీరుచు, కొని కృతకృత్యుండ వగుచుఁ ♦ గోరిక దీరన్
వెనుకన్ రామునికార్యం, బును జేయఁ దయుండ్యాపవు♦వు గన కృతఘ్నతనె. ౧౩
క. కనుకనె నీవు కృతఘ్నుండవ, వనాద్రిఁదవు మిత్రలాభ♦నష్టుఁడవుగదా;
వనచర! కృతఘ్నుఁడవు గా,క నీవు కృతవేదైతే ♦ ప్రాకృత కెలమిన్. ౧౩౪
క. ప్రతికృతిగా జనకాత్మజ, వెతకుటకుఁ బ్రయత్నమిరావు ♦ నిధియని చేయన్
జతనము పూనవలయుఁగద, ఖ్యాతి సుంకాకముకు వసను♦వంతకుఁ బిలువన్.
తే. తలఁచి సర్పంబు కప్పఁగా ♦ శ్వాసవదల నవ
మును కొనర్పుచునుండు నీ♦వును బోలుతనె
కార్యసిద్ధికినయి సత్యా♦పాలితునినవల
నాఁడి యిప్పుడు ప్రామ్యసు♦ఖాభిరతి. ౧౩౪ 1328
క. నిరతము గాంచుచుఁ బ్రతిదను, బరికింపవు రాముఁడు నిను ♦ వర్షాభవ్వు గాఁ
బరిపరి నటఁచెడు ఖేదర, సరీసృపం బనని యెఱుఁగఁ♦జాలకపోయెన్. ౧౫ 1329
క. కరుణాళువు మహితాత్ముఁడు, వరభాగోన్నతుఁడు రామ♦వసుధాపతి తా
దురితాత్ముఁడవని నిను మది, నెరయుకయే కీశరాజ్య♦మం దునిచెఁ దగన్. ౧౬
సీ. అక్లిష్టకర్ముఁడై ♦ యలరు రామునియుపకారంబును దలంప♦కయె కపీశ!
నీవుందువే నిప్డు ♦ ఘోరవాఁడిబాణాళిహతుఁడనై నీయన్న♦మైన వాలిఁ
గనఁబోవఁగలవు, జ♦మ్మ్మని పుత్రుఁడో వాలి హతుఁడయి యేత్రోవ♦నాశ్రయించి
చనియెనో యాత్రోవ♦ మును మూయఁబడఁగలే దిప్పటికిని గానఁ♦జప్ప బోకు
ఆ. ప్రతిన వాలిచనిన♦పథమునఁ బోకుము; వినుము రఘుకులేంద్రు♦విపులచాప
వరముమండి వెడలు♦వజ్రసన్నిభ బాణ, ములను గానలేదు ♦ మున్ను నీవు.
క. కనుకనె విషయసుఖంబుల, ననూనవిధిఁ బొందుచును మ♦హాత్ముండా రా
మునికార్యము మనముననైన, నను దలఁపకయుంటి వో వ♦నచరగణేశా!. ౧౮

ముప్పదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౩౫ - వ సర్గము.

—తార లక్ష్మణు నూఱడించుట.—

క. అని యీరీతి సుమిత్రా, తనయుండగు లక్ష్మణుండు ♦ తన తేజోభూ
తిని బ్రజ్వలించుచున్నగ, తిని జూడంబడుచు మిగులఁ ♦ దీవ్రముగాఁగన్. ౪

క. తనపతిని గూర్చి పలుకఁగ, విని తారాధిపనిభాస్య ♦ వినయవతియునై
తనరారు తారయిట్లనె;, ననఘా! యిటుచెప్పరాదు ♦ హరికులపతినిన్. ౧
క. నాపెనిమిటి యీతీరున, నీపరుషోక్తులకు నర్హుఁ ♦ డే గాఁడసుమీ
యోపురుషతిలక! యెందును, నీపగిది భవాదృశోక్తి ♦ కెట్లర్హుఁ డగున్. ౨
*క. వనచరపతి సుగ్రీవుం, డనఘ! కృతఘ్నుండు శఠుఁడు ♦ నతిదారుణుఁడున్
అనృతకథుండును గుటిలుం, డును గాఁడు మహాత్మ! వీఁడు ♦ కపిపతి మదిన్.
క. తనకు రఘురాముఁ డితరుల, కును జేయఁగరానిమేలు ♦ కోరికయుద్ధం
బునఁ జేసిన దేమాత్రం, బును మఱువఁగ లేదు; రామ♦మూర్తికరుణచేన్. ౪
తే. కీర్తి శాశ్వతమైన యీ♦కీశరాజ్య
మును బరంతప! రుమను న♦య్యనను దగంగఁ
బొందెఁ; బూర్వము బహుదుఃఖ♦ములను గడచి
యున్నవాఁడౌట నిప్పు డ♦భ్యున్నతముగ. ౫ 1338
క. అలవడినయట్టి సౌఖ్యం, బులవలన న్మేనకాఖ్యఁ ♦ బొంది తనతపం
బుల మఱచిన కౌశికముని, వలెఁ గాలము ప్రాప్తమైన♦పథ మెఱుఁగఁడు సూ!.
మ. మును ధర్మాత్ముఁడు కౌశికుండు స్మరస♦మ్మోదంబున న్మేనకా
ఖ్యను గామించి దశాబ్దముల్ పగలుగా ♦ నాత్మం దలంచెంగదా?
ఘనతేజంబునఁ బొల్చు నాఘనుఁడె తాఁ ♦ గాలజ్ఞులం దగ్రుఁడ
య్యును గామంబునఁ బ్రాప్తకాలమును దా♦నూహింపఁడయ్యెం జుమీ!. ౭
తే. అతనిగతి యిట్టులుండఁగ ♦ నన్యుని విష
యమునఁ జెప్పంగవలెనె! యో♦యనఘ! యితఁడు
చాలకాలము శ్రమముల ♦ నోలిఁ బొంది
దేహధర్మములం జిక్కి ♦ తృప్తిఁ గనక. ౮ 1341
క. స్మరతాపచంచలతఁ గని, నిరతం బున్నాఁడు గాన ♦ నీవీతనిదా
గురుతరమగు నీతప్పును, బరికింపక సైపవలయు ♦ భవ్యమనీషా!. ౯ 1342
క. వినుమో తండ్రీ! యీతని, వినిశ్చితార్థంబు నీవు ♦ విదితంబుగ ని
ద్దని తెలియక ప్రాకృతుఁడగు, జనునివలెన్ రోష మొందఁ♦జనదు మహాత్మా!.
చ. పురుషవరేణ్య! సత్త్వయుతిఁ ♦ బొల్చి భవాదృశులై మహాత్ములౌ
పురుషులు కారణంబులను ♦ బోలఁ దలంపక సత్వరంబుగా
పరమతి నేఁచు నాగ్రహము♦బారికిఁ జిక్కరు; ధర్మవేత్తవై
పరఁగుదు వీవు నేను నిను ♦ భర్తృహితంబును గోరి వేఁడెదన్. ౧౧ 1344
క. పనిపూని సుప్రసన్నుని, గను జేయఁదలంచుదాన ♦ గాఢక్రోధం
బునఁ గల్గిన సంరంభం, బును దీనిన్ విడువవయ్య ♦ మొక్కెద నీకున్. ౧౨

* నైవానృతకథో వీరః-అనిమా.

చ. తన ప్రియమిత్రుఁడౌ దశర♦థప్రియనందను ప్రీతిఁ గోరుచున్
ననుఁ గపిరాజ్యము న్విజిత♦రంబుగ ధాన్యము విత్తము న్మహం
బును గలిగించు పుత్త్రగణ♦ము న్విభుఁడాతఁడు నటంచు నామనం
బునఁ బొసకట్టుచున్నయది ♦ ప్రాజ్ఞ. రణంబున రావణాసురున్. ౧౩ 1346

చ. అనిహతవిక్రమంబు తగు♦నట్లు వధించి మహీజతోడ రా
మునిఁ దగఁ గూర్పఁగాఁగలఁడు ♦ మోదముతోఁ బ్రియపత్ని రోహిణిం
గని జతగూడుచంద్రుగతి ♦ జానకి తోయిగ నుండు నిక నీ
తను దరిఁ గూడి; శోకపడకు♦దానవవానరవిపత్తిరంబున్. ౧౪ 1347

సీ. అట శతకోటిస♦హస్రము ల్పుష్పవాజియుతమ్ముల్ సైన్య మ♦య్యసురనాయ
కునకుండుఁ నదిగాక ♦ దనుజవీరశతంబు లక్షల నస్త్రముల స♦హస్రములును
విజృంభిగుచునుండు ♦ విహత వా రెల్లఁ గామరూపులు వారిఁ ♦ గలన నోర్వఁ
దరముగా దేరికి ♦ దనుజవీరుల వారిఁ జంపక సీతను ♦ గాన్యమున గ్ర

తే. హింపఁ గొని పోయినట్టి లం♦కేశుఁ జంప
నలవియేగాదు; తద్దను♦జుల రణమునఁ
జంప శక్యంబుగాదు ల♦క్ష్మణ! మఱియును
నిస్సహాయత సినజుఁడు ♦ నిలిచి యనిని. ౧౫ 1348

క. క్రూరక్రియుఁడౌ దానవ, వీరుని రావణుని విగత♦వీర్యునిఁ జేయం
గారాదు, దనుజవార్తల, వీరుండగు వాలి నాకు ♦ వివరించెఁ దమిన్. ౧౬

చ. హరికులపుంగవుండయిన ♦ యామహితాత్ముఁడు వాలి రాక్షసే
శ్వరువిషయంబులం దెలియు♦వాఁడగుటన్ మునుమొప్ప నాకు నా
దరమున నిట్లు చెప్పె మును; ♦ దానవవార్తల నేనెఱుంగ నే
మనున విందినో యటుల ♦ వారక చెప్పెద నాలకింపుమా!. ౧౭ 1350

క. మీకు సహాయము చేయుట, కై కదనము సేయఁ జెప్ప♦కపులను బ్లవగా
నీకాధిపతులఁ దోడ్కొని, యీకిష్కింధకును రాఁగ ♦ నెందఱో వీరుల్. ౧౮

తే. పరపఁబడి యున్నవారు త♦పనతనూజుఁ
డిచ్చఁ దా శౌర్యాధికులయి య♦హీనబలులు
నయినవానరవీరుల ♦ యాగమనముఁ
జూచుచుండుట రాముని ♦ జూడరాఁడు. ౨౦ 1352

తే. రాముకార్యంబు తీరుప♦రానికార
ణమిది యోలక్ష్మణా యున్న ♦ తమనుత వెత
గంగఁ బంపుటకై ప్లవ♦గబలమెల్లఁ
బంచదశరాత్రములకు లో♦పల నె యిటకు. ౨౧ 1353

క. తప్పక రాఁదగుననియును, దప్పినచో మరణశిక్ష ♦ దప్పదనియు ని

ట్లొప్పఁగ నేర్పెఱచెను నా, చొప్పున రావలయు నేఁడె ♦ శుంభత్ప్లవగుల్.

సీ. అరిసూదనా! జ్వలి♦తాంగులౌ ప్లవగులకోటులు మఱివేయి♦కోటు లెలుఁగు
బంట్లు గోలాంగూల♦వరములు వందలకొలఁది నిప్పుడె వచ్చి ♦ కొలువఁగలరు;
నినుఁ గాననాగ్రహం♦బును మానుమా వానరాధిపు ప్రియభార్య♦లందఱు భవ
దీయవక్త్రముఁ జూచి ♦ తెంపున వాలిని జంపినభయమును ♦ స్వాంతములను
తే. ననుభవించినవారలె ♦ యాట శంక
నొందుచుం గ్రుద్ధ రక్తమ♦ట్లొప్పు నీదు
కనులఁ గాంచుచు శాంతినే ♦ గనకయున్న
వారు గావునఁ గాపాడ♦వలయు వీరి. ౨౩౹ 1355

ముప్పదియైదవ సర్గము సంపూర్ణము.

---

౩౬ - వ సర్గము.

—లక్ష్మణుఁడు సుగ్రీవునితో సరసముగ మాటలాడుట.—

చ. అని యిటు తారయెంతొ విన♦యంబున ధర్మహితంబుగా వచిం
చినవచనంబుల న్వినుచుఁ ♦ జిత్తము సాజముగానె మార్దవం
బును హితమై చెలంగుటను ♦ బొందుగ వానికి సంతసించి మో
మున స్మిత మంకురింపఁ గృపఁ♦బూని ప్రసన్నత నొందె నంతటన్. ౧ 1356

క. తనసతిపల్కుల కాతఁడు, మనమున నలరుటయుఁ గీశ♦మండనుఁ డట నా
తనివలనిభీతిఁ జలిచెఁ, దనువకకం జేయుచున్న♦తడివస్త్రంబున్. ౧౹ 1357

ఆ. వదలునట్లు మూని ♦ మది సంతసించె; న, వ్వానరేంద్రుఁ డంత♦స్వగళమందు
భోగదంబుఁ జిత్ర♦మునగు దివ్యకుసుమ, మాలికను ద్యజించి ♦ మమత వదలె.

చ. వనచరనాయకుం డయిన♦భాస్కరపుత్త్రుఁడు భీమసత్త్వుఁడై
కనఁబడులక్ష్మణుం గుఱిచి ♦ గాఢముదంబు చెలంగునట్లుగా
వినయము తోఁపఁ బల్కెఁ; బృథి♦వీపతిపుత్త్రక! నన్నుఁ బాసి పో
యిన సిరి కీర్తియున్ స్థిరత ♦ నెంతయుఁ బొల్చెడు కీశరాజ్యమున్. ౪౹ 1359

చ. మరల భవత్సహోదరు న♦మానుషభవ్యదయన్ లభించె; భీ
కరరిపుసూదనా! స్వకృత♦కార్యమునం బలుకీర్తిఁ గన్న య
ప్పురుషవరేణ్యుఁడైన రఘు♦పుంగవుఁ డింద్రజు నొంచునప్డు నే
ను రమణ నొందఁజూపిన య♦నూనపరాక్రము మెన్న శక్యమే?. ౫౹ 1360

క. దానికిఁ బ్రత్యుపకారం, బేనరుఁ డొనరింపఁగలఁ డ♦హీనజవమునన్
దానవుఁ జంపి మహీశుఁడు, జానకినిం బొందఁగలఁడు ♦ స్వబలమువలనన్. ౬౹

క. నేనును సహాయమాత్రం, బే నిలిచెద నంతెకాని ♦ యేఁ జేయంగా
నౌనే? కార్యము; శైలం, బానింగిని దాఁకు భూరు♦హము లేడిలయున్. ౭౹

క. రామునియొక బాణంబున, నేమాత్రంబైన నిల్వ♦కే చెడిపోఁ గదా
యామాన్యుని కితఁ డుంటె, పామునునాహాయ్యమేమి♦పని నొసఁగూర్పన్. ౮

చ. ధనువును మ్రోయఁజేయఁగనె ♦ తక్షణసిద్ధి గురుశైలయుక్త మే
దినియె వడంకె నట్టిగురు♦ధీరనకుం బనియే మొక్కల్లత్రో
మనుజవరేణ్య! వైరియగు♦మత్తనరాతి నాని సైన్యముల్
ఘనతరశక్తిఁ జంపుటకుఁ ♦ గా రఘునాథుఁడు ముందు పోవఁగన్. ౯ 1364

సీ. అతనివెంటనె పోవ ♦ నర్హులమే మేము విశ్వాసమునఁగాని ♦ విపులమైత్రి
వలననుగాని యే♦వరునకైనను మిత్రిమీఱీవ త్రెంచిన ♦ మీకు సేవ
కుఁడ నౌట నాయందు ♦ గుణ్యసౌఖ్యముల్ కల్గిన నవ్వానిఁ ♦ నరుణ సైప
వలయును, భూమినె♦వ్వఁడుగాని తప్పఁ జేయనివాఁడు లేఁడు సు♦మ్మనుచువనచ
తే. రేశుఁ డేరీతిఁ జెప్పఁగ ♦ హృష్టుఁడగుచు
దాశరథి యాతనిం గాంచి ♦ దయ వచించె;
నాథుఁడవయి విశేషవి♦నయము గల్గి
యున్నవాఁడవు గాన నా♦యన్న యెన్న. ౧౦ 1365

తే. అన్నిఁటిఁగన సనాథుఁడే ♦ యయ్యెఁ జుమ్ము
నీప్రభావము శౌచము ♦ నియతి నెన్న
నుత్తమోత్తమకపిరాజ్య♦మొందె దీని
సిరిని బొంక నర్హుండవె ♦ హరికులేశ!. ౧౧ 1366

క. నీవే సహాయుఁడవుఁగా, నోవనచరనాథ! వేగ ♦ యుద్ధంబున నా
రావణముఖ్యుల రిపులన్, శ్రీవరుఁ డతివిక్రముఁ డగు♦సీతాపతియున్. ౧౨

క. నుఱుమాడఁగలఁడు నీనికి, నఱిమరయే లేదు; భాస్క♦రాత్మజ! నీవి
త్తఱిఁ జెప్పినవాక్యము ధర, వఱలెడు ధర్మాళి నెఱిఁగి ♦ భవ్యాత్ముండై.

క. కృతవిదుఁడై యుద్ధంబుల, నతిశౌర్యము మీఱ వెనుక♦నంజ యుడనియ
ప్రతిముండు చెప్పఁదగినది, హితమైనదిగాఁ జెలంగె ♦ నిది సత్యముగన్. ౧౩

క. వనచరసత్తమ! నినురాముని దప్ప మఱొక్కవీరు ♦ భూమిని శక్తిం
దనరి స్వదోషములను నొప్పినవానిం జెప్పనగునె ♦ వెదకి కనినచోన్. ౧౪

క. బలవిక్రమముల రాముని, వలెఁ జెలఁగుదు వీవు దేవ♦వశ్యులు నిను మా
కెలమి సహాయునిగా నిమ్ముల నిచ్చిరి లేకయున్నఁ ♦ బొందఁగ నెటులౌ. ౧౫

క. త్వరపడి యిటనుండి కపీశ్వర! నాతోఁగూడ నీవు ♦ వచ్చి స్వభార్యా
హరణమునఁ గర్శితుండగు, పరమాప్త వయస్యు రామ♦భద్రుని మిగులన్.

చ. సరసవచస్స్థితిం దనిపి ♦ చయ్యన నూఱడిలంగఁ జేయుమా
నిరతము దుఃఖభారమున ♦ నిండి వచించిన రామువాక్యముల్

పరిపరి యాలకించుటను ♦ స్వాంతము దూలుట నేను నిన్ను ని
వ్వెరుసఁగ దారుణోక్తులను ♦ బల్కితి వాని క్షమింపఁగాఁదగున్. ౨౦ 1373

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

37 - వ సర్గము.

సుగ్రీవుఁడు వానరుల రావించుట.

క. ఈమాడ్కి మహాత్ముండగు, సౌమిత్రి వచింపఁ గీశ♦సత్తముఁ డంతన్
సామీరిని బార్శ్వస్థితుఁ, డా మంత్రిని గాంచి పలికె ♦ సాదరభణితిన్. ౧

సీసమాలిక:—

హిమవచ్ఛిఖరిని మ♦హేంద్రవింధ్యాద్రులఁ గైలాసశైలశి♦ఖరమునందు
సితశిఖరంబయి ♦ చెలఁగు మందరమున నీవైదుశిఖరుల ♦ నెసఁగువారిఁ,
బడమరదిక్కునఁ ♦ బాథోధితీరంబునను బాలసూర్యవ♦ర్ణముల వెలుఁగు
చుండు పర్వతముల ♦ నుండువారిని, మఱి సంధ్యాభ్రతుల్యమై♦సప్తహాయుఁడు
పొడనూపునుదయాఖ్య♦భూమీధ్రమునఁ బద్మతాళవనంబునఁ ♦ దనరుచున్న
హరిపుంగవుల, నల్లై ♦ యంజనాంబుదతుల్యకాంతులై కుంజర♦కాండతుల్య
తేజసులయి యప్ర♦తిమపరాక్రములయి యంజనాద్రివసించు♦నట్టి ప్లవగ
వరులను; మేరుభూ♦ధరపార్శ్వముల మనశ్శిలలచేఁ దగిన గు♦హలవసించు
కనకతుల్యప్రభా♦కలితవానరులను ధూమ్రపర్వతమునఁ ♦ దోఁచువారిఁ;
దరుణభాస్కరతుల్య♦తనుకాంతి యలరార మైరేయమనఁబడు♦మద్యమును ము
దంబునఁ ద్రాగుచు ♦ దారుణవేగంబు గలిగి మహారుణా♦ఖ్యగిరి నున్న
వానరులను; రమ్య♦వాసన లొప్పలయంగఁ దగు మహావనములఁ ♦ దనరుచున్న
ప్లవగవర్యుల ముని♦పటలివాసంబులౌ రమ్యస్థలంబుల ♦ రంజిలుచును
వసియించు వనచర♦వరులను మఱియును బుడమి నందందును ♦ బొదలుచున్న
కపుల నందఱిని వే♦గంబున రప్పింపు; సామాద్యుపాయముల్ ♦ చతురరీతిఁ
బన్ని వానరులఁ బి♦ల్వంగ సమర్థులౌ కపులఁ బంపుము; నే ము♦నుపు మహోజ
తే. వులగు దూతలఁ బంపితిఁ ♦ గలిసికొనుచు
వారిఁ ద్వరపెట్టి వానర♦వరులఁ బిలుచు
కొనుచు రాఁగను బెక్కండ్రఁ♦గోఁతులఁ ద్వర
జనెడివారిని బంపుమా ♦ శ్వసనతనయ!. ౧౦ 1375

క. కామసుఖాసక్తులునై, సోమరులయి యున్నకపుల ♦ శుంభద్గతిచే
నేమఱక యందఱిని వే, వే మామకశాసనమును ♦ వినిపించి తగన్. ౧౧

తే. తోడుకొని రమ్ము నాయాజ్ఞఁ ♦ ద్రోచి యెవఁడు
పదిదినంబుల కిటరాఁడొ ♦ పరఁగ వాని

దుష్టమతి రాజశాసన♦దూషకుఁ డని
చంపవలయును నిస్సంశయ♦ముగఁ దలఁపక. ౧౧ 1377

ఆ. శతసహస్రకోటి♦సంఖ్యలుగా నిట, నున్న వనగవర్గ♦ములు మదాజ్ఞ
వెడలి కపులనెల్ల♦ వేగము తోడ్తెచ్చి, వచ్చుటకయి చనఁగ♦వలయు దెసల.

క. ఘనములవలె నద్రులవలెఁ, గనుపట్టుచు భయదరూప♦కలితులగుచు ను
న్నని జలకపివర్యులు నా, పనుపున నిటనుండి గగన♦భాగము నెల్లన్. ౧౩

క. క్రమ్మెడువారిం బోలుచు, నిమ్మహిఁ గన నగుచు వేగ♦ యెల్లదిశలకున్
నమ్మకముఁ జని భూభా,గమ్మున వానరుల కోట్లు♦ గలయ వెదకుడున్. ౧౪

ఆ. వారలుండుచోట్ల♦ వారికెఱింగిన, వారలటఁ బోయి♦ వనచరులను
బిలుచుకొనియిటకును♦ వేగవత్తురుగాక, నాదుశాసనమున♦ నయగుణాఢ్య!

చ. అనియిటు పల్కు సూర్యసుతు♦నాజ్ఞను వాయుకుమారుఁ డంజనా
తనయుఁడు లెస్సగా విని స♦దాంతపరాక్రమవంతులైన యా
వనచరపంక్తి దిక్కులకుఁ♦ బంపెను; వారును రాజునానతిన్
గని పతగాళి తారకలు♦ గ్రాలు నభంబునఁ బోయి రప్పుడే. ౧౬ 1382

క. జలరాశిద్వీపంబుల, నిలాధరములందు వనుల♦నెల్ల సరసులం
గలయం గ్రుమ్మరి వారం, దలరెడు కోఁతులకు రాజు♦నాజ్ఞఁ దెలుపుచున్.

క. శ్రీరాముని కార్యార్థము, చేరం జనవలయుఁ బుడికి♦ శీఘ్రము యని య
వ్వీరులు తెల్పంగ వానర, భూరమణుఁడు ప్రళయమృత్యు♦వున కీడనుచున్.

క. వనచరులందఱు రాజా,జ్ఞను వినినంతనె భయంబు♦ చాల గదురఁగాఁ
జనుదెంచి; రంత రాముని, ఘనికయి శ్రీరాముఁడున్న♦పర్వతమునకున్. ౧౯

క. అంజనగిరినుండియె యవ్వ, డంజనసంకాశతనువు♦ లలరుచు నుండం
గం జనుదెంచిరి శౌర్యం,బుం జవమునుగల త్రికోటి♦ముఖ్యవనచరుల్. ౨౦

చ. సరసిజబాంధవుండు తన♦ఛాయ యడంగఁగ నస్తమించునే
ధరవర మట్టియస్తగిరి♦తల్లజసీమలనుండి తప్తభా
స్వరకనకాంగముల్ గలుగు♦వానరులున్ దశకోటిసంఖ్యచే
గరము జవంబు మీఱ నృపుఁ♦గానఁగ వెల్వడి రాతురంబునన్. ౨౧ 1387

తే. సింహకేసరవర్ణమ్ము♦ చెలఁగ వెండి
కొండశిఖరంబులను నుండి♦ దండికపులు
వేయికోటులు వచ్చిరా♦వేళ మఱియు
మూలఫలముల భక్షించి♦ క్రాలుకపులు. ౨౨ 1388

క. హిమవత్పర్వతవనతతులు, గమనజవం బొప్పుచుండఁ♦గా వచ్చిరి భూ
పమహితశాసనమున నీ,క్రమముల దశలక్షకోట్లు♦ కదుమోదములన్. ౨౩

తే. వింధ్యపర్వతముననుండి ♦ భీమకర్ము, లతిభయంకరరూపులు ♦ నైనకపులు
వేగమున వచ్చి రచటికి ♦ వేయికోట్లు, వారికాంతు లంగారక♦వర్ణములగు. ౨౪

క. క్షీరాబ్ధితీరవాసులు, నారూఢతమాలవనము♦నందుండు కపుల్
సారతరనారికేళా,హారులుగాఁ దద్వనమున ♦ నలరువనచరుల్. ౨౫ 1391

క. అరుదెంచిరి వేగమ వన,చరు లవ్వారల గణింప ♦ శక్యముగా దా
సరసిజసూతికినైనను;, నరణ్యములనుండి గిరిగు♦హలనుండి వెసన్. ౨౬

తే. నదులనుండియు వచ్చె వా♦నరగణంబు
దినకరుని మ్రింగఁబూనిన♦తెఱఁగు దోఁప;
వానరులఁ బిల్వ నీలుచేఁ ♦ బంపఁబడిన
మొనటికపివర్యు లతిజవ♦మునను బోయి. ౨౭ 1393

క. సుమహితవృక్షౌఘంబౌ, హిమవత్పర్వతముఁ గాంచి ♦ రెల్లసురల కెం
తో ముదంబును గూర్చుచు ది,వ్యమురమ్యమునౌ మఖంబు♦హరదైవతమున్.

క. గిరియందందు న్మనుషొక, తరుణమున నొనర్పఁబడియెఁ ♦ దద్యజ్ఞంబే
ధరణిం జేయఁగఁబడియెనొ, కరము పవిత్రమగు నచటి♦త్స్థలమందున్. ౨౯

సీ. హోమకాలమ్మున ♦ నుర్వి జాఱిపడిన యాజ్యాదులవలన ♦ నట జనించి
యమృతమువలె రుచు♦లలరఁగఁదగియున్న ఫలమూలములఁ జూచి♦రెలమితనర;
నాఫలంబులను మూ♦లాదుల నొకమాఱు భక్షించు నెవ్వఁడ♦వ్వల నొకనెల
పర్యంత మాఁకటి♦బాధనొందక తృప్తిఁ గనుచుండు; నాకపి♦కాంతు లచటి

తే. ఫలములను మూలముల దివ్య♦ముల గ్రహించి
రట్లె దివ్యౌషధులఁ గూడ ♦ నతిముదమునఁ
సంగ్రహించిరి ఫలముల ♦ సంతతంబుఁ
దినెడువారౌట; నంత న♦వ్వనచరులొగి. ౩౦ 1396

క. సరసిజబంధాత్మజునకుఁ, గరము ప్రియంబంచు నందుఁ♦గల ఫలమూలో
త్కరములు సురభిసుమంబులు, పరికించి గ్రహించి వేగ ♦ వచ్చిరి పురికిన్. ౩౨

చ. వనచరవీరులందఱును ♦ వానరసంఘమునెల్లఁ బిల్చి య
వ్వనచరపంక్తికంటె వెస ♦ వచ్చిరి ముందె గవీశునొద్దకున్
అనిలజవంబు మీఱఁ జను♦నట్టి స్వభావము గల్గువారు కా
వున నలవానరుల్ రవిభ♦వుండలరారు పురంబు నాదృతిన్. ౩౩ 1398

తే. లక్ష్మణుం డున్నయట్టి కా♦లంబునందె
వచ్చి చేరిరి; వారు ది♦వ్యంబులైన
ఫలములను మూలముల నోష♦ధులను గాన్క
గా సమర్పించి పల్కి రి♦క్కరణిఁ బతికి. ౩౪ 1399

చ. వనచరనాథ! మేము గిరి♦వార్ధి వనంబులకెల్లఁ బోయి మీ
యనుమతి నందు నున్న ప్లవ♦గావళిఁ బిల్చితి మెల్ల వానరుల్
పనివడి యుష్మదాజ్ఞ భయ♦భక్తుల నీకడఁ జాల్చి యున్నఁడే
యనిలజవంబునం బురికి ♦ నయ్యెడ వచ్చుచు నున్నవా రొగిన్. ౩౬ 1400

క. అనవిని సుగ్రీవుఁడు నెమ్మనమున నానంద మొంది ♦ మన్నించెను వా
యుని దినకరాన్వయులఁ దల్చి కొలిచి పోనీ మహీశసరియుఁ ♦ డుత్సుకుఁడయ్యెన్. ౩౭

ముప్పదియేకవ సర్గము సంపూర్ణము.

---

౩౨ - వ సర్గము.

లక్ష్మణసుగ్రీవులు రామునొద్దకుఁ బోవుట.

చ. చెలఁగుచుఁ గోఁతు లర్పణము♦చేసిన కానుకల సంగ్రహించి స
ల్లలితవచస్సుల న్ముదితు♦లం దగవారిని జేసి యంత వీ
డ్కొలిపె; స్వకీయశాసనము ♦ కోరికమీఱఁగఁ జేసినట్టి కోఁ
తుల కిటులాజ్ఞ యిచ్చి గత♦దోషుఁడు గాఁ గృతకృత్యుఁ గాఁ దనం
దలఁచె మహాబలుండయిన♦ధాత్రిపభంగ గృతకృత్యుఁగాఁ దగన్. ౧ 1402

క. భీమబలుండును ప్లవగస్వామిశిరోమణియు నగుచు ♦ శోభిలు దరిజన్
భూమీశసుతుఁడు లక్ష్మణుఁ, డామోదము మీఱఁగ వినయ♦మునఁ దనుప్రమున్.

తే. పలికె నిట్లని సౌమ్య! నీ♦కెలమి యేని
యిపుడె కిష్కింధ వెడలి భూ♦మీశుకడకుఁ
బోవుదము; నాఁగ నక్కపి♦పుంగవుండు
నతనిమాటల నాలించి ♦ యతిముదమున. ౩ 1404

క. మనమలర నిట్లు లనియెను, వినుమా నఘా! నీవు పల్కు♦విధమున నిపుడే
చనుదము రాముని దరిసంముకు నీయాజ్ఞకతి ♦ మునుకొని నడతున్. ౪

క. అనియిటు శుభలక్షణుఁడగు, ననఘునితోఁ బల్కి యప్పు ♦ డాత్మవనితలన్
జనుఁడని తారాదులఁ బంచెను విస్మట రం డిటకని ♦ చీరెం గవులన్. ౫

*క. ఘనరవమున నాతఁడు పిల్చినఁ గోఁతులు వచ్చి రటకు ♦ సీమంతినులం
గనఁదగినవారు కరముల, వినయంబున మోడ్చి యెదుట ♦ నే నిలువంగన్.

చ. సరసిజమిత్ర తేజమున ♦ జానుగ నొప్పు కపీంద్రుఁ డంత వా
నరులను, మ్రోల నిల్చి సుమ♦నస్కులుగాఁ దగియున్నవారి, నా
దరమునఁ గాంచి నాశిబికఁ ♦ దక్షణమే యిటఁ జేర్పుఁడన్న వా
రురుజవ మొప్ప నేగుటకు ♦ నాల్గ్కనువారలు గావ నప్పుడే. ౭ 1409

---

* యే స్యు స్త్రీసన్నికర్షమా:- అనిమూలము. అంతఃపురయువతిసన్నికర్షయోగ్యాః - అని వ్యాఖ్య.

చ పరుగిడి చూడ్కికింపగుచు ♦ భవ్యతరంబగు నాకృతి న్మనో
హరమగు శిల్పముల్ తనరు♦నట్టి ఘనంబగుపల్లకిం గరం
బరుదుగఁ దెచ్చి; రంతఁ బ్లవ♦గాధిపుఁ డయ్యది రాఁగఁ గాంచి భూ
వరుఁగని లక్ష్మణా! శిబిక ♦ వైళమె యెక్కుము పోదమంచనన్. ౧౦౪ 1409

చ. కనకమయంబు తీవ్రరుచి♦కల్పమునై పృథుకాయులైనయ
వ్వనచరపంక్తివాహ్యమును ♦ భాసురమై తగుదానినిన్ జవం
బునఁ బ్లవగేంద్రుతోడ రఘు♦పుంగవసోదరుఁ డెక్కె; నంతటన్
దనతలపైఁ జెలంగుచు సి♦తద్యుతిఁ బొల్చెడు ఛత్ర మొప్పఁగన్. ౧౧ 1410

సీ. చారుతరశ్వేత♦చామరము ల్వీవ శంఖభేరీమహా♦స్వనములొప్పఁ
బ్లవగపుంగవులు కై♦వారమ్ము లొగిఁ జేయ నుత్తమరాజ్యసం♦పత్తిఁగూడి
కపిపతి వెడలె; భీ♦కరతేజులై శస్త్రహస్తులై శతసంఖ్య ♦ నగచరేంద్రు
లిరుగెలంకులఁ గొల్చి♦యింపారఁ బలుకంగ రాముండు వసియించు♦రమ్యశైల

తే. తటమునకుఁ బోయె; రాఘవుం ♦ డటవసింపఁ
బావనంబయి మించు భూ♦భాగపరిస
రమును జేరి మహాతేజుఁ♦డు ముదమొప్ప
శిబిక లక్ష్మణుతోఁ దిగె ♦ శీఘ్రగతిని. ౧౨౪ 1411

క. వనచరపతి యిటు శ్రీరాముని సన్నిధి కేగి హ స్త♦ముల జోడించెన్
వనజసఖాత్మజుఁ డట్లుండ నిఖిలకపులెత్తి రట్లె ♦ నైజకరములన్. ౧౩౪ 1412

చ. సరసిజకుట్మలంబులను ♦ జారుతరంబగు సత్తటాక మె
క్కరణిఁ జెలంగునట్లు కర♦కంజములెత్తిన కీశసైన్యమున్
గురుతరముం గనుంగొనుచుఁ ♦ గుందుతొలంగఁగ నారఘుక్షితీ
శ్వరకులవార్ధిచంద్రుఁ డట ♦ వానరనాథునిఁ గాంచెఁ బ్రీతితోన్. ౧౪౪ 1413

చ. వనచరనాథుఁ డంత రఘు♦వర్యునిపాదములందు మస్తకం
బు నునిచి మ్రొక్క రాఘవుఁడు ♦ మోదమునన్ బహుమానయుక్తిచే
తను దగ లేవనెత్తి తన♦దగ్గరఁ జేరిచికొంచుఁ గౌఁగిటం
దనుపుచుఁ గూరుచుండుమని ♦ ధర్మమనం బలరారఁ బల్కెఁ దాన్. ౧౫

క. తనయానతి నంతట న,వ్వనచరపతి గూరుచుండె ♦ వసుధపయిని; నం
త నతనిఁ గని రాముం డి,ట్లనియె న్వనచరవరేణ్య! ♦ యాదృతి వినుమా!.

తే. ధర్మ మర్థకామంబులు ♦ తగినయట్లు
గాఁగ విభజించి యాయాయి♦కాలములను
దానిదానిసేవించునో ♦ ధరణి నతఁడె
రాజనం దగువాఁడు వీ♦ర! రవిపుత్ర!. ౨౦౪ 1416

[1] తే. ఏవఁడు ధర్మార్థముల మాని ♦ యెప్పుడు గాను
మునె ముదంబున సేవించు ♦ నతఁడు నేఁడు
భూరుహాగ్రశీలవ్రతు ♦ త్రుంచు బోలె
క్షోణిఁ బడి యున్నవాని మ్రేలు ♦ కొనఁగఁగొంచు. ౨౧. 1417

చ. అఖిల రక్షింపఁ బూన్కిఁగని ♦ యెట్టులైన మిత్రుల సంగ్రహింపఁ దా
నరమునఁ గాంచి యర్థమును ♦ ధర్మము గామము గాంచె ధర్మమై
పరిగ భజించుచుఁ బోవలు ♦ న్యాయతిమార్గమౌ రాజధర్మముం
గరము సముస్థితులను ♦ గాచిన వాఁడెగుఁ జుమ్ము మిత్రమా. ౨౨. 1418

సీ. శత్రునిషూదనా! ♦ సంగరమునరింపఁ దగు కాలమిదె; ♦ తప్పు లేపుడు
చేయంగఁ దగుదని ♦ చెప్పుఁజు సచివులతోఁ గూడి బోరాడంగ♦గఁ దగుఁగుమీరావు;
నాతని సూర్పతె♦నయుఁడు రాముని కీట్టు లని మొనరెజయశీల! ♦ యనేము నంద
నయు శాశ్వతంబగు ♦ ధరణిరాజ్యము నివి మునునేను బోఁగొట్టు♦కొనినయట్టి

తే. దేవ! మీయనుగ్రహమున ♦ దిరిగి నాకుఁ
జక్క లభియించినవి; ధర ♦ జనుఁ డెవండు
తనకుఁ జేసినయుపకార♦మునకు బదులు
సలుపఁ డధముఁ డతండగు♦జనులలోన. ౨౩ 1119

క. అరిసూదన! యావానర, నహలెల్లను బోయి ధరణి♦బలవంతులఁ గాఁ
బరఁగు నసుస్తకపులనుఁ, బ్వరపెట్టియ వచ్చి రిప్పుడె ♦ వనములలోనన్. ౨౪

తే. రామ! కాంతారములను దు♦ర్గమధరాస్థ
లములఁ జక్కఁగఁ దిరిగి భ♦యము గలుగఁగఁ
జేయునాకృతులన్ బల♦శ్రీ సమృద్ధి
గలుగునెలుఁగులఁ, గొండము♦చ్చులను బిల్చి. ౨౫ 1421

ఆ. వచ్చినటకు రామ! ♦ వానరు లిద్విజగం, ధర్వజాతులుగుచుఁ ♦ దనరి కామ
రూపులగుచుఁ దుల్య♦రూపులౌ స్త్రీపుత్ర,స్వములఁ గూడి వచ్చి♦నారు వేగ.

క. కొందఱు వచ్చుచునున్నా, రందఱు మనకార్యమునందె ♦ యాసక్తులు నూ!
కొందఱు నూఱులకొలఁదిని, గొందఱు లక్షలసంగ♦కుంజరములతోన్. ౨౬

[2] సీ. కొందఱు కోటుల♦కొలఁది కోఁతులతోడఁ గొందఱయుతసంఖ్యఁ♦గూడివచ్చు
చున్నారు వానర♦యూథనాథులు కొంద ఱర్బుదసంఖ్యతో ♦ నల్లె కొంద
ఱరుదుగ శతసం♦ఖ్యలవానరులతోడ నల్లె మధ్యాఖ్యసం♦ఖ్యలకపులను
గొంద ఱంతములతోఁ ♦ గొందఱు కీశేంద్రులొగిసముద్రములతో ♦ శొక్కశిరిఁ

---

1 సన్నాక్షాశ్రే యథాసుస్త్వ పతితః ప్రతియుద్ధతే-అనియూ. 2 ఇందుఁ జెప్పినసంఖ్య మూలానుసారముగనే వ్రాయఁబడియె నని యెఱుంగఁదగు.

తే. గొందఱు పరార్ధసంఖ్యలఁ♦గోఁతులను ద
గంగఁ దోడ్కొని విక్రమ♦కలితులగుచు
వచ్చుచున్నారు; రాజేంద్ర! ♦ వాసవాభ
శౌర్యముల నొప్పి మామక♦శాసనమున. ౩౧ 1424

తే. మేరుమందరసంకాశు♦లై రఘుపతి
వింధ్యమేరువులందు నే♦వెఱపులేక
కాపురంబుండువారు నీ♦కార్యమునకుఁ
గాను వచ్చుచునున్నారు ♦ కదలి యిటకు. ౩౨ 1425

చ. దనుజపతిన్ సబాంధవుని ♦ దారుణసంగరమందుఁ జంపి సీ
తను దమకున్ సమర్పణము ♦ తా నొనరింపఁగలట్టి ధైర్యముం
గనెడు కపీశ్వరు ల్వెలఁగి ♦ గాఢరయంబున వచ్చుచున్నవా
రన మతిమంతుఁడౌ రఘుకు♦లాధిపుఁడుం దనశాసనంబునన్. ౩౩ 1426

[1]క. హరిపతిచేసినయత్నం, బరుదుగఁ గని మోదమంది ♦ వ్యాకోచమనో
హరనీలోత్పల నిభసుం, దరదర్శనుఁ డగుచుఁ బొల్చెఁ ♦ దద్దయుఁ గాంతిన్.

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

—వానరసైన్యములు గూడుట.—

చ. కరములు మోడ్చి యిక్కరణిఁ ♦ గా వినయంబునఁ బల్కుచున్న కీ
శరమణు బాహుయుగ్మమును ♦ జాఁచి మహామతి ధార్మికుండునై
పరఁగు రఘూత్తముండు తమిఁ ♦ బట్టఁగఁ జాలక కౌఁగిలించి యి
క్కరణి వచించె; దేవగణ♦కాంతుఁడు వృష్టిని గల్గఁజేసినన్. ౧ 1428

తే. భాస్కరుఁడు చీఁకటులు పోవఁ ♦ బ్రజలకాంతిఁ
బర్వఁజేసిన నది తత్స్వ♦భావ మగుటఁ
జిత్రమేమాత్రమును గాదు ♦ శీతరశ్మి
రశ్మితతిఁ జేయు భూమిని♦ర్మలముగాఁగ. ౨ 1429

క. అతని కిది సహజమగుటన్, క్షితిఁ జిత్రముగాదు మదిని ♦ గృతమెఱుఁగుచు మి
త్రతతికిఁ బ్రత్యుపకృతి స,న్మతిని భవాదృశులు సేయ ♦ మైకొనుట గనన్. ౩

ఆ. సహజకర్మ మగుట ♦ మహిఁ జిత్ర మనరాదు
సౌమ్య! మిత్రులకు నె♦సంగు వేడ్క
నుపకృతులను జేయు ♦ టొకవింతగాదు నీ
వెపుడు ప్రియములాడి ♦ యెల్లరకును. ౪ 1431

---

1 ప్రబుద్ధనీలోత్పలతుల్యదర్శనః-అనిమూ.

క. మనవారలకు కార్యములఁ జేయుచు నెప్పు నెఱుఁగుచు నేయు ♦ నాప్తుఁ డెలియుమా;
విను ప్రియమిత్రా. రాఘవ, యను నేయుక నిట్టి యుంటఁ ♦ బూనికమెఱయన్.

క. అరివర్గంబును నే సంగరమున నిర్జించెదను; ♦ గడణ సెలంగను
స్థిరసుకీర్తియు మిత్రత్వముఁ, బురస్కరించుకొని రావ్యాయము వాసికతోన్.

క. ఒనరింపంబగు దువు; ముసుపు నిర్జరేంద్రునికి మోస ♦ పుచ్చి శచిఁ బులో
ముని యనుమతిని గైకొని, మనమున నచటున్నయట్టి ♦ మన్మథునాత్రిన్.

సీ. అపహరించెను నను ♦ హ్లాదుఁ; జాకితిఁగా రాక్షనాథుఁడు ధైర ♦ రావణుండు
నన్ను వంచించి జా ♦ నకియొంటినుండంగఁ గొనిపోయెఁ దనవాప్రఁ ♦ గొఱకుమున్ను
శచి ననుహ్లాదుండు ♦ సరగున హరియింప దండము గనుమతి ♦ నొందియున్న
శచితండ్రి నతిద్రప్రు ♦ నన్నాగ్రహించుచు నాపులోముని దను ♦ రాధిపుండు

తే. చంపినట్లుగ నేనును ♦ సంగరమున
శితశరంబుల దనుజుని ♦ శీఘ్రముననె
సంహరించెద; ననుచున్న ♦ సమయమునందె
గగనమునఁ దీవ్రమగు సూర్య ♦ కాంతిఁ గప్పి. ౨౯ 1435

క. పెనుధూళి రేఁగె; దానన్, గనఁబడకేయుండె దిశలు ♦ కాననభూమీ
ధ్రనిచయయుతభూమియునో,య్యనఁ గంపమునొందె మిగుల ♦ నంతటఁ బిలుచన్.

క. గిరివరతుల్యాకారులు, గురుబలు లతితీక్ష్ణములగు ♦ కోఱలచే భీ
కరముగఁ గన్పడువారలు, కరముకుదుగ నున్నయట్టి ♦ కపులు ధరిత్రిన్. ౩౦

ఆ. క్రమ్మి వచ్చి నిలిచి ♦ రమ్మహితాత్ముల, సంఖ్య నిర్ణయింపఁ ♦ జాలకుండె;
నంతక్షణములోనె ♦ హరియూథపులు శత, కోటిపరిచరులను ♦ గూడి వేగ.

సీసమాలిక:—

కామరూపులు మహో ♦ గ్రబలులునై వారిజలదసమాన ని ♦ స్వనము లొప్పఁ
బర్వతభవులు నై ♦ వలినుల తీరంబులందుఁ బుట్టుకగల ♦ యట్టివారు
సాగరతీరసం ♦ జనితులునయి వనచరులయి యున్నవా ♦ నరులు వచ్చి
ధరణి నాచ్ఛాదించి ♦ దారుణాకారముల్ వెలయ నిల్చిరి; గురు ♦ వీర్య మలర
శతబలియను వన ♦ చరపతి సిరి గుల్క మేరుపర్వతవాసు ♦ లైరయంబు
గలిగి బాలార్కుని ♦ కాంతిసమానవర్ణంబులు తనరఁ జం ♦ ద్రసమగౌర
కాంతులు వెలయంగఁ ♦ గమ్రపంకజకేసరచ్ఛాయ లొప్ప సి ♦ తచ్ఛవు లాగి
మెఱయఁ బౌరుషమున ♦ మించుచుఁ బొల్చుడు పదికోట్ల వానర ♦ వరులఁగూడి
కనఁబడియెను; మేరు ♦ వును బోలు దేహంబు గ్రాల వీర్యంబును ♦ గలిగి తార
జనకుఁడైన సుషేణుఁ ♦ డును బదికోట్లు పెక్కులు గల్గు కపిసైన్య ♦ ములనుగూడి
చనుదెంచి కన్పడె; ♦ వనచరపతికి మామయు రుమకెన్నఁ దం ♦ డ్రియునగు బల
శాలి తారుఁడు కపి ♦ సైన్యముల్ శతకోట్లు సేవింపఁగా వచ్చి ♦ చేరె; మఱియు

సరసిజకేసర♦సంకాశుఁడయి బాలభానువక్త్రుఁడయి ♦ వానరాధి
పతియయి బుద్ధివై♦భవమునఁ దగి సిరి యలర కేసరియును♦నాహ్వయమునఁ
దనరుచు హనుమునకుఁ ♦ జంద్రియై తగు వానరాధీశుఁ డచ్చటి ♦ కరుగుదెంచెఁ
బెక్కుసహస్రక♦పివరసేనలఁ గూడి యలరి గోలాంగూల♦ములకు రాజు
భీమవిక్రమమున ♦ వెలయువాఁడును నగునట్టి గవాక్షాహ్వయుఁ♦డపుడు వేయి
కోట్ల వానరసేనఁ ♦ గూడి వచ్చెను శత్రుహంతయగు ధూమ్రుఁ డ♦త్యంతభీమ
వేగులౌ భల్లూక♦వీరుల ద్విసహస్రకోటుల నెంతయుఁ ♦ గూడి వచ్చె;
వనచరసంఘాధి♦పతి మహావీర్యసంపన్నుఁడై తనరు నా♦పనసుఁ డద్రి
వరతుల్యులై భయం♦కరరూపులై తగు నగచరకోటిత్ర♦యంబుఁ గూడి
వచ్చెను; గాటుక♦వలె నల్లనైన భీమాకృతిగల నీలుఁ ♦ డనుకపిపతి
పదికోట్లకపులు గొ♦ల్వఁగ వచ్చె; మేరుపర్వతసన్నిభుండయి ♦ వితతశౌర్య
బలుఁడయి యొప్పు గ♦వయుఁడను హరిపతి పంచకోటికపులఁ ♦ బ్రౌఢబలులఁ
గలిసివచ్చెను; మఱి ♦ బలవంతుఁడగు దరీముఖుఁడుకోటిసహస్ర♦ముఖ్యకపులు
తనతోడ రాఁగ వ♦చ్చెను; నశ్విపుత్రులై యాయతబలులయి ♦ యలరుచున్న
మైందద్వివిదులను ♦ మహితవానరు లిర్వు రొగిఁ గోటికోట్లు త♦న్నుఁగొలువంగ
వచ్చి చేరెను; మహా♦బలవీర్యతేజముల్ గలగజుఁడనువాఁడు♦కపులుమూఁడు
కోటులు తన్నొగిఁ ♦ గొలిచి రావచ్చెను; వర తేజుఁడౌ జాంబ♦వంతుఁ డనెడు
భల్లూకపతియును ♦ బదికోట్లసేనతో వచ్చి సుగ్రీవుని ♦ పరిసరమున
నిలిచె; శౌర్యంబునఁ ♦ జెలఁగి బలంబునఁ దనరు రుమణ్వంతుఁ ♦ డను కపిపతి
శతకోటి వనచర♦సత్తములం గూడి జవమున సుగ్రీవు♦సన్నిధికిని
వచ్చెఁ గోటిసహస్ర♦వనచరుల్ లక్షకోటులు కపుల్ తన్నును ♦ గొలువ గంధ
మాదనుండును వచ్చె♦మఱియును బితృతుల్యబలపరాక్రములఁ♦బరఁగునంగ
దుఁడు యువరాజును ♦ గడఁగి సహస్రపద్మములును శంఖశ♦తములు కపులు
తనుఁ గొల్వవచ్చె;నం♦తటఁ దారకాకాంతి గలిగి భీకరపరా♦క్రమము వెలయఁ
దారుసకును బ్రియా♦త్మజుఁడునౌ తారుండు పంచకోటిహరులు ♦ బలసికొలువ
వచ్చి దూరంబున ♦ వనచరపతికిని బొడకట్టె; వీరుఁడై ♦ పొలిచి పదునొ
కండుకోట్ల ప్లవంగ♦కాంతుల కధిపుఁడై తగు నింద్రజానుఁ డ♦య్యగచరులను
గలిసివచ్చెను; బాల♦కమలాప్తసన్నిభుం డగురంభుఁ డయుతస♦హస్రశతస
మాగచరులఁ గూడి ♦ యరుగుదెంచెను; వీరుఁడై బలసంపన్నుఁ♦డై చెలంగు
దుర్ముఖుండను కపీం♦ద్రుఁడు రెండుకోట్లవానరులను గూడి తా♦నరుగుదెంచె
గైలాసశిఖరంబు♦కరణి నాకారంబు భయదవిక్రమమును ♦ భాసిలంగ
నలరు వానరవర్యు♦ లతిముదంబున వేయికోట్లుగొల్వఁగఁ గపి♦కుంజరుఁ డగు
హనుమంతుఁ డచ్చట ♦ నవ్వానరేంద్రుని పరిసరమునఁ బొల్చెఁ; ♦ బరమవీర్య
సంపన్నుఁడై బల♦శాలియై తగునళుఁ డగచరుల్ శతకోటు ♦ లావరింప

వచ్చి నిల్చెను; కపి♦వరుండై మహోత్సాహుఁడౌ సుగ్రీవునకు మన♦స్సునకుఁ బొప్ప
మిత్రుండై కేసరి ♦ పాత్రుండై తగు దక్షముఖుండను పదికోట్ల♦ముఖ్యకపులు
వనను గొల్వంగ వచ్చెను; శరభుండును, కుముదుండు వహ్నియు♦ రంహితుండను
గల రంహుండును నేడు ♦ గాక మహాబలుల్ కామరూపులు నయి♦ కాలువనచ
రులు యూథనాథులు ♦ పలువురు చనుదెంచి పర్వతంబులు వన♦సంతతి హుమ్మి
నావరించిరి; వారి ♦ సంఖ్య గణుతింప శక్యంబు గాకుండె ♦ యాతలమున
దేవయోనులు గాన ♦ బావనమూర్తుల ప్రాకృతులును గాగు ♦ వనచరేంద్రు
లును ప్రాకృతులగు వ♦నచరులు వచ్చిరి, వారు లత్యుత్సాహ♦పూరితాత్మ
లగుటచే దాఁటుచు ♦ నెగురుచు నార్చుచు ఘనములు తీర్థర♦త్నిని వగంగ
నావరించెడుకీతి ♦ నర్కతేజుని నావరించిరి; వారు ♦ లతులబాహు
బలములు వెలయు ది♦క్కులు ప్రతిధ్వనులీయ సింహనాదంబులు♦ చెలఁగ, శీర్ష
ముల నెత్తి చూచి యి♦మ్ముల దమదాకలఁ దెల్పుకొనిరి; నృప♦తిపరిసరము
నకుఁ బోవఁగల్గు వ♦నచరకాంతులు కొండ జడఁకుడఁ దెల్పుచు ♦ నంబరాదు
లను సంకుచితముగా ♦ నొనరించుకొని పతి పరిసరంబున నిల్చి ♦ కరము లెంతొ

తే. భక్తి జోడించి నిల్చిరి, ♦ పరమభక్త
వేత్త సుగ్రీవుఁ డప్పుడు ♦ వినయభక్తి
లలరఁ గరముల మోడ్చి వా♦రల రఘూత్త
మునకు నర్పించి కపులతో ♦ ననియె నిట్లు. 1439

చ. వనచరులార! యూథపతి ♦ వారక స్వీయబలంబు నెల్ల భూ
ధ్రనికరమందు నిర్ఝరవి♦తానమునందు వనంబులందు నుం
చిన స్వబలప్రమాణమును ♦ జిత్తమునన్ గ్రహియింపఁగాఁ గలం
డనుపమరీతిఁ జేయఁదగు♦నట్లు లటంచు వచించి యంతటన్. ౪౦౪

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౪౦ - వ సర్గము

-ఊఊ సుగ్రీవుఁడు సీతను వెదకుటకై వినతునిఁ దూర్పునకుఁ బంపుట. ఊఊ-

చంపకమాలిక:—

వనచరనాయకుండు పరి♦వారజనంబులు సైన్యముల్ మనం
బునకును దృప్తినీయఁ బర♦భూధవగర్వమడంచునట్టి రా
మునిఁ గని పల్కె విక్రమము ♦ భూరిబలంబును గల్గి నే నెఱిం
గిన బహురామకీములను ♦ గేవలమామకరాజ్యమందు నుం
డిన ప్లవగేశ్వరుల్ సతత♦నిర్మలశీలురు కామరూపులై
తనరి మహద్విపాభులయి ♦ తప్పక వచ్చినవారు; భీకరుల్

దనుజులతోడ దైత్యులవి♦తానముతోడను దుల్యమై తన
ర్చిన బలశౌర్యసారములఁ ♦ జెందిన యూథపతుల్ మహాప్రభూ!. ౩॥ 1441

తే. శౌర్యసారుల బహువేగ♦సహితులను వ,నచరవీరులఁ గూడియు♦న్నారు; వీరు
మున్నొనర్చినకృత్యముల్ ♦సన్నుతింపఁ,దగిన వన్నియుఁ జాల శ♦స్తంబు లగుట.

సీ. బలవంతులును శ్రమం♦బుల మీఱువారును శౌర్యకృత్యములయ♦శంబుఁగన్న
వారును, వ్యవసాయ♦పరులునై యున్నారు బహువిధపర్వత♦వారిభూమి
చరులు నాకింకర♦సత్తముల్ కోటులకొలఁదిగాఁ జనుదెంచి ♦ కూడియున్న
వారు; శ్రీరఘురామ!♦వీరు నాయాజ్ఞలో మెలఁగుచుందురు గురు♦వులకు నేమి
తే పనులు వలయునొ వానినె♦ప్పగిదినైనఁ
జేయఁజూచుచు నుందురు ♦ శీఘ్రముగనె;
వీరిఁ జూడుము! నాయూథ♦వీరు లిపుడు
భయదవిక్రమవనచర♦పటలిఁ గూడి. ౫॥ 1443

క. చనుదెంచిరి కావున నె,ప్పని యిప్పటి కుచితమనుచు ♦ బాగుగ మీనె
మ్మనమునకుం దోఁచునొ దా,నిని జేయఁగ నానతిమ్ము ♦ నృపకులతిలకా!. ౬

క. ఇదియంతయు నీసైన్యం,బిదిచెప్పినఁ జేయఁబూను ♦ నిఁక నీయిష్టం
బౌదవునొ యప్పని యంద,య్యది యాజ్ఞాపింపఁదగు, మ♦హాత్మా! రామా!.

క. ఈవానరు లొనరింపం,గా వలసిన కార్యమేను ♦ గలరూపున నే
వావిరి నెఱుఁగుదు నైనను, నీవే యానతినొసంగు ♦ నృపగణపూజ్యా!. ౮

చ. అనియిటు పల్కుచున్న ప్లవ♦గాధిపునిం దమి మీఱుచుండఁగాఁ
దనకరముల్ నిగుడ్చి గుణ♦ధాముఁడు రాముఁడు గౌఁగిలించుకొం
చుననియె నిట్లు, ప్రాజ్ఞవర! ♦ సూనృతవాక్యరతా! *ధరిత్రిలో
జనకజ యున్నదో? యముని♦సద్మము చేరెనొ? నేనెఱుంగనొ. ౯॥ 1447

క. దనుజేంద్రుఁడు రావణుఁడే, జనపదమున నున్నవాఁడొ ♦ చక్కఁగ నేనా
జనపద మెఱుఁగందగు వీ,ని నెఱిఁగినపిదప నేను ♦ నినుఁ గూడి తగన్. ౧౦

క. ఒనరింపఁదగిన కృత్యం,బును జక్కఁగ లోఁ దలంచి ♦ పూనెదఁ జేయం
గను; వానరేంద్ర! నేను మ,దనుజుఁడు నీకృత్యవిషయ♦మై యుంచుకయున్.

క. అనుమతి నిడువారముగా, మనఘా! యీకార్యమునకు ♦ నధికారివి నీ
వె నియామకుఁడవె నీవే, వనచరనాథా! మదీయ♦భావము నెల్లన్ ౧౧॥ 1450

ఆ. ఎఱిఁగి నీవె యాజ్ఞ ♦ యీఁదగు నాకార్య,మెవ్విధంబొ దాని♦నెల్ల నెఱుఁగఁ
జాలుదీవు సుమ్ము! ♦ సంశయంబె లేదు, సహజునటు, ద్వితీయ♦సఖుఁడవు గద!.

తే. శౌర్యసంపన్నుఁడవు ప్రాజ్ఞ♦సత్తముఁడవు
కాలవిదుఁడవు నాహిత♦కార్యములనె

---

* జ్ఞాయతాం మమవైదేహీ యది జీవతి వా నవా-అనిమూలము.

చేయఁ జూతువు కృతఘ్నసం♦సిద్ధి నెఱుఁగఁ
గలవు మఱి యుక్తవేత్తవ♦గలవు మనుజేశ. ౧౪ 1452

. అని రాముఁడు పల్కఁగ నా, వనచరపతి రాఘవుంకు ♦ భాసురమతి యా
తనిసహజుఁడు వినుచుండఁగ, నను పర్వతముల్లు వెలయు ♦ కాయము వానిన్.

క. ఘనతుల్యనినాదుండై, వనచరపతి యనఘుఁడు నొ♦వ్వాని వినతుని
గని పల్కె; దేశకాలము,ల నెఱిఁగి తద్యుక్తనీతి♦బం జెల్లముగన్. ౧౬ 1454

క. మనమున నెన్నుచుఁ గార్యం,బు నకార్యము నిశ్చయించి ♦ భూరిబలముగం
గనుపట్టి వేగముల నొ,ప్పిన లక్షవంగవరులు ♦ వెంటఁ జనఁగన్. ౧౭ 1455

ఆ. సోమసూర్యవంశ♦జులగు వానరులతోఁ, గలిసి శైలవిపిన♦కాననముల
వెలయు తూర్పుదెసకు♦ వేగంబ చను మందు,నదుల గిరిశిఖరవ♦నముల యందు.

క. జనకజ యుండెడితావును, దనుజాధముఁ డుండునట్టి♦స్థలమును మీరల్
పనిఁ బూని వెదకి చూడుఁడు; మనోహరంబైనయట్టి ♦ మందాకినినిన్. ౧౯

క. సరయువుఁ గౌశిక యమునా,తరంగిణిని దానిచెంతఁ♦దగు పర్వతముల్
గర మరుదైన సరస్వతి, వరనుత తుల్యోన్నతములు ♦ భాసిలుదానిన్. ౨౦

తే. పావనంబుగఁ జూపట్టు♦భవ్యనదిని
శోణభద్రాఖ్యనదమును ♦ శుభతరమగు
నట్టి మహియను దేశంబు ♦ నద్రికాన
నములఁ దగు కాలమహి యన ♦ నమరుదాని. ౨౧ 1459

తే. బ్రహ్మమాల, విదేహరా♦ష్ట్రముల, మాళ
వములఁ గోసలములఁ ♦ గాశి నములకీతి
నలరుచున్న మహాగ్రామ♦ములఁ దగు మగ
ధములనుం బుండ్రవంగాహ్వ♦యముల నెల్ల. ౨౨ 1460

ఆ. కోశకారనృపతి♦కుంజరులకు రాజ,ధానియైన పురముఁ ♦ దగ రజతము
నకును నాకరమగు ♦ ప్రకటభూమినిఁ గాంచి, యచటిస్థలములెల్ల♦నరసి యరసి.

క. రాముని ప్రియభార్యను, సాధ్వీమణి దశరథునిస్నుషను ♦ వెదకుఁడు సీతన్
మీమీనేర్పులు తగఁగా, నామాట ఫలించునటులొ♦నర్పం దగుటన్. ౨౩

క. జలనిధిమధ్యస్థలములఁ, గలపర్వతములను, మఱి న♦గరములనెల్లన్
లలితాయతమందరగిరిఁ, గలశిఖరంబులను భీతి♦కరులగు మనుజుల్. ౨౪ 1463

సీ. ఆశ్రయించియె యుందు♦రందుఁ గొందఱుకర్ణహీనులు మఱికొంద♦ఱెన్నిచూడఁ
బెదవులయందును ♦ విస్తృతకర్ణముల్ గలవారు కొంద ఱు♦గ్రతరలోహ
మయముఖుల్ కొందఱు♦మనుజులుజవమునఁ జనువారలయ్యును♦జరణ మొకటి
గలవారు మఱికొంద ♦ ఱెలమిని మనుజుల భక్షించి యక్షయుల్♦బలము గల్గు
ఆ. వారు నగుచు నుంద్రు; ♦ వీరుగాక మఱియుఁ, గర్ణచూడులగుచుఁ♦గనకరుచిర

తనువు లలరఁ జూడఁ ♦ దగియున్నయట్టి కి,రాతులున్నవారు ♦ భీతిదులయి. ౨౭

ఆ. పక్వరహితమాంస♦భక్షకులయి ద్వీప,ముల వసించి సలిల♦ముల యడుగున
సంచరింపఁజాలి ♦ సగము మనుష్య దే,హంబు సగము వ్యాఘ్ర♦మట్టు లమర.

క. అతిభయదాకృతు లొప్పఁగ, క్షితిని గిరాతులు తగన్ వ♦సింతురు మీరు
ద్ధతి వారిగృహములందున్, క్షితితనయన్ వెదకవలయుఁ ♦ జిత్తనిపుణతన్.

క. పనివడి జంబూద్వీపం,బున సీగతి వెదకి యొగిరి ♦ పోఁదగినవి తె
ప్పను దాఁటి పోవఁదగినవి,యును నగు ద్వీపములు పెక్కు♦లున్నవి సుండీ!.

సీ. మీర లచ్చటికేగి ♦ మించెడు శ్రద్ధచే నవ్వల రత్నమ♦యంబు నగుచు
సప్తరాజ్యవిభాగ♦సమధికంబయి తగునట్టి యవద్వీప♦మందుఁ దనరుఁ
గాన నచ్చటికేగి ♦ కలయంగ వెదకి యచ్చటనుండి పయనమై ♦ జాతరూప
మయములౌ గనులచే ♦ మండితంబయి యొప్పునట్టి సువర్ణరూ♦ప్యకమనంగఁ

తే. బరఁగు ద్వీపమ్మునకుఁ బొందు ♦ సరగ మీర
లాయవద్వీపమును దాఁటి ♦ నమరదనుజ
సేవితంబయి యభ్రంబు ♦ శృంగముల స్పృ
శించు నగమొండు గలదందు ♦ శిశిరమనఁగ. ౩౦౪ 1468

క. దానింగని వెదకుండట, జానకి నాద్వీపముల నె♦సంగు గిరులనుం
గాననముల దుర్గమముల, నానిర్ఝరములను గీర్తి ♦ వలరెడు సాధ్విన్. ౩౧౪

చ. జలనిధి నిట్లు దాఁటి చని ♦ సత్వర మవ్వలియొడ్డుఁ జేరి సి
ద్ధులు మఱి చారణుల్ గొలువఁ ♦ దోయము రక్తముగాఁ జెలంగ ని
మ్ముల జనమొప్పు లోఁతునయి ♦ ముఖ్యమునై తగు శోణభద్రమం
చిలఁదగు నానదంబుకడ ♦ కేగి యటం దగు రేవులం దొగిన్. ౩౨౪ 1470

[1]చ. వనములయందు నెల్లెడల ♦ వారిజనేత్రను జానకీసతిన్
దనుజుని రావణాసురుని ♦ దత్పరత న్వెదకుండు, ప్లక్షమం
చు నెగడు ద్వీపమందుఁ గల♦సుందరనిష్కుటజాలమందుఁ జ
క్కనిగిరిజప్రవాహములఁ ♦ గమ్రదరీయుతపర్వతావళిన్. ౩౮ 1471

క. వనములయందును రావణు, జనకజనున్ వెదకుఁ డంతఁ ♦ జటులోర్మిమయం
బును మరుదుద్ధూతంబును, ఘననిస్వనయుతము నగుచుఁ ♦ గ్రాలెడు కంథిన్.

క. కని దాని భయదతటములఁ, గనఁబడు ద్వీపములనెల్లఁ ♦ గలయ వెదకఁగాఁ
జను,నయ్యిక్షుసముద్రం,బున గురుతనువుల్ చెలంగ ♦ భుజగర్వములన్. ౩౬

క. తనరుచుఁ జిరకాలముగా, ఘనమగు క్షుద్బాధపాలయుఁ♦గాఁ దగు నసురుల్
వనజజని వరముఁ గాంచుట, [2]ననిశము ఛాయల గ్రహించి♦యమ్మూలమునన్.

1 మార్గితవ్యా దరీ మంతః పర్వతాశ్చ వనానిచ-అనిమూలము. 2 తత్రాసురామహాకాయా శ్ఛాయాం గృహ్ణంతి నిత్యశః-అనిమూలము.

క. మనుజుల మ్రింగుచునుందురు; గనుఁగొన ప్రతిమూర్తులై ♦ ఘనరసస్వేతమై
కనుమ గ్రహణేచ్ఛ మెయిఁ, మును గయి ఘోషించు సంగ్ర♦హము పోల్చుఁగా. ౩౭

చ. దనుజులచేతిలోఁ బడక ♦ దాఁటుఁడు దాయములేక సంతతం
బున నరుణోదకంబగుచుఁ ♦ బొల్చు భయంకరమైన దాక్షిణా
గనఁబడుచున్న సంద్రమును ♦ గాంచఁగలా నది లోహితాహ్వయం
బునఁ జెలువొందు నందరిగ ♦ భూరిశరంబుగ నొక్క నాక్షిణా. ౩౮

సీ. మెఱసి విశాలమై ♦ మించి విఖ్యాతిచేఁ గొలువారు గోకర్ణంగ ♦ బూరుగుతరు
వటఁ గానఁబడు మీరు ♦ నాశాల్మలిద్వీపమందును విశ్వక ♦ ర్మాభిరచిత
మగుచుఁ గైలాసమ♦హామహీధ్రముభంగి ధవళవర్ణంబయి ♦ ప్రమిథులనాశి
భూషితంబునునయి ♦ పొలుపొందు నైనతేయాగారములు గాచు♦నాశ్రమంబుఁ
ఆ. జూడఁగలరు మీరు ♦ శుభతనుద్వీపమం
దందుఁ జెక్కుకొనుచు♦లైన యాక్ష్మ
తులు చెలంగ భయద♦ములగు నాక్షిటులతో
నొప్పు నసురవర్య♦లందు రెవ్వడు. ౩౯ 1477

క. వారలు మందేహులనఁ, ధారుణి విఖ్యాతి నొంది ♦ దారుణ క్రములన్
భూరిశిఖరంబులందున్, నోరికఁ జరియించుచుంద్రు ♦ నొంచు గనకయో. ౪౦

*చ దనుజులు వారలెప్పుడును ♦ దప్పక సూర్యుఁడు తోఁచునప్పు వి
ప్రనికరముల్ జపించు గురు♦భావుకదానవటిష్ఠమంత్రనం
ఘనియుతసుప్రభావమున ♦ గాఢహతిం గని సూర్యతప్తులై
వనముల ముణ్గుచున్ మరలఁ ♦ బర్వతశైలములన్ వసించుచున్. ౪౧ 1479

ఆ. మరలమరల భాను♦మండలంబును గప్పు, చుందు; రంత మీర ♦ లుగ్రశక్తి
నిశకులకు జయింప ♦ నించుక యలవి గా, దట్టి మహిమగల్గి ♦ యలరుచుంట.

క. కనుచున్ ఘృతసాగరమును, గన రమ్యముగాఁ జెలంగి ♦ కాంతి నలరు ద్వీ
పనిచయముఖ్యముగా మహిఁ, దనరు కుశద్వీపమును ని♦తాంతజనమునన్.

తే. దధిసముద్రము క్రౌంచము ♦ దాఁటి శ్వేత
జలదమట్లు వెలుంగుచు ♦ సాంద్రభంగ
సంతతులఁ దారహారంబు♦సరణి మెఱయు
క్షీరసాగరమును మీరు ♦ చేరఁ గలరు. ౪౩ 1482

---

* నిహతా బ్రహ్మతేజోభి రహన్యహని రాక్షసాః, అభితప్తాశ్చ సూర్యేణ లంబంతే స్మ పునఃపునః-అనిమా. బ్రహ్మతేజోభిః గాయత్రీప్రభావైః-అని వ్యాఖ్య. ఈగాథ వేదమున "మందేహారుణేద్వీపే ప్రక్షిపంతి" యనుమంత్రమునఁ జెప్పఁబడినది దానియర్థమును నిది కుదురుగా మందునని భావించి 'విప్రనికరముల్.....గాఢహతింగని" అని తెనిఁగింపఁబడినదని గ్రహించి యంగీకరింపఁదగినది.

ఆ. దానియంతరమున ♦ మానితవాసనల్
వెలయు కుసుమములను ♦ విలసిలెడు మ
హామహీజవితతు ♦ లలరు నయ్యపి రాజ
తములు; తత్తరువులు ♦ తనరుచుండ. ౭౭ 1483

క. గిరియొండు ఋషభమనఁగాఁ, బరఁగును నద్దానియందు ♦ భర్మమయను కే
సరములతోఁ దగు రాజత, సరసిజములతోఁ జెలంగు ♦ సరసు గననగున్.

తే. రాజహంసలు చెలరేఁగి ♦ రమణఁ గ్రీడ
సలుపుచుండంగ నొప్పునా♦సరసు జగతి
యందును సుదర్శనంబన ♦ ఖ్యాతిఁ గాంచి
యలరు; నమరులు కిన్నరుల్ ♦ యక్షవరులు. ౭౯ 1485

క. చారణులు నప్సరస్త్రీలు, వారముతోఁ గూడి యందు ♦ వారిక్రీడల్
చారుతరంబుగ సలుప న, వారితగతి వచ్చుచుంద్రు ♦ వైభవములతోన్. ౮౦

చ. వనచరులార! క్షీరమయ♦వారిధి దాఁటినమీఁద మీరు భూ
తనిచయభీతిదంబగుచుఁ ♦ దా జలరాసులకెల్ల మిన్నయై
కనఁబడు శుద్ధవారిగల♦కంధి; యటం దగు నౌర్వకోపసం
జనితము నశ్వవక్త్రము వి♦శాలమునౌ బడబాగ్నినాఁగ నొ
ప్పిన గురుతేజ మాజలధి♦భీమజలంబుల దాగియుండెడున్. ౮౧ 1487

క. గురుతరతత్తేజమునకుఁ, జరాచరములెల్ల మిగుల ♦ జవమునఁ దగు సా
గరజలమును బ్రళయంబునఁ, గర మింధన మగునటంద్రు ♦ కాలజ్ఞులిలన్.

తే. అందు నివసించు జంతువు ♦ లతులబలప
రాక్రమోపేతములు నయ్యు ♦ నయ్యుదగ్ర
తేజమును గాంచి యోర్వక ♦ తీవ్రభీతి
నఱచుచుండుట వినఁబడు ♦ ననవరతము. ౮౩ 1489

సీ. ఆశుద్ధజలకంధి ♦ కవలఁ ద్రయోదశయోజనదూరమం ♦ దొప్పునుర్వి
జాతరూపశిలాఖ్య♦సాంద్రకీర్తిం గన్న కనకాద్రి యొక్కండు ♦ గలదు, గొప్ప
యాకార మొప్పంగ ♦ నగచరులార! యాయద్రిశృంగంబున ♦ నమృతకిరణ
సంకాశమై ఫుల్ల♦సరసిజపత్త్రవిశాలాక్షు మసితవ♦స్త్రధరము నయి
తే. వేయిశిరములు తగ భూత♦వితతి మ్రొక్కు
లిడఁగ నలరుచు భూస్థల♦మెల్ల మోయు
చును ననంతాహ్వయమున ఖ్యా♦తిని జెలంగు
నాదిశేషువుఁ గనఁగల ♦ రచట మీరు. ౮౪ 1490

క. కనకమయతాలతరు వా, తని కేతన మది శిరస్త్రి♦తయమునఁ దగి చ
క్కని వేదిక యొప్పంగాఁ, దనరెడు నాపర్వతాగ్ర♦తలమున బెడఁగై. ౮౫

తే. తూర్పుదిక్కున కెల్లగా • దోఁచునట్లు
నిల్పె రాకేతనంబును • నిర్జరేంద్రు;
లాస్థలంబున కవ్వల • హాటకమయ
మైన యుదయాద్రి శ్రీయుక్త•మయి చెలంగు. ౫౨ 1492

చ. కనకవికారమై మిగులఁ • గాంతిఁ జెలంగుచు దాని యగ్రమొ
య్యన శతయోజనోన్నతము•నై దివవేదికతోడఁ గూడి పా
వనదినముల్ స్పృశించుచును • భాసిలుచుండును దండఁ దాలవృ
క్షనిచయముల్ తమాలములు • నాలకుజంబులు కర్ణికారముల్. ౫౩ 1493

క. కనకాకృతులై సూర్యుని, తనువట్లు చెలంగి సుమవి•తానంబులతోఁ
గనఁబడుచుండును, మఱి యో, జనవిస్తృతి గల్గి శిఖర•సత్తమ మలరన్.

క. అది దశయోజనసమమగు, చుఁ దగు మహోన్నతినిఁ జాల • శోభిలి జాంబూ
నదమయమై స్థిరమై పెం,పొదగన్ సౌమనస మనఁగఁ • బొలుచుం జుండీ!.

చ. పురుషవరుండు విష్ణువటఁ • బూర్వము దానవనేతనుండి యు
ర్వరను బదత్రయాకృతిని • బ్రార్థనముం దగఁజేసి పుచ్చుకొం
చు రమణఁ గొల్చునట్టి తఱి•సొంపగు నాతొలిపాద మమ్మహీ
ధరమున నొప్పు శృంగమునఁ • దానునిచెన్ మఱి మేరువందునన్. ౫౬

తే. ఉనిచె రెండవయడుగు నా•యురుతరాద్రి
వర్యమగు మేరు వలరు సా•వర్ణిమేరు
వనెడు పేరున స్వర్ణాద్రి • కది సమాన
మనుచుఁ జెప్పుదు రద్దాని • నార్యులెల్ల. ౫౭ 1497

చ. ఖరకరుఁ డస్తమించి తన•గాఢమరీచులలో నిమిడ్చి కొం
చు రయము మీఱ జంబువన•శోభిలు ద్వీపము నుత్తరంబునన్
దిరిగి ప్రదక్షిణంబుగ న•తిస్థిరమై మఱి యున్నతంబునై
పరఁగుచునున్న యీశిఖర•భాగముఁ జేరియె కన్పడుం దగన్. ౫౮ 1498

క. సౌమనసశిఖరమున నట, భూమీనుతులై తపంబు • భూరితరముగాఁ
దా మించ సూర్యవర్ణులు, నౌ మానులు వాలఖిల్యు • లనఁబడువారల్. ౫౯

తే. మఱియు వైఖానసులు కాంతి•మండితులుగఁ
గానఁబడుదురు; వనచర•కాంతులార!
యుదయగిరికిని జెంతనె • యొప్పు ద్వీప
మది సుదర్శననామకం•బై చెలంగు. ౬౦ 1500

ఆ. సకలజంతుదృష్టి • సంతతుల్ విషయంబు
లను గ్రహించుకాంతిఁ • గనునొ దేని

పరిసరమున నట్టి♦భాసురరవి తేజ
మలరుచుండు ద్వీప ♦ మటఁ గననగు. ౬౧ 1501

తే. అది సుదర్శనమనెడు వి♦ఖ్యాతి నొందు
నుదయగిరికూటముఁయందు ♦ నొగి గుహలను
వనములను రావణాసుర♦జనకతనయ
వెదకుఁ డెల్లెడ మీరలు ♦ విసుగు లేక. ౬౨ 1502

క. కనకోదయగిరి తేజము, ఘన తేజుండైన సూర్య♦కాంతియు నొందం
టిని గూడియుంటఁ దొలిసంధ్య నెగడు రక్తచ్ఛవి న్ని♦తాంతము బెడఁగై.

సీ. దిక్కది మున్ను మే♦దినికి లోకమునకు నాదిసుద్వారమై ♦ యమరునట్టు
లబ్జమిత్రున కుద♦యస్థానముగ నిర్మితంబౌట నీపేరఁ ♦ దనరుచుండు;
నుదయాద్రిపృష్ఠభా♦గోర్విని గలనిర్ఝరములను గుహలను ♦ రావణాఖ్య
జానకి వెదకుండు ♦ సర్వస్థలంబుల; నయ్యుదయాద్రికి ♦ నవలిభాగ

తే. మందు రవిచంద్రసంచార ♦ మరయలేదు
గాన గాఢాంధకారంబు♦గాఁగ నుంట
నమరులే యుంద్రు కనుకనె ♦ యన్యులకది
యప్రవేశ్యముగానుండు ♦ నతిభయదము. ౬౪ 1504

క. వనచరులారా! నేఁజెప్పని పర్వతగుహాలయందు ♦ వనముల నన్నిం
టను సీతను వెదకుఁడు చయ్యన; నియ్యవె వనచరులకు ♦ నగు నరుగంగన్.

తే. అవలిభాగమునకు సూర్యుఁ ♦ డరుగఁడౌట
గ్రామనగరాదిపరిమితిఁ ♦ గనకయుండుఁ
గాన నెఱుఁగము; మీఁదను ♦ గడఁక నుదయ
పర్వతము దాఁకఁ బోయి నే♦ర్పుటిత్తపమున. ౬౬ 1506

క. జనకజ యుండెడు తావును, దనుజుని వాసస్థలంబుఁ ♦ దగఁ గని మాసం
బును నిండక మునుపే రాఁజను; నెలనిండినను రాక ♦ నమదస్ఫూర్తిన్.

ఆ. మసలువాఁడు నిజము ♦ మరణశిక్షకును నర్హుఁడగు; సీతఁగాంచి♦యొక్కరీతిఁ
గార్యసిద్ధినొంది ♦ కడువడి మరలుండు, వనచరేంద్రులార! ♦ పౌరుషమున. ౭౦

చ. వననిచయాభిమండితము ♦ వాసవప్రీతికిఁ బాత్రమైన తూ
ర్పున నిపుణంబుగా వెదకి ♦ భూపతినాయకుఁడైన రాముభా
ర్యను బృథివీతనూజఁ గను♦నట్టి యదృష్టముఁ గాంతురేని మీ
రనుపమసౌఖ్యముం గనుదు ♦ రచ్చటనుండియె వచ్చివంతటన్. ౭౧ 1509

నలువదియవ సర్గము సంపూర్ణము.

౪౧-వ సర్గము.

దక్షిణదిక్కునకు హనుమదాదులఁ బంపుట.

క. వనజాప్తతనయుఁ డిట్లు, ఘనతరవానరబలంబుఁ ♦ గనుఁగొని యటఁ దూ
ర్పునకుం బంపి యనంతరమున [1]నఖిలక్షితిఁ జూడఁ బ్లవగ♦ముఖ్యుల ఘనులన్.

క. పనిచెను దక్షిణమునకుఁ, గొ,య్యనఁ గాలజ్ఞుండు నీలుఁ ♦ డగు నాకపి రా
జనుపమశక్తిఁ జెలంగిన, యనలాత్మజుఁ డైన నీలు ♦ హనుమయు ఘనులన్. ౪

సీ. అతిబలశాలియై ♦ యగ్నియోనితనూజుఁ డగుజాంబవంతుని ♦ నాసుహోత్రు
నల్లె [2]శరారి, వి♦ఖ్యాతుని శరగుల్మ గజ, గవాక్ష, సుషేణ♦గవయ, వృషభ
లను, మైందు, మఱి ద్వివి♦దుని, విజయుని, గంధమాదను నగ్నికు♦మారులైన
యట్టియుల్కాముఖుఁ ♦ డన ననంగుండనఁ బరఁగెడువాని, ని♦ర్భరపరాక్ర

తే. మమున వేగంబునన్ మించు ♦ మహితబలుల
నంగదాదులఁ బోవంగ ♦ నాజ్ఞనొసఁగె
దక్షిణాశకు; సూరిని♦తాంత మతిజ
వముగఁ బోవంగఁ దగువాని♦వలచి యెంచి. ౫ 1512

క. తనకుం గలసేనలలో, ఘనమిది యే యనుచుఁ జెప్పఁ♦గాఁ దగువానిం
బనిచెను వారికి ముందుగఁ, జనఁగాఁ దగునంచు బుద్ధి♦చాతుర్యమునన్. ౬

క. ప్లవగేశుఁడు వారికి నట, జనముల దుర్గమపుఁజోట్లఁ ♦ జక్కఁగ నీక్షి
తి వివరణముగను దెల్పెను; సువిమలబుద్ధిప్రభావ♦శోభితుఁ డగుచున్. ౭ 1514

క. శిరముల వేయింటను బహ్వ,ద్భుతశిరములఁ దీఁగెలను ని♦తాంతము బెడఁగై
ధరనొప్పు వింధ్యభూధర,వరమును గని వెదకుఁ డందు ♦ వనచరులారా!. ౮

చ. ఉరగనిషేవితంబగుచు ♦ నుగ్రతరాకృతి దుర్గమంబుగాఁ
బరఁగెడునర్మదానదిని; ♦ భవ్యతరంబగు గౌతమీనదిన్
సరి తన కుర్వి లేకయె యె♦సంగెడు కృష్ణను బూజ్యమై భయం
కరఫణిసేవితంబునయి ♦ క్రాలెడు నావరదాతరంగిణిన్. ౯ 1516

తే. ఉత్కలను మేఖలానది ♦ నొగి దశార్ణ
జనపదంబునఁ గల నగ♦రనిచయముల
నశ్వవంతంబనంగ వి♦ఖ్యాతి నొందు
నయ్యవంతిని వెదకుఁడీ ♦ యత్నమునను. ౧౦ 1517

సీ. సరసవిదర్భదే♦శంబుల, ఋషిక దేశంబుల, మఱి మాహి♦షకము లనఁగ
నలరు దేశంబుల ♦ నల్లె వంగ, కళింగ, కౌశికములు నెల్ల♦కడల మఱియుఁ

---

1 వానరా నఖిలక్షితౌ-అని మూలము. పరాక్రమమునఁ జేయఁగన్నవారు. 2 సుహోత్రంచ శరారించ-అని మూలము.

బర్వతకందర♦వారతరంగిణీపరివృతదండకా♦వనమునందుఁ
దనరుగోదావరీ♦తటముల వెదకుఁడీ*యాంధ్రపుండ్రములఁ బాం♦డ్యములఁ జోళ
తే. జనపదంబులఁ గేరళ♦జనపదముల
నెల్లెడల కేగి చూడుఁడీ ♦ యెల్లధాతు
వులఁ జెలంగుచు సిరులను ♦ గులుకుచుఁ దగు
నట్టి సహ్యాద్రికిని మీర ♦ లరుగఁదగును. ౧౩ 1518

క. అతిచిత్రశిఖరములఁ బుష్పితకాననములను మఱియుఁ ♦ బృథుచందనవృ
క్షతతుల నాసహ్యాద్రియు, మితిలేనివిభూతి తనర ♦ మించుచు నుండున్. ౧౪

ఆ. వెదకుఁ డందు; నచట ♦ విమలజలంబుల, వెలసి భద్రదమయి ♦ విబుధవేశ్య
లలరుచుండ నొప్పు♦నట్టి కావేరిని, గాంచఁగలరు; పిదపఁ ♦ గదలి యరుగ.

చ. మలయగిరీంద్రశృంగమున ♦ మానితతేజుని భాస్కరోపమో
జ్జ్వలుని నగస్త్యమౌనికుల♦వర్యునిఁ జూడఁగలారు; మీర లి
మ్ముల మహనీయుఁడైన ముని♦ముఖ్యుని దర్శనలబ్ధభాగ్యులై
చెలఁగి తదీయభూరికృపఁ ♦ జెంది యతం డనుపంగ సవ్వలన్. ౧౬ 1521

క. చనిచని గ్రాహాక్రాంతంబును శైవలినీవతంస♦మునునయి చెలువం
బున నొప్పు తామ్రపర్ణిని, వనచరులారా! తరింప♦వలయుం జుండీ! ౧౭ 1522

చ. సురుచిరచందనౌఘపరి♦శోభితసుస్థలముల్ తగ న్మనో
హరతను వొప్పఁగాఁ బ్రియుని♦యంతికముం దమిఁ బొందు ప్రౌఢనుం
దరినలెఁ దామ్రపర్ణి నిజ♦నాథు సముద్రుని బొందుచున్న; దో
వరకపులార! యానదిని ♦ బాసి యొకించుక దూరమేగినన్. ౧౮ 1523

తే. పాండ్యభూనాయకేంద్రుని♦ద్వారమందుఁ
గనకమయమును దివ్యము♦క్తామణిగణ
భూషితము నర్హమునునయి ♦ పొలుచుచున్న
యాకవాటముఁ గనఁగల ♦ రక్షిఫలము. ౧౯ 1524

సీ. అవల సాగర మొంది ♦ యద్దాని దాఁటంగఁ దగినప్రయత్నంబుఁ♦దగును జేయ
నంబురాశ్యంతర♦మందు నగస్త్యనిక్షిప్తమై తరుతతిఁ ♦ జెలఁగి పర్వ
తోత్తమంబును నాఁగ♦నొప్పు మహేంద్రాద్రికలదది సిరులను♦గులుకుచుండుఁ
జిత్రద్రుమంబులఁ ♦ జిత్రలతాదులఁ దగి హేమమయమయి ♦ తా మహార్ణ

---

* తత్రైవాంధ్రాంశ్చ పుండ్రాంశ్చ చోళాన్పాండ్యాన్సకేరళాన్-అనిమూలము. రామాయణకాలమున కాంధ్రదేశ మున్నట్లు స్పష్టమగుచున్నది. ఆంధ్రభాష యిటీవలఁ బుట్టింపఁబడిన దనుదుర్వాదమ నిది త్రోసి వైవఁగలదు మనుస్మృతియందును ఆంధ్రజనులనుశబ్దము గలదు. శ్రీమద్రామాయణ మిటీవల ననఁగా క్రీస్తుశకమున నత్యల్పకాలముక్రిందటఁ బుట్టినదను కువివాదమునకు తూష్ణీంభావమే బదులుగా నగునని యెన్నుట మంచిది.

ఆ. వంబు నానియుండు ♦ వాసవుం డమరయు,క్త ప్రక్షి మునుల♦కామితీన
మావృతంబుఁ జాఁక♦కానలి సిద్ధాన్స్వితంబునోట నాత్మఁ ♦ గలఁచి దాని. ౨౭

క. ప్రతిపర్వంబున మునిసం, తతితోడం గూడి జలధిఁ ♦ దానజలములం
దతిముదమున ముద్గఁగఁ గోరి తగం జనుదెంచు సుభగ♦రీతిం గనఁడే.

ఆ. జలధినడుమ ద్వీప♦సత్తముం బిన్వలి, తీరమందు నరక♦తికి నమ్మ
మగుచు యోజనశత♦మాయతి దగ దీర్ఘ, మయితనర్చుచుండు♦నందు మీరు.

క. జనకజ వెదకుఁడు ద్వీపం, బున నందితరస్థలములఁ ♦ బోఁడఁగాంచి యటం
జని చూచినంతకంటెను, ఘనమగు యత్నమున వెదకఁ♦గాఁ దగు సీతన్.

*చ. వినుఁడది దుష్టబుద్ధియయి ♦ వృత్రరిపు ప్రతిమాన తేజుఁడై
దనుజవరేణ్యుఁడై మనకుఁ ♦ దప్పక వధ్యుఁడునైన రావణా
ఖ్యునకు నివాసభూమియయి ♦ యొప్పుచునుండును దాని కొత్తరం
బున నట యామ్యసింధికిఁ ♦ బొల్పగు మధ్యమభాగమందునన్. ౨౮ 1529

తే. కలదు రాక్షసి యొకతె యం♦గారకాఖ్య
యద్ది జంతూత్కరముల ఛా♦యలను బట్టి
వానినిన్ లాగుకొని దిను ♦ వనచరేంద్రు
లార! యాద్వీపమందెల్ల ♦ మీరు వెదకి. ౨౯ 1530

క. కలదిట లేదని నిశ్చయ, కలితాంతఃకరణులగుచు ♦ ఘన తేజంబై
యలరెడు రాముని పత్నిని, గలయన్ వెదకుండు శంక ♦ గడచునటులన్.

సీ. అంత లంకాద్వీప ♦ మవలీల దాఁటి వే శతయోజనమ్ములు ♦ చని కడలిని
సిద్ధచారణసంఘ♦సేవితంబయి సంధ్యకల గుల్కు రెండవ ప్ర♦క్కలను సూర్య
చంద్రసంకాశను♦చ్ఛాయలు తగ సాగరాంబు వేష్టితమయి ♦ యతివిశాల
శృంగసంవృతమయి ♦ చెలఁగి యుంబరమును రాపాడుచున్న కరణి నలరుచుఁ
ఆ. బుష్పితకమనంగ ♦ భూధరం బొకఁ డుండు
దక్షిణాయనమున ♦ దానఁ గనక
శిఖరమందు రవియుఁ ♦ జెందియుండును వెండి
శిఖరమందు శశియుఁ ♦ జెలఁగుచుండు. ౩౦ 1532

క. క్రూరులు కృతఘ్ననాస్తికు, లారమ్యనగేంద్ర మరసి ♦ యద్దాని గనం
గాలేరు, తలలు సోఁకఁగ, మీరానగమునకు మ్రొక్కి ♦ మిథిలేశసుతన్.

క. కనుఁగొనుఁడీ! దుర్ధర్షులు, కనుకన్ బర్వతము దానిఁ ♦ గడచి యవల యో

* ఇంతకుముందు రావణుఁడు రావణాసురునివివాస మెందుఁగలదని ప్రశ్నింప సుగ్రీవుఁడు నాకుఁ దెలియదనెను. ఇపుడు హనుమదాదుల కిట్లు లంకావార్తం జెప్పె నను ప్రశ్నమున కాస్థలమునవే సమాధానము వ్రాయఁబడియెను గాన నాస్థలమునం గుడానిం జూచావది.

జనములు పదునాల్గు చనన్, గనఁబడు నొకపర్వతంబు ♦ ఘనశృంగములన్.
క. దానిం గనుఁగొన దుర్గమ, మైనట్టి పథంబులందు ♦ నరుగందగు నో
వానరులారా! యాగిరి, దా నామము సూర్యవంత♦మన విస్తృతమా. ౩౨౪
చ. జనకజ నచ్చటన్ వెదకి ♦ చయ్యనఁ బోవఁగ వైద్యుతంబునా
వినుతిని గన్న పర్వతము ♦ వింతగఁ గన్పడుఁ; గాంక్షితంబులం
గనఁదగు సత్ఫలంబులను ♦ గ్రాలుచు వృక్షము లొప్పు నెప్పుడున్
మనమున కింపుగాఁ జెలఁగి ♦ క్ష్మాధరమయ్యది యొప్పెడుం జుఁడీ!. ౩౩౪ 1536
చ. ధరణిధరేంద్రమందు నటఁ ♦ దద్దుల కేతగియున్న యాఫలో
త్కరముల మూలసంతతిఁ ద♦గం దిని చక్కనితేనె లాని యా
గిరిపతి దాఁటి వే యవలి♦కిం జనుఁ; డందును దృష్టిచిత్తని
ర్భరముదమిచ్చు కుంజరథ♦రాధర మొక్కఁడు గానన య్యెడున్. ౩౫ 1537
క. సురశిల్పి యగస్త్యన కా, ధరమందే యోజనాయ♦తము హైమము సుం
దరరత్నభూషితమునై, యరయఁగ దశయోజనోచ్ఛ్రి♦యంబునఁ దగుచున్.
క. సిరులలర న్నిర్మించెను;, సురుచిరభవనంబు; నచట ♦ సొంపయి కాకో
దరములకుఁ బుట్టినిల్లగు, పురమది భోగవతి యనఁగఁ ♦ బొదలుం జుండీ!. ౩౬
ఆ. అతివిశాలకక్ష్య ♦ లలరఁగ నంతటఁ, గానఁబడుచు శత్రు♦గణమునకు న
భేద్య మగుచు ఘోర♦విషముల నతితీక్ష్ణ, దంష్ట్ర లమర నొప్పి ♦ దర్ప మలర.
క. కనదురుదేహంబుల నొ,ప్పినపన్నగవితతిచేత ♦ వింతగ నేవే
ళను గావఁబడుచు నుండును;, వినుఁడట వాసుకియు నలరు♦విషధరపతియై.
తే. ప్రాజ్ఞవర్యుఁ డతండు; త♦త్పత్తనమున
నంతటను రాముపత్నిని ♦ నరయవలయు
దానిచెంత రహస్యను♦స్థలము లలరు
వానియందంతటం జూడ♦వలయుఁ దిరిగి. ౩౮౪ 1542
క. చనుఁ డవ్వల ఋషభాహ్వయ, మునఁ దగుపర్వతము రత్న♦ములఁదగి చెన్నం
గని వృషభాకృతి నొప్పుచుఁ, గనుపట్టును; దానియందె ♦ కపివరులారా!.
తే. దివ్యచందనవృక్షముల్ ♦ దీటులేక
యలరు గోరోచనపుఁ జాయ ♦ నందుఁ గొన్ని
పద్మదళకాంతిఁ గొన్ని హ♦వ్యవహురీతిఁ
గా హరిశ్యామరీతిఁ గాఁ ♦ గ్రాలుఁ గొన్ని. ౪౧౪ 1544
క. వనచరులారా! యాచం,దనరాశి నొకప్పుడేని ♦ తమిచే ముట్టం
గనురాదు భయదరూపం,బునఁ దగు గంధర్వవితతి ♦ పూనిక దానిన్. ౪౨
సీ. కాచుచుండును నట్టి♦గంధర్వు లవ్వారు రోహితులనఁబడి ♦ రూఢికెక్క
చుందురు; శైలూషుఁ ♦ డుగ్రతేజుండైన గ్రామణియును శిగ్రు♦నామధేయుఁ

దస్సై,శృంగము బభ్రు◆మనఁబరఁగఁ దేజస్వితులు నాల్గవ శైల◆మందుఁ గలుగుదురు;
రంధ్రుఁ బవిత్రనామ◆కులుముఁ గాంచిన వారలు దక్షిణ◆పృష్ఠలు తనర
తే. నందునుందురు; ప్రళయంబు◆నందుఁ బృథ్వి
యసఁగ నర్ణంబును జయించి◆నట్టివారి
లతుల తేజంబులం దగి◆యందు నుంద్రు;
దాని కవ్వలఁ బిత్పలోక◆మౌను జంపు. ౪౫. 1546
క. దారుణమై కనఁబడునది, ఘోరంబగు తమసుచేతఁ◆గూడి దవినుతుం
డై రాజిలు యమునకు దు,ర్వారమగు రాజధాని◆వనచరులారా!. ౪౬
క. కనుకొను మీరా దర్శానిం, గనఁబోఁడగ; డెంతశౌర్య◆కలితులై నను
జనుటకు వెదకుటకున్ మీ,కును దగవది యింతేనఁజాకె◆కుంభినియందున్. ౪౭
తే. అవలిమార్గము గమనశ◆క్త్యధికులైన
వారలకునైనఁ జనరాక◆వఱలుచుండు;
నావచించినపట్ల జా◆నకిని వెదకి
యితరభూములయందు నే◆యేవిధములు. ౪౮ 1549
క. చని వెదకఁదగునో యట్టులు, జనకజ వెదకుండు వెదకి◆చనుడెందు; ముదా
జ్ఞను మాసములోపల సీ,తను గాంచితి నంచు నెవఁడు◆తప్పక నాతోన్.
తే. చెప్పునో వాఁడు వైభవ◆సిద్ధి మత్స
మానముగ నొంది భోగాళి◆ముంచితుఁడయి
సుఖముగా నెప్డు సంచరిం◆చును నతండు;
వానికన్నఁ బ్రియుండు నె◆వ్వఁడగు నాకు?. ౪౯ 1551
తే. నాదుప్రాణాళికంటె వా◆నరుఁ డతండె, యొక్కఁడగు నెన్నితప్పుల◆నేని చేసి
నను సుబంధువువలె నగు◆వినుఁడు మీర,లతులబలశౌర్యసద్గుణ◆ప్రతతి గల్గి.
క. జనియించి సత్కులంబులఁ, దనరారెడువారుగాన◆ధాత్రీసుత సీ
తను జూచునట్లుగాఁ బ్ర,క్కనియత్నము లెన్నియేని◆గావింపఁదగున్. ౫౦

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

సుషేణాదులఁ బశ్చిమదిక్కుఁ బంపుట.

[1]క. హనుమత్ప్రముఖుల దక్షిణ,మున కివ్విధిఁ బంచి మేఘ◆మున కుద్దిగ నా
ప్పినవాని సుషేణుండను, వనచరపతిఁ దారతండ్రి◆భయకృచ్ఛౌర్యున్. ౧
[2]క. తనమామను గని భాస్కర,తనయుఁడు దోసిలిని బట్టి◆తా నతని నెదు

---

1 అబ్రవీ న్మేఘసంకాశమ్-అనిమూలము. 2 అబ్రవీ త్ప్రాంజలి ర్వాక్యమభిగమ్య ప్రణమ్య చ-అనిమూలము.

ర్కని మ్రొక్కి పల్కె మఱియును, ఘన తేజుని శూరకేశ♦గణపరివృతునిన్.
తే. ఇంద్రతుల్యద్యుతిని దగి ♦ నెసఁగువాని, బుద్ధివిక్రమసంపన్ను ♦ నిద్ధమూర్తి
వైనతేయసమానప్ర♦భావిశేషు, నమ్మరీచ్యగ్రపుత్త్రుని ♦ నగచరేంద్రు. ౩ 1556
క. ఆతనియనుజాతుల వి,ఖ్యాతుల మారీచనామ ♦ మందిన వారిన్
బ్రీతిని గని పడమరకును, సీతం గనఁ బంపఁదలఁచి ♦ చెలఁగుచు ననియెన్. ౪
క. వనచరులార! సుషేణుని, ఘనబలు ముఖ్యుని దలంచి ♦ గదలి కపిగణం
బును నియుతద్వయమును గొని,చని జానకి వెదకవలయు ♦ సర్వస్థలులన్. ౫
సీ. వనచరులార! వే ♦ చని సురాష్ట్రంబుల బాహ్లీకంబుల నతి♦భయదములగు
శూరదేశంబుల ♦ సౌరిది సమృద్ధిచేఁ దగి రమణీయంబు ♦ లగు జనపద
ముల విశాలపురాళిఁ ♦ గలయంగ వెదకుచుఁ బున్నాగవనమును ♦ బొగడచెట్లు
విరిగిచెట్లును గల్గి ♦ వెలయుకుక్షిఖ్యాతజనపదంబును మఱి♦యును గడంకఁ
తే. గేతకసమూహవనముల ♦ సీతవెదుక
వలయుఁ బడమరదిక్కుగా ♦ బాఱునదుల
శీతలజలంబులను గల్గి ♦ చెలఁగువానిఁ
బావనంబులఁ దాపస♦వనవితతుల. ౬ 1559
క. వనముల నుదుర్గమంబుల, ఘనగిరులను వెదకుఁ డవలఁ ♦ గడఁగి మరుధరి
త్రిని గండోపలముల భూ,ధ్రనికరవృతి దుర్గమముగఁ ♦ దగు పడమరనున్. ౭
క. కలయన్ వెదకుచుఁ బశ్చిమ, జలనిధిదరిఁ జేరి తిముల♦సంతతినక్రం
బులఁ గూడి కలఁతఁ బెట్టఁగ, నలవియె గాకుండ నలరు ♦ నద్దానిఁ దగన్.
క. కనఁగలరు మీరు మీసరి, జనులగు వానరులు ప్రీతి ♦ సంధిల్లఁగ నం
దు నలరు కేతకీషండం,బునను దమాలాటవులను ♦ బొల్పమరంగన్. ౧౧
తే. నారికేళవనంబులఁ ♦ గోరికోరి, విహరణము సల్పఁగల రందు ♦ విపులజలధి
వేలయొడ్డునఁ దగు పర్వ♦తాళులందు, వనములందును సీతను ♦ గనఁగఁదగును.
క. దనుజేంద్రు రావణాసురుఁ, గనఁదగు నందుండునేమొ ♦ కడుఁబూనిక; నం
దును వెదకి యవ్వలం జని,*చని మురచీపట్టణమును ♦ జటిపురవరమున్. ౧౩
సీ. అవల నొప్పులఁ గుల్కు♦నట్టి యవంతిని నంగలోపాహ్వయ ♦ మట్లలక్షి
తంబనువనమును ♦ ధరణినందు విశాలములగు రాష్ట్రంబుల ♦ ముఖ్యపత్త
నములను వెదకుఁడు ♦ విమలచిత్తను సీత; సింధునదంబు తా♦సింధువందు
సంగమించెడునట్టి ♦ స్థలమునఁ బర్వత మతివిశాలోన్నతు ♦ లమర నాఱు
తే. శృంగములు చెన్నుమీరంగఁ ♦ జెలఁగుచున్న
తరువరంబులచే హేమ♦గిరి యనంగ
ఖ్యాతిఁ గాంచినయది మీకుఁ ♦ గానఁబడును;
భవ్యతత్సానువుల సింహ♦పటల మలరు. ౧౪ 1565

* మురచీపత్తనంచైవ రమ్యంచైవ జటీపురమ్-అనిమూలము.

క. దానికిఁ బదుఁబులు గల, వానెలవున నుండి తమను♦హాబలముచేఁ దెం
పూనిన తిమింగిలంబుల, నేనుఁగులను బట్టుకొని యా♦హారము సేయున్. ౧౬

క. చని యాతరువకోటరము, నకిచికొనుచు శ్వేతపుఁ గిరుచు♦నుండు; సలిలముల్
అనిశము వెలసెడు నాస్థలముననున్న మహోర్మిక♦ములు బలసాలదర్. ౧౭

క. గిరిశృంగంబుల నెలసెడు, కరులును సంశ్లిష్ట మీరాబః♦వాద్యముగన్
జరియించుచు నభ్రములవలె, విహారముల్ చేయుచునట♦విహరించుఁ గడున్.

తే. మదముచేఁ గన్నుగానక ♦ మలయు నద్రి:
తద్ధరాధరశృంగంబు ♦ తత్ప్రకటక
మయముగా నొప్పి చిత్రద్రు♦మములఁ దనరి
యంబరముఁ దాఁకుచుండు న♦య్యద్రి మీఁదఁ. ౧౮ 1569

చ. విలసితకామరూపములఁ ♦ బ్రకీర్తితనాజను జాగరూకులై
కలయఁగ సంచరించి వెద♦కంజను; నద్రముచందుఁ గొంతక
వ్వలయక పోవ నందుఁ గన♦కాంచితమై శతయోజనంబునై
యలవియె గాకమూడ రుచి♦నంది వెలింగెడుకొండ కానరే. ౧౯ 1570

తే. పారియాత్రమనంగ న♦ప్పర్వతంబు
చెలఁగుఁ జూడంగలరు దాని♦శిఖరవరము
పైని బేర్కొనినట్లుగా ♦ వెలయుదాని
యందు బలవంతులయి యగ్ని♦యట్లలరుచు. ౨౦ 1571

క. అతిభయదాకృతు లలరఁగ, సతతంబును గామరూప♦సరణి నలరుచున్
బ్రతిలేకయె గంధర్వులు, వితతంబగు మహిమ నుంద్రు ♦ వేడుక లలరన్.

క. ఇరువదినాలుగుకోటులు, పరఁగెడు గన్వాపిసంఖ్య ♦ వారలు శుచిభీ
కరతేజంబుల వేలుగ, గిరిశృంగమునందు నుంద్రు ♦ కేవలశక్తిన్. ౨౧ 1573

సీ. భయదరూపులునగు ♦ వానరుల్ మీరును వారిచెంతకును బో♦వంగఁ దగదు
తత్రత్యఫలములఁ ♦ దమిఁ గాంచి కోయంగఁ బూనంగరా దించు♦కేని వాని
వారు చూడఁగ మహా♦వీరులు బలయుతుల్ శూరులు గావున ♦ నేరికైన
నెదిరింపరాకయే ♦ యొసఁగుచుందురు మఱి యందున్నఫలముల♦నచటి మూల

ఆ. ములను గాచుచుంద్రు ♦ మూలఫలంబుల
గొనఁగ నాశమీరు ♦ గనక సీత
వెదకవలయు నచటఁ ♦ దదుపగతభయంబు
నైజకపితఁ బూని♦నం బోనఁగదు ౨౪ 1574

క. జలధి మఱికొంతయేగఁగ, విలసితవైడూర్యకాంతి ♦ వెలయఁగ వజ్రం
బులవలె నతికఠినంబై, పొలుపగు తరులతల మిగులు ♦ భూధ్రమ్మందున్. ౨౫

తే. వజ్రపర్వతమనునది ♦ వఱలుచుండు:
సంపదలఁ జెన్నుమీఱి యో♦జనశతోన్న

తిని వెలుంగుచునుండు నో♦వనచరేంద్రు
లార! యద్దానిగుహాలలో ♦ మీరు పూన్కి. ౨౫॥ 1576

క. జనకజ వెదకఁ గావలయుఁ; గనుచును నీరీతి లవణ♦కంధిని బోవం
గను దానిచతుర్థాంశం, బున నొప్పును జక్రవంత♦ము సిరులు గులుకఁ.

సీ. విశ్వకర్మయు నట ♦ వేయియంగంబుల మించుచక్రంబు ని♦ర్మించె మున్ను
తత్పర్వతమునందె♦దనుజాంతకుఁడు మును సురదైత్యులకగుసం♦గరమునందుఁ
బురుషోత్తమాకృతిఁ♦బొదలిచక్రముతన్నునరయుచుఁ బ్రోవహ♦యాస్యుఁడనఁగ
నొప్పుదానవుఁ జంపి ♦ యుగ్రచక్రంబును గొనియెను; మఱిపంచ♦జనుని జంపి
ఆ. వాని యస్థియగుచు ♦ భాసిలు శంఖంబుఁ, బాంచజన్యమనఁగఁ ♦ బరఁగుదాని
సంగ్రహించె నట్టి♦శైలంబునం గల, సానువులను గుహాల ♦ జనకతనయ.

క. దనుజేంద్రుని వెదకంగాఁ, జను; నఱువదియోజనముల ♦ సరణి నవల శ్రీ
ఘనమై సువర్ణమయశృంగ,గనికరమున వెలయుచున్న♦క్ష్మాధర మలరుఁ. ౨౯

ఆ. అది యగాధమైన ♦ యంబుధిలోన వ,రాహపర్వతమన ♦ రాజిలు నట
భర్మరూపమైన ♦ ప్రాగ్జ్యోతిషంబను, పురము గలదు తన్న♦గరమునందె. ౩౦॥

*క. నరకాహ్వయమున దుష్టా, సురుఁ డొండు వసించుచుండు;♦క్షోణిధరమునం
దరయ విచిత్రప్రస్థో, త్కరమునఁ బెనుగుహాలయందుఁ ♦ గాంతను దనుజుఁ.

క. వెదకఁగావలయును దానికిఁ, బిదపఁ వేఱొండుకొండ ♦ విలసిలుఁ దద్భూ
ధ్రదయితుని గుహాలయంతర,ము దగఁ సౌవర్ణమగుచు ♦ మోదంబొసఁగఁ.

తే. దానిభాగములెల్లను ♦ దప్తకనక
మయములై యుండు నిర్ఝర♦మహితధార
లలర నొప్పును దద్గిరి♦యందు గజవ
రాహసింహములుం బులుల్ ♦ రవముచేసి. ౩౩॥ 1583

క. ప్రతిరవమును విని గర్వో, ద్ధతి నెప్పుడు నఱచుచుండు ♦ దానికిఁ దారే
ప్రతిశబ్దంబుగఁ దత్ప,ర్వతమున శ్యామాఖ్యుఁ డగుచు ♦ రహిఁ సిరు లలరుఁ.

క. సురపతియభిషేకము ని,ర్జరతతిచేఁ జేయఁబడియె ♦ రమ్యగిరియు ని
ద్ధరమేఘవంతమనఁగాఁ, బరఁగును; హరిపాలితమగు ♦ పర్వతవరముఁ. ౩౫॥

ఆ. దాఁటి యవల బాల♦తరణివర్ణములయి, యంతటను బ్రకాశ♦మంది కనక

---

* తత్ర ప్రాగ్జ్యోతిషం నామ జాతరూపమయం పురం, యస్మిన్ వసతి దుష్టాత్మా నరకో నామ దానవః-అనియూ. ప్రాగ్జ్యోతిషపురమున నరకదానవుఁడు కలఁడని యీశ్లోకమున నుండుటం గాంచి కొందఱు పండితమ్మన్యులు రామాయణ మిటీవల రచింపఁబడినదని వాదించుచున్నారు. నరకదానవులు పెక్కుమంది గలరనియుఁ గృష్ణద్వేషి యగునరకాసురుఁడు భూపుత్త్రుఁడనియు వారెఱుఁగరు కాఁబోలు. పాప మిట్లు తెలివితక్కువను వెల్లడించుకొనుటకన్న నూరకుండుట మేలు.

తరువులను మనోజ్ఞ♦తమపుష్పయుక్తము,లను జెలంగు కొండ♦లను గనుండు.

సీ. అఱువదివేలసం♦ఖ్యల నొప్పు నయ్యద్రి: నాకాంచనశైలమునకు ♦ బర్వతవరు
మయిన సావర్ణిమే♦రుప్రహర్షమునఁబర్వత మహారాజు మును పూర్వుఁ♦డాదరమున
దానికి వరమిచ్చి ♦ తగసిల్లు పల్కె; నాకవలనచే నీయందు ♦ గల సమస్త
తరుశిలాదులు సదా♦తపనీయమయములై యులరను నీయందు♦లలి వసించు

తే. దేవగంధర్వదానవుల్ ♦ దివ్యరుచుల
రక్తవర్ణులుగా నయి ♦ రమ్యభక్తి
కశిల నొప్పారుచుండఁగాఁ ♦ గాంచు; సతత
మనుమ వరమిచ్చె; నాశైల♦మునను జేరి. ౪౦ 1587

క. అనిలులు విశ్వేదేవతలును వస్వష్టకము నమరు♦లున్ రాగ నాయం
తనమున నప్పర్వతవరమును దరిఁ గాంచుచును వారు ♦ మ్రొక్కుదురెపుడున్.

క. హరిదశ్వుఁడు తత్పూజల, బొందం గైకొనుచు నస్త♦పర్వతమునకున్
వ్వరఁ జని భూతాళికగో,చరుఁడగు; సావర్ణిమేరు♦శైలమ్మునకున్. ౪౨ 1589

తే. అస్తగిరికిని నంతర ♦ మరయఁగ దశ
యోజనములుండు నద్దాని ♦ నొక్కగడియ
కాలమున దాఁటి భానుండు ♦ కడు రయమున
నస్తశిఖరంబుఁ జేరు; న♦మ్మహాద్రియందు. ౪౩ 1590

క. కలదొండు శిఖరమందుం, గల దద్దానిపయి విశ్వ♦కర్మరచితమై
జలజాతమిత్రసన్నిభ,ము లలితమును నైన భవన♦ము మహితముగుచున్. ౪౪

క. దానికిఁ జుట్టును సౌధవి, తానము చెలువారుఁ బహువి♦హగపత్త్రులచేఁ
గానఁబడుతరువరము ల, ద్దానికి నలుప్రక్కలను ని♦తాంతం బలరున్. ౪౫

చ. వినుఁడది పాశహస్తుఁడయి ♦ విశ్రుతకీర్తియునైన పాశి యుం
డు నిలయు; మస్తశైలము గ♦డుం బొలుపారెడు మేరుభూధ్రముం
గనియెడు మధ్యభాగమునఁ ♦ గప్పురరూపముగాఁ జెలంగుచున్
గన దశకూటయుక్తమయి ♦ క్రాలుచు భవ్యసువేదికావృతం
బును నగు తాళవృక్ష మటఁ ♦ బొల్చును దర్శనయోగ్యమై తగన్. ౪౬ 1593

తే. ధర్మవేత్తయు స్వతప♦ప్రభావపూజి
తుఁడు శతానందునకు సమా♦నుఁడునునైన
మేరుసావర్ణి యనుపేర ♦ మించునాతఁ
డలరు సావర్ణిమేరుమ♦హాద్రియందు. ౪౭ 1594

క. ఇందుఁగల దుర్గమస్థలు, లందున్ నరనులను నదుల♦యందును మీరల్
పొందుగ జానకినిన్ వెద,కందగు రావణుని శ్రద్ధ♦గా శౌర్యములన్. ౪౮

చ. ఖరకరురీతిఁగా మిగులఁ ♦ గ్రాలెడు నాముని కెంతొ భక్తి మీ
శిరములు నేలసోఁక హిత ♦ సిద్ధిని గోరుచు మ్రొక్కి జానకీ
తరుణి ప్రవృత్తినెల్లను ని ♦ తాంతము ప్రశ్నమొనర్పఁ డాదివా
కరుఁడు త్రియామపోయిన జ ♦ గంబునఁ గప్పెడి స్వప్రభావళిన్. ౪౯౫ 1596

ఆ. ఉదయపర్వతంబు ♦ మొదలుగ నస్తాద్రి, నడుమఁ గలుగుభూమి ♦ భాగమందు
నంధకారమణఁచి ♦ యస్తాద్రినిం జేరు;, వనచరేంద్రులార! ♦ వినుఁడు మీరు.

తే. నేను జెప్పినదనుకనే ♦ వానరులకు
నరుగ శక్యము మీఁదటి ♦ యవని రవియుఁ
గానరామిని జీకట్లు ♦ గ్రమ్మి యేమి
తెలియకుంటను *మాకును ♦ దెలియ దవల. ౪౯౭ 1598

చ. ఖరకరుఁ డస్తమించు గిరి ♦ కాంతుని దాఁకను బోయి మీర లా
సురరిపుఁ డున్నతావు రఘు ♦ శూరునిపత్ని వసించుచోటు వే
యరయుచు నొక్కమాసమున ♦ కందఱు చేరుఁడు వచ్చియిందు; నె
వ్వరుసను హద్దుదాఁటకుఁడు ♦ వధ్యుఁడె యానటు దాఁటు నేనియున్. ౪౯౮

క. నామామ యీసుషేణుఁడు, తామహి శూరుండు మిమ్ముఁ ♦ దమిఁగూడియె శ్రీ
రామునిపత్నిని వెదకం, గా మైకొని రాఁగ మీరు ♦ కడుయత్నమునన్. ౪౯౯

క. అతఁడు వచించినపనులన్, హితములెయని యాలకించి ♦ యెల్లరు విని యా
గతివర్తింపుఁడు గురుభుజుఁ, డితఁడు గురుండగును శ్వశురుఁ ♦ డిద్ధబలుఁడునౌ.

క. మీరును సంగరములలో, శూరులు కార్యంబు లిట్టి ♦ చొప్పునఁ జేయం
గా రహిఁ దనరు నటంచని, ధీరతనియమంబుఁ జేయు ♦ ధీయుతులుగదా.

ఆ నియమ మిట్లుచేసి ♦ నిశ్చయచిత్తంబు,లను బడమర మీరు ♦ జనకతనయ
దనుజు వెదకవలయు; ♦ దారుణ తేజుఁడౌ, రామునుదతి సుగుణ ♦ రమ్య సీత.

క. కనియే వచ్చిన రాముఁడు, మనకొనరిచినట్టి మేలు ♦ మఱువక ప్రతిఁజే
సిన వారము కృతకృత్యుల, మును నగుదుము వేయివచన ♦ ముల నింకేలా!.

సీ. నేను జెప్పినదె కా ♦ కీనిమిత్తంబయి యేకార్యమేనియు ♦ హితము గల్గె
నేని దానినిగూడఁ ♦ బూనిక దేశకాలార్థముల్ యోజించి ♦ యాచరింపుఁ;
డెన్నిచందములనే ♦ నిల గన్నపుత్రిని గనఁదగునని పల్కె ♦ విని కపీంద్రు
నిపుణవాక్యంబులఁ ♦ గపులు సుషేణాదు లాతనియాజ్ఞల ♦ నాదరించి

ఆ. యతని సెలవునొంది ♦ యతిజవమున వరుణాభిపాలితమగు ♦ నట్టి దెసకుఁ
జనిరి జనకపుత్రిఁ ♦ గని వచ్చుకోరిక, లాత్మలందుఁ బొదల ♦ నతిజవమున. ౫౦౫

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

* నజానీమ స్తతఃపరమ్-అనిమూ.

౪౩ - వ సర్గము.

శతబలి మొదలగువారల నుత్తరదిక్కునకుఁ బంపుట

చ. వనచరసత్తముండు ప్రకృతి•స్థితధర్మవిదుండు తానె యిటే
తనహితమయుండు మాన్యుడుసు • రాను సుశీలుఁడు విక్రమాధికుం
డనిపి కపీశు పేరు గుణ•బాహుబలాఢ్యుని రామభక్తి యు
క్తుని స్వహితంబు రామనృప•తోయజనేత్రహితంబుగా దలం
చెను; విను లక్ష్మణా దనుకఁ • జేకొని తాన్వృపకార్య జయంబునన్. ౧ 1606

[1] తే. శతబలి! యమపుత్రులౌ • సచివవరుల
వీరలంగూడి పయనంబు • వేగచేయు
ముత్తరపుదెస కయ్యది • యున్నతిఁగని
హిమగిరీంద్రముచే నలం•కృతము నగుచు. ౩ 1607

క. తనరాముఁగాన నచటికిఁ, జని సీత ననిందితాంగిఁ • జక్కఁగ వెదకం
జను; మీరు కార్యవేత్తల,కును మేటులు గానఁ జనుట•కుం బూని తమిన్.

క. చనినం జక్కఁగ నీపని, యనఘానగతి సఫలమగుచు • నలరినచో సీ
తను దెచ్చి రాముఁనకు ని,చ్చినచో ఋణముక్తిఁ గాంచి•చెందుదుము తమిన్.

క. కృతకృత్యులమును నగుదుము;,హితకృత్యము మనకు రాముఁ•డేమొనరిచె ము
న్నతనికిఁ బ్రత్యుపకారముఁ, [2]కృతహితము నెఱింగి చేయ•నిపుడౌ దపినచోన్.

క. మనజీవితంబు సఫలము;, మనుజుం డుపకృతి నదేమి • మనకొనరుప ను
న్నను ముందుపకృతిఁ జేయం,గను గోరినమొదల నట్టి•ఘనునకుపకృతిన్. ౬

చ. ఒనరుచు నెవ్వఁడట్టి మహి•మోన్నతు జన్మము సార్థకంబు నాఁ
గ నిఁక మహోపకారమును • గాదనకే యొనరించువాని కిం
కను నొనరించునట్టి యుప•కారము నత్యలసంపటంచుఁ జె
ప్పనువలెనే! మదీయహిత•భావము గల్గినవారు గావునన్. ౭ 1612

సీ. ప్రత్యుపకృతిసేయ•వలయునన్న సుబుద్ధి మాని మీరలు జన•కోర్వినాథు
తనయఁ గాంచెదనట్టి • ఘనతరయత్నంబుఁ జేయుఁడు మానవ•సింహుఁడఖిల
భూతైకపూజ్యుండు•ప్రీతియు మనయందుఁగలవాఁడు రిపుపురం•బులజయించు
వాఁడునౌ రఘుకుల•వర్యుఁ డితఁడు కాన నీతనికృత్యమే • యిపుడు చేయ

తే. వలయు; నీవనదుర్గము•స్థలుల నదులఁ, బర్వతంబుల మీబుద్ధి•బలము మెఱయ
వెదకి జానకిజాడను • వే యెఱింగి, రండు నాయిష్టసిద్ధిఁ జే•యుండు పూన్కి.

---

[1] వైవస్వతసుతై స్సార్ధం ప్రతిష్ఠస్వ స్వమంత్రిభిః-అనిమూలము. [2] కృతం హి ప్రియ మస్మాకమ్.-అనిమూలము.

సీ. ఉత్తరదిక్కునం♦దొప్పు మ్లేచ్ఛులదేశములు, పులిందాహ్వయం♦బులును శూర
సేనదేశంబులు ♦ మాననీయములగు [1]ప్రస్థలదేశముల్ ♦ భరతదేశ
ములు,యామ్యకురుదేశ♦ములు,మద్రదేశముల్ కాంభోజయవన,శ♦కజనపదము
లారట్టబాహ్లీక♦పౌరవదేశముల్ చక్కనిఋషికదే♦శములు టంక
తే. ణములు, [2]చీన,విహారదే♦శములు పరమ
చీనదేశంబులును మఱి ♦ చిత్రములగు
దరదదేశమ్ములును గల ♦ వరసి యందు
హిమగిరీంద్రంబునకు మీఱ♦శేగి యచట. ౧౩ 1614
క. జనకజఁ జక్కఁగ వెదకుఁడు, కనుఁగొనఁగు లోధ్రభూజ♦గణయుతమై పొ
ల్చినవనములఁ బద్మకముల, ఘనమ్ములగు దేవదారు♦కాననములనుఁ. ౧౪
క. తిరుగుచు సీతను రావణు, నరయుఁడు; గంధర్వు లమరు ♦ లర్చించెడు భా
సురసోమాశ్రమసీమకు, నరుగుఁడు తర్వాత మీఱ ♦ లందుండి వెసఁ. ౧౫
క. ఘనసానుయుక్తకాళం, బనుపర్వతమునకు నేగుఁ ♦ డాకాళాద్రిఁ
గనుపట్టు కోనలఁ గుహ,లను జక్కఁగ వెదకవలయు ♦ లలనామణినిఁ. ౧౬
క. కనకనిధిప్రతిభాసుర,మును భూరితరంబునగుచుఁ ♦ బొల్చెడుకాళా
ద్రిని దాఁటి సుదర్శన మనఁ,గ నొప్పు భూధరముఁ గాంచఁ♦గాఁ దగు నంతఁ.
క నిరతము పతగాలయమై, పరఁగెడు దేవసఖము నెడు ♦ పర్వత మదియుఁ
వరతరుభూషితమయి నుం,దరపక్షిగణావృతమయి ♦ తనరుం జుండీ!. ౧౭
ఆ. దాని కాననముల ♦ దరుల నిర్ఝరముల, జనకతనయ దనుజుఁ ♦ జక్క వెదకి
దానిగడచి యట శ♦తసమయోజనములు, [3]విరివిగలిగి శూన్య♦వృత్తియగుచు.
క. కనఁబడు నొకభూభాగము, కన రాఁటఁ బర్వతములు♦గాని నదులు వృ
క్షనికరములుగాని గనుం,గొనఁబడ వేజంతువులును ♦ క్షోణిని నచటఁ. ౨౦
చ. కనుఁగొన రోమహర్షణము♦గా భయదంబుగ నొప్పునట్టి య
వ్వనమును వేగ దాఁటి చని ♦ పాండురమై యలరారువెండికొం
డను గనినంత సంతస మ♦నంతముగాఁ గలుగంగ నొప్పు; దా
నలరు యక్షరాజభవ♦నంబు సితాభ్రమురీతిఁ జక్కనై. ౨౧ 1622
చ. కనకపరిష్కృతంబగుచుఁ ♦ గ్రాలుచు దివ్యముగాఁగ విశ్వక
ర్మనిరతిఁ జేయ నొప్పి మహి♦మంబునఁ జెన్నగు; నందుఁ గల్వలుఁ
వనజములుం జెలంగ నతి♦వైభవమొప్ప సరస్సు గన్పడుఁ
గనుఁగొన సంతసం బిడుచుఁ ♦ గాంక్షితదానచణంబునై తగఁ. ౨౨ 1623
చ. అదియె మానస మనెడు నా♦హ్వయము చేతఁ
బరఁగు నంచలుఁ గారండ♦వములు నందు

---

1 ప్రస్థలాన్ భరతాం శ్చైవ-అనిమూలము. 2 చీనాన్ పరమచీనాం శ్చ - అనిమూలము.
3 సర్వసత్వవివర్జితమ్-అనిమూలము.

నిండియుండును క్రిమికీటకముల • నెంతయెల్లఁ
గుంపులుగఁ గూడి యద్దానిఁ • గొల్చియుండ్రు. ౨౩ 1624

తే. అట్టికైలాసమందు శ్రీ • యలరుచుండ
విశ్రవణునకుఁ బుత్త్రుఁడై • వెలసి సర్వ
భూతవందితుఁడై యక్ష • పూగపతియు
నైన ధనదుఁడు పొల్చి విహారకలన. ౨౪ 1625

క. ఆకైలాసంబున శశి, నీకాశ ప్రాంతశైల • నికరంబులలోఁ
బ్రాకటకందరములలో, భూకన్యను రావణునిని • బోలుగ వెదకన్. ౨౫ 1626

క. తరువాతఁ గ్రౌంచనగమున, కరిగి యటన్ గుహ్యమైనది • రంధ్రమై యుండునట్టి
కరదుర్గమబిలమందుం, బరాకులేకుండఁ బోవ • వలయుం జండి. ౨౬ 1627

క. వనచరులారా! యాబిల,మును జొచ్చుట కష్టతరము • మునులుండుఁ గనుం
గొనఁబడుదురు రవితేజులు, ఘనమతులును దేవసంఘ • కల్పితపూజ్యుల్.

క. సురరూపులు వార లటన్, నిరతము నివసించువారు; • నిస్తరసంఘా
దరణార్హమైన యాగిరిఁ, బరికించుచు నితరగుహల • వసాను వృలన్. ౨౮

తే. శిఖరములయందుఁ గోనల • చెంత మఱి ని
తంబములయందు నయ్యాయి • స్థలములందు
జనకజను మీరు వెదకంగఁ • జనుడు; క్రౌంచ
మందు ముఖ్యశిఖరమును • సరసి యమల. ౨౯ 1630

సీ. తరురహితంబుగాఁ • దనరు కామాద్రిని బతగాలయంబయి • పరిశిథిల్లు
మానసాద్రిని జూడఁ • గానగు నద్ది నామాన్యులై తగునట్టి • మానవులకె
కాక, యనుత్తరరా • క్షసులకు దానవులకుఁ గూడఁ జొరరాక • సకలజంతు
భయదంబుగానుండు • భవ్యసాన్వాదికస్థలములయందెల్ల • జనకతనయ

తే. వెదకుఁ డద్దాని మీఱిన • పిదప నందుఁ
గానరాను మైనాకంబు • దానియందు
మయుఁడు తనకొక్క దివ్యమా • మందిరంబు
దానె నిర్మించుకొనియుండుఁ • దత్పరమతి. ౩౦ 1631

ఆ. దానికందరములు • సానునితంబాద్రికములయందు ఘోటకముఖములను
దనరు ప్రమదలుండు • స్థలములఁ జక్కఁగాఁ,దిరిగి వెదకవలయు • ధరణితనయ.

క. చనినంత దానిమీఱుచుఁ, గనఁబడు నాశ్రమము సిద్ధ • సంఘాశ్రయమం
దును వైఖానసు లనఁబడు, మునులును వాలఖిల్య • మునులును సతముల్.

ఆ. అలరుచుందురు సిద్ధులై; • యుష్మహోత్కు
లాత్మతపమునఁ బాపాళి • నణఁచి పఫల

* దేవై రప్యర్చితా స్సమ్య గ్దేవరూపా మహాత్మ యః - ఆనిమూలము.

నియతులై యుంద్రు గావున ♦ నెమ్మి మీఱు
మ్రొక్కి వినయంబునన్ వారి♦మ్రోల నిలిచి. ౩౫ 1634

క. జనకజదగువృత్తాంతం,బును దప్పక యడుగవలయు; ♦ భూరిమయములౌ
వనజంబుల నలరుచు నిం,పును గూర్చు సరస్సొకండు ♦ పొదలును ఘనమై.

క. తరుణార్కనిభములై శుభ,చరణంబుల నొప్పు హంస♦సంచయములు నా
సరసునఁ దగు వైఖానస,సరస్సు నా నద్ది ధాత్రి ♦ జనను తిఁ గాంచున్. ౩౬

క. నరవాహనుకంతీంద్రము, కరేణుగణమెల్లఁ గొలువఁ♦గాఁ దమితో నా
సరసునను సార్వభౌమ,స్ఫురదురువిఖ్యాతినంది ♦ సొంపుగఁ దిరుగున్. ౩౭

సీ. దానికవ్వలఁ జంద్ర♦తరణుల సంచార మఖిలర్క్షచారంబు ♦ నంటకుండ
నలరు నాకాశమం♦దభ్రముల్ తిరుగవు నిశ్శబ్దమై యది ♦ నెగడుచుండు
సిద్ధతపస్కులై ♦ యిద్ధతేజస్కులై యమరసమానులై ♦ యలరు మాను
లట వసింతురుగాన ♦ నవ్వారితను కాంతులను భానుకిరణంబు♦లనువలెఁ బ్రభ
ఆ. వెలయుచుండు; నట్టి ♦ విషమప్రదేశంబు, దాఁటి చనిన నవలి♦స్థలమునందు
జాను మీఱుచుండు ♦ శైలోదమనునది, దానిమానితద్వి♦తటములందు. ౩౮

క. తనరుం గీచకవేణువు, లనయంబుఁ బరస్పర మవి ♦ యంటుకొనుచుఁ జ
క్కనివయి దట్టంబుగనుం,డును గావున సిద్ధులుం గ♦డుం బూనికతోన్. ౩౯

తే. వానిమీఁదుగఁ బోవుచు ♦ వచ్చుచుండు
దురు; పవిత్రమనస్కుల ♦ కురుతరసుఖ
వసతులై యుండు కురుదేశ♦వరము *ఉత్త
రాదిపదయుక్తములయి పెం♦పలర వెలయు. ౪౦ 1640

క. ఘనపుణ్యమ్ములు చేసిన, మనుజులు తత్ఫలముఁ బొంద ♦ మహినందు జనిం
గనుదురు గావున నాక్షితి, కనకాంబురుహంబులెల్లఁ ♦ గడురమ్యములై.

తే. తనర నీలవైడూర్యర♦త్నములపోల్కి
ఛాయనొప్పెడు పద్మినుల్ ♦ చాలవెలయ
జలసమృద్ధములౌ మహా♦శైవలినులు
వేనవేలుగఁ బ్రవహింప ♦ వెలయుచుండు. ౪౧ 1642

క. అరుణోత్పలములచే బం,గరు కల్వలచేత మిగులఁ ♦ గ్రాలి తరుణభా
స్కరవర్ణోత్పలములచేఁ, బరఁగుచుఁ దత్సరసులెల్ల ♦ భాసిలుచుండున్. ౪౨

సీ. అభిరామనీలర♦త్నాంచితపత్రముల్ కనకకేసరములు ♦ గడువిచిత్ర
ములుగఁ గన్పడ నల్ల♦గలువలనొప్పారు కొలఁకులెల్లెడలను ♦ వెలయు నందు;
నందలినదులలో ♦ నసమానములగు ముత్యంబు లనర్ఘర♦త్నంబు లల్లె

---

* ఉత్తరాః కురవ స్తత్ర - అని మూలము. ఉత్తరాదిపదయుక్తములయి=ఉత్తరపద మాది యందుఁ గలవియై.

కనకము పులినాఢ్య♦తీర నాగంబుచుముంచి నమలోత్పలములు, న♦నర్ఘరత్న
మయసువర్ణితంబులు♦మణియుస్వర్ణపద్మము లరుణహేమకాంతు♦లొప్పుచుండు
తే. నానదులనుండు తీరంబున ♦ నమరియుండు
నచటితరువులు సతతపుష్ప♦ఫలాంచితములు
పక్షిగణనిబిడంబులు ♦ భవ్యగంధ
సాంద్రములునయి యొప్పును ♦ సత్ఫలములు. ౪౪ 1644

క. కోరినవాంఛల నొసఁగుచు, ధారణినం దలరుఁ గొన్ని♦తరువులు వస్త్రం
గారాంబరముల నొసఁగు;న్,హీరహారములుఁ గొన్ని యుండు♦నెసఁగుచుమిగులన్.

తే. ముత్తియంబుల వైడూర్య♦ములను గూర్చి
యున్న చిత్రభూషణముల ♦ నున్నతముల
సర్వకాలసేవ్యంబులఁ ♦ జానలకును
బురుషులకుఁ దగినట్లుగఁ ♦ గరమొసంగు. ౪౬ 1646

ఆ. మిగుల విలువగలిగి ♦ మించి చిత్రములగు, నాస్తరణము లొక్క♦కొన్ని పాన్పు
లను నొసంగుచుండు; ♦ ఘనతమతరువులు, నాని మహిమ చెన్ను♦మెచ్చనెల్లు.

చ. తరువులు కొన్ని చిత్రము ము♦దంబును బొందఁగఁ జేయుఁ బాలు భా
సురసుమమాలికావళిని ♦ శుభ్రములై తగు పానకంబులన్
గరమరుదైన భక్ష్యములఁ ♦ గాంక్షలుతీఱ నొసంగుచుండు; సుం
దరగుణరూపయౌవనని♦తంబినులన్ మఱికొన్ని యిచ్చుచున్. ౪౮ 1648

క. తరుణాభులైన విద్యా,ధరగంధర్వులును నాగ♦తల్లజులును గి
న్నర కింపురుషులు సిద్ధులు, తరుణులతోఁ గూడి యచలఁ♦దా సంప్రీతిమిన్.

తే. సుకృతకర్ములు క్రీడావి♦శోభితాత్ము, లర్థకామసమృద్ధులు ♦ నైన వార
లందఱుం దమకాంతల ♦ నలరి కూడి, యట వసింతురు సతతంబు♦హర్షమలర.

క. గీతధ్వనులును వాద్యపు, మ్రోతలు హాసితధ్వనులును ♦ మునుకొని యుండున్
భూతాళి కింపుగా విన, నై తగు సతతంబు నుండ♦రాకృతిమీఱన్. ౫౧

క. వినుఁ డందున్ సంతోషము, గననట్టి జనుండు, చింతఁ ♦ గాంతామణిలే
నినరుం డొకఁడైనను నటఁ, గనరాఁ డనుదినము వృద్ధి♦గను సౌఖ్యాదుల్.

క. కురుదేశంబును దానిని, వ్వరగా దాఁటి చనఁ గాన♦నగు నొక్కట ను
త్తరవార్ధి తదంతరమున, హిరణ్మయసోమశిఖరి ♦ యొసఁగు నసమమై

క. సురపతిచతురాననులు, హరిణమహాలోకములు స♦దా నానముగాఁ
బరఁగిన దివిజాలె తమ్మూ, ధరముఁ గనంగలరు పరులు ♦ దానిఁ గన నొగిన్.

చ. ఖరకరుఁ డందు వెల్గమిని ♦ త్ర్యాస్తల మయ్యది దుర్నిరీక్ష్యమై
పరఁగుచు భాసమానుఁడగు♦భాస్కరుకాంతిని వెల్గుదేశము

* హుతాశనసమప్రభైః-అనిమూ.

ట్లురుతర తేజముల్ వెలయ♦నొప్పిన పర్వతరాజకాంతిచే
నిరతము భాసమానమగు ♦ నెమ్మిని దానిఁ గనుండు పూన్కిమై. ౫౭॥ 1655

చ. వినుఁ డట విశ్వరూపుఁడగు♦విష్ణువు సుద్రగణైకయుక్తుఁడై
తనరు సదాశివుండు విబు♦ధవ్రజనాయకుఁడైన బ్రహ్మయుఁ
అనిశము బ్రహ్మవానియుతు♦లై వసియింతురు; మీకునెల్ల నా
జనపదసీమదాఁటి చన ♦ శక్యముగాదు శ్రమంబు నొందిన౯. ౫౯ 1656

ఆ. కాన నుత్తరమునఁ ♦ గలదేశమున కేగ, వలదు; భూరిశక్తి♦వైభవంబు
గలుగు దానవాదు ♦ లలరి యవ్వలఁ జనఁ, గలరు గమనశక్తి♦కలితులగుచు.

[1]క. గిరియది దుర్గమమగు ని,ర్జరులకునుం గూాక; దానిఁ ♦ జయ్యనఁ గని స
త్వరగతి మరలుఁడు మీరును, హరులకు నింపాఁకఁ జనఁగ♦నర్హము సుండీ!.

తే. అవలిదేశ మభాస్కరం ♦ బంధకార
బంధురంబయి నగరముల్ ♦ పత్తనాదు
లనెడు మర్యాద లేకుండు♦టను దెలియదు
మాకునుంగూడఁ గావున ♦ మీకునట్లె. ౬౧॥ 1659

చ. వనచరులార! మీకిపుడు ♦ బాగుగ నే నెఱిఁగించినట్టిచో
ట్లను బనిపూని చూడుఁడీ! యి♦లాసుత నే నటఁ దెల్పినట్టిచో
ట్లు నెగడు నేని వానిని గ♦డుం దమిమీఱఁగ బుద్ధివైభవం
బున నరయుండు; కీశగణ♦పుంగవులార! తలంప మీరొగి౯. ౬౨॥ 1660

[2]క. అనిలానలోపములు గా,వునఁ జక్కఁగ రాముపత్ని ♦ భూసుత వెదకం
జను నాకార్యము సాధిం,చినచో శ్రీరామునకును ♦ జిత్తంబలరు౯. ౬౩

క. మనమున నంతకు మించిన, యనుపమమోదంబు నాకు ♦ ననిశము గలుగు౯
వనచరులారా! కార్యం, బున సఫలత నొందిన౯ బ్ర♦భూతముపముల౯.

తే. బంధువులతోడ మీరు నా♦వలన రమ్య
తరములౌ గౌరవములంది ♦ పరరహితులు
నగుచుఁ బ్రియురాండ్రఁగూడి కృ♦తార్థులగుచు
ధరఁ జరింపఁగఁగలరు నం♦తతము స్వేచ్ఛ. ౬౪॥ 1663

నలుబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

1 ఏతావద్వానరైః శక్యం గంతుం వానరపుంగవాః-అనిమూ. హరులు=కోఁతులు. 2 కృతం భవిష్య త్యనిలానలోపమాః-అనిమూ.

౪౪ - వ సర్గము.

రాముఁడు హనుమంతునకు గుఱుతుటుంగర మొసఁగుట.

¹క. హరిపతియు విశేషించియు, మరుదాత్మజునకుఁ దగు నమ్మ♦కముఁ జూపుటచే శ్రీ
వరుఁడైనరాముఁ డెఱుఁగుచు, గురుతరకార్యార్థసిద్ధి♦కోరుచు నతనిన్ ౧

ఆ. అతనియందె యునిచి ♦ యాతఁడె తత్కార్య
మెల్లఁ దీర్పఁగలఁడ ♦ నెడను నమ్మెఁ;
గాన నఖిలకీశ♦కాంతుఁ డాసుగ్రీవుఁ
డధికహర్ష మొందె ♦ యతులశౌర్య. ౨ 1665

క. అనిలాత్మజు నాహనుమను, గని పల్కెన్; వనచరేంద్రు! ♦ కనఁగ సజాతి
యనిఖిలశత్రుయుతంబగు, ననంతపయఃగాని జలధి♦నావృత మగుచున్. ౩

²సీ. ఆలంబమేలేని ♦ యాకాశమునఁగాని వాతచక్రంబునఁ ♦ బజలుమున్న
యంబరంబునఁగాని ♦ యధికశక్తులమీఱు ననుపలుండెడు స్వర్గ♦మందుఁగాని
తిర్యగ్గణంబులు ♦ తిరుగఁజాలనియట్టి జలములలోఁగాని ♦ యలితగతిని
సంచరింపఁగలావు; ♦ మించెడు ననుగంధర్వాహిమర్త్యక్రి♦యాళజగములు

తే. జలధిభూధరవేష్టిత♦సకలజగము
లరయఁగా నీవెఱింగిన ♦ వగును జుమ్ము
జనగతులు లాఘవంబు తే♦జంబు నెక్కుఁ
డయిన నీతండ్రివలె నీకు ♦ నలరుచుండు. ౪ 1667

క. పనివడి వెదకినఁ దేజం, బున నిను మించఁగఁజాలు ♦ భూతమెవియునున్
గనరాదు జగతి సమస్తం, గనునదియును గానరాదు♦గా కపివర్యా.. ౫

క. కనుకన్ జానకి యేక్రియ, మనకున్ లభియించునట్టి♦మార్గము నీవే
కని కార్యము నెఱవేర్పం, జను; నీతిని బండితుఁడవు ♦ సకలజగములన్. ౬

తే బలము బుద్ధియునుం బ్రతా♦పంబు దేశ
కాలముల ననువర్తించు ♦ గాఢశక్తి
యనునయంబివియెల్ల నీ♦యందునున్న
యట్టు లితరులయందుండ ♦ వనని నెందు. ౭ 1670

చ. అని కపినాయకుండు పవ♦నాత్మజునందు సమస్తకార్యముం
బనివడి పెట్టుటప్పుడటు ♦ పల్కినవాక్కులచే నెఱింగి తా
మనమునఁ గార్యభారము న♦మానుషశక్తిఁ దెలంగు నాంజనే
యునిపయి నున్నదిం చరిసి ♦ యొప్పుగ నిల్పినదెంచె రాముఁడున్. ౮ 1671

---

1 ఈయధ్యాయమున నిర్విఘ్నప్రయాణకార్యానంతరకార్యరూపమగు వంశముద్రాదానము చెప్పఁబడుచున్నది. దక్షిణదిగ్గమనమునకు నియమింపఁబడిన వానరనాయకులలో నగ్రగణ్యుఁడు హనుమంతుఁడు దాటినాతఁడే కార్యమును సాధింపఁగలఁడను నమ్మకముచే నాయనిలాత్మజునిచేతికి ముద్రిక నిచ్చుచున్నాఁడని యిటఁ దెలియఁదగు. 2 నభూమౌ నాంతరిక్షే నాంబరే నామరాలయే-అనిమూ. ఇట సంధిరితాదికిస్పష్టము-ఘనయుక్తిఁదేశము వ్యాఖ్యాతృప్రతివాదితమేయని యెఱుంగవలయు.

చ. తరణికుమారుఁ డీహనుమ ♦ తప్పక కార్యము చేసితీఱునం
చురుతరనిశ్చితార్థుఁడయి ♦ యుండెడుఁ బావని చేయఁజాలు న
క్కరణినినైనఁ జేయఁదగు♦కార్యముఁ బూర్వ మనేకకార్యముల్
సరిగ నొనర్చియుంటయును ♦ సర్వజనంబు లెఱింగిరే కదా!. ౯౪ 1672

చ. కనుకనె వానరేశ్వరుఁడు ♦ గైకొని యీతని గారవించెడున్
హనుమ ప్రయాణమై చనిన♦యప్పని సిద్ధిని బొంది తీఱు నం
చనుపమచిత్తమం దరసె; ♦ నంతట నమ్మహనీయతేజుఁడై
తనరు రఘూత్తముండు ప్రమ♦దంబున యత్నమొనర్చునాతనిన్. ౧౦౪ 1673

చ. అనిలతనూజువిశ్రుతిని ♦ నాదృతి మీఱఁగఁ గాంచి యంతటన్
మనమున నింద్రియంబులు స♦మస్తవిధంబుల హర్షమొందఁగాఁ
దనను గృతార్థయత్నునిగఁ ♦ దద్దయు నెంచుచుఁ బ్రీతుఁడై మహీ
తనయకు నానవాలుగ ని♦తాంతము ముద్దులుగూర్చునుంగ్రమున్. ౧౧౪

*క. తననామము ముద్రింపం, గను బడి బలుకాంతిమీఱి ♦ కాంతకు మదిలో
న నెఱుఁగఁదగు నద్దానిని, హనుమంతున కొసఁగి పల్కె ♦ నాదృతి మీఱన్.

సీ. ఆనవాలిద్దాని ♦ నాజనకాత్మజ హరివర్య! కనుఁగొని ♦ యాత్మలోన
ననుమానభయముల ♦ నంటక నాచెంతనుండి వచ్చితివని ♦ యొప్పమీఱఁ
గను నిన్ను; నీబలం♦బును వ్యవసాయంబు విక్రమంబును నేను ♦ వినఁగనిపుడు
సుగ్రీవుఁ డొసఁగిన ♦ శుభదసందేశంబుఁ గార్యంబు ఫలియింపఁ♦గలదటంచుఁ

తే. జెప్పుచున్నట్టులున్నవి; ♦ శ్రీకరంబు
లగుచునని పల్కె; నంత న♦య్యంగుళీయ
కమును గైకొని తనమస్త♦కమ్ముఁ జేర్చి
కరములన్ మోడ్చి శ్రీరాము♦చరణములకు. ౧౨౪ 1676

క. మరుదాత్మజుండు మ్రొక్కుచు, నరుగం బూనెం; బరాక్ర♦మాధికుఁ డాతం
డురుతరవానరసైన్యము, కరమనురాగమున బలిసి ♦ కదలఁగ నంతన్. ౧౩౪

క. ఘనములులేని వియత్తల,మునఁ దనమండలము స్వచ్ఛ♦ముగఁ దగ నక్ష
త్రనికరశోభితుఁడగు చంద్రునిభంగి వెలింగె; రఘువ♦రుండును మరలన్. ౧౬

చ. అనిలతనూజ! నీవును మ♦హాబలశాలివి సింహవిక్రమం
బునకు సమానమై పరఁగు♦భూరిపరాక్రమ మొప్పువాఁడవై
తనరుదు వట్టులౌట నిటఁ ♦ దావకభూరిబలంబు నమ్మితిన్

---

* దదౌ తస్య తతః ప్రీతః స్వనామాంకోపశోభితమ్-అనిమా. రామాయణకాలమున నక్షత్రములు లేవు. కంఠపాఠము చేయుటయేగాని పుస్తకసామగ్రి ధరణిలేదన్న దుర్వాద మీశ్లోకమున నెగిరిపోవునని తెలియఁదగు.

¹గనుక నీవు శౌర్యములఁ ♦ గన్పడఁ జేసి మహేంద్రు మూర్తి మా
జనకజ కానవచ్చుగతి ♦ సల్పుము యత్నము సర్వశక్తులన్. ౧౭ 1679

నలువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

వానరసేనాప్రస్థానము.

²క. వనచరపతి సుగ్రీవుఁడు, వనచరులం బిల్చి రామ♦వసుధేశునకా
ననిసిద్ధి నందుకొఱకు నిల్లనియెడన్ మహిలంగ వెదకఁ ♦ బంపినదిత్రోవన్. ౧ 1680

తే. ఎవ్వరెవ్వరి కేను నెం♦దెందు వెదకఁ
జెప్పి చెప్పితినో వార♦లెల్ల నందు
నందు నట్లట్ల వెదకఁగా♦ననియె; నంత
వనచరేంద్రులు భయమునఁ ♦ భక్తియూర్జ ౨ 1681

క. విని శలభంబులచందం,బున భూమిని వ్యాపించి ♦ పోవఁగఁ బంచి రం
త ననుజునితోడ రాముఁడు, వనచరపతి కేలుఁజూపి ♦ వచ్చుట కాత్తే. ౩

క. సంకేతించిన యానెల, యింకను నెప్పుడెప్పుడు వచ్చు ♦ నెప్పుడు గడచు నే
వంకం బని యగునో యని, శంకించుచుఁ బ్రస్రవణగిరి♦శైలశిఖరయున్. ౪

ఆ. తా వసించియుండెఁ ♦ దానంతరము వీరుఁ, డైన శతబలియును ♦ నద్రినదన
మావృతమయి దివ్య♦మై యున్నయుత్తర,దిక్కునకుఁ జనఁగ మ♦దిం దలంచె.

క. వినతుండయి హరిపుంగవుఁ, డనుచరులం గూడి వేగ ♦ యరిగెను బ్రాక్ది
క్కున సీతను వెదకఁగ; నవ్వనచరనాయకుఁడు హనుమ ♦ దరదన మలరన్. ౬

క. తారాంగదాదిసహితుం,డై రయమున దక్షిణాశ ♦ నవనిజ వెదకం
గోరి పయనంబుఁ జేసెను, ఘోరంబగు పశ్చిమాశ♦కున్ వారుణికిన్. ౭ 1686

క. హరివర్యుఁడౌ సుషేణుం, డరిగెను నిజసేనఁ గూడి ♦ యర్కసుతుం డి
ట్లు రయంబునఁ గపినాథో,త్కరమును సకలాశలన్ వె♦దకఁబంచి తగన్. ౮

చ. వనచరముఖ్యులం బ్రకట♦పౌరుషశాలుర నిట్లు పంచి నె
మ్మనమున మోదమంది సుఖ♦మండితుఁడై తనరారె; నంత న
వ్వనచరనాథునాజ్ఞఁ గొని ♦ వానరయూథపులెల్ల నవ్వది
క్కును వెదకంగ వేగమునఁ ♦ గోరికలూరఁగఁ బోయి రెల్లరున్. ౯ 1688

సీ. జనకజ నిచటికిఁ ♦ గొనివత్తు మారావణాసురు జము ప్రోలి ♦ కంపువార
మనుచు నార్చుచు మఱి♦యును సంతసంబునఁ బెడబొబ్బలిడుచు నవ్వి♦విక్రమముల

---

1 విక్రమైః స్వనకైర్వైః - అని మూలము. 2 సమస్తాన్ ప్రవిభజ్యాయః - అని మూలము. సమః సర్వత్ర పక్షపాతరహితః - అని వ్యాఖ్య.

వినుతించుకొనుచును ♦ విపులసింహధ్వను లొనరించుచును స్వేచ్ఛ♦గను జెలంగి
పరుగు లెత్తుచు వికృ♦తరవము లొనరించుచును బోయి; రంతట♦ఘనబలమునఁ

తే. బలికె నొక్కఁడు రావణుఁ ♦ డలుకపూని
యునికి వచ్చినఁ జంపెద ♦ నతని నేనె
యనుచు; నేరావణునిఁ జంపి ♦ జనకతనయ
శ్రమమునం గంపమొందెదు ♦ సాధ్వి నిటకు. ౧౧౫ 1689

క. కొనివచ్చెద నిప్పుడె మీ, రనుమానము లేక నిలువుఁ ♦ డంచును నిట నం
చని యొకఁడు పలికె; నేనే, జనకజఁ గొనివచ్చెదన్ ర♦సాతలసీమన్. ౧౨౫

ఆ. వసతి చేసియున్న ♦ బలమున నని పల్కె
నొకఁడు; భూరుహముల ♦ నొక్కరీతిఁ
ద్రుంచివైతు నేను ♦ దొర్లింతుఁ గొండల
నేను ననుచు నొకఁడు ♦ పూని పలికె. ౧౩ 1691

చ. ధరణిఁ బగుల్తు నేననుచు ♦ ధైర్యము మీఱఁగఁ బల్కె నొక్కఁ; డే
నరిగి సముద్రము ల్గలఁత♦నంద నొనర్చెదనంచు నొక్కఁడుం
గరము ప్రగల్భవాక్కులను ♦ గాఢరవంబునఁ బల్కె; నంత నొ
క్కరుఁడనె నొక్కయోజనము ♦ గ్రన్నన దాఁటెద శక్తియొప్పఁగన్. ౧౪

క. శతయోజనములు దాఁటెద, శతయోజన మెంత నాకు ♦ సమధికదూరం
బతిజవమున దాఁటెద నే, నితరులు పొగడంగ ననిరి ♦ యెంతయుఁ బూన్కిన్.

చ. ధరణిని సాగరంబులను ♦ ధాత్రిధరంబులఁ గాననంబులన్
ధరణికిఁ గ్రిందిలోకమునఁ ♦ దద్దయు శక్తిని నడ్డులేక సం
చరణము చేయఁగాఁగలను ♦ శౌర్యము మీఱఁగ నంచుఁ బల్కె నొ
క్కరుఁ; డవు డివ్విధంబున న♦ఖండబలంబుల వానరుల్ కపీ
శ్వరుఁడు వినంగఁ బల్కిరి వి♦భంగపరాక్రమయుక్తులై తగన్. ౧౬౫ 1691

నలువదియైదవ సర్గము సంపూర్ణము

---

౪౬ - వ సర్గము.

సుగ్రీవుఁడు భూమండలజ్ఞానము తనకుఁ గల్గినరీతి రామునితోఁ జెప్పుట.

చ. వనచరముఖ్యు లిట్లురుగ ♦ భాస్కరపుత్రునిఁ గాంచి రాముఁ డి
ట్లనియెను క్షోణిమండలము♦నంతయు నెట్టు లెఱింగితీవు నా
విని కపివర్యుఁ డంత రఘు♦వీరునకుం బ్రణమిల్లి యివ్విధం
బున వచియించె; నోపురుష♦పుంగవ! సర్వమెఱుంగఁ జెప్పెదన్. ౨ 1695

తే. ఆలకింపుము దుందుభి♦యనెడు దనుజ
వరుఁడు మహిషాకృతిని దాల్చి ♦ వచ్చి వాలి
ననికిఁ బిల్వఁగ వాలి యా♦తనిని మలయ
పర్వతగుహాకుఁ దఱిమె; దో♦ర్బలము మెఱయ. ౬ 1696

చ. దనుజుఁడు నబ్బిలంబుఁ జొఱఁ ♦ దానును వాని వధింపఁ దచ్ఛుచేఁ
జనియెను లోని; కంత నను♦జన్ము వినీతుని నన్ను ద్వారసీ
మ నునిచెఁ గాపుగా; నవల ♦ మామకసోదరుఁ డబ్దపూర్తిదై
నను నటనుండి రాకయె పె♦సంగుచు నుండెను దానవేంద్రుతోన్. ౭ 1697

క. బిలమంత రక్తపూరం, బులతో డన్ నిండె దానిఁ ♦ బొడఁగని నేనుం
గలవిలపాటచ్చెరువును, బొలయుట మదిలోనఁ గిశ♦పుంగవున కనిన్. ౮

ఆ. ఏమిసంభవించె♦నో? మాయదక్కను, చేత నను దపగలఁ ♦ జెంది విమఁ
దిన్నవానిపగిది ♦ దీనుఁడనై తి నా, యన్న దెగియెఁ గలన ♦ నన్నబుద్ధి. ౯

క. కలిగె న్నాకంతట; నా, బలశాలి సురారి యందె ♦ పడియుండంగా
వలయును రాఁజాలక యి,మ్ముల మృతిఁగన వలయునన్న♦బుద్ధిని నేనన్. ౧౦

తే. ఆమహాద్వారమునఁ గొండ♦యంత గండ
శిలనమర్చియె గప్పితిఁ ♦ జిత్తమందు
వాలిజీవితమందాశ ♦ వదలి పురికి
వచ్చి తారను రుమను గొ♦ప్పదగు సిరిని. ౧౧ 1701

క. పరమమగు రాజ్యపదమును, బరిగ్రహించితిని సచివ♦వర్యయుతుఁడనై
పురివసియించితి విగత, జ్వరుండనయి; యంత దనుజ♦సత్తము ననిలోన్.

క. తనశక్తిఁ జంపి వాలియు, జనుదెంచెను; నేను నంత ♦ సాధ్వసమున నె
మ్మనమున వడఁకఁగ గౌరవ, మునరాజ్యము నొసఁగితిన్ బ్ర♦భూతనయమునన్.

చ. అతఁడును దుష్టబుద్ధిఁగొని ♦ యాగ్రహమూని ప్రచండశౌర్య ము
ద్ధతియును గ్రాల నింద్రియుని♦తానములెల్లఁ గలంగ నన్నుఁ బం
చతఁ గనఁ జేయఁగాఁ దలఁపఁ♦బాఱితి మంత్రులతోడఁగూడి వే
యతఁడును గోపమూని నను ♦ నారయుచుం జనుదెంచెఁ జంపఁగన్. ౧౧

ఆ. వాలి సాధ్వసంబు♦వలన మంత్రులఁ గూడి, బహువిధంబులైన ♦ వనతటినుల
నగరములను గనుచు ♦ బెగడొంది పాఱితి;, ధరణినెల్ల గొవ్వ♦దంబుకీతి.

తే. అద్దమునఁబోలెఁ గొఱవి చ♦క్రాకృతిగతిఁ
గంటి నేనును వాలియు ♦ వెంటనంటి
వచ్చుచుండంగ వడివడిఁ ♦ బరుగువాఱి
తూర్పునకుఁ బోయి బహువిధ♦ద్రుమవితతుల. ౧౩ 1706

క. ధరణీధరముల నదులను, సరస్సులను గంటి; నట వి♦శాలంబగుచుం

బరఁగుచు గైరికధాతూ, త్కరమండితమైన యుదయ♦ధరణీధరమున్. ౧౪½

క. అనిశం బప్సరసలచే,తను సేవింపంగఁబడుచుఁ ♦ దద్దయు బెడఁగై
కనఁబడు క్షీరసముద్రముఁ, గనినాఁడను; బ్రాక్కునుండి ♦ కడు వేగమునన్.

ఆ. మరలివచ్చుచుండ ♦ మాయన్న నావెంట
నంటి తఱుమ మరలి ♦ యచటినుండి
వింధ్యశైలవృక్ష♦వితతిసంవ్యాప్తమై
చందనద్రుమాళి♦సాంద్రమగుచు. ౧౬½ 1709

క. తనరారు దక్షిణాశకుఁ, జనఁగాఁ బరుగెత్తినాఁడ ♦ సరగున నందుం
గనుపట్టు వృక్షగిరినదు,లను గాంచుచుఁ బోవ నన్న♦లఘువిక్రముఁడై. ౧౭½

క. మాయన్నతఱిమె నేనును, గాయము చేష్టలను దక్కఁ♦గాఁ బడమరకున్
బోయితి నటఁగల తరుసము,దాయము గిరిదేశములను ♦ దగ నస్తాద్రిన్. ౧౯

క. కని యందె యున్ననన్నును, గనలుచు మాయన్న తఱుమఁ♦గా నుత్తరది
క్కునకుం బోయితి నచటితు,హినగిరిమేరుక్షమాధ♦రేంద్రంబులనున్. ౨౦

క. ఉత్తరజలనిధిఁ గంటిన్, జిత్తము పొగులంగ నెచటఁ ♦ జేరిన నతఁడా
యుత్తమతియాచుఁ దఱుమఁగ, నెత్తఱి శరణంబులేక♦యే నుండంగన్. ౨౦½

తే. బుద్ధిసంపన్నుఁడౌ వాయు♦పుత్త్రుఁ డిట్లు
పలికె ననుఁజూచి; కపిరాజ! ♦ యలమతంగ
మౌని యీయాశ్రమంబుల ♦ మండలమును
గూర్చి హరిపతియా వాలిఁ ♦ గోపమూని. ౨౧½ 1714

క. ముని శపియించెను గాదే, వనచరనాథా! యదిప్డు ♦ బాగుగ నాన
మ్మనమునఁ దోఁచినయది; యా, మునిశాపమువలన నుటజ♦మునువాలితగన్.

క. చొచ్చినయెడ నాతనితల, యచ్చుగ శతశకలములుగ ♦ నవనిఁబడుఁగదా
యచ్చట సుఖముగ నుండుద, మిచ్చగ నుద్విగ్నులమయి ♦ యెల్లరమింకన్.

చ. అనవిని యోరఘుప్రవర! ♦ యంతట నేనును ఋశ్యమూకముం
గనఁ జనుదెంచినాఁడఁ గపి♦కాంతుఁడు వాలి మతంగమౌనిభీ
తిని నిట రాకయుండెను; క్షి♦తిప్రవరా! రఘువంశభూషణా!
విను మపుడేను నివ్విధిని ♦ విశ్వము నంతయుఁ గన్నులారఁగన్. ౨౪½ 1717

క. కనినాఁడ నంతటన్ సచి,వనికరమును గూడి మౌని♦వర్యుని శాపం
బున వాలి చొరఁగ నేరని, ఘనగిరి నిద్దానిఁ జేరఁ ♦ గలిగితిఁ దండ్రీ!. ౨౫

నలువదియాఱవ సర్గము సంపూర్ణము.

౪౭ - వ సర్గము.

[illegible]

చ. వనచరనాథు నానతిని ♦ వారిజనేత్రను జూడఁబోయి న
వ్వనచరులెల్ల దిక్కులకుఁ ♦ బంపము లాడుచు వేగఁబోయి యం
త నదుల నద్రికన్నుల ల♦తాగృహకంబుల నెన్నిచేసి నో
ట్లను నగరంబులం బటిను♦లం బొరరాని మహీతలంబులన్. ౧ 1719

క. గిరులను సీతాదేవిని, బరికించుచుఁ గీశసంఘ♦పతియాజ్ఞను వా
నరయూథపులెల్లను భూ,ధరవనకాననములెల్లఁ ♦ దగ వెదకి యటన్. ౩ 1720

*చ. జనకజఁ గాంచుకార్యమునఁ ♦ జాలఁ బ్రయత్నము సల్పియో బిసం
బునఁ బగలంతయున్ వెదకి ♦ భూమిని రాతిరియందు నొక్కచో
టను గుమిగూడుచుండిరి, దృ♦ఢంబుగ విక్రమ మొప్పమంద న
వ్వనచరు లానెలంగలది♦నంబుల సీతను నెల్లతావులన్. ౪ 1721

ఆ. వెదకి రాత్రులందు ♦ వివిధ కుసుమఫల,ములను నెలయున్న వృక్ష♦ములను జేరి
యందుఁ బండుకొనుచు ♦ నవ్వల నరుగుచుఁ, గాంచి కాంచి సీతఁ ♦ గానలేక.

సీ. పయనంబు చేసిన♦పగలు మొదలుకొని నెల నిండునంతకు ♦ నిలువు నిండ
వెదకి నిరాశులై ♦ విభుని యొద్దకు వచ్చి వృత్తాంత మెఱిఁగించి ♦ వేగ మాల్య
వంతమన్ శైలంబు♦చెంతకుఁ బోయిరి; బలశాలి వినతుఁడన్ ♦ ప్లవగవిభుఁడు
సచివులతోఁ గూడి ♦ కపిపతిచెప్పినవిధమునఁ బ్రాక్కున ♦ వెదకి సీతఁ

ఆ. గానకరుగుదెంచెఁ ♦ గపిపతి శతబలి
యుత్తరమున వెదకి ♦ యుర్విపుత్రిఁ
గానకరుగుదెంచెఁ ♦ గపిసైన్యములఁ గూడి;
యంత నా సుషేణుఁ ♦ డధికబలుఁడు. ౮ 1723

క. వనచరులఁ గూడి పడమర, గనుఁగొని మాసంబునిండఁ♦గా సేనలతోఁ
జనుదెంచె నధిపుచెంతకు, జనకజనుం గానకుండ ♦ స్వాంతము దూలన్. ౯

ఆ. వారలెల్లఁ బ్రస్ర♦వణపర్వతంబున, రాముఁ గూడినకపి♦రాజునొద్ద
కరుగుదెంచి మ్రొక్కి ♦ యణఁకువ నిట్లని, రఖిలగిరులఁ గాన♦నాటవులను.

క. జనపదముల నదులను న,వ్వననిధితీరముల నెల్ల♦ధరంగుల సీతాం
బను వెదకితి మీవు వచిం,చిన గుహాలన్ వెదకితిమి వి♦చిత్రగతులతోన్. ౧౧౪

సీ. తీఁగజొంపములతోఁ♦గూడిన మహోత్తరములగు గుల్మంబు♦ల మఱి దుర్గ
మప్రదేశంబుల ♦ మనుజులు చొరరాక విషమంబులైన బృ♦హద్వనస్థలంబు
లను పూన్కి వెదకితి ♦ మనితరసాధ్య ప్రమాణదేహమ్ముల ♦ మలయుచున్న
ప్రాణులఁ గనుమను♦రావణుఁడో? కాఁడో? యని వెదకుచు మృతి ♦ నందఁ జేసి

* విచిత్య దివసం సర్వే-అనిమూలము.

తే. తిమి, మహాబలయుక్తవం♦శమున హనుమ,జనినిఁ గాంచినవాఁడు సు♦సత్త్వశాలి
జనకసుతయున్నదెసకుఁ దా♦జనినవాఁడు,గాన సీతను గాంచి రాఁ♦గలఁడతండె

నలువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౪౮ - వ సర్గము.

హనుమదాదులు దక్షిణమున సీతను వెదకుట.

క. అనిచెప్పి రంత; శ్వసనుని, తనయుఁడు తారాంగదాది♦దర్పోజ్జ్వలకీ
శనిచయయుతుఁడై దక్షిణ,మునకుం జని వానరౌఘ♦ముఖ్య ననుమతిన్. ౧

క. ధరణీస్థలముల వెదకం, బరమాదరుఁ డయ్యె; నతఁడు ♦ వనచరవీరో
త్కరములతో బహుదూర, మ్మరిగి యటన్ వింధ్యగిరిగు♦హాలగహనములన్. ౨

ఆ. పర్వతాగ్రములను ♦ బహుదుర్గమస్థలం,బులను భూరివృక్ష♦ములఁ గొలఁకులఁ
జాలుగాఁ జెలంగు♦క్ష్మారుహప్రతతుల, ఘనతరువుల వెలయు ♦ క్ష్మాధరముల. ౩

క. జనకజ వెదకిరి; వీర్యం,బునఁ దగు నక్కపులు యామ్య♦మున నెల్లెడలం
గనినను జనకనరేంద్రుని, తనయయుఁ గనరాకపోయె ♦ ధారణి నెందున్. ౪

చ. ఫలముల మూలపర్ణముల ♦ భక్షణముం దమిమీఱఁ జేయుచున్
బలము చెలంగఁ బట్టుదల ♦ వర్ధిలుచుండఁగ దుష్ప్రధర్షులై
యిలసుత నట్టె చూచుచు న♦హీనజవంబునఁ బోవుచున్ మహీ
స్థలముల నందునందును ని♦తాంతము కష్టముపోవ నిల్చుచున్. ౫ 1732

సీ. చనుచుండి రావింధ్య♦శైలప్రదేశంబు బహుగుహావళులును ♦ గహనములును
గలయది కాన న♦క్కడఁ బరికించుట కష్టతరంబగు ♦ క్ష్మాస్థలమది
జనశూన్యమగుచు ని♦ర్జలమయి గహనమై కనఁగ గగుర్పాటు ♦ గలుగఁజేయు
చును నొప్పు; వనచర♦శూరులందఱు దాని విడిచియట్టివె యగు♦విపినములను

తే. వెదకి మిక్కిలి యలసట ♦ గదురఁ గుంది
యల్లెఁ జొరరాని మఱియొక♦యడవి నెందు
భయము నొందనివారౌట ♦ బరవసమునఁ
జొచ్చి; రాదేశమునఁ దరు♦స్తోమమెల్ల. ౬ 1733

క. ఫలరహితంబయి పుష్పం,బులు లేకయె పర్ణహీన♦ముగ నొప్పును నం
దలినదులు సర్వకాలము, జలహీనము లగుచునుండు♦సైకత మొప్పన్. ౭

క. మూలమ్ములు లభియించుట, చాలఁగఁ గష్టంబు మహిష♦సామజమృగశా
ర్దూలము లుండవు పక్షుల,జాలము గనరాదు, వన్య♦జంతువు లెవియున్. ౮

క. కనరావు లలితతరువులు, కనఁబడ వోషధులు లతలు♦గాని పొదలునున్
గనఁబడ వందలి సరసులు, ననిశము స్థలములకునెల్ల ♦ నాకరములగున్. ౧౦

తే. మెట్టదామర లవ్వియు ♦ మిగులఁ బూచి
వాసనలు నెల్లచోఁ బర్వఁ ♦ బక్షములును
జక్కఁగా నొప్పఁ సాధుస్పృ♦శ్యంబులగుచు
నుండుఁ దమ్మికొలకు లెల్ల నం♦దుండ నెపుడు. ౧౧ 1737

చ. మునిపతి కందునామకుఁడు ♦ ఘోరతపోధనుఁ డుగ్రకోపి మా
నినిచయసత్తముం డొకఁడు ♦ నిల్చి యటం దపమాచరించు న
య్యనఘుఁడు సూనృతవ్రతుఁ డ♦హార్యమహాత్తరసత్ప్రభావుఁడై
తనయుఁ దదీయపుత్రకుఁడు ♦ తద్వనమం దొకనాఁడు స్వేచ్ఛగాన్. ౧౨

క. తిరుగుచుఁ బదాఱుసంవత్సరముల ప్రాయమున నొప్పి ♦ దైవగతిన్ వే
మరణించెఁ బుత్రస్మృతి క, య్యరణ్యమునఁ గోపమూనె ♦ నమ్మునిపతియున్.

చ. నిరతము ధర్మచిత్తుఁడయి ♦ నిశ్చరయోగము సూను నాతఁ డా
తరుణమునన్ శపించెను బ♦తత్త్రులకేని మృగాళికేని యె
వ్వరికిని గాని యయ్యడవి ♦ వాసము చేయ ననర్హమై పనుం
ధరఁ దగునంచుఁ గ్రోధమునఁ ♦ దాళఁగలేకయె నత్వరంబుగన్; ౧౪ 1740

చ. వనచరవీరు లందఱును ♦ బర్వతమందు గుహావళిం దగన్
జనతతి శూన్యమై తగు వి♦శాలవనంబుల నేఱ్లు పుట్టుచో
ట్లను బలువూన్కిమై వెదకి ♦ లక్ష్మిసమానను సీతఁ గానమిన్
మనములఁ గుందుచున్ సతము ♦ మర్కటనాథహితైషు లాటచేన్. ౧౫

ఆ. తిరిగి తిరిగి చాల ♦ దీనతఁ గని మఱి, యెల్లచోట్ల వెదకి ♦ యెందు సీత
నపహరించినట్టి ♦ యలరావణునిఁ గాని, క్షోణితనయఁ గాని ♦ చూడరైరి.

చ. వనచరులంత ధైర్యమున ♦ వారనివూన్కి లతాళిగుల్మముల్
ఘనభయదంబులై వెలయ♦గాఁ గనుపట్టు మఱొక్కభాగముం
గని యటఁ జొచ్చి క్రూరతర♦కష్టసురౌఘవిరోధి నిర్భయున్
దనుజుని నొక్కనిం గనిరి ♦ ధాత్రిధరంబన నొప్పువానినిన్. ౧౭ 1743

క. పెనుభీతి గలుగఁజేసెడు, దనుజుని నాతనినిఁ జూచి ♦ దట్టులఁ దగఁ గ
ట్టి నిలిచి రందఱు యుద్ధం, బున కాతఁడు పర్వతములఁ ♦ బోలినకవులన్. ౧౮

క. కని బల మలరఁగ నిట్లని, యెను జచ్చితి రిదిగో మీర♦లెల్ల ననియె; న
ద్దనుజుం డంతటఁ గ్రోధం, బునఁ బిడికిలి పట్టుకొనుచుఁ ♦ బోయెఁ బయిఁ బడన్.

క. దనుజుఁడు పైఁ బడవచ్చుటఁ, గని వాలిజుఁ డంగదుండు ♦ కఱకుదనుజు నా
తని రావణుఁగాఁ దలఁచుచుఁ, దనకరతలమునను జఱచె ♦ దర్పము పొంగన్.

క. సురవైరి యాతఁ డంగద, కరతలహతుఁడౌచు రక్త♦కణములు నోటం
గరము వెడలంగ నిలఁబడె, ధరణీధర మూర్విఁ బడువి♦ధంబున నంతన్. ౨౧

చ. దనుజుఁడు మృత్యువుం గనిన ♦ దర్పజయంబులఁ జెన్నుమీఱున
వ్వనచరు లాతఁడే దనుజ♦వర్యుఁడు రావణుఁడౌనటంచు న
జ్జనకజ యందెయుండునని ♦ సంతస మందుచు నాగుహాంగణం
బునఁ బలుభంగులన్ వెదకఁ ♦ బూనిరి కాంక్షలు పెంపుమీఱఁగన్. ౨౩

చ. వనమున నెల్లెడన్ వెదకి ♦ వారక తద్గిరిచెంతనున్న యిం
కనొకభయంకరాద్రిగుహఁ ♦ గాంచి తదంతరమందుఁ జొచ్చి; యం
దును గలయంగఁ జూచినను ♦ దోయరుహానన సీత యుండమిన్
వనటలఁ గుంది స్వాంతములఁ ♦ బాయనిదీనత నిర్జనస్థలం
బున నొకచోటఁ జేరి రురు♦భూరుహమూలమునందు నందఱున్. ౨౪ 1749

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - వ సర్గము.

హనుమంతుఁడు పెక్కుచోట్ల వెదకుట.

[1]చ. వనచరనాథపుత్త్రుఁడును ♦ ప్రాజ్ఞుఁడునై తగు నంగదుండు చ
య్యన వనరాజిలో వెదకి ♦ యంగము శ్రాంతిని బొంద నంతటన్
వనచరులం గనుంగొనుచు ♦ వారల నూఱడఁజెందఁజేసి యి
ట్లనియె; వనంబులన్ గిరుల ♦ నట్టె నదీతటసీమలం దొగిన్. ౧౫ 1750

సీ. దుర్గమగహనమం♦దును బిలంబులఁ గొండగుహలను జనకుని♦కూర్మితనయఁ
జక్కఁగ వెదకితి; ♦ మిక్కడ నక్కడ జానకిగాని, యా♦సాధ్విదివిజ
కన్యకఁ బోలుచ♦క్కనిరాజపుత్త్రిని హరియించినట్టి య♦య్యసురఁగాని
కనరాకపోయిరి; ♦ కాలంబు చాలఁగాఁ గడచె; సుగ్రీవుఁడో ♦ కఠినశాస
తే. నుఁడుగదా శ్రద్ధఁబూని మీ♦రుడుగకెల్ల
తావులం దగ వెదకుఁడు; ♦ [2]తంద్రిఁగాని
శోకమునుగాని పొంచక ♦ పొరిది పైనఁ
బడెడు నిద్రను బొందక ♦ పుడమితనయ. ౪౫ 1751

క. కనఁదగువెరవున వెదకం, జను; వినుకుం గనమి మదిని ♦ స్థైర్యము గనియుం
ట నిరతముత్సాహంబును, గనుటయు నివి కార్యసిద్ధిఁ ♦ గలుగంజేయున్. ౫౫

క. అని పెద్దలు వచియించిరి;, కనుకనె యిటు పల్కినాఁడఁ ♦ గడుదుర్గమమా
వనమున నిటవెదకుం డో, వనచరులారా! బలాభి♦వర్ధితు లగుచున్. ౬ 1753

తే. అలసటల మాని మరల న♦య్యడవినెల్లఁ
గార్య మొనరించుచుండఁ ద♦త్కార్యఫల మ

---

1 సమాశ్వస్య శనై ర్వచః-అనిమూ. 2 తంద్రి=అలసట.

వశ్యముం గల్గు మంపుట ♦ వసుధఁ గాన
బడుచునున్నది; నిశ్చేష్ట♦నపుడు దిడిచి. ౭. 1754

క. అంకజుమిటు నిదిరించుట, యుం గన గిరి నాశ కారిక ♦ మొగసాఁ బూనం
గం దగు సుగ్రీవుఁడు క్రుద్ధ, నండును దండింపుఁ జెడి దయుండౌకేశిర్.

క. మనకుం బలియుం గావున, దనదరసతి రతనిరిం ప్ర♦భావనుహితుఁడై
ఘనబలుఁడౌ రఘుపతికిన్, మనము భయుంపబలయు గ♦ను ప్రసిద్ధములన్.

చ. వనచరులారా! మీరు హిత♦భావముగం గని విన్నవిప్పితిన్
గనుక మదుక్తియే హితము♦గాఁగనె మీకును దోఁచెనేని దా
నినె మొనరింపుఁ డెల్లరకు ♦ నిక్కముగా హితమైన కార్యముం
డిన నది చెప్పఁడం దనిరొ ♦ రీతిని నంగదుఁ డిల్లు నల్కఁగన్. ౧౨ 1757

[1]క. విని గంధమాదనుఁడు నప్పుడి క్రమచేఁ జెప్పరాని♦పిడ నలయుచుం
డినరతమున నప్పుడు వనమున నిల్లిరియొఁ; గీర♦నుత్తముఁ డిచటన్. ౧౩

సీ. మనకెల్ల హితవాక్య♦మును జెప్పె నిది యుక్తమాపరకార్యమునకుఁ♦గాననల్లి
కావింపుఁ డద్రులఁ ♦ గందరంబుల బిలంబుల జనపదహిత♦ములకువనులఁ
బ్రస్రవణంబులఁ ♦ బరమాదరంబున వెదకుదము మరల; ♦ విభుఁడు మనకు
నాజ్ఞ చేసినరీతి ♦ నంతట మీరెల్లఁ జేరి దుర్గమములగు♦భూరిశైల

ఆ. దుర్గమస్థలములఁ ♦ దోడనె వెదకుద, మనిరొ; గాఢబలము ♦ లబరు వాన
రాళి యంత లేచి ♦ యామ్యదిక్కున వింధ్య, కాననాళి వెదకఁ♦గాఁ గడఁగిరి.

చ. జనకజఁ గాంచుకాంక్షలను ♦ శారదమేఘసమానమై దరీ
ఘనతరకూటయుక్తమును ♦ క్రాలెడు రాజతభాగ మొక్కచోఁ
[2]గని వెస నెక్కి యందొకటఁ ♦ గన్పడు క్రోధనంబు నప్తప
ర్ణనికరరాజితంబగు న♦రణ్యముఁ గాంచి కుతూహలంబునన్. ౧౬ 1760

ఆ. వెదకి రంత మిగుల ♦ విక్రమశాలురై, వారలగ్రభాగ ♦ మారసి కడు
శ్రాంతి నొంది రాము♦సాధ్విని వైదేహిఁ, గానరైరి పూన్కి♦గలిగి యుపల.

సీ. బహుకందరమగు త♦త్పర్వతమందెల్ల వెదకి క్రిందికి వచ్చి ♦ విపులకష్ట
మునఁ బ్రజ్ఞ దప్పి యెం♦దును సీతఁ గానమి; నటనుండి వారెల్ల ♦ నవనికి దిగి
యించుక యందుండి♦సంచరించుచు నొకతరుమూలమును జేరి♦వరుఁగ నందుఁ
గొంతకష్టము దీర్చు♦కొని ముహూర్తంబందు నుండి దక్షిణమున♦నుర్వితనయ

తే. వెదకఁ బూనిరి కపిసంఘ♦వీరులైన
హనుమదాదులు పయనమై ♦ యాగిరీంద్ర

[1] ఉవాచావ్యక్తయా వాచా పిపాసాశ్రమఖిన్నయా - అనిమూలము. 2 తత్ర క్రౌంచవనం రమ్యం సప్తపర్ణవనానిచ-అనిమూలము.

మును మొదటనుండి యెల్లెడ♦లను వెదకఁగఁ
బూని తిరిగిరి రాజాజ్ఞఁ ♦ బూని యపుడు. ౨౨ 1762

నలువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

హనుమదాదులు స్వయంప్రభను జూచుట.

చ హనుమయు వాలిపుత్త్రుఁడగు♦నంగదుఁ దారుని గూడి వింధ్యభూ
ధ్రనిఖిలకందరంబుల ను♦దారవనంబుల జానకీసతిన్
గనుఁగొనువేడ్కతో వెదకె; ♦ గాఢరయంబున సింహముల్ పులుల్
గనఁబడ దుర్గమంబులయి ♦ కన్పడుభాగములన్ శిలావళిన్. ౧౺ 1763

*క. పెనుసెలయేళ్లను నదులను, జనకసుతన్ వెదకి యంత ♦ శైలంబునఁ గో
టిని దక్షిణపశ్చిమమును, గననేగిరి నియమితమగు ♦ కాలం బెల్లన్. ౨౺ 1764

క. వారికి గడచెను; నచ్చట, ధారణి కాననగుహావి♦తాననిబిడమహా
టారయఁగ దురన్వేషం, బై రహితజనౌఘమగుచు ♦ నతిభయదంబౌ. ౩౺

చ. హనుమయు వానరావళిని ♦ నంతటఁ జేరువనుండ నిల్పి త
ద్వనమున నంచఅంగలిసి ♦ బాగుగ నెల్లెడఁ జూచెఁ దాను నం
త నతనివెంట వింధ్యగిరి ♦ దారుణకందరముఖ్యసీమలన్
గనుఁగొని రా గజుండు కపి♦కాంతుఁడు గాఁ దగు నాగవాతుఁడున్. ౪౺

సీ. గవయ, శరభులును ♦ గంధమాదనసుషేణులును మైందద్వివి♦దులును నలుఁడు
జాంబవదంగదుల్ ♦ చారురూపుండగు తారుఁడు శైలవి♦తానయుక్త
ములగు భాగంబులఁ ♦ గలయంగ వెదకుచు యామ్యదిగ్భాగంబు♦లందు వెదకు
చును బోయిగురుబిలం♦బునుగాంచిరొకచోట; క్షుత్పిపాసలఁ జాలఁ♦గుందివార
తే. లలసటలఁజెంది త్రాగ స♦లిలములకయి
తిరుగుచుండఁగ బిలమొండు ♦ పరఁగె నందు
ఋక్షబిలమన మయునిచే ♦ రక్షితంబు
దుర్గమము పృథుతరముగఁ ♦ దోఁచునదియు. ౮ 1767

క. లతలును వృక్షములును సంగతములుగా దానినిండఁ ♦ గప్పి వెలయును
న్నతములుగఁ గానఁబడియెన్, నతత మ్మందుండి క్రౌంచ♦సారసహంసల్. ౯

ఆ చక్రవాకములును ♦ సలిలంబులం దోఁగి
సరసిజముల రేణు♦సమితితోడ
నరుణములయి వెలయు ♦ నంగములను గల్గి
బయలు వెడలుచుండె ♦ బయలఁ జనఁగ. ౯౺ 1769

---

* ఆనేరు స్తస్య శైలస్య కోటిం దక్షిణపశ్చిమామ్-అనిఘూలము.

చ. వనచరపుంగవుల్ రుచిర♦వాసన లొప్పఁగ దుర్గమంబుగాఁ
గనఁబడుచున్న యాబిలముఁ♦ గాంచి ముదంబున విస్మయంబులం
గనిరి; మహోగ్రతాపములఁ♦ గాంచి జలంబుల మీఁదియున్నచో
వని మొదలైన వానరులు♦ వస్త్రతృష్ణగావళి నిండియుండఁగన్. ౧౧ 1770

క. బలినిలయము పట్లు మూఁడన్, వెలయుచు దుర్గమగుచు♦ నీరని మిగులన్
గలుగం జేయుచుఁ జేరఁగ, వలనుపడని యుబ్బిలమును♦ బహువిధతరులన్.

క. కనియిది పాతాళంబో!, దనుజుల మాయయొ! యటంచుఁ♦ దగుఁగుదురున్ శం
కను బొందుచుఁ బోయిరి చెంతను జేరఁగ; నంతఁ బవన♦తనయుఁడు మిగులన్.

క. గిరికూటప్రతిమంబగు, శరీరమున గహనవసతి♦నరమార్గములం
బరిచయము గల్గి పొందితిఁ, బరఁగినవాఁడౌటఁ బలికె♦ వనచరుల కటన్.

మ. మనమెల్లన్ శమనాశ నెల్లెడల నా♦శ్లాఘ్యక్రియం గాంచు వే
ద్కను శైలవ్రజదుర్గమంబులగు మా♦ర్గస్తోమమెల్లన్ దగన్
ఘనయత్నంబునఁ గాంచినార మెచటం♦ గంజాక్షిం గానరే
వనటన్ మిక్కిలి బొందినారు; మిచటన్♦ భాసిల్లు నీసన్మహాన్. ౧౪ 1774

క. మనభాగ్యంబునఁ గంటిమి, కనుఁడీ యిందుండి హంస♦గణసారసముల్
ఘనచక్రక్రౌంచంబులు, [1]వనములలో మునిఁగి వెడలి♦వచ్చెడుఁ జుండీ. ౧౫

చ. తరువులు దీనిద్వారమున♦ దట్టముగాఁ గడునుందరంబుగాఁ
బరఁగెడు నిశ్చయం బిచట♦ వారిపరిపూర్ణముగాఁ జెలంగి నుం
డరమగు కూపమొండెను ప్ర♦దంబయినం బరికింపనౌను; నా
హరిహరులెల్ల నట్లు పవ♦నాత్మజుఁ డాడిన నాలకించుచున్. ౧౬ 1776

[2]సీ. దానిఁ జొచ్చిరి మహా♦ తరమగు బిలమది చంద్రసూర్యులప్రకా♦శంబె లేక
భయదమై గగ్గుర♦పాటుఁ బుట్టించుచు నంధకారావృత♦మై చెలంగఁ
గాంచిరి వారెల్లఁ; ♦ గడఁగి సింహంబులు బహువిధమృగపక్షి♦వారములును
వెడలిరాఁ గాంచుచు ♦ విపులాంధకారావృతంబగు ఘూరికం♦దరము దానిఁ

తే. జొచ్చి రయ్యెడ వారిచ♦క్షువున్న లేని
పౌరుషముగాని సుప్రభా♦వంబుగాని
గానఁబడదయ్యె వాయువు♦కైన నాటి
లంధకారంబునం బడి♦ యనవల నిచట ౧౭ 1777

క. తిరిగిరి; కపికుంజరు లా, గిరిన్ వేగమునఁ బోయి♦ కాంచిరి తేజ
స్స్ఫురణముఁ దొప్పి నుండర, తరమగు దేశమును నొకటఁ♦ దమకము లలరన్.

క. పలువిధములైన వృక్షం, బులతో దుర్గమముగాఁగఁ♦ బొలుపారెడు నా

1 వనములలో=నీటిలో. 2 న తేషాం సజ్జతే చక్షుర్న తేజో న పరాక్రమః, నాప్యోరపి గతి
స్తేషాం దృష్టిస్తమసి వర్తతే-అనిమూ.

బిలమున నొక్కరినొక్కరు, కలఁగుచుఁ బట్టుకొని యంధ♦కారమునందున్.

తే. యోజనం బొండు చనిరి య♦త్యుగ్రమగు పి
పాసచేఁ దొట్రుపాటొంది ♦ పయిసుఁ గోరి
సంజ్ఞ దప్పియు వార ల♦శ్రద్ధఁగొనక
కొంతకాలము చనిరి త♦త్కుహరమందు. ౨౨౪ 1780

తే. అలసి సొలసి ముఖంబుల♦యందు దైన్య
మంకురింపఁగ జీవిత♦మందు నాశ
విడిచి యంతటఁ గాంచిరి ♦ వెలుఁగు నంత
విగతతిమిరము శుభమునై ♦ వెలయుచోట. ౨౩౪ 1781

క. హరివరులు చేరి హుతవహు, కరణిన్ దీపించు వృక్ష♦గణముల వరక
ర్బురమయముల సాలంబుల, సురపొన్నలఁ దాలముల న♦శోకతరువులన్.

తే. చంద్రలను నాగకేసర♦చంపకములఁ
గుసుమితములైన కొండగోఁ♦గులను గాంచి;
రందుఁ జిత్రంబులయి సువ♦ర్ణాకృతిఁదగు
పూలగుత్తుల నెఱ్ఱచి♦వుళ్ల మఱియు. ౨౫౪ 1783

తే. మంచి శేఖరములను న♦భ్యంచితంబు
లైన లతలను బొల్పారి ♦ హాటకాభ
రణములే పండ్లుగాఁగఁ ద♦రుణరవిరుచు
లవలె వెలుఁగొందుచును సువి♦లాసములను. ౨౬ 1784

సీసమాలిక:—

రంజిల్లి వైడూర్య♦రత్నవేదికలచేఁ గ్రాలుచు నిజరూప♦కాంతి నలరు
రజతవృక్షంబుల ♦ రమణఁ గాంచిరి; నీలవైడూర్యవర్ణముల్ ♦ వఱలఁ బతగ
సహితంబులయి బాల ♦ సరసిజబాంధవ సన్నిభభూరికాం♦చనసరోజ
సంవృతమ్ములయిన ♦ సరసిజలతలను స్వర్ణమత్స్యంబుల ♦ స్వర్ణకచ్ఛ
పములను నిర్మలాం♦భస్సుల నలరారు కొలఁకులఁ గనిరి క♦పులు మఱియును;
గనకగవాక్షము♦క్తాజాలవిలసితములగు విమానౌఘ♦ములను గనక
రజతమయంబుల; ♦ రమ్యసువర్ణరజతమయభౌమముల్ ♦ చాల వెలయ
వైడూర్యమణులచే ♦ భాసిల్లుచున్న గృహంబుల నెల్లెడ ♦ హరులు గనిరి;
పుష్పఫలంబులఁ ♦ బొదలి ప్రవాళంబులను బోలువృక్షంబు♦లను సువర్ణ
షట్పదంబుల మఱి ♦ చారుమధువులను మణికాంచనవిచిత్ర♦మహితశయ్య
లను నాసనంబులఁ ♦ గని రుత్తమములగు యానంబులను వార♦లంత నచటఁ
గాంచనరాజత♦కాంస్యపాత్రచయంబులను దివ్యచందన♦మును నగరువు
లను శుద్ధరుచ్యమూ♦లఫలంబులను, నుత్తమములగు పానక♦మహితమధువు
లను దివ్యవస్త్రంబు♦లను, జిత్రకంబళములను శ్రేష్ఠాజినం♦బులను, దీప్త

మహనీయాలికరాగ ♦ మగు తెల్లపుటంపదనంబులను గ♦ప్పుచును బ్రోక
గాఁ బడియుండఁగ ♦ గాంచిరి: పద్మకోశములు ♦ యుద్దీపిత గుహాను
గముండెమియుంబోయి ♦ వెలి దొరఁగిరి వెంట నామయము నాద♦సీరలను మ
హాజనంబులఁ గట్టి ♦ యతివియతాహారయై తేజము ప్పుంగ ♦ దపంబునము
గావించుచుండెను; ♦ గపులెల్ల నామెను గని భీతిచెందుచు ♦ మనములందు
విస్మయంబును బొంది ♦ వెలఁదికి దవ్వుగా నిలిచియుండిరి ♦ దాని యిట్లనియెను

తే. పలికె నెవ్వతవో నీవు ♦ చెలువ దేవరి
యగునో! యని ప్రశ్నచేసె; ♦ నా♦హనుమ కేక
మాకృతిం బొల్చి యున్న సా♦ష్టాంగముగ న
మస్కరించి వయంబున ♦ మరియుఁ బలికె. ౫౦ 1755

క. వనితా! నీ వెవ్వతవో!, ఘనతనుప్రభా విరాజితంబు ♦ గనుచీయమున
స్తుతికర మియ్యది దేవరిదో, వినుపింపుము చేకుయ్యో ♦ వినఁగన్ మాకున్. ౫౧

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము

ఋక్షబిలవృత్తాంతము స్వయంప్రభ హనుమంతునకు చెప్పుట.

క. అనియిట్లు పలికి తాపసి, తనయందు మహాజనము ♦ దరియించి తేజ
స్సును జేయు మహాభాగను, వనితామణి ధర్మనిష్ఠ ♦ వదలె హనుమదాంత్. ౧ 1757

క. కని పలికె మారుతియు నిల్లని, వనచరులము మేము వెతల♦బడలును ద్రుప్పి
డను బొంది దప్పి నుండఁగ, గని యిట సలిలంబు లుండు♦గలవను నాశన్. ౨

తే. విన్ననవనమున ముందును ♦ వెనుకఁ జూడ
కంధకారావృతంబగు♦నట్టి యీబి
లమ్ము జొచ్చితి; మేము దా♦హమ్ము గొనుకె
పెనుబిలము దీనిఁ జొచ్చితి ♦ మనఘచిత్త. ౩ 1789

క. ఇందలి యద్భుతవస్తువు,లందు నగఁ గని యేమి యని క♦లవిలపడుచున్
డెందముల నేమితోఁచమి, నిందే యిటులున్నవార ♦ మింతీ! స్వర్ణముల్. ౪

చ. తరుణసరోజబాంధవుని♦తంబున వెలైడు నీసువర్ణభూ
మిరుహవితానముల్ శుచిత ♦ మిక్కిలి యొప్పి మనోహరంబుగాఁ
బరఁగెడు మూలముల్ సుఫల♦వారము లెయ్యవి, స్వర్ణరూపతం
గరము వెలింగ యభ్రగతిఁ ♦ గ్రాలువిమానము లివ్వి యేరివో.. ౫ 1791

చ. కనకగవాక్షముల్ మణిని♦కాయములుం దనరార వెండితో
ననుపమరీతిఁ జేయఁబడి♦నట్టి గృహావళు లివ్వి యేరివో!

వనితరో! చారుపుష్పముల ♦ భాసిలి సత్ఫలముల్ చెలంగఁ జ
క్కని పెనువాసనల్ పొలయఁ♦గాఁ బరిశుద్ధములై తనర్చు నీ
కనకమహీరుహంబులు త♦గన్ బ్రభవిల్లెను దేవశక్తిచేన్. ౯౪ 1792

ఆ. విమలజలములందు ♦ నెలసె నెవ్వని ప్రభా,వమున స్వర్ణపద్మ♦వార మిద్ది;
కనకమత్స్యములును ♦ గనకకూర్మంబులు, సంచరించెడు నివి ♦ సాధ్వి! యెట్లు.

క. తెలియవు మాకీవిషయం,బులు గావున నివ్వియెట్లు ♦ పొలుచు? స్వశక్తిం
గలిగినవో? మఱి యెవ్వరి, యలఘుతపోబలమువలన ♦ నలరారెడునో?. ౭౪

క. ఉన్నది యున్నట్లుగ నో,సన్నుతచరితా! వచించి ♦ స్వాంతంబులయం
దున్న ఘనసంశయంబులఁ, గ్రన్ననఁ దీర్పుమని పల్కఁ♦గా విని యంతన్.

తే. సర్వభూతహితైషిణి ♦ సాధ్వి ధర్మ
చారిణియునైన యానారి ♦ సకలకపులఁ
గాంచి హనుమంతునిం గూర్చి ♦ కరుణఁ బలికె;
మహితతేజుండు దానవ♦మండనుండు. ౧౦ 1796

ఆ. మాయయందు నేర్పు ♦ మహిఁ బ్రవర్తిల్లఁగా
నలరు మయుఁడు తనమ♦హావిచిత్ర
శక్తి నిందునుండి ♦ స్వర్ణవనము దీని
వెలయఁజేసె మఱియు ♦ లలితరీతి. ౧౦౪ 1797

క. కనకమయోత్తమభవనం,బును దీనిం గల్గఁజేసి ♦ పొగడొందినయా
దనుజుండె విశ్వకర్మగ, దనుజులకయి యుండెఁ గపిప♦తంసమ! యతఁడే. ౧౧౪

*సీ. ఈమహావనమున♦నే పెక్కువేలేండ్లు నిలిచి తపోనిష్ఠ ♦ నియతి జరపి
శుక్రప్రణీతమై ♦ శోభిలు శిల్పశాస్త్రంబెల్లఁ దనదగు♦ధనముగాఁగ
బ్రహ్మవలనఁ దగ ♦ వరమును బొందెఁ జూ! యంత మాయాబల♦మలరుచుండ
సకలకామసుఖాళి ♦ సంతృప్తిగాఁ బొంది యిమ్మహావనమున ♦ నెలమినుండి
కొంతకాలము చాలఁ♦గోర్కెలఁ నొందుచు నివసించియుండె; దా♦నవవిభుండు

తే. హేమయను నచ్చరంగాంచి ♦ యింతియందుఁ
గామపరతంత్రుఁడై కూడి ♦ కడు సుఖములఁ
బడయుచుండుటఁ గని జగ♦త్పతి పురంద
రుఁడును వజ్రంబుఁ గొని కోప♦మడరఁ బూన్కి. ౧౮౪ 1799

క. దనుజేంద్రుమయునిఁ గొట్టెను;, జనె నాతం డిచటువాసి ♦ సరసిజజని యీ
కనకవనంబును, గనకభ,వనమును జిరభోగ్యదివ్య♦వస్తుచయంబున్. ౧౯ 1800

ఆ. హేమకొసఁగె; నోక♦పీశ్వర! మేరుసా,వర్ణితనయ నేను ♦ వనమున నిట
నిలిచి హేమవియగు ♦ నిర్మలసౌధాది,కముల నెల్లఁ బూన్కిఁ ♦ గాచుచుందు.

---

* పితామహా ద్వరం లేభే సర్వ మౌశనసం ధనమ్-అనిమూలము.

క. నేను స్వయంప్రభ యనఁగా, బూనిక విఖ్యాతిఁ గాంచు♦దానను; నాకా
నాటి మహిమలెఱుఁగుదు, దాని చెలికత్తియనై ♦ సతతము సేవా. ౧౭ 1802

క. మీరు కుతూహలతీవ్రంబున వారంచు యిందు వచ్చి ♦ వాలఁటి యిది మీ
రెప్పుడు నాకుఁ గారణ మేమి, వనమున కీవెంటఁబడి ♦ వనమును సతముల్. ౧౮

ఆ. కాచుచున్నదానఁ; ♦ గార్య మెయ్యదానికి, గోరి యేఁగుదెంచి ♦ మీరు వనుల
వెదకుచున్నవారు? ♦ వికటదుర్గమమగు, నీ వనమును గడచి ♦ యెట్లు మీరు.

క. తినఁదగు ఫలమూలంబులఁ, దిని జలములఁ ద్రావి తృప్తి♦దీర సమస్తం
బును నాకుఁ జెప్పవలయును, ననుపమగుణశౌర్యవార♦వారికులనాథా! ౧౯,

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

—స్వయంప్రభ హనుమ తమవృత్తాంతమును జెప్పుట.—

క. అని మఱియు ధర్మచారిణి, మునినియమ తపోయుక్త యగు ♦ మును కపిముఖ్యం
గని విక్రమశాలుర నా, వనచరులం బలికె లలిత♦వాక్యము లలరన్. ౧ 1806

క. ఫలముల భక్షించుట మీ, యలయిక తీరంబైన ♦ దే దయముగ నిచ్చో ని
ర్మలతావనవృత్తాంతముఁ, దెలుపుఁడు నేఁ దెలియఁగోరి♦తిని కపులారా! ౨

చ. అనవిని వాయుసూనుఁ డవు♦డార్జవ మొప్పఁగఁ గానకేగుదెం
చిన తమ వార్త నివ్విధి వ♦చింపఁగఁ బూనె యథాక్రమంబుగా,
వనితరో! సర్వలోకపరి♦పాలకుఁడై వరుణామరేంద్రము
ఖ్యనిఖిలలోకపాలసమ♦తాంచితుఁడై సిరిమొప్పుచుండఁగన్. ౩ 1808

తే. దశరథాహ్వయరాజసం♦దనుఁడు నగుచు
నలరు రాముఁడు లక్ష్మణుం♦డను ననుజుని
దారయగు సీతనుం గూడి ♦ దండకావ
నమునకున్ వచ్చె; నాతని♦తరుణిమణిని. ౪ 1809

క. బలిమి జనస్థానంబున, ఖలుఁడగు రావణుఁడు దాను ♦ గైకొని చనియెన్
అలరామునకు సఖుండును, బలవంతుఁడు వానరౌఘ♦పతి రవిసుతుఁడున్.

తే. ఐన సుగ్రీవుఁ డిట్లు మ♦మ్మంపఁజ నిట
మునిపతి యగస్త్యుఁడున్న ది♦క్కున యముండు
పాలనము చేయునదియునై ♦ పరఁగు నిచటి
రాము వెదకంగఁ బనిచె న♦య్యుదవ నతఁడు. ౬ 1811

క. ఘోరరాక్షసుల పంగప, విరాధుల వీరినెల్ల ♦ వీక్షించి తగన్
ధారుణితనయను ఖలుఁడగు, నా రావణుఁ గామరూపు ♦ నరయం దనుచున్.

క. అనఁగ మునుకీర్తిఁగ మహాత్మజ్ఞను జేసెన్; మేము నెల్ల♦శమను దిశను నె
న్నగముఁ గొని క్రుక్కఁ దగఁ, గనుఁగొంటిమి తిరిగి తిరిగి ♦ కాయము లలసెన్.

సీ. అంకలిఁ గొని ఘోర♦హామునఁ గాంచి యుద్దాని మూలముం జేరితి ♦ మోలినంత
మేమెల్ల నెల్లెల ♦ నేమములఁ బోవంగ ఘ్రాణపరాయణ♦త్వము వహించి
చింతాక్షవనమునఁ♦చిత్తులమై నిటఁ గానకుంటిమి; నలుఁ♦గడల దృష్టి
సారించి మాకు గం♦భీరబిలంబొండు కనఁబడె లతలచే ♦ క్ష్మారుహముల

తే. చేతఁ గప్పఁగఁబడి పెను♦చీఁకటులను
గ్రమ్ముకొనియుండె నందుండి ♦ క్రౌంచ సలిల
ములను నడిపినపక్షు లం♦చలును గోక
వంకలును సారసంబులు ♦ వెడలవచ్చె. ౧౨ 1814

క. జలముల నెల్లను బకుఁ, బులను విడుచ్చుచును వేగ ♦ పోయెను; వానిం
గలయం గని చక్కనిదా, బిలము ప్రవేశింత మనుచు ♦ వీరికి నేనే. ౧౨

క. హితముపదేశించితిఁ బ్రక్షీతతులో జలపిపాసితములయి ♦ చెచ్చెరఁ జనుచెం
చి తగ జలముం ద్రావ నిం తనుపతియుం గల్గినది నాకు ♦ మాన్యచరిత్రా!. ౧౩

తే. స్వామికార్యంబునందు ని♦శ్చలప్రవృత్తి
గలుగుటం జేసి త్వరగ నీ♦బిలముఁ జేర
వలయుననియును దోఁచెఁ ద♦ద్వాత మేము
నొండొరులచేతులూఁతఁగా ♦ నుద్గమమున. ౧౪ 1817

క. తిమిరాచ్ఛాదితమగు బిలమును జొచ్చితి మంత నద్భు♦తముగాఁ నిది కా
ర్యము దీనిఁ బట్టి చొచ్చితి, మమలాంగీ! యాబిలంబు ♦ నంతట నిచటన్. ౧౫

తే. అంకటం జిక్కి సాధ్వి! నీ♦యుండఁ జేరి
తిమి యథావిధి నీవాతి♦థేయమును నొ
సర్చి యొసఁగిన ఫలముల ♦ నమలి మూల
ములను దిని యాఁకటం జిక్కి ♦ కలరితి మిటు ౧౬॥ 1819

క. వనితా! యాఁకలిచే మృతిఁ, గననున్న మముల్ మహార్ణ♦కరుణన్ రక్షిం
చిననీకుం బ్రత్యుపకృతి, వనచరు లెద్దానిఁ జేయ♦వలయుం జెపుమా!. ౧౭॥

క. హనుమన్మాలంబుగ నా, వనచరు లీరీతిఁ జెప్ప ♦ వారిజదళలో
చన విని యాయూథపులం, గని పల్కెన్ వినుతైన♦కపుల న్నిమ్ముగన్. ౧౮॥

చ. కనుఁగొనినంతనే మదిని♦కాసమునందెను ధర్మమన్ వ్రతం
బును దగనాసి నేఁ దిరుగఁ♦బూనితిఁ గావున నేదిగాని కో
రను బ్రతిచేయ మీ కవన♦రంబిట లేదు మదీయగేహముం
గని ముదమొందుటే తగిన♦కార్యము దానని మోదమందితిన్. ౧౯॥ 1822

ఏఁబదిరెండవ సర్గము సంపూర్ణము.

౫౨ - వ సర్గము.

తాపసి వానరులను వెలుపలికి బంపుట.

క. అని తాపసి ధర్మస్థిత, మున సుఖముగ సైదవాక్యములు బల్కంగా
విని హనుమ దూర్జితుం డై, యనిందితఁ దత్తపస్విని నియమంబునఁ బలికెన్. ౧

సీ. ఓధర్మచారిణీ! యుక్తము నందరము నీ శరణార్థమై వచ్చినారము మేమెల్ల నిక్కం, బాయె నీ యుపకారం బెంతొ గొప్పది కపుల కెల్లను కాలము గాకఁ సంగతి సుగ్రీవుని యాజ్ఞ వలన వచ్చినాఁము చనితిమి గావునఁ భయంబు నొందితిమి నీ బిలము నుండి వెలువడు తెరవు గానఁ

తే. గావఁ దగు దాని నీవు మాకిప్పుడు తెలిపి
మరణభయమున నీ శరణముఁ జొచ్చితిమి
ఛాత్రులము గాన నెసంగి యా భయమునకుఁ
జిక్కి వర్తిల్లుచుంటిమి దాఁటు జేయి దీని. 1824

చ. జనకజ యున్న తావుఁ గనఁ జాలుచు మహాత్ముఁ డైన కపీంద్రుని మే
మొనరుపఁగాఁ దగున్ వనచరోత్తము వానరులను దానిఁ జేయ మా
కు నిచట నుంట శక్యము గాదు తపస్విని యుద్యమింపుమి లో
యనఘమతీ! యటన్న విని యా వనచారిణి యిట్లనెం దయన్. ౫. 1825

క. దీనిఁ బ్రవేశించిన యో, వానికినేఁ బ్రాణములను బాయక వెడలం
గానౌనె కష్టమునియో, వేనంచెద నట్టులయ్యు నిత్తపమునన్. ౬ 1826

క. చిరకాలనియమములచేఁ, గరమార్జించిన తపంబు గలిమిన్ మిము నె
ల్ల రయంబున వెడలించెద; సరిగాఁ గన్నులను మూసి చలనరహితులై. ౭

చ. వనచరులార! యుండఁదగు బాగుగఁ గన్నులు మూయకున్నచోఁ
జనుట యసంభవంబగును సత్యము మీ కనులెల్ల మూయుఁడం
చనియెను; వానరోత్తములు మాన్యమునొందుచు దాఁటిపోవఁగాఁ
గనులను మూసికొంచుఁ బ్రవీణ వినమ్రమున మూసెన్ నయనంబులన్. ౮ 1828

క. కనుఁదమ్ములఁ గప్పుకొనన్, గని నాతియు హస్తముల్ శిరమున నుంచి వి
వ్వనచరుల క్షణములోపలఁ, దనమహిమన్ వెలికిఁ జేర్చెఁ దవవనరమునన్.

సీ. ధర్మచారిణియైన తాపసి వారలనెల్ల నాశ్వాసించి యిట్లుపలికె;
వింధ్యాద్రియదె బహువృక్షలతాకులంబగును సీమంతంబునగును దాని
కవ్వలఁ బ్రస్రవణాద్రియయ్యదె యిదె నగరవర్షితమునఁ బొగడఁబడెడు
జలరాశి; వనచరసత్తములార! మీకెల్ల శుభంబగు నింక నేను

తే. గృహమునకుఁ బోవుదాన మీరేగుఁడనుచుఁ
బలికి సిరులెల్ల వెలయు నబ్బిలముఁ జొచ్చె;

* తత స్సంమీలితాస్సర్వే సుకుమారాంగుళైః కరైః-అనిమూలము.

నంతఁ జెన్నొప్ప శైత్యశీత భ♦యంకరోగ్ర
వితతి నిబిడ తుషారంబు ♦ విమతమునయి. ౧౪ 1830

కం. వరుణునకు నాలయంబై, పరఁగు సముద్రంబుఁ గడచి ♦ పటుశక్తిమయూ
సురుఁడను దుర్గమముగ నిస్ఫురమహిమం జేసినట్టి♦సర్వతగుహాలోన్. ౧౫

కం. వనచరులు వారు జనకుని, తనయన్ వెదకంగఁ గిరి♦ధరణీపతిచే
సిన సమయమైనమాసము, చనియెను; దద్వేళఁ గిరి♦నక్షత్రములెల్లన్. ౧౬

కం. అనయము పుష్పితపాదప,వనములఁ దగు వింధ్యశైల♦పార్శ్వంబున మె
ల్లనఁ గూయుచుండి చింతిం,చనుగారె; స్వీయకార్య♦పరిణతిఁ గనమిన్. ౧౭

చ. తరువులు పుష్పభారమును ♦ దాల్పు భరింపఁగ లేకయుండ సుం
దరలతలెన్నొ వంగలుగ ♦ ధాత్రిరుహాంబుల నావరించి య
క్కరణి వసంతచిహ్నములఁ ♦ గ్రాలఁగఁ గాంచి కపీంద్రభీతి యొ
వ్వరునను దప్పఁదంచుఁ గపి♦వర్యులు చింతిలి రాకులాత్ములై. ౧౮ 1834

కం. వనచరు లంత వసంతము, చనుదేమన్నదని శిశిర♦సమయం బెదియం
చనుచుఁ బరస్పరమును భీ,తిని ప్రశ్నించుచును జక్కఁ ♦ దెలిసికొని యటన్.

కం. జనకజను గానకుంటయు, వనచరపతి యిడినగడువు ♦ త్వరగఁ జనుటయున్
గని వడిరి ధరణిపై భయ,మున శౌర్యములెల్లఁ బోవ ♦ బుద్ధులు గలఁగన్.

*కం. కరివైరివృషస్కంధుం, డురుపీనభుజుండు వనచ♦రోత్తముఁడునునై
పరఁగి యువరాజు తారా,వరతనయుం డంగదుండు ♦ ప్రాజ్ఞుం డొటన్. ౧౯

కం. వనచరవృద్ధుల మిగిలిన, వనచరులన్ మధురతరసు♦వాక్కులలర మె
ల్లనఁ బిల్చి గారవించుచు, ననియెం గృత్యంబు నెంచి ♦ యాదర మొప్పన్.

చ. హరివరులార! సూర్యసుతు♦నానతి నందఱ మిందు జానకిన్
ద్వరపడి యెల్ల తావులను ♦ దత్పరతం గన వచ్చినార, మా
తరుణి చెలంగు పెన్బిలము♦దావున నుండఁగ మాసమట్టె భీ
కరగతి దాఁటిపోయెను ద♦గన్ మదులం దది తోఁపలేదొకో!. ౨౧ 1839

సీ. ఆశ్వయుజంబను♦నట్టిమాసము మొదలందఱ మీమాస♦యంబుదనుకఁ
గాలంబు లెక్కిడి ♦ కార్యములకు నియమింపఁగాఁ బడితిమి ♦ తెంపుగల్గు
కపివర్యుఁ డనుపంగఁ ♦ గదలి వచ్చితి మిట నక్కాల మేగ జే♦యంగఁదగిన
పనియేద్ది? యింక; భూ♦పతికిని విశ్వాసపాత్రులై నాఁడైన♦పథమెఱింగి
తే. స్వామిహిత మెప్పు కోరుచు ♦ సర్వకార్య
నిర్వహణచాతురిం దగి ♦ నేర్పుఱులయి
మీర లున్నారు; కార్యంబు ♦ మించకుండ
సఫలముగఁ జేయువనిని మీ♦శక్తి యరిది. ౨౨॥ 1840

* వతు సింహవృషస్కంధః-అనిమూలము

క. వినుఁడీ. దిక్కుల వివిధములు, ననచరవరులు యాజ్ఞఁ జేసి ♦ వారెల్లరయున్
జనకజ వెదకఁగ నన్నుఁ, బనుచ నిటఁ గర్తవ్య మె ♦ మోఘంబయ్యెన్. ౨౮

చ. చనియెను మాసమున్ను గని ♦ నాఁడు సమ్మతకాలమంతఁ దా
వృథ యగు నాఁకులంటి గడు ♦ బోవిడుకార్యము నెంచి యుండుటే
దు నిజము మాసమున్ను కపి ♦ నాయకుఁ డిట్లు సేయఁగాని యా
యపుడు చేయు కేళ్ళఁ గనుఁ ♦ బ్రాణము దాల్చి యుండు నెక్కడన్. ౨౯

క. మాటలచేఁ దాన మెలఁగ్రిన, కాఁకను నమ్మి గడచిపోఁ ♦ గాఁడని గనుఁగన్
మాటలకు నెల్లవలెను నే, డ్రీతిం బ్రాయోపవేశ ♦ మిప్పుడు గోరెన్. ౩౦ 1843

ఆ. తీక్ష్ణమైన ప్రకృతిఁ ♦ దేజస్వియుఁ దాన, నెపము గని వారు ♦ నన్ను జంపు
తనయుఁ డిట్లు తలఁ ♦ దానెట్లు సహియించు, నట్టి కొఱత వైర ♦ మెట్లు మఱచు ౩౧

క. మనమతని యాజ్ఞ దప్పితి, మని యంతట నిట్లు తలఁచి ♦ యడ్డంగినఁ దా
మనలన్ మన్నింపండా, తనియగు వృథ విచారింప ♦ సాత్త్వికుఁడయ్యున్. ౩౨

క. కనుఁగొనఁ బాలకపోతము, గనుగాన్ కనుఁగొంచు కపులు ♦ కాలరి చేతన్
మనలం జంపెడువాఁడం, బుననే మెలగుట ఱొంటి ♦ బూనఁడు మంచి. ౩౩

క. తనయులఁ బత్నుల నింటను, ధనముల డిగవిడిచి యుండె ♦ తగదు విధముగా
గనుకను వనచరులారా, మనమిటు ప్రాయోపవేశ ♦ మహితవ్రతముల్. ౩౪

చ. మన మిటనుండి పోవ నదు ♦ మాసము లేక మో యుండఁ బథిం
చును నిది నిశ్చయంబు; కపి ♦ నాయకుచే మృతిఁ బొందుటేల? యా
వనమున నిక్కముం బునని ♦ ప్రాణసమూహముఁ బాయుటొప్పగున్
నిను యువరాజుఁ జేసిన ♦ కీశ యతండు నిన్ వధించునే. ౩౫ 1848

క. అనఁబోకుఁడు, కపిరాజ్యం, బునకున్ యువరాజు నన్నుఁ ♦ బొందుగ రవిజుం
డునుఁగలే క్రియనే, జనకుఁ గానింపక ట్టి♦చనునుఁడు నృపుఁడున్.

తే. ఎవరాముఁడు నన్ను న♦మానమున
నప్పటము నంటఁజేసె; ము♦న్న రక్తితనయుఁ
డీనుఁగనియుండుఁ గావున ♦ నెట్టి తెన్ను
దారకినను దీక్షముగ నన్ను ♦ నడచి యుండి. ౩౬ 1850

క. అంతము నొందింపఁగలం, డంతటికి నంపుశిక్ష ♦ నప్పురమున నా
వంతయు నందియమే లే, కంతము నే నొందు మిత్రు♦లందఱు వగతోన్. ౩౭

తే. నాయవన్నను గాంచి యు♦న్నాను మనుముఁ
గుంద నాకేమిఁలాభమౌ♦నోరి యిచటఁ
బావనాంభోధితటమునఁ ♦ బ్రాణములను
విడుచువాఁడను బ్రాయోప♦వేశ మూని. ౩౮ 1852

చ. అని యువరాజు వాలిసుతుఁ♦డాడిన వానరులెల్ల నొక్కరీ
తిని గరుణంబుగా ననిరి; ♦ తీక్ష్ణతరంబగు దుస్స్వభావముం
గను రవిసూనుఁ, డర్కకుల♦కాంతుఁడు రాముఁడు కాంతయందుఁ బ్రే
మను గనువాఁడు గావున క్ష♦మానుతఁ గానక యెల్లవారమున్. ౩౪½ 1853

క. తనచెంతకు రాఁ గని రా,మునకుఁ బ్రియంబుగనె మనల ♦ ముందుగ వధియిం
చును సంశయంబులే దిఁక, మన మరుగుటఁ దగదు కీశ♦మండనను దరికిన్. ౩౫

క. ఎఱుఁకపడదె మొకప్పుడో, యనిలసుతునికిఁ దనకు నాతఁ ♦ డనుఁగంగదుఁడో
యువరాజ! సీతాదేవి వెదకి యవ్వార్తనెల్ల ♦ విధములఁ దగఁగాన్. ౩౫½

తే. ఎఱుఁగఁజాలితిమేని క♦పీశుఁ డగుచు
వీరుఁడౌ సూర్యతనయుఁ డి♦ప్పటి కరుగు
దము, మహీసుతవార్తసుం♦తయును దెలియ
దేని యిచటనె యసువుల♦నెల్ల విడిచి ౩౬ 1856

క. అరుగుదము యమునియింటికిఁ, బరువడి ననిరట్లు వా♦రు భయమున వ్యథలం
గర మనుభవించు నవ్వేళ,వరులాడినపల్కుల విని ♦ నాథుతెమిలాజన్. ౩౭

క. వారల కిట్లని చెప్పెను, దారుఁడు వగచుటయుఁ జాలుఁ ♦ దగ నామాటల్
మీరిట్టుపడిన నీబిల, మేరీతిగనైనఁ జొచ్చి ♦ యుందుము దిఁకన్. ౩౭½ 1858

సీ. ఇది మాయచే రచి♦యింపఁగాఁ బడినదిగద, యట్లుగాన నె♦క్కరణినైనఁ
జొరఁగరా దెవరికిఁ ♦ దరువులు జలములు భోజ్యపదార్థముల్ ♦ పుణ్యపాన
కద్రవ్యములు చాలఁ♦గాఁ గల విందులోఁ గాన వానార్హ మిం♦కందరంబు;
శక్రరాఘవకపి♦సత్తములవలని భయ మినుమంతయుఁ ♦ బర్వదిచట;
తే. ననుచు నంగదుపల్కుల ♦ కనుమతించు
నట్లు తారుండు చెప్పిన♦యప్పలుకుల
వనచరుల్ విని కార్య మె♦ట్టింగిఁ జేయ
హింస గలుగదో యటుచేయుఁ ♦ డిప్పు డనిరి. ౩౮½ 1859

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౪ - వ సర్గము.

హనుమంతుఁ డంగదుని యభిప్రాయమును దూషించుట.

చ. హనుమయుఁ దారకాధిపని♦భాననుఁడై తగు తారుఁడిట్టు ల
వ్వనచరసంఘముం బలుక ♦ వాలిసుతుం డిఁకఁ గీశరాజ్యముం
గొనునని యెంచె; నయ్యనిలు♦కూర్మికుమారుఁడు వాలిపుత్రుఁడై
తనరెడు నంగదుంగని ని♦తాంతము బుద్ధిఁ దలంచె నివ్విధిన్. ౧ 1860

¹సీ. శ్రవణశుశ్రూషలు ♦ గ్రహణము,ధారణ మట్లె యూహాపోహ ♦ లర్థమెఱుఁగు
టయును దత్త్వమెఱుంగు ♦ టయు నను నెనిమిదిగుణములు గల్గి,నా ♦ ల్గువిధములగు
బలము లనఁబడు ♦ బాహుమనోబలంబు లుపాయబంధుస ♦ ద్బలము లలర,
దేశకాలంబుల ♦ తెఱఁగెఱుంగుట దార్ఢ్య మెల్లకష్టములస ♦ హించుటయును
సకలమెఱుంగుట ♦ సామర్థ్యమును బూన్కి యూహను వెలిఁబుచ్చ ♦ కుండుటయును
తే. సత్యశౌర్యంబు లితరుల ♦ శక్తి నెఱుఁగఁ
జాలుటయును, గృతజ్ఞత ♦ శరణుఁ జొచ్చి
నట్టివారలపై జాలి ♦ యాగ్రహమును
గనమి చపలత లేమి నాఁ ♦ గ్రాలు నివ్వి. ౨ 1861

క. పదునాల్గుగుణము లనఁగా, విదితములగు నివ్వి గలిగి ♦ వెలయు ననుచు నెం
చెఁ దనమనమ్మున; రుచిసం,పద శశిశుక్లాది పరుసఁ ♦ బ్రబలెడురీతిన్. ౩౪

క. వరుసం దేజోబలములు, పరాక్రమము పెంపుమీఱఁ ♦ బటుబుద్ధిని నా
గురుతుల్యుఁ డగుచు శౌర్య,స్ఫురణంబునఁ దండ్రియట్లు ♦ పొలుచుచు మిగులన్.

²క. గురునీతి వినెడు శక్రుని, కరణిన్ దారోక్తి వినుచు ♦ త్ప్రావతి యగునా
సరసిజబాంధవపుత్రునిఁ, బరమార్థము చేయఁబూని ♦ బడలినవానిన్. ౫

తే. సర్వశాస్త్రవిశారదు ♦ శౌర్యసారు
నంగదుం గని పినతండ్రి ♦ కతఁడు వేఱు
పడక యనుకూలుఁ డగురీతిఁ ♦ బలుకఁ దొడఁగె
ననిలసూనుఁడు నీతివ ♦ చనము లలర. ౬ 1865

క. ధరసామదానభేదము, లరయన్ దండమనఁ జాలు ♦ నట్టి యుపాయో
త్కరమునఁ దృతీయ మనఁగాఁ, బరఁగెడు భేదమును బూని ♦ పవనతనయుఁడున్.

క. వనచరులెల్లను నంగదు, ననుమతమున నాబిలంబు ♦ నందుఁ జొరఁగఁ బూ
నినపని మాన్పను వాక్పటు,తను వానరు లతనిమాటఁ ♦ దలఁప రని మదిన్.

ఆ. నిశ్చయించుకొనుచు ♦ నిల్చి కోపవ్వరా
పమయి నాల్గవదయి ♦ పరఁగుచున్న
యాయుపాయమూని ♦ యతిభయదములగు
పలుకులను వచించి ♦ వాలిజునకు. ౭ 1868

క. మనమున భయముం గల్గిం,చెను మరలం బల్కె నిట్లు; ♦ చిన్నికుమారా!
యని నీవు తండ్రికంటెను, ఘనుఁడవుగద! తండ్రియట్లె ♦ కపిరాజ్యంబున్. ౮౯

క. సరిగా వహింపఁ జాలుదు, వరయన్ గపినాథ! వనచ ♦ రావళి యొప్పద

---

1 బుద్ధ్యా హ్యష్టాంగయా యుక్తం చతుర్బలసమన్వితమ్, చతుర్దశగుణం మేనే హనుమాన్ వాలినస్సుతమ్-అనియు. దీనివ్యాఖ్యానాభిప్రాయము లిటుఁ జెప్పఁబడినవని తెలియఁదగు. 2 శత్రురక్తే పరిక్రాంతమ్-అనియు.

స్థిరచిత్తమునఁ జెలంగును, దనుజులఁ బుత్రకుల వీడి ♦ త్వత్స్మృతిరీతిన్. ౮౫

క. చరియింప నొల్ల దెంతయు:, సరిగా నీయెదుటఁ జెప్పఁ♦జాలదు విను వా
నరరాజ జాంబవంతుఁడు, గురుకపియగు నానుహోత్ర♦కుఁడు నీలుండున్. ౯౫

క. నిను సేవించుచు నుండం, గను జాలరు; నేను నల్లి ♦ గావున సామా
దినిఖిలసదుపాయంబులఁ, గొని దండోపాయమైనఁ ♦ గొని మమ్మెల్లన్. ౧౦౫

క. ఇనతనయు చెంతనుండియె, నినుఁ జేరఁగఁ దీయలేవు ♦ నిశ్చయ మిది నూ!
విను బలహీనునితో బల,మున నొప్పు జనుండు వైర♦మును గొనఁ జెల్లున్.

క. అని నీతివేత్త లందు ర,సని బలహీనుండు వగను ♦ బలవంతునితోఁ
గొనుటొప్పదు బలహీనుఁడు, దనుఁ గాచుకొనంగఁ దగుని♦తాంతముకానన్.

క. బలవంతునితోఁ బగఁగొను, టిల నేమాత్రంబు గూడ ♦ దివు డాత్మబలం
బులు లేకయున్న నీఘున, బిలమే రక్షకమటంచు ♦ వే తలఁచెదవో. ౧౨౫

సీ. తారుఁడీ బిలమని ♦ గారవంబునఁ జెప్పినట్టి యీగుహాను శ♦రాళిఁగూల్ప
మనలక్ష్మణునకు ధీ♦ఘునునకు లక్ష్యమే యల్పకార్యముగద ♦ యమరపతియు
మును మయనామక♦దనుజుని గూర్చి యీబిలముపయిన్ వజ్ర ♦ మలఘుగతిని
వైచి యల్పమె చేసెఁ♦బసివైరమున ద్వారమునుమాత్రమే తాను♦నొనరఁ జేసెఁ

తే. గాని లక్ష్మణుఁడో యిప్డు ♦ దీనిఁ బత్ర
పుటమువలె భీమనాయకం♦బులను జీల్పఁ
గలఁడు; వజ్రాశనిసమాన♦ములు నదాన
శక్తికంబులు నగునట్టి♦నాయకములు. ౧౪౫ 1876

క. కలవెన్నియో గిరీంద్రం,బులనున్ భేదింపఁగలవు: ♦ పూని విరోధం
బల మగ్రీవునితో నీ, బిలమున నీవుండునట్టి♦వృత్తిఁ గొనినచోన్. ౧౫౫

చ. వనచరులెల్ల నిన్వ్రేలి ♦ వైళము నిశ్చితచిత్త మొప్పఁగాఁ
జనఁగల; రొక్క వేళ విడఁ♦జాలక నిన్నును గూడియుండఁగా
మనముల నెంచి రేని తమ♦మానినులన్ సుతులం దలంచుకొం
చనయముఁ దాపమొందుచును ♦ నాఁకలిబాధలఁ జిక్కి దీనులై. ౧౬౫ 1878

తే. మంచిశయ్యలు లేమి ని♦మ్మహిఁ బరుండ
నేర కంతట వెనుకనె ♦ నిన్ను విడిచి
పోవఁగల; రంత మిత్రుల ♦ నీవు పాసి
హితము గోరెడు బంధుల♦నెల్ల వదలి. ౧౭౫ 1879

చ అనిలుని తాఁకునం గదలు♦నట్టి తృణంబునకంటె హీనతం
గని దిగులొంది కుందుదువు; ♦ గాఢరయంబును గల్గి వైరులం
దునుముచు నైపఁజాలనిగ♦తుల్ దగనొప్పెడు లక్ష్మణేషువుల్
నిను నవవృత్తిఁ జంపకయె ♦ నిల్వవు నమ్ము మహేంద్రపాత్రకా!. ౧౮ 1880

క. విను మీవిఁక మాతోడం, జనుదెంచి వినీతుఁడవయి ♦ సమధికభక్తిం
గనియున్న సంగదా! యా,యినతనయుఁడు తనకు వెనుక ♦ నెలమిమిగులఁగన్.

క. వనచరరాజ్యంబునకున్, నిను నధిపతిఁ జేయఁగలఁడు ♦ నీదుపితృవ్యుం
డును ధర్మాత్ముఁడు ప్రీతిని, గనఁ జేయు దృఢవ్రతుండు ♦ గడు శుచియు నగున్.

తే. మఱియు సత్యప్రతిజ్ఞుఁడు ♦ మహితకరుణుఁ
డట్టులాట నొకప్పుడే ♦ నతఁడు నిన్నుఁ
జంపనొల్లఁడు; వినుము నీ♦జననియందుఁ
బ్రియము గలవాఁడు గోరుఁ ద♦త్ప్రియమె సతము. ౨౧ 1833

చ. వనచరనాథు ప్రాణములు ♦ వారక నీజననీవశంబు లే
తనయెడ వామె కీవె కద ♦ తప్పక రాఁజను నీకు వానరే
శునకును నీవుదక్క తను♦జుల్ మఱి లేరుగదా యెఱుంగవే
గనుక విభీతి నీవు చనఁ♦గాఁ దగు నాతనిపాలి కీయెడన్. ౨౨ 1834

ఏఁబదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము.

అంగదాదులు ప్రాయోపవేశము చేయుట.

తే. వినయయుక్తము ధర్మసం♦విహితమగుచు
స్వామిసత్కారయుక్తమై ♦ శ్వసనతనయ
సంప్రహితమైన యావాక్య♦జాలము విని
యంగదుం డిట్లు పలికె నా♦హనుమతోడ. ౧ 1835

*సీ. ఆత్మశుద్ధియు స్థైర్య ♦ మానృశంస్యము మనశ్శౌచ మార్దవమును♦శౌర్యమట్లె
గాంభీర్యమును గపి♦కాంతునియందు లేవగ్రజుండగు శక్రు♦నాత్మజుండు
బ్రదికియుండంగనే ♦ పట్టమహిషియుఁ దత్ప్రియపత్నియును మఱి ♦ విమలధర్మ
మునఁ జూడఁ దనకును ♦ జననివంటిదియునౌ తారను లోకులు ♦ తలఁచి యోత

తే. గించుకొన స్వీకరించె; న♦చంచలాత్ముఁ
డైన తనయన్న యనిచేయు ♦ నద్రిబిలముఁ
జొచ్చునప్పుడు కాపుంచి ♦ హెచ్చరించి
చనిన దానిఁ గప్పెఁ బా♦షాణమునను. ౨ 1836

క. విను మిట్టివాని కెవ్విధ,మునఁ దెలియును ధర్మమార్గ♦ములు, తాను గరం
బును బట్టుకొనుచు సత్యం,బును జేసినయట్టి రామ♦మూర్తి ఘనబలున్. ౩

---

* భ్రాతుర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవితో మహిషీం ప్రియాం, ధర్మేణ మాతరం యస్తు
స్వీకరోతి జుగుప్సితః-అని మూలము.

క. తనకుపకారము చేసిన, ఘనకీర్తియుతున్ మహాత్ముఁ ♦ గపిపతి మఱచెన్;
గనుక నితండు కృతఘ్నుం, డనఁగాఁ దగు నెవని యెడల ♦ ననిలతనూజా!. ౫ 1888

సీ. "సేనలఁ బిలిపించి ♦ శ్రీరామునందుఁ గృపారసంబును గపి♦పతియుఁ జూపఁ
జేయందువో." విను ♦ మీఁతఁడు లక్ష్మణుభయమున జనకుని♦పట్టి వెదక
మనలఁ బంపెను వధ♦ర్మభయహేతువునకు భయపడి కాదుగా♦భానుతనయుఁ
డిట్టివాఁడౌటచే ♦ నిఁక ధర్మమాతనియం దెట్టులుండునో ♦ యనిలతనయ
తే. నిట్టులు కృతఘ్నుఁ డతిపాపి ♦ స్మృతివిహీనుఁ
డతిచలాత్ముఁడునైనట్టి ♦ యర్కతనయు
నందుఁ దద్వంశజుఁడు జీవి♦తాశగలుగు
టనున కేయార్యునకును వి♦శ్వాస మొదవు. ౬ 1889

క. ఇనజుఁడు సుగుణయుతుండై, నను విగుణుండైన నాత్మ♦నందను రాజ్యం
బునునుంచుఁ గాని శత్రువు,తనయుఁడనగు నన్ను బ్రదుకఁ♦దలఁచునె చెపుమా.

చ. విను పినతండ్రిబాధలకు ♦ వేసరి నే నపరాధముల్ బొన
ర్చను దగునంచుఁ జేసితిని ♦ వైరము గైకొని యీమహాబిలం
బున వసియింత మన్నవిధ♦ముం దగ వెల్లడియయ్యె నేమనం
జనుఁ బ్రభుమంత్రముఖ్యగురు♦శక్తులు నాయెడ లేవు గావునన్. ౮ 1891

ఆ. ఇట్టినే ననాథు♦నట్టులు గిష్కింధ, కరుఁగువాఁడ నేని ♦ యందు నెట్లు
బ్రదుకఁగలుగువాఁడ ♦ బలహీనుఁడనుగానఁ, గపివరుండు శతుఁడు♦ఘాతుకుండు.

తే. మఱియుఁ గ్రూరుఁడు కాన ధ♦ర్మము గొనక
రాజ్యకారణమున నన్ను♦రాతి బంధ
నాదుల రహస్యముగ మృతి♦నందఁజేయు;
నురులలోఁ జిక్కి మృత్యువు♦నొందుకంటె. ౧౦ 1893

క. ప్రాయోపవేశమును గొని, యీయెడఁ బ్రాణములు మాను♦టే మేలగు నా
కో యనుచరులారా నా, కీయనుమతి నిచ్చి యిండ్ల♦కేగుఁడు మీరల్. ౧౧

క. వినుఁ డేఁ బ్రతిజ్ఞ చేసెదఁ, జనుదేరఁగఁ బూనఁ బురికిఁ ♦ జయ్యన వ్రతముం
గొని యిందె మృతిని బొందెద,*వని నిటఁ జచ్చుటయె మేలు♦వచ్చుటకంటెన్.

సీ. బలవంతులగు రామ♦భద్రలక్ష్మణులను గని నాకుగా మ్రొక్కి♦వినయయుక్తిఁ
గుశలంబు మీరడు♦గుఁడు వానరేంద్రున కభివాదన మొనర్చి ♦ యతనికుశల
మడుగుఁడు పినతండ్రి♦యగురాజు వతఁడగుఁ; బినతల్లియైనరు♦మను బ్రియంబు
గాఁ గనుంగొని యడు♦గందగు నారోగ్యకుశలంబులను నాదు♦కూర్మి జనని
తే. యైన తారను దేర్పుఁడీ ♦ యర్థవచన
ములను, నాతల్లి తానై జ♦ముగ నపుత్ర

* త్రైరా నరణపొవ మే-ఆనియాలము.

వాంఛ గలయది ప్రీతియుఁ, ♦ బలుకఁజాల
నామెఁ దలఁచిన జాలి నా♦కలదకున్న. ౧౫ 1896

క. నను దయమెయిఁ గాంచెను నా, జననియు నేవింద నిట్లు ♦ చమ్చుట వినినేఁ
దనజీవితముల వదలుదు, వినుఁడిది సత్యంబటంచు ♦ వివరించి తగన్. ౧౫॥

చ. వనచరవృద్ధులం గనుచు ♦ వారికి వందన మాచరించి తా
మనను గలంగ నేడ్చుచు కు♦మారుఁడు దర్భలపైఁ బరుండెఁ; ద
య్యనఘుఁడు వాలిసూను డిటు♦లందుఁ బరుండఁగఁ గాంచి వృద్ధులౌ
వనచరు లమ్ములన్ వగచి ♦ పట్టఁగఁ జాలనిచింతలం దగన్. ౧౬॥ 1898

ఆ. కనులనుండి బాష్ప♦కణములు వేఁడిగాఁ, గాఱ నేడ్చి రంతఁ; ♦ గపివరేణ్యు
లర్కతనయుఁ దిట్టి య♦వ్వాలి నుతియించి, చుట్టుముట్టి వాలి♦సుతుని నపుడు.

తే. తాముఁ బ్రాయోపవేశ మా♦తనిని గూడి
చేయఁగా నిశ్చయంబును ♦ జేసికొనిరి;
వారు తన్మత మెఱిఁగి య♦బ్బంగి నొనరు
చుటయె యుత్తమమనుచు నెం♦చుచును వేగ. ౧౮ 1900

క. సలిలంబుల స్పృశియించుచు, బలువిడి నుత్తరతటైక♦భాగంబున ద
ర్భల యామ్యాగ్రంబులుగా, నలరించుచుఁ బ్రాఙ్ముఖముగ♦నందఱుపూనిక్.

తే. వానిపైని బరుండి రి♦బ్బంగిఁ దారు
మరణమొందుట మేలని ♦ మదులనెంచి
యంత రాముండు వనమున ♦ కరుగుటెంచు
టయు దశరథుఁడు మృతిఁ బొందు♦టయును బిదప. ౨౧ 1902

సీ. ఆజనస్థానంబు♦నందు ఖరాదులఁ జంపుటయును నంత ♦ జనకజాప [ముఁ
హరణంబును జటాయు♦వనిఁ జచ్చుటయు యుద్ధమున వాలి నొకశర♦మున నరా
దంత మొందించుట ♦ యర్కజుపై రాముఁ డాగ్రహించుటయును ♦ నవల సీత
వెదకంగ వానర♦వీరుల సుగ్రీవుఁ డఖిలదిక్కులకును ♦ ననుపుటయును

తే. దమకు రానున్నభయమును ♦ దప్పకుండ
మొదటినుండియు నక్కపి♦ముఖ్యు లచటఁ
జెప్పుకొనుచుండి; రట భూరి♦శిఖరిశిఖర
సమత నొందెడు నక్కపీ♦శ్వరులు నియతి. ౨౩ 1903

చ. వ్యసనములు గల్గఁ జెప్పుచును ♦ త్కాస్థలిపైని బరుండి రంతటన్
ఘనములు ఘోరభంగిగను ♦ గర్జనముల్ పొనరించుచాడ్పునన్
జెనురవ ముప్పతిల్లె యట ♦ భీమగిరీశ్వరకందరాంతరా
ళిని బ్రతినాదముల్ గలుగ ♦ లీల నొనర్చిన నొక్కమాఱుగన్. ౨౩॥ 1904

ఏఁబదియైదవ సర్గము సంపూర్ణము.

౫౬ - వ సర్గము.

—సంపాతి వచ్చుట, వానరుల కలవరము.—

*క. వనచరులెల్లను ఘోరం, బునఁ దగఁ బ్రాయోపవేశ♦మును గొని శయనిం
చిన యచటికి గృధ్రేశ్వరుఁ, డనఁబడు సంపాతి రాఁగ♦ నారంభించెన్. ౧
సీ. చిరకాలజీవియు♦ శ్రీమంతుఁ డాజటాయువునకు నన్నయు♦ నుగ్రశౌర్య
బలముల విఖ్యాతిఁ♦ బడసినవాఁడును నైన సంపాతి విం♦ధ్యాద్రికంద
రమునుండి వెలువడి♦ ప్రాయోపవిష్టులై యటనున్నకపులను♦ నంతఁ గని
సంతుష్టుఁడై యిట్లు♦ చక్కఁగ వచియించె; జగమున దైవంబు♦ జనులకెల్ల
తే. క్షేమములఁ గూర్చుచుండును♦ జిత్తమునకు
ముదము గల్పించు నీభక్ష్య♦మును బహుదిన
ములకు నాకును గల్పించెఁ♦ జెలఁగి యిద్ది
నాకడకె వచ్చినది తనం♦తన విధిగతి. ౨ 1906
క. వనచరులనెల్ల నొక్కొ, క్కనిగా నేఁ జంపి చంపి♦ కడుఁ దమి మీఱం
దినియెదనని వానరులం, గని పల్కెను నిట్లు గృధ్ర♦కాంతుఁడు కడఁకన్. ౩
క. తనతిండికొఱకుఁ జేరం, తను గొని యనునట్టి వాక్య♦జాలము వినుచుం
బెనుభీతిఁ బొంది యంగదుఁ, డనియెన్ హనుమంతుతో మ♦హార్తింగనుచున్.
క. వనచరుల విపత్తికి సూ, ర్యునితనయుఁడు యముఁడు తానె♦ యుగ్రగృధ్రంబై
చనుదెంచినాఁడు పవనజ, కనుమా! యిచ్చటికి జనక♦కన్య నెపమునన్. ౫
చ. నరపతికార్యముం దగ నొ♦నర్చినవారము గాము వానరే
శ్వరువచనంబుఁ జేయుటకుఁ♦ జాలినవారము గాము వాయుజా!
త్వరపడి యింతలోనె యిటు♦వంటివిపద్దశ సంభవించె ని
ట్లురవడి వచ్చునంచు మన♦యూహయు సాగఁగ లేదుగా కటా!. ౬ 1910
చ. జనకజకుం బ్రియంబు తన♦ప్రాణాంతమునం దమిఁ జేయఁగోరి గృ
ధ్రనృపతి యజ్జటాయువు ని♦తాంతము చేసినకార్యమంతయున్
వినినదియేకదా పతగ♦వీరునిభంగిని నెల్లప్రాణులున్
మనవలె రాఘవప్రియము♦ మానకచేయఁగఁ గోరి యాదృతిన్. ౯ 1911
ఆ. వదలుచున్నవారు♦ ప్రాణాలిఁ దిర్యక్కు, లట్లె వదలుచున్న♦ వాత్మజీవ
ములను బ్రాణులెల్లఁ♦ జెలిమికిఁ గరుణకుఁ, గట్టువడుచు శక్తి♦ గలిగినట్లు. ౧౦
తే. ఉపకృతిని వేఱువేఱఁ దా♦రొనరిచెడిని;
ధర్మవేత్త జటాయు వా♦ధరణిపతికిఁ
దాను నుపకారమును జేయఁ♦ దలఁచి తెగువఁ
దనువు విడుచుచుఁ బ్రియముచే♦సెనుగద తగ. ౧౧ 1913

* హరయో గృధ్రరాజశ్చ తం దేశ ముపచక్రమే-అవిమా.

క. మనమా రాఘవునకై, వనులందుం దిరిగితిమి ♦ బ్రమసితిమి నా
శను మాని యుంటి మారాఘవ, వనములకుఁ బోయినాము ♦ వరలఁగ వ్రాల్కన్.

క. జనకజయు నింతవఱకును, గనఁబడ దాయామునకైన ♦ గానము తోడన్
జనిచేరి జటాయువు మృతిఁ, గనియెఁ సుజయున రణంబు ♦ గాంచె తెలియన్.

[1]క. వనచరములైన జంతువు, లనయము సుగ్రీవు ధయము ♦ నందును గృత్రే
శుని కది తప్పెను సౌఖ్యం,బును పరమంబైన గతిని ♦ బొందెద రిదె నా'

తే. అని జటాయువుహతుఁడగు ♦ టాదనరఘు, వంతమొందుట,నై దేహి ♦ యపహరింపఁ
బడుట వానరులకు నిట్లు ♦ ప్రాణసంశ,యంబు గలిగెను రాముఁ ♦ డగుఁ బవనజ!

సీ. రామలక్ష్మణులు ధ ♦ రాసుతతోఁ గూడి వనమున నుండుట ♦ వాలి రాము
శరమునఁ దెగుటయు ♦ గురుకోపమున రాముఁ డాజనస్థానంబు ♦ నందు నున్న
[2]యసురుల నెల్లర ♦ నని వధించుటయును నీవికారములు న ♦ హీశుఁ డంబ
కై కకు వరము లి ♦ గల్గుటఁ గల్గెనుగదా! యని పల్కెఁ దం ♦ డ్రిమరణ మును

తే. కరములగు పల్కులను నిట్లు ♦ గా వచింప
విని మహామతి సంపాతి ♦ మనను గలఁగ
ధరణిఁ బడియున్న యవ్వన ♦ చరుల నెల్లఁ
గనుచు దీనుండగుచు నిట్టు ♦ లనియె నపుడు. ౧౯౧౭ 1918

తే. వాఁడితుండముగల గృధ్ర ♦ వర్యుఁ డిట్టు
లంగదునిపల్కులన్ విని ♦ యతులరవము
సెలఁగఁ బ్రాణాధికుండయి ♦ యలరునను జుఁ
డాజటాయువు హతుఁడయ్యె ♦ ననుచు నిచట. ౧౯ 1919

క. నామనను కంపమొందఁగ, భీమరవం బారనెవఁడో ♦ వినిరించెదు నిం
దీమాట చెప్పె నతఁడెవ్వఁడో మానితతేజులార! ♦ యురవడిఁ జెప్పుఁడా. 1920

క. దనుజునకు జటాయువునకు, ననియు జనస్థానభూమి ♦ యందెట్లుగఁ గ
ల్గెను జాలకాలమునకు ము,దనుజునినామంబు చెవుల ♦ యందుం బడియెన్. ౨౦౨౧

క. గిరిదుర్గమస్థలంబునఁ, బరఁగెడు ననుఁ గ్రిందదింప ♦ వాంఛించెద వా
నరులార మిమ్ము; మదనుజుఁ, డురువిక్రమకృత్యములను ♦ బొందెఁ బొగడ్తన్.

తే. మఱియును గుణజ్ఞుఁ డట్టిఁడౌ ♦ మదనుజాతు
నామ్న్వయము చాలదినముల ♦ కార్యులార!

---

1 ముక్తశ్చ సుగ్రీవభయా ద్గతశ్చ పరమాం గతిమ్-అనిమూలము. సుగ్రీవస్య వానరేభ్యో
త్యేవ వానరాణామివ జటాయుషోపి సుగ్రీవనిమిత్తకం భయం సంభవిష్యతి తస్మాన్ముక్తో
మితి భావః-అని మహేశ్వరతీర్థులు. ఈభావమే యీపద్యమునఁ జెప్పఁబడినది. 2 కైకేయ్యావర
దానేన ఇదం హి వికృతం కృతమ్-అనిమూలము.

మీవంటి వివ్వదానికి ♦ మిగుల మోద
మందితిని; గాన నేను మి♦త్రుడుగు వాడ. ౨౨ 1923
క. అతఁడు జనస్థానమున వసతి గావించుకొనియుండు ♦ శౌర్యాధికుఁడై
యుతఁడెట్లు చంపఁబడెనో, వితతంబుగ నవ్విధంబు ♦ వివరింపఁదగున్. ౨౩
చ. గురుహితుఁడై నరాఘవుఁడు ♦ కూరిమిఁ గూర్చెడు నగ్రపుత్రుఁడై
పరఁగునొ యేమహీశునకుఁ ♦ బార్థివతల్లజుఁడైన యాజికిన్
గురుగుణుఁడౌ జటాయువున♦కుం జెలికార మదెట్లుకల్గె; భా
స్కరకరవహ్నిఁ బక్షములు ♦ కాలుట నే నిపుడెట్టులైననున్. ౨౪౫ 1925
ఆ. మీరలున్నయెడకుఁ ♦ గోరిన రాఁజాల, నో కపీంద్రులార! ♦ యుత్తరకృప
నిట్టికొండనుండి ♦ యెటులైన దింపుఁడీ, యిదియె నాదువాంఛ ♦ యిప్పుడనియె.

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము

---

౫౭ - వ సర్గము.

— సంపాతి వానరులతో మాటలాడుట. —

చ. వనచరులా పతత్త్రిపతి♦వాక్యము శోకముచేత హీనని
స్వనముగనున్నఁ దమ్ము నొగిఁ ♦ జంపు నతండని శంకనొంది దా
నిని విని నమ్మరైరి; మఱి ♦ నిశ్చలచిత్తము లొప్ప మృత్యువుం
గన నుపవిష్టులౌటఁ బత♦గప్రియవాక్యము నేకరీతిగన్. ౧౫ 1927
తే. నమ్మకుండుటయేగాక ♦ తమ్మునెల్లఁ
బతగ మది తినివేయును ♦ బరవసమున
ననుచు భయదంబుగా దానిఁ ♦ గని వచించి
తమయభిప్రాయముల మాన్పఁ ♦ దలఁపరైరి. ౨ 1928
చ. మరణము నొందఁబూని యిట ♦ ప్రాస్థలిపైని బరుండినార మి
త్త్రగణమునం బతత్త్రి యిది ♦ తప్పక వే మనలన్ క్షుధార్తిచే
మరణము నొందఁజేయ నను♦మానము లేకయె యిష్టసిద్ధిచేఁ
బరఁగినవారమై సఫల♦వాంఛులమౌదు మటంచు నెంచుచున్. ౩ 1929
క. ఒక్కయభిప్రాయమునే, యక్కడ నెల్లరును బొంది; ♦ రవ్వంగదుఁ డా
యిక్కకుఁ జని యటనుండియె, గ్రక్కున నాపక్షి దింపి ♦ కడువడిఁ బలికెన్.
*సీ. విక్రమాఢ్యుఁడు కపి♦వీరుఁడనా ఋక్షరజుఁడన మాతాత ♦ రహిఁ జెలంగె
ధార్మికుండైన యా♦తనికిని శతకోటిపురుషబలంబునఁ ♦ బొలుచు వాలి
సుగ్రీవులను తనూ♦జులు నిద్దఱుండిరి; వారిలో నాతండ్రి ♦ వాలి శూర
కృత్యంబులను ధరఁ ♦ గీర్తిని గాంచె; నయ్యిక్ష్వాకుకులమున ♦ నెనఁగు నృపుల

* పుత్రౌ బలావృషౌ - అనిమూలము. ఓఘ మనఁగా మాఱుకోట్లు.

ఆ. యందు నెల్లధరణి ♦ కధిపతియును మహా
రథుఁడు శ్రీయుతుండు ♦ రాముఁ డనఁగ
దశరథునకు ప్రియ♦తనయుండు గలఁ డాతఁ
డాదరమున జనకు♦నాజ్ఞఁ బూని. ౭ 1931

క. మనమున ధర్మపథంబును, ననువుగ ధరియించి తమ్ముఁ♦డౌ లక్ష్మణుఁడున్
జనకజయు వెంటరా వ,చ్చెను వనసీమలకుఁ దండ్రి♦సిద్ధిం గనఁగన్. ౮ 1932

తే. అతనిపత్ని జనస్థాన♦మందు రావ
ణాసురుండును బలిమిని ♦ నపహరించి
యాకసంబునఁ గొనిపోవు♦నపుడు రాము
జనకసఖుఁడౌ జటాయువు ♦ సాధుబుద్ధి. ౯ 1933

చ. కనుఁగొని రావణాసురుని ♦ గాఢముగా నెదిరించి స్యందనం
బును బొడిచేసి యాజనక♦పుత్త్రిని నాకృతి నిల్పియుంచి తా
నని మొన శ్రాంతినొంది జటా♦యు వంతట రావణుచేతఁ జచ్చె; న
ద్దనుజుఁడు శౌర్యగర్వమున ♦ నాతని జంపెను దోర్బలంబునన్. ౧౦ 1934

క. ఆరాముని చే నట సం,స్కారమ్మును గాంచి పొగడఁ♦గాఁ బడు ముక్తిం
గోరికఁ బొందెను నంతట, శ్రీరాముఁడు నాపితృవ్యుఁ ♦ జలక్రియలన్.

క. తనవశము చేసికొని నా, జనకుండగు వాలిఁ జంపె ♦ సచివులతో భా
నునిసూనుఁడు నిరతము నా, జనకునితో వైరముఁ గొని ♦ సకలవిధములన్.

తే. కాచియుండెనుగాన రా♦ఘవుఁడు వాలిఁ
జంపి సుగ్రీవుఁ బ్లవగరా♦జ్యమున కెల్ల
నధిపతిగ నభిషేకించె ♦ నర్కజుండు
కపులరాజ్యంబు గాంచి రా♦ఘవునివలన. ౧౩ 1937

క. వనచరపంక్తికి రాజయి, తనరుచునున్నాఁడు మేము♦తనియాజ్ఞనె రా
మునికార్యమునకె యర్యో, వనముఖముల నెల్ల వెదకి ♦ వదలనిపూన్కిన్.

క. తిరిగితిమి రాత్రి భాస్కర, కరములు గనఁబడనిరీతిఁ♦గా జానకి మా
దురదృష్టంబునఁ గన్పడ, దరసిన; మేమెల్ల దండ♦కాటవిఁ బూన్కిన్. ౧౫

ఆ. తిరిగి చూచిచూచి ♦ తెలియకుండుట ధర్మ
చారిణియగు నొక్క♦సాధ్వి నాస్వ
యంప్రభను బిలంబు♦నందుఁ గనుంగొన
నందుఁ జొచ్చినార ♦ మార్యవర్య!. ౧౬ 1940

చ. తనదువిచిత్రశక్తి మయు♦దానవుఁ డాబిలమున్ రచించె మే
ము నచట జానకిం గనెడు♦మోదమునన్ వెదకంగ నంతలో
జనియెను మాన మాప్లవగ♦సత్తముఁ డానతియిచ్చె దేవి మే
మును ప్రభునాజ్ఞఁ జేయుటకుఁ ♦ బూనినవారము గాన నిత్తఱిన్. ౧౭

తే. అతనియాజ్ఞ మీాఱిన ♦ యట్టివార, మగుట నాతనిసన్నిధి ♦ కరుగఁజాల
కతిభయంబున నిచ్చట ♦ నంతమొంద, నాత్మ ప్రాయోపవేశ మిం ♦ట్లుందినాము.

తే. రామలక్ష్మణవనచర ♦ రాజులిట్లు
మాయెడం గోరమూాన మే ♦ మీాయు పాయ
మందితిమి పోవ నొక్కఁడే ♦ నచటఁ బ్రదుకఁ
జాల మీదినిశ్చయంబు ప ♦ క్షిరథవర్య!. ౧౯౪ 1943

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

సంపాతి సీతయున్నచోటు వానరులకుం జెప్పుట.

క. అనియిటు ప్రాణంబులఁ బా,యను సంసిద్ధముగనున్న ♦ యవ్వానరు లా
డిన దుఃఖవచనముల విని, యనుకంపను దాను దుఃఖ ♦ మందిన మదితోన్.

క. పలికెను జేరెలుగునఁ గ,ద్ధులనుండి జలంబు గాఱఁ ♦ గోఁతులతో; నో
యలఘుసుతులార! యనిమొన, బలవంతుండైన యసుర ♦ వలనన్ హతుఁడై.

క. చనియెను ముక్తికి నని మీా, రనుకంప వచించినట్టి ♦ యాపక్షీంద్రుం
డనుజుండు నాకుఁ జుండీ;, దనుజుండు జటాయువును గ్రు ♦ ధం జంపె ననన్.

క. వినినప్పటికిని జరచే,తను బక్షవిహీనతను ని ♦ తాంత మశక్తిం
గనినాఁడఁగాన దానిని, మనమున నోర్వంగవలసె ♦ మాటలిఁకేలా!. ౨౪ 1947

క. అనుజుని వైరవిమోక్షణ,మును జేయఁగ శక్తిలేదు; ♦ మును వృత్రవధం
బును జరగినప్పు డిరువుర, మనుజులమగు మేము గర్వ ♦ మంది చెలఁగుటన్. 3

తే. బండారుల వేగశక్తుల ♦ నొగిని దెలియఁ
గోరి వేయికరంబులఁ ♦ గ్రూరభంగిఁ
బ్రజ్వలించెడు సూర్యుని ♦ పరిసరమున
కరిగితిమి మండలాకృతి ♦ నాకసమున. ౪ 1949

క. తిరుగుచు విశేషదూరం, బరిగితి మంతటను సూర్యుఁ ♦ డతివేగమ యం
బరమధ్యగతుండౌటన్, గరము తదీయాతపమునఁ ♦ గందినయనుజున్. ౫

క. కని యతని తాపమును దీ,ర్పను దలఁచుచు భ్రాతృమైత్రిఁ ♦ బాటించితి; నా
మన మపుడు పరవశత్వముఁ, గనుటం బక్షముల నతనిఁ ♦ గప్పితిఁ బూన్కిన్.

చ. ఖరకరతీవ్రతాపమునఁ ♦ గాలెను నాదగుపక్షయుగ్మ మీా
ధర:శిధరంబునం బడితి ♦ దారుణబాధను గాంచి యంత ని
ద్ధరణి వసించుచున్ మరలఁ ♦ దమ్ముని జూడ నెఱుంగనైతి న
క్కరణిని శోకజాలమి వ ♦ గం దురపిల్లుచు నిందె యుండితిన్. ౭ 1952

క. అనుచు జటాయువృత్తాన్తము, వినుపించునదగు మృత్యునాపుడు ♦ వార్తి నిటులనె
విని ప్రస్తావస్ఫురించినదియు, పరమోదారా సంపాతి వినుచు ♦ నప్పుడు గానెన్. ౮
ఆ. ఇంటి నీవు చెప్ప ♦ నీవృత్తాంతము జటా
యువు నన్నెఱుంగు ♦ నగ్రజనుజ
నిలయ మెంచుకుండు ♦ నీవెఱుంగుదువరో
నెఱుఁగఁ జెప్పుము మాకు ♦ నెఱుఁగునట్లు. ౯ 1954

చ. దనుజవరుండు రావణుఁడు ♦ తద్దయు మూర్ఖుఁడు చేయరాని పా
పనులొనర్చి రాఁగల య♦పారమహోగ్ర విపత్తినెంచుఁ డా
మనమున నేమెఱుంగఁడు న♦ను స్థితిగంబుల సంతసించు నా
తనియిలు దూరమో! తెలుపు ♦ దాపునునున్నదొ నీవెఱింగినన్. ౧౦ 1955

సీ. అనిన జటాయువు ♦ నగ్రజుండయి మహాతేజుఁడౌ సంపాతి ♦ తృప్తిఁబొంది
కపులెల్ల మునుమునుఁ♦గాఁ జనిన మహాత్ములగు వాక్యంబులఁ ♦ బలికె నిట్లు;
వనచరులార! గృ♦ధ్రను నేను ఋక్షముల్ కాలినయవి జరా♦క్రాంతతనుఁడ
హీనవీర్యుండను ♦ గాన నేనేమియుఁ జేయఁగఁజాల న♦హాయమైనఁ
ఆ. బలుకుగములచేతఁ ♦ బరిమాత్రుఁడై నరా
మునకు గొప్పనాయ ♦ మొనరుతుఁ జూడి;
వరుణునినయి క్రిందఁ ♦ బరఁగులోకంబుల
వామనుండు మున్ను ♦ బలిముఖమున. ౧౨ 1956

క. కొలిచిన త్రైలోకంబుల, బలిమి సురాసురులవైన ♦ బహరంబుల ను
జ్జ్వలమథను గొనఁగఁ జేసిన, బలయుత్నముఁ జూచియున్న♦ వాఁడను జుండీ!.

చ. పని యిది రామచంద్రునిది ♦ బాగుగ దానిని ముందు నేనెతా
నొనరుపనౌను, నావయి మ♦హోగ్రముగాఁ దగు తేజమెల్లఁ బో
యినయది వార్ధకంబునని ♦ యెల్లశరీరము బాగునప్పెఁ బ్రా
ణనికర మట్టులయ్యె; నొక♦నారిమనోహరదేహ మొప్పఁగన్. ౧౪ 1958

తే. ఆభరణభూషితాంగియై ♦ యలరుచుండ
దుష్టమతి రావణుండు తాఁ ♦ దోడుకొనుచుఁ
జనుచునుండఁగఁ జూచితి ♦ సాధ్వి "రామ!
రామ!" యనుచును లక్ష్మణా! ♦ రమ్మటంచు. ౧౫ 1959

*సీ. మొత్తిపెట్టుచును సో♦మ్ముఁ బొరివె చుచుఁ దప్పించుకొనఁబూని ♦ తనశరీర
మును విదిర్చుచునుండెఁ♦గనినాఁడ; శైలాగ్రమున భానుతేజంబు♦మొనసినట్లు
జలదంబుపైని జం♦చలప్రకాశించినయట్లు లానల్లని♦యనురునందుఁ
దమణి కౌశేయవ♦స్త్రంబు ప్రకాశించె రాముని నామ మా♦రమణి పొగడెఁ

* భూషణా న్యపవిధ్యంతి గాత్రాణిచ విధూన్వతీ-అవిమా.

తే. గనుక సీతయె యగు నామె ♦ యని తలంతు
నింక నారాక్షసునివాస ♦ మెఱుకపఱతు
వినుఁడు రావణుఁ డనువాఁడు ♦ విశ్రవసుని
తనయుఁ డగును గుబేరుని♦తమ్ముఁ డతఁడె. ౧౮ 1930

క. నిరతం బాతఁడు లంకాపురమున వర్తించుచుండుఁ ♦ బోలఁగ వినుఁడీ!
ధరనుండియె శతయోజన, పరిమితదూరమున నబ్ధి♦భాగమునందున్. ౧౯

ఆ. ద్వీపమందు నొకటి ♦ నాకట్టునందున, నందమైన లంక♦యనుపురంబు
విశ్వకర్మ దాని ♦ వెలయించెఁ; గాంచన, వేదికలను మిగుల ♦ వెలయునట్లు.

క. కనకద్వారంబులు తగు, వనజాప్తులవలె వెలుంగు ♦ ప్రాకారము దా
నిని జుట్టియుండుఁ జక్కఁగ, వనితామణి సీత యట్టి♦పరనగరమునన్. ౨౧

తే. దనుజాంతఃపురంబున ♦ దనుజకాంత
లెల్లఁ జుట్టును గావఁగ ♦ నెపుడొ కట్టి
నట్టివస్త్రంబుతోడ దీ♦నాస్యయగుచు
నున్నదటఁ జూడఁగలరు మీరా ♦ పవిత్రతనయ. ౨౨ 1961

చ. జలధియుఁ జుట్టుఁ బర్వ దను♦జప్రభుపత్తన మొప్పుగుప్తమై
యలరెడు నూఱుయోజనము ♦ లంతటిదూరమునందునున్న య
జ్జలనిధి దాఁటి దక్షిణది♦శం దగు తీరముఁ జేరి లంకలో
పలఁ జొరనప్పుడే నసుర♦పాలకుఁ జూడఁగలార లచ్చటన్. ౨౩ 1965

క. త్వరగా మీరాలంకకె, యరుగుం డచ్చటికిఁ బోయి ♦ యవనిజఁ గని వే
మరలి చనుదేరఁగలరని, యరసితి నేదివ్యదృష్టి ♦ నంతయు సరిగన్. ౨౪

సీ. ధాన్యములం దిని ♦ తగుపక్షులును బిచ్చుకలు భూమిపరిసర♦ములనె దివిని
మొదటిమార్గమునఁ దా♦ము తిరుగుచుండును గాకులు మఱియు *వృ♦క్షఫలములను
దిని మనుపక్షులు ♦ తివిరి దానికిపైని రెండవత్రోవఁ జ♦రించుచుండు
జలవాయసములు క్రౌం♦చమ్ములు కురరముల్ మూఁడవదౌ మార్గ♦మునఁ జరించు,
శ్యేనమ్ము లాపైని ♦ వెలఁగు త్రోవనఁ బోవు గ్రద్దలై దవదారిఁ ♦ గదలుచుండు
తే. బలము వీర్యంబు రూపయౌ♦వనము లలరఁ
దగినహంసలు షష్ఠప♦థంబునఁ జను
వైనతేయంబులా పక్షి♦వారము లొగి
సంచరించును సప్తమ♦సరణియందు. ౨౫ 1967

క. వినతాపుత్త్రులవంశం, బునఁ బుట్టినవాఁడ, వినత♦పుత్త్రుఁ డరుణుఁ డం
చు నెగడు వానికిఁ దనయుఁడఁ, గనుకనె సప్తమపథంబు♦గద మాకెల్లన్.

తే. ఇచటనుండియె రావణు♦నిలతనయను,♦జక్కఁగాఁ జూచుచున్నాఁడ♦సాధులార!

---

* యే చ వృక్షఫలాశనాః-అని మూ.

గరుడునకువలె మాకును ♦ గలవు దివ్య,దృష్టిబలములు ఘోరకి♦పీంద్రులార!.
క. వినుఁడీ నైసర్గబలం,బున నాహారంబు దివ్య♦మున నూఱు శతయో
జనముల దూరమునఁ గనఁగ, జను దృష్టిబలంబు మాకు ♦ సతతముఁ దనరుఁ.
తే. చరణమూలములను నెర ♦ సంగ్రహించు
వృత్తివిధిచేత విహితమై ♦ వెలయునట్లు
దూరదేశంబులందు నా♦హారమును గ్ర
హించునట్లును మాకు వి♦హితము సుండీ. ౩౧ 1971
చ. అతిశయనీచకర్మముల ♦ నర్హములంచు నొనర్చినట్టి యా
దితినుతు రాఘవుం డనిని ♦ తీక్ష్ణశరంబులఁ ద్రుంచు నేని నేఁ
బ్రతికృతి నా సహోదరుని ♦ రావణుఁ డిట్లనిఁ జంపినందుకై
హితముగఁ జేసినట్లె యగు ♦ నిప్పని మీర లొనర్పఁగాఁ దగున్. ౩౨ 1972
తే. ఏదియేని యుపాయంబు ♦ నిపుడు లవణ
సాగరంబును దాఁట మీ♦స్వాంతములను
దలఁపుఁడీ మీరు జనకను♦తను గనుఁగొని
యిష్టసిద్ధిని గని పురి♦ కేగఁగలరు. ౩౩ 1973
క. సురపురి కేగిన, తేజ,స్స్ఫురణంబునఁ బొల్చునట్టి♦సోదరుండగు నో
దరునకుఁ దర్పణ మొనరుతు, శరనిధిచెంతకును జేర్పఁ♦జను నను మీరల్.
ఆ. శౌర్యధుర్యులైన ♦ సకలవానరులంత, దగ్ధపక్షుఁడయి క♦దలను నేర
కున్న గృధ్రరాజు ♦ నుదధిచెంతకుఁ జేర్చి, యతఁడు తర్పణంబు ♦ లాచరింప.
తే. మరల నెప్పటిచోటికి ♦ మమతఁ జేర్చి,
జనకతనయయు దుష్టుఁడౌ ♦ దనుజుఁ డున్న
స్థలము తమకును దెలుపుట♦వలనఁ బరమ
హృష్టులయి కార్యసిద్ధి య♦య్యె ననుకొనిరి. ౩౬ 1976

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

* సంపాతి జాంబవంతునితో సీతవార్తను దానెఱింగిన విధముఁ జెప్పుట.

క. వనచరు లమృతాస్వాదం,బును బోలిన యతనివాక్య♦మును విని దేహ
ళీనిరోమాంచములొప్పఁగ, ఘనహర్షమునొంది; రంతఁ♦గడుఁబూన్కి తగన్. ౧

---

* ఈసర్గము మొదలైదుసర్గములు ప్రక్షిప్తములు ఈవిషయమున గోవిందరాజులు "తతస్తదమృతాస్వాద మిత్యారభ్య పంచసర్గాః ప్రక్షిప్తాః సర్వకోశేష్వదర్శనాత్. తాన్యనాపి కథాసంఘట్టనాత్ పూర్వోక్తార్థవిరోధసాధకత్వాచ్చ. తథాపి తే వ్యాఖ్యాయంతే" అని వ్రాసి. కాన నీయైదుసర్గములు కథాబాధకములు గావని వ్యాఖ్యాతృసమ్మతిప్రాయముగాన వీనిం దెనుఁగొనర్చితిమని పాఠకులకుఁ దెలుపుకొనుచున్నాము.

సీ. వనచరేజ్యుఁడు జాంబ♦వంతుఁడు కపులును దానును వేగంబ ♦ ధరణినుండి
లేచి యాసంపాతిఁ ♦ జూచి యిట్లనియెఁ; నెందునున్నది సీత ♦ యెవ్వఁ డామె
నపహరించెను! నామె♦యను రఘుకులాంగ నెవ్వఁడునాఁడెమా♦కెఱుఁగఁ జెపుము
వనచరులకు గతి ♦ యగు నీవె పక్షీంద్ర! వజ్రవేగంబునఁ ♦ బైని బడెడు
ఆ. రామబాణములను ♦ రాజత్సుమిత్రాత్మ, జప్రయుక్తబాణ♦సాంద్రవిక్ర
మము నెఱుంగలేక ♦ యమితకౌరత నెవ్వఁ, డున్నవాఁ డనంగ ♦ నూహచెలఁగ.
చ. జనకజవార్తనే యెఱుఁగఁ ♦ జాలప్రియంబును శ్రద్ధనుంచి త
న్గనుచును ప్రశ్నసేయు కపి♦కాంతులఁ బల్మఱు నాఱడించి యి
ట్లనియెను గృధ్రనాథుఁ డెటు ♦ లా జనకాత్మజ రావణుండు వం
చనఁ గొనిపోవఁగా వినఁగఁ ♦ జాలితినో యెడఁబద్దిచెప్పెనో. ౫౪ 1979
తే. ఇప్పుడా జనకాత్మజ♦యెందునున్న, దో యెఱింగించువాఁడ మీ♦రోగి వినుఁడు;
చాల యోజనవిస్తృతి♦గ్రాల దుర్గ,మముగ నున్నట్టి యిప్పుర్వ♦తమున నేను. ౬౪
క. పడి చాలకాలముగఁ బై, న్బడలిన శౌర్యాసువులను ♦ బలమెడలంగాఁ
గడువృద్ధుఁడనై తిని నేఁ, బడుచున్న యవస్థఁ గాంచి ♦ పతగతిలకుఁడై. ౭౪ 1981
క. తనరెడు సుపార్శ్వుఁడను నా, తనయుం డాహారములను ♦ దఱితప్పక నా
కు నొసంగుచుఁ బోషించుచుఁ, గనుచుండును నన్ను; వినుఁడు♦గంధర్వులకున్.
తే. కామ మతితీక్ష్ణమగు, భుజం♦గములకెల్లఁ
గోప మతితీక్ష్ణముగఁ జెలం♦గును, మృగముల
కగును నెప్పుడు తీక్ష్ణభ♦యంబు, మాకు
క్షుత్తు మిగులంగఁ దీక్ష్ణమ♦గును సతంబు. ౯ 1983
సీ. ఒకనాఁడు క్షుత్తు న♦న్నొకరీతి బాధింప నాహారమును గోరి ♦ యధికమైన
యాశతో నేనుండ ♦ నర్కుఁడు క్రుంగినతరువాత మాంస మిం♦తయును లేక
తనయుండు నాచెంత♦కును వచ్చె నేను క్షుద్బాధయు దప్పియు ♦ బడలువఱుప
వృద్ధభావంబున ♦ నెక్కువకోపంబు గదురుటఁ గొమరుని ♦ గసరినాఁడ;
తే. నతఁడు నాకెప్డు మోదంబు ♦ నధికమావి
ధంబునన్ సంచరించు నా♦ధైర్య మరసి
యాఁకలికి నోర్వలేకుంట ♦ నవుడెఱింగి
కుపితుఁ డగునన్నుఁ బ్రార్థించి ♦ కోప ముడిపి. ౧౧౪ 1984
క. తనవృత్తాంతం బంతయు, ననుమానము లేకయున్న♦యట్లెఱిఁగించెన్
వినుఁ డామాటలఁ దెలిపెద, నను నాయన! యంచుఁ బిలిచి ♦ నయముగఁ బలికెన్.
చ. అనిశము పోవునట్లె నమ♦యం బొకయింతయుఁ దప్పకుండ నేఁ
జని వినువీథి నీకెరను ♦ జాలఁగఁ దే మదిఁ గోరి సత్వరం
బున నె మహేంద్రపర్వతము ♦ పొంతకుఁ బోయితి దానిద్వార మొ
య్యనఁ గని యావరించి తగు♦నామిషముం గొననెంచి యుంటిఁ జూ! ౧౩

క. జలనిధిసహస్రసంఖ్యల, గోలఁదిని జరియించు జంతు♦కూటంబుల ని
మ్ములఁ బట్టఁగ నేనొకఁడనె, తలవంచి తదీయమా ప♦థంబునఁ బూన్కిన్.

క. అరికట్టి యుంటి; నచ్చట, విరిసిన యంజనచయంబు♦విధమునఁ గాంతుల్
పరఁగంగ నెవ్వఁడో భా,స్కరునుదయము వోలె వెలయు♦సాధ్వీకతుకన్.

క. గొనిపోవుచుండఁ జూచితి;, విను మే నాహారకాంక్ష ♦ వెలయఁగనుంటం
గనుకనె యాయిద్దఱనుం, గనినంతనె వారిఁ బట్టఁ♦గా మదిలోనన్. ౧౫॥

[1]ఆ. నిశ్చయించుకొంటి ♦ నేనంత నాతఁడు, సవినయముగ నన్ను ♦ సామవచన
ములను బల్కి మార్గ♦మును విడువందగు, ననుచు వేఁడె నెయ్య♦ములగుసట్లు.

క. హితవచనంబుల వేఁడెడు, నతనిన్ ధర నెవరుగాని ♦ యరయక కొట్టన్
మతిఁ దలఁపరుగద నీచత, క్షితిఁ దగువారలును గూడఁ ♦ జేయరు గాదే!.

తే. ఇంక నావంటివాఁ డట్టు♦లేల చేయుఁ
బురుషుఁ డాతఁడు తన తేజ♦మునఁ బొలుచుచు
నాకసముఁ గ్రిందుపఱుపంగ ♦ నాత్మఁ దలఁచి
నట్టు లంబరమునఁ బాఱె ♦ నంతనన్ను. ౧౭ 1992

క. సురపథమునఁ దిరిగెడునా, వరభూతములెల్ల నెలమి ♦ వచ్చి పలుకులం
గరుణఁదగ గారవించెను, బరమర్షులు నన్నుఁ జూచి ♦ వత్సా! యనుచున్.

తే. పలికి రిట్లని విధిగతి ♦ బ్రదికితీవు
దనుజుఁ డీతఁ డెట్టులో ♦ తరుణితోడఁ
జనియెఁ గావున శ్వశ్రేయ♦సంబు నీకు
నయ్యె నిస్సంశయంబంచు ♦ నంతలోన. ౧౯ 1994

సీ. పరమశోభనములఁ ♦ బరఁగు సిద్ధులు చెప్ప నతఁడు దానవులకు ♦ నధిపతియగు
రావణుండని యాభ♦రణములు ధరఁబడఁ గౌశేయమును జాఱఁ♦గా వెతలను
గుందుచు, మృదువులౌ ♦ కురులును విరియంగ రామలక్ష్మణులను♦నామములను
బలుమాఱు తలఁచుచుఁ ♦ గలఁగుచు నేడ్చుచు నున్నయాబిడ జన♦కోర్వీపతికిఁ

తే. దనయయును రామచంద్రుని♦తరుణియునగు
సీతయనియును వాఁ డామెఁ ♦ జెఱఁగొని చను
చున్నవాఁడని యెఱిఁగితి ♦ నోమహాత్మ!
ప్రొద్దు వోవుట కగుహేతు ♦ విద్ది సుమ్ము!. ౨౧॥ 1995

[2]క. అని కాలవిదుత్తముఁడగు, తనయుండు సుపార్శ్వుఁ డివ్వి♦ధం బంతయు నా
కు నెఱుంగఁజెప్పె నీవిధ,మును విన్నను రాముని విషయ♦మున నాబలమున్.

క. కనఁబఱుప బుద్ధివోడమదు, వినుఁ డేఁ బతగంబ నగుట ♦ విగతదళములే

1 తేన సామ్నా వినీతేన పంథాన మభియాచితః-ఆనిమూ. 2 ఏవకాలాత్యయ స్తాత దితి కాలవిదాం వరః-అనిమూ.

ఘనబలము నాకుఁ గావునఁ, బని యవి లేకుండఁజేయ♦వల నెట్టులగుఁ.
క. ముక్కును బుద్ధియు నిప్పుడు, చక్కని గుణవంతములగుఁ ♦ జాలుదు వానిఁ
మిక్కిలి పాయమొకర్పుఁగ, నెక్కరణిని దానిఁ జేయ♦నేర్తునొ యిచటన్.
తే. అవ్విధంబు వచించెద ♦ నద్ది వినుచు
దానికిని మీపరాక్రమ♦మౌను బలము
గాని దానిఁ బనిఁదీర్చ ♦ గావలయును
వాజ్ఞతులచేత సాయంబు ♦ వలసినంత. ౧౯ 1999
క. ఒనరుతు మీకందఱకును, మనరాముని కార్యమెల్ల ♦ మాయదియే దీ
నను సంశయంబు గలదే, వనచరనాయకుఁడు మిమ్ము ♦ బలశౌర్యములన్.
క. సురలకు నెదిరింపంగాఁ, దరంబుగానట్టివారిఁ ♦ దశబుద్ధిబల
స్ఫురణమున నొప్పువారిని, నరణ్యముల వెదకఁబంపె ♦ సరసిజము మిమ్మున్.
తే. వాడులై కంకపత్రాళి ♦ వఱలుచున్న
రామలక్ష్మణబాణముల్ ♦ రయముమీఱ
ముజ్జగంబుల రక్షింప ♦ ముంపఁజాలు
దనుజపతి రావణుఁడు తేజ♦మున బలమున. ౨౨ 2002
చ. వెలుఁగుచున్న మీరలు ప్ర♦సిద్ధపరాక్రమయుక్తులౌట మీ
కిలపయిఁ దీర్పరానిపని ♦ యేదియు లే దటుగాన మీర లు
జ్జ్వలమతులయ్యుఁ గాలమును ♦ బైపయి వ్యర్థము చేయరాదు ని
స్తులమతులౌ భవాదృశులు ♦ సూరులు కార్యము సంఘటిల్లఁగా
నలసులు వోలె నుండక బ♦లాధికులై పనిఁ దీర్తురేకదా!. ౨౫ 2003

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - వ సర్గము

సంపాతి తనవృత్తాంతమును వానరులకుం జెప్పుట.

క. అనుజునకు నుదకదానం,బును నొనరిచి జలములందు ♦ మునిఁగిన సంపా
తిని హరియూధపు లాధర,మునఁ బరివేష్టించియుండఁ ♦ బొల్చెడువాంఛన్.
క హరిపతులతోడ తనదౌ, పరిసరమునఁ గూరుచున్న♦వాలితనూజున్
బరమాదృతిఁ గని గృధ్రే,శ్వరుఁ డిట్లనిపల్కె మాని ♦ వచనమురీతిన్. ౧౫
చ వనచరదర్శనంబు తన♦వాంఛలఁ దీరుచఁజాలునన్న నె
మ్మనమునఁ గల్గు నమ్మికను ♦ మాన్యుల వారలఁ గాంచి యోమహా
వనచరులార! హెచ్చరిక ♦ బాగుగ మీకు వినుండు నద్దునే
యను జన దేను నెవ్విధి ని♦లాత్మజవార్త నెఱింగినాఁడనో. ౨౫ 2006
తే. దానిఁజెప్పెద నే యథా♦ర్థముగ మీకు, నర్కురశ్ముల చేత నా♦యవయవంబు

తెల్లఁ దపియింపఁగా సొమ్మ♦సిల్లి యిచట,వింధ్యశిఖరమ్మునం జను♦విపినమందు.

క. పెనువగలఁ బడితి; పక్షౌళ, లను దెల్విం బొంది విహ్వ♦లతఁ గని మూర్ఛం
గనునట్లు పరవశుఁడనై, గనినాఁడను నాల్గుదెసలఁ ♦ గానిమహాద్రిన్. ౪౹

క. దురపిల్లుట నేభాగమొ, ధరయిది యని సుంతయేని ♦ తలఁపఁగలే క
త్తరుణముననుండి యంతట, సరిత్పతిని దత్తటస్థ♦శైలాటవులన్. ౫ 2009

క. సరసుల నదులను మఱి నా,గరతీరముఁ గాంచి యిదియె♦గాయని తెల్విం
బొరసితి; నిది దక్షిణసా,గరతీరమునందుఁ బక్షి♦గణసంకులమై. ౬౹ 2010

ఆ. పెనుగుహాంతరములు ♦ తనరార శిఖరంబు
లలర వెలయు వింధ్య♦మని యెఱింగి
నిశ్చయించినాఁడ; ♦ నిర్జరపూజిత
మగుచుఁ బావనమగు♦నాశ్రమ మిది. ౭౹ 2011

[1]క. కనఁబడె నుగ్రంబగు తపమును జేయు నిశాకరుఁ డను♦ముని యొకఁ డుండెన్
వినుఁడో ధర్మమతిం గనుఁ,గొనఁజాలినకీశులార! ♦ కూటమున నిటన్. ౮౹

సీ. ఆముని మరణంబు ♦ నందినతరువాత నొక్కఁడనే యిందు ♦ నున్నవాఁడ
నష్టసహస్రసం♦ఖ్యాబ్దములయ్యె నప్పటినుండి; యంతనే ♦ పరమకష్ట
ములఁబొంది [2]వ్యత్యస్త♦ముగనున్నవింధ్యశిఖరమునుండియెమెల్లఁ♦గాదిగియట
వాడిచివరలద♦ర్భలుగల యాశ్రమధరణికి వచ్చితి ♦ మరల వెతల;
తే. నట్లు దుఃఖితుఁడనునయి ♦ యప్పు డతనిఁ
జూడఁగాఁ గోరితిని ముని♦సురపతి మును
తమ్ముఁడును నేను బలుమాఱు ♦ దర్శనంబు
చేసి సేవించుచుందుము ♦ చిత్తములర. ౧౧ 2013

చ. మునిపతి యాశ్రమంబునకు ♦ మోదము మీఱఁగ వచ్చినంతఁ జ
క్కనివగు వాసనల్ పొలయఁ♦గాఁ బవమానుఁడు వీచె నందుఁ బు
ష్పనికరహీనమైన విట♦పం బొకఁడైనను లేదు పండ్లచే
ననిశము వ్రాలుచుండును మ♦హాతరువుల్ కనువిందుచేయుచున్. ౧౨ 2014

క. మునినాథుపావనాశ్రమ,మును జేరి మహీజమూల♦మునఁ గ్రిందను స
మ్మునిఁ జూడఁ గోరియుంటిని;, వినుఁ డంతట నతఁడు స్నాన♦విధి సల్పి తగన్.

ఆ. జ్వలితతేజుఁడగుచుఁ ♦ జయ్యన నుత్తర, దిక్కుమోము గాఁగఁ ♦ దేరిచూడ
నలవిగాక చెంత ♦ కరుదేరఁజూచితి;, బ్రహ్మఁగొలుచు ప్రాణి♦పటల మట్లు. ౧౪

సీ. భల్లూకములుకరుల్ ♦వ్యాఘ్రసింహంబులు చమరంబులునుమహా♦సర్పములును
బలసిచుట్టునుమహానిఁ♦గొలిచియుండునుజుఁడీ! నరనాథుఁడొగినంతి♦పురముఁ జేర

1 వసతో మమ ధర్మజ్ఞా స్స్వర్గతే తు నిశాకరే-అనిమూ. 2 కృచ్ఛ్రేణ విషమాచ్ఛైలా:-
అనిమూ.

నచివాడు తెల్లరు ♦ చనుచల్లు మునిపతి యాశ్రమాంతరమున ♦ కరుగ నవల
నాజంతునంతత ♦ యరిగె స్వస్థలముల; నస్మహాక్షి యుఁ బ్రీతి ♦ యలర నన్నుఁ

ఆ. గాంచి లోనికేగి ♦ యించుక సేపటి, కరుగుదెంచి నెలికి ♦ యడిగెఁ గార్య
మేమటంచు నన్ను; ♦ నీకీతి నుఱియును, బలికె నీదువెంట్రు ♦కలు కమలుట.

క. నీరూపు తెలియకున్నది, నీరెండు పళంబు లగ్ని ♦ నెఱిఁ గాలినవే
భూరిపతగేంద్ర! చర్మము, నారయఁగా వ్రణిత మగుచు ♦ నంజము తప్పెన్.

చ. మును గనినాఁడ గృధ్రగణ♦ముఖ్యములై పవమాన వేగముం
గని మఱి కామరూపములఁ ♦ గాంచినసోదరులన్ బతత్త్రులన్
గనుఁగొన నందు జ్యేష్ఠుఁడవు ♦ గావె మహాత్మక? యాజటాయువో
యనుజుఁడు గాఁడె నీకు మను♦జాంగములం గొని మీఱి లిద్దఱున్. ౧౯

క. నను: గని నాపాదములకు, ననూనవిధివందనముల ♦ నలరింతురుగా
విను నీకు వ్యాధిగల్గెనె, తనువున నేదేని నీదు♦తతపక్షంబుల్. ౨౦ 2020

తే. ఎట్లు పడిపోయె నిన్నిటు ♦ లెవ్వరైన
శిక్షచేసిరె! సర్వంబు ♦ చెవుమ' నాకు
నున్న దున్నట్లు సంపాతి ♦ యన్నఁడవయి
యిట్టు లుండంగ నేల? నే♦నెఱుఁగఁదలఁతు. ౨౧ 2021

అఱువదియవ సర్గము సంపూర్ణము.

---

౬౧ - వ సర్గము.

సంపాతి తనవృత్తాంతమును నిశాకరమునికిఁ జెప్పుట.

చ. అనవిని దుష్కరంబయి భ♦యంకరమై పెనుసాహసంబుచే
నొనరుపనైన నాచరిత ♦ నుగ్రమయూఖుని వెంబడించి పో
యినయది యాదిగాఁ దెలిసి ♦ యే నొనరించిన కార్య మమ్మహా
ముని కెఱిఁగింపఁబూనితిఁ; బ్ర♦మోదము మీఱఁగ నిట్లు పల్కితిన్. ౧ 2022

సీ. పక్షయుగ్మము గాలి ♦ వ్రణయుక్తమై తనువుండుట సిగ్గుచే ♦ నొక్కరీతి
నింద్రియాళి కలంగి ♦ యొట్టులో యుండుట శ్రమమున మనసు ని♦స్సారమగుటఁ
బ్రత్యుత్తరమును జె♦ప్పంగ లేకున్నాఁడ దర్పంబునన్, మేము ♦ తనువు లెఱుఁగ
కొండొరులపరాక్ర♦మోద్ధతుల్ తెలియంగఁగాంక్షించియొకటనా♦కాశమునకు

తే. నెగిరినాము జటాయువు ♦ నేను వింధ్య
మలరఁ గైలాసశిఖరంబు♦నందు మునుల
పరిసరంబున "రవియస్త♦పర్వతమున
కరుగు నంతదనుక మన ♦ మతనివెంట. ౩ 2023

క. చనఁదగునని" పణ మిడుకొని, యనుజుండును నేను నొకట ♦ నంబరమునకున్

ఘనజవము మీఱ నెగిరితి, మనఘా! యపు డవనిఁగల్గు ♦ నఖిలనగరముల్.

*క. అరదముచక్రమునట్టులు, పరికింపఁగనయ్యె మాకు ♦ బహుభంగుల; నం
తరమునఁ గొన్నిస్థలంబులఁ, బరఁగెడు వాద్యధ్వనులను ♦ బ్రహ్మధ్వనులన్.

క. వినినార; మరుణచేలం,బును దాల్చి యుదాత్తగాన♦మును జేసెడు నిం
దునిభాననలం గొందఱఁ, గనినారము; మేము నంతఁ ♦ గడు శీఘ్రమునన్.

చ. సురపథమందుఁ బోయి యట ♦ సూర్యునిమార్గముఁ జేరి క్రిందిదా
ధరణిని జూడ మావనము ♦ తద్దయుఁ బచ్చికపట్టు రీతిగాఁ
బరఁగుటఁ గాంచినార, మిలఁ ♦ బర్వతపంక్తులు చిన్నవైన ప్ర
స్తరములభంగిఁ గానఁబడె ♦ త్క్ష్మాస్థలిఁ బాఱు నదుల్ నితాంతమున్. ౨౫

తే డారములరీతిఁ గన్పడె ♦ మేరువింధ్య
హిమగిరుల్ మడుగుననున్న ♦ యేనుఁగులవి
ధంబునం గానఁబడినవి; ♦ తత్పథమునఁ
దిరుగుచుండినయప్పు డో♦ధరణిదివిజ!. ౯ 2028

క. అతితీవ్రస్వేదము మా, కతిఖేదముగల్గె మఱి భ♦యంబును బొడమెన్
మతివిభ్రాంతియు నత్తుల, కతిశయతమ మల్లె గల్గు ♦ టాసమయమునన్. ౧౦

ఆ. భయదమైన మూర్ఛ♦వచ్చెను నిది యామ్య
మిద్ది పశ్చిమమగు ♦ నిదియె యగ్ని
దా విదిక్కనియును ♦ నాత్మలకుం దోఁప
కుండె నియతమగుచు ♦ నొప్పుజగము. ౧౦౫ 2030

క. అనలునిచేఁ గాల్పఁగఁబడి, తనరూప మడంగి ప్రళయ♦తరుణంబున నుం
డినరీతిఁ గానఁబడె నా, మన మప్డు కలంగి మాని♦మండన యంతన్. ౧౧౫

తే. చూడ నాధారమైన చ♦క్షున్సునుండి
వదలి నశియించినట్లయ్యె ♦ వరుస దృష్టి
శక్తియును సన్నగిల్లె నే♦సాంద్రయత్న
మునను జక్షున్సులన్ మన♦స్సునను గూర్చి. ౧౨ 2032

క. కనుఁగొంటి రవిని శ్రమమున, మునివర్యా! మాకు భాను♦మూర్తియపుడు పృ
థ్వినిఁబోలి ప్రమాణంబునఁ, గనఁబడియె; జటాయువంతఁ ♦ గడుబడలికచేన్.

క. నాతోడం జెప్పకయే, యాతఁడు నాకసమునుండి ♦ యవనింబడఁగా
నాతమ్ముఁ డట్లు పడుటను, జేతోదుఃఖమునఁ గాంచి ♦ శీఘ్రమ నేనున్. ౧౪

క. తనువుం బడవిడిచితిని గ,గనంబునుండియె మునీంద్ర! ♦ గాదిలియనుజ
న్మని నేను బక్షయుగ్మం,బునఁ గప్పుటఁ గాలకుండెఁ ♦ బూషునిదీప్తిన్. ౧౪౫

* రథచక్రప్రమాణాని నగరాణి పృథక్పృథక్-అనిమా.

తే. ఆకసమునుండి పడునప్పు ♦ డార్య! నేను
గాలిచేఁ బ్రమాదమున నాదు ♦ గావిలి యను
జన్మఁ డాధరఁ బడు జన ♦ స్థానమందుఁ
బడినవాఁడని తలఁచెద ♦ న్వాంతమందు. ౧౬ 2036

తే. దగ్ధపక్షుఁడనై నేను ♦ ధారణీస్థ
మందు నీవింధ్యమునను మూ ♦ ర్ఛితుఁడమునఁ
బడితి; ఱెక్కలు గాలె నా ♦ భ్రాత లేఁడు
చెంత రాజ్యశౌర్యంబులు ♦ చెడియెఁ గాన. ౧౭ 2037

క. తనువునఁ బ్రాణము లిడుకొని, మనఁజాలను గోర్కి గలదు ♦ మరణమునొందం
గను గాన వింధ్యశిఖరం, బుననుండియె పడుదు మృతిని ♦ బొందెద దానన్.

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౬౨ - వ సర్గము.

నిశాకరముని సంపాతికి ఱెక్కలు వచ్చురీతి నెఱింగించుట.

క. అని నే నమ్మునిపతితో, మనవి యొనర్చుచును దుఃఖ ♦ మగ్నుఁడనై రో
దన మొనరించితి నంతట, మునిపతి యొకక్షణము ధ్యాన ♦ మున నుండి తగన్.

*క. ననుఁ గాంచి యిట్లు పలికెన్, వినుమా! చక్షుర్బలములు ♦ విక్రమమును బ్రా
ణనిచయమును బక్షంబులు, తనకారు ప్రపక్షములును ♦ తమకై తారే. ౧

తే. మరలఁ గ్రొత్తగఁ గల్గు నే ♦ మాఱ్కి మున్ను
వెలయునో యట్లె మును నేను ♦ వింటి భావి
కాలమున గొప్పకార్యంబు ♦ గలుగుననుచు
దానిఁ దపమున నెఱిఁగితి ♦ మాననీయ!. ౨ 2041

క. మునివరులవలన వింటిని, వినుమా! యిక్ష్వాకునృపతి ♦ వీరునివంశం
బున దశరథుండు నా నొక, మనుజేంద్రుఁడు గలఁడు తత్క్ష్మా ♦ మాపతి కింకన్.

క. ఘనతేజుఁడు రాముండను, తనయుండు జనింపఁగలఁడు ♦ తండ్రి పనుపఁగా
ననుజునితోడ నరణ్యం, బున కాబుతవిక్రముండు ♦ ముదమున నరుగున్. ౪

క. సురదానవులకుఁ జంపఁగఁ, దరంబు గానట్టిఁడైన ♦ దనుజేంద్రుఁడు ను
ర్వర రావణుండు నా నిర్భరశౌర్యంబునను మిగులు ♦ వాఁ డవినీతిన్ ౫ 2044

సీ. ఆజనస్థానంబు ♦ నందు రాఘవుఁ డుండునపుడు తత్పత్నిఁ దా ♦ నపహరింపఁ
గలఁడు యశస్విని ♦ లలితశీలయునైన నానావిధ భక్ష్యభో ♦ జ్యముల భోగ
సాధనంబులఁ దన్ను ♦ సమధికాశను వాఁడు పొందింపఁజూచిన ♦ భూరిదుఃఖ
మగ్నయౌటను నెంత ♦ మాత్ర మవ్వానిని ననుభవింపకయుండు; ♦ నద్ది యెఱిఁగి

---

* పక్షౌ చ తే ప్రపక్షౌ చ-అనిమూ.

తే. యింద్రుఁ డాకృతి దివ్యాన్న ♦ మీఁగలండు
జనకతనయయు సుధఁ బోలి ♦ సకలసురుల
కైన లభియింపరాని ది♦వ్యాన్న మద్ది
పుచ్చుకొని యింద్రుఁ డొసఁగుట ♦ బుద్ధి నెఱిఁగి. ౯ 2045

చ. తరుణియు నగ్రభాగమును ♦ దానటఁ గైకొని నాకు నాథుఁడై
ధరణివిభుండునైన గుణ♦ధాముఁడు రాముఁడు నామఱంది ను
ర్వరమనియుండి కేనియు ధ♦రాస్థలివీడి సురత్వమొందియు
న్నరమణ నన్న మిద్ది క్షితి♦నాథుల వారలఁ జెందెనన్ దగన్. ౧౦ 2046

చ. అని వచియించి భూమిపయి ♦ నన్నము వైచును భక్తిమీఱఁ; నం
త నచట రాఘవుం డనుజ ♦ ధాత్రిసుతల్ వెదకంగఁ బూన్కితో
వనచరులెల్ల రాఁగలరు ♦ వారల కీవును రామపత్నివా
ర్తను దెలుపంగఁ గావలయు; ♦ స్థానము దీనిని మార్పఁబోకుమీ!. ౧౧

తే. పక్షహీనుండవౌట నె♦వ్వరునఁ బోనఁ
గలవు దేశకాలంబుల ♦ గణనసేసి
కొనుచు నీవిందె యుండుము ♦ కోర్కితీఱఁ
బక్షములు పుట్టఁగలవు భ♦వ్యంబు లగుచు. ౧౨ 2048

క. వినుమో సంపాతీ! నీకును బక్షము లిపుడె మరలఁ ♦ గ్రొత్తవియై వ
చ్చునటులు సేయఁగఁగోరను, మనమున నదియేల యనిన ♦ మహి నీవిచటన్.

తే. ఉందువేనియు జగముల ♦ కొక్కరీతి
హితము సలుపంగఁగలవు ♦ పృ♦థ్వీశతనయు
లైన యారాఘవులపని ♦ యరయ నీకు
మాత్రమేకాదు సుమ్ము బ్రా♦హ్మణులకెల్ల. ౧౩ 2050

క. సురలకు మునులకు నిర్జర, వరునకు ముఖ్యముగఁ జేయ♦వలసినదౌ; సో
దరులగు నా రాఘవులను, బరికింపఁగ నాకుఁగలదు ♦ వాంఛ మనమునన్.

క. చిరకాలము ప్రాణంబుల, ధరియింపఁగ నిచ్ఛ లేదు ♦ దానన్ దనువున్
ద్వరపడి విడిచెదనని ముని, వరుఁ డాతఁడు తత్త్వవేత్త ♦ పలికెన్ నాతోన్.

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

౬౩ - వ సర్గము.

సంపాతి పక్షములు రాఁగా వానరులకుఁ గర్తవ్యముఁ జెప్పిపోవుట.

తే. వాగ్విదులలోన వశ్యుఁడౌ ♦ బ్రహ్మమాని
యివ్విమొదలగు వాక్యంబు ♦ లెన్నొ పలికి

నన్నుఁ బొగడి యనుజ్ఞను ♦ నాకొసంగి
తాఁ బ్రవేశించెఁ దనతప♦స్స్థాన మంత. 2053

సీ. పర్వతగుహనుండి ♦ ప్రాఁకి నేమెల్లఁగ నీవింధ్యపర్వత ♦ మెక్కి మీర
లెవ్వరువత్తురో! యని ♦ యెదురుచూచుచునుంటి, మునివరుమాటల ♦ మనసునందుఁ
బదిలంబుగా నిల్పి ♦ వనచరులార! నేదేశకాలంబుల ♦ తెఱఁగుఁ గనుచు
నిందుగా నూఱేండ్లు ♦ నెఱి గడిపితి నిట నానిశాకరముని ♦ యంతఁ దాను
బరమభక్తిని మహా♦ప్రస్థానమున కేగి స్వర్గంబు నొందె లో♦పల నె నేను

తే. బహువిధవితర్కములు మదిఁ ♦ బన్నుకొనుచు
సంశయము నొంది సంతాప♦జాలములను
గ్రాఁగుచుంటిని; మృతినొంద♦గా మనంబు
గలిగినపుడెల్ల మునివాక్య♦ములఁ దలంచి. ౫౪ 2054

క. మరణము నొందెదుబుద్ధిని, ద్వరగా విడనాఁడుచుందుఁ; ♦ బక్షంబులు నీ
వరబలము వచ్చునని నే, మరణమ్మును బొందకుండ ♦ మానివిభుఁ డటన్. ౫౫

తే. నాకుఁ గల్పించినట్టి ప్రా♦ణములవంటి
యాశ దీప్తాగ్ని తమసుల ♦ నణఁచునట్లు
నాదుదుఃఖమ్మునెల్ల న♦ణఁచుచునుండు;
దుష్టమతియగు రావణు ♦ దౌర్బలములు. ౫౬ 2056

క. నాకుం దెలిసినవై నను, నాకొమరునిఁ జూచి నే జ♦నకజను దనుజుం
బోకార్చి కావ కిట నీ, వేఁరణిక వచ్చితివని ♦ యెన్నొవిధములన్. ౫౭

క. అదలించితి నాజనకను, తదుఃఖము విని యు నన్న♦దమ్ము లిరువురున్
ముదిత విడనాడి యుండుట, యుఁ దగ నెఱింగియును దశర♦థోర్వీపతివై. ౫౮

ఆ. స్నేహ మునిచి సాధ్వి ♦ సీతను విడిపించి, నాకుఁ బ్రియముచేయ♦నాకుమారుఁ
డవుడు నేఁడఱఁడయ్యె ♦ నని గృధ్రపతి వన, చరులతోడఁ బల్కు♦సమయమందు.

ఉ. వారలు చూచుచుండఁగనె ♦ వచ్చెను ఱెక్కలు తొంటిరీతి నా
ధారణిదేవువాక్యమువి♦ధంబున నెట్టనియాఁక లొప్పఁగాఁ
జారునుపక్షముల్ గలుగ ♦ సంతసమెంతయు నొంది గృధ్రభూ
దారుఁడు వానరాళిఁ గని ♦ తా నవు డిట్లని పల్కె వేడుకన్. ౬౦ 2060

క. అమితప్రభావుఁడౌ నం, యమిమహిమను మరల నాకు ♦ నరుణనికరద
గ్ధములైన పక్షములు వ, చ్చె మహాసంతోష మేను ♦ జెందెదు రీతిన్. ౬౧

సీ. వయసున నేనున్న♦యప్పుడు నాకెట్టి బలపరాక్రమములు ♦ పౌరుషంబు
తనరారుచుండెనో ♦ తద్రీతి నయ్యవి కల్గియున్నవి కపి♦కాంతులార
యిప్పుడు సర్వథా ♦ తప్పకయత్నంబు నొనరింపుఁడీ మీర ♦ లుర్వీతనయఁ
గనుఁగొనఁగలరు ఱె♦క్కలు నాకు వచ్చెను గార్యసిద్ధియుఁ గల్గ♦గలదటంచుఁ

తే. బ్రత్యయమ్మును బుట్టించెఁ; బరఁగ నిద్ది
యనుచుఁ బక్షీంద్రుఁ డప్పుడా వనచరుండు
గాంచి వచియించి యంతరిక్షమునఁ దిరుగఁ
దనదు నూతనపక్షసత్త్వం బదెంతొ. ౧౨॥ 2062

క. తెలియంగఁ గోరి యంబర, తలమున కెగిరెను మహీధ్ర తలమును విడి యి
మ్ముల నిట్లు గృధ్రనాథుఁడు, పలికిన విని పక్షయుగముఁ బరికించి తగన్.

తే. అతులసంతోషమును బొంది యవుడు పౌరు
షమును జూపుచు రాముని సాధ్విఁ గనెడు
నభ్యుదయకార్యమును బొంద యత్న మవుడె
చేయఁదలఁచిరి వానరుల్ చిత్తములను. ౧౪॥ 2064

*చ. అనిలసమానవేగమును నందినవానరవీరులెల్ల నొ
య్యన ఘనవిక్రమంబుఁ గొని యాజనకాత్మజఁ జూడఁగోరి చ
క్కనియభిజిన్ముహూర్తమును గానఁగ వేచి యటుండి యద్ది రాఁ
గనె శమనాశ నింక వెదకం దగునంచును బోయి రొక్కటన్. ౧౫॥ 2065

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

వానరులు సముద్రముచెంత కరుగుట.

క. హరివిక్రమమునఁ బొల్చెడు, హరివీరులు గృధ్రనాథుఁ డాడినపలుకుల్
పరికించి యెగిరి యందఱు, సురలన్ గుంపుగను గూడి మహితప్రీతిన్. ౧

క. హరినాదంబు లొనర్చిరి, హరు లాసంపాతిపలికిన ట్లాసీతన్
ద్వరగాఁ గనఁదలఁచుచు దుష్టరావణునివాసము గనుసంతోషమునన్. ౨॥

తే. లంకకుం బోవ మార్గమా లవణజలధి
కరిగి; రాభీమవిక్రములా కపులొగి
నచ్చటికిఁ బోయి గొప్పదై యలరు లోక
మునకుఁ బ్రతిబింబ మననొప్పు వనధి నచట. ౩॥ 2068

క. కని రది లోకమునంతయుఁ, దనలోఁ గనఁబడఁగఁజేయు దర్పణమువిధం
బుననుండె; మహోత్తరబలమునఁ దగు నాకపులు సంద్రమును గని యంతన్.

తే. దానియుత్తరతీరంబు గానఁబోయి
యందు విడిసిరి; వికృతంబు నగుచు భూరి

* అభిజి దభిముఖాదిశం యయూ జ్జనకసుతాపరిమార్గణోన్ముఖాః-అనిమూ.

కాయ మలరఁగ వివృతవ♦క్త్రంబు నగుచు
వివిధసత్త్వగణంబందు ♦ వితతగతుల. ౫ 2070

*చ. జలములయందుఁ గ్రీడలను ♦ సల్పుచునుండెను; గొన్నిచోట్ల నా
జలనిధిభంగసంతతుల ♦ జంతుయుతిం దమిఁ గేళిసల్పుచు
ట్లలరుచుఁ గొన్నితావుల మ♦హత్తరసుప్తిని బొందినట్టుగాఁ
జెలఁగుచునుండె నొక్కెడ వి♦చిత్రమహీధ్రసమాంబుపూరముల్. ౬ 2071

క. కనఁబడుచుండె రసాతల, మున నుండెడు దానవాళి♦ముఖ్యులు నొకెడన్
గనఁబడుచుండిరి చూచెడు, జనులకు భయదంబుగాఁగఁ ♦ జను నయ్యబ్ధిన్.

తే. రోమహర్షకరంబును ♦ సాక్షిఁ గాంచి, నట్టిదానిని గాంచి యా♦యంగదాదు
లెంతయు విషణ్ణులై రంత♦నెసఁగునబ్ధి, నాకసమురీతి దుష్పార♦మై చెలంగ.

క. కనుఁగొని వనచరు లందఱు, మనముల దిగులొంది యేమి ♦ మనకిఁకఁ జేయం
గను దగుకార్య మటంచును, ననుకొని; శాకపిమహేంద్రుఁ♦డంగదుఁడంతన్.

చ. వనచరులామహాజలధి♦వర్యముఁ గాంచినయంతనే భయం
బును గనుటెంచి యాఱడిలి ♦ మోదము నొందఁగ హెచ్చరించె; నిం
ద్రునకును బౌత్రుఁడై సుమతి♦తోఁ దగు నంగదుఁ డార్తిమగ్నులన్
వనచరులం గనుంగొనుచుఁ ♦ బల్కెః విషాదము మీమనంబులన్. ౧౦ 2075

క. ఉనుపఁగరాదది యేక్షితిఁ, బెనుదోషము కుపితమైన ♦ పెనుసర్పము బా
లుని జంపురీతి దుఃఖమె, గనఁజేయును మృతిని, బురుష♦కాంతునినైనన్. ౧౧

క. పురుషుఁడు శౌర్యముఁ జూపెడు, తరుణమున విషాద మెవ్వి♦ధమునఁగలిగె నా
పురుషునిఁ దేజోహీను నొనరించుఁ బురుషార్థసిద్ధి ♦ నరున కతనికిన్. ౧౨

క. కలుగఁగనేరదు సుఁడీ! యని, పలికెన్ దన్నిశయుఁ గడువ ♦ వనచరపంక్తిం
గలిగిన వృద్ధుల నొకచోఁ, గలిపి సముద్రంబు దాఁటు♦కార్య మొనరుపన్.

ఆ. అంగదుండు మరల ♦ నాలోచన మొనర్చె;
నింద్రుఁజుట్టుఁ జేరి ♦ యెట్లు సురలు
వెలయుచుందురట్లు ♦ లలి నంగదునిచుట్టు
గొలిచియున్న ప్లవగ♦కూట మలరె. ౧౪ 2079

ఆ. అంగదుండు పవను♦నాత్మజుండును దప్ప, మఱియెవండు తా స♦మర్థుఁడగును?
భయదరీతిఁ బరఁగు ♦ వనచరసేనను, నిలువరింప నొకటఁ ♦ గలుప జగతి. ౧౫

క. పరమర్దనుఁడై సిరిచేఁ, బరఁగెడు నంగదుఁడు వృద్ధ♦వనచరులయు నా
హరిసేనయు ననుమతిఁ గొని, పరమార్థము లలరునట్టి ♦ పలుకులఁ బలికెన్.

క. గురుతేజుఁ డెవ్వఁ డిందున్, శరనిధిపతి దాఁటఁగలఁడు ♦ శత్రుహరుండా
సరసిజబాంధవసమానుని, ద్వరఁగా సత్యప్రతిజ్ఞుఁ ♦ దతనమ్మోదన్. ౧౭ 2082

---

* క్వచి త్పత్యతమాత్రైశ్చ జలాశిధి రావృతమ్-అనిమా.

క. ఒనరుపఁగలఁ డెవ్వండో, వనచరులారా! యెవండు ♦ వరవీర్యమునన్
వననిధియోజనశతమును, ఘనగతి లంఘించి సాధు♦కార్యము దీనిన్. ౧౯

క. ఫలియింపఁ జేసి హరిసేనల కెల్లం బద్మసఖుత♦నయువలన నిఁకం
గలుగందగు పెనుభయమును, గలుగఁగ నీకుండఁజేయఁ♦గలుగునొ చెప్పుఁడా.

సీ. ఎవ్వనిమహిమచే ♦ నిఁక మనమెల్లను గార్యసిద్ధిం బొంది ♦ కడుముదమునఁ
బురమునకున్ సుఖం♦బుగఁబోయిమనభార్యలనుబుత్రులగృహము♦లనుగనంగఁ
గల? మదెవ్వని యను♦గ్రహమున సంతోషమందుచు బలశాలు♦రైనరామ
లక్ష్మణసుగ్రీవు♦లను జూడఁ దత్సన్నిధికిఁ బోవఁగలము మ♦తిస్థిరుఁ డగు

తే. నెవ్వఁడేనియు మీయందు ♦ నీజలనిధి
యోజనశతంబు లంఘింప ♦ నోపునేని
యాతఁడిప్పుడె వేగంబ ♦ యభయదక్షి
ణను మహాపుణ్యదంబు మా♦కును నొసఁగుత. ౨౧ 2085

క. అని యంగదుండు పలికిన, విని యందెవ్వఁడును బదులు♦విషయము దేనిం
జనువునఁ బలుకండయ్యెను, వనచరసేన యది మ్రాను♦పడియుండెఁ దగన్.

క. హరిసత్తముఁ డాయంగదుఁ, డురువాగ్గుంభనము లొప్ప ♦ నొగి మరల హరీ
శ్వరులం గని యిట్లనియెన్, వరవిక్రమములను భూరి♦బలమున మీరల్. ౨౩

ఆ. యశముఁ గాంచినారు ♦ హరివరకులమునఁ
బుట్టినారు మిగులఁ ♦ బూజ్యులగుచుఁ
బరఁగినారు కీశ♦వరులార! మీలోన
నెవ్వఁడేని యెప్పు♦డే నదెందు. ౨౪ 2088

క. గతి నడ్డులేనివాఁడెగ,ద తగన్ దూరంబదెంత ♦ దాఁటంగల యు
ద్ధతశక్తిఁ గలదొ యెవనికి, హితముగ వచియింపుఁడిట్టు♦లేలొకో? యుండన్.

అఱువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

కోఁతులు తమతమసామర్థ్యంబులఁ జెప్పుట.

క. అనియిట్లంగదుఁ డాడిన, విని వానరసంఘమందు ♦ వీరులునయి యొ
ప్పినయట్టి గజముఖులు తమ,కును గతిఁగల శక్తులను వి♦గూఢముగాఁగన్.

సీ. పలికిరి గజగవా♦క్షులు గవయుండును మఱి శరభుండును ♦ మైందుఁ డట్లె
ద్వివిదుండు ఘనతర♦తీవ్రవిక్రముఁడైన యాగంధమాదనుఁ ♦ డాసుషేణుఁ
డాజాంబవంతుఁడు ♦ నంగదుఁ గనుఁగొని తమశక్తులను జెప్పఁ♦దలఁచి; రందు
గజుఁడు యోజనదశ♦కంబు నేదాఁటఁగాఁ గలనంచుఁ బలికెనా♦గతిగవాక్షుఁ

తే. డిరువదియొ యోజనంబుల ♦ నేను దాఁటఁ
గల ననియెను వనచరుఁ ♦ గని గవయుఁడు
ముప్పదే దాఁట యోజన♦ములను శక్తి
గలుగువాఁడ నటంచని ♦ పలికె నంత. ౮ 2091

క. వనచరపూజ్యుఁడు శరభుం, డనె నలువదియోజనముల♦యంతటిదూరం
బును దాఁట శక్తిగలదని;, యనుపమశౌర్యంబు మీఱ ♦ నలరి ఘనుండై. ౯

క. తనరారు గంధమాదనుఁ, డనె నేఁబదియోజనముల♦యంత నెగురఁ జా
లినశక్తిగలదు నందియు, మనరాదని; మైందుఁ డప్పు ♦ డక్కపిగణముల్. ౬

క. కనుఁగొని నే నఱువదియో,జనములు లంఘింప మిగులఁ ♦ జాలుదు నని చె
ప్పెను; నంత ద్వివిదుఁ డన నొ,ప్పిన కూరుఁడు డెబ్బదేను♦బృథువేగమునన్.

తే. దాఁటఁ జాలుదుననియె; నం♦శట సుషేణుఁ
డనెడు వనచరకుంజరుఁ ♦ డప్పుడనియె
నొక్కరీతిని నెనుబది♦యోజనములు
దాఁటఁజాలుదునని సమ♦స్తకపు లిట్లు. ౯ 2095

క. పలుకుచునుండఁగ జరచే,త లలిన్ వివిధప్లవంగ♦తతి మించెడు ను
జ్జ్వలమూర్తి జాంబవంతుఁడు, పలికెం దదనుజ్ఞఁగొని ప్ల♦వంగములారా!.

[1]క. మును మాకు గతిపరాక్రమ, మున నతిశయశక్తియుండె ♦ ముసలితనముచే
త నిపుడు జర్ఝరితంబగు, తనువున నున్నారమైనఁ ♦ దత్త్వము వినుఁడీ!. ౧౧

చ. వనచరనాయకుండు రఘు♦వర్యుఁడు చేయఁగఁ బూనియున్న యి
ప్పనిని నుపేక్షసేయుటకు ♦ భావ్యముగాదు వయస్సు పోయి కా
లనియతి ఖేదమైనతఱి ♦ లావున దాఁటఁగ నెంతదూర మీ
తనువున శక్యమౌనొ నిట ♦ దాఁపక మీకెఱిఁగింతు నేనొగిన్. ౧౨౫ 2098

తే. యోజనంబులు తొంబది ♦ యుదధిమీఁదఁ
బోవఁజాలుదు నందియుం♦బు వలదింక
ననుచు మరలను వారలఁ ♦ గని వచించె
వయసునందున్నతఱి నాదు♦వపువునందు. ౧౩౫ 2099

సీ. తనరెడుగతి నమ♦ర్థత యింతమాత్రమే గాదు పూర్వము బలి♦క్రతువునందు
శాశ్వతుండై నట్టి ♦ చక్రి త్రివిక్రముం డయి పదత్రయమున ♦ నఖిలలోక
ములను గొల్చెడుతఱి ♦ వెలసిన యతనియాకారంబునకుఁ జుట్టుఁ ♦ గ్రమ్మ శక్తిఁ
తనరఁ బ్రదక్షిణం♦బును జేసినాఁడను వయసున నొరుల కె♦వ్వరికి లేని

తే. యసదృశంబగుగతి శక్తి ♦ యలరుచుండె,నట్టి నేనిప్డు ముదిమిని ♦ నందినాఁడ
ప్లవనమున మందశక్తి నా♦పాలఁబడియె,నిప్పుడేనింత మాత్రమే♦యెగురఁగలను.

---

1 పూర్వం మస్మాక మప్యాసీ త్కశ్చిద్గతిపరాక్రమః-అనిమూ.

క. అని తలఁచుచున్నవాఁడను, వినుఁ డీలంఘనముచేత ♦ విపులంబగు ని
ప్పని నెఱవేఱదుగా యని, వనచరు లెల్లరు వినంగఁ ♦ బలికెఁ గడంకన్. ౧౭

చ. వనచరవర్యుఁ డంగదుఁడు ♦ ప్రాజ్ఞవరుండగు జాంబవంతునిం
గని తదనుజ్ఞఁ బొంది యిఁకఁ ♦ గాఁ దగు కార్యమునందుఁ బూన్కిఁ జే
యను దగునట్లుదారమగు ♦ నర్థము గల్గఁగఁ జెప్పె నిట్లుగాఁ
దనదగుశక్తిరీతిఁ బ్రమ♦దం బలరారఁగ నాలకింపుఁడీ. ౧౮ 2102

[1]క. వనచరులారా! శతయోజనములు దాఁటంగఁ దగిన♦శక్తి గలదు నా
కునుగాని మరలివచ్చుట, కనువగు లాఘవము గలదొ ♦ యయ్యది లేదో. ౧౯

[2]ఆ. నిశ్చయింపఁజాల ♦ నేను నా విని వాక్య,కుశలుఁడగుచుఁ బ్లవగ♦కుంజరుఁడయి
తనరు జాంబవంతుఁ ♦ డనియె నంగదుఁ జూచి, ప్లవగభల్లనాథ!♦వాలితనయ!.

ఆ. తెలిసినదియె నీకుఁ ♦ గలుగు లంఘనశక్తి, శతమనంగ నేల ♦ సరిగ వేయి
యోజనంబులైన ♦ నురుగతి లంఘించి, మరల రాఁగఁగలవు ♦ మాట లేల.

క. పరిజనులు ప్రభువు నొకపని, కరుగం దగునంచుఁ బంపు ♦ నాచారము లే
దరసిన నెందును గావునఁ, బరిజనులము మేము నిన్నుఁ ♦ బంపుట తగునే.

[3]క. వనచరవర్యా! తండ్రీ!, తనజనులను బంపఁ బ్రభువు ♦ తగుఁగాని, స్వభృ
త్యనికరము తన్నుఁ బంపఁగఁ, జనఁదగునే యిట్టులెందు ♦ శాస్త్రము గలదే?.

సీ. పరనిషూదన! మాకుఁ♦బ్రభువుగానీవుంట మేమందఱమునిను♦మిగులఁబూన్కిఁ
గాపాడుకొనఁదగు; ♦ స్వామిపతిసైనికులకు నెల్ల సర్వదా ♦ ప్రకటశక్తిఁ
గాపాడుకొనఁదగు ♦ కమ్రవస్తువుగదా? యిది లోకసంస్థితి♦యేయగుఁ జుమి;
కావున నిన్ను ర♦క్ష్యంబగువస్తువవలె నిరంతరము గా♦పాడుకొనుట

తే. మాకు ధర్మ మరిందమా! ♦ యీకరణిని
నీమహాకార్యమునకెల్ల ♦ నీవె మూల
భూతుఁడవు మూలమెట్టులు ♦ భూమిరుహము
నకుఁ బ్రధానమొ యట్టులె ♦ నయగుణాఢ్య. ౨౪ 2108

క. పని కంతకు నెయ్యది చక్కనిమూలమె యట్టిదానిఁ ♦ గాపాడుటయే
ఘనకార్య మిదియె నీతియ,గును గార్యజ్ఞులకు; నిదియ♦గును ధర్మమిలన్.

క. తరువునకు వేఱు చక్కఁగఁ, బరికింపఁగనైనఁగాని ♦ ఫలపుష్పంబుల్
సరిగా నుదయించుటయుం, బెరుఁగుటయును గల్గు; సత్య♦విక్రమ! యెపుడున్.

చ. విను మిఁక నీను కార్యమును ♦ వేయివిధంబుల సిద్ధినొందఁ జే
యను మతివిక్రమంబుల న♦యంబున నీవె ప్రధానకారణం

---

1 నివర్తనేతు మే శక్తి స్స్యాన్న వేతి నవిశ్చితా - అనిమూలము. 2 ప్లవగకుంజరుఁడు-ఇటఁ బ్లవగశబ్దము సర్వవనచరవాచకమనిగ్రహింపఁదగు. 3 నహి ప్రేషయితాం తాతస్వామీ - అని మూలము.

బనఁ దగియున్నవాఁడ విది ♦ యంతయు సత్యము నీవె లంకకుం
జనిన మతెట్లు మాకుగతి ♦ చక్కఁగ నెంచుము! కీశనాయకా!. ౨౬ 2111

¹క. గురుఁడవు గురుపుత్త్రుండవు, పరికింపఁగ నిన్ను నమ్మి ♦ పరమంబగు నీ
గురుకార్యము సాధింపఁగ, నరుదెంచితి మీవు లేక ♦ యది యెట్లలరున్. ౨౭

ఆ. మాకు నెట్లు శక్తి ♦ యీకార్యసాధన
మందుఁ గల్గు; ననియె ♦ ననఘమతియుఁ
బ్రాజ్ఞవర్యుఁడునయి ♦ వఱలు నాజాంబవం
తుండు శక్రపౌత్త్రు♦తోడనిట్లు. ౨౮॥ 2113

²చ. పలికిన వాలిపుత్త్రకుఁడు ♦ బాగుగ నాతనిఁ జూచి యివ్విధిం
బలికెను లంకకేఁ జనక ♦ వానరుఁ డెవ్వఁడుగాని పోక యీ
స్థలముననున్నచో మరలఁ ♦ జక్కఁగ ముందటియట్లె ప్రాణముల్
వెలువడు నావ్రతంబున గ♦భీరమతీ! యిపుడూననౌఁగదా!. ౨౯ 2114

సీ. ధీమంతుఁడగు కపి♦ధీరునియాజ్ఞను బాలింపకయె మాన♦పరిమితమగు
గడువును దప్పి స♦గరమున కేగిన మనప్రాణములు చూడ ♦ మనవి కావు
గద! యల్లసుగ్రీవుఁ♦డు దయఁబూనిన నాగ్రహంబుఁబూనినఁగాని♦యత్యధికమె
యతని యానతిమీఱి ♦ యరుగుదుమేని వినాశనంబగును మ♦నకుఁ దలంప
తే. సర్వవిదుఁడవు కార్య మే♦సరణి మనము
తలఁచినట్లుగఁ గాత యి♦త్తఱిని వేఱు
విధముగా సిద్ధినొందెడు♦విధము నీవె
చక్కఁదలపోయుమా! యని ♦ సాధుమతిని. 3౨ 2115

క. సురపతిపౌత్త్రుఁడు తన కు,త్తరమును జెప్పంగ వీర♦తల్లజుఁడయి వా
నరముఖ్యుఁడైన భల్లుక, వరుఁ డప్పుడు విని వచించెఁ ♦ బ్రౌఢిమ తనరన్. 33

క. వీరా! నీకార్యమునకు, నేరీతిం గొఱఁత కొంచె♦మేఁ గలుగదు సూ!
యారసి యీకార్యంబును, శూరత సాధింపఁ గల్గు ♦ శుభగుణు నొకనిన్.

తే. పంపుచున్నాఁడ నిదిగో యో♦వాలిపుత్త్ర!
యనియె; నంతటఁ బ్లవగాళి♦యందుఁ జూడ
నుత్తముండయి వృద్ధుఁడై ♦ యొప్పు జాంబ
వంతుఁ డచ్చటికపులను ♦ వరుస వదలి. 3౫॥ 2118

చ. నిరుపమవిక్రమంబునను ♦ నేర్పఱియై బలసంపదన్ మహా
త్తరుఁడయి ఖేచరాళిని ని♦తాంతము వర్యుఁడు తానయై మనో

---

1 గురుర్వ్వ గురుపుత్త్రశ్చ-అనిమూ. ఇట గురుశబ్దము ప్రభుపరమని గ్రహింపఁదగు. 2 ప్లవగాఖ ల్విద మస్మాభిః కార్యం ప్రాయోపవేశనమ్-అనిమూ.

హారముగ నొంటిగాఁ గపుల♦నందఱఁ బాయుచుఁ గూరుచున్నయా
మరుదధినాథు నాత్మజుని ♦ మానితశీలుని నబ్ధిదాఁటఁగాఁ
బురికొలుపంగఁ బూనె మదిఁ ♦ బొంగెడువేడుక సందడింపఁగన్. ౩౫ 2119

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

జాంబవంతుఁడు లంకకరుగ హనుమంతునిఁ బ్రోత్సాహపఱచుట.

[1]క. హరివరులు పెక్కువేలుగఁ, బరఁగియు దీనతను బొంది ♦ పలుకకయుంటన్
గర మరసి మారుతింగని, హరిముఖ్యుఁడు జాంబవంతుఁ ♦ డాదృతిఁ బలికెన్.

తే. సర్వశాస్త్రవిశారదా ! ♦ శౌర్యసార !, పావనీ! యిట్టు లేకాంత♦పరతఁ గాంచి
పలుకకున్నాఁడ వేమి? య♦పారబలము, నను మహాతేజమునను వా♦నరపతికిని.

ఆ. రామలక్ష్మణులకు ♦ నేమాడ్కిఁ జూచిన, సాటి యనుచుఁ జెప్పఁ♦జాలు దీవు
కశ్యపునకు వినత♦కడుపునఁ బుట్టిన, వాఁడు పక్షిరాజు ♦ బలయుతుండు. 3

క. గరుడుఁడు కలఁడాతఁడు సా,గరమునఁగల భూరిభుజగ♦కాండము గ్రహియిం
చి రయము కీర్తియుఁ బ్రబలఁగ, నరుగుచు నుండంగ నేను♦నాతనిఁబూన్కిన్.

క. పలుమాఱులు గనినాఁడను, బల మాతనిపక్షములకుఁ ♦ బ్రబలు నదెంతో
కల దంతనీభుజంబుల, కలఘుగుణా! విక్రమంబు ♦ నధికజవంబున్. ౫

క. ఆతనిజవశౌర్యములకు, నేతఱి నేఁ దీసిపోవ ♦ వేమాత్రము; నే
భూతములయందు నీబల, మాతత తేజంబు ధైర్య ♦ మగపడదు సుమీ!. ౬

ఆ. ఇట్టినిన్ను నీవె ♦ యెఱుఁగవా! యేమి? య,చ్చరలలోన రూప♦సంపదలను
బొదలుచున్నయట్టి♦పుంజికస్థల యను, వనిత గలదు లోక♦వారమందు. ౭

క. తనరారె నదియు ఖ్యాతిని, గనదాకృతిదానిసాటి♦కాంతలు లోకం
బున లేరు; శాపవశమున, ఘనమతియా కుంజరునకుఁ ♦ గన్యక యయ్యెన్.

తే. కామరూపిణియై యది ♦ క్ష్మాతలమున
నంజనాఖ్యను వహియించి ♦ యంతఁ గేస
రిని దమిం బెండ్లియాడె నా♦వనిత యిచ్చ
వచ్చినట్టి యాకృతిఁ దాల్చి ♦ వఱలుచుండు. ౧౦ 2128

క. వనచరనారియె యయ్యును, ఘనరూపవిశేషమహిమఁ ♦ గాంచెను మఱియా
వనితయు నొకప్పు డాదృతి, మనుజవధూరూప మొంది ♦ మహితాకృతితోన్.

సీ. తనరుచు యౌవనం♦బునఁ జొలుపొందుచు బహువిధమాలికా♦భరణములను
ధరియించి రుచిరవ♦స్త్రంబులఁ దాలిచి ప్రావృషంబుదసన్ని♦భముగ నలరు

---

1 గతసర్గాంతశ్లోకభావమే యిందుమండుట ప్రాచీనగ్రంథపరిపాటి యని తెలియవలయు.

పర్వతాగ్రంబునఁ ♦ బరమాదరంబున విహరించుచుండె నా♦విపులనేత్ర
యంజన విహరింప ♦ నామె యొఱ్ఱనియంచు గలపట్టుపుట్టంబు ♦ గాలివీవ

[1] తే. నించుక తొలంగె; నంశుక♦మిట్లు తొలఁగ
వృత్తములు సంహతములునై ♦ యొసఁగుదాని
యూరువులఁ బృథులంబులై ♦ యొప్పి యొకటఁ
గలిసికొనియున్న కుచములఁ ♦ గమ్రముఖము. ౧౩॥ 2130

క. కనియెఁ వాయువు మఱి యం,జనను సుశ్రోణి శుభ్ర♦సర్వాంగవిలా
సిని దనుమధ్య యశస్వినిఁ, గని మన్మథమోహితుఁడయి ♦ గాలియు నచటన్.

ఆ. ఆయనిందిత నంజన ♦ నధికమన్మ
థార్తి నంగంబులెల్ల నో♦య్యనఁ దపింపఁ
జిత్త మెచటికో చనఁగ నొ♦క్కత్తునఁ దన
[2]గురుభుజంబులఁ గౌఁగిటఁ ♦ గుదియఁబట్టె. ౧౫॥ 2132

క. తనుఁ గౌఁగిలింపఁగా నం,జన యంత సువృత్తగాన ♦ సంభ్రాంతయునై
యనియె నిదెవ్వఁడు నే నొ,క్కనికే భార్యనయి యుంటఁ♦గా నావ్రతమున్.

క. ఈరీతిఁ జెఱుపఁబూనెను, నా రమణీవాక్యము విని ♦ నారీమణి! యో
చారుశ్రోణీ! సుందరి!, గారవమున నొక్కపతిని ♦ గనిన నినుఁ దమిన్. ౧౭

క. పాతివ్రత్యంబున వి,ఖ్యాతిని గనియున్నదాని ♦ గాఢాశ్లేషం
బీతఱిఁ జేసితి మనమున, నీతో భోగించినాఁడ ♦ నెలఁతుక! కానన్. ౧౮॥

[3]క. కాన భయం బిసుమంతయుఁ, బూనకు వ్రతభంగమయ్యెఁ ♦ బో నాకనుచున్
జానరో? తలఁపకు మట్లుగ, నే నిను హింసింపలేదు ♦ నిశ్చయము సుమా!.

సీ. వ్రతభంగ మెంతమా♦త్రంబు గాకుండుచె కాక సన్మతివీర్య♦కలితుఁడైన
తనయుఁడు నీకును ♦ జనియింపఁగలఁ డాతఁ డతులసత్త్వుండు బ♦లాధికుండు
శౌర్యధుర్యుండు తే♦జశ్శాలియునగుఁ జూ! లంఘనప్లవనంబు♦లను నతండు
నాకు సమానుఁడై ♦ వీకమై నుండంగఁ గలఁడని పవనుండు ♦ పలుక నీదు

తే. జనని సంతుష్టయై కపీ♦శ్వర! ముదమున
నచటఁ బర్వతగుహాయందు ♦ హరితిలకుని
నిన్నుఁ బ్రసవించె: జననంబు ♦ నీవు నొంది
బాలుఁడవె యయ్యు నమ్మహా♦వనమునందు. ౨౦॥ 2137

---

1 పదదర్శ తత స్తస్యావృత్తావూరూ సుసంహతౌ, స్తనౌ చ పీనౌ సహితౌ సుజాతం చారు చాననమ్-అనిమా. 2 పతాం భుజాభ్యాం దీర్ఘాభ్యాం పరిష్వజత మారుతః-అనిమా. 3 నత్వాం హింసామి సుశ్రోణి మాభూత్తే సుభగే భయమ్, మనసాస్మి గతో యత్త్వాం పరిష్వజ్య యశస్వినీమ్-అనిమా.

క. సరసిజమిత్రుం డుదయిం,చ రమ్యఫలమంచుఁ దలఁచి ♦ పరమజవమునన్
బరుగెత్తితివి దివంబున, సరగున నర్కునిఁ దివఁగ ♦ సంతోషమునన్. ౨౧½

చ. త్వరపడి పెక్కుయోజనశ♦తంబులు పోయియు భాస్కరాతప
స్ఫురణము తాఁకునం గవలి ♦ సోలవు కించుకయేని యో కపీ
శ్వర! యిట నీవు వేగగన♦భాగమునం గనుఁగొనె నిట్లు రా
గురుతరకోపవేగమునఁ ♦ గోయని యార్చుచు నింద్రుఁ డుగ్రుఁడై. ౨౩ 2139

చ. కులిశము వైచె నీపయిని ♦ గోరియొ నీవలనన్ భయంబు లో
కుల కిఁక నేమి గల్గునొ త♦లంగవ యీగని యిప్పుడంచు న
య్యలఘుతరాయుధాహతికి ♦ నగ్గిరిశైలమునందుఁ జయ్యనం
గలఁగుచు నీవొగిం బడితి ♦ గావున నక్కలెనంపువ్రేటునన్. ౨౪ 2140

క. నీవామహనువు విఱిగెను, గావున హనుమంతుఁడనఁగ ♦ క్ష్మాస్థలి నామం
బావహిలెంగన నీకును, నీవటు వజ్రాయుధహతి ♦ నెఱి గిరి పడుటన్. ౨౪½

తే. తాఁ బ్రభంజనుఁడనఁగ గం♦ధవహుఁడనఁగఁ
బరఁగు వాయువు కని క్రోధ♦పరవశుఁడయి
ముజ్జగంబుల నేమాత్ర♦మును దనగతి
కలుగకుండ నొనర్చె ని♦కామశక్తి. ౨౫½ 2142

క. లోకంబులు కలఁతంగన, లోకస్వాములగు నమరు♦లున్ సంభ్రాంతిన్
జీకాకుపడుచుఁ బవను ను,పాకోపుని నూఱడించి ♦ యాతనితోడన్. ౨౬½

తే. సత్యవిక్రమ! వత్స! నీ♦జనకుఁ డంత
శాంతినొందిన నీకు నా♦సరసిజజని
శస్త్రములఁ జావకుండఁగ ♦ సంగరమున
వరమొసంగెను దానట ♦ వజ్రహతికి. ౨౭½ 2144

సీ. నొవ్వకుండుటఁ గాంచి ♦ యవ్వజ్రి ప్రీతుఁడై యిచ్చవచ్చినయప్పు♦డీవు మృతిని
గనునట్టు లుత్తమ♦మన నొప్పు వరమును దయచేసె; భయనప్ర♦తాపుఁడవగు
నీవు కేసరియును ♦ నావానరునకు క్షేత్రజుఁడవు గాలి కౌ♦రసుఁడ వతుల
తేజంబునన్ వాయు♦దేవున కుద్దివై తగువాఁడ వగుదు; వ♦త్స! యలనీవు

తే. వాయుసుతుఁడవుగానఁ బ్ల♦వనమునందు
జనకునకు సాటియగుదువు ♦ శక్తిశౌర్య
ములఁ జెలంగుదు రెండవ♦మూర్తి యితఁడు
గరుమన కనంగఁ దగుదువు ♦ కపివరేణ్య!. ౩౦ 2145

క. మాకుం బ్రాణము దక్కుట, యే కష్టముగాఁగ నున్న దిప్పుడు కానన్
జేకొని మమ్ముం గావుము, నీకరుణయె తెప్ప దుఃఖనీరధిదాఁటన్. ౩౧

క. దనుజాంతకుఁడు త్రివిక్రముఁ, డన నవతారంబుఁ దాల్చి యప్పుడు భూమీ
ధ్రనిచయవనయుతమగు పృథ్వి నిరుపదియొక్కమాఱు తిరిగితిఁ జంద్రా!.

క. ఈవిధిఁ బ్రదక్షిణంబును, గావించుటె కాక సుధను గైకొనుటకుఁ బా
రావారమును మథింపఁగ, దేవతలయనుజ్ఞఁ బూని దివ్యౌషధులన్. ౩౩

తే. ప్రోగుచేసితి వానిని భూరిజలధి
వైచి చిలుకుటవలననె వఱలె నమృత
మపుడు మాకుండెఁ జూ! బల మధికతరము
హీనశౌర్యుండ నిపుడైతి వృద్ధతఁ గని. ౩౪ 2149

క. వినుమాలోపల నీవే, గనుఁగొనఁగా సర్వశక్తికలితుఁడ వటుగా
వున శౌర్యమ్ము బయల్పఱ, చనూనగతి విక్రమింపు మంజనతనయా!. ౩౫

తే. దాఁటఁగలవారిలోన నుత్తముఁడవు గద
హరివరేణ్య! భవద్వీర్య మాకృతిఁ గన
నీప్లవంగబలంబెల్ల నెదలఁ గోరు
చున్నయది లెమ్ము లంఘింపు ముదధి లీల. ౩౬ 2151

క. హనుమంతా! నీకుండు గమనశక్తియు నిఖిలభూతమండలమునకుం
గనరాదుగా విఘ్నుల, వనచరుల నుపేక్షచేయఁదలదు మహాత్మా. ౩౭ 2152

క. మును విష్ణువు బలియొసఁగిన, ఘనదానము సంగ్రహించి కడుశౌర్యంబున్
గనఁబడఁ ద్రిపదంబులఁ గొల్చినరీతిని దాఁటవలయుఁ జెచ్చెఱ నుదధిన్.

క. అనియిట్లు జాంబవంతుఁడు, తనుఁ బ్రేరేపింప వాయుతనయుఁడు వేగం
బునఁ బొదలి సైన్యమంతయు, ఘనమోదమునొందఁ దనదు కాయముఁ బెంచెన్.

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

హనుమంతుఁడు వానరుల కుత్సాహమును గల్పించి సముద్రము దాఁటఁ బూనుట.

చ. హనుమయు నూఱుయోజనము లంబుధి దాఁటఁగ మేనుఁ బెంపఁగాఁ
గని బలవీర్యపూర్ణుఁ గపికాంతుని వానరులెల్లఁ జింత నొ
య్యన విడనాడి యెంతయును హర్షము నొంది గజేంద్రవైరిని
స్తవములు సేయుచున్ బ్రకటబాహాబలు న్నుతియించి రాతనిన్. ౧ 2155

క. మును వామనావతారం, బున ముల్లోకములఁ బూన్కి ♦ మూఁడడుగులచే
తను గొల్వఁబూను విష్ణుని, జనములు గనినట్లు భూరి♦జలధిం దాఁటన్. ౨౪

తే. ఉత్సహించెడుపావని ♦ నురుముదమునఁ
గాంచి యాశ్చర్యసంతోష♦కలితులగుచు
వనచరులు చింత వదలిరి ♦ బలయుతుఁడగు
హనుమ తన్నట్లు వానరుల్ ♦ వినుతిసేయ. ౩౪ 2157

క. తనబల మలరఁగ మోదం,బున వాలము ద్రిప్పికొనుచుఁ♦బొదలెఁ గ్రమముగా
ఘనకాయ మపురవృద్ధిని;, వనచరవృద్ధు లొగి నుతుల ♦ వఱలంజేయన్. ౪౪

తే. అంతకంతకుఁ దేజ మ♦త్యంతవృద్ధి
నొందఁజేసెడు హనుమంతు ♦ నుగ్రకాయు
మనుపమానంబుగాఁ జూడ♦నయ్యె; నద్రి
గుహాలయందున్న కేసరి ♦ కోర్కిమీఱ. ౫౪ 2159

క. పెరిగి విజృంభించెడుగతి, మరుదాత్మజుఁ డట్టి పెంచె ♦ మానితకాయం
బురుదగునట్లుగ; నివ్విధి, వరుసన్ జృంభించుచున్న♦వాయుజముఖమున్. ౬౪

క. కన వేఁపుడుపాత్రము వలెఁ, గనదుగ్రవిధూమపావ♦కప్రతిమముగాఁ
దనరుట దెల్లంబయ్యెను;, వనచరమధ్యమమునుండి ♦ వాయుజుఁ డంతన్. ౭౪

క. తనువున రోమాంచము లొ,య్యనఁ బర్వఁగ లేచి నిలిచి ♦ యాదృతిమీఱన్
వనచరవృద్ధులకున్ వం,దన మొనరిచి వారిఁ గాంచి ♦ తా నిట్లనియెన్. ౮

చ. జ్వలనునిమిత్తమై గమన♦శక్తిని సాటియె లేక యెంతయున్
బలమున మీఱి యింతయని ♦ వర్ణనముం బొనరింపరానిశ
క్తులఁ దగి యాకసంబుననె ♦ కోర్కిఁ జరింపఁగ నేర్చియున్ మహా
బలుఁ డన నొప్పు వాయువొగిఁ ♦ బర్వతకూటములన్ దృణంబుగాన్. ౯

[1]ఆ. విఱిచివైచినాఁడు ♦ వేగము గమనంబు, బలము గల్గునట్టి♦వాయువునకు
నౌరసుండఁ బ్లవన♦మందున నాకెన్న, సముఁడు లేఁడు సర్వ♦జగములందు.

సీ. ఆలస్య మొనరింప ♦ కతిజవంబున మహావిస్తీర్ణమయి భూరి♦విష్ణుపదము
నొరయుచున్నట్లున్న♦యుర్విధరేంద్రమా మేరువునకుఁ బెక్కు♦సారు లేను
వలగొనిరా నెంతు ♦ బాహువేగంబున సాగరాంబువులను ♦ జల్లి పర్వ
తాళినదీహ్రదా♦యతమైన భూతల మానముద్రజలంబు♦నందు మునుఁగఁ

తే. జేయఁజాలుదు; జంఘోరు♦చిత్రవేగ
మునకు సంభ్రము లేవఁగ ♦ ఘనతరంబు
లైన యందలినక్రముల్ ♦ గానఁబడఁగఁ
గలవు సురమార్గమున భూరి♦కాయములను. ౧౩ 2165

---

1 అరుజ త్పర్వతాగ్రాణి హుతాశనసఖోఽనిలః-అనియూ.

[1]క. పతగాళిసేవితంబగు, ద్యుతలంబున వైనతేయుఁ ♦ డోఁగి నాహా
కృతి ఫణులఁ బట్టుకొనఁగా, నతిజవమునఁ దిరుగునట్టి ♦ దాతని నేనుఁ. ౧౯౬

తే. వేయిపర్యాయములు చుట్టు ♦ విత్తశైల
దిరిగి రాఁజాలుదును; దూర్పు ♦ గిరిని భానుఁ
డుదితుఁడై పోవునప్పుడే ♦ ను నగ నతని
తోడఁ బయనంబుచేసి ని ♦ స్తులజవమున. ౧౯౭ 2167

చ. ఖరకరుఁ డస్తశైలమును ♦ గానఁగ బోనకముందె యస్తభూ
ధరమును జేరి నే మఱలి ♦ దౌస్కరమూర్తియుఁ బ్రజ్వలించుచం
బరమున మధ్యభాగమునఁ ♦ బాయకయుండ నెదుర్కొనంగ నే
నరుదుగ రాఁగఁ జాలుదు; మ ♦ హాకపులార! యనంతరంబునన్. ౧౯౮

తే. ధరణిపయి విశ్రమింపక ♦ తత్సమాన
జవమునన్ మఱియొకసారి ♦ సరసిజాప్తు
నెదురుకొనఁ జాలువాఁడ; నే ♦ నేవుచూఱ
[2]నంబరస్థితఖేటతా ♦ రాదికముల. ౧౯౯ 2169

క. అతివేగంబున మీఱుచు, జలనంబునఁ బోవనేర్తు; ♦ సమధికవేగో
ద్ధతి నెగిరినచో సాగర, మతిశయముగ శోషమొందు ♦ నట్టు లొనరుతున్. ౨౦౦

క. ధరణిని భేదింతును భూ, ధరములఁ బిండిగనొనర్తు ♦ దాఁటెడుతఱి నా
యురుసక్థివేగమున సా, గరమును వెనువెంట వెడలఁ ♦ గాఁ గలదు తరన్. ౨౦౧

క. జలనిధి దాఁటఁగ నంబర, తలమున కే నెగుర వృక్ష ♦ తతుల లతలనుం
గల వివిధపుష్పములు రాఁ, గలవెల్లను నాదువెంట ♦ గమనజవమునన్. ౨౦౨

[3]ఆ. వివిధపుష్పతతులు ♦ వెంటరా నాపథ
మంబరమునఁ దార ♦ కావృతంబగు
స్వాతిపథముఁ బోలి ♦ సాంద్రముగాఁ గను
పట్టఁగలదు వేయి ♦ పలుకులేల!. ౨౦౩ 2173

చ. వనచరులార! నే గగన ♦ భాగమునం ద్వరఁ బోవునప్పుడై
న నెగయునప్పుడైన జల ♦ నాథుని దక్షిణతీరమందు నా
య్యన దిగునప్పుడైన నను ♦ నద్భుతరీతిఁగ భూతసంఘముల్
గనఁగల; వేను [4]గొప్పఘన ♦ కాయముతో జనమొప్పుచుండఁగన్. ౨౦౪ 2174

---

1 వైనతేయ ఇవాహం శక్తః పరిగంతుం సహస్రశః- అనిమూ. 2 ఖేటములు = గ్రహములు. 3 ఖవివృతి హి మే పంథాః స్వాతేః పంథా ఇవాంబరే - అనిమూ. 4 మహామేఘప్రతీకాశమ్- అనిమూ.

తే. అంబరంబును మ్రింగెడు ♦ నట్టివాని
భంగి నాకాశతలమెల్ల ♦ వరుస నావ
రించి చనునప్డు మీరును ♦ జంచలించు
చిత్తములఁ జూడఁగలరు ప్ర ♦ సిద్ధతనువు. ౨౧½ 2175

సీ. జలనిధి దాఁటెడు ♦ సమయమందున నేను భంజించి జలదాళిఁ ♦ బ్రౌఢశక్తిఁ
బర్వతపంక్తుల ♦ వడఁకింతు, జలనిధి క్షోభిల్లఁ జేయుదుఁ ♦ గొంకులేక
గరుడునియందును ♦ గాలియందును దప్ప నాకుఁగలట్టి య ♦ నంతశక్తి
యితరులయందు లే ♦ దిద్ది సత్యము; మహావేగంబు గలిగిన ♦ యాగరుడుఁడు
తే. వాయువును దక్క నంబర ♦ భాగమందు
నాడుచును బోవు నను వెంట ♦ నంటి రాఁగఁ
జాలు ప్రాణి మఱెందుండఁ ♦ జాలదిలను
క్షణములోన నిరాలంబ ♦ కమగు దివిని. ౨౪½ 2176

క. ఘనరాశినుండి వేగం, బున విద్యుల్లతిక లేచు ♦ పోలిక నెగురం
గను శక్తి గలదు నాకును;, వననిధి నే దాఁటుతఱిని ♦ వనచరులారా!. ౨౫½

క. మును వామనావతారం, బున బలియు నొసంగినట్టి ♦ మూఁడడుగుల నే
లను నాక్రమించు మధుసూ, దను నాకృతిఁబోలె నాదు ♦ తను వలరారున్. ౨౬

[1]తే. నాదుబుద్ధికిఁ దోఁచుచు ♦ న్నయది మనను
చేష్టలం బట్టి తెల్పెద ♦ సీత నేను
దప్పకుండఁ గనుంగొందు ♦ దాన మీరు
సంతసం బొందుఁడీ నేను ♦ సరగవత్తు. ౨౭ 2179

[2]క. నే వేగంబున గాలికి, నావినతాత్మజున కుద్ది ♦ యగువాఁడను జుం
డీ! వేగ యోజనాయుత, మావిధమున దాఁటఁగలను ♦ హర్షము పొంగన్. ౨౮

క. అని నాకుఁ దోఁచుచున్నది, ఘనవజ్రము దాల్చు దేవ ♦ గణనాయకునిన్
దనకై తానె జనించిన, వనజాసను విక్రమమున ♦ బవరమునందున్. ౨౯½

ఆ. పాఱఁదోలి నేను ♦ బాయనిపూన్కితోఁ
దత్కరములనుండి ♦ తగ నమృతము
వేగ తేఁగలుగుదు ♦ వేయేల లంకను
బెఱికి తేఁగలుగుదు ♦ విక్రమించి. ౩౦½ 2182

క. అని నాతాత్పర్యంబగు, ననియెను; నమితప్రతాప ♦ మలరఁగ నిట్లా

1 అహం ద్రక్ష్యామి వైదేహీం ప్రహృష్యధ్వం ప్లవంగమాః-అనిమా. 2 అయుతం యోజనా
నాంతు గమిష్యామీతి మే మతిః-అనిమా.

వనచరసత్తముఁ డెంతయు, ఘనభీమణరవము మెఱయఁ♦గాఁ బల్కెంగన్. ౩౧

[1]చ. వనచరులెల్ల విస్మయము♦సద్ధృతి సంతస మంతొ పొంగఁగాఁ
గనుఁగొనుచుండి; రాహనుమ♦కప్రుతరోక్తుల జ్ఞాతిశోకమున్
జనునటు పల్కఁగా వినుచు♦సంతసమొప్పఁగ జాంబవంతుఁ డి
ట్లనియెను కేసరిప్రియత♦రాత్మజ! వీర! సమీరనందనా! ౩౨ 2184

తే. నాయనా! నీదుబంధుని♦కాయవిపుల
దుఃఖమును బూన్కి మీఱఁగాఁ♦దొలఁగఁజేసి
తివి; కపీంద్రులు చేరి నీ♦శివముఁ గోరి
కార్యసంసిద్ధికై పూని♦కలఁ జెలంగి. ౩౩ 2185

తే. మంగళాశాసనముల స♦భంగరీతిఁ
జేయుచుండంగఁ గలరు నూ! ♦ సిద్ధమౌని
కరుణఁ గపివృద్ధసమ్మతి ♦ గురువులయను
కంప నీసంక్రమును దాఁటు ♦ కడురయమున. ౩౪ 2186

సీ. నీరాకకొఱకు మే♦మీరమ్యతటమున నేకపాదంబున ♦ నిందునుండు
మీవనచరకోటి ♦ యెల్లప్రాణంబులు నీహస్తగతములై ♦ నిలిచియున్న
వనియె; నంతటఁ బవ♦నాత్మజుఁ డవ్వనచరులనెల్లను గాంచి ♦ బరవసమునఁ
బలికె; నే లంఘించు♦పట్టున నాయురవడి భూమి యిది సహిం♦పంగలేదు
తే. భూరిపాషాణవితతిచేఁ ♦ బొలుచు నీమ
హేంద్రగిరి దీని శిఖరంబు♦లెల్ల స్థిరము
లగుచు గొప్పవిగానున్న ♦ వట్టుగాన
నివియె నావేగమును సహి♦యింపఁజాలు. ౩౫ 2187

చ. పలువిధవృక్షసంతతుల ♦ భాసిలి గైరికముఖ్యధాతువుల్
వెలయఁగ నీమహేంద్రగిరి ♦ విస్తృతకూటములందు నేను ను
జ్జ్వలగమనంబునన్ నెఱప♦జాలుదు నేశతయోజనంబులన్
నలువుగ దాఁటఁబోవుతఱి ♦ నాపదఘాతము నివ్వి యోర్చెడున్. ౩౬ 2188

చ. అని వచియించి వాయుసుతుఁ ♦ డాహనుమంతుఁడు వాయుతుల్యుఁడై
తనకెదువాఁడు గాన నరి♦దర్పముఁ జెందు పరాక్రమంబునన్
ఘనగిరి దాని నెక్కె; నది ♦ కాంతబహూజ్జ్వలవృక్షసంఘమై
కనఁబడుచున్ మనోహరమృ♦గవ్రజసేవితశాద్వలంబునై. ౩౭ 2189

1 వీర కేసరిణః పుత్ర హనుమ న్మారుతాత్మజ-అనిమా. ఇట హనుమంతుఁ డాత్మశ్లాఘా ప్రకటనము పల్కుట వానరులకుండు ప్రాణసంశయ మడంగుటకుఁగాని తన్నుఁ దాఁ బొగడుకొనుటం గాదని ప్రాజ్ఞుల నుగకుమే.

చ. లతలును బుష్పముల్ దగ ఫ♦లంబులు పూవులు నెప్పు డొప్ప హ
స్తితతులు సింహముల్ పులులు ♦ చెచ్చెఱ సంతతముం జరింపఁ బ
క్షితతులు క్రొవ్విఁ గూయఁగఁ బ్ర♦సిద్ధములౌ సెలయేళ్ల వారిసం
తతమును బాఱుచుండఁగ ని♦తాంతసమున్నతకూటసంతతుల్. ౭౨ 2190

ఆ. వెలయనొప్పుచుండె ♦ వితతబలుండయి శక్రతుల్యమైన ♦ విక్రమమున
నలరు నాకపీంద్రుఁ ♦ డా గిరిరాజంబునందు సంచరించె♦నంత నపుడు. ౭౩

క. ధరవరమా మహితాత్ముని, గురుపదఘాతముల మిగులఁ ♦ గుందుచు వరకే
సరిచేతఁ గొట్టఁబడుమద,కరిరాజముభంగి నొప్పె ♦ కళవళపడుచున్. ౭౪

క. హనుమత్పదఘట్టనమునఁ, దనశిఖరంబులు గలంగ ♦ ధరణీధ్రమ్మొ
య్యన జలపూరంబుల విడి,చెను; మృగమాతంగములును ♦ జెందెన్ భీతిన్.

[1]క. పెనువృక్షము లూగెను మఱి,యును బానమునందు మిగుల♦మద్యమున నొ
ప్పిన ఫణిగంధర్వులయు,గ్మనికరములు భీతినొంది ♦ కడుజవ మలరన్. ౭౬

తే. మఱియు విద్యాధరసమూహ♦మఱిముఱి గిరి
సానువుల విడనాడిరి ♦ సకలపక్షు
లెగురసాగెను, బెనుఫణు♦లెల్లరంధ్ర
ములు విలీనంబులై నిల్చె ♦ కలఁగి యపుడు. ౭౭ 2195

క. గిరికూటంబులు గ్రావో,త్కరములు సంచలనమొందెఁ ♦ గాకోదరముల్
త్వరపడి శ్వభ్రంబులనుం,డి రహిన్ సగమేగుదెంచి ♦ నిజఫణము లూగెన్. ౭౮

తే ధరణిఁ బఱచి నిట్టూర్పుఁ ♦ దగ విడువఁగఁ
బర్వతం బద్దు కేతన♦పటలము గల
యట్లు లొప్పెను; మహనీయ♦లైనమాను
లాతురంబునఁ దనుఁబాసి ♦ యడుగుచుండ. 2197

క. ఘనగిరికాంతారంబునఁ, దనతోడిబిడారు విడిచి ♦ త్వరగాఁ బోవం
గను భీతి నొంటిదగు పాం,థునివలె నపుడొప్పె; హనుమ ♦ తోరపువేడ్కన్.

[2]చ. జవమునఁ బొల్చి శత్రుతతిఁ ♦ జంపఁగఁజాలెడు పౌరుషంబుతో
సువిమలకీర్తితోఁ జెలఁగు ♦ శూరశిఖామణి కీశవర్యుఁడా
పవనజుఁ డాత్మకృత్యమును ♦ బాగుగఁ జేయఁగఁబూని స్వాంతమం
దు వనధి దాఁటనెంచి మది♦తోఁ గడువేగమ లంకఁజొచ్చెఁ దాఁ
బ్రవిమలచిత్తశుద్ధియును ♦ భాసిలఁగా రఘురామభక్తిమై. ౮౦ 2199

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

1 పానసంసక్తకక్షైః-అనిమా. 2 మనస్సమాధాయ మహానుభావో జగామ లంకాం మనసా మనస్వీ-అనిమా.

శా. శ్రుత్యంతప్రజగీయమానమునిరాట్ ♦ స్తోమప్రమోదావహా
ప్రత్యగ్రూపవిభాసితాత్మవిభవా! ♦ రక్షోగణాధ్యక్షధీ
వ్యత్యాసప్రహితప్రకాండఘనవ ♦ స్త్రాహ్వానగోత్రోత్తమా!
సత్యజ్ఞానమయాత్మనామ! కలుష ♦ క్ష్మాభృత్సహస్రాయుధా!

సీ. ఇది మహీసురకుల ♦ విదితకాశ్యపమాని గోత్రజాపస్తంబ ♦ సూత్ర శ్రీత్రి
పురసుందరీవర ♦ కరుణాత్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ ♦ ప్రథితకీర్తి
జనమంచివంశాబ్ధి ♦ చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర ♦ వినుతిపాత్ర
పండితగురుభక్త ♦ శాంతవకృష్ణాఖ్యాభిధేయార్యజ ♦ నాళిభజన

తే. నిరతశేషాద్రిశర్మప్ర ♦ ణీతమైన
యాంధ్రరామాయణంబున ♦ నధికహితవి
శిష్టశుభకరమైన కి ♦ ష్కింధకాండ
మవని నాచంద్రరవితార ♦ మై చెలంగు.

కిష్కింధాకాండము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ ర స్తు.

ఆం ధ్ర శ్రీ మ ద్రా మా య ణ ము

సుందరకాండము - ౧-వ సర్గము.

-oఃఃఃo-

క. శ్రీనిర్మలగుణధామా, దానవసంతానహరణ ♦ తత్పరకామా
మానీంద్రవినుతనామా, శ్రీనిత్యస్థానమహిమ ♦ శ్రీరఘురామా.

తే. అవధరింపు మహాప్రభూ! ♦ వివిధపూత
వేదవేదాంతసముదయా♦వేద్యమైన
నీమహిమఁ దెల్పు చరితంబు ♦ నేవచించు
వాఁడ వాల్మీకిగూఢార్థ♦వాక్యసరణి.

-oఃఃo హనుమంతుఁడు సముద్రమును లంఘించుట. oఃఃo-

*చ. అనఘుఁడు జాంబవంతుఁ డిటు ♦ లాహనుమంతుని శౌర్యదోర్బలా
దినిఖిలసద్గుణంబుల నుతించి తగం బురికొల్పఁగా మరు
త్తనయుఁడు శత్రుకర్శనుఁడు ♦ దానవరాజగురావణుండు సీ
తను గొనిపోయి యుంచినప♦దంబును, జారణముఖ్యులెల్ల నా
య్యనఁ జరియింపఁగాఁ దగిన♦యావినువీథిని బోయి చూడఁగన్. ౧ 1

క. మనమునఁ గోరెను; సాగర,మును దాఁటుట దుష్కరంబు♦మునుకొని ప్రత్యూ
హనిచయము గలుగుఁ గావున,ఘనకార్యము దానిఁ జక్కఁ♦గాఁ జేయంగన్.

క. తలపోసి యట్టిపనికిన్, వలసినయటు వనచరాళి♦వర్యుఁడు గళముల్
దలనుం బైకెత్తి తగన్, నిలుచునపుడు నొప్పె వృషభ♦నృపతివిధమునన్. ౨

సీ. మరకతచ్ఛాయలఁ ♦ బరఁగుచు సలిలకల్పంబులై శర్మసం♦వర్తినెసఁగు
పచ్చికపట్టుల ♦ బలశాలియును ధీరుఁడైన యాపావని ♦ యఖిలపతగ

---

* ౧-వ పద్యములో రావణ యనుచో వకారము గాయత్రీ ద్వాదశవర్ణము. ఈకాండము రామాయణప్రాణతుల్యము. పరోపకారతత్పరుండగు హనుమచ్చరిత్ర మిటఁ దెలుపఁబడును సుందరవస్తుదర్శనముచే నీకాండము సుందరకాండప్రసిద్ధిం గాంచెనని కొందఱు, మఱికొందఱు మఱికొన్ని కారణములను జెప్పుచుందురు. ఏదియెట్లున్నను ఈకాండము పఠనపాఠనాదులచేఁ బేరెన్నికఁగన్నది. ఇందుఁ బ్రధానభూతుఁడగు హనుమంతుఁడు సుందరహనుమన్మంత్రాధిదేవత. సకలాభీష్టప్రదాయకుండనుట ముఖ్యము. కాన సుందరమంత్రమున హనుమంతు నుపాసించి యీకాండము పారాయణము చేయఁదగుననుట గ్రహింపఁదగినవిషయము.

ముల నదలించుచుఁ♦జెలఁగి వృక్షస్పర్శమున భూజసముదాయ♦ములను గ్రిందఁ
బడవైచుచును, మృగ♦వ్రాతంబుఁ జెండుచు, బలసిన కేసరి♦వడువునఁ, దన
తే. యిచ్చవచ్చినవిధమున ♦ నింపుమీఱఁ
దిరిగె; నాగిరివరముపై ♦ దివ్యదేశ
మలరుచుండును నొకచోట ♦ నద్ది నీల
ములుగ, లోహితమాంజిష్ఠ♦ములుగఁ దనరి. ౪ 4

క. సితములు నసితంబులునై, ప్రతిలేక చెలంగి మఱి స్వ♦భావంబుగ ను
న్నతిమీఱఁ బుట్టి యతిచిత్రతమంబులునైన యట్టి♦ధాతువితతులన్. ౫ 5

[1]క. చెలువారుఁ; గామరూపం,బుల మహితకలాపములను ♦ బొలుపారెడు య
క్షులు కిన్నరగంధర్వులు, సులలితదేవతలఁబోలి ♦ శోభిలుసురగుల్. ౬ 6

క. తిరుగుచు నుండఁగ నొప్పును, గరివరములు స్వేచ్ఛఁ దిరుగఁ♦గాఁ జెన్నగు నా
గిరిభాగంబున నాకపి,వరుఁడు నిలిచి ప్రాదమునందు ♦ వారణమువలెన్. ౭ 7

తే. తాఁ బ్రకాశించె; నంత న♦తండు భాను
శక్రపవనచతుర్ముఖ♦సకలదేవ
పతులకును, దేవయోనులై ♦ పరఁగు భూత
ములకు నంజలి గావించి ♦ సలిలనాథు. ౮ 8

తే. దాఁటి పయనంబు చేయంగఁ ♦ దలఁచె; నంతఁ
బ్రాఙ్ముఖుండయి స్వజనికా♦రణుఁడయి తగు
పవనునకు మ్రొక్కి యిష్టదే♦వతల నెంచి
దక్షిణపుదెస కరుగంగఁ ♦ దలఁచి యపుడు. ౯ 9

క. తనగమనమునకు నీడుగఁ, దనువుం బెంపొందఁజేసె ♦ దక్షుఁడు గానన్;
వనచరులందఱు గనఁగా, వననిధి దాఁటంగ మదిని ♦ బరవసమలరన్. ౧౦ 10

క. కృతనిశ్చయుఁడై శ్రీరఘు,పతియభ్యుదయంబుకొఱకుఁ ♦ బర్వంబుల ను
న్నతిఁ గాంచు సంద్రము ట్లా,యతగాత్రముఁ బెంచె మఱియు ♦ ననిలజుఁ డంతన్.

క. ఇంతయనరానియటు ల,త్యంతము దేహమును బెంచి ♦ యర్ణవమును వే
పంతమున దాఁటనెంచుచు, నెంతయుఁ గరపాదములను ♦ నేత్తెఱ గిరిన్. ౧౧

[2]తే. అదిమె నయ్యద్రి కపివీడి♦తాంగమగుచు
నొకముహూర్తము చలియించె ♦ నొగిఁ జలింపఁ
బుష్పితాగ్రంబులగు నెల్ల♦భూరుహముల
కుసుమములు రాల నప్పుడా ♦ క్షోణిధరము ౧౨ 13

క. సురుచిరపుష్పమయాద్రిం, బురుడించెం దావులెల్లఁ ♦ బొలయఁగఁ బుష్పో
త్కరములు నెల్లెడఁ గప్పఁగ;, వరవీర్యము గల్గు ప్లవగ♦వరుఁ డీరీతిన్. ౧౩

1 అభీక్ష్ణం సహరిచ్ఛరైః-అనిమూలము. 2 ముహూర్తం కపిపీడితః-అనిమూలము.

చ. కరచరణంబులన్ మిగుల ♦ గాటముగా నదుమంగ మత్తకుం
జరముననుండి దానజల♦సాంద్రకణంబులు చిమ్మురీతి భూ
ధరముననుండి యప్డు జల♦ధారలు వేగ స్రవించె; నిట్టు లా
వరబలశాలి యాగిరి న♦వారితశక్తిఁ జలింపఁజేయఁగన్. ౧౫ 15

తే. కాంచనాంజనరజత రే♦ఖలు తదీయ, శిలలనుండియె యెల్లెడఁ ♦ జెలఁగె; నగ్ని
[1]తనదుమధ్యమశిఖలచే♦తఁ బొగలగుమి, వదలునట్లు మనశ్శిలా♦ప్రతతివెలయ.

క. తనరారి విశాలములౌ, తనపాషాణముల విసరెఁ; ♦ దగ భూధ్రనివీ
డనమున భయపడి గుహాలం,దున డాఁగిన జంతువితతి ♦ తొందఱపడుచున్.

క. దీనత గనఁబడ విక్రృత, స్వానంబులు చేసె; నిట్లు ♦ సత్వకృతమహా
స్వానము విక్రృతముగాఁ దగ, [2]నానినదము భూదిగుపవ♦నావళి నిండెన్. ౧౮

[3]సీ. అర్ధచంద్రాకృతి ♦ నలరు నల్లని రేఖ ఫణములపై నొప్పు ♦ ఫణులు ఘోర
విషమును గ్రక్కుచు ♦ విపులపాషాణమ్ములను నాగ్రహంబును♦గనఁబఱచుచుఁ
గఱువఁగాఁ బెనుశిలల్ ♦ గరళాగ్నికీలలు మండఁగా దాన ను♦ద్దండరీతి
వేయిభాగంబులై ♦ విపులోర్విఁబడియెను; నప్పర్వతంబున ♦ నహివిషంబు
తే. నడఁపఁజాలిన దివ్యౌష♦ధాళియుండి
యును దదుగ్రవిషంబును ♦ నుపశమింపఁ
జేయఁజాలకపోయెఁ; ద♦చ్ఛిఖరినున్న
తాపసులు దానిచలనంబుఁ ♦ దలఁచి భీతి. ౨౧ 19

క. ధరణిముఖభూతతతితో, ధరణీధరమిద్ది కాల♦దర్పంబున ని
త్తరుణమున శకలములుఁగా, నురవడి భేదింపఁబడెడు♦నో యని మిగులన్. ౨౧౪

క. వెతలంబొందుచు మీఁదికి, గతినల్పిరి; దానియందుఁ ♦ గాంతామణులన్
జతగూడి స్వేచ్ఛఁదగు ను,న్నతవిద్యాధరు లది చల♦నముఁ గన నంతన్. ౨౨

ఆ. పానభూమియందె ♦ భర్మమయాసవ,పాత్రములను వదలి ♦ భర్మభుక్తి
పాత్రములను రుచిర♦భర్మనిర్మితములై, తనదు చిన్నచెంబు♦లను మఱియును.

క. పలువిధములైన భక్ష్యం,బుల లేహ్యంబులను మాంస♦ములనున్ వృషభం
బులతోళ్ల నమరుపంబడు, ఫలకంబులఁ బసిఁడిపిడుల ♦ బలుఖడ్గములన్. ౨౮

క. విడనాడి మీఁదికెగసిరి, పడఁతులతోఁగూడి; మఱియుఁ ♦ బద్మాక్షంబుల్
గడుఁబొనంబుల నెఱ్ఱఁగ, నడరన్ హారములఁ దాల్చి ♦ యరుణస్రజముల్.

క. తనువుల శృంగారింపఁగ, నను లేపన మరుణమగుచు ♦ నలరారఁగ ది
గ్గునలేచి పఱచి రంబర,మున నద్రియుఁ జలనమొంద ♦ మునుకొను కినుకన్.

---

1 మధ్యమే నార్చిషా జుష్టః-అనిమూలము. 2 పృథివీం పూరయామాస దిశ శ్చోపవనాని చ-అనిమూలము. 3 వ్యక్తస్వస్తికలక్షణైః - అనిమూలము. స్వస్తికః = ఫణస్థో నీలరేఖావిశేషః-అనివ్యాఖ్య.

* తే. హారనూపుర కేయూర♦పారిహార్య
ములను ధరియించి విస్మయ♦ములఁ దనరుచుఁ
జిఱునగవులను బొదలుచుఁ ♦ జేరి రమణు
లను నభంబున నిలుచుండి ♦ రనుమతులయి. ౨౬ 26

సీ. మునివర్యులంబోలి ♦ ఘనులైన విద్యాధరులు కొంద ఱణిమాది♦లలితసిద్ధ
రూప మహావిద్య ♦ నాపట్టునం గనఁబఱచుచు నితరుల♦భవ్యరీతిఁ
గలిసి యాకసమున ♦ నిలిచి పర్వతమును గనుచుండి; రంతట ♦ ఘనమతులగు
మునులు చారణసిద్ధ♦ులును నిర్మలాంబరతలమున నిలుచుండి ♦ తగ ననిలజు
తే. సర్వవృత్తాంత మెఱిఁగి హృ♦ష్టమతులగుచు
నతనిఁ బొగడి రీలాగున; ♦ నద్రిఁబోలు
నీహనుమ వాయుపుత్రకుఁ ♦ డీతఁడౌట
జవమునం బోల్పఁ గావున ♦ సంతసమున ౨౮ 27

క. ఘనమై మకరాలయమా, వననిధి దాఁటంగఁ గోరు♦వాఁడు; తగన్ రా
మునికొఱకు, రాముక్షేమం,బును గోరెడు కపులకొఱకు ♦ బుద్ధిబలములన్.

తే. దుష్కరంబగుకార్యంబుఁ ♦ దోరపుఁగృపఁ
జేయఁగాఁ గోరి దుష్పార♦మై యనంత
ఘోరమకరాదినిబిడమై ♦ సారజలము
గాఁగ నొప్పుసంద్రంబును ♦ గడచి యంత. ౩౦ 29

క. సరిగా నవ్వలితీరముఁ, బరికింపం గోరువాఁడు ♦ బలిరే యనుచున్
బరమమునందంబునఁ బల్కిరి;, పరమర్షులు పల్కినట్టి ♦ పలుకులనంతన్. ౩౧ 30

క. విని విద్యాధరవర్యులు, కని రాపర్వతమునందుఁ ♦ గపికాంతుని నిం
తనరానిమహిమచే రా,మునికార్యముఁ దీర్చుపొంటె ♦ మొనసెడువానిన్.

మ. గిరిసంకాశుఁడు వాయుపుత్రకుఁడు ని♦క్కించెం గడున్ రోమముల్
త్వరగాఁ బోవఁదలంచి దేహము నితాం♦తంబుం జలింపంగఁ జే
సె రహిన్ భీకరనీరదంబువలెఁ జే♦సెన్ భూరిశబ్దంబు సా
గరమున్ దాఁటెడు కౌతుకంబు మెఱయం♦గా వృత్తమహావాలమున్. ౩౨

తే. మిగుల రోమంబులం గూడి ♦ మించుదానిఁ
బక్షినాథుఁడు భూరిస♦ర్పంబుఁ జిమ్ము
నట్టు లాకొండపైఁ బడు♦నట్లు విసరె;
వాలమయ్యది వక్రమై ♦ క్రాలి యపుడు. ౩౩ 33

* హారనూపురకేయూరపారిహార్యధరాః స్త్రియః - అనిమూలము. పారిహార్యః వలయః-అని వ్యాఖ్య. అనఁగా కంకణము.

చ. త్వరపడి పోవఁ జూచు కపి♦తల్లజు వెన్కను వైనతేయుఁ డా
దరమునఁ బట్టి యంబరప♦థంబునఁ గైకొని పోవుచున్న భీ
కరఫణిరాజమట్లు కనఁ♦గాఁ దగియుండెను; నంతె వాయుజుం
డురుతరసాగరంబు మహి♦మోన్నతి దాఁటెను ప్రాక్రమ మీఱఁగన్. ౩౪ 34

క. గురుపరిఘాకృతినెంతయుఁ, బరఁగెడుతన బాహుయుగముఁ ♦ బక్షములయిన్
సరిగా నాఁడుచుఁ దనువుఁ బ్రసరింపఁజేయుటను నడుము ♦ సన్నగిలంగన్.

క. చరణంబుల ముడుచుచు న,వ్వరుసన్ భుజయుగము నెలయ ♦ వక్షఃకంధర ము
త్తరణంబునందు ముడిచి యు,త్తరులను భంజించు శౌర్య♦ధర్మము మెఱయన్.

తే. బలము నంబరము జయించు ♦ పరమవీర్య
మంతకంతకుఁ బెంపొందు♦నట్లు చేసి
కన్నుగవఁ బైకినెత్తి మా♦ర్గమును దూర
భాగముననుండి చూచుచుఁ ♦ బ్రౌఢశక్తి. ౩౬ 37

క. వినువీథి కెగురుటకునై, తన ప్రాణంబులను బిగియఁ ♦ దాఁ బట్టి నభం
బును జూచుచుఁ బదములఁ గ్రిం,దనుగట్టిగనాఁది శ్రుతులఁ ♦ దగ ముడిచి వెసన్.

క. తనచుట్టునున్న కపులం, గని యక్కపికుంజరుఁడు ని♦కామబలమునన్
దనరారుచు నిట్లనియెన్, వనచరులారా! రఘుప్ర♦వరుఁ డుగ్రుండై. ౩౮ 39

క. తనశక్తి బయల్పడ విడి,చిన బాణము జవము మిగులఁ ♦ జెందుచుఁ బవమా
నునివిక్రమమునఁ బోయెడు, వడువున నే దనుజపాలి♦తాయతలంకన్. ౩౯

క. కనఁగాఁ బోయెద; నచ్చట, జనకజ కనఁబడకయున్న ♦ స్వర్గమునకు నే
ను నిదే వేగంబున నే, చనియెద నచ్చటను జూచు♦శక్తిని గనన్. ౪౦ 41

చ. దనుజకులేశు రావణుని♦దర్పము పొంగఁగఁ గట్టితెత్తు నో
య్యన నెటులైననేమి శ్రమ♦మందకయే మనకార్యమెల్లఁ జ
య్యన సఫలంబుగాఁ జెలఁగు♦నట్లుగ సీతను గూడఁదెత్తు ని
ప్పని కొనసాగదే యసుర♦పాలకుతోడను లంక నెంతయున్. ౪౧ 42

ఆ. శక్తిమెఱయఁ బెఱికి ♦ సరగునఁ దెచ్చెద
ననుచుఁ గపివరేణ్యుఁ ♦ డా కపులకుఁ
దెలియఁజెప్పి వేగ ♦ మలరువాఁడౌట ని
ప్పని యసాధ్యమగునొ ♦ యని తలఁపక. ౪౩ 43

క. తను వైనతేయసమునిగ, మనమునఁ దలపోసి జవము♦మరఁగ సురపథం
బున కెగసె నట్టులెగురఁగ, హనుమద్వేగమున నచటి ♦ యవనీజంబుల్. ౪౪

తే. స్వస్వవిటపంబులం గూడి ♦ సకలభాగ
ములను మీఁదికి నెగసెను; ♦ బలిసియున్న

* నికుంచ్య కర్ణౌ హనుమాన్-అనిమూలము.

చీకుఁగొక్కెరపిట్టలు ♦ చెలఁగి కూయఁ
బూవులంబొల్చు పాదపం♦బుల నతండు. ౪౫ 45

క. తనయూరుల వేగంబునఁ, దనతోఁ దీసికొని రాముఁ ♦ దలఁచుచుఁ బూన్కిం
జనసాగె నిర్మలాంబరమున; నిట్లు తదూరువేగ♦మున వృక్షంబుల్. ౪౬ 46

[1]క. వినువీథి కెగసి యొకక్షణ, మనిలజుతోఁగూడఁ బోయె ♦ నవి దూరముగాఁ
జను బంధువులను దమి సాగనంపఁ జను బంధువులనఁ♦గా నలరారెన్. ౪౭

చ. అనిలజునూరువేగమున ♦ నంబరవీథికిఁ బోయినట్టి భూ
జనికర మల్లె సాలతరు♦సంతతి భూభుజువెంటనంటి వే
చను భటులట్లు లాఘవన♦జన్మని వెంబడిపోయె; నంతఁ జ
క్కనికుసుమాళిచేఁ దగిన♦క్ష్మారుహముల్ తనచుట్టునొప్పఁగన్. ౪౮ 48

తే. వానితోఁగూడియున్న పా♦వనియు సాంద్ర
తరుచయాన్వితమగు పర్వ♦తంబురీతి
నద్భుతాకారుఁడై చూడ ♦ నయ్యె; నట్టు
లనిలజునితోడ నెగసిన ♦ యాతరువుల. ౪౯ 49

సీ. సారవంతంబులౌ ♦ క్ష్మారుహంబులు కొన్ని యతనితోడంగూడి ♦ యరుగఁజాల
కమరేంద్రుచే పలనిభ♦యంబునఁ బడు పర్వతములరీతిని సము♦ద్రమ్మునందుఁ
బడి మునింగెను; గపీ♦శ్వరుఁడగు హనుమపై నంకురకోరక♦సంకులంబు
లైనపూవులు పెక్కు ♦ లల్లనఁ జల్లినయట్లుండ ఘనతుల్యుఁ♦డైనయతఁడు
తే. వఱలు ఖద్యోతగణముల ♦ భాసిలెడు మ
హాద్రివలె వెల్గెఁ; గొన్నివృ♦క్షాళు లతని
వెంటఁ బైకేగి యాతని♦వేగమునకు
నరిగఁ బోలేక నిల్చి పు♦ష్పముల వదలి. ౫౦ 50

[2]చ. జలనిధినీటిలోఁ బడియెఁ ♦ జక్కనిమిత్రుఁడు దూరభూమికిన్
గలఁగుచుఁ బోవుచుండుతఱి ♦ గ్రామము దాఁటి తటాకముఖ్యసు
స్థలముల దాఁకఁబోయి యట ♦ సత్సఖు నెట్టులో వీడివచ్చుచోఁ
గలిగిన దుఃఖభారమునఁ ♦ గన్నుల నీటికణంబు లుర్విపై
జలజలరాల దుఃఖ మను♦సంద్రమునం బడుమిత్రు రీతిఁగన్. ౫౧ 51

ఆ. ఆతఁడు కానఁబడియె; ♦ నంత నానావిధ
కుసుమసంతతులు మి♦గుల లఘుత్వ

---

1 ప్రస్థితం దీర్ఘ మధ్వానం స్వబంధుమివ బాంధవాః-అనిమూలము. 2 ఆపతిర్యంత సలిలే నివృత్తా మత్స్యాదో యథా-అనిమూలము. ఉదకాంతాత్ స్నిగ్ధో బంధు మమ వ్రజే దిత్యుక్తేః-అని వ్యాఖ్య. ఈభావమే యిట స్పష్టముగ వ్రాయఁబడినదని యెఱుంగఁదగు.

పొందినట్టివాట ♦ నురుకపితనువాయు
వునను మింటికేగి ♦ వనధిఁబడఁగ. ౫౩ 52

చ. వననిధితారకాళతవి♦భాసురమై తగు నాకసంబురీ
తిని వెలుఁగొందెఁ; జిత్రతర♦దీప్తుల నొప్పెడు పుష్పవార మా
తనిమెయినిండ నుండఁగ న♦తండు తటిద్గణభూషితాంబుదం
బనఁజెలువొందె నింగిని; ద♦దాయతవేగమునన్ సుమౌఘముల్. ౫౪ 53

చ. వననిధినీటిలోఁ బడ న♦భంబు మనోహరతారకాయుతిం
గనఁబడునట్టులుండెఁ; ద్వర♦గా నతఁ డాకసమందు విక్రమం
బునఁ బ్రసరింపఁజేయఁబడి ♦ పొల్పగుబాహుయుగంబు [1]కొండకొ
మ్మున వివరంబునుండి కడు♦మోదము మీఱఁగ లేచు పంచశీ
ర్ష నిరతభాసమానఫణి♦రాజయుగంబన నొప్పె నంతటన్. ౫౬ 54

క. వనచరవర్యం డతిజవమున సంద్రముమీఁద మిగులఁ ♦ బూనిక మెఱయం
జనుసమయంబున ఛంగా,ఘనవిపులజలరాశిఁ ద్రాగఁ♦గా నెంచుగతిన్. ౫౭

క. జలనిధికిం బైని వియ,త్తలమునఁ జనువేళ నభ్ర♦తలమును ద్రావం
దలఁచెడువానివిధంబునఁ, బొలిచెను; సురమార్గమందుఁ ♦ బోవుతఱిఁ దగన్.

ఆ. హనుమ రెండుకన్ను ♦ లద్రిపయిం దగు
నగ్నియుగముఁ బోలి ♦ యలరె; మఱియుఁ
బింగరుచులఁ దగఁ జె♦లంగి గొప్పవియయి
వట్రువలగు కనులు ♦ భవ్యములయి. ౫౮ 57

తే. అప్పు డుదయించుసూర్యశ♦శాంకులట్లు
వెలిఁగె; నరుణంబుగా నొప్పు ♦ లలితనాసి
కాయుతిని నెఱ్ఱఁబాఱిన ♦ గాలికొడుకు
మొగము సంధ్యార్కమండలం♦బుగఁ జెలంగె. ౬౦ 58

క. వినువీథి దాఁటుతఱిఁ బైకెత్తఁబడినట్టి విగత♦కిల్బిషు వాలం
బనువుగ నింద్రధ్వజ మనఁ, దనరారెన్; మఱియు శుక్ల♦సంస్పృష్టిం దగుచున్.

క. ధరణిం బ్రాజ్ఞవరుం డా, మరుదాత్మజుఁ డప్పు డాత్మ♦మండనమగునా
సురుచిరవాలమును ముడిఁచి, [2]యరుగం దద్వాలచక్ర ♦ మప్పు డనిలజున్.

క. పరివేషయుక్తుఁడౌ భా,స్కరువిధమున వెల్గఁ జేసెఁ; ♦ గాలికొడుకు సుం
దరమయి యంతట నెఱ్ఱఁగఁ, బరఁగెడు లాంగూలమూల♦పరిభాసితుఁడై.

తే. పఱియవాసినది యయి గొ♦ప్పుగ నెసంగు
నరుణగైరికమును గూడు ♦ నద్రిరీతి

---

1 పర్వతాగ్రా ద్వినిష్క్రాంతౌ పంచాస్యా వివ పన్నగౌ-అనిమూలము. 2 లాంగూల చక్రేణ మహాన్-అనిమూలము.

వెలసె; నక్కపిసింహుఁడు ♦ సలిలరాశి
దాఁటుతఱిఁ [1]గకుసుధ్యస♦దాగతియును. ౬౮ 62

చ. ఘనమటులార్చె; నుత్తరపుఁ♦గాడ్పతుపన్ జనియించి వాలయు
క్తిని జెలరేఁగి యభ్రమునఁ ♦ దెంపుతగం బడు నుల్కరీతి నా
వనచరసత్త్రముండు తన♦వాలముతో నమజేంద్రమృత్యువో
యనఁ గనుపించె; నభ్రచరుఁ♦డా రవిలాగునఁ దేజరిల్లుచున్. ౬౯ 63

క. వితతాకారముతో నున్నతతేజముతోడఁ జను న♦నలసఖతనయుం
డు తగన్ మొలకం ద్రావును, జతనము మీఱంగఁ గట్టు♦సమయమునందున్.

క. విరివిగ సాగెడు పవకకి,వరివిధముగ నొప్పె; జలధి♦పైఁ గప్పెడుసుం
దరదేహముతోఁ గ్రిందను, గరికథితి నీటఁబరఁగు ♦ ఛాయాయుతితోన్. ౭౦

[2]చ. అనిలజుఁ డేగునట్టి సమ♦యంబున గాలికిఁ బోవుచున్ననౌ
కను బురుడించె నెల్లరకుఁ; ♦ గంధిని వానరుఁ డెందునెందుఁబో
యెనొ తగ నా ప్రదేశము ల♦వెల్లను దద్గతి వేగశక్తిచేఁ
గనఁబడెఁ బిచ్చివానివలెఁ ♦ గంది జలంబులఁ గ్రక్కుచున్ గడున్. ౭౧

సీ. పర్వతంబులఁబోలు ♦ భంగసంతతులను, వక్షోభవంబగు ♦ వాయువునను
గలగుండువడఁజేసి ♦ గమనవేగంబున దాఁటెడుతఱిని; నా♦తనివలనను
జనియించినట్టియు♦ప్పెను గాలియును మేఘజనితవాయువును రెం♦డునుగలియుచు
నతిభయంకరముగ ♦ నానముద్రమ్ము ధ్వనించెడునట్టు లొం♦దించెఁ గలఁత;

[3]ఆ. గొప్పవగుచు మిన్నుఁ ♦ గూర్చి పోయెడుభంగ
ములనతండు మరల ♦ జలధిఁ బడఁగఁ
జేయుచుం జనంగ ♦ క్షితి నాకసము వేఱు
పఱుపఁబూనె ననెడు♦భంగి దోఁచె. ౭౨ 64

క. కనకనగమందరాద్రుల, కెనయగుచున్ వేగ మీఁది♦కెగసెడుభంగా
లిని గణనచేయుచున్నటు, లనిలజుఁ డతివేగ మొప్ప ♦ నరిగెం బూన్కిన్.

క. అనిలజుజవమునఁ బైకెగ,సినజలము ఘనాళితోడఁ ♦ జేరి సురపథం
బుననుండె శరత్కాలపు,ఘన మంబరసీమ మెఱయు♦గతి గాన్పించెన్. ౭౩

క. జనులఘువయవము లంబర,మును లాగుటవలన స్పష్ట♦ముగఁ గన్పడురీ
తిని నక్రతిమిఝషంబులు, ఘనకూర్మము లబ్ధిఁ దోఁచెఁ ♦ గడు జలమేగన్.

క. సురపథమునఁ గపిపుంగవుఁ, డురవడి నేగంగ నబ్ధి ♦ నుండెడు ఫణు లం
బరమున మసర్ణుఁడే యని, గురుభీతిని బొంది కంది ♦ కుందెం బెలుచన్. ౭౪

1 కక్షాంతరగతో వాయుః జీమూతఇవ గర్జతి-అనిమూలము. 2 సపతత్యాయువేగేన పోన్నాద ఇవ లక్ష్యతే-అనిమూలము. 3 ప్లవతే కపిశార్దూలో విశిరన్నివ రోదసీ-అనిమూలము.

సీ. పదియోజనములంత♦పరిణాహమునను, ముప్పదియోజనములంత♦గఁదనరువిరి
విని బెంపు మీఱి వ్యా♦పించిన యాతనిఛాయ సుందరముగ♦జలధియందుఁ
గన్పడి స్వచ్ఛమై ♦ గడువిస్తృతంబయి తగు మేఘమట్లు ని♦తాంత మలరె;
మిగులఁ దేజంబున♦మించుభూర్యాకారమున నొప్పనవ్వాయు♦తనయుఁ డట్టు
తే. లభ్రమందు నిరాలంబ ♦ మైనచోటఁ
బోవునవుడు ఱెక్కలుగల ♦ భూధరంబు
వలెఁ గనంబడె; బలశాలి ♦ వాయుతనయుఁ
డేపథంబునఁ బోయెనో ♦ యేపుమీఱ. ౭౯ 72

క. ఆతనిగతివేగంబున, నాతఱి నామార్గమందు ♦ నబ్ధిజలంబుల్
భూతలమంటగ నచ్చట, లోఁతువడుట * ద్రోణమట్టు♦లు గడలి తనరెన్.

మ. పతగశ్రేణి జవంబునం బఱచున♦భ్రంబందుఁ బక్షీంద్రుఁడో
యితఁడంచున్ బలుకంగనై చనుచు నెం♦తేవేగ మేఘాళి ను
ద్ధతమౌ వాయువురీతిగాఁ గొనుచు ను♦ద్దామప్రతాపంబునన్
జతనంబొప్పఁగఁ బోయె; నిట్లతనితోఁ ♦ జంచద్గతిన్ మేఘముల్. ౭౦౪ 74

తే. చనుచు సితరక్తములయిన ♦ ఛాయలొప్ప
నీలమాంజిష్ఠవర్ణముల్ ♦ నెగడ నభ్ర
తలమునం గనుపట్టె; న♦బ్దముల నడుమఁ
జొచ్చుచుం గనఁబడకుండి ♦ హెచ్చినగతి. ౭౧౪ 75

క. వనచరపుంగవుఁ డంతట, ఘనసంగతిఁ బాసి వెడలి ♦ గ్రాలుచు శీతాం
శునిరీతిఁ గానబడియెన్;, ఘనపథమున దాఁటుచుండఁ♦గాఁ గపివరుపై. ౭౩

క. సురదానవగంధర్వులు, పరమప్రమదమునఁ బుష్ప♦వర్షముఁ గురిపిం
చిరి; సూర్యుం డతివేగ, స్ఫురణమునకు మెచ్చి తనదు♦శుంభత్కరముల్.

క. అనిలజునకు సంతాపం, బును గల్గఁగఁజేయకుండఁ ♦ బొలిచెన్; శ్రీరా
ముని కార్యసిద్ధికొఱక, య్యనిలుఁడు చల్లంగ వీచె ♦ నాతనిపైనన్. ౭౮౪ 78

క. వినువీథి దాఁటుతఱి ఋషు, లనూనకృప తొంగలింప ♦ నతనిని నెంతో
వినుతించిరి; సురగంధ, ర్వనికరములు దీప్తతేజుఁ ♦ బాడిరి నుతులన్. ౭౯౪

ఆ. యక్షనాగదివిజ♦రాక్షసపక్షులు, కపివరేణ్యు నతనిఁ ♦ గాంచి యించు
కంతయేని శ్రమము ♦ నందక యుండుట, కలరి నుతులొనర్చి ♦ రచ్చెరువడి.

సీ. వనచరసింహుఁ డీ♦వరుస రామునికార్యమునకయి పూన్కిమై♦వననిధి నిటు
దాఁటుచుండంగ ను♦దధియు నిక్ష్వాకువంశజులైన సగరభూ♦జానినుతుల
వలన వర్ధిల్లిన♦వాఁడౌటఁ దత్కులగౌరవంబును మదిఁ ♦ గోరి యిట్లు
దలపోసె; రాముని♦యలఘుకార్యముఁ దీర్పఁ గడఁగినవనచర♦కాంతున కిట

* ద్రోణీకృతశ్చ వార్ణవః-అనిమా.

¹తే. నేను సాహాయ్యమును జేయ♦నేని జగతిఁ
బలుకనేర్చినవాఁడెల్ల ♦ బహువిధముల
ననుఁ గృతఘ్నునిగా నెంచి ♦ నయవిదూరుఁ
డ నని నిందింపకుండఁడు ♦ కనలుచుఁ గడు. ౮౮॥ 81

క. ఇతఁ డిక్ష్వాకుకులంబున, క్షితిఁ గావ జనించినట్టి♦శ్రీరామునకున్
హితుఁడగు నిట్టిండగు సన్మతి కితనికిఁ దగిన విశ్ర♦మంబుం గలుగన్. ౮౯॥

క. ఒనరుపఁదగుదును నప్పుడు, వనచరుఁ డీతండు వేగ ♦ వచ్చి శ్రమము పో
వనిలుచు నాపై నంతటఁ, దనమిగిలినత్రోవఁ జక్క♦దాఁటంగలుగున్. ౯౦॥

చ. అనియిటు సాగరుండు హృద♦యంబున న్యాయముగాఁ దలంచుచుం
దనజలమందు మున్గి గిరి♦తల్లజుఁడై తపనీయకూటముల్
తనరఁ జెలంగు నాతుహిన♦ధామునిపుత్రునిఁ గాంచి ప్రీతి ని
ట్లనియెను; బర్వతోత్తమ! సు♦రాధిపుఁ డద్రులపక్షముల్ తగన్. ౯౧॥ 84

²చ. మును తనవజ్రధారలను ♦ మోమునఁ గ్రోధము నాట్యమాడఁగాఁ
దునుముఁగ నీవు నన్నడిగి ♦ తోడనె నాజలమందు డాఁగఁగా
దనుజుల నయ్యధోభువన♦ధాములపై కిఁక రాకయుండ ని
న్నునిచె శతక్రతుండు పరి♦ఘోన్నతిగా నిట నాఁటనుండియున్. ౯౨॥ 85

సీ. జాతవీర్యుల దను♦జప్రభులను బైకి రాఁ జూచు వారిని ♦ రాకయుండఁ
బలుమాఱు వారికా♦వాసమై తుదలేని పాతాళమునకగు♦ద్వారమందుఁ
బెనుఱూపమున నీవు ♦ వెలయుచుందువుగదా; మైనాక! నీకెన్న♦మహితశక్తి
మీఁదుగా నడ్డము♦గాఁ దగఁ గ్రిందుగాఁ బెరుగునట్టిది కడు♦వెలయుఁగాదె
తే. కాన నిన్నాక్రమునమగు ♦ కార్యమునకుఁ
బర్వతోత్తమ! పురికొల్పు♦వాఁడ లెమ్ము;
వనచరోత్తముఁ డీవాయు♦తనయుఁ డిపుడు
రామకార్యార్థియై సము♦ద్రంబు దాఁట. ౯౩ 86

క. తలపోసి భయదకార్యం, బులకుం బూనె నిదిమూఁడు ♦ పొలుపారెడు మే
నలరఁగ నీపైఁ బోయెదు, నలఘుతరంబైన ఖతల♦మంతటు కానన్. ౯౪॥

మ. ఇతఁ డిక్ష్వాకుకులావతంసుఁడగు భూ♦పేంద్రోపకారంబు ను
న్నతశక్తిన్ వెలయంగఁ జేయఁజనదున్ ♦ నాకెన్న నిక్ష్వాకుభూ
పతులో పూజ్యులు చాల వృద్ధికరులై ♦ భవ్యాత్ములై యుందువా
రితఁడో నావయి రామకార్యమునకే ♦ యేపారఁగాఁ బోయెదున్. ౯౫ 88

1 సర్వవాచ్యో వివక్షతామ్-అనిమా. సర్వనిందా వాగ్విషయో భవిష్యామీత్యర్థః-అని వ్యాఖ్యా 2 త్వ మి హాసురసంఘానాం పాతాళతలవాసినామ్, దేవరాజ్ఞా గిరిశ్రేష్ఠ పరిఘః సన్నివేశితః-అనిమా. పాతాళస్థరాక్షసనిరోధార్థం దేవరాజేన మైనాకస్థాపిత ఇత్యవగమ్యతే-అనివ్యాఖ్యా.

క. కనుక నె సహాయ మితనికి, నొనరుప నర్హంబు నాకు; ♦ నుర్వీధర! నీ
వును నన్నుఁబట్టి వారల,కును సాయము చేయఁగాఁ దఁ♦గుదు పర్వాటన్. ౯౭

[1]ఉ. ఇంతియకాదు సుమ్ము మును ♦ నింద్రుఁడు వజ్రము చేతఁ బూని నీ
చెంతకు రాఁగ వాయువును ♦ జెచ్చెఱ నిన్గొనివచ్చి నాదున
భ్యంతరసీమఁ జేర్చెఁ బవ♦నాత్మజుఁ డీతఁడు కాన సాయ మొ
క్కింత యొనర్పుమా కృతము ♦ నెవ్వరుగాని తలంపకుందురే. ౯౮౹ 90

సీ. మాకు సాయముచేయు♦మా కార్యమిదిమించిపోఁగూడదిఁకవిను♦భూధరేంద్ర
కర్తవ్యమాపనిఁ ♦ గడఁగి చేయకయున్న సాధువులకుఁ గ్రుధ♦జననమందు;
జలములనుండి వే ♦ చనుదెమ్ము నీపైనఁ గపిసత్తముఁడు నిల్వఁ♦గాఁ దగునటు
చని నిల్వ మంబర♦స్థలమున నీతండు మనకెన్న నతిథియు ♦ మాననీయుఁ
తే. డగుఁగదా; స్వర్ణకూట! యో♦యమరయక్ష
గరుడగంధర్వసేవితా! ♦ త్వరగ నీవు
నాపనిచినట్లు చేసిన ♦ నీపరోప
కారపరతంత్రుఁ డెప్పు డా♦కాశవీథి. ౯౯ 91

తే నీపయిని నిల్చి యలసట ♦ వాపుకొనుచు
మిగిలినట్టిదారిని గడ♦వఁగఁగలండు;
(కనుఁగొనుము నీదుపైన న♦క్కపిచనియెడు)
రఘుపతికి సీతపైఁ గల ♦ రాగరసము. ౯౯౹ 92

క. జనకజవనవాసంబును, వనచరపుంగవుఁడు రాఘ♦వప్రియరతుఁడై
చను నితనిపరిశ్రమమును, గనియైనను లేచిరమ్ము ♦ కడువడి తనరన్. ౧౦౦౹

[2]చ. అనియిటు లుప్పసంద్రము మ♦హాదయమీఱఁగఁ బల్క నంతలోఁ
గనకపుఁగూటముల్ తనర ♦ త్కారుహముల్ లతలున్ జెలంగి రాఁ
గ నతఁడు భూరివేగమును ♦ గైకొని యప్పులనుండి లేచె; న
వ్వనధిజలంబులం గడచి ♦ భాసురతేజుఁడు భాస్కరుండు వ
చ్చునటులు పర్వతోత్తముఁడు ♦ సొంపగురూపముతోఁ దదాజ్ఞచేన్. ౧౦౧౹

చ. కనఁబడె; నీటిలో మునిఁగి ♦ కాయము దృశ్యము గాకయుండనుం
డిన యలపర్వతోత్తమము ♦ నింగిని దాఁకెడునట్టులున్న శృం
గనిచయముం గనంబఱచెఁ; ♦ గాంచనరమ్యములౌచుఁ గిన్నరా
హినికరసేవితంబులయి ♦ యొంతయుఁ గూటము లొప్పుచుండుటన్. ౧౦౨౹

---

1 వాయుసహాయము మైనాకునకుం గల్గె నన్నగాథ యిట మూలమునఁ జెప్పఁబడలేదుగాని ముందిసర్గమున "తతో౽హం సహసా క్షిప్తః శ్వసనేన మహాత్మనా" అను నూటయిరువదియవ శ్లోకమునఁ జెప్పఁబడినదాని నిటఁ జేర్చితినని యెఱుంగఁదగు. 2 విశమ్య లుణాంధ్రము-అని మూలము.

తే. సూర్యుఁ డుదయించినట్లుగ ♦ సొంపుమీఱి
యొకముహూర్తము జలరాశి♦యుఁ బురికొలుపఁ
గనఁబడియె నంబరంబునఁ; ♦ గమ్రకనక
మయములౌ దానిశృంగముల్ ♦ మంజులగతి. ౧౦౫ 96

క. సురపథమున వ్యాపింపఁగఁ, గరము తదీయప్రభాని♦కాయము తగ నం
బరమునఁ బొలయుఁగ నల్లగఁ, బరఁగు నభము స్వర్ణకాంతి♦భాసిల్లెఁ గడున్.

సీ. సహజకాంతులు గల్గి ♦ శాతకుంభమయంబులైన కూటంబుల ♦ నలరు శైల
సత్తముం దప్పుడు ♦ శతసూర్యసంకాశకాంతుల నొప్పె; న♦క్కరణి లేచి
తనముందుఁ గన్పడు♦ఘనగిరిఁ గని పవనజుఁ డంబురాశి యం♦తరమున నిది
ప్రథమవిఘ్నము యే మొ♦వచ్చె నంచును నిశ్చయించి; విశాలమై♦యెసఁగుదాని

తే. నధికవేగమ్మున నురస్థ్స♦లాభిఘాత
మునను మేఘంబుఁ జిమ్ము ప♦వనునిమాడ్కిఁ
బడఁగఁద్రోసె; నతండిట్లు ♦ వచ్చి తన్నుఁ
గ్రిందఁ బడఁద్రోయ నతనిశ♦క్తిని నెఱింగి. ౧౦౯ 98

క. తనువెల్లఁ బొంగ డెందము, ఘనహర్షముచేత నిండఁ♦గా మరల నభం
బునుబొంది ప్రీతుఁడై నెమ్మనమున హర్షంబు పొంగ ♦ మనుజాకృతితోన్.

చ. తనశిఖరంబునన్ నిలిచి ♦ తాఁ బలికెన్ గగనంబునందు నో
ప్పినకపివర్యుతోఁ; బ్లవగ♦వీర! సుదుష్కరకార్యమిద్ది నీ
వొనరిచినాఁడ వింక సుఖ♦మొప్పఁగ నాశిఖరంబులందుఁ దోఁ
చినతఱి నిల్చుచున్ శ్రమము♦చెందక యవ్వలఁ బోవఁగాఁదగున్. ౧౧౧

క. మీరఘువర్యునికులజులు, భూరమణులు జలధి దీనిఁ ♦ బొలుపుగ వృద్ధిం
గోరిక నొనరించిరి మును, మారుతి! యటుకాన సాధు♦మతి యలరారన్.

ఆ. అట్టిరామమూర్తి ♦ కత్యంతహితమును
జేయఁబూని యుంట ♦ నీయుదధియు
నెఱిఁగి నిన్ను నిచట ♦ నెలమిఁ బూజింపంగఁ
గోరుచున్నవాఁడు ♦ కూర్మిమెఱయ. ౧౧౩ 102

క. ఉపకారముచేసినఁ బ్రత్యుపకారముఁ జేయఁగవల♦యును వారికి ని
ద్ది పవిత్రమైనధర్మం, బపాంపతియు సూర్యవంశ్యు♦లగు రాజులచేన్. ౧౧౪

క. మునుసంవర్ధితుఁ డౌటను, బనివడి యావంశమందుఁ ♦ బ్రభవిల్లిన రా
మునకున్ సూతవుగాఁదగు, ననిలజునకు నీకు నిప్పు ♦ డాతిథ్యంబున్. ౧౧౮

క. ఒనరిచి యీప్రత్యుపకృతి, నొనరించినవానిగఁ దను ♦ నూహించుకొనం
గను దలఁచినాఁడు కావున, వననిధియాతిథ్యమును న♦భక్తికమనుచున్.

క. వనచర! పరిగ్రహింపు మ,తనినిన్ మన్నింపఁదగు; ని♦తండును నీకై
ననుఁ గని "యోపర్వతమా, వనధిన్ శతయోజనము ల♦వారితశక్తిన్. ౧౧౫

ఆ. గడచిపోవ నెంచెఁ ♦ గావున నీసాను
తలములందు నిలిచి ♦ తనశ్రమంబు
వాపికొనుచు మరల ♦ వనధి దాఁటుంగాక"
యనుచు గారవించి ♦ పనిచె నన్ను. ౧౧౬ 107

చ. కనుకఁ బ్లవంగవర్య! నినుఁ ♦ గానఁగవచ్చిన నాపయిన్ రసం
త నిలిచి యవ్వలం జనుము; ♦ ధాత్రిఁ బ్రసిద్ధినిగాంచి స్వాదుతం
దనరి సువాసనల్ వెలయఁ ♦ దద్దయు రమ్యములై ఫలంబులున్
గననగుఁ గందమూలములుఁ ♦ గావున వానిభుజించి చక్కఁగన్. ౧౧౭ 108

సీ. ఆయాసమును బాయు♦నట్లుగ విశ్రాంతి నొంది పోవంజను♦టొప్పు నీకు;
నాతిథ్యమిచ్చెడు ♦ నట్టివారము మేము దానిని గ్రహియింపఁ♦దగుదు నీవు
కాన నీసంబంధ ♦ మూనియైనను దీనిఁ బాటింపవయ్య, సం♦బంధమిద్ది
త్రిజగత్ప్రసిద్ధమై ♦ తేజరిల్లెడు, మహాగుణులగుసజ్జనుల్ ♦ గోరి దీనిఁ

తే. గైకొనిరి; సంద్రమును దాఁటఁ♦గల్గుశక్తి
జవము నివిరెండుగల కపి♦సముదయమున
నీవు ముఖ్యుండవనుచును ♦ నేఁ దలంచు
వాఁడ; ధర్మజిజ్ఞాసువౌ ♦ వానివలన. ౧౧౮ 109

*క. అతిథియెటువంటివాఁడే, జతనంబుగఁ బూజఁగొనఁగఁ♦జాలు ననఁగ ను
న్నతగుణ! భవాదృశుండగు, నతిథియుఁ బూజార్హుఁడనుట ♦ కనుమానంబే.

క. సురవర్యుఁడు మహితాత్ముఁడు, మరుత్తు చెలువారుఁ దత్కు♦మారుఁడవుగదా
త్వరగాఁ జను పనిలో నీ, వరయఁగ నాతనికె సముఁడ ♦ వౌదువుగాదే. ౧౨౦

మ. నినుఁ బూజించిన నాప్రభంజనునినే ♦ నెమ్మిన్ సమారాధనం
బునఁ బ్రీతాత్మునిఁ జేసినట్లె యగు నో♦పుణ్యాత్మ! ధర్మజ్ఞ! కా
వున నిన్ దప్పక పూజచేయఁదగు నేఁ♦బూజింప నీతండ్రినిన్
వినుమా కారణ మొండుచెప్పెదను స♦ద్వృత్తా! ప్లవంగోత్తమా. ౧౨౨

క. మును కృతయుగమునఁ గొండలు, ఘనతరపక్షములతోడఁ♦గ్రాలుచునుండెన్
గనుకనె గరుడానిలజవ,మున నవి దిక్కులకు నిచ్చఁ♦బోవుచు నుండెన్. ౧౨౩

చ. మునులును దేవతల్ గలఁగి ♦ భూధరసంఘము లిట్లుపోవుచోఁ
గని యవి మీఁదనేపడునొ ♦ కాఁగలదేమొ యనర్థమంచు భీ
తిని గడుఁబొంది, రట్లె జగ♦తింగల భూతములెల్ల జంకె; నం
త నమరనాయకుండగు శ♦తక్రతు వాగ్రహ మొప్పు చుండఁగన్. ౧౨౪

---

* అతిథిః కిల పూజార్హః ప్రాకృతోపి విజానతా-అనిమూలము.

క. బలువజ్రధారలం గొం,సల తెక్కలు వేలకొలఁది ♦ నేర్పునఁ దునిమెన్;
బలరిపుఁ డంతటఁ దీఱని, యలఘుతరాగ్రహమువిూఱ ♦ నాపవిఁ గొనుచున్.

చ. ననుఁ గనవచ్చెఁ బక్షములు ♦ నాయవి త్రుంపఁగ; నంతలోన న
య్యనిలుఁడు సన్నుతిన్ నను మ♦హాజవ మొప్పఁగ వీచివైచె నీ
వననిధిలోఁ బడంగఁ; గపి♦వర్య! మదున్నతపక్షముల్ విప
త్తునఁ బడకుండ దక్కెనటు ♦ తోరపుఁబ్రీతిని నీదుతండ్రియున్. ౧౨౬ 116

క. ననుఁ గాచె; నిట్లుగా నీ, జనకుఁడు మాన్యుఁడగు నాకు ♦ సరసగుణా! త
త్తనయుఁడవగు నిన్నును నే, మనమలరఁగ గారవింతు ♦ మారుతపుత్రా!. ౧౨౬౪

క. అనిలునిమూలంబున నీ,కును నాకును శాశ్వతమయి ♦ కోరఁదగినదై
గనుపట్టెడు సంబంధం,బును దీనిన్ సుగుణవంత♦మును దలఁపఁదగున్. ౧౨౭

సీ. ఇట్టిమహాకార్య ♦ మిటుఁ దటస్థించెను గాన నీవును దానిఁ ♦ గైకొని మది
సంతృప్తినొంది యా♦సాగరంబునకును నాకును మిగుల సం♦తసముఁ గూర్పఁ
దగుదువు; కానఁ బ్లవగసత్తమా! నీవు నాపైన నిలిచి యు♦న్నతపథశ్ర
మముఁదీర్చుకొనుము,స♦న్మానంబుమీఱనాయిచ్చుపూజనుగ్రహి♦యింపుకరుణ

తే. నిన్నుఁ గాంచుట సంతృప్తి ♦ నేను బొంది
నాఁడ నని యివ్విధమున మై♦నాకపర్వ
తమ్ము చక్కఁగఁబలుక నా♦తండు పలికెఁ;
బర్వతోత్తమ! నీవన్న♦పల్కులకును. ౧౩౦౪ 119

చ. మనమున సంతసిల్లితిని ♦ మంచితనంబున నీవొనర్చు వా
క్యనికరరూపపూజను ని♦కామము నే గ్రహియించినాఁడనే
యని తలపోయుమీ వొసఁగి♦నట్టి సపర్యను నేగ్రహింపలే
నని మదిఁ గోపమూనకు మ♦హాత్మ! రఘూత్తముకార్య మిత్తఱిన్. ౧౩౧

[1]క. త్వరఁగాఁ జను లంకకు నని, త్వరపెట్టెడు నన్నుఁజూడు ♦ పగ లేగెడు నే
నురరిపుపురికిం బగ లే, యరుగవలయుఁజుమ్ము జలధి♦యంతరమందున్. ౧౩౧౪

తే. నిలువనని నేను మానవా♦రులయెదుటనె
ప్రతినచేసితి; ననిపల్కి ♦ ప్లవగవర్యుఁ
డాననంబునఁ జిఱునగ ♦ వంకురింపఁ
గరముచేఁ గొండఁ దాఁకి యా♦కాశవీథి. ౧౩౨౪ 122

క. ఘనవీర్యంబునఁ ద్వరగాఁ, జనసాగెన్; భూధరేంద్ర♦సాగరములచే
త నధిక గౌరవమునఁ దాఁ,గనుఁగొనఁబడుచున్ స్వకీయ♦కార్యము త్వరఁగన్.

సీ. ఫలియింప వారిదీ♦పనలను బొందుచు వారిపూజల నంది ♦ వాయుతనయుఁ
డాకాశమార్గంబు♦నందు మీఁదికిఁబోయి తనువుల ధరియించి ♦ తనకుఁ గానఁ

1 అహ గ్నా పత్తివ త్రతే. అనిమూలము.

బడిన సముద్రప♦ర్వతముల విడనాడి వాయుమార్గము చేరి; ♦ వరుస మీఁది
కెగసి మైనాకునిఁ ♦ దగఁ గనుంగొనుచు నిరాలంబమయి శుభ్ర♦మైన గగన
*తే. పథమునం బోవుచుండె; న♦ప్పవనతనయుఁ
డొనరిచినదుష్కరంబయి ♦ యొప్పుచున్న
యాద్వితీయమహాకార్య ♦ మపుడు గాంచి
సిద్ధముని దేవతలు నుతుల్ ♦ చేసి రెలమి. ౧౩౭ 124

క. కనకమయకూటముల మిం,చిన యలమైనాకుఁ డొనరి♦చిన యాశ్చర్యం
బున కచటి దేవతలు నె,మ్మనముల హర్షించి, రయ్య♦మరపతి యలరెన్. ౧౩౮

చ. సురుచిరబుద్ధివైభవము ♦ శోభిలుచుండఁగ నాశతక్రతుం
డురుధరణీధ్రముం గనుచు ♦ నొయ్యన గద్గదభాషణంబులన్
గర మనురాగమొప్పఁ బలు♦కం దొడఁగెన్ దనయంతనే; మనో
హరతపనీయశృంగ! తుహి♦నాలయపుత్ర! మహాత్మ! నీయెడన్. ౧౩౯-౪ 126

తే. మిగుల సంతోషమందితి♦ని గనుక నీఁక
నభయ మిచ్చెద నీకు సు♦ఖాభివృద్ధు
లలర నుండుము; శతయోజ♦నాయతమగు
నబ్ధిపైఁ బోవుచో భయ♦మందఁ దగియు. ౧౪౧ 127

క. దానిం బాటింపక యే, తానరిగెడు పవనజున కి♦తనికిని సాయం
బూని యొనరించితివి; పెం, పూనిన దాశరథి కీతఁ ♦ డొగి దూత్యంబున్.

ఆ. చేయఁబూని యిట్టి ♦ సింధువుఁ దరియించి, పోవుచున్నవాఁడు; ♦ నీవితనిని
సత్కరించితివి ప్ర♦సన్నుఁడ నైతి నీ, యందు నేను మిగుల ♦ నగగణేంద్ర.

చ. శతముఖుఁ డాసురాధిపతి ♦ సంతసమందుటఁ గాంచి యంతఁ బ
ర్వతపతియుం బ్రహర్షమున ♦ రాజిలి; యావరమున్ గ్రహించి య
భ్రతలమునందె సాధ్వసము ♦ వాసియె నిల్చె; మహాబలాత్మజుం
డతులితవేగతిన్ గిరివ♦రావృతసాగరమున్ క్షణంబునన్. ౧౪౪ 130

తే. దాఁటిపోయెను; సిద్ధగం♦ధర్వదివిజ
మానివరులెల్ల సూర్యుని♦మాడ్కి వెల్గు
నాగమాతను సురస యన్ ♦ నాతిఁ గాంచి
పల్కిరీరీతి; వాయుపు♦పట్టి యితఁడు. ౧౪౫ 131

సీ. జలరాశిపయి నిదె ♦ చనుచున్నవాఁ డెంతదవ్వుపోయిన బల♦దర్పములును
హెచ్చుచున్నవి; పర్వ♦తేంద్రునివలె భయంకరమైన రాక్షసా♦కార మీవు
ధరియించి మఱియును ♦ దంష్ట్రికరాళంబుఁ బింగాక్షమునునయి♦వెలయు వక్త్ర
మొప్పు నడ్డంబుగా ♦ వ్యోమమార్గంబున నిలిచి యీహనుమకు♦లలిముహూర్త

* తద్ద్వితీయం హనుమతో దృష్ట్వా కర్మ సుదుష్కరమ్-అనిమాలము.

తే. కాలమంతరాయంబును ♦ గడఁగి చేయు;
మితఁడు నిన్ను జయించునో ♦ యది యశక్య
మని విషాదంబునొందునో ♦ యనియు, నితని
బలపరాక్రమముల్ మును ♦ తెలిసియున్న. ౧౪౭॥ 132

క. మనమునఁ గలసందేహం, బును మరలం బాపుకొనఁగఁ ♦ బూనితి మటుగా
వున సురస! చను మనినన్, విని దివిజులవాక్యములను ♦ విబుధసపర్యన్.

క. కరమనురాగంబునఁ దాఁ, బరిగ్రహించి యపు డద్ది ♦ వారిధినడుమన్
[1]బరఁగి విరూపము విక్రుతముఁ, బరికింపఁగ సర్వభూత♦భయదము నగుచున్.

క. కనఁబడు రాక్షసరూపం, బును దాలిచి యబ్ధిదాఁటి ♦ పోవునతనిఁ బా
వనిఁ గాంచి యక్షమయి యి, ట్లనియెన్; బ్లవగేంద్ర! నాకు ♦ నాహారముగన్.

క. నిను సురలు చూపి యున్నా, రనితరసాధ్యంపుశక్తి ♦ యలరారెడు నా
కు నిన్ను భక్షించెద నో, వనచర! నానోటఁ జొరుము ♦ త్వరఁగా నింకన్.

చ. అని యలనాగమాతయన ♦ నాహనుమంతుఁడు కేలుమోడ్చి మో
మునఁ బ్రమదంబు పొల్పెసఁగ ♦ [2]ముగ్ధతనూరుచి సొంపుగుల్క ని
ట్లనియెను; సూర్యవంశభవుఁ♦డై తగు రాముఁడు లక్ష్మణుండునాఁ
దనరు సహోదరుండు వని♦తాతిలకంబగు సీతయుం దమిన్. ౧౫౨॥ 137

చ. తనవెనువెంటరాఁ గదలి ♦ తండ్రియనుజ్ఞను బొంది దండకా
వనమున కేగుదెంచె; రఘు♦వర్యుఁడు చిత్రకురంగరూపముం
గొనినసుబాహుసోదరునిఁ ♦ గోరికఁ బట్టెడు కార్యసంగతిన్
దనుజులతో విరోధమును ♦ దాఁ గొన నాతనిభార్య జానకిన్. ౧౫౩॥ 138

చ. నిరుపమకీర్తి భూమిసుత ♦ నిర్జరవైరిదశాస్యుఁ డెట్టులో
కరుణయె లేక దొంగిలి ని♦కామజవంబునఁ బోయె; జానకీ
వరునియనుజ్ఞ నేనుఁ గొని ♦ వారిజనేత్రను జూడ దూతనై
యరుగుచు నున్నవాఁడ విన♦వమ్మ జగత్పతి రాఘవుండు నూ!. ౧౫౪॥ 139

తే. అతనిరాజ్యంబున వసించు♦నట్టిదాన
వీవు గావున రామున ♦ కెలమి సాయ
మొనరుపందగు; నట్లుగా♦కున్న నేను
జనకజను లోకబంధువో♦ఘనుని రాము. ౧౫౫॥ 140

క. కని వచ్చి యంత నీమో,మును జొచ్చెద నని ప్రమాణ♦మును జేసెద; నం
చనఁ గామరూపిణిగ నొ,ప్పినసురసయు నిట్లుపల్కెఁ ♦ బృషదశ్వసుతున్.

తే. ఎవ్వఁడేనియు నాకడ♦కేగుదెంచి
మీఱి పోరాదు వరమిట్లు ♦ మించునాకు

---

1 విక్రుతంచ విరూపంచ-అనిమూ. 2 ప్రహృష్టవదన శ్శ్రీమాన్-అనిమూ. ౧౫౭-వ శ్లోకము తర్వాత నున్నశ్లోకములు కొన్ని ప్రక్షిప్తములు. అసంగతార్థములు కలవి కాన వ్యాఖ్యాతల

సత్త్వము వదనంబుఁ దెలుపఁ బా♦వనియు బుద్ధి
బలము తనదార నొకయుక్తిఁ ♦ బన్ననొంచి ౧౪౭ 142

క. తనకాయంబును గొలఁదిగఁ, గనఁబడ నంగుష్ఠమాత్ర♦కంబుగ నొనరం
గను జేసి; దానివక్త్రం, బును జొచ్చి నితాంతవేగ♦మున వెలువడియెన్. ౧౪౮

ఆ. వెడలివచ్చి యంత ♦ వినువీధి నిలిచి యి
ట్లనియె శక్తిపైభ♦వాభిరాముఁ
డగుచు; దక్షపుత్త్రి! ♦ తగ నీదువక్త్రంబుఁ
జొచ్చివాఁడఁ గాదె ♦ సురస! యిపుడు. ౧౪౯ 144

క. ఇంక నీకు నమస్కారము, ప్రకటజవం బొప్ప జనకు♦పట్టి నెలయుచో
టికిఁ బోయెద నీవరమును, నకలంకంబయ్యె నిట్టు♦లనిపల్కుటయున్. ౧౫౦

క. హనుమంతు రాహువక్త్రం, బుననుండి విముక్తిఁగన్న ♦ ముక్తశశాంకుం
డనఁ బోల్చి తనదువక్త్రం, బుననుండియె వెల్వడినను♦బుద్ధిఁ గపివరున్. ౧౫౧

క. కని సురస నైజరూపం, బును దాల్చి పలికెఁ; బ్లవగ♦పుంగవ! సౌమ్యా!
విను నీపని సంసిద్ధిం, గనఁ జేయఁగఁ జనుము సుఖము♦గా వేగముగన్. ౧౫౨

క. జనకజను మహాత్ముండై, తన రెడు రాఘవునితో ము♦దంబుననుండం
గను జేర్పు మనియె; నిట్లా, హనుమంతుఁడు చేసినట్టి ♦ యాకార్యంబున్.

ఆ. కరము దుష్కరమయి ♦ క్రాలు మూఁడవదానిఁ
గని సమస్తభూత♦గణము బాగు
బాగటంచు నతనిఁ ♦ బావనిఁ గొనియాడె;
నంత వరుణవాస♦మై చెలంగి. ౧౫౩ 149

సీసమాలిక:—

దాఁటంగరాని యు♦దధిని వేగంబున, వినతాతనూజుని♦విధము దోఁప
నంబరంబున దాఁట ♦ నవుడు ప్రయత్నించె; నీటిధారలు మేఘ♦నిచయముక్త
ములయి సోనలు గాఁగ♦ వెలయుచునుండంగఁ బక్షిసమూహముల్ ♦పరఁగుచుండఁ
గైశికముఖ్యరా♦గవిశేషగురువులౌ తుంబురునారదుల్ ♦ దంబుమీఱ
సంచరింపఁగ, మఱి ♦ చక్రనియింద్రాయుధంబు చెల్వార, సు♦ద్ధామసింహ
దంతిశార్దూలప♦తంగపన్నగవాహనము లెక్కి తిరిగెడు♦నమలమతులు
చటులగతుల్ మీఱఁ ♦జరియించునట్టి విమానముల్ తనరంగ; ♦ మఱియు నశని
వజ్రసమాఘాత♦వహ్నులు వెలయంగఁ బుణ్యకార్యంబులఁ ♦ బూని చేసి

తాత్పర్యము ననుసరించి తెనిఁగింపలేదు. "మధ్యే తం ప్రయాంత మిత్యాదయః కేచన శ్లోకాః ప్రక్షిప్తాః అసంగతాశ్చ. శతయోజనాయతత్వే వానరై ర్లంకావాసిభిశ్చ జ్ఞాతస్స్యా దితి విరోధాత్. తథమే ప్రక్షిప్తశ్లోకాః" అని గోవిందరాజులు. ఈశ్లోకములకు మహేశ్వరతీర్థులుగూడ వ్యాఖ్యానము మానిరి.

స్వర్గంబును జయించి ♦ భాసిలు మహనీయులైన సాధువులెల్ల ♦ ననవరతము
నిండియుండఁగఁ బొల్చు♦చుండినహోసంపుద్రవ్యముల్ తద్దయుఁ♦దాల్చియున్న
చిత్రభానుండును ♦ జెలఁగుగ్రహంబులు, నక్షత్రములును జం♦ద్రప్రభాక
రులుఁ జిన్నతారకా♦వళులు భాసిల్లఁగ, మునివర్యనాగయ♦క్షనికరములు
తనరారుచుండ, గం♦ధర్వులు నెలయఁగ, విపులమై నాటియుఁ♦విమలమగుచు
విశ్వావసుసమాఖ్య ♦ వెలయు గంధర్వేశసేవితంబయి తగి ♦ దేవరాజ
గజవిరాజితమయి ♦ క్రాలుచుఁ, జంద్రసూర్యగతిమార్గంబయి ♦ యఖిలశుభద
మయి, బ్రహ్మ నిర్మించి♦నట్టి విశాలవితానంబువలెఁ గడు♦మాననీయ

తే. మగుచు గంధర్వవిద్యాధ♦రాదిసేవి
తము మరున్మార్గమునునయి ♦ తగు నభమున
గరుడునింబోలి పావని ♦ కడురయమునఁ
జనియెఁ దనపూన్కి యెల్ల నొ♦య్యన ఫలింప. ౧౭౧ 150

[1]క. నలుఁగడలఁ గానఁబడి తె,క్కులుగల భూధరవరేణ్య♦కరణిని ఘనమై
వెలయు నిరాలంబ నభ,స్థలమున లంఘించె హనుమ ♦ శ్వసనజుఁ డంతన్.

ఉ. పావనిఁ జూచి సింహిక య♦పారబలోన్నతిఁ గాంచి మించునా
దేవవిరోధివంశజ మ♦తిస్థిరతం గని కామరూపముం
జేవయుఁ గల్గునారి యతి♦చిత్రముగా నభివృద్ధి నొందుచున్
భావములోఁ దలంచె నిటు; ♦ ప్రాక్సుకృతంబున నిన్నినాళ్లకున్. ౧౭౩ 152

తే. దొరకె నాహార; మియ్యబ్ధిఁ ♦ దోఁచెఁ బెద్ద
జంతు విది నాకు నిపుడు వ♦శంగతంబ
యయ్యె; నని యెంచి యంతలో ♦ నబ్ధిఁ బొదలు
నతనిఛాయను బలిమిమై ♦ నంటఁబట్టె. ౧౭౪ 153

[2]క. తనఛాయ పట్టుపడ న,య్యనిలాత్మజుఁ డిట్లు తలఁచె ♦ నౌరా! విధిచే
తను బ్రతికూలానిలమున, వననిధిఁ జిక్కుపడు నౌక♦వలె నేనిచటన్. ౧౭౫

క. నిరుపమశౌర్యము చెడ ని,త్తరుణంబునఁ బట్టుపడితిఁ ♦ దటుకున; నని వా
నరతిలకుఁ డట్టె తలఁచుచుఁ, బరిపరి నలుఁగడలఁ గనుచు ♦ వారిధినడుమన్.

తే. జలములందుండి లేచిన ♦ విలయకాల
యమునిఁ బోలినసత్వంబు ♦ నపుడు చూచె;
నధికవికృతాననంబగు♦నట్టిదానిఁ
గాంచి మారుతి యిట్లు చిం♦తించె మదిని. ౧౭౬ 156

సీ. అద్భుతదర్శనం♦బై మహావీర్యంబు గలిగి మైనీడలఁ ♦ గడఁగి పట్టు
కొనునట్టి యీజంతు♦వునె నాకు సుగ్రీవుఁ డెఱిఁగించె నందియ♦మేమియుండ;

1 హనుమా న్మారుతాత్మజః-అని మూ. 2 ప్రతికూలేన వాతేన మహానౌరివ సాగరే-అని మూ.

దని యెఱింగి మతిమంతుఁ ♦ డౌట నిశ్చయముగ దాని సింహికయని ♦ తానెఱింగి
వృష్టికాలంబున ♦ నెసఁగు మేఘమువలెఁ దన పెనుకాయంబుఁ ♦ దత్క్షణంబ

తే. పెంపునొందించె; నిట్లు క ♦ పికులుండు
శక్తిమీఱఁగఁ బెంచెను ♦ సరణిఁ జూచి
యదియుఁ బాతాళవివర మ ♦ ట్లలరు ముఖముఁ
బెంచె; నంతట ఘనరాజి ♦ విధము తోఁప. ౧౫౦॥ 157

క. పెనునాదం బొనరించుచు, ననిలజుపై కడరె; నంత ♦ నాతఁడు మతిను
ద్ఘనుఁడౌటఁ గాయమాత్రం, బును వివృతమునైన పెద్ద ♦ ముఖమును మఱియున్.

తే. దానిమర్మంబులను గాంచి ♦ తనదువజ్ర
సన్నిభాంగము మిక్కిలి ♦ సంకుచితము
గాఁగ నొనరించి బలశాలి ♦ గాలికొడుకు
దానివివృతాననముఁ జొచ్చెఁ ♦ దత్క్షణంబ. ౧౫౩ 159

చ. అనిలతనూజుఁ డట్లు దను ♦ జాంగనవక్త్రముఁ జొచ్చుచుండఁగాఁ
గని రలపూర్ణిమాతిథిని ♦ గాఢరయంబున రాహు వేచి శ
క్తిని దగ మ్రింగుచున్నహిమ ♦ దీధితిమాడ్కిని సిద్ధచారణుల్;
అనిలజుఁడంత మానసజ ♦ వాధిక వేగము బొల్చుచుండఁగన్. ౧౫౪॥ 160

క. తనతీక్ష్ణనఖంబులచే, దనుజాంగన మర్మములను ♦ దగఁ ద్రెంచి జవం
బునఁ బైకెగసెను వక్త్రం, బును మూయకముందె; యిట్లు ♦ బుద్ధిమహిమచేన్.

సీ. దవ్వుననుండి యా ♦ దానవిమర్త్యాళిఁ గనుఁగొనుదృష్టిచే ♦ తను, నితాంత
ధైర్యంబునం బెను ♦ దాక్షిణ్యమున దాని ఛేదించి యుంకటి ♦ విధమునఁ దన
తనువును బెంచె; నా ♦ దనుజాంగనయుహృదయము వ్రయ్యలై బాధ ♦ యంకురింప
విహ్వలించుచు సరి ♦ ద్విభుసలిలంబునఁ గూలె; నిట్లాకపి ♦ కుంజరేంద్రు

తే. వలన మృతిఁ గన్న సింహిక ♦ వలను చూచి
యాకసంబునఁ దిరుగుభూ ♦ తాళు లతని
కిట్లుగాఁ జెప్పె; నోప్లవ ♦ గేంద్ర! యిపుడు
నీవొనర్చినపని సాధ్వ ♦ సావహంబు. ౧౫౭॥ 162

క. పెనుసత్త్వ మిద్ది నీచే,త నడ్డు హతమయ్యె నింక ♦ ధరణిసుతాద
ర్శనరూపమగు నభీష్టం, బును మంగళకరముఁ బొంక ♦ ముగఁ దీర్పు తగన్.

తే. ధైర్యమును సూక్ష్మదృష్టియుఁ ♦ దత్త్వనిశ్చ
యంబు నొనరింపఁజాలిన ♦ యుట్టి మతియుఁ
గార్యనిర్వహణమున ద ♦ క్షతయు నీకు
వలె నెవరికుండుఁ గార్యంబు ♦ వాఁడు తీర్చు. ౧౫౯॥ 161

చ. అనియిటు లానుపూర్త్యులవి♦హార్షము మీఱఁగఁ దన్ను నెన్నఁగాఁ
దనపనిఁ దీర్పఁ బూని వివ♦తాసుతుమాడ్కిని సంబరంబునం
జనియె జవంబుమీఱఁ గపి♦సత్తముఁ; డవ్విధి నంబురాశియో
జనశతమించుమించుగ నె♦సంగిన శక్తిని దాఁటి యవ్వలన్. ౧౬౫ 165

తే. అలరు నరిఁ జేరె ననిచెప్ప ♦ ననువుపడదు
నట్లుగా దానిచెంతకు ♦ నరిగి వాల్గు
దెనలఁ జూచుచు నచ్చటి♦దివ్యవృక్ష
పంక్తిఁ గాంచెను; బవనుని♦పట్టి వేడ్క. ౧౬౬ 166

చ. జలనిధితీరమందుఁ దన♦సత్త్వము పొంగఁగ వ్రాలుచుండి య
బ్బలుమగఁ డంతఁ జెక్కుచెదు♦వారముఁ గ్రాలఁగనొప్పు ద్వీపముల్
మలయమునగంబునందుఁ దగు ♦ మంజులరోపవనంబులన్ ముదం
బలరఁ గపీశ్వరుండు గనె; ♦ నంతట నంబునిధిన్ గభీరమున్. ౧౬౭ 167

సీ. సాగరతటమున ♦ జలచరభూములు, వానిసంకలితరు♦వ్రజము, జలధి
పత్నులౌ నదులను ♦ బాగుగఁ జూచుచు నతఁడు మహామేఘ♦మట్టులొప్పి
యాకాశమార్గంబు ♦ నక్షగించెను తనకాయంబుఁ గని సునా♦క్ష్మమతియాటఁ
దలపోసె నివ్విధిఁ; ♦ దనువృద్ధిని మదీయజవమును గనుచు రా♦క్షసులు సంత
తే. సంబున న్ననుఁ దెలియఁ గాం♦చఁగలరందు
రౌక్క యనియిట్లు తలపోసి ♦ యురుతరమగు
తనువుఁ జిన్నదిగాఁ జేసి♦కొనుచు మోహ
మును త్యజించిన జ్ఞానిరీ♦తిని జెలంగి. ౧౬౮ 168

క. తనతొంటిరూపమును దా, ల్చెను; నివ్విధిఁ దనువు పెంచు ♦ చిన్నదిగానే
యొనరిచి త్రివిక్రమాకృతిఁ, గొని పాదత్రయము నునిచి ♦ కుతుకంబలరన్.

క. బలిపౌరుషము నడంచుచుఁ, జెలఁగినవామనత నొంది ♦ చిత్రగతుల మిం
చులలితజలజాక్షునివలె, వెలసెను; నిట్లతఁ డనేక♦విధముల మిగులన్. ౧౬౯

క. వయోపనులకుఁ దగినటు, లాయారుచిరాకృతులను ♦ నందుచు రిపులం
బాయనడఁ జేసి జలవిభు, నాయువ్వలితటముచేరి ♦ యాత్మాకృతినిన్. ౧౭౦

క. కనుఁగొని జరగందగునా, పనులను లోలోన లెన్సఁ ♦ బరికించి యతం
డు నిజాకృతిఁ దాల్చెను; నిటు, లనిలజుఁ డురుభూధ్రశిఖర♦మట్లు పొలయుచున్.

సీ. ఆకాశమునుండి ♦ యవనిపై వ్రేలాడునట్లుండి, లంబాహ్వ♦యమునఁ బరఁగు
నద్రియందు సమృద్ధ♦మై విచిత్రములగు శిఖరముల్ వెలయంగఁ ♦ జెలఁగి కేత
కోద్దాలనాళికే♦రోర్వీరుహంబులఁ, బొలుపారుకూటముం ♦ దలరుతనువు
తో వ్రాలె; నిట్లు పా♦థోనిధితీరంబు నొంది యందత్యున్న♦తోగ్రశిఖరి

తే. శృంగమందున్న లంక వీ♦క్షించి తనదు
తనువును విదిల్చి మృగపక్షి♦తతి నడల్చి
యందు వ్రాలెను దనశక్తి ♦ యలర; [1]దనుజ
ఫణియుతం బూర్మిమంతమై ♦ పరఁగుజలధి. ౨౦౧ 173

చ. అలయక దాఁటి యవ్వలిత♦టావని వ్రాలి మహామహేంద్రును
జ్జ్వలనగరంబుఁబోలె ఘన♦సంపదలం దులదూఁగుచుం దగన్
విలసిలు లంకఁ గాంచి మది♦ వేడుకనొంది స్వకీయకృత్యముం
సులలితరీతిఁ బాటనము♦నొంపునఁ జేయఁగ నెంచె నెమ్మదిన్. ౨౦౨ 174

మొదటి సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

హనుమంతుఁడు సూక్ష్మాకృతి లంకాసమీపమున కరుగుట.

తే. అమ్మహాబలుఁ డవ్విధి ♦ నప్రధృష్య,మైన జలరాశి నవలీల ♦ నధిగమించి
స్వస్థుఁడై యద్రికూటవి♦భాసమాన,మైనలంకను గాంచెను; ♦ హర్షమలర. ౧

[2]చ. తరువులనుండి పుష్పసము♦దాయము పైఁబడి రాలుచుండ వా
నరతిలకుండు గంధవహ♦నందనుఁ డాసుమవృష్టిఁ దోఁగియ
త్తరుణమునందుఁ బుష్పరచి♦తం బగునాకృతిఁగల్గు కోఁతియ
ట్లరుదుగ నొప్పె; దేహరుచి ♦ యద్భుతవిక్రమముం జెలంగఁగన్. ౨ 176

తే. యోజనశతంబు నవలీల ♦ నొక్కరీతి
దాఁటి నిట్టూర్పువుచ్చ కిం♦తయును శ్రమము
నంద కాత్మను దలఁచె నే♦నైన యోజ
నశతముల దాఁటఁగల నిట్టి♦నాకు నివుడు. ౩ 177

క. శతయోజనమంతటిపరి,మితిగల నీయబ్ధి యెంత? ♦ మేత్మేలని యీ
గతిఁ దలఁచుచు దాఁటంగల, మతివీర్యసమగ్రులుండ ♦ మహిమోన్నతిచేన్.

క. ఘనవీర్యము ప్రథితంబై, తనరఁగ వేగంబ కంధి ♦ దాఁటి దనుజవ
త్తనమును గాంచెను; నంతట, ననిలజుఁ డట శాద్వలంబు ♦ లయి నీలములై.

సీ. వెలయుతావులను ని♦ర్మలగంధయుతములౌ వనములఁ బెనుతాలఁ♦గననగువన
ములను మహీరుహం♦బులఁ జెలువారెడుతోఁటల, మఱియు ను♦ద్రుమనికాయ
శైలంబులఁ, దగఁ బు♦ష్పనికాయశోభితవనపంక్తులను జక్కఁ♦గనుచుఁ దేజ
ముల్లసిల్లఁగఁ గపి♦శల్లజుఁ డాతఁడు నానినెల్లను దాఁటి ♦ వనముల, నుప

---

1 దానవపన్నగాయుతం.........మహోర్మిమాలినమ్-అనిమూలము. 2 బభౌ పుష్పమయో యథా-అనిమూలము.

తే. వనములం గాంచుచుఁ శైలమున వసించి
పర్వతాగ్రంబునందుండి నానగోత్తమమునందు
నున్న లంకాపురముఁ గాంచె; నొగిఁ బ్రసూన
పంక్తులలరంగ నెంతయు భాసురముగ. ౧౮౦ 180

సీసమాలిక:—

కనఁబడు సరళవృక్షములను గర్ణికారంబుల, ఖర్జూర రమ్యతరువు
లను, బ్రియాళంబుల ఘనముచుళింద౦బులను, మఱి కుటజంబులను బ్రసిద్ధ
ములగు కేతకవృక్షములఁ బ్రియంగువులను, గంధపూర్ణములయి క్రాలు నీప
తరువుల, నేడాఁకుఁబరఁటుల, వేగిసంబుల, దేవకాంచనంబులను, బూచి
యలరారు కరవీరముల, మఱియును బుష్పభారమ్మునకు నుంత ప్రాలి మొగ్గ
లెల్లఁ జెలంగఁ బక్షీంద్రముల్ నిండియుండంగ, వాయువు కదుఁబొంగి వీవ
మస్తకంబులు పలుమాఱు కంపింపంగఁ దగువృక్షముల నితాంతము చెలంగి
హంసకారండవావ్యక్షులద్విజాకీర్ణములయి పద్మోత్పలంబులు వెలయఁగ
నలరు జలాశయంబుల, మనోహరములై వివిధంబులగు వనవితతుల, మఱి
సర్వర్తుఫలపుష్పసముదయంబుల నిండియున్న వృక్షంబుల నొప్పుచున్న
యుద్యానములఁ గాంచెనొగి హనుమంతుండు; దనుజాధిపతియును ద్దామవీర్య
మలరఁ బాలించు లంకాహ్వయపురమును దరిసె, నయ్యది రమ్యసరసిజోత్ప
లాలంకృతంబగు నయ్యగడ్తలఁ గ్రాలి సీతను దెచ్చుటఁ జేసి రాముఁ
డని చేయువచ్చునో యని శంకనొందిన రావణుండును, సుపర్ణగ్రంబులైన
చాపంబులను బూని సర్వస్థలంబులఁ జరియించు దనుజులు నిరతము దనుఁ
గాపాడుచుండఁగా నేపారుచును; మఱి కమ్ర కాంచనవప్రకలితమగుచుఁ
దెల్లనై పౌడవులై యుల్లసిల్లుచుఁ జంద్రకవిముఖ ఖేటసంకాశములయి
శరదంబుధరతుల్యచారుగేహంబులఁ, గ్రాలువీథులు మించఁగాఁ దనరుచు;
*నట్టాలకశతంబు లమలపతాకాధ్వజావళుల్, తీఁగెలు చుట్టిరేకు
లందుఁ జిత్రితములై హాటకమయములౌ దివ్యతోరణములఁ దేజరిల్లు
తే. చున్న లంకాపురంబును నన్నుతిగనఁ
జాలుదానిని రమ్యమా స్వర్గతుల్య
మును గనుంగొనెఁ బవమానతనయుఁ డంతఁ;
బాండుశుభ్రభవనంబులఁ బరిఢవిల్లి. ౧౮౧ 181

క. గిరిశిఖరంబున వెలయుచు, సరిలేక తనర్చు లంక శ్వేనతనయుఁ డం
బరగతపురమును గాఁ గనెఁ, సురారివరపాలితమయి సొంపు గులుకుచుఁ.

* పతాకాధ్వజమాలినం-అనిమూలము.

తే. విశ్వకర్మ నిర్మింపఁగ ♦ విష్ణుపదము
నందుఁ దేలుచునున్నట్టు ♦ లగపడుపురిఁ
గనియెఁ; మఱియును నాలంక ♦ ఘనతరమయి
[1]వప్రసాలమె జఘనమై ♦ వఱలుచుండ. ౨౦ 183

తే. పరిఘయందున్న జలమె వ♦స్త్రముగ నంబ
రముగ వెలయు, శతఘ్నికా♦సము దయములు
శూలములు కేశముఖములై ♦ క్రాలు బురుజు
లమలకర్ణాభరణములై ♦ యతిశయిల్ల. ౨౧ 184

క. తరుణీమణివలెఁ జెలఁగుచు, వరశిల్పములొప్పఁ జిత్ర♦పాటవమునఁ జే
యు రహిన్ మించెడుపురివలె, నరుదగుచుండంగ దాని ♦ నాతఁడు గాంచెన్.

ఆ. దానియుత్తరమునఁ ♦ దగు ద్వారమును జేరి
మదిని నిట్లు తలఁచె ♦ త్మాకుమారి
నెట్లుగాంతు లంక ♦ నేరీతిఁ జొరనగు ?
ననుచు నెంచె; నిట్లు ♦ దనుజపురము. ౨౩ 186

ఉ. భాసురమై సితంబగుచు ♦ భవ్యతనుంబయి యొప్పుచుంటఁ గై
లాసపుశృంగమట్లుగఁ జె♦లంగి నభంబును దాఁకుచున్నదో
నాసముదీర్ణ భూరి భవ♦నప్రతతిన్ దివిగూర్చి పోవఁగా
నాసఁగొనంగఁ జోలునను ♦ నట్లలరారుచుఁ జూడఁ జోద్యమై. ౨౪ 187

[2]చ. కనుఁగొన భీతినించు ఫణి♦కాండముచేఁ దగు నాగలోకమో
యన బెడిదంపురక్కసుల ♦ నావృతమై, మఱి యెన్నరాక చ
క్కనిగతి నిర్మితంబగుచుఁ ♦ గ్రాలుచు స్పష్టముగా వెలుంగుచున్
గనుఁగొన రమ్యమై సికెకిఁ ♦ గాపురమై తనరారుచుం గడున్. ౨౫ 188

చ. ధనపతికింతకున్ మునుపు ♦ తావలమై; పెనుదంష్ట్రలొప్పఁగా
ఘనతరశూలపట్టిస ని♦కాయము న్ ధరియించి భీతిక్రొ
త్తనువుల నొప్పు రాక్షసులు ♦ తన్నయుంబును గాచుచుండ నా
గనికరజుష్టమా గుహాగఁ ♦ గన్పడుచున్ రుచులొప్ప మీఱుచున్ ౨౬ 189

తే. భయము గల్గించుచుండఁ బా♦వనిము దానిఁ
గాంచి దానికిఁ జుట్టును ♦ గ్రాలుచున్న
సాగరంబును జూచి రా♦క్షసవిభుండు
భయదశత్రువునై యుంటఁ ♦ బరఁగ నెన్ని. ౨౭ 190

క. హనుమయు మది నిటుతలఁచెన్; వనచరులీ యబ్ధిదాఁటి ♦ వచ్చుట యరుదై
కనఁబడు నెటులో వచ్చిన, ననిసేసి సురౌఘమైన ♦ నప్రతిమంబున్. ౨౮

1 వప్రప్రాకారజఘనామ్-అనిమూలము. 2 అచింత్యాం సుకృతాం స్పష్టామ్-అనిమూ.

క. దీనిన్ జయింప శక్యం, బౌనే యిద్దానిఁ జేర ♦ నరుదెంచినచో
వానరుల కేమిషఃమాః; గానన్ రాక్షుంటె మేలు ♦ గాఁ గనఁబడెడున్. ౨౬

తే. విషమమై దుర్గమంబయి ♦ వెలయుదీనిఁ
బాలనము చేయువాఁడు రా ♦ వణుఁడు గాన
వాలిగిరిభూమిఁ దళనాద ♦ సకలకార్య
ములనొనర్చినయట్టి రా ♦ ముండు గడఁగి. ౨౭ 193

[1]క. చనుదెంచినయైనను ఫల,మును గాంచునె? [2]క్రూరచిత్త ♦ ములఁ దగువారల్
దనుజులు గావున సామం,బున దీనిఁ జొరంగరాదు ♦ పో యెట్లైనన్. ౨౮

క. ధనసంతుష్టులొట దానం,బున దనుజులు వశ్యులగుటఁ ♦ బోలదు, దర్పం
బునఁ గ్రాలుట భేదంబున, దనుజుల వంచింపరాదు ♦ ధాతకునైనన్. ౨౯ 195

తే. బుద్ధిశౌర్యములన్ వీరు ♦ పొల్చువారు
గాన యుద్ధమ్మొనర్చి ని ♦ కామశక్తి
జయము గొనరాదు; వనచర ♦ సత్తములగు
వనచరచతుష్టయమునకె ♦ వనధి దాఁటి. ౩౦ 196

సీ. శక్యమా నిర్జర ♦ సత్తమపౌత్రుఁడౌ యంగదుండును నీలుఁ ♦ డస్మదధిపుఁ
డైన సుగ్రీవుండు ♦ నేను నీవల్వర నబ్ధిని లంఘించి ♦ యసురపురిని
జొరఁజాలుదుము మఱి ♦ యొరులకుఁ గాదునూ; యీవిచారంబిపు ♦ డేల నాకు
యుర్విజ జీవించి ♦ యుంటయు లేమియు నెప్పుడు తెలియనౌ ♦ నప్పుడామెఁ

తే. గాంచి యవ్వలఁ జేయనౌ ♦ కార్యమేను
దలఁచెదనటంచు నొకముహూ ♦ ర్తంబు మదిని
జక్కఁ జింతించి యాకపి ♦ సత్తముండు
తద్గిరీంద్రకూటంబునఁ ♦ దగ వసించి. ౩౧ 197

క. శ్రీరాముని యభ్యుదయమె, కోరికగానుండె; మఱియుఁ ♦ గ్రూరులు దనుజుల్
భూరిబలాఢ్యులు గావున, నేరీతిఁ బ్రమాదపడక ♦ యీపురవరమున్. ౩౨

క. కాపాడుచున్నవారివు, డీపురి నీరూపముననె ♦ యేఁ జొచ్చుటకె
ట్లోపుదు శక్యంబెటులౌ;, గాపురుషులు భూరివీర్య ♦ కలితులు కఠినుల్. 33

తే. చండతేజోవిరాజితుల్ ♦ సమధికబల
యుతులు రాక్షసులౌదు; రే ♦ నుర్వితనయ
వెదకువాఁడను గావున ♦ వీరి నేను
వంచన మొనర్పకుండఁ ద ♦ ప్పదు నిజంబు. ౩౪ 200

---

1 ప్రాప్యాపి సుమహాశాహః కింకరిష్యతి రాఘవః-అనిమూలము. 2 ఇట వ్యాఖ్యానాభిప్రాయము చెప్పి వ్రాయఁబడినదని యెఱుంగునది. కాన "ఆగతో నపాంత్వస్య రాక్షసే ష్వభిగమ్యతే" అను శ్లోకమునకు వేఱియర్థ మిందుఁగలదని తలంపరాదు.

క. తెలిసియుఁ దెలియనిరూపం, బలరారం దాల్చి గొప్ప♦దగు నీకృత్యం
బెలమిని సాధింపఁగ నే,ను లంక నీరాత్రిఁ జొత్తు♦ను వెరవు మీఱన్. ౩౫

చ. అని యిటులెంచి దేవతల♦కైన నెదుర్పఁగరాక యొప్పులం
కను దిలకించి సీత వెద♦కంగ గుహక్కుఁ దలంచి పల్మఱున్
దనమదిలోఁ దలంచుచు ని♦తాంతము నూర్పులఁ బుచ్చి యంతటన్;
జనకజ నేయుపాయమున ♦ సాధుభయంకరుఁడై దురాత్ముఁడై. ౩౬ 202

క. తనరారెడు రావణునకుఁ, గనఁబడకుండంగఁ జూడఁ♦గల్గుదు? శ్రీరా
ముని విదితాత్ముని పనియిది, వినాశ మెటులొందకుండు? ♦ విధిగతియెట్లో?.

క. జనకజ నొక్కతె నొరులకుఁ, గనఁబడకుండంగ నే నొ♦కఁడనే చూడం
గను బోనఁగునెట్లు? పనిదే,నినినైన మదిం దలంచి ♦ నెఱిఁ జేయఁదగున్. ౩౮

*సీ. సులలితోపాయముల్ ♦ సొరిదిఁ బ్రయోగింప నించుమించుగ ఫలి♦యించినట్టి
కార్యంబులును, వివే♦కరహితుఁడగు దూతచేతికిం జిక్కినేఁ ♦ జిత్రరీతిఁ
గా నవియును దేశ♦కాలవిరోధంబు నొంది చీకట్లు సూ♦ర్యోదయమున
నశియించునట్లు వి♦నాశంబు నొందును: గార్యమియ్యది యీ ద♦కార్య మనుచు

తే. రాజమంత్రులు గూడి ని♦ర్ణయముచేసి
నట్టిసదుపాయములుగూడ ♦ నజ్ఞుఁడైన
దూతనొందిన నవ్వియుఁ ♦ దోడనె చెడి
విభునిసైతము చేయు వి♦వేకరహితు. ౩౯ 205

క. దూతలు పండితమానులు, భూతలపతికార్యములను ♦ బోకార్తురుగా;
నీతటి లంకం జొచ్చుట, యే తెఱఁగుననో నా యిప్పు♦డే చొరఁదగునా.

చ. గిరిపయి నిప్పుడుండి నిశఁ ♦ గేవలశక్తిని జొచ్చుటొప్పునా
పురమును దీని నెట్లు కనఁ♦బోలును? రూపమి దేమహోగ్రమై
పరఁగునొ యల్పమాతనువు ♦ బాగొ, రఘూత్తముకార్యరీతి యె
క్కరణి నొనర్పఁగాఁ జెడక ♦ కాఁగలదో యిది యెట్లు సాగునో. ౪౧ 207

తే. ఎట్టు లవివేకియనునామ ♦ మేను బొంద
కుండఁగలనో, యపారమై ♦ యొప్పు జలధి
దాఁటినాఁడ నిదెట్లు వ్య♦ర్థంబుగాక
యుండునో, యేమిచేయంగ ♦ నొప్పగునొ. ౪౨ 208

క. దనుజులు ననుఁజూచినచోఁ, దనుజేంద్రానర్థకార్య♦తత్పరుఁడగు రా
ముని కార్యమెల్లఁ జెడు, నన్, దనుజులు గుఱుతింపకుండఁ ♦ దగ నిచ్చోటన్.

* భూతా శ్చార్థావిపద్యంతే దేశకాలవిరోధితాః, విక్లబం దూత మాసాద్య తమ స్సూర్యో దయే యథా, అర్థానర్థాంతరే బుద్ధి ర్నిశ్చితాపి న శోభతే-అనిమూలము. దీనివ్యాఖ్యానభావ మిటఁ జెప్పఁబడుటచే నీసపద్యము చెప్పవలసివచ్చినదని యెఱుంగునది.

క. మెఱుఁగుట యశక్యమే యగు; ఖలుఁడగు రాక్షసునితనువుఁ ♦ గాంచిననైనన్
స్థలమున నిటనుండుటకే, యలవియగు నా దస్యురూప ♦ మందిన నగునే. ౪౩

సీ. బలవంతులగు రాక్ష♦సులకెల్లఁ గనఁగరాని దేదియులే దంగ♦హీనుఁ డైన
వాయువుకూడను ♦ వారికిఁ దెలియక, లంకలోఁ దిరుగఁజా♦లం డటంచుఁ
దలఁచెద; నాకొంటి♦తనువున నిందుండు దనయోని నే విప♦త్తును గనుటయె
గాక నాస్వామిస♦త్కార్యంబునుం జెడుఁ; గాన నాసహజమా♦కార మిప్డు
తే. ప్రాప్తముగ నొనరించి శ్రీ♦రాముకార్య
సిద్ధికొఱకుఁ ద్రియామను ♦ జెలఁగి లంక
నేఁ బ్రవేశింతుఁ; జొరఁ దగ♦నిదగు రావ
ణాభిపాలితలంక న♦త్యద్భుతముగ. ౪౪ 211

చ. ఒరులకుఁ గానరానియటు ♦ లొప్పెడుశక్తిని రాత్రిఁ జొచ్చి మం
దిరములనెల్లఁ జక్కనిగ♦తిం బరికించి విదేహరాట్సుతం
బరమగుణాన్వితం గనుదు; ♦ బాగుగ నంచుఁ దలంచి వీరుఁడా
హరితిలకుండు సీతఁ గను♦నావృతి నూర్యుఁడు గ్రుంకుకాలమున్. ౪౫ 212

క. కనిపెట్టియుండె; నంతట, వనజాప్తుఁడు పశ్చిమాబ్ధి ♦ వ్రాలఁగ రాత్రిన్
హనుమయు బిడాలమాత్రము, తనయంగము నొనరఁ జేసి♦తాఁ జిత్రముగన్.

చ. కననయి వీర్యయుక్తుఁడయి ♦ క్రాలును గావున నాప్రదోషమం
దనితరశక్తిఁ బైకెగసి ♦ యద్భుతమై సువిభక్తరాజమా
ర్గనికరమై చెలంగుపురిఁ ♦ గ్రమ్మగతిం జొరఁబూనె లీలమై
ఘనతరసౌధపంక్తుల ని♦కాయము చూడఁగ నై యపారమై. ౫౦ 214

తే. కనకరూప్యమయస్తంభ♦గణముచేతఁ
గాంచనమయంబులౌ జాల♦కములచేత
నగర మయ్యది గంధర్వ♦నగరమట్లు
తనరె; మేడలంతస్తు లే♦డెనిమిదలర. ౫౧ 215

తే. స్ఫటికములచేత దివ్యకాం♦చనముచేత
నలరుతావులు చెలువంబు ♦ గులుక లంక
వెలయుచుండెను; మఱి రాక్ష♦సులగృహములు
దివ్యవైడూర్యరత్నచి♦త్రితము లగుచు. ౫౨ 216

క. విలసితముక్తాజాలం,బులనొప్పు ప్రదేశములను ♦ బొలిచెను; రక్ష
స్సుల గృహతోరణములు పెం,పలరఁగఁ జిత్రంబులగుచు♦హైమములగుచున్.

క. దనుజేంద్రుపురము నెల్లెడ,లను వెలుగం జేయుచుండె; ♦ లలనామణి సీ
తను జూడ నుత్సుకుండై, వనచరతిలకుండు హనుమ ♦ భాసురమగుచున్. ౫౪

తే. అద్భుతంబగు నాకృతి ♦ నమరి తనదు
మహిమ మింతనిచెప్ప నే♦మాత్రమైనఁ
బరముగాక చెలంగుప♦త్తనముఁ గాంచి
సంతసమ్ము విషాదంబు ♦ సమముగఁ దగ. ౨౧౯ 219

సీ. తెల్లనై యత్యున్న♦తిం దగినవిమానజాలముల్ దీపింపఁ, ♦ జారుకనక
జాలతోరణములు ♦ చక్కఁగా వెలయంగఁ, బ్రఖ్యాతి చెలఁగ రా♦వణుభుజాభి
పాలితంబయి మహా♦భయదరాక్షససమావృతమయి చూడఁగ ♦నింపునొసఁగు
పురమును గని కపీ♦శ్వరుఁడు మోదము విషాదమునొందె; రేరాజు♦తానుగూడ

తే. నతనికిన్ సాయపడునట్లు ♦ లవుడు తార
కాంతరంబున వెల్గుచు ♦ నాత్మకాంతి
నెల్లెడల వెదఁజల్లుచు ♦ నుల్లసిల్లి
వేలకొలఁదిని గిరణముల్ ♦ వింతమెఱయ. ౨౨౦ 220

క. ప్రాచీముఖమున నెంతయుఁ, దోఁచెను; శంఖములు దమ్మి♦తూండ్లును క్షీరం
బేచాయనుండునట్లుగ, నేచక్కనికాంతిఁ బైకి ♦ నెసఁగెడుచంద్రున్. ౨౨౧

తే. సరసునం జనుచున్నట్టి ♦ సన్మరాళ -
మట్లు వనచరకుంజరుం ♦ డమలశశిని
గాంచి లంకఁ బ్రవేశించి ♦ కార్యసరణిఁ
దీర్ప మదినెంచె *రామభ♦క్తిని జెలంగి. ౨౨౨ 222

రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

లంకాధిదేవతను జయించి హనుమ లంకలోఁ బ్రవేశింప ననుమతిని బొందుట

చ. జలనిధిలంఘనాదిగురు♦సాహసకృత్యములెల్లఁ జేసి యు
జ్జ్వలతరసత్త్వమొప్పు మతి♦శాలి మరుత్తనయుండు లంబనా
మలలితభూధరంబున స♦మస్తమహీరుహముల్ నితాంతమున్
వెలయఁగ వంగియుండుటను ♦ వ్రేలుచునున్న ఘనంబులాగునన్
జెలఁగుచు నున్న శృంగమును ♦ జేరి బలంబును బూని యంతటన్. ౧ 223

క. చారుతరకాననంబుల, వారిని జెలువారి దనుజ♦వరపాలితమై
చేర నశక్యంబగు పురి, మారుతి నిశఁ జొరఁగఁ బూనె ♦ మతిమహిమమునన్.

చ. పురమది శారదాంబుదముఁ ♦ బోలి సుధామయమైన మందిరో
త్కరముల మీఱి, దానవుల ♦ గాఢరవంబులు వారిరాశి భీ

---

* రామభక్తిని జెలంగి-అనునది హెచ్చుగా నిటఁ జేర్పఁబడుట ప్రకృతార్థవిరుద్ధము గాదని తోఁచుచున్నది.

కరరవభంగిగా వెలయఁ, ♦ గంధిమసుత్వరిసేవితంబునై
పరఁగుచునుండెఁ; బుష్పభట♦వారమహోర్భటు లుల్లసిల్లఁగన్. 3 225

*క. ధననాథుని త్రసంబయి, తనరెను విటపావతివలెఁ ♦ దగి, తోరణపం
క్తిని గ్రాలు మత్తవారణ, ఘనతం జెలువారి రుచులఁ ♦ గ్రాలుచు వెలసెన్.

తే. పాండురద్వారతోరణ♦పటల మలర, సర్పములు సంచరింపఁగ ♦ సతతగుప్త
మైన భోగవతింబోలి ♦ దానవాళి, సంచరణరక్షితంబయి ♦ మించుచుండె. ౪౪

సీ. ఉత్పన్నదివ్యగే♦హోత్కరమూలంబునను, విద్యుదుజ్జ్వల♦ఘననికాయ
మంతటఁబర్వఁగా ♦ నమలతారామార్గమునఁ బ్రకాశించుచు♦ననయమొలయు
మందమారుతములమంజులతరమునై యమరావతింబోలి ♦ యలరుచుండెఁ;
గనకమయంబయి ♦ కడువిపులంబయి వెలయు ప్రాకారంబు ♦ గలిగి విమల

తే. కింకిణీజాలరవముల ♦ బొంకముగను
గ్రాలు ధ్వజముల శోభిల్లి, ♦ చాల రుచుల
మించు లంకాపురంబును ♦ గాంచి వేగ
దానిప్రాకారమును జేరెఁ ♦ దమి మిగులఁగ. ౭ 228

క. పురమును నాలుగుదెసలం, బరికించి మరుత్సుతుండు ♦ పరమంబగు న
చ్చెరువుం బొందెను; మఱి యుత్స్వర మష్టాపదకవాట♦పూగాన్వితమై. ౮ 229

తే. అమలవైడూర్యవేదిక ♦ లమర, స్ఫటిక
వజ్రముక్తామణివ్యూహ♦భాసమాన
కుట్టిమంబులు చక్కఁగాఁ ♦ గొమరుమిగులఁ
దప్తహాటకనిర్యూహ♦తతులు వెలయ. ౯ 230

తే రజతరచితంబు లగుచు ని♦ర్మలము లగుచుఁ
బాండురములగునట్టి పై♦భాగములను
గ్రాలి వైడూర్యసోపాన♦కలిత మగుచు
స్ఫాటికాంతరపాంసువుల్ ♦ భాసిలఁ దగి. ౯౪ 231

సీ. ఆకాశమున కేగు♦నట్టివై శుభములై, తగు చతుశ్శాలలు ♦ మిగులఁ, గ్రౌంచ
పక్షిమయూరర♦వంబులు పొలయంగ, రాయంచ లెల్లెడ ♦ రాజిలంగ
వెలయు బంగరుద్వార♦ములఁ జెన్నుగాంచుచు, వాద్యనిస్వనముల♦భాసురాభ
రణనిస్వనంబుల ♦ రాజిల్లుచున్ శక్రపురమును బోలి వి♦భూతి మెఱసి

తే. యాకసంబున కెగరెడు♦నట్టులున్న
దివ్యభవనంబులం జొక్కఁ ♦ దేజరిల్లి
యున్న లంకాపురంబును ♦ సన్నుతంబుఁ
గాంచి హనుమయు సంతోష♦కలితుఁడయ్యె. ౧౨ 222

---

* యత్రైవ విటపావతీమ్-అనిమా.

చ. దనుజవిభుప్రపాలితము ♦ తద్దయు రమ్యము మంగళాకరం
బను నతులంబు సంపదల♦మూలమునై తగు లంకఁ గాంచి యా
యనిలసుతుండు వీర్యయుతుఁ ♦ డాత్మను నిట్లుతలంచె; నౌర. ప
త్తనమిది యాయుధంబులను ♦ దాల్చిన రావణుసేన లెల్లెడన్. ౧౩౪ 233

క. తనుఁ గాపాడఁగ నొప్పెడుఁ, గనుక మఱెవ్వండుగాని ♦ కడుబలముననై
నను నెదిరింపంజాలఁడు;, ఘనులగు కుముదాంగదులును ♦ గాని బలమునన్.

తే. కపివరుండౌ సుషేణుండు ♦ గాని మఱియుఁ
గ్రాలు మైందద్వివిదులును ♦ గాని యుప్ర
వేశ్యమౌ దీనిఁ బోరాడి ♦ విక్రమముల
బలసి గెలిచిన గెలువంగ ♦ వచ్చు నొకట. ౧౩౫ 235

క. బుత్తుండు కేతుమాలుం, డక్షయబలశాలి భాస్క♦రాత్మజుఁడను హా
ర్యక్షవిభుండు కుశధ్వజుఁ, డీమాత్రముగల్గు నేను ♦ నేర్తుఱ దీనిన్. ౧౩౬ 236

క. గెలువంగవచ్చు ననుచుం, దలఁచుచు ఘనభుజుఁడు శౌర్య♦ధాముండయి శ్రీ
కలితుండగు శ్రీరాముని, యలఘుపరాక్రమము, రాము♦ననుజనిబలమున్.

క. మనమునఁ దలంచి హర్షం, బునుబొందెను; మఱియు దనుజ♦పురమిదియందం
దును జెక్కినరత్నంబుల, ఘనరుచులే మెలిచీరఁ♦గా నొప్పారన్. ౧౩౭ 238

తే. వస్తువుల నుంచుగేహముల్ ♦ నిస్తులావ
తంసములుగాఁగ, మిగులు యం♦త్రములశాల
లతిఘనస్తనములు గాఁగ ♦ నమరఁ బ్రమద
పోల్కి నొప్పెను భూషణ♦భూషితయయి. ౧౩౮ 239

క. విలసితమణికాంతులు నిర్మలములుగా నెగడి మంది♦రంబుల తిమిరం
బులఁ బాయఁజేయ నొప్పెడు, నలలంకను దనుజపురము ♦ నాతఁడు కాంచెన్.

చ. కనియిటు లాపురిం జొరఁగఁ ♦ గాంతుఁ జెలంగెడు నమ్మహాబలున్
వనచరపుంగవున్ ఘనుని ♦ వాయుసుతున్ నిజరూపయుక్తిచేఁ
గనియెను లంక; యిట్లసుర♦కాంతసుపాలిత యట్లుచొచ్చునా
తనిఁ గని భీతికృద్వదన♦దర్శనయై యటలేచి నిల్చెఁ దాన్. ౨౧ 241

చ. హరివరుమ్రోలఁ గన్పడి మ♦హారవముల్ నిగుడంగ నిట్లనున్
ద్వరపడి; యోవనాలయ! యొ♦వండవు నీ విటు లేమికృత్య మి
ప్పరిగలవాఁడవై చొరఁగఁ ♦ బూనితి? వింతయు దాఁపకుండ ని
త్తరుణమునందె చెప్పు *మసు♦ధారణముం దగునంతలోపలన్. ౨౩ 242

తే. వనచరుండవు నీవెల్ల ♦ భాగములను
దనుజనాథుని సుభటు లు♦ద్దామరీతిఁ

---

* యావత్ప్రాణాధరంతి తే-అనిమూలము.

గాచుచుండు నీలంకను ♦ గడఁగి చొరఁగ
నలవి నీకెప్పటికి నెట్టు ♦ లగుఁ దలంప. ౨౪ 243

చ. అని వచియించుచుం దనదు ♦ నగ్రతలంబున నున్నయట్టి లం
కను గని వీరవర్యుఁడగు ♦ గాలికుమారుఁడు పల్కె నిట్లు; లో
వనితరో నీవు నన్నిచటఁ ♦ బ్రశ్నమొనర్చినవార్తలెల్ల నీ
కనువుపసంగ నున్నయటు ♦ లాదృతిఁ దెల్పెదఁగాని ముందుగన్. ౨౫ 244

[1]ఆ. వికృతనయనము లిటు ♦ వెలయు నీవెవ్వతె?, వేల దాఁవరసీను ♦ నిచటనున్న
దాన? వేల నన్ను ♦ దారుణగతి నక్షగించి పల్కె దేల ♦ చంచలింప. ౨౬

చ. అనుహనుమంతువాక్యముల ♦ నాపురపాలిని కామరూపముల్
గనఁగలనారి యప్పు విని ♦ క్రమ్మఱ నాతనితోడఁ గ్రుద్ధయై
యనియెఁ గఠోరరీతి; దను♦జాధిపుఁడై మహాత్ముఁడై జగం
బున వెలుఁగొందు రావణుని ♦ భూరితరాజ్ఞను దాల్తు నెప్పుడున్. ౨౭ 246

క. నను నెదిరింపఁగ నెవ్వరి,కిని సాధ్యముగాదు; నేను ♦ గేవలశక్తిం
గొని యిప్పురిఁ బాలింతును;, నను నెన్నక యీపురంబు♦నం జొచ్చుటకున్.

చ. అలవియె గాదు నీకెటుల ♦ నైనను, నీదగు ప్రాణరాజి ని
మ్ముల నిట నప్పగించి తగఁ ♦ బొందఁగలావు సుషుప్తిఁ జాలఁగాఁ
దులువ ప్లవంగమా యుదధిఁ ♦ దోఁచెడులంక యనంగ నేనె నూ
నలుఁగడలం బురం బిదియు ♦ నాపరిపాలితమై చెలంగెడిన్. ౨౯ 248

క. నావృత్తాంతం బిదియే, నీవడిగినయట్లు నీకు ♦ నేఁ జెప్పితి; నాఁ
బావని యవ్వాక్యంబులఁ, దా విని దానిన్ వధింపఁ♦దగు యత్నమునన్. ౩౦

క. నిరతుండై వేలోకభూ,ధరమువలెన్ నిల్చె; వాయు♦తనయుఁడు కపికుం
జరుఁడంత వికృతతనువునఁ, బరఁగెడు నాతరుణిఁ గాంచి♦బలయుతుఁడగుటన్.

క. తనబుద్ధిబలము వెలయుఁగ, ననియె నిటుల; నోసిలంక ♦ నాట్టప్రాకా
రనికరములఁ దోరణములఁ, గనఁగ మనోహరపులంకఁ ♦ గాంచెదు వేడ్కన్.

క. చనుదెంచితి నిచటికి లం,కను జూడఁగవలయు ననెడి ♦ కాంక్ష మిగుల నా
మనమునఁ గల; దిఁక నీపత్తనమునఁ గల యుపవనములఁ ♦ దగువనరాజిన్.

తే. కాననంబుల నంతటఁ ♦ గ్రాలుచున్న
సౌధములఁ జూచుటకె మహా♦తను మనమునఁ
బూని యిటవచ్చినాఁడను; ♦ నే నన విని
కామరూపిణి యైనలం♦కయును మరల. ౩౪ 253

క. పరుషాక్షరముగ నిట్లనె;, సురవైరిగణప్రభుండు ♦ శూరుండగు భీ

1 కిమర్థం చాపి మాం రుద్ధ్వా నిర్భర్త్సయసి దారుణా-అని మూ.

కరరావణుండు రక్షింపఁ, బరహిం దగు నీపురము, న♦భవ్యమనీషా. ౩౬ 254

క. నను గెలువకున్నఁ గనుఁగొనఁగ నశక్యము నీకుఁ దుచ్ఛ♦కపి; యనవిని య
వ్వనచరతిలకుఁడు దనుజాంగనతో నిటుపల్కె విను ము♦ కల్యాణి! తగఁగ.

క. విను నే నీపురవరమును, గనులారం గాంచి తృప్తిఁ♦ గని క్రమ్మఱ వ
చ్చినదారిననే పోయెద;, దనవిని యాలంకయుఁ భ♦యంకరరీతిన్. ౩౮

క. పెనునాదం బొనరించుచు, వనచరు నఱచేతనే జ♦వంబునఁ జఱచెన్;
వనితాభృశతాడితుఁడై, వనచరతిలకుండు వీర్య♦వంతుఁడు మిగులన్. ౩౯

* తే. అఱచె; నంతటఁ బవనుని♦యాత్మజుండు
వామహస్తాంగుళులనెల్ల ♦ బలిమిఁ బిడికి
లించి యాగ్రహమున మేను ♦ చంచలింపఁ
బొడిచె దానిని బిడికిటఁ ♦ గడురయమున. ౪౦ 258

క. వనిత యిదియుంచుఁ దనమున,మునఁ దోఁచుట గాఢరోష♦మును బూనిమృతిం
గనఁజేయక విడిచెను; న,వ్వనితయు నాదెబ్బచేత ♦ బడలి వివశయై. ౪౧

తే. అవయవంబులు చలియింప ♦ నతివికృతము
గా ముఖంబును గన్నులు ♦ గనఁబడంగ
జవమునన్ భూమిఁబడియెఁ; బ్రా♦జ్ఞవరుఁడైన
హనుమ భూమిని ద్రెళ్లిన♦యతివఁ గాంచి. ౪౨ 260

క. ఘనతరతేజస్వియుఁ గా,వున నిది స్త్రీయౌటఁ జంపఁ♦బోల దనుచు దా
నిని గరుణించెను; బిదపన్, దనుజాంగన లంక మిగులఁ ♦ దత్తఱపడుచున్.

క. తడఁబడు నక్షరములతోఁ, గడుభీతిం బొంది యతనిఁ ♦ గాంచి వినయమున్
బెడఁగై యులరఁగఁ బలికెన్;, బుడమి మహాబలుఁడ వీవె♦ పో ఘనబాహా.

సీ. సౌమ్య! కృపాఢ్య! ప్ర♦సన్నుండవగుము, ప్లవంగసత్తమ, గావ♦వలయునన్ను
ధైర్యవంతులు మహా♦త్తరసత్త్వయుక్తులు, నగువారు వనితల ♦ నంతమొందఁ
జేయరాదనుశాస్త్ర♦సిద్ధమా నియమంబునను నిల్చియుండుదు ♦ కనుక నన్నుఁ
గాపాడు, మిందు న♦గరరూపమునఁ గానఁబడులంక యిది యేన♦ప్లవగవర్య

తే. యోమహావీర! విక్రమం♦బొప్ప నన్ను
నని జయించితి వీవు; బ్ర♦హ్మయును నాకు
మునుపొసంగిన వరదాన♦మును దగంగ
విన్నవింతు యథార్థమై ♦ వెలయు నద్ది. ౪౫ 263

చ. వినఁదగు దానినీవు; మును ♦ విక్రమ మొప్పఁగ రావణుండు పెం
పున దెసలన్ జయించుతఱిఁ ♦ బోలనికృత్యములెన్నొ చేయఁగాఁ

---

* ఘనాద సుమహానాదమ్-అనిమూలము.

గనుఁగొని నందిముఖ్యులు ని♦కామము కోపమునన్ శపించి రీ
దనుజానిలంక నాశనగుఁ ♦ దప్పక యిప్పుడె యంచు నంతటన్. ౨౬౪ 264

క. విని నే నాశాపంబును, వనజజుకడ కేగి భక్తిఁ ♦ బ్రార్థించితి నా
కును నాశము లేకుండఁగ, ననుగ్రహింపఁదగునంచు ♦ నంత నజుండున్. 265

చ. ననుఁగని యిట్లుపల్కె విను ♦ నాశము తోడనె లేదుగాని నీ
వ్వసిమొన నెవ్వ వానరుఁ డ♦హార్యబలుం డొకఁ డేగుదెంచి వే
దనదుపరాక్రమంబున ని♦తాంతము నోర్చునొ యంతనుండి యీ
దనుజులకున్ భయం బొలయుఁ ♦ దప్పదు పొమ్మనిచెప్పె బ్రహ్మయున్. ౨౬౬

తే. సౌఖ్య నీదర్శనంబున ♦ శతధృతివిహి,తమగుకాలమువచ్చె; స♦త్య మగునజుని
పల్కు దానికి భంగ మె♦వ్వరునన్నైనఁ, గలుగ; దవనిజఁ దెచ్చిన♦కారణమున.

క. ఖలుఁడును రాక్షసనాయకుఁ, డలఘుబలుఁడునైన రావ♦ణాసురునకు ని
మ్ములనెల్ల రాక్షసులకున్, గలిగె వినాశనము తీర్పఁ♦గలమే దానిన్. ౨౬౮

చ. కనుకనె రావణాసురుఁ డ♦ఖండబలంబున నేలుచున్నలం
కను దగ దీనినిత్తై చొరఁ♦గాఁ దగు నచ్చట నీవు చేయఁగా
మనమున నిశ్చయించిన స♦మస్తసుకార్యములన్ జవంబు నో
య్యనఁగొని చేసికొమ్ము; ప్లవ♦గాధిప! యిప్పురి శాపసంతతిన్. ౨౭౦ 269

చ. తనమహిమంబు దూలఁగ ను♦దారబలాఢ్యుఁడు రావణాసురుం
డనయము గావనొప్పునది♦యా నివు డిప్పురి స్వేచ్ఛఁ జేరి యా
జనకజ సాధ్వి నిచ్చమెయి ♦ సర్వగృహంబుల నంచరించి యెం
దును దగ నడ్డులేక మదిఁ ♦ దోఁచినయట్లరయంగఁ బూనుమా. ౨౭౧ 270

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

హనుమ లంకలోనికిం బోయి వెదకుట.

క. అనిపలికె నంతఁ బవనుని, తనయుఁడు తేజస్వి కీశ♦తల్లజుఁ డటఁ బ
త్తనరూపఁ గామరూపిణి,యనునగు నాలంక శౌర్య♦మొప్పుచునుండన్ .౧ 271

[1]క. అనిలోన జయించి జవం,బున నె మహాబాహుఁ డతఁడు ♦ పొందుగ ద్వారం
బునుండి దానిఁ జొరకయె, ఘనమా ప్రాకారమును ద♦గన్ లంఘించెన్.

[2]చ. అరిపురముం జొరం దలఁచు♦నాతఁడు ద్వారమునుండిపోవ న
త్తరుణమునందుఁ గార్యమది ♦ తప్పక పాడగునన్నరీతి న

---

1 అద్వారేణ మహాబాహుః ప్రాకార మభిపుప్లవే-అనిమూలము. 2 వ్యాఖ్యానాభిప్రాయ మిటఁ జెప్పఁబడినది.

ట్లరసి యతండు సాలమును ♦ నాగతి దాఁటి పురప్రవేశముం
గరమనురక్తిఁ జేయ మదిఁ ♦ గ్రన్నన నెంచి వినీతబుద్ధియై. ౨ 273

సీ. కపినాథునకు హిత♦కాంక్షియై యుండుట శత్రువినాశనూ♦చకముగాఁగఁ
బ్రప్రథమంబున ♦ వామపాదంబును బగవానితలనుంచు♦పసిడి లంక
యందుంచె; నిట్టు ల♦య్యనిలసూనుఁడు సత్వసంపన్నుఁడై రాత్రి♦సమయమందు
మౌక్తికపుష్పసం♦యుక్తమౌ రాజమార్గంబును జొచ్చి చ♦క్కనిది యగుచు
తే. రమ్యమై తగు లంకాపు♦రంబు నెల్లఁ,గలయఁ దిరుగంగసాగె; లం♦కాపురమది
నృత్తగీతాదిసద్వాద్య♦నిస్వనముల, మిగులు నట్టహాసంబుల ♦ మించుచుండె.

సీ. ఐరావతముఁ బోలె ♦ నమలమై వజ్రాంకుశనికాశములచేతఁ ♦ జాలఁ గ్రాలి
మగరాలపిండుచే ♦ నిగనిగలాడెడు భవనంబులొప్ప న♦బ్దములఁ గూడి
నట్టియాకాశము♦ట్లందమై భాసిల్లె; మంగళప్రదములై ♦ మహిమఁ గ్రాలు
నసురగేహంబుల ♦ నతిసితాబ్దంబులవలె విచిత్రంబులై ♦ ప్రబలి స్వస్తి
కము వర్ధమానప♦ద్మము లనుపద్ధతులను గూడి కట్టఁబ♦డినమహిత
తే. హర్మ్యములచేత భూషితం♦బగుచు నబ్ద
సంయుతాకాశమట్లు ప్ర♦శస్తిఁ గాంచె;
నట్లు సుగ్రీవహితకరుఁ♦డై రఘూద్వ
హుని సుకార్యము గావించు ♦ నూహ చెలఁగ. ౭౪ 215

¹క. తనుకాంతి పెంపుమీఱఁగ, ననిలజుఁ డప్పురిఁ దిరుగుచు ♦ నతిచిత్రములై
తనరెడు సుమమాలలఁ జక్కనివిధమున నొప్పులంకఁ ♦ గని హర్షించెన్. ౮

క. వరుసఁగఁ బ్రతిగేహంబుల, కరుగుచు నందందు బహువి♦ధాకారములం
బరఁగుగృహంబులఁ గాంచెను;,మరుత్సుతుం డందుమించు♦మదమునఁ బ్రమదల్.

²సీ. ఉరముకంఠమ్మును ♦ శిరసునాఁబడు మూఁడుస్థానంబులం దగ ♦ జననమొంది
నట్టి మంద్రంబు మ♦ధ్యమ తారము లనుస్వరంబులతోఁ గూడి ♦ రంజిలునటు
సురలోకమందు న♦చ్చరలట్లు లతిమనోహరముగఁ బాడంగ ♦ నట్టిగాన
మును వీనులారంగ ♦ వినుచు నవ్వలఁ బోయి; ధనవంతులై నట్టి ♦ దనుజవరుల
గృహములందుఁ జరించు♦నింతులకాంచీరవంబుల, నూపుర♦ధ్వనుల, వారు
తే. హర్మ్యసోపానములమీఁద ♦ నలరుచుఁ దగ, సంచరింప జనించెడి♦స్వర్ణనూపు
రాదిరావంబుల, బుజంబు ♦ లప్పళింపఁ,గల్గు నినదంబులను సింహ♦గర్జనముల.

క. వినియెన్; మఱియును జపముల,నొనరుచుతఱి వారుపలుకు♦నురుమంత్రములన్
దనుజగృహంబుల వినియెన్, హనుమ మఱియు వేదపఠన♦మందు నిరతులై.

---

1 తాం చిత్రమాల్యాభరణామ్-అనిమూలము. 2 శుశ్రావ మధురం గీతం త్రిస్థానస్వరభూషితమ్-అనిమూలము. దీని వ్యాఖ్యాభిప్రాయ మిటఁ జేర్చి వ్రాయఁబడినదని యెఱుంగునది.

క. ఘనముగ నఱచెడు నసురుల, దనుజేంద్రుని బొగడుచున్న ♦ దానవులను గాం
చెను; మఱియు రాజమార్గం,బున నిండుగ నిల్చియున్న♦భూరిబలములన్. ౧౩

[1]ఆ. వానినడుమఁ దిరుగు ♦ దానవనాయకు
ననుచరులను గాంచె: ♦ యాగదీక్షి
తులను జడలఁ దాల్చి ♦ వెలయువారిని బోడి
తలలవారిఁ గాంచెఁ ♦ దత్పురమున. ౧౪ 281

సీ. గోచర్మవసనుల ♦ గుడ్డయె లేకున్నవారలఁ, గీడులఁ ♦ బాయఁజేయ
నాయుధాకృతినున్న ♦ యాదర్భముష్టులు గలవారలను, శత్రు♦గణముఁ జంపి
జయము చేకొనుటకు ♦ సాధనంబుగ నగ్నికుండంబులన్ వేల్చు♦చుండువారిఁ;
గూటముద్గరములఁ ♦ గొనియున్నవారిని, దండాయుధంబులఁ ♦ దాల్చువారి
తే. నేకనయనుల మఱియును ♦ నేకకర్ణు
లను గరాళాంగులను, గత్తు♦లను, బయోధ
రములు వ్రేలాడుచుండువా♦రలను, వక్ర
వక్త్రవిషమాంగులను గాంచె ♦ వామనులను. ౧౫ 282

క. ధనువుల ఖడ్గంబులఁ దా,ల్చినవారి శతఘ్నికలను ♦ జేఁబూనినవా
రిని ముసలంబులఁ బరిఘము,లను దాల్చినవారల నని♦లజుఁ డటఁ గాంచెన్.

తే. చిత్రకవచంబులను దాల్చి♦చెలఁగువారి, బలువు మిక్కిలి లేనివా♦రలనుమిగులఁ
జిక్కకున్నట్టివారల ♦ మిక్కిలి పొడ,వుగను నుండనివారల♦ను గనె నతఁడు.

[2]సీ. మిగుల హ్రస్వాంగులై ♦ తగకున్నవారల, నాతిగౌరాంగుల ♦ నాతికృష్ణ
తనువుల, నెక్కువ♦గను గూను లేనట్టివారి, విరూపుల ♦ బహువిధాకృ
తుల, వామనుల, సురూ♦పుల, మంచివర్చస్సుగలవారి, ధ్వజములఁ♦గ్రాలువార
లను, బతాకంబులఁ ♦ గొనియున్నవారిని, బహువిధాయుధములఁ♦బట్టియున్న
తే. వారిఁ గనుఁగొనె; శక్తుల ♦ భూరుహములఁ
బట్టినక్షేపణుల మఱి♦పాశములను
నశనులను బట్టుకొనియుండు ♦ నసురవరులఁ
గాంచె నందందు నాకపి♦కాంతుఁ డెలమి. ౨౦ 285

క. సుమహారముల సుచందన, సుమహితబహుభూషణముల ♦ సురుచిరతరవే
షములం గ్రాలెడువారలఁ, దమకిష్టం బైనయట్లు ♦ దగువారి నటన్. ౨౧ 286

ఆ. నిశితశూలధరుల ♦ నెఱి వజ్రములఁ దాల్చి,యలరువారి, భూరి♦బలుల, నచటఁ
గాంచె; నంత దనుజ♦కాంతునియాజ్ఞ న,వ్యగ్రు లగుచుఁ బత్తి♦నాంతరమున.

---

1 దీక్షితాన్ జటిలాన్ ముండాన్ గోజినాంబరవాససః - అనిమూలము. 2 లోపల వామనులను చెప్పి మరల నీపద్యమునఁ జెప్పుట మూలానుసారమేయని యెఱుంగునది.

క. మెలఁకువఁ గాపాడుచు నుజ్జ్వలభంగిం దనరు మూల♦బలభటవరులన్
గలయాఁగ నియుతసంఖ్యను, నలరెడువారలను గాంచె♦ననిలజుఁ డోకటన్.

క. కనకాంచితమగు తోరణ,మునుగల రావణుని గేహ♦మును గనె నది య
ప్పెనుపర్వతమునఁ గూటం, బున స్థాపితమై చెలంగుఁ ♦ బొలుపగుఖ్యాతిన్.

క. తెల్లనిసరసీజంబుల, నుల్లసిలుచునున్న పరిఘ ♦ యొప్పఁగఁ గనక
ప్రోల్లలితప్రాకారం, బెల్లరుచుల నొప్ప మిగుల ♦ నెనఁగు నసనుమై. ౨౫ 290

క. నిలయంబది సురలోకము, వలె దివ్యంబగుచు నార♦వంబుల దివ్యం
బులవెలసి వాజిహేషలు, గలిగి మనోజ్ఞాభరణని♦కాయధ్వనులన్. ౨౬ 291

క. నిరతము చెలఁగుచు యానో, త్కరముల నరదముల దివ్య♦కనకవిమానా
ళిరహిం దగు హయగజముల, వరదంతచతుష్కలసిత♦వారణములచేన్. ౨౭

తే. పరఁగుచుండును; బలిసిన♦పక్షిమృగవి
తతులచే నొప్పుచుండును ♦ ద్వారమందు
మహితమైయుండు, దానిని ♦ నహము నిశయు
వీర్యవంతులు రాక్షస♦వీరులెల్ల. ౨౮ 293

[1] తే. ఏప్రమాదము నొందక ♦ యేపుమీఱఁ
గాచుచుందురు మఱియును ♦ గమ్రకనక
మునను జంబూనదీస్థలి ♦ జనన మొందు
స్వర్ణమున భూషితంబగు ♦ సాలవితతి. ౨౯ 294

క. అరుదుగఁ దనరారఁగ నుం,దరముక్తామణివిభూషి♦తంబయి కాలా
గరుచందనవరములచే, నిరతము దగుదానిఁ జొచ్చె ♦ నెమ్మి హనుమయున్.

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

హనుమంతుఁడు వెన్నెలలో సీతవెదకి కానక దుఃఖించుట.

మ. మతిమంతుండగు నాంజనేయుఁడు నభో♦మధ్యస్థలిన్ మెండుగా
ద్యుతిసంఘంబుల నట్టె చల్లుచు మహో♦ద్యోగంబునం బొల్చుచున్
గతిచెల్వొప్పఁగ నాలమంద మదముం ♦ గ్రాలంగఁ జెల్గాడు న
ద్ధతవృషాశ్వేతవృషంబురీతి శశినిం ♦ దాభాసమానుం గనెన్. ౧ 296

ఉ. శీతకరంబులం బ్రజలఁ ♦ జెందినదుఃఖముఁ దూలఁగొట్టుచున్
భీతిదమౌ సముద్రమును ♦ విష్ణుపదంబును దాఁకునట్లుగా

---

1 సహేమజాంబూనదచక్రవాళమ్-అనిమూ. హేమ, అన్యత్రం జాతం సువర్ణమ్-జాంబూనదమ్, జంబూనద్యాం జాతమ్-అవివ్యాఖ్య.

ఖ్యాతిని బొంగఁజేయుచు, స్వ♦కాంతిని నెల్లెడ విస్తరిల్లునా
భూతములం బ్రకాశమును ♦ బొంపఁగఁ జేయుచుఁ జంద్రుఁడంతటన్. ౨

[1]చ. హనుమకుఁ గానవచ్చె; భువి♦యందును మందరపర్వతంబునన్
దనరునొ యే ప్రభాతతి, ని♦తాంతము నబ్ధిఁ బ్రదోషమందు నే
ఘనరుచియుండునో, జలజ♦కాండమునన్ సలిలంబులందుఁ జ
క్కనిరుచియెద్దియుండునొ ని♦కామము తద్ధృతిచి పొందెఁ జంద్రుఁడున్. ౩ 298

సీ. వెండిపంజరమున ♦ విలసిల్లు హంసయ ట్లురుతరమందర♦ధరగుహఁ జెలు
వారు సింహమురీతి, ♦ నతిమత్తగజముపైఁ బొలుపారు వీరుని♦పోల్కి, నాక
సంబున విలసిల్లెఁ ♦ జంద్రుఁ డెంతయు; వాఁడిశృంగముల్ గల్గిన♦వృషభమట్టు
లున్నతశృంగంబు ♦ లొప్పు మహాగిరివలెను, దత్తస్వర్ణ♦బద్ధశృంగ

తే. విలసితంబగు మదకరి♦విధిఁ బ్రపూర్ణ
శృంగములఁ దేజరిల్లెను ♦ శీతరశ్మి
యంబరమున; వినష్టశీ♦తాంబుతుహిన
పంకుఁడై గురుముఖులఁ బ్ర♦భావితతిని. ౪ 299

ఉ. ఎంతయుఁ గప్పియొప్పు గుది♦యించుటనే మలినంబులేకయే
వింతగఁ జెన్నుమీఱి, సిత♦విద్యుదుదారసమృద్ధిచేత నే
యెంతయు నిర్మలాంకుఁడయి ♦ యేపున నభ్రమునన్ శశాంకుఁడా
వంతయుఁ గందులేనియటు ♦ లత్తఱిఁ బొల్చెఁ గనంగ నొప్పుచున్. ౬ 300

[2]చ. హరివరమొందు ప్రస్ఫురత♦లాంతరమొంది వెలుంగునట్లు, కుం
జరము మహారణంబున వి♦శాలరుచిన్ వెలుగొందునట్లు, భూ
వరుఁ డొగి రాజ్యముం గొనుచు ♦ భాసిలుభంగి, నిశాకరుండు న
త్తరుణమునన్ వెలింగె నము♦దారమరీచుల నిండువేడుకన్. ౭ 301

[3]సీ. శశధరుం డుదయించి ♦ చక్కఁగ వెల్గుటఁ జీకటుల్ నలుదట్లఁ♦జెదరిపోవ
దనుజపిశాచసం♦తతులు మాంసమ్ముల భక్షించుచుం దగఁ ♦ బరిఢవిల్ల
సంజాతదోషమై ♦ చక్కనివెన్నెల వచ్చుటచేతను ♦ బ్రాణవిభులు
కామినుల్ ప్రీతిచేఁ ♦ గలియంగ నంతకు మును వారిమనసులఁ♦గనఁబడి తగు

తే. ప్రణయకలహాదిదోషముల్ ♦ పాయవెలసి,
స్వర్గమట్లుగ మోదసం♦జనక మగుచు

---

1 యాభాతి లక్ష్మీర్భువి మందరస్థా తథా ప్రదోషేషు చ సాగరస్థా, తథైవ తోయేషు చ పుష్కరస్థా రరాజ సా చారు నిశాకరస్థా.-అనియూ. 2 శిలాతలం ప్రాప్య యథా మృగేంద్రో మహారణం ప్రాప్య యథాగజేంద్రః, రాజ్యం సమాసాద్య యథానరేంద్ర స్తథాప్రకాశో విరరాజచంద్రః. అనియూ. 3 ఈపద్యము శ్లోకవ్యాఖ్యాభిప్రాయమును జేర్చి వ్రాయఁబడినదని యెఱుంగునది.

వటఁ బ్రదోషము మెల్లగ ♦ నంతరించె;
నంత వీణాదితంత్రీర♦వాళి మిగుల. ౮ 302

క. శ్రుతిమోదావహమై తగెఁ; బతులం దమిఁగూడి సాధు♦వర్తనమున ను
న్నతిఁ గాంచినసతులెల్లను, మతిసుఖముల శయ్యఁ గనిరి ♦ మంజులరీతిన్. ౮½

క. భూతాదికరాత్రిచర, వ్రాతము రౌద్రాద్భుతాక♦రములగు కృత్యం
బాతతిఁ జేయుచుఁ గ్రీడల, నాతతముగ సల్పసాగె ♦ ననువొందంగన్. ౯

చ. పురమున నందుఁ జాగుతర♦బుద్ధిఁ జెలంగినవాయుసూనుఁ డ
త్తరుణమునన్ సురన్ మిగులఁ ♦ ద్రావుచు విస్మృతిఁ గన్నవారి, నా
వరుసను [1]జేయుచున్నపని ♦ పద్ధతి మాని ప్రమాద మొందుచున్
గరము చరించువారలను ♦ గాంచె గృహంబులలోన నెంతయున్. ౯½ 305

క. జనవితతి నిండఁగా స్యం, దనములు భద్రద్విపేంద్ర♦తతులు హయము లా
సనములు నిండన్ వెలయఁగ, ఘనవీరశ్రీవిలాస♦కలితము లగుచున్. ౧౦

క. తనరారుగృహంబులఁ గాం,చెను బావని; మఱియు స్వేచ్ఛ♦చే నొండొరులం
గని పరిహాసము లాడెడు, జనులను గర్వోక్తు లాడు♦జనులను మిగులన్. ౧౦½

సీ. బలిసినగురుబాహా♦వులను నొండొరులపై వైచుచు మదమున ♦ భయదరీతి
నితరేతరంబు న♦హీనరవంబుల బెదరించుచును దమ♦వితతవక్ష
ములను విఱుచుచు, ని♦మ్ముల నవయవములఁ, జెంతనేయున్నట్టి♦స్త్రీలపైన
వైచుచు, నతిచిత్ర♦భంగిని రూపముల్ గైకొనుచును, దృఢ♦కార్ముకములఁ

తే. బట్టుచున్ సంచరించెడి♦వారిఁ గాంచె;
నందుఁ గొందఱు సుందరు ♦ లంగరాగ
ములను మేనుల నలఁదుచు ♦ మెలఁగుచుండి
రింకఁ గొందఱు పూఁబోడు ♦ లెలమి మిగుల. ౧౨½ 308

క. నిదురంబొందుచు నుండిరి, మదవతు లొకకొంద ఱందు ♦ మానితముఖసం
పదలొప్ప నవ్వుచుండిరి, సుదతులు కొందఱు నమర్ష♦స్రుక్కి పలుమఱున్.

తే. పుచ్చుచుండిరి నిట్టూర్పు ♦ లిచ్చవచ్చి
నట్లు; గర్జించుమదకరు♦లలర, మిగులఁ
బూజితులుగాఁగ నొప్పెడు♦బుధులు వెలయ
నగర మయ్యెది యత్తఱిఁ ♦ బొగడ నగుచు. ౧౩½ 310

[2]క. ప్రతివీరులు వొంక రిఁకే, గతియని యూర్పులనుబుచ్చు ♦ గాఢబలమదో

---

1 మత్తప్రమత్తాని సమాకులాని-అనిమూ. ప్రమత్తాః=ప్రస్తుతకార్యవిస్మారిణః-అనివ్యాఖ్యా.
2 రాజవీరైశ్చ వినిశ్వసద్భిః హ్రదో భుజంగైరివ నిశ్వసద్భిః-అనిమూ. వినిశ్వసద్భిః యుద్ధయోగ్యవీరాలాభాత్-అనివ్యాఖ్యా.

ద్ధతులగువీరులు వెలయఁగ, క్షితిరోఁజెడుఫణివితతులఁ ♦ జెందుమడుగునన్.

క. అలరారె; బుద్ధివిభవం,బుల నెసఁగుచు సరసవచన♦ములఁ బొండితియుం
జెలఁగ మహాస్తికులై, జగ,ముల ముఖ్యులునగుచు, వివిధ♦ములగుతనువులన్.

క. తనరారుచు రుచిరాఖ్యలఁ, గనుచున్ జెనఁగైన దనుజ♦కాంతల నచటం
గనియెం బావని; మఱియును, మనోహరాకృతుల సుగుణ♦మండితులఁ దగన్.

తే. గుణములకు సాటియైనట్లు ♦ కొమరుమిగులు
చున్నవ్యవహారములఁ జేయు♦చున్న దనుజ
వరులఁ గొందఱఁ గని యంతఁ ♦ బ్రమదమందె
మఱియుఁ గొందఱ నటఁ బవ♦మానసుతుఁడు. ౧౪ 314

క. తనతుల్యగుణంబులచే, ఘనులై వికృతాకృతులను ♦ గల్గినవారిన్
దనుజులఁ గాంచెను; మఱియున్, హనుమయు నొకచోట లంక♦యందా రాత్రిన్.

చ. సురుచిరభూషణాదులను ♦ సొంపుగఁ దాల్పఁగ నర్హమైన సుం
దరతనువుల్ చెలంగఁ, దను♦నాథులయందు విశుద్ధభావముల్
పరఁగఁ బతివ్రతాత్వమున ♦ భాసిలి పానములందు నాథులం
దురుతరచిత్తముల్ దగుల ♦ నుజ్జ్వలరూపములం జెలంగి యం
బరమునఁ జుక్కలట్లు దగు ♦ వారిజనేత్రలఁ జూచె నాదృతిన్. ౧౬ 316

సీ. సౌందర్యలక్ష్మిం బ్ర♦శస్తిని వహియించి యర్ధరాత్రమున నా♦యకులదృఢత
మాశ్లేషములఁ జిక్కి ♦ యంత లజ్జం గాంచి ప్రమదాబ్ధిమగ్నలై ♦ ప్రసవవితతి
దాఁగినయట్టి ప♦తంగాంగనలవలెఁ జెలువారు దనుజకాం♦తలను జూచెఁ
గొందఱ; మఱియును♦గోరికహర్మ్యంబులందుఁ బ్రియాంకంబు♦లందు సుఖము

తే. గాఁగఁ గూర్చుండి యున్నరా♦క్షసవనితలఁ
గనియె; మఱియును బెండ్లియై ♦ ఘనపతివ్ర
తా సుధర్మముఁ దప్పక ♦ దర్పకశర
విద్ధలై భర్తలం దేల్చు ♦ వెలఁదులఁ గనె. ౧౭ 317

క. స్మరకేళీవశత దిగం,బరలై తపనీయరాజి♦వర్ణంబుల నొ
ప్పరమణులం గొందఱఁ గనె, మరుత్తనూజుండు హర్మ్య♦మండనమందున్.

క. కనకరుచిం జెలువారెడు, తనువులఁ దగు సద్వ్రతలను ♦ దరుణుల నచ్చోఁ
గనుఁగొనియె, మనోహరమగు, తనుకాంతిఁ జెలంగి ప్రియులు♦తమ్మెడఁ బాయన్.

క. కలగుందుపడుచుఁ జంద్రుని, వలెఁ దెల్లనిచాయనొప్పు ♦ వరవారిజనే
త్రలఁ గాంచెఁ గొందఱను; ని,మ్ములఁ గపివీరుండు సౌధ♦మున నొకచోటన్.

క. స్మరకేళిఁ దేలునాశలఁ, ద్వరఁగాఁ దమ ప్రియులసన్ని♦ధానమునకు నే
గి రహిన్ రతిఁ దేలి మనో,హరరూపముఁ బ్రమద మొప్పు ♦ నభిసారికలన్.

క. కని మఱియు గృహములందున్, మనోజనిభు విభునిఁ గూడి♦స్మరకేళిసుఖం

చిన సుందరనారీమణు,లను గాంచెం గపివరుండు ♦ లంకాపురిలోన్. ౨౦ 322

క. దనుజాంగన యిదియనియును, మనుజాంగన యిద్దియనియు ♦ మదివేర్వేఱన్
గనుటకుఁ జందురు తేజం,బును బోలెను నంగనాస్య♦ముల్ దగురీతిన్. ౨౧

ఆ. వక్రములగు నేత్ర♦పక్ష్మములను గాంచి, తనకు రఘువరుండు ♦ తరుణిసొమ్ము
లవగు గుఱుతులెల్ల ♦ నరసి తెల్పుట నవ్వి,గానవచ్చునేమొ ♦ కనెద ననుచు.

ఆ. మెఱపుగుంపులవలె ♦ మెఱయుచుండెడివారి
యాభరణములను మ♦హాత్ముఁ డతఁడు
కనియె; నిట్టులెంత♦గా వెదకిననైన
సుందరాంగమునను ♦ సొబగుమీఱి. ౨౨ 325

చ. ఘనతరవంశమందు జనిఁ ♦ గాంచి మనోజ్ఞలతావిధంబునం
గననగు చారుదేహమునఁ ♦ గ్రాలి యయోనిజయై చెలంగు భూ
తనయను సీతమాత్ర మటఁ ♦ దక్కపిపుఙ్గవుఁడు గానఁడయ్యె; న
య్యనిలజుఁ డిట్లు శాశ్వతమ♦హాత్తరధర్మపథప్రవిష్టయై. ౨౩ 326

చంపకమాలిక:—

తనవిభునిం దలంచుచును ♦ దర్పకమోహమునం గృశించి, రా
మునిఁ గనఁగోరి భర్తృమన♦ముల్ గడుసంపద కాలయంబుగాఁ
దనరెడుదానిఁ బొంది, వని♦తామణులందును మేలుబంతియై
ఘనతవహించి; తాపమునఁ ♦ గందుచు, మున్ను రఘుప్రవీరుప్ర
క్కన నలరారునప్డు మణి♦కాంతుల నెంతయు సొంపుమీఱు నా
ఘనపదకంబుమించు తన♦కంఠమునందిపు డాత్మనాథుఁ బా
సినదయి దాన నుష్ణతిలి ♦ చిమ్మెడు నేత్రజలంబు సాంద్రమై
యనయము గన్పడన్, మిగుల ♦ నందముగాఁ గనుఱెప్పలొప్పఁ, జ
క్కనిగళనాదముల్ వెలయఁ♦గా, వని నృత్యముచేయు కేకిరీ
తిని జెలువారి; చక్కనిద్యు♦తిం జెలువొందని చంద్రరేఖనాఁ
దనుకళమాయఁ జిక్కి నత♦తంబును, బంకవిలీనయైన యా
కనకపురేఖలాగున ని♦కామము మాసినయంగమొప్పఁ, జ
క్కనిశరరేఖ గాయమున ♦ గాఢరయంబున నాటియున్నరీ
తిని, మది వేదనం జివికి ♦ తీవ్రతరంబగు దుఃఖభారముం
గని పవనప్రభిన్నమయి ♦ కన్పడు మేఘమురీతిఁ, జంచలా
త్మను గని వాగ్విశారదుఁడు ♦ మానవనాథుఁడునై చెలంగు రా
మునిహృదయంబున న్నిలిపి ♦ మోమును వెల్వెలఁబాఱనున్న సీ
తను వట నెంతకాలము ని♦తాంతము పూన్కిని జూచినం గనుం

గొనెడునదృష్టముం గనక♦కోరిక డింపఁగ దుఃఖ మొంది మం
దునివలె నేమియుం దుదికిఁ ♦ దోఁచమి బ్రాన్పడియుండె నాతఁడున్. ౨౭

ఐదవ సర్గము సంపూర్ణము.

---

౬ - వ సర్గము.

—హనుమ రావణుఁడున్న సౌధమును బరికించుట.—

తే. ఇట్టులతఁడు విమానాళి ♦ నెల్లవెదకి, సీతఁ గానక కడువగఁ ♦ జెంది కామ
రూపియై లంకయందున ♦ నేపుమీఱఁ, దిరుగసాగెను సీతకై ♦ మరల వేగ.

క. తరణిరుచివెల్గుచక్కని, వరణము లంతటను గల్గ ♦ భాసిలు దనుజే
శ్వరుసౌధమునకు ధైర్య,స్ఫురణంబున మెఱయునతఁడు ♦ పోయె వెదకఁగన్.

క. హరిరక్షితమై తగుపెను,వరణ్యమటు భయదరాక్ష♦సావళి గాపా
డ రహిం దగు నాథవనము,హరికుంజరుఁ డొకటఁగాంచి♦యలరెన్ మదిలోన్.

తే. సౌధ మయ్యది రౌప్యముల్ ♦ స్వర్ణభూషి
తములు చిత్రములగు బహి♦ర్ద్వారములను
జిత్రకక్ష్యల మఱియు రు♦చిరములైన
ద్వారముల నొప్పుచుండె నెం♦తయును గాంతి. ౪ 331

క. ద్విరదముల నెక్కి యంతటఁ, దిరుగుచుఁ బ్రముఖులగు భూప♦తిప్రియబంధుల్
నిరతము హెచ్చరికల సుం,దరసుందిరరక్షణమునఁ ♦ దత్పరులగుచున్. ౫। 332

క. వెలయుచునుండిరి, మఱియం, దలరెడుహూరులొగి నరుల ♦ నణఁతురు కష్టం
బులనొందకయుండలివాయు,ము లవధ్యములునురథార్హ♦ములునయిమిగులన్.

తే. తనరుచుండును; సుమహిత♦దంతరజత
కనకనిర్మితములయి వ్యా♦ఘ్రగజవైరి
చర్మములనైన కవచముల్ ♦ చాల వెలయఁ
జిత్రరథములు ధ్వనులొప్పఁ ♦ జెలఁగు నందు. ౬ 334

చ. సురుచిరమందిరం బదియు ♦ సుందరరత్నమయంబు భాసురా
స్తరణసమన్వితంబు వితత♦తస్ఫుటరత్నమహారథోత్కరం
బురుతరభద్రపీఠనివ♦హోజ్జ్వల, మున్నతపాత్రరాజినుం
దరమును నొచుఁ జూడఁదగి ♦ తద్దయు రమ్యమునయ్యె నయ్యెడన్. ౭ 335

సీ. ఎంతయు గొప్పలై ♦యింపుగాఁ జూడఁగఁ దగియున్నమృగపక్షి♦తతులు పెక్కు
వేలు భాసిలుచుండె ♦ విమలరావంబుల, మందిరంబయ్యది ♦ మఱియు నాయు
ధాదిశిక్షలయందు ♦ నాఱితేఱిన బాహ్యపాలకరక్షక♦భటులచేత
సంరక్షితంబయి ♦ సౌందర్యమునఁ గ్రాలుకాంతామణులచేతఁ♦గలయమెఱయు

తే. చుండె; సంతోషముల నెప్పు♦డొప్పువనిత
లంతటను నిండియుండి రం ♦ దసురవరుల
మందిరంబులు లోపల ♦ సుందరముగ
నలరుచుండెను జూడనై ♦ వెలసె నదియు. ౯౪ 336

క. సరిదధిపతిఘోషమువలెఁ, జరించు స్త్రీపురుషులవగు ♦ చంచన్నూపురాలా
భరణస్వనములు మ్రోగుచు, నరుదుగ విననొచునుండె ♦ నాభవనమునన్.

చ. అనిశము రాజలక్షణము♦లై తగు ఛత్రగణాదులొప్పఁ జం
దనమృదులాగరుస్ఫుటని♦తాంతసువాసన లుల్లసిల్ల సిం
హనివహయుక్తమై యలరు♦నట్టి మహావనమట్లు లొప్పుచున్
ఘనతరభేరికాదిరవ♦కమ్రమునై తనరారు నెంతయున్. ౧౧ 338

తే. శంఖవీణాదివాద్యని♦స్వనము లొప్ప
సంతతము పూజితంబయి ♦ చక్కఁగ నది
పర్వహోమంబులను బోల్చి ♦ సర్వకాల
మసురకృతపూజనంబుల ♦ నమరుచుండు. ౧౨ 339

చ. హనుమయు నిట్లు రాక్షసగ♦ణార్చితమై జలరాశిభంగి ని
స్వనములఁ బోల్చి నిమ్నమయి ♦ భాసురరత్నపరిచ్ఛదంబునై
ఘనమణిసంఘజుష్టమయి ♦ క్రాలు మహామతియైన దానవే
శునివరమందిరంబుఁ గడు♦సూరతఁ గాంచె మనంబు పొంగఁగన్. ౧౩ 340

క. కరిహయరథసంఘంబులఁ, బరఁగుచుఁ బెనురుచుల మిగుల ♦ భాసిలు దనుజే
శ్వరుగృహముఁ గాంచి లంకా,భరణం బిదియేయటంచుఁ ♦ బావనితలఁచెన్.

చ. మనమున నిట్టులెంచి పవ♦మానతనూజుఁడు తద్గృహాంతికం
బున ధరణీసుతన్ వెదకఁ♦బూని చరించె; సురారిగేహముల్
గనుచును బూలతోఁటలను ♦ గాంతగృహంబుల నిర్భయంబుగాఁ
గనుఁగొనసాగె నొక్కమొగిఁ ♦ గా నతివేగమ సూరుఁ డంతటన్. ౧౬ 342

సీసమాలిక:—

దనుజగేహంబులఁ♦దాఁ జూడఁగాఁ బూనుకొని ప్రహస్తునిగేహ♦మునకుఁ బోయి
యటనుండి కదలి మ♦హాపార్శ్వునింటికి దాఁటె; నంతట జల♦దప్రకాశ
మగు కుంభకర్ణుగే♦హంబు విభీషణుభవనంబునుం గని ♦ వానరకుల
తిలకుఁ; డవ్వల వేగ ♦ మలర మహోదరునిల్లు, విరూపాక్షు♦నిల్లు వెదకి
యంత విద్యుజ్జిహ్వు♦నాలయంబును, దరువాత విద్యున్మాలి♦భవన మట్లె
వజ్రదంష్ట్రునిదివ్య♦భవనంబు; నమ్మహాతేజుఁడు శుకునిమం♦దిరము, మఱియు
సారణుగేహంబు ♦ సత్వరంబుగ నింద్రజిత్తుమందిరమును; ♦ జెలఁగి జంబు
మాలిసుమాలుల ♦ మందిరంబులు, రశ్మికేతునిదా దివ్య♦గేహ మపల

సూర్యశత్రుని లస♦చ్ఛుభతమభవనంబు; వజ్రకాయుని వేశ్మ♦వరము నట్లె
హరివరుం డొసని ధూ♦మ్రాక్షసంపాతులయావాసములను, భ♦యంకరుండగు
నట్టివిద్యుద్రూపు ♦ నభిరాము వేశ్మము ఘన,విఘనులని కే♦తనవరముల
శుకనాస, వజ్రుల ♦ శక, వికట, బ్రహ్మకర్ణ, రోమశ, దంష్ట్రి♦ఘనగృహముల;
మఱియు యుద్ధోన్మత్త♦మత్త, ధ్వజగ్రీవ, నాదులగృహముల ♦ ననిలపుత్త్రుఁ
డంతవిద్యుజ్జిహ్వ ♦ లను నామములుగల పెక్కండ్రగృహముల ♦ నుక్కుమీఱ
నింద్రజిహ్వునికగు♦నిల్లును, హస్తిముఖునినివాసము, కరా♦ళునిగృహంబు
శోణితాక్షుని, పిశా♦చునిగేహముల నొసఁ బరికించి పరికించి ♦ పవనతనయుఁ

తే. డతులకీర్తియుతుండు మ♦హార్హములగు
నయ్యయిగృహంబులను వైభ♦వాదు లొప్పఁ
బరఁగు నారాక్షసుల, వారి♦పరమసంప
దలను గాంచెను హనుమంతుఁ ♦ డలరి యులరి. ౨౭ 343

క. దనుజులగేహంబుల నెల్లను గలయందిరిగి వెదకి ♦ లలనామణి సీ
తనుగాన కవల రావణునిని నివాసముఁ జేరఁబోయె ♦ నియతిపవిర్పన్. ౨౮

[1]చ. సిరి యలరార నాప్లవగ♦సింహుఁడు నల్గడలం జరించుచున్
సురరిపునాయకుం డగుచు ♦ శోభిలు రావణుచెంత నప్డు ము
ద్గరములు శూలశక్తులును ♦ దారుణతోమరముల్ ధరించి భీ
కరముగ నాధుచందమున ♦ గాఢసుషుప్తిని బొందియున్న య
త్తరుణులఁ గొంతఱం గనియె ♦ దారుణనేత్రులఁ గుత్సితాంగలన్. ౨౯ 345

క. దనుజనిగృహరక్షకులై, ఘనబలముల నొప్పు భటులఁ ♦ గనియె; భయదసా
ధనములఁ బెక్కింటిని దాల్చిన దీర్ఘాంగులను దనుజ♦సింహుల మఱియున్.

[2]చ. అరుణములై సితంబులగు♦నట్టి వరాంగము లొప్పఁగా జవ
స్ఫురణము పొల్పుమీఱ నట ♦ శోభిలుగుఱ్ఱములన్; సుజాతియుం
గరమరుదైనరూపమును ♦ గ్రాలఁగఁ జక్కఁగ శిక్షితంబులై
దురమునఁ బాకహృద్గజము♦తోడ సమానము నొంది శత్రురా
ట్కరులనడంచు నేనుఁగులఁ ♦ గాంచె మహాకపిశేఖరుం డొగిన్. ౩౧ 347

తే. పరబలంబులఁ జెండాడు♦పటుత నలరి
దానధారలు గురియ ను♦ద్దామవృష్టి
కరజలదములరీతి ని♦ర్ఘరయుతాద్రి
వలె ధ్వనించుచు నవి శత్రు♦భయదములగు. ౩౨ 348

1 శూలముద్గరహస్తాశ్చ శక్తితోమరధారిణః-అనిమూలము. 2 కులీనాన్ రూపసంపన్నాన్-అనిమూలము.

మ. వరజాంబూనదహేమభూషణములన్ ♦ భాసిల్లి మధ్యాహ్నభా
స్కరుచండంబునఁ బోల్చి వేలకొలఁదిన్ ♦ గణ్యంబునౌ సైన్యమున్
హరిపంచాస్యుఁడు రావణానుజునిగే♦హంబందుఁ జూచెన్; గృహాం
తరమందున్ జతురంతయానముల ను♦న్యద్భూరిరూపంబులన్. ౩౪౯ 319

క. అతిచిత్రలతాగృహముల, నతిశయకల్పనల మీఱు♦నట్లుగఁ దగి స
న్మతములునగు చిత్రగృహ,ప్రతతులఁ గ్రీడాగృహములఁ ♦ బావని గాంచెన్.

క. దారుమయంబులుగాఁ దగి, చారుతరంబులగు కేళి♦శైలంబులనున్
మారక్రీడాగృహముల, మారుతి పొడఁగాంచెఁ దనదు♦మానస మలరన్. ౩౨

తే. పగటిపూట వినోదింపఁ ♦ దగినచోటు
లను, మహాదానవునిగృహం♦బునను జూచె;
నంత మందరపర్వత ♦ మనఁగనొప్పు
దివ్యసౌధంబుఁ గనియె న♦దియును మెఱయు. ౩౮ 352

చ. నలుఁగడలన్ ధ్వజంబులను ♦ నవ్యచిరత్నమణివ్రజంబులన్
వెలయు నిధివ్రజంబులను ♦ వేడుకఁ బెంచిన బర్హిసంచయం
బులకగు సన్నివేశముల ♦ బుద్ధివిరాజితు లెంతొనేర్పుతో
నిలిపినశిల్పజాలముల ♦ నెమ్మిని గొల్పుచు భూతనాథుసు
స్థలమగు వెండికొండవలెఁ ♦ దద్దయు రాజిలుచుండె నయ్యెడన్. ౩౯౪ 353

తే. రత్నకాంతుల, దానవ♦రాజతేజ
మునను వెలయుట, నయ్యది ♦ ఘనకరముల
మెఱయు భాస్కరుకరణిని ♦ మిగిలె రుచుల;
నంత హరియూథపతి యాగృ♦హమున నొకటి. ౮౦౪ 354

క. కనకమయంబులు శయనా,సనముల ముఖ్యమగుపాత్ర♦జాలంబును గ
న్గొనియెను; మఱియాభవనము, దనుజులు మధ్వాసవములఁ ♦ ద్రాగెడువేళన్.

సీ. తుంవురుల్ చెదరంగ ♦ సొంపుగఁ దడిసియు, మణిభాజనంబుల♦మండితమయి
భవ్యమై మఱి యసం♦బాధమై, ధనపతిసౌధమట్లు వెలింగి ♦ సాంద్రనూపు
రనినాదములఁ జాల ♦ రంజిల్లి, కాంచీరవంబుల నిండి, ని♦స్స్వనవిభవము
గలమృదంగనినాద♦ములఁ దాళరవములఁ బ్రతినాదమలరంగ ♦ భవ్యసౌధ

తే. చయము నిండార, స్త్రీరత్న♦శతము వెలయ
విపులకక్ష్యాంతరంబుల ♦ విమలరీతిఁ
దనర వెలుఁగొందుచుండె న♦ద్దానిఁ బవన
తనయుఁ డప్డు ప్రవేశించెఁ ♦ గనెడువేడ్క. ౮౮ 356

ఆఱవ సర్గము సంపూర్ణము.

౭ - వ సర్గము.

హనుమ పుష్పకవిమానమును గాంచుట.

తే. బలయుతుండైన పావని♦భాసురంబు, లైన వైదూర్యరత్నంబు♦లర్హరీతిఁ
బొదిగియున్న మనోజ్ఞక♦మ్బురమయంబు, లైన జాలకములను వి♦హంగతతుల.

క. తనరుచు వర్షాకాలం,బున విద్యుత్సహితనగుచుఁ♦బొలుచు తటిద్భ
తిని బాలుపక్షినిచయం,బును గల్గినఘనములట్లు♦పొలుచుగృహాళిన్. ౧ 358

క. పరికించె మఱియు నామం,దిరములలో ముఖ్యములయి♦దీపించుభయం
కరఖడ్గచాపశంఖము,ల రహిం బొలుపారి ద్యుతివి♦లాసము మెఱయన్. ౧½

ఆ. బహువిధంబులగుచుఁ♦బరఁగుశాలల మనో,హరములైన నికేత♦నాళిపైనఁ
జారుతరములైన♦చంద్రశాలల విశా,లముగ మెఱయువాని♦మమతఁ గాంచె.

చ. అమలమణీమయంబులయి♦యర్హములం జొగి దానవాళి య
య్యమరులు పూజచేయఁ దగి♦యద్భుతశిల్పమహాగమంబు చొ
ప్పమరఁగఁ గట్టియున్నవగు♦టారయ దోషవివర్జితంబులై
యమరవిరోధినాయకబ♦లార్జవసంపదుపార్జితంబులై. ౩ 361

చ. అలరుగృహంబులం గనియె; ♦నవ్వి ప్రయత్నము సొంపుగుల్క ని
మ్ముల రచియింపఁగాఁబడుట♦మున్నవి యన్నియు విశ్వకర్మచే
విలసితరీతిఁ జేయఁబడి♦విశ్రుతిఁ గాంచినవయ్యె నమ్మయుం
డిల నిటుచేసెనో యనఁగ♦నెల్లవిధంబులఁ గానుపించుచున్. ౩½ 362

తే. సకలగుణములఁ బ్రఖ్యాతి♦క్షమవహించి
యుండె వానిని గాంచె న♦య్యురుబలుండు;
నంత నుచ్ఛ్రితమై మేఘ♦మట్లు వెలసి
కనకమయమయి యందము♦గాఁ జెలంగి. ౪½ 363

క. రావణుబలమున కనుగుణ,మై వఱలుచు సాటిలేని♦దయి గృహరత్నం
బై వన్నెకెక్కు పుష్పక, మావిపులగృహంబునందు♦నాతఁడు చూచెన్. ౫

క. ధరణీతలమందు స్వర్గము, కరణిన్ భాభాసురమయి♦కమ్రమణులచేఁ
బరికీర్ణంబై నానా,తరుసుమసంవ్యాప్తమగుటఁ♦దలపోయంగన్. ౫½ 365

క. ప్రసవరజఃకీర్ణంబై, యసమానముగాఁ జెలంగు♦నద్రికరణిఁ బెం
పెసలారుచుండె నయ్యది;, యసదృశవిద్యుత్పరిజుష్ట♦మగు ఘనమువలెన్. ౬

క. తరుణీమణిసంయుతమై, పరమము నర్చితమునగుచు♦స్వర్గమునకుఁ గా
వరిగెడు సుకృతాత్ములు నం,బరమున వరహంసవితతి♦భాసురగతిచేన్. ౬½

తే. మోయుచుండఁగ నెక్కి సం♦మోదమలరఁ
బోవునట్టి విమానంబు♦పోల్కి మిగులఁ

గాంతిఁ జెన్నారుచుండెఁ; జో♦క్కంపుమణులు
పొదిగియుండుటచేత నా♦పుష్పకంబు. ౭ 368

క. అరుదగ బహువిధధాతూ, త్కరచిత్రితభూరిభూమి♦ధరశిఖరమునాఁ
బరఁగుచు గ్రహాళిశియుక్తాం, బరమువలెన్ మిగులరుచుల ♦ భవ్యంబగుచున్.

క. పలువిధములైన వన్నెల, విలసిలి ప్రోగుగఁ జెలంగు♦విమలజలదము
ట్టులు మెఱయుచుండె; నచ్చట, నిల పర్వతరాజితోడ ♦ నెసఁగువిధమునన్.

తే. చిత్రరూపంబునం గడుఁ ♦ జెన్నుచూపు
నట్లు లిఖియింపఁబడియుండె, ♦ నద్రులెల్లఁ
దరుతతిం గూడియున్నచం♦దమున వ్రాయఁ
బడి చెలంగుచునుండె, నా♦పాదపములు. ౮౯ 371

క. సుమజాలపూర్ణములుగా, నమరుపఁబడియుండె; మఱియు♦నందు మెఱయునా
సుమములు కేసరపత్రగణమునన్ రాజిల్లువిధము♦నం జేయఁబడెన్. ౯ 372

సీ. మఱియును బుష్పవి♦మానంబునందుఁ జిత్తరువునఁ బాండుర♦ధామములును
సత్పుష్పయుక్తపు♦ష్కరములు, కేసరయుక్తపద్మంబులు ♦ నుత్తమంబు
లగుచిత్రవనములుఁ ♦ దగ లిఖింపంబడియుండె: నిక్కరణి ర♦త్నోరుకాంతు
లుల్లసిల్లుచునుండ ♦ నుజ్జ్వలంబై దివ్యభవనంబులన్ మేలు♦బంతి యగుచు

1 తే. సురుతరంబయి భవ్యమై ♦ యొప్పి పుష్ప
కాహ్వయంబున నలరుమ♦హావిమాన
మును మహాకపి యిచ్చటఁ ♦ గనియె; మఱియు
నందు వైదూర్యరత్నాళి ♦ నంచితముగ. ౧౧ 373

తే. రజతమునఁ బగడంబుల ♦ రహిఁ జెలంగ
విరచితములగుపక్షులు ♦ వివిధరత్న
కృతవిచిత్రభుజంగముల్ ♦ హితసుజాతి
కర్మములగుశుభాంగంబు ♦ లగుహయములు. ౧౨ 374

క. అలరింపంబడియుండెను;, విలసనశీలంబులగుచు ♦ వెలసెడునాప
క్షులు చక్కనిమోములు ఱెక్కలుసాగనుగఁదనరఁజూడఁ♦గాఁదగియుండున్.

తే. పక్షములపైని స్వర్ణప్ర♦వాళరచిత
పుష్పములు సుందరంబుగాఁ ♦ బొదలుచుండెఁ
జక్కనివిలాసములను బ♦క్షములఁ గుటిల
ముగను ముడుచుకొనుచునుండు♦టఁ గనుఁగొనఁగ. ౧౩౪ 376

క. స్మరునకుఁ బ్రత్యక్షంబుగఁ, గరము సహాయంబు చేయఁ♦గాఁ బూనుచు ని
క్కరణిం జెలువొందినవో, పరమాద్భుతముగ వనంగ ♦ భాసిలుచుండెన్.

---

1 మహాకపి స్తత్ర మహావిమానమ్-అనిమా.

[1]సీ. పద్మాకరంబుల ♦ స్వయముగా నభిషేకమునకుఁ బ్రయత్నించి ♦ వనజరాజి
విహారణం బొనరింప ♦ వేడుక నొందుటఁ బద్మకేసరములు ♦ వపువులందు
వ్యాపింప, సురుచిర♦హస్తంబులం గల్వపత్రంబులం గొని ♦ పరఁగుకరులు,
కరికృతంబగు స్నాన♦కార్యంబునం దగి చారుహస్తంబుల ♦ సరసిజములఁ
తే. దాల్చి వెలసెడురమయుఁ జి♦త్రపువునందు
వ్రాయఁబడియుండె; నీరీతి ♦ భవ్యమైన
శుభకరాచలమట్లుగఁ ♦ జూడనైన
యాగృహంబున నంతట ♦ నరసి యరసి. ౧౪॥ 378

చ. దనుజవరుండుగాని వని♦తానివహంబులుగాని యుండుతా
వును గనలేక యచ్చెరువుఁ ♦ బొంది వసంతమునందు మంచివా
సనలు చెలంగఁ జూచుటకుఁ ♦ జారుతరంబగు కందరాళితోఁ
గనఁబడుచున్నకొండవలెఁ ♦ గ్రాలుగృహంబును గాంచి విస్మయం
బును గనె; నమ్మరుత్సుతుఁడు ♦ పూజితమై తగి సుందరంబునై. ౧౫॥ 379

క. దనుజేంద్రభుజాపాలిత, మునునయి తగులంకఁ జొచ్చి ♦ మునుకొని యేవం
కను వెదకిన సత్పూజ్యను, బెనిమిటిసద్గుణసమృద్ధి ♦ విజితాత్మ సతిన్. ౧౬

క. జనకజను జూడఁజాలక, ఘనతరదుఃఖాబ్ధి మునిఁగె; ♦ గాలికొడుకు నె
మ్మనమునఁ బెక్కుతెఱంగుల, ఘనుపాయంబులను నెంచి♦కుందనిపూన్కిన్.

చ. అనయము నీతిమార్గమునె ♦ యారసి సూక్ష్మపుదృష్టిధైర్యముం
గొని జతనంబు మీఱఁగ న♦కుంఠితరీతిని నెంతచూచినన్
జనకజఁ జూడనేరమికి ♦ న్వాంతము చంచలతం గనంగఁ జి
[2]క్కనివెతనొందె నాప్లవగ♦కాంతుఁడు రామునికింకరుం డొగిన్. ౧౮ 382

ఏడవ సర్గము సంపూర్ణము.

౮-వ సర్గము.

హనుమ విమానముం గాంచి పొగడుట.

చ. వనచరవీరుఁ డాభవన♦వర్యమునందు మణివ్రజంబుచే
తను ఘనవజ్రరాజిని ని♦తాంతము చిత్రితమై, ప్రతప్తమా
కనకముచేత నిర్మితిని ♦ గాంచిన కృత్రిమపత్రు లొప్పఁగాఁ
గనదురుకాంతివెల్గెడున♦ఖండవిమానముఁ గాంచె వేడుకన్. ౧ 383

తే. దానినిర్మాణవైఖరి♦మాననమున, నిట్టిదని లెక్కపెట్టఁగ ♦ నెట్టివారి

---

1 నియుజ్యమానా స్తు గజా హ్యనాస్తా స్సకేసరా శ్చోత్పలపత్రహస్తాః, బభూవ దేవీచ కృతా సుహస్తా లక్ష్మీ స్తథా పద్మిని పద్మహస్తా-అనిమూ. 2 అతిదుఃఖితం మనః-అనిమూ.

కై నశక్యముగాదు, సా♦మ్యమును జూప, నైన సాధ్యముగాదు బ్ర♦హ్మకునుగాని.

క. దానిని నిర్మించెడుతఱి, మానసమున విశ్వకర్మ ♦ మహితం బగుచుఁ
జానుగఁ గన్పడునిదియా, మానితమని మెచ్చుకొనియె ♦ మాటలిఁ కేలా. ౨౫

*క. సురపథమునఁ బోవవై సుందరముగ నలరారుచుండె ♦ దనుజేశునిమం
దిరమున భూమిని దగులక, యరుదుగ నాకాశమందె ♦ యది యలరారెన్.

క. వనరుహమిత్రునిమార్గం,బును జూపెడిచిహ్నమిద్ది♦యో యనిచెప్పం
గను దగునట్లుగ వెలసెను;, వినుతింపందగుచు నదియు ♦ వెలసె ఘనముగన్.

సీ. అందలివస్తువే♦దైనఁ బ్రయత్నంబుచేత శ్రమంపడి ♦ చేయఁబడిన
దే కాని యత్నంబు♦లేక నిర్మితమైన దెద్దియు లే దందు ♦ నెందునైనఁ
గనఁబడుతావులు ♦ కన్మ్రమహారత్నచిత్రితంబులుగానె ♦ చెలఁగుచుండుఁ
దద్విశేషంబులు ♦ తలఁప దేవతలగేహంబులయందైన ♦ నమరియుండ
తే. వందలిసమస్తవస్తువు ♦ లద్భుతముగఁ
గానఁబడుచునెయుండు; ని♦క్కముగ నద్ది
తీవ్రతపమొనరించి యు♦దీప్తశౌర్య
మునఁ జెలంగియు బహుకష్ట♦ములకుఁ జిక్కి. ౩౧ 388

క. దనుజేంద్రార్జితమయియే, తనరారెనుఁగాని సులభ♦తరముగ లభియిం
చిన దేగాదది మఱియును, దనునెక్కిన మాన్యుఁ డెట్టి♦స్థలమును జూడన్. ౩౫

చ. మనమునఁ గోరునో యటకు ♦ మానుగ వేగమ పోవఁజాలి యిం
కను వరగోపురాదిబహు♦కల్పనముల్ చెలువారుచుండు నం
దును గనఁగా నొకొక్కయెడఁ ♦ దుల్యవిశేషము లొప్పుచుండుఁ గా
వున నది యెల్లతావులను ♦ బొంకముగాఁ గనుపట్టు నెంతయున్. ౪౦ 390

క. తనవిభుచిత్తమెఱింగియు, ఘనజవమున వాయుతుల్య♦గతిమీఱఁగఁ బో
వును వలసినచోటికి దా,నిని వారింపంగ నెవఁడు ♦ నేరఁడు జగతిన్. ౪౫ 391

తే. అది మహాత్ములు పుణ్యాత్ము ♦ లతిశయధన
యుతులు కీర్తివిశాలత ♦ నొప్పువారు
నైన నింద్రాదులకు వాస♦మైన స్వర్గ
మట్లు తనరారుచుండు న♦హార్యమగుచు. ౪౮ 392

సీ. మఱియుఁ బుష్పకమది ♦ మణిముఖవస్తువిశేషంబులం జాలఁ ♦ జెన్నుమీఱు
సన్నివేశంబుల ♦ నున్నతిం గాంచుచు, శిల్పవిశేషముల్ ♦ చెలఁగుచుండఁ
బలువిధంబులుగను ♦ భాసిలి పెక్కులౌ శృంగంబులను నలం♦కృతము నగుచుఁ
గూటగణంబులఁ ♦ గొమరారుపర్వతశృంగంబురీతిని ♦ నెసఁగి రమ్య

* దివం గతం వాయుపథప్రతిష్ఠితం వ్యరాజతాదిత్యపథస్య లక్ష్మవత్ - అనిమూలము.

తే. మగుచు శారద శశిబింబ♦మట్లు విమల
మై కనంబడుచుండును ♦ నందుఁ గుండ
లాభిరామాననములు మ♦హాశనములు
వికృతఘురులోచనములును ♦ విపులములును. ౬౪ 393

క. గురుగతులున్నైన భూతోత్కరములు వ్యోమచరులట్లు♦గాఁ బ్రతిమలు సుం
దరపుష్పకమందెల్లెడఁ, గరమొప్పుచునుండె వేలు♦గా ప్రోయుగతిన్. ౭

క. తొలిఋతువునందుఁ బుష్పం,బులవలె రమ్యమయి, మధువు ♦ పోలువును లీలం
దోలఁగించు నవ్విమానము, విలాసముగఁ జూచెఁ బ్లవగ♦వీరుం డచటన్. ౮

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯ - వ సర్గము.

-- పుష్పకవిమానవర్ణనము. --

క. రావణునకు గృహరత్నం, బై విలసిలు పుష్పకంబు ♦ నంతరమున బా
గై విపుల మాయతమ్మును,నౌ వేశ్మము మఱొకదాని♦హనుమ కనుఁగొనెన్.

తే. అర్ధి యోజనమాయత ♦ మర్ధయోజ
నంబు విస్తీర్ణమలర నా♦నాసహస్ర
సౌధయుతమయి వెలసెను; ♦ శత్రుహాంత
యైన యాహనుమయు నట ♦ నాదరమున. ౨ 397

క. జనకజ నాయతలోచనఁ, గను వేడుక వెదకుచున్ ని♦కామము పూన్కిన్
దనుజేంద్రు పుష్పకము త,త్పనితరసర్వస్థలముల ♦ బాగుగ వెదకెన్. ౩ 398

క. కని రావణానుజాదుల, కనదున్నతగేహములను ♦ గాంతిమెఱయ న
య్యనిలాత్మజన్ముఁ డంతటఁ, జనికాంచె ననుత్తమంబగు ♦ సౌధవరంబున్. ౪

ఆ. మూఁడునాల్గుదంత♦ములు నొప్పుగజములు
నితరములగు ద్విరద♦తతులు పెక్కు
లమరియుండె; మఱియు ♦ నది యసంబాధమై
పాలితమగు శస్త్ర♦భటులచేత. ౫ 400

క. దనుజేశుపత్నులయి తగు, దనుజాంగన లతఁడు మిగుల♦దర్పంబునఁ దె
చ్చినరాజకన్యలందుం, గనఁబడి రాతనికి మస్తిఁ ♦ గనువారెల్లన్. ౬ 401

సీ. ఆయుధధరులును ♦ నంగనామణులును నందుంట నాగృహ ♦ మపుడు నక్ర
మకరసంకీర్ణమై ♦ మఱియుఁ దిమింగిలములగూడి చిఱుతచేఁ♦పలనుగూడి
ననిలవేగాధూత♦మై సర్పములఁగూడి యున్నసాగరమట్లు ♦ లొప్పెఁ; గిన్న
రేంద్రువం దేలక్ష్మి ♦ హితముగ నుండునో హరివాహనుండగు ♦ నమరనాథు

తే. నందు నేసిరియుండునో ♦ సద్ది రావ
ణాసురుని గేహమందు నె♦య్యమున సతత
మలరుచుండెను; యక్షరా♦జగు కుబేరు
నందు యసురవరులయందు ♦ నధికలక్ష్మి ౮। 402

క. ఎది యలరారుచునుండునొ, యది దానికి నధికమైన♦యది యును నాయా
యిదనుజుల గృహములందుం, బొదలుచునుండెను నిశాంత♦పూజ్యంబగుచున్.

క. మున్నే వివరించినయా, సన్నుతదనుజాధిరాజ♦సౌధమునందున్
మన్ననల కర్హమైనది, నెన్నఁగ వేశ్మోత్కృహర్మ్య ♦ మిది యనఁ దగుచున్.

[1]క. అలరారుపుష్పకంబను, లలితవిమానంబు మిగుల ♦ లక్ష్మి వెలయఁగా
విలసిలు [2]మహాగృహంబులు, గలదై యుండంగ హాసము♦గాంచెన్ దానిన్.

క. వనజాసనునిమిత్తము, మునుపయ్యది దేవలోక♦మున నిర్మితిఁగాం
చెను విశ్వకర్మచేఁ గా, వున దివ్యము రత్నతతి♦భూషిత మగుచున్. ౧౧

చ. కనఁబడుచుండె: యక్షపతి ♦ గాఢతపం బొనరించి బ్రహ్మనె
మ్మనమలరంగఁ జేయుచు వి♦మానము దానిఁ బొందె; దానిచే
తనగురుశౌర్యపారమున ♦ దానవనేత కుబేరు నోడించి చే
కొనియెను; గొన్ని స్తంభములు ♦ కోమలహేమమయంబులై తగున్. ౧౪

తే. కొన్ని రాజతములు ♦ కొమరారుచుండు నీ, హర్మ్యగంబులందు ♦ నమరుపఁబడి
యుండె శిల్పములుగ ♦ నరుకాంతిచే నది, చెన్నుమీఱుచుండె♦ నెన్నఁదగుచు.

క. నిలయోపరిగేహంబులు, విలసనశీలంబులగుచు ♦ వెలసె సుసోపానం
బుల మేరుమందరాఖ్యా, చలములు నా సున్నతములుఁ ♦ జారుతరంబుల్.

తే. అంబరంబును నొఱసెడు♦నట్టులమరు
చును గృహంబున కొక తేజ♦మును నొసంగు
చుండె; నది విశ్వకర్మచే ♦ నొప్పుమెఱయ
నిర్మితంబయి శిల్పముల్ ♦ నెఱిమెఱయుఁగ. ౧౮ 410

క. జ్వలనార్కులవలె నెంతయు, వెలుగుచుఁ గార్తస్వరమున ♦ విరచితములు ని
ర్మలములు నౌ సోపానం, బులు కేళీయరంగులందుఁ ♦ బొదలుచునుండెన్.

---

1 తస్యహర్మ్యస్య మధ్యస్థం వేశ్మ చాన్యత్సునిర్మితం, బహునిర్యూహసంకీర్ణం దదర్శ పవనాత్మజః బ్రహ్మణోऽర్థే కృతం దివ్యం దివి యద్విశ్వకర్మణా. విమానం పుష్పకంనామ సర్వరత్నవిభూషితమ్-అనియూ ఈనికి గోవిందరాజు లేమోయర్థములు కల్పించి వ్రాసిరి. ప్రకృతోపయుక్తములుగా లేవు. మహేశ్వరతీర్థులు ప్రతీతికార్థము సమంజసముగ వ్రాసిరని పెద్దలు చాలమంది చెప్పిరి. ఆయర్థమే యిటఁ జెప్పఁబడినదని యెఱుంగవలయు. 2 నిర్యూహగృహము లనఁగా మత్తవారణములని యర్థము.

సీ. కనకంబుచే స్ఫటి♦కములచేఁ గుడ్యంబుమీఁదుగా శుభరీతి ♦ మించునట్లు
చేయంగఁబడినవై ♦ చెల్వగు తెఱఁదుజాలకములచే వాతాయ♦నములచేత
నామందిరంబు శ♦త్రాస్పదంబై యుండె; క్షీరంబులన్ వేయఁ ♦ జిత్రముగను
వాని నల్లఁగఁ జేయు♦భాసంపదను మించు నింద్రనీలంబుల ♦ నెలమిఁ గూర్చి
తే. సింహళద్వీపమునఁ బుట్టి ♦ చెలఁగుచున్న
యమ్మహానీలములచేత ♦ నరుఁగులెల్ల
నచట నిర్మింపఁబడియుండె; ♦ నద్భుతముగఁ
బగడములచే నమూల్యభ♦వ్యమణివితతి. ౧౬ 412

క. తులలేని మౌక్తికంబుల, నలుఁగడలం గలములెల్ల ♦ నైజవిభూతిం
జెలఁగుడ రీతిని విరచిత, ములునై యలరారుచుండె ♦ మోదంబెనఁగన్. ౧౭

చ. అరుణముగాఁ గనంబడుట ♦ హాటకకాంతిని మించుచున్నసుం
దరతరచందనంబునను ♦ సద్దయి వాసనలొప్పుచుండె, ని
క్కరణిని దీవ్రసూర్యగతి♦గాఁ దనరారుచు గేహపంక్తిమీఁ
ద రహిఁ జెలంగు హర్మ్యసము♦దాయములం జెలువారె నంతయున్. ౧౮

ఆ. అట్టి పుష్పకాఖ్య ♦ మగువిమానంబును, గపివరేణ్యుఁ డప్డు ♦ గడఁగి యెక్కి;
నంత నచటనుండి ♦ యవ్వాయుజుం డన్న,పానభక్ష్యసంభ♦వంబునగుచు. ౧౯

క. సురుచిరమై గంధరజ, స్స్ఫురితంబయి మూపుఁ దాల్చి ♦ శోభిల్లెడు న
మ్మరుదుపమఁ గాంచుగంధముఁ, బరమమ్మును గ్రోలుచుండెఁ ♦ బావనియచటన్.

చ. దనుజవరుండు రావణుఁడు ♦ తత్సమయంబున నున్నచోటనుం
డి నెగడునట్టిదో యనఁగ ♦ నిర్మలగంధ మదప్డు చక్కఁగాఁ
దనరుచునుండెఁ; గావున స♦దాగతిపుత్త్రున కామనీషి కొ
య్యనఁ బ్రియబంధువున్ మిగులు♦హర్షము మీఱఁగ బంధువెట్లు తె
ల్పునో యటు రావణుండు తగు♦భూమి యిదే యని తెల్పునట్లుగన్. ౨౦ 417

క. మనసునకుఁ దోఁచుచుండెను; హనుమయు నటనుండి తరలి♦ యారావణుఁడుం
డినశాలఁ గాంచఁ బోయెను, గనుఁగొనన ది యాయతమయి♦కడుశుభదంబై.

క దనుజేంద్రుని మనసున కింపును గూర్చుచు నుత్తమయగు ♦ పొలఁతివిధమునన్
గనఁబడుచు రత్నసోపా, ననికరముల నద్ది సొంపు♦నం దగుచుండెన్. ౨౨

క. కనకమయజాలభూషిత, మునునయి స్ఫాటికములగుచు ♦ మోదంబు నొసం
గను జాలుభూతలంబుల, ఘనమై దంతములు దాఁపఁ♦గాఁ జిత్రముగన్. ౨౩

చ. కనుఁగొననొచ్చు మౌక్తికపుఁ♦గంబములుం బగడంపుస్తంభముల్
కనకపుఁగంబముల్ రజత♦కల్పితముల్ మణినిర్మితంబులొ
ప్పును గుమిగూర్చునట్టివిగఁ ♦ బొల్చెడునవ్వియునైన స్తంభముల్
కనఁబడుచుండె నందుఁ; బలు♦కంబము లంతరమందు దోఁపఁగన్. ౨౪ 421

సీ. ఆ స్తంభములమీఁద ♦ నంచంబుగాఁ దగునట్లు గంధనపట్టె ♦ లమరుపఁబడి
యుండె; నాకంబంబు ♦ లొకకొన్నినమున్నై మిక్కిలిపొడవుగా ♦ మించి చివర
భాగంబులఁ బంగి ♦ పరనుభూషణములఁ గ్రాలుచు నవ్విత్తె♦క్కలవిధమునఁ
దోఁచుచునుంటచే ♦ నేచినగతి స్వర్గమున కుద్గమించులా♦గునను గానఁ
తే. బడుచునుండె; నదులు ♦ పర్వతసాగరంబులు వనంబు లాది♦కలధరిత్రి
లక్షణములచే వె♦లయుచిత్రకంబళ,ముండుఁ బఱుపఁబడుచు ♦ నలరుచుండె.

క. నానారాష్ట్రంబులతో, నానాగృహములనుగూడి ♦ నైజవిభూతిన్
గానఁబడుభూమిరీతిని, జానుగ విస్తీర్ణమగుచు ♦ సాధువిహాగముల్. ౨౮॥ 423
క. కొలకొలఁగూయు సుగంధంబులు గుప్పుచ నెసఁగ, శ్రేష్ఠ♦ములుగాఁ దగు కం
బళశయ్యల నమరుచు నొప్పులు గుల్కుచునుండె దనుజ♦పుంగవుఁ డందున్.
క. నిరతము వసించు నయ్యది, పరమాగరుధూపములను ♦ భాసిలుచుంటన్
గరము పొగవన్నె చేఁ దగి, యరుదుగఁ గన్పడుచునుండె ♦ నాయతమగుచున్.

సీ. ఒక్కచోహంసయ ♦ ట్లొప్పి నిర్మలమయి పాండురవర్ణమై ♦ పరఁగుచుండు
నొకచోట నద్ది పు♦ష్పోపహారంబుల నతిచిత్రవర్ణమై ♦ యనురి శబల
వర్ణమై కల్మాషి♦భంగిఁ జెన్నారుచు, మనసున కామోద♦మును నొసంగు
చును, మోములకునుగాం♦తిని బ్రసాదించుచు, దుఃఖజాలంబులఁ♦దొలఁగఁజేయు
చును, దివ్యమై, లక్ష్మి♦కిని బుట్టినిల్లునాఁ దనరుచుండును; రావ♦ణునినివాస
మగునావిమానంబు ♦ తగ సుఖస్పర్శమౌ వాయువు, కనులకు ♦ భవ్యమోద
మునుగూర్చునాకార♦మును, శ్రోత్రములకు విందొమ్మదుగానంబు♦నద్భుతములు
నతిరుచ్యములు నగు♦నట్టి భక్ష్యాదులు, చారుగంధంబును ♦ సారతరము
గల్గియుండుటచేతఁ ♦ గన్నతల్లి కుమారు నింద్రియంబులకెట్టు ♦ లింపుఁగూర్చు
నట్టు లచ్చటికేగి♦నట్టివారలయింద్రియములకు నైదింటి ♦ కతులతృప్తిఁ
గలిగించుచుండె; నా♦గాలికుమారుండు దానివైఖరిఁ గాంచి ♦ మానసమున
*నచ్చెరువొంది యీ♦యది స్వర్గలోకమో, ప్రబలదేవతలుండు♦పదమొ, లేక
తే. యింద్రుఁడుండుతావో, ♦ యిది బ్రహ్మలోకమో
యనుచుఁ దలఁచె; నంతఁ ♦ గనకమయము
లైన స్తంభములను ♦ నలరుదీపంబులఁ
గనియె నచలములుగఁ ♦ గానఁబడఁగ. ౩౧ 426

తే. ధ్యానమొనరించునట్లవి ♦ కానవచ్చు
ద్యూతమున నోడి యనుమతి♦నొంది మ్రాన్ను
పడినజూదకులట్లు చూ♦పట్టుచుండె;
నతఁడు దీపప్రకాశమ♦త్యాయతంబు. ౩౨ 427

* స్వర్గోయం దేవలోకోయ మింద్రస్యేయం పురీధవేత్-అనిమూలము.

క. దనుజేంద్రుని తేజస్సును, ఘనభూషణరుచులు వెలయఁ♦గా నెల్లెడలం
గని మండుచున్నదేమో,యని తలఁచెన్ మనసునందు ♦ నద్భుతపడుచున్.

చ. కలువసనంబులన్ వివిధ♦భాసురమాలికలన్ ధరించి యు
జ్జ్వలతరవేషభూషణవి♦శాలరుచుల్ పొలయంగ రత్నకం
బళమున నిద్రవోయెడు న♦పారవిలాసవిరాజమానకాం
[1]తల నొకవేయిమందిని స♦దాగతిసూనుఁడు గాంచె నొక్కెడన్. ౩౩½ 429

చ. వనితలు వారలందఱును ♦ వారసికోర్కెలఁ గ్రీడసల్పి పా
యనితమి నర్ధరాత్రమున ♦ నాకృతి మద్యముఁ గ్రోలి నిద్రచొ
క్కినకు వశంగతాత్మలయి ♦ కోర్కెలు సిద్ధినిబొందకున్న నో
య్యన నిదురించి రయ్యెడను♦ సందె సుషుప్తిని నాఁగఁజాలమిన్. ౩౪½ 430

క. చలియింపకుండ నిద్దురఁ, గలియుటఁ గాంచీగుణాది♦క విభూషణముల్
పలుకకయుండెను; నట హంసలు షట్పదపంక్తివిగత♦శబ్దములగుచున్. ౩౫

[2]క. పెనుసారసవనమువిధం,బున విలసిలుచుండెఁ; గనులు ♦ మోడ్చియు, [3]దంతా
ళిని గనఁబడుపక నిద్రం, గనువారల నెమ్మొగములఁ ♦ గాంచె హనుమయున్.

ఆ. పద్మగంధములను ♦ బరిఢవిల్లుచు నమ్మొ
గములు వెలసి, పగలు ♦ కంజములవి
ధమున మ్ఫుటములగుచుఁ ♦ [4]దామసి రా మోడ్పుఁ
జెందినట్లు తోఁచెఁ ♦ జిత్రరీతి. ౩౭ 433

సీ. శ్రీమంతుఁడై నట్టి ♦ యామరుత్తనయుండు వారిమోములు ♦ చారుగంధ
ముఖగుణావళిఁబట్టి ♦ ముగ్ధపద్మములతో సరిపోలునని తన♦స్వాంతమునకుఁ
దగులఁగా నీవని♦ తామతల్లులముఖములు పద్మములవలె ♦ వెలయుఁ గాన
మత్తషట్పదములు ♦ మకరందమునకయి వికసితపద్మాళి ♦ వేడ్కమీఱ

తే. మాటిమాటికి వ్రాలెడు♦మాడ్కి వీని
యందునన్ వ్రాలు నిజమిద్ది ♦ యని తలంచె;
నట్టు లాయున్నమిన్నల ♦ నలరుచున్న
దానవేంద్రునిగేహర♦త్నమది యపుడు. ౪౦½ 434

క. తారాగణసంయుతమై, శారదనభమట్లు సుప్ర♦సన్నంబగుచున్
దా రాజిలె; రక్షఃపతి, యారావణుఁ డాపడంతు ♦ లాదృతిఁ గొలువన్. ౪౧½

క. సిరివెలయఁ దారకాతతి, పరివృతుఁడగు శీతరశ్మి♦భంగిన్ మిగులన్
సురుచిరముగఁ జూపట్టెను;, హరికులతిలకుండు హనుమ ♦ యుత్తరణమునన్.

---

1 సహస్రం వరనారీణామ్-అనిమూలము. 2 పద్మవనం మహత్-అనిమూలము. 3 తాసాం సంవృతదంతాని మీలితాక్షాణి మారుతిః-అనిమూలము. 4 తామసి=రాత్రి, రాన్=రాఁగా - అని యర్థము.

తే. పుణ్యశేషముతోఁ గూడి ♦ భూమిఁబయిని
నాకసమునుండి పడినతా ♦ రాయిచుక్క
లన్నియుం గూడి యాయింతు ♦ లై చెలంగె
నేమొ యనియెంచె నాత్మయు ♦ హృదయమునను. ౪౩ 437

క. సురుచిరకాంతియు గూడం, బరుడగు నా తేటఁదనము ♦ నవ్వుదోప్పంగా
వరకాంత్యాదులతోడం, బరఁగెడు తారకలకీల ♦ భాసిలెఁ దెసల్. ౪౪ 438

చ. తరుణులు వారు మద్యమును ♦ ద్రావి యనంతరకృత్యమైన యా
సురతము సల్పుచున్నతఱి ♦ శుభ్రగురూత్తనుపీనహారమం
దరమణిభూషణంబులను ♦ స్థానములన్ విడి తాఱుమాఱుగాఁ
బరఁగ సుషుప్తిఁ జిక్కుపడి ♦ పాన్పతములొప్పఁ జెలంగి రందొగిన్. ౪౫

సీ. విస్రస్తతిలకలై ♦ వెలఁదులు కొందఱు, ఉద్భ్రాంతనూపురలయి ♦ వామనయన
లొకకొందఱు, అందు కొ♦ఱొక్కచో బాహ్యవిగళితహారలు కొందఱ♦ఱు బలితగురు
ముక్తామణీహార♦ములు తెగి తనువుల నావరింపఁగఁ గొంద♦ఱంబరములు
విడిపోవఁగొందఱు♦వెలఁదులు మొలనూలు వదలియుండఁగఁ గొంద♦ఱుపగభూమి
తే. పయిని శయనించుచున్ నను ♦ బడలికలొగి
నడఁగ, నడుముకట్టువదల్చి ♦ చవనియందుఁ
బొరలఁ జేయింపఁబడు చిన్న ♦ తురగవనిత
లట్లు విలసిల్లుచుండి రా ♦ హర్మ్యమందు. ౪౬ 440

చ. సురుచిరకుండలంబులను ♦ సొంపుగఁ దాల్చినకొంద ఱంగనల్
పరమసుమస్రజంబు లొకొ ♦ భావజుకేళిఁ నగం దెగంగ సుం
దరముగఁ బూచియున్ నజవి♦తానము ద్రొక్కఁగ నున్నతీఁగల
ట్లురుదుగఁ గానవచ్చెఁ జట; ♦ వప్తుపదాత్మజుదృష్టికెంతయున్. ౪౭ 441

క. తరుణులకుచమధ్యమములఁ, బరఁగెడుగుఱుహారము లట ♦ భానుశశిలస
త్కరములవలెఁ దనరె కుచాం,తరముల శయనించుహంస♦తతులన నమరెన్.

క. తరుణులు కొందఱు స్వకుచాం,తరముల వైడూర్యహార♦తతులం దాల్పన్
గురుకాదంబపతత్త్రుల, కరణిన్ బొల్పారె నవ్వి ♦ కనులకు విందై. ౪౯ 443

క. కొందఱుతరుణులు దాల్చిన, సుందరతరశాతకుంభ♦సూత్రములు సుషు
ప్తిం దనరుచక్రవాకము,లం దగఁ బురుడించె నట వి♦లాసము మీఱన్. ౫౦

సీ. హంసాదులంబోలు ♦ నట్టిహారంబులు పులినస్థలంబులఁ ♦ బోలుజఘన
ములుగల యాయంగ♦నలు, హంసకారండవాకీర్ణములుగను ♦ నలరి చక్ర
వాకశోభితములు ♦ వరపులినంబులు చెలువార నొప్పు న♦దులవిధమున
రాజిల్లుచుండి, రా♦రమణులు నిదురించియుండి కజ్జలపిండ♦లోగిని మొగ్గ
లుగను, హాటకభూష♦లు విపులసరసిజములుగ, శృంగారచే♦ష్టలు మొసళ్లు

తే. గను, శరీరములందగు♦కాంతి తీర
ములుగ వెలయంగ దివ్యస♦దులను బోలి
యలరుచుండిరి; కొందఱు♦వెలఁదు లందు
మృదువులగు దేహములయందుఁ ♦ బొదలు వేడ్క. ౪౪౫ 445

క. చనుమొనలందుం దాల్చిన, ఘనభూషణములు చెలంగెఁ ♦ గాముకులవిధం
బున; నందుఁ గొందఱగునం,గనలముఖంబునను బొదలి ♦ కరమురుదగుచున్.

ఆ. పరఁగుచున్నయట్టి ♦ భవ్యచేలాంచలములు తదాస్యవాయు♦వుల నెగురుచు
వారియాననముల♦పై రయంబునఁ బలు,మాఱు పడుచునుండె♦మంజులముగ.

చ. పలువిధమైనవర్ణతతి ♦ భాసిలు తన్మృదులాంబరాచలం
బులు రుచిరప్రకాశములఁ ♦ బొల్చెడురావణుపత్నులైన యా
వెలఁదుల వక్త్రమూలముల ♦ వింతఁగ నల్లన నాడుచుం దగం
జలనముఁ గాంచు టెక్కెముల ♦ చందమునం గన నయ్యె నంతయున్. ౪౪౮

చ. తనరుచులన్ వెలుంగువని♦తామణు లాదృతిఁ దాల్చియున్నయా
ఘనతరకుండలంబులు త♦గన్ మణిరాజిఁ జెలంగుచుంటఁ జ
క్కని [1]యుపధానసన్నిధిని ♦ గ్రాలుచు వారిముఖానిలంబుసోఁ
కున మెలమెల్లనం గదలుఁ ♦ గోమలరశ్ములు చిందులాడఁగన్. ౪౪౯ 449

తే. శర్కరాసవగంధంబు ♦ సహజపరిమ
ళాన్వితము సుఖదంబును ♦ నగుతరుణుల
యాస్యనిశ్శ్వాసమారుతం ♦ బవుడు రావ
ణాసురునిఁ గొల్చుచున్నట్టు ♦ లమరియుండె. ౪౫౦ 450

క. దనుజేంద్రునిభార్యలు చ,క్కనిమద్యముఁ ద్రావి దానఁ ♦ గాంతునివగునా
ననములని శంకనొందుచుఁ, గని తమసవతులను దన్ము♦ఖంబుల నెమ్మిన్. ౪౫౧

క. పలుమఱు నాఘ్రాణించిరి;, విలాసమున నొప్పి మిగుల ♦ వేడుకను సప
త్నులు తమ్ము మూర్కొనంగా, వెలఁదులు సహియించియుంట♦వింతయగాదే.

[2]మ. సవతుల్ మోముల మూర్కొనం గడు సమ♦ర్థంబూనువారయ్యు న
య్యువిదల్ రావణునందు మోహమునఁ దా♦రొప్పారుచుంటన్ నితాం
తవిమోహంబునఁ జిక్కి నాథునకు మో♦దంబంచుఁ దద్వక్త్రముల్
సవిలాసంబుగ మూరుకొంచుఁ బ్రియము♦న్ సాధించి రవ్వారికిన్. ౪౫౩

1 ఉపధానపరిసరేషు-అనివ్యాఖ్య. ఉపధానమనఁగా దిండు. 2 అత్యర్థం సక్తమనసో రావణే తావ స్త్రియః, అస్వతంత్రాః సపత్నీనాం ప్రియమేవాచరం స్తదా-అనిమూ. అస్వతంత్రా రాగాంధాః రావణే అత్యర్థం సక్తమనసః తాః స్వపత్నీభి రాఘ్రాతముఖాః పరస్త్రియః తదాఘ్రాణసంపత్త్యాః ప్రియమితి మత్వా సపత్నీనాం ప్రియమేవాచరన్-రాగాంధాః కిం నకుర్వంతీతిభావః-అని మహేశ్వరతీర్థులు. ఈయర్థమే సరసమని పద్యమునఁ జెప్పఁబడెనని గ్రహింపందగు.

చ. అతివలు కొందఱందుఁ గడి♦యంబులచేఁ దనరారుచున్నదో
ర్లతలు, మనోహరాంశుకము♦లన్ దలదిండ్లుగఁ జేసికొంచు నా
దితిసుతనాథుపార్శ్వములఁ ♦ దృప్తిగనే శయనించియుండి; రొ
క్కతరుణి వేడ్క వే లొకతు♦కం గదియించి తదీయవక్షమున్. ౬౦౪ 454

సీ. ఉపధానముగఁ జేసి ♦ యుఱుతరసుఖనిద్ర చేయుచుండెను; గొంద♦ఱాయువతిభు
జంబుమీఁదను స్వశీ♦ర్షంబులనిడి వేడ్క శయనించియుండిరి, ♦ చానయొకతె
కడఁగి యన్యాంగనాం♦కమున నిద్రించెను, దానిదోర్లతలపైఁ ♦ దరుణులుమఱి
కొందఱు తలలుంచు♦కొని శయనించిరి; మఱికొందఱంగనా♦మణులు మమత
నితరేతరాంకంబు ♦ లెసఁగుపార్శ్వంబులు కటులు వీఁపులు తల♦గడలుగాఁగ
తే. నూని యవయవముల నొక♦రొకరిపైన
వైచుకొనుచు మదస్నేహ♦వశలయి తగఁ
బండుకొనియుండి; రిట్టు లాఁ♦పడఁతులగుమి
సూత్రసంగ్రథితంబగు♦చొప్పుమీఱె. ౬౨౪ 455

క. కనదురుదోస్సూత్రంబులఁ, బెనుచుకొనుచు భృంగములన♦నెలయుకుచులతోఁ
గనఁబడుచుఁ బండియుండఁ, గను వారలనేత్రములకుఁ ♦ గమ్రతరముగన్.

తే. దారమునఁ గ్రుచ్చఁబడినమ♦దద్విరేఫ
ములు చెలంగఁగ నొప్పారు♦లలితపుష్ప
హారమట్లుగఁ దగియుండె; ♦ నచట మఱియు
దనుజనాథుని స్త్రీసము♦దాయమెల్ల. ౬౩ 457

ఆ. వదనమారుతములు ♦ వ్యాపించుటం బర
స్పరము కుసుమహార♦సమితిగూడు
కొనఁగఁ; జోకముల్లు ♦ కొమరుగఁ బిగిగొన
మూఁపులపయి హస్త♦ములు పెనంగ. ౬౮ 458

సీ. ముంగురుల్ పయిఁబయిఁ ♦ జెంగుచెంగున లేచిపోలయుచునుండుటఁ ♦ బోల్చిచూడ
వై శాఖమునఁ బూచి ♦ వాయుసంవ్యాప్తిచేఁ బెనఁగొని మాలాకృ♦తిని జెలంగి
పూవులజొంపముల్ ♦ పొందుగా గుమిగూడి స్కంధంబులపయిఁ జ♦క్కఁగ నల్లు
కొని మెల్ల మెల్లనఁ ♦ గొమరుమీఱఁగఁ బరస్పరము సంసక్తిచేఁ ♦ బరిఢవిల్లు
తే. తీఁగగుంపు తెఱంగున ♦ బాగుమీఱఁ
గ్రాలుచుండెను; వారియం♦గములు సొమ్ము
లంబరంబులు ఘనసుమ♦హారములును
నుచితసంస్థానములయందె ♦ యునుపఁబడియు. ౬౯౪ 459

క. నారసుమాలాకృతి నా, నారీమణు లటఁ బరుండి ♦ నాయకుచెంతన్
గారామున నుండుటచే, నారమ్యవిభూషణాదు ♦ లానమయమునన్. ౬౬

క. ఎవరెవరికిపోయి విచ్చని, సువిహితముగఁ దెలియఁబడక ♦ శోభిలుచుండెన్;
దివిజారి మేలుకొన నా, దవిదఁ జూడంగరాదు ♦ నొకమాత్రైనన్. ౬౬

క. కనకస్తంభంబులపై, ననుపంబడి వెలుఁగుచుండు ♦ నునుదీపము లా
దనుజారి సుఖసుషుప్తిం, గనఁగా నిశ్చలములగుచుఁ ♦ గలితప్రభలై. ౬౭

క. తనరేడు నాకాంతల నవు, ఘనిమేషములగుచుఁ గాంచు♦నట్లుండె; నటన్
దనుజులకన్యలు పితరుల, వనితలు రాజర్షిసంఘ♦భామినులెల్లన్. ౬౮ 463

[1] తే. మఱియుఁ గంధర్వరాక్షస♦మానినులు గోరి
నాదశగ్రీవుఁ గామించి ♦ యతనిఁ గొలిచి
యుండి రాప్రవృత్తిఁ దారె; యా♦యుగ్రదనుజుఁ
డాహవధూమణులం బట్టు ♦ నపుగ లేదు ౬౯ 464

[2] క. వనితలఁ గొంకఱ శౌర్యం, బునఁ గొనితెచ్చెను నదీయ♦ముఖ్యజనులతో
నని గలుగునన్నయాశను, గొనివచ్చెనుగాని కాదు ♦ కోరికవలనన్. ౭౦

క. స్మరతాపంబునఁ గొంకఱు, పరుణులు యానననుపంబు ♦ జఖుశో త్తంగా
వరియించి రావణాసురు, నిరతము సేవించి రతని ♦ నెమ్మదిలిర్పన్. ౭౧ 466

క. అందున్న సుందరులలోఁ, గందర్పశరాళిఁ జిక్కి ♦ క్రవ్యాదవిభున్
డెందమున నలఁచినదితఃస్వం దక్కిన దెవతె లేదు ♦ పరికింపంగన్. ౭౨ 467

క. బలవంతంబుగఁ దెచ్చిన, లలనామణి యొకతెగాని ♦ లక్షింపంగాఁ
గలుగదు వారలలోపల, నాఁ రావణుసాగసుఁగాంచి ♦ యచ్చెరుపడుచున్. ౭౩

ఆ. మోహపరవశమున ♦ ముగ్ధ యాతనిఁ గోరి
వచ్చినదియెగాని ♦ వానివీర్య
మునకుఁ జిక్కినట్టి♦వనిత యొవ్వతె లేదు
మఱొకపురుషుఁగోరు♦మగువ లేదు. ౭౪ 469

[3] క. దనుజేంద్రునిచెంతను నే, వనితామణియైనఁ దాను ♦ వలచి తమింజే
రినతఱికంటెను బూర్వ మెవనిఁగాని గ్రహించినదియు ♦ వఱుదుమాపన్.

చ. జనకజతప్పఁ దక్కినబి♦నప్రసవాక్షులు వానిఁ గోరి యే
యనిశముఁ గొల్చుచుండిరి; త♦దంగనలందుఁ గువంశజాతయౌ
వనిత యొకర్తుఁగాని, తను♦వైభవహీనయుఁగాని, నేర్పునొం
దనియుదిగాని యొక్కతెయుఁ ♦ దద్దయుఁ జూచినఁ గానరాదునూ!. ౭౬

ఆ అనుపచారయుక్త ♦ యగుసతీమణిగాని, సత్త్వహీనయైన ♦ చానగాని
కోరఁదగనియట్టి ♦ కుత్సితరూపయౌ, వనితగాని లేదు ♦ కనుఁగొనంగ. ౭౭

---

1 రాక్షసానాం చ యాః కన్యా స్తస్య తా మనసంగతాః-అనిమూ. వశు తేన కామం తు త్వా హృతా ఇత్యర్థః-అనివ్యాఖ్య. 2 ఇట వ్యాఖ్యాభిప్రాయము చేర్పఁబడినది. 3 వచావ్యర్థాన్యా-అనిమూ.

సీసమాలిక:—

[1]రఘువంశరత్నమౌ ♦ రామచంద్రునిసతి యగుసీత, యిందున్న ♦ యంగనలెటు
రావణునకు భార్య ♦ లై వఱలుదు రట్లె తాను నగునేని ♦ తలఁప నవుడు
పేనిపుణ్యమె పుణ్య ♦ మౌనని యాసాధుబుద్ధియౌ మారుత ♦ పుత్త్రునకును
గపితనుబట్టి యా ♦ క్షణమునఁ దోఁచెను; మఱియు నీరాక్షసు ♦ మానినులెటు
లఖిలసుఖంబుల ♦ నందుచు నున్నారొ యట్లె సీతయు రాఘ ♦ వాభియు క్త
యగునేని యీరావ ♦ ణాసురుం డర్హకృత్యంబును జేసిన ♦ యట్టివాఁడె
యగునని సాధుబు ♦ ద్ధిగలయాహనుమకుఁ దోఁచెను; మఱియు నీ ♦ తోయజాక్షి
యీసమంజసగుణ ♦ యీరామపత్ని యెట్లపహృతయయ్యెనో ♦ యట్లెయీను
రారి నారీమణు ♦ లందఱు సుగ్రీవుచే హరింపంబడి ♦ చింతనొందు
దురయేని యప్పుడు ♦ హరివిభునకు మంచిదగునని సాధుబు ♦ ద్ధిగలహనుమ
కప్పుడు తోఁచె; నీ ♦ యంగనామణులను నపహరించినయట్లె ♦ యసురనాథుఁ
డీరామపత్నిని ♦ నీసాధుశీలను నపహరించునయేని ♦ యతనికేమి
శుభమబ్బునని లస ♦ చ్ఛుభబుద్ధియైనట్టి యామరుత్సుతునకు ♦ నవుడు తోఁచె;
నీరాక్షసాధిపు ♦ నింతులఁ గనినట్లు రాఘవుపత్నినే ♦ రమణఁ జూడఁ
జాలుదునేని నా ♦ జన్మము సఫలమౌనని సాధుబుద్ధికి ♦ నవుడు తోఁచె
నీరాక్షసాంగన ♦ లెట్లు నాకగపడి రట్లెసీతయునైన ♦ నచట రాజ
భయమున నొక్కటఁ ♦ బ్రాణోపవేశంబుచేఁ బ్రాణములఁబాయ ♦ సిద్ధపడెను
నంగదాదివనేచ ♦ రాళికి మరలను జన్మమబ్బినయట్లు ♦ జరగుమంగ
ళంబని తోఁచెనా ♦ లలితబుద్ధికి నప్పు; డీరావణాసురు ♦ నింతులెట్లు
జీవించియున్నారొ ♦ శ్రీరామపత్నియు జీవించియున్నచో ♦ శ్రీరఘుపతి
కఖిలశుభంబులు ♦ వగునని తోఁచెనా సాధుబుద్ధికి మరు ♦ జ్జనికి నవుడు;
రాక్షసరాజ! యో ♦ రావణా! యీకాంత లెట్లు నీభార్యలో ♦ యీరఘూత్త
మునిపత్నియగుసీత ♦ యునగునే నీకును శుభముగల్గునె నీవు ♦ నుతముఖులును
రాముబాణాగ్నిచే ♦ రయమున ద్రుందుదు రనిచెప్పఁదగునని ♦ యపుడుతోఁచె;
నీరాక్షసాంగన ♦ లెట్టిసౌందర్యంబు గలవారొ యంతె యా ♦ యవనితనయ
కుండునా యామె యీ ♦ యుర్వియం దప్రతిమానలావణ్యంబు ♦ గానఁబడఁగ
నలరుచుండునుగదా ♦ యటుగాన నిటనుండదని సాధుబుద్ధియౌ ♦ హనుమ కపుడు
స్ఫురియించె; నంతలో ♦ మరల నాతండు భూజాతసద్గుణముల ♦ జగతి మించు

తే. నట్టిసాధ్వి మహాత్ముఁడై ♦ యలరునితఁడు
బలిమిఁ గొనివచ్చి యిట్టిపా ♦ పంపుఁగార్య

---

1 బభూవ బుద్ధిస్తు హరీశ్వరస్య-యను శ్లోకద్వయమునకు వ్యాఖ్యాత్రిప్రాయము చెప్పఁ బ్రాయఁబడినది.

మొనరిచెఁగదా యటంచు నా♦ర్తిని మునింగి
యక్కటా యంచుఁ జింతించె ♦ నాత్మలోన. ౭౩ 473

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦ - వ సర్గము.

అంతఃపురకాంతలం జూచి మందోదరిని సీత యని హనుమ ప్రమాదంబు నొందుట.

క. హనుమయు నట నల్గడలం, గనుచున్ శతమఖునిశయ్యా♦కరణి వెలయుచున్
వినుతంబై స్ఫాటికమై, తనరెడుశయనాసనంబుఁ ♦ దాఁ గనుఁగొనియెన్. ౧

చ. ఘనతరరత్నభూషితము♦గా నది నిర్మితమయ్యెః నట్టిశ
య్యను దిగినవ్వు విశ్రమము ♦ నందుటకై బహుమూల్యముల్ మహా
సనములు నందు వేయఁబడి ♦ చాలఁగనొప్పెను నవ్వి దాంతముల్
కనకమయాంగముల్ మిగుల ♦ గాఢమరీచులు నొంచు రాజిలున్. ౧౫ 475

తే. అవ్వి వైడూర్యఖచితంబు♦లై చెలంగు
చుండెఁ జిత్రాంగములునయి ♦ యొప్పువాని
పైని నాస్తరణంబులు ♦ పఱచఁబడియె;
నందు నొకచో శిరోభాగ♦మందు నతఁడు. ౨ 476

క. మేలగుముత్తెపుసరులను, జాల నలంకృతమునగుచుఁ ♦ జంద్రునివలెనే
భాలవమానంబై తగఁ, గ్రాలుసితచ్ఛత్రవరముఁ ♦ గనుఁగొనె నంతన్. ౩

క. కనకమయంబై శయనా,సన మయ్యది చిత్రభాను♦సదృశప్రభలన్
గనుచును నశోకమాలా, ఘనిబిడమై యుండఁగాంచెఁ ♦ గరువలిసుతుఁడున్.

క. నలుఁగడల నాఁడురూపం,బులుగల మణికృతములైన ♦ బొమ్మలు హస్తం
బుల వింజామరలంగొని, నలలితముగ వీచుచుండె ♦ సతతము మఱియున్. ౪౫

*క. పలుభంగుల సత్పరిమళ,ములు గమగమలాడుచుండె ♦ మునుకొని ధూపం
బులు మేలైనవి వేయుట,వలన మనోజ్ఞమయి కానఁ♦బడె నది మఱియున్. ౫

ఆ. దానిమీఁద స్వచ్ఛ♦మైన యాస్తరణాళి, పఱపఁబడియె దాని♦పైన నావి
కాజినంబు మిగుల ♦ నాచ్ఛాదనంబుగాఁ, గప్పఁబడియె నాల్గు♦కడల నందు.

క. సురుచిరవరసుమమాలో,త్కర మలరుచునుండె; నంతఁ ♦ గపివర్యుఁడు సుం
దరమగునాశయ్యపయిన్, ధరాధరముఁబోలి మెఱయు♦తనువమరంగన్. ౬౫

తే. విలసదుత్తమకుండలం♦బులు మెఱయఁగ
లోహితాక్షంబులును మహా♦బాహువులును

---

* పరధూపేన ధూపితమ్-అనిమూలము.

దనరఁ గాంచనచేలంబుఁ ♦ దాల్చి పరిమ
ళమున మించెడు నెత్తిగం♦ధ మమరంగ. ౭౹ 483

క. సురపథమున విద్యుద్గణ, పరికీర్ణంబగుచు సంజఁ♦బరఁగు నరుణాభీ
కరమేఘమట్లు కనన్నై, సురుచిరమణిమయకలాప♦శోభితుఁడగుచున్. ౮౹ 484

క. లావణ్యంబునఁ జెలఁగుచు, నేవిధమగురూపముఁగొన ♦ నెంచునొ యట్లే
దా వఱలుచుండుశక్తిఁ ద,పోవిభవమువలనఁ బొంది ♦ పూజ్యుండగుచున్. ౯౹

క. తరుగుల్మవనంబులతోఁ, బరఁగుచు నిదురించుచున్న♦వడువునఁ దగు మం
దరపర్వతమట్లొప్పుచు, వరభూషణరాజివెలుఁగ ♦ వైభవమలరన్. ౧౦ 486

తే. రాత్రి విహరించి యపు డుప♦రతుఁడు నగుచు
దనుజకన్యల కెంతయుఁ ♦ దా ప్రియుఁడయి
రాక్షసుల కెల్ల సుఖముఁ గూ♦ర్పంగఁ జాలి
మద్యములఁ ద్రావి తనిసి యా♦మంచముపయి. ౧౦౹ 487

క. శయనించియున్న రావణు, నయగుణనిధియాసమీర♦నందనుఁడు గనెన్
శయసంబద్ధయు భాస్వర, మయి తనరఁగ దానిపైన ♦ నద్భుతరీతిన్. ౧౧ 488

క. పరువడి నిట్టూర్పుల ని,ర్భరముగ వెలిఁబుచ్చుచున్న♦ఫణిచందమునన్
గర ముచ్ఛ్వాసంబుల భీ,కరముగ విడుచుచుఁ బరుండు♦క్రవ్యాదపతిన్. ౧౧౹

క. వీరుని నారావణునిం, జేరి మనస్సంశయమును ♦ జెంది యకట! యీ
తీరున రాఁజన్నే కనె,నే రావణువలనభీతి ♦ యిప్పుడు రాదే. ౧౨ 490

క. అని పరమోద్విగ్నుండై, యనిలజుఁ డతిభీతిఁ గన్న♦యట్టు లవలికిం
జని సోపానమునొందుచుఁ, జని యవ్వల దానినడుమ ♦ సన్నుతమగుచున్.

తే. కనఁబడెడు వేదికను నెక్కి ♦ కమ్రశయ్య
నిద్రవోయెడు దనుజేంద్రు♦నిన్ దశాస్యుఁ
గనియె; నాశయనోత్తమ♦మున నతండు
పవ్వళించుట నన్యులె♦ప్పగిది నచట. ౧౩ 492

తే. చేరకుండుట విజనమై ♦ భూరిగంధ
గజము చొచ్చిన సెలయేటి♦కరణి నుండెఁ;
గాంచనాంగదలలితముల్ ♦ కడునిడుదలు
నైన యురుబాహువులఁ గాంచె ♦ నందతండు. ౧౪౹ 493

సీ. చాఁపంగఁబడి యవ్వి ♦ శక్రధ్వజంబులవలె నొప్పుచుండెను ♦ వాసవునిని
మార్కొని మున్ను స♦మరముచేసెడుతఱి నైరావతము విషా♦ణాగ్రములను
గ్రుమ్మఁగాఁ గలిగిన ♦ గొప్పగాయములందుఁ గనఁబడుచుండెఁ; జ♦క్కంగ బలిసి
యున్నయాతనిమూఁపు ♦ లొగిఁ గులిశక్షతులను మించుచుండెన♦వ్వనజనాభు

ఆ. చక్రకృతములైన ♦ సాంద్రవ్రణంబులఁ
జెలఁగుచుండెఁ; గంఠ♦బలము మిగుల
సమములగుచు దేహ♦సంగతములు బలి
ష్ఠములు నగుచు నవ్వి♦యసురియుండె. ౧౬½ 494

క. లలితంబులు శుభలక్షణ, కలితంబులు చారుతరన♦ఖంబులు మఱియున్
బలయుక్తాంగుష్ఠంబులు, సులక్షణాంగుళులు నౌచు ♦ శోభిలుచుండెన్. ౧౭

క. కరతలము లొప్పుచుండెన్, సురుచిరబాహువులు మిగుల♦సొంపుగఁ దగుచుం
బరిఘాకారంబులుగాఁ, గరిహస్తసమానములుగఁ ♦ గనఁబడుచుండెన్. ౧౭½

తే. మఱియు వృత్తంబులై, యప్డు ♦ మంచముపయిఁ
జాఁపఁగాఁబడి పంచాస్య♦సర్పములటు
లలరె, శశరక్తవిధమున ♦ నమరి, చల్ల
నగుచుఁ బరిమళచందనా♦ఢ్యములు నగుచు. ౧౮½ 497

చ. పరమవిభూషణంబులను ♦ భాసిలుచున్ వరసుందరీమణీ
కరముల చేతఁ జక్కఁ బిసు♦గంబడి యుత్తమవాసనల్ మనో
హరముగ నొప్పఁ, *బన్నగుల ♦ యక్షుల నిర్జరదానవాళి సం
గరమున రోదనంబులఁ ద♦గం బొసరింపఁగఁ జేయఁజాలుచున్. ౨౦ 498

తే. మఱియు గంధర్వులన్ భీతి ♦ నెఱిఁ గనంగఁ
జేయఁజాలినవై యుండె; ♦ నాయదనున
మందరాంతరమున సుషు♦ప్తిం దగంగ
నొంది కుపితంబులగు మహా♦హులవిధమున. ౨౦½ 499

క. ఘనశయ్యఁ జాఁపఁగాఁబడి, కన నున్నతభీతి నొసఁగు♦కరముల రెండిం
టిని గాంచె; భూరిపర్వత, ఘనరాజిలు నాదశాస్యుఁ ♦ డా రావణుఁడున్. ౨౧½

క. పరిపూర్ణభుజంబులతో, నరుదుగఁ దగి సశిఖరద్వ♦యంబగు పెనుమం
దరపర్వతంబువలె భీ,కరుఁడై యొప్పారఁ గాంచెఁ ♦ గరువలిసుతుఁడున్. ౨౨

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ తచ్ఛయనంబున నిద్రవోవ నా
తని పెనునోటినుండి విస్ఫు♦తంబగు నూర్పులవిందు మద్యముం
గొనుటను వానిలోఁ గలియు♦కోమలదివ్యరసాలపుష్పవా
సనలను బొన్నతావులను ♦ జక్కనివౌ పొగడంపుఁదావులన్. ౨౩ 502

క. అరుదుగ మృష్టాన్నంబుల, పరిమళమును దివ్యమద్య♦పరిమళమును మం
దిరమును దానిం బూరిం,చు రీతిఁ గనఁబడుచు వెడలె ♦ సురుచిరమగుచున్.

క. ఘనముక్తామణిఖచితము, కనకమయమునైన యతని♦క్రమ్మకుట మా

* యక్షపన్నగగంధర్వదేవదానవరావిణా-అనియా.

తని కించుకయెడముగ నున్నను గాంతుల నీనుచుండె ♦ నైజప్రభలన్. ౨౪½
క. వరకుండలముల దానవ, వరువక్త్రము వెలయుచుండె; ♦ బలిసి వెడలుపై
సురుచిరమగు తద్వక్షం, బరుణంబగుచందనమున ♦ ననులిప్తంబై. ౨౫½ 505

చ. ఘనతరరత్నహారముల ♦ కాంతి వెలుంగఁ జెలంగుచుండె; నా
దనుజవరుండు క్షౌమము సి♦తంబును నొ వసనంబుఁ గట్టి ప
చ్చనిమృదులార్హ్యవస్త్రమును ♦ జానుగఁ బైనధరించి యొజ్జనై
కనులు చెలంగఁ జూడఁదగి ♦ క్రాలుచు నుండెను శయ్యపైఁ గడున్. ౨౭

ఆ. మినుపరాశిఁబోలి ♦ మిక్కిలి నల్లనై, యహివిధమున నూర్పు ♦ లమరుచుండ
శయ్యనుండె; నిట్లు ♦ చక్కనిసితశయ్యఁ, బవ్వళించి నిద్రఁ ♦ బరఁగుచుండ.
క. గంగాభవాని దివ్య, భంగజలాభ్యంతరమునఁ ♦ బవళించి సుషు
ప్తిం గనుకుంజరమట్లు చెలంగుచుఁ జూపట్టుచుండె ♦ లలితతనురుచిన్. ౨౮
క. కనకస్తంభచతుష్టయ, మున నలుప్రక్కలను దీప♦ములు తేజరిలం
గను దానిచేత మెఱయుచుఁ, దనయంగము లొప్పిచూడఁ ♦ దగియుండంగన్.
క. తనువున నాభరణంబులు, కనదుద్యద్దీప్తిమెఱయఁ♦గా మెఱపులవిం
డునుగూడిన మేఘమువలెఁ, గనుపట్టు మహాత్ము దనుజ♦కాంతు దశముఖున్.
తే. అతనిపాదతలంబుల♦యందు నున్న
భార్యలం గాంచె, నక్కపి♦వర్యుఁ డంత;
దనుజనాథునిగృహమున ♦ ఘనమనోజ్ఞ
కుండలంబులఁ దాలిచి ♦ కోమరుమిగుల. ౩౦ 511

చ. కలువలఁజేనిచందమునఁ ♦ గ్రాలుమొగంబులు ముద్దుగుల్క ను
జ్జ్వలమణిభూషణాళిదగ ♦ వాడనిపూవులహారముల్ గడున్
వెలయఁగ నొప్పు నద్దనుజ♦వీరునిపత్నులఁ గీశయూథపుం
డలరుచుఁ గాంచె; నంత నతఁ ♦ డాటలఁ బాటల నేర్పుమీఱఁగన్. ౩౧ 512

చ. దనుజునికౌఁగిలింతలను ♦ దన్మృదులాంకనివేశనంబులం
జనువున నొప్పి యాభరణ♦జాలముఁ దాల్చి పరుండియున్నచ
క్కనియబలాసమూహమును ♦ గాంచెను; నాతరుణీలలామ లో
య్యన నవరత్నసంఖచిత♦హాటకకుండలముల్ ఘనంబుగన్. ౩౨½ 513

తే. అంగదంబులు చెలఁగి క♦ర్ణాంతములను
నంటియుండంగఁ జూడనై ♦ యట సుషుప్తి
నొందుచుండంగఁ గాంచెను; ♦ జందురుని వి
ధమునఁ దగువారి రమ్యవ♦క్త్రములతోడ. ౩౩½ 514

క. వారలకుండలములతోఁ, జారుతరం బగువిమాన♦నత్తమ మదియుం
దారాగణయుక్తాభ్రం, బేరీతిగ వెలయునట్లు ♦ లెసఁగుచునుండెన్. ౩౪ 515

క. దనుజేంద్రునితనుమధ్యలు, మనసిజకేళులను మించు ♦ మద్యముఁ దమితీ
ఱను ద్రావి యలసి నిద్దురఁ, గని రాయాస్థలములందుఁ ♦ గడు బడలికలన్. ౩౫

సీ. ఉత్తమకాంత మ ♦ఱొక్క తె నాట్యవిశారద గావున ♦ సాంద్ర వాస
నాబలంబునఁ దనం ♦తన నిద్రయందును సంగహారం బను ♦ నట్టి యంగ
విక్షేపమున రుచి ♦ వెలయునంగంబుల నిడుకొని శయనించెఁ; ♦ గడుఁ బ్రియమగు
వీణెను గాఁగిట ♦ వింతగ నిడుకొని పవళించియున్నట్టి ♦ ప్రమద యొకతె

*తే. నదిని దేలుచు దైవయ ♦ త్నమునఁ దెప్ప
నంటి నాళము మూలము ♦ నాకుఁ గూడి
యున్నతామరతీఁగెయ ♦ ట్లొప్పియుండె;
నసితలోచన యొకతె తా ♦ నాదరమున. ౩౬ 517

క. తనకక్షయందు మడ్డుక, మను వాద్యము నుంచుకొనియె ♦ యందు సుషుప్తిం
గనుచున్ బ్రేమమునం జం,కను బాలు ధరించినట్టి ♦ కాంతవలెఁ దగెన్. ౩౭

చ. సురుచిరమైన యంగతతి ♦ శోభిలుచుండ ఘనస్తనంబులుం
గరము చెలంగ నొప్పునొక ♦ కామినియుం బటహంబుఁ బట్టియే
చిరతరసంగతుండయిన ♦ చెల్వునిఁ గట్టిగఁ గాఁగిలించుకొం
చురుమున మందునట్టు లట ♦ నొప్పుచునుండెఁ బరుండి యుండియున్. ౩౮

క. సరసిజపత్రేక్షణ యొక,తరుణియుఁ బ్రియతముని సమ్మ ♦ దంబునఁ గొని యొం
టరిపాటునఁ గాఁగిటఁ జే,ర్చురమునఁ గాముకినిబోలి ♦ శుభవంశంబున్. ౪౦

తే. కౌఁగిటంజేర్చుకొనియె ని ♦ కామనిద్ర
నొందియుండెను; నృత్తంబు ♦ నందు నేర్పు
గల మఱొక్క వధూమణి ♦ కమ్రతరవి
పంచికం బట్టుకొని నిదు ♦ రించుచుండి. ౪౧ 521

క. కాంతునితో నిదురించెడు, కాంతారత్నంబుఁ బోలి ♦ కనఁబడుచుండెన్;
వింతగ నొకమదలోచన, యెంతయుఁ బృథులంబులగుచు ♦ నెసఁగి పొడవులై.

ఆ. మృదులములును మఱియు ♦ హృదయప్రమోదదా
యకములునగు తనదు ♦ హస్తములను
మద్దెలను గ్రహించి ♦ నిద్దురపోయెను;
గందులేనిపోయ ♦ గమున నలరి. ౪౨ 523

క. తనుమధ్యమమునఁ జెలఁగెడు, వనితామణియోర్తు మిగుల ♦ వాదనమునఁ దా
ను వలసి మద్యమదంబునఁ, దనపణవము బాహుపార్శ్వ ♦ తలమున నొప్పన్.

* మహానదీప్రకీర్ణైవ నళినీపోత మాశ్రితా-అనిమూలము. నళినీ=సమూలనాళదళం పద్మజాలకం పోతం యదృచ్ఛయాగతం ప్లవ మాశ్రితవతీవ - అనివ్యాఖ్య. ఈయభిప్రాయమే పద్యమునఁ జెప్పఁబడినదని యెఱుంగఁదగు.

సీ. శయనించియుండెను; ♦ జక్కనియొకనారి యొకకరంబునఁబూన్కి ♦ నొక్కడిండి
మమునుగ్రహించుచు ♦ మఱియొకడిండిమమును రెండవకరంబు ♦ నను బ్రియమునఁ
గాఁగిలించుకొనుచుఁ ♦ గమ్రశయ్యఁబరుండితరుణుఁడౌ ప్రియునిని ♦ దనకుమారుఁ
గౌఁగిట నిడుకొన్న ♦ కాంతామణియుఁబోలెఁగనుపట్టుచుండెఁ; నొ ♦ క్కకమలాక్షి

తే. తమిని నాడంబర మనువా ♦ ద్యమును హస్త
యుగమునం గట్టిగాఁగొని ♦ యొక్క మొగని
మద్యమదమున వివశయై ♦ మహితశయ్యఁ
బవ్వళించెను రావణు ♦ పార్శ్వసీమ. ౮౫ 525

చ సలిలము నిండియున్నకల ♦ శంబును వేఱొకకాంత నిద్రచే
నలసినదాట బొరగిలు ♦ నట్లుగఁ బైఁ దగఁ ద్రోసికొన్నదై
లలితరసాళిచేఁ దగుజ ♦ లంబునఁ దానును గొంతదోఁగి యా
స్థలమునఁ బవ్వళించుచు వ ♦ సంతమునన్ జలసిక్తమాచు వ
న్నెలఁ దగుపూలహారమటు ♦ నీటుగఁ గన్పడుచుండె నయ్యెడన్. ౮౬ 526

క. సిద్ధరబలమున కోర్వక, ముద్దియ యొక్కత్తు హస్త ♦ మునఁ బాలిండ్లన్
దద్దయు బంగరుగిండుల, కుద్దియనందగినవాని ♦ నొక్క తెఱఁగునన్. ౮౭

తే. పట్టుకొని నిద్దురంజెందెఁ ♦ బద్మపత్త్ర
నయనములు పూర్ణశశిసమా ♦ ననము తనరు
వనిత యొకతుక మదమునఁ ♦ దనువుమఱచి
యట్టె వేఱొకసుశ్రోణి ♦ నాదరమున. ౮౮ 528

క. తనకౌఁగిట నిడుకొనుచున్, ఘననిద్రాపరతనుండెఁ; ♦ గాముకులను గా
మినులట్లు కొందఱుత్తమ, వనితలు బహుచిత్రములగు ♦ వాద్యములఁదమిన్.

క. స్తనముల నదుముచు నాలిం,గన మొనరిచికొనుచు సుప్తిఁ ♦ గాంచిరి; యాయం
గనలసమూహములోపల, ఘనమగు నేకాంతశయ్యఁ ♦ గడుఁ దమిమీఱన్.

తే. పవ్వళించిన రూపసం ♦ పన్నయైన
యొక్కవనితామతల్లి మం ♦ దోదరినటఁ
గాంచె హనుమంతుఁ; డాతన్వి ♦ యంచితమణి
ఖచితమౌక్తికభూషణా ♦ కలితయగుచు. ౯౧ 531

చ. తనతనుకాంతి నాభవన ♦ తల్లజమున్ వెలుఁగంగఁజేయుతే
వను గనుపట్టుచున్; గనక ♦ వర్ణము గౌరమునై నచాయయున్
దనువునఁ దోఁప రాక్షసవ ♦ తంసునకుం బ్రియయైనదాచుఁ జ
క్కనియవరోధనాయకతఁ ♦ గాంచి మనోహరరూప మొప్పఁగన్. ౯౨ 532

క. అందు శయనించి యొప్పెడు, మందోదరిఁ గాంచె నచట ♦ మరుదాత్మజుఁ డా

సుందరియుఁ జారుభూషణ, సందోహము వెలయ నున్న♦చందము గనుచున్.

తే. అప్రతిమబాహు వాతన్వి ♦ యతులరూప
సంపదను గాంచి యీమె భూ♦జాతయ యగు
ననుచు నూహించి మించెడు♦హర్షమునను
మనమునం దగునానంద♦మునఁ జెలంగె. ౫౩౪ 534

తే. చప్పటులఁ గొట్టెఁ దనదు పు♦చ్ఛంబు ముద్దు
పెట్టుకొనె సంతసంబున ♦ నట్టె సోలె
నాడెఁ బాడెను బరుగిడె ♦ నచటికంబ
ములను బ్రాఁకెను నైజచే♦ష్టలను జూపె. ౫౮౪ 535

పదియవ సర్గము సంపూర్ణము.

---

౧౧ - వ సర్గము.

మందోదరిని సీతగాదని హనుమ నిశ్చయించి పానభూమియందు వెదకుట.

క. జనకజయని మందోదరిఁ, దనమది నూహించినట్టి ♦ తగనిమనీషన్
హనుమయు నప్పుడె వదలుచు, మునుపటివలె శాంతచిత్త♦మునుదగఁ బొందెన్.

చ. ధరణిజఁ గూర్చి వేఱొకవి♦ధంబగు చింతను నంతఁ బొంది య
త్తరుణి రఘూత్తమున్ వదలి ♦ తద్దయు హాయిగ నిట్టు లిందు ని
ద్దురఁ గన దన్నముం దినదు ♦ తోరవు వేడ్క నలంకరింప ని
క్కరణిఁ దలంప దెట్టిదగుఁ♦గానిసురంగొన దాసపెంపునన్. ౨ 537

చ. తనపతికన్న వేఱొకని ♦ దాను బురందరునైనఁ గైకొనం
గను దలపోయ దా నృపతి♦కాంతుఁడు రాముఁడు నిర్జరాళిలోఁ
దనవరి వాఁడు లేఁడనుచుఁ ♦ దప్పక చెప్పఁగ నర్హుఁడౌఁగదా
కనుక మహీజగా దిది యొ♦కర్తుక యెవ్వతియో యగుంజుమీ. ౩ 538

క. అని తలఁచి పానభూమికిఁ, జని క్రమ్మరఁ జొచ్చెఁ బూని ♦ శ్వసనతనయుఁ డం
దును గొందఱంగనలు మా,రుని కేళుల నలసి యాటఁబ♦డుండిరి తమిచేన్. ౩౪

సీ. పాటలుపాడిన♦బడలికలను నటఁ బవ్వళించిరి; యాడి ♦ బడలికూరు
చుండిరి, మద్యము ♦ నొక్కమొగిం ద్రాగి యొడలెల్లమఱచియొ♦యుండి;రందు
మురజమృదంగముల్ ♦ వరవీణములు తలగడలుగాఁ గైకొని ♦ కడుబడలికఁ
బవళించియుండిరి ♦ పరమశయ్యలపైన శయనించి యుండిరి ♦ చానలిట్లు
తే. కొందఱుండిరి; తత్కపి♦కుంజరుఁ డట
రావణునిగాంచె నాతఁడు ♦ రమ్యభూష

---

* స్వాంత్రకృతిం కపీనామ్-అనియూ.

ణాళిఁ గై చేసికొని తమ♦హారిరూప
ములను నుతియించుకొనుభావ♦ములఁ దనరుచు. ౬॥ 540

క. గీతములకు నర్థము వి,ఖ్యాతిగఁ జెప్పుచును దేశ♦కాలంబులఁ దా
మే తెలిసి వానికిం దగు, రీతిని బల్కుచును బ్రియు వి♦రించియె యనుచున్.

క. వినుతించుచుఁ జెలువారెడు, వనితలవేవురనుగూడి ♦ బాహ్యారతములన్
మనమున కింపుగ బంధా, లినిజక్క రమించి బహుళ♦లీలాగతులన్. ౭॥ 542

తే. నిద్రపోవుచునుండె; నా ♦ నెలఁతలగుము
నడుమ దీర్ఘభుజుండు దా♦నవగణేంద్రుఁ
డైనపం క్తిగళుండు గో♦ష్ఠాంతరమునఁ
బొలుచు నావులలోనియా♦బోతురీతి. ౮॥ 543

క. వెలయుచునుండెను; నాచెలు,వలచేఁ బరివృతుఁడు దాన♦వపతి యవుడు కా
నల నాఁడుగజంబుల ని,మ్ములఁగూడిన గజపతివలెఁ ♦ బొలిచెన్ మిగులన్. ౯॥

క. హరిశార్దూలుఁడు దానవ,వరుఁడు మహాత్ముఁడునునైన ♦ వాసవరిపుమం
దిరమున వివిధపదార్థో,త్కరమునఁ దగుపానభూమిఁ ♦ గాంచెం గడఁకన్. ౧౦॥

ఆ. మహిషమృగవరాహ♦మాంసంబులను వేఱు
వేఱుభాగములను ♦ విస్తరింపఁ
బడినవాని నొగిని ♦ బానభూమిని గాంచెఁ
బ్లవగవరుఁడు సుగుణ♦భాస్వరుండు. ౧౨ 546

క. పెనుబంగరుపళ్లెరముల, వనచరపంచాస్యుఁ డర్థ♦భక్షితములుగాఁ
గనఁబడు కేకులఁ గోళ్లను, గనియెను నాభూమియందుఁ♦గడుఁబూన్కిమెయిన్.

సీ. వాయుపుత్త్రుండు సౌ♦వర్చలలవణంబు దధియును జేర్చి త♦ద్దయును నేర్పు
గాఁ బక్వమును జేయఁ♦గాఁ బడియున్నట్టి పందిమాంసంబును ♦ బక్షిజాతి
యందు నొప్పారెడు♦నట్టి వార్ధ్రాణసములమాంసమును, నెమి♦ళులపలలము
శల్యావహ్వయములమాం♦సములను జింకలపలలంబుఁగాంచెను;♦బలువిధములఁ
బక్వమ్ములుగఁ జేయఁ♦బడిన కక్కరపతత్త్రుల మాంసముల్లై యి♦మ్ములవగంబు
ఆ. తినఁగ మిగిలినట్టి♦ఘనచకోరపుమాంస,ములను, నేకశల్య♦ములపలలముఁ
బక్వమైనమహిష♦పలలము ఛాగమాం,సమును, లేహ్యములన♦చటఁ గనుఁగొనె.

క. పలువిధములఁ దగి త్రాగం,గలయట్టిపదార్థములను, ♦ గమ్రతరములున్
బలువిధములు నగుభోజ్యం,బులఁ గాంచెను వేడ్క వాయు♦పుత్త్రుం డందున్.

తే. శర్కరయు ద్రాక్షమొదలగు♦సరసవస్తు
వులను బులుసును లవణాది♦లలితవస్తు

వులను జేర్చిన[1]పాడబ♦ములను వివిధ
భక్ష్యములఁ గాంచె నాతఁ డ♦పానభూమి. ౧౬ 550

క. హారంబుల నూపురకే,యూరముల నమూల్యములయి ♦ యొప్పినవానిన్
జారుతరము లపవిద్ధము,లై రహిఁ దగువానిఁ గాంచె ♦ ననిలజుఁ డందున్. ౧౭

తే. పానభాజనములనుండి ♦ పాఱ వేయఁ,బడినఫలములు గల్గి పు♦ష్పములు చల్లఁ
బడినవై యున్నయట్టి య♦పానభూమి, కాంతిసంపద యెంతయుఁ♦గల్గియొప్పె.

తే. మిగుల దృఢముగ నందందు ♦ బిగియఁగట్టఁ
బడినసంధులు గల్గిన♦పరశయనము
లాసనంబులు కనకర♦త్నాంచితంబు
[2]లగుట విగతాగ్నులై యుండు♦నట్టు లుండె. ౧౯ 553

సీ. పలువిధంబులగుచుఁ ♦ బలు తెఱంగులఁ బక్వములుగఁ జేయంబడి♦లలితములగు
సంస్కారములచేత ♦ సంస్కరింపంబడి పాకనిపుణతచేఁ ♦ బరఁగు[3]సూదు
లెలమిఁ బక్వము చేయ♦నింపుగులుకుచుఁ బానభూమి వేర్వేఱుగఁ♦బొలుచుచున్న
పలలంబులను, మఱి♦బహుభంగులయి సుధ మథియించునప్పుడు ♦ మహితరీతి
జనియించి తేటగాఁ ♦ గనుపట్టు మద్యంబులను, శర్కరను, మధు♦వునను,బుష్ప
ముల తేనెతోఁ, ఫలం♦బులను జేయంబడునాసవంబులను, సు♦వాసనలకుఁ
గా వేయఁబడువస్తు♦గణచూర్ణములను, నాపావని గాంచెను; ♦ బహువిధముల
నందు వేయంబడి♦నట్టి[4]హారంబుల, స్ఫాటికరాజత♦పాత్రములను

ఆ. స్వర్ణకృతములగుచు ♦ బహుతరాకృతులచే
నలరుపాత్రములను ♦ వెలయుచుండెఁ
బానభూమి యద్ది; ♦ భర్మరూప్యకృతంబు
లైనపాత్రవితతు♦లందుఁ గనఁక. ౨౩ 554

క. పరిపూర్ణముగా నునుపం, గరమనురాగమునఁ జూడఁ♦గాఁదగుమేలౌ
సురఁగాంచె నందు మారుతి;, హిరణ్యమణిపాత్రములను ♦ నింపినసురయున్.

క. శ్వేతాంచత్పాత్రంబుల, నాతతముగ నింపియున్న ♦ యాసవము తగన్
భూతలమున నటు నొప్పఁగ, వాతాత్మజుఁ డాదరమునఁ ♦ బరికించె ధృతిన్.

తే. సగము మద్యముఁ ద్రావంగ ♦ సర్వముఁ దమిఁ
ద్రావఁగా, నించుకేనియుఁ ♦ ద్రాగకుండఁ
గాఁ గనంబడుభాజన♦గణము నందు
నందుఁ బావని కాంచెఁ బ్రి♦యంబుమీఱ. ౨౬ 557

---

1 పాడబము లనఁగా శర్కరాదివస్తువులతోఁ జేయఁబడిన భక్ష్యవిశేషములని యర్థము. 2 ఏహ్నాం ప్రదీప్తేవోపలక్ష్యతే-అనిమూలము. 3 సూదులు=వంటవాండ్రు. 4 మాల్యైశ్చ బహుసంస్థితైః-అనిమూలము.

క. ఒకచోఁ బలుభక్ష్యంబుల, నొకచో వేర్వేఱుగాఁగ ♦ ననుపంబడుచున్
బ్రకటములగు మద్యంబుల, నొకచోఁ దిన మిగిలియున్న ♦ యోగిరమందున్.

క. ఒకచో విఱిగినగిండుల, నొకచో నాందోళితముగ ♦ నొప్పుఘటగణం
బొకచోట నమూల్యములై, యకలంకముగాఁగ నొప్పు ♦ నంబుఫలములున్.

క. కనఁబడియె; స్త్రీలశయనా,సనములు పలుభంగులగుచుఁ ♦ జక్కఁగ వెలయున్
వనితామణులు పరస్పర,మును నాశ్లేషణములొప్ప ♦ మునుకొని నిద్రన్. ౨౯

ఆ. అందుఁ బవ్వళించి ♦ యలరుచుండఁగఁ గాంచెఁ
గపివరుండు; మఱియుఁ ♦ గాంత యొకతె
నిద్రపోవుచుండ ♦ నిద్రావశంబునఁ
గానకయె తనంశు ♦ కము మఱొకతె ౨౯౹ 561

క. ధరియించి పవ్వళింపఁగ, వపుసం గన్గొనుచుఁ దిరిగె; ♦ వాయుజుఁ డపుడా
తరుణుల నిట్టూర్పులదా, మరుత్తు సోఁకంగ వారి ♦ మాల్యవసనముల్. ౩౦౹

క. మలయానిలుస్పర్శంబున, వలె మెల్లనఁ గదలుచుండెఁ; ♦ బానధరణి శీ
తలచందనమ్ము మధురం,బులయిన మద్యములు మాల్య ♦ ములు వివిధంబుల్.

సీ. వివిధధూపంబులు ♦ వివిధరసాదులు స్నానమునకు నగు ♦ చందనమ్ము
చికురంబులకు వేయు ♦ సిద్ధధూపంబులు, నలరంగ నందలి ♦ యనిలుఁ డట్టె
వీచుచుండెను; దాన ♦ విమలసత్పరిమళములు ఘ్రాణతర్పణ ♦ ములుగ నందుఁ
జక్కఁగా వ్యాపించె; ♦ సరసిజాక్షులు పుష్పకమునందుఁ గొందఱు ♦ కర్బురాంగ
తే. నలు సితచ్ఛాయలొప్పఁ గొం ♦ దఱును, శ్యామ
వర్ణములఁ బోల్చి కొందఱు ♦ వామనేత్ర
లసితకాంతులు కొందఱు ♦ నమలభర్మ
వర్ణములఁ బోల్చి నిద్రను ♦ బరఁగి రపుడు. ౩౧ 564

క. తరుణులు వారలు నిద్రా,భరమున మన్మథుని కేళి ♦ వలనఁ గలుగుని
ర్భరకష్టంబున నుండుటఁ, బరికింపఁగ వారియవయ ♦ వంబులు రాత్రిన్. ౩౧౹

ఆ. ముడుచుకొనిన పద్మ ♦ ముల తీఁగలట్టులు, చెలఁగుచుండె; నంత ♦ లలితతేజ
మలర వెలయుపవను ♦ నాత్మజుఁడిట్లు స,ర్వంబు వదల కతని ♦ భవన మెల్ల.

క. కలయంజూచెను; నతనికి, నిలాత్మజయుఁ గానరాక ♦ యేయుండెను; నా
లలనల నపు డాహానుమయుఁ, గలయంగన్గొనుచుఁ బరుని ♦ కాంతల నచటన్.

క. కనుటన్ ధర్మము లోపిం,చునె యనుభయమునను వారిఁ ♦ జూడందగునో
కనరాదో యనెడుసంశయ,మునను మదిం జింతమిగులఁ ♦ బూనెం దనలోన్.

ఆ. పరునిరాణివాన ♦ మరసితి నందున్న, తరుణులను సుషుప్తిఁ ♦ దగిలియున్న
వారిఁ గాంచినాఁడ ♦ నీరీతి రాతిరి, ధర్మలోపము నిది ♦ తలఁప నాకు. ౩౨౹

క. కలిగించు; నెప్పుడైన నొ,రుల భార్యలఁ జూడవలయు ♦ రూఢిఁగ నని వా
రలవిషయమై మనత్కులఁ, జలింపఁ జేసినది లేదు ♦ క్షణమాత్రంబున్. ౩౮

చ. పరవనితామణీతతుల ♦ బాగుగఁ గాంచితి నిద్దియొప్పునే
పరమతులాదరింతురె, కృ♦పాపరతంత్రుల కిద్ది న్యాయమై
పరఁగునె యంచు నెంచె; నిటు♦భవ్యయశంబునఁ బొల్చినట్టి యా
మరుదధినాథనందనుని ♦ మానితచిత్తము సుప్రసన్నమై. ౩౯ 571

చ. చలనము లేక కృత్యమును ♦ జానుగఁ జేయఁగనొప్పియుంట ని
మ్ముల నిటు చింతదోఁచె; నిట ♦ ముగ్ధలు రావణుపత్ను లెల్ల వి
చ్చలవిడి వేఱుపూరుషుల♦జాడ కనంబడదన్న నమ్మికం
గలవిలపాటు లేకయె సు♦ఖంబుగ నిద్దురఁ బూనియుండఁగన్. ౪౦ 572

క. కనినాఁడ లెన్నగానై, నను మన్మథవికృతి నామ♦నంబున సుంతై
నను గల్గ లేదుగా కా,వున శుభ మశుభంబుఁ జేయఁ ♦ బూనినయెడలన్. ౪౧

* తే. ఇంద్రియములకు మనసె యా♦హేతువట్టి
మనము చలనంబు నొందక♦యె నిలిచి యిపు
డున్నయది నాకు; నీకాంత♦లున్నచోటు
వదలి వేఱొకచో రఘు♦వరుని సతిని. ౪౨ 574

క. కనుఁగొన శక్యం బెటులగు?, వనితలయం దెపుడుగాని ♦ వనితలు చూడం
గనఁబడుదురు కావున సీ,తను వెదకఁగ నిందె నాకుఁ ♦ దగుఁ జక్కంగన్.

క. ఏజంతు వెట్టిజాతికిఁ, దాఁ జేరునొ యందె దానిఁ ♦ దగ వెదకఁగఁ బం
కేజవిలోచన వెదకం,గాఁ జనునే లేళ్లయందుఁ ♦ గననగునె యటన్. ౪౪

క. పరిశుద్ధచిత్తమున నే, నరసితి శుద్ధాంతమెల్ల ♦ నవనిజయో నా
వరదృష్టిఁ దగులకున్నది, పరికించెద నింక ననుచు ♦ వాయుజుఁడంతన్. ౪౫

క. తనశౌర్యమెల్లఁ గన్పడఁ,గ నటన్ గంధర్వదేవ♦కన్యల నురగాం
గనలన్ గనియెను సీతను, గనఁజాలండయ్యె నందుఁ ♦ గరము వెదకియున్.

క. వీరుండగునాతం డిటు, ధారణిసుతఁ గానకచటఁ ♦ దగు నుత్తమకాం
తారత్నంబుల నితరుల, వారిజనేత్రలను గాంచి ♦ వారలయందున్. ౪౭ 579

చ. వెనుకకు నేగుదెంచి తన♦విక్రమమెల్లఁ గలంగఁ దాను నె
మ్మనమునఁ జింతఁబొంది పరి♦మార్గణదక్షతఁ బూని యత్నముం
గొని యలపానభూమి విడి ♦ క్రూరమహాసురకాంతలుండుతా
వున వెదకంగఁబూనె మదిఁ ♦ బొల్చెడుకౌతుకసంపదున్నతిన్. ౪౮ 580

పదునొకండవ సర్గము సంపూర్ణము.

---

* మనోహి హేతు స్సర్వేషా మింద్రియాణాం ప్రవర్తనే-అనిమూలము.

౧౨ - వ సర్గము.

సీతఁ గానక హనుమంతుఁడు విచారించి మరల నంతఃపురమున వెదకుట.

చ. హనుమయు జానకిం గనఁగ ♦ నాకృతిఁ బూని సురేంద్రశత్రునా
దనుజునిగేహమధ్యమగ♦తంబులుగాఁ దనరారుచిత్రగే
హనిచయముల్ లతాగృహము ♦ లల్లె నిశాగృహముల్ కనంగ ద
ర్శనమున నేత్రపర్వము నొ♦సంగెడుసీతను గాన కంతటన్. ౧ 581

క. జానకి రఘునందనుసతి, నేనెంతయుఁ బూని వెదక ♦ నేతెంచితి నీ
దానవుపురమున వెదకితి, నైనను గనరా దదేమొ ♦ యని తనలోనన్. ౧౪

తే. ఎంతవెదకినఁ గనఁజాల ♦ నింతిఁ గాన
నిజముగాఁ జచ్చియుండు నా♦నిర్జరులకు
నైనఁ జొరరానితావున ♦ దానవేంద్రుఁ
డునుపఁగా నుండునా దుఃఖ♦మొంది కుంది. ౨ 583

క. జనకజపాతివ్రత్యం, బనునగ్ర్యం బగుచుఁ బూజ్య♦మగుమార్గమునం
దనిశము తత్పరయగుఁ గా,వున నిందితకర్ముఁ జేచుఁ ♦ బోలుచుదనుజుఁడున్.

క. తనుఁ బట్టి చలముమీఱఁగ, సునిశితఖడ్గమున నఱకఁ ♦ జూర్ణితయై చ
చ్చెను గాఁబోలును గాన నె, కనఁబడకున్నయ ద దెన్ని♦గతులవెదకినన్;. 3

సీ. జనకేశ్వరునిప్రియ♦తనయ, వికారావయవులు, వివర్ణసు♦లు వికృతంపు
వేషులు, పొడవులై ♦వికృతములై నయాస్యంబులు, వికృతన♦యనము లలరఁ
గనఁబడురావణు♦వనితలఁ గని భయంబునఁ జచ్చియుండును; ♦ జనకతనయఁ
గానక వైరిపై ♦ గాఢపౌరుషమును నెఱపక, కపులతో ♦ నేను గాల

తే. మును జరించుటలోఁబుచ్చి ♦ వనచరేంద్రు
కడకు నిప్పుడు పోవంగఁ♦గాదు, పోదు
నేని బలవంతుఁడై వాన♦రేంద్రుఁడైన
యినజు నతితీక్ష్ణదండనం♦బును గనుదును. ౪ 586

క. దనుజేంద్రునంతిపురమును, గనినాఁడను వానిపత్ని♦గణములనెల్లం
గనినాఁడ సాధ్వి జనకజఁ, గనఁజాలను నాశ్రమంబు ♦ కడువృథయయ్యెన్.

చ. జనకజఁ గాన కేనటకుఁ ♦ జయ్యనఁబోయిన నన్నుఁజూచి యా
వనచరులెల్లఁ గూడుకొని ♦ ప్రశ్నము దేమొనరింతు; రోయిపా
వని! యటకేగి యేపనిని ♦ బాగుగఁ జేసితి వద్దిచెప్పు మా
కని యడుగంగ జానకిని ♦ నచ్చటఁ గాననినేను వారికే
మని తగునుత్తరంబిడుదు ♦ నచ్చటికేగక యుండెదయుండినన్. ౬ 588

క. కనిపెట్టియుండి వారామిని నెంచి కపీంద్రులెల్ల ♦ మిక్కిలికష్టం

బున దీక్షఁబూని చత్తురు, ననుఁబంపి మదీయవర్త♦నంబుఁ బొగడుచున్. ౮

సీ. అదెవచ్చె నిదెవచ్చె ♦ నని ముచ్చటించెడు వృద్ధుఁడౌ భల్లూక♦విభుఁడువానిఁ
బురికొల్పునా వాలి♦పుత్త్రుండు తక్కిన వానరు లటకేగి ♦ వచ్చినట్టి
నన్ను నేమేమినిం♦దావాక్యముల నొవ్వఁ జేయుదురో; మఱి♦చిత్తమునను
గల్గునుత్సాహమే ♦ కలుములకెల్లను మూలమహా సద్గియే ♦ ముఖ్యసుఖము

తే. తగినయుత్సాహమే కార్య♦తతుల నెప్డు
నడపుచుండును నదిలేక ♦ నడవ దెద్ది
ప్రాణి యేపనిఁజేయునో ♦ పరఁగ దాని
సఫలముగఁ జేయుచుండు ను♦త్సాహ మెపుడు. ౧౦౯ 590

చ. కనుకనె నేను దానిఁ గడఁ♦కన్ మనమందున నాశ్రయించి సీ
తను వెదకంగ యత్నమును ♦ దప్పక చేసెద నింకనున్; మహా
దనుజుఁడు వీఁడు దర్పమునఁ ♦ దద్దయు నొప్పినవాఁడె యైననీ
తనిపరిపాలనంబున ని♦తాంతము నొప్పెడునన్ని భాగముల్. ౧౧౦ 591

[1]క. కలయన్ వెదకెదఁ బానస్థలముల, సుమమందిరములఁ; ♦ జతురక్రీడా
విలసద్గృహములఁ జిత్రస్థలముల నిష్కుటగణంబుఁ ♦ దగినవిధమునన్. ౧౧౧

తే. వెదకినాఁడను బురమున ♦ వెలయువీథు
లను విమానంబులను జూచి♦తిని ప్రయత్న
మాని యట్లైన మరల స♦వ్వాని నెల్ల
వెదకెదనటంచుఁ జింతించి ♦ విసుఁగుమాని. ౧౧౩ 593

సీ. ధరణిసద్మములఁజై♦త్యగృహంబులను,గృహంబులకుఁ జేరువగఁ గ్రీ♦డలకుఁదగిన
యట్లు నిర్మించిన♦యట్టిగృహంబుల, వెదకుచు నాకపి♦వీరుఁ డచటి
యున్నతస్థలముల ♦ నొయ్యన నెక్కుచుఁ, గ్రిందికి దుముకుచుఁ♦గేళిమెఱయఁ
గా నిల్చి చూచుచుఁ,♦గడువడిఁబోవుచు ద్వారముల్ తెఱచుచుఁ♦దలుపులఁబడఁ

తే. ద్రోయుచు, గృహాంతరములలోఁ ♦ దూఱుచుఁ గడు
వడిగ వెలుపలఁ జేరుచుఁ ♦ [2]బుడమిలోని
యింట్లలోనికిఁ దిగుచుఁ బై ♦ కేగుదెంచు
చును, సమస్తస్థలంబులఁ ♦ గనియె నిట్లు. ౧౧౪ 594

[3]క. దనుజేంద్రు నియంత్రపుర,మున నాల్గంగుళములైన ♦ మునుకొని కపిత్రొ
క్కనిచోటు కానరాక,య్యెను బ్రాకారంబునడుమ ♦ నెనఁగుస్థలములన్. ౧౧౫

1 తథాపుష్పగృహాణిచ-అనిమా. 2 ప్రపతన్ నిష్పతం శ్చాపి-అనిమా. బిలగృహాదీని నీచ స్థానాని ప్రథమ మధిరుహ్య తత స్సముద్గచ్ఛన్-అనివ్యాఖ్య. 3 చతురంగుళమాత్రోఽపి నావకాశ స్సవిద్యతే-అనిమా.

ఆ. చైత్యవేదికలను ♦ జారుదీర్ఘికలను .
బుష్కరముల నతఁడు ♦ పూనికఁ జూచె;
మఱియు నందుఁ గనియె ♦ మారుతసూనుండు
బహువిధవికృతలగు♦వనితలఁ గని. ౧౮ 598

క. వారలలో జనకసుతన్, శ్రీరామునిసాధ్వి లేమిఁ ♦ జింతిల్లెను; నీ
ధారణి సౌందర్యంబున, నేరమణిని బోల్పరాక ♦ యెసఁగెడువారిన్. ౧౯

క. సురుచిరనేత్రల విద్యా, ధరకాంతలఁ గనియెఁగాని ♦ ధరణీజాతన్
బరికింపఁజాలఁడయ్యెన్;, మరుత్సుతుఁడు శ్రోణిభార ♦ మందగ మనలన్. ౨౦

తే. పూర్ణచంద్రాస్యలం గాంచె ♦ భుజగకన్య
లను సుమధ్యమయైనసీ♦తను గనంగఁ
జాలఁడయ్యెను; దానవే♦శ్వరుఁడు బలిమి
దెచ్చి చెఱనుంచినఫణుల ♦ తెఱవలఁ గనె. ౨౧ 599

క. జనకజమాత్రము గనఁడ,య్యెను; దీర్ఘభుజుండు మారు♦తేంద్రాత్మజుఁ డా
తనుమధ్య సీతఁగానక, మనమున దుఃఖించె నితర♦మహిళలఁ గనుచున్. ౨౩

క. వనచరనాథులయత్నం, బును స్వోదధిలంఘనంబుఁ ♦ బోలఁగ వ్యర్థం
బు నగుటఁ దలంచి మరలన్, ఘనచింతాకులతఁబొందెఁ♦గరువలిసుతుఁడున్.

తే. అవ్విమానంబు దిగి మనం ♦ బధికచింత
నొంది కలవిలపాటొంద ♦ నొక్కరీతిఁ
గా మనంబునఁ దలపోయఁ ♦ గడఁగె నేవి
ధమున జనకజఁ గానంగఁ ♦ దగునటంచు. ౨౫ 602

పంద్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౩ - వ సర్గము.

హనుమంతుఁ డశోకప్రాకారము నెక్కి బహువిధంబులఁ జింతించుట.

తే. అటువిమానంబునుండి యా♦హారివ రేణ్యుఁ
డింద్రనీలమయంబయి ♦ యెసఁగుచున్న
యట్టిప్రాకారమును జేరి ♦ యంబుదాంత
రమున విద్యుత్తురీతి వే♦గమును గాంచి. ౧ 603

చ. తనరుచునుండె; రావణుని ♦ ధామమునుండియె సాలమొంది యం
దును రఘురామపత్ని ఘన♦తోయరుహాక్షిని గాన కాత్మలో
నన తలపోయఁజొచ్చె రఘు♦నాథునకుం బ్రియమాచరింప లం
కను బలుమాఱు వే తిరిగి ♦ కాంచితి నెందును నెంతచూచినన్. ౨ 604

చ. ధరణిజ శోభనాంగి యిలఁ ♦ దద్దయు నొప్పెడుసీత గానరా;
దరసితిఁ బల్వలంబులను ♦ నల్పసరిత్తతులన్ స్రవంతులన్
సరసుల సత్తటాకములఁ ♦ జాల ననూపవనాంతసీమలన్
[1]ఘోరఁదగనట్టికొండలను ♦ జూచితిఁ బల్మఱుఁ బెక్కుతావులన్. ౪ 605

క. ఇక్కడిధరణిని వెదకితి, నెక్కడనేఁ గానరా ద♦హీనగుణములన్
బెక్కుగతులచే ఖ్యాతికి, నెక్కినదష్ట్రావుత్రి సీత ♦ యేలొకొ తెలియన్. ౫

తే. గృధ్రరాజైనసంపాతి ♦ కీర్తిశాలి, పలికె నిందున్నయది రాము♦పత్ని యనుచు
నతనివాక్యంబుచొప్పున ♦ నరసినాఁడఁ, గాని జానకి నాకిటఁ ♦ గానరాదు. ౬

సీ. దివ్యమైనట్టి వి♦దేహదేశంబున నిర్మలాచారులై ♦ నెగడురాజు
లుండెడుమిథిలయం♦దుదుతరకర్మనిరతుఁడైన జనకరా♦జతనయయయి
తా నయోనిజగ ను♦త్పత్తిని గాంచిన సీతయు నతిదుష్ట♦శీలుఁడైన
రావణుతోడ మి♦త్రతనుబాటించునా ? యట్లలచేయు ?; నా♦యసురుఁ డామెఁ

తే. దీసికొని వేగ యెగిరి యే♦తెంచునపుడు
రామబాణాళి స్మృతిగోచ♦రంబుగాఁగ
భయము చెందెడుతఱి మధ్య♦భాగమందుఁ
బాతమును గాంచెనేమొ యా♦పరమసాధ్వి. ౭ 608

చ. దనుజుఁడు సిద్ధసేవ్యమయి ♦ దారుణమై తగునభ్రమార్గమం
దు నెలఁతఁదీసికొంచుఁ జనఁ ♦ దోయరుహాక్షి [2]సుసాధ్వి సంభ్రమం
గని హృదయంబు భీతిఁ గనఁ♦గా నచటం బడియుండునంచు నా
మనమునఁ దోఁచెడున్; దనుజ♦మండనుఁ డామెను బూన్కిమీఱఁగన్. ౮

చ. ధరఁ బడకుండఁ బట్టుకొని ♦ తాఁ జనువేళ విశాలనేత్ర యా
ధరణిజవానిదోస్తతిని♦తాంతనుదుస్సహపీడచేత ని
ర్భరదనుజోరువేగమునఁ ♦ బ్రాణములన్ విడనాడియుండు నె
వ్వరునను నోర్వరామినని ♦ భావమునందుఁ దలంతుఁ జక్కఁగన్. ౯ 610

క. జలనిధిదాపుగ నంబర,తలమున రావణుఁడు పోవ ♦ ధరణిజ భీతిం
గలఁగుచు వ్రేలాడుచు నా, జలనిధిఁ బడియుండునేమొ ♦ సత్యము దూలన్.

క. కట్టా! [3]తుచ్ఛనురారియు, నెట్టన బలవంతపెట్ట ♦ నిర్మలశీలం
బట్టి తగం గాపాడఁగఁ, బట్టినతనపట్టువిడని♦వనితామణిపై. ౧౧ 612

చ ఘనమగుకోపమూని తనుఁ ♦ గావఁగ బంధువొకండు లేమి వే
దనలఁ గలంగి దీనయగు♦తన్వి గుటుక్కన మ్రింగినాఁడొ; లే

---

1 దుర్గాశ్చ ధరణీధరాః-అనిమూలము. 2 మన్యే పతిత మార్యాయాః-అనిమూలము. ఆర్యా శబ్దార్థమే యిట సుసాధ్వి యనుపదము తెలుపును. 3 అహో క్షుద్రేణవానేన-అనిమూలము.

క నెలఁతలందు మిన్నయగు ♦ క్ష్మాసుతఁ గాంచి సురారిపత్నులె
ల్లను నతిదుష్టభావలయి ♦ [1]లాలితశీలను దుష్టభావసూ
న్యను నసితేక్షణన్ దినిరొ ♦ యాసురకృత్యము వెల్లడిల్లఁగన్. ౧౨ 613

క. పరిపూర్ణచంద్రతుల్యము, సరసిజపత్త్రేక్షణంబు ♦ చారుతరమునై
పరఁగురఘురామువక్త్రము, నిరతము దలపోయుచున్ వి♦నిర్మలమతియై. ౧౩

తే. కృపణయయి సీత ప్రాణముల్ ♦ కెరలి విడిచె
నో, మహీజాత య♦యోధ్యమహాత్మ
రామ, యోలక్ష్మణా, సిరుల్ ♦ రమణఁ గులుకు
నో యయోధ్యాపురంబ, య♦యోధ్య ! యటంచు. ౧౪ 615

క. పలుమఱుతలఁచుచు దీనతఁ, బలవించుచు దిక్కులేక ♦ వాసెనొ తనువున్;
లలన, యొకవేళ రావణు, నిలయంబున దుర్గమ మగు♦నెలవున నొకచోన్.

[2]తే. దాఁపఁగాఁబడి పంజర♦స్థమగుశారి
కవలెఁ బలవించుచుండును; ♦ క్ష్మాసుతయయి
జనకపుత్త్రికయయి మహా♦సత్త్వశాలి
యైన రామునిపత్నియై ♦ యశముఁ గాంచి. ౧౬ 617

క. తనుమధ్యయగుచు నలరెడు, వనితామణి యుత్పలాక్షి ♦ వాసవరిపుఁడే
మనినను లోఁబడునే? చిం,తను దీనిం బూననేల! ♦ త్వర నరిగి తగన్. ౧౭

[3]చ. జరిగినవార్తనెల్ల రఘు♦సత్తముచెంతను జెప్పఁగూడదా
కరము విచారమేలయనఁ ♦ గాంతపయిం దమిగల్గురామభూ
వరునకు దాఁపఁగాఁబడెనొ ♦ వార్ధిని దాఁ బడి చచ్చెనో, మహా
విరహముచేతఁ దాళకయె ♦ వే మృతినొందెనొ యీవిధంబులన్. ౧౮ 619

క. జనకజగుఱించి చెప్పం, జన; దాసరసీరుహాక్షి ♦ సాధ్వి యొచటనుం
గనఁబడలేదన మృత్యువుఁ, గనునాతఁడు గాన దోష♦కలితుఁడ నగుదున్.

తే. చెప్పకున్నను స్వామివం♦చించినట్టి
దోష మొందును గనుఁగానఁ ♦ దోఁచదేమి
చేయవలయునొ, దీనిని ♦ జిత్తమందుఁ
[4]దలఁపఁగ విరుద్ధముగ నిప్పి ♦ వెలయుఁగాదె. ౧౯ 621

క. అనుచుం జింతించెను; బా, వని మఱియు నిదిట్టులుండ ♦ బాగుగ నిపుడే
పనిఁ జేయఁదగును, జేయం, గను సిద్ధింపొందు నెద్ది ♦ కడువేగముగన్. ౨౦

---

1 అసితేక్షణా. అదుష్టా దుష్టభావాభిః-అనిమాలము. 2 జనకస్యసుతా సీతా రామపత్నీ సుమధ్యమా, కథ ముత్పలపత్త్రాక్షీ-అనిమా. 3 ఇందలి ప్రథమపాదము వ్యాఖ్యార్థమును బ్రతిపాదించును. 4 విషమం ప్రతిభాతి మే-అనిమా.

క. అనుసీపకుము గూాతిచి, తనమది యోాజించె నిట్లు; ♦ ధరణీజాతం
గనకయె వనచరపతిప, త్తనమునకుం బోదునేని ♦ తగనటు నాకుᳺ. ౨౦

తే. కలుగుపురుషార్థ మెయ్యది? ♦ కష్టసాధ్య
మైన జలనిధిలంఘన ♦ మసురనగర
మును బ్రవేశించుటయు, దితి♦తనయులఁ దగఁ
గనుటయును నివ్వి వ్యర్థముల్ ♦ గావె తలఁప. ౨౧ 624

చ. పురమున కేగినంతఁ గపి♦పుంగవుఁ డేత్తెఱి నన్నుఁజూచి యే
వరుసఁగ మాటలాడునొకొ ♦ వానరులందఱు నన్నుఁగాంచి యా
తురత నదేమి పల్కుదురొ ♦ తోయరుహాననఁ జూచిరాని నᳺ
[1]వరమతులైన రాఘవులు ♦ పల్కుదురో యెటు; తోఁపదేమియుᳺ. ౨౨

మ. చని కాకుత్స్థుని రాముఁ గాంచి యెచటᳺ ♦ సాధ్వీం గనంజాలకే
నినుఁజూడం జనుదెంచినాఁడ ననుచుᳺ ♦ నేనెంతయోాయప్రియం
బునుబల్కᳺ వినునాడుఁ బ్రాణముల; నా♦భూపుత్రినింగూర్చి [2]యిం
తనిభాషింపఁగరాక తీక్ష్ణమయి యా♦త్యంతంబు క్రూరంబునై. ౨౩ 626

తే. పరుషమై యింద్రియాళితా♦పకర మధిక
దారుణంబును నయినమ♦ద్దత్తవాక్య
మును వినుచుఁ బ్రాణములఁ బాయు; ♦ ఘనుఁడు రాముఁ
డిట్లు కష్టంబునొంది తా ♦ మృతిని గనఁగ. ౨౪ 627

క. మనమున నెంచినఁ గని యా,తనియందు భృశానురక్తిఁ ♦ దగ మేధయు నొ
ప్పనెగడులక్ష్మణుఁ డుండఁడు;, తనసోదరులిట్లు పంచ♦తను బ్రాపింపᳺ. ౨౫

చ. విని భరతుండు మృత్యువును ♦ వేగము పొందఁగలండు, మృత్యువాం
దినభరతుం గనుంగొనుచు ♦ దీనత లక్ష్మణుసోదరుండు చ
య్యన మృతినొందఁగాఁగలఁ డ;♦హార్యతరంబగుకష్టమొంది స
త్తనయులు మృత్యువుం గనఁగఁ ♦ దల్లులు ముప్వురు దుఃఖమగ్నమై. ౨౬

చ. పరమపదంబు చేరుట ధ్రు♦వంబు; రఘూత్తముఁ డిట్లు చావఁగా
నిరతము [3]దాఁ గృతజ్ఞుఁడయి ♦ నిత్యము సత్యరతుండునైన వా
నరపతినూర్యనందనుఁడు ♦ నైజనువాక్యము తప్పిపోయెనం
చు గుతరతాపమొంది కను♦నొయ్యన మృత్యువు రామునెంచుచుᳺ. ౨౭

చ. పెనిమిటి మృత్యువుంగనఁగ ♦ వేదనఁ గుందుచు భర్తృశోక మొ
య్యనఁ దనునొంప దీనయయి ♦ యార్తినిబొంది విమోదయాచుఁ జ

1 తౌవా దశరథాత్మజౌ-అనిమూ. 2 పరుషం దారుణం క్రూరం తీక్ష్ణ మింద్రియతాపనం-అనిమూ. 3 కృతజ్ఞ స్సత్యసంధశ్చ సుగ్రీవః ప్లవగాధిపః-అనిమూ.

య్యున రుసు యంతమొందుఁ; బతి ♦ యంతము నొందినదాననే మనం
బున భృశపీడనొంది వగఁ ♦ బూని కృశించుచు నున్నతారయుఁ౯. ౩౦ 631

క. వనచరనాథుఁడు మృతినిం, గనఁగాఁ దాఁ జావఁగలదు; ♦ కడుఁ బ్రేమను ద
గ్గనుఁడలిదండ్రులచావును, బినతండ్రివినాశనంబు ♦ వే తనునొంపఁ౯. ౩౧ 632

తే. అంగదుండును ధరియింపఁ ♦ జనువులఁ; దమ
ప్రభువు సుగ్రీవుఁ డిటుచావఁ ♦ బరితపించి
దిక్కు లేమికి ఖిన్నులై ♦ యుక్కుదక్కి
కవులు [1]తమపిడికిళ్లను ♦ గరతలముల. ౩౨ 633

క. శిరములను గొట్టుకొందురు;, పరమయశస్కుఁడగు కీశ♦పతి వానరులఁ౯
నిరతము [2]సాంత్వనములచే, బరియాచల దానములకు ♦ మన్నించుటచేఁ౯.౩౩

ఆ. అతనియందు భక్తి ♦ యధికంబుగాఁగల్గు, వారలాట నట్టి♦వనచరపతి
చావఁ గపులు ప్రాణ♦సంతతి విడువంగఁ,గలరు దుఃఖములను ♦ గళవళించి.

చ. వనచరులింకఁ గానలను ♦ బర్వతసీముల నాలయాదులు
న్న నెలవులందు నెందునయి♦నఁ౯ గుమిగూడి విహారసౌఖ్యముం
గనరు; ప్రభూత్తముండు మృతిఁ♦గాంచినఁ దద్వ్యసనాభిభూతులై
తనయకళత్రమంత్రిసహి♦తంబుగఁ గొండల కేగి యార్తులై. ౩౫ 636

తే. విషమభాగములం జేరి ♦ పృథ్వీధరశి
ఖరతలములెక్కి పడి వాయఁ♦గల రసువుల;
నింకఁ గపులెల్ల, నురిచేత♦ నేని విషము
ద్రావియే నగ్నిఁ బడియేని ♦ చావఁగలరు. ౩౬ 637

సీ. ఉపవాసముననో, యా♦యుధములచేతనో, చచ్చుట నిజము; నే♦జనకతనయఁ
గానకపోయిన ♦ మానగరంబున నెచ్చటఁ జూచిన♦నేని ఘోర
మగురోదనము విన♦నగును, నిక్ష్వాకువంశవినాశనము వన♦చరకులమున
కును నాశనము గల్గు♦నని తోఁచుచున్నది; గనుక ననర్థంబుఁ ♦ గలుగఁజేయు
తే. నేను నిటనుండి పురికిని ♦ బోను నిజము, సీతఁ గానక సుగ్రీవు♦చెంత కరుగఁ
జాల; నేనట కేగ కిచ్చటనె యున్న, ధర్మమతులు మహారథుల్ ♦ దాశరథులు.

[3]చ. జనకజఁ జూచివత్తునని ♦ స్వాంతములందు ఘనాశఁబూని ప్రా
ణనికరముఁ౯ ధరింతురు; మ♦నఃపరిశుద్ధత నొప్పుచున్నయా
వనచరు లోర్చియుందు; రిట ♦ వారిజలోచన సీతఁ జూడకు
న్ననిఁకఁ గరద్వయంబునకు ♦ నాకులభించిన యంత యన్నముఁ౯. ౪౦ 639

1 శిరాంస్యభిహనిష్యంతి తలై ర్ముష్టిభిరేవచ-అనిమూలము 2 సాంత్వే నానుప్రదానేన మానేచైవ-అనిమూలము. 3 హస్తాదానో ముఖాదానో నియతో వృక్షమూలికః-అనిమూలము. హస్తాదానః=మూ[illegible]తితఫలపర్ణాద్యాశీ-అనివ్యాఖ్య.

తే. నోటఁబడినంతమాత్రము ♦ నూలుకొనుచు
నేభుజించుచుఁ దమి నవ♦నీజమూల
ముల నివాసము చేయుచుఁ ♦ గలఁగని మతి
నియతి మూఁడవయాశ్రమ♦నిరతిఁ గనుచు. ౪౧ 640

క. నివసించెదఁ; గాదేన,ర్ణవసీములఁ జవుకుపట్ల ♦ రమ్యఫలములున్
సువిమలజలమూలములు గ,లవు గావున నిందు సుస్థ♦లంబున నొకచోన్.

తే. చితిని గావించుకొని సము♦ద్ధతిని [1]నరణి
జమగునగ్నిఁ బ్రవేశించి ♦ జవమున నసు
పంచకంబును విడిచెదఁ; ♦ బరమనియతి
నేను బ్రాయోపవేశంబుఁ ♦ బూని పూన్కి. ౪౨ 642

సీ. ఉపవాసమేయుండి ♦ యొప్పంగ నాత్మను దనువుననుండి చ♦క్కనివిధమున
విడిచిపుచ్చెద నంత ♦ విగ్రహంబును దీనిఁ గాకులుపులులాది♦గాఁగలయవి
భక్షింపఁగల; విట్టి♦పద్ధతి నాత్మను వదలుట దోషమొ♦బ్బంగిఁగాదు
[2]ప్రాయోపవేశంపుఁ♦బద్ధతిఁ జచ్చుట మహనీయులైనట్టి♦మాను లనుమ
తే. తించినదియేయటంచుఁ ద♦లంచువాఁడ;
జానకిని జూడకున్న నే♦జలములోన
దుమికి చచ్చెద; [3]నీరాత్రి ♦ తొలుతఁ బత్త
నాధిదేవత గెలుచుట ♦ నతిశుభముగ. ౪౩ 643

క. మనమునకుం దోఁచినయది, జనకజ వెదకంగఁదగిన♦చంద్రికయుంటన్
మనమున కింపై సద్యశ,మును నాకొసఁగుటయొ మాల్య♦మును దాల్చినదై.

క. అనిలతనూజుఁడు పురిఁజొ,చ్చినరాత్రియటంచుఁ గీర్తిఁ ♦ జెందినదై నే
ను నిటన్ జాగరణంబును, గనుటన్ దీర్ఘముగ నిద్దు ♦ కనఁబడుచుఁ గడున్.

తే. పరఁగునీరాత్రి రాముని♦పత్ని నాకు
నగపడకయుంట వ్యర్థమే♦యయ్యె; [4]మృతిని
గనుటకన్నను బ్రదుకుట ♦ కమశుభంబు
గాన నియతుండనై తరు♦గణముక్రింద. ౪౪ 646

క. కాపురమును జేయుచు నేఁ, దాపసినై యుండఁగలను; ♦ దన్వియు నాకుం

1 సమిద్ధ మరణీసుతం-అనిమూలము. అరణీసుతం=అరణ్యుత్పన్నమ్ - అనివ్యాఖ్య. అనఁగా నగ్నియని భావము. 2 ఇదం మహర్షిభి ర్దృష్టం నిర్యాణ మితి మే మతిః-అనిమూలము. 3 సుజాత మూలా సుభగా కీర్తిమాలా యశస్వినీ, ప్రభగ్నా చిరరాత్రీయం మమసీతా మపశ్యతః-అని మూలము. దీనికి వ్యాఖ్యాతలు వ్రాసిన సమంజసార్థము ననుసరించి యీ మొదలగుపద్యములు వ్రాయఁబడినవని యెఱుంగవలయు. 4 ఆత్మత్యాగాపేక్షయా తాపసభావఏవ జ్యాయాన్ - అని వ్యాఖ్య.

జూపట్టకున్న నావ్రుః, కేపో; [1]సంగదుని మఱియు ♦ నితరకపితతిన్. ౪౯½ 647

క. కనఁగూడదా యటన్నన్, జనకజ యెందుండునట్టి ♦ జాడ తెలియకేఁ
జనినంత నంగదాదులు, వనచరు లంతమును బొందు ♦ వారు నిజముగన్. 648

క. [2]పురుషుఁడు తామరణించినఁ,బరఁగును బలుదోషములొగి ♦ బ్రదికియెయున్నన్
దరుణమున నెప్పుడైనను, సురుచిరశుభవితతి మరలఁ ♦ జూడంగలుగున్. ౪౭

క. కనుకన్ ధరించియుండెదఁ, దనువున నసువుల నదెట్టి ♦ తరుణంబుననై
నను శుభము గలిగి తీఱెడు; నని పలుమఱు వేవిధముల ♦ నాత్మ[3]వగచుచున్.

చ. వనచరకుంజరుండయిన ♦ వాయుతనూభవుఁ డెంతచింతచే
సిన దరిఁజేరఁడయ్యె; మఱి ♦ చిత్తమునం దిటులెంచె రావణున్
ఘనబలుఁ బంక్తికంఠు సుర ♦ కల్పునినైన వధించిపుత్తు న
ద్దనుజవరుండు దొంగిలిన ♦ తన్వి విదేహనృపాత్మజాతయున్. ౪౯ 651

క. కనఁబడకపోవుఁగా కతఁ, డొనరించిన యపకృతికిని ♦ నొప్పుగ బదులే
నొనరించినట్లయగుఁగద;, పనియిది సమకూడ దేని ♦ పౌరుషములరన్. ౪౯½

క. ఈరావణుఁ గడలికిఁబైఁ,గా రయమునఁ జెండురీతిఁ ♦ గాఁ ద్రిప్పుచు నే
శ్రీరాముని కర్పించెద, [4]నేరీతిం బశువు నగ్ని ♦ కిత్తురో యట్లే. ౫౦½ 653

చ. అనియిటు సీతఁ గానక మ ♦ హార్తిని బొందుచు ధ్యానశోకముల్
పెనఁగొనఁ జింతనొందెఁ; బరి ♦ పీడితచిత్తమునందు నెంచె ని
ట్లనిపలుమాఱు సద్యశము ♦ నందినసీతను జూచుదాఁకఁ బ
త్తనమును దీని నే వెదకె ♦ దన్; మఱిగృధ్రవరేణ్యవాక్యమున్. ౫౨½ 654

తే. నమ్మి శ్రీరాము నిచటికి ♦ రప్పటించుఁ
బిలుచుకొని వచ్చియుండినఁ ♦ బ్రేయసిఁ గన
కందులకు నాగ్రహించుచు ♦ నందఱఁ గపు
లను దహించియె యుండు; నే ♦ ను నిట నియతి. ౫౩½ 655

క. నియతాహారుఁడనై యింద్రియనిగ్రహమొప్ప నుందుఁ ♦ దెంపుమెయిన్ నా
కయి రామాదులు కపిసముదయ మంతముఁగనకయుంద్రు ♦ తన్విఁగనుదమిన్.

చ. సురుచిరవృక్షముల్ గలయ ♦ శోకవనంబిదె కాననయ్యె నే
నరిగెడ దీనిలో వెదక ♦ నారయలే దిటఁ బూర్వ; మిప్డు భ
క్తిరతిని బొందుచిత్తమున ♦ దివ్యమరుద్వసురుద్రకోటిభా
స్కరులను నశ్వి దేవతలఁ ♦ జక్కఁగ నెంచి నమస్కరించుచున్. ౫౬ 657

---

1 ఇది యావతారికకుఁ దెనుఁగు. 2 వినాశే బహవో దోషా జీవ న్ప్రాప్నోతి భద్రాణి పశ్యతి - అని మూలము. 3 వగచుచున్=తలంచుచు. 4 పశుం పశుపతేరివ-అనిమూ. పశుపతేః అగ్నేః పశుమివ-అనివ్యాఖ్య.

చ. దనుజుల కెల్ల శోకము ని♦తాంతము గల్గఁగఁ జేయువాఁడనై
వనమును దీసిఁ జొచ్చెద; స♦వార్యబలంబున విజృంభిఁగనీ
దనుజులనందఱిన్ గెలిచి ♦ [1]తాపసవర్యునకుం దపఃఫలం
బు నొసఁగునట్లు సూర్యకుల♦ముల్ వెలయించెదు జానకిం దగన్. ౫౮ 658

క. రామున కొసఁగెద; నంచు, ద్దానుంబగు తేజములరు ♦ తద్వాయుసుతుం
డీమాడ్కి నొకముహూర్తము, తా మదిఁ జింతించి వికలి♦తస్వేంద్రియుఁడై.

సీ. వని కేగ లేచి స♦త్కృతితో లక్ష్మణసహితుఁడౌ శ్రీరామ♦చంద్రునకును
వందనంబిడె, రాజ♦వరుఁడై నజనకున, కాత్మజయై తగి ♦ యమలశీల
యగు రాము దేవికి ♦ ననిజ కిడె నమస్కారంబు, యనురుద్ర♦శక్రవాయు
భాస్కర, తారకే♦శ్వరులకుఁ దక్కినయిమ్మరుద్గణముల ♦ కిదియె మ్రొక్కు;

ఆ. వనచరేశునకిడె ♦ వందనం బని మ్రొక్కి, యువ్వనంబుకొలఁది ♦ నరయఁగోరి
దెసల నెల్లఁ జూచి ♦ దివ్యమై శుభదమౌ, నవ్వనమున కేగ ♦ నాత్మ నెంచి.

క. తరువాతఁ జేయఁదగుపని, నరయుచు మదినెంచె నిట్టు♦లాయనిలజుఁ; డీ
నిరుపమవనమిది రక్షో, వరబహుళం బగుచు [2]రుచిర♦వనసంకులమై. ౬౨

తే. పెక్కు సంస్కారముల చేతఁ ♦ జక్కఁ జేయఁ
బడుచు నలరారుచున్న ద♦వశ్యకముగఁ
జూడఁగాఁదగియున్న; దీ♦శుభవనమును
గావ రావణుఁ డుంచిన ♦ కర్బురులొగి. ౬౩ 662

చ. వనగతవృక్షసంతతుల ♦ బాగుగఁ గాచుచు నున్నవారు [3]స
ర్వనిహితకాయుఁడై నభగ♦వంతుఁడు వాయువుకూడఁ జాలకం
పనమును గల్గఁజేయక యె ♦ భవ్యగతుల్ చగవీచుచున్నవాఁ;
డనుపమమైన యీవనము♦నందుఁ జొరంబడువాఁడ మెల్లఁగన్. ౬౪ 663

తే. రామునకుఁ గార్యసిద్ధికై ♦ రావణునకుఁ
గన్పడకయుండుటకును నా♦కాయమించు
కంతగాఁ జేసికొంటిని ♦ యత్నమిద్ది
సఫలముగఁ జేయఁగలరు ని♦ర్జరులు మునులు. ౬౫ 664

సీ. భూతనాథుఁడు స్వయం♦భువు భగవంతుఁడు నగు బ్రహ్మదేవుండు♦నమరు, లగ్ని
వాయుదేవుండును♦వజ్రధరుండగు పురుహూతుఁడును, పాశ♦ధరుఁడు, వరుణుఁ
డర్కచంద్రులు, మఱి♦యశ్విదేవతలును, సకలమరుత్తులు ♦ శంకరుండుఁ
గార్యసిద్ధిని నాకుఁ ♦ గల్గునట్టు లనుగ్రహింతురుగాక; భూ♦తేశుఁడైన

1 యథాసిద్ధిం తపస్వినే-అనిమూ. 2 భవిష్యతి వనాకులా, అశోకవనికా-అనిమూ. 3 భగవానపి సర్వాత్మా-అనిమూ.

ఆ. విష్ణుమూర్తి భూత♦వితతియు, మార్గంబు, నందుఁ గానఁబడక ♦ యలరుసురలు
గార్యసిద్ధినాకుఁ ♦ గల్గునట్లొనరింపఁ, దలఁతుఁ నింకఁ బొందు♦దంతమగుచు.

చ. సురుచిరమైననాసికయు ♦ శోభిలఁగా ననవద్యమౌచు సుం
దరశతపత్త్రపత్త్రనయ♦నంబులు చెల్వగ నొప్ప సుస్మితం
బరుదయి కానరా, నిరుప♦మాకృతిఁ బొల్చినపూర్ణతారకే
శ్వరువలెఁ గాననై తనరు♦సాధ్విమొగంబు ప్రియంబు మీఱఁగాన్. ౬౫॥

క. కనుఁగొనఁగలనో యెప్పుడు; దనుజేంద్రుఁడు క్రూరకర్మ♦తత్పరుఁడు సదా
ఘనతరచిత్తుఁడు నీచుఁడు, మునిహంతయు దారుణాంగ♦ముఁ గనువాఁడున్.

క. ఐనను సురుచిరవేషం, బూని బలాత్కారవిధిని ♦ నొప్పునికతన్
మానిని దెచ్చెను గావున, జానకిని [1]తపస్వినిని సు♦సాధ్విని నబలన్ ౬౬॥

తే. కన్నులు ఫలింప నాదగు♦కార్యమెల్ల
సిద్ధినొందంగ రఘువీరు♦చిత్తమెంతొ
సంతసంబొందఁ జాతునో ♦ స్వాంత మస్మ
దీయమెప్పుడు శాంతిని ♦ నెట్లు గనునొ. ౬౭॥ 669

పదుమూఁగవ సర్గము సంపూర్ణము.

---

౧౪ - వ సర్గము.

హనుమంతుఁ డశోకవనమును జొచ్చుట.

చ. గురుతర తేజుఁడై నకపి♦కుంజరుఁ డిట్లు ముహూర్తమెంచి యు
త్తరునికురుంబమౌవనము ♦ దాపునకుం జన నిశ్చయించి యా
సురరిపుగేహముఁ వదలి ♦ సొంపగు [2]నవ్వనసాలసీమకుం
ద్వరపడి దాఁటె; నివ్విధి న♦తండు తదున్నతసుస్థలంబునన్. ౧॥ 670

తే. చక్కఁగాఁ గూరుచుండి హ♦ర్షమున నవయు
వాళి యుబ్బి వసంతాది♦యందుఁ బుష్పి
తాగ్రములయి మనోజ్ఞంబు♦లైన సాల
చంప, కాశోక, పున్నాగ ♦ సత్తరువుల. ౨॥ 671

సీ. ఉద్దాలకములను ♦ నుర్వీరుహంబులఁ, [3]కోఁగకానుఁగుల నీ♦తీరున బహు
విధములౌ ద్రుమముల ♦ వింతగఁ గాంచెను; జాతవనచ్ఛన్న♦మై తనర్చి
వీరుత్సమూహసం♦వృతిమించి యొప్పెడుత్సారుహవాటికఁ ♦ జాపముక్త
శరమట్లు వేగంబ ♦ చని యందుఁ జేరెను; చిత్రశాఖాగ్రమై ♦ చెలఁగి కూయు

---

1 బలాభిభూతా హ్యబలా తపస్వినీ-అనిమూ. 2 ప్రాకారం తస్య వేశ్మనః-అనిమూ. ప్రాకారం=అశోకవనికాప్రాకారం-అనివ్యాఖ్య. 3 కపిముఖానపి-అనిమూ. మర్కటి యనునది కపిశబ్దపర్యాయపదము-అనఁగా తీఁగకానుగుచెట్టు.

ఆ. విహగకలకలముల ♦ వింతగఁదోఁచుచుఁ, గనకరజతవర్ణ ♦ కలితతరువు
లెల్ల యెడల నొప్పు ♦ మృగపక్షిసంవృతిఁ, జిత్రమగుచు నదియుఁ ♦ జెన్నుఁగాంచె.

చ. తరువులు చిత్రరీతిగ స ♦ తంబును దోఁచుటచేతఁ జిత్రమై
పరఁగె దినాదియందుఁ దగు ♦ భాస్కరురీతిగ నొప్పి [1]సత్ఫలో
త్కరములఁ బుష్పసంతతులఁ ♦ గ్రాలున నేకమహీరుహాళిచే
నరుదుగ నయ్యశోకవన ♦ మప్పుడు గానఁగనయ్యె నయ్యెడన్. ౬ 673

తే. పరభృతంబులు షట్పద ♦ ప్రకరములును
సంతతంబు మదించి రు ♦ చ్యముగఁ గూయ
మత్తబర్హిగణంబులు ♦ మధురరీతిఁ
గూయ బహువిధసద్ద్విజ ♦ కులము లలర ౭ 674

క. తనరారు నావనంబును, మనుజులకున్ సంతసంబు ♦ మానక కల్గం
గనుజేయు నవ్వసంతం,బునఁ గనియెన్ మారుతేంద్ర ♦ పుత్త్రుం డచటన్. ౮

క. జనకసుతన్ సుశ్రోణిని, ననిందితన్ వెదకుచుండ ♦ నాతనిస్పర్శం
బున నిద్రించెడుపక్షులు, కనుగవలను విప్పి మేలు ♦ కాంచెం దర్వరఁగాన్. ౯

ఆ పైకి నెగురుచున్న ♦ పక్షుల ఱెక్కల, తాఁకుడులను వృక్ష ♦ తతులు వివిధ
వర్ణములుగఁ బూల ♦ వానను గురిసెను;, నయ్యశోకకాన ♦ నాంతరమున. ౧౦

చ. తరువులనుండి యొక్కమొగిఁ ♦ దద్దయు రాలెడుపుష్పముల్ మనో
హరముగ నంతటం బొలయ ♦ నాహనుమంతుఁడు పుష్పరూపభూ
ధరమటు లొప్పె; వృక్షసము ♦ దాయగతుండయి యెల్లదిక్కులం
బరుగిడు చున్న యాప్లవగ ♦ వరున్గని గాంచి సమస్తభూతముల్. ౧౧ 678

క. తలఁచెను వసంతుఁడౌనని; [2]పలాశితతినుండి వివిధ ♦ భంగులుగాఁ బు
వ్వులురాల నచటియవనీ,స్థలి భూషిత యైనప్రమద ♦ చందముఁ గాంచెన్. ౧౩

క. హనుమ బలవంతుఁడౌట న,వనీరుహగణంబునట్టె ♦ బలమున నలుద
ట్లను గదలింపఁగ నవిపూ,లను వృష్టిగఁ గురియఁజేసె ♦ లలితముగ నటన్.

ఆ. పత్రశిఖరములును ♦ ఫలసుమంబులు రాల
నాతరువులు జూద ♦ మాడి యోడి
యంబరాభరణము ♦ లన్నియుఁ బోవంగ
నున్న [3]జూదగులటు ♦ లొప్పె నవుడు. ౧౪ 681

క. తరువులఁ దరస్వి యగునా, మరుదాత్మజుఁ డటుగదల్ప ♦ మహితసుమఫలో
త్కరభూషితంబు లగునా, తరువుల విడనాడి రాలెఁ ♦ దత్సుమఫలముల్. ౧౬

ఆ. పక్షిగణములెల్లఁ ♦ బరుగెత్తిపోవంగ, సుమఫలంబులెల్ల ♦ క్షోణిరాల

---

1 పుష్పోపగఫలోపగైః-అనిమూ. 2 పలాశితతి=వృక్షసముదాయము. 3 ధూర్తాఇవ పరా
జితాః-అనిమూలము. ధూర్తాః అక్షధూర్తాః-అనివ్యాఖ్య.

స్కంధశిష్టములయి ♦ త్సారుహములు మరుత్కంపితంబు లట్లు♦గాఁ జెలంగె.

క. సేవింప ననర్హములై, వావిరి గనుపట్టె; హనుమ ♦ వాలకరములన్
జేవను జరణంబులచే, నావిధమున మోఁద భూరు♦హాళి విఱిగినన్. ౧౭౪ 684

సీ. ఆయశోకవనంబు ♦ పాయనిరతిసక్తి విరియఁ బాఱిన తల♦వెండ్రుకలును
నాశ్లేషములచేత ♦ నంతటఁ బోయిన యంగరాగంబు, న♦త్యంతపీత
మాటచే శుభదంత♦మట్లు సితచ్ఛాయఁ గనునధరోష్ఠంబు ♦ గలిగి నఖర
దంతక్షతంబులఁ ♦ దగుయువతీమణిభంగిఁ గానంబడె; ♦ వాయువట్టై

ఆ. వృష్టికాలమందు ♦ వింధ్యాద్రిఁ గలమేఘ,జాలములను గలఁచు♦చండమునను
హనుమ యవ్వనంబు♦నందున్నతీఁగజొం,పములఁ బాడుచేసె ♦ బలము మెఱయ.

క. తిరుగుచు నవ్వనమందున, మరుదాత్మజుఁ డపుడు గాంచె ♦ మణిభూములఁ గ
ర్బురరజతమయావనులను;, బరమాంభఃపూర్ణములగు♦ బావుల నవియున్. ౨౧౪

క. నిరుపమమణిసోపానో,త్కరముల నలరారుచుండెఁ; ♦ దద్బావులయం
దరయఁగ నిసుకగనుండెను, వరమౌక్తికముల్ ప్రవాళ♦వారము బెసఁగై.

సీ. అందందు స్ఫటికమ♦యంబులౌ కుట్టిమములు చెలంగుచునుండె ♦ లలితతత్త
టములందుఁ గనకవ♦ర్ణములొప్పఁ జిత్రమ్ములై నవృక్షములు చె♦ల్వమరనుండె;
నందందు [1]ఫుల్లార♦విందవనంబులు భాసిలె నటఁ జక్ర♦వాకములొగిఁ
గూజితంబులచేతఁ ♦ గోమరుఁగూర్చుచునుండె, నుత్పలవనములం♦దొప్పుచుండె

తే. హంససారసజలకుక్కు♦టారవంబు
లందు వినఁబడుచుండెను ♦ నచట భూరు
హాళి వ్యాపింపఁ బొడవులై ♦ యమృతసలిల
ములను దగి సొంపుగూర్చు [2]న♦దులు కనఁబడు. ౨౫ 688

తే. తీఁగజొంపము లెన్నియో ♦ దివ్యవృక్ష
సుమము లొప్పారఁ జూపట్టు♦చుం గనఁబడెఁ;
బలువిధములగు పొదలెల్లె♦డల నెసంగె
నందుఁ గన్నేరుచెట్లు సొం♦పమరనుండె. ౨౬ 689

చ. అనిలతనూజుఁ డంబుధర♦మట్లు వెలుంగుచు నున్నతంబులై
తనరెడు కూటసంఘములు ♦ తద్దయుఁ జిత్రములై చెలంగఁగా

---

1 ఫుల్లపద్మోత్పలవనా శ్చక్రవాకోపకూజితాః-అనియూ. హనుమ యర్ధరాత్రిసమయమునఁ దిరుగుచుండఁగా పూచినకమలము లెట్లు గనఁబడె నని శంక కలుగవచ్చును. పగలు కమలములు పుష్పించి యస్తమయమున ముడుచుకొనుచు మరల నుదయమున వికసించుచు పెల్లకాలము నుండవు. ఒకటిరెండుసారులు పుష్పించి మరల ముకుళితములుగాక క్రమముగ రాలిపోవునని గ్రహించుట మంచిపద్ధతి. 2 సరిద్భిశ్చ సమంతతః-అనియూ.

ఘనశిఖరంబు లెల్లెడలఁ ♦ గ్రమ్మి కనంబడ గ్రావగేహముల్
వినుతమహీరుహంబులును ♦ వింతఁగ నొప్పఁగ [1]నొక్కకొండ యం
దు నెగడియుండె నయ్యదియుఁ ♦ దోఁచును మృన్మయమాచుఁ జక్కఁగన్.

తే. జగతిపర్వతమన నయ్య♦చలము వెలయు;
నాగిరీంద్రమునుండి య♦హార్యరీతిఁ
బాఱుచుండెడునొకనదిఁ ♦ బావని యటఁ
గనిరొ; నయ్యది యటనుండి ♦ కదురయమున. ౨౮౪ 691

క. ధరణికి దిగుచుండుటఁ గో,పరతిని నాయకునియంక♦భాగమ్మున నుం
డి రయమున దుమికియిలఁబడు,తరుణివలెన్ గానఁబడుచుఁ♦దద్దయుఁ బొలిచెన్.

క. జలములవ్రాలినయగ్రం,బులఁ దగువృక్షముల నద్ది ♦ పొలుచుటచే రా
జిలెఁ గోపమూని ప్రియబం,ధులు వారింపంగ నున్న♦తొయ్యలిరీతిన్. ౩౦

[2]చ. ధునియది యద్రినిన్ వదలి ♦ దూరముగా నొకకొంతయేగి వృ
క్షనిబిడశాఖలం జనఁగఁ♦జాలకయే మరలన్ మహీధరం
బునకుఁ జనంగ బంధుజన♦ముల్ క్రుధ మాన్పఁగ సుప్రసన్నయై
తనదుమనోహరున్ మరలఁ ♦ దద్దయుఁ బ్రీతిని బొందునట్టికాం
తను బురుడించె నట్టినదిఁ ♦ దాఁ గనెఁ బావని కోర్కిమీఱఁగన్. ౩౧ 694

చ. పవనతనూజుఁ డాగిరికిఁ ♦ బ్రక్కనఁ బెక్కువిధంబులైనప
క్షివితతు లొక్కరీతిఁ దమిఁ ♦ జెంది చెలంగఁగ నున్నయాసరః
ప్రవరములన్; [3]రచింపఁబడి ♦ రమ్యసుశీతలవారిపూర్ణమై
ప్రవిమలరత్నభంగులను ♦ భాసిలు బావినిగాంచె నద్దియున్. ౩౨౪ 695

తే. [4]ముత్తెములదై నయిమకచేఁ ♦ గ్రొత్తరీతిఁ
గనఁబడుచు, భూరిమృగగణ♦కలితమాటఁ
జిత్రముగ నొప్పుచుం జుట్టు♦చిత్రవనవి
తానసాంద్రంబునై చూడఁ♦దగి చెలంగె. ౩౩౪ 696

ఆ. విశ్వకర్మరచిత♦విపులసౌధాళిచేఁ
గృత్రిమాటవులను ♦ గీర్తనీయ
మగుచు నెల్లయెడల ♦ నభిరామమై తగి
యుండె; మఱియు నందు ♦ నొప్పుగులుక. ౩౮౪ 697

---

1 రమ్యం జగతిపర్వతమ్-అనిమూ. జగతీభూమిః మృదితియావత్. తత్ప్రాధాన్యా జగతి పర్వత మిత్యుక్తిః. హ్రస్వఆర్షః-అనివ్యాఖ్య. 2 వార్యమాణా మివక్రుద్ధాం ప్రమదాం ప్రియ బంధుభిః, పునరావృత్తతోయాంచ దదర్శ సహపికపిః-అనిమూ. దీనివ్యాఖ్యాభిప్రాయముగూడ నిందు నిమిడింపఁబడినది. 3 కృత్రిమాం దీర్ఘికాం చాపి-అనిమూ. కృత్రిమాం క్రియయా నిర్వృత్తాం నిర్మితా మిత్యర్థః-అనివ్యాఖ్య. 4 ముక్తాసికతశోభితామ్-అనిమూ.

సీ. నిరతంబు సుమఫల♦నికరశోభితతరువులు సవితానక♦ములుగ మఱియు
సవితర్దికములుగఁ ♦ జారుతరసువర్ణవేదికాన్వితములు♦గాఁ దనరుచు
నలరారుచుండె; నా♦హనుమంతుఁ డచ్చోట లలితలతావ్రజం♦బులఁ బెనంగి
బహుపర్ణయుతమయి ♦ భాసిల్లుకాంచనశింశుపాతరువుఁ జూ♦చె నది పెక్కు
ఆ. కనకవేదికలను ♦ గ్రాలుచుఁ జూడఁగాఁ, దగినయట్టులుండె; ♦ ధరణిభాగ
ములను నిమ్నదేశ♦ముల నెలయెల్లను, వహ్నినిభసువర్ణ♦పాదపముల. ౩౮ 698

చ. కనుఁగొనె నాతఁ డప్డు కన♦కద్రుమకాంతుల మేరుభూధ్రకాం
తిని రవిహేమవర్ణముగ ♦ దివ్యముగాఁ గనుపట్టురీతిఁ దాఁ
గనకమరీచులం దగుటఁ ♦ గాంచి [1]సువర్ణతనుండనైతిఁగా
యని తలపోసె; నిట్లు వర♦హాటకభూరుహసంఘయుక్తమై. ౩౯ 699

తే. గాలివీచుటచే నందుఁ ♦ గట్టఁబడిన
యమలబహుకింకిణీనిన♦దాభిరామ
యయి తనర్చినయావని ♦ నచటఁ గాంచి
విస్మయావిష్టహృదయుఁడై ♦ వెలసె నతఁడు. ౪౦ 700

సీ. ఆమహాబాహుఁడా ♦ యనిలజుఁ డచ్చోటఁ బుష్పితాగ్రంబుగాఁ♦బొలిచి,రుచిర
మైనూత్నతరపల్ల♦వాంకురమై, యాకుజోంపంబులంగూడి ♦ సొంపుమీఱు
నాయశోకంబుఁ దా♦నవుడెక్కి యిట్లనితలఁచె; నిచ్చటనుండి ♦ తనవిభుఁగన
నువ్విళులూరుచు ♦ నురుతరదుఃఖార్తయై యిచ్చఁదిరుగుచు ♦ నాజనకజ
ఆ. యిచట నుండవచ్చు ♦ నేఁ జూచెదను బ్రీతి;, దుష్టబుద్ధియైన ♦ కష్టదనుజుఁ
డేర్పఱచినయట్టి ♦ యీయశోకవనంబు, కడుమనోజ్ఞమగుచుఁ ♦ గానఁబడెడు.

క. వరచందనచంపకముఖ, తరువులసముదాయమిందుఁ ♦ దనరారెడునీ
సరసును గడురమ్యంబై, [2]నిరతము ద్విజసంఘయుక్తి ♦ నెగడెడువహవా. ౪౩

క. [3]జనకజ యీసరసునకుం, జనుదెంచును నిక్కముగనె; ♦ సాధ్వీమణి రా
మునిప్రేయసి జానకియుఁ, వనసంచారమున నేర్పు ♦ వర్ధిల్లదగుఁ. ౪౪ 703

[4]క. కనుక నె యీసరసునకుం, జనుదెంచుధ్రువంబు; హరిణ♦శాబాక్షి! మహీ
తనయ విచక్షణగావునఁ, దనప్రియునిగుఱించి వగచి ♦ తత్పరమతియై. ౪౪

---

1 అమన్యత తదావీరః కాంచనోస్మీతి వానరః-అనిమూలము. 2 ద్విజసంఘనిషేవితా-అని మూలము. ఇచ్చట ద్విజశబ్దమునకుఁ బక్షులనియేయర్థముగాని విప్రులను నర్థముకాదు. ఇందు శ్లేషార్థ మను క్తము. 3 సా రామా రామమహిషీ రాఘవస్య ప్రియాసతీ, వనసంచారకుశలా నూన మేష్యతి జానకీ-అనిమూలము. ఇందున్న విశేషణములే పద్యమున నున్నవి. 4 ౪౪-వ శ్లోకము మొదలు సీతాపరములగు విశేషణములు పెక్కులు మూలమునవే యున్నవి. నిశ్చయ మనునర్థము నిచ్చు "నూనం, ధ్రువం, నిశ్చయమ్, సతతం" ఇత్యాదిపదములు ౪౮-వ శ్లోకమువఱకు మూలమున నున్నవి. అవి యీపద్యములఁ జేర్పఁబడినవని గ్రహించి మన్నింతురుగాక.

తే. విరహతాపంబు తొలఁగెడు♦విధమెఱింగి
యీవనంబున నొప్పారు ♦ నీసరసున
కరుగుదెంచును దప్పక; ♦ యామహీజ
సతతవనవాసనిరతయై ♦ క్షమఁజెలంగు. ౪౬ 705

క. వరవనసంచరణంబునఁ, బరిమోదితచిత్తయౌటఁ ♦ [1]ప్రాణవిభుని ని
ర్భరదుఃఖంబునఁ బొగులుచు, నరుదెంచును నిటకుఁ దాప♦మార్ప నిజముగన్.

చ. జనకతనూజ రాఘవుని♦సాధ్వి ప్రియవ్రత సీత మున్ను తా
వనచరులెల్ల క్షేమముగ ♦ వర్ధిలుచుండురుగాక యంచు నె
మ్మనమునఁ గోరుచుండును, స♦మస్తవిధంబుల వారితోడనే
వనముననుండ నెప్పుడును ♦ వాంఛను బూనును నిశ్చయంబుగన్. ౪౮ 707

తే. [2]శ్యామ యాసీత సాధ్వి సం♦ధ్యను గొలువఁగ
నాసఁబూనెడుఁగాన ని♦త్యంబు సంధ్య
నెలమిమీఱ నుపాసింప ♦ లలితసలిల
యుక్తయయి యొప్పు నీనది ♦ కుద్యమమున. ౪౯ 708

క. చనుదెంచునిజముగా; నీవనమతిశుభకరము రాము♦భార్యకుఁ దగియుం
డును, బూర్ణచంద్రవదనం,బునఁ బొల్చెడుసీత ప్రాణ♦ముల నుండినచోన్.

క. అరయఁగ శుభజలములఁ దగు, తరంగిణికి నిటకు వచ్చుఁ ♦ దప్పక; యని యీ
కరణి మహాత్ముండగునా, మరుత్సుతుం డెంచి రాము♦మహిళామణినిన్. ౫౧

క. కనుఁగొన నెంచుచుఁ బుష్పిం,చినయావృక్షమున నున్న♦చిత్రదళగణం
బున నొక్కెడ దాఁగి కనుం,గొనియె విశేషముల నెల్లఁ ♦ గూర్చి చెలంగన్.

పదునాలవ సర్గము సంపూర్ణము.

౧౫ - వ సర్గము.

హనుమంతుఁడు జానకిని సందర్శించుట.

చ. అనిలజుఁ డందెయుండి జన♦కాత్మజఁ జూడఁగ నాల్గుదిక్కులం
గనుఁగొనుచుం దదీయమగు♦క్ష్మాతలమెల్లను గాంచుచుండె; న
వ్వనము తరువ్రజంబులను ♦ భాసురకల్పలతావ్రజంబులన్
ఘనమయి దివ్యగంధరస♦కమ్రముగాఁ దగి భూషితంబునై. ౧ 712

ఉ. నందనతుల్యమై మృగగ♦ణప్రచురంబయి, భూరిపక్షిరా
డ్బృందమునొచు సౌధములు ♦ వింతగుమేడలు నిండియుండ, నా

1 రామశోకాభిసంతప్తా-అనిమూలము. తాపమార్ప నిజముగన్ - అనుపదము మూలార్థపోషకమని చేర్పఁబడినది. 2 శ్యామా ధ్రువ మేష్యతి జానకీ-అనిమూలము.

నంద మొసంగుచున్నపిక♦నాదములం బరిపూర్ణమౌచు ని
ష్యంద మరందసాంద్రతర♦హాటకపంకరుహోత్పలంబు లొ
ప్పంగ బావులం జెలంగి♦భవ్యతరాసనజాలహారియై. ౯ 713

తే. ఆస్తరణసంఘ మొప్పంగ♦ నవనిసద్మ
ములును వెలయంగ సర్వర్తు♦వులను దగిన
పుష్పఫలములం గూడిన♦భూరుహములం
గాంతమై యెంతయుం జూడ♦ వింతయగుచు. ౧౪ 714

చ. వికసదశోకకాంతులను♦ వింతగ నప్పుడు తూర్పుకొండపైం
బ్రకటరుచిన్ వెలింగెడుప్ర♦భాకరురీతిగ నొప్పుచున్ మనో
జ్ఞకమయి ప్రజ్వలించునటు♦ చక్కంగనుండంగం జూచె నమ్మరు
త్సుకొమరుం; డవ్వనంబు త్వర♦తోం జని పక్షులు పెక్కుభంగులన్. ౧౫ 715

సీ. శాఖలపై వ్రాల♦ సకలపర్ణంబులు వానిచేం గప్పంగం♦బడుటం బత్త్ర
విరహితశాఖల♦ వెలయుచున్నట్టివృక్షంబుల నందమై♦ కానంబడుచు
నామూలపుష్పవ్ర♦జాఢ్యమై నయశోకభూరుహంబులు, పుష్ప♦భారమునను
వంగి భూమిని దాంకు♦భంగిని గన్పట్టుకొండగోంగులు, హారి♦కుసుమపూర్ణ
తే. ములగు [1]మోదుగుచెట్లును♦ వెలయుచుండె
నట్లు పుష్పితవరభూరు♦హములకాంతి
నెల్లయెడల జ్వలించున♦ట్లెసంగుచుండె
నాస్థలంబెల్ల, నద్దాని♦ నతండు కనియె. ౧౬ 716

తే. చంపకోద్దాల,పున్నాగ♦సప్తపర్ణ
తరువులు విన్వృద్ధమూలసం♦తతుల మిగిలి
చక్కంగాం బూచియుండెను; ♦ స్వర్ణనిభము
లగుచుం గొన్నియశోకంబు♦లందు వెలసె. ౧౭ 717

క. అనలశిఖాసదృశములై, కనంబడె నొకకొన్ని, కాటు♦కను నీలములన్
గనుపట్టుచాయం గొన్నియు, వినుతింపంబడుచు వేన♦వేలుగం బరంగెన్. ౧౮

[2]క. పలువిధములైన యుపవన,ములందగు నందనముమాడ్కి ♦ మోదప్రదమై
పొలుచుచుం, జైత్రరథంబన, నలరారు కుబేరునుపవ♦నాకృతి బెడంగై. ౧౯

తే. చిత్రమై సుందరంబు న♦చింత్యమునయి, దివ్యమై కాంతిసంపదం♦ దేజరిల్లి
పుష్పనక్షత్రసముదయం♦బులను బొలిచి,యుంట రెండవనభమన♦నొప్పమీఱి.

క. సుమరత్నశతంబులం జి,త్రముగాం దగి పంచమనుగు♦రత్నాకరమ
ట్లమరుచు, సర్వర్తులస,త్సుమమధుగంధాఢ్యవృక్ష♦శోభితమునునై. ౧౩ 721

1 కింశుకైశ్చ సుపుష్పితైః - అనిమూలము. 2 నందనం వివిధోద్యానం-అనిమూ. వివిధోద్యానం, నానావిధావాంతరవనవిచిత్రం యన్నందనం ఇంద్రోద్యానం-అనివ్యాఖ్య.

క. పలువిధములైన మృగపక్షులరవముల రమ్యమగుచు ♦ సురుచిరములు పె
క్కులునగు సత్పరిమళములు, గలవాయువు పొలయుచుండఁ♦గా భవ్యంబై.

ఆ. రుచిరపరిమళములఁ ♦ బ్రచురతరంబగు, టమలగంధపూర్ణ♦మైనగేంద్ర
మయి ద్వితీయమైన♦యాగంధమాదన, మనఁగ నొప్పుచుండె♦నవ్వనంబు.

[1]చ. వనమును దానినిట్లు కని ♦ వానరపుంగవుఁ డందె కొంతదా
వునఁ గడునున్నతాకృతిని ♦ బొల్చుచుఁ జైత్య మనంగ నొప్పి చ
క్కనిదగు రాజమందిరముఁ ♦ గాంచెను; నయ్యది వేయి స్తంభముల్
తనుధరియించుచుణ్ నడుమఁ ♦ దద్దయు రాజిలఁ జూడ నందమై. ౧౫ 721

క. సితమై కైలాసంబను, క్షితిధరమో యనఁగ మిగులఁ ♦ జెన్నగుచుఁ బ్రవా
ళతతి వినిర్మితసోపా,నతతిం దగి తప్తకాంచ♦నపుటరుఁగులచేణ్. ౧౬ 725

సీ. కనులదొంగిలునట్లు♦గాఁ బ్రకాశించుచుఁ, గాంతులనెంతయు ♦ గాఢమగుచు
భవ్యమై, ప్రాంశుభా♦వంబుగల్గుటచేత, నభ్రంబు నొరయున ♦ ట్లగపడుచును
వెలయుచుండెను; గపి♦వీరుఁ డంతట మాసినట్టిచీరంగట్టి ♦ యాతుధాన
వనితావృతయునయి ♦ యనిశోపవాసంబులను జిక్కి దీనయై ♦ వనటఁ గుంది

తే. మాటిమాటికి నిశ్వాస♦మారుతములు
వెడలఁగా శుక్లపక్షాది♦వెలయుచంద్ర
కళవలెం గుందియున్నయో♦క్కసతిఁ గాంచె
నాసతీమణి మిగులఁ గృ♦శాంగి యగుట. ౧౯ 726

క. శ్రమపడకయె గుఱుతింపఁద,రముగాక శరీరకాంతి ♦ రమ్యతమముగా
నమరణ్ ధూమపినద్ధాం,గమునం దగుపావకుశిఖ♦కరణి వెలయుచుణ్. ౨౦

తే. పచ్చనై మాసియుం గడుఁ ♦ బ్రాఁతదైన
యుత్తరీయము నొకదాని ♦ నుత్తమమును

---

1 సదదర్శా విదూరస్థం చైత్యప్రాసాద ముచ్ఛ్రితమ్-అనిమూ. చైత్యప్రాసాదం చైత్యం బుద్ధమందిరం తదాకారం ప్రాసాదమ్-అని గోవిందరాజులు. చైత్యప్రాసాదం-బుద్ధాండాకారప్రాసాదమ్-అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. చైత్యం "చీయతే పాషాణాదినా చైత్యమ్" అని గురుబాలప్రబోధిక. వ్యాఖ్యాతలు దీనికి బుద్ధాలయతుల్యమని వ్రాసిరి. దీనింబట్టి కొందఱు రామాయణరచనాకాలము రెండువేలకుఁ దక్కువసంవత్సరములని నిర్ణయించుచున్నారు. బుద్ధశబ్దము ప్రాచీనము. దానికిఁ బాషండుఁడని యర్థము. కాఁబట్టి మతమును స్థాపించిన బుద్ధునికాల మిట పరిగణనార్హము కాదు. ఈపదమునకుఁ దెనుఁగున "జైత్యమనంగనొప్పి" యని వ్రాయఁబడినది. అనఁగాఁ జైత్యమనువేర నొప్పుప్రాసాదమనుభావమును మనమున నెలకొల్పి యిట్లు వ్రాసితినని పాఠకు లెఱుంగఁదగు. లేనిపోనిశంకల కెడమిచ్చునట్లుండఁగూడదని యిట్లువ్రాసితి ననుట దీనిసారము. పండితులు క్షమింపఁగలరు.

గట్టె, యిప్పుడె యిలనుండి ♦ పుట్టినట్లు
పంకయుతదేహయై యన♦లంకృతయయి. ౨౦½ 728

చ సరసిజహీనమౌ కొలను♦చందమునన్ దగుసొంపులేక, యోఁ
బరపురుషుండు పట్టుకొను♦పాటి యదృష్టముఁ గాంచితింగదా
ధర మననేల యం చెడ ని♦తాంతము లజ్జనుబొంది పై పయిం
బరఁగెడుదుఃఖభారమున ♦ వందురి మ్లానతనొంది దీనయై ౨౧½ 729

తే. తన్ను నంగారకగ్రహ ♦ మెన్నొగతుల
బాధ నొందింప మిక్కిలి ♦ బడలియున్న
యట్టిరోహిణివలె దాన♦వాధినాథు
వశమునం జిక్కి చింతచే ♦ బడలిబడలి. ౨౨ 730

చ. అనవరతాశ్రుపూర్ణముఖి♦యై యశనంబును మానుకొంటచే
తను కృశియించి దీనయయి ♦ తద్దయు శోకమె ధ్యానమట్టులై
కనఁబడ దుఃఖమేగతిగఁ ♦ గాలముఁ బుచ్చుచు నిష్టమైనయే
జనమునుగాని గానక య♦జస్రము రాక్షసకాంతలం గనుం
గొనుచు, [1]స్వజాతినిన్ వసలి ♦ కుక్కలగుంపులు చుట్టుముట్ట నా
ర్తిని గనునాఁడు లేడివలె ♦ దీనతనొందుచు నీలసర్పరీ
తిని జఘనంబు దాఁకను ద్యు♦తిం గడునీలముగా మనోజ్ఞమై
కనఁబడునేకవేణి తగఁ♦గాఁ గనుపట్టుచు నుండె నెంతయున్. ౨౪½ 731

తే. ఆమె మఱియు శరత్కాల♦మందు నల్ల
నైనవనపంక్తితోఁ గూడి♦నట్టిభూమి
వలెఁ గనంబడుచుండె; నె♦వ్వరుసనైన
[2]నామె సుఖముల నొందంగ ♦ నర్హయగును. ౨౫ 732

క. ఘనతరదుఃఖంబుల ని, ట్లనయము పొందుటను జాల ♦ నార్తింగనుచుం
డెను మునుదుఃఖములెఱుఁగక, మనుటనిటన్ వగలుగ్రమ్మ♦ మ్రాన్పడియుండెన్.

చ. హనుమ విశాలనేత్రముల ♦ నందము గుల్కెడుసాధ్విని గృశిం
చినతనువొప్ప, ధూళులను ♦ జెందుటచే మలినాంగియై కడున్
వనటలఁ గుందునామెఁ గని ♦ వాంఛితమెల్ల ఫలింప నీమెయే
జనకజయంచుఁ దాఁ దలఁచెఁ ♦ [3]జక్కని హేతువు లొప్పియుండుటన్. ౨౬½

చ. దనుజుఁడు కామరూపి మును ♦ తన్వినిఁ దాఁ గొనిపోవుచుండ మా
కనులకు నెట్టిరూపము త♦గం గనుపట్టెనొ యట్టిరూపమే

1 స్వగణేన మృగీం హీనాం శ్వగణాభివృతా మివ-అనిమా. 2 సుఖార్హాం దుఃఖసంతప్తాం వ్యసనానామకోవిదామ్-అనిమా. 3 కారణై రుపపాదిభిః-అనిమా.

కనఁబడుచున్న దీమెకును ♦ గావున సీతయె యీమెయౌనటం
చును దలపోసె; నామెయును ♦ సుందరపూర్ణశశాంకవక్త్రయై. ౨౯ 735

సీ. సొంపగుకనుబొమల్ ♦ సుందరవృత్తపయోధరంబులు గల్గి ♦ యుజ్జ్వలనుగు
తనుకాంతిచే దిగ్వి♦తానంబు వితిమిరమై వెల్గఁ జేయుచు ♦ నసితకేశ
ములును, బింబోష్ఠంబు ♦ లలితమౌతనుమధ్యమము, చారుపాదత♦లములు పద్మ
దళవిశాలాక్షముల్ ♦ తనరార మన్మథురతివోలె నాసీత ♦ రహిఁ జెలంగు

తే. చుండె; సర్వజగంబుల ♦ కొప్పుఁగూర్చు
చును నిశాకరపూర్ణప్ర♦భను దెగడుచు
మిగులఁ గృశియించి యున్నట్టి♦ మేనితోడ
ధరణిపయిఁ గూరుచుండి యా♦త్మవిభు నెన్ని. ౩౦ 736

తే. తగిననియమంబుఁ బూనిన♦తాపసివలె
భీతి నిట్టూర్పుగములను ♦ విడుచుచు ఫణి
రాజకన్యయుఁబోలె వి♦రాజమాన
యగుచు దుఃఖపరంపర ♦ నంది యుంది. ౩౧ 737

చ. పరివృతధూమజాల యగు♦పావకుజ్వాలవలెన్ వెలుంగ, క
న్తరుణమునం గృశించి వితత♦తంబగుశోకముచేఁ బెనంగి యా
దరమున రాఘవుం దలఁచి ♦ తన్ను నదృష్టవిహీనగాఁగ వే
వరునలఁ జింతసేయుచును ♦ భాసిలుచుండెను; భూస్థలంబునన్. ౩౨ 738

తే. సంశయార్థము గలస్మృతి♦చందమునను, క్షీణసంపదవలె ఫల♦సిద్ధిలేమి
వమ్మయిన శ్రద్ధరీతిని ♦ భగ్నమైన, యాశవలె విఘ్నమొందు కా♦ర్యఫలమట్లు.

సీ. కలఁతఁజెందినబుద్ధి♦కరణి, నసత్యాపవాదంబుచేఁ బెంపు ♦ వదలినట్టి
కీర్తిచందమున, నా♦క్షితిపతినాథుఁడౌ రామునిఁ జేరఁగ♦రామివ్యథిత
యగుచు, రాక్షసుఁడు త♦న్నపహరించుటచేతఁ జాలఁ గృశించి స్వ♦సత్వమెల్లఁ
గడువడి క్షీణింపఁ♦గా నాల్గుదిక్కుల మృగశాబనేత్రముల్ ♦ మెలఁగఁజేయు

తే. చును సదాశ్రుజలంబుల ♦ సొక్కి నల్లనైన వక్త్రాక్షిపక్ష్మము ♦ లమరియున్న
యప్రసన్నాననంబున ♦ నవిరతముగ, నూర్పుగములను బుచ్చుచు♦నుర్వినుండి.

క. మలపంకముల ధరించుచుఁ, గలఁగినమది దీనయగుచుఁ ♦ గమ్రకలాపం
బులకుం దగియును భూషణములఁ ముట్టక, పతిని జిత్త♦మునఁ గనుఁగొనుచున్.

తే. కాలమేఘావృత మగున♦క్షత్రవిభుని
తేజమట్లుండె; నభ్యాస♦మే జరగమి
మఱవఁబడినట్టి సద్విద్య♦మాడ్కిఁ గుంది
యున్నయాసీతఁ బలుమాఱుఁ ♦ గన్నులలర. ౩౬ 742

క. కనుచున్నహనుమమది కీ, వనితామణి యున్నవిధముఁ ♦ బరికింపంగా

జనకజ యగునో కాదో, యనుసందియ మంకురించె ♦ నంత నతండున్. ౩౮

సీ. వ్యుత్పత్తి తెలియమి ♦ నొకమాట కింకొకయర్థంబు గలుగఁగా ♦ నతఁడు శబ్ద
ములకు వ్యుత్పత్తిని ♦ దెలిసికొన్నపిదప దానియర్థంబును ♦ దాను దెలియు
నట్లు భూషితగాక ♦ యంగము కృశియింప నున్నయాసీతను ♦ నొక్కరీతి
రామోక్తలక్షణ♦రహితగానుండుటఁ బలుమాఱు తలపోసి ♦ పలువిధముల

తే. నెంతొకష్టంబుమీఁద నీ♦యింతి సీత
యేయటంచు నెఱింగె; ని♦ల్లెఱిఁగి యవ్వి
శాలనేత్ర ననిందిత ♦ త్మానుతఁ గని
యెన్నియో కారణంబుల ♦ నెంచి యతఁడు. ౩౯ 744

క. జనకజయే యగు నిశ్చయ, మని తలఁచెన్; రఘువరేణ్యుఁ ♦ డాదిని సీతాం
గనిచయమున కాభరణము, లను వేనిం దెల్పెనో వి♦లాసములీఁటన్. ౪౦

తే. అవ్వియన్నియు సీతచే ♦ నచటిచెట్ల
కొమ్మలకుఁ గట్టఁబడియుంట ♦ గూడఁజూచెఁ;
జాతుతరమగు నిర్మాణ♦శక్తి మెఱయఁ
జేయఁబడినకుండలములు ♦ శ్రీప్రదములు. ౪౧ 746

సీ. పొలుచు త్రివర్ణక♦పుష్పమట్లుగఁ జేయఁబడియున్నకర్ణపా♦ర్శ్వముల నుంచు
కొనఁదగినట్లుగాఁ♦ గొమరుగూర్చెడుభూషణములును,మణివిద్రు♦మములఁవిరచి
తములయి చాలఁ జి♦త్రములగుహస్తాభరణములు, నామెవి♦రహజమైన
తాపము సోఁకుటఁ ♦ దగ నల్లనై యుండె; నవి యామెయంగము♦లందుఁ జాల

తే. కాలముండుట గుఱుతులు ♦ గల్గఁ జేసి
యుండె; నవ్వానిఁ జూచి రా♦ముండు గుఱుతు
తెలుకపఱచినయ వ్వివి♦యే యటంచు
నాతఁడెంచెను మదిలోన ♦ హర్షమెసఁగ. ౪౩ 747

క. అలఋశ్యమూకమున నీ, వెలఁదియు నేభూషణముల ♦ విడిచెనొ యవి శా
ఖల నిటఁ గనఁబడకున్నవి, యిలవైవనిభూషణములె ♦ యివియు నిజముగన్.

చ. కనకశలాకలాగున ని♦శాసము వెల్గుచుఁ బచ్చనై శుభం
బును నగునుత్తరీయమును ♦ భూనుతయుం బడవైవ వృక్షశా
ఖను నది యాశ్రయింపఁ బ్లవ♦గప్రవరుల్ కనినారు కాదె; గ
ల్లనితగ మ్రోఁగుచుం బడెడు♦నాభరణంబుల నెల్లవానరుల్. ౪౫ 749

క. ఆముఖ్యభూరిభూషా,స్తోమము నీసాధ్వి యమ్మఁ ♦ జూచి ధరణిపై
నామాడ్కి వైచెనిదిగో, నీమెశరీరమున నున్న♦యీవవనంబుల్. ౪౬ 750

క. చిరకాలము విడువక యే, ధరియించుటఁ గ్లిష్టమగుచుఁ ♦ దగ మాసియు నా

[1]ధరమున విచ్యుతమగునం,బరమట్టులు రంగుఁ గాంతి ♦ భాసిలునహహా. ౪౮

తే. వనిత యెవ్వతె రాక్షసా♦పహృతయాటఁ
బతికిఁ గనఁబడనిదె యయ్యె ♦ నతఁడు తలఁచు
చుంట నాతనిమనమున ♦ నుండునో [2]సు
వర్ణవర్ణాంగి యీమె భూ♦వరుసతియగు. ౪౯ 752

సీ. [3]ఆపదలందు న♦య్యబలల రక్షింపఁదగునట్లు నేను జే♦యఁగను జాల
నైతిఁగదా యను♦నట్టికారుణ్యముచేతను, నాశ్రయిం♦చినతరుణిని
గావంగనమయుము ♦ గననైతిఁగ ద యనుసత్స్వభావంబున ♦ సాధ్వి పురుషు
నంగంబునం దర్ధ♦మగునట్టియిల్లాలు కనఁబడకున్నదే♦య నెడఁశోక

తే. మునను, మనమున కింపగు♦ముద్దరాలు
కనులఁ బడకున్నదే యను♦కామతాప
మునను నీనాలుగింటిచే♦తను నెవతుకఁ
దలఁచి చింతించుచున్నాఁడొ ♦ యలరఘుపతి. ౫౦ 753

తే. ఆమె యీామెయె యగు; నీమె♦యాకృతియును
నంగములయును మఱియుఁ బ్ర♦త్యంగములయు
సుందరత్వము నెట్టివో ♦ క్షోణిపతికి
నవ్వి యట్టివియేయగు ♦ నరసిచూడ. ౫౧ 754

[4]క. రామున కెట్టితనూరుచి,యో మానిని కీమెకట్టి ♦ దొప్పును గానన్
ఈమహిళామణి తగినది, యామానవనాయకునకు ♦ నతనికి మిగులన్. ౫౨

క. ఈదేవిమనసు చక్కఁగ, శ్రీదయితుండైన రాము♦శీతకరునియం
దే దగిలియున్న దందున,నే దనప్రాణములవిడువ ♦ కీచందమునన్. ౫౩ 756

ఆ. ఒకముహూర్తమైన ♦ నుండఁగలైను రాము
మనసు నీమెయందె ♦ యనురతిఁ గనుఁ
గాననేయతండు ♦ క్షణమైన జీవించి
యున్నవాఁడు లేక ♦ యుండఁగలఁడె. ౫౪ 757

[5]చ. జనకజ లేకయుండినను ♦ క్ష్మాపతి దేహముఁ దా ధరించి యిం
కను మనియున్నవాఁడెకద, ♦ కాంతయుఁ దాను స్వతంత్రురాలుగా

---

1 ధరమునన్=పర్వతమునందు. 2 ఇయం కనకవర్ణాంగీ-అనిమూలము. 3 కారుణ్యే నానృశంస్యేన శోకేన మదనేన చ-అనిమూలము కారుణ్యాదిశబ్దములకు వ్యాఖ్యలోనియర్థము ననుసరించియే వ్రాయఁబడినది. 4 రామస్య చ యథారూపం తస్యేయ మసితేక్షణా-అనిమూలము. ఇయ మసితేక్షణా తస్య యోగ్యేతిశేషః-అనివ్యాఖ్య. ఈయర్థమే పద్యమున "తగినదియా" అని చెప్పఁబడినది. 5 దుష్కరం కృతవా న్రామో హీనో యదనయా ప్రభుః, ధారయ త్యాత్మ నో దేహం నశోకే నావసీదతి-అనిమూలము దీనివ్యాఖ్యలో నాకొక్కక్క శబ్దమున కొకొక్కక్కచమత్కారము చూపఁబడినది. దానిసారమే యీపద్యమునఁ గానవగు.

మిని విడువంగఁజాలదిట ♦ మేనును, రాఘవుఁడున్ స్వతంత్రుఁడ
య్యును దనువున్ ద్యజింపకయె ♦ యుండుట, శోకముచేఁ గృశింపకే
తనువున నుంట నీయవి నిఁ♦తాంతము దుష్కరకార్యముల్ భువిన్. ౫౩ 758

తే. ఇట్టివాని నొనర్చె మ♦ఱెవ్వరిట్లు
చేయఁజాలరు; మత్తకా♦శిని మహీజ
విడిచియే యింతవనుక సు♦గ్రీవపతి గురు
బాహుఁ డొక్కముహూర్తమే ♦ బ్రదికినాఁడు. ౫౩౪ 759

క. ఈకార్యము శ్రీరఘువరుఁ, డేకరణిం జేసె నిట్లు ♦ లింకొక్కరుఁడీ
లోకమునఁ జేయఁజాలఁడు, ప్రాకటయశుఁ డిట్టి దుష్క♦రంబగుపనినిన్. ౫౪

చ. అనియిటు లాసమీరసుతుఁ ♦ డాజనకాత్మజ సీతఁగాంచి నె
మ్మనమున హర్ష మొందుచు క్ష♦మాపతి యిట్టిసతీమతల్లి కన్
దనప్రియురాలిగాఁ బడసి ♦ ధన్యుఁడె యయ్యె నటంచు నెంతయున్
వినుతి యొనర్చెఁ గృత్రిమము ♦ వీడినచిత్తములోనఁ జక్కఁగన్. ౫౫ 761

పదునైదవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

హనుమంతుఁడు సీతదుర్దశఁ జింతించుట.

చ. హరికులపుంగవుండు కొని♦యాడఁగ నొప్పినజానకిన్ మనో
హరసుగుణాఢ్యుఁడో రఘుకు♦లాభరణంబును సన్నుతించి, వే
మరల విచారసాగరని♦మగ్నుఁడె యయ్యె; ముహూర్తమాత్ర మా
గురుతర తేజుఁడెంచి తన♦కుం గలదుఃఖముఁబట్టి దీనుఁడై. ౧ 762

క. కనుజంటనుండిరాలెడు, సనూనబాష్పములఁ గుంది ♦ యవనీజాతన్
మనమున నెన్నుచు దుఃఖించెను నివ్విధి; సీనుశీల ♦ సీతనిరతమున్. ౨ 763

ఆ. గురువినీతుఁ డగుచుఁ ♦ బరఁగులక్ష్మణునకుఁ, బూజనీయ యగును ♦ నీజగముల
వరసి కాచునట్టి ♦ యారామునకుఁ బ్రియ, యట్టియీయామె ♦ దుఃఖ♦మందు నేని.

క. దురతిక్రమమగుఁ గాల, మ్మరయఁగ నిఁక; దేవి యీయామె ♦ యత్నముఁ దానా
తురపడి చేయక శ్రీరఘు,వరువ్యవసాయం బెఱింగి ♦ వర్తించెడుఁజూ. ౩౪ 765

*సీ. తనపతి మృగమని ♦ తలఁచి వెంబడిపోవ మారీచుఁడని బుద్ధి♦మహిమ నెన్ని
నట్టి లక్ష్మణుఁడెట్టి ♦ వ్యవసాయపరుఁడో తా నెఱిఁగినయది; యిట్టి♦యింతికష్ట
కాలమునందును ♦ గలఁతనొందక వృష్టికాలంబునం గలం♦గని భగీర
థాత్మజయగుగంగ ♦ యట్లున్నయది; తుల్యశీలవయోవృత్త♦సిద్ధినంది

---

* రామస్య వ్యవసాయజ్ఞా- ఇత్యాదిశ్లోకద్వయవ్యాఖ్యానాభిప్రాయము పద్యమునఁ గనఁ
బడు.

తే. కులమునందును లక్షణ♦ములను దుల్య
యై చెలంగెడుఁగాన నీ♦యంగనకును
దగియెయున్నాఁడు రాముఁ డు♦త్పలదళాక్షి
యీమెతగియున్న దతనికి ♦ నెన్నిచూడ. ౫ 766

చ. అనివిలపించె; నయ్యనిలు ♦ నాత్మజుఁ డంత నవీనభర్మకాం
తిని దనరారుచున్ బ్రియము ♦ దివ్యము లోకులకెల్లఁ గూర్చుప
ద్మను బురుడించుచున్నవని♦తామణి సీతను జూచి నెమ్మనం
బున రఘురామునిం దలఁచి ♦ పోలఁగ నిట్లువచించె నాత్మలోన్. ౬ 767

ఉ. ఈవనితామతల్లికయి ♦ యే బలశాలిని వాలిఁ జంపెఁగా
భూవరుఁ డస్త్రశౌర్యమునఁ ♦ బొల్చుకబంధునిఁ గ్రూరరాక్షసున్
రావణతుల్యుఁ జంపె; సమ♦రప్రభుఁ డుద్ధతి శంబరాసురున్
జేవదలిర్పఁ గూల్చినటు ♦ చెచ్చెఱ భీమపరాక్రమున్ భయం
బావహిలంగ సంగరము♦నందు విరాధునిఁ గూల్చెఁ గానలోన్. ౭ 768

సీ. అనలశిఖాతుల్య♦మైనబాణావళిఁ బఱఁగించి శౌర్యంబు♦మెఱయ భీమ
కర్ములౌ దనుజులఁ ♦ గడువిక్రమాఢ్యులఁ బదునాల్గువేవుర ♦ బవరమందు
నాజనస్థానంబు♦నందు వధించెను; విదితాత్ముఁ డగురఘు♦వీరుఁ డీమె
కయి సంగరంబున ♦ ఖరునివధించెను; ద్రిశిరుని గురుతర♦తేజుఁ డైన

తే. యట్టిదూషణు వధియించె; ♦ నర్కసుతుఁడు
వాలిపాలితమై దుర్ల♦భంబు లోక
పూజితంబును నగుకపి♦భూరిరాజ్య
మీమె హేతువుఁబట్టియే ♦ యెలమిఁబొందె. ౧౧ 768

చ. వనజదళాయతాక్షులను ♦ భాసిలునీమెకునై కదా జవం
బునుగొనుచున్ నదీనదవి♦భుండయి శ్రీయుతుఁడౌ సముద్రునిన్
బనివడి నేను దాఁటి యిట ♦ వచ్చితి నీపురిఁ జూచినాఁడ; నీ
జనకజకై రఘూత్తముఁడు ♦ సాగరమేఖలయైనమేదినిన్. ౧౨౪ 770

క. *జగములనెల్లను దలక్రిం,దుగఁ జేసిన యుక్తమనుచుఁ ♦ దోఁచెడునాకున్;
దగ నెన్నిచూడ మది ము,జ్జగముల రాజ్యంబొ రాము♦సాధ్వియొ హెచ్చౌ.

క. అని పరిశీలించినచో, జనకజలో రాజ్యమెల్ల ♦ సరిపోలదు సు
మ్ము నిజంబు షోడశాంశం,బునకైనను; నీమెసాధు♦బుద్ధి తనరఁగన్. ౧౮

ఆ. ధర్మశీలుఁ డగుచుఁ ♦ దగుమిథిలాధీశు
తనయయగుచు, రాము♦ధర్మపత్ని

* రాజ్యంవా త్రిషులోకేషు-అనుశ్లోకార్థ మిట వర్ణితము.

యగుచుఁ బ్రాణనాథు♦నందు దృఢవ్రత
మలర నొప్పుచున్న♦యది మఱియును. ౧౪ 773

క. సరసిజరేణునిభంబులు, పరమమ్ములునైన భూమి♦పాంసువులు కళే
బరమున నొప్పఁగ బాలముఖి, పరిలుఠితంబైననేఁ ♦ బగిలిచికొనుచున్. ౧౫

క. జనియించినయామె యుర్వీ, వనితామణి; యార్యశీల ♦ భానుకులుఁడయి చ
క్కనిశౌర్యంబునఁ దగి, యుని, సనివార్యంబైన దశర♦థాధిపసుతుకిన్. ౧౫½

తే. పెద్దకోడలు, కీర్తిని ♦ బెంపుగాంచి
నదియు; విదితాత్ముఁడగుచు ధ♦ర్మాళి నెఱఁగి
మేలుమఱువని రామభూ♦పాలునకుఁ బ్రి
యాంగనయునయ్యె నిట రాక్ష♦సాంగనలకు. ౧౬½ 776

క. చిక్కి కృశించుచున్నది;, నిక్కముగా భర్తయందు ♦ స్నేహపుబలిమిన్
జక్కనిభోగాళిన్ విడి, యెక్కరణినినైన వాని ♦ నెన్నక మదిలోన్. ౧౭½

క. జనశూన్యమైనకానన, మును జొచ్చెను; మిగుల మధుర♦ముగ నొప్పెడుభు
క్తిని మునుగొనుచుండినద,య్యును వన్యఫలాళిఁ దృప్తి♦నొందుచు సతమున్.

క. పతిశుశ్రూషణరతయై, యతిశయసంతోషమును గృ♦హంబునఁ గనుప
ద్ధతినిటుఁ బొందుచున్నది;, సుతప్తకనకాంగమెంతొ ♦ సొంపునొసఁగుచున్.

క. స్మితముగ్ధభాషిణియు నం,తతసౌఖ్యార్హయునునైన♦ధరణిజ యేదు
ర్గతికిం దగనిదె యయ్యును, నతిశయవేదనల నిందు♦నందెడు నకటా!. ౨౧

క. శీలమునం దనరారుచుఁ, జాలన్ రావణునిచే న♦సాధుపథమునన్
జాలిం బొందఁగఁదగినటు, లీలీలఁ గలంపఁబడెడు ♦ నీసుచరిత్రన్. ౨౧½ 781

ఆ. దప్పిగొన్నవాఁడు ♦ తాఁ జలివందిరిఁ
గాంచునట్లు భూమి♦కాంతుఁ డీమెఁ
గనఁగఁదగును; రాజ్య♦మును గోలుపోయిన
రాజు మరలఁ బొంది ♦ రంజిలుగతి. ౨౨½ 782

క. జనకజ మరలం బొందుచు, ఘనసంతోషమును బొందఁ♦గలఁ డిది నిజ; మీ
వనితయును *గోరఁదగుభో,గనికరములు లేక బంధు♦గణహీనయునై. ౨౩½

క. తననాథునియాగమనం,బును గోరుచు మేనఁ బ్రాణ♦ములు నిల్పిన; దీ
దనుజాంగనలను నిత్తఱిఁ, గనుఁగొనదు, సుపుష్పఫలని♦కాయతరువులన్.

క. పరికింప దన్యమును జూ,చురతిన్ విడనాడి రామ♦శుభరూపమునే
నిరతము దలంచుచున్నది, యరయన్ నిజమిద్ది; స్త్రీల♦కందఱి కవనిన్. ౨౪

* కామభోగైః పరిత్యక్తా-ఆవిషూ.

చ. పెనిమిటి సత్కలాపముల ♦ బృందమునందును భూషణంబు కా
వున వరభూషణంబులను ♦ బూనఁగఁ దాఁ దగినట్టి యీమహీ
తనయయు నట్టిభూషణముఁ ♦ దాఁ గనమిన్ వెలుఁగొందకున్న; దీ
జనకజఁ బాసి రాఘవుఁడు ♦ సత్వరమే తనువున్ ద్యజింపనే. ౨౬ 786

తే. అట్టులయ్యును దనదుదే♦హమును విడువ
కున్నవాఁడె, వగం జిక్కి♦కున్నవాఁడె
యిద్ది దుష్కరకార్యమౌ ♦ నితరులెవరు
చేయఁజాలరు పూనిన♦క్షితితలమున. ౨౭ 787

¹క. శతపత్రనిభేక్షణయు న,సితకేశాంతయును సాధు♦చిత్తయు మతిసం
తతము సుఖార్హయు నగునీ, సతిదుఃఖము నొందియున్న♦సరణిం జూడన్.

²క. వనచరమాత్రుఁడ నగునా,కును మది దుఃఖంబు మిగులఁ ♦ గూడెదునకటా!
ఘనతరకృపాళుఁ డగురా,మున కది కల్గుటయు సహజ♦ముగదా తలఁపన్.

క. ధరవోలె నోర్పుడగఁ బు,ష్కరనేత్రయునైన యీమె♦జానకి మును భూ
వరులైన రామలక్ష్మణు, లరయుచు రక్షింప నొప్ప♦నట్టినతి యిటన్. ౨౮

క. తరుమూలతలంబున భీ,కరనేత్రము లొప్పనున్న ♦ క్రవ్యాదవధూ
పరిరక్షితయై యున్నది; కరము విచారంబుఁ గూర్పఁ♦గల దిది తలఁపన్. ౨౯

సీ. జనకతనూజ తు♦హినహతనళినియ ట్లంగశోభయుఁ గుంద ♦ ననవరతము
వ్యసనపరంపర ♦ బాధించుచుండంగ, సహచరరహితయౌ ♦ చక్రవాకి
కరణి రాముని బాసి ♦ కడువగ నొందుచు జాలిఁ గొల్పెడునవ♦స్థను గనుచును
వసియించి యున్నదీ♦వనిఁ; బూలపఱపున శాఖాగ్రములు వంగఁ ♦ జార్వశోక
తరువరంబులు, వసం♦తము వచ్చుటం జేసి ³బహుసహస్రప్రభా♦భాసమానుఁ

ఆ. డగుచు మందరశ్మి ♦ యగుచును బొడచూపి
నట్టిచందమామ ♦ యాత్రినీమె
యొందునట్లు చేయు♦చున్నారు; గదయుని
బలయుతుండు వేగ♦వంతుఁ డగుచు. ౩౦ 792

క. అనిలతనూజుఁడు నగునా, హనుమయు నీవిషయమిట్టు ♦ లాత్మఁ దలఁచి యీ
వనితయె సీతయటంచును, విన్ళ్చయము నొందియుండె ♦ వృక్షమున నటన్.

పదునాఱవ సర్గము సంపూర్ణము.

---

1 ఇమా మసితకేశాంతాం శతపత్రనిభేక్షణామ్ - అనుశ్లోకార్థసార మిందు నిక్షిప్తము.
2 ఈపద్యము గోవిందరాజులవ్యాఖ్యము నుపపాదించుననియు నిదియే శ్లోకార్థసారమనియు గ్రహింపఁ దగు. 3 హిమవ్యపాయేనచ మందరశ్మి రభ్యుత్థితో నైకసహస్రరశ్మిః-అనియూ. మందరశ్మిః=మార్గశేషతయా మందకాంతిః చంద్ర ఇతి యావత్-అనివ్యాఖ్య.

౧౭ - వ సర్గము.

—హనుమంతుఁడు కావలియున్న రాక్షసాంగనలం జూచుట.—

ఆ. తెల్లగలువపిండు♦తీరున నలరుచు, నిర్మలుఁ డగువిధుఁడు ♦ నీలనిర్మ
లోదకమున నంచ ♦ యొగిఁ జనుగతినీల, నిర్మలాంబరమున ♦ నీటుగులుక. ౧

క. చనిచని యపరాంశంబును, గనియెన్; నిర్మలకరాళిఁ ♦ గ్రాలుచు దనకాం
తినిజూపుచు సాహాయ్యము, హనుమకుఁ జేయునటు శీత♦లాత్మకరములన్. ౨

క. మరుదాత్మజాతుపయిని బ్రసరింపఁగాఁ జేసెఁ; బూర్ణ♦చంద్రనిభాస్యన్
ధరణిజ నంతట నెక్కువ, బరువున నొకయు మునుంగు♦పద్ధతి నీటన్. ౩

క. పెనువగల భారమున మ్రున్గినరీతిం జూచె నతఁడు; ♦ నెలఁతను దగఁ జూ
డనుగోరి పరీక్షించుచుఁ, దనుమధ్యకుఁ జెంతఘోర♦దర్శన లగుచున్. ౪

చ. కనఁబడు రాక్షసాంగనలఁ ♦ గాంచెను, నందొకకంటిరాక్షసాం
గన నొకశ్రోత్ర మొప్పఁ దగు♦కాంత, విశాలములై నకర్ణముల్
తనదుశిరస్సు గప్పఁగను ♦ దారుణరీతిని నున్నాతినిన్
గనియెను, గర్ణహీనయగు♦కామిని నాతఁడు నవ్వనంబునన్. ౫ 798

సీ. జలవరాహశ్రోత్ర♦సమకర్ణయుత నాతి, నూర్ధ్వముఖంబుగా ♦ నొక్కరీతిఁ
దిరిగి యూర్పులపిండుఁ ♦ దీవ్రగతిం బుచ్చునాసికనొప్పెడు♦నాతి, మిగులఁ
బెద్దది యగుతల ♦ వెలయఁగ నున్నట్టిదానిని, దనుదీర్ఘ♦తరగళంబు
గలదానిఁ, దలవెండ్రు♦కలె లేనిదానిని, గొంచెపువెండ్రుకల్ ♦ గొనరుమిగుల

తే. నున్నదానిఁ గంబళివలె ♦ నొప్పుకేశ
ములఁ జెలంగెడుదానిని ♦ గళితలంబ
కర్ణనిటలను, వ్రేలాడు♦కడుపుదాని
లంబవక్షోజయయి యొప్పు♦లలన మఱియు. ౬ 799

తే. పెదవివ్రేలాడ నొప్పెడు♦భీరువుఁ జూబు
కోష్ఠమునఁ జూడఁగాఁ దగి♦యున్నవనిత
వ్రేలుచున్నముఖంబునఁ ♦ గ్రాలు నాతి
వ్రేలుచున్న మోకాళ్లను ♦ వెలయునువిద. ౭ 800

సీ. పొట్టిరక్కసి మఱి ♦ పొడుగుదానిని, గుబ్జ, వికటను, వామనఁ, ♦ బింగలాక్షి
భుగ్నవక్త్రఁ, గరాళ♦ఘోరవికారాస్యఁ గనుఁగొనె; మఱియు నా♦కపివరుండు
వికృతవేషంబుల ♦ వెలయువారిని, బింగళచ్ఛాయగల్గిన♦లలనలఁ దగ
నల్లనివారల ♦ నుల్లంబు కోపరతిం బొల్పఁదగునట్టి♦తెఱవలఁ, గల

తే. హాభిలాషలఁ దగువారి ♦ నల్లె యినుప
గుదియలన్, గూటముల మఱి ♦ కూటముద్గ

రాదులం దాల్చువారిఁ, గో♦లాస్యలను, మృ
గాస్యల, మహిషవక్త్రల ♦ నచటఁ గనియె. ౯౹ 801

క. పులిమొగములు గొఱ్ఱెలమో,ములు నక్కలమోము లట్టి♦మొగములు గలవా
రల, నుష్ట్రద్విరదాశ్వాం,ఘ్రిల నొప్పెడు స్త్రీలఁ, బ్లవగ♦కుంజరుఁడు గనెన్.

క. తల దేహములోపలనే, గలవారల, మఱియు నేక♦కరపాదములం
జెలఁగెడువారల ఖరకర్ణల, నశ్వశ్రోత్రములను ♦ రాజిలువారిన్. ౧౦౹ 803

సీ. గోహస్తికర్ణలఁ ♦ గోఁతిచెవుల్ గలయతివల, ముక్కు లే♦నట్టివారి
నతినాసికలను, ది♦ర్యఙ్నాసికల, వికృతము లగునాసలఁ ♦ దనరువారిఁ
గరికరసమనాసి♦కయు గలవారల, భాగభాగమ్మునఁ ♦ బరఁగుచు మఱి
యూర్పుల వెలయించు♦చున్ననాసికలను గలవారి, మఱియును ♦ గరిపదసమ
తే. పాదములు గల్గువారి న♦పారపాద
ములను బొల్పారువారి, గో♦వులవలెఁ దగు
పదములుం గలవారలఁ ♦ బాదములను
గుజులుగల్గినరాక్షస♦సతులఁ గనె. ౧౨౹ 804

క. అతిమాత్రశిరోగ్రీవల, నతిమాత్రకుచోదరులను ♦ నాచందముగా
నతిమాత్రనేత్రలను న,ల్లతిజిహ్వల, దీర్ఘనఖర♦లగుచెలువలనున్. ౧౩౹ 805

సీ. మేఁకమొగంబుల ♦ మించువారల, గజ, గో, సూకరాస్యల ♦ ఘోటకాన
నల, నుష్ట్రి, ఖరవక్త్ర♦ములఁ దగునట్టి యాదనుజాంగనల, ఘోర♦దర్శనలను
శూలముద్గరభిండి♦వాలశోభితహస్తలను, గలహప్రియ♦లను నమర్ష
గలయట్టి దుస్స్వభా♦వల, ఘోరదంష్ట్రిల, వికృతవక్త్రల, ధూమ్ర♦వివృతకచల
తే. మద్యమును ద్రాగువారల ♦ మద్యమాంస
నిరతచిత్తల, మాంసశో♦ణితనిమగ్న
కాయముల నొప్పువారి, ర♦క్తముపలలము
భోజనముగాఁగఁ దగువారిఁ ♦ బోలఁగనియె. ౧౬౹ 806

క. వనచరతిలకుఁడు గగ్గురు, జనియింపఁగఁ జేయువారి ♦ స్కంధంబులతోఁ
దనరారునాయశోకం,బును నంతట నావరించి ♦ భూసుతకొఱకై. ౧౭ 807

ఆ. కూరుచుండియున్న ♦ క్రూరదానవకాంత
లను దగంగఁ గాంచె; ♦ జనకతనయఁ
గనుట హర్షమునను ♦ గాంతిని బొల్పాఱు
ననిలతనయుఁ డప్పు ♦ డాదరమున. ౧౮౹ 808

క. జనకజ, ననిందితను, దాఁ,గనియె నశోకంబుక్రిందఁ ♦ గాంతిఁ దఱిగి యిం
తనచానిశోకజలనిధి, మునుఁగుచు భూరేణుకలిత♦మూర్ధజ యగుచున్. ౧౯

క. తనపుణ్యమెల్ల క్షీణిం,చిన నాకాశంబునుండి ♦ క్షితిపయిఁ బడుచు

క్కను సరిపోలుచు శీలం,బునఁ గీర్తిని గాంచి తనవి♦భుం గన కార్తిన్. ౨౦

చ. సురుచిరభూషణావళుల ♦ శోభిలు కెంతయుఁ బ్రాణనాథుపైఁ
బరఁగెడు ప్రీతి భక్తులచే♦భాసురభూషణసంయుతలై తగన్
సురరిపుసన్నిరుద్ధయయి ♦ సొంపును మాని విహారబాంధవో
త్కరయయి హస్తియూథమును ♦ గానక యొంటిగ నుండి కానలోన్. ౨౧

తే. సింహసంరుద్ధయయి చనఁ ♦ జేవలేక
యార్తిఁ గుందెడుద్విరదము ♦ ట్లామెమూఢఁ
దగినదై యుండె; శారదా♦భ్రగణపిహిత
చంద్రరేఖవలెం జూడఁ♦జాలి మఱియు. ౨౨ 812

తే. నలుఁగు మొదలగుసంస్కార♦ములు కలుగమి
నందమెల్లను దఱిగి క♦నం దగునటు
లుండఁ దంత్రులు లేమి న♦యుక్తమైన
వల్లకిని బోలి యప్పు భా♦సిల్లుచుండె. ౨౨॥ 813

[1]చ. పెనిమిటి యందఁబాయకయె ♦ పృథ్వితనాథవ యుండ నర్హయా,
దనుజవధూవశంబునను ♦ దా వసియింప నవర్హయౌను, రా
ముని విడనాడి దుఃఖమయ♦ముం గడుదుస్తరణంబు నౌ మహా
వననిధి మున్గ యాదనుజ♦భామలు చుట్టును ముట్టడింపఁగన్. ౨౩॥ 814

క. క్రూరగ్రహసంయుక్తం, బౌ రోహిణిపోలిక్కఁ జూడ♦నై యుండుచుఁ దా
నారామమందు నట[2]నును,వారము లేవట్టితీఁగ♦వలె నప్రభయై. ౨౪ 815

చ. వనమున నంతరాళమున ♦ వారిజలోచన సీత యుండఁగా
హనుమ కనుంగొనెన్; మఱియు ♦ నంబుజకాండము పంకదిగ్ధమ
య్యును సహజంబుగా మిగుల ♦ నొప్పెడులాగునఁ బంకయుక్తతన్
దనతనుభాగముల్ సురుచి♦రం గనకున్నను నైజకాంతిచేఁ
దనరుచు నెంతయున్ నలఁగఁ ♦ దద్దయు మాసినచీరయొప్పఁగన్. ౨౬ 816

తే. హరిణశాబాక్షియై, భర్త♦దైనతేజ
మును దలఁచుకతఁ దనదైన్య♦మును విడి తన
శీలమే కాఁపుగా నొప్ప ♦ నీలలోచ
నములు పొల్పార దీనాన♦నమునఁ బొదలి. ౨౭ 817

క. కనుపట్టుచున్నసీతను, హనుమంతుఁడు కనియె; నంత ♦ హరిణాక్షిని సీ
తను భీతహరిణకన్యక, యనుపున నెల్లెడలఁ జూచు♦నట్టిజనకజన్. ౨౮ 818

క. [3]ఘనతరనిశ్వాసంబుల, వనమునఁ గలవృక్షపల్ల♦వంబుల దహియిం

1 సీతాం భర్తృవశే యుక్తామ్-అని మూలము. 2 లతామకుసుమామివ-అని మూలము. 3 సంఘాతమివ శోకానామ్-అని మూలము.

చునటులఁ జూపట్టుచుఁ దను,వునుదాల్చిన వగలగుంపువోలెన్ మఱియున్.

క. చెలరేఁగిన దుఃఖోర్ముల,వలెఁ జూపట్టుచును భూమివలె నోర్పు దగన్
గలిగి సువిభక్తతనువున, వెలయుచు సొమ్ములను గొనక వింతమెఱయుచున్.

చ. కనఁబడుచున్న సీతఁగని గాలికుమారుఁ డనంతహర్షముం
గనియెను; నవ్వనంబునను గామిని నమ్మదిరేక్షణన్ మహీ
తనయను జూచి బాష్పములు తద్దయు జాఱఁగ [1]రాముఁగూర్చి వం
దనము నొనర్చి; శౌర్యము నితాంతము నొప్పఁగఁ బొల్చునాతఁడున్. ౩౧

ఆ. [2]రామలక్ష్మణులకు నేమంబునన్ మ్రొక్కి
జనకతనయఁ గాంచి సంతసమున
నాయశోకశాఖలందుఁ గన్పడకుండ
నొదిగియుండె [3]నుపమ యొప్పుచుండ. ౩౨ 822

పదునేడవ సర్గము సంపూర్ణము.

౧౮ - వ సర్గము.

రావణుం డశోకవనమునకు వచ్చుట.

[4]చ. హనుమయు నట్లు పుష్పితము లౌధరణీజము లొప్పనున్నయా
వనమును జూచుచున్ జనకవల్లభుపుత్త్రిని జూచుచుండునం
త నిశయు నంతయే మిగిలి తద్దయు భాగము పోయియుండె; నం
త నపరరాత్రియందున నతంపు దళాంతరసీమనుండియే. ౧ 823

సీ. అంగషట్కంబుల నలరు వేదంబుల నెఱిఁగి యజ్ఞంబుల నెల్లఁ దమరె
యితరులచేతఁ జేయించు [5]నాబ్రహ్మానురుల వేదనిర్ఘోషములను వినియె;
నంతట శ్రుతిమనోహరములౌ మంగళవాద్యనిస్వనములు ప్రబలుచుండ
వానికి నమ్మహాబాహుండు మిక్కిలిబలశాలి యగుదశవదనుఁ డట్టె
మేలుకాంచెను; మఱిమిక్కిలిశౌర్యంబుగలరావణుఁడువస్త్రములును మాల్య

తే. ములును నిద్రావశంబున నెలవులవిడి
యుండఁ దగువేళ మేల్కాంచి యుర్వితనయఁ
దలఁచుకొనె; [6]నంత రాక్షసవల్లభుండు
జనకసుతయందు మిగులనాసక్తిఁ బూని ౨ 824

1 నమశ్చక్రే చ రాఘవమ్-అనిమూలము. 2 నమస్కృత్వా సరామాయ లక్ష్మణాయ చ-అని మూలము. 3 ఉపమ యొప్పుచుండ-అనునది మూలార్థానుపోషకము. 4 కించిచ్ఛేషానిశాభవత్-అని మూలము. 5 బ్రహ్మరక్షసామ్-అనిమూలము. బ్రాహ్మణత్వవిశిష్టరాక్షసానామ్-అనివ్యాఖ్య. 6 భృశం నియుక్తస్తస్యాం చ మదనేన మదోత్కటః, న స తం రాక్షసః కామం శశాకాత్మనిగూహితుమ్-అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులు సీతయందు రావణునకు భక్తియేకలదుగాని మోహములేదని

తే. స్మరుఁడు పురికొల్పినంతన ♦ మదవిమోహి
తుఁడయి యాకామతను మన♦స్తోయజమున
నడఁచుకొనఁజాలఁడయ్యె నా ♦ యసురవర్యుఁ
డాభరణజాలములఁ దాల్చి ♦ యతులకాంతి. ౫ 825

క. నిరతము పుష్పఫలంబులఁ, గరము సుదై తగినవృక్ష♦కాండంబులు పు
ష్కరిణులు వెలయఁగ బహువిధ, సురుచిరపుష్పోత్కరముల♦సొంపుమగనుచున్.

క. అనవరతము మత్తిల్లిన, ఘనవిహగతతిం జెలంగఁ ♦ గడునద్భుతమై
కనఁబడునశోకవనమును, గనువేడుక నొందె మిగులఁ ♦ గానన మదియున్. ౭

తే. కనులమనసును హరియింపఁ♦గాఁ గలవృక్ష
ములను వగఁ గూడియుండు, ని♦ర్మలమణిగణ
కనకమయతోరణంబులఁ ♦ గ్రాలువీథు
లొప్ప బెడగారుచుండె న♦ట్లొప్పువనము. ౮ 828

క. పలువిధములఁ దగుమృగగణ, ములచే, ధర రాలినఫల♦ములచేఁ దగి మి
క్కిలియందమైనరీతిని, వెలయఁగ నారావణుండు ♦ వేగమ చొచ్చెన్. ౯ 829

క. సురగంధర్వాంగనలా, పురుహూతుని వెంబడించి ♦ పోయెడురీతిం
దరుణీశతంబు రావణుఁ, డరుగుచు నుండంగ వెంట ♦ నరిగెం ద్వరతోన్. ౧౦

క. తరుణులు కొందఱు కాంచన, కరదీపికలన్ గ్రహించి ♦ కదలిరి మఱి చా
మరములఁ గొందఱు పట్టుకొ,నిరి కొందఱు తాళవృంత♦నికరములఁ దమిన్.

క. ధరియించిరి, మఱికొందఱు, తరుణులు నవభర్మపాత్ర♦తతులన్ జలమున్
బరమశుభదంబుఁగొని పో,యిరి రావణువెంటఁ గొంద♦ఱింతులు పూన్కిన్.

తే. కత్తులను నాసనంబులఁ ♦ గైకొనిచన
జాణ యొక్కతె నవసురా♦సాంద్రరత్న
పాత్రమును గుడిచేతను ♦ బట్టుకొనుచు
నరిగె రావణువెంట నె♦య్యంబుమీఱ. ౧౩ 833

క. తరుణి మఱొక్కతె *పూర్ణాం, బురుహారిప్రభను మించి ♦ పొలుచుచు నవక
ర్బురదండము రాయంచల, కరణి సితంబవగు గొడుగుఁ ♦ గైకొని వెనుకన్.

క. చనియెను; నుత్తమలగునా, తనికాంతలు నిద్రచొక్కు, ♦ దద్దయు మరఁ గ్రో
లినకైవు, పొలయ నెఱ్ఱని, కనులొప్పఁగ వీరుఁడైన♦కాంతునివెనుకన్. ౧౫

యర్థమున వ్రాసిరి. ఆయర్థముగూడ నిటఁ దెలుఁగునఁ గనఁబడును. అంతన్ అమదవిమోహితుఁ
డయి, యనియు, అడఁచుకొనఁజాలఁడయ్యెనా? అనియుఁ బదముల విభజించిన వారర్థము.
అంతన చాలఁడయ్యెన్ ఆ యసురవర్యుఁడు-అని పదవిభాగము చేసిన ప్రతీతికార్థము స్పష్టము.
* పూర్ణాంబురుహారిప్రభము=సంపూర్ణచంద్రకాంతిని. ఇట నంబురుహారిశబ్దము మేలయని కవిత
చెప్పవాడుకగలవారు ప్రశ్నింపరని నాభావము.

క. ఘనపంక్తి మెఱపుఁదీఁగలు, వెనుకొను గతిఁ బ్రీతిమీఱ ♦ వెంటఁదగిలి వే
చనిరి; మహాబలుఁడౌ దను,జనిప్రియపత్నులును నిద్ర♦చొక్కు పొలయుటన్.

తే. వ్యత్యయంబుగఁ గేయూర♦హారములను
వైచుకొని యంగరాగంబు ♦ వదలిపోవ
గళితకేశాంతలయి, స్వేద♦కలితములయి
యాస్యములు చెల్వుమీఱ నొ♦య్యారమమర. ౧౬౪ 837

సీ. మదశేషమునఁ దమ♦మనసులు ఘూర్ణిల్ల, నిదురచేఁ గలఁతయు ♦ గదుర దాన
నెమ్మొగంబులుచాల♦నెమ్మొగుల్కఁగ [1]స్వేదమున నంగములసుమ♦ములును వాడఁ
గుసుమమాల్యమ్ము లా♦కులములై జడముడులను వ్యత్యయంబుగఁ♦గనఁబడంగ
భర్తయంజలి గౌర♦వంబునఁ దమిచేత రాక్షసప్రభువగు♦రావణునిని

తే. ననుసరించిరి; వారికి ♦ నాథుఁడైన
యసురవరుఁడు మహాబలుఁ♦డతనువశత
నంది జానకియందుఁ జెం♦పొందుప్రీతి
మనమునం దొప్పుచుండ మం♦దుని విధమున. ౧౯ 838

క. మదమున నడకయు నందము,గఁ దనరఁగా వెలసె; నంతఁ ♦ గాంతామణులె
ల్లఁ దమిన్ వచ్చుచునుండఁగఁ, దదీయకాంచీరవంబుఁ ♦ దావినెఁ గపియున్.

తే. అందియల నాదముల మరు♦దాత్మజుండు
వినియె; నసదృశకార్యుఁడై ♦ విపులబలము
తనర నతిలోకపౌరుషం♦బునఁ జెలఁగుచుఁ
దద్వనద్వారమును జేరు♦దనుజపతిని. ౨౦౪ 840

చ. కనుఁగొనె వాయునందనుఁడు ♦ కాంచనదీపికలెన్నొ వేలుగా
వనితలు గంధతైలగురు♦వాసనలొప్పుచునుండఁ బట్టి వే
చనఁగఁ దదీయతేజమునఁ ♦ జక్కఁగ రావణుఁ డొప్పి మీనకే
తనమదమద్యగర్వసహి♦తంబులు వంకరలైననేత్రముల్. ౨౨౪ 841

తే. ఎఱ్ఱనై యాయతంబులై ♦ యొసఁగుచుండ
ధనువును ద్యజించి వచ్చుప్ర♦త్యక్షమదనుఁ
డనఁగఁ దగియుండె; మఱియు నా♦దనుజవర్యుఁ
డుత్తమంబయి ధూళిలే♦కొప్పుమీఱి. ౨౩౪ 842

క. [2]సుమథితతక్రపయోరుచు, లమరంగ నిజాంగదముల♦యందుఁ దగులుకొ
న్న మహితవస్త్రమ్ము విలా,సము మీఱఁగ లాగుకొనుచుఁ ♦ జను దేరంగన్.

---

1 స్వేదక్లిష్టాంగకుసుమాః-అనిమూ. 2 వస్త్ర ముత్తమమ్, సలీల మనుకర్షంతం విముక్తం వస్త్ర మంగదే-అనిమూ.

చ. హనుమయుఁ బత్రసాంద్రమగు♦నట్టి యశోకానోకహమ్మునందు నే
జనునకుఁ గానరానిదగు♦చందమునన్ మృదుపత్రపుష్పముల్
తనువును గప్పియుండ, నల♦దానవుఁ డెంతనె యున్నయట్లుగాఁ
గనుఁగొనసాగె; నిట్లతనిఁ♦గాంచుచు యౌవనరూపసంపదన్. ౨౫౪ 844

క. అలరారుచున్నతత్పుర, లలనలఁ గనుఁగొనియె; నచటఁ ♦ బ్లవగేంద్రుఁడు కాం
తల వారి సుందరాంగుల, నెలమిం గూడుకొని దాఁక♦వేళ్వరుఁ డోకటన్.

క. పతగంబులు మృగములు న,ద్భుతశబ్దము లొక్కరీతిఁ ♦ దస్త్రయుఁ జేయన్
హితముగఁ గన్పడునావని, జతనంబునఁ జొచ్చె; రాక్ష♦స ప్రభుఁ డంతన్.

క. సురఁ గ్రోలుట మత్తుండై, నిరుపమచిత్రాభరణవి♦నిర్మలకాంతుల్
పరఁగంగ శంకుకర్ణము, లరుదుగఁ గన్పట్టఁగా మ♦హాబల మమరన్. ౨౮

చ. అనుపమరూపవైఖరుల ♦ నారయఁగా సురసుందరీగణం
బును నిరసించుకామినులఁ ♦ బొల్పుగఁ గూడి యుడుప్రజంబుచే
తను బరివారితుండగు సు♦ధారుచిలాగున నొప్పుచున్ మరు
త్తనయునకుం గనంబడియెఁ ♦ దాను విభాకరతుల్యతేజుఁడై. ౨౯ 848

చ. గురుతరతేజుఁడై నకపి♦కుంజరుఁ డీఘనబాహుఁడే యగున్
సురరిపుఁ డాపులస్త్యనకు ♦ సూనుఁ డటంచుఁ దలంచి మెల్లఁగాఁ
దరువునఁ గ్రిందికొమ్మకును ♦ దా దిగియెన్ మఱియున్ మహాభయం
కరగురుతేజుఁడయ్యు నల♦కర్బురనాథుని భూరికాంతికిన్. ౩౦ 849

ఆ. తగ్గి పత్రపిహిత♦తరుశాఖ నొకచోట, దాగియుండె; సంహ♦తస్తనయుగ
నసితశీర్షజాంత♦నావరారోహను, సత్కటాక్షఁ జూడఁ♦జనియె దరికి. ౩౨ 850

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

౧౯-వ సర్గము.

సీత రావణుఁ జూచి భయపడుట.

చ. దనుజవరేణ్యుఁ డచ్చటికిఁ ♦ దాఁ జనుదేర ననిందితాంగి యా
జనకజ రూపయౌవనవ♦శంగతదేహుని భూషణాఖిరా
ముని నతనిన్ భయంకరుని ♦ ముందట దూరమునుండి వచ్చువా
నిని గనుచుం బ్రవాతమున ♦ నిర్భరరీతి వడంకురంభనాఁ
జనుతరు వట్లుగా వడఁక♦సాగె భయంబును బొంది యెంతయున్. ౨ 851

క. *వరవర్ణిని యాజనకజ, విరివగుకనుజంటు జెలఁగి ♦ విశ్రవసునుతుం
డరుదేరఁ గాంచి తొడల ను,దరమును బాహువులచేత ♦ స్తనయుగము వడిన్.

---

* ఆచ్ఛాద్యోదరమూరుభ్యాం బాహుభ్యాం చ పయోధరౌ-అనిమా.

తే. కష్టకాని యేడ్చుచుం దనుఁ ♦ గాంచువార
లచట లేమికి వగచుచు ♦ నబల కూరు
చుండె; దశవదనుం దప్పు ♦ దుర్వ్రతనయు
రాక్షసీగణసంతత♦రక్షితాంగి. ౩౪ 853

చంపకమాలిక:—

పెనువగఁ గుందుచుఁ విపుల♦భీతిని బొందుచు సాగరంబునఁ
మునుఁగఁగ నున్ననౌకవిధ♦ముం దలపించుచు, మెత్తలేక య
వ్వనిధరఁ గూరుచుండి, పతి♦భక్తియె సద్వ్రతమై చెలంగ, భూ
మిని నఱుకంగనే పడిన♦మేటిమహీరుహశాఖవోలె, నం
గనిచయమందుఁ గ్రమ్ముకొను ♦ ధూళిరజమే యొకభూషణంబుగాఁ
దనర, విచిత్రరీతిగ ని♦తాంతము చూడఁగ నొచు, రూపముం
గన మణిభూషణార్హయయి ♦ క్రాలియు భూషణముల్ గ్రహింపకే
ఘనతరపంకదిగ్ధయయి ♦ కన్పడుచున్నమృణాళియట్లు కాం
తిని బొలుపొందియుఁ మిగుల ♦ దీప్తిని బాసియె యున్నజానకిం
గనుఁగొనె; నామెయుఁ మఱియు ♦ ధూపతి కేసరి, యాత్మవేత్తయుఁ
ఘనుఁడునునైన రాముపద♦కంజసమీపము చేరఁబోవుశ
క్తిని గనకుంట నెట్లయినఁ ♦ దెంపున నేగఁగ నెంచి యాతఱిఁ. ౬౪ 854

సీ. సంకల్పహయములఁ ♦ జక్కఁగఁ గట్టినమనసనురథముపై ♦ మమత నెక్కి
యాతనిచెంతకు ♦ నరుగుచున్నదివోలె, ధ్యానశోకములకుఁ ♦ దాను జిక్కి
యన్నముం గొనమి న♦త్యంతంబు శుష్కించి యేడ్చుచునొంటిగా♦నెవరుగాని
కాచువారలు లేమిఁ ♦ గడుఁజింతనొందుచు దానియంతంబును ♦ గానక యెద

తే. రామునేయాశ్రయించుట ♦ వ్రతముగాఁగ
నుండునదిగాన మంత్రాది♦కోగ్రసాధ
నాళికిం గట్టుపడి నేల ♦ నలముకొనిన
సర్పరాట్కన్యయట్లు చే♦ష్టలను బాసి. ౭౪ 855

ఆ. ధూమకేతువనఁగఁ ♦ దోఁచుగ్రహంబుచే
నావరింపఁబడిన♦యట్టిరోహి
ణివలెఁ బొక్కుచుండె; ♦ నెలఁతమిన్నమఱియు
వృత్తశీలములను ♦ వెలయుచుండి. ౯ 856

తే. *ధర్మమేముఖ్యముగ నొప్పి ♦ నిర్మలమగు
నట్టియాచారయుక్తమై ♦ యలరువంశ

* వృత్తశీలకులే జాతా మాచారవతిధార్మికే, పునస్సంస్కార మాపన్నాం జాతామివ చ దుష్కులే-అనిమా. సత్కులప్రసూతాం దుష్కులోత్థా మిత్యర్థః-అనివ్యాఖ్యా.

మందు జన్మించి దుష్కుల♦మందుఁ బెండ్లి
యయి తదన్వయజనితక♦న్యవలెఁ గుంది. ౧౦ 857

క. రిత్తది యగునపవాదము, హత్తుకొనం దూలినట్టి♦యశముకరణి, నా
వృత్తివిహీనతఁ గుందిన, యుత్తమవిద్యవలె నొప్ప♦నొందక మఱియున్. ౧౧

ఆ. సన్నగిలినయట్టి ♦ చాఱుకీర్తినిబోలి, యాదరణము లేని♦యట్టి శ్రద్ధ
కరణిఁ బూజసేయఁ♦గాఁ దగువస్తువుల్, లేనిపూజయట్లు ♦ కానఁబడుచు. ౧౨

సీ. ప్రతిహతమగునాశ♦పద్ధతి మీఱంగఁ, దగ్గినయట్టియా♦దాయమువలె
భటులెల్ల నాచరిం♦పనియాజ్ఞవలె, లయకాలజ్వలద్దిశ♦కరణి మఱియు
నపహరింపంబడి♦నట్టి పూజయుఁబోలె, విధ్వస్తపద్మిని♦విధమున, వర
వీరులు లేమిని ♦ వెలయకుండినసేనవలెఁ, దమోధ్వస్తయౌ ♦ ప్రభ తెఱఁగున

తే. జలము లించుకమిగిలిన♦శైవలినివి
ధమున, నపవిత్రసంస్పర్శ♦నమును గన్న
యగ్నివేదికరీతి, శాం♦తాగ్నిశిఖయుఁ
బోలె నలరారకుండె; న♦ప్పొలఁతి మఱియు. ౧౩ 860

సీసమాలిక:—

స్వర్భానుసంఛన్న♦చంద్రమండల మొప్పువున్నమ రాతిరి♦పోల్కి, హస్తి
హస్తపరామృష్ట♦మై యాకులంబులుఁ జెడిపోవఁ బత్తులు ♦ చెదరి భీతిఁ
జెందఁగాఁ దగునర♦సీరుహాకరమట్టు లిరుగట్లు తెగ జల♦ములుగ నెండి
పోయిననదివలె; ♦ నాయకునిం బాసి తచ్ఛోకమునఁ బీడి♦తయయి కృష్ణ
పక్షనిశాభంగి, ♦ భర్తృదుఃఖంబున, సంస్కారములఁ జేయఁ♦జాలమి గత
కాంతియై చూపట్టె; ♦ త్యాసుత; మఱియును సుకుమారియై కడు♦సుందరంబు
లగునవయవములు ♦ తగియుండ, రత్నగర్భగృహోచితయునయ్యు ♦ వట్టినేల
నుపవిష్టయై, యచి♦రోద్ధృతంబయి యుష్ణమునకు వాడుచునున్న♦వనజనాళ
మట్లుచూడందగి; ♦ యడవిగృహీతయై స్తంభంబునకు రశ్మి♦జాలములను
గట్టివేయంబడి ♦ కాంతునివిడనాడి, యూర్పులఁబుచ్చుచు ♦ నుగుతరమగు
వగనొందియున్నట్టి ♦ వారణరాడ్వధూటట్లు, యత్నములేమి ♦ నమల కేశ
సంతతి యేకమై ♦ జడగాఁగఁ బొడవుగ నమర, శరత్కాల♦మందు నీల [నఁ
వనపంక్తినొప్పుభూ♦మినిబోలి, యుపవాసమున, శోకమునను, జిం♦తను, భయము
జాలక్షీణించి, కా♦ర్శ్యమునొంది, దీనయై, తపమెవిత్తముగ, మి♦తముగఁబరఁగు
నాహారమునుగాని ♦ యార్తినొందుచు, నంజలినిబట్టి రాముచే ♦ దనుజపతికి
నవమానమగుఁగాక ♦ యని యిష్టదేవత నర్థించురీతిగా ♦ నమరియుండె;

తే. గాచువాఁ డెవ్వఁడైనను ♦ గన్పడునని
నలుదెసలఁ జూచుచున్ రోద♦నంబు చేయు

చును, సుపక్ష్మము లొప్ప నే♦త్రానికొనలును
గలిగి శుక్లంబులైనట్టి ♦ కనులవెలసి. ౨౨౫ 861

క. పతిననుసరించుటయె సద్వ్రతముగ, నేనింద లేక ♦ పరఁగుజనకుస
త్సుత కాసఁ గొలుపఁబూనెను, [1]మృతినే రావణుఁడుకోరి ♦ మేటిపలుకులన్.

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౨౦ - వ సర్గము.

రావణుఁడు సీతను ప్రార్థించుట

[2]క. దనుజుఁడు దీననిరానం, దను సాధ్విఁ దపస్వినిన్ ము♦దంబున సీతన్
గని సాభిప్రాయములుగఁ, గనఁబడుమధురోక్తులను స్వ♦కాంక్షల నెల్లన్. ౧

[3]చ. తెలుపఁగఁబూని యిట్లను; స♦తీమణి, హస్తికరోరు, సుందరీ
వలపున నిన్నుఁ గొల్వ నిట♦వచ్చిన నన్గని భీతిచేఁ
గలఁగుచు సత్పయోధరయు♦గం బుదరంబును గప్పుకొంచు నీ
విలసితరూపమున్ మిగుల♦వింతగఁ గన్పడకుండఁ జేయఁగాఁ
దలఁచెద వేల? భృత్యుఁడను ♦ దాసుఁడఁగా నను నీవెఱుంగవే. ౨ 864

తే. సర్వలోకమనోహరా, ♦ చారులక్ష
ణాఢ్యసర్వాంగశోభితా ♦ యాయతాక్షి
మత్ప్రియవు గాన నినుఁ గొల్వ ♦ మనసుగల్గు
వాఁడ నన్నేలుకొనఁదగు ♦ వాస్తవముగ 3 865

క. నను గారవింపుమా; యిట, మనుజులు మఱి కామరూప♦మండనులగు నా
దనుజులును భీతిదులు కన్గొన లేరెవ్వరును నేను ♦ గూర్చుభటుఁడఁజా. ౪

క. కనుకన్ నావలని భయం, బును వదలుము సీత, నీవు; ♦ పొంద దఘము నా
కును బరదారలఁ గోరుట, వినుమా తత్కారణంబు ♦ వివరింతు నిటన్. ౫ 867

సీ. [4]పరకాంతలను మదిఁ♦బరఁగు కౌతుకమునఁ బొందుటగాని, య♦పొంవఁతులబలి
మిని దెచ్చుటయు కాని ♦ దనుజులధర్మము, సందియ మేగల్గ ♦ దిందులకును;
నిది యిట్లగాఁగను♦న్నది; నీవు నన్నిప్డు కామింపకున్నావు♦గాన నేను
నినున్ స్పృశియింపఁ గా♦వునను నా యోషల నీ కత్యంతమును గాను ♦ మలరుఁ గాక

---

1 ప్రలోభయామాస వధాయ రావణః-అనిమూలము. 2 సతాం పతివ్రతాం దీనాం నిరానందాం తపస్వినీం-అనిమూలము. 3 ఇటనుండి మహేశ్వరతీర్థులవారివిశేషార్థమీ మొదలగు పద్యముల యం దిమిడియున్నదని యెఱుంగనగు. సీతయందు మాతృభక్తియే రావణునకుం గలదుగాని మోహము రావణునకు వాస్తవముగా లేదని వీరిభావము. 4 ఈపద్యమున విశేషార్థము శబ్దగతమై యిమిడియున్నదని యెఱుంగఁదగు.

తే. యిచ్చవచ్చినరీతి నీ♦విష్టపడిన
నిన్ను సేవింతు; దేవి ! నీ♦వెన్న నాకుఁ
బ్రియముఁ గూర్చెదుదానవు ♦ భీతివదలు
మీసుభృత్యుని నమ్ముమా ♦ యింకనీవు. ౬౹ 868

క. విను సత్యముగా నాపై, బ్రణయంబుంపఁదగు నిట్లు ♦ బహుదుఃఖముల౯
గనుచుం గుందకుమా, యో,జనకకుమారీ ! ధరిత్రి ♦ శయనించి తగ౯. ౭

ఆ. ఒక్క వేణిగాఁగ ♦ నున్నకుసుల్ దాల్చి, చింతమునిఁగి ప్రాఁత♦చీరఁ గట్టి
తగనికాలమందు ♦ వగఁ గూర్చునుపవాస,ముండి పొగిలెదేల ♦ యొప్పువివ్వ.

చ. జనకకుమారి, నన్నుఁ బరి♦చారకుగాఁగ ననుగ్రహించి చ
క్కనిబహుపుష్పమాలికలఁ ♦ గమ్రశరంబగుచందనంబు నెం
దును సరిలేనియయ్యగురు♦ధూపముల౯, రుచిరాంబరంబుల౯
ఘనతరరత్నభూషణని♦కాయముల౯ దమిఁబొంది స్వేచ్ఛఁగ౯. ౯ 871

క. ఉత్తమపానీయంబులఁ, జిత్తము రంజిల్లఁ ద్రావి ♦ చిత్రశయనముల్
మెత్తనియాస్తరణంబులు, నత్తఱి నేఁ గోరఁగల్గు♦నింకను వినుమా. ౯౹ 872

ఆ. గీతనృత్తములను ♦ నాతతవాద్యాళిఁ, గాలమొక్కరీతిఁ ♦ గడుపుచుఁ దమి
హాయిగనుము; సుంద♦రాంగి, వనితలందు, మేటివీవ యిట్టి♦పాటు గనుదె.

క. సురుచిరగాత్రంబున నా,భరణంబులఁ జక్కఁగూర్పు♦వలయు౯ నన్ను౯
బరివరునిగఁ గల్గియు ని,క్కరణిం గై సేయకుంట ♦ కడునింద్యమునూ. ౧౧

చ. అనుపమరీతిగాఁ బొడము♦నట్టిద యీనవయౌవనంబు ని
న్ననిశముఁ గొల్వఁగోరు నను♦నాదృతిమీఱఁగ నాశ్రయించె నే
మనఁగల దిద్ది వ్యర్థముగ ♦ నవ్విహమేగెడు, వేగపోవునీ
ళ్లను మరలం దరంగిణి ని♦లాస్థలిఁ బొందనియట్లు ప్రాయముం
గనఁదగ దిప్డె సేవలను ♦ గైకొనుమా దయనుంపు నాపయి౯. ౧౨ 875

క. నినురూపంబునఁబోలిన, వనిత ప్రపంచమున నెందుఁ ♦ బరికించిన నేఁ
గనరాదు కావున౯ రూ,పనిచయకర్తయగుపద్మ♦భవుఁడును నిన్ను౯. ౧౩౹

క. విరచించి యింకనెవరిని, విరచించుట మాని మిగుల♦విశ్రాంతిని ని
త్తరుణమునఁ బొందె నని నే, నరసెద; వైదేహి! రూప♦యౌవనరతిని౯. ౧౩౹

*చ. నినుఁ గని బ్రహ్మదేవుఁడును ♦ నిర్భరమోదము నంది గొల్వ నె
మ్మనమున నెంచు నింకను; తు♦మాస్థలినెవ్వఁడు గోరకుండుఁ ?; జ
క్కనిశశిఁబోలువక్త్రమునఁ ♦ గ్రాలుచు శ్రోణిభరంబు మీఱ నొ
ప్పినవనజాక్షిరో ! వినుము ♦ ప్రీతుఁడనై తగునేను నిత్తతి౯. ౧౪౹ 878

* శీతాంశుసదృశాననే, తస్మిం స్తస్మి౯ పృథుశ్రోణి-అనిమూలము.

ఆ. నీదునవయవముల ♦ నేదానిఁ జూచిన, నచటనుండి నేను ♦ నక్షితతిని
ద్రిప్పఁజాల కిట్టి♦తీరున నున్నాఁడ;, జనకభూమిపాల♦తనయ నీవు. ౧౭ 879

సీ. [1]నాకు భార్యవుగమ్ము ♦ నాయందు నీకుండుపరపురుషుండను♦భ్రాంతి విడువు
పెక్కు తావులనుండి ♦ ప్రీతి నేఁ దెచ్చినవనితానుతల్లికల్ ♦ పలువురు గల
రవ్వారలకు నెల్ల ♦ నగ్రపూజ్యవుగమ్ము నీకు శుభంబగుఁ♦గాక, నాకు
నీవగ్రభార్యవు ♦ గావలయును; భీతచిత్తా! జగంబుల ♦ నుత్తమబల

ఆ. మేనుజూపి సంగ్ర♦హించినరత్నాళి, భూరిరాజ్య మిదిగో ♦ పొలుచుభక్తి
నీకు నిచ్చినాఁడ ♦ నేను భృత్యుఁడనైతి;, నోవిలాసినీ, మ♦హోదయమున.

క. పలువిధములైన నగరం,బులమాలిక లొప్పు వెలయు♦భూమిని నాకుం
గలబలమున నిర్జించితి, నెలఁతా! నీప్రియముగాఁగ ♦ నీ పితకీర్తుల్. ౧౯

చ. నను నెదిరించి మార్కొనుమ♦నంబును గల్గినవాని నిజ్జగం
బునఁ గనలేదు, యుద్ధమునఁ ♦ బొల్చెడుమద్ఘనవీర్యమెట్టిదో
కనుఁగొను నాబలంబునకుఁ ♦ గల్గదు సామ్యము; నారిపువ్రజం
బునను సురాసురుల్ బవర♦ముం దగఁజేసి మదీయశక్తికిన్. ౨౦ 882

ఆ. తలఁకి భంగమొంది ♦ ధ్వజములు విఱుగంగ, నెదుట నిలువలేక ♦ యేగి; రిట్టి
తరుణమందు నిచ్చ♦తనరఁగా మిగులంగ, భూషణములఁ దాల్పు♦పూవుబోఁడి.

క. సురుచిరకాంతులఁ దగు నా,భరణములు త్వదంగములను ♦ భాసిలురీతిం
బరమాదరమునఁ జేయుము, పరికింతుసుభూషితమగు ♦ త్వద్రూపంబున్. ౨౨

క. అనుపమలపనా చక్కం,గను గై చేసికొని స్వేచ్ఛఁ♦గాఁ బొందుము భో
గనికరముఁ, బిఱికిదానా, మనమున కింపుగను గ్రోలు♦మద్యముఁ బూన్కిన్.

క. రమియింపుము; నీవారికి, నమితముగా భూమిగాని ♦ యర్థముగానీ
తమిమీఱుచుండ నిమ్మా, ప్రమదా, నను నమ్మి ప్రీతిఁ ♦ బఱపుము నాపై.

క. వలసినయటు నీకార్యం,బులకున్ ననుఁ బంపుచుండు♦ము; తలోదరి, నా
యేలమిని విహరించెదు నీ, కలరెడుచుట్టములు ప్రీతి ♦ నందుదురు సుమీ.

[2]సీ. శ్రీరాఘవునిగూడి ♦ చెలఁగుచుండెడుదాన సంపదల్ నీకు నొ♦సంగుదాన
నన్నురామునిఁ గూర్పు♦మన్నయభిప్రాయమునుబొందెదవొ యే మొ♦వినుముపరమ

---

1 ఈపద్యమునఁగల భార్యాశబ్దమునకు భా, ఆర్యా అని పదవిభాగము చేసిన తల్లీయనునర్థము తేటపడును. ఇదియే మహేశ్వరతీర్థులభావము. ఆరణ్యకాండము ఈవిషయము వ్రాయఁబడుట నిట వివరింపలేదని తెలియనగు. 2 బుద్ధిం మమానుపశ్యత్వమ్ - ఇత్యాది సార్ధశ్లోకద్వయమునకు మహేశ్వరతీర్థులవారివిశేషార్థ మిం దిమిడియున్నదని గ్రహింపఁదగు. ఎట్లన: నిక్షిప్తవిజయుఁడై= స్వతస్సిద్ధజయముగలవాఁడై, అచీరవసనుఁడై=నారచీరగానట్టి వస్త్రధారియై, గతశ్రీవిలాసుండై= పొందఁబడిన శ్రీలక్ష్మీవిలాసము గలవాఁడై, వనచరగోచరుండయి - వనమునఁగా జలము. తన్ని వాసుఁ డనఁగా నారాయణమూర్తియై యనియర్థము తేలును. ప్రాతీతికార్థము స్పష్టమే.

కళ్యాణి! సంపదల్ ♦ కాంక్షింప శాశ్వతసుఖము నేకోరెదఁ; ♦ జూడు మన్మ
దైశ్వర్యమును, జారు♦యశమును; సుందరి, నిత్యవిజయుఁడై ♦ నెగడి యట్ల
చీరవసనుఁడయి ♦ యీరీతిఁగ నగశ్రీవిలాసుండయి ♦ యేవిధమున
వనగోచరుండయి ♦ వ్రతియు, స్థండిలశాయియునయి వర్తిల్లురా♦మునిని గూడి
యేమిచేయంగల ♦ వీవు; నే జీవించియుండఁగా రాముఁడో♦యుర్వీతనయ
నినుఁ జూడఁజాలఁడు ♦ నిజమిదియనియెంతుఁ; గొక్కెరసితమయి♦గొప్పదగుచు

ఆ. నలుపుమేఘపంక్తి ♦ యావరింపఁగఁ బురో,భాగమందునున్న♦పక్ష్మవైరి
కాంతిఁజూడ నలవి♦గానట్లు నాచెంత, నున్ననిన్నుఁ జూడ ♦ నోపునెట్లు. ౨౭౹౹

చ. సురపతిచేతఁ జిక్కినస్వ♦సుందరి నారదుమూలకంబుగా
స్ఫురణములేక హేమకశి♦పుండు గ్రహించినయట్లుగాక నా
కరమునఁ జిక్కియున్ననినుఁ ♦ గ్రమ్మఱ నేమనియుండుదాఁక భూ
వరుఁడు గ్రహింపలేఁడు; విను ♦ [1]భామరొ సుందరసుస్మితాననా. ౨౮౹౹ 889

తే. చారుదంతవిలాసినీ♦చారునేత్ర
గరుడుఁ డాదృతి సర్పంబుఁ ♦ గడురయమునఁ
దాను హరియించునట్లు చి♦త్తమును నీవె
యపహరించితివిగద యో♦యన్నుమిన్న. ౨౯౹౹ 890

[2]చ. నలఁగినమంచిపట్టువస♦నంబును దాల్చి, కృశించి భూషణం
బులఁ గయిచేయకున్నతఱి ♦ భూమిసుతా! నినుఁ గాంచి నేను భా
ర్యలపయి నాస మానితిని ♦ నంతయు మానితి నింక నిన్నె నేఁ
గొలిచెద; జానకీ కొనుము ♦ కూరిమి భృత్యునిగాఁగ నన్నిఁకన్. 30౹౹ 891

క. అంతఃపురమున లక్షణ, సంతతి నలరారునాదు♦చానలకెల్లన్
గాంతరొ! యీశ్వరి వగుమా;, చింతింపక నన్గ్రహింపు♦సేవకునిఁ గృపన్.

తే. అసితకేశాంతరాజితా! ♦ యార్య ముజ్జ,గములలో నుత్తమలగునా♦కాంతలెల్ల
నచ్చరల్ లక్ష్మికింబలె ♦ ననవరతము, నీకుఁ బరిచర్యచేయంగ ♦ నేనొనర్తు.

క. ధనపతిచెంతం గలరత్ననికరముల్ ధనము సుభ్రూ! ♦ వన్నును నేగె
ల్చినలోకంబుల నీవిగఁ, గొని చక్కఁగ ననుభవింపు ♦ కోరినరీతిన్. 33౹౹

తే. [3]దేవి తపమున బలమునఁ ♦ దీవ్రవిక్ర
మమున ధనమునఁ జారుయ♦శమున నాకు

---

1 చారుస్మితే చారుదతి చారునేత్రే విలాసిని-అనియూ. 2 ఈపద్యమునందు విశేషార్థము స్పష్టము. 3 పిబ విహార రమస్వ-అనియూ. మద్యపానముచేయుము విహరింపుము. అనునీ పొందఁగు మాటలనుబట్టి మోహము సీతయందు లేదని యెట్లు స్ఫురించునని శంకింపరాదు. 'యదన్నం పురుషో భుంక్తే తదన్నం తస్య దేవతాః' అను ప్రమాణమునుబట్టి రాక్షసులకు మద్యపానాదులు కలవు గాన నవియన్నియుఁ దమకులదేవతులకు నైవేద్య మొసఁగుట తప్పుగాదు గాన నైయత్యము తోఁచునని గ్రహించుట సమంజసమే.

రాఘవుఁడు సాటియనిచెప్ప ♦ రాదు; లలన
మద్యమును ద్రావు విహరింపు ♦ మహితరీతి. ౩౯౫ 895

క. వనితా, క్రీడింపుము భో,గనికరముల ననుభవింపు ♦ కావలసినరీ
తిని ధనరాశి నొసంగెదఁ, గొనుమా ధరనొసఁగువాఁడఁ ♦ గోరినరీతిన్. ౩౯౬

క. నాయందుఁ బ్రీతినునుపుము, నీయెడ నాకున్న ప్రీతి ♦ నెఱిఁగి సుఖము నా
కీయెడఁ గూర్పుము నీవిట, గేయంబగురీతిఁ బొదలఁ ♦ గీర్తిన్ వినుచున్. ౩౯౭

సీ. నీబంధువులు తమి ♦ నినుఁగూడి సంతోష మనుభవింతురుగాక; ♦ యనవరతము
పుష్పించియున్నట్టి ♦ భూరుహవ్రాతంబు నిండియుండఁగ నళి ♦ నికరమట్టె
మ్రాఁగియుండఁగనంద ♦ ములయిసముద్రతీరమునందుండెడుసద్వ ♦ నములయందుఁ
గనకభూషణమణి ♦ గణహారభూషితతనువల్లియలరఁగా ♦ నను సుభృత్యుఁ
తే. గూడి యలరారుచుండుమా ♦ కోర్కిమీఱ
నిన్నుఁ బ్రార్థించువాఁడ నో ♦ నీరజాక్షి
యేను జెప్పినపలుకుల ♦ నెదఁ దలంచి
కావుమా సంతతంబు సు ♦ ఖములఁ గనుచు. ౩౯౮ 898

ఇరువదవ సర్గము సంపూర్ణము.

౨౧-వ సర్గము.

సీత రావణుమాటలకుఁ దగినరీతి నుత్తరమిచ్చుట.

చ. అనియిటు సాధ్వసంబిడెడు ♦ నాశరనాథుఁడు రావణుండు తె
ల్పినయతిసీచవాక్కులను ♦ బృథ్వీతనూభవ యాలకించి యా
ర్తినిగని దీనయై పలికె ♦ దీనముగాఁ గడుమెల్లఁగా; జగం
బునఁ గలకాంతలందు యశ ♦ ముం జెలువారఁగఁ బొల్చి సాధ్వియై. ౧౫ 899

సీ. వగఁబూని యేడ్చుచు ♦ వణఁకుచు దీనయై పతినెధ్యానించుచుఁ ♦ బలువిధముల
నహజనుస్మితమున ♦ సమధికపతిభక్తి శక్తిని ధరియించి ♦ స్మరమహోర్తిఁ
బొంది వివేకంబు ♦ పోవ నున్నట్టియాతనితోడఁ బ్రత్యుత్త ♦ మునను తాను
బల్కుట న్యాయమా ♦ పథముగాకుండుట [1]నొకగడ్డిపోఁచను ♦ నునిచి నడుమ
ఆ. వానితోడఁబల్కె; ♦ దానవా, నీవు నా,వలననుండి మదిమ ♦ రలుచుకొనుము

---

[1] తృణ మంతరతః కృత్వా ప్రత్యువాచ శుచిస్మితా-అనియూ. ఈశ్లోకార్థమునకుఁ దనిశ్లోకి యందు భావము లెన్నివిధములనో పెంచి వ్రాయఁబడినది. అవి "తృణ మంతరతః కృత్వా" అన్న వాక్యము నాధారముగఁ జేసికొని అట్లుచేయుట యెందులకని ప్రశ్నించుకొనుచు వ్రాయఁబడినవి. కాన నవి యూహించుకొనవచ్చునని యిటఁ జేర్పఁబడలేదనియు, గోవిందరాజమహేశ్వరతీర్థులవారి పూర్ణ మిటఁ జేర్పఁబడిపదనియు గ్రహింపవలయు.

స్వజనమందు దానిఁ ♦ జక్కఁగాఁజేర్పుము, [1]కార్యసిద్ధినీకుఁ ♦ గలుగఁగలదు.

క. పాపమతి మోక్షసిద్ధిని, నేపగిదిం గోరఁదగదొ ♦ యావుననన్మున్
భూపుత్త్రిఁ గోరఁగాఁదగ, దేపట్టుననైనఁ; గోర ♦ నెటుసిద్ధించున్. ౩౪ 901

క. [2]పావనకులమునఁ బెండిలి, యై వసుమతిఁ బేరుఁగన్న ♦ యట్టికులమునం
దావిర్భవించి నతినై, యీవిధమున నిందితమగు ♦ నీకార్యంబున్. ౩౫ 902

క. ఒనరింపఁదగదుగద నాఁ, కని కీర్తింగాంచి సాధ్వి ♦ యాజానకి యా
తని లెక్కచేయ కాతఁడు, వెనుకఁగ నుండునటు మోము ♦ వే త్రిప్పి తగన్.

చ. దనుజునిఁ గూర్చియే మరలఁ ♦ దానిటుపల్కెను, నన్యభార్య సా
ధ్విని గనుకన్ సురారి! సుమ ♦ తిం బరికింపుము నీకు భార్యగాఁ
గనఁదగుదానఁగాను; [3]నరి ♦ గాఁదగు సాధుజనైకధర్మమున్
మనసునఁ జక్కఁగాఁదెలియు ♦ మానకుమా నిరతంబు దానినిన్. ౩౬ 904

క. చరియింపుము సాధువ్రత, పరతం జక్కంగ; దనుజ ♦ పతి! నీసతులే
పరులంబొందిన నీక, త్తరుణంబున నెట్టులుండు ♦ దాని మనసునన్. ౩౭ 905

తే. ఉనుచుకొని నిన్నె యుపమాన ♦ మని తలఁచుచు
నేయఘంబును బొందనీ ♦ కెట్లు నీదు
పత్నులం గాచికొందువో ♦ పరవనితల
నట్లె రక్షింపవలయు; న ♦ ట్లాటనీవు. ౩౮ 906

చ. పరవనితారతిన్ వదలి ♦ భార్యలతోనె రమింపు; మింకనే
పురుషుఁడు భార్యలందుఁ దమిఁ ♦ బూనక తృప్తినిగాంచ కెంతయున్
స్మరగురుతాపముం గనుచుఁ ♦ జంచలితేంద్రియుఁడై చలించి యా
వరుసనె గూఢవిప్రియము ♦ పాండితి నొంది పరాంగనారతిం
బరఁగునొ వానిసంపదలు ♦ పాడగుం జుమీ. ౩౯ 907

సీ. ఇట్టిదుస్థితిని నీ ♦ వేరీతిగానైనఁ బొందకుండఁగఁజేయఁ ♦ బూనువార
లెవ్వరు లేరొకో ♦ యేల లేకుందురు? వారలున్నను నీవు ♦ వారిపథము
ననుసరింపకయున్న ♦ యట్లైనఁ జెడుదు, వీవిపరీతబుద్ధియే ♦ వినయమిట్టు
లని తెల్పుచున్న, దీ ♦ యాశయమెట్లు నీకెఱుఁగంగ నగునని ♦ యెందవో? నీవు
సజ్జనాచారంబు ♦ సల్పక మానుటయే యుద్దితెల్పెదు; ♦ నింక నీకుఁ
బండితు లాదృతిఁ ♦ బరమహితంబును బలికిన రాక్షస ♦ వరులయెడలఁ

---

1 కార్యసిద్ధి నీకుఁ గలుగఁగలదు-ఇదియే సీత రావణునకుఁ జెప్పుబుద్ధి. దానవా స్వభార్యాసక్తి రూపమైనధర్మము ననుష్ఠించుచుండినచో నీకు ముక్తిగలుగును. ప్రకృతము నీవు చేయుచుండు కార్యము నీకు ముప్పును దెచ్చునదియే కాని సత్ఫలప్రదముగాదు. అని. ఈయర్థ మిటఁ దేటపడుటకై ఈ వాక్య మధికముగా నిట చెప్పఁబడినదని నరనవతు లూహింతురుగాక. 2 కులం సంప్రాప్తయా పుణ్యం కులే మహతి జాతయా-అనిమూ. 3 సాధుసాధువ్రతం చర-అనిమూ.

గపటమైత్రిని బైనఁ ♦ గన్పడఁగాఁ జేసి తన్నాశనం బాత్మఁ ♦ దలఁచి వారి
పరమవాక్యంబులఁ ♦ బాటింపకుంటివా; యన్యాయపరుఁ డకృ♦తాత్ముఁ డునగు

తే. వతఁడు రాజగునేని రా♦జ్యములు నగర
ములు సమృద్ధములైనను ♦ విలయమొందు
నట్లు రత్నౌఘసంకులం ♦ బైనలంక
యిట్టిఖలు నిన్నుఁ బ్రభువుగా ♦ నిపుడు పొంది. ౧౨ 908

క. నీయొక్కనియపరాధము, నీయెడఁ దానొంది శీఘ్ర♦మేతనకీర్తిం
బాయంగఁగలదు; రావణ, యోయసురా, పాపకర్మఁ ♦ దుర్వ్యవస్థలిలోన్. ౧౩

ఆ. దూరదృష్టి లేక ♦ యూరయ కేతాను, నల్పినట్టిపాప♦సమితిచేతఁ
గొట్టుపడి నశించి ♦ కూలంగఁ బ్రాణులు, సమ్మదంబుఁ గనుదు ♦ రిమ్మహిఁ జుమి.

చ. వినుమిటు పాపకర్ముఁడవు ♦ విచ్యుతధర్ముఁడ వీవు నాశముం
గనుటను గాంచి నీనికృతిఁ ♦ గాంచినవారలు దుష్టబుద్ధికీ
తనికిని [1]మాయదృష్టమునఁ ♦ దప్పక యీవ్యసనంబు గల్గఁగా
యని వచియింపఁగాఁగలరు ♦ హర్షము పెల్లుగ నోరిరావణా. ౧౪ 911

క. విను నీయంతఃపురమునఁ, గనుపట్టెడు నన్నుమిన్న♦గములకు నెల్లన్
నను నీశ్వరిగాఁజేసిన, ధనమొసఁగిన నెట్టులైన ♦ దానవనాథా. ౧౫ 912

చ. నినుఁ గని యానఁ నొందుగతి ♦ నేర్పునఁ జేయఁగ నీకసాధ్యమే,
పనివడి రామచంద్రు నెడఁ ♦ బాయను, సూర్యునివీడి ఛాయ యుం
డనియటు; లట్టిలోకతతి ♦ నాథుని సత్కృతబాహులన్ ముదం
బున నుపధానభూతముగఁ ♦ బొందినదానను గాదె దానవా. ౧౬ 913

తే. ఇట్టినేనెవ్వఁడో యొక♦హీనునిభుజ
మునను దలమోపుదు నదెవ్వి♦ధిని; మనోజ్ఞ
మతియు వేదవ్రతస్నాతుఁ ♦ డతితరాత్మ
వేత్తయునగు భూసురునకు ♦ సత్తపునకు. ౧౭ 914

క. తనయంత యోగవిద్యయు, మనములరఁగ నొప్పి వెలయు♦మాడ్కిని నేనా
ఘనునకు ధాత్రీపతికే, యనుకూలకళత్రమను, సు♦రారి వినుమా. ౧౮ 915

క. [2]దనుజా, సాధువవగుదువు, వని గజపతిఁ దన్నుఁ బాసి ♦ వనటం గని బం
ధనమునఁ జిక్కక రేణువు, మనములరఁగఁ గూర్చునట్లు ♦ త్మానాథునకై. ౧౯

క. నిరతము దుఃఖించెడు న, న్నరయుచు నున్నట్టిదశర♦థాత్మజుతోడన్
గరుణించి కూర్పుమా; యీ, పురమును బాలింప నీకు ♦ బుద్ధిగలిగినన్. ౨౦

1 దిష్ట్యై తద్వ్యసనం ప్రాప్తో రౌద్ర ఇత్యేవహర్షితాః-అనిమూ. 2 సాధురావణ రామేణ-
అనిమూ.

¹తే. ఘోరమరణంబు నొందంగ ♦ గోరవేని
పురుషతిలకుని శ్రీరఘు♦వరుని మిత్ర
ముగ నొనర్చుకొనుట యిటఁ ♦ దగు; నతండు
సకలధర్మవిదుండును ♦ శౌర్యఘనుఁడు. ౧౯ 918

క. శరణాగతవత్సలుఁడును, బహుగుణాఢ్యుఁడునటంచుఁ ♦ బ్రథితుండౌక దా
ధర మనఁగోరుదువే న,న్వీరమతితో మైత్రిసలుపు ♦ బ్రదుకుదు వంతన్. ౨౦

²క. నేనును బ్రార్థించెద రఘు,సూనుని, శరణాగతులను ♦ సురుచిరకరుణా
మానసమున మన్నించెడు, నానాథుని వేఁడుకొనుము ♦ యసురవరేణ్యా. ౨౧

ఆ. ప్రయతుఁడవయి నన్నుఁ ♦ బ్రియమున నర్పింప
వలయు; నట్లుచేయఁ ♦ గలుగుశుభము
లట్లుగానిచో మ♦హాసూరువలన నీ
కంత మనిని గలుగు♦టరయ నిజము. ౨౨ 921

క. సురపతివైచినవజ్రము, కరుణన్ వదలినను వదలుఁ ♦ గాలుండునినున్
జిరకాలము వదలి ననున్, గరుణన్ వదలును, సురారి ♦ గణవర! దానన్.

క. గరువంబును మదిఁ బూనకు, గురుశౌర్యుఁడు లోకనాయ♦కుఁడు నాపతియున్
గరుణవిడి కుపితుఁడైనన్, దురమున వధియించి తీరు ♦ దుష్టాత్మ నినున్. ౨౩

క. సురనాథవిసృష్టభయం,కరవజ్రధ్వానమట్లు ♦ కడువేగమ భీ
కరరఘువరచాపధ్వని, సురవైరీ! వినఁగఁగలవు ♦ శ్రోత్రము లదరన్. ౨౪

సీ. శుభపర్వములఁ దగి♦ప్రభ చాల వెలయంగ జ్వలితాస్యములయిన♦సర్పములకు
సాటిచెప్పందగి, ♦ శౌర్యసమగ్రులౌ రామలక్ష్మణశుభ♦నామచిహ్న
ములు వెలయఁగ, నభ్ర♦మునఁబర్వుచుండఁగుశరములు వేగయా♦పురమునందుఁ
బడఁగల; వాపటు♦బాణముల్ కంకపత్త్రంబులఁ జెలఁగుచు ♦ దారుణగతిఁ
తే. పురముపై నాల్గువైపుల ♦ భూతభయద
ములుగఁ బ్రసరించుచున్ రాక్ష♦సులను జెండు
చును క్షణంబున నిండఁగ♦ల్గును; సురారి
రాముఁ డనువైన తేయుండు ♦ రయముమీఱ. ౨౫ 925

---

1 మిత్రమౌపయికం కర్తుం రామస్స్థానం పరీప్సతా, వధం చానిచ్ఛతా ఘోరం త్వయాసౌ పురుషర్షభః-అని మూలము. సీతప్రాప్తికిగా రావణునితోఁ బరుషోక్తులాడి యా కజకు రక్కసునకు మేలుగలుగునట్టి మార్గమును దెల్పఁగోరి యీ వాక్యములను జెప్పుచున్నదని గోవిందరాజులు. దీనిచే మహేశ్వరతీర్థులభావము సరియైనదని వీ రొప్పుకొన్నట్లు గ్రహింపవచ్చును. దీనివ్యాఖ్యానసార మీపద్యమునఁ గనఁబడును. 2 త్వం చైనం శరణాగతవత్సలమ్-అని మూలము. త్వం చేత్యేవేనాహ మపి ప్రసాదయిష్యామీతి సిద్ధమ్-అని గోవిందరాజులు. ఇట్టి యర్థములు వ్యాఖ్యాతలభావమును గ్రహింపక యెట్లు తెలియఁగలవు? వాల్మీకి హృదయమే యిదియని తెలియుఁదగు.

చ. గరుడుఁడు దందశూకముల • గాఢపరాక్రమమొప్పఁ జంపునె
క్కరణిని నట్లు రాక్షసని•కాయమహోఘములన్ వధించు; నా
శరములనుండి నిన్ను రఘు•కాంతుఁడు పొంద నసాధ్యమంటివే
పరముఁడు ¹విష్ణుమూర్తియుఁ ద్రి•పాదములన్ దనుజాళినుండి ని
ర్భరగతి లక్ష్మిఁ గైకొనిన•భంగి నరిందముఁడైన రాముఁడున్. ౨౭ 926

క. నీకడనుండియె నన్నుం, బ్రాకటశౌర్యమ్ము మీఱఁ • బడయఁగలఁడునూ;
యోకతినాత్మా! రావణ, నీకయి యున్నట్టిరాక్ష•సేంద్రులనెల్లన్. ౨౮ 927

తే. చంపి యాజనస్థానంబు • సమయఁ జేయ
రక్కసుల బలమంతయు • నొక్కక్షణము
లోన మాయంగ నేమాత్ర•మేని లేని
వాఁడవై దొంగిలించి నన్ • బడసితిగద. ౨౯ 928

క. అరయక యీదుష్కృత్యముఁ, దృరపడి చేసితివి; నీచ•దానవ, నీవా
పురుషవరేణ్యులు వెలుపలి, కరుగంగన్ శూన్యమైన•యాశ్రమపదమున్. ౩౦

క. పరికించి చొచ్చి తెచ్చితి, తరుణిన్ నను దుష్పథమునఁ; • దత్తరుణమునన్
సురవైరి! నీ వాసోదరులయు గంధంబునైనఁ • దగ నచ్చోటన్. ౩౧ 930

తే. ²మూర్ఖునియె యుందువేని యో•మూర్ఖ! పెద్ద
పులుల వాసనఁ గను కుక్క•పోల్కి నిలువఁ
జాలకుందువు; బలమునఁ • దూలి భీతి
నందియున్నట్టి నీకు నా•యువనిపులకు ౩౨ 931

సీ. అని సంభవించిన•యట్లైన విజయము గలుగుట యే లేదు•గద; సురపతి
కిని వృత్రునకు మును•పనిసంభవింపఁగ బాహాద్వయంబునఁ • బరఁగునింద్రుఁ
డొకకరంబున నొప్పు•చున్న వృత్రునిజంపె, నట్లె రాఘవు లిద్ద•ఱొట నీకు
మరణంబు సిద్ధించు;•నుఱియునాప్రాణేశుఁడగురామచంద్రుండు•ననుజుఁగూడి
తే. ఖరకరుఁడు స్వల్పజలమును • గరముల గ్రహి
యించునటు నీదుప్రాణాళి • నేవుమీఱ
బాణముల వేగ గ్రహియించుఁ; • బడఁతి నన్ను
బలిమిఁ దెచ్చితి విది నీకుఁ • బాడిగాదు. ౩౩ 932

క. ఉరుభీతిఁ గుబేరునిగిరి, కరిగిన నూర్ధ్వమున నున్న•యాలోకములం
బరికింపఁబోయినను న,వ్వరుణునిసభ కేగినను జ•వంబున నిన్నున్. ౩౪ 933

1 విష్ణు స్త్రిభిరివ క్రమైః-అనిమూలము. 2 శక్యం సందర్శనే స్థాతుం శునా శార్దూలయో రివ-అనిమూలము. ఇట్లు రావణుని కుక్కతోఁ బోల్చుట సీతకుఁ గలపాతివ్రత్యజనితశక్తి పరనిర్భ ద్యవచనమని యెఱుంగనగు.

తే. అశనిపతనంబు పెనుభూరుహమును గూల్చు
నట్లు దశరథభూపతి ♦ యగ్రతనయు
సాయకంబులు నిన్నని ♦ సమయఁజేయు
[1]నరుగఁజాల వదెచ్చటి♦కైన నింక. ౩౮। 934

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము

---

౨౨ - వ సర్గము.

సీతారావణులు పరస్పరము కఠినముగ సంభాషించుట.

క. అనియిట్లు పరుషముగ నా, జనకజ పలుకంగ రాక్ష♦సవిభుఁడు చక్కన్
విని ప్రియదర్శన యగుసీ,తను నప్రియముగను జూచి ♦ తా నిట్లనియెన్. ౧

తే. పురుషుఁ డెంతెంత వనితల♦బుజ్జగించు
వశ్యుఁడే యగు నంతంత ♦ వారలకును
బ్రియము లెంతెంతపల్కునో ♦ వెలఁదులకతఁ
డంతఁ బరిభవముం బొందు♦ననుట నిజము. ౨ 936

క. వనితా! నీయెడఁగల్గిన, ఘనకామము తెలివి మెఱయఁ♦గా సారథి దా
రిని దప్పి పాఱునశ్వం,బును లాగెడురీతిఁ గ్రోధ♦మును నణఁచెడుఁజా. ౩

సీ. ప్రతికూలమైనదై ♦ పరఁగుకామం బదెవ్వరియందుఁ బగులునో ♦ వారు శిక్ష
కర్హులై యుండంగ ♦ నచ్చటఁ గరుణయు, స్నేహము గలుగుచుం♦డెడినిగాదె;
యికారణంబున ♦ నే వనంబున వృథా ప్రవ్రజితుండగు♦రామునందు
నాసక్తిఁబూనిన♦సుందులకే చంప నవమానమొందింప ♦ నర్హవయిన
నినుఁ జంపకున్నాను; ♦ నెలఁతరో నీవేమిపరుషభాషణములు ♦ పల్కినావొ

తే. [2]వానియం దొక్కటొక్కటి ♦ పూని నిన్ను
దారుణముగఁ జంపింపఁగఁ ♦ దగినదగును
గాని సైచితి నీయందుఁ ♦ గరుణఁ బూని
యనుచు దనుజాధిపుఁడు పల్కె ♦ యంతలోన. ౬। 938

క. అనురాగము క్రోధముపెం,పును గాంచఁగ మరల వనియె ♦ భూపుత్రికతో;
వినుమా వరవర్ణిని, నీ,కును నేనిడియున్నగడువు ♦ కొంచెము మిగిలెన్. ౭।

క. నెలలందు రెండుమాత్రమె, గలవిఁక నవశిష్ట మంత♦కాలముమాత్రం
బెలమి తగఁ గాచియుండం, గలవంతకు లోన నెక్కఁ♦గాఁదగుసెజ్జన్. ౮

---

1 రావణుఁడు సీతాదేవితో నందఱకుఁ బరుషములుగాఁ దోఁచునట్లును, తత్త్వమున స్తుతులుగాఁ గనఁబడునట్లు మాటలాడినట్లే శ్రీదేవియగుభూపుత్రియుఁగూడ నట్లే బదులుచెప్పెనని మహేశ్వరతీర్థ లీసంభాషణసారమును దెల్పిరని పాఠకు లీఘట్టమున గ్రహింపఁగలరు. 2 తేషు తేషు వధో యుక్త స్తవ మైథిలి దారుణః - అనిమూలము.

[1]సీ. ఆవల నీకోర్కు ♦ లన్నియు ఫలియింపఁ జేయునీపతినొల్ల ♦ కేయిటుతగు
నాసిరి యెట్లు నీ♦కీసమయంబున దక్కు మహానస♦తల్లజమునఁ
ప్రాతరాశార్థమై ♦ పశువృత్తి వధియించి వండుదు రవ్వలి♦పనిఁ దలంపు
నాదుకోరికఁ దీర్చి ♦ నాయకుభావించి మృదుశయనంబున ♦ ముదము తనరఁ
తే. బవ్వళింపుము జగదేక♦పతితఁ గాంచు
భర్తవదలకు, నాదగు♦పలుకులెల్ల
నర్థవంతంబులగునని ♦ యాదరమునఁ
గైకొనుము పూజ్యరాజ్యభో♦గములఁ గనుము. ౯ 941
క. అనిసీతను బెదరింపఁగ, దనుజేంద్రునితోడ వచ్చి ♦ తద్విధమెల్లన్
విని యొక్కసురగంధర్వాం,గనలెల్లన్ వికృతనేత్ర♦కలితలు నగుచున్. ౧౦ 942
క. మనములదుఃఖించిరి; తమ, కనురాగము చెలఁగుచుండ ♦ నాతఁడు భూపు
త్రిని బెదరింపఁగఁ గొందఱు, వనితలు పెదవులను విఱిచి ♦ నగచిరి మఱియున్.
క. కనుసన్నల ముఖసంజ్ఞల, జనకజ నూఱడిలునట్లు ♦ చానలు నగపె
ల్లునఁ గుందువారు కొందఱు, కనఁబఱిచిరి న్వాశయములఁ ♦ గళవళపడుచున్.
సీ. అట్లు వారలు తన్ను♦నాశ్వాస మొనఁ జేయఁగ సీత యద్దను♦జాధినాథుఁ
బరికించి సౌశీల్య♦బలమున గర్వంబు తనరంగఁ దనకు హి♦తముగు వాక్య
మును బల్కె నిట్లని; ♦ వినుమింక దానవా, యిచ్చట నీమేలు ♦ నెవఁడలంచి
దానిఁ గోరెడుసాధు♦తల్లజుం డొకఁడైనఁ గనరాఁడు సాధ్వినో♦నను నిటుపలు
తే బాముఁ బెట్ట నింద్యమై ♦ ప్రబలుదీనిఁ
జేయఁ దగదని హితమును ♦ జెప్పి మరలు
వట్లు చేసెడువాఁడు లేఁ ♦ డకట! నిజము;
ధర్మమతియైన శ్రీరాము♦ధర్మపత్ని. ౧౩ 945
క. సురపతికిన్ శచివలె నన,వరతము మోహమును గల్గు♦భంగిని దగున
న్నరయక నీవలె జగములఁ, బొరపాటున మదిని గోర♦బూనెడువారల్. ౧౪
క కలుగరు; నీచసురారీ, కొలఁదిఁ గనరానిదగుచు ♦ గూఢంబగుచున్
జెలఁగెడు తేజమ్మున రా,జిలు రాముని సతిని నిట్లు ♦ చెప్పితె పలుకుల్. ౧౫
తే. ఇట్టిపాపంబు నీవెట♦కేసిపోయి
యనుభవింపక తప్పించు♦కొనఁగల విఁక ?
వనమునన్ మత్తమాతంగ♦మును శశకము
నని యొనర్పఁగఁ గూడ నె♦ట్లమరునో యటు. ౧౬ 948

---

1 భర్తారం మా మతిచ్ఛతీం, మమ త్వాం ప్రాతరాశార్థ మారభంతే మహానసే- అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులు వ్రాసినయర్థమంతయు నీసీసపద్యమునఁ జేర్పఁబడినది. ప్రాతీతికార్థము విస్పష్టమని తెలియవలయు. వ్యాఖ్యాతలయభిప్రాయము విస్తృతమనియు నెఱుంగందగు.

క. శ్రీరాఘవుండు నీవును, బోరాడం గూడఁజెప్పఁ బోలును జూడ్గా
యోరావణ! యిప్పుడు నీ, వారాముని మాయలేడి వ్యాజమునఁ దగన్.

ఆ. చాలదూరమేగు చందము నొనరించి, నన్నుఁ దెచ్చితివిగ నన్నదీని
నిచట నీకు సిగ్గ దేలకల్గదో, యిప్పు, డైనరామచంద్రు నతులకును. ౧౬

క. కనఁబడకున్నావే, యూ,తనికంటంబడినఁ దెలియఁ నగుఁ దత్తేజం
బును; నీచ, సాధ్వి నన్నుం, గనెదే కాముమున నీదు కాంతను గాఁగన్. ౧౭

తే. కృష్ణపింగళవర్ణము లెసఁగ వికృత
ములును క్రూరములునగు కన్నులివె నీవి
యేల తెగి క్రిందఁబడవో? భూపాలమౌళి
యైనదశరథుకోడల నై చెలంగి. ౧౮ 952

క. అనయము ధర్మాత్ముండై, తనరెడు శ్రీరామచంద్రు ధర్మప్రియప
త్నిని నిట్టి నన్ను నివ్విధి, ననఁదగని కువాక్యములను నాడితివిగదా. ౧౯ 953

క. ఏలొకో తెగిపడకున్నది, నాలుక నీనోటినుండి; నానాయకునిన్
ఆలోకవునిటుపల్కుట, నీలీలన్ నన్నుఁ బల్కుటీయపకృతులన్. ౧౯ 954

చ. *మనసున నెంచి భస్మమగు మాడ్కి నినున్ వడిఁజేయనౌను; నై
నను నపరాధులౌజనుల నాదగునాజ్ఞ శపించుమంచు రా
మునిదగునాజ్ఞ లేమిఁ, దప ముం దగఁ గాచుకొనంగ నెంచుటన్
నిను నిట నాదు తేజమున నీఱుగఁ జేయకయున్నదానఁ జూ. ౨౦ 955

సీ. ధీమంతుఁడౌ రామ దేవుసన్నిధి నున్ననను దొంగిలింప నీకును నశక్య
మే; నీకుఁ జావునే యిట్లుంగిఁ గూర్పంగఁ దలఁచి ఘటించెను దైవమిట్లు
సంశయమే లేదు; శౌర్యంబునం బొల్చు ధననాయకునకు సోదరుఁడ వగుచు
బలశాలివియునయి పరఁగెడునీవేల రామునిఁ గడఁగి దూరముగఁ బోవు

తే. నట్లు లోనరించి, తత్పత్ని నైననన్నుఁ
దొంగిలించితి వతఁడును జెంగటఁదగు
నవుడు లేవచ్చునేగద; యనివ వతఁడు
వినుచు వికృతాక్షులను ద్రిప్పి కనియె సీత. ౨౩ 956

క. అతితరభుజకంధరముల, మితిమీఱినసింహబలము మేలయి తగుత
ద్గతియును దగఁగా నసితా,భ్రతతిం బురడించు దేహవర్ణము వెలయన్. ౨౪

క. సిరివెలయ నతులును భీ,కరజిహ్వాగ్రంబు మండఁగా మకుటాగ్రం
బురుకోపమునఁ జలింపన్, గరము విచిత్రాంగరాగ కలితతనుండై. ౨౫ 958

* అసందేశాత్తు రామస్య తపస శ్చానుపాలనాత్, న త్వాం కుర్మి దశగ్రీవ భస్మ భస్మార్హ తే
జసా - అనియు. దీనిచే సీతకుఁ గల పాతివ్రత్యశక్తి స్పష్టము కాఁగలదు.

క. సురుచిరమాల్యంబులనే, ధరియించి విశాలమైన♦తనువలరంగా
నరుణాంబరములఁ దాలిచి, నిరుపమకేయూరహార♦నిచయోజ్జ్వలుఁడై. ౨౫

తే. నీలమణిఖచితంబయి ♦ నీలకాంతి
నలరుమొలనూలుదాలిచి ♦ యమృతసిద్ధి
కహిని గట్టినమందర♦మట్లు చూడఁ
గఁదగి పరిపూర్ణములయిన ♦ కరయుగమున. ౨౬ 960

క. ధరణిధరమట్టులుండుటఁ, బరికింపఁగ మందరాఖ్య♦పర్వతము మహా
త్తరశిఖరంబుల వెలసిన, కరణిం గనుపట్టి యతఁడు ♦ కరము వెలింగెన్. ౨౭

క. తరుణార్కవర్ణకుండల, ధరుఁడై పూవులు చిగుళ్లు ♦ తగ నెఱ్ఱఁగ దా
ల్చి రమణ వెలయ నశోకపుఁ, దరువుల రెండింటిఁ దాల్చి ♦ తగుమందరముల్.

క. సరిపోలి యలంకృతుఁడై, సురభూరుహమట్లు మిగులఁ ♦ జూడనగుచు సుం
దరతనువొందువసంతుని, కరణి నలంకృతుఁడయియును ♦ గడు భీకరుఁడై.

తే. కాటియందున్నచైత్యవృ♦క్షంబుపగిది
గానఁబడుచును; రాక్షస♦కాంతుఁ డప్పు
క్రోధసంరక్తనయనుఁడై ♦ యాధరిత్రి
తనయఁ జూచుచు శాంత మిం♦తయును లేక. ౨౯ 964

క. *ఉరగమువలె నిట్టూర్పులు, పరిపరివుచ్చుచును నిట్లు ♦ పల్కె; దరిద్రున్
ధరణీశుఁ డనుచు దుర్ణయ, పరతను నీవనుసరించి ♦ పాటుపడియెదే. ౩౦

క. నానుడుల నెట్లువిందువు, కానీ సంజను స్వకీయ♦కరనికరములన్
భానుఁడు పోఁగొట్టుగతిన్, నేనినుఁ బరిమార్తు ననుచు ♦ నెగడెడుకినుకన్.

క. అరినూదనుఁ డగుదనుజే,శ్వరుఁ డీరీతిగ వచించి ♦ సరగున నతిభీ
కరదర్శనలై తగు నా, శరతరుణులనెల్లఁ గాంచి ♦ సక్రోధుండై. ౩౨ 967

సీ. ఏకాక్షిగలదాని ♦ నేకకర్ణముగలదానిని, గర్ణముల్ ♦ తలను జుట్టు
కొనియున్నదానిని ♦ గోకర్ణి, గజకర్ణికను, లంబకర్ణి, న♦కర్ణి మఱియు
హస్తపాదిని, దుర♦గాంఘ్రిని, గోపాదిఁ, బాదచూళిక, నేక♦పాదనయన
ములు గలదానిని, ♦ బలుపాదములు గలదాని, నపాదికఁ ♦ దలయు, మెడయుఁ

తే. బెద్దవిగఁ గల్గుదానిని ♦ బృథుకుచోద
రములు గలదాని, నాస్యనే♦త్రములు మిగుల
వెడలువుగ నుండఁదగుదాని ♦ నిడుదనాల్క
గలనితంబిని, జిహ్వ లే♦క తగుదాని. ౩౩ 968

* ఆనయే నాభిసమ్పన్నమ్-అనిమూ. అనయేతిశ్లోకః కేషుచి త్కోశేషు నాస్తీతికృత్వా నవ్యాఖ్యాతః-అవి మహేశ్వరతీర్థులు.

తే. సింహాముఖి, గోముఖిని, నసా♦సికను, గోల
వక్త్ర నీమొదలగువారి ♦ వరుసఁ గాంచి
దనుజకామినులార! సీ♦త యిఁకనాకు
వశమగునటులు చేయంగ ♦ వలయు వేగ. ౩౬ 969
క. అనులోమవిలోమములగు, పనులొనరిచియైన, సామ♦పద్ధతి, దానం
బున భేదంబున దండన, మునసైనను బొంగఁదీసి ♦ ముకముగ నాకుఁ. ౩౭
క. వనితామణిగాఁ జేయుఁడు, దనుజాంగనలార, మీరు ♦ తగ నొక్కటిగాఁ
గనుగూడి వేగ యీపని, నొనరింపుం డనుచు నాజ్ఞ ♦ నుద్ధతిఁ జేసెఁ. ౩౮
క. దనుజుఁడు కామక్రోధము, లినుమడిగాఁ బెరుగ రాఘ♦వేశ్వరుపత్నిఁ
గని మాటిమాటి కదలిం,చెను భూసుత యెట్టులైనఁ ♦ జిక్కక నటుంచుఁ.
తే. అంతరావణుప్రియపత్ని ♦ యైనధాన్య
మాలిని యనెడురక్కసి ♦ మమత చెలఁగఁ
దాను మందోదరిని గూడి ♦ త్వరఁగ నతని
చెంతకుంబోయి కౌఁగిటఁ ♦ జేర్చి పలికె. ౩౯ 973
క. దనుజేంద్రమహారాజా, ననుఁగూడియె క్రీడసల్పు♦నారి యిది తగఁ
మనుజాంగనయు వివర్ణయుఁ, గన దీనయు నౌను, నిట్టి♦కాంత యుచితమే.
చ. దనుజవరేణ్య! త్వద్భుజని♦తాంతబలార్జితదివ్యభోగముల్
తనమది కింపుఁగూర్ప సత♦తంబును బొందఁగ బ్రహ్మప్రాయమిఁ
గనుఁగొనకున్న దీమనుజ♦కామిని నిన్ను నిజంబు; తన్ననొ
ప్పనిసతిఁ గోర నంగమున ♦ బాధ జనించుటె తత్ఫలంబు నూ. ౪౨ 975
తే. తన్నుఁ గామించునట్టిని♦తంబిని మదిఁ
గోరువానికిఁ బ్రీతి చే♦కూరుననుచు
ధాన్యమాలిని వచియింప ♦ దైత్యుఁ డబ్ద
తనుఁడు బలశాలి నవ్వుచా♦ధరణి వదలి. ౪౩ 976
క. అరిగెను ధర వడకించెడు, కరణిని బాదముల నిడుచుఁ ♦ గడువడిని జ్వల
త్సరసిజవర్ణాభంబగు, నిరుపమసౌధమును జొచ్చె ♦ నెలఁతలతోడఁ. ౪౪ 977
తే. అమరగంధర్వనాగక♦న్యకలు రావ
ణాసురుం బరివేష్టించి ♦ యతనిదివ్య
హర్మ్యమును జొచ్చి; రిట్లు ధ♦ర్మాభిరతిని
గాంచి దృఢచిత్తయై భయ♦కంపితయయి. ౪౫ 978
క. పలుకక యున్నమహీసుతఁ, గలుపాత్ముఁ డతండు భీతిఁ ♦ గనునట్లు తగం
బలుకుచు స్మరమోహితుఁడై, యలరెడునిజగృహముఁ జేరె♦నతివేగమునఁ.

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

౨౩ - వ సర్గము.

సీతను రాక్షసస్త్రీలు బెదరించుట.

చ. అరిజనభీకరుం డయిన♦యాదితిజేంద్రుఁడు సీతతోడ ని
ష్ఠురణి వచించి యాదనుజ♦కాంతల కాత్మహితంబుఁ జెప్పి తా
నరిగి నిజావరోధనము♦నందిన; భీమశరీరలైన య
త్తరుణులు సీతచెంతకుఁ గ్రు♦ధం బఱతెంచిరి చుట్టుముట్టఁగన్. ౨ 980

తే. వారలంతటఁ గ్రోధదు♦ర్వార్యమాణ
లగుచు నంగము లెఱుఁగక ♦ యధికపరుష
వాక్యములఁ బల్కి రిట్లని; ♦ వసుధపుత్త్రిఁ
గాంచి సీతా! వరిష్ఠుఁడై ♦ ఖ్యాతిఁ గాంచి. ౩ 981

చ. వినుతపులస్త్యవంశమున ♦ విశ్రుతజన్మము గాంచి ధీరుఁడై
ఘనమహిమాఢ్యచిత్తము త♦గన్ దశకంఠము లొప్పనుండున
ద్దనుజవిభుం బతింగొన నె♦దం దలపోయ వి [1]దంతకీర్తియో
యని తలపోయవేమి? యని♦రంతట నేకజటాఖ్య క్రుద్ధయై ౪ 982

క. కనులెఱ్ఱఁబాఱ భీతిం, గనఁజేయఁగఁ [2]గరతలంబు♦కరణి నడుముగ
ల్గినయాంజానకిఁ బిల్చుచు, ఘనరవమున నిట్లుపల్కెఁ ♦ గడురభసముగన్. ౫

సీ. [3]షట్ప్రజాతులలో ♦ జానకీ! నాల్గవవాఁడు పులస్త్యుండు ♦ బ్రహ్మమాన
సాత్మజుం డతనికి ♦ నతుల తేజస్వియై మానసపుత్త్రుఁడై ♦ తాను బ్రహ్మ
సమమైనమహిమచేఁ ♦ జాలనొప్పి మహర్షియైనవిశ్రవసుఁడు ♦ మానితాత్ముఁ
డలరు; విశాలాక్షి! ♦ యతనికిఁ బుత్త్రుఁడే యరిజనరావణుం♦డైనరావ

తే. ణాసురుం డీతఁడగు, రాక్ష♦సాధినాథుఁ
డైనయితనికి నీవు భా♦ర్య వగుటకును
దగుదు; వోచారుసర్వాంగి ♦ తగుమదుక్తు
లనుగ్రహింపవదేల? యం♦చనియె నంత. ౬ 984

క. హరిజట మార్జారేక్షణ, యురుకోపము నొంది కనుల ♦ నొగిఁ ద్రిప్పుచు నా
ధరణిజను గని పలికెన్;, దరుణీ! యెవ్వఁడు బలంబు ♦ తనరుచునుండన్. ౭

ఉ. ముప్పదిమూఁడుకోట్ల సుర♦ముఖ్యుల దేవపతిన్ జయించెనో
యప్పురుషోత్తముఁ బలిని ♦ నాశరనాథుని భర్తగాఁగ నీ
విప్పటికైనఁ గోరుమని♦యెన్; బ్రఘసాహ్వయ, యంతఁ గ్రోధ మ
ట్లొప్ప నదల్చుచుం బలికె ♦ నోతరుణీ! విను వీర్యమొప్పఁగన్. ౮ 986

క. శూరుండై సంగరముల, భీరుత్వము లేక రిపుల ♦ వెనుక కనుపుచున్

---

1 సీతేన బహుమన్యసే-అనిమూ. 2 సీతాం కరతలోదరీమ్ - అనిమూ. అతుందిలమధ్యామిత్యర్థః-అనివ్యాఖ్య. 3 మరీచిరత్ర్యంగిరసౌ పులస్త్యః పులహః క్రతుః-అని ప్రమాణము.

దారాజిలుబలశాలిని, నీరావణు భర్తగాఁగ ♦ నేలపడయవో. ౧౨ 987

చ. నిరుపమవీర్యుఁడైన రజ♦నీచరముఖ్యుఁడు పత్నులందు సుం
దరియయి గౌరవార్హయు ని♦తాంతము ప్రీతికి భాజనంబునై
పరఁగు మయాత్మజన్ మహిషిఁ ♦ బాసి పతంబును నిన్నె కూడి యా
దరమున నుండఁగాఁగలఁడు ♦ తత్పరనై సుఖియింపుమా తమిన్. ౧౩ 988

[1]క. వనితాసహస్రజుష్టం,బును నానారత్నకాంతి♦పుంజంబును నై
తనరెడునంతఃపురమును, వనితా! విడనాడి నిన్నె ♦ వలచె యుండున్. ౧౪

చ. అనివచియించె; నంత వికటా♦హ్వయ, వేఱొకనాతి జానకిం
గని యిటుపల్కె దేవఘన♦కర్బురముఖ్యుల నాజిలోన నే
ఘనుఁడు జయించెనో [2]గిరిశ♦కల్పుఁడు రావణుఁ డట్టివాఁడు ని
న్నని తమిఁ జెంతఁజేరెఁగద; ♦ కాంతరొ, క్షుద్రవుగాన నీవిటన్. ౧౫ 990

తే. సర్వసంపత్సమృద్ధుఁడై ♦ సకలదనుజ
విభుఁడు మహాత్ముఁడునునయి ♦ వెలయునట్టి
రావణున కీవు కూర్చెడు♦రమణి వగుట
కేలయొప్పకయున్నావొ ♦ యింతతడవు. ౧౬ 991

క. అనునంతట దుర్ముఖియను, దనుజాంగన! యిట్లుపలికెఁ ♦ దన్వీ! [3]నిడువా
ల్గనులతుదలుడగుదానవు, వినుమా సూర్యుండు భీతివి♦హ్వలుఁ డగుచున్. ౧౭

తే. ఎవనిపురమున వెలుచునో ♦ యెండఁగాయ
భీతి వాయువు వెలుచునో ♦ బెట్టువీవ
నట్టిరావణు నేల చే♦పట్టకున్న
దానవో యింకఁ జెపుము నా♦తలఁవు గనుమ. ౧౮ 993

సీ. ఎవనికి భయపడి ♦ వృక్షంబులెల్లఁ బూవులవానఁ గురియునో ♦ యలరుఁబోఁడి
యెవ్వఁడు గోరిన ♦ నెల్లశైలంబులు జలదముల్ పానార్థ♦జలము నిడుచు
నున్నవో యట్టిపే♦రోత్తముఁ డగుదనుజపతికి నీవేటికి ♦ భార్యవగుట
కనుమానపడియెదు? ♦ వినుము శుచిస్మితా! భామినీ! సత్యమౌ♦వాక్యమిట్లు
తే. చక్కఁగా నీకుఁ జెప్పితి ♦ నిక్కరణిని, నీవు వర్తింపుమా దాన ♦ నెమ్మిగలుగు
నట్లు వినకుందువేని నీ♦కసువు లుండె,వనుచు నమ్మము ముమ్మాటి♦కాత్మలోన.

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

1 సమృద్ధం స్త్రీసహస్రేణ-అనిమూలము. 2 గిరిశకల్పుఁడు-అనునది పనుయోచితముగ రసపోషకమని యధికముగఁ జేర్పఁబడినదని తోఁచుచున్నది. 3 నవాతిస్థాయతాపాంగే-అనిమూలము.

౨౪ - వ సర్గము.

-ఀ రాక్షసాంగనలు బాధింప సీత రోదనము చేయుట. ఀ-

క. అతివికృతాననవై పటు,మత నొప్పుచునున్న రాక్ష♦సస్త్రీలు మహీ
సుతఁ జేరి యప్రియములై, యతిపరుషములు నగునుడుల ♦ నని రిక్కరణిన్.

తే. సర్వభూతమనోజ్ఞమై ♦ చారుశయన, యుక్తమై యొప్పునంతఃపు♦రోత్తమమున
నలరుచుండుము, యని కోర ♦ నాదరింప, వేల? సీతా! హితోక్తుల♦నెల్ల నీవు.

సీ. [1]మనుజకులంబున ♦ జనియించితివి కాన మనుజుఁడై యున్న రా♦మునకుభార్య
గానుండుటయె హెచ్చు♦గాఁ దలపోసెద వదియయుక్తం బింక ♦ నైనరాఘ
వునినుండి నీచిత్త♦మును ద్రిప్పుకొనుటయ ధర్మమా నింక నె♦త్తరుణమందు
నతనికి దక్కవీ ♦ వనుటయు యుక్తమాఁ దైలోక్యసంగత♦ధనము స్వేచ్ఛ

ఆ. ననుభవించురాక్ష♦సాధీశుభర్తగా, నొంది యెల్లకాల ♦ మురుసుఖముల
స్వేచ్ఛఁ బొంది నీవు ♦ విహరించుచుండుమా, బేలవగుచు నిట్టు♦లేలపలుక. ౪

సీ. [2]కందు నెద్దానిని ♦ బొందనికల్యాణి మనుజతనొందిన♦వనితనీవు
కనుక రాజ్యభ్రష్టు♦నిని, నసిద్ధార్థుని, విక్లబు, మనుజుని ♦ విభునిగాఁగఁ
గోరుచున్నావు ♦ కోరవు రాక్షసపతి నేలొకో యని ♦ పలుకురాక్ష
సాంగనాథయనవా♦క్యంబుల విని పంకజాయతేక్షణసీత ♦ యశ్రుపూర్ణ

తే. నయనములతోడ నిట్లను ♦ నన్నుఁజూచి
యందఱొక్కటిగాఁ జేరి ♦ యఖిలలోక
ములకు ద్వేషింపఁదగినయి♦ప్పలుకునిట్లు
పల్కుచున్నారు తగునె యి♦ప్పలుకులు విన ౬౫ 998

---

1 మానుషీ మానుషస్యైవ భార్యా త్వం బహుమన్యసే, ప్రత్యాహర మనో రామా న్నత్వం జాతు భవిష్యసి త్రైలోక్యవసుభోక్తారం రావణం రాక్షసేశ్వరమ్, భర్తార ముపసంగమ్య విహరస్వ యథాసుఖమ్-అనియూ. దీనికి మహేశ్వరతీర్థులవారివ్యాఖ్య ననుసరించి విశేషార్థముగలదు. నీవుమను ష్యావతారమొందితివిగాన మనుష్యావతారమొందినరాముని హెచ్చుగాఁ దలఁచెదవు. అదియుక్తమే. రామునినుండి మదిని ద్రిప్పుట ధర్మముగాదు. నీవు మరల రామునకు భార్యవు గాఁగలవు. అనునదియే విశేషము. ఇది పద్యమున స్పష్టమగు. ఆయర్థమున అదియు యుక్తము. త్రిప్పుకొనుటయు, ధర్మము, అనుటయు, యుక్తము. అని పదముల విభజించి చదివిన తేటపడఁగలదు. భర్తార మ్మనఁగా భృత్యుని గానని యర్థము. అనఁగా నిట్టిరావణుఁడు భృత్యుఁడుగా నిన్ను సేవించుచుండ శ్రీరాముఁడు వచ్చు దాఁక హాయిగా నుండుమా యని దీనిభావము 2 మానుషీ మానుషం తం తు రామ మిచ్ఛసి శోభనే, రాజ్యాద్భ్రష్టమసిద్ధార్థం విక్లబంత్వ మనిందితే-అనియూ. విక్లబం, దయాళుం, అసిద్ధార్థం, అశ్వాచసా సిద్ధార్థశ్చ, అసిద్ధార్థః తం సిద్ధసర్వప్రయోజనం విష్ణుమ్-అని తీర్థులు. ఇవి యాపదములనే యుప యోగించినందున స్పష్టములగు.

చ. కలుషమిదంచు మీరొకలఁ ♦ గన్పడకున్న దిదేమి వింతయో
తలఁపఁగ మర్త్యకన్యకయు ♦ దానవనేతకు భార్యయౌట యీ
యిలఁ దగియుండ; దింక నను ♦ నింపుగ మీరు తినుండు కోర్కెయేఁ
బలుకుచు దీని నే వినను ♦ బాల్పడఁజేయఁగ నీయకార్యముల్. ౮ 999

తే. దీనుఁడైనను రాజ్యవి♦హీనుఁడైన
నెవఁడు నాభర్తయో గురుఁ♦డే యతఁడగు
రవి సువర్చలపోలె నే♦రామునందుఁ
బ్రీతి గల్గియెయుందు నె♦వ్వేళలందు. ౯ 1000

సీ. భాగ్యరేఖను మించి ♦ వనితామతల్లి యౌశచి యింద్రుఁ బ్రేమించు♦చందమునను
నయ్యరుంధతి వసి♦ష్ఠాహ్వయమౌనినివలెను; రోహిణి చంద్రు♦భంగి మఱియు
నలరులోపాముద్ర ♦ యామగస్త్యునివలె, వఱలుసుకన్య చ్య♦వనునివలెను
సావిత్రి యనుసాధ్వి ♦ సత్యవంతుంబలె, [1] శ్రీమతి కపిలుని♦రీతిగాఁగ
[2]మదయంతి సౌదాసు♦మాడ్కిని, కేశిని సగరరాజేంద్రుని♦చందమునను
తే. గ్రాలుదమయంతి నైషధు♦కరణి నేను
ననఘు నిక్ష్వాకుకులజుని ♦ నామహాత్ము
రామచంద్రుని గొల్చియె ♦ రంజిలుమది
నుండుదాన నటం చిట్టు♦లోగి వచింప. ౧౨॥ 1001

క. విని జానకివచనంబుల, దనుజాంగనలెల్లఁ గ్రోధ♦తత్పరతమెయిం
దనువులు తెలియమి రావణు, ననుమతి బెదరించుచుండి ♦ రతికఠినముగన్.

తే. శింశుపాభూరుహంబును ♦ జేరి మఱిఁగి
యున్నపావని పల్కక ♦ యూరకుండి
జానకిన్ బెదరించు నా♦దానవాంగ
నలపలుకులను వినుచుండెఁ ♦ గలఁగెడుమది. ౧౪॥ 1003

క. జనకజయు భీతిఁ గంపం, బునుబొందఁగఁ జట్టుముట్టి ♦ భూరిక్రుధ నం
గనలెల్ల నరుణములుగాఁ, గనఁబడి [3] ప్రేలాడునోష్ఠ♦గణములఁ గదఁగెన్. ౧౫॥

తే. నాలుకలనాఁకుకొనుచు వి♦నాశపిశున
ములగు గొడ్డండ్రఁ గైకొని ♦ పలికిరిట్లు
రాక్షసాధీశుఁడైనట్టి♦రావణునకు
భార్యఁగా నుండఁ దగ దిది ♦ పలుకులేల. ౧౬॥ 1005

క. అనిరంత వరానన యౌ, జనకజ భయదాకృతులను ♦ జరియించెదునా
దనుజాంగనలు తనుం జెల్చన వదలింపంగ నశ్రు♦జలములఁ గేలన్. ౧౭ 1006

---

1 కపిలం శ్రీమతీ యథా-అనిమూ. 2 సౌదాసం మదయంతీవ-అనిమూ. 3 ప్రలంబౌష్ఠ దళ నచ్ఛదాన్-అనిమూ.

ఆ. తుడుచుకొనుచుఁ బవన ♦ జుఁడు డాఁగియున్నయా
శింశుపాతరువును ♦ జేరఁజనియె;
నంత నాయతాక్షి ♦ యాసీత రాక్షస
స్త్రీలు చుట్టుముట్టి ♦ చేరి రాఁగ. ౧౮ 1007

చ. తరువును జేరి శోకనదిఁ ♦ వ్రద్దయు మున్గుచునుండె; నంత న
త్తరుణులు దీనవక్త్రయయి ♦ ధైర్యము లేక కృశించి ప్రాఁతయం
బరమును దాల్చియున్నసతిఁ ♦ బల్కులచే బెదరింప సాగి; రం
త రమణిమిన్న భీతికర ♦ దర్శనయా వినతాఖ్యక్రుద్ధయై ౨౦ 1008

ఆ. వికృతతనువు గ్రాల ♦ వెడఁదయా నుదరంబు, వెలయ నిట్లు పలికె; ♦ [1]వెఱ్ఱిసీత
భర్తయందుఁ గల్గు ♦ పరమమౌ స్నేహంబుఁ, గనఁబఱచితి వింత ♦ వనుకఁ జాలు.

క. వినుమో కల్యాణీ! యే, పనినైనను మిక్కుటముగఁ ♦ బాటించినఁ గ
ల్గును దుఃఖమెల్లయెడలను, గనుకన్ నీవింక మానఁ ♦ గాఁదగు దానిన్. ౨౧

క. మనుజతకు నర్హమౌ భ, క్తిని బతివిషయంబునందుఁ ♦ దెల్పితి వికఁ జా
లును నేను సంతసించితి, [2]దనరును శ్వశ్రేయసంబు ♦ తన్వీ! నీకున్. ౨౨

క. జనకసుతా, నీకున్ హిత, మును జెప్పఁగఁ బూనుదాన ♦ మునుకొని దానిన్
బొనరింపు; మెద్దియనఁగా, దనుజావళి కీశుఁ డగుచు ♦ ధైర్యము వెలయన్.

చ. [3]ఘనతరపౌరుషంబు దగఁ ♦ గాఁ దనుసౌష్ఠవమొప్ప నింద్రుఁడో
యనఁ జెలువారుచున్ జతురుఁ ♦ డై సతతంబును దానశీలుఁడై
కనఁగొనఁ బ్రీతి నింపుచును ♦ గన్నులపండువుచేయుచుం బ్రియం
బునఁ దగు రావణాసురుని ♦ బూన్కి గ్రహింపుము భర్తగా నికన్. ౨౪ 1013

క. మనుజులకు సాజమౌ భీ, తిని వదలి మదుక్తినెఱవు; ♦ తెఱవా! దీనన్
మనుజుని రాముని విడియుట, దనుజేంద్రుని నాశ్రయింపఁ ♦ దగు నీకింకన్.

[4]సీ. కల్యాణి! జానకీ! ♦ కమ్రాంగరాగంబు నలఁది దివ్యాభర ♦ ణాఢ్యవగుచు
నగ్నికి స్వాహయు ♦ నమరేంద్రునకు శచివలె, రావణాసురు ♦ నెలమిభర్త

---

1 శీతే పర్యాప్త మేతావత్-అనిమూలము. ఇట వెఱ్ఱి యనునది రసపోషకమని యెఱుంగఁదగు. 2 పరితుష్టాస్మి భద్రం తే-అనిమూలము. 3 రావణం భజ భర్తారం భర్తారం సర్వరక్షసామ్-అని మూలము. భ్రియతే శుశ్రూషాదినా స్వామిన మితిభర్తా. భృత్యైఃతమాశ్రయ-అనితీర్థులు. దీనివిశేషార్థమేమన: మనుష్యసహజమగుభయమును మాని నన్నుఁ గాపాడుమని మొఱ్ఱయిడుచు దీనుఁడై యున్నరాక్షసరాజును బ్రియభృత్యునిగాఁ గైకొనుమా యనిసారము. 4 మానుషం కృపణం రామం త్యక్త్వా రావణ మాశ్రయ-ఇత్యాదిసార్ధశ్లోకత్రయమునకు విశేషార్థము గలదు. అదియు నిట గోచరమగు. గతాయుష్మండనఁగా, పొందఁబడిన యాయుస్సుగలవాఁడని యర్థము. తక్కినవి సుగమము. గరము=విషము భక్షింతుమని శేషమని తీర్థులు. సాధారణార్థమందు కరము=మిక్కిలి యని. అనఁగా రావణునాశ్రయింపఁబూనవేని విషమును గ్రోలి చత్తుమని భావము.

గాఁగ గ్రహించి భో♦గంబుల లలిఁగాంచి యిప్పటినుండియె ♦ యెల్లలోక
ముల కీశ్వరివిగమ్ము ♦ లలనా, గతాయుష్కుండయి దీనభంగి ను♦న్నట్టిరాము

ఆ. నొందఁగోరుటరయ ♦ యుక్తమే; నేఁజెప్పి
నట్టిపలుకుఁజేయ ♦ నాత్మఁదలఁప
వేని యీక్షణంబె ♦ యేమెల్లభక్షింతు
మెన్ని గరముచూడు ♦ మిది నిజంబు. ౨౬ 1015

క. అనిచెప్ప నంతలోనన, స్తనములు ప్రేలాడుచున్న♦చాన వికటనాఁ
దన రెడునది క్రోధంబునఁ, దనపిడికిలి నెత్తి యార్చి ♦ ధరణిజ కనియెన్. ౨౭

ఆ. దుష్టమతివి నీవు ♦ తోఁచిన ట్లప్రియ
వచనములను బెక్కు ♦ పలికి తనుఁ
గంగఁ గరుణవలనఁ ♦ గడుమృదుమానస
మునను నోర్చుకొనియె ♦ దనుజవిభుఁడు. ౨౮ 1017

క. ఇప్పటికిఁ దగినయట్టులు, చెప్పితిమి హితంబు నీకుఁ ♦ జెలువా, నీవో
యిప్పటికిని వినకున్నా, వొప్పదుసుమి యీపథంబు ♦ నొందుదువు వెతన్.

చ. ఒరులకుఁ జేరరానియటు ♦ లొప్పెడుసాగరయామ్యతీరముం
గరము భయంకరమ్ముఁ గనఁ♦గా నిటు తేఁబడియున్నదానవో
తరుణిరొ ఘోరభంగిఁ దగు♦దానవనాథుని సౌధభాగమున్
జొరఁబడియున్నదాన విటు♦చొచ్చుటకాక మురారియాజ్ఞ చేన్. ౩౦ 1019

క. కారాగారంబున నీ, వీరీతి వసించి మేము ♦ నీవిధిఁ గావం
గా రహితనాథపటుతగి, యేరీతిం బోవఁగలవో ♦ యెఱుఁగుము సుమ్మీ. ౩౧

క. నిను సాక్షాద్వజ్రియువచ్చినఁ గావఁగలేఁడు; మేలు ♦ చేకుర నేఁ జె
ప్పినమాటను బాటింపుము, కనుగవలన్ నీరువిడుపఁ♦గాఁ జాలు నిఁకన్.

క. వదలు మనర్థకశోకముఁ, బొదలుము హర్షమున దనుజ♦పుంగవునందున్
గదియింపుము ప్రీతిననిత్యదైన్యముంగూడ వదలఁ♦దగు నోసీతా. ౩౩

క. దనుజేంద్రువిషయమై చెప్పినమాటల నోర్చుకొనుము ♦ ప్రియమున నీవో
వనితా విహరింపుము; యా,వనమనఁగ నశాశ్వత మను♦వచన మెఱుఁగవే.

తే. పిఱికిదానవు జానకీ! ♦ యెఱుఁగుదుగద
వయసు చంచలమని యిట్టి♦వయసు గడచి
పోకముందే సుఖంబులఁ ♦ బొందు, మోహ
దిరవిలోచన! రాక్షసా♦ధిపుని చేత. ౩౫ 1024

క. వెలయింపఁ జేయఁగాఁబడు, లలితోద్యానముల సుగిరు♦లన్ దద్వనపం
క్తుల నిచ్చ సంచరింపుము;, చెలువారుచు నేడు వేల♦స్త్రీలు సతతమున్.

క. [1]తరుణీ నీవశమున నుం,దురు రాక్షసనాయకుఁడయి ♦ తోరపుశక్తిం
బరఁగెడురావణుభర్తగఁ, బరిగ్రహింపుము మదుక్త♦వచనము సరిగాన్.
ఆ. చేయవేని నిన్నుఁ ♦ జెచ్చెఱ నేనిదె, గదలనీక గుండె♦కాయఁ బెఱికి
తిందుననియె; నొక్క ♦ తెఱవ, చండోదరి, యంతఁ గ్రోధవివశ♦యగుచు వేగ.
క. పెనుశూలముఁ ద్రిప్పుచు ని,ట్లనియెను; హరిణాక్షి, నతిభ♦యంబునఁ గంపం
బును బొందఁజేయుకుచములఁ, దనరెడు నీయింతి దనుజ♦తల్లజుఁ డిటకున్.
క. కొనితెచ్చినయప్పుడె నేఁ, గనుటన్ నాకొక్కవాంఛ ♦ గలిగె నదేమో
యనినన్ వినుండు తెల్పెద;, దనుజాంగనలార! [2]యీని♦తంబిని నిచటన్.
సీ. వధియించి కుక్షికి ♦ వరుస దక్షిణభాగమందున్న కాలఖం♦డాఖ్యమైన
మాంసపిండంబును ♦ మఱి దీనికెడమభాగంబున గుల్మాఖ్య♦కమగుమాంస
మును, దానిపైభాగ♦మున నున్నమాంసముఁ, బంకజముకుళంబు♦పగిది నొప్పు
గుండెకాయను, గ్రిందనుండుమాంసంబును,బ్రేఁగులఁ,దలను నేఁ♦ బ్రీతిమీఱఁ
ఆ. దినఁగవలయు ననెడు♦తీవ్రవాంఛయె గల
దనియె; నంతఁ బ్రఘస ♦ యనెడునింతి
సీతఁ గాంచి పలికె ♦ నీతఱి నీక్రూరు
రాలికంఠతలము ♦ లీలవోలె. ౪౨ 1030
తే. పిసికివైతము తరువాత ♦ వెసఁజని మన
ప్రభువునకుఁ జచ్చె నాక్రూర♦రమణి యనుచుఁ
జెప్పుదము రాజు నట్లైనఁ ♦ జెలఁగి తినుఁడు
దాని నంచును లే దను♦మాన మిందు. ౪౩ 1031
క. అనియె నజాముఖి యనునొక, దనుజాంగన పలికె నిట్లు ♦ తరుణిని దీనిం
గనికరములేక ఛేదిం,పనగున్ దరువాత దీని♦పలలం బెల్లన్. ౪౩౻ 1032
తే. సమముగాఁ బంచుకొందము ♦ సనుముగాఁగఁ
బ్రోగుచేసినమాంసంబుఁ ♦ బొలఁతులార
కలహమాడుట నాకు ని♦క్కముగ నిష్ట
మెంతమాత్రముగాదు మీ♦రింక మీఁద. ౪౪౻ 1033
క. పానీయలేహ్యముల నీ, మానినిమాంసంబుఁ దినన♦మయమునఁ గూడన్
జానుగ నంజుకొనంగాఁ, బూనుఁడు తెప్పింపుఁ డిటకుఁ ♦ బొందుగ ననియెన్.
ఆ. [3]అంతశూర్పణఖయుఁ ♦ బంతంబుమీఱఁగా
నిట్లుపలికె నీమె ♦ యేమిపల్కె

---

1 భర్తగ-అనుదానికి భృత్యార్థము లోపల వ్రాయఁబడియేయున్నది 2 ఈనితంబిని-యనఁగా సీసీతను నిందించినయాస్త్రీని అనియర్థమని తీర్థులు. అన్నితావుల నిట్లే యని గ్రహింపఁదగు. 3 శూర్పణఖ-ఇది కావలిగాచుస్త్రీలలో నొకతుక.

నదియె యుక్తమని మ♦దాత్మకుఁ దోఁచెడుఁ
జింతలెల్లఁ దొలఁగఁ♦జేయుసురను. ౧౬౫ 1035

కం. కొనిరండు వేగమి త్తఱి, మనుజాంగనదైన రుచిర♦మాంసము దినుచున్
దనివొంది నికుంభిలకును, జని ప్రీతిగ నర్తనంబు ♦ సలుపుదమనఁగన్. ౧౬౬

కం. సురకన్యోపమ యగునా, ధరణిజ భయదాకృతులను ♦ దాల్చినరక్క
స్తరుణులు తను బెదరింపఁగ, [1]గురుధైర్యము వదలియేడ్వఁ♦గుందుచు నుండెన్.

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - సర్గము.

సీత మిక్కిలి విలపించుట.

[2]కం. పరుషంబుగ మిగులభయం,కరముగ వికృతాంగరాక్ష ♦ కలయావనితల్
కరము వచింపఁగ శ్రీరఘు,వరుసతి విలపించెఁ బెక్కు♦భంగుల మిగులన్. ౧

తే. ఆ మనస్విని యగుట సీ♦తయును రాక్ష
సాంగనలు పల్కుమాటల ♦ నాలకించి
మిగులభయమొంది యవిరత♦ముగ స్రవించు
బాష్పముల గద్గదములగు♦పలుకు లొప్ప. ౨ 1039

చం. మనుజపురంధ్రి యెప్పటికి ♦ మానుషభక్షకుఁ డైనభీతికృ
ద్దనుజున కెంతమాత్రమును ♦ దారగఁ గాఁ దగ దింక మీరు స్వే
చ్ఛను నను జంపి భోజనము♦సల్పుఁడు మీపలుకుల్ వినంగనో
ల్లను జరియింప నిట్టులని; ♦ లక్షణసంగతి దేవకన్యనాఁ
దనరు ధరాత్మజాత యిటు ♦ దానవభర్తయుఁ దన్నదల్పఁగన్. ౩ 1040

కం. దనుజాంగనాంతరంబునఁ, దనుఁగాచెడువారు లేక ♦ తాఁజిక్కియు నా
ర్తినిబొంది లేశమాత్రం,బును సుఖముం గాంచదయ్యె; ♦ భూపుత్రి యటన్.

కం. వనమున నీహామృగములు, తనుఁజుట్టుకొనంగ బంధు♦తతి లేమిని జిం
తనుగాంచుమృగివిధంబునఁ, [3]దనయంగములందుఁజొచ్చు♦తలఁపుఁ గనునటుల్.

కం. ముకుచుకొని భీతిచే వడ,వడ వడఁకుచునుండె; శింశు♦పావృక్షమునం
గడుఁ బెనుచుకొంచుఁ గానం, బడుపూవులదగు నశోక♦వరశాఖఁ దగన్. ౬

చం. కరములఁ బట్టుకొంచు రఘు♦కాంతునిపత్నియు శోకమొప్పఁగాఁ
బరిపరిస్వాంతమొల్ల వగ♦పాలయి తూలఁగ రామమూర్తినిం

---

1 సీత రామవియోగమునకు దుఃఖించెనుట తీర్థాభావము. 2 సీతావిలాపప్రస్తావస్తు శ్రీరామవియోగేన, ఘోరరాక్షసపరావస్థానేన, విరూపరాక్షసీసమాగమేన, చ వివిధప్రలాపాదిక మితి శ్లేయమ్-అని మహేశ్వరతీర్థులు 3 విశంతీవాంగమాత్మనః-అనివాల్మీకము.

దరతరరూపముం దలఁచె; ♦ ధాత్రితనూజయు గబ్బిగుబ్బలం
దొరఁగెడుబాష్పధారలను ♦ దోరముగా మునుఁగంగఁ జేయుచుఁన్. ౬౪ 1044
క. రాముని నే ధ్యానించుచు, నేమాత్రము వగకుఁ దుదను ♦ హృదయమునఁగనం
గామినియుఁ జాలదయ్యెను;, భీమగతిన్ వీచుగాలి♦విసరున నిలపై. ౭౪ 1045
క. ఒరగెడుకదళివిధంబున, నురుభీతిని వడఁకి యప్పు ♦ డుర్విం బడి యా
తరుణులవలనిభయంబునఁ, గరము వివర్ణాస్య యగుచుఁ ♦ గళవళపడియెన్.౮
ఆ. ఇట్లు కంపమొందు♦నింతిపెన్నైతివేణి, కంపమొందుచుంటఁ ♦ గదలుచున్న
సర్పమట్లు చూడఁ♦జాలియొయుండె; నా:ధరణిజయును నూర్పు♦తతులు వెడల.
తే. శోకవేగంబునన్ మది ♦ సొంపుదప్పి
యార్తి మున్గుచు బాష్పము ♦ లట్టె కురియఁ
దాను విలపించె; నోరామ ♦ దశరథాత్మ
జాత, యోలక్ష్మణా, సుమి♦త్రాతనూజ. ౧౦౪ 1048
క. ఓయత్తా! కౌసల్యా, యోయత్తా! యోసుమిత్ర ♦ యురుతరదుఃఖం
బీయెడఁ బొందితి ననుచున్, బాయక విలపించి యిట్లు ♦ పలికెన్ దనలోన్.
చ. కరము భయంకరాకృతులు ♦ గన్పడ నిచ్చట నున్నయట్టియా
సురతరుణుల్ ననుం గలఁపఁ♦జొక్కుచు రాముని బాసి యిందు ని
ష్కరుణ ముహూర్తమైన బ్రదు♦కంగనుజాలితి నక్కటా! యిఁకం
దరుణికిఁగాని పూరుషవ♦తంసునకేని య కాలమందునన్. ౧౨౪ 1050
చ. మరణము రాదటంచు బుధ♦మండను లాడెడులోకవార్త యి
ట్లరయఁగ సత్యమే యగు; మ♦హాంబుధిమధ్యమునందుఁ బూర్ణమా
తరణి సమీరవేగమునఁ ♦ దా నిహతంబయి కూలునట్లు దు
ర్భరమగునార్తినొంది యొక♦భంగిని బుణ్యముఁ జేయనట్టి నే
నురుభయమొంది నాశనము ♦ నొందఁగ నుండెద దిక్కులేకయే. ౧౩ 1051
క. పెనిమిటిని జూడఁజాలక, దనుజాంగనలెల్ల నన్నుఁ ♦ దర్జనముల భీ
తిని గనఁ జేయఁగఁ దోయంబున హతమగు గట్టువోలెఁ ♦ బొందఁగలమృతిన్.
చ. *సరసిజపత్రనేత్రు, గురు♦సామజసైరివిలాసగామి స
త్కరుణ చెలంగ నింపుగులు♦కన్ వచియించుచుఁ దాఁ గృతజ్ఞుఁడై
పరఁగెడునాపతిన్ ధరణి♦పాలకు రాముని ధన్యులెల్లఁ జూ
తురు; విదితాత్ముఁడై నన్నృప♦ధూర్జటి రామునిఁబాసి నేనిటన్. ౧౬౪ 1053
తే. భయదవిషమును ద్రావిన♦పడఁతివోలె
బ్రదుకఁజాలను; ఘోరమా♦ప్రబల దుఃఖ

* తంపద్మదళపత్రాక్షం సింహవిక్రాంతగామినం, ధన్యాః పశ్యంతి మే నాథం కృతజ్ఞం ప్రియవాదినమ్-అని మూలము.

మిట్లు పొందుచు నున్నాను ♦ నిందు కెట్టి
పాపమును జేసితినొ పూర్వ♦భవమునందు. ౧౮ 1054

క. పెనువగల ననుభవించుచు, మనియుండఁగఁజాల, నేను ♦ మరణంబును బొం
దనుదగుఁ; [1]గావలిగా నీ, దనుజాంగనలుంట రాము♦దర్శనమెట్లా. ౧౯ 1055

[2]చ. తనమదిఁ దోఁచినట్టితఱిఁ ♦ దప్పక చచ్చుటకున్ స్వశక్తిఁ బొం
దనిమనుజత్వ మిస్సిరో, స♦తంబు మఱొక్కరికేను లొంగి యె
ప్పనిగతి నిట్టులుండుటయుఁ ♦ బాపముగాదె యిసీ! యిదెట్టిదో
జని యిటుగల్గె నేయఘము ♦ సల్పితినో విధి యెట్టులున్నదో. ౨౦ 1056

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬ - వ సర్గము.

సీత చావ నిశ్చయించుట.

[3]క. జనకాత్మజ, యాబాలిక, తనశీర్షము వంచి మోము♦దమ్మిపయిని నిం
డను బాష్పమ్ములు కాఱం,గనిట్లు విలపింపఁదొడఁగెఁ ♦ గడుదీనతచేన్. ౧

సీ. భ్రాంతచిత్తయుఁబోలె♦నెంతయునున్మత్త, యనఁగఁ,బ్రమాదంబు♦ననుగలంగి
నట్టులు విసుగుచే ♦ నవనిపైఁ బడి నేలఁబొరలింపఁబడునాఁడుఁ♦దురగమువలె
విలపించుచుండె నీ♦విధమున; రాముండు చెంతలేనప్పు డీ♦చిత్రరూపుఁ
డగురాక్షసుఁడు రావ♦ణాఖ్యుఁడు గట్టిగాఁ బలవించుచున్నన్ ♦బలిమిఁబట్టి
ఆ. తెచ్చినాఁడు; నన్ను ♦ నిచ్చటఁ గ్రవ్యాద, వనితలెల్లఁ గాచు♦వారు మిగుల
భయదరీతిఁ గాఁగఁ ♦ బల్కుచు నున్నారు, గాన నేను రాము♦మానవమున ౩

క. తలఁచుకొని యిట్టిదుఃఖం,బులలోఁ బ్రాణాళి నిలుపఁ♦బూనను బ్రదుకం
దలపోయ నింక; నతిశయు,బలుఁడు మహారథుఁడునైన ♦ ప్రాణేశ్వరునిన్. ౪॥

తే. విడిచి యీరాక్షసస్త్రీల ♦ నడుమఁ జిక్కి
యున్ననామేనఁ బ్రాణము ♦ లున్ననేమి
ఫలము? ధనభూషణములేల? ♦ బలువెతలకు
హృదయమిది చిక్కి పగులదే ♦ యేమొకాని. ౫॥ 1060

క. కనుక నిది యశ్మసారం,బనిచెప్పఁగ నొప్పునిశ్చ♦యంబిది, మరణం
బును జరయు లేనిదిగనై,ననుండఁదగు [4]లేకయుండి♦నం బగులదొకో. ౬

---

1 రాక్షసీభిశ్చ రక్ష్యంత్యా రామో నాసాద్యతే మయా - అనిమూలము. 2 ధిగస్తు ఖలు మానుష్యం ధిగస్తు పరవశ్యతామ్, నశక్యం యత్పరిత్యక్తు మాత్మచ్ఛందేన జీవితమ్ - అనిమూలము. 3 అధోముఖముఖీ బాలా-అనిమూలము. 4 నదుఃఖే నావశీర్యతే-అనిమూలము.

చ. జననుతుఁడైన రాఘవుని ♦ సంగతిఁ బాసి ముహూర్తమైననో
ప్పనివిధిఁ బాపవుం బ్రదుకు♦వారక పొందితిఁ గాన నిస్సిరో
మనుగడ యస్మదీయమిది ♦ మంచిదియౌనె, [1]యనార్యమేగదా
జననము నాది దెంతటి య♦సాధువొ యెట్టియయోగ్యురాలనో. ౭ 1062

[2]చ. జలనిధిసీమగాఁ గలుగు♦ధాత్రిస్థలికెల్లఁ బ్రభుండు సాధువా
క్కులఁదగువాఁడు నౌవిభుఁడు ♦ కోరికలిచ్చెడు రామమూర్తి యీ
స్థలమున లేకయుండఁగ వృ♦థా బ్రదుకన్ ఫలమేమి సౌఖ్యముల్
గలుగఁగఁ గోరనేల యవి♦కాల్పనె నే మననేల యింకనున్. ౮ 1063

ఆ. [3]తనువు వదలుదాన ♦ దానవాంగనలార
యింకఁ బగులఁగొట్టుఁ ♦ డీతనువును
దినుఁడు వాంఛయేని ♦ దివిజసమాను నా
ప్రియునిఁ బాసి దుఃఖ♦వితతిదీని. ౯ 1064

క. భరియింపఁజాలనింకన్, జిరమే నపసవ్యపదము♦చేనైన నిశా
చరుని స్పృశింపను నింద్యుని, మరలం బ్రేమింతు నన్న♦మాట కలుగునే. ౧౦

సీ. క్రూరస్వభావుఁడై ♦ కోరుచు నున్నాఁడు గనువీఁడు వలదని♦నను వదలఁడు
తెలియఁజాలఁడు తన♦కులమును దనస్వరూపంబును దెలియఁడు♦పలుకు నెయిటు
తెలిసియో యున్నచోఁ; ♦ దెఱవలారా, నను నఱికినను జీల్చి♦నను మదీయ
ములగునంగముల ని♦మ్ముల వేఱువేఱుగా ఖండించినను మఱి♦మండుచున్న
తే. యగ్నిలోవైచి కాల్చిన ♦ ననుకనేను
దలఁప మీరెంత యఱచిన♦ఫలము లేదు;
రామచంద్రుఁడు ఖ్యాతుఁడు ♦ ప్రాజ్ఞుఁడు నుప
కర్తయు నెఱుంగువాఁడునై ♦ క్రాలుచుండు. ౧౧ 1066

క. కరుణాన్వితచిత్తుఁడు సుం,దరరూపుఁడు చారువృత్తిఁ ♦ దగువాఁడునునై
పరఁగునలరాముఁ డేలొకొ, [4]నిరనుక్రోశుండు గాఁగ ♦ నెగడెడునకటా. ౧౩

క. శౌనిదినా దౌర్భాగ్యం, బే నేనిటుశంక నొందు ♦ టెన్నఁగఁ దగుఁబో;
తానొక్కఁడేకద జన,స్థానంబున వీర్యమొప్పు ♦ క్షణమాత్రములోన్. ౧౪

క. పదునాల్గువేలదనుజుల, మదమడఁపఁడె యట్టిశౌర్య♦మహితున కిటు రాఁ
గఁదగన్ సంశయమే మో,మదిఁ దెలియఁగఁజాల నెంత♦మాత్రము నేనున్. ౧౮

---

1 ధిక్త్వా మనార్యా మసతీం యాహం తేన వినాకృతా - అనిమూలము. 2 ఈపద్యమున మూలార్థము విస్తృతమని తెలియఁదగు. 3 భిద్యతాం భక్ష్యతాం వాపి శరీరం విసృజా మ్యహమ్- అనిమూలము. 4 సద్వృత్తో నిరనుక్రోశః శంకే మద్భాగ్యసంక్షయాత్ - అనిమూలము నిరనుక్రోశః=నిర్దయుఁడని యర్థము.

తే. [1]అల్పవీర్యము గలరావ♦ణాసురుండు
నష్టుచున్నాఁడు నను రాముఁ♦ డతిసమర్థుఁ
డౌనుగద యుద్ధమున వీని♦ నంతమొందఁ
జేయఁగలఁడుగదా యేల♦చేరరాఁడొ. ౧౫ 1070

క. మును దండకావనంబున, దనుజేంద్రుం డావిరాధు♦దర్పంబునఁ జం
పినరాముఁ డేలయిచటికిఁ, జనుదేరక యున్నవాఁడొ ♦ సత్వర మకటా. ౧౬

క. పుర మిద్ది భయదసింధ్వం, తరమునఁ దగి దుష్ప్రధర్ష♦ణంబ యగుచునో
పరికింప [2]రాముబాణో, త్కరమున కడ్డేమి యుండుఁ ♦ గలుగదుకాదే. ౧౭

క. కారణమేమో ననుఁ బ్రియ, దారను రాక్షసుఁడు దొంగ♦తనమునఁ గొనఁగా
భూరిపరాక్రముఁ డయ్యును, నూరకయున్నాఁడు గాద♦కుండఁగ నకటా. ౧౮

ఆ. లక్ష్మణాగ్రజన్ముఁ ♦ డీక్ష్మాస్థలిని నుంట, దెలియఁజాలఁడేమొ ♦ తెలిసియున్న
నతుల తేజమొప్పు♦నాతఁడుగాన నీ, [3]ధర్షణము సహింపఁ♦దలఁచునె మది.

క. నను దనుజుఁడు దొంగిలి తెచ్చినజాడను గాంచి యెవఁడు ♦ చెప్పఁగఁదగునో
ఘనుఁ డాజటాయు వట నీ, దనుజునిచేఁ దెగియెను బ్రవి♦దారణమందున్.

తే. వృద్ధు డతఁడయ్యునున్ ద్వంద్వ♦యుద్ధమందు
రావణాసురునిన్ నిల్పి ♦ కావ నన్నుఁ
దలఁచి తనచేతనై నంత♦దనుకఁ గాచి
గొప్పకార్యముఁ జేసె నీ♦క్షోణియందు. ౨౧ 1076

తే. రాముఁడాతఁడె నే నీ ధ♦రాస్థలిఁ గల
దాన నంచు నెఱింగెనేఁ ♦ బూనియిపుడె
కోపమున లోకమున దను♦కులములేక
యుండఁ గావింపఁడే సాయ♦కోత్కరమున. ౨౨ 1077

క. పురమును వీనిన్ బూదిగ, శరములఁ జేయండె; భూరి♦సాగరమును శో
కరగతి నెండఁగఁజేయఁడె, పరమక్షుద్రుఁడగుదనుజ♦పతివీని ననిన్. ౨౩ 1078

క. [4]పొలియించి వీనికీర్తిని, నిలలేకుండంగఁ జేయఁ♦డే; యువ్వల నా
వలెనే గతనాయకలై, నెలఁతలు ప్రతిగేహమందు ♦ నిత్యము లంకన్. ౨౪

తే. ఏడ్చుచుండంగఁగలరు నే♦నెంతునేమి
సంశయము లేదటంచు; ల♦క్ష్మణునిగూడి
రాముఁ డీలంక వెదకి యీ♦రాక్షసులను
జంపు; నాసోదరులకు గో♦చరులెఱైన. ౨౫ 1080

క. అరివీరులు క్షణమాత్రము, ధరణిం బ్రదుకంగలేరు; ♦ తథ్యము, లంకా

---

1 నిరుద్ధా రావణే నాహమ్-అనిమా. 2 నతు రాఘవబాణానాం గతిరోధీహ విద్యతే-అనిమా. 3 ధర్షణం మర్షయిష్యతి-అనిమా. 4 యథాహ మేవం రుదతి-అనిమా.

పురమిద్ది ¹చితాధూమో, త్కరసంకులమార్గమగుచుఁ ♦ గడువేగముగన్.

తే. గృద్ధపిండులతోఁ గూడి ♦ రహితవిభవ
మయి శ్మశానమువంటిదె ♦ యగును; వేగ
నామనోరథ మిద్ది సుం♦తయును గొఱఁత
పడకయుండ ఫలించుఁ ద♦ప్పదు నిజంబు. ౨౬ 1082

క. మీరెల్లఁ బూనిన దురా,చారంబిది మీకుఁ గీడు ♦ సరగున దగునం
చారూఢిగఁ దెల్పెదుఁజుఁడీ, యోరాక్షసకాంతలార! ♦ యొకనుడి వినుఁడీ.

క. పురియిద్ది హతప్రభయై, సరగునఁ గూలఁగలదనుచుఁ ♦ జాటించెడునీ
తరుణమున నశుభశకునము, లరయంగా నెన్నియేని ♦ యంగనలారా. ౨౮

క. ఒరులకు నెదిరింపఁగ నె,క్కరణిని సాధ్యంబుగాక ♦ క్రాలెడులంకా
పురమిది పాపాత్ముఁడు క,ర్బురపతి నీచుండు వీఁడు ♦ పాలియఁగ నంతన్. ౨౯

క. పెనిమిటిపోయినయంగన, యనువునఁ దనశోభ పోవ ♦ నడఁగంగల; దిం
కను నాథుఁడైన రావణుఁ, డనిఁ దెగ రాక్షసగణంబు♦లన్నియుఁ దెగఁగన్.

క. పురమిది గతభర్తృకయా, తరుణివలెన్ మంగళప్ర♦దములయి తగు సుం
దరనిరతోత్సవములు లే,క రయంబునఁ గాంతిదూలి ♦ కనఁబడుఁజుండీ. ౩౦

క. ²ప్రతిగేహమందుఁ బురమునఁ బతులు నశింపంగ మిగుల♦వగలఁబొగులు స్త్రీ
వితతులకంఠధ్వని నా, కతిజవమున వినఁగవచ్చు♦నంగనలారా. ౩౧ 1083

సీ. నిశ్చయంబీమాట; ♦ నిర్మలరక్తాంతనయనుఁడై శూరుఁడై ♦ నాకవిభుని
సమతఁ జెలంగుభూ♦జాని రాముఁడు నేను రావణునింట ని♦ట్లీవిధమున
నుండుట యెఱిఁగెనే ♦ నొక్కక్షణంబున నీపురం బారాఘు♦వేంద్రుతీక్ష్ణ
బాణనిర్దగ్ధమై ♦ బహుళాంధకారాభివృతమయి, కాంతివి♦హీనమగుచు

తే. నిహతదనుజసమూహమై ♦ నిశ్చయముగఁ
బాడుపడియుండఁగలదు; నా♦వాంఛయిద్ది
జరగఁగల దింతలోన నా♦జని యడంగు
చున్నదే యొట్టులనిన స♦త్యుగ్రమతియు. ౩౩ 1089

క. క్రూరుఁడు నీచుండును నగు, నీరావణుఁ డేర్పఱచిన♦యీసమయము నా
చేరువనొందెనుగద; పా,పారంభులు రావణాదు ♦ లగునీదనుజుల్. ౩౪ 1090

తే. ధర్మహీనులు గానఁ గృ♦త్యమి దకృత్య
మిదియని యెఱుంగలేరు, వీ♦రెన్న నన్నుఁ
జంపుటకు సాహసింతురు ♦ సరగ నీయ
నర్థమిటఁ గల్గవచ్చును ♦ నాకు నకట!. ౩౫ 1091

---

1 చితాధూమాకులపథా-అనిమా. 2 శ్రోష్యామి నచిరాదేవ దుఃఖార్తానా మిహ ధ్వనిమ్-
అనిమా

చ. పలలమె సర్వకాలమును ♦ బాగుగ మెక్కెడువారు ధర్మముఁ
దెలియరు క్రూరరాక్షసులు ♦ తెంపున [1]రావణుఁ డీతఁ డింక స
న్నెలమిని భోజనంబునకు ♦ నేర్పడఁ బ్రక్కటివేళఁ గైకొనం
గలఁడు నిజంబు; రక్తరుచిఁ ♦ గ్రాలెడునేత్రము లొప్పరామునిన్. ౩౬ 1092

క. అనిశముఁ గనులకు విందుగఁ, గనుపట్టెడుప్రాణనాథుఁ ♦ గానక దుఃఖం
బునఁ గుందుదాన నే నా,తనివిడిచి మఱేమిచేయు♦దాన నిఁకఁ గటా. ౩౭

ఆ. విషము నెవ్వఁడేని ♦ వెస నిపుడిచ్చిన
దానిఁ ద్రాగి [2]యమునిఁ ♦ గానఁబోదుఁ
బతిని విడిచియుంట ♦ పరమదుస్సహము నా
కిపుడె మృతినిబొందు♦టే వరంబు. ౩౮ 1094

ఆ. [3]లక్ష్మణాగ్రజని యి♦లనునిందు జీవించి, యున్నదానసంచు ♦ నన్ను నెఱఁగి
యుండఁడనుచుఁ దోఁచు♦చున్న దెఱింగెనే, వారలూరకుండు♦వారు గారు.

క. ధరణిని నంతట వెదకియొ, పరికింతురు నన్ను; మిగుల♦బలశాలి మహీ
వరుఁ డారాముఁడు [4]నాదగు, పరమార్తిని గుంది భూమి♦పయిఁ దనతనువున్.

ఆ. విడిచి స్వర్గమునకు ♦ వెస నేగియుండును
నిశ్చయమిది; పద్మ♦నేత్రుఁడయిన
మత్ప్రియుఁ మహీశ♦మండను నటఁ గను
పరమమునులు దివిజ♦వరులు మఱియు. ౪౧ 1097

క. వరసిద్ధులు గంధర్వులు, నరయఁగ ధన్యులగువార; ♦ లా రాముఁడు భూ
వరుఁడైన మానితుల్యుఁడు, పరమాత్ముఁడుగాన ధర్మ♦పరుఁడై యుండున్.

క. [5]కనుక నకాముండగు నా,తనికిన్ భార్యనగునన్నుఁ ♦ దలఁపఁగఁ బనియే
మనియెంచుదాన; లోకం, బున నొకనిని బ్రియముగల్గి♦పొలుపుగ నెపుడున్.

క. [6]కనుచుండిననే ప్రియమా,తనిపై నశియింపకుండుఁ ♦ దగ నాతనినిం
గనకున్నఁ బ్రీతియేచెడుఁ, గనుకన్ నను రామమూర్తి ♦ కానఁడు కాదే.

ఆ. దానఁ బ్రీతిలేక ♦ తగ నన్ను మఱచెనో;
యీతలంపు న్యాయ♦మెట్టులగును!
బాపచిత్తులే యు♦పకృతిని మఱతురు
రాముఁ డేలమఱచు ♦ రమణి నన్ను. ౪౩ 1101

---

1 ధ్రువం మాం ప్రాత రాశార్థే రాక్షసః కల్పయిష్యతి-అవిమా. 2 క్షిప్రం వైవస్వతం దేవం పశ్యేయం పతినావినా-అవిమా. 3 జానంతో తో నకుర్యాతాం-అవిమా. 4 మానం తమైవ శోకేన సప్తో లక్ష్మణాగ్రజః, దేవలోక మితో యాత స్త్యక్త్వా దేహం మహీతలే- అవిమా. 5 ధర్మకామస్య ధీమతః-అవిమా. ధర్మకామస్య, నతు కామపరస్య-అవివ్యాఖ్య. 6 దృశ్యమానే భవేత్ప్రీతి స్సౌహృదం నా స్త్యపశ్యతః-అవిమా.

సీ. తొలుదొల్త నాకరిపైఁ ♦ గలిగిన ప్రీతిని మఱువఁడు భూనాథ♦మండనుండు;
భామినినై రామ♦భద్రునిఁ బ్రాణేశు నెడఁబాసి నవయుచు ♦ నిట్టులున్న [తుఁ
దానవే; యఘములే♦మేనిచేసితినొక్కొ నాదుదౌర్భాగ్యమో♦నయగుణయు
డయి, సాధుశీలుఁడై ♦ యత్యంతశుద్ధాత్ముఁడై శూరుఁడై మఱి♦యరినిబర్హ
తే. ణుఁడయి తనదారగాముని ♦ విడిచి బ్రదికి
యుంటకన్నను మృత్యువు ♦ నొందుటె శుభ
మగును; ఫలమూలభక్షకు♦లై వనమునఁ
దిరుగుపూరుషవరులు సో♦దరులు వారు. ౧౫॥ 1102

క. వగపెల్లన నాయుధముల, దిగవిడిచిరొయేమొ; దుర్మ♦తియు దనుజేంద్రుం
డగునీరావణుఁ డిలలో,నఁ గడున్ శూరులగువారి ♦ నరపాలకులన్. ౧౬॥

తే. [1]అన్నదమ్ములఁ గపటంబు ♦ పన్ని చంపి
నాఁడొ యేమో; తలంప నీ♦నాఁటి కిట్లు
కాలపరిణతి గల్గిన♦కారణమున
[2]నట్లు తగియున్న నేను నె♦ల్లైననింక. ౧౭॥ 1104

తే. సర్వవిధముల నాప్రాణ♦సమితి విడువఁ
గోరుచున్నాను, వగలను ♦ గుందియున్న
నాకు నిప్పటికే మర♦ణంబుచెంతఁ
జేరరాకున్నదేమొకో ♦ చిత్రమిద్ది. ౧౮ 1105

క. [3]అతిధీరులు త్యక్తాఘులు, జితచిత్తులు మహితభాగ్య♦సిద్ధులు నగున
న్నతమునులకుఁగలుగవుగద,మతిఁదలఁపఁ బ్రియాప్రియములు♦మహినెందైనన్.
తే. కనుక ధన్యాత్ములగుదురు♦గాదె వారు;
[4]ప్రియమువలన దుఃఖముగల్గ♦కయె సుఖంబు
గలుగు నప్రియవస్తువు♦వలన సుఖము
గలుగక భయంబుమాత్రమె ♦ కలుగుచుండు. ౧౯॥ 1107

క. [5]వానిని వదలినయాంఘున, మానులకు నమస్కరింతు ♦ మఱియాహింసన్
నేనో సుఖము నె గోరెదు, దానఁగనుక విదితమతిని ♦ దశరథసుతునిన్. ౨౦

తే. రామువిడనాడి పాపైక♦రతిఁ జెలంగు
దనుజపతిచేతఁ జిక్కి నే♦మనను గాన

---

1 ఛద్మనాసాదితౌ వీరౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ-అనిమూ. 2 సాహ మేవంగతే కాలే-అనిమూ. 3 జితాత్మానో మహాభాగా యేషాం న స్తః ప్రియాప్రియే అనిమూ. 4 ప్రియా న్నసంభవే ద్దుఃఖ మప్రియా దధికంభయమ్-అనిమూ. 5 తాభ్యాం హి యే వియుజ్యంతే నమ స్తేషాం మహాత్మనామ్-అనిమూ.

నిపుడె ప్రాణాళి విడిచెద ♦ నిట మహాత్ము
రాముఁ బాసినబ్రదు కేల♦భూమిలోన. ౫౧ 1109

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౨౭ - వ సర్గము.

త్రిజట తనస్వప్నవృత్తాంతము రాక్షసస్త్రీలకుఁ జెప్పుట.

క. ఘోరాకారలు దితిసుత, నారీమణు లానుహిత♦నయ యిటు పలుకం
గా రావణునకు వేగమె, శ్రీరాముని భార్యచర్యఁ ♦ జెప్పెదుపూన్కిన్. ౪

క. అరిగిరి కోపమునఁ గళే,బరములచే మఱచి రయము ♦ వడ్ఢిల్లఁగ న
త్తరుణమునఁ గొంద;ఱంతటఁ,గరముభయంకరముగాఁగఁ♦గనఁబడుతరుణుల్.

క. జనకసుతయొద్ద కల్లనఁ, జనుదెంచి కఠోరములయి ♦ చాల నసహ్యం
బును గల్గఁజేయఁజాలిన, మునుపటిపల్కులనె పల్కి ♦ మొదలిడిరి కడున్. ౭

క. [1]విను సీతా, నేఁ డిత్తఱి, ననార్యమగుపాపనిశ్చ♦యంబు గలుగ ని
న్నునుబట్టి నీదుమాంసం,బును స్వేచ్ఛఁగ ననుభవింపఁ♦బూనుదురసుమీ. 3

క. దనుజాంగన లీరీతిఁగ, జనకసుతంగూర్చి పలుక ♦ జడమతులగునా
దనుజాంగనలం గసరుచు, ననియెను శయనించియున్న♦[2]యాత్రిజట తగన్.

సీ. జరచేతఁ గుందెడు♦తరుణి యాత్రిజటయు దుష్టాత్మలార! యీ♦తోయజాక్షి
జనకునిముద్దుల♦తనయను దశరథుకోడలి సీతను ♦ గూర్మివిడిచి
భక్షింపకుఁడు మిమ్మె♦భక్షించుకొనుఁడు సీతకుమాఱుగాఁ; జెప్పు♦దానవినుఁడు
దనుజాంతకంబు, నీ♦వనితాపతికి విజయంబును సూచించు♦నట్టిస్వప్న

ఆ. ము నిపుడేనుగంటి ♦ ఘనభయదంబుగా
రోమహర్షణంబు♦గా మదికిని
దోఁచె నద్ది; యనుచు ♦ నాచాన చెప్పఁ గ్రో
ధమున నొడలెఱుఁగని♦తరుణులెల్ల. ౬౪ 1115

చ. మనముల భీతినొంది యను♦మానము నొందుచు నామెచెంతకుం
జని యిటుపల్కి రామెఁగని; ♦ చానరొ! యీనిశి నీవు గన్నయ
ద్దనుజవినాశకంబగుచు ♦ దారుణమై తగునట్టిస్వప్నమున్
గనికర మూని చెప్పుము త♦గన్ వినఁగోరితిమమ్మ యంచనన్. ౭౪ 1116

---

1 అద్యేదానీం తవానార్యే సకే పాపవినిశ్చయే, రాక్షస్యో భక్షయిష్యంతి మాంస మేతద్యథాసుఖమ్-అనిమూలము. దీనికి మహేశ్వరతీర్థులుగారి విశేషార్థ మిందు వభివ్యక్తము. పాపవినిశ్చయంబుగలుగన్-అనఁగా అట్టికొందఱువిధానము. కొందఱు పాపాంతఃకరణముగలస్త్రీలు నీమాంసము తినఁగోరుచున్నారని దీనిభావము. 2 త్రిజట విభీషణుత్రికయని యెఱుంగఁదగు.

క. విని తాఁ బ్రాతఃకాలం,బునఁ గన్నకలన్ వచింపఁ ♦ బూని యిటులు చె
ప్పెను వారిఁగాంచి త్రిజటయు;, జనకతనూజావిభుండు ♦ సంతసమలరన్. ౮½

సీ. శుక్లమాల్యాంబర♦శోభితుండయి లక్ష్మణునితోడఁగూడి యే♦నుఁగులదంత
ములచేత రచితమై ♦ లలితమై తగుపల్లకిని వ్యోమసంచార♦మునఁ జెలంగి
హంససహస్రయు♦క్తాంగమై తగుదానిఁ దాను నధిష్ఠించి ♦ తరలివచ్చె;
జానకి శ్వేతవ♦స్త్రముఁ దాల్చి సాగరపరివృతంబగునొక్క♦పర్వతమ్ము
తే. నెక్కియున్నట్లు చూచితి ♦ నిపుడు కలను;
ఛాయ భాస్కరుఁగూడిన♦చందమునను
సీత శ్రీరామచంద్రునిఁ ♦ జేరియుండె;
రాముఁడా లక్ష్మణునిఁగూడి ♦ రంజిలుమది. ౧౩ 1118

క. దంతచతుష్టయవిలస,ద్దంతీంద్రము శైలనిభముఁ ♦ దానెక్కి తగన్
సంతసమున రాఁ జూచితిఁ, గాంతామణి సీతకడకుఁ ♦ గామినులారా. ౧౩½

చ. పురుషవరేణ్యులిద్దఱును ♦ బొల్పగు తెల్లనిహారపంక్తి, నం
బరములఁ దాల్చి తేజములు ♦ భాసిలు సీతను జేరవచ్చి ర;
ట్లరుదగు [1]తన్నగాస్యమున ♦ నారఘుపుంగవుఁ డెక్కియున్నయం
బరగతదంతిస్కంధమున ♦ భామిని యీమెయు నెక్కెఁ జెల్వుగన్. ౧౪½

చ. [2]పెనిమిటియంకసీమపయిఁ ♦ బెంపలరారఁగనుండి సీత ప
ద్మనయన నిక్కి హస్తమునఁ ♦ దామరసాప్తునిఁ జంద్రుఁ దాఁకుచుం
డనియతిఁగంటి; నంత నర♦నాథకుమారులు వార లీవిశా
లనయనయుం జెలంగుకరి ♦ లంకపయిన్ దివినుండఁజూచితిన్. ౧౫½ 1121

క. తెల్లనివృషభాష్టకమున, నుల్లసిలెడురథము నెక్కి ♦ యుర్వీసుతతో
నల్లన నిచటికి వచ్చెను;, సల్లలితాంగమున రామ♦చంద్రుం డంతన్. ౧౬½

క. ఘనవీర్యమలరఁ దమ్ముఁడు, జనకజయుం గూడరాఁగ ♦ సరసిజమిత్రుం
డునుబోలెఁ దగినపుష్పక,మును దివ్యమునెక్కి తేజ♦ముల్ వెలయంగన్. ౧౯

తే. ఉత్తరపుదిక్కుగాఁబోయె; ♦ నిత్తెఱఁగున
విష్ణుసమశౌర్యుఁడై కాంతి♦వెలయురాము
నతనితమ్ముని రామభా♦ర్యయగుసీతఁ
గంటిస్వప్నంబున నిట నో♦కాంతలార. ౨౦ 1124

క. సురపురమును బాపాత్ముల, కరణి మహాతేజుఁడైన♦త్మాపాలునిని
ర్జరులును రాక్షసు లసురు లి,తరులు జయింపంగలేరు ♦ తథ్యముసుండీ. ౨౧

---

1 ౧౪-వ శ్లోకమున "తన్నగాస్యమున" అనుచో "స్య" అనునది గాయత్రియందుఁ బదుమూఁడవ యక్షరమని తెలియందగు. 2. చంద్రమార్క్యా మయాదృష్టా పాణినా పరిమార్జతీ - అని మూలము.

మ. దనుజేంద్రుండగురావణాసురుఁడు గా♦త్రంబందుఁ దైలాభిషే
చనమొప్పం గరవీరమాలికను జం♦చద్రక్తవాసస్సుఁ దా
ల్చి నితాంతంబును నూనెఁ బూసికొనుచున్ ♦ జిత్తంబు దూలంగ నా
నెను దాఁ ద్రాగుచు మత్తుఁడై తనరుచున్ ♦ నేలంబరుండంగ నేఁ
గనుఁగొంటిన్; భయదంబుగాఁ గలను నేఁ♦గంటింగదా యిత్తఱిన్. ౨౨

క. అసురారిపుష్పకవిమా,నమునుండి మహీతలంబు♦నంబడి యటకీ
ర్ణము జుట్టులేకయే వ,స్త్రము నల్లనిదానిఁ గట్టి ♦ దా నొక స్త్రీచేన్. ౨౨½

తే. ఈడ్వఁబడుచుండఁగాఁ గల ♦ నేనుజూచి
తిని; మఱియు దానవేంద్రుఁడె♦ఱ్ఱనిసుమముల
హారములు దాల్చి తైలంబు ♦ నంతఁ ద్రాగు
చును హసించుచుఁ దగ నాడు♦చును గడంగి. ౨౩½ 1123

తే. భ్రాంతచిత్తాకులేంద్రియ♦పటలుఁడగుచు
ఖరసమాయుక్తరథమెక్కి ♦ కదలె; మఱియు
నతఁడు గాడిదనెక్కి యా♦మ్యదిశఁ గూర్చి
త్వరగఁ బోయెను రాక్షస♦తరుణులార. ౨౪½ 1129

క. దనుజేంద్రుఁడు సాధ్వసమునఁ, దనువును దామఱచి గాడి♦దనునెక్కియు నో
య్యన దానినుండి శీర్షం,బును గ్రిందుగఁ బెట్టి వేగ ♦ భూమిం బడఁగన్.

క. కనుఁగొంటి; నంతవేగం,బున నాతఁడు లేచి భ్రాంతిఁ♦బొందుచుఁ బెనుభీ
తినిగని మదవిహ్వలుఁడై, కనుఁగొన నున్మత్తుఁబోలి ♦ కలవళపడుచున్. ౨౬

తే. వస్త్రమును గట్టుకొనక దు♦ర్వాక్యములను
బల్కుచును వేగ దుర్గంధ♦బహుళమధిక
దారుణము దుస్సహమ్మును ♦ ధ్వాంతమయము
నైనమలపంకమును నిర♦యాభము దగ. ౨౭ 1132

క. పరికించి యందు మునిఁగెన్, గరము భయంకరముగాఁగఁ♦గనఁబడె నదియున్;
బరమారుణాంబరంబును, ధరించి పంకప్రలిప్త♦తను నమరంగన్. ౨౮ 1133

క. అతిభయదార్భటిగల్గిన, యతివయొకతె నీలదేహ ♦ యమరఁగ రక్షః
పతిమెడకుఁ ద్రాడుతగిలిచి, యతిజవమున నీడ్చుచుండె ♦ యామ్యదిశకుఁ గాన్.

క. మనకుంభకర్ణుఁ డట్టులె, కనఁబడఁగాఁ గంటిని; దశ♦కంఠునిసుతు లె
ల్లను దైలలిప్తతనువులఁ, గనఁబడి రీస్వప్నమందుఁ ♦ గామినులారా. ౨౯½

సీ. రావణాసురుఁడు వ♦రాహంబుపై నింద్రజిత్తు నక్రంబుపై ♦ నత్తెఱఁగునఁ
గుంభకర్ణుండును ♦ గొండపోలిక నున్నయుష్ట్రంబుపై నెక్కి ♦ యురుజవమున
యామ్యదిక్కునుగూర్చి♦యరిగిరీముగ్గురు; నంతనంబున విభీ♦షణుఁడుమాత్ర
మతులసితచ్ఛత్ర ♦ మలరంగ, శుక్లమాల్యాంబరంబులఁ దాల్చి ♦ యల్లశుక్ల

తే. గంధమును బూసికొని సుశం♦ఖరవములును
భూరిదుందుభినాదముల్ ♦ బోరుకొనఁగ
నృత్తగీతంబులొప్పంగ ♦ నింగిఁ బొలిచి
తాను వల్వకుమంత్రులు ♦ తమి చెలంగ. ౩౩ 1136

చ. ద్విరదము నెక్కఁగాంచితిని ♦ దివ్యగజం బది నాల్గుదంతముల్
వరఁగ మహీధరంబువలె ♦ భాసిలుచుం, ఘనగర్జితోపమ
స్వరమున నొప్పియుండెఁ బటుఁ ♦ జారుతరాననమట్టిగ్రోలుచుం
నిరుపమరక్తమాల్యముల ♦ నెమ్మి ధరించి చెలంగువేడుకం. ౩౪ 1137

తే అరుణవస్త్రంబులంగట్టి ♦ పరమగీతములును వాదిత్రనిస్వనం♦బులును దనర
గుంపులుగఁగూడి యున్నని♦లింపవైరు,లను దగం జూచితిని మత్తే♦వనితలార.

క. సురుచిరమగుపురమిది గో,పురతోరణవితతి గూలఁ ♦ బొలుపగురథకుం
జరవాజియుక్తముగ సా,గరమునఁ బడిపోవ నేను ♦ గంటినిజుండీ. ౩౫ 1139

క. దనుజేంద్రసురక్షితమై, తనరెడులంకాపురంబు ♦ తద్దయుశౌర్యం
బున నొప్పి రాముదూతయుఁ,గ నెగడుకపిచేతఁ గాల్పఁ♦గాఁ బొడఁగంటిన్.

తే. దనుజకాంతలు తైలంబుఁ ♦ ద్రావి యట్టె
యాడుచుం నవ్వుచుం గొప్ప♦యుఱవులు దగ
భస్మపూతముగాఁ గనఁ♦బడెడులంక
యందుఁ జొరఁబడఁగాఁగంటి ♦ నమ్మలార. ౩౬ 1141

తే. కుంభకర్ణాదిరాక్షస♦కుంజరు, లరు
ణాంబరంబులు ధరియించి ♦ యట్టిగోమ
యహ్రదంబునఁ బడిపోయి; ♦ రతివలార
చనుఁడు మీరెల్లఁ బోనిచోఁ ♦ జత్తురింక. ౩౭ 1142

క. ఈరమణిని వే పొందును, శ్రీరాముఁడు రోష మడరఁ ♦ జెచ్చెఱ నీర
క్షోరాజితోడ మిమ్ముం, ధారణిఁ బడఁగూల్చు నిద్ది ♦ తప్పదుసుండీ. ౩౮

క. వనవాసము చేయంగాఁ, దనువెనుకొనివచ్చినట్టి♦దానిని బ్రియురా
లిని మన్ననచేఁ దగుభా,ర్యనుదిట్టిన భీతినొందు ♦ నటుచేసిననుం. ౪౦ 1144

శా. తానేమాత్రము నోర్చియుండఁ డికమీఁ♦దం జాలు దుర్వాక్యసం
తానంబుం బలుకంగ, సాంత్వనములే ♦ నారీమనంబొప్పున
ట్లోనారీమణులార, పల్కుఁ డభయం♦బోయమ్మ! యీవమ్మ మ
మ్మే నిత్యంబును బ్రోవవమ్మ యని యీ♦యింతిం దగం వేఁడనో. ౪౧ 1145

తే. ఇట్లుచేయుట నాకిప్పు ♦ డిష్టముగను
దోఁచుచున్నది; యొవతెయే♦దుఃఖమొంది

యుండుతఱి నిట్టిస్వప్నంబు ♦ నొందు నేని
దుఃఖములనెల్ల వీడి పొం♦దు ఘనముదము. ౪౨ 1146

క. జనకసుత దుఃఖమగ్నమొ, కనుకనె యీలాటిమంచి♦కలచే మోదం
బును గాంచఁగలరు; మనమీ, వనితను దిట్టితి మటంచు ♦ వలదు భయపడన్.

ఆ. ఊరకుండరాదు ♦ మీరీమెఁదిట్టినఁ, బ్రార్థనంబు సలుప♦వచ్చు నట్టి
వేఁడుకొనుఁడు రామ♦విభునిచే ఘోరభ,యంబు గలుగనున్న ♦ దసురతతికి.

క. దనుజాంగనలారా! యీ, జనకజ మీ రెల్లమ్రొక్క ♦ సరగునఁ బ్రార్థిం
చిన సుప్రసన్నురాలగుఁ, గనుకన్ బతివలన భయము ♦ గలుగకయుండన్.

తే. మిమ్ము నెల్లను గావ నీ♦మెయె సమర్థ,రాలు; సువిశాలనేత్ర యీ♦బాలయొక్క
నీమెయంగములందు నే♦మేని దుఃఖ, కరములగులక్షణంబులు♦గాని మఱియు.

తే. సుంతయేని విరూపంబుఁ ♦ జూడఁజాల
కున్నదాన; దుఃఖంబుల ♦ నొందఁదగక
దివ్యభోగార్హ యైనయీ♦దేవిమేని
[1]కాంతి సుంతయె మాఱుట ♦ కారణముగ. ౪౭ 1151

క. కలిగెను నష్టము లీమెకుఁ, దలఁచెద నేనిట్టులనుచు; ♦ దానవపతి వే
కలనం దెగుటయు విజయం, బిలేశుఁడగు రామమూర్తి ♦ కిటఁ గల్గుటయున్.

క. అనునీసీత యభీష్టము, తనరారెడు వేగ యనుచుఁ ♦ దలఁచెద; దనుజాం
గనలార! స్వప్నమిది యీ, వనితామణి గొప్పప్రియము♦వార్తవినంగన్. ౪౯

తే. కారణంబుగ నున్నది; ♦ కంజపత్ర
మువలె నాయతమైనయీ♦ముద్దరాలి
సవ్యమగు నేత్ర మదరుట ♦ చక్కఁగ నిటఁ
గానఁబడుచున్నదిపుడు నా♦కనుల కహహ. ౫౦ 1154

సీ. చతురురాలైనయీ♦సాధ్వీలలామదౌ వామభుజంబు శు♦భస్కరముగ
నించుకగాఁ బుల♦కించుచుఁ దనయంతఁ గంపించుచున్నది; ♦ కరిణిహస్త
సమమయి, యత్యుత్త♦మమగు నీసవ్యోరువట్టె వడంకుచు ♦ నెట్టయెదుట
వచ్చియున్నాఁడు భూ♦వరమౌళి రాఘవుం డనుచు సూచించెడు;♦వనితలార
[2]పింగళపక్షియుఁ ♦ బృథుతరతరుశాఖపయిని గూర్చుండి య♦పారమైన

తే. హర్షమున మాటిమాటికి ♦ నతిమధురము
గాఁగ సాంత్వననినదంబు ♦ గలుగ మంచి

1 ఛాయావైగుణ్యమాత్రం తు శంకే దుఃఖ ముపస్థితమ్-అనిమా. 2 పక్షీచ శాఖానిలయః ప్రహృష్టః పునఃపున శ్చోత్తమసాంత్వవాదీ-అనిమా. దీనికి గోవిందరాజులు పక్షిశబ్దము వాధా శముచేసి చమత్కారముగా వర్ణముచ వ్రాసిరి. ఆశబ్దమునే యిందుదాహరించుట వాళిావము గోచర మగునని తెలియందగు తనిశ్లోకిప్రపత్తిమార్గ మిది బోధించునని తాత్పర్యము వ్రాసినది.

బంధువునిరాకఁ దెల్పుచుఁ ♦ బరమహర్ష
మలర మఱిమఱి తెల్పున ♦ ట్లమరె ననియె. ౨౧౪ 1155

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

సీత మిక్కిలి చింతించుట, శుభనిమిత్తములు తోఁచుట.

క. దనుజేంద్రుఁడు రావణుఁడిటు, తనుఁగూర్చి వచించిన యహి♦తపుఁబల్కుల నె
ల్లను విని యాజానకినె, మ్మనమున దుఃఖార్తి యడర ♦ మఱియు వగచుచున్.

ఆ. అడవినడుమఁ జిక్కి♦నట్టిచక్కనియాఁడు
గజముఁబోలి భయముఁ♦గాంచె మిగుల;
భీరువగుచు దనుజ♦నారులనడుమను
జిక్కి దనుజవిభుని♦చేతనట్లు. ౧౪ 1157

క. పరుషోక్తులు పలుకంబడి, నరహీనారణ్యసీమ♦నడుమవిడువ నా
తురపడు బాలికవలె నా, తరుణీమణి యేడ్చె నంతఁ ♦ దా నిట్లనియెన్. ౨

క. నను బెదరించుచునున్నను, బనివడి నేఁ బ్రాణములను ♦ వదలక పుణ్యం
బును లేనిదాననై క్షణ,మును బ్రదికియె యున్నదాన ♦ ముసుకొనువగలన్.

[1]చ. కనుక నకాలమృత్యువులు ♦ గల్గవటంచు జగంబునందు స
జ్జనులు వచించువాక్య మిది ♦ సత్యమెయయ్యెఁ గటా!; సుఖంబునే
గనని మదీయచిత్తమిది ♦ గాఢనిరంతరదుఃఖపూర్ణమ
య్యును గులిశప్రహారమున ♦ నొయ్యనఁ గూలుమహీధరంబుచా
డ్పున నొకవేయిగాఁ బగిలి♦పోవక యున్నది దేమి హేతువో. ౪ 1160

ఆ. కనుక నిద్ధిక్షిరమె ♦ కావచ్చు నిజముగ;, నప్రియముగఁ గనఁగ ♦ నైనదనుజుఁ
డెట్టులైననన్ను ♦ మృత్యువునొందించు, నతనిచేతఁ జచ్చు♦టంతకంటె ౪౪

క. నేనై చచ్చుటమేలగుఁ, గానను దోషంబు దీనఁ ♦ గడఁగి యెటులనో
యైనను దేహమువదలక, దానవునే వలచియైనఁ ♦ దనువు నిలుపనా. ౫ 1162

క. [2]అనియన్న, వేదమంత్రం,బును శూద్రున కీయఁదగని♦పోలిక భావం
బును దీని రాముసొత్తును, దనుజున కీయంగఁజాలఁ ♦ దగఁ గుత్సితనై ౬

చ. ధరణివిభుండు రామవిభు♦తల్లజుఁ డిచ్చటి కార్తిఁ బాపఁగాఁ
ద్వరపడి రాకయున్నసుర♦వైరి యపూజ్యుఁడు తీక్ష్ణశస్త్రవి
స్ఫురదురుధారలం గలిసి ♦ శోణిఁబడంగ మకంగరాజి నా

---

1 నాకాలమృత్యు ర్భవతీతి సంతః-ఆనిమూ. 2 ద్విజో మంత్రమివాద్విజాయ-ఆనిమూ.

తురపడి త్రుంచు [1]గర్భమునఁ ♦ దోఁచెడునర్భకు శస్త్రధారి వె
జ్జు రయముమీఱఁగా నటికి ♦ క్షోణిఁ బడంగను జేయులాగునన్. ౬ 1164

సీ. చిరకాలదుఃఖంబుఁ ♦ జెందిననాకింక వధమున కవధిగా ♦ వైరి యిడిన
మాసద్వయంబు నె♦ట్లో సెల్ల నంతటఁ గలుగనున్నట్టిదుః♦ఖంబు రాజు
నెడ తప్పుచేసి య♦ప్పుడె బద్ధుఁడై నిశాంతమునఁ జంపఁగనున్న♦తస్కరునకుఁ
గల్గుదుఃఖమువలెఁ ♦ గల్గునుగద కటా!; హా రామ, హా సుమి♦త్రాత్మజాత
హా సుమిత్రా! నన్ను ♦ నాదృతిఁ గన్నట్టిజననీ! రఘూత్తము♦జనని, యల్ప

తే. భాగ్యవతినైననేను న♦పారజలధి
నోరగాలికిఁ జిక్కిన♦యోడవలెనె
యిచట శ్రమమొందుచున్నాను ♦ హీనజనన
మావృత నగుచు దిక్కులే♦నట్టు లకట. ౮ 1165

తే. వృషభసింహద్వయంబును ♦ భీమకులిశ
పాతమున నంతమొందెడు♦రీతి మృగస
మాకృతిం గన్నమారీచుఁ ♦ డనెడునత్వ
మునను నాహేతువున రాజ♦ముఖ్యు లచట. ౮౹ 1166

క. బలవంతులయ్యు రఘువర్యులు హింసితులయియుందు♦రోగి నిజమిది; యి
మ్ములమృగరూపముఁ దాల్చిన, విలయకరుండే సుఘోర♦విపులాటవిలోన్.

ఆ. అల్పభాగ్యయుక్త ♦ నగునాకు నాసను, గలుగఁ జేసియుండుఁ ♦ గాన మూఢ
నగుచు నేను విభుని ♦ నారాము లక్ష్మణు, నచటి కేగుమంటి ♦ నరయలేక.

సీ. సత్యవ్రతా! దీర్ఘ♦చారుబాహూ! విభూ! సంపూర్ణశీతాంశు♦సమముఖా! స
మస్తజీవప్రియా♦మాన్యసుహితకరా రాఘవా! నేనిప్డు ♦ రాక్షసులకుఁ
జిక్కి మృత్యువు నోటఁ ♦ జేరనుండుట యెఱుంగవుగదా; ప్రాణేశ♦కంటెవన్య
దైవము నెఱుఁగని♦దాన, నెవ్వరదేవియన్న నోర్చితి నీదు♦నాదరంబు

తే. గనుదుఁగాక యనుచు ♦ క్షమశయ్యఁ జేసితి, దనుజఁ జంపఁజాలి♦నను వధర్మ
మిద్ది యనుచు నూఱ♦కేయుంటి సాధ్విని, నీగుణంబు లన్ని ♦ యిపుడు నాకు.

క. కృతమెఱుఁగనివానికి నుపకృతిఁ జేసినయట్లు వ్యర్థ♦మేయయ్యెఁగదా;
హితమతి నింతటిదనుకం, బతివగునినుఁ గనమిఁ జిక్కి ♦ వర్ణముమాఱన్.

క. నినుఁ బాసి మరల నీపాదము గాంచెదనన్నయాశ ♦ తొలఁగ నిచట ది
క్కును గానకున్నదానను, గనుక మదాచరితధర్మ♦కార్య మఫలమే. ౧౩

క. నాయీపాతివ్రత్యం, బీయెడలఁ దలంప వ్యర్థ♦మే; రామా నీ

---

1 గర్భస్థజంతోరివ శల్యకృంతః-అనియూ. శల్యకృంతో నాపితశ్చ-అనివ్యాఖ్య. నాపితుఁడన మంగలి. శిశువు వెలుపలికి రాకయున్నపే మృతుండు కాఁగా మంగలి కత్తిచే ఛేదించినట్లనిభావము. ఇట శస్త్రధారి వెజ్జు అని తెనిఁగింపఁబడినది.

వోయలజనకునియాజ్ఞను, బాయక నియమమునఁ దీర్చి ♦ వ్రతమును సరిగన్.

ఆ. *ఆచరించి పిదప ♦ నటవినుండి యయోధ్య
కరిగి యర్థసిద్ధి ♦ యలర వీత
భయుఁడవగుచు విపుల ♦ వామనేత్రంబులఁ
గ్రాలుపూవుబోండ్లఁ ♦ గలిసి స్వేచ్ఛ. ౧౨ 1173

క. అలరుచుఁ గ్రీడలఁ దేలం, గలవని నేఁ దలఁచుదాన; ♦ క్ష్మాపాలమణీ
తులలేనిప్రీతి నీపైఁ, గలదాననుగాఁ జెలంగి ♦ కడునార్తిమెయిన్. ౧౩

క. అంతము నొందుటకే నా, స్వాంతము నీయందు నిలిపి ♦ సద్వ్రతముల నే
నెంతయు వ్యర్థముగా నిటు, చింతిలుచున్ సలిపి తుదకు ♦ జీవిత మిచటన్.

ఆ. భాగ్యహీననగుచు ♦ వదలెద నిస్సిరో;, యట్టినేను విషము♦నైనఁ దినుచు
గాని తీవ్రశస్త్ర♦కఠినధారనుగాని, ప్రాణములను వదల♦వలయు నన్ను. ౧౫

క. ఈరాక్షసుగృహమున నా, కేరీతివిషంబుఁగాని ♦ యేశస్త్రము నేఁ
గోరినదానినిగానీ, యేరాక్షసుఁ డిచ్చునెవని ♦ నిట వేఁడ నగున్. ౧౬ 1177

చ. అనియిటు లామహీతనయ ♦ యార్తిమెయిన్ విలపించె నెన్నియో
మనమున నూహలొప్ప రఘు♦మాన్యునినే తలపోయుచున్ భయం
బునఁ బరికంపితాంగియయి ♦ మోము విశుష్కముగాఁగ నింపుగాఁ
దనరెడునయ్యశోకము ని♦తాంతసుమావృతమున్ జవంబునన్. ౧౭ 1178

ఆ. చేరి యంత సీత ♦ భూరిశోకంబునఁ, బొగులుచును దలంపు ♦ లగణితముగఁ
గదుర జడను మెడకు ♦ గట్టిగా బంధించి, దీనఁ బ్రాణవితతి ♦ నేను బాసి.

క. అరిగెద యమలోకమునకుఁ, ద్వరగా ననితలఁచె; మూర్ధ♦వంబున నంగో
త్కరమొప్ప వెలయునాసుం,దరి మరణమునొందఁబూన్కి ♦దగ నచ్చోటన్.

ఆ. అయ్యశోకశాఖ ♦ నంది నిలువఁబడి
యుండె; నవుడు రాము♦నొగి సుమిత్ర
తనయుఁ దలఁచుకొనుచుఁ ♦ దనపవిత్రకులంబు
నెన్నుకొనుచు నట్టు ♦ లున్నసతికి. ౨౦ 1181

తే. విమలశుభగాత్రి కంతట ♦ విపులమంగ
ళాభిసూచనములు ధైర్య♦మలరఁజేయు

---

* స్త్రీభిస్తు మన్యే విపులే క్షణాభి స్త్వం రంస్యసే వీతభయః కృతార్థః-అనియూ. మరలఁ బెక్కుమందిని రాముఁడు వివాహము చేసికొనఁగలఁడనియుఁ, దనకిటఁ జావు కలుగుననియు సీత భావమని గోవిందరాజులతాత్పర్యమని గ్రహింపవలెయు. ఇట్లు చెప్పుచు సీతదుఃఖించుట మానవస్త్రీ స్వభావమును దెలుపుటకేకాని వేఱుగాదని తీర్థులభావ మనుట యిట సారము.

నవియుఁ బ్రఖ్యాతి నందిన♦యవియు ఫలద
ములును సగుణలక్షణంబులు ♦ చెలఁగె మదిని. ౨౦ 1182

ఇరువదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

సీతకు శుభశకునములు తోఁచుట.

సీ. *ఇట్లు చింతలఁగుంది♦యెంతయుఁ బొగులుచు,నియమవ్రతంబుల♦నిలిచియుంట
నే నిందఁబొందక ♦ యొనఁగుచు, విగతహర్షంబున నున్నట్టి♦జాడఁ గావఁ
బడుచు, సంతతమును ♦ బరిదీనచిత్తయై వర్తించుచున్నయా♦వారిజాక్షి
సంపదగలయట్టి♦జను నుపజీవిను లాశ్రయించెడురీతి ♦ నమలమంగ
ఆ. ళాభిసూచకమ్ము ♦ లగుశకునంబులు, పొందె; శుభముగాఁగఁ ♦ బొలిచి, కుటిల
పక్ష్మకేశరాజి ♦ పరఁగంగఁ గృష్ణవి,శాలశుక్లమగుచు ♦ సరసమగుచు. ౧॥

క. కనఁబడుతరుణీవామన,యన మప్పుడు మీనచలిత ♦ మగుపద్మముఁ బో
తిని దామ్రమగుచు నదరెను;, గనసుందరమగుచు బలమ♦గ్రాలఁగఁ బెడఁగై.
ఆ. వృత్తమగుచు వెలసి ♦ విమలకృష్ణాగరు, చందనార్హ్యమగుచు ♦ సరసరామ
చారుహస్తయుగళ♦సంశ్లేషణమ్ముల, వఱలుచున్నసీత ♦ వామభుజము. ౨॥

క. అదరుగ వడఁకెను; సితరే,తరమును జక్కంగ నమరి ♦ తగునూరువులన్
గరివరకరసామ్యంబై, పరఁగెడువామోరు వట్టి ♦ వడఁకుచు నదరన్. ౩॥

క. మునుముందె రాముఁ డున్నాఁ, డని తెలుపం జొచ్చె; సంత♦నమలనయనముల్
తనరారి శిఖరములవలెఁ, గనఁబడు పలువరున వెలయఁ♦గాఁ దను వమరన్.

క. పరఁగెడుభూపుత్రిక ళే,బరమున శుభరీతి నొప్పి ♦ బంగరుచాయన్
సురుచిరమై సుంతరజగ, పరిమిళితంబైన వలువ ♦ భావుక మలరన్. ౪ 1188

ఆ. ఇంచుకంతజాఱె; ♦ నిట్టులానుభవిపు
ఫలము నీయఁజాలి ♦ పరఁగునీశు
భకరశకునములను ♦ బహుశాస్త్రశకునంబు
లను దగంగఁ గాంచి ♦ మననునందు, ౫॥ 1189

క. తనప్రియుఁడు వచ్చుననువా,ర్తను విన నానందము బోధి♦తయగుచుఁ జెనుగా
లిని నెండను దగ శుష్కం,బినయంకుర మట్టె వాన♦చినుకులు వడఁగన్. ౬

ఆ. పైకి లేచినట్లు ♦ పరమహర్షమునొందెఁ;, బక్వబింబఫలము♦వలెఁ జెలంగు

---

* ఈసర్గాదియందున్న "తథాగతాం" అనుశ్లోకమునకు గోవిందరాజులు "సర్వం యథావత్సాక్షాత్కృతవతో ముపేరపి" ఇత్యాదివ్యాఖ్యవ్రాయుచు సీతయందు మహిమ నారోపించి మహేశ్వరతీర్థులవారిభావమును బలపఱచిరి.

నధర మొప్పసుంద♦రాస్యలుచెలువారఁ,గనుబొమలును వెలయఁ♦గాఁగన నయి,
ఆ. ముంగురులు చెలంగ ♦ ముద్దుగా తెప్పలు, వెలయ శుక్లదంత♦వితతి దనర
నలరుసీతవక్త్ర ♦ మారాహుముక్తసు,ధాంశుబింబమట్లు ♦ లమరెఁ గాంతి. ౭
చ. ఘనతరశోకముఁ వదలి ♦ కామిని యాత్రము మాని హర్షముం
గని చెలువారుమోమున ని♦కామము శుక్లగతత్రియామ చం
ద్రుని పెనుగాంతి రాజిలెడు♦ధోరణి మించును నుండె *నీనిమి
త్తనిచయమే శుభంబొసఁగుఁ ♦ దప్పకయంచును నిశ్చితాత్మయై. ౮ 1193

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౩౦ - వ సర్గము.

హనుమంతుఁడు మొదట రాముని గీర్తింప నిశ్చయించుకొనుట.

క. అనిహతవిక్రముఁ డగునా, హనుమంతుఁడు జనకతనయ ♦ దావృత్తాంతం
బును ద్రిజటస్వప్నవార్తను, దనుజాంగన లెల్లఁ జేయు♦తర్జనములనుఁ. ౧
చ. వినియె సమస్తముఁ; మఱియు ♦ వేడుక నందనమందునున్న యా
యనిమిషసాధ్విఁబోలెఁ జెలు♦వందుచు నున్నమహీకుమారికఁ
గనుచు మనంబునం గరుణ♦గ్రాలఁగ నివ్విధిఁ బెక్కురీతులఁ
వనట మునుంగుచుం దలఁచె; ♦ వానరులెల్లను బెక్కువేలుగఁ. ౨ 1195
క. అయుతంబులుగాఁ జేరుచు, నియమంబున నెల్లదిశల ♦ నెలఁత నెవతుకఁ
గయికొని పూనిక వెదకెద,రో యలమహీజాతఁ గంటి ♦ నుర్విని నిచటఁ. ౩
చ అతిశయమా సమాహితము ♦ నంది యమిత్రులశక్తి నెన్నియే
గతులను నన్ననన్య లెఱుఁ♦గం దగనట్టులు గూఢచారినై
క్షితిఁగల పెక్కుతావులను ♦ జేరి కనుంగొనుచుఁ సురారియు
ద్ధతిమెయి నేలునిప్పురముఁ ♦ దద్దయు వేడుకమీఱఁ జూచితిఁ. ౪ 1197
క. దనుజులవిశేషమును నీ,యనుపమవర్తనమురీతి ♦ నసురేంద్రునిదా
ఘనమైన సుప్రభావం,బును దెలిసినవాఁడనైతిఁ♦బో యిప్పటికిఁ. ౫ 1198
తే. అప్రమేయప్రభావుఁడై ♦ యఖిలజంతు
వులను గరుణను గాంచుచు ♦ నలరురాము
పత్నిఁ బతిదర్శనేచ్ఛ నీ♦పడఁతి రాము
వార్త నెఱిఁగించి యూఱడిం♦పఁదగునాకు. ౬ 1199
సీ. దుఃఖమేయెఱుఁగని♦తోయరుహాక్షిని, మితిలేనిదుఃఖ మీ♦గతిని నిప్పు
డనుభవించుచు దీని♦కంతమే లేదని వగచుచుఁ బూర్ణచం♦ద్రుగతి మోము

* ఈచతుర్థపాదార్థము ప్రాతీతికార్థము నుద్బోధించుఁగానఁ జేర్పఁబడినది.

భాసిల్ల నలకునీ♦పరమసాధ్విని నూఱడిలఁజేయువాఁడ; నీ♦యిలను శోక
హతచిత్తయైన యీ♦యనఘచారిత్రను నూఱడిల్లఁగఁజేయ ♦ కుకుతరగతి
తే. రామునొద్దకుఁ బోదునే ♦ నీమెయిఁ జను
టరయఁగా దోషమేయగుఁ; ♦ దరుణి నూఱ
డిలఁగఁ జేయకపోయిన ♦ నలఘుకీర్తి
మంతురాలగునీసాధ్వి ♦ యెంతో వనట ౯ 1200
క. తనుఁ గాచుదిక్కు లేమిని, మనమునఁ దలపోసి మేను ♦ మఱచి యసువులన్
దనపూన్కి వదలుఁ; బూర్ణేందునిభానన సుందరఁ గన్నుఁ♦నోయి వెలయఁగన్.
క. కరములు దీర్ఘములై తగ, నిరుపమబలములర నొప్పు♦నృపమణిఁ దనదా
తరుణిం గన లాలసుఁడౌ, పరమాత్ముని నూఱడిల్లు♦భంగి నొనరుతున్. ౧౦
తే. ఇట్లుచేయుట న్యాయమా ♦ నెన్నిమాడ;
రాక్షసస్త్రీలయెదుట నీ♦ రామతోడ
మాటలాడుట కార్యమే♦మాడ్కిఁ గాదు,
కార్య మెవ్విధి నొనరుపఁ♦గాఁ దగునొకొ. ౧౧ 1203
క. ఈకష్టమునం జిక్కితి;, నీకడమ త్రియామయందె ♦ యీభూజాతన్
వే కాంచి యూఱడింపక, యీకరణిని నుందునేని ♦ యీమె మృతిఁగనున్.
క. [1]లేదిందుల కనుమానం, బేదైనను; సీతతోడ ♦ నిప్పుడు పలుకం
గాఁ దగదనిపోయినచో, నాదయిత వచించనేమి ♦ ననుఁగూర్చి తమిన్. ౧౨
క. అనిరాముం డడిగిన నే,నునియుత్తర మొసఁగువాఁడ; ♦ నతివేగమ నేఁ
జని రాముఁ గాంచి సీతను, గనినాఁడంగాని పలుకఁ♦గా లే దచటన్. ౧౩
తే. ఆమె యేమియుఁ జెప్పలే ♦ దని వచింతు
నేని కఠినంపుఁజూపులఁ ♦ బూని క్రుధను
నన్నుఁ గాల్చిననుం గాల్చు ♦ మిన్నకుండఁ
డారఘూత్తముఁ; డేనిట్టు ♦ లరిగి వేగ. ౧౪ 1207
క. మనుజాధిపుకొఱకై నే, వనచరనాథుఁబురికొల్పి ♦ బలములతోఁ దె
చ్చి నను వ్యర్థమెయగు నీ, వనజాక్షియు నంతదనుక ♦ బ్రదుకదు కావన్.
ఆ. అట్టులౌట నిందె ♦ యెట్టులో వేచుండి
కాచుచున్నదనుజ♦కాంతలందు
నంతరంబుఁ గాంచి ♦ యతితాపమునఁ గుందు
సీత నూఱడిలఁగఁ ♦ జేయువాఁడ. ౧౬ 1209
[2]సీ. అతిసూక్ష్మతనుఁడను ♦ నందు విశేషించి వనచరుఁడను, గాన ♦ వనితలెవరు
ననుఁగానఁజాలరు ♦ కనుక మనుష్యులు పలుకునట్లుగ నిత♦యులకుఁ దెలియ

---

1 సర్వథా నాస్తి సందేహః-అనుమానము. 2 వాచం చోదాహరిష్యామి మానుషీ మిహ
సంస్కృతామ్. యదివాచం ప్రదాస్యామి ద్విజాతిరివ సంస్కృతామ్, రావణం మన్యమానా మాం

నట్లు సంస్కృతభాష ♦ నాకృతిగ్రహియించిపలికెద;మఱియు నే♦బ్రాహ్మణువలె
సంస్కృతభాషతో ♦ సంభాషణముచేయ ననుఁగని సీత యీ♦వనచరంబు

ఆ. పలుకఁజాల దిట్లు ♦ పరిపరివిధముల
దనుజవరుఁడె పల్కు♦నని భ్రమించి
భయము నొందుఁగాన ♦ వలనుమీఱ మనుష్య
భాష నాశ్రయించి ♦ పలుకఁదగును. ౧౯ 1210

క. వనజాక్షికిఁ బరిచితమగు, మనుష్యభాషనె వచింతు ♦ మహితార్థమునం
దును గల్గునట్లు, సంస్కృతమునఁ బల్కఁగరాదు కార్య♦ముం జెడుఁదానన్.

ఆ. అట్లుగాక యింక ♦ నెట్లైన నీసాధ్వి
నూఱడింపరాక ♦ యుండు; నేను
వనచరుండ నగుట ♦ మనుజోక్తిఁ బల్కుటఁ
గాంచి యీమె మనసు ♦ కలఁకఁబాఱు. ౨౦ 1212

క. మును రాక్షసవేషంబులఁ, గని భయపడియుంట నన్నుఁ ♦ గని మిగులన్ భీ
తినిఁగాంచు; నంతఁ బొడవగు, కనుఁబలరెడు నీసుసాధ్వి ♦ కడు వేగమునన్. ౨౧

చ. దనుజునిఁ గామరూపునిగఁ ♦ దానె యెఱుంగునుగాన నన్నిటం
గని భయమంది శబ్దమును ♦ గట్టిగఁ జేయును; దానఁ దోడనే
*దనుజులతాంగులెల్ల వివి♦ధస్ఫుటశస్త్రములూని భీతినిం
గనునటు మృత్యువట్లు ననుఁ ♦ గ్రన్ననఁ జంపఁగ వత్తు రొక్కటన్. ౨౨

తే. వికృతముఖు లనఁదగినయీ♦వెలఁదులెల్లఁ
జేరి ననుఁ జుట్టుకొని తమ♦చేతనైన
వట్టు చంపుటకుంగాని ♦ పట్టుకొనఁగఁ
గాని యత్నముచేయుదు ♦ రూని పూన్కి. ౨౩ 1215

సీ. శాఖిశాఖల, నల్ప♦శాఖల, నుత్తమభూరుహస్కంధాళిఁ ♦ బూని నేను
నలుదిక్కులను జవ ♦ మలరఁగాఁ బరుగెత్తఁ గని భీతిఁ జంకుదు; ♦ రనిహతగతి
నివ్వనంబునఁ జరి♦యించునారూపంబుఁ గని వికృతాస్యలా♦వనితలెల్ల
భయమున శంకించి♦పరుగెత్తుదురు;మఱిదనుజాంగనలు రావ♦ణునిగృహమునఁ

ఆ. దన్నియుక్తులైన ♦ దనుజులఁ బిలుతురు;
శక్తిశూలముఖ్య♦సాధనములఁ
గరములందుఁ బూని ♦ క్రవ్యాదు లరుదెంచు
వారు చూచువారు ♦ భయము నొంద. ౨౪ 1216

సీతా భీతా భవిష్యతి-అనిమూలము. నిశ్చయము చేయుటకై యిట్లు పరిపరివిధములఁ దలపోయుచున్నాఁడనుట యిటఁగల సారము. * రాక్షసీగణాః, నానాప్రహరణో ఘోరాః సమేయాదంతకోపమాః-అనిమూలము.

క. ఉరవడి నరుదెంచుచు సం,గరమునకుం బిలుతురు ననుఁ; ♦ గ్రవ్యాదులు వఁ
బరికించి చుట్టుముట్టుచు, నరుగఁగ నీకుండ బలిమి ♦ నష్టపరంగన్. ౨౬ 1217

ఉ వారిబలంబులన్ నఱికి ♦ పౌరుషమూని శ్రమంబుచెంది య
వ్వారిని మీఱి భూరితర♦వారిధి దాఁటి పరాబ్ధితీరమున్
జేరఁగఁజాలఁ; జెక్క రతి♦శీఘ్రముగాఁ బనిచేయుదానవుల్
వారిధి నభ్రమార్గమునఁ ♦ బాఱుచు దాఁటెడునప్డు నన్నొగిన్. ౨౯ 1218

ఆ. అంబరమున కెగిరి ♦ యట్టె ననుం బట్టు,కొనుదు, రవుడు జనక♦తనయ కచటి
రామువార్త తెలియ ♦ రాకుండు నేవిరి,చేతఁ జిక్కుపడుదుఁ ♦ జేయవేమి.

సీ. హింసాభిరుచిగల ♦ యీరాక్షసులు జనకాత్మజ నొకవేళ ♦ నంతమొందఁ
జేసినఁ జేయుదు, ♦ రీసరణినిజూడ రామసుగ్రీవకా♦ర్యంబుచెడును;
బరులకుఁ దెలియని♦పద్ధతి గల్గి, రక్షఃపరివారిత♦త్వాతలంబు
నయి యభివేష్టితం♦బై యెఱుంగఁగరాకయున్నయీస్థలమున ♦ నుర్వీతనయ
తే. యున్నః దని నేను జచ్చిన ♦ నొక్కవేళఁ
బట్టుపడినను శ్రీరామ♦భద్రునకు స
హాయుఁడై *కార్యసాధన♦మందు శక్తి
గలుగువాఁ డెవ్వఁడైన నొ♦క్కండు లేఁడు. ౩౨౫ 1220

చ. అనిమొన నిందు నే మరణ♦మందఁగ నీశతయోజనాయతా
బ్ధిని నెగురంగఁజాలినప♦విత్రవనేచరుఁ డొక్కఁడేని నా
మనమున నెన్నలేఁడు; పలు♦మంది సురారులు చుట్టుముట్టినన్
ఘనబలమొప్పఁ జంపఁగల♦గాఢపుశక్తి యొసంగునా యెడన్. ౩౮ 1221

క. ఐనను శ్రమముం బొందుదుఁ, గాన మహాబ్ధిం దరించి ♦ గట్టునవతలం
గానంబడుదానిని గనఁ, గానేర ననిశ్చితార్థ♦గతులు బవరముల్. ౩౮౫ 1222

తే అపజయము గల్గినంగల్గు♦నట్లు సంశ
యాన్వితంబగుకార్యంబు ♦ నరయ కేను
జేయఁ; బ్రాజ్ఞుఁ డదెవ్వఁడు ♦ చేయు సంశ
యాన్వితం బగుకార్యంబు ♦ నరయక మది. ౩౯౫ 1223

సీ. సీతతో నేను భా♦షింపకపోయిన నామెయు దిక్కులే ♦ కంతమొందు
భాషింతునేని యీ♦పగిది మహాఘముల్ సంభవించును నాకు ♦ సత్యమిద్ది;
యవివేకి యగుదూత♦యందుఁ జెందినఫలమందనున్నట్టికా♦ర్యములు దేశ
కాలంబు లెఱిఁగి చ♦క్కఁగఁజేయనందున నా దేశకాలంబు ♦ లరినమంబు
తే. లగును గావున సూర్యోద♦యమునఁ దమము
లడఁగురీతి నశించు; జ♦నాధిపుండు

* నాన్యం పశ్యామి రామస్య సాహాయ్యం కార్యసాధనే-అనిమూలము.

సచివులంగూడి కార్యంబు ♦ చక్కనెంచి
యుక్తమిదియని యొకబుద్ధి♦నూని కడఁక. ౩౮ 1224

తే. నిశ్చయించిన సూరిమా♦ని యగుదూత
దానిఁ జెఱచును; స్వామికృ♦త్యంబు చెడక
యుండురీతిని, నవివేక ♦ మొందకేను
మసలురీతిని, గార్యంబు ♦ పొసఁగునట్లు. ౩౯ 1225

క. కడలిని దాఁటినపని యెవ్వఁడును వ్యర్థంబుగాదొ ♦ బాగుగ నట్లే
తడఁబడ కీకార్యంబును, గడఁగి యొనర్పంగవలయుఁ ♦ గా యదియెట్లో. ౩౯½

క. నేనెవ్విధిగాఁ బల్కిన, జానకి నాపలుకు వినునొ ♦ సాధ్వసమును దాఁ
బూనకయుండునొ ? యని పవమానాత్మజుఁ డాత్మ నెంచి ♦ మతివిభవమునన్.

క. ఒనరింపఁదగినకృత్యం,బును నిదమిత్థమ్మటంచుఁ ♦ బోలఁదలఁచె; నీ
వనితకుఁ బ్రియబంధువుఁడై, ఘనమతియై కీడుచేయఁ ♦ గడఁగని రాముఁ. ౪౧

క. మునుమును గీర్తించెద నీ, జనకజ, నాథా ర్తమైన♦స్వాంతము గలదా
టను నామాటలకున్ భీ,తినిబొందకయుండు; మఱివి♦దితచిత్తుండై. ౪౨ 1229

తే. ధరణి నిక్ష్వాకుకులజులఁ ♦ దాన మేటి
యైనరాముండు చెప్పిన♦యప్పలుకులు
ధర్మయుక్తంబులును శుభ♦దములు నగుచు
నలరునవ్వాని వినిపింతు ♦ నాదరమున. ౪౨½ 1230

ఆ. మధురతరములైన ♦ మాటల వినిపింతు, రామునాశయంబు ♦ నీమె కేను
నెట్లుచెప్ప నీమె ♦ యిప్పలుకులవయి, శ్రద్ధయునిచి వినునొ ♦ చారురీతి. ౪౩½

క. ఒనరింతునట్టులే యివ్వి;, డని యప్పవమానీయమూర్తి ♦ హనుమంతుం డా
ఘనతరుశాఖాంతరమునఁ, గనఁజాలనియట్టులుండి ♦ కడు మధురముగన్. ౪౪

క. ధరణిపతియైనరాముని, తరుణీమణిఁ జూచుచున్ ని♦తాంతసుఖదమై
పరఁగుచు నవితథము మనో,హారమగువాగ్భణితి నిట్టు♦లనియెం బ్రీతిన్. ౪౪½

ముప్పదవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

{ హనుమంతుఁడు సీతకుమాత్రమే వినఁబడునట్లు రామువార్తఁ దెలుప
సీత తలయెత్తి యాతనిం గనుట. }

చ. వనచరవర్యుఁ డిట్లు బహు♦భంగుల లోనఁ దలంచి సీతకున్
వినఁబడునట్లు వీనులకు ♦ విందుగఁ దోఁచెడువాక్యయుక్తి ని
ట్లనివినిపించె; స్యందనగ♦జాశ్వవిభూతిఁ దనర్చి పుణ్యశీ
లనియతి మించి సద్యశ వి♦లాస్థలి నొప్పఁగ భూపవర్యుఁడై. ౧½ 1254

క. తనరారు దశరథుండను, జనపతి యొక్కండు గలఁడు ♦ ధర్మమెఱుఁగఁ దా
తని దానకీర్తి యసదృశ, మని చెప్పుట యతిశయోక్తి ♦ యనరాదెవ్వరున్. ౨

సీ. సద్గుణంబులను నా♦జనపతి రాజన్యులందు శ్రేష్ఠుండయి ♦ యలరుచుండుఁ
దపమున మునులతోఁ ♦ దా సమానుండగుఁ; జక్రవర్త్యన్వయ♦జాతుఁ డతఁడు
బలమున శతమఖో♦పముఁడగు మఱియహింసారతి యతనికి ♦ సతతమొదవు
నీచభావం బాత♦నికి శత్రువై యుండుఁ; గరుణాన్వితుండయి ♦ క్రాలునతఁడు

తే. సత్యశౌర్యుఁ డిక్ష్వాకువం♦శమున ముఖ్యుఁ
డతులలక్ష్మీయుతుండు స♦దాశ్రితజన
సంపదభివర్ధనుండును ♦ సకలరాజ
లక్షణవ్రజసంతత♦లక్షితుండు. ౪ 1236

క. అనిహతతేజుఁడు రాజేంద్రనిచయమున మేటి సాగ♦రవ్యాప్తమే
దినియందు విశ్రుతుండగు, జనసౌఖ్యకరుండు సుఖియు ♦ శాంతియుతుండున్.

తే. అట్టిదశరథభూజాని ♦ కగ్రతనయుఁ
డిందుబింబాస్యుఁడై రాముఁ ♦ డిలఁ జెలంగు
నాతఁడు విశేషవేత్తయై ♦ యఖిలచాప
ధరులలోఁ దాన మేటియై ♦ పరఁగుచుండు. ౬ 1238

చ. జనకునకుం బ్రియుండు నృప♦సంతతికిం దగుధర్మరాశి పా
లనమున జాగరూకుఁడు వి♦లాసము మీఱఁ బ్రజాళిధర్మమున్
దనదగుధర్మమట్ల సత♦తంబును గాచెడువాఁడు, ప్రీతిజీ
వనిచయధర్మరక్షకుఁడు ♦ వైరిజనాంతకుఁడై చెలంగు; నా
తనిజనకుండు వృద్ధుఁడు స♦తంబును సత్యరతుండు గావునన్. ౭ 1239

తే. ఆడితప్పులేక ♦ యటవికిఁ దనుఁ జను, మనిన వీరుఁడయ్యె ♦ ననుజుఁడు, తన
భార్య వెంటరాఁగ ♦ వనమున కేగెను;, విపినమం దతండు ♦ వేఁటఁ గొఱకు. ౮

చ. తిరుగుచుఁ గామరూపులయి ♦ తీవ్రపరాక్రము లైనయానిశా
చరులను బెక్కుమంది నని ♦ జంపెను; దూషణుఁడున్ దురాత్ముఁడౌ
ఖరుఁడును సైన్యయుక్తముగ ♦ క్ష్మాపతిచే హతులైరి; రావణా
సురుఁ డది యాలకించి మదిఁ ♦ జొప్పడు రోషము పెల్లుసం దగన్. ౯ 1241

తే. దండకాటవి నాజన♦స్థానమెల్లఁ, జెడియొంగద నేటికిక్రూరు♦చేత ననుచుఁ
దగినమాయామృగంబయి ♦ తరలివచ్చి, రాము వంచించి యాతని♦రమణి సీత.

క. గొనిపోయె; ననిందితయా, జనకజ వెదకుచును దాను ♦ జని సుగ్రీవుం
డనువానరేంద్రువనమునఁ, గని యాతని మిత్రవరుని♦గా గ్రహియించెన్.

క. తరువాతఁ బరపురంజయుఁ, డురుబలుఁడౌ రామభద్రుఁ ♦ డొయ్యన వాలిన్
బరిమార్చి యాతనిరాజ్యము, స్థిరముగ సుగ్రీవువశము♦చేసెం గడిమిన్. ౧౨

సీ. అంత సుగ్రీవుని♦యాజ్ఞచేఁ గామరూపు లగుకోఁతులు వేల♦కొలఁది యెల్ల
దిక్కుల సీతను ♦ దీవ్రశౌర్యంబుల వెదకుచు నున్నారు; ♦ విపులనయన
యగునామెకొఱకె నే♦నడవిని సంపాతిసాధుభాషణముల ♦ సాగరంబు
శతయోజనంబును ♦ జవమున లంఘించి వచ్చితి; నెట్టిస♦ద్వపువు, ఛాయ
తే. కాంతిగలదని శ్రీరఘు♦కాంతువలన, నిశ్చయంబుగ వింటినో ♦ నెలఁత నిచట
నవ్వియెల్లను గలుగుట ♦ నాధరణిజ, నీవె నేఁ జూచితిని మద♦భీష్ట మలరె.

క. అని యింతమాత్ర మీగతి, వనచరవర్యుండు పలికి ♦ వాక్యము మఱి దే
నిని బల్కకూరకుండెను, జనకజ యప్పలుకుల విని ♦ స్వాంత మలరఁగన్. ౧౬

క. ఇదియేమి యిచటనివ్విధి, ముద మొనరఁగఁబల్కుసుగుణ♦ముఖ్యుఁడెవఁడొయీ
యదనున నని విస్మయమును, మదిఁ గాంచినదయ్యె; నంత♦మానినిపూన్కిన్.

తే. కొనల వక్రతగల్గిన♦కురులు వెలయ
నైజముగ భీరుతం దగు♦నాతికురులు
గ్రమ్ముకొనియున్నమోము నొ♦క్కటను పైకి
నెత్తి యాశింశుపావృక్ష ♦ మెలమిఁ గాంచె ౧౭ 1248

చ. జనకజ వానరర్షభువ♦చస్తతిఁ జక్కఁగ నాలకించి వే
కనుఁగొని దిగ్విదిక్కులను ♦ గానక యెవ్వరి రాముసందు నె
మ్మనమును నిల్పి ధ్యానము స♦మంబుగఁ గైకొని సంప్రహర్షముం
గనియెఁ; దదీయవృక్షమునఁ ♦ గామిని చూడ్కులఁ ద్రిప్పి యాదృతిన్. ౧౮

తే. పైనఁ గ్రిందను బ్రక్కల ♦ బాగుగఁ గని
యూయచింత్యమతిన్ గపీం♦ద్రాభిమతుని
వాయుసూనుని నుదయించు♦భానురీతి
వెలుఁగువానిని గనియె నా♦వెలఁది యచట. ౧౯ 1250

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

---

3౨ - వ సర్గము.

సీత హనుమదుక్తుల విని భ్రమించుట.

*చ. జనకజ యంతభూరితరు♦శాఖలయంతరమందు లీనమౌ
తను వమరంగ నొప్పెడున♦దాగతినూనునిఁగాంచి సాధ్వసం
బున హృదయంబు బెగ్గలఁగఁ ♦ బోలఁగ నింకనుగాంచె నాతఁ డ
ర్జునవసనంబుఁ గట్టుకొని ♦ సొంపగుకాఱుమెఱుంగుపిండురీ
తిని దగుపింగళచ్ఛవిని ♦ దేజరిలెం గన నద్భుతంబుగన్. ౧ 1251

---

* వేష్టితార్జునవస్త్రం తమ్-అనిమూలము. సంవేష్టితధవళవస్త్రస్వరూపమ్-అనివ్యాఖ్య.

ఆ. అట్లుమెఱయుచున్న ♦ హనుమంతుఁ బ్రియవాది
వినయ మొప్పువాని ♦ వికసితమగు
నయ్యశోకపుష్ప ♦ మట్టితనుద్యుతి
యలరఁ దత్తపాట ♦ శాఖులొప్ప. ౨ 1252

క. తరుశాఖాంతరమందుం, బరఁగుచునున్నట్టివాని ♦ బాగుగఁ గనియెం;
బరమాద్భుత మందుచుఁ గని, కరము విచారించె నిట్లు ♦ గాఁ దనయాత్మన్. ౨౹

క. ఔరా! భీతికరంబై, యీరూపము చెలఁగె, వాన ♦ రేంద్రు తను విదాఁ
జేరఁగరానిది చూడం, గా రాని దిదేల తోఁచెఁ ♦ గడుభీతిదమై. ౩ 1254

క. అనితలఁచి మరల దుఃఖం, బున నేమియుఁ దెలియదయ్యె; ♦ భూసుత భీతిం
గని జాలిపుట్ట రామా, యని సౌమిత్రీ యటంచు ♦ నార్తిఁ బొగులుచున్. ౪

క. విలపించెఁ బెక్కురీతుల;, వెలఁదులు వినువార లనెడు ♦ వెఱపుమెయిన్ మి
క్కిలిమధురముగా జానకి, మెలమెల్లన నేడ్చె వగయు ♦ మించుటవలనన్. ౫

క. తనకుం జెంతవినీతున్, ఘనతరుశాఖావిలీనుఁ ♦ గపితిలకుని నా
హనుమంతుఁ గాంచి స్వప్నమె, యని మైథిలి తలఁచె వార్త ♦ యద్భుతమగుటన్.

చ. తరుణియు నంతఁ జక్కఁగ స ♦ దాగతిసూనుని దీర్ఘవక్రనుం
దరముఖు సూర్యసూనువచ ♦ నంబు నె చేయఁగనున్నవానిఁ గీ
శరమణుమంత్రి సాధుమతి ♦ శాలు రయుందు వరిష్ఠుఁ జూచె ని
క్కరణిని రామువార్తలఁ ద ♦ గన్ దెలిపెంగద యంచు లోలయై. ౭ 1256

ఉ. జానకి యాకపిప్రవరుఁ ♦ జక్కఁగఁ గాంచి వికారరూపముం
దాను గనంగ మూర్ఛిలి మృ ♦ తప్రతికల్పయు నౌచునుండె, వి
జ్ఞానము చాలసేపటికిఁ ♦ జానకు రాఁగ విశాలనేత్ర య
వ్వానరుఁగూర్చి యెంచెనిటు; ♦ స్వప్నమునన్ వికృతంపుఁగోఁతినిన్. ౭౹ 1258

ఉ. కంటిని శాస్త్రసంఘమునఁ ♦ గానఁబడుం, గలలోనఁ గోఁతియుం
గంటికిఁ దోఁపఁగూడదని ♦ కాంచినవారికిఁ జాలకష్టముల్
వెంటనె కల్గుఁ గాన రఘు ♦ వీరునకుం దదమగ్రహర్షమై
వెంటనె యున్నచాపధర ♦ వీరున కల్లసుమిత్రపట్టికిన్. ౮ 1260

క. నాతండ్రికి జనకునకున్, బ్రీతియె సంధిల్లుఁగాక; ♦ వితశాత్రిని నే
నీతఱినుండుట నిద్రయు, నే తెఱఁగునవచ్చు నిద్ర ♦ యిది కాకుంటన్. ౮౹

క. కల రాఁగూడదు కావునఁ, గలగా దిది నిద్ర తగుసు ♦ ఖంబున ననిశన్
విలసితపూర్ణనిశాకరు, వలెఁ దగుముఖమొప్పు రామ ♦ భద్రునిఁ గనమిన్. ౯

క. నాకెట్లు నిద్రగలుగును, నాకెట్లు సుఖంబుఁగలుగు! ♦ నాథునివశతం
బోకరుణానిధి! రామా, యోకౌసల్యాకుమార! ♦ యోరఘువీరా. ౯౹

క. అనిబుద్ధి రామమూర్తినె, ఘనభక్తిం దలఁచుదానఁ ♦ గడుఁదమి వాక్యం
బునఁ జెప్పుచుండుదానను, ననుకూలముగాఁ దదీయ♦మగుకథనిట్లే. ౧౦౫

క. వినుచున్నదాన నాథ, ర్తనె తెలియుచునున్నదాన; ♦ రాముని నెడఁబా
సినయది మొదలుగ విరహం,బున మన్మథపీడితనయి ♦ పొగులుచు సతముఁ.

ఆ. నాథునందె నామ♦నం బింతయుఁ నిల్పి, తలఁచుదానఁ గానఁ ♦ దలఁచినట్లె
కానఁబడెడునట్లె ♦ వీనులవినఁబడుఁ,గాని యిద్దినిజము♦గాదు తలఁప. ౧౭

సీ. ఇచట నల్లదె రాము ♦ నెన్నువానిని గనుచున్నదాననుగద, ♦ యొక్కరీతిఁ
బతిఁగూర్చి నామది ♦ నతిశయప్రేమను దగుమనోరథమె యి♦ట్లగపడునటు
లున్నదంచుఁ దలంచు♦చున్నదానను, దాని కరయ రూపమె లేదు♦ధరణియందు
నేకారణమొ యిటు ♦ లిటవినవచ్చుట కీవానరునిరూప ♦ మిత్తరువునఁ

తే. జక్కఁగాఁ గాననయ్యెఁ గీ♦శవరుఁ డితఁడు
నాయెదుట వచ్చి కనఁబడి♦నాఁడుగాని
వేఱుగాదు, వాచస్పతి♦విబుధవర్య
శతధృతులకును నగ్నికి ♦ సాంద్రభక్తి. ౧౩౫ 1267

క. కరయుగముమోడ్చి మ్రొక్కెద, వరకపి యీతండిచటికి ♦ వచ్చి పలికి న
ట్లరయఁగ సత్యములగుఁగా,క రహితఫలదములుగాక ♦ క్రాలుత మింకన్.

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము.

హనుమంతుఁడు సీతవృత్తాంత మడుగుట.

చ. అనివచియించె నంతట మ♦హాత్తరవిక్రము మొప్పువాయునం
దనుఁడు వినీతవేషుఁడయి ♦ తత్తరువర్యమునుండి డిగ్గి యా
జనకజదుస్థితిం గనుటఁ ♦ జాలఁగ దీనతనొంది వందనం
బొనరిచి నుంతచేరఁజని ♦ యొప్పఁగ శీర్షమునం గరద్వయం
బును ముకుళించి యిట్లనియె ♦ [1]ముద్దులుగుల్కెడుపల్కులొప్పఁగన్. ౨

చ. [2]సరసిజనేత్రముల్ వెలయఁ ♦ జాలఁగ మాసినపట్టువస్త్ర మా
దరమునఁ దాల్చి యావిటపి♦తల్లజశాఖను గైగ్రహించి యి

---

1 సీతాం మధురయాగిరా-అనిమూ. 2 కానుపద్మవిశాలాక్షీ క్లిష్టకౌశేయవాసిని, ద్రుమస్య శాఖా మాలంబ్య తిష్ఠసి త్వ మనిందితే-అనిమూ హనుమ ఇంతవఱుందే సీతయని యెఱింగియు మరల వేల నీవెవతుకవని ప్రశ్నించె ననరాదు. సీతను దానెఱింగినట్లె మాటలాడిన రావణుఁడని సంశయించునేమోయని, యామెనోటనుండియే బదులుచెప్పింపఁగోరి యిట్లడిగెననియు నెఱుంగుట దీనిసారము.

క్కరణిని నున్నదాన వొక♦కందును బొందనిదాన వీవు నా
కురుకృపం దెల్పు మెవ్వతెవో ♦ యొక్కతెవే యిటనుండ నేలొకో. ౩ 1270

తే. పుండరీకపత్రంబుల♦నుండి యలల
పెల్లునం జిమ్మినట్టినీ♦రెల్లం దొరంగు
నట్లు నీకన్నుగవనుండి ♦ యార్తిజలము
కాఱుచున్న దదెందుకో♦కరుణం జెపుమ. ౪ 1271

సీ. అమరకన్యకవో, నీ♦వసురకుమారివో యక్షకిన్నరనాగ♦రాక్షసులయు
గంధర్వులయుం బుత్రి♦కారత్నమవో వీరియం దెవ్వరికి నీవు ♦ సుందరాంగి
చేరినదానవు? ♦ నారీమణీ, వసువాయురుద్రులయం దె♦వరికి నీవు
సంబంధురాలవు ? ♦ చారుగాత్రీ! నీవు దేవతవని నామ♦దికిని దోంచు
తే. చున్నయది; చంద్రునింబాసి ♦ యున్నతమగు
స్వర్గమును వీడి పుడమికి ♦ వచ్చియున్న
సకలసుగుణాకరయును దే♦జఃప్రకాశ
యు నగురోహిణివొ యేమి ♦ యువిద నీవు. ౫ 1272

క. సురుచిరగాత్రీ, నీవె, వ్వరిదానవు? చక్కనగుచు ♦ భాసిలునతుల్
నిరుపమరీతిం దోంచెదుం;, గరుణాఢ్యా! యసితనేత్ర ♦ కదువడిం జెపుమా.

క. తెలియకగానీ క్రోధము, పొలయుటచేఁగాని నీవి♦భుండగుమునిరా
ట్తిలకువసిష్ఠునిం గోపము, గలవానిగం జేసి త్రిదశ♦కాంతాలయమున్. ౬ 1274

తే. వదలి పుడమికి నిత్తఱి ♦ వచ్చినట్టి
యయ్యరుంధతి వగుదు వం♦చరయువాఁడఁ;
చారుమధ్యమరాజితా ! ♦ క్ష్మాతలమును
వదలి పరలోకగతుండైన ♦ [1]వరతనయుని. ౭ 1275

క. జనకుని, భ్రాతను బ్రాణే,శుని వీరలయందు నొకని ♦ శుభగుణుని గుఱిం
చి నిరతదుఃఖమునొందెద, వని తలంపంగనయ్యెం జెపుమ♦యతం డెవ్వఁడొకో.

సీ. ఇట్టులేడ్చుటచేత, ♦ నిట్టూర్పువిడుచుటచేత భూస్పర్శము♦చేత, రాజ
సంజ్ఞలు గలుగుటం ♦ జానరో నీవెన్న నమరనారివి కావ♦టంచుం దలంతు;
నవయవంబులచంద ♦ మట్టులె మంగళకరములౌ శాస్త్రల♦క్షణసమూహ
మునుబట్టిచూడంగా ♦ మనుజేంద్రపట్టపురాణివి, మఱియును ♦ రాజతనయ
ఆ. వనుచు నాకుందోంచె ♦ నాజనస్థానంబు, నుండి రావణాసు♦రుండు బలిమిం
బట్టితెచ్చినట్టి ♦ పరమసాధ్వివి సీత, వగుదువేని తెలుపు ♦ మగువ నాకు.

ఆ. భద్రమగునుగాక ♦ పఱంగునీదైన్యము, మనుజతరుణులందుం ♦ గనంగరాని

---

1 శోకపుత్రః పితా భ్రాతా భర్తా వా తే సుమధ్యమే,అస్మా ల్లోకా దముం లోకం గతం త్వ మనుశోచసి-అనియూ.

చక్కఁదనము, మాని♦సామాన్యవేషమి, వెట్లొ యట్లె రాము♦నింతిపీవె.

చ. మనమున నెన్ననిశ్చయమె ♦ మానిని సందియమేమి లేదు; నా
విని రఘురాముకీర్తనము ♦ వీనులకింపుగ తిన్నదాట హ
ర్షనిరతచిత్తయై విటపి♦శాఖలక్రిందఁ జెలంగునాంజనే
యుని గని యిట్లుపల్కె; విను♦మోకపిసత్తమ! నేను భూస్థలిన్. ౧౮౪ 1279

క. ధరణీపతిముఖ్యుండై, పరఁగుచు విదితాత్ముఁడగుచు ♦ భాసిలుచున్ భా
సురకీర్తిమెఱయు దశరథ, ధరణీంద్రునికోడలను, బ్ర♦తాపవిభూతిన్. ౧౮౫

క. అరిజనులసైన్యమును ని,ర్భరతాపము నందఁజేసి ♦ భవ్యాత్ముండౌ
నిరుపమకీర్తికి జనకున, కురుశౌర్యా! తనయనగుచు ♦ నొప్పెడుదానన్. ౧౮౬

ఆ. పేరుసీతయనుచుఁ ♦ బిలుతు, రామతిమంతుఁ
డైనరాముపత్ని ♦ నగుదు నేను;
పెండ్లియైనపిదపఁ ♦ బ్రియమున దశరథు
నింట ద్వాదశసమ ♦ లేనుమిగుల. ౧౮౭ 1282

క. మనుజాఖిలభోగంబుల, ననిశము పొందుచును గామి♦తార్థములెల్లం
గనుచుంటి నవలివత్సర,మున దశరథుఁ డవ్వసిష్ఠ♦మునిసంయుతుఁడై. ౧౮౮

తే. రామునిక్ష్వాకువంశహా♦ర్షదునిఁ బట్ట
భద్రుఁ జేయంగఁబూనె; నా♦పరమయత్న
మునకుఁ దగినట్టివస్తువుల్ ♦ మొనసి కూర్చు
చుండఁ గైకేయి పతిఁగాంచి ♦ యొప్పుదప్పి. ౧౮౯ 1284

క. పలికెనిటు; రామభద్రున, కలరఁగఁ బట్టాభిషేక♦మగునేని యిఁకన్
జలములఁ ద్రాగను, దిన, భు,క్తుల [1]నీయభిషేకమేయ♦గును ననుఁజంపన్.

క. మును నాకు వరములిచ్చితి, వనిచెప్పితివిగద ప్రీతి ♦ యలరఁగ నమ్మా
టను వ్యర్థపఱుపఁ దగదే, వని కేగునుగాక రామ♦భద్రుఁడు త్వరఁగన్.

చ. అనవిని రాజు కైకకును ♦ నాదృతి మున్ను వరంబు లిచ్చుటన్
మనమున నెంచి సత్యమును ♦ మాననివాఁడగుటన్ రఘూత్తమున్
వనమున కంపుమన్న ప్రియ♦భామిని క్రూరతరాప్రియోక్తినిన్
విని మది నేమితోఁపమికి ♦ విహ్వలతం గనుచుండె నార్తుఁడై. ౧౯౨ 1287

సీ. అంతట వృద్ధుఁడౌ♦నవనిపాలుఁడు సత్యధర్మంబుల నెవుడు ♦ తప్పకుండ
జరవువాఁడౌట య♦శస్సునఁ బొదలెడు [2]నగ్రపుత్రునిరాము ♦ నార్తుఁడగుచు
నేడ్చుచు మును పట్టె ♦ కిచ్చెద నేనన్నరాజ్యము నాకు మ♦రలనొసంగు
మనుచు యాచించె; శ్రీ♦యలరురాముఁడు తనయభిషేకమునకంటె♦నతిశయప్రి

1 ఏష మే జీవితస్యాంతో రామో య ద్యభిషిచ్యతే-ఆనిమా. 2 జ్యేష్ఠం యశస్వినం పుత్రం రుద న్రాజ్య మయాచత-ఆనిమా.

నే రామునాజ్ఞ దూతను, గా రామునివార్తఁ దెలుపఁ♦గా వచ్చితిఁ జూ. ౧౪
క. జనకసుతా! శ్రీరాముఁడు, వినుమా కుశలముగనుండి ♦ వివరింపుమనెం
దనకుశలవార్త నీతోఁ, వనితా! బ్రహ్మాస్త్రవేద♦పారమెఱుఁగుటన్. ౨౪
ఆ. వేదవిదులయందుఁ ♦ బెద్దయె తానయి, యెవ్వఁడలరునట్టి ♦ యింగితజ్ఞుఁ
[1]డాజితనయుఁడు నగు♦నారాఘవుఁడు తన, క్షేమవార్త నీకుఁ ♦ జెప్పుమనియె.
క. వనితా! గురుతేజుఁడు నీ, పెనిమిటి కనుచరుఁడు మిగులఁ♦బ్రియుఁడునునగునా
యనఘుఁడు లక్ష్మణుఁడార్తిం, గనుచున్ దలవంచి మ్రొక్కెఁ♦గడుభక్తిమెయిన్.
చ. పురుషవరేణ్యులై నరఘు♦పుంగవు లిర్వురు క్షేమయుక్తులై
పరఁగుచునున్నవా రనెడు♦భవ్యతరోక్తుల నాలకించి య
త్తరుణియుఁ బ్రీతి నంగములు ♦ తద్దయుఁ బొంగఁగఁ బల్కె నిట్టులా
హరివరుతోఁ; [2]శతాబ్దముల♦కైన మనుష్యుఁడు ప్రాణయుక్తుఁడేన్. ౩౪
క. ఆనందమొందు ననియెడు, నీనుడి లోకప్రసిద్ధ♦మేయగు నిదియున్
వానరవర! నాపట్లను, గానంబడె సత్యమైన♦గతిగా నహహా!. ౬ 1302
క. అనె; భర్తచెంతనుండియె, చనుదెంచినహనుమయందు ♦ జానకి కచటన్
జనియించె నద్భుతప్రీతి, నెలంతయు నంత వాయు♦దేవుతనయుఁడున్. ౬౪
క. ఇతరేతరంబు నమ్మక, ముతగన్ మాట్లాడుటకును ♦ మొదలిడి రంతన్;
గృతవేత్త హనుమ [3]హరిగణ, పతి యప్పలుకాలకించి ♦ పరమార్తిగన్. ౭౪
తే. దీనయైయున్న జానకీ♦దేవికడకుఁ
జనఁగ మొదలిడె; నంతంత♦సన్నికృష్ట
మునకు నాతండుపోయెనో ♦ దనుజుఁ డిట్టి
తనువునన్ వచ్చెనేమొకో ♦ యనెడుశంక. ౮౪ 1305
క. జనకజయుం గనుచుండెను; మనమున నాదేవి యేమొ♦మాట లితనితోఁ
డనుబల్కితినే, తగునే, యనుచితమాఁగాదె యిద్ది ♦ యారావణుఁడే. ౯౪
క. రూపాంతరమును దాలిచి, యీపగిదిగ వచ్చె నిప్పు♦డిచటికనియె; న
ట్లాపడఁతి శోకకర్శిత, యై పట్టుకొనినమహీరు♦హాయతశాఖన్. ౧౦౪ 1307
తే. విడిచి యాయనవద్యాంగి ♦ పుడమిఁ గూరు
చుండె; నాదీర్ఘబాహుఁ డ♦ట్లురుతరముగు
వగను గుందుచు భీతివి♦వశయునగుచు
నున్నయాజానకింజూచి ♦ సన్నుతించి. ౧౧౪ 1308
క. వందన మొనరిచె; నట నా, సుందరి భయవిహ్వలయయి ♦ చూడకయే యుం
డెం; దగ శశిముఖి సీతయు, వందనములు చేయుచున్న♦వానిఁ బవనజున్. ౧౩

1 దాశరథీరామః-అనిమూలము. అజమహారాజుకొడుకు అజి=దశరథుఁడు. 2 ఏతిజీవంత మానందో నరం వర్షశతాదపి-అనిమూలము. 3 హనుమాన్ హరియూథపః-అనిమూలము.

క. కని దీర్ఘోచ్ఛ్వాసంబులఁ, దనవగలం దెల్పుకొనుచుఁ ♦ దతమధురతర
స్వనమలర నతనితో ని, ట్లనియెను; మాయావిదైన ♦యసురుఁడు నన్నున్.

క. ఇంతకుమును పే యిచటికిఁ, బంతంబున నేగుదెంచి ♦ పలికె దురుక్తుల్
సంతసములరఁగ నీతను, వెంతయు గ్రహియించి వగల ♦ నెల్లను మరలన్.

క. *కలిగించెదవో నన్నా, స్తులముంచు టమంగళంబు; ♦ తోరపుశక్తిన్
జెలఁగుచుఁ దనరూపము ని,మ్ములమూఱుపడంగఁ జేసి ♦ మూర్ఖతమీఱన్.

సీ. సన్న్యాసిరూపంబు ♦ సరగున ధరియించె యాజనస్థానంబు♦నందు నాకుఁ
గనఁబడినట్టి యా♦దనుజుండవేనీవు; కామరూపుండవు♦గాన నేను
నుపవాసకృశనయి ♦ యొక్కరీతిఁగ దీననై యున్నదాన న♦పార్యదుఃఖ
ములనొందుదాన ను♦రలనిట్టినన్ను దుఃఖార్ణవమగ్న గా ♦ నరయకీవు
తే. చేయుచున్నావు, నీకిది ♦ న్యాయమౌనె?
వనచరా! నిన్నుఁ గనుచు శం♦కను గనుటయు
యుక్తమే కా దదేలన♦నొగి నినుఁ గన
మదిని సంతోష మలరుచు♦న్నది నిజముగ ౧౭॥ 1313

చ. వనచర, రాముదూతగనె ♦ వచ్చుటయే నిజమేని నీకు శో
భనమగుఁగాక నిన్ను రఘు♦వర్యునిగాథలు ప్రీతినించుఁ గా
వున నడుగందలంతు రఘు♦భూషణుసద్గుణరాజినెల్ల నా
కు నెఱుఁగఁ జెప్పుమా, తటిని♦కూలము నీటిజవంబులాగురీ
తిని హరియించెదీవు కడుఁ ♦ దీవ్రముగాఁ గపివర్య! నామదిన్. ౧౮॥ 1314

క. చిరకాలము రాముని విడి,చిరము వగంబొందు నేను ♦ గలలో రఘుభూ
వరకులతిలకుఁడు పంపిన, హరిపుంగవుఁ జూడ నర్హ♦నై తిసిగాదే. ౨౦ 1315

క. ఔరా! కలయెంతసుఖా, ధారంబో; స్వప్నమందుఁ ♦ దరణికులవిభున్
శ్రీరాముఁ వీరులక్ష్మణు, నారూఢిగఁ గాంతు నేని ♦ యార్తిఁ గననుగా. ౨౧

ఆ. స్వప్నమునకుఁగూడ ♦ భర్తకువలెనె నా, పైని మచ్చరంబు ♦ గానఁబడెడు;
స్వప్నమనుచు దీని♦స్వాంతమునన్ నేను, దలఁపఁ, జూడఁబడినఁ♦గలను గోఁతి.

క. కలుగదు మేలేమాత్రము, కలుగుచు నున్నయది నాకుఁ ♦ గడుమోదం బి
మ్ముల నిప్పుడు; పతికుశలం, బుల వినఁ గోరుచును జింతఁ♦బూనుచు నుందున్.

తే. అట్టిచింతయె యీరూప ♦ మంది భ్రాంతిఁ
గలుగఁ జేయుచు నున్నదో♦గాని లేక
యుపవసించుట ధాతువు ♦ లొగిఁ గలంగి
వాతవికృతిని గల్పింప ♦ వరుసనిట్లు. ౨౩ 1319

---

* సంతాపం తన్న శోభనమ్-అనిమా.

క. మనమునఁ దోఁచుచునున్నదొ, కన నున్మాదోద్భవంబు♦గాఁదగు భ్రమయో
వినుచుందుము మృగతృష్ణిక, లనవట్టులె యొకటికొకటి ♦ యగపడెడునొకో.
సీ. ఉన్మాదమిదియని ♦ యూహింపఁగారాదు దానిచందముగనె ♦ తనరుఁ జిత్త
విభ్రాంతిగావున ♦ వివరింప నున్మాదమే కానియపుడు నా♦హృదయమోహ
మునుగాదు మఱియుఁ ద♦క్కిన రెండునుంగావు నన్ను నే నీకపి♦నాథుఁ జక్కఁ
గా నెఱుంగుచు నున్న♦దాననే; యనియిట్లు పలువిధంబుల భూమి♦పట్టి వాని
తే. యందలి బలాబలంబుల ♦ నరసి యవలఁ
గామరూపులు దనుజులు ♦ గాన నతని
రావణునిగానె తలఁచె; నా♦రమణి సింహ
మధ్యమయు నిట్లుతలఁచి య♦మ్మారుతిఁ గని. ౨౬ 1321
క. పలుకక యూరకయుండెను, వెలఁదియభిప్రాయ మిట్టి♦విధమనిలోనం
దలపోసి హనుమ యామెచె,వులకుఁ విందుగఁజెలంగఁ ♦ బోలుపలుకులన్.
క. జనకజకు హర్ష మొసవం, గను జేయుచుఁ బలికె నిట్లు♦గా; రాముఁడు సూ
ర్యునివలెఁ దేజస్వియుఁ జ,క్కనిచంద్రునిమాడ్కి లోక♦కాంతుఁడు సుమ్మీ.
సీ యక్షేశ్వరునియట్టు ♦ లఖిలలోకములకుఁ దా రాజరాజు, మా♦ధవునిభంగి
శౌర్యసంపన్నుండు ♦ సత్కీర్తిమహితుండు సురపతి దేశికు♦కరణి సత్య
వాదియు, మంజుల♦భాషియు, మూర్తిమద్దర్పకురీతి సౌం♦దర్యశాలి
మనమున కానంద♦మునుగూర్చువాఁడును,గాంతిమంతుఁడు;తగు♦కారణములఁ
తే. దనదుకోపంబుఁ జూపునా♦తనియమర్ష
మెప్పటికి సార్థకంబగు♦నెవఁడు క్రోధ
మందు నవ్వానిఁ బ్రహరించు ♦ నవనివర్యుఁ
డై మహారథుఁడయి యొప్పు♦ డలరుచుండు. ౩౦౪ 1324
తే. ఏమహాత్ముబాహుచ్ఛాయ ♦ నెల్లజగము
లాశ్రయించి చెలంగునో ♦ యట్టిరాముఁ
గపటమృగరూపమున నా♦శ్రమపదముననె
యుండనీయక తొలఁగించి ♦ యుద్ధతిఁగొని. ౩౭ 1325
క. నిను నపహరించి తెచ్చిన, దనుజునకుం గలుగనున్న♦దారుణఫలముం
గనఁగలవు; స్వల్పకాలం, బున నే వీర్యాధికుఁడగు ♦ భూపతిలకుఁడున్. 33
క అనిఁ గోపంబున జ్వలియిం,చు నిప్పుకలరీతి మిగుల ♦ శోభిలుబాణా
ళినివైచి దనుజుఁజంపును, వినుమా యారామచంద్ర♦విభుఁ డనిపె ననున్.
క. చనుదెంచితి నీకడకా, తనిపనుపున; నిన్నుఁబాసి ♦ ధరణీశుం డిం
తనరానివగలఁబొగులుచు, జనకజ! యడుగుమనె నీకు♦శల మాదృతితోన్.
క. గురుబాహుఁడు తేజస్వియుఁ, దరుణీమణి, యాసుమిత్ర♦తనయుఁడు హర్షం
బరుదుగఁ దల్లికిఁ గూర్చెడు, పురుషోత్తముఁ డతఁడు నీకుఁ ♦ బొలఁతీ భక్తిన్.

ఆ. వందనం బొనర్చి ♦ బాగుగ నీక్షేమ
మడుగు మనియె; వాన♦రాధిపతియు
రామచంద్రసఖుఁడు ♦ భీమవిక్రముఁడు సు
గ్రీవుఁ డడుగు మనియె ♦ క్షేమవార్త. 3౬ 1330

తే. రామసౌమిత్రిసుగ్రీవు ♦ లోకమహిజ
ప్రతిదినము నిన్ను స్మరియించు♦వారు; తల్లి
దనుజవశవర్తిని వెయయ్యు ♦ దైవకృపను
బ్రదికియున్నావు జానకీ! ♦ పలుకులేల. 3౭ 1331

సీ. రాము మహాబలు♦సౌమిత్రి, వనచరాంతరమున వలుకను♦ద్దామసత్త్వ
శాలి సుగ్రీవుని ♦ సత్వరముగనె కాంచంగల; నేను గీ♦శపతియైన
సుగ్రీవుమంత్రి [1]నా♦శుగసూనుఁడను హనుమంతుఁ డన్వాఁడను♦మహితవార్ధి
దాఁటి యీపత్తన♦తల్లజంబును జొచ్చితిని; నేను విక్రమం♦బును దగంగ
తే నాశ్రయించి [2]దురాత్ముఁడౌ♦నసురవరుని
తలను గాలిడి నినుఁజూచు♦తమిని నిటకు
వచ్చినాఁడను; నన్నెట్టి♦వానిఁగాఁగ
భ్రాంతినొందెదవో యట్టి♦వాఁడఁ గాను. ౩౮ 1332

క. కనుకనె యీశంకను నీ, మనమున విడనాడవలయు ♦ మానిని నామా
టను వినుటయందు శ్రద్ధను, నునువుము నామాట నమ్ము ♦ ముదమ్మమలరఁ.

ముప్పదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

3౫ - వ సర్గము.

హనుమంతుఁడు రామునిలక్షణములఁ జెప్పి సీతను నమ్మించుట.

చ జనకతనూజ! యాప్లవగ♦సత్తముఁ డెంతయు భక్తిమీఱఁ జె
ప్పినరఘురాముసత్కథను ♦ బ్రీతిచెలంగఁగ విన్నయంత ని
ట్లనియె మనోజ్ఞవాక్కులను; ♦ నార్య! రఘూత్తముతోడ నీకు నెం
దునలరె సంగమంబు దయ♦తో నెఱిఁగింపుము నాకుఁ జక్కఁగన్. ౧ 1334

తే. ఎట్లులక్ష్మణు నెఱుఁగుదు ♦ వెట్లునరుల
కటవిచరులకు సంగమం ♦ బలరెఁ; బ్లవగ
వర్య! రామునిగుఱుతు లె♦భ్భంగి వగునొ
యతనితమ్మునిగుఱుతు లె♦య్యవియొ చెపుమ. ౨ 1335

క. వానిని వినినఁ దుఃఖము, నేనొందను; రామమూర్తి ♦ కెట్లవయవసం
స్థానం బలరునొ యాతని, జానగురూపంబదెట్టి♦చందమొ చెపుమా. ౩ 1336

---

1 ఆశుగసూనుఁడను=వాయుపుత్త్రుఁడను. 2 కృత్వా మూర్ధ్ని పదన్యాసం రావణస్య దురా
త్మనః, త్వాం ద్రష్టు ముపయాతోఽహం-అని మూ.

క. [1]అరయ సుమిత్త్రాపుత్త్రుని, కరములు నూరువు లవెట్టి♦కరణిఁ జెలఁగునో
కరుణించి తెలుపుమా యని, తరుణీమణి పలుక శ్వసన♦తనయుం డంతన్.

క. రామునిరూపవిలాసము, లేమాడ్కిఁ జెలంగునట్టు♦లేవివరింపం
దామదిఁ దలంచి యిట్లనెఁ, నోమానిని! కమలనేత్ర! ♦ యొప్పుగ నన్నున్. ౫

తే. రాముదూతగ నెఱిఁగియు ♦ నీమెయివిధి
వశమునం బ్రశ్న చేసెదు♦భర్తయును ద
దనుజునియు నంగచిహ్నంబు♦లను దగంగ;
నార! తద్వర్ణనము చేయ♦నయ్యె నాకు. ౬ 1339

క. [2]ఏయేగుఱుతుల మును నీ, వాయనఘులయందుఁ గంటి ♦ వాచిహ్నములన్
నాయెఱిఁగినంతవట్టును, నీయెడ నెఱిఁగింతు వినుము ♦ హిత మలరంగన్. ౭

సీసమాలిక:—

శ్రీరాఘవుఁడు సర♦సీరుహేక్షణుఁడును, సర్వసత్త్వస్వాంత♦సంప్రహర్ష
దుఁడు, చారుసుందరాం♦గుఁడును, దాక్షిణ్యాదిసకలగుణాళికి♦జలధియగుచు
జనియించెఁజుమ్ము శ్రీ♦జనకాత్మజా! తేజమునసూర్యతుల్యుఁ,డో♦ర్పునఁబుడమికి
సముఁడు, బుద్ధిబృహ♦స్పతిసమానుండగు యశమున శతముఖు♦నట్టివాఁడు
జీవలోకమును ర♦క్షించెడువాఁడగు, బంధురక్షకుఁడయి ♦ పరఁగునతఁడు
క్షత్త్రియజాతికిఁ ♦ జాలినవృత్తిని నాశ్రమధర్మాళి ♦ నరసి ప్రోచు
వాఁడు, శత్త్రువులను ♦ బాఱఁదోలెడువాఁడు; భామినీ! జగమునఁ♦బరఁగునట్టి
మర్యాదలను దాను♦మానక యాచరించుచు నెల్లరును జేయు♦చును జెలంగు
నట్లుచేయుచునుండు♦నమలకాంతియుతుండుసాధుపూజితుఁడయి♦క్షమనుబోలు
శాస్త్రోక్తరీతిని ♦ స్వకళత్త్రమునుగూడి బ్రహ్మచర్యవ్రత♦పరుఁ డనంగ [చు
సత్కీర్తి గనువాఁడు ♦ సాధూపకారజ్ఞుఁ, డాయాయికర్మాళి ♦ నాత్మనెఱిఁగి
వానిహేతువులను ♦ వానిఫలంబుల తత్త్వంబెఱుంగు న♦తఁడు సుసాధ్వి
యన్వీక్షకియుఁ, ద్రయి,♦యుల్లెవార్తయు, దండనీతియు నగఁబడు♦నృపునివిద్య
లందు వినీతుఁడై ♦యలరుచుండును, బ్రాహ్మణుల నుపాసించు వి♦ద్యలనుమేటి
శీలసంపన్నుఁడై ♦ చెలఁగు, సజ్జనులందు వినయయుక్తుం, డరి♦వీరమృత్యు
వగు, యజుర్వేదంబు ♦ నంతయుఁ జదివినవాఁడు, వేదజ్ఞుల♦వలన మెప్పు
గన్నవాఁడగు; మఱి♦సన్నుతాంగిరో ధనుర్వేదంబుఁ దక్కిన♦వేదములను
వేదాంగముల నేర్చి♦విమలపాండిత్యంబు వెలయఁగా, విపులాంస♦ములను,దీర్ఘ

1 కీదృశం తస్య సంస్థానం రూపం రామస్య కీదృశం, కథ మూరూ కథం బాహూ లక్ష్మణస్య చ శంస మే-అనిమూ. సంస్థానం - అవయవసన్నివేశః. రూపం ఆకారః వర్ణః కాంతిర్వా-అని వ్యాఖ్య. 2 లక్షితాని విశాలాక్షి వదత శ్శృణు తాని మే-అనిమూ.

బాహువులం దగువాఁడు, కంబుగ్రీవుఁ, డతిశుభాననుఁడయి ♦ యలరువాఁడు
సంధిబంధంబులుఁ ♦ చక్కఁగా నమరంగఁ దామ్రాక్షుఁడై ప్రజా ♦ తతియెఱుంగఁ
తే. దగినవాఁడయి, దుందుభి ♦ ధ్వనిసమాన
కంఠరవమొప్ప, సుస్నిగ్ధ ♦ కాంతి వెలయఁ
బౌరుషముమీఱ, సమమగు ♦ వపువు ప్రాల
సమవిభక్తాంగుఁడై యొప్పు ♦ శ్యామతనుఁడు. ౧౬ 1341

సీసమాలిక:—

*కాంతరో రామువ ♦ క్షము, పిడికిలి, మని
కట్టు నీమూఁడును ♦ ప్రాలు స్థిరము
లయి, కనుబొమలును ♦ నల్లెముష్కంబులు,
బాహువు లీమూఁడు ♦ పరఁగుదీర్ఘ
ములుగాఁగఁ, గేశాగ్ర ♦ ములు, ముష్కములు, జాను
వులు మూఁడు సమములై ♦ పొలుచుచుండఁ,
గమనీయమైన క్రీఁ ♦ గడుపును నాభియు
వక్షంబు మూఁడును ♦ వఱలు నున్న
తములౌచు; మఱియు నే ♦ త్రంబులచివరలు,
హస్తపాదతలంబు ♦ లల్లె గోళ్లు
మూఁడుతామ్రములయి ♦ మొనయుచుండును; మఱి
పాదరేఖలు, కేశ ♦ వరము లల్లె

* త్రిస్థిర స్త్రిప్రలంబశ్చ త్రిసమ స్త్రిషు చోన్నతః, త్రితామ్ర స్త్రిషు చ స్నిగ్ధో గంభీర స్త్రిషు నిత్యశః. త్రివలీవాం స్త్ర్యవనత శ్చతుర్వ్యఙ్గ స్త్రిశీర్షవాన్, చతుష్కల శ్చతుర్లేఖ శ్చతుష్కిష్కు శ్చతుస్సమః. చతుర్దశసమద్వంద్వ శ్చతుర్దంష్ట శ్చతుర్గతిః, మహోష్ఠహనునాసశ్చ పంచస్నిగ్ధోష్టవంశవాన్. దశపద్మో దశబృహ త్త్రిభి ర్వ్యాప్తో ద్విశుక్లవాన్, షడున్నతో నవతను స్త్రిభి ర్వ్యాప్నోతి రాఘవః - అనిమూలము. దీనికి వ్యాఖ్యాతలు వ్రాసినయర్థమే యిట సీసమాలిక యందుఁ జేర్పఁబడిన దనియెఱుంగనగును. కొందఱు ఈశ్లోకార్థ మల్లె తెనిఁగింపవలయుంగాని దానిని విస్తరించి తెనిఁగిం పరాదనియు, అట్లు తెనిఁగించినచో రసభంగ మగుననియు, రామాయణమునకుఁ గావ్యత్వహానియే సంభవించుననియు, నౌచిత్యహానియుఁ గల్గుననియు నింకను చెప్పిరేని యనర్థములు గల్గుననియుఁ జెప్పుదురు. సీత వచ్చియున్న యీదూత మగఁడు పంపినవాఁడా? లేక రావణుఁడే యిట్టిరూపమునఁ దనను మోసపుచ్చఁదలంచెనా? యని యనుమానించి నీవు రామదూతవేయైన నామగనిలక్షణము లెట్టివి? నామఱఁది యగుసౌమిత్రిలక్షణము లెట్టివని ప్రశ్నించెను. హనుమ యామె సంశయించి యిట్లడుగుచున్నదని యెఱింగి "త్రిస్థిర స్త్రిప్రలంబశ్చ........ ఇత్యాదిశ్లోకములఁ గంయర్థమును గూఢముగాఁ జెప్పెను. అట్టిశ్లోకములను దెనిఁగించినపుడు "తొడయు చాపయు పొట్టివి ఇవి పొడుగుగా నుండును. ఇవిరెండు సమములుగా నుండును. ఇట్లే చెప్పినట్లు తేటపడినయెడల నందు వృషణాదిపదము లుండుటగాన నవి విని యుచితానుచితజ్ఞానవిహీనుఁ డగువట్టివానిని వాళ్ళ్

లింగము మూఁడు చె♦లంగును నునుపుగా;
    స్వరగతి నాభులు ♦ వఱలుచాల
గంభీరముగఁ, ద్రిరే♦ఖలు భాగ్యచిహ్నంబు
    లై కంఠమున నొప్పు ♦ నతఁడు వెలయు;
స్తనములు, నల్లె కు♦చంబులచివరలు,
    పాదరేఖలు మూఁడు ♦ పరఁగులోఁతు
గాఁగ నాతనికిని, ♦ గంఠ, లింగములు, జం
    ఘలు, పిఱుఁదులు హ్రస్వ♦ములుగ నాల్గు
తనరారు, మూఁడుసు♦ళ్లను గ్రాలి, సమముగా
    వలయంబుగా, నాత♦పత్త్రమువలెఁ
గడువిశాలమ్ముగఁ ♦ గనఁబడునాతని
    తలయును; మఱియు నా♦తనిమనోహ
రాంగుష్ఠమూలంబు♦నందు నాలుగురేఖ
    లలరారు; ఫాలంబు♦నందుఁ బాద
తలముల, మఱిహస్త♦తలముల నాల్గురే
    ఖలు గ్రాలుచుండును; ♦ గాయమెల్ల
షణ్ణవత్యంగుళ♦సమపరిమితమయి
    కనఁబడు; నాతని♦కరములు, తొడ
లల్లె జానుద్వయ ♦ మారీతిఁ బిక్కలు
    నాలుగుసమముగాఁ ♦ గ్రాలుచుండుఁ;

నాయునికి నెఱింగి మాటలాడిరమ్మని పంపఁడని తలంచి మాటలాడియె యుండదనియు, నట్టితావుల నల్లే గూఢముగా నుంచుట మేలనియు వారిభావము. ఇంతియగాక భాషావిశేషము పాత్త్రోచితముగా నుండవలయు, రహస్యము లట్లేయుండవలయుననియు వారియాశయమని తేలకమానదు.

ఇట్టిమహాత్ములకు సమాధానముగా నిట నాలుగుమాటలు వ్రాయుట యనవసరమేయైనను వ్రాయవలసివచ్చినది ప్రశ్నమొనరించినసాధ్వి త్రిలోకపావని సీత. ప్రతివచన మిచ్చువాఁడు సకలశాస్త్రవేత్త, పరమభక్తుఁడు, జ్ఞానధనుఁడు నగుహనుమంతుఁడు. కాఁబట్టి రహస్యవిషయములు గూఢముగనే చెప్పఁదగియుండును. తెలియఁదగియుండుననుటకన్న వెఱ్ఱితనము వేఱొకటిలేదు. అట్లు హనుమంతునినోట వాల్మీకి చెప్పించిన సుచిత్తజ్ఞుఁడగుకవి యనఁబడునా? యని ప్రశ్నించుటయు నజ్ఞానము. ఈక్రిందివిషయములు పరికింపుఁడు. ఈసర్గమున నాల్గవశ్లోకమున సీతనోట కవి "కథమూరూ? కథంబాహూ? లక్ష్మణస్య చ శంసమే" యని పలికించెను. ౩౮-వ సర్గమున కాకాసుర వృత్తాంతమును జెప్పుసమయమున "సమాం దృష్ట్వా మహాబాహు ర్వితున్నాం స్తనయో స్తదా" యని చెప్పించెను. అందే "కేన తే నాగనాసోరు విక్షతం వై స్తనాంతరం" అని రాముఁడు తనను ప్రశ్నించినట్లు సీతనోటఁ బలికించెను. 1 లక్ష్మణునితొడ లెట్లుండును? బాహువు లెట్టివి? 2 నావక్షోజములు చీఱంబడి గాయము గనఁబడనుండఁగా నామహాబాహువగురాముఁడు చూచి 3 ఏనుఁగు

కనుబొమల్ మఱినాసి♦కాపుటంబులు, నేత్ర
 ములు, శ్రోత్రములు, పెద♦వులును, జూచు
కములు, మోఁచేతులు♦ను మనికట్టులును, మోఁ
 కాళ్లును, ముష్కముల్ ♦ కటితలములు
పాదముల్ పిఱుఁదులు ♦ బాహువుల్ పదునాల్గు
 సమములై యొప్పును ♦ జారురీతి;
దంష్ట్రాకృతిం దగు♦దంతచతుష్క మా
 తనికి నొప్పారు; నా♦తండు వృషభ
సామజపంచాస్య♦శార్దూలములరీతి
 గంభీరగమనంబుఁ ♦ గలిగియుండుఁ;
బెదవు లెఱ్ఱఁగఁదగి ♦ వెలయుబింబఫలంబు
 వలె నొప్పు; హనువులు ♦ బలువుగలిగి
యలరారు; నిడుదయై ♦ వెలయునాసికయు; నే
 త్రంబులు, దంతముల్ ♦ రమ్యదేహ
చర్మ, మంఘ్రులును, గే♦శంబులు నైదును
 నిగనిగలాడుచు ♦ నెగడుచుండు;

తొండమువంటి తొడలుగలయోసీతా ! నీ స్తనములనడుమ నెవ్వఁడిల్లుచేసెను ? అని పైవాని యర్థములు.

పైశ్లోకములు రామాయణమున నున్నవని స్పష్టముకదా ? సీత విదుషీమణి. హనుమ అప్పటికి సీతదృష్టికిం గ్రొత్తవాఁడు. సీతచిత్తమున నీతఁడు రామదూతయా ? రాక్షసుఁడా ? యనుసంశయము వీడలేదు. అట్టిఘట్టమున నామహాపాధ్వినోట మహాకవిశిరోమణి యగువాల్మీకి వానియంఘ్రి తొడ లెట్టివని ప్రశ్నించినట్లు చెప్పినాఁడుగదా ? పరపురుషునియెదుట తనభర్త తనతో "ఏమేఁను తొండమువంటితొడలుగలదానా ! యని పిలిచి నీ స్తనమధ్యభాగము నెవఁడుంచెను?" అని యడిగి నట్లు సీతనోటఁ జెప్పించెను. ఈకారణములంబట్టి వాల్మీకికి నుచితజ్ఞత లేదనుట యుక్తమా ? కంఠని చెప్పుట న్యాయమా ? ఇట్లెన్నియోతావుల నిట్టివాక్యములు గలవు. వానిం జూపఁబూనుకొనుట యాక్షేపకులకన్నవెఱ్ఱితనమే. సమాధాన మిట్లుచెప్పఁదగును. సీత "కీదృశం తస్య సంస్థానం రూపం రామస్య కీదృశం, కథ మూరూ కథం బాహూ లక్ష్మణస్య చ శంసమే" యనుశ్లోకరూపమున హనుమను జూచి ప్రశ్నింపలేదు. హనుమంతుఁడును, "త్రిస్థిత స్త్రిప్రలంబశ్చ.........రాఘవః." అని శ్లోకమున బదులుచెప్పలేదు దుఃఖసాగరమున మునింగియున్నసీత హనుమంతుఁ డొనరించిన రామ కుశలవార్తామృతిని నాలకించి యింతక యూఁటడిల్లి రాక్షసమాయ లనుసంశయమున "క్వ తే రామేణ సంసర్గః కథం జానాసి లక్ష్మణమ్" ఇత్యాది శ్లోకాభిప్రాయము గలదియై రామదూతయే యైన రామసన్నిధిని గొంతకాలమైన నుండును గాన రాముని గుణములు తెలిసియుండును. అడిగి చూచి తర్వాత నిశ్చయింతు నని యూహించి ఆర్యా ! నీవు రామదూత వేయైన యెడల రాముని దేహమునఁ గలగుణములు చెప్పుము. అట్లే లక్ష్మణుని గుణములు చెప్పుమని యడిగియుండును. హనుమ తానెఱిం

నతనివెన్నును, మేను ♦ నంఘ్రికరాంగుళుల్
కరనాసికాక్షులు ♦ కర్ణములును
బురుషావయవమును ♦ బొడవుగా నుండును;
నాస్యము, నోరును ♦ నక్షి, జిహ్వ
లును, బెదవులు, చన్ను ♦లును మఱిదవుడలు,
కరపదనఖరముల్ ♦ క్రమ్రరీతిఁ
బదియును బద్మంబు ♦ వలె నొప్పుచుండును;
దలయు, శ్రోత్ర, లలాట ♦ ములు, గళంబు
వక్షంబు, హృదయంబు, ♦ కుక్షియుఁ బిఱుఁదులు,
పదములు, కరములు ♦ పదియుఁ బెద్ద
విగనుండు; యశమున ♦ విపుల తేజంబున,
సంపత్తినాల్గుదె ♦ సల నతండు
వ్యాపించియుండును ♦ నాతనిదంతముల్
కనులును, దెల్లగాఁ ♦ గ్రాలుచుండుఁ;
గక్షంబు, కుక్షియు ♦ వక్షంబు, నాసయు,
స్కంధ, లలాటముల్ ♦ కానఁబడును

గినవిషయములు విడువక చెప్పి నమ్మకము పుట్టించియుండును. ఈఘట్టమునఁ గవిశిరోమణియగు వాల్మీకిమహర్షి మహాపురుషలక్షణము లన్నియు రామునియందున్నట్లు హనుమన్ముఖమునఁ బల్కించెను. వానియర్థమును జదువరులకుఁ దెల్పుట కవికిం గర్తవ్యము. కాని యారహస్యమును రహస్యముగానే యుంచవలెననుట పాడిగాదు. దీనిచే వాల్మీకి యనుచితజ్ఞుఁడు కాఁడని తేలునేమోయని భీతి నొందుట వెఱ్ఱితనము. మఱియు మాతృభావముగలిగి జ్ఞాననిధియగుహనుమకు ఈమాటచెప్పినఁ గొంపమునుఁగునని భీతియుండదు. పుట్టుసన్న్యాసి యనఁబడు శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులు సౌందర్యలహరియందు "క్వణత్కాంచీదామా కరికలభకుంభస్తననతా పరిక్షీణా మధ్యే పరిణతశరచ్చంద్రవదనా" అని శ్రీపరమేశ్వరిని నుతించెను. స్తనములప్రస్తావ మాసన్న్యాసికేల? యని ప్రశ్నింపరాదు. నిష్కల్మషహృదయులగు హనుమత్ప్రభృతుల కట్టితావుల నేదియుఁ దప్పుగాఁ దోఁచదని కొందఱు సమాధానము చెప్పుదురు. అది న్యాయమే. అయితే తెనుఁగున నట్టితావులఁ గవి జాగరూకుఁడై తేటతెల్లమగుపదములతోఁగాక యించుక గూఢముగానున్నపదములతో నాయర్థమును జెప్పవలయుననుట సర్వసమ్మానార్హవిషయము. వ్యాఖ్యాతలభావము కవిది కాకపోవచ్చునని పలుకుట మూర్ఖపద్ధతి యనవచ్చును. ఏలయన నాశ్లోకమునకు నర్థమేదియైనఁ జెప్పిన నది కవిదని యెట్లు నీకుఁ దెలిసినదని ప్రశ్నము రావచ్చును. అప్పుడు నోరుమూసికొనక తప్పదు. కాఁబట్టి వ్యాఖ్యాతలయభిప్రాయమే లేకున్న రామాయణ మింతప్రాశస్త్యమును జెందియుండదు. దానియం దిట్టిరహస్యార్థములుఁ గలవని తెలిపినవారు వారే. ఆమహాత్ములభావములను దెనుఁగునఁ జెప్పఁజాలకపోతిమని చింతిల్లవలయునేగాని యేలచేర్చితిమని దుగఖింపరాదని పాఠకు లూహింతురుగాక. ఇట్టియాక్షేపములకు సమాధాన మింతకన్నఁ బెంచి వ్రాయుటకన్నఁ బెద్దల నడిగినఁ దెలియునని చెప్పుటకూడ సరసమే యని తోఁచెడిని.

నున్నతంబులునయి; ♦ యొప్పునంగుళిపర్వ
ములు, కేశములు, రోమ♦ములు, నఖములు
చర్మలింగములు, మీ♦సంబులు, దృష్టిబు
ద్ధులు, సూక్ష్మములగునీ♦తొమ్మిదియును;
నతఁడు పూర్వాహ్ణము♦ధ్యాహ్నపరాహ్ణంబు
లను మూఁడుకాలంబు♦లను దగంగ
ధర్మార్థకామముల్ ♦ తా నాచరించును,
సత్యధర్మపరుండు ♦ నిత్యలక్ష్మి
తే. గల్గువాఁడును, ద్రవ్యసం♦గ్రహ మొనర్చి
దాని సత్పాత్రములకెల్ల ♦ దానమిచ్చు
వాఁడు దేశకాలంబుల♦వైఖరి నెఱుఁ
గంగఁ దగువాఁడు శ్రీరఘు♦కాంతుఁ డమ్మ. ౨౦ 1842

క. జనులకునెల్లఁ బ్రియంబుగ, ననవరతము మాటలాడు♦నా శ్రీరఘుభూ
పుని సవతితల్లి కొడుకుం, డని మొన నోటమియెలేక ♦ యలరుం జుమ్మీ. ౨౧

క. అనురాగంబున సూపం,బునఁ దక్కినసుగుణవార♦మున నాతఁడు రా
మునివంటివాఁడె తల్లీ, జనకసుతా వినుము పురుష♦సత్తములగుచున్. ౨౨

క. అనిహతవిక్రము లగునా,మనుజేంద్రజులిద్ద రెపుడు ♦ మానిని పూన్కిన్
నినుఁజూడ నాతురంపడు,చును భూస్థలినెల్ల వెదకు♦చున్ వగపాలై. ౨౩ 1845

క. తిరుగుచునుండఁగ నొకచో, ధరణీధరనికటమందుఁ ♦ దల్లీ మాతోఁ
బరఁగె సమాగమ మారఘు,వరులకు; నాసోదరులొగి ♦ వసుధ నినుఁ గనన్.

తే. సంచరించుచుఁ బోయి భా♦స్కరతనూజు
వనచరేంద్రుసుగ్రీవుని ♦ వాలియనెడు
నగ్రజుఁడు రాజ్యముననుండి ♦ యవలఁ ద్రోయ
నన్నభయమున మిక్కిలి ♦ యార్తుఁ డగుచు. ౨౫ 1847

క. తరువరగణసంకులమై, పరఁగెడునా *ఋశ్యమూక♦పర్వతభూపాం
తరమున నుండఁగఁ గాంచిరి, తరుణీ! ప్రియదర్శనుం డ♦తం డగుఁ జుమ్మీ.

క. తనయగ్రజుండు రాజ్యం,బుననుండఁగ వలదటంచుఁ ♦ బూనికఁ ద్రోయన్
జనుదెంచుసత్యసంగరు, వనచరపతి మేము గొలుచు♦వారము తల్లీ. ౨౭ 1849

క. తరువాత నారచీరలు, ధరించి వరకార్ముకములఁ ♦ దాలిచి యాభూ
ధరరమ్యభాగమున్ రఘు,వరు లొందిరి; వారిఁ బురుష♦వానవులఁ దగన్. ౨౮

చ. ధనువులు దాల్చి వచ్చినప్ర♦తాపమహోదధులన్ గనుంగొనన్;
వనచరనాథుఁ డంతభయ♦భారవికంపితచిత్తుఁడై యిదే

* పర్వతభూపాంతరమునన్=పర్వతరాజముఖ్యభాగమునందు.

మని తలపోయలేక యవ్వ♦డాగిరిశృంగముమీఁది కొక్కరీ
తి నెగిరె; నంతనాతఁ డటఁ ♦ దేఁకువమాలి వసించి యార్తుఁడై. ౨౮ 1351

క. త్వరగా నన్నే యారఘు,వరుఁ డుండెడుచోటికనిపె; ♦ వానరపతి యు
త్తరువునఁ బురుషశ్రేష్ఠుల, వరరూపసులక్షణములఁ ♦ బరఁగెడువారిన్. ౨౯

క. కననేగి కృతాంజలినై, జననీ! నిలువంగఁబడితి; ♦ సాధుత్వమునం
బెనుపొందువారివిషయం,బును జక్కఁగ నెఱిఁగి ప్రీతిఁ ♦ బూనినవారిన్.

తే. వారినిరువ్వర నావీఁపు♦పై రయమునఁ
గొంక కెక్కించుకొని తీసి♦కొని మదధిపుఁ
డున్నయెడ కేఁగితిని; [1]నున్న♦దున్నయట్లు
వారివృత్తాంతమేను నా♦భానుజునకు. ౩౦ 1354

క. తెలిపితి నంతట వారుభ,యులు చక్కఁగ మాటలాడి ♦ రొగి నంతట వా
రలకుఁ బరస్పరమైత్రియుఁ, గలిగె; హరీశ్వరుఁడు మనుజ♦కాంతుం డంతన్.

తే. ప్రీతిసంపన్నులై సంభ♦వించియున్న
కష్టములఁ దెల్పుకొనుచు నొ♦క్కరు మఱొకరి
నూఱడిలఁ బల్కుకొని యంత ♦ నూఱడిలిరి;
భాస్కరాత్మజుఁ డొక్కట ♦ భార్యకొఱకు. ౩౩ 1356

క. ఘనతేజంబున నొప్పిన, తనయగ్రజుచే నిరస్త♦దర్పుండయి చెం
దినయవమానము తెల్పిన, విని రాఘవుఁ డూఱడించె ♦ విగతభయునిగన్.

క. [2]ఒరులకుఁ గష్టము గల్గెడు, పరుషవృఁబను లెవ్విచేయ ♦ వాంఛింపనియా
పురుషలలామునకున్ రఘు,వరునకుఁ ద్వదదర్శనంబు♦వలనన్ మదికిన్. ౩౪

క. కలిగినదుఃఖములెల్లం, దెలిపెన్ లక్ష్మణుఁడు మా య♦ధిపునకు; విని య
ప్పలుకుల సుగ్రీవుఁడు తన,వలెనే తనమిత్రుఁడైన ♦ వసుధేశునకున్. ౩౫

క. పెనుదుఃఖము గల్గెంగద, యని [3]రాహుగ్రస్తుఁడైన♦యర్కునివలె మో
మునఁ జింతతోఁపనుండెను;, దనుజుఁడునినుఁగొంచుఁబోవు♦తరుణమునందున్.

తే. నీవు నీయంగములయందు ♦ నెలకొని తగు
నాభరణములఁ గొన్నింటి ♦ నవనివైచి
తివిగదా వానినెల్ల న♦ధిపునియాజ్ఞ
హరివరులు తెచ్చి చూపిరి ♦ ధరణిపతికి. ౩౬ 1361

ఉ. అంతియకాని నీవు చని♦నట్టిప్రదేశము చెప్పలేక వా
రంతట నూరకుండి; రవి ♦ యంబరమార్గమునుండి భూమి న

1 నివేదితా చ తత్త్వేన-అనిమూలము. 2 రామస్యాక్లిష్టకర్మణః-అనిమూ. 3 తదానీ న్నిష్ప్ర
భోత్యర్థం గ్రహగ్రస్తఇవాంశుమాన్-అనిమూ.

త్యంతరవంబునం బడఁగ ♦ దధ్వనినిన్ విని నేనెపోయి ము
న్నెంతయు నాస్థలిన్ జెదరి♦యే కనుపట్టఁగఁ దెచ్చినాఁడఁజూ. ౩౯ 1362

క. [1]వానిని సుగ్రీవుఁడు రఘు,సూనునకున్ జూపె; నతఁడు ♦ సురతేజుం డ
వ్వానిం జూడంగఁగుటన్, దానెంతయుఁ బ్రీతిఁగాంచి ♦ తనతోడలపయిన్.

క. ఉనుచుకొని పెక్కుభంగుల, వనితా! పలవించె; వానిఁ ♦ బలుమాఱులుఁ దాఁ
గనుచుం బొగులుచుఁ దాపం, బును బొందుచునుండె; నవ్వి♦భూవరుఁడకొరిన్.

ఆ. [2]కంటఁబడినయంతఁ ♦ గడుశోకవహ్నిని, మండఁజేసె; నంత ♦ మహితచిత్తుఁ
డైనరాముఁ డసుత♦రాత్రిని గుందుచుఁ, జాలనేపు మూర్ఛ ♦ సోలియుండె.

క. అనుజుఁడు నేనును బూనిక, వనచరనాయకుఁడు వివిధ♦వాక్యంబులఁ దే
ర్చిన నెట్టకేల కాతఁడు, తనయెప్పటి తెలివిగలిగి ♦ తా లేచె సతీ. ౪౨ 1366

క. గురుబాహుం డగునారఘు,వరుఁ డనుజునిఁగూడి వానిఁ ♦ బలుమఱుఁగని కీ
శరమణునకుఁ జూపుచు న,త్తరుణమున నె వాని సూర్య♦తనయున కొసఁగెన్.

క. [3]కనఁబడకయె నీవుండుట, ఘనుఁడౌ రాముండు మంట♦గామండెడు న
గ్నిని దాపంబునఁ బొందెడు, ననలగిరీంద్రంబుపగిది ♦ ననవరతంబున్. ౪౪

ఆ. [4]తాపమందుచుండుఁ; ♦ దరుణిరో మహితాత్ముఁ, డైనరాఘవుండు ♦ నీనిమిత్త
మయియె నిద్రలేమి ♦ నధికదుఃఖంబునఁ, జింతచేత మిగులఁ ♦ జిక్కుపడుచు.

క. అనలముచే నగ్నిగృహం, బునుబోలి తపించుచుండు; ♦ భూపతి త్వదద
ర్శనశోకంబునఁ గుందుచుఁ, [5]ఔనుభూకంపమునఁ గదలు♦విపులగిరివలెన్. ౪౬

క. చలియించుచున్నవాఁ; డో, లలనాతిలకంబ నిన్ను ♦ లక్షింపమి మి
క్కిలి రమ్యములౌకానన, ముల, నదులను, నిర్ఝరముల ♦ మొనసి తిరిగియున్.

ఆ ఇంచుకంతమదిని ♦ తృప్తినొందకయున్న
వాఁడు; వినుము పురుష♦వర్యుఁ డతఁడు
పుత్రమిత్రయుతునిఁ ♦ బొలియించి రావణుఁ
బొందఁగలఁడు నిన్నుఁ ♦ బొలఁతి వేగ. ౪౮ 1372

క. వనచరపతియును రాముఁడు, నిను వెదకింపంగ వాలి♦నిం జంపఁ బ్రతి
జ్ఞను జేసికొనిరి; తరుణీ, వినుమవ్వల [6]నాకుమార♦వీరులిరువురున్. ౪౯

క. చని కిష్కింధకు యుద్ధం, బున వనచరనాథువాలిఁ ♦ బొలియించిరి; వై
రిని జంపి రాముఁ డొసరిచె, వనచరభల్లూకతతికి ♦ భానుజుఁ బతిగన్. ౫౦

---

1 తాన్యంకే దర్శనీయాని కృత్వా బహువిధం తవ-అనిమా. 2 ప్రాదీపయన్ దాశరథే స్తాని శోకహుతాశనమ్ - అనిమా. 3 మహాత్మా జ్వలతా నిత్య మగ్నినేవాగ్నిపర్వతః - అనిమా. 4 త్వత్కృతే తమనిద్రాచ శోక శ్చింతాచ రాఘవమ్-అనిమా. 5 మహాత్మా భూమికంపేన మహానివశైలోచ్చయః-అనిమా. 6 తత ప్రాఖ్యాం కుమారాఖ్యామ్-అనిమా.

క. దేవి! రామార్కజులకు, నీవిధమున మైత్రిగలిగె ♦ నే హనుమ యనం
గా [1]వాయుజుఁ డననొప్పుదు, నే వారలదూత నగుచు ♦ నిటవచ్చితిఁ జూ.

ఉ. వారలయాజ్ఞ మౌళినిడి ♦ వచ్చితినంచుఁ దలంపు; మట్టులా
సారసమిత్రసూనుఁడును ♦ శౌర్యముపొంగఁగ రాజ్యమొంది గం
భీరమనస్కుఁడై బలము ♦ విక్రమముం దగనున్నవారలన్
వీరుల వానరేశ్వరుల ♦ వేగమ పిల్చి త్వదర్థ మందఱన్. ౭౩ 1376

క. నలుదెసలకుఁ బంపెను; సుజ్జ్వలతేజుండై నకీశ♦సత్తమునాజ్ఞన్
దలనిడి [2]పెనుగొండలవలెఁ, బొలుపారెడుకపులు చనిరి ♦ భూమి నినుఁ గనన్.

క. [3]సుగ్రీవుని యానతి యత్యుగ్రంబని జంకి నిన్ను ♦ నుర్విని వెదకం
గాఁ గ్రమమున మత్ప్రభృతులు, సుగ్రబలం బూని తిరుగు♦చున్నారు సుమీ.

తే. అందు శ్రీసంయుతుండు మ♦హాబలుఁడును
నైనయవ్వాలిప్రియపుత్త్రుఁ ♦ డంగదుండు
భటగణంబున [4]మూఁడవ♦భాగముఁ గొని
బయలుదేరెను; మేమెల్లఁ ♦ బంతమూని. ౭౬ 1379

క. నినువెదకుచుఁ జని వింధ్యం, బనుపర్వతరాజమందు ♦ నబరునొకబిలం
బునఁ జిక్కి మరలి రా లేక నిలిచి దుఃఖాతురులము♦గా నుండంగన్. ౭౭

క. చనియెను బెక్కుదినంబులు; మనములఁ మాకెల్ల నింత♦మహితంబగుని
ప్పనినిన్ సాధింపంగల, మనునాశయొలేమి, దినము♦లందుఁ గడచుటన్. ౭౮

ఆ. దాన గడవుచనుటఁ ♦ దరలి వెన్కకుఁబోవఁ
గఠినశిక్షచేయుఁ ♦ గపిపతియను
భయమునను గలంగి ♦ ప్రాణముల్ విడువంగ
నిశ్చయించితిమి య♦నింద్యచరిత. ౭౯ 1382

క. వనదుర్గగిరులసెలయేళ్లను వెదకి భవన్నివసతి ♦ లక్షింపఁగలే
కనిలిచి యందే ప్రాణము, లను వదలఁగ నెంచితిమి త♦లంపులు చెదరన్.

సీ. ప్రాయోపవిష్టులై ♦ ప్రాణపరిత్యాగమును నిశ్చయము చేసి♦కొనినకపుల
నందఱఁ గనుఁగొని ♦ యంగదుం డటశోకసాగరమగ్నుఁడై ♦ జనని నీవు
కనఁబడకుండుటఁ ♦ దనతండ్రి వధియింపఁబడుట, మే మివ్విధిఁ♦బ్రాణములను
వదలంగఁ బూనుట ♦ భవ్యచిత్తుండగునాజటాయువు మృతి♦నందియుంటఁ
తే. దలఁచి పలవించె; నధిపు న♦త్తరువుఁ దలఁచి
ప్రాణములయందు నాశను ♦ వదలి చావఁ

---

1 హనూమంతం చ మాం విద్ధి-అనిమూ. వాయుజుఁడను-అనునది ప్రకృతోపయుక్తమని చేర్పఁబడినది. 2 అద్రిరాజప్రతీకాశాః-అనిమూ. 3 సుగ్రీవవచనాతురాః-అనిమూ. సుగ్రీవాజ్ఞాభీతాః-అనివ్యాఖ్య. 4 త్రిభాగబలసంయుతః-అనిమూ. ఇట హనుమ యంగదునివర్ణించుటచే స్వామిభక్తి తేటపడునని యెఱుంగునది.

దలఁచియున్నట్టిమాకార్య ♦ మెలమిఁ దీర్చ
వచ్చినన [1]శౌర్యములరంగఁ ♦ బక్షి యొకఁడు. ౬౩ 1384

క. చనుదెంచె జటాయువునకు, ఘనునకు సోదరుఁడు గృధ్ర ♦ కాంతుండగు నా
తనినామము సంపాతి యు,తనితమ్ముఁడు చంపఁబడుటఁ ♦ దా విని యంతన్.

తే. అమితకోపంబుఁ బొంది యి ♦ ట్లనియె నతఁడు:
చంపె నెవ్వఁడు నాయను ♦ జాతు, నెచటఁ
గూల్చె నీవార్త మీరు నా ♦ కుఁ దగఁ జెప్పు
డలయు; ననవిని యంగదుం ♦ డు లలితాంగి. ౬౪ 1386

తే. నీనిమిత్తముగా జన ♦ స్థానమందు, భయదరూపంబు గలుగురా ♦ వణుఁడు కటిన
పద్ధతిని బూని యాతని ♦ బవరమందుఁ, జంపినది చెప్పె నవ్వార్త ♦ జరగినట్లు.

క. అరుణాత్మజుఁ డతఁడు సహో,దరువధమును వినుచు వగచి ♦ తద్దయు దుఃఖా
తురుఁడయి రావణుగృహమునఁ, దరుణీ నీవుంటఁ జెప్పెఁ ♦ దగువిధ మలరన్.

చ. అతఁడు వచించినట్టిప్రియ ♦ మందఁగఁజాలినవార్త దానిమే
మతిశయభక్తితో వినుచు ♦ హర్షము పొంగఁ బ్రయాణమైతి మా
క్షితి విడనాడి వేగ; నినుఁ ♦ జేరి కనుంగొను వేడ్క పైఁబయిన్
జతనమునం జెలంగఁ బెను ♦ శైలమునుండి ప్రయాణమై సతీ. ౬౫ 1388

తే. సాగరోత్తరతీరంబు ♦ సరగఁ జేరి
రెల్లవానరు; లంతని ♦ న్నెలమిఁ గనఁగఁ
గౌతుకమునొంది సంభ్రము ♦ గట్టుఁ జేరి
దానిఁ గని చింతచేయంగఁ ♦ బూని రొకట. ౬౬ 1390

క. సరిదధిపతిఁ గని చింతిలు, హరిసైన్యముఁ గాంచి తెప్ప ♦ యును పోవఁగ భీ
కరశతయోజనమితనా,గరమును లంఘించినాఁడఁ ♦ గడువడిఁ దల్లీ. ౬౭ 1391

క. దనుజౌఘనిబిడమౌ లం,కను రాత్రిఁ నేను జొరఁగఁ ♦ గల్గితి, దనుజే
శుని జూడఁగంటి దుఃఖం, బునఁ గుందెడునిన్నుఁ గంటిఁ ♦ బూతచరిత్రా. ౬౮

క. [2]ఉన్నది యున్నట్లుగ నీ, సన్నిధి నెఱిఁగించినాఁడ ♦ జననీ, నను శ్రీ
సన్నుతుదూతఁగ నీ విపు, డెన్నుము నాతోడఁ బల్కు ♦ మింక నిజముగన్.

ఆ. నేను రాముఁ డనుప ♦ నీకొఱకిచటికి, వచ్చినాఁడఁ ప్లవగ ♦ వర్యమంత్రి
ననిలసుతుఁడ, [3]మోన ♦ మును బూని వచ్చిన, రాక్షసుఁడనుగాను ♦ రాజవదన.

సీ. తరుణిరోసకలాస్త్ర ♦ ధరులందు మేటియై కాకుత్థ్సులందు వి ♦ ఖ్యాతినంది
యున్ననీపతి రాముఁ ♦ డున్నాఁడు కుశలియై, గురుపూజయందు ద ♦ క్షుఁడయి నర్వ

---

1 శకుని ర్వైశ్యవాన్ మహాన్-అనిమూ. 2 ఏత త్తే సర్వ మాఖ్యాతం యథావృత్త మనిం దితే-అనిమూ. 3 ఈమోనము ప్రకరణవిషయపరిపోషకమాటఁ గ్రొత్తదిగఁ జేర్పఁబడినది రా యుంగందగు.

లక్షణాకరుఁడయి ♦ లక్ష్మణుండును క్షేమమున నున్నవాఁడు;నీ♦పెనిమిటియయి
వీర్యవంతుండయి ♦ వెలయుశ్రీరాముని హితమునుగోరి క♦పీశునాజ్ఞ
తే. నొక్కఁడనె యేనువచ్చితి ♦ నిక్కడకును;
గామరూపి నేనొక్కఁడ♦నై మహీజ
నీవు చన్నట్టిత్రోవను ♦ నేనెఱుంగఁ
దలఁచి తిరుగుచుఁ జేరితి ♦ దక్షిణదిశ. ౭౬ 1395
క. జననీ నాభాగ్యవశం, బున నినుఁగన్గొంటి వగలఁ ♦ బొగులుచుఁ దగు న
వ్వనచరసేనల తాపం,బును దీర్పంగలను గుశల♦మును జెప్పుటచేఁ. ౭౭ 1396
చ. అనుపమమైనభాగ్యమున ♦ నంబుధి దాఁటుట సార్థకంబ య
య్యెను [1]నినుఁజూడఁగల్గితిని ♦ నిందునఁ గల్గెడుభూరికీర్తినిం
గనుటకు నోచినాఁడ; నృప♦కాంతుఁడు భూరిపరాక్రమంబునఁ
దనుజవరేణ్యురావణుని ♦ దప్పక వేగ సమిత్రబాంధవుఁ
ఘనతరశక్తిఁ జంపి నినుఁ ♦ గైకొనఁగాఁ గలవాఁడు తల్లిరో. ౭౮ 1397
చ. [2]అనిలున కాత్మజుండ నని ♦ యంటివి కోఁతివదెట్లులైతి వా
తనికి సుతుండవంచు ననుఁ ♦ దల్లిరొ ప్రశ్నమొనర్తువేమొ భూ
ధ్రనిచయమందు శ్రేష్ఠమయి ♦ రాజిలుచుండును మాల్యవంతమఁ
ఘనగిరి, యందు నుండుఁ గపి♦కాంతుఁడు కేసరినాముఁ డొక్కటఁ. ౭౯
క. వనచరుఁ డతఁ డప్పర్వత, మును విడి గోకర్ణశైల♦మునకుం జనియెఁ;
జనకుఁ డతండే నా కగు, మునివరులయనుజ్ఞ నతఁడు ♦ ముదమున నందుఁ.
ఆ. పుణ్యవంతమగుచుఁ ♦ బొలుచునంబుధితీర
మందు శంబసాద♦నాసురవరుఁ
జంపె; నంజనయను♦సాధ్వి యాతనిపత్ని
యలరుఁ గేసరియును ♦ నందె యుండ. ౮౧ 1400
సీ. ఆతనిపత్నియం ♦ దనిలునివలన నే జనియించితి, [3]స్వకర్మ♦ముననె నాకు
హనుమంతుఁ డనునామ♦మలరె;నీమదినమ్మకముగల్గుటకు రఘు♦కాంతుగుణము
లను వచించినవాఁడ ♦ జనకజా; రాఘవుం డింక వేగమె వచ్చి♦యిచటనుండి
కొనిపోవఁగలఁడు ని;♦న్నని శోకకర్శితయైనసీతకుఁదగి♦[4]నన్ని హేతు
తే. వులను నమ్మికఁ బుట్టింప ♦ లలన యతఁడు
తనకుఁ జెప్పిన గుర్తులె♦ల్లను దగినటు
లుంట నాతని దూతయై ♦ యుండవచ్చు
ననుచు నమ్మెను; జానకి ♦ యంతమదిని. ౮౨ 1401

---

1 త్వద్దర్శనకృతం యశః-అనిమూ. 2 వానరస్య తవపవనాత్మజత్వం కథమ్ - అనివ్యాఖ్య. 3 హనుమా నితి విఖ్యాతో లోకే స్వే నైవ కర్మణా-అనిమూ. 4 ఉపపన్నై రభిజ్ఞానై ర్దూతం త మవగచ్ఛతి-అనిమూ.

[1]క. ఎవ తేనివంతసంబును, గని దానఁ గుటిలపక్ష్మ♦కాంతము లగుచుం
దన రెడునత్తులనుండియె, యనూనహర్షాంబువులను ♦ నల్లనవిడిచెన్. ౧౫
తే. [2]తామ్రశుక్లాయతాక్షిని♦తాంతరుచిర, మగుమహీపుత్రి చెల్వగు♦నట్టిమోము
రాహుని ర్ముక్త తారకా♦రాజుభంగి, వెలసె; నంతట నామె య♦నిలతనూజు.
క. వనచరుఁ డేయగు మాయం, గొని రాలేదనుచుఁ దలఁచెఁ♦గోరి యతఁడు నా
మెను బ్రియదర్శనఁ గని యి,ట్లనియె; నచటివార్త లేను ♦ నన్నియు నీకున్.
ఆ. తెలిపినాఁడ నూఱ♦డిలు మింకజానకీ!, యిప్పుడేమొనర్తు ♦ నేను దావ
కేష్టమెట్టులున్న ♦ దిపుడె యానతియిమ్ము, మరలిపోవువాఁడ ♦ మహీపుకడకు.
చ. మునివరులాజ్ఞ చేయఁ గపి♦ముఖ్యుఁడు కేసరిశంబసాదనుం
డనుసురవైరి యుద్ధమున ♦ నంతము నొందఁగఁ జేయ దాననే
యనిలుఁడు మెచ్చి యాతనికి ♦ నాత్మజుగా నను నిచ్చెఁ గాన నా
తనికృప నేను గల్గితిని ♦ [3]దత్సమశౌర్యుఁడ వానరుండఁజూ. ౧౯ 1406

ముప్పదియెనవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

హనుమంతుఁడు సీతకు రామాంగుళీయకము నిచ్చుట.

చ. అనివచియించి గొప్పది య♦హార్యమునై తగువిక్రమంబు నొం
దినయనిలాత్మజుండు ధర♦ణీప్రియపుత్రికి నమ్మకంబుగ
ల్గను మరలన్ వచించె నిటు ♦ కమ్రతరస్వన మొప్పుచుండఁగా
వినయము మీఱ; నోజనని ♦ వీరుఁడ వానరుఁడన్ గృతార్థుఁడన్. ౧౪ 1407
ఆ. బుద్ధిమంతుఁ డగుచుఁ ♦ బొలుచు రాముని దూత
దేవి! చూడు మిదిగొ ♦ [4]దివ్యరామ
నామముద్రితంబు ♦ క్షేమవార్తను దెల్పు
నంగుళీయకము మ♦హార్హ్యతమము. ౨ 1408
తే. అమ్మహాత్ముఁడు రాఘవుఁ ♦ డాత్మ నీకుఁ
బ్రత్యయము గల్గుటకు నిచ్చెఁ ♦ బరమహర్ష
మలరఁ దెచ్చితి [5]నీవూఱ♦డిలుము శుభము
గలుగుఁగావుత నీకు దుః♦ఖంబు లడఁగె. ౩ 1409

---

1 నేత్రాభ్యాం వక్రపక్ష్మాభ్యాం ముమోచానందజం జలమ్-అనిమూలము. 2 తామ్రశుక్లాయతేక్షణమ్-అనిమూలము. 3 ప్రభావత స్తత్ప్రతిమ శ్చ వానరః-అనిమూలము. 4 రామనామాంకితం చేదం పశ్య దేవ్యంగుళీయకమ్-అనిమూలము. రామనామాంకిత మనఁగా రామనామముచేత ముద్రితమనియే యర్థము. రామాయణకాలము ప్రాఁతదే తేదని దుర్వ్యాఖ్యకులు ... సమము కావచ్చుఁగదా. 5 సమాశ్వసిహి భద్రం తే క్షీణదుఃఖఫలా హ్యసి-అనిమూలము.

సీ. [1] ప్రియబంధువునుజూచి ♦ ప్రీతినొంది గ్రహించునట్లుగా గ్రహియించి ♦ యంగుళీయ
కము పైని జేర్చిన ♦ కనుల మరల్పఁగాఁ జాలక చూచుచు ♦ శ్వసనతనయుఁ
గపటవేషముఁ బూని ♦ కడుఁదావునకు వచ్చినట్టి రావణునిగ ♦ నాత్మ శంక
నంది యిప్పుడు తన ♦ సుందరుదూతగా నిశ్చితచిత్తయై ♦ నెగడుచున్న
యాసీత యొకసమ ♦ యంబునఁ బ్రణయకోపము గల్గి ప్రియునితోఁ ♦ బలుకు లేని
లేనియట్టులు బింక ♦ మూనియుండఁగ రామహస్తాంగుళీయక ♦ మవనిజాతి
పడిన నానెపమునఁ ♦ బ్రాణేశ, యంగుళీయక మిలఁబడెననె ♦ నంతఁ గోప
మంతరింపఁగఁ బూర్వ ♦ మట్లుగాఁ బ్రణయంబు గల్గె నట్టిదియగు ♦ కరవిభూష
ఆ. ణము గ్రహించి ప్రాణ ♦ నాయకురీతిని, గనుచు మించుచున్న ♦ గాఢహర్ష
మొందె; సంతసంబు ♦ నొందుటఁదా ప్రఫుల్లాయతేక్షణమగు ♦ నామె మోము.

తే. [2] రాహునిర్ముక్తతారకా ♦ రాజురీతి
నపుడు భాసిల్లె; నాబాల ♦ యంతభర్త
వార్త విన్నందులకుఁ దమి ♦ వఱల మేను
పులకరింపఁగ సిగ్గును ♦ బొంది యపుడు. ౫౪ 1411

క. పరితుష్టయగుచు నవ్వన,చరవర్యునిఁ బొగడఁజొచ్చె; ♦ శ్వసనతనూజా
సురవైరిపదము దీని నొ,కరుఁడవె కని చొచ్చినావు ♦ గావున నిలలోన్. ౬౪

క. నీవె సమర్థుఁడవనినన్, నీవే ప్రాజ్ఞుండ వనిన ♦ నిర్భరశౌర్య
ప్రావీణ్యము గలవాఁడవు, నీవే నినుఁబోలువాని ♦ నేఁ గనఁజాలన్. ౭ 1413

క. ఘోరగ్రాహాలయమై, యారయ శతయోజనాయ ♦ తాకృతితో నొ
ప్పారెడునీసాగరమును, ధీరతఁగోష్పదము భంగిఁ ♦ దీవ్రత్వరతోన్. ౭౪ 1414

తే. [3] దాఁటితివిగాదె నీశౌర్య ♦ ధైర్యములను
బొగడఁజాలను దానవ ♦ పుంగవుఁడగు
ఘోరరావణువలన నీ ♦ కున్ భయంబు
తొట్రుపాటును గల్గవు ♦ ధ్రువము సుమ్ము. ౮౪ 1415

క. కనుకనె సామాన్యుండగు, వనచరుఁడవు నీవుగావు ♦ బలశాలివి ని
న్ననుగాంచినఁ గపిమాత్రుఁడ,వని నాకుం దోఁపకున్న ♦ యది చిత్తమునన్. ౯

చ. వనచరవర్య! సాధుమతి ♦ వైభవయుక్తుఁడు రామచంద్రుఁడే
యనుపఁగవచ్చినాఁడ వటు ♦ లౌటను నన్గని మాటలాడ నీ

---

1 వ్యాఖ్యయందలి యభిప్రాయ మీపద్యమునఁ జేర్పఁబడినదని యెఱుంగందగు. ఇందుదహరించినగాథయు వ్యాఖ్యానోదాహృతమే. ఈయభిప్రాయమే తెనుఁగునఁ జెప్పకున్న నీఘట్టమున స్వారస్యమే లేకపోవునటయుఁ బండితులకు సుగమమే. 2 తత స్సా హ్రీమతీ బాలా భర్తృసందేశహర్షితా-అనిమూలము, 3 యస్య తే నాస్తి సంత్రాసో రావణా న్నాపి సంభ్రమః-అనిమూలము.

కు నలరెన స్వభావము, త♦గుల్ బలుకంగను, నెట్టివారికై
నను నెదిరింపరానిరఘు♦నాథుఁడు ప్రాజ్ఞతముండు గావునన్. ౧౦½ 1417

తే. ఎవనినింగాని తానుగా♦నే బహువిధ
ములఁ బరీక్ష నొనర్పక ♦ యెలమిఁ బనుపఁ
డఁట, విశేషించి నాయొద్ద♦కనుపఁ డతఁడు;
కానసామాన్యుఁడవు నీవు ♦ గావు తలఁప. ౧౧ 1418

చ. అతిశయధర్మచిత్తుఁడు ని♦తాంతము నూనృతవాది రాఘవుం
డతులితతేజుఁడై వెలయు♦నట్టిసుమిత్రకుమారుఁడున్ మహో
న్నతమగునాయదృష్టమున ♦ నాకులకీర్తిని క్షేమమొప్ప నా
క్షితిఁ దగియున్నవారు; పరి♦కింపఁగ నోప్లవగర్షభా, తగన్. ౧౨ 1419

[1]సీ. కాకుత్స్థకులుఁడు రా♦ఘవుఁడు క్షేమంబుగనున్నచో ననురేంద్రుఁ♦డాకటతనదు
పత్నిని గొనిపోవ ♦ బహుళకోపంబునఁ బ్రళయకాలానలు♦పగిది మండి
పడుచుఁ దాఁ జెలరేఁగి ♦ వార్ధిమేఖలయగుధరణీతలంబెల్లఁ ♦ దగువిధమున
దహియించి యుండునే♦దహియింపఁ డేలొకో; శక్తిసంపన్నులా♦నవాజు లిప్డు
తే. రమరులకునైన నవిజేయు♦లగుదురైన
నాదుదుఃఖంబునకును నం♦త మన లేదొ
యేమొ కావున నే వార ♦ లిద్ధశక్తిఁ
జూపకున్నార లీదుష్ట♦సురరిపుపయి. ౧౪ 1420

క. ననుఁ దలఁచుకొనుచు దుఃఖం,బునఁ దాఁ గృశియింపఁడుగద♦పొగిలెడునన్నున్
మనమునఁ దలంచి తాపం,బును బొందఁడుగద నితాంత♦మును గపితిలకా.

క. పురుషోత్తముఁడా శ్రీరఘు,వరుఁ డార్తిం గనక చేయ♦వలసినరీతిన్
దరుణిం బొందఁగఁ దానై, జరపందగుకార్యములను ♦ జరపెడుఁ గాదే. ౧౫

క. ఆనరపతిసూనుఁడు మది, దీనత గనకాతురపడి ♦ తెలివిని నియమం
తైనను దప్పక యూరక, తానుండక [2]పురుషకృత్య♦తతి ననిశంబున్. ౧౬

తే. చేయుచున్నాఁడుగద; కార్య♦సిద్ధిఁగోరి
యాపరంతపుఁ డాత్మమి♦త్రాళియందు
సామదానము లనఁబడు♦సరసములగు
నట్టియాయుపాయంబుల ♦ నాశ్రయించి. ౧౬½ 1424

సీ. మంచిమనస్సున ♦ గాంచి ప్రయోగించుచుండునుగద తన♦యుగ్రవైరు
లను జయింపంగోరి ♦ లలి దానభేదదండోపాయములను బ్ర♦యోగవిధిని

---

1 ఈపద్యమున వ్యాఖ్యావిశేషార్థము చెప్పఁబడినది. కుశలీ యది కాకుత్స్థః-అనునది దీనికి మూలము 2 కచ్చిత్పురుషకార్యాణి-అనిమూలము.

నుపయోగపఱచుచు ♦ నుండునుగద; సుహృజ్జనులకు నుపకార♦మును దగినటు
లొనరించుఁగద, వారి♦నుండి తానేదైన నుపకారమును బొందు♦చుండునుగద;

తే. సాధుమతులైనమిత్రుల ♦ సరస నునుచు
కొనుచునుండునుగద వారి♦తెనిని ముందు
నిడుకొనుచు నుందురేగద ♦ పుడమిజేని
తనయుఁ డాతఁడు సతతంబు ♦ మనమునందు. ౧౯ 1425

క. సురలను వేఁడునుగద తత్కరుణను దాఁ గోరి, పురుష♦కారంబును జే
యురతిని బొందుచు దైవముఁ, గరుణింపఁగఁ గోరుచుండుఁ♦గాదె వనచరా.

క. తనువిడిచి దూరదేశంబున నే నుండుటను మైత్రి ♦ పోకున్నదిగా
మనుజేంద్రున కతనికి నో, వనచర! నాదుఃఖములను ♦ వారించుఁగదా. ౨౦

క. [1]అనిశము సుఖానుభవమునకు నర్హుఁడగుఁ గష్టతతుల♦కుం దగ కుండున్
మనుజేంద్రసుతుఁడు దుఃఖంబును నిప్పుడు గాంచికార్శ్య♦మునుబొందఁడుగా.

తే. రామలక్ష్మణజననుల♦క్షేమవార్త
లల్లి భరతునికుశలంబు ♦ నప్పుడపుడు
వినఁగఁబడుచుండుఁగద; [2]నాదు♦విషయముననె
తాను వగచుట మానార్హుఁ♦డౌనుగాదె. ౨౨ 1429

క. ననుమఱచి వేఱుకార్యంబును జేయఁగఁ దనమనసునఁ ♦ బూనఁడుగాదే
నను నీకష్టమునుండి ప్రవనజా! కడతేర్చుఁగాదె ♦ వరుసం జెపుమా. ౨౩

క. [3]భరతుండు భ్రాతృవత్సలుఁ, డరయంగా నాకుఁగా భ♦యంకరరీతిం
బరఁగెడునక్షౌహిణిసేన రయంబున మంత్రిరక్ష♦ణంబున నిటకున్. ౨౪ 1431

తే. పనువునాయేమి? వానర♦పతి సిరిఁదగు
నట్టిసుగ్రీవుఁడును వీరు♦లగుచు [4]దంత
నఖగణాయుధులైనవా♦నరులఁగూడి
వచ్చుఁగద నానిమిత్తమై ♦ యిచ్చటికిని. ౨౫ 1432

క. శూరుఁడు శస్త్రాస్త్రవిదుండై రాముని కాసుమిత్ర ♦ కానందంబున్
గూరుచు లక్ష్మణుఁ డిచటికిఁ, దా రయమున వచ్చి బాణ♦తతుల నసురులన్.

క. [5]అనిమొనఁ జెండాడునుగద; యనలునివలె మండుచున్ భ♦యంకరమున్నై
తనరెడునస్త్రమున సుహృజ్జనయుతుఁ డౌరావణుండు ♦ సంగరసీమన్. ౨౬

---

1 సుఖానా ముచితో నిత్య మసుఖానా మనౌచితః-అనిమూలము. 2 మన్నిమిత్తేనమానార్హః కచ్చి చ్ఛోకేన రాఘవః-అనిమూ. మన్నిమిత్తేన శోకేన రాఘవో మానార్హః-అని యన్వయము. 3. ధ్వజినీం మంత్రిభి ర్గుప్తాం ప్రేషయిష్యతి మత్కృతే-అనిమూ. 4 దంతనఖాయుధైః-అనిమూ. 5 రావణం ససుహృజ్జనమ్-అనిమూ.

తే. అల్పకాలంబుననె యిఁక ♦ నంతమొందఁ
గాంచఁగలనుగదా; తప్త♦కనకవర్ణ
మగుచు నంబుజపరిమళ♦మగుచు నలరు
రామునెమ్మోము నాదువి♦రహమువలన. ౩౭౫ 1485

సీ. విన్ననై వగచేత ♦ విహ్వలంబయి జలక్షయమున సూర్యుని♦కాంతిఁ గంది
నట్టిసరోజాత ♦ మట్లుగా వాడక యున్నదిగద; యెవ్వఁ ♦ డుత్తరనిజ
ధర్మము గావఁగాఁ ♦ దనరాజ్యమును వీడునప్పుడు చింతయు ♦ నడవిఁ దిరుగు
నప్పుడు భయము, నే♦నడవిఁ గాల్నడకతోఁజనుదెంచుతఱిశోక♦మును గనండో
తే. యట్టిరాముఁడు నావిర♦హమున మదిని
గలుగుధైర్యంబు విడువఁడు♦గాదె; పవన
తనయ! రాముని విడిచియుఁ ♦ దనువున నసు
వులను ధరియించితి నని నన్ ♦బలుకకు; విను. ౩౭౬ 1436

సీసమాలిక:—

*తల్లిదండ్రులు మఱి♦తక్కినబంధువు లెవరైన మజ్జీవి♦తేశుఁడైన
యారామునకు మైత్రి♦యందు నాకంటెను నధికుండు సముఁడును♦సరయు లేరు
గాన రాముఁడు చాలఁ♦గష్టము లంది నా కడకువచ్చినమున్నె♦విడుతు నేని చుఁ
ప్రాణముల్,ననుఁగాంచి♦రాముఁడునశియించుఁ గాననాతనిఁబాయఁ♦గలిగె నను
బ్రాణముల్ విడువంగ♦రాదుగదా, ప్రియుఁ డిటుఁగుందు నన్ను న♦హీనశౌర్య
మలరఁ జేకొని పోవు♦నన్నవార్తను వినునంతదాఁకను మృతి♦నందకుండఁ
గోరుచున్నాను శ♦రీర మాతనిదాట దానిని విడుచుస్వ♦తంత్ర మిపుడు
నాకెట్లుగలదు? గా♦న నతఁడు వచ్చునంతదనుక దీనిని ♦ దాల్చియుండ

---

* నచాస్యమాతా నపితాచ నాన్య స్స్నేహా ద్విశిష్టోస్తి మయాసమోవా, తావ త్త్వహం దూత జిజీవిషేయం యావత్ప్రవృత్తిం శృణు యాం ప్రియస్య. ఇతీవ దేవీవచనం మహార్థం తం వానరేంద్రం మధురార్థ ముక్త్వా, శ్రోతుం పున స్తస్య వచోభిరామం రామార్థయుక్తం విరరామ రామా-అనియూ, సీత హనుమంతునకుఁ దనవిషయమునఁ గలుగఁబోవుశంకలఁ దానేయూహించి సమాధానము చెప్పుచున్నది. అని వ్యాఖ్యాతలు వ్రాసిరి. దీనికి దృష్టాంతముగా రెండవశ్లోకమున "దేవీవచనం మహార్థమ్" అని వాల్మీకి వ్రాయుటయే యని వ్యాఖ్యాతలయభిప్రాయము. వ్యాఖ్యాతల యభిప్రాయ మంగీకారముకానిచో నీలాటిశ్లోకముల కర్థము నిరర్థకమౌను. భాష్యకర్తలకు గౌరవ మిందుమూలముననే కలిగినది. వారిభావములే గ్రాహ్యములు. వాల్మీకిభావము ఇదమిత్థమని చెప్పఁగల వారు వ్యాఖ్యాతలేగాని పామరులుగారు. కాన వ్యాఖ్యాతలయభిప్రాయము వాల్మీకియభిప్రాయము కాకపోవచ్చు ననువాదము దుర్వాదము. వాల్మీకియభిప్రాయ మిదియే యని చెప్పినవారు వాల్మీకు లగుదురా. కాన మహావీరులగువ్యాఖ్యాతకర్తలభావమే గ్రహింపఁదగునవియు నప్పుడే రామాయణార్థము తెలిసికొనఁగలమనియు నెఱుంగఁదగు. ఈసీసమాలికయం దాయర్థము సార్థకమౌనట్లుగ నున్నది.

వలయు, నుండనియెడ ♦ వదలుఁ బ్రాణంబుల రఘువీరవర్యుఁ డో ♦ రామదూత;
యని యిట్టులెవ్వరి ♦ కైనను దెలియంగ ననువుగాకయుఁ రహ ♦ స్యార్థయుక్త
మునునయి మధురార్థ ♦ మునగు పల్కును రాఘవునిగూర్చిహనుమను ♦ బోలునంత
వాఁడు మఱొక్కఁడు ♦ లేఁడు శ్రీరామునిభక్తులం దల్లాట ♦ వానితోడఁ
బల్కు మనోహర ♦ వనచరవాక్యంబు రామప్రయోజనా ♦ ర్థమును వినఁగఁ
దమిఁగోరి యారామ ♦ తానూరకుండె; భయంకరవిక్రముం ♦ డైనహనుమ
యామెపల్కులు విని ♦ యాకృతి శిరమున నంజలి ఘటియించి ♦ యనియె నిట్లు;
పద్మాయతాక్షి! నీ ♦ ప్రాణేశుఁ డిచ్చట నీవున్నవార్తయే ♦ యెఱుఁగఁడట్టు

తే. లెఱిఁగియుండినఁ బద్మాయ ♦ తేక్షణములఁ
దనరు నీవంటిపత్నిని ♦ దాను వదలి
యుండఁగలఁడే, యనుహ్లాద ♦ నొద్దనున్న
శచి నెఱుంగమిఁ గొనిపోని ♦ శక్రురీతి. ౩౧ 1437

క. కొనిపోవకున్నవాఁడే, యనితలఁపు మెఱింగినతఱి ♦ నమరేంద్రుం డా
మెను గొనిపోయినగతి నిను, వనితా! నావలన నీదు ♦ వార్త నెఱిఁగినఁ. ౩౨

క. వనచరులు నెలుఁగుబంట్లును, దనవెంటఁ జెలంగిరాఁగఁ ♦ దర్వఁగా రాముం
డునువచ్చు నతనిసైన్యము, తనరారును జలధిపోల్కిఁ ♦ దరుణీమణిరో. ౩౩

ఆ. [1]కలఁచిపుచ్చరాని ♦ జలధిని రాముండు
బాణములను గట్టి ♦ వచ్చి యీ న
గరము శాంతదనుజ ♦ గణముగ నొనరింపఁ
గలఁడు; త్రోవనడుమ ♦ జలజనయన. ౩౪ 1440

క. విను మృత్యువేని త్రిదశులు, దనుజౌఘుంబేని మిగుల ♦ దర్పంబున వ
చ్చినిలిచి యుద్ధము చేసిన, ఘనబాణంబులను వారి ♦ గంపడఁగించుఁ. ౩౫

క. నినుఁ గననిదుఃఖమునఁ దా, మునుఁగుచు రాఘవుఁడు సింహ ♦ మునఁబీడితమా
ఘనహస్తిఁబోలి సుఖముం, గనకున్నాఁ డార్య! సొగసుఁ ♦ గన్నులలరఁగఁ.

సీ. [2]అందమై బింబోష్ఠ ♦ మై చారుకుండలమండితంబయి చంద్ర ♦ మండలంబు
ప్రాక్కున నుదయించు ♦ పగిది మనోజ్ఞమై తనరారు రాము మో ♦ మును నిజముగఁ
గనుఁగొనఁగలవు నీ ♦ వని మేరుమందరదర్దురమలయవిం ♦ ధ్యముల సాక్షి
గాఁగ నందుండెడు ♦ కందమూలఫలంబులెల్ల సాక్షిగ నని ♦ తల్లి నేను

తే. శపథ మొనరించుచున్నాను; ♦ జనకతనయ
త్వరగ [3]నాకపృష్ఠంబునఁ ♦ దనరునింద్రు

---

1 పురీం లంకాం కాకుత్స్థ శ్శాంతరాక్షసామ్-అనిమూలము. 2 మలయేన చ వింధ్యేన మేరుణా మందరేణచ, దర్దురేణ చ తే దేవి శపే మూలఫలేన చ-అనిమూలము. 3 నాగపృష్ఠమని యొకపాఠము గలదు.

భంగిఁ బ్రస్రవణాద్రిపైఁ ♦ బరిఢవిల్లు
రాముఁ జూడంగఁగలవు వి♦రాజితాస్య. ౪౦ 1443

చ నిను విడనాడి దుఃఖమున ♦ నీపతి మాంసముఁ గైకొనండు, తీ
యనిమధు వానఁ బూనఁడు ది♦నాంతమునం దొకమాఱు సుందరీ
వనమున నున్న *యోగులకు♦భక్ష్యములంచును శాస్త్రమందుఁ జె
ప్పినవనవస్తువుల్ గొనును ♦ బ్రీతిఁగ దేహము నిల్ప రాముఁడుల్. ౪౧ 1444

తే. అడవిఁ బాఱఁగలదోమల ♦ నల్లెపురుగు
లను సరీసృపములఁగాని ♦ తనమనమ్ము
త్వద్గతంబయియుంట న♦వ్వలికిఁ బోవు
నట్టియత్నంబుచేయఁ డ♦య్యవనివిభుఁడు. ౪౨ 1445

క. నినుఁబాసి కామవశమునఁ, దనమనము దగంగ నిన్నె ♦ ధ్యానించుచుఁ జిం
తనుబొందియుండు నిత్యము, వనితరో నినుఁదప్ప వేఱు♦వాంఛఁ గనఁడునూ.

చ. పురుషలలాముఁ డైనరఘు♦పుంగవుఁ డెప్పుడు నిద్రపోఁడు సుం
దరి, భవదీయదుఃఖమునఁ ♦ దా నొకయించుక నిద్రపోయినన్
ద్వరపడి సీతయంచును ని♦తాంతమనోహరవాక్కుఁ బల్కుచున్
గరము వగం గృశత్వమును ♦ గాంచుచు మేల్కొనుఁ జుమ్ము నిత్యమున్. ౪౪

క. ఫలములఁ బుష్పంబుల మిక్కిలియింపగుదేనిఁగాని ♦ క్షితిపతి గనెనే
లలితాంగి నినుఁ దలంచుచుఁ, బలుభంగుల హా ప్రియ యని♦పలుకుచునగలన్.

తే. వేఁడినిట్టూర్పుగములను ♦ విడుచుచుండు;
జనకునాజ్ఞ దృఢవ్రత♦మునఁ జెలంగు
నమ్మహాత్ముఁడు నినుఁగూర్చి ♦ యార్తుఁడగుచు
జనకజా యనిపేర్కొను♦సతత మతివ. ౪౬ 1449

క. నినుఁ బడయుటకే యత్నం, బును జేయుచునుండుఁ దాప♦మునుబొందుచునుం
డును జుమ్మన; నాజనకజ, తనపతివిషయమునఁ గల్గు♦తద్దుఃఖంబున్. ౪౭

చ. హనుమ వచించువాక్యముల ♦ నప్పుడు తా విడనాడి, ప్రాణకాం
తునిమదిఁ గల్గుభూరితర♦దుఃఖముతో సరియైన దుఃఖముం
గనుచు శరన్ముఖంబునను ♦ గమ్రనిశాపతి మేఘమింత గ
ప్పిన నినుమంత గన్పడుచు ♦ వెల్వెలఁబాఱఁగనుండురాత్రి రీ
తిని వనితాశిరోమణియుఁ ♦ దేజము దూలఁగనుండె మోమునన్. ౪౮ 1451

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

* సువిహితం భుంక్తే-అనిహాలము. సువిహితం వానప్రస్థయోగ్యత్వేన విహితమ్ - అని వ్యాఖ్య.

32 - వ సర్గము.

-ఀఀ సీత హనుమతోఁ దనకున్నగడువు చెప్పుట. ఀఀ-

ఆ. పూర్ణచంద్రవదన ♦ పూఁబోడి యంత నా,హనుమవాక్యములను ♦ నాలకించి
తా వచించె నిట్లు ? ♦ధర్మార్థసహితవా,క్యముల నతనితోడ ♦ నాదరమున. ౧

చ. [1]మనమున నిన్నె నెంచురఘు♦మండనుఁ డ ్ప్రియవాక్యముల్ సదా
ఘనతరశోకమొందుఁ బ్రియ♦కాంతను నిన్నుగుఱించి యన్నచిం
తను గలిగించువాక్యమును ♦ దప్పకచెప్పితి వట్లుకాన నా
కు నమృతమట్లుగా విషము ♦ గూర్చినయట్లుగ నున్న వీనుడుల్. ౨ 1453

సీ. [2]జీవి తేశునివిడి ♦ చేరినదిచ్చుట నాబుద్ధిచేఁగాదు ♦ వయగుణాఢ్య
సంపూర్ణమైనయై♦శ్వర్యము వచ్చినతఱిఁగాని, యత్యంత♦దారుణమగు
నాపదవచ్చిన♦యప్పుడుఁగాని యెవ్వఁడును స్వతంత్రుఁ డె♦వ్వరునఁగాఁడు
దైవము వానిని ♦ ద్రాటిచే బంధించిన ట్లీడ్చుకొనిపోవు ♦ నరయ ధ్రువము;
తే. దానివారింపఁ బ్రాణుల♦తరముగాదు
రామసౌమిత్రు, లేను ను♦న్నాము చూడు
మిట్లుమోహితులమయి, క♦పీంద్ర ! నొక
జలధివిఱుగంగ నీదుచుఁ ♦ బలువిధముల. ౪ 1454

క. అలజడిఁబడియెడుమనుజుని, వలె నీదుఃఖాబ్ధియందుఁ ♦ బడి తడఁబడుభూ
పలలాముఁ డెట్టులెవుడ,వ్వలిగట్టును జేరఁగలఁడొ ♦ వారకచెవుమా. ౫ 1455

క. దనుజులనెల్లరఁ జంపుచు, దనుజేంద్రునిజంపి నగర♦తల్లజమును దీ
నినిగలఁచి రాఘవుఁడు నను, గనఁగలఁ డెత్తఱిని బ్లవగ♦కాంత! పలుకుమా.

ఆ. అబ్దపరిమితంబె ♦ యైనయీసమయము, దాఁటకుండ వేగ ♦ తరలి యిటకు
రావలయు ననుచును ♦ రామునకుం జెప్పు, మంతవఱకె నాకు ♦ నాయువుగద.
తే. క్రూరుఁడౌ రావణుండు నా♦కు నిడినట్టి
యబ్దమితమైనసమయంబు♦నందుఁ బదియ
వదగుమాసము కావచ్చెఁ ♦ గద ద్విమాస
ములెగదా మిగిలినవని ♦ పలుకు మచట. ౮ 1458

[3]చ. విను మనురేంద్రుతమ్ముఁడు వి♦భీషణుఁ డన్యమానీయమూర్తి రా
మునకు నను్ సమర్పణము ♦ ముందుగఁ జేయుట యుక్తమంచుఁ జె
ప్పెను శ్రమమొందియత్నమును ♦ బ్రీతినొనర్చెను గాని దాన నా
దనుజానిచిత్తమింతయును ♦ దత్పథముల్ విడనాడదయ్యెఁజూ. ౯ 1459

---

1 అమృతం విషసంస్పృష్టమ్-అనిమూలము. 2 రజ్జ్వేవ పురుషం బధ్వా కృతాంతఃపరికర్షతి-అనిమూలము. కృతాంతః, దైవమ్-అనివ్యాఖ్య. 3 విభీషణేన చ భ్రాత్రా మమనిర్యాతనం ప్రతి, అనునీతః ప్రయత్నేన నచ తత్కురుతే మతిం-అనిమూలము.

క. నను మరల రామునకు నీ, యనురావణుఁ డొప్పఁ డెట్టులైనను గాలం
బున కతఁడు చిక్కినాఁ డా,తనిమృత్యువు యుద్ధమునకుఁ దాఁ గొనిపోవన్.
తే. వెదకుచున్నదిసుమ్ము; విభీషణునకుఁ, బెద్దకూఁతురు నల యను వెలఁదితనదు
తల్లిపంపఁగ వచ్చి నాయుల్లమునలఁ, జెప్పె నీవార్తనుం దెలిసెను గపివర.
సీ. ప్రాణేశుఁ డారఘుపతి నన్ను శీఘ్రము పొందఁగాఁగలఁడ దేనందియంబు
గలుగదు దీని కెట్టు లనఁగ నాయాత్మ నిర్మలంబుగఁ దగి నెగడుచున్న
దారాఘవునియందు నలరుఁ బెక్కుగుణంబు, లుత్సాహవత్త్వంబు లుగ్రపౌరు
షము మఱి నానృశంస్యము, కృతజ్ఞతయును, శక్తిప్రభావముల్ సతతమతని
ఆ. యందు నలరుచుండు; నా జనస్థానంబు
నందు లక్ష్మణునిసహాయమైనఁ
గొనక యొకఁడె చంపె దనుజులఁ బదునాల్గు
వేల నతనితోడఁ బృథివి నెవఁడు. ౧౮ 1462
క. నిలువంగఁగలఁడు పగఁగొని;, చలియింపం డెట్టికష్టసంతతులకు నా
యలఘుఁడు శత్రుప్రభావం, బులు శచికిం దెలిసియుండుపౌలికి నాకున్. ౧౯
తే. తెలిసియున్నవి శ్రీరాముదివ్యమహిమ
ములు; మహాశూరుఁడా రామమూర్తియనెడు
భానుఁడు శరాళికరములఁ బఱపి వైరి
దనుజజలము శోషిలఁ జేయఁగను గలండు. ౧౬ 1464
క. ఈరీతిఁ బలువిధంబుల, నారాముని గూర్చి పలికి యతిశోకమహా
భారమునఁ గుంది నేత్రాం, భోరుహములనిండ నశ్రువులు గ్రమ్మఁగొనన్. ౧౭
తే. కలఁగునాసీతఁ గని కపి పలికె నిట్లు;, నావలన నీదువార్త విన్న వలరాముఁ
డఖిలభల్లూకవానరేంద్రాళి నలుపు, సైన్యమును గొని వేగ రాఁజాలుఁజుమ్ము.
*చ. నిరుపమవక్త్రపద్మమున నిర్మలశీలమునం జెలంగునో
ధరణిజ! యింతయేల? యిపుడె తావకదుఃఖముఁ బాపువాఁడ వి
త్తరుణమునందె వీఁపుపయిఁ దప్పక యెక్కుము; నిన్నునట్టి పా
గరముఁ దరింపఁజేసెదను గాంతునిచెంగటఁ జేర్తుఁ జాదురిం. ౧౯ 1467
క. ననుఁ గొంచుఁబోవుశక్తి యి,తనికినిగలదే యటంచుఁ దలఁపకు మీలం
కను రావణుతో వీఁపునఁ, గొనిపోవంగలను నమ్ము శోణితమాలా. ౨౦ 1468
ఆ. అగ్నివేల్వఁబడినయాహవిస్సును దేవ, పతిఁగొనంగునట్లు ప్రస్రవణము
నందునున్నయమ్మహాత్మునకుఁ నిన్ను, నొసఁగువాఁడ నమ్ము ముత్పలాక్షి.
క. అనుజునితోఁ గూడినరా,ముని దైత్యులఁ జంపుయత్నమునఁ దగుశ్రీవా
ఘునిరీతి నున్నవానిని, గనఁగల వి త్తరుణమందె కమలదళాక్షి. ౨౨ 1470

* అస్మాద్దుఃఖా దుపారోహ మమపృష్ఠ మనింది తేఽఙ్గనా.

క. [1]నినుఁజూడఁ బ్రయత్నంబుల, నొనరుచు చాశ్రమమునందు♦నున్నబలయుతుఁ
ఘననాకపృష్ఠగతుఁడై,న నముచిసూదనసముం గ♦నంగల విపుడే. ౨౩ 1471

క. దేవీ! యోకల్యాణీ, నావీఁపున నెక్కు మేల♦నను శంకింపక
వేవేయెక్కు ముపేక్షను, గావింపకు రోహిణి శశిఁ♦గని కూడుగతిన్. ౨౪

[2]క. నీనాథుఁ జేరఁగోరుము;, వే నావీఁపెక్కి యభ్ర♦వీథిన్ శశితోఁ
భానునితోఁ బలికెడుగతి, నోనారీమణిరో కడలి♦నుడువీథిఁ ద్వరన్. ౨౫

క. తరియింపు; మిచటనుండియె, తరుణీమణి నిన్నుఁగొనుచుఁ♦దరలఁగ దనుజో
త్కరము ననుఁ బట్టుకొన భీ, కరగతిఁ జనుదెంచు ననుచుఁ♦గలఁతఁ గనకుమా. ౨౬

క. వినువీథిఁ బఱచునాతోఁ, జను దేరఁగ లంక నున్న♦చతురుం డెవఁడై
ననుజాలఁడు; వైదేహీ, నినుఁగన నెటువచ్చినానొ♦నినుఁగొని యట్లే. ౨౭

క. అరిగెద నిస్సంశయముగఁ, బరిశ్రమము లేక యభ్ర♦పథమున; ననఁగా
ధరణిజ! యపు డత్యద్భుత, హరివచనము లాలకించి♦హర్షముఁ గనుచున్.

తే. [3]విస్మయమున గగుర్పాటు♦వెలయ నిట్టు
లనియె; హనుమంత! నన్నుఁ బె♦క్కామడలు జ
వంబునన్ మోసికొనిపోవ♦వాంఛఁ గనెదె
దాన నీయందుఁ గపితనె♦యేను దలఁతు. ౨౯ 1477

చ. వనచరపుంగవా! కన భ♦వత్తనువెంతయుఁ జిన్నదానుగా
మనుజవరేణ్యుఁడై నృపతి♦మండలుఁడౌ రఘురాముఁ డున్నతా
వనబహుదూరమా నిచటి; ♦కట్లగుటన్ ననునెట్లు వీఁపునం
గొనిచన నెంచెదీ విది యు♦గుం గడుఁజిత్ర మటంచుఁబల్కినన్. ౩౦ 1478

[4]క. జనకజపల్కుల విని యా, యనిలజుఁ డురుకాంతియుక్తుఁ♦డటఁ గ్రొత్తగఁ గ
ల్గినయవమతినిగుఱించియె, తనలోఁదా నివ్విధమునఁ♦దలఁచెన్ మిగులన్. ౩౧

ఆ. అసితనేత్ర! యీమె♦యస్మద్బలప్రభా
వముల నెఱుఁగ దస్మ♦దమలరూప
మును యథేచ్ఛముగనె♦కనుఁగొనుఁగాక యం
చరివిమర్దనుఁ డపు♦డాత్మ నెంచి. ౩౨ 1480

క. జనకజకు నైజరూపం,బును జూపెను; బుద్ధిబలము♦పొంగ నలరునా
వనచరవర్యుఁడు తనఘన,తనువును బెంచుటకు సరిగఁ♦దత్పాదపమున్. ౩౩

ఆ. [5]విడిచి దానిక్రింద♦వెస మేనుఁబెంచిన, దానిశాఖలెల్లఁ♦దత్క్షణంబ

---

1 నాకరాజస్య మూర్ధని-అనిమూ. నాకపృష్ఠసంజ్ఞస్య మూర్ధని నగరాజస్య పాశే మేరో రిత్యర్థః-అనివ్యాఖ్య. 2 కథయంతీవ చంద్రేణ సూర్యేణచ-అనిమూ. 3 తదేవఖలు తే మన్యే కపిత్వం హరియూథప-అనిమూ. 4 చింతయామాస లక్ష్మీవా న్నవం పరిభవం కృతమ్-అనిమూలము. 5 వ్యాఖ్యానాభిప్రాయ మిందున్నది.

విరిగిపోవుదానఁ ♦ బెనుశబ్దమగు, దానఁ, గిడుమూఁడు ననుచుఁ ♦ గీశవరుఁడు.

క. [1]ఇంచుక యవ్వలికేగి స,మంచితగతి మేనుఁ బెంప ♦ నారంభించెన్
జంచలనేత్రయు నమ్మఁ, గాంచంగా వలయునన్న ♦ కాంక్షన్ మిగులన్. ౩౪

చ. వనచరుఁ డామెకట్టెదుర ♦ వర్ధితగాత్రుఁడు నౌచు భీతికృ
ద్ఘనతరమేరుమందరని♦కాశసమానత నంది యచ్చటన్
గనఁబడుచున్ జ్వలించెడుధ♦నంజయురీతి వెలుంగుచుండె; ని
ట్లనిలకుమారుఁ డద్రివలె ♦ నాస్యము తామ్రముగాఁ జెలంగఁగన్. ౩౫ 1481

తే. వజ్రదంష్ట్రనఖంబులు ♦ వఱలభయద
వపువునం గ్రాలునమ్మహా♦బలుఁడు హనుమ
జనకజం గాంచి యిట్లని♦యెను; సపర్వ
తవనముగ నట్టపాలయు♦తంబుగాఁగ. ౩౬ 1485

క. గోపురయుతముగఁ దగు లం,కాపురమును దీని దనుజ♦కాంతునితోడన్
వే పట్టిలాగికొని చన, నోపుదు నాకట్టిశక్తి ♦ యొప్పెడుఁ దల్లీ. ౩౭ 1486

క. కనుకనె దేవి! భయమున్, గనకుము నీబుద్ధి స్థిరము♦గానుంచు, ముపే
క్షను జేయఁబూనకుము రా,మునిలక్ష్మణుఁ జేయు దుఃఖ♦మును గనకుండన్.

[2]చ. అనవిని చారుపంకజద♦ళాయతలోచన సీత వాయునం
దనుభయదాకృతిం గని ని♦తాంతముఁ బొల్చెడునాంజనేయునిం
గని యిటుపల్కె; నోప్లవగ♦కాంత భవద్బలసత్త్వముల్ మనం
బున నెఱుఁగంగనైతి గతిఁ ♦ బోల్పఁగ వాయువునంతవాఁడ వే. ౩౮-౪౦ 1488

క. అనలునియద్భుతతేజం,బును గల్గినవాఁడ వనియి♦పుడు తెలిసెను; బా
వని! ప్రాకృతుఁ డింకొక్కఁడు, ఘనతరజలధిం దరింపఁ♦గల్గునె చెపుమా.

క. నినుబోఁటివాఁడు గాకు,న్న నసాధ్యముగాఁ జెలంగు♦నాయున్నవనం
బును దీనిఁ గాంచఁగలఁడే;, ననుఁగొనివేగమున నసుర♦నాథులకెల్లన్. ౪౧

తే. చిక్కకయెపోఁగలవని ♦ చిత్తమునకుఁ
దెలిసె; నమ్మహాత్మునిపని ♦ తీవ్రవిఘ్న
ములను నాలస్యమునుగాక ♦ వెలయునట్టు
లరయుమా ముఖ్యమగుపని ♦ యదియెగాదె. ౪౨ 1491

[3]క. అనఘా! కపివర్యా! నే,నును నీతో వచ్చుటరయ ♦ న్యాయము సుమ్మీ
యనిలసమవేగమును గాం,చినవాఁడవు నీవు గానఁ ♦ జెచ్చెఱఁ జనుచోన్. ౪౩

తే. భ్రమసిపోలుదు; నీవీఁవు♦పై ననుఁగొని
యతిజవంబును మీఱ నీ♦వరుగుచుండఁ

1 సీతా ప్రత్యయకారణాత్-అనిమూ. 2 పద్మపత్రవిశాలాక్షీ మారుతస్యౌరసం సుతమ్-అనిమూ. 3 అయుక్తం తు కపిశ్రేష్ఠ మయాగంతుం త్వయానఘ-అనిమూలము.

కడలిపయిఁ బోవునపు డేను♦కడలిఁ గని భ
యంబునన్ వీఁపునుండియె ♦ యందుఁ బడుదు. ౪౪ 1493

సీ. గ్రాహముల్ తిమిఝష♦గణములు సిండారఁ బరఁగుసంద్రము కనఁ♦బడిననేను
బరవశనై వేగ ♦ పాథోధిజలజంతువారంబునకుఁ [1]బ్రియా♦హారమగుదు;
శత్రువినాశనా! ♦ శక్తిచాలదు నాకు నినుఁగూడిరాఁగ, నె♦వ్వనికైన నఁ
గావంగఁదగు మఱో♦క్క పదార్థమును గూడి చనునేని దానివ♦లననె మిగుల

తే. నాపదయుఁ గల్గు, నీకు న♦న్నరసి గాచు, భారముండుట నీవెంట♦వచ్చునన్నుఁ
బట్టి యాపద యొకవేళ ♦ వచ్చుననెడు, శంక కలిగెడు [2]లేదేమి♦సందియంబు.

చ. కలుగునదెట్టులాపద ల♦ఖండజవంబున నేనుఁబోవఁగాఁ
గలఁగకుమంచుఁ జెప్పెదవొ ♦ గాలికుమారక ! నేను వీఁపుపై
నలరఁగ నీవుపోవువిధ ♦ మాదనుజేంద్రుఁడు దుష్టబుద్ధియై
కలిగినరావణాసురుఁడు ♦ కాంచి జవంబునఁ బంప రాక్షసుల్. ౪౬ 1495

తే. భయదవిక్రమముల నినుఁ ♦ బట్టుకొనఁగ
వెంబడింతురు; వీరులై ♦ వెలయువారు
శూలముద్గరపాణులై ♦ చుట్టుకొనుదు
రంత నీవొక్కఁడవెకాక ♦ యతివనన్ను. ౪౭ 1496

తే. కావఁదగుదానిఁ గావంగఁ ♦ గడఁగుటను ద
గంగ నాపదగల్గు వి♦క్రమగుణాఢ్య
యన్నసందియ మొక్కటి ♦ యాత్మఁగలుగు
చున్నయది; యాసురారు లా♦యుధము లూని. ౪౮ 1497

క. పలువురు నభమునఁ గదియఁగఁ, గలనకుఁ దగునట్టిశస్త్ర♦గణమే లేకె
ట్టులుగా నొక్కఁడ వాదను,జులతో యుద్ధంబుచేయ ♦ సుదతిని గావన్. ౪౯

క. వనచర ! శక్తుఁడవగుదువు;, దనుజులు భీతికరకర్మ♦తత్పరులుగదా
యని వారలతోఁ జేయుచుఁ, గనదురుశౌర్యమున నీవు ♦ గ్రాలుచు నుండన్.

ఆ. నేభయార్తనగుచు ♦ నీవీఁపుపైనుండి,పడుదుఁ గ్రిందఁ; జాల ♦ భయదరూపు
లుగ్రబలులు నగుచు ♦ నొప్పురాక్షసులు యుద్ధమున నొక్క వేళ♦దర్పమలర.

క. నినుఁ గష్టంబున నోరిచి, కనినం గనవచ్చుజయముఁ; ♦ గపివర ! యుద్ధం
బునువారిఁ గనుచుఁ జేయుచుఁ, దను వేమఱచియును నుందు♦దర్పముపొంగన్.

ఆ. [3]అట్టితరుణమందు ♦ నబ్ధి నేఁబడినంత, నీకుఁ దెలియకుండ ♦ నీచమతులు
దనుజులెల్ల నన్నుఁ ♦ ద్వరఁ నెత్తుకొనిపోదు;, రని జయాపజయము♦లనెదునవ్వి.

---

1 యాదసా మన్న ముత్తమమ్ - అనిమూ. 2 త్వయ్యాపి స్యా దసంశయః-అనిమూలము. 3 మాం వా హరేయు స్త్వద్ధస్తా ద్విశసేయు రథాపివా, అవ్యవస్థౌ హి దృశ్యేతే యుద్ధే జయపరాజయౌ-అనిమూ.

క. అనుమానింపంబగియుం,డును నపజయమొక్కటఁ బొందిన బొం
దును గాన నపుడు నీకర, మునమంచి సురాసురలు నను మోసము చెలఁగన్.

క. కొనిపోయినఁ గొనిపోవచ్చును జంపినఁ జంపవచ్చు; శుభగుణనిలయా
విను మవ్వి గలుగకున్నను, దనుజులతర్జనములకె నితాంతభయమునన్.

ఆ. ప్రాణహాని నాకుఁ బ్రాపింపవచ్చును, దాన నీప్రయత్నమా నఫలము
నీవె భయపదనుజనికరముఁ జంపఁగఁ, దగుదు వట్లు పౌనఁగ దానివలన.

క. [1]కనురాముయశముకొఱఁతను;, వనచర! కాదేని దనుజవర్యులు ననుఁ దే
కొనిపోయి రామలక్ష్మణ, వనచరులకుఁ దెలియరానివసుధాస్థలిలోన్. ౫౫౪

క. కనఁబడకయుండఁగా దాఁ, చినదాతురు; నాకొఱకును జేసినయత్నం
బనిలకుమారా! నిష్ఫల, మనిచెప్పఁగ వచ్చుఁగాదె యరయఁగ నింకన్.

క. త్వరగా నీవచటికిఁ జని, ధరణీపతితోడ నాయుదంతము నెల్లన్
గరుణ నెఱిఁగించి తోడ్కొని, హరివర! వచ్చినటులైన నగుమేల్ నాకున్.

క. వినుము మహాబాహూ! రాముని ప్రాణము లతనిభ్రాతృముఖ్యులయసువుల్
వనచరపతిబంధ్వసువులు, నిను నూఁతఁగఁగొనియె యిపుడు నిలిచినవి సుమా.

తే. రామలక్ష్మణులిర్వు రుద్దామశోక, తాపకర్శితులైరిగ ద యిఁకనిచట
హానియేదేనిగల్గ నిరాశు లగుచు, సకలవానరభల్లూకనమితితోడ. ౫౫౮

క. అసువులతోఁ బనియేమని, వెస విడువంగలరు; భర్తృవిషయకభక్తిన్
శ్వసనసుతా! ముందిడుకొని, సునమాహితచిత్తనగుచు క్షోణిస్థలిపై. ౫౫౪

క. పరపురుషునితనువు స్పృశింపరాముని దక్క; దనుజపతియంగము నీ
వరుదెంచుతఱి స్పృశింపవె, పరుఁడుగదా యాతఁడనెదో పవనతనూజా.

చ. [2]తరుణినిగాన నాదనుజుఁ దాఁకకయుండఁగ నేమిచేయ న
త్తరుణమునం దశక్తనయి దైవమె దిక్కనియుంటి రాముఁ డా
హరిణము వెంటఁబోయె వివశాంగినినై యపుడుంటి దానవే
శ్వరుబలవద్విధానముని బట్టి స్పృశించితి నేమిచేయుదున్. ౬౧ 1513

క. చనుదెంచి రాముఁ డిచటికి, దనుజేంద్రుసబంధుఁజంపి తగ ననుఁగొనుచుం
జనునే నాతనికదితగు;, ననిఁ బగఱం గూల్చునమ్మహాత్ముని వమలన్. ౬౨

క. విని కనియు నున్నదానను, విను మురగంధర్వదనుజవిమధరు లెవరై

1 రాఘవస్య యశోహీయే త్వయా శక్తైస్తు రాక్షసైః-అనియూ. దీనిచే సీతపాతివ్రత్యము ప్రకటితమని యెఱుంగఁదగు. 2 యదహం గాత్రసంస్పృష్టం రావణస్య బలాద్గతా, అనీశా కింకరిష్యామి వినాథా వివశాసతీ-అనియూ. దీనికి వ్యాఖ్యాతలర్థం ప్రాప్తియుక్తమే యీపద్యమున కాధారమని తెలియందగు. వ్యాఖ్యాతాభిప్రాయము మానినచో సీఘట్టముచ పాఠ్యోచ్యమేలేదు వాల్మీకిభావము వ్యాఖ్యాతల కట్లు తెలియనగు నన్నదిదిచ్చిత్రమ్మము.

వను యుద్ధంబున నతనికి, నెనయుని చెప్పంగ లే ర♦హీనబలాఢ్యా. ౬౩
చ. [1]హరిహయతుల్యశౌర్యుఁడు మ♦హాబలవంతుఁడునైన రాఘవే
శ్వరుఁ డతిచిత్రరీతులను ♦ జాపముఁ బూని సలక్ష్మణుండునై
మరుదధిపేరితంబగుచు ♦ మండెడునగ్నినిభోలి వెల్గ నె
వ్వ రతనిమ్రోల యుద్ధమునఁ ♦ బాఱక నిల్వఁగలారొ చెప్పుమా. ౬౪ 1516
చ. అనిమొనయందు భీకరసు♦దావిలమై తగు దిగ్గజంబురీ
తి నిలిచి లక్ష్మణుండును న♦తిస్థిరశూరుఁడు వెంటనుండ నే
వునఁ బగవారినొంచుచును ♦ భూతభయంకరుఁడౌలయార్కుఁడో
యనఁగ శరప్రభాపటలి♦నాజి నిగుడ్చుచు నుండు రాము నె
వ్వనికిని దేఱిచూడనగుఁ ♦ బాఱక యెవ్వని కోర్వఁగానగుః. ౬౫ 1517
చ. వనచరవర్య! లక్ష్మణుని♦బాయనినావిభుసైన్యయుక్తుఁ డో
డ్కొని జవమొప్ప రమ్ము; నృప♦కుంజరుఁ గూర్చి నితాంతదుఃఖముం
గని తపియించునాకుఁ గలు♦గం దగఁ జేయుము హర్షమాత్మలో;
నని పతిభక్తి తేటపడ ♦ నాకమలాక్షి వచించె నింపుగః. ౬౬ 1518

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

---

౩౮ - వ సర్గము.

{ హనుమంతుఁ డానవాలివ్వనఁగా సీత కాకాసురవృత్తాంతమును చెల్పి చూడామణి నిచ్చుట. }

చ. వనచరసింహుఁ డంతరఘు♦వర్యునిపత్ని మనోజ్ఞవాక్యముల్
విని వచియింప నేర్పరియు ♦ వీరుఁడుగావున ధర్మయుక్తమై
తనరెడునామెపల్కులకుఁ ♦ దద్దయు మోదమునొంది యామెకి
ట్లనియె; నినుంగనంగ [2]విమ♦లాయతమంగళముల్ పొసంగెడుః. ౧ 1519
సీ. తల్లి! నీచెప్పిన♦దెల్లను స్త్రీస్వభావమునకు సాధ్వీలా♦వనితలకును
దగు వినయమునకుఁ ♦ దగి యుక్తమైయున్న; దిట్లుగాఁ బెరిగి య♦హీనరూప
మలరఁగాఁ దగునన్ను ♦ నెలమిమీఱఁగ నెక్కి శతయోజనాయత♦సాగరంబు
దాఁటి స్త్రీకెంతమా♦త్రము శక్యమేగాదుకద, [3]జానకీ! నీవు ♦ కడువినయము
తే. గలుగుదానవు గనుక నీ♦కాంతుఁ దప్ప
నొరుని స్పృశియింపఁదగదని ♦ యొత్తిచెప్పి
నట్టిరెండవకారణ ♦ మామహాత్ము
భార్య వగునీకు యుక్తమాఁ; ♦ బలుకు లేల. ౮౫ 1520

---

1 మహాబలం వాసవతుల్యవిక్రమమ్-అనిమూ. 2 భాషితం శుభదర్శనే-అనిమూ. 3 ఏతత్తే దేవి సదృశం పత్న్యాస్తవ మహాత్మనః-అనిమూ.

క. అనవద్యమైనవచనం, బును దీనిని నీవు తప్పఁ ♦ బొలఁతి యొవతెచె
ప్పును దేవి; నాకు మ్రోలనె, ఘనమతి రాఘవుని బాయుఁ ♦ గాఁజాలమిచేన్.
క. ఉరిపోసికొని మృతింగనఁ, దర్పపడి కావించినట్టి ♦ వ్యాపారములన్
మరవైరి లెక్క సేయుడి, బరవనము న నాకికట్టి ♦ కల్కులనెల్లన్. 1522
క. వినిపింపఁగలను శ్రీరాముని కేమియు మిగులకుండ; ♦ మునుకొని నీకుం
గనుపట్టు దుఃఖహేతువు, లను మిగులంగాంచి నృపతు ♦ లాముని కెలమిన్. 1523
తే. [1] ప్రియము నొసర్పఁగఁగోరి యా ♦ కీర్తిస్నేహ
మున మనసు మెత్తఁబడ నిట్టు ♦ లనితిఁగాని
యితరభావము లేదసు; ♦ మ్మినగరవ
రంబుఁ జొచ్చుట కష్టత ♦ రంబె యగుట. 1524
క. వననిధిదాఁటుట యట్టిదె, యునఁదగియుండుటను; నెట్టు ♦ లైనను నీరెం
టిని సాధించుట శక్తియొ, యని, యదినాకుంట, దాని ♦ వంతయుఁ జూపన్.
తే. ఇట్టు పల్కితిఁగాని వే ♦ ఱేమి లేదు;
రఘువరాన్వయుతోడ నో ♦ రమణి నిన్ను
నిపుడె చేర్పంగ నామది ♦ నిచ్ఛగలిగి
యుంట మిక్కిలి స్నేహము ♦ ట్లొప్పియుంట. 1526
క. గురుభక్తి యట్లుపొసఁగుటఁ, దరుణీ యిటు పల్కినాఁడఁ ♦ దప్పు దత్తే మె
వ్వరునఁ దలంచినలేదో, ధరణికుమారీ! యనిందిత ♦ నా తోఁదన్. 1527
క. [2]చను దెంచుటకున్ సమ్మతిఁ, గనవే నిటకేను వచ్చి ♦ గనినది నిను, రా
మునకుం దెలియుట కొకగుర్తును నిమ్మా దాన నృపతి ♦ ధూర్జటి యొఱుఁగున్.
క. అన దేవకన్యఁబోలిన, జనకజ యప్పవనజోక్తి ♦ జాలము విని యం
త నతని కిట్లను నొకవా, [3]ర్తను దలఁచుచు నశ్రుజలము ♦ తద్దయుఁ గ్రమ్మన్.
క. పలుకులు తడఁబడుచుండఁగ, మెల్లమెల్లనఁ; బలుకుదాన ♦ [4]మేలగు గుఱుతున్
లలితమదియాను వద్విధ, మెలమిన్ వినవయ్య యోక ♦ పీంద్రా! యింకన్.
సీ. చిత్రకూటాద్రికిఁ ♦ జేరువ నీశాన్యభాగంబునందు దే ♦ వతటినికిని
జేరువఁ దనరుచు ♦ సిద్ధుల కాశ్రమమై ఫలమూలజ ♦ లాదులొప్పు
వెలయుభాగంబొందు ♦ కలదందుఁగల తాపసాశ్రమముల నేను ♦ నాశ్రయించి
యుండఁగా జరగిన ♦ దొకకార్య మద్దానిఁ బ్రియుఁడగు రామమూ ♦ ర్తికిని దెల్పు
ఆ. మేను జెప్పినట్లు ♦ నేను నో ప్రాణేశ!
యందుఁ జాల [5]బహువి ♦ ధాములనుమ

---

1 స్నేహప్రస్కన్నమనసా మయైత త్సముదీరితమ్-అనిమూ. 2 అభిజ్ఞానం ప్రయచ్ఛ త్వం జానీయా ద్రాఘవో హి తత్-అనిమూ. 3 బాష్పప్రగ్రథితాక్షరమ్-అనిమూ. 4 ఇదం శ్రేష్ఠ మభిజ్ఞానం బ్రూయా స్త్వం తు మమ ప్రియమ్-అనిమూ. 5 తస్యోపవనషండేషు నానాపుష్పసుగంధిషు-అనిమూ.

పరిమళములఁ దగు ను♦పవనవారంబుల
నెలమి విహారణమును ♦ సలిపి యంత. ౧౩౪ 1531

క. చెమటందోఁగుచు నీయంకమునం గూర్చుంటి; నొక్క ♦ కాకి యపుడు మాం
సముఁ గోరి మత్కుచద్వం, ద్వమునడుమం బొడిచెముక్కు ♦ నఁ గమిక్కిలియున్.

క. నేనొకమృత్పిండంబును, దానిపయిన్ వైచి తోలఁ ♦ దద్వాయస మ
ద్దానిపయి నానఁబోవమిఁ, [1]దా నాపరిసరమునందు ♦ దాఁగియె యుండెన్.

చ. మనమున క్షుత్తుఁ త్రోఁచుటను ♦ మాంసము నాహృదయస్థమున్ దమిన్
గొనఁ దలపోసి దానిఁ గలుఁ♦గొంచునె యుండెనుగాని యవ్వలన్
జనఁగఁ దలంపదయ్యె; రఘు♦సత్తమ! [2]యంబరమట్లు కాకిచే
తను దొలఁగింపఁగాఁబడఁగ ♦ దానిని జక్కనొనర్చుకొంటకై. ౧౬౪ 1534

క. కాంచీదామము నేను బిగించుకొనుచుఁ గాకముపయిఁ ♦ గినుక పొడమఁగాఁ
జంచలమతినై యుండఁగఁ, గాంచితి వపు డీవు నన్ను ♦ క్ష్మాపతితిలకా. ౧౭

సీ. అట్లు కోపమున నీ♦యంకంబువిడి లేచి కాకిని దఱుముచుఁ ♦ గడఁగి దాని
నవ్వలికిం జను♦నట్లు సేయఁగ లేకయుండఁగా ననుఁజూచి ♦ యొక్కరీతిఁ
బరిహాసించితివి; నీ♦పలుకుల కేనులజ్జనుబొంది యాహార♦మునకుగాను
గాకము చేరఁగా ♦ నీకడ కేతెంచి బడలి కూర్చున్ననీ♦తొడపయిఁ దగఁ

ఆ. గూరుచుండి మిగులఁ ♦ గోపము నొందఁగాఁ, గాంచి నన్ను బుజ్జ♦గించితిదమి
నట్లు కాకముపయి ♦ నాగ్రహముంగొని, బాష్పపూర్ణమైన♦వదన మొప్ప.

క. కనుయుగ్మమ్మును మెఱమెల్లనఁ దుడుచుకొనుచునునుండ ♦ లలిఁ గాంచితివో
యినకులనాథాయని రాముకుం దగఁజెప్పవయ్య ♦ మోదమునొందన్. ౨౦

క. [3]వినుమా హనుమా! బడలికఁ, గని రామునితొడపయిఁ జిర♦కాలము నిద్రం
గనితిని నే నంతట లేచినవపుసన్ రామమూర్తి ♦ చెందిన వేడ్కన్. ౨౧

ఆ. మామ కాంకసీమ ♦ మానితశయ్యగాఁ, బవ్వళించి నిద్రఁ ♦ బరమముదము

---

1 తత్రైవ పరిలీయతే-అనిమూ. 2 ప్రస్యమానే చ వసనే-అనిమూ. 3 పరిశ్రమా త్ప్రసుప్తా చ రాఘవాంకే ప్యహం చిరం. పర్యాయేణ ప్రసుప్తశ్చ మమాంకే భరతాగ్రజః, సతత్ర పునరేవాథ వాయస స్సముపాగమత్. తత స్సుప్తప్రబుద్ధాం మాం రామస్యాంకా త్సముత్థితామ్, వాయస స్సహసాగమ్య విదదార స్తనాంతరే-అనిమూ. మొదట సీత రామునితొడపై నిదురించెను. ఆమె నిదురఁజాలింప రాముఁ డామెతొడపైఁ బరుండి నిదురించెను. ఆసమయమున వాయసము మరలవచ్చెను. ఇది యిందలికథాభాగము. మూలమును జదువునపుడు "పునరే వాథ వాయస స్సముపాగమత్" మరల నాకాకము వచ్చెను. "తత స్సుప్తప్రబుద్ధాం మాం రామస్యాంకా త్సముత్థితామ్" అంత రామునితొడపైఁ బరుండి నిదురించి నేను లేవగా-అని యర్థము. దీనిం జదువఁగనే పునరుక్తిగాఁ దోఁచవచ్చును. సీత హనుమతో పైమాటనే మరల స్పష్టముగాఁ దెలియుటకై చెప్పెనని యూహింపవలయు. ఏశంకలు కవకాశము లేదని గ్రహించుట సరసము

నియ్యఁజాలుదానిఁ ♦ జయ్యనఁబొందె; న,య్యవసరమునఁ గాకి♦యడుగుదెంచె.

క. విను మేను మేలుకొని రా,ముని నిద్రకు నంతరాయ♦మును జేయక నె
ల్లనలేచితిని దసంకం,బున శీఘ్రముఁ జేర్చియుండి ♦ పూనికతోడన్. ౨౨ 1540

ఉ. నేనటులేవ వాలుటసము ♦ నిర్భరరీతిని నేగుదెంచి నా
పైని జెలంగుకోపమున ♦ భవ్యకుచాంతరసీమఁ జీఱె; న
గ్లానినపూన్కి-మై నెగిరి ♦ యుద్ధతిఁ బల్మఱుఁ జీఱఁజొచ్చె న
ద్దానిన రక్తబిందువులు ♦ తద్దయుఁ జిమ్మఁగ నవ్వి పోఁకుటన్. ౨౩ 1541

సీ. తడిసె శ్రీరాముఁ; డం♦తట నేను బలుమాఱు కాకబాధితనయి ♦ గాఢసుఖము
మించఁగా నిద్రను ♦ గాంచునాసుందరతమరూపు శ్రీమంతు♦విమతహరుని
మేలుకొల్పితి; నంత ♦ మించుకరంబులు తగునావిభుండు నా♦ స్తనములట్లు
కాకిచీఱఁగ వ్రణ♦కలితములై యుంటఁ గనుఁగొని కాలాహి♦కరణిఁ గుపితుఁ

తే. డగుచు నిట్టూర్పులెసఁగ ని♦ట్లనియె; హా స్త్రీ
కరసమోరూ! మనోహర♦గాత్రి యెవఁడు
తావకకుచాంతరమునందు ♦ దర్పమొప్ప
వ్రణము గావించెఁ దెల్పుమా ♦ వానినాకు. ౨౬ 1542

క. [1]తలలైదువెలయు క్రోధము, పొలయంగు పాముతోడఁ ♦ బొలఁతీ యిటు క్రీ
డలఁ దేలువాఁడెవ్వఁడు?, తెలుపుమయని యడిగె; నంత ♦ దెసలనలుఁగ నన్.

క. తనదృష్టిఁ బరపి రక్తం,బునఁ దోఁగిననోళ్లతోడఁ ♦ బూనిక నామ్రో
లనె యున్న కాకి దానిం, గనియెను; నాకాక మసుర♦కాంతునిసుతుఁడై.

క. పతగాధిపుఁడై వెలసెను, నతఁ డప్పుడు వచ్చియుండె ♦ నవనికి, వేగం
బతులిత మనిలసమానం, బతనికిఁ జెలువారుచుండు ♦ ననిలతనూజా. ౨౮

క. మతిమంతుఁడు గురుబాహువు, నతులితశౌర్యుండు నైన♦యారాముఁడు క్రో
ధతరళితనేత్రుఁడై యు,ద్ధతకాకముఁ జంప మదిని ♦ దలఁచెం; బికవాక్. ౨౯

చ. తనదగునాసనస్థమగు♦దర్భ నొకండు గ్రహించి వేగమే
వనజభవాస్త్రమంత్రమును ♦ భక్తిని దానికిఁ గూర్చి నద్ది యా
యనలుఁడు తా లయంబుతఱి ♦ వట్టి జ్వలించెడునట్లు మండుచున్
ఘనవిహగంబుపై నడరఁ♦గాఁ దగియుండఁగ దానిఁ గాకిపై. ౩౦ 1547

తే. వైచె నదిమండుచున్ సుర♦వర్త్మమునను
బొలిచి యాకాకివెనువెంటఁ♦బోయె; నంతఁ

---

1 క॥ క్రీడతి సరోషేణ పంచవక్త్రేణ భోగినా-అనిశా. పంచవక్త్రేణ—ఐదుతలలుగలపామువంటి
యొకభావము. పంచశిరస్సులు గలదని లోకులఁ జెప్పు మాటలు కల్పియున్నందున నట్లు చెప్పఁబ
డినదని యెఱుంగఁదగు.

గాకి నానావిధములగు♦గతులఁ బాఱి
బాణమయ్యది వెనువెంటఁ ♦ బాఱుచుండె. 31½ 1548

చ. తనునెవరైనఁ గావఁదగు♦ధన్యులు గల్గుదురేయటంచు భీ
తినిగొని యెల్లలోకములఁ ♦ దీవ్రగతిం దిరిగెన్; బరాక్రమం
బునఁ దగి తండ్రియైనసుర♦ముఖ్యుఁడు నాతనిఁ గావఁజాల నే
నని విడనాడె దేవతలు ♦ నట్లెమహర్షులు పుచ్చిరాతనిన్. 33 1549

చ. [1]తిరుగుచు మూఁడులోకములఁ ♦ దీవ్రతదస్త్రమునుండి కాచువా
రరయఁగలేమి నెవ్వరు స♦హాయముచేయఁగఁజాలకుంట నా
ధరణిపతీంద్రురక్షకుని ♦ దర్పసముగ్రునిఁ గానవచ్చి యి
త్తరుణమునందు నీవెగతి♦తప్ప మఱొక్కఁడు లేఁడు చూడఁగన్. 33½ 1550

క. [2]అని వేఁడుచు దీనానన, మున నమరుండయ్యు భూమి♦ముట్టుచు దుఃఖం
బునఁ దల్లిపదములంటెడు, తనయునిగతి నేలఁబడిన♦దర్పవిహీనున్. 34

క. సురపతితనయుని, వధ్యుని, శరణ్యుఁ డగు నాకుత్థ్సు♦నద్వంశమహా
శరనిధిపతిశీతాంశుఁడు, కరుణం గాపాడెఁ దన్నుఁ♦గని వేఁడంగన్. 34½ 1552

తే. కాక మయ్యది తపియించి ♦ కదలి లోక
ములను మూఁడింటఁ దిరిగియు ♦ ఫలములేమి
నతివిషాదముతో రాఁగ ♦ నపుడు దాని
దనను వేఁడంగవచ్చెడు ♦ నని యెఱింగి. 35 1553

క. పలికెను బ్రహ్మాస్త్రంబిది, ఫలవంతముగాక మరలు♦పంబడ దెబ్భం
గులనైనఁ జేయనేమగుఁ, బలుకుమయనఁ గాకము రఘు♦పతికిట్లనియెన్.

తే. అస్త్రమియ్యది నాదక్షి♦ణాక్షి నిపుడు
శక్తి హింసించుఁగాక నా ♦ శరము దానిఁ
జెండివైచెను; దక్షిణా♦క్షిని నొసంగి
ప్రాణములఁ గాచుకొనియె నా♦వాసవజని. 36½ 1555

సీ. రామచంద్రునకు స్వ♦ర్గంబున నుండుట మిత్రుఁడౌ దశరథ♦మేదినీశ్వ
రునకు మ్రొక్కుచు రాఘ♦వుని సెలవంది తా నావాసమునకేగె;♦నని వచించి
తనవిభుఁగూర్చి యి♦ట్లనియె నో ప్రాణేశ! మునునీవు నాకుఁగా♦మొనసి యొక్క
కాకంబుపయిని లో♦కంబుల దహియించు బ్రహ్మాస్త్రమును బూన్కి ♦వైచితివిగ

తే. యిపుడు నీయొద్దనున్నన♦న్నిట్లు దొంగి
లించుకొనిచన్ననీచు క్ష♦మించుచున్న
వాఁడ విదియేమి? యోనర♦వర్య! నీవు
మిన్నకుండక నాపయి ♦ మించుకరుణ. 37½ 1556

---

1 త్రీఁల్లోకాన్ సంపరిక్రమ్య తమేవశరణంగతః-అనిమూ. 2 సతం నిపతితం భూమౌ శరణ్య శ్శరణాగతమ్-అనిమూ. దీనివ్యాఖ్యానార్థ మిటఁ జేర్పఁబడినది.

క. మనమున నుత్సాహముఁ గొని, ఘనతరదయఁ జూపుమా, త♦గన్ మన్నాథా
నినుఁ బోఁటివానిఁ బలెఁగాఁ, దనరిననే నసద నగుట ♦ ధర్మమె యిచటన్. ౪౦

ఆ. [1]అట్టులేననాథ ♦ నగునట్లు కనుపట్టు, చున్నదేయిదేమి! ♦ యెన్నిచూడ
దయయె గలిగియుండు♦టయె మహాధర్మమం, చీవె చెప్ప వింటి♦ నేను మున్ను.

క. నీవే దయతప్పినచో, నేవిధమునఁ బలుకుదాన ♦ నిఁక నో నాథా
తావకబలవీర్యములా, నీవసుధను ఘనసుములని♦యే నెఱుఁగుదుఁ జూ. ౪౨

క. అనుపమమగు నుత్సాహము, తనరారెడు నీసుగుణవి♦తాన మనుపముం
బును నగు నక్షోభ్యంబై, చనముచెలంగెడిని నీకు ♦ మానధనాఢ్యా. ౪౩

సీ. కలశాబ్ధికైవడి ♦ గాంభీర్యమలరారుఁగాదె నీయందు నా♦గరపరిసృత
మగుభూమికంతకు ♦ నధిపుఁ డవగుదువు వాసవసముఁ డవై ♦ వఱలుచుందు;
వీవని యెఱుఁగుదు ♦ నేను; నంచనిపల్కి హనుమంతుఁ గాంచి యి♦ట్లనియె సీత
రఘువీరుఁ డఖిలశ♦స్త్రాస్త్రపాండిత్యమలరెడువారల♦యందు మేటి

తే. సత్యవచనుండు బలశాలి ♦ సాధుమతియు
నయ్యు ననునేఁచుదనుజుల♦యందు నేల
యస్త్రమును వైవకున్నాఁడొ ♦ హనుమ చెపుమ;
యమరగంధర్వఫణిమరు♦త్సముదయములు. ౪౪ 1561

చ. అనిమొన నారఘూత్తముని♦యగ్రతలంబున నిల్వఁజాల ర
య్యనఘునియుద్ధవేగము సు♦రాసురముఖ్యులు కోర్వఁగానిదా;
ననుఁ గొనిపోవఁ దొరఁకుఁ డగు♦నాపతికిం దవ్వరయుండునేని యీ
దనుజులఁ దీక్ష్ణసాయకవి♦తానములన్ వధియింపఁడేలొకో. ౪౫ 1562

చ. అనుజుఁడు లక్ష్మణుండును మ♦హాబలశాలియొగాన శత్రునా
దనుఁ డగునాతఁడై నగుణ♦ధాముని రాముని యాజ్ఞనొంది యీ
దనుజులఁ జంపి బాధపడు♦తన్విని నన్నును గావఁడేలొకో;
యనలమరుత్సుతేజు లమ♦రాళికి దుర్జయులైన రాఘవుల్. ౪౬ 1563

క. ఇరువురు నొకచో నుండినఁ, బురుషశ్రేష్ఠులగువారు ♦ పొలఁతిని నన్నుం
బరిరక్షింపక యుండుట, కరయఁగఁ గతమేమొ? చెపుమ ♦ హనుమా నాకున్.

క. అరిమర్దనులౌ శ్రీరఘువరు లీనాదుఃఖమును ని♦వారింపంగన్
గరము సమర్థులై యయ్యును, దరుణమునం దూరకుండఁ ♦ దగువిధమేమో.

క. [2]ఈవిషయమె మదినెన్నఁగ, నేవిధమునన్ యఘంబు ♦ నేఁ జేసినదే
కావలసినంతయుండును, గావలయు ననంశయంబు ♦ గాలికుమారా. ౪౭

1 ఆనృశంస్యం పరోధర్మ స్త్వత్త ఏవ మయా శ్రుతః-అని మూ. 2 మమైవ దుష్కృతం కించి న్మహదస్తి నసంశయః-అని మూ. కించి దనిర్వచనీయమ్-అని వ్యాఖ్య.

చ. అనియిటు లశ్రుజాలముల ♦ నాతరుణీమణి జాలిపుట్టఁజె
ప్పినవచనంబులన్ వినుచుఁ ♦ బెంపగు తేజము గల్గువాయునం
దనుఁడిటుపల్కెఁ; నిగ్గుఱిచి ♦ తద్దయు వంతలఁగుంది రాముఁడా
త్మను సకలంబునందుఁ బ్రమ♦దంబును బొందక తా ననిష్టుఁడై. ౫౦ 1567

తే. ఉన్నవాఁడని నేనివు ♦ దున్నతమగు
సత్యమున నొట్టుపెట్టి ని♦జంబ పల్కె
వాఁడ రాముఁడు వగనొంద ♦ వనటనొందు
నతనితమ్ముఁడు లక్ష్మణుం ♦ డనవరతము. ౫౦౪ 1568

క. ఎంతో కష్టంబున నిను, నింతటఁ గనఁగల్గెఁ బొంద ♦ నీభాగ్యము నా
స్వాంతము నోచెను దీనికి, సంతసమును బొందఁదగు వి♦చారం బేలా. ౫౧

క. జనకసుతా! యీక్షణమున, ననూనదుఃఖంబులెల్ల ♦ నంతము గనఁగాఁ
గనుఁగొనుదువుగా వినుమా, ఘనబలులై పురుషసింహ♦కల్పులు నగుచున్.

చ. అనుపమరీతి వెల్గువన♦జాప్తకులాభరణంబు లిద్దరున్
నినుఁ గనునుత్సుకంబు దగు♦నేర్పునఁ బొందెడువారు గానఁ బ
త్తనమును దీని శీఘ్రముగఁ ♦ దప్పక నీఱుగఁ జేయువార; లో
వనరుహనేత్ర! బంధుయుతుఁ ♦ బాపునిఁ గ్రూరుని రావణాసురున్.

చ. అని మొనఁ జంపి నిన్నుఁగొని ♦ యాత్మపురంబున కేగఁజాలు నా
వనరుహమిత్రవంశమణి ♦ వాసవతుల్యుఁడు రాముఁ; డింక నా
తనికి మహాబలుండయిన ♦ తత్సహజన్మునకున్ గపీంద్రుఁడై
తనరి సుతేజుఁడై ప్రబల♦దర్పమునం దగుసూర్యసూతికిన్
వనచరవర్యసంతతికిఁ ♦ బల్కుమ చెప్పఁగనైన మాటలన్. ౫౮౪ 1572

క. *అన సురకన్యను బోలిన, జనకజ మది నుప్పతిల్లు♦సంతాపమునన్
హనుమకు నిట్లనిపల్కెను; మనస్విని యనంగఁ బోలిచి♦మహిమాఢ్యయునై.

సీ. అలరెడు కౌసల్య ♦ యఖిలజగద్రక్షకుఁ డగుసత్పుత్రునిఁ ♦ గూర్మి నెవనిఁ
గాంచె నావాసవ♦కల్పుని శ్రీరాముని సుఖంబడిగి త♦లనుధరణిని
దగులునట్లుగఁ జేసి ♦ తగినరీతిని మ్రొక్కు, మఖిలరత్నంబులు ♦ నమలకుసుమ
హారముల్, ప్రియులైన♦యంగనామణులును, నఖిలభూతలమున♦యందు దుర్ల
భమగునైశ్వర్యము ♦ నమితముగాఁ గల్గియుండియును సుమిత్ర♦కొప్పఁగూర్చు
నట్టిలక్ష్మణుఁడు ని♦వన్నియు దిగనాడి తలిదండ్రులన్ బ్రహ్మో♦దంబు గనఁగ
నర్పించి సుప్రస♦న్నాత్ములఁ గావించుకొని రాఘవునితోడ ♦ వనికివచ్చె;
నతఁడు ధర్మాత్ముఁడై ♦ యగ్రజునందలిభక్తిచే నుత్తమ♦భవ్యసుఖము
విడనాడి వనమునఁ ♦ గడుజాగరూకత నన్నను గావంగ ♦ నరుగుదెంచెఁ;
బంచాస్యమునకును♦వలె స్కంధములుతగఁ బ్రియదర్శనుఁడుమన♦స్వియునుదీర్ఘ

* సీతాసురసుతోపమా, ఉవాచ శోకసంతప్తా-అనిమూ.

బాహ్యుఁడునై తండ్రి♦వలె రాఘవుని, దల్లివలెనన్ను నెంచుచు♦న ర్తిలుఁజూము;
నను బల్మిమీఱ నీ♦దనుజుఁడుకొనిపో వృత్తాంతిరుఁడెఱుఁగఁడు♦హనుమ, యతఁడు
ఆ. వృద్ధసేవకుండు ♦ విమలకాంతియుతుండు
శక్తుఁ డధికముగను ♦ సమయమందుఁ
గాని పల్కువాఁడు ♦ గాఁ డట్టిరాట్సుతుఁ
డెల్లరకును బ్రీతి ♦ నింపుచుండు. ౬౧ 1574
క. ఎల్లరలో శ్రేష్ఠుండై, సల్లలితగుణాళి నాదు♦శ్వశురున కీశై
యుల్లమురంజిల రఘుభూ,వల్లభునకుఁ జేయుచుండుఁ ♦ బనపతిసూజా. ౬౨
క. ఆరీతి నాకుఁ బ్రియమును, గూర్చుచు మనెయుండు శూర♦కుంజరుఁ డతఁడా
శ్రీరాముఁ డేమిచేయుఁగ, నేరీతిం జెప్పునట్టు♦లే యొనరుచుఁజూ. ౬౩ 1576
*చ. నిరతము దన్నుఁ దండ్రివలె ♦ నేర్పున నెవ్వఁడు ప్రోవ రాముఁడా
ధరణిపతీంద్రుఁ డైనతన♦తండ్రిఁ దలంపకయుండునో సమా
దరమున నట్టిలక్ష్మణుని ♦ ధర్మవిదుత్తము నాకుఁగాఁగ నీ
వె రమణ క్షేమవార్తలను ♦ నెల్లను బ్రశ్నమొనర్పు మారుతీ. ౬౪ 1577
క. పరిశుద్ధవర్తనుఁడు మృదు,తరచిత్తుఁడు కార్యకరణ♦దక్షుఁడు ప్రాణే
శ్వరునకుఁ బ్రియుండు నతఁడగు, హరివర! రాముండు నామ♦హార్తిని బాపన్.
క. ఏయేకార్యము తగునో, యాయాపద్ధతుల నీవె ♦ యలరింపఁదగున్;
నీయత్నముననె రాఘవుఁ, డీయెడఁ దపియించునన్ను ♦ నెలమి చెలంగన్. ౬౬
క. కొనిపోవ యత్నపరుఁడౌ, హనుమా! శూరుఁడగునట్టి ♦ యారామునితో
డను నీమాటను జెప్పుము, నినునమ్మితి దశరథసుత ♦ నే నిఁకమీఁదన్. ౬౭
తే. ఒక్కమాసమె ప్రాణాళి ♦ నొక్కరీతి
గా ధరించియునుండెదఁ♦గాని యవల
నెంతమాత్రము బ్రదుక నే♦నిది నిజంబు
సత్యము ప్రమాణముగ నిట్టి♦సరణి నంటి. ౬౮ 1581
క. దనుజుం డిచ్చినపరిమితి, దనుకన్ జీవింపఁజూత్తు; ♦ దర్పనమగ్రా
మును శత్రులక్ష్మి ఘనిలో,కనివానముచేయ నేఁగఁ♦గా నిర్దగుల్యన్. ౬౯ 1582
చ. వనరుహనేత్రు వేఁడుటయు ♦ వారలప్రార్థన మాదరించి దా
నిని గొనితెచ్చినట్లు బహు♦నీచుఁడు క్రూరుఁడు రావణుండు వం
చనఁ గొనితెచ్చి యేఁచ నిటఁ ♦ జాల వగం దపియించునన్నుఁ బెం
పునఁ దగఁ గావఁగావలయు ♦ భూరికృపామతి సత్వరంబుగన్. ౭౦ 1583
చ. అని వచియించినా వసుచు ♦ నారఘువీరునితోడఁ జెప్పుమా
యని తనయంబరాంచలము♦నందుఁ జెలంగుచు దివ్యమై ముదం

* కుశలం ఐక్తవ్యో వచసా న్మను-అనిమా.

బును నిడఁజాలు రత్నమును ♦ బొందుగఁ దీసి మరుత్తనూజ! రా
మునకును దీని నిమ్మనుచు ♦ భూసుత యిచ్చెను బ్రేమమీఱఁగన్. ౬౯ 1584

క. వీరుం డాచూడామణిఁ, జారుతరంబును గ్రహించి ♦ సరగున వ్రేలన్
గూరిచె నల్పతనుండై, మారుతి యపుడుంట నతని♦మంజుకరంబున్. ౭౦

క. [1]స్థూలము గాకుండెను; వని,తాలలితమణిన్ గ్రహించి ♦ తమి వలగొనుచున్
జాలఁగ వందనములు నిడి, తా లలనాపార్శ్వమునందుఁ ♦ దగువినయమునన్. ౭౧

సీ. నిలుచుండె; భూపుత్రి ♦ నెలమి దర్శించుటవలన సంతోష మ♦వారిగాఁగఁ
గని హృదయంబుచే♦త్రాపాలునింబొంది తనువున నిచటనుం♦డెను; మఱియును
మారుతి తనదుసా♦మర్థ్యంబువలన నాజనకజ దర్శించి ♦ యనుపమమయి
యామెధరించునా♦యమలచూడామణి గ్రహియించి, పవనాభి♦కంపితమయి

ఆ. యదియుఁబోవ స్వస్థ♦మై యున్నపర్వతే, మట్లు కుదుటఁబడిన♦యంతరంగ
మలర రాముకడకు♦నరుగంగ నుద్యుక్తుఁ, డయ్యెఁ గార్యసిద్ధి♦యయ్యెననుచు.

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

—సీతప్రశ్నములకు హనుమంతుఁడు తగినయుత్తర మిచ్చుట.—

క. జనకజ యంతట నతనికిఁ, దనచూడామణి నొసంగి ♦ తమి నాతనికి
ట్లనియెను గుర్తియ్యది రామునకెంతయుఁ దెలిసినదియె ♦ మునుపె పవనజా.

తే. వీరుఁ డాతండు దీనిని ♦ వేడ్కఁ గనిన
యంత నిది పెండ్లికాలంబు♦నందొసఁగుట
[2]నాదుతల్లిని నపుడున్న♦యాదశరథు
దీనిఁ గైకొన్ననన్ను మ♦తించదలంచు. ౨ 1589

క. వనచరవర యెట్లో రా,మునిఁ బురికొల్పుమయటంచు ♦ మొక్కలముగ ని
న్నును బ్రేరేపించెద నీ, పనియందుఁ బ్రయత్న మొనరు♦పం దగుఁజుమ్మీ. ౨౪

తే. ఇంకముందేమిచేయంగ ♦ హితమొ దాని
నెన్నుమా; హరిసత్తమా ♦ యీపని ఘటి
యించునట్టిప్రయత్నంబు ♦ నీకనొసరుచు
భారమంతయు నీపయిఁ ♦ బరఁగుఁజుమ్ము. ౩ 1591

క. హనుమంతా! యెట్లైనను, బనిపూని మదీయదుఃఖ♦భారము నశియిం
చునటులొనరింపుమా; నీ, వనఘా! యటులెంచి చేయ ♦ నార్తి యడంగున్.

---

1 అంగుళీం యోజయామాస న హ్యస్య ప్రాశ్నవ ద్భుజః-అనిమా. 2 వీరో జనన్యా మమ చ రాజ్ఞో దశరథస్య చ-అనిమా.

చ. అనవిని భీమశౌర్యుఁడగు ♦ నాహనుమంతుఁడు సీతఁగాంచి నీ
పనిచినయట్లు చేసెదను ♦ బాగుగ నంచుఁ బ్రతిజ్ఞచేసి యా
జనకజపాదపద్మముల ♦ భక్తిచెలంగ శిరంబుసోఁకి వం
దనములుసల్పి రాముఁగనఁ ♦ దాఁ బయనంబును జేయఁగోరినన్. ౫౯ 1593

క. హనుమ ప్రయాణంబగుటను, గని బాష్పపయఃకణములు ♦ గన్నుల గురువా
క్కున నాతని కిట్లను; నో, హనుమంతా! కుశలమడుగు ♦ మా రాఘవులన్. ౬౦

క. వనచరపతిఁ దన్మిత్రుల, వనచరులను వృద్ధులైన ♦ వారల నెల్లఁ ద
క్కినవారి ధర్మమార్గంబునఁ గ్రమముగ క్షేమమడుగు ♦ము మదుక్తిగ నే. ౬౧

క. గురుభుజుఁ డౌరాముఁడు దు, స్తరదుఃఖపయోధి దీ ♦ దాఁటించునదే
వరుసను దద్విధిఁ బల్కుము;, పరికింపఁగ నీవెదిక్కు ♦ పావనశీలా! ౬౨ 1596

తే. కీర్తిమంతుఁడు శ్రీరాముఁ ♦ డార్తిహరుఁడు
గాన నిల్లాలనగునన్నుఁ ♦ గాచుదిక్కు
గానకయె చావకుండెడ ♦ కరణి నెట్లు
చేయునట్లుగ నతనికిఁ ♦ జెప్పుమీవు. ౬౩ 1597

క. దానన్ ధర్మము గల్గును, మానక యిమ్మాటచేత ♦ మహిధర్మంబున్
వానరవర! నీవొందుము;, భూనాథుఁడు యుష్మదుక్తి ♦ పుంజమువలనన్. ౬౪

క. ననుఁ గొనిపోవఁగవలయును, ననుపౌరుష మట్టి వృద్ధి ♦ యగుటవలన నీ
పనియందు సాహసించును;, హనుమంతా! వీరుఁడైన ♦ యా రాఘవుఁడున్.

క. నావార్తఁ జెప్పిపంపిన, యీవాక్యల నీవలనని ♦ హితముగ వినుచున్
వేవేగ నన్నుఁబొందుట, కై విక్రమవిధిని నెఱపుఁ ♦ గడుఁ జక్కంగన్. ౬౬

క. అనవిని పవనాత్మజుఁ డా, హనుమంతుఁడు సీతపల్కు ♦ నావాక్యములన్
విని యంజలి తలఁజేరిచి, యనియెం: గాకుత్స్థుఁడీటకు ♦ నతివేగమునన్. ౬౭

క. హరిభల్లూకేశ్వరగణ, పరివృతుఁడై వచ్చి యరుల ♦ బవరంబున నె
ల్లరఁజంపి నీదుదుఃఖముఁ, బరిమార్పంగలఁడు; దేవ ♦ వారమునందున్. ౬౮

క. దనుజులయందును నరులం, దును సంగరమందు నృపతి ♦ ధూర్జటి తీవ్రా
స్త్రనికరము వైచుచుండం, గను నాతని మ్రోల నిలువఁ ♦ గలవాఁ డొకఁడున్.

చ. కనఁబడలేదు నాకు; రఘు ♦ కాంతుఁడు సూర్యయమేంద్రులన్ రణం
బునఁ దగ నోర్వఁగాఁగలఁడు ♦ భూతనయా యిఁక నీనిమిత్తమై
చని యనియందు నోర్వఁగను ♦ జాలునటంచు వచింపనేల? యో
జనకసుతా! సముద్రవృత ♦ సర్వమహీతల మేలఁబూనెడున్. ౭౦ 1604

క. అంతటియుత్సాహంబున, నెంతయు రాజిల్లుచుండు ♦ నిఁక నీకొఱకై
పంతంబున ననిచేయును, గాంతరో జయమలరుఁజుమ్ము ♦ కడుధ్రువ మిదియా.

క. అనియిట్లు సత్యమును జక్కనిదియు శ్రోత్రహితము నగు♦గాలికొడుకు వా
క్యనికరమును విని బుద్ధి న,తని గొప్పఁగఁదలఁచి, నృపతి♦తల్లజుకడకున్. ౧౮

క. అరుగందలఁచెడునాతని, త్వరఁ బలుమరు గాంచి తనదు♦ధవునందలిని
ర్భరమోదము వెలిఁబుచ్చుచు, సురుచిరవాక్యమును మైత్రి♦చొప్పలరంగన్.

క. పలుకంగఁదలఁచి యిట్లను;, బలవదరివ్రాతకాల,♦పౌరుషయుక్తో
జ్జ్వలతేజా! కోరికయుం, గలదేని రహస్యమైన♦క్షమ నిం దొకచోన్. ౧౯

తే. ఒక్కదినముండి విశ్రాంతి♦నొంది రేపు
పొమ్ము దురదృష్టమున వగఁ ♦ బొందునన్ను
నిచట సన్నిహితుఁడవయి ♦ యీవెయున్న
నిమ్మహాదుఃఖ మొకక్షణ♦మేని పాయు. ౨౧ 1609

క. వనచరవర! యీలంకకుఁ, బునరాగమనంబునకయి ♦ పూని తరలి నీ
వునుజనినఁ బ్రాణసంశయ,మునగున్ నాకిందు సత్య♦ముగ నోయనఘా. ౨౨

క. ఇందులకేమాత్రంబును, సందేహము లేదు; మునుపె ♦ చాలవగల నేఁ
బొందినదానను మఱినీ, విందుండియె చనిన నాదు♦హృదయమునందున్.

ఆ. కలిగియున్నవగల♦కంటెను బెనువగ, లమరి యవ్వినన్ను ♦ నార్తిమునుఁగఁ
జేసి తాపమును న♦చింత్యంబు హెచ్చించు;, వానరేంద్ర! వీర♦వరగుణాఢ్య.

సీ. నీకు సహాయులౌ ♦ నిఖిలవానరభల్లుకంబులనుగుఱించి ♦ కడువివృతము
గను సందియంబు నా♦కును మ్రోఁగనిల్చినయట్టులున్నది; దాఁట♦నసువుగాని
యీమహాజలనిధి ♦ నెట్లుదాఁటంగలవార లాభల్లూక♦వరులుగాని
వనచరులునుగాని ♦ వసుధేంద్రపుత్రులుగాని, యే లనఁగ ని♦క్కడలిదాఁటఁ
ఆ. గల్గునట్టిశక్తి ♦ గరుడునకును, వాయు,వునకు, నీకు, నీము♦వురకుఁ దప్ప
నొరులకెన్న లేక ♦ యుండు, వీరా! యిట్టు, లలవిగానిపనిని ♦ నరయు దీని.

క. ఒనఁగూర్పఁ జేయువిషయం,బున నీవిఘ్నమున కీవు ♦ బుద్ధిని దలపో
సినఁ దోఁచెడు పరిహారం,బును దెల్పుము కార్యవిదుల ♦ ముఖ్యుఁడవుగదా.

క. పరవీరహంత వీవొ, దరయఁగ నీవొక్కఁడవె మ♦హాకార్యము ని
త్తరుణమునఁ జేయఁజాలుదు, వురుశక్తిం జూపి యిట్టు ♦ లొనరుపఁబూనన్.

తే. నీదుశక్తిసమృద్ధియు ♦ నీకె కీర్తి
కరముగానుండు నాకేమి♦కాదు; రాముఁ
డఖిలసేనాసమేతుఁడై ♦ యరుగుదెంచి
జన్యమున రావణుంజంపి ♦ జయముఁ గాంచి. ౨౮ 1616

క. తనపురికి నన్నుఁ గొనిపో,వున యే నదియే సుకీర్తిఁ ♦ బొందించును న
న్నును; జరసేనాళివిమ,ర్దనచణుఁడౌ రాముఁ డీవు♦రంబును నెల్లన్. ౨౯ 1617

క. ఘనబాణసంకులంబుగ, నొనరిచికొనిపోవునేని ♦ యొగి ననునిది యా
తనికిఁ దుల్యంబగు; నని శూరుండై మహాత్ముఁ ♦ డారాఘవుఁడున్. 3౦

క. అనురూపమౌ పరాక్రమమును నెఱపెడునట్లు చేయు♦ము మహాత్మా! నీ
వనియె; సదర్థయుతంబై, పనివడి యన్యోన్యవిహిత♦భావము తగఁగన్. 3౦½

తే. హేతుయుక్తమునై యున్న♦యింతిమిన్న
పలుకు లాలించి చెప్పంగ ♦ వలసియున్న
వాక్యకాలం జెప్ప నిట్లనె ♦ వాయుతనయుఁ
డఖిలభల్లూకకీశసం♦ఘాధివిభుఁడు. 3౨½ 1620

క. వనచరపుంగవుఁడును బల,మును మిక్కిలిగలిగి మతుల♦మున మించెడు మా
ర్యనితనయుఁడు సుగ్రీవుఁడు, పనిదీని నదెట్టులైన ♦ వారక చేయన్. 33

క. కృతనిశ్చయుఁడై యున్నాఁ, డతివరో! దనుజాంతకుఁడగు♦నాతఁడు నమరో
ద్ధతు లగుసహస్రకోటుల, హితవనచరవీరభటుల ♦ నెల్లరఁ గడఁకన్. 33½

తే. తోడుకొని వేగవచ్చు; నా♦థుఁడగునతని
యాజ్ఞ విక్రమసంపన్ను♦లై బలాఢ్యు
లై మహావీరులై మన♦స్సట్లు వేగ
గమనులు నగుకపీంద్రులు ♦ గలరు మిగుల. 3౪ 1623

క. వాహార్ద్ధావధ స్థైర్య,కార్యగతుల్ మెఱయఁ దిరుగఁ♦జాలుదు రతివా
భూరితర తేజు లగుటను, వారలు గీడ్పడరు కార్య♦వారమునందున్. 3౬ 1624

క. అమితోత్సాహులు వారలు, సమీరపథమందు వేడ్కఁ ♦ జరియించుచు సం
ద్రము లద్రులు గలయీధర, నమితగతిన్ సంచరించి ♦ రనకృతబలులై. 3౭

క. విను సుగ్రీవునిపరిసర,మున నాకంటెను మవీర్య♦మున నొప్పిన వా
రును మత్సములును నగుకపు, లనేకు లున్నారు గాన ♦ మల్పుని నొకఁడన్.

చ. *తరుణిరో! లోక మందలరు♦ధారణినాథులు సేనలోన ధీ
కరబలశాలి నెచ్చటికిఁ ♦ గాని యొకప్పుడు పంప రల్పులౌ
నరులను బంపుచుందురుగద ♦ నన్నును నల్పునిఁ బంప నిప్డు సా
గరమును దాఁటివచ్చితి నిఁ♦కన్ బలవంతులమాటఁ జూడుమా. 3౯ 1627

చ. కనుకనె దేవి! నీవిపుడు ♦ కాంచెదువిప్పరితాపమేల? యీ
ఘనతరశోకమున్ వదలఁ♦గాఁ దగు, వానరయూథనాథు లొ
య్యన నొకసారియే యెగిరి ♦ యంబుధి దాఁటి పురంబు దీనిఁ జ
య్యనఁ గనఁజాలువారలు; మ♦హాబలవంతులు రామలక్ష్మణుల్. ౪౦½ 1626

క. నావీఁపునెక్కి తోఁచెదు, నావిధు భానులనుబోలి ♦ యలరుచుఁ దల్లీ
నీవున్న యెడకు రాఁగల; రావీరులు పురుషవర్యు ♦ లగు రాఘవులున్. ౪౧

* న హి ప్రకృష్టాః ప్రేష్యంతే ప్రేష్యంతే హీతరే జనాః-అనుమా.

క. ఇరువురును వచ్చి యీపుర, వరమును బహుళోగ్రబాణ♦వారముచేతన్
గరము వినాశము నొందఁగఁ, దరుణీ చేయంగఁగలరు ♦ తథ్యము సుమ్మీ. ౪౩

క. వినుము వరారోహా! రఘు, తనయుఁడు రాముండు బంధు♦తతియుక్తుని నీ
దనుజేంద్రుఁ జంపి నినుఁగొని, తననగరముఁ జేరఁ గలఁడు ♦ తల్లీ యింకన్.

తే. ఊఱడిల్లుము మంగళం ♦ బొప్పఁగాక
నీకుఁ, గాలము నెన్నుచు ♦ నీవు భీతిఁ
బాసియుండుము జ్వలియించు♦వహ్నిఁబోలు
కాంతు రామునిఁ జూడంగఁ♦గలవు వేగ. ౪౪ 1632

క. తనయులతో మంత్రులతోఁ, దనప్రియబాంధవులతోడ ♦ దనుజేంద్రుఁడు చ
చ్చినఁ జంద్రుని రోహిణిపొం, దినగతిఁ బొందంగఁగలవు ♦ [1]దీనసురమణిన్.

క. జనకసుతా! దేవీ! యీ, ఘనశోకంబెల్ల నడఁగు ♦ త్వత్పతి యిట నీ
దనుజేంద్రుఁజంపు, నీవును, గనఁగల వావిధమునెల్లఁ ♦ గనుపండువుగన్. ౪౬

చ. అనియిటు మారుతేంద్రసుతుఁ ♦ డామెను నూఱడిలంగఁ జేసి తాఁ
జన మది నెంచుచున్ మరల ♦ జానకిఁ గాంచి వచించె నిట్లు; రా
మునిఁ గృతకృత్యు శత్రుహరు ♦ భూరిధనుర్ధరు లక్ష్మణున్ జవం
బున [2]నిట ద్వారభాగమును ♦ బొంది చెలంగఁగఁ గాంతు వాదృతిన్. ౪౭

సీ. దంష్ట్రానఖాయుధ♦తతి చెలువారఁగ హరివిక్రమంబుల ♦ నతిశయిల్లి
వీరులై మదహస్తి♦విధమునఁ బెంపొంది శోభిల్లుకపులను ♦ జూడఁగలవు
ద్వారసీమల నిండె; ♦ తల్లిరో! శైలాంబుదములట్టిభూరిదే♦హముల వెలసి
వనచరముఖ్యులు♦వరుస గుంపుగఁ గూడి [3]యీపురములయాద్రి♦నెసఁగుసాను

తే. వులను గర్జింపఁగాఁ గనఁ♦గలవు వేగ;
రాముఁ డతిఘోరమదనశ♦స్త్రప్రవిద్ధ
మర్ముఁడై సింహబాధిత♦మదకరియటు
సుఖమునొందక యున్నాఁడు ♦ సుమ్ము; దేవి. ౫౦ 1636

క. అనదవలె నేడువకుమా, మనసున నప్రియముగాంచి ♦ మానిని! తూలం
జనదిఁక; శచి కింద్రునివలెఁ, దనరెడు నాథుండు రామ♦ధరణివుఁ డెలమిన్.

తే. [4]ధరణి రామునికంటె ను♦త్తరుఁ డెవండు
గలఁడు లక్ష్మణతుల్యుఁడు ♦ గలఁడె యన్యుఁ
డాశ్రయులు నీకునైన యా♦యన్నదమ్ము
లగ్నివాయుసమానులో♦యంబ నిజము. ౫౩ 1638

---

1 దీనసురమణిన్=దీనులపాలిచింతామణిని. ఈపదము ప్రకృతభావోద్ధారకమని చేర్పఁబడినది. 2 క్షిప్రం ద్రక్ష్యసి రాఘవమ్, లక్ష్మణం చ ధనుష్పాణిం లంకాద్వార ముపస్థితమ్-అనిమూ. 3 లంకామలయసానుషు-అనిమూ. 4 అగ్నిమారుతకల్పౌ తౌ భ్రాతరౌ తవ సంశ్రయా-అనిమూ.

చ. దనుజనివాసమై మిగుల ♦ దారుణమై కనుపట్టు సీస్థలం
బునఁ జిరకాలముండ వికఁక ♦ భూపతి రాముఁడు వేగవచ్చు నేఁ
జన రఘురాముఁ జేరుటకుఁ ♦ జాలినకాలముమాత్ర మోరిమిం
గని సమయంబునన్ గడవు ♦ క్రమ్మఱి వేగమువత్తు రాముతోన్. ౫౮ 1639

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౪౦ - వ సర్గము.

{ సీత యింక వొకగుఱుతు రామునకుం జెప్పి పంపుట.
హనుమ మీఁదికార్యము నాలోచించుట. }

చ. సురసుతవోలె నెంతయును ♦ శోభిలుసీత మహాత్ముఁడైన కే
సరిసుతుఁ డిట్లుగాఁ బలుకు♦సారవచస్తతి నాలకించి వే
పరమహితంబుగాఁ బలికె; ♦ భవ్యసువార్తను దెల్పునిన్ను నేఁ
గరము గనం బ్రహర్షమును ♦ గాంచితి వాయుకుమార! కావునన్. ౧౹ 1640

తే. వానగురిసినతర్వాత ♦ వసుధ మున్ను
సగము మొలిచినయట్టిస♦స్యంబు మరల
మొలచునటు లర్ధకార్యంబు ♦ ఫలమునందె
ననుచు సంతోష మందెద ♦ నార్య యిపుడు. ౨ 1641

సీ. ఘనదుఃఖకర్శితాం♦గంబుల నాపురుషోత్తము నాకాంతు ♦ నొగి స్పృశింపఁ
గల్గుచందమ్మునఁ ♦ గరుణ నాపైనుంచి కార్యంబు ఘటియింపు; ♦ కపిగణవర!
కాకిపైఁ గోపించి ♦ కాంతుఁడు తృణమును వైచి తదక్షిని ♦ బాడుచేసి
నట్టివార్తను నీకు ♦ నానవాలుగఁ జెప్పితినిగద మఱొకగు♦ర్తును వచింతుఁ;
ఆ. బల్కు మేనుజెప్పు♦పగిదిగ *నోరామ, యొక్కనాఁడు నుదుట ♦ నున్నతిలక
మెట్లొ మాసిపోవ ♦ నీవద్దె మణిశిలఁ, బొట్టుచేసి ప్రీతి ♦ పొదలుచుండ ౪౹

క. చక్కఁగ నునిచితివిగదా, చెక్కిలివయి దాని నిప్డు ♦ చిత్తమునందున్
జక్క స్మరింపుము; రామా, మిక్కిలిబలశాలి వీవు ♦ మేదినియందున్. ౫ 1643

క. సురపతివరుణోపముఁడవు, పరికింపఁగ నట్టినీవు ♦ భార్యను దనుజే
శ్వరుచేత నపహృతను శ్రీకరదనుజాంతరనివాస♦కారిణి సీతన్. ౬౹ 1644

క. వగపాలు కాకయుండెదు, తగవును విడనాడి యుంట ♦ ధర్మమె? కాంతిన్
మిగిలెడుచూడామణి నిటు, వగలొందుచు నింతవఱకు ♦ బాగుగ దీనిన్. ౭

క. పరిరక్షించితి ననఘా, కరమేఁ జెడువగల దీనిఁ ♦ గనుచున్ నిను నేఁ
బరికించినట్లు మోద,స్ఫురణము నొందుదును; రామ♦సుగుణగణాఢ్యా. ౮౹

---

* సీత హనుమతో నిట్లు చెప్పుచుని తెల్పి రాముని సంబోధించి యావార్త తెల్పుచున్నదని యెఱుంగవలెను. త్వయా ప్రణష్టే తిలకే తం కిల స్మర్తుమర్హసి-అనియు.

క. సిరులం బొల్చుచు రత్నా,కరసంభవ మైనదీని ♦ క్ష్మాపాలక! నీ
పరిసరమున కనిపితి నే,వరుసను నీవగలఁ జిక్కి ♦ బ్రదుకఁగలనిఁకన్. ౮ 1647
క. నినుఁ గనుదు నన్నయీయా,శను దుర్భరదుఃఖములను ♦ సాధ్వసరూపం
బునఁదగు నీనెలఁతలపిం, డనియెడుహృదయచ్ఛిదంబు ♦ లగుపల్కులనున్. ౯
తే. [1]ఓర్చుకొని యింతదాఁక నే♦నున్నదాన;
శత్రుసూదన! యొక్కమా♦సంబె యింక
బ్రదికియుండెద నామీఁద ♦ బ్రదికియుండఁ
జాల నినుఁగాన కేనొక్క♦క్షణముగాని. ౧౦ 1649
క. దనుజేంద్రుఁ డతిక్రూరుఁడు, ననుఁ గాంచెదువిధమునన్ మ♦నంబున కార్తిం
గనిపింపఁ జేయుచుండును, వినితెని నీవార్తినొందు♦విధ మటుగానన్. ౧౦½
ఆ. నెలకుమీఁద క్షణము ♦ నే మనఁజాల; నో
రామచంద్ర యనుచు ♦ రాముఁగూర్చి
యశ్రుపూర్ణనయన ♦ యై యేడ్చుజానకి
పలుకు లాలకించి ♦ పవనసుతుఁడు. ౧౧½ 1651
క. గురుతేజుఁడు గావున నా, కరుణోక్తుల కార్తినొంది ♦ కడుఁదమిఁ బలికెన్;
దరుణీ! నీశోకముననె, ధరణీశుఁడు విముఖుఁడయ్యెఁ ♦ దథ్యము సుమ్మీ. ౧౨½
క. అని సత్యమునే సాక్షిగ, నొనరిచి నేఁబలుకువాఁడ ♦ నోసీతా! రా
మునిదుఃఖముఁ గని లక్ష్మణుఁ, డనుకంపఁ దపించుచుండు ♦ ననవరతంబున్. ౧౩
చ. కనఁబడితీవు కష్టమునఁ ♦ గన్నులపండువుగాఁగ సంతసం
బున కనువైనకాలమిది ♦ పొక్కఁగఁ గాలముగాదు తల్లిరో
విను మిఁక నీముహూర్తమున ♦ విచ్యుతదుఃఖవుగాఁ జెలంగుదీ
వని పనిఁబూని చెప్పఁగల♦నారిపుసూదను లైనరాఘవుల్. ౧౪½ 1654
చ. ఇరువురు పూరుషోత్తములు ♦ నెంతయు నిన్గన నుత్సహించుచుం
దురు గనుకన్ బ్రయత్నమునఁ ♦ దోడనె యిప్పురిఁ బూదిచేయువా;
రురునమరంబునందు దను♦జోత్తరుఁ గ్రూరుని బంధుయుక్తు ని
ర్భరగురువిక్రమంబు గదు♦భాసిలఁ జంపి [2]విశాలలోచనా. ౧౫½ 1655
చ. నినుఁ దమపత్తనంబునకు ♦ నెమ్మిని దోడ్కొనిపోవువార; లిం
కను నిను దేన రాఘవుఁడు ♦ గాదలిపత్నియె యంచెఱుంగునో
యనుపమమైనచిహ్నమును ♦ నాదృతి నింకొకదానినీయఁగాఁ
జను; నన సీత యిట్లనియె ♦ స్పర్శనపుత్ర! మహాపరాక్రమా. ౧౬ 1656
క. అనుపమచిహ్నంబును ని,చ్చినదాననుగాదె మున్ను ♦ చెచ్చెఱ మత్కే

---

1 మాసా దూర్ధ్వం నజీవిష్యే త్వయా హీనా నృపాత్మజ, ... నజీవేయ మహూం క్షణమ్-అపిమూ. 2 రాఘవౌ త్వాం విశాలాక్షి-అపిమా.

తనికరభూషణమగుదా,నిని గన నీపల్కులెల్ల ♦ నృపపతి నమ్మున్. ౧౯ 1657

క. అనవిని శ్రీమంతుం డా, వనచరతిలకుండు దాని ♦ వరమణిఁ గొని యా
జనకజకు మ్రొక్కి తలతోఁ, దనపయనము సాగఁ జేయఁ ♦ దగఁగోరె మదిన్.

సీ. జానకి యాతని ♦ సాగరలంఘనోత్సాహుని వర్ధిత ♦ తనుని దీవ్ర
వేగుని హరివరు ♦ వీరుని హనుమంతుఁ గని యశ్రుపూర్ణవ ♦ దన మమరఁగ
గద్గదస్వరమునఁ ♦ గడఁగి యిట్లనియె దైన్యంబునఁ; బంచాస ♦ నాథ శౌర్య
లయినరాఘవులను ♦ సకలవానరపతి నాతనిమంత్రుల ♦ నందఱను ద

తే. గంగ నడిగితి ననిపల్కి ♦ కర్బురాంత
రమునఁ గుశలముగనె యున్న ♦ దమలచరితుఁ
డైనరామునిఁ దలఁచుచు ♦ నంచుఁ బల్కు;
మమ్మహాబాహుఁ డగురాముఁ ♦ డరుగుదెంచి ౨౨ 1659

క. నను నీఘనదుఃఖార్ణవ, మునునుండి తరింపఁ జేయఁ ♦ బూనునటుల రా
మునకుం జెప్పుము చక్కఁగ; వనచరవర! నీవు భూవ ♦ వరునన్నిధిన్. ౨౩

క. చనఁగానె యాభయంకర, ఘనదుఃఖము, [1]రాక్షసులొగిఁ ♦ గడుభయదముగా
ననుఁబల్కు భర్త్సనంబుల, వినినవి యన్నింటి రామ ♦ విభునకుఁ జెపుమా.

తే. [2]నీకు మార్గము శివమగుఁ ♦ గాక; యనియె
రాజపుత్రిక యొసఁగిన ♦ రత్నవరముఁ
గైకొనుచుఁ గృతకృత్యుఁడై ♦ కడు ముదమునఁ
జిత్త మలరంగ నిఁకనేమి ♦ చేయఁదగును ౨౫ 1662

క. [3]అని తలఁచి చేయవలసిన, పని యించుకయుంచు నెఱిఁగి ♦ పావని చేత
స్సున నుత్తరదిగ్గమనం, బును జేయఁ దలంపుఁ గొనియెఁ ♦ బొంగుచు నంతన్.

నలువదియవ సర్గము సంపూర్ణము.

---

౪౧ - వ సర్గము.

హనుమంతుఁ డశోకవనభంగ మొనర్చుట.

చ. [4]జనకజ! చారువాక్యముల ♦ నన్నుతిఁ జేయఁగఁ దాఁ బ్రయాణమై
చన మదినెంచి యాజ్ఞఁగొని ♦ సాగిలి మ్రొక్కి తదంతికంబు నొ

---

1 రక్షోభి రేభిః పరిభర్త్సనంచ-అనిమూ. 2 శివశ్చ తేఽధ్వాస్తు హరిప్రవీర-అనిమూ.
3 అల్పావశేషం ప్రసమీక్ష్య కార్యం దిశం హ్యుదీచీం మనసా జగామ-అనిమూ. ఇట మనసా జగామ యనుదానిచేఁ గొండఱు హనుమంతునకు రోగదృష్టికలదని యర్థము చెప్పుచున్నారు. చెప్పిచెప్పియర్థములఁ జెప్పు వ్యాఖ్యాతలు పూనరేమో. కాని వతి పాటింపఁబడగవని తెలియంగవలయు.
4 స చ వాగ్భిః ప్రశస్తాభి ర్గమిష్యన్ పూజితస్తయా-అనిమూ.

య్యన నెడఁబాసి తాఁ దలఁచె ♦ నాత్మను బావని; సీతఁజూడఁగా
దనుజునిదౌ బలంబెఱుఁగఁ ♦ దప్పక వచ్చితిఁ గాన నందులోఁ. ౧౺ 1664

సీ. [1]అత్యంతముఖ్యమౌ ♦ నవనిజఁ గనుపని ♦ యైనది యిఁక రావ♦ణాసురహృద
యమునుగాంచుటయొక్కఁ♦డవశిష్టమైయున్నదిదియల్పమగు కార్య♦మెయగుదీని
విషయమై తలపోయ ♦ విమలంబులౌ సామదానముల్ మఱియు భే♦దంబుననెడు
నట్టియుపాయత్ర♦యంబును వదలెద నవ్వలిదగునుపా♦యంబె యిపుడు

ఆ. కార్యసాధనముగఁ ♦ గనఁబడుచున్నది;
యరయ నసురవరుల♦యందు సామ
మప్రయోగ్యమె యగు ♦ నవ్వారుకుమతులు;
ధనికులందుఁ దగదు ♦ దానమెపుడు. ౨౺ 1665

క. [2]దనుజేంద్రుఁడు ధనబలముల, ననుపముఁ డట్లౌట భేద ♦ మనెడునుపాయం
బున సాధింప సమర్థుఁడు, జనులు బలాధికులు భేద♦సాధ్యు లగుదురే. 3

క. అరయఁగ దండోపాయమె, తరుణమ్మున నిందుఁ జూపఁ♦దగు సమ్మతమై
పరఁగెడునాకిపు డది దు,స్తరకార్యము దీనిఁ జక్క ♦ సాధింపంగన్. ౪। 1667

సీ. విక్రమమేతప్ప ♦ వేఱొక్కఁడేదియు నరసినఁ బొసఁగ దె♦ట్లైనఁగాని
యనియొనరిచి దాన♦వాధిపులం జంపితినయేని తక్కిన♦దనుజులెట్లొ [రొ
మార్దవంబును గాంత్రు;♦[3]మహిని నెవ్వని నొక కార్యమునొనరుపఁ♦గాఁబనుతు
యతఁడు దానింజేసి ♦ యందుల కవిరుద్ధము లగు నెన్నో కార్య♦ముల నొనర్ప

ఆ. వలయునట్టివాఁడె ♦ యిలఁ గార్యసాధకుఁ, డగును; జేయఁబూని♦నట్టి కార్య
మల్పమైన నెట్లొ ♦ యద్దాని నొకహేతు,వుననె చక్కఁ జేయఁ♦బోలదెపుడు.

క. జనుఁ డెవ్వఁ డొక్క కార్యం, బునకుం గలహేతువుల స♦మూహ మెఱిఁగి య
ప్పనిని బహూపాయంబులఁ, బనివడి సాధించునతఁడె ♦ పటుఁ డనఁబడెడున్.

చ. అరిబలమున్ స్వకీయబల ♦ మారసి యందలితారతమ్య మి
క్కరణిగ నుండుసంచు మది ♦ గాఢముగాఁ దలపోసి యుండె నే
హరిపతిపత్తనంబునకు ♦ నవ్వలఁ బోవుదునేని సీతనున్
సురరిపుఁ జూచి రావణుని♦చొప్పు సమస్తము నేనెఱుంగుటన్
హరిపతి నాకుఁ జెప్పినది♦యంతయుఁ దీర్చినవాఁడనౌదుఁగా. ౭ 1670

తే. ఇట్టులొనరింప కవనిజ ♦ నిచటఁ గాంచి
పోవుదునయేని దనుజుల♦పొంకమెట్టి

1 ఇందు మూలమునకు వ్యాఖ్యాతలు నిర్ణయించినయర్థసారమే చెప్పఁబడినది. 2 నభేదసాధ్యా బలదర్పితాజనాః-అనిమూ. 2 కార్యే కర్మణి నిర్దిష్టే యో బహూన్యపి సాధయేత్, పూర్వ కార్యావిరోధేన సకార్యం కర్తు మర్హతి-అనిమూ.

దనిన నేమనిచెప్పుదు? ♦ నరయ నిపుడు
సంగరం బెట్టులౌనొ యా♦చందముగను. ౭ 1671

క. దనుజులతో నయ్యెడున, ట్లొనరింపఁగ వలయుఁగాదె ♦ యుద్ధము ముఖరీ
తిని గల్గఁజేయుటే కద, యనుకూలి ప్పట్లుచేయు ♦ దనుజేంద్రుఁడిఁకన్. ౮

క. తనవారిబలము నాబల,మును జక్కఁగఁ దెలిసికొనును; ♦ మొనసి యనిని నా
దనుజేంద్రునిసచివభటు, లనిఖిలసుభటులను నేను ♦ శౌర్యము పొంగన్. ౯

తే. [1]మాఱుకొని సీతనుం గూర్చి ♦ మనసదెల్లు
దనుజపతికున్నదో వాని♦దర్పమెంతొ
చక్కఁగనుఁగొని యిటనుండి ♦ స్వపురమునకుఁ
బోవువాఁడను; వనమిద్ది ♦ పొలువుమీఱ. ౧౦ 1674

క. పరమక్రూరుం డగుదను, జరమణుని వనంబు మిగులు♦శక్రవనంబుల్
బరమము హృదయములకు సుం,దరమును బహుతరులతాళి♦తానమ్ము నగున్.

చ. వనమును దీని నిత్తఱిని ♦ బాడొనరించెద శుష్కకాననం
బును జ్వలనుండు కాల్చుక్రియఁ ♦ బొంగుచు నేనటుచేయఁగా దశా
ననున కమర్ష మొప్పుచు న♦నాగతురంగరథాంగయుక్తమై
తనరి త్రిశూలముఖ్యములఁ ♦ దాల్చినసైన్యముఁ బంపునాతఁడున్. ౧౧

క. వారికి నాకును నిదిగో, ఘోరంబగుసంగరంబ♦గున్ మఱినేనే
వారికిని దుర్భరంబగు, శూరత్వమునిూఱ బలముఁ ♦ జూపుచు ననిలోన్.

తే. చండవిక్రము లైనరా♦క్షసులనెల్ల
నొకట నెదిరించి వారల ♦ నొగి వధించి
యంత సుఖముగఁ గిష్కింధ ♦ కరుగువాఁడ;
ననుచుఁ దలపోసి యమ్మరు♦దాత్మజుండు. ౧౩ 1678

చ. అనుపమభీమవిక్రమము ♦ నాహవకాంక్షయుఁ బొంగఁ గ్రోధియై
కనదురువక్షవేగమున ♦ క్ష్మారుహసంతతిఁ గూలఁద్రోయసా
గెను; దరువాత వాయుజుఁడు ♦ కీర్తితశౌర్యుఁడు మత్తపక్షిబృం
దనిబిడమై మహీరుహాల♦తాతతిజుష్టము నై చెలంగుమున్. ౧౪ 1679

క. కనఁదగునా ప్రమదావన,మును బాడొనరించె; వృక్ష♦ములు గూలఁగఁ దె
న్నునఁదగు సలిలాశయములు, ఘనశోభ దొలంగి చెడఁగఁ♦గాంచనశిఖరుల్.

ఆ. చూర్ణితంబులగుచు ♦ సొంపును బాయంగ, నాయశోకవనము ♦ హాస్యదప్పి
యప్రియంబుగాఁగ ♦ నత్తఱిఁ జూపట్టె; నిట్టులందుఁ బక్షు♦లెల్ల బెదరి. ౧౬

---

1 హృదిస్థితం తస్య మతం బలంచ వై సుఖేన మత్వాహ మితః పునః వ్రజే-అనియా. మతం సీతావిషయకాధ్యవసాయం బలం చ మత్వా-అనివార్యార్థః.

సీ. కలనాదములు కడుఁ♦జెలఁగఁగా మొఱపెట్ట, సలిలాశయంబులు ♦ సమసిపోవఁ
దరులతాసముదాయ♦తామ్రపల్లవములు వాడియుండంగ దా♦వహుతవహుని
చేఁ గాల్పఁబడినట్లు ♦ చెచ్చెఱఁ గన్పట్టె; నందలితీఁగ లా♦త్మాశ్రయతరు
వరములు నశియింప♦వసుధపైఁ బడియుండి విహ్వలలై యున్న♦వెలఁదులవలెఁ
ఆ. గానఁబడియెఁ; బాడు♦గావింపఁబడినల,తాగృహాళియట్లె ♦ దగినచిత్ర
భవనములును, గల్గి ♦ [1]ఫణులును సత్వముల్, దెసల కరుగ నద్ది ♦ తీరుదప్పి.

క. కన నప్రియదర్శన మ,య్యెను నందు శిలాగృహమ్ము ♦ లెల్లగృహంబుల్
పనివడి చెడిపోవుట న,వ్వన మప్పుడు రూపుచెడుటఁ ♦ బాడుగఁ దోఁచెన్.

సీ. అసురనాయకు మహో♦ద్యానమై తగులతాగణమ దేకీడును ♦ గాంచకుండ
ముద్దుగాఁ బెరుగుచు♦ముదమును గూర్చుచు నంతఃపురోద్యాన♦మైనయాయ
శోకవనంబప్డు ♦ శూరుఁ డౌహనుముచే విధ్వస్తమై సొంపు ♦ విడిచి శోచ
నీయముగానుండె; ♦ నాయర్థపతి యగునసురేంద్రునకుఁ జాల ♦ నప్రియంబుఁ
ఆ. బొనఁగఁజేసి తాను ♦ భూరిబలాఢ్యుఁడై
ప్రబలులైన దనుజ♦వరులతోడ
ననిని జేయఁగోరి ♦ [2]యధికకాంతిని మీఱి
తోరణమున హనుమ ♦ గూరుచుండె. ౨౧ 1684

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

వనభంగవార్త విని రావణుఁడు సేనలఁ బంపుట.

క. అంతట లంకం గలవా, రెంతయు ద్విజనాదముల మ♦హీరుహపతనా
త్యంతరవంబుల భయసం,భ్రాంతులు కాఁ జూడఁగి; రచటి♦పక్షులుమృగముల్.

క. భీతిసమాక్రమణాకుల, చేతస్సులఁ బాఱఁజొచ్చెఁ; ♦ జెంతనె యసుర
వ్రాతవినాశనసూచక, భీతిప్రదహేతువు లట ♦ విస్తరిలెఁ గడున్. ౨ 1686

సీ. వికృతాస్యలయినయా♦వెలఁదు లాధ్వనికి మే
ల్కాంచి యెంతయును భ♦గ్నమగువనము
వీరుఁడై తనరారు♦మారుతపుత్రునిఁ
గాంచిరి; శూరుఁడై ♦ మించి దీర్ఘ
బాహువులును మహా♦బలము గల్గినమరు
త్తనయుండు రాక్షస♦తరుణులఁ గని
వారికి భీతిని ♦ గూరుచు గొప్పరూ
పంబును దాల్చె; నా♦పడఁతులెల్లఁ

---

1 మహోరగైర్వ్యాళమృగైశ్చ-అనియూ. 2 శ్రియాజ్వలన్ తోరణమాస్థితః కపిః-అనియూ.

తే. బర్వతాయతదేహుఁడై ♦ ప్రౌఢబలము, వెలయ నున్నకపింగని ♦ పలికిరిట్లు
జనకసుతతోడ: నెవ్వఁడీ ♦ వనచరుండు, వీనిపేరేమి దేనిఁ ♦ బూనివచ్చె. ౬

క. పనిచినవాఁ డెవ్వండే, జనపదమున నుండివచ్చె? ♦ జానకి! నీతో
డను నేమిగ భాషించెను?, వనజాక్షి! సుందరి! భ ♦ వత్స్వాంతమునన్. ౭

ఉ. [1]ఏమియు సాధ్వసంబుఁ గన ♦ కీవిషయంబు సవిస్తరంబుగా
నేమికొఱంతలేక యితఁ ♦ డిత్తఱిఁ జెప్పినమాటలెల్ల మా
తో మగువా వచింపు; మనఁ ♦ దోయరుహానన, చారుగాత్రి, యా
రాముని పత్ని యిట్లనియె ♦ రాక్షసులెల్లఁ గామరూపులే. ౮ 1689

క. కావున వారిచరిత్రము, లేవెరవున నెఱుఁగుదాన; ♦ నీక మీరలెగా
దే వారి నెఱుఁగఁగల [2]రా,శీవిషపాదములఫణులె ♦ క్షితిని నెఱుంగున్. ౯

క. పని దేనిఁ బూనివచ్చెనొ, వనచరుఁ డితఁ డెవ్వఁడో యెఱుఁగు ♦ వారలు మీరే
వినుఁ డిది నిస్సందేహ; మ్మితనిఁ గని నామనము చాలఁ ♦ దత్తఱపడెడిన్. ౧౦

క. ఇతఁ డెవ్వఁడో మీరె నాకును, హితముగఁ దెల్పుండు; వీని ♦ నేఁ గన నెవఁడో
దితిజుండు కామరూపియొ, యితరుఁడు కాఁడనుచుఁ దోఁచె ♦ నెల్లవిధములన్.

చ. జనకజ యిట్లుపల్క దితి ♦ సంభవకాంతలు భీతినొంది యా
వనమున నెల్లదిక్కులకుఁ ♦ బాఱిరి, కొందఱు సీతఁగావఁగాఁ
జనునని యుండి రక్కడనె ♦ సత్వర మీవిధమెల్ల తెల్పఁగన్
జని తెలుపంగ నో ననుచుఁ ♦ జానలు పోయిరి కొంద ఱత్తఱిన్. ౧౧ 1693

తే. వికృతముఖములు గలుగు నా ♦ వెలఁదులెల్ల
దనుజవిభుచెంత కరిగి భీ ♦ తిని జనింపఁ
జేయుచు విరూపులై నయా ♦ చిత్రకపివి
ధంబుఁ దెలుపంగఁ బూని రెం ♦ తయును బూన్కి. ౧౨ 1694

చ. దనుజవిభూ! యశోకవన ♦ తల్లజమధ్యమభాగమందు భీ
తిని గలిగించు దేహము, న ♦ తిస్థిరవిక్రమముఁ దెలంగఁగా
వనచరుఁ డొక్కరుండు తగు ♦ భంగిని జానకితోడఁ బల్కి తాఁ
జని ఘనతోరణాగ్రమున ♦ సంతసమొప్పఁగ నున్నవాఁడు మా. ౧౩ 1695

సీ. హరిణలోచనసీత ♦ నాతఁ డెవ్వండని బహువిధంబుల మేము ♦ ప్రశ్నచేయ
వానివిధంబు నే ♦ నైన ను జెప్పదు, దూత యీతఁడు పురు ♦ హూతుఁ డనుప
వచ్చినాఁడో లేక ♦ వైశ్రవణుఁడు పంప వచ్చినాఁడో, రఘు ♦ వరుఁడు సీత
వెదకంగఁగోరి యీ ♦ విధమునఁ బంపఁగా వచ్చినాఁడో, చెప్ప ♦ వలనుపడదు;

---

1 ఇందలి సీతావిశేషణములు మూలానువిరుద్ధము లేయని యెఱుంగందగు. 2 ఆశీవిషా ఏవ హ్యాశీవిషాణాం పాదా న్విజానాతి నసంశయః-అనిమూ.

తే. బహుళమృగగణనిబిడమై ♦ త్వన్మనోహ
రముగు ప్రమదావనంబును ♦ నమితదేహుఁ
డక్షపీంద్రుఁడు భంజించె; ♦ నవ్వనమున
నతఁడు పాడొనరింపని♦ వరయ లేదు. ౧౬౫ 1696

క. జనకసుతయున్నభాగం,బునుమాత్రము ముట్ట లేదు; ♦ భూరికపియు దా
నిని జానకి రక్షింపం,గనొ శ్రమముననో నశింపఁ♦గాఁ జేయఁడు సూ. ౧౭౫

క. ఈవిధమే కాకున్నను, నావనచరునకుఁ దలంప ♦ నగు నె శ్రమము, ర
క్షోవర! జానకినే తగఁ, గావంగాఁ జెలుపఁ డయ్యెఁ ♦ గాంతాంతికముల్. ౧౮

తే. చారుపల్లవపుష్పౌఘ♦సాంద్రమగుచుఁ
దనరునాశింశుపావృక్ష♦మును జనకజ
యాశ్రయించియె యివుడుండె ♦ నతఁడు దాన
దాని నశియింపఁజేయఁ డాఁ ♦ బూనఁడయ్యె. ౧౯ 1699

క. వనచరుఁ డుగ్రాకారుఁడు, జనకజతో మాటలాడి ♦ సద్వనమును ద్రుం
చెను గాన నుగ్రదండన,మును జేయఁగ నాజ్ఞయిమ్ము ♦ మునుముందుఁ దగన్.

తే. నీవు మదిని గ్రహించిన♦నెలఁతతోడ
నెవఁడు మాటాడు? నీకోఁతి ♦ కింక నాయు
వెంత లేకున్నయది కాన♦నే కడంగెఁ
బలుకరింపంగ నన వారి♦పలుకులు విని. ౨౧ 1701

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దారుణకోపము నొంది యంతటన్
గనులను ద్రిప్పుచున్ ఘృతము ♦ గాఢముగాఁ గొని వేల్వ దాన మం
[1]డినయనలుండువోలెను గ♦డిందిమగంటిమి మండె; నంతఁ జ
క్కనిగతి మందుదీపవుయు♦గంబుననుండియె జ్వాలతోడ నొ
య్యనఁబడు తైలబిందువుల♦ మట్టులు కోపము నొందియున్నయ
ద్దనుజుని రెండునేత్రముల ♦ దారుణరీతిని నశ్రుబిందువుల్
చినుకులరీతిఁ గాఁబడియెఁ ♦ జెచ్చెఱ; నంతటఁ దీవ్రతేజుఁ డా
వనచరు నిగ్రహించుటకుఁ ♦ బంపె స్వతుల్యుల విక్రమాఢ్యులన్. ౨౩౫ 1702

క. [2]దనుజులు వారలు కింకరు, లనఁగా నొప్పుదురు; మఱి బ♦లాధికులయి తా
మెనుబదివేలుగఁ దగి జవ,మునవలరుచునుంద్రు; భయద♦మూర్తులు వెలయన్.

క. పెనుకడుపులు పెనుదంష్ట్రిలు, ఘనబలములు నొప్పుచుండఁ♦గా ముద్గరకూ
టనికరకరులై యందఱు, ననిపైఁ దమమనము లొలయ ♦ హానుమం బట్టన్.

---

1 దీప్తాభ్యామివ దీపాభ్యాం సార్చిష స్స్నేహబిందవః-అనియూ. 2 కింకరా న్నామ రాక్ష
సాన్-అనియూ.

తే. బయలు వెడలిరి రావణు♦భవనవరము
నుండి తోరణాగ్రంబున ♦ నున్నయట్టి
వనచరునిచెంత కేగి యా♦దనుజవరులు
శలభములు వహ్నిఁబడునట్లు ♦ జవమువీఱ. ౨౮ 1705

క. ¹హనుమంతునిపై కడచిరి; దనుజులు వారెల్లఁ జిత్ర♦తరగదలను గాం
చనదివ్యాంగదపరిఘత,తిని సూర్యాభాంబకములఁ ♦ దెగి ప్రహరింపన్. ౨౯

తే. మఱియుఁ బట్టసశూలతో♦మరవితతిని, బ్రాసముద్గరశక్తులఁ ♦ బట్టి యతని
జనమునం జుట్టుముట్టి ప్ర♦చండశౌర్య,మలరనిల్వంగ గురుతేజుఁ♦డైన హనుమ.

క. అనిసేయుకౌతుకంబునఁ, దనుకాంతి చెలంగఁ బర్వ♦తప్రతిముండై
తనతోఁక నేలఁగొట్టుచు, నొనరిచెఁ బెనునాద మప్పు ♦ డుద్ధతి తోఁపన్. ౩౦

చ. అనిలతనూజుఁ డంతట మ♦హాద్భుతకాయము నట్టిపెంచి లం
కను ధ్వనిపూరితంబుగను ♦ గాఢభుజంబుల నప్ఫళించెఁ; ద
జ్జనితమహారవంబు గిరి♦సానువులన్ బ్రతినాదముల్ దగం
బొనరిచి పర్వ నభ్రమునఁ ♦ బోయెడుపక్షులు భూమిపైఁ బడెన్. ౩౧ 1709

చ. హనుమయు నంత బిగ్గఱఁగ ♦ నార్చుచు నిట్లనిపల్కె; రాఘవుల్
ఘనబలు లెల్లవారలను ♦ గమ్రయశంబున మించియున్నవా
రనఘుఁడు సూర్యపుత్త్రుఁడు కృ♦పాకరుఁ డా రఘురాముఁ డొక్కటన్
దనకు సహాయుఁడై చెలఁగఁ ♦ దాను జెలంగును విక్రమంబునన్. ౩౩ 1710

సీ. అక్లిష్టకర్ముఁడై ♦ యలరుకోసలదేశపతికి శ్రీరామభూ♦పతికి నేను
దాసుండ, నరిబల♦సర్పసంహారుఁడను హనుమంతుఁడనువాఁడ ♦ ననిలసుతుఁడ;
శిలలచేఁ దరువరం♦బులచేత వేయివిధంబులఁ గొట్టుచు ♦ దర్పమొప్పఁ
బరఁగెడునాకు రా♦వణసహస్రంబులు సరికావు సంగర♦స్థలమునందు;
తే. దనుజవరులెల్లరును నను ♦ గనుచునుండ
నిదిగొ యీలంకఁ బీడించి ♦ యీజనకజ
కెలమిమై మ్రొక్కి కార్యంబు♦లెల్లఁ గొదువ
పడక ఫలియింప శ్రీరాము♦కడకుఁబోదు. ౩౪ 1711

క. ²అనవిని యాకింకరు లా, హనుమంతునినాదమునకు ♦ నధికభయంబుం
గని సంధ్యాంబుదవర్ణం,బున నున్నతిఁ గనినవాయు♦పుత్త్రుఁ గని రటన్. ౩౫

చ. దనుజులు రావణాజ్ఞకును ♦ దారునిబద్ధులుగాన సాధ్వసం
బును విడనాడి చెంతకును ♦ బోవఁగ వేగమ చాల కందునం

1 పరిఘైః కాంచనాంగదైః-అనిమూ. కాంచనాంగదైః-కాంచనపట్టైః-అనిగో. కాంచన భూషితైః-అనితీర్థులు. 2 తే భయ [illegible], [illegible] సంధ్యా [illegible] స్థితమ్-అనిమూ.

దును నిలుచుండి భీతికర♦తోమరముఖ్యమహాయుధంబులం
గొని ప్రహరించి; రాప్లవగ♦కుంజరుఁ డెంతయు దర్పమొప్పఁగన్. ౩౮

క. నలుప్రక్కల భీకరదను,జులు తేననుం జుట్టుముట్టి ♦ శూరత్వమునన్
బొలుచుచుఁ గనఁదోరణమునఁ,జెలఁగెడుపరిఘాయుధంబు♦చెంతకుఁజనియెన్.

తే. అరిగి భీమంబుగాఁ దగు♦నాపరిఘముఁ, దాను గైకొని గట్టిగా ♦ దానవులను
మోది యంతకపత్తన♦మునకుఁ బంపెఁ, నంత వీరుఁడుగాఁదగు ♦ ననిలజుండు.

చ. గరుడుఁడు గొప్పసర్పమును ♦ గైకొని యాకసమందుఁ బ్రీతిమైఁ
దిరిగెడునట్టిచందమున ♦ దీప్తమహాపరిఘంబు దానినిం
గరమునఁ బట్టి యభ్రమునఁ ♦ గ్రమ్రగతిన్ విహరించెఁ శూరతం
బరఁగుసమీరపుత్త్రుఁడిటు ♦ వారల వీరులఁ గింకరాఖ్యులన్. ౪౧ 1716

తే. దండధరువీటి కనిపి యు♦ద్ధమును గోరి
యాబహిర్ద్వారమునె తాను ♦ నాశ్రయించి
యుండెఁ నంతట భీతినె♦ట్లోయొకగతిఁ
జావుఁ దప్పించుకొనినరా♦క్షసులు వేగ. ౪౨ 1717

క. చని కొందఱు కింకరులా, దనుజులు హతులైరటంచు ♦ దనుజేంద్రున క
ల్లనఁ దెల్పఁ; రాక్షసేంద్రుఁడు, తనకింకరరాక్షసులును ♦ దగ్ధనబలముల్. ౪౩

చ. హనుమ పరాక్రమంబుననె ♦ యంతమునొందుట నాలకించి వే
ఘనతరకోపవేగమునఁ ♦ గన్నులు త్రిప్పుచు శౌర్యమందు నెం
దును సరిరాకయేచెలఁగి ♦ దుర్జయుఁడైనప్రహస్తపుత్త్రునిన్
హనుమను జంపఁగా ననిపె; ♦ నచ్చట నాహనుమంతుఁ డొక్కటన్. ౪౪

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౪౩ - వ సర్గము.

హనుమంతుఁడు చైత్యప్రాసాదమందున్న రక్కసులం ద్రుంచుట.

క. దనుజులఁ గింకరులం జయ్యనఁ ద్రుంచి మనంబునందె ♦ ధ్యానింపంజొ
చ్చెను; వనముఁ బాడుచేసితి, దనుజులకు నివాసమైన♦దానిన్ దీనిన్. ౧ 1720

తే. అలరుప్రాసాదమును జైత్య ♦ మనఁగనొప్పు
దాని భగ్నముఁజేయఁగాఁ ♦ బూననైతిఁ;
గనుక భయదంబుగాఁ బురిఁ ♦ గానఁబడెడు
దీనిగూడను విఱిచెద ♦ నేను నిపుడు. ౧౪ 1721

సీ. అని మదిలోనెంచి ♦ యాత్మబలంబును గనఁబఱుపఁగ ద్వార♦మును వదలుచు
నెగిరి మేరుమహీధ్ర♦శృంగంబుగతి నున్నతమగునాచైత్యంబు ♦ దానుగాంచి

దానిమీఁదికి నెక్కి ♦ వానరతిలకుండు పావని యంతటఁ ♦ బర్వతంబు
వలెనున్న ప్రాసాద♦వరముపై నెక్కి మహాతేజుఁ డౌటచే ♦ నచ్చఁడెంక

తే. నొక్కఁ డుదయించెనో యన ♦ నొప్పుమీఱ;
నంతదుర్ధర్షమై కాంతి ♦ ననుపమాన
మైనప్రాసాదమును దాని ♦ నాక్రమించి
తనరుచుల్ దగఁ [1]బారియా♦త్రమన మించె. ౫౪ 1722

చ. తనమహిమంబునన్ గుఱుతఁ ♦ దాల్చినదేహముతోడ నావురం
బునఁ దనకంఠనాదమును ♦ బోగు కలంగ భుజంబు లప్పళిం
చెను; జెవులం బగుల్చుచును ♦ జెచ్చెఱ నిండినయాస్వనంబుచే
తనె విహగంబులెల్ల వసు♦ధంబడె నభ్రమునుండి భీతిచేన్. ౬౪ 1723

తే. దానిఁ గాపాడుచున్నయా♦దనుజులెల్ల
మూర్ఛమున్గిరి; సకలాస్త్ర♦ముల నెఱుంగు
రాముఁ డెల్లర కధికుఁడై ♦ రంజిలెడిని
గాక బలశాలియైనల♦క్ష్మణుఁడు నల్లె. ౭౪ 1724

క. తనురాముఁడు పాలింపం, గనుదగుసుగ్రీవుఁ డల్లె ♦ క్రాలుచునున్నాఁ
డనఘుఁడయి యెట్టిపనులను, ఘనశక్తిని నశ్రమంబు♦గా నొనరించున్. ౮౪

తే. అట్టికోసలపతికి నే ♦ ననుఁగుబంటఁ
బగరఁ బొలియించువాఁడను ♦ వాయుసుతుఁడ
హనుమ యనువాఁడ; శిలలచే, ♦ నఖలతరువు
లను గ్రహించియు నడఁతు నే♦దనుజవితతి. ౯౪ 1726

క. కావున నాకనిమొనలో, రావణు లేక వేయిమంది ♦ రాదు సమత; [2]యిం
కే వివిధదానవులు కనఁ,గా వదలక లంకఁ బొలియఁ♦గాఁ జేసి తగన్. ౧౦౪

క. జనకజకు మ్రొక్కి వచ్చిన, పని నెఱవేఱంగ రాము♦పాలికి వేవే
చనియెద ననిపల్కెను; నా,హనుమయుఁ జైత్యస్థులైన♦యాదనుజాలతోన్.

క. ఈరీతిఁ దెలియఁబల్కుచు, దారుణభయ మంకురింపఁ ♦ దగుధ్వనితోడన్
భూరితరంబుగ నార్చెను, వారలు శతసంఖ్య లట్టి♦స్వనమును వినుచున్.

క. పలువిధము లైనశస్త్రం,బులఁ బ్రాసంబులను, ఖడ్గ♦ముల గొడ్డండ్రన్
బలిమింగొని హనుమంతుని, నలయింపఁగఁ జుట్టుముట్టి ♦ నచటికిఁ జనఁగన్.

ఆ. చిత్రగదలపిండు♦చేఁ గాంచనాంగద, పరిఘవితతిచేత ♦ [3]భానుతుల్య
బాణవితతిచేతఁ ♦ బావనిఁ బ్రహరించి; రతనిఁజుట్టియున్న♦యమరులగుమి.

---

1 పారియాత్రోపమా భవేత్ - అనిమూ. పారియాత్రమనఁగా సప్తకులపర్వతములలో నొకటి. 2 ఇంకన్, ఏక - అని పదవిభాగము. 3 బాణై ర్భాస్కరసన్నిభైః - అనిమూలము.

క. అనుపమగంగానదిలోఁ, బెనుగతిఁ జరియించుచున్న ♦ పెద్దసుడివలెన్
గనఁబడఁజొచ్చెను; వాయువు,తనయుం డవు డాగ్రహించి ♦ దారుణతనుఁడై.

చ. పరమబలంబు భీమముగఁ ♦ బర్వఁగఁ జైత్యమునందు హాటకో
త్తరమయి యున్న స్తంభమును ♦ దద్దయు వేగమువీాఱ లాఁగి ని
ర్జరపతివజ్రమట్లు రుచి♦భాసిలు దానిని ద్రిప్పె; నంత దు
స్తరమగునగ్ని స్తంభముల♦తాఁకునఁ బుట్టి దహించెఁ జైత్యమున్. ౧౮

చ. అనుపమకాంతిపర్వఁ బ్లవ♦గాధిపుఁ డౌహనుమంతుఁ డగ్నిచే
తను దహియింపఁగాఁబడెడు♦దాని మహోత్తరచైత్యముం దగం
గనుఁగొని వజ్రధార సుర♦కాంతుఁడు దానవులన్ వధించుచా
డ్పున నటనున్నరాక్షసుల♦పూగము దాన వధించి హృష్టుఁడై. ౧౯ 1731

క. సురపథమునందె తిరుగుచు, సురవైరులు వినఁగఁబల్కె; ♦ సుగ్రీవునిప
త్పురమున ధీరులు బలయుతు, లురువేగులు వేలకొలఁది ♦ నుగ్రకపివరుల్.

క. నావంటివారు తనరుదు;, రావానరులందుఁ గొంద ♦ ఱారఘుపతిశ్రీ
దేవిని వెదకఁగ వనచర, భూవిభుసంప్రేషితులయి ♦ భూస్థలి నెల్లన్. ౨౦

ఆ. తిరుగుచున్నవారి♦తెరులును గొందఱు
మావలెనె సమస్త♦భూవలయముఁ
గడఁగి తిరుగుచుంద్రు ♦ కరిదశకబలాఢ్యు
లందుఁ గొందఱుందు ♦ రసురులార. ౨౧ 1737

క. కొందఱు శతగజబలు లిఁకఁ, గొందఱు దశశతమదాత్త♦కుంజరబలులై
యుందురు మఱి యోఘంబనఁ,గం దగుసంఖ్య గలభీమ♦కరిబలయుతులై.

తే. వఱలుచుందురు; కొందఱు ♦ వాయుబలస
మానబలులయియుందు; రి♦మ్మాడ్కి నితర
వనచరవ్యూహనాథుల♦బలము నెన్నఁ
దరము గాకుండు సుగ్రీవుఁ ♦ డరసి వీరి. ౨౩ 1739

క. దంతనఖాయుధకపిగణ,కాంతులశతనియుత, కోటి♦గణములఁ గొనుచున్
బంతమున మిమ్ముఁ జంపఁగ, నెంతయు విక్రమముపొంగ ♦ నేతెంచుఁజుఁడీ.

తే. మీర లిక్ష్వాకుకులవిభుఁ ♦ డౌరఘుపతి
తో మహాత్మునితోఁ గొంటి ♦ రీమెయిఁ బగఁ
గాన నీపురమున మీరు ♦ దానవేంద్రుఁ
డుండ రిలమీఁద నమ్ముఁ డీ♦యొక్కమాట. ౨౫ 1741

నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

౪౪ - వ సర్గము.

ప్రహస్తపుత్త్రుఁడు జంబుమాలి హనుమంతునిచేఁ జచ్చుట.

క. తనకింకరవరు లచ్చట, వనిఁ బడుటకు నాగ్రహించి ♦ యారావణుఁ డు
గ్రుని జంబుమాలి బలవంతుని సేనాధీశ్వరుసిను♦తున్ బంపించెన్. ౧ 1742

చ. హనుమను జంపఁగా నతని♦యాజ్ఞను వెల్వడి చాపహస్తుఁడై
పెనుదళనంబు లొప్పఁగను ♦ భీమరక్తసుమాంబరంబు లొ
య్యన ధరియించి రక్తసుమ♦హారము లొప్పఁగ రత్నహారముల్
ఘనరుచిమీఱుకుండలయు♦గంబు విస్తృతసుహాస్యులుం దగన్. ౨ 1743

సీ. చండుఁడై నమరదు♦ర్దయుఁడై చెలంగుచు
నింద్రునిచాప మ♦ట్లెసఁగుచు గురు
సాయకాంచితమునౌ♦చాపంబు మ్రోయించె
జవమున నద్రి య♦శనిరవంబు
వలెఁ జెలంగుచును ది♦క్కుల, విదిక్కుల, నభ్ర
మును నిండి చెలరేఁగె; ♦ హనుమ యపుడు
జవయుక్తుఁ డౌటచే ♦ స్యందనంబున ఖర
వాహ్యంబునన్ మహా♦బలము వెలయ
ఆ. వచ్చుజంబుమాలి ♦ నచ్చటఁ గనుఁగొని, యుద్ధమచ్చె ననెడి♦యుబ్బునఁ జెను
నిస్వనంబు చేసె; ♦ నిర్భరబాహుబలాధికుఁ డగురాక్ష♦సాధిపుండు. ౩ 1744

క. తోరణమునఁ దిర్యగ్గత, దారువునన్ గూర్చున్న♦తత్కపివిభుఁ దాఁకెన్
ఘోరాంబకములు వైచె మహారాక్షసుఁ డంత నతని♦యాస్యమునందన్.

తే. [1]అర్ధచంద్రాకృతిం దగు♦నట్టిశరము
శిరమునం గర్ణియుక్తమౌ ♦ శితశరంబు
బాహువుల దశనారాచ♦వరములు వడిఁ
గ్రుచ్చి నొప్పించె; నుత్కట♦క్రోధ మడర. ౪ 1746

క. అనిశము తామ్రం బగునా, హనుమన్ముఖ ముంబకాభి♦హతమై రక్తం
బున దోఁగి శరత్తువునం, [2]దినభాస్స్ఫుటనళినమట్లు ♦ తెనఁగె ననమై ౫

క. అరుణం బగుతన్ముఖమా, శరబాధను రక్తబిందు♦సంతతిదోఁగన్
సురపథమున రక్తోత్పల, మరుణం బగుచందనమున ♦ నంచితమగుచున్. ౬

క. తనరారెడువిధమునఁ దగెఁ, దనుజుని బాణాభిహతిని ♦ దద్దయుఁ గోపం
బునుబొంది యక్కపీంద్రుఁడు, తనప్రక్క విశాలమైన♦దారుణశిలనున్. ౭

---

1 అర్ధచంద్రేణ వదనే శిర స్యేకేన కర్ణినా-అనియూ. కర్ణి-అంతఃకారాగ్రశరవిశేషః-అని వ్యాఖ్య. 2 శరదీవాంబుజం ఫుల్లం విద్ధం భాస్కరరశ్మినా-అనియూ. దినభాస్స్ఫుటనళినమట్లు-అని కాంతిని వికసించినపద్మమనియర్థము.

క. కనుఁగొని బలమొప్పఁగ జవమున దానిఁ బెకల్చి దనుజ♦ముఖ్యునిపై వై
చెను బలముకొలఁది; దానన్, దనుజుఁడు కోపించి బాణ♦దళకముచేతన్.

క. శిలను ధరఁ బడఁగఁ జేసిన, నలఘుపరాక్రమసమగ్రుఁ ♦ డగుహనుమయు నా
శిల వృక్షమాటఁ గాంచి విపులమగుసాలంబుఁ బెఱికి ♦ పూనికమెఱయన్.

క. త్వరగా దానిం ద్రిప్పెను, దరువును నిటుత్రిప్పుచున్న♦దారుణబలు నా
మరుదాత్మజుఁ గని బలియై, సురరిపుఁ డగుజంబుమాలి ♦ సునిశితశరముల్.

తే. పెక్కురీతులవైచుచుఁ ♦ బృథులసాయ
కముల నాల్గింట సాలవృ♦క్షమును ద్రుంచెఁ
బంచశరముల హనుమంతు♦బాహువులను
నొక్కశరమున వక్షంబు ♦ నొగిని నొంచె. ౧౩౪ 1753

క. స్తనమధ్యస్థలమున బడి, సునిశితనారాచములను ♦ సొరిదిఁ బగుల్చెన్
హనుమయు శరతతిపూరిత, తనుఁడై పెనుకోప మడరఁ ♦ దత్పరిఘంబున్.

చ కరమునఁ బట్టి వేగమున ♦ గాఢముగా భ్రమియింపఁజేసె; న
మ్మరుదధిపాత్మజుండు బల♦మండితుఁడై యిటు దానిఁ ద్రిప్పి క
ర్బురవరుభూరివక్షమునఁ ♦ బూనిక మోఁదెను; దాన నచ్చటన్
శిరమును హస్తజానువులు ♦ చిత్రధనూరథఘోటకంబులున్
శరములు నించుకే నిలువఁ♦జాల కదృశ్యములయ్యె; నంతటన్. ౧౭ 1755

క. హనుమత్ప్రహారమున నద్దనుజేంద్రుఁడు జంబుమాలి ♦ తద్దయు బలశా
లి నిఖిలతనుభూషణములు, తునుకలు కాఁగా ధరిత్రిఁ ♦ దొరలుచుఁ జచ్చెన్.

చ. బలయుతులైన రాక్షసులు ♦ వారి కధీశుఁడు జంబుమాలియున్
గలన వధింపఁగాఁబడుటఁ ♦ గ్రన్ననఁ జారులు వచ్చిచెప్ప ను
జ్జ్వలతరరక్తనేత్రములు ♦ చాలఁ గ్రుధన్ భయదంబులై తగన్
గలవిలపాటునొందె విని ♦ కర్బురనాథుఁడు కీశచేష్టకై. ౧౯ 1757

క. బలశాలిప్రహస్తాత్మజుఁ, డలఘుధనుశ్శాస్త్రవేత్త ♦ యనిఁ గూలినఁ గ
న్నులఁ గ్రుధఁ ద్రిప్పుచు నరుణంబులుగా నవి యొప్ప మంత్రి♦పుత్త్రుల నంతన్

క. అతివీర్యవిక్రమంబులఁ, బ్రతి గాననియట్టివారిఁ ♦ బంపె హనుమపై
కతిజవమునఁ బొండనియా, దితిజేశ్వరుఁ డాతురమునఁ ♦ దెంపుమెఱయఁగన్.

నలువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

మంత్రిపుత్త్రసప్తకము హతమగుట.

చ. అనుపమవిక్రమాఢ్యులు మ♦హాబలయుక్తులు నేడ్గు రయ్యమా
త్యునిసుతు లగ్నిచందమున ♦ నుజ్జ్వలతేజమునన్ వెలుంగుచున్

ఘనభటవారముల్ గొలువఁ♦గా వరచాపము లూని దానవే
శునిభవనంబునుండి కడుఁ♦జోద్యము గా బవరంబు చేయఁగన్. ౧½ 1760

క. [1]వెలువడి రాయోద్ధురు లు,జ్జ్వలతేజులు శస్త్రవిద్యఁ ♦ జాలనెఱిఁగి ధా
సిలువారికి గురువులుగాఁ, జెలఁగెడువా రఖిలశస్త్ర♦సిద్ధులుగాన్. ౨ 1761

క. ఒక్కొక్కరు తా రాకపి, నుక్కడఁగింతుమని చక్క ♦ నూహించుచుఁ జే
రుక్కున వెడలిరి; వారల, చక్కనియురదములు స్వర్ణ♦జాలాంచితముల్. ౨½

చ. కనకవిభూషితంబులయి ♦ క్రాలుపతాకములున్ ధ్వజంబులున్
దనరఁగ సాధుఘోటకయు♦తంబులుగాఁ దగి యంబుదస్వనం
బునకు సమానమౌనినద♦ముల్ గడుఁ జేయుచు నొప్పుచుండె; నా
దనుజులు వానినెక్కి పరి♦తప్తహిరణ్మయచాపహస్తులై. ౩½ 1763

చ. నిరుపమవిక్రమంబు దగ ♦ నిర్భరమై గుణరావమొప్ప నం
గరమును జేయుహర్షమున ♦ గర్జితముల్ తగ నొప్పనంబుదో
త్కరమనఁగాఁ జెలంగుచును ♦ గ్రన్ననఁ బోయిరి; కోఁతిచేతఁ గిం
కరదనుజుల్ మృతింగనిన♦కారణముల్ విని వారితల్లులున్. ౪½ 1764

ఆ. వారిబంధుమిత్ర♦వారంబు శోకసం,భ్రాంతులైరి; తప్త♦భర్మభూష
ణాళిఁదాల్చి యంత ♦ నావీరు లేముందు, నేనుముందనుచును ♦ నెమ్మిమీఱ.

క. ఒరసికొనుచుఁ దోరణమునఁ, బరమాహవకాంక్ష మిగులఁ ♦ బరఁగెడుప్లవగే
శ్వరు మీఁదికేగి; రాయో,ద్ధురు గర్జితముట్లు రథని♦ర్ఘోషధ్వనులన్. ౬½ 1766

క. వెలయంజేయుచు బాణం,బులు వృష్టిగ నొప్పుచుండ ♦ భూరిధయదవ్య
ష్టులతోడఁ జెలఁగుమేఘం,బులు నా విహరించి; రంతఁ♦బొంగి హనుమయున్.

క. దనుజులశరవర్షంబున, మునిఁగి నగేంద్రంబు వర్ష♦మునఁ దోఁగినరీ
తిని గానఁబడకయుండెను;, హనుమయు వపు దతిజవమున ♦ నలరెడుఁగాన్.

క. మానక తద్బాణంబులు, మేనునఁ బడకుండ గుచుల♦మించునమరరా
ణ్మానితరథముల వేగం,బేనియుఁ దనుఁబట్టనీక ♦ యేచిన తెగువన్. ౭½ 1769

క. చరియించె నంబరంబున, శరరథవేగములు తనకు ♦ సమరంబున నే
వమునను బాధింపనిగతి;, మరుదాత్మజుఁ డంత శౌర్య♦మందితుఁడగుచున్. ౮

[2]క. ధనువులఁ దాల్చినయోద్ధురు, దనుజాలతో యుద్ధకేళిఁ ♦ దాఁ జేయుచు నిం
ద్రునిధనువుతోడఁ గూడిన, ఘనములతో నాడువీర♦గంధవహాత్క్రియన్. ౧౦

చ. కనఁబడుచున్ బ్రతాపమున ♦ గాఢభయంకరనాదమొప్పఁగా
దనుజమహాబలంబును ని♦తాంతము ఛిత్తిలఁజేయుచున్ పావం

---

1 కృతాస్త్రాస్త్రవిదాం శ్రేష్ఠాః - అనిమూలము. 2 ధనుష్మద్భి ర్యథామేఘై ర్మారుతః ప్రభు రంబరే-అనిమూలము.

బున నలరాక్షసావళిని ♦ బూన్కి మృతిం గనఁ జేయుకోర్కితోఁ
దన జవముం గనం బఱచెఁ; ♦ దత్సమయంబున నాతఁ డుద్ధతిన్. ౧౧ 1772

చ. అరిజనకాలుఁ డౌహనుమ ♦ హస్తతలంబున మోఁదెఁ గొందఱిన్
జరణములన్ నఖంబులను ♦ జక్కనిముష్టులఁ దోఁచినట్టులే
వరుసను గొందఱిన్ మఱియు ♦ వక్షమునన్ వడిమోఁది చంపె; ని
క్కరణిని నూరుఘాతములఁ ♦ గర్బురవర్యులఁ గొందఱిన్ వడిన్. ౧౨ 1773

క. మృతినొందించెను భయదోద్ధతనాదముచేత నచటి♦ధరపైఁబడియే
మృతిఁగనఁ గొందఱఁ జేసెను;, దితిజులు వారంత నేలఁ ♦ ద్రెళ్లి మృతిఁ గనన్.

తే. [1]సాధ్వసంబున మిగిలిన♦సైన్యమెల్ల
దశదిశలకేగె; సామజ♦సమితి వికృత
నాదములుచేసె, నశ్వసం♦శతులు పడియె
ధరణి, నీడధ్వజచ్ఛత్ర♦తతులు మఱియు. ౧౪ 1775

క. అరదంబులు పొడిపొడియై, ధరణీస్థలి నిండియుండెఁ; ♦ దరువాత నటం
దొరగెడు నెత్తురు కన్పడెఁ, దరంగిణివిధంబుగాఁగఁ ♦ దదవసరమునన్. ౧౫

సీ. లంకయంతయు బహు♦శంబులౌధ్వనులకు వికృతంబుగా ధ్వని ♦ వెలయఁ జేసె
బలశౌర్యములఁజాల ♦ వర్ధిల్లు నాకపివర్యుఁడు తనదగు♦బలముచూపి
ప్రబలదానవభట♦వరులఁ దన్నాధుల నితరరాక్షసతతి♦నెల్లఁజంపి
యింకను లంకలో ♦ నెసఁగురక్కసులతో ననిచేయఁగోరి యా♦వనమునందు

ఆ. వెలయుతోరణమున ♦ విలసిల్లుచున్ బాహు
బలముచూప నను ♦ గలిగె ననుచు
బాహునాదములను ♦ బరఁగంగఁ జేయుచు
నిలిచియుండెఁ; నంతఁ ♦ గలఁగి యాత్రి. ౧౬ 1777

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౪౬ - వ సర్గము.

విరూపాక్షుఁడు లోనగు సేనాపతులు హనుమంతునిచేఁ జెడుట.

[2]చ. దనుజులు కొందఱేగి విబు♦ధప్రభువైరికి మంత్రిపుత్త్రులన్
హనుమ మహాత్ముఁ డాలమున ♦ నందఱఁ జంపెనటంచుఁ జెప్పఁగా
విని మది శంకనొంది తన♦వృత్తము నెవ్వరెఱుంగకుండఁగాఁ
దనువును గప్పుకొంచు నిటు ♦ తా నవు డూహలుచేసెఁ జక్కఁగన్. ౧ 1778

---

1 భగ్ననీడధ్వజచ్ఛత్త్రైః-అనిమూలము. నీడోధ్వజావయవవిశేషః-అనివ్యాఖ్య. 2 రావణ స్సం వృతాకార శ్చకార మతిముత్తమామ్-అనిమూ.

సీ. అంతవిరూపాక్షు ♦ నతిబలులైనయూపాక్షుదుర్ధరులను ♦ నల్లె ప్రఘసు
భాసకర్ణుని సైన్య♦పతుల నీయైదుమందిని నీతివేత్తల ♦ ననిని వాయు
సమవేగయుక్తుల ♦ శ్వసనపుత్త్రగ్రహణవ్యగ్రచిత్తుల ♦ నాకిసములఁ
గని యాజ్ఞచేసె నా♦దనుజేశ్వరుండిట్లు; వాహినీపతులార ♦ బలసమేతు
తే. లగుచు రథగజతురగంబు♦లఁ గొని వెడలి
పొందు వానరు నతనిఁ బెం♦పున వనమునఁ
జక్క దండించి రండు; మీ♦రక్కపివరి
సరమునకుఁబోయి మెలఁకువ ♦ పరఁగుచుండ. ౪ 1779

ఆ. [1]అప్రమత్తులగుచు ♦ యత్నంబుచేయుచుం,డంగవలయు నవ్వ♦నచరునికడఁ
గడఁగి మీరు దేశ♦కాలవిరుద్ధకా,ర్యమును గలుగనీక ♦ యరయవలయు. ౫

క. [2]విను మతనికార్యములనే, మనమున నూహింపఁ బ్లవగ♦మాత్త్రుండని నా
కును దోఁపలేదు చక్కం,గనుజూడ మహాబలంబు ♦ గలిగి వెలయుచున్. ౫½

తే [3]అద్భుతక్రియ లొనరించు♦నట్టిపెద్ద
భూతమేగాని వేఱుగా; ♦ దీతఁడి సుర
పతియొ వేఱొక్కఁడో దితి♦సుతులఁ జంపఁ
దపమొనర్చి సృజించిరో ♦ యిపుడు దీని. ౬½ 1782

క. మునునేను మిమ్ములం గొని, చని గంధర్వులను యక్ష♦సర్పసురవరా
ళిని దితిజుల మానుల నొ,య్యన నోడించితిని సంగ♦రాంగణమందున్. ౭½

చ. కనుకనె యిద్దియేబదులు♦గా మనకిప్పుడు కీడుచేయఁగా
మనమున నెంచుటుత్తమమె ♦ మానుగ నిద్దియదే యసంశయం
బనిమొన బల్మిఁ బట్టుకొనుఁ ♦ డాతని; నాపలుకాలకింపుఁ డా
వనచరుఁ డెంతొ ధీరుఁ డని♦వార్యపరాక్రముఁడౌట నాతనిన్. ౯ 1784

క. అవమానింపఁగ సాధ్యం, బవునే మీకెల్లఁ బూర్వ♦మందంచు మహా
జవబలయుక్తుల విక్రమ, మవార్యతేజంబు గలుగు♦నాకపివరులన్. ౯½ 1785

తే. వాలిసుగ్రీవులను జాంబ♦వంతుఁ బ్లవగ
వాహినీపతియానీలు♦వరుస ద్వివిద
ముఖ్యులాకీశవరుల నే ♦ ముదముమీఱఁ
గాంచియేయున్నవాఁడ; ని♦క్కరణి బుద్ధి. ౧౦½ 1786

క. బలశౌర్యభయదవేగం,బులు నుత్సాహంబుఁ దేజ♦మును బెనురూపం
బులఁ దాల్చినట్టిశక్తియుఁ, గలుగవు వారలకు; నిద్ది ♦ కపిరూపంబున్. ౧౧½

---

1 కర్మ చాపి సమాధేయం దేశకాలవిరోధినమ్-అనిమూ. ఆశ్లోలింగవిభక్తివ్యత్యయః కర్మ, సమాధేయం పరిహర్తవ్యమ్-అనివ్యాఖ్య. 2 న హ్యహం తం కపిం మన్యే-అనిమూ. 3 భవేదింద్రేణ వా సృష్టమస్మదర్థం తపోబలాత్-అనిమూ. ఇంద్రేణ వేతివా శబ్దా దన్యైః నవేత్యర్థః-అనివ్యాఖ్య.

క. ధరియించివచ్చినదిగా, నరయందగు సత్త్వమిదియె ♦ యగుఁ గపి కా ది
త్తరుణమునఁ జాలయత్నము, సరిగా నొనరించి యొట్టె♦నరణులనైనన్. ౧౨

ఆ. నిగ్రహింపవలయు; ♦ నిలువంగఁగలరె మీ, పరిసరమున నసుర♦నరులు త్రిజగ
ముల వసించు దేవ♦తలు శతముఖుఁగూడి, వచ్చినను నితాంత♦బలులెయైన.

చ. అని విజయంబుగల్గుటయు ♦ నారయ నస్థిరమానుజుండి కా
వున రణనీతివేత్త యగు♦పూరుషుఁ డెవ్వఁడుకాని సంగరం
బున విజయంబుఁగోరి తనుఁ♦బూనికఁ గాచుకొనంగనౌను, మీ
రనిమొన జాగరూకులయి ♦ యర్హగతిం జరియింపఁగాఁ దగున్. ౧౮ 1790

చ. అనియిటులాడ నావిభుని♦యాజ్ఞను నొదలలన్ ధరించి య
త్యనుపమతేజులౌటను హు♦తాశను లట్లు వెలుంగుచున్ మదం
బునఁ బొలుపొందుహాస్తగణ♦ముల్ వరఘోటకపంక్తి నశ్లె స్యం
దనములఁ దీక్ష్ణశస్త్రముల ♦ దారుణశౌర్యము మీఱుసేనలన్. ౧౬ 1791

క. తమవెంటఁగొనుచు నవ్వా,రమితజవం బొప్పుచుండ ♦ హనుమపయికి యు
ద్ధముచేయుకాంక్ష నేగిరి;, సుమహితతేజమున నలరు♦చున్ గపివరుఁడై.

క. ఉదయించుచున్నసూర్యుఁడై, గద యీతండనఁగ దివ్య♦కాంతిం దగి ప
ట్టుదలను మించుచు సత్త్వం,బు దగన్ బెనుబలము దివ్య♦బుద్ధియు వెలయన్.

క. గురుతరవేగము శక్తియుఁ, బరఁగన్ దోరణమునందు ♦ భయముగొనక సం
గరకాంక్ష నున్నహనుమను, సురవైరులు చూచి రతనిఁ ♦ జోద్యముమీఱన్.

తే. ఇట్లు చూడంగనే వార♦లెల్లదిశల
నావరించుచు నిల్చి భ♦యంకరంబు
లైనయాయుధములఁ గొని ♦ యతని మీఁదు
కొనిరి వాంఛానురూపంబు♦గనె జవమున. ౧౯ 1795

చ. *హనుమశిరంబుపైఁబడ భ♦యంకరరూపములొచు; వాఁడులై
యినుమునఁ జేయనై మఱియు ♦ నెంతయుఁ బచ్చగనున్నయగ్రముల్
తనరఁ జెలంగుబాణముల ♦ దర్పముపొంగఁగ దుర్ధరుండువై
చె నియుతిఁ బంచసంఖ్యలను ♦ జెచ్చెఱ నుత్పలపత్త్రముల్ వలెన్. ౨౦ 1796

క. శరపంచకబాధితమగు, శిరమొప్పఁగ నంత హనుమ ♦ చెలఁగి దశదిశల్
నరగఁ బ్రతిధ్వనిఁ జేసెను, కరణిగ నార్చుచును నెగిరె ♦ గగనంబునకున్.

తే. అంత శూరుఁడు దుర్ధరుం ♦ డమితబలుఁడు
సజ్యకార్ముకుఁడై రథ♦సహితుఁడగుచు
గగనతలమున కెగసి తీ♦క్ష్ణశతవిశిఖ
ములను నింపుచుఁ బైఁబడెఁ ♦ జెలఁగి పూన్కి. ౨౨ 1798

---

* శీర్షముఖా శ్శరాః-అనిమూ.

క. అనిలుండు శరత్తున వృష్టినిగురిసెడునంబుదమును ♦ జెచ్చెఱ వారిం
చునటులు మార్గణవర్షం,బును మింటం గురియునతని ♦ మునుకొనుకినుకన్.

క. వారించె; దనుజుఁ డిటుతను, గారింపఁగ హనుమ మఱియుఁ♦గాయముపొంగం
గా రయముమెఱయ నుద్ధతిఁ, బోరెను;మఱియున్ జవంబు♦పొదలుచునుండన్.

క. గిరిపైన నశనిపాతము, కరణిఁ దటాలున నతండు ♦ కడుదూరం బం
బరమునఁ జని యాదుర్ధరు, నరదముపై దుమికె; నతని♦యష్టాశ్వంబుల్.

సీ. త్యక్తజీవితములై ♦ యవనిపైఁ బడ నక్షకూబరంబులు చెడఁ ♦ గూలుచున్న
యరదంబునుండియా♦యసురుఁడుమృతుఁడయిధరఁబడఁ; గనిశత్రు♦తతినిజెందు
నావిరూపాక్షయూ♦పాక్షులు సంజాతకోపులై యెగిరిరి ♦ యేవుమీఱ;
నిట్టులాయిరువురు ♦ పట్టుదలల్ మీఱ విమలాభ్రమున నున్న♦విపులబాహు
తే. వును సమీరాత్మజుని గని ♦ భూరివక్ష
మును దగంజూచి ముద్గర♦ములను గొట్టి;
రంతబలశాలి హనుమంతుఁ ♦ డాయిరువుర
భూరివేగంబు నడచి య♦వారితగతి. ౨౯ 1802

క. గరుడునివలె విక్రమమునఁ, బరఁగెడువాఁడౌట మరల ♦ బరవసమొప్పన్
ధరవ్రాలె నంతఁ బావని, [1]గురుసాలద్రుమముఁ బెఱికి ♦ కోయనిపెలుచన్.

క. ఇరువురువీరుల దానన్, మరణము నొందించె; నిట్లు ♦ మారుతి యమ్ము
వ్వురబలవంతులఁ జంపుట, బరికించి జవంబుమీఱఁ ♦ బ్రఘసుఁడు కినుకన్.

క. హనుమంతునిపైఁ గేగుటఁ, గని వీరుండైన భాస♦కర్ణుఁడు శూలం
బునుగొని కీర్తియుతుండై, వనచరగణసింహుపైకి ♦ వారక యడరెన్. 3౨

చ. ఇరువురు వారలొక్కటిగ ♦ నేపునఁబోయి; రవార్యశౌర్యమున్
సురలు నుతించున ట్లడరి ♦ శూరుఁడు గాఁదగియున్నకోఁతితో
బరవస మొప్పఁగా నపుడు ♦ పట్టసము న్నిశితాగ్రమున్ భయం
కరమును బట్టి యాప్రఘస♦కర్బురవీరుఁడుచేసె యుద్ధమున్. 33 1806

తే. భాసకర్ణుఁడు శూలంబుఁ ♦ బట్టి పోరె;
వార లవయవములనెల్ల ♦ బలముమీఱ
నొవ్వఁజేయఁగ శౌర్యవం♦తుఁ డగుహనుమ
[2]రక్తసిక్తతనూరుహా♦రాజి వెలయ. 3౪ 1807

క. అరుణాభుఁడైన ప్రాఁత, స్ఫురసిజహితురీతిఁ గాంతి ♦ సంధిల్లఁగ న
మ్మరుదాత్మజుండు పొల్చెను;, [3]దరుఫణిమృగనిబిడమైన♦ధరశృంగంబున్. 3౫

1 సపాలవృక్ష మాసాద్య-అనియూ. 2 అసృగ్దిగ్ధతనూరుహః-అనియూ. 3 సవృక్షవ్యాళ[illegible]కమ్-అనియూ.

[1]స్వాంతవేగాష్టాశ్వ♦సంవాహితంబునై భాసిల్లె దానిదే♦వతలు దనుజా
లెదిరింపఁగాఁజాల ♦ రెయ్యెడ నడ్డులేకయె సంచరించు, భా♦స్కరసమాభ
తే. మంబరంబునఁ జరియింప♦నై సతూణ
మష్టఖడ్గనిబద్ధ మ♦త్యధికశక్తి
తోమరాద్యాయుధంబుల♦తోఁ జెలంగు
నదియునై యుండె; నట్లుగ ♦ నలరుదాని. ౫ 1818

క. అనికిం దగుపరికరముల, ఘనమై శశిభానుతుల్య♦కాంచనమయర
శ్మినికరమై రవిచందం,బున [2]నింగిఁ జరించుచుండెఁ ♦ బూనిక మెఱయన్. ౫౻

క. [3]సురనాథతుల్యవిక్రముఁ, డురుసాహసుఁడు నగునక్షుఁ ♦ డొయ్యన నపుడా
యరదంబు నెక్కి యంతటఁ, గరితురగరథస్వనములు ♦ గలసేనలతోన్. ౬౻

ఆ. కూడి నిస్వనములఁ ♦ గొండలతోఁ దగు, ధరణి నభము నించి ♦ ద్వారసీమ
నున్నయాసమర్థు ♦ నన్నుతుఁ గపినాథుఁ, జేరవచ్చె; నతఁడు ♦ సింహదృష్టి. ౭

క. విలయంబునఁ దగుకాలా,నిలునట్లుగఁ గానఁబడుచు ♦ నెమ్మి తనరఁగాఁ
జెలఁగెడునాతనియాకృతిఁ, గలయఁగని విస్మయంబుఁ ♦ గడుసంభ్రమమున్.

క. పెనఁగొన నక్షకుమారుఁడు, హనుమను శూరునిఁగ నెంచి♦యపుడు బహుమతిం
గనఁబడుచూడ్కులఁ జూచెను;, దనుజేంద్రకుమారుఁ డంతఁ♦దనబల మెల్లన్.

చ. మనమున నెంచి యప్డు హను♦మంతుని వేగము శత్రుదుస్సహం
బనఁదగువిక్రమంబుఁ దగ ♦ నారసి యంతవసంతమందు న
వ్వనజహితుండుపోలెఁ గడు♦వర్ధిలె; నట్లని సేయు కోర్కితోఁ
గనఁబడి యాకుమారకుఁడు ♦ గంధవహాత్మజువిక్రమంబునన్. ౯ 1824

క. అనిమొన నాతని వారిం,పను సాధ్యము కాకయుంట ♦ బాహుబలంబున్
ఘనమై చెలఁగుటఁ జక్కఁగ, మనమునఁ దా నెఱిఁగి కడున♦మర్షముగలుగన్.

చ. దనుజవిభుండు చెప్పినవి♦ధంబున నే సుసమాహితాత్ముఁడై
ధనువును మూఁడుబాణముల ♦ దారుణరీతిఁ జెలంగువాని వై
చి నియతి నాసమీరసుతుఁ ♦ జెచ్చెఱఁ దాఁ బురికొల్పె; నంతఁ బా
వనిని జితశ్రమున్ ప్రబల♦వైరినివారణదక్షు గర్వితున్. ౧౦౻ 1826

క. అనియున్న నరకుచేయని, యనూనశౌర్యాధికునిగ ♦ నక్షుఁడు తనన
మ్మనమునఁ దలంచి గర్వం,బునఁ గేల ధనుశ్శరములఁ ♦ బూని దిటముగన్. ౧౧

చ. హనుమపయిం బరాక్రమము ♦ నప్పుడు చూపఁగ నున్నయట్లుగాఁ
గనఁబడె; [4]నంత నక్షుఁ డటఁ ♦ గాంచననిష్కయుతాంగదంబులున్

1 మనోజవాష్టాశ్వవరై స్సుయోజితమ్ .- అనిమూ. 2 వ్యోమచరం సమాహితమ్-అనిమూ.
3 తురంగమాతంగమహారథస్వనైః-అనిమూ. 4 తతః కపిం తం ప్రసమీక్ష్య-అనిమూ.

దనరఁగఁ జారుకుండలయు♦తశ్రుతియుగ్మము పొల్పుమీఱ నిం
కను దనవిక్రమంబు వెలుఁ♦గన్ హనుమంతుని మాఱ్కొనెం దగన్. ౧౧౪

చ. ఇరువురువారు మాఱ్కొనఁగ ♦ నెందును సాటియొ లేక యుద్ధమా
సురదనుజాళికిం గనఁగఁ ♦ జోద్యము తొంపఱఁగల్గఁజేయుచున్
పరుసగ వృద్ధియయ్యెఁ; గపి♦వర్యుఁడు నక్షకుమారకుండు సం
గర మొనరింపఁజూచి భయ♦కంపితమై ధర మాఱుమ్రోసెఁ దాన్. ౧౨౪

చ. ఖరరుచి యెండఁగాయుట యుఁ♦కం దగదం చవుడూరకుండె; భూ
ధరములు నూఁగులాడెను, స♦దాగతి వీవకయుండె, మ్రోసె నం
బరము కలంగె నంబుధియు; ♦ బాహుబలాధికుఁడై శరంబుఁ గూ
ర్పు రయమునన్ దదంబకము ♦ బాగుగనైవ సమర్థుఁడౌట నా
సురపతిసూనుఁ డంతటను ♦ [1]శుభ్రముఖంబుల సాయకంబులన్. ౧౩౪ 1830

క. కనకమయపుంఖముల భీ,తినిగొల్పుచు విషముఁ బూయఁ ♦ దీక్ష్ణఫణులభం
గిని గనఁబడి మెఱసెడువా,నిని మూఁడిట నేసె హనుమ♦నెత్తిన కినుకన్.

సీ. అంబకత్రితయ మ♦ట్లాత్త[2]శిరంబున సమముగా నాట ర♦క్తము స్రవించి
కన్నులఁ దడుపుచు ♦ గాత్రము నిండఁగ నుద్యదర్కునిబోలి ♦ యుగ్రరీతి
భాసిల్లి యెత్తినై ♦ బాణముల్ కిరణంబులనుబోలి మస్తకం♦బునను నాటఁ
గిరణసమూహసం♦కీర్ణ భానునిబోలి తనరారె; సూర్యపు♦త్రసచివవరుఁ
తే. డైనహనుమంతుఁ డుగ్రాయు♦ధాళిఁ జిత్ర
కార్ముకము మెఱయించుచుఁ ♦ గదనమునకుఁ
దలపడెడునక్షునిం గని ♦ యలఘుశౌర్య
మడర యుద్ధోన్ముఖుండయ్యె ♦ నలఘుపూన్కి. ౧౬ 1832

క. ధరణీమధ్యమగతమం,దరపర్వతశిఖరమునకుఁ ♦ దావచ్చినభా
స్కరువలె నుగ్రుండై భీ,కరకోపము వీర్యబలముఖంబులు పొంగన్. ౧౬౪
తే. ఉగ్రనయనాగ్నికీలల ♦ నొక్కభంగి
నక్షునిసబలవాహను ♦ నపుడు చూచెఁ
జుఱుకుఁజూపుల; సంగర♦క్షోణియందు
ధనువు సురపతిధనువుచం♦దమున మెఱయ. ౧౭ 1834

క. శరవృష్టి నిగుడఁ జేయుచుఁ, బరమాద్భుతమేఘమట్లు ♦ భాసిలునాక
ర్బురవీరుఁ డంబుదము భూ,ధరమున వర్షించునట్లు ♦ దారుణశరముల్. ౧౮
[3]చ. అనిలతనూజుపైఁ గురిసె; ♦ నంతట భీకరశౌర్యతేజముల్
ఘనబలవీర్యముల్ మెఱయఁ♦గా వినువీథిఁ జరించునక్షునిం

---

1 శిత స్వర్ణ స్వముఖాన్ పతత్రిణః-అనిమా. 2 సతైః శ్శరైర్మూర్ధ్ని సమం నిపాతితైః-అనిమా. 3 సనాద హస్తార్ధ ఘనతుల్యవిక్రమః-అనిమా.

గనుఁగొని యంబుదంబటు ల♦ఖండపరాక్రమ మొప్ప వెల్గునా
హనుమయు నార్చె సింహము క్రి♦యన్ బెనుహర్షము లోనఁ బొంగఁగన్.

చ. దనుజుఁడు బాలుఁడౌటను స♦దాగతిపుత్త్రునిశక్తి యెంతో యా
త్మ నెఱుఁగలేక యుద్ధమున ♦ దర్పముచేఁ బెనుగర్వమూని యిం
తనియనరానికోపమున ♦ నప్పుడు పొంగుచు రక్తనేత్రముల్
కనఁబడఁగాఁ [1]దృణావృతము♦గాఁ దగుకూపముపైకిఁ బోవ నెం
చినగజముట్లు లాహనుమఁ ♦ జెచ్చెఱఁ దాఁకె ననూనవిక్రమున్. ౨౦ 1837

సీ. ప్రసభంబుగానతఁ♦డు బాణముల్ తాఁకంగ ఘనతుల్యభయదని♦స్వనుఁడు హనుమ
యాశరపాతమ♦త్యార్తిని గల్పింప నార్చుచు నూరువు ♦ లతివిశాల
బాహువుల్ కదల నం♦బరమున కెగసె వేగంబున; బలమువి♦క్రమము మెఱయ
నతిరథశ్రేష్ఠుఁడై ♦ యలరునాయక్షుండు వినువీథి కెగురునా♦హనుమపైని

తే. జలద మూర్వీధరముపైని ♦ శిలలతోడ
వానఁ గురిసెడురీతిగ ♦ బాణవృష్టి
నిగుడఁజేయుచు రథముతో ♦ నెగసె నభ్ర
తలమునకుఁ దాను నెత్తుగాఁ ♦ దగుజవమున. ౨౧ 1838

చ. హనుమయు వీరుఁడౌట నని♦యందుఁ బ్రచండపరాక్రమంబునన్
ఘనుఁ డగుచున్ మనోజవము ♦ గ్రాల శరాంతరమందు మారుతేం
ద్రునివలె సంచరించుచును ♦ దోరపుబాణములన్ విదుర్చుచున్
అనిలసుసేవితంబయిన♦యంబరవీథిఁ జరించె స్వేచ్ఛఁగన్. ౨౩ 1839

చ. ధనువును దాల్చి యాకరణి ♦ దానవనేతృకుమారుఁ డక్షుఁ డా
యనిమొనఁ బెక్కురీతులుగ ♦ నంబకముల్ పరఁగించి యాకసం
బును గడుఁగప్పఁగా ననిల♦పుత్త్రుఁడు [2]వాని సగౌరవంపుదృ
ష్టిని గని వీనిమృత్యువును ♦ జెందఁగఁజేయఁగ నౌ న దెవ్విధిన్. ౨౪ 1840

క. అని చింతింపన్ సాగెను; ఘనశౌర్యము మెఱయ దనుజ♦కాంతుకొడుకు బా
ణనికరమునఁ గపివక్షం, బును జీల్పఁగ నంత దీర్ఘ♦భుజుఁ డాకపియున్. ౨౫

క. దానికి గట్టిగ నార్చుచు, మానుగఁ గార్యముల నేస♦మయమునఁ జేయం
గానౌనో యెట్టు లని తా, మానసమున నెఱుఁగుఁగాన ♦ మహితబలు నరిన్.

క. అని నెట్లు జయింపఁగ నగు, నని తనలో నిట్లుతలఁచె; ♦ నమరుఁ డితండౌ
ఘనబలుఁడు బాలసూర్యుని, యనువున భాసిల్లి బాలుఁ ♦ డయ్యును జూడన్.

తే. [3]తనకు సాధ్యముగానికృ♦త్యములఁ జేయు
చున్నవాఁ డింతియే కాదు ♦ యుద్ధతంత్ర

1 గజో మహాకూప మివావృతం తృణైః-అనిమా. 2 అవైక్షతాక్షం బహుమానచక్షుషా-అనిమా. 3 నచాస్య సర్వాహవకర్మశోభినః ప్రమాపణే మే మతి రత్ర జాయతే-అనిమా.

నిచయ మెఱిఁగినవాఁడు వీ♦ని నిటువంటి
వానిఁ జంపంగ నాబుద్ధి ♦ పూన దిపుడు. ౨౪ 1844

చ. ఘనమతి వీఁడు విక్రమము ♦ గ్రాల ననంగు సమాహితాత్ముఁడై
యనిఁ గలకష్టసంతతుల ♦ నన్నిఁటి నోర్వఁగలాఁడు సంగరం
బున నొనరింపఁగాఁ దగిన♦బుద్ధిచమత్కృతి సిద్ధకార్యముల్
గనెడుసుశక్తి గొప్పదిగఁ ♦ గన్పడుచున్నది వీనియందిటన్. ౨౫ 1845

క. [1]కనుకనె నాగులు యక్షులు, మునినిర్జరులెల్ల వీనిఁ ♦ బూజింతురు చ
క్కనిగతి నిందుల సంశయ, మనునదియే లేదు; విక్ర♦మాధికుఁడగుచున్. ౨౬

తే. దగినయుత్సాహమునను జి♦త్తమ్ము పొంగ
నాముఖమ్ముమ్రోల నిలుచుండి ♦ నన్నుఁ జక్కఁ
గాంచుచున్నాఁడు; శీఘ్రంబు♦గాఁ దిరుగుచు
నితఁడు చూపెడుశౌర్యంబు ♦ నెన్నిచూడ. ౨౭ 1847

క. సురదనుజులచిత్తంబు లదరు; వీనిం జంపక కృప♦తో విడిచినచో
దురమున నన్నుఁ గీడ్పఱచును, బరికింపఁగఁ బెరుగఁజొచ్చెఁ♦బౌరుష మిచటన్.

క. దనుజుని నిఁకఁ జంపుట నా, మనమునకున్ సమ్మతంబె ♦ మండుచు వృద్ధిం
గను నగ్ని నార్పకుండుట, యనర్థమగుఁగాదె; యనుచు♦నాతఁడు తలఁచెన్.

చ. హనుమయు వీర్యసారముల ♦ నత్యధికుం డగుటన్ స్వశత్రువా
దనుజుని వేగమున్ గుఱిచి ♦ తా మదిఁ జక్కఁ దలంచి సంగరం
బు నెటులుచేయఁగాఁదగునొ ♦ పూనిక దానిని నిర్ణయించి యా
తని వధియింపఁబూని తన♦దర్పము చూపఁగ వేగముం గొనెన్. ౩౦ 1850

చ. జవము చెలంగ హెచ్చరిక ♦ చాలఁగఁ గల్గి శతాంగభూరిభా
రవహనదక్షతన్ వెలసి ♦ రాజిలు నాతనిఘోటకాష్టకం
బు వరుస నంబరస్థలిని ♦ భూరిపరాక్రమ మొప్పుచుండఁ గూ
ల్చె వసుధపైఁ బడంగ; [2]నఱ♦చేతులవ్రేటుల వాయుజుం డొగిన్. ౩౧

చ. వనచరమంత్రిసత్తముని♦ బాహుతలాభిహతిన్ మహారథం
బనితరసాధ్యమయ్యును ర♦థాంగములున్ జెడఁ [3]గూబరంబు ము
క్కిడిగన ఘోటకాష్టకము ♦ దెంపున సంయమువీటి కేగ నా
య్యన దివినుండి వే పడియె ♦ నత్తఱి భూమిపయిన్ మహాధ్వనిన్. ౩౨

తే. ఉగ్రవీర్యము గలదను♦జోత్తముఁడు మ
హారథుం డౌట రథమును ♦ నవుడు వదలి

1 సనాగయక్షై ర్మునిభి శ్చ పూజితః-అనిమూ. 2 తలప్రహారైః పవనాత్మజః కపిః-అని మూ. 3 పరిమృక్తకూబరః-అనిమూ.

ఖడ్గకార్ముకములఁ దాల్చి ♦ గాఢతపము
బలిమిఁ ముని తనువట్టు లఁ♦భ్రమున కెగసె. ౩౩ 1853

చ. [1]గరుడుఁడు సిద్ధవాయువులు ♦ క్రమ్రగతిన్ విహరింపఁ బొల్చునం
బరమున స్వేచ్ఛఁగాఁ దిరుగు♦వానిని దానవపుత్త్రుఁజూచి యా
మరుదుపమానవిక్రముఁడు ♦ మారుతి యాతనిచెంతఁజేరి త
చ్చరణయుగంబుఁ బట్టుకొనెఁ ♦ జక్కఁగ నిట్టటు జాఱకుండఁగన్. ౩౪ 1854

చ. జనకసమానవిక్రముఁడు ♦ సారభుజుండు సమీరసూనుఁడా
తని గరుడుండు భూరిఫణి♦తల్లజునిన్ గ్రహియించినట్టు ల
య్యనిమొన సంగ్రహించుచు స♦హస్రవిధంబులఁ ద్రిప్పిత్రిప్పివై
చెను ధరణీస్థలిం బడఁగఁ ♦ జెచ్చెఱ; నంతట నతఁడు డార్తుఁడై. ౩౫ 1855

క. తొడలును గరములు మొలయును, మెడయును బ్రద్దలయిరక్త♦మిళితాంగుండై
పడి నష్టినయనసంధు లఁపుడు చూర్ణములై చెడంగఁ ♦ బొంకము మాయన్.

క. మొలదట్టియెట్టులో చనఁ, గలఁగుచు హతుఁడౌచుఁ గూలె ♦ క్ష్మాతలమున; ని
ట్టులు వానిఁ జంపి కపిపతి, [2]యలఘుభయం బడరఁజేసె ♦ నాసురపతికిన్.

సీ. అక్షకుమారుండు ♦ హతుఁడౌట నత్తఱి నంబరంబుననుండు♦నమ్మహావ్ర
తులుమహర్షులు భూత♦ములు యక్షపన్నగుల్ సురపతియుతులైన♦సురలుమిగుల
నాశ్చర్యమునుబొంది♦హనుమంతుఁగాంచిరి; [3]వజ్రసుతుంబోలి♦భాసమానుఁ
డయి రక్తతుల్యన♦యనుఁడైనయక్షుని రావణుతనయుని ♦ రయముమీఱఁ

ఆ. జంపి వీర్యమొప్ప ♦ సరగ నాతోరణ
మునకె పోయి ప్రళయ♦మున సమస్త
విధములైనప్రాణి♦వితతిని బొలియించు
యమునిఁబోలియుండె ♦ హనుమ యంత. ౩౬ 1858

నలువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౪౮ - వ సర్గము.

-ఇంద్రజిత్తు- రావణుం డాంజనేయుమీఁదికి నింద్రజిత్తుం బంపుట. -ఇంద్రజిత్తు-

క. [4]దనుజేశ్వరుఁడు మహాత్ముఁడు, హనుమంతునిచేత ననిని ♦ నక్షకుమారుం
డునుదెగిన వార్త వే విని, మనము ధైర్యంగుంది పొగుల ♦ మండిపడి కడున్.

క. [5]సురపతిసమానవిక్రము, సురపతిని జయించినట్టి♦శూరునిఁ దనయున్

---

1 సమేత్య తం మారుతతుల్యవిక్రమః క్రమేణ జగ్రాహ సపాదయోర్దృఢమ్-అనిమా.
2 చకార రక్షోధిపతేర్మహద్భయమ్-అనిమా. 3 నిహత్య తం వజ్రసుతోపమప్రభమ్-అనిమా.
4 తత స్స రక్షోఽధిపతి ర్మహాత్మా-అనిమా. 5 తతస్త్విన్ద్రకల్పం సమాదిదేశేంద్రజితం సరోషమ్-
అనిమా.

మరుదాత్మజుపై కనుపన్, ద్వరపడి యిట్లనియె వాగ్భ♦వము వెలయఁగన్.

తే. [1]నీవు బ్రహ్మాస్త్రవేత్తవు ♦ నిఖిలశస్త్ర
విద్వరిష్ఠుఁడ వాసుర♦వీరదనుజ
వరులకున్ శోకదాతవు ♦ సురలు శక్ర
సహితులై వచ్చి మార్కొన్న♦సమయమందు. ౧॥ 1861

క. కనఁబఱచిననీశౌర్యము, వినియెంగదా జగములెల్ల♦విధిని గొలిచి యా
తనికృపదివ్యాస్త్రంబును, గొనితివిగద; నీమహాస్త్ర♦కూటముచేతన్. ౨॥

క. సురదనుజులు సురపతితో, దురమొనరుపఁ గూడివచ్చి ♦ తోరపుశక్తిన్
గర మురుదుగఁ జూపెదునిన్, బరికించియె పొఱుదురు జ♦వంబున భీతిన్. ౩

క. అని నీతోఁ ద్రిజగంబుల, నొనరుపఁగావచ్చి శ్రమము♦నొంద కపజయం
బును గాన కుండువారలు, కనుఁగొనినను లేరు సుమ్ము ♦ గాదిలితనయా. ౩॥

క. గురుభుజవీర్యతపస్సులఁ, బరిరక్షితుఁడవుగఁ బొలిచి ♦ బాగుగఁ గాలం
బరయుచు దేశవిభేదముఁ, బరికించి యెఱుంగునట్టి♦వాఁడవు నీవే. ౪॥ 1865

సీ. మతిమంతుఁడవు నీవె♦మఱి లేఁడుజగములఁ; బురుషకారమున సం♦గరములందు
నీ కశక్యము లేదు ♦ నిజము సుమ్ము; వివేకపూర్వకంబుగ నీవు ♦ పూని తలఁప
నెఱుఁగరానట్టి ద♦దే కార్యమును లేదు [2]త్రిజగంబులందు నీ♦దేహశస్త్ర
బలము లెఱుంగని♦వాఁ డొక్కరుఁడు లేఁడు; బవరంబునం దపో♦బలము విక్ర
ఆ. మమును శస్త్రబలము ♦ మానుగ నాయంత
నీకుఁ గలిగియుండు♦నో కుమార
జయము నీకుఁ గల్గు♦టయె నిశ్చయము కాన
సమరకష్టమొలయు♦సమయమందు. ౬ 1866

క. నినుజయశీలునిని దలంచినచోఁ జిత్తశ్రమంబు ♦ చెందకయుండున్
నను; విను కింకరు లందఱు, చని రాయమసదనమునకు ♦ సంగరసీమన్. ౭

తే. జంబుమాలియు సమసెను ♦ సచివపుత్రు
లైనయేవురువీరులు ♦ హతులయ్యెరి
వారె సైన్యాధిపతులు గ♦దా; రథములు
గజతురంగమముల్ నిండఁ ♦ గలబలములు. ౮ 1868

క. [3]హతములె నీకున్ దమిఁగూ, ర్చుతమ్ముఁడగునక్షుఁ డనిని ♦ జొచ్చి సమసె; శ
త్రుతతిసూదన! నీయం, దతిశయవిశ్వాస మున్న♦దరయఁగ నాకున్. ౮॥

తే. అంత విశ్వాస మన్యాళి♦యందు లేదు;
దనుజగణకాలుఁడైనయా♦వనచరు పెను

---

1 సురాసురాణా మపి శోకదాతా-అనియూ. 2 నహ్యస్తి కశ్చి త్త్రిషు సంగ్రహేష్వై-
అనియూ. 3 హతో దశ స్తే దయితః కుమారో2క్షస్తు సూదితః-అనియూ.

బలము మతివిభవంబును ♦ బౌరుషంబుఁ
జక్కఁగా నెంచి నీదగు♦శక్తి నెఱఁగి. ౯౪ 1870

క. తనయా! తావకబలమున, కనురూపముగాఁగఁ జూపు♦మని నుద్ధతి; నీ
వన శస్త్రవిద్వరుండవు, ఘనుఁడవు పగవాని నడఁపఁ♦గాఁ దగుదువు నూ.

క. కనుక నిటనుండి యచటికిఁ, జని యాకపిఁ జేరి నంత ♦ స్వబలము మఱియా
తనిబలము నరసి సేనకు, వినాశనము గల్గకుండు♦విధమున ననిలోన్. ౧౧

సీ. [1]పరునిమర్దింపుమా; ♦ సురపతిని జయించినట్టివీరా! విను ♦ మాతఁడొకఁడె
శత్రుబలౌఘంబు ♦ సమయించుచున్నాఁడు కనుక నాతనిపయిఁ♦జనుతరుణము
నందు సైన్యములు స♦హాయము చేయంగఁజాలవు; మఱియల్ప♦సారమైన
వజ్రముఁ గొని కపి♦వరుపైకిఁ బోఁకుము వాయువుకంటె జ♦వంబు మిన్న

తే. గాఁగ నాతనికుండును♦గాఢవహ్ని, కల్పుఁడగుఁగాన ముష్ట్యాది♦కములఁజంప
నలవిగాకుండు; నేఁజెప్పి♦నట్టివిషయ,మున నె చక్కఁగఁ బరికించి ♦ పనినిదీర్పు.

క. మనము సమాహితముగఁ జక్కనిరీతి నొనర్చుకొనుచుఁ ♦ గార్ముకసంబం
ధనిఖిలదివ్యాస్త్రబలం,బును నెఱి స్మరియించుకొనుచుఁ ♦ బొమ్మా యనికిన్.

క. పనియెట్లుచెడదొ యారీ,తిని యత్నమొనర్పు మీవు ♦ దివ్యాస్త్రబలం
బు నె స్మరియింపుము; యుద్ధం,బునకు నినుం బంచుటరయఁ♦బోలదు నాకున్.

తే. కానియిది రాజధర్మసం♦ఘంబునకును, దానినేయాశ్రయించిన♦ధరణిపులకు
నరయ నుత్తమమైనదే♦యట్టులౌట, నిన్నుఁ బంపుచున్నాఁడఁ♦[2]గన్నతండ్రి.

క. అరిసూదనా! మహాసం,గరమున బహువిధము లగుచుఁ ♦ గ్రాలెడునస్త్రో
త్కరమును గొని ప్రహరింపం,గరము సమర్థముగుశక్తిఁ ♦ గన వలయు మదిన్.

ఆ. జయముఁ గోరవలయు ♦ సంగ్రామమునఁ గాన
సకలశస్త్రములను ♦ సంస్మరింపు
మనియె; [3]దక్షతనయు ♦ లగు దేవతలవంటి
సుప్రభావమునను ♦ సొంపుమీఱి. ౧౫౪ 1878

క. బలశౌర్యంబుల నొప్పెడు, బలసూదనజిత్తు తండ్రి♦పలుకులవిని తాఁ
గలహమున కేగఁజాలిన, తలఁపును గొని భక్తిమీఱఁ ♦ దండ్రికి నెలమిన్.

---

1 నవీరసేనాగణశోచ్యవంతి నవజ్ర మాదాయ విశాలసారమ్, నమారుతస్యాస్యగతేః ప్రమాణం నచాగ్నికల్పః కరణేన హంతుమ్-అనిమూ. దీనికి వ్యాఖ్యకర్త లేయర్థమును వ్రాసిరో యది యీసీసమునం దున్నదని తెలియవలయు. వ్యాఖ్యానమేలేకయున్న నీశ్లోకమున కర్థము వాల్మీకియే ప్రత్యక్షమై యందఱికిఁ జెప్పవలసినమ్చును. ఆశ్రమము వారికి లేకుండఁజేసినవారు వ్యాఖ్యాతలే. వారిభావము తెమఁగునఁ జేర్పరాదను దేవానాంప్రియులమాట యవతలం ద్రోయుట సమంజసము. 2 కన్నతండ్రి-అనునది రసపోషకమాట నిట వలయుననియే చేర్పఁబడినది. 3 దక్షసుతప్రభావ-అనిమూలము.

క. వలగొనియె; నంతనాతఁడు, బలములు తగ బొగడుచుండ ♦ బవరముచేయం
గలయుత్సాహము పొంగఁగ, వెలువడియెను హనుమ నొంచు♦వేడుకతనరన్.

[1]చ. సరసిజపత్రనేత్రములు ♦ చారుతరంబుగ నొప్ప శ్రీతగన్
గురుతరతేజముల్ వెలయఁ ♦ గోర్కి ఫలింపఁగఁ జేయునింద్రజి
త్తు రయముమీఱఁ బర్వములఁ ♦ దోయధివోలెఁ జెలంగిపోయె సం
గరమున; కింద్రకల్పుఁడగు♦కర్బురనాథకుమారుఁ డంతటన్. ౧౮ 1881

క. గరుడోపమవేగంబునఁ, బరఁగుచు సితతీక్ష్ణదంత♦వారము తెగుకే
సరులను నాల్గింటిని భీకరముఁగఁ గట్టినరథంబుఁ ♦ గడు దివ్యంబున్. ౧౯

తే. ధరణి నంటకపోయెడు♦దానినెక్కి;
రథికుఁడై ధన్వివర్యుఁ డ♦స్త్రవిదులందుఁ
దా నె ముఖ్యుండునై యాయు♦ధములనెల్లఁ
గలిగి యొప్పెడునాతండు ♦ చెలఁగువేడ్క. ౨౦ 1883

చ. అరదము నెక్కి శీఘ్రముగ ♦ నాహనుమంతుఁడు పొల్చుచోటికిన్
గరము ప్రతాప ముట్టిపడఁ♦గాఁ జనియెన్; బవమానసూనుఁ డా
శరపతిపుత్రుస్యందనపు♦సాంద్రరవంబును, జాపశింజినీ
వరరవమున్ స్వకర్ణముల ♦ వ్రయ్యలుచేయఁగ యుద్ధమత్తతన్. ౨౧ 1884

క. ఒనరింపఁదగుఁగదా యిదె, యని పరమానందభరితుఁ♦డయ్యె; రణమునం
దనుపమపాండిత్యమునం, దనరెడునాయింద్రజిత్తు ♦ దారుణరీతిన్. ౨౨

[2]మ. పెనుచాపంబును దీక్ష్ణశల్యశరముల్ ♦ భీమంబులై యొప్పఁగాఁ
గొని యప్పావనిపైకిఁ బోయె; ననిలోఁ ♦ గొంకేమియున్ లేక బా
ణనికాయంబును గేలఁబూని యతఁ డం♦తన్ వెల్వడన్ దిక్కులె
ల్లను గంపించె మృగంబులెల్ల నటఁచెన్ ♦ లక్షించి పెన్భీతిచేన్. ౨౩ 1886

చ. అనిఁ గనువేడ్క నచ్చటికి ♦ నప్పుడు వచ్చిరి నాగయక్షులున్
మునిపతులున్ నభంబున స♦మూహముగాఁ దగుసిద్ధులున్, విహం
గనికర మభ్రసంవృతిని ♦ గాంచి ముదంబున మీఱి కూయుచున్;
హనుమయు వేగవంతుఁ డటు♦స్యందనమెక్కి చెలంగువేడుకన్. ౨౪ 1887

క. అరుదెంచు నింద్రజిత్తును, బరికించి యొనర్చెఁ గడుర♦వంబును స్వకళే
బరమును బెంచెను; సురరిపు, వరపుత్త్రుం డింద్రజిత్తు ♦ భవ్యరథమునన్. ౨౫

ఆ. పొలిచి చిత్రధనువుఁ ♦ బూనిక గ్రహియించి
యశనిరీతి భయద♦మైనశబ్ద

1 శ్రీమాన్ పద్మపలాశాక్షో రాక్షసాధిపతే స్సుతః - అనిమూ. 2 శితశల్యాం శ్చ సాయకాన్-అనిమూ.

మొలయునట్లు గుణము ♦ బలిమిని సారించె;
నంతఁ జండవేగు♦లై పొలుచుచు. ౨౬ 1889

సీ. అతిబలశాలురై ♦ యాహవనిర్విశంకులునయి తగుప్లవం♦గుఁడు సురారి
తనయుండు నపుడు బ♦ద్ధవిరోధమున నొప్పసురగణనాథుఁ డ♦సురపతియును
దలఁపడినట్లుగాఁ ♦ దలఁపడి; రంతట వీరుండు మఱియుమ♦హారథుండు
విలుకాండ్రమేటియై♦కలహంబునన్ శక్తి యలరెడువాఁడునై ♦చెలఁగునింద
తే. జిత్తు బాణాళి వైవఁగాఁ ♦ జిత్తమందు
శంకయే లేక హనుమయు ♦ స్వశనువట్టె
పెంచి శరములు తనమీఁద ♦ నించుకేని
సోఁకకుండఁగఁ దాఁ జేయు♦చుఁ జవమున. ౨౭ 1890

క. తనతండ్రి సంచరింపఁగ, ననూనమగుచున్నయల్ల ♦యంబరమున స్వే
చ్ఛను సంచరించె; నంతట, దనుజుఁడు వీపుంపు పరవి♦తానభయదుఁడై.

క. తనరారునింద్రజిత్తు, డనూనములు తీక్ష్ణములును ♦ నాయతపత్రా
ళినిదగునవి చిత్రములును, గనకాంచితపుంఖములును ♦ గడు భయదములున్.

తే. కొనలు వంగఁగ వజ్రము ♦ ఘనగతిఁ బడ
నెట్టియురవడి తగియుండు ♦ నట్టిబాణ
ములు ప్రయోగించె హనుమపై ♦ నలుకవూని
యనిలసూనుఁడు తత్స్యంద♦నారవంబు. ౨౯ 1893

క. భేరీమృదంగపటహా,ద్యారవమును, లాగుచుండు♦నతనిధనుర్జ్యా
భూరిరవంబును విని తన,నేరుపుఁ గనఁబఱుప నెగిరె ♦ నింగికి నంతన్. ౩౦

క. సురవైరి లక్ష్యపాండితిఁ, బరఁగెడువాఁడనుచుఁ దలఁచి ♦ వనచరపతి త
చ్ఛరనికరాంతరమున నే, తిరుగంగాఁ జొచ్చె లక్ష్య♦దీప్తి తఱుఁగఁగన్. ౩౧

క. అనిలజని యింద్రజిత్తుని, ఘనబాణములకును మ్రోలఁ ♦ గనఁబడుచును వై
చినయంత కేలుసాచుచు, వినువీథికి మరల నెగిరె ♦ విక్రమమొప్పన్. ౩౨

క. ఇరువురును వేగవంతులు, దురమొనరించుపనిఁ బండి♦తులు గావున భీ
కరగతి భూతస్వాంతా, హరణముగా నుత్తమంపు♦టనిఁ జేసి రొగిన్. ౩౩ 1897

*క. హనుమకుఁ గల్గినఛిద్రము, దనుజన కన్నహితునకును ♦ దగుఛిద్రము పా
వనికిని దెలియకయుండెను; గనుకనె మార్కొనుచుఁ బోరఁ♦గా నుద్ధతిమై.

క. సురవిక్రమమునఁ దగునా,యిరువురకుఁ బరస్పరం బ♦హీనబలము న
త్తరుణమున నోర్వఁగా దు,స్తరమయ్యెను; లక్ష్యశుద్ధి♦తగ దనుజుండున్. ౩౪

క. శరముల నమోఘములఁ గవి,వరుపైఁ గడు హెచ్చరికను ♦ వైచె నవియు దు

* హనూమతో వేద నరాక్షసోంతరం నమారుతి స్తస్య మహాత్మనోంతరమ్-అనిమా. అంతరం ఛిద్రమ్-అనివ్యాఖ్య.

స్త్రరీతిఁ బోయె నతఁడా, శరములు; దప్పించుకొనియె ♦ సరభసమలరన్.

క. కనుక నవి నిష్ఫలములై, చనుచుండుటఁ జూచి తనదు♦స్వాంతంబున నా
దనుజుఁడు చింతంబూనెను;, ననంతరము దానవేంద్ర♦నాత్మభవుండున్. ౩౫

చ. *హరిపరునాతనిన్ బవర♦మందు వధించు టశక్య మంచు వే
యరసి యుపాయమొప్ప నటు♦లాతనిఁ బట్టుకొనంగ నెంచి యె
వ్వరుసను బట్టనో తన♦బాహుబలంబును దూలి నాకు సం
గరమున నెట్లుచిక్కునో ♦ ఖ్యాతి యదెట్లుగ నాకుఁ గల్గునో. ౩౬ 1902

క. అనితలఁచి యస్త్రవిద్వరుఁ, డనూనవిక్రముఁడు నైన♦యా దనుజుం డా
వనచరవరుపై నప్పుడు, వనజజునస్త్రంబుఁ గూర్చి ♦ వైవఁగఁ బెలుచన్. ౩౭

బ్రహ్మాస్త్రమున హనుమ బంధింపఁబడుట.

క. మరుదాత్మజు నీతనిసం, గరమునఁ జంపంగ నాకుఁ ♦ గా దని మదిలో
నరసి మహాబాహుం డా, సురపతిసుతుఁ డస్త్రవిదుఁడు ♦ శుంభచ్ఛక్తిన్. ౩౮

క. పైతామహాస్త్రమేతగు, నీతరుణమునందు నంచు ♦ నెంచి తదస్త్రం
బాతతగతి వైచి తగన్, వాతాత్మజుఁ గీశవర్యు ♦ బంధించె వెసన్. ౩౯ 1905

చ. దనుజవిముక్తమై తగి పి♦తామహమంత్రనియుక్తమైన యా
ఘనతరశక్తిసంయుతిని ♦ గ్రాలెడునస్త్రము మేనుసోఁక నా
హనుమయుఁ జేష్టలన్ వదలి ♦ యంగములెల్లను గట్టువడ్డను
ర్విని బడియెన్; గపీంద్రుఁ డరి♦వీరకృతాంతుఁడు తత్క్షణంబునన్. ౪౦ 1906

సీ. బ్రహ్మాస్త్రమునఁ బట్టు♦వడుట యెఱింగియుఁ, బ్రభువగువనజసం♦భవునినుప్ర
భావంబునన్ స్వప్ర♦భావంబు వేగంబ పోవుటయు నెఱింగి ♦ పూర్వ మమ్మ
హాత్ముఁడు దయచేసి♦నట్టివరంబును స్మరియించుకొనియె; న♦ త్తరుణమందు
నింద్రజిత్తొగి శక్తి♦నెసఁగు నాబ్రహ్మమంత్రంబులనుమంత్రించి ♦ దానివైచి

తే. నాఁడని తలంచి బ్రహ్మ యా♦నాఁడు తనకు
వరమొసంగియెయుండుట ♦ స్వాంతమందుఁ
దలఁచె; లోకగురుండగు♦సలిలజభవు
దయను బ్రహ్మాస్త్రబంధంబు ♦ దలఁగ దనుచు. ౪౧ 1907

క. నాయంత నేనెబంధము, పాయంగాఁ జేసికొనును♦పాయమెఱుఁగ నం
చీయసుర తలఁచియే యిటు, లీయస్త్రముచేతఁ గట్టె ♦ నిట నన్నుఁ దగన్.

క. అనియెంచి హనుమ మఱియును, వనజభవాస్త్రైకకృతవి♦బంధనమును నే
ను నిటన్ గొంతయెమైనను, గనియే యుండఁదగునంచుఁ♦గడుఁ దలఁచెమదిన్.

తే. అట్లు బ్రహ్మాస్త్రవీర్యంబు ♦ నాతఁడెంచి
క్షణమె తద్బంధనం బుండుఁ♦గాని యవల

* అవధ్యతాం తస్యకపే స్సమీక్ష్య- అనిమా.

వదలునని పూర్వమే పద్మ♦భవుఁడు తనకు
నిచ్చియున్నట్టివరమును ♦ నెఱిఁ దలంచి. ౪౩ 1910

క. వనజజునాజ్ఞను శిరమునఁ, గొని బద్ధుండయ్యె; మఱియుఁ ♦ గోఁతులలోమే
టినిగాఁ దన్నుఁ దలంపం, జనుశక్తిని గన్నహనుమ ♦ స్మరియించె నిటుల్.

క. [1]వనరుహమిత్రుని క్రింగం, జనినదిమొద లామహేంద్ర♦శతధృతులును నా
యునిలుఁడు గాచుచునున్నా, రనయము నట్లాట నిప్పు♦డస్త్ర మిది తగన్.

క. ననుబంధించిన నేభయ,మును గలుగదు నాకు; దనుజ♦ముఖ్యు లిపుడు గ
ట్టిన నాకు గుణముగనె యది, వినుతిం గాంచెడిని దనుజ♦విభునితోడన్. ౪౪

తే. నేను మాట్లాడఁగల్గున♦ట్లానుగానఁ
బట్టుకొందురుగాక యీ♦పగలు నన్ను;
ననుచుఁ బరవీరహంతయా♦హనుమ చిత్త
మందుఁ గృత్యంబు నెంచి చే♦యఁగలపనిని. ౪౫ 1914

ఉ. ఆరసి చేయునేర్పఱియె ♦ యాటను జేష్టలుదక్కి యంత నా
వీరులు రాక్షసుల్ తనను ♦ వింతగ బల్మినిబట్టి భీతిఁజే
కూరుచునట్టిభాషలను ♦ గొంకుచునే బెదరింపఁబూనఁగా
మారుతసూనుఁ డార్చెఁ దన♦మానసభీతిని దోఁపఁజేయుచున్. ౪౬ 1915

ఉ. ఆరిపుసూదనున్ గపిగ♦ణాధిపునిన్ గతచేష్టునిన్ మహా
ధీరునిఁ గాంచి రాక్షసులు ♦ తీవ్రగతిన్ శణవల్కముల్ తగన్
భూరుహచీరముల్ పెనచి ♦ పొందుగఁ ద్రాళ్లఁగఁ జేసి కట్టి; రా
మారుతి రాక్షసేంద్రుఁ డభి♦మాని కుతూహలమొప్ప నన్నిఁకన్. ౪౭ 1916

క. కనకుండఁడనుచు నిశ్చయ,మునొందుచున్ వీరవైరి♦ముఖ్యులు పూన్కిన్
దనుఁగట్టుటకున్ బలమును, గొని తనబల మెఱుఁగలేక ♦ కొట్టుటకు మదిన్.

ఆ. సమ్మతించియుండె; ♦ నరభసముగ నిట్లు,వీర్యవంతు హనుమఁ ♦ గ్రౌర్యమొప్ప
వల్కమునను గట్ట ♦ బ్రహ్మాస్త్ర మాతని, విడిచె మఱొకవస్తు♦వితతిచేత. ౪౮

ఆ. [2]బంధనమ్ముచేయ ♦ బ్రహ్మాస్త్రబంధంబు, నిలువ దించుకేని ♦ దెలియరైరి
వార; లంతలోన ♦ వీరుఁ డయ్యింద్రజి, త్తచట నిట్లు వాన♦రాధిపుండు.

క. తరుచీరబద్ధుఁడౌటన్, సరసిజభవు నస్త్రముక్తి ♦ సత్వరమే కాం
చి రహిన్ మించుటఁ గన్గొని, పరమాస్త్రంబిద్ది యితర♦పరికరబద్ధున్. ౪౯

తే. తాను బంధింపదనియెంచి ♦ మానసమున
నక్కటా! గొప్పపనిచేసి ♦ యది నిరర్థ

---

1 వ్యాఖ్యానాభిప్రాయ మిట సూచితము. 2 అస్త్రబంధ స్సచాన్యం హి నబంధ మనువర్తే-అనిమూ.

కముగ ననుటను జూడంగ♦గలిగె వీరు
మంత్రగతుల నెఱుంగరు ♦ మాటలేల. ౯౦౫ 1921

సీ. బ్రహ్మాస్త్ర మీరీతిఁ ♦ బ్రతిహతమైనచోఁ దరువాత మఱొకయ♦స్త్రంబుకార్య
మొనరింపఁజాల దిం♦కొకసారి దానినే వైచిననదియును ♦ బనిచెయనగున
దట్లౌట నింకఱి♦యందును సంశయ మంకురించినదని ♦ యార్తినొందె;
హనుమంతుఁడట్లు బ్ర♦హ్మాస్త్రముక్తుండయ్యె దనుజులు బంధించి ♦ తన్నులాగు

తే. కొనుచుఁ బోవుట నది తన్నుఁ ♦ గాంచెమేని
విడిచినట్లెంచఁడయ్యె; నా♦వెడఁగుదనుజు
లంత నాకపివీరుని ♦ నతులకాష్ఠ
ముష్టిఘాతంబులన్ గొట్టి ♦ ముదముమీఱ. ౯౩౪ 1922

క. దనుజేంద్రుఁడైన రావణు, ననుపమమగుసింహపీఠ ♦ మలరు నెచట న
వ్వనచరు నచటికి నీడుచు, గొనిచని; రావిదప దనుజ♦కుంజరుఁ డెలమిన్.

తే. [1]అస్త్రబంధవిముక్తుఁడై ♦ యపుడు భూజ
చీరసూత్రనిబద్ధుఁడై ♦ చేష్ట లుడిగి
యున్నగురుబలుఁ బావని ♦ సన్నుతాత్ము
సగణుఁడై యున్నదానవ♦సత్తమునకు. ౯౮ 1924

క. కనఁబఱచె; మత్తకరివిధ,మున బద్ధుండైన ప్లవగ♦ముఖ్యు నతని నై
కొనిపోయి రాక్షసులు తమ, దనుజేంద్రుని కగపఱచిరి ♦ తత్సభ్యులొగిన్.

క. ఎవఁడీతఁ డెవరివాఁడగు, నెవఁడనుపఁగవచ్చె నిందు ♦ నేపనియొ యిటం
చవిరళముగఁ దములోఁ దా,ము వరుసఁగాఁ జెప్పుకొనిరి♦మునుముసు; పిదపన్.

క. చంపుఁడు కాల్పుఁడు తమిభ,క్షింపుఁడు వీని నని మించు♦కినుకల నచటన్
దెంపునఁ జెప్పుకొనిరి వా,రింపఁగరానట్టివివిధ♦రీతుల దనుజుల్. ౯౭ 1927

సీ. అంతమహాత్ముఁ డ♦య్యనిలసూనుఁడు త్వరితముగ మార్గముదాఁటి♦యమరవైరి
విభుపాదతలమున ♦ వెలయుచున్నట్టియూపరిచారవృద్ధులఁ ♦ బరమరత్న
భూషితతద్గృహం♦బును గాంచె; మహిత తేజశ్శాలి రాక్షస♦సత్తముండు
వికృతరూపదనుజ♦వీరు లిట్టటు లీడ్వ నూరకున్నకపీంద్రు ♦మారుతిఁ గనెఁ;

తే. గపియుఁ దేజోబలంబులఁ ♦ గ్రాలి వెలుఁగు
భాస్కరునిబోలి భాసిల్లు♦వాని రావ
ణాసురునిఁ గాంచె; నంతట ♦ నసురపతియుఁ
గ్రోధసంవర్తితారుణా♦క్షుఁ డయి యపుడు. ౧౦౫ 1928

క. వనచరు వార్తలనడుగం,గ నచటికులశీలవృద్ధ♦గణముల నెల్లం

---

1 ప్యదర్శయ త్తత్ర మహాబలం తం హరిప్రవీరం సగణాయ రాజ్ఞే-అని మూ.

గని యాజ్ఞ చేసె; వారా, హనుమంతునిఁ గాంచి యిట్టు♦లనిరి క్రమముగాన్.

తే. చేయవచ్చినపని యేమొ ♦ యీయెడకెవ
రిపుడు నినుఁబంపినారొ యి♦దెల్లఁ జెపుమ
యనిన [1]సుగ్రీవుదూత న♦న్నతఁడు పనుప
వచ్చినాఁడ నటంచొగిఁ ♦ బల్కె నంత. ౬౨ 1930

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - వ సర్గము.

హనుమంతుఁడు రావణుని తేజోవిశేషములఁ జూచి మెచ్చుకొనుట.

క. భీమపరాక్రముఁ డగునా, సామీరియు రావణుండు ♦ స్వపదమునందు
ద్దామగతినుండి నన్నిట, కీమాడ్కిం దేరఁ బంపె♦నే యని మదిలోన్. ౪

క. అరుణంది యుగ్రకోప, స్ఫురణంబునఁ దామ్రదృష్టి♦పొలయఁగ నతనిం
బరికించె; రావణుండును, వరముక్తాలంకృతమయి ♦ భాసురమగుచున్. ౧౪

క. వెలలేక కనకమయమై, యలరెడుమకుటమును దాల్చి ♦ యతులద్యుతులన్
దళుకొత్తుచుండె; వజ్రపు, శలాకములఁ గూర్పఁబడుచుఁ ♦ జారుతరములై.

సీ. మణిమయంబులునయి ♦ మనసుచేఁ గల్పింపఁబడినయట్లు విచిత్ర♦పరిణతిఁగను
భర్మమయామూల్య♦బహుభూషణంబులఁ దాల్చియొప్పుచునుండె; ♦దనుజవిభుఁడు
పట్టువస్త్రము మూల్య♦పరిమాణరహితంబుఁ గట్టి రక్తచ్ఛాయఁ ♦ గలిగియున్న
చందనంబు నలంది ♦ చారుతరంబులుఁ జిత్రంబులునునయి ♦ చెల్వమీఱు
చున్నకస్తూరికా♦ద్యురుతరరచనల మెండుగాఁగ నలంది♦యుండె; వివృత

తే. ములయి చూడఁగ నొప్పుచుఁ ♦ గలితరక్త
వర్ణనయనంబు లొప్పఁగ ♦ భయదములయి
వెలసి తీక్ష్ణమహాదంష్ట్రి ♦ లొలయఁ బెదవు
లట్టె వ్రేలాడనున్నశీ♦ర్షాళి దనర. ౩౪ 1934

క. పలువిధములౌచుఁ గ్రూరంబులు నగుమృగములనుగూడి♦పొలుచుశిఖరపం
క్తులు గలమందరభూధ్రము, వలె వెలుఁగుచుఁ దేజమొప్పు♦భాసిలుచుండెన్.

తే. మఱియు నీలాంజనచయంబు♦మాడ్కిఁ దనువు
వెలయ వక్షంబునన్ బూర్ణ♦విధునిరీతి
మౌక్తికావృతరత్నను♦మండితమగు
హారమున నబలాకమే♦ఘాభఁ డగుచు. ౭ 1936

---

1 హరీశ్వరస్య దూత స్త్వకాశా దహ మాగతోస్మి-అనిమూ. వక్ష్యమాణసంగ్రహోయం-అనివ్యాఖ్య. ఇది ప్రాయికముగా వాల్మీకిపద్ధతి. ముందు జరగఁబోవు ప్రసంగమును సంగ్రహించి చెప్పి యావల దానివిస్తరించుట కవిసమయమని గ్రహింపఁదగు.

సీ. అలరారె; నాతని♦హస్తముల్ బద్ధకేయూరంబులయి చంద♦నోత్తమమునఁ
బూయఁగాఁబడి రుచిఁ ♦ బొల్చు సంగదములు తనరార బలిమిని ♦ దారుణతర
*మస్తకపంచక♦మండితఫణివలెఁ జెలఁగుచునుండెను; ♦ జిత్రమగుచు
రత్నసంయోగవి♦రాజితంబయి యుత్తమాస్తరణోపేత ♦ మగుచు గొప్ప
తే. దైనస్ఫాటికపీఠంబు♦నందుఁ గూరు
చుండి యొప్పారుచుండెను; ♦ నురుతరముగఁ
గాంతిఁ బొల్చునలంకృతుల్ ♦ గ్రాలఁ జామ
రములఁ దాలిచి చుట్టును ♦ బ్రమదలెల్ల. ౧౦ 1937

క. కొలుచుచు వీచుచు నుండిరి:, వెలసెడుమంత్రములతత్త్వ♦విధములనెల్లం
గలయ నెఱింగినయామంత్రులు బలదర్పితులు సన్మ♦తులు ప్రీతిమెయిన్.

తే దుర్ధర, నికుంభులును, బ్రహ♦స్తుండు మఱియు
నమ్మహోపార్శ్వుఁ డనునల్వు ♦ రమలభక్తిఁ
దనకుఁ జుట్టును నుండ సం♦ద్రములు నాల్గు
నావరించిన లోకమ ♦ ట్లమరి యతఁడు. ౧౧ 1939

క. వారలతో సల్లాపము, లారభటిం జేయుచుండె ♦ నాతఁడు మఱియున్
జేరువనె మంత్రవిదులై, సారమనీషలఁ జెలంగు♦సచివు లితరులున్. ౧౨

క. తనుఁగొల్వ దివిజయుతుఁడై, తనరారెడునింద్రుఁబోలి ♦ తగవిలసిల్లెన్;
గనకమయాస్తరణంబునఁ, దను వసితచ్ఛాయవెలుఁగ ♦ దర్పముపొంగన్.

క. మేరువుశిఖరంబునఁ గడు, వారియుతంబైననూత్న♦వారిదమువలెన్
దారుణతేజంబునఁ దగు, నారాక్షసవిభునిఁ జూచె ♦ హనుమయు నంతన్.

తే. భీమవిక్రము లగుభటుల్ ♦ పీడనంబు
దన్ను నొందఁగ జేయుచు ♦ నున్నయపుడు
విస్మయావిష్టచిత్తుఁడై ♦ వేయివిధము
లను సురారిపతిం జక్కఁ♦గనియె నచట. ౧౫ 1943

చ. హనుమయు దీప్తతేజసుని ♦ నాదనుజేశునిఁ జూచి యాత్మనా
తని కటు తేజమొప్పుటకుఁ ♦ దద్దయు విస్మయమొప్పనెంచె; నీ
దనుజునిరూప మద్భుతము ♦ ధైర్యబలద్యుతు లట్టివే యగున్
ఘనతరలక్షణంబులు త♦గం బొలుపొందెడువీనిమేనునన్. ౧౬ 1944

క. ఔరా! యీతనివైభవ, మేరీతిం బొగడవచ్చు ♦ నితఁ డిప్పుడు తా
నారయక యొనర్చినయీ, భూరితరాధర్మ మెన్నఁ♦బోయినగురువౌ. ౧౭

1 పంచశీర్షైరివోరగైః-అనియూ. పెద్దపడగగల పాముని యర్థముచెప్పువారు కొందఱుగలరు. వారికిట నీశ్లోకమున నాయర్థము తప్పని తోఁపకమానదు.

క. [1]ఇతఁడిది యొనరుపకుండిన, దితిజుల కేకాదు సర్వ♦దివిజుల కితఁడే
పతియగు నింద్రునినేలఁగ, హితశక్తిఁ జెలంగు; మఱియు ♦ నీశం డెపుడున్.

సీ. భయదముల్ పరులకు ♦ బాధను గల్గించునవియు నింద్యమ్ములు♦నైనదుష్ట
కార్యముల్ పెక్కులు ♦ గావించియున్నాఁడు కాన నీతనిఁ గని ♦ దానవామ
రులు సర్వలోకులు ♦ గలవిలపాటొంది యున్నారు కోపంబు ♦ నొందునేని
యీతఁడు జగమెల్ల ♦ నేకసాగరమయంబుగఁ జేయఁజాలునం♦చొగిఁ దలంచె;

తే. మతివిభవ మొప్ప నాహను♦మంతుఁ డిట్లు
లమితతేజంబునం దగు♦నట్టిరావ
ణాసురుంజూచి తత్ప్రభా♦వాదులెల్లఁ
దలఁచి చింతించెఁ బెక్కుభం♦గుల మనమున. ౨౦౹ 1947

నలువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౫౦-వ సర్గము.

హనుమద్రావణుల సంభాషణము.

[2]క. గురుతరబాహుండును లో,కరావణుఁడునైనపంక్తి♦కంఠుఁడు కోపో
ద్ధురతన్ బింగాక్షుఁ బురో,ధరణిస్థితుఁ దీవ్రతేజుఁ ♦ దత్కపివర్యున్. ౧౹

చ. హనుమను గాంచి సంశయహ♦తాత్ముఁడునై మును నేను శంకరా
ద్రిని బెకలించి యెత్తుతఱిఁ ♦ దీవ్రరుషావిలమానసంబుతో
నను శపియించినట్టియల♦నందిమహాత్ముఁడు తానె యీపురం
బున కిటువంటిరూపమును ♦ బూని తగం జనుదెంచె నేమొకో. ౨౹ 1949

తే. అట్లుకాకున్నచో నసు♦రాధిపుఁడగు
బాణుఁడే యీవిధంబున ♦ వానరాకృ
తిని ధరించి పురంబును ♦ గనెడువేడ్క
వచ్చినాఁడేమొ యని యెంచె ♦ స్వాంతమందు. 3 1950

క. అని దనుజేశుఁడు రోషం,బున నేత్రము లెఱ్ఱఁబాఱ ♦ ముఖ్యసచివుఁడై
తనరారుప్రహస్తునిఁ గని, యనియెను గాలోచితమగు♦నట్టివిధమునన్. 3౹

[3]సీ. అర్థవంతంబగు♦నట్టిరీతిని, నీదురాత్ముని నడుగు మే♦యవనినుండి
వచ్చితి నీవు? నా♦వరనగరంబున కెవఁడునినుం బంపె ♦ నీయశోక
వనముఁ బాడొనరింప♦వలసినపని యేమి? దనుజాంగనల నేల ♦ [4]తగనిరీతి
బెదరించితి, వని నీ♦వదయత నీభంగి; మఱియును బరదుర్గ♦మము గునాదు

---

1 స్యా దయం సురలోకస్య సశక్రస్యాపి రక్షితా-అనిమూ. 2 పింగాక్షం పురత స్థ్సితమ్-అనిమూ. 3 దురాత్మా పృచ్ఛ్యతా మేషః-అనిమూ. 4 రాక్షసీనాం చ తర్జనే-అనిమూలము

తే. పురికి నితఁ డేల వచ్చెనో ♦ దురమొనరుపఁ
గారణం బేమొ? యని వీనిఁ ♦ గపి దురాత్ము
నడుగుమని యాజ్ఞ చేసె; ని♦ట్లధిపుఁడనిన
నా ప్రహస్తుఁడు విని యని♦లాత్మజుఁ గని. ౬ 1952

క. [1]వనచర! యూఱడిలం జనుఁ, గనుదువుగాకీవు శుభము ♦ గాంచకుము భయం
బును; నీ రావణునగరం,బునకు నినుం బంపినాఁడె ♦ పురుహూతుండున్. ౭

తే. [2]ఉన్నదున్నట్లు పలుకుము ♦ నిన్ను విడిచి
పంపెదను భీతిమానుః మీ♦పత్తనమును
యమ, వరుణ, ధననాథులం ♦ దరయ నొక్కఁ
డనుప వేగులవాఁడవై ♦ తనువు దీని ౮ 1954

క. ధరియించి చొచ్చితివొ యో, హరివర! నిశ్చయముపల్కు ♦ మా విష్ణుండే
యరియగు రావణునిన్ సం,గరమున నె జయింపఁగోరి ♦ కడఁక మెయినినున్. ౯

క. పనిపినవాఁడా, యెవరేఁ, బనిపిన నీకించుకేని ♦ భయమువలదు క
ల్గినది వచింపుము, కన నీ,తనువే కపితనువుగాని ♦ తత్త్వంబరయన్. ౧౦ 1956

క. ఈనీ తేజస్స్ఫురణము, వానరులకుఁ గల్గదుసుము; ♦ వచ్చినరీతిన్
జానుగ నిజంబుపల్కుము, వానర! విడిపింతు నిన్ను ♦ భయము గనకుమా.

క. అనృతము చెప్పితివా యో,వనచర; ప్రాణములు నిన్ను ♦ వదలున్ [3]నీవే
దనుజపురంబును జొచ్చినఁ, బనియేమో దానినైనఁ ♦ బల్కుము మాతోన్.

క. [4]అనుచుం బ్రహస్తుఁ డడిగిన, దనుజేంద్రునిఁ బంక్తికంఠుఁ ♦ దాఁ గని పలికెన్
విను మింద్రధనదవరుణుల,కు నేను నొక్కనికిఁగాను ♦ గూఢచరుండన్. ౧౨

క. ధనపతితో సఖ్యము నా,కును లేనే లేదు దనుజ♦కుంజర! వినుమా
[5]వనజాక్షుఁడు నన్నిచటికిఁ, బనుపఁగ లే దేను జాతి♦వానరుఁడనె సూ. ౧౩

క. వనచరుఁడనె యై యిచటికిఁ, జనుదెంచితి వేఱుగాదు; ♦ సకలదనుజనా
థుని నిన్నుఁగనుట దుర్లభ,మని విని నినుఁ జూచువేడ్క ♦ నాత్మఁ బొదలఁగన్.

క. వనభంగముఁ గావించితి, దనుజులు బలశాలు రొక్క♦తలఁపున నాతో
ననిచేయవచ్చి రేనును, దనుసంరక్షణముకొఱకు ♦ దనుజులతోడన్. ౧౪

తే. యుద్ధ మొనరించినాఁడ మ♦ఱొక్క కోర్కి
గాదు; నన్నును బంధింప ♦ నాదితేయ

---

1 సమాశ్వసిహి భద్రం తే నభీః కార్యా త్వయాకపే-అనిమూ. 2 మాభూత్తే భయం వానరమోక్ష్యసే-అనిమూ. 3 అథవా యన్నిమిత్తం తే ప్రవేశో రావణాలయే-అనిమూ. 4 తదా రక్షో గణేశ్వరమ్ - అనిమూ. ప్రహస్తుని నిర్లక్ష్యముచేసి రావణునితోఁ బల్కెనని దీనిభావము. 5 విష్ణునా నాస్మి చోదితః-అనిమూ. నీవనుకొనువిష్ణువు నన్నంపలేదు. నీవినాశనముఁ గోరి మనుష్య రూపమును దాల్చినరామునిబంటనని మారుతిభావము.

దానవులకే నశక్యము ♦ దానవేంద్ర
యీవరము బ్రహ్మవలననె ♦ యేనుగంటి. ౧౬ 1963

క. నీకునువలెనే బ్రహ్మయె, నాకుం గరుణించె దనుజ♦నాయక నన్నుం
బ్రాకటవిభవునిఁ గనఁదగు, నేకరణినినైన నను ♦ నీశకుణమునన్. ౧౭

ఆ. [1]అజునియస్త్రమునకు ♦ ననిఁ జిక్కి బంధింపఁ
బడితి; నన్ను దనుజ♦భటులు గట్టఁ
గానె యస్త్రబలము ♦ కదలిపోయెను రాజ
కార్య మొకఁడు నాకుఁ ♦ గలదుగాన. ౧౮ 1965

చ. అది నెఱవేర్ప నీకడకు ♦ నల్లన వచ్చితి భూరితేజుఁడై
పొదలెడు రామచంద్రునకు ♦ భూధరమాళికి దూత నంచు న
న్నెదఁ దలపోయఁగాఁజను న♦హీనపరాక్రమ! [2]నీకు మేలుగా
ర్పఁదగు మదుక్తి దీనిఁ గదు♦భవ్యము నీవిపుడాలకింపుమా. ౧౯ 1966

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

౫౧-వ సర్గము.

హనుమంతుఁడు రావణునకుఁ గర్తవ్య ముపదేశించుట.

క. వనచరతిలకుఁడు సత్వం,బున నొప్పెడుమారుతేంద్ర♦పుత్త్రుఁడు బలశా
లిని రావణుఁ గని హెచ్చరి,కను నర్థము మిగులఁ గల్గఁ♦గా నిట్లనియెన్. ౧

తే. నేను సుగ్రీవుసందేశ ♦ మూని నీగృ
హంబునకు వచ్చినాఁడ నో♦యసురనాథ
నీసహోదరుఁ డాకపి♦నేత తనదు
కుశలమును జెప్పుమనియె నీ♦కుఁ దమిమీఱ. ౨ 1968

[3]ఉ. నీదుసహోదరుండు కపి♦నేత మహాత్ముఁడు వాలితమ్ముఁ డ
త్యాదృతిధర్మయుక్తమయి ♦ యర్థయుతంబయి [4]యిందుమీఁద స
మ్మోదము నీయనొపలుకు ♦ ముందుగ నీకెఱిఁగింపుమంచు నా
తోఁ దమిఁ జెప్పిపంపెఁ; బరి♦తోషమునన్ వినవయ్య చెప్పెదన్. 3 1969

క. కరితురగస్యందనచయ,పరివృతుఁడై దశరథుఁడనఁ♦బరఁగునృపుండీ
ధరనుండె; జనులకాతఁడు, పరికింపఁగఁ దండ్రివలెనె ♦ బంధువుమిత్రా. ౪

క. సురపతిసమకాంతియుతుం, డరయఁగఁ గరుణార్ద్రచిత్తుఁ♦డగు; నాతనికిన్
వరపుత్త్రుండు మహాభుజుఁ, డురుతేజుఁడు రాజకార్య♦సోత్సాహుండున్. ౫

---

1 వియుక్తో హ్యహ మస్త్రేణ రాక్షసై స్త్వభిపీడితః-అనియూ. బ్రహ్మాస్త్రస్య సాధనాంతరాప హాత్వాత్-అనివ్యాఖ్య. 2 పథ్యమిదం ప్రభో-అనియూ. 3 సహోదరశబ్దము రెండుతావులను మూలముననేయున్నది. 4 ఇహ చాముత్ర చ క్షమమ్-అనియూ.

క. జనకునకుం బ్రియుఁడౌరా,మనాముఁ డుదయించె నతఁడు ♦ మహిపునియాజ్ఞన్
గొని పురివెలువడి ధర్మం, బనుమార్గము నాశ్రయించి ♦ యనుజునితోడన్. ౫
ఆ. కాంతతోడ దండ♦కావనమును జేరె, జనకుఁ డనెడుభూప♦సత్తమునకుఁ
దనయయయి పతివ్ర♦తయు రామభార్యయు, నైనసీత యావ♦నాంతరమున.
క. కనఁబడకుండెను; రాముం, డనుజునితో నామెవెదకు♦నాశను విపినం
బునఁ దిరిగి ఋశ్యమూకా,ద్రిని గలసుగ్రీవుఁ జేరెఁ; ♦ దేఁకువమీఁజన్. ౮
చ. వనచరనాయకుం డతని♦భార్యను దా వెదకింపఁగాఁ బ్రతి
జ్ఞను బొనరించె రాఘవుఁడు ♦ సత్వర మాతనిరాజ్యలక్ష్మి వ
చ్చునటులు చేయువాఁడ నను♦చున్ శపథంబును జేసె; నంత రా
త్తనయుఁడు రాఘవుండు ప్రవి♦దారణమందు వధించె వాలినిన్. ౯౪ 1975
ఆ. [1]వాలి నిట్లుచంపి ♦ వనచరభల్లూక
వితతి కిపతనూజుఁ ♦ బతిగ నప్డు
పట్టభద్రుఁ జేసెఁ; ♦ బ్లవగనాథుఁడు వాలి
యెట్టివాఁడొ మున్నె ♦ యెఱుఁగుదుగద. ౧౦౪ 1976
క. శ్రీరాముం డవ్వాలిని, ఘోరశరం బొందువైచి ♦ కూలిచె; వినుమా
వారిజమిత్రజుఁ డట దు,ర్వారవచస్కుండు గాన ♦ వైదేహిఁ గనన్. ౧౧౪
క. మనమున నాతురపడుచున్, వనచరులను నాల్గుదెసల ♦ వరుస వెదకఁబం
పెనుః నూర్లువేలులక్షలు,గను గూడుచుఁ బోయి వారు ♦ కలయఁగ దెసలన్.
క. పాతాళంబున దివమున, భూతలమున సీత వెదకఁ♦బూనిరి; వార
త్యాతతబలశాలురు వి,ఖ్యాతజవోపేతులునయి ♦ యలరుదురు సుమీ. ౧౩౪
క. హరివీరు లడ్డు లేకయె, తిరుగం జాలుదురు వైన♦తేయసములుగా
సరివత్తు రందుఁ గొందఱు, మరుత్తునకు; దానవేంద్ర♦మరుదధిపునకున్. ౧౮
క. ఔరసపుత్త్రుఁడ నాదగు,పేరు హనుమయంచు నలరుఁ ♦ బృథ్విని; నేనున్
శ్రీరాముపత్నిఁ గొఱకే, వారిధి శతయోజనముల♦వఱలెడుదానిన్. ౧౫ 1981
తే. దాఁటి జానకి నెలమిని ♦ దర్శనంబు
చేయఁగాఁగోరి యిటకు వ♦చ్చితిని నీదు
సద్మమున సంచరించుచు ♦ జనకతనయఁ
గాంచినాఁడ నదృష్టంబు ♦ గలుగుకతన. ౧౬ 1982
సీ. ఆవిషయంబెల్ల ♦ నట్లుండఁగా నిమ్ము, శాస్త్రముల్ చక్కఁగా ♦ సంగ్రహించి
వానిధర్మంబుల♦వరుస నెఱింగినవాఁడవు తపమును ♦ వ్రతముగాఁగ
నాచరించినవాఁడ ♦ [2]వాతపంబే నిన్ను గ్రహియించె ననిచెప్పఁ♦గాఁ దగుదువు
ప్రాజ్ఞతముండవు ♦ పరమవీరుండవు నీవగుదువు ధర్మ♦నిరతిఁగన్న

1 త్వయా విజ్ఞాతపూర్వశ్చ వాలీ వానరపుంగవః-అనిమూ. 2 తపఃకృతపరిగ్రహః-అనిమూ.

తే. నీవె పరకాంతలనుబట్టి ♦ యీవిధమునఁ
జెఱను బెట్టుట తగదు నూ; ♦ స్త్రీల నొరుల
నపహరించెడుకృత్యమ్ము ♦ లఖిలధర్మ
ములవిరుద్ధములైన వి♦యియ్యల ననిశము. ౧౭ 1983

సీ. *ధర్మవిరుద్ధకృ♦త్యంబులు సుఖహేతువులుగ నుండినఁజాలుఁ ♦ బలుకు లేల
యనుదువేమో యవి ♦ యట్టివిగాకయే బహ్వపాయంబులఁ ♦ బ్రబలఁజేయు
నవియుగు, నెట్లైన ♦ నవాప్తినికిం బరిహారంబు చేయంగ ♦ నౌననదవొ
మొదటికేమోసంబు ♦ ముందుగఁజేయును నిట్టికార్యంబులఁ ♦ బట్టుపట్టి
తే. యిలను నీవంటిబుద్ధిమం♦తులు తగంగఁ
జేయఁబూనరు; నాకెట్లు ♦ చేయు హాని
నందువో రాముకోపంబు ♦ ననుసరించి
తాను లక్ష్మణుఁ డాగ్రహ ♦ మూని యనిని. ౧౮ 1984

క. పరఁగించుదుర్నివారక, శరనికరాగ్రమున నిల్వ♦శక్తులెవరు! ని
ర్జరులందు నసురులందును;, సురవైరిగణేశ! వినుము ♦ క్షోణినదెందుఁన్. ౧౯

క. రామున కప్రియ మొనరిచి, యేమాడ్కి సుఖంబునొంద ♦ నెంచునతఁడు లేఁ
డీమాట నిజము; గనుకనె, యీమాటం జెప్పు మనియె ♦ నినజుఁడు నీతోన్.

క. ఈరీతిఁ బ్రవర్తిల్లిన, శ్రీరామునిసాధ్వి నీవు ♦ చెఱఁబెట్టినయీ
ఘోరాఘముఁ బ్రాకృతమును,దూరముగాఁబోవఁబాఱఁ♦దోలుచుమఱియున్.

తే. ఇప్పుడున్నయైశ్వర్యంబు ♦ నిట్లె నిలిపి
మీఁద శుభమిచ్చుఁగావున ♦ మేలు నీకుఁ
గలుగఁజేయును జుమ్ము త్రి♦కాలములను
ధర్మపురుషార్థదంబుగాఁ ♦ దలఁపు దీని. ౨౧ 1988

క. తలపోసి రామునకు నా, లలనామణి నిమ్ము; నే ని♦లాతనయను దొం
గిలి తెచ్చినాఁడ నని యెటు, పలుకంగల వనెదవేమొ ♦ ప్రమదామణినిన్.

చ. కనుఁగొనినాఁడ వానరని♦కాయసుదుర్లభమైనసీత ద
ర్శన మిట నాకుఁగల్గె; నిఁక ♦ జానకినిం గొనిపోవఁగూడదే
యనియెదవేమొ, మీఁదిపని ♦ కారఘురాముఁడె కర్త, నాకు న
ప్పని యొనరింప నాజ్ఞయును ♦ భానుకులీనుఁ డొసంగలేదునూ. ౨౨ 1990

క. కనుఁగొంటివైన నావశ,మున నున్నమహీజ రామ♦మూర్తి యదేరీ
తిని గొనిపోఁగలఁడని నీ, వనుదువొ యేమో మదాశ♦యంబును వినుమా.

---

* నహి ధర్మవిరుద్ధేషు-అను సార్ధశ్లోకమునకు వ్యాఖ్యాకర్తలు వ్రాసినయర్థమంతయు సీసపద్యమునఁ గలదని యెఱుంగఁదగు.

క. కనినాఁడ శోకవివశాత్మను సీతను నీవు తెచ్చి ♦ తగ నీవశమం
దునుచుకొనినట్లు తలఁచితి, వనూనపంచాస్యభుజగి ♦ యటుతలఁపవు సూ. ౨౩

తే. భయదవిషసంయుతాన్న మెబ్బంగినైన
జీర్ణమగునట్లు లెవరును ♦ జేయఁ జాల
నట్లు లీసాధ్వి నసురులు ♦ నమరవరులు
నైన దక్కించుకొనఁజాల ♦ రసురనాథ! ౨౪ 1993

క. శ్రమపడి చేసితివిగద త,పము ధర్మము లెన్నొచేయఁ ♦ బాల్పడితివి నీ
వమరారినాథ! వానిఫ,లముగా నొందితివి నీఫ♦లము జీవితముగ. ౨౫ 1994

ఆ. అట్టిదానిఁ బోవు♦నట్లుచేయుట న్యాయ్య,మగు నె, నాయవధ్య♦మైనయాయు
వంతమొందు టెట్లొ ♦ యనియెద వేమొ నీ, వలఘుతరతపంబు ♦ లాచరించి.

క. కనినాఁడ వవధ్యత్వం,బును దేవాసురులచేతఁ ♦ బొలియకయుండఁగ
ఘనకారణ మొక్కటి ని,న్ననిఁ జంపంగలదు నిశ్చ♦యంబుగ వినుమా. ౨౬

క. కారణ మదియేమోయని, యారయఁ బనిలేదు వనచ♦రాధీశుండే
యా, రాక్షసుఁడసురుఁడుదను,జారియుఁ గాఁడతఁడు కాఁడు♦యక్షుఁడు వినుమా.

[1]క. దనుజుఁడు గంధర్వుఁడు కాఁ, డనూనఫణిగాఁడు నీకు ♦ నని మరణంబుగ
గనకుండ నెవరిఁగూరిచి, కనినాఁడవొ వరముకాఁడు♦గా యం దెవఁడుగ. ౨౭

క. దనుజేంద్ర! యట్టిసుగ్రీ,వునిచే మృతిఁగనకయుండఁ ♦ బోలునె ప్రాణా
ళిని నిల్పుకొనంజాలుదె, యని తనలో శాస్త్రములను ♦ నారసి యంతగ. ౨౮

సీసమాలిక:—

[2]మునునేను బూన్కిఁ జే♦సినమహాధర్మంబుఁ గాపాడకుండునా ♦ గాఢధర్మ
ఫల, మధర్మంబునఁ ♦ గలుగుఫలంబు నొక్కటిగాఁగఁ గూడుట♦గల, దధర్మ
ఫలముచే నాత్మకు ♦ విలయంబు మఱిధర్మఫలముచే నాత్మకు ♦ భద్రము దగఁ
గలుగఁగూడునటంచుఁ ♦ దలఁచి యందాద్యవికల్పము గలుగ నే♦కలుగదనెడు
నర్థముగల్గని♦ట్లనియెఁ బావని, ధర్మఫలరూపసుఖమది ♦ కలియదెపుడ
ధర్మఫలంబుతో; ♦ ద్వైతీయమగువికల్పముగూడ నెందును ♦ నమర దనెడు

1 ఈఘట్టమునం దంతటను మూలతత్త్వార్థరూపవ్యాఖ్యానార్థము గలదని యెఱుంగనగు.
2 నతు ధర్మోపసంహార మధర్మఫలసంహితమ్, తదేవఫల మన్వేతి ధర్మశ్చాధర్మనాశనః - అనిమూ. దీనికి వ్యాఖ్యాతలు చక్కనియర్థమును వ్రాసిరి. ఆయర్థమే యిట సీసమాలికచే సమగ్రముగఁ దెలుపఁబడినది వాల్మీకిభావ మిదగునో కాదో యనుశంక వ్యాఖ్యానార్థ మెఱుంగఁదగినవారికిం గల్గదు. ఈయర్థమే కవిసమ్మతము. ముక్కస్యముక్కార్థః-అనుపామరోక్తి ననుసరించి యర్థము చెప్పిన నిందే స్వారస్యములేదు. వేదసారము రామాయణమని చెప్పుట యిట్టిగంభీరార్థములు గలుగుటచేతనే గాని కథచెప్పినందునఁ గాదని యెఱుంగఁదగు. వ్యాసమూత్రాదులు భాష్యకర్తలసాయమునసే తెలియఁదగినవి. లేకున్న నవెంతయుపయోగించునో యందఱుఁ దెలిసియేయుందురు.

నర్థంబుగల్ల నిట్లనియెను మఱియును; ధర్మమెత్తఱినైన ♦ ధర్మఫలము
నేపొందఁగాని యం♦దేరీతినైన నాధర్మంబు బాధింపఁ♦జాలఁ దట్లె
యాయధర్మఫలంబు ♦ నాధర్మఫలముతోఁ గలియక తనుఁదానె♦కలియఁగోరు;
ధర్మ మధర్మముఁ ♦ దగ నాశమొనరింపకుండునా యనుశంక ♦ నొందకుండ
నింకను నిట్లని♦యెను బూర్వకృతధర్మ మద్యతనాధర్మ ♦ మంత మొందఁ
గాఁజేయ దారీతిఁ ♦ గాన ధర్మము ధర్మమును నాశమొనరింప♦వనుట నిజము
విపులపుణ్యఫలంబు ♦ వేడుకమైఁ బొంది యవ్వల నయ్యధ♦ర్మాత్తఫలము
ననుభవంబునకు వ♦చ్చునుగాక ముందఱ ననుభావమును బోవు♦నట్లు పలికె
ధర్మఫలంబెల్లఁ ♦ దమి మీఱ ననుభవింపంబడియె నధర్మ♦ఫలమె యింక
ననుభవింపఁగ నున్న♦దదియును వేగమే యనుభవింపంగల ♦ వరయ నిజము

తే. ధర్మమును గోరకున్న ని♦త్తఱిని మీఁదఁ
బడినకార్యంబుఁ జూడు, రా♦ముఁడు మనుష్య
మాత్రుఁడని తలపోయకు ♦ మహిపుఁడాతఁ
డొక్కఁడే జనస్థానమం♦దొప్పువారి. ౨౯ 2000

చ. దనుజుల నందఱన్ మిగుల ♦ దారుణసంగరమందుఁ జంపె నొ
య్యన నొకబాణమేసియె మ♦హాబలు వాలి వధించెఁగాదె; యీ
పనులఁ దలంచి భాస్కరుని♦పట్టికి రామునకైన మైత్రినిన్
మనమున నెంచి నీహితము ♦ మానుగ నెద్దియొ నీవెఱుంగుమా. ౩౦ 2001

క. కరితురగరథయుతంబగు, పురమిద్దానిని బలంబుఁ ♦ బూనికఁ దగ నొ
క్కరుఁడను నేనే చెఱుపఁగఁ, బరఁగుదు నిదనమ్మతంబు ♦ పార్థివపతికిన్.

క. వనచరభల్లుకసన్నిధి, నినకులతిలకుండు తానె ♦ యెవ రాసీతన్
వినుతచరిత్రను నవమతిఁ, గనఁజేసిరొ వారిఁజంపఁ♦గా శపథంబుల్. ౩౨

క. ఒనరిచియున్నాఁడునుమా;, విను రామున కపకృతిఁ దగ ♦ వృత్రారియె తా
నొనరిచి సుఖమొందఁడిఁకన్, నినుఁజెప్పఁగనేల దనుజ♦నిచయాధీశా. ౩౩

శా. *నీ వెప్పావనశీల జానకిగ నీ ♦ నెమ్మిం గనుంగొంచు ను
న్నావో యేసతి నీవశంబున నె యి♦న్నాళ్లున్నదో యార్తయె
యావామాక్షియె లంక దీని నిసుమం♦త్రైనన్ గనన్ రానియ
ట్లీవార్ధిం గలుపంగ నున్నదని యూ♦హింపందగున్ రావణా. ౩౪ 2005

తే. కాళరాత్రిగ నెఱుఁగు లం♦కావినాశ
మొనరుపన్ గాన నట్లౌట ♦ నుర్వీతనయ

* యాం సీతే త్యభిజానాసి యేయం తిష్ఠతి తే వశే, కాళరాత్రీతి తాం విద్ధి సర్వలంకా వినాశినీమ్, తదలం కాలరూపేణ సీతా విగ్రహరూపిణా, స్వయంస్కంధావసక్తేన క్షమమాత్మని చింత్యతామ్.-అనిమూ.

కాయమున నున్న యీఘోర♦కాలపాశ
మును మెడకు నీవు దగిలించు♦కొనుట చాలు. ౩౫½ 2006

క. హితమెయ్యదియో యిఁక నీ,వె తెఱఁగ దలపోసికొమ్ము; ♦ యీపురి క్షోణీ
సుత తేజంబున మునుపే, దితిజేంద్రా! దగ్ధమయ్యె ♦ దివిజులు మెచ్చన్. ౩౬

క. [1] శ్రీరామకోపమును దను, ఘోరముగాఁ జుట్టుకొనఁగఁ ♦ గోటలు మఱిప్రా
కారాట్టవీథులున్ జెడఁ,గా రయమున మండ నీన♦గరము చెడుఁజుమీ. ౩౬½

సీ. దాయాదులను సహో♦దర మిత్ర పుత్ర మంత్రులను భోగములభా♦ర్యలనులంక
నంతమొందింపకు; ♦ మనుజేంద్ర! నే[2]రాముదాసుండ నగుట నా♦తని ప్రభావ
మునెఱుంగఁగలనుదూ♦తనుగాన హితమును దెలుపఁగఁదగు వాఁడ♦దితిజమనుజ
జాతులలో నేను ♦ జన్మింపఁగాలేదు వనచరుఁడనుగానఁ ♦ గనను బక్ష

తే. పాత మటుగాన నాదగు♦పల్కు వినుము
సత్యమేయగు నాపల్కు ♦ సాధుకీర్తి
రాముఁడు చరాచరములతో ♦ రహిఁ దగుజగ
ములను ద్రుంచి యథారీతి ♦ నిలుపు మరల. ౩౯½ 2009

క. శ్రీరాముఁడు శౌర్యంబున, నారాయణుతో నుపమ గ♦నం జాలుఁజుమీ
యారామునితోడం బ్రవి,దారణ మొనరింపఁగలుగు♦ధన్యుఁడు కనినన్. ౪౦

క. సురదనుజభూపయక్షో,త్కరమున రాక్షసులలోన ♦ గంధర్వులలో
నురగపతత్త్రుల విద్యా,ధరకిన్నరసిద్ధవితతిఁ ♦ దగ నెందైనన్. ౪౧½ 2011

తే. ఎవ్వఁడైనను లేఁడు, లో♦కేశుఁడైన
మనుజపతిసింహునకును రా♦మునకుఁ జాల
నప్రియము చేసి తీవ్ర ప్రా♦ణాళిఁ గూడి
బ్రదుకు టెఁక సంశయంబె; నా♦పలుకు వినుము. ౪౩ 2012

క. సురగంధర్వులు విద్యా,ధరదైత్యఫణీంద్రయక్ష♦తల్లజులును నె
వ్వరుగాని జగత్త్రయపతి, వరుఁడగు రాఘవుని మ్రోల ♦ బవరమునందున్.

సీ. [3]ఇంద్రుఁడై మఱియుమ♦హేంద్రుఁడై సురపతియై తగువజ్రి సం♦హారకాల
మందు నెల్లర నేఁడ్చు♦నట్లు చేయుచుఁద్రిణేత్రములొప్పఁగాఁ బుర♦త్రయవినాశ

---

1 పురీం సాట్టప్రతోళికామ్-అనిమూ. 2 మధుదాసస్య దూతస్య వానరస్య విశేషతః-అని మూ. రామదాసస్యేత్యాది విశేషణత్రయేణ స్వస్య రామసామర్థ్యపరిజ్ఞానం హితోపదేశాధికారం మాధ్యస్థ్యం చ సూచితమ్-అనివ్యాఖ్య. వ్యాఖ్యయేలేకున్న నీశ్లోకము వ్యర్థమేయని తేలకమానదు. వ్యాఖ్యచూచినపిదప నెట్టి స్వారస్య మగపడుచున్నదో చూడుఁడు. ఆయర్థము పద్యమున ననువదింపఁబడినది. 3 బ్రహ్మా స్వయంభూ శ్చతురాననో వా రుద్ర స్త్రిణేత్ర స్త్రిపురాంతకో వా ఇంద్రో మహేంద్ర స్సురనాయకో వా త్రాతుం నశక్తా యుధి రామవధ్యమ్-అనిమూ. అత్ర విశేషణాంతరోపాదానం తేషాం సామర్థ్యవిశేషద్యోతనార్థమ్. ఏతత్ప్రకర్షత్వపరిహారాయ వ్యుత్క్రమేణ

కరుఁడగు శివుఁడును బరశివునకుఁ దంత్రియయి స్వయంభువుచతు రాననుండు
నయి తగుబ్రహ్మయు నందఱు నొకటిగఁ గలిసినదైనను రఘుకాంతునకును

తే. వధ్యుఁ డగువానిఁ గాపాడ వారు కారు
వారి కాలాటిశక్తి లే దారయంగ
ననియె; నప్రతిముండగు నాదశాస్యుఁ
డనిలసూనుఁ డదీనవాక్యగుచు నిట్లు. ౭౫ 2014

చ. పలుకులసౌష్ఠవంబు తగఁ బల్కినవాక్కులు స్వాంతరంగమం
దెలమిని గల్గనీక మఱి యెంతయు నప్రియముల్ జనింపఁజే
య లఘుమనస్కుఁడౌటను మహాత్తరకోపమునొంది యప్పుడ
క్షులు తిరుగంగఁ జంపుఁ డిదె కోఁతి నటంచని యాజ్ఞచేసెఁ దాన్. ౭౬

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

దూత యవధ్యుఁడని విభీషణుఁడు రావణునకు హితముచెప్పుట.

క. హనుమంతుఁ డమలచిత్తుఁడు, తన కుపదేశించినట్టి తత్వము విని యా
దనుజేంద్రుఁ డధికకోపం, బునఁ దనువునుమఱచి యతనిఁ బొలియింపుమనెన్.

క. దనుజేంద్రుఁడు దుర్మతిచే, హనుమను జంపుఁ డనిపల్క నచట మెలఁగునా
తనితమ్ముఁడౌవిభీషణుఁ, డనువాదము దూతకృత్యమై పరఁగుటచేన్. ౧౪

తే. దూతవధ్యుఁడుగామి నే రీతినైన
నతనిఁజంపుట యొప్పక; యాత్మఁ గార్య
విధుల నెఱిఁగినవాఁడౌట విపులకోప
మును దశాననుఁ డొందుట హనుమ కట్లు. ౨ 2018

క. మృతికాజ్ఞ యీయఁబడుటయు, మతినెఱిఁగి యొనర్పఁదగిన మంచిమనిని వ
ద్గతి నాలోచించెను; నిశ్చితకృత్యుండౌచు దుష్టచిత్తుని శ్యేష్ఠున్. ౩౪ 2019

క. *తనవైరి నపూజ్యపథం,బున గెలువంబూనియున్న బుధనిందితు నా
దనుజేంద్రుఁ గాంచి వాగ్విత,తిని బండితుఁడౌట హితగతిం దాఁ బల్కెన్.

క. దనుజేంద్రా! మన్నింపుము, ఘనమగురోషంబుఁ బాఱఁగాఁ దోలుము నీ
మనమునఁ గృపఁబూనుము నా, మనవిని నాలింపు మెల్ల మనుజేశ్వరులున్.

యోజనీయం, అనివ్యాఖ్య. ఈశ్లోకమున హనుమ ఇంద్రశివబ్రహ్మలను జెప్పుటచే రాఘవుఁడు మను జరూపధారియగువిష్ణువని తేటపడఁజేసెను ఇదియే సారమని గ్రహింపఁదగు. * నిశ్చితార్థ స్తత స్సామ్నా పూజ్యశత్రుజి దగ్రజమ్-అనిమూ. అపూజ్యేతిచ్ఛేదః-అనివ్యాఖ్య-

తే. మంచిచెడుగుల నరసి యే♦మాడ్కి.నైనఁ
జంప రెప్పుడు దూతను; ♦ క్షత్రధర్మ
మున కిదివిరుద్ధ మగు లోక♦మునకు నొప్ప
రో మహాత్మక! నినుఁబోలు♦నుఱగుణునకు. ౫౪ 2022

క. [1]సరిగాదు; భూతతతిలో, నిరుపమధర్మముల నెల్ల ♦ నీవయెఱుఁగు దీ
వరయఁ గృతజ్ఞుండవు రా,వర! ధర్మవిదుండవుగద ♦ వాసవతుల్యా. ౬౪

తే. మేలుగీడుల నెఱిఁగిన♦మేటివికద; వినుము నీవంటిపండిత♦వితతి యసమ
యమున నాగ్రహమూనిన ♦ నఖిలశాస్త్రపఠనజజ్ఞాన మెల్ల ని♦ష్ఫలము గాదె.

క. దనుజేంద్రుఁడ వరిచయనూ,దనుఁడవు నినుఁ జెనకి బ్రదుకఁ♦దరమెటులగు నే
మనవియొనర్చిన కారణ,మును దీని గ్రహించి కోప♦మును మానఁదగున్. ౮౪

క. కరుణాత్ముండవు గమ్మా, వరమతి యుక్తం బయుక్త♦భంగి నిడి యటం
చరసి తగినవిధమున వా,నరునకు దండన మొనర్పు ♦ న్యాయము గానన్. ౯

క. [2]దనుజేంద్రుఁ డవ్విభీషణు, వినీతవాక్యముల నెల్ల ♦ విని రోషముపై
కొన నిట్లనియెను; నరిసూ,దన! పాపులఁ జంప నఘము ♦ తగులదు సుమ్మా.

క. కావుననె పాపచరుఁడగు, నీవానరుఁ జంపువాఁడ ♦ నిపుడె యనియెఁ; గ్రో
ధావేశ మొప్పఁ బల్కిన, నావాక్య మధర్మమూల ♦ మగు దానిఁ గడున్.

తే. ఆర్యజుష్టంబు గాకయు♦న్నట్టిరావ
ణోక్తి బుద్ధిమదగ్రుఁడై ♦ యొప్పుచున్న
యావిభీషణుఁ డాలించి ♦ యమలవాక్య
భంగిఁ దెలుపంగఁ బూని యి♦ప్పగిదిఁ బలికె. ౧౨ 2029

క. దనుజేంద్రా! లంకేశ్వర, మనముఁ బ్రసన్నంబుచేయు ♦మామకవచనం
బును ధర్మాధర్మంబుల, కనుగుణ మగు దాని వినుమ ♦ యాదర మొప్పన్. ౧౨౪

క. ఏయే కాలములందును, నేయేస్థలములనుగాని ♦ హితమును శాస్త్ర
న్యాయము విడి దూతల నృపుఁ, డాయువు దీయంగఁ గూడ♦ దనిరి గురుజనుల్.

సీ. [3]దూతమాత్రమె గాఁడు♦నాతనయునిఁజంపుటరిగదా యందువో♦యసురనాథ
యక్షకుమారాదు ♦ లగుమేటులం జంపి వచియింపరానంత♦వట్టు మనకు
నప్రియమొనరించె ♦ నప్లాట శత్రువే సంశయమే లేదు ♦ సజ్జనులెటు
వంటివాఁడైనను ♦ వచ్చినదూతను జంపరా దందురు ♦ తెంపుచేసి

ఆ. యతని కెన్నొవిధము ♦ లైనదండనములు
కానఁబడెడుఁగాదె; ♦ కాయమునకు

---

1 ఇందలిరావణవిశేషణములన్నియు మూలానుసారము లేయని యెఱుఁగునది. 2 నపాపానాం వధే పాపం విద్యతే శత్రుసూదన-అనిమూ. 3 అసంశయం శత్రురయం ప్రవృద్ధః-అనిమూ. దీని యర్థమంతయు నిట వివరింపఁబడుట యెఱుంగఁదగు.

విక్రృతిఁ గల్గఁజేయు♦టొకటి, కశాఘాత
మొకటి, తలను గొఱుగు♦టొకటి మఱియు. ౧౮౪ 2022

[1]క. తనువున ముద్రను వేయుట,యును నివి దూతకును దగిన♦యురుశిక్షలుగా
జను లమలమతులు చెప్పుదు, రనుకూలము లివ్వి దూత♦లందు నృపులకున్.

క. వినినదియె లేదుకద దూ,తనుజంపుట యెందునైన; ♦ ధర్మాధర్మా
ళిని బుద్ధినెఱపి కృత్యము,లను జేయఁగ నేర్చి లఘు♦లఘువు లెఱిఁగియున్.

తే. జ్ఞానసంపత్తిగలిగి స♦జ్జనులతోడి, పొందుగల్గిన నీబోఁటి♦పూజ్యుఁడెట్లు
కోపవశుఁడగు? సుజనులు ♦ కోపలేశ, మైననుండఁగఁ జేయ ర♦క్షాటనీవు. ౧౯

ఆ. ధర్మవాదమందుఁ ♦ దగులోకవృత్తమం
దఖిలశాస్త్రరీతు ♦ లరసి వాని
మఱువకుంటయందు ♦ మహి నీకుఁ దుల్యుండు
గలఁడె, దేవదనుజ♦గణములందు. ౧౭ 2036

క. నీవేయుత్తముఁడవు నూ, ఱోవీరా!; యితనిఁజంప ♦ నొకయించుకయున్
భావంబునఁ దోఁపదు గుణ, మీవిధమా శాస్త్రరీతి♦కే దూరముగన్. ౧౭౪

క. వనచరు నీతని నిచటికిఁ, బనిపినవారియెడ శిక్షఁ ♦ బఱపుము దీనిన్;
దనుజేంద్ర! సాధువో యీ,వనచరుఁడు ఖలుండొ పరులు ♦ పనుపఁగవచ్చెన్.

క. పరవశుఁడుగాన వారల, కరణిం దాఁ బల్కినాఁడు ♦ గాన నితనియం
దరయ నపరాధముండదు, మరణము నొందింపఁదగదు ♦ మాట లికేలా.

క. [2]దనుజేశ! వీనిఁజంపిన, వనరాశిని దాఁటి యిటకు♦వచ్చు ఖచరు నిం
కను నొకనిఁ గానఁజాలను;, గనుక నితనిఁజంప నీవు ♦ గడఁగకు మింకన్.

తే. పరపురంజయ! దేవాధి♦పతినిగూడి, సురలువచ్చిన వారల ♦ శూరతఁ దగఁ
జంప యత్నముచేయంగఁ ♦ జాలుదీవు, కపిని నీతనిఁ జంపఁద♦గదు నిజంబు.

సీ. [3]ప్రధనప్రియా! వీఁడు ♦ పడెనేని తరువాత గరువంబునూని యి♦క్కడకు దూర
గతులౌట రాలేక ♦ కడుదుర్వినీతులై యున్న రాఘవులను ♦ నుద్యమమున
నిటకుఁ దోడ్కొనివచ్చి♦యెంతయుఁగడఁకతోఁ గలహామునీతోడఁ♦గాదనకయె
యొనరింపఁజేయఁద♦గినవాఁడు గలఁడని నామదిఁ దోఁపదు; ♦ న్యాయశీల

తే. దానవానందకర! మహో♦త్సాహవిక్ర
మములు ధైర్యంబు గల్గున♦మర్త్యులకును

---

1 తథా లక్షణసన్నిపాతః-అనిమూ. లక్షణసన్నిపాతః, దూతయోగ్యాంకనసంబంధః-అని వ్యాఖ్య. వ్యాఖ్యలేకున్న నెపరికిఁ దోఁచినట్లు వారర్థము చెప్ప నవకాశము కల్గి రసము విరసముగా మాఱియుండును. 2 నాన్యం పశ్యామి ఖేచరమ్ - అనిమూ. 3 విభీషణుఁడు రావణుని యుద్ధము చేయఁ బురికొల్పుట హనుమను వదలించుటకే యని గ్రహింపఁదగు.

నిన్ను గెలువంగఁ దరమె యా♦సన్నరణము
దొలఁగి పోఁ ద్రోయఁబూనుట ♦ యలఘువగునె. ౨౩ 2042

తే. హితులు శూరులు వశ్యులై ♦ యొసఁగువారు
ఘనగుణంబులు గలవంశ♦మున జనించి
నట్టివారును ధీరులు ♦ నాయుధధరు
లందు శ్రేష్ఠులు భృత్యులై ♦ యలరువారు. ౨౪ 2048

క. దనుజులు యోధులు కోట్లుగఁ, గనఁబడుచున్నారు; తావ♦కంబగునాజ్ఞం
గొని కొందఱు శూరులు బల,మున నుంత గ్రహించిపోయి♦మూఘులనృపులన్.

క. ఇరువుర నారాఘవులను, బరికించి వధించి నీప్ర♦భావమ్ము రిపూ
త్కరమునకుఁ జూపఁ గాఁ జను,దురు గాక ప్రతాపవిజిత♦ధూర్తరిపుగణా. ౨౫

చ. అన దనుజాధిపుండు త్రిద♦శారి, మహాబలశాలి రావణుం
డనుజహితోత్తమోక్తి విని ♦ యాత్మను నుంత తలంచి దానిఁగై
కొనె సహజన్ముపైఁ గలుగు♦కూర్మిని నాతఁడు సుస్వభావుఁడై
తనకు హితంబుఁ దెల్పె నని ♦ తద్దయు నిశ్చితుఁడౌట నంతటన్. ౨౬ 2046

ఏఁబది రెండవ సర్గము సంపూర్ణము.

---

౫౩ - వ సర్గము

రాక్షసులు హనుమంతునితోఁకను గాల్చుట.

క. బలశాలి యిట్లు రావణుఁ, డలఘుగుణుండై నతమ్ముఁ ♦ డాడినయమ్మా
టల దేశకాలనువిహిత,ముల విని యిట్లనియె మోద♦మున నాతనితోన్. ౧

క. సరసముగఁ బల్కితివి వా,నరుదూతను వీనిఁ జంప ♦ న్యాయమెటులగున్
బరికింప నింద్యమే; సో,దర! వీనికి నెట్టులైనఁ ♦ దగుదండనమున్. ౨ 2048

క. ఒనరింపవలయు మృతితప్ప నితర మేదైనఁగాని; ♦ ప్లవగంబులకున్
గనుపట్టుఁ దోఁకపైఁ జక్కని మక్కువ [1]భూషణంబు♦గాదే యదియున్. ౩

క. కనుకనె తోఁకను గాల్పుఁడు, చనుగా కీతండు తోఁక ♦ జ్వలనుఁడు కాల్పం
గను దానితోనె తనవిభుఁ, గనఁగా; నిఁక జ్ఞాతిమిత్ర♦గణములు మఱియున్.

ఆ. ఆప్తబాంధవులొగి ♦ నంగవైరూప్యక
ర్శితుని జూడఁగలరు ♦ చిత్రరీతిఁ;
గాలుచున్నతోఁకఁ ♦ ద్రాలంగ నీతనిఁ
బురమునందు మిగులఁ ♦ బూన్కి మీఱ. ౫ 2051

---

* ఇష్టం భవతి భూషణమ్-అనివ్యా,

తే. నాల్గుత్రోవలు గలిసిన♦నగరవీథు
లందు నెల్లెడఁ ద్రిప్పుడీ ♦ యనుచు నాజ్ఞ
చేసె; నాయాజ్ఞ నాలించి ♦ చెలఁగి దనుజు
లాగ్రహగ్రస్తచిత్తులై ♦ యార్భటించి. ౯ 2052

సీ. హనుమంతులాంగూల♦మునకు [1]జీర్ణంబులౌ కార్పాసపటములఁ♦గలయఁజుట్టి;
రంతటహనుమంతుఁ♦డటవిశుష్కేంధనములఁగాల్చుహుతవహు♦వలెఁజెలంగెఁ
దరువాత నాతోఁక ♦ దనుజులు నూనెలో ముంచి యగ్నిని రగి♦లించి రెలమి
నత్తఱి నతఁడు [2]రో♦షామర్ష పరివృతచిత్తుఁడై తనమోము ♦ చిత్రభాను

ఆ. పగిది నెఱ్ఱవాఱ ♦ బగబగమండెడు, వాలమట్టె త్రిప్పి ♦ వారినెల్లఁ
బాఱఁదోలె; నంతఁ ♦ బౌరులు స్త్రీబాల, వృద్ధయుక్తులగుచు ♦ వేడ్కమీఱ.

క. హనుమద్వాలమ్మును గన్గొనవచ్చిరి; బలముపొంగఁ ♦ గ్రూరదనుజులె
ల్లనుగూడి మరల నాతని, ఘనరశ్ములఁ గట్టిరంతఁ ♦ గపిసత్తముఁడున్. ౧౦

క. అప్పటికిఁ దగినబుద్ధిని, నిప్పగిదిఁ దలంచె; నన్ను ♦ నీదనుజులు నే
ర్పొప్పఁగ బంధించిన నా, యిప్పటిబలమునకుఁ జాల♦రిట నిల్వంగన్. ౧౧

ఆ. పాశములను వీని♦బడలువడం ద్రెంచు
కొనుచు నెగిరి వీరిఁ ♦ గ్రూరమతులఁ
జంపువాఁడ నాకు ♦ స్వామియౌ రాముని
హితముకొఱకుఁ దిరుగ♦నెంచునన్ను. ౧౨ 2056

క. దనుజేంద్రుశాసనంబును, గొని కట్టుదురేని మరలఁ ♦ గ్రూరులు నాచే
సినపనికిఁ దారు ప్రతికృతి, నొనరించినయట్లు గాక♦యుండుఁ దలంపన్. ౧౨

క. దనుజాతుల నందఱ నేఁ,బునఁ జంపంగలను నేన; ♦ భూపతివర్యుం
డనఁబడురాముని ప్రీతికి, ననుకూలముగాఁగ నిట్టి♦యవమతి నోర్తున్. ౧౩

ఆ. మరలఁ బురము దీని♦సురవైరులెల్లను, నన్నుఁ ద్రిప్పువారు ♦ కన్నులలరఁ
గాంచువాఁడ నట్లు♦గావున నీయవ,మతిని నోర్చువాఁడ ♦ మదినెఱింగి. ౧౪

క. కనివాఁడ లంక రాతిరిఁ, గనుకన్ దద్దుర్గరక్ష♦కస్థానములన్
గనఁజాలనైతిఁ దొలిసంధ్యను వానిం జూడవలయుఁ ♦ దత్పరమతినై. ౧౫

క. ననుబంధించిరి కాదే, దనుజులు మఱి తోఁకఁగాల్చి ♦ దారుణరీతిన్
ననుఁబీడింతురుగాక, పనిచే నామనను కుందు♦వడ దించుకయున్. ౧౬

తే. దనుజు లంతట బలశాలి♦వనచరతిల
కుని హనుమ సంవృతాకారుఁ ♦ గొనిచని రతి
హర్ష మొదవంగఁ; గ్రూరక♦ర్మాభిరతిని
శంఖభేరీనినాదముల్ ♦ సాగుచుండ. ౧౭ 2062

[1] జీర్ణైః కార్పాసకైః పటైః-అనిమూ. [2] రోషామర్షపరీతాత్మా-అనిమూ.

క. హరినాదము లొనరించుచుఁ, బురమెల్లను హనుమఁ ద్రిప్పఁ♦బూనిరి; పగరం
బరిమార్చునతఁడు దనుజో,త్కరపరివృతుఁ డగుచు సుఖము♦గానటుఁజనుచున్.

క. పురమెల్లను శోధించెను;, బరికించె విమానములను ♦ బహుచిత్రములన్
గరమరుదుగఁ బొల్చెడునా, ధరణీభాగములఁ గాంచెఁ ♦ దనరెడువానిన్.

సీ. ప్రవిభక్తచత్వర♦పటలంబులను [1]గృహాసంబాధవీథులఁ ♦ జతురరీతి
నలరుశృంగాటకం♦బులఁ బెద్దవీథుల నల్పవీథుల [2]గృహ♦కాంతరముల
జలదసంకాశస♦త్సద్మములను గాంచెఁ; జత్వరమ్ములయందు ♦ సాంద్రముగను
నమరుపఁబడియున్న♦యట్టిచతుస్తంభమండపమ్ముల రాజ♦మార్గములను

తే. నిలిచి రాక్షసులెల్ల న♦నిలతనయుని
నితఁడె దూతసుఁడీ యంచు ♦ నెల్లరు వినఁ
జాటుచుండిరి; బాలురు ♦ సతులు వృద్ధు
లతనిఁ గనుకౌతుకంబున ♦ వరుగుదెంచి. ౨౩ 2065

క. జ్వలితచలల్లాంగూలుని, జలజాప్తునికరణి మోము♦చాయ వెలయఁగా
నలరారుహనుమఁ గాంచిరి;, గలఁగక యతఁ డుండెఁ దోఁక♦గాలుచునుండన్.

ఆ. వికృతనేత్రలైన♦వెలఁదు లాయప్రియ,వార్త సీతతోడఁ ♦ బలికి రిట్టు
లిచట నింతకు మును♦వేమిరో నీతోడఁ, బలికిచనియె నెవ్వఁ ♦ డలరుఁబోఁడి!.

క. అరుణాస్యం డగునవ్వన,చరునిం బట్టుకొని తోఁక ♦ జ్వలనార్చులఁ బ్ర
జ్వరిలం జేయుచు నిదిగో, పురిఁ ద్రిప్పుచు నున్నవారు ♦ పొందుగ ననినన్.

చ. జనకతనూజ యాత్మకును ♦ జాలఁగ దారుణరీతి నున్న యా
[3]దనుజసతీరితోక్తివిని ♦ తద్దయు శోకమునొంది స్వాసువుల్
చనినవిధమ్మునం బొగిలి ♦ చయ్యన నగ్నిని గొల్చె; నామె య
వ్వనచరుమేలుగోరి యతి♦పావనచిత్తమొగాన భక్తితోన్. ౨౭ 2069

తే. అగ్నిఁ బ్రార్థింపఁగాఁబూని ♦ హవ్యవాహ, నేను బతిసేవచేసిన♦దాన నేని
తపమొనర్చినదాన నే♦ని పతిభక్తి, గల్గుదానన యేని ని♦కామకరుణ. ౨౮ 2070

క. హనుమంతునియెడ శీతల,తను గన్పడఁ జేయవయ్య; ♦ తటుకున; మతిమం
తున కారామప్రభునకు, ననుకంప యొకింత పత్ని♦యందుండినచోన్. ౨౯

తే. అనుభవింపఁగఁదగినభా♦గ్యంబు నాకు
నించుకేనియు శేషించి♦యే కలిగిన

---

1 వీథీశ్చ గృహసంబాధాః-అనిమూ. 2 తథైవ గృహకాంతరాన్-అనిమూ. 3 శ్రుత్వా తద్వచనం క్రూరం-అనిమూ. ఇట దనుజసతీ-అని ప్రయోగింపఁబడినది. సతీశబ్దము పతివ్రతావర మనుట యందఱెఱుంగుదురు. కేవలస్త్రీపదముగఁ బ్రయోగించుట సరసము గాదనవచ్చును భార్య యను నర్థమిచ్చునని నాభావమని మన్నింతురుగాక.

హనుమకును జల్లఁగానుండు♦నగ్నిహోత్రుఁ;
డేను సచ్ఛీలసంపన్న♦నేని యెపుడు. ౨౯॥ 2072

క. ననురామునిఁ బొందందగు, నని యాతురపడెడుసతిగ ♦ నాధర్త్రాత్సుం
డనఘుఁడు నగుహనుమంతుఁడు, మనమున నెఱుంగునేని ♦ మానితరీతిన్.

క. జ్వలనా! చల్లఁగనుండుము;, పలుకుల సత్యంబె గల్గి ♦ పావనశీలం
బలరారెడుసుగ్రీవుఁడు, కలిగినయీదుఃఖసాప♦కంధిని నన్నున్. ౩౧ 2074

తే. మునుఁగనీయక దాఁటింపఁ♦గను సమర్థుఁ
డేని హనుమయెడన్ గృప ♦ నివుడు పూని
చల్లనగు, మోమహాత్మ! యో♦జ్వలన! యనుచు
నగ్నిహోత్రునిఁ బ్రార్థించె ♦ నంత నిచట. ౩౧॥ 2075

క. హరిణాక్షి యైనసీతకు, హరికులతిలకునకు శుభమె ♦ యగునని తెల్పం
గరుణించినట్లు సత్యము,గ రయంబునఁ దీక్ష్ణశిఖలు ♦ గలుగ జ్వలనుఁడున్.

తే. మండఁగాఁజొచ్చె; నంతె న♦ఖండరీతి
వాలమందు జ్వలించుచుహ♦వ్యవహుఁగూడి
యున్నహనుమంతుతండ్రి వా♦యువును సీత
కాత్మధైర్యంబుగలుగున ♦ట్లపుడు పొలిచి. ౩౩ 2077

క. హిమవాయురీతిఁ జల్లన, నమలగతిన్ వీచె; నంత ♦ హనుమయుఁ దనవా
లము గాలుచుండఁ జింతిం,చె మదిని నీరీతి నిదిగొ ♦ చెందినవేడ్కన్. ౩౪

క. నావాలమందు మండెడు, నీవై శ్వానరుఁడు నన్ను ♦ నేలొకొ యితఁ డి
ట్లీవేళఁ గాల్పఁ డంతట, నీవహ్నియొ విపులశిఖల ♦ నెసఁగెడుఁ జూడన్. ౩౫

క. ఐనను నాకీపీడయుఁ, దానై కలిగింపఁడేమొ; ♦ తలఁపఁగ నీవై
శ్వానరుఁడు తోఁకకొనయం, దూనినదయఁ జందనాదు♦లొక్కటఁబూయన్.

తే. చల్లనగునట్లు కనఁబడు ♦ నుల్లమలర;, దీనికిం గారణమగు ని♦ద్దియనియెపుడు
స్పష్టమైనది నేనట ♦ సాగరంబు, దాఁటునప్పుడు శ్రీరాము♦దయను నందు.

క. కనినాఁడఁ బర్వతాకృతిఁ,గనున్నయాశ్చర్యమొండు ♦ త్క్షాధర మయ్యా
బ్ధిని గల్గుట రామమహీ,శుని మాహాత్మ్యమునఁ గాదె ♦ చోద్య మిదికదా.

తే. అట్లె యీయగ్ని చల్లఁగా ♦ నగుటయును ద
దీయమాహాత్మ్యమున నె వం♦దియము లేదు;
పరమకారుణికుండు భూ♦వరతిలకుఁడు
రామభద్రుండు ప్రావు నా♦కేమిభయము. ౩౭ 2083

క. జలనిధి మైనాకుండును, జలజాప్తకులుండు రామ♦చంద్రునకు శుభం

బులఁ గూర్చ సంభ్రమింపఁగ, జ్వలనుం డిఁక మేలుచేయఁ♦జాలఁడె చూడన్.
క. జనకజకరుణను శ్రీరా,మునిదౌమాహాత్మ్యమునను ♦ మునుకొని నాకున్
జనకుం డగునవిలునికృప, ననలుఁడు కాల్పండునన్ను♦నాగ్రహ మొప్పన్. ३७౹
చ. అనితలపోసి వానరకు♦లాధిపుఁ డాహనుమంతుఁ డింక నే
పనినొనరింప నౌ ననుచు ♦ బాగుగ లోనఁదలంచె; నంతనా
హనుమయుఁ దీవ్రవేగమున ♦ నార్చుచుఁ బైకెగసెన్ మహాబలం
బున గిరిశృంగమట్లు కడుఁ♦బొల్పగుతోరణ మెక్కె నంతటన్. ३८౹ 2086
తే. అద్దియున్నతమై దను♦జాళియుతము, గాకయుండె నద్దాని వే♦గమునఁజేరి
శైలసంకాశుఁడై బల♦శాలియైన, హనుమ క్షణమున నల్పత♦రాంగుఁడగుచు.
క. తనబంధనముల వదలుచు, కొనె; శ్రీమంతుం డతండు ♦ కొండవలెనె యే
పున మరలఁ జెరిగి దిక్కులఁ, గనుచున్ దోరణమునందుఁ ♦ గలపరిఘంబున్.
చ. కనుఁగొని దీర్ఘబాహుఁడగు♦గాలికుమారుఁడు భీకరంబుగా
నినుమునఁ జేయఁగాఁబడుచు ♦ నెంతయుస్థూలమునైనదాని నే
ర్పున గ్రహియించి రక్షణముఁ ♦ బూన్కి నొనర్చెడురాక్షసాళిఁ జ
య్యనఁ బరిమార్చె; దారుణర♦ణాంగణవిక్రమమొప్ప నంతటన్. ४३౹ 2089
క. కనుచుం బురమును వాలం, బునమండెడునగ్నిశిఖలు ♦ పొలయఁగఁ గాంతుల్
దనుఁగప్పఁ *గాంతిరాశిగఁ, గనఁబడుసూర్యుండుపోలెఁ ♦ గడురాజిల్లెన్.

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

५४ - వ సర్గము.

లంకాదహనము.

క. హనుమంతుఁ డంతవాంఛిత,మును సఫలము చేసికొనుచు ♦ మునుకొని లంకం
గనుచు మహోత్సాహము వృద్ధినిబొందఁగఁ జేయఁ దగుని♦ది యని మనమునన్.
క. తలపోసె; నిచట నిపుడీ, ఖలులగుదానవుల కార్తిఁ ♦ గల్పింపంగాఁ
గలిగినపనితప్ప మఱి, మ్ముల నేఁ జేయఁదగుకృత్య♦ము గలదె యరయన్. ౨
క. వనభంగ మ్మొనరించితి, దనుజేంద్రులఁ జంపితిన్ ని♦తాంతబలమునన్
ఘనసేనానివహములం,దున నొకభాగంబు నేను ♦ దునిమితిఁ బూన్కిన్. ३౹
తే. ఇంకదుర్గవినాశనం♦బె మిగిలిన, పనికదా; దానిఁ జేసిన♦వనధిలంఘ
నాదిమామకకృత్యంబు ♦ లన్ని సఫల,ములగు నీదుర్గనాశన♦మునకు నింక.
క. ఒనరింపందగుయత్నముఁ, గనుఁగొన నిసుమంతె దీనిఁ ♦ గాదన కొనరిం
చిన నాశ్రమమెల్ల ఫలిం,చును; నావాలమున మండు♦చున్ హుతవహుఁడున్.

---

* ఆదిత్య ఇవార్చిమాలీ - అనిమూ. అర్చిమాలీ త్వత్ర అర్చితికారాంతత్వమార్షమ్ - అనివ్యాఖ్య.

తే. నాకు నుపకార మొనరించి♦నాఁడు గాన
నితని కీదివ్యగృహముల♦నెల్ల నాహు
తిగ నొసంగుచు మిగుల సం♦తృప్తిఁ జేయు
టిపుడు న్యాయ్యముగద యంచు ♦ నిట్లుతలఁచి. ౫౪ 2096

క. హనుమయుఁ బ్రదీప్తవాలం,బున విద్యుత్సహితమేఘ♦మువలెఁ దనరుచు౯
దనశక్తి యలర లంకా, ఘనగృహములమీఁదఁ దిరుగఁ♦గాఁ జొచ్చెఁ దగ౯.

సీసమాలిక:—

హనుమంతుఁ డంత ను♦ద్యానంబులను లసత్ప్రాసాదములనెల్లఁ♦బంతమలరఁ
గాంచుచు భీతిలే♦కయె యిండ్లకేగెను; జవమును బలమును ♦ శ్వసనతుల్య
సత్వము వీర్యము ♦ చాలఁగల్గినయాతఁ డంతట మంత్రియై♦నట్టియాప్ర
హస్తునింటికిఁబోయి ♦ యగ్నిని సంధించి యట్లెమహాపార్శ్వ♦నాలయమున
కెగిరి యాయింటికి ♦ నెసఁగుకాలానలజ్వాలలఁబోలిన♦జ్వలనునట్టె
ముట్టించి గురుతేజ♦మునఁ దగుహనుమంతుఁ డంతట వజ్రదం♦ష్ట్రాఖ్య దనుజు
నాలయంబునకును ♦ నవ్వలశుకునిగేహంబునకు౯ *మతి♦యందుఁ జాల
విఖ్యాతినిం గాంచి ♦ వెలయుసారణునింటికెని దాఁటి యగ్నిహో♦త్రునిజ్వలింపఁ
గాఁజేసె; నారీతిఁ♦గా నింద్రజిత్తునిసద్మముఁ గాల్చెఁ గీ♦శప్రభుండు
జంబుమాలిమహాగృ♦హంబు, సుమాలిదౌభవనంబుఁ గాల్చె న♦ప్పగిది రశ్మి
కేతుగృహంబును ♦ కీర్తియుతుండగుసూర్యశత్రుగృహంబు ♦ సారివి హ్రస్వ
కర్ణదంష్ట్రులమహా♦గారంబులను, రోమశునియిల్లు మత్తుఁడ౯ ♦దనుజగృహము
నట్లె యుద్ధోన్మత్తు♦నాలయంబును, ధ్వజగ్రీవునిదౌదివ్య♦గేహ మంత
వినతుఁడై భయదుఁడై ♦వెలయువిద్యుజ్జిహ్వభవనంబుఁ,గరిముఖు♦వానమువలఁ
జని కరాళపిశాచ♦దనుజులయిండ్లను, శోణితాక్షునిదైన♦శుభగృహంబుఁ
గుంభకర్ణుగృహంబుఁ; ♦ గోరికమకరాక్షుయజ్ఞశత్రువులగే♦హముల, బ్రహ్మ
శత్రునరాంతక♦సద్మములను, గుంభుభవనంబు, దుష్టుఁడై ♦ పరఁగుచున్న
యానికుంభునిదౌగృ♦హంబును హరిపుంగవుం డగువనిలపు♦త్రుండు తేజ
మలర విభీషణు♦నాలయం బొక్కండుదక్కఁ దక్కినయిండ్ల ♦ నొక్కరీతి
దహియించె; సత్కీర్తిఁ ♦ దగునాకపీంద్రుఁడు పరమమానదనవి♦సరమునందుఁ
గలరాక్షసులు భాగ్య♦కలితు లార్జించినసద్వస్తువారంబు ♦ జ్వలనునందుఁ
బడి కాలఁగాఁజేసెఁ; ♦ బటువీర్య మలరంగ ననిలాత్మజుఁడు దను♦జాలయముల
నన్నింటి దహియించి ♦ యంతట నిలువక రాక్షసేంద్రుండగు♦రావణునిగృ
హంబునకుంబోయె; ♦ నఖిలరత్నవిభూషితంబయి మేరుమం♦దరనిభంబు

* సారణస్య చ ధీమతః-అనిమా.

గా నొప్పి సర్వమం♦గళవస్తునిబిడమై, భవనోత్తమంబయి ♦ పరఁగుచుండు
నాథవనంబున ♦ కావిరుఁ డాత్మీయవాలాగ్రమున వెల్గు♦జ్వలనునట్టె
సంధించి ప్రళయాబ్ద♦సంఘంబు తెఱఁగున నార్చెను; నంతట ♦ నగ్నిహోత్రుఁ
డనిలసంయోగంబు♦నందుట నతివేగబలముఁ బొందుచుఁ ♦ బ్రళయకాల
హుతవహుతీరున ♦ నొప్పి వృద్ధిం బొందె; వాయువు, మందునా♦జ్వలనునట్టె
యాయాగృహంబుల♦యందు వ్యాపింపఁగాఁ జేయుచుండెను, నగ్ని♦వాయుదేవు
సాయంబునన్ భూరి♦జవమును బొందుచుఁ బురమునందంతటఁ♦బొలయఁజొచ్చెఁ;
గనకగవాక్షముల్ ♦ కల్గి ముక్తామణిమయములౌ భూరిస♦ద్మములు కాలి

తే. ధరణిపైఁబడెఁ; బ్రాసాద♦తతులు విఱిగి
పడఁగఁ బుణ్యము క్షీణింపఁ ♦ బటురయమున
సిద్ధుల విమానములు వాయు♦పద్ధతి విడి
ధరణిఁ బడునట్లు కనఁబడెఁ ♦ బురమునందు. ౨౪ 2098

చ. దనుజులు స్వీయగేహముల ♦ ద్రవ్యపరత్వముచేతఁ గావ నొ
ప్పినతమపూన్కి పోవ నభి♦వృద్ధిని బొందెడుసొంపువీడఁగాఁ
జనుచు నయో యితం డగు ని♦జంబుగ నగ్నియె వానరాకృతిం
గొని చనుదెంచె నంచుఁ దమ♦కుం గలభీతిని నార్వ నాధ్వనుల్. ౨౫ 2099

క. తుములంబై వినఁబడియెఁ బురమునం దంతటను; నంత ♦ రమణులు ప్రీతిం
దమశిశువులఁ గైకొని నిప్పుముట్టుకొనియున్న హర్మ్య♦పుంజంబులపై. ౨౬

క. నిలువఁబడియుండి రోదనములు చేయుచుఁ దమ సుకేశ♦ములు వీడంగా
నిలఁబడిరి వేగముగ; నుజ్జ్వలసౌధాగ్రములనుండి ♦ వనితలు పడఁగన్. ౨౭

తే. మేఘములనుండి పడుచున్న♦మెఱుపుఁదీఁగె
లో యనఁగఁ జూడఁదగియుండి ♦ రా యెడ; నని
లాత్మజన్ముఁడు వజ్రంబు ♦ లమలవిద్రు
మములు వైదూర్యసన్మౌక్తి♦కములు మఱియు. ౨౮ 2102

క. నిరుపమరజతమ్ములు సుందరముగ నొప్పారుచుంట ♦ నానావిధని
ర్భరకాంతులఁ దగుభవనోత్కరమున నగ్నికిని గరఁగి ♦ కనకాదులొగిన్.

తే. కాఱిపడుచుండఁ జూచె; న♦క్కాలమందు, నెన్నిదారువులుండిన ♦ నెంతగడ్డి
యుండినను దృప్తినొందక♦యుండె నగ్ని, యగ్నియంతజ్వలించిన ♦ నైనదాన.

క. హనుమయు సంతృప్తిని గైకొనకుండెను భయదదనుజ♦కూటము మృతినిం
గనిపడినభూమియును దృప్తిని బొందకయుండెఁ బురము♦తీరు తొలంగెన్.

తే. *మఱియుఁ బురమున నయ్యగ్ని♦మంట లొక్క
యెడఁ బలాశప్రసూనమ♦ట్లెసఁగె నొక్క

* క్వచి త్కింశుకసంకాశాః క్వచి చ్ఛాల్మలిసన్నిభాః-అనిమూ.

చోటఁ బూరుగుపూవుల♦శోభ వెలిఁగె
నొక్కచోఁ గుంకుమనుమాళ్లి ♦ యొప్పఁ గాంచె. 30 2106

క. జవమును మహనీయాత్ముఁడు, బ్రవిమలగుణరాజి గలుగు♦పావని మున్నా
శివుఁడొగిఁ ద్రిపురంబులఁ గాల్చువడువునన్ లంకనెల్ల ♦ శోషిలఁ గాల్చెన్.

సీ. వేగవంతుండయి ♦ వెలయ నాహనుమంతుఁ డాగృహంబులయందు♦ననలశిఖల
ముట్టించి విడువంగ ♦ నట్టె యాజ్వాలాళు లాపురంబునకెల్ల ♦ నాశ్రయ మగు
నాత్రికూటమహీధ♦రాగ్రంబునన్ భయంకరరీతి వెలిఁగె; నిక్కరణి నగ్ని
యనిలునిఁ గూడి యు♦గాంతకాలానలసమవేగమై యభ్ర♦సరణినంటె

ఆ. పొగలు లేనిమంట ♦ లెగయుంగ నింద్లను, జుట్టుముట్టి రక్క♦సులశరీర
ము లనునాజ్యమునకు ♦ వెలసి వృద్ధినిగాంచెఁ, నమ్మహాగ్ని దుర్ని♦రాకృతిఁ దగి.

క. శతలక్షసూర్యసమవి,ద్యుతు లొప్పఁగ లంకనంత♦యున్ జుట్టుచు ను
ద్ధతకులిశసమానధ్వను, లతులితగతి వెలయ బెడిద♦మై దుర్భరమై. 33 2107

తే. వెలయు బ్రహ్మాండమంతయు ♦ విపులశక్తిఁ
బ్రద్దలుగఁ గొట్టినట్లుగ ♦ రాజిలెఁ గడు;
నందు నతిరూక్షకాంతి న♦య్యగ్ని కింశు
కప్రసూనచ్ఛవిం దాల్చి ♦ కడఁగి దివము. 34 2110

క. తగులుచు నున్న విధంబున, బెగడుగ వ్యాపించె; గేహ♦వితతులు దహియిం
పఁగఁబడి చల్లారెడుతఱి,ని గలుగుపొగ లోలయ మేఘ♦నికరము లచటన్.

క. నీలోత్పలవిద్యుతులం, జాలుగఁ గన్పట్టె; నపుడు; ♦ జ్ఞానాధికులై
వ్రాలినదనుజులు కొందఱు, జాలిం గొని యొకటఁ జేరి ♦ స్వపురమునందున్.

సీ. ప్రాణిసంఘంబులు ♦ భవనముల్ వృక్షముల్
క్షణకాలముననె ద♦గ్ధముగు టరసి
యీతండు త్రిదశసం♦ఘేశ్వరుండయి పొల్చు
వజ్రియో, లేక వై♦వస్వతుండొ
వరుణుఁడో రుద్రుఁడో ♦ వాయువో, యగ్నియో
ధనదుఁడో, చంద్రుఁడో ♦ తపనుఁడో, వెలి
యంగరాకున్నది ♦ యంతియె కాని వా
నరుఁడు గాఁ డీతఁడు ♦ పరమభయదుఁ
డైన [1]సాక్షాత్కాలుఁ ♦ డగును; లోకేశుఁడై
సర్వంబు ధరియింపఁ ♦ జాలి నాల్గు

తే. మోములన్ వెల్గుబ్రహ్మయే ♦ ముందు దనుజ
తతులఁ జంపఁగ నూహింపఁ ♦ [2]దత్కృతిధ యిటు

---

1 న వానరో౽యం స్వయమేవ కాలః-అనిమూ. 2 ఇహాగతో వానరరూపధారీ రక్షోపసంహారకరః ప్రకోపః-అనిమూ.

ప్లవగరూపముఁ దాల్చి యీ♦పత్తనమున
కరుగుదెంచినదా యేమి ♦ యాతురమున. ౩౯॥ 2113

తే ఆద్య మవ్యక్తమును నచిం♦త్యము ననంత
మును సుపూజ్యము వైష్ణవం♦బునగు తేజ
మిట్లు రాక్షసనాశార్థ♦మే స్వమాయ
చేత వానరరూపంబుఁ ♦ జెంది పూని౯. ౩౮॥ 2114

క. చనుదెంచెనేమొ యిచటికి, నని తమలోఁ జెప్పుకొనిరి ♦ యాపురమందు౯
దనుజులు గుత్తము లరదము, లనూనగజతతులు పక్షు ♦ లఖిలమృగములు౯.

క. తరువులు దగ్ధము లగుట౯, బరమార్తిని బొంది యచటి♦ప్రాణితతులు భీ
కరగతి నాక్రోశింపఁగఁ, బరఁగెం దుములముగ నార♦వంబు కడువడి౯. ౪౦

తే. అక్కటా! నాయనా! యంచు ♦ హా కుమార
యనుచు, నాముద్దుపట్టి యం ♦ చనుఁగుమిత్ర
యనుచు, [1]భోగయుతంబు పు♦ణ్యముల రాశి
యైనజీవితమా యంచు ♦ నసురులెల్ల. ౪౦॥ 2117

క. అనలార్చులఁ బడి కాలుచు, జనకాదులఁ దలఁచుకొనుచు ♦ శబ్దముచేయ౯
నినద మది భీకరంబై, యనూనమై యెల్లయెడల ♦ నావృతిఁ గాంచె౯. ౪౧

చ. [2]హనుమ యనూనకోపమున ♦ నాపురమంతట నిప్పుమంట లొ
య్యన మితిమీఱి చుట్టుకొన ♦ నాసురవీరులు చావ, యోధులె
ల్లను గలగుండునొందఁగను ♦ లంకయు శాపముచేతఁ ద్రుంగెనో
యనునటులుండె; సంభ్రమభ♦యంబులఁ జింతలఁ గుంది రాక్షసుల్. ౪౨

తే. ఆరవంబులు చేయ హు♦తాశనశిఖ
లెల్లఁ జుట్టుకొన౯ దను♦జేంద్రపురము
[3]బ్రహ్మకోపంబునం బుట్టు♦ప్రళయవహ్ని
దగ్ధమగుభూతలంబట్లు ♦ తనరుచుండ. ౪౩ 2120

క హనుమ మహోన్నతి కాంచెను;, ఘనతరుయుతవనము విఱిచి ♦ కదనంబున నా
దనుజేంద్రులఁ జంపి, నికే,తనరత్నమయంబుగాఁగఁ ♦ దగు నాలంక౯. ౪౩॥

క. అనలార్చులచేఁ గాలిచి, యనిలాత్మజుఁ డూరకుండె; ♦ నంతఁ ద్రికూటం
బనుశైలశిఖరభాగం,బునఁ జిత్రతరంబుగాఁగఁ ♦ బొలుచు నవనిపై. ౪౪॥

క. [4]తనరారువానరోత్తముఁ, డనిలజుఁ డాత్మీయవాల♦మందుఁ బొలుచునా

1 హా జీవితం భోగయుతం సుపుణ్యమ్-అనిమూ. 2 హనూమతః క్రోధబలాభిభూతా బభూవ శాపోపహతేవ లంకా-అనిమూ. 3 స్వయంభుకోపోపహతా మివావనిమ్-అనిమూ. ప్రళయే భగవతా దగ్ధా మిత్యర్థః-అనివ్యాఖ్య. బ్రహ్మశబ్ద మిట భగవచ్ఛబ్దార్థ మని గ్రహింపఁదగు. 4 వ్యరాజతాదిత్య ఇవాంశుమాలీ-అనిమూ.

యనలార్చులు కిరణములై, కనఁబడఁ గిరణావృతార్కు♦కరణి వెలిఁగెన్. ౪౫

చ. ఘనమతియైన యాహనుమ ♦ కర్బురసంఘముఁ ద్రుంచి భూరివృ
క్షనిచయమా వనంబు నతి♦సత్వము పొంగఁగఁ బాడుచేసి యా
దనుజులయిండ్ల కగ్నియిడి ♦ [1]తా మది రామునిఁ జేరఁబోవఁగో
రెను; బ్లవగౌఘముఖ్యు నుర♦రీకృతరామపదారవిందునిన్. ౪౬ 2124

చ. అనిలసమానవేగుని, మ♦హామతి, శ్రేష్ఠుని, వాయుపుత్త్రు నా
హనుమను దేవతాగణము ♦ నాదృతిమీఱ నుతించె; నంత న
వ్వనచరముఖ్యుఁ డెంతయును ♦ భవ్యసుతేజుఁ డశోకనామకం
బును గడుఁ బాడు చేసి యరి♦ముఖ్యులఁ జంపి రణాంగణంబునన్. ౪౭ 2125

క. సురుచిరలంకాపురమును, గరమర్థి దహించి వెలిఁగె; ♦ గంధర్వులు ని
ర్జరసిద్ధమానివర్యులు, పురమును దగ్ధమును గాంచి ♦ పొంగిరి వేడ్కన్. ౪౮

క. భూతములన్నియుఁ గపివరు, వాతాత్మజుఁ గాంచి [2]కాల♦వైశ్వానరుఁ గాఁ
జేతస్సుల నెంచి మహా,భీతింగనె; నంత దేవ♦బృందమునిపతుల్. ౫౦ 2127

తే. యక్షవిద్యాధరులును భూ♦తాళి నాగ
తతులు గంధర్వు లట్లుప♦త్తనము దగ్ధ
మగుట కెంతయు సంప్రీతి ♦ నందిరి మును
పెన్నఁ డెఱుఁగనిరీతిని ♦ నిచట హనుమ. ౫౧ 2128

ఏఁబదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము.

హనుమంతుఁడు సీతవెలవొంది పయనమున కభిముఖుఁ డగుట.

క. బలమలర లంకనంతయు, జ్వలనున కాహుతిని జేసి ♦ సాగరమునయం
దలరుచు వాలము ముంచి య,నలునిం జల్లార్చె; ననిల♦నందనుఁ డంతన్. ౧

తే. అగ్నికాహుతియై చెడి ♦ యనుసు లార్తి,నంది భీతిలఁగా నున్న♦యాపురమును
గాంచి తనలోన నీరీతిఁ♦గా విచార,పరతఁ బూనెను; వతనిహృ♦త్పద్మమందు ౨

క. తొలుత భయ మంకురించె న,వల మదిలో నీచమగుచుఁ ♦ బరఁగువనిని ని
మ్ములఁ జేసినాఁడఁగాయని, తలపోయుచుఁ దిట్టుకొనియెఁ ♦ దానై తననే. ౩

క. పురిఁ గాల్చితి నికార్యము, పరమంబని చేసితి నిది ♦ బాగే యని లో
విరతింబొందెను; మఱి యె,వ్వరు కోపము వృద్ధిఁబొంద ♦ వారకయవుడే. ౪

క. అనలుని దీప్తుని నీటను, ననువొందఁగ నార్చునట్లు ♦ లాకోపంబున్

---

[1] జగామ రామం మనసా మహాత్మా-అనిమూ. [2] కాలాగ్నిరితి సంచిత్య సర్వభూతాని తత్రసు-అనిమూ.

మనమున నడంచుకొందురో, ఘనమతు లాపురుషవరులె ♦ గద పుణ్యాత్ముల్.

సీ. [1]ఎవఁడు కోపంబంది ♦ యెంతయేఁ బాపంబు చేయకుండును? బాప♦చింత లేక
క్రుద్ధుండె యైనచో ♦ గురువును జంపును, గోప మొందినయెడఁ ♦ గ్రూరవాక్య
ముల నధిక్షేపించు♦నిలసజ్జనులనైన; నాగ్రహంబొందిన ♦ నర్హమిద్ది
యిద్ది యనర్హమం ♦ చెఱుఁగఁడు మాటను, గ్రోధికిఁ జేయఁగాఁ ♦ గూడనట్టి

తే. పనియు వచియింపఁగూడని♦పల్కు లేదు;
పాము జీర్ణత్వచంబును ♦ వదలునట్లు
తనకుఁ గలకోపమును నోర్పు♦న నె యడంచి
పుచ్చునో యతఁడేగద ♦ పురుషుఁడనఁగ. ౭ 2134

చ. జనకజ యున్న దంచయిన ♦ స్వాంతమునందుఁ దలంప కిట్లు ప
త్తనమున నగ్నిఁ బెట్టితిని ♦ దాననె స్వామివిఘాతుకుండ, దు
ర్మనసుఁడ, లజ్జనే గనని♦మత్తుఁడఁ, బాపిని, నిస్సిరో కుజీ
వనమిది నాది యేమనుదుఁ ♦ బాపపుఁగార్యమొనర్చినందుచేఁ. ౮ 2135

క. పురమే మొ కాలిపోయెను, బరమపవిత్ర యగుసీత ♦ జ్వలనుశిఖల దు
ర్మరణంబు నొందియుండిన, దురంతరంగుఁడను నేను ♦ ద్రోహినె పతికిన్.

తే. స్వామికార్యంబు చెఱచిన♦వాఁడనెగద
యెందుకొఱకింతయత్నంబు ♦ నేను జేసి
తినో యదంతయుఁ బాడయ్యె ♦ దివ్యపురిని
గాల్చునప్పుడు సీతను ♦ గావనైతి. ౧౦ 2137

చ. వననిధి దాఁటి జానకి ని♦వాసము గన్గొని దాని రామభూ
పున కెఱిఁగించునట్టి దగు♦భూరితరం బగుకృత్యతంత్రముం
గొని యినుమంతయే మిగులఁ ♦ గోరిక నంతయుఁ జేసినాఁడ నిం
కను దెలుపంగ నోపనియె ♦ గావలయుంగద యిట్టిపట్టునన్. ౧౧ 2138

క. జనకజ మృతినొందుట నీ, పెనుకార్యము చాలవఱకుఁ ♦ బృథుశక్తితగం
బొనరింపఁబడినదైనను, నొనరింపనియట్లు లయ్యె ♦ నొకతప్పున నే. ౧౦ 2139

తే. క్రోధవశుఁడనైయె యిట్టి♦గొప్పకార్య
మును సమూలము బెఱికితి ♦ ననయమూని;
పురమునం దొక్క భాగంబు ♦ భూరిదహన
శిఖలదగ్ధముగానిది ♦ చేరిచూడ. ౧౧ 2140

క. కనఁబడ దక్లాటను నా, జనకజ మృతిగనియెయుండు ♦ సందేహము లే
దు నగరము భస్మమయ్యెను, గనుఁగొన నా తెలివి తేమి ♦ త్మానుత యూర్గెన్.

---

2 యథోరగ స్త్వచం జీర్ణాం సవై పురుషఉచ్యతే-అనిమూ.

తే. దాన నాకార్యమంతయు ♦ దగ్ధమయ్యె
నిట్టులేయయ్యెనేని [1]యీ♦యెడనె నేను
బ్రాణముల వీడుటొప్పు ని♦ప్పునియె నాకుఁ
దగినదని తోఁచుచున్న ది♦ త్తరుణమందు. ౧౩ 2142

సీ. అనలునిమంటల♦యందును బడుదునా బడబాముఖంబునఁ ♦ బడుదునా స
ముద్రమునంబడి ♦ మునిఁగి యందలిజంతువులకు నావగునంగ♦ములను నాహు
తిగ నిత్తునా; నేను ♦ దేహంబునం బ్రాణములఁ దాల్చి యేమని♦యుల వనచర
పతియైనసుగ్రీవు♦పరిసరమునకును జన నేర్తుఁ? బూరుష♦సత్తములను

తే. నారఘూద్వహులను జూడ ♦ నరుగువాఁడ
నెట్లుతత్కార్యఘాతినై ♦ యింకమీఁద;
నిట్టురోషదోషంబున ♦ నీవురంబుఁ
గాల్చి త్రిజగంబులన్ ఖ్యాతిఁ ♦ గన్న కపిత. ౧౪ 2143

క. [2]వెలిపుచ్చుకొంటఁగాదే, తులువతన మ్మెవుడుచేయు ♦ దోషమునక యి
మ్ములఁ గోఁతిజాతి యనుని, ప్పులుకును సార్థకముచేయు♦వాఁడనెయైనన్. ౧౬

తే. సీతఁ గావంగఁదగుశక్తిఁ ♦ జెలఁగియుండి
యును గృధంబూని రక్షింప♦కుంటిఁ గానఁ
గట్టుదిట్టములేలేక ♦ కడుస్వతంత్ర
మైనరాజసభావం బ♦మానితంబు. ౧౭ 2145

క. ఏమనిచీకొట్టుదు నిఁక;, నామైథిలి మృతిని గనుట ♦ యాలించినచో
రాముఁడు లక్ష్మణుఁడును మృతిఁ, దా మొందంగలరు వారి♦దశఁ గనినంతన్.

క. వనచరపతిసుగ్రీవుఁడు, తనబంధులఁ గూడి కాల♦ధర్మము నొందున్;
దనసోదరమృతి భరతుఁడు, విని భ్రాతృప్రీతిమీఱ ♦ వెతలం బడుచున్. ౧౮

క. తనయనుజుఁడు శత్రుఘ్నుఁడు, తనతోడంగూడి పొగులఁ ♦ దా జీవింపం
గను నేర్చునెట్లు? ధర్మం,బునఁ దగునిక్ష్వాకువంశ♦ము ధర నశింపన్. ౧౯

క. నరులెల్ల దుఃఖతాపో,త్కరపీడితులగుచుఁ గుందఁ♦గల రిందులకుం
బరికింప సందియం బే, వరునం గనరాదు; గాన ♦ బహుభంగులచేన్. ౨౦

క. [3]తలఁచిన నిర్భాగ్యుఁడనై, యిలఁ బరఁగితి ధర్మ మర్థ ♦ మీరెంటిని ని
మ్ములఁ ద్రోసిపుచ్చితిని రో,షలతావృతమతిని దోష♦నదనుఁడనైతిన్. ౨౧

1 ఇహైవ ప్రాణసన్న్యాసో మమాపి హ్యద్య రోచతే-అనియూ. ప్రాణసన్న్యాసః ప్రాణత్యాగః-అనివ్యాఖ్య. 2 ప్రథితం త్రిషు లోకేషు కపిత్వ మనవస్థితమ్-అనియూ. అనవస్థితం-చాపలాత్మక మిత్యర్థః-అనివ్యాఖ్య. 3 రోషదోషపరీతాత్మా-అనియూ. పరీతశబ్దస్థితిచే నిటఁ దెచుఁగున దోషమున లతాత్వ మారోపితమని యెఱుంగునది.

ఆ. విశ్వనాశకరుఁడ ♦ విదిత మీయదియెయ్యె;
ననుఁ జింతచేయు♦నతనికి మును
మదికిఁ దోఁచియున్న♦మంచిశకునములే
స్పష్టములుగఁ గానఁ♦బడియె నపుడు. ౨౨ 2151

క. మనమున మరలఁ దలంచెను, హనుమంతుం డొక్క వేళ ♦ నామంగళరూ
ప నితాంతప్రియదర్శన, యనూనలావణ్యరాశి ♦ యాజనకజయున్. ౨౨౪

క. తన తేజమె రక్షింపం, గను నాశంబందకుండఁ♦గలదు జ్వలనుఁ *డ
గ్నిని గాల్పఁడు; ధర్మాత్ముం, డనూనతేజుఁడగు రాము♦నతివను సీతన్. ౨౩౪

క. తనసత్ప్రవర్తనమునన్, బనివడి రక్షింపఁబడెడు♦పావనచిత్తన్
గని పావకుండు స్పృశియింపను శక్తుఁడు గాఁడు; జ్వలను♦పని కాల్చుటయే.

తే. అట్టిదహనుండు ననుఁ గాల్పఁ ♦ డరయ నిద్ది
రామచంద్రప్రభావంబు ♦ రమణిపుణ్య
మివ్వికాల్పకయుండఁగా ♦ నిపుడు చేసె
నిశ్చయంబగు నీయూహ ♦ నిజమునిజము. ౨౫ 2155

క. భరతాదులకున్ ముగురికిఁ, బరదేవత యగుచు రామ♦భద్రుని ప్రియసుం
దరి యగుచు నలరుజానకిఁ, దరమే నశియింపఁజేయ ♦ ధాతకునైనన్. ౨౬

సీ. దహనమే పనిగాఁగఁ ♦ దగుహవ్యవాహనుం డాత్మశక్తికి నెప్పు ♦ డడ్డులేక
వ్యయమనునది లేక ♦ వఱలువాఁడై యుండి నావాలమునుగాల్ప ♦ నేవిధమునఁ
జాలకున్నాఁడుగా ♦ సాధ్విని నిఁకసీత దహియించునే యెవ్వి♦ధముననైన;
ననుచుఁ జింతించె నా♦హనుమయు విస్మితుండై సాగరాంతర♦మందుఁ దనకుఁ
ఆ. గానఁ బడినయట్టి♦మైనాకభూధ్రంబు, మరలఁ దలఁచుకొనుచు ♦ మదిని నిట్లు
తలఁచె; స్వీయతపము♦వలన సత్యంబున, భర్తృతత్పరతను ♦ భవ్యమతిని. ౨౮౪

క. జనకజ యగ్నిని గాల్పం, గను జాలునుగాదె, యగ్ని ♦ కాల్పఁగలఁడె యా
వనితామణి ననితలఁచెను;, హనుమంతుం డిట్లుజనకు♦నాత్మజమహిమన్.

క. మనమున నెన్నుచు నచటన్, వినియె మహాత్ములయి ఖచర♦బృందంబునఁ గీ
ర్తినిగన్నచారణులవా,క్యనికరముల నిట్లు; వారు ♦ కడువిస్మితులై. ౩౦ 2159

క. ఔరా! హనుమంతుఁడు దు, ర్వారబలోపేతుఁడైన♦రాక్షసుల లస
ద్భూరిగృహంబుల కెల్లను, దారుణశిఖిఁ బెట్టి యెట్టి♦ధైర్యయుతులకున్.

తే. చేయసాధ్యముగానియీ♦చిత్రకార్య
మును దగంజేసె నాశ్చర్య♦ముగద యిద్ది;
దనుజులును స్త్రీలు బాలవృ♦ద్ధతతు లార్తిఁ
దొలఁగి చనుచుండఁ దనసొంపు ♦ తొలఁగిపోవ. ౩౧౪ 2161

* నాగ్నిరగ్నౌ ప్రవర్తతే-అనిమూ.

క. ¹జనకోలాహలముల కో, యనఁ బర్వతగుహలు ప్రతిగ ♦ నారవములు చే
య నిపుడు లంకాపురమిది, యనూనదైన్యమున నేడ్చు♦నట్లున్నదిగా. 32

క. ²పురిసాట్టప్రాకారో,త్కరతోరణ యగుచు నిపుడు ♦ దహియింపఁబడెన్
దగుణీమణిజానకి యు,చ్చెరువుగ దహియింపఁబడక ♦ చెలఁగెడు సహాహా, 33

సీ. హనుమంతుఁ డామాట ♦ లాలించి సఫలంబు లైననిమిత్తాళి ♦ సవనితనయ
సద్గుణాళులు రామ♦చంద్రుమాహాత్మ్యమీ మొదలగుకారణం♦బులను, జార
ణోక్తుల సీతకు ♦ నొక్కయాపదయును గలుగ లేదని హార్ష♦కలితుఁడయ్యె;
నంత నాతఁడు తాను ♦ నటవచ్చియున్నకార్యంబుఫలించి ధ♦రాకుమారి

ఆ. యగ్నిబాధలేక ♦ యలరుచుండు టెఱింగి
మరలఁ గన్నులలర ♦ మానినిఁ గని
పయన మొనరుపంగఁ ♦ బరమచిత్తంబునఁ
దలఁచె రాముఁజూడ ♦ నలరువేడ్క. 34 2164

ఏఁబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౫౬ - వ సర్గము.

హనుమంతుఁడు సీతయనుమతిం గైకొని పయనము చేయఁబూనుట.

క. అనిలజుఁ డంతట నవ్వన, మున నావృక్షంబుక్రింద ♦ మోడ్చినకేలం
గనుపట్టు సీతకడకుం, జనిమ్రొక్కి మదీయభాగ్య♦సరణిని నిన్నున్. ౧ 2165

క. నిరపాయంబుగ నుండుటఁ, బరికించితి ననియె; సీత♦పయనముచేయం
ద్వరపడుహనుమంతునిఁ గని, పరమపతిప్రియత నెఱపఁ♦బల్కె నతనితోన్. ౨

క. పరవీరహా! మహాత్మా!, పరులన్ వధియించి నన్ను ♦ భర్తకడకు స
త్వరగతిఁ గొనిపోవఁగ నొ,క్కరుఁడవె చాలుదువు నీవు ♦ కడిఁదిబలంబున్.

క. కనఁబఱచితి విది నీకున్, ఘనకీర్తి నొసంగఁగలదు♦గాని రఘుపతిం
ద్రునకుం గాదుకదా; విను, మనఘా! రిపుహారుఁడు భూవ♦రాధిపుఁ డతఁడే. 3

క. చనుదెంచి యిచటి కుజ్జ్వల, ఘనశరముల లంకఁ గలఁచి ♦ కాంతను నన్నుం
గొనిపోవునేని గాకుత్థ్సునకతనికి సదృశమిద్ది ♦ శుభగుణనిలయా! ౫ 2169

చ. అనిమొనవీరుఁడై మఱి మ♦హాత్ముఁడునై తగురామమూర్తియే
తనకు సమానమౌవిధిని ♦ దారుణసంగరమందు విక్రమం
బును నెఱపంగఁజాలునటు♦పూని యొనర్పుము నీవె యంచు నా
జనకజ యర్థవంతమయి ♦ సద్వినయాన్వితమై సహేతుకం
బునునయి యొప్పువాక్యమును ♦ బూన్కి వచింపఁగ నాలకించుచున్. ౬

---

1 జనకోలాహలాధ్మాతా క్రందంతీ వాద్రికందరే-అనిమా. 2 జానకీ నచ దగ్ధేతి-అనిమా.

చ. అనిలజుఁ డిట్లు పల్కె; విను ♦ మంబ వలీముఖభల్లుకాదివా
హీనులనుగూడి వేగమున ♦ నిచ్చటికిం జనుదెంచి సంగరం
బున రిపులన్ జయించి వగఁ♦బొందెడునిన్ను ముదబ్ధిఁ దేల్చు నా
యినకులసంభవుండనుచు ♦ నివ్విధిఁబల్కుచు నూఱడింపుచున్. ౭ 2171

క. తనవిభుని చెంతకుం జను,మనమున వందనముచేసె ♦ క్ష్మాపుత్రికిఁ న
వ్వనచరవీరుఁడు శ్రీరా,మునిఁ గన్గొనఁ దమకపడుచు ♦ మోము వెలుంగన్.

క. ఘనగిరియైన యరిష్టం,బును నెక్కెను శత్రుహంత; ♦ పొడవుగ నదియున్
*వనజచ్ఛాయలఁ దగున,వ్వనపంక్తులు నీలములుగఁ ♦ బరఁగుచు నుండన్.

ఆ. చిత్రయుక్తమగుచుఁ ♦ జెలఁగుచుఁ గట్టువు
ట్టమునుగూడి తగువి♦ధముగ నుండె;
శృంగమధ్యమమునఁ ♦ జెలఁగి వ్రేలాడుమే
ఘముల సోత్తరీయ♦కముగ నలరె. ౧౦ 2174

క. ఖరకరుఁ డాత్మకరంబుల, ధరాధరము దానిఁ బ్రీతి ♦ తనరఁగ నిదియాఁ
దరుణము మేల్కొన నని చి,త్తరంజనముగాఁగఁ దెలుపఁ♦దగి నట్లుండెన్ ౧౦౪

క. గిరియందుఁ గ్రాలుధాతూ,త్కరములఁ జూడంగ రవియుఁ ♦ గరములఁ దెలుపన్
ధరమద్ది కనులువిప్పుచు, ధరణిం గనునట్లు చెప్పఁ♦దగి యలరారెన్. ౧౧

సీ. నిర్ఝరజలపూర♦నినదముల్ గంభీరముగఁ బర్వ వానిచేఁ ♦ దగ శ్రుతులను
జదువుచున్నట్లుండె, ♦ స్పష్టంబుగాఁ బలువిధముల నందొగి ♦ విపులములగు
ప్రస్రవణాతిని♦స్వనములచేతఁ జక్కఁగఁ బాడుచున్నట్లు ♦ కానఁబడియెఁ;
మింటికిఁ బెరుగుచు ♦ మించినయా దేవదారుద్రుమంబులఁ ♦ దగఁ గరములు

ఆ. పైకి నెత్తి తపము ♦ పరమంబు సల్పెడు, కరణి నొప్పుచుండె; ♦ గాఢసాను
పతితజలరవములఁ ♦ బటువుగఁ దిట్టెడు,భంగి నొప్పుచుండెఁ ♦ బర్వతంబు. ౧౩

సీసమాలిక:—

శ్యామవర్ణంబులై ♦ సాంద్రంబుగా శరత్కాలపుష్పితములై ♦ క్రాలుచున్న
సప్తపర్ణసుమాళి♦సర్వస్థలంబుల గాలికిఁ గంపింపఁ♦గా ముదిమిని
వడఁకుచున్నట్లుండె ♦ వాయువు తాఁకున ధ్వనిచేయుకీచక♦తతుల నద్ది
కూయుచున్నట్లుండెఁ; ♦ క్రూరసర్పంబులు నిట్టూర్పువాయువుల్ ♦నిగుడఁ జేయ
హనుమంతుపైఁ గల్గు♦నాగ్రహంబున నె నిశ్వాసమ్ములం బుచ్చు♦చందమునను
గనఁబడెఁ, దుహినముల్ ♦ గ్రమ్మి గంభీరంబులయి నిస్వనములఁ జే♦యనిగుహాలను
గనుఁగొన నింద్రియా♦ఘము నడ్డి ధ్యానము చేయుచున్నట్లుండెఁ ♦ జిత్రరీతి;
జలదావరోహాళి♦సమతనొప్పెడులనత్ప్రత్యంతగిరు లను♦పాదములను

* తుంగపద్మకజుష్టాభి ర్నీలాభి ర్వనరాజిభిః - అనిమూలము. పద్మకాః పద్మవర్ణా వృక్షాః- అనివ్యాఖ్య.

జరియింప నుంకించు♦చందంబుగా నుండె, నభ్రంలిహాంబులై ♦ యలరుశిఖర
ములచేత నవయవం♦బులను విదుర్చుచు నున్నట్టు లాగిరి ♦ యొప్పుచుండె;
బహుకందరంబులఁ♦బరఁగుతచ్ఛిఖరముల్ హనుమంతు పదవేగ♦మునకుఁ గలఁగి
క్రొత్తశోభలను గ♦ల్గువిధంబునం జేయుచుండె దానికి, నుఱి♦యును బొడవగు
నశ్వకర్ణంబులు ♦ నర్జునాలంబులు తాళముల్ వంశముల్ ♦ దానిఁ జుట్టి
యుండెను, బుష్పంబు♦లొప్పు విస్తృతములై తగుతీఁగజొంపముల్ ♦దాని కొక్క
సొంపును గల్గించు♦చును బొల్చె; నయ్యద్రి బహువిధమృగగణములు♦పరఁగుచుండె
ధాతువుల్ కాఱుచుఁ ♦ దగువన్నెఁ గల్పించుచుండెను, సెలయేఱు♦లురుతరశిల

తే. లాగిరీంద్రమునిండుగ ♦ నమరియుండెఁ, బరమమానులు గంధర్వ♦పటలములును
యక్షకిన్నరఫణివరు♦లందుఁ జెలఁగు,చుండి రుర్వీజలతలును ♦ నొగిఁ జెలంగె.

క. గిరికందరముల సింహో,త్కరములు నిబిడంబులగుచుఁ ♦ గన్పడెను భయం
కరములగువ్యాఘ్రములునుం, బరఁగుచు నెల్లరకు భీతిఁ ♦ బడయం జేసెన్.

క. సురుచిరఫలవృక్షంబులు, వరమూలంబులును నందు ♦ భాసిలుచుండెన్
మరుదాత్మజుఁ డాగిరి రఘు,వరుఁ గనుకౌతుకము తన్నుఁ ♦ ద్వరపెట్టంగన్.

క. ఆరోహించెను; నంతట, మారుతి రమ్యాద్రిసాను♦మండలములఁ బెం
పారుశిలౌఘంబులఁ దన,భూరిపదంబులను ద్రొక్కఁ♦బూనఁగ నవియున్. ౨౧౪

క. ఘనరవములఁ బిండిగనయి, వనధింబడఁజొచ్చె; నంత ♦ వనచరవర్యుం
డును శైలవరము దానిని, దనగతివెలయంగ నెక్కి ♦ తనమదిలోనన్. ౨౨౪

తే. యామ్యతీరంబునుండి సౌ♦మ్యమగుతీర
మునకుఁ జనవేఁడి మేనుఁ బెం♦చెను ఘనముగఁ;
బవనసుతుఁ డిట్టులాగిరి♦వరము నెక్కి
ఝుషఫణివ్రజభీమమా♦జలధిఁ గాంచె. ౨౪ 2183

క. వనచరతిలకుఁడు పవనుని, తనయుం డుత్తరతటంబు ♦ దక్షిణతీరం
బుననుండి చేర నాకస,మున కెగసెను వాయువట్లు ♦ మోదము చెలఁగన్. ౨౫

తే. అప్పుడాగిరివర్యంబు ♦ హనుమచేతఁ
బీడితంబయి శిఖరముల్ ♦ వృక్షములును
వడఁకఁద్రెళ్లఁగఁ దనయందు ♦ వఱలు జంతు
సమితితోఁగూడఁ దాను ని♦స్వనము లొప్ప. ౨౬ 2185

క. ధరణికి సమముగఁ గ్రిందికిఁ, ద్వరఁగ్రుంగెను; నతనితొడల♦వడికిం బుష్పి
త్కరయుతపాదపములు సుర,వరువజ్రప్రహతిఁ గూలు♦భంగి నిలఁ బడెన్.

క. గిరికందరాంతరంబులఁ, బరాక్రమము నొప్పుచున్న♦పంచాస్యము ల
మ్మరుదాత్మజుపదపీడన్, భరింపలే కార్వ నార♦వంబు భయదమై. ౨౮ 2187

క. అనిలపథంబును బ్రద్దలు, గను జేయుచు వినఁగఁబడియె ♦ త్మాధరమందున్

గనఁబడువిద్యాధరవర, వనితలు వస్త్రములు జాఱ ♦ బహుభూషణముల్. ౨౯

ఆ. తాఱుమాఱుపడఁగఁ ♦ దటుకున నాపర్వ, తమ్మునుండి యాక♦సమ్మునకును
నుద్గమించి; రంత ♦ నురుతనువులు దీప్త, జిహ్వ లొప్పు విషము ♦ చిమ్ముపగిది.

క. చెలఁగంగ నొప్పుసర్పం, బులు శిలలను మెడలు పగుల ♦ ముడుచుకొనుచు బా
ధలనంది పొరలుచుండెను;, గలఁగుచుఁ గిన్నరులు నురగ♦గంధర్వవరుల్. ౩౦

తే. యక్షవిద్యాధరులుఁ బవ♦నాత్మజాభి
పీడితం బైనయాగిరి ♦ వీడి యాక
సమున కెగసిరి; తరుశిఖ♦రముల వెలసి
యున్నతము శ్రీయుతంబునై ♦ యొప్పుగిరియు. ౩౨ 2191

క. బలవంతుఁ డైనపావని, వలనం దగుబాధనొంది ♦ పాతాళంబున్
గలఁగుచుఁ జొచ్చుచు వసుధా, తలమునకు సమంబుగాఁగఁ ♦ దాఁ గనుపట్టెన్.

క. పదియామడలవెడల్పును, బదినే మూఁడింటఁ బెంప♦వచ్చుగణనతో
డఁ దగినపొడవును గలగిరి, యది ధరణికి సమముగాఁగఁ♦దద్దయుఁ గ్రుంగెన్.

తే. అలలవరుసలు తటమును ♦ నట్టెకొట్ట
భయదమై యొప్పుచున్నల♦వణసముద్ర
మును సలీలముగా దాఁటు♦మనసునఁ బవ
నాత్మజుఁడు మింటి కెగసె ధై♦ర్యంబు పొంగ. ౩౮ 2194

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౫౭ - వ సర్గము.

-- హనుమంతుఁడు సముద్రము దాఁటి జాంబవదాదులను గనుఁగొనుట. --

సీ. శశితెల్లకల్వఁగా ♦ సరసిజమిత్త్రుండు
జలకుక్కుటంబుగా ♦ శ్రవణపుష్య
తారకాద్వయము కా♦దంబంబులుగ, మఱి
జలదముల్ శైవాల♦శాద్వలంబు
లుగఁ, బునర్వసు వనఁ♦దగుతారయును మహా
మీన మట్లుగ, భూమి♦సూనుఁ డతుల
కాయంబుగల్గిన♦గ్రాహంబుగా, మఱి
యైరావతము ద్వీప♦మై తనరఁగ,
స్వాతినాఁ దార, హంస♦విలోళితంబుగ,
శ్వసనసంఘాతసం♦జాతములయి
వీచీసమంబులౌ♦విధుకరములు శీత
జలములుగాఁ దగఁ ♦ బలువిధంబు

లైనఛాయలనొప్పు♦యక్షగంధర్వో
    గులు ఫుల్లనీరజో♦త్పలములుగను,
దనర నపారమై ♦ వనధిపోలికనున్న
    గగనంబు వాయువే♦గమునఁ బొల్చు

తే. హనుమ యాయాసమే లేక ♦ యపుడు పెద్ద
యోడ సంద్రముదాఁటున ♦ ట్లొప్పుమీఱ
దాఁటె; శ్రీమంతుఁడగువాయు♦తనయుఁ డంత
నంబరము మ్రింగఁజూచెడు♦నట్లు పూని౯. ౮౪ 2195

క. వనజారినఖంబులఁ జీల్చనుబూనినయట్లు, తారఁ♦లను సూర్యునితోఁ
గనుపట్టునట్టియాకస,మును హరియించునటు మేఘ♦ములసంతతులె౯. ౯౪

క. ఆకర్షించెడురీతిని, నాకాశమునందుఁ దాను ♦ నరిగెఁ దిరుగుచు౯;
బ్రాకట తేజుండయి ఘనుఁ,డౌకపివరుఁ గాంతిపొలయ ♦ నట మేఘంబుల్. ౬౪

ఆ. అరుణపాండరములు ♦ నసితమాంజిష్ఠముల్
హరితకృష్ణలోహి♦తాంగకంబు
లగుచు వెలసె; నంత ♦ నభ్రజాలంబులఁ
జొరఁగఁబడుచు వానిఁ ♦ ద్వర విడుచుచు. ౭౪ 4198

క. ఘనజాలపినద్ధుండై, కనఁబడకయేయుండి మరలఁ ♦ గానఁబడెడుచం
ద్రునిరీతి నమరియుండెను;, హనుమయుఁ గపివీరుఁ డంబ♦రాంతరమందు౯. ౮

క. సితవస్త్రంబును దాలిచి, వితతాంబునరాశి వేగ ♦ విరియించుచు ను
ద్ధతిమీఱఁ బోవుట౯ కుణ, మతఁడటుఁ గన్పడుచు మరల ♦ నంతర్హితుఁడై.

క. చనుచున్నచంద్రురీతిని, గనఁబడుచు౯ వెలుఁగుచుండె; ♦ గాలికొమరుఁ డా
హనుమయు మాటికిమాటికి, ఘనముల విరియించి దారిఁ ♦ గైకొని వాని౯.

తే. చొచ్చుచు౯ వీడుచు౯ మేఘ♦శుంభదుగ్ర
నినద మట్లుగ నార్చుచు ♦ నింగి గరుడు
పోల్కిమీఱఁ బ్రకాశించె; ♦ భూరి తేజుఁ
డైనయాతఁడు భీకర♦దానవాళి. ౧౦౪ 2201

చ. అని వధియించి స్వీయసుగు♦ణాహ్వయము౯ వెలయించి వత్తవం
బును గలగుండునొందునటు ♦ పూనికఁజేసి సురారినాథు నా
ర్తిని గలఁగంగఁజేసి యతి♦తీక్ష్ణపరాక్రములైనవీరుల౯
బెనువగనొందఁ గూర్చి పృథి♦వీసుతకుం దమి మ్రొక్కి యంతట౯. ౧౨

క. వనరాశ్యంతరమున వే, చనుచుండె౯; వీర్యమలర ♦ శ్వసనతనయుఁ డ
ద్రిని మైనాకంబును నొ,య్యనఁ గరమునఁ దాఁకి యతని♦నట వీడ్కొనుచు౯.

క. జ్యాముక్తశరమువలె నుద్దామగతింబోయె; నట్లు ♦ తగువడిఁ జని యం

దామారుతి మేఘమువలె, భీమం బగునామహేంద్ర♦పృథ్వీధరమున్. ౧౪॥
క. కని సంతోషంబున నా,ర్చెను; నీగతిభూరిరవము ♦ చెలఁగ నఱచుచున్
ధ్వని దాని దిశల నించెను;, వనచరపంచాస్యుఁ డంత♦వఱలుచుఁ జెంతన్. ౧౫॥
క. తనమిత్రులుండ వారలఁ, గనఁగాఁజనె వార్తఁదెల్పు♦కౌతుకమున; నం
త నతండు సింహనాదం, బొనరిచి వాలమును ద్రిప్పె ♦ నురువేగమునన్.
క. గనుఁడు తిరిగెడు నయ్యం,బరమున నార్వంగ నార♦వంబున కట భా
స్కరమంకలంబుతో నం,బరమెల్లను బగులునట్టి♦వడువున నుండెన్. ౧౭॥
క. వననిధ్యుత్తరతీరం,బునఁ బావనిఁ జూచుకోర్కెఁ ♦ బొదలుచునుండన్
మునుపున్నమహాబలులౌ, వనచరశూరు లొగిఁ దద్ర♦వంబును మరుతన్. ౧౮॥
క. అనిలప్రేరితఘనగ,ర్జనమున కుద్దియగుదాని ♦ సాంద్రామోదం
బును దెల్పుదాని మఱి యా,తనియూరుజవంబు వినిరి ♦ తత్సమయమునన్.
క. ఏవార్త వినుదుమో యని, యావనచరు లెల్ల దీను♦లై యుండుటచే
నావాయుతనయునినదము, లావారిదరవముఁబోలి ♦ యలర విని రటన్. ౨౦॥
క. వనచరులందఱు నార్చెదు, హనుమద్గళరవమునట్టె ♦ యాలించి సఖున్
గనఁగోరి సంభ్రమంబులఁ, గనుచుండిరి హనుమరాకఁ ♦ గడు శుభదంబున్.
క. హరివరుఁడు జాంబవంతుఁడు, పరమముదం బార నచటి♦ప్లవగోత్తములన్
ద్వరఁ బిల్చి యిట్టులనియెను;, హరివరులారా! సమీరు♦నాత్మజుఁ డందున్.
తే. సర్వవిధములఁ గార్యంబు ♦ సఫలమైన
దానిగాఁ జేసికొని తాను ♦ తరలివచ్చు
చున్న వాఁ డించుకైన నిం ♦ దుండఁబోదు
సంశయము, కార్య మద్ది ని♦ష్ఫలమైన. ౨౩ 2214
క. ఇతనిగళస్వన మిపుడీ, వితమున నుండంగఁగలదె; ♦ విదితముగా దే
కృతకృత్యుఁడౌట దీనన్, గతసంశయులముగ టిపుడు ♦ కర్తవ్య మగున్.
క. [1]వనచరులంత మహాత్ముని, ఘనబాహూరుయుగ వేగ♦గాఢరవములన్
గని విని సంతసమున నొ,య్యన గంతులు వేయ సాగి♦రందందు వడిన్. ౨౪॥
క. [2]వనచరు లతిసంతోషం,బున వృక్షమునుండి వృక్ష♦మునకున్ శిఖరం
బునునుండి శిఖరమునకున్, ఘనగతిచే నెగిరి యొకటి♦గాఁ జేరి రొగిన్. ౨౫॥
చ. [3]హనుమను జూడఁగోరి యిటు ♦ లాకపులెల్లరు భూరుహాగ్రముల్
గొని యటఁ గూరుచుండి యొక♦కొంతపథంబున నుండివచ్చుమి
త్రనికరముం గరంబు వడి ♦ రమ్మనిపిల్వఁగ వస్త్రముల్ కరం

---

1 తస్య బాహూరువేగం చ నినాదం చ మహాత్మనః-అనిమా. 2 తే నగాగ్రా న్నగాగ్రాణి శిఖరా చ్ఛిఖరాణిచ-అనిమా. 3 వాసాంసీవ ప్రశాఖాశ్చ సమావిధ్యంత వానరాః-అనిమా. సమావిధ్యంత, పర్యభ్రామయన్-అనివ్యాఖ్య.

బున(గొని వీచున ట్లచటి♦భూజములందగు చిన్నకొమ్మలన్
హనుమకు(గానుపించునటు ♦ లావృతి నూ(చిరి వేడ్కపొంగ(గన్. ౨౬౹

క. గిరిగుహల(జేరి వాయువు, విరావము(ం జేయునట్టి♦విధమున బలవ
న్మరుదాత్మజుండు గర్జిం,చె రహిన్ దమవార లెల్ల(♦ జింతల(బాయన్.

తే. మేఘసముదాయమట్టులు ♦ మింటినుండి
వచ్చునాకపివీరుని ♦ వరుస(గాంచి
[1]ప్రాంజలులు గ్రాల వనచరు♦లంద ఆచట
నిలిచియుండిరి హర్షంబు ♦ లోలయుచుండ. ౨౮౹ 2220

చ. ధరణిధరాభు(డై జవము ♦ తద్దయు నొప్ప(గ నాంజనేయు(డా
తరునిబిడాద్రిశృంగమున(♦ దా నట వ్రాలెను; మిత్రదర్శనా
దరమున(బూరితంబయి ని♦తాంతము పొంగుమనంబుతో మనో
హరగిరినిర్ఝరంబు కడ ♦ నభ్రపథంబుననుండి యాత(డున్. ౩౦ 2221.

తే. [2]ఛిన్నపక్షంబు గా(దగు♦శిఖరిరీతి
నంచు వ్రాలెను; నంతట ♦ నాకపులొగి
మదుల మిక్కిలిమోదంబు ♦ పొదల నమ్మ
హాత్ము సేవించి సంతుష్టి ♦ నంది రవుడు. ౩౧ 2222

చ. వనచరు లంత క్షేమముగ ♦ వచ్చిన వాయుతనూజు(గాంచి యా
తనికి ఫలాళిమూలసము♦దాయము(దెచ్చి యుపాయనంబుగా
మనముల(గల్గుతృప్తిని స♦మర్పణము(ం బొనరించి సంతసం
బున(దమమోము లొప్ప(గను ♦ బూజలు సల్పిరి; వాయునూను(డున్. ౩౩౹

సీ. అంతట జాంబవ♦దాదులౌ గురువృద్ధు(లకు, నంగదకుమారు♦నకును మ్రొక్కి
వారిచే(బూజల(♦ బడసి యాకపులచే నలరింప(గా(బడి ♦ యచట(గంటి
[3]సీతను నే నని♦చెప్పె సంక్షేపంబుగా శుభవార్త; న♦క్కపివరేణ్యు(
డంతట వాలిజుం♦డై నయంగదుకరమ్మును గ్రహియించి యి♦మ్ముగ మహేంద్ర

తే. ధరమునన్ రమణీయమై ♦ పర(గువనము
నందు(గూర్చుండె నవ్వేల ♦ హనుమ మోద
మలర నక్కపివర్యుల ♦ నాదృతి(గని
యనియె నిట్టు; లశోకాఖ్య♦వనమునందు. ౩౭ 2224

క. ఘోరాకృతు లగు రాక్షస, నారులు తను(గాచుచుండ ♦ నైజమహిమచే
నేరితి(గందు(బొందని, శ్రీరాముని సాధ్వి యైన♦సీతను గంటిన్. ౩౮ 2225

---

1 తస్థుః ప్రాంజలయః స్థితా-అనిమూ. 2 గిరేర్గిరివిభః కపిః-అనిమూ. అవిచ్ఛిన్నపక్షస్య పాతాసంభవాచ్ఛిన్నపక్ష ఇత్యుక్తమ్-అనివ్యాఖ్య. 3 దృష్టా సీతేతి విక్రాంత స్సంక్షేపేణ న్యవేదయత్-అనిమూ.

ఆ. ఏకవేణిఁ దాల్చి ♦ యాకాంత శ్రీరాముఁ, గనెడువాంఛ మిగులఁ ♦ గాఁ గృశించి
నుర్వి ధూళిఁ బ్రుంగి ♦ యుపవాసకష్టంబు,లంది జడలుదాల్చి ♦ యందు నుండె.

క. కనినాఁడ నన్నువాక్యం,బును నమృతోపమము నర్థ ♦ పూరితమును నా
హనుమవచింపఁగ విని యా, వనచరు లామోదపార ♦ వశ్యము గనుచున్. ౨౦

సీ. బలవంతులైనయా ♦ వానరుల్ కొందఱు సింహనాదంబులు ♦ చేసిరల్లి
మఱికొందఱార్చిరి ♦ మఱికొందఱుబ్బున గర్జించి రెలమిమైఁ ♦ గపులుకొంద
ఱట్టులె కిలకిల ♦ యని ధ్వనుల్ చేసిరి కొందఱుగర్జింపఁ ♦ గూర్చి మాఱు
గర్జించి; రంతటఁ ♦ గపివరుల్ కొందఱు పరమసమ్మదమున ♦ బరవసమున

తే. [1]జక్కఁగాఁ బలమొప్పఁగఁ ♦ జాలఁ బొడవు
లైనతోఁకలఁ బైకెత్తి ♦ యవనిఁ గొట్టి;
రపలఁ గొందఱు సమ్మద ♦ ములర శైల
శృంగములనుండి దుముకుచు ♦ నేపుమీఱ. ౨౧ 2228

క. [2]కరినిభు హనుమను స్పృశియిం,చిరి; హనుమయు నిట్లుకంటి ♦ సీతననఁగ వా
నరవీరమధ్యమంబునఁ, బరఁగుచు నంగదుఁడు పల్కె ♦ నరవాక్యంబున్. ౨౨

తే. విరివిగలయట్టికడలిని ♦ వేగ దాఁటి
పోయి మరలను దాఁటి యీ ♦ పుడమి కేగు
దెంచితివి కాన బలమునఁ ♦ దీవ్రపౌరు
షమున నినుఁబోలువాఁడు లేఁ ♦ డు మహి నెవఁడు. ౨౩ 2230

తే. [3]ఔర! నీస్వామిభక్తి; య ♦ యారె! నీదు
వీర్య, మయ్యారె! ధీరత ♦ వినుతిచేయ
నగును మాభాగ్యవశమున ♦ యశమునఁ దగు
నవనిజను గంటి వీవు సు ♦ రారిపురిని. ౨౪ 2231

క. కాకుత్స్థుఁడు మాభాగ్యం, బేకరణి ఫలించెఁ గాన ♦ నిఁక సీతకుఁగా
శోకంబు నందకుండుం, గాక మహాసుఖము నొందుఁ ♦ గా కని పలికెన్. ౨౫

క. వనచరులంతట నంగదు, హనుమంతుని జాంబవంతు ♦ నటఁ గొల్చుచు వా
రిని మువ్వురఁ జుట్టుకొనుచున్, [4]బెనుశిలల వసించి రంత ♦ వీరవనచరుల్. ౨౬

క. అనిలజుఁ డంబుధిదాఁటుట, దనుజేంద్రుపురంబుఁ గనుట ♦ ధాత్రీతనయన్
గనుటయు రావణుఁ గాంచుట, యనునీవార్తల వినంగ ♦ నాతురపడుచున్.

క. చేమోడ్పులు గీలించుచు, నామారుతిమోముఁ గనుచు ♦ నటనుండఁగ; నా

1 అంచితాయతదీర్ఘాణి లాంగూలాని ప్రవివ్యధుః-అనిమూ. అత్ర దీర్ఘపదసన్నిధానాదాయతపదం స్థూలపరమ్-అనివ్యాఖ్యా. 2 వానరావారణోపమం-అనిమూ. 3 అహో స్వామి నితే భక్తి రహో వీర్య మహో ధృతిః-అనిమూ. 4 పరివార్య ప్రముదితా భేజిరే విపులా శ్శిలాః-అనిమూ.

శ్రీమంతుఁ డంగదుం డు, ద్దామబలాధికులు కపులు ♦ తన్నుఁ గొలువఁగన్.
క. సురసేవ్యమానుఁడై ని,ర్జరనాథుఁడు స్వర్గమందు ♦ రాజిలురీతిన్
గిరియందుఁ బొలుచుచుం డెను;, వరకీర్త్యన్వితుఁడు గంధ♦వహాసూనుం డన్.
క. కనకాంగదయుతబాహుఁడు, ఘనయశుఁ డంగదుఁడు పరమ♦కౌతుకమొప్పం
గ నధిష్ఠించుట విస్తృతిఁ, గనునా గిరిశిఖర మతుల♦కాంతి వెలింగెన్. ౫౭

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

—అంగదాదులతో హనుమ లంకావృత్తాంతమును దెల్పుట.—

క. తరువాత నతులబలులౌ, మరుత్సుతాద్యఖిలకీశ♦మండను లెల్లం
బరమముదంబు మహేంద్రశి,ఖరిశృంగమునందుఁ గూడి♦కాంచిరి మిగులన్.
తే. సంతసంబున నాజాంబ♦వంతుఁ డంగ
దుండుఁ బులకలు పొడమ మ♦హాబ్ధిఁ దేలు
కపివరుని హనుమంతునిఁ ♦ గాంచి పలికె
గార్యవృత్తాంతమును నడు♦గం దలంచి. ౧ 2239
చ. జనకజ నెట్లుగాంచితివి ♦ సాధ్వియు నచ్చట నెట్టులున్న దా
దనుజవిభుండు దుష్టమతి ♦ దారుణకర్ముఁడు సీతయందుఁ దా
ను నెటులువర్తనంబును గ♦నున్; గపివర్య! యథార్థరీతి నీ
పని సకలంబుఁ దెల్పు పిద♦పం దగుకృత్యము నిశ్చయింత మో
హానుమ! రఘూత్తముం గనఁగ ♦ నందఱ మేగినయప్పు డచ్చటన్. ౨ 2240
క. [1]ఏమాట చెప్పఁదగునో, యేమాటయుఁ దాఁచఁదగునొ ♦ యోజిఁగింపుము నీ
వే మాకు, బుద్ధిమంతుఁడ, వై మాకుం దెల్పఁజాలు♦నట్టిండవునూ. ౩ 2241
క. [2]అని జాంబవంతుఁ డిప్పగి,ది నియోగింపంగ హనుమ ♦ తీవ్రపులకలం
గనుచున్ మూర్ధమ్మున నా, జనకజకున్ మ్రొక్కి పల్కె ♦ సాధుభణితులన్.
క. విను నేను సమాహితమతి, వననిధిదాయామ్యతటము ♦ వైశమ చేరం
గను గోరి మహేంద్రాచల,మునుండియె వ్యోమమార్గ♦మున కెగిరితిఁగా. ౪
క. ఇది ప్రత్యక్షమె మీకుం, గద నేనవ్వలను జనఁగఁ ♦ గ్రమము జాంబూ
నదమయమునైనశిఖరం,బు దారుణంబైనవిఘ్న♦మువలెఁ జెలంగెన్. ౫
క. కనినాఁడ దాని, నది స్రోతనను జక్కఁగ నావరించి ♦ వదలక యుంటన్
మనమున నెంచితి విఘ్నమె, యని యవ్వలఁ గనకమయము ♦ నద్రివరంబున్.

---

1 యచ్చార్థ స్తత్ర వక్తవ్యో గతై రస్మాభి రాత్మవాన్, రక్షితవ్యం చ యత్తత్ర తద్భవాన్ వ్యాకరోతు నః-అనిమూ. 2 ప్రణమ్య శిరసా దేవ్యై సీతాయై ప్రత్యభాషత-అనిమూ.

తే భవ్యమును జేరి దీనిని ♦ బగులఁగొట్టి
వలయుననుబుద్ధి నాకప్డు ♦ గలిగె; నంత
నర్కతుల్యముగాఁ గగు♦నగ్గిరివర
శిఖరమును వాలమున మోఁద ♦ శృంగమద్రి. ౧౦ 2246

క. [1]శతదళములుగాఁ బగిలెను, క్షితిధర మది తన్నుఁగూల్పఁ♦జేయు ప్రయత్నం
బతులితముగా నెఱుంగుచు, [2]సుతా! యటంచునను బిల్చి♦శుభమధురోక్తిన్.

క. నామది సంతస మందం, గా నుతిమతిచేసియని యె; ♦ గంధవహునకున్
నేమిత్త్రుఁడఁ బితృండ్రిగ, నోమారుతి నన్నునెఱుఁగు ♦ ముద్యమ మలరన్.

క. నను మైనాకుండందురు, వననిధిలో నున్నవాఁడఁ ♦ బావని! పుత్త్రా;
మును గిరివర్యము లన్నియుఁ, గనియుంచును బక్షములను ♦ గావున నవియున్.

క. తమయిచ్ఛరీతిగా భూ, ధ్రములెల్లను నప్డు భూత♦తతులన్ విపరీ
తముగాఁ దిరుగుచు నేఁచుచు, క్షమఁదిరుగుచునుండెఁ; బాక♦శాసనుఁడంతన్.

క. తనుమహిమమొప్ప భూధ్రము, లొనరించుమహార్తి నెఱిఁగి ♦ యురుతరవజ్రం
బున వానిపక్షములఁ జెండెను వేలకువేలుగాఁగ ♦ నిర్భరశక్తిన్. ౧౪ 2251

తే. నాయనా! మహితాత్ముఁడై ♦ నీయనుంగు
జనకుఁడౌ వాయుదేవుఁ డా♦సమయమందు
నీమహార్ణవమున వైచి ♦ యింద్రుబారిఁ
బడఁగ నీయక తప్పించెఁ ♦ బరమకరుణ. ౧౫ 2252

చ. [3]అనిలునిసాయముం గనితి ♦ నాతనిపుత్త్రుఁడ వైననీకుఁ జే
తనయినయంతసాయమును ♦ దానికి మాఱుగఁ జేయువాఁడ ధ
ర్మనిరతిఁ గాంచినట్టిరఘు♦రాముఁడు వాసవతుల్యవిక్రముం
డనఘుఁడు గాన నాతనికి ♦ నర్హసహాయముఁ జేయఁ బూనితిన్. ౧౬ 2253

తే. అనిమహాత్ముఁడు మైనాకుఁ ♦ డనిన వినుచు
నతనికిని నాదుకార్యంబు ♦ ననువదించి
యువలఁబోవ నుద్యుక్తుఁడ ♦ నైతి నమ్మ
హాత్ముఁడటఁ బోవఁగా నాకు ♦ ననుమతి యిడె. ౧౭ 2254

క. ఘనగిరి నాతోఁబలుకం, గను బూనినమనుజతనువు ♦ గ్రన్నన విడి య
వ్వనధిపయినుండెఁ బర్వత, తనువున నాపిదప నేని♦తాంతజవమునన్. ౧౮

క. చనుచుంటి శిష్టమార్గం, బును గడవఁగఁ జాలకాల♦మును బిదప దివం
బున సర్పజనని సురసను, గనినాఁడను; నామెనన్నుఁ ♦ గడలికి నడుమన్.

క. కనుఁగొని యిట్లనిపలికెన్, వనచరవర! సురలు నిన్ను ♦ భక్ష్యంబుగ నా

---

1 వ్యశీర్యత సహస్రధా-అనిమా. 2 పుత్రేతి మధురాం వాణీమ్-అనిమా. 3 రామో ధర్మభృతాం శ్రేష్ఠో మహేంద్రసమవిక్రమః-అనిమా.

కు నొసంగిరి కావున నినుఁ, దినియెదఁ జిరకాలమునకు ♦ దేవపథమునన్. ౨౧

క. దారకితివి నీవు నాకును, బరమంబగు భక్తి మైత్రి; ♦ బళి రే! యనఁగాఁ
కరములు ముకుళించి నమ,స్కరణము గావించి [1]నేనుఁ ♦ గడుదైన్యమునన్.

క. నిలుచుండి యామెతో నిటు, పలికితిని: బరంతపుండు ♦ బలశాలియు శ్రీ
లలితుండు దశరథుండను, నిలేశనందనుఁడు రాముఁ ♦ డేపుమెఱయఁగన్.

క. అనుజుఁ డగులక్ష్మణుండును, జనకజయును దోడరాఁగ ♦ జనకుని యాజ్ఞన్
గొని దండకాటవికి వ,చ్చెను: రాముని ధర్మపత్ని ♦ సీతను వనిలోన్. ౨౪

క. దనుజేంద్రుఁడన దురాత్ముం, డన నొప్పినరావణుండు ♦ హతభాగ్యుఁడు తాఁ
గొనిపోయె; నిపుడు నే రా,మునియానతి దూతనగుచుఁ ♦ బోయెదఁ జుమ్మీ.

క. జనకజకడ కేగెదు ననుఁ, వనితా! శ్రీరాము దేశ♦వాసిని వగుటన్
జను రాజునకు సహాయం, బొనరింపఁగ నట్లుచేయ ♦ నూలోకనకున్నన్.

క. చని నేను సీతఁగని యె,వ్వనికైనను [2]నించుకయును ♦ బాధను జేయన్
మనమునఁ దలఁపని శ్రీరా, మునకావార్తలను దెల్పి ♦ మోదముతనరన్.

ఆ. మరలవచ్చి చొత్తు ♦ మానినీ! నీవక్త్ర, మనుచు నొట్టుపెట్టు♦కొనుదుఁ జుమ్మి;
యనుచు నేనుబల్క ♦ నాకామరూపిణి, సురస సమ్మతింప ♦ కురుజవమున. ౨౮

క. ననుఁ గడచి పోవఁజాలఁడు, విను మెవ్వండైన నిట్లు ♦ విధి వరమిచ్చెన్
మును నాకనియెను; దశయో, జనవిస్తృతిఁగల్గునామె ♦ సరగ నిటుల నన్.

సీ. విని నేను క్షణకాల♦మున నామెకంటెను మఱికొంత విస్తృతి♦మైఁ జెలంగ
నుంటి, నాతను వెంత ♦ యొప్పెనో దానికిఁ దగినట్లు తనదువ♦దనమునామె
వివృతంబుగాఁ జేసి♦వెస నను మ్రింగఁగాఁ దెఱచెను; నప్డు నా♦దేహమెల్ల
నల్పతమంబుగా ♦ నలవరించుకొనుచు నాముహూర్తంబున♦యందె యొక్క
యంగుష్ఠమాత్రుండ♦నైతి; నంతట నేను దద్వక్త్రమును జొచ్చి ♦ తడవుచేయ
తే. కుండ వెలువడివచ్చితిఁ ♦ జండతనువు
దాని దిగనాడి సురసయుఁ ♦ దనమునుపటి
యాకృతిందాల్చి ననుఁజూచి ♦ యనియె నిట్లు;
లర్థసిద్ధికిఁగాఁ జన♦వయ్య! నీవు. ౩౦ 2266

క. వనచరవర్యా! సుఖముగఁ, జనుమా! యిఁక సీత రామ♦చంద్రునకు మహా
త్మునకు నొసంగుము మోదం,బును బొందితి నిన్నుఁగాంచి ♦ భూరితరభుజా.

క. [3]నను భూతవితతి మేల్మే, లనుచుం గొనియాడె; నంత ♦ నంబరమున నా
వినతాద్వితీయతనయుని, యనువునఁ బోవంగఁ దలఁప ♦ నయ్యెడ వినుఁడీ.

---

1 విషణ్ణవదనో భూత్వా-అనిమా. 2 రామం చాక్లిష్టకారిణమ్-అనిమా. 3 తతో౽హం సాధుసాధ్వీతి-అనిమా.

తే. నాతనుచ్ఛాయయును దేని♦చేతనో గ్ర
హింపఁబడియెను నాకు న♦దేదొ కానఁ
బడకపోయెను; విగతజ♦వమున దశది
శలను గాంచితిఁగాని య♦చ్చటను నాకు. ౩౫ 2269
క. నను విగతునిగాఁ జేసిన, తనువెద్దియొ తోఁపదయ్యెఁ; ♦ దన్నభమున నా
కును దోఁపనిరూపముగల, యనూనవిఘ్నం బిదేల♦యార్తిని ముంచెన్. ౩౬
చ. అని మదిఁదోఁచెఁ నిట్లువగ♦నందుచుఁ గ్రింద జలంబువంకఁ జూ
చిన నట భీతిఁగల్గునటు♦చేసెడురూపమునం జెలంగునొ
క్క నెలఁత దానవాన్వయయొ ♦ కన్పడెఁ నావికృతాంగి నన్ను వే
కని వెడనవ్వు నవ్వ [1]త్వరఁ♦గాంచనియట్టి యనిష్టవాక్కులన్. ౩౭ 2271
ఆ. పలికెనిట్లు లోరి. ♦ బహుదీర్ఘకాయంబు, గలిగినాఁడవీవు ♦ కడఁగి యెచటి
కేగుచున్నవాఁడ ♦ విపు డేను నాఁకట, నలఁగుచున్నదాన ♦ నాకునీవు ౩౮
తే. మంచియాహారమైతివి ♦ కాంచనైతిఁ
జాలకాలమాహారము, ♦ సరగ నీవు
తృప్తిఁ గావింపుమా నాకు ♦ నిప్పుడనియె;
[2]నంత మంచిది యనినేను ♦ ననుమతించి ౩౯ 2273
క. వినుఁ డా దానవివదనం,బునకంటెను నధికముగనె ♦ పొల్చెడు దేహం
బును గాంచితి దానవియును, దనభయదాస్యంబుఁ బెంచెఁ ♦ దగవిస్తృతిగన్.
క. నను మ్రింగు కాంక్షఁ బూనెను;, గనుకనె ననుఁ గామరూపుఁ♦గాఁగాని, మృతిం
దనుఁబొందఁ జేయువికృతవుఁ, దనువొందితినంచుఁగాని ♦ తానెఱుఁగ దెదన్.
సీ. ఒకక్షణంబుననె నా♦యుగ్రరూపంబును నల్పతరంబగు♦నట్లు చేసి
కొని దానిహృదయంబు♦ననె చొచ్చి యంకలిసారమెల్లనుగొంచు♦సరభసమున
నాకసంబున కేగ; ♦ నద్రితుల్యాకృతి యాభీమదానవి ♦ యట్లు నేను
హృదయంబు భేదింప ♦ నెంతేయు జవమునఁ గరములు వ్రేలాడఁ♦గాఁ గడలిని
తే. బడియె; సిద్ధులు చారణుల్ ♦ పటుజవమున
భయదరాక్షసిసింహికఁ ♦ బవనతనయుఁ
డంతమొందించె ననిపల్క ♦ నాలకించి
తి నిటు చేసినఘోరమా♦పనిఁ దలఁచుచు. ౪౨ 2276
క. చని చాలదూరమంతట, వననిధిదాయామ్యతటము ♦ వరతరుసంఘం
బును లంకయున్నచోటును, గనినాఁడను; బశ్చిమాబ్ధి♦కడకు రవిచనన్. ౪౩
చ. ఘనభయదాకృతుల్ దనుజ♦కాంతులు నన్గనకుండు నట్లుగా
దనుజనివాసమై తనరు♦తత్పురవర్యముఁ జొచ్చినాఁడఁ; జొ

---

1 అపస్థిత మసంభ్రాంత మిదం వాక్య మశోభనమ్ - అనిమూలము. 2 బాఢ మిత్యేవ తాం వాణీం-అనిమూ.

చ్చునపుడు నాదుమ్రోలఁ బెను♦ఘోరతమైఁ బ్రళయాంబుదంబునాఁ
గనఁబడునొక్క కాంత నన్నుఁ♦గాంచుచు నిల్చె మహాట్టహాసముఁ
బొనరుచుచున్; [1]జ్వలచ్ఛుచిని♦బోలెడు నెంద్రుక లొప్పుచుండఁగన్. ౮౭

క. అతిభయదాకృతితో నను, జతనంబునఁ బట్టికొట్టి ♦ చంపఁగ యత్నిం
చుతలోదరి సవ్యకరో,ద్ధతముష్టిం బొడిచి గెలిచి ♦ తత్పుర మంతన్. ౮౯ 2279

ఆ. [2]ఆప్రదోషకాల♦మందుఁ జొచ్చితి; నన్ను
భయము మీఱఁ గాంచి ♦ పడఁతి పలికె
వీర! వినుము నాదు♦పేరు లంక, పరాక్ర
మమున గెలిచితి వికఁ ♦ నమలచరిత. ౮౯½ 2280

క. పురమునఁ జెలంగు దనుజో,త్కరమును నిర్జింపఁగలవు ♦ తప్పక యనియెన్;
బురిఁ జొచ్చి రేయియంతయుఁ, దరుణీమణి వెదకినాఁడఁ ♦ దత్పరమతినై. ౯౦½

క. దనుజేంద్రు నియంతఃపుర,మునకుం జని వెదకినాఁడ ♦ ముగ్ధయు నాకుం
గనఁబడదయ్యెను; నటసీ,తను గానక దుఃఖజలధిఁ ♦ దగ మున్గితిఁగా. ౯౨

క. దానికిఁ దుదిఁ గానకయే, యేచుండఁగఁ గనకసాల ♦ మెంతయు వెలయం
గా నొకభవనారామము, గానంబడె; నంత నేనుఁ ♦ గడుఁ బూన్కితగన్.

క. తరునికరాంచితమై యం,బరమునకుం బ్రాకియున్న♦ప్రాకారంబున్
బరికించి దాఁటి వనమున్, గరము ప్రమోదావహంబుఁ ♦ గంటిని జండీ.

సీ. అయ్యశోకోపవ♦నాంతరంబునఁ బెద్దశింశుపావృక్షంబు ♦ చెలఁగుచుండె
దానిపై నెక్కి యు♦ద్దామకాంచనమయకదళీవనంబును ♦ గంటిఁ; శింశు
పాహ్వయతరువున ♦ కంతికంబున వరవర్ణినిఁ గంటి నా♦వనిత వడివ
యస్సునఁ జెలఁగుచు ♦ నంభోజపత్రాక్షియై యుపవాసాళి ♦ కార్తినొంది
ఆ. యాస్యమెల్ల వాడ ♦ నాసురపతి యొత్తిఁ,గొనుచుఁ బాఱినట్టి♦దినమునందుఁ
గట్టినట్టిచీరఁ ♦ గట్టి శిరోజముల్, ధూళిఁబ్రుంగ బహుళ♦దుఃఖ మొలయ. ౯౬

క. తనువెల్ల దుఃఖతాపం,బున విన్నదనంబు మిగులఁ ♦ బొందఁగఁ బ్రాణే
శునిహితమెగోరుచున్ మే,దినిపైఁ గూర్చుండి యుండె ♦ దిటవు మదిఁ దగన్.

ఆ. వికృతరూపలగుచు ♦ విగతదయాచిత్త,లగుచు మాంసశోణి♦తాదులఁ దిని
కడుఁ జెలంగు దనుజ♦కాంత లాఁడుపులియు, హరిణిఁబోలెఁ జుట్టు♦నావరించి

క. తనుఁగాచుచుండ నుండెదు;, దనుజాంగనలందు నదుమఁ ♦ దాఁ జిక్కుచు వా
రనయము బెదరింపఁగఁ గే,శనిచయ మొకజడఁగనుండ ♦ సాధుత్వమునన్. ౯౮

క. పతినే దలఁచుచు నతిదీ,నత భూమియె శయ్యగాఁగ ♦ నళినియుఁ దుహివ
ప్రతతిని సొంపుదొలంగెడు, గతిని వివర్ణాంగి యగుచుఁ ♦ గనఁబడఁ గంటిన్.

---

1 జ్వలదగ్నిశిరోరుహామ్.-అనిమూ. 2 ప్రదోషకాలే ప్రవిశన్-అనిమూ.

[1]సీ. అట్టిస్థితింగను ♦ నంగనారత్నంబు నాయశస్విని రాము♦నను(గు(బత్ని
మృతినంద యత్నించు♦మేదినీపుత్రిని రావణునం దను♦రాగలేశ
మైనను లేనియా♦యమలచరిత్రను హరిణశాబాక్షిని ♦ నతిశయప్ర
యాసమునం జేరి ♦ యచ్చట(గన్గొని యామెం(జూచుచు నేను ♦ నందెశింశు
ఆ. పాగ్రసీమనుంటి; ♦ నంత రావణునాల, యంబునుండి నూపు♦రాళిరవము(
గలిసిమెఱయుచున్న♦కాంచీరవంబును, గూడియున్నరవము ♦ గుబులుకొనియె.
ఆ. అతిగభీర మగుచు ♦ హాలహాలాక్షరయుక్త,మగుచు నారవంబు ♦ తగి విన(బడె;
నంత నేను [2]బెనుభ♦యమునొంది రూపంబు, నల్పతరముగా(గ♦నమరియుండ.
క. తరుపరమున నొకచోటనె, యరణ్యమున దా(గియున్న♦యండజమువలెన్
బరమరహస్యస్థలి నె,వ్వరికైనం దెలియరాని♦భంగిగ నుంటిన్. ౯౨ 2292
చ. జనకజ యుండుచోటికి వి♦శాలబలుండగురావణుండు నా
తనితరుణుల్ జవంబును ని♦తాంతముమీఱ(గవచ్చి; రంత రా
మునిప్రియపత్ని [3]యూరుయుగ♦ముల్ బిగియంగనుబట్టి చేతులన్
ఘనకుచముల్ గనంబడని♦కై వడి(గప్పి విచంచలాత్మయై. ౯౩ 2293
ఆ. పరమభీతి(గంది ♦ వ్యథలపాలై దెసల్, గనుచు(దన్ను(గావ(♦గా(దగినది
కాన(బడమి మిగుల(♦గంపమునొందుచు(, గరుణ(జూప నర్హ(♦గా వగచుచు.
క. నిరతం బార్తినిమున్గెడు, తరుణీమణి(గాంచి యంత♦దశవదనుండున్
బరికించి యవాక్ఛిరు(డై, పరమాదృతి మ్రొక్కి పలికె(♦ బడ(తీ! యింకన్.
క. ననుమన్ననతో(జూడుము, యని ప్రార్థించుచును మఱియు♦ననియె నిటుల నో
వనితా! గర్వితవౌదువు, కనుకనె దర్పమున నన్ను ♦ గౌరవ మలరన్. ౯౪
క. మన్నింపకుందువేని మ,దున్నతమగు నాజ్ఞమాన♦యుగ్రమె యామీ(
ద న్నిను(జంపుచు రక్తం,బు న్నేత్రాగువా(డ(♦ బొల(తి! నిజముగన్. ౯౫
చ. అనినదురాత్ము(డై నదను♦జాధిపువాక్కుల నాలకించి యా
జనకజ తీవ్రకోపమున ♦ స్వాంతము పొంగవచించె నిట్లు చ
క్కనిగతి; రాక్షసాధమ! య♦ఖండపరాక్రమ మొప్పవెల్గు రా
మునిప్రియపత్ని నేను; ప్రభు♦ముఖ్యు(డు నా ఘనకీర్తి నొప్పుచున్. ౯౬
తే. తనరి యిక్ష్వాకుకులపతి ♦ యన(జెలంగు
దశరథునికోడలను నన్ను(♦ దగ వచింప

---

1 ఇందలి విశేషణములన్నియు మూలానుసారములే యని గ్రహింప(దగు. 2 అహం తు పర మోద్విగ్నః-అనిమూ. 3 సంకుచ్యోరూ స్తనౌపీనౌ బాహుభ్యాంపరిరభ్య చ-అనిమూ. పండితు(డనుట సీతకుశలవార్తను వానరులకుం జెప్పుసమయమున 'స్తనౌపీనౌ' అనిచెప్పినట్లు కవి వచించెనుగదా. దీనిచే వాల్మీకికి మచితజ్ఞత లేదనవచ్చునా కలదనవచ్చునా యని ప్రశ్నముచేయుట తెలివిలో పము. అట్టిమహాత్ముల కున్నదున్నట్లు చెప్పుట తప్పుగా(దో(పదని గ్రహించుట సరసము.

[1]ననువుగానట్టిపల్కుల ♦ నాడెదీవు
నాలుకయు వీడి పడిపోవ ♦ దేలొకో యిట ౭౦ 2299

క. దనుజ యనార్యా! పాపీ, విను నాపతి చెంత లేని♦విషయంబున న
న్నును దొంగిలించి యామా,న్యునికంటంబడకపోతి ♦ హోహో యనవే. ౭౧

క. నీవీర్య మల్పతరమహా, నీ వాతనిసముఁడ వనఁగ ♦ నిలుచునె పలుకి
ట్లీవతనికి దాసుఁడవని,యేవల్కఁగనైనఁదగుదు♦వే పాపమతీ!. ౭౨ 2301

ఆ. వివిధయజ్ఞములను ♦ విధిగ నొనర్చువాఁ
డెవుడుసత్యవాది ♦ యినకులజుఁడు
సంగరమున నుతికిఁ ♦ జాలినవాఁడు రా
ఘవుఁడటంచు నిట్లు ♦ కఠినరీతి. ౭౩ 2302

క. [2]వనితవచింపఁగ విని యా,దనుజేశుఁడు చితినివెలుఁగు♦దహనునిరీతిన్
ఘనకోపంబున మండుచుఁ, దననేత్రములట్టె విప్పి ♦ దారుణరీతిన్. ౭౪ 2303

క. [3]దక్షిణముష్టిని గైకొని, యాక్షణ మాసాధ్విఁ జంపు♦నాదృతిఁ గొనఁగా
వీక్షించి యచటఁ దగు హరి,ణాక్షులు హాహారవంబు ♦ నంపఱుఁ జేయన్. ౭౫

క. తరుణులనడుమఁ జెలంగెడు, హరిణాయతనేత్ర యాదు♦రాత్ముని ప్రియసుం
దరి మందోదరి యప్పుడు, త్వరగా నరుదెంచి చంప♦వలదని యడ్డెన్. ౭౬

చ. చెలువలమిన్న యిట్లనుచుఁ ♦ జెప్పె; స్మరార్దితుఁడై నభర్తతోఁ
బలుకులు తీయనై వెలయ ♦ వజ్రసమానపరాక్రమంబునం
జెలఁగుదు వీవుకాదె యిట ♦ సీతను జంపఁగనేల? దీనితోఁ
గలదె ప్రయోజనంబు ధరఁ ♦ గల్గదు రే నినుఁబోలుశూరులున్. ౭౭ 2306

సీ. గంధర్వనిర్జర♦కాంతల యక్షకన్యకలను దమిఁ గూడి ♦ యతను కేళిఁ
దేలుమా, యెవరితోఁ ♦ బోలనియీసీతతోడ నీకే లని♦తోయజాక్షి
పలికెఁ; నంతటఁ దరు♦ణుల వారలంగూడి యమ్మహాబలశాలి ♦ నమరవరుని [దు
సుప్రసన్నునిఁ జేయు♦చున్ నిజగృహమునకును దోడుకొనిపోయి;♦దనయందతఁ

తే. చనినపిమ్మట వికృతాస్య♦లును దురాత్మ
లైనరాక్షసకాంతలు ♦ జానకిని గ
ఠోరభీతిదవాక్యముల్ ♦ బోరన వచి
యించి బెదరించి; రాసీత ♦ యెల్లనుడుల. ౭౮ 2307

1 అవాచ్యం వదతో జిహ్వా కథం న పతితా తవ-అనిమూ. 2 జజ్వాల సహసా కోపా చ్చితాస్థ ఇవపావకః-అనిమూ. భయంకరదోత్తవార్థమై చితాస్థ మమటయవిరోఱులంగవరు 3 ముష్టిముద్యమ్య దక్షిణమ్-అనిమూ. పూర్వం ధాన్యమాలిన్యా ప్రతిషిద్ధ ఇత్యుక్తం ఇదానీం మందోదర్యాభిధానా దుభాభ్యా మపీతి కల్పనీయమ్. - అనివ్యాఖ్య. ఇది వ్యాఖ్యాకర్త యాహాగాదఁ [illegible] [illegible]నారగాక.

క. తలఁచెను దృణములవలెనే;, ఖలచిత్తములఁ దగ నసుర♦కాంతల బెదరిం
పులుసీతయెడల వ్యర్థం,బులెయయ్యె ఫలింపవయ్యెఁ♦బో యించుకయున్. ౮౦

క. పలలాశనలౌసురరిపు, లలనలు తమగర్జితము లి♦లాసుతయందున్
ఫలియింపమి నిశ్చేష్టలఁ, గలఁగుచు దనుజాధినాథు♦కడ కేగి వెసన్. ౮౧

క. జనకజపూనికయంతయు, ననువాదము చేసి; రంత ♦ నయ్యంగన లె
ల్లనుగూడి నిర్గతాశల, జనకజ వశపఱచుకొనెడు♦సంగతి వాయన్. ౮౨ 2310

చ. [1]వనితకు నేమియేని చెడు♦బాధను గల్గఁగఁజేయకుండుఁడీ
యనుదనుజేంద్రునాజ్ఞఁ గొని ♦ యామెకుఁ జుట్టును నుండి నిద్దురం
గని; రలరాక్షసాంగనలు ♦ కావలికాచుచు నప్డు నిద్రఁబొం
దినఁ బతిమేలు గోరుసుద♦తీమణి జానకి దుఃఖితాత్మయై. ౮౩ 2311

క. కరుణముగా దీనత నా,తురముగఁ దా నేడ్చె; [2]దనుజ♦తోయజనేత్రాం
తరముననుండియె త్రిజటయుఁ, ద్వరఁగా మేల్కొనుచు లేచి♦తగ వచియించెన్.

క. ననువలచినభక్షింపుఁడు, జనకజ భక్షింపవలదు ♦ సాధ్వియు రఘువం
శ్యునికోడలు నగుసీతయు, వినాశమును బొంద దెట్టి♦విషయములందున్. ౮౫

చ. దనుజవినాశనాస్పదముఁ ♦ దన్విభుం డగురామమూర్తికిన్
ఘనజయసూచనంబు నతి♦గాఢభయంకరమున్ గఠోరరీ
తిని దగునట్టిస్వప్నమును ♦ దృష్టిగఁ గంటి; హితంబు తెల్పెదన్
వనితల నందఱన్ మనల ♦ వారక రాముఁడు చంపకుండఁ గా
వను నొకయీసతీమణియె ♦ బాగుగఁ జాలును గాన సీసతిన్. ౮౬ 2314

క. మనమెల్లం బ్రార్థింతము, మనమున కిదె నాకు నీస♦మయమునకు శుభం
బనితోఁచుచున్న; దెవ్వతె, కనూనదుఃఖములు గల్గు♦నాసమయమునన్. ౮౭

తే. ఇట్టికలతోఁచునేని యా♦యింతి వివిధ
దుఃఖములనుండి ముక్తయై ♦ తొరపుసుఖ
ములను గాంచును; జానకి ♦ మ్రొక్కి వేఁడఁ
గాఁ బ్రసన్నాత్మయగు నని ♦ కడఁగి పలికె. ౮౮ 2316

సీ. [3]అంతనాజనకజ ♦ యాత్మేశునకు జయ మబ్బునన్మాటకు ♦ నలరి బేల
గావున సిగ్గొంది ♦ క్రవ్యాదవనితల కనియె నీపల్కు స♦త్యమగునేని
నే మిమ్ముఁ గాచెద ♦ నెలమి నంచనిపల్కె; నట్టిదారుణదుర్ద♦శానుభవము
నందియున్నట్టియా♦యంగనామణి నేనుఁ గని చాలఁ జింతించి ♦ మనమునందు
తే. నూఱటను బొందకుంటి; నే ♦ నుర్వితనయఁ
బలుకరింపఁగ నొక్కయు♦పాయ మరసి

---

1 తత స్తా స్సహితా స్సర్వాః-అనిమూ. తూష్ణీం రక్షతేతి రావణోక్తా ఇతిశేషః-అనివ్యాఖ్య. 2 దనుజతోయజనేత్రాంతరము=రాక్షసస్త్రీలనడుమనుండి అనియర్థము. 3 అహోచ య్యది తత్సత్యం భవేయం శరణం హి వః-అనిమూ.

తిని, వచించెద వనచర♦ధీరులార
ముందు నిక్ష్వాకుసద్వంశ♦మును గ్రమముగ. ౯౧ 2317

క. వినుతి యొనర్చితి; రాజ, ర్షి నికరపూజితముగాఁగఁ ♦ జెలఁగెడు నవ్వా
క్యనిచయమునఁ బల్కఁగ విని, జనకజ నయనముల బాష్ప♦సలిలము గ్రమ్మెన్.

క. ననుఁ గాంచి యిట్లు పల్కెను;, వనచరవర! యెవఁడవీవు ♦ వచ్చితివిట కె
ప్పనికయి రామునితో నీ, కునెటుల నెయ్యంబుగల్గెఁ ♦ గూర్మిఁ దెలుపన్. ౯౩

తే. విస్తరించి వచింపుమా ♦ వేడుకయ్యె
వినఁగ ననిపల్క నిట్లంటి ♦ వనజనయన
దేవి నీభర్త యగురఘు♦ధీరునకు స
హాయుఁడయి భీమవిక్రముఁ♦డై చెలఁగుచు. ౯౪ 2320

క. బలమున మిన్నందినకపి, కులపతి సుగ్రీవుఁ డనఁగ ♦ క్షోణీస్థలిలోఁ
గలఁ డొకవనచరుఁ డతనికిఁ, బలువిధములఁ బ్రీతిలతకుఁ♦బాత్రుఁడ నగుచున్.

క. పురికిచటికి వచ్చిననను, నరయుము భృత్యునిగఁ బేరు ♦ హనుమంతుఁడనన్
ధర నెగడువానిగా; నె,క్కరణిని శ్రమమొరుల కెల్లఁ ♦ గలుగక యుండన్.

క. చరియించునీదుప్రాణే,శ్వరుఁడే నను నిచటికిట్లు ♦ చనుమని పంపెన్;
బురుషోత్తముఁ డాదశరథ, వరసూనుఁడు శ్రీయుతుండు ♦ వనితామణిరో.

ఉ. తానుగ నంగుళీయకము ♦ దారుణదుర్దశనున్ననీకు గు
ర్తానని యిచ్చి పంపె; భవ♦దాజ్ఞను గోరెద నేమిచేయనో
నేనిఁక రామలక్ష్మణుల♦నిర్మలసన్నిధి కిప్డు నిన్నుఁ దెం
పూనుచుఁ గొంచుఁబోయెదను ♦ నోజననీ బదులేమిదెల్పెదే. ౯౮ 2324

చ. అనియడుగంగ నాజనకు♦నాత్మజ నాపలుకాలకించి నె
మ్మనమున నెంచి పల్కె; రఘు♦మండనుఁ డీఖలుఁడై నరావణున్
గనదురుశక్తిఁ జంపి ననుఁ ♦ గైకొనిపోయెడుఁగాక యన్న; నే
నసఘుమతిన్ బవిత్రతమ ♦ నామెను భక్తిపురస్సరంబుగాన్. ౯౯ 2325

చ. శిరమున మ్రొక్కి రాఘవుని♦చిత్తము నింపును బొందఁజేయనై
పరమమునైనగుర్తును గృ♦పన్ దయచేయుమటంచు వేఁడితిన్;
గరము కృపావలోకనము ♦ గన్పడ నన్గని యోమహాభుజా
నిరుపమమైనయీమణిని ♦ నీకు నొసంగెద వే గ్రహింపుమా. ౧౦౦ 2326

ఉ. దీనిని గాంచినంత రఘు♦ధీరుఁడు నిన్ను బహూకరించు; నం
చానియతిం గృశించుసతి ♦ యద్భుతకాంతిఁ జెలంగునామణిన్
జామగ నాకొసంగి రఘు♦చంద్రునకే తెలియంగనైన ము
న్నైన చరిత్రమొండు తెలి♦యంగను జెప్పెను బాలఁ బ్రీతితోన్. ౧౦౧

చ. జనకనరేంద్రపుత్రికిని ♦ స్వాంతము హెచ్చరికం దగంగ నీ
వననిధియుత్తరస్థలికి ♦ వైళమ రావలెనన్నబుద్ధితోఁ
బ్రణతియొనర్చి యామె నలుఁ ♦ బ్రక్కల భక్తిఁ జరించితిన్; మహీ
తనయయు నంతటన్ మదిని ♦ దాఁ దలపోసి వచించె నీక్రియన్. ౧౦౩

క. హనుమంతా నా వార్తను, జని రామున కెఱుకపఱుపఁ ♦ జను; నద్దానిన్
వినినంత శూరులగున, య్యినకులసంభూతు లిర్వు ♦ రే త్తెఱమీఱన్. ౧౦౪

క. హరిపతితోఁ జనుదెంచెదు, కరణి నొనర్పంగ నీవు ♦ గా కింకిల నె
వ్వరుగలరు? రాకయుండిన, నిరుమాసములే శరీర ♦ మిది యుండుఁజుమీ.

క. తరువాత ననాథక్రియ, మరణింతును నేను భూప ♦ మండనుఁడగు నా
పరమపవిత్రుఁడు రాఘవుఁ, డరుదెంచియుఁ జూడఁజాలఁ ♦ డవ్వల నన్నున్.

చ. అనికరుణంబుగాఁ బలుక ♦ నాపలుకుల్ వినినంతనే మనం
బునఁ గ్రుధ యగ్గలంబగుచుఁ ♦ బొల్చెను; నే నటమీఁదఁ జేయనౌ
పనిఁ దగ నెంచి యమ్మెయిని ♦ బర్వత మంతగ మేనుఁ బెంచి నే
నని నొనరింపఁ గోరి వన ♦ మంతయు ధ్వంసముచేసితిం గడున్. ౧౦౭ 2332

ఆ. వికృతవక్త్రలైన ♦ వెలఁదు లందలివారు, వృక్షషండమెల్ల ♦ విఱువ బెదఱి
చెదరిపఱచుమృగస ♦ ముదయపక్షిగణంబు,గా వనంబు పాడు ♦ గాఁగఁ గనిరి.

క. వనితలు వారలు నన్నుం, గని వననాశకుఁడు వీఁడె ♦ గాఁదగు ననుచున్
మనముల నెంచుచు నొక్కటి,గనె యందఱుఁగూడి దనుజ ♦ కాంతునికడకున్.

క. *చని వేగ పల్కిరిట్లని, విను రాజా! భూరిబాహు ♦ విక్రమశీలా!
వనచరుఁ డొకఁడు దురాత్ముఁడు, చనుదెంచి భవద్బలంబు ♦ సరణి నెఱుఁగమిన్.

క. వనమతిదుర్గమమును బా,డొనరించెను; రాజచంద్ర! ♦ యొక్కటదుర్బు
ద్ధినిఁ బూని యప్రియము నీ, కొనరించిన యతఁడు నాశ ♦ మొందెడురీతిన్.

క. వానివధియింప నాజ్ఞను, దానవుల కొసంగుమనిరి; ♦ తద్వాక్కుల నా
దానవభూపతి విని క్రుధఁ, బూని జయింపంగ రాక ♦ పొలుచుచు ఘనుడై.

క. తనమదికెక్కఁగ వర్తిం,చు నిశాటులఁ గింకరులను ♦ శూరులఁ బంపెన్;
వినుఁ డే నెనుబదివేవుర, దనుజుల శూలాదిధరులఁ ♦ దద్వనసీమన్. ౧౧౩

క. కనఁబడు నొకపరిఘంబు నె, కొని నాశమొనర్చినాఁడ; ♦ గొడువపడిన యా

---

* రాజ న్వన మిదం దుర్గం...ఇత్యాదిమూలము. రాక్షసస్త్రీలు రావణునితోఁ జెప్పినట్లు హనుమ యిట వానరులతోఁ జెప్పుచున్నాఁడు. ఇవెట్లు హనుమకుఁ దెలిసినవి? అని ప్రశ్నము రావచ్చును. బదులేమనఁగా కవిశిరోమణి వాల్మీకి లోకవృత్త మెఱింగినవాఁడు. కాన జరిగినసంగతియంతయు నంతర్దృష్టిచేఁ దెలిసికొని హనుమనోటఁ బలికించెను. దీనిచే హనుమంతుఁ డసత్యవాది యనికాని వాల్మీకి యుచితజ్ఞత లేనివాఁడనికాని భ్రమింప నవసరము. లోకజ్ఞానమేమాత్రమున్నను ఇట్లు సందేహమున కవకాశముండదు.

దనుజులు వేగమఁచని మన, దనుజులు నశియించి రనిరి ♦ తదవసరమునన్.

సీ. బుద్ధి యొక్కటి నాకుఁ ♦ బుట్టె నేనచ్చటఁ జైత్యంబునాఁగఁ బ్రా♦సాద మలర
దానిపై దుమికి వే♦స్తంభంబు నొకదానిఁ బెకలించి యందున్న♦వీరదనుజ
శతమును జంపితి, ♦ సరగున లంకకు సొంపు నొసంగుచుఁ ♦ బెంపుఁ గన్న
దాని నాప్రాసాద♦తల్లజంబును గూడఁ బాడుచేసితిని; రా♦వణుఁడు మరల
జంబుమాలిని బ్రహ♦స్తతనయు మఱియును భయదరూపంబులఁ ♦ బ్రజ్వరిల్లి
భయదకర్మములను ♦ బాగుగ నొనరించు పెక్కండ్రు దనుజులఁ ♦ బిలిచి వన్ను
మార్కొని వధియింప ♦ మహిత తేజంబునఁ దగువారి నేఁపంపె ♦ నగణితబల
విక్రమంబుల నొప్పు♦వీరు నాతనిఁ బరివారయుతంబుగ ♦ బవరములను
తే. నాఁటి తేఁటిన వాని ఘో♦రాతిఘోర
మైన యాపరిఘంబున ♦ నవనిఁ గూల్చి
తితిని; మహాసురవర్యుఁడు ♦ వినియె వారి
వార్త నంతట నతఁడు దుః♦ఖార్తుఁడగుచు ౧౧౯ 2340

చ. బలముల మిన్నలైనసచి♦వప్రవరాత్మజులన్ మహాబలం
బులఁ దగు సేనలం బనిచెఁ; ♦ బొల్చెడు నాపరిఘంబు చేతనే
విలయము నొందఁ జేసితిని ♦ వీరుల వారల; నంత సంగరం
బుల ఘనశౌర్యమున్ నెఱపు♦భూరిభటుల్ మృతినొందియుండుటన్. ౧౨౦

చ. విని యట రావణుండు ఘన♦విక్రమముల్ తగు వాహినీశులన్
బనిచెను నైదుమంది రణ♦భాగమునం బరిఘంబు చేతనే
పనిపితి దక్షిణాధిపతి♦పత్తనసీమకు; నాదశాస్యుఁడుం
దనయుని నక్షు భూరిబలు ♦ దానవవీరభటాన్వితున్ ద్వరన్. ౧౨౧ 2342

క. నను వధియింపం బంపెను, నని దిట్ట మహాబలుండు ♦ నాయక్షుఁడు వే
ననుఁ జంపఁ బైకి నెగసినఁ, గని మండోదరితనూజు♦కాళ్లు నొకవిధిన్. ౧౨౨

ఆ. ఒడిసిపట్టుకొంటి ♦ నుద్ధతిఁ జర్మాసి,ధరుని నూఱుసార్లు ♦ తగుజవమునఁ
ద్రిప్పి నేలఁ గొట్టి ♦ తెంపున ముద్దయా, భంగిఁ జేసినాఁడ; ♦ వానివార్త.

క. విని దశకంఠుఁడు రెండవ, తనూజవరు నింద్రజిత్తు ♦ ధైర్యంబున మే
టిని దుర్మదుబలశాలిని, బనిపెన్ నాపైకి; వాని♦భటసముదయమున్. ౧౨౪

తే. యమునిప్రోలికిఁ బంపి యా♦యసురవర్యు
తేజమెల్లను దూలించి ♦ తృప్తినొంది
తిని; మహాబాహుఁడయి బలం♦బునఁ జెలంగు
నతని భటవీరయుతముగ ♦ ననురవిభుఁడు. ౧౨౫ 2346

క. ననుఁ జంపు నన్నసమ్మక,మునఁ బంపెను, వాఁడు నన్నుఁ ♦ బొలియించుటకే
తనకు నసాధ్యంబనియును, దవబలము నశించె ననియుఁ ♦ దగఁ దెలిసినన్.

తే. అంత బ్రహ్మాస్త్రమేసి; యత్యంతజవము
మెఱయబంధించె; నంతట మేటిదనుజు
లపుడె రజ్జువులను దెచ్చి యంగమెల్లఁ
గదలకుండంగ నన్నును గట్టిరెలమి. ౧౨౯ 2348

చ. దనుజులు రాక్షసేశ్వరుని ధాముమునొద్దకు నన్నుఁ గొంచు వే
చనిరి; దురాత్ముఁడానతఁడు శౌర్యముపొంగఁగ నన్నుఁ గాంచి చ
క్కనిగతి మాటలాడె మఱి కారణ మే నట కేగుదేరఁగా
దనుజులఁ జంపుకారణముఁ దప్పక చెప్పు మటన్నఁ బూన్కితోన్. ౧౩౦½

క. జనకజగొఱకే యంతయు, నని తెల్పితి; మఱియు నేను నాతని కిట్లం
టిని రాక్షసేంద్ర! జానకిఁ, గనుటకె వచ్చితిని నీవు గాచునగరికిన్. ౧౩౧½

క. మనుదారసపుత్రుఁడ, వనచరుఁడను హనుమంతుఁ డనుచు సజ్జనులనఁగాఁ
బరఁగుదు; సుగ్రీవున కే, నరయుము మంత్రినని దూతనని రామునకున్.

క. విను రాముఁడు సందేశము, గొని చనుమని నన్నుఁ బంపఁ గోరిక దానిన్
వినిపింప నీదుచెంతకుఁ, జనుదెంచితి; భూరిశౌర్యశాలి యనుజుఁడున్. ౧౩౩½

క. తనకుశలవార్త నెఱిఁగింపు నీకునని చెప్పె నాకుఁ బోలఁగ ధర్మం
బున కర్థమునకుఁ గామంబునకు హితంబగుచుఁ బథ్యభూతంబగుచున్.

తే. అలరువాక్యంబు నీతోడ నాడుమనియె
నిహపరంబులకయ్యది హితముసుమ్ము;
వినుము తెల్పెద నారీతి వృక్షషండ
కలితమగు ఋశ్యమూకంబుకడను నాకు. ౧౩౮½ 2354

క. రామునితోడను సంగర, భీమపరాక్రమునితోడ వెలసెను సఖ్యం
బీమాడ్కినుండ నాతో, రాముండనె నాదుసాధ్వి రక్కసుఁ డొకటన్.

తే. అపహరించినవాఁడు చయ్యన నతనిని
జంపి భార్యను దేఁబోదు సమయమందు
నెల్లరీతుల సాహాయ్య మీవొనర్ప
వలయుననికోరె నారాముపలుకుల విని. ౧౩౬ 2356

క. నాకును వాలికిఁగల్గిన, భీకర మగుపగను దెల్పి వీరు నతనినిన్
బోకార్చువిషయమున నే, నాకున్ సాయపడునట్లు నయగుణనిలయా.

ఆ. *ప్రతినచేయుమనుచు రాఘవు నడిగితి;, నామహాప్రభుండు ననుజుతోడఁ
దాను రాజ్యహీనుఁడైన నాతో నగ్ని, సన్నిధిన నొనర్చె సఖ్యమంత.

---

* చక్రేఽగ్నిసాక్షికం సఖ్యం రాఘవః స్వహలక్ష్మణః-అనియూ. ఇట అగ్నిసాక్షిక మనుదా నికి నగ్నిసన్నిధిని నొనర్చెనని తెనిఁగింపఁబడినది. సన్నిధినన్ అనుదానిచేఁ బై యర్థమునకు భంగ మించుకంతయుఁ గలుగదని తెలియునది

చ. అని నొకబాణమేసి ప్లవ♦గాధిపు వాలిని సంహరించి యా
వనచరరాజుఁ జేసె నను; ♦ వారక యిందులకే ప్రతిక్రియన్
బొనరుప సర్వరీతులను ♦ బూనఁగనొప్పును; ధర్మమూని యి
ప్పనచరు నీదుసన్నిధికిఁ ♦ బంపెను రాఘవుఁ డిష్టదూతగన్. ౧౮౦ 2359

చ. వనచరవీరు లెల్లరును ♦ వచ్చి భవత్పురిఁ జుట్టుముట్టి నీ
ఘనబలసంచయంబుల వి♦శావికలై చను నట్లు చేయుదుం
డ నిపుడె సీతఁ దెమ్ము రఘు♦నాథున కెంతయు భక్తినిమ్ము; మా
వనచరులన్ సహాయమును ♦ వారకే చేయఁగఁ బిల్వ దానికై. ౧౮౧ 2360

క. సురపరిసరమునకుం జని, పరమాద్భుతశక్తిఁ జూపి ♦ బవరమున జయం
బరుదుగ వారికి నిచ్చిన, హరులప్రభావంబు నెఱుఁగ ♦ నతఁ డెవ్వఁ డిలన్.

క. అని సీతో సుగ్రీవుఁడు, దనుజేశ్వర జెప్పుమనియెఁ ♦ దప్పక యనఁగా
విని రావణుండు కోపంబున నక్షుల నన్నుఁ గాల్పఁ ♦ బూనినరీతిన్. ౧౮౩

చ. కనుఁగొని క్రూరకర్ముఁడు ♦ గాన దురాత్ముఁడు వాఁడు నాదుశ
క్తిని నెఱుఁగండు గావునను ♦ తేఁకువ నన్ను వధింప నాజ్ఞని
చ్చె నతనిసోదరుండు గురు♦సేవ యొనర్చిన బుద్ధిశాలియై
తనరువిభీషణుం డపుడు ♦ దానవనేతకు నానిమిత్తమై. ౧౮౪ 2363

తే. చాలసారులు వేఁడుచు ♦ సాధుభణితి
దానవేశ్వర ! యటుచేయఁ ♦ దగదుసుమ్ము
వదలుమీ నిశ్చయంబును ♦ బట్టువల యి
దగును నృపధర్మశాస్త్రాళి ♦ కరయ దవ్వ. ౧౮౫ 2364

చ. నరపతి ధర్మశాస్త్రముల ♦ నాథ! యదెచ్చటనైన దూత యె
క్కరణినినైన వధ్యుఁడని ♦ గానఁగ రాదు స్వనాథునాజ్ఞ చే
నరిగి హితంబు పల్కెడు న♦రాధిపుదూత యథార్థవాక్యమే
పరనృపుచెంగటన్ భయముఁ ♦ బాసి వచింపఁగనౌను స్వేచ్ఛఁగన్. ౧౮౬

క. అనుపమవిక్రమశీలా, విను దూత యదెంతతప్పు ♦ విడువక యొనరిం
చిన వానియంగవికలత, నొనరింపఁగ వచ్చుఁ జంప♦నొప్పదు సుమ్మీ. ౧౮౭

క. అని శాస్త్రంబులు చెప్పెడు;, ననిన విభీషణునిపల్కు ♦ లాలించి యతం
డును రాక్షసులను గని యి, ట్లను గాల్పెడు వీనితోఁక ♦ నానరులారా!.

సీ. అనియాజ్ఞ చేయ న♦య్యసురులు శణవల్కములను మాసినవస్త్ర♦ములను బెల్చి
వాలమునకుఁ జుట్టి ♦ భయనవిక్రములైన యారాక్షసులు వానిఁ ♦ నాక్రమించి
బహురజ్జువులఁ గట్టు♦వడి పెక్కురాక్షసుల్ చుట్టుముట్టఁగ బాధ♦సాక్ష్యమన్న
గాఢతాడనముష్టి♦ఘాతంబులను నొవ్వఁ జేయుచుఁ గోఁకకుఁ ♦ జిత్రగాను

తే. నెలమి ముట్టించి; రంతట ♦ నెల్లశూర
దనుజు లిటు నన్నుఁ గొని పుర♦ద్వారమార్గ
మునకుఁ జనుదెంచి యందుఁ దా ♦ రొనరిచినమ
హోత్తరం బగుకృత్యంబు ♦ నఱచి చెప్పి ౧౫౩½ 2368

క. [1]పలువిధముల బాధింపఁగఁ, గలఁగినమదితోడఁ దొంటి♦కాయమ్మును ని
మ్ములఁ గుంచఁజేసి బంధం,బులు నన్నిఁటిఁ బాపుకొనుచుఁ ♦ బొంగెడుకాంక్షన్.

తే. తొంటిరూపంబుఁ గైకొని ♦ తోఁచినగతి
వదరుచున్నట్టిదనుజులఁ ♦ బరిఘ మూని
చంపి; యంతట నేనును ♦ జవముమీఱ
నాపురద్వారమును జేరి ♦ యాత్మ నెంచి. ౧౫౪½ 2370

చ. పురమును సాట్టగోపురము ♦ భూతభయంకరవాలవహ్ని నా
తురమునఁ గాల్చినాఁడ మును ♦ తోరపువేడుకచే లయాగ్ని వి
స్ఫురదురుతేజ మొప్ప నిల ♦ భూతగణంబును గాల్చురీతి; న
క్కరణిని గాల్చి సీతయును ♦ గాలెనొకో పురమెల్లఁ గాలెఁజూ. ౧౫౬ 2371

సీ. కాలనిభాగ మొ♦క్కడఁ జూచినను లేదు సీతయుఁ గాలెను ♦ సిద్ధ మిద్ది
నగరంబుఁ గాల్చుచు ♦ నారీమణిన్ సీతఁ గాల్చియే యుందు ని♦క్కమిది సంశ
యము లేదు; రాముని♦హాకార్యమంతయుఁ బాడుచేసితి నని ♦ పరమదుఃఖ
వివశచిత్తుఁడనయి ♦ వేదనఁ బొందితి; నంతఁ జారణులు వి♦యత్తలమున

తే. జానకియుఁ గాల్పఁబడ లేదు ♦ సత్యమిద్ది, పత్తనం బిద్ది కాలె నా♦పడఁతి కాల
కున్న దేమద్భుతం బని ♦ యెన్నుకొనుచు, భాషురాన్వితవాక్కుల ♦ నాలకించి.

క. [2]మనమునఁ జిత్రముతోఁపం,గను సీత నశింపలే ద♦ఖండనియతి నం
చనితోఁచె నిమిత్తంబులు, కనఁబడియె శుభాస్పదములు ♦ కడునడి నాకున్.

క. వానినిబట్టియు మృత్యువు, జానకి గనలేదటంచు ♦ స్వాంతమ్మున నే
జానుగ నెంచితి; మఱి వై,శ్వానరుదీప్తునుఁ నాదు♦వాలము వదనన్.

తే. మండుచున్నను నను నగ్ని ♦ మహితశక్తిఁ
గాల్పదయ్యె; నామనను ని♦కాముతృప్తి
నందియున్నది వాయు వ♦త్యధికసురభి
యగుచు వీఁచుచు నున్నాఁడు ♦ హారిరీతి. ౧౬౧ 2375

క. ఫలవంతములుగఁ దగుసీ, యలఘునిమిత్తములచేత ♦ నత్యమలగుణం
బులఁదగురాముప్రభావం,బుల, సూనృతసిద్ధవాక్య♦ములచేతఁ గదున్. ౧౬౨

1 తతోఽహం సుమహారూపం సంక్షిప్య పున రాత్మనః- అనిమూ. 2 తతో మే బుద్ధిరుత్ప
న్నా...నిమిత్తై శ్చోపలక్షితా- అనిమూ.

క. జనకజ నశింపలేదని, మనమున నేనెఱిఁగి యటఁ బ్ర♦మద మొందితి; నేఁ
జని మరల సీతనుంగని, యనుమతిఁ గొని లంకచెంత♦నగుభూధరముల్. ౧౬౩

ఆ. చిత్రశృంగ మగుచుఁ ♦ జెలఁగునరిష్టనా, మమ్ము నెక్కి వేగ ♦ మిమ్ముఁ జూచు
తలఁపు తొందరింప ♦ జలనిధిదాఁటితి;, నంతఁ జంద్రసూర్య♦యుమ్యస్యలుఁడు.

తే. సిద్ధగంధర్వు లెప్పుడు ♦ చెలఁగి కొల్చు
చుండు నాకాశపథమున ♦ నురుజవమున
వచ్చి చూడంగఁగంటి మి ♦ మ్మిచ్చటఁ జమి;
నేను శ్రీరాముమహిమచే ♦ మీఁసియతిని. ౧౬౪ 2379

క. వనచరనాథుని కార్యం,బుథు జేసితిఁ గొఱఁతపడని♦పోలిక; నందే
నొనరిచితి యథాయుక్తము, గనె యిఁకఁ జేయఁదగుదానిఁ♦గావింపఁదగున్.

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

హనుమంతుఁడు స్వబలాదులఁ గొంచెము చెప్పుట.

క. అనిలాత్మజుఁ డీరీతిగ, జనకజఁ గనినట్టివార్త♦సర్వము వినిపిం
చెను మరలమీఁదివాక్యం,బును జెప్పఁగ వారితోడఁ ♦ బొలుపుగ ననియెన్.

క. జానకియు శీలవతియే, కానన్ శ్రీరామచంద్రు♦ఘనయత్నము నా
వానరపతియుత్సాహము, జానుగ సఫలంబు లగుచు ♦ సరగున నింకెన్. ౨

క. మామకచిత్తము ముందే, యామానితశీలయందు ♦ నతిభక్తియుతం
బై మగ్నమయ్యె; రాక్షస, భూమీశుఁడు రావణుండు ♦ భూరితపమునన్. ౩౹

క. జగములఁ గాల్పంగల్గును, దగఁ గ్రోధియొయైన లోక♦తతులం గాల్పం
గఁ గలఁడు సర్వవిధంబుల, జగములలో మేటితపసి ♦ సత్యము సుండీ. ౩

ఆ. [1]సాధ్వియైనయట్టి♦జనకజ స్పృశియించి, తపముబలిమి దనుజ♦తల్లజుండు
చావకున్నవాఁడు; ♦ సతిసీతఁ గరమునఁ, దాఁకినట్టులైనఁ ♦ దక్షణంబ. ౪

క. వనితామణియత్యాగ్రహ,మున రేఁగి దహించినట్లు ♦ మునుకొని కార్చి
చ్చును గాల్పఁజాల దాసతి, తనపతిచే నతని నమర♦ధాత్రిని బెలుచన్. ౪౹

క. మృతినొందింపఁదలంచెను, హితమగు నీకార్యసిద్ధి ♦ యిట్లున్నది నే
నతిముదమున నిచ్చటి యుద్ధతులగు నీప్లవగముఖ్య♦తతులన్ మిమ్మున్. ౫

ఆ. అనుమతింపఁ జేసి ♦ యాలంకకేనిప్డు, మరలఁబోయి సీతఁ ♦ గరముభక్తిఁ
బిలుచుకొని చెలంగు♦వీర్యంబునన్ సీతఁ,గూడి రాఘవులను ♦ గొల్చి మీఱ.౬

క. [2]కనుటే యుక్తంబని నా,యనుమతమిది; నేను నొకఁడ♦నైనను నటఁ గ

---

1 తస్య తాం స్పృశతో గాత్రం తపసా నవినాశితమ్-అనిమా. 2 తాం లంకాం జహా
హంతుం రావణం చ మహాబలమ్-అనిమా.

ల్గినదనుజుల బలశాలిని, దనుజాధిపుఁ జంపఁగలను ♦ దర్పము పొంగన్. ౭

సీ. వీరులై బలమునఁ ♦ బెంపొంది మతిమంతులై యస్త్రవిద్యయం ♦ దాఱి తేఱి
శూరులై విజయకాం♦క్షులు నై నమిముఁ గూడియుండ నేనిఁక వారి♦నుక్కడంపఁ
జాలుదు నని చెప్పు♦టేల?; నేనొక్కండ సంగరంబున రాక్ష♦స ప్రవరుని
నతని బలంబుల ♦ నాత్మజసోదరులను భృత్యులను జంపె♦దను, మఱియును

తే. నింద్రజిత్తు బ్రహ్మాస్త్రంబు ♦ నిద్ధరౌద్ర
వాయువారుణములు నింద్రుఁ♦డేయధిపతి
గాఁగఁగల్గినయస్త్రంబు ♦ గడఁగివైచు
నేని విదళించువాఁడ న♦వ్వాని నెల్ల. ౧౦౪ 2390

చ. [1]దనుజులఁ ద్రుంచువాఁడ నిఁకఁ ♦ దా రనుకంప ననుజ్ఞ యిచ్చినం
జని దశకంఠునిం బ్రబల♦సాహసమూని వధించువాఁడ నే
నని మొన సందులేక బల♦మార నిగుడ్చెదు నశ్మవృష్టి దే
వనికరముల్ వధించు సుర♦వైరులఁ జంపుట యొక్క చిత్రమే. ౧౨ 2391

చ. జలనిధి కట్టదాఁటినను ♦ జయ్యనదాఁటును, బర్వతంబులుం
జలనము నొందినం బ్రబల♦శౌర్యము మీఱఁగ నొందుఁ గాని శ
త్రులబలమెట్టిదైన మది ♦ రోషము నూనినజాంబవంతునిం
గలనఁ జలింపఁ జేయఁగను ♦ గల్గునె యెన్ని తెఱంగులన్ ధరన్. ౧౩ 2392

చ. దనుజుల సేనలం బ్రబల♦దర్పసమగ్రుల సైన్యముఖ్యులన్
ఘనతరవిక్రమం బలరఁ♦గా వధియింప నొకండె వాలినం
దనుఁ డితఁడే సమర్థుఁడగు; ♦ దారుణశౌర్యమునం జెలంగునీ
పవనుని యూరు వేగమునఁ ♦ బర్వతరాజి వడంకు నాజిలోన్. ౧౮౪ 2393

ఆ. మహితచిత్తుఁడైన♦మననీలుఁనూరు వే,గమున మందరాద్రి♦కంపనంబు
నందు నింక యుద్ధ♦మందు నీరాక్షసు,లుక్కడంగుదు రను♦టొక్కపలుకె. ౧౫

క. సురగంధర్వులయందు న,సురులందున్ యక్షులందుఁ ♦ జొక్కపుఘనులం
దరసినఁ బక్షులయందున్, దురమున మైందద్వివిదుల♦తో మార్కొనఁగన్.

క. చాలినవాఁడెవ్వఁడు! మీ, రాలోచింపుఁడు; కపీంద్రు ♦ లశ్వికుమారుల్
గ్రాలుదురు వీరు బలములఁ, జాలరు వీరికిల నెవరు♦సంగరమందున్. ౧౭

క. [2]వనజాసనువరమున న,త్యనుపమదర్పమ్మునంది ♦ రమృతంబును ద్రా
వినవారు వనచరోత్తము, లనఁదగియున్నారు; పూర్వ ♦ మయ్యజుఁ డొకటన్.

తే. వీరితండ్రుల నెలమిని ♦ గారవింప, నెవరికిని వీరిఁజంప న♦నువుపడనిమ
హావరంబును గరుణించె; ♦ నావరమున, మత్తులై దేవసేనల ♦ మారుకొనుచు.

---

1 దేవానపి రణే హన్యాం తిష్ఠంపున స్తాన్ నిశాచరాన్-అనియూ. 2 అమృతప్రాశినా వేతా సర్వవానరసత్తమా-అనియూ.

క. కలగుండుపడం జేయుచుఁ, జెలఁగుచు నమృతంబుఁ ద్రావి ♦ క్షితితలమందున్
వెలసిరి; తక్కినకపివ,ర్యులమాట యటుండనిండు ♦ యుద్ధమునందున్. ౨౦

చ. ఇరువురు వీరె క్రుద్ధులయి ♦ యెత్తెఱమీఱఁగ లంకఁ బొల్చుచుం
జరహయసంతతిన్ మఱియు ♦ స్యందనరాజి నశింపఁజేయ నే
ర్తురు; దనుజేంద్రపత్తనముఁ ♦ దోరపుశక్తిని నేనొకండనే
సురలు నుతింపఁ గాల్చి తగఁ ♦ జూర్ణముచేసితి నందఱుం గనన్. ౨౧ 2400

తే. రాజమార్గంబులందును ♦ రాక్షసులకుఁ
దెలియ నాపేరు చాటించి♦తిని; మహాబ
లుఁడగురాముఁడు నాలక్ష్మ♦ణుఁడును మిగుల
నందఱను మీఱియున్నవా ♦ రవనియందు. ౨౨ 2401

సీ. రామాభిపాలితుం♦డై మహాసుగ్రీవుఁ డుత్కృష్టుఁడై తగ♦నున్నవాఁడు;
నేనును గోసల♦నృపుఁడగు శ్రీరామునకు దాసుఁడను వాయు♦నందనుండ
హనుమంతుఁ డనువాఁడ♦నని యెల్లతావులఁ జాటితి; సాధ్వియా♦జనకతనయ
కఠినాత్ముఁడైనయా♦క్రవ్యాదపతి యశోకవనికశింశుపా♦ఖ్యతరువరము
తే. క్రింద రాక్షసకాంతలు ♦ కృత్రిమస్వ,భావ లెల్లను దనుఁగావ ♦ బహుళశోక
తాపకర్శితయై మేఘ♦తతివిలుప్త,శశికళం బోలి తనతను♦చ్ఛాయతఱుఁగ. ౨౩

క. బలదర్పితుఁ డగురావణుఁ, గలనైనఁ దలంప కాత్మ♦కాంతుని సతముం
దలఁచుచు నున్నది చూచినఁ, [1]గలిగెడుఁ గఠినాత్మునకును♦గరుణ మనమునన్.

ఆ. అవ్వరారోహ జానకి ♦ యతిపవిత్ర,చరిత చెఱఁబెట్టఁబడియె రా♦క్షసునిచేత
నైన నాసాధ్వి రాముని♦యందె చిత్త,మంతయును జేర్చి యెల్లప్పు♦డాత్మనాథు.

క. ధ్యానించు చతనియందే, యానినయనురాగయుక్తి ♦ నొప్పెదుఁ జండీ
[2]యానహుషుఁడు చెఱఁబట్టినఁ, దా నింద్రునియందె శచి ము♦దమునిడినట్టుల్.

క. మునుగట్టినయంబరమిం,కను విడువక ధూళిఁబ్రుంగు♦కాయముతోడన్
ఘనశోకతాపదీనాం,గనిచయము, తగంగ నాత్మ♦కాంతహితరతిన్. ౨౮

క. ధరణిని గూర్చుండినయది;, తరుణియుఁ బ్రమదావనమున ♦ దనుజవనిత లె
ల్లరు చుట్టుకొనఁగఁ బొక్కుచు, విరూప లగువారు పెక్కు♦విధములఁ దన్నున్.

క. పలుమఱు బెదరింపఁగ నా,కులమతియై యుండఁ గంటి; ♦ క్షోణీసుతయున్
సులలితకేశము నొకజడ,గ లలిం బెనుచుకొన సతము♦కాంతుఁ దలఁచుచున్.

తే. దీనయై ధాత్రిని బరుండి ♦ తాను హిమము
నందుఁ బద్మినివలె నవ♦యవము లెల్లఁ

1 మూలార్థమును బోషించునని యిది క్రొత్తగాఁ జేర్పఁబడినది. 2 పౌలోమీవ పురందరే-
అనిమూ. నహుషనిర్బంధ ఇతిభావః-అనివ్యాఖ్యా.

గాంతి విడనాడ నున్నది; ♦ కర్బురేశుఁ
డామె వశపడుపంగ మా♦య లోకకొన్ని. ౩౧ 2409

క. ప్రచరించెఁగాని యవ్వని,త చలింపకయుండెఁ; మఱియుఁ ♦ దరుణీతిలకం
బచట నె మరణము గనఁగఁ ద,లఁచి నిశ్చితచిత్త యయ్యె ♦ లంకాపురిలోన్.

ఆ. హరిణశాబనయన ♦ నామె శ్రమంపడి, నన్ను నమ్మునట్లు ♦ నయముమీఱఁ
బలికి నమ్మకంబు ♦ గలుగఁ జేసికొంటి, నవలఁ గార్య మెల్ల ♦ నామెతోడ. ౩౨

క. ఉపపాదించితి నాసతి, యపు డాత్మన్ రామవనచ♦రాధిపసఖ్యం
బు పరమశుభదాయకమని, యపరిమితామోద మందె ♦ నగచరులారా. 33

సీ. జనకపుత్రికయందు ♦ సాధుతరాచారనియతులున్నవి భర్త♦పయి నితాంత
భక్తి యుత్తమమయి ♦ పరఁగుచున్నది యైననాసాధ్వి కృ♦తాపరాధు
దశకంఠునిం బూన్కిఁ ♦ దానయి యేలొకో వధియింపరాదన్న ♦ వానికెట్టి
శాపమొసంగినఁ ♦ జావు దుష్టము గల్ల దటుకాన శ్రీరాముఁ ♦ డతనిఁ జంపఁ

తే. గా నిమిత్తమాత్రంబగుఁ♦గాని సీత
యే నిమిత్తకారణ మగు; ♦ నింతి ప్రకృతి
చేతనే సూక్ష్మదేహయా ♦ సీతఱిఁ బతి
విరహకర్శితయయ్యె నో♦వీరులార. ౩౪ 2413

క. *ప్రతిపత్తునఁ జదివెడునే,యతిమూర్ఖుం డతనివిద్య ♦ యనుదినము కృశిం
చి తగం జెడెడువిధంబున, నతికార్శ్యమునందె యేమి♦యనువాఁడ నిఁకన్.

తే. అమ్మహాభాగ శోకతా♦పాభిభూత
యయ్యె దానికిఁ బ్రతికార ♦ మరసి చేయఁ
దగిన దేదియొ దాని నం♦తయును మీరు
చేయుదురుగాక యంచని ♦ చెప్పె హనుమ. ౩౬ 2415

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - వ సర్గము.

అంగదాదులు సీతను దెత్తు మన జాంబవంతుఁడు వల దనుట.

క. అనుహనుమంతునిపల్కుల, విని యంగదుఁ డిట్టులనియె; ♦ వినుఁడు ముదుక్తుల్
వనచరులారా! జానకిఁ, గనియును జేకొనక యామెఁ ♦ గడుపడి మనముల్. ౧

క. అనఘాత్ముఁ డైన శ్రీరా,మునిచెంతకుఁ బోవ యుక్త♦ముగఁ దోఁపదు; మీ
రనయము శూరులుగా నుతిఁ, గని సీతం గంటి మంటె♦కాని జనకజన్. ౨

క. కొనిరాలేదని రామున,కును దెల్పు టయుక్తమము♦గున్ నాకిది చ
క్కనిదిగఁ దోఁపదు; నిర్జర, దనుజులయందైన లోక♦తతులం దెవరున్. ౩

---

* ప్రతిపత్తావశీలస్య విద్యేవ తనుతాం గతా-అనిమూ.

క. మనతో సమముగ నాకస,మున కెగిరెడువారు లేరు; ♦ మునుకొని శౌర్యం
బునఁ దల్లి; దనుజవీరుల, హనుమంతుఁడు దునిమెఁ జేయ♦నగు నే మచటన్. ౪

క. కనుకం జని మనమెల్లను, జనకజఁ గొనిపోవుదము వి♦శాలఖ్యాతిం
గనవచ్చు; ననఁగ నంతట, వనచరతల్లజుఁడు జాంబ♦వంతుఁడు మదిలోన్. ౫

ఆ. ఎల్లకార్యరీతు ♦ లెఱిఁగినవాఁడౌట
నంగదునితలంపు ♦ నరసి హర్ష
మంది యర్థవంత ♦ మగువాక్యనం బల్కె
నతనితోడ నిట్టు♦లని: కుమార. ౫½ 2421

క. మీరాలోచించినఁ దగు, నీరీతియు యుక్తమనుచు ♦ నిట మాకెల్లన్
భూరితరంబుగఁ దోఁచెను, శ్రీరామునియాజ్ఞ యెట్లొ♦చెల్లునొ దానిన్. ౬

తే. అనుసరించి వర్తింపఁగ ♦ నౌనుగాన
నతనిమతి యెట్టులుండునో ♦ యట్లె యీమ
హత్తరంబగు కార్యంబు ♦ నాచరింపఁ
జూడుమా చిత్తమందు నెం♦చు మిసుమంత ౬½ 2428

అఱువదియవ సర్గము సంపూర్ణము.

---

౬౧ - వ సర్గము.

హనుమదాదులు కిష్కింధకుఁ బోవుచు మధువనమునఁ దేనెఁ ద్రావ దధిముఖుఁ డాక్షేపించుట

క. అన నంగదహనుమత్ప్రము, ఖనిఖిలవనచరులు భల్లు♦కప్రవరుని మా
టను నీయకొనిరి; పిదపన్, వనచరపుంగవులు వారు ♦ వాయుతనయునిన్. ౧½

క. ముందిడుకొని సంతోషము, నొందుచును మహేంద్రశిఖరి♦నొయ్యనవిడి యా
మందరసుమేరుముఖగిరి, బృందమువలె మత్తదంతి♦బృందము వగిదిన్. ౨½

క. పెనుకాయంబులఁ దగుటన్, వినువీథిని గప్పివుచ్చు♦విధమున వారం
త నెగసిరి పైకి; భూతౌ,ఘనిరతపూజితుఁడు వేగ♦కలితుఁడు బలియున్. ౩½

క. ధీరుఁడునగుహనుమంతుని, గారవమున స్వీయదృష్టి♦గణముల నతనిం
గోరికఁ గొనిపోయెడుగతి, వీరులు తత్కపులు చూడ ♦ వెలసిరి పిదపన్. ౪

చ. వనచరులెల్లఁ బట్టునల ♦ వర్ధిల వచ్చినకార్యమంతయున్
మునుకొని సాగి సిద్ధిఁగని ♦ మోదము నీయఁగఁజాలియుంటరా
మునిపని సిద్ధిఁబొందుటయుఁ ♦ బొంగుచుఁ బోయి తదీయవార్తఁ జె
ప్పను ద్వరనొందుచున్ సమర♦వాంఛలఁ బూనుచుఁ బ్రీతిమీఱఁగన్. ౫

క. శ్రీరాఘవునకుఁ బ్రత్యుప,కారము చేయంగఁదలఁచి ♦ కడఁగి తదద్రిన్
భూరితరంబును విడి యవ్వు,డేరయమున నాకసమున ♦ కెగసిరి పూన్కిన్. ౬

క. సురమార్గంబునఁ జను చం,తరమున నందనసమాన♦ధర్మ్యముఁ గనుచున్
దరువరలతాభియుతమై, పరమంబగు వనముఁ గనిరి ♦ ప్లవగము లంతన్. ౮

క. అది మధువన మనఁగా నిల, విదితము సుగ్రీవుఁ డగును ♦ విభుఁ డావని క
య్యది భూతౌఘాదృశ్యము, పొదలు మనోజ్ఞముగ మిగుల♦భూమీస్థలిలోన్.

క. దానిని దధిముఖుఁ డనియెడు, వానరపతిమేనమామ ♦ వరమతి సతమున్
దానయి కాచుచు నుండును;, వానరపతిచిత్తరమ్య♦వనమున్ దానిన్. ౧౦

క. పరమామోదముతో గురు, తరమగునుత్సాహ మొలయఁ♦దత్కపు లోగిఁ జొ
చ్చిరి; దానిమహిమఁ గన్గొని, బరవసమున మధువుఁ ద్రావ ♦ బద్ధాదరులై.

సీ. మధుపింగళచ్ఛాయ ♦ మైనింపఁ దగునట్టియావానరులు మధు♦వనసమాఖ్య
గలుగునాతోఁటను♦గని తేనియలఁ ద్రావనాసఁ బూనుచుఁ బోయి♦యంగదుఁ గని
ప్రార్థించి; రంతనా♦ప్లవగముఖ్యకుమారుఁ డాజాంబవత్ప్రియము♦ఖ్యాఖిలవన
చరవృద్ధులయనుజ్ఞఁ ♦ బరమాదృతిం గొని యావానరులకుఁ దా♦నాజ్ఞ యిచ్చె;
తే. వార లత్యంతహృష్టులై ♦ వాలితనయు
ననుమతిం గొని మోద మ♦త్యధికముగను
బొంగఁ దత్ప్రీతులయి యు♦బ్బున ననల్ప
నర్తనము చేయసాగి రం♦దముగ నంత. ౧౩ 2434

క. కొందఱు పాటలు పాడిరి, కొందఱు తలక్రిందుగాఁగఁ ♦ గోరి పడిరి వే
కొందఱు నృత్యము సల్పిరి, కొందఱు ప్రహసించిరెలమిఁ♦గొందఱుకోఁతుల్.

ఆ. వెల్లకిలఁగఁ బడిరి ♦ వెసఁ బరుగెత్తిరి
కొంద ఱెగిరి రవలఁ ♦ గొంతమంది
యార్చి రొకరి నొక్క ♦ రాశ్రయించిరి కొంద
ఱొకట బిగియఁబట్టి ♦ రొకరి నొకరు. ౧౫ 2436

క. ఒరులం గని తగ భాషిం,చిరి కొంద ఱితరులఁ గూడి ♦ చెలఁగుచుఁ గ్రీడిం
చిరి యొక్కచెట్టునుండియె, యరుదుగ నొకచెట్టుపరికి ♦ నరిగిరి వేడ్కన్.

క. హరివరు లుర్వీజాగ్రో, త్కర మెక్కియె దుమికి రట్టె ♦ ధరణికి నట్లే
యురవడి క్షితినుండి మహో, తరునికరాగ్రములపైకిఁ ♦ దగ నెక్కి రటన్.

సీ. ఒకఁడు పాడంగ మ♦ఱొకఁడు మిక్కిలినవ్వుచును వానిపైఁ బడ♦జను నొకండు
ప్రహసింపఁగా విలా♦పము చేయుచును నొక్కఁ డాతనిపైఁ బడు♦నట్టు లేడ్చు
చుండఁగాఁ గాంచి మ♦ఱొక్కఁడు వానిని నవలఁ ద్రోయుచును బై♦నడరునట్టి
వానిని గని యొక♦వనచరుఁ డార్చుచుఁ బైఁబడు; నొకపి♦పటల మెల్ల
తే. మధువు నతిశయముగఁ ద్రావి ♦ మత్తుగొనుచు
సత్వచేష్టలు పెక్కులు ♦ సరభసముగఁ

జేయుచుండెను మత్తును ♦ జెంద నట్టి
వాఁడు వారలలోఁ గాన♦రాఁ డొకండు. ౧౮ 2439

చ. మనసునఁ దృప్తిఁ గన్నకపి♦మండనుఁ డొక్కఁడుగాని లేఁడు; త
ద్వనమును గాచుచున్నదధి♦వక్త్రుఁడు తేనెలఁ ద్రావుటల్ మహీ
జనికరపత్త్రపుష్పతతి ♦ చాల వినాశము నొందుటల్ గనుం
గొని యులవానరోత్తములఁ ♦ గోపము నొంది యుదల్చె బిట్టుగన్. ౧౯

క. వనపాలకుండు వృద్ధుఁడు, వనచరపతి దధిముఖుండు ♦ వారలు మత్తుం
గొని తన్నుఁ దిరస్కరణము, నొనరించుచునుండ విక్ర♦మోద్ధతుఁ డగుచున్.

క. వనమును వారలు పాడుగ, నొనరింపకయుండఁ గావ♦ నుద్ధతిఁ బూనెన్
వనచరులఁ దిట్టఁ గొందఱ, దనకరతలములను గొట్టె ♦ దారుణరీతిన్. ౨౦

తే. కొందఱుండెడుకడ కేగి ♦ క్రూరమతిని
గలహమొనరించెఁ గొందఱఁ ♦ గాంచి సాధు
వాక్కులను బల్కి వారించె; ♦ వాఁడు తమ్ము
నిట్లు బలవంతముగ వల ♦ దీవని యని. ౨౧ 2443

క. వారించుచుండ భీతిని, వారలు విడనాడి వేగ ♦ వరుసఁగ నొకచోఁ
జేరి యొకింతయు సంశయ,వారితచిత్తులును గాక ♦ వాక్కుల నతనిన్. ౨౨

తే. ధిక్కరించుటయేగాక ♦ యిక్కరణిని
దా నొనర్చుట తప్పని ♦ తలఁప కతనిఁ
బట్టి యీడ్చిరి; మత్తిల్లి ♦ యిట్టు లతనిఁ
గోళ్లఁజీఱియుఁ బండ్లచేఁ ♦ గొఱికియుఁ దగ. ౨౩ 2445

క. కరతలములఁ గాళ్లను భీ,కరబలములఁ దన్నుచున్ ని♦కామము వనిలోఁ
బరఁగెడువస్తువుల నొన,గ్చిరి పాడుగ స్వేచ్ఛఁ బూని♦జెలఁగుచు నంతన్.

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

దధిముఖుఁడు వానరబాధితుఁడై సుగ్రీవునికడకుఁ బోవుట.

చ. వనచరపుంగవుండయిన♦వాయుతనూజుఁడు వానరాళిఁ దా
గని యిటుపల్కె సుంతయును ♦ గ్రమ్మఱ కాద్యతిఁ దేనెఁ గ్రోలుఁ డే
వనచరుఁడైన మిమ్ము మధు♦పానము చేయఁగనీయఁడేని నేఁ
బనివడి వానినడ్డెదను; ♦ వారక నెమ్మది నంచరింపుఁడీ. ౧౪ 2447

చ. *హరిపతియైనయంగదుఁడు ♦ నవ్వులుకుల్ విని సుప్రసన్నుఁడై
హరిగణమెల్లఁ దేనె మన♦సారఁగఁ గ్రోలెదుఁగాక రాఘవుం

---

* ఆకార్య మపి కర్తవ్యం కి ముంగ ప్రవ ర్తిద్భ్యశమ్-అనిమా.

డరయఁగ బంపినట్టిపని ♦ నంతయు బావని చక్కఁజేసె నీ
వారివరుప ల్కకృత్యతమ♦మైన నొనర్పఁగ నోని దేమిఁక౯. ౩౪ 2448

క. అంగదవక్త్రచ్యుతవా,క్యం గర మర్థివిని చాల♦కుతుకంబున న
య్యంగదుని బాగుబాగని, పొంగుచుఁ గొనియాడిరాక♦పుల్ మొత్తముగా౯.

చ. వనచరవర్యు లిట్టు లల♦వాలితనూభవు గారవించి ప్రో
దిని జవమొప్పునట్లు చను♦దెంచి మహీజముఁ గూల్చురీతి నా
వనమును బాడుచేయుటకుఁ ♦ బైఁబడి; రీగతి నంగదుండు నా
జ్ఞనిడుట వీర్యయుక్తులయి ♦ సాహసముం గనియుంట నింకను౯. ౬౪ 2450

క. అనిలజమూలంబున సీ,తను జూచుట వినుట వారు ♦ తగఁ బాటవముం
గని వనముఁ జొచ్చి పాలకు,లను బలమునఁ ద్రోసి యటఁ గ♦లమధువునెల్ల౯.

ఆ. తనివిదీఱఁ ద్రావి ♦ యనుపమరసముల, నలరుఫలములఁ దిని; ♦ రంతవారు
వనముఁ గావ నటకు ♦ వచ్చినవనపాల, [1]కులను గొట్టి రట్టె ♦ పలుతెఱఁగుల.

సీ. అందఱొక్కటఁజేరి ♦ యాఢకమాత్రంబు తేనెఁగల్గినయట్టి♦తెట్టియలను
గరముల బంధించి ♦ కడుపారఁ ద్రావిరి త్రాగిన తెట్టెల ♦ ధరణిఁబడఁగఁ
గొట్టుచునుండిరి ♦ కొందఱు; మధుపింగళాకృతిచ్ఛాయల ♦ నలరుకపులు
కొందఱు తేనెలఁ ♦ గొదువలేకుండఁగఁ ద్రాగి తెట్టెల నట్టె ♦ రేఁగిపాఱ

తే. [2]వైచి రొకకొంద ఱవ్వానిఁ ♦ బట్టుకొనుచు
మత్తులయి యొండొరులమీఱి ♦ మమత వీడి
కొట్టుకొనుచుండి; రంతటఁ ♦ గొందఱు తరు
శాఖలం బట్టుకొని క్రింది♦స్థలములందు. ౧౦౪ 2453

క. తేనెలఁ గ్రోలినమత్తున, నానెలవులయందె యుండి ♦ యామత్తు మఱిం
తైన౯ సోలుచు నాకుల, నానేలం బఱచుకొనుచు ♦ నట్టె సుఖముగ౯. ౧౧

తే. తెలివితప్పి పరుండిరి; ♦ తేనెదైన, మత్తున౯ వెఱ్ఱియెంతయు ♦ నెత్తినట్లు
సంతసంబున నితరుల ♦ నెంతొ బలిమిఁ, బడఁగఁ ద్రోసిరి కొందఱు♦నడువలేక.

క. కడఁబదములు తొట్రిలఁగాఁ, బడుచుండిరి; మధుమదమున ♦ వానరు లట్లే
బెడిదపుసింహారవంబు ల,పుడు గావించి రొకచోటఁ ♦ బొంగుచుఁ బెలుచ౯.

తే. పక్షు లట్లుగఁ గూయుచుఁ ♦ బరుగులిడుచు
నుండి రొకకొంద ఱవనిఁ బ♦రుండి నిద్రఁ
బొంది; రొకకొంద [3]ఱెట్లుచె♦ప్పుకొనఁ దగని
కార్యమును జేసి యట నవ్వఁ♦గాఁ దొడఁగిరి. ౧౩౪ 2457

---

1 తాడయంతిస్మ శతశః-అనిమా. 2 మధూచ్ఛిష్టేన కేచి చ్చ జఘ్ను రన్యోన్య ముత్కటాః-అనిమా. ఉత్కటాః=మత్తాః-అనివ్యాఖ్య. 3 కేచి త్కుర్వంతి చేతకత్-అనిమా. అన్యే అవాచ్యం కించిత్ గ్రామ్యం కర్మ కృత్వా హసంతి-అనివ్యాఖ్య.

క. వనచరు లొకకొందఱు చెప్పను సాధ్యముగానిపనిని ♦ బరులవలెనె తా
కొనరించిరి మఱికొందఱు, పనియట్టిది చేసి స్వీయ♦బంధుల కెల్లన్. ౧౩ 2158

ఆ. చెప్పుకొనిరి దానిఁ ♦ జేయనెంచిరి కొంద;, ఱావనమున దధిము♦ఖాఖ్యుఁడనువు
చేయుచుండుకపులు ♦ చిత్రబలంబులఁ, దనరునాకపు లిటు ♦ తమ్ము నొంప. ౧౪

క. భరియింపలేనిబాధలఁ, బరుగెత్తిరి దశదిశలకుఁ ♦ బాలకు లటవీ
చరజానుఘాతముల భీ,కరబాధల నందిరంతఁ ♦ గపులు జవమునన్. ౧౫

క. [1]వారలకెల్ల నపాన,ద్వారంబులఁ జూపఁ గుత్సి♦తంబగుపనికిన్
వారలు కలంగి వగఁగొని, చేరువఁ దగుదధిముఖునిని ♦ జేరి యని రిటుల్.

క. హనుమద్దత్తవరంబున, వనచరు లీమధువనంబు ♦ బలవంతముగాఁ
బనిపూని పాడొనర్చిరి, వినుమా మోకాళ్లఁబట్టి ♦ వే యెత్తి కడున్. ౧౭

ఆ. పలుకలేము వార♦పానమార్గంబులఁ, గనఁబఱచిరి నాఁగఁ ♦ గనలి యవ్వ
నంబుఁ గాచుకీశ♦నాథుఁడు దధిముఖుఁ, డావనంబు చెడుట ♦ కాత్మఁ గుంది.

క. హరిగణము నూఱడించుచు, బరవసమునఁ బల్కె రందు ♦ వనపాలకులా
ర! రయంబునఁ జనిమధు వా,తురమునఁ గ్రోలుచును బలము♦తోఁ దగువీరిన్.

క. మనమెల్ల నివారింతము, చనుదెంచనిపల్కు; వినుచు ♦ సరగున వీరుల్
వనచరులు వారు దధివ,క్త్రునితోఁ గూడుకొని యమ్మ♦ధువనముఁ గావన్. ౨౦

క. చనిరంత దధిముఖుండును, ఘనతరువును బలముమీఱఁ♦గాఁ గైకొని యా
వనచరులనడుమ వేగం,బునఁ బరుగిడె నతనివెంటఁ ♦ బోయి రలకపుల్. ౨౧

క. ఆతనిసేవకకీశ, వ్రాతము కోపమున శిలలఁ ♦ బర్వతతరుసం
ఘాతములఁ బట్టుకొని యెం,దాతతకపు లుండి రచటి ♦ కరిగి రతిగతిన్. ౨౨

సీ. వీరులాకింకరుల్ ♦ విభునాజ్ఞ మది నిడుకొని సాలతాళముల్ ♦ ఘనశిలలును
దమకాయుధంబులై ♦ యమరంగ వేగంబ పరుగెత్తి భూజాళి♦పైని గ్రింద
నున్నట్టికోఁతుల ♦ నురుబలదర్పితులను మాఱుకొని రొక్క♦టను గడంగి
యంత మరుత్సూనుఁ ♦ డాదియౌ ప్లవగేంద్రు లతికోపమున వచ్చు♦నట్టి దధిము

తే. ఖునిని వనపాలకులను మా♦ర్కొనఁగవచ్చు
వారలను గాంచి వేగంబ ♦ తారు మాఱు
కొనిరి; ఘనభుజుఁడై బల♦మునఁ జెలంగి
యందమునఁ బొల్చి దధిముఖుఁ ♦ డంత వేగ. ౨౩ 2168

చ. కరమున వృక్షముంగొనుచు ♦ గాఢపరాక్రమ మొప్ప రాఁగ ని
ర్జరవరపౌత్రుఁ డంగదుఁడు ♦ సత్వర మాతనిఁ గోప మొప్పఁగాఁ

---

1 దేవమార్గం ప్రదర్శితాః-అనిమూ. దేవమార్గం అపానద్వారం దేవశబ్దోఽత్ర. వాయు
వాచీ-అనివ్యాఖ్యా.

గరములఁ గొట్టె; మద్యము ని♦కామముఁ గ్రోలుటఁ [1]బూజ్యుఁ డీతఁడం
చరయుఁగ నేరఁ డయ్యె జవ♦మారఁగఁ జుల్కఁగ నావనాధిపుల్. ౨౭ 2469

తే. ధరణిఁ బడఁ ద్రోసి పిట్టంబు♦కరణి నలిపి
విడిచె; నావీరుఁ డంతటఁ ♦ దొడలు కరము
లల్లె మూఁపులు నలఁగ వి♦హ్వలత నొంది
రక్తసిక్తాంగుఁడై ముహు♦ర్తంబు సోలి. ౨౮ 2470

చ. వనచరనాథుమాతులుఁడు ♦ భాసురతేజుఁడు నైనయాతఁడం
త నిజబలంబు తోఁప నతి♦దారుణరూపముతోడ లేచి భీ
తిని గలిగించుకోపమునఁ ♦ దెప్పున మద్యవిమోహితాత్ములన్
[2]వనచరులన్ స్వదండమున ♦ బాగుగ నిల్పె ననూనశక్తిచేన్. ౨౯ 2471

క. [3]వనచరపతిదధిముఖుఁ డా,వనచరతతి నెట్లొ వేగ ♦ వదలి రహస్యం
బునకుం దగినస్థలంబున,కు నరిగి యిట్లనియె సేవ♦కులతో నార్తిన్. ౩౦ 2472

క. మన మెల్ల [4]భూరికంఠం,బునఁ దగుసుగ్రీవుకడకుఁ ♦ బోదము వీరిం
దె నిలిచియుందురుగా క,వ్వనచరపతి రామునొద్ద ♦ వదలక యుండున్. ౩౧

క. మన మాతనిచెంతకు వే, చని యీతెప్పెల్లఁ బ్లవగ♦సత్తముఁ డగునీ
తనయునిదే యని తెల్పుడ, మనయ సమర్షి యతఁడొట ♦ నప్పులుకులకున్.

క. వనచరుల నెల్లఁ జంపిం,చును నీమధువనము మిగుల ♦ సుగ్రీవునకున్
మనసున కింపైనదియున్, [5]జనకపితామహులనుండి ♦ సంభవ మగుచున్.

క. సురసంతానంబునకున్, దురాసదము నొచు నుంటఁ ♦ దొరపుఁ బ్రియముం
బరిపరిఁ గల్గించును; మధు,నిరతులు నల్పాయువులును ♦ నిర్దయులును నై.

ఆ. ఇందు నున్నవీరి♦కెల్లను వీరిమి,త్రులకు మరణశిక్ష ♦ గలుగఁ జేయు;
దుష్టచిత్తములను ♦ దోఁచువీరలు నృపు,నాజ్ఞ ధిక్కరించి ♦ రండు చేత. ౩౪

సీ. వధ్యులేయగుదురు, ♦ వనభంగమున కోర్వఁజాలనిమనరోష♦మోలి సఫల
మేయగు; ననిపల్కి ♦ యాయపారబలుండు దధిముఖుఁ డాకపి♦తతులఁ గూడి
యభ్రమ్మునకు దాఁటి ♦ యతిజవమునఁ బోయె; నొకనిమేషములోన♦నుగ్రరశ్మి
తనయుఁ డుండెడుచోటి♦కిని జేరె; మతిమంతుఁ డైనసుగ్రీవుని ♦ నామహాత్ము

తే. రామచంద్రుని లక్ష్మణు ♦ రమణఁ గాంచి
సమముగా నున్నభూమిపై ♦ సరభసమున
వ్రాలె నాకాశమునుండి; ♦ వనముఁ గాచు
వారలకు నీశుఁడై మహా♦వీరుఁ డగుచు. ౩౬ 2478

---

1 ఆర్యకం ప్రాహర త్తత్ర-అనిమూ. ఆర్యకః సుగ్రీవమాతులత్వా త్పూజ్యః-అనివ్యా.
2 వానరాన్ వారయామాస స్వదండేన-అనిమూలము. 3 ఉవా చైకాంత మాశ్రిత్య-అనిమూలము.
4 సుగ్రీవో విపులగ్రీవః-అనిమూ. 5 పితృపైతామహం దివ్యమ్-అనిమూ.

క. చెలువారుదధిముఖుఁడు భృత్యులతో దీనాస్యుఁడగుచు ♦ నొక్కుమొగిని శే
తుల శిరమునఁ గీలించుచుఁ, దలఁ బతి[1]శుభ చరణములను ♦ దాఁక నతులిడెన్.

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

{ దధిముఖుఁడు వనభంగముచెప్పఁ గా సుగ్రీవుఁ డతని నాశ్వాసించి వారలఁ దోడ్కొనిరమ్మని పంపుట. }

క. శిరసున మాతులుఁడయ్యెన్, ధరణీశుం డనుచు మ్రొక్క ♦ దధిముఖుఁ గని భా
స్కరతనయుఁ డట్టి మనమునఁ, బరమార్తిం బొంది యిట్లు ♦ పలికె నతనితోన్.

క. [2]మామా లెమ్మాలెమ్మా, యీమెయి నాచరణయుగళి ♦ నీవు పడుట యే
లా! మాటయిత్తు నభయం,బోమహితా! చెప్పవలయు ♦ నొగి నీవార్తన్. ౧

క. అనుచు మహాత్ముం డారవి, తనయుం డభయంబొసంగి ♦ తా నూరార్పం
గ నవలఁ బ్రాజ్ఞుఁడు దధిముఖుఁ, డనియెను వడి లేచి; వాన ♦ రాధిప! వినుమా.

క. నీతండ్రి ఋక్షరజనుఁడు, భ్రాతయు వీరుండునైన ♦ వాలియు నీవున్
జేతమున నొప్పి పూర్వము, దేతఱినే మధువనమ్ము ♦ నెవరికినైనన్. ౩,౪ 2483

ఆ. స్వేచ్ఛ ననుభవింప ♦ నిది విడువనిదియొ, వనమునట్లు పొంపు ♦ తనరునదియు
నిపుడు కపులచేత ♦ నెల్లవిధంబుల, ననుభవింపఁబడియె ♦ నాలకింపు. ౮ 2484

చ. వనమును గాచుచున్నమన ♦ వానరులిచ్చటనున్నవీరు వే
చని బెదరించినన్ గొనక ♦ సంతసమొప్పఁగఁ దేనెఁ గ్రావి య
త్యనుపమమంజుదివ్యసుఫ ♦ లాళిని దించును బొల్చువార; లా
వనచరులొక్కకొందఱును ♦ బౌరుష మూని చెలంగువేడుకన్. ౯ 2485

తే. త్రాగ మిగిలిన తేనెను ♦ దాని పెఱల
ధ్వంసమును జేయుచున్నారు ♦ తగ వనపరి
పాలకులు పోయి వలదని ♦ పలుక వీరిఁ
గనుబొమలుచూపి నవ్వేద ♦ రనయులగుచు. ౬ 2486

సీ. ఈవనపాలకు ♦ లేగి సంరంభించి యిటనుండి పొండని ♦ యెంతయొత్తి
పలికిన నంగదా ♦ దులు క్రుద్ధులై వీరి బెదరించి రెన్నిరో ♦ విధములుగను
వానరర్షభ ! వీర! ♦ వానరులావేళ్లఁ గోపసంరక్తనే ♦ త్రులయి వీరిఁ
దఱుమఁగొట్టిరి; కర ♦ తలములఁ గొందఱఁ దన్నిరి, మఱియుఁగొం ♦ దఱనుజానా

తే. వులను బొడిచిరి కొందఱ ♦ కెలమిఁ బృష్ఠ
భాగమును జూపి; రిట్లు నో ♦ ప్రభువరేణ్య

1 సుగ్రీవస్య శుభౌ మూర్ధ్నా చరణౌ-అని మూ. 2 ఉత్తిష్ఠోత్తిష్ఠ-అని మూ.

నీవు వెలయఁగ వీరుల♦సేవకులను
దానవకాంక్షల శిరములఁ ♦ దాల్చువారి. ౯౪ 2487

క. బలములు మెఱయఁగఁ దన్నిరి;, యలరారెడు మధువనంబు♦నందలివిలస
త్ఫలముఖములఁ దిని త్రాగుచు, నెలమిం గనుచున్నవార ♦ లెల్లవనచరుల్. ౧౦

చ. అనియిటు విన్నవించుసమ♦యంబున శాత్రవవీరహంతయై
తనరుచుఁ బ్రాజ్ఞుఁడై సుగుణ♦ధాముఁడునై తగులక్ష్మణుండు కీ
శనృపతితోడ నాతనివి♦చారము నెంచి వచించె నిట్టు; లీ
వనపరిపాలకుం డితఁడు ♦ వచ్చినకారణ మేమొ యుత్తటిన్. ౧౦౪ 2489

క. దేనినిగుఱించి దుఃఖం, బూనినమదిఁ బల్కునిట్లు; ♦ పొందుగఁ జెవుమా
దీనినటంచు మహాత్ముం, డౌనరపతితమ్ముఁ డిట్టు♦లడిగిన నంతన్. ౧౧౪ 2490

తే. వాగ్విశారదుఁ డైనయా♦వనచరపతి, పలికె నాలక్ష్మణున కిట్టు ♦ లెలమిమీఱ;
వీరుఁ డీదధివక్త్రుఁ డు♦ర్వీశ యమాశ, వెదకి వచ్చినయట్టి యం♦గదముఖులొగి.

క. నామధువనమునఁ దగుమధు, వేమాత్రము గొంకులేక♦యే త్రావి రటం
చీమాన్యుఁడు చెప్పెడు; నిపు,డామారుతిమొదలుగాఁగ ♦ నలకపివీరుల్. ౧౩

క. చనుదెంచుచునే యామధు,వనముం గని చొచ్చి మధువు ♦ వరఫలములఁ దృ
ప్తినిమీఱఁ ద్రాగి తిని రఁట, వనచరు లట కేగినపని ♦ వమ్మయియున్నన్.

క. తొలుతనె యిట్టియకార్యము, గలఁగక యొనరింప; రల్ల♦కపివీరులు నా
సులలితవనమును జొచ్చి య,మలఫలముఖములను దినిన♦మాట వినుట చేన్.

క. వారలు కార్యము సఫలము,గా రహి నొనరించి రనుట ♦ కడు స్పష్టమె యా
ధారణితనయను దమిఁగని,నా రిది నిశ్చయము; పవన♦నందనుఁ డొకఁడే.

క. *జనకజను జూచి యుండును, ననిలకుమారుండు తక్క ♦ నన్యులు కార్యం
బును దీనిఁ జేయఁజాలరు;, పని సాధించెడుసుశక్తి♦భవ్యధిషణయున్. ౧౬౪

తే. పౌరుషోత్సాహవిద్యలు ♦ ప్లవగవర్యుఁ
డైనపావనియందుండు; ♦ ననిశమెట్టి
కార్యమున జాంబవంతుఁ డ♦ఖండబలము
గలుగునంగదుఁడును నాయ♦కులుగ నున్న. ౧౯ 2497

క. హనుమయుఁ బరిపాలకుఁడై, తనరునొ యాకార్యమెల్లఁ ♦ దప్పక ఫలియిం
చునుగాని యన్యథాగతిఁ, జన; దంగదముఖ్యకీశ♦సత్తము లెల్లన్. ౨౦ 2498

క. చనుదెంచి వనమునంతయు, మనసునకుం దోఁచినట్టి♦మాడ్కి హతముచే
సినవారఁట వీరందఱు, చని గుంపుగ వల దటన్న ♦ జానుతలములన్. ౨౦౪

ఉ. వారలు వీరిఁ దన్ని రఁట ♦ వానరతల్లజుఁ డీతఁ డింపు చే
కూరఁగ మాటలాడఁగల♦కోవిదుఁ డద్భుతశౌర్యసాహసో

* కార్యసిద్ధిర్మతిశ్చైవ తస్మిన్ వానరపుంగవే-అనిమూ.

దారుఁడు సుప్రసిద్ధుఁడయి ♦ ధారణిపై దధివక్త్రుఁ డన్న యా
పేరున నొప్పు నాపయిని ♦ బ్రీతిని వచ్చెను దీనిఁ జెప్పఁగన్. ౨౧ 2500

క. ఘనబాహూ! సౌమిత్రీ, జనకజఁ గనియుందు రివి ♦ షయమును జక్కం
గను దలపోయుము నీవును, గనుకనె చనుదెంచి వారు ♦ క్రమ్రవనంబున్.

తే. చొచ్చి యందలిమధువుల ♦ నిచ్చవచ్చి
నట్లు త్రాగుచునున్నవా ♦ రలవనచరు
లతులబుద్ధిపరాక్రము ♦ లౌట సీతఁ
జూడకయె వచ్చియుండిన ♦ చో నిటువలె. ౨౩ 2502

క. పరమేష్ఠి నాదుతండ్రికి, వరముగ దయచేసియున్న ♦ భవ్యవనము నో
పురుషవరేణ్యా! వారలు, చొరఁబడుదురె ధైర్య మూని ♦ చోద్యముగాదే.

సీ. అంత ధర్మాత్ముఁడై ♦ నట్టిలక్ష్మణుఁడును రాముండు సుగ్రీవు ♦ మోమునుండి
కర్ణసుఖంబును ♦ గలిగించునమ్మాట వెడలఁగా విని యప్లు ♦ విపులహర్ష
మొందిరి బలముల ♦ నొప్పునావీరులు; తర్వాతఁ జారుకం ♦ ధరుఁడు ప్లవగ
పతియును దధిముఖు ♦ పలుకుల నాలించి సంతుష్టుఁడై తదా ♦ స్యంబుఁ గాంచి

తే. పలికె నిట్లని; వీరు లా ♦ ప్లవగవరులు
కార్యసిద్ధిని గనినారు ♦ గాన మధువుఁ
ద్రాగినందుల కేను సంతసమునంది
తిని మఱియు నేనుజెప్పిన ♦ పనిని బూన్కి. ౨౬ 2504

క. ఒనరించి వచ్చియుందురు, గనుకం దచ్చేష్టలను ని ♦ కామము క్షమియిం
పనుదగు క్షమించినాఁడను;, వినుమా మృగరాజదర్ప ♦ విలసితభుజులన్.

క. కృతకృత్యుల హనుమన్ముఖ, వితతమహాబలులఁ బ్లవగ ♦ వీరులఁ గనువిం
దు తగం గూల్చెడువారల, నతివేగము చూడఁ దత్ప్రి ♦ యత్నము వినఁగన్.

క. నేనును రాఘవుఁడు సుమిత్రా నందనుఁ డిపుడు కోరి ♦ తమి నున్నామో
వానరవర్యా! యనియిటు, వానరపతి కార్యసిద్ధి ♦ వఱలె ననుమదిన్. ౨౮

క. కనుదోయయు వికసిల్లన్, దనువెల్లం బులకరింపఁ ♦ దనవలె హర్షం
బును గాంచు రామలక్ష్మణు, లను గని కరగతము యయ్యె ♦ లలి సీతయన్.

క. అనిపలికి దేహమంతయు, ఘనపులకాంకురయుతంబు ♦ గాఁగా మిఱిమి
ఱినయానందము నొందెను, జనకజ గనఁబడియె నన్న ♦ సంతోషమునన్. ౩౯

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

అంగదాదులు కిష్కింధకు వచ్చుట, హనుమకాంచితివి సీత నని రామునితోఁ జెప్పుట.

మ. అని సుగ్రీవుఁడు పల్కఁగా దధిముఖుం ♦ డత్యంతమున్ ప్రీతి రా
మునకున్ లక్ష్మణమార్యపుత్రులకు సం ♦ మ్మోదంబు కల్గించ నం

దనముల్ చేసెను; శూరులౌకవుల నం♦తంగూడి యాకాశసీ
నునుబొందెర్ ; దధివక్త్రుఁ డెంతయు వడిర్ ♦ మైకొన్నహార్షంబునర్. ౨ 2510
క. ముని చనుదెంచినయట్లే, చని యభ్రపథంబునుండి ♦ త్ర్యాస్థలి వ్రాలెర్
వనముం జొచ్చె ననంతర,మున మధువనమునను గీశ♦ముఖ్యులు తమితోర్. 3
తే. [1]మధువు నుదకంబునుర్ మూత్ర♦మార్గమునను
విడిచి మత్తును విడి లేచి ♦ కడుఁ జెలంగు
ప్లవగయూధవులను గాంచె; ♦ భక్తి నతఁడు
వారికడ కేగి యంజలిఁ♦బట్టి నిలిచి. ౪ 2512
క. వనచరపతి నాయంగదుఁ, గని తమి మధురోక్తు లలరఁ♦గా నిట్లనియెర్;
విను సౌమ్యా! వీరలు మి,మ్మును వారించి రని కోప♦ముం బూనకుఁడీ. ౫
క. తెలియమిచేతను గోపము,వలనర్ వీరెల్ల మిమ్ము ♦ వారించిరిగా;
బలవంతా! యువరాజవు, తలఁపక యీవనమునకును ♦ ధరణిపుఁడవె నూ. ౬
తే. తెలియ కొనరించినట్టితె♦ప్పుల క్షమింప
వలయు; ననఘా! వడిర్ నేను ♦ నలఘుగతిని
బోయి నీపినతండ్రితో ♦ మీయనుంగు
వానరులు వచ్చినా రను♦వార్తఁ దెలుప. ౭ 2515
చ. వనచరవర్యులం గలిసి♦వచ్చితి వీవని తెల్పి సమ్మదం
బునుగనె నీవు వీరలును ♦ బూనిక నీవనమెల్లఁ బాడుచే
సిన బెడిదంపువార్తవిని ♦ చిత్తము నం దిసుమంతకోపముం
గనఁడు; భవత్పితృవ్యుఁడగు♦కంజహితాత్మజుఁ డట్లుహృష్టుఁడై. ౮ 2516
తే. వారి నందఱ జవమునఁ ♦ బంపు మిచటి
కనుచు నాకాజ్ఞ యిడె; నని ♦ యాదధిముఖుఁ
డతిమధురవాక్కులం బల్క ♦ నాలకించి
వాగ్విశారదుఁడైన యా♦వాలిసుతుఁడు. ౧౦ 2517
క. వనచరులం గని యిట్లని,యెను గీశవరేణ్యులార! ♦ యెల్లరిపుల శ
క్తిని జెండెడుమీరలు వినుఁ, డనుపముఁడగురామభద్రుఁ ♦ డందఱ మిటకుర్.
ఆ. వచ్చియున్నవార్త ♦ వనచరపతియైన, యితనివలనవినియె ♦ నిప్పు డనుచు
శంక నొందువాఁడ;♦నింకఁ గార్యమును సా,ధించినట్టిమనము ♦ తెగువఁబూని.
క. నిలువఁగరాదిటఁ బ్లవగం,బులు మధువును స్వేచ్ఛఁ ద్రావి ♦ పొదలిరి కష్టం
బులఁ బాసి యిచటఁజేయఁగ, వలసినపనియేమి లేదు ♦ త్వరపడి యింకర్.
క. [2]పినతండ్రియైనసుగ్రీ,వునికడకుం బోవవలయుఁ; ♦ బొందుగ మీరె
ల్లను గూడి యెట్లుచెప్పిన, విని యట్టులెచేయువాఁడ ♦ విశ్వాసమునర్. ౧౩

1 పిబదా మత్తితార్ సర్వార్ మేహమానార్ మధూదకమ్-అనిమూ. మేహాయతః మూత్రయత ఇత్యర్థః-అనివ్యాఖ్య. 2 సుగ్రీవో యత్ర మే గురుః-అనిమూ.

తే. చేయఁదగుకార్యమున నెందు ♦ మీయనుమతిఁ
జేయువాఁడనె కాని నే ♦ నేయెడలను
గనినచోఁ బరతంత్రుఁడఁ ♦ గాదె; తలఁప
నేను నిజముగ యువరాజ♦వైన నీవు. ౧౪॥ 2522

సీ. మిమ్ము నాజ్ఞాపింప ♦ మీకెల్ల హితమును వచియింపఁదగినట్టి♦వాఁడఁ గాను
గార్యమ్ము సాధించి ♦ కడు నుపకర్తలై తగుమిమ్ముఁ బరతంత్రు♦లుగ నొనర్చి
టరయ నయుక్తమా♦నాదరించినయట్లుగాదు; నావిని ప్లవ♦గవరు లెల్ల
[1]నవ్యయంబగునట్టు ♦ లాడినయతనితో సమ్మదమందుచుఁ ♦ జారుతరము

తే. గా వచించితి రేరీతిఁ ♦ గపివరేణ్య
ప్రభువయినవాఁడెవం డిటు;♦పలుకు నంద
ఱొదవు నధికారమత్తత ♦ నొంది మేమె
యధికుల మటంచుఁదలఁతు ర♦హంకృతిఁగని. ౧౫ 2525

క. వనచరనాథా! యీరీతిని జెప్పుట నీకెతగును ♦ దెల్ల మొకని కె
వ్వనికిని దగ దీవినయమె, ఘనతరమంగళము నీకుఁ ♦ గల్గుఁ గటంచున్. ౧౬॥

ఆ. దానికీవు మిగులఁ ♦ దగుదు వటంచని,యును వచింపుచున్న♦దనఘ! మేము
వనచరేశ్వరుఁడయిన♦భాస్కరతనయుని, కడకుఁబోవుటకు ని♦కాము మెలమి.

క. అవసరముఁ గోరియున్నా,ము; వనచరేశ్వా! త్వదాజ్ఞ ♦ మొదటఁగనక యే
ప్లవగునకుఁగాని యొకపద, మవలం బెట్టంగ నలవి♦యగునే తలఁపన్. ౧౯॥

క. హరివర! యిదిసత్యంబని, పరమాదృతిఁ జెప్పఁగలము; ♦ ప్లవగేశ్వర! యం
చురుముదమునఁబల్కఁగవిని, పురుహూతునిపౌత్రుఁడనియెఁ♦బొంగెడువేడ్కన్.

క. మంచిదికానిం డింక న,మంచితగతిఁ బోదమనియె ♦ నంతటఁ గపిరా
ట్సంచయములు బలముల మెఱ,యించుచు నాకాశమునకు ♦ నెగిరిరి వడిగన్.

క. యువరాజగునంగదుఁ డ,ట్టె వియత్పథమునకు దాఁట ♦ నెల్లకపివరుల్
జవములను నిరవకాశము,గ వియత్తలమును నొనర్చు♦కరణి నొకటిగన్.

క. వరయంత్రోత్క్షిప్తమహీ, ధరములవలె నతనివెంట ♦ దాఁటిరి; వేగ
స్ఫురణమునఁ బొల్చునాకపు, లరసి హతాత్తుగనె యెగసి ♦ యభ్రస్థలికిన్.

క. అనిలప్రేరితఘనములో, యనఁగాఁ బెనునాదమలర ♦ నార్చుచుఁ ద్వరఁగా
జనిరంత నంగదుండిటఁ, జనుదేరక మునుపె సూర్య♦జని క్రీతుండై. ౨౩॥

చ. [2]సరసిజలోచనుండగుచు ♦ సంతతశోకము నందియున్న భా
స్కరకులజాతమౌళిఁ గని ♦ సాధుగతిన్ వచియించె నిట్లు; భూ
వరమణి! యీఱడిల్లు మిఁక ♦ భద్రము నీకగుఁ గాక యాప్లవం
గరమణు లెల్ల సీతఁగని ♦ క్రమ్మఱివచ్చిరి నిశ్చయంబుగన్. ౨౪॥ 253[illegible]

1 శ్రుత్వా వచన మవ్యయమ్-అనిమూ. 2 ఉవాచ శోకోపహతం రామం కమలలోచనం-
అనిమూ.

క. జనకజఁ గనఁ గొందరయే, వనచరులును గడువుదాఁటి ♦ వచ్చెదువారే
మనయొద్దకు; మనమంపిన, పనియే ఫలియింపకున్నఁ ♦ బ్లవగతిలకుఁడై. ౨౯౪

క. ఘనబాహుండును యువరాజును నగు నంగదుఁడు నన్నుఁ ♦ జూడఁగ తాఁ జా
లునె; యొక్కవేళఁ గోఁతులు, పనిఁదీర్పక వచ్చి వనము ♦ భంజించినచోన్.

ఆ. అంగదుండు తాను ♦ నట్టి యకార్యంబుఁ
జేయఁబంచి నందు ♦ కే యనూన
మైన వంతనొంది ♦ యాస్యము వెలవెలఁ
బాఱఁ గలఁత మిగులఁ ♦ బడుచునుండు. ౨౬ 2535

సీ. కపివర్యుఁడై నయుం ♦ గదుఁడు కార్యముసిద్ధిఁ గనుటచేఁ బ్రమదంబుఁ ♦ గనఁడయేని
దండ్రి తాతలనుండి ♦ ధనముగావచ్చి మాపూర్వులచేఁ జాలఁ ♦ బూన్కి మీఱ
రక్షింపఁబడెడు నా ♦ రామంబు ధ్వంసము గావింపఁ డెట్టెట్టి ♦ కారణముల;
సువ్రతా! భూపుత్రి ♦ శుభములు తెలిసెను నినుఁగన్నకౌసల్య ♦ యనుపమాన

తే. సుప్రజయె యగు; నీవింక ♦ శోక ముడిగి
యాఱడిల్లుము సంశయ ♦ మొక్కయింత
యైన లేదు మహీసుత ♦ యగపడియెను
హనుమయే చూచియుండుఁ, గాఁ ♦ డన్యుఁడొకఁడు. ౨౭ 2536

క. మతిమంతా! రవియం దాత్రత తేజస్సుండునట్లు ♦ తగ మారుతియం
దతిమానుష మతిసిద్ధులు, సతతోత్సాహమును మిగుల ♦ శౌర్యము లుండున్.

క. కనుకనె హనుమంతుం డీ, పనినిన్ సాధింపఁజాలుఁ ♦ బరుఁ డెవ్వండీ
పనిఁ జేయఁజాలఁ డని మా, మనమున నెఱుఁగంగఁ దగును ♦ మహితవిచారా.

తే. జాంబవంతుఁడు మంత్రిగ ♦ సైన్యపతిగ
నంగదుఁడు రక్షకుఁడుగ నా ♦ యనిలతనయుఁ
డేపనికి నుందురో యది ♦ యిలఫలించుఁ
గాని వేఱుగతింబొంద ♦ దోనృపాల. ౩౦౪ 2539

క. అమితపరాక్రమ! నీదుమనమున నిఁకం జింత విడువు ♦ నా నంతహరి
ప్రముఖులు బలయుతులై నగరము చేరువఁ జేరి వేగ ♦ రంజిలు వేడ్కన్.

క. అనిలకుమారుఁడు సాధించిన కార్యముచేత ముదముఁ ♦ జెందినవారౌ
టను గార్యసిద్ధి యెల్లరకును జూపెడునట్లు మిగులఁ ♦ గూయిడుచుఁ దగన్.

క. చనుదేరఁ గిలకిలధ్వను, లనుపమగతిఁ ద్రిదశమార్గ ♦ మందుండి కడున్
వినవచ్చె వనచరేశున,కు నతం డాకపుల ధ్వనుల ♦ కున్ మోదమునన్. ౩౮

క. *మన ముప్పొంగఁగ వాలంబును నిడివిగఁ జూపె శిఖర ♦ మును దాఁకఁగఁ బెం
పున; నంతరామదర్శనమును జేయం గోరు కీశ ♦ ముఖ్యులు పెలుచన్. ౩౯

---

* ఆయతాంచితలాంగూలాః-అనిమూ

క. హనుమంతుని నంగదునిన్, మును నిడుకొని వచ్చిరి; హరి♦ముఖ్యులు శౌర్యం
బునఁదగు నంగదముఖ్యులు, తనువులఁబులకాంకురములు♦తద్దయుఁబొలయన్.

తే. సంతసంబున శ్రీరామ♦చంద్రునకును
వనచరేశునకును జెంత♦వ్రాలి; రంత
గురుభుజుం డగుపావని ♦ శిరముసోఁక
రామునకు మ్రొక్కి భక్తియు ♦ రంజిలంగ. ౩౮ 2545

క. *కనినాఁడ లంకలోపల, జనకాత్మజ నియత యగుచు ♦ క్షితి నేమాత్రం
బును గనక యున్నయది సు,మ్మని చెప్పెను; నిశ్చితార్థుఁ ♦ డౌరవినుతుఁడన్.

తే. లక్ష్మణుండును ముదమంది ♦ లలితదృష్టి
సంతసము నొందియున్నయా♦శ్వసనతనయుఁ
గాంచి; రరివిరహాంత రా♦ఘవుఁడు ప్రమద
మంది గారవమునఁ గాంచె ♦ ననిలతనయు. ౩౯ 2547

అఱువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

-- సీతావృత్తాంతమును జెప్పి హనుమంతుఁడు రామునకుఁ జూడామణి నొసంగుట --

సీ. అంతట నతిచిత్ర♦కాంతారమైతగు ప్రస్రవణాఖ్యభూ♦ధ్రమున కేగి
వనచరుల్ శిరసున♦వందనములు రామచంద్రునకున్ మహా♦సత్త్వుఁడైన
యాలక్ష్మణునకు సూ♦ర్యాత్మజునకు సల్పి యువరాజుముందఱ♦నుండి సీత
వృత్తాంతమును జెప్ప♦వేడుకఁబూనిరి; వారెల్ల సీత రా♦వణునియింటి

తే. యందుఁ జెఱఁబెట్టఁబడుటయు; ♦ నసురవనిత
లామె బెదరించుటయు, రాము♦నందె మనసు
రాగమును నిల్పియుంటయు ♦ రావణుఁ డిడె
నట్టిసమయంబుఁ దెల్పి రా♦యవనిపతికి. ౧ 2548

చ. జనకజ యేక్షితిం గనక ♦ చాలఁ దపించుచున్నదంచు వా
రన విని యిట్లుపల్కెఁ; బ్లవ♦గాధిపులార! మహీకుమారి యెం
దున వసియించె? నాయెడలఁ ♦ దోయరుహాక్షి యదెట్టిభంగిగా
మనసును నిల్పె? నీవిధము ♦ మానక నాకు నెఱుంగఁజెప్పుఁడీ. ౨ 2549

చ. అనిరఘునాయకుం డడుగ ♦ నాకపు లాతనిసన్నిధానమం
దనిలజు నామహావార్తలను ♦ వన్నెఁటిఁ జక్క నెఱింగియున్నవా
నిని వచియింపుమా యనుచు ♦ నెమ్మిమెయిన్ నియమించి; రంతఁ బా
వని కపులాజ్ఞ చేయుటయు ♦ భక్తిసుపూరితచిత్తుఁడై. ౩ 2550

* నియతా మక్షతాం దేవీం రాఘవాయ న్యవేదయత్-ఇతి.

చ. ధరణికుమారి నేదిశను ♦ దాఁ గని నాదెసవైపు మోమునుం
బరఁగఁగఁ జేసి శీర్షమును ♦ వాంచి మహీసుత కట్టెమ్రొక్కె యే
*తరుణమునందు నెవ్విధిని ♦ దాఁ బలుకందగునట్టిఫక్కినిన్
సరిగ నెఱుంగుఁగాన నట ♦ సాధ్విని గాంచినరీతి నిట్లనున్. ౭౫ 2551

చ. విను రఘురామ! నేనచట ♦ విస్తృతిచే శతయోజనంబుగాఁ
గనఁబడునుప్పసంద్రమును ♦ గ్రక్కున దాఁటి మహీకుమారికం
గనుఁగొనువాంఛఁ బోయితిని; ♦ గావున దక్షిణవార్ధి దక్షిణా
శను దురితాత్ముఁడౌదనుజ♦సత్తముఁ డేలెడిలంక యొప్పెడున్. ౭౬ 2552

సీ. అచ్చటిరావణు♦నంతఃపురంబున సాధ్వీమతల్లియా♦జనకతనయఁ
గనినాఁడ; నాతల్లి ♦ తనమనోరథ మెల్ల నీయందె నెలకొల్పి ♦ నీవలనిమ
హాశ జీవితముల ♦ నాత్మ నిల్పినయది; ప్రమదావనంబున ♦ రాక్షసవని
తలయంతరంబున ♦ నిలిచి వికృపలౌ వారలునుం బెక్కు ♦సారులు తను
తే. నట్టె బెదరించుచుండ ను♦న్నది మహాత్మ
కాంచితిని; దుఃఖమును బొందఁ♦గాఁ దగనిప
తివ్రతామణి యాదేవి ♦ దీనయగుచు
వగలఁ బొగులుచు నున్నది ♦ తగనిరీతి. ౧౨ 2553

క. దనుజేంద్రునంతిపురమున, దనుజాంగన లెల్లఁ గావఁ ♦ దాఁ జెఱఁబెట్టం
గనుబడి యొకవేణిగఁ గే,శనిచయము తగంగ మిగుల♦సత్త్వము దూలన్.

క. నిను నిరతము ధ్యానించుచు, ననవరతము ధరణియే శ♦యనముగఁ దుహినం
బునఁ బద్మినివలె నవయువ,తనుతం దగి కృశత నంది ♦ తగనివిధమునన్. ౧౩

తే. వగలఁ గుందుచుఁ దన్నురా♦వణుఁడు బలిమి
వశము చేసికొనం జూడ ♦ వానివాంఛ
వమ్ముగాఁజేసి మృతినొందఁ ♦ బరమనిశ్చ
యమ్ము నొనరించుకొనియున్న ♦ దమలచరిత. ౧౪ 2556

క. ఓకాకుత్స్థా! నీయం, దేకప్రమనంబుఁ జేర్చి ♦ యెప్పుడు ఘనమా
శోకమునఁ గుంది యుండ న,శోకవనంబునను గంటి ♦ క్షోణీతనయన్. ౧౫

సీ. ఇక్ష్వాకువంశంబు ♦ నేను గీర్తింపఁగాఁ దత్కులవిఖ్యాతిఁ ♦ దమిని వినుచుఁ
బురుషశార్దూల!న♦న్నొబ్బడఁగాంచి యాసాధ్వివిశ్వాసమునుబొంది♦వినియె; నంత
నామెతో మాట్లాడి ♦ యఖిలవృత్తాంతంబుఁ జెప్పితి నీకు మా♦క్షితిపుఁడైన
యట్టిసుగ్రీవున ♦ కైనసఖ్యము విని సంతసించెను; సదా♦చారనియతి
తే. నతము నీయందె దృఢభక్తి ♦ యతిశయిల్ల
నుగ్రతపము నొనర్చుచు ♦ నుండ నమ్మ

* ఉవాచ వాక్యం వాక్యజ్ఞః=అనియూ.

పాత్మురాలిని గాంచితి; ♦ నార్యవర్య
యామెయును జిత్రకూటాద్రి♦యందు మున్ను. ౧౮ 2558

క. నీయంతికమున జరగిన, వాయసవృత్తాంత మొకటి ♦ వరుసఁగఁ దెలిపెన్
నీయాత్మ నమ్ముటకుఁగా, నాయమ నాకిచ్చె గుఱుతు ♦ సద్గానిఁ బ్రభూ. ౧౯

చ. అనిమతిఁయున్ వచించె నిటు ♦ లాయనిలాత్మజుఁ డిట్లొనంగి యా
జనకజ యిట్లుపల్కె విను ♦ సర్వము నీవిటఁ జూచినట్టులో
యనిలతనూజ! రాఘవుని♦యాత్మకుఁ దెల్లముగాఁగఁ దెల్పుమా
దనుజుఁడు వచ్చినట్టిగతి ♦ దాపక యున్నది యున్నయట్లుగన్. ౨౦ 2560

క. ఇనజుఁడు వినుచుండఁగనే, వినిపింపఁగఁ బోవునుడుల ♦ విన్నపమొనరిం
చినపిదపఁ బ్రాణపదముగ, ననయము గాపాడినట్టి♦యాభరణంబున్. ౨౧

తే. ఇదిగొ చూడామణిని దీని ♦ నినకులపతి
కొసఁగు; శ్రీమంతమైనయీ♦యురుతరమణిఁ
జాల యత్నము మీఱ ర♦క్షణము నేను
జేసియున్నాను; గథవిను ♦ శ్రీరఘుపతి. ౨౨ 2562

క. మునుపాకతతి నాఫాలం,బునఁ దగుతిలకంబు మాసి♦పోయిన మోదం
బున నీవె మణిశిలను బొ,ట్టునుగా నొనరించి నెన్ను♦దులను బలుకుచున్. ౨౩

క. పరిహాసమునకుఁ జెక్కిలి, సురుచిరముగఁ బెట్టితి గద ♦ శుభగుణ! రామా
స్మరియింపుము దానిని; బా,పరహితచిత్తా! సముద్ర♦భవమగుదీనిన్. ౨౪

తే. పరమచూడామణిని నాకుఁ ♦ బంపినాఁడ
విట్టిపెనువగలందు ని ♦ న్నేను గాంచి
నట్టులే దీనిఁజూచి మ♦హామదంబుఁ
గాంచుడానను; దశరథ♦క్ష్మాపతిసుత. ౨౫ 2565

క. ఒకమాసము ప్రాణంబుల, నిఁకనే భరియింపఁగలను ♦ నీబాధలకున్
సకలాంగంబులు చెడఁగా, నొకనెలపై బ్రదికియుండ♦నోపం జావ్మా. ౨౬

క. అని నేఁ జెప్పినయట్లుగ, వినిపింపుము రాముని కని ♦ వెలఁది వచించెన్;
జనకజయుఁ జిక్కి ధర్మం,బును వదలక దనుజానంతి♦పురమున రామా. ౨౭

క. హరిణవలెన్ ఫుల్లాక్షులు, పరఁగఁగఁ జెఱఁ బెట్టఁ బడిన♦భావము తగఁగా
గురుభయమున నను గని యి,క్కరణిన్ వచియించె నట్లు♦కడఁగి తెలిపితిన్.

క. పరితిగ నైనను నీ,పారావారంబుగట్టు♦పనిఁ జూడుఁడు వే
శ్రీరామ! యనుచు ననిలకు,మారుఁడు రాఘవులు కొంత♦మది మాఱితిరే.

క. కని యాచూడారత్నం,బును సీత యొసంగినట్టి♦పొందగుగుఱుతుగా
గనఁబఱచి యిచ్చి సీతో,క్తినిచయ మెఱిఁగించె నామె♦తెలిపినరీతిన్. ౨౭౻

అఱువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౬౬ - వ సర్గము.

రాముఁడు చూడామణిం గాంచి సీతవృత్తాంత మంతయు వినఁగోరుట.

క. అంతట దశరథనందనుఁ, డెంతయు వేగమున నాతఁ♦డిచ్చినసీతా
కాంతయొసంగినరత్నము, వింతగఁ గని యెదను జేర్చి♦వివిధవిధములన్. ౧

క. అనుజునితోఁ బలవించెను;, నినకులరత్నంబు తనకు♦నిష్టంబగునా
జనకజమణివర్యంబును, గని వగలం గుంది యశ్రు♦కణపూర్ణాక్షుల్.౧౻ 2572

ఆ. వెలయుచుండ నిట్లు♦పలికె సుగ్రీవుతో;
దూడయందుఁ బ్రేమ♦తోఁ జెలంగు
నావు చేఁపునట్టు♦లీవరమణిఁ గని
నంతనే ద్రవించె♦నాత్మ మిగుల. ౩ 2573

క. ఈమణిరత్నము సీతకు, నామామ యొసంగెఁ బెండ్లి♦నాఁ డద్దానిన్
భూమిజమోమునఁ గట్టిరి, శ్రీమంతంబగుచు మిగులఁ♦జెలఁగెన్ బెడఁగై.

క. జలసంభూతం బియ్యది, పలువురు సజ్జనులు దీని♦బహువిధములఁ బూ
జలఁ దన్పిరి జన్నము నిమ్ముల జనకుఁడుచేయఁ ద్రిదశ♦ముఖ్యుఁడు ప్రీతిన్. ౫౻

క. కరుణించె బుద్ధినియతిం, బరికించి; మహాత్మ! సుగుణ♦భద్రా! సౌమ్యా
వరమణి దీనింజూడఁగఁ, గర మరుదుగ నాదుతండ్రిఁ♦గనినట్లాయెన్. ౬౻

క. *జనకుని సీతా జననిని, గనిన ట్లున్నయది; దివ్య♦కాంతులఁ దగునీ
ఘనమణి ప్రేయసి శీర్షం,బున నలరుచు నుండుఁ గానఁ♦బొందుగ దీనిన్.

తే. నేను జూడఁగ నాప్రియ♦తాన వచ్చి
నట్టు లున్నదటంచు నా♦యాత్మఁ దలఁచు
వాఁడ; నని పావనింజూచి♦పలికె సౌమ్య
దప్పిఁగొనువానిఁ దగినయు♦దకముచేత. ౭౻ 2578

---

* ఆద్యా స్త్వవగత స్సామ్య వైదేహస్య తథా విభోః-అనియా. ఇహ వైదేహగ్రహణం సీతాజనన్యా అ ప్యుపలక్షణమ్-అనివ్యాఖ్య.

సీ. ఆప్యాయతుం జేయు ♦ నట్లుగఁ దనవాక్య
జలములఁ దడుపుచు ♦ స్వాంత మలర
జనకజ యేమని ♦ సరసోక్తులను జెప్పె
మనియె; నంచాలత్మ♦జునిఁ గనుఁగొని
జానకిం జూడక ♦ జలములఁబుట్టిన
చూడామణిని దీనిఁ ♦ జూడఁ జాలి
తిని గాన దీనికం♦టెను నాకు మిక్కిలి
వగ మత్తేమున్నది ♦ వారిజాక్షి

తే. యింక నొకమాసమాత్ర మ♦దెట్టులేని
బ్రదికియుండిన నన్నుఁ గాంచి ♦ బహుశరత్తు
లవని జీవింపఁ గలదు, సౌ♦మ్య! యసితాక్షిఁ
బ్రేయసిం బాసి [1]క్షణము జీ♦వింపఁ జాల. ౧౦ 2579

చ. అని హనుమంతుఁ గాంచి జన♦కాత్మజ యెచ్చటనున్నదో జవం
బున నను నాస్థలంబునకు ♦ భూరిపరాక్రమ మూని నీవు తో
డ్కొనిచను మామెవార్త విని ♦ కోమలిఁ జూడకయే క్షణంబునే
వును నిట నిల్వఁ జాల; క్షితి♦పుత్రిక భూరిభయాకులాత్మనా. ౧౧ 2580

తే. అట్టిసుశ్రోణి యెవుడు భ♦యంబుఁ గల్గఁ
జేయుదనుజాలనడుమ ని♦ల్చి యెటులున్న
దో; శరత్కాలమునయందు ♦ నుగ్రతిమిర
ముక్తుఁడౌచంద్రునిఁ మేఘ♦ములు చెలంగి. ౧౨ 2581

ఆ. ఆవరించినట్టు ♦ లాసీతమోమట
దనుజు లావరింప ♦ వనటఁ గుంది
విలసనంబుఁ గనక ♦ వెలవెలఁ బోవుచు
నుండు నిశ్చయముగ ♦ నోయనిలజ!. ౧౩ 2582

క. జనకజ యేమని చెప్పెనో, వినిపింపుము నంతయేని ♦ విడువక నాతో
విను మందు తీవ్రరోగం,బును బాపెడునట్లు లిట్టి♦భూరితరార్తిఁ. ౧౪ 2583

క. [2]చెలువ వచించిన యాపలు,కులు తొలఁగించును; [illegible]
వలుకులమాధుర్యముగల, లలితవరారోహ యా[illegible] ౧[illegible]

---

1 క్షణం సౌమ్య నజీవేయమ్-అనియా 2 [illegible]

క. ననుఁ బాసి భూరిదుఃఖాం,బునిధిని దా మున్గి నిన్నుఁ ♦ బొడఁగని నాతో
డను జెప్పుమనినపలుకుల, వినిపింపుము వానిఁ జక్క ♦ వినియెద నిపుడే. ౧౫

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

హనుమంతుఁడు రామునకు సీతపలుకులు చక్కఁగా వినిపించుట.

క. అనుచు మహాత్ముఁడు రాముఁడు, తను నడిగిన హనుమ జనక ♦ తనయ తనకుఁ జె
ప్పినమాటల నెల్లను జెప్పను బూని వచించె; నిట్లు ♦ పార్థివవర్యా!. ౧ 2586

క. మును చిత్రకూటపర్వత,మున జరగినవార్త తత్త్వ ♦ ముగ నాతోడన్
వినిపించె నానవాలుగ;, జనకజ యాకొండయందు ♦ సమ్మద మలరన్. ౨

క. నినుఁ గూడి హాయిగా సు,ప్తిని బొందుచు నుండి ముందుఁ ♦ దెఱవయె యాసు
ప్తిని బాసి లేచినది యం,త నొకానొకవాయసంబు ♦ తడయక వచ్చెన్. ౩

క. అరుదెంచి *క్షీరనిలయాం,తరమున గీఱె; మును సీత ♦ తా నీయొడినుం
డి రయమున లేవ నీ వా,తరుణీమణి యంకసీమఁ ♦ దమి శయనింపన్. ౪

క. భరతాగ్రజా! మహాత్మా, మరలను నాకాకి సీత ♦ మార్కొని వత్సాం
తరమున వ్యథపెట్టెను; ని,క్కరణిని బలుమాఱు బాధఁ ♦ గలుగఁగఁ జేయన్.

క. తరుణి నినులేప శోణిత,పరిప్లుతాంగంబు గ్రాలఁ ♦ బరువడి నీవా
తరుణమున లేచితివి గద;, పరంతపా! యిట్లు కాకి ♦ బాధింపంగన్. ౬ 2591

క. తొలఁగనియాబాధకుఁ గో,మలి తాళఁగ లేక సుఖము ♦ మైకొన నిద్రన్
లలిఁబొందునిన్ను లేపెను;, నలఘుభుజా! భూమిజా స్త ♦ నాంతరసీమన్. ౭

ఆ. కాకి గీఱుచుంటఁ ♦ గని నీవు సర్పంబు
కరణిఁ గ్రోధమంది ♦ కడఁగి యూర్పు
లొలయ సీత కిట్లు ♦ పలికితి వోభీరు
త్వత్స్తనాంతరం బె ♦ వండు కినుక. ౮ 2593

క. తననఖరాగ్రంబుల క్ష,తిని బొందక యిట్లుగీఱెఁ ♦ దెగువ నెవండో
వనితా! యైదుశిరస్సుల, ఘనఫణి రోషించి యుండఁ ♦ గాఁ దెలియుమిచేన్. ౯

---

* స్తనాంతరే-అనిమూ.

తే. ఆటలాడుచు నున్నవాఁ•డని యడిగితి;
వంత నంతటఁ జూచుచు • నామె కెదుట
వాయసం బది రక్తసి•క్తాయతనఖ
రముల నుండఁగఁ గాంచితి • నమరవంద్య. ౯ 2595

క. వాయసమది పక్షివరం,బై యింద్రునిపుత్త్రుఁ డగుచు • నద్రితటములం
దే యనిశము తిరుగుచు నది, వాయుసమానంపుగతిని • వఱలు నఁట విభూ.

సీ. మతిమంతులం దస•మానవిఖ్యాతిని
గలనీవు క్రుద్ధ నేత్ర•ములను విప్పి
వాయసంబును దాని•వదలక మృతినొందఁ
జేయఁగఁ దగునని • చిత్తమందు
దారుణంబై నట్టి•తలఁపును బొందితి;
వంత దర్భాసన•మందు నున్న
దర్భను గైకొని • దానిని బ్రహ్మాస్త్ర
మంత్రయుక్తముఁ జేసి • మదినిలుకడ

తే. వైచితివి; లయకాలాగ్ని•వలె నదియును
బ్రజ్వలించుచు వాయసా•గ్రమున నలరి
దానిఁ దలఁపడి మండుచు • దారుణగతి
వెంటనంటె నాకాకిని • విడిచెఁ దండ్రి. ౧౩ 2597

క. సురలు మహర్షులు వదలిరి, బరువడి నది ముజ్జగములఁ • బరువిడి తనకున్
శరణంబెందును గానక;, యరిందమా! భీతినొంది • యార్తంబగుచున్. ౧౪

క. మరలను నీయొద్దకె వచ్చె రయంబున; నెల్లరకును • సిద్ధశరణ్యం
బరయఁగ నీవౌటను నీ, శరణును వడిఁజొచ్చి మ్రోల • క్షమ వ్రాలె వెసన్.

క. వినయమున వేఁడు వాయసమును వధ్యముఁ గరుణ చిత్త•మున వ్యాపింపన్
మునుకొని కాచితి; వనఘా, వనజజునస్త్రము సతం బ•వంధ్యము గానన్ ౧౬

క. కరుణంబూనియు నంతటఁ, బరికించి యో దక్షిణాక్షి • వధియించితి; వో
ధరణీశ! విసృష్టంబై, పరమంబగుభక్తి నీకుఁ • బ్రణతు లొనర్చెన్. ౧౭

తే. దశరథక్షితిపునకు వం•దనము చేసి
తననివాసమునకుఁ బోయెఁ; • గనుక నిట్టు
లరయఁగా రాముఁ డఖలశ•స్త్రాస్త్రవిద్వ
రిష్ఠుఁ డౌ బలశాలి య•తిప్రమాంత. ౧౮ [illegible]

క. శీలము గలవాఁడునునయ్యు, నేలా రాఘవుఁడు నన్ను • [illegible]

జాలం దూలించెదు దను,జాళిపయిన్ వైవఁ డా ♦ మహాస్త్రముల నిఁకన్. ౧౯

క. సురగంధర్వులు సర్పా,సురు లెవ్వరుగాని యనిని ♦ శూరత వంశా
భరణుని రాముని మార్కొ,ని, తరమే నిలువంగ నొరులఁ ♦ దలఁపగ నేలా.

ఆ. వీర్యవంతుఁడైన ♦ యార్యునకున్ ననుఁ
గూర్చి సంభ్రమంబు ♦ కొంచెమైనఁ
గలిగెనేని దీవ్ర ♦ ములగు బాణంబుల
ననిని జంపుఁగాక ♦ దనుజు వేగ. ౨౦ 2605

క. పురుషవరేణ్యుఁడు రఘుకుల, వరరత్నము లక్ష్మణుండు ♦ వైరిహరుండై
పరఁగియు నన్నయనుజ్ఞను, బరువడిఁ జనుదెంచి యన్న ♦ భార్యను నన్నున్.

తే. కావఁ డేలొకొ యింకను; ♦ గాఢ తేజ
మున సమీరాగ్నులం బోలు ♦ మనుజతిలకు
లిద్దఱును శక్తిగలవార ♦ లెల్లసురలు
వారి నెదిరింప రా దట్టి ♦ వారలయ్యు. ౨౨ 2607

క. ననుఁ గావ నుపేక్షించుట,కును గారణమేమొ? శత్రు ♦ కూటము బాధిం
పను శక్తులయ్యు నిద్దఱొ,క నెలవునం గూడియుండి ♦ కాంతను నన్నున్. ౨౩

క. [1]పరులిటు బాధింపంగాఁ, బరికింపక యుండు టరయఁ ♦ బాపము మిగులన్
నరియుని చేసియొ యుందును, నరసిన సందియమె దీని ♦ యం దుండదు నూ.

చ. జనకజ యశ్రుయుక్తముగ ♦ జాలిని గల్గఁగఁ జేయునట్లు ప
ల్కినవచనంబులన్ వినుచుఁ ♦ గేవలభక్తిని బూజ్యురాలి నా
జనకకుమారిఁ గాంచి సర ♦ సంబగు మాటల నిట్లులంటి; ని
న్గనక భవద్వియోగమునఁ ♦ గార్యము లెల్లను మాని రాముఁడున్. ౨౪

ఆ. వగచు చున్నవాఁడు ♦ వనితామణీ! నిజ
మిద్ది; రామభద్రుఁ ♦ డిట్లు వగలఁ
బొగుల లక్ష్మణుండు ♦ వగఁ గుందుచుండును
దల్లి! నిన్నుఁ గంటి ♦ దగ నదెట్లొ. ౨౫ 2611

క. [2]నినుఁ జూడఁ గల్గెనని నె,మ్మనమున సమ్మోదమంది ♦ మానిని యుండం
జనుఁగాని వగలఁ బొగులం, జనునే, యీక్షణమునందె ♦ సకలాపదలున్. ౨౬

1 మమైవ దుష్కృతం కించి న్మహదస్తి నసంశయః-అనిమూ. 2 కథంచి ద్భవతీదృష్టా నకాలః పరిశోచితుమ్-అనిమూ.

తే. *తొలఁగిపోవంగఁ జూడఁగాఁ ♦ గలవు నీవు
నిందఁబొందని యిర్వురు ♦ నృపకుమారు
లెపుడు సీతను గాంతుమో ♦ యెపుడు శత్రు
వును వధింతుమొ యని త్వరఁ ♦ గనుదు రబల. ౩౨ 2613

క. కనుకనె భస్మముగా లం,కను జేయంగలరు; నీదు♦కాంతుఁడు క్రూరుం
డనుకంపాహీనుఁడు నగు, దనుజేంద్రు సబాంధవునిఁ బ్ర♦ధనమునఁ జంపున్.

చ. తనరిపుఁ జంపి నిన్నుఁ బ్రము♦దంబునఁ దాఁ గొనిపోవుఁ బత్తనం
బున కిదినిశ్చయంబు; నృప♦పుత్త్రి! యనిందితచిత్త! నీమగం
డనుముద మంది నమ్మఁదగి♦నట్టి యొకానొకయానవాలు నా
కు నొసఁగనొప్పుః నన్నపలు♦కుల్ విని జానకి సంతసంబునన్. ౩౪ 2615

సీ. పరికించి దెసల నె♦వ్వరునైన లేమిని
జక్కఁగా నెఱఁగి శీ♦ర్షమునఁ దాల్పఁ
దగినచూడామణిఁ ♦ దనచీరకొననుండి
విడిచి నాచేతికిఁ ♦ దడయ కిచ్చె
నోమహాబల! రామ♦యుత్తమంబగు గుర్తు
దీని నంతట నేను ♦ దివ్యమణిని
భవదర్థమై కొని ♦ పరమసాధ్వికిఁ దఱ
స్రోకఁగా మ్రొక్కె వే ♦ మీకడ కరు

తే. దేరఁగా యత్నమును జేసి♦తిని; విదేహ
నరవరేంద్రతనూభవ ♦ నాతిమిన్న
పయనమును జేయ సమకట్టి ♦ పటుతరముగఁ
దనువు పెంచెడు ననుఁ గాంచి ♦ వనటపేర్మి. ౩౫ 2616

క. వదనంబునిండ నశ్రులు, పొదలన్ దీనయయి బాష్ప♦పూరంబున వా
క్కుదగం దొట్రిల నేఁ బో,యెద నెగసి యటన్నఁ దద్వరను ♦ నెంతయువగతోన్.

క. తనమోము వివర్ణముగాఁ, గనఁబడ నిట్లనియెఁ; నోయి♦కపివలితనయా
చని నీవు సింహతుల్యుల, ఘనమతులన్ రాఘవులను ♦ గపికులపతినిన్. ౩౭

తే. అతనిమంత్రుల మఱియును ♦ నందఱఁగలుగు
నందఱను క్షేమ మడిగితి ♦ నని వచింపు
మమ్మహాబాహుఁడై నరా♦మావనీశుఁ
డతిజవంబున నిచ్చటి ♦ కరుగుదెంచి. ౩౮ 2619

* తా పుత్రా సశార్దూలా రాజపుత్రా వనిందితౌ-అనియూ.

క. నను నీదుఃఖమహార్ణవ,మునసుండి విముక్తి చేయ ♦ మునుకొని నీవే
యొనరింపవలయుఁ బద్ధతి;, వనచరవీరా! రఘుప్ర♦వరుచెంగటికిన్. ౩౫

చ. చని యిట నేను బొందెడుమ♦హాత్తరదుఃఖము నీకువృత్తలా
దనుజనితంబినుల్ పలుకు♦దారుణవాక్యతతిన్ సమస్తమున్
మనమున కెక్కఁజెప్పఁదగు ♦ *మార్గము నీకు శుభస్కరంబె యా
ననియెను, రాజసింహ! విను ♦ మార్య విషాదముపేర్మి నీగతిన్. ౩౬ 2621

క. తనమాటలెల్ల విన్నప, మును జేయుమనెన్ సమగ్ర♦ముగ నేనెఱిఁగిం
చినగుర్తులెఱిఁగి కుశలం, బును గనియున్న దని నమ్ము ♦ భూసుత మిగులన్.

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - వ సర్గము.

హనుమంతుఁడు సీతనుగుఱించిన వాక్యముల మఱికొన్నింటిని రామునకుం దెల్పుట.

సీ. పురుషవరేణ్య! నే♦ బోవఁగాఁ ద్వరపడు
చుండుటఁ గని సీ♦ యుగ్రముదంబు
నాపైని నీకు ను♦న్నదటంచు నెఱిఁగిన
కారణంబునను నేఁ ♦ గరుణమీఱ
సాయమ్మొనర్పఁగాఁ ♦ జాలినవాఁడనే
యనెడువిశ్వాసంబు♦నను ననుఁగని
గారవించుచుఁ జేయఁ♦గాఁ దగుకృత్యంబు
దెలుపఁ దలఁచి యిట్లు ♦ పలికె; నోయి

ఆ. పవనతనయ! నీవు ♦ బహువిధముల రాఘ
వునకుఁ జెప్పవలయు ♦ నని దురాత్మ
దనుజపతిని జంపి ♦ త్వర ననుఁగొనిపోవు
నట్లు; వీర! యిచ్చ ♦ యలరునేని. ౨ 2623

క. అరిహరణ! యొక్కదిన మి,ప్పరిసరమున నుండు మీవు ♦ బహుగుహ్యవనం
ధర విశ్రమించి యెల్లియె, యరుగఁగలవు, గాఢశౌర్య ♦ యట్లు నిలిచినన్. ౩

క. భవదీయసమక్షంబున, బ్రవిగతభాగ్యనగు నాకుఁ ♦ బాటిల్లిన యి
ట్టివగయు క్షణమైనను బో,వు వదలి; నీ విచటనుండి ♦ పోయి జవమునన్. ౪

క. మఱలి చనుదెంచునంతకుఁ, గరువలిపట్టీ! మదంగ♦కలితప్రాణో
త్కరము చనవచ్చు నందియు, మరయంగా లేదు; నేను ♦ నాత్మేశ్వరునిన్. ౫

* శివశ్చ తేధ్వాఽస్తు హరిప్రవీర-అనిమూ.

క. ఎడఁబాసి దుఃఖతతినిం, గుడుచుచు దురవస్థ లెల్లఁ ♦ గుందఁగఁజేయున్
దడఁబడుచు నున్ననను నీ,వెడఁబాసి చనంగ మఱియు ♦ నెల్లవిధములన్. ౫

క. నిను విడనాడినదుఃఖము, వనటం గుందంగఁ జేయుఁ ♦ వానరవర! నీ
వనుపమశక్తియుతుండవు, గనె గనఁబడితివి సుశౌర్య♦కలితుఁడ వగుటన్. ౬

ఆ. నీసహాయులైన ♦ నిఖిలభల్లూకవా
నరులఁ గూర్చి నామ♦నంబునందు
మిగుల సందియంబు ♦ మేనుదాల్చినయట్లు
కానఁబడెడు; భల్లు♦క ప్రముఖులు. ౭ 2629

క. తరియింపరానిసాగర,వరమును నిద్దాని దాఁటి ♦ వత్తురొ? యాభూ
వరతనయు లిద్దఱును నె,వ్వరునను దాఁటంగఁ గలరొ ♦ వాయుతనూజా. ౮

క. గరుడునకు నీకు ననిలున, కరయఁగ నీమువ్వురకె మ♦హాసాగరమున్
దరియించుశక్తి యున్నది, యొరులకు నెవ్వరికిఁ గాని ♦ యుండదు సుధీ. ౯

సీ. కార్యవేత్తలయందుఁ ♦ గడు మేటివగుదువు
వీరుఁడ వగుదు వి♦క్కారణమున
దుస్తరమేయని ♦ తోఁచునిక్కార్యంబు
సాధించుటకు నెట్టి♦నరణి నీవు
తలపోసినాఁడవో ♦ పలుకుమా; పరవీర
హారణా! మహాత్మ! కా♦ర్యమును దీనిఁ
జక్కఁజేయుటకు నీ ♦ వొక్కఁడవే చాలు
దిదియుక్తమేగాని ♦ యిట్లుచేయఁ

ఆ. గలుగుకీర్తి నీకె ♦ కాని రామునకు లే
దఖిలవీరయుక్తుఁ♦డై యతండు
వచ్చి యనిని దనుజ♦వర్యుని వధియించి
జయముఁ గాంచి పౌరు♦షంబు నెఱపి. ౧౧ 2632

క. ననుఁ దనపట్టణమునకుం, గొనిపోవునయేని కీర్తి ♦ గొమరారును నా
థుని రామునకున్; మఱియీ,దనుజాఁడు రావణుఁడు దొంగ♦తనమున నన్నున్.

తే. రాముపత్నిని గపటయం♦త్రంబుఁ దాల్చి
యపహరించెను నారీతి ♦ నారఘుపతి
నన్నుఁ గొనిపోవు టిద్ది సుం♦తయును దగదు
దుర్యశము రాఘవునియందుఁ ♦ దోఁపరాదు. ౧౩ 2634

చ. వరబలహంత రాఘవుఁడు ♦ పౌరుషమొప్పు బలంబు నెల్ల ని
ష్ఠురమున నిండఁజేసి ననుఁ ♦ బొంకముగాఁ గొనిపోవునేని భూ

వరునకు నద్రితుల్యమయి ♦ భాసురకీర్తిదమై చెలంగు; నం
గరమున శూరుఁడై మహిమ ♦ గ్రాలఁగ నొప్పు రఘూద్వహుం డొగిన్. ౧౫౪

క. తనకున్ సమానముగు నీ,తని పౌరుషమెల్ల నిచటఁ ♦ దృప్తిగ వైరుల్ తే.
గనునట్లు చేయ నీవే, యొనరింపుము నాకుఁ బ్రియము ♦ నొనరుపు మింకన్.

చ. అనియిటు లర్థవంతముగ ♦ నాదృతిమీఱఁగఁ బ్రశ్రితంబుగాఁ
గనఁగ సహేతుకంబుగను ♦ క్ష్మాసుత పల్కిన నాలకించి నే
వినయముమీఱఁ జేయఁదగు ♦ వృత్తము నెంచుచు నిట్టులంటి; నో తే
జనకజ! కీశభల్లుకవి ♦ శాలబలాధిపుఁడై మహాత్ముఁడై. ౧౬౪ 2637

చ. బలమున విజ్ఞుఁడౌకపి ♦ వల్లభుఁ [1]డారవిసూనుఁ డీపనిం
బొలుపుగఁ జేయ నిశ్చయముఁ ♦ బూనినవాఁడు; పరాక్రమంబునన్
బొలిచి బలమ్మునన్ వెలసి ♦ భూతవిచిత్రకృదుగ్రశక్తిచే
నలరి మనస్సునం గలుగు ♦ నట్టితలంపులఁ బోలి వేగముం
జెలఁగ నెసంగు వానరులు ♦ సిద్ధముగాఁ దగువారు తల్లిరో. ౧౭ 2638

సీ. వారికి నెల్లనం ♦ బరమున భూమిని
బాతాళమున మధ్య ♦ భాగములను
నసదృశగతిగల ♦ దదిగాక యెంతటి
పనినైన నమితశ ♦ క్తిని జెలంగు
వారౌట సాధింప ♦ వలసినవారలై
యుందురు; బలముల ♦ నుద్ధతులయి
శక్తి సమేతులై ♦ సకలవిధంబుల
నలరారు వానరు ♦ లాకసమున

తే. సంచరించుచుఁ బలుమఱు ♦ క్ష్మాతలమున
గలిమిని బ్రదక్షిణము చేసి; ♦ రినతనూజు
పరిసరంబున నున్నట్టి ♦ ప్లవగముఖ్య
లోకఁ గొందఱు నాకంటె ♦ నుగ్రబలులు. ౨౦౪ 2639

క. కొందఱు నాకుం దలపో,యం దుల్యులుగాని యల్పు ♦ లనఁదగుకపు లం
దుం దగ నెవ్వరులే; రో,సుందరి! నేనే జవంబు ♦ శోభిల వార్ధిన్. ౨౧ 2640

క. [2]తరియించితిఁ గన బలవి,స్ఫురణంబున మిగులు నాక ♦ పులు వత్తురు సా
గరమును దాఁటి యటంచున్, బరిపరిప లుకంగ నేల; ♦ పని యేదైనన్. ౨౧౪

1 తదర్థే కృతనిశ్చయః-అనియూ. 2 ఇట్లు హనుమంతుఁడు తనకంటెఁ గపులందఱు బల
విక్రమసంపన్నులని యుపపాదించుట సీతకుం గల్గునధైర్యమును బోఁగొట్టుట కని గ్రహింపందగు.

బనఁగూర్పఁగవలసినచో, జనపతు లల్పులనె పనుపఁ♦జాలుదురు సుమీ
ఘనభటులం బంపరుగద;, జనకసుతా! దుఃఖ మింకఁ ♦ జాలుం దల్లీ. ౨౨౺

[1]ఇంక రాముని పైఁ గోప ♦ మించుకయును
నునుపఁబోకుము హరిపతు ♦ లొక్కగంతు
వైచి దాఁటుదు రీభూరి♦వార్ధిఁ; బురుష
సింహులగురామలక్ష్మణుల్ ♦ చెలఁగువేడ్క. ౨౩౺ 2643

నాదువీఁపున నెక్కి చం♦ద్రరవు లుదితు
లైనయట్టులు నీయొద్ద ♦ కరుగుదెంచు
వారు; పంచాస్యతుల్యుఁడై ♦ వైరిహంత
యైనరాముని జూతు వో♦యంబ వేగ. ౨౪౺ 2644

ధనువును దాల్చి లక్ష్మణుఁడు ♦ తప్పక యీపురికోటవాకిటన్
ఘనభుజసార మేర్పడఁగఁ ♦ దా నలరారఁగఁ జూతు వింక న
వ్వనచరులన్ మృగేంద్రసమ♦పౌరుషయుక్తుల వీరవర్యులన్
ఘననఖదంష్ట్రి లాయుధము♦గాఁ గలవారల దంతితుల్యులన్. ౨౫౺ 2645

క. గలవు శీఘ్రకాలంబున నే; లంకాపురమునఁ ♦ బొలిచెదు మలయా
బసానువులందును, ఘనగిరినిభ కాయులైన♦కపులనినదముల్. ౨౬ 2646

నీకు శీఘ్రము;, జననీ! యిఁకమీఁద రామ♦జనపాలకుఁడున్
వానప్రతపూర్తిం, బొనరిచి శత్రువులఁ జెండి ♦ పూనిక మెఱయన్. ౨౭౺

నినుఁగూడి యయోధ్యాపత్తనమునకుం బోయి ప్రీతి ♦ దగఁగా సింహా
సనమున నభిషిక్తుఁడు కాఁ, గనుజూడం గలవటంచుఁ ♦ గడఁగి పలికెన్. ౨౮

... ము బాసి నీవిందు ననుభవించెదు శ్రమాళిఁ ♦ [2]దాలఁగింపక నే
వినిపింప నామె దుఃఖంబునఁ గుందఁగ సాహసమ్ముఁ ♦ బూనెదురికన్. ౨౯౺

ఇంపగునుడులను నే విని పింపన్ శాంతిల్లి సుంత ♦ పృథ్వీసుత యా
పెంపగువగఁ బాసెను [3]నాకంపితరిపుజాల సాధు♦గుణపరిపాలా. ౩౦ 2650

అఱువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

1 తదలం పరితాపేన దేవి మన్యుర్వ్యపైతు తే-అనియూ. 2 తాలఁగింపక – విడిచిపెట్టక, అనియర్థము. 3 ఇందలి విశేషణద్వయము రామచంద్రుఁడు శత్రుసంహారదీక్షగలిగి పాఁటించు సాధ్వీమణీదుఃఖవిమోచనప్రయత్నమెఁ జేయవలయునని వశిష్ఠాద్యుయుత హనుమ ప్రయోగించినట్లు ప్రత్యక్షముగాఁ జెప్పఁబడియెనని యెఱుంగనగు.

825

మ. శ్రుతిసంఘాతవిదుత్తమప్రకరసం♦స్తుత్యప్రభావా, నరా
కృతిసంధారణసంప్రకాశితలస♦త్కీర్తీ, కృపానీరధీ
మతిమత్సంతతలక్ష్యభూతవిమలా♦త్మస్తవ్యవృత్తీ! మహో
ద్ధతశత్రుప్రకటాటవీదహనభూ♦తస్ఫారదివ్యాయుధా.

సీ. ఇది మహీసురకుల♦విదితకాశ్యపమానిగోత్రజాపస్తంబ♦సూత్ర, శ్రీత్రి
పురసుందరీవర♦కరుణాత్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ♦ప్రథితకీర్తి
జనమంచివంశాబ్ధి♦చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర ♦ వినుతిపాత్ర
పండితగురుభక్త♦తాండవకృష్ణాపరాభిధేయార్యజ♦నాళిభజన

తే. నిరతశేషాద్రిశర్మప్ర♦ణీతమైన, యాంధ్రరామాయణమున న♦నంతశోక
కష్టహారమగుసుందర♦కాండ మవని, నారవిసుధాంశుతారక♦మై చెలంగు.

సుందరకాండము సంపూర్ణము.

శ్రీ. శ్రీ. శ్రీ.

ఆంధ్రగ్రంథములు

వచనగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, ఒకేసంపుటం	9	0
,, మూడుసంపుటములు	10	8
ఆంధ్రవచనభారతము—		
,, ఆదిసభాపర్వములు	3	0
,, అరణ్యపర్వము	3	0
,, విరాటోద్యోగపర్వము	3	0
,, భీష్మద్రోణపర్వములు	4	8
,, కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	3	0
,, శాంతిపర్వము	4	8
,, ఆనుశాసనికము మొదలు స్వర్గారోహణపర్వము వరకుగల సంపుటము	4	8
ఆంధ్రవచనవాల్మీకిరామాయణము, 2 సంపుటములు	(అచ్చు)	
ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము	1	12
ఆంధ్రకవిత్వచరిత్ర, బసవరాజు అప్పారావుగారిది	1	12
శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	4	0
అరేబియన్‌నైట్సుకథలు	1	4
న్యాయవిచారము, ప్రహసనం	0	4
తులసీదాసు రామాయణము	8	0
తిలకుగారిసెక్యూరిటీకేసు, ఉపన్యాసములు	0	14
ద్వాదశోపనిషత్తులు, వచనం	3	8
భారతరమణీమణులు, 1 భా॥	0	12
డిటో రెండవభాగము	0	10
యజుర్వేదకథాసంగ్రహము	0	8
శ్రీమహాభక్తవిజయము, నూతనముద్రితము	6	0
నీతిచంద్రిక, చిన్నయసూరి	0	8
పంచతంత్రము, వచనము, సులభశైలి	0	8
నవనాథభక్తులచరిత్ర	2	0
నీతిరత్నాకరము	0	8
సంగ్రహరామాయణము	0	12
సంగ్రహభారతము	1	4
సంగ్రహభాగవతము	1	4
ప్రాచీనదేశచరిత్రలు	1	12
పతివ్రతలచరిత్రలు	2	0
దక్కనుపూర్వకథలు	2	0
భోజునికథలు	0	8
హితోపదేశము, సులభశైలి	0	12
భోజకాళిదాసకథలు, 1 భా॥	0	12
,, 2 భా॥	0	12
తెనాలిరామలింగనికథలు, జీవితము	0	6
సంస్కృతనాటకకథలు	1	8
దశకుమారచరిత్రము	1	8
మదనకామరాజుకథలు, చక్కనిమార్పు	0	14

	ప్రతి 1-కి రూ.	అ.
రాజశేఖరుడు, గోపాలుడు	0	8
విక్రమార్కునికథలు	0	8
చార్ దర్వేషుకథలు	0	8
తాతాచార్యులకథలు	0	6
వైద్యులకథలు	0	4
బేతాళునికథలు	0	8
వీరాంగనలు	0	12
పరమానందశిష్యులకథలు	0	3
నలుగురుమంత్రులకథలు	0	4
అయిదుగురుదొంగలకథలు	0	6
రేచుక్కపగటిచుక్కకథ	0	3
సత్యసేనవిజయము	0	4
ఋషులచరిత్ర	0	8
పురాణగాథలు I	0	12
,, II	0	12
బాజీరాయని చరిత్ర	0	14
రఘువంశకథ	0	8
విక్రమార్కచరిత్ర	1	0
వివేకానందవిజయము	2	0
పరిహాస్యవినోదకథలు	0	12
ఈసబునీతికథలు, 1-వ భా॥	0	6
డిటో 2-వ భా॥	0	8
పంజాబుఅల్లరి	0	8
శుకసప్తతికథలు	0	6
మర్యాదరామన్నకథలు	0	3
మైరావణచరిత్ర	0	1
షేక్స్పియర్ నాటకకథలు	1	8
అనంతసాగరము, బుక్కరాయసముద్రచరిత్ర	0	12
ప్రహ్లాదచరిత్ర, ప్రతిమలతో	0	6
శకుంతల ,,	0	6

		ప్రతి 1-కి రూ.	అ.
నల	,,	0	8
సావిత్రి	,,	0	6
హరిశ్చంద్ర	,,	0	8

నవలలు.

సీతారామము		1	4
ఐవన్హో,	నవల	0	8
మదాలస	,,	(అచ్చు)	
సుజనరంజని	,,	0	8
విజ్జలదేవి	,,	1	8
ఉన్మాదిని,	నవల	0	4
రాధారాణి	,,	0	4
అస్తమయము	,,	1	8
దుర్గేశనందని	,,	0	12
కపాలకుండల	,,	0	12
లక్షణ	,,	0	12
టిప్పుసుల్తాన్	,,	1	8
లీల	,,	0	6
రాజర్షి	,,	1	0
తారాబాయి	,,	0	14
దిలారామ	,,	1	4
కోవలన్ కన్నకి		0	12
మనోహరి	,,	0	14
వీరబాల	,,	0	8
ఆనందమఠ	,,	0	12
లాలాబాయి	,,	0	8
ఆంధ్రరాష్ట్రము	,,	1	8
రోషినార	,,	0	12
బాలాదిత్య	,,	2	0
దేశభక్తుడు		1	0
శంభుతోనొకనాటిసహవాసం		0	4
చంద్రగుప్తుడు, నవల		2	8

VOL III.

శ్రీరస్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము.

యుద్ధ, ఉత్తర కాండములు.

కడప మ్యునిసిపల్ హైస్కూలునందు ప్రధానాంధ్రపండితుఁడగు

అభినవాంధ్రవాల్మీకి

కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మకృతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

1924.

All Rights Reserved.

విషయసూచిక.

యుద్ధకాండము.

విషయము. పుట.

రాముఁడు హనుమంతుని బ్రశంసించుట ... 305

సుగ్రీవుఁడు రామచంద్రు నాశ్వాసించుట ... 307

రాముఁడు లంకాపురదుర్గాదులరీతి నడుగ హనుమ వివరించుట ... 310

రామాదులు కపిసేనలతోఁ బయనమగుట ... 313

లక్ష్మణుఁడు, శ్రీరాము నూఱడించుట ... 324

లంకయందు రావణుఁడు మంత్రులతో నాలోచించుట ... 327

మంత్రులు రావణుని బొగడుట ... 329

ప్రహస్తాదులు తమతమపరాక్రమముల రావణునితోఁ జెప్పుట ... 331

మంత్రులు యుద్ధమును గోర విభీషణుఁడు వలదని నీతిచెప్పుట ... 333

విభీషణుఁ డన్నయింటికిం బోయి దుశ్శకునములఁ దెల్పి సీతను రామున కిమ్మనుట ... 337

మరల మంత్రాలోచనము చేయ రావణుఁడు కొలువున కేతెంచుట ... 340

రావణుఁడు చింతనము సల్పఁ గుంభకర్ణుఁడు తనశక్తిని దెల్పుట ... 343

రావణుఁడు మహాపార్శ్వునితోఁ దనకుఁ గలిగినశాపమును జెప్పుట ... 348

విభీషణుఁడు మరల రావణునకు హిత ముపదేశించుట ... 351

ఇంద్రజిత్తు సీనమతమును దూషింప విభీషణుం డాతనికి బుద్ధిసెప్పుట ... 354

రావణుఁడు విభీషణు నవమానించుట, విభీషణుఁడు మంత్రులతో నరుగుచు రావణునకు మరల హితముచెప్పుట ... 356

విభీషణుఁడు రామునొద్దకుఁ బోవుట ... 360

శ్రీరాముఁడు శరణాగతరక్షణమే తనవ్రతమని దాని కుదాహరణములగు గాథలఁ జెప్పి విభీషణుం దోడ్కొని రమ్మనుట ... 370

రాముఁడు విభీషణుని లంకారాజ్యమున నభిషిక్తునిఁ జేయుట ... 376

రామాదులు లంకపైకి వచ్చుట విని శుకుఁడనువానిని రావణుఁడు పంప వానరులు వానిం బట్టుకొనుట ... 380

రాముఁడు సముద్రునిఁ బ్రార్థించి విసికి బాణప్రయోగము సేయఁబూన లక్ష్మణుఁడు వలదనుట. 384

రాముఁడు బ్రహ్మాస్త్రమును వైవఁ బూన సముద్రుఁడు ప్రత్యక్షమగుట ... 388

రాముఁడు లక్ష్మణునకు మహోత్పాతసూచకనిమిత్తంబులం గాంచి చెప్పుట ... 397

రాముఁడు సేనను బన్నఁగా శుకుఁడు దానిం జూచి రావణునకు విన్నవించుట ... 399

శుకసారణులు కపిసైన్యమును జూచి యావార్త రావణునకుం జెప్పుట ... 404

రావణుఁడు వానరసేనను జూడ నున్నతప్రాసాదము నెక్కుట, సారణుఁడు సేనం జూపి చెప్పుట 408

విషయము. పుట.

సారణుఁడు రావణునకు సేనాధీశముఖ్యుల నిరూపించుట ... 413

రావణునకు శుకుండు మతికొందఱువానరుల వర్ణించి చెప్పుట ... 418

రావణుఁడు శార్దూలాదిచారులను బంపుట, వారు పట్టుపడి విడిపింపఁబడి మరల లంకకువచ్చుట. 422

శార్దూలుఁడు రావణునితో రామునివృత్తాంతమును జెప్పుట ... 426

విద్యుజ్జిహ్వుఁడు మాయాకల్పితరామశిరస్సును ఛేదించి సీతకుం జూపుట ... 429

సీత రాముని మాయాశిరస్సును జూచి విలపించుట ... 434

విభీషణుభార్య సరమ జానకి నూఱడించుట ... 438

సరమ సీతకు రావణుని యభిప్రాయమును జక్కఁగా నెఱింగి చెప్పుట ... 443

మాల్యవంతుఁడు సీతనిమ్మని రావణునకు నీతిఁ దెల్పుట ... 446

రావణాసురుఁడు పురరక్షణము నేర్పఱచుట ... 450

రాముఁడు వానరసేనారక్షణమును గావించుట ... 452

రాముఁడు లంక దర్శించుటకై సువేలాద్రి నెక్కుట ... 456

శ్రీరాముఁడు లంకం గాంచుట ... 459

రావణ సుగ్రీవుల ద్వంద్వయుద్ధము ... 462

అంగద రాయబారము ... 465

యుద్ధారంభము ... 475

కపిరాక్షసులకు ద్వంద్వయుద్ధము ... 479

వానర దానవుల రాత్రియుద్ధము ... 483

నాగపాశబంధము ... 487

నాగపాశబద్ధులం జూచి సుగ్రీవాదులు శోకించుట ... 490

సీతకు రాక్షసస్త్రీలు నాగపాశబద్ధులౌ రామలక్ష్మణులఁ జూపుట ... 495

సీత దుఃఖించుట ... 497

రాముఁడు కొంత తెప్పతిల్లి లక్ష్మణునిం గాంచి దుఃఖించుట ... 501

రాముఁడు సుగ్రీవుని కిష్కింధకుఁ బొమ్మనఁగా విభీషణుఁడు వానరుల నాపి రాము
నొద్దకు వచ్చుట ... 503

విభీషణుని సుగ్రీవుఁ డాశ్వాసించుట, గరుడుండు రాఁగా నాగపాశములు వదలిపోవుట. 505

ధూమ్రాక్షుఁడు యుద్ధమునకు వచ్చుట ... 511

ధూమ్రాక్షుఁడు హనుమచేఁ దెగుట ... 515

వజ్రదంష్ట్రుఁడు యుద్ధమునకు వచ్చుట ... 518

అంగదుఁడు వజ్రదంష్ట్రుని బొలియించుట ... 521

అకంపనుఁడు హనుమతో యుద్ధ మొనర్చుట ... 524

హనుమంతుఁ డకంపనుని జంపుట ... 527

ప్రహస్తుని యుద్ధము ... 530

నీలుఁడు ప్రహస్తుని బొలియించుట ... 535

రావణుని ప్రథమయుద్ధము ... 541

విషయము. పుట.

సుగ్రీవుఁడు రావణు మార్కొని మూర్ఛిల్లుట ... 545
కుంభకర్ణుని మేలుకొలుపఁగా నాతండు రావణుని దూఱుట, దాన నాతఁడు
కోపింపఁ గుంభకర్ణుఁడు యుద్ధమునకు వచ్చుట ... 557
రామునితో విభీషణుఁడు కుంభకర్ణుని వృత్తాంతమును జెప్పుట ... 567
రావణుఁడు కుంభకర్ణునితోఁ దనవృత్తాంతమును దెల్పి యుద్ధమునకుం బురికొల్పుట ... 571
కుంభకర్ణుఁ డన్నకు నీతి చెప్పి ఫలంబు గానక యుద్ధము సేయఁ దీర్మానించుకొనుట... 573
మహోదరుఁడు కుంభకర్ణుని బదఱుట ... 581
కుంభకర్ణుని యుద్ధము ... 585
కుంభకర్ణుఁడు కపులతోఁ బోరుట ... 591
సుగ్రీవుఁడు కుంభకర్ణుని ముక్కు, చెవులు కొఱుకుట ... 594
రావణుఁడు కుంభకర్ణుమృతికై దుఃఖించుట ... 610
మహోదర, మహాపార్శ్వ, నరాంతక, దేవాంత, కాతికాయ, త్రిశిరులయుద్ధము ... 612
దేవాంతక మహోదర త్రిశిరో మహాపార్శ్వుల హనుమన్నీలాదులు వధించుట ... 621
అతికాయుఁడు యుద్ధమునకు వచ్చుట ... 627
రావణుఁ డతికాయునిమృతికై దుఃఖించి యంతఃపురమున కేగుట ... 637
ఇంద్రజిత్తు హోమలబ్ధబ్రహ్మాస్త్రమున రామాదుల మూర్ఛ నొందఁజేయుట ... 639
హనుమంతుఁ డోషధిపర్వతముఁ దెచ్చుట, రామాదులు మూర్ఛఁ దేఱుట ... 646
కోఁతులు లంకను గాల్చుట, తుములయుద్ధము ... 654
అంగదాదు లకంపనాదులఁ జంపుట ... 660
హనుమంతుఁడు నికుంభుని బొలియించుట ... 668
మకరాక్షుని యుద్ధము ... 670
శ్రీరాముఁడు మకరాక్షునిఁ జంపుట ... 672
ఇంద్రజిత్తు హోమప్రభావమున మరల రామప్రముఖుల నొప్పించుట, రాముం డతనిఁ
జంపునుపాయ మాలోచించుట ... 675
ఇంద్రజిత్తు మాయాసీతను హనుమంతుఁడు చూచుచుండఁ జంపుట ... 680
హనుమదాదులు రామునిచెంత కేగ నింద్రజిత్తు నికుంభిలయందు హోమము చేయుట ... 683
సీతామృతిని విని రాముఁడు చింతింప లక్ష్మణుం డూరార్చుట ... 686
విభీషణుఁడు రాము నూరార్చి యింద్రజిత్తుపైకి లక్ష్మణుని బంపఁ బ్రార్థించుట ... 692
రాముఁడు లక్ష్మణుని హనుమదాదులతోఁ గూడ నికుంభిలకుం బంపుట ... 695
లక్ష్మణాదులు రాక్షసవీరులం జంప నింద్రజిత్తు హోమముపూర్తిచేయకయే యుద్ధమునకు వచ్చుట 698
ఇంద్రజిద్వధోపాయంబుల లక్ష్మణునకుం దెల్పిన విభీషణుని రావణి నిందింప నందుల
కాతఁ డుత్తరమిచ్చుట ... 701
ఇంద్రజి ల్లక్ష్మణుల యుద్ధము ... 705
ఇంద్రజిల్లక్ష్మణులు మహాహవంబుచేయుట ... 709
లక్ష్మణుం డింద్రజిత్తుసారథిని గుఱ్ఱములను గూల్చుట ... 713
ఇంద్రజిత్తు హతుఁ డగుట ... 718
విభీషణాదులు రామునొద్దకుఁ బోయి యింద్రజిత్తువధమును దెలుపుట ... 726
ఇంద్రజిత్తుమృతికై రావణుఁడు విలపించుట ... 729
రాముఁడు మూలబలంబులఁ జంపుట ... 736
రాక్షసాంగనలు విలపించుట ... 740

విషయము. పుట.

మహోదరాదిమంత్రులతో రావణుఁడు యుద్ధమునకు బయలువెడలుట ... 744
విరూపాక్షుఁడు సుగ్రీవునిచే నీల్గుట ... 748
సుగ్రీవుఁడు మహోదరునిం బరిమార్చుట ... 751
అంగదుఁడు మహాపార్శ్వునిఁ జంపుట ... 754
రామరావణ మహాయుద్ధము ... 756
లక్ష్మణమూర్ఛ ... 760
లక్ష్మణుఁడు మూర్ఛనుండి తెప్పిరిల్లుట ... 760
రామరావణులు మహాహవ మొనరించుట ... 770
రాముఁడు రావణునియశ్వాదుల నొప్పించుట ... 773
రాముఁడు రావణుని నిందించి నొప్పించుట, రావణునిసారథి తేరుఁదొలఁగించుట ... 776
రావణుఁడు సారథిం దిరస్కరించి మరల యుద్ధమునకు వచ్చి రాము నెదుర్కొనుట ... 778
ఆదిత్యహృదయమును రామున కగస్త్యుఁ డుపదేశించుట ... 781
రావణునకు దుర్నిమిత్తములు తోఁచుట ... 786
రామ రావణులు మహాహవ మొనరించుట ... 789
రాముఁడు రావణుశిరంబుల నూటయొకపర్యాయములు ఖండించుట ... 792
శ్రీరాముఁడు బ్రహ్మాస్త్రముచే రావణువధించుట ... 795
రాముఁడు విభీషణు నాశ్వాసించుట ... 798
రావణుభార్యలు విలపించుట ... 801
మండోదరి విలపించుట, విభీషణుఁడు రావణున కగ్నిసంస్కారము సేయుట ... 804
విభీషణపట్టాభిషేకము, రాముఁడు హనుమంతుని సీతయొద్దకుఁ బంపుట ... 806
హనుమంతుఁడు రామునివిజయము సీత కెఱింగించి యామెచెప్పినవార్తల రామునకుఁ జెప్పుట. 818
రామాజ్ఞను విభీషణుఁడు సీత నలంకరించి రామునొద్దకుం గొనితెచ్చుట, ఆనందమున సీత రామచంద్రునిం జూచుట ... 824
రామచంద్రుఁడు జానకిని బరుషోక్తులాడుట ... 828
సీత రామునకు విశ్వాసము గల్గుట కగ్నిప్రవేశము చేయుట ... 831
బ్రహ్మాదులు విమానారూఢులై రామునిఁజేరి స్తుతియించుట ... 835
అగ్నిపురుషుఁడు సీతను దెచ్చి రామునకు సమర్పింప సంతోషమున రాముఁడు పరిగ్రహించుట. 839
శివుఁడు దివ్యరూపధరుండగు దశరథుని రామునకుం జూపుట ... 841
దేవేంద్రుఁడు మృతులగు కపుల బ్రదికించి స్వర్గమునకుఁ బోవుట ... 845
రాముఁడు విభీషణుని ప్రార్థనకు బదులుచెప్పి పుష్పకమును దెమ్మని యాజ్ఞాపించుట ... 847
రాముఁడు సుగ్రీవాదులతో నయోధ్యకుఁ బ్రయాణమగుట ... 850
రాముఁడు సీత కందందలి విశేషములు చెప్పుచు సీతకోరినందున సుగ్రీవపత్నులఁ బుష్పక మెక్కించుకొని భరద్వాజాశ్రమముఁ జేరుట ... 853
రాముఁడు భరద్వాజాశ్రమమున నొకదినము వసించి వరముఁ బొందుట ... 858
హనుమంతుఁడు రామాజ్ఞచే గుహునకు భరతునకు శ్రీరామాగమనము దెల్పుట ... 860
భరతునకు హనుమంతుఁడు రామునిసకలవృత్తాంతమును దెల్పి సంతుష్టుఁజేయుట ... 865
భరతుఁడు రామున కెదురేగి పాదుకలను దలమునఁగొని నందిగ్రామమును బ్రవేశించుట ... 870
రాముఁడు వ్రతము మాని మంగళస్నాన మొనరించి సుగ్రీవాదులతో నయోధ్యను బ్రవేశించుట. 876
రామచంద్రపట్టాభిషేకమహోత్సవము ... 881

విషయసూచిక.

ఉత్తరకాండము.

విషయము.		పుట.
మహామునులు రాముని జూడవచ్చుట	...	889
అగస్త్యుఁడు రామునకుఁ బులస్త్యవంశమును విస్తరించి చెప్పుట	...	893
విశ్రవసునకుఁ గుబేరుఁడు జన్మించుట	...	896
రాక్షసుల పూర్వవృత్తాంతమును రామున కగస్త్యుండు చెప్పుట	...	899
సుకేశునకు మాల్యవంతుఁడు, సుమాలి, మాలి యనుకొడుకులు పుట్టుట	...	903
దేవతలు శంకరునకడ కేగి దానవబాధలఁ దెల్పుట	...	907
మాల్యవంతుఁడు తనతమ్ములతో దేవతలప్రయత్నము దెల్పుట	...	910
విష్ణుమూర్తి మాలిం బొలియించుట	...	914
మాల్యవంతుఁడు మొదలగురాక్షసులు పరాజయ మొందుట	...	920
సుమాలి తనపుత్త్రికయగు కైకసిని విశ్రవసునియొద్దకుఁ బంపుట	...	923
బ్రహ్మ రావణ కుంభకర్ణ విభీషణులకు వరముల నిచ్చుట	...	928
రావణుఁడు లంకనుండి కుబేరుని వెడలఁగొట్ట నతఁడు పౌరులతోఁ గైలాసమున కేగుట.		933
రావణుఁడు మందోదరిని వివాహమాడుట	...	937
రావణుఁడు కుబేరుఁడు పంపినదూతను దునుముట	...	940
రావణుఁడు కుబేరునిపై దండెత్తిపోవుట	...	945
రావణుఁడు మాణిభద్రాదుల నోడించి కుబేరుని మూర్ఛితుం జేసి పుష్పకంబుంగొని మరలుట.		948
రావణుని నందికేశ్వరుఁడు శపింపఁ గోపంబునఁ గైలాసంబు నెత్తి యవమానింపఁబడి శంకరు నుతియించుట	...	952
వేదవతిచరిత్రము	...	958
రావణుఁడు మరుత్తుయజ్ఞమును పాడుచేయుట	...	962
అనరణ్యరాజు రావణునితోఁ బోరి మడియుట	...	966
నారదుఁడు రావణుని యమునితోఁ బోరుటకుఁ బురికొల్పుట	...	969
రావణుఁడు నారకుల విడిపించి యమభటులఁ బాశుపతాస్త్రమునఁ జంపి యార్చుట...		972
యమునితో రావణుఁడు సంగరముచేయుట	...	977
రావణాసురుఁడు రసాతలమునకుం బోవుట	...	982
రావణుండు బలిని జయింపఁ బోవుట	...	987
రావణుండు సూర్యునిపైకి యుద్ధము సేయఁ బోవుట	...	996
రావణుఁడు మాంధాతతోఁ బోరు సల్పుట	...	997
చంద్రునితోఁ బోరఁ బ్రయత్నించురావణుని బ్రహ్మ వారించుట	...	003

126

విషయము		పుట.
రావణుఁడు కపిలమహర్షిని గాంచి యుద్ధము చేయఁబూని యవమానమునొందుట	...	1007
రావణుఁడు బలవంతముగా స్త్రీలను గొనివచ్చుట	...	1014
రావణుఁడు మధుపురమ్ముపై దండెత్తుట	...	1018
రావణుఁడు రంభనుగాంచి మోహించుట	...	1023
రావణుఁ డమరావతిని ముట్టడించుట	...	1029
జయంతుఁడు మేఘనాదునితోఁబోరి మూర్ఛిల నింద్రుఁడు సంగరముచేయఁ బూన రావణుఁడు మూర్ఛఁగొనుట	...	1034
మేఘనాదుఁ డింద్రుని మాయాయుద్ధంబున నోడించి లంకకుం గొనిపోవుట	...	1038
బ్రహ్మ యింద్రుని విడిపించి యింద్రజిత్తునకు వరములొసంగి చనుట	...	1042
రావణుఁడు కార్తవీర్యుని జయింప మాహిష్మతీనగరంబున కరుగుట	...	1048
కార్తవీర్యుఁడు రావణుని జయించి పురంబునకుం గొనిపోవుట	...	1053
పులస్త్యబ్రహ్మ కార్తవీర్యునియొద్దకుంబోయి రావణాసురుని బంధముక్తునిజేయుట	...	1059
రావణుఁడు వాలిచే భంగపడుట	...	1061
హనుమంతుని జననము	...	1066
బ్రహ్మాదులు హనుమంతునకు వరములిచ్చి వాయుదేవు నలరించుట	...	1073
రాముఁడు భరతాదులతో సభ నలంకరించుట	...	1079
వాలిసుగ్రీవుల జననము	...	1081
రావణుఁడు సనత్కుమారునితో సంభాషించి విష్ణుమహిమ నెఱుంగుట	...	1086
సనత్కుమారుఁడు విష్ణువు రాముఁడై యవతరింపఁగలఁడని వచియించుట	...	1088
అగస్త్యుఁడు రామునకు రావణునినిశ్చయ మెఱింగించుట	...	1091
రావణుఁడు శ్వేతద్వీపమున కరుగుట	...	1092
రాముఁడు బంధుసామంతరాజులను బహూకరించి వారిపురమ్ముల కనుపుట	...	1101
సుగ్రీవవిభీషణాదులు సంతోషముతో నయోధ్యలో నొక్కసంవత్సరముండుట	...	1104
రాముఁడు సుగ్రీవవిభీషణాదుల గౌరవించి వారిపురములకుంబంపుట	...	1107
కుబేరుఁడు రామునిఁ బుష్పకంబు పరిగ్రహింపఁ బ్రార్థించుట	...	1109
రాముఁడు సీతతో నుద్యానవనమున విహరించుట	...	1111
చారుఁడు రామునితో లోకాపవాదముఁ దెల్పుట	...	1114
రాముఁడు జనాపవాదముం దెలుపఁ దమ్ముల నేకాంతమునఁ బిలిపించుట	...	1116
రాముఁడు లోకాపవాదమునుదెల్పి లక్ష్మణునితో సీత నడవుల విడిచిరమ్మని చెప్పుట	...	1118
లక్ష్మణుఁడు సీత నరణ్యములకుఁ బిలుచుకొనిపోవుట	...	1120
లక్ష్మణుఁడు దుఃఖించుచు సీతతో రామాజ్ఞను దెలుపుట	...	1123
లక్ష్మణుఁడు సీత నడవుల డించి దుఃఖించుచు మరల గంగానది దాఁటుట	...	1125
వాల్మీకిముని సీతను దనయాశ్రమమునకుం దోడ్కొని చని యూఱడించుట	...	1127
సీతకై వగచు లక్ష్మణుని సుమంత్రుఁ డూఱడించి పూర్వవృత్తాంతమును దెల్పుట	...	1130
సుమంత్రుఁడు లక్ష్మణుని భృగుశాపంబున రాముఁడు సీతను వదలెనని పల్కి యూఱడించుట,		1132

విషయము. పుట.

లక్ష్మణుఁడు సీతను వాల్మీకిమునిపర్ణశాలయందు విడిచినవార్త రామునకుం జెప్పుట ... 1135
రాముఁడు లక్ష్మణునకు నృగమహారాజుచరిత్రమును దెల్పి హితమును జెప్పుట ... 1137
నృగమహారాజు బ్రాహ్మణశాపము ననుభవించుపద్ధతి లక్ష్మణునకు రాముండు తెల్పుట ... 1139
రాముఁడు లక్ష్మణునకు నిమివసిష్ఠసంవాదమును దెల్పి వారివిరోధమును దెలుపుట ... 1141
వసిష్ఠముని దేహప్రాప్తికై బ్రహ్మను బ్రార్థింప నతఁడు ప్రత్యక్షమగుట ... 1143
వసిష్ఠ మిథిలరాజులను జననము ... 1146
యయాతివృత్తాంతము ... 1147
యయాతి పూరువలన వయస్సునొందుట ... 1150
శ్రీరామచంద్రుఁడు వసిష్ఠాదులతోఁ గొలువుకూటమును బ్రవేశించుట ... 1152
శునకము శ్రీరామునితోఁ దనవృత్తాంతమును జెప్పకొనుట ... 1154
గృధ్రోలూకోపాఖ్యానము ... 1158
శ్రీరామునికడకు మహర్షులు చనుదెంచుట ... 1164
చ్యవనుఁడు రామునకు లవణాసురునివృత్తాంతమును దెల్పుట ... 1166
రాముఁడు శత్రుఘ్నుని లవణాసురుంజంపి యారాజ్యమును బాలింపు మని చెప్పుట ... 1168
లవణాసురుం జంపునుపాయము రాముఁడు శత్రుఘ్నునకుం దెల్పుట
శత్రుఘ్నుఁడు రామాజ్ఞచే సేనలంగూడి లవణాసురునిపట్టణమునకుఁ బో[illegible] మే
శత్రుఘ్నుఁడు వాల్మీకివద్దనిం[illegible]గాంచుట
సీత కుశలవులను కుమారులం గనినవార్తవిని శత్రుఘ్నుఁ [illegible] సన్న గాశనుం
లవణాసురుఁడు మాంధాతను జంపినకథను చ్యవనుఁడు శత్రుఘ్నునకుం దె[illegible] 2
శత్రుఘ్నుఁడు లవణాసురుని నగరములోనికిఁ బోకుండ నిరోధించుట [illegible]
శత్రుఘ్నుఁడు లవణాసురునిం జంపుట ... [illegible]
శత్రుఘ్నుఁడు మధుపురమునఁ బండ్రెండేండ్లుండి రామునిఁజూడ నయోధ్య కరుదెంచుట. 118[illegible]
శత్రుఘ్నుం డయోధ్యకు మరలివచ్చుట ... 1186
శత్రుఘ్నుఁడు శ్రీరామునిఁ జూచుట, [illegible]న్నయాజ్ఞనొంది మరల మధురాపురికింబోవుట. 1188
మృతపుత్రునిందెచ్చి బ్రాహ్మణుఁడు రాజద్వారమున నాక్రోశించుట ... 1190
నారదుండు రామునకు బాలునిమృతికి హేతువుం దెలుపుట ... 1191
రాముఁడు దక్షిణదిక్కునఁ దపస్సుచేయు శూద్రునిం గాంచుట ... 1194
రాముఁడు శంబుకుని జంపి బ్రాహ్మణశిశువు బ్రదికించుట ... 1195
అగస్త్యుఁడు రామునకు శ్వేతరాజోపాఖ్యానముఁ జెప్పుట ... 1199
అగస్త్యుఁడు రామునకు నాభరణము దొరికినవిధముఁ దెలుపుట ... 1201
దండకునివృత్తాంతము రామునకు నగస్త్యమహాముని చెప్పుట ... 1203
దండుఁ డరజను బలాత్కరించుట ... 1205
శుక్రుఁడు దండునకు శాపమొసంగుట ... 1206
రాముఁడు మరల నయోధ్యకు వచ్చుట ... 1209
రాముఁడు రాజసూయముచేయఁ బూన భరతుఁడు వలదనిచెప్పఁగా నంగీకరించుట ... 1210

విషయము		పుట
లక్ష్మణుఁడు రామునకు వృత్రాసురుని చరిత్రంబును దెలుపుట	..	1212
ఇంద్రుఁడు వృత్రాసురుం జంపి బ్రహ్మహత్యను బొందుట	...	1214
ఇంద్రుఁ డశ్వమేధమున బ్రహ్మహత్యను బాయుట	...	1216
శ్రీరాముఁడు లక్ష్మణునకు నిలోపాఖ్యానము చెప్పుట	...	12 8
ఇలుఁడు స్త్రీరూపము నొంది వనమున విహరింప బుధుఁడు కామించుట	...	1220
బుధునివలన స్త్రీత్వమొందిన యిలుఁడు పురూరవసుండను కొడుకును గనుట	...	1222
ఇలుఁ డశ్వమేధము చేసి యీశ్వరానుగ్రహమున శాపమోక్షము నొందుట	...	1224
అశ్వమునకు వలయుపరికరముల నిర్మింప లక్ష్మణునకు రాముఁ డాజ్ఞయిచ్చుట	...	1227
శ్రీరాముఁ డశ్వమేధము చేయఁబూనుట	...	1229
కుశలవులతో వాల్మీకి యశ్వమేధముఁ జూడఁబోయి వారిచే రామాయణమును బాడించుట.		1231
కుశలవులు గానముచేయు రామాయణమును శ్రీరాముఁ డాకర్ణించుట	...	1233
రాముఁడు రామాయణమును విని కుశలవులఁ దనకొడుకులనుగా నెఱిఁగి సీత సభలో శపథముచేయునట్లు చేయుమని వాల్మీకిం బ్రార్థించుట	...	1236
వాల్మీకి సీతతోఁగూడి సభకువచ్చి కుశలవులు సీతసుతులగుటం దెలిపి శపథము చేయు దుతు వ ననుజ్ఞయిమ్మని ప్రార్థించుట	...	1237
:డు భరతాదులతో స్వాపవాదమునకై శపథము సీతచేఁ జేయింపవలయునని వాల్మీకిని బ్రార్థించుట.		1240
గ్రీవుల జననము	...	1241
:ఁడు సనత్కుమారునితో సంభాషించి దేవినిస్త్రమేధచేయఁబూని బ్రహ్మచే నివారింపఁబడుట.		1243
మారుఁడు విష్ణువు రాముఁడై బూర్తిచేసి కొడుకులతో నయోధ్యను బ్రవేశించుట		1246
ుఁడు రామునకు గ్వారాజుమీఁదికి భరతుండు సేనతో బయలుదేఱుట	...	1248
ఁడు శ్వేతగంధర్వులజయించి కొడుకులకు రాజ్యము పంచియిచ్చి రామునికడకు వచ్చుట.		1251
ఁడు క్ష్మణతనయులను గారుపథదేశమున నిల్పి రాముఁడు భరతలక్ష్మణులను బ్రయాణమును జేయుట.		1253
మునిరూపమున నీశ్వరుఁడువచ్చి శ్రీరామునితో రహస్యముగ భాషించుట	...	1254
కాలుఁడు విష్ణుమూర్తివని రామునకుం జెప్పి వైకుంఠమునకు రమ్మనుట	...	1255
రాముఁడు కాలునితో సంభాషించుతఱి దుర్వాసుండు వచ్చెనని లక్ష్మణుఁడు చెప్పుట	...	1257
రాముఁడు లక్ష్మణుఁ ద్యజింప నతఁడు వైకుంఠమున కరుగుట	...	1259
రాముఁడు భరతప్రార్థనమురీతిఁ గుశలవులకుఁ బట్టాభిషేకము చేయుట	...	1261
రాముఁడు శత్రుఘ్నసుగ్రీవులు తనతో రా ననుజ్ఞయొసఁగి హనుమద్విభీషణజాంబవదాదుల భూమి నిల్వ ననుజ్ఞ యొసఁగుట	...	1263
శ్రీరాముఁడు వైకుంఠమునకు సకలభల్లూకవానరులతోడను స్త్రీ బాల వృద్ధులతోడను బయన మగుట	...	1266
రాముఁడు సరయువులో మునిఁగి వైకుంఠమునకు పరివారముతోఁ జనుట	...	1268
ఫలస్తుతి	...	1270

శ్రీ ర స్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

యుద్ధకాండము - ౧-వ సర్గము.

క. శ్రీకలితవిపులవక్షా!, పాకారిప్రహితకార్య♦బద్ధాదర! నా
నాకద్రుహవనదహనా!, శ్రీకంఠహితైకనామ!♦ శ్రీరఘురామా!.
తే. అవధరింపు కకుత్స్థభూ♦పాన్వయాబ్ధి,శీతకిరణా! మహాత్మ! సం♦శ్రితసమస్త
దేవతానీక! యవ్వలి♦దివ్యకథను, భక్తి వినిపింతు వాల్మీకి♦సూక్తిరీతి.

రాముఁడు హనుమంతుని బ్రశంసించుట.

క. [1]అని హను[2]మంతుఁడు తత్త్వం, బును దెల్పిన నాలకించి ♦ భూపతి ప్రీతిన్
గని దానికిఁ జెప్పఁగఁ దగు, ననువున నిట్లనియెఁ దపను♦నాత్మజుతోడన్. ౧ 1

చ. హనుమ యొనర్చినట్టి పని ♦ యారయ గొప్పది యంతకన్న మే
దిని గురుకార్యముండదు మ♦దిం దలపోయఁగ నేరికైనఁ జే
యను దగియుండ దూహకును♦నైన నశక్యము [3]పన్నగాశనుం
డనిలుఁడు గూడి యిద్దఱును ♦ నబ్ధిని దాఁటుదు రెంతొ పూన్కితోన్. ౨ 2

క. మరుదాత్మజుఁ డొక్కఁడె సా,గరమున్ దాఁటు నటుగాన ♦ గరుడుఁ డనిలుఁ డీ
మరుదాత్మజుండు దక్కఁగ, నొరుఁడు మహార్ణవము దాఁట ♦ నోపఁడు ధరణిన్.

క. సురదానవగంధర్వుల, కురగులకున్ యక్షులకును ♦ నుగ్రతనులుగా
ధరఁ బరఁగినరాక్షసులకుఁ, బుర మయ్యది దుర్లభంబు♦పో యెదిరింపన్. ౪ 4

చ. దనుజవిభుండు రక్షణము ♦ తప్పక చేయఁగ నొప్పుచుండు నీ
హనుమయు [నేరిచేతఁ బుర♦మందు నదెట్టిదిగాని విఘ్నముం
గనక] బలంబు పెంపునఁ ద♦గన్ వెసఁజొచ్చి స్వకీయకార్యముం
బొనరిచివచ్చి నింకెవఁడు ♦ పోయి సజీవుఁడుగాఁగ వచ్చునే. ౫ 5

సీ. ఎదిరింపరాకయ ♦ యెల్లప్పు డసురులచేత రక్షితయయి ♦ చెలఁగులంక
నెవ్వఁడు చొరఁగలఁ ♦ డీవాయుజున కిల బలవిక్రమంబులఁ ♦ బరఁగి యుపమ
గాంచువాఁ డెవ్వఁడు♦గలఁడు? విక్రమమునకును బలంబునకుఁ ద♦గినవిధమున
నీతఁడు లంకలో ♦ నెంతయు వనభంగముఖకార్యములఁ జేసి ♦ మోదమలర

1 యథావ దభిభాషితమ్-అనియూ. 2 ఇట "మ" అనునది గాయత్రియందుఁ బదునేనవ యక్షరమని తెలియునది. 3 అన్యత్ర గరుడాద్వాయోః-అనియూ. గరుడవాయూ మిళిత్వాత రేతాం అయం త్వేక ఏవాతరదిత్యర్థః-అనివ్యాఖ్య.

తే. భృత్యకార్యంబొనర్చును ♦ [1]విభునియాజ్ఞఁ
బొందకయె న్యాయమే యిది ♦ పోలినట్టి
పనిని గొప్పదిగాఁ జేసెఁ; ♦ దనవిభుఁ డతి
దుష్కరక్రియఁ జేయ భృ♦త్యునిని బనుప. ౬ 6

క. పని దానిఁ జక్కనొనరిచి, తనవిభునందున్న ప్రీతిఁ ♦ దత్ప్రియకృత్యం
బును నింకఁ జేయు నెవ్వఁ డ,తని [2]నుత్తమభృత్యుఁడంచుఁ ♦ దజ్ఞు లనిరి నూ!.

తే. ఎవ్వఁ డుత్సాహశక్తుల ♦ నెసఁగి విభుని
యాజ్ఞ యైనట్టికార్యంబు ♦ నాచరించి
దాని కనుకూలమయి తన♦తేని కెంతొ
ప్రియమయిన వేఱుపనిఁ జేయ♦కయ మరలునొ. ౮ 8

క. అతనిఁ మధ్యమభృత్యుని, మతియందును నట్టిఁడుగ నె ♦ మాన్యులు మును స
న్నుతిఁ జేసి; రెట్టిభృత్యుఁడు, నితరములగు కృత్యవితతి ♦ నెన్నక మదిలోఁ.

ఆ. తా సమర్థుఁడయ్యు ♦ ధరణీశుకార్యంబ,తనిమహాజ్ఞ నొంది♦యును నొనగుప
కుండు నధమభృత్యుఁ ♦ డుర్వి నాతండని, యార్యులంద్రు;పవను♦నాత్మజుండు.

క. తనకానతి యిచ్చినయా, పనినంతయుఁ జేసి పతికిఁ ♦ బరమప్రియమౌ
వనభంగాదికకృత్యం, బును జేసెను సాధుసుగుణ♦ముల నలరుటచేఁ. ౧౦ 11

క. [3]అని నపజయమును గని బల,మునకుఁ లాఘవము గల్గు♦పోలిక కృత్యం
బును జేయక సుగ్రీవున, కనుపమసంతోష మొదవు♦నట్లుగఁ జేసెఁ. ౧౦౪

క. మరుదాత్మజుఁ డిటు లంకం, దరుణిం గని వచ్చుటను ని♦తాంతము నేనుఁ
[4]బరమబలుం డగునాసో,దరుఁడుఁ మద్వంశభవులు ♦ దారుణభంగిఁ. ౧౧

తే. [5]అవమతికి నోర్వఁజాలక ♦ యాత్మహత్య
చేసికొనకుండ ధర్మసం♦స్థితిని గాంచు
వారమైతిమి; ప్రియతమ♦వార్త లిట్లు
పలుకుచున్నట్టి యీగాలి♦పట్టి కిపుడు. ౧౨ 14

క. అనురూపమౌ ప్రియంబును, నొనరుపకున్నాఁడ ననెడు♦నురుతాపము నా
మనమును దీనత్వంబును, గనఁజేయుచునున్న; దిట్లు♦గా నీతంఁడుఁ. ౧౨౪ 15

క. మాయనువుల నిలిపెను; దమి, నీయాద్యునకితని కిప్పు ♦ డేను బ్రతికృతిం
జేయందగు కాలం బిది,గో యరుదుగ వచ్చె నీఁద♦గును నేమైనఁ. ౧౩ 16

---

1 అనియుక్తప్రకృతకార్యానుకూలకార్యాంతరకరణేనాపి మహత్కార్యమ్ సంసాధితమ్-అని వ్యాఖ్య. దీనిభావమే యిట సూచితము. 2 తమాహుః పురుషోత్తమమ్-అనిమూ. 3 న చాత్మా లఘుతాం నీతః-అనిమూ. రాత్రుసైర పరాజితత్వాత్-అనివ్యాఖ్య. 4 లక్ష్మణశ్చ మహాబలః - అనిమూ. 5 ఇందువ్యాఖ్యాభిప్రాయమున్నది.

ఆ. [1]ఏమి యొసఁగువాఁడ ♦ నెల్లయర్థంబుల, నిడినఁ దాపమాఱు♦నే యొసంగ
నరయుచున్నయట్టి♦యాలింగనం బిదె, యఖిల మొసఁగినట్టి ♦ దగును గాక.

క. అనిపలికి రాఘవుఁడు తమిఁ, దనయంగములెల్ల సమ్మ♦దంబున నిక్కన్
జనకజఁ గని పనిసాధిం,చినయమ్మహితాత్ము హనుముఁ ♦ జేర్చెఁ గవుఁగిటన్.

క. మనమున రవంతధ్యానం, బును జేసి రఘూత్తముండు ♦ పూనికఁ దగు నా
వనచరపతి సుగ్రీవుఁడు, వినుచుండఁగ నిట్టులనియె ♦ వే పవనజుతోన్. ౧౫

క. వనరాశి దాఁటి లంకం, గని యందుం జొచ్చి సీతఁ ♦ గాంచితి విటు లి
ప్పని చక్కఁగ నెఱవేర్చెను, వనరాశిం దలఁచుకొనిన ♦ వాయుతనూజా!. ౧౬

క. మన మెంతో విషాదంబును, గనుచున్నది మరలఁ; దగ న♦గాధజలములన్
దనరుచు దుష్పారంబై, వనరాశి చెలంగుదాని ♦ వనచరు లెల్లన్. ౧౭ 21

తే. ఒక్కటిగఁ జేరి చక్కఁగ ♦ నుదధిదక్షి
ణతట మేలాగుపొందనో; ♦ నాకళత్ర
మునకు సంద్రముదాఁటి వ♦చ్చునటు లిచటి
వార్త తెల్పఁగఁబడియె, నీ♦వనచరు లిఁక. ౧౮ 22

క. సరిదధిపతి నేలాగునఁ, దరియింతురు? దానికెట్టి♦తంత్రము గలుగున్
బరికింపఁ దోఁపదే; యని, యరిసూదనుఁ డతుల బాహుఁ♦డగు రాఘవుఁడున్.

క. హనుమంతుఁ గాంచి పల్కుచు, వనటం గుందుచును జాల♦భ్రాంతుండగుచున్
మనమునఁ జింతించుచు నుం,డెను గృత్యం బే దటంచు ♦ నేర్పు చెలంగన్.

ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

సుగ్రీవుఁడు రామచంద్రు నాశ్వాసించుట.

క. అంతట దశరథనరపతి, కాంతునితనయుండు మోద♦కలితుండగుచున్
గాంతావిషయశ్రవణా,త్యంతవిషాదమును బొంద ♦ నగచరవిభుఁడున్. ౪

క. లలితగుణాకరుఁ డోటన్, బలికెన్ రాఘవునితోడఁ ♦ బటుశోకంబుం
దొలఁగింపఁ జేయువాక్యం,బులతో; వీరాధివీర! ♦ భూపలలామా!. ౧ 26

ఆ. ప్రాకృతుండువోలెఁ ♦ బరితాపమొందెద, వేమి? నీవు మాను ♦ మింక దీని
ధరఁ గృతఘ్నుఁడైన♦నరుఁడు సౌహృదమును, వదలునట్లు దీని♦వదలు మనఘ.

సీ. జనకజవృత్తాంత♦మును శత్రునిలయంబుఁ దెలిసినపిదప నీ♦తీరున వగ
నొందఁ గారణము దే♦మో రాఘవా! నాకుఁ దోఁపకయున్నది; ♦ భూపతిలక!

---

1 ఏష సర్వస్వభూతస్తు పరిష్వంగో హనూమతః-అనిమూ. ఇట వ్యాఖ్యాభిప్రాయము సంక్షిప్తమని తెలియఁదగు.

[1]యాగామిగోచరం♦బగుమతి యలరంగ నీతిశాస్త్రంబును ♦ నేర్చి ప్రాజ్ఞుఁ
డవయి యుఁబండితుఁ♦డవయి యుఁదగుదువుగనుకశోకముమాను♦మనఘ! యోగి

తే. పరమపురుషార్థదూషణ♦పరతఁ గాంచు
బుద్ధివిడనాడునట్లు నీ♦భూరిపౌరు
షమును దూలించు పాపాత్మ♦కమగునిట్టి
బుద్ధి విడనాడవయ్య యో♦పురుషవర్య!. ౮ 28

చ. వననిధి నెట్లుదాఁటనగు ♦ వాసవశత్రుని కేతనంబు నే
యనువునఁ గాంచనౌననెడు♦నట్టితలంపును మానవయ్య! న
క్రనికరసంకులంబయిన♦కంధిని దాఁటుదు మేము పూన్కిమైఁ
జని యలలంకకోటలను ♦ జయ్యన నెక్కుదు మంత రావణున్. ౯ 29

క. అనిమొన వధియింతుము; కావునఁ దాపము మానవలయు ♦ బొదలెడుశోకం
బున మది వ్యాకులమై దానిన యుత్సాహంబు చెడును ♦ నృపశార్దూలా!.

తే. దాన దైన్యంబు గలుగు న♦ద్దానివలన
నర్థములు చెడు నన్నియు ♦ నంతె కాక
వ్యసనమును సంభవించు; స♦హాయ మేమి
యున్నదని చింతఁబూనకు ♦ మో! మహాత్మ!. ౬ 31

క. శూరులు సమర్థులగువారి, వీరులు యోధాధిపతులు ♦ వేవురు గల రా
వీరులు త్వత్ప్రియమునకై, ఘోరాగ్నిం జొరఁగ నాలు♦కొనుచుండ్రు విభూ!.

క. ఇది యెటు తెలిసె ననన్ సమ్మద మొందుచు నున్నవీరి♦మాటలవలనన్
విదితంబే; దృఢతర్కం, బుదయించెను నామనమున ♦ నోరఘురామా!. ౭౪

ఉ. పౌరుషమూని నేను దృఢ♦పాపమొనర్చినరావణాసురున్
నీరిపుఁ జంపి జానకిని ♦ నీకడఁకున్ గొనివచ్చునట్లు లో
భూరమణా! మనోదృఢము ♦ పూని ననుం బురికొల్పఁగాఁ దగున్
వారిధియందు సేతువును ♦ బాగుగఁ గట్టెడునట్లు లాదటన్. ౯ 34

మ. దనుజాధీశ్వరుపత్తనంబుఁ గనుచం♦దం బెట్లు సిద్ధించునో
యనఘా! యాగతి నుత్సహింపుము త్రికూ♦టాఖ్యాద్రిశృంగంబునన్
గననై చెల్వగులంకఁ గాంచఁగనె యా♦క్రవ్యాదవర్యుండు చ
చ్చినయట్లే మది నిశ్చయింపఁదగు నో♦శ్రీజానకీనాయకా!. ౧౦౪ 35

క. వరుణాలయమాచు భయం, కరమై తనరారునట్టి♦ఘనవారిధిలో
గురుతరసేతువు గట్టక, తరమే సేంద్రామరాళి ♦ తత్పురిఁ జూడన్. ౧౧౪ 36

ఆ. [2]దనుజపత్తనంబు♦దాఁక సేతువు గట్టి, నట్టితఱిని వనచ♦రాళి యద్ది

---

1 మతిమాంఛ్ఛాస్త్రవిత్ప్రాజ్ఞః పండితశ్చాసి రాఘవ-అనిమూ. మతిప్రాజ్ఞముఖ్యశబ్దములకు వ్యాఖ్యాకర్తలు వ్రాసినయర్థ మిట వివృతము. 2 జిత మిత్యుపధారయ-అనిమూ.

జలధి దాఁటిపోయి ♦ జయము గాంచినదని తలఁపవలయు వేయి♦పలుకులేల.

క. వనచరులు వీరు స్వేచ్ఛం, గొనఁగల రేతనువునైనఁ ♦ గొంకరు యుద్ధం
బున శూరులౌట [లంకన్, దనుజులతోఁ బెఱికి తేఁగఁ♦దగుదురు శక్తిన్.]

క. మనుజేశ! దుఃఖనిరతిన్, గనుచున్ సర్వార్థనాశ♦కంబయి తగు బు
ద్ధిని దీని వదలుమా! జగ,మునఁ బురుషునివిక్రమంబు ♦ పోవు వగవఁగన్. ౧౪

తే. ఓమహాప్రాజ్ఞ! పౌరుష ♦ మూనియుండు
పురుషుఁ డికాలమున దేనిఁ ♦ బూనియుండ
వలయునో యట్టిధైర్యంబుఁ ♦ బౌరుషంబు
నాశ్రయింపుము మనకార్య ♦ మగు ధ్రువంబు. ౧౫ 40

సీ: శూరులు త్వద్విధుల్ ♦ పూరుషులు మహాత్ము లగపడువిషయమం♦దైన నాశ
మొందినవిషయంబు♦నందైన దుఃఖంబు నొందఁగాఁ దగ దట్టు ♦ లొంద నద్ది
సర్వార్థములకు నా♦శకమగు; నీవన్న మతిమంతులందును ♦ మాన్యతముఁడ
వఖిలశాస్త్రార్థంబు♦లందుఁ బండితుఁడవు నాయట్టిసచివుల♦సాయ మూని

తే. పగతునిం జంపు మిప్పుడు ♦ పార్థివేంద్ర!
యనిని విలుదాల్చి నీవుండు♦నపుడు మ్రోల
నిలువఁ జాలినవాఁడును ♦ గలఁడె ముజ్జ
గముల దీపము చేఁబూని ♦ కలయ వెదక. ౧౬ 41

క. వనచరులెల్లరు చేయం,గను దగునీపని రవంత♦గాని వినాశం
బును బొందలేదు; దుస్తర,వననిధిఁ దరియించి వేగ ♦ వారిజనేత్రన్. ౧౭ 42

క. కనఁగలవు రాఘవా! నీ,మనమున నీవఱకుఁ గలయ♦మంగళకరమా
పెనువగ నిఁక విడువుము క్రుధఁ, గొనఁదగునిశ్చేష్టులైన♦క్షోణీశు లిలన్. ౧౭½

తే. విగతభాగ్యులై యగుదురు ♦ వినుము కోప
మూనువానిని గని భీతిఁ ♦ బూనుచుందు
రెల్లవారును మముఁ గూడి ♦ యెంతో భీతి
కరుఁడు నదులకుఁ బతియునౌ♦కడలిఁ దాఁట. ౨౦½ 44

తే. ఏయుపాయము తోఁచునో ♦ యింక దాని
సూక్ష్మబుద్ధి విచారింపు; ♦ చొరఁగరాని
కడలి నాసైన్య మెల్ల నొ♦క్కటిగఁ గూడి
దాఁటె జయ మొందెనని మదిఁ ♦ దలఁపవయ్య. ౨౧½ 45

చ. విను మిఁకఁ గామరూపులయి ♦ విక్రమసంపద సంగరంబునం
గని తనరారునీకపు ల♦ఖండశిలాతరువృష్టిచేత నా
దనుజులఁ జంపువారు సుము! ♦ దప్పక యొట్టిటులో యపారమా
వనధిని దాఁటువార మని ♦ వైరియుఁ జచ్చెనటంచు నెన్నుమా!, ౨౩½ 46

క. పలుమాటలేల విజయము, గలుగును దప్పదయె శుభము ♦ గల్పింపంగాఁ
గలిగిననిమిత్తములు తోఁచె లలిఁ హార్షంబు మదిని ♦ జెందెదునాకున్. ౨౮౫

రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

రాముఁడు లంకానగరదుర్గాదులరీతి నడుగ హనుమ వివరించుట.

క. కాకుత్థ్సుం డగురాఘవుఁ, డాకపినాయకుఁడు మిగుల ♦ ననువునఁ బలుకన్
బ్రాకటసారజ్ఞుండగు, టాకర్ణించుచు గ్రహించి ♦ హనుమకు ననియెన్. ౧

ఆ. తపముచేతఁగాని ♦ తగ సేతుబంధంబు,నలునఁగాని కడలి ♦ జలవిహీన
ముగ నొనర్చిగాని ♦ మొనసి సంద్రము దాఁటఁ, జాలువాఁడ నెట్టి♦సరణినైన.

క. హనుమంతా! దుర్గమముగఁ, గనఁబడులంకాపురికిని ♦ గలదుర్గాళుల్
వినిపింపు మెన్నియుండునొ, ఘనసేనాపరిమితియును ♦ గణుతింపఁ దగున్. ౩౫

తే. ద్వారరక్షణకృత్యమే♦భంగిఁ జేయఁ,బడుచునుండునొ పురమును ♦ భద్రరీతిఁ
గాఁగ నెన్నెన్నిరీతులు♦గా నదెట్టి, పరిఖలాదిగ సాధన♦పటలి తగునొ. ౪ 51

చ. దనుజులగేహముల్ తెలియఁ ♦ దప్పక చెప్పుము వింటి ముందె; నై
నను గనినట్లు దానిని వి♦నంగను గోరెద; లంకలోనఁ గ
ల్గినయవి యెల్లఁ గాంచితివి ♦ లీలఁగ నున్నవి యున్నయట్లు గా
వున నటులే వచింపు [1]మిఁక ♦ బుద్ధివిలాసము నొంది యుండుటన్. ౫ 52

క. అనియడిగిన రాఘవుని వ,చనమును విని [2]వాక్యవిదులఁ ♦ జతురుండగు నా
యనిలకుమారుఁడు రామున, కనియెను; శ్రీరామ! లంక♦యందలిగుణుతుల్.

సీ. ప్రాకారపరిఖాది♦పరికరనిర్మితి, దానిచే రక్షింపఁ♦దగు విధమును,
బలములు దానిఁ గా♦పాడురీతియు, రాక్షసులకు రావణునిపైఁ ♦ గలుగుభక్తి
యును, రావణాసురు♦ఘనతేజమున లంకకొదవినభాగ్యంబు; ♦ నుదధిఘోర
తరశక్తియును, బుర♦వర మగులంకలో బలసముదాయవి♦భాగ, మట్లె

తే. వాహనాదులసంఖ్యయు, ♦ వరుస విన్న
వింతునని కపికులముఖ్యుఁ ♦ డెంతొయాదృ
తిని వచించెను నీరీతి; ♦ దనుజులందు
సంతసంబున నుందు రే♦చింతలేక. ౯ 54

క. మత్తిల్లినకరిఘట లా,పత్తనమున నిండియుండు ♦ బహువిస్తృతిచే
నుత్తమమై కన్పట్టు న,హోత్తరముగ రథవరములు ♦ నలరుచునుండున్. ౧౦

చ. దనుజులు గుంపులై యలర ♦ దారుణరీతిగ నుండుగుఱ్ఱముల్
వినుతికి నెక్కనుండురిపు♦వీరుల కయ్యది దుర్గమంబుగాఁ

---

1 సర్వదా కుశలో హ్యసి-అనిమూ. 2 వాక్యం వాక్యవిదాం శ్రేష్ఠః-అనిమూ.

గనఁబడుద్వారముల్ దృఢతఁ ♦ గాంచుచు నాలుగు చూడఁగాఁబడున్
ఘనములుగాఁ గవాటములు ♦ గ్రాలును నాయనకీల లొప్పఁగన్. ౧౧ 56

[1]తే. గడియమ్రాఁకులు వానికిఁ ♦ గడువిశాల
ములుగ నమరుపఁబడియుండుఁ ♦ జెలఁగునశ్వ
విపులములుగాఁగ నందును ♦ విశిఖశిలల
వైచుయంత్రము లొప్పు దు♦ర్వారములయి. ౧౨ 57

క. పరబలము లొక్క యెత్తున, నరుదెంచిన వాని వైచి ♦ యందుఁ జొరఁగనీ
కరుల మరల్చును నయ్యవి;, సురవైరులు పెక్కుమంది ♦ శుంభచ్ఛక్తిన్. ౧౩

సీ. ద్వారంబులందొక్క♦సారి నూర్వురఁ జంపఁజాలి భయంకర♦సరణిఁ బొలిచి
నిశితాగ్రములు గ్రాల ♦ నిర్భరంబులునయి తగుపరిఘంబులు ♦ దారుణగతి
శతసంఖ్యలుగ శత్రు♦జాలంబు నడఁపంగనునిచియున్నారు; మ♦హోగ్రరీతి
నలరునాపురిచుట్టు ♦ హాటకప్రాకార మున్నతమై యొప్పు♦చుండు దుర్గ

ఆ. ధర్షణముగ నం దు♦దారవైదూర్యవి,ద్రుమము లనులమౌక్తి♦కములు పద్మ
రాగములును బొదుగ ♦ రంజిల్లుభాగముల్,గలవు; దానిచుట్టు♦గడు బెడఁగయి.

క. సంతతశీతలసలిలా,క్రాంతములయి భీమములుగఁ ♦ గానంబడి యిం
తింతని చెప్పంగను రా,నంతటిలోఁతునఁ జెలంగు♦నట్టిపరిఖలున్. ౧౫ 60

క. మీనంబులు నక్రంబులు, గానంబడ వెలయుచుండు ♦ క్ష్మాపాలక! పెం
పూనినద్వారస్థలముల, దానిఁ జొరన్ మార్గములు ని♦తాంతము పృథుతన్.

సీ. పరిఖాళిమీఁదుగా ♦ సురుచిరతరఫలకముల నిర్మింపఁగఁ ♦ గ్రాలునాల్గు;
వానిని నవ్వల♦వైచుటకును మఱి వలసినతఱి నమ♦ర్పను దగునటు
లున్నతయంత్రంబు ♦ లొగి నమరుపఁబడి యున్నవి రక్షించు♦నుగ్రదనుజు
లకు గృహంబులు విశా♦లములయి చాలుగావిరచింపఁబడినవి ♦ పరులబలము

ఆ. లెపుడు వచ్చు నప్పు♦డెల్ల నాయంత్రంబు, లందుఁ గలుగుదారు♦బృందములను
జిమ్మివైచుఁగానఁ ♦ జేరలే రద్దాని,యంత్రము లవి కాచు ♦ నాపురమును. ౧౭

[2]క. విను మందుత్తరమార్గం,బున దారువినిర్మితమయి ♦ పొలుచునదియె చ
క్కనిరీతి దృఢ మకంప్యం,బునునయి కనుపట్టుదానిఁ ♦ బోల వితరముల్. ౧౮

క. కనకస్తంభంబులు పె,క్కు నిలుపఁగాఁబడియె నవ్వి ♦ కుందఁగ నీకే
యనవరతము నామార్గం,బును గాచునగడ్తలోనఁ ♦ బొలుచుచు మిగులన్.

క. దానిని గాపాడెడునా,దానవులకు నూతగాఁగఁ ♦ దగువేదిక లె
న్నోనిర్మింపంబడియెన్;, భూనాథా! రావణుండు ♦ భూతభయదుఁడై. ౧౯

క. ద్యూతాదికములఁ గలఁగని, చేతం బలరారఁ దనదు♦సేనలఁ గనఁగా

---

1 తత్రే షూపలయంత్రాణి-అనిమూ. శరశిలాక్షేపకయంత్రాణి-అనివ్యాఖ్య. 2 ఏకస్త్వ
సంక్రమ స్సుమహాదృఢః-అనిమూ.

నేతజి ప్రమాదమొందక, యే తా నని చేయఁగోరి♦యే యుద్యతుఁడా. ౧౯

క. గిరిశృంగంబున నుంట న, గర మయ్యది యెక్కి పోవఁ♦గా సాధ్యం బె
త్తిరుణమునఁ గాకయలరును, సురలకుఁ బో నలవిగాదు ♦ శూరప్రవరా. ౨౦

[1]చ. కనుఁగొన భీతిదం బగుచుఁ ♦ గానన పర్వత వారిదుర్గముల్
కనకవిశాలసాలపరి♦ఖామయమౌచును గృత్రిమంబుగాఁ
దనరెడుదుర్గ మిప్పగిది ♦ దానికి దుర్గచతుష్టయంబు పెం
పునఁ దగియుండు; దూరతట♦భూరిసముద్రపుయానశూన్యభూస్థలిన్. ౨౧ 68

క. పుర మయ్యది యున్నది సా, గరమును దాఁటుటకు నౌక♦గలమార్గం బే
యరయంగ లేదు వార్తలఁ, బరికింప నుపాయము కను♦పట్టదు రామా!. ౨౨

క. జలమార్గము లంకకు ని, మ్ముల వెలసెడు; దేవనగర♦ముం బోలినని
స్తులపుర మది హయనాగం, బులచేతన్ నిబిడమగుచుఁ ♦ బోరఁ దగనిదై.

క. కనుపట్టు దుర్జయమునై, ఘనగిరిశృంగమున దుర్గ♦కలితంబయి వా
రినిబిడపరిఘావృతమై, కనఁదగియుండును శతఘ్ని♦కలు యంత్రాళుల్. ౨౩ 71

ఆ. కుమతియైనదనుజ♦కుంజరుపురమును, గరము నలరఁ జేయు; ♦ క్ష్మాపతీంద్ర!
తూర్పుద్వారమందు ♦ దుష్టరాక్షసవీరు, లయుతసంఖ్యలుందు ♦ రమితబలులు.

[2]సీ. శూలహస్తులుగాఁగ ♦ శోభిల్లువారు, దురాధర్షులయి సంగ♦రాంగణమున
ఖడ్గంబులను బోరఁ♦గలవారు; దక్షిణద్వార మున, దిభవాజి♦వరరథములఁ
గాల్బలంబులఁ గూడి ♦ కలకురాక్షసు లొక్కలక్షయున్నా రతు♦లప్రతాపు
లందలియోధు లో♦యవనీశ! పశ్చిమద్వారభాగంబున ♦ భటులసంఖ్య

తే. లక్షదశకంబు వార లె♦ల్లరును జర్మ
ఖడ్గధరులయి శస్త్రాస్త్ర♦గణము నెఱిఁగి
యుందు రయ్యుత్తరద్వార♦మందు నర్బు
దముగ లెక్కింపఁ దగినట్టి♦దనుజు లుండ్రు. ౨౬ 73

క. అందుం గొందఱు రథికులు, గొందఱు తురగాధిరోహ♦కులు నగుదు రిఁకం
గొందఱు నాగారూఢులు, గం దగి కులముఖ్యులగుచుఁ ♦ గడుఁ బూజితులై.

తే. అలరుచుండ్రు; దురాధర్షు♦లైనయసుర
లందు మధ్యమభాగంబు♦నందుఁ బెక్కు
వేలకొలఁదిగ నున్నారు ♦ వినుము వార
లెల్ల నొకకోటి యుందు ర♦హీనశౌర్య!. ౨౯ 75

క. సంచారమార్గముల నే, మించినశౌర్యమున వేడ్క♦మిగులన్ రామా!
త్రుంచితిఁ బరిఘంబుల మా, యించితిఁ గాల్చితిని లంక♦నెల్లఁ దిరుగుచున్.

---

1 స్థితాపారే సముద్రస్య దూరపారస్య రాఘవ - అనిమూలము. 2 సర్వే ఖడ్గాగ్రయోధినః- అనిమూలము.

సీ. *సాలంబులం బూన్కి ♦ గూలఁగాఁ ద్రోచితి నాల్గవపాలు దా♦నవభటులను
విక్రమాఢ్యుల యము♦వీటికిఁ బంపితి నేయుపాయంబున♦నేనిఁ గడలిఁ
దరియింత; మీావన♦చరులెల్ల నాలంక హతమొనర్చిరయని ♦ యవధరింపు
మంగదద్వివిదులు ♦ నాజాంబవంతుఁడు నల పనసులును సే♦నాపతియగు
తే. నీలుఁడును, మైందుఁడును గంధి ♦ లీల దాఁటి
పోయి పర్వతవనరాజి♦భూరిఖాత
వప్రతోరణయుతముగ ♦ భవనయుతము
గాఁగ లంకను నిటకుఁ దేఁ♦గలరు రామ!. 33 77
క. కావున మిగిలినకోఁతుల,తోనే పనిగలదు నీకుఁ ♦ దొందరగా నీ
సేనలలో ముఖ్యులకును, నానతి యిడి యరులఁ గెలువ♦నగు కాలంబున్.
క. పరికించి యంగదాదులఁ, బురికొల్పుచు లంక కరుగఁ♦బోలినరీతిన్
ద్వరపడి పయనముఃచేయుము, ధరణీశ! విచారమేల ♦ ధైర్యము గొనుమా॥.

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

-ంఓఁ రామాదులు కపిసేనలతోఁ బయన మగుట. ఓఁం-

ఆ. సత్యవిక్రముం డ♦సదృశతేజుఁడునగు, రాముఁ డనిలతనయుఁ ♦ డేమి చెప్పె
దానినంతయు విని ♦ తగ నిట్టులనియెను;, భయదదనుజనగర♦వరముఁ గూర్చి.
క. తెలిసితివి గాదె దానిని, గలవిలపాటొందఁజేసి ♦ కడురయమున నే
విలయంబు నొందఁజేసెదఁ, దలఁపుము సత్యమని దీని ♦ దర్పసమగ్రా!. ౨
క. అని సుగ్రీవునితో ని, ట్లనియెను నీలగ్నమందె ♦ యరుగం దగునం
చని తలఁచెద నాకాశం,బున నడుమన్ భాస్కరుండు ♦ పొలిచెం గంటే!. ౨౫
క. ఈయభిజిల్లగ్నంబున, నే యరుగం దగును విజయ♦మే సిద్ధించున్
బాయక మధ్యాభ్రంబున, నీయుర్కుం డుండ జయము♦నే గల్గించున్. ౩౫
ఆ. ఈముహూర్తమందె ♦ యేఁ జనుదునయేని
సీత నపహరించి ♦ చెలఁగుదనుజుఁ
డెచటి కేగఁజాలు ♦ నెత్తటి నైనను;
నొక్కయాతురుఁడు మ♦హోగ్రవిషము. ౪ 81
క. తానుగఁ గ్రోలి తదీయా,నూనజ్వాలలకుఁ జిక్కి ♦ నూఱువిధములన్
దా నలజడిఁబడి యమృతము, గానంబడ దాఁకి ♦ గతసాధ్వసుఁడై. ౪౫
క. జీవించునట్లు సీతయు, నావచ్చుట యాలకించి ♦ నన్ బ్రదుకంగాఁ

---

* బలైకదేశః క్షుపితః-అనిమూలము. బలైకదేశః=సేనాచతుర్థాంశ ఇత్యర్థః- అనివ్యాఖ్య.

దా వేడ్కనొండు; నుత్తర, నా వఱలెడు తార ఋాది♦నంబునఁ జెలఁగెన్.
క. తారాబల మీాదినమున, నారయ బాగున్న దెల్లి ♦ హస్త గదా! యీా
యారంభమునకు శుభదం, బా రయమున నేఁడె సేన ♦ లన్నియుఁ బూన్కిన్.
ఆ. బయలు వెడలునట్లు ♦ పాటింపుమీా యాజ్ఞ, శకునవితతి నాకు ♦ సాధురీతి
గానఁబడెడు దనుజ♦కాంతుని వధియించి, జనకకన్యఁ దేఁగ♦లను నిజంబు. ౮
క. [1]నాదగు నేత్రం బిదుగో, మీాఁదుగఁ జలియింపఁ జొచ్చె ♦ మేలుగ దీసన్
నాదగు కోర్కి ఫలించును, గా దిఁక వ్యర్థమని తెల్పు♦కరణి హరినరా!. ౯
ఆ. కార్యకోవిదుండు ♦ కడుధర్మమతి రాముఁ, డాత్మవాక్యములను ♦ నానసచర
పతియు లక్ష్మణుండు ♦ బళిబళి యనుచుండ, మరల నినజుతోడ ♦ నుండలించె.
క. చనుఁగాక ముందు నీలుఁడు, వనచరు లోకలక్షసంఖ్య ♦ బలవంతులు వెం
టను రాఁగ మార్గదర్శన, మునకై; మననీలుఁడు తన♦ముందటఁ దోఁపన్.
చ. ఫలములు మూలముల్ గలిగి ♦ పావనశీతలవారి కాననం
బులఁ దగి తేనెయుం దొరకు ♦ భూతలమార్గమునందు వేగ యి
బ్బలములతోడ నేగు; మిఁకఁ ♦ బాపమతుల్ [2]దనుజుల్ విషాదులం
గలిపి ఫలాళిమూలములఁ ♦ గమ్రజలంబులఁ గ్రూర్య మొప్పఁగన్. ౧౧ 92
ఆ. పాడుచేయుచుంద్రు ♦ ప్రాల్మాల కీవును, వార లట్లు చేసి ♦ బాధకలుగఁ
జేయకుండునట్లు ♦ చేసి కాపాడుమీా!;, దనుజ లోక్కవేళ ♦ దారుణగతి. ౧౨
క. వనదుర్గంబుల నిమ్నా,వనితలములఁ గాననముల ♦ బలముల మనలం
గని తలపడ నునుతురు గా,వున వానరు లంబరమునఁ ♦ బోయి నలుదెసల్.
క. పరికించి రిపులు కలరో, పరుగెత్తిరొ యుండలేదొ ♦ పరికింపఁ దగున్;
గరమున సారంబగు వా,నరబల మున్నయెడ నిల్వ ♦ న్యాయము సుమ్మీ.
క. మనపూన్కి భయంకరమై, కనఁబడు నందఱును శౌర్య♦కలితులెయయి యి
ప్పని సాగింపందగుఁ గద;, వనచరసింహులు లొగి వేలు ♦ వందలు గాఁగన్. ౧౪
తే. కలిసికొని భూరివారిధి♦కరణి నొప్పు
భయదసేనాగ్రభాగంబు ♦ బలము మెఱయు
నట్లు నడిపించుకొని పోవ♦నగును జుమ్ము;
పర్వతాకృతి గజుఁడను♦భవ్యయశుఁడు. ౧౫ 97
క. బలమున నెంతయు నుర్విం, జెలఁగెడు గవయుండు శక్తి♦చేత గవాక్షుం
డలఘుతరదృప్తవృషభం, బులక్రియ సేనలకు ముందుఁ ♦ బోఁదగుఁ జుమ్మీ.
సీ. [3]ఎగిరెడువారియం ♦ దెల్లఁ దాఁ బెద్దయై తగుఋషభుండు సం♦తాంతవిక్ర
మమునఁ జెల్వారుచు ♦ మనసైన్యదక్షిణభాగంబుఁ గాచుచు ♦ వచ్చుఁగాక;

---

1 ఉపరిష్టాద్ధి నయనం స్ఫురమాణ మిదం మమ-అనిమూ. 2 దూషయేయు ర్దురాత్మానః పథి మూలఫలోదకమ్-అనిమూ. దూషయేయుః, విషాది నేతిశేషః-అనివ్యాఖ్య. 3 యాతు వానరవాహి న్యా వానరః ప్లవతాంపరః-అనిమూ.

గంధగజంబట్లుగా దురాధర్షుఁడై జవమున నుతికిని ♦ జాలియున్న
గంధమాదనుఁడును ♦ గపిబలవాసుపార్శ్వంబును గాచుచు ♦ వచ్చుఁగాక;

తే. నేను నైరావతము నెక్కి ♦ నిర్జరపతి
యేగునట్లుగ హనుమంతు ♦ నెక్కి బలము
లకు మహోత్సాహ మట్టె క♦ల్గఁగను నడుమ
నరుగుదెంచెద మీకెల్ల ♦ నాత్మ లలర. ౧౯ 99

చ. *ధనపతి సార్వభౌమ మను♦దంతిశిరంబును నెక్కి పోవురీ
తిని యముఁ బోలులక్ష్మణుఁడు ♦ తీవ్రబలంబుల నొప్పునంగదున్
వినుతబలాభిరాముఁ బృథి♦విస్థలి నున్నతశౌర్యు నెక్కియే
చనియెడుఁ గాక; యీబలము ♦ శౌర్యమునం బరికింపుచుం దగన్. ౨౦ 100

సీ. భల్లూకపతి జాంబ♦వంతుఁడును సుషేణుఁడును, వేగదర్శియు ♦ ననెడు వీరు
మువ్వురునున్ బలం♦బున నొప్పు ధూమ్రుండు బలముల వెనుకటి♦భాగమరసి
వచ్చుచుందురుగాక; ♦ వరశక్తి ననిపల్కు శ్రీరామువాక్యంబుఁ ♦ జిత్త మలర
వాహినీపతియయి ♦ వనచరపతియయి యలరెడు సుగ్రీవుఁ ♦ డాలకించి

తే. యాజ్ఞ నిడెఁ బయనంబు చే♦యంగ వారి;
కంత నని చేయునుత్సాహ ♦ మతిశయింప
వనచరుల్ కందరంబులఁ ♦ బర్వతశిఖ
రముల విడనాడి యేగిరి ♦ ప్రమద మలర. ౨౩ 101

క. వనచరపతియౌ సుగ్రీ, వునిచే లక్ష్మణునిచేతఁ ♦ బూజితుఁ డగుచున్
జనియెను దక్షిణదిక్కున, కనుపమధర్మమతియైన♦యారాఘవుఁడున్. ౨౪

క. వనచరులు శతము లక్షలు, గను గోటులు గాఁగ నొక్క♦గతి నయుతంబుల్
గను గూడి మత్తగజముల, యనువునఁ దన వెంట రాఁగ ♦ నరిగె నతండున్.

క. చనుచున్నరాము వెనుకొని, వనచరవాహినులు చనియె; ♦ వానరులు మదం
బున ముదముఁ బట్టఁజాలక, యినతనయునిప్రాపుగల్గి ♦ యెగురుచు మిగులన్.

ఆ. గంతు లట్టివైచి ♦ గర్జిల్లుచున్ సింహ,నాదములను జేసి ♦ యాపరమునఁ
బరుగు లట్టి వాటి ♦ సురుచిరఫలములఁ, దినుచు మధువులాని♦తృప్తిఁ గనుచు.

చ. సురుచిరమంజరీనికర♦శోభితవృక్షము లట్టి పెంపునన్
గరములఁ బట్టి యేగి రల♦కాలునిదిక్కున; కందుఁ గొందఱో
హరులు మదించి యన్యులను ♦ నార్భటిమీఱఁగఁ బైకినెత్తి రిం
కొరులను గొంద ఱుర్విఁబడ ♦ నుద్ధతిఁ ద్రోసిరి స్వేచ్ఛమీఱఁగన్. ౨౮

* అంగదే నైష సంయాతు లక్ష్మణ శ్చాంతకోపమః, సార్వభౌమేన భూతేశో ద్రవిణాధిపతి ర్యథా-అనిమూ.

తే. త్రోయఁగాఁ బడి కొండలు ♦ త్రోసినట్టి
వారి నాక్షేపణము చేసి ♦ రీరసమున
శక్తిగలవారలుం దము ♦ క్షమఁ బడంగఁ
ద్రోసినకపుల మరలను ♦ ద్రోసి రట్టె. ౨౯ 107

క. వనచరులు రాఘవునిచెం,తను మన మారావణుని మ♦దంబున స్వేచ్ఛం
గనువానిఁ జంపి యందలి, దనుజులఁ జంపఁదగు నంచుఁ ♦ దమి గర్జిలుచున్.

క. చనుచుండి రంత వీరుఁడు, ఘనబలుఁడౌ ఋషభుఁడు, కపి♦కాంతుఁడు నీలుం
డును, గుముదుఁడు, పెక్కండ్రను, వనచరులంగూడిముందు♦వాహిని కెలమిన్.

క. అరుగుచు మార్గము నెల్లం, బరిశోధించుచుఁ జెలంగఁ ♦ బగవారికి భీ
కరులౌ రవిసుతలక్ష్మణు, లురుబలుఁడౌరాఘవుండు ♦ నుగ్రకపివరుల్. ౩౧౫

క. పరివేష్టించుచు రాఁగా, హరిమధ్యమభాగమందు ♦ నరిగిరి; వీరుం
డురుబలుఁడునైన శతబలి, హరివరదశకోటియుక్తుఁ♦డై బలిమిమెయిన్. ౩౨౫

క. *హరివాహినులను నొక్కఁడె, పరికించుచుఁ గాచుచుండె;♦బలముమొఱయు కే
సరిపనసగజులు నక్కఁడు, హరిబలములు నూఱుకోటు ♦ లరుదేరంగన్.

తే. బలమునంతయు నొక్కపా♦ర్శ్వమునఁ గాచు
చుండి; రంతట నాసుషే♦ణుండు జాంబ
వంతుఁడును బెక్కుభల్లూక♦వరులు గొలువ
నినజు ముందిడుకొని వెన్క ♦ నేగుచుండి. ౩౪౫ 118

క. సేనాపశ్చిమభాగముఁ, బూనిక రక్షించుకొనుచుఁ ♦ బోయిరి; మఱి యా
వానరసేనాధీశుం, డై నిఖిలోత్సుతనశాలు♦రం దాఘ్యుండై. ౩౫౫ 114

క. వీరుఁడునై తగునీలుం, డారయుచున్ నాల్గుదెసల ♦ హరిబలములఁ దాఁ
గారవమున రక్షించుచు, భూరిజవం బొప్పుచుండఁ ♦ బోవుచు నుండెన్. ౩౬

సీ. ప్రజఘదరీముఖుల్ ♦ రభసరంభులు ననువీరవానరవరుల్ ♦ వీరు నాల్గు
ప్రక్కలఁ దిరుగుచు ♦ నక్కడికపులను త్వరపెట్టుచుం బోయి ♦ రురుగతులను
వానరవరు లట్లు ♦ బలములు వెలయంగఁ జనుచును దరులతా♦సముదయముల
నొప్పెడు సహ్యాద్రి ♦ నుర్వీధ్రవరమును వికసత్సుమంబుల ♦ వెలయునట్టి
తే. కొలఁకులఁ దటాకముల వనం♦బులను గనిరి
భీమశాసనుఁడౌరఘు♦వీరునాజ్ఞ
కట్టె భయపడి భూరిసై♦న్య మది నగర
ముఖములను గొల్లఁగొట్టక ♦ మోదములర. ౪౦ 116

క. ధ్వని మీఱఁగఁ బెనునాదం,బునఁ దగుగురుసాగరంబుఁ ♦ బోలి చనియె; శా

* అర్కశ్చాతి బలః పార్శ్వమ్-అనిమా.

మున కుల్లాసము గల్పిం, పను దత్పార్శ్వమున బాహు♦బలసంపన్నుల్. ౪౧

తే. వీరులై యొప్పు వనచరుల్ ♦ సారఘోట
కములు చోదితములయి వే♦గముగఁ బోవు
కరణిఁ బోయిరి; పురుషకుం♦జరులు రామ
లక్ష్మణానిలజాంగదుల్ ♦ లలితరీతి. ౪౨ 118

క. తము మోయు గొప్పనక్షత్రములను గురుకవులఁ గూడు♦రవిచంద్రులు నా
నమలతనుప్రభలను నా, నముయంబున వెలసి; రంత ♦ క్ష్మాపతివరుఁడై. ౪౨½

క. నిరతంబు ధర్మమతియై, పరఁగెడురాముండు సహజ♦భానుసుతులు త
న్నరుముదమునఁ బూజింపఁగ, నరిగెఁ దక్షిణముఁగూర్చి♦యాబలములతోఁ.

సీ. అంగదుపై నున్న♦యాలక్ష్మణుఁడు పరిపూర్ణ కాంక్షుంఁడయి♦పొలిచి స్మృతియుఁ
బ్రతిభయుఁ గలవాఁడు ♦ సతతధర్మాత్ముండుఁగావున హనుమపైఁ♦గ్రాలురాముఁ
గని పల్కె శుభవాక్య♦లను నీవు వేగంబ రావణుఁ బొలియించి ♦ రావణాప
హృతయైన సీతను ♦ నేపునఁ గైకొని సఫలితార్థుఁడవయి ♦ సకలరత్న

ఆ యుక్తయౌ నయోధ్య ♦ కొప్పుమీఱఁగఁ బోవఁ
గలవు; భూతలాభ్ర♦తలములందుఁ
గలుగుశుభనిమిత్త♦ములు నీదుకార్యసి
ద్ధులను జూపుచున్న ♦ వొలసి రామ!. ౪౬½ 121

క. అనిలుఁడు మృదువుగ హితముగ, ననుపమసుఖముగను శుభము♦నగపఱచుచు మె
ల్లన సేనవెంట వీచెడుఁ, గను మివిగో మృగపతత్త్రి♦గణములు కూర్మిన్. ౪౭½

తే. మధురనాదంబు లొప్ప ని♦ర్మలమనముల
నలరి శబ్దించుచున్న వీ ♦ యఖిలదిక్కు
లమలములుగాఁ జెలంగెడు ♦ నబ్జమిత్రుఁ
డమలకాంతుల వెలసెడు ♦ నార్య! యిపుడు. ౪౮ 123

క. శ్రుతినిలయుఁడైన శుక్రుం, డితరక్రూర*ఖగయోగ ♦ మిసుమంతయు లే
కతినిర్మలతేజంబున, హితఫలదుం డగుచు వెనుక ♦ నెసఁగెడు రామా. ౪౮½

సీ. పరిశుద్ధులైన స♦ప్తమునులు కాంతుల నలరి దక్షిణదిశ ♦ కెలమిఁ బోయి
మరలుచు ధ్రువునకు ♦ సరిగఁ బ్రదక్షిణ మానట్లు తిరుగుచు ♦ నలరువార
లిక్ష్వాకువంశ్యుల ♦ కెల్ల కూటస్థుఁడై తనరి రాజర్షియై ♦ ఘనుఁడు నా త్రి
శంకుండు మమత వి♦శ్వామిత్రనిర్మితస ప్తర్షులం దున్న♦సాధుచిత్తుఁ

తే. డా వసిష్ఠునితోఁ గూడి ♦ యమలతేజ
మునఁ బ్రకాశించుచున్నాఁడు ♦ మనకు మేటి

* ఖగము-గ్రహము.

తారయైన విశాఖయుఁ ♦ గ్రూరఖచర
సంయుతయ గాక నడలెడుఁ ♦ జారుకాంతి. ౨౧౪ 125

ఆ. నైరృతంబు దనుజ♦నక్షత్రమునగుమూ,లాఖ్యతారచెంత ♦ నలరుధూమ
కేతు వట్టె తాఁక ♦ నాతతత ప్తమై, పీడనొందుచున్న ♦ దోడి రామ!. ౨౨౪

చ. దనుజవినాశనంబునకె ♦ తప్పక యాయది యిట్టులయ్యెఁ జా
వునకును సిద్ధమై తగిన♦భూతవితానపుఁదార యట్టివే
ళను నొకక్రూరఖేచరవి♦లాసమునం బరిపీడితం బెయా
వనములు సత్ఫలావళుల ♦ భాసిలుచున్నవి చూడ విందుగన్. ౨౩౪ 127

క. జలములు రుచిదగ స్వచ్ఛం, బులునై యున్నయవి భూరి♦భూజవితానం
బులు కాలపుమర్యాదను, సులలితసుమగంధములను ♦ సొంపుగ నలరున్.

తే. [1]తారకామయసంగ్రామ♦ధరణియందు
నమరసేనలభంగి వ్యూ♦హములు గాఁగ
నున్న యీకపిసైన్యమ్ము ♦ లొప్పుచున్న
యవి మహీనాథ! శుభశకు♦నాళి యిట్లు. ౨౪౪ 129

క. కనఁబడుచున్నవి వీనిం, గని సంతస మొందియుండఁ♦గా నగు నని రా
మునితమ్ముఁ డన్న యాఱడఁ,గను బల్కెను; బిదప గొప్ప♦కపిబల మెల్లన్.

క. ఘననఖదంతాయుధములు, గనుఁగొనభీతిదములౌచుఁ ♦ గ్రాలంగా మే
దిని నావరించి పెలుచం, జనియెను; [2]వానరులహ స్త♦చరణాగ్రములన్. ౨౬౪

క. జనియించినట్టిరజ మా, వనజాప్తునికాంతిఁ గప్పి ♦ భయదంబుగఁ గ్ర
మ్మెను లోకమునం దంతట;, వనచరసైన్య మది మిగుల ♦ భయదాకృతిగన్.

తే. జలదపటము లంబర♦తలముఁ గప్పు
నట్లు వనపర్వతాభ్రయు♦క్తాయతయుమ
దిశను గలభూమినంతయు ♦ దివిరి యావ
రించుచుం బోయెఁ గనువారు ♦ సంచలింప. ౨౮౪ 133

చ. హరిపతిసేన లొక్కటొగి ♦ నందలియేఱుల దాఁటుచుండ ని
ర్ఝరగతి నీరు స్వేచ్ఛగను ♦ బాఱఁగఁ జాలక వ్యత్యయంబుగాఁ
దిరుగుచుఁ జాలయామడలు ♦ తీవ్రగతిం బ్రవహించె; నక్కవీ
శ్వరుభటు లందు స్వచ్ఛమగు♦వారిఁ జెలంగు సరోవరంబులన్. ౩౦౪ 134

క. [3]కని వానినడుమ దిగియే, చని రవ్వలి కక్షలభూమి♦జప్రతతుల నిం

---

1 దేవానా మివ సైన్యాని సంగ్రామే తారకామయే-అనిమూ తారకామయే = తారకుఁడను రాక్షసునియొక్క వధసమయమందు, బృహస్పతిపత్నియగుతారను జంద్రుఁడుకొనిపోయినప్పటియు ద్ధమునందు అనియర్థము. 2 కరాగ్రై శ్చరణాగ్రైశ్చ వానరై రుద్ధితం రజః-అనిమూ. 3 మధ్యేన చ సమంతాచ్చ తిర్య క్చా ధశ్చ సావిశత్-అనిమూ.

డిసకొండలు ప్రాప్తింపం,గ నద్దముగఁ జుట్టు దిరిగి ♦ కడచిరి వానిన్. ౬౧
క. సమతలములైన భూములు, తమకుం దోఁచినవు డెల్ల ♦ తావుల వ్యాపిం
చి మమత దాఁటిరి ఫలసంతతములగు వనములును దోఁపఁ ♦ దరువులక్రిందన్.
క. ఫలములఁ దినంగఁ గోరుచు, మెలమెల్లనఁ బోయి రటస ♦ మీరజవమునం
జెలువారు నక్కపులు భూపలలాముని కార్యమునకుఁ ♦ బౌరుష మలరన్.
క. మనముల సంతస మొప్పం, గను నొకరికి నొకరు శౌర్య ♦ ఘనబలములరీ
తిని ముదముఁ జెప్పుకొనుచున్, జని రభియావనవిలాస ♦ జములగు చేష్టల్. ౬౪
తే. కానఁబఱచుచుఁ బోయిరి ♦ కాననచరు
లైన కపులొక్కకొందఱు ♦ పూని పఱచి
రొక్కకొందఱు పైకేగి ♦ రుక్కుమిగులఁ
గొంద ఱెంతయుఁ గిలకిలఁ ♦ గూసి రొకట. ౬౫ 139
ఉ. వానరు లొక్కకొంద ఱిల ♦ వాలములన్ వడిఁగొట్టి రంఘ్రులం
బూనికఁ గొంద ఱుర్విపయిఁ ♦ బోరునఁ గొట్టిరి కొంద ఱందు భూ
జానిపిఱుందఁ బోవుచును ♦ క్ష్మారుహపర్వతరాజిఁ జేతులం
జానుగఁ జాఁచి నుగ్గుగను ♦ శౌర్యముమీఱఁ బగుల్చి రార్చుచున్. ౬౬
క. గిరిగోచరులగు వనచరు, లురుతరధరశృంగవితతి ♦ నుక్కు మెఱయఁగాఁ
బరికించి యెక్కి యార్చిరి, హరినాదము లొప్పఁ జేసి ♦ రందు మిగులఁగన్.
సీ. ఊరువేగంబుల ♦ నొక్కకొందఱు తీఁగజొంపంబులం గూల్చి ♦ రింపుమిగుల
మిఱికొంద ఱెగురుచు ♦ ములయుచు శిలలను దరువులఁ గైకొని ♦ సురుచిరముగ
నాడిరి భీతిదు ♦ లైనవానరభటు లందును శతసహ ♦ స్రాయుతములు
గాఁగఁ గోటులుగాఁగఁ ♦ గవిసి భూమిని సిరి యలర వ్యాపించిరు ♦ జ్జ్వలనికామ
తే. తేజ మలరంగ నాసేన ♦ దేవసేన, భంగి గొప్పదిగాఁ దగ ♦ ప్రభునిఁ గూడి
పట్టరానట్టిప్రీతిచే ♦ భాస్కరాత్మ, జాభిపాలితయయి యేగె ♦ ననవరతము.
చ. అనిపయిఁ గల్గునాసలను ♦ నందఱు వేగము పోయి రెప్డు సీ
తను జెఱనుండి ముక్తఁగనఁ ♦ దా రొనరింతుమొ యన్న యాతురం
బున నొకయించుకైన మదిఁ ♦ బూనరు నిల్వఁగ; నిట్టు లేగుచున్
వనచరు లెల్ల వృక్షమృగ ♦ వారసమన్వితసహ్యభూధరం
బును మలయాద్రిఁ జేరి రొగి ♦ భూపలలాముఁడు రాముఁ డంతటన్. ౬౯
తే. మలయసహ్యాద్రులందును ♦ జెలఁగునదుల
నిర్ఝరంబుల వనముల ♦ నెమ్మిఁ గనుచుఁ
గడచిపోయెను; గపులు మా ♦ ర్గమునఁ గల్గు
వకుళతిలకద్రుమములను ♦ భవ్యములను. ౭౦ 144
సీ. సింధువారాశోక ♦ చిత్రచూతంబులఁ గరవీరతిమిశవృ ♦ క్షములఁ బాడు
చేయుచుఁ బోయిరి ♦ వాయువేగంబుల నూడుగుచెట్లను ♦ నుగ్రరీతి

నలరు క్రానుగువృక్ష♦ముల జువ్విచెట్లను వటతిందుకంబుల ♦ వరుస మీఱ
జంబూకతరువుల ♦ సాలతరంబులొ కడిముల నామల♦కములఁ ద్రుంచు

తే. చు వెసఁ బోయిరి; రమణీయ♦శుభ్రశిలల
యందు నలరారుబహువిధా♦యతవనతరు
వులు తదూరుజవంబునఁ ♦ జలన మొంది
వారిపైఁ బూలఁ గురిపించె ♦ గారవమున. ౭౬। 145

చ. పరిమళముల్ చెలంగుతరు♦పాళిని మందసమీరుఁ డట్టి ని
ర్భరకుతుకంబు మీఱ భ్రమ♦రంబులు పాడుచు వెంటరాఁగ సుం
దరసుఖ మిచ్చునట్లుగ ని♦తాంతముఁ దాఁకుచుఁ *జందనక్రియం
బరఁగుచు వీచె; ధాతుగణ♦భవ్యముగాఁ దగునహ్య మయ్యెడన్. ౭౭ 146

తే. ధాతునిర్గతరేణుసం♦తానములను
వాయుజవఘట్టితంబయి ♦ వనచరగురు
వాహినిం గప్పె నెల్లెడ; ♦ భవ్యశిఖరి
యందుఁ దగుచున్న నెత్తము♦లందు మిగుల ౭౮। 147

సీ. పుష్పించినమొగలి♦పొదలును దెల్లవావిలిచెట్లు మిక్కిలి♦వేడ్కనించు
చు వసంతమునను బూ♦చుగురివెంకలుపూచిగంధపూర్ణములయి♦క్రాలుమొల్ల
పొదలును, జిరిబిల్వ♦సదములతరువులు గంధపూర్ణాఖ్యవృ♦క్షములు కాన్గు
తరువు లిప్పలు మఱి♦వరమధూకంబులు స్ఫూర్జకప్రియకాఖ్య♦భూరుహములు
తిలకముల్ నాగముల్ ♦ దివ్యచూతంబులు ముచుళింద పాటల♦ములును గోవి
దారార్జున, కుటజ♦తరువులు శింశుపాతరువులు శాల్మల♦ధవమహీరు
హంబులు మఱియును ♦ నరుణకురవకముల్ హింతాళతిమిళంబు♦లెంతొవింత
గా నొప్పనుసిరికల్ ♦ కడిమిచెట్లును నీలపుష్పగణాశోక♦భూరుహములు

తే. వరుణవృక్షంబు లంకోల♦తరువులు క్షితి
పద్మముల్ పూచియున్నయీ♦పరమతరువు
లెగురుచున్ దాఁటుచుం బోవు♦నెల్లకపుల
వలనఁ జీకాకుఁ గనియెను ♦ గలఁగి విఱిగి. ౮౦। 148

చ. సరసులు వాపికల్ మిగులఁ ♦ జల్లనినీరము నిండనుండ భూ
ధరమున నందు నొప్పి సత♦తంబును జక్కవపక్షు లెల్ల సుం
దరముగ నాడఁగా జలప♦తత్రిసమూహము క్రౌంచముల్ మనో
హరముగఁ గేళి సల్పఁగ మృ♦గావళు లెప్పుడుఁ గొల్చుచుండఁగన్. ౮౧ 149

తే. భల్లుకంబులు సింగముల్ ♦ వ్యాఘ్రములును
సింహములు దుష్టగజములు ♦ చెలఁగుచుండ

* వాతి చందనశీతలః-అనిమూ.

భయదములుగా నెసంగుచుఁ ♦ బద్మకుముద
ములును సౌగంధికోత్పలం♦బులు వెలయఁగ. ౮౭౹ 150

క. జలములఁ బుట్టెడుపుష్పం,బులు పెక్కులు మెఱయుచుండఁ♦బొలుచుచునుండెన్
గలఁచిరి కోఁతులు వానిని, బలుతావుల నందుఁ బెక్కు♦పక్షులు భీతిన్. ౮౮౹

క. వనచరులం గని కూయిడెఁ; దనంతరము కీశవీరు ♦ లందఱు నాకొం
డను గలసరసుల స్నానం,బును సల్పి జలంబు లాని ♦ మోదము చెలఁగన్.

తే. కేళి సల్పి కొండారులపై ♦ లీల నీళ్లు
చల్లుకొనుచును వానర♦వల్లభు లటఁ
బర్వతము నెక్కి మదమునఁ ♦ బ్రబలి యమృత
గంధములగు ఫలంబులఁ ♦ గందములను. ౮౯౹ 153

క. మూలమ్ములఁ గుసుమమ్ముల, నోలిన్ వృక్షములనుండి ♦ యొక్కటఁ గొనుచుం
జాలం బ్రీతి భుజించిరి; గ్రోలిరి తేనెలను మిగులఁ ♦ గుతుకం బలరన్. ౯౦

[1]క. సురుచిరమధుపింగళతను, ధరులగు నాకపులు మిగులఁ ♦ దత్పరులయి ని
ర్భరరీతి ద్రోణమాత్రము, పరమంబగు మధువుగల్గు♦పట్టుల నెల్లన్. ౯౧౹

క. వ్రేలాడుచుండువానిన్, జాలఁగ బలమలరఁ బట్టి ♦ సంతృప్తిగ భూ
పాలుండు కనం ద్రాగుచు, నాలంకకు నడిచిపోయి ♦ రంతటఁ ద్రోవన్. ౯౨౹

క. తరువుల విఱచుచుఁ దీఁగలఁ, గరముల లాగుచును గొప్ప♦త్మాధరతతులన్
జరణములఁ బగులఁగొట్టుచు, నరిగిరి; కొందఱు మనోజ్ఞ♦మగు తేనియలన్.

తే. త్రావి మత్తిల్లి యఱచుచుఁ ♦ దగువిరహిత
ధరణిమీఁదను జనిరి కొం♦దఱు మహోగ్ర
తరువు లెక్కిరి కొందఱు ♦ తరువులపయి
నుండి దిగి; రిట్లు వానర♦యూధవరులు. ౯౩౹ 158

క. అంతర మేమాత్రము లే, కంతటఁ జెలువారుచుండ ♦ నవని యదియు సం
క్రాంతపరిపక్వసస్య,నంతవలెన్ వెలసెఁ నవ్వ♦నచరులతోడన్. ౯౪౹ 159

క. సరసిజలోచనుఁడగు రఘు,వరుఁ డంత మహేంద్రశిఖరి♦వల్లభుఁ జేరెన్
దరువరభూషితమా న,గ్గిరిశృంగము నెక్కి విమల♦కీర్తి నృపుఁడు తాన్. 160

తే. దాశరథి యిట్టు లామహేం♦ద్రగిరిశృంగ
మెక్కి ఝషకూర్మనిబిడమై ♦ యుక్కు మిగిలి
యలరుసంబుధిఁ గాంచె; నా♦హారివరు లాగి
సహ్యమలయాద్రివరముల ♦ సరగ దాఁటి. ౯౫ 161

[2]క. క్రమమున నత్యంతభయం,బమరుల కైనను నొసంగు♦నట్టి ధ్వనుల మ్రో

---

1 ద్రోణమాత్రప్రమాణాని లంబమానాని వానరాః - అనిమూలము. 2 రామో దమయతాం శ్రేష్ఠః-అనిమూలము.

గుమహాబ్ధిచెంతఁ జేరిరి;, క్షమఁ బరరంజకులమేటి♦గాఁ దగునృపుఁడున్. ౯౮

క. అనుజన్ముని, సుగ్రీవుని, వనచరులం గూడి యద్రి♦వర్యము దిగి య
బ్ధిని జూచు వేడ్క నతులము,గను జెలఁగు తదీయతటముఁ ♦ గడువడిఁ జేరెన్.

క. అనిశము సహాసోత్థితభం,గనికరధౌతోపలతల♦కలితం బగుచున్
బెనురూప మలరఁ దగు నా,వననిధితీరమును జేరి ♦ వనచరపతితోన్. ౯౯

క. పలికెను రాముం డిటు లో,జలజాప్తతనూజ! మనము ♦ సంద్రముదరికిన్
మెలమెల్లనఁ జేరితి మిదె, తేఁటఁ బెయ్యది మున్ను తోఁచెఁ ♦ దగ నిట దానిన్.

తే. మరల నాలోచనము చేయు♦తరుణ మిదియె
నవలితీరంబు గానరా ♦ దరయ నింక
జలమయముగ నదీపతి ♦ సాగరంబె
కానఁబడియెడు, నుపమ లే♦క యుఁక దీని. ౧౦౧ 166

చ. అలవియె కాదు దాఁట బల♦మంతయునున్ మనమున్ వసింపనౌ
జలనిధిచెంత నిందె, మన♦సైన్యము వారిధి దాఁటి యెట్లొ య
వ్వలిదరిఁ జేరుమంత్రమును ♦ వైళము చేయుట యుక్తమంచు నా
[1]యిలసుత దొంగిలింపఁబడి ♦ యేగుట విహ్వలచిత్తుఁడై తగన్. ౧౦౨౼౪ 167

సీ. ఆనందమే లేని ♦ యామహాబాహుండు రాముండు పలికి సం♦ద్రమును జేరి
యట సైన్యములు విడి♦యంగనౌ ననువార్తవిషయమై వనచర♦విభునిఁ గాంచి
పలికె నిట్లని సైన్య♦ములు వేగ నీయబ్ధితటమున విడియుంగఁ ♦ దగినరీతి
నాజ్ఞ చేయుము దీని♦యవ్వలిదరిఁ జూడనగు నెట్టు లట్టి యూ♦హల నొసర్చ

ఆ. నవసరంబు గల్గి♦నది యెవ్వఁడే గాని, తనబలంబు విడిచి ♦ చనఁగరాదె
చటికినైనఁ బౌరు♦షంబునఁ దగువన,చరులు తిరుగవలయు ♦ సరభసమున.

కవిరాజవిరాజితము:—

అరులు నిరంతర ♦ మంతరముం గన ♦ నయ్యయితావుల నుంద్రు కపీ
శ్వరులు జవంబున ♦ వారలరోయుచు ♦ వారలకృత్యము లెన్నఁదగున్;
నిరత మటంచును ♦ నీరజనేత్రుఁడు ♦ నెమ్మి వచించిన సూర్యజుఁడున్
వరతరుసంయుత♦వార్ధితటంబున ♦ వానరసేనల విడియించెన్. ౧౦౬౼౪ 169

[2]తే. జలధిచెంత వసించిన♦బల మది మధు
పాండుజలమయి సిరిగుల్కు♦రెండవజల
నిధివలెన్ భాసిలెన్; గపి♦నిచయ మబ్ధి
తటవనంబులఁ బొంది యు♦దగ్రమ మలరఁగ. ౧౦౮ 170

---

1 సీతాహరణకర్శితః - అనిమూలము. 2 మధుపాండుజల శ్శ్రీమాన్ ద్వితీయ ఇవ సాగరః- అనిమూలము.

క. వననిధియువ్వలితీరం,బును జేరం గోరుచు నట♦మోదమ్మున నుం
డెను; నావానరు లట దిగు,చునుండుయత్నములఁ బుట్టు♦శంభద్ధ్వనియుణ్.

చ. వననిధిభూరినిస్వనము ♦ వారక-మించి మహాత్తరంబుగా
వినఁబడె; భాస్కరాత్మజుఁడు ♦ వీరుఁడు కావఁగఁ బొల్పుమీఱునా
వనచరసేనయుణ్ ద్రివిధ♦భంగులుగా దిగి రాముకార్యమొ
య్యన నెఱవేఱునట్టి ఘన♦యత్నము నేయఁగ నుండె నంతటణ్. ౧౧౦

ఉ. వానరసైన్య మయ్యెడఁ, బ్ర♦భంజనధూతతరంగయుక్తమై
గానఁబడంగఁ గాంచుచు ని♦కామముదంబును బొందె; నంతటణ్
దానవసేవితం బవలి♦త ట్టది యింతటిదూర ముండు నం
చేనరుఁ డైనను దలఁప ♦ నెప్పటి కర్హము గాక యొప్పుచుణ్. ౧౧౨ 173

క. వరుణావాసంబయి దు,స్తరమయి యక్షోభ్యమగుచుఁ ♦ జండగ్రాహో
త్కరమయి సంధ్యల వృద్ధిం,బరఁగుట భీతికరమగుచు ♦ వార్ధియుఁ జెలఁగెణ్.

సీ. ఫేనౌఘముల నవ్వు♦విధమున నలరుచు నలలపొంగున నాడు♦నట్లు మెఱసి
చంద్రోదయమున వి♦శాలతలంబును నావరించుచు, ననే♦కాబ్జబింబ
ములు ప్రతిబింబితం♦బులు గాఁగఁ జెన్నారి [భంగాగ్రములచేత ♦ భవ్యఫేన
చందనంబును దీయు♦చందంబునం బొల్చి శశి తనకరములఁ ♦ జందనమును
తే. దిక్పతంబినులకుఁ బూయు♦తీరునఁ దగఁ], జండపవమాన వేగసం♦సక్తఘోర
నక్రతిమితిమింగిలసుగ♦ణంబు నగుచు, మణివిభాసురవిషధర♦గణయుతమయి.

చ. తనరుచు శింశుమారముఖ♦దారుణసత్వసమన్వితంబునై
కనఁబడుచుం జొరం దగక ♦ క్ష్మాధరసంఘయుతంబునై పథం
బనునది లేక యాసురుల ♦ కాకరమై చెలువారుచుండె; న
వ్వనచరు లాగభీరతర♦వార్ధిని జూచి విషాద మొందుచుణ్. ౧౧౬ 176

*క. తరియింప నెట్టులో యని, పరికింపుచు నుండి రంతఁ ♦ బవనచలితదు
ర్భరభంగవితతి, నాగ,మ,కరయుతముగఁ బొంగి క్రిందు♦గాఁ బడుచుండెణ్.

తే. రాత్రివేళను శీతక♦రప్రభాన్వి
తమయి భాస్వరజలమయి ♦ దహనకణము
లెల్ల వ్యాపించియున్నట్టు ♦ లెనఁగి కానఁ
బడుచు నుండును; మఱియు నం♦బరము నట్లె. ౧౧౮ 178

క. సురుచిరహిమజలయుతమై, పరఁగుచు నగ్నికణతుల్య♦భాసురతారో
త్కరకీర్ణంబై మెఱయును;, సరిద్విభునియందు నాగ♦సంతతు లొప్పుణ్. ౧౧౯

తే. ఆకసంబు మహాహిగ♦ణాయతంబు
వనధిసురపథముల సుర♦వైరు లుండ్రు

* మకరైర్నాగభోగైశ్చ విగాఢా వాతలోళితాః - అనిమూ.

భయదములు గాఁగ రెండును ♦ బరఁగుచుండు
నతిభయంకరములు రెండు ♦ నరసిచూడ ౧౧౮ 180

*క. కనుఁగొన సంద్రము సురపథ,మును నన్యోన్యము సమత్వ♦మును బొందుచునుం
డెను గాన వానిభేదము, కనఁబడకయె యుండు; సంతఁ ♦ గడలిజలంబుల్.

చ. కనఁబడె నాకసంబువలెఁ ♦ గంధివలెం గననయ్యె నాకసం
బును గడలిన్ సురత్నములు ♦ పోల్పఁగ నుండును దారకాళియుం
గనఁబడునంబరంబునను ♦ గావున నయ్యవి రెండు భేదముం
గనకయె పోల్చె నివ్విధిని ♦ గాంచిన భేదము గానరాదు సూ!. ౧౨౦ 182

సీ. నీరదాళిక్రాంత♦నిర్మలాభ్రమునకు భంగమాలాక్రాంత♦వననిధికిని
భేదమే గనరాక ♦ వెలసెఁ; బరస్పరాహతములై యలలు భ♦యంకరముగ
భేరీనినాదంబు♦విధమున మ్రోఁగుచుండెను; రత్నములు జలం♦బును వెలయఁగఁ
బటునాద మడరంగఁ ♦ బవనాభిహతమయి యేకమా నట్లును ♦ నాకసమున
కుద్గమించెడునట్టు ♦ లుగ్రకోపంబునుగొనియున్నయట్టులు ♦ కనుఁగొనఁబడి
తే. సలిలసత్వయుతంబయి ♦ శ్వసనజవస
ముత్థితతరంగముల దివి ♦ కొగిని బ్రాఁకు
నట్లు జల మెల్లఁ గలవిల♦మై చెలంగ
నతిశయోత్సాహమునఁ గని ♦ రబ్ధిఁ గపులు. ౧౨౧ 183

క. వనచరు లూర్మిధ్వనులన్, ఘనముగఁ జేయుచుఁ జలించు♦గతి నున్నమహా
వనధిని దానిం జిత్రం,బునఁ గాంచిరి దాఁటువిషయ♦ములను దలఁచుచున్.

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

లక్ష్మణుఁడు శ్రీరాము నూఱడించుట.

క. సేనాపతి నీలుండును, బూనిక రక్షకులు వెలయ ♦ భూరిమహాబ్ధిన్
గాననగు సౌమ్యతటమున, సేనల విడియించె నీతిఁ ♦ జెలువారంగన్. ౧ 185
క. అంతట మైందద్వివిదులు, పంతంబున నాల్గుదెసలఁ ♦ బరికించుచుఁ గా
నంతయు భయమును సేనా,సంతతి పొందనటు తారు ♦ చరియించి తగన్. ౨
క. కాపాడుచుండి; రంబుధి,దాపున నాసైన్య మెల్లఁ ♦ దమిఁ బొదలంగన్
భూపతితిలకుఁడు రాముఁడు, దాపునఁ బార్శ్వమునఁ గొల్చు♦తమ్మున కనియెన్.
క. జనులాడుచుంద్రు కాలము, చనఁగా శోకంబు గూడఁ ♦ జనునంచు; మహీ
తనయను గానని నాదగు, ఘనశోకం బట్లు గాక ♦ కడువృద్ధిఁ గనున్. ౪ 188

* సాగరం చాంబరం చేతి నిర్విశేష మదృశ్యత-అనియూ,

చ. జనకజఁ దెచ్చునట్టి ఘన♦శక్తిని గూడియు దుఃఖ మొంద నే
లనియెదవేమొ? దూరమున ♦ నాజనకాత్మజ యున్నదంచు నేఁ
గనుటయె లేదు శోకమును ♦ గాంతను రాక్షసుఁడే హరించె నం
చును వగ నొందలేదు విను! ♦ శూరత నాతనిఁ జంపఁ జాలుదుఙ్. ౮౪ 189

*క. వనితను దేనేర్తును నో, యనుజా! యాసాధ్వి దా వ♦య స్సనుభవమో
గని బాధ నొందకుండఁగఁ, జనుచున్నది వ్యర్థ మనుచుఁ♦జాలిఁ గనియెదఙ్. ౫

చ. అని పవమానుఁ గాంచి జన♦కాత్మజ నాప్రియురా లదెచ్చటం
గనునొ నివాస మచ్చటికిఁ ♦ గ్రక్కునఁ బోయియె వీవు మంత నా
వనిత స్పృశించి నన్నును బ్ర♦భంజన! తాఁకుము దాన మేలు గ
ల్గును; సతి చంద్రుఁ జూడఁగను ♦ గోరిక నేనును జంద్రుఁ గాంచ దా
న నెలఁతఁ గాంచి నట్లగును; ♦ నాకొఱకై యటు సేయుమీ దయఙ్. ౬

సీ. విపులభోగంబుల ♦ విడనాడి నా వెంట నడవికి వచ్చిన ♦ యట్టిసాధ్వి
తను రావణుండు బ♦ల్మిని గొనిపోవంగ వానిని గాల్ప ని♦ర్భరసుశక్తి
గలదియే యయ్యు న♦న్నెలమిని గతిగాఁగ నమ్మి హా ప్రాణేశ! ♦ నన్నుఁ గావు
మని యేడ్చినట్టివా♦క్యము నామనంబునఁ, బలువుగ నాటి ని♦ర్భరవిషంబు
తే. ద్రావినట్లు మదంగసం♦తతిని గాల్చు
చున్నయది; మన్మథాగ్ని వి♦యోగదారు
వులుగఁ దచ్చింతయే జ్వాల♦వలెఁ జెలంగి
కాల్చుచున్నది రేయుఁబ♦గలు తనువును. ౭ 192

చ. నిను విడనాడి సంభ్రమున ♦ నేను బరుండెడ నట్లు చేయఁగా
ఘనముగ మండునీస్మరుఁడు ♦ కష్టముమీఁద దహించుఁగాని యిం
తని దహియింపలేఁడు; జన♦కాత్మజ నేనును నొక్కభూమినే
యనుజ! సమాశ్రయించినటు ♦ లౌఁగద, యిత్తఱి నిట్లొనర్చినఙ్. ౯౪ 193

ఆ. వగలఁ బొగులుచున్న♦వాఁడను గాన నా
ప్రాణములను గావఁ ♦ బటుతరముగు
సాధనంబె యగును; ♦ శక్యమా బ్రదుకంగ
విరహ మొందు నాకు ♦ వేయునేల ?. ౧౦ 194

క. జనకజ జీవించియొ యా,దనుజపురంబందు నుంటఁ ♦ దమి వింటిని గా
వున నీళ్లులేనిభూమియుఁ, దనచెంతను సోదకముగ ♦ ధరణి చెలఁగినఙ్. 195

తే. దాని సాయంబునఙ్ రవం♦తయు బ్రదుకును
గాంచినట్లుగ నేను జీ♦వించియున్న

* ఏత దే వానుశోచామి వయోఽస్యా హ్యతివర్తతే-అనియూ.

వాఁడ; సుశ్రోణి నుత్ఫుల్ల ♦ వారిజేక్ష
ణను మహీసుత నాప్రేయ ♦ సిని దగంగ. ౧౧౪ 196

చ. అరుల జయించి యుజ్జ్వలమ ♦ హామహిమంబున నొప్పులక్ష్మి న
వ్వరునను జూడ సంతసము ♦ వర్ధిలునో యటు లెప్డు చూతునో
సురుచిరబింబతుల్యమగు ♦ శుభ్రతరోష్ఠము గల్గి పద్మమ
ట్లరుదుగ నొప్పుభూతనయ ♦ యాస్య మొకించుక పైకి నెత్తుచుణ్. ౧౨౪ 197

తే. ఆతురుండు రసాయన ♦ మానుభంగి
నేను నధరామృతం బెప్పు ♦ డానువాఁడ;
నాతలోదరి కౌఁగిట ♦ నదుమ నన్నుఁ
బటువులై తాళఫలరీతి ♦ బలసి మఱియు. ౧౩౪ 198

క. ఒండొంటిఁ గలిసి ప్రీతిని, మెండుగఁ గల్పించు చనులు ♦ మిక్కిలి వగచే
నుండెడునాతనువును దమి, నిండంగా సోఁకునొక్కొ ♦ నే నెఱుఁగఁ జుమీ!.

క. నల్లనియపాంగములచే, నుల్లసిలెడు భూమితనయ ♦ యుగ్రదనుజు లు
ద్యల్లీలఁ జుట్టుకొనఁగాఁ, దల్లడిలుచుఁ బతిగ నేను ♦ దనకుండంగణ్. ౧౪౪

ఆ. నాథహీనమాడ్కి ♦ నవయుచున్నది గదా, కాచుదిక్కు లేక; ♦ కంజనేత్ర
జనకరాజపుత్రి ♦ సాధ్వి నాకును దశ,రథునికోడలునయి ♦ రక్కసు లొగి.

క. తనుఁ జుట్టుకొనఁగ వారల,కును జిక్కి కృశించెడుఁ గద; ♦ కువలయహితురే
ఖనియుతిని శరత్కాలం,బున నీలాభ్రములఁ ద్రోసి ♦ పొంగెడు కాంతిణ్.

క. వెలువడుగతి నాసీతయుఁ, గలఁపఁగరానట్టి దనుజ ♦ గణముల నెల్లణ్
బలువిడిని ద్రోసివచ్చుచు, నిలుచునొ నాయెదుట నెపుడు ♦ నెమ్మి చెలంగణ్.

*క. జనకజ స్వభావమున నే, తనుదేహయె దేశకాల ♦ తత్వమ్ములు మా
ఱినతఱి నుపవాసమునను, ఘనశోకమునను గృశించి ♦ కడుఁ బడలుఁ జుమీ!.

క. దనుజేంద్రుఁడైన రావణు,ఘనవక్షంబున శిలీము ♦ ఖము నాటి మహీ
తనయ నదెప్పుడు నేఁ దో,డ్కొని రాఁగలనో యదెప్పు ♦ డు వగ లడఁగునో.

క. సురకన్యఁ బోలుసతి యా, ధరణిజ సోత్కంఠ యెప్డు ♦ దగ నామెడ నా
దరమునఁ గౌఁగిటఁ జేర్చుచుఁ, బరమానందాశ్రువులను ♦ ద్వరగ విడుచునో.

క. తరుణీవిరహజమై భీ,కరమగు నీవగను నల్ల ♦ గా మాసినయం
బరమును విడుచువిధంబునఁ, ద్వరపడి విడువంగఁ దగిన ♦ తరుణ మది యెదో.

చ. అని సతిఁ గూర్చి సూక్ష్మమతి ♦ యయ్యును దా విలపించుచుండఁగా
వనజహితుం డహస్సు చన ♦ భాసురకాంతులు చల్లనాట నా
య్యనఁ జనె నస్తశైలమున; ♦ కంతట లక్ష్మణుఁ దూఱడింప నా

* స్వభావతను కా నూనం శోకే నా నశనేన చ, భూయ స్తనుతరా సీతా దేశకాలవిపర్య యాత్ -అనిమా.

వనరుహపత్రనేత్ర బహు♦భంగుల నెంచుచు దుఃఖితప్రుఁడ
య్యును దగ సంధ్యవార్చెను ర♦ఘూత్తముఁ డెంతయు భక్తిమీఱఁగన్. 23

ఐదవ సర్గము సంపూర్ణము.

---

౬ - వ సర్గము.

లంకయందు రావణుఁడు మంత్రులతో నాలోచించుట.

చ. సురపతితుల్యవిక్రముఁడు ♦ శూరవరేణ్యుఁడునై మహాత్ముఁడా
మరుదధినాథనందనుఁ డ♦మానుషభీతిదకార్య మాత్మపూ
ర్వరమునఁ జేసిపోవఁ గని ♦ రావణుఁ డెంతయు సిగ్గు నొందుచున్
శిరమును సుంత వంచి యటఁ ♦ జేరినమంత్రులతోడ నిట్లనున్. ౧ 209

క. వనచరమాత్రుండగు నా, హనుమంతుఁడు దుష్ప్రధర్ష♦మై తగు నాప
త్తనమును లక్ష్యము చేయక, తనధైర్యముమీఱఁ జొచ్చి ♦ తాఁ గనె సీతన్.

సీ. చైత్యంబునాఁబడు♦సముధికప్రాసాద మవనిపైఁ బడిరొను; ♦ నాసురవరు
లెందఱో హతులైరి♦యీలంక యంతయుఁ గలఁపంగఁబడియె నొ♦క్కకపిచేత;
నిఁకమీఁదఁ జేయంగ♦నేది యుక్తంబగు? మనకెల్ల శుభ మేది? ♦ యొనరుపంగఁ
జక్కఁగా ఫలియించు♦సత్కార్య మెయ్యది? పలుకుఁడీ! చేసెద ♦ భద్రమెల్లఁ

తే. గలుగుఁ గావుత మీకును, ♦ బలయుతుండ
వైన నీకేల మంత్రమం ♦ చనెద రేమొ ?
*చిత్తబలమునఁ దగుయోగ♦సిద్ధు లంద్రు
విజయమూలము మంత్రమె ♦ వెలయు ననుచు. ౫ 211

క. కనుకనె బలయుతులారా!, మనుజేంద్రునివిషయముననె ♦ మంత్రము చేయం
గను గోరుచున్నవాఁడను;, వినుఁడీ లోకమునఁ గనఁ ద్రి♦విధముగఁ బురుషుల్.

తే. ఉత్తములు మధ్య,మాధము ♦ లొప్పుచుంద్రు
వార లందఱుఁ గలిసియె ♦ వఱలుచుంటఁ
దెలియసాధ్యముగాదు వా♦రలగుణముల
దోషములఁ గాన నేఁ దెల్పు♦దును క్రమముగ. ౬ 213

సీ. మంత్రనిర్ణయమున ♦ మంత్రుల నిపుణులస్వహితకాంక్షులఁ గాని♦స్వసుఖదుఃఖ
సమభాగులైనట్టి♦సఖులను గాని హితమును గోరెడి స్వబాం♦ధవులఁ గాని
కూడి యాలోచించి ♦ కోరి చేయందగు కార్యము నడపుచుఁ ♦ గడఁగి దైవ
మును నమ్మియుండునో♦యను దురుత్తముఁడని యాతని; నొకఁడెతా♦నగుచుఁ గార్య

తే. మును దలంచుచు నొక్కఁడె ♦ మనసు గోలఁది
దైవమును నాశ్రయించుచుఁ ♦ దగినకార్య

---

* మంత్రమూలం హి విజయం ప్రాహు రార్యా మనీషిణః-ఆనిమూ.

మును నొనర్చునొ యెవ్వఁ డా♦తనిని మధ్య
ముఁడని పలుకుదు రార్యులొ ♦ మునులు తెలిసి. ౯౻ 214

చ. పురుషుఁ డెవండు దోషముల ♦ భూరిగుణంబుల నిశ్చయింప కా
పరముని నాశ్రయింపకయె ♦ పట్టినకార్యముఁ జేయువాఁడ నం
చరయక పల్కి కార్యమును ♦ నంతయుఁ దీర్ప కుపేక్ష చేయునో
ధర నధముం డటం డ్రతనిఁ ♦ దత్వ మెఱింగినపెద్ద లందఱుర్. ౧౦౻ 215

క. పురుషు లిటు మూఁడువిధములఁ, బరిగణితులె యైనయట్లు ♦ పరిగణితములొ
ధర మంత్రములు నటంచని, యరయందగుఁ జెప్పువాఁడ ♦ నవ్వానిగతుల్.

తే. మంత్రు లందఱుఁ గడు నైక♦మత్య మొంది
శాస్త్రమునుదృష్టిఁ గూడి యా♦సక్తితోడ
మంత్రమును దేని నెంతు రా♦మంత్ర ముత్త
మంబని తలంపఁబడు మహా♦మహులచేత. ౧౨౻ 217

తే. కార్యనిర్ణయవిషయమై ♦ కడఁగి మొదట
మంత్రు లన్యోన్యభేదముల్ ♦ మతములందుఁ
గలిగి తుద కైకమత్యంబు ♦ పొలయఁగూర్చు
రట్టిమంత్రము మధ్యము ♦ మనఁగఁబడును. ౧౩౻ 218

తే. సచివు లందఱు తమభావ ♦ మచల మనుచు
దాని సాధింపఁ బూని వా♦దమును జేయు
చుందురో యైకమత్యంబు ♦ నొందుకోర్కి
యైన లేకుండునో యది ♦ యధమ మంత్రము. ౧౪౻ 219

క. మతిమంతులైన మీరు ని,యతిమీఱఁగఁ జక్క నెంచి ♦ యత్యుత్తమమై
హితమగుకార్య మిదంచని, గతసంశయులై యెఱింగి ♦ కడుఁ బూనికతోర్.

తే. నిశ్చయింపుఁడు తద్రీతి ♦ నేను జేయఁ
దగినవాఁడను; మనకు మం♦త్ర మిఁక నేల
మునిఁగిపోయిన దేమున్న ♦ దనెద రేమొ?
వేలకొలఁదిని వనచర♦వీరు లుండ. ౧౬ 221

క. మనపురముఁ జుట్టుముట్టఁగఁ, జనుదేరంగలఁడు రామ♦చంద్రుఁ డిటకు; ని
వ్వనధిని దాఁటి యదెట్టులు, చనుదేఁగలఁ డందు రేమొ? ♦ సహజయుతుండై.

*క. వనచరులును సుగ్రీవుఁడు, తనవెంటర్ రాఁగ సహజ♦ధైర్యము మెఱయర్
వనధిని నెండించియొ యిం,క నితరపథములనొ సుఖము♦గాఁ దరియించుర్.

క. అని నాకుఁ దోఁచుచున్నది, పని యిది నేఁ జెప్పినట్లె ♦ ఫలియింపఁగఁ బ
త్తనమును వానరవీరులు, చనుదెంచియె యడ్డుపెట్టు♦చందము గలుగర్. ౧౮౻

* సముద్ర ముచ్ఛోషయతి వీర్యేణాన్యత్ర కరోతివా-అనిమూ. అన్య త్సేతుబంధాదికం వా కరోతీతి-అనివ్యాఖ్య.

క. పురమును సైన్యంబుల నె,క్కరణిని గీడొందకుండఁ ♦ గాపాడఁ దగుణ్
బరికింపుఁ డట్టియూహల, సరగున మీరెల్ల యుక్తి♦చతురులు గానణ్. ౧౯

ఆఱవ సర్గము సంపూర్ణము.

---

౭ - వ సర్గము.

-oశ్రీ మంత్రులు రావణాసురునిఁ బొగడుట. శ్రీo-

చ. దనుజవిభుండు రావణుఁ డు♦దగ్రబలుం డిటు పల్కఁగా బలం
బునఁ దగునాసురుల్ సుమతి♦పూర్ణులు గామిని నీతిబాహ్యులై
దనుజవరేణ్యుఁ గాంచి రిపు♦దర్ప మెఱుంగక యంజలుల్ తగం
బొనరిచి యాత్మపక్షమును ♦ బూని వచించిరి పొంగు వేడ్కలణ్. ౧౪ 226

తే. రాజ! పట్టసశూలముల్ ♦ భ్రాజమాన,పరిఘయష్టులు శక్తులు ♦ పరఁగుచుండఁ
జాలసైన్యము మన కుండ ♦ నేల యీవి,షాద మొందఁగ నీకిట ♦ శత్రుహరణ!.

ఉ. సేనలు నీకు నేల? యని ♦ సేయఁగ నొక్కఁడ వీవు చాలవే?
దానవనాథ! భోగవతి♦దాపున యుద్ధము సల్పి సర్పసం
తానము గెల్చి తీవు మును ♦ దర్పగవైరినివాసభూమియా
యాగవర్యశృంగమున ♦ యక్షసమూహము లెల్లఁ గొల్వఁగణ్. ౩౪ 228

క. అలరారు కుబేరునితోఁ, గలహం బొనరించి దేవ♦కాండము మెచ్చణ్
బలమున లోఁబడునటు లు,జ్జ్వలశౌర్యా! చేసికొంటి ♦ క్షణమాత్రమునణ్.

చ. ధనపతి యాతఁడీశునకుఁ ♦ దద్దయు మిత్రుఁ డటంచు నెన్నికం
గనుచును లోకపాలుఁడయి ♦ గాఢబలుండయి యొప్పుచుండ నా
తనిఁ గడురోష మూని ప్రవి♦దారణమందు జయించి తీవు; య
క్షనికరముణ్ వధించి కడ♦కం గొని కొందఱఁ బట్టి యేఁచుచుణ్. ౩౪ 230

క. కారాబద్ధులఁ జేయుచు, నీరసమునఁ గలఁచి పుచ్చి ♦ యీపుష్పకముణ్
గోరిక శివగిరినుండి వి,హారార్థము తెచ్చి తీ వ♦హార్యబలమునణ్. ౬ 231

క. దనుజేంద్రుఁడైన మయుఁ డే,పునఁ బొల్చెడు నిన్నుఁ గాంచి ♦ భూరిభయంబుం
గని మైత్రిఁ గోరి భార్యగఁ, దనతనయ నొసంగె నీకు ♦ దానవనాథా!. ౭

సీ. వీర్యంబునణ్ విఱ్ఱ♦వీఁగుచు నెవ్వరికైన జయింపంగ ♦ నలవిగాక
తనరారుమధువను♦దనుజుండు నీసహజాతయా కుంభీన♦సకు సుఖంబుఁ
గల్పించువాఁడు సం♦గరమున నీకును వశుఁడయ్యెఁ, బాతాళ♦వాసులైన
శంఖవాసుకులఁ ద♦క్షకునిని జటినిని గెలిచి వారల స్వవ♦శులను జేసి

తే. కొంటి; వోదీర్ఘబాహూ! య♦కుంఠశౌర్య!
యరినిషూదన! చూర్ణీకృ♦తాంగు లయ్యు

మరల లేవంగ బ్రహ్మచే ♦ మహితవరము
లంది యక్షయులయి బలా♦హార్యు లగుచు. ౯ 233

క. అతిశౌర్యంబున నిర్జర,వితతిని భయమునందఁ జేయు♦వీరులు నగు ను
ద్ధతకాలకేయదనుజు ల,హితులయి తనుబలము నెఱపి ♦ *యేకాబ్ద మొగిన్.

క. అని చేసి నీకు వశులై,రన నీ కేటి కిఁక భీతి; ♦ యసురేశ్వర! యెం
దును జూడరాని మాయలఁ, బనివడి నేర్చితివి పెక్కు♦భంగులు గాఁగన్. ౧౧

క. [బలయుతుల లోకపాలురఁ, గలహంబునఁ గ్రోధ మొప్పఁ♦గా నోడింపం
గలిగితివి; శక్రుఁ గూడం, గలన జయించితివి పొల్పు♦గా స్వర్గమునన్]. 236

క. కరితురగరథపదాతులఁ, బరఁగెడుశూరులను భీమ♦బలసంయుతులన్
వరుణునితనయుల సంగర,ధరణిన్ గెల్చితివి నీ వు♦దారభుజాఢ్యా! ౧౨ 237

సీ. కాలదండమె భయం♦కరమగు మొసలిగ శాల్మలిప్రముఖశ♦స్త్రములె వృక్ష
ములుగాఁగఁ గాలుని♦బలుపాశమే మహాత్తరతరంగాళిగాఁ ♦ దపనతనయు
భటులెనాగములుగఁ♦బరఁగు నాయమసైన్యసాగరమును జొచ్చి♦సంగరమున
యముఁ బాఱఁదోలి జ♦యంబును గొంటి; వాకదనంబున నె లోక♦గణము లెల్ల

ఆ. వడఁకెఁ గాదె? యింద్రు♦వంటి విక్రమశాలు,రగుచు వీరులైన ♦ యవనిపతులు
ధరణి నెల్ల భూరి♦తరువుల మాడ్కిని, నిండియుండి రమల♦నీతివిదులు. ౧౪

తే. శౌర్యమున, సద్గుణమున, ను♦త్సాహమందు
ననిని రాముఁడు వారిలో♦న నెవరికిని
సముఁడు కాఁడు; మహీపాల! ♦ క్ష్మాపతులను
బరమదుర్జయులను నీవు ♦ బవరమందు. ౧౫ 239

క. ధరణికి బలియిచ్చితి వీఁక, ధరణీశుం డీతఁ డెంత? ♦ తత్తఱపడ కో
సురవైరినాథ! యుండుము, పరిశ్రమము నీకు నేల? ♦ ప్లవగావళులన్. ౧౬

ఆ. అతులబాహుఁడైన ♦ యాయింద్రజి త్తొక్కఁ,డసరి చంపఁగల్గు; ♦ నాతఁ డీశు
గుఱిచి యజ్ఞ మొందు ♦ కోరిక నత్యుత్త,మము నొనర్చి దుర్ల♦భమగు వరము.

సీ. పరశివుకరుణచేఁ ♦ బడసెను గద? మఱిశక్తి,తోమర,మీన♦సంకులమయి
కీర్ణాంత్రశైవాల♦కీర్ణమై మదగజకచ్ఛపనిబిడమై ♦ కమ్రతురగ
మండూకసంతతి ♦ నిండి రుద్రాదిత్యభీకరగ్రాహని♦బిడము నగుచు
మఱియు మరుద్వసు♦మహితోరగంబయి హస్త్యశ్వరథజలం♦బయి పదాతి

తే. పులినతలసంకులంబయి ♦ భూరిజలధి
వలె భయంకరమయి యున్న ♦ వాసవుబల
మునఁ బ్రవేశించి యింద్రుఁ గై♦కొని సురలను
గలవిలంపడఁ జేసి లం♦కకును దెచ్చె. ౨౧ 242

* త్వయా సంవత్సరం యుధ్వా-అనిమా,

క. పరమేష్ఠియానతిఁ శం,బరవృత్రులఁ జంపినట్టి♦వాసవు నీవుఁ
గరుణించి విడువ దేవో, త్కరవందితుఁ డగుచుఁ జొచ్చెఁ ♦ గాదె? దివంబుఁ

చ. తనయుని నట్టి శూరవరు ♦ దర్పసమగ్రునిఁ బోరి కంపుమా
వనచరసేనతోడ రఘు♦వర్యుని రూపడగించు క్షుద్రుఁడౌ
వనచరుఁ డొక్కరుం డిటకు ♦ వచ్చి తటాలున నిట్టియాపదం
బొనరఁగఁ జేసె దాన వగఁ ♦ బూనఁగ నేల సురారిపూజితా! ౨౪ 244

[1] తే. దాని నీమది నెంతమా♦త్రంబు నునుప
వలదు రాముని జంపంగఁ ♦ గలవు నీవు
శౌర్యమున బాహుబలమున ♦ సాటికాఁడు
నీకు రాముఁడు తలఁపుమా! ♦ నీమనమున. ౨౪౫ 245

ఏడవ సర్గము సంపూర్ణము.

---

౮ - వ సర్గము.

ప్రహస్తాదులు తమతమపరాక్రమముల రావణునితోఁ జెప్పుట.

క. అని రంత నీలజలదం, బననొప్పెడు రూపమలర ♦ నాహావశూరుం
డును సేనాధీశుఁడునయి, తనరుప్రహస్తుండు పలికెఁ ♦ దగ నంజలితోఁ. ౧

క. సురదానవగంధర్వులు, నురగపిశాచములు పక్షు ♦ లొక్కరు నిను సం
గరమున మార్కొనఁ జాలరు, హరులన నిఁక నెంత? దాన♦వాధిప! నీకుఁ.

క. మన మెల్లఁ బ్రమత్తులమై, మన కే మిఁక భయ మటంచు ♦ మది నమ్మిక నుం
డినతఱి హనుమంతుం డిటఁ, జనుదెంచి పరాక్రమంబు ♦ సలిపి కపటియై. ౩

తే. మనల వంచించి పోయె నో♦దనుజనాథ!
యట్లె లేకున్న నేను బ్రా♦ణాళిఁ దాల్చి
యుండ నావానరుం డిట ♦ నుండి బ్రదికి
యెట్లు పోనేర్చు? నాశక్తి ♦ యెఱుఁగుదు గద!. 3 249

క. [2]వననిధిపర్యంతంబుగఁ, గనుపట్టెడు భూమిఁ గల్గు♦క్ష్మాధరములయుం
దును వనములందుఁ గల యా, వనచరులం జంపువాఁడ ♦ భవదాజ్ఞయయేఁ.

చ. పురమును గాచుచుండెదను ♦ బూనిక నే నిఁక మీఁద, నీకు నా
తరుణిని దెచ్చినందులకు ♦ దాపరమైనమహాపరాధ మె
వ్వరుసను వానరోత్తముల♦వంక భయం బిడఁ జాలకుండెదుఁ
గరము ప్రమోదముం గనుచుఁ ♦ గాలము పుచ్చుము దానవేశ్వరా!. ౫ 251

---

1 హృది నైవ త్వయా కార్యా త్వం వధిష్యసి రాఘవమ్-అనిమూ. ఇటఁ దృతీయచతుర్థచరణముల నధికముగా రావణువర్ణనము చేర్పఁబడుట ప్రకృతార్థపోషకమని యూహింపఁదగు. 2 కరోమ్యవానరాం భూమి మాజ్ఞాపయతు మాం భవాన్-అనిమూ.

చ. అన విని దుర్ముఖుం డనెడు♦నట్టి సురారి మహోగ్రహంబునన్
వనచరుఁ డొక్కరుం డిటకు ♦ వచ్చి తిరస్కరణంబు నిట్లుగా
మనకును గల్గఁ జేసె నిది♦మాత్రము సైపఁగరాదు లంకనున్
దనుజవరేంద్రసౌధమును ♦ దా నవమానము నొందఁ జేసెఁగా. ౬౪ 252

తే. అంతఁ బోవక శ్రీమంతుఁ♦డైన విభుని
నవమతింగనఁ బల్కె నీ♦యది క్షమింపఁ
దగదు సుంతయుఁ గాన ని♦త్తఱిని నేనొ
కఁడనె చని వానరావళి ♦ గడుభయమున. ౭౪ 253

చ. వననిధిఁ జొచ్చినన్ నభము ♦ వారక దూఱిన నాగభూమికిం
జని యట డాఁగినన్ బ్రబల♦శౌర్యము పూని వధించి నత్తునం
చనియె; మహాబలుండగుచు ♦ నద్భుతశక్తిని వెల్గుచున్న యా
దనుజుఁడు వజ్రదంష్ట్రుఁడు ని♦తాంతము కోపరసంబు పొంగఁగన్. ౮౪ 254

తే. ఘోరమై మాంసశోణిత♦సారభూషి
తమగుపరిఘంబుఁ గైకొని ♦ తా వచించె;
ననుజసుగ్రీవయుతుఁడయి ♦ యా దశరథ
తనయుఁ డుండంగ నానిశా♦తరుణమందు. ౯ 255

క. *మనపురికి భీతితో వ,చ్చినదీనుండైన హనుమ♦చేత నయిన దే
మని యుగ్గడింపఁదగు నా,తనితో మన కేమిఫలము ♦ దయ కర్హుఁ డగున్.

చ. కనుకనె నే నొకండనె ని♦కామజవంబునఁ బోయి లక్ష్మణున్
వనచరనాథుఁ గూడి తగు♦వానిని రాముని నీమహాయుధం
బున వధియించి వానరులఁ ♦ బొంకము మాపియె వచ్చెదం జుమీ!
దనుజవిభూ! మఱొక్కనుడి ♦ తప్పక చెప్పెద నాలకింపుమా!. ౧౧ 257

సీ. నాపల్కు నుచితమై♦నన్ గ్రహియింపు ముపాయకుశలుఁడౌ తాఁ♦బగఱ నెల్ల
నప్రమత్తుండయి♦యనియందునుజయించుఁ గామరూపులు భయం♦కరతనులును
శూరులు భీమదృ♦ష్టులు నగు రాక్షసుల్ నిశ్చితస్వాంతులై ♦ నిర్భయముగ;
వేలకొలందిగా ♦ విమలమానవరూపములఁ దాల్చి యారామ♦మూర్తికడకు

ఆ. సంభ్రమంబు లేక ♦ సరగునఁ జని; రాముఁ
గని సహోదరుండు ♦ క్ష్మాపతియును
నైన భరతుఁ డనుపఁ♦గా నిట కేమెల్ల
వచ్చితిమి; మహాత్మ! ♦ సచ్చరిత్ర!. ౧౪ 258

క. [మరలి పురంబును జేరెదు, తరుణం బిది వచ్చె వేగ ♦ దయచేయఁ దగున్
బరమాద్భుతి] ననఁదగు; భూవరుఁ డంతట సేన విడిచి ♦ వైళము పోవున్.

*కిం వో హనుమతా కార్యం కృపణేన తపస్వినా-అనిమా.

చ. మన మిటనుండి శూలముల ♦ మర్దనశక్తిని మించుశక్తులన్
ఘనగదలన్ శరావళిని ♦ కార్ముకఖడ్గములన్ ధరించి వే
చనుదము; వ్యోమమార్గమున ♦ సంఘముగా నిలుచుండి భీమశ
స్త్రనిచయవృష్టిఁ బ్రస్తరవి♦తానవృష్టి నిగుడ్చి శూరతన్. ౧౬ 260

క. వనచరుల వారి నందఱఁ, జనజేయుద మల్లధర్మ♦సదనంబునకున్;
మనపన్నినకృత్రిమమునుఁ, గనఁజాలక నమ్మినంత ♦ క్ష్మాపాలసుతుల్. ౧౭

ఆ. నీతిమాలి వార ♦ లాతతిఁ దప్పక, ప్రాణములను విడువ♦రాక తప్ప;
దనియెఁ గుంభకర్ణు♦నాత్మజుండును వీరుఁ, డానికుంభుఁ డాగ్ర♦హమ్ము పొంగ.

క. తనవీర్యము గన్పడ ని, ట్లనియెను రావణుని గాంచి; ♦ యందఱు మీరిం
దు నిలిచి రావణుతో నే, పనిచేయక యుండ్రు గాక ♦ పనిపూని యిఁకన్.

క. చని నే నొక్కఁడనే రా,ముని లక్ష్మణు వనచరాళి♦ముఖ్యుని సుగ్రీ
వుని హనుమంతునిఁ దక్కిన, వనచరుల వధించి వేగ ♦ వత్తుం జుండీ!. ౨౦

క. *అని పలికె; నంతఁ బర్వత,తనుఁడై తగు వజ్రహనుఁడు ♦ తా నాలుకచే
తను నోరు నాఁకికొనుచున్, దనుజేంద్రాదులను జూచి ♦ త్వర నిట్లనియెన్.

క. మీరెల్ల విగతసంభ్రము, లై రహిం స్వేచ్ఛఁగొని పనుల ♦ నాత్మహితములం
గోరి యొనరించుచుండుం, డే రయమున నొకఁడ నేగి ♦ యెల్లరఁ గపులన్.

క. తినివైచెద నిశ్చింతలఁ, గనుమనముల మీర లెల్లఁ ♦ గని మధురాపం
బున నలరుమద్యమును నే,పునఁ ద్రావుచు స్వస్థులగుచుఁ ♦ బొంగెడు వేడ్కన్.

తే. ఆడుచుందురు గాక స♦హాయుతఁ జని
వనచరాధిపు లక్ష్మణు ♦ హనుమ నంగ
దునిని రణదుర్జయుని రాఘ♦వునిని జంపి
వచ్చెదను జూడుఁడీ! యనె ♦ బరవసమున. ౨౪ 268

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯ - వ సర్గము.

మంత్రు లందఱు యుద్ధమును గోర విభీషణుఁడు వలదని నీతి చెప్పుట

సీ. అంత నికుంభుఁ డ♦త్యంతబలుండగు సూర్యశత్రుఁడు రభ♦సుండు యజ్ఞ
హుండును,సుప్తఘ్ను♦కుండుమహాపార్శ్వుఁ డునుమహోదరుఁడను♦దనుజవరుఁడు
దుర్ధర్షుఁ డగ్నికే♦తుండును రశ్మికేతుఁడు మహాబలశాలి ♦ కడిఁది తేజ
మునఁగ్రాలురావణు♦తనయుఁడయ్యింద్రజిత్తునుబ్రహస్తుండును♦ఘనబలుఁడగు
వజ్రదంష్ట్రుఁడు నట్టి♦ వాఁడువిరూపాక్షుఁ డట్టి ధూమ్రాక్షుండు♦నతిబలులగు

తే. నట్టి యతికాయదుర్ముఖు ♦ లనెడివీర
దనుజు లందఱు పరిఘంబు♦లను మహోగ్ర

---

* క్రుద్ధః పరిలిహ న్వక్త్రం జిహ్వయా వాక్య మబ్రవీత్-అనిమా.

పట్టనంబుల శక్తులఁ ♦ బ్రాసశూల
ములఁ బరశ్వధములఁ బూని ♦ బలము మెఱయ. 3౪ 269

చ. శరములఁ జాపవర్యముల ♦ శాతమహాత్తరఖడ్గసంతతిం
గరములఁ దాల్చి తేజములు ♦ గ్రాలఁగ రావణుఁ గాంచి కోపసం
భరితమనంబు లొప్ప నిటు ♦ పల్కిరి రాముని లక్ష్మణుర్ గపీ
శ్వరుఁ బురి నేఁచినట్టి వన♦చారిని నీచుని వాయునందనుర్. ౬ 270

క. చని యిపుడె చంపివత్తము; అని పలుకుచు నాయుధాళి ♦ నందుకొనుచు నుం
డిన యలదనుజుల నిల్పుచు, వినయమునం గూరుచుండఁ ♦ బెట్టి నయముసర్.

చ. కరములు దోయిలించి దశ♦కంఠునిఁ గాంచి వచించె; [1]నాయనా!
నిరుపమసామదానములు ♦ నేర్పగుభేదమునాఁ దెలంగు ము
వ్వురసల నీయుపాయముల♦భంగి లభింప నశక్యమాపనిర్
బహుమతిఁ బూని చేయుటకుఁ ♦ బాత్రముతౌసమయంబులర్ మహా
పురుషులు చెప్పినార లవి ♦ పోలునటంచు వచించి రార్యులుర్. ౮ 272

సీసమాలిక:—

[2]మన మింక సామాదు♦లను బ్రయోగింపమి దండనంబున కిది♦తఱియె గాదు
పగవాఁడు దండ్యుఁ డె♦ప్పగిదిని గాఁడు రాక్షసనాథ! విషయసం♦సక్తులగుచు
బ్రజ్ఞయె లేకున్న♦వారియందును విరక్తులయందు సామంత♦బలసమాప
న్నాతులయందును లక్ష్మి ♦ యెల్లదైవప్రాతికూల్యమునం బోవఁ ♦ గొంకుచున్న
వారియందును మఱి ♦ బాలునియందు వృద్ధునియందు దీర్ఘరో♦గునిపయిఁ దన
దాయచే బలిమిమైఁ ♦ దఱుమంగఁ బడినట్టివానియందును భీరుఁ♦డైనవాని
యందును భీరుకుఁ♦డౌజనునందును లుబ్ధకునందును ♦ లుబ్ధజనని
యందు విరక్తుని♦యందుఁ బ్రాకృతునందు విషయాభిలాషల ♦ వెలయువాని
యందు దేవబ్రాహ్మ♦ణాళినిందకునందు బహుచిత్తమంత్రుఁడై ♦ పరఁగువాని
యందును దైవోప♦హతకునియందును దైవచింతకుఁడయి ♦ తనరువాని
యందు దుర్భిక్షముల్ ♦ వ్యసనముల్ బాధింప నడలెడునబలుని♦యందునొకని
యాదేశమునను న్న♦యాతుద్రునందును బహుశత్రుయుతుఁడగు♦వానియందు

---

1 అప్యుపాయైస్త్రిభి స్తాత-అనియూ. 2 ప్రమత్తే ష్వభియుక్తేషు దైవేన ప్రహృతేషుచ, విక్రమా స్తాత సిధ్యంతి పరీక్ష్య విధినా కృతా-అనియూ. ఈశ్లోకమునఁ బ్రతిపదమున కర్థము తెనుఁగునఁ జేర్పకున్నఁ దేటగ బోధపడదను నూహచే వ్యాఖ్యాతలు వ్రాసినయర్థ మెల్ల నీసీసమాలికయందు ననువదింపఁబడినది. ఎట్లన: ప్రమత్తేషు అనవధానేషువిషయాసక్తేష్విత్యర్థః-అనివ్యాఖ్య. ఈయర్థమును దెలిసింపక ప్రమత్తునియందన్న నేమిబోధపడును. కాఁబట్టి యీయర్థమంతయుఁ దెనుఁగున నిమిడియున్నదని యెఱుంగవలయు.

సత్యధర్మంబుల♦సంగతి విడచిన యాదుష్టునందు న♦య్యైవిధముల
నీతిశాస్త్రక్రమం ♦ బేతఱినైనను దప్పకుండఁగ సత్ప♦థమున వెలయు
నట్టిమంత్రులతోడ ♦ నాలోచనము సేసి తనవిక్రమము చూపఁ♦దగుననదియె
ఫలియించుఁ బూర్వోక్త♦పద్ధతుల్ గలవారితోడ సంధియె చేయఁ♦గూడదితర
ఆ. రిపులతోడ దండ♦రీతులు నుపయోగ,పఱుపఁ గూడ దవ్వి ♦ ఫలము నొందఁ
జాలవనుచుఁ బల్కి ♦ సచివులఁ గాంచి యి,ట్లనియె నీతిశాస్త్ర♦మును దలఁచుచు.

క. వినుఁ డప్రమత్తు విజిగీ,షుని, సుస్థిరబలుని, విజిత♦శూరుని జితరో
షుని నప్రధర్షు రాముని, నని మార్కొనఁ గోరెదరొకొ ♦ యాత్మల మీరున్.

క. [1]హనుమయును నదనదీనా,థుని ఘోరాకృతిని భూరి♦తోయధి నవలీ
లను దాఁటె దుష్కరంబగు,పనినొనరిచెఁ దలఁచునట్టి♦పనియే యిదియున్.

చ. దనుజవరేణ్యులార! బల♦దర్పము లత్యధికంబులై తగం
గనఁబడువైరులందు, నని ♦ గన్గొన కయ్యవి యల్పముల్ గదా
యనుచుఁ దటాలునం బలుక ♦ నర్హమె మీకు యశస్వియైన రా
మునిసతి రావణుండు మును♦ముందుగ బల్మిని దెచ్చినాఁడుగా. ౧౬ 276

తే. ఆజనస్థానముననుండి ♦ యుపహరించి, యతని కపకృతిఁ జేసె నీ♦యసురపతియె
కాని రాముఁ డొనర్చిన♦కార్యమెద్ది, [2]ఖరముఖులఁ జంప లేదనె♦దరొకొ మీరు.

మ. ఖరుఁడే ముందుగ న్యాయమార్గమును దాఁ ♦ గానంగలే కాతనిన్
మరణం బొందఁగఁ జేయఁ బోవ ననిలో ♦ మార్కొన్నవైరిన్ వధిం
చె తయం బొప్ప రఘూద్వహుండు కలదే ♦ చింతింప దోషం బిదె
వ్వరునన్ బ్రాణులు ప్రాణరక్షణ మొన♦ర్పం బాడియౌనే కదా!. ౧౮ 278

క. అపకారం బొనరించిన,నృపతికళత్రాపహరణ♦మే యనుచిత మ
ట్లు పరస్త్రీసంస్పర్శన, మపకీర్తిం గల్గఁ జేయు ♦ నాయువు నణఁచున్. ౧౯ 279

క. ధనమును క్షయింపఁ జేయును, ఘనపాపపరావతార♦కల్పమ్మగు దీ
నిని బట్టి చూడ మనకున్, జనకజవలనన్ భయంబు ♦ సమకుడు మిగులన్.

క. తరుణిం బల్మిన్ దెచ్చుట, పరికింపఁగ ముగిసె నింకఁ ♦ ద్వరపడి యామెన్
మరలన్ విడువన్ వలయును, బరమపదార్థంబు విడువఁ ♦ బాడియె? యన్నన్.

---

1 కృతం హనుమతా కర్మ దుష్కరం తర్క్యయేత వా-అనియూ 2 ఖరవధ ఏవ ప్రథమాపరాధ ఇత్యాశంక్యాహ-అనివ్యాఖ్య. దీనినిటఁ దెనుఁగునఁ జేర్పకపోయినచో సంబంధము చెడును. ఖరుని జంపుట రాక్షసాపకారము కాదా యను ప్రశ్నమేలేనపుడు "ఖరోఽభ్యతివృత్తస్తు రామేణాభిహతో రణే" అనునది యసందర్భముగాఁ దోఁచును. కావ వ్యాఖ్యకర్తలు సంబంధమును గల్పించుట వాల్మీకిభావవిరుద్ధము కాదు. వాల్మీకిహృదయము వారికిఁ దెలిసిన ట్లితరులకుఁ దెలియదు. మూలము పైన నీయర్థము చేసికొని తోఁచినట్లు తెనిఁగించినచో నది వాల్మీకిభావము కాదని యెవ్వరైన నాక్షేపించినపు డాకాశమును జూడవలసివచ్చును.

క. కలహము గల్పించెదునే, బలవద్యత్నమును జేసి ♦ ఫలము గనంగ నె
ట్టులగున్; విక్రమధర్మం,బులం దగు శ్రీరాముం డట్టి ♦ భూపాలకుతోన్. ౧౬॥
తే. నిష్ఫలంబగువైరంబు ♦ నిర్నిమిత్త
మిట్లు కల్పించుకొనుటయె ♦ యెన్న యుక్త
మెంతమాత్రము గాదు వే ♦ యింతి నతని
*కిచ్చివేయుము నీతికి ♦ హిత మిది యగు. ౧౭ 283
క. కరిహయబహురత్నంబుల, నెరసిన లంకాపుర మిది ♦ నృపతియు బాణో
త్కరముల విదళింపక యుం,డ రమణి నాతని కొసంగు ♦ న్యాయము మీఱన్.
ఆ. అప్రధర్షమైన ♦ యాకపివాహిని, ఘోరభంగిమీఱం ♦ గూడి వచ్చి
మనపురంబుం జుట్టు ♦ కొనక పూర్వమె సీత, రామునకు నొసంగు ♦ రాక్షసేశ!.
క. రామునిప్రియపత్నిని నా, భూమిజం గొనిపోయి మనమె ♦ పోల నొసంగమే
నీమనలంక నశించును, రామునిచేం బడుదు సుగ్ర ♦ రాక్షసు లెల్లన్. ౨౦ 286
[1] తే. తోడంబుట్టినవాండవు ♦ కూడ దిట్టి
పని యటంచుం బ్రసన్నత ♦ గనుట కేను
బ్రార్థనము చేయువాండ నా ♦ పలుకొనర్పు
హితము పథ్యమునగుమాట ♦ నేం బలికెద. ౨౧॥ 287
[2] సీ. వనిత నాతని కిమ్ము; ♦ బాహుజతనయుండు శరదుగ్రభానుని ♦ కిరణనిభము
లై దృఢంబులునున ♦ వాగ్రపుంఖంబులు నయి యమోఘములగు ♦ నాశుగముల
నీమీంద వైచుచు ♦ నినుం జంపంబూనును గాన రామున కిమ్ము ♦ కాంత నీవు
ధర్మసుఖంబులం ♦ దా నాశనముచేయు నాగ్రహంబును వీడి ♦ యతులసుఖము
ఆ. యశము వృద్ధిం జేయు ♦ నట్టిధర్మముం గొను
సుప్రసన్నుండవయి ♦ సొరిది నేను
బల్కినట్లు సేయ ♦ బంధుపుత్త్రాన్వితు
లమయి బ్రదికియుందు ♦ ము మహి మనము. ౨౩ 288
క. కనుకన్ జానకి నిమ్మా!, యనుచు విభీషణుండు పల్క ♦ నాదనుజేశుం
డనుజోక్తిని విని యందఱు, ననిపి నిజావాసమునకు ♦ నరిగెం దానున్. ౨౪

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

* దీయతా మస్య మైథిలీ-అనిమా. లోపల రాక్షసులం గూర్చి చెప్పునట్లున్నది. ఇట రావణునిం గూర్చి చెప్పిన ట్లర్థమగును. అనంగా వారిని సంబోధించి చెప్పుచు రావణునిం గూర్చియుం జెప్పంబడెనని తెలియునది. 1 ప్రసాధయే త్వాం బంధుత్వాత్-అనిమూలమే పైయర్థమును దృఢపఱుచుచున్నది 2 పురా శరత్సూర్యమరీచి సన్నిభాన్-అనిమూ ఇట శరత్కాలసూర్యునిం జేర్కొనుటకు హేతు వేమనంగా? శరత్కాలమున సూర్యుండు భూమికి సమీపముగనుండును. తులారాశి నీచరాశి యనుట కిదియే హేతువు. కాని నాకాలమున సూర్యకిరణములు తీక్ష్ణములయి సోంకును అని యెఱుంగునది.

౧౦ - వ సర్గము.

విభీషణుఁ డన్నయింటికిం బోయి దుశ్శకునములఁ దెల్పి సీతను రామున కిమ్మనుట

చ. తెలతెలవాఱినంత సుమ♦తిం జెలువారు విభీషణుండు ని
స్తులతరధర్మమార్గములఁ ♦ దోఁచెడునర్థము నిశ్చయించి కొం
చలఁపుతరంబుగాఁ దగిన♦యట్టి హితంబును స్వాగ్రజన్ముఁడౌ
ఖలునకుఁ జెప్పఁబూనుభయ♦కార్యము చేయఁగఁ బూని యంతటన్. ౧

క. దనుజేంద్రగృహంబునకుం, జనియెను; నాగృహవరంబు ♦ శైలశిఖరరీ
తిని నున్నతమై, పర్వత, ఘనశిఖరము లట్టిపెనుశి♦ఖరములు వెలయన్. ౧౫

క. సువిభక్తమహాకక్ష్యము, ప్రవిమల,మతివిభవసూరి♦రాజనివాసా
ర్హావరమహావేదికమును, బ్రవరులు ననురక్తు లెల్ల ♦ పనులను నిపుణుల్. ౨౫

క. మతిమంతులునగు సచివులు, సతతముఁ గాపాడుచుండఁ ♦ జంచద్రీతిన్
స్తుతిపాత్రంబై మకరి,వితతోచ్ఛ్వాసాళిమలిన♦విపులానిలమై. ౩౫ 293

తే. శంఖఘోషమహానాద♦సహిత మగుచు
దివ్యవాద్యస్వనానునా♦దితదిగోఘ
మగుచుఁ బ్రమదాళిసంకులం♦బై, ప్రజల్పి
తజనసంకీర్ణఘంటాప♦థంబు నగుచు. ౪౫ 294

సీ. నిర్మలహాటక♦నిర్యూహనిబిడమై భూషణోత్తమగణ♦భూషితమయి
గాననర్తనములఁ ♦ దా నలరారుట గంధర్వవాసంబు♦కరణి, విభవ
సంయుక్తమగుట ని♦ర్జరులస్థానమురీతి రత్నసమూహవి♦రాజమాన
మగుట భోగవతియ♦ట్లలరుచు నుండెను నట్టిరావణుసౌధ ♦ మావిభీష

తే. ణుండు వీరుండు కాంతిమం♦తుండు స్వీయ
మైన తేజస్సు కిరణము♦లట్లు గాఁగ
భాస్కరుండు మహామేఘ♦పథముఁ జొచ్చు
కరణిఁ దాఁ జొచ్చె నుత్సాహ♦కలితుఁ డగుచు. ౭ 295

క. నిరుపమతేజుం డాతఁ డ,సురారిపతి కెంతో విజయ♦శుభ మలరుటకై
సురరిపులు వేదవేత్తలు, వరుసం బఠియించుమంత్ర♦వరముల వినియెన్. ౮

*ఆ. మంత్రవేదవిదులు ♦ మహాసురుల్ దధిపాత్ర
ములను మఱి ఘృతాక్ష♦తలను బూజి
తులయి యుండఁ గాంచె ♦ బలశాలి యవ్విభీ
షణుఁడు దనుజనాథు♦సద్మమందు. ౯ 297

తే. ఆమహాబాహుఁ డసురసం♦ఘాభిపూజ్యుఁ
డగుచు నిజతేజమున నొప్పి ♦ యంతరమున

---

* పూజితాన్ దధిపాత్రైశ్చ సర్పిర్భిస్సుమనోక్షతైః - అనిమూ.

కరిఁగి సింహాసనస్థుఁడై ♦ [1]యర్థనాథ
సహజుఁడగు రావణునకుఁ దా ♦ నల్పె నతులు. ౧౦ 298

తే. సాంప్రదాయకములగు నా♦చారములను
జక్కఁ నెఱిఁగినవాఁడౌట ♦ జయజయాభి
పూర్వకంబగు నాచార♦పూజ్యమైన
కృత్యమును సల్పె నన్నకు ♦ హితము మెఱయ. ౧౦॥ 299

క. దనుజేంద్రదృష్టిసూచిత, మును గాంచనమణివిలిస్త♦మును నగుపీఠం
బునఁ గూరుచుండె; నంత వి, జనమయి సచివైకయుక్త♦సంస్థానంబై. ౧౧॥

క. అలరారుచున్న యాపెను, గొలువున సుహితాత్ముఁ డగుచుఁ ♦ గొలువుండినయా
బలశాలి రావణుం గని, యలఘుని సుహేతువుల నిశ్చి♦తార్థంబగుచున్. ౧౨ 301

క. అతిశయహితమై తగు వా, గ్విశతిం బలుకంగఁ బూనె; ♦ విధిమీఱఁగ భూ
పతియెదుటఁ బల్కఁదగు పద్ధతి నెఱిఁగినవాఁడు కాల♦ధర్మముఁ దెలియున్.

ఆ. [2]దేశ మెఱిఁగి యెట్టి ♦ తీరునఁ గార్యంబు, ననుసరింపఁ దగునొ ♦ యవ్విధంబు
నెఱుఁగు లోకమందు♦నిదిమంచిదిదిచెడు, గనుచు నెఱుఁగువాఁడు♦గానఁ దఁడు.

క. తనసోదరు స్తుతివచనము, లను జక్కఁ బ్రసన్నుఁ జేసి ♦ లలితోక్తుల నా
తని కిట్లనియెన్; సీతయు, మనపురి నెత్తఱిని జేరె ♦ మానితశీలా! ౧౩॥ 304

క. అదిమొదలిప్పురి నశుభ, ప్రదములుగాఁ దగు నిమిత్త♦రాజి కలిగెడున్
గద! యగ్నిహోత్రమున సమ్మదమొప్ప హవిస్సు మేలి♦మంత్రయుతముగన్.

క. హోమము చేయఁగ నగ్నిక, ణానుండితమగుచు ధూమ ♦ మంతటఁ గప్పం
గా మఱిమఱి చల్లారుచు, నేమందును గాని మంట ♦ దెప్పటిరీతిన్. ౧౫ 306

ఆ. వంటప్రొయ్యలందు ♦ వైశ్వానరగృహంబు, లందు వేదపఠన ♦ మలవరించు
నట్టితావులందు ♦ [3]నాళీవిషంబులు, గనఁబడియెడు భీతి♦కరము లగుచు. ౧౬

క. హోమద్రవ్యంబులకుం, జీమలు పట్టెడిని; బాలు ♦ నేకురవు గదా!
భూమీశ! ధేనువుల స్స, ద్దామగజంబులు గన విమ♦నములై కననో. ౧౬॥ 308

తే. స్వనము దీనము గాఁగ న♦శ్వమ్ము లార్చు
చును గడుం దృప్తి నాహార♦మును గ్రహింప
కున్న విపె యశ్వతరములు ♦ నుష్ట్రములును
ఖరములును రోమతతు లూడఁ♦గా వెతలను. ౧౭ 309

క. అనయము నశ్రుజలంబుల, గనఁబడుచుఁ జికిత్స లెన్ని ♦ గావించిన నై
నను ముందటివలె మనకుం, గనఁబడకున్నయవి చూడఁ♦గాఁ గాకములున్.

---

1 వవందే ధనదానుజమ్-అనిమూ. 2 దృష్టలోకపరావరః-అనిమూ. 3 సరీసృపాణి దృశ్యంతే-అనిమూ. నపుంసకత్వ మార్ష మని వ్యాఖ్యాతతే వ్రాసిరి.

సీ. ఎచ్చటఁ గాంచిన ♦ నెన్నియోరీతుల గుంపులుగాఁ గూడి ♦ క్రూరములయి[గఁ
చెవులుచిల్లులుపోవఁ♦జెలఁగికూయుచు విమానాగ్రంబులందునో♦య్యననొకటి
గనుపట్టుచున్నవి; ♦ గ్రద్దలు పురమునఁ బ్రతిసద్మమునయందుఁ ♦ బైనఁ బిండు
గట్టియున్నవి; వంచ♦కంబులు సంధ్యాద్వయంబునఁ బురిచెంత ♦ కరుగుదెంచి
తే. యశుభరవములఁ గూసెడు ♦ నశ్లిమాంస
ము దిను క్రూరమృగంబులు♦ను దినదినము
పట్టణద్వారములఁ గదం♦బముగఁ జేరి
పిడుగువలెఁ గూయుచున్నవి ♦ పెనురవముల. ౨౧ 311
క. దనుజేంద్ర! వీనిఁ బట్టియు, ననయం బివి తెల్పు నపజ♦యము పురదహనం
బున మనకు స్పష్టమైనది, కనుకనె యీయశుభములకుఁ♦గాఁ బ్రాచితమున్.
క. పరికింప సిష్టపడి రఘు,వరుతరుణిని మరల నీయ ♦ వాంఛించుటయే;
సురవైరినాథ! కార్యపు,వరుసల నెఱుఁగకయొ, బ్రదుకు♦వాంఛనో నేనున్.
క. పలికినను గాని తప్పుగఁ, బలికితి నని యెన్నఁదగదు ♦ బహుభంగుల ని
మ్ముల నిరతము దుశ్శకునం,బులు గానంబడియె వీనఁ ♦ బొందెడు ఫలముల్.
చ. ఒకరికె కాదు రాక్షసుల♦యోషలకున్ దనుజాళి కెల్ల లం
కకుఁ గడుభీషణాకృతిగఁ ♦ గ్రాలెడు వారికి దివ్యసౌధవా
సకలితరాక్షసాంగనల♦సంతతికిం విదితంబె మంత్రమం
దకలుషబుద్ధిశాలురు ప్ర♦హస్తముఖుల్ గలుగంగ నీ విటన్. ౨౪ 315
ఆ. పలుకనేల యన్నఁ? ♦ బరమమంత్రులు నీదు
మనసు నరసి దానిఁ ♦ గనుచు నడచు
కొనెడువారు తెలుపఁ♦గను జాలకుందురు
నీకు మాత్ర మేల ♦ యీకృతియన ౨౫ 316
క. అనుజుఁడను గాన విన్నది, కనినదియుం దప్పకుండఁ♦గాఁ జెప్పఁదగున్
దనుజేంద్ర! నీవు న్యాయం,బును బూని మనస్సునందె ♦ పోలఁ దలఁచుచున్.
ఆ. నిశ్చయించి దాని ♦ నెఱవేర్పఁదగు; నని,యవ్విభీషణుఁ డట ♦ నగ్రజునకు
*మంత్రితతుల నడుమ♦నహితముహితమునో,వచనమిట్లుపలికె♦వాంఛమీఱ.
సీ. దనుజేశ్వరుం డిట్లు ♦ తద్దయు హితమయి యహితార్థమై వర్త♦మానభూత
భావికాలంబులఁ ♦ బరమశుభప్రదమయి సాంత్వపూర్వమై ♦ యరయ యుక్తి
యుక్తమై తగినన♦హోదరాలాపాళి విని మహోగ్రాగ్రహ♦మునను మండి
పడుచును దనదగు♦పట్టును వదలక యాతని కిట్లను ♦ ననుజ! నాకు
ఆ. నెవనివలనఁ గాని ♦ యేభీతి గనరాదు, సీత రామునకును ♦ జిక్కఁబోదు
మరల నెట్టులైన; ♦ మఘవుని దేవాళిఁ, గలిసి రాముఁ డిటకుఁ ♦ గడుజవమున.
క. చనుదెంచిన నామ్రోలను, నని నిల్వఁగఁ జాలఁ డింక ♦ నని యెటు సేయున్

* ఇతి స్వమంత్రిణాం మధ్యే-అనిమూ.

జనకజ నెవ్విధిఁ గైకొను,ననియెను [1]సురసైన్యనాశ♦కాతిబలంబున్. ౨౮ 320

ఆ. చండవిక్రమంబు ♦ మెండుగాఁ గల్గిన, రావణుండు నిట్లు♦ గనడెఁ బలికి
యాప్తవాదియైన ♦ యనుజు విభీషణు, నింటి కనిపె బధ్య ♦ మెఱుఁగలేక. ౨౯

పదియవ సర్గము సంపూర్ణము.

---

౧౧ - వ సర్గము.

మరల మంత్రాలోచనము చేయు రావణుండు కొలువున కేతెంచుట.

చ. దనుజవరుండు రావణుఁడు ♦ తా సహజంబుగఁ బాపచిత్తుఁడై
జనకజయందుఁ బ్రేమము నె♦సంగెడు మోహము దన్నుఁ దద్వశం
బున ననుషంగ మిత్త్రు లొగిఁ ♦ బొందుగఁ జెప్పిన నీతివాక్యముల్
వినమిని వా రనాదరము ♦ వేయువిధంబులఁ జూప సీతఁ దె
చ్చిన యఘకార్యయోగమునఁ ♦ జింతను బొంది తపించె నయ్యెడన్. ౧ 322

ఆ. మంత్రయోగ్యమా స♦మయము దాఁటినమీఁద
ననికిఁ దగినకాల ♦ మంత రాఁగ
సచివమిత్త్రవర్య♦సహితుఁడై యోజింప
నదియె యుక్తకాల ♦ మని తలంచె. ౨ 323

క. దనుజేంద్రుఁ డమ్మహారథుఁ, డనూనవరహేమజాల♦మై విద్రుమసం
క్తిని మణిగణమున భూషిత,మును శిక్షితవాజియుక్త♦మును నగురథమున్. ౩

క. వలగొని యారోహించెను, వెలసెడు ఘనమేఘరవము♦విధమున బహుభం
గుల మ్రోయురథము నెక్కుచుఁ, బలాధిపతి వేగ చనె స♦భకు యోజింపన్.

క. వాలును బలుకయుఁ గొందఱు, దాలిచి సర్వాయుధములఁ♦దగఁ గొందఱొగిన్
దాలిచి రావణుముందటఁ, జాలుగఁ గ్రవ్యాదవీర♦సత్తములు చనన్. ౫

చ. దనుజులు కొంద ఱంత వివి♦ధంబులుగాఁ గనుపట్టుసొమ్ములం
దనువుల నిండఁ దాల్చి వికృ♦తంబులుగా బహువేషముల్ తగన్
దనుజమహేంద్రుపృష్ఠమును ♦ దారుణరీతిని బార్శ్వసీమలన్
జనిరి; మదేభజాలముల ♦ శౌర్యములం దగ నెక్కి దానవుల్. ౬ 327

క. అరదంబులు నతిరథులును, దురగంబులఁ గొంద ఱెక్కి ♦ తోఁచినరీతిన్
సురుచిరరీతులఁ దేలుచు, నరిగిరి రావణునివెంట ♦ నాసభ కెలమిన్. ౭ 328

క. పరిఘంబులు గదలును దో,మర,శక్తి,పరశ్వధములు ♦ మఱియును బెక్కు
పరికరములఁ దాల్చి మహా,సుర లెందఱొ చనిరి దనుజ♦శూరునివెంటన్. ౮

క. రావణుఁ డాసభ కరుగం, గా వేగము వేలకొలఁది♦గా శంఖమహా
రావము లాదిగ వాద్యపు,రావము లొక్కటఁ జెలంగె ♦ రమ్యతమములై. ౯

---

1 ఇతీద ముక్త్వా సురసైన్యనాశనః-అనిమూ.

ఆ. అమ్మహారథంబు ♦ హరినేమిధ్వాన
మఖిలదిక్కులందు ♦ నావరింప
సిరులు గులుకుచున్న ♦ వరరాజమార్గంబుఁ
బొందె, నపుడు దనుజ♦పుంగవుఁడయి. ౧౦ 331

క. అలరువిమలాతపత్రము, వెలయుచు నుండె నటఁ బూర్ణ♦విధుచందమునన్
గలితహిరణ్మయమంజరు, లలరెడుగర్భములు గల్గి ♦ యందము లగుచున్.

ఆ. మంచిస్ఫటికమట్టు ♦ లంచితాకృతు లొప్ప
వెలయుచామరములు ♦ లలి వెలుంగు
చుండెఁ బార్శ్వములను ♦ నుగ్రరాక్షసు లెల్ల
ధరణినుండి భక్తి♦తనరుచుండ. ౧౨ 333

చ. కరములు మోడ్చి యాదనుజ♦కాంతు రథస్థుని రావణుం దగన్
శిరములు వాల్చి మ్రొక్కి రటఁ ♦ జేరి పరాక్రమవంతుఁడై రిపూ
త్కరములఁ జెండురావణుఁడు ♦ కర్బురు లెల్ల జయస్వనంబులం
బరఁగెడు దీవనల్ వెలయు♦భంగి నుతింపుచు నుండ వేడుకన్. ౧౩ 334

క. సురుచిరవిధినిర్మితమై, యరుదగునాసభను జేరె; ♦ నయ్యదియు హిర
ణ్యరజతవిపులస్థూణో,త్కరమున నలరారుచుండెఁ ♦ దన్మధ్యధరన్. ౧౪

సీ. పరిశుద్ధతరములౌ ♦ స్ఫటికముల్ పఱచిన తావులు కనువిందు♦గా వఱలుచుఁ
గనుపట్టుచుండె; బం♦గరురంగుపూసిన పట్టువస్త్రము క్రిందఁ♦బఱువఁబడఁగ
నలరారుచుండెను; ♦ *నాఱునూర్ల పిశాచములు దానిరక్షణ♦మున నెసంగు
చుండె; నాగురు తేజఁ ♦ డొయ్యన విశ్వకర్మరచితతత్సభా♦మందిరమును.

తే. జొచ్చె; వైడూర్యమయమును ♦ సురుచిరమయి
తనరుసింహాసనం బొందు ♦ దానిమీఁదఁ
బ్రియకమృగచర్మ మొక్కండు ♦ వెలయ దిండొ
కటియుఁ బొలుపార నాసభ ♦ కడు వెలయఁగ. ౧౫ 336

క. దనుజేంద్రుఁడు తద్భవనం,బును జొచ్చి మహాసనమునఁ ♦ బొందుగఁ గూర్చుం
డెను; నంత నతఁడు శీఘ్రము,గను గోపం గలుగుభటులఁ ♦ గని మీ రిపుడే.

చ. చని పురమందుఁ గల్గు దను♦జప్రకరంబును దోడి తెండు శ
త్రునికరమారణంబు నిఁకఁ ♦ దోడనె చేయఁగ నర్హమైన య
ప్పని యిపుడుద్భవించినది ♦ బాగుగ నిశ్చయ మొప్పఁ జేయఁగా
మనదనుజుల్ సమర్థు లను♦మానము లేదిఁకఁ బొందు మీరనన్. ౧౭ 338

తే. రాజధర్మానుగ మగుభంగి ♦ రావణుండు
తమకు నాజ్ఞ యొసంగ నా♦దనుజు లెల్ల

---

* తాం పిశాచశతైః షడ్భి రభిగుప్తాం సదాశుభాం-అనిమా.

చని విహారస్థలంబుల ♦ శయనగృహము
లందు నుద్యానములయందు ♦ నలరువారి. ౧౯ 339

చ. దనుజుల నిర్భయంబుగను ♦ దా రొగిఁ దోడ్కొని రాఁగ లంకలోఁ
గనఁబడు గేహరాజికిని ♦ గ్రన్ననఁ బోయిరి; వారిచేత నా
దనుజమహేంద్రు నాజ్ఞ విని ♦ దానవవర్యులు కొంద ఱప్డు స్యం
దనవరరాజిఁ గొందఱు ని♦తాంతము క్రొవ్విన ఘోటకంబులన్
ఘనగజరాజిఁ గొందఱును ♦ గ్రాలుచుఁ బోయిరి తత్సభం గనన్. ౨౦ 340

తే. కాలినడకను గొందఱు ♦ కడురయమునఁ, జనిరి; రథవాజికుంజర♦సరసగతుల
నప్పురం బప్డు కూడి వి♦హంగసంఘ,యుక్తపుష్కర మట్టుల ♦ నొప్పియుండె.

క. దనుజేంద్రు లంతఁ దమవాహనములఁ బలుయానములను ♦ నంద నిలిపి కా
లినడకల సభను జొచ్చిరి, ఘనగిరిగుహఁ జొచ్చుసింహ♦కాంతము వోలెన్.

ఉ. దానవనాథుపాదములఁ ♦ దా రొగిఁ దాఁకుచు మ్రొక్కి వారలన్
మానితరీతి సత్కృతుల ♦ మన్ననఁ దన్పి పురోహితాదులన్
జానగుస్వర్ణపీఠముల ♦ సంతతవేదపురాణచింతన
శ్రీనిధులన్ గుశాజినవి♦చిత్రతరాసనరాజి భక్తితోన్. ౨౩ 343

తే. అన్యులను రత్నకంబళ♦మాన్యధరణిఁ
గూరుచుండ నియోగించె; ♦ క్షోణినాథు
శాసనంబున నాతని♦సరసఁ గూరు
చుండి; రంతట నాసభా♦మండపమున. ౨౪ 344

సీ. కార్యనిశ్చయమునఁ♦గడుఁ బండితులు ముఖ్యులగు మంత్రులును, నద్గు♦ణాళిమిగుల
నలరారి సర్వజ్ఞు♦లై బుద్ధిచక్షుస్సులైన యమాత్యులు ♦ నందఱు శత
సంఖ్యలు గూడిరి; ♦ శౌర్యధనాఢ్యులు పదుగురు కార్యంపుఁ♦బద్ధతులను
దెలిసి వానికి క్షేమ♦ములఁ గూర్ప హాటకమయమైన తత్సభా♦మందిరమునఁ

తే. జేరి [యారాక్షసశ్రేష్ఠుఁ ♦ జిత్తమలరఁ
గొలుచుచుండిరి] చక్కని♦ఘోటకములఁ
బూన్పఁ జెలఁగుచు నవయువం♦బులు సువర్ణ
చిత్రితములుగఁ దగురథ♦శ్రేష్ఠ మెక్కి. ౨౫ 345

చ. నిరుపమకీర్తి నొప్పి యతి♦నిర్మలచిత్తము సాధువర్తనా
దరమును బూనియుండ నల♦దానవనాథునిసోదరుండు సా
ధురతి విభీషణుండు తన♦తో దనుజేంద్రులు రాఁగఁ బోయె మం
దిరమున, కంత నాతఁడు మ♦దిన్ భయభక్తులు గూడి యొప్పఁగన్. ౨౬

క. తనపేరు చెప్పి తమి నం,దన మొనరిచె నన్న కల్లై ♦ తారు ప్రహస్తుం
డును శుకుఁడు వందనము లిడి;, రనుజాదుల శాసనముల ♦ నర్హములఁ దగన్.

క. దనుజేంద్రుఁ డొసఁగె; నక్కొలువున నానావిధసురత్న♦భూషణములఁ జ
క్కనియంబరములఁ దాలిచి, దనుజు లగరుముఖ్యవస్తు♦తతగంధంబుల్. ౩౦

*చ. తనువులనిండఁ బూసికొని ♦ దానుములం గడుఁ దాల్చియుండఁ జ
క్కనిదగు తత్సువాసనల ♦ గాఢముగా సభ నిండియుండె; నం
త నచట నెవ్వఁడైన ననృ♦తంబును బల్కఁగ లేదు సద్దుసే
యను బరికింపలేదు తమ♦యాశయముల్ తెలియంగ నన్ననో
ధ్వనులఁ బరస్పరం బొకటఁ ♦ బల్కఁగ నూల్కొనలేదు సుంతయున్. ౩౧

తే. ఎల్లవారును సిద్ధార్థు♦లే యయి తమ
వీర్య మలరఁగ నుండిరి ♦ విభునివంక
దృష్టిఁ బఱపిరి, పిదప బు♦ద్ధిబల మొప్పఁ
బౌరుషము మీఱ నలరురా♦వణుఁడు పూన్కి. ౩౧౼ 350

తే. శస్త్రములఁ దాల్చి ధీరత ♦ స్వాంతములు ద
గంగ బలవంతులయి యున్న ♦ గర్బురేంద్రు
లలరుసభ వారినడుమ దే♦వాధిపతివి
ధమునఁ దనకాంతిచేఁ బొల్చె ♦ నమలరీతి. ౩౨౼ 351

పదునొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౨ - వ సర్గము.

రావణుఁడు మంతనము సల్పఁ గుంభకర్ణుఁడు తన శక్తిని చెప్పుట.

చ. అని జయమొందు రావణుఁ డ♦హార్యబలుం డొగి నామహాసభం
గని యట నున్నసైన్యపతిఁ ♦ గాంచి భటాధిప! చాపవిద్యయం
దనుపమశక్తిగల్గిన భ♦టావళి నాశ్వికహస్తివ్రజం
బును రథికాళిఁ బట్టణముఁ ♦ బూనికఁ గావఁగ నాజ్ఞ సేయుమీ. ౨ 352

క. అని యానతి యియ్యఁగ నా,తనిప్రీతికిఁ బాత్రుఁడైన ♦ తద్భటనాథుం
డును బుద్ధినిశ్చయంబునఁ, దనవిభునానతి యొనర్పఁ ♦ దాఁ గోరి తగన్. ౩౼

క. దనుజేంద్రునిసౌధమునకు, మునుకొని లోపలను బాహ్య♦మునఁ గాపుంచెన్
ఘనయోధుల; నంతఃపుర,మును గావఁగ సేనఁ గొంత ♦ ముందుగ నిలిపెన్.

చ. బలముల నిట్లు నిల్పి భట♦వారవిభుండగు నాప్రహస్తుఁ డు
జ్జ్వలబలశాలి యాదనుజ♦వర్యునిసన్నిధి కేగుదెంచి యి
మ్ముల నిటు పల్కె; సేనలను ♦ ముందుగ సౌధము గావ లోపలన్
వెలుపలఁ గాపుపెట్టితిని ♦ విక్రమ మొప్ప స్థిరత్వబుద్ధితోన్. ౪౼ 355

---

* న చుక్రుశు ర్నానృత మాహ కశ్చిత్-అనిషూ.

చ. ఒనరుప యోగ్యమైన పని ♦ నొయ్యనఁ జేయుము; కార్యసిద్ధి నీ
కొనరెడుఁ గాత; మంచనెడు♦యోధవిభూత్తముపల్కు రావణుం
డనయము రాజ్యసమ్మదము ♦ నారయుచుండెడువాఁడు గావునన్
విని సుఖలాభకాంక్షలనె ♦ వేడుకఁ గోరి సుహృద్వ్రజంబుతోన్. ౙ 356

సీ. [1]ఈరీతి వచియించె; ♦ నెప్పుడు ధర్మార్థకామంబులం దెద్ది ♦ కాంక్షనీయ
మనుసంశయము మనం♦బునఁ గల్గునప్పుడు వాని సేవించుట♦వలనఁ గలుగు
నట్టి ప్రియం బప్రి♦యంబును సుఖదుఃఖములును లాభాలాభ♦ముల హితాహి
తముల నెఱుంగ న♦త్యంతసమర్థులు గావున మీరిట్టి♦కష్టవిషయ
ఆ. సంశయములఁ దీర్పఁ♦జాలుదు; రెల్లవిధములఁ జక్క నెంచి ♦ తగినరీతి
మొదలుపెట్టినట్టు ♦ ముఖ్యకార్యంబులు, విఫలమగుట లేదు ♦ వినుఁడె ప్పుడును.

క. సురపతి రవిచంద్రాదిఖచరతారలతోడ దేవ♦సంతతితోడన్
గర మరుదుగఁ గూడి జయేంద్రిరఁ గనుగతి విమ్ముఁ గూడి ♦ నేఁగనుదు సిరిన్.

క. మునుపే యీవిషయము మీకును జెప్పఁ గడంగినాఁడ ♦ [2]గుంభశ్రవుఁ డీ
ఘనబలుఁ డప్పుడు నిద్రం, గనుచుండుటఁ జెప్పలేదు ♦ గతవృత్తములన్.

చ. ఘనబలశాలి శస్త్రధర♦కాండపురోగతుఁ డీతఁ డౌను నా
యనుజుఁ డితండు నిద్రగనె ♦ నాఱ్నెల లిప్పుడె లేచినాఁడు; కా
వునఁ దెలుపంగ నత్తఱిని ♦ బూనిన శక్యము గాకపోయె; నం
చని యలకుంభకర్ణుఁ గని ♦ యాజనకాత్మజ రాముపత్నినిన్. ౧౧౪ 360

సీ. [3]ఈసీత మనవార ♦ లెల్లరుఁ జరియించు దండకాటవినుండి ♦ తరుణమునను
వేచి తెచ్చినవాఁడ ♦ వినవయ్య యమ్మందగామిని నేనెంత ♦ కరుణ వేఁడి
నను నన్నుఁ దేల్ప శ♦య్యను జేరకున్నది యంగీకరింపదే ♦ నామె విడువ
నగుఁ గదా యనెదవో?♦యీమెకుముల్లోకములయందుసాటియౌ♦వెలఁది లేదు
తే. నాదునాశయు నిదియె యీ♦నారి సూక్ష్మ
మధ్య, సుశ్రోణి, శారద♦మహితచంద్ర
బింబవక్త్రయు, హాటక♦బింబతుల్య
యునయి శుభలక్షణాళిచే ♦ నొప్పుచుండు. ౧౩౪ 361

క. తనశక్తిఁ జూపఁగా మయ, దనుజుఁడు చిత్రముగఁ జేయఁ♦దగు మాయవలెన్
గనుపట్టుచుండు నెట్టఁగఁ, దనయడుగులు వెలయ నామె ♦ తనరెడుఁ జుమ్మీ.

క. మెత్తనిసమతలపదముల, నత్తరుణి వెలుంగ నామె ♦ నరుణాంఘ్రిల నేఁ
జిత్తం బలరఁగఁ గాంచిన, నుత్తలపాటొందు ప్రేమ ♦ మొక్కవిధమునన్.

---

2 ధర్మకామార్థకృచ్ఛ్రేషు యూయా మర్హాత వేదితుమ్-అనిమూ. 2 కుంభశ్రవుఁడు=కుంభకర్ణుఁడు. 3 సా మే న శయ్యా మారోఢు మిచ్ఛ త్యలసగామినీ-అనిమూ. ఇట మహేశ్వరతీర్థుల విశేషార్థము సంక్షిప్తము.

గనుక సురేశుపొంగడిచి ♦ క్రాలెడునాకు మనుష్యభీతి లే
దనుటయె నిక్కవం బయిన ♦ నందఱు నెంచి విమర్శచేయుఁడీ!. ౨౨ 371
క. వననిధియవ్వలితీరం,బున రాఘవులు కపిసైన్య♦ముల సుగ్రీవా
దినిఖిలకపివర్యులఁ దో,డ్కొని సీతవసించుసచో♦టును దెలియుటచేఁ. ౨౩
ఆ. విడిసియున్నవారు; ♦ విడియుటచేతనే, మనకు భీతియేల? ♦ దనుజులార!
మిమ్ముఁ జెప్పుఁడన్న ♦ మేలివార్త వినుండు, సీత నొసఁగకుండ ♦ నీశఁజె నని.
[1]క. మనుజేంద్రుల నాయిర్వుర, ఘనశౌర్యము మీఱఁ జంపఁ♦గా నెబ్బంగిన్
గనఁబడునుపాయ మది మీ, మనములలో నెంచి చెప్పుఁడ ♦ మంచిది నాకున్.
చ. వననిధి దాఁటుశక్తి రఘు♦వర్యుల కిచ్చటివారలన్ జయిం
పను భుజశక్తి లేదనినఁ ♦ బార్థివమిత్రున కేనికైన నుం
డిన నటులుంశవచ్చును స♦నిన్ గడు నంచు వచింతు రేమొ యీ
వనచరసంతతిం గలిసి ♦ వార్ధిఁ దరించుచు లంకచేరఁగన్. ౨౫ 375
[2]తే. రామునకె కాదు మఱి జగ♦త్త్రయమునందు
నెవ్వనికి సాధ్యమే కాదు ♦ హితమనీషు
లార! కావున విజయంబ ♦ సారభుజుఁడ
నైన నాకుఁ జెలంగు నం♦చనిరొ నంత. ౨౬ 376
[3]క. స్మరవికృతిపరీతాత్ముం,డు రహితబుద్ధియగు నశఁ డి♦టులఁ బల్కిన నా
పరిదేవనంబు విని ని,ర్భరకోపము నొంది మిగులఁ ♦ బంతము మీఱన్. ౨౭
తే. కుంభకర్ణుండు పలికె; నీ♦కోర్కెరీతి
నీవె లోలోన నెంచి యా♦నృపతనయుల
పాయముగనున్న సీతను ♦ సరభసమున
బల్మిఁ గొనితెచ్చితివి గాదె ♦ పౌరుషమున. ౨౮ 378
సీ. అప్డు మాతోడ ని♦ట్లని చెప్పియుండిన యమున యీమునమను♦సద్రి నొందు
నట్లు నిశ్చింతగ ♦ నాత్మ యుండును గదా యపుడె యోజించిస ♦ నగు ఫలంబ
దేమని యందువా ♦ యోమహారాజేంద్ర! యీమంతనం బెల్ల ♦ నింతిఁ బట్టి
తెచ్చుటకును ముందె ♦ యిచ్చటమాతోడఁ జేసియే యుండినఁ ♦ జిక్కు లేక
తే. చక్క నెఱవేఱియుండు; ద♦శవదనా! యె
వండు మునుముందె యోజించి ♦ పరఁగ న్యాయ

---

1 అదేయా చ యథా సీతా వధ్యౌ దశరథాత్మజౌ-అనిమూ. వా స్తవార్థే అవధ్యౌ విలి ఛేదః=-అని తీర్థులు. ఈయర్థము పద్యమున "చంపఁగా నెబ్బంగిన్ గనఁబడునుపాయము? అని కాకుస్వరముగా నన్వయించుకొనవలయు. అపు డాయర్థము స్ఫురించును. అనఁగా రామలక్ష్మణులఁ జంపఁదగునుపాయము కనఁబడదే, అని రావణునిభావము. 2 నిశ్చయేన జయో మమ-అనిమూ న జయో మమ-అని మహేశ్వరతీర్థులయర్థము. అది యిట విగతజయ మనియు, అసారభుజుఁడనైన అనియు నర్థముగ్రహించినఁ దోఁచునని గ్రహింపవలయును. 3 నిశమ్య పరిదేవితమ్-అనిమూ.

మును గనుంగొని యారీతి♦గను నరపతి
కార్యములఁ జేయునో యట్టి♦ క్ష్మావిభుండు. ౨౯౫ 379

క. తనమనసు కార్యనిశ్చయ,మును బొందుటఁ జింత లేక ♦ మోదము వెలయం
గను దాప మొందకుండును;, విను మను పాయమునఁ గార్య♦విధుల నొనరుపన్.

క. విపరీతముగ నొనర్చిన, నపవిత్రుల కిడఁగఁబడెడు♦హవిసువిధముగా
నపగతఫలములె యగు మఱి, సపాపఫలదంబులగును ♦ సత్యము సుమ్మీ. ౩౧

*క. మును జేయఁదగినమంత్రం,బును గార్యాంతమున, మంత్ర♦మునకుం దరువా
తను, జేయఁదగినకృత్యం, బును ముందుగఁ జేయఁ గోరు♦పురుషుఁడు జగతిన్.

తే. న్యాయ మన్యాయ మిదియని ♦ యాత్మ నెఱుఁగు
వాఁడు గాఁడు సుమీ; బల♦వంతుఁడైన
యరిని మార్కొని గెలవరా ♦ దని యెఱింగి
యతఁడు చపలుండె యైనచో ♦ నతనిరిపులు. ౩౨౫ 383

ఆ. అవసరంబుఁ గాంచి ♦ యాతనిపైఁ బడి, క్రిందుపఱతు రట్టి ♦ క్షితిధరేంద్ర
మయి యలంఘ్యమైన ♦ యాక్రౌంచగిరి రంధ్ర,మయిన వెనుక హంస♦లరిగినట్లు.

[1]చ జనకజఁ దెచ్చినట్టిపని ♦ చాల నపాయకరంబె దానినిన్
మును మది నెన్నకే త్వరను ♦ బూని యొనర్చితి విట్టిరంధ్రముం
డిన నినుఁ దా నెఱింగియును ♦ నీదగుభాగ్యముచేతఁ జంప కా
మనుజవరుండు పోవిడిచె ♦ మాంసమునన్ విషయుక్తమున్ వలెన్. ౩౮ 385

చ. జరిగినకార్యముం గుఱిచి ♦ చాలఁగఁ జింత యొనర్ప నేమి యు
త్తరుణమునందుఁ జేయఁదగు♦దానిని నెంచు మటందువేమొ యి
క్కరణి ననర్హకార్యమును ♦ గావనకే యొనరించినావుగా
యరయఁగ నాకుఁ దక్క నొరు ♦ లర్హులె దానిని జక్కఁ జేయఁగన్. ౩౮౫

చ. అనఘ! భవద్రిపువ్రజము ♦ నారసి చంపి విచార మీవు పొం
దనియటు చేయువాఁడ; విను ♦ త్వద్రిపులం బరిమార్చి నీమనం
బునఁ గల చింతమాన్పెదను ♦ భూతభయంకరులైనవారి నీ
వని మొనఁ గెల్వఁజాలుదువె ♦ యందువొ యేమొ మహీశపుంగవా!. ౩౯౫

చ. పరులగువారు దేవపతి,♦భాను,ధనంజయ,యక్షరా,ణ్మరు,
ద్వరుణుల నెవ్వరైన నని ♦ వారలతో నొనరింతు నేను, భూ
ధరసమకాయ మొప్పఁగ ను♦దాత్తమహాపరిఘంబుఁ బూని, భీ
కరతరదంష్ట్రలం బెలుచ ♦ గర్జిలుచున్ బవరంబు సేయ నన్
సురపతికూడఁ గాంచి తన♦శూరతఁ దక్కి భయంబు నొందుఁగా. ౩౬౫ 388

---

* యః పశ్చాత్పూర్వకార్యాణి కర్మాణ్యభిచికీర్షతి, పూర్వం చాపరకార్యాణి న స వేద నయానయౌ-అనియు. 1 దిష్ట్యా త్వాం నావధీ ద్రామో విషమిశ్ర మివామిషం-అనియు.

చ. మనుజవిభుండు రాముఁ డొకమార్గణముం బరఁగించి యింక నొ
క్కనిశితబాణ మేయఁగను గాన్కొక మొయ్యనఁ దీడునంతలో
వినుము తదీయులౌ ప్లవగవీరుల వారలఁ బట్టి రక్త మొ
య్యనఁ దమిఁ ద్రాగువాఁడ నిఁకనైన మనంబున నూఱడిల్లుమా! ३౮౹ 389

సీ. [1]అరివధంబున ననాయాసంబుగా నీకు జయముఁ గూర్పఁగ నేనుజాలువాఁడ
నే, రాము మార్కొని యెలమి లక్ష్మణునిని వనచరవర్యులఁ బట్టి తినఁగ
వాంఛింతు, నట్టు లీవరుసఁ గార్యంబును జేయఁజాలుదు నిఁకఁ జింత యేల?
నాచేత నెట్టు లానరపతి చచ్చును నీకజయంబు నశ్లే కలుగును

ఆ. నవల సీత యతని కవశయా నీవింక, మంచిసురను ద్రాగి మించువేడ్కఁ
గేళి సల్పు మెలమిఁ గృత్యంబు లెన్నని, చేసికొనుము చాలశీఘ్రముగను.

పండ్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౩ - వ సర్గము.

రావణుఁడు మహాపార్శ్వునితోఁ దనకుఁ గలిగిన శాపమును జెప్పుట.

క. అనినం గ్రుద్ధుండగు నా,దనుజేంద్రుని శాంతచిత్తుఁ దాఁ జేయంగా
ఘనబలుఁడు మహాపార్శ్వం, డనూనముగ లోఁ దలంచి యను నంజలితోన్.

ఉ. తేనియఁ ద్రాగఁ గోరి యటిదృప్తమృగాహింసమాకులోగ్రమా
కాననసీమ కేగి యటఁ గష్టముమీఁద లభించుఁ దేనెఁ దా
నానకయుండు నెవ్వఁ డతఁడొఁ గడు మూర్ఖుఁడు సీత నట్లె నీ
వూనిన ప్రీతిఁ బట్టి సుఖ మొందక యుండుట నర్హమౌఁ జుమీ!. ౨ 392

ఆ. అరులు గలిగియుండ నవ్వారి గెలువక, యాయుకృత్య మెట్టు లగును జేయ
ననుదువే యొరిపుల నణఁచువాఁడవు నీకు,నీశ్వరుసకునీశుఁ డెవఁడు గలఁడు?.

చ. [2]కనుకనె నీవు వైరితలఁ గాలిడి సీతను గూడి ప్రీతినిం
గనఁదగు, 'సీత నాపయిని గాంక్షను బూన దటంచుఁ బల్కుదో'

---

1 వధేన వై దాశరథే స్సుఖావహం జయం త వాహర్తు మహం యతిష్యే, హత్వా చ రామం సహ లక్ష్మణేన ఖాదామి సర్వాన్ హరియూథముఖ్యాన్ -అనిమూ. దీనికి మహేశ్వరతీర్థులు వ్రాసినవిశేషార్థ మీపద్యమునఁ దోఁచునని యెఱుంగునది. ఎట్లన. చాలువాఁడనే=చేయఁగలనా? (చేయలేను) ఎట్టు లానరపతి చచ్చును? (చావఁడనుట) నీకున్ అజయము=అపజయము. ఇంక నీవు సకలసుఖంబు లనుభవింపుము. త్వరలోఁ జావఁగలవు అనిభావము. 2 బలా త్కుక్కుటవృత్తేన వర్తస్వ సుమహాబల, ఆక్రమ్యాక్రమ్య సీతాం వై తథాభుంక్ష్వ రమస్వ చ-అనిమూ. మునిహృదయం తు కుక్కుటవృత్తే నాన్యత్ర వర్తస్వ. సీతాం బలాత్ భుంక్ష్వ రతుస్వ - అని గోవిందరాజులు. ఇచట గోవిందరాజులు కూడ సీతను గాపాడుమా యని రావణునకు హితము మహాపార్శ్వుఁడు చెప్పిన ట్లర్థము వ్రాసిరని గ్రహింపవలయు.

ఘనబలశాలి వీవు జన♦కప్రియపుత్రిక యొల్లకున్న నా
మెను గడుఁ గుక్కటం బెటుల ♦ మించిన వేడుకఁ బొంటి నాక్రమిం
చునొ యటు పెక్కువారములు ♦ శూరతఁ బైకొని కాంక్ష నొందుమీ!. ౪

క. మనసునఁ జింతలఁ బాయుము, వనితం గొనఁ బిదప భయము ♦ వాటిల్లిన నె
ట్లనియెద వేమో కామం,బును బొందినపిదప నుభయ♦ము పరఁగు నెడలన్. ౪౫

ఆ. బాధ యేమి?, మీఁద ♦ వచ్చిన రానిమ్ము, నీకు సరకుగాదు ♦ నిలుపవచ్చుఁ
గాదె దానిఁ! గుంభ♦కర్ణుండు బలశాలి, యైన యింద్రజి త్త♦హార్యగతిని. ౫౫

క. మముఁ గూడి వజ్రధరుఁడై, యమరేశ్వరుఁ డరుగుదేర ♦ నని యోర్తురు యు
ద్ధము సేయు లేకయే సా,మము దానము భేదము నను♦మార్గములఁ దగన్. ౬౫

క. పురుషులు జడతను నేర్పఱ,చిరి తమ్ముఁడు నీకు మున్ను ♦ చెప్పినవీనిన్
బరిపాటింపక దండమె, పరమోపాయం బటంచుఁ ♦ బరికించి తగన్. ౭ 398

క. పనులను సాధింపుము దీ,నినె మదిలోఁ దృప్తిగాఁగ ♦ నిల్పు; నికుంభుం
డనినట్టు లచటి కేగుట, యనర్హ మగు రావణా! మ♦హాబలసారా!. ౭౫ 399

చ. అరిజను లీమహాపురము ♦ నంతికసీమకుఁ జేరరాఁగ ని
ర్భరతరపౌరుషంబుఁ గొని ♦ వారల నెల్లర నస్త్రశస్త్రవి
స్ఫురదురువీర్యయోగమునఁ ♦ బొం గడఁగంగను జేసి నీవశం
బరుదుగ నొందఁ జేయఁ గల ♦ మాసురరాజ! యసంశయంబుగన్. ౮ 400

క. అని యిట్లు మహాపార్శ్వం, డన రాక్షసరాజు వాని♦యభిహితవాక్యం
బును విని [1]పొగడుచు వానిం, గని యిట్లని పల్కె మది వి♦కాసము పొదలన్.

తే. ఓమహాపార్శ్వ! నీమాట ♦ కుల్ల ముల రెఁ
గలద దొక్కరహస్యంబు ♦ తెలియు మీవు
[2]చాలకాలంబ యయ్యె నా♦చంద మరయ
నావురావృత్తమును దెల్పు ♦ నాత్మ నెంతు. ౧౦ 402

సీ. పూర్వ మంబరమునఁ ♦ బుంజికస్థలయను నచ్చర యోర్తు భ♦యంబు గదురఁ
గనఁబడకుండ నొ♦య్యన దాఁగి హుతవహజ్వాలవలెం దగి ♦ బ్రహ్మసదన
మున కేగుచుండంగఁ ♦ గనినాఁడ నేనంత నాయంగనను [3]బల్మి ♦ నచట నిలిపి
వివసనఁ గావించి ♦ యవలీల భోగించితిని నంత నద్ది వా♦డినసరోజ

ఆ. కమ్రనాళ మట్లు ♦ కలఁగి పద్మాసను
పరిసరమున కేగె; ♦ బ్రహ్మ కావి
షయము దెలిసె ననుచు ♦ స్వాంతమునం దెంతు
నతఁడు మహితచిత్తుఁ ♦ డౌటవలన. ౧౨౫ 403

---

1 తస్య సంపూజయన్ వాక్యమ్-అనిమూ. 2 చిరవృత్తం తదాఖ్యాస్యే-అనిమూ. 3 కృతా వివసనా తతః-అనిమూ.

*చ. వనరుహసూతి కోపమునఁ ♦ బల్కెను నన్నును గూర్చి యిట్టు లో
దనుజవరా! యిదే మొదలు ♦ దానుగ నొప్పని యన్యకాంత బ
ల్మిని గొను దేని నీశిరము ♦ మించిననాదువచస్సుచేత నో
య్యన శతధా విభిన్నమయి ♦ యప్పుడె కూలెడు శంక లేదయే. ౧౪ 404

క. అని యిటు బలవంతంబుగ, ననుఁ గూరిచి శాప మొసఁగి♦నన్ భీతిలి రా
మునిభార్య సీత బల్మి శ,యనమును జేర్పంగఁ బూన ♦ నైతిని సుమతీ!. ౧౫

క. వనరాశి కున్న వేగం,బును మారుతగతియు నాకుఁ ♦ బోదలెడు నీవా
ర్తను రాముఁ డెఱుఁగఁ డౌటను,ఘనబలములఁ గూడి రాఁగఁ♦గాంక్షించెఁజుమీ!.

క. గిరిగుహ నిద్రించెడు భీ,కరసింహము నిద్ర లేపు♦కరణిని నిద్రా
దరమునఁ బరుండుమృత్యువు, ద్వరపడి లేపునటు నన్ను ♦ దర్పసముగ్రున్.

తే. ఊరక కూరక లేఁచుచు ♦ నున్నవాఁడె;
తెలివిమాలినవాఁడౌట ♦ దివ్యపౌరు
షంబు నాదని యెఱుఁగంగఁ ♦ జాలకున్న
వాఁడు కావున రానున్న♦వాఁ డిచటికి ౧౭ 408

క. అని మున్ను రెండునాల్కలఁ, గనుపట్టెడు క్రూరభుజగ♦కల్పనిశితబా
ణనికరము నస్మదీయం,బని యైన నెఱుంగఁ డాతఁ ♦ డతిమందుండౌ. ౧౮ 409

సీ. ఇంక వేగంబుగ ♦ నేనుంగు నుల్కలచేతను భీతిల్లఁ ♦ జేయునట్లు
శతసంఖ్యలుగ నాని♦శాతకార్ముకవిముక్తాంబకమ్ముల వజ్ర♦మట్టివాని
నిగిడించి భయపెట్టి ♦ నిలువక పరుగెత్తునట్లు చేసెద రాము ♦ నతనిబలము
నుద్యదర్కుఁడు తార♦కోరుకాంతులఁ జెండుగతి గొప్పసేనతోఁ♦గదలి నేను
తే. నణఁచివైచెద; ననిని స♦హస్రనయనుఁ
డగుశతక్రతువున కైన ♦ నవ్వరుణున
కైన నను గెల్వఁ దరముగా ♦ దయ్యె బాహు
బలమునన్ విత్తనాథుని ♦ గెలిచి నేను. ౨౦ 410
తే. అతఁడు పాలించునీలంక ♦ నధికశక్తిఁ
గైకొనినవాఁడ నిట్టి య♦ఖండబాహు

---

* శతధా మూర్ధా భవిష్యతి న సంశయః-అనియూ. అనేన రావణవిషయే రంభానిబంధననళకూబరశాపే విద్యమానేపి తస్య ప్రాకృతదేవత్వాచ్చ తచ్ఛాపమనాదృత్య పుంజికస్థలాయామపి ప్రవృత్తం రావణం పశ్చాత్పితామహ శ్శప్తవాన్ అతఏవ రావణో హ్యనుల్లంఘనీయం పితామహవాక్యమేవోక్తవా నిత్యవగమ్యతే-అని గోవిందరాజులు ఇది తెనిఁగింపఁబడలేదని శంకింప నవసరము. ఇది యుపగాథను దెలుపునూహ. కానఁ దెనిఁగింపలేదు.

బలసముగ్రుఁడనొ నాకు ♦ నిల నరులన
నెంతమాత్రము [1]రాముఁ డే♦మెఱుఁగు నన్న. ౨౧ 411

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

విభీషణుఁడు మరల రావణునకు హిత ముపదేశించుట.

చ. అనిన విభీషణుండు దను♦జాధిపుఁ డాడినవాక్యజాలముల్
ఘనతరకుంభకర్ణకృత♦గర్జనముల్ విని మేలుఁ గూర్పనై
యనుపమ మర్థయుక్తమును ♦ నైన సుభాషను రాక్షసేంద్రునిన్
గని యిటు పల్కె సీత యనఁ ♦ గాలభుజంగము మాను రావణా!. ౧ 412

తే. వక్షమే భోగ మగు నతి♦భయదచింత
యే విషం బగు సుస్మిత♦మే సుతీక్ష్ణ
దంష్ట్రలగుఁ జింతఁ దలవాల్పఁ ♦ దగుకరాంగు
ళు లయిదును నైదుశిరములై ♦ వెలయు మఱియు. ౧౫ 413

క. తను వతిదీర్ఘం బిట్టిది, జనకసుతాసర్ప మిట్టి♦సర్పము నీవే
మని గోరితివో నేనెఱుఁగను; నీ కొక్కనికె కీడు ♦ గాదిది వినుమా!. ౨ 414

చ. ధరణిధరేంద్రకూటసమ♦తం గను దేహము లొప్పఁగా నఖో
త్కరములు దంష్ట్రలాయుధని♦కాయముగాఁ దగుకోఁతు లెల్ల ని
ప్పురమును గూల్ప రాకమును ♦ భూసుత రామున కప్పగింపు; దా
శరథియు వజ్రతుల్యములు ♦ స్పర్శనసన్నిభవేగముల్ మహా
త్తరములునైన బాణముల ♦ దారుణభంగిని వైచి దైత్యులన్. 3 415

క. దురమున మాల్కొని వారల, శిరములఁ జెండుటకు మును పె ♦ సీతను నాభూ
వరునకు నర్పింపుము; కా,వరమున నీపల్కు లేల ♦ పల్కు దుడుగుమా!. ౪

చ. అనుచుఁ బ్రహస్తుఁ గన్గొని భ♦టాధిప! ప్రాణము తీయఁజాలి వ
జ్రనిశితవేగముల్ పొదల ♦ వ్రాలెడు రామునితీక్ష్ణబాణముల్
చెనటి! భవచ్ఛరీరమును ♦ జీల్చుచుఁ జైకొని పోవకున్న విం
కను గనుకన్ వికత్థనము♦గా వచియించెదు దుర్నయంబునన్. ౫ 417

తే. కుంభకర్ణేంద్రజిత్తులు ♦ జంభభేది
వైరియగు రావణుఁడు మహా♦పార్శ్వుఁ డామ
హోదరుం డతికాయుఁడు ♦ నుగ్రదర్పు
లైన కుంభనికుంభులు ♦ పూని యనిని. ౬ 418

---

[1] రాముఁ డేమెఱుఁగు నన్న-అనునది యధికముగాఁ జేర్చుట యర్థపోషణ మొనరించు
ననియే యని తెలియునది.

క. శ్రీరాము నెదుట నిల్వరు;, సౌరసమిత్రుండు దేవ♦సత్తములు నినుఁ
గారవమున రక్షింపం, దా రరుదెంచినను దేవ♦తల్లజుతోడఁ పై. ౧౪ 419

ఆ నీవు కూరుచున్న ♦ నెమ్మి మృత్యువు నంక, భాగమందు నున్న♦భోగిలోక
మంబరంబు సంశ్ర♦యముగాఁగ నొప్పినఁ, జంపితీఱు రామ♦చంద్రుఁడు నిను.

సీ. అనినఁ బ్రహస్తుఁ డి♦ట్లనియె విభీషణ! సురదానవాళిచే ♦ నరయ నితరు
లైనవారలచేత; ♦ యక్షగంధర్వమహోరగేంద్రులచేత ♦ నుగ్రగరుడ
తతిచేత నించుక♦యతిదారుణరణంబునందు భీతియె మాకుఁ ♦ బొందరాదు
మనుజుఁడౌ రామచం♦ద్రునివంకనుండి యుద్ధమున భీతియ దెట్లు♦తగఁగలుగునొ

ఆ. యనియె; రాజహితము ♦ నారయుమహితాత్ముఁ
డౌ విభీషణుఁడు ధ♦రాధినాథు
ధర్మకామములను ♦ దగునర్థమును వీనిఁ
జక్క నెంచువాఁడు ♦ సాధుమతియు. ౧౫ 421

క. కనుకఁ బ్రహస్తుం డహితం,బును విభునకుఁ గల్గఁజేయుఁ ♦ బూని పలికినన్
విని మాఱు పలికె నిట్లని;, వినవయ్య! ప్రహస్త! దైత్య♦విభుఁడును నీవున్.

తే. కుంభకర్ణమహోదరుల్ ♦ కువలయేశు
విషయమై చెప్పినట్టి యీ♦విపులభాష
ణములు నిష్ఫలములు నశ♦క్యము లధర్మ
మతికి స్వర్లోకగమనంబు♦మాడ్కి. నిజము ౧౧ 423

చ. అనుపమకార్యదక్షుఁడగు♦నారఘురాము వధింప నాకు నీ
కు నిఖిలదైత్యవల్లభుల♦కున్ వనరాశిని దెప్పసాయముం
గననియతండు దాఁటుటకుఁ ♦ గానివిధంబున శక్య మెట్లగున్;
మనుజులు వారు వధ్యు లను♦మాటను మానుము చాలు నింతటన్. ౧౨

సీ. ధర్మప్రధానకృ♦త్యంబు లొనర్చుచుఁ దా మహారథుఁడయి ♦ ధరణినాథుఁ
డగుచు నిక్ష్వాకుస♦దన్వయజనితుఁడై విఖ్యాతకర్ముఁడై ♦ వెలసికార్య
దక్షుఁడై తగునట్టి ♦ దర్పసముగ్రుని సంగరకృత్యముల్ ♦ చక్క నెఱుఁగ
నమరులైనను జాల ♦ రన నీఁక నీవెంత; వాడులై నతనుప♦ర్వములు నగుచుఁ

తే. గంకపత్రాంకములునయి ♦ కడుదురాస
దములునయి పొల్చి రాముండు ♦ తగ విడువఁగ
జటులగతి వచ్చునతితీక్ష్ణ♦శరము లెల్ల
గాఁడి నీతనువును జంపఁ♦గలవు సుమ్ము. ౧౪ 425

క. కనుక నె నీవే యీగతి, వినుతిని జేసికొనె దిప్డు ♦ విక్రమయుతుఁడౌ
దనుజేంద్రుఁ డింద్రజిత్తును, ఘనబలుఁడు త్రిశీర్షుఁడైనఁ ♦ గాని రణమునన్.

ఆ. కుంభకర్ణుఁ డతని♦కొడుకొ నికుంభుఁడు, నీవు గాని రాము ♦ నిర్జరేంద్ర
సముని దాఁకి నిల్వఁ♦జాలరు; దేవాంత,కుండు మఱి నరాంత♦కుండు ఘనుఁడు.

క. [1]అతిరథుఁడు బుద్ధిఘనుఁ డా,యతికాయుఁడు, పర్వతాభుఁ♦డయి దితితనయ
ప్రతతిని మేటియునయి తగు, హితకృత్యుఁ డకంపనుండు ♦ నిఁక నెవ్వరైనన్.

క. అని నిల్వఁజాల రారా,మునిముందట; నితఁడు దైత్య♦ముఖ్యుఁడు కార్యం
బును బరికింపక చేయును, మనమున వ్యసనములు తోఁప ♦ మందత నొందెన్.

చ. అని తలపోసి మేలుగను♦నట్టిపథంబును జూపి చెప్ప కీ
తనికిని శత్రుభూతలయి ♦ తన్మతి తీక్ష్ణము గాన దానినే
మనమున నెంచి మిత్రతను ♦ మాటలఁ జూపుచు నాతఁ డేగుత్రో
వనె యిటు మీర లేగెదరు ♦ వారక దైత్యవినాశనార్థమై. ౧౨ 430

చ. దనుజవరేణ్యు రావణు ను♦దాత్తతరంబగు దేహమొప్ప భీ
తిని గలిగింపఁ జాలుచు న♦తిస్థిరసత్వము వేయి శీర్షముల్
తనరఁగ నున్న రామవిభు♦తల్లజవైరమహాహి యావరిం
చినయది దానిఁ దోలి యతి♦శీఘ్రము మీరు విముక్తుఁ జేయుఁడీ!. ౧౩ 431

ఆ. ఏమి చేయవచ్చు ♦ నిపుడు కాలము మించి
పోయె ననెద రేమొ ♦ పుడమివిభుఁడు
చేయరానిపనులఁ ♦ జేయంగఁ బూనిన
నతని వలన మేలు ♦ నందు సఖులు. ౧౪ 432

చ. మనములఁ బ్రేమఁ బూని యొక♦మాటకు వచ్చి బలాత్కరించియై
నను దలవెండ్రుకల్ దిగిచి ♦ నాథుఁ డటంచుఁ దలంపఁ బూన కా
తనిరిపు లెల్ల వెండ్రుకలఁ ♦ దాఁకి జవంబున నీడ్వకుండఁగా
మును పెబిరాన లాగి పెను♦భూతము లూనినవానిఁ బోలెఁ గా
వను దగు మంచిత్రోవకును ♦ వారక తేఁదగు న్యాయ మిద్దియా. ౧౫ 433

[2]సీ. దనుజేంద్రుఁ డితఁ డి♦త్తఱి నశియింపఁగఁ గాలమృత్యువుఁబోలి ♦ క్రాలులక్ష్మ
ణుఁడను మృత్యుక♦రుండగు కడలిచేఁ బ్రచ్ఛాద్యమానుఁడై ♦ రాముఁ డనెడు
బడబాగ్నిముఖమునఁ ♦ బడసిద్ధముగ నున్నవాఁడు కావున మీరు♦వైళమొకటి
గాఁ గూడి కాపాడఁ♦గాఁ దగు; నీరాజు సీతను రాముని ♦ జేరఁ బనుప
కుండిన నుండ నీ♦యుఁడు, నాదుపలు కిది యీపురికిని మఱి ♦ యీనృపునకు

1 తథాఽతికాయో ఽతిరథో మహాత్మా-అనిమూ. 2 సంహారిణా రాఘవసాగరేణ ప్రచ్ఛాద్యమాన స్తరసా భవద్భిః ముక్త స్త్వయం తారయితుం సమేత్య కాకుత్థ్సపాతాళముఖే పతన్ సః-అనిమూలము. రాఘవసాగరేణ లక్ష్మణసముద్రేణ, కాకుత్థ్సపాతాళముఖే రామబడబాగ్నిముఖే-అనివ్యాఖ్య.

ఆ. నితనిమిత్రులకును ♦ నెల్లరాక్షసులకు
హితము గాన నాదు♦మతము వినుఁడు
మనమె సీతఁ గొనుచు ♦ మహీపుని కడ కేగి
యప్పగింత మంత ♦ నతఁడు కాచు. ౨౧ 434

క. అరిఁ జంపవలయునని మే, మరసియె వసియింతు మనిన ♦ న్యాయము వినుఁడీ
త్వరపడక మంత్రియగు నా, పురుషుఁడు రిపుబలము స్వీయ♦భూపుని బలముణ్.

తే. చక్కఁ బరిశీలన మొనర్చి ♦ శత్రుసిరిని
సామ్యవృద్ధిక్షయంబుల ♦ స్వనృపుసిరిని
నట్లె నూత్న్యంపుదృష్టిని ♦ నాత్మనెంచి
యుక్తము హితంబునగుకార్య ♦ మొనరుపఁ దగు. ౨౨ 436

పదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౫ - వ సర్గము.

ఇంద్రజిత్తు తనమతమును దూషింప విభీషణుం డాతనికి బుద్ధి సెప్పుట.

క. అన నచటి దనుజయోధుల,కును ముఖ్యుఁడు బలయుతుండు ♦ క్రూరుఁడునగు నా
దనుజేంద్ర సుతుఁడు శక్రుని, నని నోంచిన యింద్రజిత్తు ♦ హర్షము పొంగన్.

క. సురదేశికువలె బుద్ధి,స్ఫురణంబునఁ దగినదనుజ♦శూరుఁడు న్యాయ్యమై
కరతుండు విభీషణుఁ డ,త్తఱుణమున వచించినట్టి ♦ తథ్యోక్తులనుణ్. ౧ 438

క. విని యతనితోడఁ దా ని, ట్లనియెను; బినతండ్రి! తుదిని ♦ నాడినవాక్యం
బును నెవ్వ రాదరింపరు, గనుక నిరర్థకము భీతిఁ ♦ గని పల్కినదా. ౧౹ 439

తే. కటకటా! యేమి పలుకి ది♦క్కరణి నీవు
లస్త్యకులమునం బుట్ట కి♦లణ్ మఱియొక
కులమునం బుట్టినాతఁడు ♦ కూడ నిట్టి
[1]పలుకు వచియింపఁడే యిట్టి♦పనికిఁ జొరఁడె. ౨ 440

క. అని తనతండ్రిం గని యి, ట్లనియెను నీకులమునందు ♦ నరయ నొకఁడె నా
పినతండ్రి యీవిభీషణుఁ, డనుపమవీర్యంబు బలము ♦ నతిధైర్యంబుణ్ ౨౻

[2] తే. శౌర్యము పరాక్రమంబుఁ దే♦జంబుఁ దూలి
యున్నవాఁ డంచు, మరల నా♦పిన్నతండ్రి
కనియె; రాక్షస! భీతాత్మ! ♦ యానృపసుతు
లబలు లవ్వార లెంత ల♦క్ష్యంబె మాకు ౩౻ 442

క. దనుజుం డెవఁడైనను నిటఁ, గనఁబడువారల నొకండు ♦ కడువడి వారిణ్

---

1 పోఽపీదృశం నైవ వదేన్న కుర్యాత్-అనిమూలము. 2 సత్త్వేన వీర్యేణ పరాక్రమేణ శౌర్యేణ ధైర్యేణ చ తేజసా చ-అనిమూలము.

గొనఁజాలు బలిగ, నుము భీతిని గాంచఁగఁ జేయనేల! ♦ తెలియనినుడులన్.

చ. వినుము జగత్త్రయాధిపతి♦పీకుని నిర్జరరాజు శత్రు నే
నని మొన భూమిపైఁ బడెడు♦నట్లుగఁ ద్రోసితి దేవవర్యులన్
గని నను భీతినొంది గుమి♦గాఁ బరువెత్తిరి దిక్కు లెన్నిగాం
చును మఱి నాల్గుదంతముల ♦ శోభిలునభ్రము వేను ద్రోయఁగన్. ౫ 441

క. వికృతస్వరమునఁ దానే,లకు నొరఁగెను దద్దశనము♦లన్ రెంటిని నే
న కడఁకఁ బెఱికితి దానన్, జకితమనంబులను దేవ ♦ సత్తము లార్తిన్. ౬ 445

క. నలుదెసలకుఁ బరుగెత్తిరి;, బలమారఁగ సురలదర్ప ♦ బలములఁ గూడన్
వెలితి గనంజేసితి దైత్యులు నన్నుం దాఁకి పగల ♦ నొంది రనిమొనన్. ౭౫

చ. అనుపమవీర్యముం గలిగి♦నట్టి భటాగ్రణి నేను గేవలం
బును నరులైన ప్రాకృతుల ♦ భూపకుమారుల నెట్లు గెల్వలే
నని వచియించె దీ వనియె; ♦ నంత విభీషణుఁ [1]డాయుధాళిఁ దా
ల్చినభటులందుఁ దానె కడు♦ శ్రేష్ఠుఁడుగాఁ దగువాఁడు కావునన్. ౭౫ 447

కవిరాజవిరాజితము:—

సురపతితుల్యుఁడు ♦ శూరవతంసుఁడు ♦ శుభ్రసుతేజుఁడు దుర్జయుఁడున్
బరబలకాలుఁడ♦భంగభుజాబల♦భాసురుఁడై తగురావణి యీ
కరణి వచింపఁ ద♦గన్ విని యర్థము ♦ గాఢముగాఁ గలవాక్యము లీ
వసువచించెను; ♦ బాలుఁడ వౌటను ♦ బాగుగ మంత్ర మెఱుంగవు నూ!౮

క. ఇదిసాధువగు నసాధువె, యిది యగునని నీవు నిశ్చ♦యింపఁగఁ దగుశ
క్తిఁ దగినవాఁడవు గా వీ,యదనునకు [2]నపక్వబుద్ధి♦ వైతివి తనయా!౮౫ 449

క. కనుకనె యాత్మవినాశన,మును గూర్చుచు నర్థహీన♦ములు నగు పలుకుల్.
వినిపించితి వారయకయె, దనుజేశున కితని కల్ల ♦ ధరణిపువలనన్. ౯ 450

[3]చ. తనయ! సఖాదియుక్తముగఁ ♦ దప్పక నాశన మింకఁ గల్గునం
చని యిపు డేను బల్కు విని ♦ యజ్ఞత దానికి సమ్మతించెదే
కనుకనె పుత్రనామమునఁ ♦ గన్పడుమిత్త్రుఁడవయ్యు వాస్తవం
బునకును వైరివే; జనకు♦పోకడ కొప్పినదుష్టబుద్ధివం
చని నిను శిక్షచేయుటకు ♦ నర్హ మదెట్లగు బుద్ధి నెంచినన్. ౧౦౫ 451

సీ. బాలుని దృఢబల♦వంతుని సాహసికుని గాఁగ నెమ్మన♦మునఁ దెలిసియు
నీసభ కాలోచ♦నేచ్ఛ నే తెంచినవారిచెంతకు నిన్ను ♦ వచ్చునట్లు
చేసినవానికే ♦ చేయంగ దగు శిక్ష; యింద్రజిత్తూ! విను ♦ మీవు మూఢుఁ
డవు బ్రగల్భంబులు ♦ వివరించువాఁడవు వినయశూన్యుండవు ♦ విపులబుద్ధి

1 విభీషణ శ్శస్త్రభృతాం వరిష్ఠః-అనిమూ. 2 అద్యా ప్యవిపక్వబుద్ధిః - అనిమూ. 3 యస్యే దృశం రాఘవతో వినాశం నిశమ్య మోహా దనుమన్య సే త్వమ్-అనిమూ.

ఆ. విరహితుఁడవు ప్రకృతి ♦ యరయఁ గ్రూరంబుగ
నుండు నీకు, దుర్జ♦నుండ వీవు,
కార్య మేదియైనఁ ♦ గడు నెంచి చేయవు
మిగుల దుర్మతి వనఁ ♦ దగుదు వెపుడు. ౧౨ 452

క. బాలుండ వౌటఁ దెలియక, ప్రేలుచు నున్నావు మిగులఁ ♦ బెద్దని యగుచున్
జ్వాలలను బ్రహ్మదండము, వోలె వెలుంగుచును గాలుఁ ♦ బోలి బెడగులై.

సీ. యమదండతుల్యంబు♦లై యున్న బాణమ్ములను రాఘవుండు నై ♦వ నెవఁ డనిని
నిలిచి సహింపఁగా ♦ నేర్చు?; నంచని పల్కి యన్నను గన్గొని ♦ యసురనాథ!
ధనరత్నభూషణ♦తతుల వస్త్రంబులు బహువిధమణులను ♦ బరమభక్తిఁ
గొని సీతతోఁగూడఁ♦జని రాముని కొసంతయపరాధమును సైప♦నగునటంచుఁ

తే. బ్రార్థనము చేసి దుఃఖంబు ♦ వదలి యిచట
సుఖముగా నుండ మిందలి ♦ శూరులెల్లఁ
బలుకుమాటల వినకుము ♦ నిలువ విప్వ
యనిని రామునిముందు నా ♦ మనవి వినుము. ౧౪ 454

పదునైదవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

{ రావణుఁడు విభీషణు నవమానించుట.
విభీషణుఁడు మంత్రులతో నరుగుచు రావణునకు మరల హితము చెప్పుట. }

చ. [1]అనుచు విభీషణుండు హిత♦మై మది కెంతయు నెక్కునట్లు చ
క్కనిగతిఁ బల్కువాక్యమును ♦ గాదన కాస్పృతి సంగ్రహించి యా
పని నొనరింపఁగాఁ దగియుఁ ♦ బాపపుఁగల్మిని గాలచోదితుం
డు నగుట రావణుండును గ♦డుం బరుషోక్తుల వాని కిట్లనున్. ౧ 455

క. వెలుపటిశత్రువుతోడ మిగులఁ గోపమునొందియున్న ♦ క్రూరభుజగితో
గలఁగక సహవాసం బిమ్ములఁ జేయఁగ వచ్చుఁ గుతలమున నెవఁడైనన్. ౧౫

ఉ. అంతియె కాని మిత్రువలె ♦ నారయఁ దోఁచుచు శత్రుపక్ష ము
త్యంతము పూనియున్నకుటి♦లాత్మునితో సహజన్ముతోడ నా
కెంతయుఁ గూడి యుండఁ జన ♦ దియ్యది సత్యము; రాక్షసాధమా!
నంతత మే నెఱుంగుదును ♦ జ్ఞాతులశీలము నెల్లవారలోన్. ౩౫ 457

సీ. వీరలు జ్ఞాతులా ♦ వారలకుం గల్గువ్యసనసంబాలం దమి ♦ నందుచుండ్రు,
తనుకులశ్రేష్ఠుని ♦ ధర్మశీలుని గార్యసాధకు విద్వాంసు ♦ శౌర్యయుతుని

---

1 సునివిష్టం హితం వాక్య ముక్తవంతం విభీషణమ్, అబ్రవీ త్పరుషం వాక్యం రావణః కాల చోదితః - అనియూ. దీనికి విశేషార్థము తనిశ్లోకియందు వ్రాయఁబడినది. కాని యది యాకాశపంచాంగమువంటిది. కానఁ దెనుఁగునఁ జేర్పఁబడలేదు. అది కేవలము మతప్రధానమైనదనియు గ్రహించి మన్నింపవలయు.

జ్ఞాతులు గొప్పగా ♦ నేతఱి నెన్నరు పరిభవింతురు, జ్ఞాతు ♦ లురుతరముగ
వ్యసనంబు నొందిన ♦ వారు సంతోషంబు నందుచుఁ దమవార ♦ లధికవృద్ధి
నందిననోర్వక ♦ యుందురు మఱియును దమభావములను బా ♦ హ్యమునఁ దెలియ
తే. కుండఁగాఁ జేసి యన్యోన్య ♦ మొక్కరీతి
మైత్రిఁ జూపుచుఁ గ్రూరులై ♦ మంచియదను
గలిగినప్పుడు తా రెల్లఁ ♦ గడఁగి కీఁడు
చేయుచుందురు భయదు లే ♦ యే యెడలను. ౫౮ 458
క. మును పద్మవనంబున ద్విర, దనికరములు తమ్ముఁ బట్టఁ ♦ దగుపాశముల౯
గొనివచ్చిన తమజ్ఞాతుల, కును రక్షకులైన నరులఁ ♦ గొంచఱఁ గనుచు౯. 459
తే. కొన్నిశ్లోకమ్ములం జెప్పె ♦ నన్నమాట
వినినవాఁడను వానిని ♦ వినుము; నాకు
నగ్నివలనను నితరాయు ♦ ధాళివలనఁ
బాశనికరంబువలనను ♦ భయము లేదు. ౬౦ 460
చ కరుణయె లేక స్వీయులగు ♦ కార్యమునే గనుఁగొంచు నెప్పుడో
తరుణము చూచి వే మనల ♦ దారుణరీతిని బట్ట నెంచుని
ప్పురుషులయొద్దనున్న కరి ♦ పుంగవు లీసునజ్ఞాతులే భయం
కరములు; చూడ నివ్వియె ని ♦ కాను ముపాయముఁ జెప్పు వారికి౯. ౬౧ 461
క. దానిఁ గొని మనలఁ బట్టఁగ, నానరులు ప్రయత్నపడుదు ♦ రారయ శంక౯
గానము సకలభయంబుల, మానంగాఁ జేయు జ్ఞాతి ♦ మండలభయముల్. ౬౨
తే. [1]వీని భరియించుటే కష్ట ♦ మౌ ననయముఁ
దీక్ష మియ్యది మనకును ♦ దెలిసి యున్న;
దరయ గోవులయందును ♦ సిరియు విప్రు
లందు నింద్రియనిగ్రహ ♦ మలరుచుండు. ౬౩ 463
చ. వనితలయందుఁ జాపలము ♦ వర్ధిలుచుండును జ్ఞాతులందుఁ ద
ప్పని భయ మున్నదంచు నిటు ♦ పద్యములం బఠియించె నంట; నో
యనుజ! తలంప సౌమ్యుఁడవె ♦ యాదువుగా మఱి జ్ఞాతి వాదు కా
వున నిటు లోకసత్కృతులఁ ♦ బొందుచు సంపద విజ్ఞివీగి జ్ఞా
తినికరమందు మిన్నయి ♦ తేజమునం దగు నన్ను నీశ్వరు౯. ౬౪ 464
క. కని యోర్వఁజాల వీగతి, ననుపమభోగములఁ బొంది ♦ యలరుట నీకు౯
మనమున నిష్టము గాదో, దనుజేశ్వర! యిట్టు లనుటఁ ♦ దగునా యనెదో?.
చ. సరసిజపత్రమందుఁ దగు ♦ [2]శంబరబిందువు లొక్కరీతి నె
క్కరణిని జేరకుండు నటు ♦ కాపురుషుల్ చిరకాలసంగతిం

1 విద్యతే గోషు సంపన్నం విద్యతే బ్రాహ్మణే దమః-అనియూ. 2 శంబరబిందువులు=నీటి బొట్టులు.

బరఁగిన మైత్రి నిల్వ; రిటు♦వంటి మహాత్ముని నిన్నుఁ గొల్చి నే
[1]చిరసములుండ నాకెటుల ♦ స్నేహము నిల్వనటంచుఁ బల్కెడో. ౧౧ 466

తే. సుమగతంబగు మకరంద ♦ మమరఁ ద్రావి
భ్రమర మాపువ్వుననను ని♦ల్వకయె పోవు
నట్లు నీవును సుఖముల ♦ ననుభవించి
నాదు క్షేమంబుఁ గోర కు♦న్నావు నిజము. ౧౨ 467

చ. జను లతిదుష్టులైనఁ డము ♦ సంతత మోమెడువారలందు స
న్మనను చెలంగ; దట్లయిన ♦ మైత్రిని జేసియు దాని మాను టె
ట్లనియెదవేమొ హస్తి జల♦మందును స్నానము ముందుఁ జేసి యం
త నిజకరంబుచే రజము ♦ దానయి మేనునఁ జల్లుకొంచొగిన్. ౧౨౻ 468

క. తనతనువుఁ జెఱుపుకొనునటు, లనార్యుఁడగువాఁడు మొగట ♦ నతిమైత్రిని జే
సినను బిమ్మటఁ దానే, తనమైత్రిని బాడుసేయుఁ ♦ దలఁచును సహజా!. ౧౩

క. వినుము శరత్కాలంబున, ఘనములు జలశీకరముల ♦ గర్జిల్లుచు భూ
మిని గురిసిన వానిన మే,దిని చక్కఁగఁ దడియకుండు♦తీరునఁ గుజనుల్.

తే. మైత్రి యొనరించినను వారి♦మాట నమ్మి
యుండఁగా రాదు మేలును ♦ నొందరాదు;
దానవా! మఱియొక్కఁ డి♦త్తఱిని నిట్లు
పలికియుండిన క్షణమునఁ ♦ బాయుఁ దనువు. ౧౮౻ 471

క. [2]కులపాంసనుఁడవు ఛీఛీ, తలఁగుము నాయెదుట నుండఁ ♦ దగ విఁకఁ బో పో
పలుమాట లేల యనియెను;, గులపాంసనుఁ డనెడునుడుల♦కున్ రోసి మదిన్.

క. న్యాయమును దాను జెప్పిన, నాయసురుఁడు దానిఁ గొనక ♦ యతిపరుషోక్తుల్
వేయివిధంబుల నాడిన, నాయాస్థానమున నిల్వ ♦ నాత్మ యలరమిన్. ౧౫౻

క. ఘనగదఁ జేతం దాలిచి, దనుజుల నల్వురను గూడి ♦ తా నాకాశం
బున కెగిరె; నంతఁ గోపం,బున నచ్చట నిల్చి యతఁడు ♦ బుద్ధివిభవతన్.

చ. [3]సిరి యలరార నన్నుఁ గని ♦ చిత్తమునం దివుడైన మంచి సై
బ్బర లోగిఁ దోఁపవో యనుచుఁ ♦ బల్కెను రాక్షసరాజ! భ్రాతనై
పరఁగుదు కాన నన్గుఱిచి ♦ పల్కఁగ నెంచిన వెల్లఁ బల్కుమీ
తరుణమునందె; యున్నవు గ♦దా! పిత యట్లుగ నిన్ దలంపనా. ౧౭౻ 475

సీ. మాననీయుఁడవు సు♦మా! యైన ధర్మమార్గంబున నిల్వక ♦ కదలి తీవు
హితము పల్కిన నాప♦యిని దోషముం బెట్టి పరుషవాక్యంబుల ♦ వల్కితీవు
దీనిని మాత్రమే ♦ యేను సైపఁగఁ జాల నోదశానన! నీకు ♦ నేది మేలొ
దానినిఁ జక్కఁగాఁ♦దలపోసి హితవాక్యమును జెప్పితిని; గత♦బుద్ధు లెల్లఁ

---

1 చిరసములు=అనేకసంవత్సరములు. 2 అస్మిన్ ముహూర్తేన భవేత్త్వాం తు ధిక్కులపాంసనం-అనిమూ. 3 గత శ్రీరిమాన్-అనిమూ.

తే. గాలవశమునఁ జిక్కిన♦కారణమున
[1]హితము గైకొన; రెప్పుడు ♦ హితము పలుక
చుండువారును దమి విను♦చుండువారు
సులభముగఁ జిక్కుచుందురు ♦ క్షోణియందు. ౨౦ 476
క. ఎది యప్రియమై యుండునొ, యది హితమే యగునయేని ♦ యమ్మాటను జె
ప్పఁ దలంచినవాఁడును న,య్యది హితమని వినెడువాఁడు ♦ నరిది జగమునన్.
తే. సకలభూతసంహారక ♦ మకరుణమ్ము
నయిన యాకాలపాశంబు♦నందుఁ గట్టు
పడి వినాశముఁ గను నిన్నుఁ ♦ గడు దహింపఁ
బడెడుగృహమును బలెఁ జూచి ♦ తడయ కేను. ౨౧ 478
క. మన కేల యనుచు నుండక, నినుఁ గావఁ దలంచి హితము ♦ నెఱిఁ దెల్పితి; మం
డినయగ్నిఁబోలె మెఱయుచు, సునిశితములు స్వర్ణరత్న♦శోభితములునై. ౨౨
క. వెలుఁగొందుతీవ్రబాణం,బుల రాముఁడు నిన్ను నొంపఁ ♦ బూనెడుతఱిఁ గ
న్నులఁ జూడ నెంచకే నిటు, పలికితి, యుద్ధాంగణమునఁ ♦ బ్రకటబలాఢ్యుల్.
క. శూరులు నస్త్రవిదుత్తము, లారయఁ గాలాభిపన్ను♦లై చెడుదురు సూ
కోరిక సికతానిర్మిత,భూరిలసచ్ఛేతువులను ♦ బోలి దశాస్యా!. ౨౩,౪ 481
[2]క. గురుబుద్ధి నీకు హితమును, బరికించి యదేమి పల్కఁ ♦ బాల్పడితినొ యా
సురవర! దాని సహింపుము, నిరతము రక్షించుకొనుము ♦ నినుఁ బలువిధులన్.
చ. దనుజశరణ్యమై యలరి ♦ దానవరాజ్యవతంసమైన ప
త్తనమును దీనిఁ గాచుకొను; ♦ తద్దయు నీకు శుభంబు గల్గెడున్
నిను విడనాడి పోయెదను ♦ నేఁ జనినంత సుఖంబుఁ గాంచుమా
[దనుజవరేణ్య! యిందఱిట ♦ దానవు లుండియు వీగిలోపలన్. ౨౫ 483
ఆ. హితముఁ దెల్పి మంచి♦దే యగు మంత్రంబుఁ, జెప్పి పాపమందుఁ ♦ జేరకుండ
దానె పూని నిన్నుఁ♦దమి నుద్ధరించును,హార్దుఁడు సఖుఁడునీకు♦నెవఁడు లేఁడు.]
చ. అనయము మేలుఁ గోరి వల ♦ దంచు వచించుచునున్న నాదుప
ల్కును గొనకున్నదే మనసు ♦ గొంచెమె యైనను, మృత్యు వల్లనన్
గనఁదగువారు చచ్చి రని ♦ గాదె తలంపఁగ నౌను మిత్రవా
క్యనిచయ మట్టివారు విన ♦ రారయ నద్ది హితంబు గావునన్. ౨౬ 485

పదునాఱవ సర్గము సంపూర్ణము

---

1 సులభాః పురుషా రాజన్ సతతం ప్రియవాదినః, అప్రియస్య తు పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః-అనిమూ. 2 తన్న క్షయతు యచ్చోక్తం గురుత్వాద్ధిత మిచ్ఛతా-అనిమూ,

౧౭ - వ సర్గము.

విభీషణుఁడు రామునొద్దకుఁ బోవుట

క. [1]అని యిట్లు రావణానుజుఁ, డనఘుండగు నావిభీష♦ణాఖ్యుఁడు తనయ
న్నను రావణుఁ గని హితమును,వినిపించుచు నతఁడు దాని ♦ వినమి వగపునన్.

చ. పరుషము లాడియైనఁ దన♦భ్రాతను సత్పథమందుఁ ద్రిప్పఁగాఁ
బరమహితంబు గాదె యని ♦ వైరిబలాదులఁ దెల్పి భీతిలన్
బరుషము లాడి సుంతయును ♦ వానిని గైకొనకుంట నింక నీ
పురుషుఁడు కీడు నొందు నని ♦ బుద్ధిఁ దలంచి తదీయసంగతిన్. ౪౮౭ 487

ఆ. విడిచి యపుడె రాఘ♦వుఁడు లక్ష్మణుం డున్న,ధరణి కరిగె; నంత ♦ వహానునుండి
తొలఁగి చల్లనైన♦కొలఁకులోఁ బడఁబోవు,నట్లు సత్వరముగ ♦ నరుగుదెంచి.

సీ. [2]వరరత్న కాంచనా♦భరణధారణమున నున్నతిఁ బొడవున ♦ నొప్పి యుంట
స్వర్ణాద్రిశిఖరంబు♦భంగిని దగువాని నమలకాంతిని గూడి ♦ యంబరమున
వనచరు లారామ♦భద్రునిచెంతకు నరుగనిత్తురొ? లేదొ? ♦ యనుభయమున
సంచరించుచు నటఁ ♦ జంచలాకృతి నున్నవాని విభీషణు ♦ వానరు లొగి

ఆ. ధరణినున్నవారు ♦ తప్పక చూచిరి; [మేఘపర్వతముల ♦ మించి యతఁడు
కాన నగుచు దివిజ♦కాంతువిక్రమమునఁ, బరఁగి యాయుధాళిఁ♦బట్టి మిగుల.

చ. సురుచిరభూషణావళుల ♦ శోభిలుచున్ ఘనశౌర్య మొప్పఁగాఁ
బరఁగుచునుండె, భీతికర♦పౌరుషముల్ దగ వానిమంత్రులున్
నిరుపమశస్త్రజాలముల ♦ నెమ్మి ధరించి మహావిభూషణో
త్కరమున నొప్పి నల్వురును ♦ గ్రాలుచునుండిరి పుష్కరంబునన్.] 490

క. అరిజనదుర్ధర్షుండగు, హరిపతి సుగ్రీవుఁ డట్టు ♦ లభ్రంబున న
ల్వురుమంత్రులు తానొకఁడును,నరుదెంచుటఁ గాంచి సురుచి♦రాత్ముకుఁడొటన్.

సీ. [3]అనలుండు శరభుండు ♦ నట్లు సంపాతియుఁ బ్రఘసుండు నాఁబడు♦వారితోడ
వచ్చుచున్నట్టి య♦భ్రగుఁడైన యాతని రాక యేలొకొ యని ♦ ప్రాకటమతి

---

1 ఈయధ్యాయమున నభయప్రదానపద్ధతి వర్ణింపఁబడుచున్నది ఈఘట్టమున గోవిందరాజ ప్రభృతులు ప్రపత్తిమార్గ మాశ్రయించి యీయధ్యాయమునఁ గొన్నిశ్లోకములకు విశేషార్థములు వ్రాసిరి. అవి యన్నియుఁ దెనుఁగునఁ జేర్చినచో నవి వీథిపురాణము చెప్పినట్లగు ఇంతియకాక యా యర్థములు కేవల మూహలచే నిర్మింపఁబడినవి. ఒక్క దృష్టాంతము చూపి విరమించెద శ్లో ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణం రావణానుజః-అనిమూ. అనేన శ్లోకేన భగవద్విముఖానాం దేశస్య త్యాజ్యత్వం తత్సంబంధిదేశస్య పరమప్రాప్యత్వం చోక్తమ్-అనివ్యాఖ్య. ఇట్టి యర్థములు కల్పితములు. కానఁ దత్సార మిట గ్రహింపఁబడి కథాసంవిధానభంగకరము గాకుండునట్లు తెనిఁగింపఁబడిన దని గ్రహించుటయే సరసము. 2 తం మేరుశిఖరాకారం దీప్తా మివ శతహ్రదాం, గగనస్థం మహీస్థా స్తే దదృశు ర్వానరాధిపాః - అనిమూ. 3 త మాత్మపంచమం దృష్ట్వా-అనిమూ. నల్వురు మంత్రులపేరులు వ్యాఖ్యనుండియే గ్రహింపఁబడినవి

విభవుఁడై తగు కపి♦వీరులతోఁ గూడి మంత్రనం బొనరించె; ♦ నంత నొకము
హూర్త మాలోచించి♦యుగ్రబలాఢ్యులౌ హనుమదాదులఁ జూచి♦న్యాయరీతి
తే. నుత్తమంబయి హితమయి ♦ యొప్పుచున్న
వాక్యమును బల్కె; నాయుధ♦వారధారి
యగుచు నల్వురు రాక్షసు ♦ లనుచరులయి
రాఁగ నెదురుగ వచ్చెడు♦రాక్షసుండు. ౪౹ 492

క. కనుఁగొనుఁ డాతండే యిట, మనలం బరిమార్పఁ బూని ♦ మహితజవమునన్
జనుదెంచుచున్నవాఁ డిదె, వినుఁ డింతయు శంక లేదు ♦ వీఁ డట్టిండో.౫ 493

చ. అని వచియింప నవ్వనచ♦రాధిపుమాటల నాలకించి యా
వనచరవర్యు లందఱును ♦ వైళమ వృక్షములన్ గిరివ్రజం
బును గ్రహియించి పల్కిరి; వి♦భూ! యతివేగమ యాజ్ఞ యిమ్ము నీ
యనుమతి లేక చేయఁదగ ♦ దారయ నేపనినైనఁ గావునన్. ౬౹ 494

తే. ఈదురాత్ముల వధియింప♦నే యనుజ్ఞ
యిమ్ము సంశయ మేల పీ ♦ రెన్న నల్ప
తేజు లౌటను హతులయి ♦ త్రెళ్లువారు
ధరణిపై; నని వారి ట్లు♦దాత్తభంగి. ౭ 495

చ. పలుకుచునుండ నెవ్వ రెటు ♦ పల్కిన సర్వవిదుండు రాముఁ డి
మ్ముల ననుఁ గాచునన్నహిత♦ముం గడు నమ్మి విభీషణుండు న
ప్పలుకుల నెన్న కత్తఱిని ♦ వారిధియుత్తరతీరమొంది యే
చలనములేని చిత్తమునఁ ♦ జక్కఁగ నిల్చెను నభ్రమందునే. ౮ 496

చ. అనుపమబుద్ధివైభవము ♦ నందినయట్టి విభీషణుండు చ
క్కని నదుపాయముం దెలియుఁ ♦ గావున నంబరసీమనుండియే
వనచరపుంగవుల్ ప్లవగ♦వారవిభుండును నాలకింప ని
ట్లనియె మహాధ్వనుల్ తనరు♦నట్లుగ స్వార్తియుఁ దెల్లమాగతిన్. ౯ 497

సీసమాలిక:—

*ఆహారనిద్రాభ♦యగ్రామ్యధర్మంబులందు నేనియతిలే ♦ కరయదుష్ట
మైన మార్గంబున ♦ నాదృతిః జరియించి సార్థకాహ్వయుఁడయి♦యఖిలరాక్ష
సాధీశుఁడై తగు ♦ నసురుఁ డొక్కఁడు గలఁ డతనికి సహజుఁడ ♦ నతనిభ్రాత
నగు నన్నును విభీష♦ణాహ్వయంబునఁ బిల్తు రలదురాత్ముఁడు రాక్ష♦సాధిపుండు
గర్భవాసాదిదుః♦ఖంబుల నెఱుఁగక పరమపవిత్రయౌ ♦ పడఁతి సీతఁ
బుష్పాపచయముఖ♦భోగంబులకు నెల్ల నేకాంతభాగమై ♦ యొనఁగి యాయ

1 రావణో నామ దుర్వృత్తో రాక్షసో రాక్షసేశ్వరః-అనిమూ. ఈమొదలగు శ్లోకములకు నుచితరీతిని వ్యాఖ్యానాభిప్రాయము గ్రహింపఁబడిన దని తెలియందగు.

రోధ్యకం బెను జూడ ♦ నుత్కృష్టమై మునిసమ్మతంబగు జన♦స్థాన మనెడు
తావున నుండి య♦త్యంతభక్తుం డగు నట్టి జటాయువుఁ ♦ బట్టి చంపి
బలిమిని గైకొని ♦ వచ్చి కారాగారమం దుంచినాఁడు; సీ♦తాంగనయును
వివశయై దీనయై ♦ వికృతవేషంబులఁ దగు రాక్షసాంగనల్ ♦ తన్నుఁ గావ
వారియధీనమం ♦ దీరీతి నున్నది; లోకాభిపూజ్యయై ♦ లోకజనని
యనఁదగు సీతకు ♦ నపకృతిఁ జేసిన యట్టిపాపాత్ము మా♦యన్నఁ గూర్చి
సామభేదాదులౌ ♦ సరణులఁ జూపెడు వివిధవాక్యంబుల ♦ విపులభావ
ములు గల్గు పల్కుల ♦ మును రాముఁ డొనరించి నట్టి ఖరాదివ♦ధాదిచిహ్న
ములచేత సీత రా♦మునకుఁ జక్కని భక్తి మరల నొప్పింపు మీ♦మాటవినుమ
యని యొత్తి చెప్పితి; ♦ వినఁడయ్యె నాపల్కుఁ గాలసంప్రేరితుఁ♦డై లయంబు
గాంచఁ దలంచెను ♦ గావున దుష్టాత్ముఁ డైన రావణుఁడు నే ♦ సరసి హితముఁ
బలుకుచునుండఁ జా♦వను గోరువాఁడు వైద్యోక్తి నాలించి య♦త్యుత్తమమగు
నౌషధంబును గొన♦నట్లు నాపల్కును నవలీలఁ దృణముగా ♦ నాత్మ నెంచెఁ;
గాని గ్రహింపఁ దాఁ♦బూనఁడయ్యెను; హితమును జెప్పుచున్న నే♦నును గఠోర
భాషలఁ గ్రూరరా♦వణుచేత ధిక్కృతిఁ జేయఁగాఁబడి నీచ♦సేవకుగతి
నవమానితుఁడనయి ♦ [1]యంతట నుత్తమపురుషార్థరూపస♦త్పుణ్యలభ్య
రామసంప్రాప్తికై ♦ రయమున నపవర్గబాధకరూపాత్మ♦భవకళత్ర
ములు విసర్జించి రా♦మునిఁ గరుణాబ్ధిని శరణుఁ జొచ్చితి; వన♦చరగణేంద్ర!
[2]యధికారభేదమే ♦ యాత్మఁదలంపక సురనరకానన♦చరముఖవివి
ధప్రాణులకు నితాం♦తము సమాశ్రయణీయుఁడయి రఘుకులమున ♦ నవతరించి
పరమాత్ముఁడయి నిరం♦తరసమాశ్రయణీయుఁడగు రామునకు వేగ♦ముగ సమస్త
విధములఁ దన్నె సే♦వింప నెంచిన నన్నుఁ దెలుపుమా చెంత కే♦తెంచియున్న
నను విభీషణనామ♦కుని బ్రియదాసుని శరణాగతుని నీవు ♦ జవమునఁ జని
తెలుపుమా! యని రాక్ష♦సులలోన సన్మతి యైన విభీషణుఁ ♦ డేను శరణుఁ
జొచ్చితినని పల్కు ♦ శుభవాక్యముల విని సుగ్రీవుఁ డెంతయుఁ ♦ జోద్య మంది
జవమునఁ బోయి [3]ల♦క్ష్మణుమ్రోల శ్రీరాముఁ గాంచి ప్రియమునన♦క్షరములెల్లఁ

తే. దాత్రిలంపడ రావణు♦తోడఁబుట్టు
వగు విభీషణుఁ డనెడు వాఁ♦డాత్మసచివు
లైన నల్వురు రాక్షసు ♦ లరుగుదేర
శరణుఁ జొచ్చినవాఁ డిట ♦ కరుగుదెంచె. ౧౭ 493

---

1 త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గతః-అనిమూ. 2 సర్వలోకశరణ్యా య రాఘవాయ మహాత్మనే, నివేదయత మాం క్షిప్రం విభీషణ ముపస్థితమ్-అనిమూ. 3 లక్ష్మణ స్యాగ్రతో రామం సంరబ్ధమిద మబ్రవీత్-అనిమూ. సంరబ్ధం ప్రేమభరా త్త్వరితోదితాక్షరమ్-అనివ్యాఖ్య.

చ. పరజనకాల! చేయఁదగు♦పద్ధతి యిద్ది యకార్య మిద్ది యం
చరయఁగనైన మంత్రమున♦యందును సేనలఁ దీర్చువ్యూహమం
దురుతరబుద్ధినిశ్చయము ♦ నొంది యొనర్పఁగనౌ నయంబునన్
బరులరహస్యము ల్దెలియఁ ♦ బంపెడుచారమునందుఁ బూని యొ
చ్చరిక మెలంగనౌఁ గపుల♦సంతతియందును శత్రులందునన్. ౧౮ 499

తే. ఇట్టు లున్న శుభంబు నీ♦కెపుడు గల్గు;
దానవులు వీరు కోర్కిచం♦దమున రూప
ములు గొనంగలవా రౌట ♦ మొనసి యొరుల
కగపడకయే చరింతు ర ♦ ట్లౌటవలన. ౧౮౹ 500

క. [1]కనఁబడకయే యనేకులు, దనుజులు మనచెంత కిపుడు ♦ తా రరుదేరన్
గనిపెట్ట రనుచుఁదలఁచుచుఁ,జనుదెంచియొయుందు; రెపుడు♦శత్రువు లగుచున్.

తే. కైతవోపాయముల నేర్చి ♦ కడుఁ బరాక్ర
మమున నలరుచు నుందురు ♦ మనము వారి
యందు విశ్వాస మునుపరా; ♦ దసురుఁ డెట్టి
వాఁడు కృత్యము దేనిని ♦ వీఁ డొనరుచు. ౧౯ 502

క. అనియెద వేమో? యీతఁడు, దనుజేంద్రునిచారుఁడౌను ♦ దాఁ గావున నే
మన కితఁ డనుకూలుండుగఁ, గనఁబడి యిటఁజొచ్చితఁడని♦గాంచియుపమచేన్.

క. మన కెల్ల భేదముం గ,ల్గను జేయు నసంశయంబు ♦ కడఁగి యితని క
ప్పని చేయు సాధ్య మగునా, యనియెదవో యట్లు చేయ ♦ ననువుపడనిచోన్.

[2]క. మన మితనియందు నమ్మక,మును జూపెడు దనుక నుండి ♦ బుద్ధిబలమునం
దనరును గావున ఛిద్రం,బును దగఁ గనిపెట్టి తానె ♦ పూనిక మెఱయన్. ౨౦౹

తే. కొట్టినను గొట్టవచ్చును ♦ నిట్టియెడల, నరులఁ గూల్పంగ వచ్చితి ♦ మతనివంక
నుండి వచ్చిన యాతని ♦ నుజ్జగింప, ధర్మమా! దానబలవృద్ధి ♦ తనరుఁ గాదె?.

[3]చ. అనుదువా యేమొ? మిత్రులకు ♦ నైన బలంబును, గాన నుండు నా
జనులబలంబు వేతనముఁ ♦ జాలగ్రహించెడు భృత్యసద్బలం
బును దగియున్నమూలబల♦మున్ గ్రహియింపఁగ వచ్చుఁ గాని శ
త్రున కనుబంధమౌ బలముఁ ♦ దోఁచినరీతిఁ గొనంగరాదు నూ!. ౨౨ 507

చ. అరిజనులందు నీతఁ డొకఁ ♦ డౌటను వీడఁగ నర్హుఁడే యగున్
బరజనసంగతిం గొనక ♦ వచ్చినవాని గ్రహింపఁ గూడదా?
యరయఁగ ధర్మ మిట్టిదగు ♦ నంచు వచింతువా యేమొ? యోవిభూ!
పరుఁడును జాతిరాక్షసుఁడు ♦ భ్రాత భవద్రిపుడైన వానికిన్. ౨౨౹ 508

1 అంతర్ధానగతా హ్యేతే-అనిమూ. 2 ఛిద్ర మాసాద్య బుద్ధిమాన్-అనిమూ. 3 మిత్రాట వీబలం చైవ మౌలం భృత్యబలం తథా, సర్వ మేత ద్బలం గ్రాహ్యం వర్జయిత్వా ద్విషద్బలమ్-అనిమూ.

క. విను మీవు సోదరునిఁ జయ్యన విడిచియె నాదుచెంత ♦ కరుదెంచితివే
యనియెదవేమో?; వీఁడన, మనరిపుపక్షమునసుండి ♦ మంత్రులతోడన్. ౨౩

తే. వచ్చియున్నాఁడు గావున ♦ నిచ్చమీఱ
నితనిమీఁదను విశ్వాస ♦ మెట్టు లునుప
వచ్చు?; 'శరణాగతుని వీడ ♦ వచ్చునె యని
యందువో?' రావణాసురుం ♦ డనుప వీఁడు. ౨౩౧ 510

క. చారునికృత్యము చేయఁగ, నోరామా! యిటకు వచ్చి ♦ యుండం జను నీ
వారయ న్యాయవిదగ్ర్యుఁడ, వే రహి నీవెఱుఁగనట్టి ♦ వే ముందు నిలన్.

క. ఈలాటిమాయకానిని, నేలాగు గ్రహింపఁ దగునొ ♦ యెన్నఁగ వీనిన్
బాలిశువలె నిగ్రహము న, దేలీలఁగనైనఁ జేయ ♦ నిట యుక్త మగున్. ౨౮

క. అని నాకుఁ దోఁచుచున్నది;, విను! చారునిఁ జంపు టరయ♦విహితమెయనుదో
జనవర! చారునికృత్యం,బును జేయఁగ నితఁడు రాఁడు ♦ పో తలపోయన్. 513

ఆ. కుటిలబుద్ధిచేతఁ ♦ గ్రూరరావణుఁ డంప, నిట్టి వేష మూని ♦ యితఁడు వచ్చి
మాయఁ బూనె; నీవు ♦ మనలక్ష్మణుండును, నమ్మకంబుఁ జూపి♦నం దఱిఁ గని.

క. మనలఁ బ్రహరింపఁ జెంతకుఁ, జనుదెంచినవాఁడు; మనకు ♦ ధర్మ మితనియం
దును గనఁబడఁ జంపుద మీ,తని నందువొ యేమొ,రిపు వ♦ర్తితుఁడగుచున్.

సీ. ప్రాజ్ఞుఁ డౌటను దన♦పరులసైన్యముఁజొచ్చియంతరమును గాంచి♦యడరిచంపు
వారి నెల్లర, వీఁడు♦బహుసంఖ్య నేలాగు వధియింపఁగలఁడంచు♦బలుకు దేమొ,
యొకగుడ్లగూబ తా♦నొక్కట నవకాశమును గాంచి వాయస♦ములను జంపు
నట్లు చంపును గాన ♦ నాతని కపటంబు గనఁబడకయె యుండుఁ;♦గనుక నిప్పు
[1]తే. డేమి చేయంగనొ నందు♦వేమొ, వీనిఁ
బట్టి వధియింపనే తగు ♦ వదలిపెట్ట
నితఁడు మారీచువలె హాని♦నే యొనరుచుఁ
గనుకఁ దీవ్రపుదండనం♦బున నితనిని. ౨౬౪ 516

క. వీని చతుర్మంత్రుల నిటఁ, బూనిక వధియింపవలయుఁ ♦ బో యేలన? నా
దానవభర్త నృశంసుం,డై నెగడెడు రావణునకు ♦ ననుజుండు గదా. ౨౭

[2]చ. అనియిటు రామభక్తులగు ♦ నాకపివీరుల కెల్ల నాథుఁడా
వనచరరాజు వాక్యములఁ ♦ బల్కనెఱింగినప్రోడ యుక్తముం
గని వచియించు నేర్పఱియుఁ ♦ గావున దానయి యొత్తి చెప్పి రా
మునివగు పల్కులన్ విసఁగఁ♦బూనెను మానము దత్తుఁ డౌటచేన్. ౨౮

---

1 వధ్యతా మేష దండేన తీవ్రేణ సచివైః స్సహ-అనిమూ. కేవలనిరసనే కృతే మారీచవ దశ్ధకారీ స్యాత్-అనివ్యాఖ్య. 2 వాక్యజ్ఞో వాక్యకుశలం తతో మౌన ముపాగమత్-అనిమూ.

చ. హరిపతివాక్యముల్ విని మ♦హాయశుఁ డౌటను దాను జెప్ప ను
త్తరమును బ్రేమ గల్గుటను ♦ దా వినఁ డీతఁ డటంచు నెంచి య
త్తరుణమునందుఁ జెంతఁ గల♦తత్త్వవిదుత్తము లాకసీంద్రులన్
వరమతులన్ దగం గనుచు ♦ వాయుజముఖ్యుల నిట్లనెం దమిన్. ౨౯ 519

చ. వనచరరాజితం డసుర♦వర్యునిసోదరుఁ డౌ విభీషణుం
డనుదనుజున్ గుఱించి బహు♦ళార్థము హేతుసమన్వితంబుగాఁ
గనఁబడఁ బల్కు వాక్యము ద♦గన్ వినినారు గదా యసంశయం
బున నిట మీకుఁ దోఁచినది ♦ పొల్పుగఁ జెప్పనగున్ ముదంబునన్. ౩౦ 520

సీ. సన్మతి యొకఁడొక♦సందర్భమునఁ జెప్పపలుకును విని తాను ♦ బదులు చెప్ప
కూరకుండం దగ ♦ దురుతరసంశయములఁ దీర్చి యుక్తంబు ♦ నిలుపఁ జాలు
బుద్ధిసంపత్తిచేఁ ♦ బొలిచి సమర్థుఁడై శాశ్వతశ్రేయంబు ♦ స్వాంతమందు
వాంఛించుసుహృదుండు ♦బహుళార్థసంశయ మొనఁగూడుతఱిని న♦న్యుండెయైన
నుపదేశమును చేయు ♦ టుచితమే కాన మీరును జెప్పుఁ డీమన♦మునకుఁ దోఁచి

తే. నంత మాత్రమె యని వారి ♦ ననునయించు
నట్లుగాఁ బ్రశ్న మొనరింప ♦ హరు లతంద్రి
తులు తదీయహితంబు మ♦దులను గోరు
వారు గావునఁ బొగడుచు ♦ శ్రీరఘుపతి!. ౩౧ 521

క. తమతమభావంబుల రా,మమూర్తితోఁ జెప్పఁదలఁచి ♦ మానితచిత్తా!
గమనింపఁ ద్రిజగముల నీ,దుమదికిఁ దెలియనిది గలుగ♦దు తలఁప నెదియున్.

క. తెలిసియును వానరుల కు, జ్జ్వలబుద్ధియుఁ గలదటంచు ♦ వసుధాస్థలిలోఁ
దెలియఁగ నడిగితి విట్లని, కలుషహరా! దీను నరసి ♦ కాచువ్రతంబున్. ౩౩

క. నిరతంబుఁ బూనినాఁడవు, పరమదృఢంబౌను నీదు♦పట్టుదలయు నీ
వరయఁగ శూరవతంసుఁడ, వురుధర్మాత్ముఁడవు చూచి ♦ యొనరుతు వెపుడున్.

క. తనభక్తులదగు నాదర,మును స్మరియించెదవు సాధు♦బుద్ధులయం దుం
చినయంతఃకరణంబునఁ, దనరుదు విఘ్నఘ్నా సుగుణ♦తతు లలరారన్. ౩౫

సీ. ఆశ్రితవాత్సల్య ♦ మలరంగ నీ వుంట నీదుమంత్రులు కార్య♦నిర్ణయమున
మతివిభవంబు సా♦మర్థ్యంబు గలవారు గావుననే యొకొ♦క్కఁడుగఁ దోఁచి
నది సకారణముగ ♦ ననువదింతురు గాక యాదృతి మెఱయంగ♦ననిరిమంత్రు
లలరి పల్కఁగ వాన♦రాళికి యువరాజు గనుక నంగదుఁడు ని♦కామబుద్ధి

తే. *విభవుఁ డౌటను నపుడు వి♦భీషణువిష
యమున సుగ్రీవరాముల♦యాశయముల

* విభీషణపరీక్షార్థ మువాచ వచనం హరిః-అనిమా,

నెఱిఁగి తాను బరీక్షార్థ ♦ మిట్టు లనియె;
నితఁడు శరణాగతుండె యా ♦ నెన్న నైన. ౩౬ 526

క. అరిచెంతనుండి వచ్చిన, పురుషుని నేరీతినైనఁ ♦ బూనికతోడన్
బరికింపఁ దగును సంశయ,పరతను గావున నె వీనిఁ ♦ బటుమతిరీతిన్. ౩౬౹

క. మనము పరీక్షింపకయే, చనుదెంచెను గావు మనుచు ♦ సంరక్షింపం
జనునని త్వరపడి నమ్మక,మున కర్హునిఁ జేయఁ గీడు ♦ మూడును దానన్. ౩౭

క. దురితాత్ములు తమభావ మి,తరులకుఁ దెలియనివిధమున ♦ దాఁచుచుఁ దగునం
తరమును గాంచఁగ నెల్లెడఁ, జరియించుచు నుంద్రు వారు♦సమయమొదవినన్.

తే. నీతిమాలియె కొట్టుదు ♦ రాతతాయు
లగుటఁ గావున దానమ♦హాపద లగు;
నర్థము లనర్థము లివి యం ♦ చాదిభాగ
మందె తగ నిశ్చయించి యం♦త్యమున వాని. ౩౮ 530

క. కైకొనుటో త్రోసివేయుటో, యేకరణిని జేయ హితమొ♦యెఱుఁగనగును నో
లోకేశ! యరయకయె పరు, వే కరుణ గ్రహింపరాదు ♦ విపరీత మగున్. ౩౮౹

క. పరునందైనను గుణములు, పరికింపఁగనైనఁ గొనఁగ♦వచ్చును నట్లే
పరునందు దోషముండినఁ, బరిత్యజింపనగుఁ దఱిని ♦ బట్టి హితముగన్. ౩౯

చ. తలఁపఁగఁ జాలదోషము లు♦దారగుణమ్ములు పెక్కులున్నవా
రిలఁ గనరారుగాఁ దఱుచు ♦ నెట్లు గొనందగుఁ ద్రోసివేయనాఁ
దెలుపు మటందువేమొ? విను ♦ దేవర! యీతనియందు దోషముల్
కలిగిన శంకలేక విడఁ♦గాఁ దగు సద్గుణముల్ చెలంగినన్. ౩౯౹ 533

క. మనమునఁ దగ నెంచి గ్రహిం,పను దగు నని యంగదుండు ♦ పలికిన నమ్మా
టను గొని కార్యము చేయఁగ, ననువుపడనియట్టి సంశ♦యము లుండుటచేన్.

చ. శరభుఁడు చేయఁగా నపుడు ♦ శక్యముగాఁ దగునట్టు లెంచి దా
శరథిని గాంచి యిట్లనియె ♦ క్ష్మాపతిసింహ! విభీషణాఖ్యు ని
త్తరుణమునందె గైకొనక ♦ తత్వమెఱుంగుటకై జవంబునన్
గరము చమత్కృతిం గనిన ♦ కాననచారుని దూత నంపనా. ౪౧ 535

ఆ. పనిపి సూక్ష్మబుద్ధిఁ ♦ గను వానిచే నీతి, శాస్త్రహితముగాఁగ ♦ సాధ్వసాధు
వృత్తులను నెఱింగి ♦ చిత్తమునకుఁ దోఁచు, న్యాయరీతి నవల♦నా నొనరుప.

సీ. జాంబవంతుఁ డంత ♦ శాస్త్రబుద్ధిని విమర్శించి గుణంబునఁ ♦ జెలఁగి దోష
రహితమై తగినట్లు ♦ రమణీయవాక్యంబు విన్నవింపఁ దలంచి ♦ యన్నరేంద్రుఁ
గాంచి యిట్లనియె; నే♦కడల విరోధంబు మనపయిం గలిగి వం♦చనయె సహజ
వృత్తిగాఁ దగు పాప♦చిత్తుఁడు రావణుఁ డఖిలరాక్షసపతి ♦ యగును గాదె?
ఆ. యతనియొద్దనుండి ♦ యరుదెంచె నీతఁడు
వానిఁ బోలి యీతఁ ♦ డౌను దుష్టుఁ

డనిన? నితఁడు వచ్చి♦నట్టిదేశము కాల
మును దలంప యుక్త♦ములుగ లేవు. ౪౪ 537

క. కనుక నె సర్వవిధంబుల, దనుజుని శంకింప నిపుడు ♦ తగు ననియెను; నం
త నచట మైందుఁడు చెంతకుఁ, జనుదెంచినవాని విడువఁ ♦ జన దెటులైనన్.

ఆ. ఉపమ చేతఁ బరుని ♦ నొగిఁ బరీక్షింపంగ
వచ్చు ననుమతంబు ♦ వఱలుచుండ
ననయమును నయము ద♦నంత నిశ్చయమును
జేయఁ జాలుశక్తిఁ ♦ జెలఁగుటఁ గదు. ౪౫ 539

క. పలికినదానిని జక్కఁగ, నిలుపుకొనం దగినశక్తి ♦ నేర్పునఁ గనుటన్
బలికె నహేతుకముగ నిస్తుల నంపటికంటె యుక్త♦ముగ రామునితోన్. ౪౬

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ తా మనమాటల నేమి చెప్పెనో
యని యిపుడే గపిం బనిపి ♦ యాతఁ డెఱుంగని యావిభీషణున్
మనమున శంకపుట్టనటు ♦ మాటలనేర్పునఁ బ్రశ్నచేయనౌఁ
జని మధురంబు గూఢములు ♦ సారముఁగల్గినయట్లు మెల్లఁగాన్. ౪౭ 541

చ. పురుషవరేణ్య! యీదనుజ♦పుంగవుఁ డెన్నఁగ దుష్టచిత్తుఁడో
పరమహితుండొ యం చరసి ♦ భావమునం దొగి నిశ్చయించి యొ
క్కరణి భవన్మనంబునకుఁ ♦ గన్పడునో యట చేయు మంచనన్;
గరము శ్రుతిస్మృతుల్ చదివి ♦ కాంచినజ్ఞానము చెన్నుమీఱఁగన్. ౪౮ 542

ఆ. మంత్రివర్యుఁడగుచు ♦ మరుదాత్మజుఁడునగు, హనును యర్థవంత♦మై మనోజ్ఞ
మై వినీతమైన ♦ యట్టి హితోక్తిని, బలికె రాముతోడఁ ♦ బంతమూని. ౪౯

మ. మతిమద్వర్యుని నెల్లకార్యముల సా♦మర్థ్యంబు మీఱంగ వా
క్పతి భాషించెడు నేర్పుపొంగఁ దగు నిన్ ♦ దా దేవతాదేశికుం
డతిశక్త్యుద్ధతి మాటలాడినను నే♦మైనన్ దగన్ మీఱు నే
యితరుల్ శక్తులె; తర్కకౌశలముచే♦నే స్పర్ధచే బుద్ధిశ
క్తి తగుంగా యను నూహ స్వేచ్ఛఁగనురీ♦తిం గాక సత్యంబుగన్. ౪౯

తే. పలుకుమా నీమతం బని ♦ పరమకరుణ
మీరు నాయందుఁ జూపిన ♦ గౌరవమును
బట్టియే యిప్డు పలికెద; ♦ బార్థివేంద్ర!
యర్థము ననర్థమును హిత ♦ మ ట్లహితము. ౫౦ 545

క. కనుఁగొని నీసచివుఁడు గీ,శనిచయవరుఁ డంగదుండు ♦ చక్కఁ బలికె వా
క్కును దానియందు దోషము, కనఁబడుచున్నయది నాకు ♦ క్ష్మాపతితిలకా!.

క. మునుముందు పరీక్షించిరొ, యొనరుపఁగాఁ దగినకార్య ♦ మొక్కండును మే
దిని భాసఁగియుండ దెట్లన?, మనుజేంద్రుని కార్యములకు ♦ మనుజుని నొకనిన్.

క. మును నిశ్చయింపకున్నను, గనఁబడ దాపురుషువలనఁ ♦ గార్యఫలం బా
తనిగుణము, వానిఁ దెలియక, మును వినియోగించుటయును ♦ బోలదు గాదే!
*క. వినియోగించి గుణంబుల, గనుఁగొనుట పరీక్ష చేసి ♦ క్రమ్మఱఁ గార్యం
బున వినియోగించుటయును, గను నన్యోన్యాశ్రయాఖ్యఁ ♦ గానఁ దగనిదా.
చ. తెలియక యుంప నొక్కప్రణి♦ధిన్ మన మిచ్చట నుండి పంపి యి
మ్ముల నటఁ గల్గువార్తలను ♦ బోడిమిగా నెఱుఁగంగ నౌ నటం
చలరుచు నీదుమంత్రి శర♦భాఖ్యుఁడు వల్కెను గాదె, యద్ది ని
ష్ఫలము సుమీ! సుదూరగత♦శత్రువునొద్దకు గూఢరీతిగన్. ౫౪౯ 550
ఆ. చాయఁ జేగి పొంచి ♦ శత్రువర్తనముఁ, నెఱుఁగవచ్చు మనకు ♦ నెదుట బట్ట
బయల నున్నవాని ♦ పరిసరమున కేల, పనుపవలయు దాన ♦ ఫలము లేదు.
చ. దనుజుఁ డితం డయుక్తమనఁ ♦ దప్పని దేశమునం దకాలమం
దునఁ జనుదెంచె నం చిటకుఁ ♦ దోఁచినరీతి వచించిరే కదా
మనమున నాకు సత్యముగ ♦ మంచి దిదే తఱి యర్హదేశమే
కన నిదియంచుఁ దోఁచె నటు ♦ గావునఁ దోఁచినయంత తెల్పువాం
ఛను గనినాఁడ దాని విన ♦ సాంతమునం దలపోయుఁడీ తగన్. ౫౫౧ 552
[1]సీ. ఈవిభీషణుఁడు నెం♦తే దురాత్ముం డధముఁడు నగు రావణుఁ,♦గడు సుగుణము
లలర నుత్తముఁడవై ♦ తలఁప మహాత్ముఁడవైన నిన్నును, మన♦మందు నెన్ని
మాయిరువురందును ♦ మిక్కిలి గల్గిన దోషగుణంబులఁ ♦ దోఁచినంత
వట్టు విచారించి ♦ వానియం దున్నట్టి సీతాపహరణాది♦ఘాతతాప
ఆ. రాధములను మీ ర♦రణ్యమునం దప్పు, ఖరముఖులను జంపి ♦ ధరణి వెలయఁ
జేసినట్టి శౌర్య♦సిద్ధిని గనుఁగొని, వాని వదలి యిటకు ♦ వచ్చు టరయ. ౫౫౩
క. అతనికిఁ దగియే యున్నది, మఱి నతనికి నెవరియూప♦మానితవృత్తుల్
గతులును దెలియక యుండునొ, హితులగు నాకపులఁ బంపి♦యే యాతనినిన్.
ఆ అడుగవలయు ననుచు♦ననువదించిరిగదా, యావిషయము ననుమ♦దభిమతంబు
నీతిరహిత మనుచు ♦ నే నిరూపింపఁగఁ, దలఁప యుక్తి దోఁచె ♦ లలితరీతి. ౫౫౫
క. మన మతని స్వీకరింపక,మును పే రావణునివిషయ♦ముల సందేహం
బును బొందక యడిగినచో, మనస్వియగు నతఁడు నిట్టి♦మాట లడుగుటన్.
క. శరణము చొరవచ్చిన ననుఁ, బరునిగఁ దలఁచిరొకొ వీరు ♦ పాడియె యని యా
తురమున నందియు మొందిన, వరమతిఁ బోఁగొట్టుకొనఁగ ♦ వలసియె వచ్చున్.

---

* ఋతే నియోగా త్సామర్థ్య మవబోద్ధుం న శక్యతే, సహసా వినియోగో హి దోషవా న్ప్రతిభాతి మా-అనిమా. నియోగే సతి గుణదోషపరీక్షణ మిత్యన్యోన్యాశ్రయః-అనివ్యాఖ్య.
1 పురుషా త్పురుషం ప్రాప్య తథా దోషగుణా వపి, దౌరాత్మ్యం రావణే దృష్ట్వా విక్రమం చ తథా త్వయి-అనిమా. దీనివ్యాఖ్యలోనిభావమే యిట సంక్షిప్తము.

చ. ధరణిప! దుస్స్వభావుఁడగు ♦ దన్యువు స్వాభిమతంబుఁ దాఁచు నె
క్కరణిని నైన నైపుణము♦గాఁ గనుకం దదభీప్సితంబు వే
యరయుట శక్యమే పరిచ♦యంబు చిరంబుగఁ జేసి చక్కఁగాఁ
బరమహితోక్తులం దెలియ♦వచ్చును వేఱొకభంగి గాదు నూ!. ౫౯ 558
చ. పరిపరి మాటలాడినను ♦ భావమునం దగు దౌష్ట్యముల్ దురా
చరణపువృత్తినిం దెలుపు♦జాడలు నుంతయు లేవు చూడఁగా
వరమతియే యితం డనఁగ ♦ భాసురవక్త్రమె సుప్రసన్నమై
పరఁగెడుఁ గాన సందియము ♦ పర్వదు నాకును వీనియందునల్. ౬౦ 559
చ. మనమున శంక లేక తన♦మాటలు దుష్టత నొందకుండఁ జ
క్కనిగతి వచ్చినాఁడు కను♦కల్ శతుఁ డంచుఁ దలంపరాదు దు
ర్జనసున నొప్పవాఁ డిటులు ♦ రాఁడు విశంకితుఁడై నృపేంద్ర! యీ
దనుజుఁడు వంచకుం డగుచుఁ ♦ దాఁ జనుదెంచిన నెట్టు లందువో?. ౬౧ 560
తే. ముఖవికారము నెవ్విధ♦మునను దాఁచి
నను బయల్పడు దాఁగి యుం♦డ నది చాల
దట్లు గాన మనోభావ ♦ మావికార
మును బలాత్కారమున బయ♦లునకుఁ దీయు. ౬౨ 561
క. విను నిశ్చయ మిది రామా!, ఘనుఁడవు కార్యజ్ఞులందుఁ ♦ గర్తవ్యము నీ
కును దెలియరాని దుండునె?, పని యెది కర్తవ్య మగునొ ♦ బాగుగ దానిల్.
ఆ. తగినదేశమునను ♦ దగినకాలంబునఁ, దగినపురుషులం దు♦దాత్తరీతి
నుచితముగఁ బ్రయోగ ♦ మొయ్యనఁ జేసినఁ, దగినఫలము నిచ్చుఁ♦దత్క్షణంబ.
సీ. లంకకుఁ బోవ ని♦శ్శంక వచ్చిన నీమహోద్యమంబును దుష్ట♦సోదరుఁడగు
నట్టి రావణుని దు♦ర్వ్యాపారమును జూచి ప్రబలుఁడౌ వాలిని ♦ బాణమొకటఁ
జంపినవార్తను ♦ జక్కఁ దా విని వానిపదమున సుగ్రీవుఁ ♦ బట్టభద్రు
నిగఁ జేయుటయు విని ♦ నెమ్మి సుగ్రీవునిచందమ్ము గాఁగ రా♦జ్యంబునందుఁ
దన్నభిషేకింతు ♦ దనుజేంద్రుఁ జంపుదు వను తలం పూనియొ ♦ యాత్మబుద్ధి
తే. పూర్వకంబుగ నిట వచ్చె; ♦ బుద్ధిఁ దమకు
శంక గల్గిన రాజ్యకాం♦క్షు నిట వచ్చె
నన్న యీవార్త నైనను ♦ మున్నిడుకొని
యితని గ్రహియింపవచ్చు నో♦యినకులేంద్ర!. ౬౪ 564
క. దనుజుని మంచితనంబును, మనమున నాకెంత దోఁచె ♦ మనుజేంద్రా! దా
నిని జెప్పినాఁడ శేషిం,చినపని నీయందె కలదు ♦ చేయఁగ నింకల్. ౬౫
క. విను మితఁడు గ్రాహ్యుఁ డగునో, దనుజుం డనివిడువ నగునొ ♦ తలపోయుమునీ
వన బుద్ధిమద్వరుండవు, గనుకఁ బ్రమాణంబు నీవె ♦ కార్యగతులకుల్. ౬౬

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

{ శ్రీరాముఁడు శరణాగతరక్షణమే తన వ్రత మని దాని కుదాహరణములగు గాథలఁ జెప్పి విభీషణుం దోడ్కొని రమ్మనుట. }

చ. [1]అని యిటు వాయుజుండు హృద♦యంబునఁ దోఁచినయంత పల్కఁగా
విని రఘురాముఁ డంతఁ గపి♦వీరుఁడు భానుసుతుండు పల్కువా
క్కునకుఁ గలంత నొందుమది ♦ కొంకక యప్డు ప్రసన్న మౌట మా
నిని చయసంగతిన్ దగి య♦నేకకథల్ వినినాఁడు గావునన్. ౪ 567
చ. ఒరు లొనరించుప్రశ్నముల ♦ కొయ్యనఁ జిత్తము మాఱకుండఁగా
నిరతము నిల్వఁగాఁ దగిన♦నీతిఁ జెలంగెడువాఁడు గాన నా
హరివరసాధువాక్కులను ♦ నారసి స్వాశయ మెల్లఁ జెప్పునా
దరమున నిట్లు పల్కె; నిఁక ♦ దానవు నీతనిఁ గూర్చి నుంతగన్. ౧౪ 568
తే. [2]చెప్పఁ గోరిక యున్నది ♦ చెప్పుదాని
నంతయున్ నాదుశ్రేయంబు ♦ నభిలషించు
వారు గావున వినఁదగు ♦ మీర లనుచుఁ
గోరుచున్నాఁడ; శరణును ♦ గోరి యొసఁడు. ౨ 569
క. చనుదెంచు నాదుచెంత క,తనియం దెంతేని దోష♦తతియుండినన్
నను విడువ నిట్టిపని స,జ్జనభూష్యమె యాను నెన్ని♦నరణులఁ గనినన్. ౩ 570
చ. అనఁ గపినాయకుండు మను♦జాధిపువాక్యము దాని నెమ్మనం
బునఁ బరియించి సాధుగతిఁ ♦ బూని విమర్శము చేసి యంత న
త్యనుపమనీతిమూలమయి ♦ యాదృతి రాముని యందు నుంటఁ జ
క్కనిగతిగాఁ బ్రయుక్తమయి ♦ క్రాలుశుభోక్తిని తేని కిట్లనున్. ౪ 571
తే. మిగుల దుష్టుఁడుగాని దో♦షగణరహితుఁ,డేయయినఁ గాని వీనితో ♦ నేలమనకు
దుస్తరంబగు నాపద ♦ దోఁప వెతలఁ,బడెడు సన్నన దెవ్వండు ♦ వదలి చనునొ.
క. అతఁ డెవ్వనిని దృజింపక, హితముం గనుపట్టివాని ♦ కెవఁ డత్యాజ్యం
డతఁ డౌను గృతఘ్నుం డీ,క్షితి ననఁ గపినాథుపలుకు ♦ చెవులం బడఁగన్. ౫౪
ఉ. నూన్నృతవిక్రముం డగుచు ♦ శోభిలునట్టి కకుత్స్థవంశరా
ట్సూనుఁడు రాముఁ డందఱిని ♦ జూచి మదీయదృఢవ్రతంబు నీ
భానుసుతుం డెఱుంగకయ ♦ పల్కఁగఁ బూనెనె యంచు సుస్మితం
బౌననసీమఁ దోఁపఁగ న్వ♦పార్శ్వముగాఁ బలుకంగ నెంచుచున్. ౭ 574
చ. అనుజుని బుణ్యలక్షణుని ♦ నాదృతిఁ గాంచి వచించె నిట్టు లీ
వనచరరాజు పల్కిన సు♦వాక్యము శాస్త్రములం బఠింప కు

---

[1] ప్రత్యభాషత దుర్ధర్ష శ్రుత్వాతా నాత్మని స్థితమ్-అనియూ దీనికి వాస్తవముగాఁ జెప్పఁదగిన యర్థమే పద్యమునఁ గనఁబడు. [2] ఈపద్యమునకు మూలమైన 'మిత్రభావేన' యను శ్లోకమునకు గోవిందరాజాదివ్యాఖ్యానాభిప్రాయము కేవలకథాసంబంధము కలదికాదు. మతధర్మములు శిష్యున కుపదేశించుగురువు చెప్పునట్టివి, కాన నిట వదలవలసివచ్చిన దని యెఱింగి క్షమింపవలయు.

న్నను గురుసేవసేయని మ♦నంబున నున్నను జెప్పరాదు నూ;
తనదుసహోదరుఁ విడిచి ♦ తా నిట వచ్చుట లోఁ దలంచినన్. ౮ 575

ఆ. మిగుల సూక్ష్మ మగుచు ♦ మించెడురాద్ధర్మ
మొకటి యున్న దద్ది♦యును జనులకు
వరుసఁ గానఁబడుచుఁ ♦ బ్రత్యక్షముగ మఱి
లౌకికముగ సుజన♦లాలిత మగు. ౯ 576

క. ధరణీశులయందఱియం,దరసిన నది గల్గినదియొ ♦ యది తోఁచెడు నీ
తరుణమున నామనంబునఁ;, బరికించుచు నికటదేశ♦పార్థివు లెల్లన్. ౯౺ 577

[1] తే. జ్ఞాతులును గష్టదశ లోగి ♦ సంభవించు
నపుడు ప్రహరింతు రట్లాట ♦ నరులు గాన
పరిగణింపఁగఁబడుదు, ర♦సురుఁడు వీఁడు
సోదరుని గొట్టు జ్ఞాతియై ♦ యుంట నిపుడు. ౯౻ 578

తే. వెతలఁ జిక్కినరావణు ♦ వెదకి కొట్ట
నిచటి కేతెంచినాఁడు లే ♦ కిట్టివ్యసన
కాలమున వాఁడు తనుఁ గొట్టఁ♦గలఁడ టన్న
భయమునను వచ్చియుండును ♦ బలుకు లేల?. ౧౦ 579

క. అనఘులు జ్ఞాతికులంబున, జనియించినవారునైన ♦ క్ష్మాపతులు హితం
బొనరించు జ్ఞాతులను దా,మును మన్ననచేయుచుంద్రు ♦ ముదము దలిర్పన్.

[2]క. అనఘులగునట్టి రాజుల,కును గూడన్ జగము పాప♦గుంభిత మగుటన్
ఘనగుణులగు జ్ఞాతులనున్, మనమున శంకింపఁదగు స♦మయమొనఁగూడున్.

చ. దనుజుని వీఁడు పాయుట కు♦దంతము నట్లనె యుండనిమ్ము వీ
నిని నిట నేను వీడుటకు ♦ నేరనిదానికిఁ గారణంబునున్
వినుము! వచింతు వీనిని వి♦భీషణు శత్రుబలంబు గానఁ జే
కొనఁ దగదంచు దోషమును ♦ గొప్పగఁ జెప్పితివే నరోత్తులన్. ౧౧౺ 582

ఆ. దానియందె నీతి♦ధర్మంబుచొప్పున
వాని నే గ్రహింప ♦ నైన హేతు
వొకటి గలదు దాని ♦ నుద్యమమున నీకుఁ
దెలియఁ బలుకువాఁడ ♦ లలితభణితి. ౧౨ 583

[3]సీ. మనము వీనికులంబు♦నను జనియింపము గనుక సీతని రాజ్య♦మునకు నర్హు
లము గాము దానిచే♦త మనకు రావణునందు వలెన్ వీని♦యందు వైర

---

1 వ్యసనేషు ప్రహర్తార స్తస్మా దయ మిహాగతః - అనిమూ. 2 ఏష ప్రాయో నరేంద్రాణాం శంకనీయ స్తు శోభనః-అనిమూలము లోకే పాపభూయిష్ఠతయా శోభనోపి ప్రాయేణ శంకనీయః - అనివ్యాఖ్య. 3 న వయం తత్కులీనా శ్చ రాజ్యకాంక్షీ చ రాక్షసః, పండితా హి భవిష్యంతి తస్మాద్గ్రాహ్యో విభీషణః-అనిమూ. యుట సమగ్రముగాఁ జెప్పఁబడినది.

భావము లే చోట ♦ వదలఁడు వీఁడును మనల వీనికి నిరు♦గునను బోరుగు
నను గలదేశాధి♦నాథులమును గాము గాన వీఁడును దఱిఁ ♦ గాంచి మనలఁ
బ్రహరింపఁ డితఁడును♦ రాక్షసుఁ డయ్యును మనచేతఁ దనయగ్ర♦జుని వధింపఁ

తే. జేయ నున్నాఁడు కీడును ♦ జేయఁ దట్టి
పనికి బాధక మౌట; దు♦ష్టున కితనికి
నింత యూహా యదెక్కడి ♦ దెట్లు వచ్చు
నందువా? పండితుల్ గల ♦ రసురులందు. ౧౩ ౫౮౪

క. కనుక విభీషణునిం గై,కొనఁగాఁ దగు; నట్టిజ్ఞాతి♦కూటము సతతం
బును నన్యోన్యము వ్యగ్రతఁ, గన కతిహర్షమున నుండ్రు ♦ గాని యొకటిగా.

ఆ. కలిసి మాత్రముండఁ♦గాఁ దలపోయరు, సమయమునఁ బరస్ప♦రము విభిన్ను
లగుదు రితనికంత♦యుందలి ధ్వని బెడి,దముగ వినఁగఁబడెడు ♦ దానివలన. ౧౪

క. దనుజేంద్రువలన నీతని, కనూనభయ ముప్పతిల్లె ♦ నని యెఱుఁగ నగున్
గనుక నితండు స్వరక్షణ,మును గోరియె వచ్చెఁ గొనుట ♦ ముఖ్యము వీనిన్.

*తే. దుష్టుఁడైనను నగ్రజుఁ ♦ దొలఁగకుంట
ధర్మమగుఁ గద యందువా? ♦ ధరణియందు
సహజు లందఱు భరతుని♦సాటి గారు
నాయనా! తండ్రికిం బుత్రు ♦ లేయెడలను. ౧౫ ౫౮౮

క. ననుఁ బోలియుండఁ జాలరు, నినుఁ బోలినసుహృదు లెచట♦నెఱి వెదకినన్
గనఁబడరు ధర్మమతు లి,ట్టి నరోత్తము లుంటయే గ♦డిఁది జగమందున్. ౧౬

చ. అని యిటు రాముఁ డాడిన మ♦హామతి ప్రాజ్ఞుఁడునైన సూర్యసం
దనుఁడు సలక్ష్మణుం డగుచుఁ ♦ దా నటు లేచి నమస్కరించి స
ద్వినయముతోడ నిట్లను వి♦భీషణు నాతని రావణప్రయు
క్తునిగ నెఱుంగుమా! దనుజ♦కూటము క్రూరము సుమ్ము! రాఘవా!. ౧౭

క. ఉచితజ్ఞులలో మేటివి, విచపలచిత్తుఁడవు నీకు ♦ విదితమె సర్వం
బిచటికి వచ్చిన యీతని, నెచటికిఁ జనకుండ నిగ్ర♦హించుటయె తగున్.

క. అని నాకుఁ దోఁచుచున్నది;, యనఘాత్మా! కుటిలబుద్ధి ♦ నారావణుఁ డీ
తనిఁ బంపంగ స్వవృత్తం,బును దాఁ దాఁచుకొని ప్రీతి ♦ పుట్టించి తగన్. ౧౮

---

* న సర్వే భ్రాతర స్తాత! భవంతి భరతోపమాః, మద్విధా వా పితుః పుత్రా స్సుహృదో వా భవద్విధాః-అనియూ. దీనివలన భరతునివంటి సోదరుఁడు, నావంటి పుత్రుఁడు, నీవంటి మిత్రుఁడు లోకమునఁ గలుగు టరిది యని యర్థము తేలును. కాఁబట్టి రాముఁడు స్వోత్కృష్టతను బొగడుకొనియె నని కొంద ఱూహింతురు. అట్టి భావము గలుగరాదు. సుగ్రీవునకుఁ గలిగిన శంకను బోఁగొట్టఁ దలంచి రాముఁ డీవాక్యమును చెప్పెను. యథార్థోక్తియందు స్వప్రశంసారూపదోషమును లేదనుట స్మృతిసమ్మత మని గ్రహించి యీలాటిశంకల విడువఁదగు.

తే. మనల నమ్మించి దాన నే♦మఱిన నిన్నొ
నన్నొ లక్ష్మణునో కొట్ట ♦ నున్నవాఁడు
కాన మంత్రులతో స్మృతిఁ ♦ గాంచవలసి
వచ్చు మనకును; క్రూరరా♦వణున కితఁడు. ౧౯ 593

[1]క. అనుజుండె కదా?; నమ్మక,మును నెట్లునుపంగవచ్చు; ♦ భూపాలక! యం
చని మాటలపొం దెఱిఁగిన, వనచరపతి రాఘవునకు ♦ వాక్యవిదునకున్. ౨౦

క. తెలియంగఁ బలికి యూరక, నిలువంబడెఁ; రాఘవుండు ♦ నెమ్మి తనరఁగాఁ
బలికిన యాసుగ్రీవుని,పలుకుల నాత్మను దలంచి ♦ పరిహారంబున్. ౨౧ 595

తే. మది విమర్శించి యత్యంత♦మంగళకర
వాక్యమును బల్కె నినజుతో; ♦ వనచరేంద్ర!
విను మితం డెంతదుష్టుఁ డై♦నను నదుష్టుఁ
డైన నితఁ డేమి కీడు చే♦యంగఁ గలుగు. ౨౨ 596

క. నాకును నాయాశ్రితులకు, నేకీడు నితండు చేయ ♦ నెట్లైనఁ దగం
డోకీశనాథ! క్రూరతఁ, గైకొనియొడు దనుజయక్ష♦గణమును మఱియున్.

క. [2]ధరణిం గల రాక్షసులను, బరికరములఁ గొనక నాకు ♦ స్వాంతంబున భీ
కరులం జంపు నభీష్టము, పరఁగిన నొకవ్రేలికొనను ♦ బడలుపఱుపనే. ౨౪

సీ. ధర్మాధికారము ♦ తన కెన్న లేనట్టి పావురం బొక్కటి ♦ పగతుఁ డైన
వ్యాధుఁ డొక్కండు స్వ♦వాసంబు చేరరా శీతాపనోదనా♦ద్యాతతోప
చారములను శాస్త్ర♦సరణిగా నొనరించి యాఁకలినిం దీర్ప ♦ నాత్మదేహ
మాంసంబుల నొసంగి♦మమత భుజింపుమీ యని నియోగించెని♦దంద ఱకును

తే. వినఁగఁబడినదియే గదా! ♦ వీరవర్య!
యాకపోతమువంటి తి♦ర్యక్కు గూడ
దనకళత్రము హరియించి ♦ తనవసతికి
వచ్చినట్టి వ్యాధునిఁ గానెఁ ♦ బరమకరుణ. ౨౫ 599

క. ననుఁబోటివాఁ డిఁ కేమిగ, నొనరింపఁగవలెనొ మదిని ♦ నూహింపుము నే
ననవలెనే యిట్లని; యిం,కను వినుమా! కణ్వమునికి ♦ గాదిలిసుతుఁడై. ౨౬

చ. మునిపతియైన కండుఁడును ♦ మున్ను మహోత్తరధర్మరూపమై
తనరుచు సత్యముం దెలుపు♦దాని నొకానొకగాథఁ జెప్పె దా
నిని వచియించెదన్ వినుము ♦ నీవు! హరీశ్వర! శత్రుసూదనా!
తనకరయుగ్మమున్ ముడిచి ♦ తన్నును గావు మటంచు వేఁడుచున్. ౨౭ 601

క. శరణము చొచ్చిన వానిని, బరమక్రూరుఁ డని తనకుఁ ♦ బాటిల్లెడు దు

1 వాక్యజ్ఞో వాక్యకుశలం తతో మౌన ముపాగమత్-అనిమూ. 2 అంగుళ్యగ్రేణ తాన్ హన్యా మిచ్ఛన్ హరిగణేశ్వర-అనిమూ.

స్తరమగు నపవాదంబును, హరింప శత్రువునునైన ♦ నగు గ్రహించిపర్.

తే. అంతియే గాని నొంపరా ♦ దతని నెపుడు;
భయముపడిగాని భీతిచేఁ ♦ బడలినట్టు
లభినయించుచుఁ గాని యా♦యహితవితతి
నుండి యొక్కండు వైరియే ♦ యుండలేక. ౨౮ 603

చ. తనమది నెంతయుం బగను ♦ దార్కొనుదానిని లోనడంచుకొం
చును శరణాగతుండయిన♦చో గురుశిక్షితుఁ డౌచు నీతి యం
దును గడు నమ్మకంబుగల♦దోషవిదుండు స్వకీయజీవితం
బును విడనాడియైనఁ బని♦పూని రిపుం దమిఁ గావఁగాఁ దగున్. ౨౮౹ 604

చ. శరణము చొచ్చువానిఁ దన♦శత్రువుఁ గాచిన నెట్టిభీతి యొ
క్కరణిని వచ్చునో యను ని♦కామభయంబునఁ గాని, శాస్త్రవి
స్ఫురదురుభావముం దెలివిఁ ♦ బొందనిహేతువుచేతఁ గాని, యా
యరివలనన్ స్వలాభమును ♦ నాత్మను గోరియొ కాని, స్వేచ్ఛచేఁ
గరఁగుమనంబుచే నయినఁ ♦ గాని, స్వశక్తికి నర్హమాగతిన్. ౨౯ 605

తే. న్యాయరీతిని వానిని ♦ నరసి కావ
కుండుటయె పాపహేతువౌ ♦ నుర్వి నెల్ల
వారు నిందింతు; రొక్కఁడు ♦ వైరి యొకని
పరిసరముఁ జేరి వానిని ♦ శరణు చొరఁగ. ౨౯౹ 606

తే. [1]వాఁడు రక్షింపఁదగుశక్తి ♦ వఱలి కావ
కూరకుండిన శరణార్థి ♦ యుగ్రశత్రు
హతుఁడె యైన నరక్షకుఁ ♦ డాదినుండి
చేసి యున్నట్టి సుకృతంబుఁ ♦ దీసికొనుచు. ౩౦ 607

క. దానికి ఫలముగ నాతఁడు, పో నర్హమునైనపదముఁ ♦ బొందును దానే;
గాన న్ శరణాగతుఁడగు,వానిన్ రక్షింపకున్న ♦ వచ్చు నఘము నూ!. ౩౧

ఆ. [2]అట్లు కావకుంట ♦ నమరపదంబునఁ, బొందఁజేయ దఘము♦నొందఁ జేసి
నరకమునకుఁ ద్రోయు ♦ నైజయశస్సును, బాడుసేయు వీర్య♦బలము లడఁచు.

క. అని కండుమునీంద్రుఁడు చెప్పినయుత్తమసూనృతోక్తిఁ ♦ బ్రియమున నేనుం
బనిపూని యొనర్చెద; న, మ్మునివాక్యము పాపహరణ♦మును ధర్మంబున్. ౩౨

క. అనుపమయశము నొసంగం,గను దగునది ఫలము నిచ్చు♦కాలంబున దే
వనికాయసేవితంబగు, ఘనపదము నొసంగునదియుఁ ♦ గావునఁ గొనుదున్.

---

1 ఆదాయ సుకృతం తస్య సర్వం గచ్ఛే దరక్షితః-అనియూ. 2 అస్వర్గ్యం చాయశస్యం చ బలవీర్యవినాశనమ్-అనియూ.

ఆ. [1]ఒక్కమాఱు కావు ♦ మో యయ్య నీవాఁడ
నార్తి బాధితుండ ♦ ననుచు నన్ను
గోరునేని భూత♦వారంబువలన నే
భయము గల్గకుండు♦పద్ధతిగను. 33 612

క. వానికి నభయ మొసంగుదు, నానిశ్చయ మిద్ది వ్రత మ♦నంగా నిదియే;
వానరనాథా! నిన్నే, జానుగ వరియించినట్టి ♦ శరణాగతునిన్. 33౻ 613

తే. ఈవిభీషణుఁ దోడ్కొని ♦ యిటకు రమ్ము
శరణుచొచ్చితి నన్నఁడై ♦ సంతసమున
నభయ మొసఁగితి, నప్పని♦యైన దితఁడు
శరణు సొచ్చిన యవ్విభీ♦షణుఁడు కాని. 3౪ 614

క. అనుజునివేషంబును గై,కొని వచ్చిన దుష్టమతియుఁ ♦ గ్రూరుఁడు నగు నా
దనుజేంద్రుఁడు గానీ వే, చని తోడ్కొని రమ్ము యెట్టి♦శత్రుని నైనన్. 3౪౻

చ. అని యిటు రాముఁ డాడఁ బ్లవ♦గాధిపుఁ డల్లన నాలకించి య
ద్దనుజవరేణ్యుఁడైనఁ దమిఁ ♦ దాలిచి తోడ్కొని రమ్ము నీవె యం
చని తనసమ్మతిం గొనఁగ ♦ నాత్మఁ దలంచుచుఁ జూపినట్టి మై
త్రి నెఱిఁగి లోనఁ బొంగి కుల♦దీపకు రాముని గాంచి యిట్లనున్. 3౫౻

సీ. ధర్మజ్ఞుఁడవు లోక♦తతినాయకుండవు పరులకు సుఖముఁ గూ♦ర్పంగ నున్న
వాఁడవు సన్మార్గ♦వర్తివి, సర్వశక్త్యన్వితుండవు నీవు ♦ హార్షదముగఁ
బలుకుట చిత్ర మే♦భంగిఁ గానగు నీకు సహజమే యిది; నన్ను♦ స్తవ మొనర్చి
ఫలమేమి నీకు ని♦మ్ములఁ గృపగల్గిన నే కదా ఫల మని ♦ యెంతు వేమొ!

తే. [2]నీమనంబునకే కాక ♦ నీచు నితనిఁ
జంపు మన్న నాయాత్మకు ♦ నైత మితఁడు
శుద్ధుఁడే యని తోఁచెడుఁ ♦ జామ్ము నీవు
హనుమయును జెప్పినట్టివా♦క్యములఁ బట్టి. 3౭ 617

తే. ముఖవికాసాదిలక్షణ♦ములను బట్టి
చక్కఁగా ననుమానించి ♦ రక్కసుగళ
నినదమునఁ దోఁచుసద్భావ♦మును గ్రహించి
మఱియు నెన్నో విధంబుల ♦ గుఱుఁతు లెఱిఁగి. 3౭౻ 618

క. చక్కఁగఁ బరీక్ష చేసితి, నిక్కవ మిది రామచంద్ర! ♦ నెఱిఁ బ్రాజ్ఞుండై
యిక్కడకు వచ్చి శర ణని, మిక్కిలి నిను వేఁడుచున్న ♦ మేటిదనుజునిన్. 3౮

క. మాతో సమునిగఁ దలఁతుము, చేతంబున నింక మైత్రి ♦ సిద్ధించెను గా

---

1 సకృ దేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ-అనిమూ. 2 మమ చాప్యంతరాత్మాయం శుద్ధం వేత్తి విభీషణం-అనిమూ.

సీతనితో మాకును, నా౯, బ్రీతుండై వానరేంద్రు♦విమలోక్తులకు౯. ౩౮౪
క. శ్రీరాముఁడు వనచరపతి, యారాక్షసుఁ దోడితేర ♦ నాగరుడునితో
సావిరాట్టువు వలెఁ దానే, యారక్కసుఁ గలసికొనియె ♦ నాదృతి చెలఁగ౯.
పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

—రాముఁడు విభీషణుని లంకారాజ్యమున కభిషిక్తునిఁ జేయుట.—

క. రావణునను జుఁడు ప్రాజ్ఞుం,డై వఱలు విభీషణుఁ డభ♦యమ్మును రాముం
డీవిధి నొసఁగఁగ హృష్టుం,డై విభుచెంతకును రాఁగ ♦ నాతుర మొప్ప౯.
క. తనయందు భక్తులగు నా,యనుచరులను గూడి భూమి ♦ నటుచూచుచుఁ బ్రా
క్తనువును వినయంబున వం,చి నృపాలుని మ్రోల వ్రాలె ♦ శీఘ్రగతి తగ౯.
తే. ధర్మమతియైన యాసుర♦తల్లజుండు
శరణుఁ గోరుచు నల్వురు ♦ సురరిపులును
దాను దివమునుండి భూ♦జానిచరణ
పంకజంబులపై భక్తిఁ ♦ బడియె నంత. ౨౪ 624
చ. సురరిపుతల్లజుండు కపి♦శూరులు కూడి యొకేమనంబుతో
నిరుపమరీతి నుండు సభ ♦ నింగిని నుండియె వచ్చి రాఘవుం
బరునిఁ బురాణపూరుషుని ♦ భవ్యమతిం గని ధర్మయుక్తమై
హరిగణహర్షదంబుఁ దగు♦నట్టిదియా పలుకొప్ప నిట్లను౯. ౩౪ 625
క నేరావణునకుఁ దమ్ముఁడ, నారావణుఁ డచట నన్ను ♦ నవమానింపం
గోరి సమస్తప్రాణుల, కారయ రక్షకుఁడవౌచు ♦ నలరెడు నిన్ను౯. ౪౪ 626
చ. శరణని వచ్చినాఁడ; ఘన♦సంపదల౯ సఖుల౯ బురంబును౯
వరుసఁ బరిత్యజించి తగు♦భంగిని నీవె శరణ్య మంచు నా
తురమున వచ్చినాఁడఁ గృప♦తో ననుఁ గావు, మదీయరాజ్యము౯
నిరుపమజీవితంబు మఱి ♦ నిశ్చలమౌ సుఖము౯ దలంపఁగ౯. ౫౪ 627
తే. నీయధీనంబు; లిఁక నాకు ♦ నీదుసేవ
పరమగతి యంచుఁ బలికిన ♦ పలుకులు విని
పరమవాక్కుల నూఱటఁ ♦ బడఁగఁ బలికి
యాదరంబున *దృష్టిచే ♦ నతనిఁ గాంచి. ౬ 628
చ. కరుణ వచించె నిట్లు నినుఁ ♦ గాచితి భీతి యిఁకేల? రాక్షసో
త్కరము బలాబలంబులను ♦ దథ్యముగా వచియింపు నాకు నం
చు రహితకష్టకర్ముఁడగు♦క్షోణివిభుం డిటు తన్నుఁ గూర్చి యా
దరమునఁ బ్రశ్నసేయ విని ♦ దానవనాథుబలంబుఁ జెప్పఁగ౯. ౭౪ 629

---

* లోచనాభ్యాం పిబన్నివ-అనిమా.

¹క. దనుజేంద్రుఁడు మొదలిడి యిట్లనియెన్; రాజేంద్రతనయ! యా రావణుఁ డా
వనజజుఁ డిచ్చిన వరమున, దనుజాసురతతికి భూతతతికిన్ మఱియున్. ౯

క. అనిమొన గంధర్వులకును, దనుమూడఁ దరంబుగాఁడు; ²ధూర్తుండగు నా
తనితమ్ముఁడు నాకన్నయు, ఘనవీర్యుఁడునైన కుంభకర్ణుం డలరున్. ౧౦ 631

చ. అనుపమతేజుఁ డాతఁడు రణావని నింద్రసమానమా బలం
బునఁ బోలుచున్; బ్రహస్తుఁడు; విభుప్రవరా! భటనాయకుండు శం
భునిగిరియందు యుద్ధమున మున్ను బలంబున మాణిభద్రునో
య్యనఁ బరుగెత్తఁ జేసెఁ; బవనాత్మజుఁ డీతనిఁ జెప్పియుండుఁ జూ!. ౧౧ 632

సీ. రావణుసూనుఁ డరాతిభయంకరుఁ డింద్రజిత్తనువీరుఁ డెల్లవేళ
లను శరసంధానమును జేయువాఁడొట నంగుళులకు దెబ్బ లంటకుండ
నల్లము దొడిగి వీర్యమునఁ బొల్చి యభేద్యకవచంబు ధరియించి కార్ముకంబు
దాల్చియుద్ధంబునఁ దానిల్చియునదృశ్యుఁడై; యుండు; నదియెట్టులందు వేమొ

ఆ. యాతఁ డగ్నిహోత్రు నతిహోమములఁ దృప్తి
నందఁజేసి యుద్ధమందు నలరు
వ్యూహములకు నగ్నిహోత్రునిమహిమచేఁ
గానరాక వైరిగణముఁ జంపు;. ౧౩ 633

క. ఆతనికి మహాపార్శ్వుఁ, డాతతబలుఁడో మహోదరాఖ్యుఁడు క్రూరుం
డై తగు నకంపనుఁడు వీ, రే తఱి సునసహాయులును భటేశ్వరులు సుమీ!. ౧౪

తే. కామరూపులు దిక్పాలకప్రతిములు
మాంసశోణితభక్షకుల్ మఱి యుదగ్రు
లగుచుఁ బదికోట్లు లంకాపురాంతరమునఁ
గాపురంబున్నవారు రాక్షసులు రామ!. ౧౫ 635

క. వీరలతోఁ గూడియె సుర,వైరివిభుం డతఁడు లోకవర్యులతోడన్
బోరెను ధీరుండయి సుర,వీరులతో దిక్పతులను వెస భజించెన్;. ౧౬

చ. అనిన విభీషణోక్తి విని యాదృఢవిక్రముఁడైన రాముఁ డా
త్మను సకలంబు నెంచి బహుమానము మీఱ వచించె నిట్లు లో
యనఘ! విభీషణా! యిట మహాత్తరశౌర్యముచేత రావణుం
డానరిచినట్టి కార్యముల నొక్కటి నేఁ దలపోయ లెక్కఁగన్. ౧౭ 637

క. దనుజేంద్రు దశాస్యుఁ బ్రహస్తుని రావణుబంధుజనుల దురమున వధియిం
చి నినుం బతిగాఁ జేయుదు, విను మిది సత్యంబు సుంత వృథగా దెపుడున్.

క. దనుజుఁడు ధరణికిఁ జెంతను, గనుపట్టు రసాతలంబు గానీ బలియుం

---

1 గంధర్వాసురరక్షసామ్ - అనిమూ. 2 రావణానంతరో భ్రాతా మమ జ్యేష్ఠశ్చ వీర్య
వాన్-అనిమూ.

డిన పాతాళము గానీ, తనగురువగు బ్రహ్మయుండు ♦ తల్లోకంబుల్. ౧౯
క. శరణం బని చొచ్చిన నా,శరములఁ దప్పించుకొనఁగఁ ♦ జాలఁడు ప్రాణో
త్కరయుక్తుఁడైనఁ బెనుసం,గరమున రావణునిబంధు♦గణపుత్రులతోన్.
క. పౌరిపుచ్చ కయోధ్యను నేఁ, జొర నిట్లని నాకు మిగుల ♦ శూరులుగా నీ
ధరఁ దగుభ్రాతృత్రితయము, బరికించుచు నొట్టిడుదును ♦ వారలపైనన్. ౨౦
చ. అనుటయు నెట్టికార్యమును ♦ నైనను లీలఁగఁ జేయఁ జాలురా
మునిమృదువాక్యముల్ దనుజ♦ముఖ్యుఁడు ధర్మహితాత్ముఁ డాదృతిన్
విని తలవాంచి మ్రొక్కి యిటు ♦ విన్నపముం దమిఁ జేయఁబూని నీ
వని దనుజాళిఁ జంపుసమ♦యంబున సాయమొనర్తు నేనుఁ జూ!. ౨౨ 642
క. లంకాపురి నెదిరించెద, జంకక నాశక్తికొలఁదిని ♦ శత్రుబలము నా
బింకముకొలఁదినిఁ జంపెద, నింకను నేమాన తన్ను ♦ నెంతయుఁ బ్రేమన్. ౨౩
క. ఈరీతి మాటలాడెడు, వీరుని నాతనిని రాజ♦వీరుఁడు కరుణా
పూరితదృష్టిం గని తమిఁ, జేరం దీసికొని కరముఁ ♦ జేర్చెఁ గవుఁగిటన్.
క. తనపిన్నతమ్ము నంతటఁ, గని తుష్టిం జూచు వేగ ♦ కడలిజలంబుల్
గొనిరమ్ము మహాప్రాజ్ఞ ని,తని నాజలమునను దనుజ♦తతినాథునిగన్. ౨౪ 645
ఆ. ఇతఁడు కోరకున్న ♦ నిట్లు చేయఁగ నేనుఁ, దలచినాఁడఁ గానఁ ♦ దత్క్షణంబ
యసురవిభునిఁ బ్రీతి ♦ నభిషేక మొనరింపు, మిట్టి పనికిఁ దగుదు♦వీవె సుమ్ము.
క. అని రాఘవుండు పల్కంగనె లక్ష్మణుఁడు పతియాజ్ఞఁ ♦ గపిగణముఖ్యుల్
గనుచుండ వారినడుమను, ననువుగ దనుజేంద్రుగాఁగ ♦ నభిషేకించెన్. ౨౬
ఆ. వేగ రాముఁ డవ్వి♦భీషణుపై నిట్లు, చూపినట్టి కృపను ♦ జూచి కపులు
హర్ష మలర నఱచి♦యామహాత్ముని రాము, బాగు బాగటంచుఁ♦బలికి రంత.
క. మంతనమున నొకతఱి హను,మంతుఁడు సుగ్రీవుఁడు గుణ♦మహితుని గీర్త్యా
క్రాంతదిగంతు విభీషణు, నంతసమునఁ బలికి రిట్లు; ♦ సాగర మెపుడున్. ౨౮
తే. దుస్తరంబగుఁ దలపోయఁ ♦ దోఁప దవధి
వరుణునకు నాటపట్టు, తీ♦వ్రప్రతాపు
లైన యీకపివర్యుల♦తోను మనము
దాఁటఁ గలమెట్టు లీసము♦ద్రమును జెపుమ. ౨౯ 650
క. మన మీబలములతోడ న,దనదీపతియైన వరుణ♦ధామమును జవం
బున నెట్లు దాఁటఁగలమో, యనెడునుపాయంబు తోఁప ♦ దరసిన మాకున్.
చ. అన విని ధర్మవేత్తయగు♦నాదనుజేంద్రుఁడు వారితోడ ని
ట్లనియెను; రాఘవుండు వరు♦ణాలయమున్ శరణంబు పొందనా
వననిధి యిద్ది రాఘవుని♦వంశమునన్ గుఱుకీర్తిఁ గాంచి యు
ర్విని జెలువారు నానగర♦విశ్వవిభూత్తము నాత్మఁజాళిచేన్. ౩౧ 652

క. మును త్రస్వంబడి యింతిం,దని చెప్పఁగ రాని కొలఁది ♦ నలరెడు మతిమ
ఘ్నుఁడైన సముద్రుండును, ఘనమున నాయుపకృతిని స♦మస్తమెఱుఁగుఁజూ!.

చ. శరణముఁ జొచ్చినంత నృప♦సత్తముకార్యమురీతి నెంచి యా
దరమున మేలు చేయుఁ దఱిఁ ♦ దప్పక యంచు విభీషణుండు సా
గరుని యుదంతముం దెలియఁ ♦ గల్గినపండితుఁ డౌటఁ దోఁచిన
ట్లరసి వచింపఁగా వినుచు ♦ నాహనుమంతుఁడు వానరేంద్రుఁడున్. ౩౨½ 654

*తే. రామలక్ష్మణులున్న యా♦భూమిఁ జేరి;
రంత విపులతరంబగు ♦ నట్టి గళము
తనరు సుగ్రీవుఁ డాదృతి ♦ దనుజనాయ
కునిశుభోక్తినిఁ జెప్పఁ బూ♦నె నిటు లెంచి ౩౩½ 655

క. తనయంత ధర్మశీలుఁడు, గనుకన్ శ్రీరాముఁ డట్లు ♦ కపిపతి యొఱఁగిం
చిన యాయుపాసనమునకు,ననుమోదముఁ జూపె; రాముఁ♦డంతముదమునన్.

చ. తనగురు తేజ మెల్లఁ దగ ♦ దక్షుఁడు తా నగుఁ గార్యముల్ ఘన
ర్పుడు నటులయ్యు న్యాయమును ♦ బట్టి హరీశ్వరుపల్కు గౌరవిం
చునటులఁ బ్రీతిమై స్వసహా♦యుం గని సుస్మితపూర్వకంబుగా
ననియె విభీషణోక్తి మది ♦ నారయ నాకును సమ్మతంబు సూ!. ౩౪½ 657

క. నీకును సుగ్రీవునకును, నాకరణిని సమ్మతంబె ♦ యైనఁ బలుకుమా!
యాకపిపతి పండితుఁడగు, నీకున్ దగుమంత్రమందు ♦ నేర్పు మిగులఁగన్.

తే. ఏది మీ కిద్దఱకు మది ♦ కిష్ట మగునొ
దానిఁ దగ నిశ్చయించి నా♦తోను జెపుఁడ;
యనిన వీరులు వారిద్వ ♦ రంజలులను
బట్టి రామున కిట్లని ♦ పల్కి రపుడు. ౩౭ 659

తే. ఏయుపాయంబు తోఁచని ♦ యిత్తఱి సుఖ
ముగను గార్యంబు సాధింపఁ ♦ దగినరీతి
నివ్విభీషణుఁ డాడిన♦యీపలుకులు
మాకు నిష్టము లేల కా♦వో కృపాత్మ!. ౩౮ 660

క. ఘోరంబయి గురుతరమగు, వారిధి నిద్దాని సేతు♦బంధనమున దు
ర్వార ప్రతాపమున నిఁక, వారింపక లంక కరుగ♦వచ్చునె? తలఁపన్. ౩౮½

క. సుర లసురులు దివిజగణే,శ్వరుఁడును నీత్రోవ విడిచి ♦ సాధింపఁగ లే

* తత శ్చాఖ్యాతు మారేభే విభీషణవచ శ్శుభమ్, సుగ్రీవో విపులగ్రీవ స్సాగర స్యోపవే శనమ్-అనిమూ. ఇచటఁ జెప్ప నారంభించెనని తోఁచును. అవల రాముఁ డందుకు సమ్మతించెనని యున్నది చెప్పినవిధము లేదని శంకింపరాదు. ప్రాయికముగాఁ గవులశైలి యిట్టిది. చెప్పినట్లే గ్రహింపవలయు.

రురుబలమున లంకను; నో,ధరణీశా! మంత్రశక్తిఁ ♦ దగు నీతఁడు నూ!. ౮౦½
క. కనుక విభీషణుఁ డాడువ,చనము యథార్థంబె కాన ♦ సరగున నశ్లే
యొనరింపుఁ డింకఁ గాలం,బును నూరక పుచ్చవలదు ♦ భూపాలా మా!. ౮౧
తే. చాలు నాలస్య మిత్తఱి ♦ సైన్యములను
గలిసి రావణుఁ డేలులం♦కకును బోయి
చేరునట్లు ప్రార్థింపుఁ డీ♦సింధువు నని
పల్కె శ్రీరాముఁ డంతట ♦ భద్రమతిని. ౮౧ 664
*తే. నదనదీపతియా వార్ధి♦నాథుతీర
మందు దర్భలు పఱచి తా ♦ నందు వేది
యందు హుతవహుఁడుం బోలె ♦ నలరుమదిని
బవ్వళించెను గార్యంబు♦భంగి నెఱిఁగి. ౮౨½ 665

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౨౦ - వ సర్గము.

{ రామాదులు లంకపైకి వచ్చుట విని శుకుఁడను వానిని రావణుఁడు పంప వానరులు వానిం బట్టుకొనుట. }

క. తరువాత లంకనుండియొ, యరుదెంచి పరాక్రమాఢ్యుఁ♦డా శార్దూలుం
డురువార్ధితీరమునఁ గపి,వరపాలితకీశబలము ♦ వచ్చి విడిసినన్. ౧ 666
క. కనుఁగొనియె నేర్పునన్; దు,ర్గమమునఁ దగి రాక్షసులకు ♦ రాజయి బలిమై
తనరెడు రావణునకు నా,దనుజుఁడు చారుండు వాఁడు ♦ తగినయుపమతోన్.
చ. వనచరసేన నెల్లఁ గని ♦ వైళమ లంకకుఁ బోయి రావణుం
గని యిటు పల్కె; నల్లదె య♦గాధముగాఁ దగి యప్రమేయమై
వనధిద్వితీయ మిద్ది యని ♦ పల్కఁగనై కపిభల్లుకాళి లం
కను గబళింప వచ్చెడిని; ♦ గార్ముకముల్ శరవర్యముల్ తగన్. ౩½ 668
సీ. దశరథభూపేంద్ర♦తనయు లిద్దఱు రామలక్ష్మణుల్ సోదరుల్ ♦ లలినయున్న
స్థలమునకున్ రాఁగఁ♦దలఁచియున్నా రఁటనతులకాంతులఁ గ్రాలు♦నాయిరువురు
సంద్రముం జేరి య♦చ్చట నిల్చియున్నారు;కపిసైన్య మది నలుఁ♦గడల నెట్లు
గాంచిన దశయోజ♦నాంచితస్థలమును నావరించి చెలంగె ♦ నతిజవమున
తే. దాని తత్వ మెఱుంగఁగాఁ ♦ దగు నృపేంద్ర!
నీదుపంపున దూతలు ♦ నేర్పు మెఱయ
నిప్పుడే చని వారల ♦ నెఱిఁగి రాఁగ
వలయు; దానము సామము ♦ వలసినట్లు ౬½ 669

---

* సంవివేశ తదా రామో వేద్యామివ హుతాశనః-అనిమూ.

క. ఈవిషయంబున భేదం, బేవిధమున నెద్ది తగునొ ♦ యెఱిఁగి యొనరుపం
గా వలయు దండమున కట,నేవడువున వీలు లే ద♦హీనబలము నూ!. ౭

మ. దనుజేంద్రుండగు రావణుండు తదనం♦తం బెల్ల నాలించి చ
య్యన నవ్యగ్రమతిన్ స్వకృత్యమును జే♦యం జాలఁగా నెంచి; యే
పనినేఁ జేయఁగఁ జాలువారలను దాఁ ♦ బ్రాఘుండుగా నొప్ప నా
దనుజున్ వీరు శుకాఖ్యుఁ గాంచి పలికెన్ ♦ దాత్పర్య మేపారఁగన్. ౮౫ 671

క. చని నీవు వానరేంద్రుని, ఘను నాసుగ్రీవుఁ గాంచి ♦ కఠినంబే గా
క నితాంతము మృదువయుయిం,పునగులెక్కుడు వాక్కులలరఁ♦బూనికమీఱన్.

క. నామాటలుగా నించుకయే, మీఱక యిట్టులను; హ♦రీశ్వర! వినుమా!
భూమిం బేరొందిన కుల,మౌ మర్కటములను నీది ♦ యశమునఁ బొలుచున్.

చ. కనుక నకారణంబుగఁ బ♦గం గొనకుండు, మహాబలుండవౌ
టను నిల నల్పమానవుల ♦ డాంభికులన్ గొలువంగ రాదు; పా
వనమగు బ్రహ్మవంశజని ♦ భాసిలు ఋక్షరజుండు వానికిం
దనయుఁడ వీవు కావుననె ♦ తప్పక బంధుఁడ వౌదు నాకు నూ!. ౧౦ 674

ఆ. రాము నాశ్రయించు ♦ లేమి లాభము నీకు, నాశ్రయింపకున్న ♦ హానియేమి
కనుక నిష్ఫలంబు♦గాఁ దగువైరంబు, తగదు నాకు వాలి♦తగు సఖుండు. 675

క. దానిం బట్టి సహోదరుఁ,డౌ ననఁదగు నిన్ను వాన♦రాధిప! నాతోఁ
బూనుము సఖ్యము సేయఁగ, జానకిఁ గొని తెచ్చి తప్పు ♦ సల్పితి వనెదో?.

క. మతిమంతుఁడైన నృపసుతు,సతి దొంగిలి తెచ్చినను బొ♦సంగదు దానన్
మతిమంతా! కపినాయక!, క్షితి నేమియు హాని నీకుఁ ♦ జేరదు పురినిన్.

శా. ఆరంభించినకార్య మెట్లుడుగనౌ ♦ నం చాడెదో? లంకనాఁ
బారావారసమావృతం బగుటచే ♦ వారాశినిం దాఁటి రా
నేరీతిన్ నరకీశసంతతికిఁ గా ♦ దెన్నంగ గంధర్వదై
త్యారుల్ చేరఁగరాదు వానరులు మ♦ర్త్యాళుల్ తగన్ జాలునే. ౧౨౫ 678

చ. అని వచియించినాఁడ నని ♦ యాతని కెంతయుఁ జెప్పు మన్న నా
దనుజవరేణ్యునాజ్ఞఁ గొని ♦ తత్క్షణ మాశుకుఁ డొక్కపక్షియై
చనఁదగు నంచుఁ దత్తనువు ♦ జానుగఁ గ్రాలఁగ నభ్రవీథి కొ
య్యనఁ జని వానరాళిగల♦యుచ్ఛ్రటికిన్ నడిఁ బోయెఁ బూన్కితోన్. ౧౩౫

క. వననిధిమీఁదను వినువీ,థిని బహుదూరమ్ము పోయి ♦ తీరంబున ను
న్ననిఖిలసైన్యము గని యా,వినువీథిన యుండి యతఁడు ♦ వేడుక మీఱన్.

*క. తనతోడ దురాత్ముండగు, దనుజేంద్రుఁడు పల్కినట్లు ♦ తప్పక వినిపిం
చెను సుగ్రీవుని గని; యా,వనచరు లమ్మాటలు విని ♦ వానిన్ బలిమిన్. ౧౫

* సర్వ ముక్తం యథావిష్టం రావణేన దురాత్మనా-అనిశూ.

తే. పట్టుకొని పిడికిళ్లను ♦ గొట్టి పక్ష
ములను విఱుగంగఁ జేయఁగ ♦ నెలమి మింటి
కెగసి ముట్టడి సల్పి ర ♦ క్షోభుమీఱ
బలిమి నాతనిఁ గైకొని ♦ వార లంత. ౧౭ 682

క. పడఁద్రోయఁగ నటనుండియొ, పుడమిని వేగముగఁ బడియొ ♦ భూరికపీంద్రుల్
కడువడిఁ బీడింపంగ శుకుఁడు రామునిఁ జేరుకొనుచుఁ ♦ గొంకక పలికెన్.

క. దూతల వధింప రెవ్వరు, చేతస్సులఁ గరుణ లేక ♦ చేరి వధింపన్
బ్రీతులయిరి వానరు లిట, నీతఱి వల దనుచు నిలుపు ♦ మింకఁ జక్కంగన్.

సీ. ప్రభువు వచించిన ♦ పల్కును జెప్పక యొవ్వఁడు స్వమతంబు ♦ నితరులకును
బలుకునో తనకుఁ జె♦ప్పనిమాట చెప్పిన యాదూత వధకర్హుఁ ♦ డగును జుమ్ము;
శుకుఁ డిట్లు చాల నే♦డ్చుచుఁ బల్కినట్టి యావచనంబు విని రఘు♦వర్యుఁ డతనిఁ
గరుణించి తాడన♦కర్మము నొనరించు వనచరేంద్రులఁ గని ♦ యనియె వీనిఁ

[1]ఆ. చంపఁ బూనకుఁ డింకఁ ♦ జాలు సంచని పల్క
నతఁడు విడువఁబడుచు ♦ నాకపికృత
పీడనమున దృఢత ♦ వీడి తేలిక గని
నట్టిపక్షములను ♦ నభ్రమునకు. ౨౦ 685

క. చనఁ జాలి వనచరేంద్రున, కనియెన్ మరలను; హరీశ! ♦ యతిశయబలమున్
గని శక్తియలర విక్రమమునఁ బొల్చినవాఁడవు కపి♦ముఖ్యుఁడవు సుమా!.

క. దనుజుండు లోకరావణుఁ, డనఁబడు వాఁడొను గాదె ♦ యట్లగుటను నే
నును నీవలనం బ్రతిభాషను గొనకయె పోయినంతఁ ♦ జంపును నన్నున్. ౨౨

ఉ. కావున నేమి చెప్పఁదగుఁ ♦ గార్యము దాని వచింపు మన్న; నా
రావణుదూతవాక్కుఁ గపి♦రాజు మహాబలశాలి వించు నా
రావణుదూతతో ననియె ♦ రామునిమైత్రి [2]నదీనసత్త్వుఁడై
నీవిభుచెంత కేగి యవి♦నీతుని నాతనిఁ గాంచి యీగతిన్. ౨౩ 688

క. నామాటలుగాఁ జెప్పుము, నామిత్రుఁడ వీవు గావు ♦ నాకుఁ గరుణ నీ
పై మరలింపన్ హేతువ,దేమాడ్కిం గనినఁ దోఁప ♦ దించుకయైనన్. ౨౪

సీ. [3]ఉపకారమును నాకు ♦ నొక్కవు డేనియుఁ జేయలే దటుగాన ♦ నేయెడలను
బ్రియుఁడవు గావు నా♦ప్రియమిత్రుఁడా రాఘవున కీవు నీబంధు♦జనులు వైరు
లగుటచే నాకును ♦ బగవాఁడవే యౌదు; వుపకార ముంపని♦మ్మురుబలుఁడను
వాలిమిత్రుఁడ నొంట♦భ్రాతృతుల్యుండనుగద! యుంచుఁ బల్కు దో♦కడువిరోధి
ఆ. యైన వాలివోలె ♦ నంతంబు నొందింప, నర్హుఁడ వగు దీవు ♦ హరియునైన

---

1 స చ పత్త్రేఘు ర్భాత్వా-అనిమూ. 2 తూర్ణ మదీనసత్త్వః-అనిమూ. 3 న చోపకర్తా
ఽసి న మే ప్రియోఽసి, అరి శ్చ రామస్య సహానుబంధః-అనిమూ.

నాపురంబుఁ జొరఁగ ♦ నోపునే యంటివే, నిన్ను నీదుసుతుల ♦ నీబలముల.

క. నీదాయాదుల బంధుల, నే దయయే లేక పూన్కి ♦ నీఱొనరింతుర్;
నాదగు భూరిబలంబును, గాదనక భవత్పురంబుఁ ♦ గని భస్మముగన్. ౨౪

తే. చేయఁ జాలును; మఱియొక ♦ మాయఁ బూని
వేఱు స్థలమునకుం బోవు♦విషయమందు
నేమి యొనరింతు వంటివా! ♦ యింక మూఢ!
సురలు సురపతియును వచ్చి ♦ యరసి నిన్ను. ౨౪౼ 692

తే. కాచినను, నీవు నెక్కడఁ ♦ గానఁబడక
పోయినను సూర్యద్వారంబు ♦ పొంతనున్న
నట్టి పాతాళమున కేగి ♦ యందు నున్న
రాముచేఁ జావకుండంగ ♦ రాదు సుమ్ము. ౨౬ 693

చ. జనపతి వైచు బాణములు ♦ సత్వరమే నినుఁ జుట్టుముట్టి లో
కనిచయమందు రాక్షసులు ♦ గాని పిశాచములైనఁ గాని గా
వను దగునట్టి యాయసుర♦వర్యులు గాయకులైనఁ గాని నా
మనమునఁ జూడ లేరు కృప♦మైకొనఁ గావవలంతు రెవ్వరున్. ౨౭ 694

తే వృద్ధుఁడై యసమర్థుఁడై ♦ వెలయు నాజ
టాయువును జంపినందున ♦ నే యశంబు
వీర్యవిషయంబునన్ నీకు ♦ వెలయఁ గలదొ;
యతివఁ దెచ్చెదు తఱిఁ జేయ♦నవుపు గాక. ౨౭౼ 695

క. ఊరకయుండెను గద మా, శ్రీరాముం డిప్పు డేమి ♦ చేయు ననెదవో
యారమణి విశాలాక్షిని, భూరమణుఁడు రాముఁ డున్న♦పుడు కాకున్నన్.

క. ఆతనితమ్ముఁడు లక్ష్మణుఁ, డాతరుణికిఁ జెంతనున్న ♦ యపుడే నీవి
ఖ్యాతబలంబు గనంబడ, నాతఱిఁ దెచ్చితివె? వార ♦ లట లేనియెడన్. ౨౮౼

క. కొనివచ్చినావు దానన్, గనఁబోవునవర్థ మెన్నఁ♦గా లే విసిరో;
ఘనబలుని మహాత్ముని దే,వనికరదుర్ధర్షు రాము ♦ నతివిక్రమునిన్. ౨౯ 698

ఆ. నీకు నంతకుం డని యిపుడును నెఱుంగ
వనుచుఁ జెప్పు మనియె; ♦ నంత వాలి
తనయుఁ డఖిలకీశ♦తల్లజుఁ డంగదుఁ
డర్కతనయుఁ గాంచి ♦ యనియె నిట్లు ౩౦ 699

చ. హరివర! వీఁడు దూతయగు ♦ నయ్య! దురాత్మునిచారుఁడంచు నా
కరయఁగఁ దోఁచుచున్న దితఁ ♦ డందఱిముందటనుండి యాత్మలో
వరుసఁగ నస్మదీయభట♦వారము రీతి నెఱింగినాఁడు క
ర్బురునిఁ దగంగఁ గట్టఁదగుఁ ♦ బోవఁగనీయఁగ రాదు లంకకున్. ౩౦౼ 700

తే. ఇద్దియే నాకు నిష్టమై ♦ యిప్పు డున్న
యది యనఁగ నంత సుగ్రీవు♦నాజ్ఞ నొంది
హరులు వినువీథి కెగసి యే♦యుండ లేని
పగిది నేడ్చెడు శుకునిని ♦ బట్టి కట్టి. ౩౨ 701

క. చనకుండఁ జేసి రాగ్రహ,మున మిక్కిలి చెలఁగుకీశ♦ముఖ్యులు తన్నున్
గనికరము లేక పీడిం,చిన శుకుఁడు మహాత్ముఁడైన ♦ శ్రీరాఘవునిన్. ౩౩

తే. పేరుకొని యార్చుచుం బల్కెఁ ♦ బృథ్వినాథ!
నాదు ఱెక్కలు విఱుచుచు♦న్నారు బలిమిఁ
గరుణ యిసుమంతయును లేక ♦ కపులు నాదు
నయనముల లాగుచున్నారు ♦ నన్నుఁ గావు. ౩౪ 703

తే. [1]నిరపరాధిని నే నొట ♦ మరణ మొందు
వాఁడ నే నిందు జననాది♦పరమపదము
నొందుదాఁక నే నెట్టి య♦త్యుగ్రపాప
ములను జేసితినో యివ్వి ♦ తొలఁగి నన్ను. ౩౫ 704

క. నినుఁ బొందుఁ జుమ్మి యనియే,డ్చెను; రాముం డపుడు శుకుని♦చింతను విని వా
నిని జంపనీక దూత ని,తని వదలుం డంచుఁ గీశ♦తతి కాజ్ఞ యిడెన్. ౩౬ 705

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

---

౨౧ - వ సర్గము.

{ రామఁడు సముద్రునిఁ బ్రార్థించి విసికి బాణప్రయోగము సేయఁ బూన లక్ష్మణుఁడు వలదనుట. }

చ. [2]వననిధివేలయందు రఘు♦వర్యుఁడు శత్రునిషూదనుండు ప్రా
ర్థనమును జేయఁగాఁ గఠిన♦దర్భలు వైచి మహాసముద్రునిం
గని కరయుగ్మముల్ మొగిచి ♦ కమ్రతరంబయి భోగిదేహ మ
ట్లనుపమమార్దవంబు గల ♦ యాత్మభుజంబును దిండుగాఁగఁ గై
కొని తమిఁ బ్రాఙ్ముఖుం డగుచుఁ ♦ గోరిక మీఱఁ బరుండెఁ బూన్కితోన్.

సీ. [3]శ్రీరామచంద్రుద♦క్షిణబాహువు మును కనకరత్నాభర♦ణనికరాంచి
తమయి యొప్పారెడుఁ♦దరుణులు సైరంధ్రు లతిగభీరాళియు ♦ లాదరమునఁ

---

1 ఏతస్మి న్నంతరే కాలే య న్మయా వ్యాహృతం కృతం, సర్వం తదుపపద్యేథా జహ్యాం చే ద్యది జీవితమ్-అనిమూ. 2 దర్భా నాస్తీర్య రాఘవః-అనిమూ. దర్భాన్ శితాగ్రకుశాన్-అని వ్యాఖ్య. 3 భుజైః పరమనారీణా మభిమృష్ట మనేకధా-అనిమూ. భుజైః పరమనారీణా మభిమృష్ట మితి. రామ స్యైకదారత్వా త్పరమనారీశబ్దేన శ్రేష్ఠపరిచారికా వివక్షితాః-అనివ్యాఖ్య. దీనిచేఁ జెక్కుమంది భార్యలు కలరను దుర్వాదము పటాపంచలు కాక మానదు.

గనక కేయూరముల్ ♦ గ్రాల ముక్తారత్నభూషణంబులతోడఁ ♦ బొలుచు హస్త
ములతోడ బహువార♦ములుచందనాగురుముఖవస్తుసముదయ♦ములనునలుగు
తే. విడియుఁ బూఁతలు పూసియు ♦ నింక నెన్నొ
విధములం గయి చేయఁగ ♦ వెలయుచుండు
నద్ది పరిమళయుక్తమై ♦ యలరుచుండు
నరుణచందనచర్చల ♦ నందియుంట. ౩ 707

క. బాలారుణరుచు లట్లుగ, వాలాయము చెన్నుమీఱి ♦ వఱలును; మఱియున్
మేలైన హంసతూలము,చే లలితంబైనపాన్పుఁ ♦ జేరినవేళన్. ౪ 708

క. గంగాజలగతతటుకు,సంగమువలె లలితమగుచు ♦ నవనితనయదా
మంగళమగుశిరముపయిఁ జెలంగుచుఁ జెలువారుచుండె ♦ లలితతమంబై. ౫

చ. అని యుగతుల్యమై రిపుల ♦ కార్తిని గూర్చుచు, సజ్జనాళికిన్
ఘనతమమోదముం గలుగఁ♦గా నొనరించుచు దీర్ఘమౌచు, నా
వననిధి దాఁకఁ బెంపఱర ♦ వర్ధిలు భూమికి నాశ్రయంబుగాఁ
దనరుచుఁ జూడఁజూడ విత♦తంబయి సొంపుల కాశ్రయంబునై. ౬ 710

సీ. అప్రదక్షిణముగా ♦ నంబుల విడిచెడుతఱిని జ్యాఘాతముల్ ♦ దాల్చియుండు
నదియయి, పరిఘము ♦ ట్లతిదీర్ఘమయి గోసహస్రములన్ బ్రాహ్మ♦ణాళికొసఁగి
నదియయి, విఖ్యాతి ♦ నందినదై యున్న యాదక్షిణభుజము ♦ నతిసమర్థుఁ
డైన రాముఁడు దిండు ♦ నట్లొనరుచుకొని; మదిలోన నాకిప్డు ♦ మరణ మేని
ఆ. వనధితరణ మేని ♦ యొనరుఁగా కని పూన్కి
యొప్పఁ జేసికొనుచు ♦ నొగి నియతులఁ
గాయశుద్ధిఁ దాను ♦ గావించుకొని ప్రయ
తుఁడయి మౌన మూని ♦ తోయనిధికి. ౭ 711

తే. ఎదురుగా శయనించె, ని ♦ ట్లైసఁగునియమ
మునను దర్భాసనముగల ♦ మొఱకు నేల
రమణ శయనించియుండఁ ద్రి♦రాత్రము లెటొ
గడచె; నయవిదుఁడైన ధర్మ♦కలితుఁ డగుచు. ౧౦ 712

క. తనరారురాముఁ డీగతి, దినత్రయము నొక్కరీతిఁ ♦ దెంపున శయనం
బును గని సరిద్విభుండగు, వనరాశి నుపాసనంబు ♦ భక్తిని సల్పెన్. ౧౧ 713

*క. అతిమందమతి సముద్రుఁడు, క్షితిపతి రాముండు నియతి ♦ చెలఁగ విధిని ద
న్నతిభక్తిఁ బూజసేసిన, నతనికిఁ గన్పడక యుండె ♦ నజ్ఞతవలనన్. ౧౨ 714

క. వననిధిపయి రాముం డం,త నించు కాగ్రహముఁ బూని ♦ తనకనుఁగొనలం
దును రక్తిమమ్ము తోఁపఁగఁ, దనచెంగట నున్న చిన్న♦తమ్ముని ఘనునిన్. ౧౩

* యథార్హ మభిపూజితః-అనిమా.

క. అనుపమలక్ష్మణుఁ గని యి,ట్లనియెను; సాగరుఁడు నాకు ♦ నగపడకున్నాఁ
డనుజా! యీతనిగర్వముఁ, గనఁబడెఁ గద! లోకమందు ♦ క్షమ శాంతంబుల్.

తే. తప్పు సైచుట ప్రియవాది♦తఁ దెలఁగుట
మొదలుగా సాధుసద్గుణం♦బులు దురాత్ము
లందుఁ జూపిన నసమర్థుఁ ♦ డందు రతని;
నట్టివారికిని సమర్థుఁ ♦ డెట్టిఁ డనెదొ?. ౧౪ 717

చ. వినుతులఁ దన్నుఁ దానె కడు ♦ నింతగ సంస్తుతిఁ జేసికొంచు నె
మ్మనమున నిర్దయం జొనిపి ♦ మాటికి మాటికి వంచకుండునై
జనులను బాఱఁదోలుచును ♦ సజ్జనదుర్జనభేదహీనుఁడై
యనయము దండనంబు తగు ♦ నంచు నొనర్చుచు నున్న దుర్జనుల్. ౧౫

క. తెలివి యన లేని జనములు, తలఁతురు శక్తునిగ; ననుజ! ♦ ధరణిని నిందుల్
దలపోయ *సామమున నే, బలవంతుండనెడుకీర్తిఁ ♦ బడయం డెవఁడుల్. ౧౬

సీ. సామముచేతనే ♦ శౌర్యవంతుండను యశమును బడయఁ డే♦యుగ్రుఁడయిన
ననిమొన సామంబు♦నను విజయంబును బొంద శక్యము గాదు ♦ పూని దండ
నమె వీనికిఁ సాధ♦నము సుమ్ము లక్ష్మణా! మకరాలయం బిద♦న్నచ్ఛరాళి
నిర్భిన్నమకరమై ♦ నిరతనిరుద్ధతోయంబయి యుండనౌ ♦ నరయు మకర

తే. శవము లెల్లను దేలాడ ♦ సత్వహీన
మగుచు నుండును జూడు; మ♦హాశరీర
ములఁ జెలంగెడు పాముల ♦ బలుతనువుల
[1]హాస్తిమత్స్యకరంబుల ♦ నడరి నేను. ౧౭ 720

చ. శరములఁ ద్రుంచివైచెదను ♦ సత్వరమే కనుచుండు లక్ష్మణా!
గురుశరపంక్తి వైచి యిట ♦ గొప్పరణం బొనరించి శంఖముల్
పరఁగెడు శుక్తికావితతి ♦ పర్వెడు చేఁపలు గ్రాహముల్ నిరం
తరము భయంబునం బొదలఁ ♦ దాను బయోధియు నార్తి నొందఁగన్. ౧౮

క. ఒనరింతు; నోర్పుబలముగఁ, దనరారెడు మీకు నిద్ది ♦ తగునే యనదో
కనుమా! లక్ష్మణ! క్షమనే, యనిశము గల దతు నన్ను ♦ ననమర్థునిగన్. ౨౦

క. వనశాశి వీఁడు తలఁచెను, దనమనమున నీ! క్షమయును ♦ దగునా యిఁక నీ
తనియందు; నాకు నింకను, దనరూపముఁ జూపలేదు ♦ తగు సామమునన్. ౨౧

క. అనుజా! చాపము దెమ్మా! యనిలాశనతుల్యములయి ♦ యతిభీతిని గో
ల్పను దగు శరములఁ దెమ్మా!, వనధిని శోషిల్లఁ జేయఁ ♦ వాఁడను నిపుడే. ౨౧

చ. శరముల నీజడాత్మకుల ♦ సాధుహితంబును జేయనెంచ కీ
కరణి గభీరతం దనరు♦గంధిని శోషిల నేను జేయఁగా

---

* న సామ్నా శక్యతే కీర్తిః-అనియూ. 1 మహాభోగాని మత్స్యానాం కరిణాం చ కరా
నిహ-అనియూ. కరిణాం మత్స్యానాం-గజాకారమత్స్యానామ్-అని వ్యాఖ్య.

హరిగణ మెల్లఁ గాల్నడల ♦ నంబునిధిం దరియించుఁ గాక; సా
గర మిది క్షోభ మొందక ని♦కామము భీకరమై చెలంగియున్. ౨౨ 725
క. అతికోపంబునఁ దగు నా,వితతాంబకశక్తిచేత ♦ వెతలం గను; ను
ద్ధతిమీఱఁ గలఁచిపుచ్చెద, హితముగఁ గనుఁగొనుము; నేను♦నింకక్షణమునన్
సీ. సతతభీకరభంగ♦సంతతిఁ జెలఁగియు నన్నిప్రక్కలనున్న ♦ యట్టివేల
లను మీఱకుండు నీ♦వనరాశి బాణముల్ వైచి వేలల మీఱి ♦ వసుధపైని
బ్రవహింపఁజేసెద; ♦ వనధిరక్షితులైన దనుజులు కావరా! ♦ యనెదవేమొ
యిపుడె మహార్ణవం ♦ బెల్లరాక్షసులతో క్షోభిల్లఁ జేసెదఁ ♦ జూడు మీవె
తే. యనుచుఁ బల్కుచుఁ జాపంబు ♦ నవధరించి
కోపవిస్ఫారితేక్షణుం♦డై పరఁగుచుఁ
బ్రళయకాలాగ్నివలె మండి♦పడుచు రాముఁ
డతిదురాధర్షుఁడై యుండె; ♦ నంత మఱియు. ౨౪ 727
చ. అరిభయదంబుగాఁ దనరు♦నాధనువున్ గ్రహియించి లాగి భీ
కరశరపంక్తికిన్ జగము ♦ కంపము నొంద శతక్రతుండు దు
స్తరకులిశంబులన్ విడుచు♦చందమునన్ భయదాంబకౌఘమున్
బరఁగఁగఁ జేసెఁ దేజమున ♦ భాసిలి వేగమునం జెలంగుచున్. ౨౫ 728
తే. ఆశరంబులు సర్వంబు ♦ లార్తినొందు
నట్లు వనరాశిజలముల♦యందుఁ జొచ్చె;
నపుడు విస్తృతభంగాళి ♦ యనిలఘట్ట
నమునఁ బుట్టిన భూరిర♦వమునఁ గూడి. ౨౬ 729
తే. నక్రమకరసమూహమై ♦ నైజముగనె
భయదమగుఁ గావున మఱింత ♦ భయము దోఁపఁ
జేయుచుండెను; దీరంబుఁ ♦ జేరి పెద్ద
యలలు కొట్టుచునుండె వే♦లలను వరుస. ౨౭ 730
క. అలలు కలంగిన శంఖం,బులు ముత్తెపుఁజిప్ప లొకటఁ ♦ బొంగి పయికి రాఁ
జెలుచన్ బాణజ్వాలలు, గలియుటఁ బొగ లెగయ నూర్మి♦గణములతోడన్.
క. సుడివడుచుండెను బాణము, లడరుచు లోఁ జొరఁగ నందు ♦ నలరుఫణులు చ
ప్పుడు చేయుచు వక్త్రంబులు, కడు వెలుఁగన్ గన్నులందుఁ♦గాంతులు పొంగన్.
క. కలవిలపాటొందెను, నుజ్జ్వలబలముల వీర్యములను ♦ భాసిలుదనుజుల్
పలుపీడల నొందిరి లో,పలనుండియుఁ దీవ్రబాణ♦పాతమువలనన్. ౩౦ 733
తే. మకరనక్రాన్వితములయి ♦ సకలజంతు
భయదములుగాఁ జెలంగు నా♦వనధిభూరి
వీచులత్యున్నతములయి ♦ వింధ్యశైల
మందరములట్లు వేలకొ♦లంది పరఁగె. ౩౧ 734

క. తిరుగుడువడెడుతరంగో,త్కరములు సంభ్రాంతసర్ప♦కర్బురతతులా
తురమునఁ దలక్రిందుగఁ బడు,గురునక్రము లొప్పజలధి ♦ క్రొందలపడియెన్.

చ. అనుపమభీమవేగమున ♦ నప్రతిమానధనుస్సు లాగుచున్
ఘనశరపంక్తినిం దొడిగి ♦ కంధినిఁ గూల్పఁ దలంచుచున్ క్రుధం
గనఁబడు నార్పుపిండు వడిఁ♦గాఁ బ్రసరింపఁగఁ జేయుచున్ భయం
బునొసఁగఁ జాలియున్న రఘు♦భూపలలాముని గాంచి యాత్మలోన్. 32

తే. ఇంక నాలస్యమును జేయ ♦ నెల్లజగము
లంతమును బొందు నని సుమి♦త్రాత్మజుండు
బాణమోచన మిఁకఁ జాలు ♦ వలదు వలదు
నిలువుమా యంచు బట్టుకొ♦నియె ధనువును. 33 737

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

22 - వ సర్గము.

రాముఁడు బ్రహ్మాస్త్రమును పైఁ బూన సముద్రుఁడు ప్రత్యక్షుఁడగుట.

క. అంతట రఘుభూకాంతుం, డెంతయు నాగ్రహము దోఁప ♦ నీవననిధి రాఁ
డింతటికి ననుచు వనధిని, బంతంబునఁ గాంచి పల్కె ♦ భయదోక్తులతోన్.

క. వనధీ! కనుమా! యిప్పుడె, నినుఁ బాతాళంబువఱకు ♦ నే శోషిల్లం
గను జేయువాఁడ; మద్విశి,ఖనికరనిర్దగ్ధసలిల♦ కాండం బొప్పన్. 1 739

క. పరిశుష్కాకృతితో సా,గర! శోషితసలిలసత్వ♦గణము తగఁగ ని
ష్కారణిని దగు నినుఁ జేసెద, నిరతము గురుపాంసుయుక్త♦సికఁ గను మింకన్.

చ. సలిలము లింకఁజేయ బలి♦సద్మము దాఁకను శుష్కమానుగా
యలఘుబలంబు లప్డు చన♦నౌను మహాశ్రను మొప్ప నింగినిన్
బలువిడిఁ బోవనౌఁ గద? న♦భంబున నిప్పుడె పొమ్మటందువో
జలనిధి! చాపవిచ్యుతని♦శాతశరామితవృష్టి పర్వఁగన్. 2 741

తే. అబ్ధియే సేతు వగుఁ గాన ♦ నఖిలకపులు
పాదగతులను నిను దాఁటి ♦ పరతటంబుఁ
బొందఁ గలవారు; దనుజస♦మూహములకు
నాకరంబును నీ వౌట ♦ నాత్మలోన. 3 742

క. నాపౌరుషమును బలమును, నేపగిదిగ నుండఁ జాలు ♦ నెన్నఁగ గనుచున్
వే పరికింపక యున్నా, వీపట్టున; నాభయంబు ♦ నెఱుఁగవు సుమ్మీ. 4 743

క. అనుచు మహాబలుఁ డాతఁడు, వనజాసనదండసమత ♦ వర్ధిలి భీమం
బును నగు శరమును జేకొని, ఘనకార్ముకమందుఁ గూర్చి ♦ కడు నిష్ఠమెయిన్.

తే. మంత్రసంయోగమున దాని ♦ మఱియుఁ దీవ్ర
తరముగ నొనర్చి లాగె నెం♦తయును బూన్కి;
నట్లు జ్యావల్లికను లాగ ♦ నవని దివము
బ్రద్దలైనట్టు లుండె భూ♦ధ్రములు వడఁకె. ౬ 745

క. తమములు గ్రమ్మెను గను లో,కమునం దెల్లెడల దెసలు ♦ కాంతిం బాసెన్
సమముగ నెల్లెడల నదీ, సముదయములు గొలఁకు లట్టి ♦ చంచలతఁ గనెన్.

క. వనజారిభాస్కరులు భీ,తిని దారలతోఁ గుటిలగ♦తిన్ వ్యోమమునం
దునఁ దిరిగి, రప్పు డాకస,మునఁ దమములు గ్రమ్ముకొనఁగ♦మునుకొని దానన్.

చ. ఖరకరుకాంతి మందముగఁ ♦ గన్పడ నంబర మప్పు డొప్పె భీ
కరముగఁ బెక్కు లుల్కలు ని♦కామము వెల్గుచునుండఁ గాంతిచేఁ
బరఁగినయట్లు; భీకరర♦వంబుల నభ్రమునుండి భూమిపైఁ
బరిపరి రాలెఁ బిడ్గు లాగి; ♦ వాయువు లున్నతరీతి నొప్పుచున్. ౯ 748

ఆ. [1]పొగడఁ దగినయట్లు ♦ పోరిపోరి వ్యాపించె
దాన మేఘములును ♦ దనరె నందు;
వాయువులును భూజ♦వారంబు విఱుచుచు
శిఖరములను బీడఁ ♦ జెందఁ జేసె. ౧౦ 749

క. మఱియును వాయువు చెలఁగుచుఁ, జిఱుపర్వతములఁగదల్చెఁ♦జిత్రముదోఁపన్
నెఱి ఘనజలదము లట న,త్తఱినిం గూడుకొని భీతి♦నధ్వను లలరన్. ౧౧

తే. వైద్యుతాగ్నులఁ గ్రక్కె న♦వ్వేడువున నవి
యే యశనులయి ధరఁ బడి♦యెను మఱియును
దృశ్యభూతగణంబు ల♦దృశ్యములగు
నాపిశాచాదిభూతంబు ♦ లతిభయమున. ౧౨ 751

సీ. కంపంబు గదుర ని♦కామభీకరముగ నశనులవలెఁ గడు ♦ నార్చుచు నిలఁ
బడి నిద్ర చెందిన♦పగిదిగ నుండియుఁ జింతాకులంబులై ♦ యింతయైనఁ
గదలలేకుండెను; ♦ గడఁగి రాఘవుఁడు బ్రహ్మాస్త్రమ్ము సంధించి♦నంత వనధి
భూత,రాక్షస,సర్ప♦పూగంబుతో మహోర్ములతోడ మిక్కిలి ♦ చెలఁగు వడిని
తే. [2]సలిలపూరంబు నెంతయుఁ ♦ గలఁగ నుండె;
నంత వనధిప్రవాహంబు ♦ వింతవేగ
మలరఁ జెలియలికట్ట నొ♦య్యన గడచుచు
నొక్క యామడ వోయె న♦త్యుగ్రభంగి. ౧౩ 752

చ. అరిజనకాలుఁడౌ రఘుకు♦లాగ్రణి రాముఁడు వేల దాఁటి స
త్వరముగఁ బొఱుచున్న యల♦వార్ధిపయిం గ్రుధఁ బూని బ్రహ్మమా

1 ప్రస్ఫురశ్చ ఘనా దివ్యా దివి మారుతపఙ్క్తయః-అనిమా. 2 యోజనం వ్యతి చ
క్రామ వేలా మన్యత్ర సంప్లవాత్-అనిమా. వేలా మన్యత్ర=వేలాం వినేత్యర్థః-అనివ్యాఖ్య.

శరమును వైవఁడయ్యె; నిటు ♦ చాలఁగ లేచిన యాపయస్సునం
తరమునసుండి లేచి సుర♦ధామముగాఁ దగు స్వర్ణభూధ్రమం
దరుణుఁడు తోఁచునట్లు చెలు♦వారె సముద్రుఁడు తేజ మొప్పఁగన్. ౧౭

క. వననిధి దీప్తాస్యములగు, ఘనభుజగవ్రజముతోడఁ ♦ గట్టిడుటను దోఁ
చెను వైదూర్యమణీవర, మన నొప్పెడు కాంతిగలిగి ♦ యందము మిగులన్.

చ. కనకవిభూషణంబులను ♦ గ్రాలుచు రత్నమయవ్రజంబులున్
గనఁబడ రక్తమాల్యములు ♦ కన్రుతరారుణవస్త్రముల్ తగన్
వనరుహపత్రనేత్రములు ♦ భాసిల సర్వసుమాభిరాముమై
తనరెడు దివ్యహారమును ♦ దాల్చి శిరంబున నొప్పుచుండెఁ దాన్. ౧౯ 755

సీ. [1]ఖనిజంబుగాఁ దగు ♦ కనకంబుచేఁ జేయఁబడినసొమ్ములను, ద♦ స్తగురుహాట
కాభరణంబుల ♦ నలరుచుఁ దనయందుఁ గల్గినవరరత్న♦కల్పితాభ
రణములు చెలువార♦రంజిల్లుబహుధాతువులఁ జెలంగుచుహిమ♦భూధ్రమువలెఁ
దగియుండె విపులమై♦తగు వక్షమునఁ దాల్చి యున్నముక్తాహార♦ముదుకళలను
దాల్చి యుండఁగ దదం♦తరమున దివ్యమై నాయకరత్న మొం♦ప నది కౌస్తు

తే. భమునకుం దోడఁబుట్టువై ♦ పాటలమయి
వెలయుచుండెను; వనరాశి ♦ విపులభంగ
సంతతులు ఘూర్ణిలం దన♦సహచరంబు
లైన ఘనములు వాయువుల్ ♦ గానఁబడఁగ. ౨౨ 756

క. తనయందలి గ్రాహంబులు, మనములఁ దగు భీతిఁ దిరుగ ♦ మఱియును దనుజుల్
వనరాశితోడఁ గలఁగఁగ, [వినుతంబగు రూప మలర ♦ వెలయుజలములన్.

ఆ. చెలఁగుచున్న గంగ ♦ సింధువు మొదలగు, ప్రౌదినీదివిజులు ♦ నగుగు దేర]
నెదుటఁ దోఁచె నమ్మ♦హాఘన కయ్యబ్ధి; వీర్య మలర రామ♦విభునిఁ గాంచి.

క. [2]మునుముందె తాను శ్రీరా, మునిఁ బిల్చుచు దోసిలొగ్గి ♦ మూర్ధోక్తుల ని
ట్లనియెను శరపాణిని రా,ముని గాంచుచు, సౌమ్య! రామ♦మూర్తీ! నన్నున్.

తే. లోఁతు గాకుండు మనెదవా! ♦ వాత,భూ,జ
లాం,బరానిలము లను,భూ♦తాళి యిద్ది
పంచకము శాశ్వతంబయి ♦ పరఁగు మార్గ
మూని స్వీయస్వభావంబు ♦ మానకుండు. ౨౮ 760

చ. [3]కనుకనె నేను లోఁతుగ ని♦కాముము దాఁట నశక్యమైన రీ
తిని దగియుంట నైజముగు ♦ దీనికి వేఱుగ లోఁతు లేక లం

1 జాతరూపమయై శ్చైవ తపనీయవిభూషితైః-అనిమూ. జాతరూపమయైః—ఆకరజసువర్ణ ప్రచురైః-అనివ్యాఖ్య. 2 పూర్వ మామంత్ర్య వీర్యవాన్-అనిమూ. 3 తత్స్వభావో మమాప్యేష య దగా ధోహ మప్లవః, వికార స్తు భవే ద్గాధ ఏత త్తే ప్రవదా మ్యహమ్-అనిమూ.

ఘనమున కర్హమైనగతి♦గాఁ దగియుండుటయే విచారమా
మనవి యొనర్చినాఁడఁ గల♦మాటను నున్నది యున్నరీతిగన్. ౨౪½ 761

క. [1]దీనిం బట్టియె నీకడ, కేనున్ రానైతి నట్టు♦లే యుండుము నీ
వీనీరును స్తంభింపం,గా నొనరిచి మార్గ మీయఁ♦గడఁగు మనెదవో. ౨౪½

చ. ధరణివరాత్మజన్ముఁడ, వు♦దారమనీషివి ధర్మమార్గ మె
క్కరణిని గాచువాఁడవయి♦ క్రాలుదు, వేను ధనాశగాని, వ
స్తురతిని గాని, దండనము♦ తోడనె కల్గెడు నేమొ యన్న భీ
కరభయయుక్తిఁ గాని, పలు♦గ్రాహము లాదిగఁ గల్గుజంతువుల్
పరఁగెడు నాజలంబులను♦ బాగుగ నిశ్చలరీతి నిల్పినన్. ౨౬ 763

క. వానికి బాధయె కల్గును, గానన్ స్తంభింపఁ జేయఁ♦గాఁ జాలను; నో
భూనాయక! విను నాచే,నైన సహాయంబు చేయ♦ నాదృతిఁ గనుదున్. ౨౬½

చ. బలములు నన్ను దాఁటుతఱి♦ వారిని బోయెడివారి నెల్ల నా
జలములనున్న గ్రాహముఖ♦సర్వభయంకరజంతుజాలముల్
కలుగఁగఁ జేయుబాధలను♦ గల్గఁగఁ జేయక యుండఁ జేయుదున్
బలువిడి వానరుల్ చనెడు♦పట్టున సేతువు గట్టఁ బూనినన్. ౨౭½ 765

తే. మార్గ మొనఁగూడునట్లు సా♦మగ్రులెల్లఁ
జెదరిపోకుండులాగునఁ♦ జేయువాఁడ;
ననిన రాముఁడు వనరాశి♦ నట్టె చూచి
పలికె నట్లగునేని నా♦బాణ మిద్ది. ౨౮½ 766

క, వినవయ్య! యమోఘం బగు, ధనుస్సునం గూర్చినాఁడఁ♦ దప్పక విడువం
జను నెందు విడుతుఁ జెప్పుమ, యనుటయు వనరాశి రాముఁ♦డాడినపలుకుల్.

[2]చ. విని యలతీవ్రబాణమును♦ వింతగఁ జూచి స్వకీయవాంఛితం
బొనరుతు నన్నవాక్కులకుఁ♦ బొంగుటఁ దేజము పొంగుచుండ రా
ముని కిటు పల్కెఁ; జారుతమ♦ముల్ ద్రుమకుల్య మనంగ నీవలెన్
ఘనయశముల్ జగంబులను♦ గాంచిన యొక్కప్రదేశ మోవిభూ!. ౩౦½ 768

క. నాయందు నలరు నయ్యది, యీయెడకు నుదీచ్య మగును♦ నించుకదూరం
బై యున్న దందుఁ బాపులు, నేయెడలన్ దుష్టకర్మ♦మే కృత్యముగన్. ౩౧

చ. ఒనరుచువారు చూచుటకు♦ నుగ్రముగాఁ గనుపట్టువారు నే
ర్పునను మదీయదివ్యజల♦పూరము ద్రావుచు నుండువార లో
మనుజవిభూ! యరాతులయి♦ మా రిలలేక చెలంగుచుం ద్రు వా
రొనరుచు ఘోరకృత్యముల♦ నొక్కవిధంబునఁ బొందుచుందురున్. ౩౨ 770

1 ఇది పూర్వశ్లోకార్థమే యగుట శ్లోకసంఖ్య అదియే వేయఁబడినది. 2 ద్రుమకుల్య ఇతి ఖ్యాతో యథా భవాన్-అనిషూ.

తే. అట్టి యాభీరముఖ్యుల ♦ యఘౌఘ
కరములౌ కృత్యముల సైఁపఁ ♦ గాఁ దగఁ దిఁక
వారిసంస్పర్శనముగూడ ♦ వలదు నాకు
నీయమోఘాంబకము వారి ♦ నెల్లఁ జంపి. ౩౨ 771

క. తనపేరు సార్థకంబుగఁ, గనఁ జాలెదునట్లు చేయఁ ♦ గాఁ దగు నీకున్
మనుజోత్తము! యని వననిధి, తనతోఁ బల్కఁ విని వీర ♦ తల్లజుఁ డంతన్. ౩౩

క. వననిధి చూపినమార్గం,బును బట్టి వెలుంగుచున్న ♦ భూరిశరము వై
చెను దానిపైన; నశనిన,మునిశాతశరంబు భూప ♦ మండనుఁడు తగన్. ౩౪

సీ. వైచినస్థల మది ♦ వసుధయందును మరుకాంతారమను ఖ్యాతిఁ ♦ గాంచె నపుడు
బాణాగ్ర మాభూమిఁ ♦ బడి చీల్చుకొని పోవఁ దన్స్థలమున రసా ♦ తలమునుండి
వారి పైకెగసె నా ♦ వారిచేతనె మహాధ్వనియందుఁ గల్గె నా ♦ బాణపాత
మున నైనయాకూప ♦ ము ధరిత్రి వ్రణకూప మని ప్రసిద్ధిని గాంచె ♦ నందుఁ బైకి

ఆ. నెగసినట్టి సలిల ♦ మెప్పుడువచ్చుచు
వనధిజలముపోల్కఁ ♦ గనఁబడుచును
వెలయుచుండు, బాణ ♦ మిలఁ బగిల్చెడుతఱి
భయదరవ మొకండు ♦ పర్వె మిగుల ౩౫ 774

క. ఘోరాంబకపాతముచే, నారాముం డచటఁ బూర్వ ♦ మాభీరముఖుల్
దారుణరూపులు తాఁకిన,నీరమ్ముల నింకఁజేసె ♦ నేర్పు మెఱయఁగన్. ౩౬

క. నీరము లింకుట మరుకాం,తారం బని ముజ్జగములఁ ♦ దద్భాగము తాఁ
బేరొందును; విద్వాంసుం,డౌ రాముఁడు త్రిదశనిభ మ♦హావిక్రముఁడై. ౩౭

చ. వననిధిమధ్యభాగమును ♦ బాణశుచిన్ దహించి యాస్థలం
బునకు వరం బొసంగె; రఘు♦భూపలలామునిదౌ వరంబునన్
ఘనతను గాంచుచున్ బశుని♦కాయహితాఖిలవస్తువృద్ధినిం
గని యలతావు రోగములఁ ♦ గానక మూలఫలాన్వితంబునై. ౪౦ 777

సీ. మధుయుతంబయి తగి ♦ మంచి యాజ్యము పాలు
కలిగి వాసనల మి♦క్కిలియు నెసఁగు
వివిధమూలికలచే ♦ వెలయుచు నీలాంటి
భోగ్యపదార్థముల్ ♦ పొదల సతము
శుభకరస్థలమయి ♦ శోభిల్లె; సాగర
మధ్యభాగం బిట్లు ♦ మహితరామ
బాణదగ్ధంబైన ♦ వారిధి *సర్వశా
స్త్రజ్ఞుఁడౌ శ్రీరామ♦చంద్రుఁ గాంచి

* రాఘవం సర్వశాస్త్రజ్ఞమ్-అనిమూ.

ఆ. యిట్లు పలికెఁ: సౌమ్య! ♦ యీనలుం డనువాఁడు
విశ్వకర్మసుతుఁడు ♦ వినితండ్రి
మత్సమానుఁడౌ కు♦మారుఁడు పుట్టు నీ
కని వరంబు పత్ని♦కిని నొసంగు ౭౩ 778

క. జనియించె నీతఁ డామెకు;, వనచరుఁ డీతండు సిరుల ♦ భాసిలుచుఁ దం
డ్రిని బోలి శిల్పవిద్యల, ఘనుఁడై తగు; సేతు వితఁడు ♦ కడుఁ బూన్కి మెయిన్.

క. నాయందుఁ గట్టుఁగా కితఁ, డేయెడలం గట్టు నద్ది ♦ యించుక యైనన్
నాయందు మునుఁగ కుండఁగఁ, జేయుచు ధరియించువాఁడ ♦ సిద్ధము రామా!.

క. తనతండ్రియంతవాఁడయి, కనఁబడు నీతఁ డని చెప్పి ♦ కడలి యపుడె వే
చనియెను గనఁబడకుండఁగ;, వనచరుఁడు మహాబలుండు ♦ వార్ధి పలుకులన్.

చ వినితగు భక్తి లేచి రఘు♦వీరునిఁ గాంచి వచించె, నేను నా
జనకవరాగతంబయిన ♦ శక్తిని బూని విశాలసాగరం
బున రచియింతు సేతువును ♦ బోలఁగఁ దత్త్వము చెప్పెఁ గంధి యం;
చని కపికోటిఁ గాంచి జగ♦మందుఁ దలంపఁగ దండ మొక్కఁడే. ౭౬ 782

చ. పురుషునియందుఁ జేయఁదగుఁ ♦ బో యదియే సదుపాయ మంచు నే
నరసెద నాదుభావ మిది ♦ యౌను కృతఘ్నులయందు నోర్పు, న
క్కరణిన సామదానములు ♦ గావు కనంబడుపంగ నిస్సిరో!
సరిదధినాయకుం డితఁడు ♦ చాల భయంకరరూపుఁడౌఁ గదా. ౭౮ 783

సీ. సగరతనూజాత♦సంవర్ధితాంగుఁడౌ నైన నాయుపకృతి ♦ నాదరింప
కీరాఘవుఁడు చంపు ♦ నిఁక నూరకుండిన నను భయంబున సేతు♦వును నొనర్పఁ
గాఁ జూచు వాంఛతోఁ ♦ గట్ట స్థలం బిచ్చె; మందరపర్వత♦మందు నాదు
తల్లికి వరమిచ్చెఁ ♦ దమి విశ్వకర్మయుఁ దద్వరంబున నేను ♦ దండ్రితోడ

తే. సమముగా నున్నశక్తితో ♦ సంభవించి
నాఁడ; నీశక్తిఁ జెప్ప కిం♦తవఱ కేల?
యూరకుంటి వటందురో;♦యుదధి నాకు
స్మృతివిషయముగఁ జేసె నా♦చేవ నిజము. ౮౦ 784

*క ఒరులు వచింపక నేనే, పరమాకృతి నాదుశక్తిఁ ♦ బలుకఁ బలికినన్
బరులకు విశ్వాసం బి,క్కరణి నొనర్పంగఁ దగిన♦కార్యములందున్. ౮౦౧

క. మనముల నిల్వదు; తథ్యము, వినుఁడీ! శక్తుండ సేతు♦విరచనయం దీ
వనచరులు కోర్కియుండినఁ, జని త్రైత్తురుగాక వలయు♦సాధనరాశిన్. ౮౦౨

చ. అన విని యంత రాఘవుని♦యానతి నాహరియూధపుల్ ముదం
బున నొకచో శతంబులుగఁ ♦ బొంగుచు వేలకొలందిగాఁగఁ జెం

---

* న చా ప్యహం మనుక్తో వై ప్రబ్రూయా మాత్మనో గుణాన్-అనిముా. అనుక్తః-అన్యై
నాను క్తః-అనివ్యాఖ్య.

తను గల కాననంబులకుఁ ♦ దా రొగిఁ బోయిరి; పర్వతాభులౌ
వనచరవీరు లంతఁ దరు♦వారములన్ బెకలించి పూన్కిమై. ౫౩ 787

ఆ. ఈడ్చుకొనుచు వచ్చి ♦ యేపున నలుఁడున్న, యాసముద్రభాగ♦మందుఁ జేర్చి;
రట్లు వారు మద్ది♦చెట్లను నినుమద్ది, చెట్ల నేఱుమద్ది♦చెట్ల మఱియు ౫౪ 788

సీ. చంద్రవృక్షముల వం♦శములను గిరిమల్లి కాద్రుమంబులఁ దాల♦గణము దిలక
తిమిశ,బిల్వంబుల ♦ *దివ్యసుమాన్వితకర్ణికారాఖ్యవృ♦క్షముల సప్త
పర్ణద్రుమంబుల ♦ బహువిధామ్రంబుల నల్లి యశోకాహ్వ♦యములఁ దీసి
కొని వచ్చి యావారి♦ధిని నిండఁ జేసిరి ప్రేళ్లతోఁ గొన్నింటి ♦ ప్రేళ్లు విడిచి

తే. కొన్నిఁటిని నింద్రకేతువుఁ ♦ గొమరుమిగులఁ
బయికి నెత్తెడుతీరునఁ ♦ బైకి నెత్తి
తెచ్చి వైచి రట్లవ్వన♦ధిని దరువుల;
వార లింకను బూన్కిచేఁ ♦ బరుగులిడుచు. ౫౫ 789

1 తే దాడిమముల, విభీతక♦తరుగణములఁ
దాలముల నారికేళాఖ్య♦ధరణిజముల
వకుళఖదిరంబులను నింబ♦వసుమతీరు
హములఁ దెచ్చి మహాంబుధి♦యందు వైచి. ౫౬ 790

2 క. తరువులు ముగియఁగ నవ్వన,చరులు మహాకాయు, లతుల♦సత్త్వులు చని భూ
ధరములఁ బాషాణంబులఁ, గరినిభములఁ బెఱికి యంత్ర♦గతులం గొనుచున్.

చ. చని వనరాశి వైచి; రిటు ♦ శైలములం బడవైవ దానలే
చెను బయికిన్ జలంబు; లిటు ♦ చిప్పిన లేచిన యాజలంబు చ
య్యన నభమందునం దగిలె ♦ నచ్చట నచ్చట; వారిరాశి నా
వనచరు లెల్లెడం గలఁతఁ♦బాఱఁగఁ జేసిరి కొంత అంతటన్. ౬౦ 792

3 తే. సరిగ నుండంగ నూఱుయో♦జనముల పరి
మితికి సూత్రంబుఁ బట్టి రీ♦గతి నలుండు
వారు తెచ్చినవానితో ♦ వరుసఁ గట్టె
వనధియందును సేతు వ♦వార్యనియతి. ౬౧ 793

---

* కర్ణికారైశ్చ పుష్పితైః-అనిమూ. 1 తాలాన్ దాడిమగుల్మాంశ్చ-అనిమూ. లోకమునఁ గూడఁ దాలవృక్షములు చెప్పఁబడినవి. మూలమున రెండుచోట్ల "కుటజైరర్జునైస్తాలైః" అనియు, తాలాన్ దాడిమగుల్మాంశ్చ-అనియుఁ జెప్పఁబడినది. కాన నీరెండుశబ్దములకు చిఱుతాటిచెట్లు, తాటిచెట్లు అని యర్థము చేసికొనవలెను. తాలాన్=క్షుద్రతాలాన్-అని వ్యాఖ్యాకర్తలు వ్రాసియున్నారు. 2 పర్వతాంశ్చ సముత్పాట్య యంత్రైః పరివహంతి చ-అనిమూ. యంత్రైః శకటాదిభిః-అనివ్యాఖ్య. 3 సూత్రాణ్యన్యే ప్రగృహ్ణంతి వ్యాయతం శతయోజనమ్-అనిమూ.

చ. అనయము ఘోరకర్ములగు♦నాకపివర్యులు విశ్వకర్మసం
దనునకుఁ దోడుసేతువును ♦ దారును గట్టుచునుండి రంత న
వ్వనచరులందుఁ గొంద ఱల♦వారిధిఁ గట్టఁగఁబట్టియున్ననూ
త్రనికరయుక్తదండములఁ ♦ దారును బూనిరి వేడ్కమీఱఁగన్. ౬౨ 794

సీ. కొందఱు శిలలపైఁ ♦ గూర్చుండి యుండిరి కొందఱు నీడలఁ ♦ గూరుచుండి
యుండిరి, రాముని♦యుత్తరవును బూని నలునకు సాయంబు ♦ కలిగినంత
దనుకఁ జేయంగ వం♦కలకొలందిని మేఘసమపర్వతాగ్రసం♦చయము చేతఁ
దృణకాష్ఠములచేతఁ ♦ దిట్టంబుగా సేతువును గట్టి; రంత న♦వ్వనచరు లటఁ
తే. బైన మెత్తగనుండఁ బు♦ష్పములు కొనల
వెలయువృక్షంబులం దెచ్చి♦ వేసి కట్టి;
రేనుఁగుల బోలువానరు ♦ లేచి గిరుల
వంటి పాషాణముల లీలఁ ♦ బట్టుకొనుచు. ౬౪ 795

క. పసగెత్తుచుండఁ గొందఱు, గిరిశిఖరంబులను వేగ♦కేలం గొనుచుం
బరుగిడుచుండిరి చూడఁగ, నరుదుగ; నప్పుడు మహాబ్ధి♦యం దుపలములన్.
ఆ. విసరివేయుచుండఁ ♦ బెనుపర్వతంబులఁ
బడఁగఁ ద్రోయుచుండఁ ♦ బటురవంబు
గలిగె; నేన్గులట్టి ♦ కపులు హర్షంబునఁ
ద్వరను బూని తొలిది♦వసమునందు. ౬౬ 797

క. జలధిఁ బదునాల్గుయోజనములు సేతువుఁ గట్టి రంత ♦ మునుకొని భీతిం
గలిగించుతనుబలంబుల, వెలయుకపీశ్వరులు రామ♦విభునానతిచేన్. ౬౬౫
క. ఇరువదియోజనములు స,త్వరగతి రెండవదినంబు ♦ దాఁటక యుండన్
గరము రచించిరి సేతువు;, గురుకాయులు వార లంతఁ ♦ గోరిక మీఱన్.
చ. ఇరువదియొక్కయోజనము ♦ లేపున మూఁడవనాఁడు గట్టి ర
వ్వరుస మహాజవంబుగల♦వారగుటం ద్వరఁ బూని చక్కఁగా
నిరువదిరెండుయోజనము ♦ లేచి చతుర్థదినంబునన్ రచిం
చిరి; యిటు పంచమాహ్నమున ♦ శీఘ్రముగాఁ బనిచేసి యబ్ధిలోన్. ౬౯౫
తే. ఆసువేలాద్రిపర్యంత ♦ మమరఁ గట్టి, రట్లె యిరువదిమూఁడగు♦నామడలను
విశ్వకర్మకుమారుఁడు ♦ విపులతేజుఁ, డధికబలుఁడు నలుండు కీ♦శాళిఘనుఁడు.
చ. జనకుని బోలి సర్వవిధ♦శక్తులతోఁ జెలువారుఁ గాన స
వ్వనధిని గట్టె సేతువును ♦ వైళమ పూర్ణముగాఁగ; నంతనా
ఘనమకరాలయంబునను ♦ గట్టినసేతువు సుందరంబుగాఁ
దనరుచు శ్రీయుతంబగుచుఁ ♦ దా వినువీథిని జూడఁ జోద్యమై. ౭౨ 802
క. ఛాయాపథంబుపోలిక, నాయెడఁ జూపట్టె; నప్పు♦డలగంధర్వుల్

పాయక సురసిద్ధులసము,దాయము మౌనీంద్రగణము ♦ తచ్చిత్రంబుల్. 23

క. కన వచ్చియుండె రంబర,మున; శతయోజనవిశాల♦మును వెడలుపు నా
డను దశయోజనమితముగఁ, గనఁబడుసేతువును సురలు ♦ గంధర్వులోగిన్.

క. నలనిర్మితమై యొరులకు, నలవియొ గాకుండఁ జేయ♦నైయొప్పెసు దా
ని లలిన్ గాంచిరి; వనచరు, లలరుచు నిలు గట్టి దాని♦యందముఁ గనుచున్.

క. ఒండొరుల కభిముఖంబుగ, నిండిన వేడుకలఁ గూడి ♦ నింగి దనుకఁ దా
రొండొరులతోడ నెగురుచుఁ, జండధ్వను లలర నంతే♦సంబునఁ బొదలన్.

[1]ఆ. చెలఁగుచుండె రొరులు ♦ చేయ నశక్యమై, యచ్చెనవును గల్గు ♦ నట్లు చేసి
గగురుపాటు గల్గఁ♦గాఁ జేయు నాసేతు,బంధనమును భూత♦వారి నుఫ్పుడు. 807

క. కనుఁగొనె; వానరకోటులు, ఘనకాయము లొప్పఁ గాంతి ♦ గ్రాలఁగ వారిన్
గనుపట్టు సేతుమార్గం,బున దక్షిణతీరభూమిఁ ♦ బొందిరి పలుచన్ 22 808

[2]తే. కడువిశాలము దృఢతర♦కల్పితంబు
సమతలం బకుటిలమును ♦ సాధుతమము
నౌ మహాసేతు వది సంద్ర♦మందు సరిగఁ
బాపటవలెఁ బ్రకాశించె ♦ భద్రముగ. 20 809

క. కరమున భీకరమౌ గద, ధరియించి విభీషణుండు ♦ తనమంత్రులతోఁ
బరులవలన నేభయములు, పరఁగకయుండంగ శక్తి ♦ భాసిలుచుండన్ 204

క. వననిధిదక్షిణతీరం,బున వానరసేనఁ గావఁ ♦ బూని నిలిచె; నా
వనచరపతి యంతట ని,ట్లని పల్కెను సత్యశౌర్యుఁ♦డౌ రామునితోన్. 205

క. హనుమంతు నెక్కుమా నీ,యనుజుఁడు లక్ష్మణుఁడు ప్రీతి ♦ నంగదు నెక్కున్
వననిధి యిది మకరాలయ, మనూనమగుఁ జూమ్ము దాఁట ♦ నతికష్టనమౌ.

క. కనుకన్ వీరల నెక్కిన, వనచరు లియిద్దఱకు మిము ♦ వైళము వ్యోమం
బున దాఁటింపం గల రన, విని ధర్మాత్ముండు రాము♦విభుఁ డానుడులన్. 204

చ. ఘనతర తేజ మొప్పఁగను ♦ గార్ముకమున్ ధరియించి లక్ష్మణున్
వనచరనాథుఁ గూడి సుర♦వర్త్మమునం గపిసేనకన్న ముం
దనుపమరీతిఁ బోయెఁ బ్లవ♦గాళిని గొందఱు సేతుమధ్యభూ
మిని జని రింకఁ గొంద ఱట ♦ మించిన వేడుకఁ బార్శ్వసీమలన్. 53 814

[3]తే. చనిరి కొందఱు స్థలము చా♦లనికతమున
జలములం బడి లేచిరి ♦ స్థలము లేక

---

1 త దచింత్య మసహ్యం చ అద్భుతం రోమహర్షణమ్ - అనిమా అసహ్యం - కస్యాపి యత్నావిషయం-అనివ్యాఖ్యా. 2 అశోభత మహాసేతు స్సీమంత ఇవ సాగరే - అనిమా. 3 పలితే ప్రపతం త్వన్యే మార్గ మన్యే న లేభిరే-అనిమా.

కొండ ఱయ్యెడ నిల్చిరి ♦ కొంతు, లవల
జనిరి కొందఱు గరుడుల♦చంద మొప్ప. ౮౩౫ 815

క. వినువీథిం జని సాగరమును దాఁటిరి; భయదరూప♦ములఁ గ్రాలెడునా
వనచరసేనలు సేతువు, ఘనగతిఁ దరియించుచుండఁ♦గా బెట్టిదమై. ౮౩౬ 816

క. నినదం బొందు సరిత్పతి,జనితమహోత్సవము మీఱి ♦ చాల నెసఁగె; సం
త నిఖిలవానరవీరులు, వనజాప్తసుతుండు నొకట ♦ వారిధియందున్. ౮౩౭

తే. నలుఁడు కట్టిన సేతువు ♦ నెలమి దాఁటి
యవలితటమున మూలఫ♦లాంబునిబిడ
మైన తావున విడిసిరి; ♦ మానివరులు
సిద్ధచారణ, నిర్జరుల్ ♦ చిత్రమగుచు. ౮౩౮ 818

క. ఇతరులకు దుష్కరంబై, క్షితిఁ దగు శ్రీరామచంద్రు♦కృత్యముఁ గని భూ
పతిచెంతఁ జేరి యట శుభ్రతరాంబువులన్ ముదంబు ♦ భాసిలుచుండన్. ౮౩౯

తే. [1]వేఱువేఱుగ నభిషేక♦విధిని బూని
యొనరిచిరి; భూమిపాల! శ♦త్రునికరముల
గెలువు మంబుధిపర్యంత ♦ మిలను జాల
వర్షములు చక్క నేలుమా! ♦ వైభవమున. ౮౪౦ 820

క. అని యిట్లు నరసురార్చితుఁ, డనఘుఁడునగు రామచంద్రు ♦ నాతని శుభవా
క్యనికరములఁ బూజించిరి;, మనువంశ విభూషణుండు ♦ క్ష్మాపతి యంతన్.

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

-రాముఁడు లక్ష్మణునకు మహాసమరసూచకనిమిత్తంబులం గాంచి చెప్పుట.-

తే. [2]తా నిమిత్తజ్ఞుఁడౌఁ గానఁ ♦ దదవసరము
నందుఁ గొన్ని నిమిత్తంబు♦లం దగఁ గని
వాంఛ నెఱవేఱనను ప్రీతిఁ ♦ బట్టలేక
యనుజునిం గౌఁగిటం జేర్చి ♦ యనియె నిట్లు. ౧ 822

సీ. విమలశీతలజల♦వినుతమై ఫలముల నలరువనంబుల ♦ వెలయుచోట
మనకు వాసస్థాన ♦ మని యేర్పఱచుకొని బలములఁ బ్లవగంబు♦లెలుఁగుబంట్లు
కొండముచ్చులు నని ♦ కోర్కి విభాగించి తగ గరుడవ్యూహ♦ముగను నిల్పి
నిలుతము; క్షుద్రజ♦నుల క్షయింపఁగఁ జేసి వనచరభల్లూక♦వరుల కసుర

---

1 జయస్వ శత్రూన్ నరదేవ! మేదినీం ససాగరాం పాలయ శాశ్వతీ స్సమాః-అనిమూ.

2 నిమిత్తాని నిమిత్తజ్ఞో దృష్ట్వా లక్ష్మణపూర్వజః, సౌమిత్రిం సంపరిష్వజ్య ఇదంవచన మబ్రవీత్ - అనిమూ. చిరప్రార్థితసమర స్యాసన్నత్వాత్ -అనివ్యాఖ్య.

ఆ. వీరులకును భయద♦విషయమై యున్న యు
ద్ధంబు శీఘ్రముగనె ♦ సిద్ధమౌను
ననుచుఁ దోఁచుచున్న ♦ దనుజా! [1]కలుషములు
గాఁగ వీవఁ జొచ్చె ♦ గాలి లిపుడు. 3 ౮౨౩

క. ధరణి వడంకెడుఁ జుము భూ,ధరముల యగ్రములు నావి♦ఘనమునఁ గదలెడున్
దరువులు భూమిని బడియెడు;, నరయఁగఁ దోఁచెలు నన్ని♦యూర్పాతులుం గనన్.

క. పరుషములై పరుషధ్వను, లురుభయదాకృతులు మిగులఁ ♦ నొప్పు జలదముల్
పరువడిని రక్తబిందూ,త్కరయుక్తిజలంబు గురియఁ♦గాఁ జొచ్చెఁ జానకీ!. ౫

చ. [2]కను మదె రక్తచందనముఁ♦గాఁ గనుపట్టుచు సంధ్య మేఘపం
క్తిని గడుఁ గూడి పెట్టినవుఁ♦దీరునఁ గన్పడుచున్న దట్టిమి
త్రనిఘనమండలంబు గన♦ సూక్ష్మముగా వెలుఁగొందుచుండఁగా
ననలునిజ్వాల లెల్ల నిల♦యందుఁ బడెన్ ఖరరశ్మినుండియే. ౬ ౮౨౬

క. దీనాకృతు లొప్పం గడు, దీనరవంబులును జెలఁగఁ ♦ దిక్కు లెల్లన్
భానునిఁ గని మృగపక్షులు, మానసభయవంబులగుచు ♦ మఱి క్రూరములై.

క. వాపోవుచున్న; విందుఁడు, తాపంబును గూర్చెడున్ ని♦శాంతము కాంతిన్
మాపులఁ దూలుచుఁ గంటివె?;, యీపగిదిని సూర్యమండ♦లాంతికమందున్.

సీ. కృష్ణరక్తాంతమై ♦ యెసఁగి లోపల నతిరక్తవర్ణంబయి ♦ హ్రస్వమగుచు
నతిభయదంబయి ♦ యప్రశస్తంబయి ప్రళయకాలోద్భవ♦పరిధి భంగిఁ
బరివేష మొప్పెడు; ♦ భానుమండల మతినిర్మలమౌ నందు ♦ నీలచిహ్న
మొక్కండు గనఁబడు♦చున్నది; లక్ష్మణా! పెనురజమ్మునఁ దోఁగి ♦ యనుపమాన
తే. కాంతు లెల్లఁ దొలంగ న♦క్షత్రరాజి
మలినమయి లోకవిలయంబు ♦ గలుగు సనెడు
సూహ సూచించుచున్న; దో ♦ యురుగుణాఢ్య
కాంచుమా! చక్క యోజింపఁ♦గలవు గాన. ౧౦ ౮౨౯

తే. కాకులును డేగలును మఱి ♦ గ్రద్దలాది
యైన పక్షుల నీచఖ♦గాళి క్రిందు
పఱచ నున్నవి; నక్కలు ♦ భయదములయి
యశుభములునగు రవముల ♦ దిశల నించె. ౧౧ ౮౩౦

క. హరివర,రాక్షసవీరులు, పరస్పరము వైచుకొనెడు ♦ పర్వతశూలో
త్కరఖడ్గపిహితమయి యీ,ధరణి యసృఙ్మాంసపంక♦శత మగుఁ జుమ్మా!. ౧౨

క. ఆలస్య మింకఁ జేయఁగ, నేల? జవం బమర వనచ♦రేశులు మనకుం

---

1 వాతాశ్చకలుషాశ్శాంతి-అనిమూ. 2 జ్వలతః ప్రపత త్యేత దాదిత్యా దగ్నిమండలమ్-అనిమూ.

జాలసహాయులునై రాఁ, గా లంకను జేరరాక ♦ క్రాలెడుదానిన్. ౧౭ 832

తే. ముట్టడింపఁగఁ బోవుద♦ము మన మనియె;
ధర్మమతి భూరిసంగ్రామ♦తత్పరమున
జానకీజాని విలు దాల్చి ♦ దానవేంద్రు
పురికి నభిముఖుఁడై ముందు ♦ పోయె నెలమి. ౧౮ 833

క. వనచరపతియు విభీషణుఁ, డనూనబలులైన కీశ♦హర్యక్షులు శ
త్రునికరముఁ జంపునిశ్చయ,మున గర్జిల్లుచును వెంటఁ ♦ బోయిరి గడఁకన్. ౧౯

*చ. అనుపమధైర్యవీర్యముల♦యందు యశంబును గన్నయట్టి య
వ్వనచరవీరు లాధరణీ♦వల్లభు మోదము నందఁజేయఁగా
మనముల నెంచి వాలముల ♦ మానక త్రిప్పుటలోనుగా రణం
బునఁ దమిఁ దెల్పుచేష్టలను ♦ బూనఁగ రాముఁడు సంతసిల్లెఁ దాన్. ౨౦

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

౨౪-వ సర్గము.

రాముఁడు సేనను బన్నఁగా శుకుఁడు దానిం జూచి రావణునకు విన్నవించుట.

క. హరివీరసంఘ మది భూ,వరుచే వ్యూహంబుగాఁగ ♦ వార్ధితటమునన్
వరుస నమర్పంబడి యు,త్తరుణమున వెలింగెఁ గాంతి ♦ దళుకొత్తంగన్. ౧

సీ. శుభతారకలతోడ ♦ శోభిల్లున ట్లబ్జవైరిచే నిర్మితం♦బై రహిఁ దగు
శారదపూర్ణిమా♦కారంబుగాఁ గపిసంఘ మొప్పెను; భూరి♦సాగరంబు
వలె ననంతంబయి ♦ వెలయు నాకపిగణపీడితంబయి యిల ♦ బెడదఁ గాంచి
చలియించె; నవ్వేళ ♦ బలము లయ్యవి లంకయం దున్న సేనల♦యార్భటులును

తే. యుద్ధవాద్యమృదంగాదు ♦ లొక్కరీతి
మ్రోగ నారవ మత్యంత♦మును జెలంగి
గగురుపాటు నొందించుచుఁ ♦ గ్రమ్మ వినియె;
నంత హరియూథనాథు లా♦యతులరవము. ౩ 837

చ. విని ముద మొంది రాధ్వనికి ♦ వేడుక నొందుచు దాని మించు న
ట్లానరిచి రెంతొ పట్టుదల ♦ లొప్పుచు నుండఁగ సింహనాదముల్;
దనుజులు గూడ వానరులు ♦ దారుణరీతిని నార్చ యాకసం
బున ఘనముల్ ధ్వనించునటు ♦ పొంగుచు నుండుట నాలకించుచున్. ౪ 838

క. హరిసేన వచ్చె నని యెం,చిరి; రాముం డంత నచటఁ ♦ జిత్రధ్వజభీ
కరమౌచుఁ బతాకౌఘము, లరుదుగఁ గన్పడఁగ నొప్పు♦నాలంకఁ గనెన్.

---

* హరీణాం కర్మచేష్టాభి స్తుతోష రఘునందనః-అనిమూ. కర్మచేష్టాభి ర్యుద్ధకర్మాదివిషయచేష్టాభి ర్లాంగూలోత్థాపనాదిభిః-అనివ్యాఖ్య.

క. కని మనసు విన్నదనముం, గన సీతం గూర్చి యిట్లు♦గాఁ దలపోసెన్
వనితామణి సాకేతం,బున భోగము లొంది ముదముఁ ♦ బొందుచు నుండెన్.

[1]తే. అట్టి యాపీత హరిణశా♦బాక్షి యిందుఁ
జేరి యంగారకుఁడు తన♦చెంతఁ జేరి
బాధ కల్గింప రోహిణి♦వలెను రాన
ఁుఁడు చెఱంబెట్టఁ జింతఁ బొం♦దెడును గాదె. ౭ 841

[2]చ. అని స్మరియించి వీరవరుఁ ♦ డాతఱిఁ జింతిలుచే యునర్హ్యమం
చును మదిఁ దోఁప నూర్పులను ♦ సొక్కఁగఁ జేయఁగఁ జాలి వేఁడిగాఁ
దనరెడు వానిఁ బుచ్చుచును ♦ దమ్ముని లక్ష్మణుఁ జూచి యుత్కటోన్
బొనరుపఁగా హితంబయిన♦పోలిక నిట్లని పల్కె ధీరుఁడై. ౮ 842

మ. కనుమా! లక్ష్మణ! విశ్వకర్మయు నగా♦గ్రంబందు నభ్రంబు నొ
య్యన సంస్పర్శము చేయు నట్లురుతరం♦బై యొప్పఁ జిత్తంబుచే
తను బోలెన్ రచియింప లంక యిదియున్ ♦ దాఁ గ్రాలెడున్; దీనిలో
ఘనసౌధంబులు వేనవేలు వెలయం♦గాఁ జూడఁగాఁ జిత్రమై. ౯ 843

క. తెల్లనిమేఘంబులు కడు, నుల్లసిలం గప్పుకొనఁగ ♦ నొప్పు ఖతల ను
ట్లల్లదె చెలువారెడుఁ; బుర,తల్లజ మది చైత్రరథము♦తగుచందమునన్. ౧౦

క. అనవరతము పుష్పంబులఁ, గనుపట్టువనాళిచేతఁ ♦ గలకలమనుచున్
ధ్వనిసేయుపక్షితతిచే,తను ఫలముల మెక్కుపరభృ♦తంబులచేతన్. ౧౦౧

తే. ఫలములందలి పూఁదేనె ♦ నెలమిఁ ద్రావి
యున్న భ్రమరాళిచేతను ♦ నొప్పుచున్న
యది; మదించిన కోయిలల్ ♦ కొదమతుమ్మె
దలును వెలయంగ నున్నవ♦నులను వీని. ౧౧౧ 846

క. చలియింపఁ జేయుచున్నాఁ, డలరుచు శుభవాయుమూర్తి ♦ యని తమ్మునితోఁ
బలికె రఘువీరుఁ డంతట, నలఘుతరజ్ఞానమున మ♦హామహుఁ డగుటన్. ౧౨౧

క. సేనాసన్నాహంబునఁ, దా నెంతయు నేర్పుగలిగి ♦ తగియుండుటచే

---

1 అత్ర సా మృగశాబాక్షీ-అనియూ. 2 అలిఖంతీ మివా కాశ ముత్థితాం పశ్య లక్ష్మణ, మన సేన కృతాం లంకాం నగాగ్రే విశ్వకర్మణా-అనియూ. రాముఁ డింతవ మును పే సీతం దలంచుకొని వగచెను. మరల ధైర్య మూని యిది శోకమునకుఁ దరుణము కాదని యుద్ధోన్ముఖుం డయ్యెను. ఇట్లుండి శత్రుపురమును, దానిచుట్టునున్న పూఁదోఁటలు మొదలగువానిని వర్ణించెనా? ఇది ప్రకృతోపయుక్తముగ నున్నదియా? యని కొంద ఱూహింతురు. కాని యాయూహ సరిగాదు ధీరోదాత్తులగుపురుషులు చక్కనిపదార్థములను జూచినపుడు దానిని గనులారఁ గాంతురు. దానివైచిత్రమును గొనియాడుదురు. ఇది వారినైజము. శ్రీరాముఁడో శ్రీమహావిష్ణువు మానుషాచారమును బాటించునేగాని స్వానుభూతిని మఱువఁడు. కాన నిది యసంగతము కానేకాదని యెఱుంగందగు.

సేనల నొడ్డుఁగఁ దీర్పం,గా నెంచి విధించె నిట్లు ♦ కపిసేనలకున్. ౧౪ 848

క. అరిదుర్జయుండు వీరుఁడు, హరిగణతల్లజుఁడునైన ♦ యంగదుఁ డిపుడే
హరివరుఁడగు నీలునితో, నరిగి బలాన్వితముగాఁగ ♦ ననువుపడంగన్. ౧౫

క. సేనావక్షస్స్థలమునఁ, దా నిల్వఁగవలయుఁ; గీశ♦తల్లజుఁ డగుచున్
జానుగఁ బొల్చెడు ఋషభుఁడు, వానరసైన్యమును గూడి ♦ బలములకెల్లన్.

ఆ. యాదక్షిణపార్శ్వమందు ♦ నరిభీతి లేకుండఁ
గాచుఁ గాక; గంధ♦గజమురీతి
దుష్ప్రధర్షుఁ డగుచుఁ ♦ దోరంపుబల మొప్ప
నుండు గంధమాద♦నుండు కడిమి. ౧౬ 851

చ. తనబలముల్ చెలంగఁ బటు♦తన్ మనసేనకు సవ్యభాగమం
దు నిలిచియుండుఁ గాక; యిఁక ♦ దుష్టరిపూత్కరబాధ మాన్ప నా
యనుజునిఁ గూడి మూర్ధమున♦యందు వసించెద నేను; వేగద
ర్శిని ఘను నాసుషేణుఁ గొని ♦ శీఘ్రమ కుక్షితలంబుఁ గాచుచున్. ౧౭

తే. *జాంబవంతుఁడు నిల్వంగఁ♦జనును; వీరు
బుద్ధిమద్వర్యులై తగి ♦ యుద్ధచరితు
లైనవారు మహావీరు ♦ లైనవారు
భల్లుకప్లవగేశులై ♦ పరఁగువారు. ౧౮ 853

క. గురుతేజంబున మించెడు, వరుణుఁడు పశ్చిమముఁ గాచు♦భంగిని బ్లవగే
శ్వరుఁడగు సుగ్రీవుం డీ, హరిసేనాపుచ్ఛభాగ ♦ మరయుఁ దగు నన్. ౧౯

క. గరుడవ్యూహముగాఁగ నొ,నరుపంబడి వీరలా వ♦నచరవరులచేఁ
బరిరక్షితమై మేఘా, త్కరసంచారమునఁ దగు గ♦గనము పగిదిగాన్. ౨౦

క. హరిసైన్య మద్ది రాజిలె; ధరణీధరశృంగముల ను♦దారతరువులం
గరములఁ దాలిచి వానర, వరు లారక్కసులఁ జంపు♦వాంఛలు పొంగన్.

క. పురవరమగు లంకకుఁ జనఁ, బరమాహ్లాదమును గనిరి; ♦ వానరవరు లా
ధరశిఖరంబుల వైచియొ, యురుముష్టిప్రహతులనొ, మ♦హోద్యమ మొప్పన్.

ఆ. లంకఁ బాడుచేయ ♦ నింకఁ జెల్లునటంచు
మనములందు నెంచి; ♦ రనుపమ మగు
తేజ మలర వెలసి ♦ రాజేంద్రుఁ డగురాముఁ
డర్కసూనుఁ గాంచి ♦ యనియె నంత. ౨౨ 858

క. బలముల నెల్లను నొడ్డుగ, నిలిపెడుపనియైన దింక ♦ నీ వీశుకునిన్
గలఁతంబడువానిని నిప్పుల విడువుమ యనిన రామ♦మూర్తి నుడువులన్.

---

* ఋక్షముఖ్యో మహాత్మావః కుక్షిం రక్షంతు తే త్వమః—అనిమూ. ఋక్షముఖ్యపదం వాన
రాణా మప్యుపలక్షణమ్-అనివ్యాఖ్య.

క. [1]విని సుగ్రీవుం డాతని, యనుమతిఁ గొని శుకుని దాన♦వాధిపుదూతన్
జనుమని విడిచె; మహాబలుఁ, డనుపమ తేజుఁడగు సూర్యు♦నాత్మజుఁ డుదయన్.

క. చనుమన్నఁ గీశతతిచే,తను నిడుములఁబడిన భయము♦నగులఁ శుకుఁడు రా
మునియాజ్ఞ విమోచనమును, గని యప్పుడ రాక్షసేంద్రు♦కడకుం జనియెన్.

క. దనుజేంద్రుఁడు నవ్వుచు నే, తనచారుని శుకునిఁ జూచి ♦ దానవ! నీవా
ఘనపక్షంబులు ఛేదిం, పనుబడి నట్లిపుడు తోఁచెఁ ♦ బరులెన్నఁగన్. ౨౫

సీ. బంధించిరా యేమి?♦వనచరుల్ చపలాత్ములగుటఁ జిక్కినవారి♦నరయకుండఁ
గట్టుచు విడుచుచు ♦ నిట్టులుందురుగాన వారిచేతం జిక్కి♦వడఁగ లేదు
గద? యని యడిగి య♦క్కపిరాజునావార్త కేమియు త్తరము నీ♦కిచ్చె ననిన
శుకుఁడు భయంబున ♦ సొక్కుచు రాక్షసవిభుఁ గనియిటులనెక్కి♦విన్ననగుచు;

ఆ. నిచటనుండి కదలి ♦ యేను సాగరమున
నవలిగట్టుచేరి ♦ యర్కతనయుఁ
గాంచి మధురవాక్య♦గణముల ననునయిం
చుచును నీవు చెప్పు♦వచనములను. ౨౮ 863

క. ఒకదాని వదలకుండఁగ, నకలంబును జెప్పినాఁడ; ♦ నరగున నన్నుఁ గాం
చి కపులు మిగులం గ్రుద్ధుఁ బూ,ని కడఁగి పైకెగసి వేగ ♦ నింగిని నన్నున్.

ఆ. పట్టుకొనుటె కాక ♦ బాగుగా ముష్టిఘా,తముల నొవ్వఁజేసి ♦ యమునిపిటి
కనుపఁబూని; రధిప! ♦ [2]యామవానరులతోఁ డఁ, బలుకనైన ♦ నలవిగాదయ్యె.

ఆ. ఉత్తరంబు వారి♦నుండి కైకొనుట యె,క్కరణి నగును? వార ♦ లుగ్రతరముగు
కోపయుక్తులు కడుఁ♦గ్రూరులు ప్రకృతిచే, నచట సూర్యపుత్రు♦నాదరమున.

క. [3]నిరతంబు గూడి ఖరునిన్, విరాధు నుగ్రుం గబంధు ♦ వెసఁ జంపినభీ
కరశౌర్యుఁడు శ్రీరాముఁడు, పరఁగెడు భార్యనుగొనంగి ♦ బరవన మలరన్.

క. ఇక్కడకు వచ్చియున్నాఁ, డక్కడిఁదిధనుర్ధరుం డ♦హార్యబలుఁడు దా
నొక్కట సేతువు గట్టియె, యక్కపిబలములను గూడి ♦ యుద్ధం గడఁగెన్. 868

క. తరియించి తృణము రీతిగ, సురవైరుల ధిక్కరించి ♦ శోభిలుచున్నాఁ
డు రహిన్ మనచెంతనె; వా,నరభల్లూకములు గిరిఘు♦నసమాకృతులన్. 869

తే. కనఁబడుచు వేనవేలుగఁ ♦ దనను గొలువ
నలరుచున్నాఁడు వానరు ♦ లఖిలధరణి
నావరించియె యున్నవా; ♦ రసురసైన్య
ములకు నావానరులబలం♦బులకు నెపుడు. 33౹ 870

1 వానరేంద్రో మహాబలః-అనిమూ. 2 నైవసంభాషితుం శక్యాః-అనిమూ. 3 సుగ్రీవసహి
తో రామ స్సీతాయాః పద మాగతః-అనిమూ.

క. సురదానవులకుఁ బోలెన్, బరికింపఁగ సంధియనెడు♦పలుకు హానిఁగ; దో
సురవైరినాథ! లంకా,పురసాలము దాఁటి వారు ♦ పొంగెడు కాంక్షన్. ౩౮౫

తే. వచ్చుటకుఁ బూనియున్నవా ♦ రిచ్చ్చతనర
సీతనైన నొసంగుమా! ♦ శీఘ్రముగను
రామునకు లేకయున్న సం♦గ్రామమైన
నిమ్ము యీరెంటిలో నేది♦యేని నీవు. ౩౫ 872

చ. అను శుకువాక్యముల్ విని సు♦రారివిభుండగు రావణుండు చ
య్యనఁ గ్రుధ లోచనంబు లట ♦ నగ్నికణంబులఁ గ్రుమ్మరింపఁ గా
ల్చునటులు చూచుచున్ బలికె ♦ శూరతమీఱఁగ; నిర్జరోత్తముల్
దనుజులు దేవగాయకులు ♦ దారొగి నందఱు గూడి నాపయిన్. ౩౬ 873

[1]క. అనిసేయంగను జనుదెం,చినలోకంబులను నాకుఁ ♦ జేటొదవు భయం
బును గల్గించిననే సీ,తనుమాత్ర మొసంగ నూన్య♦తంబిది వినుమా!. ౩౭

తే. చక్కఁగాఁ బూచియున్నవృ♦క్షంబుకడకు
మత్తషట్పదములు వోవు♦మాడ్కి నాదు
శితశరంబు లదెప్పుడు ♦ చేరఁగలవొ
రాముచెంతకు నతని శీ♦ఘ్రంబె చంప. ౩౮ 875

క. అనిలేమి నూఱకుండిన, ఘనతీక్ష్ణశరంబులెల్లఁ ♦ గార్ముకమం దొ
య్యనఁ గూర్చి కొఱవులన్ గజ,మునువలె బాధింతునెపుడు♦భూమీశ్వరునిన్.

చ ధరణిపుఁ డావిరాధముఖ♦దానవులన్ వధియించె నంచు భీ
కరముగఁ దద్బలంబు సరి♦గా వచియించితివే మహోభటో
త్కరమును గూడి తద్బలము ♦ గండడగించెద నుద్యదర్కుఁ డే
క్కరణిని జంద్రతారకల♦కాంతి నడంచునొ పెంపుమీఱఁగన్. ౪౦ 877

క వననిధికిం గలవేగం, బనిలునిగమనంబు నాకు ♦ నలవడియె నటం
చును రాముఁ డెఱుఁగఁ డేమియుఁ,గనుకనె నాతోడఁబోరఁ♦గానూల్కొనియెన్.

[2]క. గరళయుతాహు లన భయం,కరతూణీశయము లగుచుఁ ♦ గ్రాలెడునస్మ
చ్ఛరములఁ గని యెఱుఁగడు రఘు,వరుఁ డట్లాటనె తలంచె♦బవరముచేయన్.

క. అతఁడింతకు మును నాయ,ద్భుతవీర్యము భీమయుద్ధ♦మున నెఱుఁగఁడు నూ;
సతతము మచ్చాపమె యా,తతవీణియ బాణకోణ♦తతివాయింతున్. ౪౩ 880

సీ. జ్యాశబ్దతుములమ్ము ♦ లార్తభీతమహారవంబులు, నతితీవ్ర♦బాణ,తల,మ
హానినాదము లీత్ర♦యంబును మంద్రమధ్యమతార లనఁబడు♦నట్టిస్వరము

1 నైవసీతాం ప్రయచ్ఛామి సర్వలోకభయా దపి - అనిమూలము. 2 నమే తూణీశయాన్ బాణాన్ సవిషా నివ పన్నగాన్-అనిమూలము.

లరిసైన్యమే మహా♦యుతనృత్తరంగ మాసైన్యరంగము చొచ్చి ♦ చారువీణ
నరిజనంబులు విను♦నట్లు వాయించెన;, వేయికన్నులఁ గ♦విబుధపతియుఁ

తే. గాని వరుణుండు తానుగఁ ♦ గాని యముఁడు
గాని ధనపతిగాని సం♦గరముసందు
బాణవహ్నిఁ బ్రయోగించి ♦ పరమవీరు
నన్నుఁ జెనకంగఁ జాల ర♦దెన్నిగతుల. ౨౫॥ 881

ఇరువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - వ సర్గము.

శుకసారణులు కపిసైన్యమును జూచి యథావార్త రావణునకుం జెప్పుట

క. దనుజవరేణ్యుఁడు దశరథతనయులు కపిబలముతో, నుదధి దాఁటుటయున్
విని సిరులలరన్ మంత్రులఁ, గని శుకసారణు లనంగఁ ♦ గ్రాలెడువారిన్. ౧

తే. పలికె నిట్లని; వానర♦బలము దుస్త
రాంబునిధి దాఁటివచ్చెఁ బూ♦ర్వమ్ము వినియుఁ
గనియు నెఱుఁగని సేతువుఁ ♦ గంధి రాముఁ
డిపుడు బంధించినాఁడు; నా ♦ కిపుడు తెలిసె. ౨ 883

చ. వనధిని సేతుబంధనము ♦ వర్ణ్యమె కట్టినమాట నింక నా
మనము గ్రహింపలేదు పలు♦మాఱు తలంచినసైన నిశ్చయం
బని, కపిసేన యుండువిధ ♦ మంతయు నేనెఱుఁగం దగున్ జవం
బునఁ జని యెవ్వరుం గనఁగఁ♦బోలనియట్లు రహస్యరీతిగన్. ౩॥ 884

చ. వనచరసేనఁ జొచ్చి కపి♦వర్యులసంఖ్యయు వారివీర్యముం
గనుఁగొని యందు ముఖ్యులయి ♦ క్రాలెడు వా రెవరో యటంచుఁ ద
క్కనివిధిచే నెఱింగి నృప♦కాంతునిమంత్రుల సూర్యపుత్రముం
త్రినికరముం దగం దెలిసి ♦ తీవ్రరణంబున ముందునిల్చువా
రిని బరికించి వారిదగు♦రీతిఁ గనుంగొని మీరు రాఁదగున్. ౪ 885

చ. నిరతము భీకరంబయిన ♦ నీరధినిం దగుభంగి సేతు వొ
క్కరణిని గట్టిరో ప్లవగ♦కాంతులవాసగృహంబు లెట్టివై
పరఁగెడునో రఘుప్రవరు♦పౌరుషయత్నము లాయుధంబు లె
వ్వరుసఁ జెలంగునో యతని♦భ్రాతపరాక్రమ మెట్టులుండునో. ౫॥ 886

---

* అమాత్యౌ రాఘవ శ్శ్రీమా నబ్రవీ చ్ఛుకసారణౌ - అనియూ. అత్ర శుకోప్యన్య ఇత్యవగమ్యతే-ఇట శుకసారణు లనువారు మంత్రులు. ఇంతకుం బూర్వము పోయివచ్చినశుకుఁడు చారుఁడని తెలియఁదగు.

ఉ. ఉన్నది యున్నయట్లుగ మ♦హోద్యమ మొప్ప నెఱింగి రండు; మీ
రున్నత తేజులౌ కపుల♦వ్యూహమునందున ధీరుఁడెవ్వఁడో
యెన్నికమీఱఁగా సకల ♦ మేర్పడ నాకెఱిఁగింప రాఁదగుఁ
గ్రన్నన నంచు నాజ్ఞనిడఁ♦గా శుకసారణు లట్టి పొంగుచుఁ. ౮ 887

తే. వీరులును గీశయూపులు♦నై రయమున
వానరబలంబులం జొరఁ♦బడిరి; పిదప
గగురుఁబుట్టించుచు నచింత్య♦ముగఁ జెలంగు
వనచరబలంబు గాంచుచు ♦ వారు మిగుల. ౯౫ 888

సీ. అచ్చెరువొందె సై♦న్యంబును దానిని గణియింపఁ దెలియక ♦ కలఁగి రంతఁ;
బర్వతాగ్రములందుఁ; ♦ బర్వతభాగంబులందును గుహాలయం; ♦ దబ్ధితీర [టు
ములయందు నుపవన♦ములయందు వనులందుఁ జెలఁగుచుఁగొందఱు♦జలధిదాఁ
చునుగొంతఱంబురా♦శిని దాఁటినుఱికొందఱబ్ధిదాఁటఁదలంచి♦యుందుఁ గొంద

తే. ఱవల విడిసియు, విడియుచు ♦ నతులభీమ
రవముల నొనర్చుచుండుట ♦ రాక్షసులకు
సైన్య మద్ది యక్షోభ్యమై ♦ సాగరంబు
కరణిఁ జూపట్టె నచట భీ♦కరముగాఁగ. ౧౨౪ 889

క. ఈరీతిం బ్రచ్ఛన్నా,కారంబుల వెలయు నున్న♦క్రవ్యాదుల నా
సారణు, శుకు, గురు తేజుం, డౌరాక్షస రాజు తమ్ముఁ♦డటఁ గనుఁగొనియెన్.

తే. ఇరువురను వారిఁ బట్టి భూ♦వరున కవ్వి
భీషణుఁడు చూపి యిట్లను; ♦ వీరిఁ జూడు
మరిపురంజయ! శ్రీరామ! ♦ యసురనాథు
సచివు లిద్దఱు శుకుఁడన ♦ సారణుఁడన. ౧౪ 891

క. ధరణిం దగుదురు లంకా,పురినుండి తదాజ్ఞఁ దలలఁ ♦ బూని యిటకు వ
చ్చిరి మనకొలఁదులఁ దెలియఁగఁ, బరికింపుము చారుల నని ♦ పలుకఁగ నంతన్.

చ. ఇరువురు వారు దుఃఖమున ♦ నింక మృతిం గననైతి మంచు భూ
వరుఁ గని దోసిలొగ్గి తగు♦భంగి వచించిరి భీతిఁ దూలుచున్;
సురరిపునాథునాజ్ఞ రణ♦శూర! మహాత్మ! సుశాంతచిత్త! మే
మిరువుర మిందునున్న ప్లవ♦గేంద్రుల నెల్లరఁ గాంచి యెల్లెడన్. ౧౬ 893

క. బలములకొలఁది యెఱుంగఁగ, నెలమిని వచ్చితిమి; నాఁగ ♦ నెప్పుడు భూతం
బులకు హితం బొనరించుచు, నిలేశుఁడయి శత్రువునకు♦నే హితుఁడగుటన్.

*క. శ్రీరాముం డంతట శుక,సారణులను వాక్యములను ♦ సంతసమొప్పన్

* అబ్రవీ త్ప్రహసన్ వాక్యం సర్వభూతహి తే రతః-అనిమూ. ప్రహసన్=రావణబుద్ధినాం ద్వ్యస్మరణాత్ ప్రహాసః-అని వ్యాఖ్య.

గారవముగ విని రావణు, సారవిహీనముగుబుద్ధి♦సత్వంబులకున్. ౧౭ 895

తే. పరిహసించుచు వారితోఁ ♦ బలికె నిట్లు;
బలమునంతయుఁ జూచి మ♦ర్మములను జక్కఁ
గాఁ బరీక్షించి పతియాజ్ఞఁ ♦ గార్య మెల్ల
జేయుటయెయ్యైనచోఁ గోర్కి ♦ సిద్ధిఁ గనుట. ౧౮ 896

క. చనుఁడు యథేచ్ఛముగాఁ బుర,మున కింకను జూడ మదికిఁ ♦ బోలినయదియుం
డిన దానిఁ గాంచవచ్చును, వనచరులను జూడ మరల♦వాంఛ గలిగినన్. ౧౯

తే. ఈవిభీషణుఁడే మీకు ♦ నెల్లఁ జూపఁ
గలఁడు చిక్కితిమే యిట్లు ♦ కలదె? యింక
బ్రదుకు మాకని సుంతయు ♦ భయము నొంద
వలదు; దూతల న్యస్తశ♦స్త్రులగువారి. ౨౦ 898

క. మనుజేంద్రులు చంపరు మీ,రనఁగ నిరాయుధులు గాన ♦ నంతమునొందిం
పను దగరు గాదె?; యని యా,దనుజేంద్రువిభీషణుఁ గని ♦ దయ నిట్లనియెన్.

సీ. చారులు వీరలు ♦ శత్రుపక్షమువారిసామాద్యుపాయైక♦సరణిఁ దమకు
ననుకూలమగునట్టు ♦ లనయము చేయుదు రైనను నభయమ్ము ♦ నడుగుచున్న
వారు స్వపక్షంబుఁ ♦ బాలింప వైరుల బాధించువారలే ♦ పలుమఱు నను
నభయంబుఁ గోరి ర♦క్షాటను వీరిని విడువుమా!; యని చెప్పి ♦ వింతవేష

తే. ములను దాల్చినవారల ♦ నెలమిఁ గాంచి
పురికి మీరేగి దానవ♦పుంగవుఁడయి
ధనదునకుఁ దమ్ముఁడౌ రావ♦ణునిని గాంచి
పలుకఁదగు నేను జెప్పిన♦భంగినెల్ల. ౨౨ 900

క. ఓరావణ! యేబలమును, గోరిక నీమదిని నమ్ము♦కొని నాసీతన్
బేరడవి నపహరించితొ, యీరణమున బంధుజనులు ♦ నెల్లబలములున్. ౨౩

క. నీవును స్వేచ్ఛఁగఁ జూపం,గావచ్చును; రేపునే స♦కాలంబున లం
కావరనగరంబును బెం,పావహిలన్ సారతోర♦ణాన్వితముగనే. ౨౪ 902

క. శరవహ్నిం గాల్చెద భీ,కరరాక్షసబలము జముని♦కడ కనిపెద నీ
వరయుము; రేపుదయంబున, హరిహయుఁ డసురాళిపయిని ♦ నావజ్రంబున్.

క. గురుకోపంబున వైచెదు,కరణి న్నీపైని సుభట♦కాండముపయి భీ
కరమగు నాక్రోధంబును, బరఁగం జేసెద నటంచుఁ ♦ బలుకుఁడు మీరల్. ౨౬

చ. అని వచియింపఁగా దనుజ ♦ లాశుకసారణు లెంతయేని ధ
ర్మనియతిఁ బెంపుమీఱు రఘు♦రాముని వే జయశబ్దపూర్వకం
బున నుతియించి లంకకును ♦ బోయి సురారివిభూత్తముం గనుం
గొని వచియించి రిట్లు కపి♦కుంజరులం బరికించుచుండఁగన్. ౨౭ 905

క. దనుజేంద్ర! విభీషణుఁ, డ,ల్లన మముఁ బట్టుకొని వధకు ♦ లక్ష్యముగా రా
మునియొద్దకుఁ జేరిచె నా,యన ధర్మాత్ముండు విక్ర♦మాఢ్యుఁడు గానన్. ౨౭
క. దూతలఁ జంపఁగ నిచ్చం, జేతస్సునఁ బొందఁడయ్యెఁ ♦ జేరి రిపుగణం
బేతీరున నపకృతిఁ దమ, కాతఁడేఁ గల్గింతు రనుభ♦యంబు గనఁడునూ!. ౨౮
ఆ. మమ్ము విడిచిపుచ్చె ♦ నమ్మహీనాథుండు, రమకు నాటపట్టు ♦ రాముఁ డతని
యనుజుఁడైన లక్ష్మ♦ణాఖ్యుఁడు నీతమ్ముఁ, డినసుతుండు తేజ ♦ మొనఁగువాఁడు.
క. సురపతిసముండు నగు వా,నరపతి యను వీరు లోక♦నాథులతో న
ల్పొరుతుల్యులు శస్త్రాస్త్రము, లరయం దనరారు వార ♦ లతిలోకులునూ!.
క. [1]శూరులు దృఢవిక్రములును, బూరుషసింహులును నొక్క♦పోలిక లంకం
జేరి వినాశముసేయఁగఁ, దారొక్కమహీతలమునఁ ♦ దత్పరులగుచున్. ౩౦
ఆ. కూరుచున్నవారు ♦ కోఁతులమాటయే, యవలనుండనిమ్ము ♦ హరిహయసము
లైనవీరు నల్వు ♦ రీనిశాచరపురి, సాలతోరణాది♦సహిత సిపుడె. ౩౦ 911
క. పెకలించి మఱొకతావున,నె కడిందిమగంటిమిఁగొని ♦ యేర్పడఁ బెట్టన్
సకలవిధంబులశక్తులు, ప్రకటితమా రామురూపు♦బలుసాధనముల్. ౩౧
క. [2]పరికించి చూడ నాము, గ్గురిమాట యటుండ నొకఁడె ♦ కొంకక లంకా
పురము నశింపంజేయును, బరాక్రమోపేతుఁ డగుట ♦ బలయుతుఁ డగుటన్.
క. [3]అని మాకుఁ దోఁచె; 'రాముం, డనూనబలశాలియైన♦నాతనిసైన్యం
బును జంప నిరుత్సాహం, బును గనునటుసేయ మీరు ♦ పూనుఁడ నెదవో?.
సీ. అంగదసూర్యపు♦త్రాదియుక్తంబగు కపిబలంబును రఘు♦కాంతుదక్షి
ణంపుబాహువితండ♦నందగియున్నయా లక్ష్మణగుప్తంబు ♦ లలితరీతిఁ
దీరుపఁగాఁబడి ♦ భూరితరంబయి తగుదాని నిర్జర♦దానవులకుఁ
గాని యింద్రాదుల♦కేని జయింప నశక్యమే యినుమంత♦సంశయంబు
[కానఁగాఁబడ; దిట్లు♦గా దశయోజనముల విస్తృతంబుగ ♦ నలరి నూఱు
తే. యోజనంబుల పొడువుగ ♦ నుదధిసేతు
వలవరించుట వ్యక్తమే ♦ బలము లవ్వి
కడలి దాఁటెను; శ్రీరాఘు♦వుఁడును గంధి
దక్షిణతటంబునం బ్రీతి ♦ తనర విడిసె. 33 915
క. వనచరులు కొందఱింకను, వనధిం దరియించుచున్న♦వారలు దాఁటం
గను బూనినారు కొందఱు, కన వారికిఁ దుదియొ మదికిఁ♦గనఁబడదు విభూ!.

---

1 ఏకస్థానగతా యత్ర-అనిమూ. ఏకప్రదేశం వా గతాః-అనివ్యాఖ్య. 2 వధిష్యతి పురీం లంకా మేక స్తిష్ఠం తు తే త్రయః-అనిమూ. 3 నన్వసహాయశూరోపి రామసేనాహనా దనుత్సాహస్సృ త్తత్క్రియతా మిత్యాహ-అనునవతారిక కీపద్యము వ్రాయఁబడియెనని యొఱుంగఁదగు, ఈభావము వదలినఁబోఁ బైపద్య మసందర్భముగఁ దోఁచును,

చ. [1]అనియొనరించువ్యూహ్యము దృఢ♦మై తగ నున్నది సైన్యమెల్ల, నా
వనచరవీరులందఱును ♦ వారనిమోదమునం జెలంగువా
రని యిఁకఁ జాలునయ్య! పగ♦నాత్మను బూనకు మోవిభూత్తమా!
జనకజ నింకనైన నృప♦చంద్రునకుం గ్రుధమాని యీఁదగున్. 917

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬ - వ సర్గము.

{ రావణుఁడు వానరసేనను జూడ నున్నతప్రాసాదము నెక్కుట. సారణుఁడు సేనం జూపి చెప్పుట. }

చ. అని యిటు సారణుండు హిత♦మై కుశలంబును గూర్పనైన ప
ల్కును భయ మింత లేక వినఁ ♦ గ్రూరనిశాచరరాజు దానినిన్
విని బదు లిట్లు పల్కెఁ; గడు♦వింతగ దూరుచు వానితోడ; దే
వనికరమేని దానవుల♦వారము గాని చెలంగి యొక్కటై. ౧౪ 918

క. చనుదెంచిన గంధర్వులు, నని సేయఁగ వచ్చినను భ♦యంబును జగముల్
గన నను జేసిన నీయను, జనకజ నామాట లేల? ♦ సారణ! నీకున్. ౨ 919

తే. సౌమ్యుఁడవు నీవు కానఁ గీ♦శతతిచేతఁ
గొట్టఁగాఁబడి భీతిని ♦ గుందినాఁడ
వందుచే నిప్పుడే సీత♦నాతని కొసఁ
గంగఁ దలఁచుచున్నావ♦సంగతముగ. ౩ 920

క. దురమున నను గెల్వంగల, యరి యెవ్వఁడు గలఁడు; భూమి♦నని రావణుఁ డా
శరపతి యీచందముగాఁ, బరుషోక్తులు పల్కి [2]సిరులు ♦ భాసిలుచుండన్.

చ. [3]వనచరసేనఁ జూచుటకు ♦ వాంఛను బూని హిమంబురీతిఁ దె
ల్లనిదయి భూరితాళముల♦లాగున నెత్తయి యున్న సౌధ మొ
య్యనఁ దమి నెక్కెఁ; జారులగు♦నాశుకసారణు లప్డు వెంటరా
ఘనతరకోప మూని మదిఁ ♦ గాంతసుసౌధమునుండి యంబుధిన్. ౫౪ 922

క. గిరులను వనములఁ గాంచెను, నరుదైన త్రికూటపర్వ♦తాంతికభూమిన్
దరుచరు లెల్లను నిండుటఁ, గర మాశ్చర్యమునఁ జూచెఁ ♦ గళవళపడుచున్.

చ. దనుజవిభుం డపారమగు ♦ తద్బలమున్ గణియింపరామి నిం
తని యెఱుఁగంగఁ జాలక య♦హో యిది యేమి చమూసమూహమో
యని యల సారణుం గనుచు ♦ నల్లన నిట్లని ప్రశ్నచేసె; నీ
వనచరముఖ్యులందు బల♦వంతు లనం దగు వార లెవ్వరో. ౮ 924

---

1 అలం విరోధేన శమోవిధీయతాం ప్రదీయతాం దాశరథాయ మైథిలీ-అనిమూ. 2 అరు
ణోహ తత శ్శ్రీమాన్-అనిమూ. 3 బహుతాళసముత్సేధం రావణోఽథ దిదృక్షయా-అనిమూ.

తే. శూరు లెవ్వరో? యుత్సాహ♦శోభితులయి
యెల్లతావుల నసి ముందు ♦ నెవరు నిల్చి
వారలో? వీరిలోన నె♦వ్వరిపలుకుల
వినునొ? సుగ్రీవుఁ డట యూథ♦విభువరులయి. ౯ 925

క. తనరాజువార లెవరో, వనచరబలనాథు లనఁగఁ♦బడువా రెవరో
వినుపింపు సారణా! చక్కనివిధమున నున్నయట్లు♦గా వినవలతున్. ౯౺ 926

చ అని యిటు రావణుం డడుగ ♦ నప్పలుకుల్ విని సారణుండు కీ
శనిచయమందు ముఖ్యులను ♦ స్వాంతమునందు నెఱింగి యుంట నా
వనచరవర్యులం దెలుపు♦వాఁడయి యిట్లనియెన్; మహాప్రభూ!
విను మీకుఁ దెల్పువాఁడఁ గడు ♦ వీరుల నల్లదిగో చెలంగుచున్. ౧౦౺ 927

*సీ. ఈవానరుఁడు లంక ♦ నే వేళఁ గాంచుచు సింహనాదంబును ♦ జేయుచు వన
చరయూథపాలకుల్ ♦ శతసహస్రంబులు తనుఁ బరివేష్టింపఁ♦గను బరాక్ర
మమున నున్నాఁడు చూ♦డుము; వీనిధ్వనికి నగర మెల్ల భూధర♦కాననముల
తోడ వనంబుల♦తోడఁ బ్రాకారతోరణములతోడను ♦ వణఁకుచున్న

తే. యది; సమస్తకపీశ్వరుం♦డై మహాత్ముఁ
డైన సుగ్రీవుసేనకు ♦ నగ్రభాగ
మందు నున్న వీరుండగు ♦ నతఁడు నీలుఁ
డనెడు యూథవిభుండు సు♦మ్మసురనాథ!. ౧౩౺ 928

క. వనచరుఁ డల్లదె కనుమా;, తనబాహువు లెట్టి యెత్తి ♦ ధరణి నిలుచుచుం
డినవాఁడు వీర్యవంతుఁడు, మనపురికభిముఖుఁడునగుచు♦మసలుచుఁ గ్రుధచేన్.

క. కరము విజృంభించెడుభూ,ధరశృంగసమాంగుఁడగుచుఁ ♦ దనరెడు గంటే
సరసిజకింజల్కచ్ఛవి, పరఁగం ద్వరపడుచుఁ దోఁకఁ ♦ బలుమా ఱిలపై. ౧౫

క. తాడించుచుఁ దచ్ఛబ్దము, పోడిమిగా దెసల నెల్ల ♦ బోరుకొలుపఁగా
వాఁడె చెలంగెడు రాజా!, వీఁడే యువరా జనంగ ♦ వెలయున్ మిగులన్.

ఆ. అంగదుండు వీఁడె ♦ యనికి నిల్చిలుచుచు
నున్నవాఁడు వాలి♦కన్నకొడుకు
తండ్రి కరయ సముఁడు ♦ తనపినతండ్రికి
నిరతహితుఁడు శూర♦వరుఁడు సుమ్ము ౧౭౺ 932

[1]క. వరుణుం డింద్రునికొఱకె,క్కరణిఁ బరాక్రమముఁ జూపు ♦ త్త్రాపతికొఱకై
పరవిక్రమంబుఁ జూపఁగ, నిరతము దలపోయుచుండు ♦ నిశ్చలుఁ డగుచున్.

చ. విను మనురేంద్ర! యంగదుఁడు ♦ వీర్యము పెంపెసలార నామరు
త్తనయున కెల్లరీతులను ♦ దానుగ నేర్పెను వీనిబుద్ధినిం

---

* లంకా ప్రవేపతే సర్వా సశైలవనకాననా-అనిమూ. 1 రాఘవార్థే పరాక్రాంత శ్శక్రార్థే వరుణో యథా-అనిమూ. పరాక్రాంతః పరాక్రమితు ముద్యతః-అనివ్యాఖ్య.

గొనియోఁ గదా జవం బలరఁ ♦ గొంకక లంకకు వచ్చి జానకిం
గని చనియెన్; నృపోత్తముని♦కార్యపరత్వముఁ జూని యుత్తఱిన్. ౧౯ 934

క. ఘనవీర్య మలర నీతఁడు, వనచరవరయూథపతులఁ ♦ బలువురఁ గొని యే
రును దన్ను జయింపంజాలనియింతటి భీతికరబ♦లమున నలరుచున్. ౧౯౪

క. నినుఁ గూర్చి వచ్చుచున్నాఁ, డనయుము నవ్వాలిసుతుని♦యంతికమున నా
తనివెనుక మహాబలములు, తనవెంటన్ రాఁగ నళుఁడు ♦ తద్దయు నొప్పన్.

చ. అనియొనరింపఁగా నతఁడు ♦ హర్షము గాంచుచు నున్నవాఁడు నీ
రనిధి నితండె సేతువును ♦ రామునకై రచియించినాఁడు; సాహ్వం
గనిచయు మట్టి నిక్కునటు♦గా నొనరించుచు సింహనాదముల్
పొనరుచు వేచెలంగుచును ♦ భూరిరవంబులు చేయుచుం దమిన్. ౨౧౪ 937

సీ. ఉన్నతావులనుండి ♦ యుద్ధతిమై లేచి యధికతరామర్ష ♦ మనుదినంబు
తమ్మును బురికొల్పఁ ♦ దగ విజృంభించుచు నున్నవా రల్లదె ♦ యురుకపు లట;
వీ రనిమొనయందు ♦ నేరి కసాధ్యులు భయకృదాకారులు ♦ పౌరుషమున
నుద్ధతుల్ వీరల ♦ నొక్కడ లెక్కింపఁ బదినూఱుకోటు లా♦పై నెనిమిది
తే. లక్ష లున్నారు, మఱియు ని♦లావతంస
మనఁగఁ దగు చందనవనంబు♦నందు నున్న
వీరవానరు లెల్లరు ♦ వెంబడించి
నలుని యానతి నుందురు ♦ లలితగతుల. ౨౩౪ 938

క. నలుఁ డొకఁడె లంక నెల్లను, బలములతోఁ గూడి చెఱుప ♦ స్వాంతమ్మున ని
మ్ములఁ గోరుచున్నవాఁ డీఁక, బలాశనేంద్రా! ప్రచండ♦పౌరుష మొప్పన్.

*తే. రజతసంకాశదేహంబు ♦ రాజిలంగ
యుద్ధచపలత మిఱిమీఱు ♦ చుండ శ్వేతుఁ
డనెడు వానరుఁ డల్లదె ♦ యశమున జగ
ములను మూఁడింట విశ్రుతుఁ ♦ డలఘుబలుఁడు. ౨౫ 940

క. మతిమంతుఁడు వీరుఁడునౌ, నతఁడు రణంబందుఁ గలఁగు♦నాతురమున భా
నుతనూజునొద్ద కత్యుద్ధతి లంకను బాడుసేయఁ ♦ దగు నిపు డనుచున్. ౨౫

క. అరుదెంచి యాతఁ డియ్యది, తరుణము గాదనుచుఁ బలుకఁ ♦ దనబలమున ని
ర్భరపౌరుషంబుఁ జూనఁగఁ, దరుణ మిదే యనుచు మిగుల♦ధైర్యము గలుగన్.

తే. పలుకుచుం బోవుచున్నాఁడు ♦ బాహుబలము
వెలయఁ దనచోటి; కల్లదె ♦ వీరుఁడైన
కుముదుఁ డున్నాఁడు వితతసై♦న్యముల కతఁడు
పాలకుం డితఁడే పూర్వ♦కాలమందు ౨౬౪ 943

---

* బుద్ధిమాన్ వానరో వీర స్త్రిషు లోకేషు విశ్రుతః-అనిమ్మా,

సీ. బహువృక్షనిబిడమై ♦ పరఁగి రమ్యంబయి గోమతీతీరస్థ♦భూమిఁ దనరి
యలరారు సంకోచ♦నాఖ్యపర్వతమున నంతటఁ దిరుగుచు ♦ నచట రాజ్య
మును నేలుచుండెను; ♦ వనచరవీరుఁ డీతఁడు వేయిలక్షలఁ ♦ గడిఁదిబలుల
వనచరులం గూడి ♦ వచ్చియున్నాఁ డిట పేని వాలంబునఁ ♦ గానఁబడెడు
రోమముల్ పొడవులై ♦ యూర్ధ్వ కెక్కుచుఁ బెక్కుబారలకొలఁదిని ♦ బరిఘవిల్లు
ననఁ దగి యొప్పన♦య్యును గొన్ని పీతంబులయ్యును గొన్ని శ్వే♦తాభములయి
కొన్నియు, మఱియును♦గొన్ని యత్యంత సితంబులై చక్కఁగఁ ♦ దనరుఁజూమ్ము
భయదకార్యచణుండు ♦ వనచరుఁ డీతండు దీనత నొందక ♦ దేని నైనఁ

ఆ. జేయఁ బూనువాఁడు ♦ సిద్ధము సంగ్రామ
మెపుడు గోరుచుండు ♦ నిష్పరమును
దనబలంబుఁ గూడి ♦ తానె మర్దింపఁగఁ
దలఁచుచుండువాఁడు ♦ దనుజనాథ. ౩౦ 944

[1]చ. కను మదె సింహతుల్యుఁడయి ♦ కన్పడుచుక్ గపిలచ్ఛవిక్ దగం
దనువు వెలుంగ నేత్రములు ♦ తద్దయు దీర్ఘములై చెలంగ లం
కను దహియించునట్లుగను ♦ గన్నులు ఱెప్పలు మూయకుండఁ జూ
డ్కిని నిగుడించుచుం దనరు ♦ కేశవిభుండగు రంభుఁ డోవిభూ!. ౩౧ 945

క. వనచరపతి యీతం డో,దనుజవిభూ! వింధ్య మనెడు ♦ ధరణీధరమం
దును గృష్ణగిరిని సహ్యం,బునను సుదర్శనమహీధ్ర♦మున నెపు డుండుక్. ౩౨

[2]ఆ. చండవిక్రములును ♦ జండులు శూరులు, నైన వనచరేంద్రు ♦ లనయ మితని
ముదము మీఱ నూట♦ముప్పదిలక్షలు, దివ్యతేజములను ♦ దేజరిలుచు. ౩౩

క. పురమును దీనిని గూల్పక్, నిరతము మదులందుఁ గోరి ♦ నెమ్మి తనర వ
చ్చిరి వెంబడించి; దానవ,వర! యెవ్వఁడు చెవులు నిక్క♦బలము మెఱయఁగక్.

[3]తే. ఆవలించుచున్నవాఁ ♦ డతఁడు శరభుఁ
డనఁగఁబడువాఁడు సేనల ♦ కధిపుఁ డగును
భీతిలఁడు మృత్యువున కేని ♦ పృథులకలహ
మందుఁ బాఱఁడు ధీరుఁడై ♦ యలరుచుండు. ౩౪ 949

క. తనువు మహారోషంబున, ఘనముగఁ గంపింపుచుండఁ♦గా నష్టముగాఁ
గనుఁగొనుచు [4]స్వీయవాలం,బును జూచుచు సింహనాద♦మును జేసెడుఁజూ.

[5]క. బల మలరఁగ వేగము నుజ్జ్వలముగ వెలయంగ సాధ్వ♦సం బనునదియే
గలుగని మది సాల్వేయాఖ్య లలిం జెలువారు శైల ♦ మందెపు డుండుక్.

---

1 నిభృతః ప్రేక్షతే లంకాం దిధక్షన్నివ చక్షుషా - అనిమూ. 2 చండాశ్చండపరాక్రమాః-అనిమూ. 3 న చ సంవిజతే మృత్యోర్న చ యుద్ధాద్విధావతి-అనిమూ. 4 పశ్యక్ లాంగూల మపి చ-అనిమూ. 5 రమ్యం సాల్వేయపర్వతమ్-అనిమూ.

[1]ఆ. బలము మిగుల వెలయు♦నలువదిలక్షల, వనచరేంద్రు లితని♦వశమునందు
నలరుచుందురు వి♦హారులన్ వారలు, వారిశౌర్య మెన్న ♦ వశము గాదు.

సీ. ఘనమేఘములు బోలెఁ ♦ గడిఁది శౌర్యంబున నాకాశతల మెల్ల ♦ నావరించి
వారినిచయాంతర♦మందు నిర్జరులలో నింద్రునివిధమున ♦ నెనఁగుచున్న
యాతండు పనసవి♦ఖ్యాతయూథేశుండు; సంగరంబును గోరు♦సకలకీశ
ములయంతరంబునఁ ♦ గలుగునీతనిమహాధ్వని పెక్కుభేరుల♦ధ్వనియుఁ బోలె

తే. వినఁబడుచున్నయది యదె; ♦ ఘనుని నితని
సంగరంబున మార్కొనఁ ♦ జాల రెవ్వ
రుత్తమంబగు పారియా♦త్రోరుగిరిని
నాశ్రయించియె యుండు నీ♦యనఘుఁ డెపుడు. ౪౦౹ 953

క. విను మేఁబదిలక్షల కీశనృపతు లీయూథనాథ♦సత్తము నిరతం
బును గొల్చుచుంద్రు వారిని, వనచరు లొగి వేలు వేలు♦బలసి కొలుచుఁజూ.

క. వననిధితటమున రెండవ,వననిధియుం బోలె వెలసి ♦ భయదం బగుచున్
గనఁబడుచు నుత్సవంబులఁ, దనరెడు బలములను నలరఁ♦దాఁగనుఁగొనుచున్.

[2]చ. కనఁబడువాని యూథపతిఁ♦గా వినతాఖ్యునిగా నెఱుంగు మో
దనుజవిభూత్తమా! యితఁడు ♦ దర్దరపర్వతతుల్యగాత్రుఁడై
వనచరషష్టిలక్షలను ♦ బాహుబలాఢ్యులఁ గూడి సంతతం
బును గలహంబుఁ గోరుచును ♦ బొంగెడు వేడ్క నెసంగుఁ జూడుమా!. ౪౩౹

[3]తే. నదులలో నుత్తమంబు ప♦ర్ణాస, దాని
జలము లతిమధురంబు లా♦జలములఁ దమిఁ
ద్రావి తత్తీరసంస్థుఁడు♦దారబలుఁడు
తరమె యాతనివర్ణింప ♦ దైత్యనాథ !. ౪౪ 957

చ. అనికిని నిన్నుఁ బిల్చుచును ♦ నల్లదె క్రోధనుఁ డున్నవాఁడు కీ
శనిచయనాయకుం డతుల♦సత్వపరాక్రమ మొప్పువానరుల్
తను వసన్ భజింపఁగ ని♦తాంతముదంబున నున్నవాఁడు నూ
వనచరయూథముల్ తగ వి♦భక్తములై తగు పీనిచెంగటన్. ౪౫ 958

క. గైరికవర్ణంబగు తను, వారూఢిగ వెలయు సంగ♦రామోదమునన్
భూరిబలదర్పవనచర,వీరులను దృణీకరించి ♦ వెలసెడు నదిగో. ౪౬ 959

క. అతఁడే గవయుఁడు వనచర,వతంసుఁ డురుతేజ మొప్ప ♦ భాసిలి నీపై
కతిశయకోపంబున రా, సతతము దలపోయుచుండు ♦ సత్వము పొంగన్. ౪౭౹

1 ఏతస్య బలిన స్సర్వే విహారానామ యూథపాః-అనిమూ. 2 ఏష దర్దరసంకాశో వినతో నామ యూథపః-అనిమూ. దర్దురో నామ గంగాసమీపస్థః పర్వతః-అనివ్యాఖ్య. 3 పిబం శ్చరతి పర్ణాసాం నదీనా ముత్తమాం నదీమ్-అనిమూ.

తే. ఇతని దెబ్బదిలక్షల ♦ నెన్నఁదగిన
వనచరులు గొల్చుచున్నారు ♦ తనబలములఁ
గలిసి తా నొక్కఁడే లంక ♦ విలయ మొందఁ
నట్లుచేయఁగ నున్నవాఁ ♦ డసురనాథ!. ౪౭ 961

ఆ. యూథపతుల వీరి ♦ యూథపశ్రేష్ఠుల, మారుకొనఁగ నిల్వ ♦ నేరికైన
నలవిగాదు భీతి ♦ దులు గామరూపులు, వీరిక్రింద భటులు ♦ వేలు గలరు. ౪౮

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౨౭ - వ సర్గము.

సారణుఁడు రావణునకు సేనాధీశముఖ్యుల నిరూపించుట

క. వనచరు లెవ్వరు శ్రీరామునికొఱకై విక్రమములఁ ♦ బొంగుచుఁ బ్రాణా
శిని దాఁపకుందురో నే, వినిపించెదఁ జూచుచుండు ♦ వీరుల వారిన్. ౧ 963

సీ. ఎవనివాలాగ్రమం ♦ దెప్పుడు పెక్కుబారలపొడవులుగఁ దా ♦ మ్రంబు లగుచు
సితపీతములు నతి ♦ శ్వేతంబులునునయి వెంద్రుకల్ మిక్కిలి ♦ వెలసి నిక్కు
జలదంబులందును ♦ శక్రచాపాకృతి బహువిధవర్ణముల్ ♦ పరఁగ సూర్య
కాంతులు విలసిల్లు ♦ గతిఁ బ్రకాశించుచు నుండునో భయద ♦ కర్ముండు హరుఁడు

తే. వాఁడె యూథపముఖ్యుండు ♦ వీఁడు వోవు
చుండఁగాఁ దోఁక జీరాడు ♦ చుండు నేల;
వనచరులు నూర్లు వేలుగ ♦ ఘనతరువుల
నెత్తికొని లంక నెక్కఁగ ♦ నెసఁగువేడ్క. ౩ 964

క. హరువెంట వచ్చుచుందురు;, [గురుతేజుం డితఁడు వేయి ♦ కోట్లకపులతోఁ
బరనగరజయుని నిను సంగరమున గెలువంగ మదిని ♦ గాంక్షించు విభూ!.] ౪

క. వనచరపతియగు సుగ్రీవునకున్ హరుసేన లెల్లఁ ♦ బోడిమిగాఁ జ
క్కని సేవకులౌటను నాతనిపంపును దలల భక్తిఁ ♦ దాల్తురు రాజా!. ౫

చ. దనుజవరేణ్య! నీలజల ♦ దంబుల పోలిక, నల్లనైన యం
జనము విధంబునన్ నిలిచి ♦ చాలుగ నొప్పెడు భల్లుకంబులన్
గనియెదు గాదె యవ్వి తమ ♦ కంబున లెక్కిడఁ బూనినన్ దలం
చినను నశక్యమే యనుచుఁ ♦ జిత్తమునందునఁ దోఁపఁ జేసెదున్. ౬ 967

ఆ. సత్యశౌర్య మలర ♦ సాగరాపరతీర
మట్టు గానఁబడెడు ♦ నవ్వి పర్వ
తములయందుఁ దమి వి ♦ షమదేశములయందు
నదులయందునుండు ♦ ముదము మీఱ. ౭ 968

క. దనుజేంద్రా! భయదముగాఁ, గనఁబడుభల్లూకము లివి ♦ కడఁగుచు నీపై

తే. ఇతని దెబ్బదిలక్షల ♦ నెన్నఁదగిన
వనచరులు గొల్చుచున్నారు ♦ తనబలములఁ
గలిసి తా నొక్కఁడే లంక ♦ విలయ మొందఁ
నట్లుచేయఁగ నున్నవాఁ ♦ డసురనాథ!. ౪౭౹ 961

ఆ. యూథపతుల వీరి♦యూథపశ్రేష్ఠుల, మారుకొనఁగ నిల్వ ♦ నేరికైన
నలవిగాదు భీతి♦దులు గావుహూవులు, వీరిక్రింద భటులు ♦ వేలు గలరు. ౪౮౹

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౨౭ - వ సర్గము.

సారణుఁడు రావణునకు సేనాధీశముఖ్యుల నిరూపించుట

క. వనచరు లెవ్వరు శ్రీరాముని కొఱకై విక్రమములఁ ♦ బొంగుచుఁ బ్రాణా
ళిని దాఁపకుందురో నే, వినిపించెదఁ జూచుచుండు♦వీరుల వారిన్. ౧ 963

సీ. ఎవనివాలాగ్రమం ♦ దెప్పుడు పెక్కుబారలపొడవులుగఁ దా♦మ్రంబు లగుచు
సితపీతములు నతి♦శ్వేతంబులునునయి వెంద్రుకల్ మిక్కిలి ♦ వెలసి నిక్కి
జలదంబులందును ♦ శక్రచాపాకృతి బహువిధవర్ణముల్ ♦ పరఁగ సూర్య
కాంతులు విలసిల్లు♦గతిఁ బ్రకాశించుచు నుండునో భయద♦కర్ముండు హరుఁడు
తే. వాఁడె యూథపముఖ్యుండు ♦ వీఁడు వోవు
చుండఁగాఁ దోఁక జీరాడు♦చుండు నేల;
వనచరులు నూర్లు వేలుగ ♦ ఘనతరువుల
నెత్తికొని లంక నెక్కఁగ ♦ నెసఁగువేడ్క. ౩౹ 964

క. హరువెంట వచ్చుచుందురు;, [గురుతేజుం డితఁడు వేయి♦కోట్లకపులతోఁ
బరనగరజయుని నిను సంగరమున గెలువంగ మదిని ♦ గాంక్షించు విభూ!.] ౪

క. వనచరపతియా సుగ్రీవునకున్ హరుసేన లెల్లఁ ♦ బోడిమిగాఁ జ
క్కని సేవకులౌటను నాతనిపంపును దలల భక్తిఁ ♦ దాల్తురు రాజా!. ౪౹

చ. దనుజవరేణ్య! నీలజల♦దంబుల పోలిక, నల్లనైన యం
జనమువిధంబునన్ నిలిచి ♦ చాలుగ నొప్పెడు భల్లుకంబులన్
గనియెదు గాదె యవ్వి తమ♦కంబున లెక్కడఁ బూనినన్ దలం
చినను నశక్యమే యనుచుఁ ♦ జిత్తమునందునఁ దోఁపఁ జేసెదున్. ౫౹ 967

ఆ. సత్యశౌర్య మలర ♦ సాగరాపరతీర
మట్టు గానఁబడెడు ♦ నవ్వి పర్వ
తములయందుఁ దమి వి♦షమదేశములయందు
నదులయందునుండు ♦ ముదము మీఱ. ౬ 968

క. దనుజేంద్రా! భయదముగాఁ, గనఁబడుభల్లూకము లివి ♦ కడఁగుచు నీపై

శను సురగాయకాంగన కి♦లన్ దనయుండయి యగ్నిదేవువం
కను జనియించె, న త్తజిని ♦ గల్గిన ఘోరరణాంగణంబునన్. ౨౦ 979
క. సురలకు సాయ మొనర్పఁగఁ, బరమకృపాళుండు వహ్ని ♦ పరికించి మహా
సురహంత నితని బడసెను, వరగంధర్వాంగన మది ♦ వాంఛించి తమిన్.
చ. దనుజవిభూ! యితండు కపి♦శల్లజుఁడై క్రథనుండునాఁగ నో
ప్పును, ధనదాభిపాలితము ♦ భూధరవర్యము కిన్నరేంద్రసం
ఘనిబిడ మాకుబేరునకుఁ ♦ గమ్రవిహారసుఖప్రదంబునై
తనరుచు జంబువన్ తరువు ♦ తద్దయు నొప్పఁగ నున్న యాహిమా
ద్రిని వసియించుచుండుఁ జాము♦ తేజము శ్రీయును బొంగుచుండఁగన్. ౨౨
క. అనిమొన నీతఁడు తనుఁ దా, వినుతిం జేసికొనఁ జెప్పు ♦ వింతవనచరుల్
తను వేయికోట్లు కొల్వం,గను వచ్చినవాఁడు తా నో♦కండే లంకన్. ౨౩
క. పరిమార్పఁ గోరుచున్నాఁ, డు నుకపిబలములను గూడి ♦ యుద్ధతి; నదిగో
పరికింపు మచట యూథేశ్వరుఁ డొక్కండున్నవాఁడు ♦ సత్త్వము పొంగన్.
[1]సీ. శంబసాదనుఁడు రా♦క్షసుఁ డేన్గురూపంబుఁ గైకొని బాధలఁ ♦ గల్గఁజేయ
మునులు కేసరియను ♦ వనచరుఁ గని వానివధియింపఁ బురికొల్ప♦వానినతఁడు
వధియించె దానికిఁ ♦ బరమమునుల్ మెచ్చి శౌర్యశాలిసుతుండు♦జననమొందు
నట్లు వరం బిచ్చి ♦ రది మొదలుగఁ గోఁతులకు నేనుఁగులకుఁ గ♦లహము వైర
మేర్పడెఁ గావున ♦ నీ ప్రమాథి యనంగఁ దనరుయూథేశుండు ♦ దానిఁ దలఁచు
[2]కొనుచు గంగాతీర♦మున నుండుగజయూథముల బెదరించుచుఁ♦గలయఁదిరుగు
చుండును శ్రమమొంద ♦ కూరక లీలఁగాఁ బోవుచు వైరులఁ ♦ బొంగడంచు
గిరిగుహాలం దుండి ♦ కరులను జేఁబట్టి గిరులను గిరులచేఁ ♦ గరుల మఱియు
తే. దరువులం గొని గజములఁ ♦ గరులచేత
దరువులను గొట్టుచుండు; యూ♦థపతి యితఁడు
గంగ చెంతను; సుందర♦త్వాధరోప
మ మగునట్టి యుశీరబీ♦జ మను గిరిని. ౨౭ 984
క. సురలోకంబున శక్రుని, కరణిన్ విహరించుచుండుఁ ♦ గపివీరులు వా
నరవరు నీతనిఁ బదికోట్లు రహిన్ సేవించువార♦లు దనుజనాథా!. ౨౮ 985
చ ఉరుతరవిక్రమాఢ్యులయి ♦ యొప్పుచుఁ బూన్కి తగంగఁ దృప్తులై
నిరతము సింహనాదముల ♦ నింగిని నింపుచు సద్బలాఢ్యులై
వరమతులై చెలంగు గుఱు♦వానరవీరుల కెల్ల మేటియై
పరఁగు నితండు సంతతము ♦ బాహుబలాఢ్యుఁడు సుమ్ము రావణా!. ౨౯ 986

---

1 ఇందలికథ వ్యాఖ్యయం దున్నది మూలమున సంగ్రహముగ నున్నయిందలి యుపాఖ్యానము వ్యాఖ్య ననుసరించి వ్రాయఁబడిన దని యెఱుంగఁదగు. 2 గజాన్ యోధయతే పన్నాన్ గిరీం శ్చైవ మహీరుహాన్-గజైః ర్వృక్షాన్ వృక్షై ర్గజాం శ్చ హంతీ త్యర్థః-అనివ్యాఖ్య.

[1]క. అనిమొన నీతని గెల్వం, గను సాధ్యముగాదు ♦ వాత♦కంపితమేఘం
బును బోలి చెలఁగునీతనిఁ, గనుఁగొనుచున్నావు గాదె ♦ కర్బురనాథా!. ౩౦

చ. వనచరవీరువాహినిని ♦ వాతసముద్ధతరేణుజాల మొ
య్యన నరుణాభమై పరఁగి ♦ యంతట నొక్కట నావరించి మిం
చినయది వేగ మొప్ప నిటఁ ♦ జేరఁగవచ్చుటఁ జేసి యీయనీ
కిని గన భీతిదం బగును ♦ గేవలశక్తియుతంబునై తగుౘ్. ౩౧ 988

సీ. అసితముఖంబుల ♦ నతిభయదంబులై ఘనబలంబులఁ గూడి ♦ క్రాలుచున్న
బలితగోలాంగూల♦ములు సేతుబంధనమును గాంచి సంతోష♦మునను గోటి
సంఖ్యలుగాఁ గూడి ♦ సత్వరంబుగ నేగఁజాలి గోలాంగూల♦సత్తముఁడగు
నట్టి గవాక్షు యూ♦థాధిపునిం జుట్టుకొని విక్రమమున లం♦కను హరింప
తే. వచ్చుచున్నవి చూడుమా ♦ వసుమతీధ
రమున నెద్దానియందుఁ గా♦మముల నొసఁగఁ
జాలి, పుష్పోత్తమట్పద♦సమితిఁ గూడి
యున్న ఫలవృక్షములు మించు ♦ చున్నయవియొ. ౩౨ 989

చ. సరసిజబంధు వేశిఖరి♦సన్నిధిఁ దత్సమహేమవర్ణుఁడై
దిరుగుచు నుండునో, మఱియు ♦ దివ్యమృగాళి శకుంతరాజి యే
ధరణిధరాంతికంబునను ♦ దాని రుచిం గని యట్టికాంతిచేఁ
దిరుగుచునుండునో తమిని; ♦ దివ్యమునీంద్రులు యోగసక్తులై. ౩౩ 990

ఆ. దేనిసానువులను ♦ దేజరిల్లుచు నుండి
దాని విడువ మదినిఁ ♦ దలఁపకుండు
వారొ, ఫలయుతంబు♦లై రహిఁ గామాళి
నీయఁ జాలు ఫలము ♦ లెవుడు తనర. ౩౪ 991

క. తరువులు తేనియ లొప్పఁగ, ధరాధరమునందు నెందుఁ ♦ దద్దయుఁ గలవో
సురలకు నావాసంబై, పరఁగెడు నా మేరు వనెడు ♦ పర్వతమందుౘ్.౩౫ 992

[2]క. హరిపతిముఖ్యుండగు కే,సరి యీతఁడు తిరుగుచుండు ♦ సంతతమును నం
దరసిన నఱువదివేలు శి,ఖరు లున్నవి రమ్యములును ♦ గనకమయములుౘ్.

[3]క. అనఘా! రాక్షసులం దీ, వనుపముఁడవుగాఁ జెలంగు♦నప్పగిదిని వా
నినడుమ ముఖ్యతమంబౌ, ఘనగిరి మేరువు చెలంగుఁ ♦ గాంచనమయమై.

సీ. అందుఁ బింగళవర్ణు♦లగువారు శ్వేతాంగములఁ దగువారును ♦ లలితతామ్ర
వర్ణాస్యముల్ గల♦వారును, మధుపింగళచ్ఛాయలఁ దగి చె♦లంగువారు

---

1 వాతే నే వోద్ధతం మేఘం యమేన మనుపశ్యసి-అనిమూలము. 2 షష్టి ర్గిరిసహస్రాణాం రమ్యాః కాంచనపర్వతాః-అనిము, 3 తేషాం మధ్యేగిరివర స్త్వమి వానఘ రక్షసాం-అనిము,

వాఁడికోఱలుగల♦వారును, నఖరాయుధులునైన యీకపు ♦ లెలమిమిగుల
నాపర్వతవరంబు♦నందు వసింతురు దంష్ట్రచతుష్కముల్ ♦ తగఁ జెలంగు
తే. సింహములరీతి, దగ్గఱఁ ♦ జేరరాని
వ్యాఘ్రములభంగి, వీరలు ♦ వఱలుచుంద్రు
వహ్నివలెఁ జాల నుగ్రులై ♦ భయదగరళ
యుక్తఫణులట్లు క్రోధంబు ♦ లొప్పుచుండ. ౮౦౫ 995
క. ఘనదీర్ఘవారములు తగ, ననుపమమదదంతినికర ♦ మట్టు లలరుచున్
ఘనపర్వతాంగు లగుచున్, బెనుజలదములట్లు ధ్వనులు ♦ వెలయుచు నుండన్.
తే. వృత్తపింగళరక్తాక్షు♦భీషణులయి, భీతికరదేహులయి యతి♦భీషణగతు
లొప్పఁ గంఠరవంబు న♦త్యుగ్రమగుచు, వినఁబడంగఁ జెలంగెడు♦వీర లిపుడు.
క. *మనలంకాపురి మర్దింప నున్నయ ట్లున్నవారు; ♦ పరమభుజబలం
బున వీరినడుమ నదిగో, వనచరపతి శతవలి యను♦వాఁడు చెలంగున్. ౮౩
క. బలశాలి వీర్యశాలియు!, నిలాతలమునందుఁ గీర్తి♦యొసఁగు నితనివే
ర ... మతి యితఁడు విజయము, గలుగం దలపోయుచుండుఁ♦గలకాలంబున్.
క. అనిశము రవి నర్చించును;, దన సేనలతోడ నొకఁడె ♦ తా నీలంకన్
వనధిం గలుపన్ జూచును, దనుజేంద్రా! యితఁడు శూర♦తల్లజుఁడు సుమీ.
తే. పౌరుషంబును మాత్ర మే♦పట్టున విడు
వకయె తగువాఁడు బలశాలి ♦ ప్రకటవిక్ర
మాఖ్యుఁ డగు, రామునకు హిత ♦ మాచరించు
పట్టునం బ్రాణముల లెక్క♦పెట్టఁ డితఁడు. ౮౫ 1001
తే. నలుఁడు నీలుండు గజగవా♦క్షులు గవయుఁడు
దనుజనాయక! యూథేశు ♦ లనఁగ నొప్పు
వార లొక్కొక్కనికి నిందు ♦ ధీరులైన
భటులు పదికోట్లు చుట్టును ♦ బలసియుంద్రు. ౮౬ 1002
క. దనుజేశ! వింధ్యపర్వతమున నుండిన తీవ్రవేగ♦ముల నొప్పిన యా
వనచరు లనేకు లగుటన్, వినుతించుచు లెక్కపెట్ట ♦ వీలుపడదు సూ!. ౮౭
చ. దనుజవరేంద్ర! వానరులు ♦ ధాత్రి క్షణంబునఁ బర్వతాళితోఁ
గనుఁగొనుచుండఁ బూర్ణముగఁ ♦ గాల్ప సమర్థులు సుప్రభావులై
ఘనగిరితుల్యదేహులయి ♦ క్రాలుచు నుందురు పర్వతంబులం
గొని యవలీల నవ్వలికిఁ ♦ గొంకక వైవ వలంతులే సుమా!. ౮౮ 1004

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

* నామ్నాం పృథివ్యాం విఖ్యాతో నామ్నా శతవలీతి యః-అనిషూ.

౨౮ - వ సర్గము.

—ఃః రావణునకు శుకుండు మఱికొందఱు వానరుల వర్ణించి చెప్పుట. ఃః—

క. సారణుఁ డీరీతినిగా, నా రావణునకు వచింప ♦ నంతయు విని యా
వీరకపీశ్వరచరితం, బాహూఢిగ నెల్లఁ జెప్ప ♦ నాత్మఁ దలఁచుచుఁన్. ౧ 1005
క. దనుజేంద్రునితో శుకుఁ డి, ట్లనియెను బలములను జూచి; ♦ యల్లవిగో భీ
తిని గొల్పు కపిబలంబులు, ఘనము త్తద్విపములట్లు♦గాఁ జూడఁగనై. ౧½
ఆ. [1]గాంగతటమునందుఁ ♦ గలమఱ్ఱివృక్షంబు, లట్లు, తుహినశిఖరి♦యందు మద్ది
తరువు లున్నయట్లు ♦ గురుతరకాయంబు, లమరఁ జెలఁగుచున్న♦వరసితి గద!.
క. వనచరులన్ వీరిని మార్కొని నిల్వఁ దరంబుగాదు ♦ కోరినచందం
బున రూపములం దాల్తురు, వినుతింపం దగినబలము ♦ వీరికి నుండున్. ౨½
క. [2]దనుజేంద్ర దైత్యతుల్యులు, నని మొన నిర్జరులఁ బోలి ♦ యద్భుతశౌర్యం
బునఁ బొల్తురు; కడు వేగం, బును గాంచినవారు దనుజ♦పుంగవ! కంటే. 3
సీ. విను! వీరు తొమ్మిది♦వేలకోట్లుగ నైదు వేలకోట్లుగ; నేడు♦వేలకోట్లు
గను, బెక్కువేలశం♦ఖములుగ బృందశతములుగ నున్నారు; ♦ దనుజనాథ!
సుగ్రీవునకు మేలు ♦ సొంపుగఁ జేయంగఁ దలఁచుచుఁ గిష్కింధ♦నెలమినతని
తోఁగూడి సతత ముం♦దురు; దేవగంధర్వజనితులు మఱియును♦జన్మమున నె
తే. కామరూపులు నగుదురు; ♦ కన్నురూప
వయసులం దసమానులౌ ♦ వారి నిరువు
రను దమిం జూచుచున్నావె! ♦ రాక్షసేంద్ర!
వారు మైందుఁడు ద్వివిదుఁడన్ ♦ వారు సుమ్ము. ౪½ 1010
క. [3]అని వీరిసాటిసేయం, గను దగువాఁ డెవఁడు లేఁడు; ♦ కవు లిద్దఱు వీ
రనఘులు వనరుహజనిపంపున నమృతముఁ ద్రావినారు♦పొంగెడు కాంక్షన్.
క. పెనుతేజంబున నీలం, కను దారే పాడు సేయఁ♦గాఁ గోరుచు నో
దనుజేంద్ర! యున్నవా రీ, వనచరవీరులకుఁ బార్శ్వ♦భాగమునందున్. ౬½
ఆ. అద్రితుల్యదేహు♦లగు పదికోట్లసద్భటులు బలిసియున్న♦వారు వీరు
పర్వతములభంగిఁ ♦ బటు దేహములు తగఁ, గనుచునున్నవారు♦మనపురమును.
ఆ. [4]సుముఖదుర్ముఖు లను ♦ జొక్కపువీరులు
మృత్యుసుతులు తండ్రి ♦ మించువారు;
మదగజంబుభాతిఁ ♦ బొదలుచు నిలుచున్న
వనచరేంద్రు నతని ♦ గనుదు గాదె?. ౮½ 1014

---

1 న్యగ్రోధా నివ గాంగేయాన్ సాలాన్ హైమవతా నివ-అనియు. ఇచట సాలశబ్దము నకు మద్దిచెట్టని యర్థము చెప్పవలెను. "సాలే తు సర్జకార్శ్యాశ్వ కర్ణకా స్సస్యసంవరః" అని యమ రము. 2 దైత్యదానవసంకాశాః - అనియు. 3 బ్రాహ్మణా సమనుజ్ఞాతా వమృత ప్రాశినావుభౌ-అని యు. 4 మృత్యుపుత్రౌ పితు స్సమౌ-అనియు.

క. వనచరుఁ డీతఁడు కోపిం, చిన సంద్రమునైనఁ గలఁగఁ ♦ జేయు నితండే
మనపురికి వచ్చి సీతను, గని సీతో మాటలాడి ♦ గదలి చనియె నూ!. ౯౫
క. [1]మును చూచినావు మరలం, జనుదెంచిన యితనిఁ గనుము ♦ సారభుజుండై
తనరెడు కేసరి యనఁజను, వనచరునకు క్షేత్రజుఁ డనఁ ♦ బరఁగు సుతుండౌ.
క. తొలికొడు కీతఁడు వాయువు, వలనన్ జనియించె నన్న ♦ వార్తగలదు నూ!
యిలలో హానుమంతుం డని, పిలుతురు సజ్జనులు వీనిఁ ♦ బృథుబలమహితున్.
క.[2]వననిధి దాఁటిన దితఁడే, తనయిచ్ఛకుఁ దగినయట్టి ♦ తనువు ధరించున్
వనచరవర్యుండై బల,మున మిక్కిలి వెలసి రూప♦మున సన్నుతుఁడై. ౧౧౫
ఆ. ఎల్లతావులందు ♦ నేగంగఁ జాలిన, జనకుఁడైన యనిలు♦చందమునను
నడ్డగింపరాని♦దౌ గతి గల్గియె, సకలకార్యములను ♦ జక్కఁ జేయు. ౧౨౫
క. మును బాల్యంబున నీతఁడు, చనుబాలకు నాఁకఁగొనుచు ♦ సమధికమహా క్షు
త్తున బాధితుఁడై యుదయిం,చునర్కునిం జూచి మ*హిత♦శూరత్వమునన్.
క. ఆఁకలి యుడుగక యున్నది, నా కిత్తటిఁ గాన ఖచర♦నాయకు భానున్
జేకొని భక్షించెద నిఁక, నాఁకలి దీరంగ ననుచు♦నాత్మఁ దలఁచుచున్. ౧౪
క. [3]త్రిసహస్రయోజనంబులు, వెస మేరువునుండి డిగ్గి ♦ విబుధర్షుల క
ట్లసురులకు ననాధృష్యం, డసమాకారుండునైన ♦ యర్కునికడకున్. ౧౪
ఆ. చనుచు నతని తేజ♦మున కోర్చి చెంతకు
నరుగఁజాల కుదయ♦గిరిపయిఁ బడె
దృఢహానువులు నెలయఁ ♦ దేజరిల్లెడు నీతఁ
డచటి యశ్మతలము♦నందుఁ బడఁగ. ౧౫ 1023
క. హాను వొకటి సుంత చెదరెను, హానుమంతుం డనెడు నామ♦మలరె నితని కం
దున; నాప్తవాక్యమున నీ,తనివార్త నెఱింగినాఁడఁ ♦ దథ్యం బిదినూ!. ౧౬౫
క. బలరూపసుప్రభావం, బులు వీనికి నిట్టి వనుచుఁ ♦ బొగడంగా నా
కలవియె గా దొకఁడే యితఁ, డరయక తేజమున లంక ♦ యంతయు నిపుడే.
క. పరిమార్పఁ గోరుచున్నాఁ, డరయుము దనుజేంద్ర! హానుమ♦యంతికమున భీ
కరమూర్తి శూరవర్యుఁడు, పరఁగుఁ గదా యతనిఁ జూడు ♦ పద్మనిభాక్షున్.
సీ. ఇక్ష్వాకువంశ్యుల ♦ కెల్లరకును మేటి యతిరథవర్యుఁడై ♦ యలరుఁ జుమ్ము
విఖ్యాతమే గద! ♦ విక్రమ మితనిది ఖరవధాదులచేత ♦ క్ష్మాతలమున

1 జ్యేష్ఠః కేసరిణః పుత్రో వాతాత్మజ ఇతి శ్రుతః-అనిమా. కేసరిణః పుత్రః తస్య క్షేత్రజః పుత్రః-అనివ్యాఖ్య. 2 బలరూపసమన్వితః-అనిమా.*"హి" యనునది గాయత్రీపదునా అవయతు కము. 3 త్రియోజనసహస్రం తు-అనిమా. త్రియోజనసహస్రమి త్యనేకయోజనసహస్రోపలక్షణం-అనివ్యాఖ్య. భూమికిఁజైని లక్షయోజనదూరమం దుండఁగా మూఁడువేలయోజనములని చెప్పుట యసంగతము కాదా యనునాక్షేపమున కిదిసమాధానము కాఁబట్టి తెనుఁగున నిది చేర్పఁబడలేదని యెఱుంగునది.

ధర్మ మీతనియందు ♦ నిర్మలస్థితిఁ గాంచుఁ గాని చలింప దె♦క్కరణినైన
నెవ రెంతచెప్పిన ♦ నితఁడు ధర్మంబును దాఁటి వర్తింపఁడు ♦ దానవేంద్ర!
తే. వేదములను బ్రహ్మాస్త్రంబు ♦ వీరుఁ డీతఁ
డెఱుఁగు వేదజ్ఞులం దీతఁ♦డే యధికుఁడు
బాణములచేత నంబర♦వస్తువులను
గూల్పఁగలఁ డద్రులను గూడఁ ♦ జీల్పఁగలఁడు. ౨౦ 1027
క. వినవయ్యా! పెనుక్రోధము, గనుపట్టునొ మృత్యువున నీ♦కాము మితనియం
దును జూడఁబడెడునట్టులె, ఘనపౌరుష మింద్రురీతిఁ ♦ గనఁబడు మిగులన్.
క. భూనాయకవర్యుండనఁ, గా నెగడిన యితనిసాధ్వి ♦ క్ష్మాపుత్త్రి జన
స్థానమునుండి తెచ్చితి, వానృపుఁడే యితఁడు రాముఁ ♦ డసురాధీశా!. ౨౨
క. [1]అని సేయఁగ నీమీఁదికిఁ, జనుదెంచుచు నున్నవాఁడు; ♦ [2]జాంబూనద స
గ్నిని గాల్పు నున్నతెఱఁగునఁ, దనుకాంతి చెలంగ రాము♦దక్షిణదిశలోన్.
ఆ. [3]అతివిశాలవక్షు♦మమరఁ దామ్రాక్షుఁడై, యుంగరములుగాఁగ♦నొప్పి నల్ల
నైన కురులు తనర♦నలరువానిం జూడు, మితఁడె లక్ష్మణుం డ♦హీనబలుఁడు.
క. శ్రీరామునకుం దమ్ముం, డారయఁగాఁ బ్రాణమట్టు♦లన్నకుఁ బ్రియుఁడై
కోరిచరించును నాతని, చేరువ నయయుద్ధములను ♦ జెందునిపుణతన్. ౨౫
ఆ. సకలశాస్త్రములను ♦ జక్కనెఱుంగును
బగఱఁగాంచి యోర్పు♦ఁబట్టఁ జాలఁ
డనిని దుర్జయుఁడు జ♦యమును గాంచును బరా
క్రమము వెలయఁ బొలుచు ♦ సుమతి గలిగి. ౨౫ 1033
క. రామునకుం గుడిభుజ ము, ద్దామబలాఢ్యుండు బయటఁ♦దగు ప్రాణమునా
రామునకుఁ దగును నసువుల, నేమాడ్కిన్ దాఁపఁడనిని ♦ నీతఁ డతనికై.
క. దనుజుల నందఱ నొక్కఁడె, యనిమొన వధియింపవలయు♦నని యున్నాఁడో
దనుజేంద్ర! యితఁడు శ్రీరాముని సవ్యక్షితిని దనుజ♦ముఖ్యులు గొలువన్.
క. [4]నిలుచున్నవాఁడె తేజము, వెలయంగ విభీషణుండు ♦ వితతభవద్రా
జ్యలలితలక్ష్మికి నాథుఁడు, తలఁపన్ శ్రీమంతుఁ డగుచు ♦ ధరణి నసముఁడై.
ఆ. సార్వభౌముఁ డగుచు ♦ జననుతిఁ గాంచిన
రాముఁడే త్వదీయ♦రాజ్యమునకు
మనవిభీషణునిని ♦ మమత రాజును జేసెఁ
గాన నతఁడు శౌర్య ♦ మూని కడఁక. ౨౭ 1037

---

1 స ఏష రామ స్త్వాం యోద్ధుం రాజన్ సమభివర్తతే-అనిమూలము. ఇటమూలమున వర్తమానకాల ముపయోగింపఁబడినది గావఁ దెనుఁగున నట్లే యుపయోగింపఁబడినదని తెలియందగు. 2 శుద్ధజాంబూనదప్రభః-అనిమూ. 3 నీలకుంచితమూర్ధజః-అనిమూ. 4 రక్షోగణపరిక్షిప్తో రాజా హ్యేషవిభీషణః-అనిమూ.

క. అని సేయు నిన్ను మార్కొనఁ, జనుదెంచుచు నున్నవాఁడు; ♦ క్ష్మాపతికిని నీ
యనుజునకు నడుమఁ బర్వత, మన నిశ్చలుఁడగుచు నున్న ♦ యతనిం గంటే!.

క. వనచరముఖ్యాధ్యక్షుం, డనఁబడు సుగ్రీవుఁ డీతఁ ♦ డని నపజయముల్
గనఁ డెప్పుడు తుహినాచలము నిఖిలగిరులందుఁ దాన ♦ ముఖ్య మగుగతిన్.

తే. యశమునను దేశమునను జ్ఞా♦నాభిజాత్య
ములను బుద్ధిని నెల్లకోఁ♦తులను మించి
వెలుఁగుచున్నాఁడు; ప్రాకార♦వితతిదుర్గ
మద్రిదుర్గమునై యల♦రారి మఱియు. ౩౦ 1040

క. వనవృక్షపరివృతంబై, ఘనశైలగుహాకృతిగను ♦ గన్పడు కిష్కిం
ధను మంత్రియూథపులతో, ననిశము పాలించు చుండు ♦ నందు వసించున్. ౩౧

క. ఇతనిగళంబునఁ గనుమా, శతపత్రశతాన్వితమగు ♦ చారుకనకమా
లతగున్ సురనరులకు నద్భుతముగఁ గననౌచు నదియుఁ♦బొలుచున్ మిగులన్.

ఆ. విజయలక్ష్మి యందు ♦ విలసిల్లు గావున
దీని దాల్చునట్టి ♦ వాని కెందు
నపజయంబు గలుగ ♦ దనిని రాముఁడు వాలిఁ
జంపి కనకమాలఁ ♦ జారుతరము. ౩౨ 1043

క. కనకాంగిఁ దార, శాశ్వత, వనచరరాజ్యంబు నొసఁగె ♦ భానుసుతున కీ
యనఘునకు; దానవేంద్రా!, విను శతలక్ష లగుఁగోటి ♦ విద్వన్నుతమై. ౩౩

క. శతకోటిసహస్రంబులు, క్షితి శంఖ మనంగ రూఢిఁ ♦ జెల్లు నవియున్
మఱియుతఁలు శతసహస్రములు తగు మహాశంఖ మని ప♦లుకుదురు రాజా!.

సీసమాలిక:—

అవి నూఱువేలైన ♦ నగు బృందసంజ్ఞకం బవి నూఱువేలైన ♦ నగును జుమ్ము
పృథివియందును మహా♦బృందమునా నవ్వి శతసహస్రములైన♦సంజ్ఞఁ దనరుఁ
బద్మము,నా నవ్వి ♦ పరిగణింప సహస్రశతములై యైనచో ♦ సాధువినుతిఁ
గాంచు మహాపద్మ♦కంబను సంజ్ఞను, నవి నూఱువేలైన ♦ నగును ఖర్వ
మవి నూఱువేలైన ♦ నగును మహాఖర్వ మవి నూఱువేలైన ♦ నగు సముద్ర
మవియునన్నియైన♦నగునోఘమనుసంజ్ఞయవి నూఱువేలైన♦నగు మహౌఘ
మీరీతి దనుజేంద్ర! ♦ యెల్లపై న్యేశులకడ వేఱువేఱుగాఁ ♦ గడిఁదిబలము
లలరును నూఱుకో♦టులు నూఱుశంఖముల్ శతదశమితమహా♦శంఖములును

తే. బృందశతములు మఱిమహా♦బృందదశశ
తములు, శతపద్మములు, సహ♦స్రముగ నలరు
నమ్మహాపద్మములు విను ♦ మట్లె నూఱు
ఖర్వములును సముద్రముల్ ♦ గలవు నూఱు. ౪౧ 1046

తే. అట్టి నూఱు మహౌఘంబు ♦ లవ్విధముగ
నొక్కకోటిమహౌఘంబు ♦ లురుసముద్ర
మట్లుగ నపారమై చూడ ♦ నలవిగాక
వెలయు సేనలఁ గూడి వి♦భీషణుండు. ౪౨ 1047

క. తనసచివులతో సేనల, వినుతిం గను రీతి నడప ♦ భీషణబలముల్
తనుఁ గొలువ విక్రమంబున, ననుపముఁడై వనచరేశుఁ ♦ డదె నినుఁ దాఁకెన్.

క. చనుదెంచుచున్నవాఁ; డో, దనుజేంద్రా! మండుచున్న ♦ దారుణఖచరం
బన, వచ్చుచున్న యీబల, మును గాంచుచు మనకు విజయ♦ము గలుగురీతిన్.

క. అరిజనులచేత నపజయ, మురుసంగ్రామమునఁ గలుగ♦కుండునటులుగాఁ
బరమప్రయత్నమును ని, త్తరుణంబునఁ జేయఁబంపుఁ ♦ దగువారి విభూ!. 1050

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

{ రావణుఁడు శార్దూలాదిచారులను బంపుట. వారు పట్టుపడి విడిపింపఁబడి మరల లంకకు వచ్చుట. }

క. హరియూథపతుల నందఱిఁ, బరికించుచు రామభద్రు♦పార్శ్వంబున సో
దరుఁడైన విభీషణుఁ డా, దరమునఁ జెలువారుచుండ ♦ దనుజేంద్రుఁ డొగిన్.

క. కని రామునికుడిబుజమై, యనివారితవీర్యశాలి ♦ యగు లక్ష్మణు, భీ
తిని గల్గఁ జేయువిక్రమ,మున నొప్పుచు సర్వకపివి♦భుండగు నినజున్. ౨ 1052

[ఆ. గజుని, మైందు, ద్వివిదు, ♦ గవయు, గవాక్షుని
వాలిసుతుని, వీర ♦ వంతు, హనుమ,
దుర్జయుఁడుగ నినిని ♦ దోఁచెడు జాంబవం
తుని, సుషేణుఁ, గుముదు♦ని, నలు నీలు.] 1053

చ. కనుఁగొని సుంత భీతి మదిఁ ♦ గాంచియు వైరుల మించి యొన్ననా
దనుజుల సారణున్ శుకుని ♦ దద్దయుఁ గోపము నొంది వార్తచె
ప్పిన తరువాత వీరు లని ♦ ప్రీతిని బొందక క్రూరవాక్కులన్
గనుఁగొనుచున్ వచించి వ్యథఁ ♦ గాంచఁగఁ జేసెను వారి నెంతయున్. 3

ఆ. *తనకు మ్రొక్కి భక్తిఁ ♦ దల వాంచి యున్నయా
శుకుని సారణునిని ♦ జూచి క్రుద్ధను
బలుకుఁ దొట్రిలంగఁ ♦ బడఁ గ్రూరవాక్కుల
నిట్లు పలికె దాన♦వేశ్వరుండు. ౪ 1055

---

* ఈపద్యార్థము పైపద్యార్థమునే పోషించును. మూలమం దిట్లే యున్నది కాన వ్రాయఁబడెను అని యెఱుంగఁదగు.

తే. నిగ్రహానుగ్రహములను ♦ నేర్పు మెఱయఁ
జేయఁగ సమర్థుఁడై యున్న ♦ క్షితిపునకును
నతని చెంతను జీవించు ♦ నట్టి సచివు
లిట్టు లప్రియములఁ జెప్ప ♦ రెపుడు తగదు. ౫౭ 1056

*క. మనకుం బ్రతికూలురైయె, యని సేయఁగ నెత్తివచ్చు ♦ నరులను మీరి
ట్లనవసరముగా సంగరముస కాదిని వినుతి సేయఁ ♦ జోలునె ? తగునే ?. ౬౦

తే. రాజనీతిని దెల్పుశా♦స్త్రంబునందు
సారభూతంబుగా నుండఁ ♦ జాలు భృత్య
కృత్యముల మీర లించుకే ♦ నెఱుఁగ లేక
యున్నవార లిట్లుండుట ♦ నెన్నిచూడ. ౬౧ 1058

తే. పెద్దలయి శాస్త్రనీతులఁ ♦ దద్దయుఁ దమిఁ
దెలుపు గురువుల మీరలు ♦ గొలుచునదియు!
వ్యర్థమే, చాలకాలంబు ♦ నములగురువుఁ
గొలిచియున్న నజ్ఞాన మె♦ట్టు లగు ననిన. ౬౨ 1059

చ. నిరుపమనీతిశాస్త్రముల ♦ నేర్చిన నందలియర్థభంగులం
గరమెఱుఁగంగ లేదు; కల♦కాలము జ్ఞానమహాభరంబునుం
శిరమున మోయువారలకుఁ ♦ జేకురు దానిప్రయోజనంబు క
ర్బురవర ! వట్టివారలకు ♦ బుద్ధిఁ గనంబడకుండు నద్దియుం. ౬౩ 1060

ఆ. ఇట్టి మూర్ఖసచివు ♦ లేవేళఁ గొల్చుచు,నుండ నున్న నేను ♦ సుగ్రీవుల
చేత నెపుడొ మృతిని ♦ జెందఁగఁ దగువాఁడ,నైన బ్రదికినాఁడ ♦ నావిధికృప.

క. అనుశాసించితి నని జి,హ్వను వాక్యము దాఁటినం శు♦భంబు నశుభముం
వెనువెంటఁ గలుగుఁ గద మీ,రనూనపరుషోక్తు లాడి♦నందుల కిపుడే. ౬౫

తే. చావు దప్పదు మన కను ♦ సాధ్వసంబు
గలుగలే దేలొకో మీకుఁ ♦ గాననమున
దావవహ్నిని జిక్కిన ♦ తరువులైన
నిలువఁగా వచ్చు నృపదోష♦ముల నొనర్చి. ౬౭ 1063

క. ఈతఁడు శిక్షార్హుం డని, యేతఱి నిర్ణయము తగునొ ♦ యెత్తెఱ నపుడే
యాతఁ డపరాధిమృత్యువు,వాఁతం బడుఁ గాని క్షితిని ♦ బ్రదుకఁడు సుండీ!.

చ. అరిజనపక్షముం బొగడు♦నట్టి దురాత్ముల వీరిఁ జంపుదుం
ద్వరపడినైనఁ బూర్వము హి♦తం బొనరించిరి వీరు నాకు ని
త్తరుణమునందు నయ్యది క్రు♦ధం మృదుతం గనఁ జేసె నమ్మదిం
బరఁగుటఁ గానఁ గాచితిని ♦ బ్రాణము లిచ్చితి వీరికిం గృపం. ౧౧ 1065

* ఉభాభ్యాం సదృశం నామ నక్తు మప్రస్తవే స్తవమ్=అనియూ. అప్రస్తవే=అనవసరే-అనివ్యాఖ్య.

క. స్థానభ్రష్టులు గం డో,దానవులారా! చనుండు ♦ తటుకున నిచటన్
గానఁబడఁ గూడ దిఁక మీ, రానాఁ డోనరించినట్టి ♦ యాయుపకృతికిన్.

క. మనసు దయం గనుటన్ మిము, సునిశితఖడ్గాభిహతిని ♦ స్రుక్కింపక పో
మ్మనితిని; గృతఘ్నులగు మీ, రనిశము నాయెడల మైత్రి ♦ నందనికతనన్.

1 తే. విడిచిపెట్టుటయే మీకు ♦ బెడిదపుమృతి
వంటిదే యగు, నన విని ♦ వారు లజ్జ
నొంది జయ జయ శబ్దంబు ♦ లొప్ప నతనిఁ
బొగడి యటనుండ కేగిరి ♦ తగుజవమున. ౧౩½ 1068

క. అంతట నాదనుజేంద్రుఁడు, చెంత మహోదరుని గాంచి ♦ శీఘ్రమె యిట క
త్యంతనృపనీతివేత్తల, నెంతయు మతిమంతులగుచు ♦ నెసఁగెడువారిన్. ౧౪

క. చారుల రప్పింపుము నాఁ, గా రావణునాజ్ఞను గొని ♦ కడువడి నతఁడా
చారులఁ బిల్వఁగఁ బంపెను, వారును రాజాజ్ఞఁ బూని ♦ వచ్చిరి వడిగన్. ౧౫

చ. కరముల దోసిలించి రిపు♦కాలుని వాని జయాశిషంబులన్
బరినుతి సేసి కొల్వునకు ♦ వచ్చితి మే మని విన్నవించి; రా
సురరిపు వంత భక్తులును ♦ శూరులు మైత్రికిఁ బాత్రులున్ రిపూ
త్కరమునకున్ భయంపడని♦ధైర్యసమగ్రులునైన చారులన్. ౧౬½ 1071

చ. కనుఁగొని పల్కె; మీరిపుడె ♦ క్ష్మాపతియొద్దకుఁ బోయి యందు నా
తనివ్యవసాయ మెట్టిదొ ని♦తాంతము తెల్పిఁ బరీక్షసేయుఁ డా
తనితగు నిశ్చయంబు గనఁ ♦ దద్దయు నల్పమెయైన భీతి నొం
దునటులు సేయఁగాఁదగును ♦ దోడనె, యాతనిసమ్ముఖంబునన్. ౧౭½ 1072

2 సీ. సచివులెవ్వరో యందు♦సతతంబు నంతరంగులుగాఁగఁ బ్రీతితోఁ♦గలిసితిరుగు
వారుగా నున్నట్టి ♦ వారలెవ్వరో చక్కఁ బరికింపుఁడీ! యట్టి ♦ వారలందు
భేదంబు గన్పడ ♦ భేదింత మెల్లైన; రాముఁ డేరీతి ని♦ద్రను దగంగ
ననుభవించునొ యొంటి ♦ నతఁడు నిద్రించునా జాగరూకుండయి ♦ సకలపరిజ
తే. నావృతుండయి యుండునా; ♦ యాతఁ డొంటి
నిదురఁ గనునేని యనిని చే♦యఁ దగుఁ జింత
గనుచు మేల్కొని యుండినఁ ♦ గడువడిఁ బయిఁ
బడి వధింపఁగ వచ్చును ♦ బ్రతిభ మెఱయ. ౧౮½ 1078

---

1 రావణం జయశబ్దేన ప్రతినం ద్యాభినిస్సృతా-అనిమా. 2 మంత్రిష్వభ్యంతరా యేఽస్య ప్రీత్యా తేన సమాగతాః, కథం స్వపితి జాగర్తి కి మన్య చ్చ కరిష్యతి-అనిమా. దీనికి వ్యాఖ్యానమున నున్నయర్థ మంతయు నిట వ్రాయఁబడినదిగాని సొంతకల్పన మిను మంతయుఁ జేయఁబడలేదని యెఱుంగనగు.

ఆ. ఇంక నేమి చేయ ♦ నెంచుచు నున్నాఁడొ
పట్టణమును నిపుడె ♦ ముట్టడించు
నొక్కొ? జాగు సేయ ♦ నూహించుచున్నాఁడొ
మాఱువేషములను ♦ మహితగతుల. ౧౯ 1074

క. చని మీరు నేను జెప్పినపను లన్నియు నేర్పుమీఱ ♦ బాగుగ నొనరిం
చి నిజము గనుఁగొని రావల, యును; బండితులైన రాజు ♦ లోక్కవిధమునన్.

క. చారులమూలంబునఁ దమ, వైరులవిధముల నెఱింగి ♦ బవరంబున సై
ల్పారంభములను జేసియె, వారల నోడింతు రనుచుఁ ♦ బలికిన నంతన్. ౨౦

సీ. అట్లె చేసెద మని ♦ యావిభుతోఁ బల్కి చారులు హృష్టులై ♦ సాంతములను
శార్దూలుతోఁ గూడి ♦ సప్రదక్షిణముగ దనుజేంద్రునకు మ్రొక్కి ♦ ఘనజవమున
రామలక్ష్మణులున్న ♦ యామహికిం బోయి; రంత, వారలు నురూ ♦ పాంతరములఁ
గైకొనుచు సువేల ♦ కమ్రగిరీంద్రముచెంత సుగ్రీవుఁడు ♦ వింతగా వి
తే. భీషణుండును గొల్వంగ ♦ వెలయు రాము
నతనితమ్ముని జూచిరి ♦ వితతబలము
రామముఖులను జూడంగ ♦ నే మనముల
భయము నొందిరి వారి గె ♦ ల్వ నెటులనుచు. ౨౩ 1077

క. బలముల వా రిటు లెల్లెడఁ, గలయం దిరుగంగ దనుజ ♦ కాంతుఁడు ధర్మం
బుల నెఱుఁగు నవ్విభీషణుఁ, డలవారలు దానవులని ♦ యాత్మ నెఱింగెన్.

క. సురరిపులు వారు బలములఁ, జరియింప యదృచ్ఛచేత ♦ సమధికధర్మా
దరుఁడగు విభీషణుఁడు గని, పరిపరిఁ దర్జించె నందుఁ ♦ బాపమనీషున్. ౨౪

క. దనుజుని శార్దూలుని నవ్వనచరులకుఁ బట్టి యిచ్చె ♦ వారలు వానిన్
గొనిపోయి చావఁగొట్టన్, గని రాముఁడు విడిచిపుచ్చెఁ ♦ గరుణ దలిర్పన్.

*క. కరుణాంతరంగుఁడై రఘువరుఁ డితరుల రాక్షసులను ♦ వానరు లతిభీ
కరరీతిఁ గొట్టుచుండఁగ, సరిగాదని విడిచిపుచ్చెఁ ♦ జనుఁ డీక ననుచున్. ౨౬

చ. వనచరు లిట్లు వేగమును ♦ బౌరుష ముట్టిపడంగఁ గొట్టఁగా
దనుజులు వార లూర్పులను ♦ దారుణరీతిని బుచ్చుచున్ మనం
బునఁ గల ధీరతన్ వదలి ♦ పోయిరి లంకకు, నెల్ల దేశముల్
గనఁ జరియించి వార్తలను ♦ గైకొని వచ్చుమహానిశాచరుల్. ౨౬ 1082

క. బలవంతులు చారులునై, చెలఁగియు ధైర్యమును బాసి ♦ చేరి విభుని ని
ట్టులు వల్కిరి భీకరమగు, బలతతితో రాఘవుండు ♦ వచ్చి కడఁకతోన్. ౨౭

తే. మనసు వేలాచలంబుచెం ♦ తను వసించి
యున్నవాఁడు బలంబు ల ♦ త్యున్నతములు

* మోచితా రాక్షసాః పరే-అనిమూ.

వానిఁ బరికించి వచ్చితి♦మో నిశాచ
రేంద్ర! యని పల్కి రాచారు ♦ లింపు గులుక. ౨౮ 1084

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౩౦ - వ సర్గము.

శార్దూలుఁడు రావణునితో రామునివృత్తాంతమును జెప్పుట.

క. దనుజేంద్ర! సువేలాచల,మునకు సమీపమున సైన్య♦మును సక్షోభ్యం
బును గూడి రాముఁ డుండుట, వినిపింపఁగ వారివలన ♦ విసుతులరాకన్. ౧

క. విని యతఁడు సుంతభయముం, గని శార్దూలాఖ్యుఁ జూచి♦కడువడిఁ బలికెన్
దనుజా! నీముఖతేజం, బనుదిన మున్నట్టు లుండ ♦ దది యేలయొకో?. ౨

క. దీనుఁడవై యున్నాఁడవు, దానికిఁ గలహేతు వేమొ ♦ దారుణకోపం
బూనిన శత్రువులకు నో,దానవవర! చిక్కవు గద ♦ దగనివిధమునన్. ౩ 1087

క. అరులకుఁ జిక్కనకతమునఁ, బరసేనాతత్త్వ మెఱుఁగఁ♦బడకుండినదా?
త్వరగాఁ జెప్పుమ యని క,ర్బురశార్దూలుండు పలుకఁ ♦ బొంగెడుభీతిన్. ౪

చ. మనసు చలింప భీతిమెయి ♦ మాటలు తొట్రిల నాసురారి యి
ట్లనియెను మెల్లఁగా; వనచ♦రావళిగుట్టుల నెల్ల జక్కఁగాఁ
గనుఁగొన వేగువారలకుఁ ♦ గాదు తరంబు; బరాక్రమంబునన్
వనచరు లెల్లఁ గ్రాలుదురు ♦ వారిబలం బసమానమై తగున్. ౫ 1089

ఉ. అంతియ గాదు వారలను ♦ నారసి రాముఁడు కాచుచుండుఁ దా
నెంతయు జాగరూకుఁడయి ♦ యిట్టివిధంబున నున్నవారితో
నింతయు మాటలాడుటక ♦ దెవ్వరికేని దరంబుగాదు నాఁ
బంతమునం బరీక్షకయి ♦ పాటుపడం జనునయ్య! దేవరా!. ౬ 1090

ఉ. వానరు లెల్లతావులను ♦ బర్వతసన్నిభగాత్రు లున్నవా
రూనినశక్తి మార్గముల ♦ నొక్కవిధంబునఁ గాచుచున్నవా
రే నలసేనఁ జొచ్చితి ని♦దింతియె యప్పుడె నన్నుఁ జూచి రా
వానరసేనలోఁ దిరిగి ♦ వారితరం బెఱుఁగంగ రాదు నూ!. ౭ 1091

సీ. మనవిభీషణమంత్రు ♦ లనునయమును వీడి బలవంతముగ నన్నుఁ ♦ బట్టుకొనిరి
బహువిధంబుల భూమి♦పైఁ బొరలించిరి మీఁదుమిక్కిలి శక్తి♦మించు కపుల
కప్పగించిరి వార♦లతిబలవంతులై యుండుట ననుఁ గాంచి ♦ యోర్వలేక
పిడికిళ్ల గ్రుద్దియు ♦ బెడిదమ్ముగా జానువులను నొప్పించియుఁ ♦ బొలుచుదంత
ములచేతఁ గొఱికియుఁ ♦ దలములఁ జఱచియు నివ్విధిం బీడించి ♦ యెల్ల సేన

తే. చుట్టు నను ద్రిప్పి యంగముల్ ♦ సొలసి రక్త
మునను దోఁగఁగ మూర్ఛను ♦ మునిఁగియున్న

నను విచలితేంద్రియుని బట్టు♦కొని యితండు
చారుఁ డీతఁడు వైరుల♦చారుఁ డనుచు ౮౫ 1092

క. పలుకుచుఁ గొట్టుచు వేగమె, బలములయం దెల్లఁ ద్రిప్పి ♦ పార్థివమణి యే
స్థలమునఁ జెలఁగునొ యచ్చటి,కలరుచుఁ గొనిపోయి, రేను♦హా స్తయుగంబున్.

తే. భక్తి జోడించి రక్షింప♦వలయు ననుచు
నచటఁ జేరితి; శ్రీరాముఁ ♦ డాదరించి
కాంచె నంత నదృష్టము ♦ గలిగియుంట
బ్రదికి వచ్చితి దానవ♦రాజ! నిజము. ౧౦ 1094

క. కను మిదిగో రాముఁడు ఱా,లను గొండలచేత గురుజ♦లనిధిని బంధిం
చినవాఁడు సాయుధుండై, చనుదెంచినవాఁడు మిగుల ♦ సాహస మలరన్.

క. ఇఁక వే లంకాద్వారము,నకు రాఁగలఁ డామహీశ♦నందనుఁ డచటన్
సకలబలంబుల నేర్పును, బ్రకటించుచు వ్యూహమును సు♦పర్ణనికరణిన్.

తే. పన్నియున్నాఁడు చూడ సు♦పర్ణతనువు
వలె నెసంగెడు నయ్యది ♦ బలము లెల్లఁ
దన్నుఁ గొలువంగ దయమెయి ♦ నన్నుఁ బుచ్చి
లంక కరుదెంచుచున్నాఁడు ♦ బింక మలర. ౧౨ 1097

క. మును ప్రాకారము వేగమ, తనవశముం జేసికొనుచు ♦ దరుణీమణి సీ
తను రాముని కొసఁగుము లే,క నిలిచి యుద్ధం బొనర్పు♦కడఁక మిగులుచున్.

క. ఒనరింపు మీద్వయంబున, మనమునకుం దోఁచినగతి ♦ మసలవలదు; నా
దనుజోక్తుల విని తనమన, మున నెంచుచు దనుజవరవి♦భుండును నియతిన్.

క. దనుజున కిట్లను బృథువా,క్కున; సీత నొసంగు మనెదా? ♦ కోరిక గంధ
ర్వనికరము సురలు దానవు, లని నాతోఁ జేసినట్టు♦లైనఁ గడంకన్. ౧౪

ఆ. లోకవితతివలన ♦ నాకు భయంబులు, గలిగినను నొసంగ ♦ వెలఁది రాఘ
వునకు; నంచు బలికి ♦ భూరితేజశ్శాలి, దనుజవరుఁడు మరల ♦ ననియె నిట్లు.

చ. దనుజవరేణ్య! సౌమ్య! కపి♦తల్లజసైన్యము నెల్లఁ గంటివే?
వనచరులందు శూరులగు ♦ వానరు లెవ్వరు? తత్ప్రభావముల్
కనుఁగొన నెట్టి వేరు చెన♦కం దగ కుందురు? వారియాకృతుల్
తనరు నవెట్టు లెవ్వరికిఁ ♦ దత్కపు లాత్మజు లేరిపౌత్రకుల్. ౧౭ 1102

క. ఉన్నది యున్నట్లుగ నీ, వన్నియుఁ దలపోసి పలుకు ♦ మవ్వల నేనా
యున్నతులబలాబలముల, సన్నుతి విని చేయఁదగిన♦చంద మెఱిఁగెదన్. ౧౮

క. అని సేయఁ గోరువారల, కును వైరిబలాదికముల♦కొలఁది తెలియఁగాఁ
జనఁగాదె; యనిన నంతయు, విని *యుత్తమచారుఁడతఁడు♦విభుసన్నిధిలోన్.

---

* రావణే నో త్తమ శ్చరః-అనిమూ.

క. వినిపింపఁ బూని యీవిధ, మున; సుగ్రీవుండు బవర♦మున దుర్జయుఁడై
తనరును ఋక్షరజుండను, వనచరునకుఁ బుత్త్రుఁ డతఁడు ♦ బలవంతుఁడు సూ!.

ఆ. [1]గద్గదునకు సుతుఁడు ♦ కడుశూరుఁ డాజాంబ
వంతుఁ డితనితండ్రి ♦ నెంతో బలవి
భవము లొప్ప నలరు♦వాఁడు ధూమ్రుండను
తనయుఁ డొక్కఁడు గలఁ ♦ డనుపముండు. ౨౦౪ 1106

చ. అనిమొన నక్షముఖ్యదను♦జావళి నొక్కఁడె చంపినట్టి యా
హనుమయు నేమహాత్మునకు ♦ నాత్మజుఁడో యలవానరుండు నిం
ద్రునిగురువౌ బృహస్పతిసు♦తుం డగు కేసరి యందు రాతనిన్;
ఘనబలుఁడౌ సుషేణుఁ డధి♦కంబగు దర్పముగల్గువాఁడు సూ!. ౨౧ 1107

ఆ. ధర్మమతియు నౌను ♦ ధర్మదేవతసుతుఁ
డౌ నతండు; సౌమ్యుఁ♦డైన యట్టి
దధిముఖుండు చంద్రు♦తనయుండు; సుముఖదు
ర్ముఖులు వేగదర్శి♦రూక్షబలులు. ౨౨౪ 1108

క. వనచరరూపంబున న, వ్వనజజుచే సృష్టిచేయఁ♦బడి మృత్యువె నాఁ
గనుపట్టుచుందురు; నిజ, మనఘా! భటవారనాథుఁ♦డగు నీలుండున్. ౨౩౪

చ. అనలున కాత్మజుం డగును ♦ నాహనుమంతుఁడు వాయునందనుం
డనఁబడుఁ జుమ్ము కేసరికి ♦ నాత్మజుఁ డాతఁడె; యింద్రపౌత్త్రుఁడౌ
ననిఁ జెనకంగరాని బల ♦ మంది కుమారత నొప్పు నంగదుం
డనితరసాధ్యపౌరుషము ♦ నందినవాఁడు సుమీ! మహాప్రభూ!. ౨౪౪ 1110

సీ. అశ్వితనూజాతు ♦ లతిబలవంతులు మైందద్వివిదులు స♦మ్మాన్య లిర్వ
రాబలంబులను గ♦వాక్షుండు గజగవయులు గంధమాదనా♦హ్వుండు శరభుఁ
డను నైదుమంది కా♦లాంతకతుల్యులు యమునకుఁ దనుజాతు ♦ లౌదు; రిట్లు
శ్రీమంతులై దేవ♦తాపండలభవులై యుద్ధకాంక్షల నెప్పు ♦ డొప్పుశూరు
తే. లైన కీశులు పదికోటు ♦ లలరుచున్న
వారు; వీరలపుట్టుక♦పౌరుషాదు
లెల్ల వచియింప నలవిగా ♦ దెన్న నాకు;
ఖరుని దూషణుఁ ద్రిశిరుని ♦ కలనఁ జంపి. ౨౫ 1111

క. తనరెడు రాముఁడు దశరథు, తనయుఁడు రఘువ్యయవుఁడు♦తద్దయుఁ బ్రాయం

1 గద్గద స్యాథ పుత్త్రోఽత్ర జాంబవా నితి విశ్రుతః-అనిమా. పాంచాలీన్యాయేన గద్గదేనపోషితత్వా త్తత్పుత్త్రో జాంబవాన్ తస్య బ్రహ్మణో జృంభారంభసంభూతత్వాత్-అనివ్యాఖ్య. జాంబవంతుఁడు బ్రహ్మయావులింపఁగాఁ బుట్టినవాఁడు, గద్గదుఁడు పోషించినందునఁ దత్పుత్త్రుఁ డని చెప్పఁబడినదని తెలియునది.

బున మించువాఁడు లోకం, బున నతనికి సాటి శౌర్య♦మున లేఁ డిలలోన్.

చ. అని మొన నవ్విరాధుని మ♦హాంతకతుల్యుని నాకబంధునిన్
దునిమినవాని కిజ్జగతిఁ ♦ దోఁచునె సాటి యొకండు చెప్పుమా!
విను మిఁక దండకాటవిని ♦ వెల్గు మహాసురపంక్తి నొక్కఁడే
యనిపెను కాలువీటికి మ♦హాద్భుతశౌర్యము విస్తరిల్లఁగన్. ౨౯ 1113

తే. అట్టి శ్రీరాముగుణముల ♦ నభినుతింప
నెవ్వనికినైనఁ దరముగా; ♦ దితనిసహజుఁ
డైన సౌమిత్రి ధర్మాత్ముఁ ♦ డనుపముండు
మత్తకరివరమును బోలు ♦ మాన్యుఁ డతఁడు. ౩౦ 1114

క. సురనాయకుఁడైనను భీ,కరలక్ష్మణబాణమార్గ♦కలితుండైనన్
మరణించుఁ గాని బ్రదుకం, దరమే యిఁక నొరులమాటఁ ♦ దలఁపఁగవలెనే?.

క. శ్వేతుఁడు జ్యోతిర్ముఖుఁడును, నీతరుణాకారు లిద్ద ♦ ఱినునికుమారుల్
చేతశ్శక్తిఁ జెలంగుదు, రాతతయుద్ధముల మింతు ♦ రసురులను విభూ!. ౩౧

క. వరుణున కింకొకతనయుం, డరయంగా హేమకూటుఁ ♦ డనువాఁడు తగున్
హరిసత్తముఁడౌ నలుఁ డా, సురవర! యావిశ్వకర్మ♦సుతుఁడు బలియు నౌ.

క. వసుపుత్త్రుండు సుదుర్ధరుఁ, డసమానపరాక్రమాఢ్యుఁ ♦ డతిబలవంతుం
డెనఁగెడు నదిగో చూడుము, వెస లంకారాజ్యము రఘు♦వీరునివలనన్. 33

క. హితముగ గ్రహించి యతనికి, హిత మొనరింపంగఁ బూని ♦ యెల్లదనుజులం
దితఁడే మేటియనం దగు, నతఁడె విభీషణుఁడు నీస♦హజుఁడు మహాత్మా!. ౩౪

తే. *ఆసువేలాద్రిచెంతను♦న్నట్టి వనచ,రులబలంబెల్ల నీకునేఁ ♦ దెలిపినాఁడ
నింకఁ జేయఁగఁ దగువాని♦కెల్లఁ దారె, కర్తలని తెల్పె దానవ♦భర్త కతఁడు

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

విద్యుజ్జిహ్వుఁడు మాయాకల్పితరామశిరస్సును ఛేదించి సీతకుం జూపుట.

క. అని యిటు చారులు నొంపం, జనరాని మహాబలంబు♦సాయము రాఁగా
జనపతి సువేలతీరం, బున విడిసినవాఁ డటంచుఁ ♦ బొందుగ జెప్పన్. ౧ 1121

చ. ఘనబలశాలి రాఘవుఁడు ♦ కంధిని దాఁటియె వచ్చియుంటఁ జా
రనికరవాక్కులన్ వినుచు ♦ రావణుఁ డించుక భీతినొందె చెం
తను దగుమంత్రులం గనుచుఁ ♦ దా నిటు పల్కెను; మంత్రులార! మం
తన మొనరింపఁగాఁ దగిన♦తత్సమయం బరుదెంచెఁ గావునన్. ౨ 1122

---

* శేషకార్యే భవాన్ గతిః - అనియూ.

తే. మంత్రులగు మీరు నీతుల♦మార్గ మెఱుఁగు
దానవులు వేగ రాఁదగుఁ ♦ దడయ కనుచు
నాజ్ఞ సేయంగ వేగమే♦యరుగుదెంచి
రంత నాలోచనము చేయు ♦ నతఁడు పూనె. ౮ 1123

తే. అంత దుర్ధర్షుఁడైన యా♦యసురనేత
యరిసమీపించి వచ్చిన♦యవలికృత్య
మేదియో యని తగనెంచి ♦ హితులఁ బంపి
తనగృహమునకుఁ బోయె నెం♦తయుఁ గలంగి. ౯ 1124

సీ. అమ్మహామాయుఁడౌ♦నమరవిరోధి మాయల నాఱితీఱి మ♦హాబలుఁడగు
నట్టి విద్యుజ్జిహ్వు♦నప్పుడె రప్పించి యతనితోఁ బోయె న♦య్యన్నుమిన్న
సీత యున్నట్టి భూ♦జాతంబుకడ కట దనుజేశ్వరుఁడు మాయ♦లను నెఱుంగు
నాతనిఁ జూచి యి♦ట్లనియె మాయలచేతఁ దరుణిని మోసపు♦త్తము జవమున
తే. మాయచేత శ్రీరాముని♦మస్తకంబు
జేసి దానిని, భూరివి♦చిత్రధనువు
సాయకముతోడఁ గూడిన♦సరణిఁ దీసి
కొనుచు నాచెంత కరుదెమ్ము ♦ చనదు మసల. ౧౦ 1125

క. అన విని విద్యుజ్జిహ్వుం, డొనరించెద నట్లె యనిన ♦ నురుమోదంబుం
గని రావణుఁ డొకభూషణ, మును వాని కొసంగి దనుజ♦ముఖ్యుం డచటన్.

క. బలమలర నశోకవనం, బెలమినిఁ దాఁ జొచ్చె రాము♦నింతిం గనువే
డ్కల నొప్పి, ధనదసోదరుఁ, డలవనమున దీనయగుచు♦నార్తిఁ బొగులుచున్.

తే. పగల కేమాత్రమైనను ♦ దగక ముఖము
వాంచి శోకముచేఁ గుంది ♦ వసుధమీఁదఁ
గూరుచుండి మనోనాయ♦కునినెత్తలఁచు
చును భయంకరదానవ♦వనిత లెపుడు. ౧౧ 1128

క. నలుఁగడలఁ గాచుచుండఁగఁ, బలువెతలం గుడుచుచున్న♦పావనశీలన్
వెలఁదుల మిన్నను జానకి, నలరారు నశోకమందు ♦ నాతఁడు గనియెన్. ౧౨

సీ. *పూర్ణచంద్రాస్యయై♦భూతభయంకర లగు రాక్షసాంగన ♦ లన్వహంబు
తనుఁ జుట్టుకొని యుండఁ♦గను లఘుకాలమేఘసమావృతాబ్జరే♦ఖయును బోలి
గనుపట్టుచును సుమం♦గళము నిమిత్తమై దాల్చిన కొన్నియు♦త్తమవిభూష
ణము లలంకృతిఁ జూప ♦ సుమనోలతయు మారుతోద్ధూతయై తగ♦కున్నరీతిఁ
దిరుగుచు శ్రీరాము♦పరిసరంబును బొందినట్టు లూహించి హ♦ర్షాబ్ధి మునిఁగి

* భూషణై రుత్తమైః కైశ్చి న్మంగళార్థ మలంకృతామ్-అనిమూ,

తే. యతనిఁ బాసితినని యెంచి ♦ యార్తిఁ గనుచు
[1]వగకు వేఱుతెఱంగయి ♦ తగి గభీర
మాట నిశ్చలమై యున్న ♦ యట్టి గంగ
వలెనె యేమియుఁ దోఁపమి ♦ వెలఁది యుండె] 1130

క. దనుజవరుం డంతట సీ,తను జెంతను గానఁబోయి ♦ తా హర్షోక్తిన్
వినిపించునట్లు గనఁబడి, జనకజఁ గని ధృష్టమావ♦చనము వచింపన్.౧౩ 1131

[2]ఆ. పూని యిట్టులనియెఁ ♦ బూబోఁడి! కళ్యాణి!
సాధువచనములను ♦ జాల నేను
నెంత వేఁడుకొనిన ♦ నెవనిప్రాపును నమ్మి
పరుషవాక్యములను ♦ బల్కినావొ. ౧౩౪ 1132

క. ఖరుని వధించిన యారఘు,వరుఁ డింతీ! నీదుభర్త ♦ బవరంబున ని
త్తరుణమున హతుండయ్యెను, దరుణీ యిఁకనైన నాదు♦తత్త్వమెఱుఁగుమా!

క. నీకుండిన యాధారము, పోకార్చితి మొదలుముట్టఁ ♦ బోలఁతీ! యిపుడే
నీకావరము నడంచితి, నీకుం గల వ్యసనమునను ♦ నేవేఁడకయే ౧౮౪ 1134

తే. నాకు భార్యవు కాఁగల ♦ వేకరణిని
నైన నీయంత నీవె; మూ♦ఢాత్మురాల!
యిట్టి శ్రీరామువిషయమై ♦ యిపుడు నీకుఁ
గలుగుబుద్ధిని వదలుమా ♦ ఫలము లేమి. ౧౫౪ 1135

క. మృతినొందిన యారఘుకుల,పతితోఁ నిఁక నీకు నేమి ♦ పనియున్నది నా
సతులకు నాకును గల్యా,ణి! తమిని నీశ్వరివి గమ్ము ♦ నీ విఁకనైనన్.౧౬ 1136

సీ. అల్పపుణ్యముగల ♦ యట్టిదానవు గాన నింతపర్యంత మి ♦ ట్లీవు పొంద
నగు పురుషార్థము ♦ నందక యున్నావు పండితమానినీ! ♦ పడఁతిమిన్న
మున్ను వృత్రాసురుం ♦ డన్నగభేదిచేఁ బొలిసినట్లుగ ఘోర♦ముగ భవత్ప
తియుఁ జచ్చె నాపద్ధ♦తియుఁ దెల్పఁగాఁ దగు వినుమింక రాముండు♦నను వధింప
తే. వానరేంద్రుఁడు తెచ్చిన ♦ వరబలములఁ
గలిసి వననిధిదరికిని ♦ బలము మెఱయ
వచ్చినాఁడఁట; యంత నీ♦భర్త కడలి
యుత్తరతటంబునను జేరి ♦ యురుతరగతి. ౧౭౪ 1137

క. పెనుసైన్యంబులు తనతోఁ, జను దేరం దత్తటమును ♦ సరఁగున బాధిం
పను బూని సూర్యుఁ డస్తా,ద్రిని బొందెడుతఱిని విడిసె♦దివిజులు పొగడన్.౧౮

1 విషాదస్య విలక్షణామ్-అనిమూ. 2 ఇటనుండి సర్గాంతమువఱకు నందందు మహేశ్వరతీర్థులవారి విశేషార్థమిం దిమిడింపఁబడినది. ఈవిశేషార్థము సుందరకాండమునఁ జెప్పఁబడినట్టిదియే. అనఁగా భార్యాదిశబ్దములకుఁ బూర్వోక్తార్థమే గ్రహింపవలయుననుటయే యిచ్చటంగల పాఠము.

చ. బలములు మార్గఖేదమున ♦ బల్విడిఁ దోఁచినచోటఁ జేరి యి
మ్ముల సుఖనిద్రఁ జెందుటయుఁ ♦ బొంగుచు నానడిరేయి మేము చా
రుల నటఁ బంపి వార్తలను ♦ సూఢి నెఱింగితి; మంత రాఘవుల్
విలసిలుచున్న యాబిలము ♦ వేగ ప్రహస్తుఁడు భూరిసేనతోఁ. ౨౦ 1139

క. చని నిశిని జంపి వైచెను, దనుజులు పరిఘములఁ జక్ర ♦ తతిఁ బట్టి సఖ
డ్గనికరము నయోదండము,లను శరముల, శూలవితతు ♦ లఁ బెనుగదలఁ. ౨౧

సీ. యష్టులఁ బృథుతోమ ♦ రాళిని, శక్తులఁ, బెనుచక్రముసలంబు ♦ లను గ్రహించి
వనచరులపయిని ♦ వైచిరి పలుభంగులను బూని యుద్ధంబు ♦ లఁ విరోధు
లను జెండఁ జాలుచు ♦ ఘనుఁడయికృతహస్తుఁ డయి తగునట్టి ప్ర ♦ హస్తుఁ డపుడె
పెనుఖడ్గమును గరం ♦ బునఁ బూని నిదురించు రాముని శీఘ్ర ము ♦ ద్దామరీతిఁ

తే. ద్రుంచివైచె; విభీషణుఁ ♦ డెంచి యింకఁ
నిలువఁ జనదని భీతిని ♦ నింగి కెగరి
పోవఁ బూనఁగ రాక్షసుల్ ♦ పోయి దైవి
కముగ బంధించి రతని, ల ♦ క్ష్మణుఁడు కపులు. ౨౪ 1141

క. నలుదెసలకుఁ బాఱిరి యిఁక, నలసుగ్రీవుండు వనచ ♦ రాధిపుఁ డిపుడా
యిలఁ గంఠహీనుఁడై యి,మ్ములఁ బడియే యున్నవాఁడు ♦ ముగ్ధా! వింటే?.

క. హనుమానుఁడు, హతహనుఁడై, దనుజులచేఁ జంపఁబడియె; ♦ ధరణీతనయా!
యనిచేయఁ జాంబవంతుఁడు,మునుకొన మాదనుజు లతని ♦ మోకాళ్లు తెగఁ.

తే. విఱుగఁ గొట్టిరి, భీతికృ ♦ ద్ద్వివిధపట్ట
సములఁ దెగవేయ హతమహీ ♦ ధ్రము విధమున
ధరణిఁ బడియున్నవాఁడు; మైం ♦ దద్ద్వివిదులు
పృథులకాయులు పరజన ♦ భీతికరులు. ౨౭ 1144

చ. వనచరవీరు లిద్దఱును ♦ బ్రల్లదముఁ బలుకంగ వీరలా
దనుజులు తత్కటిద్వయము ♦ దారుణఖడ్గముచేతఁ ద్రుంపఁ జ
య్యన రుధిరప్లుతాంగులయి ♦ యంతట నూర్పులు పుచ్చుచుఁ మృతిం
గని; రతివా! మహత్తరము ♦ గా విలపించుచు నేమి చెప్పదుఁ. ౨౮ 1145

క. పనసుండు పనసఫలమటు, లని ఛేదింపంగఁబడియె ♦ నని బహుబాణా
ళినికృత్తుఁడై దరీముఖుఁ, డను వనచరుఁ డద్రిగుహను ♦ నార్చుచుఁ జచ్చెఁ.

క. గురుతేజుండగు కుముదుఁడు, శరవిచ్ఛిన్నాంగుఁ డగుచు ♦ శబ్దము లేకే
ధరఁ బడియె; రాక్షసుల్ భీ,కరగతిగా మాఱుకొనుచుఁ ♦ గడిఁదిశరములఁ.

క. తను ఛేదింపఁగ రుధిరం,బును గ్రక్కుచు నంగదములు ♦ పోవఁగ నేలం
గన దిక్కు లేక యంగదుఁ,డనఘుఁడు పడియున్నవాఁడు ♦ హతభాగ్యుఁడునూ!.

సీ. నిదురించువనచరుల్ ♦ మదగజంబులచేతఁ ద్రొక్కింపఁబడి కొండ ♦ ఱుక్కడంగి;
రరదంబులున్ను ఖీఁద ♦ నరుగంగఁ గొందఱు వాయుసమాహతా ♦ బ్ధములరీతి;

ఘోటకంబులు ద్రొక్క♦గొందఱునలఁగియుహతులైరి; మఱికొంద♦ఱసురు లెల్ల
దముఁజేరి కొట్టంగఁ ♦ దాళఁజాలక భయంబున నాల్గుదెసలకుఁ ♦ బోవ దనుజ
ఆ. లేనుఁగులను దఱుము ♦ నిద్ధసింహములట్లు
వారివెనుకఁ దగిలి ♦ యీరసమునఁ
గొట్ట వార లెల్లఁ ♦ గూలిరి, కొందఱు
వనధిఁ బడిరి, నింగిఁ ♦ జనిరి, కపులు. ३३५ 1149
క. వనితా! భల్లూకంబులు, వనచరనైజమగువృత్తి ♦ భావించి ద్రుమా
ళిని జక్క నాశ్రయించిన,వనిమొనఁ బెక్కండ్రు దనుజ ♦ లబ్ధితటములన్. ३८
క. వనముల గిరులను వెదకుచు, వనచరులను బట్టి మృత్యు♦వదనంబున నొ
య్యనఁ ద్రోసిరి పెక్కండ్రను;,వనితా వినుమిట్లు నాసు♦భటు లుద్ధతిచేన్.३९
తే. నీదుభర్తను దత్సైన్య ♦ నిచయములను
జంపి, రిదె నెత్తుటం దోఁగి ♦ సాంద్రరజము
నందు మునిఁగిన నీభర్త ♦ సుందరశిర
మును దగం దెచ్చినారు మా♦దనుజు లనుచు. ३६ 1152
క. వినిపించుచు దుర్ధర్షుఁడు, దనుజేంద్రుం డతఁడు దనుజ♦తరుణిం గని యి
ట్లనె సీత వినుచునుండం,గను; రణరంగముననుండి ♦ కడుఁ బ్రీతిమెయిన్. 1153
ఆ. రామశిరముఁ దానె ♦ రయమునఁ గొనివచ్చి
భయదకృత్య మొనరు♦పంగఁ బూని
విమతు లడరఁజేసి ♦ వెలయు విద్యుజ్జిహ్వ
నిటకుఁ దోడితెమ్ము! ♦ యింతి యనిన ३७ 1154
క. దనుజాంగన చని చెప్పిన, విని విద్యుజ్జిహ్వుఁడు రఘు♦వీరుశిరమ్మున్
ధనువును గొనివచ్చి శిరం,బును వంచి నమస్కరించి ♦ భూపతి యెదుటన్. ३౯
క. నిలుచుండె; గొప్పనాలుక, గలిగి సమీపమున నున్న ♦ క్రవ్యాదుని ను
జ్జ్వలమూర్తిఁ గాంచి రావణుఁ, డలరుచు నిట్లనియె; సీత ♦ యంతికసీమన్.४०
తే. రామశీర్షము నునుపుమీ ♦ రమణి నిహత
భాగ్య తనభర్త యంతిమా♦వస్థఁ జక్కఁ
గాంచుఁ గాకని చెప్ప ర♦క్కసుఁడు వాఁడు
గనఁగ నింపైన తన్మస్త♦కమ్ము నవుడు. ४०१ 1157
క. జనకజముందఱఁ బెట్టెను, దనుజుఁ డదృశ్యుఁడయి చనియె♦దనుజేంద్రుఁడు తాఁ
గొని త్రిజగద్విఖ్యాతిని, గని తేజం బలరఁ గ్రాలు ♦ కార్ముకవరమున్. ४२५
ఆ. సీతఁ జూచి పలికె ♦ నీతఱి నారితోఁ
గూడియున్న ధనువుఁ ♦ జూడు మిద్ది
నీదుపతిది యిదిగొ ♦ నెలఁతరో! మర్త్యుఁడా
రామునిన్ వధించి ♦ రాత్రియందు. ४३५ 1159

తే. మాప్రహస్తుఁడు తెచ్చె నీ ♦ మస్తకంబు
ధనువు ననుచు విద్యుజ్జిహ్వుఁ♦డును నితాంత
మోదమునఁ దాను వాని న♦మ్మేదిని నిడి
జనకరాజతనూభవ ♦ సాధ్వీమణిని. ౪౪౫ 1160

క. కనుఁగొని యాశీర్షంబును, ధనువును గని యామె బుద్ధి ♦ తథ్యంబని న
మ్మ ననుచు నిఁక నావశమును, వనితా! కమ్మా! యటంచుఁ ♦ బలికెఁ గుబుద్ధిన్.

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౩౨ - వ సర్గము.

-ఇఇ సీత రాముని మాయాశిరస్సును జూచి విలపించుట. ఇఇ-

క. తరువాత సీత శ్రీరఘు,వరుశీర్షంబుత్తమమయి ♦ భాసిలు ధనువున్
బరికించి పవనతనయో,క్త రమణసుగ్రీవమిత్ర ♦ ధర్మంబు తగన్. ౧ 1162

క. తనవిభుఁడగు శ్రీరఘుభూ, పునినేత్రము లతనికిఁ దగి ♦ పొలిచెడు నాస్యం
బును ముఖవర్ణముఁ గురులను, వినుతశిరోజాంత మట్టె ♦ వెసఁగని యంతన్.

క. సురుచిరచూడారత్నముఁ, బరమార్తింగనుచుఁ గాంచి; ♦ పడఁతియు నిక్లే
పరమాద్భుతచిహ్నంబులఁ, బరికించిన నదియె తనదు ♦ పతితలయె యగున్. ౨౫

క. అని యెఱిఁగి మిగులదుఃఖం,బును బొందుచుఁ గురరిచంద♦మున నేడ్చుచు రా
మునిఁ గూర్చి కైకనిందిం,పను దొడఁగెన్ దీనవచన♦పంక్తుల మిగులన్. 3

క. ఓకైకేయీ! కోరిక, నీ కీడేరినదిగాదె? ♦ నెమ్మిం గనుమా!
యీకాకుత్థ్సకులోద్భవ, భూకాంతుల కెల్ల మోద♦మును గూర్పఁగనై. 3౫

క. వినుతిం గాంచిన రాముం, డనఘాత్ముం డిదిగో యంత♦మందెం; గలహం
బె నిజస్వభావముగ నీ,కును దగుట ఫలించెఁ గులము ♦ కూలుట గాఁగన్. ౪

సీ. వినుము కైకా! నాదు♦విభు నారచీరలు కట్టించి నాతోడఁ ♦ గలిసి యడవి
కంపితివి గద! నీ♦కార్యందు శ్రీరాముఁ డంత విప్రియ మేమి ♦ యలవరించె;
నని పల్కి దీనయై ♦ యాసీత వడఁకుచు ఛిన్నరంభావర♦క్షితిరుహంబు
వలె నేలఁ బడియె; నా♦వెలఁదియవ్వలముహూర్తమునకుఁ దెప్పిరి♦ప్రాణనొంది

తే. రాముశీర్షము మూర్కొని ♦ రమ్యనయన
ములను నశ్రువులను గ్రమ్మి ♦ వెలికిఁ బాఱ
నిట్లు పలవించె; నక్కటా! ♦ మృత్యువక్త్ర
బిలముఁ జొచ్చితి నోరఘు♦వీర! నీవు. ౬ 1168

క. అరి వధియింపక పురికిన్, మరలను నేననుచుఁ బల్కు♦మాట యిచట ని
ష్కరణి ఫలించెనె రామా!, పరమాత్మా! విపులబాహు♦భాసురమూర్తీ!. ౬౫

క. మరణావస్థను బొందఁగఁ, బరికించితిగాదె నేనుఁ ♦ బాపాత్మను భూ
వరచంద్ర! విధవనైతిని;, దరుణికి ముందుగనె భర్త ♦ తా మృతుఁడైనన్. ౮
క. సతియందు గుణము లేమియొ, మృతికిం గారణమటంచు ♦ నెన్నుదు రార్యుల్
హితగుణ! రామా! నేనుఁ, మృతి నంతకయుండ నీవు ♦ మృతినొందితి గా.
ఆ. దీని కైన హేతు ♦ వోనరపాలకా!, నేను సుగుణలేశ♦హీననౌట
యె యగుఁ గాని సాధు♦వృత్తినిగనునీదు,దోష మేమి గాదు ♦ ధూర్తహరణ!
తే. ఒక్క దుఃఖమునుండి వే♦ఱొక్క దుఃఖ
మును సదా పొందుచుంటి నై ♦న నిపు డిట్లు
శోకకంధి మునింగితిఁ ♦ బ్రాకటకృప
నెవఁడు ననుఁ గాచు? నట్టినీ ♦ విట్టులైతె. ౧౦ 1173
సీ. నాయత్తకౌసల్య ♦ యీయెడ నిర్భాగ్యయేయయి దూడయం♦దెలమిఁగాంచు
నావు వివత్సయై ♦ యార్తి నొందెడురీతిఁ బ్రియతనూజుని నిన్ను♦విధివశమునఁ
బోఁగొట్టుకొనియుంకఁ♦బూర్ణదుఃఖము నొందఁగల;దచింత్యోగ్రరూప!♦క్రమ!మహా
భవదాయు వభివృద్ధిఁ ♦ బడయును దీర్ఘమెయన్న దైవజ్ఞోక్తు♦లన్నియుప్పు [త్మ!
తే. డనృతములె యాయె నల్పాయు ♦ వైతి వీవు;
వారి నన నేల యనృతంబుఁ ♦ బలికి రనుచు
భూతతతి కాదికారణ♦భూతమైన
కాలమే తావకీనదు♦ష్కర్మములకు. ౧౨౪ 1174
క. పరిపక్వ మొనరుపఁగ నె,క్కరణిని దగుదాని కనువు♦గా భావిఫలో
త్కరముల నెఱుంగు ప్రాజ్ఞుని, వరమతి నీవిషయమున న♦భవ్యంబగుఁ జూ!.
క. వెతలం దొలఁగించు నుపా,యతతుల నీవెఱుఁగుదువు; న♦యాగమమునఁ బం
డితుఁడవు కన్గొనరాకయె, సతతము దగు మృతిని గనితె ♦ సాప్యంతభ్రమతన్.
తే. కమలలోచన! నినుఁ దమిఁ ♦ గాంచి క్రూర
మతిభయంకరమునునయి ♦ యలరు కాళ
రాత్రి కౌఁగిటఁ జేర్చి ని♦ర్భాగ్యరాల
నైన నన్నుండి యెడఁబాపె ♦ నక్కటకట!. ౧౫ 1177
[1]క. పురుషవరేణ్యా! యతిపృథు,తరబాహూ! దిక్కులేక ♦ తపియించెడు నీ
తరుణిని నను విడిచి యటన్, ధరఁగౌఁగిటఁ జేర్చుకొంటిఁ♦దమిఁబ్రియనుబలెన్.
క. కనకాంచితమై నీవొగి, [2]ననుఁ గూడి సుగంధమాల ♦ నానాభూషా
ళిని బూజింపఁగఁ దగునీ,ధను వస్మత్ప్రియకర మిటు ♦ ధరఁ బడియెఁ గటా!.
ఆ. నాకు మామగారు ♦ నీకుఁ దండ్రియు నగు, దశరథక్షితీశ♦తల్లజుండు
స్వర్గమందుఁ బితృవి♦సరములతో నుండ, నతనిఁ జేరితి విది ♦ యనఘ! నిజము.

---

1 ప్రియామివ సమాశ్లిష్య పృథివీం-అనిమా. 2 గంధమాల్యైశ్చ త్వయాతవ-అనిమా.

సీ. గురుతరకర్మముల్ ♦ గోరిక నొనరించువారికిఁ బ్రియమయి ♦ వఱలు పదము
నందుండి సుకృతులై ♦ యలరు నీవంశము వారి రాజర్షులఁ ♦ బరమపూజ్య
లను విమానంబునఁ♦దనరుచుఁ గనుచుందు; వనఘాత్మ! [1]బాలనై ♦నట్టినన్నుఁ
జెఱుతప్రాయమున నీ♦జేరిన దాని నీవేభరింపం దగు ♦ నిట్టి యబల
తే. సహచరిని జూడ వేలొకో? ♦ సరసవచన
ములను బలుకవ దేలొకో? ♦ యలవివాహ
సమయమున మత్కరంబును ♦ సంగ్రహించు
తఱిని నాతోఁ జరింప వ్ర♦తంబుఁ గొనవె?. ౨౦౪ 1181

క. స్మరియింపు మింక సీతోఁ, బరమార్తిని బొందియున్న ♦ భార్యను నను ని
త్తరుణమునఁ దోడుకొనియే, యరుగుము; గతిమద్వరిష్ఠ ♦ యర్థిసురతరూ!.

చ. నిను నిడనాడి దుఃఖముల ♦ నిత్యము పొందెడునన్నుఁ బాసి నీ
వనుపమరాజ్యభోగముల ♦ నన్నిటఁ బాయుచు నీజగంబుఁ జ
య్యన విడి యూర్ధ్వలోకమున ♦ కర్మిలిఁ బోయితివేల? మున్ను చం
దనముఖమంగళప్రదప♦దార్థములన్ గయిసేయ నొప్పుచున్. ౨౨౪ 1183

క. నేనొక్కతినే కాఁగిట, మానితగతిఁ జేర్చ నలరు ♦ మంచిశరీరం
బోనాథ! యిద్ది గ్రద్దల,చే నీడ్వంబడెడుగాదె ♦ సీ! విధియింకన్. ౨౩ 1184

ఆ. పూర్ణదక్షిణలను ♦ బొల్చు యాగములను, దేవపూజ నల్పి ♦ దివ్యమైన
యాగవహ్నిచేత ♦ నార్య! సంస్కారమ్ము, నేల పొందవైతి ♦ వింక రామ!. ౨౪

క. వనమున కరిగిన మనలో, ఘనుఁడగు లక్ష్మణుఁ డొకండె ♦ కడునార్తిఁ బురం
బున కరుగం గౌసల్యయు, వనటంగని పుత్త్రుఁడతని ♦ భార్య యెచటనో. ౨౫

క. అని యడుగఁ గలదు; లక్ష్మణుఁ,డు నిశాకాలమున రాముఁ♦డున్ సైన్యములున్
వననిధితటమున నుండఁగ, దనుజులు వధియించి చనిరి ♦ తల్లీ! యనుచున్. ౨౬

ఆ. చెప్పఁగలఁడు; పిదప ♦ నప్పడఁతియు సుపు
త్రున్నిఁ జంపుటయును ♦ నన్నుఁ బట్టి
తోడుకొనుచుఁ బోయి ♦ ధూర్తరావణునింట
నునుచుటయును నీడు ♦ జనని విన్న. ౨౬౪ 1188

క. హృదయము పగులఁగ నట న,య్యదనుననే విడుచు నిశ్చ♦యముగ నసువులన్
మదవదరిసూదనుండయి, నిదురను జావఁ దగనట్టి ♦ నెఱమగఁటిమిచేన్. ౨౭

[2]క. తనరారు రాజతనయుం, డనూనబలుఁడైన రాముఁ ♦ డబ్ధిని నవలీ
లను దాఁటి ఖరముఖులయిన, దనుజుల వధియించి తుదకు ♦ దైవవశమునన్.

ఆ. దుష్టశీలయైన ♦ తొయ్యలి హేతువు,నను వధింపఁబడియె ♦ దనుజులందు

---

1 బాలాం బాల్యేన సంప్రాప్తాం భార్యాం మాం సహచారిణీమ్-అనిమూ. 2 రామస్సాగర ముత్తీర్య సత్త్వవాన్ గోష్పదే హతః-అనిమూ.

హీనుఁడో ప్రహస్తు♦చే నేమి చెప్పుదు, గోష్పదంబువంటి ♦ కుమతి చంపె. ౨౮

క. తనకులమును జెఱుపంగా, జనియించిన నన్నుఁ గుమతి ♦ సంతసమునఁ జే
కొని విధిని మోహమునఁగా,వునవార్యవశంనుఁడగుచుఁ♦బొలుచున్నపునకుఁ.

క. దారయె మృత్యువుగాఁ దగె;, నారయ నేఁ బూర్వజన్మ ♦ మం దెవ్వరికో
కోరికఁ గన్యాదానము, నాఁడూఢిగఁ జేయుచుండు ♦ నప్పు డమర్షఁ. ౨౯

సీ. అంతరాయము చేసి ♦ యార్తిఁ గల్పించియెయుందును గాన నీ ♦ యుర్వి సర్వ
సంరక్షకుండయి ♦ సర్వాతిథులకుఁ బూజకుఁడైన శ్రీరామ♦చంద్రునకును
దారనై యీజని ♦ భూరిభోగంబుల ననుభవించెడుకాల♦మందు దుఃఖ
మందుచున్నాను సు♦రారిపాలక! రావణాసుర! ననువేగ ♦ యారఘూత్త

తే. ముఁడగు రామునిపైననే ♦ పడఁగ వైవు
మిద్ది మంచిది, భర్తను ♦ నింతితోడఁ
గూర్చుమా! యుత్తమశుభంబు ♦ క్షోణి నిద్ది
గాన నీపని సేయుమా ♦ మాన కింక. ౩౦ 1194

క. దనుజా! భర్తృశిరస్సును, దనువును నాశిరముతోడఁ ♦ దనులతతోడఁ
గొనకొని చేర్పుము పెనిమిటి, ఘనమతి నే యనుసరించి ♦ కడఁగి చనియెదఁ.

ఆ. [ఒకముహూర్తమైన ♦ నుండనోప ననాథ
నగుచుఁ గుత్సితముగ ♦ నవని నింకఁ
దండ్రియింట నుండు ♦ తఱి వేద విదులైన
బ్రాహ్మణోత్తము లిటు ♦ పల్కి రొకట. 1196

క. వనితామణు లెవ్వరు భర్తను ప్రీతిని గాంచువారొ ♦ తగ వారికిఁ జ
క్కనికీర్తి నొసఁగు లోకము, లనూనగతి గల్గు ననుచు ♦ నాడఁగ వింటిఁ.

ఆ. క్షమయు, దమము, దాన,♦సత్య, ధర్మ, కృతజ్ఞ
తలును, భూతహింస ♦ తలఁప కునికి
యొవనియందుఁ గలవొ ♦ హితమతి నట్టిప్రా
ణేశుఁ బాయ గతి యిఁ♦కేమి గలదు?.] 1198

చ. అనియిటు లాయతాక్షి జన♦కాత్మజ దుఃఖనిమగ్నయౌచు నే
డ్చును బతిశీర్ష చాపములు ♦ చేరువఁ బల్మఱుఁ గాంచుచుఁ; గడుఁ
వనటను నిట్లు పొందఁగను ♦ ద్వారముఁగాచు భటుండొకండు వ
చ్చి నిలిచి హస్తముల్ మొగిచి ♦ చెచ్చెఱ రావణుఁ గాంచి భక్తితోఁ. ౩౪

సీ. తాఁ బ్రసన్నునిఁ జేయ♦దానవేశ్వర! యార్యపుత్ర! జయింపుమా!♦పూనిరిపుల
నని పల్కి వందన ♦ మొనరించి వాహినీపతిప్రహస్తుఁడు వచ్చెఁ ♦ బరమమోద
మున నని వచియించి ♦ దనుజోత్తమా! మంత్రియుతుఁడయి సేనాధి♦పతిభవత్సు
దర్శనార్థము వచ్చి ♦ ద్వారసీమను నిల్చి విన్నవింపఁగఁ బంపె ♦ యున్నవాఁడు

ఆ. నన్ను; నసమయమున ♦ విన్నవింపఁగ నెట్లు
వచ్చినాఁడ ననెదొ? ♦ సచ్చరిత్ర!
గొప్పకార్య మొకటి ♦ యిప్పు డున్నది చేయ
భర్తృనాజ్ఞఁ గొనఁగ ♦ వలయుఁ గాదె?. 3౬॥ 1200

క. పని యిది ప్రయాససాధ్యం, బని చెప్పందగును గాన ♦ నాదరమున ద
ర్శన మిమ్ము వారి కనఁగా;, దనుజునిపలు కాలకించి ♦ దానవపతియుఁ. 3౭॥

క. వనము, నశోకాహ్వయమును, బనివడి విడనాడి మంత్రి♦వరులం గనఁగాఁ
జని యంత రాము విక్రమ,మును జక్కనెఱింగి సభను ♦ మోదం బలరఁ.

తే. తాఁ బ్రవేశించి చేయంగఁ ♦ దగినకార్య
మంత మంత్రులతోఁ గూడి ♦ యనువదించు
కొనుచు నిశ్చయమును జేసి♦కొని యొనరుపఁ
దగినవట్టును జేసె న♦త్తరుణమునను. 3౯ 1203

క. దనుజేంద్రుఁడు చనినంతనె, ధనువును శీర్షంబు దృక్ప♦థమునం బడకే
చనియె; నట రావణుఁడు చ,క్కనిగతి గురువిక్రములయి ♦ క్రాలు సచివులఁ.

క. కలిసికొని యప్డు చేయఁగ, వలసినకార్యంబులెల్ల ♦ బహుభంగులు గాఁ
దలపోసి నిశ్చయించెను;, విలయాంతకతుల్యుఁడౌచు ♦ వెలయు నతండుఁ.౪౧

చ. తనకుశలంబె కోరుచు ని♦తాంతబలంబులఁ బొల్చి చెంతనే
కనఁబడువాహినీపతులఁ ♦ గాంచి వచించెను; భూరిభేరులఁ
ఘనరవ మీయఁ జాలునటు ♦ గట్టిగఁ [1]గోణము లూని కొట్టి సై
న్యనికరముంద్వరం బిలువుఁ ♦ [2]డందులహేతువుఁ దెల్పకుండుఁడీ. ౪3 1206

చ. బలవిభు లెల్ల నట్లయని ♦ పల్కి సురారి మహీశునాజ్ఞచే
బలముల నాత్మవశ్యులను ♦ వైళమ యచ్చటఁ జేర్చి వచ్చి నం
చలరుచు యుద్ధకాంక్షియగు ♦ నాతని కెంతయు వేడ్క పుట్టఁగాఁ
దెలిపిరి రావణాసురుఁడు ♦ తేజము పొంగఁగఁ గాంచె వారలఁ. ౪౪ 1207

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము.

విభీషణుభార్య సరమ జానకి నూఱడించుట.

తే. అట విభీషణుభార్య గు♦ణాఢ్య సరమ,జానకిని మోహపరవశఁ ♦ జాలఁ జింత
సేయుదానిని [3]బ్రియసఖిఁ♦జేరఁ బోయె, నామె విపరీతబుద్ధియై ♦ యప్పుడుంట.

---

1 స్ఫుటకోణాహతేనమే-అనియూ. కోణమనఁగా వాద్యదండము. 2 వక్తవ్యం చ నకారణమ్-అనియూ. 3 ఆససాదాథ వైదేహీం ప్రియాం ప్రణయినీం సఖీం-అనియూ.

చ. దనుజవిభుండు మోసమునఁ ♦ దన్నట వంచనసేయఁ జాలఁగా
వనటఁ గృశించుచున్న రఘు♦వర్యునిభార్యను సీతఁ గాంచి చ
క్కని మృదువాక్కులన్ సరమ ♦ గాదిలిప్రేమను నూఱడింపఁగాఁ
దనమది నెంచె; నాసరమ ♦ దానవనాయకునాజ్ఞ నచ్చటన్. ౨ 1209

క. జనకునిపుత్రిక రక్షించునిమిత్తం బుండె నందుఁ ♦ జొచ్చిన దనుజాం
గనలందుఁ గరుణ గలదియె, గనుకన్ జానకియు నామెఁ ♦ గైకొనె సఖిగన్.

సీ. [1]సరమయు గట్టిపట్టుదల ♦ శాంతము గల్గిన యింతిమిన్నయై
పరఁగుట రామునిం గుఱిచి ♦ పల్మఱు వేఱుగఁ దా భ్రమించుచున్
గురుతరదుఃఖ మొందు సతి♦కోమలగాత్రిని జూచె భూమిలోఁ
బొరలుచు ధూళి గ్రమ్ముకొనఁ ♦ బోలనిరీతిని లేచియున్న యా
తురగవధూవిధంబునను ♦ ధూళి శరీరము నిండి యుండఁగన్. ౪ 1211

తే. దీనయై యుండె సీతయు ♦ మాననీయ
చరితయా సరమయు నామెఁ ♦ గరతలములఁ
దాఁకి యూఱడిలం జేసి ♦ తాఁ జెలిమిని
దనుజవృత్తాంతమును జెప్పఁ ♦ దలఁచి యంత. ౫ 1212

సీ. ఇఁక నూఱడిల్లుమా!♦యింతి!మనోవ్యథవదలుముభయమునొం♦దఁదగుమనను
గలదానవోట ని♦క్కరణి భీతిల్లెదు దనుజేంద్రుఁ డిచట నా♦డిన పలుకుల
నీదుపల్కుల నెల్ల ♦ నే సఖిస్నేహంబునను వింటినమ్మ; [2]నీ♦వు నట నాదు
చెంతనుండవు గదా ♦ యింత యెట్టులు వింటివనెదవో యాకస♦మందునొక్క
తే. తరువు వివరంబునందు నే ♦ దాఁగి వింటి;
నతఁడు దుష్టాత్ముఁడే యెట్టు ♦ లాలకించి
తి వని సందియపడెదో ♦ ప్రీతిని నసువుల
పైని నుంపను నీకొఱ ♦ కో నెలంత. ౬ 1213

క. కనుకన్ రావణువిషయంబున భయమును మాని వింటిఁ ♦ బూఁబోఁడీ! యా
దనుజేంద్రుఁ డెందుకొఱకై, చనియెనొ త్వరపడుచు నతని♦శంకకుఁగతమున్.

ఆ. ఇచటనుండి పోయి ♦ యేనెఱింగితిఁ జుమి;
మాకుఁ దెలియకున్న ♦ మానెఁ గాని
యురుబలాఢ్యుఁ జంప ♦ నుపపత్తియును లేదు
సువిదితాత్ముఁ డగును ♦ క్షోణివిభుఁడు. ౮ 1215

చ. విను మతఁ డంతకోపముఁడు ♦ వెఱ్ఱివిధంబునఁ దాఁ బ్రమత్తుఁడై
వననిధిచెంత సుప్తిఁ గను♦వాఁడె తటాలునఁ జంప శక్యమే?

---

1 బడబా మివ పాంసులాం-అనిమూ. బడబాం అశ్వస్త్రియమ్-అనివ్యాఖ్య. 2 ఇందవతారికఁ దెనుఁగునఁ దెల్పకున్న నసంగతముగానుండును గావున దెనిఁగింపఁబడియె నని తెలియునది.

మనుజమృగేంద్రుఁడైన కుల♦మండను నాతని నెట్టులున్నఁ జం
పను దరమా నె? వానరుల ♦ బాహుబలాఢ్యులఁ జంపశాదునూ!. ౯ 1216

చ. తరువుల సంగ్రహించుకొని ♦ దారుణరీతిని బోరువారలా
హారులన నింద్రుచేతను సు♦రావళి యట్టులు రామమూర్తిచేఁ
బరబలబాధ లేని గతి ♦ భద్రముగాఁ బరిరక్షితుల్ గదా
యరసినవారిఁ జంపుటయు ♦ నద్భుతమే యిది వట్టిమాటనూ!. ౧౦ 1217

సీ. వెలఁదిరో! నిడుదలై ♦ వృత్తములుగ నొప్పు భుజములు వెలయంగ♦భూరి తేజ
ములరంగ నాయతం ♦ బగువక్ష మొప్పంగ విక్రమంబున ధర ♦ వెలసి ధన్వి
యై సుందరాంగుఁడై ♦ యతులధర్మాత్ముఁడై విఖ్యాతినిం గాంచి♦విబుధనుతులఁ
జెలఁగుచుఁ దనను బ♦రులను రక్షింపఁగఁ జాలి తమ్ముని గూడి ♦ సంతతంబు

తే. కుశలియై నీతివిద్యలఁ ♦ గోవిదుఁడయి
పరబలౌఘాంతకుండయి ♦ గురుతరబల
పౌరుషంబుల నెసఁగుచుఁ ♦ బరమవిజయు
రమను వెలసినవాఁడు శ్రీ♦రాఘవుండు. ౧౨ 1218

క. అరిబలకాలాంతకుఁ డా, పురుషవరేణ్యుండు దనుజ♦పుంగవసేనో
త్కరనిహంతుఁడు కాలే దో, తరుణీ! యిదినిజముగాదు ♦ తలఁపుముమదిలోన్.

క. శిరసును జాప మదెవ్విధి, దొరకెనొ యని యందువేమొ ♦ దుష్టమతిసుమా
సురరిపు వనర్హకృత్యుం, డరయఁగ భూతౌఘవైరి ♦ యై జీవించున్. ౧౩

తే. సకలమాయల నెఱిఁగిన ♦ జాణ రౌద్ర
కర్ముఁ డబ్బాట నినుమోహ♦కలితఁ జేయఁ
దలఁచి యీమాయఁ గావించెఁ; ♦ దొలఁగె నీదు
వంత, పొందఁగనుండు శు♦భములు నిన్ను. ౧౪ 1221

క. నిను లక్ష్మి పొందఁ గలదో, వనితారత్నంబ! యిది ధ్రు♦వంబగు మోదం
బును గలుగఁ జేయు ప్రియవా, ర్తను జెప్పెద నాలకింపు ♦ రామువిషయమై.

చ. వనచరసేనతోడ రఘు♦వర్యుఁడు సంద్రము దాఁటి దక్షిణం
బునఁ దగు భూమిపై విడిసెఁ ♦ బూర్ణమనోరథుఁడైన *రాఘవుం
డనుజునిఁ గూడి యుండఁ గను♦లారను గాంచితి నబ్ధిచెంత నా
వనచరరక్షితుం డగుచు ♦ భాసిలువాఁడు సుమీ తలోదరీ!. ౧౭ 1223

చ. కరము జవంబునం జనఁగఁ ♦ గల్గినచారులఁ బంపి రాక్షసే
శ్వరుఁ డటఁ గల్గు వార్తలను ♦ జక్కఁగ్రహించియె రండటంచుఁ బం
ప రయముమీఱి రాఘవుఁడు ♦ పంచిన శక్తిని నబ్ధి దాఁటె నా
హరిచయయుక్తుఁడై యనుచు ♦ నచ్చటివార్తను జెప్పి రాభటుల్. ౧౮ 1224

* దృష్టో మే పరిపూర్ణార్థః కాకుత్స్థస్సహలక్ష్మణః-అని మూ.

క. ఆవార్త వినియె భామిని;, రావణుఁ డిపుడాత్మమంత్రి ♦ రమణులతోడన్
దా వివిధగతుల మంత్రం, బావిలమతిఁ జేయువాఁ డ♦టంచుఁ బలుకఁగన్.

క. బలముల సర్వోద్యోగం, బులవలనం గలిగి భీమ♦ముగ నొప్పు రవం
బలరఁగఁ దానును సీతయుఁ, గలయన్ విని; రంత సరమ ♦ కడు నానక్తిన్.

ఆ. దండఘాతమున ని♦తాంతము మ్రోగు నా,భయదభేరిగురుర♦వంబు వినుచు
మధురభాషణముల ♦ మానిని సీతను, గాంచి యిట్టులనియెఁ ♦ గడు నలరుచు.

సీ. భయశీలవు గద యో♦పడఁతి మిన్నా! సైన్య సన్నాహమునకు నీ♦సరణి భేరి
భయదమారీతిగా ♦ వాయింపఁబడుచున్నయది సుమా మేఘస♦మారవంబు
విధముగాఁ దనరి గ♦భీరమై యున్నయా భేరీనినాదంబు ♦ వినుము; మత్త
కరులఁ గై సేయుచు ♦ నరదంబులకు గుఱ్ఱములఁ గట్టుచున్నారు♦పలువిధములఁ

తే. బ్రాసములఁ దాల్చి రౌతులు ♦ పరమకౌతు
కమున వేలకువేలుగఁ ♦ గ్రాలుచున్న
వారు మోదంబు గనుచుఁ గా♦ల్బలము లచట
నచట సన్నద్ధమగుచున్న ♦ వవిగొ సీత !. ౨౩౫ 1228

క. *చతురంగబలంబులు చి,త్రతరంబులుగాఁగఁ జెలఁగి ♦ త్వరఁబాఱుచు ను
న్నతముగ నార్చుచు ధ్వనిసం,గత జలపూర్ణాబ్ధిఁబోలి ♦ కడు సంకడిగన్.

క. నరపతిమార్గంబుల నిం,డి రహిం జెలువారె; మిగుల ♦ నిర్మలశస్త్రో
త్కరములయుఁ జర్మములయున్, వరవర్మములయు ద్విరద♦వాజితతులయున్.

ఆ. అరదములయు భూషి♦తాంగులౌ దనుజుల
వితతులయును గాంతు ♦ లతిశయముగఁ
బెక్కువర్ణములుగ ♦ వెలసి గ్రీష్మర్తువు
నందు నడవిఁ గాల్చు ♦ నగ్నియట్లు. ౨౩౬ 1231

క. నలుదెసలన్ వ్యాపించెను, విలాసముగ మత్తహస్తి♦వితతికిఁ గట్టన్
వెలసినఘంటల మ్రోఁతయుఁ, బలురథముల నిస్వనములు♦భయదములగుచున్.

ఆ. వాద్యనిస్వనముల ♦ భంగి నుండెడు తురం
గాళిహేష లట్టె ♦ యావరించె
వినుము; రాక్షసేంద్రు ♦ ననుసరించు భటాళి
యాయుధములఁ గేల ♦ నందుకొనుచు. ౨౩౮ 1233

క. కనుఁగొనువారికి గగ్గురు, జనియించెడు నట్లుగాఁగ ♦ సాంద్రంబగు న
ట్లనువుగ సన్నాహంబుల, నొనరించెడువారు విను మ♦హోగ్రముగాఁగన్.

తే. వంతలెల్లను దొలఁగు న♦నంతవిజయ
లక్ష్మి నీపాలవెలయు ని♦లాతలమున

* తోయోఘై రివ సాగరః-అనిమా.

దనుజులకు భీతిగల్గెడు ♦ తఱియు నిదియె
వచ్చె; రాముఁడు జగదభి♦వంద్యుఁ డగుచు. ౨౯ 1235

చ. సరసిజపత్రనేత్రుఁడయి ♦ క్ష్మాస్థలి వెల్గుట రాజ్యలక్ష్మి యా
దరమునఁ బొందుఁ జుమ్ము; సుర♦తల్లజులందు శతక్రతుండు నాఁ
బరఁగి యచింత్యవిక్రమము ♦ భాసిలఁగా మరుకాననస్థత
స్కరహననం బొనర్చి క్షితిఁ ♦ గ్రాలెడువాఁడు సరోజలోచనా!. ౩౦ 1236

తే. *ఏల జాగొనరించెనో ♦ యిట్టులన్న
రావణుఁడు కానఁబడమిఁ గ్రో♦ధావిలమతి
యగుచునున్నాఁడు రణమందు ♦ నరివధించి
నిర్జితక్రోధుఁడై పొందు ♦ నిన్ను నిజము. ౩౧ 1237

చ అరుల వధించువజ్రి సహ♦జాన్వితుఁడై తనవిక్రమంబు సం
గరమున శత్రుసంతతికిఁ ♦ గన్పడఁజేసెడురీతి లక్ష్మణుం
డురుబలశాలి సన్నిధిని ♦ నుండఁగ రాముఁడు రాక్షసాళిపై
నిరుపమపౌరుషంబు గడు ♦ నేర్పునఁ జూపును నమ్ము మింతిరో!. ౩౨ 1238

చ. పలికెద విట్టులైన ఫల♦భంగి యదెట్టులొ నీకు నన్నచో
వెలఁదిరో! వైరికూలఁగనె ♦ వేగమె నీపతి నిన్నుఁ జూడ ని
మ్ముల నిటరాఁ గృతార్థవయి ♦ మోదమునం బతియంకపీఠమం
దల రెడునిన్నుఁ జూడఁగల ♦ నాదర మొప్పఁగ వేగమే సతీ!. ౩౩ 1239

సీ. కళ్యాణి! భర్త నీ ♦ కడ కరుదెంచి నిర్ గాఁగిలింపఁగ మనః♦కాంతు నాయ
తోరస్కుఁ గనుచు వి♦భూరస్థలంబున నానందబాష్పంబు ♦ లట్టెవిడువఁ
గలవు; నీపతిఁ బాసి ♦ కడునిడుమలఁ బడి పెక్కుమాసములుగ ♦ నొక్కరీతి
విప్పకయుండుట ♦ వేణి యేకంబుగాఁ బెనఁగొని జఘనంబు♦నను దగంగ
వ్రేలాడు నీజడ ♦ వినుతబలుండగు క్ష్మాపతి విడువంగఁ ♦ గలఁడు వేగ;
ఆ. యుదితపూర్ణచంద్రు ♦ నొప్పున మెఱయు రా
మునిమొగంబు చూడఁ ♦ గనె భుజగియుఁ
గుబుసమును వదలెడు ♦ సొబగున శోకజ
సలిలము దిగవిడువఁ ♦ గలవు నీవు. ౩౪ 1240

క. సీతా! సుఖార్హుఁడగు నా, భూతలపతి రామమూర్తి ♦ పొంగుచు ననిలో
దైతేయపతిని రావణు, శాతశరంబులను ద్రుంచి ♦ సఫలార్థుండై. ౩౬

* తర్హి తాదృశః కిమిదానీం విలంబ ఇత్యత్రాహ-అనుదాని కీపద్యపాదము తెనుఁగు. ఈ యవతారికార్థము తెనుఁగునఁ జేర్పకున్నచోఁ బూర్వోత్తరసందర్భమే చెడు. ఇది తెలియక వ్యాఖ్యానాభిప్రాయము తెనుఁగునఁ జేర్పరాదన్న దేవానాంప్రియులభావము సత్కవిసమాదృతము కాదని గ్రహించునది.

క. నిను బ్రాణప్రియ వేగం,బునఁ బ్రీతింగూడి సుఖము ♦ పొందఁ గలఁడు; మే
దినిసస్యయుక్తసస్యౌ, ష్టిని విలసిలురీతి మహిత♦చిత్తుని రామున్. ౩౭ 1242

ఆ. సంతతంబుఁ గూడి ♦ చక్కనిపతివిక్ర
మమునఁ బొంగఁగలవు; ♦ క్ష్మాధరవర
మైన మేరువునకు ♦ నంతటఁ దిరుగుచు
మండలగతిహాయము ♦ మాడ్కి వేగ. ౩౮ 1243

¹క. ఒనరించుచు భాస్కరుఁడై, తనరెడు సూర్యునికృపాని♦ధాను శరణముం
గను మతఁడు ప్రజాతతికిన్, ఘనకారణభూతుఁ డగుటఁ♦గలుములనొసఁగున్.

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

సరమ సీతకు రావణుని యభిప్రాయమును జక్కఁగా నెఱింగి చెప్పుట.

చ. దనుజవరోక్తి సత్యమని ♦ తాఁ గడుమోహిత యౌచు సీత రా
మునికయి తాపమందుచును ♦ మోము వికాసముఁ బాసియుండఁ ద
న్మనసు కలంకఁ దేర్చి యను♦మానము వాపె ²దివంబు నీటిచే
తను ధరఁ జల్లఁజేసెడువి♦ధంబున నాసురవైరికాంతయున్. ౧ 1245

సీ. ఏకాలమందు నే♦యేపని చేయంగఁదగునో దానినెఱుంగఁ ♦ దగినదాట
సరమయుఁ దనప్రియ♦సఖియైనసీతకు హిత మొనర్పఁగఁగోరి♦యెలమి స్మితము
తోఁగూడుపలుకుల♦తో నిట్టులను నసితేక్షణా! విను మెవ్వ ♦ రెఱుఁగకుండు
నట్లుగా రాముని♦యంతికంబున కేగి త్వద్వాక్యమును జక్కఁ ♦ బలికి మరల

తే. వేగ రాఁగోరెదను దూర♦భాగ మెట్లు
చనఁగ గలవని యందువా ♦ చాన! నేను
వడి ³నిరాధారమైన య♦భ్రమునఁ బోవఁ
బవనగరుడులు నావెంటఁ ♦ బాఱలేరు. ౨ 1246

చ. అనిపలుకంగ సీతయు మ♦హార్తిని బొందుచుఁ బల్కుచుండి చ
క్కనిసరసోక్తి కెంతయును ♦ గ్రమ్మఱ సంతసమంది తీయనై
తనరెడు పల్కులం బలికెఁ; ♦ దప్పక వ్యోమరసాతలంబులన్
జనగల వీవు నాకొఱకు ♦ క్ష్మాస్థలి నెవ్వరికే నశక్యమౌ
పని నొనరింపఁగాఁ గలవు ♦ బాగుగ నంచని యే నెఱుంగుదున్. ౩ 1247

క. వనితా! నాకుఁ బ్రియంబును, నొనరింపఁగ నీకుఁ గోర్కి ♦ యుండునయే నీ

---

1 తమిహ శరణ మభ్యుపైహి దేవం దివసకరం ప్రభవో హ్యయం ప్రజానామ్ - అనిమూ.
2 పృథివీం ద్యౌ రివాంభసా-అనిమూ. 3 నిరాలంబే విహాయసి, సమర్థో గతి మన్వేతుం పవనో గరు
డోపి వా - అనిమూ.

మనసు స్థిరంబయితగునేఁ, జని రావణుచెంత కీవు ♦ సరగున నచటన్. ౬½ 1248
ఆ. ఏమి చేయువాఁడొ ♦ యెఱిఁగిరమ్మా; దాన
ఫల మదేమి యన్న ♦ ఖలుఁ డతండు
వైరిరావణుండు ♦ క్రూరుండు దుష్టాత్ముఁ
డాటఁ దెలివిలేక ♦ యనుదినంబు. ౭½ 1249

క. సుర యపుడు త్రావినట్టులు, పరిపరి నను మోసపుచ్చు; ♦ భయదాకృతులన్
నిరతము గావలిఁ గాచెడు, తరుణులఁ గొని యనుదినంబు ♦ దయ యెఱుఁగరయే.

[1]క. నను దర్జింపం జేయును, వనితా! బెదరింపఁ జేయు; ♦ భయంపడి నేనో
యనుమాన మొంది యున్నా, ననూనమగు నాదుచిత్త ♦ మస్వస్థము సూ!.

ఆ. వానిభయమువలన ♦ స్వాంతంబు చెదఱ దుః
ఖమున నీయశోక ♦ కాననమున
సంశయంబు గదుర ♦ సంతాపమునఁ గుందు
చున్నదాన; దనుజుఁ ♦ డుద్యమమున. ౧౦ 1252

క. వనియే మొనరింపఁగ నే, మనిమోసము నన్నుఁ జేయ ♦ నాత్మఁదలఁచెనో
వనితా యతనిప్రవర్తన, మన నేమో? యెఱిఁగి చెప్పు ♦ మది యుపకృతియా.

చ. అని యిటుపల్కు సీతఁగని ♦ యామృదుభాషిణి బాష్పవారిచే
తనె వెతఁ గుందు తన్ముఖముఁ ♦ దద్దయుఁ బ్రీతి [2]స్పృశించుచున్ వచిం
చె నిటులు; నీకు నివ్విధిని ♦ జిత్తమునందునఁ దోఁచునేని నేఁ
జనియెద నిప్పుడే యచట ♦ శత్రువువార్త నెఱింగి వచ్చెదన్. ౧౩ 1254

క. కనుమా! సీతా! యని యా, దనుజాంగన సరమ యిట్లు ♦ దమిఁ జెప్పి జవం
బున రావణుచెంతకుఁ జని, తనమంత్రులఁ గూడి దనుజ♦తల్లజుఁ డొకటన్ ౧౩½

తే. పలుకుకొనుమాట లెల్ల నా♦పడఁతి వినియె;
నింగితజ్ఞయె యాటచే ♦ నెంతొ దుష్ట
బుద్ధియగు రావణుఁడు చేయుఁ ♦ బూని నిశ్చ
యించుకొన్నట్టి విపదాళి ♦ నెఱిఁగి యంత. ౧౪½ 1256

క. చనుదెంచె నశోకవనం,బున; కీగతి మరలివచ్చి ♦ పోయినపని యే
మని తనరాకను గోరెడు, జనకజ [3]గతపద్మపీఠ ♦ సాగరజవలెన్. ౧౫½ 1257

క. కనుపట్టు రామపత్నిని,గనియెన్; మృదుభాషిణియగు ♦ కాంతామణి నా
దనుజాంగన సరమను నా, జనకజ గని కౌఁగిలించి ♦ సంతస మొదవన్. ౧౬½

చ. అలరెడుపేర్మిఁ దానె తగు♦నాసన మామె కొసంగి సాధుభా
షల నిటుపల్కె; నిచ్చటను ♦ జానరో! నీ వుపవిష్ట వౌచు నా

1 తర్జాపయతి చాజస్రం భర్త్సయతి చాసకృత్-అనిమూ. 2 స్పృశంతీ బాష్పవిక్లబమ్-అనిమూ. 3 భ్రష్టపద్మా మివ శ్రియమ్-అనిమూ. భ్రష్టపద్మామ్ = పద్మాసనహీనా మిత్యర్థః. అని వ్యాఖ్య. కమలాసనము లేని లక్ష్మియని యర్థము.

ఖలమతి యూచుఁ గ్రూరుఁడగు ♦ కర్బురనాథుఁడు తా మనంబునం
దలఁచినకార్యనిశ్చయము ♦ తత్త్వముగా నెఱిఁగింపు నాకిఁకన్. ౧౮

చ. అని తనకేమిచెప్పునొకొ ♦ యాతరుణీమణి యంచు భీతిచే
తను దనువెంతయున్ వణఁకఁ ♦ దన్గని ప్రశ్నముచేయు జానకిం
గని సచివాన్వితుండయిన ♦ కర్బురనాథునుదంత మెల్లఁ జె
ప్పను మది నెంచి యిట్లనియెః ♦ భామిని! యచ్చటివార్త లేమనన్. ౧౯

తే. జననియైన కైకేసియు ♦ సచివవృద్ధుఁ
డగు నవిద్ధుండు నిను రాము♦నంతికమున
కనుపఁ జక్కఁగఁ దెల్పి రి♦ట్లనుచు; నోయి
దనుజనాయక! నీవు రా♦మునకు సీత. ౨౦ 1261

క. కొనిపోయి సత్కృతిం దగఁ, గొనుమని యి; మ్మట్లుసేయఁ ♦ గోరవయేనిన్
మనుజేంద్రుచిత్తవిక్రమ,మునకు జనస్థానకృత్య♦ము నిదర్శనమా. ౨౧ 1262

చ. జనపతిమాట యేటి కిఁక ♦ సాగర ముద్ధతి దాఁటి జానకిం
గని దనుజావళిం దునిమి ♦ కార్యము లీగతి రాముభృత్యుఁడో
హనుమ యొకండు చేసెఁ గద? ♦ నారయ మానవుఁ డెవ్వఁడైన ని
ప్పనుల నొనర్చునే ధరణి ♦ బాగుగ నెన్నుమటంచుఁ దెల్పి; రో
వనితరో! రావణాసురుఁడు ♦ వారలపల్కుల నెన్నఁ డింతయున్. ౨౨

క. ధనకాముఁ డర్థమును బా,యను దలఁపనియట్లు నిన్ను ♦ న్యాయంబున నీ
యను బూనఁడయ్యె; మంత్రులు, దనుజేంద్రుం డిట్లు మదిని♦దలఁచిరికానన్.

క. అనిమొనఁ జావక నిన్నున్, మనుజేశున కప్పగింప ♦ మైకొనఁ; డిటు బు
ద్ధిని నిశ్చయించుకొను టా,తనిమృతికే హేతు వగును ♦ దథ్యము సుమ్మీ. ౨౪

క. సురవైరులతోఁ దా సం,గరమున మృతినొందినంతఁ ♦ గాని భయమునన్
దరుణి నిను వీడఁ జాలఁడు;, వరసితసాయకము లెల్ల ♦ వైచి రణమునన్.

క. ఇందీవరనయనా! విను, సందియమున్ బూనవలదు ♦ శత్రువు రాముం
డొందినక్రుధఁ బరిమార్చియె, సుందరగతి నిన్నుఁ గూడి ♦ శోభిలుపురికిన్.

క. చనఁగలఁ డనియెను; నిటులా, జనకజతోఁ బల్కుచుండు♦సమయంబుననే
వినఁబడియె శంఖభేరీ,నినదయుతంబగుచుఁ గీశ♦నికరారవముల్. ౨౭ 1268

క. ధరణి వడఁకించునట్టులు, కరమరుదుగ వీనులఁ బడఁ♦గా లంకం గా
పురమున్న రాజభృత్యులు, హరిసైన్యారావముల న♦హార్యములఁ గదున్.

క. విని మనపతిదగు దోషం,బున మనకున్ మేలులేదు ♦ పో యని దైన్యం
బున నష్టౌజసులయి భీ,తిని గాంచిరి తప్ప దిఁక మృ♦తి యనుచు మిగులన్.

ముప్పదినాలుగవ సర్గము సంపూర్ణము.

౩౪ - వ సర్గము.

—— మాల్యవంతుఁడు సీత నిమ్మని రావణునకు నీతిఁ జెప్పుట. ——

క. అరినగరవిజయుఁడగు భూ,వరుఁ డా రాఘవుఁడు దీర్ఘ♦బాహాపం డట భీ
కరభేరీశంఖారవ, పరికరములతోడ లంక♦పై గరుదెంచెన్. ౧ 1271

క. దనుజేశ్వరుఁ డంతట నా,ధ్వని విని క్షణమాత్ర మెంచి ♦ తనలో సచివా
ళిని జూడఁ జూడ్కిఁ బరపెను, ఘనబలమున జగము నేఁచఁ♦గలరావణుఁడున్.

తే. క్రూరుఁ డౌట మంత్రులనెల్లఁ ♦ గూర్చి రోల
గంబు ప్రతినాద మీయఁగ ♦ గర్వమూని
కరము దుర్బుద్ధినే పూని ♦ గర్హ్యభాష
ణముల వారల కిట్లను; ♦ నాకు మీరు. ౩ 1273

చ. వననిధి దాఁటి రాముఁ డిట ♦ వచ్చుట తద్బలవిక్రమంబులున్
ఘనము లటంచుఁ బల్కితిరి; ♦ కర్ణము లూరఁగ వింటి సంగరం
బునఁ జెడనట్టివిక్రమము ♦ పొంగుచు నుండఁగ నున్నమీర లా
తనిదగు విక్రమంబు విని ♦ ధైర్యము మాని పరస్పరంబు దృ
ష్టిని నిగుడింపఁ జేయుచును ♦ జేయఁగ నేరక మీర లుంటయున్. ౪ 1274

తే. నే నెఱుంగుదు ననియె; నా♦దానవేంద్రు
తల్లికిం బినతండ్రియు ♦ ధరణిఁ బ్రాజ్ఞ
వర్యుఁడును నయి తగు మాల్య♦వంతుఁ డతని
పలుకులన్ విని యిట్లని ♦ పలికె నీతి. ౫ 1275

సీ. ఆన్వీక్షకిని, త్రయి, ♦ నల్లె వార్తాదండనీతుల శిక్షితుం♦డై తనర్చి
నీత్యనుసారియై ♦ నిత్యము భూపతి యెవ్వఁ డుండునో యాతఁ♦డే ధరణిని
జాలకాలము తాను ♦ బాలించు, నాతఁడే వైరుల నోడించు, ♦ స్వబల మెట్లొ
క్షీణించినన్ సంధి ♦ చేసికొనును, వైరివితతితో స్వబలము ♦ వృద్ధియైన

తే. నరులతోడను ద్వేషించు♦నట్లు కాల
గతులకొలఁది స్వపక్షంబు ♦ గ్రాలునట్లు
చేసికొనుచుండుఁ, గావున ♦ స్థిరతరమగు
భాగ్యమును బొందు దానవ♦వరమహేంద్ర!. ౬ 1276

క. తనకంటె నధికబలముం, గనుపట్టినవైరితోడఁ ♦ గావించుకొనం
గనువలయు సంధి సముఁడై,నను బగతుఁడు సంధియే యొ♦నర్చుకొనఁదగున్.

క. బలమున నధికుఁడు తానుగఁ, జెలఁగిన శత్రువు నుపేక్ష♦సేయ కతనితోఁ
గలహంబు సేయఁదగు ని,ప్పలు కిపుడననేల? యన్నఁ ♦ బలికెద వినుమా!.

చ. దనుజవరేణ్య! శాస్త్రముల ♦ తత్త్వ మిటుల్ తగుఁ గావునన్ బలం
బున నభివృద్ధిఁ నొందిన నృప♦పుంగవుతోడను నీవు సంధియే

యొనరుచుకొంట నామదికి ♦ యుక్తముగాఁ గనుపట్టు; దాన మి
య్యని గతి సంధిగాదు గద ♦ యారయఁగా బలవద్విరోధితోఁ. ౧౦ 1279

ఆ. ఎవతెకొఱకు నమ్మ♦హీశునకుఁ నీకుఁ, బగయొసంగె నట్టి ♦ పడఁతి సీత
నతని కిమ్ము; రాముఁ ♦ డధికుఁ డెట్లగునని, యున్న దేవతలు మ♦హర్షు లెలమి.

క. అనిశము గంధర్వులు రా,మునకుఁ విజయంబు యుద్ధ♦మునఁ గల్గఁగ నె
మ్మనములఁ గోరుచు నున్నా, రనూనబలశాలి యాతఁ ♦ డగు నటుగానఁ.౧౧

ఉ. ఆతనితో విరోధమును ♦ నాసురరాజ! పరిగ్రహింప క
త్యాతతవైరిశక్తి మన♦మందుఁ దలంచుచు సంధిచేసికొ
మ్మాతఁడె నైన; దేవతతు ♦ లీగతి రాముజయంబు గోరఁగా
హేతు వదేమొ యన్న సక♦లేశుఁడు బ్రహ్మ సురాసురాళికిఁ. ౧౨ 1282

సీ. అవలంబములుగ ధ♦ర్మాధర్మముల రెంటి సృజియించినాఁడు న♦ట్లే యవియును
నవలంబభూతంబు ♦ లయ్యెను; సత్స్వభావులగు నిర్జరులకు ♦ వెలయు ధర్మ
మాశ్రయభూతంబె ♦ యయ్యె నటంచును వినఁబడుగద; నీచ♦విషయనిరతు
లసురులు రాక్షసు ♦ లనుదినమాశ్రయించునది యధర్మహాఁ ♦ గనుక దేవ

ఆ. తలది ధర్మపక్ష♦మల రామునిది యది
యగును గానఁ బ్రబలుఁ♦డౌను జుమ్ము
ధర్మ మెట్టితఱి న♦ధర్మము నడఁగించు
నపుడు కృతయుగంబె ♦ యలరు జగతి. ౧౪ 1283

క. తరుణమున నెంద దధర్మం, బురువయి ధర్మమును ద్రొక్కు♦నో కలియుగ మా
తరుణమునఁ బ్రవర్తిల్లును, బరికింపఁగ దాన నేమి ♦ ఫలమని యన్నఁ. ౧౪

చ. దనుజమహేంద్ర! దిగ్విజయ♦తత్పరచిత్తముతోడ లోకముల్
గనుచుఁ జరించునప్డు పర♦కాంతలఁ గైకొనురీతి ధర్మమొ
య్యన నడఁగించి యెంతయును ♦ నాదృతిఁ గొంటి వధర్మమట్లుగా
వున మనకంటె శత్రువులు ♦ భూరిబలాఢ్యులె ధర్ముండుటఁ. ౧౫

తే. ధర్మనాశన మేను న♦ధర్మమూని
చేసినాఁడను గాన న♦శించియున్న
ధర్మమూనినసురుల కు♦దాత్తబలము
గల్గు టెట్టులో యందువా ♦ కర్బురేంద్ర!. ౧౫ 1286

క. *వెనుకఁ ముందును జూడక, యనుదినము నధర్మమూని ♦ యద్దానిని వృ
ద్ధిని బొందఁజేసితి వదియు, మనలం దిగమ్రింగెడుఁ న♦మస్తవిధములఁ.

క. అనుకూలమై సురౌఘం, బునకుం దత్పక్షవృద్ధిఁ ♦ బొనరించుచుఁ జ
క్కనిదిగ నున్నది దానఁ, మనకే హానియగుఁ గా ద♦మరులకు వినుమా!.

---

* సప్రమాదా ద్వివృద్ధ స్తే ధర్మోఽభిగ్రసతే హి నః-అనిమూ.

క. నేనొనరించు నధర్మం, బానిర్జరులకు నదెట్టు ♦ లభివృద్ధిని బెం
పూని యొనరించు నన్నన్, దానవవర! విషయలోల♦తన్ స్వేచ్ఛనొయిన్.

క. సురకన్యల మునిపత్నులఁ, బరమాదృతిఁ బట్టుకొనుచుఁ ♦ బలుభంగుల నె
క్కురణిని దోఁచిన నట్టులె, చరియించితి వందువలన ♦ జ్వలనప్రతిముల్. ౧౭

క. మునులు మనస్తాపంబును, గని రెంతయు వారిమహిమ ♦ కడుఁ బ్రబలంబౌ
విను పూతాత్ములు ధర్మం, బును వృద్ధిని జేయ మిగుల ♦ బూనినవారుల్.

క. జ్వలనునివలెఁ దన్మహిమం, బులు దుర్ధర్షంబులగుటఁ ♦ బూనిక్కు దపంబుల్
పొలుపుగఁ జేయుచు శ్రేష్ఠం, బులుగాఁ దగు సత్త్రతంతు♦వుల నియమమునన్.

చ. ఒనరిచి యజ్ఞులందుఁ దమి ♦ హోమము సేయుచు వేదపాఠముల్
మనములనున్న కోర్కికి స♦మానముగాఁ బఠియించుచుండు రీ
దనుజుల లెక్కసేయకయె ♦ దన్మహిమంబులు పోవునట్లు చ
క్కనిగతి వేదనాదములు ♦ క్రందుగఁ జేయుచు నుందు రెప్పుడున్. ౨౦

చ. మును లిటుచేయ రాక్షస♦మూహము లెల్లను గ్రీష్మమందునన్
ఘనములు పోలె దిక్కులకుఁ ♦ గ్రందుగ నెప్పుడు పాఱిపోయెడున్
మును లన నగ్నికల్పులు స♦ముద్రగభీరులు వారు వేల్చునా
యనలునినుండి లేచిన మ♦హత్తరధూమము నాల్గుదిక్కులన్. ౨౧ 1294

క. చెలరేఁగి రాక్షసుల యుజ్జ్వలతేజము మ్రింగెడున్; వి♦శాలము లయి ని
స్తులపుణ్యగాసులగు సుస్థలముల దృఢనియమముల నె♦సంగెడు వారుల్.

క. ఒనరించు తీవ్రతపమున, దనుజులు దపియించువారు ♦ దానవవర! ని
న్నును సురదానవయక్షా,దినిఖిలగురుమూర్తు లని వ♦ధింపకయుండన్. ౨౩

క. వరమును గొంటివి విధిచే, గురుబలవిక్రమము లొప్పఁ ♦ గొంకువడని భీ
కరశౌర్య మలరు నరవా,నరభల్లూకములు పటుని♦నాదములు తగన్. ౨౪

తే. కొండముచ్చులు సేనలఁ ♦ గూడి యిచటి
కరుగుదెంచి చెలంగెడు ♦ నకట! వీరి
వలనఁ జావకయుండంగ ♦ వరము లేదు;
వైరులిచటికి వచ్చిన♦భంగిఁ గాక. ౨౫ 1298

క. *దివ్యాంతరిక్షభౌమము, లై వ్యాధులఁ గల్గఁజేయు ♦ నవియై మఱిఘో
రవ్యాప్తములై పెక్కులు, క్రవ్యాదవినాశసూచ♦కంబులు నగుచున్. ౨౬

తే. వివిధరీతుల నుత్పాత♦వితతు లట్టె
కానఁబడియెడు వానిని ♦ గాంచి దనుజ

---

* ఉత్పాతాన్ వివిధాన్ దృష్ట్వా ఘోరాన్ బహువిధాం స్తథా-అనిమా. వివిధాన్ దివ్యాంతరిక్షభౌమభేదభిన్నాన్-అనివ్యాఖ్య.

తతికి నాశనమగు నని ♦ తలఁచువాఁడ;
వినుము మఱియు విహాపముల్ ♦ విస్తృతములు. ౨౫ 1300

క. ఉరుభయదములును నగుజల,ధరములు పరుషస్వనములు ♦ తగ వినఁబడఁగాఁ
బురి నంతట వేఁడిగ నె,త్తురులం గురిసెడిని బూని♦తో నేమియొకో?. ౨౬

క. తురగాదివాహనంబులు, నిరతం బేడ్చుచును గనుల ♦ నీరువిడిచెడున్
బరమధ్వజములు రజమునఁ, బరఁగుచుఁ దమవన్నెఁ బాసి ♦ భాసిల వేమో.

సీ. దారుణంబులు శుభే♦తరనాదములునగు నక్కలు గ్రద్దలు ♦ నగరమందు
ననిశముఁ జొచ్చుచు ♦ నతిభయంకరముగ నఱచుచుఁగుమిఁగూడె♦నసురరాజ!
పూతనాప్రముఖముల్♦భూతముల్ శ్వేతదంష్ట్రలు పర్వఁజేయుచు♦సతతముప్రతి
కూలవాక్కులు పలు♦కుచు నిండ్లఁ గలవస్తువులదొంగిలించుచు♦నెలమిమిగులఁ
తే. బ్రహాసనంబులు సేయుచు ♦ స్వప్నములను
గానఁబడియెడు నెదుటను; ♦ మానితగృహ
ముల నొనర్చెడు బలికర్మ♦ములకుఁ జేయు
హవిసులను బట్టి తినెడు శ్వా♦నాళులకట. ౨౯ 1303

క. [1]గోవులయందు ఖరంబులు, వావిరి పుట్టెడిని; నకుల♦వారముతోడన్
వేవేగ మూషికంబు ల, దేవేళం దిరుగుచుండు ♦ నేమి గతంబో!. ౩౦

క. పిల్లులు పులులం జేరెడు, నెల్లెడ [2]శ్వానములఁ గూడి♦యే గ్రామ్యములై
యుల్లసిలెడు సూకరములు, తల్లడ మందెడిని వీని♦తత్త్వము తలఁపన్. ౩౧

క. దనుజులతో నుత్పాతం, బునఁ గలిగిన నరులతోడఁ ♦ బొందుగఁ గూడన్
జనుదెంతురు కిన్నరులో, దనుజాధిప! హేతు వేమొ ♦ తలఁపుము మదిలోన్.

క. సితరక్తపాదముల నుద్ధతి మించెడు పావురముల♦తతి దైవప్రే
రితమయిదనుజాంతకమా,గతిఁ దెలుపుచుఁదిరుగుచుండుఁ♦గాగృహములలోన్.

క. సరసోక్తులు పల్కఁగ మం,దిరములఁ బెంపంగఁ బడిన♦దృప్తములు మనో
హరములునగు శారికలును, సరసాలాపములు మాని ♦ నంతత మధిపా!.

ఆ. [3]వీచి కూచి యనెడు ♦ విషమవాక్కులు పల్క
చుండుఁ బక్షిమృగము ♦ లొక్కరీతిఁ
బోరి యోడిపోయి ♦ యారసమునఁ గల
హమును మరలఁ గోరి ♦ సముదయముగ. ౩౩ 1309

క. పరుగెత్తుచున్న వెంతయు, నరులపయిన్; సూర్యుఁ గనుచు ♦ నధికంబుగ భీ

---

1 ఖరా గోషు ప్రసూయంతే-అనిమూ. 2 సూకరా శ్శునకై స్సహ-అనిమూ. కుక్కలతోఁ గూడి పందులు తిరుగుచున్న వనుటచే నూరఁబందులే యనియర్థము చెప్పవలయుఁ గావ "గ్రామ్యములై" అని ప్రయోగింపఁబడినదని యెఱుంగవలయు. 3 వీచీ కూచీతి వాశ్యంత్య శ్శారికా వేశ్మ సుస్థితాః-అనిమూ. వీచీకూచీతి క్రూరం వాశ్యం తీత్యర్థః-అనివ్యాఖ్య.

కరముగ నేడ్చుచున్నవి; [1]పరుషుండై ముండుఁడునయి ♦ ప్రగతాంగుండై.
సీ. కృష్ణపింగళుఁడునై ♦ కెరలు మృత్యువు రాక్షసుల గేహములఁ ♦ గాలములనుదప్పి
కుండఁ జూచెడుగతి ♦ నొగిఁ గనంబడుచున్నవాఁడు; దానవనాథ! ♦ వరుసనివియె
గాక యీలాటివి ♦ కడుదుర్నిమిత్తముల్ పలుభంగులం గానఁ ♦ బడెడు సుమ్ము
విష్ణువే మానవ ♦ వేషంబు దాల్చెను రామనామంబున ♦ నీమహీత
ఆ. లమున ననితలంతు ♦ నమితవిక్రమమున, వనధిఁ గట్టెఁ జిత్ర ♦ భంగిఁ గాన
మనుజమాత్రుఁ డనుచు ♦ మన మెన్నరాదు రా, మునిని గాన నీవ ♦ తనిని గాంచి.
క. ఒనరించుకొనుము సంధిని, గనుకఁ బ్రధానంబుగాఁగఁ ♦ గనఁబడు కార్యం
బును గాంచి యింకఁ జేయం, గను దగు కార్యముల నెంచి ♦ కర్తవ్యంబుల్.
క. మనమునఁ దలంచుకొమ్మా, యొనరుపుమా! యట్లె; యనుచు ♦ నుత్తములందున్
ఘనుఁడయి పౌరుషమునఁదగు, ననుపముఁ డమ్మాల్యవంతుఁ ♦ డప్పలుకులకున్.
క. దనుజేంద్రునిచిత్తము మృదు, తను బొందకయుంట యింగి ♦ తంబులఁ దానే
కనుఁగొని యంద తెలుంగఁగ, వినిపించియె యూరకుండె ♦ విధిగతియనుచున్.

ముప్పదియైదవ సర్గము సంపూర్ణము.

---

3౬ - వ సర్గము.

రావణాసురుఁడు పురరక్షణము నేర్పఱచుట.

క. దనుజేశ్వరుండు దుర్మతి, యును మృత్యువశంగతుండు ♦ నుద్ధతుఁడును నౌ
టను మాల్యవంతుఁ డాడిన, యనునయవచనములకోర్వఁ ♦ డయ్యెన్ సభలోన్.
తే. క్రోధవశగతుఁడై యతి ♦ రూక్షభంగి
బొమలు ముడిచి ముఖంబున ♦ నమలవాక్య
ములను సైరింపఁ జాలక ♦ మొనసి వృత్త
నయనుఁడై మాల్యవంతు వి ♦ నయయుతుఁ గని. ౨ 1316
క. పరపక్ష మాశ్రయించియొ, పరుషంబుగఁ దదనుకూల ♦ భంగిగ హితమ
ట్లరయక యహితము పల్కితి, చొరదయ్యది శ్రోత్రములను ♦ శుభగతిమీఱన్.
క. మనుజుఁడు గావున జాతిం, గనినన్ దుర్బలుఁడు మఱియు ♦ గతబలుఁ డొకఁడై
వనచరుల నాశ్రయించిన, మనుజేశునిరాము మది స ♦ మర్థుఁ డటంచున్. 3
క. తలఁచెదవే; తండ్రియె యా, యలసుని వెడలంగఁ గొట్ట ♦ నడవులనుండున్
బలములు రాజ్యములే వి, మ్ముల నాతని శ్రేష్ఠుఁ డనఁగఁ ♦ బోలునె చెపుమా.
ఉ. [2]కారణ మేమొ యీతలఁవు ♦ గల్గఁగ నే నన రాక్షసేంద్రుఁడన్
భూరిభయంకరుండ సుర ♦ పుంగవసంతతి కప్రమేయగం

---

1 కరాళో వికటో ముండః పరుషః కృష్ణపింగళః-అనిమా. ప్రగతాంగుండు=వికలాంగుఁ
డని యర్థము. 2 హీనం మాం మన్యసే కేన హ్యహీనం సర్వవిక్రమైః-అనిమా.

భీరపగాత్రముం గాఁ గద ♦ వీరుని నీనుహీనుఁగాఁగ నే
కారణ మెంచి చెప్పితివో ♦ గాని యెఱుంగను దానిహేతువుల్. ౬ 1320

సీ. తన్వంశజాతులలోనఁ ♦ గలఁడె వీరుం డొక్కఁడున్నాఁడె యను ద్వేష ♦ మూని యొక్క
పనులయుం దలఁపను ♦ పక్షపాతముననో, శత్రువు లట్టి ప్రో ♦ త్సాహపఱుప
దానికిఁ జిక్కితో ♦ తగని రీతిని బరుషోక్తులాడితి వని ♦ యొక్క శంక
గలుగుచున్నది నాకు ♦ నిలఁ బరప్రోత్సాహమే లేకయుండిన ♦ నిట్లు శాస్త్ర
తత్త్వ మెఱింగి వి ♦ ద్వాంసుఁడు ప్రాజ్ఞుండు నయి తగువాఁ డెవ్వఁ ♦ డైన సాధు

తే. మతిఁ బ్రభావసమన్వితు ♦ మాన్యతముని
బరుషములు పల్కు? నీవన్న ♦ పలుకు సత్య
మే యగుంగాక సరసిజ ♦ హీన లక్ష్మి
వలెఁ జెలంగెడు సీత న ♦ వ్వనమునుండి. ౭ 1321

క. కొనివచ్చి మరల నారా,మునకున్ భయమంది యూరయుఁ ♦ బూనుదునే? చి
క్కనివస్తువు లభియించినఁ, గొనక యొసంగుదురె మరలఁ ♦ గుమతులెయైనన్.

చ. వనచరకోటిసంవృతుని ♦ వానరనాయక లక్ష్మణాన్వితున్
గసఁగల వింక లంకఁ గొనఁ ♦ గాఁ జనుదెంచినవాని రామునిన్
దనుజవరేణ్య! మన్నిహతుఁ ♦ దద్దయుఁ బ్రీతిని గొన్నినాళ్లలో
నని మొన నెవ్వనిం దొరసి ♦ యాత్రిదశావళి గూడ నిల్వదో?. ౯ 1323

తే. అట్టిశూరుఁడు ద్వంద్వయు ♦ ద్ధాభిరతుఁడు
రావణుఁడు రామభూపతి ♦ రణమునందు
నేల భయమందు?; నని యంత ♦ హితపరుఁ గని
యేల పరుషములాడితి ♦ నిట్టు లనుచు. ౧౦ 1324

*క. అనుతాపంబున మఱియి,ట్లనియెన్ శ్రీరాఘవుఁడు భ ♦ యంబును బొందం
గను జేసిన రెండుగఁ దుని,మిన నే నెవ్వరికి లొంగి ♦ మెలఁగఁ దలఁపఁ జూ.

క. వినుమిద్ది నాస్వభావం,బునఁ బుట్టినదోష మిద్ది ♦ పో విడువంజా
లనియది దురతిక్రమ మని, యనఘా! తెలియంగవలయు ♦ నాత్మ దృఢముగన్.

చ. వననిధిసేతుబంధన మ ♦ వార్యపరాక్రమ మొప్ప రాముఁడే
యొనరిచినాఁడటంచు భయ ♦ మొప్పెఁ గదా! మదినీకు నల్పమీ
వననిధి దీనిఁ గట్టుటయుఁ ♦ బౌరుషచిహ్నము గాద దెట్టులో
యొనరిచె దీన భీతిఁ గను ♦ టొప్పదు సుంతయు నిశ్చయంబుగన్. ౧౨ 1327

చ. వనచరసేనతోడ రఘు ♦ వర్యుఁడు సంద్రముదాఁటి వచ్చి వ
చ్చినయటు ప్రాణయుక్తుఁడయి ♦ చేరునె స్వస్థల మింక మీఁద సం
చును శపథంబు చేసితను ♦ సూనృతవాక్య మిదౌను రాముఁ డే
పున జనువాఁడె యుంచుఁ బలు ♦ పోకలఁ బల్కెడు గర్వితాత్మునిన్. ౧౩ 1328

* ద్విధా భజ్యేయ మప్యేవం న నమేయంతు కస్యచిత్ - అనియూ.

[1]క. దనుజేంద్రుని గుపితునిగా, మనమునఁ దగ నెఱిఁగి సనదు ♦ మంచినుడులు వే
చనియెను నిష్ఫలములుగా, నని లజ్జను బొంది యేమి ♦ యునఁ దోఁపమిచేఁ.
తే. మాల్యవంతుఁడు సంశయ♦మానసమున
నుండి జయ మబ్బునంచు య♦థోచితముగ
నాశిషము లిడి సెలవంది ♦ యాత్మవసతి
కరిగె; రావణుఁ డంత జ♦యంబుఁ గోరి. ౧౫ 1880
క. తనమంత్రులతోఁ గృత్యం,బును జక్కఁదలంచి చేయఁ ♦ బూనినపని గా
దనుజు లిటు చేయనోఁ గద, యని నిశ్చయ మొప్పఁ జేసి ♦ యప్పురమునకుఁ.
క. అనుపమమగు సంరక్షణ,మును జేసి యతండు ద్వార♦మునఁ దూర్పునఁ జ
క్కనిరీతి నాప్రహస్తుని, గనుచుండఁగ నాజ్ఞ చేసెఁ ♦ గమనేర్పుమిఁ. ౧౬
సీ. దక్షిణంబున నున్న♦ద్వారంబునఁ మహావిక్రమాఖ్యులుగాఁగ ♦ వెలయుచున్న
యమ్మహోదరుని మ♦హాపార్శ్వునిం గావ నాజ్ఞ చేసెను పశ్చి♦మాశఁ గల్గు
ద్వారంబునం గావఁ ♦ దనయుని నింద్రజిత్తును రాక్షసౌఘయు♦క్తుని ఘనబలు
నామహామాయుని ♦ నంతట నియమించెఁ; నుత్తరద్వారమం ♦ దుత్తమబలు
తే. లైన శుకసారణులఁ గావ ♦ నాజ్ఞ సేసి
తాను నట నుండ నెంచి యా♦తఁ డపు మంత్రి
గణమునకుఁ జెల్పె మఱియు న♦గరమునందు
[2]మధ్యమస్థానమును గావ ♦ మహితబలుని. ౧౮ 1883
క. నిరుపమమగు పౌరుషమునఁ, బరఁగు విరూపాక్షు దనుజ♦బలయుక్తుని నా
కరణి నియమించెఁ గావఁగ;, నరసి నిశాచరవరేణ్యుఁ ♦ డంతఁ బురి కేగెఁ.
[3]క. ఈవిధమున రక్షణమును, గావించి తనుం గృతార్థుఁ♦గాఁ దలపోసెఁ
దావిరి మృత్యుప్రేరితుఁడై వాఁ డంతటను బురిని ♦ సనువగురీతిఁ. ౨౧ 1885
తే. కావ నియమించి మంత్రులఁ ♦ గాంచి పోవ
నాజ్ఞ చేయంగ వారు జ♦యాశిషముల
నలరఁ జేయుచు గృహముల ♦ కరుగ నతఁడు
సిరులఁ బెంపొందు సౌధంబుఁ ♦ జేరె నెలమి. ౨౨ 1886

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౩౭ - వ సర్గము.

రాముఁడు వానరసేనావక్షణమును గావించుట.

క. మనుజేంద్రులు రాఘవులట, వనచరనాయకుఁడు మఱియు ♦ వాయుతనయుఁ డౌ
హనుమయు భల్లూకేంద్రుం, డనుపముఁడగు జాంబవంతుఁ ♦ డంగదశరభుల్.

---

1 క్రీడితో మాల్యవాన్ వాక్యమ్-అనియూ. 2 మధ్యమే స్థాపయే ద్గుల్మే-అనియూ. 3 కృత కృత్య మి వాత్మానం మన్యతే కాలచోదితః-అనియూ.

చ. ఘనమతి యావిభీషణుఁ; డ♦ఖండబలుండు సుషేణుఁ డల్లె యా
తనిపరివారముల్, మఱియు ♦ దారుణవిక్రముఁడైన మైందుఁ డ
ట్లనుపములౌ గజద్వివిదు ♦ లాకుముదుండు, గవాక్షుఁ డానలుం
డనితరసాధ్యశక్తియుతుఁ ♦ డౌ పనసుండును దక్కువానరుల్. ౨౹ 1338

చ. అరిపరిపాలితంబయిన ♦ యాపృథివీస్థలిఁ జేరి యందఱుం
వరుసగఁ గూడి లంక యిదె ♦ వాయుజుఁ డప్పుడు చెప్పినట్టి దీ
కరణిని గాన నయ్యొడిని ♦ గహ్వర,నిర్ఝర,పన్నగాళికిం
దరమె జయింప దీనిఁ గనఁ ♦ దద్దయు భీతియె గల్గఁ జేసెడుం. ౪ 1339

తే. మఱియు గంధర్వనాయకుల్ ♦ నెఱి జయింపఁ
గల్గఁ జాలరు రాక్షస♦కాంతుఁ డెపుడు
పురమునం దిందు ననముఁడై ♦ పొలిచియుండుఁ
గాన మనకింక జయసిద్ధి ♦ గల్గునట్లు. ౪౹ 1340

క. చక్కఁగ నాలోచింపుం, డిక్కడ గుమిఁగూడి యున్న ♦ యెల్లరు నని వా
క్కొక్కట నాడుకొనన్ విని, యక్కజముగ నవ్విభీష♦ణాఖ్యుం డంతన్. ౫౹

[1]ఉ. వారలఁ గాంచి స్పష్టముగ ♦ భావము వారికిఁ దోఁచునట్లుగాఁ
జారుతరంబుగాఁ దనరి ♦ సంస్కృతభాషను గ్రామ్యభాషయే
చేరని సత్పదంబులను ♦ జెల్వమరన్ వచియించె నిట్లు; లో
సారమనీషులార! వినఁ ♦ జాలుదురే మదుదీరితం బిఁకన్. ౬ 1342

క. అనలుఁడు, శరభుఁడు, సంపా,తినామకుఁడు, ప్రఘసుఁడన క్షి♦తిం బేర్వాసిం
గను నామంత్రులు నల్వురు, చని లంకకు వచ్చినారు ♦ సరగున మరలన్. ౭

క. పతగాకృతులం దాల్చి య,హితసైన్యముఁ జొచ్చి నగర♦మేలాగు సుర
క్షితమగునో దానికి నా, దితిజులు చేసిన మహావి♦ధివ్రజ మెల్లన్. ౮ 1344

[2]చ. కనుఁగొని వచ్చినారు నృప♦కాంత! దురాత్ముఁడు రావణుండు ప
త్తనమును గావఁజేసిన వి♦ధానము లన్నియుఁ దెల్పినారు మీ

---

1 వాక్య మగ్రామ్యపదవ త్స్పష్టలార్థం విభీషణః - అనిమూ. అగ్రామ్యపదవత్ సంస్కృతపదవత్ సర్వేషాం స్ఫుటప్రతిపత్తయే స్వదేశభాషాపదరహిత ముక్త్వా నిత్యర్థః - అనివ్యాఖ్య. దీనిచే సంస్కృతభాష దేశభాషగనుండి ఆయాదేశములలోఁ బ్రాకృతాదిగ్రామ్యపదములు కలిసియుండెనని స్పష్టమగుచున్నది. గ్రామ్యభాష నుపయోగించినచో వానరులునుం దెలియకపోవచ్చునేమో యని విభీషణుఁడు కేవలసంస్కృతభాషనే యుపయోగించె ననుట నిర్వివాదాంశము. సంస్కృత మేకాలమునను దేశభాషగాదను దుర్వాదము దీనఁ దొలఁగవచ్చును. సంస్కృతము దేశభాషగా నుండఁబట్టియే మనవారు సకలదేశములయందుండు వారలకు స్పష్టముగాఁ దెలియుటకై సంస్కృతభాషనే గ్రంథములవ్రాసి రనికూడఁ దేలక మానదని గ్రహింపవలయు. 2 లోఁగా వానరులందఱంగాంచి విభీషణుఁడు చెప్పినట్లు చెప్పఁబడినది. ఇందు నృపకాంత-అనిరామునిసంబోధించి చెప్పఁబడినట్లు

యనుమతియైనఁ దద్విధుల ♦ నన్నిటి నున్నటు లేను జెప్పెదన్
వినఁదగు; నాప్రహస్తుఁ డతి♦వి స్తృతసైన్యముతోడఁ బ్రాంగుచున్. ౯॥ 1845

సీ. ప్రాగ్ద్వారమున; వీర్య♦బలముల ననము లై తనరారు నమ్మహో♦దరుఁడు మఱియు
నమ్మహాపార్శ్వుండు ♦ యామ్యదిగ్ద్వారంబునందును, రావణు ♦ నాత్మజుఁడగు
నింద్రజిత్తును దైత్యుఁ ♦ డేవునఁ బట్టసఖడ్గముద్గరశూల♦కార్ముకాంచి
తకరులు శూరులౌ ♦ దైత్యప్రధానులు పెక్కండ్రు తనుఁగొల్వ ♦ నుక్కు మిగిలి

తే. పశ్చిమద్వారమందును ♦ బరమనియత
బుద్ధియై యాయుధంబులఁ ♦ బూని దనుజ
సద్భటవ్రజములు తన్ను ♦ నరగఁ గొలువ
రావణుఁడు తానె లంకాపు♦రమునఁ జెలఁగి. ౧౦॥ 1846

తే. ఉత్తరద్వారమందును ♦ నున్నవారు
పరులబాధలు పురికి నె♦క్కరణి నైనఁ
గలుగకుండఁగఁ జేయంగఁ ♦ గర్బురగణ
తల్లజుండు విరూపాక్షుఁ ♦ డుల్ల మలర. ౧౧॥ 1847

చ. ధనువులు శూలఖడ్గములు ♦ దాల్చిన రాక్షససేనతోడ, నిం
కను బలశాలురౌ దనుజ♦కాంతులతోడను, గుల్మమందుఁ గా
వను నిలుచున్నవాఁడు; పుర♦వర్యమునం దిటు సంవిధాన మొం
దినసురవైరిసేనలను ♦ దెల్లముగాఁ గని మంత్రు లిప్పుడే. ౧౨॥ 1848

క. చనుదెంచినార లిచ్చటి, కనఘాత్మా! రామచంద్ర! ♦ హస్తిసహస్ర మొ
య్యన నెక్కి వేయిమందియు, ఘనరథికులు నయుతసంఖ్య♦గాఁ దగువారల్.

క. ఇరువదిసహస్రములుగాఁ, బరఁగెడు నాశ్వికులు మఱియు ♦ భటముఖ్యులు భీ
కరమూర్తు లొక్కకోటియు,నిరతము రావణునిఁగొల్వ ♦ నేర్పులుగుచున్. ౧౪

క. బలమునఁ బరాక్రమంబున, నిలఁ జేరుం గాంచి క్రూరు♦లై యయి యుద్ధం
బుల నేర్పుగలుగు రాక్షసు, లలరుచు రావణుని గొల్తు ♦ రనుచరు లగుచున్.

క. అనిసేయఁగఁ బదిలక్షలు, దనుజులు పూర్వోక్తవీర♦తతులం దొక్కొ
క్కనికిన్, సాయమ్ముగ వే, చనుదెంతురు మనములందు ♦ సమ్మద మలరన్. ౧౭

క. అనుచు మహాబాహుండగు, ఘనబుద్ధి విభీషణుండు ♦ గాదిలిమంత్రుల్
వ్రక్కుం జెప్పినవార్తల, వినిపించుచు మంత్రుల ♦ విభునకుఁ జూపెన్. ౧౮

క. వారును బురివార్తల నా, శ్రీరాముని కెల్లఁ దెలియఁ ♦ జేసిరి, పిదపన్

న్నది. విరుద్ధముకాదా యని ప్రశ్నింపరాదు. తథా తేషు ప్రాణేషు ... ప్రకీర్త-
అనియు లంకాయాం సచివై స్సర్వాం రామాయ ప్రత్యవేదయత్-అనియుఁ జెప్పఁబడినది. కాఁ
బట్టి శ్రీరామమూర్తి వినుచుండ వారలంగూర్చి కొంతచెప్పి రామునిం గూర్చియుం బల్కెనని యర్థ
ము చేసికొనవలయును.

సారసపత్రాక్షుండగు, భూరమణునకుఁ హితంబు ♦ బుద్ధిఁ దలఁచుచుఁ. ౨౦
క. సిరివెలయు రావణానుజుఁ, డురుముదమున రాముఁ గాంచి ♦ యోరఘురామా!
సురవైరి రావణుఁడు సం,గరమున యత్నేశు నొంపఁ ♦ గాఁ దగుకోర్కిఁ.
క. మును వెడలిన సమయంబున, ననుపమవీర్యమున శక్తి ♦ ననిఁ గుందక యొ
ప్పిన విక్రమమున ధైర్యం, బున బలమున నాదుజ్యేష్ఠుఁ ♦ బోలిన సుభటుల్.
క. [1]చని రణువది లక్షలమం,ది నియతి యొప్పారుచుండ ♦ దితిజేంద్రుని వెం
టను; నిట్లు వైరిబలములఁ, గొనియాడితి నంచు మీరు ♦ క్రుధనొందకుఁడీ!.
క. పరులను నిరసించుటకై, యురురోషముఁ బుట్టఁజేయు ♦ చున్నాఁడను గా
ని రిపుల వర్ణించుచు మీ, కురుభయమును గల్గఁ జేయ ♦ నోరఘురామా!.
క. ఫల మేమి రోషమును నిమ్ములఁ బుట్టింపంగ ననెదొ ♦ మునుకొని యాది
త్యుల నీవు నిగ్రహింపం, గలవాఁడవు వీర్యమున ని ♦ కామము రామా!.
క. చతురంగబలంబులతో, వృతుఁడవు రావణునియట్లు ♦ వీరులుగా ను
న్నతబలములఁ దగు కపులను, జతురంగములుగ విభాగ ♦ సరణి మెఱయఁగఁ.
ఆ. [2]ఏర్పఱించి దాన ♦ వేంద్రుని మథియింపు
మనుచు; రావణుని స ♦ హాజుఁడు పలుకఁ
బరులవిక్రమంబు ♦ భంగింప రాఘవుం
డతనితోడ నిట్టు ♦ లనియె నపుడు. ౨౫½ 1361
చ. నిరతిశయప్రతాపుఁడగు ♦ నీలుఁడు వానరపుంగవుండు కీ
శరమణసంవృతుండగుచుఁ ♦ జయ్యనఁ దూరుపుద్వారమందు భీ
కరగతి నిల్చి దైత్యబల ♦ కాంతుఁడుగాఁ దగు నాప్రహస్తుతో
దుర మొనరించు; వాలికి సు ♦ తుండగు నంగదుఁ డాత్మసేనతోఁ. ౨౬½
తే. దక్షిణద్వారమున నిల్చి ♦ దర్ప మలర
నమ్మహాపార్శ్వబలయుతు ♦ నమ్మహోద
రుని రణంబున నోర్చుఁ గా ♦ కనిలతనయుఁ
[3]డప్రమేయబలోన్నతుఁ ♦ డగుటవలన. ౨౭½ 1363
క. దనుజేంద్రు నింద్రజిత్తును, నని నోర్వంగలఁడు గాన ♦ నగచరవరులఁ
గొని పడమటిద్వారంబున, ననిహతపౌరుషముఁ జూప ♦ నరుగఁ వలయుఁ.
చ. దనుజుల దానవాళుల ను ♦ దారమనీషుల బ్రహ్మమానులఁ
గని యపకార మెప్పుడును ♦ గాదనకే యొనరించి దానఁ బ్రీ
తిని గని క్షుద్రబుద్ధియయి ♦ దివ్యవరంబుల బ్రహ్మనుండి కై
కొని పెనుగర్వమూని ప్రజ ♦ కుఁ బెనుతాపముఁ గల్గఁ జేయుచుఁ

---

1 అత్ర మన్యు ర్నక ర్తవ్యో రోషయే త్వాం నభీషయే-అనియూ. 2 నిర్మథిష్యసి రావణమ్-అనియూ. 3 ప్రవిశ త్వప్రమేయాత్మా-అనియూ.

దనమది దోఁచినట్లు సతతంబు జగంబుల నంచరించు నా
దనుజవరేణ్యు రావణుని దర్పము పొంగ వధింప నెంచితిన్
గనుక ససైన్యుఁడై దనుజకాంతుఁడు కావలిఁగాంచ ను త్తరం
బునఁ దగు ద్వారముస్ జొరఁగఁ బూనెద లక్ష్మణుతోడ నేనికన్. 3౧

క. అని చేసెద నాతనితోఁ; వనచరనాయకుఁడు జాంబవంతుఁడు దనుజే
శునితమ్ముఁ డావిభీషణుఁ, డను మువ్వురు నీవు శౌర్య నుఱుచు నుండన్.

తే. *పశ్చిమో త్తరమధ్యమభాగమందు
నిలిచియుండుదు గాక; కోఁతు లివు డుండు
నట్లు మానుషరూపంబు నాశ్రయించి
యుండరా దిఁక మీఁదట యుద్ధమందు. 33 1367

క. మనవానరసేనల నిం, కను నాచేసెడు సుచిహ్నకంబులు గ్రహియిం
పనుదగునే వవి యునఁగా, వనచరు లివ్వార లనుచు బవరములందున్. 33౪

క. మనకుం దెలియుటకై వా, రనయము వానరులుగానె యుల రారుట యే
ఘనచిహ్నము; లిదిగో వినుఁ, డనూనతేజుండు నాసహాజుఁడును నేనున్.

ఆ. ఈవిభీషణుండు నీతనిమంత్రులు, నలువు రిట్లు దురమునం దలంచ
న త్తసంఖ్య నలరు జనులము మేము న,రాకృతులను బరుల నని వధింప.

క. తలఁపఁడు వారము సుఁడి యని, పలికెన్; మతిమంతుఁడైన భాస్కరకులుఁ డి
మ్ములఁ గార్యసిద్ధికై యిటు, పలికె విభీషణునితోడ బరవస మలరన్. 3౭

ఆ. ఇట్లు పలికి రాముఁ డెంతయు నింపుగాఁ, దగు సువేలధరణిధరతటంబుఁ
గాంచి దాని నెక్కఁగాఁ దలపోసె న, మ్మదిని పేలుతలఁపు మానియుండె.

చ. ఘనమతియుం బరాక్రమము గల్గినవారలలోనఁ బెద్దయై
తనరు రఘూ త్తముండు ప్రమదంబునఁ బెద్దదిగాఁ జెలంగు నా
వనచరసేన యాత్మతిని బన్వుచు వెంబడిరాఁగ నైరులన్
దునుము తలంపునన్ జనియెఁ దోడన లంకఁకుఁ జెంతనున్నయా
ఘనగిరిపైకిఁ బ త్తనముఁ గాంచెదువేడుక తత్తతింపఁగన్. 3౮ 1373

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

---

3౮ - వ సర్గము.

-:- రాముఁడు లంక దరింప్నుటకై సువేలాద్రి నెక్కుట. -:-

చ. మనమున నాసువేలమహిధ్రంబును గాంచుచు దానినెక్క వే
డ్కను సహాజుండు తోనడువఁ గా ననురక్తుల ధర్మవేత్తలన్

---

* న హ్యైవ మానుషం రూపం కార్యం హరిభి రాహవే-అనియా అనఁగా వింతవరకుండు వాన రులు మనుష్యరూపములఁ దాల్చియుండిరనియు నిఁక మీఁదట నిట్లుండరాదని శ్రీరాముఁ డాజ్ఞ వేయ యథారూపముగ నుండిరనియుఁ దేటపడును.

వనచరరాక్షసాధిపుల ♦ భాస్కరసూను విభీషణాఖ్యులన్
ఘనతరమంత్రవేత్తలను ♦ గార్యగతిజ్ఞులఁ గాంచి ప్రీతితోన్. ౧౫ 1374

తే. మధురములు నుత్తమములునౌ ♦ మాట లొప్పఁ
బల్కె నిట్లని; మనమెల్లఁ ♦ బలువిధంబు
లైన ధాతుగణంబుల ♦ నలరు నీమ
హీధ్రవర్యముపై నెక్కి ♦ యీనిశ నొగి. ౨౫ 1375

క. ఘన మెఱుఁగఁడవుదము; దుర్మనమునఁ దనచావుకొఱకు ♦ మామకసాధ్విన్
జనకజ హరించి ధర్మంబును దెలియక స్వకులవృత్త♦ముల నెంచకయే ౩౫

క. కులగౌరవంబు సుంతయుఁ, దెలియకయుండెడు మదాంధ♦దితిజేంద్రపురిం
గలయం జూతము; రావణుఁ, డల రాక్షసనీచబుద్ధి ♦ నవలంబించెన్. ౪ 1377

చ. కనుకని గర్హితంబయిన ♦ కార్యమొనర్చెను; రాక్షసాధమున్
వినుతి యొనర్చినన్ మదిని ♦ వేగను రోషము ప్రజ్వరిల్లెడున్
దనుజుని జంపఁ బూనుకొనఁ ♦ *దత్కృతమంతువుచేత నెల్లరన్
దనుజులఁ జంపఁగానయుఁ ♦ దప్పదు నీచుని నేమనందగున్. ౫ 1378

తే. ఒక్కఁ డపరాధ మొనరింప ♦ నొరునిజంప
నేలయన్నను వినుఁ డింక ♦ మృత్యుపాశ
వశగతుండయి యొక్కఁడు ♦ బహుళపాప
కార్యములఁ జేయు నానీచ ♦ కారణమున. ౬౫ 1379

క. కుల మెల్లను నశియింపం, గలదని; రావణునిపైని ♦ గల కోపమునం
బలుకుచు నీగతిఁ జిత్రంబులఁదగు సానువుల నొప్పు ♦ భూమిధరంబున్. ౭౫

క. ఆరేయిన్ వసియింపం, గా రయమున నెక్కెఁ; దోడఁ ♦ గార్ముకశరముల్
పౌరుషము నెఱపఁ దాలిచి, శ్రీరాముని వెంటఁ జిత్ర♦శిఖరిని వేడ్కన్. ౮౫

తే. లక్ష్మణుండును నియతుఁడై ♦ లలితగతుల
నెక్కె; సుగ్రీవుఁడును మంత్రు ♦ లెల్ల దాఁగ
నతని వెంబడి నెక్కె నా♦యసురవర్యుఁ
డా విభీషణుఁడును నెక్కె ♦ నతనితోడ. ౯౫ 1382

సీ. అనిలతనూభవుం ♦ డంగద, నీల, మైం
ద, ద్వివిదాహ్వయుల్ ♦ తగ గజుఁడును,
గవయు, గవాక్షులు, ♦ గంధమాదనుఁడును,
శరభుండు, పనసుండు, ♦ హార, కుముదులు,
యూథపుండగు రంభుఁ ♦ డురుబలుండగు జాంబ
వంతుండును, సుషేణుఁ, ♦ డెంతో బుద్ధి,

---

* యస్యాపరాధా న్నీచస్య-అనిమా, మంతువు=అపరాధము.

బలమున ననముఁడై ♦ పరఁగెడు ఋషభుండు,
గురుతేజుఁడా దుర్ముఖుండు, మఱియు
తే. శతవలియు, లోనుగాఁ గల్గు♦శౌర్యఘనులు
శీఘ్రగతులగు నిశరులు ♦ శిఖరిగానుు
లైన కోఁతులు శతసంఖ్య ♦ లారసుగరి
యుండు గిరినెక్కి రెంతయు ♦ నుబ్బురూఱ. ౧౩౺ 1883
*చ. వనచరవార మిట్లు రఘు♦వర్యుని వెంటను గొంచు నెక్కి నా
యినగురువంశరత్నము మ♦హీధరశృంగమునందుఁ ... జ
క్కనిసమభూములందుఁ దిరు♦గం దొడఁగెఁ గాది నెక్కి వోఁవ నా
వనచరు లెల్లఁ గొంచపయి ♦ వర్ధిలి యోజనముల్ సుయత్నులై. 1884
క. చెలరేఁగి దక్షిణాశను, గలయం గనుఁగొనుచు నెకుఁచఁగా నాగిరి కోఁ
తులఁ గూడి వేగ రాముం, డిలాధరము నెక్కి యరిగె ♦ నెల్లయుపేఁకఁ దాఁ.
సీ. అంతఁ ద్రికూటాచ♦లాయతశిఖరంబునందు నాకాశంబు♦నందు ప్రేలు
చున్నట్లు గనుపట్టు♦చున్న లంకాపురంబును గాంచి రెల్లరు. ♦ మునుపునుది
యత్యంతరమణీయ ♦ మై మనోజ్ఞద్వారమై మహానాగ్రమై ♦ యనుపవిచి
మై యుండె; నల్లని♦యునుగులు ప్రాకారచయములు యుండుంచి ♦ సాంద్రనా
* తే. మొక్కఁ డభినవముగఁ గట్టి ♦ రోక్కఁ దోఁగ
నగపఙఁగఁ గాంచి రావ్లవ♦గాధిపతులు
మఱియు వానరు లాసుర♦సంపలిఁ గని
యనియొనర్చుతమిఁ రాముఁ ♦ డావ్రఫుఁ గని. ౧౬ 1886
క. పెనునాదంబు లొనర్చిరి;, వనజాప్తుఁడు సాంధ్యరాగ♦భాసుఁడు వగుచున్
జనియె నపరాశ కంతటఁ, గనసయ్యె రాత్రి చంద్ర♦గా లోగి సంచెఁ.
చ. వనచరవాహినీశుఁడగు ♦ భానుకులాధరణంబు దాపసేం
ద్రునినవాజుండు సన్నుతులఁ ♦ దొరపు నేర్చెను బాణరీయుఁగాఁ
దనయనుజన్మునిం గలిసి ♦ తద్దయు వానరయూధనాయకుల్
తనుఁ గొలువంగ నాగిరివ♦తంసముపైని వసించె వోయిగన్. ౧౯౺ 1888

ముప్పదియొనిమిదవ సర్గము సంపూర్ణము

---

* తే త్వదిష్టేగ కాలేన గిరి మారుహ్య సర్వతః. ... యోజనముక్కునని చెప్పఁబడినది మూలమువలేను అని గంతింపఁ బడెను ... సర్గమునఁ బ్రథమశ్లోకమున "తతో రామ స్సువేలాగ్రం యోజనద్వయమండలమ్" అని యున్నదిగాన నాని ... యుండఁ జెప్పఁబడిన దని తెలియఁదగు.

౩౯ - వ సర్గము.

శ్రీరాముఁడు లంకం గాంచుట.

[1]క. హరివీరులు తన్నిశ నా, ధరణీధరమందునుండి ♦ తమిఁ గాంచుచు రా
తిరి పోవ లంకయందలి, పరమవనారామములను ♦ బరికించి రొగిన్. ౧ 1389

తే. సమములై సుందరములు వి♦శాలములును
నాయతంబులు రమ్యంబు ♦ [2]లక్ష్మిసుంద
రములునై యొప్పుచున్న యా♦రామములను
గాంచి యానంద మొంది ర♦క్కపులు మిగుల. ౨ 1390

సీ. చంపకాశోకముల్ ♦ సాలతాలంబులు పున్నాగములు చాలఁ ♦ బొలిచియుండఁ
గాఁ దమాలవనముల్ ♦ కడు నిండియుండంగ నాగకేసరపంక్తి ♦ బాగుమీఱ
నొప్ప హింతాలార్జు♦నోర్వీరుహంబులు నీపముల్ సుమభర♦నిబిడసప్త
పర్ణద్రుమంబులు ♦ కర్ణికారంబులు తిలకముల్ రమ్యపా♦టలము లోలయఁ
బుష్పితాగ్రంబులై ♦ పొలుచుఁదీఁగలుతమ్ముఁ గౌఁగిలింపఁగఁ జిత్ర♦కమ్రపుష్ప
తే. యుతములై రక్తపల్లవ♦యుక్తములయి
తనరు మందారముఖదివ్య♦తరుయుతమయి
యలరు నమరావతిం బోలి ♦ యాపురంబు
వెలయుచుండెను వర్ణ్యమై ♦ విపులరీతి. ౩-౪ 1391

చ. పురమది నీలశాద్వలవి♦భూతి నెసంగుచుఁ జిత్రరీతిగాఁ
బరఁగు వనంబులన్ వెలసి ♦ వర్ణనయోగ్యమునై చెలంగె; న
త్తరువులు భూషణాదుల ని♦తాంతము మానవులొప్పునట్లుగా
సురుచిరగంధముల్ వెలయ ♦ సుందరపుష్పఫలంబులన్ మనో
హరముగఁ దాల్చి చూచుటకు ♦ నందముగాఁ దగియుండె నెల్లెడన్. ౫ 1392

తే ఎల్ల ఋతుధర్మములతోడ ♦ నెంతొ రమ్య
మగుచుఁ దుమ్మెద లింపుగా ♦ నార్వ నచటి
వనము చైత్రరథంబు నం♦దనము నాఁగ
నలరెఁ గన్నులకింపుగాఁ ♦ జెలఁగి మిగుల. ౬ 1393

క. వనములఁ దగు నిర్ఝరములఁ, గనుపట్టెడు నీరుకోళ్ల♦గములును గోయ
ష్టినికరములును న,ర్తన,మును సల్పుమయూరములును♦మోదము నొసఁగన్.

క. ధ్వనిచేయుపరభృతంబుల, నినాదముల వినిరి కీశ♦నివహాధ్యక్షుల్;
వనముల నుపవనముల యం, దనిశము పతగములు క్రొవ్వి ♦ యార్చుచునుండున్.

క. నిరతము షట్పదపంక్తులు, తిరుగుచునుండును, బికాళి ♦ దివ్యతరువరో
త్కరములను నిండియుండును, నిరంతరము పతగవిభుల♦నినదమ్ము లొగిన్. ౧౦

---

1 వనా న్యుపవనానిచ-అనిమూ. 2 దృష్టిరమ్యాణి తే దృష్ట్వా-అనిమూ.

తే.షట్పదంబులఝుంకృతి ♦ సముదయములు
వినఁబడుచునుండు నల్గడ♦లను; మనోజ్ఞ
షట్పదంబులు సేవింపఁ ♦ జాలియుండు
బెగ్గురులు మందపిచ్ఛికల్ ♦ బిగ్గ నార్వ. ౧౦౪ 1397

క. వనములు తనరారంగా, వనచరు లారామణీయ♦నై భవములకున్
దనువు లొగిఁ బులకరింపం, గనుఁగొలి హృష్టులగుచుఁ♦గనుఁగొనుచున్.

తే. వీరలును గామరూపులై ♦ వెలయుచుంటఁ
దగినరూపంబులం గొని ♦ తద్వనములఁ
జొచ్చి రిట్లుగ వనము తే♦జులగు వార
లందుఁ జొరఁబడుచుండు న♦య్యదనునందు. ౧౦౬ 1399

క. అనిలుఁడు సుమనఃపరిమళ,మున మున్గుచు ఘ్రాణరంధ్ర♦ములకు సుఖంబుం
గనఁ జేయుచు వీచెను; నొ,య్యనఁ గొండలు ఘోరధ్వానా♦లగుచాఱివిన్మల్.

చ. వనచరనాథునాజ్ఞఁ గొని ♦ వైరిపు భీకరనాదముప్పఁగా
వనగతపక్షివారముల ♦ వారక భీతిలఁ జేయుచున్ వనం
బునఁ దగునేన్గులన్ మృగస♦మూహము భీతిలి పాఱఁ జేయుచున్
దనుజపురంబు కంపము ని♦తాంతము నొందఁగఁ జేయుచున్ జవం
బునఁ జనునప్డు పాదముల ♦ భూమిని వ్రక్కలింపఁగఁ జేయుచున్
జని తల లంకకున్ గడుధ్వ♦జంబులఁ జెన్నగుచోటికిన్ సమిన్
వనచరపాదసంహతులఁ ♦ బర్విసధూళి జనంబునన్ దినం
బును గడు నావరించె, బహు♦భూతిభయంకరరీతి యొప్పఁగన్. ౧౦౮ 1401

చ. వనములయందునున్న ఘన♦భల్లమృగేంద్రవరాహముల్ వనం
బునఁదగు నేనుఁగుల్ మహిష♦ముల్ మృగముల్ కపికుల ప్లవంగములు
సిన భయదారవంబులకుఁ ♦ జెచ్చెఱ భీతిలి పాఱి నార్తిమూ
నినదముచేత దిక్కులను ♦ నిండఁగఁ జేయుచు నొక్కపెట్టునన్. ౧౦౯ 1402

సీ. ఆత్రికూటాద్రిమ♦ధ్యమశృంగ మత్యున్నతంబయి సుప్రసి♦ద్ధంబు నగుచు
నంబరంబును దాఁకు♦నట్లు గానంబడి యద్వితీయంబయి ♦ యఖిలభాగ
ములఁ బుష్పనికురుంబ♦ముల సమాచ్ఛాదితంబయి సువర్ణసన్నిభ♦మై శరీరమూడు
యోజనంబుల పొడ♦వొప్పఁగా విమలమై చాలజగ్గనమయి ♦ శోభనుగుచు

తే. సిరులఁ దనరుచుఁ బెద్దదై ♦ పరఁగి *పతగ
ములకునుం జేరరానిదై ♦ చెలఁగి మనసు
చేతనైన నెక్కఁగరాక ♦ చిత్రరీతి
నుండ నన మర్త్య లెక్కంగ ♦ నోపువారె ౧౧౦ 1403

క. ఆపర్వతశిఖరంబునఁ, జూపట్టును లంక దనుజ♦శూరాగ్రణియుం

* దుష్ప్రాపం శకునై రపి-అనియూ.

దేవారి పాలకుఁడుగా, శ్రీపాలితుఁ డగుచుఁ జాలఁ ♦ జెలఁగుచు నుండున్. ౨౦

క. పుర మయ్యది శతయోజన,పరిమితమగు పొడవుగల్గి ♦ భాసిలి మిగులన్
సిరులన్ ద్రింశద్యోజన,పరిమితమగు వెడలుపు దగఁ ♦ బరినుత మగుచున్. ౨౧

క. తెల్లని మేఘంబులవలె, నుల్లసిల్లెడు గోపురములు ♦ నొప్పుచుఁ గడు భా
సిల్లెడు సువర్ణప్రగణము, లెల్లెడలన్ రాజతంబు ♦ లెసఁగం బరఁగున్. ౨౨

తే. వానకాలంబు రాఁగ నా ♦ వానను ఘన
మధ్యమపథంబునాఁ దగు ♦ మహితపుష్క
రంబు మేఘగణంబుల ♦ రాజిలునటు
లదియుఁ బ్రాసాదతతివిమా ♦ నాళి వెలయు. ౨౩ 1407

సీ. అందు మధ్యమభాగ ♦ మందుఁ బ్రాసాద మొక్కండు కాంతులమీఱి ♦ క్రాలుచుండు
వేయి స్తంభంబులు ♦ వెలయును దానికి కైలాసశిఖరంబు ♦ కరణి నాక
సంబున వ్యాపించి ♦ చైత్యంబునకు నది భూషణప్రాయమై ♦ పొల్పుచుండు
దానవసంఘములు ♦ దానిఁ గాచుచునుండు ననిశము, రమ్యమై ♦ యమలకాన

తే. నములచే భూధ్రములచేత ♦ ననులవివిధ
ధాతువులచేత నతివిచి♦త్రంబు నగుచు
నుపవనంబులు వెలయుంగ ♦ నురుపతత్రి
గణము కలనాదములు చేయుఁ♦గాఁ బరఁగుచు. ౨౪ 1408

క. పలువిధములైన మృగగణ,ములు తిరుగుచు నుండఁగ వన♦ములు పెక్కులు భా
సిలు రాక్షసగణములు ను,ద్యద్భూషణయుక్తిఁ గావ ♦ భాసిలుచుండున్. ౨౫

చ అనిశము సంపదల్ పొదల ♦ సమృద్ధికోన్నతి నొప్పియుండు ప
ట్టనమును దాని రావణుని ♦ ధామముగాఁ దగు దాని లక్ష్మణుం
డనుజుఁడుఁ గాఁ జెలంగు మహి♦మాఢ్యుఁడు రాముఁడు వేడ్కఁ గాంచె నా
వనచరయుక్తుఁడై మదిని ♦ వర్ణనముల్ దమి సేయుచున్ గడున్. ౨౬ 1410

క. సురనిభుఁడు వీర్యవంతుఁడు, ధరణీపతిచంద్రుఁ డగుచుఁ ♦ దగు రాముఁడు సుం
దరసౌధనిబిడమా పుర,వరమును గని యద్భుతార్ణ♦వంబున మునిఁగెన్. ౨౭

చ. సురుచిరవస్తుసంతతులు ♦ శోభిలి రత్నకయత్నపూర్ణమై
నిరుపమసౌధవారముల ♦ నిండి కవాటవరంబులున్ మహా
స్త్రవరయంత్రముల్ వెలయఁ ♦ దద్దయుఁ బొల్చెడు నట్టి లంక నా
హరిగణయుక్తుఁడై కనియె ♦ నా రఘురాముఁడు వేడ్క మీఱఁగన్. 1412

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

४౦ - వ సర్గము.

-॥- రావణ సుగ్రీవుల ద్వంద్వయుద్ధము. -॥-

క. జనకసుతాపతి యంతట, వనచరయూథపులు తన్నుఁ ♦ బరివేష్టింపం
గను సుగ్రీవునితోఁ గూడ, జనయుగ్మవిశాలమైన ♦ స్థలము న్గాంచె. ౧ 1413

క. తనరారు శైలశిఖరం,బును నెక్కెను; రాముఁ డద్రి ♦ ముఖ్యశిఖరమం
దున నొక్కముహూర్తము ని,ల్చి నిఖిలదిక్కులను గాంచి ♦ చేసెడ నొకచోఁ.

ఆ. అతివిచిత్రమగుచు ♦ నా త్రికూటాద్రిశృం
గమునయందు విశ్వ ♦ కర్మచేత
నిర్మితమయి మిగుల ♦ నిర్మలమగువన
ములను వెలయు లంకఁ ♦ గలయఁ జూచె. ౨॥ 1415

క. పురగోపురశిఖరంబున, దురాసదుండగుచు నిగుడు ♦ ధూమ్రుండగు క
ర్బురనాథుఁ డుండ శ్రీరఘు,వరుఁ డప్పుడు గాంచెఁ బ్లవగ ♦ నాయకులు గొలువన్. 3

*క. ఇరుభాగంబుల సితచా,మరములు, విజయంబు దెలుపు ♦ నాశతశృంగం
బరలసితమైన ఛత్రము, పరమప్రమదంబు నింప ♦ భాసిలు వానిన్. ३॥ 1417

తే. అరుణచందనలిప్తాంగు ♦ నమలరత్న
భూషణాలంకృతుని హేమ ♦ భూషితాంబ
రుని వినీలాంబుదశ్యామ ♦ తనుని, దేవ
పతిని మార్కొనఁ జాలిన ♦ పౌరుషాఢ్యు. ४॥ 1418

క. మును నైరావత మొక్కట, నసిమొన దంతములఁ బొడువ ♦ నా దెబ్బలచే
తను గల్గినకాయలు వ,క్షమ్మునఁ జూపట్టంగ వెలయు ♦ భాగధేయునిన్. ౫॥

తే. మఱియుఁ గుందేటినెత్తురు ♦ మాడ్కి వెలయు
నుత్తరీయంబు చెలువార ♦ వ్యోమమందు
సాంధ్యరాగంబు వ్యాపించి ♦ జలదరాశి
పగిదిఁ జూపట్టు దానవ ♦ పతిని భయదు. ౬ 1420

చ. వనచరులున్ రఘూత్తముఁడు ♦ వానిని గన్గొనుచుండఁగా నె యా
దనుజవరేణ్యుఁ గాంచి యిటు ♦ ధారణినాథుఁడు రామమూర్తి ని
ల్చినతఱి రాజచిహ్నముల ♦ చే వెలుఁగొందుచు నీచుఁ డీతఁ డుం
డ నగునె యన్నకోపము క ♦ డంగఁగఁ జేయఁగ సూర్యసూనుఁ డా
యఖ్యనఁ దను చిత్తసత్వముల ♦ నగ్గిరిశృంగమునుండి చివ్వునన్. ౭॥ 1121

క. దనుజేంద్రుఁ డున్నగోపుర,మునకున్ వడి నెగసెఁ; జ స్థ ♦ మున నిందుకయ్యు
నను భీతి లేక యాతనిఁ, గనుచున్ సుగ్రీవుఁ డొక్క ♦ డగుచుండి తెగన్. ౮॥

---

* విజయచ్ఛత్రశోభితమ్-అనియూ.

[1]ఉ. దానవనాయకుం గొనక ♦ తద్దయుఁ గ్రూరతరోక్తులన్ గ్రుధం
బూని వచించె; నోరి రఘు♦భూపతి కేను సఖుండ దుర్మతీ!
యానిఖిలప్రపంచవిభు ♦ నంఘ్రిసరోరుహదాసుఁడన్ మహా
మానవనాథుసత్త్వబల♦మంజులశక్తిసహాయసంపదన్
నే నిను వీడఁ జాల నిఁక ♦ నిర్భరపౌరుషమూని తన్నెదన్. ౧౦ 1423

చ. అని వచియించి వేగముగ ♦ నాతనిమీఁదికి దాఁటి చిత్రమా
దనుజవరేణ్యమస్తకని♦తాంతవిభాసురసత్కిరీటపం
క్తిని గడులాగి యుద్ధతిని ♦ క్రిందఁ బడంగను ద్రోసి తాను నో
య్యన ధరవ్రాలె; నిట్లు తన♦యంతికముం గడుఁ జేరు నాకపిన్. ౧౧ 1424

[2]క. కని రావణుండు తా ని, ట్లనియెఁ బరోక్షమునయందు ♦ నైతివి నీవో
వనచరసుగ్రీవుండవు, చనుదెంచితి విపుడు నాదు♦సమ్ముఖమునకున్. ౧౨ 1425

క. కనుకన్ హీనగళుండవు,గను గాఁగల వింకమీఁదఁ; ♦ గడువడి నని యా
దనుజేంద్రుఁ డాడి శీఘ్రం,బునలేచి సరోజమిత్ర♦పుత్రునిఁ బెలుచన్. ౧౩ 1426

క. కరములను బట్టి యప్పుడె, ధరణిం బడఁద్రోసె హరివ♦తంసుఁడు శూరుం
డరుదుగఁ జెందువిధంబున, నురుగతిఁ దాలేచి బాహు♦యుగళిని నతనిన్.

సీ. ధరణిని బడఁద్రోసె; ♦ నిరువురు వారిట్టు:లొకరి నొక్కరు బిగు♦వొప్పఁ గౌఁగి
లించుకొనుటచేత ♦ మించి దేహంబునఁ జెమటలు గాఱ న♦ఖముల జీఱు
కొనుటచే నంగము♦లను రక్తమును గాఱఁ గదలనీయక పట్టు♦వదలకుండఁ
బెనచుకొనుటఁ జేష్ట♦లను మాని పట్టును విడువఁగాఁ బుష్పిత♦విమలకింశు
తే.కాఖ్యభూరుహశాల్మలి♦కావనీజ
ముల విధమ్మున నుండిరి ♦ పెలుచ వారు
కరతలారత్నిముష్టిసం♦ఘాతములను
ఖరనఖరములఁ జీఱుటఁ ♦ గడఁగి చేసి. ౧౪ 1428

క. భరియింపరానివిధమున, నురుబలు లగువారు మిగిలి ♦ యుద్ధంబును జే
సిరి; వారు భీమజవమునఁ, బురగోపురమునకు నడుమఁ ♦ బొంగెడుకాంక్షన్.

తే.మల్లయుద్ధంబు గావించి ♦ యొల్లరుఁ గనఁ
బైకిఁ జిమ్ముచు మరలను ♦ బట్టి లాగు
చును బరస్పరమున్ వంచు♦కొనుచు నడుగు
లిడుచు నడుమకుఁ బోవుచు ♦ దుడుకుమీఱ. ౧౬ 1430

తే.ఒకరిపై నొక్క రుగ్రత ♦ నూని హస్త
ములను వైచి తగం బట్టి ♦ మూర్తుల దృఢ

1 లోకనాథస్య రామస్య సఖాదాసోఽస్మి రాక్షస - అనియు. 2 సుగ్రీవస్త్వం పరోక్షం మే హీనగ్రీవో భవిష్యసి - అనియు. అనఁగా నాకంటఁబడనప్పుడు సుగ్రీవుండవు. (మంచికంఠముగలవాఁడవు) ఇంకఁ గంఠహీనుఁడ వగుదువని భావము.

ముగను గొంగిటఁ జేర్చియు ♦ దిగిరి వారు
పరిఖముల యంతరమునకు ♦ సరిగ నిలకు. ౧౬౪ 1431

చ. సులువుగ లాఘవంబునను ♦ క్షోణిని ముట్టక ప్రాకి దాఁటి యా
యలఘుబలాఢ్యు లొక్కక్షణ ♦ మందు నె నిల్చి పరిక్రమంబునన్
గలిగిన నూన్పులన్ విడిచి ♦ క్రమ్మఱఁ గొంగిటఁ జేర్చుకొంచు ని
మ్ములఁ బయికేగి భూరికర♦ముల్ ఘనపాశములై చెలంగఁగాన్. 1432

క. తనువుల బంధించిరి యుద్ధనిపుణతన్; బట్టుకొను ♦ దారుణవిక్రాం
తిని నభ్యాసబలంబులఁ, బెనుగర్వముచేత విజ్జ♦వీఁగుచు వారల్. ౧౮ 1433

క. పులులవిధంబునఁ గలభం, బులరీతిని నొకరినొకరుఁ ♦ బూనిక బంధం
పలలితగతులొప్పఁగఁ ద్రోవఁ దిరుగుచుఁ బెనఁగి రెండుకొ♦నాంఘ్రులు మీఱన్.

సీ. ఇతరేతరము వార ♦ లేవునఁ గదిసి వక్షంబులు మోఁదుచు ♦ గాఢతరము
గాఁ గొంగిటం జేర్చు ♦ కరణిగా నడుముకొనుచుఁ బాలుసఁ బడి ♦ రచటి నేల
నంతలోపలనె వా ♦ రట్టె లేచి పరస్పరముఁ బట్టి ప్రతిఘటించి ♦ క్షమఁ బడంగఁ
ద్రోయుచు బహువిధరీ♦తులగు సంగరమార్గములఁ బెనంగిరి మోరం♦బులఁ జెలంగు
కరులఁ బోలెడు వీర♦వరులు వారిద్దఱు వ్యాయామనిపుణులు ♦ బలముకలిమి

తే. గల్లువారలు గావునఁ ♦ గట్టుగంబ
ములకు సరియగు తను బాహు♦వుల నడంచు
కొనుచునుండియు సలజడి ♦ గనక యుండి
రాహవంబునఁ బొంగునూ♦హలు చెలంగ. ౨౦౪ 1435

క. ఈరీతి చాలకాలము, వారాహవ మొప్పఁ జేసి ♦ వడి దీఱంగా
బోరన మండలగతులన్, జేరి పరాక్రమము మాపఁ ♦ జెలఁగిరి కినుకన్. ౨౧

[1]క. వారొకరి నొకరు చేరుచు, నేరీతిని నైనఁ జంప ♦ నెంచుచుఁ గడు నా
హారమునకుఁ బొంచిన మార్జాలంబులభంగి నొంచ ♦ సంతసపడుచున్. ౨౨

క. చలియింప కించుకంతయు, నిలుచంబడి మండలాది ♦ నియతపథములన్
గలన మొనరింప సాగిరి, బలశాలురు యుద్ధమార్గ♦పటుతరశక్తుల్. ౨౫ 1436

[2]సీసమాలిక:—

వనచరనాయక ♦ దనుజేంద్రు లొయ్యన సవ్యాపసవ్యాది ♦ సకలమార్గ
ములను, వ్యాఘ్రమృగేంద్ర♦ముఖవరి నిలుచు సంగ్రామశాఖ, సమపాద♦వైష్ణవమ్ము
లాలీఢ మల్లప్ర♦త్యాలీఢమండలము లనఁగఁ దగుస్థాన♦ములను మఱియు
గోమూత్రగతివంటి ♦ కుటిలమార్గంబులు సట్టులె యుపసర్ప♦ణాపసర్ప
ణములఁ, దివ్యగ్గమ♦నముల సవ్యాపసవ్య క్రమంబులఁ; దన్ను ♦ సరి చెలంగి
నొప్పింపఁ బూనఁ దా♦నును దానివ్యర్థంబుగను జేయు పరిమోక్ష♦మును, జెలంగి

1 మార్జారా ఇవ భక్ష్యార్థే-అనిమా. 2 వ్యాఖ్యాతాభిప్రాయ మిందుఁ జేర్పంబడినది.

బదులు నొప్పించుచు ♦ వైరితాడనములఁ బరిహరించెడు నట్టి ♦ వర్జనమును
బగవాఁడు నిలుపంగఁ♦బడ వానిచుట్టునుదగఁ జరించెడు పరి♦ధావనమును
నెదిరించి శత్రువు♦ను దలపడు నభిద్రవణమును, దేహంబు ♦ వంచి యొక్క
యంగంబు నిక్కించి♦యడఁగి మండూకంబుభంగిఁ బైఁబోవు నా♦ప్లావమును, ద
గంగ ధైర్యంబున ♦ గాఢంబుగాఁ దాఁకి కేవలాసనమును ♦ జేవఁగొనుచు
నిర్భయంబుగ నందు ♦ నిల్చియుండుటయనునాస్థానమును, ముఖ ♦ మట్టిత్రిప్పి
వెనఁజను టను పరా♦వృత్తంబు, నిలుచున్నయట్లెవెన్కకుఁ బోవు♦నట్టిదగు న
పావృత్తమును, వైరిఁ♦బట్టుకొనంగోరి తనువెల్ల వంచి యా♦తనిపయికిని
జవము మీఱెడునట్లు♦చనుటనాఁదగు నవద్రుతమును, దనదుశ♦త్రువునుగాలఁ
దన్న నాస్యమువంచి ♦ త్వర నెగురుట యనఁజను నవప్లుతమును ♦ శత్రుబంధ
నార్థమై తనకర ♦ మట్టె చాఁచుటయనునట్టి యుపన్యస్త ♦ మరియుఁ దనను
బట్ట యత్నింపంగఁ ♦ బట్టుతప్పించుకొనఁగఁ గేలు చిమ్ముట♦నంగఁ బరఁగు
నట్టి యపన్యస్త ♦ మాదియాపథముల మెలఁగుచుండిరి; పోరు ♦ సలుపుచుండ
దనుజనాథుఁడు సోలి ♦ వనచరేంద్రునకు మాయాబలంబునఁ దన♦యట్టివారు
ఆ. పెక్కుమంది తోఁచు♦విధమున మాయను, జూప మొదలుపెట్టె ♦ నాపగిదిని
దానెఱింగి జయము ♦ తగఁగాంచుశీలంబు, వెలయు భానుపుత్రుఁ♦డలయకవడి.

క. ఆకస్మికముగ నెగిరెను, నాకాశంబునకు దాన♦వాధీశుఁడు తా
నాకపి మరలన్ వచ్చుని, దే కరణిని ననుచు నచట♦నే నిలుచుండెన్. ౨౭
క. ఈరీతి వంచితుండై, యారావణుఁడుండ వాన♦రాధీశుఁడు తా
నే రావణుతో సంగర, మారీతి నొనర్చె ననెడు ♦ యశముం గనుచున్. ౨౮
చ. దనుజపతిన్ జయించి రణ♦ధర్మము తప్పక వానిఁ గష్టముల్
గన నొనరించి యున్నతము♦గాఁ దగు నభ్రపథంబు జొచ్చి రా
మునిఁ గని యంతఁ బార్శ్వమున ♦ మోదము భక్తియు మీఱుచుండ న
వ్వనచరమధ్యసంస్థుఁడయి ♦ భాసిలుచుండె జయోత్సవంబునన్. ౨౯ 1442
చ. తరణిసుతుండు వీరుఁడయి ♦ తత్కృతి నవ్విధిగా నొనర్చి హ
ర్షరతిని గాంచి యారఘువ♦రప్రియనూత్నికి యుద్ధహర్షమున్
బరఁగ నొనర్చి వానరుల♦వారము తన్నును బూజసేయ నా
హరిగణమందుఁ జొచ్చెను మ♦హాబలవేగము మీఱఁ జక్కఁగన్. ౩౦ 1443

నలువదియవ సర్గము సంపూర్ణము.

---

౪౧ - వ సర్గము.

అంగద రాయబారము.

చ. వనచరనాథునం దవుడు ♦ భాస్కరవంశనుమార్తికంబు చ
క్కనిరణచిహ్నజాలములఁ ♦ గాంచుచుఁ గౌఁగిటఁ జేర్చి ప్రీతిని

ట్లనియెను; నాదుసమ్మతిని ♦ సంపనే ఋగతి సాహసంబుచే
యను జనునే మహీశులిటు ♦ లద్భుతసాహసకృత్యముల్ తమం
తన యొనరింపఁ బూనగు ని♦తాంతము ధైర్యమునాని వేగమీ. ౨ 1444

తే. సాహసప్రియుఁడవు నీవు ♦ శౌర్యఘనుఁడ
వందునని నవ్విభీషణు ♦ నఖిలవనచ
రేంద్రబలమును సంశయ ♦ మిట్టులొంగఁ
జేసి యాగొప్ప తెగువను ♦ జేసితి విటు. ౩ 1445

*క. నీవిట్లు సాహసంబును, జేవం జేయంగఁ బూన ♦ క్షితి మాబోంట్లే
జీవించుట దుర్లభమగు; నోవీరా! యింకనైన ♦ నుద్ధతి మాఱన్. ౩౺ 1446

తే. ముందువెన్కలు తలఁప కీ♦చందమునను
సాహసంపుఁబనుల్ సేయఁ ♦ జనదు సుమ్ము
బాహుబలమున దుర్భర♦వైరిగణము
నడఁచు నీకును నేదైన ♦ హాని గలుగ. ౪ 1447

క. జనకజతో భరతునితోఁ, బినతమ్ములతోడఁ దుఃఖ ♦ విహ్వలంబగు నీ
తనువర్యముతో నాకే,పనియుండును? జెప్పఁ జెప్పుము ♦ భాస్కరతనయా!. ౫

క. సురపతివరుణసమానుఁడ, వురుబాహుబలంబు విట్టు ♦ లుగ్రరణముచే
యురతిని జని రాకుండెదు, తరుణంబున నీదుశౌర్య♦ధర్మ మెఱిఁగియున్. ౬

సీ. ఏదేని నీకప♦కృతియె గల్గునో యని సందియమంది నా♦శపథ మట్లు
లైనఁ దీర్పకయుండ ♦ నౌనె యందున నేనునాత్మజబంధువా♦హనయుతముగ
రావణు ననిఁ జంపి ♦ రాజ్యంబునకు విభీషణుని బట్టముగట్టి ♦ సత్వరముగ
నాయయోధ్యకుఁ బోయి♦యఖిలరాజ్యమ్మును భరతునకొసఁగి స♦ర్వాత్తిఁ జెన్క

తే. దనువు వదలంగ నిశ్చయ♦మును నొనర్చు
కొంటినని పల్క; శ్రీరఘు♦కుంజరుఁ డిటు
పలుక సుగ్రీవుఁ డతనితోఁ ♦ బలికె నిట్లు
రఘుకులాభరణంబ శ్రీ♦రామ నేను. ౮ 1450

క. నీపౌరుషముల నెఱిఁగియు, నీపత్ని హరించినట్టి ♦ నీచదురాత్మున్
బాపిని గని యెటులైతును, భూపవరేణ్య! యటంచుఁ♦బొంగుచుఁ బలుకన్.

క. వీరుండగు సుగ్రీవుని, చారుతరోక్తులను విని యొ♦సంగెడుకాంతి
స్ఫారుని లక్ష్మణుఁగని యా,శ్రీరాముం డిట్లు పలికెఁ ♦ జిత్తములరఁగన్. ౧౦

క. మన మీసేనల శిబిల,వనముల ఫలరాజిఁ గోసిన ♦ వనముఁలకుం గై
కొనిచని యూథపులకు నొ,య్యన వేఱుగఁ బంచియిచ్చి♦యరిభయదముగన్.

* త్వత్సాహసేऽస్మదాదీనాం జీవనం దుర్లభమితి - అనువ్యాఖ్యాభిప్రాయ మిటఁ జెప్పఁ బడినదని తెలియందగు.

క. గరుడాదిరూపములుగాఁ, బరఁగంగాఁ జేసి సిద్ధ♦పడియుందము భీ
కరమై లోకక్షయకర, ముఱుతరమును నా భయంబు ♦ నూహింపంగన్. ౧౨

క. కలుగం గలదని తోఁచెడుఁ, దలఁపఁగ నది భల్లుక,హరి♦దానవవీరా
వళికి వినాశనమును ని,మ్ములఁ దెలిపెడు వీచెఁ బరుష♦ముగఁ బవనుండున్. ౧౩

చ. ధరణి వడంకుచున్నయది ♦ ధాత్రిధరాగ్రము లల్లలాడెడున్
దరువులు భూమిపైఁ బడెడుఁ ♦ దద్దయు భీకరనాద మొప్పఁగాఁ
బరుషతరాకృతుల్ గలిగి ♦ వారిధరంబులు శ్యేనముఖ్యభీ
కరతనువుల్ ధరించుచు జ♦గత్ప్రళయంబును దెల్పఁజాలి నె
త్తురుచినుకుల్ గలట్టి. గురు♦తోయములన్ గురియున్ నితాంతమున్. ౧౪

ఆ. సంధ్య యద్దె రక్త♦చందన మట్లుగాఁ
గాన నగుచు భీతి♦కరముగాఁగఁ
జూడఁబడెడు నదిగో ♦ సూర్యమండలినుండి
పడెడు మండుశుచిక♦బలము లట్టె. ౧౫ 1457

క. హీనములగు మృగపక్షులు, దీనాకృతు లొప్ప మిగుల ♦ దీనరవములన్
వీనుల కతిభయదమ్ములు, గా నొనరుచుచున్ సరోజ♦కాంతుని కెదురై. ౧౬

తే. అఱచుచున్నవి; లయకాల ♦ మందువలెనె
చంద్రుఁడు నిశను దనప్రకా♦శంబు మాని
*నడుమ నలుపును రక్తవ♦ర్ణంబు చివర
లందుఁ దగఁ గల్గఁ జేయుఁ దా♦పాతిశయము. ౧౭ 1459

క. పరివేషము హ్రస్వంబై, పరుషం బశుభప్రదంబు ♦ పరికింపంగా
నరుణతరాంతరమును నై, కరముం జూపట్టుఁ బ్రళయ♦కాలవిధమునన్. ౧౮

క. కను మర్కమండలంబున, ననుజా! నీలాంక మొక్కఁ ♦ డగపడియెడుఁ జ
క్కనితారలు మలినములై, మునుపటివలెఁ గాక నూత్న♦ముగఁ గనఁబడెడున్.

క. ఈదుర్నిమిత్తములు గన, నేదో ప్రళయంబు జగతి ♦ కేతెంచెడు నాఁ
గాఁ దగియున్నవి చూడుము;, వేదికలను శ్యేనకాక♦వితతులు గ్రద్దల్. ౧౯

తే. క్రిందుగాఁ జేరుచున్న వీ♦రీతి నక్క
లశుభనాదంబులను సాధ్వ♦సావహంబు
లైన యెలుఁగులఁ జేసెడు ♦ ననుజ! యింక
వనచరుల్ పరివేష్టించి ♦ వచ్చుచుండ. ౨౦ 1463

చ. మన మిడె రావణుండును న♦మానుషశక్తిని నేలుటన్ జగం
బున నెదిరింపరాకయె య♦పూర్వమునై తనరారు లంకకుం

---

* కృష్ణరక్తాంశుపర్యంతో యథాలోకస్య సంక్షయే-అనియూ.

జనుదము వేగ; యంచు గురు♦సత్త్వుఁడు వీరుఁడునై నరాముఁ డా
యనుజునితోడఁ బల్కుచు మ♦హాచలశృంగమునుండి యుప్పుడే. ౨౧౺ 1464
క. ధరణికి దిగి ధర్మాత్ముఁడు, ధరణీశలలాముఁ డంతఁ ♦ దన సేనను నె
వ్వరికి నెదిరింపరాకయె, యురుదుగఁ దగు దానిఁ జూచె ♦ నాగిరి క్రిందన్. ౨౩
క. కాలోచితకృత్యంబులఁ, జాల నెఱింగిన ఘనుండు ♦ క్ష్మాపతి తానున్
బోలఁగ సుగ్రీవుండును, నోలి మహాప్లవగసేన ♦ నుత్సాహమునన్. ౨౩౺ 1466
క. తనరారఁ జేసి యుద్ధం,బునకున్ సమయంబువచ్చె ♦ భూరిబలమునన్
జనవలయునంచుఁ దానాజ్ఞను జేసెను; దెల్లవాఱు♦జాము చనంగన్. ౨౪
క. ఘనబాహుండగు రాముఁడు, ధనువును ధరియించి ప్లవగ♦తల్లజు లెల్లం
దనచుట్టు బలసిరాఁగాఁ, జనె లంకాపురముఁ గూర్చి ♦ సరభసగతితోన్. ౨౪౺
క. దనుజేంద్రుఁడు సుగ్రీవుఁడు, హనుమంతుఁడు జాంబవంతుఁ ♦ డానీలుఁడు రా
ముని వెంబడించి పోయిరి, వనచరవీరుండు నలుఁడు ♦ భల్లుకవిభుఁడున్. ౨౫౺
తే. లక్ష్మణుండును బ్లవగబ♦లంబుతోడ
నరుగు దేరంగఁ జనియె; నా♦తరుణమందు
భల్లుకప్లవగంబుల ♦ బలము మిగుల
గొప్పదిగ మీఱి పెద్దదా ♦ క్షోణి నెల్ల. ౨౬౺ 1470
తే. ఆవరించియె రాముని ♦ ననుసరించి
చనియెఁ; గుంజరదేహులై ♦ శత్రువార
ణమున నేర్పఱులైన వా♦నరవరు లొగి
శైలశృంగంబులను దరు♦జాలములను. ౨౭౺ 1471
చ. కరములఁ దాల్చి రామనృప♦కాంతుని వెంబడిపోయి;రట్టిపో
దరులగు రామలక్ష్మణులు ♦ తత్బలముంగొని చాలసేపు త
ద్ధరమును డిగ్గి పోవుచును ♦ దానవనాథుపురంబుఁ జేరి రా
యరిబలసూదనుల్; నగర ♦ మయ్యదియున్ ధ్వజపంక్తి గ్రాలఁగాన్. ౨౮
*క. కరము మనోహరమై నుం,వరముగఁ గనుపట్టు నుపవ♦నంబులతోడన్
బరఁగుచు నద్భుతతరమగు, వరణము ప్రాకారవరము ♦ భాసురరీతిన్. ౨౮౺
సీ. పరఁగుచుండఁగ బహి♦ర్ద్వారంబు లొప్పంగనర్యభేద్యంబయి ♦ యమరులకును
దుర్ధర్షమై యుండెఁ ♦ దొలఁగక వానరుల్ రామునాజ్ఞనుబూని ♦ భీమరూపు
లయి తమచోటుల ♦ నరయుచు ముట్టడి సల్పిరి; గురుతర♦శైలకూట
మట్టు లున్నతమగు ♦ నాయుత్తరద్వారమును రాఘవుఁడు సౌ♦దరునిగూడి
తే. ధనువుఁ దాలిచి సైన్యంబు♦లను దగంగఁ
గాచుచున్ ముట్టడించె; ని♦ష్కారణ వీరుఁ

* చిత్రవప్రాం సుదుష్ప్రాపా ముచ్చైః ప్రాకారతోరణామ్-అనియూ.

డైన రాముఁడు లక్ష్మణుఁ ♦ డనుచరుఁడయి
యుండ రావణుఁడున్నట్టి♦యుత్తరదిశ. 33 1474

క. కనుఁగొని లంకాపురమహి,మను జూచుచు ముట్టడించె; ♦ మఱి యానురవీ
రుని కావుదలను మించిన, ఘనమగునాద్వారమచటఁ ♦ గడుభయదంబై.

క. వరుణాధిష్ఠితమగు సా,గరమునరీతి వెలసి శస్త్ర♦కలితులును భయం
కరసాహ్వులునగు రాక్షస, వరులెల్లం జుట్టుముట్టి ♦ పరిరక్షింపన్. 3౪ 1476

క. ఘనమై యుండుట నితరుల,కు నెవ్వరికి ముట్టడింపఁ ♦ గూడక భీతిం
గనఁజేయు చల్పబలులకు, దనుజాన్వితభుజగలోక♦తల్లజము వలెన్. 3౫

క. కననయ్యె రాఘవున కా,క్కనికిం దక్కంగ ధరణిఁ ♦ గన నితరులకున్
దనుజేంద్రపురిని దోర్బల, మున నిల్వఁ దరంబుగాదు ♦ ముందు నిలువఁగన్.

తే. రాముఁ డాద్వారసీమల ♦ రాక్షసభటు
లునిచి యున్నట్టి బహువిధా♦యుధసమూహ
ములను బహువిధకవచావ♦ళులను గాంచె;
నంత వీరుఁడు నీలుఁడు ♦ హరివిభుండు. 3౬ 1479

క. తూరుపుద్వారంబునఁ దా, శ్రీరాముని నాజ్ఞను నిలి♦చియె యుండెను దు
ర్వారులు మైందద్వివిదులు, చేరి తనుం గొల్వఁ బ్లవగ♦సేనలతోడన్. 3౭

క. ఘనబలుఁ డంగదుఁ డంతట, వనచరవీరులగు గజగ♦వయులు గవాక్షుం
డును ఋషభుఁడు తనుఁ జేరం, గను యామ్యద్వారమందుఁ♦గావలియుండెన్.

క. బలవంతుఁడైనహనుమయు, నలఘుండు ప్రమాధి,ప్రఘసుఁ; డట్టిమహావీ
రులు పెక్కుమందిప్లవగే,శులు తనుఁ గొల్వంగ మింటఁ ♦ జూపరు లలరన్.3౮

తే. *పశ్చిమద్వారసీమను ♦ బలసియుండె;
నంతసుగ్రీవుఁ డాగరు♦డానిలసము
లైనహరివీరులం గూడి ♦ యతులరీతి
నడిమిగుల్మంబునం దుండెఁ ♦ గడఁగి యంత. ౪౦ 1483

క. హరియూథపతులవశమున, గురుబలులగు ముప్పదాఱు♦కోట్ల వనచరుల్
పురి ముట్టడించి వనచర, వరుఁ డున్నయెడన్ వసించి ♦ వఱలిరి పూన్కిన్.

క. రాముని యానతిఁ గైకొని, సౌమిత్రివిభీషణులు వె♦నన్ ద్వారములన్
దా మునిచిరి కోటినిగా, భీమకపీంద్రులను వేఱు♦వేఱుగఁ గడిమిన్. ౪౧

క. ఉనిచిరి ముట్టడికై; రా,మునకుం బడమట సమీప♦మున సుగ్రీవుం
డును జాంబవంతుఁ డెక్కుర, వనచరసైనికులఁ గూడి ♦ బల మలరారన్.

తే. నడిమి గుల్మమునందుండెఁ; ♦ గడుబలాఢ్యు
లైన యవ్వానరోత్తము ♦ లపుడు దంష్ట్రి

---

* మధ్యమేచ స్వయంగుల్మే సుగ్రీవ స్సమతిష్ఠత-అనియూ.

లోలయు వెలసెడు పెద్దపు♦లులను బోలి
తరుగిరీంద్రాగ్రములఁ గొని ♦ తలపడంగ. ౮౮ 1487

క. కనిపెట్టియుండి; రంతట, వనచరు లెల్లరును స్వీయ♦వాలంబులఁ ద్రి
కిని జూపి నఖరదంష్ట్రలు, ఘనదివ్యాయుధము లగుచు ♦ గ్రాలుచునుండెన్.

తే. ఆననంబులు విస్తృతంబు ♦ లై చెలంగఁ
గన్ను లతికోపమున నెఱ్ఱఁ♦గా నెలంగ
నవయవంబులు బహుళవ♦ర్ణాంచితంబు
లై కనంబడ నుండి రా♦హవముఁ గోరి. ౮౯ 1489

క. కరివరకబలులు కొందఱు, నరశతబలయుతులు, వేయి♦గజములబలముల్
పరఁగం గొందఱు వనచర, వరులుండిరి సుస్థిరయుఁ ప్లవగ♦బలమున నందున్.

సీ. ఓఘసంఖ్యకుఁ దగు ♦ నుగ్రద్వీపంబుల బలములు గల్గి కొ♦మలులును, నోఘ
శతసంఖ్య కుపమయౌ ♦ శౌర్యంబుగల వనచరులు నిండినను ♦ బలగణంబుఁ
దగ నంతబలముచేఁ ♦ దగువారు కొందఱు నయుండి; రాలంక♦యందువారు
వరున గుంపులుగూడ♦శరభముల్ శలభముల్ గుంపుగా నొక్కటఁ♦గూడునట్లు
గా భయంకరముగాఁ ♦ గను చిత్రముగ నుండ వనచరభల్లూక♦వరులు చేరి

తే. యుండుటను; లంకచుట్టును ♦ నొప్పియున్న
వారిచే నిల కప్పంగఁ ♦ బడినయట్లు
పైఁబడియుంబడు వనచర♦పంక్తిచేత
నంబరము నిండినట్లుగ ♦ నగపడె నట. ౯౧ 1491

క. వనచరభల్లుకవరులట, మును పుంచినవారు గాక ♦ మును కొని కిమురన్
జనుదెంచి కోటిసంఖ్యగ, ననిక ద్వారముల నెల్ల ♦ నరిరి నుతియున్.

క. హరివరులు వేఱుగాఁ బెక్కురు వారికిఁ దోడ్పడంగ ♦ గోరి యచటికిన్
బరమమునంబున వచ్చిరి;, ధరణీధరం బట్టి ప్లవగ♦శశిబింబంబై. ౯౩ 1493

చ. కనఁబడుచుండె; ద్వారములఁ ♦ గాంచి చెలంగినవిధాఁన ప్రాకృతిఁ గాం
చిన యొకకోటి వానరులు ♦ చేరి పురంబును నావరించి; రా
వనచరవీరు లిట్లు తరు♦వారము హస్తములందుఁ దాల్చి లం
కను దగ నావరింపఁ బురి ♦ గాలికినైనఁ జొరంగరానిదై. ౯౪ 1494

చ. తనరుచునుండె; భూరిజల♦దప్రతిమానతనూవిలాసులై
కనఁబడి శక్రవిక్రమము ♦ గ్రాలఁగ నొప్పు హరీశ్వరుల్ పురం
బును వడి నావరింపఁ గని ♦ పూర్వమునుల్ వెలిగొంది; దిప్పుడా
వనచరసేన రాఁగ గురు♦వార్ధిని దాఁటి జలంబు రాఁగ నా
ప్పునివద మట్లు గొప్పధ్వని ♦ పుట్టెను భూతభయంకరంబుగన్. ౯౫ 1495

తే. వరుణతోరణసంయుత♦పురవర మది, ధరణిధరశాఖాముఖములతోఁ ♦ గ్రమ్మెనెల్ల
నామహాధ్వని; కంతఁ గీ♦శాధినాథ, రామలక్ష్మణపాలిత ♦ భీమబలము. ౯౬

క. సురలకు నసురులకైన నె,దిరింపఁగా రాకయుండె; ♦ ధీమంతుండా
ధరణీశ్వరుండు శ్రీరఘు,వరుఁ డిటు విడియించి ప్లవగ♦బలముల నెల్లన్. ౫౬
చ. దనుజులఁ జంపఁ బూని యిఁకఁ♦దా నొనరింపఁగ నర్హమైన య
ప్పని విషయంబు చక్కఁగను ♦ బండితమంత్రులతోడ దూతనుం
బనుపఁగ నర్హమం చరసి ♦ వాలికుమారుని దూతగాఁగఁ బం
పను వగ నిశ్చయించి బహు♦వారము లాత్మఁ దలంచి యంతటన్. ౫౭
క. జనకసుతాపతి సామా,దినిఖిలతత్త్వజ్ఞుఁ డౌట ♦ దివ్యనృపతిధ
ర్మనిచయమును స్మరియించుచుఁ,దనమదిఁగృపపొడమ వాలి♦తనయునిఁబంపన్.
క. తనయట్టు లవ్విభీషణుఁ, డనుమోదము నొందఁ బిలిచి ♦ యంగదుతో ని
ట్లనియెన్; సౌమ్యా! యంగద!, వనచరుఁడవుగాన నగర♦వరమున్ దీనిన్.
తే. శ్రమము లేకయె లంఘించి ♦ చనఁగఁగలవు
గాన భయ మించుకంత లే♦క దశవదను
పాలికిం బోయి నేను జె♦ప్పంగఁ బూను
నట్లు నానల్కులుగఁ బల్కు ♦ మతనితోడ. ౬౦ 1501
[1]శా. ఓరీ! రాక్షస! నీదుసంపదయు నీ♦యుర్వీశభావంబు నీ
ధీరత్వంబును నంతమొందె నిపు డే♦తెంచెన్ వినాశంబు నీ
భూరిస్వాంతబలంబు గూడఁ జెడియెన్ ♦ బో నీవు గర్వించి దై
త్యారిత్వాసురమానినర్త్యులను య♦క్షాహీంద్రసంఘంబులన్. ౬౧ 1502
తే. అచ్చరల భూమిపతుల నె♦య్యెవిధముల
బాధలం బొందఁ జేసితో ♦ వాని కంత
కును ఫలంబుగ బ్రహ్మయి♦చ్చిన వరంబు
వలనఁ గల్గిన దర్పంబు ♦ విలయ మొందె. ౬౨ 1503
క. ఋుతమిది విను మిఁక భార్యా,హృతికై నేఁ గోపమొంది ♦ యిప్పుడు నిన్నున్
జతనంబున దండింపన్, మతినియతిం బూని శౌర్య♦మహిమం బలరన్. ౬౩
తే. ఈపురద్వారమున నిల్చి ♦ యిట్టులున్న
వాఁడనే; [2]నన్ను దండింప ♦ వచ్చుఫలము
నీకు నేమని యన్నచో ♦ నిన్ను నేనుఁ
జంపఁగా దాన నీపాప♦సమితి యడఁగు. ౬౪ 1505
క. సురమానివర్యధరణీ,శ్వరమును లేవదముఁ బొందఁ ♦ జాలుదు రీ వా
వరపదము నొందఁ గల విఁకఁ, ద్వరితంబుగ రమ్ము పాప♦తతిఁ దొలఁగింతున్.
క. దనుజాధమ! యామారీ,చుని మాయను నన్ను మఱొక ♦ చోటికిఁ దొలఁగం
గను జేసియే మహాబల,మును నమ్మి మహీతనూజ♦మును దొంగిలితో. ౬౭

1 త్రిప్రిశ్రీకగత్రైశ్వర్యముమూర్ఖోనష్టచేతవ-అనియూ. 2 ఏవంవిధస్య మమ నియమనేన తవ
కిం భవిష్యతి శ్యత్రాహ-అనివ్యాఖ్య.

క. కనఁబడితివుము మాయాబల,మును దానిఁ నేఁడు నాదు♦ముందఱ; నీవా
జనకజ సర్పించి నను౦, గని శరణముఁ జొరవయేని ♦ ఘనవిశిఖములన్. ౬౬
క. దనుజుం డీలోకంబునఁ, గన నొక్కఁడు లేఁడయుంటె♦గాఁ గావింతున్
విను ధర్మబుద్ధి నాతఁడు, దనుజేశవిభీషణుండు ♦ తగున్యాయమునన్. ౬౭
చ. శరణముఁ జొచ్చినాఁడు గద ♦ శాశ్వతమౌచు నకంటకంబునై
పరఁగు సురారిరాజ్యమును ♦ భాస్వదనూనసమృద్ధిసంగతిన్
త్వరితముగా నె పొందు నిది ♦ తథ్యము మున్గనుమీని దురాత్ములౌ
సురరిపులే సహాయులయి ♦ సూరత నిన్గొలువంగఁ బూనినన్. ౬౮ 1510
చ. మనము వశంబుగాక యను♦మానసమున్విశేషమై తగంగ నొ
ప్పిన దనుజుండ వీ విఁకను ♦ ప్రీతిని నొక్కముహూర్తమైన నీ
ఘనతర రాజ్యసంపదలఁ ♦ గాదు దురాత్మక! పొం శౌర్యమౌ
దనుజ! మదీయవాక్యమును ♦ దప్పకచేసిన నిమ్నఁ గాచెదన్. ౬౯ 1511
క. హిత మిద్ది కానయున్నన్, ధృతిమీఱఁగ శౌర్యమూని ♦ తెగి సంగరము
న్నతిఁ జేయుము నాశరముల,మృతిఁ గని పరిశుద్ధమతివి♦యె మనుదుఁసువా.
క. దురితంబు లెల్లఁ దొలఁగును;, దురాత్మకా యట్లుగాక ♦ శోధించినకీర్తిన్
జరియింపఁ బత్త్రియై నీ, వరయ మనోవేగ మూని ♦ యఖిలజగములన్. ౭౦
తే. సంచరించిన నాడువీ♦క్షణపథమునఁ
బడి యనంతర మనువుల ♦ వదలకుండ
నుండఁ జాలవు; హితమగు ♦ నొక్కమాట
నీకుఁ జెప్పిన విను రజ♦నీచర! యిఁక. ౭౧ 1514
చ. ధరణిని నొక్కరాక్షసుఁడు ♦ సక్కఁడు గావున నీకు నీవె యి
త్తరుణమునందె చేయఁదగు ♦ ధర్మముల ట్లపరత్రి యావభిల్
జరవుకొనందగున్ మతియు ♦ త్సౌస్థలిఁ జూడఁగఁ బోవుసద్గి రౌ
క్కరణిని లేదుగాన సరి♦గాఁ బురమంతయుఁ జూచుకొమ్మికన్. ౭౨ 1515
తే. నాకరంబున నున్నవి ♦ నీకుఁ బ్రియము
లైన ప్రాణము లిఁకనంచు ♦ నాడుముచట
ననుచు నక్లిష్టకర్ముఁ డ♦య్యవనినాథుఁ
డనినఁ దారాతనూభవుఁ ♦ డంగదుండు. ౭౩ 1516
క. తనువు ధరించిన మారుతవహుఁ, డన నాకాశమున నెగసె ♦ నాశ్రీమంతుం,
డనఘుఁడు తేజం బలరఁగఁ, జని క్షణమున దనుజనాథు♦సద్మము నొందెన్.
చ. దనుజవరేణ్యు మంత్రియుతుఁ ♦ దర్భవనంబునఁ గాంచె నంతఁ జ
క్కనిగతిఁ; గాంచనాంగదుఁడు ♦ కర్బురనాయకుముందు ప్రాలి రౌ
య్యన జ్వలితాగ్నిరీతిఁ గన ♦ నై నిలుచుండెను నీయనామ మూ
తని కెఱిఁగించె తాన యల♦దైత్యకులేశుఁడు తానిమంత్రులున్. ౭౫ 1518

క. వినుచుండఁగ శ్రీరాముని, యనువాదము నెల్లఁ జెప్పి♦నట్టులె వినిపిం
పను బూని యిట్టులనియెన్;, దనుజేంద్రా! కోసలేశ♦తల్లజుఁ డగుచున్. ౨౫
సీ. అక్లిష్టకర్ముఁడై ♦ యలరు రామునిదూత నావాలిపుత్త్రుండ ♦ నంగదాఖ్యుఁ
డను నన్ను వినితివా; ♦ ఘనరఘుకులభూమణమ్ము కౌసల్యయా♦నందవర్ధ
నుఁడు నగు శ్రీరాఘ♦వుఁడు నీకుఁ జెప్పంగ దగువల్కులం జెప్పఁ♦దలఁచె వాని
వినవయ్య! క్రూర! ప♦త్తనమును వెడలి నాయెదుటికి వచ్చి నీ♦వింక ననిని
తే. జేయుమీ? శూరుఁడవు కమ్ము ♦ న్యాయరీతి
నిన్నుఁ గొడుకుల జ్ఞాతుల ♦ నీదుబంధు
వులను మంత్త్రుల నేఁ జంపఁ ♦ దలఁచినాఁడ
మీకు నేనంతకుండఁ జూ♦మ్మీ! దురాత్మ!. ౨౮ 1520
క. అనిమొన నీ విలఁ బడఁగా, విను ముల్లోకములు ప్రీతి ♦ వెలయ సుఖం బుం
డును; యక్షులు గంధర్వులు, దనుజులు త్రిదశులును మాని♦తల్లజు లెపుడున్.
క. ఉరగులు సుఖముండుదు రె, త్తరుణంబుననైన వారి♦దారుణరీతిం
బరికించి యేఁచు నిను ని, త్తరుణంబునఁ జంపువాఁడఁ ♦ దథ్యము సుమ్మీ!.
క. నను సత్కరించి నాభా,ర్యను సీతను నప్పగించి ♦ యడుగులఁ బడవే
ని నినున్ జంపి విభీషణు, దనుజమహారాజ్యవిభవ♦ధాము నొనరుతున్.
చ. అని వచియింపుమా! యనుచు ♦ నారఘురాముఁడు నన్నుఁ బంచె నం
చని యలయంగదుండు ప్లవ♦గాధిపుఁ డాడిన రాక్షసేశుఁ డా
య్యన ఘనకోప మందె నసు♦రాధిపుఁ డుగ్రరుడావిలాక్షుఁడై
దనుజుల మంత్త్రివర్యులను ♦ దాఁ గని వీని దురాత్మ దూతనున్. ౩౧ 1524
ఆ. పట్టుకొనుఁడు వీనిఁ ♦ గొట్టుఁడు చంపుఁడు, విడువ వల దటంచు ♦ విపులకోప
మడరఁ బెక్కుసారు ♦ లానతియిచ్చెను;, దాని నాలకించి ♦ తడయ కపుడు.
క. జ్వలితాగ్నితేజసులు దై,త్యులు భీకరతనులు నల్వు ♦ రొక్కట నాకోఁ
తులరాయనితనయుని ని, మ్ములఁ బట్టుకొనంగఁ; గూట♦మున నచ్చోటన్.
క. *వీరుండగు నంగదుఁ డతి, ధీరుఁడు గావునను యరిత♦తికిఁ దనబలమున్
నేరుపును జూపుటకుఁ దా, వారలు తనుఁ బట్టుకొనెడు ♦ భంగి నొనరిచెన్.
చ. దనుజుల హస్తయుగ్మమునఁ ♦ దాఁ బతగంబులరీతి నుంచుకొం
చు నపుడు పర్వతాకృతిని ♦ శోభిలు తద్భవనంబుమీఁదికిన్
దనవడి గ్రాలఁగా నెగసె; ♦ దానవవీరులు వారు తజ్జవం
బున విదళింపఁగాఁ బడుచు ♦ బోరన నభ్రమునుండి యూర్చుచున్. ౩౬
తే. [1]రావణుఁడు చూచుచుండఁగ ♦ నే వడిఁబడి;
రంత విక్రమశాలి యూ♦యంగదుండు

---

* గ్రాహయామాస తారేయ స్వయమాత్మాన మాత్మవాన్-అనియు. 1 తతః ప్రాసాదశిఖరం శైలశృంగ మివోన్నతమ్-అనియు.

గిరిశిఖరమున వెలసి మి♦క్కిలి పొడవుగఁ
గ్రాలు ప్రాసాదశిఖరంబుఁ ♦ గాంచె మించి. ౧౫౨౯ 1529

చ. వనచరుపాదఘాతమున ♦ వారక రావణుఁ డెట్టి నాగాఁగా
నని మును వజ్రభేదితము♦హోతుహిమాచలశృంగమట్లు తా
య్యన నది బ్రద్దలయ్యె నిటు ♦ లాతఁడు దానిఁ బగుల్చి చక్కఁగాఁ
దనదగు నాము మెల్లరకుఁ ♦ దా వినిపించి ధ్వనుల్ చెలంగఁగాఁ. ౧౫౩౦ 1530

క. ఉరవడి నింగికి నెగసెన్; సురవైరుల కార్తిఁ బ్లవగ♦సంఘములకు ముదం
బు రహిం గూర్చుచు శ్రీరఘు, వరపార్శ్వమునందు వ్రాలెఁ♦బ్లవగుఁ డనుమన్.

క. దనుజేంద్రుఁడు ప్రాసాదం,బును భగ్నంబగుటఁ గాంచి ♦ భూరిక్రోధం
బును బొంది వీఁడొ కండ,య్యును నాబలములు శక్తి ♦ నోడించి వడిన్. ౧౫౩౧

చ. అరుగుచునున్నవాఁడు గదె! ♦ యారయ నిట్టి బలాధికుల్ హరీ
శ్వరు లొకకొంద ఱట్లు తమ♦శౌర్యముఁ జూపఁగఁ బ్రాణయుక్తి నేఁ
బరఁగుట యెట్లో యంచుఁ దన♦భావిఫలంబును గూర్చి యూగుపుల్
వరుసగఁ బుచ్చె, నంత నిట ♦ వాలిశిసూనుఁడు రాఁగ రాముఁడున్. ౧౫౩౨

ఆ. మోద మొంది సింహ♦నాదముల్ చేయువా
నరులు పెక్కుమంది ♦ వరుసఁ గొలువ
నరులఁ జంపఁ గోరి ♦ యనిఁ జేయఁగా నుండె
నచట నానుషేణుఁ ♦ డధికబలుఁడు. ౧౫౩౪ 1534

క. గిరిశిఖరాకారుండై, హరివీరులు కామరూపు ♦ లాద్యృతిఁ దన్నుం
బరివేష్టింపఁగ నుండెను; బరజనదుర్ధర్షుఁ డతఁడు ♦ పతియానతిచేన్. ౧౫౩౫

తే. తారకారాజిలో శశి♦ధరుఁడు తిరుగు
చుండునట్లుగఁ దిరుగుచు ♦ నుండె నాల్గు
ద్వారములఁ గాచుచున్; సము♦ద్రంబు చెంతఁ
బురమునుం జుట్టుకొని కపి♦వరులు పూన్కి. ౧౫౩౬ 1536

క. సరిగా నక్షౌహిణిశత, మరయఁగ మంషంగఁ జూచి ♦ యతిశయబలునౌ
పరఁగెడు దనుజేశ్వరు లచ్చెరువును గొంచుఁ భయంబుఁ♦జెంది రధికుల్.

క. శూరులు కొందఱు సమరం, బేరీతిని నైనఁ జూక♦నేఁగుదు నంచున్
భూరిముద మంది రటఁ బ్రా,కారమునకుఁ బరిఖకుఁ గల ♦ త్రోవల మెల్లన్.

తే. వనచరావృతమై యుండ ♦ వానరమయ
మైన మఱియొకసాలము ♦ ట్లనుజులకును
గానఁబడె; దీనులై యుంటఁ ♦ గర్బురు లపు
డతిభయంబున విస్మృతు♦లై తపఁబడి ౧౫౩౯ 1539

క. పెలుచన హాహాకారం,బులు గావింపంగ భయముఁ ♦ బుట్టించురవం
బులు చెలఁగుచుండ లంకన్, గల శూరవరేణ్యులైన♦కర్బురు లంతన్. ౯౮
క. అనిసేయఁగఁ దగు పెనుసా,ధనములు ధరియించి ప్రళయ♦తరుణంబున నా
యనిలువిధంబునఁ దిరిగిరి; వనచరులకు భీతినొంది ♦ పౌరుష మలరన్. ౯౯

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

యుద్ధారంభము.

చ. దనుజులు రావణాసురుని ♦ ధామము చేరఁగఁ బోయి; రంత నా
వనచరయుక్తుఁ డౌచు రఘు♦వర్యుఁడు లంకను ముట్టడించె నం
చును దెలుపంగ; నాదితిజ♦శూరుఁడు లంకను ముట్టడించినా
రన విని క్రుద్ధుఁడై పురము ♦ నారయుకృత్యము లెల్ల నూటిగన్. ౧౪ 1542
తే. ద్విగుణముగఁ జేయఁగాఁ బంచి ♦ విమతబలము
నరయఁ బ్రాసాద మెక్కి; యు♦ద్ధాభిలాషు
లగుచు లెక్కింప రాక యా♦హరివరు లొగిఁ
బురము నెల్లను గానన♦గిరివనముల. ౨౪ 1543
చ. అరుదుగ నిండియుంట నతఁ ♦ డంతటఁ గాంచె; మహీతలంబు నా
హరివరు లెల్ల మ్రింగునటు ♦ లత్తరుణంబున నుంటఁ గాంచి యె
క్కరణిని వీరిమృత్యువును ♦ గాంచఁగఁ జేయఁగ నౌనటంచు నా
తురుఁ డయి యెంచె; నిక్కరణి ♦ ధూర్తనిశాచరుఁ డాత్మలోపలన్. ౪ 1544
[1]క. చిరకాలము చింతించుచుఁ, బరుషత్వం బూని బుద్ధి♦పాటవమునఁ దా
నరుదుగ నక్షుల విప్పుచు, హరియూధములన్ నరేంద్రు ♦ నచ్చటఁ గనియెన్.
చ. వనచరసేనలన్ గొనుచుఁ ♦ బార్థివవర్యుఁడు తాను బూర్వ ము
న్న నెలవువీడి యాదితిజ♦నాయకుపత్తనసాలసన్నిధిం
గనఁ జని సాధుగుప్తమయి ♦ కర్బురసంవృతమై చెలంగు లం
కను గొనియెన్; విచిత్రతర ♦ కమ్రపతాకమహాధ్వజాళిచే
తను సమలంకృతంబయిన ♦ తత్పురముం గని [2]యార్తచిత్తుఁడై. ౬౪ 1546
చ. జనకజ నాత్మలోఁ దలఁచి ♦ సత్వరమే యిటులెంచె నక్కటా
జనకతనూజ యాహరిణ♦శాబవిలోచన నానిమిత్తమై
దనుజులు తన్నునొంపఁగ వె♦తం గడుఁగుందుచుఁ బస్తులుండి చి
క్కి నిరతమున్ బరుండి ధరఁ ♦ గేవల మార్తిని బొందు చున్నదే. ౭ 1547

---

1 స చింతయిత్వా సుచిరం-అనిమూ. 2 దూయమానేన చేతసా - అనిమూ.

చ. అని యిటు ధర్మచిత్తుఁడగు ♦ నారఘురాముఁడు వీక్ష్యమానయా
జనకజ నాత్మలోఁ దలఁచి ♦ చయ్యనఁ గ్రోధమహాగ్నినుండ నా
వనచరులన్ గనుంగొని జ♦వంబున శత్రువులన్ వధింపుఁడీ
యని యపుడాజ్ఞ సేసె; నిటు ♦ లారఘురాముఁడు భీకరాత్ముఁడై. ౯ 1548

తే. అశ్రమంబున సేవని ♦ నైనఁ జేయఁ
జాలువాఁడొటఁ దమకు నా♦జ్ఞనిడ వార
లొక్కరొక్కరి మీఱుచు ♦ నుగ్రరవము
లడర నని సేయఁ బూని ర♦త్యంతనియతి. ౧౦ 1549

సీ. హరియూధపతులు శై♦లాగ్రంబులను వైచి కాని ముష్టుల గ్రుద్ది ♦ కాని రావ
ణాసురుఁ డేలు నీ♦భాసురపురమును బాడుసేయుదమని ♦ నాప్వంతములను
దలపోసి రంత; వా♦రలు గొప్పశైలాగ్రముల శిఖరంబులఁ ♦ బెలుచ నెత్తి
కొనుచును బహుతరు♦కూటముల్ పెకలించిధరియించియును బ్రవి♦దారణంబు

తే. నొనరుపన్ సిద్ధపడి; రంత ♦ దనుజనాథుఁ
డట్టె చూచుచునుండ నా♦హరిబలములు
భాగములు పెక్కుగాఁ జీలి ♦ పార్థివునకుఁ
బ్రియముఁ గూర్ప సాలంబును ♦ వేగ యెక్కె. ౧౩ 1550

క. కనకచ్ఛాయల వక్త్రము, లనూనచిత్రంబుఁ గూర్ప ♦ నరుణచ్ఛాయల్
గనఁబడ వారలు శ్రీరా,మునికై ప్రాణముల వీడఁ ♦ బూని కరములన్. ౧౩॥

క. శిలలను సాలమహీజం, బులఁ దాళంబులను శస్త్ర♦ములుగాఁ గొని యు
జ్జ్వలశక్తి లంకపయికిం, బెలుచన చని, రాప్లవంగ ♦ వీరులు పూన్కిన్. ౧౪॥

చ. తరువులఁ బర్వతాగ్రముల ♦ దారుణముష్టుల నొంచుచున్ గడున్
బురవరసాలకూటముల ♦ భూరివనంబులఁ దోరణంబులన్
బరిపరి నుగ్గుచేసి; రల ♦ భల్లుకవానరు లంత నృత్తుచేఁ
బరిఖల నట్టె రమ్యతర♦వారిమయంబులఁ బూన్పఁ బూనుచున్. ౧౫॥ 1553

తే. దారుతృణములనున్ వైచి ♦ దారుణగతు
లొప్పఁగా వానిఁ బూడ్చి; ర♦త్యుగ్రశౌర్యు
లైన కొందఱు వానరుల్ ♦ పూని వేయి
మందితోఁ గోటితోఁ గొంత♦మంది కపులు. ౧౬॥ 1554

క. హరు లొకకొందఱు గడుభీ,కరశతకోటిప్లవంగ♦కాంతులతో నా
వరణము నారోహించిరి, కరివరసమకాయులైన ♦ కపివరు లవలన్. ౧౭ 1555

క. కనకమయతోరణంబుల, ఘనతరకైలాసశిఖర♦కల్పములయి చె
న్నునఁ దగుగోపురముల నొ,య్యనఁ జెందుచు సంతసమున♦నాడుచుమిగులన్.

తే. ఎగిరి గంతులు వైచుచు ♦ నిటునటు చరి
యించుచున్ బొబ్బలిడుచు నొ♦క్కించుకైన

భయములేకయె యాలంక ♦ పైకిఁ బోయి
రాకపులు కామరూపంబు ♦ లలరు చుండ. ౧౯ 1557

*క. వినుఁడీ సర్వోత్కృష్టులు, గను రాఘవులున్నవారు ♦ కపినాథుఁడు రా
మునికడ నుత్కృష్టుండై, తనరుచునున్నాఁడు భూమి♦ధవపాలితుఁడై. ౨౦

క. అని యిట్లు రవము లొప్పం, గను లంకావరణమునకుఁ ♦ గడువడిఁ జని; రం
దును వీరబాహునలులను, వనచరయూథాధిపులు సు♦బాహువు కడఁకన్.

క. లంకాప్రాకారంబును, బింకం బలరంగఁ గూల్చ ♦ వెడలి సురారుల్
సంకటపడఁగా నిల్చిరి, యంకుశముగ రావణాహ్వ♦యుద్వీపమునకున్. ౨౨

తే. అంతియే గాక సేనల ♦ కర్హములగు
వసతు లేర్పాటు గావించి ♦ వారి వ్యూహ
ములుగ నిల్పిరి; కుముదుఁడు ♦ బలముపొంగ
విజయశీలురుగాఁ దగు ♦ వీరకపులు. ౨౪ 1561

సీ. పదికోట్లు గొలువంగ ♦ భవుదిక్కునుండి ప్రాగ్ద్వారంబు గాపాడు♦తలఁపుఁబూని
నిలిచెను; బ్రఘసుండు ♦ నిర్భరశౌర్యుఁ డౌపనసుండు వానర♦బలముతోడ
నాకుముదునకు స♦హాయంబు చేయంగ నందె యుండిరి; వీరుఁ ♦ డతిబలుండు
నగు శతవలి యప్పు ♦ డాగ్నేయముననుండి దక్షిణద్వారమ్ముఁ ♦ దాను గావ
నిరువదికోట్ల క♦పీంద్రులతోఁ గూడి యావరించి చెలంగె; ♦ నాసుషేణుఁ

ఆ. డధికబలుఁడు పితయు ♦ నాతార కాతఁడు, షష్టికోటికీశ♦సత్తములను
గొనుచు నసురకోణ♦మున నుండి పశ్చిమ,ద్వార మావరించి ♦ తాను నిలిచె.

క. బలవంతుఁడైన రాఘవుఁ, డలఘుబలోపేతుఁడైన ♦ యాసౌమిత్రిం
గలిసి యుదీచీద్వారము, బలిమిని దా నావరించి ♦ వఱలెన్ మిగులన్. ౨౬

క. వనచరపతి సుగ్రీవుం, డనిలునికోణంబునుండి ♦ యారాఘవుతో
డను నిల్చె; భీమదర్శనుఁ, డనూనకాయుండునౌ గ♦వాక్షుం డంతన్. ౨౮

తే. ఒక్కకోటి గోలాంగూలు ♦ లొప్పుచుండ
వీర్య మొప్పంగ నారఘు♦వీరుపార్శ్వ
భాగమున నిల్చె; శత్రుని♦బర్హణుండు
బలయుతుఁడు ధూమ్రుఁ డొకకోటి♦భల్లుకములు. ౨౯ 1565

క. తనుఁ గొల్వ రామపార్శ్వం,బున నుండెను; వీర్యము బల♦మును బొంగఁగఁ జ
క్కని కవచంబును దాలిచి, ఘనుఁడైన విభీషణుండు ♦ గద కైఁ గ్రాలన్. ౩౦

తే. అనికి నాయత్తుఁడై సచి♦వాళిఁ గూడి
రామచంద్రునికడనుండె; ♦ భీమబలులు

---

* జయ త్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః, రాజా జయతి సుగ్రీవో రాఘవే ణాభిపాలితః - అనియు. ఈశ్లోకము సుందరకాండమునఁ గొన్నిపర్యాయములు ప్రయోగింపఁబడినది ఇందును జెప్పఁబడియె. కాన నిది వాల్మీకిమహర్షి కవిచంద్రునకుఁ బ్రీతిపాత్రమని తోఁచును. ఇంతకన్న రామవిషయకకీర్తన మేమిగలదు ?

గజగవాక్షులు గవయుండు ♦ గంధమాద
నుండు శరభుండు కపిసేన ♦ లుండుచోట్ల. ౩౧౻ 1567

క. నిరతము తిరుగుచు వారలఁ, బరికించుచుఁ గాచుచుంద్రు ♦ వానరవీరో
త్కరములు విడియుటఁ జూచి య,సురనాథగు [illegible] ♦ [illegible]

క. దారుణకోపంబున భట,వారములం గాంచి సేన ♦ [illegible]
మీరలు వెడలం దగునని, వారికి నాజ్ఞనిడె; విభుని ♦ వాక్యము వినుచున్. ౩౪౻

ఆ. అనిమేషమునను ♦ యతిభయంకరసింహ,నా[illegible] ♦ [illegible]
ములను జూపి రంత ♦ లలితశశాంకబిం,బంబులగుచు [illegible] ♦ [illegible] ౩౩౻

సీ. భయదనాదమ్ములఁ ♦ బర్వఁగాఁ జేయుచు [illegible] ♦ [illegible]
మునుముందు గొంపోయి ♦ కనకకోణంబుల [illegible] ♦ [illegible]
లగుదానవులు [illegible] ♦ లుగఁ గూడి ముఖనాయకులు [illegible] బూరించి [illegible] ♦ [illegible]
శంఖముల్ మ్రోసి; [illegible] ♦ [illegible]

తే. నసితతనువులతో శంఖ ♦ విసరములను
దాల్చి యుండుట విద్యుద్వి ♦ తతులతోడఁ
*కొంగపిండులతోడను ♦ గూడియున్న
జలదములరీతిఁ గ్రాలిరి ♦ సైన్యమందు. ౩౭౻ 1571

చ. దనుజవిభూత్తముండు భట ♦ తల్లజనాగము [illegible]
యను బురికొల్ప సంతసము ♦ నందుచు [illegible]
వునఁ జెలరేగు నాభయద ♦ భూరిసముద్ర [illegible]
ట్లనుపమశక్తి ధైర్యములు ♦ నప్పుడె పోయి [illegible] ౩౮౻ 1572

చ. వనచరు లంత నామలయ ♦ భవ్యతటంబుల [illegible] గుహాంత
స్వనముల నిండునట్లు పలు ♦ సాకులు భీకరనాదముల్ [illegible]
దనర నిగుడ్చి; రావిపప ♦ దానవవీరులు శంఖసింహని
స్వనముల దుందుభిధ్వనులఁ ♦ బ్రద్దలువారెడ ధరాంతరిక్షముల్. ౩౯౻ 1573

క. కరిఘీంకారంబులతోఁ, దురగమహాహేషితములతో ♦ [illegible] శతాంగో
త్కరనేమిఘోషములతో, నురరిపునాదములతో ♦ క్షోణియు దివియున్.

క. వననిధులును ఘోషిల్లఁగఁ, దనరెఁ బ్రపంచంబు [illegible] ♦ ధ్వని [illegible]
దనుజామరులకుఁ జోలెన్, వనచరదానవుల [illegible] ♦ బవరం బయ్యెన్. ౪౧౻

చ. దనుజులు భీకరాంగములఁ ♦ దద్దయుఁ [illegible]
వనచరశక్తిఁ దెలియఁ ♦ బ్రల్లదముల్ [illegible]
గనఁబడ నొప్ప పెక్కగదల ♦ వానరులం బ్రహరించి [illegible]
క్తి నికరశూలజాలములఁ ♦ దీవ్రపరశ్వథసంహతిం [illegible] ౪౨౻ 1576

* సబలాకా ఇవాంబుదాః - అనియూ.

క. [హరివీరు లుగ్రశౌర్యము, పరులకుఁ గనఁబడఁగ నంత ♦ బవరంబునఁ గ
ర్బురులం గొట్టుచు శ్రీరఘు, వరుఁ డతిబలశాలి దుష్ట♦వైరిలయుఁడుఁడున్.

క. బలవంతుఁడైన లక్ష్మణుఁ, డిల సర్వోత్కృష్టుఁ డగుచు ♦ నెసఁగుచునున్నా]
రల కపిపతిసుగ్రీవుం, డలఘుబలుం డున్నవాఁ ♦ డహార్యవిభవుఁడై. ౪౩

క. అని గట్టిగ నార్చుచు నా, దనుజులపైఁ బడిరి; ఘోర♦తనులౌ కపు లో
ఘనకీర్తిరాజ! యుర్విని జయజయ యనుచు రాము♦వినుతించు చనిన్.

క. తమనామవిక్రమాదుల, నమచారుల యెదుటఁ బొగడి ♦ యతివేగముగా
ద్రుమముల గిర్యగ్రంబుల, సమధికబల మలరఁ గొట్టి ♦ శాతనఖములన్.

ఆ. దంతములను వారిఁ ♦ దత్క్షణ మలయించి, రంత భయదరూపు♦లౌ దనుజులు
ప్రబల గర్వమలరఁ ♦ బ్రాకారగతులయి, శూలఖడ్గభిండి♦వాలములను. ౪౫

క. ధరణిగతులైన యవ్వన, చరులం బరిమార్చి; రంత ♦ త్వాస్థలిఁ దగునా
హరివరులు గోపముం గొని, త్వరపడి వరణాగ్రములకుఁ ♦ దా మెగిరి తగన్.

చ. దనుజులు నందు నిల్చి తము ♦ దారుణరీతిని గొట్టువారి మే
దినిఁ బడఁద్రోసి; రత్తఱిని ♦ దృప్తమహాసురకీశవీరజా
లనియతసంగరంబు తుము♦లంబయి శోణితమాంసపంకమై
కనుఁగొన నద్భుతంబగుచుఁ ♦ గ్రాలెను సాటియె లేక యుగ్రమై. ౪౭ 1583

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౪౩ - వ సర్గము.

కపిరాక్షసులకు ద్వంద్వయుద్ధము.

చ. అనుపమధైర్యసారులగు ♦ నాహరివీరులు ఘోరసంగరం
బును నొనరించుచుండఁ గని ♦ పూర్వసుపర్వులు దారుణాగ్రహం
బును గని; రంత సాధ్వసముఁ ♦ బుట్టెడు కార్యము లెల్లఁ జేయునా
దనుజులు రాక్షసోత్తము లు♦దారజయంబును గోరి తేనికిన్. ౧ 1584

సీ. కనకశేఖరములఁ ♦ గ్రాలునశ్వంబులు వహ్నిశిఖోపమ♦ధ్వజవితతులు
దపనసంకాశర♦థవ్రజంబును జారు కవచాలి భాసిల్లఁ♦గా దెసలను
ధ్వనులచే నింపుచు ♦ ననిఁ జేయ వెడలిరి భూరివానరసేన ♦ భూమిపతికి
విజయమ్ముఁ గోరుచు ♦ వేగమ కామరూపులగు నా రాక్షస♦బలములఁ గని

తే. తలపడిరి; రెండుబలములు ♦ కలహకాంక్ష
నొండొరులమీఁదికిం జను♦చుండ నడుమ
ద్వంద్వయుద్ధంబు చెల్లెఁ; ద♦ద్దయును దేజ
మలరు నాయింద్రజిత్తు దో♦ర్బలము మెఱయ. ౨ 1585

క. వాలితనూజుని నంగదు, శూలిన్ మార్కొనినయముని♦చొప్పున శక్తిం
ద్రాలుచు మార్కొని సంగర, మాలిం గావించె నద్భుతో♦త్సాహమునన్.

క. అని నెవ్వరికిని నోర్వం, గనుజాలని విక్రమంబు ♦ గన్గొ మెఱయుచున్
దనుజేంద్రుఁడా విభీషణు,ననుపమసకుం బ్రియము సేయు♦మాన్యుఁడు ఘనుఁడున్.

తే. ఐన సంపాతి యాప్రజం♦ఘాఖ్యుఁ దెనిచి
దనుజు మార్కొనె; మారుతి♦తనయుఁ డప్పు
జంబుమాలిని బొలియింప ♦ సాగి మూఁడు
కొనియె; నంత విభీషణుం♦డును జవమున. ౭ 1589

క. అతిశయమగు కోపంబున, నతిదారుణవేగుఁ డైన ♦ యామిత్రఘ్నున్
జతనంబున మార్కొనియెన్, బ్రతిలేనిబలంబు మిగుల ♦ భాసిలు గజుఁడున్.

క. అనిచేసెఁ దపనుఁడను నొక, దనుజునితోఁ; భూరిశక్తి♦ధాముఁడు నీలుం
డను ప్లవగుండు నికుంభునిఁ, గని తలపడియెన్ బ్లవంగ♦కాంతుం డంతన్.

సీ. ప్రఘసుఁడన్ దనుజేంద్రు ♦ పైకి లంఘించెను; సిరిగల్గు లక్ష్మణుఁ ♦ డెరిని మహాద
నుండు విరూపాక్షు ♦ ఖండింపఁగాఁ బోరె; దుర్ధర్షుఁ డగ్నికే♦తుండు రశ్మి
కేతుఁడు సుప్తఘ్నుఁ ♦ డాతతబలశాలి యగు యజ్ఞకోపుండు ♦ ననుసలుపురు
దనుజులు కలియ నా♦జనకజానాథుండు వారినూర్కొని నిల్చె; ♦ వజ్రముష్టి

తే. యనెడు దానవుఁ డలమైందు ♦ నాద్వివిదుని
నంత నశనిప్రభుండును ♦ ననురవసుఁడు
మారుకొని రాకవీంద్రులు ♦ వారిఁ జంపఁ
బూని తలఁపడి రాహవ♦మునఁ జెలంగి. ౧౨ 1591

క. వీరుఁడు రణదుర్ధర్షుఁడును, ఘోరాకారుండు నైన ♦ కుమతి ప్రహసనుం
డారసి దారుణవేగుం, డై రంజిలు నీలుతోడ ♦ ననిఁ గావించెన్. ౧౩ 1592

క. ఘనబలుఁడు ధర్మపుత్త్రుఁడు, ననఘుండును నా సుషేణుఁ ♦ డావిద్యున్మా
లిని గదిసి సంగరంబును, నొనరిచె భయదాంగులగుచు ♦ నొప్పువవచనల్.

క. తక్కిన దనుపుత్త్రులతోఁ, జెక్కుచెఱంగులను శౌర్య♦విక్రమ మలరన్
జక్కఁగ రణ మొనరించిరి, మిక్కిలి జయకాంక్ష లెసఁగ♦ మిగులఁ బలుపయిన్.

తే. అప్డు దచ్చట వీరులా ♦ హరిదనుజుల
కరయఁగా రోమహర్షణ ♦ మైన తుములు
సంగరం బయ్యె; నాఘోర♦సంగరమున
దనుజనివహాంగములనుండి ♦ దారుణగతి. ౧౬ 1595

తే. *కచములే పచ్చికలుగాఁగ ♦ గాత్రసమితి
కాష్ఠసంచయములుగాఁగఁ ♦ గడఁగి రక్త

* హరిరాక్షసదేహేభ్యః ప్రభూతాః కేశశాద్వలాః-అనియా.

నదులు విస్తారముగఁ బాఱెఁ ♦ బాదలుకోప
మున మనం బుగ్రమై తగ ♦ ననిని వేడ్క. ౧౭ 1596

క. సురపతి వజ్రంబును గొను,కరణి గదం బూని శత్రు♦కాండమ్ముల ని
ర్భరశక్తిఁ జెండు నంగదు, హరివరుఁ గని యింద్రజిత్తు ♦ హారొప్పంగన్.

క. అని సేయుదువే యిఁక నిట, ననుచుం బ్రహరించె; వేగ ♦ మరల సిరిదగన్
దనుజేంద్రనందనుని నిం,ద్రునిమనుమఁడు కాంచి చాల♦ధూర్తుండగుచున్.

ఆ. కనకచిత్రితాంగ♦కలితమా రథమును
హరులతోడ గడవు ♦ నతనితోడఁ
జూర్ణముగ నొనర్చె; ♦ శోభిల్లు నాప్రజం
ఘుఁడు శరత్రయంబుఁ ♦ గూర్చి మించి. ౧౯ 1599

క. వనచరపతి సంపాతినిఁ, గని నొప్పింపంగ నతఁడు ♦ కవిసి యతనిపై
నినుమద్దివృక్షపాతం,బునఁ గూల్చెను ఖేచరాళి ♦ పొగడుచు నుండన్. ౨౦

సీ. అధికబలోపేతుఁ ♦ డాజంబుమాలియు నరదంబుపైనుండి ♦ యాగ్రహంబుఁ
గొని రథగతశక్తిఁ ♦ గొని హనుమంతుని వక్షంబు భేదించె; ♦ వాయుతనయుఁ
డాజంబుమాలిపై ♦ నాగ్రహంబున వేగ యరదంబు మీఁదికి ♦ నట్టె దాఁటి
యఱచేత నవ్వాని♦యరదంబునుం గొట్టి; భయదరూపుండగు♦ప్రతపనుండు

ఆ. భయదగర్జనములఁ ♦ బాఱెను నలుమీఁది
కట్లు పోయి యతఁడు ♦ హస్తలాఘ
వమున మించి తీక్ష్ణ♦బాణత్రయంబున
గాత్రములను జెండఁ ♦ గాఁ జెలంగి. ౨౩ 1601

క. దనుజుని నేత్రంబుల నొ,య్యన నలుఁడుం బెఱికివైచె; ♦ నాసుగ్రీవుం
డును సేన నెల్ల మ్రింగ వ,దనముల్ విస్తృతి నొనర్చి ♦ తనరెడు వానిన్.

తే. ప్రఘసుఁడనువాని సప్తప♦ర్ణద్రుమమునఁ
గొట్టి పరిమార్చె; నితరుల♦కున్ వధింప
రాని యాయగ్నికేతువు ♦ రశ్మికేతు
వలరు సుప్తఘ్న యజ్ఞకో♦పులు గడంగి. ౨౪ 1603

క. మనుజేంద్రు రామచంద్రునిఁ, గని శరములనొంచి; రతఁడు ♦ కనలి నలువురన్
దనుజుల నగ్నిశిఖోపమ,సునిశితశరములను బూని ♦ సొంపుదలిర్పన్. ౨౫

ఆ. ఒక్కసాయకమున ♦ నొక్కనిశీర్షంబుఁ
గొనియె నిట్లు దనుజ♦కూట మడఁచి
చెలఁగె; మైందుఁ డట్టె ♦ కలన నావజ్రము
ష్టిని స్వముష్టిఁ బొడువ ♦ దనుజుఁ డతఁడు. ౨౭ 1605

క. అరదముతో వాజులతోఁ, బురమున నలరారు కోట♦బురుజుపగిది నా

ధరణిం గూలెను; సూర్యుఁడు, కిరణంబుల మేఘపంక్తి ♦ గెలుకువిధమునన్.

క. అనిని నికుంభుఁడు నీలాం,జనచయసంకాశుఁ బ్లవగ ♦ సత్తము నీలున్
సునిశితమార్గణముల నొంచెను; గరలాఘవము చూపఁ ♦ జెలఁగన్ నుతియున్.

క. శరశతము నీలుపైనన్, బరఁగించుచుఁ జూచి నవ్వి ♦ బరంబున నా
హరివరుఁడు విష్ణుమూర్తికి, సరియగువాఁడౌట దనుజ ♦ శౌర్యముఁ గనుచున్.

తే. ఆనికుంభునిరథచక్ర ♦ మ్మట్టికొనుచు, నతనిసారథిఁ ద్రుంచె ♦ నంతనతని
వజ్రసన్నిభదేహసం ♦ స్పర్శముగల, ద్వివిదుఁడను వానరేంద్రుండు ♦ తీవ్రశక్తి.

చ. దనుజులు చూచుచుండఁగనె ♦ దాఁ గ్రుధ నాయకనిప్రభున్ గనుం
గొని గిరిశృంగ మూని యనిఁ ♦ గొట్టెను; వాఁడును బర్వతంబునన్
జెనఁగెడు నాకపీంద్రుఁ గని ♦ వింతగ వజ్రసమానబాణముల్
ధనువునఁ బూని వైచి తదు ♦ దాత్తశరీరముఁ జించె నేప్పునన్. ౩౨ 1610

చ. శరములు మేను నొంప హరి ♦ సత్తముఁ డంతయు నొచ్చి యుగ్రహా
స్ఫురణమునన్ దపించి యొక ♦ క్షోణిరుహంబును పెల్లనానుమున్
గరమునఁ బూని యశ్వరథ ♦ సంయుతుగా వడిఁ జంపె సారథిన్;
వరరథసంస్థుఁడై దనుజ ♦ వర్గము శీఘ్రని సంతసింపఁగన్. ౩౩ 1611

క. కనకాంచితమార్గణములఁ, గొని విద్యున్మాలి ప్లవగ ♦ కూటేంద్రు సుషే
ణుని నొంచి మాటిమాటికి, ఘనసింహనినాద మొప్పఁ ♦ గావించె ననిన్. ౩౪

సీ. అంత వానరనాథుఁ ♦ డా సుషేణుఁడు రథమందునుండిన యసు ♦ రుని కుఁగాంచి
తాఁ గ్రిందనుండుటఁ ♦ దలపోసి పెనుగొండ శిఖరంబు వైచి వి ♦ చిత్రమైన
తద్రథంబును జెండె; ♦ దనుజుఁ డాతఁడు లాఘవమునఁ దాఁ జౌట ♦ వైశసుఁ గన
గరమున ధరియించి ♦ యరదంబుపైనుండి ధరణికి లంఘించి ♦ తాను నిలిచెఁ;
తే. గపివరుండా సుషేణుండు ♦ కనలి మదిని
జెనుశిలంగొని వెనవెన ♦ దనుజుపైకిఁ
జనియె; నిటువచ్చు వనచర ♦ సత్తముఁ గని
యతనివక్షము నొంచె గ ♦ దాభిహతిని. ౩౫ 1618

చ. దనుజగదాప్రహారమును ♦ దా మది నెన్నక యా సుషేణుఁ డా
యనిమొన వానివక్షమున ♦ నాశిల వైచె; మహోపలంబుతాఁ
కునఁ గడు నుగ్గునూచమయి ♦ కుండఁగ వక్షము ప్రాణపంచకం
బును విడనాడి నేలఁబడెఁ; ♦ జోరున శూరకపీశ్వరాళిచేన్. ౪౦ 1614

క. దనుజులు విక్రమములఁ బొల్చినవారయి ధ్వంసయుద్ధ ♦ దృంభణమున నా
యనిమిషులచేత దైత్యులు, యనువునఁ జంపంగఁ బడి ర ♦ హార్యబలమునన్.

సీ. ఖడ్గముల్ తోమర ♦ గదలును శక్తులు పట్టసములు గడు ♦ భగ్నములయి
యరదములు విఱిగి యు ♦ ద్ధార్హఘోటకములుహతములై మనకరు ♦ లంతమొంది

వనచరాక్షసుల్ ♦ వడివడి నిలఁ గూలి చక్రాక్షయుగదండ♦సమితి నేలఁ
బడి, నక్క లెల్లెడం ♦ గడఁగి నిండియునుండ నాయోధనంబది ♦ యతిభయావ
తే. హంబుగానుండె; దేవాసు♦రాహవోప,మానమగు నారణంబున ♦ దానవకపి
తతుల మొండెములందెల్ల♦తావులందు, నెగిరిపడుచుండెనదిఘోర♦ముగఁగనఁబడె.

చ. వనచరు లందు దమ్ము నిటు ♦ వారక చంపుచునుండ దానవుల్
తనువుల రక్తపూరములు ♦ దారుణరీతిని బాఱుచుండఁ జ
క్కనిబలమిచ్చు సంధ్యకయి ♦ గాఢరయంబున నిక్కచూచుచున్
బెనుబవరంబు నొక్కగతి ♦ విక్రమమేది యొనర్చు చుండఁగాన్. ౪౬ 1617

నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪౪ - వ సర్గము.

వానరదానవులరాత్రియుద్ధము.

క. ఖరకరుఁ డస్తాచలమున, కరిగెను నంతటను వనచ♦రావళిప్రాణో
త్కరములఁ దీయఁగఁ దగురా,త్రిరి వచ్చెను; వనచరేంద్ర♦దితిజులు పెలుచన్.

ఆ. ఒకరి నొకరి నొంచు ♦ నుత్సాహముల బద్ధ
వైరు లగుచు మిగుల ♦ ఘోరరూపు
లగుచు జయముఁ గోరి ♦ యప్పుడు పోరాడు
చుండ నద్ది రాత్రి ♦ యుద్ధ మయ్యె. ౨ 1619

క. వనచరులు రాక్షసుండని, వనచరునిన్, రాక్షసులును ♦ వనచరుఁడని యా
దనుజుని నాఘోరతమ,స్సునఁ దెలియక కొట్టుకొనిరి ♦ శూరత్వమునన్. 3 1620

తే. చంపు మాతనిఁ జీల్చు మి♦చ్చటికి రమ్ము
పాఱెఁగా నేల యని యిట్లు ♦ భయదరీతిఁ
గ్రాలు నాచీఁకటిని నొక్క♦గతిని దుముల
మైన పెనురవమే విన ♦ నయ్యె మిగుల. ౪ 1621

క. తనువులు నల్లనివై తగఁ, గనకాంచితకవచములను ♦ గ్రాలు దనుజు లె
ల్ల నిశన్ మండెడుగతి నొ,ప్పిన *నోషధివనయుతాద్రి♦బృందములవలెన్. ౫

క. కనుపట్టి; రంత దానవు, లనంతమగు నాతమస్సు ♦ నందుఁ బెనుక్రుధం
గొని మనములు పరవశములు,గ నొప్పఁగా సత్వరముగఁ ♦ గపిజాలములన్.

ఆ. తనివి దీఱఁ దినుచుఁ ♦ దత్సమరాంగణం
బునఁ జెలంగుచుండ; ♦ భూరికోప
మొంది కోఁతు లంత ♦ నురవడి నెగయుచుఁ
దీక్ష్ణదశనములను ♦ దీటుకొలిపి. ౬ 1624

---

* శైలేంద్రా దీప్తౌషధివనా ఇవ-అనిమూ.

క. కనకశిరోభూషణములఁ, గనుపట్టు మహాతురంగ♦కాండంబులు నా
యనలజ్వాలలగతి నొప్పిన కేతనములను జీల్చి ♦ నృథివిఁ బైవన్. ౭ 1625

క. కనఁబడియెన్ ఘోరంబుగ;, వనచరు లతిబలులు క్రుధను ♦ బరవశు లగుచున్
ఘనకుంజరముల వానిప,యిని నెక్కిన వారిఁ గొట్టికి ♦ గూల్చి ధరఁబడన్. ౮

తే. ధ్వజపతాకాంచితరథవి♦తతిని గూల్చి
సంగరంబున రాక్షస♦సైన్యములను
గలఁచి వుచ్చిరి; రామభూ♦కాంత లక్ష్మ
ణులును దద్యుద్ధమున బలం♦బులు మెఱయఁగ. ౯ 1627

తే. చీఁకటిని జక్కఁగాఁ గాన♦రాక యున్న
దనుజవర్యులఁ బెక్కండ్ర ♦ దారుణాహి
సమశరంబులు వైచుచుఁ ♦ జంపి; రంత
హయఖురవ్యూహవిధ్వస్త ♦ మగురజంబు. ౧౦ 1628

క. గురురథనేమివిఘట్టన,జరజంబు కపీంద్రదనుజ♦సమితిశ్రవణాం
తరనయనంబుల నిండెను;, బరికించెడువారి కిట్లు ♦ భయదం బగుచున్. ౧౧

తే. గగురుపాటు పుట్టించుచుఁ ♦ గలన సాగు
చుండఁ గడుభయదంబులై ♦ యొప్పరక్త
నదులు ప్రవహించె నచ్చోటఁ ♦ బిదప భేరి
కామృదంగాళిపణవభే♦కరరవములు. ౧౨ 1630

క. ఘనశంఖవేణుముఖని,స్వనములు తోడ్తోనఁ గలిసి ♦ సాంద్రంబుగ నొ
ప్పెను వింతగాఁగ; నంతట,వనచరహతులౌచు దనుజ♦భటు లార్వంగన్. ౧౩

క. దానవహింసితులై యా,వానరు లార్వంగ వారి♦ధ్వనులు చెలంగెన్
మానసభయదములగుచున్, దానవభటశక్తిశూల♦తతులన్ బెలుచన్. ౧౪

ఆ. మఱి పరశ్వథముల ♦ నఱిముఱి హతులయి
యిలను గూలు వనచ♦రులును, వనచ
రేంద్రు లట్టివైచు ♦ నిద్ధభూభృచ్ఛృంగ
సంహతాంగులగుచు ♦ సమరభూమి. ౧౫ 1633

తే. పొదలుచున్నట్టి కామరూ♦పులగు దనుజు
లుండఁగా బహువిధముల ♦ నొప్పు నాయు
ధములు పూవులు చల్లిన ♦ ట్లమర నద్ది
తెలియఁగా రాక భయదమై ♦ వెలసె నపుడు. ౧౬ 1634

క. అరుదుగ నెత్తుటఁ దోఁగుచు, బురదగనుండుటను జొరఁగఁ ♦ బోలకయుండెన్
బరితో ఘోరంబయి యా, హరిదానవహారిణియగు ♦ నారాత్రి కడున్. ౧౭

క. అలకాళరాత్రివడువున, బలువిధముల సకలజీవ♦వారంబులకున్

విలయకరంబై యెట్టిది, మెలమెల్లన గడుచునో యను ♦ మిక్కిలిభీతిన్. ౧౬॥
క. కలిగించె; దారుణంబుగ, వెలసిన యాతమసునందు ♦ విడువక బాణం
బుల వర్షము కురియించుచు, బలువిడి యారామచంద్రుపైఁ ♦ బడి రసురుల్.
చ. దనుజులు క్రోధవేగమునఁ ♦ దద్దయు నార్చుచు రామమూర్తిపైఁ
జనునపు డాస్వనంబు లయ♦సంగతిఁ బొంగెడు సప్తవార్ధిని
స్వనమువలెన్ వినంబడియె ♦ సాధ్వసదంబయి; రామచంద్రుఁ డా
దనుజులలోన నార్వురను ♦ దారుణవహ్నిశిఖోపమంబులౌ
ఘనశరముల్ నిగుడ్చి వెఱఁ♦గందఁగఁ జేసె క్షణంబులోపలన్. ౧౯॥ 1638
సీ. అని దురాధర్షుఁడౌ ♦ యమశత్రు, వామహాపార్శ్వమహోదరుల్ ♦ ప్రబలుఁడైన
వజ్రదంష్ట్రుండను♦వాఁడు మహాకాయుఁ డాశుకసారణు ♦ లట్లె మున్ను
పలికిన యార్వురు ♦ పార్థివసత్తముఁ డలఘుబాణముల మ♦ర్మాళి మిగుల
నొప్పింపఁగా వార ♦ లప్పు డా రణభూమి నిలువంగ నోపక ♦ తొలఁగి ప్రాణ
తే. ములను దక్కించుకొని; రంత ♦ నలఘుబలుఁడు
రాముఁ డాచీఁకటిని విచి♦త్రముగఁ గనక
ఖచితములు నగ్నిశిఖలనఁ ♦ గ్రాలుబాణ
ములను వెలిగించె దిగ్విది♦క్కులను మిగుల. ౨౨॥ 1639
క. [అనియందు రామనామం,బునఁ జిహ్నితములగు బాణ♦ములు నిండెను] భీ
తిని గల్గఁజేయఁ జాలిన,దనుజులు మఱి యెవ్వరెవరు ♦ ధరణిపుమ్రోలన్.
తే. నిలిచిరో వారలందఱు ♦ జ్వలనునందుఁ
బడెడు మిడుతలవిధమునఁ ♦ దడయ కంత
కుని గనంబోయి; రానృప♦కుంజరుండు
కనకపుంఖసహస్రమా♦ర్గణవరముల. ౨౪ 1641
క. పరఁగించుచుండ నానిశ, యరుదుగ ఖద్యోతయుక్త♦యై భాసిలు నా
వరశారదనిశవలె నా,తరుణంబునఁ జూడనయ్యె ♦ దానవులంతన్. ౨౪॥ 1642
క. ధ్వనిసేయఁగఁ గోఁతులు ని,స్వనము లొనర్పంగ మఱియు ♦ సాధ్వన మెసఁగం
గను జాలియుండె గురుని,స్వనమది వర్ధిల్లి దిశల ♦ వరునగనిండన్. ౨౫॥ 1643
క. పెనుకందరములఁ గూడిన, ఘనమైన త్రికూటభూధ్ర♦కాంతుఁడు ప్రతిని
స్వన మిచ్చు నట్టులుండెను;, బెనుకాయము లొప్పమిగిలి♦వెలయుచునుండన్.
ఆ. అంధకార మట్టు ♦ లంగకాంతులుగల, కొండముచ్చు లెల్లఁ ♦ గ్రూరదనుజ
వితతి నట్టె పట్టి ♦ వెనరెండుకరములఁ, దినఁగ సాగి; రింద్రు♦మనుమఁ డంత.
చ. తనరిపు వైన రావణిని ♦ దర్పముపొంగ వధింపఁబూని యా
తని వడిఁగొట్టి సారథిని ♦ దద్రథఘోటకపంక్తిఁ ద్రుంచె; న
య్యనువున ఘోరభంగిని భ♦యంకరరీతిని సాగుచుండు నా
యనిమొన నశ్వసారథియు♦తాత్మరథంబు వినాశ మొందుటన్. ౨౯॥ 1646

క. కని యింద్రజిత్తు వేగం,బున రథముఁ విడిచి వాలి♦పుత్రుని ప్రోలన్
గనియె నదృశ్యత నంగదుఁ, డొనరిచిన స్వసాధ్యమైన ♦ యురుకార్యంబున్.
క. దానిం గని దేవతలును, మానులు రాఘవులు దిశలు ♦ మార్పులుకఁగ న
వానరవర్యునిఁ బొగడిరి; దానవవస్యని ప్రభావ♦దర్పబలములన్. ౩౧ 1648
క. భూతవ్రాత మెఱుంగును;, [నాతఁడె నాయింద్రజిత్తు ♦ ననినెవ్వరికే
నేతీఱున దుర్జయుఁడై, భూతాదృశ్యుండు నగుచుఁ ♦ బొంగుచునుండెన్.]
క. కనుకనె యాశూరుని నొం,చిన యంగదుఁగాంచి తుష్టిఁ ♦ జెందిరి; పిదపన్
వనచరపతి సుగ్రీవుఁడు, వనచరులు విభీషణుండు ♦ వాలితనూజున్. ౩౨
క. పరు నింద్రజిత్తు నొంచుట, కరుదంది నుతించి; రిట్టి ♦ లౌ కృత్యము ని
ర్జరనుత్యము మేల్మేలని, శరము నినాదము లొనర్చి ♦ కాంచిరి ముదమున్. 33
ఆ. భీమకర్ముఁడైన ♦ యామాన్యుచే నిట్టు, లింద్రజిత్తు దనుజు ♦ లెల్లఁ జూడఁ
బరిభవంబునొంది♦భయదకోపము నొందె;, నిట్టి సమయమందు♦నినకులుండు.
కవిరాజవిరాజితము:—
వనచరులం గని ♦ పల్కెను నిట్లని ♦ వానరరాజును ♦ భవ్యగతుల్
దనరఁగఁ గూడుఁడు ♦ తత్పరచిత్తతఁ ♦ దప్పక యుండుఁడు ♦ దానవరా
ట్తనయుఁడు బ్రహ్మ ను♦దారతపంబునఁ ♦ దాముదితాత్ముని ♦ దైవవిధిన్
బొనరిచి కాంతులఁ ♦ బొందెను గావున ♦ ముజ్జగముల్ వగఁ ♦ బొందుగతిన్.
తే. చేయుచుండును మీకార్య ♦ సిద్ధిగొఱకుఁ
దగినకాలమునన్ వచ్చెఁ ♦ దామ్యతిఁగన
గాన నాకయి యోర్చి యి♦కాలమందు
నుండఁదగు మీర లందఱు ♦ నుద్యమమున. ౩౬ 1654
క. మనముల విగతజ్వరులై, యని మొన నుండుఁడని పల్కె; ♦ నంతర్ధానం
బును గనినపాపమతి యా,దనుజేంద్రుం డింద్రజిత్తు ♦ తచ్ఛక్తిమెయిన్. ౩౭
క. సునిశితశరముల విడిచె న,శనితుల్యములన్; మనంబు ♦ నమధికరోషం
బును బొంద నింద్రజిత్తా,యనిమొన శ్రీరామచంద్రు♦నాతనియనుజున్. ౩౮
క. కాకోదరరూపములౌ, భీకరశరముల నిగుడ్చి ♦ వెస నంగములన్
జీకాకుపఱచె; మఱియును, నాకర్బురవరుఁడు మిగుల ♦ వ్యాజరణంబున్.
చ. ఒనరుపఁబూని మాయఁగొని ♦ రొప్పెడు భూతములెల్లఁ జూడ నొ
ప్పనిగతి యుద్ధమందు నర♦పాలకుమారులు మోహాయుక్తులై
యనిని విశాకునొందునటు ♦ లద్భుతరీతిగఁ జేయుచున్ మహా
*సునిశితసర్పబంధముల ♦ సోలఁగఁ జేయుచుఁ గట్టివైచెఁ దాన్. ౪౦ 1658

* బబంధ శరబంధేన భ్రాతరా రామలక్ష్మణౌ-అనిమూలము. శరబంధేన వేష్టనదంశనాదినా
నాగమయత్వమ్-అనివ్యాఖ్య.

క. దనుజుఁడు క్రుద్ధుండై వైచిన ఫణిబాణములు పురుష♦సింహుల బంధిం
చినఁ బరవశులై సోలిన, మనుజేంద్రులఁ గనిరి కీశ♦మాన్యు లవు డనిన్.
*చ. దనుజవిభూత్తమాత్మజుఁడు ♦ తా రఘువర్యులయొూల నిల్చి బా
ధను గనఁ జేయలేక మహి♦తంబగు సాంత్వము గల్గువాఁడు గా
వున నట మాయఁబూని యల♦భూపకుమారులఁ గట్టివైచె నా
సునిశితసర్పబాణముల ♦ క్షోణిపయింబడి యుండునట్లుగన్. ౪౨ 1660

నలువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

నాగపాశబంధము.

చ. బలము ప్రతాపముం గలుగు ♦ పార్థివపుత్త్రుఁడు వైరితావుఁ దాఁ
దెలియఁగఁ గోరి వానరుల ♦ ధీరుల యూథపతీంద్రులన్ బలో
జ్జ్వలులను గాంచి సాశయముఁ ♦ జక్కఁగఁ దెల్పె సుషేణుపుత్త్రులై
బలముల నొప్ప నిద్దఱిని ♦ వానరవర్యుని నీలు నంగదున్. ౧౫ 1661
క. ఘనబలు సానుప్రస్థుని, వినతుని నాజాంబవంతు ♦ విక్రమమున నొ
ప్పిన ఋషభుని ఋషభస్కంధుని శరభుని నీపదుగురిఁ ♦ దోడనెయరయన్.
క. అరిజనకాలాంతకుఁ డా, ధరణీపతి యాజ్ఞ సేయఁ; ♦ దద్దయు మోదం
బురహిం గాంచుచు భీకర, తరువులఁ గొని యింద్రజిత్తు♦తావుఁగనుఁగొనన్.
తే. దెసల నంతట వెదుకంగ ♦ వెస నభమున
కుద్గమించిరి; జవముల ♦ నొప్పు వార
లైన వానరులన్ వారి ♦ నతసి దనుజ
వరతనయుఁ డస్త్రవేత్తయై ♦ పరఁగుఁ గాన. ౪౫ 1664
క. పరమజవంబును గల నిర్భరశస్త్రము లేచి వైచి ♦ వారిజవములన్
బరిపరి వారించెను; భీకరవేగము లొప్ప వెలయు ♦ కవు లాయదనన్. ౫౫
చ. దనుజ మహాస్త్రజాలములఁ ♦ దద్దయు భిన్నశరీరులౌచు నా
ఘనముల యంతరంబునను ♦ గ్రాలు దివాకరుభంగి నాతమ
స్సునఁ దగు నింద్రజిత్తుఁ గను ♦ చొప్పు నెఱుంగఁగఁ జాలరైరి; చ
య్యన సమితింజయుం డయిన ♦ యాదనుజోత్తముఁ డంత నీసునన్. ౬౫
సీ. సకలాంగకంబులఁ ♦ జక్కాడఁ జాలిన శరముల రామల♦క్ష్మణుల మిగుల
నొప్పించె; నిట్లుద♦నుజుఁడు క్రుద్ధుండయి విక్రమవంతులై ♦ వెలయువారి

---

* బబంధ తౌ రాజసుతౌ మహాత్మా-అనిమా. మూలమున నిట నింద్రజిత్తు విషయమున మహాత్మా యను విశేషణముకలదు. కావుననే తెలుఁగున "మహితంబగు సాంత్వముగల్గువాఁడు" అని ప్రయోగింపఁబడిరొ యని యెఱుంగునది.

బాణరూపములగు ♦ ఫణులఁ బ్రయోగింప వారిదేహములు దు♦ర్భరముగాఁగ
నంతరమే లేని ♦ యట్లుండె వారల క్షతజమార్గంబుల ♦ సాంద్రరుధిర
ఆ. మొక్కరీతిఁ గాత్రె; ♦ నుర్వీశతనయులు, వ్రణితదేహులగుచు ♦ వఱలి రప్డు
కుసుమయుతపలాశ♦[1]కురుహంబు చాడ్పున, నంత నింద్రజిత్తు ♦ హర్ష మలర.

క. విరిసిన కాటుకప్రోవనఁ, బరఁగెడు తనుకాంతి వెలయ ♦ భ్రాతల నాయి
ర్వ్వర కిట్లనియెన్ గనుఁగొనఁ, దరముం గానట్టి స్వీయ♦తనువున మిగులన్.

క. వినుఁ డేను నదృశ్యుఁడనై, యనిచేయుచునుండ నిర్జ♦రాలయపతియై
తనరెడు సురనాయకుఁడున్, ననుఁ జూడఁగఁ జేరలేఁ డ♦నన్ మీ రనఁగన్.

తే. ఎంతవారలు ? కోపాగ్ని ♦ నెసఁగు నేను
గంకపత్రాంచితంబులౌ ♦ కఱకుటమ్ము
లను బ్రయోగించి యిప్పుడే ♦ పనుపువాఁడ
యమునిసదనంబునకు మిమ్ము ♦ హర్షమలర. ౭౦ 1670

క. అని ధర్మవేత్తలగు నా, జనపతిపుత్త్రులకుఁ జెప్పి ♦ చయ్యనఁ దీక్ష్ణా
శనితుల్యశరవరంబులు, తనువులఁ జొప్పించి యతిము♦దంబున నార్చెన్. ౭౧

క. విరిసినకాటుకరాశిని, బురుడించి వినీలవర్ణ♦మున నొప్పిన యా
శరగణవిభుఁ డాసంగర, ధరణిం గోదండ మెంతొ♦దర్పము వెలయన్. ౭౨

క. పలుమఱు సారించుచు ను, జ్జ్వలభీమమహాంబకములఁ ♦ బరఁగించెను వా
రలపైన; మఱియు మర్మం,బుల నెఱిఁగిన యింద్రజిత్తు ♦ పూనిక మెఱయన్.

క. ధరణీంద్రకుమారుల దు,ర్భరమర్మస్థలములందు ♦ వాడిశరములన్
గరము క్రుధన్ నాటుచు సిం,హారవం బొనరించె మఱల; ♦ నానృపతనయుల్.

క. శరబంధబద్ధులై సం,గరమూర్ధమునందు నొక్క♦క్షణమాత్రమునన్
బరికింపఁ జాలరై; రా, తిరుణంబున భూరిచాప♦ధరులును వీరుల్. ౭౫ 1675

క. మనుజేంద్రునితనయులు నా, ఘను లారాఘవులు బాణ♦కాండాగ్రములో
య్యన నాటి యంగజాల, మ్మును నొవ్వఁగఁ జేయ మర్మ♦ములు శరపంక్తిన్.

క. విరియఁగ సోలి చలించుచు, నరుదుగ రజ్జువులు నూడ్చ ♦ నవనింబడు ని
ర్జరనాథకేతనంబుల, కరణిన్ ధరఁబడిరి కీశ♦గణ మార్తిఁ గనన్. ౭౭ 1677

ఉ. వీరులు రామలక్ష్మణులు ♦ వింతగ బాణమయాహిపంక్తిచే
ఘోరన బద్ధగాత్రులయి ♦ పొక్కుచు నెత్తురుకాఱుచుండఁగా
వీరులు పవ్వళించు స్థలి ♦ వేగమ చక్కఁగఁ బవ్వళించి గం
భీర మనంబులం బొగిలి ♦ పీడితులై పడియుండి రెంతయున్. ౭౮ 1678

1 కురుహంబు=వృక్షము.

క. ధరణీశుల గాత్రంబులఁ, గరతలములకొనలవఱకుఁ ♦ గాండంబుల చేఁ
బరిపరి నవిద్ధమైనది, పరికంపము గాంచ నదియుఁ ♦ బరికింపంగన్. ౧౯
తే. మఱియు భిన్నముగానిది ♦ నెఱి నొకటగు
నంగుళంబైన లేదయ్యె; ♦ నంతఁ గామ
రూపియును క్రూరుఁడును మఱి ♦ పాపియునగు
దానవుఁడు బాణములు వైవ ♦ ధరణిపతులు. ౨౦ 1680
క. పరితప్తులైరి వారల,వరతనువులనుండి ప్రస్ర♦వణమువలననుం
డి రయమున జలము గాఱెడు,కరణిని రక్తంబు మిగులఁ ♦ గాఱె భయదమై.
క. [1]మును పింద్రునిని జయించిన, దనుజుం డాయింద్రజిత్తు ♦ దారుణకోపం
బున వైచిన మార్గణములు, తనువున నాటంగఁ దొలుతఁ♦దా రాఘవుఁడున్.
క. అనిఁబడియె; మర్మములు నొ,చ్చిన; నంతట దనుజవరుఁడు ♦ చెలఁగి ఫణిశరా
ళిని వైచి పిదపఁ జక్కని,మొనలు దగన్ రుక్మపుంఖ♦ములు నగు తూపుల్.
సీ మఱి వేగముగఁ బోవు♦మార్గణంబులు నర్ధశరములు గొడ్డలి♦కరణి మొనలు
గల భల్లబాణముల్ ♦ వెలయు నంజలివంటిమొనలు గల్గినబాణ♦ములునువత్స
దంతతుల్యాంబక♦తతులు సింహాస్యముల్ గలబాణములుతురం♦బులునుదనుజ
చాపముక్తములయి ♦ క్ష్మాపాలమౌళిగాత్రమును నొప్పించె నం♦తట నతండు
తే శిథిలముష్టిబంధంబును ♦ జిత్రరత్న
భూషితముఁ బార్శ్వమధ్యమ♦ముల నతంబు
నైన కార్ముకమును మాని ♦ యారణాంగ
ణమున శయనించెఁ జేయ నై♦నదియె లేమి. ౨౪ 1684
క. [2]శరతల్పమునఁ బగుండిన, పురుషర్షభు రామచంద్రుఁ ♦ బొడఁగని జాలిన్
దురపిల్లి లక్ష్మణుం డిఁక, ధరణిం జీవింప మనెడు ♦ తలఁపును గాంచెన్. ౨౫
చ. సరసిజపత్త్రనేత్రు రఘు♦చంద్రుని నన్నను నాగబద్ధునిన్
ధరణిఁ బరుండఁ గాంచి పయి ♦ దారుణబాణము లేఁచుచుండ దు
స్తరతరశోకముం గనియె; ♦ ధాత్రిఁ బరుండిన రాముఁ గాంచి యా
హరివరు లెల్లఁ జిత్తముల ♦ నందిరి తాపము నిర్భరంబుగాన్. ౨౬ 1686
చ. అనిలసుతాదికీశవరు ♦ లందఱు నొక్కటఁ గూడి నాగబం
ధనమునఁ జిక్కియున్న వర♦దర్పుల రాఘవులన్ మహాత్ములన్
గనుఁగొని చుట్టుఁ జేరి వెతఁ ♦ గాంచుచు నిల్చిరి చేయఁ దోఁపమిన్
మనములు దుఃఖవార్ధిపరి♦మగ్నములై తగ నుండి రెంతయున్. ౨౭ 1687

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

---

1 క్రోధాదింద్రజితా యేన పురా శక్రో వినిర్జితః-అనియు. 2 స తత్ర లక్ష్మణో దృష్ట్వా నిరాశో జీవితే భవత్-అనియు,

౪౭ - వ సర్గము.

—నాగపాశబద్ధులం జూచి సుగ్రీవాదులు శోకించుట.—

చ. వనచరు లంతరిక్షమును ♦ వారకభూమిని గాంచుచుం గలం
బనిచయవిద్ధగాత్రులయి ♦ పర్విన బాధఁ బరుండియున్న యా
మనుజవరేణ్యులన్ సుగుణ♦మండనులన్ సమాపన్నులన్ గనుం
గొని రట రామలక్ష్మణులఁ ♦ గూర్మికి నాకరమైన వారలన్. ౧ 1689
ఆ. వృష్టి గురిసి నిలిచి ♦ వెలయు మేఘమురీతి, నిశిత బాణవృష్టి ♦ నిగుడఁ జేసి
యింద్రజిత్తు దివిని ♦ నెక్కడనో యణంగ,కుంభ చటుల ♦ ముఖ్యనుమున.
క. చనుదెంచె విభీషణుఁ డా,వనచరనాయకునితో ♦ వారల కింకన్
మునుపే మైందద్వివిదులు, హనుమత్కుముదులు సుషేణుఁ ♦ డానీలుండున్.
తే. అంగదుండును జేరి యా♦ర్యావతంసు
లైన రాఘవులం గాంచి ♦ యార్తిఁ గుందు
చుండి; రారాఘవులు చేష్ట ♦ లుడిగి మంద
ములగు నూర్పులు వుచ్చుచు ♦ నిలఁ బరుండి. ౩ 1691
క. తనువులు శోణితపూరంబున బ్రుంగఁగ బాణసర్ప♦ములు వర్వంగా
వనటం గుందుచు నొకపరి,ఘనఫణు లట్లూర్పుగములఁ ♦ గదఁగి విడుచుచున్.
సీ. మందవిక్రములయి ♦ మఱియొక్కపరి చేష్ట లుడిగి యంగములెల్ల ♦ నొక్కరీతి
రక్తంబునన్ మున్గ ♦ రంగారు కనకధ్వజంబులవలె నొప్పి ♦ శరసుయుములు
గా నొప్పుశయ్యల♦పైనఁ బరుండి రావీరు లొక్కకఁ రుష్ణు ♦ భార మూని
నట్లు కరాంఘ్రుల ♦ నల్లనఁ గదలించుచును శరజాలముల్ ♦ తనువులందు
తే. గాడి యుండంగ యూథప♦గణము తమ్ముఁ
జేరి కన్నీళ్లు వఱదలై ♦ క్షితిని బాఱఁ
జుట్టునన్ నిల్చియుండ నా♦క్షోణిమీఁదఁ
. బవ్వళించిరా యుంట నా♦ప్లవగవసులు. ౬ 1693
క. కనిరి విభీషణముఖ్యులు, మనముల వెతఁ గుంది; రాప♦మరభూమిని నుం
డి నభంబు దిక్కులను నా,వనచరు లారసియు నెన్ని♦భంగుల నైనన్. ౭
క. దనుజేంద్రు రావణిని మా,యను దాల్చి కనంగరాక ♦ యుండెడు నతనిఁ గ
న్గొనఁ జాలకుండి;రటమా,యను దాల్చిన యన్నిశాచరు ♦ నాగావణిని. ౮
క. *ఘనబుద్ధి విభీషణుఁ డా,తని వల్లపలం గనంగఁ ♦ దాఁ బూనుచు మా
యను దాల్చి యదృశ్యుండై, తనరఁగ నప్పాయఁగొని యు♦తని నొకచోటన్.
క. నిలుచున్నవానిఁ గనియెన్;, బలమున వీర్యమునఁ గార్య♦భంగి ననముఁడై
కలన నొరుఁ డీడులేకయొం, దెలఁగుచు వరదానమహిమ♦చే నితరులకున్. ౧౦

* తం తు మాయాప్రతిచ్ఛన్నం మాయయైవ విభీషణః-అపశ్యత్.

చ కనఁబడకుండ నభ్రమునఁ ♦ గ్రాలుచుఁ దేజమునన్ యశంబునన్
ఘనతరవిక్రమంబున ని♦కామము నొప్పుచు నున్న యింద్రజి
త్తును గనె నవ్విభీషణుఁడు; ♦ ఘోరపుశౌర్యము మీఱఁగా దశా
స్యుని తనయుండు రాఘవులు ♦ క్షోణిఁ బరుంటయు నాగపాశముల్
తనదగుశక్తి వారలను ♦ దద్దయుఁ గట్టియు వైచుటల్ గనెన్. ౧౧ 1698

చ. కని మది నెంతయున్ ముదముఁ ♦ గాంచి సురారులఁ బొంగఁజేసి యి
ట్లని వచియించె; దూషణు ఖ♦రాసురుఁ జంపిన యిమ్మహాబలుల్
మనుజవిభుల్ సహోదరులు ♦ మామకబాణము లంట సోలినా
రనువుగఁ జూడుఁడీ; యిచటి ♦ కాత్రిదశుల్ దనుజుల్ మహర్షులున్. ౧౨

తే. ఒకటిగాఁ జేరి వచ్చిన ♦ నురుఫణిమయ
బంధముల వీని వదలింప ♦ వశముగాదు;
వినుఁ డదెవ్వరిపౌరుష♦మునకు నులికి
పాటు గని నాదుజనకుండు ♦ వగలఁ గుందె. ౧౩ 1700

సీ. రాత్రియామంబుల ♦ త్రయమునం దొకయామమైనను నిదురను♦గానమి శయ
నమున్స్పృశింపకయెకా♦లము పుచ్చుచుండునో యెవనినిమిత్తమై♦యీపురమున
గలవార లెల్ల ని♦మ్ముల వృష్టికాలంబులందు జలంబు ల♦త్యాకులంబు
లైన చందమున దుః♦ఖార్తులై యుండిరో యట్టి రాముని దను♦జాళినెల్లఁ

తే. జంపివైవ నుద్దేశించి ♦ తెంపుమీఱ
నున్న వానిని నేనిదె ♦ యుద్ధమందుఁ
జంపినాఁడను; రామల♦క్ష్మణులు కపులు
సేతుబంధాదు లొనరించి ♦ క్షితితలమున. ౧౪ 1701

క. కనఁబఱచిన విక్రమములు, చనియెను నిష్ఫలములగుచుఁ ♦ జంచద్రీతిన్
గనఁబడు ఘనములు శరదృతువున నిష్ఫలములగుభంగిఁ ♦ బొంగణఁగుటచేన్.

చ. అని వచియించి పార్శ్వముల ♦ హర్షమునం దగు రాక్షసాళిఁ జ
క్కనిగతి మోదమున్ మిగులఁ ♦ గాంచఁగఁ జేసి కపీంద్రులన్ గడున్
వనచరసైన్యనాయకుల ♦ భాస్కరసూను విభీషణాదులన్
సునిశితబాణజాలముల ♦ సోలఁగఁ జేసె నతండు శక్తిచేన్. ౧౬ 1703

సీ. అరిజనకాలుఁడై ♦ యలరు నారావణి నవశరంబుల నీలు ♦ జవముమీఱ
నొప్పించి యవల మైం♦దుని నశ్లె ద్వివిదుని మూఁడేసి శరవర♦మ్ములను నొంచి
యామేటి విలుకాఁడు ♦ భీమరూపుండగు జాంబవంతుని యుర♦స్స్థలమునందు
శర మొండునాటి ని♦ర్భరవేగమున నొప్పుహనుమపై జ్యారవ ♦ మలరఁ దీవ్ర

తే. దశశరంబులు వైచె; యు♦ద్ధమున నతిజ
వంబుగల రావణియును దే♦జంబు మిగుల

వెలయుచున్న శరభగవా♦త్తులను నొవ్వఁ
జేసి రెండేసి శరముల ♦ నేసి కడఁక. ౨౦౹ 1704

క. త్వరపడి గోలాంగూలే,శ్వరుఁడైన గవాక్షు, డుఱియు ♦ వాలితనూజుల్
శరములఁ బెక్కింటిని నా,శరవరుఁ డాస్పుచును వైచె ♦ శౌర్యము పొంగన్.

క. బలధైర్యముల ననంగెడు, నలరావణి యుద్ధరంగ ♦ మందందుఁ గవీం
ద్రుల నగ్నిశిఖాభములగు, బలుశరముల నొంచి యార్చెఁ ♦ బటురవ మలరన్.

క. గురుబాహుం డారావణి, హరులన్ శరసంచయముల ♦ నార్తిం బొందిం
చి రయంబున భయపడఁగా, గరువంబునఁ జేసి నవ్వె ♦ కడుమోద మలరన్.

చ. దనుజులఁ గాంచి యిట్లనియెః ♦ దానవులార! చమూముఖంబునన్
ఘనభయదాహిబంధములఁ ♦ గట్టగ వానిఁ జిక్కి యుద్ధ భూ
మ్యవని నదె రామలక్ష్మణు ల♦హార్యమహాబలఁ బొందినారు మే
దిని బడియున్నచందమును ♦ దృష్టిగఁ గాంచుఁ డటంచుఁ బల్కఁగన్. ౨౪౹

తే. కపటయుద్ధంబు సేయు రా♦క్షసులు రావ
ణాత్మజుం డొనరించిన ♦ యప్పనికిని
జాల ముద మంది యాశ్చర్య ♦ మొలిఁ గనిరి;
జలదములఁ బోలుచున్న రా♦క్షసులు పిదప. ౨౫౹ 1709

క. మనుజేశ్వరుండు మృత్యువుఁ, గనె నంచుఁ దలంచి గొప్ప♦గా నార్చి దశా
ననతనయుని వినుతించిరి;, దనుజేంద్రుం డతఁడు మిగుల ♦ దర్పము పొంగన్.

*క. ధర నిట్టటు గదలక యేం, పరుండి యున్నట్టు నైన ♦ బయలుపడులు శా
తరుణమున నున్న యారఘు,వరులం గని చచ్చి రనుచు♦ స్వాంతము గనియెన్.

క. అని జయశీలుండగు నా,దనుజోత్తముఁ డంతటన్ ము♦దంబున దనుజా
ళిని నలరం జేయుచుఁ దాఁ, జనియెను లంకకును నసదు♦దయముం దెలుపన్.

క. ధరణీశులతనువులు ని,ర్భరబాణమయంబులైన ♦ బాహ్వాదులముల్
పరికింపరాక యుంగుళు,లరయుంగా రక్తమయము ♦ లౌట రణాధరన్. ౨౮ 1718

క. కని సుగ్రీవుఁడు భీతిలె;, వనటం గుందుచును దుఃఖ♦భారంబుననే
కనులను నశ్రువు లురల వ,దనమున దైన్యంబు దోఁచ♦ దనయు ట్లచటన్. ౩౦

క. వనచరపతి యుండుటఁ దాఁ, గనుచు విభీషణుఁడు పలికెఁ; ♦ గపివర! భయముం
గనుట యిఁకం జాలును నా,ర్తిని బాష్పము లిట్లు విడుచు♦రీతి వదలుమా!.

క. కలహము లన్నియుఁ దలఁచుగ, నిల నిట్టివియే జయుండె ♦ యెప్పుడు గలుగన్
వలయుననం దగు నియతులు, కలుగవు; వీరాధివీర! ♦ కపికులతిలకా. ౩౧౹

క. మనకు నదృష్టము కలదే, ననుపముబలులైౖ మహాత్ము♦లో వీరలు మూ
ర్ఛను మాని లేవఁగల; రీ,వును ధైర్యము మానియుండఁ ♦ బోలున చెపుమా!.

---

* హాతా విత్యస్వమన్యతి-అనిమా.

క. నను వేఱు దిక్కు లేకయు, చనుదెంచినవాని ధైర్య♦సహితునిగ నొన
ర్పను జను సత్యము ధర్మం,బును నమ్మి చరించునట్టి ♦ పురుషుల కెల్లన్. 33

*క. కలుగ దపమృత్యుభయమని;, పలికి విభీషణుఁడు వేగ ♦ పాణితలమునన్
జలములు గైకొని యాతని,సులలితశుభనేత్రములను ♦ సొంపుగఁ దుడిచెన్.

తే. ధర్మమతి యావిభీషణుం ♦ డర్మిలి నరి
మాయఁ గన్గొనఁ జేసి స♦మస్తగతుల
ధైర్యమును గల్గఁజేయు సు♦దకములఁ గొని
దనుజమాయాతిమోహాని♦ స్తరణమునకు. ౩౪ 1720

క. అనువగు విద్య జపించుచు, వనచరపతి కనులఁ దుడిచె ♦ భవ్యజలములన్
వనుజేజ్యుఁ డావిభీషణుఁ, డనుకంపన్ బుద్ధిమంతుఁ ♦ డాసుగ్రీవున్. ౩౫ 1721

తే. అలరఁజేయఁగఁ దన్ముఖ ♦ మట్టి తుడిచి
యప్పటికిఁ దగినట్టిదా ♦ చొప్పు మెఱసి
పలికె సుగ్రీవుతోడఁ దా♦ ట్రిలక యిట్లు;
వనచరేశ్వర! తఱిగాదు ♦ భయపడ నిది. ౩౬ 1722

తే. విను మతిస్నేహదోషంబు♦నను నిటు పురి
కొలుపఁగా నేమిసేయుదుఁ ♦ బలుకు మనెదొ
దాని కిది తఱిగా దిట్టి ♦ తరుణమందు
నదియు మరణంబునకు హేతు ♦ వగును జుమ్ము. ౩౭ 1723

చ. కనుక నధైర్య మి ద్దఖిల♦కార్యవినాశనహేతువౌట దీ
నిని విడనాడి రామవిభు♦నిన్ శరణంబుగ నమ్మియున్న యీ
వనచరసంచయంబునకు ♦ భవ్యహితంబును గూర్ప నెంచుమీ;
యొనరుపఁ జాలవే నటు న♦రోత్తముఁ డెత్తఱి మూర్ఛఁ దేఱునో. ౩౮

ఆ. అంతవఱకు రాము ♦ నరసి రక్షింపుమా
మూర్ఛఁ దేఱినంత ♦ మోహ మంది
యున్న మనల నెల్ల ♦ నన్నదమ్ములు వీరు
గావఁగలరు భీతిఁ ♦ బోవునట్లు. ౩౯ 1724

క. ధర నిటు శయనించిన రఘు,వరులకు నెప్పగిదిఁ దెల్వి ♦ వచ్చు మరల నం
చురుసంశయ మొందెదవో,హరివర యీనాగబంధ ♦ మారయ రాముల్. ౪౦

క. ఏమియుఁ జేయం జాలదు, త్స్మాండనుఁ డంతమొందెఁ ♦ గా యనుశంకన్
నీమానసమునఁ బూనకు, రామునిఁ దేజస్సు విడువ♦రామిఁ జెలంగెన్. ౪౧

క. గతజీవితులకు నీగతి, నతిశయతేజస్సు గలుగు ♦ టరుదుగదా; నే
మతి నెన్ని చేయఁదగు కృత్యతతులఁ జక్కఁగ నొనర్చు♦దనుక హరిపతీ!. ౪౨

* జలక్లిన్నేన పాణినా, సుగ్రీవస్య శుభే నేత్రే ప్రమమార్జ విభీషణః-అనియూ.

చ. మనమున ధైర్యమూని వగ ♦ మానుము నీబలు మెల్లఁ బూన్కిసిం
గనునటు లూఱడింపు మిఁకఁ ♦ గల్గును కార్యఫలం బటందువో
వనచరనాథ! యిప్లవగ♦వర్యులు సన్గను లెల్ల విప్పి సె
న్గొని యలయింద్రజి త్తనుచుఁ ♦ గొంకుచు నాగశిఖిముల్ ... ౭౭౯ 1779

సీ. భయచిహ్నములు చాలఁ♦బ్రబలుట నొక్కొకచో వెంగొని నొక్కొ♦చెప్పుకొనుచుఁ
బరుగె త్తఁగాఁ దగు♦భంగి రహస్యోక్తులను నాడుకొనుచుంటఁ♦గనఁగఁ బడెడు
నిట్టి సేనలకున్న ♦ యట్టిభయంబును జూడఁగాఁ దనుచున్న♦వాఁడ నేను;
వనచరు లందఱు ♦ మునుదాల్చి యవ్వలఁ బూనుహారంబును ♦ నిలుపుఱయఁ

ఆ. బాఱవైచినట్లు ♦ భయముఁ ద్యజింతురు
గాక యనుచు దనుజ♦కాంతుఁ డతఁడు
భానుతనయుతోడఁ ♦ బల్కి యాశ్వాసించి
పరుగువాఱఁ జూచు ♦ వనచరాళి. ౭౮౦ 1780

క. కని నేను రావణాసురు,తనయుఁడఁ గా ననుచుఁ బల్కి ♦ తగ నాఱడిలం
గను జేసె; మహామాయం, డనఁ దగు నాయింద్రజిత్తు ♦ హర్షము పొదలన్.

క. సేనావ్రజపరివృతుఁడై, తా నవు డాలంకఁ జొచ్చి ♦ తండ్రికడకుఁ జెం
పూని చని యోలగంబున, దానవనివహాంతరమునఁ ♦ దగు జనకునకున్. ౭౮౨

క. వలగొని మ్రొక్కుచును గృతాం,జలియై లక్ష్మణుని రామ♦చంద్రునిఁ బూన్కిన్
గలన వధించితి నని ప్రియ,ము౹రంగాఁ బలికె రావ♦ణాసురుఁ డంతన్. ౭౮౩

చ. దనుజులమధ్యభాగమునఁ ♦ దా విని వైరులు రామలక్ష్మణుల్
గనిరి వినాశనం బనుచుఁ ♦ గ్రన్నన హర్షము పొంగుచుండ ది
గ్గన నటనుండి లేచి తన♦గాదిలిపుత్రునిఁ గౌఁగిలించి యా
తనితల మూరుకొంచుఁ బ్రమ♦దంబున నావిధ మెల్లఁ జెప్పుమా!. ౭౮౪ 1784

క. అని ప్రశ్నసేయుజనకునిఁ, గని రావణి నాగపాశ♦గణమునఁ దా నా
మనుజేంద్రకుమారుల నొ,య్యన బంధించుటయుఁ జేప్ప ♦ లాపినవిధముల్.

క. తనుకాంతులు మాయం జే,సినరీతిని జరగినట్లు ♦ చెప్పెను; దనువా
త నతండు మహారథుఁడై, తనతనయునిమాటలు విని ♦ తద్దయు ముదముల్.

క. కని ముదము పొంద శ్రీరా,మునివలనన్ గలుగనున్న ♦ భూరిభయంబుల్
మనమున దిగనాడి తనూ,జునిఁ బొగడెం గాఢమున ♦ శుభవాక్కులచేన్.

నలుపదియాఱవ సర్గము సంపూర్ణము.

---

* త్రాపా జాగరపాఠ్యపా౹-అనిమూ.

౪౭ - వ సర్గము.

సీతకు రాక్షసస్త్రీలు నాగపాశబద్ధులౌ రామలక్ష్మణులఁ జూపుట.

చ. దనుజవరేణ్యునాత్మజుఁడు ♦ తాఁ జరితార్థుఁడు నౌచు లంకకుం
జనిన యనంతరంబ రఘు♦సత్తము, నీల,సుషేణు లార్తులై
హానుమయు నంగదుండు కుము♦దాహ్వయుఁడున్ నలుఁడున్ గవాక్షుఁడున్
వనచరవర్యుఁడౌ గజుఁ డ♦వార్యుఁడు నగ్గవయుండు గంధమా
దనశరభాఖ్యు లద్భుతని♦తాంతబలుండగు జాంబవంతుఁడున్. ౧ 1738

క. ఘనుఁడౌ ఋషభస్కంధుఁడు, వనచరపూజ్యుండు సత్త్వ♦వంతుఁడు నయి క్రొ
లినశతవలియును రంభుం,డనువాఁడును బృథువు పూన్కి♦నరయుచు నుండన్.

క. తక్కిన వనచరులంతయు, నొక్కట వ్యూహములరీతి ♦ నొప్పి ప్రబలులై
దిక్కుల నెల్లను గాంచుచు, మిక్కిలి యత్నములు చెలఁగ ♦ మించెడు వగలన్.

క. తరువులు కరములఁ దాలిచి, పరిపరి నడ్డమును నూర్ధ్వ♦భాగంబును నా
తురతం జూచుచు నొక్కెడ, ధరఁ దృణములు కదల దైత్య♦తతి వచ్చునటుల్.

క. తలపోయుచు మెలఁకువతో, మెలఁగుచు నుండంగ, నచట ♦ మిక్కిలిప్రమదం
బొలయున్ రావణుఁ డాత్మజు, సెలవునకున్ వీడుకొలిపి ♦ నెమ్మది దోఁపన్. ౫

క. జనకజఁ గాపాడెడు నా,దనుజాంగనలన్ స్వసన్ని♦ధానమునకు రాఁ
గను బిలిపించెను; దనుజాం,గనలుం ద్రిజటయుఁ దదాజ్ఞఁ ♦ గదలి రచటికిన్.

క. చను దెంచినవారలనుం, గని రాక్షసరాజు హర్ష♦కలితాత్ముండై
యనియెన్ వారలతో నా,తనయుం డా రాము నతని♦తమ్ముని ద్రుంచెన్. ౭

క. అను నీవార్తను సీతకు, వినుపింపుం డామె మీరు ♦ వేగమ నాదౌ
ఘనపుష్పకమునఁ జేరిచి, చని హతులై యున్న మనుజ♦సత్తమయుగమున్. ౮

ఆ. చూపుఁ; డెవనిదైన ♦ ప్రాపున గర్వించి
నాకు వశ్యురాలు ♦ గాక వనిత
యుండెనో యతండు ♦ ఖండింపఁ బడె నని
దీనిమగఁడు సహజు♦తో నిపుణత. ౯ 1746

క. కనుక నిఁక సీత సంశయ,మును మాని వెతం దొలంగి ♦ మునుపటివలె రా
మునియాశ మాని తనమృదు,తనువును సర్వాభరణవి♦తానంబులచేన్. ౧౦

తే. తగ నలంకృతయగునట్లు ♦ తా నొనర్చి
కొనుచు నన్నుఁ బొందఁగలదు; వా♦ల్గనులు గలుగు
జనకసుత యుద్ధమున మృతిఁ ♦ గనిన రామ
లక్ష్మణులఁ గాంచి తనయాశ♦లను వదలుచు. ౧౧ 1748

సీ. నాకంటె గతివేఱు ♦ లేకుండుటను మది వెనుకకు మరలించు♦కొనుచుఁ దాన
నన్నుఁ బొందఁగల దింక;♦ననిన దురాత్ముఁడౌ దనుజేంద్రువచనముల్ ♦వినుచునట్లె

చేయుద మేమని ♦ చెప్పి పుష్పకవిమానము గడకేగి రం♦భటను దనుజ
కాంతలు రావణా♦జ్ఞను బుష్పకముఁ గొని యాయశోకవనంబు♦నందు నున్న

ఆ. సీతకడకుఁ బోయి ♦ రాతఁడె భర్తృదుః
ఖార్తయగుచు స్రుక్కి ♦ యవనిఁబొరఁదఁ
బొరలుచున్నసీతఁ ♦ బుష్పక మెక్కించి
రవల దనుజలలన ♦ లామెతోడ. ౧౩౪ 1749

క. అల త్రిజటను నెక్కించి ర,వల రాముని నతనిసహజు ♦ బవరంబునయం
దిలఁ జచ్చిపడుండఁగ నా,వెలఁదికిఁ జూపుటకుఁ జనిరి ♦ వేతోడ్కొనుచున్.

తే. రావణాసురుఁ డంత హ♦ర్షమున లంక
యందు నల్లెడ ధ్వజపతా♦కాళిఁ గట్టఁ
గా ననుజ్ఞను జేసి ని♦కామవిభవ
మలరుచుండఁగఁ గ్రైసేయు ♦ నట్లు చేసె. ౧౩౬ 1751

క. పురమున నల్లెడలను రఘు,వరుఁ డాలక్ష్మణుఁడు గడఁగి ♦ బవరంబున నా
వరతనయుతోడఁ బోరుచు, గురుతరబాణముల చేతఁ ♦ గూలిరి నుండీ!. ౧౩౭

క. అని చాటించెను; ద్రిజటయు,జనకజయును బుష్పకమునఁ♦జని యిలఁబడి యు
న్ననిఖిలవనచరబలములఁ, గనిరో! మఱి యందు దనుజ♦కాంతు లలరుచున్.

చ. మనముల సంతసంబు దగ ♦ మానితరీతుల నుంటయున్ వగల్
గని హరివీరు లెల్ల రఘు♦కాంతుల పార్శ్వములం గలంగుచున్
గనులను బాష్పపూరములు ♦ గాఱఁగ నుండుటయుం గనుంగొనన్;
జనకజ యంత భూమిపయి ♦ శాత్రవభీకరులౌ రఘూత్తముల్. ౧౮ 1754

మ. శరవిద్ధం గని కత్తళంబులు చనన్ ♦ జాపంబులున్ జాఱి యా
ధరణిం దూలఁగ సాయకావళుల గా♦త్రంబుల్ ముహుర్భిన్నగన్
శరజాలాంతరమందు బాణమయమా ♦ శయ్యం దగం బవ్వళిం
చి రహిం బొల్పకయుండఁ జూచె వగలం ♦ జిత్తంబు భీతిం గనన్. ౨౦ 1755

చ. జనకజ యందు వీరులయి ♦ సారసపత్రవిశాలనేత్రులై
మనుజమహేంద్రులై తనరు ♦ మాన్యుల భార్గవుల నగ్నివుత్రులై
తనరు విశాఖున్కంధు నరి♦తప్పక పోలుచు బాణతల్పమం
దును శయనించి వల్లటిలి ♦ ధూళిని బ్రుంగిన వారిఁ గాంచెఁదాన్. ౨౧౪ 1756

క. కని యానరవర్యుల నా,ర్తిని బొందుచు దుఃఖపడుచుఁ ♦ దీవ్రనినాదం
బున నేడ్చెఁ జాలసే పా,జనకజః యనవద్యదేహ ♦ నతి యావేళన్. ౨౨౪

ఆ. అసితనేత్రములను ♦ నారఘురాముని
నాసుమిత్రతనయు ♦ నవనిఁ బొఱలు
చున్న వారిఁ గాంచి ♦ క్రన్నన విలపించె;
నంత శోకబాష్ప♦హతయు నగుచు. ౨౩ 1758

చ. సురలవలెం బ్రభావమున ♦ శోభిలు నారఘువర్యులన్ సహో
దరులను గాంచి చచ్చిరని ♦ తా మదినెంచుచు దుఃఖవార్ధిలో
నిరతము మున్గుచున్ వికచ♦నీరజనేత్రము లాకులంబులై
పరఁగఁగ నిట్లుపల్కెఁ దన♦భాగ్యవిహీనత కాత్మఁ గుందుచున్. ౨౮ 1759

నలువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౪౮ - వ సర్గము.

సీత దుఃఖించుట.

చ. తనపతి రామచంద్రుఁడు ని♦తాంతబలుండగు లక్ష్మణుండు నా
యని మృతి నొందుటం గనుచు ♦ నాజనకాత్మజ! శోకయుక్తమై
మనము తపింప జాలిగను♦మాటల నిట్లని యేడ్చె; నక్కటా
మును ననుఁ గాంచియే సుగుణ♦ముఖ్యులు భావివిదుల్ మహాత్మకుల్. ౧

క. *సాముద్రికలక్షణముల, నేమంబున నెఱిఁగినట్టి ♦ నిశ్చితమతు లీ
భూమిని బుత్రిణి, పతియుత, యౌ,మానినియామెయనుచు♦నాడిరొ పూర్వుల్.

తే. అట్టి జ్ఞానులు నీరాముఁ ♦ డంతమొందు
టను నసత్యము చెప్పిరి; ♦ మునుప దెవ్వ
రీమహాత్ముని నాభర్త ♦ నింపుమీఱఁ
గనుచు హయమేధముఖ్యయా♦గముల నిటఁడు. ౨౫ 1762

క. ఒనరించునవియు సత్రము,లను గావించునని తగువి♦లాసంబునఁ జ
క్కని పల్కులు పల్కిరొ యా, యనఘులు సుజ్ఞాను లీతఁ ♦ డంతంబొందన్.

క. అనృతము చెప్పినవారే, యనదగుదురు; దైవవేత్త♦లౌ బ్రాహ్మణు లౌ
య్యన నేను వినుచునుండం, గను నాసమ్ముఖమునందుఁ ♦ గలకాలంబున్. ౩౫

తే. నిత్యమంగళవతియగు ♦ నెలఁత యీమె
యనుచుఁ బల్కిరొ యాజ్ఞాను ♦ లనృతవాదు
లైరి రాముఁడు హతుఁడౌటః ♦ నేరు నన్నుఁ
గాంచుచున్ వీరభూపతి♦కాంత వగుదు ౪ 1765

తే. ధన్యురాలవు నీవని ♦ తగఁబలికిరొ
జ్ఞాను లవ్వార లీరఘు♦సత్తముండు
హతుఁ డిచటనౌట నన్ృతంబు ♦ ననువదించి
నట్టివారైరి గా; యన్య♦దంఘ్రిలందు. ౫ 1766

క. నరసిజరేఖ లివే యి,క్కరణిన్ గన్పట్టెడున్ ని♦కామం బిలనీ
సురుచిర రేఖలు గలనుం,దరులు మహారాజునకును ♦ దారలె యగుచున్. ౫౫

---

* ఊచు ర్లక్షణినో యే మాం పుత్రి ణ్యవిధవేతిచ-అసిమా,

సీ. వారితోఁగూడి య♦పారలక్ష్మిం గూర్చు సామ్రాజ్యమునయందుఁ ♦ జారురీతి
నభిషిక్తలే యగుదు రట♦య శ్వినాయఁ దు గేలసమ్మ మ ♦ రెయ్యనొ యిటుంగ;
దార్భాగ్యవతులగు ♦ తరుణు లీలక్షణములఁ గూడి నైధవ్య♦ఫలము నొందు
దురో యట్టి విధములో ♦ దుర్లక్షణము లెంత వరికించినను గనఁ♦బడ దీయున్న
తే. వకట! నాయందుఁ గల్గిన ♦ యఖిలభద్ర
లక్షణమ్ములు గన నిష్ఫ♦లంబు లయ్యె:
ధ్వజముఖేతరబహుచిహ్న♦వాగయుక్త
ములగు నీపద్మరేఖలు ♦ తలఁచి చూడ. ౭౫ 1768

తే. పద్మగలనను నీయగ్ర♦వరము సాగ్ర
ముగను జెల్లించునని శాస్త్ర♦ములఁ గనఁబడు
నిచట రాముఁడు హతుఁ డౌట ♦ నివ్వి నాకు
మాత్రమే నిష్ఫలము లయ్యె ♦ మాట లేల. ౮ 1769

సీ. కురులు సూక్ష్మంబులు♦సుకుచిరములు సమంబులునయి నల్లఁగాఁ♦బొల్పువిూఱు
చున్నవి, కనుబొమల్♦లొండొంటితోఁగూడ కున్నవి నా దంతము♦లొప్పు మిగుల
వృత్తంబులై తగి ♦ వెంద్రుకలే లేక వఱలెను నిదె నాల♦వఱలు మిగుల
దట్టముగాఁ గూడి ♦ తనరారుచున్నది [1]శంఖములనఁగను ♦ జను సముననయు
గప్రాంత[2]ఫాలభా♦గంబులు నయనముల్ పద్మకోశవ్రుల గు♦ల్భములు నుచిత
తంబులై యున్నవి; ♦ తగినట్లు గుంద్రనై యఁగునఖంబులు ♦ నినాదుచిర
ములునయి నాచేతి♦వేళ్లఁదికీఁ దగినట్లు నసుములై యున్న వి♦ స్తనములు నవి
రళములై ప్రభువులై ♦ లలితనిమగ్న చూచుకములై యున్నవి ♦ సొంపుగల్గ
నాభిచుట్టును సము♦న్నతిఁ గాంచి యంతరమందు నిమ్నంబయి♦యలరుచున్న
దురము పార్శ్వంబులు ♦ పరఁగుచున్నవి కంఠంబులు పుస నామేని♦వర్ణ మమల
మణివలె స్వచ్ఛమై ♦ గణనకు నెక్కుచుఁ గనఁబడుచున్న ది♦తనురుహములు
మెత్తగానున్నవి ♦ మించుశాస్త్రజ్ఞు లీపాదాంగుళంబులు ♦ పదియుఁ బాద

తే. తలములును జక్కఁగా నేలఁ ♦ దాఁకి యుంట
నన్ను శుభలక్షణాఢ్యగా ♦ సన్నుతించి;
రట్టి పృథులయవాఖ్య రే♦ఖాన్వితములు
కరపదంబులు నడుమ యం♦తరము లేక. ౧౨౫ 1770

క. తనరుచు సమధిక కాంతిం, గనియున్నవి; విప్రవరులు ♦ కన్యాచిహ్న

---

1 శంఖే నేత్రే కరౌ పాదౌ-అనినాదా. శంఖేఽ నేత్రే హ్రాంత్యర్ధభాతు: లాటవాక్య, అని వ్యాఖ్య. 2 ఫాలశబ్దమునకు ఫాలమని దాక్షిణాత్యపాఠము. ఈశబ్దము మేదినీకోశమున భాదివర్గమున నున్నది ఫాదివర్గమున నెందును జేర్పఁబడలేదు. భాం లాతీతి అనివ్యుత్పత్తిచే నిది ఫాలమేకాని ఫాల మూకాదని తోఁచెడు. ఫాలమనుటు దాక్షిణాత్యపాఠ మెట్లుసాధువో విదకవలయు.

శిని దెలిసినవారలు నను, గని మందస్మితను గాఁగ ♦ గణుతించి రోగిన్.

క. పెనిమిటిత్రోడం జెలఁగుచు, ననుపహురాజ్యపదమందు ♦ నభిషేకం బీ
వనిత గనునంచు దైవ, జ్ఞనికర మవు డనియె నది య♦సత్యం బయ్యెన్. ౧౪

తే. సహజులా వీర లాజన♦స్థానమందు
నంతటను నన్ను వెదకుచు ♦ నవల నాదు
స్థానము నెఱింగి నాకయి ♦ దాఁటరాని
జలనిధిని దాఁటి తుదకు నీ♦స్థలమునందు. ౧౪॥ 1773

క. తెగిపోయె గోష్పదాకృతి, వెలసిన యీదనుజమాయ ♦ విధి ప్రతిహతియుం
గలిగినకతమునఁ బడి రీ,యలఘులు రాఘవులు వారు♦ణాస్త్రవరంబున్. ౧౫

క. అనలాస్త్రము నైంద్రాస్త్రము, ననిలాస్త్రము బ్రహ్మశీర్ష♦మనునస్త్రముఁ బొం
దినవారుగాదె; యయ్యవి, చనియె నదెవ్వటికి విగత♦సారము లగుచున్. ౧౬

క. మాయఁగొని యింద్రజిత్తని, నే యెడలం గానరాక ♦ యింద్రోపములై
నాయాధారములై తగు, నీయనఘులఁ జంపె నాకు ♦ నెది దిక్కునికన్. ౧౭

క. అని శ్రీరాఘవు దృక్పథ,మునఁబడిన విరోధి యెంత ♦ మొనగాఁడైనన్
గనువాఁడైన మనోజవ,మును బ్రాణములుండ మరలి ♦ ముందటిస్థలికిన్. ౧౮

*చ. అరుగఁగఁ జాలునే యతియు ♦ నద్భుతబాహుబలాఢ్యుఁడైన భూ
వరుఁ డనుజాన్వితుండయి య♦భవ్యగతిన్ హతుఁడై దురంబునన్
ధరణిఁ బరుండినాఁడు గద ♦ దానవ కాల మొనర్పరానిదై
బరువగుకార్య మేదియును ♦ బాగుగ నెంచినఁ గానరాదిలన్. ౧౯ 1778

తే. దైవమును గెల్వ నెంతయుఁ ♦ దరము గాదు;
జాలిఁ బుట్టించు స్థితిఁ జూడఁ ♦ జాలియున్న
యత్తగారిని గౌసల్య ♦ నాత్మలోనఁ
దలఁచుకొనునప్డు నామహో♦దారు రాము. ౧౯॥ 1779

క. ఘనబలశాలిని లక్ష్మణు,నను నాజనయిత్రి నాశ♦నంబునఁ దలపో
సి నరున్ దుఃఖం బంతగఁ, గనఁబడ; దాసాధుశీల ♦ కౌసల్య మదిన్. ౨౦

క. వనవాసవ్రతమును జక్కనిగతిఁ బదునాలుగేండ్లు ♦ గావించి ధరా
తనయయు లక్ష్మణరాములు, చనుదే నే నెపుడు చూడఁ ♦ జాలదునో కదా.

క. అని నిరతము చింతించుచుఁ, గనుచుండును మార్గమునుచుఁ ♦ గామిని యేడ్చెన్
జనకజ యిటు పలవింపం, గని త్రిజట యనంగ నొప్పు ♦ కర్బురసతి తాన్.

తే. పలికె నిట్లని; దుఃఖింప♦వలదు దేవి, నేఁడు నీపతి బ్రదికి యు♦న్నాఁడు సుమ్ము
తల్లి! యీయున్నదమ్ము లీ♦ధారణీశు,లైన శ్రీరామలక్ష్మణు ♦ లరసిచూడ. ౨౧॥

క. జీవించి యున్నవారని, భావంబున నమ్మఁ జేయ ♦ స్పష్టములగుచున్

* నకాల ప్యాతిభారో స్తి-అనిమా.

వేవిధముల ననుభూతము,లై వఱలెడు కారణములు ♦ నగపడునాకున్. ౨౩

క. వానిం జెప్పెద వినుమా!, నీనాథుఁడు నిహతుఁడగుట ♦ నిక్కమ్మయ్యెన్
మానిని! యోధులముఖములు, గానంబడ నిట్లు క్రోధ♦కలితము లగుచున్.

తే. హర్షపర్యుత్సుకములుగా ♦ నగపడవిటు;
జానకీ! యీరఘూత్తముల్ ♦ వచ్చియున్నఁ
బుష్పకం బనుపేర నొ♦ప్పుచును దివ్య
మైన యీవ్యోమయాన మ♦నూనరీతి. ౨౪ 1786

క. నిను నిట్లు దాల్చియుండదు;, వినుము ప్రధానుఁ డగునట్టి ♦ వీరుఁడు హతుఁడ
య్యెనయేని యట్టిసేనలు,మనముల నుత్సాహ మెడలి♦ మ్రాన్పడుచుఁ గడున్.

తే. యత్నముల వీడి జలము♦లయందు నోడ
నడవుమానిసి లేనట్టి ♦ నౌకరీతి
యుద్ధములలోనఁ దబ్బిబ్బు ♦ లొందుచుండుఁ
దమకు నాధారభూతుండు ♦ ధరణిఁ బడుట. ౨౬ 1788

చ. వనచరసైన్య మిద్ది బల♦వంతముగాఁ దగి శత్రుపాటనం
గనక భయంబు నొందక ని♦రామయమౌదంబున రామలక్ష్మణుల్
గనరు వినాశనంబని త♦గన్ వచియించితిగాదె నీకు నా
ఘనులను గాచుచున్నది; సు♦ఖంబుగ క్షేమయుతైన గుర్వులన్
వనరుహమిత్రవంశజులు ♦ వర్ధితకీర్తులు ప్రాణయుక్తులే
యని మదినమ్మకంబు గన♦వమ్మ! రఘుప్రవరుల్ సజీవులే
కనుఁగొనవమ్మ! మైత్రిమెయిఁ ♦ గాంతరో! యింతగ నొక్కి చెప్పెదా
న; *ననృత మింతదాఁకను మ♦నంబున నైన వచింపలేదు సూ!. ౨౭ 1789

క. నే నిఁకముం జెప్పుటకుం,గాని యబద్ధమును జెప్పఁ♦గాఁ బూనను నో
జానకి! పాతివ్రత్యము,చే నుల్లాసమును గూర్చు ♦ శీలవతివి సూ!. ౨౮ 1790

క. కనుకని నీయం దెంతయు, మనములరదు నాకుఁ ద్రిదశ♦మాన్యుని తోడ్పా
టును గని దేవాసురు లే,వున వచ్చిన వీరి గెలువఁ ♦ బోల దనియెదన్. ౨౯

తే. బ్రదికియుంటకు గుర్తులౌ ♦ బలముఖప్ర
సాదముఖలక్షణములను ♦ జక్కఁగాంచి
యట్టికల నవ్వు నేఁగాంచి ♦ యరసి నీకుఁ
జెప్పితిని మైథిలీ! నే వ♦చించినట్లు. ౩౦ 1792

క. అనుపమసుమహాచిహ్నము,లను వీనిని మెల్లఁగా ని♦లాతనయా! నీ
వును జూడు మూర్ఛమున్గిన, ఘనమతులన్ వీరివదన♦కాంతి విశదమూ!. ౩౧

---

* అనృతం నోక్తపూర్వం మే నచవక్ష్యే కదాచన-అనిమూ.

క. ఆయుస్సు చెల్లి యసునము,దాయములను బాసియున్న ♦ తనుధారులకే
యే యెడలఁ బ్రాయికంబుగఁ, బాయును ముఖకాంతివిక్రృతిఁ♦బరఁగుం జుమ్మీ.
సీ. జానకీ! రామల♦క్ష్మణవిషయంబున నిట్లు శోకంబున ♦ నిందు ముఖవి
కారంబునొందకు♦వారుచచ్చిరటంచుభ్రమను బూనకు మింక♦స్వాంతమందుఁ
గుందుఁ బొందకుమ యీ♦క్షోణీశపుత్రులుజీవించియుంటకుఁ ♦ జెల్లుఁగాని
యది యశక్యమ్ము గా♦దనియె; నింతట సురకన్యకవంటి యా♦కుమతనూజ
తే. త్రిజట చెప్పినమాటల♦తీఱు వినుచు, నంజలింబట్టి నీవన్న♦యట్లె వీరు
బ్రదికియుందురు గాకని ♦ పలికె; నంత,టను మనోజవపుష్పకం♦బును మరల్చి.
క. దీనాననయై తగునా, జానకినిం ద్రిజటతోడ ♦ సరగునఁ బురికిన్
దానవకాంతలు గొనిచని, యా నెలఁతను ద్రిజటతోడ ♦ నందుండి తగన్.
క. అవరోహింపం జేయుచు, జవమున నావనముఁ జేర్చి ♦ సమధికమగు పూ
న్కి వఱల రక్షించిరి; ది,వ్యవనం బది వివిధవృక్ష♦బహుళం బగుచున్. ౩౬
చ. దనుజమహేంద్రుకేళికి ని♦తాంతము యోగ్యము నొచు నొప్పె నా
వనము నశోకనామకము ♦ వారిజనేత్రయుఁ జేరి సంగరం
బున నల రామలక్ష్మణులఁ ♦ బోలఁగఁ జూచినరీతినిన్ మనం
బునఁ బరిచింతసేయుచును ♦ *భూరివిషాదము నొందె నచ్చటన్. ౩౭ 1798

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - వ సర్గము.

రాముఁడు కొంత తెప్పతిల్లి లక్ష్మణునిం గాంచి దుఃఖించుట.

క. వనచరతిలకులు సుగ్రీ,వునితోడం గూడి బలము ♦ పొంగఁగఁ దగియుం
డినవారయ్యును సంగర, మున ఘోరభుజంగబంధ♦ముల బద్ధులైరి. ౧
క. ఉరగంబులవలె నూర్పులు, పరిపరి వెలిఁబుచ్చుచున్ వి♦భంగముగా నె
త్తురుగాఱ రామలక్ష్మణు, లురుచిత్తులు భూమిఁబండి ♦ యుండఁగ వారిన్.
క. పరివేష్టించుట వగలం, బరిపూర్ణులు నగుచునుండ; ♦ వరవిక్రముఁడై
పరఁగెడు రాముండు తదవ,సరమున నహిపాశరూప♦శరబద్ధుండై. ౨౫ 1801
క. బలవంతుఁడు ధీరుఁడునై, చెలఁగుటచే మూర్ఛఁ దేఱె; ♦ క్షితిఁబడి బాణం
బులు మిగులఁ గ్రుచ్చుకొన న,స్త్రమ్ముల రక్తముగాఱ దుఃఖ♦మును బైకొనఁగన్.
తే. దీనవదనంబునం దగి ♦ మాననీయుఁ
డైన తమ్ముని లక్ష్మణు ♦ నపుడు గాంచి
యాతురుండయి విలపించె; ♦ నార్తి నాదు
తమ్ముఁ డని నిర్జితుండయి ♦ ధరఁ బరుండ. ౪౫ 1803

* పరం విషాదం సముపాజగామ-అనియూ.

క. కనుఁగొనుచున్నాఁడనె యిఁక, జనకజతో నేమి పని? యెయు♦నంగెదు ప్రాణం
బును గూడ నింక నేటికి, నని విడచిన యొసఁగు సీత♦నంటి వదఁతునోక. ౫

క. సంపాదింపఁగవచ్చును, దెంపున సచివుండు యుష్క♦ధీరుఁడునగు నీ
తెంపఱి లక్ష్మణువంటి నిలింపసముఁ భ్రాతఁ బొంద♦నే నెటులైనన్. ౬

తే. అలసుమిత్రను నానంద♦కలితఁ జేయు
నీతఁడే మృత్యువును బొందె♦నేని నేను
వానరులు వీరు చూడంగఁ♦బ్రాణములను
వదలువాఁడ; నయోధ్యకుఁ♦బ్రవరగఁ బోయి. ౭ 1806

క. జననికిఁ గౌసల్యకు నే, నని చెప్పుదుఁ? గైకఁ గాంచి♦యుమిడ గుఱిచి యే
మనిపల్కుదు? నేనొకఁడనె, చనుదునయోఁ గన్నుసుతుని♦జాడఁ దెలియఁగన్.

చ. *మనమున సంతసంపడుచు♦మానితచిత్త సుమిత్ర పుత్రుజుం
గనుఁగొనలేక తద్విధముఁ♦గ్రన్నన నే వచియింపఁగా వగన్
విని గతవర్ణయై వణఁకి♦వే తపియించెడు నావు పోల్కిగాఁ
గను, గురరీవిధంబునఁ ద♦గన్ రోదనసేయుచు నుండె నయ్యెడన్. ౯ 1808

క. ఏమనుచు నూఱడింతును, నేమని శత్రుఘ్నుఁ గీర్తి♦నసుఁగు భరతు నే
నేమాటలఁ బలుకుదు; న, న్నేమఱికయు కాననమున♦నేఁ దెంచి తమిన్.

క. పరిచర్యసేయు నాసోదరు లక్ష్మణు విడిచి యుంటఁ♦దరలి పురికి నే
నరిగిన సుమిత్ర నీసోదరుఁ డెక్కడ వచ్చుఁ గాద♦తా మును నీతోన్. ౧౦

క. అనుచు నిటు లుపాలంభించిన నెట్లు సహించి యుండుఁ♦జిత్తమున నయో;
మనియుంట నిష్టపడ నిఁకఁ, దను విచ్చుటనే తృణంతుఁ♦ద్వరపడి కడఁకన్.

క. వనమునకున్ లక్ష్మణుఁ డో, డ్కొనివచ్చెను దుష్కృతంబుఁ♦గూర్పంగల యీ
పని నొనరించితినే చీ, యనార్యుఁడను దెక్కుమాట♦లన నేల యిఁకన్.

క. నాకొఱకుఁ గాదె లక్ష్మణుఁ, డీకరణిన్ ధరఁ బనుండె♦యిప్పు గతాయు
శ్రీకుండై యున్నాఁడని, ఘూకాంతుం జేద్భి తిమ్ముఁ♦బాఁగని యనియెన్.

తే. నేను దుఃఖించుచుండఁగ♦నీవనిశము
చక్కఁగా నూఱడింతువు♦శమును పురికి
నీవు చన నింక వగపాలు♦నేను గాఁగఁ
బలుకఁ జాలవుగద గుణ♦వారిరాశి. ౧౩ 1814

క. దురమున నెవఁడి త్తఱిఁ గ,వ్వుగులను వధియించి వార♦ధూమిని బపని
ర్భరశక్తిఁ జేసెనో యా, వరవీరుం డీధరిత్రి♦వైరి హతుండై. ౧౪ 1815

క. పడియున్నవాఁ డయో; యీ,తఁ డివ్విధు డిటు రక్తసిక్త♦తనుఁడై శరముల్
గడునాటియుండ నిచ్చటఁ, బడి యాకొరతల్పమునందు♦వైగులు నవ్వన్. ౧౫

* వివత్సాం వేపమానాం చ క్రోశంతీం కురరీ మివ-అనిశమ్.

తే. అస్తమయ మొందు భాస్కరు♦నట్లు వెలయు
చున్నవాఁడు; శరవ్రజ ♦ మొగిని మర్మ
ములను నెల్లెడ నాటుటఁ ♦ బలుకనేర
కున్నవాఁ డక్కటా! చెప్ప♦కున్న నేమి. ౧౬ 1817

*క. ఈతనిదృగ్రాగంబున, నేతనువున నితనికున్న ♦ యీబాధలు నా
చేతస్సునకుం దెల్పెడు, నీతఁడె, గురుకాంతిగల్గు ♦ నీతం డెలమిన్. ౧౭ 1818

చ. వనమున కేను వచ్చుతఱి ♦ వారక నన్నెటువెంబడించి వ
చ్చెనో యటు లేను నంతకుని ♦ జేరఁగ నీతఁడు పోవునప్పు డీ
తనివెనువెంటఁ బోయెదను; ♦ దత్పరుఁ డీతఁడు బంధుజాలముం
దనిశము నేమ మూని నను ♦ నాదృతిమీఱఁగ వెంబడించుఁ జూ!. ౧౮

సీ. ఈలాటిమహనీయుఁ ♦ డిపు డనార్యుఁడనగు నాదుర్ణయములచే ♦ మేదిని నిట
దురవస్థ నిట్లు పొం♦దుచునున్నవాఁడయో; విక్రమాఢ్యులలోన♦వీరుఁడితఁడు
తా నెంతదోషంబు ♦ మానసంబున నొందెనేని నాతోఁ బ్రీతి♦లేని యట్టు
పలుకులనుంగాని ♦ పరుషోక్తులంగాని పలుక నే విన లేదు ♦ పంతమూని

తే. యొక్కతఱినైన; నీవీరుఁ ♦ డుక్కు మిగిలి
కరయుగంబున నొప్పియుం ♦ గరసహస్ర
మునఁ జెలంగెడుకార్తవీ♦ర్యునిని మించుఁ
బంచశతబాణములు గూర్చి ♦ వైచు నపుడు. ౧౯ 1820

క. ధనువునఁ బంచశతేషువు,లనుగూర్చి యతండు కరవి♦లాసము మీఱం
గను వైచు నంతలో నీ,యనూనవిక్రముఁడు శరము ♦ లన్ని విడుచుఁజూ!. ౨౦

క. కనుకని బాణాస్త్రములం, దనూనమగుశక్తి నధికుఁ ♦ డాతనికంటెన్;
ఘనమతియా శతముఖు విశి,ఖనికరములఁ గూడఁ గొట్టఁ♦గలవాఁ డెవఁడో.

తే. అట్టి లక్ష్మణుఁ డతిమృదు ♦ వైనశయ్య
పయిని శయనింపఁ దగినవాఁ♦డయియు నిపుడు
వైరిహతుఁడయి ధరణిపైఁ ♦ బండియున్న
వాఁడు; నే నవ్విభీషణు♦తోడ నపుడు. ౨౧ 1823

క. నినుఁ బతిసేసెద దనుజుల, కని పల్కితి నట్లుచేయ ♦ నైతిఁ గనుకఁ జె
ప్పిన బొంకుమాట తప్పక, ననుఁ గాల్పం గలదటంచు ♦ నానాగతులన్. ౨౨

రాముఁడు సుగ్రీవుని కిష్కింధకుఁ బొమ్మనఁగా విభీషణుఁడు వానరుల నాపి రామునొద్దకు వచ్చుట.

ఆ. పలికి పలికి; ప్లవగ♦పతిని సుగ్రీవునిఁ, గని వచించె నిట్లు ♦ వనచరేశ
యీక్షణంబ తరలి ♦ యిటనుండి కిష్కింధ, కరుగఁ దగును నట్టు ♦ లరుగ వేని.

* దృష్టిరాగేణ సూచ్యతే-అనిమా.

క. నే నిట లేకుండుటయుం, దా నెఱిఁగి దశాననుండు ♦ దర్పబలయుతుం
డై నన్నుఁ దరిమి కొట్టును;, నూనుని నంగదుని సఖులు ♦ సౌరవితతులన్.

తే. నలుఁడు నీలుఁడు లోనగు ♦ ఖలజనాంత
కరులుగాఁ దగు కపులతో ♦ సరిదధీశు
దాఁటుమా; హనుమయును యు♦ద్ధమున నొగులు
చేయలేనట్టి కార్యముల్ ♦ చేసినాఁడు. ౨౭॥ 1827

సీ. జాంబవంతుండు ఋ♦క్షస్వామి, యాగవాక్షుండు గోలాంగూల♦కూటవిభుఁడు
సమరంబొనర్చిరి ♦ సంతసించితి నేను; సంగిదుండును మైందుఁ♦డాద్వివిదుఁడు
నని యొనర్చిరి, యుద్ధ♦మును ఘోరరీతిఁ గేసరియు సంపాతియు ♦ సల్పినారు;
గవయు, గవాక్షులు ♦ గజశరభులు మఱియుఁ గల వానరవీరు ♦ లెల్ల నాడు

తే. విషయమై ప్రాణములనైన ♦ విడువఁబూని, సంగరం బొనరించిరి ♦ సకలకీశ
పాలకా! యేమొనర్చిన♦నేల? కడకు,*దైవమును మీఱమి స్వ్యల♦శరముగాదు.

చ. అరిజనసూదనా! వనచ♦రాధిప! నెచ్చెలి యొంటమాన మి
క్కరణి నొనర్పఁగాఁ దగునొ ♦ కాదన కంతటి కార్య మీవు ధ
ర్మరతిని గాంచు శీలమున ♦ రాజిలువాఁడవు గాన ధర్మమే
వరున నశించెనో యనుచు ♦ స్వాంతమునన్ భయమంది చేసి తీ
వరసియె ధర్మమూలముల ♦ నంచు వచించి కపీశ్వరాళితోన్. ౨౯॥ 1829

చ. వనచరవీరులార! యెటు♦నంటి యవస్థలకైన నోర్చి మి
త్రునివనిఁ జేసినార లిఁకఁ ♦ దోఁచిన యట్లు చనుండు నేను మీ
కనుమతి నిచ్చినాఁడ; నన ♦ నాప్లవగేంద్రులు రాముఁ జేద్వఁగా
విని వగ నత్తు లెత్తినడ ♦ వీడిరి నేత్రజలంబు లాప్తులై. ౩౦॥ 1830

క. కరమున గదఁ దాలిచి యా,తరుణమున విభీషణుండు ♦ శస్త్రులమూల ని
ర్భరశక్తి నిలువరించుచుఁ, ద్వరపడి శ్రీరాముఁ డున్న♦స్థలముం జేరెన్. ౩౧॥

క. నీలాంజనచయమట్టులు, గ్రాలెడు తనువునను వచ్చు ♦ క్రవ్యాదవగున్
శిలయుతు నవ్విభీషణు, నోలిం గని ప్లవగనస్య ♦ లుగుబలులయ్యెన్. ౩౨

తే. పరుగులెత్తిరి రావణి ♦ మరలవచ్చె
నేమొ యనుభీతి; [చేష్టల ♦ నెల్లమాని
యుపగతజ్ఞానులై సమ♦రాంగణరజ
ములను బొరలుచు శరతల్ప♦ములఁ బరుండి. ౩౩॥ 1833

క. కనుఁగొనరానట్టి యవస్థను బొందిన రాఘవులను ♦ దాఁ గన వచ్చెన్
దనుజేంద్రుఁ, డంత రాఘవు, లని నిలఁబడి యుండుటయును ♦ నాతనిరాకన్.

* న చాతిక్రమితుం శక్యం దైవమ్-అనిమా.

505

ఆ. కాంచి యింద్రజిత్తు ♦ కడఁగి వచ్చెనో యేమొ
యనెడు శంకనొంది ♦ యనిలహతము
లైన ఘనములట్లు ♦ లతిశయవ్యథనొంది
రట్టి యవసరమున ♦ నార్తులగుచు.] 1835

నలువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

విభీషణుని సుగ్రీవుఁ డాశ్వాసించుట.
గరుడుండు రాఁగా నాగపాశములు వదలిపోవుట.

క. అంత మహాతేజుఁడు బల,వంతుఁడు కపిరాజు ప్లవగ♦వాహినులు భయ
స్వాంతముల నవుడు పాఱుట,కెంతయుఁ దగుకారణంబు♦నెఱుఁగకత్వరతోన్.

క. వనచరులం గని తా ని,ట్లనియెన్ మనసేన యిద్ది ♦ యంబువులం దో
య్యనఁ బ్రతికూలమహానిల,మున హతమౌ నౌకరీతి ♦ మోములయందున్. ౧

తే. దైన్యముం దోఁప వ్యాకుల♦త్వమును గనియె
నేలొకో యని ప్రశ్నింప ♦ నెదుటనున్న
వాలితనుజాతుఁ డంగదుఁ ♦ డాలకించి
పలికె నిట్లని సుగ్రీవు♦కలఁత దీర్ప. ౧౫ 1838

సీ. దశరథభూపునా♦త్మజులు మహాత్ములునగు రాఘవుండు మ♦హాబలుఁడగు
నాలక్ష్మణుండు దే♦హముల బాణంబులు కడు నాట రక్తసి♦క్తతనులగుచు
శరతల్పములయందు ♦ శయనించి యుండుట గనలేదె నీవిప్డు ♦ కారణ మిది
తప్ప వేఱొకటి యు♦త్తరి లేదు నాన్ వనచరపతి పుత్రువ♦చనములు విని

తే. రఘుకుమారకు లిట్లు ధ♦రంబరుండు
టందులకుఁ గాదు హేతువం ♦ చరయ లేదు
భయనిమిత్తము వేఱొండు ♦ పరఁగియుండ
వలయు దీనికి నేలన ♦ వరుసవినుము. ౪ 1839

క. వనచరులు వీరు వదనము, లనూనదుఃఖమును జూప ♦ నతిభయము తగం
గను లట్టె విప్పి చూచుచు, ననికిం దగుతరుశిలాది♦కాయుధతతులన్. ౪౫ 1840

ఆ. పాఱవైచి యొటకొ ♦ పరువెత్తుచున్నారు
కనుము వీర లొకనిఁ ♦ గాంచియైన
సిగ్గుపడక వెనుక ♦ స్థితిని జూడక వేగ
చనుట కుద్యమించి ♦ సాధ్వసమున. ౫౫ 1841

క. ధరఁ బడియుండిన వనచర,వరులను దాఁటుచును బోవు♦వార లదిగో యొం

దారులను నీడ్చుకొనుచుఁ, గరకుగ దిది యనుచు నుంచఁ♦గా నంతటిలోఁ.

క. కరమున భీకరమగు గద, ధరియించి విభీషణుండు ♦ తపనజు నాశీః
పరివర్ధితుఁ జేయుచు రఘు,వరుఁ గాంచెఁ గపివరుండు ♦ బరగఁగ నలరన్. ౭

తే. అవ్విభీషణుఁ గాంచి యా♦హరిబలములు
భయము నొందుట నెఱిఁగి యా♦పగిదిఁ బలికెఁ
జెంత నిలుచున్న యాజాంబ♦వంతుఁ జూచి
యలవిభీషణుఁ డిదె యిట♦ కేగుదెంచెఁ ౮ 1844

క. హరివరు లితనిఁ గనియే, పరుగెత్తుచునున్నవారు ♦ భయమున సకలం
ధరపుత్త్రుఁ డింద్రజిత్తను,పరిశంకను మిగులభీతి ♦ బఱతెను వీరల్. ౯ 1845

క. నానాదిక్కులఁ బాఱుచు, దీనులునై యున్నవారు ♦ శోకున నీవీ
వానరుల నివ్వరించుచు, దానవుఁడు విభీషణుండు ♦ ధైర్యము మెఱయన్.

తే. అరుగుదెంచినవాఁ డిదె ♦ యంతకాని
యింద్రజిత్తని మీరెన్న ♦ నేలయనుచుఁ
బలుకుమా; యని సుగ్రీవుఁ ♦ డెలమిఁ జెప్ప
భల్లుకేశ్వరుఁ డాజాంబ♦వంతుఁ డపుడు. ౧౧ 1847

క. పరుగెత్తుచున్న యావన, చరులకు నష్టమయి నిల్చి ♦ సంతోషుల నె
ల్లర నూఱడించె; భల్లూ,కరముఖు సూక్తులను వినుచుఁ ♦ గపివరు లెల్లన్. ౧౨

క. చనుదెంచిన యాతనిఁ గ,న్గొనుచు విభీషణునిఁ గాంగ ♦ గుఱుతించి భయం
బును మాని యంత సంభ్రమ, మును విడి చనుదెంచి రటకు ♦ మునుపటిరీతిన్.

ఆ. ధర్మచిత్తుఁడైన ♦ దానవపతి యల్ల
దాశరథులదివ్య♦తనువులందు
శరము లంటియుండు ♦ చందముఁ గని వ్యాకు
లేంద్రియుఁడయి మదిని ♦ నెట్లొ కలఁగె. ౧౩ 1850

క. కరమున జలములు గొని రఘు,వరులకనుల్ దుడిచి మిగుల ♦ వగ మనసెల్లన్
దురటిల్ల నేడ్చి గట్టిగఁ,బరమార్తుండగుచు నిట్లు ♦ పలికెఁ గలంతన్. ౧౪ 1851

చ. ఇరువురు వీరు సత్త్వయుతు ♦ లెంతయు విక్రమధుర్యులున్నతుల్
దుర మొనరింప సంతసము♦తోఁ దగియుండినవార లౌదురీ
వరుసఁ జెలంగియుండు దుర♦వస్థను నీగతిఁ బొందినారు క
ర్బురు లిటఁ గూటయుద్ధమును ♦ బూని యొనర్చిన కారణంబునన్. ౧౫ 1852

క. వీర, లకృత్రిమసంగర,శూరులు గావునను వీరి♦చొప్పెఱిఁగి మహా
క్రూరుఁడు నాభ్రాతృసుతుం, డీరసమునఁ గపటయుక్తి♦మే యొనరించెన్. ౧౬

క. జనకునికడుపుం జెఱుపఁగ, జనియించిన దుష్టబుద్ధి ♦ శక్రుని నోడిం
చినరావణి కృత్రిమబుద్ధిని వంచించెను మహామ♦తిస్థిరులఁ గటా. ౧౭ 1854

చ. [1]శరములు దేహావర్యముల ♦ సాంద్రముగా వడిఁ జొచ్చియుండ నె
త్తురు లోగిఁ గాఱుచుండ నిలఁ ♦ దొర్లుచునుండుట ముండ్లపందుల
ట్లురుదుగనున్నవారు గన; ♦ నక్కట! యెవ్వరివిక్రమంబు నే
శరణమునొంది సంస్థితిని ♦ జక్కఁగఁ గాంచఁగఁ గోరి యుంటినో. ౧౭ 1855

క. పురుషవరేణ్యులు వారిరు,వురు దేహమువీడ నిద్రఁ ♦ బోయినవారి
త్తరుణమున నామనోరథ, ముగురాజ్యప్రాప్తిఁ గోరు♦చున్నది చెడియెన్. ౧౮

తే. ఇంక జీవించియున్న నా♦కేవిపత్తు
గలుగు నావైరి రావణుఁ ♦ డెలమిఁ దనప్ర
తిజ్ఞనుం దీర్చికొనియెను ♦ దీఱెసతని
కాంక్షితంబెల్ల నిప్పటి ♦ కారణమున. ౧౯ 1857

చ. అని విలపించుచుండఁ బ్లవ♦గాధిపుఁడై ఘనసత్వయుక్తుఁడౌ
వనచరపాలకుం డతని ♦ బాగుగఁ గౌఁగిటఁ జేర్చి యిట్లనెన్
విను మనుజేంద్ర! ధర్మముల ♦ వృత్తి మెఱుంగుదు వీవు రాజ్యమె
య్యనఁ దమిఁ బొందఁగాఁ గల మ♦హార్యవిభూతి నసంశయంబుగన్. ౨౦౪

క. దనుజేంద్రునకున్ దత్తను,జునకున్ వాంఛితము తీరు♦చొప్పు కలుగ; దీ
ఘనగుణచే రాఘవులకు, నినకులులకు వీరి కంత ♦ మెట్టులు గలుగున్. 1859

క. తెలియుండగు నిది మూర్ఛగఁ, బలుపలుకులిఁ కేల మూర్ఛఁ♦బాసి యనిని వీ
రలు రాక్షసగణములతో, ఖలు రావణునిన్ వధింపఁ ♦ గలరు నిజముగన్.

క. అని శీతలవచనంబుల, దనుజేంద్రుని నూఱడించి ♦ తనప్రక్కఁ జెలం
గినవాని సుషేణుని మా,మను గని యిట్లనియె; నీవు ♦ మనబలములలోన్.

సీ. [2]శూరులౌ వానరుల్ ♦ వైరిసూదనులగు రామలక్ష్మణు ♦ లన్నదమ్ము
లును మూర్ఛఁ దేఱిన♦వెనుకఁ గొందఱుఁ గపివరులఁ జేకొని రఘు♦వరులఁ గొనుచుఁ
గిష్కింధకరుగుము; ♦ కృత్రిమసంగరమును జేయు రావణుఁ ♦ దనయబంధు
సంయుతునిన్ నేను ♦ సమయించి నశియించినట్టి స్వరాజ్యర♦మావతంస

తే. మును మహేంద్రుఁడు తెచ్చిన ♦ యనువు తోఁప
జనకజను దీసికొని వచ్చె♦దను; నటన్న
వనచరేంద్రునిమాటలు ♦ విని సుషేణుఁ
డిట్టులనియెను; బ్లవగసం♦ఘేంద్ర! వినుము. ౨౫౪ 1862

క. సురలకు నసురులకును మును, జరగిన ఘోరతరమైన ♦ సంగరమును నే
నరసితిని; నందు బాణో,త్కరమోక్షణచతురు లగుచు ♦ దారుణబలులై.

---

1 దృశ్యేతే శల్యకా ఇవ-అనిమూ. 2 గచ్ఛ త్వం భ్రాతరౌ గృహ్య కిష్కింధాం రామలక్ష్మణౌ-అనిమూ. హరిగణైః సహ లబ్ధసంజ్ఞౌ భ్రాతరౌ గృహ్య గచ్ఛేతి సంబంధః-అని మహేశ్వరతీర్థులు.

క. శరవిద్యాపండితులగు, సురవైరులు దేవతలను ♦ శుంభన్మాయా
పరిగతులై పలుమాఱు ప్రహరించిః రంశిటను గొంక ♦ అసురుల బలులై.

తే. ఆర్తులై రంతఁ గొంక ఱ♦హార్యబాణ
తతుల మూర్ఛల మున్గి రం♦శిటను గొంక
అంత మొందిరి పిదప బృ♦హస్పతి గని
వారి బ్రదికింపఁదగు బుద్ధి♦వైభవమున. ౨౭॥ 1865

సీ. *మంత్రప్రధానముల్ ♦ మహితంబులునునగు సట్టివిద్యలచేత ♦ సములమూలి
కలచేత వారల ♦ కెలమిఁ జికిత్సలు నొనరించె; నాయందు♦లను జవమునఁ
దెచ్చుటకై వీరు ♦ లిచ్చటనుండి సంపాతియుఁ జనుసుండు ♦ ప్రభృతులైన
వనచరు లాక్షీర♦వారిరాశికిఁ బోవుదురుగాక వనచర♦వరులు నెట్టి

తే. పర్వతస్థౌషధంబులు ♦ బహువికల్ప
సాధ్యములు దెలియంగనా ♦ జనులకితరు
లకును దెలియంగ రాకుండు ♦ సకలదేవ
కల్పితములగు సంజీవ♦కరణి మఱియు. ౨౮॥ 1866

క. అరుదగు విశల్యకరణియుఁ, బరమములగు వీని దేవ ♦ నాసగు లే పో
దురుగాక; క్షీరవారిధి, సరిదధిపోత్తమముగాఁగఁ ♦ జను నిఖ్యాతిన్. ౩౦

క. మును నందుం బీయూషం, బును జిల్కినవారు దేవ♦ముఖ్యు లచట నా
ప్పును జంద్రద్రోణము లనఁ, జను గిరు లట నోషధులవి ♦ సతతం బుండున్.

క. సుర లాయౌషధముల నా, ధరణీధ్రయుగంబునందుఁ ♦ దాచుంచిరి; కీ
శరమణ! వాయుకుమారుం, డరుగుంగా కచటి కిపుడె ♦ యును సంతటిలోన్.

సీ. పక్షమహానిల♦స్ఫూర్జంబునన్ మెఱపులతోఁ బెఁ గూడంగ ♦ జలదములను
నెగురంగఁ గొట్టుచు ♦ సిద్ధమహార్ణవజలమును జల్లుచు ♦ నిలను గంప
మొందంగఁ జేసెడు♦నొప్పునఁ జను దెంచె గరుడుఁ డాతని తెక్క♦లరుదుగాఁగఁ
జలియింపఁ బుట్టిన ♦ శ్వసనుతాఁకున నట లంకామహాద్వీప♦లలితభూరి

తే. తరువు లన్నియు మూలసం♦తతులతోడ
సకలశాఖలతోడను ♦ సంభ్రమందు
విఱిగి పడియెను; నంతట ♦ విపులకాయ
ములను బొల్చుచు నాలంకఁ ♦ గల ఫణితతి. ౩౮॥ 1870

క. పెనుభయముం బొందెను నా, వననిధిలోఁ జొచ్చె నవుడు ♦ వారిఁ గలుగుజం
తునికరములు వేగంబుగ, వనచరు లాపిదప భూరి♦బలసంయుతునిన్. ౩౯॥

క. జ్వలియించు హవ్యవాహను, వలె వెలయుచు నొప్పుచున్న♦వాని గరుడుని
మ్ములఁ గాంచిరి; పిదప మహా, బలులయి పురుషోత్తములగు♦భాస్కరకులులన్.

* సంపాతిపనసాదయః, హరయస్తు విజానంతి పర్వతే స్తా మహౌషధీః-అనియూ

క. ఆరామలక్ష్మణులనుఁ, భూరిమహాబాణరూప♦మునఁ బొల్చెడు గం
భీరఫణుల్ బంధించుట, వారక విడనాడి యతఁడు ♦ వచ్చె నెఱుఁగుచున్.
క. పరుగిడె భయమున; నంతట, గరుడుఁడు కాకుత్స్థులను ద♦గంగని వారి
ర్వురు పూజింపఁగఁ దనయిరు,కరముల శశిబింబసమము♦ఖముల వెలయుచున్.
క. కనఁదగియుండినవారల, నును మోములఁ జక్కఁ దడవె♦ను; గరుడుఁ డెలమిన్
దనకరములఁ దడవఁగఁ ద,త్తనువుల వ్రణము లోగి మానెఁ ♦ దత్క్షణముననే.
క. వారల తనువర్యములు య,థారీతిగ స్నిగ్ధకాంతి♦ధామములయి చె
ల్వారుచునుండెను; నంతట, వారిరువురకున్ బరాభి♦భవకృచ్ఛక్తుల్. ౩౯
క. బలవీర్యకాంతు లుత్సా,హాలితనుగుణములు నూత్న♦మగు నర్థంబుం
దెలిసికొనునట్టి జ్ఞానం, బలఘుతరంబైన బు[1]ద్ధి ♦ యట్లే స్మృతియున్. ౩౯॥
క. మునుపటికంటెన్ ద్విగుణము, లనువుగ నయ్యెను; సుపర్ణుఁ ♦ డంతట వారిన్
ఘనవీర్యుల నింద్రోపము,లను లేవఁగ నెత్తి యుమ్ము♦లన్ హృష్టులనై. ౪౦॥
క. పరిపూర్ణమనోరథులై, వరబలులై యున్న భూప♦వర్యుల నాయి
ర్వురఁ గౌఁగిలించుకొనియెన్;, గర మనురాగమున నంత♦గరుడునిఁ గనుచున్.
తే. పలికె నిట్లని శ్రీరామ♦భద్రుఁ డెలమి;
మీప్రసాదంబునన్ నేఁడు ♦ మే మిరువుర
మింద్రజిత్సంభవంబగు ♦ నీమహార్తిఁ
దొలఁగితిమి ముందువలెనె మా♦బలము లలరె. ౪౨ 1880
[2]క. నినుఁ గనఁ దశరథుఁడను నా,జనకునిఁ దాత నజభూప♦సత్తముఁ గనురీ
తిని నాచిత్తము సంతస,మునఁ దేలెడు; నిట్టిరూప♦మునఁ గనఁబడుచున్. ౪౩
క. సురుచిరసుమమాలావళి, ధరించి యనులేపనంబు ♦ దాల్చి దివ్యాం
బరభూషణసమలంకృత,శరీరమున నున్న నీదు♦చందముఁ గనినన్. ౪౩॥ 1882
తే. సంతసంబయ్యె సుగుణభూ♦షణ యెవఁడవొ
తెలుపుమా యంచుఁ బ్రశ్నించె ♦ దివ్యతేజుఁ
డై మహాబలశాలియు ♦ నైనయతఁడు
మనమునన్ సంతసం బంది ♦ మహితరీతి. ౪౪ 1883
సీ. హర్షంబునం గను♦లందు బాష్పంబులు ప్రవహింప నిట్లని ♦ పలికె; నోమ
హాత్మ! కాకుత్స్థ! నే♦నన నీకు సఖుఁడను మిక్కిలిప్రియుఁడను ♦ నిక్కముగను
వెలుపలిప్రాణము ♦ విధమున నొప్పెడువాఁడను గరుడాఖ్యఁ ♦ బరఁగువాఁడ
నే మీకు సాయంబు♦నెఱఁజేయఁగా వచ్చితిని; క్రూరకర్ముఁడౌ♦దనుజవరుఁడు
తే. తనదుమాయాబలంబున ♦ ఘనభయమును
గలుగఁజేయు నిర్మించు నీ♦ఖరశరవర

1 ద్ధియనునక్షరము గాయత్రీసప్తదశాక్షరము. 2 యథా తాతం దశరథం యథాఽజం చ పితామహమ్-అనియు.

పాశబంధము విడిపింప ♦ బలసమగ్రు
లైన యనుచరులు, శూరులౌ ♦ దానవులను ౪౭ 1884

క. సురపతితోఁ గూడిన సిద్ధగణములను గంధర్వులను ♦ శత్రులుగా రీ
శరరూపనాగములు భీకరదంష్ట్రలు గలిగి విషముఁ ♦ గ్రక్కుచు మిగులన్.

తే. కాద్రవేయములయి పొల్చుఁ ♦ గద్రు కేంద్ర
తనయమాయాప్రభావంబు ♦ ననుశరాస్త్ర
తిని జెలంగుచు నిన్నుఁ బొం♦దెను రఘువర!
ధర్మవేత్తవు నిత్యస♦త్యవ్రతుఁడవు. ౪౯ 1886

చ. నిరతము సత్యశౌర్యుఁడవు ♦ నీవు రణంబున శత్రునాశనం
బగుభుజవిక్రముండునయి ♦ యిప్పుడు లక్ష్మణుఁ జేర్చుకొంచు మీ
యిరువు రదృష్టవంతుల రిఁ♦ కేమియు మీకు భయంబు లేదు; భీ
కరఫణిపాశబద్ధులయి ♦ క్ష్మాస్థలి మీరు పరుండియుండుటల్. ౫౦॥ 1887

క. వినినంత మిత్రధర్మంబును బాలించుచును సౌఖ్య♦మున నిచ్చటికిం
జనుదెంచితి శీఘ్రంబున;, వినుఁడీ మిముఁ దీక్ష్ణబాణ♦విషధరము లిటుల్. ౫౧

ఆ. పాశములుగ నగుచు ♦ బంధింప విడిపించితిని; సతంబు మీరు ♦ మనసునందు
నేప్రమాదమొందక ♦ కేయ స్త్రములకుఁ బ్రత్యస్త్రములను జైవ ♦ నర్హరీతి.

క. ఆలోచింపుచునుండుం, డాలంబునఁ గృత్రిమముగ ♦ నసురులు పోరం
జాలుదు రది నైజం బా,పాలితులకు మీ రసంగ ♦ భవ్యహృదయులై. ౫౨॥

క. ఘనశౌర్యంబున మించుచు, మనములఁ గపటంబె లేక ♦ మహిఁ బొల్తురు మీ
కనుపమబల మియ్యదియౌఁ;, గనుక న నమ్మంగ రాదు ♦ కర్బురుల ననిన్. ౫౩॥

క. ఈదృష్టాంతముచేత న, య్యాదనుజులు కుటిలులౌట ♦ నేమియు నమ్మం
గాఁ దగదని తెలియఁగ నగు;, మేదినిపతులార! యనుచు ♦ మిత్రులిద్దరిన్.

[1]క. బలవంతుఁడు గరుడుండిటు, పలికి మహాస్నేహమూని ♦ బాగుగ నారా
ము లలితముగ నాలింగనములఁ దన్పుచు సెలవుఁగొనఁగఁ♦బూనియిటులనెన్.

క. చెలికాఁడా! శ్రీరామా!, పలుధర్మముల నెఱింగి ♦ పగతురదోషం
బులఁగూడం బాటింపక, యెలమిం జూతు గద వారి ♦ నినకులతిలకా!. ౫౪

తే. సెలవొసంగఁగ నిన్ను వాం♦ఛించువాఁడ
వచ్చినట్లుగ నేను బో♦వలయు; వీర!
నాకు నీకును మైత్రి యు♦న్నవిధ మరయ
[2]నివుడు కుతుకంబు నొందఁగా ♦ నేల? వలదు. ౫౫॥ 1895

1 ఏవ ముక్త్వా తతో రామం సుపర్ణ స్సుమహాబలః-అనిమూ. 2 నచ కౌతూహలం కార్యం సఖిత్వంప్రతి రాఘవ-అనిమూ.

క. అనిఁ గృతకృత్యుఁడవై నీ, వనుపమమైత్రి యొనఁగూడి ♦ నట్టివిధ మెఱుం
గను గలవు లంకపై నీ,వు నిశితబాణోర్మిఁ బఱపఁ ♦ బూనుము దానన్. ౫౭

తే. బాలవృద్ధులు తప్ప న♦ప్పట్టణమునఁ
గలుగుదనుజుల రావణుఁ ♦ గర్బురేంద్రుఁ
బగతునిం జంపి సీతను ♦ బడయఁగలవు;
రాఘవా! యని భూరివీ♦ర్యయుతుఁ డగుచు. ౫౮ 1897

సీ. శీఘ్రవిక్రముఁడునై ♦ చెలఁగు గరుత్మంతుఁడిట్లు వచించి భూ♦మీశసుతుల
కష్టములం బాపి ♦ కపులెల్లఁ జూడంగ వారి కీర్ద్ఘఱకును ♦ వలగొని తమిఁ
గౌఁగిలించుకొని యా♦గంధవాహుని బోలి యాకాశపథమున ♦ నరిగెనంత
వనచరయూథపుల్ ♦ ఘనులగు రామలక్ష్మణులు విచ్యుతబంధ♦కలితులగుచు

తే. నుండుటం గాంచి సంతోష♦ముప్పతిల్ల, సింహనాదంబులను బూని♦చేసి వాల
ములను ద్రిప్పిరి; ముందటి♦వలెనె హర్ష,ములను భేరులు వాయించి♦రలఘుగతుల.

క. సురుచిరమృదంగముల స,త్స్వరముగ వాయించి రల్లి ♦ వనచరు లతిభీ
కరముగ శంఖము లొత్తిరి, పరభయకృచ్ఛింహనాద♦పటలము పర్వన్. ౬౨

*క. ఒనరిచి; రానగయోధులు, వనచరులు పరాక్రమంబు ♦ వైరుల కెల్లన్
గనఁబడగ భుజాస్ఫాలన, మనేకవారము లొనర్చి ♦ యంతఁ దరువులన్. ౬౩

తే. వరుసఁ బెకలించివానిని♦గరములఁ గొని,శతసహస్రంబులుగఁ జేరి♦సమరమునకు
నాయితులగుచునిల్చిర♦య్యవసరమున,వనచరులు గొప్పనినదంబు♦వఱలునట్లు.

క. అనిశం బార్చుచు దనుజుల,కును భీతిం గల్గఁజేయు ♦ కుతుకము యుద్ధం
బొనరించువాంఛితంబులు, గనఁబడ ద్వారములను నరి♦కట్టిరి పెలుచన్. ౬౪

చ. వనచరు లర్ధరాత్రమున ♦ వారక సింహరవంబు లొప్ప నా
ర్చినఁ దుములస్వనం బదియుఁ ♦ జెచ్చెఱ మీఱుచు వృష్టికాలమం
దనుపమమేఘగర్జనము ♦ లట్టులు చాలభయంకరంబుగా
దనుజపురంబునందుఁ దగెఁ ♦ దద్దయు వారిలయంబుఁ దెల్పుచున్. ౬౫ 1903

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము.

ధూమ్రాక్షుఁడు యుద్ధమునకు వచ్చుట.

క. వనచరు లతిబలవంతులు, ఘనసింహరవంబు లట్లు ♦ కావింపఁగ నా
ధ్వని మిక్కిలి తుములంబుగఁ, దనరన్ రాక్షసులు దనుజ♦తల్లజుఁ డొకటన్.

క. విని రంత రావణుఁడు చ,క్కనిదియు గంభీరమునగు ♦ కపినాదంబున్

* వానరా నగయోధినః-అనిమూ.

విని యామంత్రులయంతర,మున నిట్లని పల్కె సచివ♦ముఖ్యులఁ గనుచున్. ౨

చ. వనచరవార మొక్కటను ♦ వారిదముల్ తగ గర్జనంబు సే
యునటులు హర్షపూర్ణమయి ♦ యుద్ధతి మీఱఁగ నార్చుచున్న దం
దునఁ బెనుహర్ష ముప్పతిలెఁ ♦ దోడన యంచును దోఁచె స్పష్టమే
యనఁదగు లేదు సంశయ మః♦నట్టిదియే కద యెన్నిచూచినన్. ౩ 1906

క. అనినదంబులచేతన, యీనత్తై వలినిపతియు ♦ నెంతయుఁ గలఁతం
దానొందె, నన్నదమ్ములు ,మానవపతిసుతులు తీక్ష్ణ♦మార్గణములచేన్. ౪

తే. బద్ధులై యున్నవా రిట్టి♦పట్టున నిటు
గొప్పనినదంబు మనకిది♦గో వినంగ
నయ్యె నిట్లాటఁ గ్రూరశ♦రాభిబంధ
నము వదలెనేమొ యనుశంక ♦ నా కొదవెడు. ౫ 1908

చ. అని దనుజేంద్రుఁ డాత్మసచి♦వాళికిఁ దెల్పి సమీపవర్తులౌ
దనుజులఁ గాంచి యిట్లనియెఁ ♦ దప్పక యిప్పుడు వానరాళికిన్
వనటఁ గృశించుకాల మిటు ♦ వచ్చి చెలంగఁగ వారు సంతసం
బునఁ దగియుండ హేతు వెది♦పోలునొ దాని నెఱింగి రండొగిన్. ౬ 1909

క. అని యాజ్ఞాపించిన నా,తనియానతిఁ గొనుచు యాతు♦ధానులు సంభ్రాం
తిని గని ప్రాకారంబుల,కును నెగఁబ్రాకుచును బ్లవగ♦కుంజరుల నటన్. ౭ 1910

క. కనిరి మహాత్ముండగు నా, వనచరపతి కాచుచుండ ♦ వర్ధిలువారిన్;
దనుజులు మఱియున్ భీతిక,రనాగపాశములు వీడ ♦ రాఘవు లెలమిన్. ౮

క. వడి లేచి భాగ్య మలరఁగఁ, బుడమిపయి న్నిల్చి సుఖము ♦ పొంగఁగ నుండం
గడఁగి కని ఖేదమొందం, గడఁగిరి; వారంత గుండె♦కాయ లదరఁగన్. ౯

తే. వడిగఁ బ్రాకారమును దిగి ♦ భయమున ముఖ
ములును వెలవెలఁ బోవఁగ ♦ నలఘుగతుల
రావణుని జేరి; రంత నా♦రాక్షసవరు
లెల్ల వాక్యవిశారదు♦లే యగుటను. ౧౦ 1913

క. దీనముఖులౌచు రాఘవు, లానిశితశరాళి వీడ ♦ హాయిగనున్నా
రానిన ప్రియమున నని తగఁ,గా నెఱిఁగింపంగ వలసెఁ ♦ గా యప్రియమున్.

చ. అని తలపోసి యీవిధము ♦ నంతయు నున్నది యున్నయట్లు తె
ల్పను సమకట్టి; నీసుతుఁడు ♦ పాకనిషూదనజేత సంగరం
బున ఫణిబాణపాశములఁ ♦ బోలఁగఁ గట్టి కరంబు లించుకై
నను గదలింపరానిగతి ♦ నైజమహోద్భుతశక్తిఁ జేయఁగన్. ౧౧ 1915

ఆ. అట్లు బాధపడెడు ♦ నాయన్నదమ్ములు, హాస్తిపతిసమాన ♦ మహావరాక్ర
మమున నాగబంధ♦నములు వోవఁగఁ బాశ,ములను ద్రెంచుకొన్న♦యులకరివలె.

క. కనుపట్టుచున్నవా; రో, దనుజాధిప! యన నితాంత♦దర్పసమగ్రుం
డనుపముఁడు నైన రావణుఁ, డని మొన నున్నట్టివిధము ♦ నసురులు పలుకన్.
క. విని చింతాశోకంబులు, మనమునఁ బెనఁగొనఁగ మోము ♦ మాడినరీతిం
గనఁబడ నిట్లనియెన్; నా, తనయుండగు నింద్రజిత్తు ♦ తా వరములచేన్.
సీ. కడఁగి సంపాదింపఁ♦గడుభయదము లుగ్రములునగు క్రూరఘ♦ణులనఁ బోల్చు
నట్టి యమోఘంబు ♦ లర్కసమానంబులగు బాణములఁ గొని♦యాజి బలిమి
బంధించె వారి; నా♦పగవార లిద్దఱు బద్ధులయ్యుండియు ♦ బంధముక్తు
లై నపక్షమున నీ ♦ దానవసేనకు నాశనమే యంచు ♦ నాకుఁ దోఁచు
తే. చున్న దెన్నియొ మాఱులు ♦ యుద్ధమందు
నాదుపగవారి ప్రాణమా♦నములఁ గొనిన
వాసుకిసమాన తేజంబు ♦ భాసిలంగ
నలరుబాణము లయ్యె ని♦ష్ఫలము లకట. ౧౭ 1919
క. అని పల్కి భూరికోపం, బున సహింపలె నూర్పుగములఁ ♦ బుచ్చుచు నవ్వా
రినఘుని ధూమ్రాక్షుండను, దనుజవరుం గాంచి పల్కె ♦ దర్పసమగ్రా!.
క. పెనుగాక్షసస్సైన్యంబును, గొని నీవా రాఘవులను ♦ గోఁతులఁ జంపం
గను వెడలుము త్వరగ నటం,చు నాజ్ఞ నిడె బుద్ధిబలము ♦ శోభిలుచుండన్.
క. పురికొలుపఁగ ధూమ్రాక్షుం, డురుసంతోషమున నతని ♦ కొదవినభక్తిన్
ధరణిఁబడి మ్రొక్కి వెడలెను, ధరణిపుసౌధంబునుండి ♦ దర్పము పొంగన్.
తే. ఆగృహద్వారముననుండి ♦ యతఁడు వెడలి
యచ్చటి బలాధిపుం గాంచి ♦ యనినొనర్పఁ
దలఁపుఁ గొన్నాఁడ నేను నా♦బలము నెల్ల
నాయితము సేయుమా తడ♦యంగ నేల ?. ౨౧ 1923
క. అని రావణుననుమతి నా, దనుజేంద్రుఁడు పలుక వినుచు ♦ దానవబలమున్
వెనుకొని కాచుబలేశుఁడు, తనబలముల సిద్ధపఱచెఁ ♦ దదనుజ్ఞ మెయిన్. ౨౨
చ. దనుజులు భీకరాకృతులు ♦ దారుణదర్పులు నొచు విక్రమం
బునకును గుర్తుగాఁ గటులఁ ♦ బొందుగఁ దాల్చినఘంట లొప్పఁ జ
క్కని వివిధాయుధంబులును ♦ క్రూరలు మహాపరిఘాళిముద్గరా
ఘనిబిడహస్తులై తమిని ♦ గర్జిలుచున్ ద్వర ధూమ్రనేత్రునిన్. ౨౩-౪ 1925
సీ. పరిఘముల్ గదలును ♦ బట్టసముసలమ్ము లినుపదండములు కై♦కొనుచు శౌర్య
ములరుచునుండంగ ♦ ననుసరించిరి; మఱియును భూరిభిండివా♦లోగ్రభల్ల
ములును బరశ్వథం♦బులు ప్రాసములుఁ గరంబులఁగ్రాలవారిదం♦బుల తెఱఁగున
గర్జించుచున్ గపి♦గణముల నొంపంగ నాల్గుదిక్కులనుండి ♦ నామములను
తే. జెప్పుకొనుచును వెడలిరి; ♦ చిత్రకవచ
ములను దాల్చి ధ్వజముల ♦ వెలసి బహువి

ధానసంబుల నొప్పు ఖ♦శాలిఁ బూన్చి
కనకజాలములఁ దగుస్యం♦దనము లెక్కి. ౨౫ 1926

క. దనుజులు కొందఱు వెడలిరి; దనుజులు మఱికొంద ఱల్లి ♦ దర్పంబున వ్యా
ఘ్రనికరమువలె దురాసదు, లనూనవేగమునఁ గోపు ♦ నశ్వములపయిన్.

క. ఆరోహించియె వెడలిరి; ఘోరమదాకులములైన ♦ కుంజరములపైఁ
జేరి మఱికొంద ఱేఁగిరి; గారవ మేపారుచుండఁ ♦ గా సయ్యదనన్. ౨౭

క. పరుషరవం బొప్పెడు భీ,కరరూపుఁడు దేవనాథ♦కల్పుఁడునగు ని
ర్జరరిపుఁ డాధూమ్రాక్షుం, డరదము హేమాభరణము ♦ లలరుచునుండన్.

క. హరివృకముఖముల నొప్పెడు, ఖరములచే నీడ్వఁబడుచుఁ ♦ గమ్రతరంబై
పరఁగన్ దా నెక్కెను; గురు,తరవీర్యుఁ డతండు బెట్టి♦దముగ నడచుచున్.

క. ఖరవాహనంబుఁ గడుభీ,కరశబ్దము నగుచు దివ్య♦కాంతులఁ దగు నా
యరదముపై నెక్కి మహా, సురులెల్లను బలసి రాఁగ ♦ సొంపు గులుకుచున్.

సీ. పకపక నవ్వుచుఁ ♦ బావని యూథాధిపతియయి యేదిశఁ ♦ బరఁగునట్టి
పడమటిద్వారంబు ♦ వడిఁ జేర, భీతికృద్విక్రముం డతిఘోర♦వికృతరూపుఁ
డైన యాధూమ్రాక్షుఁ ♦ డట్లుగా నరుగంగ నాకాశమునయందు♦నతిభయంక
రములైన యట్టి కా♦రణములఁ దెల్పెడు పక్షు ల[illegible]ం బయల్; ♦ భవ్యరథము
తే. శీర్షమునఁ జెనుభీతినిఁ ♦ జెందఁజేయఁ
జాలు గృధ్రయొకండు తా♦వ్రాలెఁ గనము
లను దినంజాలు పక్షులె♦ల్లను ధ్వజంబు
మొనపయిని వ్రాలె గుంపులు♦గను జెలంగి. ౩౧ 1932

క. తనువెల్ల రక్తపూరం, బునఁ దడియఁగఁ దెల్లనగుచు ♦ భూరిశరముగా
గనఁబడు మొండెము వికృత, ధ్వని నేడ్చుచు నటనచెంత ♦ ధరణిం బడియెన్.

క. జలదము రక్తము గురిసెను, నిల గంపము నొందెఁ బిడుగు♦లిలఁబడురీతిన్
బలురవమునఁ బ్రతికూలా, నిలుఁ డప్పుడు వీచెఁ; నంత ♦ నిఖిలదిశలనున్. ౩౩

తే. అంధకారంబు గ్రమ్ముట ♦ నపుడు దెసలు
విగతకాంతులు గానుండె ♦ విమనములును
దనుజభయదంబు లెంతయు ♦ దారుణములు
నైన యుత్పాతములు పుట్ట ♦ నతఁడు చూచి. ౩౪ 1935

క. మనమునఁ జింతించెను; నా, దనుజేశునిముందుఁ జనెడు ♦ దానవు లార్తిన్
గని యేమియుఁ దోఁపమిచేఁ, గనుచుండిరి వాని; నంతఁ ♦ గర్బురవిభుఁడున్.

ఆ. అతిభయంకరుండు ♦ నతిబలశాలియు, నై చెలంగుచుంట ♦ నానిమిత్త
ములను లెక్కఁగొనక♦బలయుతుల్ దనుజులు, తన్ను బలసికొలువ♦దర్పమలర.

క. అని సేయుకోర్కి వెలువడి, పనివడి శ్రీరాము బాహు♦పాలిత మగుచున్
వనచరనికరమయంబై, వననిధివలె నున్న ప్లవగ♦వాహినిఁ గనియెన్. ౩౬॥

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

ధూమ్రాక్షుఁడు హనుమచేఁ జెడుట.

క. వనచరు లెల్లను యుద్ధంబును జేయఁగఁ గోరుచుంటి ♦ భూరిభయదశౌ
ర్యుని ధూమ్రాక్షుని, నాలంకనుండి యట వచ్చువానిఁ♦గాంచి ముదమునన్.

క. హరినాదంబు లొనర్చిరి, తరువులఁ గొని ప్లవగవరులు ♦ దానవపతు లా
తురులయి శూలంబులు ముద్గరములు గొని యొకరినొకరు ♦ దారుణభంగిన్.

తే. అట్లె ప్రహరించుకొనుచుండ ♦ నాయిరుదెగ
లకును సంకులసమరంబు ♦ సకలభూత
భయదముగఁ జెల్లె రాక్షస♦వర్యు లొకటి
గాఁగఁ గూడి చిత్రములు భీ♦కరములునయి. ౨॥ 1941

క. పలువిధములైన పరిఘంబులును త్రిశూలములు గొనుచుఁ♦బొంగుచు నాకోఁ
తుల నెల్లయెడలఁ జెండిరి;, యిల శకలములై పడంగ ♦ నెల్లతనువులున్. ౩

చ. వనచరవీరు లంతఁ దరు♦వారముఁ గైకొని త్వాసమంబుగా
దనుజులఁ గూలనేసి; రల ♦ దానవు లందుల కాగ్రహించుచున్
సునిశితఘోరబాణముల ♦ స్రుక్కఁగ నేయుచుఁ గాలహవ్యవా
హనసమకంకపత్రనిక♦రాభిముఖాకుటిలాంబకంబులన్. ౪॥ 1943

క. వనచరులన్ నొప్పించిరి;, దనుజులు మఱి భీమగదలు ♦ దగుపట్టసముల్
ఘనకూటముద్గరంబులు, గొని కీశులఁ దెంపుమీఱఁ ♦ గొట్టుచునుండన్. ౫

క. గురుబలయుతు లౌటను వనచరు లుత్సాహంబు రోష♦సంగతిఁ బొంగన్
దుర మొనరించి రభీతులకరణిన్; దరువాతఁ బ్లవగ♦కాంతు లనిమొనన్. ౬

చ. దనుజుల శూలసాయకవి♦దారితగాత్రులునయ్యు జంక కొ
య్యన శిలలం దరువ్రజము ♦ నందిరి; వానరవీరు లంత న
ద్దనుజులపైకి వేగముగఁ ♦ దారు చెలంగుచుఁ బోవుచున్ భయం
బును గలిగింప సింహముల ♦ పోలిక నార్చుచుఁ బేళ్లఁ దెల్పుచున్
గన భయదాకృతుల్ వెలయు ♦ కర్బురులన్ బ్రహరించి రెంతయున్. ౭

క. తరుశిలలఁ గొనుచు నవ్వనచరులును వివిధాయుధవ్ర♦జంబును గొని క
ర్బురులును దలఁపడఁగా సంగర మాశ్చర్యమును భీతి♦కరమును నయ్యెన్. ౮

ఆ. విజయశాలురైన ♦ వీరవానరులచేఁ, గొట్టఁబడిన దనుజ♦కుంజరు లొక
కొంతమందిచచ్చి ♦ రంతటఁ గొందఱు, క్రక్కుకొనిరి నల్లఁ ♦ గళవళించి,

సీ. వనచరుల్ కొండలు ♦ [illegible] ♦ [illegible]ము
నలియంగాఁ గొట్టి కొం♦[illegible] ♦ [illegible] పిండి
పిండిగాఁ జేసి ♦ పెనుసంగ[illegible] ♦ [illegible]
వనచరుల్ వైచిన ♦ ఘనగిరిశిఖరా[illegible] ♦ [illegible]
తే నట్టిఖరములు సూర్ణంబు ♦ [illegible]
ములు ధరంబడియున్న ♦ [illegible]
ములును గిరితుల్యతనువులై ♦ [illegible]
హయములును వాని రౌతులు ♦ [illegible] 1919

క. ధరఁబడియుండంగ భయంకరముగ [illegible] ♦ [illegible]
శ్వరు లతివేగంబున భీకరముగఁ [illegible] ♦ [illegible]
క. దనుజులముఖములఁ [illegible] ♦ [illegible]
య్యన విరిసి క్రింద జారం గను [illegible] ♦ [illegible]
క. ధరణీతలమునఁ బడియుండి; [illegible] ♦ [illegible]
స్ఫురణమున భీమరవములు, [illegible] ♦ [illegible]
తే. వజ్రములరీతిఁ గఠినసం♦స్పర్శము [illegible]
కరతలంబులె సాధన♦[illegible]
దలఁపఁ దగఁ బోయి; [illegible] ♦ [illegible]
జవమునం బయిఁబడ [illegible] ♦ వివిధగతుల. [illegible] 1923

క. వనచరులు వారికంటెను, ఘనజవము[illegible] ♦ [illegible]
గని పిడికిళ్లం బొడిచి దశనములచేఁ [illegible] ♦ [illegible]
క. తరువుల మోఁదియు బాధించిరి; [illegible] ♦ [illegible]
నును లోర్వం జాలకయే, [illegible] ♦ [illegible]
క. తనబలము లెల్లఁ జావం, గని [illegible] ♦ [illegible]
గను గోరియున్న వానరులను హింసిం[illegible] ♦ [illegible]
క. అని సేయంగను బూనఁగ, దనుజులు [illegible] ♦ [illegible] గొట్టంగా
వనచరులు కొంద [illegible], గని [illegible] ♦ [illegible]
సీ. కొండలువానరుల్ ♦ క్రూరముద్గరతాడితులై [illegible] ♦ [illegible]
బురుపరిఘంబుల ♦ నుద్ధతి మోఁదంగఁ [illegible] ♦ [illegible] కొంద
ఱొగి భిండివాలంబు ♦ లూని [illegible] ♦ [illegible] బడిరి;
పట్టసంబులఁ గొని ♦ కొట్టంగఁ గొందఱు [illegible] ♦ [illegible]
తే. లైరి, కొందఱు శూలసం♦హతులఁ [illegible]
సిక్తులై యుండి; రెంతయుఁ ♦ జిత్రగతుల
నరులు కొట్టంగ బలయుక్తు ♦ లైనవారి
నోర్వఁ జాలక పాఱి రో♦హో యనంగ. [illegible] 1926

క. దనుజులు పార్శ్వంబులఁ జించిన గుండెలు వగులఁ గపులు♦క్షితిని బడిరి; శూ
లనికరహతులై ప్రేఁగులు, దనువుల వెలుపలికి రాఁగ ♦ ధరణిం బడుచున్. ౨౨

క. మరణించిరి కొందఱు నట్లిరువురు మార్కొనుచు శిలల ♦ వృక్షంబుల, భీ
కరశరముల వైచుచు సంగరమును జేయంగ నద్ది ♦ గాఢరవములన్. ౨౩

క. ఘనభయదముగాఁ జెలఁగెను, ధనువులకుం దగిన యల్లెత్రాళ్లధ్వనులు చ
క్కనివీణాస్వనములుగాఁ, దనరఁగ *నెక్కిళ్లు మిగులఁ ♦ దాళంబులుగాన్. ౨౪

తే. అలసియుండుటచే మంద♦గిలిన పలుకు
లతులగానంబుగా నొప్ప ♦ నాజిగాన
మెంతయుం జక్కఁగా నొప్ప; ♦ నేచియంత
ననిని ధూమ్రాక్షుఁ డురుచాప♦మును గ్రహించి. ౨౫ 1962

క. తనశౌర్య మూని నవ్వుచు, సునిశితనారాచములను ♦ సోన గురియుచున్
వనచరులఁ దఱిమె దెసలకు, దనుజేశ్వరబాధితనుయి ♦ తప్పల మెల్లన్. ౨౬

క. కలగుండువడుట మారుతి, పలువిధములఁ జూచి కోప♦భరమునఁ బెలుచన్
జెలరేఁగి గొప్పశిల నిమ్ములఁ గరమునఁ బట్టి దనుజ♦ముఖ్యునిపైకిన్. ౨౭

క. అరిగెన్ యుద్ధమొనర్పఁగ, మరుదాత్మజుఁ డంతఁ బిత్ర్యస♦మంబగు శౌర్యం
బు రహింగన్పడఁ గ్రుధచే, నరుణిమ కనులందు ద్విగుణ♦మై తోఁపంగన్.

ఆ. ఊచి యూచి దాని ♦ నుగ్రుఁడై ధూమ్రాక్షు
నరదమందుఁ బడెడు♦నట్లు వైచె,
నంత ధూమ్రనయనుఁ ♦ డాశిల తనపైకి
వచ్చుచున్నయట్టి ♦ వరుసఁ జూచి. ౨౮ 1966

క. కరమున గద దాలిచి యయ్యరదము విడనాడి వేగ ♦ యవనికి దిగి యా
ధరణి నిలుచుండె; నాతనియరదముఁ దచ్చక్రకూబ♦రాశ్వయుతముగన్. ౨౯

క. సధ్వజశరాసనంబుగ, విధ్వంసముగా నొనర్చెఁ ♦ బృథుశిల యది; యా
ప్రధ్వాంతమిహిరసను ఖటు, ప్రధ్వంసము చేసి ధరణిఁ ♦ బడియె విరుచిగన్.

చ. అనిలకుమారుఁ డాహనుము ♦ యట్లసురేంద్రరథంబు నుగ్గుగా
నొనరిచి స్కంధశాఖలను ♦ నొప్పు మహీరుహముల్ కరంబునన్
దనరఁగ నిర్జరారులను ♦ దార్కొని యుద్ధముచేసె; నంత న
ద్దనుజులలోనఁ గొంద ఱటు ♦ ధాత్రిరుహంబుల మోఁదు నొందుచున్. ౩౧

క. శిరములు పగులఁగ నెత్తురు, నిరతమ్ము స్రవింప మేది♦నింబడి; రిట్లా
మరుదాత్మజుండు దనుజో,త్కరమును బాఱంగఁ దోలి ♦ కడురభసమునన్. ౩౨

క. గిరిశృంగ మొకఁడు గొని యా,శరవరుపై కడరె; వీర్య♦శాలియ యయిన ని
ర్జరవైరి యతఁడు తనపై, కడరెంచెడు హనుమఁగాంచి ♦ యతివేగమునన్. ౩౩

*హిక్కా-శాకటుకున్వరిహ-అనియూ.

క. కరమున గదఁ దాలిచి భీ,కరసింహధ్వని చెలంగ ♦ గాలికొడుకుపై
కరిగెన్; ధూమ్రాక్షుఁడు క్రో,ధరతిన్ బహుకంటకాన్వి♦తంబగుదానిన్. ౩౪

క. తడయక హనుమచ్ఛిరంబునఁ, బడవైచెన్; భయదరూప♦భాస్వన్నగ పైఁ
బడ హనుమంతుఁడు ఘాతముఁ,బడసెన్;మారుతిసమాన♦బలుఁ డతఁ డంతన్.

క. దానిన్ లెక్కగఁ గొన కా,దానవుమస్తాంతరమునఁ ♦ దద్గిరిశృంగం
బూని పడవైచె; నతఁడ,ద్దానిసమాహతిని సంగ♦తశిర ఖండింపన్. ౩౫ 1974

క. ధరఁబడియె విశీర్ణంబౌ, ధరణీధర మట్లు వే య♦శం డిటు పడఁ గ
ర్బులులంతట హతశేషులు, సురరిపుపతిమృతిని గనుటఁ ♦ జూచి వగవునన్. ౩౬

క. వనచరులు వెంటఁబడి చం,ప నిశాంతత్వరను నధిక♦భయమున నాలం
కను జొరఁగఁ బాఱె; రటఁ బా,వనియు మహాత్ముంచు తీసదు♦వైరి బలమునన్.

చ. అని వధియించి రక్తనదు ♦ లయ్యెడఁ బాఱఁగఁ జేసి వైరిఁ జం
పిన శ్రమ మొందియున్ దనుఁ గ♦పి ప్రవరుల్ గొనియాడి పూజలన్
మనములఁ బొంగుమోదమున ♦ మాటికి మాటికిఁ జేయ నెమ్మనం
బునఁ దమిఁ గాంచె రక్కసుఁడు ♦ పోవుట లెల్లఁ దలంచుచుం గడున్. ౩౮

ఏఁబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౫౩ - వ సర్గము.

వజ్రదంష్ట్రుఁడు యుద్ధమునకు వచ్చుట.

క. దనుజేంద్రుఁడు రావణుఁ డా,యని మొన ధూమ్రాక్షుఁ డిట్లు♦ నంతముఁ గనుటన్
విని నిట్టూర్పులు ఫణివలెఁ, దనముఖముల వెడలఁ బుచ్చి♦ ఖేదంబొందె మదిన్.

సీ. అతఁడు కోపంబున ♦ నాత్మకలంగఁగ వేఁడినిట్టూర్పులు ♦ విడుచుచుఁ గడు
బలశాలి శూరుఁడౌ ♦ వజ్రదంష్ట్రునిఁ గాంచి పలికె; నీ వేగమ్ము ♦ పట్టణంబు
వెలువడి దానవ♦బలపరివృతుఁడవై చని దాశరథిరాము ♦ నకలకపుల
నట్లు సుగ్రీవుని ♦ నవిఁ జంపి రమ్మనిపనిచిన మాయావి♦ దనుజవరుఁడు

తే. వజ్రదంష్ట్రుండు రాక్షసే♦శ్వరునిఁ గాంచి
యట్లె సేసెదనని పల్కి ♦ యఖిలబలము
లను దగఁగూడి బలనాథు♦లును దనుఁగొలు
చుచును రాఁబోయె దివినున్న ♦ సురలు కలఁగ. ౪ 1979

చ. కరులును ఘోటకంబులును ♦ గాడిదె లొంటెలు కేతనధ్వజో
త్కరవిలసన్మహారథని♦కాయము వెంటను రాఁగ దేహముల్
సురుచిరగంధపుష్పములు ♦ శోభిలఁ జేయఁగ నంగదంబులున్
వరముకుటంబులున్ గరము ♦ భాసిలుచుండ విచిత్రరీతిగాఁ
బరఁగుచుఁ గత్తిశంబలతఁ ♦ గార్ముక ముంది సహాహితాత్ముఁడై. ౫ 1980

క. వెలువడి పురమును వేగమ, కల నొనరుపఁ జొచ్చె; సైన్య♦కాంతుఁ డతం డు
జ్జ్వలకేతనసమలంకృత,ము లలితహేమాభిరామ♦ము నగునరదమున్. ౬½

తే. వలగొనుచు నెక్కె; నాతని♦భటులు బహువి
ధాయుధంబులఁ దాలిచి ♦ యష్టితోమ
రములు శూలంబులును, ముస♦లములు భిండి
వాలములు పాశశక్తులు ♦ పట్టిసములు. ౮ 1982

తే. ఖడ్గ, చక్ర, పరశ్వధ♦గదలు మొదలు
గాఁ గలుగు తీక్ష్ణసాధన♦గణము కరము
లందు వెలుఁగంగ వెడలి రా♦హవమొనర్పఁ
జిత్రవస్త్రాభిరాములై ♦ చెలఁగి కడఁక. ౯½ 1983

క. అనిసేయ సమర్థులుగాఁ, దనరెడు నాదనుజవరులు ♦ తమిఁ దోమరరా
జిని సంకులంబులం గొని, ఘనమదవిక్రమము లొప్పఁ♦గాఁ దగుకరులన్. ౧౦

క. చలియించుపర్వతమ్ములఁ,బలె నొప్పెడువాని నెక్కి ♦ బయలువెడలి; రం
త లలితలక్షణయుక్తం,బులు గురుబలయుతము లగుచుఁ♦బొలుచు జవములన్.

క. దనుజులు కొంద ఱధిష్ఠిం,చి నితాంతము శౌర్యములరఁ ♦ జెచ్చెఱఁ జని; రా
దనుజబలంబులు సింహ,ధ్వను లలర వినీలదేహ♦వరభూషణముల్. ౧౧½

క. కనఁబడఁగ ఘోరతరముగఁ, జన వర్షాకాలమందు ♦ సమధికవిద్యు
ద్ఘనములు నల్లఁగ నార్పుచుఁ,గనఁబడున ట్లొప్పుచుండెఁ♦గడుభయదముగన్.

క. సురవైరు లంత యూధే,శ్వరుఁ డంగదుఁ డున్ననగర♦వరయామ్యమునం
బరఁగెడు ద్వారమునన్ వెడ,లిరి వారలు వెడలఁగాఁ గ♦లిగె నశుభములున్.

చ. ఘనములు లేని యభ్రమున ♦ గాఢతరోల్కలు తోఁచి వారికిం
గనఁబడఁ గ్రిందుగాఁ బడియెఁ ♦ గ్రన్నన నక్కలు నిప్పుమంట లొ
య్యన వడిఁ గ్రక్కుచున్ భయద♦మాగతి నార్చెను; క్రూరసత్త్వముల్
దనుజున కెల్ల మృత్యువును ♦ దా రటఁ దెల్పెను స్పష్టమాగతిన్. ౧౪ 1989

క. సురవైరియోధు లానం,గరమునకుం బోవునపుడు ♦ కడు భయమున నా
తురులయి తొట్రిలఁబడ సా,గిరి; గురుతేజుఁడయి సుభట♦కీర్తితుఁ డగుచున్.

సీ. బలశాలియునునగు ♦ వజ్రదంష్ట్రుం డట్టియుత్పాతములఁ జూచి♦యురుతరమగు
ధైర్య మూతఁగఁగొని♦తోరణోత్సాహముగల్గి ముందున కేగెఁ;♦గర్బురేంద్రు
లట్టు వచ్చుటఁ గాంచి ♦ యావానరేంద్రులు జయశీలురౌట ద♦శదిశలందు
నిండినట్లుగ భూరి♦నిస్స్వనం బలర సింహధ్వనుల్ చేసి; ర♦య్యవసరమున

ఆ. భయదరూపయుతులు ♦ భయహేతువులునైన, వానరులకు నట్టి♦దానవులకు
నొకరి నొకరు చంప ♦ నుద్యమించెడువారి, కయ్యెఁ దుములయుద్ధ♦మట్టితఱిని

క. ఇరుతెగలవార లీర్ష్యల, గురుసాహసములను మిగులఁ ♦ గోర్కెలతో నం

గర మొనరిచి ఛిన్నవక్త్రశిరముల నతితీవ్రగతిఁ ♦ సిక్తాంగములఁ. ౧౯ 1992

క. ధరణిం బడి; రోసకొంచ ఆసుర లతిసాహసులై యుంటఁ ♦ బోక్కి పొంచఁబరిఘో
త్కరములఁ గరములఁ గొని వానరుల వధియించిరి దుమ్ముగ ♦ నవచరులఁ గవియన్.

క. నానావిధాయుధంబుల, మేనుల నొప్పించుచుండె ♦ మించెడు పూన్కిన్
వానరులు తరుశిలాదుల, దానవు లాయుధనిచయంబుల ♦ ననువొప్పంగన్.

తే. వైచుచుండంగఁ బుట్టిన ♦ ధ్వనియుఁ జెవుల
కతిభయంకరమును నయి ♦ యుండెఁ దంగ
ములను భేదించునట్లు ని ♦ క్కులియు వినఁగఁ
బడియె; నప్పుడు రథనేమి ♦ చటులరవంబు. ౨౧ 1995

క. ధనువుల నినదనము నృపశంఖనాదము శంఖనాదా ♦ రావంబును నొ
య్యనఁ గూడి తుములము నయ్యెన్; దనుజులనోఁ గొంచెనయుద్ధ ♦ రంగంబు లెల్లన్.

తే. కపులపై వైచి యస్త్రమా ♦ ర్గణము లెన్నో
యును దనుకులేమిఁ గరములఁ ♦ యుద్ధమంత
చేయఁదొడఁగిరి వానరు ♦ లాయుధములఁ
గరతలంబులఁ జఱచియుఁ ♦ గాళ్ళఁ దన్ని. ౨౩ 1997

సీ. ముష్టిఘాతంబుల ♦ మోకాళ్ల దెబ్బలఁ గాలిఘాతములఁ నొంచి ♦ దనుజు లంత
భిన్నాంగులగుచును ♦ బృథ్విపైఁ బ్రడ్డిరి; యుద్ధదుర్మదులయి ♦ యొప్పు కపులు
దనుజులఁ గొందఱఁ ♦ బెనుశిలావృష్టిని జంపి ముసల్పి; ♦ సురవిరోధి
పతి వజ్రదంష్ట్రుండు ♦ బనరంబునన్ వానరులఁ బాణకాసనంబు ♦ ములను నొంచి

తే. భయపడఁగఁ జేయుచున్ దాను ♦ బ్రళయకాలుఁ
బాశహస్తుండు యముఁడు ని ♦ ష్ఠురగతులను
దిరుగునట్లుగ భయదాకృ ♦ తిని జరించు
చుండె; బలశాలురై శస్త్ర ♦ పండితులయి. ౨౫ 1998

క. అబ్బరెడు రాక్షసు లెల్లను, సలుపుచుండంగ శస్త్ర క్రోధ ♦ మునంగ శక్తిం
బులు తెలియక నానాయుధములఁ గపిసేనన్ వధించి ♦ మొక్కలిడి రంతన్.

క. హరులవధించెడు దనుజోత్కరములఁ గని యాను రేంద్ర ♦ తనయుతనయుఁడై
పరఁగెడునంగదుఁ డాగ్రహ, ముమదరముగ ద్విగుణమగుచు ♦ నొప్పఁగ దానన్.

క. కను లెఱ్ఱవాఱఁ బ్రళయం,బున నగ్నియుఁబోలె వీరత్వ ♦ మునఁ బొల్చెడుఁ గా
వునఁ దరుపొక్కఁడు గొని యా,దనుజులతోఁ దను క్రుద్ధుఁడై ♦ తఱిని హరిసరెన్.

క. నొప్పించె మఱియు నంగదుఁ, డప్పుడు సురనాయకునిగాక్షి ♦ ననుపమశౌర్యం
బొప్పఁగ దారుణసంగర, మిప్పగిదిగ నుండు నదఁగ ♦ నెంతయుఁ జేసెన్. ౨౮

తే. అంగదునకును నెదురైన ♦ యసుర లెల్ల
భీమవిక్రములయ్యు నా ♦ వృక్షఘాత

ములకుఁ దలలొగిఁ బగులంగ ♦ నిలనుబడిరి
మూలములువోవఁ దరువులు ♦ గూలునట్లు. ౨౯ 2003
*క. శకలములైన రథంబుల,వికలాంగములైన యశ్వ♦వివిధపతాకా
ప్రకరంబుల హరిదనుజాం,గకముల నల్ల నిల భీతి♦కరముగ నయ్యెన్. ౩౦
తే. హారకేయూరముఖభూష♦ణాళివస్త్ర,శస్త్రభూషితమై ధరా♦స్థల మది యట
నబ్జతారాభియుక్తిచే ♦ నలరుచున్న, యాశరద్రాత్రివలెఁ గన♦నయ్యె విరుచి.
క. పెనురాక్షసబల మది యా,తనిజవమున నిల్వలేక ♦ తాఁ జలియించెన్
ఘనవాయువేగమునకున్, ఘనములు చలియించుచున్న ♦ కరణిగ నంతన్.

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

౫౪-వ సర్గము.

అంగదుఁడు వజ్రదంష్ట్రునిఁ బొలియించుట.

చ. అనుపమవిక్రమాఢ్యుఁడు బ♦లాధికుఁడై తగువజ్రదంష్ట్రుఁడ
వ్వనచరుఁ డాత్మసైన్యమును ♦ వావిరిఁ గొట్టఁగఁ బాఱుచుంటయున్
వనచరుఁ డట్లుగా విజయ♦వర్ధితుఁడై విలసిల్లుచుండుటల్
కని కడుఁగోపమంది గురు♦కార్ముకముం బటుఘోరరూపమున్. ౧ 2007
చ. కరమునఁ బట్టి వజ్రసమ♦గాఢనినాదముగల్గ లాగి వా
నరులబలంబుపైఁ గడు వి♦నాశనముం దెలుపంగఁ జాలు నా
శరముల వృష్టిగాఁ బరపె ♦ శౌర్యముపొంగఁగఁ గర్బురేంద్రు ల
ట్లరదము లెక్కుచున్ బహువి♦ధాయుధముల్ గొని పోరి రయ్యెడన్. ౩
చ. వనచరులందు శూరులగు ♦ వారు కరంబులఁ బ్రస్తరంబులన్
గొని నలువైపులం జెలఁగి ♦ కోర్కి రణంబొనరించి; రంత నా
యనిమొన రాక్షసుల్ హరివ♦రాళిపయిం జెలరేఁగి వేలసం
ఖ్యనిశితమార్గణాళి నవు ♦ డార్చుచు వైచిరి దర్పమొప్పఁగన్. ౪ 2009
చ. వనచరవీరు లంత మద♦వారణతుల్యులుగానఁ గొండలన్
ఘనశిలలం దరువ్రజముఁ ♦ గర్బురసంతతిపైని వైచి; రి
ట్లని వెనుదీయ కెంతయు న♦హార్యపరాక్రమయుక్తులై రణం
బొనరుచుచున్న కోఁతులకు ♦ నుద్ధతరాక్షసకోటి కత్తఱిన్. ౫ 2010
క. సమర మ్మధిక మ్మగుచుం, దుములంబుగ సాగె; హరిత♦తులఁ గొందఱు క
ట్లమరారులఁ గొందఱకున్, సమరంబున శీర్షహస్త♦చరణము లెల్లన్. ౬
ఆ. పగిలి విఱిగియుండ ♦ బాణము లంగాళిఁ
గ్రుచ్చుకొనఁగ దీవ్ర♦రుధిర మంగ

---

* రుధిరేణచసంఛన్నా-అనిమూ.

ములను దడుపఁ గంక•ములు గృద్ధలుం గాకు
లట్టె మూఁగఁ గొంద • ఱార్తిఁ గుంది. ౮౪ 2012

క. గోమాయువు లెల్లెడలను, నామాక్కిం జొచ్చి కుంద • నతిభయదముగా
భూమిపయింబడియుండిరి; భీమాహవమునఁ గబంధ•వితతులు పెలుచన్. ౫

క. భీరుజనంబుల కతిభయ, మారతిఁ బుట్టించుచుండ • నవి గని గిరికిన్
ఘోరన నగసి; నంగర, ధారుణి నస్తుతి ... [illegible] ౫ 2014

క. కరములు భూరిభుజంబులు, శిరములు ... [illegible] ముగ • ఛిన్నములు కడే
బరములయి యుండె నుండెరి, ధరణి గతప్రాణులగుచుఁ • దగ భయదముగన్.

క. వనచరు లెల్లను మారొ్కని, దనుజుల వధియించుచుండె • [illegible] ముచిధం
బును జక్క వజ్రదంష్ట్రుఁడు, గనుచుండఁగ భంగపాటుఁ • గాంచెన్ మిగులన్.

సీ. గురువిక్రమంబునఁ • బరఁగునావజ్రదంష్ట్రుఁడు [illegible] గములు [illegible] చంపు
చుండఁగా వారలఁ•త్యుగ్రభయంబునుగాంచి [illegible] చూచి • [illegible] రోష
మునఁ దామ్రనేత్రుఁడై • ధనువును గడమునఁ [illegible] • [illegible] భీతిఁ
గనఁగఁజేయుచు రణాం•బునఁ బ్రవేశించి [illegible] ములగుచు

తే. నకుటిలములగు శరముల • నట్టె వైచి, వారి ఛేదించె; విక్రమ•వంతుఁ డతఁడు
వనచరుల నొక్కయేటునఁ•బంచసప్త నవవిధాస్త్రసంఖ్యల నొంచె•నసదమర్ష.

*చ. దనుజవిభుండు వానరుల • దారుణబాణములన్ [illegible]
గనలుచుఁ జేయఁ దక్కుకపి•[illegible]ము భీతిలి [illegible]
మనుజులు చేరఁబోవునటు • మానుగ [illegible]; [illegible]
త నపుడు వాలిపుత్త్రుఁడు ని•తాంతభయంబును [illegible] ౯౦ 2018

క. పరికించి కోపవశమున, సురవైరియుఁ దనను [illegible] • [illegible]
బరిపరిఁ జూచుచు మారొ్కనె, [illegible] • [illegible] గనెన్.

క. హరిమత్తగజంబులు భీకరముగఁ బోరాడుభంగిఁ • గా [illegible]
య్యిరువురు విహరించిరి; యా, తరుణంబున [illegible] • దానవపతియున్.

క. కరిఁ దోమరముల నొంచెదు, కగణిగ [illegible] • గవి [illegible]
శరముల వేయింటను నిర్భరగతిచే నొంచె [illegible] ౯౧

చ. ఘనబలుఁ డుగ్రవీర్యుఁడు [illegible] దుం
డు నిశితశస్త్రజాలముల • నొచ్చి శరీరము రక్తసిక్తమై
కనఁబడ వజ్రదంష్ట్రుఁ డయి • [illegible]: నా
దనుజుఁడు వచ్చుచున్న యుల•ధాత్రిరుహంబును గాంచి [illegible] ౯౨

ఆ. అతుగుండు గాక • యుద్ధాని శరములఁ, [illegible] • నక్కజముగఁ
ద్రుంచె; నాద్రుమంబు•తునియలై యిలఁబడె; [illegible]•మాత్మ నెంచి.

* అంగదం సంప్రధావంతి ప్రజాపతి మివ [illegible]

క. వనచరవర్యుఁడు పెనుగొం,డను గొని యద్దానఁ దద్వి♦నాశనమగు నం
చనుకొని వైచి మహారవ,మును జేసెను; భయదశౌర్య♦మునఁగల యతఁడుఁ౯.
క. పెనుగిరి తనపై కరుదేఁ, గని సంభ్రాంతుండు గాక ♦ గదఁ జేఁగొని స్యం
దనమునునుండి ధరిత్రికి, ఘనజవమున దుమికి నిలిచెఁ ♦ గపివరుఁ డంతన్.
క. తనరిపుని వజ్రదంష్ట్రుని, ననిమొనఁ దాఁ జేరఁబోయి ♦ యాతనిగదఁ జేఁ
గొనియెను బలవంతంబుగ;, మును వంగదుఁ డతనిమూర్ధ♦మున నెదివైచెన్.
క. గిరి యద్ది వజ్రదంష్ట్రుని, యరదంబు సచక్రకూబ♦రాశ్వంబుగ ను
ర్వరఁ గూల్చె నుగ్గుగా; న,త్వరముగ నాయంగదుండు ♦ బల మలరారన్. ౨౩౫
క. తరుయుక్తము విపులమునగు, ధరణీధ్రము నెత్తి వజ్ర♦దంష్ట్రునితలపై
నురుగతి వైచెను దానన్, సురవైరియు నల్లఁ గ్రక్కు♦చున్ మూర్ఛితుఁడై.
*క. ఉరగమువలె నిట్టూర్పులు, పరిపరిఁ బుచ్చుచు ముహూర్త♦భయదగదను నా
తురుఁడయి కైఁగొని సంజ్ఞా,విరహితుఁడై క్షణముసేపు ♦ వెళ్లగఁ బుచ్చెన్.
చ. దనుజుఁడు మూర్ఛఁబాసి తన♦దాపున నున్నకపీంద్రుఁ గాంచి యిం
తని యనరానికోపమున ♦ నాతనివక్షము నొవ్వఁజేసె నా
పెనుగదవ్రేటునన్; మఱియు ♦ బీరముపొంగ గదం ద్యజించి వాఁ
డసినొనరించె ముష్టిహతి ♦ నంగదు నొంచుచు నంత నయ్యెడన్. ౨౭ 2030
క. వనచరరాక్షను లేచి యొ,కని నొక్కఁడు తన్నుకొనిరి ♦ గాఢంబుగ నా
పెనువ్రేటుల నెత్తుటిలో, మునుఁగుచునలజడినిమిగులఁ♦బొందుచుమఱియున్.
ఆ. అతులవిక్రమమున ♦ నంగారకబుధుల, వలెను బోల్చుచుండి; ♦ రలఘుతేజుఁ
డగుచుఁ గీశతిలకుఁ♦డగునంగదుం డంత,సుమఫలాళియుతకు♦జము నొకండు.
క. బలముప్పఁ బెఱికి యనిమొన, నిలిచెను సురవైరి యల్లి ♦ నిలిచెను మఱియా
యలఘుబలశాలి యంగదుఁ, డలరుచు వృషచర్మపిహిత ♦ మగు ఫలకంబున్.
సీ. విపులమై, కింకిణీ♦వితతిఁ జెన్నారుచుఁ జర్మమొక్కటి సమా♦చ్ఛాదనముగఁ
గలిగియున్నట్టి ఖ♦డ్గంబును బూనంగ నసురయు నట్లె చే♦నందె వాని;
నిర్వురు వారు జ♦యించెడు నిచ్ఛలఁ గుపితులై మించెడు ♦ కోరికలను
బహుచిత్రమార్గముల్ ♦పరఁగ యుద్ధము సేయుచును బరస్పరము భీ♦తినిజనింపఁ
తే. జేయునట్లుగ బవరంబుఁ♦జేసి రట్లు, కడఁకమైఁ గొట్టుకొనుచుండఁ♦గా స్రవించె
రక్త మిద్దఱివా శరీ♦రములనుండి, పుష్పితపలాశతరువుల♦పోల్కి వారు. ౩౭
క. పొలిచిరి మఱియును సంగర,మలఘుబలంబులను జేసి ♦ యలయుచు ధాత్రీ
స్థలి జానువులపయి జయే,చ్ఛలఁ గూర్చుండిరి; క్షణంగ♦సత్తముఁ డంతన్.
తే. ఒకనిమేషములోపల ♦ నుగ్రనయనుఁ, డగుచు దండాహతభుజంగ♦మట్లు లేచి

* ముహూర్తమభవ న్మూఢో గదా మాలింగ్య నిశ్వసన్ - అనిమూ. గదాంతన్యాం - అని
వ్యాఖ్య.

యుతరంబగుబలమున ♦ నొప్పిస్వచ్ఛ, మగుచు హాసం సీతిచ ♦ క్ష్ణగ మెఱయుచు.

[1]క. తనరారుఖడ్గమున నా, దనుజోత్తముసుందరమగు ♦ తలను నతికి; నా
యున్న రక్తసిక్తగాత్రం, బునఁ దగునావజ్రదంష్ట్రి ♦ భూరిశిర సుటన్. ౩౮
తే. కోపపరివృత్తనయనమై ♦ గొట్టువడుచు
రెండుగాఁ దున్ని నేలను ♦ బండియుండె;
నట్టి లావజ్రదంష్ట్రిఁడు ♦ హతుఁడగుటను
గాంచి భయమోహితులయి రా ♦ క్షసులు వనట. ౩౯ 2038
క. వనచరులు తమ్ము వెనుకొని, ఘనతరుశిలలన్ గ్రహించి ♦ కావరమునఁ జం
ప నితాంతము దీనాస్యము,లను దుఃఖించుచును మిగుల ♦ లజ్జను దలలన్.
ఆ. నంత వాంచి లంకఁ ♦ జొచ్చిరి; వజ్రమ,హత్వబలము గలరు ♦ నంగదుండు
వైరిఁ జంప దేవ ♦ వారాంతరక్షేంద్రు,వలెను గపులసమును ♦ వలలెఁ దమిని. ౪౧

ఏఁబదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము.

అకంపనుఁడు హనుమలో యుద్ధము సేయుట.

ఉ. అంతట రాక్షసేంద్రుఁ డని ♦ నంగదుచేతను వజ్రదంష్ట్రిఁ డ
ట్లంతము నొందుటల్ విని కృ ♦ తాంజలియై తనప్రాల నిల్చి కా
లాంతకురీతిగాఁ దగుబ్ర ♦ హస్తు బలాధిపుఁ గాంచి వేగదు
ర్దాంతపరాక్రముల్ ఘనత ♦ రంబగు లావును గల్గువారలున్. ౧౫ 2041
క. అని దుర్ధర్షులునై తగు, దనుజులు సకలాస్త్రశస్త్ర ♦ ధర్మ మెఱుఁగు శూ
రు నకంపను మున్నిడుకొని, దనుదుముగా కలిజనమున ♦ శత్రులఁ జంపన్. ౨
[2]చ. ఇతఁడు పరంతపుండు బల ♦ మెల్లను గాచెడివాఁడు సేనకుం
బతి; సమరప్రసిద్ధుఁడగు ♦ వారక యొప్పను గోరుచుండు నా
హితమును, నంగరప్రియ ను ♦ డెప్పుడు నీతనిఁ బొందియుండు సం
తతమును శత్రుకాననను ♦ దారుణహవ్యవహుండునై తగున్. ౩ 2043
క. దనుజుం డీతఁడు రాఘవు,లను, భూరిబలాఢ్యుఁ గపిబల ♦ ప్రభు సుగ్రీ
వునిని జయించి భయంకర,వనచరులను దక్కువారి ♦ వధియించు ననిన్. ౪
క. ఘనబలుఁడు శీఘ్రశౌర్యం,డునగు ప్రహస్తుండు రావ ♦ ణుని యానతిగై
కొని సన్నాహము గావిం,చెను సేనను వత్వరముగ ♦ బ్రుంభఁజ్ఞప్తిన్. ౫
చ. దనుజవరేణ్యు లంతఁ దముఁ ♦ దద్బలనాథుఁడు దొందరింప సా
ధననికురుంబముల్ బహువి ♦ ధంబులుగాఁ జెలువార వానిఁ గై

1 తృతీయతిథియందు వజ్రదంష్ట్రిఁడు చచ్చెనని తిలకముఖాన్వయము. 2 ఏష శాస్త్రాచ గోప్తాచ నేతాచ యుధిసమ్మతః, భూతికామశ్చ మే నిత్యం నిత్యంచ సమరప్రియః-అనియా. దీని యర్థమే యిటఁ దోఁచును, పద్యమందలి విశేషణములు కల్పితములు కావని యెఱుంగునది.

కొని భయదాక్షము లెవ్వలయఁ ♦ గ్రూరతరంబుగఁ జూడనొప్పి యా
యనికిఁ బ్రయాణ మైరి; తగ ♦ నంత నకంపనుఁ డెంతొ వేడుకన్. ౭ 2046

చ. పెనురథ మెక్కి నీరదము ♦ పెంపునఁ గాయము పెద్దదాచు నొ
ప్పు నినద మబ్దమట్లు తగ ♦ భాసురహాటకకుండలంబులున్
దనర ఘనద్యుతిన్ వపుపు ♦ తద్దయు నీటును గుల్కుచుండ భీ
తిని గలిగించు రాక్షసులు ♦ తెంపునఁ జుట్టును గొల్చి రాఁగ వే
చనియెఁ; గదల్పలేరు సుర♦సత్తములే నతనిన్ రణంబునన్. ౮ 2047

క. *కనుకనె యకంపనుండని, దనుజేంద్రున కతని శౌఖ్య ♦ ధరవర్ధిల్లెన్
వనజాప్తుని భంగిఁగ నా, దనుజులయంతరమునందుఁ ♦ దా భాసిల్లెన్. ౯

చ. అతఁ డనిసేయఁగోరి జవ ♦ మారఁగ నందఱుఁ గూడిపోవఁగా
నతనిరథంబు లాగెడు మ♦హాశ్వము లష్టు తటాలునన్ గనెన్
వితతముగాఁగ దైన్యమును ♦ విక్రమసంపద సంగరంబునన్
స్తుతిఁ గను నాయకంపనుని ♦ సుందరవామమహాక్షి యత్తఱిన్. ౧౦ 2049

తే. అదరసాగె; వివర్ణమై ♦ యాననంబు
కనఁబడియెఁ; గంఠరవము గ♦ద్గదముగాఁగ
నయ్యె; నంతకుమున్ను స్వ♦చ్ఛాకృతిఁ దగు
పగ లవుడు రూక్షవాతసం♦భరిత మయ్యె. ౧౧ 2050

క. మృగములు పక్షులు క్రూరం, బుగను భయంకరముగాఁగ ♦ ఘోరనఁ గూసెన్
మృగరాజునకుం బలె గొ,ప్పగఁ దగు మూఁపులునువ్యాఘ్ర♦పౌరుషమలరన్.

చ. విలసిలు నాయకంపనుఁడు ♦ భీమములై తగు నానిమిత్తముల్
పొలయుట కాత్మ భీతిలక ♦ పోయె రణస్థలి; కట్లు రాక్షసా
వలి గొలువంగ యుద్ధమున ♦ వాంఛను బూని చెలంగి పోవ వా
రల పెనునాద మట్టె వన♦రాశిఁ గలంచున టొప్పె నంతయున్. ౧౩ 2052

క. వనచరులపెనుబలం బా, ధ్వనికిన్ మిక్కిలియు భీతి ♦ వడి వృక్షములన్
ఘనగిరుల నాయుధములుగఁ, గొని నిల్చెను ననినొనర్చ ♦ కోరిక నంతన్.

సీ. రామునిమిత్తము ♦ రావణుకొఱకును దమప్రాణముల వీడఁ ♦ దలఁచియున్న
వనచరదనుజుల♦కును మహారౌద్రమౌ సంగరం బప్పుడు ♦ జరగె; నంత
వారలెల్లను భూరి♦బలవంతులును శూరు లద్రిసంకాశులు ♦ నై చెలంగు
దురుగాన వార లొం♦డొరులఁ జంపఁదలంచి; రతిబలవంతులై ♦ యలరునట్టి

తే. యిరుదెగలవారు రణమందు ♦ నేపుమీఱఁ, జేయుసింహస్వనావళి♦చేతఁ గోప
మునఁ బరస్పరదర్శన♦మున నొనర్చు, గర్జనంబులఁ గల్గిన ♦ గాఢరవము. ౧౫

క. వినఁబడియెన్ భయదంబుగఁ, గన నెత్తిఁగ నున్నయట్టి ♦ త్స్వారజము సురా

---

* అకంపన స్తత స్తేపా మాదిత్య ఇవ తేజసా-అనిమూ.

రినికరకీశపదాహతి, జనితంబయి పర్వి దిగ్వి♦జముసందుఁ గడున్. ౧౮॥

తే. భీమముగ నిండెఁ; గొండొక ♦ భూమి ధూళి
తనుగు కౌశేయమట్లు సి♦తప్రభఁదగు
రజము వ్యాపించి యుండుటఁ ♦ బ్రధనమందు
వార లొండొరుఁ గనఁజాల ♦ రైర మఱియు. ౧౯॥ 2056

క. అని దుమ్ముఁ గ్రమ్మఁగా వర్మనికరము పతాకలు ధ్వజ♦రాజితురగముల్
గనఁబడకుండెను శస్త్రము, లనూనగతిం జెనంగు ♦ నాభటతతికిన్. ౨౦॥

క. ఆసంకులసమరంబున, నీనున నాగ్చుచును నొరుల ♦ నేపునఁ జంపం
గా సత్వర మభిముఖముగఁ, బో నసుకొట్టుచును వేగ ♦ పోవుచు మఱియున్.

ఆ. మాఱుకొనుచునుండు ♦ మానవపతిబల
దనుజవరునిబలవి♦తానమందు
భటుల నిస్వనంబె ♦ చటులంబుగా వినఁ
బడియెఁ దోఁప నందు ♦ వస్తు వెదియు. ౨౧॥ 2059

చ. కనఁబడకుండఁ జీఁకటులు ♦ గ్రమ్ముటచేఁ బరవారొ యన్యులో
యని తెలియంగ నేరకయొ ♦ యాఁగపిరాక్షసు లట్టి క్రుద్ధులై
వనచరరాక్షసావళిన ♦ బాహుబలంబులఁ గొట్టసాగి; రా
దనుజులు వానరుల్ మఱియుఁ ♦ దార్కొని చీఁకటియందుఁ జెల్లుగన్. ౨౨॥

క. పరులను దమవారలనుం, బరిమార్చుచు నాధరిత్రిఁ ♦ బలునెత్తురులు న
త్తురుకాలువలం దడుపుచుఁ, జరణక్షోభములచే ర♦జంబుగఁ జేయన్. ౨౩॥

క. కనఁబడియె భయంకరముగ;, ఘనగతి రక్తంబు పాఱఁ♦గా రజమెల్లన్
గనియె నదృశ్యత; నంతట, నని జరిగెడి ధాత్రి శవస♦మాకుల యయ్యెన్.

సీ. హరులును దానవుల్ ♦ తరువుల శక్తుల శిలలఁ బ్రాసముల గ♦దలను బరిఘ
ములఁ దోమరంబులఁ ♦ జెలఁగువిక్రమముల నన్యోన్యము గెల్చు♦నాసలూని
ప్రహరించుకొనుచు బ♦వరము నొనర్చిరి పర్వతాకారులు ♦ భయదకర్మ
లగువానరులు పరి♦ఘాకారములగు బాహువులఁబోఁ జెనఁగుచు♦నొగిదనుజుల
తే. యమునిప్రోలికిఁ బంపి; రా♦యసురు లట్టి
క్రుద్ధులై ప్రాసతోమర♦కూటపాశ
ములగుచు దారుణశస్త్రప్ర♦హారములను
గపులఁ జంపిరి కడఁక న♦క్కదనమందు. ౨౪॥ 2063

చ. దనుజచమూవిభుండగుచు ♦ దారుణవిక్రమ మొప్పు నాయకం
పనుఁడు మహోగ్రహంబున సు♦పర్వభయంకరవిక్రమంబులన్
దనుజులు వానరావళిని ♦ దార్కొని చంపఁగఁ జూచి గారవిం
చెను; నవుడాకపీశ్వరులు ♦ చెచ్చెఱవైరులఁజాని పూన్కితోన్. ౨౫ 2064

చ. దనుజులచేతియాయుధవి♦తానము వీర్యము పొంగ లాగికొం
చును ఘనవృక్షముల్ వయిచి ♦ చూర్ణము సేయుచు జాలరుపృచుఁ
దనువులు ముద్దసేయుచును ♦ దారుణయుద్ధ మొనర్చి; రింతలో
వనచరవీరులై ప్రకట♦బాహుబలంబుల నొప్పువారలై. ౩౦ 2065

ఆ. అలరుచున్న కుముద♦నలులు మైందద్వివి,దులును గోప మడర ♦ ధూ ర్తదనుజ
వితతిపైకిఁ బొంగు♦వేడ్కలఁ బోయిరి;, జవము లొప్పు ప్లవగ♦సైన్యపు లిటు.

క. సురరిపుసేనాముఖమున, కరిగి విలాసములతో మ♦హావృక్షములన్
దుర మొనరించుచు నాన,ల్వురు దనుజుల గుంపులుగను ♦ బొరిపుచ్చి రటన్.

ఏఁబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౫౭ - వ సర్గము.

—హనుమంతుఁ డకంపనుని జంపుట—

తే. ఆయకంపనుఁ డావాన♦రాధినాథు, లట్లుచేసిన గొప్పకా♦ర్యమును గాంచి
యుద్ధమునఁదీవ్రకోపంబు♦నొందెనతఁడు, వైరికృతకార్యజనితతీ♦వ్రతరరుషను.

క. తనమేను దెలియకపుడే, ధనువ్మఁ బలుమాఱు మీటి ♦ తనసారథికి
ట్లనియెను; బెక్కు కపీంద్రులు, మనదనుజులఁ బెక్కుమంది♦మాల్కొనియనిలోన్.

క. పరలోకంబున కిప్పుడె, యరుగంగాఁ జేయుచుండ ♦ నగపడెదుఁగదా
త్వరగా నాస్థలి కేరున, యరదము పోనిమ్ము త్వరగ ♦ నల్లదె కంటే ౩ 2070

క. నాయెదుట సారథీ! గురు, కాయులు బలయుతులు కపులు ♦ త్సారుహాగిరుతే
యాయుధములుగాఁ గైకొని, యే యలరుచునున్న వార ♦ లెంతయుఁగడఁకన్.

క. అని వినుతింగాంచిన యా, వనచరుల వధింపఁగోరు♦వాఁడను వారే
దనుజబలంబుల నంతం,బును బొందం జేయువారు ♦ పో తలపోయన్. ౫

చ. అని రథికోత్తముం డయిన♦మట్టి యకంపనుఁ డప్డు వేగమొ
ప్ప నరుగుఘోటకంబులను ♦ బాగుగఁ బూన్చిన యారథంబు న
వ్వనచరు లున్నతావునకు ♦ వైళమ తోలఁగఁ బంచి క్రుద్ధుఁడై
సునిశితబాణజాలములఁ ♦ ద్రుక్కఁగఁ జేసె బలంబు పొంగఁగన్. ౬ 2073

క. *దనుజోత్తము కట్టెదుటన్, వనచరులు రణంబున నిలు♦వఁగఁ జాలరనం
గ నిఁకన్ మాల్కొనరని చె,ప్పనేల? తద్బాణవితతి ♦ భగ్నబలులునై. ౭

క. పరుగెత్తిరంత అంతట;, మరుదాత్మజుఁ డురుబలుండు ♦ మానుగ వారిన్
బరునికిఁ జిక్కి మృతింగను, తరుణంబున నున్న వారిఁ ♦ దనబంధువులన్. ౮

క. కని వానిచెంత కేగెను;, వనచరయూథపులు వీర్య♦వంతులు ననికిన్

---

* ౩౦ పున శ్లోకార్థ మాహావే-అనియూ.

జనుదెంచిన యాకపివరుఁ, గని హర్షము మనములందుఁ గని యావేళన్.

క. పరివేష్టించిరి మారుతి; హరియూథపు లతులవిక్రమాఢ్యులు నపుడా
మగుదాత్మజుఁ డేతేరం, బరమముదంబున నతని ప్రాపునఁ దామున్.

తే. నిలిచి; రంత నకంపనుఁ డొలయుఁ బర్వ, తాకృతిం బొల్చి నిల్చిన హనుమపైని
వజ్రతుల్యాధరముపయిని తీక్ష్ణధార, లట్టి గురియువిశిఖంబుల నంత వెల్లి.

క. కురియించె; నంత బలశాలి, స్ఫురణంబునఁ బోలుచు నగధాత్రిం జట శ్రీ
కరవైరినిశితబాణో,త్కర మాత్మశరీరముపయిఁ దొరఁగడఁ బడఁగన్. ౧౩

క. మనమున లక్ష్యముసేయక, దనుజానివధియించ మదిని దలఁచెను; దేహం
బున మిగులఁ బొలుచు నాపా,వనిబలిమిని భూమి నెల్ల వణఁకించుగతిన్.

క. చరణము లిడుచున్ దానవ, వరునిం దలపడియెను; నిల్లు పరతేజమునన్
నిరుపముఁడై సింహధ్వని, పరఁగం జేయుచును నేలయు పావని యంతన్.

క. రూపంబున దుర్ధర్షుం, డై పగటిదివాకరాభుఁడై వెలుఁగొందన్;
గోపమున నంత హరికుల, దీపకుఁ డాహనుమ చెంది దీపించుటయున్. ౧౪

క. కనుఁగొని యాయుధ మేదియుఁ, దనకరమునఁ జేరకుంటఁ దలపోసి జవం
బునఁ గొండ నొకఁడు పెకలిం,చెను; వీర్యముపొంగ నొక్క చేతన్ బలిమిన్.

క. గురుశైలం బద్దానిన్, ధరియించి మహారవంబు దగునట్లుగ నా
ర్చి రయమునఁ ద్రిప్పె; మునునం,గరమునసముదీర్ణ నకంపనుఁ గనుఁ గ్రోధమునన్.

చ. కరమున వజ్రముం గొని యఖండపరాక్రమ మొప్ప సిద్ధగే
శ్వరుఁడు రయంబునం జనెడు చాడ్పునఁ జేత శిరిన్ ధరించి యా
తురమున నయ్యకంపనునితో రణముం దగఁ జేయఁబోయె భూ
ధరశిఖరంబు నెత్తుకొని తన్ను వధింపఁగ వచ్చు పావనిన్. ౧౬ 2085

చ. కనుఁగొని యాయకంపనుఁడు కార్ముకనాదము భీకరంబుగాఁ
దనరఁగ దూరమందె గురుధాత్రిధరాగ్రము నర్ధచంద్రబా
ణనికరముం గడున్ వయిచి నాశన మొందఁగఁ జేసె సంబరం
బున నె మహీధరాగ్రము రిపుప్రహితాంబకమార్గితాంగమై. ౧౭ 2086

క. ధరఁ బడుటం గని పావని, గురుకోపావేశముం దెఁ; గ్రోధము దర్పం
బురుగతిఁ జెనఁగొన గురుగిరి, కరణిం బొడసూపు నయ్యశ్వకర్ణద్రుమమున్.

క. అనిలాత్మజుండు పెకలిం,చెను; నిట్లాతంపు నద్రి చుట్టను గొనుచున్
జెనుస్కంధమ్ములు గల దా,నినిబట్టిన నంతనమున నిక్కు ముదమునన్.

తే. పక్కునన్ నవ్వుచున్ ద్రిప్పె బవరమందు:
హనుమ యంతటఁ గ్రుద్ధుఁడై యుఱుకుచుఁ దన

---

* అశ్వకర్ణద్రుమము—మద్దిచెట్టు.

యూరువుల వేగమున కట ♦ నున్న ద్రుమము
లవనిఁ బడఁ గాళ్లఁద్రొక్కుళ్ల ♦ నవనిఁ బగుల. ౨౨ 2089

చ. అరులను జేరి ధీవిభవ ♦ మల్లు బలంబును గల్గునాతఁ డా
తరువున హస్తిసంతతిని ♦ దానిపయిందగు వారి, స్యందనో
త్కరమును నందుఁ గ్రాలు రథి♦కవ్రజముల్ మఱియున్ బదాతులన్
బొరిఁగొనెఁ; గ్రుద్ధసంయమని ♦ పోలిక నాతఁడు రాక్షసావళిన్. ౨౩౪ 2090

క. అనిమొనఁ జంపుచునుండం, గని యాతనిఁ జూచి యసుర♦కాండము పెనుభీ
తిని బాఱె; వీరుఁడగునా,దనుజుఁ డకంపనుఁడు పవన♦తనయున్ శూరున్.

క. దనుజభయావహుఁ గ్రోధం,బునఁ బైఁబడవచ్చువానిఁ ♦ బోలంగని సిం
హనినాదముఁ గావించెను, బెనుకోపం బడర; నంత ♦ వీర్యము పొంగన్. ౨౫

క. సునిశితతనుభేదనచణ, ఘనబాణచతుర్దశకముఁ ♦ గైకొనుచు నకం
పనుఁ డాగురువీర్యునిఁ బా,వని నొప్పించెను ధనుర్వి♦భవ మలరారన్. ౨౬

సీ. వీరుఁడౌ పావని ♦ వివిధబాణంబులు వర్షంబు తెఱఁగున ♦ వపువునందు
నాటఁగా వృక్షసం♦తతు లట్టె మొలిచినఁ గనఁబడు శిఖరీంద్ర♦కరణిఁ గానఁ
బడియెను; దీర్ఘకా♦యుఁడు మహావీర్యుండు ధైర్యశాలియునగు ♦ తపనసూను
సచివుండు హనుమ యా♦శరముల తాఁకునఁ బూచినట్టి యశోక♦భూజ మట్టు

తే. లరుణవర్ణుండు పొగలేని ♦ యగ్నికరణి, విమలతేజుండునై యప్పు ♦ వెల్గి; వేగ
మఱొకవృక్షంబుఁ బెకలించి ♦ నెఱిదనుజుని,శిరముపగులంగ మోఁదెను♦జిత్రరీతి.

చ. దనుజవరుం డకంపనుఁడు ♦ దారుణకోపము నొంది యావరు
త్తనయుఁడు దివ్యచిత్తుఁ డిటు ♦ ధాత్రిరుహంబునఁ దన్నుఁ గొట్ట ను
ర్విని బడి యప్పుడే యముని ♦ వీటికిఁ బోయెను; నిట్లు లాతఁ డా
యనిఁబడఁ గాంచి దానవులు ♦ నార్తిని దానవనాథు సెంచుచున్. ౩౦౪

క. క్షితి కంపంబున ద్రుమసం,తతులెల్లం గదలునటు వ్య♦థం బొందిరి; దు
ర్మతు లారాక్షసులు పరా,జితులై వనచరులు తఱుమఁ ♦ జెందినభీతిన్. ౩౧౪

ఆ. ఆయుధముల నెల్ల ♦ నందందె పడవైచి, పరుగువాఱి రాత్మ♦పత్తనమున;
కట్లుదనుజులపజ♦యమునొందితలవెండ్రు,కలొగి విరియఁబాఱఁ♦గఁదడఁబడుచు.

క. తనువులు స్వేదమయమ్ములు, గను జూపట్టంగ స్వీయ♦గౌరవ మెటకో
చన నూర్పులు విడుచుచుజవ,మునఁ బాఱిరి;మఱియువిజయ♦మునుబొందమికిన్.

తే. వగలఁ బొగులుచు మూఢులై ♦ తగఁ బరస్ప
రంబు బ్రహరించుకొనుచు భ♦యంబునఁ బలు
మాఱు వెనుకటిదిక్కును ♦ దేఱిచూచు
చును బురంబును జొచ్చిరి; ♦ దనుజు లట్లు. ౩౮ 2099

క. పురమున కరిగిన పిమ్మట, హరివీరులు ప్రబలులెల్ల ♦ నందొకచోటన్

సరిగాఁజేరి మరుత్సుతుఁ, బరమవిధిఁ బూజసల్పి ♦ యలిరి పిదపన్. ౩౫

క. బలశాలి హనుమ చిత్తం, బలరఁగ మిూసాయమున జ♦యం బది నాకుం
గలిగె నది వేలుగా నను, పలుకులఁ దగినట్లు బదుల ♦ పలుకుచు వారిన్.

ఆ. గారవించె విజయ♦కలితు లావానరుల్, తనుబలంబుకొలది ♦ ననుసారి
చావు తేటపడఁగ ♦ సముధికనావముల్, చేసి గాథ్వమునకు ♦ గాసిఁ జెందె. ౩౬

క. బలవంతులైన యాదను,జులు గూడఁ దపించి, దానవ♦సంగ్రామ మ్ముసు గ్రుడ్డం
దలపడి చంపి భయంకరు, నల్పుండరాత్రిముని దలగ♦గాంచెను దనుజున్. ౩౭

క. అనిఁ జంపిన శ్రీవిష్ణువు, ననువున సేనాముఖంబు♦నందు సమరవి
రిని జంపి వీరశోభం, గని యెంతయు వెలయుచుండెఁ ♦ గపిఁదేవమునన్. ౩౮

చ. అనిలతనూజు నంబరము♦నందు వసించిన దేవతల్ ముదం
బునఁ గొనియాడి; రంత రఘు♦పుంగవుఁ డాబలశాలి లక్ష్మణుం
డనఘుఁడు నావిభీషణుఁడు ♦ నర్కసుతుండును గోనసాగఁగ స
ర్వవనచరు లందఱుం బొగడి ♦ వర్షిలఁ జేసిరి గౌరవంబునన్. ౩౯ 2105

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౫౭ - వ సర్గము.

—— ప్రహస్తుని యుద్ధము. ——

చ. అమరవిరోధినాథుఁడగు ♦ నాదశకంఠుఁ డకంపనుండు యు
ద్ధమున వధింపఁగాఁ బడుటఁ ♦ దా విని క్రోధము నొంది సైన్యము ద
న్యము నిసుమంతఁ గాంచఁ దన♦యందలి ప్రీతి చెలంగ నుగ్రబు
ద్ధినుహితులైన మంత్రులను ♦ దెప్పునఁ జూచెను సంతసొందుచున్. ౧ 2106

క. దనుజేంద్రుఁ డంత నెమ్మన,మున దీనకాలము విచారి♦మున సుగ్రముగాఁ
గను సచివులతో నాలోచన సేసిన పిదప మంత్రి♦సంయుతుఁ డగుచున్. ౧౫

తే. పగటిపూర్వార్థమున లేచి ♦ బలముల నెలు
వ్యూహములుగా నమర్చిరో ♦ యొప్పుమిూఱ
నావిధముఁ జూడుటకుఁ బురి♦యందుఁ గలయఁ
దిరిగె, నాతఁడు రక్షోవి♦నరము లెల్ల. ౨౫ 2108

క. తనురక్షింపఁగ నొప్పుచు, ఘనసేనావ్యూహనివహ♦కలితం బగుచున్
గవదురుపతాకలును ధ్వజ, వినిచయముల మిగులఁ గాంతి♦నిండు నగరమున్.

మ. కని రక్షోవిభుఁ డంత వానరులు లం♦కావర్తనం బెల్లఁ ద
క్కనిరీతుల్ దగ నావరించుటను బిం♦కం బొప్పఁగాఁ జూచి యా
పుని కావంతయు నోర్వ కియ్య దిటులో♦ప్పం జేయఁగా నొపటం
చను సిద్ధాంతము సేయువేళను బ్రహ♦స్తుఁ యుద్ధవిద్యావిదున్. ౪౫ 2110

క. కని యిట్లను సంగరవిధ,మునఁ బండితుఁ డనఁగ నీవె ♦ ప్రముఖ్కుఁడు లగుచుఁ
మనపగఱ సేన లీపుర,మును నాకస్మికముగాఁగ ♦ ముట్టడిసలుపన్. ౫౭ 2111
క. దానిన్ విడిపింపఁగ రిపు,సేనలు పీడింపుచుండఁ ♦ జెచ్చెఱ దానిన్
మానునటు సేయ యుద్ధము, మానిన నన్యగతి నాదు ♦ మదిఁ దోఁపదుసూ!.
క. నిను విడిచిన వేఱొకఁడీ,పని దీర్చునటంచుఁ జెప్ప ♦ బాగౌనే; యీ
యనుపమకార్యభరంబున,కు నేను నాతమ్ముఁడైన ♦ కుంభశ్రవుఁడున్. ౬
తే. నాదు సేనాధిపతి వీవు ♦ నాతనూజుఁ
డైన యాయింద్రజిత్తు, మ♦హాబలుఁడగు
నానికుంభుఁడు తగుదుము ♦ గాని యొరులు
మోయఁగాఁ జాల రీభార♦మును దలంప. ౬౫ 2114
చ. కనుకనె నీవు సైన్యములఁ ♦ గ్రన్ననఁ జేకొని నీదునానతిం
గొని తిరుగంగ నాజ్ఞ యిడి ♦ కోఁతులు పెంపుననుండుచోటికిం
జని గెలుపొంది రాఁదగును; ♦ సంగర మీావటఁ జేయనేల? చ
య్యన ననిసేయఁగా వెడలి♦నంతన చాలును గార్యసిద్ధియా. ౮ 2115
క. వనచరు లెంతయుఁ జపలులు, దనుజుల సింహధ్వనులనుఁ ♦ దారు వినినయం
తనె భీతిఁ బాఱి పోఁగల, రని సేయఁగ శిక్షనొంద ♦ నట్టివనచరుల్. ౮౫ 2116
క. అనయంబుఁ జంచలాత్ములు, కనుకన్ హరినాదము విని ♦ కరులు నిలువఁజా
లనియట్లు నీదు సింహ,ధ్వనివిని సైరింప వారు ♦ తగ రించుకయున్. ౯౫ 2117
క. దనుజోత్తమా! ప్రహస్తా, వనచరబల మట్లు భీతిఁ ♦ బరుగిడ రాముం
డును లక్ష్మణుతోడం బ్రభు, తను మానుచుఁ దైన్యశంబు ♦ తానొందుఁజుమీ.
[1]క. అనిమొన మనకుం గూడం, గనఁ గూడును హాని యట్లు ♦ గావున నద్దా
నిని జేయకుండుటే మే,లని పల్కెదవేమొ బవర ♦ మాపితి మేనిన్. ౧౦౫
[2]. సీ మనశత్రువులు యుద్ధ♦మును మాన రటుగాన మనకు నవార్యవ♦లన మరణము
కలుగుట నిజము, సం♦గర మొనరించినఁ బంచత గల్గునో ♦ మించువిజయ
మే కల్గునో నిశ్చ♦యింప సాధ్యముగాదు కావున మరణంబు ♦ కల్గుట యన
సందేహమే, యిట్లు ♦ జన్య మొనర్పక మానినరిపులచే ♦ మనకు విగత
తే. సంశయంబుగఁ గల్గెడు ♦ చావుకంటె
నని నొనర్చినచో సంశ♦యముగఁ గల్గు
మృతియొ శ్రేయము కాన న♦ట్లేని మాని
యుంటకన్న శ్రేయంబగు ♦ యుద్ధ మిపుడు. ౧౧ 2120

---

1 నను యుద్ధే ఇత్యాది వ్యాఖ్య కిదిపద్యమని తెలియఁదగు 2 ఆపత్సంశయితా, శ్రేయో నతు నిస్సంశయీకృతా-అనియూ. ఈశ్లోకార్ధభాగమునను వ్యాఖ్యాతలు వ్రాసినయర్థ మెల్ల నీసీసపద్యమునఁ జేర్పఁబడినదని గ్రహింపఁదగు.

క. ఈ నాయాశయమునకున్, దానవ! యనుకూలముగనొ ♦ తెగఁ బ్రతికూలం
బై నెగడురీతిగనో యొ,ద్దానిన్ మాకు హితమగుమనుఁ ♦ దెలుపవొ దానిన్.
ఆ. చెప్పు మదియె మాకు ♦ నెప్పుడు హితమగు నను మాట నింద్రుఁ ♦ డరిపలుకు
నాలకించి సుభట♦పాలకుఁ డా ప్రహ,స్తుండు చాల నేర్పు♦తోడ నవుడు. ౧౨
క. మును శుక్రుఁ డసురపతితోఁ, జనువారప్పం బల్కినట్టి ♦ సరణి దనుజవ
ర్యునిఁగాంచి పలికె నిట్లని;, విను మో రాత్రించరేంద్ర ముఖ్య విభీషణముఖ్యుల్.
ఆ. న్యాయశాస్త్రనిపుణు ♦ లై యుంటవారితో మనము యుక్తిమాట♦మున నెఱుంగి
షయముఁ గూర్చి మిగులఁ ♦ జతురిను నెంచినవారిమాటనెది నమ్మంబు గాదు.
తే. అంద ఱొకభంగిఁగాక య♦న్యోన్యమువిరి
రుద్ధముగఁ బల్కుచుండ న♦రుంతు మగు
భావమును జూపి నీతమ్ముఁ ♦ డావిభీష
ణుఁడు వెడలి పోవునంత జ♦గడము గలిగె. ౧౩౫ 2125
చ. జనకజ నిచ్చుటే శుభము ♦ చాన నొనంగక యున్న సంగరం
బును గలుగంగఁ బోవునని ♦ మున్న మనంబున నిశ్చయించితిన్
దనుజవిభూ! యదెట్లు మదిఁ ♦ దప్పనటంచును నెంచియుంటినో
మన మిట దానిఁ జూచితిమి; ♦ మన్నతి మిమ్ము నెఱుంగనీ ప్రభూ!. ౧౩౬ 2126
చ. పతతము భూమణాదుల నొ♦సంగుచు నిర్భరగౌరవాన్వితం
యుతమగుప్రీతి సాంత్వనయు♦తోక్తిని బల్కుచు గౌరవింతు వి
వతులితభంగి నన్ను; నిటు ♦ లాదృతిఁ గాంచిన నేను నీప్రియం
బు తటిని చేసినేఁ దమిని ♦ బొందుగఁ జేయక యుందువాఁడనే. ౧౩౭ 2127
చ. ధనమును నాదుజీవితము ♦ దారసుతాదులఁ బ్రీతిఁ గాచు న
ప్పనియును నాకు లేదని య♦భవ్యము దానవనాథ. చూడుమా
యనియును నగ్నికుండమున ♦ నన్నెనసుప్రదమౌ హవిస్సు నీ
కును నయి వేల్చువాఁడ నిది♦గో యిదె యిప్పుడె బూన్కిమీరఁగన్. ౧౩౮
చ. అని దనుజేంద్రుతోఁ బలికి ♦ యాభటనాయకుఁ డంత ప్రక్కలనున్న
న్న నిఖిలసైన్యనాయకుల ♦ నాదృతిఁగాంచి వచించె నిట్టులో
దనుజవరేణ్యులార! గురు♦దానవసైన్యముఁ బిల్వ సంభ్రమిఁ
యని యిపుడ నిష్టు వజ్రసదృ♦శాస్త్రదనూనశిలీముఖంబులన్. ౧౩౯ 2129
*చ. వనచరులెల్లఁ జావఁ గపి♦వర్యుల మాంసమునెల్ల మాంసమే
తినుపతగంబు లాదృతిని ♦ దృప్తిగ గ్రుంగి ముదంబుఁ బొందుగా;
కనెదు ప్రహస్తుపల్కులను ♦ నాభటనాయకు లాలకించి యుం
తని పచియింపరాని త్వర ♦ నాపురనుం బెడలంగ నాపుగన్. ౧౪౦ 2130

* అద్యతృప్యంతు మాంసాదాః పక్షిణః కాకనౌకసాం-అనియుఁ. మాంసమే తినుపతగంబులనునది మాంసాదాః పక్షిణః అనుదానికిఁ దెనుఁగని గ్రహింపవలెను.

క. దనుజులలో మేటులఁ జ,క్కనివిధమునఁ గూర్చి యుద్ధ♦కర్మంబున కొ
యున్న సంసిద్ధ మొనర్చిరి;, గన నవు డానగరమెల్లఁ ♦ గజయుతమువలెన్.

క. ఖరతరనానాయుధముల, ధరియించిన దనుజవీర♦తతిచే నిండెన్
దరుణమునం దప్పుడు క,ర్బురు లెల్లను వహ్నియందుఁ ♦ బూనిక మెఱయన్.

సీ. శాంతిహోమంబులఁ ♦ జక్కఁగాఁ జేయుటవలనను బ్రాహ్మణ♦వరుల గంధ
పుష్పాళిచే భ క్తిఁ ♦ బూజించుటవలన నచ్చటిపవమానుఁ ♦ డాజ్యగంధ
సంయుక్తుఁడై పుష్ప♦సౌరభయుతుఁడయి వీచె నప్పుడు చాల♦విజయమంత్ర
వరముల మంత్రింపఁ♦బడిన నానావిధపుష్పహారముల ను♦బ్బున రణంబు

తే. సేయ నుద్ధతులయియున్న ♦ జృంభ దసుర
వరులు కైకొని దాల్చిరి ♦ సురవిరోధు
లంతఁ గ త్తళములఁ దాల్చి ♦ యతులచాప
ములను గరములఁబట్టి యు♦జ్జ్వలగతులను ౩౬ 2133

చ. జవమున వచ్చి రావణుని ♦ సన్నిధిఁజేరి నమస్కరించి సై
న్యవిభుని నాప్రహస్తుని మ♦నంబుల నొప్పెడు భ క్తిఁగొల్చి; రం
త విభునియాజ్ఞఁ గొంచు భట♦నాయకుఁ డప్పుడె భీమభేరికా
రవము నిగుడ్పఁజేసి రుచి♦రాజితశస్త్రము లొప్పుచుండఁగన్. ౩౭ 2134

తే. అతిమనోహరమై యొప్పు ♦ నరదమెక్కె
స్యందనం బది జవనాశ్వ♦సహితమగుచు
శ క్తియుతుఁడైన సారథి ♦ చక్కఁదోల
జలదగర్జనతుల్యని♦స్వనము పొలయు. ౩౮ 2135

చ. సరసిజవైరిమాడ్కిఁ గడు♦సంతస మిచ్చుచు సూర్యరీతిఁ దే
జరిలుచు, నేమియుం జెనక♦సాధ్యముకాని ఫణిధ్వజంబుచేఁ
బరఁగుచు మంచికప్పునను ♦ భాసిలుచున్ వరచక్రముల్ తగన్
నిరుపమభర్మజాలక వి♦నిర్మితిఁ గమ్రమునై స్వకాంతులన్
ధరఁగలనన్యవస్తువులఁ ♦ దాఁ బరిహాసము సేయునట్టులై. ౩౯ 2136

క. తనరఁగ నారథవర్యం,బును నెక్కుచుఁ దమిని దనుజ♦భూపతి యాజ్ఞం
గొని పెనుసేనలు వెంటం, జనుదేరఁ బురంబునుండి ♦ సరగ వెడలెఁ దాన్.

క. భటనాథుఁ డిట్లు వెడలఁగఁ, బటుభేరీధ్వనులు వివిధ♦వాద్యధ్వనులుం
జటులతరశంఖరవములు, తటుకున ఘనగర్జనము వి♦ధంబునఁ బెలుచన్. ౪౧

*క. వననిధిఁ బొంగంజేసెడు, ననువున వినఁబడియె; భీక♦రాకారులు భీ
తిని నిచ్చురూపములు తగు,దనుజులు భయదారవముల ♦ దర్పముపొంగన్.

---

* పూరయ న్నివసాగరమ్-అనియూ.

తే. ఆప్రహస్తుఁడు ముందేగ ♦ నతనిఁగూడి
యరిగి; రాకుంభహనుఁడు న♦రాంతకుండు
నవ్విధమున మహానాదుఁ ♦ డానమున్న
తుఁడు నను ప్రహస్తముఖ్యసుం♦త్రులుఁ నలువురు. ౩౧ 2140

క. అతనిం బరివేష్టించుచు, జతనంబున నరిగి; రంత ♦ నస్ఫుటనాగం
బతిజవమున వ్యూహంబుగఁ, గృతిసేయంబడిన బలము నా♦కించిన్నుతమై. ౩౨

క. కరియూథనికాశంబై, యరిభయదంబగుచు నుండె ♦ నాదైన్యములోఁ
బరమముదంబునఁ దూరువు,నరణిన్ నెవలెను; భటౌఘు♦సశ్వముఁ దంతన్.

చ. జలనిధిపూర మట్టుగ నె♦సంగెడు తద్బలమెల్ల నెంటరాఁ
బ్రళయమునందుఁ దీవ్రగతి ♦ భాసిలు నాఁడు మూర్తిఁ జయ్యనన్
వెలలెను; నాప్రహస్తుఁడును ♦ వీరనిశాచరు లేగుచుండి యు
మ్ముల నొనరించునాధ్వనికి ♦ భూతము లప్పురిమున్న నన్నియున్. ౩౪ 2143

తే. వికృతరవమున నఱచెను; ♦ విగతరక్త, పలలభోజనములయిన ♦ పక్షులెల్ల
నపగతాభ్రనభోమార్గ ♦ మందుఁ జేరి, సవ్యసమునకు నపసవ్య♦సరణిఁ దిరిగె.

క. అనలజ్వాలల నుమియుచు, వినఁగ భయంకరముగాఁగ ♦ శివగణంబుగఁ గూ
సెను నక్కలు మఱియాకా,శమునుండియు నుల్కాసమూహ♦ములు పడెఁ బడితోన్.

క. పరుషముగ వీచె వాయువు, పరస్పరము తేటము లొగి ♦ బవరము చేయం
ద్వరపడుచు వెలుఁగకుండెను, ఖరగర్జనములను మేఘ♦గణములు మిగులన్.

క. ఒనరుచు నతనిదా న్యం,దనముపయిన్ రెల్ల గురిసి ♦ రక్తప్రస్యము మం
దు నరుగువారిం దడిపెను, గనుచుండఁగ గ్రస్తయుఁకుఁడు ♦ కడుఁ బూనికమై.

తే. అతనిధ్వజమూర్ధమున నత్తి♦గాభిముఖము
గాఁగ వ్రాలుచు, రెండుపక్షముల వదన
మునఁ దగం గీలుకొనుచు నిల్చెను బ్రహస్తు
వదనకాంతులు మాసెను ♦ బట్టీఁ గనుట. ౩౯ 2148

క. తురగములం దోలుటలోఁ, గరము చమత్కృతిని ధరణిఁ ♦ గనుసారథి యా
యరదముఁ దోలుచు సంగర,ధరిత్రిఁ బలువాన్లు వొచ్చి ♦ తగినవిధమునన్.

ఆ. రథము గడువునేర్పు ♦ రంజిల్లువాఁడయ్యు, నవుడు పోవుచుండి ♦ యతనిహస్త
తలమునుండి పడియెఁ♦ డటుకున మునికోల, బయలు విస్మయంబు ప్రీతి ♦ భటవిభునకు.

సీ. వసువులకును దుర్ల♦భమయి భాసురమగుచు ఖగాంతి ♦ గొంగడాంబున నశింప
నాప్రహస్తుఁడు వివ♦ర్ణాంగుఁడై సర్గతో త్సాహుఁడయ్యెను, నను♦ష్ఠలమునందె
యతనిఘోటకములు ♦ గతితప్పి తొట్రుపడితిరి నిస్పృహ బల♦వేగవములఁ
బ్రఖ్యాతిఁగాంచిన♦భటనాయకుఁడు ప్రహస్తుఁడు యుద్ధమునరింప♦ నవలిరాఁగఁ

తే. గాంచి నానాయుధముల ధ♦రించి ప్లవగ
బలము లనిసేయసిద్ధమై ♦ నిలిచె; నంత
వనచరులు స్వాయుధములకై ♦ ఘనతరువులఁ
బెనుశిలలఁబట్టి లాగుట ♦ వితతరీతి. ౪౨ 2151

క. గురుతరమై తుములధ్వని, పరఁగెఁ; రాక్షసులు మిగుల ♦ భయదంబుగ నం
గరరంగమునం దార్వఁగ, హరివీరులు బొబ్బలిడఁగ ♦ నాయిరుదెగలున్. ౪౩

క. ప్రమదమ్ముగ నుండెను; వే,గము గల్గి సమర్థులగుచుఁ ♦ గలహమునఁ బరున్
సమయము దొరకినఁ జంపం,గ మదిఁబరస్పరముమిగులఁ♦గాంక్షఁజెలఁగుచున్.

క. ఒండొరులను బిల్చుచు ను,ద్దండభుజావిక్రమముల ♦ దైవాఱెడు నా
చండాసురవానరుల య,ఖండధ్వని మిగుల రేఁగి ♦ కడువ్యాపించెన్. ౪౫

చ. కుమతి ప్రహస్తుఁడంతఁ దన♦కోర్కి జయింపఁగ నుండ వానరేం
ద్రమహితసేనఁ గూర్చి చని ♦ తామృతి నొందఁగఁ గోరి యగ్నిహో
త్రము శలభంబు చొచ్చెడువి♦ధంబునఁ బైపయి వేగమొప్ప యు
ద్ధమునకు వచ్చునాభటవి♦తానముఁ జొచ్చె నదృష్టహీనతన్. ౪౬ 2155

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

నీలుఁడు ప్రహస్తునిఁ బొలియించుట

క. [1]తరువాత నరిందముఁడగు, సరసిజబాంధవకులుండు ♦ జన్యములకు భీ
కరవిక్రముఁడు ప్రహస్తుం, డరుదెంచుట హితులవలన ♦ నాత్మఁ దెలియుటన్.

మ. బలవంతుండగు వైరిసిం గనుటచేఁ ♦ బల్గాఱు వక్త్రంబునం
దెల నవ్వొప్ప విభీషణుం గనుచు ని♦ట్లీరీతి దీర్ఘాకృతిన్
బలవీర్యంబులఁ బొల్చువాఁడనుచుఁ దోఁ♦పం జేయు వీఁడెవ్వఁడో
తెలియం జెప్పు మహాబలాన్వితుని నో♦ధీమద్వరా! [2]దోర్వరా!. ౨ 2157

చ. అనఁగ విభీషణుండు మను♦జాధిపువాక్కుల నాలకించి యి
ట్లనియెను; రాక్షసుం డితఁ డ♦హార్యబలుండగు రాక్షసేంద్రుసై
న్యనిచయనాయకుండగు ప్ర♦హస్తుఁడు లంకఁ జెలంగుసేనయం

---

1 తతః ప్రహస్తం నిర్యాంతం దృష్ట్వా భీమపరాక్రమమ్, ఉవాచ సస్మితం రామో విభీషణ మరిందమః-అనిమూ. ప్రహస్తః పూర్వద్వారా న్నిర్గతః, రామ స్తూత్తరద్వారి తిష్ఠతిస్మ, కథ మస్యానేకయోజనస్థసాక్షాత్కారః ఉచ్యతే,ఆ ప్తవచనేన ప్రత్యక్షతుల్యేన-అనివ్యాఖ్య. దీనినను సరించియే, హితులవలన నాత్మఁదెలియుటన్-అనిచెప్పఁబడినదని యూహింగి మన్నింపవలయు. 2 దోర్వరా=మహాభుజుఁడా యని యర్థము.

దు నితనిచెంతనుండఁ జూము ♦ తోరవు వేస్కఁ నృతీఁనుభాగ మీా
దనుజుఁడు దోర్బలాఢ్యుఁడు ని♦తాంతము సత్త్వనిదుండు శూరుఁడుల్. ౩౪

సీ. విక్రమంబునఁ జాల♦విఖ్యాతిఁ గనినవాఁ డనియెను; మిగుల బ♦లాఢ్యమగుచు
నధికరోషము మదు♦ఁడు మిక్కిలిగాఁగనా హనుమనిఁ గాంచి♦యార్చుచున్న
యీా వానరబలంబు ♦ లతిభయంకరరూపుఁ డతిభీమవిక్రముఁ ♦ డతితరాంగుఁ
డునగు నాభటనాథుఁ♦డు పెనుసైన్యముఁ గూడి యార్చుచుఁ గానఁ♦నంతజయ
గాంక్షించి వానర♦గణములపైఁబడుచున్న రాక్షసు లప్పు ♦ డొప్పమీార [ముఁ

తే. *దాల్చియున్న ఖడ్గంబు లు♦దారశక్తు
లష్టిబాణశూలంబులు ♦ నస్త్ర ముసల
గదలుఁ బరిఘంబులుం బ్రాస♦గణము బహువి
ధంబులైన పరశ్వథ♦ధనువులెల్ల. ౭౪ 2159

క. తనరారుచుండె నంతయు; వనచరవర్యులును యుద్ధ♦వాంఛలఁ బుష్పిం
చినతరువుల దీర్ఘములగు, పెనుశిలలను జట్టుకొనుచుఁ ♦ బ్రీతిచెలంగన్. ౮౪

క. అని నిల్చిరట్లు వానర, దనుజులు పెక్కండ్రు ప్పుషు♦దర్పంబున నై
కొనువాంఛఁ బరస్పరమును, ఘనశరపాషాణవృష్టిఁ ♦ గల్పించు చోగన్. ౯౪

క. పెనఁగుచునుండంగా న, య్యని ఘోరతరంబుగాఁగ ♦ నటఁ జూపట్టెన్;
దనుజులు పెక్కురు యుద్ధం, బున వానరయూథపతులఁ ♦ బొలియించిరొగన్.

క. వనచరులను పోరుమమున, దనుజులఁ బెక్కండ్రు యమునిఁ♦దర్శనమునకున్
బనిచిరి; రాక్షసులంతట, వనచరులం దాఁకి బలము ♦ వర్ధిలుచుండన్. ౧౧

సీ. శూలంబులం గ్రుమ్మి ♦ సొరిదిఁ గొందఱఁ జంపి రింకను గొందఱ♦నేచి చక్ర
ముల వధించిరి కీశ♦ముఖ్యులఁ గొందఱఁ బరిఘంబులం బూని♦మరణమొందఁ
జేసిరి కొందఱ ♦ ఛేదించిరి పరశ్వథంబులఁ గొంద ఱు♦గ్రాసుశూల
ముఖసాధనంబుల ♦ మోములు పగులంగ ననువులఁ గాసిరి ♦ పెన ధరణిని
గొందఱు వనచరుల్ ♦ గూలిరి; కొందఱు శరముల దస్కలఁ♦దండ మొప్పఁ

ఆ. దనువులందుఁ జెనఁగ ♦ దారుణరీతిగ, ఛిన్నహృదయులగుచుఁ ♦ జెన్నుమాని
చచ్చి రింకఁగొంద ♦ ఱుచ్ఛృఖ్యమ్ముల ద్విధాకృతాంగులగుచు♦ధరణిఁ బడిరి.

క. వనచరు లింకంగొందఱు, దనుజులు పార్శ్వములు రెంట ♦ దారుణశూలా
ళిని జీల్ప మరణమొందిరి;, వనచరు లతికోపులగుచు ♦ బాహాబలములన్.

క. నలుఁగడలం దిరుగుచు దను,జులఁ ద్రోగుఁగఁజేసి యార్చి ♦ తోడ్తోఁ జెట్టిన్
బలుకొండశిఖరములచే, నిలఁ గూల్చిరి వారి మోఁదిమోఁది ♦ యొదినప్పాన్కన్.

తే. వజ్రములరీతిఁ దాఁకు ని♦ర్భరకరములఁ
గరతలంబులఁ బిడికిళ్లఁ ♦ గడఁగి పొడువఁ

* ఖడ్గశక్త్యష్టిబాణాశ్చ-అనియూ. అష్టియనునది యొకానొక యాయుధము.

బలితదళనేత్రులయి యు♦ద్ధతదనుజులు
నోట నల్లను గ్రక్కుచు ♦ నొచ్చినొచ్చి. ౧౬ 2167

క. ధరణిఁ బడి; రంత నాసం,గరమునఁ గపిదనుజులెల్లఁ ♦ గడునొచ్చిన యా
తరుణమున నార్తరవములఁ, గరము జయంబలర సింహ♦గర్జనములనున్. ౧౭

క. ఒనరించుచుండి రయ్యా, ధ్వను లెల్లం దుములములుగ♦ధరణిఁ బరఁగె; నా
దనుజులు కపులును గోపం,బున నిక్కుచు ఘోరసమర♦మున నేర్పుతగన్.

క. కనులం ద్రిప్పుచు భయమును, గన కతికోపులయి యుద్ధ♦కార్యంబులఁ దా
రొనరిచి; రంత నరాంతక, దనుజుండును గుంభహనుఁడు ♦ దర్పము పొంగన్.

తే. నైజదర్పముగల మహా♦నాదుఁ డాన
మున్నతుండు ననందగు ♦ చున్నవీరు
లాప్రహస్తునిమంత్రు లా ♦ హరిబలములఁ
జంపి రెంతయుఁ బూన్కి ని♦ష్కరుణులగుచు. ౧౯ 2171

చ. నలువురు వారు వేగము ఘ♦నంబగు దర్పముపొంగఁ దాఁకచున్
విలయము వానరావళికి ♦ వే సమకూర్చుచు నొప్పియుంట ని
మ్ముల ద్వివిదుండు గాంచి బల♦మున్ గరువంబును భూషణంబుగా
వెలయ నరాంతకాఖ్యుఁడగు ♦ వీరుని నొక్కని దాఁకి యుద్ధతిన్. ౨౦ 2172

క. ధరశిఖరంబున మోఁదుచు, మరణము బొందించె; రిపువి♦మర్దనచణుఁడై
కరలాఘవమున మెఱసెడు, హరిపతి దుర్ముఖుఁడు గొప్ప ♦ యవనీరుహమున్.

క. కరములఁ బెకల్చి మార్కొని, సురవైరిసమున్నతుఁడును ♦ శూరుని జముమం
దిరమున కనిపెను; దేజ,స్స్ఫురితుఁడు వేగముననలరు ♦ శూరుఁడుఘనుఁడున్.

క. వనచరతల్లజుఁడునునౌ, వనధిగభీరుండు జాంబ♦వంతుఁడు కోపం
బున రేఁగి మహానాదుని, ఘనవక్షముఁ బెద్దశిలను ♦ గరము పగుల్చెన్. ౨౨

క. తారుం డంతట గురుధర,ణీరుహమునఁ గుంభహనుల ♦ నిర్భరబలు దు
ర్వారబలున్ మార్కొని శిర, మారసి మోఁదంగ నని గ♦తాసుం డయ్యెన్.

చ. అరదముమీఁదనుండిన ప్ర♦హస్తుఁడు తద్విధమెల్లఁ గాంచి స
త్వరముగఁ జాపవర్యమును ♦ దాల్చి యనూయను వానరాళితోఁ
గరము దురం బొనర్చె నతి♦గాఢముగా; బలయుగ్మమందు నొ
క్కరిపయి నొక్కరుండు వడి♦గాఁబడి మార్కొని పోరుచుండఁగన్. ౨౪ 2177

క. ఆవర్తమువలెఁ గన్పడు, నావరయుద్ధంబునందు ♦ నారయ నిది యిం
తౌ వర్ణింపఁగ ననఁగా, నేవిధమునఁ దగని కడలి ♦ యేపుమెఱయఁగన్. ౨౫

క. ఉప్పొంగునపుడు కల్గెడు, చప్పుడువలె నిస్వనంబు ♦ సైన్యయుగమునం
దప్పుడు గల్గెఁ బ్రహస్తుం, డుప్పతిలెడు కౌతుకమున ♦ నొప్పుచు నంతన్. ౨౬

చ. అనిమొనఁ బంక్షితుండగుట ♦ నాకసనంబునఁ గ్రోధమూర్తినై
వనచరులం గఠోరశర♦వర్షమునన్ నడిమిుంచి నొంచె; నా
దనుజకపీంద్ర దేహములు ♦ దారుణరీతిని సంగరాంగణం
బునఁ బడియుండఁ గొండలస♦మూహము గూలినయట్లు దోఁచె నే
దిని యది భీతి నియ్యఁదగి, ♦ తీవ్రగతిన్ రుధిరంబు గ్రమ్మఁగాన్. ౨౭ 2180

తే. కన వసంతమునందుఁ బూ♦చినపలాశ
తరుసమాక్రాంతధరణినాఁ ♦ దనరె నద్ది:
మఱియు నాయుద్ధభూమియు ♦ మహితవిధి
ధమునఁ గానంగనయ్యె న♦స్తగుణమందు. ౨౮ 2181

సీ. హతవీరవరశరీ♦రాళులు తీరముల్ భగ్నాయుధంబులు తె♦ప్పగమి విత్తిగ
పడినవృక్షంబులు; ♦ పాఱుసురక్తంబు కలువసంగములు యుక్త♦ప్రాంతను క్లీహ
ములు మహాపంకముల్ ♦ పలువిధంబులుగ సంకరమగు నిడియున్న ♦ యట్టిప్రేఁగు
లరయ శైవాలములు ♦ హతముగాఁ బైకిని నగిరెడు సంగమ్ము ♦ లీలుసటు చలి

తే. యించుశిరములు మత్స్యమ్ము ♦ లెల్లనేస్త
శాద్వలంబులు, గ్రద్ధ లం♦చగణము, కంక
పక్షులే సారసవిహంగ♦పటలి, మేద
సు ఘనఫేనంబు గననది ♦ శోభనమయ్యె. ౩౦ 2182

క. అనిమొనఁ దాడితులై నిస్వనములు నొనరించునారి ♦ చప్పుడు లే భీ
తిని బుట్టఁజేయు ధ్వనులా, పినునది యంబుజలధికేగుఁ ♦ దెలపినలారక్. ౩౧

క. కావురుమదు స్తరంబుగఁ, జూపట్టెడు నదిని సుభట♦కూలము లుఘు ఫేటన్
వ్యాపింపఁజేసి; రసురులు, నేఘునఁదగు కపులు సృష్టి ♦ యేకినపికరన్. ౩౧౪

తే. హంససారససేవిత ♦ మైన యేటి, నళినవంబున దాఁటుచు ♦ నల్లు దుస్త
రముగు యుద్ధమహానది ♦ నుసుతదాఁటి;, రంత నాధటవీర ♦ శ్యాగ్రహమున.

క. సరసీరుహారజములచే, నరుణంబగు కొలను దాఁటి ♦ యనుగాతనువులం
గరులు గననైన నాడ్పున, హరిదనుజులు యుద్ధభూమి ♦ యను శైవలినిన్. ౩౨౪

క. తరియించి యసుణదేహో,త్కరముల రాజిల్లి; నంతఁ ♦ గసలి ప్రవాహమ్ముం
దరదమునసుండి బాణో,త్కరమును విడుచుచును నేగ ♦ కపులను బాన్కన్.

తే. కని మసంగుచుండంగఁ ♦ గాంచె నీలుఁ
డాభకేశ్వరుఁడైన ప్ర♦హస్తుఁ డంతఁ
జెలఁగుచున్నట్టి వాయు వి♦మ్ముల ఘనాభ్ర
పటలిపైఁ బర్విమీఱఁగఁ ♦ బహువిధమున. ౩౮ 2183

క. తనపైకివచ్చు నీలుం, గని; మార్యప్రభలవెల్గు ♦ కమ్రరథముతోఁ
జనితెంను నాతనిమార్గా,ని, యసినేయఁగ నతిజవమున ♦ నతిశౌర్యమునన్.

క. విలుకాండ్ర మేటియై తగు, బలాధిపతి యంతఁ గడఁది♦బవరంబున నా
బలువింటి లాగు పటుశర,ముల ముంచెను నీలు; బాణ♦ము లవి బుజువులై.
క. చాలఁగఁ గోపించిన పెను, వ్యాళంబులఁ బోలి పటుజ♦వంబున నరిగా
నీలుని దాఁకి నుహోద్ధతి, నేలం దగఁ జొచ్చె మేన ♦ నిల్వక యంతన్. ౩౭
చ. ఘనతరవీర్యశాలి కపి♦కాంతుఁడు నీలుఁడు వీతిహోత్రుఁడో
యనునటు మండుచున్నవిశి♦ఖావళి తాఁకిన నాగ్రహించి చ
య్యన నొకవృక్షముం బెఱికి ♦ యట్టి తనున్ వధియింపవచ్చు నా
దనుజుని దుష్ప్రధర్షుని ని♦తాంతబలంబునఁ గొట్టె నుద్ధతిన్. ౩౮ 2192
క. దనుజేంద్రుఁ డా ప్రహస్తుఁడు, వనచరపతిసంప్రయుక్త♦వరతరుహతుఁడై
మనమునఁ గోపంబందుచు, నినదం బశరంగఁ బ్లవగ♦నికరేశ్వరుపై. ౪౦ 2193
క. శరవర్షము గురియించెను;, దరుచరవీరుండు ప్రబల♦దర్పుఁడు నీలుం
డగివైచు ఘోరబాణో,త్కరమును వారింప శక్తి♦గల్గమి నంతన్. ౪౧ 2 94
క. కనుయుగము మూసికొని యో,ర్పనుండెను;వృషభరాజు♦పూనిక వేగం
బున వచ్చి తగ్గు శరదృతు,వున నొప్పెడు వృష్టినోర్చు ♦ పోలికమెఱయన్.
క. దనుజప్రహితదురాసద, ఘనశరభయకృత్సువృష్టిఁ ♦ గనులఁ దెఱవ కొ
య్యన నోర్చియుండె; నీలుం, డనుపముబలుఁ డౌట నోర్వ ♦ కాశరహతికిన్.
చ. మనమునఁ గోపమూని యొక♦త్త్సారుమహావర్యముచే మనోజవం
బునఁ బరుగెత్తు నా దనుజ♦పుంగవుగుఱ్ఱములన్ వధించె; నం
త నతఁడు భూరిబాహుబల♦దర్పసముగ్రుఁడు గాన వేగమా
దనుజునిచాప ముద్ధతిని ♦ దాఁగొని రెండుగఁ ద్రుంచివైచుచున్. ౪౪ 2197
తే. సింహనాదంబుఁ బల్మఱు ♦ సేసె; నంత
దనుజసేనాధిపతి తన♦ధనువు విఱుగ
దారుణంబగు ముసలాయు♦ధమును దాల్చి
యరదముననుండి దుమికె న♦త్యాగ్రహమున. ౪౫ 2198
*సీ. వేగంబునం దగి ♦ విపులబలంబున సింహశార్దూలముల్ ♦ చెలఁగునట్లు
సింహశార్దూలవి♦చేష్టితంబుల నొప్పి విక్రాంతసంతత♦విజయులగుచు
నని వెనుదీయక ♦ యమరేంద్రవృత్రాసురాభులై వీరులై ♦ యలరుచున్న
బలపతు లిర్వురుఁ ♦ బలువిధంబుల జాతవైరులై రక్త మ♦వ్వారిగాఁగ
తే. నవయవంబులఁ దడుపంగ ♦ నట్టిమత్త
కరులపోలిక మార్కొని ♦ కఠినదంష్ట్ర
లను గడుం గాయములుపడఁ♦గను బలుమఱు
నొరయుచుం గీర్తిఁ బొందెడు ♦ నూహలొప్ప. ౪౭ 2199

---

* సింహశార్దూలసదృశౌ సింహశార్దూలచేష్టితౌ-అనిమూ.

క. తలపడి పోరుచునుండిరి;, బలమున నుద్యుక్తుఁ డగుచు ♦ బవగమ్మున ని
మ్ముల నాదనుజోత్తముఁడు ము,సలమును గొని కపిలలాట♦సరణి నడంచెన్.

క. దానన్ స్రవించె రక్తము, వానరవరుఁ డంత రక్త♦దగ్ధప్పుగమై
మేను తగంగాఁ గోపముఁ, బూని నుహాతరువుఁ గైకొ♦బూని బలమునన్. ౫౦

క. అరివక్షంబున వైచెను;, సురవైరియు వరకుగొనక ♦ సోరంత నాథి
కరముసలంబునుగొని యా, హరివీరునిపైకిఁ బాఱె ♦ నధికబలమునన్. ౫౧

*క. తరువాత మహావేగుఁడు, హరివీరుఁడు నీలుఁ డుగ్ర♦నగు వేగమునన్
బరుగెత్తివచ్చి వధియిం,చురతిం దగు నా ప్రహస్తు ♦ సోకసనఁ గనుచున్. ౫౨

క. పెనుశిల నొకదానిం గొని,యెను;మతియును యుద్ధకాంతి♦యెంతయుఁ దగ నే
పున ముసలంబును గైకొని, యనిచేయుచుఁ దన్నుఁ జంప ♦ నమరెంచు నరిన్.

క. కని వేగము యాపెనుశిల, దనుజుని తలపైన వైచె; ♦ దప్పని యుగ్రుం
డును భటపతియా నీలుం, డనూనగతి వైనఁ బడిన ♦ యా శిలయదియున్.

క. తలపైనఁ బడఁగ దానం, దల యప్పుడు శకలములయి ♦ వాయుగతిన్
గలిగించుచుఁ బగిలెను; నా,బలనాయకుఁ డంత గాంచె ♦ బలములు దెలఁగన్.

తే. ఇంద్రియంబులు నశియింప ♦ నిల గతాసు
వగుచు విచ్ఛిన్నమూలను♦హాద్రుమంబు
పగిది వేగము గూలెను; ♦ భగ్నమయిన
యా ప్రహస్తునితలనుండి ♦ యుక్తతిఁ గడు. ౫౫ 2207

క. తనువుననుండియుఁ బర్వత,మునుండి నిర్ఝరము తీవ్ర♦ముగఁ బొంగుభం
గిని రక్తము పాఱెను; నా,వనచరపతి యా ప్రహస్తు ♦ వధియింపంగన్. ౫౬

క. వనచరులు చూచుచుండిరి, దనుజవిభూ త్తముని పైన ♦ తనపూర్వము చూ
డను రాక యుద్రకంప్యం, బునునయి యుండియును మోహ♦మును వీడి కడున్.

¹క. పురమునకుం జనఁ దిరిగెను;, సురరిపువీరోత్తముఁడు ♦ క్షోభింపఁబడఁగాఁ
ద్వరగా నీ రనకట్టకు, నరిగి తగం దాఁకి నిల్వ ♦ కప్పుడ యేఁగుచున్. ౫౮

క. వెనుకకు మరలువిధంబున, దనుజులు వారెల్ల నిల్వఁ♦దగు శక్తిహీ తే
మిని బాఱి;రిట్టు లావా,హినిపతి హతుఁ డౌట సుభటు ♦ లెంతయు నార్తిన్.

తే. ఉద్యమంబులఁ బాసి మ♦హోగ్రశక్తి
నలరుదానవపతిచెంత ♦ కరిగి పలుకఁ
జాల కప్పుడు మూఁగల♦చంద మొప్పు
నుండి ²శీవ్రశుగబ్ధిని ♦ నోగి మునింగి. ౬౦ 2212

---

* క ముగ్రవేగం సంరబ్ధ మాపతంతం మహాకపిః, తత స్సంప్రేక్ష్య జగ్రాహ మహావేగో మహాశిలామ్-అనిమూ. 1 సేతుబంధం సమాసాద్య విశీర్ణం సలిలం ఋక్షా-అనమూ. 2 శీవ్రశుగబ్ధిని=శుక్+అబ్ధి-శోకసాగర మనియర్థము.

క. విరహితసంజ్ఞులవలె నుం,డిరి; యంతట కపివిభుండు ♦ నీలుఁడు జయముం
గరముం గొన్నమహాబలుఁ, డరాతివిధ్వంసనంబు ♦ నవ్విధిఁ జేయన్. ౬౦౫
క. వనచరవర్యులు తమి న,ప్పనికయి వినుతింప మిగులఁ ♦ బ్రమదంబున నా
మనుజవిభూత్తములం గనఁ, జని వారలచెంతనుండె ♦ సఫలాత్ముండై.

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

రావణుని ప్రథమయుద్ధము.

చ. [1]వనచరసైన్యనాయకుఁడు ♦ బాహుబలంబుమెయిం బ్రహస్తునిన్
దనుజభటాధిపుం గలనఁ ♦ దాఁ బొలియించి చెలంగ భీమసా
ధనములఁ దాల్చి యంబుధివి♦ధంబున వేగమునం జెలంగునా
దనుజమహేంద్రుసైన్యము వి♦తాకున లంకకుఁ బాఱె నార్తిమై. ౧ 2215
సీ. దనుజవీరులు చని ♦ తమపతికిం బ్రహస్తుఁడు వాహినీపతి♦క్షోణిఁ బడుట
నీలునిచే నని ♦ సోలుచుఁ జెప్పంగ వారలపల్కులు ♦ వరుసవినుచు
[2]బలవంతులౌ శత్రు♦వుల నాశ్రయించుట విధియయ్యెఁ గాలుని♦వీటికరుగఁ
దగుతఱి గావున ♦ దారుణకోపంబుఁ బూనె; నారావణుఁ ♦ డానిలింప
తే. పతిసమానుఁడు సేనాధి♦పతి హతుఁడగు
టను గడున్ విని శోకంబు♦నను మునింగి
యంతఁ గోపాన్వితస్వాంత ♦ మమరఁ జెంత
నలరు రాక్షసభటనాయ♦కులను గాంచి. ౨ 2216
క. సురపతి సురభటవీరులఁ, బరికించి వచించుమాడ్కిఁ ♦ బలికెన్; మనకుం
బరుఁడగు రామునిపట్లను, ద్వరపడక యుపేక్షఁ బూన♦వచ్చునె చెప్పుఁడీ. ౩
క. శతముఖబలముం గూడిన, జతనంబునఁ జెండఁజాలు ♦ శౌర్యమహితు నా
దితిజచమూపుఁ బ్రహస్తుని, మతంగజభటాన్వితముగ ♦ మ్రందించి రనిన్.
క. కనుకన్ వనచరులని త,క్కినవారి నుపేక్షచేతఁ ♦ గ్రిందుపఱుపకుం
డనుగూడ, దింక నేనో, మనమున నోర్వంగఁజాల ♦ మార్తురకడిమిన్. ౪
క. వెనుక న్ముందుం జూడక, చని వైరులఁ జంపుచున్ వి♦జయముం గొనఁగా
ననికిం బోయెద నల్వులు, ఘనబలులం జంపుచుంద్రు ♦ గానఁ దలంపన్. ౫

---

1 గతసర్గాంతమునఁ జెప్పఁబడిన విషయమే మరల నిటఁ జెప్పఁబడినది. ఇది ప్రాచీనులగు మహాకవుల యాచార మని తెలియుంగవలయు ఇట్లు చెప్పుట నిరర్థకము మాత్రము గాదు. ప్రకృత కథాబీజభూతము గాన నిది పునరుక్తి గాదని గ్రహించుట సహజము. 2 ఇది వ్యాఖ్యాభిప్రాయమునకుఁ దెనుఁగు.

తే. సంగరక్షోణి యెంతో యా♦శ్చర్యకరము
గాఁ గనంబడుచున్న; ది♦ కాళ్యమందె
దావదహనుండు జ్వాలల ♦ తతి వనంబుఁ
గాల్చురీతిని నాబాణ♦గణముచేత. ౫౹ 2221

క. రాముని లక్ష్మణుఁ గిశ, స్తోమంబును గాల్చు ♦ [త్రిలోకికి నవ్రుకే
భీనుంబగునిపిఁ క్తము, చే నూనుగఁ బ్రస్తీఁ గాగ ♦ శత్తు సులరిఁగన్.]

క. అని పలికి యింద్రరిపు వా, రనుకేశుఁడు హానుమాక్షి ♦ హస్తయుఁ గాంతిన్
గననై హయరాహాన్విత, మునునయి భూమణవిలాస ♦ ములను మెఱయుచున్.

క. తనయంతన గ్రాలెడుస్యం,దన మానోహించు రిల్లు ♦ దానవనాగుం
డనుచరయుతుఁడై చనుచుం,డినతఱి ఘనశంఖభేరి♦నినదమ్ము లొగిన్. ౭౹

ఆ. పణవముఖము లైన ♦ పటువాద్యరవములు
భుజము లప్పళింపఁ ♦ బుట్టుధ్వనులు
సింహనాదములును ♦ జెలఁగుపుణ్యస్తుతు
లలరఁజేయఁ జనిరె ♦ ననికి నప్పు. ౮ 2225

చ. దనుజవిభూత్తముండు గిరి♦తిల్లజముల్ వలె గట్టిపోము మే
ఘనిచయమట్లు నీలములు♦గాఁ నగుచూపములొప్ప, నప్పగో
యనఁదగు నేత్రము ల్వెలయ ♦ నార్చుచు నొప్పు దాడినా గ్రముల్
తనుగొలువంగ భూతపవి♦తానయు తేజ్వసుదీరి రాజిలెన్. ౯ 2226

మ. గురు తేజుండగు రావణాసురుఁడు కో♦ర్కుల్ మీఱ శీఘ్రంబుగాఁ
బురము న్వెల్వడి యుగ్రసింధుజలద♦వ్యాహంబునుం బోలె ను
ద్ధురనిస్వనము గల్గి *వృత్తగిరులం ♦ దోరంబుగాఁ జేసుచుం
బరమాహ్లాదము మీఱఁ దాల్చి యునికిం ♦ జైత్రోన్నది గాంబులం
గరముం బొల్చెదు నాకవీంద్రబలముం ♦ గాంచెన్ మహోగ్రంబుగన్. ౧౦

చ. అని నొనరించుచుత్సుకము ♦ నంది ఫణేంద్రసమానబాహుఁడై
తనరురఘూత్తముండు సిరి ♦ తద్దయునొప్పఁగ సంగరక్షిపై
న్యనికర వేష్టితుండగుచు ♦ నారయఁగా పతిభాతిమాదు న
చ్చునిఖిల దేవతారిపుల♦స్తోమముఁ గాంచి యొసంగఁ జేసెన్. ౧౧౹ 2228

తే. శస్త్రధారుల మీటరైయ ♦ నకలవీర, తారత మ్యవిరుంపుల ♦ నసనునక్వ
భీషణుని గాంచి యిట్లనె; ♦ వివిధచిత్ర, కనకతాభాధ్వజాయుధ♦తతులతోడ.

సీ. ప్రాసశూలాసిశ♦స్త్రవ్రాతములతోడ నైరావతసమాశ♦వాస్తిగణము
లొప్ప నక్షోభ్యమై ♦ యురుశౌర్యజుష్టమై యలుహసీస్పై నవ్వ మిదు ♦ పరయ నవి

దగునో నా రామునుత్తమవాక్యమును [1]శక్రసదృశవిక్రముఁడై నసరసమతి వి
భీషణుం డాదృతి వినిమహాత్ములును రక్షఃపుంగవులునయి క్రాలువారి

తే. బలములకొలంది చెప్పంగఁ దలఁచి యనియె;
నల్లదిగో భూపవర్య! బాలార్కుఁ బోలి
యరుణవక్త్రంబుచే నొప్పి హస్తిమూఁపు
నందుఁ గూర్చుండి తచ్ఛిరం బదరునట్లు ౧౩౫ 2230

క. తనుభారంబున నొప్పెడు, దనుజు నకంపనుని గాఁగఁ దలఁపు; మదిగో స్యం
దనమెక్కి మృగపతిధ్వజ,మును శక్రధనుస్సమానమునగు ధనువునుఁ. ౧౪౫

క. అలరఁగ గుణమును లాగుచు, వెలసెడు నుగ్రంపుదంతవితతిఁ గరివలెఁ
వెలుఁగుచునున్న యతం డి,మ్ముల విధివరములనుగన్న ముఖ్యుఁడు సుమ్మీ!.౧౫

ఆ. ఇంద్రజిత్తనంగ నిలఁ బ్రసిద్ధుండగు;, వింధ్యశిఖరివోలె విస్తృతదేహుఁ
డస్తగిరివిధమున నన్యుల తేజంబుఁ, దగ్గునట్లు సేయు ధైర్యమలర. ౧౫

క. అలరు మహేంద్రగిరీంద్రము,వలె నిశ్చలుఁ డతిరథుండుఁ బలశాలి యొకం
డలఘురథ మెక్కి చాపం, బలరుచుఁ గైఁదాల్చి విస్తృతాకృతి దానిఁ.౧౫౫

క. సారించుచు నున్నాఁడే, శ్రీరామా! విపులతనువుఁ జెందిన యతఁడే
భూరిబలుం డతికాయుఁడు, చేరువ నల్లదిగో ప్రబలసేనాన్వితుఁడై.౧౬ 2235

క. తరుణార్కునిచందంబున, నరుణాక్షుండగుచు గంట లధికంబుగ ని
స్వనాదము సేయఁగ నొ, కరినెక్కి ఖరధ్వనుల్ తగంగ నఱచుచుఁ. ౧౬౫

క. అరు దెంచుచున్న వాఁడే, ధరణీశ! మహాత్ముఁ డతుల దర్పుండు మహో
దరుఁ డీతఁడు సుమ్మీ! బం,గరుసొమ్ములు చిత్రములుగఁ గ్రాలుచునుండఁ.

తే. సంధ్యయందలి యంబుదసహితశిఖరి
వలెఁ బ్రకాశించు ఘోటకవరము నెక్కి
కాంతులొప్పెడు ప్రాసంబు కరమునందు
నలరు వీఁడు [2]పిశాచాఖ్యుఁ డశనిజవుఁడు. ౧౭ 2238

సీ. విద్యుత్ప్రభంబయి వెలయుచుఁ [3]గింకరవజ్రవేగంబున వఱలువాఁడి
శూలంబు గరమునఁ దాలిచి గిరితుల్యవృషభంబుపై నెక్కి వేగవచ్చు
నీతండు కీర్తిచే నెనఁగెడు త్రిశిరుండు, జలదతుల్యాంగుఁడై బలువుగలిగి
యతివిశాలంబయి యందమై వక్షంబు వెలయఁగా ఫణిరాజలలితకేత

తే. నము చెలంగ సన్నద్ధుఁడై నారినట్టి, కర్ణములదాఁక లాగి, నికామలీల
మరలఁ నద్దాని విడుచుచు మనలఁగనెడు,వీఁడు కుంభుఁడు భూపాల విబుధరాజ!.

---

1 విభీషణ శ్శక్రసమానవీర్యః-అనిమూ. 2 ఏషోఽశనితుల్యవేగః-అనిమూ. 3 విద్యుత్ప్రభం కింకరవజ్రవేగం-అనిమూ, కింకరవజ్రవేగమ్-వజ్రవేగా దప్యధిక మిత్యర్థః-అనివ్యాఖ్య.

చ. కనకము వజ్రముల్ పొదుగఁ ♦ గా విలసిల్లుచు ధూమయుక్తమౌ
యనునటు లొప్పు సత్పరిఘ ♦ ముట్టి కరంబునఁ బూని ఘోరక
ర్మనిచయ మద్భుతంబుగ న ♦ మానుషశౌర్యముచే నొనర్చు నీ
దనుజబలప్రధానుఁడగు ♦ దానవుఁ డొను నికుంభుఁ డో విభూ!. ౨౦ 2240

చ. ధనువు శరాళి ఖడ్గములు ♦ దారుణరీతి వెలుంగ డెక్క నొ
య్యన వెలయంగ నొప్పు రథ ♦ మందు ముదంబునఁ గూరుచుండి స్యం
దన మది యగ్నిరీతిఁ దగ ♦ దారుణరూపమునం జెలంగు నీ
ఘనుఁడు నరాంతకుండగును ♦ క్ష్మాపతివర్య! మహేంద్రవిక్రమా!. ౨౧ 2241

తే. అరులు గనఁబడమిని భూధ ♦ రాగ్రములను
శత్రువులుగాఁ దలంచి భు ♦ జప్రతాప
మలరఁ బోరాడుచుండు న ♦ రాంతకుండు;
చూడు మల్లదిగో కను ♦ చూపునందు. ౨౨ 2242

సీ. పలువిధములు ఘోర ♦ ములునైన రూపముల్ గల్గు శార్దూలలోష్ట్రి ♦ కరిహయమృగ
ముఖములుతగ నేత్ర ♦ ములువివృత్తంబులై వెలయు భూతములు త ♦ న్నలమిఁ గొలువ
నలరునీతఁడె దేవ ♦ కులదర్పహంతయౌ రావణుండు హితుఁ ♦ డప్రతిమము
నాత్మశలాకము ♦ శుభకరంబుననగు వెలిఁగొడు గితని ♦ దివ్యగతము
తే. నందు వెలయుచున్నదీ ♦ యమరవైరి, గురుతరస్వాంతుఁ డెల్లర ♦ త్రోవరు లొగిఁ
గొలువ భూతాళితోడను ♦ గూడియున్న, యట్టిరుద్రునిపగిదిగ ♦ నలరువాఁడు.

చ. ఘనమకుటంబుఁ దాల్చి రుచిఁ ♦ గ్రాలెడుకుండలముల్ శ్రవస్సులం
దు నటన మట్టిచేయు రుచి ♦ తో ముఖమెంతయు నొప్పుచుండఁ బ
క్కనితుహినాద్రి వింధ్యగిరి ♦ కాంతులఁ బోలిక భీమరూపముం
దనరఁ జెలంగువాఁ డితఁడు; ♦ దానవవీరుఁడు సుమ్ము భూవరా!. ౨౪ 2244

క. శతమఖసమవర్తులయు, ద్ధతినొంచిన వాఁడు తిగ్మ ♦ ధాముని సరిదీ
ప్తితఁ గ్రాలువాఁడు గనుమా, క్షితిపాలమహేంద్ర! మునిస ♦ శ్రీరాఘవుఁడా.

క. అరిహంత నవ్విభీషణుఁ, బరికించి వచించె నిట్లు ♦ బళిరే! దనుజే
శ్వరుఁ డీతం డురుతేజ, స్స్ఫురితుండు ప్రతాపశాలి ♦ శోభిల్లఁ గాంతిన్. ౨౬

చ. ఖరకరునట్లు కాంతుల ని ♦ కాయము వెల్గుచుఁ దేజిమాపరా
కరుఁడుగ నొప్పుఁ దేజమున ♦ నావృతమై తగు సింహాసన మీ
తరుణమునందుఁ గన్పడు ని ♦ తాంతము స్పష్టముగాఁగ; రాక్షసే
శ్వరుఁడగు వీని దేహము వి ♦ భాసిలునట్లుగ దేవదానవో
త్కరమున నేరి దేహమును ♦ గ్రాలదు కాంతిసమగ్రమై తగన్. ౨౭ 2247

క. ఈతనిభటవరులెల్ల ను, వాతతేజులు పర్వతముల ♦ యాకృతిగల వా
రాతతగిరులం గొనియే, ఘాతతతి యుద్ధంబు సేయ ♦ నెంచిన మేటుల్. ౨౮

ఆ. దీప్తములగు బాణ♦దీధితు ల్వెలయంగ, వానిఁ దాల్చియున్న♦వారు; భీమ
తేజుఁడైన యితఁడు ♦ దీప్యమానభయంక,రప్రతాపదనుజ♦రాజి గొలువ.

క. అతితీక్ష్ణదేహభూత, ప్రతతియుతుండైన యముని♦భంగి విలసిలెన్
శతధృతివరమున నీదు,ర్మతి నాదృక్పథమునందు ♦ మానుగఁ బడియెన్.

క. కనుఁగొను మిదిగో భూజా,తను దొంగిలి నాకుఁ గల్గఁ ♦ దాఁజేసిన యి
ప్పెనుక్రోధమ్మును సేసీ, తనిపై వెడలించువాఁడ ♦ దారుణభంగిన్. ౩౨

చ. అనియిటు వీర్యవంతుఁడగు ♦ నారఘురాముఁడు పల్కి లక్ష్మణుం
డనుచరుఁడై చెలంగఁగ మ♦హావిశిఖంబును లాగి యెత్తి ని
ల్చెను సమరాంగణంబునను ♦ జెందిన వేడుక; నంతరావణుం
డనుపమవిక్రమాఢ్యులగు ♦ నాసురవర్యులఁ గాంచి యిట్లనున్. ౩౩ 2252

సీ. జంకునొందక మీరు ♦ చక్కఁగా నగరంపు ద్వారంబులందు, నం♦తర్గతమ్ము
లగుపురద్వారమ్ము♦లందుఁ దత్పార్శ్వంబులందు సుభటులుండు ♦ నట్లు గట్టి
నట్టి చర్యాభవ♦నాళియందును నిల్చి చక్కఁగాఁ గాపాడఁ ♦ జాలియుండుఁ;
డిప్పుడు ననుఁగూడి ♦ యీరీతి మీరెల్ల వచ్చియుంటను జూచి ♦ వనచరేంద్రు
లిప్పట్టణంబున ♦ నెవ్వరు లేకున్న చిత్ర మిద్దానిని ♦ జిత్తములను

ఆ. నెఱిఁగి దుష్ప్రసహమ♦యే యయ్యు జనశూన్య
మైన లంకఁ జొచ్చి ♦ యతిజవమునఁ
బాడు సేసి పాఱి♦వైతురు కంధిలో
ననుచుఁ బరిజనులకు ♦ నాజ్ఞయొసఁగి. ౩౪ 2253

చ. తను నిటుగూడి వచ్చిన సు♦వర్ణుల వారల వీడుకొల్పి నా
దనుజులు స్వాజ్ఞ నొదలలఁ ♦ దాల్చి చనన్ మఱి రావణుండు చ
య్యనఁ బెనుచేఁవ పూర్ణమగు ♦ నబ్ధిజలంబు గలంచుభంగి న
వ్వనచరసాగరౌఘము, న♦వారితరీతి నలంపఁజొచ్చెఁ దాన్. ౩౫ 2254

— సుగ్రీవుఁడు రావణుమార్గాని మూర్ఛిల్లుట. —

మ. దనుజేంద్రుం డిటు తీక్ష్ణబాణధను వు♦ద్యచ్ఛక్తిమైఁ దాల్చి చ
య్యన యుద్ధంబును జేయఁ బైఁబడుచు రా ♦ నత్యంతకోపంబునం
గని సుగ్రీవుఁడు భూరిభూమిధరశృం♦గం బొండుఁ జేలాగి యా
తనిపైకిం జని మార్కొనెన్; మఱియునున్ ♦ దర్పంబుమై నాతఁడున్. ౩౬

క. తరువితతియుక్తసానూ, త్కరములఁ దగునాశిఖరముఁ ♦ గ్రవ్యాదునిపై
బరవసము మీఱవైచె వి,సరి జవమున; రావణుండు ♦ చక్కఁగదానిన్.

క. తనపై కడరఁ దటాలునఁ, గని హాటకపుంఖశరని♦కరమున్ భేదిం
చెను దాని; నిట్లు తరువిత,తినిగూడిన సానువులను ♦ దీప్తమ్ముగుచున్. ౩౭

క. అలరారుశైలశిఖరం, బిలఁ దుష్టుముగ [illegible]ంగ ♦ నేచి యమునిఖోఁ
దురితంబయి పెనుసర్పము, నలేఁ దగునొ[illegible]శరము వింట ♦ న[illegible]గివ్రుండుర్.

క. ఒనఁగూర్చి కోపచిత్తం,బున వాయుసమాన వేగ ♦ మునఁ దగి విద్యు
త్తును బోల మండుచుర్ జ్వ,స్థానిన[illegible]మునఁబోలి [illegible] ♦ ను[illegible]శరముర్.

క. కొని సుగ్రీవునధాగ్ధం, బనూననుగుణ [illegible] ♦ [illegible]ంద్రు నుహా
శనివంటి యాకృతిం [illegible], సునిశిత[illegible] [illegible]ము [illegible] ♦ శోభిలఁ[illegible]దియుర్.

క. దనుజేంద్ర బాహువు [illegible]ం, గని జనము[illegible] [illegible] ♦ [illegible] [illegible] యోగిం
చిన శక్తి క్రౌంచభూధర,మును జెందిన[illegible] [illegible] ♦ [illegible] [illegible]. ౪౦

క. దారుణశక్తి యుదిట్టుల, గా రఘుము[illegible] [illegible] చిం[illegible] ♦ [illegible]ము: నా
వీరుఁడు తచ్ఛరపీడితుఁ, డై [illegible] [illegible] ♦ [illegible] [illegible]. ౪౧

క. ధరఁబడియెఁ మూర్ఛితుండై, [illegible] [illegible] [illegible] ♦ [illegible] గని యు
ద్ధరరావనుపరఁగా నా,ర్చిరి: జ్యో[illegible] [illegible] ♦ [illegible] [illegible]భుఁజుర్.

క. [1]పెనువంష్ట్రిఁ దగుగవయుఁ[illegible],[illegible] [illegible] [illegible] ♦ [illegible]యుములుకడుం
బెనుపొంద భూధరంబులఁ, గొని [illegible] [illegible] ♦ [illegible]. ౪౨

చ. అమరవిరోధి యుట్టి ప్లవ ♦ గాధిపు శేసిన [illegible]ంబులర్
సమముగ దృష్టినిల్పి కని ♦ [illegible] [illegible] [illegible]
గ్ధములుగఁ జేసి వారలను ♦ దర్గయు [illegible] [illegible]
ణములను నొంచె; నాప్లవగ ♦ నాథులు [illegible] [illegible] ౪౩ 2265

క. దనుజారిబాణభేదిత, తనువై ధరఁబడి[illegible] [illegible] ♦ [illegible]హింద్రుం
డనుపమభయకృత్కపిబల,మును [illegible]చేత ♦ [illegible] [illegible]. ౪౪

సీ. [2]వీరోత్తములు గాఁగ ♦ వెలయు [illegible] [illegible] ♦ [illegible] ద్రెల్లి
భయమువాపుచుఁగాచు ♦ [illegible] [illegible] ♦ [illegible]ముశల్య
మట్టు మదిర్ నాటి ♦ బిట్టుబాధింపఁగ [illegible] ♦ [illegible] వస్వి
యార్తశరణ్యుఁడై ♦ యలరు శ్రీరాముని [illegible]; [illegible] ♦ [illegible]ంతుఁ వదుల

ఆ. చిత్తుఁడైనయట్టి ♦ శ్రీరాముఁ డంతటఁ, [illegible] [illegible] [illegible] ♦ [illegible] గావఁ
జనియె వేగ యవుడు ♦ సౌమిత్రి రాముని, [illegible] [illegible] ♦ పరమభక్తి.

క. కరములు మోడిచి యొంతయుఁ, బరమార్తయుతంబుగాఁగ ♦ బరఁగుపలుకులర్
బరికించి పలికెఁ; బ్రభువర, పరదారహరించి[illegible] ♦ పాపిని [illegible]. ౪౭ 2268

క. అనిఁ జంపఁ బూజ్యులగుదు, రనూననుగుణ [illegible] ♦ [illegible]నా:

1 [illegible]-అనియూ. 2 [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]-అనియూలము. [illegible] [illegible] [illegible] [illegible]-అని [illegible] కొంత
వ్యాఖ్యవ్రాసిరి. అది కథకు వనుకూలించినది కాదు. [illegible] [illegible] [illegible]
సాపార మిందుఁ గనఁబడునని యొఱుంగునది.

రనయుని నీచుని నీదను,జుని నేనే చంపువాఁడఁ ♦ జుము శ్రీరామా!. ౪౬

క. అనుమతి నిమ్మా! నీదగు, ననుజ్ఞ లేకుండఁ బోవ ♦ నర్హముగాదం
 చని వినయంబునఁ బల్కిన, యనుజుని వాక్యములవిని మ♦హామతిగానన్.

*క. గురుకాంతి సత్యశౌర్యము, పరఁగంగా నొప్పురామ♦భద్రుండను సో
 దర! పొమ్ము నీచుఁడని నీ, యరి నెంచక యత్నపరుఁడ♦వై పోవఁదగున్. ౪౭

క. శరమొండు గూర్చునట్లుగ, నరికిం గన్పడుచు మఱొక♦యస్త్రముఁ గూర్చున్
 గురువీర్యుం డగుటన్ సం,గరమునఁ జిత్రప్రతాప♦కలితుండగుఁ జూ!. ౪౮

[1]ఆ. ఈతఁ డలిగెనేని ♦ యెల్లలోకంబు లొ,క్కటిగఁ జేరి యితని ♦ కడిమిఁ గోర్వఁ
 జాల వించుకయును ♦ సందియం బేలేదు, గానఁ బొరపడకయె ♦ దానవపతి.

క. దనుజునియందలి లోపము,లను మఱి నీలోపగణము♦లను నరయుము; నీ
 కును గల్గువానిఁ బరునకుఁ, గనఁబఱుపక హెచ్చరికను ♦ గల్గి సతతమున్. ౪౯

క. ధనువున నిన్నున్ జాగ్ర,త్తను గాచికొనుము; యటంచు ♦ దాశరథి వచిం
 చిన [2]లక్ష్మణుఁ డా రాముని, గని కౌఁగిటఁ జేర్చుకొని త♦గన్ వలగొనియెన్.

క. తనివార మ్రొక్కి యుద్ధం,బునకుం జనె; నేన్గుతుండ♦ములకు సమములౌ
 ఘనబాహువులందగు రా,ముని తమ్ముఁడు దీప్తచాప♦ముల భీమముగన్. ౫౦

క. కరముల ధరించి బాణో,త్కరముల వర్షంబుగాఁగ ♦ క్ష్మాస్థలముపయిం
 గరమడలి భిన్నులై పడు, హరివీరులపైని గురిసి ♦ యార్చుదశముఖున్. ౫౨

క. కనుఁగొనియె; మహాతేజం,బునఁ దగుహానుమంతుఁ డనిల♦పుత్త్రుం డట్లు
 య్యనికిన్ లక్ష్మణురాకను, గని నేనుండంగనేల ♦ కష్ట మితనికిన్. ౫౩ 2278

క. అనియెంచి రావణునిబా,ణనికరమును నిలిపి, దనుజ♦నాథునిపైకిం
 జనియెన్ ద్వరగా; సన్మతి, యనిలాత్మజుఁ డతనిరథము ♦ నటఁ జేరి తగన్.

చ. తనయుపసవ్యబాహువు ని♦తాంతము పైకినిగుడ్చి దానవేం
 ద్రుని వదలించుచుం బలికె ♦ యాత్మముగా; సురదైత్యసంతతిన్
 ఘనతరయక్షరాక్షసని♦కాయముచే సురగాయకాళిచే
 తను నని జావకుండను వి♦ధాత్రువరంబును గాంచినావుగా. ౫౫ 2280

[3]క. వనచరులవలన సాధ్వస,ము నీకు నిటఁగల్గు; హస్త♦మును నిదిగో వ్రే
 ళ్లను నైదిటఁదగుదానిన్, నినుఁ జంపఁగ నెత్తినాఁడ ♦ నేనిపు డదియున్.

క. నినుఁ జంపి నీశరీరం,బునఁ జిరకాలముగ వాస♦మును జేసెదు జీ

* తమబ్రవీన్మహాతేజా రామ స్సత్యపరాక్రమః-అనిమూ. 1 త్రైలోక్యేనాపి సంక్రుద్ధో దుష్ప్రసహో హ్యేవ సంశయః-అనిమూ. ఇచట రామునినోట రావణునిం బొగడించి మహాకవి వాల్మీకి తనచాతుర్యమును వెల్లడించెను మహాపురుషులు శత్రువునుగూడ గుణమున్నఁ బొగడుదురనుట యిట గ్రహింపఁ దగినది. 2 రాఘవస్య వచ శ్శ్రుత్వా పరిష్వ జ్యాభిపూజ్య చ-అనిమూ. 3 ఏష మే దక్షిణో బాహుః పంచశాఖ స్సముత్థితః-అనిమూ.

పునిఁ బైకిఁ బంపఁగల పేన, దనుజేంద్రుం డంత భీమ♦దర్పుఁడు పూన్కిన్.

చ. అనిలజువాక్యములన్ వినుచు ♦ నాగ్రహయుక్తి నురక్తనేత్రుఁడై
యనియె మరుత్తనూజుఁ గని ♦ యోరి! కపీ! యిఁక శంక లేక నే
గ నను గరప్రహారమున ♦ గాసిలఁ జేయుము శాశ్వతంపుఁగీ
ర్తిని గపికోటి రావణు న♦తిస్థిరశౌర్యముఁ బూని యంచు మే
దిని గడియింపు మంతట ము♦దిం దలపోయుచు నీదుదర్పమున్. ౨౮౩ 2283

క. నిను నశియింపం జేసెద; నన వాయుకుమారుఁ డైన ♦ హనుమయు దనుజే
శునిపల్కుల విని రావణ, విను మును నేఁ గొట్టినాఁడ ♦ విక్రమమలరన్. ౨౮౪

క. నాపౌరుషంబు నెఱుఁగఁగ, నీపట్టిని నక్షుఁ దలఁపు ♦ మిపుడని మదికిం
జూపట్టునట్లు పలికిన, నాపావనిపలుకులకు మ♦హాతేజుండున్. ౨౮౫ 2285

క. దనుజేశ్వరుండు కోపం,బును దాల్చి పరాక్రమంబు ♦ పొంగఁ గరతలం
బునఁ జఱచెఁ; దానఁ బలుమఱు, మనమునఁ జలనంబునొంది ♦ మరుదాత్మజుఁడున్.

క. మతివిభవంబును నెంతయు, నతులితతేజంబు వెలయు♦నట్టిఁడు గానన్
స్థితి నట్లొక్కముహూర్తం,బు తగంగని స్థైర్యమూని ♦ పొంగెడుక్రుధచేన్.

చ. కరతలసంప్రహారమునఁ ♦ గర్బురనాథుని నొంచెఁ; నంత నా
సురరిపుపాలకుండు కడు♦శూరుఁడు భూరిబలుండునైన య
మ్మరుదధిపాత్మజుండును న♦మానుషశక్తిని దన్నుఁ గొట్టఁగా
ధరణి చలింపఁగా గిరివి♦ధంబునఁ దద్దయుఁ జంచలించెఁ దాన్. ౨౮౮ 2288

చ. అనిమొన నిట్టులా దనుజుఁ ♦ డాహనుమంతునిహస్తతాడనం
బునఁ జలియించుటం గని క♦వుల్ మునిసిద్ధసురాసురుల్ ముదం
బున రొదసేసి; రాపిదప ♦ భూరితరంబగు తేజమొప్పునా
దనుజవరుండు తెప్పిఱిలి ♦ తత్పవనాత్మజుఁ గాంచి యిట్లనున్. ౨౮౯ 2289

*క. వనచరవర! నీవీర్యం,బును మెచ్చఁగవచ్చు శత్రు♦పుగనుండితి వై
నను మెచ్చువాఁడ బళిరే, యన; హనుమయు నిట్లుపలికె ♦ నాతనితోడన్.

తే. ఇస్సిరో! నాదువీర్యమిం ♦ కేమి పలుక
నిద్ది యుండిన లేకున్న ♦ నేమి యిఁకను
బ్రదికియున్నాఁడవే యేల ♦ పలుకు మిప్డు;
డొక్కమాఱు దురాత్మ! నీ♦పుద్యమమున. ౨౯౧ 2291

క. ననుఁ బ్రహరింపుము నీవే, నిను వినుతించుకొనడేల ♦ నే నంతట ము
ష్టిని నిన్నుఁ బొడిచి యమపుర,మున కనిపెద; ననిన దనుజ♦ముఖ్యుం డంతన్.

చ. హనుమవచించుమాటలకు ♦ నాగ్రహమూనుచునుండెఁ బౌరుషం
బునఁ దగు రావణుండు క్రుధఁ ♦ బొంగుచు నేత్రము లెఱ్ఱవాఱఁగాఁ

* సాధు వానరవీర్యేణ శ్లాఘనీయోఽసి మే రిపుః-అనియు.

దనకుడిచేతిముష్టిని ని♦తాంతజవంబున, వైరిఱొమ్ము నొ
య్యనఁ బొడిచెన్; బృథూరమున ♦ నాతని వ్రేటుపడం గపీంద్రుఁడున్. ౯౩
క. పలుమఱుఁ జలియించె; మహో,బలుఁ డాపవనాత్మజుండు ♦ బడలికచే మూ
ర్ఛిలుటంగని యతిరథుఁడా,పలాశనేశుండు పవను♦పట్టిని ననిలోన్. ౯౪ 2294
తే. చంపరామి నెఱింగి యీ♦శత్రువింక
మూర్ఛఁ దేఱిన బహుకష్ట♦ములు గలుగును
గాన వేగంబ చనుటమే♦లౌనటంచు
నరద మెక్కి నీలునిపైకి ♦ నరిగెనంత. ౯౫ 2295

మహాస్రగ్ధర:—

దనుజేంద్రుం డుగ్రరూపా♦తతబలయుతుఁడై ♦ దర్పముప్పొంగుచుండం
గను భీమవ్యాళరీతిం ♦ గనఁబడి రుచులం ♦ గ్రాలుచున్ వైరిమర్త్యా
ఘనికృంతస్ఫారశక్తిం ♦ గననగుశరముల్ ♦ గాడఁగానేసి నీలున్
ఘనదర్పున్ వాహినీశున్ ♦ గనలనొనరిచెన్ ♦ గాఢదీప్తుల్ చెలంగన్. ౯౬
సీ. హరిచమూపతి నీలుఁ ♦ డట్లు బాణాళిచే శ్రమమొంది యొకచేత ♦ శత్రుబాణ
ములను హరించుచుఁ♦జెలఁగి వేఱొకచేతఁ బర్వతాగ్రముఁ గొని♦బరవసమున
దానవుపై వైచె; ♦ మానితతేజుఁడై మతిమదగ్ర్యుండగు ♦ మరుదధిపతి
తనయుండు సంజ్ఞను ♦ దాఁగని యనిచేయుకాంక్షతో నంతటఁ♦గాంచియొకట
తే. నీలుతోడఁ బోరాడెడు ♦ నిఖిలదనుజ
పతినిగని తప్పిపోయెనే ♦ యితఁ డనుక్రుధ
వెలయ నాతనితోడ నో♦రులపయిఁ జని
నట్టివానిపై కడరుట ♦ యహితమనుచు. ౯౭ 2297
క. నిను మార్గానమానితి నని,యనియెన్; గురుతేజుఁడైన♦యసురేంద్రుఁడు నీ
లునిచే వైవంబడు నా,ఘనశృంగముఁ దీక్ష్ణనప్త♦కాండమ్ములచేన్. ౯౮ 2298
క. తునియలుగాఁ జేసెను మే,దిని బడియెను నదియు; భటప♦తియుఁ బరవీరా
ళిని జంపువాఁడునుం గా,వున నీలుఁడు తచ్ఛిఖరము ♦ భూరిశరములన్. ౯౯
క. ధరపై శకలములై పడ, నురుతరకోపమునఁ గాంచి ♦ యుగ్రులయమునం
బరఁగు ధనంజయువలె నా,తరుణంబునఁ జూడనగుచుఁ ♦ దద్దయుఁ గడఁకన్.
క. ఇనుమద్దులఁ జంద్రులఁ బూ,చినమామిడిచెట్ల వివిధ♦చిత్రతరమహీ
జనికరముల రావణుపైఁ, దనశక్తియు వెలయ వైచెఁ ♦ దద్యుద్ధమునన్. ౧౦౧
చ. తరువుల వానినెల్లఁ దన♦దర్పము పొంగఁగ రావణుండు భీ
కరశరవృష్టిచే బదులు♦గా వడిఁ ద్రుంచి హుతాశనాత్మజున్
గరము భయంకరమ్ములగు ♦ కాండములం బరఁగించి నొంచె; న

స్ఫురణిని నీరదంబు లోఁగి ♦ త్ర్యాధరవర్యము పైని వృష్టిని౯
బరఁగఁగఁ జేయునట్లు తను♦బాణము౯ సురవైరి గప్పెఁగ౯. ౨౦౪ 2302

క. అనలాత్మజుండు తనవగు, తనువును సూక్ష్మముగఁ జేసి ♦ దానవవరుకే
తనమున వ్రాలె; ధ్వజాగ్రంబున వ్రాలిన నీలు నాల♦ఘుత్వమున నంత౯.

చ. కనుఁగొని రావణాసురుఁ డ♦ఖండమహోగ్రహమూని నుండె; నా
వనచరసైన్యనాథుఁ డట ♦ వర్ధిలి సింహరవంబుచేసె; నా
దనుజునిబాణలక్ష్యమును ♦ దాఁగనకుండ ధ్వజాగ్రమందును౯
ధనువుమొనం గిరీటమున ♦ దర్పముసం జరియించునీలుని౯. ౨౦౪ 2304

క. కని లక్ష్మణుండు రాముఁడు, హనుమయు నాశ్చర్యమొంది; ♦ రంతటఁ దేజం
బునఁ బరఁగు రావణుం డా,వనచరులాఘవము గాంచి ♦ భాపురె యనుచు౯.

క. మనమున నాశ్చర్యంబును, గని యద్భుతమైన యగ్ని♦శాంతంబును గై
కొనియెం; గోఁతులు రావణుఁ, డనిఁ గపిలాఘవమువిస్మ♦యాత్ముఁ డగుటకు౯.

ఆ. మనములందు హర్ష♦మును గని యూర్చిరి, రఘునాథముఖ్యులకుఁ ♦ గళవళించి
యేమిచేయు మదిని ♦ నించుక తోఁచమి, నాగకుండె నీలు♦నుద్ధతికిని. ౨౦౭ 2807

సీ. దనుజేంద్రుఁ డంతట ♦ దహనుశరంబును జ్వలనుమంత్రంబున ♦ సంస్కరించి
కేతనాగ్రంబె ని♦కేతనముగనున్న యానీలుని గాంచె; ♦ నట్లు నూచి
యామహాతేజుఁ డ♦య్యనుశేఖరుఁడు పల్కె నతనితో; నోకపీ! ♦ యడవినుండు
జంతువా పెనుమాయ ♦ సరగున నిద్దాని గని సాధులాఘవం♦బును గనితిని

తే. శక్తిగలవాఁడ వేని ర♦క్షణముచేసి,కొనుము నీప్రాణములను బ♦హుప్రకారవిధములగు
నీదురూపంబులం గడు ♦ నేర్పునన్సృజి,యించుచున్నాఁడవైన నే♦నిపుడు కడఁగి.

క. శరమిది మంత్రయుతం బీ, తరుణంబున నిన్నుఁ జంప♦నగు నిది నీవి
స్ఫురణి ననురక్షణంబును, బరమాదృతిఁ జేసికొనినఁ ♦ బటుతరశక్తి౯. ౨౦౯

క. నినుఁ జంపఁగలద టంచు౯, దనుజేంద్రుఁడు పల్కి దీర్ఘ♦తరబాహువులు౯
గనఁబడ మంత్రసమన్విత,మును దీక్ష్ణమునైన బాణ♦మును సంధించె౯. ౨౧౦

చ. ధనువున నిట్లుగూర్చి కపి♦తల్లజుపైఁ బరఁగించె నగ్నిసం
త్రనియతమైన యస్త్రమది ♦ దారుణరీతి నురంబు గాఁడఁగా
వనచరసైన్యనాయకుఁడు ♦ వహ్నిశరాహతిఁ దగ్ధుఁడౌచుఁ గే
తనమునుండి నేలఁబడెఁ ♦ దండ్రిప్రభావమునఁ జావకఁ దక్కుప్రవ౯. ౨౧౦ 2311

క. తనతేజోవైభవమున, వనచరభటనాయకుండు ♦ బలము వదలి యు
ర్విని జానువు లూఁదుకొనుచుఁ, దనశక్తియుడంగఁ బడియెఁ; ♦ దాళఁగలేమి౯.

ఆ. ప్రాణపంచకంబు ♦ పాయ దాతనినుండి
నళగళుండు విడవఁ ♦ దత్కపి యట

మూర్ఛమునిఁగియుంటఁ ♦ బోలఁ గన్గొని సమ
రోత్సుకంబు పొంగు♦చుండ మెఱసి. ౧౧ 2318

క. ఘనమట్లుగ మ్రోఁగెడు స్యం,దనమున లక్ష్మణునిపైకిఁ ♦ దాఁ జనియె జవం
బున; నిట్లు లక్ష్మణుని చెం,తను జేరుచు నడుమనున్న ♦ తపనజముఖులన్. ౧౨

క. వారించి యనికి నడుమన్, దా రాజిల్లుచును మిగుల ♦ ధరణి వడంకన్
నారిని లాగుచు ధనువును,ఘోరముగా మ్రోయఁ జేసెఁ ♦ గ్రోధం బలరన్. ౧౩

చ. ధనువు మహాప్రమాణమును ♦ దద్దయు మ్రోఁగఁగఁ జేయురావణుం
గని గురుసత్త్వుఁడైన రఘు♦కాంతుని తమ్ముఁడు లక్ష్మణుండు ప
ల్కె నిటులు [1]రాక్షసేంద్ర! విను ♦ కీశగణంబులతోడ యుద్ధముం
బొనరుప నీ వనర్హుఁడవు ♦ పొందుగ నాపయి కేగుదెమ్మికన్. ౧౪ 23.6

క. అన దనుజేంద్రుఁడు భీకర, మనూనమును నౌరవంబు♦నగు లక్ష్మణుప
ల్కును ఘోరగుణధ్వనియును, విని యుద్ధముసేయనున్న ♦ వీరునినతనిన్.

తే. తారసించి కోపంబున ♦ దారుణార,వంబుతో నిట్లుపల్కె; నో♦బాలక! మృతి
నందఁగోరెడు విపరీత♦మైన బుద్ధి, గల్గువాఁడవు నీవిష్ట♦గాన నిచట. ౧౫

తే. భాగ్యవశమున నాదృష్టి♦పథమునందుఁ
బడితి వీఁక నాశరాళిసం♦పర్కమునను
గనలుచుం బోవఁగలవు య♦మునినగరికి
నీక్షణంబుననే యని ♦ యేపుమీఱి. ౧౬ 2319

క. పలుకుచు నున్నతసితదం,ష్ట్రలనొప్పుచు నార్చుచున్న ♦ సమదనురారిం
బలుకుల నదలించుచు నిటు,పలికెన్ సౌమిత్రి దనుజ♦పాలక! వినుమా!. ౧౭

చ. గురుతరసత్ప్రభావులగు ♦ కోవిదు లివ్విధి నిస్వనంబుచే
యరు సుమ్ము; నీవు పాపమతు♦లందు వరిష్ఠుఁడవౌట నిప్పుడి
క్కరణి నుతించుకొంటివి; విటఁ ♦ గర్బురనాయక! [2]నిర్జనాటవిం
బరసతి భిక్షువేషమునఁ ♦ బాపమతిం గొనితెచ్చినావుగా. ౧౮ 2321

ఆ. అట్టి నీబలంబు ♦ నరిభయకృత్ప్రతా,పమును బౌరుషంబు ♦ బాగుగాఁగ
నాత్మ నెఱుఁగు దిప్పు♦డంబకములఁ జాప,మును ధరించి వచ్చి♦తిని గడంక.

క. అనిసేయంగను దమ్మా, నిను వినుతించుకొననేల ♦ నీవే యని రా
మునితమ్ముఁ డాఁడఁ గోపం,బున రావణుఁ డతనిపై [3]సు♦పుంఖశరములన్.

---

1 అభ్యేహి మామేవ నిశాచరేంద్ర నవానరాం స్త్వం ప్రతియోద్ధు మర్హః-అనిమూ. 2 తవ విజనే యతివేషేణ సీతా మపహృతవతః ప్రతాపమ్-అనివ్యాఖ్య. జానామివీర్యమ్-అనుమూలమున కిట్లువ్యాఖ్యచేయఁబడినది. ఇట్టియర్థము చెప్పకున్న జానామి-అనుపదము వ్యర్థమగు. కాఁబట్టి వ్యాఖ్యాతల యభిప్రాయము వ్యర్థమనువారిపు డిట నేమియర్థము చెప్పెదురో. 3 శరాన్ సుపుంఖాన్-అనిమూ.

తే. వైచె నేడింటి నంత న♦వ్వాడిమగఁడు
కనకచిత్రపుంఖమ్ములై ♦ కడునిశాత
ములగు మొనలొప్పు సాయకం♦బులను వాని
వడిగ ఖండించె లక్ష్మణుఁ♦డనము మెఱసి. ౯౯ 2324

క. శరముల విభిన్నతనువుఁడు, బఱఁగెడు గుహ్యఘనుల బోలి ♦ నాశమ ధరపైఁ
దొరుగంగఁ గాంచి లంకేశ్వరుఁ డాగ్రహ మొందిమఱియు♦ వాఁడిశరముల్.

క. పరఁగించె; లక్ష్మణుండును, శరతతులను వింటఁ దొడిగి ♦ సరభసముగ భీ
కరబాణవృష్టిఁ గురిసెను;, సురారి యప్పుడెల్ల ధేయు♦నునిశితశరముల్. ౧౦౦

సీ. అర్ధచంద్రాకృతి ♦ నలరుచు క్షురపట్లు గ్రాలుచు నుత్తమ♦కర్ణికార
మట్లు ధారలనొప్పు ♦ నట్టిబాణంబులఖండించుచుండెను♦గాని యించు
కంతైనఁ గలఁగక ♦ యాలక్ష్మణుండుండె: వను కేశుఁ డంతటఁ ♦ దానువైచి
నట్టిబాణాళుల ♦ నన్నిటి నాతండు ఖండించి వైచుటఁ ♦ గాంచి యతని
శరలాఘవమున నా♦శ్చర్య మొందుచు మఱియును దీక్ష్ణబాణంబు♦లను సుమిత్ర

తే. తనయుపై వైచె; లక్ష్మణుం♦డును దనుజప, తినిదధించుటకై వాఁడి♦మొనలుగలిగి
*వజ్రకులిశంబులను బోలె♦ వఱలి యగ్నివలె వెలుంగుచున్నట్టి♦ బాణతతుల.

క. ధనువునఁ గూర్చి ప్రయోగించెను; రాక్షసరాజు దద్వి♦శిఖముల ఖండిం
చెను నట్లు వానిఁ ద్రుంచుచుఁ, దనకుం బరమేష్ఠి మున్ను♦దయ నొసఁగంగన్.

క. వెలయుచుఁ దనచెంగట ను,జ్జ్వలకాలానలసమాన♦భావళి తగఁగాఁ
జెలఁగెడు నొకబాణవరం,బు లక్ష్మణుని ఫాలభాగ♦మున నాటంగన్. ౧౦౩

తే. వైచె, నాలక్ష్మణుండు త♦ద్బాణపీడి
తుఁడయి హస్తంబునుండి జా♦ఱెడుశరాస
నమును నొకభంగి ధరియించి ♦ విమలశక్తి
తగ్గఁ జలియించి మూర్ఛిలి ♦ ధైర్యమూని. ౧౦౪ 2330

తే. మరల నేరీతినో లేచి ♦ యరిధనుస్సుఁ
ద్రుంచె; నీరీతిఁ జాపంబు ♦ త్రుంగనున్న
వైరి రావణు నిశితాగ్ర♦బాణములను
మూఁట బఱఁగించి నొప్పించె ♦ గోఁటు మెఱయ. ౧౦౫ 2331

చ. దనుజమహేంద్రుఁ డాశరవి♦శాసనముచేతను నొచ్చి చంచలిం
చి నియతిమాని మూర్ఛిలి వి♦చిత్రముగా నటులొప్పృతిం దగం
గని సముదగ్రశక్తియయి ♦ క్రాలుచు దేవవిరోధినైన యా
దనుజుఁడు ఛిన్నచాపుఁడయి ♦ దారుణబాణనికృత్తగాత్రుఁడై. ౧౦౬ 2332

క. ఒడలెల్లన్ మేదస్సునఁ, దడియన్ రుధిరావసిక్త♦తనుఁడై యనిలోఁ

* మహేంద్రవజ్రాశనితుల్యవేగాన్-అనియూ.

గడఁకన్ మెఱయుచు విధి మును, కడుఁగూరిమిఁదనకునీయఁ♦గాఁదనచెంతన్.

క. తనరారుశక్తిఁ గైకొని,యెను; రాక్షసలోకపతి య♦హీనగతుల నొ
ప్పినదాని విగతధూమం,బునఁ దగు హుతవహునిరీతిఁ ♦ బొలిచెడుదానిన్.

చ. వనచరవాహినీతతికి ♦ వారకభీతిని గొల్పుదాని నా
ఘనతరశక్తి శీఘ్రముగఁ ♦ గైకొని లక్ష్మణుపైనవైచె; నా
యనుపమశక్తియుం దనను ♦ నంతము నొందఁగఁ జేయవచ్చుటం
గని హుతవీతిహోత్రసను♦కాంతిని గ్రాలుచు భీతిదంబులై
కనఁబడు బాణముల్ వయిచి ♦ గాఢబలంబునఁ గొట్టెఁ గొట్టినన్. ౧౦౯

సీ. వదలక యాశక్తి ♦ వచ్చి లక్ష్మణువిశాలంబైన వక్షస్స్థ♦లంబుఁ జొచ్చి
నంత మహాశక్తి♦యంతుఁడై రఘువీరుఁ డగు లక్ష్మణుండును మ♦హాత్తరమగు
నాసాధనంబుచే ♦ హతినొంది మఱిమఱి ప్రజ్వలించెను; నంత♦రాక్షసేంద్రుఁ
డట్లు విహ్వలుఁడైన ♦ యాలక్ష్మణుంగని జవమున వచ్చి హ♦స్తముల బల్మి

ఆ. నతనిఁ బట్టుకొనియె; ♦ నారావణుఁడు ధైర్య
మున మహాత్తరుఁడయి ♦ తనరుతుహీన
శిఖరినైన నెత్తఁ ♦ జెల్లిన బలశాలి
యైన నగును మును ప♦మానుషగతి. ౧౧౦ 2336

సీ. *అం దేక దేశమై ♦ యలఘుకైలాసంబుఁ గదలించియున్నాఁడు ♦ గాననట్టి
సాగరౌఘావతం♦సంబయి గంభీరమైన పాల్కడలిని ♦ నాత్మశక్తిఁ
గలఁచిన మందర♦త్మాధరంబును దాను మును జయించిన దేవ♦ముఖ్యులెల్ల
బట్టితెచ్చిరి గాన ♦ బాహువులను బూని యెత్తంగఁ జాలును ♦ నెల్లకులశి
ఖరులలో మేటియై ♦ క్రాలు మేరువునైన నెత్తంగఁ జాలు న♦దెట్టు లనిన
వాయువే యాగిరి♦వరశిఖరమ్మును గడలిదా కుక్షి లం♦కనుగ వైచెఁ
గనుక నాతనిజయిం♦చినవాఁడు గావున నవలీల నెత్తనౌ ♦ ననుపమాన
పరిమాణమై మహా♦త్తరమయి పొల్చెడు నాజగత్త్రయమును ♦ నైన నెత్తఁ
జాలు హిరణ్యాక్షుఁ♦డోలిఁ దద్భాగమౌ పుడమిని జంకలో ♦ నిడుకొనియెను
గనుక నీతం డెత్తఁ♦గను జాలునురలతోఁ గలిసియే యున్నను ♦ గాని రాము
తమ్ముఁడౌ లక్ష్మణుఁ ♦ దగురామునందు నాల్గవభాగమై పొల్చు♦ఘనుని నెత్తఁ
జాలఁడు భుజముల♦సమరాంగణమునందు నపుడు లక్ష్మణుఁడు బ్ర♦హ్మాదయవలన

ఆ దనుజు నొందినట్టి ♦ తచ్ఛక్తి ఱొమ్మున, గాఢఁగాఁ దలంపఁ♦గను దరంబు

---

* హిమవాన్మందరో మేరు స్త్రైలోక్యంవా సహామరైః, శక్యం భుజాభ్యా ముద్ధర్తుం నసంఖ్యే భరతానుజం. శక్త్యా బ్రాహ్మ్యాపి సౌమిత్రి స్తాడితస్తు స్తనాంతరే, విష్ణో రచింత్యం స్వం భాగ మాత్మానం ప్రత్యనుస్మరత్-అనియూ. ఈశ్లోకద్వయమునకు వ్యాఖ్యాతలు నిర్వచించిన యర్థ మిటసీసమాలికయందుఁ జేర్పఁబడినదని గ్రహింపవలయు.

గాని విష్ణునంశ ♦ మైనట్టి స్వస్వరూపము స్మరింపకొనిరి ♦ సమబుద్ధి.

క. సురకంటకుఁ డా రావణుఁ, డురుతేజము నుద్ధతనుతి ♦ నొప్పుమఱియుఁగా
ధరియించి దనుజదర్పము,ల రూపుమాపుచును గడఁ కెసంగి యవమహై.

ఆ. వైష్ణవాంశ యగుచు ♦ నతులు లక్ష్మణశక్తి,యంబు స్వీయదోస్సత్వ♦యంబు నూని
పట్టి లేవనెత్త ♦ బలహీనుఁ డయ్యె; నం,తటఁ బవనజుఁ డుగ్ర♦తరముగ క్రుద్ధ.

క. దనుజేశునిపై నదరుచుఁ, గనవజ్రసమాన ముష్టి♦దారుణఘాతం
బున ఱొమ్మున నడఁచెను; దా,న నతఁడు మోఁకాళ్లు మోపి ♦ నేలఁ బడియెఁ.

ఆ. [1]చంచలించి మఱియుఁ ♦ జాపుగాఁ బడినాఁడు;
నతని కర్ణవృష్ణి♦ఘ్రాణనుండి
నల్ల మిగులఁ గారెఁ ♦ నల్లనెత్తురుచుఁ
బొరలుచుఁ విసంజ్ఞఁ ♦ బొంది యుద్ధమందు. ౧౭౬ 2341

క. అరదమునడుమునంబడి కగ్గ్రపతి మూర్ఛిల్లి వాల్మీకినిముం బోనసి యూ
కరణిని నపించుచుండెను; నమరమున భగ్నోత్సాహగ్రాహిణులు గాయకుఁ డుర.

ఆ. విగతసంజ్ఞుఁ డగుచు ♦ విశ్వంభరంబుఁ, గాంచి యసురనాథ♦నెలితులయిన
సురలు మునులు విపిన♦చరులు సంతుష్టులై, యార్చి ప్రస్తుతించు♦చరిగపడఁగ.

క. గురుతేజుండగు పావని, సురవైరి శరాగ్నిసోఁకఁ ♦ దోడ్తేఁబడిన యూ
నిరుపమబలు లక్ష్మణునిం, గరముల నెత్తుకొని రాము♦కడకుం దెచ్చెఁ. ౧౭౮

[2]సీ. రావణాదిశత్రు♦రాజికిఁ గదలింప నలవిగాకట్టివాఁ♦డైన సౌమి
త్రి కపిమాత్రుఁడైన జ♦గత్ప్రాణనందనుఁ డనుకూలుఁడై యుండ ♦ సుధికి లఘుఁ
డగుటను నాతని♦కతిలఘుత్వము నొందె నా లక్ష్మణుఁడు; మంచి ♦ నరుని దుర్ఘ
యుఁడగు నాలక్ష్మణు ♦ నొయ్యన నాశక్తి వదలి రావణుకడ♦నరదముననందు

తే. బూర్వమట్టులు జవమునఁ ♦ బోయిచేరె;
నరినిషూదనుఁ డా రాము ♦ సనుజుఁ జెంది
బరులకుం బ్రత్యనీకమ్ము♦ భావుఁడైన
విష్ణుభాగం బచింత్యంబు ♦ విమలగిరము. ౧౭౯ 2345

క. అనుపమమును నయి వెలసెడు, తనదుస్వరూపంబు మదిని ♦ దలఁచుటచే మూ
ర్ఛను దేఱి విశల్యుండై, కనఁబడె; గుణ తేజుఁడైన ♦ కర్బురపతియుఁ. ౧౮౦

ఆ. ప్రాప్తసంజ్ఞుఁడగుచుఁ ♦ బటుతరనిశితాస్త్రములుగు విశిఖవర్ష♦ములను ధారి

---

1 జానుభ్యా మపతద్భూమౌ చచాల చ పపాత చ... ॥ రావణస్యాపి స్వయా శ్వేత
భక్త్యా పర మయా చ సః, శత్రూణా మప్రకంప్యోఽపి ... లఘుత్వ మగమ త్కపేః తం సము
త్పాట్య హస్తాభ్యాం సౌమిత్రిం యుద్ధదుర్జయమ్, ... శక్తిర్ ... అనిమా. ఈశ్లోకద్వయమునకు వా స్తవార్థ మిదియని వ్యాఖ్యాతలు వ్రాసిరో దాని పుష్యయుక్
తేర్చిరిఁ గాని సొంత మిందేదియు లేదని గ్రహింపఁదగు.

ధనువు సంగ్రహించెఁ ♦ దాశరథియు నంతఁ, బతితవీరవర్య♦పటల మగుట.

క. మనముల భీతిలి యుద్ధం,బున నిల్వక కపులు పాఱ♦పోవుచునుండం
గని తాను రావణునిపైఁ,కిని నడరెను; నంత హనుమ♦కృతకృత్యుండై. ౧౨౪

క. శ్రీరామునిపరిసరమును, జేరి వచించెన్ దురంబు ♦ సేయఁగ నాపీఁ
పారోహించి విరోధిని, మారుకొనం దగునటన్న ♦ త్క్షాపతి యంతన్. ౧౨౫

చ. హనుమ వచించినట్టి పలు ♦ కాదృతిమై వినుచున్ బలాఢ్యుఁడై
తనరెడువైనతేయుని ము♦దంబున మాధవుఁ డెక్కినట్లు చ
క్కనిగతి భూరివిక్రమము ♦ గ్రాలఁగఁ బొల్చెడు రాఘవుండు త
ద్వనచరవర్యునెక్కి రథ♦వర్యమునందగు వైరిఁ గాంచెఁ దాన్. ౧౨౬ 2350

చ. నిరుపమతేజుఁడైన ధర♦ణీపతి రావణుఁ గాంచి క్రుద్ధుఁడై
శరతతిఁ గార్ముకంబుఁగొని ♦ చయ్యన విష్ణువు పూన్కిమై బలిన్
దురమున మార్కొనం దలఁచి ♦ ఘోరపువేడుకఁ బోవునట్లు భీ
కరతరవజ్రనాదసమ♦గాఢగుణధ్వని పెల్లుమీఱఁగన్. ౧౨౭ 2351

క. దనుజుని మార్కొన నడరెను;, మనుజేంద్రుండంత దనుజ♦మండను గని యి
ట్లనియెన్ గభీరవాక్యం,బున; నిలునిలు మోనిశాట♦పుంగవ; యింకన్. ౧౨౯

క. విను మింతటియప్రియ మీవు నాకు నొనరించి యెటకుఁ ♦ బోయి విముక్తిం
గనఁగలవు? శక్ర, యమ, రవి, వనజాసనవహ్నికృత్తి♦వాసులకడకున్. ౧౩౦౹

క. చనినన్ దశదిశలకుఁ బో,యిన నైనను నిపుడు నాదు♦దృష్టిఁబడితి కా
వున నింక నెచటికైనం, జనఁ జాలవు మృతియెదక్క ♦ శరణము గలదే ౧౩౧

చ. దనుజగణేశ! యేనినిట ♦ దారుణశక్తిని గొట్టినాఁడవో
యనుపమశౌర్యుఁ డిట్టినయ♦యంబున నీతఁడె నీకుఁజాలఁ జిం
తను గలిగింపఁ గోరి కడు♦దర్పము పొంగఁగ నీకు నీసుతాం
గనలకు మృత్యువై యిదె త♦గం జనుదేఁగలఁ డాజిసేయఁగన్. ౧౩౨ 2355

క. నేనన నతఁడే సుమ్మీ, [దానవ! లక్ష్మణుని మిగుల ♦ దర్పంబున నేఁ
బూని ప్రహరించితి ననుచుఁ,బూనకుమా గర్వ, మతని ♦ పొంగడచితిజూ.

క. అని నీచేఁ బ్రహరింపం, గనుబడుదునొ? యనెదవేమొ] ♦ కర్బుర నీచెం
తను గన్పడు నేనే సు,మ్మని నద్భుతదర్శనులయి ♦ యతులబలులునై. ౧౩౨౹

తే. మఱి జనస్థానవాసులై ♦ మహిమ వెలసి
యుత్తమాయుధములఁ దాల్చి ♦ యొప్పునాచ
తుర్దశసహస్రకర్బుర♦ధూర్తుల నొగి
బాణముల రూపుమాపిన ♦ వాఁడఁ జేర్మి. ౧౩౩ 2358

చ. అనియెడు రామువాక్కుల సు♦రారివిభుం డవు డాలకించి ము
న్ననిఁ దనుఁ గొట్టి వే మరల ♦ నాతని మ్రోయుచునున్న భూరిపీ

ష్యుని బవనాత్మజన్ముఁ గని ♦ యౌర్వశ క్రోధము మీఱఁగా నయం
బునఁ దగువహ్నిఁబోలు శర♦ముల్ గనుఁదీక్ష్ణము లేసి నొంచెఁ దాన్. ౧౩౪

క. దనుజాంబకతాడితుఁ డయ్యును భానని నైజ తేజ ♦ మొక్కటెఱుఁగునం
గనువాఁడుగాన నింకను, ననూన తేజమున వెలిఁగె ♦ నద్భుతరీతిన్. ౧౩౫

చ. గురుతర తేజుఁడైన నృప♦కుంజరుఁ డారఘురాముఁ డిట్టు దా
సురశరతాడితాంగుఁడయి ♦ స్రుక్కక యుండిన నాంజనేయు నా
దరమునఁ గాంచి రావణుని♦దర్పము నోర్వక యాగ్రహించెఁ భూ
వరుఁ డరివీరుస్యందనము ♦ భాగ్యగి డగ్గఱి ఘోటకంబులన్. ౧౩౬ 2361

ఆ. చక్రములను ధ్వజము ♦ ఛత్త్రంబు గుఱ్ఱాల
కలను సారథిని ద♦గంగ మెఱయు
వజ్రశూలఖడ్గ♦బాణముఖ్యాయుధ
ములను జక్కఁగాంచి ♦ వెలయుశక్తి. ౧౩౭ 2362

క. శితపుంఖసాయకంబుల, గతివైఖరి యుఱుమనట్లు♦గా నచి మహో
న్నతిశక్తిఁ ద్రుంచె వానిని;, శితముఖుఁ డతివిద్య నురర ♦ [1]శతకోటిఁ దగన్.

క. మేరునగోత్తమపక్షము, లాగూషిగఁ ద్రుంచునట్లు; ♦ లారాముఁడు దు
ర్వారమహావజ్రాశని, సారలసచ్ఛరముచే వి♦శాలంబగు దుర్. ౧౩౮ 2364

ఆ. బలముగలిగి చక్క ♦ నలరు రావణుభుజాం
తరమునొంచె బలము ♦ నరుదుమాప;
నెవఁడు తనతలపయిఁ ♦ బడఁగాని యుశనిచేఁ
గాని పడినభయము ♦ గనఁడొ యంత. ౧౩౯ 2365

[2]సీ. చలియింపఁడో యట్టి♦సాంద్రమహీపతిభావంబు గల్గు రా♦వణుఁడు రాము
బాణతాడితుఁడయి ♦ బాధలకోర్వక యాస్రుక్కి చలియించె; ♦ నతులవీర్య
మున నొప్పియుండియు♦ధనువు కరంబున నుండి పేవిడిచె, న♦త్యుత్తమమతి[ముగఁ
యగు రామచంద్రుఁడ♦ట్లా రావణుఁడు మూర్ఛనందుచుండుటఁ గాంచి ♦ యద్భుత

ఆ. ప్రబలుసర్ధచంద్ర♦బాణముఁ గొని దాప, నర్కవర్ణమైన ♦ యసురసంఘ
పతికిరీట మట్టి ♦ పలుశకలములుగాఁ, బడఁగ నేసి గౌర♦వము నడంచె. ౧౪౦

చ. ధనువును జాఱగా విడిచి ♦ ధామయుతంబగు నక్కిరీటముల్
గనుఁగొనుచుండ భూమిఁబడఁ♦గా విషహీనమహాహిపోల్కి శాం
తనిఖిలహేతియై శుచివి♦ధంబున నప్రభుఁడైన సూర్యరి
తిని దనకాంతివీడి గత♦ధీవిభవుండగు రావణాసురున్. ౧౪౧ 2367

చ. కనుఁగొని దిక్కులేని యుల♦కర్బురనాథునిఁ దాని గావ నొ
ప్పును గద యన్నబుద్ధిఁ గొని ♦ పోలవచించెను; రావణా! భయం

1 శతకోటి—అనఁగా వజ్రము. 2 నాటి ధవాల రాజా-అనియూ. రాజా అయ్యనరాజభూష్య ప్తితః-అనివ్యాఖ్య.

బును గలిగించు కార్యములఁ ♦ బూని కొనర్చితి వంతె కాక నా
కు నధికమిత్రభూతులయి ♦ కూర్మి నొసంగెడు మేటివీరులన్. ౧౪౨ 2368

క. పలువురఁ జంపితి, దానన్, బలుశ్రమమును బడితి వనుచు ♦ భావించి శరం
బుల నిను మృత్యువశమ్మున, కలఘుబలం బలరనుండి ♦ నైన నను పఁ జూ!.

సీ. విడిచితిఁ గర్బుర♦వితతవిభూ! నీవు సంగరమొనరించి ♦ చాలబడలి
యున్నాఁడ వేను ని♦న్నొప్పితిఁ బోనంగఁ బొమ్మింక లంకకుఁ ♦ బోయి యుంత
విశ్రాంతినిం బొంది ♦ విగతశ్రముండవై సరథుండవై బలు♦చాప మూని
రమ్ము నీ వాసంగ♦రంబున నేఁ జూపుబలము చూచెదుగాక ♦ యలఘుదృష్టి

ఆ. ననుచుఁ బలికె; నిట్లు♦హతచాపహయసూతుఁ,డై శరార్దితుఁడయి ♦ హతకిరీట
దర్పహర్షుఁడగుచు ♦ ధరణీశువాక్కుల, వినుచు లజ్జ వేగ ♦ చనియెఁ బురికి.

చ. చని యిటు లంకఁ జొచ్చి బల♦శాలి *సురాసురవైరి రావణుం
డనఘుఁడు రాముఁ డంత నిట♦నయ్యనుజన్ముని జేరి సంగరం
బునఁ బడియున్న యాప్లవగ♦పూగశరీరములంటియున్న సౌ
ధనములఁ దీసివైచునటు ♦ తానొనరించెఁ బ్రయత్న మేర్పడన్. ౧౪౫

చ. సురరిపువైన రావణుఁడు ♦ శూరత దక్కి పరాజితుండునై
యరుగుట కాసురాసురమ♦హర్షులు దిక్కులు సర్వపర్వముల్
సరిదధిపస్థభూతతతి♦స్థాజలవాసి సమస్తజీవులున్
బరమముదంబునుం గనుచు ♦ భాసిలి రాన్నృపుశక్తి కెంతయున్. ౧౪౬

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - వ సర్గము.

{ కుంభకర్ణుని మేలుకొలుపఁగా నాతండు రావణుని దూఱుట. దాన నాతఁడు కోపింపఁ గుంభకర్ణుండు యుద్ధమునకు వచ్చుట }

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దాశరథిప్రహితాంబకార్దితాం
గనిచయుఁడై పురంబునకు ♦ గాసిలిపోయి విభగ్నదర్పుఁడై
మనమునఁ జంచలించె; నతి♦మానుషవిక్రముఁడైన రాముచే
తను బరిభావమందుటకుఁ ♦ దద్దయుఁ గుందె మహార్తి పైకొనన్. ౧ 2373

క. కరి సింహముచేతం బలె, గరుడునిచే సర్పమట్లు♦గాఁ బీడితుఁడై
సురవైరి యడలె; మఱియును, సరసిజభవదండములకు ♦ సాటియనగుచున్.

తే. చంచలలరీతి మెఱయుచు ♦ మించు రాము
శరములఁ దలంచి వెతఁగుందె; ♦ శాతకుంభ

---

* మహాబలే దానవదేవశత్రు-అనియు.

మయలనత్ప్రమాసన♦మండితాంగుఁ
డగుచు నాతఁడు దనుజుల ♦ నంతఁ గాంచి. ౪ 2875

క. సురపతితుల్యుఁడనగు నే, నరమాత్రునిచేత నిటుల ♦ నైజబలంబుల్
నిరుపమశౌర్యముపోవం, బరిసర్జింపంగఁబడితిఁ ♦ బల్కులఁ గేలా. ౫ 2376

క. పరమేష్ఠిగురిచి చేసిన, నిరుపమున తప మిది ♦ నేఁటికిఁ బూర్ణ
ధరణిని వ్యర్థంబే నా, సరసిజసంభవుఁడు నాకు ♦ సాధ్వసము తగన్. ౬

క. మనుజులవలన న్నీవును, గనునాఁడవు భీతి యని న♦వ్వు పలుకుమా
యని పల్కిన యాఘోరవచన మిపుడు ఫలించె నాకుఁ ♦ బక్కుఁగ నకటా!.

ఆ. ఏటి కద్ది తప్పు ♦ నూటిగ ఫలియించుఁ, గాక; సురులవలనఁ ♦ గాని దనుజ
గణమువలనఁగాని ♦ గంధర్వయక్షగా,రుడులవలనఁ గాని ♦ నంతతంబు. ౭

క. ఉరగాళివలనఁగానీ, మరణములేకుండ మును గ♦మలభవు ఫక్తిగ్
వర మడిగి పొందితిని నృపతి, నగులవలనఁ గల్గకుండ ♦ నాఁడడుగఁ గదా. ౮

సీ. ఇక్ష్వాకుకులమున ♦ కెల్ల నాశుంచగు నరణ్యుఁ డనెడు నరేశ ♦ వని వధింపఁ
బడియె నాచే నపు♦డరికించి నను నాతఁ డోరి దానవాధమా! ♦ రాక్షసకులాంత
కా! దుర్మతీ! నడి♦యంబున నినుఁ బుత్రసహితముగ సాధవా♦యసహితముగను
హతముచేసెడు నామ♦హాపురుషుం డొక్కఁ డిక్ష్వాకువంశమున ♦ నవతరింపఁ

ఆ. గలఁడు నిశ్చయముగ విద్ధి♦గా నమ్ముని పల్కెఁ
గనుక నతనివంశ♦మునను దశర
థునకు రాముఁడితఁడు ♦ తనయుఁడై జనించె
మనుజుఁ డగుచు నను చు ♦ మదిఁదలంతు. ౯ 2881

క. మును వేదవతియు నాచే, తను బరిభవమంది పట్టి♦తనంబున నా
తనుమధ్య నను శపించెను, గనుక మహాభాగు రాలు♦గా నియతియుగాన్. ౧౦

క. అలరెడు నామెయొ శాపము, ఫలింపఁగాఁ జేయు జనక♦పార్థివునకు ని
మ్ములఁ గూఁతురుగాఁ బుట్టెను; ఫలియింపక యేల తప్పు♦పలుకు లవి యిలన్.

క. గిరిజయు రంభయు నందీ,శ్వరుఁ డావరుణాత్మజయుయు ♦ భాసిలుకీర్తి
ధర నలకూబరుఁ డిట్లు, యు రహిఁ దపోవిధ వమ్ము ♦ నొప్పెమునుండగ్. ౧౧

క. మును చెప్పినచందముగా, ననూనగతినయ్యెఁ గడుమ♦హాత్ములు ఋషు లు
య్యనఘులు పల్కినచందము, గనె నాకుంగాని మిథ్య ♦ గానేందు నూ!. ౧౨

క. సురవైరులార! శాప, స్వరూపమును జక్కఁ దలఁచి ♦ నైపుణ్యంబు దాం
దరమగువిషయంబున నె,చ్చరికను దగియుంచవలయు ♦ నతతము మీరల్.

ఆ. భటులు తిరుగునట్టి ♦ భాగంబులందు గో,పురశిఖరములందుఁ ♦ బొలుచు గోపు
రములపార్శ్వముల న♦రాతుల బాధలు, గలుగకుండ నుండ్రు ♦ గాక సతము.

క. అనదృశగాంభీర్యుండై, యసురత్రిదశాళిదర్పు ♦ నుపఁచును ధరనెం

దసముఁడగు కుంభకర్ణుం,డు సరసిజాత్మజుఁడు మును ద♦నుఁ శపియింపఁ.
క. తనశౌర్యము దూలఁగ ని,ద్రను బొందియె యున్నవాఁ డ♦తని మేల్కొలుపుం
డనె నిట్లు మహాబలుఁ డా,దనుజుండు ప్రహస్తుఁడనిని♦దా స్మృతిఁ గనుటఁ.
తే. తాఁ బరాజితుఁడగుటయుఁ ♦ దలఁచి కుంభ
కర్ణుఁ డతిభీమబలుఁడయి ♦ క్రాలుచుంట
నెంచి యిట్లనిపల్కె మీ♦రేగి లోని
ద్వారములయందు యత్నంబుఁ ♦ దగునొనర్ప. ౧౮౪ 2390
క. వనచరు లెక్కకయుండం, గను బ్రాకారంబు లెక్కి ♦ కా పుండంగాఁ
జను; నిద్రాపరవశుఁడా, దనుజవరుం గుంభకర్ణుఁ ♦ దగ బోధింపఁ. ౧౮౫
చ. వనటల నేనుఁ గుంది పలు♦భంగుల బాధల నొందుచుండ నా
యనుజుఁడు కాలసంహతమ♦హామతియై యెటువంటి చింతయై
నను గన కట్టి పోయిగ ది♦నంబులు నిద్రను బొందుచున్నవాఁ
డని మఱియుఁ వచించె నితఁ ♦ డన్వహ మిట్టులె చేయు నక్కటా.౧౮౬ 2392
తే. *ఒక్కపుడు నవమాసము ♦ లొక్కతఱిని
నాఱు నెల లొక్కసమయంబు♦నందు నేడు
నెల లదొక్కపు డెనిమిది♦నెలలు గాఁగ
నియతిలే కెప్డు గనుచుండు ♦ నిద్రనిపుడు. ౧౮౭ 2393
సీ. ఆతఁ డీసంగర ♦ మారంభమగుటకు మును నవమదినంబు♦నను దగంగఁ
దత్పూర్వదినమందుఁ ♦ దా సభామండపమున నె యాలోచన♦మును నొనర్చి
నిదురపోయినవాఁడు ♦ గద కాన నీతని సులువుగా మీరు మే♦ల్కొలుపవచ్చు
గురుబలశాలియా♦కుంభకర్ణునిక్షిప్రముగ మేలుకొనఁ జేయుఁ♦డు గురుభుజుఁడు
తే. దనుజముఖ్యుండునగు నాదు♦ననుజుఁ డతఁడు
సంగరంబున వే వన♦చరుల రామ
లక్ష్మణుల సంహరింపఁగ♦లఁడు నిజంబు
ధ్వజవరంబట్లు రాక్షస♦వర్యుఁ డయియు. ౧౮౮ 2394
ఆ. గ్రామ్యసుఖరతుండు♦గా నిద్రఁబోవుచు, నున్నవాఁడు; చూడ ♦ నుగ్రతరము
గాఁగనున్నయట్టి ♦ కలనునందును రాము, వలన నపజయంబు ♦ గలిగె నాకు.
క. కనుక నె యాతని బోధిం,చిన నించుకయైన మదికిఁ ♦ జింతగలుగ; దో
దనుజవరులార! యీతఁఱి, ననుజుని లేపంగఁ దగునొ ♦ యని యడుగుదు రేఁ.
క. కలిగెను వ్యసనం బిట్టులు, గలనున సాయంబుసేయుఁ♦గాఁ జాలండే

---

* నవషట్సప్తచాష్టౌచ మాసాఁ స్వపితి రాక్షసః-అనియూ. ఇట గోవిందరాజులు పూర్వాపరకాండోక్తభంగిని విరుద్ధము గాకుండ సమాధానమును జెప్పుచు నొకపెద్దవ్యాఖ్య వ్రాసిరి.అది తెనుఁగునఁ జేర్ప నవుపుగానిది కానఁ జేర్పలేదని యెఱుంగవలయు.

నిల నింద్రసమానుండై, యులరెడు నాయనుజాతోడ ♦ నగుపనియేమో.

చ. అని దనుజేంద్రుఁ డాడ విని ♦ యాజ్ఞాశాలను నట్లు నేఁడుగా
ల్పను దగునీయుకాలమున ♦ బాహుబలాఢ్య నటంచు వ్యాకులం
బును గని కుంభకర్ణగృహ♦ముం గనఁబోయిరి; రాక్షసేంద్రునా
జ్ఞను గొని వాని మందిరము ♦ నలంగమొక్కుచు నల్లగ్రాగుచున్. ౨౩౯

సీ. కుంభకర్ణుఁడు నేఁడు♦కొన్నఁ యుప్పును వాని శుద్ధాధ్యగనాశంగఁ ♦ గోరి విమల
గంధమాల్యములు భ♦క్ష్యంబులు గైకొని సత్వరంబుగఁ బూన్కి♦జనిరి; గొప్ప
బలములఁ దగు రాక్ష♦సులు వారు గుహాశరద్వారంబుగల్గి, యుం♦తటను యోజ
నాయతంబయి, రమ్య♦మై కుంభకర్ణుని మేని గందిన ♦ మేటిచంద

తే. నాదిపరిమళములు తగు♦నట్లు పొలయు
గుహావలెం బొల్చియున్న యా♦క్రూరదనుజ
సద్మమున కేగి యతని ని♦శ్వాసములును
వినుచకుర్ నెట్టఁబడుచు నె♦ప్పిదిని నొగిలి. ౨౩౯ 2399

క. చని యాగేహముఁ జొచ్చిరి; దనుజులు వారట్లు బహువి♦ధంబుల శుభవ
స్తునికరభానురమై కాంచనకుట్టిమములఁ జెలంగి ♦ చానుతరంబై. ౨౪౦

చ. కనఁబడుదానిఁ జొచ్చి యట ♦ గాఢనుషుప్తిని బొంది భీతిక
త్తనుఁడగుచున్ బరుండి తగు♦దానవసింహునిఁ గాంచి; యరంత ని
ద్రను గనునట్టి వేళల ని♦తాంతమునుండఁగ నావికారముల్
గనఁబడ నిద్రఁబొందు చును ♦ త్త్వస్థలిఁగూలిన శైలమట్లుగన్. ౨౪౧ 2401

ఆ. నిద్రనుండి లేవ ♦ నేరనిరీతిఁగా, నున్న యతనిఁ జేరి ♦ యొక్కరీతి
నంద తోకటఁ గూడి♦యుట్టి మేల్కొలుపఁగా,సాగి;రంతసమర♦సమితియందు.

క. తనువెల్ల నూర్ధ్వరోమా,ళిని దగఁగా నూర్పులను లలిన్ విడిచెడు పా
ముచు బోలి మహాశ్వాసము, లను భీతిని గొలుపుచున్న ♦ లయుచరితుల్యన్.

తే. పండుకొనియు భయంబుఁ బొ♦ల్పడఁగఁ జేయు
నాకృతిం దగ భయదనా♦సాంతరములు
తనరఁ బాతాళవిపులాస్య♦మునఁ జెలంగి
శయ్యఁ దాఁకంగ నవయవ♦సమితి మిగుల. ౨౪౪ 2404

సీ. శయనించి మున్ను దాఁ♦గి యువల నుంచిన మేదోరుధిరములు ♦ మేటివాన
నలు గుబాళింపఁ గ♦నకమయాంగదములఁ దాలిచి మకుటంబు ♦ తల ధరించి
పగతురఁ జెండు న♦వ్వలుని రాక్షససింహుఁ గుంభకర్ణునిగనుఁ♦గొనుచునుండి;
రంత భీకరసత్త్వ♦లగు రాక్షసులు వాని ముంపట సంతృప్తి ♦ నొందఁజేయఁ

* శేతు తం విశ్వతం సుప్తం-అనియూ. విశ్వతమ నిద్రాకాలికవికారయుక్తమ-అని వ్యాఖ్య.

తే.జాలుమాంసములను మేరు♦శైలమంత
యెత్తుగాఁ బోసి రాతని♦యెదుట మఱియు
మృగమహిషసూకరమ్ముల ♦ వగుపలలము
లను మనోజ్ఞాన్నముల రాసు♦లనుగ నునిచి. ౩౨ 2405

క. సురరిపు లాతనిముందట, మరలను బహువిధమనోజ్ఞ♦మద్యము రక్తం
బరుదుగ నించినకడవల,సురారివరు ముందు నునిచి♦చొక్కఁపుఁబూన్కిన్.౩౩

తే. ఆపరంతపుతనువున ♦ నమలరుచిర,చందన ములంది పరిమళ♦చారుపుష్ప
హారములు వైచి బహువిధ♦హారిగంధ,ములను నాతనిఁ గైసేసి♦రెలమిమీఱ.

చ. దనుజులు శత్రుహంతయయి ♦ తద్దయు నొప్పెడువానికిన్ సుగం
ధనిచయధూపముల్ వయిచి ♦ దారతనిన్ నుతియించి, పల్మఱున్
ఘనములరీతిగా నఱచి ♦ క్రమ్రశశాంకుని బింబమట్టు లొ
ప్పిన గురుశంఖవారములు ♦ ప్రీతిగ నొత్తిరి పెక్కురీతులన్. ౩౬ 2408

ఆ. అంత ఱొక్కపెట్ట ♦ నార్చి రాతఁడు మేలు,కొనమి కాగ్రహించి ♦ ఘననినాద
ముల నొనర్చి రెగిరి ♦ రలఘుభుజాస్ఫాల,నములఁ జేసి; రసుర♦నాథు నతని.

క. కరములఁ బట్టి కదల్చిరి, సురారిమేల్కొలుపు వేడ్క ♦ శుంభద్ధ్వనులం
బరిపరిఁ గావించిరి; త,త్తరుణంబునఁ బతులెల్ల ♦ దారుణరీతిన్. ౩౭ 2410

క. ధర భేరీపణవమహా,త్తరనిస్వనములను గర్జి♦తధ్వనుల భుజా
త్కర మప్పళించురవముల, నురుతరసింహధ్వనులను ♦ నొక్కటి వినుచున్.౩౮

తే.దెసలకుం బ్రీతిఁ బాఱి సా♦ధ్వసము వదల
కుండుటన్ వ్యోమమున కేగి♦యును భయంబు
వాయమిన్ వేగ నేలపైఁ ♦ బడియె; మిగుల
శ్రమమునొంది కావించిన ♦ శబ్దములకు. ౩౯ 2412

క. అతిశయనిద్రం బొందిన, దితిజవరుం డించుకేని ♦ తెప్పిఱిలమిఁ గాం
చి తగ మహాత్తరకాయుని, నతనిం గని యసురవర్యు ♦ లంద ఱొకటిగాన్.

తే. ఇనుపగుదియల రోఁకళ్ల ♦ నెల్లగదలఁ,గరములం బట్టుకొని; రుద♦గ్రతరరూపు
లైనవారద్రిశృంగాళి♦నట్టె ముసల,ములను గదలను భూరుహ♦ములను బూని.

సీ. ప్రహరింపసాగిరి ♦ పటుహస్తతలములముద్గరసంతతి ♦ ముష్టులను ద
గంగ భూస్థలిమీఁద ♦ గాఢసుప్తిం జెందునాతని గొట్టి రా♦యసురు లెంతొ
బలవంతులయ్యుఁ గుం♦భశ్రవునిశ్వాసవాతముచే నిల్వ ♦ వశముగామి
నతనిమోఁ్రలకుఁ దప్పి; ♦ రంత భయంకరవిక్రములగువార ♦ లీక్రమమున

తే.నెంతయుత్నమొనర్చిన ♦ సుంతయైన
నతఁడు మేల్కొనునూచన ♦ లగపడమిని

వగచి యందులకై మఱి ♦ తగినయత్న
ములనొనర్పఁగఁ బూనిః యు♦జ్జ్వలగతులను. ౪౧ 2415

క. దనుజులు పదివేవురు చుట్టును దమకు సహాయులయి క♦ర్ణవర్తిల నా
తనిచుట్టు మృదంగంబుల, ఘనభేరీపణవశంఖ♦గణములు నుఱిచిరి. ౪౨

ఆ. ఏకకాలమునందె ♦ యెల్లకుంభంబుల, మ్రోఁగఁ జేసి; గంట ♦ మ్రోఁతనయును
లగుచుఁ గొట్టుకవలె ♦ నాకృతిసల్లనై, ... ♦ ప్రాక్కరిత. ౪౩

చ. దనుజవరేణ్యుఁ గొట్టుచు ని♦తాంతము నార్చుచు మేలుకొల్పఁగాఁ
గనుఁగన విప్పఁడయ్యె; నిటు ♦ గట్టి ప్రయత్నము చేసి కుంభక
ర్ణుని నిసుమంత లేవుటకు ♦ నోఁచక యుంకను దానినట్టి ఘం
చిన యతిఘోరయత్నములఁ ♦ జెచ్చెరఁ జేయఁగఁ బూని రొక్కటన్. ౪౪

క. కరిఘోటకోష్ట్రసంతతి, ఖరముల నెక్కించి త్రొక్కఁ♦గాఁ జేసిరి భీ
కరదండకశాంకుశముల,నుగ్రగతులను వానిఁగొట్టి ♦ మొక్కలెఱుఁగునన్. ౪౫

క. భేరీశంఖమృదంగము, లీరనమున మ్రోఁగఁ జేసి ♦ రెంటొంబలములన్;
వారట్టభుజస్తంభము, లారీతి సుహెంధనమ్ము ♦ లట్టిమునలముల్. ౪౬ 2420

క. పెనుముద్గరములు గైకొని, యనూనబలము లెప్పెంగ ♦ నతని నడచి; రా
ధ్వని గురుతరమై లంకా,ననపర్వతముఖ్యవివిధ♦భాగములందున్. ౪౭ 2421

క. చెలరేఁగి నిండి నగరము, పలువిధముల మాఱుమ్రోసెఁ ♦ బరమనుష్ఠితిన్
వెలసెడు నాదనుజుఁడు క,న్నులవిప్పక నిద్రఁబోయె ♦ నగాతనభంగిన్. ౪౮

తే. వేయిభేరులఁ గాంచన♦విమలదండ,ములను గొట్టిరి వారెల్ల♦మొక్కలముగ
నొక్కటిగఁ జేరి చుట్టును ♦ బిక్కటిల్లి, యేకకాలంబునందు స♦హాయశక్తి. ౪౯

క. ఏకార్యము లొనరించిన, నాకర్బురవరుఁడు బ్రహ్మ♦వగుశాపముచె
నాకటికనిద్రఁ జెందుచు, నాకరణిఁ బరుండె నుండె♦నొంసిఁ గదలకే. ౫౦ 2424

చ. కనుఁగొని వాని రాక్షసులు ♦ గాఢపరాక్రమునెల్లఁ బూర్వమే
మనమునఁ గల్గుకోపమును ♦ మండుచునుండిన వారలు శక్తిన్
జెనుక్రుధఁ బూని యాతనిని ♦ భీమగతుల్ దగ శేష ముష్టులం
గొని ప్రహరించి విక్రమ మ♦కుంఠితసాహస మప్పు చూపుచున్. ౫౧ 2425

క. చెలఁగిరి కొందఱు నిస్వన,ములఁ జేసిరి మిగుల శౌర్య♦మున భేరుల ని
ష్ఠుల వాయించిరి కేశం,బులఁ జెఱికిరి కొంద ఱసుర♦పుంగవు చెవులన్. ౫౨

తే. పన్నబలిమిని గొఱికిరి ♦ పరఁగఁ బోసి
రతని చెవులందునుం గుంభ♦శతజలములు
నప్పటికినైన భూరిని♦ద్రాభియుక్త
చిత్తుఁడై యుంటఁ గదలికఁ ♦ జెందఁడయ్యె. ౫౩ 2427

క. బలవంతులు దనుజులు గుది,యల సమ్మెటలన్ గ్రహించి ♦ యాతనివక్షః

ష్ఠస్థలమున నితరాంగమ్ములఁ, దలయందును మోది రతుల♦దర్పస్ఫూర్తిన్. ౫౮
సీ. త్రాళ్లచేఁ జర్మబం♦ధనములచేతను గడుదృఢంబుగఁ గట్టఁ♦బడినయట్టి
బలుశతఘ్నులచేత ♦ నలఘుకాయుండెంతఁ గొట్టఁగాఁబడినను ♦ గొంచెమేని
మేలుకొనఁడయ్యె; ♦ మేటిగజంబుల వేయింటి నతనిపై ♦ నాయసురులు
త్రొలిత్రొక్కంజేసి♦రోలినిట్టులుత్రొక్క నతఁడు మేల్కానియెన♦య్యవియుఁ జిన్న
తే. పురుగు లంగంబుపయిఁ బ్రాఁకి ♦ పోవునట్టు
లాత్మలోఁపలఁ దలఁచె న♦య్యసురులు తను
మేలుకొనజేయవై చెడు ♦ మేటిపర్వ
తముల శృంగంబులను వృక్ష♦తతుల నెల్ల. ౬౦ 2429
క. కరముల గ్రహించి కొట్టిన, నరకుగొనక నిద్రయుడిగి ♦ నమధికమగుతృ
ట్పరిపీడితుఁడై స్వాంగోత్కరము విఱుచుకొనుచు లేచెఁ ♦ దటుకుననంతన్.
తే. భుజగములయట్లు నిడుదలై ♦ భూధ్రశిఖర
ములవిధంబునఁ బలుపున ♦ వెలసి శిఖరి
శృంగసారంబులై వెల♦సెడు స్వబాహు
వులను గడుఁజాఁచి బడబను ♦ బోలుముఖము. ౬౨ 2431
తే. వివృతిఁ గనఁజేసి భయదమా ♦ విధము తోఁప
నావులించెను; దత్కాల♦మందు నాగ
భువనసమవక్త్ర మది తల♦పోసి చూడ
నలరు సావర్ణి మేరుశృం♦గాగ్రసీమ. ౬౩ 2432
క. సరసిజబాంధవుబింబం, బరుదుగఁ జూపట్టురీతి ♦ నలరారె; మహా
త్తరబలుఁ డాతఁడు వక్త్రము, సరిగా వివృతంబొనర్చి ♦ సరభసవృత్తిన్. ౬౪
తే. ఆవులించుచు లేచె న♦య్యదనున గిరి,నుండి వాయువువీడిన ♦ ట్లూర్పు నతని
దీర్ఘనిశ్వాసపవనుండు ♦ తీవ్రవేగ,మునను విసరెను, నిదుర లే♦చునపు డతఁడు.
క. నిరుపమకలాపభూషిత, శరీరుఁడై యుండెఁ గానఁ ♦ జంచత్తను వ
త్తరుణమున వృష్టి గురియుచుఁ, గరము బలాకావృతంబు♦గా జలదంబుల్.
క. వెలసెడుతీరునఁ జక్కఁగ, నలరారెను; మండుచున్న ♦ హవ్యవహుని య
ట్టులు క్రూరములై మెఱుపుల,వలెఁ జలియించుచును దనుజ♦వరునేత్రంబుల్.
క. శనిభూసుతు లనుపేరులఁ, దనరుమహాగ్రహములట్లు ♦ దారుణబాధల్
గనఁజేయుచు నొరులకు భీ,తిని గొల్పుచువెలసె; నంత ♦ దితిజులు పూన్కిన్.
సీ. బహువిధములయిన ♦ భక్ష్యములను వరాహంబుల మహిషాళి ♦ నతని కర్ప
ణముసేయ దనుజాధి♦నాథుఁ డాగురుబలుఁ డవ్వాని భక్షించె; ♦ నమరనాథు
పగవాఁడుగాఁదగి ♦ పలలాశనవరుండు నగుకుంభకర్ణుఁ డ♦య్యదనునందుఁ
బలలంబు మెక్కి యాఁ♦కలి నెడఁబాపుచు దప్పిచే నెత్తురుఁ ♦ ద్రాగుచు మఱి

తే. బానలకొలంది మొదడును ♦ వారుణిఁ గమిఁ
ద్రాగె; భయమున నొకచోట ♦ దాఁగియున్న
దనుజు లప్పు డాతండును ♦ కనివినొంది
నట్టులెఱుఁగుచుఁ జెంతకు ♦ నరుగుదెంచి. ౫౮ 2438

క. శిరములను వాంచి మ్రొక్కుచుఁ, బరివేష్టించి రఘు వతనిఁ; ♦ బలాకనుఁడై
సురవైరియైన యతఁడు ని,దురకుబ్బునఁ గొంతవిప్పి ♦ చూడక వానిన్. ౫౯

తే. మాయచుండుటఁ గలఁతను ♦ బూనియున్న
నయనములఁ జూపు నిగుడించి ♦ నాల్గుదెసల
దనుజులను నెల్లవారిఁ దాఁ ♦ గనియె; దనుజ
వర్యుఁ డాకుంభకర్ణుఁ డ♦వ్వారి నెల్ల. ౬౦ 2440

క. మనమలర నాలకించుచుఁ, దను మేల్కొల్పంగ నాదు ♦ దార్కొనుటకు నే
పనియో యను నాశ్చర్యం,బును గని యిట్లనియె నారిఁ♦బోలువుగఁ గనుచున్. ౬౧

క. నను లేపందగు కారణ, మన నేదో యిట్టిదా ప్ర♦యత్నంబున, రా
జునకున్ గుశలంబే కద, దను జేశున కేభయంబు ♦ నగుబదుగాదే. ౬౨ 2442

ఆ. అట్లుగాకయున్న ♦ నన్యులనుండి భ,యంబు కలిగియుండె♦నగు నిజంబు
దాని నణఁచుకొఱకె ♦ నేనింత వేగను, నిదుర లేపఁబడితి♦ని నిటఁ బూన్క. ౬౩

చ. దనుజవరేణ్యు సాధ్వస ము♦దారబలంబునఁ ద్రోసివుచ్చు నిం
ద్రునినయినం గరం బలిగి ♦ త్రుంచెద నగ్ని నశింపఁ జేయుదున్;
నను గురువైన యాదనుజ♦నాయకుఁ డిట్టుల నల్ప కారణం
బున నిదురించుపోవరుని ♦ బూనిక మేల్కొలుపంగఁ బూనునే. ౬౪ 2444

క. కనుకన్ నన్నున్ మేల్కొ,ల్పినకారణ మున్న దున్న♦విధమునఁ జెప్పం
జను; నంచు మహాబలుఁ డా,దనుజవరుం డనిన వినుచుఁ ♦ దగువినయమునన్.

తే. అసురనాథునిమంత్రి యూ♦పాక్షుఁ డనియెఁ
గరయుగంబును జోడించి; ♦ కర్బురేంద్ర!
యమరతతినుండి మాకు నే♦యపనునందు
నుంతయే భయ మబ్బదు ♦ నుమ్ము నిజము. ౬౬ 2446

క. మనుజులవలనన మాకిపు, డనూనభయ మంకురించి ♦ యయ్యది బాధిం
పను బూనియున్న; దోదను,జనికరపుంగవ! వచింతు ♦ సత్యము వినుమా!. ౬౭

చ. మనుజులనుండి మాకిపు డ♦మానుషవిక్రమ! సంభవించె లం
కనుగల సర్వదానవులఁ ♦ గాఱియ పెట్టుచునున్న భీతి యే
దనుజులనుండిగాని సుర♦దానవదేవగణంబునుండి గా
ని నిజ మదెవ్వ డిప్పగిది ♦ నిర్భరరీతిని గల్గలేదనూ!. ౬౮ 2448

క. గిరితుల్యాకారులు వన,చరులెల్లను లంకచుట్టు ♦ కైర్యమ్ములఁ బొ

ల్చిరి నిల్చి రథ్యముగ రఘు,వరుఁడును సీతాపహరణ♦పరితప్తుండై. ౭౪౹ 2449

తే. తుములభయమును మాకిట్టు ♦ లమరవైరి
పుంగవా! కల్గఁజేసె; ము ♦ న్నంగనార్థ
మరుగుదెంచిన యొకవన♦చరునిచేతఁ
బురవరంబిద్ది దగ్ధమై ♦ పోడ వడంగె. ౭౫౹ 2450

క. అనుచరబలములతో నా,తనిచే నత్యుండు తెగియె; ♦ దనుజాళికి నె
ల్లను రాజు దేవకంటకుఁ, డనిహతవిక్రముఁడు నీదు♦నన్నయు ననిలోన్. ౭౬౹

క. సరసిజబాంధవతేజ, స్ఫురణంబునఁ బొల్చురామ♦భూమీశునిచే
నరయ మృతప్రాయుఁడుగా, దురమున విడువంగఁబడియెఁ ♦ దోఁపదు పలుకన్.

చ. దనుజగణాధినేతకును ♦ దానవదైత్యులు దేవతల్ దురం
బునఁ గడుశక్తి నే పనిని♦బూని యొనర్పఁగఁ జాలకుండి రా
పని నిపు డారఘూత్తముఁడు ♦ బాగుగఁజేసెను బ్రాణసంశయం
బున దశకంఠునిన్ వదలెఁ ♦ బో యనిచెప్పినఁ గుంభకర్ణుఁడున్. ౭౮ 2453

క. తనయన్న రావణాసురుఁ, డనిని బరాజయము నొందె ♦ నని యొడుయూపా
క్షునిమాటల విని కోపం,బునఁ గన్నులు త్రిప్పి పలుకఁ ♦ బూనె నియతిమై.

క. ఓయూపాక్షా! యిపుడే, యాయటవిచరాళి నెల్ల ♦ నాలక్ష్మణునిం
బాయనిశక్తిని రఘుభూ,నాయకు ననిఁ ద్రుంచి యవల ♦ నాయగ్రజునిన్.

క. కనియెదఁ; గపిశోణితమాం,సనికరమునఁ దృప్తిచేయఁ ♦ జాలుదు దనుజా
ళిని, రామలక్ష్మణుల న,ల్లను నేనే త్రాగువాఁడ ♦ లలితప్రీతిన్. ౮౧ 2456

క. *అని యిట్లు గర్వరోషము,లను దోషము వృద్ధిగాఁగ ♦ లలిఁబల్కెడు నా
తనిపల్కులవిని కరయుగ, మును మోడ్చి మహోదరుండు♦మునుకొనుప్రీతిన్.

క. దనుజతతిముఖ్యుఁడయి తా, ఘనశక్తిం దనరువాఁడు ♦ గావునఁ బలికెన్;
దనుజేంద్ర! మహాబాహూ!, చని రావణుఁ గాంచి తద్వ♦చనమును వినుచున్.

తే. గుణములను దోషముల మదిఁ ♦ గోర్కి వివిధ
విధములను జక్కఁ దర్కించి ♦ విమతులనట
మీఁదను జయింపవచ్చు స♦మీకమందు;
నను మహోదరుపల్కుల ♦ నపుడు వినుచు. ౮౩ 2459

క. గురుబలమున వరతేజ, స్ఫురణంబునఁ బరఁగుదనుజ♦పుంగవుఁ డంతన్
సురరిపులు తన్నుఁ గొలువఁగ, నరుగం దలపోసె నన్న♦యంతికమునకున్.

క. దనుజులు భయంకరములగు, కనులును పౌరుషము మిగులఁ♦గలుగుదనుజనా
థునిఁ గుంభకర్ణు మేల్కొ,ల్పి నితాంతజవంబు మీఱఁ♦బృథుమోదమునన్.

* సగర్వితం రోషవివృద్ధదోషమ్-అనియూ.

తే. ఆశశగ్రీవునింటికి ♦ నరిగి; రంత
వారలెల్లను బోయి యా♦భర్మసీత
మందుఁ గూర్చుండినట్టి దే♦వాదిపటిఁ
గాంచి యంజలిపుటము బం♦ధించి ధ ౯. ౮౯ 2462

చ. పలికిరి; రాక్షసప్రవర! ♦ బాహుబలా ... శాలి సమ్ముఁ గి
మ్ములను సుముప్తిఁ బాసి యతి♦మో ... ముతో నటనున్నవాఁడు మీ
రలు నటకేగువారలొ సు♦రప్రతిభంజనుఁ ... యూతని
బిలువఁగఁబంచి చూచుటకు ♦ వేడుకఁ ... నినదొ ... దింపుఁడీ. ౮౭ 2463

చ. అన ననుజుండు మేలుకొని ♦ నందుల ... ప్రమోదమునంది వ
చ్చిన యలదానవావళులఁ ♦ జెచ్చెరఁ గాంచి వచించె నిందు నా
తనిఁ గనఁగోరువాఁడు విధిఁ ♦ దప్పక పూజలఁ ... నొప్పఁ గొందుగాం
చు నిటకు రండు నాఁగ దను♦జుల్ సహ ... యుంచుఁ బల్కుచున్. ౮౮

తే. మరలి చను దెంచి తమవిభు♦మాటరీతిఁ
గుంభకర్ణునితోఁ జ; ర♦క్షోవిభుండు
నిన్నుఁ జూడంగఁ గోరుచు ♦ నున్నవాఁడు
కానఁ జన నిచ్చగింపు వే♦గముగ నటకు. ౯౦ 2465

క. భ్రాతకు సమ్మోదంబును, నీతఁడే గల్పింపు మనుచు ♦ నెల్లగు పలుకన్
భీతికరమహాబాహు వ,రాతులకు జయింపగాని ♦ రాక్షసవరుఁడున్. ౯౧ 2466

క. బలశాలియు నగునాతం, డలరావణునాజ్ఞ వినుచు ♦ నల్లో యనుచుం
బలికి శయనంబునుండియె, యలఘుగతిఁ లేచి సాభ్రష్టుఁ♦డై నియతిమెయిన్.

ఆ. ముఖము గడిగికొని ప్ర♦మోదము పొల్పార
స్నానకృత్యమెల్ల ♦ జరపి పరమ
భూషణములు మిగుల ♦ భూషితుఁడై పిపా
సువయియుంట నపుడు ♦ శుభతరముయి. ౯౧ 2468

క. బలవృద్ధిని మిక్కిలిగాఁ, గలిగించెడు మద్యము వడిఁ♦గాఁ దెండని వా
రల వేగిరించె; రక్కసు, లలఘుగతిం బోయి రావ♦ణాజ్ఞారీతిన్. ౯౪ 2469

ఆ. వివిధమద్యభాండ♦వితతులఁ గొనివచ్చి, మతనిచెంత నునిచి ♦ రతఁడు రెండు
వేలకుంభములను ♦ లీలమైఁ ద్రావి రా,వణునసమీపమునకుఁ ♦ బోఁదొడఁగె.

సీ. మత్తుఁడై యుండుట ♦ మద్యపానంబున నెఁకఁ గొంత మత్తిక్క ♦ నిద్ధతేజ
మతిబలంబును మీఱ ♦ హర్షంబు చెలువారనాతండు లయకాల♦యమునిఁబోలి
యలరారు; దేవారు ♦ లందఱుఁ దనవెంట నడుదేరఁగా నతఁ ♦ డన్నగేహ
మునకుఁ బోవుచుఁ బాద♦ములు పెట్టునప్పుడు ధరణిని వడఁకంగఁ♦దాను జేయు

తే. చును వడింబోయె; భానుఁడ♦వనిని గిరణ
ములఁ బ్రకాశింపఁ జేయున♦ట్టులు తనురుచి

రాజమార్గంబు మిగులంగ ♦ రంజిలునటు
సేయుచుఁ బౌరు లంజలుల్ ♦ చేసి కొలువ. ౯౬ 2471
క. పురుహూతుఁడు శతధృతిమం,దిరమునకుం బోవునట్లు ♦ దితిజేంద్రుని మం
దిరమునకుఁ గుంభకర్ణుం, డరిగెన్; బురబాహ్యసీమ ♦ నలరువనచరుల్. ౯౬౻
క. గిరిశృంగకల్పుఁ జింతిం,పరానియాకారమునను ♦ భాసిలువానిన్
బరహంతఁ గుంభకర్ణుని, ధరణిపమార్గమునఁ బోవు♦దారుణనయనున్. ౯౭
క. ఆకస్మికముగఁ జూచుట, నాకపులందఱు బతేశు ♦ లయ్యును భీతిన్
జేకొనిరి; కొందఱందున్, భూకాంతు శరణ్య రామ♦మూర్తిం గనఁగన్.
క. చని యతని శరణుచొచ్చిరి, వనచరు లోకకొంతమంది ♦ వ్యధితులగుచు నే
లను బడి, రొకకొందఱు భీ,తిని బఱచిరి జవముమీఱ ♦ దిక్కుల కంతన్.౯౮
క. కొందఱు నేలఁ బరుండిరి;, సుందరమకుటంబుఁ దాల్చి ♦ క్షోణీధరమం
దందముగ వెలయుశిఖరము, చందంబునఁ దనువువెలయ ♦ సప్తాశ్వక్రియన్.
క. తనురుచి యలరుచునుండం,గను వృద్ధిం బొందియున్న♦కాయముతోడం
గనుపట్టు కుంభకర్ణుం, గని భీతిలి వనటఁ జనిరి ♦ కపులు దెసలకున్. ౯౯౻

అఱువదియవ సర్గము సంపూర్ణము.

---

౬౧ - వ సర్గము.

-రామునితో విభీషణుఁడు కుంభకర్ణుని వృత్తాంతమును జెప్పుట.-

క. ఘన తేజంబున వీర్యం,బున వెలసెడు శ్రీరఘూత్త♦ముండు కిరీటం
బును దాల్చి మహాకాయం,బునఁ దగునాకుంభకర్ణుఁ ♦ బొడఁగనియె నటన్.
చ. ధరణిధరంబురీతిని ని♦తాంతము స్థూలశరీర మొప్ప నం
బరమును నొక్కపాదమున ♦ వారక యాక్రమణంబుచేయు నా
పురుషవరేణ్యు మాధవునిఁ ♦ బోలి కనంబడుచున్ జలంబుతోఁ
బరఁగెడుమేఘము ట్లసిత♦వర్ణమునం దగి భీతిఁ గొల్పుచున్. ౨ 2479
క. కనకాంగదభూషితుఁడై, దనుజలలాముండునగుచుఁ ♦ దగునాతనిఁ గాం
చెను జాపధరుండై చ,క్రనిదృష్టిని మరల నతనిఁ ♦ గని కపిబలముల్. 3
క. పరుగెత్తసాగె; నవ్వన,చరులటు పరుగెత్తుటయును ♦ జండబలుండా
సురవైరి వృద్ధిఁ గనుటయుఁ, బరికించి సువిస్మయంబు ♦ స్వాంతముఁ గ్రమ్మన్.౪
తే. కని విభీషణు నీరీతి ♦ ననియె నార్య
యోత్రతాపాఢ్య! గిరియట్టు ♦ లొప్పుచు ఘన
తరకిరీటంబుఁ దలపైనఁ ♦ దాల్చి [1]హరిన
యనములొప్పారనున్న యీ♦యసురుఁ డొకఁడు. ౪౻ 2482

---

1 కిరీటీ హరిలోచనః-అనిమూ. హరిలోఛనః కపిలేక్షణః-అనివ్యాఖ్య.

క. పురమున విద్యుద్ధ్వజల, ధరమువలెం గానఁబడు నితండెవ్వఁడొ?! యు
ర్వరకెల్ల ధ్వజమువలె నాకర్కగుఁ డీతఁడు గొప్పగాఁగఁ గనఁబడియెడుఁ జూ!

చ. వనచరు లీతనిం గనుచుఁ బాఱుఁదొలంగిరి చెప్పుమీ మహా
తనుధరుఁ డెవ్వఁడో సనుచు శబ్దముఁ జేసెదిగీశులండగా గుట్టినీ
తిని తెలుపు నభూతము తీఱెడి నగఁ గానను మున్ను నేను దా
ని నరసి నాకుఁ జెప్పుమని నెన్నన రాముఁడు ప్రశ్నచేసినన్. ౭ 2484

తే. ఇట్టు లక్లిష్టకార్యుఁడై యొసఁగు రాముఁ
డడుగఁగాఁ బ్రాజ్ఞవరుఁడైన యాగ్నిభీమ
ణుఁ డనుఁ గాకుత్స్థవంశ నీరేశ సుహోత్ర!
విశ్రవసునకుఁ బుత్త్రుఁడై వెలయుఁ జుమ్ము. ౮ 2485

చ. అనిమొన ధర్మరాజ యమునాధిపు గెల్చినవాఁడు విక్రముం
బున సనమానుఁడై వెలయుఁబో రఘునాయక! కుంభకర్ణుఁడం
చని పిలువంగ నొప్పు నితఁ డాగయు నీతని ముంగవాని నే
దనుజుని గాన మీధరణి దానగవుఁడు నుమ్మా వీని చేన్. ౯ 2486

క. దురమున సురాసురోరగ, వరయక్షులు రాక్షసులును బ్రాలిన యలకి
న్నరగంధర్వులు విద్యా, ధరులును గుమిఁగూడి నచ్చి ధరణీశవరా!. ౧౦

*ఆ. భంగమొంది చనిరి; బలశాలి యాకుంభ
కర్ణుఁ డేచి భూరికరమునందు
శూలమును ధరించి పోలి విరూపాక్షుఁ
డగుచు నిలువఁ ద్రిదశు లార్తిఁ గనుచు. ౧౧ 2488

క. వీనిన్ మార్గాని కొట్టం,గా నొపక హాలుఁ నితఁడె శాంతగు ననుచున్
మానవముల భ్రమియించిరి; దానవుఁ డీతఁడు స్వభావదర్పుఁడు రామా!.

క. వరదానమ్మున బలమిది, యనుడుగ నీతనికిఁ గల్గె నని తలఁపకు; మో
ధరణీశ! రావణాదిక, సురరిపులకు బలము చొప్పడె నజుచేన్. ౧౩

చ. దనుజుఁ డితండు పుట్టఁగనె దారుణమౌ బలమొప్ప తూత్తుచే
తను బరిపీడనొంది బలదర్పము లచ్చి కసంబడంగ న
త్వనికర మెన్ని వేలనొ జవంబునఁ గైకొని మ్రింగినాఁడు; భూ
తనిచయ మెల్ల మ్రింగఁగ నితాంతభయంబున నెల్లవారలున్. ౧౪ 2491

క. బలవైరిని శరణుగఁ గని, పలికిరి తద్విషయ మంతఁ బాకరిపుం డు
జ్జ్వలకోపచిత్తుఁడై యీ, బలాశనుని దీక్షవజ్రబాధితుఁ జేసెన్. ౧౫ 2492

ఆ. దానఁ జంచలించి దారుణబల మొప్పు
నీతఁ డాగ్రహమున నేచి మిగుల

---

* శూలపాణిం విరూపాక్షం కుంభకర్ణం మహాబలమ్-అభియా.

నార్చె; ధీయుతుఁడగు ♦ ననురుఁ డతం డార్వ
మునుపె భీతిఁగొన్న ♦ జనులు మఱియు. ౧౫౪ 2493

క. ఈనాదము విని భీతిలి, రీనిష్ఠురదనుజుఁ డంత ♦ నెంతయుఁ గోపం
బూని మహాబలమొప్పం,గా నైరావతము నట్టె ♦ గని దంతంబుల్. ౧౬ 2494

ఆ. ఊడఁ బెఱికి దాన ♦ నొక్కట మర్దించె, నమరనాథువక్ష ♦ మంత నింద్రుఁ
డితనిదెబ్బ కోర్వ ♦ కతికోపమున మండి,పడియె; నంత సురలు ♦ బ్రహ్మమునులు.

*క. దనుజులు నష్టై విషాదం,బును బొందిరి; ప్రజలతోడఁ ♦ బోయె సురవిభుం
డును బ్రహ్మకడకు నంతట, వనజాసనుతోడ వజ్రి ♦ వారనికినుకన్. ౧౯ 2496

ఆ. ప్రజలతోడఁగూడి ♦ పలికె నీతనిదుష్ట,కార్యరీతి మఱియుఁ ♦ గడఁగి ప్రజలఁ
దినుటదివిజులఁదగ♦ధిక్కరించుటయును,మునులయాశ్రమములఁ♦గనిచలమున.

ఆ. పాడుచేయుటయును ♦ బరకాంతలం దమి, నపహరించుటయును ♦ నాదిగాఁగఁ
గలుగుక్రూరకృత్య♦ములఁ బల్కి మఱియుని,ట్లనిరి; నిత్య మిట్టు♦లసురప్రజల.

సీ. భక్షించునేని స్వ♦ల్పంబగు కాలంబులోన శూన్యంబగు ♦ లోకమెల్ల
నని దేవతలఁగూడి ♦ యమరేంద్రుఁడు వచింప విని చతురాస్యుండు♦దనుజవితతి
నంతయు రావించి♦యందులోఁ గుంభకర్ణుని గాంచె; నిట్టు లా♦దనుజుఁ గాంచి
వనజాసనుఁడుగూడ ♦ భయమందె నంత నారాక్షసుఁ బిల్చి సు♦రప్రజమున

తే. జ్యేష్ఠుఁడై యున్న బ్రహ్మయుఁ ♦ జెంతఁ గూరు
చుండఁగాఁ జేసి మఱిమఱి ♦ యూఱడించి
పలికె; విశ్రవసుఁడు లోక♦ముల వినాశ
మునకుగా నిన్నుఁ బుట్టించెఁ ♦ బో నిజమ్ము. ౨౪ 2499

క. కనుకన్ నీ విదిమొదలుగ, ననయము మృతకల్పుఁడవయి ♦ యవనిని శయనిం
పనుగలవని శపియించెను;, వనజజు శాపమున నైజ♦బలము చెడంగన్. ౨౪౫

క. నరభసముగఁ బ్రభువయి చెలఁ,గురావణుని యగ్రమందు♦క్షోణిఁబడియె; నా
సురవైరి తత్తఱిలి యా,సరసిజభవుఁగాంచి పలికె ♦ సదయాత్మ! విభూ!, ౨౫

తే. చక్కఁగా వృద్ధినొంది కాం♦చనము రీతిఁ
గనఁగ నింపగు నొక్కవృ♦క్షమును జూచి
యది ఫలించెడుకాలంబు ♦ నందుఁ ద్రుంచు
మాడ్కి నయ్యెను నీముని♦మనుమఁ డగుచు. ౨౬ 2502

క. దినదినము వృద్ధినొందెడు, ఘను నీతనినిన్ శపింపఁ♦గా న్యాయంబే!
వనజభవా! నీవాక్యం, బనృతముగాఁ జాల దట్టు♦లౌట నితండున్. ౨౬౫

తే. నిద్రఁ బూనుచునే యుండు ♦ నియత మిద్ది
యైనఁ బవళింప మేల్కాన ♦ నరసి కాల

* ప్రజాభి స్సహ శక్రశ్చ యయౌ స్థానం స్వయంభువః-అనియు,

నియమ మేర్పఱుపందగు ♦ నీకు; నసిన
రావణునిపల్కులన్ విని ♦ బ్రహ్మ పలికె. ౨౮ 250

సీ. అసురేంద్ర! నీతమ్ముఁ ♦ డాఱుమాసములకు నొప్పంబు గాకుండ ♦ నట్టి నిద్రఁ
బొందుచునొకదినం♦బున మేలుకొనుచుండు నొకనాఁడు మేల్కని♦యురుతరముగ
నాఁకలిఁగొని విశ్వ♦తాన్యుఁడై ధరణిని జరియించుచుఁ గోప♦పరవశుఁడగు
నగ్నిహోత్రుఁడు వోలె ♦ నఖిలలోకంబుల భక్షింపఁగలఁడని ♦ పలికె; నసుర

ఆ. తల్లజుండు నీప్ర♦తాపాగ్నికిన్ భీతిఁ, గాంచి న్యసనమొంది ♦ సోఁగి నిద్రఁ
గాంచియున్న కుంభ♦కర్ణుని మేల్కొల్పె, నిపుడు భీమశౌర్యుఁ ♦ డితఁడు రాము.

క. తనగృహము వెడలి వీనుం, దనూనుగు కోపమూని ♦ యుఱుకపుల ద్రిం
గను వచ్చె వేగ; వీనిం, గని భయగిలుచున్నవారు♦గాఁ గపు లిపుడున్. ౩౨

క. అనియును గ్రుద్ధుండై యా, దనుజుఁడు మాఱ్కొన్నయెడలఁ ♦ దానుకపులు వీ
నిని నెటువారింపంగల, రనఘా! యిది యొక్కయంత్ర ♦ మాఁజుఁడి యిదియున్.

ఆ. పయికి నెత్తఁబడియె ♦ భయపడకుఁ డని
కపుల కెల్లఁ జెప్పఁ♦గాఁ జనుఁ గపి
వరులు తెలిసి దీని ♦ భయ మొందకుండ గ్రీ
విషయమున నటించు ♦ విమలకీర్తి. ౩౩ 2508

క. పలికిన యాదనుజోత్తము, పలుకులను సహేతుకములు ♦ భవ్యమ్ముల ని
మ్ముల విని శ్రీరాముఁడు కపి,బలపతియగు నీలుఁ గాంచి ♦ పలికెం బ్రీతిన్. ౩౪

చ. అనలకుమార! నీవును బ♦లావళి సవ్యూహముగా నమర్చి లం
కనుగల ద్వారసంతతి న♦ఖండముగా తగు నిల్చు తావులన్
గనుఁగొనుచుండుమా జలముఁ ♦ గట్టిన తావుల నాక్రమించి; యు
ద్ధనిఖిలసాధనంబులగు ♦ దారుశిలాగిరిశృంగవారముల్. ౩౫ 2510

ఆ. చక్కసేకరించి ♦ యొక్కటఁ గూర్పుమా!, యెల్లకపులు శౌర్య ♦ ముల్లసిల్లఁ
బర్వతములఁ జేతఁ♦బట్టి ఖడ్గాదులఁ, దాల్చి యుంద్రు గాక ♦ దగినరీతి. ౩౬

క. హరిసేనాపతికపికుం,జరుఁడును నగు నీలుఁడు రఘు♦వత్తమునాజ్ఞం
గరమనురాగమ్మునఁ గొని, హరులకు నట్లే యొసంగె ♦ నాజ్ఞను బిదపన్. ౩౭

తే. పర్వతాకారులగు శర♦భహనుమంతు,లంగదగవాక్షు లద్రి♦శృంగాలఁగొనుచు
లంకద్వారములకుఁ జని ♦ బింక మొప్ప,ముట్టడించిరి శ్రీరామ♦మూర్తియాజ్ఞ.

సీ. రామువాక్యము విని ♦ భీమకాయులు జయశీలురు వీరులై ♦ చెలఁగుకపులు
భూరుహంబులఁ గొని ♦ పురబాహ్యసీమలఁ దిరుగుచుఁ బురమును♦ దెంపుమీఱఁ
గాపాడుచుండు రా♦క్షసుల మర్దించిరి; బహువిధభూధర♦పటలమూని
యులరుచేతులు నొవ్వ ♦ యూపురిసన్నిధి నున్నయాకపిబల ♦ ముగ్రరీతి

ఆ. ధరణిధరముచెంత ♦ దారుణరీతిగా, నావరించియున్న ♦ యట్టి భూరి
జలదపటల మట్లు ♦ సాంద్రంబుగా వెలిం,గెను మహోద్యమమ్ము ♦ గనఁబడంగ.

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౬౨ - వ సర్గము.

{ రావణుఁడు కుంభకర్ణునితోఁ దనవృత్తాంతమును జెల్పి యుద్ధమునకుం బురికొల్పుట. }

చ. అనితరసాధ్యవిక్రముఁ డ ♦ హార్యబలుండు నరాతిదుర్జయుం
డును నగు కుంభకర్ణుఁడు న ♦ నూనసుషు ప్తిని బొందియుండి యొ
ప్పనితఱి లేచుటన్ నిదురఁ ♦ బాయకసోలుచు మద్యపానసం
జనితమదంబు పైకొన న ♦ సంఖ్యసుతారులఁ గూడి యంతటన్. ౧ 2515

క. సిరులన్ వెలసెడు నాభూ,వరమార్గము చేరి నగర ♦ వాసులు పుష్పో
త్కరముల సౌధంబులనుం,డి రమణ గురియంగఁ బోయె ♦ నెమ్మి తనరఁగన్.

క. కనకగవాక్షంబులతోఁ, గనఁబడుచుం గాంతు లలరఁ ♦ గా సూర్యనిరీ
తిని మెఱయుచును విశాలం,బును రమ్యమునైన దనుజ ♦ పుంగవుగృహమున్.

చ. కనుఁగొని సూర్యుఁ డంబుదని ♦ కాయముఁ జొచ్చిన రీతిగాఁగ నా
దనుజవరుండు చొచ్చి యట ♦ దవ్వున వేఱొక కక్ష్యలోన నా
సనమునఁ గూరుచున్న ప్రభు ♦ సత్తము రావణు నాసనస్థుఁడౌ
వనజజు వాసవుండు గను ♦ భంగిని గాంచెఁ బ్రమోద మొప్పఁగన్. ౪

క. సురవైరిగణాన్వితమయి, పరఁగెడు తనయన్నసౌధ ♦ వరముఁ జొరఁగఁ ద
చ్చరణమ్ములతాఁకున నా, ధరణియుఁ గంపించె; నంత ♦ దనుజాగ్రణియున్.

క. తనయగ్రజన్మసౌధం,బును జొచ్చి కవాటవర్య ♦ మును దాఁటి రుచిం
గను పుష్పవిమానంబున, ఘనముగఁ గూర్చున్న దుఃఖ ♦ కలితుని నన్నన్.

చ. కనుఁగొనె రావణుం డపుడు ♦ గాదిలితమ్ముఁడు కుంభకర్ణుఁ డా
య్యనఁ జను దేరఁ గాంచి కడు ♦ హర్షము నొందుచు వేగ లేచి దా
పునకును దోడుకొంచుఁ జనెఁ ♦ బొంగుచు నాసనమందుఁ గూరుచుం
డిన యలరావణాసురుని ♦ నిర్భరవిక్రముఁ జేరి భక్తితోన్. ౭ 2521

తే. కుంభకర్ణుఁడు పదముల ♦ కుం బ్రణామ
మాచరించి యిఁకం జేయ ♦ నైన పని య
దేమి యని ప్రశ్నసేసె న ♦ హీనహర్ష
మొంది యారావణుఁడు లేచి ♦ యుద్యమమున. ౮ 2522

క. తనసహోజు గౌఁగిటఁ జేర్చి నితాంతము మోదకలితుఁ ♦ జేయ మనోజ్ఞం

బును సుందరంబునగు నా, వనచరమును నీకొఱకే ♦ సంప్రాప్తుండై. ౯

చ. బలమునఁ జాలమించి సుర♦వైరినిఁ గూల్చి, చెంగలించి యు
ట్లలఘుతరాసనంబున మ♦హావిభవంబునఁ గూర్చుండి యి
న్నలు గడు నెఱ్ఱనై తగ వి♦నూతనకోపము పెంచ నప్పుడోఁ
బలికెను; నిద్రపోవు సను ♦ వానరుఁ డక్కట యోనిమిత్తమా. ౧౦ 2572

క. వనుజేంద్ర! శేఁఖ బనిచితి, వనూనభయ మునివరాన ♦ నయ్యెనిపుడు నీ
కు, నెవందు మృత్యువక్త్రం, బును గోరనునాఁడు సెల్పుమ్ము వివర మింకన్.

క. అనుచుం బ్రశ్నించి క్రుధం, గను సెల్లగ నొప్పుచుండఁగా నాననమున్
దను గూరుచున్నయనుజ,న్మునిఁ గని యానందమునను నయనంబుల్. ౧౩

క. పరివృత్తము లగుచుండఁగ, నసదుగ నదియుండెనటు మహాబలు! నీవి
వరునను నవదినములు నిద్దుర పోతివి కాలమడ్డ ♦ కోఁచె ఘనముగన్. ౧౪

క. కనుకన నా కాశ్రీరా, మునినలనం గల్గి భయము నెఱుంగ; విశే
ఘువబలుఁడు దశరథాత్మజుఁ, డనాహవిసేనలు తాను ♦ నాహృతిఁ గొలువన్.

క. అలసుగ్రీవునితోడం, గలిసి సముద్రంబు దాఁటి ♦ నిమిషంబున సం
బలము గనంబడుచుండ ము,నలను నమూలముగ ముంచి ♦ నాశ మొనరుపన్.

తే. తలఁచి యట్టులె చేయుచు ♦ దాఁ జెలంగు
చున్నవాఁడు సుమా! కంధి ♦ నొక్కకీలఁ
దాను గట్టించి నట్టివ♦థంబు నండె
సుఖముగా వచ్చి యక్కటా ! ♦ సొరిదివగ. ౧౫ 2580

క. మనపురమునఁ గల యీాయుప, వనములఁ దోఁటలను నొక్క ♦ వానరమయకం
ధినిగా నొనరిచినాఁ డదె, కనుమా! ముఖ్యతము వైన ♦ క్రవ్యాదు లనిన్.

క. వనచరులచేతఁ జచ్చిరి, వనచరులం దొక్కఁడైన ♦ బరిమున నృపతిం
గని తద్బలము క్షయింపం,గ నొకవుడుఁ జాలఁడేదు ♦ గాదలియునుజా!. ౧౬

క. హరివీరుల నొక్కండే, దురమున నోడింపఁ జాలఁడు ♦ శోధము నాకున్
గరము బలాఢ్యుఁడ వీవి, శత్రుగణంబునఁ గల్గినట్టి ♦ దారుణభయమున్. ౧౭

క. కనుమా! నీవిత్తతి నా, వనచరులం జంపి సగరపురమును దీనిం
బనిఁ బూని త్వరగఁ గావుము, విను నిను వేల్పులనుటఁ జెవియము మమ్మా

క. నాయైశ్వర్యంబంతయు, నీయెడ నశియించెఁ బరిని ♦ నెనఁగుదమునుజ వి
ట్లీయెడరున నశియించుటఁ, జేయంగలవార లెల్లఁ ♦ జెడినట్లయ్యెన్. ౧౮

క. బాలురు వృద్ధులు మాత్రమె, యీాలంకం గానఁబడుదు ♦ రిపుడు తలఁచుగా
నీలీల లంక నేనును, జాలవగం గుందు చెలఁగి ♦ సమధికశక్తిన్. ౧౯ 2586

క. పరిరక్షింపుము కార్య మి,తరులకు నిది చేయరాక ♦ దారుణమగు నీ.

కరణి, మహాబాహూ! యీ,తరుణమునఁ భ్రాతకోఱకుఁ ♦ దగఁ జేయంగన్.

క. అరిసూదన మున్నీవు డి,క్కరణిని నీతోడఁ జెప్పఁ♦గాఁ బూనను గా
నిరతము నీయెడ నాకా,దరమును గౌరవము వెలయ ♦ దనుజవతంసా. ౨౦

క. దేవాసురయుద్ధంబుల, నీవే పలుసార్లు దివిజ♦నిచయమ్మును బెం
పావహిలఁ దాఁకి జయల,క్ష్మీవిభవముఁ గంటి గాదె ♦ చెలఁగునసురులన్. ౨౧

క. దురమున జయించితివి గా, పరాక్రమము నీది భయద♦భంగి వెలయు నీ
తరుణమున దానిఁ గైకొను, మరయన్ భూతాళులందు ♦ నవనీస్థలిలోన్. ౨౨

క. బలమున నీకు సమానము, గలదే సంగర మనంగఁ ♦ గడుహితమగు బం
ధులయందు నీకుఁ బ్రీతియు,వెలయున్ మిగులంగఁ గాన ♦ విను మామాటన్.

ఆ. హితము ప్రియమునైన ♦ యీయుత్తమంపుఁ గృ
త్యమును నన్నుఁగుఱిచి ♦ తగునొనర్ప
రయసమీరుఁ డాశ♦రఘ్నములరీతి
నరిబలములఁ జెందు ♦ మధికశక్తి. ౨౩ 2542

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

{ కుంభకర్ణుఁ డన్నకునీతి చెప్పి ఫలంబు గానక యుద్ధముసేయఁ దీర్మానించుకొనుట. }

క. దనుజేంద్రుఁడు పరిదేవన,మును జేయుచుఁ బల్కఁగ విని ♦ మోమున నవ్వుం
గనఁబఱచి పల్కె నిట్లని, మును పాలోచనమును మన♦ము సచివసమితిన్. ౧

తే.కలసి చేసినయప్పు డె♦క్కరణి మనము
దోషములు కల్గుననుచు ముం♦దుగనె నిర్ణ
యించితిమొ యవ్వి నీకిప్డు ♦ హితులవచన
ములు వినకపోవుటవలనఁ ♦ గలిగెఁ జుమ్ము. ౨ 2544

సీ. గురుపాతకులకును ♦ నరకమందే పాత మరయఁ దప్పక గల్గు♦నట్లు సీత
నపహరించుటచేత ♦ నతనికి నీవు గావించిన పాపైక♦విహితకార్య
ఫలము నిన్నుం బొందె ♦ నలఘుగతిం జుమ్ము సార్వభౌమా! నీవు♦సాంద్రవీర్య
దర్పంబునను రాము♦తరుణిని దొంగిలినట్టి యీపని మున్న ♦ యట్టిదోయని

తే. యెంచవైతివి దానిన ♦ మించుదోష
ముల విచారింపవైతివి ♦ భూమినేలు
నతఁడు మునుచేయఁదగిన కృ♦త్యముల వెనుక
వెనుకఁ జేయఁగఁ దగినట్టి ♦ పనుల ముందు. ౪ 2545

. ఒనరించునో యాతఁడు నీ,తి ననీతిని నించు కేవి ♦ దెలియనివాఁడౌ

విను తగనియట్టి సమయం,బున దేశంబునను బనులఁ ♦ బూని యొనరుపఁ.౫

తే. అవ్వి వానివై కల్గము ♦ నివ్వటిల్లు
టను నపాత్రులు వేల్చిన ♦ ఘనహవిస్సు
లట్లు విఫలంబులగు; నెవ్వఁ ♦ డాత్మసచివ
వరులతోఁగూడి యోజించి ♦ పలువిధముల. ౬ 2547

*సీ. సిద్ధాంతమును జక్కఁ ♦ జేసికొనుచు మఱి యరిదుర్బలుండగు ♦ నట్టితఱిని
నొనరించు సంగర ♦ ముత్తమమగు, దానువైరియును సమాన ♦ బలు లగునపు
డొనరించు నాయుద్ధ ♦ మనఁబడు మధ్యము, మఱిబలాఢ్యుం డయి ♦ యలరఁ దాను
బలహీనుఁడయియున్న ♦ నప్పున నొసరించునని యధమంబగు ♦ నట్టి త్రివిధ
కర్మములను వానిఁ ♦ గావించుటకుఁ దగునట్టియుపాయంబు ♦ నట్టిపనుల
కగుద్రవ్యసంపత్తి, ♦ నవ్వానిఁ జేయంగఁదగు దేశకాలభే ♦ దములు, వాని
కిని గల్గునంతరా ♦ యనిచయమున కగుప్రతీకార మట్టి కా ♦ ర్యములసిద్ధి
యును వీనివైదింటి ♦ యందును జాగరూకత గల్గియుండు నా ♦ త్మావిభుండె

తే. నయపథంబున వర్తించు ♦ నరపతియగు
నతఁడె నీతిఫలంబుల ♦ నందు, నెవఁడు
బుద్ధిబలమున మంత్రులఁ ♦ బూన్కిఁగూడి
యెంచి సుహృదులతో విచా ♦ రించి మఱియు. ౭ 2548

తే. నీతిశాస్త్రంబుమీఱక ♦ ఖ్యాతి వెలయఁ, గార్యనిర్ణయ మొనరింపఁ ♦ గాఁదలఁచునొ
యతఁడె నీతిపథంబును ♦ ననుసరించు,వాఁడు సుమ్ము; రాక్షసేశ్వర ♦ భవ్యకీర్తి.

క. దినపూర్వభాగమునఁ జక్కనిధర్మము దివిని నడుమ ♦ ఖరకరుఁ డుండం
గను నర్థము సాయంతనమునఁ గామము సేవచేయఁ ♦ బూనఁగవలయుఁ. ౯

తే. అట్లు లేకున్న నొకసమ ♦ యంబునందె, పూని రెంటిని జంటగాఁ ♦ బూజ్యభంగిఁ
దగును సేవింపఁగా; దినాం ♦ తమునమూఁడిఁటిని సేవించునదకాల ♦ మునను దీని.

క. తెలియక సేవింపఁగ రా,దిలఁ గేవలకామమునె య ♦ హీనమనుచు ని
మ్ములసేవించిన యాతఁడు, పిలువఁబడు నరాధముఁడను ♦ పేరున నెపుడుఁ.౯

తే. వీనిలో శ్రేష్ఠమైనట్టి ♦ విపులధర్మ
మును వినుచు నేమహీశుఁడై ♦ నను మహీశు
నంతవాఁడైనఁ దాఁజేయ ♦ నొనటంచు
నాత్మ నెఱుఁగఁడో తచ్ఛ్రవ ♦ ణాదికంబు. ౧౦ 2553

---

* త్రయాణాం పంచధా యోగం కర్మణాం యః ప్రపశ్యతి, సచివైః స్వయం కృత్వా స బుధ్యా వర్తతే పథి-అనియు. ఈశ్లోకమునకు వ్యాఖ్యానకర్తలు వ్రాసిన యర్థమనుక్రమముగాఁ దెనిఁగించుటచేత సీసమాలికయైనదని గ్రహించి మన్నింపవలయు.

దగునని పూనుచు వ్యత్యయ, ముగ ఫలముల నిచ్చుకార్య♦ములఁ జేయంగన్.
క. పురికొల్పి యట్లుచేయిం,తురు పతిచే; నట్టిరిపుశ♦తులకుఁ వశులై
పరికింప మిత్రులవలెం, జరియించుచుఁ గార్యములను ♦ శత్రువు లగుచున్.
క. తనపనులయందుఁ దిరిగెడు, మనుజాధములై సఖ్యుట్టి ♦ మంత్రుల మంత్రం
బును నిర్ణయించునప్పుడు, గనవలయున్ బహువిధములు♦గా నూహలచేన్.
తే. [అట్టి యసమర్థులగు మంత్రు ♦ లహితులయ్యె
నేమిచేయుదు ననుసవో ♦ భూమి శత్రు
వశమునందున్న మంత్రుల♦వలనఁ ద్రోస్ప
హింపఁగాఁబడి చపలుఁడై ♦ తెంపు చేసి ౧౮॥ 2560
క. పనులను నరపతి చేసిన, మును గ్రాంచనుహీపనవ♦మున మన్నుఖుఁ జే
పునఁ గావించిన రంధ్రం,బును బత్రులు పొందునీతిఁ ♦ బొందుగ రిపులున్.
సీ. అవకాశమును గాంచి ♦ యందుఁ బ్రవేశించి యాతనిరాజ్యంబు♦నాక్రమింతు;
రేరాజు శత్రువు ♦ నెఱుఁగక దుర్మంత్రులను దొలఁగించి తన్నును సమాహి
తాత్ముఁడై కాపాడు♦నట్టిపద్ధతి మాని యుండునో యానృపుఁ ♦ డురుతరంబు
లగుకష్టములఁ బొందు ♦ టంతమాత్రమె కాక స్వస్థానవిచ్యుతి♦నరగనొందు;
తే. నసురనాయక! యావిష♦యమున మనకు
ననుజుఁడైన విభీషణుఁ ♦ డరసి యేమి
చెప్పెనో దానిఁ గావింపు ♦ చేకుఱు సిరి
యద్ది హితమాట న్యాయంబు ♦ నౌటఁ బూన్కి. ౨౦॥ 2562
క. *నీమనమున నింకేమే, నేమాడ్కిం జేయుకాంక్ష ♦ యే మున్నయెడన్
నేమమునఁ జేయు మన విని, దానుఁ గ్రుద్ధుఁడయి దితిజ♦కల్లుఁ డంతన్.
క. కనుబొమలు ముడివడంగా, ననియెను, నో కుంభకర్ణ! ♦ యనుజన్ముఁడ వ
య్యును జక్కనియాచారం, బును వడ పితృపూజనీయు♦పోలిక నీవున్. ౨౨
క. గురువును మాన్యుండనునై, ధరణీశుఁడ నైన నన్నుఁ ♦ దగ శాసింపం
బరికించె దేల నీతికిఁ, బరుషము కషదని యోఁ గానఁ ♦ దగునుడువులకున్.
ఆ. వ్యర్థమైన శ్రమమె♦యుపగతఫలమె యగా, పనసి చేయఁ దగిన♦యట్టి పనికిఁ
దగినపౌరుషంబు ♦ దప్పక మూవుమా, యువినయంబు నీతి ♦ యని భ్రమించి.
క. తెలియకయో చిత్తంబునఁ, దెలిసియొ గర్వమున బలము♦ తెంపును వీర్యం
బలవడ ననుపొగరునసో, తలఁపఁగ నెట్లయిన నేమి ♦ తగుకార్యంబున్. ౨౩॥
క. చేయక మానితి నింకం, జేయం గాలంబు లేదు ♦ చేఁ దప్పిన య
ర్థీయనువునఁ బలికినచో, నేయర్థము గల్గు వ్యర్థ♦మే గద యనుజా!. ౨౪
క. ఇప్పటి కెయ్యది హితమో, తప్పక యద్దానిఁ జేయఁ ♦ దలఁపుము మఱి చేఁ

* యతిచ్ఛసి చ తక్కరు-అనియా.

దప్పినపనికై వగవ ర,దెప్పటికిని బుద్ధిమంతు ♦ లెల్లజగములన్. ౨౫ 2569

తే. చనినకార్యంబు చనినదే; ♦ మనమునందు
నీకు నాయందు నెయ్యంబు ♦ నెగడునేని
విక్రమము నీది నీకును ♦ విదితమేని
యని యిపుడు చేయఁదగు నను ♦ నాశయంబు. ౨౫౹ 2570

*క. నాకుం బోలెను సహజా!, నీకుం దోఁచునదియేని ♦ నీశౌర్యముచే
లోకమున నాయనీతిం, జేకూరిన యీాయఘంబుఁ ♦ జేయుము సరిగన్. ౨౬౹

క. అనిపలికి యిట్టితరుణం,బున సాయము చేయకున్నఁ ♦ బోవును నెయ్యం
బని చెప్పఁ దలఁచి యిట్లని,యెను దాఁ బూనుపని యెట్టి ♦ దేయై యున్నన్.

క. దాని కపాయము గల్గుట, మానసమునఁ దోఁప దీను♦మాడ్కి వగచునా
దీనుని దగ్గఱఁ జేరుచు, దా నెవఁ డిల సాయపడునొ ♦ తగు మిత్రుఁ డనన్.

క. నీతిం బాసి తడంబడు, నాతఱి, నాతని కెవఁడు స♦హాయము చేయుం
బ్రీతిగలయతఁడె బంధువు, భూతలమున ననియె నిట్లు ♦ పాలిచిన కినుకన్.

[1]క. ధీరంబును నత్యంతము, దారుణమును నైనయట్లు ♦ తనుఁబలికెడు దే
వారిప్రభుఁ గని క్రోధా, పూరితుఁ డితఁ డయ్యె ననుచు ♦ బుద్ధి నెఱుఁగుచున్.

ఆ. కుంభకర్ణుఁ డనియెఁ ♦ గోమలవచనము
లలర; నన్న క్షుభిత♦ములగు నింద్రి
యంబు లొప్పఁ గుపితుఁ♦డై యుంటఁ దాఁ గాంచి
యూఱడించుచు నిటు ♦ లొప్పమీాఱ. ౨౯౹ 2576

క. దనుజేంద్రా! సంతాపం,బును నిటు పొందు టిఁకఁ జాలుఁ ♦ బొలుపగు క్రోధం
బును బాసి స్వస్థుఁడవుగాఁ, దనరుము; రాక్షసనమూహ♦ధాత్రీనాథా!. ౩౦౹

[2]తే. ఏను జీవించియుండ నీ ♦ వీవిచార
మును మనంబునఁ బూనకు ♦ మనఘ! నాకు
నితఁడు సాయ మొనర్పఁడే ♦ యేలయనుచుఁ
బరితపించుచున్నావొ యె♦వ్వరిని గూర్చి. ౩౧ 2578

[3]క. ఆతఁడు నశించునని నీ, వీతఱిని దలంపు; మట్టు♦లేయైన నిటన్
భీతిల కిటు పల్కితివే,లా? తెల్పు మటందువో యి♦లాతలనాథా!. ౩౧౹

౩. బంధుభావమునను ♦ భ్రాతృవాత్సల్యము, వలన రోమహర్ష♦ములను దేని

---

* మమాపనయజం దోషం విక్రమేణ సమీాకురు-అనిమూ. 1 త మర్థైనం బ్రువాణం తు చనం ధీరదారుణమ్-అనిమూ. 2 త మహం నాశయిష్యామి యత్కృతే పరితప్యసే-అనిమూ. ఆతఁ డనఁగా రాముఁడని సామాన్యార్థము. ఎవరికొఱకు ననఁగా ఏనాకొఱకుఁదపించుచున్నావో ాయము చేయలేదని యట్టినేను నశింతునని విశేషార్థము. ఇం దిలాతలనాథా యనుట అసమంజసమని లంపరాదు. మూలమున "పార్థివ" అనియున్నది.

నాశ్రయించియున్న • వారసు నీకేను హితంబుఁ జెప్పవలయుఁ • దగినరీతి.

1సీ. సరము స్నేహంబునఁ • గ్రాలు బంధువునకు నిట్టి కాలంబున • నేది చేయఁ
దగునో యాశత్రుర•క్షనమునే నీవింకఁ గనుచుయ్య! యోగీన్ద్ర • కరవిలాస!
2సమరాగ్రమునను ల•క్ష్మణసహితంబుగా రాముని గంచి స•వర్ణ్యచరుఁ
బలమునిన్ని యు నేగ•పసు గెల్వనఁ గూడి గదు; 3మహాబాహూ! స్నే•హాంతునకున

తే. నాకు సంగర మగునప్డు • నీకు మఱువఁ
గా మదానీతశిరమును • గాంచి నీవు
సుఖము నొందుము భూదేవి•సుతయు సుదిని
దుఃఖితయగును గాక యూ•స్తుల మునుఁగును. 3౫౹ 2581

4క. అని హితబాంధవులగు నీ, దనుజులు మనముల సప్ప•వముఁ గూర్చెదునా
మను జేంద్రనిధనమును జ, స్కనిగిరిం జూస్తు గాక • న్య, వ్యాసనరా!. 3౫౹ 2582

5క. అని మొన శత్రువినాశన,మున బంధులు జేసినముల•మున దుఃఖతులౌ
దనుజుల నేత్రాంబువులను, దనుజేశా! తుడిచి సుఖము • తనర నొనరుతుఁ.

---

1 సదృశం యుక్తం కాలేఽస్మిన్ కర్తుం స్నిగ్ధేన బంధునా, శత్రూణాం కదనం పశ్య క్రియమాణం మయా రణే-అనియూ. ప్రీతికార్యము స్నేహము శత్రుక్షయం కదన మిత్యర్థాంతరమ్-అని వ్యాఖ్య. శత్రువగు రాముఁడు చేయుయుద్ధమును నామును విశేషార్థము. 2 అద్య పశ్య మహాబాహో! మయా సమరమూర్ధని, హతే రామే సహ భ్రాత్రా ద్రవంతీం హరివాహినీమ్-అనియూ. లక్ష్మణితో రాముని జంపఁబోఁగా నాపైకి రామునికి సాయముచేయఁ బరుగెత్తుకపులఁ జూడుము. అనఁగా రాముఁడు చావఁడు. లక్ష్మణుఁడును జావఁడు. నేను యుద్ధమునకుఁ బోఁగాఁ గపిబలంబులు నాపై కడరునని యర్థాంతరము. 3 అద్య రామస్య తద్దృష్ట్వా మయానీతం రణాచ్ఛిరః, సుఖీభవ మహాబాహో! సీతా భవతు దుఃఖితా-అనియూ రావణా! నాచేత శ్రీరామునకు యుద్ధముసాగుచుండఁగా మదానీతశిరమును నాచిత్తుఁబడిన శిరస్సును జూచుచు సుఖముగొందుము. నాశిరముఁజూచి సుఖముగొందుము అనఁగా నేను యుద్ధమునకుఁ బోతే నని నాపై నీకు నిగ్రహంగలిగితేపు మెప్పుడు చల్లాయనని భావము. సీతాభవతు దుఃఖితా, సర్వలోకమాతృత్వాద్ విభావః-అని వ్యాఖ్య. భూదేవి సుతయగు నాసీతామహాదేవి సర్వలోకజనని గావున నేను బుద్ధిఁజెడితే గావున నాచావునకుఁజూడుఃఖించు నని దినివిశేషార్థము. 4 అద్య రామస్య పశ్యంతు నిధనం సుమహాప్రియం, లంకాయాం రాక్షసా స్సర్వే యేతే నిహతబాంధవాః-అనియూ. అనఁగా రాముచేతను నిధనమును, అరామకర్తృకమగు నామరణమునని యర్థము. తమబంధువులు మరణంచె దచ్చిన యనిష్టంబు రాక్షసులు నేను రామునిచే మృతి నొందింపఁబడఁగా అసుఖమునుబడి అందఱు వచ్చుచున్నామనుగదా ఇఁకేటి దుఃఖమని సంతసింతురుగాక అని విశేషార్థము. 5 అద్య శోకపరీతానాం స్వబంధువధకారణాత్, శత్రోర్యుధి వినాశేన కరోమ్యస్రప్రమార్జనమ్-అనియూ. ఇంగుఁగూడఁ జెయ్యేటే. శత్రుకృతమగు నాచావుచేత బంధువులు నశించినందునఁ గల్గిన రాక్షసుల దుఃఖాంబువులను దుడిచెదనని గ్రహింపవలయు.

క. కనుమిష్టె; పర్వతాయత, తనువునఁ దగు వనచరేశుఁ ♦ దపనాత్మజు ర
క్తనిషిక్తగాత్రు రవికాం,తిని గూడిన యంబుదంబు ♦ తెఱఁగున ననిలోన్.

క. పడియుండఁ జూడఁగలవో, *కడిఁది బలాఢ్యా! వధింపఁ ♦ గా వేడుకనె
ప్పుడు గోరుచుండు దనుజులు, తడయక నేనున్ మహోద్భు ♦ తంబగు కడిమిన్.

తే. కాచుచుండఁగ నారఘు ♦ కాంతుఁ డెట్లు
నిను వధింపఁగలండు; నా ♦ మనమునందు
నాత్మహానికి సంతాప ♦ ముంద నేను
మృతిని బొందినపిమ్మట ♦ క్షితివరుండు. ౪౦ 2586

క. నినుఁ జంపఁగలఁడు, ముందుగ, నని సేయంగలఁడె? రాక్ష ♦ సాధిప! నీవో
యనుపమవిక్రముఁడవు సు,మ్ము నితాంతము పరులఁజంపు ♦ భుజబలుఁడవునూ!.

చ. దురమొనరింపఁగా నిపుడె ♦ తోరపు వేడుకమై ననుజ్ఞ నా
కరసి యొసంగు నన్విడిచి ♦ యన్యునిఁ బంపఁగనేల? యుండునే
పరుఁడొకఁ డర్హుఁడిందు; బల ♦ వద్వర! నీపగవారినెల్ల సం
గరమునఁ జంపివైచెదను; ♦ గాలశచీపతిహవ్యవాహనుల్. ౪౨ 2588

క. మరు,దర్థప,వరుణులునుం, గరము విరోధంబు బూని ♦ కడఁగి యొకటిగా
దురమొనరింపన్ వచ్చిన, సురవైరీ! యని నొనర్తు ♦ శూరత మీఱన్. ౪౩

చ ధరణిధరాంగ మొప్పఁగను ♦ దారుణదంష్ట్రలఁగూడి తీక్ష్ణమై
పరఁగెడు శూల మూని యని ♦ బాహుబలంబున నేను సింహభీ
కరరవ మొప్ప మార్కొనఁగఁ ♦ గాంచి పురందరుఁడైన భీతిలున్;
దురమున శస్త్రముల్ వదలి ♦ తోరపు బాహుబలంబు పొంగఁగన్. ౪౪

క. అరులం బ్రహరింపఁగ నీ,ధరఁ బ్రదుకం గోరువాఁడు ♦ తానెవ్వం డా
తురపడక నిల్వఁగలఁడే?, సురవైరీ! నాదుమ్రోల ♦ శుంభచ్ఛౌర్యా!. ౪౫

ఆ. శక్తి, గదలు, తీవ్ర ♦ శరములు ఖడ్గంబు
నేది లేకయున్న ♦ నేచి వజ్రి
నైన హస్తములనె ♦ యడరిపట్టి వధింతు
నేఁడు సంగరమున ♦ నీడఁ బోక. ౪౬ 2592

క. నరవరుఁడు నాదుముష్టిం, బరఁగెడునుద్ధతికి నోర్చి ♦ బవరంబున భీ
కరశౌర్య మూని నిల్చినఁ, దరువాతఁ దదీయబాణ ♦ తతు లురవడిచేన్. ౪౭

క. మేనియసృక్పూరమ్మును, బూనికఁ ద్రావంగఁగలవు ♦ పో నే నుండం
గానేల? నీవుచింతం, బూనంగా నిట్లు దితిజ ♦ పుంగవ! చెపుమా?. ౪౮ 2594

---

* ఈపద్యము దీనితరువాతిపద్యముల కిట్లె విశేషార్థము గ్రహింపఁదగు. నేను గాపాడుచుండు రాక్షసులు బ్రదికియుండుదాఁక నిన్ను రాముఁడు చంపలేఁడు. మేము చావఁగానే నిన్నుఁ జంపునని భావము.

[1]సీ. ఇదె నేను ద్వదరిస♦ముదయముఁ జంపంగఁబోవనున్నాఁడ! నో♦భూపతిలక!
వదలుము శ్రీరాము♦భయమును లక్ష్మణసహితుఁడౌ రాముని ♦ సాంద్రబలుని
సుగ్రీవు, లంకను ♦ శూరతఁ గాల్చిన దనుజనిహంత నా♦హనుమ నితర
కపులను భూరిసం♦గరమున నిల్చినవారి వధింతునే ♦ బాహుబలము

[2]తే. కలిమి నను మాట మదినమ్మఁ ♦ గలవె నీకు
ధర నసాధారణము మహా♦త్తరమునైన
యశము వర్ధిలఁ జేసెద ♦ నట్టివాంఛ
గలదు ఫలియింపకుండునే ♦ తలఁపనద్ది. ౫౦౪ 2595

క. శతమఖువలనన్ భయమే,గతిఁ గల్గిన బ్రహ్మవలనఁ ♦ గాని గలిగినన్
మతివిభవంబునఁ జెండెద;, జతనంబున నేను క్రోధ♦సహితుఁడ నైనన్. ౫౧

క. సురవరులును సాధ్వసమున, ధరణిం బడిపోవుదురు ని♦తాంతభయదుఁడై
పరఁగుయముఁ జంపి వైశ్వా,నరుమ్రింగెదఁ ద్రెంచివైతు ♦ నక్షత్రములన్.

క. ధరఁ బడవైచెద సూర్యుని, బురుహూతుని జంపువాఁడఁ ♦ బొలుచుసరిదధీ
శ్వరుఁ ద్రాగువాఁడఁ గొండల,నురుబలమునఁబిండిగాఁగ♦నొగినొనరుతుఁ జూ!.

క. ఇలఁ బ్రద్దలు గావించెద, నలుఁగడలన్ మ్రింగఁబడుచు ♦ నానాభూతం
బులు దీర్ఘకాలసుప్తిన్, విలసిల్లెడు కుంభకర్ణు ♦ విక్రమ మిపుడే. ౫౮ 2599

ఆ. కనునుగాక, ముజ్జ♦గంబులు నాకు నా
హారమునకుఁ జాల ♦ వన నని యిఁక
నెట్లుచేయు? [3]నేను ♦ నిదెపోయి త్వద్ధేతు
కవధమునను ముదము♦గలుగఁ గూర్తు. ౫౫ 2600

క. అనవరతసుఖము నీకా, జనపతివలనన్ జెలంగఁ ♦ జక్కఁగఁ జనువాఁ
డను; రామచంద్రలక్ష్మణు,లను జంపి యరణ్యవాసు♦లను నొక్కటిగన్. ౫౫౪

తే. పట్టి భక్షించువాఁడ; నీ♦వెట్టులైన
నిచ్చకొలఁదిని గ్రీడింపు ♦ హితము శ్రేష్ఠ

---

1 ముంచ రామా ద్భయం రాజన్ హనిష్యామిహ సంయుగే, రాఘవం లక్ష్మణం చైవ సుగ్రీవంచ మహాబలమ్-అనియూ. పోవనున్నాఁడనో భూపతిలక! వదలుము=అనఁగా నేను నీశత్రువులను జంపఁ బోవనున్నాఁడను.కాన నామాట వదలుకొమ్ము. నేను జీవింపననుట. శ్రీరామునుండి రానున్న భయమును వదలుము. అనఁగాఁ జావక తప్పదుగాన భయంపడి లాభము లేదనుట. రామలక్ష్మణసుగ్రీవాదులు యుద్ధమున నిల్చిన వారివధింతునే? చంపుదునా? చంపలేననుట. 2 అసాధారణ మిచ్ఛామి తే వదాతుం మహద్యశః-అనియూలము. యశము వర్ధిల్లఁజేసెద-అని తెలుఁగు వర్ధిల్లఁజేసెద నఁనగా నీకీర్తిని నశింపఁజేసెదనని యంతరార్థము. వర్ధన మనఁగా ఛేదించుట యను నర్థముగలదు. 3 వధేన తే దాశరథే స్సుఖార్హం సుఖం సమాహర్తు మహం ప్రజామి-అనియూ విశేషార్థము. త్వద్ధేతుకవధమును=నీచే హేతువుగాఁ గల్గుచావు అనఁగా నీచావుచేత రాముని కానందమును గూర్తునని భావము గ్రహింపఁదగు.

మునగు మద్యముఁ ద్రాగుము ♦ మనమునందుఁ
దాపమును బూనకుండు మో♦దనుజవర్య!. ౫౬ 2602

*క. చిరకాలవశంగతయై, పరఁగుమహీజాతఁగూడి ♦ భాసిలురాముర్
త్వరపడి యమునినికేతన,పరునిం గావింప సీత ♦ పరమసుఖదయా. ౫౭ 2603

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

-- మహోదరుఁడు కుంభకర్ణుని బదఱుట. --

క. పెనుకాయము భూరిబలం,బును దీర్ఘభుజంబులును వి♦భూతి వెలయఁజే
య నెఱి విభాసిలు రావణు,ననుజుం డిటు పలుకుచుండ ♦ నప్పలుకులకుర్. ౧

క. మనమున మోదం బందక, దనుజుండు మహోదరుండు ♦ తా వచియించెర్
విను కుంభకర్ణ! సత్కుల,మునఁ బుట్టిన నీకు నల్ప♦బుద్ధి యలవడెర్. ౧౫

తే. దిట్టతనమున వెలసియు♦న్నట్టి నీవు
శాస్త్రవేత్తవు గావు ని♦సర్గగర్వ
యుక్తుఁడవు కానఁ జేయంగ ♦ నొప్పుకార్య
ముల నెఱుంగవు సుంతయు ♦ నలఘుబుద్ధి. ౨ 2606

సీ. దనుజేశ్వరుఁడు నయం♦బును ననయంబును శౌర్యగర్వంబున ♦ స్వాంతమందు
ముందుఁ గల్గెడు దోష♦మును బరికింపకేయున్నవాఁ డంటి వో♦యన్న! రావ
ణున కవ్వి తెలియు నీ♦వనఁ బిల్లఁదనమునగర్వించి యిటుపల్కఁ♦గాఁదలఁచెదు
గాని నయజ్ఞత ♦ గాదు; రాక్షసపతి తా వివిక్తాదిమం♦త్రములకెల్లఁ

తే. దగినదేశంబు కాలంబు ♦ దగనిదేశ
కాలముల వేఱువేఱఁ జ♦క్కఁగ నెఱుంగు
వాఁడు తనకును రిపులకు ♦ వరువృద్ధి
క్షయము సమతను దెలియు ని♦క్కముగఁ జుమ్ము. ౪ 2607

ఆ. కనుక రాజు దేశ♦కాలవిభాగాదు,లను నెఱుంగఁ డనుట ♦ యనువుగాద;
దాక్క విక్రమమునె ♦ నిక్కవంబుగఁ బూని,యల్పబుద్ధి మిగుల♦నాశ్రయించి.

---

* మయాద్య రామే గమితే యమక్షయం చిరాయ సీతా వశగా భవిష్యతి-అనియు. రాముని సీతయొడఁబాయునది కాదు. అట్టిరాముని నేను యమునిగృహమునకు విరోధిని గావింపఁగా సీత నీకు ముక్తిదాయిని యాఁగాక అని విశేషార్థము పద్యతృతీయపాదమున 'త్వరపడి యమునినికేతన పరునింగావింపక్-త్వరపడియు=త్వరపడియే, మునినికేతనపరునింగానింపర్=మహర్షులయందే యాసక్తునిగా శత్రువధ మొనరించి మహర్షులతో నిష్టాగోష్ఠిప్రసంగముల నాసక్తునిగాఁ జేయఁగా నని చమత్కృతిని గ్రహింపవలయు. ఇట్లైనను పైవిశేషార్థమునకు బాధలేదు.

క. తనకంటెఁ బూజ్యులగు స,జ్జనులను సేవింపనట్టి ♦ జాల్మునకు నొన
ర్పనురానికృత్యమును జ,క్కనిదని పండితుఁ డెవండు ♦ కావించునిలన్. ౫

సీ. మఱియు ధర్మార్థకా♦మములకు నొక్కొక్కదానికి వేఱ్వేఱఁ ♦ దగుఫలంబు
లు నియతములు గల♦వనియు ధర్మాధర్మములకు సత్ఫలదుష్ట♦ఫలములు నియ
తములౌటచేత సీ♦తను జెఱఁగొన్న యధర్మమునకు నిట్టి ♦ దారుణఫల
మబ్బెనంచు వచించి ♦ తట్టి ధర్మార్థకామములకు వేఱ్వేఱ ♦ నమరుఫలము
తే. లను నెఱుంగఁ బ్రమాణమెం♦దునను గలదె?
యమరపదనారకస్వరూ♦పములయి తగు
సకలఫలములకును గర్మ♦నికరమె ధర
సాధనం బిద్దియే శాస్త్ర♦సమ్మతంబు. ౬ 2610

క ఘనపాపకర్మములకును, గనంబడును మంచిఫలము ♦ గావున సత్క
ర్మనికరమునకు శుభంబని,యు నసత్కర్మముల కశుభ ♦ మొగి ఫలమనుచున్.
ఆ. నియతి యెందులేదు ♦ నిశ్చయం బిద్ది; ధ,ర్మార్థములు సధర్మ ♦ మట్లనర్థ
ము నను నివ్వి నాలు♦గును శ్రేయసునె కలి,గించు నైన నిందు ♦ నెంచిచూడ.
క. కలుగు నమంగళకరఫల,ము లధర్మానర్థములకుఁ ♦ బుడమి నొకపు డి
మ్ముల నీరెండింటికి స,త్ఫలదుష్ఫలములును గలవు ♦ పరికింపంగన్. ౭ 2613

సీ. అంతియకాని యా♦వంతయు సత్ఫలమే కల్ల దనుమాట ♦ యిది యసంగ
త; మది యట్లుండనీ ♦ తలపోయ నిహపరంబుల కుపయోగించు ♦ లలితవిహిత
కర్మములను జేసి ♦ కర్మాభిగతఫలంబులఁ బొందుచున్నారు ♦ పురుషు లిలను
విహితకర్మంబుల ♦ విధియుక్తముగఁ జేయ కిచ్ఛమైఁ గర్మము ♦ లెలమిఁ జేయు
తే. వారుగూడ శుభంబులై ♦ వఱలు కర్మ
ఫలములను బొందుచున్నారు ♦ తలఁప దీన
హితనిషిద్ధకర్మంబు లీ♦వితమను నియ
మము గనంబడ దెందుఁ గా♦మమున కల్లె. ౮ 2614

క. ఈమతమును బట్టియె మన, భూమీశుఁడు కామభజన♦మును జేయుచు ను
ద్దామసుఖ మొందఁ దగునని, భూమిసుతన్ బల్మిఁ దెచ్చె ♦ బుద్ధిఁ దలఁచియే.
చ. కనుకనె మేముచేయఁదగు ♦ కార్య మిదం చొగి నొప్పుకొంటి, మీ
దనుజనికాయనాయకుఁడు ♦ దస్యులయందు మదిం దలంపకే
పని నొనరించె సాహసముఁ ♦ బట్టియె దానివచింపు; మన్న చే
సినపని యొగ్గుఁగాదె యని ♦ చెప్పుటలెల్ల నటుండ నిమ్మికన్. ౧౦ 2616
క. అని ససహాయుఁడనై నేఁ, జనియెద నాకున్న భూరి♦సాహసమును గ
న్గొనుమంచుఁ జెప్పితివె, యం,దునుగూడ నసంగతంబు ♦ తోఁచె వచింతున్.
క. మును పెవఁడు జనస్థానం,బున నతిబలులైన దనుజ♦ముఖ్యులఁ జెక్కం

ద్రను జంపె నట్టి యారా,ముని నెట్లు జయింపఁగలవు? ♦ పూన్కి నొకఁడవే.

క. కనుక నయుక్తము నీనుడి;, మును పారాఘవునిచేత ♦ భుజబల తేజో
ఘనులందు జనస్థానం, బున నేయే దనుజవరులు ♦ పూన్కి మెఱయఁగన్.

క. పొలియింపఁ బడిరొ వారల, కులజనితులు రాముఁ డన్నఁ ♦ గొంకుచు భీతిం
గలగుండువడుటఁ గన్గొన, గల విప్పురి నిప్పటికిని ♦ క్రవ్యాదవరా!. ౧౩

తే. కాన నీమాట యహితంబ ♦ కాదె; దశర
థాత్మజని క్రోధమూను పం♦చాస్య మనుచు
నరయకే నిద్రపోవు మ♦హాహి లేపు
కరణిఁ బురికొల్పఁగోరెదు ♦ కదనమునకు. ౧౪ 2621

క. అనిశము తేజంబునఁ దగి, మనమునఁ గ్రుధఁ బూను తఱిని ♦ మహి నెవ్వరి కో
ర్వను రాక మృత్యువట్టులు, చెనకం గారాని రాముఁ ♦ జేరు నెవఁ డనిన్.

చ. అరియగు రాము కట్టెదుట ♦ నాహవభూమిని నిల్వ నిప్పుడీ
సురరిపు లస్మదీయులు వి♦శుద్ధమనస్కులై యయ్యు సంశయా
తురులగుచున్నవారు గనఁ ♦ దోఁపదు దానికి మాఱు నీకు నీ
తరుణమునందు నొక్కఁడవె ♦ దాశరథిన్ వడిమీఱి మార్కొనన్. ౧౬

క. చనుటకు నేమాత్రము నా, మన మొప్పదు హీనబలుఁడు♦మహినిబయిఁబయిన్
ఘనమగుబలమునఁ దగునరి, నని మార్కొని చత్తునెడు♦నాశయ మాత్మన్.

తే. కలిగి యుండియుఁ బగవాని ♦ నలఁతిగాఁగఁ
దలఁచి యెవ్వఁడు తలపడి ♦ గెలువఁగోరుఁ?
గనుకఁ జావంగఁ గోరినఁ ♦ జనుము; దనుజ
వర్య! మనుజులలోన నె♦వ్వండుగాని. ౧౭ 2625

క. తనకీడుగఁ గానక యా, వనజసఖశశిసమత♦వర్ధిల్లిన రా
మునితో యుద్ధమొనర్చెద, నని పల్కెదు? సేయుటెట్లు ♦ లప్పని నింకన్.

చ. అని యిటు కుంభకర్ణునకు ♦ నాదృతిఁ జెప్పి మహోదరుండు వే
దనుజవరాంతరంబున ని♦తాంతము లోకభయంకరాకృతిం
గనఁబడు రావణాసురునిఁ ♦ గాంచి వచించెను; సీతఁ బొందియున్
మనమున నూహలొప్పఁ బలు♦మాఱు వచించెదవేల? యిట్లుగన్. ౧౯

క. ఏతరుణంబునఁ గోరుదు, వాతఱి వశ్యయగు సీత; ♦ యసురేశ్వర! యా
సీతయె నీయొద్దకుఁ దా, నేతెంచుట కొకయుపాయ ♦ మేఁ గనుఁగొంటిన్.

క. *అది నీకుం బ్రియమే నీ, మదితో వినవయ్య దాని ♦ మఱియొక్కరి నె
మ్మది నాశ్రయింపకుము; నీ, వది యేమని యడుగు దేని; ♦ యద్దివచింతున్.

---

* రుచితశ్చేత్ త్వయా బుద్ధ్యా-అనియా.

తే. నే, ద్విజిహ్వుండు, సంప్రాది ♦ నీదుతమ్ముఁ
డైన యాకుంభకర్ణుండు ♦ నట్లె యీవి
తర్దనుఁడు నేవురము మేము ♦ దాశరథిని
జంపఁ బోఁదగునని పురిఁ ♦ జాటఁ బంపు. ౨౨ 2630

క. చని యందు శ్రమంపడి రా,మునితోఁ బోరెదము వైరి♦ముఖ్యుఁడు నీకా
జనపతి; యాతనితమ్ముఁడు, గనుకనె మే మానృపతియు♦గంబును ననిలోఁ.

తే. ఓడఁ గొట్టుదుమేని వే♦ఱొండు మన కు
పాయ మక్కర లేదు ని♦బ్బరము మీఱ
ననియొనర్చిన మనశత్రు♦వపగతాప
జయుఁడె యే నిప్డు తలఁచిన ♦ చందమెల్ల. ౨౩౻ 2692

క. ఒనరింతుము; మే మా రా,మునిఁ జంపకయున్న నతఁడు ♦ మొనసి స్వబాణా
ళిని మాతనువుల వ్రయ్యం, గను నెత్తుటఁ దోఁగి జనకు♦కన్నియ నమ్మఁ.

తే. రామనామాంకితంబులౌ ♦ భీమసాయ
కములతోఁ గూడ నిటకు వ♦త్తుము; రణంబు
నుండి యట్లరుదెంచి యా♦యుర్వినాథ
తనయులగు రామలక్ష్మణు♦లను దగంగ. ౨౪౻ 2684

క. అని భక్షించితి మనుచుఁ, దనుజేంద్రా! తావకాంఘ్రి♦తామరసయుగం
బునకుఁ మ్రొక్కుదు మప్పుడు, పనివడి మాకోర్కిఁ దీర్పు♦పరమముదమునఁ.

చ. దనుజవరేణ్య నొక్కనిమ♦దంబునఁ గ్రాలెడు నేన్గుమీఁదఁ జ
య్యనఁ దమి నెక్కఁజేసి హాతుఁ ♦ డయ్యె బలావళితోడఁ దమ్ముతో
జనపతి రాఘవుండనుచుఁ ♦ జాటఁగఁ బంపుము పట్టణంబునం
దు; నరినిషూదనా! యటులఁ ♦ దోరపుమోదము నీవు పూనుచుఁ. ౨౭

సీ దానికి నిప్పుడు ♦ తార్కాణముగ భృత్యజనులకు భోగ్యవ♦స్తునికరంబు
దానదాసీజన♦తతుల నింకనుగల కామితంబుల నెల్లఁ ♦ గనకచయము
నిప్పింపు; మట్లె నీ ♦ వీవీరభటులకు మంచివస్త్రమ్ముల ♦ మాల్యములను
ననులేపనంబుల ♦ నమలపేయపదార్థములను నిప్పింపు; నీ♦వెలమి మిగులఁ

తే. ద్రాగుమా! మద్యమును; మన♦దనుజులెల్ల
రాము నాతనిసుహృదుల ♦ రణమునందుఁ
దినిరి నాఁదగు కింవదం♦తి యిది యట్టి
పురమునఁ నిండి ప్రఖ్యాతిఁ ♦ బొందినతఱి. ౩౦ 2687

చ. జనకజయున్నతావునకుఁ ♦ జయ్యన నీవును బోయి రాఘవుం
డనిఁ దెగె నంచు దుఃఖపడు ♦ నామెమనోవ్యథఁ దీర్చి నన్ను భ

_ర్తనుగను నేలుకొమ్మనుచుఁ ♦ దద్దయు నింపుగ నొంటిపాటునన్
మనమున కింపుగల్గునటు ♦ మాటలు పల్కి *ధనంబు ధాన్యముల్. ౩౦౪ 2638
తే. ఆమె కోరిన రత్నాది♦కాఖిలఘన
వస్తువులనిచ్చి లోభంబుఁ ♦ బడయునట్లు
సేయుమా దానవేంద్ర! యా♦సీత కిట్టి
మోసమున దుఃఖసాధ్వస♦ములు గలుగుట. ౩౧౪ 2639
చ. మును నినుఁగోరకుండియుఁ బ్ర♦మోదము గూర్చెడు భ_ర్తలేమి నీ
కును వశురాలగున్; మదికిఁ ♦ గూర్చెడుభ_ర్త మృతింగనంగ వా
_ర్తను విని దానియాశల ని♦తాంతము మాని స్వభావసిద్ధమౌ
వనితలచాపలంబున న♦వశ్యము నీవశమౌను రావణా!. ౩౩ 2640
[1]సీ. సుఖములకే తగి ♦ సుఖముగాఁ బెరిగిన దామెయాటను వగ♦నంది కుంది
యిఁకఁదానుసుఖమందు♦టెల్లనీవలననేయనియెఱుంగుచునిన్నె♦యాశ్రయించు
నెల్లరీతుల నేను నీయుపాయము బుద్ధిబలముననే యెంచి ♦ భవ్యమనుచు
నిర్ణయించితి సఁక ♦ నీవు రాముని దృష్టిపథమునఁ బడిన దు♦ష్ఫలమె కలుగు
నీయుపాయంబున ♦ నిందె నీకోర్కియు సమకూరఁగలదు యు♦ద్ధము నొనర్పు
తే. వాంఛవదలుము నీవుబ♦వరము మానఁ,గలుగుసుఖమే విశాలమై♦కానఁబడెడు
భూపవర! యెవ్వఁడైనను ♦ భూవిభుండు,మామకో_క్తినొనర్చిన♦భూమియందు.
క. బలము నశింపక సంశయ,ములఁ బొందక సంగరంబుఁ ♦ బూనికఁ జేయం
దలఁపకయె శత్రువులనున్, గెలుచునయే శాశ్వతమగు ♦ కీ_ర్తిసుకృతమున్.
క. తను మఱిఁ గోరినవనితన్, గనుటవలని సంపదల ని♦కామమనోవాం
ఛను సంతోషంబును గను,ననుచు మహోదరుఁడు చెప్పె ♦ నను నయమొనఁగన్.
అఱువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

-- కుంభకర్ణునియుద్ధము. --

క. విని వానిఁ గుంభకర్ణుఁడు, దనుజా! యిఁకమీఁద నీవి♦ధంబునఁ బలుకన్
జనదంము భీతి గలుగఁగ, ఘనభణితిం బలికి దనుజ♦కాంతుని నన్నన్. ౧ 2644
చ .కనుఁగొని యిట్లుపల్కె మును♦కాంచినదే గద నాదువిక్రమం;
బనితరసాధ్య మింక దురి♦తాత్మకుఁడై తగు రాము నిప్పుడే
చని వధియించి నీకుఁగల ♦ [2]సాధ్వసమున్ భయదంబుఁ జెండెదన్
దనుజలలామ! నీవును వి♦దన్యుఁడవై సుఖముండుమా పురిన్. ౨ 2645

---

* ధనధాన్యైశ్చ కామైశ్చ రత్నైః-అనిమూ. 1 సా పురా సుఖసంవృద్ధా సుఖార్హా దుఃఖకర్శితా-అనిమూ. 2 సోఽహం తవ భయంఘోరమ్-అనిమూ.

చ. జలరహితాభ్రసంచయము ♦ చందమునన్ మహి శూరులెల్ల దు
ర్బలులవిధంబునన్ దగని♦భంగిని బల్కురు కార్యభారముల్
గలుగకయున్న యుద్ధమునఁ ♦ గార్య మొనర్చి మదీయగర్జనం
బుల ఫలియింపఁ జేసెదను ♦ బోలఁ గనుంగొనవయ్య! రావణా!. 3 2646

చ. పరు లొగిఁ దమ్ముగూర్చి పలు♦భంగులఁ బల్కెడు హీనవాక్యులన్
పరమతులైన శూరు లెద ♦ వానిసహింపరు తమ్ముఁ దామె య
క్కరణినినే నుతించుకొనఁ♦గాఁ దలపోయరు పౌరుషంబునిం
కొరులకు మాటలం దెలుప ♦ నూహలు చేయరు దుష్కరంబుగాఁ
బరఁగెడు కార్యజాలముల ♦ బాగుగఁ జేయుదు రెంతొలీలఁగన్. ४ 2647

సీ. వినుము మహోదరా! ♦ విక్లబులును బుద్ధిహీనులు మేమె గూ♦యిలను బండి
తుల మనుకొనుచు నీ♦వలె నున్నవారలపలుకులు విని నర♦పాలవర్యుఁ
డిట్టి యాపద నొందె♦నెప్పుడు రణమన్న భయపడుచున్ బ్రియ♦వాదు లగుచు
రాజు వెళ్లెడు కుమా♦ర్గముననే పోవుచునున్న మీరింతటి ♦ యుద్ధకార్య
తే. మును బొసంగఁగ జేసితి ♦ రనయమితని
మిత్రుఁడని చెప్పుకొనుచు న♦మిత్రునిగనె
చూచుచుండుట నిట్టి రా♦జునొగిఁ గొల్చి
యతఁడె మిగులంగ బురి నొన♦ర్చితిరి సుండి!. ౭ 2648

క. ధనబలములు నశియించెన్, గనుకనె మీవంటివారు ♦ గావించిన యిం
తనరాని దుర్ణయము నిదె, యనిమొన సరిచేయఁ బరుల ♦ నంపఁ దలఁచెన్.

క. మదిఁ దలఁచి యుద్ధభూమికి,నిదె పోవుచునున్నవాఁడ ♦ నేననుచు బలో
న్మదుఁడును మతిమంతుఁడునై, పొదలెడు కుంభశ్రవుండు♦పొంగుచుఁబలుకన్.

క. విని రావణుండు నవ్వుచు, ననుజన్మున కిట్టులనియె ♦ ననిలో నేర్పుం
గనినాఁడ వీవు నాయన!, మనమంత్రి మహోదరుండు ♦ క్ష్మాపతివలనన్. ౯

తే. భయము నొందినవాఁడని ♦ పలుక నింత
యైన సంశయమే లేదు ♦ గాన ననుజ!
నాకు నీవంటి సుహృదుండు ♦ ప్రాకటబలుఁ
డెవ్వఁడును లేఁడు వధియింప ♦ నేగు మరుల ౧౦ 2652

క. అరివిజయంబును గొనుమా, యురుతరబలశాలి వగుట ♦ నూహించియె నా
కరివలనఁ గల్గు భయమును, బరిమార్తువటంచు శేషఁ ♦ బంచితి నిన్నున్. ౧౧

క. నను బాగుచేయఁజాలిన, దనుజులకున్ సుహృదుఁడవు ని♦తాంతసహాయం
బును జేయుకాలమిదె నూ, కనుకనె నీవిపుడు శూల♦కలితకరుఁడవై. ౧౨ 2654

క. పాశము కరమునఁ దాల్చిన, యాశమనుని బోలి రిపుల ♦ కనిఁ గనఁబడి వే
యాశత్రువులను గపులను, దాశరథులఁ దినుము తీక్ష్ణ♦ధాముసమరుచిన్. ౧౩

శా. నీరూపంబును జూచినంతఁ బ్లవగా♦నీకంబు భీతిన్ వెసన్
బ్రారంభంబును మాని పాఱు ననిలో ♦ రాముండు తత్సోదరుం
డీరూపం బిటులొప్పునే యనుచు నెం♦తే భీతి భిన్నాత్ములై
చేరంజాలక యుండువారు చనుమా! ♦ శీఘ్రంబె నీవాజికిన్. ౧౪ 2656

*క. అని యిట్లు మహారాజగు, దనుజోత్తముఁ డాదృతిఁ దగ ♦ దారుణబలుఁడై
పెనుకాయమొప్పు తమ్మున, కనూనవిధ మూని చెప్పి ♦ యాతఁడు రిపులన్.

క. తప్పక జయించునని తా, నప్పుడ మరలన్ జనించి ♦ నట్లు తలఁచె; ని
ట్లొప్పినతమ్మునిశౌర్యం, బుప్పొంగుబలంబు నెఱిఁగి ♦ యుండుటవలనన్. ౧౫

క. మనమున సంతుష్టుండ, య్యెను నిర్మలచంద్రురీతి ♦ నెనఁగెను; దనతో
దనుజేంద్రుఁడిట్లు పల్కిన, ఘనతరబలుఁడైన కుంభ♦కర్ణుం డంతన్. ౧౬ 2659

క. అతిహర్షంబున ననిచే, యుతలం బొప్పంగఁ బోవ ♦ నుద్యుక్తుండై
మతిశాలిరావణుఁడు త, న్నతిముదమున సాగనంపు ♦ టరసి పయనమై. ౧౭

తే. పరనిబర్హణచణమయి ♦ భయదమునగు
శూలమును వేగఁదాల్చె; నా♦శూలవర్య
మినుముతోఁ జేయఁబడుచు న♦హీనదీప్త
లలరఁగాఁ దప్తకనకాంచి♦తాంగమగుచు. ౧౮ 2661

మ. పురుహూతాశనితుల్యమై భయదమై ♦ పొల్పొప్పఁగా వజ్రమే
కరణిన్ మించునొ యట్టిగౌరవముఁ జ♦క్కం గాంచి యతౌసురా
మరగంధర్వమహాహికిన్నరతతిన్ ♦ మ్రందించి యత్యంత భీ
కరతేజంబున వెల్గి మాల్యములు ర♦క్తచ్ఛాయచే మించఁగన్. ౧౯ 2662

క. నిరతంబు నగ్నికణములఁ, గురిపించుచుఁ దాని రుచి మి♦గులఁ దగియుండెన్;
గురుతేజుఁ డసురతల్లజుఁ, డరిరిక్తపిరాజితాంగ ♦ మయి తీక్ష్ణంబై. ౨౦ 2663

క. పరమమునగు శూలమ్మును, గరమున ధరియించి దనుజ♦కాంతునిఁ గని యే
నరిగెద నొక్కఁడనే యిప్పురి నాబలముండుఁ గాక ♦ పోరికిఁ జనినన్. ౨౧

క. ననుఁ గని క్షోభంబందెడు, వనచరులం గోపమడర ♦ భక్షించెద; నా
ననుజోక్తుల విని రావణుఁ,డను; ముద్గరశూలపాణు♦లగు సేనలతోన్. ౨౨

చ. అరుగుము సంగరంబునకు ♦ నవ్వనవాసులు బుద్ధివైభవ
స్ఫురణమునం జెలంగుదురు ♦ పొల్పగు వేగము సాంద్రనిశ్చయం
బరుదుగ వారికిం గలుగు; ♦ నందున నొంటిగనున్న నెట్టులె
త్తరుణమునం బ్రమాదమున ♦ దస్యుఁడు నిల్చిన వార లేపునన్. ౨౩ 2666

తే. దంతములఁ జీల్చి చంపుదు; ♦ రెంతో పూన్కి
గాన వైరి దుర్ధర్షులౌ ♦ కర్బురభటు

---

* ఏవ ముక్త్వా మహారాజః...రాక్షస పుంగవః-అనిమూ.

లను దగం గూడిపొమ్ము నీ♦వును దనుజుల
శత్రుపక్షములం దున్న ♦ సకల నపు౹౹. ౨౮ 2667

క. మనుజేంద్రతనయులను నే,పునఁ జంపుము; వే యేటంచుఁ ♦ బొల్చెడుతేజం
బున నొప్పినరావణుఁ డా,సనంబునందుండి లేచి ♦ సంప్రీతమెయిన్. ౨౯ 2668

తే. మణికృతాంతరమయియున్న ♦ మహితకనక
మాలికను గుంభకర్ణుని ♦ మై నలంక
రించె; మఱియు మహోత్కుఁడై ♦ మించుకుంభ
కర్ణునకు నంగుళీయక♦గణము వరము. ౨౯౹ 2369

సీ. అంగదంబుల నుత్త♦మాభరణంబుల నబ్జవిరోధి య♦ట్లలరుచున్న
రమ్యమౌక్తికపుహా♦రంబును వైచెను; జారుతరామోద♦సాంద్రములగు
వరపుష్పహారాళి ♦ పరుస నొసంగెను కాంతి వెల్గెడు రత్న♦కమ్రకుండ
లముల నాతనిచెవు♦లకుఁ బెట్టి, నంతటఁ బెనుచెవుల నెనంగు ♦ దనుజనాథు

తే. నమజుఁ డాకుంభకర్ణుండు ♦ కనకనిర్మి
తాంగదములఁ గేయూరాళి ♦ నమలపతక
యుక్తమగు నాభరణతతి ♦ నొప్పి సుహుత
దహనుకరణి వెలింగె ని♦తాంతకాంతి. ౨౮౹ 2670

క. దనుజుఁడు శ్రోణిసూత్రం,బున నీలమణుల్ చెలంగ ♦ మును పమృతముఁ గై
కొన వాసుకిఁ జుట్టిన యా,ఘనమందరపర్వతంబు ♦ కరణి వెలింగెన్. ౨౯౹

చ. అని విశిఖప్రహారముల ♦ నందియు వానికి నోర్చి భారమై
కనకమయంబునై చెడక ♦ గాఢతటిత్ప్రభ లొప్పునట్లుగాఁ
గనరయి యున్న మైమఱువుఁ ♦ గప్పుకొనంగ నతండు సాంధ్యమే
ఘనిచయసంవృతాద్రిగణ♦కాంతుని రీతిని బొల్చె నంతయున్. ౩౦౹ 2672

తే. ఎల్లతావుల సొమ్ముల ♦ నెల్లఁ దాల్చి
కరవిధృతశూలుఁడగు కుంభ♦కర్ణుఁ డాత్రి
విక్రమములకుఁ బూనిన ♦ విష్ణుమూర్తి
వలెఁ బ్రకాశించె నిరుపమ♦భాగణముల. ౩౧౹ 2673

క. బలశాలి కుంభకర్ణుం, డలరుచు నన్నయగు రావ♦ణానుకుఁ బ్రీతిం
జెలఁగుచుఁ గౌఁగిట నిడుకొని, వలగొని తల ధరణిసోఁక♦భక్తిఁ బ్రమ్రొక్కెన్.

ఆ. పయనమయ్యె నంత ♦ బలశాలియును మహా,కాయుఁ డలఘునినద♦కలితుఁడైన
కుంభకర్ణుఁ డనిని ♦ గోరి ప్రయాణమా, తరుణమందు దనుజ♦తల్లజుండు.

క. అలరుచు నాశీర్వాదం,బులతో నాతనిని బంపె; ♦ భూరిభయదగూ
పులు రథికులు పెక్కురు ని,స్తులభేరీశంఖముఖ్య♦తూర్యరవంబుల్. ౩౪ 2676

చ. ఉరుతరరీతిఁ బర్వ వివి♦ధోత్తమతీక్ష్ణమహాయుధాళితోఁ
బరఁగుచు సైన్యయుక్తులయి ♦ భద్రగజాశ్వగణంబుతోఁ బయో

ధరరవతుల్యనిస్వనయు♦తంబగు స్యందనపం క్తితోడఁ బో
యిరి రథికోత్తముం డగుచు ♦ నేఘనఁ బొల్చెడు కుంభకర్ణుతోన్. ౩౫ 2677

[1]సీ. కొందఱు రక్కసుల్ ♦ క్రూరసర్పంబుల ఖరవాజిమృగనాథ♦గజమృగముల
నొంటెలఁ బక్షుల ♦ నొక్కరీతిఁగ నెక్కి గురుబలక్రూరుఁడౌ ♦ కుంభకర్ణు
వెంటఁబోయి; [2]రసుర♦విబుధవిరోధియౌ కుంభకర్ణుఁడు పూల♦గురియఁ జేయు
చును బౌరులొప్పంగ ♦ ఘనమగుఛత్రంబుఁ దాలిచి తీక్ష్ణమా ♦ శూలము కర
తే. మందు ధరియించి మదమున ♦ నధికుఁడయ్యె
నల్లఁ ద్రావుటఁ దద్వాస♦నలను మఱియు
మత్తుఁడై పయనంబయ్యె; ♦ మత్తులగుచు
నధికబలులయి భయదాపు ♦ లగుచుఁ గడఁక ౩౬ 2678

క. కరముల శస్త్రము లొప్పఁగ, నురుభీతిని బుట్టఁజేయ ♦ నోపునయనముల్
కర మరుణచ్ఛాయం దగ, గురుకాయము లొప్ప మిగుల ♦ గుంపులుగాఁగన్.

క. నీలాంజనచయమువలెం, గ్రాలెడు కాల్బంట్లు తీక్ష్ణ♦ఖడ్గంబులనున్
శూలపరశ్వధముల నువి,శాలమహాపరిఘములను ♦ జంచద్గదలన్. ౩౮ 2680

ఆ. చెంతఁ జేరనీక ♦ క్షేపణీయములయి
యలరుతాటిబోది♦యులను ముసల
ములను బూని యార్పు♦లొలయ నాతనివెంటఁ
జనిరి; బాహుబలము ♦ ఘనముగఁ దగ. ౪౦ 2681

చ. తనదగుభూరితేజము వి♦తాకు జనింపఁగఁ జేయునట్లు పెం
పునఁ దగ రోమహర్షణముఁ ♦ బుట్టఁగఁజేయు మఱొక్కరూపముం
గొని యతఁడేగె యుద్ధమున♦కున్; మఱి వట్ఛతకార్ముకంబుగాఁ
గనఁబడు విస్తృతిం బరఁగి ♦ కాయము భీకరమై చెలంగఁగన్. ౪౧ 2682

తే. నూఱువింద్లంత వెడలుపు♦నుం జెలంగ, శకటచక్రాక్షుఁడై మహా♦త్త్వాధరంబు
వలెఁ గనంబడి దగ్ధప♦ర్వతమురీతి, నీలమై పెనుదేహము ♦ గ్రాలుచుండ. ౪౨

క. తనవెంటవచ్చు దితిజులఁ, గని చేరంబోయి వక్త్ర♦గహ్వరమును జ
య్యన విప్పి నవ్వి యిట్లని,యెను; మిడుతల నగ్ని తా ద♦హించెడురీతిన్.

క. హరివరులయూథములఁ గ్రో,ధరతిన్ నేనిపుడె చంపఁ ♦ దలఁచితి నాశా
హరివీరులశవ్రులం దే, చరించు వారొటఁ గీడు ♦ సల్పరు నాకున్. ౪౪

సీ. మఱియు నాకోఁతులు ♦ మావంటి క్రీడాపరులకుఁబురోద్యాన♦ములను దిరుగు
చుండుట సొగసుగా ♦ నొప్పుచుండును; గాన వారిఁ జంపఁగ నేల? ♦ [3]యేరికైనఁ

1 సర్పై రుష్ట్రైః ఖరై రశ్వైః-అనిమూ. 2 వినిర్యయౌ దానవదేవశత్రుః - అనిమూ.
3 పురరోధస్య మూలంతు రాఘవ స్సహలక్ష్మణః, హతే తస్మిన్ హతం సర్వం తం వధిష్యామి సంయుః

గనరాని మనపుర♦మును ముట్టడించెడు పనికి మూలము రాముఁ♦డును సుమిత్ర
తనయుండును గద యె♦వ్వనిచేత సర్వము హతమయ్యెనో వాని ♦ ననివధింతు

తే. నతఁడు సమసినమీఁదట ♦ నతనిదైన
సర్వమును హతమగు; నని ♦ సరఁగఁ గుంభ
కర్ణుఁ డివ్విధిఁ బల్కి రా♦క్షసులు కదలి
వడఁకఁ జేయువిధంబునఁ ♦ గడఁగి తమిని. ౮౭ 2686

క. ధ్వనిఁ జేసిరి బెడిదముగా;, దనుజవరుం డతఁడు సుమతి ♦ దర్పమ్మును గై
కొని యునికి నేగుచుండం, గను భయదాకృతుల శకున♦గణములు తోఁచెన్.

క. జలదములు బిడుగులను నుల్కలనుం గడుఁగూడి యట్టి ♦ గార్దభమువలెన్
వెలసెడు [1]నరుణచ్ఛాయన్, గలిగి తగెన్ సాగరవన♦కలితవసుధయున్. ౮౯

తే. వడఁకె; నక్కలు చూడఁగ ♦ భయదరూప
ములను నోటను గడఁగి మం♦టల నుమియుచు
నార్చె; నపసవ్యగతిమండ♦లాకృతులను
దిరిగి కట్టెను బక్షుల ♦ ట్లరుగుచుండ. ౯౦ 2689

క. మాలిక లటు గ్రద్దలు పై, వ్రాలెను; దత్సవ్యనయన♦బాహువు లదరెన్
గ్రాలెడు నుల్క జ్వలించుచుఁ, జాలధ్వనుల్ వరఁగ నాక♦సమునుండి పడెన్.

క. ఖరకరుఁడు కాంతిహీనత, నరుదుగఁ జూపట్టె, వాయు ♦ వప్డు సుఖముగాఁ
జరియింప దయ్యెఁ గర్బుర, వరుఁడంతటఁ గాలబలవి♦వర్ధితుఁ డగుటన్. ౯౧

తే. గగురు వుట్టించుచుం దోఁచి ♦ కఠినతరము
లైన యుత్పాతములఁ గాంచి ♦ యాత్మ లెక్క
సేయ కనికేగె; నంతట ♦ శిఖరిసన్ని
భాంగుఁ డోటఁ బ్రాకారంబు ♦ నంఘ్రిలఁ దగ. ౯౩ 2692

క. గురుజవమున లంఘించుచు, నరుదుగఁ బెనుమేఘవితతి♦యట్లు గనఁగనౌ
హరిసైన్యముఁ గనియెన్; వన,చరు లప్పుడు పర్వతాభుఁ ♦ జంచలనయనున్.

చ. దనుజుని నాతనిం గని వి♦తాకున వాయువిచాలితాభ్రమ
ట్లనుగతభీతులై పఱచి ♦ రంత దిశాతతి; కభ్రతుల్యుఁడా
దనుజుఁడు కుంభకర్ణుఁడు ని♦తాంతభయంకరకీశసైన్య మొ
య్యన జలదంబు భిన్నమగు ♦ నట్లుగ దిక్కుల కేగుచుండఁగన్. ౯౫ 2694

చ. కనుఁగొని సంతసంబునఁ ద♦గన్ ఘనమట్టులు మాటిమాటికిన్
దనగళ మట్టె యెత్తి నిన♦దంబొనరించెను; మేఘగర్జితం

గే-అనిమూ. ఎవ్వనిచేత సర్వము హతమయ్యెనో, ఎవనిచేత నాసమస్తము హతమయ్యెనో వానింజం పెద. ఏలనఁగా నతఁడు హతుఁడుకాఁగా నతనిసర్వస్వము హతమగుచున్నదని యిందలిభావము. ఇదియే మహేశ్వరతీర్థులవారి భావము. 1 అరుణచ్ఛాయన్=అనఁగా స్పష్టముగాఁ గనఁబడని యుపుఁదనముచేత ననియర్థము.

బనఁదగి భీతినిం గొలుపు ♦ నాతనియారవ మాలకించుచున్
వనచరు లొక్కకొందఱు ని♦వారితులయ్యు నికృత్తమూలమై
ఘనరవ మొప్పు సాలతరు♦కాండమునాఁ బడి రుర్వరాస్థలిన్. ౪౭ 2695

క. ఘనబలుఁడు కుంభకర్ణుం, డనుపమునుగు గొప్పపరిఘ ♦ మాత్మకరమునన్
గొని తీవ్రసాధ్వసంబును, వనచరులకుఁ గల్గఁజేసి ♦ భటులుం గొలువన్. ౪౮

ఆ. ప్రళయమందు నేమి♦పనిచేయఁదగుఁ జెప్పు, మనుచు దండనామ♦కాయుధంబు
తనరనున్న యముని♦ధంబునభయదాంగుఁ, డగుచు రిపులఁ జంప♦నరిగె నంత.

అఱువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౬౬ - వ సర్గము.

కుంభకర్ణుఁడు కపులతోఁ బోరుట.

చ. అనుపమకాయుఁ డత్యధిక♦మైన బలంబున విజ్జృంభిగు నా
దనుజుఁడు పర్వతాభుఁడయి ♦ దారుణరీతిని సాలలంఘనం
బును నొనరించి లంక జవ♦మున్ బొలుపారఁగ నిర్గమించి పో
యెను సమరంబుసేయ; నతఁ ♦ డెల్లసముద్రము లట్టె మ్రోఁగఁగన్. ౧ 2698

తే. అశను లట్టె పడంగ మ♦హామహీధ్ర
ములును బగులంగఁ బృథునాద♦ములు చెలంగ
సింహనాదము గావించెఁ ♦ జెలఁగి; యాతఁ
డింద్రయమవరుణులకు జ♦యింపఁ జంప. ౨ 2699

చ. అలవియెగాక భీకరమ♦హాత్ములతో నటరాఁగఁ గాంచి కోఁ
తులు భయమొంది పాఱి; రిటు ♦ తొందఱ దిక్కుల కేగుకోఁతులన్
బలమున నొప్పుమీఱి కపి♦వర్యుఁడునై తగువాలిపుత్త్రుఁ డి
మ్ముఁ గని యాగవాక్షు నలు ♦ భూరిబలున్ గుముదాఖ్యు నీలునిన్. ౩

తే. పిలిచి యిట్లని పలికెఁ; ని♦స్తులపరాక్ర
మముఁ బ్రశస్తకులంబును ♦ మిము నెఱుఁగక
క్షుద్రకపులనుబోలి మీ♦సొంపు దక్కి
యెందుఁ బోయెదరు భయంబు ♦ నిట్లుదాల్చి. ౪ 2701

సీ. ఓసౌమ్యులార! మీ♦రుద్ధతి మాని యిట్లరుగుట బాగుగా ♦ దనికి మరలుఁ
డిట్లు ప్రాణమ్ముల ♦ నెల్లఁ గాపాడుకొనెద రేల? సంగర♦నియతి కీతఁ
డైనవాఁడే కాఁడు ♦ వానరులకు భీతిఁ గల్గింపఁ బుట్టువు నా♦కారముగను
గనఁబడుబొమ్మ యో♦కపులార మనకు నాదనుజులు భీతిఁగూ♦ర్పను బ్రయత్న

తే. మూని యెత్తిన నెఱబొమ్మ ♦ యౌను దీని
విక్రమంబునఁ బాడగు♦విధము సేయఁ

దగునునకుఁ గాన మరలుఁ డి♦త్తఱి ననంగ;
వారలతికష్టమున సమా♦శ్వాసితులయి. ౯ 270

క. ఒకచోటఁ జేరి యందఱు, ప్రకటద్రుమశైలములఁ గ♦రంబులఁ గొనివే
గ కదలి రనికిన్; క్రోధం,బు కడుఁన్ మెఱయంగఁ గపులు ♦ పూనికతోడన్.

చ. అని పొనరించుకాంక్ష మఱి ♦ యత్యధికంబగు రోషమూని యు
త్తినమద మొప్ప నాకరుల ♦ తీఱున నాతనిఁ గొట్టిరట్టి; యా
ఘనబలశాలి యగ్రములఁ ♦ గ్రాలెడుపూవుఁ జెలంగు చెట్లచే
తను బెనుఱాలనెత్తయిన ♦ ధాత్రిధరంబుల వారు గొట్టఁగన్. ౧౦ 270

తే. ఇంచుకయు వాఁడునుం జలి♦యింప కుండె;
నతని తనువు పయింబడి ♦ నట్టిశిలలఁ
పుష్పితాగ్రవృక్షంబులు ♦ భూమిఁబడియె
శకలములుగాఁగఁ బగిలి యా♦శ్చర్యగీతి. ౧౧ 2705

చ. వనములఁగాల్చు హవ్యవహు♦భంగి మదంబున మించి దానవుం
డనిమొనఁ గ్రోధయుక్తుఁడయి ♦ యద్భుతతేజములం జెలంగునా
వనచరవాహినిం గడఁక ♦ వర్ధిలఁ జూర్ణము చేయఁ బూనె; న
వ్వనచరవర్యులందుఁ గడు♦బాహుబలాఢ్యులు కొంద ఱత్తఱిన్. ౧౨ 2706

తే. అతనిచేఁ జిమ్ముఁబడుచు దే♦హములనిండ
నల్లఁ గాఱంగ ధరఁబడి ♦ యెల్లయెడల
నరుణపుష్పద్రుమంబుల ♦ యట్లుపొల్చి;
రంతఁ గొందఱు కపులు భీ♦తాత్ములగుచు. ౧౩ 2707

క. వెనుకకు జూడక యే యొక, వనచరుపై నొకఁడు దాఁట్లు ♦ వైచుచు నిట్లొ
య్యనఁ బాఱిరి; బలవంతుఁడు, దనుజుం డాతండు తమ్ముఁ ♦ దాఱ్కొని చంపన్.

సీ. వనచరుల్ కొందఱు ♦ వార్ధిలో దుమికిరి గగనంబునకుఁ గొంద♦ఱెగసి రందుఁ
గొందఱు భీతిచేఁ ♦ గుందిసముద్రంబు మును తాము దాఁటి వ♦చ్చినపథంబుఁ
బట్టిపాఱిరి; మోము ♦ లట్టు దీనతనొంద మిట్టపల్లములను ♦ బట్టిపోయి
రొకకొంద ఱంతట♦నురుభీతి భల్లూకములు గొన్నిభూరుహం♦బులకుఁ బ్రాఁకెఁ

తే. గొండలను గూర్చి పరుగెత్తెఁ ♦ గొన్ని కడలి
మునిఁగె నొకకొన్ని గుహలఁ దాఁ♦గె నొకకొన్ని;
కపులు కొందఱు భీతిచే ♦ క్షమఁబడినటు
లుండఁ గొందఱు పాఱి రం♦దుండ లేక. ౧౫ 2709

క. [హరులొకకొందఱు నేలఁబ,డిరి కొంద ఱు స్వాంతములఁ గ♦డింది భయమ్మున్
బరఁగన్ మూర్ఛలఁగనుచున్, మరణమునొందినటులొక్క ♦ మాడ్కి గనుండన్.]

క. కనుఁగొని భంగము నొందిన,వనచరులకుఁ బలికె నిట్లు ♦ వలదు పరుగిడన్
వనచరులారా! నిలువుం, డనిచేయుద మింక మరలుఁ♦డని యంగదుఁడున్.

ఆ. భంగమొంది యిట్లు ♦ పాఱి మహీస్థలిఁ, దిరిగి చూచినను మ♦దిం దలంప
మీకు నిలువనీడ ♦ నేకరణిని జిక్క, దనియె నాకుఁ దోఁచె♦డిని నిజంబు.

క. కనుక నిఁకఁ జాలు మరలుం, డనువునఁ బ్రాణముల నెట్టు♦లైనను గావం
గను దలఁతురు కాఁబోలును;, వనచరులారా! వినుండు ♦ బాగుగ నింకన్.

చ. అనుపమవిక్రమంబుగల ♦ యుంపఱు మీరలె యాయుధంబులం
గొనక త్యజించి పాఱఁగని ♦ కోయని భార్యలె నవ్వువారు చ
క్కనిమరియాదతోఁ బ్రదుకఁ♦గాఁ దగువారల కద్ది చావె యా;
మన మసమానవంశముల ♦ మానవిభూషితవర్తనంబులన్. ౨౦ 2714

క. జనియించినవారము మఱి, మనజ్ఞాతిపరంపర లోఁగి ♦ మహీవిస్తృతిఁ గాం
చినయవి కావున క్షుద్రులు, చనువిధమున భీతిఁ బాఱఁ ♦ జనునే చెపుఁడా.

తే. భీతి విక్రమమును బాసి ♦ యీ తెఱఁగునఁ
బాఱుచున్నారు గాన మీ ♦ పౌరుషంబుఁ
గాల్పనే మీ రనార్యులే ♦ గాదె?; మున్ను
సభలలో దంభముల్ పల్కి ♦ జనులు మెచ్చ. ౨౧ 2716

క. మిము మీరె పొగడుకొంటిరి, సముచితము లుగ్రపౌరు♦షము దెల్పఁగఁ జా
లి మనోహరములునౌ నవి, గమనింపుఁ డిచటికి నేగెఁ ♦ గపివరులారా!. ౨౨

చ. అనిమొన నెవ్వఁ డోడి తన♦యంతన ప్రాణములన్ భరించియుం
డునొ యతనిన్ మహాత్ములు గ♦డున్ వచియింతురు భీరువంచు స
జ్జనపరిసేవితంబయిన ♦ చారుపథంబును బూనుఁ డార్తిఁగాం
చినఫలమేమి? నాకు నిఁకఁ ♦ జెప్పుఁడు వానరులార! యుత్తరిన్. ౨౩ 2718

చ. మన మనినుండి పాఱిచని ♦ క్ష్మాస్థలి నెందొ వసించి యుండినన్
గనము చిరాయు వల్పమగు ♦ కాలమె యుందుము, కానఁ బౌరుషం
బున ననిచేసి చంపఁబడి ♦ భూస్థలిపైఁ బడిపోద; మట్టులే
ననితరగమ్యమై తనరు ♦ నట్టి పితామహులోక మందుచున్. ౨౪ 2719

క. జని మరలఁ గాంచకుందుము;, మన మరిఁ జంపుదుమయేని ♦ మానితకీర్తిం
గనుదుము బ్రహ్మస్థానం, బునకున్ మూల్యముగఁ బ్రాణ♦ముల విడుత మిటన్.

ఆ. మండుచున్న యగ్ని ♦ గండుమీఱిన శల
భములు గాంచి మరలఁ ♦ బ్రాణములను
బోవఁజాలనట్లు ♦ భూవిభు శ్రీరాముఁ
గనుచుఁ గుంభకర్ణుఁ♦డును ననుయుతి. ౨౬ 2721

క. మరలి చనంజాలఁడు; సం,గరమున మన మిందఱమును ♦ గ్రవ్యాదున కొ
క్కరునకు వెఱచి పలాయన, పరులమైయె భంగమొంది ♦ పాఱినయెడలన్.

క. మనప్రాణాళిం గాచుకొ,నినయెడలన్ బూన్కి మెఱయు ♦ నియుతిని నార్జిం

చిన కీర్తి యెల్ల నశియించు, చును జుండీ!; యనుచు వాలి♦సూనుఁడు పలికెన్.
క. కనకాంగదుండు శూరుఁడు, ఘనుఁడగు నతఁ డిట్లుపలుకఁ♦గాఁ బాఱెడు న
వ్వనచరులు శూరనింద్యవ,చనముల నిట్లనిరి; దనుజ♦సత్తముఁ డితఁడున్. ౨౮
తే. మమ్ము మార్కొని భయదమౌ ♦ మాడ్కిఁ గొట్టె
నిలువఁగా దిది సమయంబు ♦ పలుకులేల
పాఱిపోదము మాకెన్నఁ ♦ బ్రాణము లన
మధురములుగావె యని యిట్లు ♦ మాటలాడి. ౨౯ 2725
సీ. వనచరుల్ భయదరూ♦పుని భీమనేత్రునిఁ దముఁజంపనరుదెంచు♦దానవేంద్రుఁ
గుంభకర్ణునిఁ గాంచి ♦ క్రోధంబునం జంపుననుభయంబునుబొంది♦చనిరిదిక్కు
లకు; నంత నంగదుఁ ♦ డకలుషచిత్తుండు భయమునఁ బాఱు న♦వ్వనచరులను
జక్కనిపల్కుల ♦ సాలపర్వతభేదనాదిక రామకృ♦త్యములఁ దెలుపు
తే. వాక్కులను వారి మరలించె; ♦ వాలితనయుఁ
డాత్మబుద్ధిబలంబున ♦ హర్ష మొందు
నట్లు పల్కఁగ యూథపు ♦ లందఱర్క
తనయముఖ్యులయాజ్ఞల ♦ వినఁగ నెంచి. ౩౦ 2726
క. నిలువం బడి రనిసేయఁగఁ, దలఁచుచు; ఋషభుండు శరభ♦తార, కుముద, నీ
లులు, మైందుఁడు, ధూమ్రాఖ్యుఁడు, బలశాలిసుషేణుఁడంత♦బరవన మలరన్.
తే. ద్వివిద, రంభ, గవాక్షులు, ♦ వీరుఁడైన
బనసుఁడును, దక్కఁగలవార ♦ లనినొనరుపఁ
జనిరి వారలతోఁ గూడి ♦ *హనుమచనియెఁ
గుంభకర్ణుని మార్కొను ♦ కుతుకమొప్ప. ౩౩ 2728

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

సుగ్రీవుఁడు కుంభకర్ణుని ముక్కు, చెవులు కొఱుకుట.

క. పెనుకాయంబునఁ దగు నా, వనచరు లంగదుని నుడులఁ ♦ బాటించి మృతిం
గను నంత సాహసము నె, మ్మనములఁ గని యుద్ధకాంక్ష ♦ మరలి రనికినై. ౧
చ. హరివరు లంగదోక్తుల స♦మాగతమానసశక్తులై తగం
బరిగతవిక్రమప్రకట♦బాహుబలాఢ్యులునై మనంబులన్

---

* హనుమంతుఁడు పరుగెత్తి మరలి రాలేదు. వారితోఁ జనిరెు నని వ్యాఖ్యలోనున్నది. వాయుపుత్రస్తు నపలాయ్య నివృత్తః. కింతుఋషభాదిభి ర్మిళిత్వా కుంభకర్ణేన సహ యుద్ధార్థం నివృత్త ఇతి జ్ఞేయమ్-అనివ్యాఖ్య. ఇది తెనిఁగింపఁదగినవిషయము కాదని విడువఁబడినదని గ్రహించి మన్నింపవలయు.

మరణము నొందు నిశ్చయము ♦ మైకొని హర్షముపొంగుచుండ సం
గరమునఁ జచ్చునూహలను ♦ గాథరణం బొనరించి రెంతయున్. ౩ 2730

చ. పెనుతనువుల్ చెలంగఁగఁ గ♦పిప్రవరుల్ పృథుసానువుల్ మహీ
జనికరముల్ కరంబులను ♦ సాధ్వసముం గలిగించుచుండ వే
దనుజలలాముమీఁదఁ బడఁ ♦ దారు ప్రయత్నముమీఱఁ బోయి; రం
త నతఁడు దీర్ఘమాతనువు ♦ దర్పము నొప్పుచు నుండఁ గ్రుద్ధుఁడై. ౪౹ 2731

క. కరమున గదఁ గైకొని సం,గరరంగమునందు నాల్గు♦గడలం గవులన్
ధరఁ బడఁగూల్చెను బిండిగ;, హరు లాతని దెబ్బకొకటి ♦ నని మొననార్తిన్.

తే. ఏడు నెనిమిదినూర్లుగా ♦ నిలను వేలు
గాఁగఁ గూలిరి పొడిపొడి♦గాఁ దనువులు
వ్రయ్య; నాకుంభకర్ణుఁ డ♦వార్యకోప
మడర గరుడుండు చెలరేఁగి ♦ యహివితతుల. ౫౹ 2733

సీ. తినునట్లు వనచరు♦లను నెనమండ్రను బదుగురఁ బదునాఱ్వు♦రఁ దగునట్లు
లిరువదిమందిని ♦ నేచి ముప్పదిమందిఁ గరములఁ గైకొని ♦ కరము పిండి
గాఁజేసి భక్షించి ♦ కదనంబునన్ స్వేచ్ఛఁ దిరుగుచుండెను; హరి♦వరు లదెట్లొ
యతికష్టమునను ధై♦ర్యంబూని యొకటిగా నందఱుఁజేరి వృ♦క్షాద్రిహస్తు

తే. లగుచు యుద్ధాగ్రమున నిల్చి ♦ రంతఁ గీశ
తల్లజుండగు ద్వివిదుండు ♦ ధరణిధరముఁ
గరములం బెకలించి త్ర్యా♦ధరశిఖరము
వలెఁ దగిన కుంభకర్ణుపైఁ ♦ బౌరుషమున. ౯ 2734

క. గిరివ్రాలిన మేఘమువలె, బరవశమున నడరె; నంతఁ ♦ బైఁబడఁ జని యా
సురవైరిమీఁద వైచెను, ధరణీధర మట్టివిచి ♦ తరుచరులార్వన్;. ౧౦ 2735

చ. ధరమది వానిపైఁ బడక ♦ తద్భటసంఘముమీఁద వ్రాలె; న
క్కరణి నగేంద్ర మద్ది పడి ♦ కర్బురసేనఁ గలట్టి వాజులం
గరుల రథాళిఁ బేరుగల ♦ కర్బురనాథులఁ బిండిచేసె; నా
హరివరుఁ డంత వేఱొకమ♦హాధరణీధరకూట ముద్ధతిన్. ౧౧౹ 2736

చ. దనుజునిపైన వైవ నది ♦ దానవసైన్యమునందె వ్రాలెఁ ద
ద్ఘనశిఖరాహతిన్ మృతిని ♦ గాంచెను సారథిపంక్తివాజులున్
గనుఁగొన నాస్థలిన్ రుధిర♦కర్దమమే కనుపట్టె; నంత నా
దనుజులు స్యందనాళిపయి ♦ దారుణసింహారవంబు లొప్పఁగన్. ౧౨౹ 2737

తే. ప్రళయకాలాంతకునిఁ బోలు ♦ బాణములను
బరఁగఁజేయుచు నడరి ని♦స్స్వనము లొప్ప
నడరు వానరవీరశే♦ఖరాళిఁ గూల్చి
రతి జవంబున మేటిసా♦హసము పొంగ. ౧౩౹ 2738

చ. గురుబలశాలురౌ కపులు ♦ క్రూరతరంబగుచూడ్కితో మహా
తరువులఁ బట్టి లాగి పెను♦దంతిగణంబును వాజులన్ రథో
త్కరమును సుప్తసంతతిని ♦ దానవులన్ దునుమాడి; రంత నం
బరగతుఁడై మరుత్సుతుఁడు ♦ పర్వతకూటములన్ జవంబునన్. ౧౩ 2739

క. నానావిధవృక్షములన్, దానవవరుపైనఁ గురిసె; ♦ దర్పబలుండౌ
దానవవీరుఁడు వానిన్, మానుగ శూలమునఁ జెండి ♦ మహిఁబడఁ జేసెన్,

చ. దనుజవరేణ్యుఁ డంతఁ గ్రుధ ♦ దారుణశూలముఁ గొంచు నుగ్రమౌ
వనచరసైన్యముం దఱుమ ♦ వాయుతనూజుఁడు పర్వతాగ్ర మొ
య్యనఁ బెకలించి పట్టుకొని ♦ యాతనిముంచట నిల్చె; నంతటన్
ఘనగిరి బోల్కి భీతికర♦కాయమునం దగు కుంభకర్ణునిన్. ౧౭ 2741

క. హనుమయుఁ గని కుపితుండై, తనబల మలరంగ దాన ♦ దానవుఁ గొట్టెన్
దనుజేంద్రుఁడు తద్ఘాతం,బున మేదోరక్తసేక♦మునఁ దనువొప్పన్. ౧౮ 2742

తే. నంత చలియించె; మఱపునా ♦ వింతరీతిఁ
బ్రజ్వలించుచు నురుశిఖ♦రమున నొప్పు
నద్రివలెఁ దగుశూలంబు ♦ నంతఁ ద్రిప్పి
ముని కుమారుండు తీవ్రశ♦క్తిని గ్రహించి. ౧౯ 2743

క. ధరణీధ్రముఁ గ్రౌంచంబును, నరుదుగ భేదించినట్టు ♦ లాహనుమభుజాం
తరమునఁ గొట్టెను; మారుతి, సురరిపుశూలాభిభిన్న♦శుభవక్షుండై. ౧౯

తే. నోట నెత్తురుఁ గ్రక్కుచుఁ ♦ బాటవంబు
దూల మూర్ఛిల్లుచున్ లయ♦కాలమేఘ
గర్జితోపమమై భయం♦కరమునైన
నారవ మొనర్చె; నంత న♦య్యసురవరులు. ౨౦ 2745

చ. హనుమయు బాధితుండగుట ♦ నారసి యట్టు మహాముదంబునన్
ఘనముగ నార్చి; రంతఁ గపి♦కాండము చాలమనోవ్యథన్ మహా
దనుజునిభీతిచేతఁ బ్రవి♦దారణమున్ విడనాడి పాఱె; రం
త నిఖిలకీశనాయకులఁ ♦ దద్బలనాథుఁడు నీలుఁ డార్భటిన్. ౨౧ 2476

ఆ. నిలువరించి బుద్ధి♦బలమునఁ దగుకుంభ, కర్ణుమీఁద గిరిశి♦ఖరము వైచె
దాని వచ్చుదాని ♦ దారుణముష్టిని, నిల్పెఁ గుంభకర్ణుఁ ♦ డల్పమనుచు. ౨౨

క. పిడికిటిపోటున నయ్యది, మిడుగుఱు లడరంగఁ బడియె ♦ మించెడుజ్వాలల్
గడువడిఁ గ్రమ్ముచు నుండం, బొడిపొడియై యద్భుతముగ ♦ భూమీస్థలిపై.

తే. అంత ఋషభుండు, శరభ,గ♦వాక్ష,నీల, గంధమాదను లనువీరు ♦ కపివతంసు
లైదుగురు కుంభకర్ణుపై♦కడరి;భూరి,బలములొప్పమహాకాయు♦నలఘుశౌర్యు!.

క. దనుజునిఁ బర్వతములఁ జెట్లను నఱచేతులను బదము♦లను బిడికిళ్లం
గొని చుట్టుముట్టి; రంతట, వనచరులప్రహారములను ♦ వాని నతండుల్. ౨౬
క. తనువునకు హాయిగా నుం,డినవానిగ నెఱిఁగెఁ గాని ♦ నిర్భరబాధం
గనఁజేయునవిగఁ దలఁపక, యనిసేయం దొడఁగె ఋషభు♦నాత్మకరములల్.
ఆ. కౌఁగిలించుకొనియెఁ; ♦ గపికాంతుఁ డతఁడు త
త్కరనిపీడితుఁడయి ♦ కడుభయంక
రుఁడయి యొప్పి నెత్తు♦రును గ్రక్కుచుల్ ధరఁ
బడియె; నింద్రవైరి ♦ కడఁది బలుఁడు. ౨౮ 2752
క. వనచరహంతయు నగునా,దనుజేంద్రుఁడు ముష్టినిహతి ♦ దర్పంబున నొ
ప్పినశరభు, నీలుజానుహ,తిని,నఱచేతల్ గవాక్షుఁ ♦ దెంపునఁ గొట్టెల్. ౨౯
తే. మఱియుఁ గ్రుధఁబూని యాగంధ♦మాదనుఁ దన
కాలఁ దన్నను వారు త♦ద్ఘాతములకు
నతిశయవ్యథనొంది ర♦క్తాభిషిక్తు
లగుచు మూర్ఛల మున్గుచు ♦ నార్తులగుచు. ౩౦ 2754
క. ధరఁబడిరి ఛిన్నకింశుక,తరువులక్రియ; నాప్లవంగ♦తల్లజులు మహా
త్తరమతులు పడుటఁ గని వే, హరివీరసహస్ర మసురు ♦ నని నొంచుటకై. ౩౧
క. పరుగెత్తి రద్రితుల్యులు, నిరుపమబలులైన ప్లవగ♦నృపు లందఱు నా
సురవైరిపైకి నెగురుచు, నురవడి దంతములఁ గొఱికి ♦ రుద్ధతిమీఱల్. ౩౨
చ. వనచరు లామహాంగు సుర♦వైరిని గోళ్లను గీఱి పండ్లచే
తను వడిమీఱఁగాఁ గొఱికి ♦ దారుణముష్టుల నొంచి జానుపీ
డనములఁ గందఁజేసిరి; గ♦డంగి ధరాధరతుల్యదేహుఁ డా
దనుజుఁడు కుంభకర్ణుఁడు ప్ర♦తాపము మీఱఁగ వేనవేలుగల్. ౩౪ 2757
ఆ. కపులు తన్నుఁ గ్రమ్మి ♦ కాఱియ పెట్టంగఁ, దరువు లట్టె పెరుగఁ ♦ దనరు గిరిని
బోలివెలిఁగె; నంత ♦ భూరిబలుండాతఁ, డందఱను గరద్వ♦యమునఁ బట్టి.
క. తినసాగె గరుడుఁ డహిగణ,మును దినుచందమున; దనుజ♦ముఖ్యుఁడు ప్రీతిల్
వనచరుల నాగలోకం,బున కీడగు వక్త్రవివర♦మున వేసికొనల్. ౩౬ 2759
ఆ. ముక్కుచెవుల రంధ్ర♦ములనుండి వారెల్ల, వచ్చుచుండి రంత; ♦ వారిరాక
నాత్మ నెఱిఁగి మిగుల ♦ నాగ్రహంబున గిరి,సన్నిభాంగుఁ డతఁడు♦సాహసించి.
క. వనచరులఁ జీల్చి భక్షిం,పనుసాగెం; బ్రళయవహ్ని ♦ పగిది భయదమా
తనువలర నొడలు తెలియక, వనచరమృదుమాంసరక్త♦వాహినిచేతల్. ౩౮
క. ధరణిల్ దడువుచుఁ బ్లవగో,త్కరములలోఁ గేళినల్పఁ♦గాఁ దొడఁగె; మహా
త్తరబలుఁడు కుంభకర్ణుం, డురువజ్రముఁ గొనిన నిర్జ♦రోత్తమురీతిల్. ౩౯
ఆ. పాశహస్తుఁడగుచు ♦ భాసిల్లుయముభంగి, శూలపాణియగుచు ♦ శోభిలెనని;

నగ్నిగ్రీష్మకాల ♦ మందు శుష్కారణ్యముల దహించురీతి♦బలము మెఱయ.

చ. వనచరువాహినిం బెలుచఁ ♦ బట్టి దహించెను గ్రోధవహ్నిచే;
దనుజవిదారితాంగులయి ♦ తారు భయంబున వేఱు వేఱుగాఁ
జనుచును వాహినీపతి పో♦సంగమిఁ జాల వికారనాదముల్
వనచరు లట్టిచేసి; రనిఁ ♦ బట్టివధించెను బెక్కురీతులన్
దనుజవరుండు వారలను ♦ దర్పము గన్పడ శూలహస్తుఁడై. ౭౧౪ 2764

సీ. తమ్మిట్లు బాధింపఁ ♦ దాళఁజాలక ఖిన్నచిత్తులై శరణుఁ జొ♦చ్చిరి రఘుప్ర
వరు; నంతవారల ♦ వాసవపౌత్రుండు గని పరాజితులయి ♦ గదలుటమదిఁ
దలపోసి యొకభూరి♦ధరణీధ్రశృంగంబుఁ గరమునఁ బూని ర♦క్కసులు కుంభ
కర్ణునిపరిచరుల్ ♦ గడుభీతిఁ గలఁగంగఁ బలుమాఱు సింహర♦వంబు నిగుడఁ

ఆ. కుంభకర్ణుపైకిఁ ♦ గొంకక యడరి సంగరమునందు వేగ ♦ గదిసి యతని
శిరముపైన వైచె ♦ శిఖరంబు నద్దానిఁ; దచ్ఛిఖరనిహతిని ♦ దనుజుఁ డొంది.

క. పెనుకోపంబున మండెను, దనుజోత్తముఁ డిట్లు మదిని ♦ దారుణకోపం
బును గని కోఁతులు భీతిల, నినదమ్ముడరంగ నాత♦నిపయికి నడరెన్. ౭౨ 2766

ఆ. పరుగువారి యిట్టు ♦ లురుజవంబున వాలి
తనయుపైన శూల♦మును దగంగ
వైచె బలముమీఱఁ ♦ బటుకోపమున; నంత
బలముగలిగి యుద్ధ♦పథముఁ దెలిసి. ౭౩౪ 2767

చ. పరునివిధంబు లన్నియును ♦ బాగుగ నెన్నఁగఁ జాలుఁగాన నా
హరిహయపౌత్రుఁ డట్లు నిశి♦తాయుధ మట్టె తనున్ వధింపఁగా
బరువడిరాఁగ లాఘవముఁ ♦ బన్ని తటాలున దాఁటి వ్యర్థమై
ధరఁబడఁజేసి దాని కడు♦దాపున వేగము వ్రాలి తెంపునన్. ౭౪౪ 2768

తే. కరతలమ్మున నడఁచెను ♦ బరునివక్షు;
మంతఁ బర్వతమంతటి ♦ యాకృతిగల
దనుజుఁ డాతనిదెబ్బకుఁ ♦ దత్తఱిల్లి
కోపమడరంగ మూర్ఛ ము♦న్గుచు నిలఁబడె. ౭౫౪ 2769

క. బలశాలి కొంతవడికిం, దెలివిం గని ముష్టినట్టె ♦ త్రిప్పుచు వెడచే
బలిమిని నంగదుఁ బొడిచిన, నిలవ్రాలె నతండు సోలి ♦ యేపుం జెడఁగన్. ౭౬౪

చ. హరిహయపౌత్రుఁ డిక్కరణి ♦ నచ్చటవ్రాలిన శూల మద్దియే
కరమున వెల్గ నేగె, లయ♦కాలునిరీతిని గీశనాథుపై
కురువడి వీరుఁడైన ప్లవ♦గోత్తముఁ డాబలశాలి దానవే
శ్వరువనుజుండు తన్గదియ ♦ వచ్చుటఁగాంచి మనోముదంబునన్. ౭౭ 2771

తే. అట్టె దుమికె; మహాబలుం ♦ డక్కపీంద్రుఁ
డద్రికూటంబుఁ గరమున ♦ నవధరించి
గిరిగిరం ద్రిప్పుచుఁ వడి ♦ నరిగెఁ బ్రబలుఁ
డైన యాకుంభకర్ణుపై ♦ కతఁడు మించి. ౬౩ 2772

క. తనపై కడరెడు సుగ్రీవునిఁగని వికృతాంగుఁడగుచుఁ ♦ బొంగెడువాంఛన్
వనచరున కభిముఖుండయి, దనుజేంద్రుఁడు నిలిచెఁ బ్లవగ♦తల్లజుఁడంతన్.

క. వనచరశోణితదిగ్ధాంగుని గపిభక్షకుని రణముఁ ♦ గోరుచు నిలుచు
న్ననిశాచరుఁ గని యిట్లని,యెను; నీవని వీరవరుల ♦ నెల్లబలమునన్. ౬౫

చ. ధరఁ బడఁగూల్చి దుష్కరము ♦ దారుణమున్ గలభూషణంబునై
పరఁగెడుపోరు సల్పితివి ♦ భవ్యయశంబును బొందినాఁడ వా
హరులను మ్రింగినావు ప్లవ♦గావళి మానుము ప్రాకృతుల్ గవుల్
సరియగువారె నీకు దను♦జప్రవరా! యిదె చూడు నాదెసన్. ౬౬ 2775

క. ధరణీధరం బిదె వైచెదఁ, బరమంబగు నొక్కదీని ♦ పాటు సయిపుమా
దురమున ననునావనచర, వరువాక్యము సత్యధైర్య♦పరియుతము తగన్.

క. విని రాక్షససింహుండా,తనితో నిట్లనియె నీవు♦ధాతకు మనుమం
డనఁబడువాఁడవు ఋక్షర,జునిపుత్త్రుఁడ వతులపౌరు♦షుండవు సుమ్మీ!. ౬౮

క. ఇన్నియు నీకుం గలవని, మున్నె తెలిసినవి మాకు ♦ ముందుగ నామ్రో
ల న్నీవు పాటపాడెద, వన్నా! యిఁకఁ జాలు ననియె; ♦ నంత రవిజుఁడున్.

క. తను గుఱిచి కుంభకర్ణుం, డనూనపరిహాస మొప్ప ♦ నాడినపలుకుల్
విని వజ్రాశనిసన్నిభ, మననొప్పెడి పర్వతంబు ♦ నతిభయదంబున్. ౭౦ 2779

క. చలియింపఁజేసి వక్షస్స్థలమునఁ దాఁకించె నదియు ♦ ...

ఆ. తగిలి చూర్ణమయ్యె ♦ దానిని గని కోఁతు, లతివిషాద మంది ♦ రసురులెల్ల
ముదముమీఱ శబ్ద♦ముల దిక్కులదరంగఁ, జేసి; రంత దనుజ♦సింహుఁ డిట్లు.

చ. ధరణిధరాగ్రఘాతమునఁ ♦ దారుణకోపము నొంది దానభీ
కరమగునాస్యముం దెఱచి ♦ గాఢరవంబు నిగుడ్చుచున్ మహా
త్తరచపలాభశూలము ను♦దాత్తగతిం జలియింపఁజేసి యా
హరిపతిఁ జంపవైచె వెస ♦ నాతనిపైఁ దనశక్తి యేర్పడన్. ౭౩ 2782

చ. అనిలకుమారుఁ డాక్షణమె ♦ యచ్చటికేగి సురారి దోర్బలం
బున నటు వైవ సూర్యసుతు ♦ పొంగడఁగింపఁగ వచ్చు శూలమున్
గనకసుహారజుష్టమును ♦ గాంచి కరంబుల దానిఁబట్టి పెం
పునఁ దునియంగఁ జేసెఁ దన♦పూర్ణబలంబు గనంబడంగఁడున్. ౭౪ 2783

క. హరితల్లజుఁ డతిముదమున, నరుదుగఁ గాలాయసమయ♦మయి భారువులం
బరికింప సహస్రమునకు, సరియగు భారమున మించఁ ♦ జాలినదానిన్. ౬౪

తే. శూలమును జానువుననుంచి ♦ చూర్ణ మొనరఁ
జేసెఁ; బవమానతనయుని♦చేత నిట్లు
భగ్నమౌ శూలమును గాంచి ♦ ప్లవగవితతి
యార్చి *నలుదెసలకు బాఱె ♦ నతిముదమున. ౬౫ 2785

చ. వనచరు లెంతొ మోదమున ♦ భగ్నమహాసురశూలవర్యముం
గొని ప్రమదంబునన్ మిగిలి ♦ గాఢమృగేంద్రరవంబు లొప్ప నా
యనిలజుఁ బూజచేసిరి; మ♦హాబలుఁ డాసురపుంగవుండు మిం
చినవరశూల మవ్విధిని ♦ జేవఁ దొఱంగి విభగ్నమౌటకున్. ౬౭ 2786

సీ. మనమునఁ గోపించి ♦ మండుచు లంకాఖ్యలయపర్వతమునుండి ♦ నియతిశృంగ
మును బెకలించి యా♦వనచరపతిఁ జేరి దాని వైచె; ధరాగ్ర♦దారుణాహతి
మూర్ఛిల్లి సంగర♦భూమి నాతఁడు పడె; సుగ్రీవుఁ డిట్లని♦క్షోణి మూర్ఛ
మునుఁగుచుఁబడిన నా♦దనుజులందఱు ప్రహర్షముననార్చిరి;దను♦జప్రవరుఁడు
తే. సంగరంబున ఘోర మా♦శ్చర్యమునగు
విక్రమముగలవనచర♦విభునికడకు
నరిగి యతిభీతికరమగు ♦ ననిలుఁ డబ్ధ
మును వలెం బట్టుకొనిపోయె ♦ ఘనబలమున. ౬౯ 2787

చ. కనకమహీధరప్రతిమ♦కాయుఁడు దానవవీరుఁ డంత నా
వనచరు భీమమేఘనిభు ♦ బాహుబలంబున నెత్తికొంచుఁ బెం
పునఁ దగి యున్నతంబునయి ♦ పొల్చెడుశృంగముగల్గు మేరువో
యనునటు భాసిలెన్; మఱియు ♦ నాదనుజప్రవరుండు వీరుఁడై. ౭౦ 2788

తే. సూర్యసుతునెత్తుకొని రాక్ష♦సులు నుతింప
వనచరేంద్రుఁడు పట్టువ♦డెనె యటంచు
నచ్చెరువునొంది నిర్జరు ♦ లవుడుచేయు
ధ్వనుల వినుచును బోయె యు♦ద్ధమును వదలి. ౭౧ 2789

చ. హరిహయతుల్యవిక్రముఁ డ♦హార్యబలుండు శచీశవైరి యా
సురరిపుసోదరుం డపుడు ♦ సూర్యసుతున్ గ్రహియించి యాత్మలో
హరిపతి వీనిఁ గైకొనిన ♦ నారఘువర్యులతోఁ జెలంగు వా
నరబలమెల్లఁ జిక్కినటె ♦ నాకనుచుం దలపోసె నెంతయున్. ౭౨ 2790

చ. వనచరసేన తల్లడిలి ♦ పాఱుటయున్ రవిసూతి కుంభక
ర్ణనికరమందుఁ జిక్కుటయు ♦ నొచ్చి వెతంగనుచుంటయుం గనుం

* హ్యాష్టా నవాద బహుళ స్సర్వత శ్చాపి దుద్రువే-అనిమా.

గొని మతిమంతుఁ డాపవను♦కూరిమిపుత్త్రుఁడు స్వాంతమందు ని
ట్లని తలపోసె; నీవనచ♦రాధిపుఁడే యిటు చిక్కెనే కటా. ౭౪ 2791

క. ననుఁబోటి కేమి యిఁకఁ జే,యనగును నాకెదురొనర్ప♦న్యాయమొ నేఁడా
ని నజస్రము జేయుదుఁ జ,క్కనిరీతిఁగ నొందుసేయఁ♦గాఁ దగ దెవుడున్. ౭౫

క. గిరియంతవాఁడనై యీ,సురవైరిం జంపువాఁడ ♦ శూరత్వమునన్
దురమున నీతనిఁ బిడికిటఁ, బరుషంబుగఁ బొడిచి యవయ♦వంబులు పొడిగన్.

క. అని వధియించి కపీశ్వరుఁ, డనుమోదము నొంద వీని♦దగుబంధంబుల్
గనకుండఁగ విడిపించిన, ననిఁ గపులందఱు ప్రహృష్టు♦లౌదురు గాతన్. ౭౬

క. ఈరాజే సురదనుజమ,హోరగు లొక్కటిగఁ జేరి ♦ యుద్ధంబునఁ ద
న్నారూఢిగ గ్రహియించిన, నేరిమి విడిపించుకొనఁగ ♦ నేర్చును దానే. ౭౭

సీ. కపిపతి యితఁడు సం♦గరమున నాకుంభకర్ణుఁడు వైచిన ♦ క్ష్మాధరప్ర
హారమునం జొక్కి ♦ యందుచేఁ దనుఁదానె తెలియకున్నాఁడని♦తలఁచువాఁడ
నీముహూర్తమునందె♦యితఁడు మూర్ఛను దేరి యీమహాజన్యమం♦దెల్లకపుల
కును దనకును హిత♦మని దేనిఁ దలఁచునో దానిఁ జేయుంగాక; ♦ ధరణివిభుఁడు
తే. కష్టములఁ జిక్కి భృత్యుండు ♦ కడఁగి వాని
నెట్లొ విడిపింపవచ్చునే ♦ నట్టుపతిని
నిపుడు విడుపింతునేని య♦హీనవిక్ర
మాఢ్యుఁడగు వీనియప్రీతి ♦ కంత మున్నె?. ౭౦ 2796

క. కీరితియు శాశ్వతముగా, ధారణి నశియించుఁ గానఁ; ♦ దానై శౌర్యం
బీరాజు చూపునని నే, నూరకయుండెదను వేచి ♦ యుద్ధస్థలిలోన్. ౭౧ 2797

క. పతివచ్చుదనుక నీకపి,తతిఁ బొఱెడుదాని సత్వ♦థంబును గన స
మ్మతి మాటలాడుచుండెద, నితరమ్మును మాని యనుచు ♦ నెంచిహనుమయున్.

క. వనచరసైన్యం బద్దా,నిని దిక్కుల కేగనీక ♦ నిలిపెను ధైర్యం
బున; నంతఁ గుంభకర్ణుఁడు, వనచరనాయకుని గదలు♦వాని బలమునన్. ౭౨

చ. కరములఁ జిక్కఁబట్టుకొని ♦ గాఢరయంబున మేడలందు గో
పురములఁ జర్యలందుఁ దమిఁ ♦ బొంగుచు రాక్షసులెల్ల నిల్చి సుం
దరసుమవృష్టులం గురియఁ ♦ దాను బురంబును జొచ్చె; నంత ని
ర్భరబలుఁ డర్కసూనుఁడును ♦ భవ్యసుగంధజలంబు లాజలున్. ౭౩ 2800

క. దనుజునిపైఁ గురియఁగఁ ద,జ్జనితలసచ్ఛీతలతను ♦ జక్కఁగ మేనె
ల్లను దడియుట నృపమార్గం,బును జల్లఁగనుంట సంజ్ఞ ♦ పొలయఁగ నంతన్.

తే. మెల్లమెల్లనఁ గాంచెను ♦ మెలఁకువ; నవు
డమ్మహాత్ముఁడు శ్రమమొంది ♦ యధికకష్ట
మున నదెట్టులొ తెలివొంది ♦ ఘనబలయుతుఁ
డైన యాకుంభకర్ణభు♦జాంతరమున. ౭౫ 2802

క. తానుండియె లంకాపుర, మానవవిభుమార్గమును గ్ర♦మంబునఁ గనుచుక్
దానిట్లు తలఁచెఁ దనలో, నేనిపు డిటు పట్టువడితి ♦ నీచునిచేతక్. ౨౭½ 2803

క. ప్రతికారమేమి చేయక్, హితమగు నిత్తఱిని గపుల ♦ కెల్లను నేనే
జతనము సేసిన నిష్టము, హితమునగుక్ దాని నట్టు♦లే చేయఁదగుక్. ౨౮

క. ఒనరింతు నిప్పుడే నే, ననియెంచి కపీంద్రుఁడైన ♦ యర్కభవుఁడు చ
క్కనివాడిగోళ్ల నమరే,శునివైరిశ్రుతిద్వయంబు ♦ శోభిలుదానిక్. ౨౮½

*ఆ. అట్టి గిల్లి పండ్ల ♦ నాతనిముక్కును, గొఱికికొనుచుఁ గాళ్లఁ♦గుంభకర్ణు
నంసగండదోర్ద్వ♦గాంతరములఁ దన్నెఁ,దనకుఁగల్గు బలము♦నను శ్రమపడి.

చ. దనుజవరేణ్యుఁ డంతఁ గపి♦తల్లజుచేఁ దనముక్కు గర్ణముల్
పనివడిఁ ద్రుంపఁగాఁ బడిన♦భంగికి దానికిఁ దోడు ప్రక్కలా
తనిచరణాహతిం గనుటఁ ♦ దద్దయుఁ బీడితుఁడౌటకు న్మనం
బునఁ గడునాగ్రహించె మెయి ♦ బోరన రక్తము గాఱుచుండఁగక్. ౨౨

తే. వనచరునిఁ ద్రిప్పి ధరణిపై ♦ వైచి నలిపె;
భీమబలుఁడైన దనుజుండు ♦ పిండిసేయ
దనుజాలందఱు బహుభంగు♦లను గఠోర
తాడనంబుల నొప్పింపఁ ♦ దాజడియక. ౨౩ 2808

క. హరిపతి యాసుగ్రీవుఁడు, త్వరగా నభ్రమున కెగసి ♦ వనచరు లార్వక్
ధరణీశుఁ జేరె మరలక్;, సురవైరిలలాముఁడు బల♦శోభితుఁడయ్యెక్. ౨౩½

క. తనముక్కు సెవులు తునియం,గను నెత్తురుగాఱ ఝురని♦కాయయుతంబౌ
ఘనగిరిపోలికఁ గన న,య్యెను; శోణితసిక్తతనుఁ డ♦హీనబలుండుక్. ౩౦½

ఆ. భీమవిక్రముండు ♦ పృథుకాయుఁడు నగునా,కుంభకర్ణుఁ డంత ♦ ఘోరయుద్ధ
భూమివంకఁ దిరిగి ♦ పూన్కిని మరల యు,ద్ధంబుఁ జేయనెంచెఁ♦దనమనమున.

క. నీలాంజనచయమువలెం, గ్రాలుచుఁ గోపంబు మించఁ♦గా రక్తం బం
గాళిని నిండఁగ సంధ్యా,కాలాంబుదమ ట్లతండు ♦ కడు వెలిఁగె నటక్. ౩౨½

సీ. తనచేతినుండి యా♦వనచరనాథుండు తప్పించుకొనిపోవ ♦ దనుజనాథు
తమ్ముండు క్రుద్ధుఁడై ♦దారుణాకృతి మీఱ మరల యుద్ధముసేయఁ♦బరుగులెత్తు
చును సాధనమ్ము లే♦మిని నెంచి భయదమౌ ముద్గరమునుగొనె; ♦ భూరితేజుఁ
డాకుంభకర్ణుఁ డ♦త్యంతశీఘ్రంబునఁ బురిని వెల్వడి యుగ్ర♦తరముగాఁగఁ

తే. గనఁబడుచునున్న యక్కపి♦గణము సొచ్చి
ప్రజ్వలించెడు ప్రళయాగ్ని ♦ ప్రజలఁ బోలె
యుద్ధమున మ్రింగఁ జొచ్చె ని♦ట్లురవడిఁ గపి
బలము లోపలఁ జొచ్చి యాఁ♦కలి వెఱవున. ౩౪½ 2813

* దధంశ పార్శ్వేషుచ కుంభకర్ణమ్-అనిమూ. పాదాభ్యాం విధదా రేతి శేషః-అనివ్యాఖ్య.

క. ¹వనచరమాంసము రక్తము, ననువుగఁ గ్రోలంగఁదగు మ♦హాశన్ మోహం
బునఁ దెలియక రాక్షసులను, వనచరులఁ బిశాచగణము ♦ భల్లుకగణమున్.

క. తినుచుండె; విలయకాలం, బున మృత్యువు ప్రజలఁ ద్రుంచు♦పోలికఁ గపివీ
రనికరముల భక్షించెను;, దనుజుం డతికోప మడరఁ ♦ దనపూన్కి గతిన్.

తే. వానరుల రాక్షసులఁ బట్టి ♦ వరుస నొకరి
నిద్దఱిని మువ్వురను మఱి ♦ యేఁచి పెక్కు
మంది నొకచేత గ్రహియించి ♦ డెంద మలర
వదనగహ్వరమున యందు ♦ వైచుకొనుచు. ౯౬ 2816

క. తాను మహాబలవంతుఁడు, గానన్ వానరులు గొప్ప♦క్ష్మాధరములచే
మేనున మోఁదుచునున్నన్, వానిన్ లెక్కింప కొక్క ♦ భంగిం దినుచున్.

తే. కపులమేదస్సు నెత్తురు ♦ కడుఁ బ్రవాహ
ములుగ దౌడలనుండి యే♦ఱులుగఁ గాఱఁ
దిరుగుచుండెను; క్రూరుఁడౌ ♦ సురవిరోధి
తమ్ము భక్షింప నోర్వలే ♦ కుమ్మలించి. ౯౮ 2818

క. శరణము శ్రీరాముం డని, పరికించిరి; దనుజుఁ డంత ♦ బహుళక్రుధ వా
నరులం దినుచున్ వేగమ, పరుగెత్తెను వారివెంటఁ ♦ బడి మోహమునన్.

తే. ఏడునెనిమిదివందల ♦ నిరువదిశత
ములను ముప్పదివందలఁ ♦ గలిసి హస్త
ములను బిగియంగఁబట్టి యి♦మ్ముల నదుముచుఁ
దినుచుఁ బరుగెత్తుచుండె వా♦రిని దఱుముచు. ౧౦౦ 2820

క. ²అత్తఱి శత్రుపురంబుల, మొత్తముగాఁ గూల్చి విజయ♦మును గాంచుగుణా
యుత్తమతి సుమిత్రాత్మజుఁ, డుత్తలపడి వారిఁ జూచి ♦ యుగ్రక్రుధచేన్.

క. అనిఁ గావించెను; వీర్యం, బునఁ బొల్చెడు లక్ష్మణుండు ♦ పూర్వామరుమే
నున నాఁటె సప్తశరముల, ఘనశరముల నట్టె తొడిగి ♦ క్రమ్మఱ నేసెన్.

క. అతిబలుఁడు కుంభకర్ణుఁడు, వితతాంబకవృష్టి దాని ♦ విరియించుచు ను
ద్ధతిలక్ష్మణు మీఱి పరా,హతిధరణీయుఁ బగుల³ రాము♦నని మార్కొనఁగన్.

క. చనియెను; దశరథతనయుఁ డ,తని గని రౌద్రాస్త్ర మొకటి♦ధనువున సంధిం
చి నిశితబాణంబుల నా,తనివక్షము గాఢ నేసెఁ ♦ దద్బాణహతిన్. ౧౦౪

తే. క్రుద్ధుఁడై సత్వరంబుగఁ ♦ గుంభకర్ణుఁ
డారఘూత్తము పైఁ బడ ♦ నరుగు వేళ

---

1 చఖాద రక్షాంసి హరీన్ పిశాచాన్-అనియూ. 2 పరపురంజయః-అనియూ. 3 రామ మేవా భిదుద్రావ-అనియూ.

నతనివదనంబునుండి వా♦తాగ్నివంటి
జ్వాల లొక్కట వెలువడె ♦ భయదరీతి. ౧౦౫ 2825

చ. దనుజలలాముఁ డత్తఱిని ♦ దత్కరముక్తశితాస్త్రవిద్ధుఁ డ
య్యును బరమక్రుధం గొనుచు ♦ యుద్ధమునం గపులందఱున్ భయం
బునఁ బరుగెత్త ఘోరరవ♦మున్ జనియింపఁగ నార్చుచున్ జవం
బునఁ బరువెత్తె రాఘవునిఁ ♦ బోరున నొంచెడు వాంఛ మించఁగన్. ౧౦౬

తే. నెమలియీఁకలుగట్టిన ♦ నిశితబాణ
ములను రాముఁడు తద్వక్ష♦మును గడంగి
యుచ్చిపోవంగ నేయ నా♦యురుబలుండు
సోలెఁ జేనున్నగదయును ♦ నేలఁబడియె. ౧౦౭ 2827

క. కరగతఖడ్గాద్యాయుధ, పరికరములు భూతలమునఁ ♦ బడి చెదరె; మహా
త్తరబలుఁడైన యతం డట, నిరాయుధుం డౌట నెఱిఁగి ♦ నియతి దలిర్పన్.

క. చరణంబులఁ బిడికిళ్లను, దురమొనరించెను; శరాళి ♦ తోరంబుగ ని
ర్భరరీతి మేనఁ గ్రమ్మిన, నిరంతరాసృక్ప్రవాహ♦నిచయయుతుండై. ౧౦౯

క. సెలయేళ్లతోడఁ గూడిన, పొలుపగుభూమీధరంబు ♦ పోలిక నొప్పెన్;
గలయం దనువున నెత్తురు, పొలయంగాఁ దీవ్రకోప♦భూయిష్ఠుండై. ౧౧౦

చ. వనచరభల్లుకాసురులఁ ♦ బట్టి వడిన్ వడి మ్రింగుచున్ దురం
బునఁ జరియించుచుండె; భయ♦ముం గలిగించెడు విక్రమంబు నొ
ప్పిన దనుజోత్తముం డగుచు ♦ భీమయమోపముఁ డౌచు దోర్బలం
బునఁ దగి కుంభకర్ణుఁ డొక♦భూరిభయంకరశైలకూటమున్. ౧౧౧ 2831

చ. కరమునఁ ద్రిప్పి రామనృప♦కాంతునిపైఁ బడవైచె; నద్దిపై
కురవడి రాకమున్నె పురు♦షోత్తముఁ డారఘురాముఁ డేచి యం
తరమున భర్మచిత్రితని♦తాంతభయంకర, లక్ష్యభేదనా
తురశరసప్తకంబునను ♦ దోడనె త్రుంచెఁ గపీంద్రు లార్వఁగన్. ౧౧౨

క. కనకాచలకూటము నాఁ, దనరుచుఁ గొంతులఁ జెలంగి ♦ దర్పమ్మున నా
*వనచరశతద్వయముపైఁ, గిని బొంగుచు నడరఁ గాంచి ♦ కినుకవెలయఁగన్.

సీ. రాఘవుం డుగ్రశ♦రంబుల నాతని ధరఁ ద్రెళ్లఁగాఁ జేసెఁ ♦ దత్సమయము
నందు ధర్మాత్ముఁడై ♦ నట్టి లక్ష్మణుఁ డరి వధియింప నెంచి ని♦ర్భరముతోడఁ
దదుపాయముల నెల్లఁ ♦ దగుభంగిఁ దలఁచుచు నిట్లని పల్కెను; ♦ నీదనుజుఁడు
శోణితవాసనఁ ♦ జొక్కి మత్తుండయి యుండుటఁ గపులని♦యును దనుజుల

తే. నియును దెలియఁడు తనవారి♦నిం బరులను
బట్టి భక్షించుచున్నాఁడు ♦ వనచరవిభు

* ద్వేశతే వానరేంద్రాణాం పతమాన ముపాతయత్-అనిమా.

లందఱును వీని పై నెక్కి ♦ యుట్టి నిల్చి
యుండ్రు గాక భ టేశ్వరు ♦ లొప్పురీతి. ౧౧౬ 2834

క. బల మలర యథార్థ ముగా, నలు ప్రక్కల నిల్చి ప్రచల♦నము నందక యే
నిలిచెడు నటు నిల్తురుగా, క;లలి నిటు లొనర్ప దుష్ట♦కర్బురుఁ డితఁడుఌ. ౧౧౭

క. గురుభారపీడితుండై, ధరఁబడు నిక్కాలమందు ♦ దాన నిచటి వా
నరులం జంపక యుండును, ధరణీశ్వర! యనిన నృపతి♦తమ్ముని నుడులఌ. ౧౧౮

క. విని మతిమంతుండగు నా, తనిపలుకులరీతిఁగా ము♦దంబునఁ గపులె
ల్లను గుంభకర్ణుపైఁ జ,య్యన నెక్కిరి; దనుజవర్యు ♦ డప్పనికి మదిఌ.౧౧౯

ఆ. కోప మడర దుష్ట♦కుంజర మటు రేఁగి, హ స్తిపకులఁ జెండు ♦ నట్లు వేగ
కపులు ధరణిని బడఁ♦గా విదళించెను;,విగళితమగు కీశ♦వితతిఁ గాంచి.౧౨౦

క. తనమనమున రాముండీ, దనుజుఁడు దుష్టాత్ముఁ డనుచు ♦ దలపోసి మహో
ధనువుం గొని జవమున నా,తనిపైకిం జనియెఁ గ్రోధ♦తామ్రాక్షుండై.

క. వీరుం డారఘురాముఁడు, క్రూరేక్షణముల జగంబుఁ ♦ గూల్చునటుల నా
ఘోరాకారుని జూచుచు,వీరకపుల్ కుంభకర్ణు ♦ భీతి వడఁకుచుఌ. ౧౨౧

తే. వెఱఁగుపడియున్న వారాట ♦ విపులమోద
మంది తనుఁజూడఁగా రోష ♦ మడర నతనిఁ
జంపఁ బైఁబడఁబోయె; నా♦త్మావిభుండు
భుజగతుల్యంబుగాఁ గడుఁ ♦ బోలి వెలసి. ౧౨౨ 2841

క. ఘనతరగుణయుతమగుచుం, గనకవిచిత్రంబునగుచుఁ ♦ గ్రాలెడుచాపం
బును గొని యుత్తమకరవిత,తిని గలతూణీరముల న♦తిస్థిరభంగిఌ. ౧౨౩

క. ధరియించి వనచరుల ని,ర్భరమోదం బలరుచుండ ♦ భయ మడఁగంగా
గర మాశ్వాసించుచుఁ దా,నరిగెఌ దనుజుఌ వధించు ♦ నాశయమొప్పఌ.

క. బలశాలి పరమదుర్జయుఁ, డలఘుపరాక్రముఁడునైన ♦ యారాముం డి
మ్ముల వానరసంయుతుఁడై, సలక్ష్మణుండగుచు వెడలె ♦ సంగరకాంక్షఌ. ౧౨౪

*క. గురుతనుని మకుటధారిని, నరిందముని రక్తసంప్లు♦తావయవుని దు
ర్భరబలునిఁ గుంభకర్ణుని, హరిభీకరుఁ గాంచె; నంత ♦ నయ్యసురుండుఌ.

సీ. కుపితదిగ్గజమట్లు ♦ కోఁతుల వెదకుచుఁ దఱిమికొట్టుచు ఘోర♦దనుజపరివృ
తుండయి కనకాంగ♦దుండయి వింధ్యమందరపర్వతాభుఁడై ♦ ధరణిమీఁద
ఘనములు దూరమా♦ర్గమునుండి వృష్టినిగురియించునట్లు నె♦త్తురు వదనము
నుండి క్రక్కుచు,నాల్క♦నొగిర క్తమునునాకికొనుచును శోణితా♦క్తుఁడయికపుల

* స దదర్శ మహాత్మానం కిరీటిన మరిందమం, శోణితాప్లుతసర్వాంగం కుంభకర్ణం మహాబ
లమ్-అనిమా.

తే. నట్టి మర్దించుచుం బ్రళ♦యమున నున్న
యముని పోలికఁ గనఁబడి ♦ యగ్నిరీతి
వెలుఁగు నాగాత్మసోత్తము ♦ వింతగఁ గని
చాపగుణమును సారించె ♦ భూపవరుఁడు. ౧౨౯ 284

ఉ. దానవసత్తముం డపు డు♦దాత్తరఘూత్తము చాపఘోషముల్
దాను గఠోరరీతి విని ♦ దానికి నోర్వక యాగ్రహమ్ము వే
మానసమందుఁ బూని రఘు♦మండను మీఁదికి నేగె మార్గ్గానం
గా, నని వాతధూతఘన♦కల్పుని, [1]వాసుకిభోగబాహునిన్. ౧౩౦ 284

[2]చ. ధరణిధరాభు నాదనుజ♦తల్లజుఁ డన్నని మార్గ్గనంగ స
త్వరముగ వచ్చువానిఁ గని ♦ పల్కె రఘూత్తముఁ డిట్లు; రమ్ము క
ర్బురగణపా! విషాదమును ♦ బూనకు నన్నను మా నిసుం గొనం
గరమున విల్లుఁదాల్చి శర♦కాండము లూనియె నిల్చినాఁడఁ జూ. ౧౩౧ 2841

చ. అమరగణేశవైరి వని ♦ నాత్మను నిన్నును నీవె యెన్నఁబో
కుము, రఘురాముగాఁ గుజన♦కోటిలయాంతకుఁగా నెఱుంగుమా
క్షమ నీకఁ గొంతసేపటికె ♦ కాయముఁ బాయును నీదుప్రాణముల్;
అమరపదంబు చేరుదువు ♦ హర్షము నొందెద వింకఁ జూడుమా. ౧౩౨

చ. అనవిని కుంభకర్ణుఁ డపు ♦ డాతని రామునిగా నెఱింగి ప
క్కన వికృతస్వరంబుగను ♦ గోరిక నవ్వుచు భూరికోపముం
గని కపులెల్లఁ బాఱఁ గపి♦కాంతుల గుండియ లట్టె ప్రీలఁగాఁ
జని రఘువర్యు మార్గ్గనియెఁ; ♦ జక్కని తేజము గల్గునాతఁడున్. ౧౩౩

ఆ. వికృతముగను మఱియు ♦ భీమంబుగా మేఘ
గర్జనంబు పోల్క♦గాఁ బ్రహాస
మొప్ప రాముఁ గాంచి ♦ యప్పు డిట్లని పల్కె;
వినుము రామ! భూప ♦ వినుతనామ!. ౧౩౪ 2851

క. వనిఁ గన్పడిన విరాధుం,డనుగాను గబంధనాముఁ♦డనుగాను ఖరుం
డను గా నలమారీచుం,డనుగా నయ్యింద్రసూనుఁ♦డనుగాను జుమీ!. ౧౩౫

ఉ. నేననఁ గుంభకర్ణుఁడను ♦ ని న్ననిమార్గ్గన వచ్చినాఁడఁ బెం
పూనినవాఁడఁ జూ! యిదిగో ♦ యుగ్రము నాయసనిర్మితంబునై
గానఁగ భూరివిస్తృతిని ♦ గ్రాలెడు నీఘనముద్గరంబు, నే
దీననె మున్ను దానవుల ♦ దేవతలం గడునోర్చి గెల్చితిన్. ౧౩౬ 2858

క. వినుమా! వికర్ణనాసుఁడ, నని చుల్కఁగఁ జూడఁబోకు ♦ మవ్వి తెగుటచే

---

1 భుజంగరాజోత్తమభోగబాహుమ్-అనిమూ. ఇట భుజంగరాజు అనఁగా వాసుకి యని గ్రహింపఁదగు. పెక్కుతావుల నిట్లె చెప్పఁబడియున్నది 2 ఆగచ్ఛరత్క్రోధసమావిష్టాద మవస్థితో ఽహం ప్రగృహీతచాపః-అనిమూ. నిన్నుధరింప నిలిచి యున్నాఁడ నమ్ము. అనిభావము.

తను నాకు స్వల్పపీడయుఁ, గనఁబడకున్నయది యింక ♦ త్క్ష్మాపతివర్యా!. ౧౩౭౺

సీ. ఇక్ష్వాకువంశమ♦హీపతితిలకమా! మద్దేహమున విక్ర♦మమ్ము నెల్లఁ
జులకఁగాఁ జూపుమా!♦చూచి యంతటఁ బౌరుషమునీదు విక్రమ♦మమరనాత్మ
నింతమాత్రంబని ♦ యెఱిఁగి భక్షించెద నిను; ననుకుంభక♦ర్ణునివచనము
లను విని రాఘవుం♦డును సుపుంఖములయి తనరుబాణాళు ల♦తనిపయిఁ గడుఁ

తే. బూన్కి మెఱయంగ వైచె; వి♦బుధవిరోధి
వజ్రసమవేగములగు నా♦బాణనిహతుఁ
డై రవంతయుఁ గలఁగక ♦ యార్తినొంద
కశ్లె నిలిచెను రాముఁ డ♦త్యద్భుతపడ. ౧౩౯౺ 2855

క. శరముల వేసిన పూర్వము, వరసాలద్రుమము లేదు ♦ వానరపతియై
పరఁగెడు వాలియుఁ ద్రెంపఁబ,డిరొ యాబాణములు మఱి క♦డిందితనువులన్.

తే. వజ్రసమవేగమునను బ్ర♦భావిశేష
మునను జెలఁగియుఁ గుంభక♦ర్ణునితనువును
గాసిలం జేయఁగాఁ జాల♦కయె యడంగె;
నమరపతివైరి యంతట ♦ నాశరములు. ౧౪౦౺ 2857

చ. తనువునఁ జొచ్చి కన్పడమిఁ ♦ దాను శరీరముచేత వానినొ
య్యన జలధారలం గొనెడు ♦ నట్టులుగాఁ ననుపట్టుచున్ జవం
బునఁ దనయుగ్రవేగమగు ♦ ముద్గరముం గడుఁద్రిప్పి బాణముల్
తనను బగుల్పకుండఁగను ♦ దప్పెడునట్లు చరించుచుండఁగన్. ౧౪౧౺ 2858

ఆ. క్షతజలిప్తమగుచుఁ ♦ గ్రతుభోజనులబల
మునకునున్ భయంబుఁ ♦ గనఁగఁజేయు
నుగ్రజవము గల్గు ♦ నుసుముద్గరము దాని
ద్రిప్పి కపిబలములఁ ♦ దెరలఁజేసె. ౧౪౨౺ 2859

క. ధనువున రాముం డంతట, సునిశితవాయవ్యనామ♦శోభితమగుచున్
దనరారునస్త్రమును భీ,తిని గొలిపెడుదానిఁగూర్చి ♦ తిగిచి బలమునన్. ౧౪౩

చ. దనుజునిపైన వైవ నది ♦ దారుణభంగి సముద్గరంబుగా
దునిమెను వానిహస్తమును; ♦ దోడనె వాఁడు మహత్తరంబుగా
స్వనముచెలంగ నార్చెఁ గడుఁ ♦ బర్వతకూటమురీతి నొప్పునా
తనిదగుబాహు వాయుధయు♦తంబుగ రామశరాభికృత్తమై. ౧౪౪ 2861

క. హరిరాజసేనలోఁ బడి, హరిభటులను ఙ్రందఁజేసె; ♦ హతశేషులు వా
నరభటులు భంగమొందియుఁ, గరము విషణ్ణులయి మిగులఁ♦గష్టముదోఁపన్.

తే. చెంతకున్ జేరి యంగముల్ ♦ వింతరీతి
వడఁకఁగా రామదనుజుల♦బవర మతిభ

యదమునుం జూచి ర;య్యసు♦రాధిపుండు
నస్త్రవిచ్ఛేదితకరుఁడై ♦ యార్తుఁ డగుచు. ౧౮౬ 2863

తే. అపుడు వినికృత్తశిఖరమై♦నట్టి కొండ
వలెనె చూడంగఁబడి రెండ♦వకరమునను
దరువు నొకదానిఁ బెఱికి సం♦గరమొనర్ప
నడరె రామునిపైకి న♦త్యద్భుతముగ. ౧౮౬౫ 2864

క. కనకవిచిత్రితబాణం,బును నైంద్రాస్త్రవరమంత్ర♦మును గూర్చిన దా
నిని గూర్చి సర్పదేహం,బన నొప్పుచు వృతిసహిత♦మై యుద్యతమై. ౧౮౭

క. పెనురీతిగఁ దగుహస్తం,బును రెండవదానిఁ ద్రుంచె; ♦ భూధరమట్టుల్
గనఁదగునాతనిబాహువు, వినికృత్తం బగుచుఁ బడియె ♦ విశ్వంభరపై. ౧౮౭౫

క. తిరుగుచు నద్ది ధరంబడి, తరుగిరిపాషాణములను ♦ దనుజుల మఱి వా
నరులను జూర్ణమొనర్చెను;, గరయుగ్మము దెగినఁ గుంభ♦కర్ణుం డంతన్.

క. ధ్వనిచేయుచుఁ దనపయికిం, జనుదేరం గాంచి యర్ధ♦చంద్రాకృతులై
సునిశితములైన బాణము,లను రెంటిని దీసికొని వి♦లాసము మెఱయన్.

క. సురవైరి పాదయుగ్మము, ధరఁబడఁగాఁ ద్రుంచెఁ దత్ప♦దంబులు పడున
త్తరుణమున దిగ్విదిక్కులు, ధరములు కంధరము లబ్ధి♦దనుజపురంబుల్.

క. వనచరరాక్షసబలములు, ననూనవిధి మాఱుమ్రోయు♦నట్లు బెడిదమై
ధ్వనిపుట్టె నొకట; వినికృ,త్తనిజాంఘ్రికరుండు దనుజ♦తల్లజుఁ డంతన్. ౧౯౦౫

క. తనవక్త్రము బడబాముఖ,మును బోలినదాని వికృత♦ముగ విప్పి మహా
ధ్వనిచేయుచు దుర్యగతునిఁ జం,ద్రుని రాహువుపోలె రాము♦ధూర్తుండగుచున్.

తే. తునిఁగిపోవఁగ మిగిలిన ♦ తొడలతోడఁ
దలపడియె;నంత వాడిమొ♦నలు చెలంగఁ
గనకమయపుంఖములతోడఁ ♦ గ్రాలుబాణ
ములను నాకుంభకర్ణుని ♦ ముఖము నిండ. ౧౯౨ 2872

క. నినిచెను బాణాపూర్ణవ, దనుఁడగుటన్ మాటలాడఁ ♦ దాఁ జాలక కో
యని యార్చి యెంతొ కష్టం,బున మూర్ఛిలె; నంతరాఘు♦వుఁడు క్రుద్ధుండై.

సీ. భాస్కరకిరణక♦ల్పంబుగా వెలయుచు బ్రహ్మదండమునకుఁ ♦ బ్రళయకాల
యమునకు నీడయి ♦ యరివినాశనచణంబయి చారుపుంఖమై ♦ యనిలవేగ
మయి నిశితంబయి ♦ యలరు నైంద్రశరంబుఁ గైనందె; వజ్రంబు♦కరణి బెడిద
మయి, స్వర్ణమయమయి ♦ యతిసుందరంబగుపుంఖమ్ముగల్గి దీ♦ప్తుల వెలుంగు

తే. భానుహుతవహులట్లుగాఁ ♦ బ్రజ్వరిలుచు
శక్రవజ్రాశనిసమహా ♦ జవముగలిగి

యున్న యాఁబాణమును రాముఁ ♦ డుగ్రరిపుని
పైఁ బ్రయోగించెఁ దనబాహు♦బలముఁ గొలఁది. ౧౫౭౪ 2874

చ. శరమది తత్కరచ్యుతిని ♦ జానుగ నొంది సధూమదీప్తిభా
సురదహనాభమై దిశల ♦ శోభిలఁ జేయుచు వజ్రివజ్రమ
ట్లురుదుగ వీర్యవిక్రమము ♦ లాయతరీతిఁ జెలంగుచుండ ని
ర్జరరిపుమీఁది కేగె; నట ♦ శాతశరంబది పోయి యుద్ధతిన్. ౧౫౭౫ 2875

క. మును దేవేంద్రుఁడు వృత్రుని, ఘనశిరసును ద్రుంచినట్లు ♦ క్ష్మాధరశృంగం
బనఁ దగి వివృత్తదంష్ట్రిలఁ, గననయి కనుఁగొనఁగఁ దగని♦కరణి వికృతమై.

క. చలచారుకుండలంబయి, విలసిలుతచ్ఛీర్షము నట ♦ వేగమ త్రుంచెన్;
ఖలదానవశీర్షము కుండలయుగళాన్వితము త్రిదశ♦నాథశరముచేన్. ౧౫౭౬

*తే. కడఁగి ఛేదింపఁగాఁబడి ♦ కడుజవమున
నభ్రగతమయి రాతిరి♦యందుఁ దోఁచి
యాపునర్వసుతారల♦యంతరమున
నున్నచంద్రునిభంగిగ ♦ నొప్పెఁ గాంతి. ౧౫౭౮ 2878

సీ. రామప్రయుక్తశ♦రప్రఖండితమయి పర్వతాభంబయి ♦ పరఁగుకుంభ
కర్ణునిశీర్షము ♦ క్ష్మాస్థలిపైఁబడఁ దత్పాతమునఁ బుర♦ద్వారములును
జర్యాగృహంబు లు♦చ్ఛ్రితరంబుగాఁ దగుప్రాకారమునుధరఁ♦బడియె; మఱియు
నాకుంభకర్ణదే♦హం బిలఁ బడుచుండ దానిచుట్టును నిల్చి ♦ మానసముల

ఆ. భయము తోఁపఁ బరుగు♦వాఱుచు నున్నట్టి, పెక్కుకోట్లకపులు♦నుక్కడంగి;
రంతఁ దుహినశిఖరి ♦ యట్లు గన్పడుదను,జునిశరీర మంబు♦ధిని వడిఁ బడి.

క. పెనుచేఁపల మించుమొ, సళ్లను భూరిభుజంగవితతు♦లను జూర్ణముగా
నొనరించుచు నిలఁ జొచ్చెను;, ఘనబలుఁడై విప్రదేవ♦గణశత్రువునై. ౧౬౧

తే. దుర్జయుండయి తగినయా♦ధూర్తదనుజుఁ
డని హతుండయి కూలిన ♦ నవనిగిరులు
చంచలించెను దేవతల్ ♦ సంతసముల
నార్చి, రంతట దేవమ♦హర్షిగణము. ౧౬౨ 2881

క. ఉరగులు సురభూతంబులు, గరుడులు గుహ్యకులు యక్ష♦గంధర్వులు నం
బరముననిల్చి రఘుక్షితి,వరముఖ్యుని విక్రమమును ♦ బహుభంగులుగాన్.

క. వినుతించిరి ముదమందిరి, దనుజేశ్వరుబంధువులగు ♦ దానవులు తలం
పను ధీరులయ్యు నాతం, డనిఁ బడుటకు మిగుల వగల ♦ నంది మనములన్.

క. సురపీడితులగునసురులు, మురవైరిం గాంచి యార్తిఁ ♦ బూనినకరణిన్

* కుంభకర్ణశిరో భాతి కుండలాలంకృతం మహత్, ఆదిత్యేఽభ్యుదితే రాత్రౌ మధ్యస్థ ఇవ చంద్రమాః-అనియూ.

నరవరుఁగని వ్యథితులునై, గర మార్చిరి దిక్కులేని ♦ కరణి ననిమొనన్. ౧౬౩

[1]ఆ. రాహుముఖమునుండి ♦ రవి విముక్తుండయి
దేవలోకతమముఁ ♦ ద్రెంచి వెలుఁగు
నట్లు రాముఁ డవని ♦ నాకపిగణముల
యంతరమున దనుజు ♦ నని వధించి. ౧౬౪ 2885

క. ఘనతరమగు తేజము మించెను; భీమపరాక్రముఁడయి ♦ చేర నెవరికై
నను దరముగాని శత్రువు, వినిహతుఁ డగుటయును బ్లవగ♦వీరులు మిగులన్.

తే. ఆననాబ్జములు వికాస♦మందఁగాఁ బ్ర
హర్షమును బొంది జయరూప♦మైన యిష్ట
సిద్ధి నంది ప్రకాశించు ♦ శ్రీరఘుపతి
నర్చనలఁ దన్పి రాభర♦తాగ్రజుండు. ౧౬౫ 2887

చ. సురనికరంబు యుద్ధమున ♦ స్రుక్కఁగఁ జేసి మహాహవంబులన్
గరముఁ బరాజితశ్రముఁడు ♦ గాఁదగు నాతనిఁ గుంభకర్ణు సం
గరమునఁ జంపి వృత్రుఁడను ♦ కర్బురవర్యుని జంపినట్టి ని
ర్జరపతిపోలె నెంతయును ♦ సంతసముంగనె నెమ్మనంబునన్. ౧౬౬ 2888

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - వ సర్గము.

రావణుఁడు కుంభకర్ణుమృతికై దుఃఖించుట.

క. దనుజులు మహాత్ముఁడౌ రాముని చేఁ గుంభశత్రువుండు ♦ భూరిరణమునం
దున హతుఁడగుటం గని చని, దనుజవితతినా[2]యకుఁడయి ♦ తగు రావణునిన్.

క. కని పల్కిరిట్లు; రాజా!, వినుమా! కాలోపముఁడయి ♦ వెలయుచుఁ గపివా
హిని దఱిమి వారిఁ దినియును, ఘనవీర్యముఁ దెలిపి కుంభ♦కర్ణుం డనిలోన్.

ఆ. కాలధర్మమొందె; ♦ త్మాధరాకారుఁడౌ, కుంభకర్ణుఁ డనిని ♦ గొంతసేపు
విక్రమంబునూపి ♦ వినికృత్తకంఠోరు, బాహువగుచు నల్ల♦వఱద మునిఁగి.

చ. ధరణివిభూత్తమాంబకవి♦తానముచేఁ గడుఁ బీడితాంగుఁడై
గురుదవానార్చిఁ గాలి పడు ♦ క్షోణిరుహాంబటు లొక్కముద్దయై

---

1 స దేవలోకస్య తమో నిహత్య సూర్యో యథా రాహుముఖా ద్విముక్తః-అనిమూలము.
2 'య' యనునక్షరము గాయత్ర్యష్టాదశాక్షరము. ఇచట "కుంభకర్ణం హతం దృష్ట్వా రాఘవేణ మహాత్మనా, రాక్షసా రాక్షసేంద్రాయ రావణాయ న్యవేదయన్" అనుమూలమున "రాక్షసేంద్రాయ" యనువాని నడుగా నిరువదినాల్గవయక్షరమగు యకారము గాయత్రియని గోవిందరాజులు భిన్నాభిప్రాయమును వ్రాసిరి.

గరము వికారదర్శనము♦గాఁ దగునర్ధశరీర మాభయం
కరజలరాశిలోనఁ బడఁ♦గాఁ బయిభాగము లంకద్వారమున్. ౮ 2892

ఆ. అడ్డగింప నిట్టు♦లారాము తేజంబు, చే నడంగిపోయెఁ♦ జిత్రరీతి;
ననిన భీమబలము♦నను బొంగుకుంభక,ర్ణుండు తెగినవార్త♦ శ్రుతులఁబడఁగ.

క. ఉరుశోకంబునఁ గుందుచు, ధరణింబడె మూర్ఛ మునిఁగి♦ తండ్రి సహజుఁడీ
కరణిం బడుటను ద్రిశిరుఁడు, నరదేవాంతకులు దితిజ♦నాథులు మఱియున్.

క. అతికాయుండును శోకా,ర్దితులై యేడ్చిరి; మహీప♦తి ప్రభుఁ డగుచున్
హితమే యొరులకుఁ జేసెడు, కృతపుణ్యుఁడు రాఘవుండు♦ కేవలశక్తిన్.

క. సోదరునిఁ జంపు టెఱిఁగి మ,హోదరుఁ డాతనికిఁ బ్రియస♦హోదరుఁ డరిరా
ట్సూదనుఁడు మహాపార్శ్వుఁడు, మేదినిఁ బడి యేడ్చిరిమది♦మించెడువగలన్.

చ. దనుజవరేణ్యుఁ డంతట వ్య♦థన్ స్మృతిలేకయె యుండి యెట్టులో
గని స్మృతిఁ గుంభకర్ణుమృతి♦ కాఱియపెట్టఁగ దీనుఁడౌచు నే
డ్చెను; రిపుగర్వసంహరణ♦జృంభితవిక్రమ! హాసహోదరా!
ఘనబల! దైవయత్నమున♦ గాదిలియన్నను నన్ను నీక్షితిన్. ౯॥ 2897

తే. విడిచి యమలోకమునకు ని♦ర్వృతిని గోరి
పోయితివె?; భూరిబలుఁడవై♦ పొందునీవు
నాకు నాబంధువులకు మ♦నంబులందు
శల్యమట్టులు పీడింపఁ♦ జాలు వగను. ౧౦॥ 2898

క. వెలికిం ద్రోయక యే రిపు, బలములఁ దపియింపఁ జేసి♦ వదలి యిట నన్
బలశాలీ! పోయెదవే?, యిల నే దేనిని సమాశ్ర♦యించి యనిమొనన్.

క. సురలకు నసురులకును నె,త్తరుణమునందైన నాహృ♦దయమున భీతిం
జొరనీకుందునొ కుడిభుజ, మురుతర మది క్రిందఁబడియె♦ నొక్కవిధిగతిన్.

తే. ఇంక నేలేనివాఁడ న♦యితి బ్రదికియు;
దేవదానవగర్వంబుఁ♦ బోవఁజేసి
మఱియుఁ గాలాగ్నిరుద్రుని♦ మాడ్కినున్న
యమ్మహావీరుఁ డీసంగ♦రాంగణమున. ౧౨॥ 2901

క. *మనుజేశుఁడైన యారా,మునిచే నెటు నిహతుఁడయ్యె?♦ మును పే ఘనబా
హునకున్ బవినిష్పేషం,బు నొకప్పుడు శ్రమను సుంత♦పుట్టింపంగన్. ౧౩॥

తే. శక్తిచాలకయుండెనో♦ సాధువర్య!
యట్టి నీవెట్లు రాముసా♦యకము లార్తిఁ
గనఁగఁ జేయఁగ క్షితిఁబడి♦ గాఢనిద్ర
నందుచున్నావు? చెప్పుమా♦ యనుజ నాకు. ౧౪ 2903

---

* యస్య తే వజ్రనిష్పేషో నకుర్యాద్వ్యసనం సదా-అనిమా.

క. సురగణము లివిగో మానివి,సరములతోఁ గూడి దివిని ♦ సంగరమృతునిన్
సురవైరి నిన్నుఁ గని హ,ర్షరతిన్ ధ్వనిసేయువారు ♦ రాముఁ బొగడుచున్.
క. వనచరులు ప్రహర్షంబులఁ, గని యవసర మిట్టు లిపుడె ♦ కడఁగి చొరఁగరా
ని నగరవిలసద్ద్వారము, లను నెల్లెడ నెక్కుదురు వి♦లాసము మీఱన్. ౧౬
సీ. ఇది నిశ్చయమ్ము సు; ♦ మ్మిఁక రాజ్యమేల నా కీసీతతోడ నే♦నేమి చేయఁ
గలను? దమ్ముఁడు కుంభ♦కర్ణుండు లేకున్న బ్రదుకుపై నాసక్తి♦యొదవదెపుడు
నాతమ్ము ననిఁ జంపి♦న రఘుకాంతుని రాము వధియింపనేని నా♦బ్రదుకిది యిట
శ్రేయమే గాదు నే♦జీవించి యుండుటకంటె మృతిం దగఁ ♦ గనుటె మేలు
తే. తమ్ముఁ డెచటికిఁ బోయెనో ♦ తప్ప కిపుడె
యచటికేఁ బోయెదను మత్స♦హజుని విడిచి
క్షణమెయైనను జీవించి ♦ క్షమ నిలువఁగ
నుత్సహింపను; దేవత ♦ లొక్క రీతి. ౧౮ 2906
క. మును తమకపకారము చే,సిన నన్నుం జూచి యిపుడు ♦ సేయుదు రెలమిం
గని యపహాసము; సహజా!, యనిఁ దెగితివె యింక నేను ♦ నమరేశ్వరునిన్.
క. కలనున నెట్లు జయింపం, గలను? మహాత్ముండు మాని♦కల్పుం డగుచుం
బొలుపొందువిభీషణుఁ, డి,మ్ముల నాకున్ మేలుగోరి ♦ మును పాదృతితోన్.
ఆ. చెప్పినట్టిపల్కు ♦ చెందె సత్యమ్ముగా, నన్ను నిపుడు; దాని ♦మున్ను నేను
సంగ్రహింపనైతి ♦ సాంద్రమై యజ్ఞాన, మావరించియుంట ♦ నరయక మది.
క. అనిఁ గుంభకర్ణునకు మఱి,యును నల్లె ప్రహస్తునకు మ♦హోత్పాతముగాఁ
గను గల్గె మృతి తదాదిగ, ననుజోక్తి గలంగుచున్న ♦ యది నామనసున్.
క. సిరివెలయ ధార్మికుండై, పరఁగువిభీషణుని నేను ♦ బట్టినపూన్కిన్
బురివెడలించితి నయ్యది, పరిపక్వంబగుచు నాకుఁ ♦ బాపఫలముగన్. ౨౩
ఆ. సంభవించినదియె ♦ సాంద్రశోకప్రద, మగుచు నసుచు నేడ్చె; ♦ నమరనాథు
వైరి కుంభకర్ణుఁ ♦ డారఘూత్తముచేత, ననినిఁ దెగుట యెఱిఁగి♦యాత్మఁ గుంది.
క. పలుభంగుల నాతనికై, పలవించుచు వగల నోర్వ ♦ భారమగుట, మి
క్కిలి యార్తి సోలి యొయ్యన,నిలఁబడియెన్ గుంభకర్ణుఁ♦డిటు చనె ననుచున్.

అఱువదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౬౯ - వ సర్గము.

మహోదర, మహాపార్శ్వ, నరాంతక, దేవాంత, కాతికాయ, త్రిశిరుల యుద్ధము

క. దురితాత్ముఁడు రావణుఁ, డీ, కరణిన్ శోకమునఁ గుంది ♦ కడు నేడ్వంగాఁ
గరుణం ద్రిశిరుం డిట్లని,యె; రావణా! లోకపాల! ♦ యీ బవరమునన్. ౧
క. *మాతాతమధ్యముఁడు వి,ఖ్యాతపరాక్రముఁడు పొగడఁ♦గా నర్హుఁడె నూ

* నస్తాత మధ్యమః-అనిమూ.

యాతరుణమున ననిం బడె, ధాతృగతిన్ సుజను లెట్టి ♦ తరుణమునందున్
క. విలపింపరు మీావలె; నో,యిలాధిపా! ముజ్జగముల ♦ కీవొక్కఁడ వి
మ్ములఁ జాలుదు విదినిజమాఁ, దలపోయక యట్టి నీవు ♦ తగనివిధమునన్. ౩౫
తే. ప్రాకృతునిరీతి శోకంబు ♦ పాలఁబడితి,వేల?;నినుఁగూర్చి యాయజుఁ♦డిచ్చినట్టి
శక్తియును,గవచంబును♦జాపబాణ,ములునహస్రఖరంబులఁ ♦ జెలఁగురథము.
క. కలవా;స్యందనవర్యము, జలదస్తనితంబురీతి ♦ శబ్దించుఁగదా
గలవిన్నియు నివిలేకయొ, కలనున నొక్కపుడు త్రిదశ♦కర్బురగణమున్. ౭౫
క. అనితరసాధ్యపరాక్రమ,మున నాయుధమైన లేక ♦ మునుకొని విదళిం
చినవాఁడవు గద నీవివు, డనూనదివ్యాస్త్రయుతుఁడ♦వై రాఘవునిన్. ౫
క. అనిఁ జెండివైవ నేర్తువు;, దనుజేంద్రా! సార్వభౌమ! ♦ తమినుండుము నీ
వు నగరముననే యుద్ధం,బున కేగెదఁ దార్క్ష్యుఁ డహీన♦మహాహముఁ బోలెన్
క. నీవైరులఁ బోకార్చెద;, దేవేంద్రుఁడు శంబరుఁడను ♦ దితిపునిఁ బోలెన్
గోవిందుఁడు సింహికసుతుఁ,డై వఱలెడునరకుఁబోలె ♦ నాహవభూమిన్. ౭
క. రాముని బడవై చెద ను,ద్దామబలం బొప్ప; ననిన ♦ దనుజేంద్రుండా
భీమబలుండగు త్రిశిరుం, హామాడ్కిం బల్క విని మ♦హాహర్షమునన్. ౭౫
తే. కాలచోదితుఁ డగుట రా♦ఘవుని గెల్వఁ
దరముగాదని తెలియక ♦ తన్నుమరల
జనన మందినవానిగాఁ♦గను దలఁచుకొ
నియెను; త్రిశిరుండు పల్కవి♦ని కడుఁబూన్కి. ౮ 2923
క. దనుజేంద్రకుమారులు వ,జ్రనిబోలినవిక్రమములఁ ♦ జెలఁగుచు ధైర్యం
బుననొప్పు దనుజవర్యులు, మనమున నుత్సాహ మలర ♦ మహితవిభూతిన్. ౮౫
తే. అనికిఁ బోవంగ నేను నే♦ననుచు నార్చు
చును నరాంతకుఁ డతికాయుఁ ♦ డనుపమాన
కాంతియుక్తుఁడు మఱియు దే♦వాంతకుండు
తండ్రి కుత్సవ మలరంగఁ ♦ దరలిరంత. ౧౦ 2925
వారంతరిక్షమునఁ జను,వారలు మాయలను మించు♦వారు త్రిదశులం
బోరున గర్వమడంగం,గా రయమునఁ జేయువారు ♦ కడుదుర్జయులున్. ౧౧
బలసంపన్నులు విస్తృత,లలితయశఃకీర్తియుతు లి♦లాస్థలిని సురా
వళిగంధర్వులు సర్పం,బులు కిన్నరు లెత్తివచ్చి ♦ పోరినయెడలన్. ౧౨ 2927
తే. అపజయము వీర లొందిన♦యట్లు విన్న
యదియె లేదందఱును మహా♦హవవిశార
దులును విద్యాధికులు శాస్త్ర♦ముల నెఱింగి
నట్టి ప్రోడలు వరముల ♦ నలరువారు. ౧౩౫ 2928

చ. సురరిపునాథుఁ డత్తఱిని ♦ సూర్యసమప్రభలొప్పఁగా రిపూ
త్కరబలమర్దనంబున ని♦కామము శక్తిఁజెలంగు పుత్రకుల్
నిరతిని జుట్టుగొల్వఁగను ♦ నిర్భరశక్తిఁ బలాశగర్వమున్
నిరతముఁ జెందు దేవతలు ♦ నెమ్మినిగూడఁగ నున్న దేవతా
వరువలె భాసిలెన్; మఱియు ♦ వారల నాతఁడు కౌఁగిలించుచున్. ౧౮౪

తే. భూషణంబులఁ గైసేసి♦పొలుపుమీఱ, నాశిషంబుల నలరించి♦యనికిఁ బంపె;
రావణుండంతఁ దనయుల ♦ రక్షణార్థ, మనుజులై యుద్ధదుర్మదు♦లై చెలంగి.

తే. తనకు నీడయి తగుమహో♦దరుని నల్లె
యమ్మహాపార్శ్వునిం బంపె; ♦ నతులకాయు
లయిన యారాక్షసులును మ♦హామతియగు
నన్నయుయి రిపురావణుం♦డయి తనర్చె. ౧౯ 2931

క. ఘనుఁడగు రావణునకు వం,దన మిడి వలగొనుచుఁ జనిరి ♦ దారనిసేయం
గను, గురుబలులౌ దైత్యే,శునిసుతు లాఱుగురు కాంతి♦శోభితులగుచున్.

సీ. ఆయుధంబుల సంప్ర♦హారంబులను మాన్పునాహరిద్రాద్వయ, ♦ మమలచంద
నము,జటామాంసి,కో♦ష్ఠము నశ్వగంధియు,సంపెఁగ రాతిపు♦వ్వము లవంగ
పత్రము,ముస్త, యీ♦పదియోషధులను జక్కనిచందనమ్మును ♦ గమ్రరీతిఁ
గాఁ బూసికొని యుద్ధ♦కాంక్షచే వెడలిరి త్రిశిరోనరాంతకుల్ ♦ తెంపుగల్గు

తే. నట్టి యతికాయుఁ డట్టి దే♦వాంతకుఁడు మ
హోదరుండు మహాపార్శ్వుఁ ♦ డుగ్రశౌర్య
మడర; నంతమహోదరుఁ ♦ డసితమేఘ
సదృశమైరావతకులసం♦జనితము నయి ౨౦ 1933

క. తనరుసుదర్శననాగం,బును నారోహించె; నతఁడు ♦ భూరిలసత్సా
ధనములు నమ్ములపొదలును,ఘన తేజము నలర వెలయ ♦ గజవర్యముపై. ౨౧

*క. ఆరోహించి వెలింగెను, సారసనఖుఁ డస్త్రశైల♦సమధిగతుండౌ
తీరునఁ; ద్రిశిరుఁడు రావణు,కూరిమిపుత్త్రుండు మిగులఁ ♦ గోరికమీఱన్. ౨౨

తే. ఉత్తమాశ్వసమన్విత ♦ ముదుతరాయు
ధాన్వితమునగు చక్కని♦యరద మెక్కె
నాయుధంబుల కాంతులు ♦ హారితరము
గాఁ బ్రకాశింప నిస్వన♦కలితరథము. ౨౨౪ 2936

తే. ఎక్కి చాపంబుఁ దాల్చిన ♦ యక్కఠోర
దనుజుఁ డప్పుడు విద్యుద్వి♦తతులు నుల్క

* సవితే వాస్తమూర్ధని-అనిమా.

గములు నింద్రచాపంబులు ♦ గలిగి కొండ
శిఖరగతమేఘమును బోలి ♦ చెన్నుమీఱె. ౨౩౪ 2937

క. వరరథమందున నాతఁడు, శిరముల మూఁడింటియందుఁ ♦ జెలఁగు మకుటముల్
గరమరుదుగ మూఁడొప్పశి,ఖరములు కనకాంచితములు ♦ గా మూఁడలరన్.

తే. అద్రిరాజం బనందగు ♦ నట్టి తుహిన
శైలమట్లు ప్రకాశించె; ♦ సాంద్ర తేజ
మున వెలుంగుచు విలుకాండ్ర ♦ మూఁకలోన
మేటియగు నతికాయుండు ♦ మించువేడ్క. ౨౫ 2939

క. తనతండ్రి రావణుఁడు నె,మ్మనమునఁ బొంగంగ మిగుల ♦ మంచియరద మె
క్కెను నది చక్రాక్షంబులఁ,గనమిన్నఁగనొప్పినొగయుఁ ♦ గడుదృఢమగుచున్.

తే. దార్వథస్థంబు చక్కఁగాఁ ♦ దనరఁ దూణ
ములును బాణాసనంబులు ♦ వెలయఁ బ్రాస
పరిఘములు కత్తులును నిండ ♦ భాసిలంగ
నంత నతికాయుఁ డాత్మలో ♦ నలరువేడ్క. ౨౬ 2941

క. కనకాంచితమై చిత్రం, బునునగుమకుటంబు మించు ♦ భూషణములు చ
క్కనికాంతివెలయఁ గాంతుల, దనరెడు మేరువన వెలిఁగె; ♦ దారుణబలుఁడై.

చ. దనుజలలామపుత్రకుఁడు ♦ దస్యుకులాంతకుఁడై సురాళితో
డను దగునింద్రుఁబోలుచుఁ గ ♦ డంగిన రాక్షసులెల్లఁ గొల్వమిం
చెను; నపుడానరాంతకుఁడు ♦ జిష్ణుహయంబును బోలి స్వర్ణకాం
తనిఖిలభూషణాళిఁ దగి ♦ తద్దయు దీర్ఘశరీర మొప్పఁగన్. ౨౭ 2943

సీ. శ్వేతవర్ణంబునఁ ♦ జెలఁగి మనోవేగమునఁ బొల్చుహయమునె ♦ క్కినతఁడుల్క
వంటి ప్రాసముఁగొని ♦ భాసురశక్తిఁ జేఁగొని తేజమున వెలిం ♦ గిన కుమారుఁ
డామయూరము నెక్కి ♦ నట్టివిధంబునఁ జెలఁగె; దేవాంతకుఁ ♦ డలఘువజ్ర
భూషితపరిఘంబుఁ ♦ బూని మందరగిరిఁదాల్చిన యావిష్ణు ♦ తనువుఁ బోలి

తే. వెలసె; నంత మహాపార్శ్వుఁ ♦ డలఘుతరము
గాఁ గనంబడు గదఁజాల్చి ♦ కదనమందుఁ
గరమునన్ గదఁ దాల్చు య ♦ క్షవిభురీతిఁ
దాఁ బ్రకాశించె నతులమా ♦ దర్పమొప్ప. ౩౨౪ 2944

క. సుర లప్రతిమభటాళిం, బరివృతులై దివమునుండి ♦ బయలువెడల న
ట్లురుబలయుతదనుజులు దు,ర్భరబలభటయుక్తులగుచు ♦ రయము మెఱయఁగన్.

ఆ. పురమునుండి వెడలి ♦ పోయిరి కదనమ్ము, చేయువేడ్క, బలవి ♦ జృంభితులగు
దనుజులొక్కకొంద ♦ ఱనుమోదముననమ,స్త్రాయుధములఁ దాల్చి ♦ హస్తిగణము,

తే. హయములను మేఘనిస్వన ♦ మట్లు మొరయు
నరదముల నెక్కి వారల ♦ ననుసరించి
చనిరి; బలశాలురై సూర్య♦సమరుచులయి
సత్కిరీటములఁ దగురా♦క్షసతనయులు. ౩౫ 2947
క. నిరుపమకాంతిం దగి యం,బరమునఁ దేజరిలు ఖేట♦వారమువలెఁ బొ
ల్చిరి; వారియాయుధంబుల, వరుసలు శారదఘనాళి♦వలె సితరుచులన్. ౩౬
ఆ. అంచపిండునాఁగ ♦ నలరారె; వీరులా, దనుజవరులు శత్రు♦తతిని గెలువ
వలయు లేక మనము♦వారిచేమృతినైనఁ, గాంచవలయు ననెడు♦కాంక్షలొప్ప.
క. చని రని నిట్టులు చేయం, గను బూనుచు నంత వీర ♦ కర్బురులు మదం
బున మించి యని నొనర్పం,గ నెంచి యుండుటను దారు♦గదలుచుఁ బేర్మిన్.
తే. సింహనాదములను మించి♦చేసి యార్చి
శరములను వైచి యా శర♦సమితి మరలఁ
బట్టుకొని రప్పు డవ్వారి ♦ పటురవముల
నప్పుడింతలఁ జలియించె ♦ నవనియెల్ల. ౩౯ 2951
క. వారల సింహస్వనములఁ, దారాపథ మట్టె పగిలి ♦ ధరఁబడునట్లే
ప్రారంభంబునఁ గన్పడె;, నారాక్షసు లతిబలాఢ్యు ♦ లంత ముదమునన్. ౪౦
చ. చని యటఁ బ్రస్తరంబుల వి♦శాలతరువ్రజమున్ ధరించి చ
య్యన ననిసేయ నిల్చిన మ♦హాకపులం గని; రంతవానరుల్
ఘనబలులై గజాశ్వవర♦కాండముతోఁ గుమిగూడి స్యందనా
ఘనిబిడకింకిణీశతని♦కామవరంబుల మ్రోగుచుం గడున్. ౪౧ 2953
చ. కరముల గొప్పయాయుధని♦కాయముఁ దాలిచి మండునగ్నినాఁ
బఱఁగుచు దీప్తసూర్యువలె ♦ భాసిలురాక్షసు లెల్ల నొప్పఁగాఁ
గరము వినీలమౌ జలద♦కాండమురీతిగఁ గూడివచ్చునా
సురులను వారిసైన్యమును ♦ జూచిరి; భూరిబలాఢ్యులౌ కపుల్. ౪౨ 2954
క. చనుదెంచుచున్న యాబల,మును గని తమభూరివీర్య♦మును జూపఁగఁ జ
క్కనితఱి చిక్కె నటంచును, బెనుగొండలఁ దాల్చి యార్చి♦పృథురావములన్.
క. దనుజులఁ గని తారోర్వం,గను జాలక యార్చుచుండఁ♦గాఁ; బృథుబలులై
కన భీమరూపులగు నా, దనుజులవ్యూహంబు కపివ♦తంసార్భటులన్. 2956
క. విని వారిహర్షమును నో,ర్వను జాలక యతిభయంక♦రమ్ముగ నార్వన్
వనచరయూథపులును భీ,తిని గొల్పెడు దనుజబలముఁ ♦ దెంపుమెఱయఁగన్.
ఆ. చొచ్చి చేతులందు ♦ క్షోణీధరంబులు, గ్రాల శిఖరములను ♦ లీలఁ గూడి
యున్నకొండ లట్టు ♦ లూగి సంచరించిరి;, మఱియు వానరులట♦మహితశక్తి.
క. తరుశిల లాయుధములుగాఁ, గరముల గ్రహియించి దురము♦గావించెదుని

ర్భరశక్తియుతులు గావునఁ, దరువులఁ బెనుబోదెలెల్లఁ ♦ దనరెడువానిన్.

క. కొని పరమక్రోధంబున, దనుజుల మార్కొనుచు నభ్ర♦తలమున భూమిన్
గనుపట్టుచు విహరించిరి;, దనుజులు వానరులు గలిసి ♦ దారుణభంగిన్. ౪౮

తే. సంగరం బొనరించిరి ♦ సాధ్వసావ
హంబయిన విక్రమంబున ♦ నలరుకపులు
దనుజసైన్యప్రయుక్తబా♦ణనికరమున
దారు వారింపఁ బడియు నం♦తట నిలువక. ౪౯ 2961

క. తరువుల శిలలం గొండలఁ, గురియించి రసమముగాఁగఁ ♦ గోఁతులు దనుజో
త్కరములు సింహధ్వను లం,బరమున నిండంగఁ జేసి ♦ బవరముచేయన్.

క. ఘోరంబయ్యెను రాక్షసు, లారభటిం బైకొనంగ ♦ నవుడు శిలలచే
వారలఁ జూర్ణము చేసిరి, వీరులు వానరులు మఱియు ♦ వీరదనుజులన్. ౫౦

సీ. కవచముల్ దొడిగి ర♦త్నవరాభరణములఁ దాలిచి రథములఁ ♦ దమిచెలంగ
నెక్కినవారిని ♦ నేనుంగులన్ మఱి గుఱ్ఱంబులను నెక్కి ♦ కోర్కియుద్ధ
మొనరింపఁబూనిన ♦ యుగ్రులఁ గనుఁగొని కపులట్టె యెగిరి భీ♦కరముగాఁగఁ
జంపిరి; మేటిరా♦క్షసులు పర్వతశృంగములు తమమేనుల ♦ వెలసియుండ

తే. ముష్టితాడనముల నేత్ర♦ములు వెలుపలి
కుబ్బియుండంగఁ దిరుగుచు ♦ నుర్విఁ బడి
యఱచి; రంతట రాక్షసు ♦ లతినిశాత
బాణములువైచి చంపి రా♦ప్లవగవరుల. ౫౩ 2964

క. దనుజులు కొందఱు శూలము,లను ముద్గరములను గత్తు♦లను శక్తిప్రా
సనిచయముల వధియించిరి;, వనచరులును దానవులను ♦ బవరమునందున్.

తే. ఒకరి నొక్కరునొంచెదు ♦ నూహ లొప్ప
వైరిశోణితదిగ్ధాంగు♦లై రయమున
నవనిఁ బడఁ గూల్చి రొకముహూ♦ర్తాంతమున నె
యారణక్షితి యెల్ల ఘో♦రాకృతిఁ దగి. ౫౪ 2966

క. హరిదనుజు లొకరిపై నొ, క్కరువైచిన పర్వతముల ♦ ఖడ్గవితతులన్
బరివృతమై రక్తనదీ, పరికీర్ణయయయ్యె; నంతఁ ♦ బ్లవగభటు లొగిన్. ౫౫

చ. అని నవుడంతటన్ గిరిస♦మాకృతులై పగహారిఁ జెందుచున్
ఘనసమరాభిమానమునఁ ♦ గ్రాలుచునుండిన దానవాళివా
తనువులు నిండియుండెఁ; గపి♦తల్లజు లప్పుడు బాహుసంగరం
బున దనుజాళినెత్తుకొని ♦ భూమిఁ బడంగను వీచివైచుచున్. ౫౬ 2968

క. వారల శూలాయుధముల, ఘోరంబుగఁ ద్రుంచియును నిలఁ♦గూలం దన్నం

గా రాక్షసులును ఘరలుచుఁ, బోరం బూని రొగి హ_స్త♦ములఁ బాదములన్.

క. కనువారికి నచ్చెరువుగ, దనుజులు నీరీతిఁ బోరి ♦ తద్వానరులన్
వనచరులతోనె కొట్టఁగ, వనచరులను రాక్షసులను ♦ బట్టి బలిమిమై. ౫౮

క. దనుజులచేతనె చంపం, గను దొడఁగిరి; రాక్షసులును ♦ గపు లేఫునవై
చిన శిలలఁ బట్టుకొని య, వ్వనచరులం గూల్చి రంత ♦ వానరులు వడిన్.

చ. దనుజులచేతియాయుధవి♦తానము బల్మిని లాగికొంచు వా
రిని పడఁగొట్టి; రిట్లలఘు♦రీతుల దానవవానరుల్ రణం
బున నితరేతరంబు గురు♦భూధరశూలశరాళి వైచుచున్
దనుజులఁ జంచుచుం దమి ని♦తాంతహరిధ్వను లొప్పఁ జేయుచున్. ౬౦౫

క. చెలరేఁగుచుండి; రంతటఁ, గలనున రాక్షసులు కపుల ♦ కరతలఘాతం
బుల భిన్నకవచులై తరు,వులనుండి పయస్సువోలె ♦ భూరితరముగన్. ౬౧

క. తనువులనుండి యసృగ్వా,హిని వెడలఁగ నొప్పి; రంత ♦ నేనుఁగుచే హ
_స్తిని గుఱ్ఱముచే గుఱ్ఱం, బును రథమును రథముచేతఁ ♦ బూన్కిఁ గపివరుల్.

క. అనిఁ గొట్టిరి; మఱియు మహా, వనచరు లందఱును హర్ష ♦ వర్ధితు లగుచున్
గినుక మనశ్శిలలం గొని,యును బహుశాఖా ్తములగు ♦ నుర్వీజములన్.

క. కరములఁ బట్టియు దనుజో,త్కరముల వధియించి; రవుడు ♦ క్రవ్యాదకవీ
శ్వరులకును జెల్లె నతిభీ,కరసంగర; మంతఁ గ్రుధను ♦ గర్బురవరులున్. ౬౪

సీ. అర్ధచంద్రాకృతి ♦ నలరుబాణంబుల బల్లమ్ములను, క్షురప్రముల, నిశిత
శరములఁ గపులపైఁ ♦ బరఁగించుచును వారు వైచిన శిలలను ♦ బాదపముల
ఖండించి; రట్టి సం♦గరమున నాల్గుప్రక్కలఁ బడియుండిన ♦ క్ష్మాధరాగ్ర
ములు ఛిన్నభూరుహం♦బులు చచ్చిపడియున్న కపిదనుజులునుంట♦గమనమునకు

ఆ. ననువుగాక యుండె ♦ నాభూమి; తఱుగని, బలముగలుగునట్టి ♦ వనచరులొగి
గర్వహర్షములను ♦ గ్రాలుచుఁ దోఁచిన, చేష్టలెల్ల నట్టె ♦ చేయుచుఁ గడు.

క. ప్రవిదారణ మొంది భయం,బు విడిచి రాక్షసులశస్త్ర♦ములఁ గైకొని వే
డ్కఁ విమతులతోడ యుద్ధం,బు వరుసఁ గావించి; రెంతొ♦పొంగెడుకాంక్షన్

తే. అట్లు సంకులసంగర ♦ మగుచునుండఁ
గపులు హర్షంబునన్ రేఁగఁ ♦ గర్బురు లొగిఁ
గూలుచుండుటయుం జూచి ♦ కుతుక మలర
*మునివరులు దేవతలు నార్చి ♦ రనుపమముగ. ౬౮ 2979

ఉ. అంత నరాంతకుండు పవ♦నాయతవేగముగల్గు ఘోటకం
బెంతయుఁ బ్రీతి నెక్కి నిశి♦తేష్టదశక్తిని గై ధరించి యా

* మహర్షయో దేవగణాశ్చ నేదుః-అనిమూ.

వంతయు భీతిలేక విపు♦లార్ణవ మొందుఝషంబురీతిగాఁ
బంతము మీఱఁ జొచ్చెఁ గపి♦వర్యమహాబల మార్ఘటించుచున్. ౬౯ 2980

క. కనదుగ్రప్రాసంబున, వనచరుల నరాంతకుండు ♦ బలము మెఱయఁ జం
పెను నేఁడునూర్లమందిని, దననేర్పున మించి చీల్చి ♦ దనుజులు పొగడన్.

క. బలశాలి యింద్రశత్రుం, డలఘుజవం బొప్ప నొకఁడె ♦ హరిపుంగవసే
నల నొక క్షణమాత్రంబునఁ, గలగుండుపడంగఁ జేసెఁ ♦ గదనంబందున్.౭౦

*క. మునివరవిద్యాధరు లా, యనిమొన గుఱ్ఱంబునెక్కి ♦ హరిబలమున స్వే
చ్ఛను విహరించుమహాబలు,ని నరాంతకుఁ గాంచి; రంత ♦ నిర్భరశక్తిన్. ౭౧

ఆ. అతఁడు పర్వతముల ♦ యట్టికపులఁ గూల్చి,చును జెలంగి పోవ ♦ ననిదనుజుని
మార్గమందుఁ గపుల ♦ మాంసశోణితకర్ద,మమ్మునిండియుండె♦ మఱియునతఁడు.

క. వనచరులు పరాక్రమమును, గనఁబఱుపఁ దలంచుచుండఁ♦గా వారలమా
ర్గ్కని యాక్రమించి భేదిం,చెను; మఱియు నరాంతకుండు♦చెందినవేడ్కన్.

ఆ. ప్రజ్వలించుచున్న ♦ ప్రాసంబుఁ దాలిచి
కాననముల వహ్ని ♦ కాల్చురీతిఁ
గపిబలంబు నవుడు ♦ కాల్చె; వానరులు వృ
క్షముల గిరులఁ బెఱుకఁ♦గాఁ దలంప. ౭౫ 2986

క. వారల నంతటిలోనే, ఘోరప్రాసమునఁ గొట్టి ♦ కూల్చెఁ బవిలస
ద్ధారాహతిఁ గూలెడు నా,భూరిమహీధ్రముల పోల్కిఁ ♦ బొందిరి ధాత్రిన్.

చ. బలయుతుఁ డానరాంతకుఁడు ♦ వానరసేనలఁ బిండిసేయుచున్
గలనున వానకాలమున ♦ గాలివలెన్ విహరించి స్వేచ్ఛమై
నలరుచు నెల్లతావులను; ♦ నాఘనవీరుఁడు పోవుచుండినన్
నిలిచియెయున్నఁ బైకెగురు ♦ నేర్పున నుండిన నెల్లకీశులన్. ౭౭ 2988

తే. పట్టి వధియించుచుండుటఁ ♦ బరుగిడుటకుఁ
గాని నిలుచుండుటకునైనఁ♦గాని కదలఁ
గాని శక్తులుగారైరి; ♦ కమలసఖుని
కరణి వెలుఁగుచు మృత్యువు♦కరణినిఁ దగి. ౭౮ 2989

క. పరుషమునగు ప్రాసంబున, హరిసేనలు భిన్నములయి ♦ యవనిం బడియెన్;
హరు లంతఁ బవిహతికి నె,వ్వరునను సాటియగు ప్రాస♦ధారాహతికిన్. ౭౯

క. తాళఁగఁ జాలకయే యా,భీలస్వన మడరుచుండ ♦ భీతి నఱచి; ర
య్యాలమునఁ బ్రాసహతిచేఁ, గూలెడు కపిరూపము లొగిఁ♦గుంభినియందున్,

తే. కులిశహతి శృంగములు ప్రీలఁ ♦ గూలుకొండ
లట్లు కనుపట్టెఁ; గుంభక♦ర్ణాహతులను

* విద్యాధరమహర్షయః-అనిమూ.

మున్ను మూర్ఛిల్లి యుండిన ♦ సన్నుతబలు
లైన వనచరవీరు లా♦లోనఁ దెలిసి. ౨౦౪ 2992

క. వనచరనాథుని సుగ్రీ,వునిఁ గొల్చుచునుండి; రంతఁ ♦ బూషునిసుతుఁ డ
య్యని నాల్గుతట్లు చూచుచుఁ, గనియె నరాంతకుని భీతిఁ ♦ గని వెతదోఁపన్.

క. పరుగెత్తుచున్న వానర, వరులను నుదవృత్తి; నట్లు♦వారెడుబలముం
బరికించి హయముమీఁదం, గర మారోహించి ప్రాస♦కలితకరుండై. ౨౦౫

క. అరుదెంచునరాంతకుఁ గని, యురు తేజుండగుచు నొప్పు ♦ నుగ్రకరసుతుం
డరసి శచీనాథునివలె, బరాక్రమమునం జెలంగు ♦ వాలితనూజున్. ౨౦౬

క. కని యిట్లు పలికె; నీవును, జని యల్లదె గుఱ్ఱమెక్కి ♦ సకలహరిబలం
బును క్షోభమందఁ జేసెడు, దనుజుని నవ్వీరుఁ జంపు ♦ తత్క్షణము యనన్.

చ. తనవిభుఁ డిట్లుపల్క విని ♦ తా ఘనసంతతినుండి భానుఁ డో
య్యన వెలికేగుదెంచునటు ♦ లంగదుఁ డంబుదవారమట్లు చి
క్కనిదగుసేననుండి దుము♦కన్ గనుపట్టెను జిత్రరీతిఁగా;
వనచరవీరుఁ డంగదుఁడు ♦ వర్ధిలు దట్టపుఁగొండచాటునన్. ౨౦౭ 2997

క. కనకాంగదభూషితుఁడై, తనరారుట గైరికాది♦ధాతుయుతమహా
ద్రినిఁ బోలి వెలఁగె;నింద్రుని, మనుమండగు నంగదుండు ♦ మహితరుచులచేన్.

క. వెలయుచు గురుతేజంబునఁ, బొలిచి నిరాయుధుఁడు నగుచుఁ♦బూనిక నఖదం
ష్ట్రలె యాయుధములుగాఁ గొని, పలికె నరాంతకుని కెదురు♦పడి నిర్భీతిన్.

చ. నిలునిలు వీర లల్పు లిటు ♦ నీవొనరించెదవేమి? వీరితోఁ
గులిశము రీతిఁ దాఁకి రుచి♦గుంభితమై తగు నీదుప్రాస మి
మ్ముల నిదె నాదువక్షమున ♦ ముందుగ వైవుము నాఁగ నంగదో
క్తులవిని యానరాంతకుఁడు ♦ తోడనె క్రోధరసంబు పొంగఁగన్. ౨౦౯ 3000

తే. పండ్లఁ బెదవిని గొఱుకుచు ♦ ఫణివిధమునఁ
జాలనిట్టూర్పులను బుచ్చె; ♦ సాంద్రకోప
మున నరాంతకుఁ డావాలి♦తనయుమీఁది
కిట్టు లదరి జ్వలించుచు ♦ నెసఁగుదాని. ౨౧౦ 3001

సీ. ప్రాసంబుఁ ద్రిప్పుచుఁ ♦ బటువేగమున వైచె; వజ్రసమానమై ♦ వఱలుచున్న
యంగదువక్షస్సు ♦ నయ్యది స్పృశియించి భగ్నమై నేలపైఁ ♦ బడియె; నంత
వాలికుమారుఁ డ♦వ్వరుసను గరుడని కృత్తాహితనువట్టు ♦ లిలనుబడిన
యాప్రాసమునుగాంచి♦యఱచేతినెత్తి యాతనియశ్వము స్తక♦తలముమీఁద

తే. జఱచె; నాచేతిదెబ్బకు ♦ శైలసదృశ,మా నరాంతకు ఘోటక ♦ మంతభిన్న
శీర్షమై గ్రుడ్లుపెటలంగ♦జిహ్వవెలికి, జాఱఁగా *మగ్నతాలువై ♦క్షమనుగూలె.

---

* నిమగ్నతాలుస్ఫుటితాక్షితారః-అనిమూ.

చ. తనహాయ మిట్లు చచ్చి యిలఁ ♦ దక్షిణమే పడఁ గాంచి క్రోధియై
దనుజవరుండు ముష్టిఁగొని ♦ దారుణరీతిని వాలిసూను నె
త్తినఁ బొడువంగ; నంగదుఁడు ♦ తీవ్రతరంబగు ముష్టిఘాతమొ
య్యనఁ దలవ్రక్కలింపఁగ మ♦హాత్తరమై రుధిరంబు వేఁడిగాఁ
దనతలనుండి కాఱఁగఁ గ్రు♦ధం బలుమాఱును మండి యంతలోన్. ౯౩
తే. వశము గామి విసంజ్ఞుఁడై ♦ బలముగల్గు
వాఁడు గావునఁ దెలివొంది ♦ వానిబలముఁ
దలఁచి యాశ్చర్య మొందె; ని♦తాంతబలుఁడు
వాలిప్రియపుత్త్రుఁ డంగదుం ♦ డాలమందు. ౯౬ 3004
చ. కులిశసమానవేగమును ♦ క్షోణిధరప్రతిమానశక్తియుం
గలిగిన ముష్టినిం గొనుచుఁ ♦ గ్రమ్మఱ నాతనివక్షమందు ని
మ్ములఁ బొడువంగఁ; దా నసుర♦ముఖ్యుఁడు వక్షము పిండియాట ను
జ్జ్వలమగు జ్వాలరీతిఁ బయిఁ ♦ బర్వెడు నెత్తురుధారలం గడున్. ౯౭ 3005
తే. తనువు తడియంగ వజ్రయు♦ధప్రహార
మున నిలంబడు పర్వత♦మువలెఁ గూలె
నిట్లు వీరోత్తముఁడు దను♦జేశుఁ డనిని
వాలితనయునిచేఁ జచ్చి ♦ వసుధఁ బడఁగ. ౯౮ 3006
క. సురపథమున దేవోత్తము, లురుముదమున వానరులు మ♦హోద్యమమున ని
ర్భరశబ్దము గావించిరి, పరులోనరింపంగరాని ♦ ప్రథనమునరతోన్. ౯౯
చ. ఒనరిచి రాముచిత్తమున ♦ కుత్తమమోదము గూర్పఁజాలు చ
క్కనిదగు విక్రమంబును ద♦గం బవరంబునఁ జూప రాముఁడున్
ఘనతరవీర్యవిక్రముని♦కామవిభాసురుఁడయ్యె నప్పనిం
గనుఁగొని విస్మయంబుగనెఁ ♦ గావున నంగదుఁ డూల్కనెన్ దమిన్. ౧౦౦

అఱువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౭౦ - వ సర్గము.

—దేవాంతక మహోదర త్రిశిరోమహాపార్శ్వుల హనుమన్నీలాదులు వధించుట.—

క. అనిని నరాంతకుఁ డిటుచ,చ్చినఁ గని పౌలస్త్యులగుచుఁ ♦ జెలఁగుదనుజవీ
రనిచయనాథులు త్రిశిరుం, డును దేవాంతకసమాఖ్యుఁ♦డును వగఁ గుందన్.
తే. అమ్మహోదరుఁ డట్టులె ♦ నెమ్మనమునఁ
గుంది యేడ్చె; మహోదరుఁ ♦ డెందు నెదురు
లేని వీర్యమునం బొల్చుఁ♦గాన మేఘ
సన్నిభంబగు మేటి గ♦జంబు నెక్కె. ౧౫ 3010

క. వాలిసుతుండయి వీర్యము, చాలంగాఁ గల్గు కీశ♦సత్తముపైకిం
దోలెన్ గజమును దోర్బల, శాలియు దేవాంతకుండు ♦ సహజుస్మృతికిన్. ౨౫

క. మనమున శోకము గ్రమ్మం, గను బొక్కుచు భాసురపరి♦ఘంబును గైకొ
కొని యంగదుమీఁదికిఁ బో, యెను; వీఁడు త్రిశిరుఁ డట్టు♦లే రభసమునన్.

చ. ఖరకరురీతి భాసిలుచుఁ ♦ గ్రమ్మతనూరుచిఁ బొల్చు ఘోటకో
త్కరమున నొప్పుచున్ వఱలు ♦ కాంచనమా రథమెక్కి యంగదుం
దురమునఁ జంపఁబోయె; వడి♦తోఁ జనుదెంచుచు రాక్షసేంద్రులై
సురవరదర్పహంతలయి ♦ శోభిలువారలు తన్ను మార్కొనన్. ౮౫ 3013

క. గురువిటపసంయుతంబగు, తరువొక్కటి వే పెకల్చిఁ; ♦ దగ వీరుండా
హరివరుఁడు దీప్తకులిశము, హరిహయుఁ డనివైచునట్టు ♦ లార్భటిమెఱయన్.

క. అతిశయశాఖాయుతమగు, క్షితిరుహమును విసరివైచెఁ; ♦ జెచ్చెఱ బలిమిన్
దితిజేంద్రునిపైఁ; ద్రిశిరుం, డతులితమయి సర్పమట్టి ♦ యంబకవితతిన్. ౬౫

క. దేవాంతకుపై వైచిన, యావృక్షము నుగ్గునూచ ♦ మట్లానరింపం
గా వాలితనూజుఁడు గని, తా వాయుపథమ్మునకు ని♦తాంతజవమునన్. ౭

ఆ. ఎగసె నాకవీంద్రుఁ ♦ డేచినవ్వూన్కిమైఁ
దరుల గిరుల నట్టె ♦ కురిసె వానిఁ
ద్రిశిరుఁ డాగ్రహమునఁ ♦ దీవ్రశరంబుల
నడుమఁ ద్రుంచివైచెఁ ♦ గడురయమున. ౮ 3017

క. పరిఘాగ్రంబున వృక్షో,త్కరమున దేవాంతకుండు ♦ తట్టుచునుండన్
శిరముల మూఁడింటింపగు, సురరిపుఁ డంగదునిపైన ♦ సునిశితశరముల్. ౯

సీ. వైచె మహోదరుం ♦ డేచి క్రుద్ధుండయి గజమును వేగ యం♦గదునిపైకి
నడిపించి వజ్రంబు♦నాఁ దనరారెడు నట్టి తోమరముల ♦ నంగదుపృథు
వక్షంబుఁ గని మోఁదెఁ; ♦ ద్వరగల్గునట్టియా దేవాంతకుండు సం♦దీప్తకోపుఁ
డయి యంగదునిమీఁది ♦ కడరి శీఘ్రము పరిఘంబునఁ గొట్టి వె♦న్కకునుమరలె
తే. సుప్రతాపుండు తీవ్ర తే♦జుండునైన, వాలితనయుండు దానవ♦వరులు మువ్వు
రొక్కపెట్టునఁ దనపయి ♦ కురవడించి,నను రవంతయు భీతినొం♦దక చెలంగె.

క. హరివరుఁడు పరమదుర్జయుఁ, డురుతరవేగుండు నగుచు ♦ నొప్పునతఁడు స
త్వరముగఁ బైకెగసి లస, త్కరతలమున ననురుమత్త♦గజము నడంచెన్.

చ. అనిమొన నాప్రహారమున ♦ నప్డు మహోదరు మత్తహస్తివా
కను లిల వీడి రాలె నది ♦ గాఢరవంబున నార్చె; నంగదుం
డనుపమవిక్రమం బలర ♦ నాగజదంతము నట్టెలాగి దా
నిని గొని వానిపై కుఱికి ♦ నిశ్చలబుద్ధిని గొట్టె దానిచేన్. ౧౦ 3021

చ. హరిజరుప్రేటుచేతనె సు♦రారియు వాతవిధూతభూరిభూ
మిరుహమురీతి నంగములు ♦ మించెడువేదన విహ్వలింపఁగా
ధరఁబడి నోటనుండి యతి♦దారుణరీతిని లత్తుకట్టె నె
త్తురు వడిఁ గ్రక్కెఁ; నంతఁ గడు♦ధూర్తుఁడు బాహుబలుండు శూరుఁడున్.

ఆ. దనుజవరుఁడు నగుచుఁ ♦ దనరు దేవాంతకుం, డెట్లొ తెప్పిఱిల్లి ♦ యేచి ఘోర
పరిఘమట్టె త్రిప్పి ♦ ప్లవగేంద్రునిం గొట్టె, దాన వానరేంద్ర♦సూనుఁ డిలను.

క. బోరగిలంబడి తోడనె, ధీరతఁ దెప్పిఱిలి లేచెఁ ♦ ద్రిశిరుం డతనిం
దా నయమునఁ గని వైచెను, ఘోరశరత్రయము నొసట♦గ్రుచ్చుకొనంగన్.

చ. వనచరనాథనందనుఁడు ♦ వారక ముప్వురు మేటిరాక్షసుల్
తను వధియింపఁబూనుటకుఁ ♦ దద్దయు నాగ్రహ మొందె నంత నా
హనుమయు నీలుతోఁ గలిసి ♦ యాతనిఁ గావఁగఁ బూని పోయె; నం
త నని నీలుఁ డాత్రిశిరు ♦ దారుణమూర్తిని గాంచి యుగ్రుఁడై. ౨౦ 3025

క. గిరిశృంగ మొండు వైవఁగ, వరమతి యాదనుజసుతుఁడు ♦ వాఁడిశరములన్
గిరికూటంబును ద్రుంచె శి,ఖరమది తద్భిన్నమగుచు ♦ గండోపలముల్. ౨౧

ఆ. పగిలి విస్ఫులింగ♦పటలితో జ్వాలల,తోడ నేలఁ బడియెఁ; ♦ గూడనున్న
తీవ్రబాహుబలుఁడు ♦ దేవాంతకుం డది,గాంచి పరిఘముఁ గొని ♦ గాలితనయు.

క. అనిచేయఁగఁ దలఁపడియెన్;, హనుమయుఁ బవనాత్మజన్ముఁ♦డతఁడిటు రాఁగా
గని వాని మీఁది కెగురుచుఁ, దనముష్టిని గులిశమట్లు ♦ తగు దానివెనన్. ౨౩½

క. అమరించుకొనుచుఁ దచ్ఛి,ర్షమునం దగఁ బొడిచె; నిట్లు ♦ సమధికబలమొ
ప్ప మహితవీర్యమః కన్పడ,సమీరతనయుండు గొట్టె ♦ సకలదనుజులున్. ౨౪½

తే. వడఁకులాగున సింహని♦స్వన మొనర్చి;
నసురవరుఁడైన రావణు ♦ నాత్మజుండు
ముష్టిఘాతవికీర్ణాత్మ♦మూర్ధుఁ డగుచుఁ
బండ్లుఁ గన్నులు వెలువలఁ ♦ బడఁగ నపుడు. ౨౫½ 3030

క. నాలుక వ్రేలాడఁగఁ బ్రా,ణాళి నెడంబాసి యవని♦యందుం బడియెం;
జాలబలాఢ్యుఁడు రాక్షస,జాలకముఖ్యుండు దేవ♦శత్రువునగుచున్. ౨౬½

క. ఘనుఁడగు దేవాంతకుఁ డా,యుని నిహతుం డగుటఁ గాంచి ♦ యాత్రిశిరుం డ
త్యనుపమకోపం బడరఁగఁ, దనచెంత మెలంగునీలుఁ ♦ దాఁ గని యంతన్. ౨౭

ఆ. వక్షముపయి ఘోర♦భంగిని నిశితాగ్ర,ములగు శరసమూహ♦ములను గురిసె;
నమ్మహోదరుండు ♦ నతికోపమున మంద,రాద్రి సూర్యుఁ డెక్కు♦నట్లు మరల.

క. గిరితుల్యమైన మఱియొక, కరినెక్కి రణంబుసేయఁ♦గా వచ్చెఁ; దటి
ద్ధరిహాయుచాపయుతాబ్దము, గిరిపై వర్షంబుఁ గురియు♦క్రియ భూషితుఁడై.

క. విలుదాల్చి యమ్మహోదరుఁ, డలనీలుని వక్షమందు ♦ నతితీవ్రశరం

బుల వర్షముఁ గురియించెను;, బలశాలి యతండు బాణ♦వర్షము తనపై. ౨౯

క. కురియించుచుండఁగా వన,చరబలపతి భిన్నగాత్ర♦జాలుం డగుచున్
దురమున నిట్టటు గదలం, దరంబుగామిం దగం గ♦దలకయెయుండెన్. ౩౦

క. తెలివొంది యంత నీలుం, డలఘుమహీజాళియుక్త♦మై తగు గిరి ని
మ్ములఁ బెకలించి మహాజవ, మలరంగా నెగసివచ్చి ♦ యగ్గిరితోడన్. ౩౧ 3037

తే. అమ్మహోదరుతలమీఁద ♦ నట్టెమోఁదె;
నంత నాతఁ డావ్రేటున ♦ నాత్మగజము
తోడఁ దానును భగ్నుఁడై ♦ తోరపువ్యథ
నంది వజ్రాభిహతి గిరి♦యట్లు ధరణి. ౩౨ 3038

క. విగతాసుండై కూలెన్;, బొగడొందు పితృవ్యుఁ డిట్లు ♦ పొలిసినఁ ద్రిశిరుం
డుగడుంగ్రుద్ధుండై ధను,వుఁగరంబునఁబూని హనుమఁ ♦ బొడఁగనిత్వరతోన్.

చ. శితశరముల్ నిగుడ్చెఁ; గ్రుధఁ ♦ జెంది సమీరకుమారుఁ డుగ్రప
ర్వతశిఖరంబు వైచె; బల♦వంతుఁ డతండును దీవ్రబాణసం
తతి నిగుడించి వే తునిమె ♦ దానిని వ్రయ్యలుగాఁగ, వ్యర్థమా
క్షితిధరకూటముం గనుచుఁ ♦ జెచ్చెఱ రావణునాత్మజన్ముపై. ౩౪ 3040

క. తరువృష్టిని గురియించెఁ; ద్రిశిరుఁడు ప్రతాపాఢ్యుఁ డంత ♦ క్షితిరుహవర్షం
బరుదుగఁ దనపైఁ బడఁగని, సురపథమునయందె దాని♦చొప్పడఁగంగన్.

తే. వాఁడిబాణంబులను వైచి ♦ వరుసఁ జెండి
సింహనాద మొనర్చెఁ జె♦చ్చెఱ హనుమయుఁ
బైకి నెగసి క్రుద్ధుండయి ♦ భద్రగజము
సింహముద్ధతి మీఱంగఁ ♦ జీల్చునట్లు. ౩౬ 3042

క. ఖరనఖరంబులచేతఁ ద్రిశిరుని హయంబులను మించి ♦ జీలిచివైచెన్;
సురరిపురాజాత్మజుఁడు త్రిశిరుండు తా శక్తిఁగొనుచుఁ ♦ జెందినకినుకన్. ౩౭

*తే. కాళరాత్రిని గొనినట్టి♦కాలుమాడ్కి, ననిలతనయునిపై వైచె;♦హరివరుండు
హనుమయా కాశమునసుండి♦యట్టెపడెడు, నుల్కవలెవచ్చునాశక్తి♦యుద్ధతిఁగని.

క. తను నదిస్పృశింప కుండం,గనె దానింబట్టి విఱిచి ♦ కడఁగి మహాని
స్వనమొప్పఁ జేసె;భయదం,బును భాసురమునగుశక్తిఁ♦బూని హనుమయున్.

తే. విఱిచివేయుటఁజూచి యా♦విక్రమమున
కుబ్బి వానరు లెల్ల నో♦హో యటంచు
సంతసంబున నార్చిరి ♦ జలదములను;
నంత దనుజేజ్యుఁ డనఁదగు ♦ నాత్రిశిరుఁడు. ౪౦ 3046

* కాళరాత్రి మివాంతకఃఅనిము.

క. కరమున ఖడ్గముఁ దాలిచి, యురుతరపవమానతనయు♦నురమునఁ గొట్టెన్
వరవీర్యుఁ డమ్మహత్మతుఁ, డురుఖడ్గహతుండు నగుచు ♦ నుగ్రతమెఱయన్.
క. దనుజునివక్షముఁ గరతలమునఁ జఱిచెను; భూరితేజ♦మునఁ బొల్చెడునా
దనుజుఁడు దద్గతిచే మూర్ఛను మున్గుచు స్రస్తహస్త♦శరుఁడై పడియెన్.
చ. ధరణిధరాకృతిం దగిన ♦ తత్కపిపుంగవుఁ డట్లు సోలుచున్
ధరఁబడుచున్న యాదనుజ♦తల్లజుచేతఁ జెలంగుఖడ్గమున్
ద్వరపడి లాగికొంచు గురు♦దానవులెల్ల భయంబు నొందఁగా
హరి నినదంబు చేసె; దను♦జాధిపుఁ డాధ్వని కోర్వక గొయ్యెన్. ౭౭౪ 3049
చ. అనిలతనూజుపై కుఱికె ♦ నవ్విధి దూఁకి స్వముష్టిచేత నా
తనిబొడిచెన్; మహాకపివ♦తంసుఁడు తద్గతి కాగ్రహించి యా
దనుజుఁ గిరీటయుక్తముగఁ ♦ దా వడి బట్టుకొనెన్; మహోగ్రహం
బున మును విశ్వరూపుఁడనఁ ♦ బొల్చెడు త్వష్టృకుమారు నింద్రుఁడున్. ౭౮
క. తలలను ఖండించినయటు, లలరెడు కుండలము లొప్ప ♦ నమలకిరీటో
జ్జ్వలములగు వానిశీర్షంబుల ఖడ్గముచేతఁ ద్రుంచెఁ ♦ బూనిక మెఱయన్.
[1]సీ. ప్రజ్వలజ్జ్వలనుని♦భంగి దీర్ఘాక్షులుగలిగి భూమీధ్రము♦వలె శరీర
మొప్ప వెలుంగు దే♦వోత్తమవైరియా త్రిశిరునిమస్తక♦త్రితయ మభ్ర
మునమండి నక్షలం♦బును జక్కఁగాఁ బొంది తరువాతజ్యోతులు♦ధరణిఁబడెడు
నట్లు నేలంబడె; ♦ నమరారిఁ ద్రిశిరసు, నమరేశవిక్రముం♦డైన హనుమ
తే. యనివధింపఁగ వనచరు ♦ లతిముదమున, సింహనాదములనొనర్చి♦చెలఁగిరవని
యట్టె చలియించె రాక్షసు ♦ లదరిభీతి,నలుదెసలకును బాఱిర♦త్యార్తులగుచు.
క. అనిని ద్రిశీర్షమహోదరు, లనూనహరివీరనిహతు ♦ లగుటయు నట్లే
మును దుర్ధర్షులుగాఁ దగు, ఘనదేవాంతకనరాంత♦కక్రవ్యాదుల్. ౫౦ 3053
తే. అంత మొందుటఁ గని పర♦మాగ్రహుండు
మత్తుఁ డనఁబడు రాక్షస♦మండనుండు
మఱియుఁ గ్రుధబూనె; నాతఁడు ♦ [2]మంగళకర
మయి విరాజిల్లి యతిఘోర ♦ మగుచు వెలసి. ౫౧ 3054
క. ఇనుమునఁ జేయంబడి చక్రనిహాటకపట్టమయము♦గాఁ దగి యరదా
తనురక్తమాంసఫేనిలమును నయి యవు డగులరక్త♦మున రంజితమై. ౫౨
క. తనయంతనె మెఱయుచు మఱియును సందీప్తాగ్రమగుచు ♦ సురుకాంతుల న
ట్టనిపూలహారములచే,త నలంకృతమునయి భీతి♦దంబయి మిగులన్. ౫౩

1 పేతుశ్శిరాంసీంద్రరిపోర్ధరణ్యాం జ్యోతీంషి యుక్తాని యథార్కమార్గాత్-అనిమూ. అర్కమార్గాత్ ఆకాశాత్-అనివ్యాఖ్య. 2 జగ్రాహార్చిష్మతీం ఘోరాంగదాం సర్వాయసీం శుభామ్-అనిమూ.

సీ. ఐరావతంబు మ♦హాపద్మసార్వభౌమములను దిగ్ద్విర♦దములకు వెత
జనియింపఁగాఁ జేయు♦చును విరాజిల్లెడునట్టి గదంగొనె; ♦ నసురవర్యుఁ
డైన మత్తుఁడు క్రుద్ధుఁ♦డై లయకాలాగ్నివలె మండిపడుచును ♦ వనచరాళి
పై కేగె,నంతట ♦ బలశాలి ఋషభాఖ్యుఁ డారావణానుజు♦నంతికంబుఁ

ఆ. జేరఁబోయె నొక్క♦సారియె యెగిరి; యం,తటను గొప్పసేన ♦ దనరనున్న
యతనిముందు నిలిచె ♦ నమ్మహాపార్శ్వుండు, తనదు మ్రోలనున్న♦వనచరుఁగని.

క. గిరివలెఁ దగు తద్వపువును, బరికించి మహాగ్రహమున ♦ వజ్రసమానం
బురుతరమౌ గదచేఁ ద,ద్ధరివక్షమునందుఁ గొట్టెఁ ♦ దద్దయుఁ బూన్కిన్.

చ. వనచరుఁ డాగదాభిహతి ♦ వక్షము ప్రీలఁగఁ దత్తఱిల్లి చి
క్కనిరుధిరంబు గాఱఁగఁ ♦ దగన్ స్మృతి దప్పెను; వానరేంద్రుఁ డం
త నెటులో చాలసేపటికిఁ ♦ దా స్మృతినంది మహాబలాఢ్యుఁడా
దనుజునిఁ గాంచి యాతనిగ♦దం గొనఁగాఁ బరుగెత్తె వేగమే. ౫౯ 3059

ఆ. భీమగదను దానిఁ ♦ బెఱికికొని బలుమా, అట్టె త్రిప్పి యని మ♦హాబలాఢ్యుఁ
డగుచు మత్తుఁడైన♦యట్టి భటులఁ గూడి,యున్న యతనిఁగొట్టె♦నుక్కుమెఱసి.

చ. తనగదచేతఁ గొట్టఁబడి ♦ దానవవీరుఁడు భగ్నుఁడై రణం
బున దశనంబు లొక్కమొగి ♦ భూమిని రాలఁగ నేత్రయుగ్మ మొ
య్యన వెలికుబ్బ వజ్రనిహ♦తాచల మట్టులు నేలఁగూలె; నా
దనుజుఁడు నిర్గతాక్షబల♦దర్పుఁడుగా విగతాసుఁడై జవం
బునఁ బఱఁగాఁ దదీయబల♦ముల్ పరుగెత్తెను భీతిచేఁ గడున్. ౬౧ 3061

సీ. [ఉన్మత్తుఁడనెడు మ♦హోదరుఁ డప్పుడు తనభ్రాత హతుఁ డగు♦టను గనుఁగొని
పరమకోపము నొంది ♦ ప్రళయాగ్నిసమరుచియై తేజరిల్లుచు ♦ నంత నతఁడు
వీరుఁడుగావున ♦ దారుణగదఁగొని యుగ్రవానరసేన ♦ నుక్కుమీఱి
బెదరించుచును గడు♦భీతికరంబగుదహనున క్లేర్చుచు ♦ దానినడుమఁ

తే. బాఱు తెంచెను; దారుణ♦బాహువిక్ర
మాఢ్యుఁడగు నాతఁ డిటుమీఁది♦కరుగు దేరఁ
గాంచి యచలాకృతిం దగు ♦ కపి గవాక్షుఁ
డద్రిఁ గొని వానిపై కేగె ♦ నతిరయమున. 3062

క. వీరుండగునున్మత్తుం, డారీతిన్ శైలవరము ♦ హస్తతలమునన్
దారుణముగ నొప్పఁగఁ దగు, వైరిం జంపంగవచ్చు ♦ వానిన్ గిరినిన్. 3063

చ. కనుఁగొని యాగిరీంద్రమును ♦ గాఢగదాహతి నూఱువ్రయ్యలై
కనఁబడునట్లు సేసెఁ; గపి♦కాంతుఁడు దీర్ఘభుజుండు పర్వతం
బును శకలీకృతంబుఁ గని ♦ బుద్ధిని నచ్చెరువంది పల్కుఱున్
ధ్వనినొనరించె; నాదనుజ♦తల్లజుఁ డెంతయు నాగ్రహంబునన్. 3064

క. జ్వలియించుచున్నగదఁ గొని, యలఘుజవం బొప్ప వనచ♦రాధిపువక్షు
స్థ్సలమున మోఁదెను వీరుం, డలగదచేఁ గొట్టఁబడి మ♦హార్తిం గనుచున్.
తే. నల్ల గాఱంగ నేలపై♦నం బడియెను, సంజ్ఞ దప్పుటచే; వన♦చరవరేణ్యుఁ
డంతలో మూర్ఛఁ దేఱియ♦య్యసురశిరముఁ, గరతలంబునఁజఱచెని♦కామశక్తి.
క. వీరుఁడు ధరణీధ్రసమా,కారుఁడు నగునాసురారి♦కాంతుఁడు దానన్
దారుణదంతాక్షులు ధరఁ, జేరంగా వేఁడినల్ల ♦ క్షితిఁ బడఁ జచ్చెన్.] 3067
చ. దనుజవరేణ్యసోదరుఁడు ♦ తద్రణరంగమునందు నిట్లు చ
చ్చిన జలరాశిరీతిఁ దగు♦సేనయు సాధనశక్తి వీడి చ
క్కని యశమున్ దగన్ విడిచి ♦ తత్స్థలి జీవములున్నఁజాలనం
చనుతమయూహ లొప్పఁగ మ♦హార్ణవ మొయ్యనఁ గట్టుదాఁటున
ట్లనిమొన నుంచకే పఱచె ♦ [1]నాహరివీరులు నవ్వుచుండఁగన్. ౬౨ 3068

డెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - వ సర్గము.

అతికాయుఁడు యుద్ధమునకువచ్చుట.

సీ. తద్వార్తవిని గురు♦తరతేజుఁడై బ్రహ్మదత్తవరుండయి ♦ దనుజవిబుధ
దర్పహంతయునయి ♦ ధరణీధరాకారుఁడైనట్టి యతికాయుఁ♦డాత్మబలము
సంగరంబున వినఁ♦జాల గగుర్పాటు గలిగించునట్లు తు♦ములముగాఁగ
వ్యధితమాటను గాంచి♦వానరసువిక్రమాఢ్యులౌ సోదరుల్♦హతులగుటయుఁ
దనపినతండ్రులై ♦ దనుజావతంసులౌ మత్తయుద్ధోన్మత్తు♦లత్తఱినటు
తే. నన్నదమ్ములు స్మృతిగను ♦ నెన్ని మిగుల
నాగ్రహం బొందె; శక్రారి♦యైన యతఁడు
[2]భాస్కరసహస్రసంఘాత♦భాస్వరమగు
స్యందనం బెక్కి హరులపైఁ ♦ జనియెఁ బూన్కి. ౪ 3069
క. తలఁదాల్చి కిరీటముఁ గుం,డలములు మెఱయంగ నతఁడు ♦ నారి మొరయ ని
మ్ముల నాత్మనామ మేర్పడఁ, బలుకుచుఁ బంచాస్యరవముఁ ♦ బటుగతిఁ జేసెన్.
[3]క. హరినాదంబునఁ దనభీ,కరనామశ్రావణమునఁ ♦ గార్ముకగుణభూ
రిరవంబున నాతఁడు వన,చరులన్ భయపెట్టె; నంత ♦ సకలవనచరుల్. ౬
చ. దనుజునిభూరిదేహమును ♦ దారొగిఁ గాంచుచుఁ గుంభకర్ణుఁడే
యనికయి లేచివచ్చెనని ♦ యాతురులౌచుఁ బరస్పరంబు భీ.

---

1 ఆహరివీరులు నవ్వుచుండఁగన్-అనునిది ప్రకృతార్థపోషకమని యధికముగఁ జేర్పఁబడినది గ్రహింపఁదగు. 2 స భాస్కరసహస్రస్య సంఘాత మివ భాస్వరమ్ - అనిమూ. 3 నామవిశ్రావణశ్చ-అనిమూ.

తిని గదునందఁగాఁ గొనిరి; ♦ తీవ్రగతిం జనుదెంచు నాతనిన్
వనచరయూథనాయకులు ♦ వారిజనేత్రు త్రివిక్రమావతా
రనియతరూపమో యనఁగ ♦ రాజిలు రూపయుతున్ మహాబలున్. ౭౪ 3072

క. కని భయపడి పరుగెత్తిరి; వనచరు లాకకొంద ఆతని ♦ బాగుగఁ గని తోఁ
చని బుద్ధితోడ యుద్ధంబున రక్షకుఁడౌ సుమిత్ర♦పుత్రునియన్నన్. ౮౪ 3073

తే. శరణు చొచ్చిరి; తరువాత ♦ స్యందనంబు
నెక్కి పర్వత మట్లొప్పి ♦ యుక్కుమిగిలి
కార్ముకముఁ దాల్చి కాలమే♦ఘంబురీతి
గర్జిలుచునున్న యతికాయు ♦ ఘనబలాఢ్యు. ౯౪ 3074

క. కనియెన్ రాముఁడు దూరంబున; నాతనిభూరి దేహ♦మున కాశ్చర్యం
బును బొంది యాఅడిలఁగా, వనచరులను జేసి పంక్తి♦వదనానుజునిన్. ౧౦౪

చ. కని యిటుపల్కె; శైలసమ♦కాయము గల్గి ధనుస్సుఁ దాల్చి లో
చనములు సింహనేత్రముల ♦ చందమునం దగ వేయిగుఱ్ఱముల్
గొనిచను సచ్ఛతాంగమునఁ ♦ గోరికమీఱఁగఁ గూఁగుచున్న యీ
దనుజుఁ డెవండు? భూతసము♦దాయయుతుం డగునీశుపోలికన్. ౧౧ 3076

సీ. కాంతిమంతమ్ములై ♦ కడువాఁడులై యున్నప్రాసతోమరశూల♦పటలములోఁగఁ
గనుపట్టుచున్నాఁడు ♦ కాలుజిహ్వలఁబోలి [1]వెలయుస్యందనశక్తి♦కలితుఁడగుచు
విద్యుద్ద్యుతాంబుద♦వితతినా వెలుఁగుచునున్నాఁడుగద యెవ్వఁ♦డొక్కొ? వీఁడు;
వీనిచాపములెల్ల ♦ విమలకాంచనపృష్ఠములయి సజ్యములయి ♦ వెలసి యింద్ర
తే. చాప మాకసమునుబోలె ♦ స్యందనవర
మును బ్రకాశింపఁజేసెడు; ♦ దనుజవర్యుఁ
డతిరథుండునునయి రవి♦యట్లు వెలుఁగు
నరదమునఁ గూరుచుండి ర♦ణాంగణమును. ౧౨౪ 3077

క. వెలిగించుచు వచ్చెడుఁ గదః; పలుకుమ యీదనుజుఁ డెవఁడొ;? ♦ భానుకిరణం
బులఁబోని బాణముల దిక్కులకెల్ల విశాలకాంతిఁ ♦ గూర్చుచు నెమ్మిన్.

క. [2]కేతనశృంగగరాహువు, చేతం జెలువారు; నితని♦చేతి ధను వదే
యాతతమయి [3]త్రిణతము జీమూతధ్వనితుల్యసుగుణ♦భూరిరవము నై.

క. కనకాలంకృతపృష్ఠం, బునునయి శతమఖునిచాప♦మువలెన్ మిగులం
దనరారుచున్నయది; యీతనిదివ్యమహారథంబు ♦ ధ్వజములతోడన్. ౧౩

---

1 ఆవృతో రథశక్తిభి ర్విద్యుద్భి రివ తోయదః-అనిమూ. 2 ధ్వజశృంగప్రతిష్ఠేన రాహుణాఽభివిరాజితే-అనిమూ. 3 త్రిణతమ్ మేఘనిర్హ్రాదం-అనిమూ. త్రిషు ఆద్యంతయోః మధ్యే చ నతం-అనివ్యాఖ్య.

తే. లలితములయిన యప్పతా♦కలను గ్రింది
ద్రాసుచేతను దగి చతు♦ర్దానవు లాగి
సారథులుగాఁగ నొప్పార ♦ జలదగర్జ
నమువలెన్ ధ్వనిచేయుచు♦న్నయది మిగుల. ౧౯ 3081

తే. ముప్పదెనిమిది తూణీర♦ములు రథమున
వెలయుచున్నవి భీతిద♦ములగు చాప
ములు కనకపింగళజ్యాల♦తలును మిగుల
నొప్పుచున్నవి; కనుఁగొను ♦ ముద్యమమున. ౨౦ 3082

సీ. హస్తచతుష్కమా♦నట్టి పిడుల్ గల్గి కరదశాయుతములై ♦ కాంతి గుల్కు
పార్శ్వద్వయంబున ♦ భాసిల్లు ఖడ్గముల్ రెండు రథంబున ♦ రెండుప్రక్క
లను జెలంగెడు; ధీరుఁ ♦ డనఁదగు నీతఁడు రక్తప్రసూనహా♦రములఁ గంఠ
మునఁ దాల్చి గురుశైల ♦ మనఁగఁ జూపట్టుచునసితవర్ణుండయి♦యమునిఁబోలి
ఆ. పెద్దనోరుగల్గి ♦ పృథుజఘదావృత, భానుఁ బోలి కాంతి♦వఱలుఁ జుమ్ము;
కాంచనాంగదాభి♦కలితభుజంబుల, నితఁడు వెలయుచుంట ♦ నెన్నిచూడ.

క. తుంగములయి తనరారెడు, శృంగంబులఁగూడుతుహిన♦శిఖరి విధమునన్
రంగారెడు నిర్జరరిపు, పుంగవుఁడో దీర్ఘబాహు♦భూషిత! సుగుణా!. ౨౩ 3084

చ. సురుచిరనేత్రయుగ్మమున ♦ శోభిలు నీతనివక్త్ర మద్దిరా!
వరతరకుండలంబులను ♦ భాసిలుచుంట [1]బునర్వసుస్ఫుటాం
తరగతపూర్ణచంద్రమహి♦తంబయి యొప్పెడు; వీనిఁ గాంచి యీ
హరిగణమెల్లఁ బాఱెడు భ♦యార్తిని దిక్కుల కద్దె చూచితే. ౨౪ 3085

క. దనుజుం డితఁడెవ్వండో, దనుజేశ! విభీషణా! ని♦తాంతము నాకున్
వినిపింపు మంచు నడిగిన, ఘనతేజుండైన భూప♦కాంతుని నుడులన్. ౨౫

క. విని గురుతేజుండగు నా, దనుజేంద్రునిసోదరుండు ♦ తా నిటు పల్కెన్
వినవయ్య! రామ! యక్షే,శునితమ్ముఁడు పంక్తివదన♦శోభితుఁడు ధరన్. ౨౬

క. [2]గురు తేజుం డతిశయభీ,కరకర్ముఁడు రాక్షసాళి♦కాంతుం డుత్సా
హరతుఁడు రావణుఁ డలరును, ధరనతిబలుఁడగుచు వాని♦తనయుఁడితఁడునూ!.

ఆ. వీర్యశాలి యితఁడు ♦ వృద్ధసేవి, సమస్తవిద్యలందు మేటి ♦ వితతశస్త్ర
వేత్తలందుఁ దలఁప ♦ వీఁడె యుత్తముఁ డనిఁ, దండ్రియంతవాఁడు♦తథ్యమిద్ది.

క. కరిహయరథములమీఁదను, నరుదుగ మెలఁగంగ నేర్చి ♦ యని ఖడ్గమునుం
గరమునఁ దాలిచి పోరఁగ, వరచాపముఁ దాల్చి పోర ♦ వలఁతియితఁడునూ!.

---

1 పునర్వస్వంతరగతమ్ పూర్ణంబింబ మివైందవమ్-అనియూ 2 ఇట రావణుని వర్ణించుట రామున కాతని చరిత్రమును జెప్పుటకుఁ గాదు. అట్టివాని కితఁడు తనయుఁడని చెప్పుటకే యని గ్రహింపఁదగు.

ఆ. సామదానభేద♦సరణుల యుక్తిని, మంత్రమందు మిగుల ♦ మహితుఁ డనెడు
పేరుఁగన్నవాఁడు ♦ భూరమణా! కృషి, విద్యయందు మేటి ♦ వీరవర్య!.

క. వీనిభుజాబలమునఁ బెం, పూనియె యీలంక భయముఁ ♦ బూనకయుండున్
సూనుండు ధాన్యమాలికి, వీనిని నతికాయుఁ డండ్రు ♦ వీరవతంసా!. ౩౦

ఆ. భావితాత్ముఁ డితఁడు ♦ బ్రహ్మను దపమున
నలరఁజేసి దివ్య♦ములగునస్త్ర
ములను బడసి శత్రు♦వులఁ బొలఁదోలె; స్వ
యంభు, వితని కాద♦రాత్ముఁ డగుచు. ౩౧ 3093

క. సురదనుజులచే మృతియో, వ్వరుసను లేకుండునట్లు ♦ వర మిచ్చెను; భా
స్కరకాంతియుక్తరథమును, నరుదగునీదివ్యకవచ ♦ ములొసఁగెన్.

క. శతవారము లితఁడు దేవతలను దానవులఁ జెండి ♦ బాహాబలమునన్
దితిజుల రక్షించెను; యుక్తతతిన్ మాయించె శౌర్య♦సారము పొంగన్.

సీ. యుద్ధంబునన్ వీఁడు ♦ బుద్ధిమంతుం డగు నింద్రునికులిశంబు ♦ నేచుశక్తి
స్తంభింపఁగాఁ జేసె ♦ జలనాథుపాశంబుఁ బ్రతిహతంబును జేసె ♦ రామచంద్ర;
బలవంతుఁడయి రాక్ష♦సుల కెల్లనాథుఁడై ధీమంతుఁడునునయి ♦ దేవదనుజ
దర్పహంతయు నయి ♦ తనరునీయతికాయుఁ డారావణాత్మజుఁ♦డగును బురుష

తే. పుంగవా! వీఁడు కపిసేన♦భూరిశరము
లను వినాశముచేయక ♦ మునుపె వీని
జవమునం జంపుయత్నము ♦ సలుపవలయు
ననియె నంతట నతికాయుఁ ♦ డతిబలమున. ౩౭ 3096

చ. వనచరసేనఁ జొచ్చి తన♦భాసురచాపము మ్రోయఁజేసి భీ
తిని గలిగించునాదమును ♦ దెంపునఁ బల్కుఁ జేసె; భీతికృ
త్తనువును దాల్చి [1]సద్రథిక♦తల్లజుఁడై రథమందుఁ బొల్చునా
తనిఁ గని కీశముఖ్యు లతి♦దర్పబలుల్ చని రట్టె మార్కొనన్. ౩౮ 3097

క. శరభుఁడు మైందుఁడు నీలుం, డరాతిభయదుండు కుముదుఁ ♦ డాద్వివిదుండున్
దరువులు గిరిశృంగంబులు, కరముల ధరియించి యెదురఁ♦గాఁ జని రనికై.

చ. అనుపమశస్త్రవిత్ప్రవరుఁ♦డై గురుతేజుఁడునైన యాతఁ డా
వనచరు లట్టె వైచుతరు♦వారముఁ గొండలఁ బిండిచేసెఁ గాం
చనసములంకృతాభినవ♦శాతశరంబుల వైచి; దోర్బలం
బునఁ దగి భీకరాకృతిని ♦ బూనిన యాయతికాయుఁ డంతటన్. ౪౦ 3099

క. వనచరుల కభిముఖుండై, [2]యినుమున నే చేయఁబడిన ♦ యిషువులచే నొం
చెను వారినెల్ల; వార లతనిబాణాసారమున ని♦తాంతార్దితులై. ౪౧ 3100

1 రథస్థం రథినాం వరమ్-అనిమూ. 2 శరై స్సర్వాయసై శ్శుభై-అనిమూ.

క. తనువుల గాయము లొప్పం,గను నాఘోరాహవమున ♦ గాసిలి తారా
తనికిం బ్రతిక్రియ నేమియు,నొనరుపఁ జాలకయె పోయి♦నుద్యమ మడఁగన్.

చ. దనుజవరేణ్యుఁ డాగ్రహము ♦ దారుణమై తగ యావనంబుచే
తను గడుఁగ్రొవ్వియున్న హరి ♦ తా మృగవారముఁ బోలెఁ దర్పలం
బును భయపెట్టుచుం గలఁచె; ♦ భూరితనుం డసురేజ్యుఁ డబ్బలం
బునడుమఁ దన్ను మార్కొనఁగఁ ♦ బూనినవానిని నొక్కనేని దా
దునుముఁగఁ బూన క్రుద్ధతిని ♦ దూణము లూని ధనుస్సుతోడ రా
మునికడ కేగి గర్వమును ♦ బూనినవాక్కుల నిట్లుపల్కె; స్యం
దనమును నెక్కి చాపమును ♦ దాలిచి బాణములూని సంగరం
బునకయి నిల్చినాఁడ; రణ♦ముం బొనరింప నదెట్టినీచుఁకోన్. ౭౭౺ 3102

క. అనిచేయఁగ నుత్సాహం,బును గల్గినవాఁ డెవండొ ♦ పూనియిపుడె నా
కును యుద్ధమొసఁగుఁ గాకని, దనుజప్రవరుండు బలము♦సంబునఁ బలుకన్.

చ. అరిజనహంత లక్ష్మణుఁ డ♦హార్యపరాక్రముఁ డాలకించి య
ప్పురుషతరోక్తి కోర్వక య♦పారముగాఁ దగుక్రోధమూని క
ర్బురవరుముందఱం దుమికి ♦ రూక్షతరోక్తుల లెక్కచేయ కా
తురమునఁ జాపముం గొనియెఁ; ♦ దూణమునంగల బాణమంతటన్. ౭౮

తే. త్వరగ గ్రహియించి దనుజావ♦తంసునెదుటఁ
గార్ముకమునారి సారించెఁ ♦ గడుఁ గ్రుధఁ గొని;
యంత లక్ష్మణుజ్యాశబ్ద ♦ మతిభయదము
గాఁ జెలంగుచు భూమిని ♦ క్ష్మాధరముల. ౭౯౺ 3105

క. సురవర్త్మమునన్ దిక్కుల, సరిత్పతుల నిండి రాక్ష♦సప్రకరము నా
తురతం బొందఁగఁ జేసెను;, గురుతేజుఁడు పంక్తికంఠు♦కొమరుం డంతన్.

క. అతిభయదంబగు లక్ష్మణు,వితతజ్యారవముఁ జక్క♦విని యచ్చెరువున్
మతిఁ బూనె బలముగల్గియు; నతికాయుండంతఁ గుపితుఁ♦డై యతఁడిట్టుల్.

క. తనపై కడగుటఁ గని తీ,వ్రనిశాతాంబకముఁ దాను ♦ గ్రహియించి వచిం
చెను లక్ష్మణుతో నిట్లని;, వినవయ్యా! బాలకుఁడవు ♦ *విక్రమములలోన్.

తే. ఆజితేజఅనివాఁడ వ♦ట్లాటఁ బొమ్ము,కాలసదృశుండనగు నన్నుఁ ♦ గదనమందు
మార్కొనఁగనేలకోరెదు?♦మామకకర,ముక్తశస్త్రప్రవేగంబు♦భూమినభము.

క. గిరిపతి యాహిమవంతుం, డరయన్ సైపంగఁ జాల ♦ రావంతయు; ని
ర్భరకాలవహ్ని సుఖమగు, సరణిన్ నిద్రింపఁ దెలియఁ♦జాలక దానిన్. ౮౨

ఆ. ఏల ప్రజ్వరిల్ల ♦ నిప్పు డొనర్చెదు ?
ధనువుఁ బెట్టి మరలు ♦ నను దురమునఁ

* విక్రమే ష్వవిచక్షణః-అనిమూ,

దాఁకి ప్రాణములను ♦ దటుకునఁ గోల్పోవ
వలదు; నాకునెదుట ♦ నిలిచి నీవు. ౫౩ 3111
చ. మరలి చనంగ నూల్కొనని♦మానసముంగలవాఁడవైన ని
ద్ధరణిని నిల్వ విందె సుఖ♦ధామములై తగుప్రాణముల్ చనన్
ద్వరఁగ యమాలయంబునకుఁ ♦ దప్పక పోయెద; విప్డె నాదుభీ
కరరిపుగర్వసూదనని♦శాతశరంబు లొప్పెదన్. ౫౪ 3112
*క. పరశివునిత్రిశూలాకృతిఁ, గర మరుదుగ నలరి తప్త♦కనకాంచితమున్
దరములుగాఁ దగుఁ జూడుము;, సరీసృపాభంబుగా నె♦సంగు శరమిదే!. ౫౫
క. కరమాగ్రహకలితంబగు, హరి, కరివరశోణితంబు ♦ నాసక్తిని నా
తురమునఁ ద్రావెడుగతి నీ,శరీరరక్తంబుఁ ద్రావఁ ♦ జాలుం జుమ్మీ!. ౫౬
చ. అని వచియించి తీవ్రముగు♦నాగ్రహముం గని చాపమందు గూ
ర్చెను భయదాంబకంబును; వి♦జృంభితభూరిబలుండు చాలఁగాం
తిని జెలువారులక్ష్మణుఁడు ♦ దృప్తుఁడుగాఁ దగునాసురారి యా
దనుజమహేంద్రునాత్మజుఁడు ♦ దర్పము రోషము పొంగఁ బల్కినన్. ౫౭
క. విని మిక్కిలి యాగ్రహమున, ఘనగంభీరార్థమొప్పఁ♦గాఁ దగువాక్యం
బును బల్కె నిటు; దురాత్మా!,విను వాక్మాత్రమున నీవు ♦ వీరుఁడ వగుదే?.
తే. కార్యమునుబట్టి శూరులు ♦ గానగుదురు
గాని యాత్మప్రశంసలఁ ♦ గారు; నేను
జాపసంధితదారుణ♦సాయకుఁడను
గా నిటన్ నిల్చియున్నాఁడఁ ♦ గాన నిపుడు. ౫౮ 3117
క. కనఁబఱుపు నీదుబలమును;, దనుజా! కార్యం బొనర్చి ♦ తావకరూపం
బును జూపు మీవు నిన్నే, వినుతించుకొనంగనేల? ♦ వీరుఁడ ననుచున్. ౫౯
క. పౌరుషమెవనికిఁ గలదో, శూరుం డనఁబడు నతండె ♦ స్తుతుల నగునాకో?;
భూరితరాయుధములతోఁ, జారురథంబెక్కినావు ♦ చాపధరుఁడవై. ౬౦ 3119
క. శరములచే దివ్యాస్త్రో,త్కరములచేఁ బౌరుషంబుఁ ♦ గనఁ జేయుము ని
ర్జరవైరి! పిదప వాయువు, పరిపక్వమనోజ్ఞతాళ♦ఫలమును గడఁకన్.౬౧ 3120
ఆ. తొడిమనుండి రాల్చు ♦ వడువుననే నిశి
తాంబకముల నీమ♦హాశిరంబు
ధరణిఁ బడఁగఁ గూల్తుఁ ♦ దప్తకాంచనభూషి
తములు మామకశర♦తతులు వేగ. ౬౨ 3121
సీ. త్వద్గాత్రమునయందు ♦ బాణశల్యాంతరోత్థితరక్తమును జాలఁ ♦ దృప్తిమీఱఁ
ద్రావంగఁ గలవు; చి♦త్తంబున నను బాలుఁడని తక్కువగ నీవు♦ గనఁగవలదు

* ఏష మే సర్పసంకాశో బాణః-అనిమూ.

నేను బాలుండనె ♦ నైన వృద్ధుఁడనైన నని మృత్యువట్టివాఁ ♦ డనని యెఱుఁగు
బాలుఁడౌ విష్ణు వ ♦ ప్పట్టునం బూనిక్కఁ ద్రివిక్రమాకృతిఁ దాల్చి ♦ విశ్వములను
తే. మూఁడిటిని దేవతలు హర్ష ♦ మునఁ జెలంగఁ
జరణముల మూఁడిటం ద్రొక్కఁ ♦ జాలలేదె?
యనెడు యుక్తియుక్తముఁ బర ♦ మార్థమునగు
నాకుమారునివచనంబు ♦ నాలకించి. ౬౪ 3122
క. దనుజేంద్రుం డతికాయుం, డనూనకోపమునఁ దీక్ష్ణ ♦ మగు సాయకముం
గొనియె; మహాత్ములు నిర్జర, దనుజులు గుహ్యకులు భూత ♦ తతులు మహర్షుల్.
క. ఆసంగరమును జూచెడు, నాసల విద్యాధరులును ♦ నరుదెంచిరి; వే
యూం సురవైరివతంసుం, డాసమయమునందుఁ గోప ♦ మడరఁగ వింటన్. ౬౬
చ. శరమును గూర్చి [1]యంతరవి ♦ శాలనభంబును మ్రింగఁబూనిన
ట్లురవడి లక్ష్మణుం గనుచు ♦ నుద్ధతివైచెను వానిమీఁద; న
త్తరుణమునందు లక్ష్మణుఁడు ♦ దస్యువరాంతకుఁ డుగ్రసర్పభీ
కరమయి వచ్చు తీక్ష్ణతర ♦ కాండము నర్ధశశాంకసాయకం
బరుదుగ వైచి త్రుంచె; నటు ♦ లాశర మంతరమందె చయ్యనన్. ౬౮ 3125
తే. ఛిన్నభోగోరగంబు రీ ♦ తిన్నిశాత, సాయకచ్ఛిన్నమగుటను ♦ జక్కఁజూచి
యాగ్రహంబున బాణంబు ♦ లైదుగొనుచు, వైచెలక్ష్మణుపై; నంత ♦ బాణములవి.
క. తను దాఁకక మునుపే రా,మునితమ్ముఁడు వాఁడిబాణ ♦ ముల ఖండించెన్;
దనదీక్ష్ణాంబకముల శ,త్రునిషూదనుఁడైన [2]భరతు ♦ తోఁబుట్టు వనిన్. ౭౦
చ. శరముల నిట్లు త్రుంచుచు వి ♦ శాలతరంబగు కాంతి మండున
ట్లురయుఁగ నున్న తీక్ష్ణశర ♦ మప్పుడు గైకొని కూర్చి చాపమం
దురుతరవీర్యమొప్ప నతఁ ♦ డొయ్యన లాగి దురాత్మునాతనిం
బొరిఁగొన వైచె; శూరుఁడయి ♦ పొల్చినలక్ష్మణుఁ డిట్లు కాండమున్. ౭౨
క. నతపర్వసాయకము ను,న్నతబలమున లాగి యసుర ♦ నాథుని ఫాలం
బు తగులఁ గొట్టెను; సాయక, మతిభయదాసురుని ఫాల ♦ మందుఁదగులుచున్.
ఆ. అందు నాటుకొని త ♦ దాయతరక్తంబు, చేతఁ దడుపఁబడుచు ♦ శిఖరిమీఁది
పన్నగేంద్రురీతిఁ ♦ బరికింపఁగా నయ్యె;, నంత దనుజవర్యుఁ ♦ డరిశరమున.
[3] తే. కరము పీడితగాత్రుఁడై ♦ హరిశరార్ది
తత్రిపురముల నొప్పెడు ♦ ద్వారమట్లు
చంచలించెను; మఱి బల ♦ శాలి యతఁడు
తెప్పిఱిలి చేయఁదగినట్టి ♦ తీరుఁదలఁచి. ౭౪ 3131

---

1 సంక్షిప న్నివ చాంబరమ్-అనిమూ. బాణవేగే నాంతరాస్థిత మాకాశం గ్రసన్నివ-అని వ్యాఖ్య. 2 చిచ్ఛేద భరతానుజః-అనిమూ. 3 రుద్రబాణహతం ఘోరం యథా త్రిపురగోపురమ్-అనిమూ. త్రిపురద్వారం-అనివ్యాఖ్య.

[1]చ. మనమున నిశ్చయించుకొని ♦ క్ష్మాపతిపుత్రక! యిట్లు బాణపా
తనమున మెచ్చుకోఁ దగిన ♦ దన్యుఁడవై తివి నాకు నీవటం
చును వచియించి యాస్యమును ♦ సొంపుగ వంచి భుజద్వయంబు చ
క్కని దిటవొందఁ జేసికొని ♦ కమ్రరథంబుననుండి యంతటన్. ౭౬౪ 3132

తే. సంచరించె విచిత్రమా ♦ సరణి; దనుజ
సత్తముండంత భీకర♦సాయకముల
నొకటి మూఁడైదు నేడు ♦ నిట్లొప్పమీఱఁ
గైకొనుచు వింట సంధించి ♦ కడఁగి గుణము. ౭౭౪ 3133

క. సారించి లక్ష్మణునిపై, నేరుపునన్ వైచెఁ; గనక♦నిచయాంచితముల్
సారములు నైన పుంఖము, లారయఁగా వెలుఁగ మృత్యు ♦ వట్లొప్పి కడున్.

క. సరసిజమిత్రునికరణిన్, విరాజమానంబులగుచు ♦ వెలయుచు దనుజే
శ్వరచాపముక్తములగుచుఁ, బరఁగెడు నాశరము లభ్ర♦పథమునఁ దగుచున్.

తే. అంబరంబును జ్వలియించు ♦ నట్లొనర్చె;
నంత రామునిసోదరుఁ ♦ డాతురపడ
కతనిబాణాళినెల్లఁ దీ♦వ్రాంబకములఁ
బఱపి నడుమునఁ ఖండించెఁ ♦ బౌరుషమున. ౮౦ 3136

చ. శతమఖవైరి యాదనుజ♦సత్తముపుత్త్రుఁడు వాఁడిబాణముల్
హతనము మీఱ శాత్రవని♦శాతశరంబుల ఖండితంబులై
క్షితిఁ బడుటెల్ల నారసి వి♦జృంభితకోపముతోడఁ జయ్యనన్
శితశర మొండు తీసికొని ♦ శింజినిఁగూర్చి [2]సుతేజ మొప్పఁగన్. ౮౧౪ 3137

క. అరిమీఁదవైచె; నంతట, శరమది పైఁబడఁగవచ్చు ♦ సౌమిత్రిహృదం
తరమునఁ దగిలె; సుమిత్రా, వరతనయుం డిట్టు లసుర♦బాణార్దితుఁడై. ౮౩౪

ఆ. మత్తహస్తివరము ♦ మదనలిలంబును, గార్చునట్టిరీతిఁ ♦ గాఁగఁ దీవ్ర
రక్తమట్టె విడిచె; ♦ రయమున లక్ష్మణుఁ, డతిసమర్థుఁడౌట ♦ నతిబలమున. ౮౫౪

క. తనువున నాటిన బాణం,బును నూడంబెఱికి బాధఁ ♦ బొందక భీతిన్
జనియింపఁజేయు బాణం,బును గైకొనిదివ్యమంత్ర♦మునఁ గూర్చెఁ దగన్.

తే. దాని నాగ్నేయశస్త్రమం♦త్రసమయుక్త
ముగ నొనర్చ శరాసన♦మున నది యపు
డెంతొ జ్వలియించె; ననురేజ్యఁ ♦ డెలమి సౌర
మంత్రమును బూన్కి జపియించి ♦ మహితనియతి. ౮౯౪ 3141

క. కనకమయపుంఖమయి ఫణి, యన నొప్పుచునున్న శరము♦నం దభిమంత్రిం

---

1 శ్లాఘనీయోఽసి మే రిపుః-అనిషూ. 2 స సంధాయ మహాతేజాః-అనివ్యాఖ్య.

చెను సౌరమంత్రమును; రా,మునితమ్ముం డగ్నిమంత్ర♦మున మంత్రితమై.

క. అరుదగు నాశరమును వి,స్ఫురదగ్నిజ్వాలలట్లు ♦ పొంగారెడు భీ
కరమూర్తిఁ గాలదండం,బు రయంబున యముఁడువోలెఁ ♦ బూనిక వైచెన్.

సీ. ఆగ్నేయబాణమం♦త్రాంచితంబగు శర మరుదెంచుటను జూచి ♦ యసురవర్యుఁ
డతికాయుఁ డపుడు సౌ♦రాస్త్రమంత్రితమైన ప్రజ్వలచ్ఛరమును♦వైరిమీఁద
వైచె; నయ్యవి రెండు ♦ భాసురదీప్తాగ్రములయి క్రోధంబునఁ ♦ జెలఁగుసర్ప
ములపోల్కి నొండొంటిఁ♦గలిసిసంఘర్షణమునుబొందె; నంతరెం♦డును బరస్ప

తే. రంబు దహియించి పడియె ధ♦రణిపయి; నిటు
లవ్వి శరవర్యములె యయ్యు ♦ నతులకాంతు
లట్టె మాయభస్మంబులై ♦ యవనిఁ బడి ర
వంతయైన వెలుంగక ♦ యచటనుండె. ౯౦ 3144

క. దనుజేంద్రుం డైషీకం, బను నస్త్రము క్రోధమొప్ప ♦ నాతనిపై వై
చెను; వీర్యవంతుఁడా రా,మునితమ్ముం డైంద్రబాణ♦మున ఖండించెన్. ౯౧

క. రావణసూనుం డాశర, మావిధమున వ్యర్థమగుడు ♦ నాగ్రహమునఁ బెం
పావహిలన్ యామ్యాంబక, పావనమంత్రమున దివ్య♦బాణముఁ బూన్కిన్.

తే. చక్క మంత్రించి యంత ల♦క్ష్మణునిమీఁద
వైచె; లక్ష్మణుఁ డద్దాని ♦ వాయుబాణ
మునను ఖండించి యాగ్రహం♦బున జలదము
వర్షధారలఁ గురిసెడు ♦ భంగి తోఁప. ౯౩ 3147

క. దనుజునిపై శరవర్షం,బును దాఁ గురిపించె; నతని ♦ బొంది యవియుఁ జ
య్యన వజ్రాంచితకవచం,బును దాఁకుట మొనలు విఱుగ♦భూస్థలిఁ బడియెన్.

క. పరవీరహంత సుయశ, స్స్ఫురితుం డాలక్ష్మణుండు ♦ భూరిశరము లి
క్కరణిని వ్యర్థము లగుటను, బరికించి సహస్రబాణ♦వరములఁ గురిసెన్.

క. బలశాలి యసుర లక్ష్మణుఁ, డలఘుశరాళులను నాగ్ర♦హమునఁ గురిసినన్
గలనున నభేద్యకవచముఁ, గలిగినవాఁడౌట నార్తిఁ ♦ గాంచకయుండెన్.

సీ. [అతికాయుఁ డంత స♦ర్పాకారశరము ల
క్ష్మణునిపై వైవ నా♦శత్రుహంత
యది మర్మమున నాటి ♦ యార్తి నొందింప ము
హూర్తమాత్రము మూర్ఛ♦నొంది తెలిసి
ఘనబల మొప్పంగఁ ♦ గాండోత్తమచతుష్క
మున వానిఘోటక♦ములను నతని
సారథి వధియించి ♦ వైరి హంత యతండు
శరవర్షమునను ని♦ర్జరవిరోధి

ఆ. ధ్వజముఁ గూల్చి వాని ♦ బవరంబునం జంపఁ
బూని తొట్రుపాటు ♦ పొందకట్టి
యతనిమీఁద లక్ష్య ♦ మారసి బాణాళి
వైచి నింగి సురలు ♦ బళిబళియన.] 3151

క. పురుషలలాముఁడు లక్ష్మణుఁ, డరాతి నతికాయు నింతు♦కంతయుఁ బెనుసం
గరమున నొప్పింపఁగ నె, క్కరణిని దాఁ జాలకుండెఁ ♦ గవచబలమునన్.

క. అనిలుం డంతట నచటికిఁ, జనుదెంచి వచించె నిట్లు ♦ సౌమిత్రీ! యీ
దనుజుఁడు పరమేష్ఠివరం, బును బొంది యభేద్యకవచ♦మును ధరియించెన్.

క. కానన్ బ్రహ్మాస్త్రముచే, వీనిం బొలియింపవయ్య! ♦ వేఱువిధమునన్
వీనిం జంప నశక్యం,బౌ నీతఁడు కవచధారి ♦ యతిబలయుతుఁడున్. ౯౯

తే. ఔట నితరాస్త్రములచేత ♦ నని వధింపఁ
దరముగాదని చెప్పె; నం♦తట మహేంద్ర
విక్రముండగు సౌమిత్రి ♦ విని తదీయ
వచన మజుమంత్రమును నప్డు ♦ స్వాంతమందు. ౧౦౦ 3155

క. అనుపమభక్తి జపించుచు, ననూనము నమోఘజవము♦నగు బాణంబున్
ధనువునఁ గూర్చెను; లక్ష్మణుఁ, డనుపమనిశితాగ్రమునగు ♦ నా బాణమునన్.

క. ఆమంత్రము గూర్పఁగనే, ధామనిధియు శీతకరుఁడు ♦ తక్కు గ్రహము లు
ద్దామభయమందె దిక్కులు, భూమియు నంబరము వడఁకె♦భూరిభయమునన్.

క. శరము సుపుంఖము వజ్రము, కరణిం జెలువారుదానిఁ ♦ గ్రవ్యాదగణే
శ్వరసూను కాలదూతఁగఁ, బరికింపఁగనైనదాని ♦ బ్రహ్మాస్త్రముగన్. ౧౦౩

తే. చక్కమంత్రించి దివ్యమా ♦ చాపమందుఁ
గూర్చి యింద్రారిపుత్రునిఁ ♦ గూల్పవైచె
సంగరంబున; లక్ష్మణ♦చాపముక్త
మును, నమోఘజవంబునఁ ♦ బొలుచుదాని. ౧౦౪ 3159

చ. అనలునిరీతి మండుచును ♦ హాటకచిత్రితవజ్రసారమై
కనదురుచిత్రపుంఖమయి ♦ క్రాలుచునున్న మహాశరంబుఁ జ
య్యనఁ దనుఁ జంపఁగా నడరు♦నట్టి మహాకృతిఁ గల్గుదాని నా
దనుజుఁడు చూచెఁ జూడఁగనె ♦ దానిని గొట్టె శితాంబకాళిచేన్. ౧౦౫

చ. గరుడునివేగముం గలుగు ♦ కాండ మదట్లు శితాస్త్రపంక్తిచే
గరము నివారితంబయియుఁ ♦ గ్రమ్మఱ కారిపుపార్శ్వ మొందెఁ; గ
క్షురవగుఁ డంత దీప్తియము♦పోలిక నుజ్జ్వలమైన బాణమా
వరుసను రాఁగఁ గాంచి తన♦స్వాంతమునన్ వెఱపొంద శుద్ధశిన్. ౧౦౬

తే. అష్టి, శక్తి, కుఠార, గ♦దాళి, శూల
ములను హాళు లనునాయుధం♦బులను గొట్టె;

నమ్మహాస్త్రము జ్వలనుని♦యట్లు మండు
చును విచిత్రములగు నాయు♦ధనికరముల. ౧౦౬ 3162

క. వానిఁ లక్ష్యము చేయుక, మానితమకుటాభిరామ♦మంజులశిరముఁ
దా నట్టె సంగ్రహించెను, దానవు లాహాయనంగ ♦ దారుణరీతిఁ. ౧౦౬½

క. శిర మది సశిరస్త్రాణం, బురులక్ష్మణబాణపీడ ♦ నొంది తుహినభూ
ధరశృంగమట్లు వేగను, ధరఁ గూలెను; సొమ్ము లటఁ జె♦దరి రాలంగఁ.౧౦౭½

క. హతశేషనిశాచరు ల,య్యతికాయునిపాటుఁ గాంచి ♦ వ్యథితహృదయులై
యతిదీనవదనులై కీ,శతతుల్ తముఁ గొట్ట నోర్వఁ ♦ జాలక వగతోఁ. ౧౦౯

తే. వికృతనాదంబునం గూఁత ♦ వెట్టి, రెల్ల
వార లోకచోటఁ జేరి; య♦వ్వల న్వకీయ
భటవిభుం డనిఁ ద్రెళ్లిన ♦ భయమునొంది
యుద్ధకాంక్షను మాని వా♦రొప్పు దక్కి. ౧౧౦ 3166

క. పురమున కభిముఖులై న,త్వరముగఁ బరుగెత్తి; రవుడు ♦ భయకృద్బలుఁ డా
దురమున దురాసదుం డి,క్కరణిఁ హతుఁడైన హరిని♦కాయము తమితోఁ.

క. విరిసినతామరలవలెఁ, బరికింప ముఖంబు లట్టె ♦ భాసిలఁగా భూ
వరమాళితమ్ము నర్చిం,చిరి కోరికయైనజయముఁ ♦ జెందినవానిఁ. ౧౧౧½

చ. [ఘనబలు మేఘకల్పు నతి♦కాయుని యుద్ధమునందుఁ జంపి న
మ్మనమున లక్ష్మణుం డలరి ♦ మారుతిముఖ్యకపీంద్రులెల్ల నొ
య్యన దనుఁబూజలం దనుప♦నన్నను గానఁగఁ బోయె దానవేం
ద్రునిమృతి నాలకించి తమి♦తోఁ జెలువారుచు రాముఁ డుండఁగఁ.] 3169

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౭౨ - వ సర్గము.

రావణుఁ డతికాయునిమృతికై దుఃఖించి యంతఃపురమున కేగుట.

సీ. లక్ష్మణుం డిట్లుజ్జ్వ♦లత్తేజమున నొప్పి యతికాయుఁ జంపుట ♦ నాలకించి
యుద్వేగమున దను♦జోత్తముం డిట్లనిపలికె; శత్రువుల ని♦మ్ముల వధించు
నట్టి ధూమ్రాక్షుఁ డ♦స్త్రాళిధరించినవారిలో నుత్తముం♦డై రహిఁ దగి
చాపంబు దాలిచి ♦ జగముల వడఁకించునట్టి యకంపనుఁ ♦ డాప్రహస్త

తే. కుంభకర్ణులు బలయుతుల్ ♦ కోరుచుందు
రసని వీరు మహాసురు ♦ లరులబలము
లను జయించుచునుందు రే♦దినమునందు
నైన శత్రుతిరస్కార ♦ మన నెఱుఁగరు. 3 3170

క. ఘురకాయులు వీరులు భీ,కరశస్త్రాస్త్రముల నెఱిఁగి ♦ కదనమ్మున ని
ర్జరులను జెండెడువారలు, పరికింపఁగ నిట్టివారి ♦ బవరమునందుఁ. ౩౫ 3171
[1]క. పని దేనినైనఁ జేయం,గను జాలిన రాఘవుండు ♦ కడఁగి వధించెఁ
ఘనబలు లితరులు దనుజులు, చనిరి యమాలయమునకును ♦ శత్రునిహతులై.
చ. ఖరునిని దూషణుఁ బోలియుఁ♦గా ఘనశక్తిని జేసి కీర్తినిఁ
ధరణిని గాంచి వీరులయి ♦ తద్దయు నొప్పిన రాము లక్ష్మణుఁ
గరము బలంబు శౌర్యమును ♦ గల్గిన నాకొడు కింద్రజిత్తు న
ద్వరమున లబ్ధమైన శర♦వర్యములం దగఁ గట్టివైచెఁగా. ౩౭ 3173
క. సురలకు బలయుతులగు క,ర్బురులకు గంధర్వయక్ష♦పుంగవులకుఁ గి
న్నరులకు నాబంధనములఁ, దరమే విడిపింప నన్న♦వమ్ము లదెట్లో. ౩౮ 3174
క. శరబంధవిముక్తిం గని, దురుతరచిత్రాత్మశక్తి♦యుతిచేతనో ని
ర్భరమాయనో మోసముననో, యరయఁగ నాకెఱుకపడదె♦యాత్మఁగటకటా.
తే. ఎవ్వ రెవ్వరు శూరులై ♦ యొసఁగుదనుజు
లస్మదాజ్ఞను బోయిరో ♦ యనికి వారి
నందఱిని గురుబలులగు♦హరులు చంపి
వైచి; రిఁకమీఁద నారఘు♦వరుఁ దదనుజు. ౪౦ 3176
చ. వనచరసేనతోడఁ గపి♦వర్యునితోడ విభీషణాఖ్యతో
ననిని వధింపఁజాలు నతఁ ♦ డారయ నాకును గన్పడండు; రా
ముని నెదిరించి మాదనుజ♦ముఖ్యులు మృత్యువుచెంత కేగి రే
మనఁ దగు నోర! రాముని మ♦హాబల మాతఁడె సద్బలాఢ్యుఁడో. ౪౧ 3177
[2]ఆ. అతనియస్త్రవీర్య ♦ మది యెంతగొప్పది?
వీరుఁడైన రామ♦విభుఁ డనామ
యుఁడయి శక్తిమెఱయ ♦ నొప్పునారాయణుఁ
డేయటంచుఁ దలఁతు ♦ నిపుడు నేను. ౪౨ 3178
క. ఆతనిభయముననే కద, యీతీరున నగరవర్య ♦ మిది సంపిహితా
త్యాతతకవాటతోరణ,మై తాను వికాంతమగుచు ♦ నగపడెడుఁ గటా. ౪౩
చ. కనుక సురారులార! మిముఁ ♦ గాచికొనుండు ప్రమాద మొందకొ
య్యన నగరంబు నెల్లెడల ♦ నారయుచుండుఁడు, సీతఁ గాచు న
వ్వనమున నెట్టిరీతిగ నె♦వండు మదాజ్ఞను బొందకుండఁ బో
వను దగదట్టులే వెలికి ♦ వచ్చుటగూడదు నిశ్చయంబుగఁ. ౪౪ 3180
క. బలములు తగుతావు ల వెం,దలరునో యుండెల్ల మీర ♦ లఖిలబలవృతిం
జెలఁగుచుఁ బలుమఱు తిరుగఁ,వలయును మెలఁకువనుగూడి♦పటుశౌర్యములఁ.

1 రామే ణాక్లిష్టకర్మణా - అనిమూలము. 2 తం మన్యే రాఘవం వీరం నారాయణ మనా
మయమ్-అని మూ.

తే. అసురులార! సాయంసమ♦యమునఁ గాని
యర్ధరాత్రమునంగాని ♦ యట్లె దివస
పూర్వభాగమునంగాని ♦ పూన్కి కపులు
పూనియున్నట్టి శౌర్యంబు ♦ గానవలయు ౧౫ 3182

క. వనచరులని నీచముగాఁ, గనరా దవ్వారి శత్రు♦గణబలము దురం
బున కాయితమైనదియో, మనపైఁ జనుదెంచునదియొ ♦ మనల జయింపన్.

క. ఊరకనిల్చిన యదియో, యేరీతిగ నెప్పుడుండు ♦ నెవ్విధిఁ గార్య
ప్రారంభము చేయునటం, చారయుఁడీ యనుచు వారి ♦ కాజ్ఞ యొసంగెన్.

చ. బలయుతులైన యాదనుజ♦వర్యులు రావణుఁ డట్లుపల్కున
ప్పలుకుల నాలకించి యటు ♦ పాయక చేసిరి కార్యమెల్ల; న
ప్పలలభుగింద్రుఁ డిట్లసుర♦పాలకులం గని యాజ్ఞచేసి చిం
తలు మది నేఁచ దీనుఁడయి ♦ తాఁజనియెం *దనయింటి కార్తితోన్. ౧౮

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దారుణదర్పుఁడు కోపవహ్ని నె
మ్మనమునఁ బ్రజ్వరిల్లఁ బలు♦మాఱులు స్వాంతజదుఃఖముల్ దలం
పునకును రాఁగ నార్తుఁడయి ♦ ఘోరున నూర్పులు పుచ్చుచున్ గటా!
యనుచు నిఁకేమి నాకుగతి ♦ యంచును జింతిలుచుండెఁ బైపయిన్. ౧౯

డెబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

---

23 - వ సర్గము.

ఇంద్రజిత్తు, హోమలబ్ధబ్రహ్మాస్త్రమున రామాదుల మూర్ఛనొందఁ జేయుట.

సీ. అట నతికాయ, దే♦వాంతక,త్రిశిరులు మొదలగురాక్షస♦ముఖ్యు లనిని
హతులయి రనుచు హ♦తావశిష్టులు వేగ చని రావణునకును ♦ మనవి చేసి;
రంతట నారాక్ష♦సాధీశ్వరుఁడు వార్త నద్దాని వినుచు దుః♦ఖాశ్రుసలిల
సంపరిప్లుతనేత్ర♦జాలుఁడై మూర్ఛిల్లి యల్లనఁ దెలివొంది ♦ యతిభయంక

ఆ. రమగు పుత్రనాశ♦నము భ్రాతృవధమును
దలఁచుకొనుచు మిగులఁ ♦ గలఁగుచుండె;
నంత దుఃఖజలధి♦యందు నిమగ్నుఁడై
యున్న దీనుఁ దండ్రి ♦ మన్ననఁ గని. ౨౹ 3187

క. అతిరథుఁడు రావణాసురు, సుతుఁడగు నాయింద్రజిత్తు ♦ శుభతరవాక్సం
తతి నిట్లుపల్కె; నోదితి, సుతనాథా! యింద్రజిత్తు ♦ క్షోణీస్థలిపై. ౩ 3188

తే. బ్రదికియుండఁగ నీవిట్లు ♦ వగలఁ బొంద
వలదు సంగరమున నింద్ర♦వైరినగుచు

---

* ప్రవివేశ స్వ మాలయమ్-అనిమూ.

నలరు నా బాణహతుఁ డెవ్వఁ♦డైనఁ బ్రాణ
ములను నిల్పుకొనఁ జాలఁ♦గలఁడె? యెందు?. ౩ 3189

మ. వినుమా! యిప్పుడు రాఘవుం దనుజుతో ♦ వేవేగ మద్బాణముల్
తనులం జీలుపఁ దీక్ష్ణకాండతతు ల♦త్యంతంబు దేహంబునం
దున నెల్లన్ వడినాటఁ బ్రాణముల నిం♦దున్ వీడి నేలంబడం
గను నేఁ జేసెదఁ జూడుమా! దనుజరా♦కాశీతభానూ! తగన్. ౪ 3190

క. పౌరుషదైవబలంబుల,తో రాజిలు నీప్రతిజ్ఞఁ ♦ దోరపువేడ్కన్
గూరిమితనయుఁడనౌ నే, నారసి కావింతు నిశ్చ♦యం బలరంగన్. ౫

క. విను మిప్పుడె రాముని నా,తనితమ్ము నమోఘబాణ♦తతులం బూరిం
తును, దేవేంద్రుఁడు,యముఁడా,దనుజాంతకమిత్ర,సాధ్య,♦దహనా,శ్వినుదుల్.

తే. చంద్ర,సూర్యులు మును బలి♦చక్రవర్తి
యాగశాలఁ ద్రివిక్రముం♦డైన విష్ణు
పౌరుషమునా నచింత్యమౌ ♦ పౌరుషము మ
దీయమును జూడఁగలరని ♦ తెలిపి యంత. ౭ 3193

క. బలమున నించుక కొఱఁతం, గలుగని యాయింద్రజిత్తు ♦ కర్బురకాంతుం
డలరఁగ నిటుపలుకుచు న,జ్జ్వలవాయుసమానమైన ♦ జవ మలరారన్. ౮

క. నిరుపమములునై తగియెడు, ఖరవరములఁ గట్టియున్న ♦ కమ్రరథం బ
త్తరుణమున నెక్కి; ననుపమ,వరతేజం బొప్ప శత్రు♦బలహంతయునై. ౯

క. అరుణస్యందన మట్టులు, పరఁగెడు నాయరద మెక్కి ♦ బవరము చేయం
గరము జవంబునఁ బోయెను;, నిరుపమబలశాలి యతఁడు ♦ నెమ్మినరుగఁగన్.

సీ. వెంటనే గురుబల♦విబుధశత్రువులంద ఱత్యంతముదమున ♦ నతులధనువు
లను గరమ్ములఁ దాల్చి♦చని; రందుఁగొందఱుగజములఁగొందఱు♦ను జవనాశ్వ
ముల నెక్కి యరిగి; ర♦[త్యలఘుపరాక్రములగు రాక్షసులు కొంద♦ఱద్రితుల్య
ములగు వ్యాఘ్రములఁ బి♦ల్లుల వృశ్చికంబుల ఖరముల మఱివివ♦ధరవరాహ

తే. ములను నొంటెల శ్వాపద♦ములను సింహ
జంబుకంబుల హంసల ♦ శశమయూర
ముల నధిష్ఠించి] ముద్గర♦ములను బ్రాస
ఖడ్గగదల గొడ్డండ్రను ♦ గడఁగి తాల్చి. ౧౧ 3197

క. చని రతని వెంట; నాతఁడు, తన వెంటన్ వచ్చువారు ♦ దారుణశంఖ
ధ్వనులం జేయుచు భేరీ, స్వనములఁ జేయుచును దనుఁ బ్ర♦శంసింపంగన్.

క. అరిగెన్ దురమొనరింపన్, బరులన్ దురమునను జెండు♦బలరిపురిపు వం
బర మెట్లు పూర్ణశశిచేఁ, గరము విరాజిల్లునట్లు♦గా నయ్యెదనన్. ౧౩ 3199

ఆ. చంద్రశంఖవర్ణ♦సదృశసితచ్ఛత్ర,మున వెలింగెఁ జాప♦ముల ధరించు

నట్టివారలందు ♦ నధికుఁడై వీరుఁడై, తనరు నింద్రజిత్తుఁ ♦ దగినరీతి. ౧౩౪

క. కనకశలాకాభూషిత, సురూపతరహేమరసంత ♦ సుశిసుంవరమున్
ఘనమునగు చామరద్వయ,మున విసరిరి రాక్షసోత్త ♦ ములు ప్రీతిమెయిన్.

సీ. [శ్రీమంతుఁడై సుర ♦ సిద్ధవిరోధియౌ రావణుం డింద్రజి ♦ త్తావిధముఁ
జెలుబలంబులను గై ♦ కొని వెల్లుమంటఁ గాంచి యిట్లను; వైరి ♦ గలఁడె? నీకు
నతిరథశ్రేష్ఠుండ ♦ వసురేశుని జయించినట్టివాఁడవు గదా ♦ యరయ నీకు
మనుజులునా నెంత! ♦ త్వాపతినిం జంపఁగలవని పలికి యా ♦ కర్బురపతి
ఆ. యాశిషముఁ దనుప ♦ నాశీస్సులను గొని, తేజసులర హస్తి ♦ వాజిరథప
దాతులెల్లఁ గొలువఁ ♦ దా నని శ్రీ రాము, నొంచు వేడ్క మిగుల ♦ మించుచుండ.]

చ. ఖరకరుఁ బోలి తేజమునఁ ♦ గ్రాలి ప్రతాపమునందు లోకమం
దరయ నొకండు తుల్యుఁడను ♦ నట్టి మగంటిమి లేని యింద్రజి
త్తురగతిఁ బోవుచుండ రవి ♦ యుగ్రమరీచుల నంబరంబునాఁ
బురమది చక్కఁగా వెలిగె; ♦ భూరిసుతేజుఁడు శత్రుహంతయున్. ౧౫ 3203

క. దనుజేంద్రుని పుత్త్రుఁడునగు, ఘనుఁ డా యింద్రారి శత్రు ♦ గణములు తగునా
యని సేయుభూమికిం జని, యనుపమరథ మొందఁదలఁచి ♦ యాహోమవిధిన్.

క. ఒనరింపఁ బూని చుట్టును, దనుజులఁ గావలిగ నునిచె; ♦ దహనసముచిం
దనరారునతఁడు శాస్త్రో, క్తనియతి మంత్రైకపూర్వ ♦ కంబుగ ననలున్. ౧౬౪

సీ. పూజించి హోమంబుఁ ♦ దాఁ జేయఁగాఁ బూనె; శౌర్యమ్మునం దగు ♦ సకలదనుజ
వరుఁడంతభక్తిచే ♦ సురుచిరమాల్యగంధములసంస్కృతము యి ♦ నగుహవిస్సుఁ
జేలాల నగ్నిలో ♦ వేల్చెను; సురవైరి కాశపత్త్రములకుఁ ♦ గా మహాభి
చారమునకుఁ బరి ♦ స్తరణమ్ములకుఁగా మహాయుధంబుల, మఱి ♦ యుందుఁ దాంద్ర
సమిధలఁ గొనుచు వ ♦ స్త్రములు నెత్తినివానిఁ గట్టి కార్ష్ణాయస ♦ కల్పితమగు
స్రువమును గైకొనె; ♦ క్షోణిని నచ్చటఁ దోమరసంతతి ♦ తోడఁ గూడు
నట్టితెల్లాకుల ♦ నగ్నిపరిస్తరణమును గావించి ప్రా ♦ ణములఁ గూడి
యున్న నల్లని మేఁక ♦ నుద్ధతిఁ బశువుగాఁ బట్టి కంఠముఁ ద్రుంచి ♦ పరఁగువహ్ని
తే. యందు వేల్చెను; నొకసారి ♦ యనలు మండఁ
జేయఁగా నగ్ని దరికొని ♦ చెలఁగి పొగయె
యునఁగ లేక మహాజ్వాల ♦ లలర విజయ
చిహ్నములుగాఁగఁ దోఁచెఁ ద ♦ చ్చిత్రమునకు. ౨౧ 3208

క. అనలుఁడు పూరుషరూపం,బునను ప్రదక్షిణముగాఁగఁ ♦ బొలుచుశిఖలతో
డను జుట్టివచ్చి సురుచిర,కనకవిభూషణము లొప్పఁ ♦ గా నాహవిసున్. ౨౧౪

క. తానే ప్రతిగ్రహించెను;, దానవుఁ డా యింద్రజిత్తు ♦ తదవసరమునన్
మానితమగు బ్రహ్మాస్త్రముఁ, దా నాహ్వానంబు చేసి ♦ ధనువు రథంబున్. ౨౨౪

తే. ఇంకఁ దనకుఁ గావలసిన ♦ యెల్లవాని
నందె తానభిమంత్రించె; ♦ నట్టులతఁడు
వేల్వఁబడునగ్నినుండి యా♦విధశరమును
జక్కనాహ్వాన మొనరుచు ♦ సమయమందు. ౨౩౪ 3209

తే చంద్రనక్షత్రఖేచర♦సమితితోడ, నంబరం బెల్లఁ జలియించె ♦ నతిభయమున;
నంత ననలునిరీతిని ♦ గాంతివెలిఁగి, శక్రతుల్యప్రభావుఁడై ♦ సమధికుఁడయి.

క. ఎంచంగరాని మంత్రన,మంచితశక్తిం జెలంగు ♦ నారావణిని
శ్చంచలభక్తిని నారా,ధించి మహాపహ్నిఁ దాను ♦ దివ్యధనువునున్. ౨౪౪

క. శరరథసారథిఖడ్గము, లరుదగుతురగాళిఁ బడసి ♦ యాకసమున నె
వ్వరికిని గన్పడకుండఁగ, వరశక్తిని జేసికొనియె ♦ బలము లలరఁగన్. ౨౫

క. తురగరథపతాకాధ్వజ, పరిశోభితమగుచు దనుజ♦బల మప్పుడు సం
గరకాంక్షను గర్జించుచు, నరిగె; మహాసురులు వార ♦ లతిభయదముగన్. ౨౬

క. త్వరగలిగి చిత్రములునై, పరిభూషితములును నైన ♦ బాణంబులఁ దో
మరముల నంకుశముల సం,గరమునఁ బ్రహరించి రెల్ల♦కపులఁ గడఁకతోన్.

క. రావణి యంతటఁ గుపితుం,డై వారలఁ గాంచి పల్కె ♦ నఖిలకపులఁ బెం
పావహిలఁ జంపఁగోరుచు,వావిరిఁ బోరాడుఁడు దమి ♦ వర్ధిలుచుండన్. ౨౮

చ. అన విని నిర్జరారులు జ♦యంబును గోరుచు నార్చుచున్ భయం
బును గలిగించువానరుల ♦ భూరిశరంబులవృష్టి ముంచి; తా
దనుజవరాత్మజుండు నలుఁ♦దట్లను రక్షను లావరింప నా
యనిమొన మీఁదినుండి నిశి♦తాంబకముల్ ముసలంబులున్ గదల్. ౨౯౪ 3216

తే. మఱియు నాళీకబాణముల్ ♦ ప్రాస్నపషంగ
వైచి కపులను హింసించె; ♦ వానరులటు
లతఁడు హింసించుచుండఁగా ♦ నవనిరుహము
లందఱొకటిగఁ గొనుచు నిం♦ద్రారిపయికి ౩౦౪ 3217

క. అనిఁ గరినుండని తలఁపక, చని రొక్కట మూరుకొనఁగ ♦ శక్రారిబలం
బును గురుతేజము దగఁగా, వనచరులశరీరములను ♦ బాణవిక్షతులన్. ౩౧౪

తే. క్రోధమునఁ జించివైచె; నా♦క్రూరదనుజుఁ
డసురు లుప్పొంగునటు లా గ్ర♦హమున నొక్క
శరమునన్ బంచనవసప్త♦సంఖ్యలైన
వనచరులఁ జంపె నుత్కంఠ ♦ వఱలుచుండ. 33 3219

క. అని నెంతయు దుర్జయుఁడగు, దనుజేంద్రసుతుండు వీర♦శల్యజుఁ డటుఁ గాం
చనభూషితములు రవిసమ,తను జెలఁగెడునవియునైన ♦ తతవిశిఖములన్.

క. హరులన్ మథియించెను; వా,నరు లనిఁ దద్బాణపీడ♦నముఁ బొందికళే

బరములు తునుఁగుచునుండ స,మరమున విజయాశనపుడు♦మానిభయమునన్.
క. సురమథితులైన యసురుల, కరణిన్ క్షితిఁబడిరి; మేటి♦కపులును నాసం
గరమున బాణగభస్తుల, నురుతరముగ వెలుఁగుసూర్యుఁ♦డో యనమిగులన్.
క. చెనకన్ రాకున్న మహో,దనుజునిఁ జంపంగఁ జనిరి; ♦ దారుణకోపం
బున; నంత వనచరోత్తము, లనూనశరవృష్టి భేది♦తాంగులు నగుచున్. ౩౬
తే. ధైర్యమును వీడి వ్యథితులై ♦ తత్తఱమున
నెత్తుటం దోఁగుచున్ బరు♦గెత్తి; రవలఁ
గపులు కొందఱు శ్రీరాము♦కార్యముకొఱ
కసువులను లెక్కపెట్టక ♦ యార్చి మిగుల. ౩౭ 3224
క. తరుశిలాయుధములుగాఁ, గరముల గ్రహియించి వెనుకఁ ♦ గాలిడక మహా
త్తరశౌర్యమునన్ మార్కొని, రరయుచు నాయింద్రజిత్తు;♦నాహారు లపుడున్.
చ. అనిమొనఁ జుట్టుముట్టి యసు♦రారిపయిన్ దరుశైలశృంగముల్
ఘనశిల లట్టివైచిరి; ని♦కామము తేజమునన్ జవంబునన్
దనరెడు నింద్రజిత్తు కపి♦శల్లజు లవ్విధివైవఁ బ్రాణముం
గొనుతరుశైలవర్షమును ♦ గొంక కడంచెను సాయకంబులన్. ౪౦ 3226
*చ సురపతివైరి యంత రణ♦శూరుఁడు గాన హుతాశతుల్యభీ
కరఫణిసన్నిభంబులగు ♦ కాండములం బరఁగించి చించె నా
హరివరసేన; నంత నిశి♦తాశుగముల్ పదునెన్మిదొక్కటన్
బరఁగెడు గంధమాదనుని ♦ బాగుగ నాటఁగనేసి యార్చుచున్. ౪౧ 3227
తే. దూరముననున్న యానలుఁ ♦ దొమ్మిదింట,నొవ్వఁగాఁజేసి వీర్యంబు♦నివ్వటిల్ల
మర్మములనొంపఁజాలెడు ♦మార్గణములు,నేడిటన్ మైందు నైదింట♦నేఁచిగజుని.
తే. జాంబవంతుని దశదివ్య♦సాయకములఁ, ద్రింశసంబకముల నీలుఁ♦దీక్ష్ణములును
భయదములు వరలబ్ధముల్♦పరమములును, నైనశరముల సుగ్రీవు♦నంగదునిని.
క. వనచరతల్లజు ఋషభుని, నని మొన నొప్పించి మూర్ఛ ♦ నందఁగఁ జేసెన్;
దనుజేజ్యుఁ డపుడు వృద్ధిం, గను కాలధనంజయుఁ డనఁ♦గాఁ గ్రుద్ధుండై. ౪౫
క. తక్కిన వనచరవీరులఁ, బెక్కండ్రను నొంచి మించెఁ ♦ బెనుశరముల; నా
రక్కసుఁ డా పెనురణమున, నుక్కన సూర్యాభములయి ♦ యురుజవములునై.
క. ఆకర్ణాంతము లాగిన, యాకార్ముకముక్తములయి ♦ యలరుశరములన్
వేకపుల బలముఁ గలఁచెను;, నాకరణి స్వబాణవితతి ♦ హరిబల మచటన్.
తే. ఆకులంబయి మూర్ఛిల్లి ♦ యార్తిరక్త
సిక్తమయి యుంటఁ గనుఁగొని ♦ చెలఁగె హర్ష
మునను; గురుతేజమున వీర్య♦మున పరాత్త
బలమునను బొంగు రావణి ♦ యలఘుగతుల. ౪౮ 3233

* తతః పావకసంకాశైః శరై రాశీవిషోపమైః-అనిమూ.

క. శరముల ఖడ్గాద్యాయుధ, వరములఁ ద్వరితముగఁ గురిసి ♦ వానరవీరో
త్కరమును నొప్పించెను సం,గరమున స్వభటాళిమీఁదుగా నుండకయే.

చ. వనచరసేనపై నిలిచి ♦ వారలకుం గనరాక నీలమే
ఘనిచయ మంబువుల్ గురియు ♦ కైవడి భీకర బాణవృష్టినం
త నిగుడఁ జేసె; భూధరవి♦తానముపోలిక నొప్పువాకపుల్
దనుజశరప్రభిన్నతర♦దారుణ దేహులు నొచు నెంతయున్. ౫౦ 3235

తే. మాయలను గొట్టఁబడుచును ♦ మానమెడల
వికృతరవమున నార్చుచు ♦ విబుధనాథ
వజ్రసంహతనగరాజ♦వారమట్లు
ధరణిఁ గూలిరి రిపు వున్న♦తా వెలుఁగక. ౫౧ 3236

చ. వనచరు లాత్మసైన్యముల ♦ వాఁడిమొనల్ గలసాయకంబు లా
యనిఁ బడుచుండుటే కనఁగ♦నైరి వరంబునఁ గన్నమాయచే
తను గనరాక కప్పఁబడి ♦ తాను నభంబున నున్న యింద్రజి
త్తన నెటులుండునో గన రఁ♦పంతియుఁ జాలకపోయి రంతటన్. ౫౨ 3237

క. దనుజేశుండు మహాత్ముఁడు, సునిశితతీక్ష్ణాగ్రములయి ♦ సూర్యునివలెఁ జ
క్కనికాంతి వెలుఁగుశరముల, సమానగతి వైచి దెసల ♦ నన్నిఁటిఁ గప్పెన్.

క. వనచరుల నొంచె; మఱి యతఁ, డనలునివలెఁ గ్రాలుచున్న ♦ యాశూలములన్
ఘనఖడ్గపరశ్వథములఁ, గన మిడుఁగుఱు లొప్ప కడ శి♦ఖలుపై కెగయన్.

తే. గిరగిరం ద్రిప్పి యట్టె సు♦గ్రీవుబలము, నందు జడివాన గురిసిన♦యట్లు వైచె;
నంత నక్కపియూథపు ♦ లగ్నితోఁ డ్రి, దనుజవరబాణహతులయి ♦ తనువులెల్ల.

తే. భిన్నములుగాఁగ రక్తంబు ♦ వెల్లువలయి
పాఱఁగా ఫుల్లకింశుక♦పాదపముల
వలెను గనఁబడి యాఁతకై ♦ యిల నొకరిప
యిని మఱొక్కరు పడుచు నా♦ర్తిని మునుఁగుచు. ౫౫ 3241

తే. వికృతరవమున నార్చుచుఁ ♦ బృథ్విఁ గూలి;
రంతఁ గొందఱు తలలెత్తి ♦ యంబరమును
గనుచు నయనంబులన్ దీవ్ర♦కాండము లోగిఁ
దగుల నొక్కరిపై నొక♦రుగఁ బడుచును. ౫౬ 3242

క. ధరణిం బడియుండిరి; క్రూరవర్యం డింద్రజిత్తు ♦ పూనిక హనుమం
తు, రవికుమారుని, నంగదు, హరివరుఁడౌ గంధమాద♦నా హ్వయుమఱియున్.

సీ. వేగదర్శి, సుషేణు ♦ భీమబలోపేతుఁడగు జాంబవంతుని, ♦ నాగవాతు,
మైందుని, ద్వివిదుని,♦మహితుఁడౌ నీలుని,గజుని, గోముఖుని, సి♦శాముబలుని

నాకేసరిని, నళ్లు ♦ హరిలోము, వనచరపాలు, విద్యుద్దంష్ట్రుఁ ♦ బ్రబలుఁడైన
యట్టిసూర్యాననుఁ ♦ నాదధిముఖునిని, బావకాక్షుని, నలుఁ ♦ బరమబలము
[1]ఆ. గల్గు జ్యోతిముఖుని, ♦ గపివరుఁగుముదుని, బ్రాసశూలనిశిత♦బాణములను
బ్రహ్మమంత్రయుక్త♦భవ్యశరంబుల, నీకపీంద్రవితతి ♦ నలమి నొంచె. ౬౧
చ. కనకసుపుంఖబాణముల ♦ గాఢగదాతతి వానరేంద్రులన్
గినుక వహించి నొంచి తనుఁ ♦ గేవలశూరునిగాఁ దలంచి రా
మునిపయి లక్ష్మణాఖ్యుపయి ♦ భూరిరవిప్రభ లట్టి తీవ్రకాం
డనిచయ మొక్కరీతి సుర♦నాయకవైరి నిగుడ్చె శీఘ్రచేన్. ౬౨ 3245
ఆ. ఇట్టు లింద్రజిత్త♦హీనసాయకవర్ష, మేచి కురియుచున్న ♦ నించుకేని
సలిలధారలట్లు ♦ క్ష్మాపతిరాముండు, తలఁచి లెక్కగొనక ♦ తనమనమున. ౬౨½
క. తనచుట్టునున్నసైన్యం,బును గని విస్మయము దోఁప ♦ బుద్ధిబలమునన్
గని లక్ష్మణు నిట్లనియెను; ననుజా! [2]యీరాక్షసేంద్రుఁ ♦ డమరారి తగన్. ౬౩
క ఘనమైన బ్రహ్మమంత్రం,బును మదిలో నాశ్రయించి ♦ పొంగుచు హరిసే
నను గొట్టుచు భయదంబగు,మనసేనలఁ గూల్చి వారి♦మధ్యమగతులన్. ౬౩½
క. మనలన్ శరముల నొంచెడు;, ఘనబలుఁడై బ్రహ్మతనకుఁ♦గా నిల్చిన యా
పెను వరమున నాకాశం,బునఁ దనభయదాంగకంబుఁ ♦ బూనిక మెఱయన్.
చ. కనఁబడకుండఁ జేసి యది♦కారణమై తగ బాణమోక్షణం
బును గడుఁ జేయు నీదనుజ♦పుంగవునెట్లనిఁ జంప శక్యమా ?
విను మతిమంత! యస్త్రమిది ♦ విశ్వములన్ మహనీయ మిట్టిరీ
తిని దగుదీని పుట్టుకకు ♦ దేవతయై మఱి హేతుభూతుఁడై. ౬౪½ 3250
క. నిరుపమవిభవుండగు నా, సరసిజభవుఁ హీను మెన్న ♦ శక్యముగా దే
త్తరుణమున నంచుఁ దలఁచెద, వరమతినిం గలఁగ కీవు ♦ బాణపతనమున్. ౬౬
తే. ఓర్చుకొనుము నాతోఁగూడి ♦ యుద్యమమున;
దనుజసత్తముఁ డీతఁడు ♦ ఘనశరతతి
నట్టి పరఁగించి దిక్కుల ♦ నఖిలములను
గప్పుచున్నాఁడు చూడుమా ♦ కపిబల మిది. ౬౭ 3253
[3]క. పతితాగ్ర్యశూరగణమై, క్షితి నెంతయు నలర; దితఁడు♦ చెలఁగుచు బవరం
బు తగం జేయక మనమిప్డు తెలివిలేక యనిచేయుఁ♦బూనక యిచటన్. ౬౭½
తే. హర్షరోషంబులను మాని ♦ యవనినిఁ బడి
మూర్ఛఁ గనియుంటఁ గని రణం♦బునను విజయ

---

1 సూర్యాననం జ్యోతిముఖమ్-అనియూ. ఇంతకుముందున్న కేసరిం అనుపద మార్షమని వ్రాసిన వ్యాఖ్యానకర్త జ్యోతిముఖమనుచో నేమియు వ్రాయనందున నాశబ్ద మట్లేయున్నదని యూహింపఁబడినది. జ్యోతిర్ముఖుఁ డనుట సామాన్యవిదితముగదా. 2 అసౌ పునర్లక్ష్మణ రాక్షసేంద్రో బ్రహ్మాస్త్ర మాశ్రిత్య సురేంద్రశత్రుః-అనియూ. 3 ఏతచ్చ సర్వం పతితాగ్ర్యశూరం-అనియూ.

లక్ష్మినిం గాంచి మదమున ♦ లంకకేగఁ
గలఁడు నిశ్చయ మిదియని ♦ పలికె నంత. ౬౮ 3254

క. అనుజన్ములు తచ్ఛరములు, తనువులఁ బీడింప నట్లె ♦ ధరఁబడియుండం
గని దనుజేజ్యుఁడు హర్షం,బున నచ్చట సింహనాద♦మును గావించెన్. 3255

క. వనచరసేనను రాఘవు,లను దుఃఖము పాలుచేసి ♦ లఘుగతి దనుజేం
ద్రనియతపాలితయగులం,కను జేరెను సఫలితాత్మ♦కాంతుం డగుచున్. ౭౦

తొబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౭౪ - వ సర్గము.

-•- హనుమంతుఁ డోషధిపర్వతముఁ దెచ్చుట. రామాదులు మూర్ఛఁ దేఱుట. -•-

చ. హరిపతిసేనయంతయును ♦ నయ్యనిఁ గీడ్పడియున్నరాము, సో
దరుఁ గని భీతి మూర్ఛిలెను ♦ దత్సమయంబున జాంబవంతుఁ డా
సరసిజమిత్రపుత్త్రుఁడును ♦ శక్రునిపౌత్త్రుఁడు నీలుఁడేమి య
త్తరుణమునందుఁ జేయుటకుఁ ♦ దారు సమర్థులుగాక యుండఁగన్. ౧ 3257

చ. కని మతిమద్వరేణ్యుఁడయి ♦ క్రాలు విభీషణుఁ డాప్లవంగసే
నను భయవిహ్వలంబుఁ గని ♦ నైజములై యతులంబులైన చ
క్కనివచనంబులం బ్లవగ♦కాంతుల నూఱడిలంగఁ జేయుచున్;
వనచరులార! సాధ్వసముఁ ♦ బాయుఁడు రాముఁడు లక్ష్మణుండనిన్. ౨ 3258

సీ. శత్త్రుసాయకతతి♦క్షతులయి యవశులై వెఱఁగందినారని ♦ వెతలఁ బడఁగఁ
దగినకాలము గాదు ♦ దానికి నవకాశమే లేదదెట్లన ♦ నీమహీశ
తనయులు బ్రహ్మదే♦వునివాక్కు నిమ్మెయి గౌరవింపఁగెఁ బరుఁ ♦ డీరసమున
వైచినశరములఁ ♦ బరిభవింపఁగఁ బడినట్లున్నవారు వే ♦ ఱరయ లేదు;

తే. బ్రహ్మ యాయింద్రవైరికిఁ ♦ బరమకరుణ, సఫలవేగము గల్గున♦స్త్రంబు దీని
నిచ్చె నీరాజపుత్త్రకు ♦ లీమహాస్త్ర,వరమునన్ గౌరవింపఁగ ♦ ధరణిఁ బడిరి. ౪

క. కనుకం దీనికి ఖేదం,బును బొందఁగనేల? యనినిఁ ♦ బూనిక మతిమ
ద్ఘనుఁడగు వాయుతనూజుఁడు, వనజజునస్త్రమునఁ గల్గు ♦ భక్తిబలమునన్.

ఆ. ఒకముహూర్తకాల ♦ మెయ్యన బద్ధుఁడై
యుండి యవల ముక్తి ♦ నొంది, యవ్వి
భీషణోక్తులఁ దగ ♦ విని పల్కె నతనితో;
బలముగలుగు నిక్క♦వులు రణమున. ౬ 3261

క. హతులై రింకెవరెవ్వరు, క్షితిఁబడియుం బ్రాణములను ♦ జెందినవారో
వెతకుచు నాశ్వాసింతము, దితిజాన్వయరత్నమ! యని ♦ తెలియఁ బలికినన్. ౭

క. ¹ఆరాత్రికాలంబున, వీరులు వారిద్ద ఱంత♦నెన నుల్కలఁ గొం
చారణభూమిని వెదకిరి, వారక వీరులగు కీశ♦భటులం బూన్కిన్. ౭ 3263

క. కరములు తొడలును దోఁకలు, చరణంబులు వ్రేళ్లు మెడలు♦శిరములుఁ దెగి నె
త్తురు గాఱ ²మూత్ర మొక్కట, వరుసన్ స్రవియింప గిరుల♦వలెనందందున్.

సీ. పడియున్న వనచర♦పటలంబుచేతను భాసిల్లుచున్ దుస్థి♦పడిన శస్త్ర
ములచేత నిండి యా♦పొలికలను దగంగఁ గాంచి రాయిద్దఱు; ♦ కపివిభుండు
నంగదుండును, నీలుఁ ♦ డాశరభుండును గంధమాదన,గవా♦క్షు నలు లట్టె
యావేగదర్శియు♦నాసుషేణుండుమైందుఁడు నావాలుకుఁడుద్వివి♦దుఁడును జ్యోతి

తే. ముఖుఁడు పనసుండు మఱికపి♦ముఖ్యులైన
యన్యవనచరులును జచ్చి♦నట్లె యవనిఁ
బడియుఁ గదలక యుండ న♦వుడు కనుఁగొని;
రంత బ్రహ్మకుఁ బ్రియుఁడైన ♦ వాయుసుతుఁడు. ౧౧ 3265

క. వనజజునస్త్రంబున నా, దినపంచమభాగమున న♦తిస్థిరబలులన్
వనచరుల నఱువదియు నే,డును గోట్లను జంపె నెక్కు♦డుం గినుకమెయిన్.

చ. హనుమయు నావిభీషణుఁడు ♦ నట్లు భయంకరమై సముద్రమో
యనఁ దగు నాకపీంద్రబల ♦ మంతయు, సాయకపీడితంబునై
కనఁబడ జాంబవంతు వెద♦కంగను సాగిరి యుద్ధభూమిలోఁ;
³వనచరవల్లభుండును స్వ♦భావముచేతనె వృద్ధుఁ డందునన్. ౧౩ 3267

తే. జ్ఞానవృద్ధుండు సాయక♦శతనిపీడి
తాంగుఁడును నయి చల్లారి♦నట్టి యగ్ని
కరణి నుండంగ నావీరు ♦ ఘనుని జాంబ
వంతుఁ గాంచి విభీషణుఁ ♦ డెంతొ కూర్మి. ౧౪ 3268

క. పరిసరమున కేగి కపీ,శ్వర! దారుణబాణనిహతిఁ ♦ బ్రాణంబులు నీ
వరయం జెదరవుగా దే?, వరధిషణా! చెప్పవయ్య ♦ వాక్యాటులైనన్. ౧౫

క. అనిన విభీషణుపల్కుల, విని భల్లుకనాయకుండు ♦ విపులశ్రమముం
గని మాటలాడనూల్కొని;, దనుజేంద్రా! వీరవర్య! ♦ త్వద్గళరవమున్. ౧౬

క. విని నిన్నెఱిఁగితి భీకర, ఘనశరములఁ బీడితుండఁ ♦ గావున దృష్టిన్
నినుఁ జూడఁ జాలకున్నాఁ;, దనఘా! యేమహితునిఁ గని♦యంజన యెలమిన్.

క. అనిలుండును సత్పుత్రునిఁ, గనినారను ఖ్యాతిఁ గనిరొ ♦ కపితిలకుం డా
హనుమంతుఁడు ప్రాణయుతిన్, మనియుండినవాఁడె కాదె? ♦ త్వాన్థలిననియెన్.

---

1 ఉల్కాహస్తౌ తదారాత్రౌ-అనిమూ. ఇట నుల్కలనఁగాఁ గొఱవులు అనియర్థము.
2 ప్రవద్భిః క్షతజం గాత్రైః-అనిమూ. స్రవద్భిః-మూత్రయద్భిః-అనివ్యాఖ్య. 3 వనచరశబ్ద మీ శ్లోకమునఁ గపిభల్లూకవాచముగాఁ బ్రయోగింపఁబడినది.

క. అనుజాంబవంతువాక్యం,బును వినుచు విభీషణుండు ♦ భూపతనయులన్
ఘనులైన రామలక్ష్మణు,లను నడుగక హనుమనేల ♦ లలి నడిగితివో?. ౧౯

తే. అనిలజునిపైనఁ జూపిన ♦ యంత సుప్రి
యము హరీశ్వరునందును ♦ నంగదునయి
రామునందును గాని యా ♦ర్య! కనఁబఱుప
వైతి వేలొకో?; యనిన న♦య్యనఘుఁ బలుకు. ౨౦ 3274

క. విని జాంబవంతుఁ డిట్లను;, దనుజవరేణ్య! యింత యుండఁ ♦ దమి వాయుతనూ
జుని నడిగినట్టి కారణ,మును దెల్పెద; హనుమ సూర♦ముఖ్యుం డొకఁడే.

చ. తనువునఁ బ్రాణములు గలిగి ♦ ధాత్రిఁ జెలంగినఁ దక్కుఁ జారలీ
యని మొనఁ జచ్చిరన్ విను భ♦యం బొకయింతయు లేదు ప్రాణముల్
తనువున నున్నయట్లులె; య♦యం దొకఁ డుజ్ఝి నజీవితుండయే
నునమిటఁ బ్రాణముల్ గనియు ♦ త్క్షోణిఁ జచ్చినవారమే సుమీ!. ౨౨

తే. దనుజపుంగవ! నాయనా' ♦ యనిలునంశ
వాఁ డగుచు వీర్యమున నగ్ని♦నంటివాఁడు
నయి సమీరకుమారకుం♦డైన హనుమ
యసువులం దాల్చియుండిన ♦ నపుడు మాకు. ౨౩ 3277

క. కలుగు నిల జీవితాశయుఁ, బలు కిది సత్యం బటన్న ♦ వాయుకుమారుం
డెలమిని వృద్ధుండగుచుం, జెలఁగెడు నాజాంబవంతుఁ ♦ జేరి నియతిచేన్.

క. చరణంబులకున్ మ్రొక్కెను;, వరభల్లూకంబు జాంబ♦వంతుఁడు విలస
చ్ఛరవీడితేంద్రియుఁడు న,య్యురమునఁ జే హనుమననుచు♦నొగి మ్రొక్కెంగన్.

క. విని తాను మరల జననం,బును జెందినయట్లు తలఁచె ♦ బుద్ధిని; నంతన్
ఘనతేజుఁ డతఁడు హనుమం, గని యిట్లని పల్కెఁ బ్లవగ♦కాంతా! రమ్మా!.

చ. వనచరులం గృపామతిని ♦ బాగుగఁ గావుము; నీకుఁదక్క నీ
వనచరపాళిఁ గానఁదగు ♦ బాహుపరాక్రమ మన్యులందు లే
దనుపమశక్తి వీవు మఱి ♦ యందఱకుం బ్రియమిత్రుఁ డన్నవే
రు నియతి నీకె చెల్లు నిల ♦ రూఢిగ నాపలు కాలకింపుమా. ౨౬ 3281

సీ. త్వత్తుల్యుఁడే యిట్టి♦తఱిఁ బరాక్రమమును గనఁబఱుపందగుఁ ♦ గపులయందు
శౌర్యంబుఁ జూపంగఁ ♦ జాలినవాఁడు నాకగపడలేదు; నీ♦హరిభటులకు
భల్లుకసేనకుఁ ♦ బ్రమదంబు గల్గింపు శరజాలపీడిత♦సర్వగాత్రు
లగు రాఘవులను నీ♦యవనునఁదగువిశల్యులను జేయుము; విను♦మొగిఁబథంబు

తే. జలధిదాపున మీఁదుగాఁ ♦ జాలదూర
మరిగి హిమవంత మనునగ♦వరమునకును

జనవలయు; శత్రుసూదనా! ♦ చాల యెత్తు
గలిగి ఋషభాద్రి యొక్కఁ డందుఁ ♦ గనకమయము. ౨౯ 3282

క. కనఁబడుఁ గైలాసంబును, గనవగు నవ్వానిఁ గాంచ ♦ గల వో వీరా!
వినుమా! గిరియుగ్మాంతర,మున నతులప్రభ లదీప్త ♦ మునయి చెలఁగుచున్. ౩౦

¹తే. ఎల్లయోషధులం గూడి ♦ యెసఁగు నోష
ధగిరి యటఁ జూడనగుఁ గపి ♦ శల్లజగిరి
శృంగమునఁ బుట్టి కాంతులఁ ♦ జెన్నుమీఱి
దశదిశల వెల్గఁజేయుచు ♦ యశమునఁ దగి. ౩౧ 3284

క. కనఁబడు దివ్యౌషధులో, ఋచఘూ! నాల్గందు ననుచు ♦ ననియెన్ మఱియున్
విను మృతులం బ్రదికింపం, గను జేసెడుశక్తి గలిగి ♦ క్రాలును గానన్ ౩౨ 3285

²క. మృతసంజీవిని యనఁగా, క్షితిఁ బేరుం గాంచె; మఱియు ♦ జీవించిన నె
వ్విక్రమునఁ దిరుగండగు నా,వితమున శల్యములఁ దీసి ♦ వేయును గానన్.

ఆ. అది విశల్యకరణి ♦ యనుపేరుఁ గాంచె; న వ్వలను జర్మ మొక్క ♦ భంగి నొకటి
గాఁగఁ గూర్చునద్ది ♦ కావున సంధాన,కరణి యనఁగఁ బేరుఁ ♦ గాంచె నొకఁడు.

తే. వ్రణజనితమైనయట్టి వై ♦ వర్ణ్య మెల్లఁ
బోవఁగాఁ జేయు నద్ది కా ♦ వున నె క్షితిని
దనరు సావర్ణ్యకరణి, య ♦ త్తనువు నెల్లఁ
గాంతి సమతను గల్గింపఁ ♦ గలది యదియె ౩౩ 3288

క. హనుమా! పవమానప్రియ, తనయా! యోషధుల నెల్లఁ ♦ దగ నేను వచిం
చినవానిఁ దీసికొని చ,య్యన రావలయున్ గపీంద్ర ♦ లార్తులు గానన్.

తే. వారికూఱటఁ గల్గింప ♦ వలయుఁ బ్రాణ
దానమును జేసి; యనెడు నా ♦ తని పలుకుల
హరిలలాముడు హనుమంతుఁ ♦ డాలకించి
సలిలపూరములను మహా ♦ జలధికరణి. ౩౪ 3290

క. బలముల యాధిక్యమునన్, జెలఁగె; మహావీరుఁడును బ్ర ♦ సిద్ధిని ధరలో
విలసిల్లు హనుమ యప్పుడె, సులలితగతి నా త్రికూట ♦ శుభగిరిపైకిన్. ౩౫

³ఆ. అట్టి దుమికి పర్వ ♦ తాగ్ర్యంబుఁ బీడించు,చును ద్వితీయగిరివ ♦ లెన కనంగఁ
బడియెఁ; బర్వతమది ♦ పావనిపదఘాత,ములకుఁ గలఁగె, మఱియు ♦ భూమిధరము.

క. కరము నిపీడిత మాటన్, బరిభగ్నాంగమయి నిల్వఁ ♦ బడఁ జాలక తా

1 సర్వౌషధియుతం వీర ద్రక్ష్య స్యోషధిపర్వతమ్-అనిమూ. 2 మృతసంజీవనీం చైవ విశల్యకరణీ మపి, సావర్ణ్యకరణీం చైవ సంధానకరణీంతథా-అనిమూ. ఈశబ్దములకు వ్యుత్పత్త్యర్థములు వ్యాఖ్యానానుసారమే తెనుఁగునఁ జేర్పఁబడినవి. 3 పీడయన్ పర్వతోత్తమమ్ అనిమూ.

నరయఁగ నశక్తిమంతుని, కరణిం బరికింప నయ్యెఁ ♦ గడు దీనముగన్.
¹క. హనుమత్పదపీడితమై, ఘనగిరిఁ గలభూరుహములు ♦ కపివరువేగం
బున నిప్పుగల్గ మండెను; ననూనశృంగములు రాలె ♦ నణువులపగిదిన్.
ఆ. అట్లు పీడితాంగ♦మయి భగ్నతరుశిలా
తలమునగుచు వడఁకు ♦ ధరణిధరము
నందు యుద్ధమప్పు ♦ డగుచుంటఁ గపులందు
నిలువఁ జాలరైరి ♦ నిశ్చలముగ. ౩౯ 3295
క. హరిపతి యురవడి లంకా,పుర మారాతిరిని జూడ ♦ భూరిద్వారం
బు రయమునం జలియింపన్, గురుగృహగోపురము లట్టె ♦ కూలిపడంగన్.
తే. తాను నృత్యముచేయుచుం♦దమున నుండెఁ;
బర్వతాకృతిఁ దగియున్న ♦ పవనతనయుఁ
డద్రి నవ్విధిఁ బీడించి ♦ యబ్ధియుతము
గా ధరిత్రిని జలనంబుఁ ♦ గనఁగఁ జేసె. ౪౧ 3297
చ. అనిలజుఁ డంత నాశిఖరి ♦ నప్పుడె పీడి సుమేరుమందరా
ఖ్యనిఖిలలోకవిస్తృతిని ♦ నందిన కొండలకున్ సమానమై
వినుతిని గన్న వృక్షములు ♦ వింతలుగా బహుభంగులం దగం
గ నెసఁగు నిర్ఝరంబుల వి♦కాసిసరోరుహహల్లకంబులన్. ౪౨ 3298
తే. మఱియు లతలను రుచిరమై ♦ మహితవిభవ
యుక్తమై దేవగంధర్వ♦యుక్త మగుచు
షష్టియోజనమితసువి♦శాల మగుచు
మునులు విద్యాధరులు దేవ♦వనిత లెలమి. ౪౩ 3299
క. తను సేవింపఁగ నొప్పుచు, ననయము నానామృగవ్ర♦జాన్వితమై యొ
ప్పిన పెనుకందరములచే,తను శోభిలుచున్న ²మలయ♦ధరణీధరమున్.
తే. జలదసంకాశతనుఁడైన ♦ శ్వసనపుత్రుఁ
డందుఁ గల్గిన గంధర్వ♦యక్షకిన్న
రులను నాకులపెట్టుచు ♦ నెలమిఁ దనువుఁ
బెంచె, నంతటఁ బదములఁ ♦ బెను శిఖరిని. ౪౪ 3301
క. బలమునఁ ద్రొక్కుచు మఱి యుజ్జ్వలతరబడబాముఖంబు ♦ సమత గలుగునో
రలరుచుఁ దెఱచి మహాదితి,జుల భయపెట్టుటకుఁ బోలె ♦ శుంభత్స్వనమున్.
సీ. నిగుడించెలంకయం♦దుఁ గల రాక్షసులెల్ల నద్భుతంబుగ నట్టు♦లార్చు హనుమ
నినదంబువిని భయం♦బున నించుకేనియుఁ గదలంగ లేరైరి ♦ కడఁగి యంత

1 తస్య పేతుర్నగా భూమౌ హరివేగాచ్చ జజ్వలుః-అనిమూ. 2 మలయపర్వతమునఁగా లంకామలయపర్వతమనియే వ్యాఖ్యాతలు వ్రాసిరి.

భయదవిక్రముఁడైన ♦ వైరిహంత యతండు భక్తిరాఘవునకుఁ ♦ బ్రణతులిడుచు
నతనికిఁగా గొప్ప ♦ దగుకార్యమును జేయఁగాఁ బూనెఁ; జండవే ♦ గమున నొప్పు

తే. నతఁడు ఫణికల్పమా వాల ♦ మంతనెత్తి
యెగురఁ బృష్ఠము వంచి, య ♦ హీనశక్తి
గలుగఁ జెవులు ముడించి వ ♦ క్త్రంబు బడబ
ముఖమువలె విస్తృతిని జేసి ♦ ముదమునఁ దగి. ౪౯ 3203

క. తనమది రాముని నిడుకొని, యనుపమబల మలర నెగిరె ♦ నంబరమున; కా
హనుమ కరసక్థివేగం,బున నూడిన తరుగణములు ♦ భూధరశిలలున్. ౪౯౧

క. గిరి నిరతమున్నప్రాకృత, హరులును వాయుజునితోడ ♦ నతిజవమున ని
ర్భరరీతిఁ జిమ్ముఁగాఁ బడి, వసనగ వేగఁబు తగ్గఁ ♦ బడిరి జలములన్. ౫౦

చ. గరుడసమానవీర్యుఁడగు ♦ గాలికుమారుఁడు భోగిభోగమ
ట్లరయఁగ నొప్పుబాహువుల ♦ నప్పుడు సాఁచి దిశాతతిం గడుం
గరముల నాక్రమించునటు ♦ గన్గొనఁగాఁ దగి మేరునామభూ
ధరవరమున్న దిక్కునను ♦ దద్దయుఁ గ్రాలు హిమాద్రికిం జనెన్. ౫౧ 3306

క. తనజవమునకుం గలఁగుచుఁ, బెనుభంగము లట్టి యెగుర ♦ వివిధసలిలజం
తునిచయము చలనమొందం, గనుపట్టుమహాంబురాశిఁ ♦ గనుచు నతండున్.

క. హరికరవిముక్తచక్రము, కరణిని వేగంబచనియె; ♦ గాదిలితండ్రిన్
గరము జవంబును బోలిన, హరివీరుఁడు భూధరముల ♦ నవనీజములన్. ౫౨౪

క. సరసుల నదులఁ దటాకో, త్కరమును వరనగరముల ని ♦ తాంతజనమనో
హరజనపదములఁ గాంచుచు,నరిగెను;బితృతుల్యవిక్ర ♦ మాఢ్యుఁడుమతియున్.

తే. అభ్రపథ మాశ్రయించి వీ ♦ రావతంసుఁ
డగుట విగతశ్రముండయి ♦ యతిజవమున
నరిగె; మారుతి పవమాను ♦ నట్టివేగ
మాశ్రయించి మహాత్ముకా ♦ ర్యంబుఁ దీర్ప. ౫౪౪ 3310

క. నినదంబున దిగ్వితతిని, ఘనశబ్దమయంబుగాఁగఁ ♦ గపిశార్దూలుం
డొనరించుచుఁ బోయెను; నా,యనిలజుఁ డాజాంబవంతుఁ ♦ డాడినరీతిన్. ౫౫

క. మనమున నెంచుచు లక్ష్యం,బును దాఁటకయుండ వేగ ♦ మున శ్వసనుండై
చనుచున్ దోడనె హిమగిరిఁ, గనియెన్; బ్రస్రవణనికర ♦ కలితం బగుచున్.

సీ. బహుకందరంబుల ♦ బరిఢవిల్లుచు నిర్ఝరాదుల నెసఁగుచు ♦ నమలమగుచు
శ్వేతాభ్రచయహారి ♦ శిఖరాళితోఁ దగి వివిధభూరుహముల ♦ వింతగఁ దగి,
పర్వతోత్తమమయి ♦ భాసిల్లు తుహినాద్రినొండెను; మిక్కిలి ♦ యున్నతంబు
లై భయంకరములై ♦ యలరు నుత్తమశృంగములతోడ నొప్పుని ♦ స్తుల్యనగంబుఁ

ఆ. జేరి యందు దివిజ ♦ సిద్ధమునీంద్రసే,వితములగుచుఁ బావ ♦ నతరములయి

యలరు గొప్ప యాశ్ర♦మావళిఁ గాంచెను; [1]బ్రహ్మకోశపదము ♦ రజతగిరిని.
క. హరిహయతపఃపదంబును, హరుఁడు విలాసంబుకొఱకు ♦ నాశుగమోక్షం
బరసి యొనర్చిన పదమును, సురలుహయగ్రీవుఁగొలుచు ♦ చోటునుమఱియున్.
తే. బ్రహ్మశిరమును, విశ్రమా♦ర్థముగ నిలిచి
యున్న మాసాదులయిన సూ♦ర్యనిభటులను;
బ్రహ్మ వజ్రికి మున్నొందు ♦ వజ్రమిచ్చె
దాని, వైశ్రవణపదంబు ♦ భానుదీప్తి. ౫౯౫ 3315
క. ముని ఛాయాప్రీతికినై, వనజప్రియు వేఁడి తగ్గ ♦ వరమతి నూహిం
చిన విశ్వకర్మ యానూ,ర్యుని సానంబట్టఁ గట్ట♦నొప్పెడుతావున్. ౬౦ 3316
క. సురలెల్ల బ్రహ్మదేవునిఁ, బరికింపఁగ నుచితరీతి ♦ భాసిల్ల మునీ
శ్వరు లేర్పఱిచిన చోటును; హరకార్ముకమందు పదము ♦ నాతఁడు గనియెన్.
[2]క. ధరనుండి యధోలోకముఁ, బరికింపఁగఁ బోవు నాభి♦పదమును మఱియున్;
నిరుపమకైలాసమహీ, ధరహిమవచ్ఛిలల ఋషభ ♦ధరణీధరమున్. ౬౧ 3318
తే. మేరునామకకాంచన♦ధారణీధ
రమును, రాత్రుల భాసిల్లు ♦ నమలతృణవి
తానముల వెల్గు జ్యోతులఁ ♦ దనరుచున్న
యోషధులు పెక్కులున్న యా♦యుత్తమగిరి. ౬౧౫ 3319
క. కని వాయుపుత్త్రుఁ డచ్చట, ననలప్రభలం జెలంగు ♦ నటు లోషధులన్
దనరారు తద్గిరీంద్రం,బును గని యాశ్చర్య మెఁతొ ♦ పొందుచుఁ బిదపన్.
క. తిరుగుచు నెల్లెడల నతం, డరసె మహౌషధుల; శ్వసను♦నాత్మజుఁడు కపీ
శ్వరుఁ డెన్నో యోజనంబులు, త్వరపడి దివ్యౌషధులను ♦ భాసిలుగిరినిన్.
ఆ. కలయఁ దిరిగి వెదకె; ♦ త్మాధరవర్యమ్ము, నందుఁ దనరి దివ్య♦మైన లతల
వితతి తముగ్రహింప♦వెదకంగవచ్చెనీ, హనుమయంచు నెఱిఁగి♦యతులమహిమ.
క. కనఁబడకయుండె నతనికి, హనుమయు నట్లువ్వియుంట ♦ కాత్మను గోపం
బును బొంది యద్ది దుర్భర, మనఁ దగుటన్ మిగుల నార్చి ♦ యనలాక్షుండై.
చ. ధరణిధరంబుతోఁ బలికెఁ ♦ దద్దయు నాదము పొల్చుచుండ; నో
ధరణిధరేంద్రమా! రఘువ♦తంసునిపైనను నీకునుం గృపా
దరములు లేకయున్నవి గ♦దా యిదె నీడగు భావమేని నా
కరబల మూని నిన్ బెఱికి ♦ త్మస్థలిఁ జల్లెదఁ జూడుమా ననున్. ౬౬౫ 3324

---

1 స బ్రహ్మకోశం రజతాలయం చ-అనిమూ. బ్రహ్మకోశమను నాశ్రమము. 2 కైలాస మగ్ర్యం హిమవచ్ఛిలాం ఋష-అనిమూ. హిమవచ్ఛిలానామ కైలాసపార్శ్వ కశ్చి చ్ఛిలావిశేషః-అని వ్యాఖ్య.

చ. అని యతఁ డంత భూమిరుహా♦హస్తిగణాన్వితమై సకాంచనం
బును నయి వేలధాతువులు ♦ పొల్పుచునుండఁగ నుల్లసల్లతా
ఘనఘృణియుక్తసానువయి ♦ క్రాలుధరాధరకూటముం గరం
బున గ్రహియించి తచ్ఛిఖర♦ముల్ గడు నల్పము లాకులంపడన్. ౬౭½

తే. వేగముగఁ బెల్లగించె; నా♦వీరుఁ డమరు
లసురవరులును లోకంబు ♦ లట్టి భీతి
నందఁగాఁ బెల్లగించి యా♦యద్రినిట్టు
లంబరంబున కెగసి బ♦లాధికుఁడయి. ౬౮ 3326

క. గరుడోగ్రవేగుఁడై యం,బరమున వేగంబ చన న♦భస్థ్సదివిజు లా
దరమునఁ దనుఁ బొగడంగా, నరిగె; మరుత్సుతుఁడు భాస్క♦రాభుండగుచున్.

ఉ. భానుసమానకాంతిగల ♦ పర్వతకూటము సంగ్రహించి పెం
పూని నభంబుపై కెగసి ♦ యుగ్రమయూఖుని సన్నిధానముం
దాను ద్వితీయభానుఁడన ♦ నాతఁడు చక్క వెలింగె; నమ్మరు
త్సూనుఁడు క్ష్మాధరేంద్రమున ♦ శోభిలుచున్ గిరి సట్టి చేతిలోన్. ౬౯½

క. ధరియించి వేయి యంచులఁ, గరము విరాజిల్లి యనలు♦కాంతులఁ దగి భీ
కరమైనచక్రమును జే, ధరియించిన విష్ణు వట్లు ♦ తద్దయు వెలిఁగెన్. ౭౦½

చ. హనుమకరంబునం జెలఁగు ♦ నాగిరినుండు మహౌషధీసువా
సనకు స్వకీయదేహములు ♦ చయ్యనఁ బ్రాణయుతంబులౌట న
వ్వనచరు లాతనిం గనుచు ♦ బాగుగ నార్చిరి వారిఁ గాంచి యా
హనుమయుఁ గార్యసిద్ధి తగె ♦ నంచును బిట్టుగ నార్చె నీవిధిన్. ౭౧ 3330

క. వారల భయదవరంబుల, నారసి లంకాపురస్థు♦లగు రక్కసులున్
ఘోరతరంబుగ నార్చిరి;, మారుతి బల మలరుచుండ ♦ క్ష్మాధరపతిపై. ౭౧½

క. వనచరసేనామధ్యము,మున వ్రాలి యటం జెలంగు ♦ ముఖ్యకపుల కొ
య్యన వంచి యుత్తమాంగం,బును మ్రొక్కి విభీషణునిని♦మోదం బలరన్.

ఆ. కౌఁగిలించుకొనియె; ♦ క్ష్మాపతితనయు లా, రామలక్ష్మణులు వి♦రాజమాన
ములగు నోషధుల ద♦గు లలితగంధంబు, ఘ్రాణరంధ్రములఁ ద♦గంగ నెక్క.

ఆ. వెస విశల్యులైరి ♦ వీరవానరు లెల్ల, వానిగంధమునకు ♦ మేను లెల్లఁ
జక్క నమర లేచి ♦ యుక్కునఁ బొడలిరి;, యంతకుమును నిహతు♦లైన కపులు.

సీ. దివ్యౌషధులదగు ♦ భవ్యగంధము సోఁక సంజీవనికిఁ గల ♦ శక్తి వలన
క్షణమున లేచి వి♦శల్యకరణివలనను విశల్యాంగులై ♦ ఘనతనొప్పు
సంధానకరణిచే ♦ శక్తిని విరుజులై సావర్ణ్యకరణి ప్ర♦శస్తమహిమ
వలన నారాతిరి ♦ లలితనిద్రను బొందువారు లేచినయట్లు ♦ వఱలుచుండి;

ఆ. రక్షి దనుజులెల్ల ♦ నపుడేల బ్రదుకక
యుండిరనిన? లంక ♦ నున్న దనుజు
లెపుడు కపులతోడ ♦ నేచి యనిం జేయఁ
బూని రదియె మొదలఁ♦గా నిరతము. ౭౪॥ 3335

క. అనిఁ జచ్చినవారల సం,ఖ్యను నొరు లెఱుఁగకయె యుండ ♦ నారావణునా
జ్ఞను గపులచేతఁ జచ్చిన, దనుజులన్ వైచి రయ్యు♦దధి నపు డపుడే.

క. అనిలజుఁ డుదగ్రవీర్యుఁడు, ఘనజవమున నోషధిగిరి♦కడఁకం దుహినా
ద్రిని జేర్చి మరల శ్రీరా,మునితోడం గలిసికొనియె ♦ ముందటిరీతిన్. ౭౫॥

ఎబ్బదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౭౪ - వ సర్గము.

కోఁతులు లంకను గాల్చుట, తుములయుద్ధము.

క. గురుతేజుఁడు సుగ్రీవుఁడు, పరికించి ప్రయోజనంబు ♦ భంగిని భూమీ
శ్వరున కది విన్నవించుచు, మరుత్సుతుంజూచి యనియె ♦ మంజులభణితిన్.

క. విను రావణుండు కలనున, ననుజుండో కుంభకర్ణుఁ ♦ డాతనితనయుల్
వనచరహతులౌటను నా,త్మను నుత్సాహంబుఁ దక్కి ♦ తత్తఱపడుచున్. ౧॥

ఆ. ఉన్నవాఁడు గనుక ♦ యుద్ధంబు నొసఁగఁడు
పురము వెడలివచ్చి; ♦ హరులయందు
గురుబలాఢ్యు లెవరొ ♦ పరమజవంబున
నరుగు వార లెవరొ ♦ యాప్లవగులు. ౨॥ 3340

క. [హరితుల్యులౌట దనుజే,శ్వరునావాసంబుఁ గాల్చ] ♦ సాలముపైకిన్
గర మెగసి కొఱవిగములం, గరముల ధరియించి మించు♦కడఁకలఁ బురిలోన్.

క. చొరఁబడుదురుగా కనియెన్;, ఖరకరుఁ డస్తాద్రిఁ జేరి ♦ గాఢముఁ గడుభీ
కరమై యానిశి తొలిజా, మరయఁగఁ గన్పట్టుచుండ ♦ నాహరివీరుల్. ౩॥

క. కరములఁ గొఱవులఁ గైకొని, యరిగిరి లంకాభిముఖులు♦నై; యంతట వా
నరబలము లుల్కలను స,త్వరముగఁ గేలన్ ధరించి ♦ వచ్చి తఱుమఁగన్.

తే. నలుదెసలనుండి ప్లవగవీ♦రులు తఱిమిన
గుల్మములనుండి నగరంబుఁ ♦ గోర్కెఁ గాచు
చున్న యారక్కసులు పాఱి ♦ రొక్కరీతి;
నంత నవ్వానరులు రాజ♦నాజ్ఞఁ దలఁచి. ౪॥ 3344

సీ. పురకవాటంబులఁ ♦ బురవీథులందును నట్టిళ్ల వివిధచ♦ర్యలను మఱియుఁ
బ్రాసాదములయందు ♦ వహ్నిని బెట్టిరి; వేనవేలుగ నిండ్ల ♦ వీతిహోత్రు

నంటించి దహియించి; ♦రంతటఁ గొండలవంటి సౌధంబులు ♦ వరుసఁ గాలి
యిలఁ గూలె; వానియం ♦ దెసఁగెడు నగరువు సరసమై తగుహారి♦చందనంబు
తే. దగ్ధమయ్యెను; మంచిము♦త్యములు మఱియు
నితరమణులును వజ్రంబు ♦ లతులకాంతి
నలరుపగడంబులును శుభ్ర♦ములగు పట్టు
వస్త్రములును గౌశేయముల్ ♦ వరుసఁగాలె. ౮౪ 3345

ఆ. గోత్రరోమములను ♦ గోమలమేషాది, జంతురోమములను ♦ సరసగతుల
నల్లియున్న కంబ♦ళాదులు కాంచన, భూషణములు శస్త్ర♦పుంజములును. ౯

క. తురగాలంకారంబులు, కరికంఠవిభూషణములు ♦ కట్యాళులుఁ, సుం
దరరథభూషణములు భీ,కరభటకవచాళి, వాజి♦కరివర్మములున్. ౧౦ 3347

క. ధనువులు ఖడ్గంబులు శిం,జినులును శక్త్యంకుశములు ♦ చిత్రములయి భీ
తినిగూర్చు తోమరంబులు, ననుపమరోమాంచితంబు♦లగు కంబళులున్. ౧౧

క. చామరములు పులిచర్మము, లామూడ్క్యం జారుతరము♦లై కస్తూర్యు
ద్దామసుగంధద్రవ్యము, లామంటలఁ గాల్పఁబడియె ♦ నత్తరుణమునన్. ౧౧౪

క. పురమున ముక్తామణిసుం, దరసౌధము లుజ్జ్వలాస్త్ర♦తతి యెల్లెడ భీ
కరరీతిఁ గాల్చె ననలుఁడు;, తరుణంబున నపుడు పురవ♦తంసమునందున్. ౧౨౪

సీ. స్వస్తికాదికభేద♦సరణులను గృహస్థు లగు రాక్షసులకుఁగా ♦ నమరుపఁబడి
నట్టి గృహంబుల ♦ నన్నిటినిం గాల్చె నగ్ని; యప్పుడు లంక♦యందు హేమ
చిత్రతనుత్రాణ♦మాత్రధారులు, పుష్పహారోత్తమాంబర♦ధారులగుచు
మద్యపానచలాక్ష♦మండితులగు వారు, మదవిహ్వలచరులు, ♦ మత్తువలనఁ

ఆ. బ్రియలయంబరములఁ ♦ బ్రియమునఁ గేలధ,రించి రతినిఁగోర ♦ నెంచువారు;
వైరులందుఁ గోప♦భరమూను వారు గ,దాళిశూలఖడ్గ♦హస్తులు మఱి. ౧౩౪

క. పలలంబులఁ దినుచుఁ బయ,స్సులఁ ద్రావుచు లలితములుగ ♦ శోభిలుశయనం
బులఁ బ్రియులతోడ శయనిం,చి లలిన్ నిద్రించువారు ♦ చెచ్చెఱ భీతిన్. ౧౪

చ. తనయులఁ దీసికొంచు వగఁ ♦ దద్దయు వేగమ నాల్గుతట్లకుం
జనియెడు వారునై యిటుల ♦ సంకులరీతిగ లంకలోపలం
దనరు నిశాటలక్షలను ♦ దారుణవహ్ని దహించి వారికొ
ప్పనఁ దగి మాటిమాటికిని ♦ బొల్చెను మంటల మిన్నుఁదాఁకుచున్. ౧౫౪

సీ. ధనయుతంబులు మహా♦ధననిర్మితంబులు గంభీరతల్పసం♦కలితములును
జారుతరంబులు ♦ శాతకుంభవినిర్మితములు చంద్రాకృతిఁ ♦ దనరునవియు
నర్ధచంద్రాకృతి ♦ నమరుపఁబడియున్న యవియుఁ బైమేడల ♦ నతిశయోన్న
తిని మించునవియు, ర♦త్ననిచయచిత్రితవాతాయనంబుల ♦ భాసమాన
శయ్యాసనంబులఁ ♦ జారుతరంబులై విలసిల్లునవియును ♦ విపులమణిఖ

ఆ. చితములును బ్రవాళ♦వితతములునునయి, చెలఁగి తీవ్రరశ్మిఁ ♦ జేరఁ జెరిగి
క్రౌంచబర్హిణములు ♦ నంచితవీణల, భూషణాళి నినద♦ములఁ జెనంగి. ౨౦ 3354

క. గిరివలె నొప్పెడు సౌధో,త్కరముల దహియించె నగ్ని; ♦ దహనయుతిని భీ
కరగతి మండెను లంకా, పురతోరణములు శిఖాభి♦భూతము లగుచున్. ౨౧

ఆ. వృష్టికాలమందు ♦ విద్యుద్యుతాంబుద, ములవిధంబు దోఁప ♦ వెలిఁగె; నంత
నగ్నిచుట్టుకొనఁగ ♦ నాగృహంబులు వజ్రి, వజ్రహతగిరులటు ♦ వసుధఁగూలె.

చ మనముల హాయిఁ గూర్చెడు వి♦మానములందుఁ బరుండి నిద్రఁగాం
చు నెలఁతమిన్న లగ్ని యటు♦సోఁకఁ దనూలత నెల్లకాలుచున్
దనరువిభూషణంబులను ♦ దారు శటాలునఁ బాఱవైచి యా
ర్తనినదముల్ ఘటించిరి క♦రంబు కృపం గలిగించునట్లుగన్. ౨౩౻ 3357

తే. అగ్నిఁ గాలువిమానంబు ♦ లవి త్రియాను
లందు దివ్యౌషధవనంబు ♦ లట్టి వెలుఁగఁ
గానఁగాఁబడు తుహినశి♦ఖరిశిఖరము
కరణి దవ్వులకుం గడుఁ ♦ గానఁ బడియె. ౨౪౻ 3358

క. పురిఁ గాలెడు హర్మ్యాగ్రము, లురుదహనార్చులను గూడి♦యుండఁ బలాశో
త్కరములు పూచినరీతిగ, నరుణప్రభలలరఁ జూడ♦నయ్యె నరుదుగన్. ౨౫౻

క. కరితురగంబుల కట్లను, దర్రగా రక్షకులు త్రెంచి ♦ వానివిడువఁగాఁ
బరుగెత్త నవ్వి యత్తఱిఁ, బుర మయ్యది ప్రళయకాల♦మునఁ గన్గొనఁగన్.

తే. అలలయురవడిఁ దడఁబడు ♦ నట్టిగ్రాహ
ములఁ గలంగు మహాంబుధి♦వలెఁ జెలంగె;
కట్టు విడువంగఁ బడి భీతి ♦ నట్టి పాఱు
నశ్వమును గని దంతియు ♦ నటుపరుగిడె. ౨౭ 3361

క. తురగము భీతిం బాఱెడు, కరిఁ గని తానార్తినొంది ♦ కడువడిఁ బాఱెన్;
ఖుర మద్ది కాలుచుండఁగ, నరుణములుగ దానిఛాయ ♦ లబ్ధిఁ బడంగన్.

క. జలరాశి యప్పు డెఱ్ఱని, జలములతోఁ గూడియున్న ♦ సాగరముక్రియం
జెలఁగె ముహూర్తం బట్లు క,పులు లంకకు నగ్నిఁ బెట్టి ♦ పొగలెగయింపన్.

తే. అమ్మహాపురి యాలోక♦మందుఁ గలుగు
ఘోరమా ప్రళయంబునఁ ♦ గుంభిని కడుఁ
గాలుచున్నట్లు కన్పడె; ♦ గడఁగి పొగలు
నలుదెసలయందు వ్యాపింప ♦ జ్వలనుఁ డేచి. ౩౦ 3364

క. తనశిఖలం గాల్పఁగ హా, యని యార్చెడు రాక్షసాంగ ♦ నార్తరవమ్ముల్
వినఁబడియె నప్పు డశరా, జనదూరమ్మునకు మిగుల ♦ సాధ్వసరీతిన్. ౩౦౻

చ. దనుజులు కొండ అయ్యనలు♦దారుణరోచుల దేహముఁ జవం
బున దహియింపఁగాఁ బడఁగఁ ♦ బూర్వరమం దపు డుండఁ జాల కొ
య్యన దెలికేగు దేర సహ♦రాతురులా కపు లట్టి వారిమా
ర్కొని యదలించి; రత్తతిని ♦ గోఁతులభీకరనాదముల్ కడుఁ. ౩౧౪ 3366

క. దనుజుల యార్తధ్వనులును, వననిధి దశదిక్కులను న♦వనినిం బ్రతిని
స్వనము గలుగంగ నిండెను;, జనపతిసుతులైన రామ♦సౌమిత్రు లటఁ.

క ఇరువురు విశల్యులై యా,శరబాధలఁ బాసి మదుల ♦ సంభ్రాంతులు గా
క రయమున నుత్తమములగు, శరాసనము లందుకొనిరి ♦ శౌర్యము పొంగఁ.

ఉ. అంతట రాముఁ డుత్తమశ♦రాసనముం గొని నారి మ్రోగున
ట్లొంతయు శక్తిఁ జేయ దను♦జేజ్యులకుఁ భయమద్ది కల్గఁగాఁ
బంతము మీఱఁ జేయుచు న♦వార్యముగాఁ జెలరేఁగె; నంత భూ
కాంతుఁడు చాలఁ గోపమున ♦ గాఢగుణంబును మ్రోఁగఁ జేయుచుఁ. ౩౫

క. పురహరుఁడు వేదమయమౌ, శరాసనము మ్రోఁగఁ జేయు♦చందమునఁ దగెఁ;
హరికోలాహలరవమును, గురుదనుజుల యార్తరవముఁ ♦ గుంభినిఁ బర్వెఁ.

ఉ. వాని నడంచి మించి రఘు♦వర్యుని జ్యాధ్వనియే వినంబడెఁ;
వానరు లేచి చేసెడు ర♦వంబును రాక్షసభీతినాదముల్
మానవనాథుజ్యారవము ♦ మానుగ మూఁడివి దిగ్ద్విజంబునం
దూని చెలంగె; నత్తతిని ♦ నుద్ధతి రాముఁడు శత్రుభీముఁడై. ౩౭౪ 3371

క. ధనువును మ్రోయించుచు వై,చిన బాణము లట్టె రజత♦శిఖరము రీతిం
గనుపట్టు పురద్వారం,బును జూర్ణముచేసి కూల్చెఁ ♦ బుడమిం బడఁగఁ.

సీ. దానవేంద్రులును వి♦మానంబులందును సద్మంబులను రాము♦శరగణంబు
పడుటయు కన్గొని ♦ పరమసంగరమున కనువగు యత్నంబు♦లను నొనర్చి;
రట్టు లారాక్షసు ♦ లనికి సన్నాహముల్ చేయుచు భీకర♦సింహనాద
ములు చేయుచుండ ని♦మ్ముల రాత్రియదికాళరాత్రిచందమ్మున ♦ రాజిలె; నవు

తే. డామహాత్ముఁడు సుగ్రీవుఁ ♦ డాకపీంద్రు
లను గనుంగొని మీరలు ♦ దనుజవర్యు
నంతిపురమున కాసన్న♦మైన మధ్య
కక్ష్యకగు ద్వారమును జేరి ♦ కడిమి మెఱయ. ౪౧౪ 3373

క. అని యొనరింపుఁడు మీలో, వనచరుఁ డెందెందునున్న♦వాఁడైనను నా
జ్ఞను దీని మీఱునో యా,తని శాసనదూషకునిగఁ ♦ దలఁచి తటుకునఁ.

తే. ఒక్కయొగురునఁ బట్టి మీ ♦ రుక్కడంగఁ
జంపవలయుఁ జుఁడీ! యని ♦ శాసనంబుఁ

జేసె; మండెడునుల్కలఁ ♦ జేత నూని
యాహరిశగణంబు ద్వా♦రాంగణమున. ౭౩ 3375

క. నిలువం బడఁగాఁ గన్గొని, పలలాశనవిభుఁడు క్రోధ♦పరవశుఁడయ్యెన్;
గలఁగినమదితో నంగం,బుల నాతఁడు విఱుచుకొనుచు ♦ బోరున నడరెన్.

తే. దిక్కు లెల్లను గలఁగ, భీ♦తిని జనింపఁ
జేయు రుద్రుని యవయవ♦జృంభితోగ్ర
రోషమెల్లఁ జెలంగుచు ♦ రూపమొంది
నట్లు రావణుఁ డగపడె ♦ నయ్యెదనున. ౭౪ 3377

క. అనుజుఁడగు కుంభకర్ణుని, తనయులను నికుంభకుంభ♦దనుజేంద్రులఁ బె
క్కు నిశాచరులం గూరిచి, చనుఁడని యనికంపెఁ బ్లవగ♦సమితిం జంపన్.

తే. కడఁగి యూపాక్షశోణితా♦క్షప్రజంఘ
కంపనులు వారితోఁగూడి ♦ కపులపైకి
నరిగి; రారావణుఁడు మహా♦త్తరబలులగు
వారినందఱఁ జూచుచుఁ ♦ బలికె నిట్లు. ౭౬ 3379

క. ఇటనుండి వెడలునపుడే, పటుసింహారవంబు లొప్పఁ ♦ బ్లవగము లదరం
దటుకునఁ గదలుఁడు విజయం,బటఁ దప్పక గొనుఁ డటంచు ♦ నాజ్ఞాపించెన్.

చ. అని యతఁ డాజ్ఞచేయుటయు ♦ నాదనుజుల్ జ్వలితాయుధంబులం
గొని పలుమాఱు లుద్ధతిని ♦ గోయని యార్చుచు లంకనుండి వే
చనిరి; ప్లవంగకాంతులను ♦ జక్కని యుల్కలరోచులన్ మహా
దనుజకలాపకాంతులను ♦ దద్భటమధ్యగతాంబరంబు నొ
య్యన వెలుఁగంగ నాతమను ♦ లన్నియు జీర్ణము లయ్యె నయ్యెడన్.

తే. అప్పు డుదయించినట్టి తా♦రాధిపరుచి
యు, నుడుకాంతియు, నుభయసై♦న్యోరుభూష
ణముల తేజంబు లభ్రప♦థము వెలుంగఁ
జేసె; నయ్యెడ వెలుఁగు శ♦శిరుచిగముల ౮౦ 3382

క. జ్వలియించుగేహములకాం,తుల భూషణవితతరుచుల♦నున్ వానరసే
నలు దానవసేనలు ను,జ్జ్వలకాంతుల నెల్లయెడల ♦ వఱలెను మిగులన్.

తే. పైకి జ్వాలలు వ్యాపింప ♦ భయదరీతి
మండుగృహముల కాంతు లు♦ద్దండభంగ
చలితసాగరమునను ర♦సాతలంబు
దనుక వ్యాపింప వెలసె నెం♦తయు జలనిధి. ౮౧ 3384

క. చలదంబరదృశ్యపతా,కల మత్తాన్యద్యక్షిచిహ్న♦కలితధ్వజరా
జులఁ గూడి ఘోరరథో,బలమయ్యెది ఖడ్గరూప♦పరశుతతులచేన్. ౮౩ 3385

తే. భీమహాయకరిరథభట♦స్తోమ మగుచు,నుజ్జ్వలద్భీమశూలగ♦దోరుఖడ్గ
కార్ముకప్రాసతోమర♦కలితమగుచు, భయదవిక్రమపౌరుష♦భటయుతమయి.

సీ. ప్రచలితప్రాసమై ♦ రాజితకింకిణీ,శతనాదితంబయి ♦ చక్కమెఱసె;
భటులందు నిరుపమ♦భర్మభూషణలసద్భుజులయి పరశువుల్ ♦ భూరిబలము
గనఁబడఁ ద్రిప్పుచుఁ ♦ బెనుశస్త్రముల నట్టె వడివడిఁ ద్రిప్పుచు ♦ బాణములను
గార్ముకంబుల వెను♦కం దాల్చి యనిమొన ధనువులు విఱిగిపో♦యిన మరలను

తే. వానిఁ దాల్పంగ నెంచుచు ♦ వరసుచంద
న సుమమాల్యసురావాస♦నాయుతమయి
గాలి వీవంగ నొప్పిరి; ♦ చాలశూరు
లలరి జలదాకృతి ధ్వనింప ♦ బల ము దొప్పె. ౫౭ 3387

చ. దనుజుల యబ్బలంబు భయ♦దంబయి చూడఁగ నొప్పి వచ్చుటం
గని హరిసేన యత్తఱిని ♦ గట్టిగనార్చుచు వే చలించి పో
యెను దగ మార్కొనంగ; దను♦జేశ్వరు గొప్పబలంబు నంతఁ జ
య్యన నెగురంగ నాల్కొనుచు ♦ నాహరిసేనలమీఁది కగ్నిపైఁ
జనుశలభంబులట్లు చనె ♦ శౌర్యము సాయముగాఁగనంతటన్. ౫౮ 3388

తే. దనుజభటు లంత నన్యోన్య♦ఘనభుజముల
యొరపిడిని దీవ్రతరవజ్ర♦పరిఘము లొగి
సానఁబెట్టినయట్టులు ♦ చాలఁ గాంతి
వెలుగ నవ్వార లెంతయుఁ ♦ జెలఁగి రపుడు.; ౬౦ 4389

చ. వనచరు లంత యుద్ధమున ♦ వారని క్రొర్కులఁ బిచ్చియెత్తినో
యనఁ దరుసంతతిం గొనుచు ♦ నట్టులె ముష్టుల నూనుచున్ గిరుల్
గొనుచును గొట్టుచున్ ♦ ధరణిఁ గూలఁగఁ జేయుచు దూఁకుచుండిరా
దనుజులు భీకరాకృతులఁ ♦ దాలిచి మార్కొని వారినంతటన్. ౬౧ 3390

చ. శిరములు తీక్ష్ణఖడ్గములఁ ♦ జెచ్చెఱఁ ద్రుంచుచుఁ గ్రీడసల్పి; రా
హరివరు లేచి రాక్షసుల♦వౌ చెవులొక్కటఁ బండ్లఁద్రెంచి భీ
కరతరముష్టిఘాతములఁ ♦ గ్రన్నన శీర్షములం బగుల్చి ప్ర
స్తరగణసంప్రహారమునఁ ♦ దత్తనువుల్ వడిఁద్రుంచి రంతటన్. ౬౩ 3391

క. వనచరులందుం గొందఱు, దనుజులలో బలము గల్గి ♦ దర్పముఁదగువా
రిని బెక్కండ్రం జంపుచు, ననూనబలవిక్రమముల ♦ నవు డలరి రనిన్. ౬౪

తే. భయదరూపులు రాక్షస♦ప్రవరు లంతఁ
గపివరేణ్యులఁ దీవ్రఖ♦డ్గములఁ ద్రుంచి;
రయ్యనిని దన్నుఁగొట్టిన ♦ యతని నొక్కఁ
డట్టె కొట్టెను మఱియొక్కఁ ♦ డాగ్రహమున. ౬౫ 3393

క. తనుఁ బడఁద్రోసినవానిం, దనివిచనం ద్రిందఁద్రోసెఁ ♦ దను నొక్కఁడు తి
ట్టినవాని నొకఁడు నిందిం,చెను గొఱికినవానిఁ గొఱికె ♦ చేరి యొకఁడనిన్.

సీ. అనియొసంగుము నాకు♦ననిఁ,యొకండిచ్చుచున్నాఁడురణమని♦యొక్కఁ డిదిగొ
యిచ్చుచున్నాఁడ ♦ నేనని యొకఁడుఁగష్టము పెట్టుకొనదేల? ♦ చక్కనిలువు
మని యొకండునుబీర♦మునఁబల్కుకొనుచుండి; రయ్యనిదానవుల్ ♦హరిబలములు
వస్త్రముల్ వ్రేలాడ♦వర్మము ల్దొలఁగంగ నాయుధంబులు జాఱి♦యవనిఁ బడఁగ

ఆ. యష్టిశూలముల మ♦హాప్రాసముల ఖడ్గ
ముల గ్రహించి యటఁ దు♦ములముగాఁగ
ఘోర సంగరమది ♦ ఘోరతరంబయ్యె;
నందు రక్కసులు మ♦హాగ్రహమున. ౯౮ 3395

క. హరుల దశసప్తసంఖ్యల, వరుసగ నొకసారి బలిమిఁ♦బట్టి విసరివై
చిరి చచ్చునట్లు; దనుజుల, హరివర్యులు నట్లె చంపి ♦ రందఱఁ గడఁకన్.౯౯

తే. వసనముల్ కేశముల్ వీడ ♦ వర్మములొగి
వసుధఁ జూర్ణంబులై పడ ♦ ధ్వజము లట్టె
విఱిగిపడ దిక్కు లేకున్న ♦ వీతకృపుల
దనుజులం జుట్టుముట్టి రా♦తరుణమందు. ౧౦౦ 3397

డెబ్బదియైదవ సర్గము సంపూర్ణము.

---

౭౬ - వ సర్గము.

~ అంగదాదు లకంపనాదులఁ జంపుట. ~

క. వీరజనక్షయమై యతి,ఘోరంబుగ సంకులముగఁ ♦ గొనసాగెడునా
భూరిరణంబున నంగదుఁ, డారసి మార్కొనియె భీక♦రాకంపనునిన్. ౧ 3398

క. అతఁ డయ్యంగదుఁ బిల్చుచు, నతిశయకోపమునఁ బెనుగ♦దాగ్రమునన్ వి
చ్యుతినొందకుండఁ గొట్టెను, నతఁడు తదాఘాతమునకు ♦ నార్తిఁజలించెన్.౨

తే. సోలె నంతటఁ దేజంబు ♦ చాలఁగల్గు,వాఁడు గావునఁ దెలివొంది ♦ వైశమగిరి
శిఖర మొక్కఁడు పెకలించి♦చిత్రరీతి,వక్షమునవైవ నార్తుఁడై ♦వసుధఁగూలె.

చ. అనిని నకంపనుండు హతుఁ♦డై యిలఁగూలుట శోణితాక్షుఁడుం
గనుచు విభీతుచందమున ♦ గాఢరయంబున నంగదున్ వధిం
పను రథవర్యముం బఱపి ♦ ప్రాణహరాయతకాలవహ్నితు
ల్యనిశితబాణపుంజముల ♦ నంగదు గాఁడఁగ నేసె నత్తఱిన్. ౪ 3401

తే. వాలితనయుండు విక్రమ♦వంతుఁ డట్టు
లర్ధచంద్రాకృతిం దగి ♦ యతిశితాగ్ర

ములయి మంగలకత్తుల♦వలె నెసంగి
కంకపత్త్రోసమాగ్రముల్ ♦ గలిగి మెఱసి. ౫ 3402

ఆ. వత్సదంతముల ♦ వఱలుచు శల్యక,ములను పేసుమిగులఁ ♦ గలిగి మఱివి
పాఠములన రుచుల ♦ భాసిల్లి వెండియు, బహువిధముల నొప్పు♦బాణములను.

క. తనువెల్లఁ గ్రుచ్చఁబడఁగా, దనుజుని వరకార్ముకము ర♦థంబును బాణా
ళిని జూర్ణముగాఁ జేసెను, దనుజేజ్యుం డంతఁ గ్రోధ♦తామ్రాక్షుండై. ౭

క. పలుకయు, వాలును, గొని యి,మ్ముల నేవియుఁ జూడక జవ♦మునని౦గికిఁ దాఁ
టె లలిన్, వాలితనూజుఁడు, బలవంతుండగుట మఱియుఁ ♦ బటువేగమునన్.

ఆ. అంబరమున కెగరి ♦ యారక్కసునిహస్త,మునఁ జెలంగుఖడ్గ♦మును బలిమిని
సంగ్రహించి యార్చి ♦ సరభసముగవాని, మూఁపునందు ఖడ్గ♦మునఁగడంక.

తే. యజ్ఞసూత్రంబులాగున ♦ నతనిఁ గొట్టె
నట్లు కపికుంజరుఁడు వేయ ♦ నతఁడు చావ
కుండె నంగదుం డంత మ♦హోగ్రఖడ్గ
మును గరంబున ధరియించి ♦ ఘనరవంబు. ౧౦ 3407

క. పలుమఱు చేయుచు ననిలో,పల నితరమహాసురులను ♦ బట్టి వధింపం
జలమునఁ బోయెను; హాటక, విలసితకేయూరుఁ డగుచు ♦ వీరుండగుచున్.

క. దనుజుం డాతం డినుపగ,దను ద్రిప్పుచు వెంటనంటెఁ ♦ దగ నంగదునిన్;
గని యారీతిని వీరుం, డనుపమబల మలర నాయ♦తాత్ముం డగుచున్. ౧౨

క. యూపాక్షుండు ప్రజంఘుం, డేవునఁ దనవెంటరాఁగ ♦ నినుమడియగు నా
టోపంబునఁ గడుఁగ్రుద్ధుం, డై పఱపె రథంబు నట్టె ♦ యంగదుపైకిన్.

తే. *శోణితాక్షప్రజంఘులు ♦ శోభిలి తన, రెండుప్రక్కలఁ గలియ ను♦ద్దండరీతి
నవ్విశాఖాఖ్యతారాద్వ♦యాంతరస్థ, పూర్ణశశివలెఁ గపిపతి ♦ పొదలుచుండె.

సీ. మైందుండు ద్వివిదుఁడు♦మాతులు లౌటనంగదుని రక్షించుచుఁ♦గడఁగి తమకుఁ
బ్రతిభటుఁడగు సుర♦వైరిని గనుఁగొన నతనిచెంతనె నిల్చి, ♦ రతులవీర్యు
లతిదీర్ఘదేహులు♦నగురాక్షసులు యత్న మమరంగఁ జర్మగ♦దాసిధారు
లగుచు వానరులపై♦కడరి రాగ్రహమున; నంత మైందద్వివి♦దాంగదు లొగి

తే. నటఁ దలపడఁ బ్రజంఘయూ♦పాక్షశోణి,తాక్షులు గగురుపుట్టించు ♦ నట్టిరీతి
సంగరముచేసి; రంతఁ గీ♦శప్రవరులు, తరువులను బైన వైవ భీ♦కరముగాఁగ.

క. ఘనబలుఁడైన ప్రజంఘుఁడు, తనఖడ్గముచేతఁ ద్రుంచెఁ ♦ దత్తరువుల; నా
వనచరులు వారివౌన్స్యం, దనహాయములమీఁదఁ బర్వ♦తములఁ దరువులన్.

తే. వైవ యూపాక్షుఁ డసదృశ♦బాణములను
వైచి యవ్వాని ఖండించె; ♦ నేచి మైందుఁ

* విశాఖయో ర్మధ్యగతః పూర్ణచంద్ర ఇవాభవత్ -అనిమూ.

డాద్వివిదుఁడును దనమీఁద ♦ నడరఁజేసి
నట్టి తరువుల శౌర్యవీ♦ర్యములు తనర. ౧౯౪ 3114

క. ఘనగదను శోణితాత్ముఁ డ,వనిఁబడఁగా నడుమఁ జెండె♦వానిఁ; బ్రజంఘుం
డును బరమర్మనికృంతన, మనూనమును నైన ఖడ్గ ♦ మల్టె కరమునన్.

తే. సంగ్రహించుచు నంగదుఁ ♦ జంపనడరె
నతిజవంబున; గురుబలుఁ♦డైన యాప్ల
వంగకాంతుఁడు తనపైకి♦వచ్చు నాప్ర
జంఘుఁ గని బలముం జూప ♦ సరభసముగ. ౨౦౪ 3416

క. ఇనుమద్దిచెట్టుతో నా,తని మోఁదెను మఱియు నతఁడు ♦ దారుణఖడ్గం
బును గూడిన తద్భుజమును, దనముష్టిం బొడువ నసియు♦ధరణిం బడియెన్.

చ. గురుబలుఁ డాప్రజంఘుఁడును ♦ గొబ్బున నుత్పలకాంతిఖడ్గమ
త్తరుణమునందు భూమిఁబడఁ ♦ దాఁ గని వజ్రసమానముష్టి భీ
కరగతిఁబట్టి తేజము ని♦కామము గల్గినవాఁడుగాన నా
హరివరఫాలముం బొడువ ♦ నాగురువీర్యుఁడు చంచలించుచున్. ౨౮౪

ఆ. సోలి కొంతవడికి ♦ సుప్రతాపమునఁ దే,జమున నలరుఁ గానఁ ♦ జక్కఁ దెలివి
మరలఁ బొంది యసురు♦శిరము ఖడ్గమ్మునఁ, దనువునుండి వాపెఁ ♦ దత్క్షణంబ.

క. తనపినతండ్రి ప్రజంఘుం, డనిఁబడ యూపాక్షుఁడు గని ♦ యశ్రునయనుఁడై
తనయొద్దబాణములు ముగి,సినకతమున రథము డిగ్గి ♦ శీఘ్రము కినుకన్. ౨౭

చ. కరమున ఖడ్గమూని మదిఁ ♦ గ్రమ్మెడు నీర్ష్యను బైకిరాఁగ న
త్త్వరమునఁ గోపవేగమున ♦ బాహాబలం బలరార నొమ్మునం
గరమునఁ గొట్టి యాద్వివిద♦కమ్రకపీంద్రుఁడు వానినిం బలా
త్కరణమునన్ గ్రహించె; నిటు ♦ తమ్ముఁడు పట్టుపడంగఁ జూచుచున్. ౨౮

తే. అధికకోపంబునన్ శోణి♦తాక్షుఁ డపుడు
గదను ద్వివిదాఖ్యకీశవ♦క్షమును గొట్టె;
గురుబలాఢ్యుఁడు ద్వివిదుండు ♦ సురవిరోధి
గదను గొట్టినదెబ్బకుఁ ♦ గళవళించి. ౨౯ 3122

క. మరలన్ దనుజుఁడు గదఁగొన, నురవడిఁ దా నొడిసిపట్టె; ♦ నురువీరుండై
పరఁగెడు మైందుఁడు కపిబల, వరుఁడా యూపాక్షుఁ గాంచి ♦ బరవసమలరన్.

క. కరతలమునఁ బ్రహరించెను;, హరివరులై పరఁగుచున్న ♦ యావీరులతో
దుర మొనరించుచు నాని,ర్జరవైరులు కొట్టి యీడ్చి ♦ రయమొప్పంగన్.

తే. తలపడం గని యాహరి♦తల్లజులును
వారి నీడ్చుచుఁ బట్టుచుఁ ♦ బోరు సలిపి;

రంత ద్వివిదుండు విక్రమ ♦ మతిశయిల్ల
నఖములన్ శోణితాక్షుని ♦ ముఖముఁ జీఱె. ౩౩ 3425

క. తలపడి జిఱజిఱఁద్రిప్పుచు, బలములరఁగ వాని నట్టె ♦ వడవైచి మహీ
స్థలమున దేహము పిండిగ, నలయక రొనరించెఁ బిసికి ♦ యట మైందుండున్.

క. కరయుగమున యూపాక్షుని, బరవశ మలరంగఁబట్టి ♦ వాని నలుపఁగా
ధరణి హతుండై కూలెను; నిరుపమవీరాళి యయ్యె ♦ నిని గూలంగన్. ౩౫

క. దనుజవరూధిని సాధ్వస,మునఁ గుంభశ్రవునితనయ ♦ ముఖ్యుఁ డలరు ది
క్కునకుం బాఱెను; వేగం, బునఁ బరుగిడి వచ్చు స్వబల ♦ మును గన్గొనుచున్.

ఆ. వారి నూఱడిల్లఁ ♦ బలికి కుంభుఁడు మహా, వీర్యశాలురగుచు ♦ వెలయుకపుల
చేత దనుజముఖ్య ♦ సేన కూల్పంబడు, టపుడు గాంచి తేజ ♦ మతిశయిల్ల. ౩౭

క. ఒరులొనరుప సాధ్యముగా,నిరణంబును జేయ నెంచె; ♦ నికపాత్మజులం
దరయఁ బ్రధానుఁడు ధన్విని,కరవర్యుండైన కుంభ ♦ కర్ణుతనయుఁడున్. ౩౮

చ. మనమున శ్రద్ధనూనుచు స ♦ మస్తవిధంబుల నొప్పుచాపముం
గొని గురుకృష్ణసర్పముల ♦ కున్ సరివచ్చుచు దేహభేదనం
బున కనువై చెలంగు శర ♦ ముల్ పఱపెన్; దనుజేంద్రునుల్లన
ద్ధనువది జ్యాశరావళియు ♦ తంబయి యయ్యెడ భీతిదంబునై. ౩౯ 3431

తే. విద్యుదైరావతాహ్వయ ♦ విపులవజ్రి, చాపమునుబోలెఁ గాంతి నె ♦ సంగి యట్టి
విద్యుదైరావతంబుల ♦ వెలయు రెండ,వదగు నింద్రధనుస్సునా ♦ వఱలె నపుడు.

క. కనకమయపుంఖమై ప,త్రనిచయయుతమగుచు వస్త్ర ♦ రాజత్పత్రా
ళిని గూడియున్న యాశర, మును జెవి దగులంగ లాగి ♦ మునుకొనుకినుకన్.

క. వనచరవరుఁడౌ ద్వివిదుని, తనువున గాడంగనేసె ♦ ధరశృంగమునాఁ
దనరారు ద్వివిదుఁడా శర,మునఁ గొట్టంబడుచుఁ బాద ♦ ములు తడఁబడఁగన్.

ఆ. విహ్వలాంగుఁ డగుచు ♦ వెస నిలఁగూలెను;,మైందుఁడమ్మహాన ♦ మరమునందు
ననుజుఁడైన ద్వివిదుఁ ♦ డట్లు భంగమునొందఁ,గనిమహత్తరశిలఁ ♦ గొని జవమున

క. అరిపై కేగెను; గురుబల, హరిపతి యాశిలను గుంభు ♦ నంగము పగులన్
సరిగా వైచెను గుంభుం, డురుశితపంచాశుగముల ♦ నొగి వైచి శిలన్. ౪౩

క. తునకలు చేసెను దేజం,బున నొప్పెడు కుంభుఁ డంత ♦ ముఖము సరిగ నొ
ప్పినదానిఁ గ్రూరసర్పం, బనఁగాఁ దగుదాని నొకమ ♦ హాసాయకమున్. ౪౪

చ. ధనువునఁ గూర్చి యాప్లవగ ♦ తల్లజువక్షమునందు నాటె; నే
ర్పునఁ దనలక్ష్యశుద్ధి కడు ♦ భూతభయంకరమై చెలంగ నా
సునిశితబాణఘాతమున ♦ సొలెను మర్మము నొచ్చుటం జవం
బునఁ ధర డొల్లె విస్మృతిని ♦ మున్గుచు; నంగదుఁ డద్దిచూచుచున్. ౪౫

చ. గురుబలులైన మాతులులు ♦ కుంభుని ప్రేటుల మూర్ఛమున్గుచున్
ధరఁబడు టాగ్రహంబు మదిఁ ♦ దద్దయుఁ బెంపఁగఁ జాపధారియై
సురరిపుమీఁది కట్టెఁ జనె ♦ క్షోణివడంకఁగ; నంగదుండు భీ
కరగతిఁ బైకిరాఁగఁ గని ♦ కర్బురపుంగవుఁ డాగ్రహమ్మునన్. ౪౫ 3439

క. కరిసంకుశమునఁ బొడిచెడు, కరణిగ నాయసములైన ♦ గాఢశరములం
బరఁగించి యైదిటన్ ని,ర్భరశితబాణత్రయమున ♦ బాధించెఁగడున్. ౪౬

తే. వీర్యవంతుండు కుంభుఁడు ♦ వివిధనిశిత, దారుణాకుంఠధారలై ♦ తనరుకనక
భూషణాంచితశరముల ♦ రోషమొప్ప, వైచి నొప్పించె నంగదు♦వాలితనయు.

క. తనయవయవముల నాతం, డనూనబాణములఁ గ్రుచ్చి ♦ యార్తినిఁ గనఁజే
సిన నంగదుఁ డేమాత్రం,బును జలనము నొంద కసుర♦పుంగవుతలపై. ౪౮

క. తరువులఁ బాషాణంబులఁ, గురియించెను; గుంభకర్ణ♦కొడుకు సిరులచేఁ
బరఁగెడు నాకుంభుఁడు వన, చరతిలకుఁడు వైచిన తరు♦సంతతి శిలలన్. ౪౯

తే. చేరరాకుండ నడుమనె ♦ చీల్చి తుమురు
గానొనర్చెను; మఱియు న♦క్కపివరుండు
దారసించి వచ్చుటఁ గని ♦ ఘోరశరయు
గమునఁ గొఱవుల రెంటను ♦ గరిని బోలె. ౫౦ 3444

క. కనుబొమలందును నొప్పిం,చెను; దానన్ గాఱె నల్ల ♦ చెచ్చెఱ దానన్
గనుయుగము మూఁతపడియెను;, వనచరతిలకుండు రక్త♦వాహినిపాఱన్.

చ. కరమున నేత్రయుగ్మము ని♦కామరయంబున మూసికొంచు న
త్తరుణమునందు నించుకయుఁ ♦ దత్తఱ మందకయే ద్వితీయమా
కరమునఁ జెంతనున్న యొక♦గాఢ మహీజముఁ బట్టె; నద్దియా
కరమునవే పెకల్చుటకుఁ ♦ గామిని వక్షము నూఁతచేయుచున్. ౫౨ 3446

ఆ. కదలునట్లుచేసి ♦ కరమునఁ బెకలించి, సుంత వంగి గజము ♦ క్షోణిరుహముఁ
బట్టి పెకలుచునటు ♦ బలమునఁ బెకలించె;, నింద్రకేతువట్టు ♦ లెసఁగుదాని.

తే. మందరాఖ్యమహీధ్రంబు ♦ మాడ్కి నున్న
తరువు నద్దాని నవ్వాలి♦తనయుఁ డేచి
వైచుచుండంగ రాక్షస♦వరులు తన్నుఁ
గాంచుచుండంగ గుంభుఁడు ♦ మించువేడ్క. ౫౪ 3448

క. తనువునఁ జీల్చెడు బాణము,ల నేడిటిని గాఁడనేసెఁ ♦ బ్లవగతనూజా
తునిమేన; వ్యథితుఁడై యా,సునిశితబాణముల కతఁడు ♦ సోలిపడె నిలన్. ౫౫

*క. మిక్కిలియఱచుచు నాతం, డిక్కరణిని మూర్ఛ మునుఁగ ♦ నెట్టిరిపులకున్
జిక్కనిప్లవగేజ్యుం డతఁ, డక్కంధిని బడినయట్లు ♦ లని నొచ్చుటయున్. ౫౬

* సీదంత ఖివ సాగరే-అనిమూ.

క. కని కపులావృత్తాంతం,బును రాముని కెఱుకపఱుప ♦ భూపతియంతన్
వనచరనాథునితనయుం, డనినొచ్చినవాఁడటంచు ♦ నాలింపఁగనే. ౫౭ 3451

తే. జాంబవంతుఁడు మొదలగు ♦ సమధికబలు,లైన యూథాధినాథుల ♦ నంగదునకు
సాయపడ నాజ్ఞ చేసె; నా ♦ శాసనంబు,విని హరీంద్రులు క్రోధైక ♦ వివశులగుచు.

చ. చనిరి ధనుస్సుదాల్చి కపి ♦ సంతతిఁ జెండెడు కుంభుమీఁది; కం
త నచట నంగదావనని ♦ శాంతపరిశ్రము లౌచుఁ బూన్కి నా
వనచరయూథపుల్ శిలలఁ ♦ బాదపవర్యములం గరంబులం
గొని క్రుధఁ గన్నులెఱ్ఱపడఁ ♦ గొంకక కుంభునిపై జవంబునన్. ౫౯ 3453

తే. ఉరవడించిరి; క్రోధంబు ♦ లుట్టిపడఁగ, జాంబవద్వేగదర్శులు ♦ సకలకపివ
తంసుఁడైన సుషేణుండు ♦ దర్పమొప్ప, కుంభుపై కేగి రొక్కటఁ ♦ గుతలమదర.

చ. గురుబలులైన యాప్లవగ ♦ కూటవరేణ్యులు పైకి వచ్చుటన్
ద్వరగనె చూచి భూమిరుహ ♦ వారమునన్ జలపూరమున్ వలెన్
శరతతి వారి నిల్పె గురు ♦ సత్త్వులు నయ్యును వార లమ్మహా
సురశరజాల మాపి చను ♦ చొప్పు నెఱుంగక యుండి రత్తఱిన్. ౬౧ 3455

క. చెలియలికట్ట సముద్రము,వలె వానిని గడువలేక ♦ వారుండఁగ ని
మ్ములఁ గని సుగ్రీవుఁడు వా,రలు సాయకవృష్టిచేఁ గ ♦ రం బార్తులుగాన్. ౬౨

క. కనఁబడుటఁ దెలిసికొని జ్యే,ష్ఠుని కొడుకగు నంగదాఖ్య ♦ శూరతమీఱన్
వెనుక నిడికొంచు వేగం,బున గిరిసానువులఁ దిరుగు ♦ భూరిగజంబున్. ౬౩

క. కని సింహము పైఁబడఁగాఁ, జనుగతి నాకుంభుపైకిఁ ♦ జనియెన్; మఱియా
ఘనబలుఁడు భూరిగిరులను, నినుమడ్డులఁ జంద్రచెట్ల ♦ నితరతరువులన్. ౬౪

క. కరములఁ బెకల్చి దైత్యునిఁ, బరిమార్చుకుతూహలమున ♦ వైవ నతనిపై
సురపథము నావరించుచుఁ, గరము దురాసదముగాఁగఁ ♦ గన్పడుదానిన్.

క. తరువృష్టిని నాకుంభుఁడు, సరిగా సితమార్గణములఁ ♦ జంచద్గతిఁ ద్రుం
చె రహిఁ; మహోగ్రుండై ని,ర్జరవైరియు గుఱిగవైచు ♦ శాతశరంబుల్. ౬౬

తే. నలుదెసలఁ జుట్టుకొన వృక్ష ♦ ము లవి ఘోర
ములుగఁ దనరు శతఘ్నుల ♦ వలె వెలింగె;
వీర్యబలముల సిరులను ♦ వెలయు నాక
పీంద్రుఁ డావృక్షసముదయ ♦ వృష్టి యట్లు. ౬౭ 3461

సీ. నిష్ఫలంబగుటకు ♦ నెమ్మది సుంతయు వ్యథఁ బూనఁడయ్యె; న ♦ వ్వనచరేంద్రుఁ
డంత బాణంబుల ♦ నతిదుస్సహంబులఁ దనుఁ జీల్చుచున్నవా ♦ నిని సహించు
కొనుచు వానిం జేరి ♦ కోపంబునన్ వజ్రిధనువట్లు మెఱయు విం ♦ టిని గ్రహించి
విఱిచివైచెను; గపి ♦ వీరుఁ డంతట వేగ వానిపై దూఁకి యొ ♦ వ్వరున నొరుల

తే. కెన్న సాధ్యంబుగానట్టి ♦ కృత్యమిట్లు
చేసి క్రోధంబునన్ మీఱి ♦ శృంగవిరహి
తేభమట్లున్న యాదను♦జేంద్రుఁ గాంచి
పలికె; [1]నోరినికుంభాగ్ర♦భవ! దురాత్మ. ౭౦౫ 3462

క. శరవేగంబునఁ దగు నీ, వరవీర్యం బద్భుతంబు ♦ వాసవరిపులం
దరయఁగఁ [2]బ్రభావవినయము, లరుదుగ రావణునకున్న ♦ యటు దగునీకున్

తే. బలికిఁ బ్రహ్లాదునకు దేవ♦పతికి యక్ష
పతికి వరుణునకున్ సర్వ♦గతుల సాటి
యైనవాఁడవు సుమ్ము నీ ♦ వరయ నొకఁడ
వే బలంబునఁ దండ్రికి ♦ నీడుగాఁగ. ౭౨౫ 3464

క. జనియించినవాఁడవు; బల,మున శత్రులఁ జెండునట్టి♦భూరిభుజబలం
బున నొప్పువాఁడ వీవే, ధనువును ధరియించి నిల్వ ♦ దారుణరీతిన్. ౭౩ 3465

తే. విను జితేంద్రియునాథులు ♦ గని తొలంగు
నట్లు లమరులుఁ జెనకలే; ♦ రసురనాథ!
బుద్ధిమంతుఁడ వీవు నేఁ♦బోరఁ జూచు
చుండ నీవిక్రమముఁ జూవు ♦ మొప్పునట్లు ౭౪ 3466

క. వరముల బలమున నని నిర్జరదానవసమితిఁ బెద్ద♦జనకుఁడు దశకం
ధరుఁడోర్చె; నీదుతండ్రియు, శరీరబల మూని దేవ♦సమితి నసురులన్. ౭౮౫

ఆ. నిలుపఁ జాలు నీవు ♦ బలముల నీరెంటి, వారి నిల్పఁజాలు♦వాఁడ వాదు
వింద్రజితునికున్న ♦ యిద్ధచాపబలంబు, దనుజపతికిఁగల ప్ర♦తాపమరయ. ౭౭

క. కల విద్య రెండు నీకును, బలవీర్యంబులను దనుజ♦వర్యులలో మి
క్కిలియున్ శ్రేష్ఠుఁడ; వింద్రున,కలశంకరునకును బోలె ♦ నని మన కిచటన్.

తే. కలుగనున్నది భూతాళి♦గాంచుఁ గాక, యద్భుతంబుగ; భీతికృ♦దతులవిక్ర
ములగు వనచరవీరుల ♦ నిలను గూల్చి,తివిగదా? వీరకృత్య మ♦తిప్రకటము.

క. ఒనరించి యస్త్రకౌశల,మును జూపితి; వికట సమర♦మున బెక్కురతో
నని చేసి శ్రాంతి నొందిన, దనుజుని వధియించె నంచుఁ ♦ దగ నాడుటచేన్.

క. ధర వ్యాపించెడునిందకుఁ, బరమభయంబూని నిన్ను ♦ వధియింపఁగ లే
దరివీర! వీరకృత్యము, సరిగా నొనరించుట నల♦సత గంటివిగా. ౭౮౫ 3472

తే. కొంతయలనటనుం దీర్చు♦కొని యవతల
నాబలమ్మును జూడు మ♦నంగ; నూర్య
తనయుఁ డవమతి గర్భోక్తు♦లను దనునిటు
గారవింప నికుంభుఁడు ♦ కడురయమున. ౭౯౫ 3473

---

[1] నికుంభాగ్రజ! వీర్యం తే-అనిమూ. [2] సన్నతిశ్చ ప్రభావశ్చ-అనిమూ. సన్నతిః రాక్షసేషు వినయః-అనివ్యాఖ్య.

క. ఘృతమును బోసిన యనలుని,వితమునఁ దేజమునఁ జాల♦వృద్ధిం గనియెన్;
దితిజుం డంతట బాహు,ద్వితయంబునఁ బట్టుకొనియె ♦ వీరునినతనిన్. ౭౦౪

చ. ఇరువురు వార లంతట మ♦దేభములట్టు చెలంగుచుం బర
స్పరపరితాడనంబునను ♦ బల్మిఱు నూర్పులు పుచ్చుచున్ బర
స్పరతనువుల్ కరంబులను ♦ బట్టి పెనంగుచు నీడ్చుకొంచు సం
గరపరిఖేదముం గనుట ♦ గాఢముగా వదనంబులందు వి
స్ఫురదురు ధూమపావకరు♦చుల్ వెలిబుచ్చుచుఁ బోరుచుండఁగన్. ౭౦౨ 3475

క. ఇరువురపదఘాతంబుల, ధరణి వడిం గ్రుంకె నుదధి♦తరఁగలు గలఁకన్
బరికంపించెన్; దదనం, తరమున సుగ్రీవుఁ డతని ♦ దారుణరీతిన్. ౭౦3 3476

ఆ. పైకినెత్తి యుడుగు♦భాగంబు గనునట్లు, లతిజవమున సంద్ర♦మందుఁ బడఁగ
విసరివైచెఁ దనదు ♦ విక్రమబలములు, తెలియఁబడఁగ; నంత ♦ జలధియందు.

క. సురవైరి పడుటచే మం,దరవింధ్యసమానముగను ♦ దజ్జలపూరం
బరుదుగఁ బైకుబ్బెను; ని,ర్జరవైరియు నెగిరివచ్చి ♦ సాంద్రక్రుధచేన్.౭౦౮ 3478

చ. వనచరనాయకుం గదిసి ♦ వజ్రమనందగు ముష్టిచేత నా
తనిగురువక్షముం బొడువ ♦ దాన నురస్థ్సలచర్మమింతఁ జ
య్యనఁ గదలంగ రక్తము మ♦హాత్తరరీతిని గాఱెఁ; గాని యా
ఘనతరముష్టిఘాత మతి♦గాఢజవాన్వితమయ్యు నొయ్యనన్. ౭౦౬ 3479

తే. అతని యెమ్ములపంజర ♦ మట్టితాఁకి
ప్రతిహతం బయ్యె; ఱొమ్మునఁ ♦ బటుదనుజుని
ముష్టిఘాతజవంబున ♦ మొదటఁ బుట్టి
నట్టియగ్నిసురేశ్వరుం ♦ డాగ్రహమున. ౭౭౫ 3480

సీ. కొండలతెక్కల ♦ గొట్టునప్పుడు మేరువందు వజ్రము తాకు♦నపుడు గల్గు
జ్వాలలవలె నొక్క♦భంగి జ్వలించెను గురుబలుండయి కపి♦కుంజరుండు
నైన యాసుగ్రీవుఁ ♦ డాతనిచేఁ గొట్టఁబడి యాగ్రహించుచు ♦ వజ్రసార
మగు ముష్టిఁ బట్టి వీ♦ర్యంబునఁ జెలువారు సుగ్రీవుఁ డంతట ♦ సురుచిరంబు

ఆ. లగు సహస్రకరము ♦ లాదరింపఁగ రవి,మండలంబువలెఁ బ్ర♦చండమైన
యట్టి పిడికిలిని ద♦దాయతవక్షంబు,నందుఁ బొడిచె; దాన ♦ నతఁడు మిగుల.

క. మనమున విహ్వలమందుచు, ననూనవీకనము నొంది ♦ యుపగతరుచియై
కనఁబడుననలుని చాడ్పునఁ, దనువును ధరవైచె నపగ♦తప్రాణంబున్.

క. దనుజుం డాపిడికిలిదె,బ్బను యాదృచ్ఛికముగాఁగఁ ♦ బ్రభలవెలుఁగు మే
దినిపుత్త్రుఁ డిలను నభ్రం,బునుండి పడునట్లు గూలె ♦ భూమీస్థలిపై.

సీ. ముష్టిఘాతమ్ము జో♦మ్మును గాఁడ భగ్నుఁడై ధరఁ గూలుకుంభుని♦తనువు రుద్ర
చే నభిపన్నుఁడౌ ♦ *చిత్రభానునిరూప మట్లు వెలింగె; భ♦యంకరప్ర
తాపుఁడౌ వనచర♦భూపతిచే నిట్టు లని కుంభుఁ డంతంబు ♦ నంద భూమి
పర్వతకానన♦పటలితోఁ జలియించె నాతనిమరణంబు ♦ నపుడుచూచి

తే. దనుజసంతతు లెల్లను ♦ దారుణభయ
మంది దిక్కెక నేమని ♦ యార్తినొంది
పౌరుషము వీడి లంకకుఁ ♦ బాఱఁ దలఁచెఁ
బలివిహీనముగానుంట ♦ నతిశయార్తి. ౯౪ 3484

డెబ్బదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౭౭ - వ సర్గము.

హనుమంతుఁడు నికుంభుని బొలియించుట.

క. తనయన్నయైన కుంభుఁడు, వనచరపతినిహతుఁ డగుటఁ ♦ బరికించి క్రుధఁ
గొని కాల్చుపగిది నిర్భర, మనఁదగు చూపులను భాస్క♦రాత్మజునచటన్.

క. కని వీరుఁడౌ నికుంభుం, డనూనభయదంబు నగుచు ♦ యమదండమురీ
తిని గన్పడుచున్ దనుజుల,కును భీతిని బాపఁజాలి ♦ క్రూరతరంబై. ౨ 3486

చ. అనయము పూలదండలను ♦ హారినుచందనముఖ్యచర్చలన్
గని తగునై దుర్వేళ్లు చెలఁ♦గం దగు ముద్రలనొప్పి చక్కనై
యనుపమహేమపట్టయుత♦మై వరవిద్రుమవజ్రచిత్రితం
బునునయి చూడనౌ పరిఘ♦ముంగొనె హస్తమున న్నికుంభుఁడున్. ౩ 3487

క. నిరుపమతేజుండు భయం,కరవిక్రముఁడైన యతఁడు ♦ కడుదీర్ఘముగా
నురువక్త్రమ్ముం దెఱచుచుఁ, బరిఘము శక్రధ్వజంబు♦వలెఁ దగుదానిన్. ౪

తే. గిరగిరం ద్రిప్పి యార్చె; నా♦సురవిరోధి
వక్షమున రత్నపదకంబు ♦ బాహువులను
నంగదంబులు కర్ణము♦లందుఁ జిత్ర
కుండలసుమహారంబులు ♦ నిండియుండ. ౫ 3488

క. ఇతరములగుభూషణముల, వితతియుఁ జెలువారుచుండ ♦ విపులపరిఘ ము
ద్ధతిఁ దాల్చి సింహనాదం, బతిముదమునఁ జేయు నాసు♦రారియు నచటన్.

క. పురుహూతధనుర్విద్యు,త్పరియుతమై యుఱుముచున్న ♦ పటుమేఘమునాఁ
బరఁగెన్; గురుబలుఁ డాతఁడు, పరిఘాగ్రవిచాలనజన♦భస్వద్గతిచేన్. ౭

---

* బభౌ రుద్రాభిపన్నస్య యథారూపం గవాంపతేః-అనియూ. గవాంపతేః సూర్యస్య-అనివ్యాఖ్య.

తే. ఆవహాదికవాతసం♦హతి చలించె
నది మహాధ్వని మీఱంగ ♦ నపగతమగు
ధూమమొప్పంగఁ దగునగ్ని♦తో సమాన
మగుచు విలసిల్లెఁ; నంత న♦య్యసురవరుఁడు. ౭ 3492

సీ. పరిఘంబుఁ ద్రిప్ప న♦ప్పటు వేగమునఁ గల్లు సురవడి గంధర్వ♦వరగృహాభి
యుతమైన యలకయు ♦ సురదేవతాగ్రహాయుతమగుస్వర్గంబు ♦ నొప్పుచున్న
యట్టి యశ్విన్యాది♦కాఖిలనక్షత్రగణము, కుజాదిక♦గ్రహములు శశి
శుక్రాదిగురుతర♦సురుచిరకాంతిమద్గ్రహములు వెలయునా♦కాశమపుడు
తే. దిరిగెఁ; బరిఘంబుఁ గాంతు లా♦భరణకాంతు
లోలయ వెలసెడు నానికుం♦భోరుదహనుఁ
డఖిలకపులకుఁ బ్రళయకా♦లాగ్నిఁ బోలి
చేరరాకుండె నుగ్రుఁడై ♦ చిత్రగతుల. ౧౦ 3493

క. వనచరరాక్షసు లంతట, మనముల సాధ్వసము తోఁప ♦ మహిని జలింపం
గనులేకయుండఁ బ్రబలుఁడు, హనుమయు నిర్భీతుఁ డగుచు♦ నసురకు నెదురై.
తే. ఉరము విస్తృతముగావించి ♦ యుద్ధతిఁదగ
నిలిచెఁ; బరిఘోపమములయి ♦ వెలయు బాహు
వులు తగఁ బలమొప్పంగ ♦ నలరు దనుజుఁ
డర్కబింబమువలె వెల్గు ♦ నాపరిఘము. ౧౧౼ 3495

క. అనుపమబలుఁడౌ పవనుని, తనయునివక్షంబుఁ దగులఁ ♦ దాఁవైచె; స్థిరం
బును వెడలుపునగు వక్షం,బును దాఁకిన యంత బరిఘ♦ము శతవిధములన్.
తే. తునియలై యాకసంబునఁ ♦ గనఁబడి శత
విధమహోల్కలఁ బోలుచుఁ ♦ బృథివిఁ బడియె;
హనుమ యావిధిఁ బరిఘంబు ♦ నాత్మవక్ష
మునను దగులంగ నించుక ♦ తనువు గదల. ౧౩౼ 3497

క. ధరణీకంపంబున భూ,ధరములు చలియించునట్లు ♦ తాఁ జలియించెన్;
గురుతమబలుఁడై ప్లవగో,త్కరసింహమునైన హనుమ ♦ తద్ధతి కచటన్.
తే. కోపమును బూని తనశక్తి♦కొలఁది ముష్టి
నలవరించెను దేజంబు ♦ నధికవీర్య
మలర వాయువువంటి సి♦స్తులగమనము
గలుగు హనుమయు నాముష్టి ♦ గడఁగి యెత్తి. ౧౫౼ 3499

క. దానవుఱొమ్మునఁ బొడిచెను, దానతివేగమున; దాన ♦ దనుజునురంబున్
గానఁబడె విగతచర్మం,బై నెత్తురు మిగులఁ గాఱ ♦ నతిభయదముగన్. ౧౬

ఆ. అట్టిఘాతమునకు ♦ నాతనివక్షము,నందు మెఱుపువంటి ♦ యతిభయంక

రమగు జ్వాల పుట్టె; ♦ రాక్షసుఁ డద్దాని, కెంతొ చంచలించి ♦ యంత మరల.

చ. మనమున ధైర్యమూని యొక♦మాడ్కి స్వప్రకృతింగని దోర్బలాఢ్యుఁడౌ
హనుమను వే గ్రహించెను; మ♦హాబలు నిట్లని నానికుంభుఁడౌ
యృనఁ బయికెత్త లంక నల♦రారు నిశాచరులట్టె గాంచి భీ
తిని గలిగించునార్పులను ♦ దిక్కుల నింపిరి సంప్రహర్షులై. ౧౯ 3502

క. తనునిట్టు లానికుంభుఁడు, గొనిపోవుచునున్న నధిక♦కోపంబున ము
ష్టిని వజ్రతుల్యమున నా,తనిబొడిచెను బూని కనిల♦తనయుండచటన్.

సీ. మారుతాత్మజుఁ డిట్టు ♦ లారాక్షసునినుండి తను నిటు విడిపించు♦కొని ధరణిని
నిలువంగఁబడి వేగ ♦ నులర నాతని నిట్లు చంపఁగాఁ బూనె; ని♦శ్శంకముగను
ఘనవీర్యమున నొప్పు♦హనుమమహాయత్నమున వానినిలఁబడం♦గను జవమునఁ
ద్రోసి పిండిగ వానిఁ♦జేసి పై కెగసి తద్వక్షంబునందుఁ దాఁ ♦ బడదుమికెను;

తే *గరయుగంబున నాతని♦కంధరంబుఁ
బట్టుకొని ద్రిప్పి వాఁడార్వ ♦ భయదరీతి
వాని భైరవశీర్షంబు ♦ వరుసఁ ద్రుంచి
వైచె; నంత నికుంభుండు ♦ బవరమందు. ౨౩ 3504

క. నినదం బొనరించుచుఁ జ,చ్చిన రావణుపుత్త్రుఁ డగుచుఁ ♦ జెలఁగెడు మకరా
క్షునకున్ దాశరథికినిన్, జెనుసంగర మప్పుడయ్యె ♦ భీమాకృతిగన్. ౨౪

క. వనచరులట్లు నికుంభుం, డని నీల్గిన సంతసమున ♦ హరినాదములం
బొనరించిరి దిక్కులు ప్రతి, నినదంబుం జేసెఁ గపుల♦నినదంబులకున్. ౨౫

క. ధరణియుఁ గంపించెను; నం,బర మెల్లను బగిలినట్టి ♦ భంగిని మిగులం
బరఁగె భయావేశము క,ర్బురులకుఁ గడుఁ గల్గె దనుజ♦పుంగవుమృతిచేన్.

డెబ్బదియేడవ సర్గము సంపూర్ణము.

---

౭౮ - వ సర్గము.

—మకరాక్షుని యుద్ధము.—

తే. అనిని గుంభనికుంభుల ♦ ట్లంత మొంద
విని దశగ్రీవుఁ డోర్వక ♦ యనలుభంగి
మండిపడియె; శోకము క్రుధ ♦ రెండు మదిని
బెనఁగొనన్ ఖరపుత్త్రుఁడై ♦ తనరుఘునిని. ౧౫ 3508

క. దనుజేజ్యుని మకరాక్షుని, ననుపమబలు దీర్ఘనయను ♦ నాదృతిఁ గని యి
ట్లని పురికొల్పెను సంగర,మునకున్; దనయా! మదాజ్ఞఁ ♦ బూనిబలయుతిన్.

క. చని రాముని లక్ష్మణున,వ్వనచరులం జంపిరమ్ము; ♦ వారకయుని ప

---

* ఉత్పాటయామాస భైరవం షదతో మహత్ -అనిమా.

ల్కిన ఖరసూనుఁడు శౌర్యం, బున నేనే యధికుఁడనని ♦ పొంగెడుఁ గానన్.

క. రావణునాజ్ఞను వినఁగా, నేవదలనినంతసమున ♦ నే నేగెద ని
ష్ఠే వైరుల వధియించెద, నీవాక్యము రీతిననియె ♦ నిబ్బరమలరన్. ౪ 3511

క. బలవంతుఁ డతఁడు రావణు, వలగొనుచు నమస్కరించి ♦ భాస్వద్వేశ్మ
స్థలినుండి వెడలె; రావణుఁ, డలరుచుఁ దన కిడినయట్టి ♦ యాజ్ఞను గొనుచున్.

చ. ఖరతనయుండు చెంతఁ దగు ♦ గాఢబలాఢ్యుని సైన్యనాయకున్
బరమముదంబు మీఱఁ గని ♦ భద్రరథంబును దేరఁ బంపు స
త్వరముగ సేనలం బిలువఁ♦బంపుము; నావిని యట్లె యాభటే
శ్వరుఁడు జవంబునన్ రథము ♦ సర్వబలంబును జెంతఁ జేర్చెఁ దాన్. ౭ 3513

క. తనరథమునకున్ వలగొను,చును దానిం జక్కనెక్కి ♦ శుభగతివేగం
బునఁ దోలు మనుచు సారథి, కొనరంగా నాజ్ఞ చేసె ♦ నుద్యమమలరన్. ౮

సీ. మకరాక్షుఁ డంత నా♦త్మబలంబులం గాంచిదనుజలారా! మీరు♦దారుణముగ
నాప్రోల వైరిసే♦నలతోడఁ బోరుఁడీ; దనుజేంద్రుఁడును మతి ♦ ఘనతనొప్పు
వాఁడును నైన రా♦వణుఁడు నన్గని యల్ల రామలక్ష్మణులను ♦ రణమునందు
వధియింపుమని పల్కె; ♦ వచనమద్దానిని దీర్పఁగా నేను నో♦దితిజులార!

తే. శరవరంబుల రామల♦క్ష్మణుల, వనచ, రేశ్వరుని వానరుల వధి♦యించువాఁడ;
సమరమునశూలములవైచి♦సమధికకపి,బలమునంతయు నెందుక♦ట్టులననలుఁడు.

క. వరుసఁగ దహించుచాడ్పునఁ, బరిమార్చెద; నన్న నతని ♦ వాక్కుల విని క
ర్బురులెల్ల బలము పొంగఁగ, ధరించి వివిధాయుధములఁ ♦ దదవసరమునన్.

క. అని కేగిరి; వారందఱు, ఘనదంష్ట్రిల మెఱయువారు ♦ కామంబున నే
తనువును ధరింపఁ జాలుదు, రసూనపింగళనుదృష్టు ♦ లలరెడు వారల్. ౧౩

తే ధ్వస్తకేశులు భీతిదుల్ ♦ దారుణాంగు
లగుచు మదగజములఁ బోలి ♦ యార్చుచు గురు
తనుఁడు గాఁదగు మకరాక్షు ♦ దనుజవరుని
బలసి తమి భూమి యద్రువంగ ♦ బవరమునకు. ౧౪ 3518

క. చని; రంత నెల్లయెడలను, దనుజులు శంఖముల భేరి♦తతులన్ భీతిం
గనిపింపఁ జేయ వేలుగఁ, బనివడి వాయించి; రష్ట ♦ భయదరవంబుల్. ౧౫

ఆ. భుజము లప్పళింపఁ ♦ బుట్టుశబ్దంబులు, వెలసె పీనిరవము ♦ విస్తృతముగ
నవనినిండె; నంత ♦ నతనిసారథి చేత, నున్న యా[1]ప్రతోద ♦ మురిగిఁ బడియె.

క. మకరాక్షుని కేతన మట, వికలంబయి నేలఁబడియె ♦ వింతగ; రథవ
ర్యకలితహాయములు పదముల, నక్రమగతిఁ బెట్ట మాని ♦ సరభస మొప్పన్.

---

1 ప్రతోదము=మునికోల.

క. ఆకులచరణన్యాసము,లై కదలుచు దీనముఖము♦లై బొమ్మములన్
వ్యాకులమతిఁ గార్చుచు నని, కై కదలెను; భీకరుండు ♦ కడుదుర్మతియున్.

తే. ఐన మకరాక్షుఁ డారీతి ♦ నరుగునపుడు
పాంసుయుక్తంబుగా గాలి ♦ పరుషముగను
భయదముగ వీచె; ఘనవీర్య♦వంతులైన
దనుజు లాయవశకునాళి ♦ తలఁప కపుడు. ౧౯ 3523

క. ఘనహస్తిమహిషవర్ణము, లనుదగు దేహములు మఱి యి♦లాస్థలి రణరం
గనిచయములఁ దీవ్రగదా, సినికరఘాతముల కోర్చి ♦ చెలఁగుచు నుండన్.

క. అనిచేయు నేర్పుతో నే,నును నేనను గర్వమొప్ప ♦ నూతనమోదం
బున నార్చుచు రాఘవులెటఁ,గనఁబడిరో యటకుఁజనిరి♦కడుఁబూన్కి మెయిన్.

డెబ్బదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౭౯ - వ సర్గము.

శ్రీరాముఁడు మకరాక్షునిఁ జంపుట

చ. వనచరయూథనాయకులు ♦ వాఁడిటు లంకను వీడి వచ్చుటం
గని ముదమొంది పైకెగసి ♦ గర్వము మీఱఁగ సంగరంబుచే
య నిలిచియుండి; రంత నమ♦రాళికి రాక్షసపంక్తితోడ ము
న్నని యయినట్లు లాసురుల ♦ నాకవు లెల్లను మీఱి మార్కొనన్.౧ 3526

తే. కదన మది రోమహర్షణ♦ము దగనయ్యె;
వనచరులు రాక్షసులు వృక్ష♦వారశిలలఁ
బరిఘశూలములను వైచి ♦ పంతమూని
యొండొరులఁ గూల్చి; రసురు లు♦ద్దండవృత్తి. ౩ 3527

సీ. ఖడ్గశక్తులఁ గుంత♦గదలఁ దోమరములఁ బట్టసముల భిండి♦వాలములను
వజ్రముద్గరములఁ ♦ బాశదండంబుల నట్టె నిఖాతాహ్వ♦యాయుధములఁ
గపులతో యుద్ధంబుఁ ♦ గావించి; రంతట ఖరపుత్త్రుఁ డట్లేచి ♦ శరవరముల
వరుసఁ బ్రయోగింప ♦ వానరుల్ పీడితులై మనంబుల భ్రాంతి ♦ నంది సాధ్వ

ఆ. సార్తులగుచు పాఱి;♦రారాక్షసులు కపు, లట్లు భీతిఁ బాఱ ♦ నతిముదమున
సింహనాదములను ♦ జెలఁగించి జయముల, వెలసి; రపుడు కపులు♦నలుఁగడలకు.

క. పరుగిడుటయు రాక్షసులటు, హరినాదము లొప్పఁజేసి ♦ యలరుటయును దాఁ
బరికించి రామభద్రుఁడు, శరవృష్టిం బఱపి దనుజ♦సమితిన్ నిలిపెన్. ౮ 3529

క. దనుజులు శ్రీరామునిచే,తను వారితు లగుటఁ జూచి ♦ దర్పంబున నా
దనుజేజ్యుఁడు మకరాక్షుం, డనియెం గ్రోధాగ్ని మండి ♦ యారామునితోన్.

క. రామా! నాతోఁ మార్కొన, నీమహిని న్నిల్వ నీకు ♦ నే ద్వంద్వరణం
బామోదంబున నొసఁగెద, నీమహితధనుర్విము క్త♦కేషువితతిచేన్. ౧౦
క. నీయనుపంచకమును నిటఁ, దీయించెద; నాజనకు వ♦ధించితివి గదా
యాయటవి మరల నీవిటు, నాయెదుట రణంబు చేయ ♦ నైజబలమునన్.
క. నిలుచున్న నిన్నుఁ గనను,జ్జ్వలగతిఁ బైపైని క్రోధ♦సారము పెరుగం
దలఁచుచునున్నది దుర్మతి!, యిలాధిపా! రామ! యప్పు♦డేఁ గ్రుధ నిన్నున్.
తే. దండకారణ్యమునయందె ♦ తవిలి కాన
కుంటి ననుచు మదంగంబు ♦ లుగ్రరీతి
మండుచున్నవి; రఘుకుల♦మండనా! యి
చట మదీయసుభాగ్యసం♦సర్గమునను ౧౩॥ 3534
క. నాకనులయెదుటఁ బడితివి, భూకాంతా! సింహ మొకఁడు ♦ భూరివిపినమం
దాఁకటఁ బీడితమై తగి, యాకాన మఱొక్కమృగము ♦ నరసెడురీతిన్.
క. నినుఁ జూడఁగోరియుంటిని;, కను మిదిగో నాదుబాణ♦గణవేగమునన్
గని మృతి మును నీచేఁ జచ్చినవీరులతోడ యముఁడు ♦ చెలఁగు నగరికిన్.
క. చనఁగలవు; పెక్కుపల్కులఁ, బనియేమిఁక రామ! నాదు♦పలు కొకదానిన్
విను సర్వలోకములు నీ, యనిమొనఁ గనుఁగొనునుగాక ♦ యాదృతిమనలన్.
తే. అస్త్రములచేతఁగాని గ♦దాయుధంబు
చేతఁగాని భుజంబుల♦చేతఁగాని
పెనురణము చేయ నితరసా♦ధనగణంబు
చేతఁగాని యభ్యాస మీ♦కే తెఱంగొ. ౧౫॥ 3538
క. దానిం గొనియే సంగర, మోనృప! కావింపు; మనిన ♦ నుర్వీపతి యా
దానవునిపల్కులన్ విని, తానయి పైపైనఁ బ్రేలు♦దనుజాధమునిన్. ౧౬॥
క. కని పక్కన నవ్వుచు నో, దనుజా! నీవొనరుపంగఁ♦దగని పలుకులన్
ఘనురీతి నేల ప్రేలెదు, పనియగునే వానివలన ♦ బాలిశుఁడనరే, ౧౭॥ 3540
క. అనిచేసి కాని వాగ్బల,మునను జయింపఁగఁ గాదు; ♦ మును పయ్యటవిన్
దనుజవరుండై తగు నీ, జనకుఁడు త్రిశిరుండు సత్త్వ♦సారుఁడు మఱియున్.
తే. దూషణాఖ్యుఁడు మఱియుఁ జ♦తుర్దశముల
వేలు రాక్షసు లనిఁ దెగి ♦ రోలిని; గుల
పాంసనా! పాపమతి! తీక్ష్ణ♦భంగి నాసి
కానఖంబులు గలగృధ్ర♦కాకసమితి. ౧౯॥ 3542
క. వంచకములు నీమాంసం, బంచితముగఁ దినఁగఁగల; వ♦హోర్యముదమునం
గాంచుము నాపౌరుష మని, మించినతమిఁ బలుక ఖరుని♦మేటికొమరుఁడున్.
క. మనమునఁ గుపితుండై రా,మునిమీఁద రణాంగణమున ♦ మొక్కలముగ వై

చెను బాణసమూహంబులు;, కనకసుపుంఖాస్త్రబాణ♦గణముల వానిన్. ౨౧౪

చ. నిరుపమబాణజాలముల ♦ నిర్భరరీతిని వైచి రాఘవుం
డురుజవ మొప్ప నత్తఱిని ♦ నుర్విపయిన్ శకలంబులై పడం
గర మరుదైన శక్తి దగఁ♦గా నొనరించె; ఖరాత్మజన్ముఁడై
పరఁగుసురారి దాశరథి♦పంతము మీఱఁగఁ దేజ మొప్పఁగన్. ౨౨౪ 3545

తే. ఒండొరులఁ దాఁకి భయదమౌ ♦ యుద్ధ మప్పు
డొనరిచిరి; చాపవరముల♦నుండి జ్యాల
తలు, కరంబున వింటిదె♦బ్బలు తగులక
యుండఁ దొడిగిన యత్తెము♦నొరయుట నట. ౨౩౪ 3546

క. జనియించిన పెనురవ మొ,య్యన నభ్రమునందు వినఁగ ♦ నయ్యె జలదగ
ర్జన మట్లుగ; గంధర్వులు, దనుజులు దేవతలు భుజగ♦తతి కిన్నరులున్. ౨౪౪

చ. కనుఁగొనఁగొరి యద్భుతము♦గాఁ దగు నాకదనంబు నాకసం
బున వసియించి; రత్తఱిని ♦ బూనికమీఱఁ బరస్పరాంగముల్
ఘనశరరాజిఁ గ్రుచ్చుట ని♦కామము తత్సమయంబునం గనం
గను ద్విగుణంబుగాఁ బెరుగఁ♦గాఁ దొడఁగెన్ మఱి ఘార లిద్దఱున్. ౨౫౪

తే. ఒకరుచేసిన దానికి ♦ నిఁక నొకటిగఁ
బ్రతికృతిం జేయుచున్ సంగ♦రంబు జేసి;
రంత మకరాక్షుఁ డారాఘ♦వాంబకముల
నడుమఁ ద్రుంచెను భూపతి♦నాథుఁ డంత. ౨౬౪ 3549

చ. దనుజవిముక్తమార్గణవి♦తానము స్వీయశరాళిచేత ను
ర్విని శకలంబులై పడఁగ ♦ వేగమ ద్రుంచెను; దిగ్విదిక్కులం
గనఁబడె నంబకంబులె యు♦ఖండముగా మఱి భూమి యెల్లెడన్
గనదురు బాణజాలముల ♦ గాఢసమావృతయాట నత్తఱిన్. ౨౭ 3550

తే. సుంతయును గానరాకుండె; ♦ నంతట గురు
బాహుఁడో రాముఁడుం గ్రుధఁ ♦ బరునిచాప
మట్టి ఖండించి యెనిమిది♦యంబకముల
నతనిసారథి ద్రుంచె న♦ట్లనురురథము. ౨౮ 3551

చ. శరముల నుగ్గొనర్చి మఱి ♦ సైంధవరాజిని ద్రుంచె; నంత నా
సురరిపుతల్లజుం డని వి♦చూర్ణరథుండయి నేలనిల్చె; న
ద్ధరణిని నిల్చి భూతసము♦దాయభయంకరమై లయాగ్నితో
సరియయి మండు శూలమును ♦ శాతతరాగ్రముఁ గేలఁ బూనెఁ దాన్. ౩౦

చ. పెనురణమందు నాశరుఁడు ♦ భీకరరీతి జ్వలించుశూలమున్
మనమునఁ గ్రోధముం బ్రబల ♦ మాటికిమాటికిఁ ద్రిప్పి రాముపై

చెను; రిపుహస్తవిచ్యుతిని ♦ జెంది జ్వలించుచు వచ్చుచున్న యా
ఘనతరశూలముఁ గ్ నృపతి ♦ కాంతుఁడు వ్యోమమునందె లీలతోన్. ౩౫ 3553
చ. శరముల మూఁటఁ ద్రుంచె; నిటు ♦ తారుసువర్ణమనోజ్ఞశూల మా
ధరణిపుబాణవేగమునఁ ♦ దద్దయుఁ బిండిగనై మహోల్కనా
ధరఁబడె; నెంతకార్యమును ♦ దా సులభంబుగఁ జేయురాముఁ డ
క్కరణిని శూలముం దునుమఁ ♦ గాఁ గని యభ్రమునందు భూతముల్. ౩౬
తే. మేలు మేలనిపొగడె; నా ♦ శూల మట్లు
శకలమౌటను ఖరునాత్మ ♦ జన్ముఁడు గని
ముష్టి బంధించి పైకెత్తి ♦ మ్రోలనున్న
రాము నిలునిలు మనిపల్కె ♦ రాక్షసుండు. ౩౭ 3555
క. అరియట్లు తనదుపైఁ బడ, నరుదెంచుచునుండఁ జూచి ♦ యారాముఁడు భీ
తిరహితుఁడై నవ్వుచు నా, శరాసనమునందుఁ దొడిగె ♦ జ్వలనాస్త్రంబున్.
తే. ఇట్టు లాగ్నేయశరము నెం ♦ తేని పూన్కిఁ
గార్ముకమునందు సంధించి ♦ కరమువైవ
నద్ది యురమును జీలిచి ♦ యవలఁ జనఁగ
ధరణిఁబడి వాఁడు మృతినొందె ♦ దనుజు లడల. ౩౯ 3557
సీ. మకరాక్షుఁ డిట్లు స ♦ మరమునఁ గూలుటఁ గనిరాక్షసులు భూమి ♦ కాంతుబాణ
సముదయార్దితులయి ♦ సరగున లంకకే పరుగువాఱిరి; దేవ ♦ పటల మంత
దశరథరాజనం ♦ దనబాణవేగమ్మునను హతుఁడై వజ్ర ♦ మున హతమయి
ధరను గూలిన పర్వ ♦ తమురీతి నిలఁగూలియున్న యాఖరపుత్రు ♦ నుగ్రబలుని
తే. రాక్షసేజ్యుని మకరాక్షు ♦ రమణఁ గాంచి
చనియె నేటికి భీకర ♦ శత్రు వీతఁ
డనుచు మిక్కిలిసంతుష్టి ♦ నంది యభ్ర
మందుఁ జెలువారుచుండె న ♦ య్యవదనునందు. ౪౦ 3558

ఎబ్బదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౮౦ - వ సర్గము.

{ ఇంద్రజిత్తు హోమప్రభావమున మరల రామప్రముఖుల నొప్పించుట.
రాముం డతనిఁ జంపునుపాయ మాలోచించుట. }

*చ. అని జయమందు రావణుఁ డ ♦ హార్యబలుండు ఖరాత్మజన్ముఁ డ
ట్లనిఁబడు టాలకించి మది ♦ యందు మహోత్తరకోపమొప్ప దం
తనిచయ మట్టి గీటి ప్రవి ♦ దారణమం దిఁక నేమి చేయనో
నని యపుడెంచి యంతట మ ♦ హోత్తరమై క్రుధ తన్ను ముంపఁగన్. ౧ 3559

* రావణ స్సమితింజయః-అనిమా.

క. తనయుని శక్రజితుం బని,చెను యుద్ధము చేయఁబోవ ♦ జితరిపువీరా!
యనుపమవీర్యుల భ్రాతల, ననిలో నా రామలక్ష్మ♦ణాహ్వయులఁ దగన్. ౩౫

క. పరిమార్తు మీవు మాయం, బరులకు నగపడక గాని ♦ వారికి దృగ్గో
చరుఁడవయి కాని పోరిన,గురుబలుఁడవు తలఁప నెదురు♦కొనఁగలఁ డెవఁడేన్.

తే. అప్రతిమకర్ముఁడైన యా♦హరిని గెలిచి
యున్నవాఁడవు రణమందు ♦ నుర్వి మనుజు
లైన యారాఘవులఁ గాంచి ♦ యాగ్రహమునఁ
జంపకుండుదువే? యేల ♦ శంక నాకు. ౪ 3562

చ. అనివచియించు రావణుని♦యానతిఁ గైకొని యజ్ఞభూమికిం
జని విధిమీఱ నగ్నినటఁ ♦ జక్కఁగ వ్రేల్చెను నింద్రజిత్తు పా
వననియమంబు పూని శుచి ♦ బాగుగ వ్రేల్వఁగఁ బూన రాక్షసాం
గన లోగి ఋత్విగర్థమయి ♦ గాఢరయంబున రక్తవస్త్రములే. ౫౫ 3563

క. కొనివచ్చి రట్టిహోమం,బునఁ దోమరశరదళముల ♦ పూగము శాస్త్రో
క్తని దగుపరిస్తరణములు,గను మఱియు విభీతకములఁ ♦ గ్రతుసమిధలుగన్.

సీ. అరుణవస్త్రమ్ము ల♦ధ్వరకర్తలకు స్రువ మినుపదిగనుగూర్చి ♦ యెలమి నింద్ర
వైరిలోమరముల ♦ వరుసగ శరపత్రముల నగ్నిచుట్టును ♦ లలిఁ బరిస్త
రణము గావించియు♦క్రముగాఁగహోమార్థమయి ప్రాణములఁగూడి♦యలరునీల
వర్ణమేషగళంబు ♦ వదలక ఛేదించె; నంతట నొకసారి ♦ యట్టెరగులు

తే. పగనె యగ్ని విధూమమై ♦ మిగుల మంట
లెగయఁగా వెల్గె విజయమిం♦కఁ గలుగునని
తెలుపునాచిహ్నములతోడ ♦ దీప్తిమెఱసె
నగ్ని యది; తప్తజాంబూన♦దాభ మగుచు. ౯ 3565

క. అరయఁగఁ బ్రదక్షిణముగాఁ, దిరుగుచు జ్వాలాన్వితమయి ♦ తేజరిలెం ద
త్తరుణమునఁ బురుషరూప,స్ఫురణమ్మున నగ్ని లేచి ♦ పూతహవిసులన్. ౧౦

క. తానే పరిగ్రహించెను, దానవవరుఁ డిట్లు శుచిని ♦ తగ వేలిచి యా
దానవనిర్జరరాక్షస,మానసముల కెలమి గల్గ ♦ మాడ్కిన్ భక్తిన్. ౧౦౫

తే. తర్పణముఁ జేసి యద్దానఁ ♦ దా నెవరికిఁ
గనఁబడకయుండు శక్తిచేఁ ♦ గ్రాలురథము
దివ్యమగుదాని నెక్కె నా♦తేరు నాల్గు
తురగములఁ బూన్పఁగాఁ బడి ♦ యురుదుగఁ దగి. ౧౧౫ 3568

క. సునిశితశరనికరంబయి, తనరుచు నారోపితగురు♦ధను వొప్పంగాఁ
గనఁబడి వెలసెను; మఱియును, గనకపరిచ్ఛదము గల్గి ♦ కాంతి మిగులఁగన్.

తే. అర్ధచంద్రాకృతులును జం♦ద్రాకృతులును
మృగములం బోలు నాకృతుల్ ♦ తగువిచిత్ర
ముల నలంకృతనుయి కడు♦వెలసె; నతని
ధ్వజము హాటకమయగురు ♦ వలయయుతము. ౧౩ 3570

క. సురుచిరవైడూర్యములన్, బరిభాసురమునయి మండు♦పావకురీతిన్
గరముగ్రంబుగ వెలసెన్; గురుబలుఁ డాయింద్రజిత్తు ♦ కోరికమెఱయన్.

చ. ఖరకరురీతిగా వెలసి ♦ క్రమ్మతరంబయి చూడ రాక భీ
కరమును నౌరథంబునను ♦ గంజజునస్త్రమున న్నితాంతమున్
నిరతము రక్షణంబుఁగని ♦ నేర్పున నేరి కసాధ్యుఁడౌచు సం
గరమున గెల్పునే గొనెడు ♦ కర్బురవీరుఁడు గానన త్తఱిన్. ౧౫ 3572

క. రాక్షసమంత్రంబులఁ బ్రత్యక్షంబుగ నగ్నివేల్చి ♦ యగపడకయె వై
రిక్షయము చేయఁబూనుచు, రాక్షసపురి వెడలి శాంత♦రహితాత్ముండై.

*క. వనమున ససత్యమునివర,తనువులు చూడంగఁ బడఁగఁ ♦ దాల్చి యిచటఁ జే
రిన రామలక్ష్మణుల నిడె, యనిఁజంపి యనీకవిజయ ♦ మంది యరుదుగన్.

క. జనకుండగురావణునకుఁ, దనివి గలుగనిత్తు; నిపుడు ♦ తండ్రికిఁ బ్రమదం
బునుగల్గ రామలక్ష్మణు,లను జంపి ధరిత్రిమీఁదఁ ♦ బ్లవగుఁ డొకరుఁడున్.

ఆ. బ్రదికియుండకుండఁ ♦ బనిపూనిచేసెద; నని యదృశ్యుఁ డగుచు♦నాహవమున
నుగ్రుఁడైన యాతఁ ♦ డొగిఁ దండ్రియానతి, నంది క్రుద్ధుఁడగుచు♦నడరి నింగి.

క. ధనువును శరములు తీక్ష్ణము, లనుపమములు నౌచు నొప్ప ♦ ననికిన్ జనియెన్
ఘనవీర్యులౌచు భుజములు, పెనుపడుచుండంగఁ గాంతి♦పెద్దగఁ దనరన్.

ఆ. తలలు మూఁడు గల్గు ♦ దారుణఫణులట్లు, లగపడుచును గపిబ♦లాంతరమున
నిలిచి తీవ్రబాణ♦ములవైచు వీరుల, రామలక్ష్మణులను ♦ రక్కసుండు. ౨౦

క. కని వీరె రామలక్ష్మణు, లని యెంచి స్వకార్ముకంబు ♦ నపు డెక్కిడి వృ
ష్టిని మేఘము వర్షించెడు, వనువున శరధారలప్పు ♦ డనివర్షించెన్. ౨౧ 3579

చ. అరదముతోడ నాకసము♦నందె వసించి యదృశ్యుఁడౌచు రా
ఘ్వరసుతులన్ నిశాతశర♦వారమునన్ గడునొంచె; నిట్లు ని
ర్జరరిపుబాణవేగ మని ♦ రాఘవులం దగఁ గప్ప వారు ని
ర్భరవరచాపయుగ్మమున ♦ బాణములన్ సరిగూర్చి య త్తఱిన్. ౨౨ 3580

క. అనుపమదివ్యాస్త్రబలం,బును జూపిరి; భూరిబలులు ♦ భూపతితనయుల్
ఘనశరవారంబునఁ జ,క్కనిరీతిని వ్యోమపథముఁ ♦ గప్పిన నైనన్.౨౩ 3581

* మిథ్యాప్రవ్రజితా ఇనే-అనియూ. అనీకవిజయము=యుద్ధమునజయము.

చ. ఖరకరురీతిఁ గాంతుల ని♦కామము మించెదునస్త్రజాలముల్
శరములు శక్రవైరిని వి♦శాలతరాభ్రమునందు నుంట నె
క్కరణి స్పృశింపకే యడఁగెఁ; ♦ గాంతులమించెదు నింద్రవైరి యం
బరములు గప్ప ధూమసమ♦వర్ణతమిస్రముఁ బుట్టఁజేయుచున్. ౨౮౻ 3582

సీ. మునుపె నీహారంబుఁ ♦ బోలుచీఁకటు లావరించియున్నట్టి♦ది♦క్సంచయములఁ
గనుఁగొనఁ గానట్లు♦గాఁ జేసె; నారీతిఁ జరియించునప్డు త♦చ్ఛరగణప్ర
యోగమ్మునంగల్గు ♦ నురుగుణధ్వనిగాని నేమినాదముగాని ♦ భీమతురగ
ఖురనిస్వనముగాని ♦ యొరులకు వినఁబడదయ్యె; నాతనిరూప ♦ మరయఁదోఁప

తే. దయ్యె; గురుబాహువగునాతఁ ♦ డట ఘనాంధ
కారతిమిరంబునందు నా♦సారవృష్టి
కరణి నద్భుతముగ బాణ♦గణసువృష్టి
గురిసె; మఱియును సురవైరి♦వరబలమున. ౨౭ 3583

క. అనిమొనఁ గ్రుద్ధుండై రా,ముని సర్వాంగముల భాను♦మూర్తి సమశరా
ళిని వైచుచు నొప్పించెను;, మనుజోత్తము లర్కవంశ♦మండను లంతన్.

తే. వర్షధారలచేతఁ బ♦ర్వతము లట్లు
బాణవృష్టుల నొచ్చుచు ♦ భర్మపుంఖ
నిశితశరముల వైచిరి ♦ నింగిఁ గూర్చి;
కంకపత్త్ర దళావృత♦కాండము లవి. ౨౯ 3585

క. సురపథమునందుఁ బత్త్రుల, కరణిన్ వేగమునఁ బాఱి ♦ కర్బురునిం దాఁ
కి రహిన్ దన్మర్మంబుల, వరుసన్ భేదించి రక్త♦వారిఁ దడియుచున్. ౩౦ 3586

క. ధరణిం బడియెను; నిట్లా,పురుషోత్తము లరికలంబ♦పూగంబున నా
తురులగుచుం దద్బాణవి,సరమును భల్లములఁ ద్రుంప ♦ సాగిరి పెలుచన్.

చ. దనుజుఁ డదృశ్యుఁడై తము ని♦తాంతము బాణము లేయుచుండు ది
క్కును గనిపెట్టి యచ్చటికిఁ ♦ గ్రూరతరాస్త్రము లొక్కరీతి వై
వను బనివూని రాశరుఁడు ♦ బాహువిలాసముమీఱ బాణమో
చనమును జేయఁజాలుచు నె♦సంగుమహాతిరథుండు గావునన్. ౩౨౻ 3588

తే. ఒక్కచో నిల్వ కాత్మర♦థోత్తమంబు
తోడ సకలాశలకు మాయఁ♦గూడి తిరుగు
చరులబాణములకుఁ జిక్క ♦ కానృపసుతు
లను శితాంబకములను నొం♦చెను మిగులఁగ. ౩౩ 3589

క. వీరులు రాఘవు లట్లరి, వీరకనత్కనకపుంఖ♦విపులశరములన్
ఘోరంబుగ నంగంబుల, భూరిగతిన్ వల్ల గాఱ ♦ భూతభయదులై. ౩౩౻

తే. పుష్పితపలాశములరీతిఁ ♦ బొలిచి; రంత
రవిని సురమార్గమునను న♦భ్రములు గ్రమ్మి
నపుడు తద్గతు లెఱుఁగ రా♦క పరఁగునటు
లమరవైరియు నెటుచని♦నదియుఁ గాని. ౩౮౧ 3591

సీ. అతనిరూపముగాని ♦ యతనిధనుర్బాణములుగాని తద్గత♦ములగు నితర
వస్తువు లెవిగాని ♦ వసుధ నెవ్వరికైనఁ దెలియరావయ్యె; ని♦మ్ముల నతండు
బాణాళి పరఁగించి ♦ వానరశతములఁ బంచత్వ మొందించి ♦ ప్రథనసీమ
యందుఁ బడంజేసె; ♦ నపుడు లక్ష్మణుఁ డతికోపంబునఁ రాముఁ♦గూర్చి పలికె

తే. *నేను బ్రహ్మాస్త్రమును వైచి ♦ నిఖిలరాక్ష
సులను ద్రుంచెద; నన్న యా♦శుభతరాంగ
లక్షణుండయి తనరారు ♦ లక్ష్మణుఁగని
రాముఁ డిట్లని పల్కె శు♦భ్రతరభంగి. ౩౭౧ 3592

క. ఒకనినిమిత్తము ధరఁగల, సకలాసురులను వధింప ♦ స్వాంతమ్మున ని
ట్లు కడుంగోరుట తగవే?, యిఁక వినుమా! యని నొనర్ప♦కే యున్నజనుల్.

ఆ. అనిని దాఁగియున్న ♦ యాతనిఁ; బ్రాంజలియైనవాని శరణు♦నందువానిఁ
బరుగువాఱుచున్న♦వానిఁ బ్రమత్తునిఁ, జంపఁదగదు సుమ్ము♦సహజ! యెపుడు.

క. గురుబల! యీతనినే సంగరమునఁ జంపంగ మనము ♦ గావింతము దు
ర్భరఫణులఁ బోలి వేగస్ఫురణంబున మించు నస్త్ర♦పుంజ మితనిపై. ౮౦

క. పరగింతము; మాయను గొని, యరదముతోఁ గానఁబడక ♦ యభ్రమునందే
తిరిగెడు నీనీచుని దేవరిపుం గని ప్లవగ సైన్య♦పాలకు లెల్లన్. ౮౧ 3596

క. బల మలరారఁగఁ జంపం, గల; రీయింద్రారిపూన్కి ♦ త్మావివరంబుం
గలయం జొచ్చిననైనను, బలిసద్మము నొందినను ది♦వమునకుఁ జనినన్.

తే. ఆకసంబున కెగసిన ♦ నట్టి యెందుఁ
జొచ్చి కనఁబడకున్నను ♦ శుంభదుగ్ర
మామకాస్త్రాగ్నిదగ్ధుఁడై ♦ మహిగతాసుఁ
డగుచుఁ బడిపోవఁ గలఁడింక ♦ ననియె నిట్లు. ౮౨ 3598

చ. గురుమతి సత్ప్రభావుఁ డరి♦కుంజరసింహము రాఘవేంద్రుఁ డి
క్కరణి వచించి భీతికర♦కర్ముఁడు భీకరుఁడైన దానవుం
దవ్వరగ వధింపఁగాఁ దగిన ♦ దారుణకృత్యము నెట్లుచేయఁగాఁ
దరమగునంచు నెమ్మదిని ♦ దాను దలంచుచునుండె నంతయున్. ౮౩ 3599

ఎనుబదియవ సర్గము సంపూర్ణము.

---

* తతో రామో లక్ష్మణం శుభలక్షణమ్-అనిమూ,

౮౧ - వ సర్గము.

-ఇంద్రజిత్తు మాయాసీతను హనుమంతుఁడు చూచుచుండఁ జంపుట.-

క. గురుమతి రామునియాజ్ఞ*యు, మరసి గ్రహించుచును రాక్షసాధీశుఁడు నం
గరమును మాని పురంబున, కరిగె నచటనుండి దూరమరయుచు మదిలోన్.

చ. తనురుచి మీఱ శూరుఁడగు దానవవర్యుఁ డతండు పత్తనం
బును దగఁ జొచ్చుచున్ బలము పొల్చెడు నుత్తమకుంభకర్ణము
ఖ్యనిఖలదానవుల్ తెగుట నాత్మఁ దలంచి యమర్షయుక్తిచేఁ
గను లరుణంబులై తనరఁగాఁ బురి వెల్వడి యుద్ధభూమికిన్. ౨ 3601

తే. మరల వచ్చెను; గురువీర్యమండితుఁ డమ
రాళికంటకుఁడును బులస్త్యాన్వవాయ
జనితుఁడు నగు నాతండు రాక్షసగణయుతుఁ
డగుచుఁ బడమటిద్వారంబు నపుడు దాఁటి. 3 3602

క. చని వీరులైన రాఘవు, లనికి సుహోద్యుక్తు లగుట నారసి దుఃఖం
బున వారి ముంచి యుద్ధం,బును మానఁగఁ జేయ మాయఁబూని కడువడిన్.

క. పరఁగించె దాని నంతట, నరుదుగ మాయైకశక్తి నవనీసుత న
త్తరుణమునఁ బుట్టఁజేయుచు, నరదంబున నుంచి బలము లార్భటిమీఱన్.

క. తనచుట్టు నిలువఁగా సీ,తను జంపం గోరె; దుర్మతంబునఁ దగునా
దనుజుం డెల్లర మోహం,బున ముంపం గోరి ప్లవగముఖ్యులు గనఁగన్.

చ. జనకజఁ జంపునుద్యమము స్వాంతమునందునఁ గోరి యెచ్చటన్
వనచరు లుండిరో యటకుఁ బర్విడె; నప్పురినుండి యింద్రజి
త్తనికిని వచ్చుటం గనిన యాకపు లెంతయుఁ గ్రుద్ధులై రణం
బును గడుఁ జేయఁగోరి కరముల్ శిలలం గొని యొప్పుమీఱఁగన్. ౬౪

తే. మారుకొని; రంతఁ గపిగణమండనుండు
హనుమ మిగుల దురాసదంబైన భూరి
పర్వతాగ్రముఁ గరమునఁ బట్టి కపుల
యగ్రభాగంబునం జనె నతనిపైకి. ౮ 3607

సీ. హనుమంతుఁ డంత నింద్రునివైరిరథముపై రాఘవుప్రియురాలి రాజవదన
విహతసమ్మోదను విశ్లైకవేణిని నుపవాసకృశముఖి నొప్పుదక్కి
యనిశముఁ గట్టిన యాయంబరముతోడఁ దీనయై యుండిన మానసీయ
దేహసంస్కార మేతీరున లేకుంట నవయవంబుల ధూళి యావరింప

---

* యకారము గాయత్రియందుఁ బందొమ్మిదవయక్షరము. ఇటనుండి పందొమ్మిదవ సహస్ర మారంభమైనది.

తే. నున్న సీతను గాంచె; నా♦సన్నసీమ
నాతఁడు ముహూర్తమాత్ర మ♦య్యతివఁ గాంచి
జనకతనయయె యంచు ని♦శ్చయము చేసి
కొని విషాదంబు నొందుచు ♦ మనసునందు. ౧౦౪ 3608

క. జనకజను స్వల్పకాలం, బునకుం బూర్వంబె లంకఁ ♦ బొడఁగాంచెను గా
వనె యట్లు నిశ్చయించెను;, హనుమయు మలదిగ్ధదేహ♦యై దీనయునై. ౧౧

క. దనుజునిరథమందుండిన, జనకజఁ గని మోము బాష్ప♦జలములఁ గలఁగన్
వనటం గాంచెను; శోకా,ర్తను విహతానందఁ గృపకుఁ ♦ దగు నాసీతన్.

తే. ఇంద్రజిత్తునకుం జిక్కి ♦ యొలమి దక్కి
యతనిరథమున నుండంగ ♦ నపుడు చూచి
యితఁడు రథమున జనకజ ♦ నిట్టు లుంచి
తే గతం బేమి యంచు మ♦దిం దలంచి. ౧౩ 3611

క. వనచరులం బ్రశ్నించెను;, హనుమయు నట నున్నవాన♦రావళితోఁ దా
నును నింద్రజిత్తుమీఁదికిఁ, జనియెను; గపిబలము పైకిఁ ♦ జనుదేరంగన్.

క. కని యింద్రజిత్తు క్రోధం,బున మూర్ఛితుఁ డగుచు ఖడ్గ♦మును దాఁ గోశం
బున నుండి పెఱికి జనకుని, తనయదగు శిరంబుఁ బట్టె ♦ దారుణరీతిన్. ౧౫

క. అరదంబునఁ దనమాయా, విరచితయై రామ! రామ! ♦ విభు! మహాత్మా!
కరుణింపు మనుచు నేడ్చెడు, తరుణీమణి జనకరాజ♦తనయం గ్రుధచేన్. ౧౬

క. వనచరు లందఱు చూడం, గను గొట్టెను; బవనసుతుఁడు ♦ కాంతశిరోజా
ళిని వాఁడు పట్టుకొనుటం, గని దైన్యము నొంది బాష్ప♦కణములఁగార్చెన్.

తే. చారుసర్వాంగి రాముని♦గారవంపుఁ
దరుణి యాసీత యట్లవ♦స్థను గుడువఁగఁ
గాంచి హనుమ యమర్షము ♦ గదుర నసుర
వరునిసుతు నింద్రజిత్తుని ♦ బాగుగఁ గని. ౧౮ 3616

క. పరుషాక్షరములతో ని,వ్వరుసం బలికెన్ దురాత్మ! ♦ బ్రహ్మర్షి మహా
త్తరకులజనితుఁడ వయ్యును, సురవైర్యన్వయమునందుఁ ♦ జొచ్చితి కానన్.

క. సతి యగు సీతశిరోజ, ప్రతతిని దాఁకితివి దీనఁ ♦ బాడగుదువు దు
ర్మతి యిట్లు పుట్టినది కద?, దితిజా! ఛీ! పాపరతము♦తివి గనుక నీఁకన్. ౧౯

క. త్వరలోనం జెడిపోదువు, కరుణారహితా! దురాత్మ! ♦ కడునీచుండా!
నిరతదురాచారా! పా,పరతపరాక్రమ! యనార్య♦పథమున నిచటన్. ౨౦

తే. ఇట్టిహీనంపుఁబని చేసి ♦ తీవు, దీనిఁ
బాపియే గాని యితరుఁ డె♦ప్పటికిఁ జేయఁ

ఓ కృపాహీన! యేవలే♦దో! మదికిని;
గరుణ యపరాధియెడఁ గూడ ♦ దరయు ననెదొ?. ౨౦౫ 3620
చ. జనకజ సాధ్వియంబుఁ బరి♦చారికలన్ విడనాడి రాజ్యవ
స్తునిచయ మెల్ల వీడి తన♦తోడగు రాముని బ్రాపుఁ బాసి యే
యనువున నీకు దోష మిసు♦మంతయుఁ జేయకయుండఁగా వధిం
పను జతనంబు చేసెదవు ♦ పాపుఁడ! యే మొనరించె నేరమున్. ౨౧౫ 3621
తే. అట్టి మైథిలి సీతను ♦ నంత మొందఁ, జేసి యెటులైన నీ వింకఁ♦జిరముభూమి
బ్రదుకఁ జాలవు గొప్పపా♦పంపుఁగృతిని, జేయుటం జంపఁదగు దీవు♦సిద్ధ మిద్ది.
క. కనుకన్ నాచేఁ జిక్కితి, దనుజా! కంటకుఁడ వౌటఁ ♦ దప్పక లోకం
బున వధ్యుఁడ వగుదువు కను,కను నీ వీలోకమందుఁ ♦ గడు నీచుఁడవై. ౨౩
ఆ. జీవితములఁ బాసి ♦ శీఘ్రము ప్రేతమ, వగుచుఁ బదియు నాలు♦గైన జగము
లందు స్త్రీనిఁ జంపి♦నట్టివా రేకుత్సి,తపద మొందువారొ ♦ దాని నీవు. ౨౩౫
క. చని పొందఁగలుగు దంచని, హనుమంతుం డిట్లు పలికి ♦ సాయుధులగు నా
వనచరులఁ గూడి క్రోధం,బున రావణిపైకిఁ బూనిక్రఁ ♦ బోయెన్ ద్వరతోన్.
చ. బల మలరారఁ బైఁ బడఁగఁ ♦ బౌరుష మూనియె వచ్చుచున్న యా
బలముల నంజనాతనయు ♦ బాహుబలాఢ్యులు భీతిదుల్ సురా
రుల భటు లప్డు దాఁకి కడు ♦ రూక్షముగా నని సేసి యంతటన్
నిలిపిరి; శక్రవైరియును ♦ నిర్భరబాణసహస్ర మొక్కటన్. ౨౪౫ 3626
చ. ధనువునఁ గూర్చి వైచి యతి♦దారుణరీతిని వానరౌఘముం
వనటను బొందఁజేసి కపి♦వర్యునిఁ బావనిఁ గాంచి పల్కె ని
ట్లని; హరినాథుఁ డారఘువ♦రాన్వయుఁ డీవును యన్నిమిత్త మీ
దనుజపురంబుఁ జేరితిరొ ♦ తన్మిథిలాత్మజ నిప్పుడే యిటన్. ౨౭ 3627
తే. నీవు చూచుచు నుండంగ ♦ నే వధించు
వాఁడ వనచర! యాసీతఁ ♦ బ్రథమమునను
చంపి యవ్వల రామల♦క్ష్మణుల దుర్మ
తిని విభీషణు సుగ్రీవు ♦ నిను వధింతు. ౨౮ 3628
క. వనచర! స్త్రీలవధింపం, జన దని చెప్పితివి గాదె ♦ శాస్త్రోక్తముగాఁ
గను, బదు లిడువాఁడను నే, విను మెయ్యది శత్రువులకుఁ ♦ బీడాకరమౌ. ౨౯
ఆ. అద్ది యెట్టిదైన ♦ నాచరింపం దగుఁ, దప్పకుండఁ గానఁ ♦ దరుణి దీనిఁ
జంపువాఁడ ననుచు ♦ శ్వసనజునకుఁ జెప్పి, యప్పు డేడ్చుచున్న♦యవనితనయ.
తే. మాయచేఁ జేయఁబడిన య♦మ్మానిని శిత
ధారగల ఖడ్గముం గొని ♦ తనకరమున
నఱికె; మిక్కిలి ప్రియదర్శ♦నయుఁ దపస్వి
నియుఁ బృథుశ్రోణియు నగునా♦నెలఁత నిట్లు. ౩౧ 3631

క. దనుజోత్తముఁ డగు రావణు,తనయుం డుపవీతమట్లు ♦ తగ నఱికిన మే
దినిఁ బడెఁ దుండములై; సీ,తను నీవిధిఁ జేతులారఁ ♦ దాఁ జంపి తమిన్.

క. దనుజుం డిట్లు వచించెను, హనుమంతునితో సమర్ష ♦ నారఘుపతిభా
ర్యను జంపినాఁడ నే నిదె, కనుమా! జానకియుఁ దెగియెఁ ♦ గాదే? యిచటన్.

ఆ. ఇంక మీప్రయత్న♦మిది యెల్ల విఫలంబె,యయ్యె; ననుచుఁబలికి♦యాతఁడాత్మ
కరయుగమున ఖడ్గ♦పరుషధారను సీత, నఱ్ఱైనఱికి హృష్టుఁ♦డగుచు నంత. 33౫

క. అరదమ్మున నుండియె భీ,కరనాదము పరఁగఁ జేసెఁ; ♦ గడు దాపున సం
గర మొనరింపను నిలిచిన,హరు లెల్లను రావణుని ప్రి♦యాత్మజుఁ డెలమిన్.

క. తనమట్టును దుర్గమువలె, దనుజులు గనుపట్టుచుండఁ ♦ దన్మధ్యమమం
దున నుండి నోరు పెద్దది,గను జేసి యొనర్చిన ధ్వనిఁ ♦ గడు విని రాత్రిన్.

చ. జనకజ నిట్లు త్రుంచి మది ♦ సంతస మందుచు నుబ్బుఁ గాంచె నా
దనుజవరాత్మజుండు; ప్రమ♦దంబునఁ దేలెడువానిఁ గాంచి యా
వనచరులున్ విషణ్ణులయి ♦ బాగుగ ముందును వెన్కఁ జూడకే
చనిరి సబాష్పనేత్రములు ♦ చాలవిలోలములై కనంబడన్. 3౬ 3637

ఎనుబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౮౨ - వ సర్గము.

{ హనుమదాదులు రామునిచెంతకేగ నింద్రజిత్తు నికుంభిలయందు హోమము చేయుట. }

చ. వనచరు లిట్టు లయ్యశని♦భంగి భయంకరమై చెలంగు నా
దనుజునిసింహనాదమును ♦ దా రొగి వించు భయంబునన్ జవం
బున దెసలం గనుంగొనుచుఁ ♦ బోయిరి; వాయుతనూజుఁడున్ భయం
బునను విషణ్ణవక్త్రులయి ♦ పొల్పఱఁ దోఁచినరీతిఁ బాఱున
వ్వనచరులన్ మహార్తులను ♦ బల్కె మనంబున ధైర్య మూనుచున్. ౨ 3638

క. వనచరులారా! మోములు, వనటం గుందంగ మీరు ♦ బవరంబున మీ
ఱిన యుబ్బ దక్కి పాఱం, జనునే? శూరత్వ మిపు డె♦చటి కేగెనొకో?. 3

చ. అని యొనరింప నేఁ జనుదు ♦ హాయిగ రండు మహాహవంబులన్
ఘనయుశ మొందు శూరులకు ♦ గర్హ్యము యుద్ధము వీడి పాఱఁగా;
నను హనుమంతుపల్కులకు ♦ నక్కపు లాత్మల హర్ష మందుచుం
దనువులు పుల్కలం గను ను♦దారమహీధరశృంగవృక్షముల్. ౪ 3640

చ. కరములఁ బట్టి నిల్చిరి; త♦గం గపిసింహులు గర్జనంబులన్
సురరిపులన్ వధింపఁగను ♦ చొప్పడు త్రోవను బోయి; రప్పుడా

హరివరుఁ బావనిం గొలిచి ♦ యాతనివెంటనె పోయి రట్టిసం
గరము నొనర్ప; వాయుజుఁ డ♦ఖండబలంబున నాల్గుప్రక్కలన్. ౬౫ 3641

ఆ. కపులు చుట్టుముట్టి ♦ కడువడి నడువఁగా
మంట లలరు దహను ♦ మాడ్కి శత్రు
బలములను దహించె; ♦ బ్రళయకాలంబునఁ
బ్రజలఁ జంపు యముని♦భంగి హనుమ. ౭ 3643

క. వనచరబలపరివృతుఁడై, దనుజులతో సంగరంబుఁ ♦ దా సలిపె; మరు
త్తనయుఁడు క్రుధయుఁ డొకం,బును బెనఁగొనవైరియరద♦మున భూరిశిలన్.

ఆ. పడఁగ వైచె; నంతఁ ♦ బైకేగుదెంచెడు,శిలను సారథియును ♦ శీఘ్రము గని
తాను జెప్పినట్లు♦గా నడచుమహాశ్వ,ములను గట్టియున్న ♦ లలితరథము. ౯౫

క. తొలఁగించెఁ గడున్ దూరము, శిల యది యాయింద్రజిత్తుఁ ♦ జెందక రథమం
దలరెడు సారథిఁ జంపక, ఫలరహితముగాఁగ వైవఁ♦బడి యట ధరణిన్. ౧౦౫

తే. పగులఁ జీలిచికొనుచును ♦ బలిని కేత
నమును జొచ్చెను; బవనత♦నయుఁడు పెనుశి
లను దగన్ వైవ రక్షోబ♦లములు వనట
నందె యాశిల ధరఁ బడు♦నపుడు మిగుల. ౧౧౫ 3646

ఆ. దానిక్రిందఁ బడుటఁ ♦ దనువులు నలఁగుట,ముద్దయైరి; ప్లవగ♦ముఖ్యులెల్ల
రవము లట్టె చెలఁగ ♦ రావణిపై కేగి, రట్టె *నూఱులుగ మ♦హాబలముల.

సీ. గురువీర్యలును భయం♦కరవిక్రములునగు నవ్వానరులు యుద్ధ♦మందు నింద్ర
వైరిపై గొప్ప మ♦హీరుహంబుల గిరిశిఖరంబులఁ గొని వై♦చిరి; మఱియును
దరుశైలవృష్టిని ♦ నరులమీఁదం గురియించుచు నార్చుచు ♦ నెన్నో రీతు
లగురవంబుల మహా♦హావము రాక్షసులతోనొనరించి;రురువీర్య♦మునఁ జెలంగు

తే. కపులు సత్తువకొలఁది వృ♦క్షములఁ గొట్ట
భయదరూపులు రాక్షసుల్ ♦ బవరమందుఁ
బొరలి; రంతట స్వబల మా♦హరిబలార్ది
త మగుటం గాంచి క్రుద్ధుఁడై ♦ దనుజవరుఁడు. ౧౬ 3648

క. కరమున విలు దాలిచి యా, పరసేనలపైకి నడచె; ♦ బహువారము లా
సురవైరివిక్రమము సం,గరమునఁ గనఁబఱచియుండెఁ ♦ గావున నపుడున్. ౧౭

క. బలములు తనుఁ జుట్ట వెసం,గలనునకున్ రాఁగ బాణ♦కాండంబుల ను
జ్జ్వలరీతిం బరఁగించుచుఁ, బొలియించెం గపిమృగేంద్ర♦ములఁ బెక్కింటిన్.

ఆ. అతనివెంట నున్న ♦ యసురులు శూలాళ
ములను బట్టసగణ♦ములను ఖడ్గ

---

* ఈ మధ్యభావం చ్ఛుతశ్లో పదంతః-అనిషూ.

కూటముద్గరములఁ ♦ గోఁతుల సత్వంబుఁ
బూని కొట్టి; రంతఁ ♦ బొలుచు హనుమ. ౧౮౪ 3651

క. తనబల మలరఁగఁ బోదెల, ఘనశాఖలఁ జెట్లు శిలలఁ ♦ గైకొని భీతిం
గనఁబఱచు కార్యములఁ జే,సిన దనుజులతోడ ననిని ♦ జేసెం గడఁకన్.

ఆ. విక్రమమున వైరి♦వీరుల హనుమంతుఁ, డట్టు లాపి వనచ♦రాళిఁ గాంచి
సరగ నీబలంబు ♦ సాధింపఁ దగినది, మనకుఁ గాదు ఫలము ♦ గనఁగఁ బోము.

క. మన మందఱ మా శ్రీరా,మునిప్రియ మొనరింపఁ గోరి ♦ ముదమునఁ బ్రాణా
ళిని గూడ నెంచ కుర్విప,యిని బోరలుచు నెట్టులైన ♦ నెవ్వతికొఱకై. ౨౧౪

క. అని చేయుచు నున్నామా, జనకజ యాసాధ్వి తెగె న♦సాధుదనుజపు
త్త్రునిచేత; నీ కువార్తను, జని రాఘవునకును తపన♦జనికిని నిపుడే. ౨౨ 3655

క. తెలుపుద మారామాదులు, తలపోయుచు దీని కేమి ♦ తలఁతురొ చేయన్
గలనున మన మిద్దానినె, కలిసి యొనర్పంగఁ దగును ♦ గాదే యనుచున్.

చ. హనుమ వచించి యవ్వనచ♦రాళిని యుద్ధమునుండి మాన్పి నె
మ్మనమున భీతినే గనని ♦ మానిసి గావున మెల్లమెల్లఁగాఁ
జనియెను సేనలం గలిసి; ♦ శక్రవిరోధి దురాత్ముఁ డొట నా
హనుమయు రామచంద్రుకడ ♦ కల్లన పోవుటఁ గాంచి తానునున్. ౨౮

తే. *చనియెఁ జైత్యనికుంభిలఁ♦కును నియతిని
హోమముం జేయ; నిట్లేగి ♦ యుద్యమమున
దేవతాలయ మొంది మ♦దిన్ సుభక్తి
తనర హోమము చేసె శా♦స్త్రవిధి మీఱ. ౨౫ 3658

సీ. యజ్ఞభూమిని నగ్ని♦యం దింద్రజిత్తట్లు సవిధిహోమమును మాం♦సమునరక్త
మునను జేయఁగ నగ్ని♦యనుమహావిస్ఫులిఁగోని ప్రజ్వరిల్లెను;బృహా♦ద్భానుఁడంత
రక్తహోమవితృప్తి ♦ రాజిల్లుచున్ లేచి తీవ్రమ్ముగా మండి ♦ దెసల నంటి
సంజ రంజిల్లు భా♦స్కరుఁ బోలి కనుపట్టె; నంత నింద్రారి శా♦స్త్రానుసార

తే. పద్ధతులఁ జక్క నెఱిఁగిన ♦ పండితుండు
కనుక దనుజులకున్ మేలు ♦ గలుగ వేల్చె
నంతట నయానయజ్ఞులౌ ♦ నసురులు గను
చుండి రద్దాన లోపంబు ♦ లుండ కుండ. ౨౮ 3659

ఎనుబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

* గత శ్చైత్యనికుంభిలామ్-అనిమూ.

౮౩ - వ సర్గము.

-:o:- సీతామృతిని విని రాముఁడు చింతింప లక్ష్మణుం డూరార్చుట. -:o:-

చ. దనుజులు వానరుల్ మిగుల ♦ దారుణరీతిని జేయుచున్న యా
యునిని జనించినట్టి తుము♦లారవముల్ విని జాంబవంతుఁ డెం
దునకయి యో సమీపమునఁ ♦ దోఁచిన రాముఁడు పల్కె నిట్టులా
తనిఁ గని; దుష్కరాహవము ♦ తా హనుమంతుఁడు చేయునట్లుగన్. ౧

క. మనమునకుం దోఁచెడు నెట్లన భీకరముగ మహాయు♦ధాళిధ్వనియున్
వినఁబడుచున్నది చెవులకుఁ;, గనుకన్ భల్లూకనాథ! ♦ కడు వేగముగన్.

తే. నీదుసేనలతోఁ గూడి ♦ నీవు వేగ
చనుము కపివర్యుఁడైన యా♦హనుమ యొంటి
సంగరము చేయుచుండుట ♦ సాయపడుము
నాఁగ భల్లూకసముదయ♦నాథుఁ డట్లు. ౩ 3662

క. తనకున్ శ్రీరాముఁడు చేసిన యాజ్ఞను దలను దాల్చి ♦ సేనావృతుఁడై
చనియెను బశ్చిమద్వారంబునఁ గలహనుమంతుఁడో యటకుఁ♦బోంగెడు కాంక్షన్.

క. వనచరు లెల్లను యుద్ధంబును నొనరిచి యలసి యూర్పు♦పుంజము లెల్లన్
గనఁబడఁ దనుఁ బరివేష్టింపనురాఁ ద్రోవఁ గనె హనుమ ♦ భల్లుకపతియున్.

చ. హనుమయు నీలమేఘనిభ♦మా తను వొప్ప భయంకరంబుగా
నని నొనరింప నాయితము♦నై చనుదెంచెడు భల్లుకాళినిం
గనుఁగొని త్రోవనే మరలఁ♦గాఁ దగు వెన్కకు నంచుఁ జెప్పి రా
మునికడ కేగెఁ దాను; *యశ♦మున్ విలసిల్లఁగ నున్న యాతఁడున్. ౬

చ. హరిబలముల్ తనుం గొలిచి ♦ యార్తిని గుందుచు వెన్క రాఁగ భూ
వరుఁ గనఁ బోయి వేగముగ ♦ వంతను బొక్కుచు నిట్లు పల్కె; నో
యరిజనకాల! మేము సమ♦రాంగణమందున విక్రమించుచున్
సురరిపులన్ వధింపఁగను ♦ జూచుచు ముందట నుండు నంతలోన్. ౭ 3666

తే. రావణాసురుపుత్త్రుండు ♦ రమణ సీతఁ
బట్టి తెచ్చి రథంబునఁ ♦ గట్టి యామె
యేడ్చుచుండఁగఁ జంపె మా♦యెదుట; వైరి
సూదనా! తద్వధంబును ♦ జూచి నేను. ౮ 3667

చ. మనసు చలింప దుఃఖమును ♦ మాటికి మాటికిఁ బైకొనంగ నే
పనియును దోఁప కివ్విధముఁ ♦ బల్కఁగ వచ్చితి; నంచుఁ జెప్ప నా
హనుమనుడుల్ చెవిం బడఁగ ♦ నారఘురాముఁడు శోక మొంది యొ
య్యన హతమూలభూమిరుహ ♦ మట్టులు మూర్ఛిలి నేలపైఁ బడెన్. ౯

---

* సన్నికర్ష ర మహాయశాః-అనియూ.

క. సురతుల్యుఁడైన యారఘు, వరుఁ డుర్విం బడఁగఁ గాంచి ♦ వనచరముఖ్యుల్
పరుగెత్తి యచ్చటికి వచ్చిరి నాలుగు దెసలనుండి ♦ శీఘ్రము యాత్రికా. ౧౧

తే. ఉచ్ఛిఖంబులు మండుచు ♦ నున్న యగ్ని
కరణిఁ దేజంబునం జేరఁ♦గాఁ దరంబు
గాని యారామునిం దేర్పఁ♦గా సరోజ
కువలయసుగంధిజలములఁ ♦ గురిసి తడుప ౧౨ 3670

క. మనమును దహించుదుఃఖం, బున లక్ష్మణుఁ డారఘూత్త♦ముని నవ్విష్ణుకా
దన బాహువులకా గైకొని, యనియెను; హేత్వర్థసువచ♦నాళి నతనితోకా.

సీసమాలిక:—

*తండ్రివాక్యమును సా♦ర్థకముగఁ జేయుధర్మపథంబునకా దృఢ♦మనసుతోడ
నిలుచువాఁడవు మహీ♦శల మెల్లఁ జేఁ జిక్కి దానిఁ బోఁగొట్టిన ♦ తల్లివంటి
కైకయందును భూమి♦కాంతునియందును మనసునఁ గలుషత్వ♦ మనఁగ లేని
విజితేంద్రియుండవై ♦ వెలయువాఁడవు,ధర్మమతివియునగునిన్ను♦నతులితమగు
ధర్మము తాను స♦త్యముగఁ గార్యపువేళ లేనియట్టిది యగుఁ ♦ గాన వ్యసన
ములనుండి కాపాడఁ♦గలది గాదయ్యెను; నట్లె యధర్మ మ♦నర్హమగుసుఖముఁ
బోఁగొట్టఁ దగినదై ♦ పొలిచియు నయ్యదియును లేనిదే కావు♦ననుదురాత్ముఁ
డైన రావణుని సు♦ఖాళిని వారింపఁ జాలకున్నది; రఘు♦సత్తమ! యిఁక
ధర్మ మధర్మము ♦ ధరణి లేవనుటకుఁ గలప్రమాణము లెవ్వి? ♦ గలిగినయెడఁ
బ్రత్యక్షమా! యది ♦ బహుభంగిఁ గాఁదగు ననుమానమా?శబ్ద♦మనఁగఁదగిన
యట్టిప్రమాణమా? ♦ యని యందువేమొ! ప్రత్యక్షమ్ము గాదెట్టు♦లన్నవినుము
స్థావరజంగమా♦త్మకపదార్థంబులు ప్రత్యక్షముగఁ గంటఁ♦బడుచు నుండు
మాడ్కి ధర్మము నధ♦ర్మంబును దెలియుట లేదు గావున నవ్వి ♦ లేని వనియె
నామనోనిశ్చయం; ♦ బో మహీపాలకా! స్థావరవస్తు వే♦సరణిఁ దెలియఁ
బడుచున్నదో యట్లు ♦ ప్రతిజంగమపదార్థ మగపడుచున్నది♦యె గద; ధర్మ
మట్టు, లధర్మము ♦ నగపడుటయె లేదు మఱి యివ్వి యుండిన♦మహిని స్థావ
రముగనో, మఱి జంగ♦మముగనో యుండంగవలయు నట్టులు లేని ♦ వౌటనవ్వి
ప్రత్యక్షములు గావు ♦ పరమధర్మంబతీంద్రియము య్యుండిన♦నయగుణాఢ్య!
నినుఁ బోలు ధర్మచి♦త్తునకు నాపద లేకయే యుండు దనుజున ♦ కేసుఖంబు
గలుగక యుండును; ♦ లలితగుణాకరా! ఫలము ధర్మాధర్మ♦ములకు సుఖము
వ్యసనంబు కాన న♦వ్వానిని బట్టియే యవి యున్నవని మన ♦ మరయవచ్చు
ననుమానమున నన్న ♦ దనుజేంద్రుఁడగు రావణాఖ్యుఁడధర్మయు♦క్తాంతరంగుఁ

* శుభే వర్త్మని తిష్ఠంతమ్ ..ఇత్యాదిశ్లోకాష్టకమునకు వ్యాఖ్యానకర్తలు వ్రాసిన యర్థము సమగ్రముగాఁ దెనుఁగునఁ జేర్పఁబడిన దని గ్రహింపందగు.

డగుఁ గాన వ్యసనంబు ♦ నందంగ వలయును ధర్మంబెయున్నచో ♦ ధర్మయుక్తి
నలరునీ కివ్విధి ♦ వ్యసనంబు లేకుండవలయు నియ్యవియు ని ♦ ట్టులుగ లేమి
ననుమానమునను ధ ♦ ర్మాధర్మములు గల వని చెప్ప వీలులే; ♦ దరసి చూడఁ
గా నధర్మిష్ఠుఁడౌ ♦ క్రవ్యాదపతికిని వ్యసనమే లేకుండ ♦ గ సుఖ మలరి
యుండుట ధర్మచి ♦ త్తుండవౌ నీకు దుఃఖము గల్గి యుండుటఁ ♦ గనుఁగొనంగ
నిలను ధర్మ మధర్మ ♦ ఫలము, నధర్మంబు ధర్మఫలంబు ని ♦ త్యము విరుద్ధ
ముగ నిచ్చుచున్నవి ♦ యె గనుక ఫలములఁ బట్టియు నివి యుండ ♦ వచ్చు ననుచు
ననుమానమునను సి ♦ ద్ధాంతమ్ము చేయంగ నలవిగా కున్నది ♦ తలఁచి చూడ
ధర్మము చేయంగ ♦ ధర్మఫలంబయి తగుసుఖ మబ్బునా? ♦ దారుణ మగు
నట్టి యధర్మము ♦ నాచరింపఁగ దాని ఫలముగు దుఃఖము ♦ గలుగునో? యని
తలఁచెద వేమొ? మి ♦ క్కిలి యధార్మికు లెవ్వ రగుదురో యవ్వారి ♦ కయ్యధర్మ
ఫలము గల్గునయేని ♦ పరమధార్మికు లెవ్వ రగుదురో వారికి ♦ నట్టి ధర్మ
ఫలమె కల్గునయేని ♦ పరమధార్మిక సుజనులకు సుఖంబును ♦ గలుగు ననియు
మఱి యధర్మము సేయు ♦ మనుజులకుఁ దుఃఖ మబ్బు నటంచను ♦ నరయ సిద్ధ
మగునుఁ గదా యట్లు ♦ లగపడకున్నది ధర్మహీనులకు న ♦ ర్థములు పెరిగి
కలుగుచున్నది సుఖం ♦ బిల ధర్మనిరతులౌ జనులకు దుఃఖమే ♦ కనఁబడియెడు
నిట్లు లీఫలము లీ ♦ యీరెండిటికి నియతములు గాకుండుటఁ ♦ దరము గాక
యున్నది సిద్ధాంత ♦ మొకరీతిఁ జేయంగ; రామచంద్రా! యధ ♦ ర్మమునఁ బాపు
తే. లార్తి నొందుదు రేని పు ♦ ణ్యాత్ము లెల్ల, ధర్మసుఖితు లగుదు రేని ♦ దలఁపఁగ వధ
కర్మరూపముగఁ దగు న ♦ ధర్మము సుఖ, కర్మరూపముగా నున్న ♦ ధర్మ మవని.

*క. జనియించి మూఁడుక్షణములె, గనఁబడునవి గానఁ బిదప ♦ క్షయమందు; హతం
గనునట్టి యధర్మంబే, మనుజుని వధియించుఁ జెపుమ ♦ మానవనాథా!. ౨౧౫

క. హతమగు ధర్మము మే లెవ్వి, తమున నెవ్వరికిఁ గూర్చు? ♦ విశ్వాధిప! యీ
గతి సుఖదుఃఖములను నీ, క్షితి నొనఁగుటఁ గల వవనుచుఁ ♦ జిత్తములలరన్.

తే. పలుకు శబ్దప్రమాణము ♦ పాటిగాదు;
కర్మములు క్షణహతినొందుఁ ♦ గాక వాని
చేత నారాధితయగుచు ♦ జెలఁగు దేవ
తయె ఫలప్రదయగునని ♦ తలఁతు వేమొ?. ౨౨ 3675

క. జనుఁ డెవఁ డా దేవతచే, తను బాధల నందువాఁడు ♦ తాఁగానీ, యే
రిని బాధ నందఁ జేయం, గను దానే శక్తుఁడగుట ♦ కలుగున యేనిన్. ౨౨౪

తే. అదియొ పుణ్యపాపంబుల ♦ నవనియందుఁ
దాను జేయించుచున్నదె ♦ యైన యెడలఁ

---

* ౨౧-౨౨-౨-3 శ్లోకములవ్యాఖ్యాభిప్రాయ మిట వ్యక్తము.

పాపపుణ్యఫలంబులై ♦ పరఁగు దుఃఖ
సుఖము లాదైవముననె పొందఁ ♦ జూచుఁగాని. ౨౩ 3677

తే. చేయువానిని బొందవు; ♦ శ్రీరఘువర!
కర్మభవమై యపూర్వమా ♦ ధర్మమె ఫల
ముల నొసంగు నటందువా? ♦ యిల నెటు నను
మానమునఁ జేటపడక యె♦మ్మాడ్కిఁ గనిన. ౨౪ 3678

క. కనులకుఁ దోఁపక శత్రుం, డనలుండను నర్థవాద ♦ మాదృతిమీఱం
గనఁబఱచు వాక్యములచే,తను గమ్యంబైన సత్తు ♦ తాఁగాక తగన్. ౨౫

తే. ఉన్నయట్టి యపూర్వమై ♦ యొప్పుధర్మ
మునను శ్రేయస్సు మిక్కిలి♦గను పహింప
శక్య మెట్లగుఁ?; జెపుమ, యో♦శత్రుకాల!
సత్పురుషభూషణా! మదా♦శయము వినుము!. ౨౬ 3680

సీసమాలిక:—

*ధర్మమునం దగు ♦ నిర్మలవస్తువేయున్న ధార్మికుఁడవై ♦ యొప్పునీకు
నశుభ మెన్నటి కెట్టు♦లైనఁ గల్గదు నీవు ధర్మిష్ఠుఁడవయియుఁ ♦ దత్ఫలసుఖ
మును బొంద కీదుఃఖ♦మును బొందినాఁడవు గనుక నాధర్మమె♦క్కరణి మదిని
దలఁచిన లేదని ♦ తగ నిశ్చయించితి; నింద్రియంబులకు న♦దెట్టులైనఁ
గనరానిదాటఁ జ♦క్కని ధర్మ మది పౌరుషమునాశ్రయించి ఫ♦లమునొసంగు
నది చేయనందున ♦ నాధర్మఫలరూప మగుసుఖమెటులబ్బు ♦ ననెద వేమొ?
యటులైన నిరపేక్ష♦మై ధర్మమేకార్యమును జేయఁజాలని ♦ దనఁగఁ దగును
గనుక నయ్యది యెట్టి♦పనినైన సాధింపఁ బౌరుష మూఁతగాఁ ♦ బట్టుకొనఁగ
వలసిన దగునట్టి ♦ భంగిని నియతిమాలినదాట నట్టిదా♦నినె ప్రధాన
మనుచు సేవింపరా ♦ దని నాదునిశ్చయంబగుఁ;గార్యసాధన♦మందుఁ బౌరు
షమునకు ధర్మము ♦ సత్త్వహీనంబగునట్టిదె యైనచో ♦ ననఘ! దాని
మాని యి త్తఱిని ధ♦ర్మమునందు వర్తించునట్టులు పౌరుష♦మందు నడువు;

తే. మరినిషూదన! సత్యవా♦క్యమునె ధర్మ
మందురు గదా మహారాజ్య♦మందు నిన్నుఁ
బట్టభద్రుని జేసెదఁ ♦ బరమముదము
న ననిచేయకపోయె జ♦నకుఁడు గాన. ౨౭ 3681

క. అనృతము పల్కినవాఁడగు, ననుపమకళ్యాణగుణుని ♦ నగ్రతనూజున్
నిను వనమునకుం బంపుట, మనమునఁ గృపలేనివాఁడె ♦ మనతండ్రియగున్.

క. కనుకన్ జనకుని గట్టం, జనుఁగద; పితృవాక్య మేను ♦ జరపెద ననిచె

* యది సత్యాన్యథ్వతాం ముఖ్య-అనునిశ్లోకత్రయసమగ్రార్థ మిట విదితము.

ప్పిన నీవు మొదటివాక్యం,బును బాలింపంగ రాజ్య♦మును గొని దానఁ. ౨౮

క. జనకునిసత్యమ్మును ద,ప్పనివానిగ నేల కట్టు ♦ పఱుపవయితివో
వెనుకఁ జెప్పిన జనకుని, వనయాత్రావిషయమైన ♦ వాక్యము మిగులఁ. ౨౮

తే. సార్థకము చేసితివి గాన ♦ నరయ నీవు
సత్యమును గొంతపాలించి ♦ సరగఁ గొంత
చక్కఁ బాలింపవైతివి; ♦ శత్రుభయద!
వినుము ధర్మ మధర్మముం♦డినవె యైన. ౨౮ 3685

*సీ. ఆచరింపందగు ♦ నది ధర్మమేయనిగాని యధర్మమే ♦ కడఁగి యాచ
రింపఁగఁ దగునను ♦ రీతిని గాని నియమము లేదప్పటి ♦ ననువగునటు
లీరెంటిలో దేని ♦ నేనాచరింపనౌనది యెట్టులన ధర్మ ♦ మాశ్రయింపఁ
దగనేని వజ్రముఁ ♦ దాల్చు శతక్రతు వింద్రుఁడు మునియయి ♦ యొసఁగువిశ్వ
తే. రూపునిం జంపి యధ్వర ♦ మాపగిదిని, జేయఁగాఁ దగ దమ్ముని♦శ్రేష్ఠుఁ జంప
కయ సవంబును జేయును♦గదయధర్మ,మేయనుష్ఠింపఁ దగునది♦యేని యపుడు.

క. మునిఁ జంప యధర్వము చే,యను దగ దమ్మునినె చంప♦నౌ క్షత్రియధ
ర్మనియతి నెఱిఁగిన నింద్రుం,డనఘా! యారెంటిఁ జేసె ♦ నటు గావున నే. ౨౯

క. నరపతిసమయము మదిలో, నరయుచుఁ దగినట్లు రెంటి♦ననువుగఁ జేయఁ
వరమగు ధర్మాధర్మము,లరహిఁ నియమమ్ముగా ని♦లాపతి యొకటఁ. ౨౯౧

క. అనువర్తింపక యొకదా,నినె వేర్వేఱుగను దోఁచు ♦ నియతి ననుష్ఠిం
చినచో నవికర్తను జెఱ,చును గావున నియతిమాని ♦ క్షోణీశ్వరుఁడుఁ. ౨౯౪

ఆ. కాలమునకుఁ దగిన ♦ కరణిఁ గార్యమ్ముల
ధర్మమునకు మఱి య♦ధర్మమునకుఁ
దగినయట్లు చేయఁ♦దగు; నిన్నుఁ గాంచిన
నక్కటా యటంచు ♦ నాత్మఁ గలఁగు. ౩౦ 3690

క. అనుకూలమైన రీతిని, గని ధర్మాధర్మములఁ ద♦గం జేయుట చ
క్కని ధర్మమనుచు నామత, మనఘా! ధర్మము ప్రధాన ♦ మదిగాకున్నఁ. ౩౦౧

తే. అప్రధానముగా నైన ♦ నద్దినీకుఁ,గలుగ దాధర్మమూలము ♦ వెలయునర్థ
మట్టి రాజ్యము చేఁ జిక్కి♦నపుడు మాని,వచ్చుటను బోవ నడచితి♦విచ్చమీఱ.

సీ. మూలము ఛేదింప ♦ నేలీల ధర్మము గలుగుఁ;గొండలనుండి ♦ గలుగునదులు
ప్రజలనుండి గ్రహించు ♦ పన్నులోనగువానివలననే వృద్ధిని ♦ వరుసఁగనిన
యర్థమువలన మూ♦లాంతము గాకుండ యజ్ఞముఖక్రియ ♦ లలరుచుండు;
నర్థహీనుండయి ♦ యల్పతేజుండయి పురుషుఁ డేకార్యముల్ ♦ పూనిచేసి

* యది ధర్మో భవే ద్భూతో అధర్మో వా పరంతప, తన్మహత్వా మునిం వజ్రీ కుర్యా దిజ్యాం శతక్రతుః-అనియూ. దీనియర్థమెల్ల నిట వివృతమని యెఱుంగునది.

తే. నన్ను నవన్నియు గ్రీష్మంబు ♦ నను:గునదుల
కరణి క్షీణించుచున్నవి; ♦ ధరణి నర్థ
లోపమున ధర్మమరయంగ ♦ లోప మగుట
గాక దోషంబు నయితము ♦ గలుగు రామ!. 33 3693

చ. ధనమును నాశ మొందునటు ♦ తానొనరించినవాఁడు పూర్వ మా
ధనము గలప్పు డన్వహము ♦ తద్దయు హాయిగ వృద్ధినొంది యా
ధనము నశింపఁగా వెతలఁ ♦ దాళఁగఁజాలకయే సుఖంబు నా
త్మను దగఁ గోరి దానికయి ♦ ద్రవ్యముఁ బాపపథంబు చొప్పునన్. 33౪

తే. తా సమార్జింపఁ గోరును ♦ దాన దోష
ములును గల్గును; నెవరికి ♦ నలరు ద్రవ్య
మతనికే మిత్రులందఱు; ♦ నర్థయుతున
కందఱును బాంధవులు సుమీ! ♦ యనవని రామ!. 3౮౪ 3695

క. ధనమున్నవాఁడె పూరుషుఁ, డనఁబడు ధనమున్నయాతఁ ♦ డగుఁ బండితుఁడున్
ధనయుతుఁడె విక్రమాఢ్యుఁడు, ధనవంతుఁడె బుద్ధిశాలి ♦ ధాత్రీనాథా!.

క. ధనయుతుఁ డదృష్టముం గల, మనుజుఁడు శీలాదికముల ♦ మహితుఁడునగుఁ జూ!
ధనమును వదలిన మిత్రా,దినిఖిలముం గానరాదు ♦ తెల్లము రామా!. 3౬

తే. అంతయే గాక దోషంబు ♦ లబ్బుననుచు
విప్పి చెప్పితిఁగాదె? యో ♦ వీర! రాజ్య
మును విడిచితివి గద? దాన ♦ ఘనగుణనుది.
యున్న దని మాన బుద్ధి నీ ♦ కొదవె నొక్కొ?. 3౭ 3698

సీ. ధనమున్నవానికే ♦ తగనర్థ కామప్ర,యోజనములు మఱి ♦ యు నితరంబు
లైన నన్నియుఁ జక్క ♦ నై లభియించును ధనహీనుఁడేశ్రే,య ♦ మునుమనమునఁ
బొందఁగోరిన ధనం ♦ బును బొంద నెంతియత్నము చేసినను బొందఁ ♦ దరముగాదు
కామహర్షమ్ములు ♦ గర్వమ్ము ధర్మకోప,శమ,దమంబులు ♦ పరఁగు నివ్వి

తే. ద్రవ్య ముండిన; వినవయ్య ♦ ధనముగల్గ
వానిఁ బాటింప కాత్మఁ గే ♦ వలము ధర్మ
మునె సమాశ్రయముగ నమ్ము ♦ మనుజున కిహ
సుఖము సుంతయు గల్గదు ♦ సుమ్ము రామ!. 3౯ 3699

క. విను మైహికసుఖతతి సా,ధనమగు ద్రవ్యంబు వారి ♦ ధరము లోగిని గ్ర
మ్మిన యపుడు సూర్యముఖ్యులు, కనఁబడనటు నీకు నవ్వి ♦ గానఁబడవు నూ!.

చ. జనకునిపల్కు మీఱఁగను ♦ జాల కరణ్యను వీడి కానసం
[illegible]మున వసియించి తీవిధిని ♦ బూనిక ధర్మము నాశ్రయించియే

ధనమున కాశ్రయంబయిన ♦ ధారణిరాజ్యము మానుకొంటఁ బ్రా
ణనికరముఖ్యయౌ సతిని ♦ నాఁడు హరించెను రావణుం డటన్. ౪౧ 3701

ఆ. ఐన దానికేమి ♦ గాని యిఁకం జేయఁ, దగిన దేది యనెదొ ♦ త్వత్కృతమున
నింద్రజిత్తుచేత ♦ నిపుడు ప్రాప్తించిన, యీమహావిపత్తు ♦ నిపుడు నేను. ౪౨

క. ప్రతికృతిచేఁ బోఁగొట్టెద, క్షితినాథా! లెమ్ము; పురుష ♦ సింహమ! సుదృఢ
వ్రత! దీర్ఘహస్త! లెమ్మా!, మతిమంతుని నిన్ను ధరణి ♦ మహనీయునిగన్.

తే. తెలియకున్నాఁడ వేమి? యీ ♦ తీవ్రదుఃఖ
మునకు హేతువే లేదు నీ ♦ కును బ్రియంబు
చేయుటకె పుట్టి నీచెంతఁ ♦ జేరియున్న
నేను సీతావధంబు వి ♦ ని మనమందు. ౪౩ 3704

తే. కోప మడరంగ నీయదె ♦ ఘోటకమద
హస్తిరథములతో దను ♦ జాధివిభుని
తోడ లంకను బాణాళిఁ ♦ జూడు కూల్చు
వాఁడ; సీతావధోదగ్ర ♦ వార్త వినుట. ౪౪ 3705

క. మనమునఁ దోఁచిన క్రోధం, బున ధర్మాధర్మములను ♦ బోఁద్రోసితి జ
క్కని విలఁ గాదని నీకిదె, యనఘా! ప్రియమాచరింప ♦ ననిఁ గూల్తుఁ బురిన్.

ఎనుబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౮౪ - వ సర్గము.

విభీషణుఁడు రాము నూరార్చి యింద్రజిత్తుపైకి లక్ష్మణుని బంపఁ బ్రార్థించుట.

చ. అనుచు సుమిత్రకూర్మిసుతుఁ ♦ డన్నపయిం గడు ప్రీతిగల్గుటన్
బనివడి నూఱడించుచును ♦ బల్కుచు ధైర్యము చెప్పుచుండఁగాఁ
గనుఁగొని యవ్విభీషణుఁడు ♦ కార్యములం జరపంగ సేనలన్
వినియతి నేర్పఱించి కడు ♦ వీరులు నల్లనికాటుకట్లు పొ
ల్చినతనువుల్ వెలుంగ బహు ♦ చిత్రమహాయుధధారులై తమిన్. ౧ 3707

క. తనుఁ గొల్చుచున్నమంత్రులు, దనుజులు నల్వురొగి రాఁగ ♦ దంతినివహయు
క్తిని బొల్చి యూథపతియయి, తనరుమహాహస్తివరువి ♦ ధంబున వచ్చెన్. ౨

క. తనమనము దుఃఖపూరం, బున మున్ను మహాత్ముఁడయ్యు ♦ భూపతిరాముం
డును బాష్పాకులనయనులు, గను వనచరులుంట నచటఁ ♦ గాంచె నతండున్. ౩

తే. మఱియు నిక్ష్వాకువంశ్యులౌ ♦ క్ష్మావిభులకు
సంతసముఁ గూర్చు నమ్మతి ♦ మంతు రాముఁ
డార్తి మోహము నొంది యా ♦ యనుజునంక
మునపయి శయనించియుండ ♦ నిమ్ములఁ గనుఁగొనె. ౪ 3710

క. దనుజేజ్యుఁ డంత శోకం,బునఁ బొక్కుచు సిగ్గునొంది ♦ భూపతియుంటన్
గని మదిలోనే దుఃఖం,బును గనుచున్ దీనుఁడగుచుఁ ♦ బోలినరీతిన్. ౮౪

తే. ఏమి యిది యంద అచ్చోట ♦ నిట్లు వగచు
చున్నవారని ప్రశ్నింప ♦ నన్నచెంత
నున్న లక్ష్మణుఁ డాదను♦జోత్తము మొగ
మును గనుంగొని సుగ్రీవు♦నిని గపులను. ౯౪ 3712

క. కనుఁగొని యశ్రుజలంబులు, కనులం గప్పంగఁ బలికెఁ ♦ గార్యము నల్పా
ర్థనియతిమీఱఁగ; సౌమ్యా, జనకజ నయ్యింద్రజిత్తు ♦ చంపె నటంచున్.

క. హనుమంతుఁడు వచియింపన్, విని రాముం డిపుడు దుఃఖ♦వృతచిత్తుండై
గనియెన్ మోహంబు; నటం, చని యింకను నేమొ పల్క ♦ నాయత్తపడన్.

చ. కనుఁగొని యవ్విభీషణుఁడు ♦ కార్యము మున్నె యెఱింగియుంట నా
తనిపలు కడ్డగించి యను; ♦ ధాత్రివరా! నిజమంచు నెంచి యీ
హనుమ వచించినట్టి పలు ♦ కారయ యుక్తము గాదటంచు నా
మనమునఁ దోఁచుచున్నయది ♦ మానినిఁ జంపుట కంధి నెండఁజే
సినయటులౌ, నశక్య మది ♦ సీతను జంపిన వార్త యేమనన్. ౬౪ 3715

క. గురుబాహూ! దుర్మతియగు, సురరిపునాశయము నాకుఁ ♦ జూపట్టెడు న
త్తరుణీమణిఁ గూఱిచి క,ర్బురపతి వధియించుపనికిఁ ♦ బూనఁడుసుమ్మీ!. ౯౪

ఉ. ఆతనిమేలు గోరి జన♦కాత్మజ రామునికిమ్మటంచు నే
నాతఱి నెంత వేఁడిన దు♦రాత్ముఁడు నాపలు కాలకింపఁడో
భూతలనాథ! యట్టిఁ డిది ♦ పూనునె? చేయఁగ నమ్మతించునే?
యేతఱినైన సామమున ♦ నే మఱి దానముచేత నేనియున్. ౧౦౪ 3717

తే. భేదమునఁగాని చూడ నా♦బిడఁ దరంబు
గాదు దండంబుచేత నిం♦క వశ మెట్టు?
లగును?; మఱి కృత్రిమోపాయ ♦ మదియు నెట్టి
దైన శక్యముగాదు భూ♦జానితిలక!. ౧౧౪ 3718

చ. విను మిఁక నింద్రజిత్తు తగు♦వీరులు వానరసేన నిల్పు లం
కను గనరాని హోమమును ♦ గ్రమ్మఱ విఘ్నము లేకయుండఁ జే
సిన జయ మబ్బు లేని యెడఁ ♦ జేకురు వంశవినాశనంబుగా
వున మన వానరాళిఁ బని♦పూనియె మోసము పుచ్చి చయ్యనన్. ౧౨

తే. అట నికుంభిలయను భూమి ♦ కరిగి యందు
నలరు దేవాలయమున హో♦మాదికృత్య
ముల నొనర్పంగఁ బూనె; ని♦మ్ముల నికుంభి
లాఖ్యభూమిని హోమంబు ♦ నమలవిధిని. ౧౨౪ 3720

క. ఒనరించి మరలి యరుదెం,చునయే నమరులును బూన్కి ♦ సురపతితో వ
చ్చినవాని మాఱుకొనఁగా, ననిఁ జాలరు; దానవేంద్రు ♦ నాత్మజుఁ డాత్మన్

తే. తాను హోమముచేయు న♦ త్తఱిని గవులు
విక్రమము చూప హోమము ♦ విఘ్నమగును
గాన నటుగాకయుండు మా♦ర్గముఁ దలంచి
వారి వంచింప నిమ్మాయఁ ♦ బన్నె నిజము. ౧౫ 3722

సీ. అది పూర్తి నొందించు ♦ నంతకు ముందుగ నచటికి సేనాస♦మన్వితముగఁ
జనుదము; పూరుష♦శార్దూల! యిది మిథ్య దీననే గల్గిన♦ది పరితాప
మిది దీనిమానుము ♦ నృప! నీవు శోకంబునను స్రుక్కియుండుటఁ ♦గని బలములు
సంతాపభరమున ♦ నెంతో కృశించెడు ధైర్యంబు పొదల స్వ♦స్థమతి వగుచు

తే. నిందె నీవుండు; మాతోడ ♦ నిబ్బలముల
వాహినీపాలకులఁ గూర్చి ♦ బవరమునకుఁ
బంపుమా లక్ష్మణుని; నర♦వర్యుఁ డితఁడు
శితశరమ్ముల నాయింద్ర♦జిత్తు ననిని. ౧౬ 3723

క. మానుకొనునట్లు లొనరిచి, యానిర్జరనాథవైరి ♦ ననికిం దెచ్చుం
గాన నతఁ డంత వధ్యుం,డౌ నజువరమునకు రామ! ♦ యరిజనభీమా!. ౧౭

ఆ. మిగులవాఁడులగుచు ♦ మేలగు పక్షియీఁ,కలను గట్టియుంటఁ ♦ గడుజవంబు
గలిగియున్న యితని ♦ కాండముల్ క్రూరత, గ్రద్దలాదియైన ♦ ఖగము లట్లు.

క. దనుజేంద్రతనయశోణిత, మును ద్రావంగలవు; దీర్ఘ♦భుజ! మును నముచిన్
దనుజేశ్యుఁ జంప వజ్రం,బును వజ్రిధరించినట్టి ♦ పోలిక నిపుడున్. ౧౯

తే. ఇంద్రజిత్తును జంపంగ ♦ నీశుభతమ
లక్షణుండయి తనరారు ♦ లక్ష్మణునిని
బంపు; మనుజేంద్ర! పగవానిఁ ♦ జంపువిషయ
మందు నాలస్య మొనరింప ♦ ననువుగాదు. ౨౦ 3727

క. కనుకన్ వేగిరపడఁదగు, ననఘా! నీవామహేంద్రు ♦ నట్లుగ నీవై
రిని సురరిపుఁ జంపంగా, ననుజున కాజ్ఞ నిడు కూడ ♦ దాలస్య మిఁకన్. ౨౧

చ. దనుజవరుండు హోమము ని♦తాంతవిధిన్ బొనరించి పూర్తిఁజే
సినయెడఁ దా నదృశ్యుఁడగుఁ ♦ జిత్రముగా సురదానవాళికిన్;
విను మఁహోమకృత్యమును ♦ వే పరిపూర్తి నొనర్చి యాతఁడే
యనికినివచ్చినన్ దివిజు ♦ లైనను బ్రాణములందు సంశయం
బును గనువారు కావుననె ♦ పూనఁదగుం ద్వర నోరఘూద్వహా!. ౨౨

ఎనుబదినాల్గవ సర్గము సంపూర్ణము.

౮౫ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణుని హనుమదాదులతోఁ గూడ నికుంభిలకుం బంపుట.

క. అనవుడు విభీషణోక్తిని, విని రాముఁడు శోకభార♦వివశుం డగుటన్
మనసునఁ జక్కఁ గ్రహింపం, గను జాలండయ్యె దానఁ ♦ గలయర్థంబున్. ౧

క. అరిపురనిషూదనుఁడు రఘు, వరుఁ డంతం గొంతవడికి ♦ స్వాంతస్థిరతన్
గర మొంది కపులచెంగటఁ, బరఁగుచు దాపునఁ జెలంగు♦వాని సుశీలున్. ౨

చ. కని వచియించె; నోదనుజ♦కాంత! విభీషణ! యిప్డు నీవు చె
ప్పినపలు కెద్దియో మరలఁ ♦ బ్రేమను బల్కుము దానిఁ జక్కఁగా
వినవలతున్ మనంబునకు ♦ విస్తృతిమీఱఁగ నెక్కునట్లుగా
నన విని వాక్యనైపుణము ♦ నందిన యాదనుజేశుతమ్ముఁడున్. ౩ 3732

క. పలికినమాటనె మరలం, బలుకంగాఁ బూని దీర్ఘ♦బాహూ! వీరా!
బలముల నెల్లేర్పఱుపన్, వలయునటం చీవు నాకుఁ ♦ బలికినరీతిన్. ౪ 3733

క. త్వరపడి యారీతినె భూ,వర! నిల్పితి; గుల్మములను ♦ వరుసగ విభజిం
చి రహిన్ నిల్పితి నెల్లెడ;, హరియూథాధీశ్వరులను ♦ న్యాయమురీతిన్. ౫

క. ఆయావిభాగములయం, దేయేవారలను నిల్ప ♦ హితమో యట్లే
నాయావారల నిల్పితి;, నోయతులయశా! యభీష్ట ♦ మొకఁడు గల దిఁకన్. ౬

ఆ. దాని విన్నవింతు ♦ నేనిప్డు వినుఁడు మీ, రూరకయె మహార్తి ♦ నొందుచుండ
మాహృదయము లల్లె ♦ మండుచున్నవి, తాపదహనుచేత ♦ దగ్ధములయి. ౭

క. మీతాపమునకుఁ గారణ, మోతపనకులావతంస! ♦ యూహింపంగా
హేతువిహీనము గావున, నీతీరున వగలఁ గుంద ♦ కిపు డుండఁదగున్. ౮

క. పరితాపం బిది వైరుల, కురుమోదప్రదము గాన ♦ నోవీరా! స
త్వరముగ వదలుము మోద, స్ఫురణము గైకొనుచు ననికిఁ♦బూనిజతనమున్.

క. ఒనరింపుము; శ్రీరఘునం,దన! సీతం బొందఁ దగును ♦ దానవులవధిం
పను వలయు ననుచు నీకున్, మనమున వాంఛ గలదేని ♦ మామకభణితిన్.

క. విను మద్ది నీకు హితముగఁ, దనరారును; లక్ష్మణుండి♦తఁడు రావణిఁ జం
పను భూరిసైన్యములతోఁ, జనుఁగాక నికుంభిలకు వె♦సన్ యత్నమునన్.

చ. అని జయశీలుఁడై తగు మ♦హత్తరకార్ముకుఁ డీసుమిత్రనం
దనుఁడును మండలాకృతిని ♦ దాల్చినచాపమునుండి కృష్ణస
ర్పనికరమట్టి తీక్ష్ణతర♦బాణములన్ దనుజేంద్రపుత్రు నో
య్యన వధియించుఁగాక; యమ♦రారి తనూజుఁడు వీఁడొక్కఁటన్. ౧౧

ఆ. తపముచేసి బ్రహ్మ♦దయనొంది వరములఁ, బడసి వేల్చి దాన♦ బ్రహ్మశిరము
నాఁగ నస్త్రవరము ♦ నేగతిఁ బోఁదగు, నరథమును హయాళి♦నందె మిగుల.

క. అతఁ డిపుడు స్వీయబలసం,యుతుఁడగుచు నికుంభిలకును♦హోద్యానమును బూ
ని తగం జేరెఁ గదా; తత్,త్కృతిఁ జక్కఁగఁ దీర్చి దాన♦వేజ్యం దెలమిన్.

ఆ. ఆస్థలంబునుండి ♦ యుసుఁ దెంచునేని నం,గరమునందు మనము ♦ కాలుపురికి
నరుగవలయుననుచు ♦ నాత్మఁదలంపుమా,యో మహాభుజా!ర♦ఘూత్తమ!విను.

సీ. సర్వలోకేశుఁడు ♦ శతధృతి వరమిచ్చె నయ్యింద్రజిత్తున కి♦ట్లనిన, నీవు
హోమము చేయంగ ♦ నుద్యుక్తుఁడవయి దానిని బూర్తిచేయక ♦ ఘననికుంభి
లాహ్వయంబైన వ♦టావనీజమూలమును జేరకయును నుం♦డినతఱి యరి
నినుఁ దలఁపడి నీవ♦తని జంపఁ బూనంగ హింసించునో వాఁడె ♦ యింద్రశత్రు

ఆ. వైన నిన్ను జంపుఁ♦గాని యింకెవ్వఁడు, నిను వధింపఁజాలఁ ♦ డనుచు నిచ్చె;
నిట్టు లతనిహోమ♦కృత్యమునకు విఘ్న, మాచరించువాఁడె ♦ యవనిజేశ!.

క. మతిమంతుఁడై చెలంగెడు, శతముఖరిపునిన్ వధింపఁ ♦ జాలునతని గా
శతధృతి విధించెఁ గావున, క్షితిజేంద్ర! మహాబలాఢ్య! ♦ శీఘ్రము, మాలోన్.

క. దనుజుని నాతనిఁ జంపం, గను నానతి సేయుఁదగు నొ♦కని; కాతండే
యనిఁ దెగ సనుమ్రాజ్ఞనుఁడో,దనుజేంద్రుఁడు దెగియెననుచుఁ♦దలఁపుము రామా!.

చ. అనెడు విభీషణోక్తి విని ♦ యారఘురాముఁడు పల్కె నిట్టులో
దనుజవరేణ్య! సత్యగురు♦సర్వయుతా! కడురౌద్రుఁడైన యా
దనుజునిమాయ నామదికిఁ ♦ దథ్యము తెల్లము; యబ్జయోనిదై
ఘనముగు నస్త్ర మాతనికిఁ ♦ గల్గుటెఱుంగుదు వాఁడు ప్రాజ్ఞుఁడో. ౧౭

*తే. మఱి మహామాయ నెఱుఁగును ♦ మహితబలుఁడు
వరుణునింగూడి నిర్జరుల్ ♦ వచ్చి యుద్ధ
మొనరుపన్ వారి మూర్ఛ ముం♦చును నిజంబు;
ఘనయశా! వాఁడు రథ మెక్కి ♦ కడఁగి నింగి. ౧౮ 3749

క. తిరుగుచునుండఁగ మేఘో, త్కరములు గ్రమ్మంగ నూర్య♦గతివలెనే యా
సురవైరిగతి యశక్యము, వరుసన్ దెలియంగ; ననుచుఁ ♦ బలికె యతండున్.

ఆ. దుష్టమతిగ నొప్పు ♦ కష్టదానవుమాయ, వలని బలము మదిని ♦ దెలిసికొనిన
రాముఁ డురుయశో♦విరాజమానుండగు, ననుజుఁ గాంచియిట్టు♦లనియెఁ దమిని.

చ. వనచరరాజినాయకుని ♦ వాహినినంతయుఁ దోడుకొంచు నీ
యనిలజుఁ డాదిగాఁగలుగు ♦ నట్టి బలేశుల, భల్లుకేంద్రుఁడై
తనరెడు జాంబవంతుఁ గొని ♦ తద్బలముల్ నిను వెంటనంటి రాఁ
జని పలుమాయలం దెలిసి ♦ శత్రుభయంకరుఁడైన దానవేం
ద్రుని మతు నింద్రజిత్తు నటఁ ♦ దోడనె చంపు సుమిత్రనందనా!. ౨౧ 3752

* దేవా సవరుణా నపి-అనిమూ,

తే. ఇల మహాత్ముఁడు దానవుఁ ♦ డే యగుటను
మాయ లెఱుఁగు విభీషణుం ♦ డీయనఘుఁడు
మఱియు నచ్చోటు దెలిసిన ♦ నెఱమగండు
సచివయుతుఁడయి వచ్చు నీ♦సరణి వెన్క. ౨౩౪ 3753

చ. అని రఘురాముఁ డాడ విని ♦ యద్భుతవిక్రముఁడైన లక్ష్మణుం
డనఘుఁడు నావిభీషణుఁడు ♦ నర్హధనుస్సుల సంగ్రహించి రా;
జనపతి సోదరుం డపుడు ♦ సంగరయత్నముచేత ఖడ్గముల్
గొని కవచంబుఁ దాల్చి శర♦కూటము గైకొని హేమచాపముల్. ౨౫ 3754

చ. కరమునఁ బట్టి హార్షము తే♦గల్ దనయన్నపదాంబుజంబులన్
బరమశుభప్రదంబులను ♦ భక్తిని గొల్చి నమస్కరించి యీ
కరణి వచించె; మామకము ♦ గాఁదగు నీపెనువింటినుండి స
త్వరముగఁ బోవు బాణములు ♦ వైరిశరీరము నట్టె చీల్చుచున్. ౨౬ 3755

క. సరసున హంసలు వ్రాలెడు,కరణిన్ లంకాపురిం ద♦గం బడఁగల; వీ
తరుణమునయుందె మామక,వరచాపజ్యావిముక్త♦బాణము లోలిన్. ౨౭

తే. అతిభయంకరరూపుఁడై ♦ నట్టి వైరి
తనువుఁ బగులించి చాలరం♦ధ్రములు పడఁగఁ
జేసి వాని మృతిం గనఁ♦జేయఁ గలవు;
కను మటంచు వచించి ల♦క్ష్మణుఁడు కడఁక. ౨౮ 3757

క. తనుకాంతి వెలయఁగా రా,ముని మ్రోలను నిట్లు పల్కి ♦ మూర్ఖుని నావై
రిని వానిబలములను జం,పను గోరుచుఁ బోయె నటకుఁ ♦ బటుజవ మలరన్.

తే. *ఇట్టు లన్నపాదములకు ♦ నెలమి మ్రొక్కి
వలగొనుచు నింద్రజిత్తు త♦న్నెలమిఁ గావఁ
దగు నికుంభిలయను చైత్య♦తరువుచెంత
కరిగె; విక్రమసంపద ♦ నలరు నతఁడు. ౨౯౪ 3759

క. తనయన్నయాశిషంబులఁ, గొనుచు విభీషణునితోడఁ ♦ గూడి చనియెఁ జ
య్యన రాజపుత్త్రుఁ; డంతట, హనుమంతుఁడు వానరులు స♦హస్రంబులుగన్.

క. తనుఁ గొలువంగ విభీషణుఁ, డనుపమమతిమంతులైన ♦ యాత్మసచివులన్
గొని లక్ష్మణువెంబడిగాఁ, జని; రాసౌమిత్రి కీశ♦సైన్యము మిగులన్. ౩౧౪

క. తనుఁగొలిచి వేగముగ రాఁ, జనుచున్ మార్గమునఁ దనకు ♦ సాయముచేయం
గను నిలిచియున్న భల్లుక,ఘనబలములఁ గాంచె; మదిని♦గౌతుక మలరన్. ౩౨౪

తే. మిత్రహర్షదుఁడైన సౌ♦మిత్రి దూర
మరిగి పిదప దూరమున వ్యూ♦హము దగంగఁ

---

* నికుంభిలా మభియయా చైత్యం రావణిపాలితమ్ - అనిమూ.

గూర్చి నిలిచిన రాక్షస♦కూటములను
గనియె; శత్రువులకు లయ♦కాలుఁ డగుచు ౩౩ 3763

చ. నిరుపమవిక్రమం బలరు ♦ నిశ్చలచిత్తుఁడు లక్ష్మణుండు తాఁ
గరమున విల్లు దాల్చి యల ♦ కంజజుఁ డానతి యిచ్చినట్లు క
ర్బురుఁడు నికుంభిలాస్థలికిఁ ♦ బోవకయుండఁగ నిల్పి పూన్కి సం
గర మొనరింపఁ జచ్చు నను ♦ కారణముర మది నూని దానికిర. ౩౪ 3764

సీ. తగినమాయను బన్ని ♦ దనుజేంద్రతనయుని నని జయింపఁగ సిద్ధుఁ♦డై విభీష
ణునిఁ గూడి వీరుఁడౌ ♦ వనచరపతిపుత్రు నంగదు ననిలజుం♦డైన హనుమ
నాదృతిమైఁ గూడి ♦ యటనుండెఁ; బలువిధములుగఁ గానంబడి♦యులఘునిర్మ
లానేకశస్త్రకాం♦త్యభిరామమై ధ్వజగహనమై రథగణ♦కలిత మగుచు

తే. నతిభయంకరమై యింత ♦ యనఁగరాని
జవమునం బొల్చి చీఁకటి♦చందమునను
బొలుచు నాశత్రువీరసే♦నలను జొచ్చె
లక్ష్మణుండు మహాగుణ♦లలితమూర్తి. ౩౫ 3765

ఎనుబదియైదవసర్గము సంపూర్ణము.

---

౮౬ - వ సర్గము.

లక్ష్మణాదులు రాక్షసవీరులం జంప నింద్రజిత్తు హోమము పూర్తిచేయకయే యుద్ధమునకు వచ్చుట.

చ. విమలగుణాభిరాముఁడు వి♦భీషణుఁ డాసమయంబునందుఁ గా
ర్యమునకు సాధకంబుగ న♦రాతులకుం గడుఁ గీడుఁ గూర్చున
ట్లమరిన వాక్యముం బలుక ♦ నాత్మఁ దలంచి సుమిత్రపుత్రుతో
మమత వచించె; నల్లయదె ♦ త్ష్మావరపుత్రక! చూడు మొయ్యనర. ౧ 3766

క. జలదశ్యామంబుగ నా, బల మదె కనఁబడెడుఁ గాదె? ♦ పటురాక్షసవీ
రులసైన్య మదియె త్వరపడి, యులయాగము పూర్తి నొంద♦నటు పెంపలరర.

క. వనచరులు తరుశిలాదులఁ, గొని యాసేనలను గడిమిఁ ♦ గొట్టుచుఁ జంపం
గను జూతురుగాక; జవం,బున*లక్ష్మణ! దీనిఁ జంపఁ ♦ బూనుము నీవుర. ౨

ఆ. ఇద్ది భిన్నమైన♦యెడల రాక్షసరాజ,తనయుఁ డింద్రజిత్తుఁ ♦ గనఁబడు నిట
నతనిఁ జంప వచ్చి♦నట్టి నీవును వాని,హోమకృత్య మంత ♦ మొందకుండ. ౩

క. సురనాథువజ్రసన్నిభ,శరములఁ బఱఁగించి యిచటి♦సైన్యమ్మును స
త్వరముగ ఛేదింపు; మహా,పరాక్రమాఢ్యా! సురారి♦పట్టిని నితనిర. ౪ 3770

తే. కపటశీలు నధార్మికుఁ ♦ గడు దురాత్ముఁ
గ్రూరకర్ముని జగముల♦కుర భయంబు

---

* అస్యానీకస్య మహతో భేదనే యతలక్ష్మణ - అనిమా.

గూర్చి నిలిచిన రాక్షస♦కూటములను
గనియె; శత్రువులకు లయ♦కాలుఁ డగుచు ౩౩౪ 3763
చ. నిరుపమవిక్రమం బలరు ♦ నిశ్చలచిత్తుఁడు లక్ష్మణుండు తాఁ
గరమున విల్లు దాల్చి యల ♦ కంజజుఁ డానతి యిచ్చినట్లు క
ర్బురుఁడు నికుంభిలాస్థలికిఁ ♦ బోవకయుండఁగ నిల్పి పూన్కి సం
గర మొనరింపఁ జచ్చు నను ♦ కారణముర్ మది నూని దానికిర్. ౩౮౪ 3764
సీ. తగినమాయను బన్ని ♦ దనుజేంద్రతనయుని నని జయింపఁగ సిద్ధుఁ♦డై విభీష
ణునిఁ గూడి వీరుఁడా ♦ వనచరపతిపుత్త్రు నంగదు ననిలజుం♦డైన హనుము
నాదృతిమైఁ గూడి ♦ యటనుండెఁ; బలువిధములుగఁ గానంబడి♦యలఘునిర్
లానేకశస్త్ర కాం♦త్యభిరామమై ధ్వజగహనమై రథగణ♦కలిత మగుచు
తే. నతిభయంకరమై యింత ♦ యనఁగరాని
జవమునం బొల్చి చీఁకటి♦చందమునను
బొలుచు నాశత్రువీరసే♦నలను జొచ్చె
లక్ష్మణుండు మహాగుణ♦లలితమూర్తి. ౩౬౪ 3765

ఎనుబదియైదవసర్గము సంపూర్ణము.

---

౮౬ - వ సర్గము.

లక్ష్మణాదులు రాక్షసవీరులం జంప నింద్రజిత్తు హోమము పూర్తిచేయకయే యుద్ధమునకు వచ్చుట.

చ. విమలగుణాభిరాముఁడు వి♦భీషణుఁ డాసమయంబునందుఁ గా
ర్యమునకు సాధకంబుగ న♦రాతులకుం గడుఁ గీడుఁ గూర్చున
ట్లమరిన వాక్యముం బలుక ♦ నాత్మఁ దలంచి సుమిత్త్రపుత్త్రుతో
మమత వచించె; నల్లయదె ♦ త్ష్మావరపుత్త్రక! చూడు మొయ్యనర్. ౧ 3766
క. జలదశ్యామంబుగ నా, బల మదె కనఁబడెడుఁ గాదె? ♦ పటురాక్షసవీ
రులసైన్య మదియె త్వరపడి, యలయాగము పూర్తి నొంద♦నటు పెంపలరర్.
క. వనచరులు తరుశిలాదులఁ, గొని యాసేనలను గడిమిఁ ♦ గొట్టుచుఁ జంపం
గను జాతురుగాక; జవం,బున*లక్ష్మణ! దీనిఁ జంపఁ ♦ బూనుము నీవుర్. ౨౪
ఆ. ఇద్ది భిన్నమైన♦యెడల రాక్షసరాజ,తనయుఁ డింద్రజిత్తుఁ ♦ గనఁబడు నిట
నతనిఁ జంప వచ్చి♦నట్టి నీవును వాని,హోమకృత్య మంత ♦ మొందకుండ. ౩౪
క. సురనాథువజ్రసన్నిభ,శరములఁ బఱఁగించి యిచటి♦సైన్యమ్మును స
త్వరముగ భేదింపు; మహా,పరాక్రమాఢ్యా! సురారి♦పట్టిని నితనిర్. ౪ 3770
తే. కపటశీలు నధార్మికుఁ ♦ గడు దురాత్ముఁ
గ్రూరకర్ముని జగముల♦కుర్ భయంబు

---

* అస్యానీకస్య మహతో భేదనే యతలక్ష్మణ - అనిమా.

గర మొనరింతుమా? యనెడు ♦ కాంక్షలనున్న మహాసురాళి భీ
కరగతిఁ జుట్టునన్ నిలిచె; ♦ గాలిసుతుండు మహాద్రిరీయో యనన్. ౧౭ 3785

చ. తను వమరంగ శత్రుతతి ♦ దర్పమడంచు పరాక్రమంబునన్
దనరుచుఁ జూడరానిదయి ♦ తద్దయు భీకరమైన వృక్షమొ
య్యనఁ బయికెత్తి దాన నసు♦రావళిఁ గొట్టుచు *నంతకాలమం
దునఁ దగునగ్నిరీతిగను ♦ దోరపుశక్తిని గాల్చి యంతటన్. ౧౮ 3786

క. పలువిధములైన భూరుహ,ముల నాసైన్యమును మిగుల ♦ మూర్ఛను బొందం
గలలిం జేయుఁగ; నంతట,బలశాలి సమీరసూతి ♦ పటువేగమునన్. ౧౯ 3787

తే. అసురసేనలఁ జెండాడ ♦ నాబలములు
గాంచి వేలకొలంది వి♦క్రమము మీఱ
నాతనిం జుట్టుముట్టి; రి ♦ ట్లసురభటులు
పవనజున్ జుట్టుముట్టి గ♦ర్వమునఁ బొలిచి. ౨౦ 3788

సీ. శూలాయుధుల్ తమ♦శూలంబులను ఖడ్గధరులు ఖడ్గంబుల ♦ నిరుపమాన
శక్తిహస్తులు తమ♦శక్తులఁ బట్టసధరులు పట్టసములఁ ♦ బరిఘ గదలఁ
గరమునఁ దాల్చిన ♦ క్రవ్యాదు లవ్వానిచేతను జక్రముల్ ♦ చేతఁ బూను
వార లాశితచక్ర♦వారంబుచేత వందలసంఖ్యగాఁగ శ♦తఘ్నుల మఱి

తే. యినుపగుదియల భీతికృ♦త్తనువులఁ దగు
నట్టి గండగొడ్డండ్రను ♦ నట్లె భిండి
వాలముల వజ్రముష్టుల ♦ నోలి నశని
సమతలంబులఁ గొట్టిరి ♦ శక్తికొలఁది. ౨౧ 3789

క. అనిలజుఁ డతిశయకోపం,బున వారలతోడ శౌర్య♦మున సంగరముం
బొనరిచె గొప్పగ; నంతట, దనుజేంద్రసుతుండు చూచె ♦ ధరనిభతనునిన్.

చ. వనచరవర్యునిన్ సమద♦వైరినిషూదను నాంజనేయునిన్
దనుజులరూపుమాపుచు ని♦తాంతము పొల్చుచునుండ; నంతఁ జ
క్కనిదగుపూన్కి సారథిని ♦ గాంచి మహేంద్రరిపుండు పల్కె నీ
తని బొలియింపకున్న మన♦దానవులం బొలియించు నీతఁడున్. ౨౬ 3791

చ. కనుక రథంబు వే నడుపు ♦ గర్వమునం దగు వీనిమీఁది; కం
చన విని యాతఁ డారథము ♦ నప్పవనాత్మజుపైకిఁ దోలి యే
యనిని జయింపరాని యమ♦రాధిపువైరిని నందుఁ జేర్చె; న
య్యనిలజుచెంతఁ జేరి యసు♦రాధిపుఁ డెంతయు దుష్ప్రధర్షుఁడై. ౨౭ 3792

తే. బాణ,ఖడ్గ,పరశ్వథ, ♦ పట్టసముల
నతనిశిరమున వర్షించె; ♦ నాభయంక

* కాలాగ్ని రివ నిర్దహన్-అనియూ.

రాయుధంబుల కోర్చి యా♦హానుమ మిగుల
మనమునఁ రోష మొప్పంగ ♦ ననియె నిట్లు. ౨౮ 3793

క. ఓరావణీ! కుబుద్ధీ!, శూరుఁడవే నైన బలము ♦ చూపు బవరమం
దేరీతి వాయుతనయునిఁ, జేరి పిదపఁ బ్రాణములను ♦ జెంది యనలికిఁ. ౩౦

తే. బ్రదికి పోఁజాలవీవు; దు♦ర్మతి! యిఁక నిట
శరములఁ మాని చేతుల♦ను రణ మొనరు
పం దగుఁ ద్వంద్వయుద్ధంబుఁ ♦ బంతమూని
చేయుదువయేని యప్పుడు ♦ నాయురవడి. ౩౦౹ 37ڊ5

క. ఇంచుక సైపుము దానవ,సంచయమున మేటి వనఁగఁ ♦ జాలుదు వనుచుం
జంచలమతిగాకుండె; స,ముంచితమతి యావిభీష♦ణాసురమణియుఁ. ౩౧

చ. హానుమను జంపువేడుక శ♦రాసనమెత్తి సురేంద్రవైరి యుం
టను దెలియంగఁ బల్కుచుఁ గ♦డంగి సుమిత్రతనూజుతోడ ని
ట్లని మఱియుఁ వచించె; దను♦జాధిపుముద్దుకుమారుఁడై సురేం
ద్రుని సమరంబునఁ గెలిచి ♦ తోరపుఁగీర్తిని గాంచి యల్లదే. ౩౨౹ 3797

క. అరదం బెక్కి భవద్రిపు, పురముదమున హానుమఁ జంప ♦ నూహించెడు సం
గరమున సౌమిత్రీ! యరి,వరమర్మోద్ఘాటనములు ♦ భయదంబులునుఁ. ౩౩

క. పలుసన్నివేశములు ను,జ్జ్వలములునై తగినఘోర♦సాయకముల ని
మ్ముల వైచి యింద్రజిత్తును, బొలియింపు మటంచుఁబలికెఁ♦బూనికమెఱయఁ.

తే. అరి విభీషణుఁ డీరీతి ♦ ననిన నమ్మ
హాత్ముఁడౌ లక్ష్మణుండు మ♦హాద్రికరణి
నలరునాకృతిచేత భ♦యంకరబల
మునను హరినాదమును జేయు♦చును జెలంగి. ౩౪౹ 3800

క. అనికిఁ సన్నద్ధుండై, యనుపమరథ మెక్కి హానుమ ♦ యంతికమును జే
రినవాని నింద్రజిత్తునిఁ, గనియెఁ మదిలోన రోష♦కలితుం డగుచుఁ. ౩౫

ఎనుబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౮౭ - వ సర్గము.

{ ఇంద్రజిద్వధోపాయంబుల లక్ష్మణునకుం దెలిపినవిభీషణుని రావణి నిందింప నందుల కాతఁ డుత్తరమిచ్చుట. }

తే. అవ్విభీషణుఁ డిటువలె ♦ నతని కెలమిఁ
బలికి సంజాతహర్షుఁడై ♦ పటుశరాస
నముఁ గరంబున ధరియించి♦న రఘువరుని
యనుజుఁ దోడ్కొని సత్వర ♦ మరిగె నంత. ౧ 3802

క. దనుజవరుం డించుక యా,తనితోడం గూడి యరిగి ♦ దారుణరీతిం
గనంబడు పెనువనమును జొ,చ్చి నచటం దద్ధోమభూమిం ♦ జేరిచి యతనిన్.

క. కనంబఱచి దానిం దేజం,బున నొప్పు విభీషణుండు ♦ భూర్యసితఘనం
బన భయదంబుగ నచ్చటం, గనంబడు న్యగ్రోధతరువుం ♦ గనంబఱచి తగన్.

క. బలశాలియైన రావణి, బలసూదనవైరి యిచట ♦ బలి భూతగణం
బుల కొసంగి పిదప వచ్చును, గలహంబున; కంత నతండు♦కడు శక్తిమెయిన్.

క. భూతవ్రాతాదృశ్యుం,డై తనశత్రువులం జంపు♦ ననిమొన బాణ
వ్రాతమునం గట్టివైచును, జేతస్సునం దలంచెనేని ♦ క్షితిపకుమారా!, ౫

చ. హరిహయవైరి యీవటము♦హాధరణీజముం జేరకుండ స
త్వరముగ దోర్బలాన్వితుని ♦ వానిని సారథిఘోటకాళితో
నరదముతోడం దీక్ష్ణవివి♦ధాంబకముల్ పఱగించి చంపుమా;
కరుణను వీడి యన్న రఘు♦కాంతుని తమ్ముం డనూనతేజుండున్. ౭ 3807

క. తనమిత్రుల కానందం,బును గూర్చెడువాండు నగుచుం ♦ బొలుచు సుమిత్రా
తనయుం డవ్వాక్యంబును, విని యట్లే యొనర్తు ననుచు ♦ విమతునిం జంపన్.

చ. ధనువును జిత్రరీతిం దగు♦దానిని దీటుచునుండె; నంత నా
ఘనబలశాలి రావణియుం ♦ గార్ముకముం గవచంబుం దాల్చి స్యం
దన మనలాభమై వెలసి ♦ దారుణకేతనయుక్తమై తగన్
గనంబడె దానినెక్కి; రఘు♦కాంతునిసోదరుం డప్పు డుద్ధతిన్. ౯ 3809

మ. గురుతేజం బలరార సంగరమహా♦క్షోణీస్థలిన్ శాత్రవో
త్కరముల్ మార్కొనుచోం బరాజయము నె♦క్కాలంబునం గాంచకే
సరిగాం బొల్చు పులస్త్యవంశజనితున్ ♦ శక్రారినిం గాంచి సం
గరముం జేయంగ నిన్నుం బిల్చెదను సం♦గ్రామంబు న్యాయ్యంబుగన్. ౧౦

తే. ఒసంగుమా మాయం బన్నంగ ♦ నుద్యమింప
వలదు; నా విని గురుతేజ ♦ మలర దృఢమ
నంబు గల యింద్రజిత్తు దా♦నవవరేణ్యు
నచట నున్న విభీషణు ♦ నపుడు గాంచి. ౧౧ 3811

క. పరుషోక్తుల నిట్లను; గ,ర్బుర! నీవీపురమునందె ♦ పుట్టి తగంగాం
బెరిగినవాండవు మఱియుం, బరికింపంగ *నాదుతండ్రి♦భ్రాతవు సుమ్మీ. ౧౨

క. పినతండ్రివయ్యు నీకుం, దనయుండనగు నన్నుంగూర్చి ♦ దారుణకార్యం
బును జేయు టెట్లు న్యాయము?, దనుజుండ వయ్యును సజాతి♦ధర్మమునైనన్.

తే. తలంపకే పోయితివి దురా♦త్మా! స్వధర్మ
దూషణా! నీకు నరయ బం♦ధుత్వమయినం

---

* సాక్షా ద్భ్రాతా పితు ర్మమ-అనియు.

గాని స్నేహాకులంబులు♦గాని తోడఁ
బుట్టుఁదనమైనఁ గాని చూ♦పట్ట దకట!. ౧౨ 3814

సీ. ధర్మమేనియు నియ♦తంబు కాదయ్యెను; దుర్మతీ! స్వజనబం♦ధువుల వదలి
పరులభృత్యుఁడవైతి ♦ బంధువులకు నీదుగతి యకటా! యని♦కరుణఁగొలువు
చున్నది సాధువు ♦ లన్న నీస్థితిఁగన్న నిందింపకే పోరు; ♦ నీవు స్వజన
ముల యంతరంబున ♦ నిలుచుట యెక్కడ? నీచులౌ పరులను ♦ నీవె పోయి

తే. యాశ్రయించుట యెక్కడ? ♦ యంతరంబు
వీనిరెండింటి కెంతయో ♦ గానఁబడును
నీమనము క్షుద్రమౌటను ♦ నీకుఁ దెలియ
కున్నయది యించుకంతయు ♦ నెన్నిచూడ. ౧౩ 3815

క. నే నాశ్రయించియున్న మ,హీనాథులు పూజ్యులౌట ♦ నే నీచతయుం
గానఁబడ దందువో? పెఱ,మానవు లతిసుగుణయుక్త♦మతులే యైనన్. ౧౪

తే. స్వజనులున్ గుణహీనులై ♦ క్షమను గానఁ
బడిన నెట్లైనఁ దమవారె ♦ కడుఁశుభదులు
పరులు పరులౌదురేగాని ♦ స్వజను లెట్టు
లగుదు; రెవ్వఁడు తనవారి ♦ నవలఁ దోలి. ౧౫ 3817

క. పరపక్షమునం జేరునొ, పరులాత్మజనాళిఁ జంపఁ ♦ బదపడి తానే
పరపక్షనిహతుఁడగు; ని,ర్జరరిపురాజానుజా! ని♦శాచర! వినుమా!. ౧౬ 3818

ఆ. హోమకృత్య మిద్ది ♦ యీమాడ్కిఁ జెడునట్లు, లితని మట్టికడకు ♦ నిట్లు చేర్చి
తివిగదా? తలంప ♦ నెవఁడైన స్వజనుఁ డీ, కరుణలేని పనిని ♦ గలఁడె చేయ.

తే. నీకు నొకనికె శక్యమా♦నీకఠినత;, యనెడు నాయన్నకొడుకు వా♦క్యముల విని వి
భీషణుఁడు పల్కె నీరీతి; ♦ విపులమతివి,హీన! దుష్టా! నిశాచర!♦యిట్లు నీవు.

క. తెలిసియు నాశీలంబును, దెలియనియటు తుచ్ఛవాక్త♦తినిఁ బల్కెదు? నేఁ
దలఁపోయ నీపితృవ్యుఁడఁ, గలహప్రియ! పెద్దనీకుఁ ♦ గావున నన్నున్. ౧౭

క. పరుషము లిటులాడం దగ;, దరయ న్నేఁ గ్రూరకర్ము♦లై పొల్చెడుక
ర్బురులకులంబునఁ బుట్టితి,ని రాక్షసులయట్లు గాక ♦ నే శీలంబున్. ౧౮ 3822

ఆ. కల్లువాఁడ నద్ది ♦ గాదు క్రూరము శీల, మనెడు నీమదీయ♦మగు గుణంబు
సుజనముఖ్యమగుచు ♦ శోభిల్లు; నాశీల, మెట్టిదో వచింతు ♦ నిపుడు నీకు. ౧౯

క. మనమునఁ గ్రూరంబగునె,వ్వనినైన నొనర్పఁ గాని ♦ పరహింసను జే
యను బూనునయ్యధర్మము, నొనరింపను గాని వేడ్క♦నొందను జుమ్మీ. ౨౦

తే. నాదుశీలముఁ గానంగ ♦ మీఁదగు నడ,నడిక కన్యముగా నుంటి♦విడిచితి మిము
నిదియె దోషమటందువే ♦ సిట్టిదోష, మమరు రావణునందు లే♦దందువేని.

క. తనశీలము వేఱగుటన్, ననుఁ దిట్టుచుఁ బొమ్మనియెను; ♦ నాభ్రాతను బా

సినదానికిఁ గలహేతువు, విను; *ధర్మవిరుద్ధశీల♦వృత్తమానసుఁడై. ౨౧ 3826

తే. పాపనిశ్చయుఁడై నట్టి ♦ పంచజనుని, సంగతినిఁ బాప మమరుట ♦ సజ్జనుండు
కరగతంబగు సర్పంబుఁ ♦ బరిహరించి,నట్లు వదలి సుఖంబుల ♦ నందవలయు.

క. వినుమిఁక హింసయుఁబరధన,మునుదొంగిలుటయునుబరుని♦ముగుదనుగవయన్
మనమునఁ గోరి యొనర్చుట,యును దుష్టాచారము లివి ♦ యుర్వీస్థలిలోన్. .

క. పరికింప నివి గలిగిన, పురుషుని మండెడుగృహంబుఁ ♦ బోవిడిచెడురీ
తి రయమున వదలఁ దగు నని, పురుషవరుల్ పల్కుదురిటు♦పూనిక మెఱయన్.

క. పరధనము నపహరించుట, పరదారలఁ బొందుటయును ♦ భవ్యమతుల యం
దురుశంక గలిగి యుంటయుఁ, బరికింపఁగ నీత్రయంబు ♦ పాప మనఁబడున్.

ఆ. నాశ మొందఁ జేయు ♦ నరుని నీదోషముల్
దోషములను సుజన♦దూరుఁ డగుచుఁ
దార్యజ్యుఁడేని విద్య ♦ యన్వయముఖముల
గ్రాహ్యుఁ డేల యతఁడు ♦ కాఁడనియెదో?. ౨౩౪ 3831

సీ. మునిమహేంద్రుల ఘోర♦ముగ వధించుటయును, సర్వనిర్జరులతో ♦ సంగరంబు
గలిగించుకొనుటయు ♦ గర్వకోపంబులు, బద్ధవైరంబును, ♦ బరులశ్రేయ
మునయందు ద్వేషబు♦ద్ధినిఁ బొందుటయునను నీమహాదోషంబు ♦ లెన్న జీవి
తైశ్వర్యముల నాశ♦మందంగఁ జేయును; జలదముల్ పర్వత♦ములను గప్పు

తే నట్టు లెంతటిగుణముల♦నైనఁ గప్పి,వైచు నీతండ్రియును నాకు♦భ్రాతయునగు
రావణుం డిట్టి దోషవి♦రాజితుండు, గాన నాతని విడిచితి ♦ నేను జుమ్ము!. ౨౬

చ. దనుజ! సమీపకాలమున ♦ దానవవానముగాఁ జెలంగు ప
త్తనమిది దీనియందుఁ గల ♦ దానవులందఱు నీదుతండ్రి నీ
వును హతులౌట నిక్క మిది; ♦ భూరిమదంబునఁ బొల్చి బాలిశుం
డనఁ దగి దుష్టబుద్ధివియు ♦ నై కపటంబునఁ బొల్చు నీ విటన్. ౨౭ 3833

ఆ. కాలపాశమున ని♦కాముము బంధింపఁ,బడితి వట్టులౌట♦వలన నన్ను
నేమి యనఁగ మదిని ♦ నెంతువో యీ మాట,లాడు;మృతివిపత్తి♦యాశ్రయింప

క. నను నూఱక నిందించినఁ, గననగుఫలమేది? మృతిని ♦ గాంచుట యొకటే
యనుపమఫల మద్దానికి;, దనుజాధమ! యింక నీకుఁ ♦ దరు విద్దానిన్. ౨౮

తే. చేరశక్యముగాదు ధ♦రారమణుల, ఘనులఁ గాకుత్స్థకులభవు♦లను మహామ
తులను రామలక్ష్మణుల ని♦ట్టులు భయంప,డను నొనర్చితి కాన మే♦దినిని నీవు.

క. మనియుండఁ జాలవింకను, మనుజవరుండేచు శూర♦మండనుఁ డగు రా
మునితమ్మునితోడ యుద్ధం,బును జేయుము హతుఁడవగుచుఁ♦బోయియమపురిన్.

---

* ధర్మాత్ప్రచ్యుతశీలం-అనియా.

తే. యమునిదూతలు చెప్పు కా♦ర్యములఁ జేయు
చుండఁ గల; వింక నీబల ♦ ముద్యమమున
గనఁబఱుపు మీవు నేర్చిన ♦ ఘనతరాస్త్ర
ములఁ బ్రయోగించి *కాఁజేయు♦ము తగినట్లు. ౩౦ 3838

ఆ. ఇతనిబాణములకు ♦ నిప్పుడు చిక్కి. నీ,బలము నీవు గూడఁ ♦ బ్రాణములను
నిలుపుకొనఁగ లేరు ♦ నిశ్చయ మిదిదాన,వాధిపాత్మజన్మ! ♦ యహితబుద్ధి !.

ఎనుబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౮౮ - వ సర్గము.

-ఇంద్రజిల్లక్ష్మణుల యుద్ధము.-

చ. అనెడు విభీషణోక్తి విని ♦ యాయమరాధిపవైరి నెమ్మనం
బునఁ బెనుకోప మొప్ప భయ♦ముం గలిగించెడు ఖడ్గముఖ్యసా
ధనములఁ దాల్చి భూషణవి♦తానమనోహర మౌచు నీలవా
జినికరయుక్తమౌ రథముఁ ♦ జేరి లయాంతకురీతి నొప్పుచున్. ౧ 3840

క. అతిదీర్ఘమును విశాలము, నతివేగము గల్గి దృఢము♦నయి భీమమునై
సతతము జయశీలమునగు, నతులితధను వెత్తి యరుల ♦ నడఁచుశరములన్.

తే. అపరిమితముగఁ గూర్చి య♦త్యంతవేగ
మమరగాఁ బోయి పరుషవా♦క్యములఁ బలికె
నవ్విభీషణుఁ గాంచి; య♦య్యవసరమున
నరదమును నెక్కి నమలంకృ♦తాంగుఁ డగుచు. ౩ 3842

క. ఘనబలుఁడు మహేష్వాసుఁడు, దను జేజ్యుఁడునైన యతఁడు ♦ తన తేజముచే
తనె భూషితుఁడై వైరుల,తనువులనున్ జెండఁ జాలి ♦ దర్పము పొదలన్. ౪

క. కనకద్యుతియగు పవనుని,తనయునిపృష్ఠమున నెక్కి తగ ♦ నుదయాద్రిన్
గనుపట్టు రవినిఁ బోలుచుఁ, దనరెడు రామానుజన్ముఁ ♦ డాఁ గనుఁగొనియెన్.

క. కనుఁగొని సంరంభంబునఁ, దనపినతండ్రిని సుమిత్ర♦తనయునిఁ గపివీ
రనికరము నిట్లు పల్కెను;, గనుఁ డిఁక నావిక్రమమును ♦ గాఢబలంబున్.౬

క. అని నభమునుండి కురిసెడు, ఘనవృష్టిని బోలి సైఁపఁ♦గా రాక ధను
స్సుననుండి వెడలు శరవృష్టిని నిల్పఁడు చూతుఁ గాక ♦ కీవి మెఱయఁగన్.

తే. ఇపుడు నాఘోరబాణమ్ము ♦ లీమహాశ
రాసనమునుండి వెడలి ద♦వానలుండు
తూలరాశిని దహియించు ♦ లీల మీవ
పువులఁ గాల్పంగఁ గలవు ని♦ల్పవు మిము నిట. ౮ 3847

---

* కురుష్వ సర్వాయుధసాయకవ్యయమ్-అనియు.

క. పరుషాంబకముల శూలో,త్కరముల శక్తులను యష్టి♦కాండమ్ములఁ దో
మరముల మీగాత్రంబులఁ, ద్వరపడి భేదించి యమస♦దనమున కీవు జేఁగ౯. ౯

క. పనిపెద మిమ్మందఱ; నిం,కను గరలాఘవము మెఱయఁ♦గా సంగరమం
దున శరవృష్టిని గురియుచు, ఘనమువలె౯ గర్జిలంగఁ ♦ గని నాయెదుట౯.

ఆ. ఎవఁడు నిల్వఁ జాలు? ♦ నింతకుమును రాత్రి
సమరమందు మీరు ♦ సహజు లిరువు
రఖలకపులు నామ♦హాశనిసమబాణ
ములను మూర్ఛితులయి ♦ యిలఁ బడితిరి. ౧౦ 3850

క. మనుజా! క్రోధరసంబునఁ, గనుపట్టెడు కాలభుజగ♦కల్పుఁడనగు న
న్నని మరల౯ మార్కొనఁగాఁ, జనుదెంచితివౌర! పొగడఁ♦జనుసాహసము౯.

తే. అరయ నారాత్రి సంగర ♦ మాత్మ మఱచి
పోతివో యమునింటికిఁ ♦ బోవఁ గాల
మిపుడు దగ్గఱఁ జేరెనో ♦ యేమొ? యనుచుఁ
దలఁచుచున్నాఁడ; ననుచు నా♦దనుజవరుఁడు. ౧౧ 3852

క. ఘననిస్వనమునఁ బల్కిన, విని లక్ష్మణుఁ డాస్యమందు ♦ భీతివికారం
బును బొందక కోపంబున, ననియెను రావణి గుఱించి ♦ యసురా! వినుమా!.

క. త్వరగా మము యమునింటికి, నరుగునటుల్ చేయుటాది ♦ యగునట్టి సుదు
ష్కరకార్యంబుల వాక్కులఁ, గర మరుదుగఁ జేసినావు♦గాని యొకటియు౯.

తే. కార్య మొనరించి చూపవు; ♦ కార్యములను
వ్యర్థముగ మాటలాడ కె♦వండు చేసి
నిర్వహించునో మతిమంతుఁ ♦ డుర్వర నతఁ
డగును నీబోఁటి వాఁడెట్టు ♦ లగు? దురాత్మ!. ౧౩ 3°55

క. పనిదేని నిర్వహింపం,గను జాలనివాఁడ వీవు ♦ క్షమ నెవ్వరికై
నను మము జయింప శక్యమె, దనుజాధమ! యిట్టి నీవు ♦ దగనిపలుకుల౯.

చ. అని నొనరించి నీవు మము ♦ నందఱ గెల్వఁగ లేనివాఁడ వ
య్యును నిదె నేజయించెద మ♦హోద్ధతి నంచు వచించుచు౯ మనం
బునను గృతార్థుగాఁగ నినుఁ ♦ బోలఁ దలంచెద వక్కటా! తగ౯
గనుఁగొనలేదె నాదగు ని♦కామపరాక్రమ మంచుఁ బల్కెదో?. ౧౪ 3857

సీ. ఆరాత్రియుద్ధంబు ♦ నందు నంతర్ధానమును బొందితి వది చో♦రనికరములు
చేయుమార్గము గాని ♦ యేయెడ వీరుల పనిగాదు; నేను నీ♦బాణములకు
లక్ష్యభూతుఁడనగు♦లాగున నీవు నిత్తగుణంబున౯ నీదు♦దర్ప మెల్లఁ
గనఁబఱపుము వికత్థనములు పలుకంగ ఫలమేమి? యనియిట్లు♦పలుక;సమర
ఆ. విజయుఁడైన ప్రబల♦వీరుఁ డాయింద్రారి, యంత నాలకించి ♦ యాత్మభీమ

ధనువు నట్టి దీటి ♦ దారుణశరముల,వై చె; భీమవేగ♦బాణము లవి.౧౭౻ 3858

క. ఉరగవిషంబుం బోలుచు, నురునిశ్వాసముల విడుచు♦చున్న భుజంగో
త్కరమట్లు పోయి శ్రీరఘు,వరసోదరుతనువు నాటి ♦ వసుధం బడియెన్. ౧౮౻

[1]చ. అనిమొన వేగవంతుఁడగు ♦ నయ్యమరేశ్వరవైరి సాధుచి
హ్నానికరయుక్తు లక్ష్మణు మ♦హోజవముంగల బాణపంక్తిచే
తను గడు నొవ్వఁ జేసెను; ని♦తాంతమహాశరవిద్ధదేహుఁడై
యనుపమలక్ష్మిచే వెలయు ♦ నారఘురామునితమ్ముఁ డత్తఱిన్. ౨౦ 3860

తే. రక్తసిక్తాంగుఁడై ధూమ♦రహితహవ్య
వహునిభంగిఁ బ్రకాశించె; ♦ వాసవారి
తాను జేసిన కార్యమ్ముఁ ♦ దమిఁ గనుఁగొని
యతఁడు నొచ్చుట మదిలోన ♦ నవధరించి ౨౧ 3861

క. పెనునాదము గలుగఁగ నా,ర్చెను సింహముఁ బోలి యంతఁ♦ జెప్పె నతనికి
ట్లని; [2]సౌమిత్రీ! ఱెక్కలు, గనుపట్టినవియ శరములు ♦ గను మివి నావౌ.౨౨

[3]ఆ. ధనువునుండి వెడలుఁ ♦ దనుధారులయసువు
లను గొనంగ నోపుఁ ♦ గనుక నియ్య
వే గొనంగ నోవు ♦ నిచట నీప్రాణాళిఁ
గనుచునుండు సుఖము ♦ గాంతు వీవు. ౨౩౻ 3863

[4]సీ. సంగరమందునే ♦ సమయంగ నిత్తఱి నీతనువుపయిని ♦ బ్రీతిమీఱ
గ్రద్దలగుంపు న♦క్కలు డేగలును గుంపులుగఁ గూడి యరుదెంచి♦తగినయట్లు
పట్టితినంగల; ♦ విట్టి సదానార్యు క్షత్రబంధునిఁ బ్రియ♦సహజు నిన్ను
బరమదుర్మతి యగు♦పార్థివుం డిపుడు నాచేతనహతునిన♦వీక్షింపఁ

---

1 శుభలక్షణం, శుభే లక్ష్మణ శ్శ్రీమాన్-అనియూ. 2 పత్త్రిణ శ్శితధారా స్తే శరా మత్కార్ముకచ్యుతాః, ఆదాస్యం తేఽద్య సౌమిత్రే జీవితం జీవితాంతగాః-అనియూ. తేశరాః-అనుచోట తే ఆశరాః అని పదచ్ఛేదము. నిష్ప్రయోజకబాణములని యర్థము. తెనుఁగున ఱెక్కలు గనుపట్టినవి, యశరములు కనుము ఇవినావౌ-అనఁగా నా యీ బాణములు నిస్సారములని వాస్తవార్థమని తీర్థులు. 3 పూర్వపుఁ బద్యమున నా బాణములు నిరర్థకములని చెప్పఁబడియెఁ గదా. ఇఁకనీపద్యమున నీధనున్సునుండి వెడలునట్టి శరములు, ఇచటన్-ఈ ప్రాణిన్ వే కొనంగ, నోపున్ అని యన్వయించవలయు. అనఁగా నీ బాణములు నాప్రాణముల వేగముగాఁ దీయఁగలవని యర్థము. ఇట్లునాప్రాణములు పోవుటను జూచుచుండుము. సుఖము గనఁగలవని వాస్తవార్థమని మహేశ్వరతీర్థులు. 4 అద్య గోమాయుసంఘాశ్చ శ్యేనసంఘాశ్చ లక్ష్మణ, గృధ్రాశ్చనిపతంతు త్వాం గతాసుం నిహతం మయా, క్షత్రబంధుం సదానార్యం రామః పరమదుర్మతిః, భక్తం భ్రాతర మద్యైవ త్వాం ద్రక్ష్యతి మయా హతమ్, విశ్వస్తకవచం భూమౌ వ్యపవిద్ధశరాసనమ్, హృతోత్తమాంగం సౌమిత్రే త్వా మద్య నిహతం మయా. అనియూ. వాస్తవార్థము. సంగరమంబున్ నేన్ సమయన్ = యుద్ధ

తే. గనఁగలఁడు; లక్ష్మణా! యుద్ధ◆మునవధింపఁ, గవచముం దెగఁ జాపంబు◆ఖండితంబు
గాఁగ గతశీర్షమైధరఁ ◆ గానఁబడెడు, నీతనువు చూడఁజాలు నా◆భూతలపతి;. ౨౫

చ. అని యిటు లింద్రజిత్తొగి న◆హంకృతితోఁ బరుషంబుగా వచిం
చునుడుల నాలకించి నృప◆సూనుఁడు హేతువు లొప్ప నర్థముం
గనఁబడువాక్యలం బలుకఁ◆గాఁ దొడఁగెన్; గుమతీ! నిశాచరా!
ఘనమగు వాగ్బలంబును నిఁ◆కన్ విడనాడుము చాలు నేఁటికిన్. ౨౬ 3865

తే. భయదకృత్యంబులను జేయు◆వాఁడ వీవు
వానిఁ బలుకంగ నేల? నీ◆బాహుబలముఁ
గనఁబఱచి కార్యములఁ జేసి ◆ కడఁగి దానిఁ
జక్క సాధింపు; మోనిశా◆చర! దురాత్మ!. ౨౭ 3866

తే. కార్యములఁ జేసి చూపక ◆ కాఱు లేల, యూరకూరక పల్కెద ◆ వొక్కరీతి
నీదుకాఱులు నిజమని ◆ నేనునమ్ము, నట్టి పనిచేయు మోవురు◆షాధమ! యిఁక. ౨౮

క. పురుషోత్తములనేఁ బల్కక, యు రవంతయు నొరులఁ దిట్ట ◆ కూరక నను నే
ను రహిన్ స్తుతించుకొనకయె, పరిమార్చెద నిన్నుఁ జూడు ◆ పల్కు లిఁకేలా?. ౨౯

క. అని పల్కి మహావేగము, లనూనభయదమ్ములునగు ◆ నైదు శరములన్
గొని యాకర్ణాంతముగా, ధనువును వే లాగి యింద్ర◆దస్యు నురంబున్. ౩౦

తే. తగుల నేసె; సుపత్రసం◆తతులు గలుగ
జవమునం బొల్చియున్న యా◆శరము లహుల
వలె జ్వలించుచు రావణి◆వక్షమందు
రవికరంబులభంగిని ◆ రాజిలెఁ గడు. ౩౧ 3870

క. దనుజేంద్రనందనుఁడు రా, మునితమ్మునితీక్ష్ణబాణ◆ములు నొప్పింపం
గను గుపితుండై బాణము, లను మూఁడిఁట లక్ష్య మొప్ప ◆ లక్ష్మణు నొంచెన్. ౩౨

క. నరరాక్షససింహాలుగాఁ, బరఁగెడు సౌమిత్రిశక్ర◆వైరు లొకరినొ
క్కరు గెల్వఁ గోరి యటసం, గర మడరుచుఁ జేయ భీమ◆కలహంబయ్యెన్. ౩౩

క. ఇరువురు బలవిక్రమయుతు, లిరువురు శౌర్యములఁ జూపు ◆ నిద్ధతనులు వా
రిరువురు వివిధాస్త్రసము, త్కరకోవిదు లొరులు గెల్వఁ◆గా దగనివిభుల్. ౩౪

మున నీచేత నేఁ జంపఁ బడఁగా, ఇత్తఱిన్, ఈతనువుపయిని=ఈనా దేహముమీఁద, సదానార్యన్, అనుచోట సదాన=దానశీలుఁడా లక్ష్మణా, ఆర్యన్ క్షత్రబంధునిన్ ప్రియసహజున్ నిన్నున్=క్షత్రియబంధువై ప్రియసోదరుఁడవగు నిన్ను, నాచేతన్ అహతునిన=నాచేఁజంపఁబడకయే యున్న నిన్ను ప్రీతిమీఱఁగఁ గనఁగలఁడు. పరమదుర్మతి యనుచోట, పరమ్. అదుర్మతిః=దుష్టులయందుఁగూడ మిక్కిలి కరుణగల శ్రీరాముఁడని యర్థము. కానఁబడెడు నీతనువు అన్నచోటఁగానఁబడెడు ఈతనువు అనివిభాగము. నగాగమము నిత్యముగాన కానఁబడెడునీతనువని యైనది. కనఁబడుచున్న యీనా దేహమని యర్థము. అని మహేశ్వరతీర్థులవారు.

క. అనుపమబలతేజోయుతు, లనూనకోపాతిరేకు ♦ లగుటను సభ్రం
బునఁ గలగ్రహములు యుద్ధము, నొనరుచులాగునను బోరి ♦ రుగ్రముగాఁగన్.

చ. అనిమొన దుష్ప్రధర్షులగు ♦ నామహితాత్ములు భీతినొందకే
మును పమరేశవృత్రవిధ ♦ ముం గనుపట్ట మృగేంద్రముల్ దురం
బొనరుచు భంగిఁ బోరిరి; న ♦ రోత్తమదానవవర్యు లింత భీ
తిని గనకుండ నిల్చి బహు ♦ తీవ్రశరాళిని వైచుచుం దగన్. ౩౭ 3815

క. పెనుహర్షంబునఁ బోరిరి;, మనుజాసురవర్యు లాన ♦ మయమున శరముల్
ధనువులు దాలిచి యొండొరు,లను గెల్చుకుతూహలంబు ♦ లంబూన్కి మెయిన్.

క. జలదంబులు చక్కంగా, జలమును వర్షించురీతి ♦ స్పర్ధల బాణం
బుల నొక్క రొకరిపై ని,ష్ఠుల వైచిరి; మఱియుమిగులఁ ♦ బూనికమెఱయన్.

క. అనిఁ బండితులగు వారలు, సునిశితశరఖడ్గములను ♦ శోభిలుశస్త్రా
ళిని దాల్చి తీవ్రబలములఁ, గని వెలసెడు వార లపుడు ♦ కలహప్రియులై.

ఆ. సమరవిక్రమములు ♦ చాలఁగాఁ బెరుగంగ, శంబరాసురుండు ♦ శతమఖుండు
సంగరంబుఁ జేయు ♦ చందంబునం గొట్టు,చును జెలంగిపోరి ♦ రనుపమముగ.

ఎనుబదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౮౯ - వ సర్గము.

ఇంద్రజిల్లక్ష్మణులు మహాహవంబు చేయుట.

క. అరికర్శనుఁడా శ్రీరఘు,వరుతమ్ముం డంత రుడ్వి ♦ వశుఁడై కాకో
దరము వలెన్ నిట్టూర్పులు, పరిపరివదలుచును దీవ్ర ♦ బాణముఁ బూన్కిన్.

చ. ధనువునఁ గూర్చి వృత్రరిపు ♦ దన్యునిపైఁ బఱగించె; లక్ష్మణుం
డనుపమరీతి జ్యానినద ♦ మట్టు లొనర్పఁగ నాలకించి యా
దనుజవరాత్మజుం డతని ♦ దారుణయత్నముఁ జూచి మోము కాం
తిని విడనాడ లక్ష్మణుని ♦ నిశ్చలదృష్టినిఁ జూచె భీతిచేన్. ౨ 3881

ఆ. ఆవివర్ణముఖుని ♦ నారావణాత్మజుఁ, గని విభీషణుండు ♦ కలహమందుఁ
దత్పరుండు గాఁగఁ ♦ దగులక్ష్మణునితోడఁ, బలికె; రావణాత్మ ♦ భవుని యందు.

క. కలిగిన ముఖవైవర్ణ్యా,దులఁ గన భంగమును గనుటఁ ♦ దోఁచెడు మదిలో
పల సంశయంబు లేదిఁక, సలఘుభుజా! వీనిఁ జంప ♦ నగుఁ ద్వరలోనన్. ౪

ఉ. కావున నా ప్రయత్నముఁ ద ♦ గం బొనరింపుము; నాఁగ లక్ష్మణుం
డావిధ మెన్ని యగ్నిశిఖ ♦ లట్లు మహావిషసర్పజాలముల్
గా వివిధప్రకారములు ♦ గా భయదంబులునైన తీవ్రబా
ణావళులట్టె గూర్చి త్రిద ♦ శారిపయిం బఱఁగించె నేర్పుతోన్. ౫ 3881

మధుమాధవీవృత్తము:—

దేవేంద్రువజ్రమటు ♦ తీక్ష్ణముగా స్పృశింపం
గా వచ్చు లక్ష్మణుని♦కాండము లార్తిముంపం
గా వాసవారియును ♦ గాయములెల్ల నొవ్వం
గా వంతఁ గొంతవడిఁ ♦ గాంచుచు మూర్ఛనొందెన్. ౬ 3885

ఆ. ఒకముహూర్తమునకు ♦ నకలేంద్రియంబులు
మరల చిటవునొంద ♦ సురపతిరిపుఁ
డార్తిఁ బాసి తెల్వి ♦ నంది వీరుఁడుగాన
నెదుట నిల్చియున్న ♦ నృపకుమారు. ౬౻ 3886

క. కనుఁగొని వీరుని లక్ష్మణు, ననూనకోపమునఁ దాఁకి ♦ యరుణాక్షుండై
చని యతని దాపునకు; ని, ట్లనియెన్ మరలం గఠోర ♦ మగువాక్కృతితోన్.

క. నీయన్నయు నీవును మును, పాయాదిమయుద్ధమందు ♦ నహిపాశములం
గాయములను బంధింపఁగ, నాయచనిం బొరలుచుంటి ♦ రల నాశక్తిన్. ౯

క. మనమున నే మఱచితివా?, మునుపా తొలి దైనయుద్ధ♦మున మీరలు చి
క్కినపరివారంబును శక్రునివజ్రమువంటి నాదు♦ఘోరశరములన్. ౯౻ 3889

తే. తెలివి దప్పి ధరిత్రిఁ బొ♦రలుచునుంటి
రిగద; యట్టిది నాశౌర్య ♦ మగణితమని
తెలిసియును నీవు నన్ను మ♦రలను మారు
కొనఁగఁ గోరుటఁ దలపోయ ♦ మనమునందు ౧౦౻ 3890

తే. అట్టి భంగంబు మఱచితి ♦ వనియుఁ గాని
యమగృహంబునకుం జను♦నాశఁ బూని
యున్నవాఁడవనియుఁ గాని ♦ యొక్కరీతి
స్పష్టముగఁ దోఁచుచున్నది ♦ స్వాంతమందు. ౧౧ 3891

క. విను మీవు మొదటియుద్ధం,బున నావిక్రమము మిగులు ♦ వూనికనుం జూ
డని వాఁడవేని యిప్పుడు, కనఁబఱచెద వెనుక కేగ♦కయ నిల్వు మిఁకన్.

చ. అనివచియించి సప్తనిశి♦తాశుగముల్ పఱఁగించి లక్ష్మణున్
హానుమను దీక్ష్ణధారలగు ♦ నట్టిదశాంబకముల్ శరాసనం
బునఁ దగఁ గూర్చివైచియును ♦ బొల్పుఱఁ జేసెను; బిన్నతండ్రిపై
నినుమడియైన కోపమున ♦ నెంతయు వీర్యము పొంగ నేత్తెఱన్. ౧౩౻ 3893

క. తనసంరంభము ద్విగుణము,గను జేయుచు లక్ష్యశుద్ధి ♦ గన్పడఁగా నొం
చెను నూఱుబాణముల; నా,దనుజుం డొనరించినట్టి ♦ తత్కార్యంబున్.

క. పరికించి రాఘవుని సో,దరుఁ డాపురుషోత్తముండు ♦ దాని మనమునం

బరమం బని లెక్కింపక, సురుతరముగ నవ్వి *యిట్టి ♦ దొప్పదు సుమ్మీ!. ౧౫

తే. ఎంతమాత్రపుఁబనియగు ♦ నిద్దియనుచుఁ
బనికి రాదిట్టి దనుచును ♦ బలికి ఘోర
సాయకంబులఁ గొనివైచె ♦ సత్వరమున
నింద్రజిత్తునిపై రోష ♦ మేపుమీఱ. ౧౬ 3896

క. అనిమొన మఱియును లక్ష్మణుఁ, డనూనకోపమున భీతి ♦ యన నించుకమో
మునఁ దోఁపమి నారావణిఁ,గని రాక్షస! వినుము నీదు♦కాండము లివియుర్.

ఆ. సత్వహీనములయి ♦ చాలఁ దేలికయయి, తనువునకు సుఖంబు♦గను జెలంగు
చున్న విపుదు సుమ్ము ♦ సన్నుతిఁ గను శూరు,లనికిఁ జొచ్చి యొప్పు♦దైనఁగాని.

క. ఈరీతిం బ్రహరింపరు, ఘోరాహవమందు జయముఁ ♦ గొనఁ గోరెదునే
శూరులు నీలాగునఁ బ్రవి,దారణ మొనరింప రనుచు ♦ దనుజునిఁ గనుచుర్.

క. పలుకుచు సాయకజాలం,బుల నొంచెను; జాతరూప♦మున రంజిలునా
పలలాశను కవచం బి,మ్ముల లక్ష్మణబాణజాల♦ములఁ జూర్ణితమై ౧౯ 3900

తే. అంబరమునుండి ధరఁబడు♦నట్టి తార,కలవిధంబున రథమున ♦ నలుఁగడలను
బడియె; నిట్లనిఁ గవచంబు♦చెడిశరములఁ,దనువు సుకృత వ్రణంబయి♦త త్తఱిల్ల.

క. తనువున నెల్లెడ బాణము, లనూనముగ నాటి యుండు ♦ నావీరుం డా
దనుజోత్తముండు భూమిరు,హానికరములు మిగులఁ గల్గు ♦ నద్రియటు తగెర్.

సీ. అతిభయంకరవీరుఁ ♦ డగునింద్రజిత్తు సంగరమున మిగులనా♦గ్రహము నొంది
శరసహస్రమున ల♦క్ష్మణు వీరునిర్ నొంచె నాసాయకముల ది♦వ్యమగు లక్ష్మ
ణునికవచంబుఁ గూ♦డను శకలంబులై, ధరఁబడె; నిట్టు ల♦య్యిరువురు దగ
నితరేతరప్రతి♦కృతులను జేయుచు నొండొరుల జయించు ♦ నూహలఁదల

తే. పడిరి; సర్వాంగములు బాణ♦పటలములను
భిన్నములుగాఁగ రక్తసం♦స్నృతశరీరు
లగుచు నిట్టూర్పు లొలయంగఁ ♦ దెగి తుములము
గాఁగఁ బోరిరి సమరకాం♦క్షులు పెనంగ. ౨౩ 3903

క. వారిద్దఱును మహాత్ములు, వీరులు సంగ్రామకర్మ♦వేత్తలు నగుటర్
ఘోరాంబకజాలంబులఁ, బోరాడిరి చాలసేపు ♦ బూనిక మెఱయర్. ౨౪

సీ. భీమవిక్రమముల ♦ వెలయునాయిద్దఱు నొండొరుల జయించు ♦ నుద్యమంబు
చేయుచు శరతతి♦చేత నొండొరులదేహంబుల నించుచు ♦ నతులకవచ
ములు ధ్వజంబులు చూర్ణ♦ములయి ధరంబడఁ బ్రస్రవణంబులు♦ప్రబలవృష్టి
జలముల భూరిని♦స్వనముల వదలెడుకరణి మేనులనుండి ♦ గాఢమగుచు

---

* నైతత్త్వించి దితి బ్రువర్-అనిమూ;

తే. నుష్ణరుధిరంబు దొరుగంగ ♦ నుండి; రభ్ర
మందు లయకాలమేఘంబు ♦ లమితవృష్టి
గురియునటు భీమనినదంబు ♦ పరఁగఁ జేయు
చును భయంకరబాణవృ♦ష్టిని గురియుచు. ౨౬౪ 3905

క. అనిచేయుచుండఁగా గడ,చెను బెద్దయుఁ గాల; మట్లు ♦ చేయుచు నుండన్
వెనుదీయుటయును శ్రమమును,గనఁబడ వాయిరువ్వురందుఁ ♦ గడుఁ బరికింపన్.

తే. అస్త్రవిద్వరులైన వా♦రంత మాటి
మాటికిని బూన్కి దివ్యాస్త్ర♦మండలంబు
వైచుచున్ బెక్కుభంగులో ♦ బాణవితతు
లంబరము నిండ వైచి ర♦య్యవసరమున. ౨౭౪ 3907

క. నరరాక్షసులు ప్రమాదముఁ,బొరయక చక్కఁగను జిత్ర♦ముగ శరముల నొం
డొరులపయిన్ వైచుచు దు,ర్భరముగఁ దుములాహవము జ♦రపి రట్టితఱిన్.

[1]క. ఆయిద్దఱిజ్యానినదం, బాయెడఁగల జనులనెల్ల ♦ నదరిపడంగాఁ
జేయుచు వజ్రనిపాతం,బోయన భీమముగ వినఁగ ♦ నొప్పెబెడిదమై. ౩౦౪

క. అని నాయిద్దఱు చేయఁ,గను వ్యోమమునందు మిగుల♦గర్జించుచు నొ
ప్పినదారుణమేఘద్వయ,నినదము వలె గొప్పదైన ♦ నినదము గలిగెన్. ౩౧౪

తే. జయము నొంద దృఢవ్రతు♦లయి చెలంగి
యశమునన్ వెల్గి బలవంతు♦లైన వార
లపుడు హాటకపుంఖశ♦రావళీకృత
దారుణవ్రణు లయి రక్త♦ధార లొలుక. ౩౨౪ 3911

[2]క. కనఁబడిరి భయంకరముగఁ; గనకపుఁ బింజలుగలట్టి ♦ కాండములు రణం
బునఁ దత్తనువులఁ జొరఁబడి,యును నెత్తుటఁ దోఁగి చొచ్చె ♦ నుర్వీస్థలిలోన్.

సీ. వారువైచిన తీవ్ర♦బాణావళులఁ గొన్నియంబరమునఁ బోవు♦నవుడు నిశిత
శస్త్రసంతతుల సం♦స్పర్శనంబును బొందె; మఱికొన్ని బాణముల్ ♦గుఱిగ నితర
శరసహస్రములను ♦ జయ్యన బంధించితునిమె; ఘోరాజియుఁ♦దోఁచె నవుడు
వారుప్రయోగించు♦బాణసమూహముల్ [3]సత్రంబునన్ నుండు♦జ్వలనయుగ్మ

తే.కలితకుశరాశికరణిని ♦ గ్రాలె; నమ్మ
హాత్ములశరీరము లొగి గా♦యములు పడుట
నరుణసుమములఁ దగి యాకు♦లనఁగ లేని
బూరుగును మోదుగు ననంగఁ ♦ బొలిచె నవుడు. ౩౬౪ 3913

క. వారిరువు రొకరి నొక్కరు, ఘోరాహవమందుఁ జంపు♦కోర్కెలు మీఱం

---

1 ప్రకంపయన్ జనం ఘోరం-అనిమూ. ఇచట జనశబ్దము ప్రాణివాచకము. 2 అసృఙ్మద్ధాశ్ వినిస్సృత్య వివిశు ర్ధరణీతలమ్-అనిమూ. 3 సత్రే కుశమయశ్చ యః-అనిమూ.

గా రణముఁ దుములముగ నపు, డీరసమున మాటిమాటి ♦ కేడ్తెఱఁ జేయన్.
క. కనఁబడె నది చిత్రంబుగ;, మనుజేంద్రునిసోదరుం డ♦మరపతివైరిన్
దనుజేంద్రుని లక్ష్మణు న,య్యని నొక్కరి నొకరు దారు♦ణాంబకవితతిన్. ౩౭
తే. నొవ్వఁగాఁ జేయుచున్ యుద్ధ ♦ మవ్విధమునఁ
జేయుచుండియు శ్రమమును ♦ జెందరైరి;
విపులవీర్యజవంబుల ♦ వెలయువార
లంబకము లెల్లఁ దనువుల♦యందుఁ జొరఁగ. ౩౯ 3916
క. తరువులు నిండఁగ మొలచిన, ధరణీధ్రములట్లు తగిరి; ♦ దారుణబాణో
త్కరసంవృతములు మఱియు రు,ధిరసిక్తములైన వారి♦దేహము లెల్లన్. ౪౦
క. జ్వలియించు నగ్నిహోత్రము,వలె వెలిఁగెను; జాలసేపు ♦ వారట్లు రణం
బలయక చేయుచు నుండినఁ,జలనము శ్రమమున్ రవంత♦సాంతము లందున్.
తే. కలుగకే పోయె; నంతఁ జ♦క్కని ప్రకాశ
మునఁ దగిన యవ్విభీషణుఁ ♦ డనిఁ బరాజ
యమనఁగా నెప్పు డెఱుఁగని ♦ యాసుమిత్ర
తనయునకుఁ గల్గు శ్రమముఁ బా♦పను దలంచి. ౪౨ 3919
క. అతనికి నెమ్మదిఁ బ్రియమగు,హితమును గలిగింపఁ గడఁగి ♦ యెంచి నిలిచెఁ దా
నతిరయమున ననిముందట, జతనంబుగ నింద్రజిత్తుఁ ♦ జంపించుతమిన్. ౪౨౹

ఎనుబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౯౦ - వ సర్గము.

లక్ష్మణుం డింద్రజిత్తుసారథిని గుఱ్ఱములను గూల్చుట.

సీ. బలవంతుఁడును శూరుఁ ♦ డలఘుగుణాఢ్యుండు నగువిభీషణుఁ డప్డు♦పొగరుపట్టి
నట్టిగజంబుల ♦ యట్టు లొండొరులతో ననిచేయఁ దలపడి ♦ యాత్మలందు
నొకరి నొక్కరు చంప ♦ నూహించుచుం బోరు వారలఁ జూడఁగాఁ♦గోరితొలుత
వారిఁ జూచిన తరు♦వాతఁ దానును సంగరము చేయ నిల్చె ధ♦రణిని నందు,
తే నిట్లు నిల్చి ధనుస్సొకఁ ♦ డెలమిఁ గొనుచు
నారి సారించి రాక్షస♦వీరులపయి
దారుణాగ్రములగు మహా♦స్త్రశరములఁ
దాఁ బ్రయోగించె; నయ్యవి ♦ దహనుపోల్కి. ౩ 3921
క. మండుచు లక్ష్యము తప్పక, యుండఁగ రాక్షసులఁ దాఁకి ♦ యుర్వీధరరా
ణ్మండలముల *వజ్రము లు,ద్దండగతిం జీల్చునట్లు ♦ దానవసమితిన్. ౪ 3922
తే. చెండి వైచెను; రాక్షస♦సింహులైన, యవ్విభీషణుమంత్రులు ♦ ననిశ శూల

---

* వజ్రా ణీవ మహాగిరీన్-అనిమూ. వజ్రాణి-అశనయః-అనివ్యాఖ్య.

ఖడ్గపట్టసములఁ బూన్కి ♦ గైకొని యల, దనుజవీరుల ఖండించి♦రనుపమగతి.

చ. తనసచివాసురోత్తము లు♦దారమతుఁ గొలువంగ దానవే
శునియనుజుండు గర్వమున ♦ శోభిలు నేస్గుల మధ్యభాగమం
దనువుగఁ జూడనొప్పు మద♦హస్తివిధంబునఁ జూడనయ్యె; నా
దనుజవరుండు కాలముల♦తత్త్వవిదుత్తముఁ డోటనత్తఱిన్. ౯ 3924

ఆ. అసురగణముతోడ ♦ ననిచేయ వేడుక,పడెడు వానరులను ♦ గడఁగి మఱియుఁ
బ్రోత్సహింప నెంచి ♦ బుద్ధిబలంబున, నప్పటికిని దగిన♦యట్లు పలికె ౧౦ 3925

చ. హరివరులార! రావణున ♦ కారయ వీఁడొకఁడే నిజంబుగాఁ
బరమసహాయుఁడై చెలఁగు ♦ వానిబలంబులు పోయి వీఁడె యొ
క్కరుఁడు మహాబలుం డిచటఁ ♦ గ్రాలు నదేలొకో మీర లూరకి
త్తరుణమునందు నుండెదరొ; ♦ దారుణపాపుఁడు వీఁడు నియ్యనిన్. ౧౧ 3926

క. హతుఁడైన యెడల నవ్వల, దితిజాధిపుఁ డొకఁడె తప్పఁ ♦ దెగినయదియె యా
నతనిబల మెల్ల; వీరుం, డతులితబలుఁడౌ ప్రహస్తుఁ ♦ డంతము నొందెన్. ౧౨

సీ. గురుబలుండైన ని♦కుంభుండు, కుంభకర్ణుండును మఱియుఁ గుం♦భుండు పిదప
నాజంబుమాలి,ధూ♦మ్రాక్షదానవుఁడు,మహామాలియును దాన♦వాధిపతియు
నశనిప్రభుండును,♦యజ్ఞకోపుఁడు, తీక్ష్ణవేగుండు, నిఘ్నుండు, ♦ వికలుఁ డల్లె
సుప్తఘ్న,వజ్రదం♦ష్ట్రులును,సంహ్రాదియుఁ,దపన,ప్రఘాసులు,♦దముఁడుప్రఘనుఁ,
తే. డాప్రజంఘుఁడు, దుర్ధర్షుఁ, ♦ డగ్నికేతు
వల్లిజంఘుఁడు, వీరుఁడై ♦ యలరుచున్న
రశ్మికేతు, విద్యున్మాలి, ♦ రాక్షసులును
సూర్యశత్రు, ద్విజిహ్వులు, ♦ శూరవరులు. ౧౩ 3928

తే. చక్రమాలి, సుపార్శ్వుండు, ♦ శౌర్యఘనులు
కంపనాకంపనులు, బల♦గర్వయుక్తు
లైన దేవాంతక, నరాంత ♦ కాహ్వయులును
సమరరంగంబు నందిందుఁ ♦ జంపఁబడిరి. ౧౪ 3929

చ. గురుబలవంతులౌ దనుజ♦కుంజరులన్ దురమందుఁ బెక్కురన్
గరము పరాక్రమక్రమము ♦ గన్పడఁ జంపి మహాంబురాశినిం
గరముల నీఁది దాఁటితిరి♦గా; యిఁక రావణసూను నీతనిన్
బొరిగొను టెల్ల గోష్పదముఁ ♦ బోలుచుఁ జుల్కనగాదె? మీ కనిన్. ౧౫

చ. వనచరులార! యీపనియు ♦ స్వల్పముగావున దీనిఁ గూడఁ జ
క్కనిదగు శక్తిఁ జేయుఁడు ని♦కామబలంబున గర్వయుక్తిచే
ఘనులగు నెల్లరాక్షసు ల♦ఖండజవంబున వచ్చి తాఁకి మీ
యనుపమశక్తిఁ జంపఁబడి ♦ రారయ నీతఁడె శేష మిత్తఱిన్. ౧౬ 3931

తే. ఇంతమాత్రమె మీరలీ♦యోజయింప, వలయు; దయమాలి నేరఘు♦వరునికొఱకు
భ్రాతృపుత్త్రుని నైన నీ♦బవరమందుఁ, జంపివైతును గాని ని♦స్సంశయముగ.
క. పినతండ్రి నగుచు నాకుం, దనయుండగువాని నింద్ర♦దస్యు నితని నే
నని వధియించుట తగ; దిం,కను నీతనిఁ జంపఁ గోరఁ♦గా నామదిలోన్. ౧౭
సీ. కన్నీరు చక్కఁగాఁ♦ గ్రమ్మి నాచక్షుస్సు నావరించుచునున్న♦ దట్టులొట
వాని మహాబాహుఁ♦డైన యీలక్ష్మణుండే వధించును; బ్లవ♦గేంద్రులార!
కూడి మీరంద ఱీ♦క్రూరాత్మునకు సాయపడఁ జెంతనున్న యీ♦భటుల నెల్లఁ
బొలియింపుఁడనియె; ని♦స్తులకీర్తిమంతుఁడౌ నావిభీషణుఁ డిట్టు♦ లఖిలకపులఁ
ఆ. బ్రోత్సహింప వనచ♦రులు హర్షముంబొంది, వాలములను ద్రిప్పి♦లీల మాటి
మాటి కతులరీతి♦మహితసింహధ్వనుల్, చేయుచున్ ముదంబుఁ♦జెందియపుడు.
క. ఘనములఁ గని కేకులు ని,స్వనముల నొనరించునట్లు♦ పలుభంగుల ని
స్వనములఁ జేసిరి; భల్లూ,కనృపతి యాతరుణమందుఁ♦గడుఁబూన్కి మెయిన్.
తే. సకలసేనావృతుండయి♦ శౌర్యమలర
శిలల నఖములఁ బండ్లను♦ జెలఁగుదనుజ
భటుల నొప్పించె; నమ్మహా♦బలులు దనుజు
లట్లు ప్రహరించుచుం జెలు♦వారు నతని. ౨౧౼ 3936
చ. మనమున భీతి సించుకయు♦ మాని యనేకవిధాయుధంబులం
గొని త్వరఁ జుట్టుముట్టి; రిటు♦ క్రూరమనస్కులు వారు పూనికన్
దనుజులఁ గొట్టుచున్న ఘన♦దర్పుని భల్లుకనాథు జాంబవం
తుని శరయష్టిసంతతులఁ♦ దోమరతీక్ష్ణపరశ్వధంబులన్. ౨౩ 3937
తే. పట్టసంబుల నొంచిరి;♦ ప్లవగదనుజ, తుముల సంగరమద్ది క్రు♦ద్ధులగు దేవ
దనుజసంగరమట్లుని♦శాంతరవము, గలిగి భీమంబుగానయ్యెఁ♦ జెలఁగియపుడు.
చ. ఘనబలశాలియై వెలయు♦ గాలికుమారుఁడు విశ్రమార్థమై
తనపయినుండి లక్ష్మణుఁడు♦ తత్సమయంబునఁ గ్రింది కేగుటన్
దనుజులపౌరుషంబుఁ గని♦ దాని సహింపక వృక్ష మొక్కఁ డా
య్యనఁ బెకలించి రాక్షసుల♦ నయ్యని వేవురతోడ మార్కొనెన్. ౨౫
తే. ఇంద్రజిత్తిట్లు పినతండ్రి♦ కెంతొతుముల
సంగర మొసంగి పరవీర♦నమితిఁ జంపు
నాసుమిత్త్రాత్మజునిపైకి♦ నడరె మరల;
నంతటన్ సుప్రసిద్ధులై♦ యరిహరులయి. ౨౬ 3940
తే. వీరులై తగు వారిర్వు♦ రీరసముల
బాణవర్షంబుఁ గురియుచుఁ♦ బటుతరగతి

నొకరినొక్కరు నొప్పించి ♦ రుద్యమమున;
వేగవంతులు గురుబలుల్ ♦ విమతహరులు. ౨౭౪ 3941

చ. అనుపమవిక్రమాఢ్యులును ♦ నా నరదానవనాథనందనుల్
ఘనములచేత వృష్టితగు ♦ కాలమునన్ రవిచంద్రు లొక్కరీ
తిని గనరాకయుండెడు గ ♦ తిన్ శరపంక్తిని గొంతకాలమున్
గనఁబడకుండి; రిద్దఱును ♦ గ్రమ్మఱఁ బోరుచు నుండునత్తఱిన్. ౨౮౪ 3942

సీ. కరలాఘవంబులు ♦ గల్గినవారౌట నమ్ములపొదినుండి ♦ యంబకములఁ
దీయుటగాని సం♦ధించుటయేగాని సవ్యాపసవ్యసం♦సరణిఁ జాప
ముల మార్చి తమకరం♦బులఁబట్టుటయుఁగానిశర మోక్షణముగాని♦జ్యాలతలను
జక్క లాగుటగాని ♦ స్థానవిశేషముల్ గలుగంగ నిల్చుట♦గాని ధనువుఁ

తే. బిడికిటం బట్టుటయుఁగాని ♦ కడఁగి లక్ష్య
మును రవంతయుఁ దప్పకుం♦డను శరముల
వైచుటయుఁ గాని కనుఁగొనఁ♦బడకయుండెఁ;
చాపవేగవినిర్ముక్త♦శరతతు లొగి. ౩౦౪ 3943

క. సురపథమును కప్పుటచే, శరములు కన్పడుచునున్న ♦ సరణి విడిచి యొ
క్కరువుఁడు కన్పడకుండె ని,తరవస్తువుఁ దోఁపకుండెఁ ♦ దద్దయు గనినన్.

చ. దనుజుని రాఘవానుజుఁడు ♦ తార్క్ష్యునిపప్పుడు గాని రాముత
మ్ముని దనుజుండు మార్క్షునుచుఁ ♦ బోరెడునత్తఱిఁ గాని యీతఁడీ
తని నని నొంచు నంచు మదిఁ ♦ దట్టకయుండెను; వార లాతురం
బునను బరస్పరంబు గెలు♦వుం గొను వాంఛల వైచు బాణముల్. ౩౨౪ 3915

తే. ఆకసమునందు నేమాత్ర ♦ మైన నందు, గలుగకుండఁగనిండఁ జీఁ♦కట్లు గ్రమ్మి
నట్టులుండెను; వారల♦వగు నిశాత,బాణములు శతసంఖ్యలు♦పరఁగి యపుడు.

క. కలయన్ నిండెను దిగ్విది,శల; సూర్యుం డస్తమించు♦సమయమునఁ దమ
స్సులు సర్వము గప్పెడున,ట్టులు చీఁకటి గప్పె నప్పు♦డు భయదరీతిన్. ౩౪౪

ఆ. రక్తనదులు వేలు♦ప్రవహించెగొప్పగాఁ,బలలమును గ్రసించు♦భయదమృగము
లతిభయంకరముగ ♦ నార్చె నత్తఱి భయం,బునను వీవకుండె ♦ ననిలుఁ డట్లు.

క. అనలుఁడు మండకయుండెను;, మునివర్యులు లోకనివహ♦ములకు శుభంబుల్
దనరును గాకని పలికిరి, మును పాసంగరముఁ జూచు ♦ ముదమున నటకున్.

క. చనుదెంచిన గంధర్వులు, చని రింకొకచోటి కల్లె ♦ చారణయుతులై
యుని దానిఁ జూడనోడుచు;, దనుజుం డారీతిగఁ బ్రవి♦దారణము గడున్. ౩౮

చ. ఒనరుచుచుండ రాఘవున♦హోదరుఁ డప్పుడు నాల్గు బాణముల్
గొనుచుఁ దదీయనీలతను♦ఘోటకరాజచతుష్కమున్ లప

త్కనకవిభూషణాంచితము ♦ గాఁడఁగ నేసె; ననంతరంబ చ
క్కనిరుచి మించు లక్ష్మణుఁడు ♦ కాంతిని మించుచుఁ జాలఁ దీప్తుఁడై. ౩౯
తే. పర్వముల నొప్పి తెల్లనై ♦ పరఁగుభల్ల
మొక్కదానిని గొని దానిఁ ♦ జక్క లాగి
యింద్రవజ్రసమానమై ♦ యెసఁగుచుఁ దల
శబ్దమున మించు సాయకా♦శనిని దాని. ౪౦ 3952
క. ధనువునఁ గూరిచి లాఘవ,మున మెఱయుచుఁ జిత్రగమన♦ముల నరదం బొ
య్యన నడుపుచున్న యింద్రజి,తుని సారథితలను నట్టె ♦ త్రుంచెం గడఁకన్.
క. ఆయసురేంద్రునితనయుం, డాయదనున సారథి యటు ♦ హతుఁడైనను దా
నే యాపనిఁ జేయుచు నని, చేయుచునే యుండె ధనువు♦చేత మెఱయఁగన్.
తే. అతుల తేజంబునం బొల్చి ♦ యాతఁ డిట్లు
సంగరము చేయ నాతని ♦ శక్తిఁ గాంచి
యెల్లవా రద్భుతం పడి; ♦ రేపు మీఱ
నడరి సౌమిత్రి యసురేంద్రు♦నరిని గాంచి. ౪౩ 3955
క. ఆతనికరములు తురగ,వ్రాతంబునఁ దోలునట్టి ♦ వ్యాపారమునం
దే తగిలియుండుటం గని, యాతని నొంచెన్ మహాశి♦తాంబకవితతిన్. ౪౪
క. ధనువును గరములఁ గైకొనఁ, గని యాతనిఘోటకములఁ ♦ గాండంబులచే
తనునొంచె; లక్ష్మణుం డా,తనియందుం గానఁబడెడు ♦ తచ్ఛిద్రములన్. ౪౫
క. కని శరమోక్షణమునఁ జ,క్కని లాఘవ మలరువాఁడు ♦ గావుననే స్వం
దన మెక్కి తిరుగునాతని, మనమున నేభీతి లేక ♦ మహితశరములన్. ౪౬
తే. కరము బాధించె; నింద్రారి ♦ కదనమందుఁ
దనదుసారథి తెగుటయుఁ ♦ దన్నునట్టి
వైరి నొంచుటయును గాంచి ♦ బవరమందుఁ
దనకుఁ గల గర్వమును వీడి ♦ దైన్యమొందె. ౪౭ 3959
చ. వనచరయూథనాయకులు ♦ వాసవవైరి విషణ్ణవక్త్రుఁడై
కనఁబడుచుంట మిక్కిలియుఁ ♦ గ్రాలిరి హర్షమునన్ మహాత్ము రా
మునియనుజన్ము స్తోత్రములఁ ♦ బోల నుతించిరి; దానవేంద్రునిం
గనుచుఁ దదీయవిక్రమము ♦ గర్వము నోర్వక యప్పు డేపునన్. ౪౮ 3960
తే. హరివరుల్ గంధమాదనా♦హ్వయుఁడు రభసుఁ
డనఘమతియా ప్రమాథియు ♦ నడరి; రట్లు
భయదవీర్యులు బలయుతుల్ ♦ వారు నల్వు
రింద్రజిత్తుని యాటోప ♦ మేఁచ నెంచి. ౪౯ 3961
క. అరదము లాగెడు ఘోటక,వరములు నాల్గింటి పైని ♦ బడిరి జవమునన్;
గిరిసమతనులగు నవ్వన,చరవీరులు పైన దుముక ♦ నత్వ మెడలుటన్. ౫౦

ఆ. తురగము లవి యాఁగి ♦ తోరపుశక్తిని, జూపఁ జాల కెంతొ ♦ తాపమంది
తమముఖములనుండి ♦ దారుణరక్తంబు, గాఱుచుండ నుండె ♦ గర్వముడిగి.
క. తురగము లవి యవయవములు, పరమాకులతం గనంగ ♦ బడలి యసువులన్
ద్వర వీడి ధరణిఁగూలెను;, హరివీరులు వార లిట్టు ♦ లాతురగములన్. ౫౦।
క. హత మొనరించి రథంబున్, క్షితిఁ బడఁగాఁ గూల్చి మరలఁ♦జెచ్చెఱ లంఘిం
చి తగన్ నిల్చిరి రాఘవు,నితమ్ము చెంత; నిటు లశ్వ♦నికరము తెగినన్. ౫౧।
తే. సారథియుఁ గూలుటయు నట్టి ♦ స్యందనమును
విడిచి ధరణికి లంఘించి ♦ విశిఖవృష్టి
నిగుడఁ జేయుచు లక్ష్మణు♦నిపయి కడరె;
నంత నింద్రోపముఁడు రాఘ♦వానుజుండు. ౫౨। 3966
చ. తనపయిఁ దీవ్రబాణముల ♦ దారుణరీతిని వైచుచున్ జవం
బునఁ జనుదెంచుచున్ ధరణిఁ ♦ బొందిన రావణినిన్ రణాంగణం
బున నిశితాంబకంబులను ♦ భూరితరాస్త్రములన్ మహాబలం
బునఁ బరఁగించుచున్ రిపుని♦పొంగు నడంచెఁ గపుల్ బళీ యనన్. ౫౩।

తొంబదియవ సర్గము సంపూర్ణము.

---

౯౧ - వ సర్గము.

ఇంద్రజిత్తు హతుఁ డగుట.

చ. తురగము లిట్లు గూలుటయుఁ ♦ దోడనె భూస్థలిపైన నింద్రజి
త్తురుతరతేజ మొప్పనటు ♦ లుద్ధతిచే నిలుచుండి క్రుద్ధుఁడై
కరము జ్వలించుచుండెఁ; బటు♦కార్ముకముల్ ధరియించియున్న యా
యిరువురు తీవ్రబాణముల ♦ నేచి పరస్పరమున్ వధింపఁ ద
త్తరుణమునందుఁ గోరుచు ను♦దగ్రపరాక్రమ మొప్పుచుండఁగన్. ౧। 3968
క. వనగజము లట్లు విజయం,బునకై మార్కొనిరి; దనుజ♦పూగంబులు న
వ్వనచరబలములు నెల్లెడ, ననిఁ దిరుగుచు నొకరినొక్క ♦ రతులబలములన్.
ఆ. చంపుచుం జెలంగి ♦ సాహసములఁ దమ, యధిపు విడువకుండి; ♦ రంత నింద్ర
వైరి స్వీయదనుజ♦వారంబులకు నుబ్బు, గలుగ వారి స్తోత్ర♦ములను దన్పి: ౩।
క. తానలరుచు నిట్లనెః నో, దానవులారా! వినుండు ♦ తమసు ఘనముగా
నానాదిక్కుల నిండెను, గాన నిటన్ స్వపరభటని♦కాయ మిదనుచున్. ౪।
తే. తెలియకున్నది భేద మీ♦వలిముఖులను
మోసగింపంగ మీరొక్క ♦ మొగిని నిల్చి
పోరుచుండుఁడు నేనిదె ♦ పోయి యరద
మెక్కి వచ్చెద ననిచేయ ♦ నిచటి కెలమి. ౫। 3972

క. పురి కేను జన దురాత్ములు, హరు లని నాతోడఁ జేసి ♦ యటుపోవుట కం
తరము గలిగింపకుండఁగ, దుర మొనరుపవలయు మీరు ♦ దోర్బలశక్తిన్. ౮

క. అరిహంత రావణియుఁ గ,ర్బురులకు నీకీతిఁ బలికి ♦ పోయెఁ బురికి నా
హరులను వంచించి మహా,త్తరరథ మొక్కండు తేగ ♦ ధైర్యస్ఫూర్తిన్. ౯

చ. అని విజయంబుఁగాంచెడు మ♦హాత్తరతేజుఁడు వానవారియుం
గనకవిరాజితం బగుచుఁ ♦ గాంతమునై తగి ప్రాసఖడ్గరా
జిని మఱి యుత్తమాశ్వముల♦చే నలరారుచునున్న స్యందనం
బును హయతత్త్వవేత్తయయి ♦ పొల్చి హితంబును జెప్పఁజాలి నే
ర్పునఁ దగునట్టి సారథియుఁ ♦ బొంకముగా నడపంగ నెక్కెఁ దాన్. ౧౦

క. తన తేజంబున నాస్యం,దనమును వెలుఁగంగఁ జేసి ♦ దానవరాజేం
ద్రునిపుత్రుఁడు కాలునిచే,తను బ్రేరితుఁడగుచు శూర♦దనుజతతులతోన్.

[1]ఆ. కలిసి లంక వెడలి ♦ కడువేగమున వచ్చి, శత్రువీరహంత ♦ శక్రవైరి
జవనవాజినికర♦సంశోభితస్యంద,నమ్ము నెక్కి యలరి ♦ నగరము విడి. ౧౧

క. చనుదెంచి యవ్విభీషణుఁ, డనూనబలశాలి రాము♦ననుజుండును నుం
డినచోటుఁ జేరె మార్గం,బున,గను వేగిరపడుచు; నంత ♦ క్షణమాత్రమునన్.

చ. అరదము నెక్కివేడుక మ♦హాహవరంగమునందునుండి యె
ల్లరఁ గనుమూసి యేగి తన♦లంకను జొచ్చి మహారథంబు నె
క్కి రయముమీఱి వచ్చి తము ♦ గెల్వఁగ నున్న [2]మనీషివర్యు శ
క్రరిపుని గాంచి లక్ష్మణుఁడు ♦ కర్బురసత్తముఁ డాహరీశ్వరుల్. ౧౩ 3799

ఆ. విస్మయంబు నొంది ♦ విమతుని లాఘవ
మును నుతించి; రంత ♦ దనుజనాథ
సుతుఁడు కోప మూని ♦ శతసహస్రములుగఁ
గపులఁ గూల్చె బాణ♦గణము వైచి. ౧౪ 3980

క. సమితింజయుఁడౌ రావణి, యమానుమంబై యహార్య♦మగు చాపం బా
సమయమున మండలాకృతి, నమరంగాఁ జంపసాగె ♦ నవ్వానరులన్. ౧౫ 3981

చ. దనుజుఁడు క్రోధవేగమునఁ ♦ దమ్ము వధించుచునుండ నోర్వలే
క నిఖిలవానరుల్ తమయ♦ఖండపరాక్రమముల్ కలంగఁగా
వనజభవుం బ్రజాపతిని ♦ వంతఁ బ్రజల్ శరణంబు వేఁడున
ట్లనుపమవిక్రమాఢ్యుఁడగు ♦ నారఘువీరుని జేరి రార్తులై. ౧౬ 3982

ఉ. సంగరకోపవేగమునఁ ♦ జాల జ్వలించి సుమిత్రసూనుఁడుం
బొంగెడు హస్తలాఘవముఁ ♦ బూనికఁ జూపుచు నింద్రవైరిచే
తం గలకార్ముకంబు నొక♦దారుణబాణముచేతఁ ద్రుంచెఁ న

1 అభ్యయా జ్జవనై స్తశ్వైః-అనిమూ. 2 లాఘవాత్తస్య ధీమతః-అనిమూ.

ట్లంగద నొంది యింద్రరిపు ♦ వప్పుడ వేఱొకచాపవర్యముఁ. ౧౭౪ 3983
క. ధరియించి యెక్కుపెట్టఁగఁ, ద్వరపడి లక్ష్మణుఁడు మూఁడు♦బాణంబులఁ ద్రుం
చె రహిఁ విగతశరాసను, సురరిపుపుంగవుని గాంచి ♦ శుంభచ్ఛక్తిఁ. ౧౮౪
ఆ. లక్ష్యశుద్ధి యలర ♦ లక్ష్మణుఁ డాతని,యురమునందు విమధ♦రోగ్రవిషము
వలె వెలుంగు పంచ♦బాణంబులఁ వైచి,నొంచె; నిట్లు లక్ష్మ♦ణుండు పూన్కి.
చ. గురుతరకార్ముకంబునను ♦ గూరిచి వైచిన యాశరంబు లా
శరుతనువుం బగుల్చి యట ♦ సాంద్రతరంబగు నల్ల మున్గి భీ
కరతరరక్తసర్పములు ♦ గ్రాలెడునట్లు చొరంబడెఁ గడుఁ
ధరణిని; రావణాత్మజుఁడు ♦ తచ్ఛరముల్ కవచంబుఁ జెండినఁ. ౨౦౪ 3986
తే. వదనముననుండి రుధిరంబు ♦ వదలుచుఁ గడు
సారవంతము దృఢగుణ♦సంయుతంబు
నైన కార్ముకవర్యంబుఁ ♦ దాను బూని
హస్తలాఘవమున రాము♦ననుజుపైన. ౨౧౪ 3987
క. శరవృష్టి నిగుడఁ జేసెను, బురందరుఁడు వృష్టిఁ గురియు♦పోలిక; నటనా
యరినూదనుండు లక్ష్మణుఁ, డరాతిసుదురాసదమగు ♦ నాశరవృష్టిఁ. ౨౩ 3988
క. మనమునఁ గలవిలపాటుం, గన కల్లన నుడిపెఁ దీవ్ర♦కాండంబుల నొ
య్యన; నత్తఱి గురు తేజుఁడు, ఘనరఘుకులనందనుండు ♦ కదలని కడఁకఁ.
క. కలఁతం బొందక వైరికి, నలఘుపరాక్రమము చూపె ♦ నది యద్భుతమై
వెలసెఁ గనువారికి; ని, మ్ములం లక్ష్మణుఁ డంతఁ గ్రోధ♦మూర్ఛితుఁ డగుచుఁ.
చ అనిఁ దనయస్త్రమోక్షణర♦యంబును జూపుచు నందు నున్న యా
దనుజుల నెల్ల నొక్కొకని ♦ దారుణతీక్ష్ణశరత్రయంబుచే
తను వెఱగందఁ జేసి బల♦దర్పసమగ్రుని నింద్రజిత్తు నొం
చెను శరపంక్తి; నాదనుజ♦జిష్ణుఁడు నయ్యెడ నద్భుతంబుగఁ. ౨౬ 3991
మహాస్రగ్ధర:—
బలవంతుండై రిపుత్మా♦వరుల నడఁచుచుఁ ♦ బౌరుషోద్దాముఁడై యి
మ్ములఁ గాంతిం గ్రాలు నారా♦మునినహజుఁడొగిఁ ♦ భూరిబాణాళిఁ గ్రుచ్చం
గలితక్రోధాత్ముఁడై ల♦క్ష్మణునిశరతతిఁ ♦ గాడఁగా నంతరంబే
తలపోయఁ లేకయుండఁ ♦ దదవసరమునం ♦ దాఁ బ్రయోగించెఁ బూన్కిఁ.
సీ. సౌమిత్రియాబాణ♦జాలంబు తనునంటఁగా రాకపూర్వమే ♦ ఘోరబాణ
గణములఁ బరఁగించి ♦ ఖండించి యంతట నిలువక ధర్మైక♦నిశ్చలమతి
రథికవర్యుఁడు నయి ♦ రాజిలుచుండుట నానతపర్వమై ♦ యలరుభల్ల
మును వైచి యింద్రజి♦త్తునిసారథిశిరంబు ధరఁ బడఁ జేసె;నం♦తటహాయములు
తే. తమ్ముఁ దోలెడు సారథి ♦ ధరణిఁ బడిన
శిక్షఁ బలిమిని గలఁతను ♦ జెంద కల్లి

మండలాకారములఁ బోయి ♦ మహితరథము
ద్రిప్పె నది గనఁ జిత్రమై ♦ యొప్పె నపుడు. ౨౯ 3993

చ. అతిదృఢవిక్రముండయిన ♦ యారఘురామునిసోదరుండు త
ద్గతిఁ గని తీవ్రకోపమునఁ ♦ గర్బురు లెల్ల భయంపడంగ ను
ద్ధతిఁ దగ వానిగుఱ్ఱముల ♦ దారుణబాణములం గలంచె; న
ట్టితఱిని శక్రవైరియుఁ గ♦డింది బలంబున మించుచుండుటన్. ౩౦ 3994

క. తనరిపుఁ డొనరుచు కార్యం,బున కోర్వక తీవ్రకోప♦మును బూనిన యా
తని దశబాణంబుల నొం,చెను సర్పవిషంబుఁ బోలి ♦ చెలఁగి యురుదుగన్.

క. కులిశముతోఁ దుల్యములగు, నలఘుశరంబు లవి రుచిర♦హాటకకాంతిం
జెలఁగెడు లక్ష్మణు కత్తళ,ము లలిన్ స్పృశియించి విఱిగి ♦ భూమింబడియెన్.

తే. రావణునియాత్మజన్మఁ డ♦రాతి మేను
నందు భేదింపఁగా రాని♦యట్టి కవచ
మును ధరించినవాఁడని ♦ మనమునందుఁ
దలఁచి యత్యంతకోపంబు ♦ గలిగి యపుడు. ౩౩ 3997

క. పరమాస్త్రవేగమును నా,యరికిం గనఁబఱచుచున్ మ♦హాపుంఖములౌ
శరముల మూఁడింటను ద,త్పరతన్ గాఁడంగ నేసెఁ ♦ దన్నిటలంబున్. ౩౪

తే. నిటలమున మూఁడుబాణముల్ ♦ నిలిచియుండ
సంగరప్రీతి గలుగు ల♦క్ష్మణుఁడు యుద్ధ
మునఁ ద్రిశృంగాద్రివడువునఁ ♦ గనఁబడియెను;
ఘోరసంగరమున నిట్లు ♦ క్రూరరిపుఁడు. ౩౫ 3999

క. శరములఁ దనుఁ బీడింపఁగ, నురవడి జ్యాలతిక లాగి ♦ యురుమణిభాసుం
దరకుండలరుచిరంబగు, నరాతివక్త్రమున నాటె ♦ నైదుశరంబుల్. ౩౬ 4000

క. శూరులు భీమపరాక్రము, లారాఘవసహజవాస♦వారులు దృఢమౌ
సారముగల విండ్లను గొని, భూరిశరంబులనువైచి ♦ పొంగెడు కాంక్షన్. ౩౭

క. నొంచిరి యొండొరులను; గడు, మించినశౌర్యమున వారు ♦ మేనులు నల్లన్
ముంచినయటు లొప్పచుఁ బు,ష్పించిన కింశుకములట్లు ♦ చెలఁగిరి కడఁకన్.

చ. ఇరువురు చాపధారులయి ♦ యేపుమెయిన్ విజయంబుఁ గోరి యొం
డొరులను దారసించుచు మ♦హోగ్రశరంబుల సర్వగాత్రముల్
దురమున బాధనొందునటు ♦ తోరపుఁబూనిక గాఁడనేసి; రా
శరపతినందనుం డపుడు ♦ సంగరకోపముచేఁ బిత్రువ్యునిన్. ౪౦ 4003

చ. కనుఁగొని చారువక్త్రమున ♦ గాఁడఁగ నేసెను మూఁడుబాణముల్;
దనుజలలాముఁ డింకను ని♦శాంతకఘోరశరత్రయంబు నా

తని మెయి నాటి యుండుఁగల ♦ తత్కపివర్యుల నొక్కరొక్కరిన్
ఘనశర మొక్కటొక్కటిగ ♦ గాఢగతిం బరఁగించి నొంచెఁ దాన్. ౪౧ 4001

చ. గురుతర తేజుఁడై దనుజ♦కుంజరుఁడైన విభీషణుండు శ
క్రరిపునిపైనఁ గోపము ని♦కాముము పొంగఁగ దుష్టబుద్ధియై
పరఁగెడు నింద్రజిత్తురథ♦భారవహాశ్వములన్ గదాహతిన్
బోరిఁగొనియెన్; సుతేజమునఁ ♦ బొల్చెడు రావణి వాజిసారథుల్. ౪౨ 4005

ఆ. కూలుటయును రథము ♦ కూడ దింకేలని, ధరణిపైకి దాఁటి ♦ యరదమందు
నున్న శక్తి వైచె ♦ బిన్నతండ్రినిఁ జంప;, నాసుమిత్రతనయుఁ ♦ డట్టితఱిని.

క. అడరెడుశక్తి విభీషణుఁ, డడఁగునటం చాత్మ నెంచి ♦ యది గని దానిన్
నడుమనె వాఁడిశరంబులఁ, గడఁగి ప్రయోగింప దశశ♦కలములె యయ్యెన్.

క. పెనుచాప మూని దశగళు,ననుజుఁడు క్రుధ, విరథుఁడైన ♦ యారావణనూ
నునివక్షమునన్ వజ్రం, బనఁ గఠినస్పర్శములగు ♦ నైదుశరంబుల్. ౪౫

తే. తాఁ బ్రయోగించెఁ; జక్కఁగఁ ♦ దాఁకఁజాలి
కనకపుంఖములగు సాయ♦కంబు లవ్వి
తనువు భేదించుకొనుచు ర♦క్తమున మున్గి
యరుణఫణివరములరీతి ♦ నప్పుడొప్పె. ౪౬ 4009

సీ. అంత మహాబలుం♦డగు నింద్రజిత్తు సంక్రుద్ధుఁడై సమవర్తి ♦ కోరి యొసఁగి
నట్టి శరవరంబు ♦ నారాక్షసుల యంతరమునందుఁ జేనందె ♦ రాఘవుండు
నిర్భర తేజుండు ♦ నిశ్చలవిక్రముం డట్లింద్రజిత్తు బా♦ణాసనమున
నాసాయకవరంబు ♦ ననువుగఁ గూర్పంగఁగని తనకున్ స్వప్న♦మునఁ గుబేరుఁ
డిఁక ముందు రాఁగల♦సకలవృత్తాంతమ్ము లెఱిఁగి దుర్జయమునై ♦యింద్రుఁగూడి

ఆ సకలసురులు పూని ♦ సంగరమునకు వచ్చినను దాని తాఁకుఁ ♦ గని భరింప
రాదు గనుక దాని♦రమణ నొసంగియుం,డెను దదంబకంబుఁ♦గొనియెఁ గడఁక.

క. ఇరువురు పరిఘంబులకున్, సరియగు బాహువుల మేటి♦చాపంబుల ని
ర్భరబలముల లాగంగా, మొరసెను క్రౌంచములనావిన♦ములవలె నవియున్.

ఆ. వీరులైనవారు ♦ వింటియం దాదివ్య,బాణములను గూర్చి ♦ బలముకొలఁది
గుణములాగుచుండఁ ♦ గోదండములవి తే,జమునఁ బ్రజ్వలించి♦యమరెనపుడు.

చ. ధనువులనుండి యాశరవ♦తంసము లత్తఱి ముక్తిఁ గాంచి చ
య్యన వెలిఁగించుచున్ నభము ♦ నార్భటిమీఱఁగఁ బోయి మోము మో
మును గదియంగఁ దాఁకె; భయ♦ముం గలిగించెడు నాకృతుల్ తగం
గనఁబడు నాశరంబులు ని♦కాముము దాఁక జనించు నగ్నియున్. ౫౩ 4013

ఆ. విస్ఫులింగములను ♦ వెదజల్లుచును భయం,కరముగాఁ జెలంగెఁ;♦గాండములవి
యభ్రమందు మిగుల♦నామహాగ్రహముల, భంగిఁదాఁకినూఱు♦పఱియలగుచు.

[1]క. ధరఁ బడిరొ; జాతరోషులు, ధరణీశాత్మభవదనుజ♦తల్లజసుతు లా
శరము లనిఁ గొట్టుకడుటం, బరికించి త్రపాన్వితులయి ♦ బవరమునందున్.

క. నిలిచిరి; పదపడి లక్ష్మణుఁ, డలఘుతరంబైన వారు♦ణాస్త్రము వేగం
బలరన్ గైకొనె; నంతటఁ, గలహంబున సుస్థిరుఁడగు ♦ కర్బురపతియున్. ౫౬

క. అని రౌద్రాస్త్రము సంధిం,చెను సయ్యది పోయి మిగులఁ ♦ జిత్రంబగు నా
తనివారుణాస్త్రమును నొ,క్కనిమిషమునఁ ద్రుంచి వైచెఁ ♦ గడు తేజమునన్.

ఆ. సాంపరాయికమున ♦ జయమందుచున్ మహా
తేజుఁడై చెలంగు ♦ దితిజవర్యుఁ
డాగ్రహించి జగము ♦ నంతము నొందించు
వాఁడువోలె మెఱయు ♦ జ్వలనశరము. ౫౮ 4018

క. పరఁగించె వీరుఁడగు రఘు,వరుఁడున్ సౌరాస్త్ర మేసి ♦ జ్వలనాస్త్రంబున్
ధరఁ బడఁజేసెను; రావణి, గురుశర మది చెడుటఁ గాంచి ♦ క్రోధవివశుఁడై.

చ. తనరిపునాశనార్థమయి ♦ దారుణమై తగు నాసురాస్త్రముం
గొని పరఁగించె; నాశరముఁ ♦ గోరికవైవ ధనుస్సునుండి చ
క్కని రుచులొప్పు శూలములు ♦ [2]గాఢముసుంఠులు ఖడ్గముల్ గదల్
ఘనతరకూటముద్గరని♦కాయపరశ్వథముల్ భయాకృతుల్. ౬౦ 4020

క. జనియించి బయలు వెడలం, గనుచు మహాతేజుఁడైన ♦ క్ష్మానాథసుతుం
డని భీమంబై సకలరి,పునాశకం బగుచు సర్వ♦భూతంబులకున్. ౬౧ 4021

క. వారింపరాని యాసుర,భూరితరాస్త్రంబుఁ గాంచి ♦ పొంగెడు మదిలోఁ
గోరిక మాహేశ్వరశ ర,మారభటిన్ వైచి దాని ♦ నడఁచెం దర్వరఁగన్.

క. ఇరువురకున్ సంగర మా,తఱుణంబునఁ దుముల మగుచు ♦ దారుణమయ్యెన్
సురపథగతభూతాళులు, పరివేష్టించెను నృపాత్మ♦భవు నొక్కుమొగిన్. ౬౩

చ. వనచరరాక్షసుల్ పటుర♦వంబులతో భయదంబుగా రణం
బొనరుచుచుండ భూతగణ ♦ మొక్కట నాకసమందుఁ గ్రమ్మి నె
మ్మనముల విస్మయంపడఁగ ♦ మానుగఁ జూచుచునుండ నొప్పె న
య్యని; పితరుల్ మహర్షులు మ♦హోఫణిజాలము దేవవారమున్. ౬౪ 4024

క. గరుడులు గంధర్వులు న,ప్పురందరుఁడు ముందు నుండ ♦ భూపసుతున కె
వ్వరుసను గీడుం గలుగక, పరఁగుత మని దీవన లిడి ♦ భద్ర మొసఁగుచున్.

తే. తన్ను రక్షింప రాముని♦తమ్ముఁ డంత
నగ్నిసంస్పర్శమునమించి ♦ యరి నడంపఁ

---

1 ప్రీళితౌ జాతరోషౌ చ లక్ష్మణేంద్రజితౌ రణే-అనిమూ. 2 శూలానిచ ముసుంఠ్యశ్చ-అనిమూ.

జాలునొకకాండవర్యముఁ ♦ జాపమందుఁ
బూన్కి సంధించె నలరంగ ♦ భూతతతులు. ౬౬ 4026
సీ. పత్త్రముల్ మంచివై ♦ భాసిల్ల వృత్తాంగమై సుపర్వంబయి ♦ యమలమయిన
సంస్థితి యొప్పంగ ♦ శాతకుంభవిచిత్రితంబయి యొట్టిభూ♦తంబు నైన
నంతం బొనర్పనై ♦ యతిదుర్నివారమై దుర్విషహ్యంబయి ♦ సర్వదాన
వులకు భీతిదమయి ♦ భూరిదారుణఫణివిషమట్లు తీవ్రమై ♦ వెలసి దేవ
ఆ. సంఘపూజితమయి ♦ శరమది యొప్పును; మున్ను దేవదనుజ♦ముఖ్యసంగ
రమున భూరితేజుఁ ♦ డమరేంద్రుఁ డాత్మవీ,ర్యమునశక్తి దనర ♦ నాశరమున.
క. దనుజుల జయించె; సమరం,బునను బరాజయము సుంత ♦ పొందనిదగు నా
ఘనబాణము నైంద్రాస్త్రం,బున నభిమంత్రించి పురుష♦పుంగవుఁడు క్రుధన్.
క. వరధనువున సంధించెను;, బరసంఘవిదారణమగు ♦ వరబాణము విం
ట రయమునఁ గూర్చి లయమగు, తరుణంబున లోకముల వి♦దారింపంగన్.
క. పనిఁబూని యున్న యమువలె, వినుతగుణం బెక్కుపెట్టి ♦ వెస దుర్ధర్షం
బనఁబడు శరాసనము వం,చి నియతిమై లాగె; నిట్లు ♦ [1]సిరి మెఱయంగన్.
తే. వెలయు నాలక్ష్మణుం డిట్లు ♦ విశిఖము పెను
ధనువునం గూర్చి కర్ణంబు♦దాఁక లాగి
తనదు కార్యంబు సాధింపఁ ♦ దగిన వాక్య
మున వచించెను బాణంబుఁ ♦ గనుచు నిట్లు. ౭౧ 4031
[2]క. శరమా! దశరథరాజు కొ,మరుఁ డారాముండు ధర్మ♦మతి సత్యపథ
స్థిరుఁడును బౌరుషమున నె,వ్వరునుం దనసాటిలేని ♦ వడువునఁ దగునే ౭౨
క. ఈవాసవారి నీవిపు,డే వధియింపు; మని లక్ష్మి ♦ నెసఁగుచు వీరుం
డై వఱలి వైరివీరుల,చేవ నడఁచు లక్ష్మణుండు ♦ చెప్పి నియతిమై. ౭౩ 4033
ఆ. లక్ష్యమలర నాటి, ♦ శిక్షింపఁ జాలిన, యాశరంబు లాగి ♦ యైంద్రమైన
యస్త్రమంత్రయుక్త ♦ మా గతి సంధించి, వైచె నపుడు శక్ర♦వైరిమీఁద.
చ. శర మది కాంతిమంతమయి ♦ చక్క శిరస్కముఁ దాల్చి సత్ప్రభా
కరమగు కుండలద్వయము ♦ గ్రాలఁగ నొప్పెడు వాసవారిదా
శిరమును ద్రుంచి దేహమును ♦ జెందఁగ నీయక నేలఁ ద్రోచె; బం
గరువలెఁ జెల్వుమీఱు నల ♦ కర్బురశీర్షవరంబు చయ్యనన్. ౭౫ 4035
చ. తనువును వీడి రక్తమునఁ ♦ దద్దయుఁ దోఁగుచు ధాత్రిపైననే
కనఁబడె; రావణాత్మజుఁడు ♦ కమ్రశిరస్కము కత్తళంబునన్
ధనువును దాల్చియుండి యవి ♦ ధ్వంసము గాఁగ హతుండునై జవం

1 లక్ష్మీవాన్ లక్ష్మణో వాక్యమ్-అనిమూ. 2 ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథి ర్యది, పౌరుషే చాప్రతిద్వంద్వ శ్శరైనం జహి రావణిమ్-అనిమూ.

బున ధరవ్రాలె; నత్తఱినిఁ ♦ బూర్వము వృత్రుఁడు చావఁగా ముదం
బున సుర లార్చినట్లు కపి♦పుంగవసంఘవిభీషణుల్ తమిన్. ౭౮౼ 4036

క. ధరఁ బగుల నార్చి; రంతట, సురలు మహాత్ములగు మౌని♦సురనాథులు న
చ్చరలున్ గంధర్వులు న,త్తఱుణంబున నార్చి రెలమి ♦ తగ వ్యోమమునన్.

చ. దనుజవరుండు కూలుటయు ♦ దానవసేన లోగిన్ జయంబునే
కను కపివీరు లట్టి తమ♦కంబులఁ దమ్ము వధించుచుండఁగాఁ
జనియెను నాల్గుదిక్కులకు ♦ సాధ్వసముం గని; వానరోత్తముం
దనుజులు పాఱిపోవఁ గని ♦ తారును వెంటను బాఱి చంపఁగన్. ౮౦౼ 4038

ఆ. తాళలేక సంజ్ఞ ♦ దప్పి యాయుధములఁ, బాఱవైచి లంకఁ ♦ బట్టిపోయి;
రసురు లెల్ల భీతు♦లయి పట్టసమ్ములఁ, బరశుఖడ్గముఖ్య♦పరికరముల. ౮౧౼

క. ధర వైచి శతములుగ న,త్తఱుణంబున నిల్చి దెసలె ♦ తమకుం దిక్కౌఁ
బరికింప ననుచుఁ బాఱిరి;, హరిబాధితులైన కొంద ♦ అసురులు భీతిన్.

తే. లంకఁ జొచ్చిరి కొందఱు ♦ లవణవార్ధిఁ
బడిరి కొందఱు దాఁగిరి ♦ పర్వతముల
నింద్రజిత్తు హతుఁడయి ♦ యిలను గూలఁ
గనిన సురవైరు లందు నొ♦క్కండు గాని. ౮౩౼ 4041

క. కనుపట్టఁ డయ్యె వేలుగ, మునువుండియు; భానుఁ డస్త♦మును బొందఁగ నా
తనికాంతులు నిలువక యే,గునటులు తమనాయకుండు ♦ కూలినమాత్రన్.

క. *పరుగెత్తిరి దిక్కులకున్;, గురుతేజుం డింద్రజిత్తు ♦ కొంతవడి నిలం
బరిపరిఁ బొరలాడుచు సుర,వరలోకము నందఁ బోయెఁ ♦ బ్రాణములు చనన్.

క. కిరణములు లేని భాస్కరు,కరణిని నిర్వాణపావ♦కక్రియఁ దేజం
బు రయమునఁ బోనఁ గూలెను;, సురరిపునాథాత్మజుండు ♦ క్షోణిం బడినన్.

తే. పీడ లెల్లను నశియించెఁ ♦ బృథ్వియందుఁ
బోయె నట్టు లరిష్టముల్ ♦ పూషుఁ డొండఁ
గాయఁ జొచ్చెను; బాపైక♦కర్ముఁ డింద్ర
జిత్తు తెగినంతఁ బాకారి ♦ చెలఁగె మదిని. ౮౭౼ 4045

క. మునులును సురలును హర్షం,బును బొందిరి; దుందుభిరవ♦ముల్ నభమందున్
వినఁబడియె నచ్చరల న,ర్తనమున్ గంధర్వగాన♦రమ్యధ్వనియున్. ౮౯

క. వినఁబడియెఁ; గ్రూరకర్ముఁడు, దనుజుఁడు హతుఁడైన దేవ♦తలు సుమహర్షం
బును గురియించిరి లక్ష్మణు, వినుతించిరి చిత్రరీతి ♦ వెలసె నదియునున్. ౯౦౼

* స బభూవ మహాతేజాః వ్యపాస్తగతజీవితః-అనిమూ. వ్యపాస్తో విక్షిప్తాంగో గతజీవితశ్చ-అనివ్యాఖ్య.

సీ. జలములు మిగుల ని♦ర్మలములై యొప్పెను దెలివొందె దెసకలది♦క్కులును దైత్య
దానవుల్ రోమాంచ ♦ మూనిరి; సర్వలోకభయావహుండగు ♦ కర్బురుండు
హతుండై నయంతనే ♦ యసురులు గంధర్వదానవుల్ చేరి యు♦ త్తతినినుండి
శాంతసంభ్రాంతులై ♦ స్వాంతకష్టమ్ముల మాని విప్రోత్తముల్ ♦ మహిం బ్రీతి
తే. మీఱ విహరింత్రు గాకని ♦ మించు వేడ్కఁ
బలికి; రంతట హరిసైన్య♦పతులు శక్ర
వైరి మృతినొందఁ గని రఘు♦వరునిసహజు
ననమబలుఁ గని కొనియాడి ♦ రతులనుతుల. ౯౩౪ 4048

క. దను జేజ్యుండు విభీషణుఁ, డనిలాత్మజుఁడై తనర్చు ♦ హనుమయు భల్లూ
కనివహపతియును విజయం,బును గంటి మటంచుఁ దమని♦బొంగుచు మదిలోన్.

క. కొనియాడిరి లక్ష్మణు నా,వనచరు లని జయమునంది ♦ వరుసగ సింహ
ధ్వనులం జేయుచు నార్చుచు, ఘనగర్జనములు చెలంగఁ♦గా లక్ష్మణునిన్.

క. పరివేష్టించుచు సేవిం,చిరి; మఱియుం గపులు సంత♦సించుచుఁ దోఁకల్
ధరణిం గొట్టుచు నార్చుచుఁ, గరములఁ దట్టుచును నెల్ల♦కపులు వినంగన్.

తే. ఉన్నవాఁడు సర్వోత్కర్ష ♦ ముల్లసిల్ల
లక్ష్మణుండని చాటిరి; ♦ ప్లవగు లంత
హర్షచిత్తంబు లొప్ప ♦ నన్యోన్య మొక్క
మొగి సమాశ్లేషకృత్యంబుఁ ♦ దగ ఘటిల్ల. ౯౨ 4052

క. పలుభంగుల లక్ష్మణుగా,థలఁ జెప్పుకొనిరి; మహేంద్ర♦వన్యుఁడు తెగు టి
మ్ములఁ జారణాదు లొక్కటఁ, బలుకన్ విని హృష్టులయి సు♦పర్వులు మరలన్.

చ. దనుజునిఁ జంప నెట్టులగు ♦ దారుణవిక్రముఁ డాతఁ డొఁ గదా
యని యనుమానమొంది సమ♦రావని కేగి మహామనీషుఁడై
తనరుచు నెల్లవారలకుఁ ♦ దాను బ్రియుండయి యొప్పు లక్ష్మణుం
డనితరసాధ్యమై ప్రజల ♦ కందఱకుం గడుఁ బ్రాణదంబునౌ
పని నొనరించుటం గనుచుఁ ♦ బర్విరి విస్మయచిత్తులై దివిన్. ౯౦౪ 4054

తొంబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౯౨ - వ సర్గము.

-విభీషణాదులు రాముఁనొద్దకుఁ బోయి యింద్రజిత్తువధమును దెలుపుట.-

క. అనుపమశుభలక్షణుఁడయి, తను వెల్లన్ రక్తముండుఁ ♦ దడిసి తగఁగ నొ
ప్పిన లక్ష్మణుఁ డింద్రారిని, ననిఁ జంపి మహాముదంబు ♦ నాత్మం గనియెన్.

క. విలసితతేజోవీర్యం,బులఁ దగు లక్ష్మణుఁడు వాయు♦పుత్రుని భ ం

బుల కీశు జాంబవంతుఁ గపులనితరులఁ జేర్చుకొని య♦ప్పుడు బడలికచేన్.

తే. అవ్విభీషణుఁ బావని ♦ హనుమ నూను
గొనుచు రణభూమినుండి రా♦ట్కుంజరుండు
తపనపుత్త్రకుఁ డున్నట్టి ♦ ధరణి కరిగె
జనము మీఱఁగ; నంత ల♦క్ష్మణుఁడు భక్తి. ౩ 4057

క. శ్రీరామునకున్ మ్రొక్కుచు, ప్రాగ్గాట్టుసమీపమందు ♦ వాచస్పతి నాఁ
గా రహిని బారతంత్ర్యం, బారూఢిగఁ దెల్పి నిల్చె ♦ నంతికసీమన్. ౪

క. వీరుండగు లక్ష్మణుఁ డా, శ్రీరామునియంతికంబుఁ ♦ జేరి సులువుగా
ఘోరారివధముఁ దెలిపెను, నేరుపునన్ భక్తిముఖ్య♦నియతపదములన్. ౫

క. అంతవిభీషణుఁ డారఘు,కాంతునితో లక్ష్మణుం డ♦ఖండమతి యనిన్
వింతగ రావణిమస్తక,మంతము నొందించె ననుచు ♦ నార్భటిఁ దెలిపెన్. ౬

సీ. అంత మహావీర్యుఁ ♦ డా రాఘవుండు లక్ష్మణుఁడు శక్రారిని ♦ జంపె నన్న
వార్తను విన్నంతఁ ♦ బ్రబలమౌ హర్షంబునాత్మనుబొందియి♦ట్లనియెఁ; బ్రియస
హోదరా! బాగు నీ♦యుద్ధకృత్యమునకు సంతస మందితి ♦ సమధికమగు
పనిచేసితివి శత్రు♦పగతుండు చచ్చుట నింకనెల్లరుఁ జచ్చి♦రే యటంచు

ఆ. నిశ్చయింపు మనుచు ♦ నెమ్మి నింకను వీర్య,వంతుఁడైన యతఁడు♦సంతసమున
లక్ష్మిచేత వఱలు ♦ లక్ష్మణుశిరము మూ,ర్కొనుచు సిగ్గునొందు ♦ ననుజు నతని.

క. బలవంతముగాఁ దొడపై, నెలమిని గూర్చుండఁ జేయ ♦ నెంచి గురుకరం
బుల నాకర్షించుచు ని,మ్ముల గూర్చుండంగఁ జేసి ♦ ముద మొప్పంగన్. ౯

క. అనుజునిఁ బలుమాఱులు చ,క్కనిచూపులఁ గనియెఁ; మనుజ♦కాంతుఁ డతఁడుత
మ్మునిఁ శల్యపీడితుని శ,త్రునిదెబ్బల నూర్పుగముల♦తోఁ దగువానిన్. ౧౦½

క. కని వగలఁ గుంది తా నా,తనివలె నిట్టూర్పు లడరఁ ♦ దమ్మునిశీర్షం
బును మూర్కొని తద్బాధలఁ, గని వానినడంపఁ ద్వరయుఁ♦గదురఁగరములన్.

తే. అనుజు మేనెల్లఁ దడవుచు ♦ ననునయించి
యనియె నిట్లని; దుష్కర♦మైన కర్మ
మును నొనర్చి చక్కని శుభం♦బు నొనరించి
తివి గదా నాకు లక్ష్మణా! ♦ ధీరవర్య!. ౧౨½ 4065

చ. తనయుఁడు చచ్చెఁ గాన నిఁక ♦ దానవనాథుఁడు యుద్ధమందుఁ జ
చ్చెననియె యిప్పు డెంచితిని; ♦ జెప్పెద నంత దురాత్ముఁడైన యా
దనుజవరాత్మజుండు తెగెఁ ♦ దప్పక యింక జయంబు నేనుఁ గాం
చినయటులయ్యె; వీరవర! ♦ చిత్రరణంబున నీవు రావణిన్. ౧౩½ 4066

క. తునిమితివి గాన క్రూరుం, డనఁబడు రావణునిదక్షి♦హస్తము నాఁ భా

గ్యనియతిని ద్రెంచినక్లో, విను మితఁడే మంచియూఁత ♦ వీర! యతనికిన్.

క. *హనుమద్విభీషణులు రణ,మున దుష్కరమైన కార్య♦మును జేసిరి నూ!
దనుజవరుఁడు వీరుండగు, మనవైరి త్రిరాత్రముల్కకు ♦ మడియింపఁబడెన్.

తే. ఎట్టిలో శ్రమ మొంది యీ♦యింద్రజిత్తు
చంపఁబడియెను గాన నీ♦సమయమందు
శత్రువులు లేనివానిగా ♦ సల్పితి నను
రావణుం డాత్మజుని చావుఁ ♦ దా విని వగ ౧౬ 4069

క. పెనుసేనలతో యుద్ధం,బునకున్ రాఁగలఁడు సుమ్ము; ♦ పుత్రవధను దా
విని తపియించుచు సంగర,మున నోర్వఁగ రాక మిగులు♦మూర్ఖునిఁబూన్కిన్.

క. ఘనసేనాపరివృతు నా,తని సంగరకాంక్షఁ బొదివి ♦ తప్పక మృతినిం
గనఁజేసెద; సౌమిత్రీ!, యని సాయము గోరఁదగిన ♦ యట్టిఁడవుగదా?. ౧౮

ఆ. అట్టి నీవు వాస♦వారి వధించుట
వలన నింకమీఁద ♦ వసుమతిసుత
ధరణిఁ బొందుటయనఁ ♦ దగు సులభంబుగా
ననియె; రఘువరేణ్యుఁ ♦ డాదరమున. ౧౮½ 4072

చ. అనుజుని నిట్టు లూఁఅడిలు ♦ నట్టు లొనర్చుచుఁ గౌఁగిలించి నె
మ్మనమున సంతసం బొదవ ♦ మాన్యు సుషేణునిఁ బిల్చి పల్కె; నీ
వనఁగఁ జికిత్సలో ఘనుఁడ ♦ వౌదు సుహృజ్జనవత్సలుండు నా
యనుజుఁడు లక్ష్మణుండు రణ♦మందున దేహము నిండ శల్యముల్. ౨౦

తే. తగిలియుండుటచేత బా♦ధలను గుందు
చున్నవాఁ డీతఁ డిబ్బాధ ♦ యుడిగి యెట్లు
సుఖముగా నుండునో యట్టి ♦ చొప్పునఁ గడు
యత్నమమరఁ జికిత్స చే♦యంగవలయు. ౨౦½ 4074

సీ. వేగ సౌమిత్రివి♦భీషణులకు మేనఁగలశల్యములఁ దీయ♦వలయు శూరు
లయి తరువులఁ గొని ♦ యనిచేయు భల్లూకవానరభటులకుఁ ♦ గాని యితరు
లెవరెవ రనిచేసి ♦ యిప్పు డమ్ములు గ్రుచ్చుకొన గండ్లు పడుటచేఁ♦గుందువారొ
వారికందఱికిని ♦ వరుసఁగా వేవేగ యత్నంబునన్ సుఖ ♦ మలరఁ జేయు

తే. మనియె; నీరీతి రాఘవుఁ ♦ డనువదింపఁ
గా మహాత్ముఁడు కపియూథ♦కాంతుఁ డాతఁ
డప్డు లక్ష్మణునాసిక♦యందు మంచి
యోషధిని బెట్టి వాసన ♦ యొప్పఁ జూపె. ౨౩½ 4075

క. దానిసువాసనచేతన్, మేనునను నాటియున్న ♦ మేటిశరములున్

* అహోరాత్రై స్త్రిభి ర్వీరః కథం చి ద్వినిపాతితః-అనిమూ.

గానఁబడవయ్యె వేదన, మానెఁ గాయములు పూడి ♦ మై తనరారెన్. ౨౪

తే. ఆసుషేణుఁడు శ్రీరాము♦నాజ్ఞ నంత
నవ్విభీషణుఁ డాదిగా ♦ నఖిలసఖుల
కగచరోత్తమపంక్తికి ♦ నాదరమునఁ
దాఁ జికిత్స నొనర్చె ను♦త్తమపథమున. ౨౫ 4077

క. హృతశల్యుండయి క్షణమున, గతదేహజ్వరుఁడునయి వి♦గతహృద్వ్యథుఁడై
యతులితముద మందెను రా,ముతమ్ముఁ డత్తరుణమందు ♦ ముందటిరీతిన్. ౨౬

క. జనపతియును సుగ్రీవుం,డనఘుండు విభీషణుండు ♦ నఖిలర్క్షవరుం
డన నెగడు జాంబవంతుఁడు, వనచరులును లక్ష్మణునకు ♦ బాధ లడంగన్.

క. కని యాతఁడు మోదంబును, గని లేచుట కలరి; రంత ♦ గాకుత్థ్సవరుం
డును దుష్కరమగు రావణు,తనయు వధంబును నొనర్చి ♦ తనరుటకు ముదిన్.

ఆ. సంతసించి యతనిఁ ♦ జక్క బహూకరిం,చెను బ్లవంగబలప♦తిని కరములు
శక్రవైరిమృతికి ♦ సమధికప్రీతిని, గాంచి కేళి సల్పె ♦ నంచితముగ. ౨౮

తొంబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౯౩ - వ సర్గము.

ఇంద్రజిత్తు మృతికై రావణుఁడు విలపించుట.

క. అంతట దానవవరుని ని,శాంతంబున నున్న యతని♦సచివులు తొలుతన్
వింతపడఁ జాలు రావణి,యంతంబును విని కడింది ♦ వ్యథలం గనుచున్. ౧

క. దనుజేంద్రునకుం దెలుపం,గను బూని మహాసురేంద్ర! ♦ కడుఁ దేజమునం
దనసాటిలేని నీతన,యు నింద్రజిత్తుని మహాత్ము ♦ యుద్ధమునందున్. ౨ 4083

క. మేమెల్లఁ జూచుచుండఁగ, రామానుజుఁ డతులమహా ప♦రాక్రమము దగం
గా మన విభీషణుని యు,ద్ధామసహాయమునఁ జంపె ♦ దానవనాథా!. ౩ 4084

క. అని నపజయమన్న నెఱుం,గని శూరుం డింద్రజిత్తు ♦ కలహంబున న
ట్టి నరపతితనూజునితో, నని యొనరిచి నిహతుఁడయ్యె ♦ నాశ్చర్యముగన్. ౩

చ. సురపతినిన్ జయించి రణ♦శూరుఁ డనం బొలుపొంది మించు నీ
వరతనయుండు లక్ష్మణుని ♦ బాణములం దపియింపఁ జేసి తాఁ
బరమములైన లోకముల ♦ పానముచేయఁగఁ బోయె; నన్ని
ర్జరరిపునాయకుండు రణ♦రంగమునం దనపుత్రుఁ డిమ్మెయిన్. ౪ 4086

ఆ. చంపఁ బడియె నన్న ♦ సాధ్వసప్రదమయి
యక్కటా! యటంచు ♦ ననఁగఁ జాలి

దారుణమయి యున్న ♦ తనయుని మృతివార్త
వినినయంత మూర్ఛ ♦ మునిఁగె మిగుల. ౪½ 4087

చ. దనుజవరుండు పుత్త్రుని వ♦ధంబున మున్గిన మూర్ఛనుండి చా
లనిధృతిఁ జాలసేపటి కి♦లాస్థలిపైఁ బడియున్న దేహ మొ
య్యనఁ గదలించి లేచి తన♦యాత్మజుశోకము తీవ్రవేదనం
గనునటుచేయ నింద్రియుని♦కాయము తత్తఱమంద నేడ్చెఁ దాꣳ. ౫½ 4088

తే. అక్కటా! దానవబలము♦ఖ్యా! మహాత్మ!
ప్రియతనూజ! మహారథా! ♦ పెంపుగల్గు
నమరనాయకుని జయించి♦నట్టి నీవు
మనుజుఁడగు లక్ష్మణునిచేత ♦ మ్రందినావె?. ౬½ 4089

[1]క. తనయా! నీవే క్రోధం,బును గాంచినయెడల విశిఖ♦ముల నంతకుఁ గా
లుని మందరశృంగములను, గనుమూసినయంతలోనఁ ♦ గడతేర్తుగదా?. ౭

క. మనుజుని లక్ష్మణుఁ జంపుదు,వని చెప్పఁగవలెనె; మఱియు ♦ నాయతబాహూ!
విను మిపుడు నీవు మృతినిం,గని యమునిం జేరినావు ♦ గావున నతఁడుꣳ. ౮

క. అతిశయబంధువుఁ డయ్యెꣳ;, మృతి సంగరమందుఁ గనుట ♦ మించెడు శూర
ప్రతతికి సమ్మతమగు ప,ద్ధతియే [2]సురవారమునకుఁ ♦ దగినది యిదియే. ౮½

చ. కనుక రణంబునం దెగుట ♦ క్రమ్రపథంబగు శూరపంక్తికిꣳ
మనమునఁ గోరఁగాఁ దగిన ♦ మార్గము దీనికి శోకమంద; నే
జనుఁ డని స్వామికార్యమును ♦ సల్ప హతుండగు నాతఁ డొందు సు
మ్మనితరసాధ్యనాకమును ♦ నట్టిఁడవౌటను శోక మేటికిꣳ. ౯½ 3093

క. మునివర్యులు సురగణములు, ఘనులౌ దిక్పాలకులును ♦ గ్రవ్యాదవరుం
డనిఁ దెగియె నంచు విని నె,మ్మనములఁ గలభీతి నెల్ల ♦ మాని సుఖంబుꣳ. ౧౦

క. కని సుఖముగ నిద్రింపం,గను గల; రిత్తఱుణమున జ♦గత్త్రయమును గా
ననసహితధరామండల,మును నాపుత్త్రకుఁ డొకండు ♦ భూమి వదలినꣳ. ౧౧

ఆ. శూన్యములుగఁ దోఁచు♦చుం గనఁబడకున్న;
నకట! యింక దనయుఁ ♦ డంత మొంద
నంతిపురమునందు ♦ నసురాంగనలయార్త
రవము లొక్కరీతి ♦ వివిధగతుల. ౧౨ 4096

క. వినఁగలను శైలగుహాలం, దనూనయూధేశస్మృతికి ♦ నాఁడు గజంబుల్
పనివెడు నార్తరవంబుల,యనువున నిఁకనేమిచేయ ♦ నగు నా కకటా!. ౧౨½

1 నను త్వమిషుభిః క్రుద్ధో భింద్యాః కాలాంతకా వపి-అనిమూ. కాలాంతకా యమస్య మూర్తిభేదా-అనిగోవిందరాజులు. కాలః సర్వసంహారకః అంతకః కాలాభిమానీ పురుషః-అనిమహేశ్వరతీర్థులు. 2 సర్వ్యామరగణే ష్వపి-అనిమూ.

క. అరిసూదనా! సురారుల, పురమును రాక్షసుల నన్నుఁ ♦ బోఁగిలెడుతల్లిన్
దరుణీమణియగు భార్యను, నరుదగు యువరాజపదము ♦ నఖిలధనములన్. ౧౩

క. విడనాడి యెచటి కేగితి;, కొడుకా! విక్రమధనాఢ్య! ♦ క్షోణిస్థలినిన్
విడిచి యమాలయమునకున్, వడి నే నేగంగ విధిగ ♦ భక్తి మెఱయఁగన్.

ఆ. ప్రేతకార్యములను ♦ ఖ్యాతిఁ జేయంగను, దగినవాఁడవుగద ♦ తనయ! యట్లు
గాక ప్రత్యయమ్ము ♦ గా నొనరించితే, నేను జేయునట్లు ♦ నీకు నిపుడు. ౧౪

చ. తనయవతంసమా! మునుపు ♦ తద్దయు నామదిఁగల్గు శల్యరా
జిని దొలఁగించు నీవిపుడు ♦ చిత్రముగా నలరామలక్ష్మణుల్
వనచరనాయకుండు మది ♦ వారని శల్యములౌచునుండఁగాఁ
జనితివె వానిఁ బుచ్చకయె ♦ చయ్యన మమ్మిట వీడి యక్కటా! ౧౫ 4101

*చ అని యిటు పెక్కురీతుల మ♦హార్తిని బొక్కెడు రాక్షసేంద్రు నె
మ్మనమునఁ బుత్రుచావు వగ ♦ మైకొన మిక్కిలి క్రుద్ధుఁడయ్యె; నా
వనజహితుండు నైజముగ ♦ వాఁడికరంబులు గల్గువాఁడె యా
తనిని నిదాఘమందు బహు♦దారుణమూర్తినిగాఁ గరంబు లో
య్యన నొనరించునట్లు సుతు♦నంతము కోపనుఁడైన రావణున్. ౧౬ 4102

తే. మఱియుఁ గుపితుని జేసె; స♦త్తఱిని నతని
ఫాలములఁ గూడు బొమముడుల్ ♦ ప్రళయమందు
వననిధిని నక్రములపొందు ♦ గనినయలల
వలెఁ బ్రకాశించె నెంతయు ♦ భయదములయి. ౧౭ 4103

సీ. ఆతండు క్రుధచేత ♦ నావులింపఁగ వానివదనంబునుండి పూ♦ర్వము భయంక
రాకారుఁడౌ వృత్రు♦నాస్యమునుండి బయలుదేరినట్టు ల♦త్యంత తేజ
మున మండుచున్ ధూమ♦మున నొప్పునగ్ని వెల్వడియె; నాతఁడు పుత్ర♦వధము చేత
సంతప్తుఁడై శూర♦సముదయవర్యుఁడయ్యును గ్రోధవశమున ♦ మనమునందు
తే నెంచి సీతను జంపంగ ♦ నిచ్ఛగించెఁ;
బ్రకృతిచేతనె యెఱ్ఱనై ♦ పరఁగునతని
కన్నులత్తఱి కోపాగ్ని♦కలితములయి
మిగుల భయదంబులై మండె ♦ మించురుచుల. ౨౧ 4104

చ. అనవరతంబు ఘోరమగు ♦ నాతని యాకృతి క్రోధవహ్నిచే
తను మఱితీవ్రమై క్రుధను ♦ దాల్చిన రుద్రునిరూపమట్లు చెం
తనయునఁ జేరరాక తగె; ♦ దైత్యవరేణ్యుఁడు క్రుద్ధుఁడౌట నా
తనినయనాళినుండి బహు♦దారుణరీతిని జూడ నొప్పుచున్. ౨౨ 4105

* పుత్రస్య పున రాధయః; దీప్తం సందీపయామాస ఘృతే ఉల్కామివ రశ్మయః-అనిమూ.

తే. మండు దీపయుగంబున♦నుండి జ్వాల
తోడనే తైలబిందునం♦దోహము పడు
నట్టు లనలంబుతోఁగూడ ♦ నశ్రుబిందు
వులు ధరంబడెఁ బలువిధం♦బులుగ నపుడు. ౨౩౺ 410ర

*ఆ. అతఁడు పండ్లు కొఱుకు ♦ నప్పుడు కడురవ, ముద్భవించి దనుజు ♦ లురుతరఘట
యంత్ర మట్టె త్రిప్పు♦నమరునిస్వనమట్లు, వినఁగఁబడుచునుండె♦వితతముగుచు.

క. పెనుకోపంబున లయవ,హ్నినిబోలిన రావణేశుఁ ♦ జేయే దిశలం
గనునో యందందుం గల,దనుజులు భీతాత్ములగుచు ♦ దాఁచుకొని రటన్. ౨౫౺

క. పరమక్రుధఁ బ్రళయంబునఁ, జరాచరంబుల హరింపఁ ♦ జాలఁదలఁచు భీ
కరయముఁ బోలుచు దిక్కులఁ, బరికించెడునతనికడకు ♦ భయపీడితులై. ౨౬౺

చ. దనుజులు పోవరైరి; కడు ♦ దర్పసమగ్రుఁడు రాక్షసేంద్రుఁ డా
త్మను గ్రుధఁ బూని భీతులగు ♦ దానవులం బురికొల్ప నెంచి యి
ట్లనియెఁ దదంతరంబున; స♦హస్రశరత్తులు దుష్కరంబుగాఁ
గనఁబడునట్లుగాఁ దప మ♦ఖండవిభూతిని జేసి భక్తిచేన్. ౨౭ 4110

ఆ. నడుమ నడుమ నియతి ♦ నుడిగెడు తఱి బ్రహ్మ, నలరఁ జేసినాఁడ;♦నాతపంబు
కలిమి బ్రహ్మ కరుణ♦వలన నాకున్ భీతి, యసురసురలవలనఁ♦బొసఁగదెపుడు.

చ. వనజభవప్రదత్తమయి ♦ వారిజమిత్రునిరీతి వెల్గు చ
క్కనికవచంబు నాకలదుఁ♦గా యది నిర్జరదానవాళితో
నని నొనరించునప్పుడు మ♦హాకులిశాయతశక్తిపంక్తిచే
తను జెడదయ్యె; నాకవచ♦తల్లజమున్ ధరియించి యుబ్బునన్. ౩౦౺ 4112

చ. అరదము నెక్కి యుద్ధమున ♦ కాయితమై యరుగంగ నన్ను నె
వ్వరు రణవాంఛ మార్కొనఁగ ♦ వత్తురు? తాను పురందరుండు సం
గరమున మార్కొనం గలఁడె; ♦ కర్బురులార సురాసురాళితో
దుర మొనరించుచుండ మును ♦ తోయజసూతియొ సుప్రసన్నుఁడై. ౩౨

చ. శరములతో శరాసనముఁ ♦ జాలమహత్తరమైనదాని నా
కరవర! కొమ్మటంచుఁ గృప♦సంధిల నిచ్చెను; రాముఁ దత్సహో
దరునిని జంపుకోసమె ని♦తాంతభయంకరచాపవర్యమున్
ద్వరపడి దానిఁ దూర్యశత♦నాదము లొప్పఁగఁ దెండు పొండనెన్. ౩౩౺

ఉ. శూరుఁడు రావణుండు తన♦సూనువధంబునకై తపించుచున్
భూరితరాగ్రహంబు మదిఁ ♦ బూనుచు లోనఁ దలంచి యప్పుడా
సారసనేత్ర రాఘవుని♦సాధ్విని జేరఁ దలంచె; సంతటన్
ఘోరతరస్వభావుఁ డతి♦ఘోరతనుండగు దానవేంద్రుఁడున్. ౩౪౺ 4115

* యంత్రస్యావేష్ట్యమానస్య-అనిమూ. యంత్రస్య ఘట యంత్రస్య దానవైరాపీడ్యమా
నస్య భ్రామ్యమాణస్య-అనివ్యాఖ్య.

క. కనులెఱ్ఱఁగఁ గోపంబునఁ, గనఁబడ దీనుండు నగుచుఁ ♦ గ్రవ్యాదు లొగిన్
దనయెదుట దీననిస్వనములఁ బల్కఁగ వారిఁ గాంచి ♦ మూఢతఁ బలికెన్.

సీ. *నాముద్దుతనయుండు ♦ నాకేశజిత్తు వానరుల వంచింప మ♦నమున నెన్ని
మాయచే సీతను ♦ నాయెడఁ గల్పించి వధియించి యారిత్త♦వస్తువుఁ గొని
యిదియె మీసీతయం ♦ చెల్లవానరులకుఁ గనఁబఱచినవాఁడు; ♦ గాని నేను
క్షత్త్రబంధుండగు ♦ క్ష్మాపతి ననుసరించినదయి యున్న యా♦సీత నిపుడె
హత మొనరించిన ♦ నదియ ప్రియంబగు నాదునాత్మకును దా♦నవులకనియె;
తే. నిట్లు సచివులతోఁ బల్కి ♦ యేపుమీఱ
ఖడ్గ మంకించె వేగంబ; ♦ కర్బురేంద్రుఁ
డాత్మజునిశోకమున మది ♦ యాకులమయి
యుండ నతిశయకోపంబు ♦ నొంది యపుడు. ౩౯ 4117

చ. అనుపమపుష్పమాలికల ♦ నందముగాఁ దగి నిర్మలాంబరం
బునఁ దనరారు ఖడ్గమును ♦ నాత్మకరంబున నెత్తికొంచు మం
త్రినికరయుక్తుఁడై తనస♦తీమణు లెల్లను దోడరాఁగ వే
చనియెను సీత యున్నెడకు ♦ సాహస మూని భయంకరాకృతిన్. ౪౦ 4118

చ. దనుజులు రావణుండు చనఁ ♦ దారును సింహరవంబు లొప్ప నా
తనిమది కోపమూనిన వి♦ధంబును గాంచి యిఁకన్ జయించు నీ
యని నని యుబ్బి యొండొరుల ♦ నాదృతిఁ గాఁగిటఁ జేర్చుకొంచు ని
ట్లనుకొని; రీమహాత్ముని భ♦యంకరరూపముఁ గాంచి యెంతయున్. ౪౧
ఆ. భీతి నొందఁ గలరు; ♦ ఖ్యాతి నొందినయీతఁ
డఖిలలోకపతుల ♦ నని జయించి
నాఁడు గాదె? బహుర♦ణంబులఁ బెక్కుశా
త్రవులఁ జంపలేదె ♦ దర్పమలర. ౪౨ 4120

క. లోకత్రయరత్నంబులఁ, బ్రాకటతరశక్తిఁ దెచ్చి ♦ వరభోగములిం
పౌ కరణిఁ బొందుచున్నాఁ, డీకర్బురనాథుశౌర్య ♦ మీతనిబలమున్. ౪౩

క. ధర నెవ్వరికిం గల; దని, సురరిపులు పరస్పరంబు ♦ సొరిదిం బలుకన్
గరము క్రుధన్ మై తెలియమిఁ, బరుగెత్తె నశోకవనికిఁ ♦ బడఁతిం గనఁగన్.
చ. తనకుశలంబుఁ గోరుసఖి♦తల్లజ లెంతని యూని చెప్పినన్
వినక మహాగ్రహంబుఁ గొని ♦ వేగ కుజుండు నభస్థ్సలంబునన్

---

* త దిదం తథ్య మే వాహం కరిష్యే ప్రియ మాత్మనః, వైదేహీం నాశయిష్యామి క్షత్త్రబంధు మనువ్రతామ్-అనియూ. వాస్తవార్థము క్షత్త్రియులకుఁ బరమాప్తుఁడగు శ్రీరాము ననుసరించిన సీతను నిజముగాఁ జంపినయెడల నది నాకప్రియమే. దానవుల కది ప్రియము. కాన నట్లు కనఁబఱచెదనని రావణుభావ మని తీర్థులు. పద్యమున "అది అప్రియంబగు" నని పదవిభాగము చేసిన నాయర్థము తేటపడును. అదియప్రియంబని సామాన్యార్థమున విభజించుకొనఁ దగు.

ఘనతరకోప మూని కడుఁ ♦ గాఱియపెట్టెడు వేడ్క రోహిణిం
గనఁ జనునట్లు సీతకయి ♦ క్రన్ననఁ బోయి మహోగ్రరూపుఁడై. ౪౫ 4123

తే. రాక్షసాంగనలుం దను ♦ రక్షణంబు
చేయ నిందింపఁ దగని యా♦క్షితితనూజ
క్రుద్ధుఁడై మేటిఖడ్గంబుఁ ♦ గొని జవమున
నరుగుదెంచు రావణుఁ గాంచె ♦ నార్త్రి గదుర. ౪౬ 4124

చ. కరమున ఖడ్గ మూని తన♦గాదిలిమిత్రులు పెక్కురీతులన్
దరుణి వధింపఁ గూడదని ♦ తన్ను గుఱించి వచించుచున్న నా
దర మొకయింత లేక సుర♦శల్లజుఁ డెంతయుఁ బూనికరాఁగ నా
ధరణితనూజఁ గాంచి మదిఁ ♦ దద్దయు భీతిలి వంతఁ గుందుచున్. ౪౭ 4125

క. విలపించుచు నిక్కరణిం, బలికెన్; దుర్మతి యితండు ♦ పటుకోపమునన్
గలఁగుచుఁ బరుగిడుచున్నాఁ, డలాతమటు గాన రాక్ష♦సాధిపుఁ డిచటన్. ౪౮

సీ. నను సనాథను ననా♦థనుబోలె వధియింపనున్నాఁడు; భర్తను ♦ నన్నుతముగ
ననుసరించెడునన్నుఁ♦గని "నాకు భార్యవు గమ్ము రమింపుమా♦కరుణ" ననుచుఁ
బలువిధంబులఁ బురి♦కొలిపి నిరాకృతుండయ్యె నిశ్చయముగ; ♦ నట్టివీఁడు
నేను గైకొనమిచే ♦ మానసంబున నిరాశనుబొంది యాగ్రహం♦బునువిమోహ

తే. మును బయికొనఁగ ననుఁ జంపఁ♦గను బ్రయత్న
ముననె వచ్చినవాఁ డిద♦గును ధ్రువంబు;
కత్తి చేఁబూని వచ్చుటల్ ♦ కనఁగ వీఁడు
పురుషసింహుల నాసహో♦దరుల ఘనుల. ౫౦ 4127

చ. అనిమొన రామలక్ష్మణుల ♦ నారసి నాకొఱకై వధించు వే
డ్కను గొనివచ్చెనేమొ? యక♦టా! యలరాట్సుతు లస్మదర్థమై
గనుదురొ యేమొ మృత్యువును; ♦ గంటినె నాయటువంటిదాని సీ;
మనమునఁ బాపనిశ్చయము ♦ మానని రౌద్రుఁడు వీఁడు గావునన్. ౫౧

క. తనయునిఁ గూర్చినశోకం,బున రాము సుమిత్రతనయుఁ ♦ బోకార్పఁగ లే
క నను వధింపఁగ బూనునొ?, హనుమంతుం డపుడు చెప్పి♦నట్టి పలుకులన్.

క. మనమున నాలోచన చే,యను జాలని దానఁగాన ♦ నాత్మహితము లీ
తని నుడులని విననైతిని;, ననిందితను నేను నప్పు ♦ డనిలజునుడులన్. ౫౨

క. విని యతనివీఁపు నెక్కియె, చనియుండిన నాథుఁ జేరి ♦ చక్కనియంకం
బున నుండఁ గాన దుఃఖం,బును దీనిం బొందకుందుఁ ♦ బో; యదితప్పెన్.

చ. అనిమొన రాక్షసేంద్రహతుఁ ♦ డయ్యెను రాముఁ డటంచు విన్నచోఁ
దనయుఁ దొకండె యాట వని♦తామణి కోసలరాజపుత్త్రి యే

వనటఁ గృశించునో యిచటి ♦ వార్తయె గుండెఁ బగుల్చు నంచు నా
మనమున నెంచెదన్; మఱియు ♦ మానితశీలుని రాముజన్మమున్. ౫౭ 4132

తే. బాల్యమును యౌవనంబును ♦ బరమధర్మ
కార్యముల కనురూపమై ♦ క్రాలుసత్వ
భావమును నాత్మఁదలఁచి యే♦డ్వఁగలదామె;
మఱియుఁ గౌసల్య పుత్త్రుని ♦ మరణము విని. ౫౮ 4133

[1]క. స్మృతితప్పినదై శ్రాద్ధం, బతనికి నొనరించి తనయు♦నాశ వదలి వే
హుతవహునియందొ జలసం,యుతకూపమునందొ చొచ్చు♦నూహానిజ మదా.

తే. కుబ్జమంథర! యిస్సిరో ♦ కూలిపోవు
గాక; పాపమునందె ని♦క్కముగ మనసు
గలిగి దుర్మార్గురాలయి ♦ వెలయుదాని
వలననే యత్తగారికిఁ ♦ గలిగె వెతలు. ౫౯ 4135

చ. అని విలపించుచున్ సరసి♦జారిని బాసి కుజగ్రహంబుచే
తను గడుఁ జిక్కి చింతిలెడు ♦ తారను రోహిణిఁ బోలి యక్కటా
యనఁదగియున్నసీతఁ గని ♦ [2]యంతట రావణుమంత్రి చిత్తశు
ద్ధినిదగువాఁడు సంతతమ♦తిస్థిరతం దగువాఁడు ధీరుఁడున్. ౬౦ 4136

తే. మఱియు మేధావియును నయి ♦ మహిఁ బ్రసిద్ధుఁ
డౌ సుపార్శ్వుఁడు సచివు లి♦య్యది యసమయ
మనుచు వారించుచుండినఁ ♦ జని దశాస్యు
నంతికముఁ జేరి యతనికి ♦ ట్లనియెఁ బేర్మి. ౬౧ 4137

క. దనుజేంద్రా! సాక్షాత్తుగ, ధనపతికిన్ సోదరుఁడవు ♦ ధర్మవిదులలో
ఘనుఁడవు నీవిటుధర్మం,బును బాడొనరించి క్రోధ♦మునకున్ లోనై. ౬౨

క. జనకజ నెట్లు వధింపన్, మనమునఁ గోరెదవు? ♦ వీరమండన వేదా
ళిని నేర్చి విద్యలందున్, ఘనపాండితి గలిగి మఖము♦ఖస్నాతుఁడవై. ౬౩ 4139

క. హితకర్మనిరతుఁడవె యై, క్షితివిఖ్యాతమైన ఖ్యాతిఁ ♦ జెలఁగెడు నీకీ
యతివను జంపుతలం పే,వితమునఁ గల్గినది? దనుజ♦వీరవతంసా!. ౬౩౪ 4140

చ. జనకజ చాలరూపవతి ♦ సన్నుతశీలయుఁ గాన నీవశం
బున నిఁక నుండునట్టి విధ♦ముం దలపోయుము నీదుకోప మా
జనపతియందె చూపు; మిదె ♦ సర్వసురారిమహేంద్ర! నేఁడు నీ
వని నొనరింప సిద్ధమగు ♦ నట్టిప్రయత్నము చేయఁగాఁ దగున్. ౬౪ 4141

సీ. అసితపక్షంబిది ♦ యందుఁ జతుర్దశియగుఁగదా! నేఁడు ప్ర♦యత్నమునకు
మంచిది రేపేయ♦మావాస్యయగు నందు సకలవాహినులతోఁ♦జక్కఁగూడి

1 నిరాశే నిహతే పుత్రే దత్వా శ్రాద్ధ మచేతనా-అనిమా. 2 అమాత్యో బుద్ధిమాన్ శుచిః, సుపార్శ్వో నామ మేధావీ రాక్షసో రాక్షసేశ్వరమ్-అనిష్మా.

విజయమొందుటకయి ♦ వెడలుము; [1]శూరుండవై బుద్ధిమంతుండ♦వై మహార
థుఁడవయి ఖడ్గివై ♦ తోరంపురథ మెక్కి దశరథసూనువ♦ధమున నీవు
తే. జనకతనయాకృపంగనఁ ♦ జాలు దిట్టు
లివుడు సీతను జంపిన ♦ నేమి ఫలము?
నాఁగ దుర్మతి వీర్యాఢ్యుఁ♦డై గఠోరుఁ
డైన యారావణుఁడు సుపా♦ర్శ్వాఖ్యుఁ డిట్లు. ౬౬౪ 4143
ఆ. మిగుల ధర్మయుక్త♦ముగఁ బల్కు నమ్మాట, నాదరించి యింటి ♦ కరిగి యంత
సచివయుక్తుఁ డగుచుఁ ♦ జనియె సభామండ,పమున కేమిచేయ ♦ బాగటంచు.

తొంబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౯౪ - వ సర్గము.

-:- రాముఁడు మూలబలంబులఁ జంపుట. -:-

క. దనుజవరుం డారావణుఁ, డనుపమసభఁ జేరి దీనుఁ♦డై కడు వగతో
డను గ్రుద్ధసింహను ట్లా,యనుపమసింహాసనమున♦యం దాకరీతిఁ. ౧ 4145
తే. కూరుచుండె నిట్టూర్పులు ♦ గూడఁ బర్వ;
నంతటి మహాబలుండగు ♦ నసురవర్యుఁ
డాత్మభవదుఃఖకర్శితుం♦డై బలాధి
పతుల నూఱడిలం జేయు ♦ మతినిబూని. ౧౫ 4146
[2]క. కరముల జోడించుచు ని,క్కరణిం బలికెఁ; సమస్త♦గజహయములతో
నరదంబులతో వీరని,కరములతో మీర లెల్లఁ ♦ గదలుం డనికిఁ. 3 4147
ఉ. మీరలు రాము నొక్కనిని ♦ మించెదుపూనికఁ జుట్టుముట్టి గం
భీరఘనాళి వృష్టితతిఁ ♦ బెద్దగ వృష్టి నిగుడ్చునట్టు లా
సారముగాఁగ బాణములఁ ♦ జయ్యనఁ జంపుఁడు; కాకయున్న నా
భూరమణాంగముల్ సమర♦భూమిని దీక్ష్ణశరాళిఁ జీల్చెనఁ. ౪౫ 4148
తే. హీనబలుఁడగు నా రాము ♦ నెల్లి లోకు,లెల్లఁ జూచుచునుండఁగ ♦ నేవధించు
వాఁడ; నని పల్కుచున్న రా♦వణునిమాట,లాలకించి వేచనుస్యంద♦నాళి నెక్కి.
క. పలువిధములైన తమబల,ములు వెంబడిరాఁగ యుద్ధ♦మున కేగిరి; వా
రలు దేహమ్ముల మాపెడు, బలుసాధనములను బరిఘ♦పట్టసములనుఁ. ౬౪
క. శరఖడ్గపరశ్వథముల, హరివీరుల మీఁద వైచి; ♦ రావనచరులుం
దరువులఁ గొండలఁ గొని ని,ర్జరవైరులపైనవైచి ♦ రయము మెఱయఁగఁ.

---

1 హత్వా దాశరథిం రామం భవాన్ ప్రాప్స్యసి మైథిలీమ్-అనియూ. దశరథసూనువధమున-రామకృతమరణమున ననఁగా రాముని చే నీవుచంపఁబడి రాముని మైథిలిని బొందఁగలవు. వారినేవ కుఁడవు కాఁగలవని వాస్తవార్థమని మహేశ్వరతీర్థులు. 2 రావణః ప్రాంజలి ర్వాక్యమ్-అనియూ.

తే. ఉరవడించిరి; భాస్కరునుదయ మాది
గాఁగ వనచరరాక్షసగణములకును
నమ్మహాయుద్ధ మధికభయంకరముగ
సాగఁగాఁ జొచ్చెఁ ద్రిదశు లాశ్చర్య మంద. ౧౧ 4152

సీ. వనచరరాక్షసవరులు పరస్పర మతివిచిత్రములగు నట్టి గదలఁ
బ్రాసఖడ్గములఁ బరశ్వధమ్ముల గిరితరువులఁ గొట్టుకొని; రిటు వార
లకుమహాయుద్ధంబు సకలభూతభయంకరముగ సాగఁగ భూరిరజము రేఁగ
నద్దిరక్తప్రవాహమ్మున శాంతించెఁ; గుంజరస్యందనకూలములుగ

తే. హయములే మత్స్యములుగ ధ్వజాళివృక్ష
ములుగ దేహంబు లెల్లఁ దెప్పలుగ రక్త
నదులు ప్రవహించె; నంతవనచరు లెల్ల
శోణితాపగలం దోఁగుచుండ్రి రణమున. ౧౨ 4153

చ. ధనుజులవర్మకేతనవితానములన్ రథవాజిభూరిసా
ధనముల బల్మిమై నెగరి తద్దయు దూఁకుచుఁ బైకి నేగుచున్
గనుఁగొనఁ జిత్రమౌ విధముగా నటఁ బాడొనరించి; రంతటం
జనక హరీశ్వరుల్ దనుజసంఘశిరోరుహాకర్ణభాలముల్. ౧౩ 4154

తే. నాసికలనొగిఁ దీక్ష్ణదంతములఁ గొఱికి
గోళ్ల గీఱియుఁ ద్రుంచిరి; కోఁతు లొక్క
దనుజునిన్ నూర్గు రేసి మాఱొక్కనుచు ఫలన
హితమహీజముఁ బక్షులవితము తోఁప. ౧౪ 4155

తే. ముసరి పోరాడి; రంతట వెన గిరీంద్ర
సదృశదేహులు రాక్షసుల్ సాధ్వసకర
ములయి పెద్దగనున్న గదలను ఖడ్గ
ములను బ్రాసపరశ్వధములను బూని. ౧౫ 4156

క. వచరులం బ్రహరించిరి;, దనుజావళి యిట్లు చంపఁ దాళఁగ లేమిన్
జని వే రక్షకుఁడగు రాముని మఱుఁగుం జొచ్చెఁ గీశముఖ్యబల మొగిన్.

క. అంత మహాతేజుఁడు నృప,కాంతుఁడు విక్రమము మెఱయఁగాఁ జాపంబున్
సంతసమునఁ గొని తన్బల, మెంతయు ధైర్యమునఁ జొచ్చి యేచినకినుకన్.

క. శరవృష్టిం గురియించెను;, ద్వరఁగా రాముండు దనుజబలముం గనుచుం
జొరఁబడి భయంకరుండై, శరవహ్నిం గాల్చుచుండు నమయమునందున్.

తే. అంబరంబున గ్రీష్మర్తునందు మేఘ
ములు రవిం బోలె నారామమూర్తి నసుర
లంతికంబున కేగంగ ననువుపడక
యుండి; రంతట రాఘవుం డుద్యమమున. ౧౯ 4160

క. ఒరుల కశక్యములు భయంకరతరములు నైనయట్టి ♦ కార్యంబులు సం
గరమున రాముఁడు చేయఁ గ,నిరి పిదపన్ ముందుఁ జూడ♦నేర రసురులున్.

చ. దనుజులు రాముకార్యములఁ ♦ దారు కనుంగొనకుండెకాక పెన్
వనమున వాయుకృత్యముల ♦ భంగి నెఱింగియు వాయురూపమున్
గనని తెఱంగునన్ నృపతి♦కాంతుఁడు సంగరహస్తలాఘవం
బునఁ బెనుసేనఁ దోలుటయు ♦ భూరిరథంబులఁ జెండుచుంటయున్
గనఁబడుచుండెఁగాని యటఁ ♦ గర్త కనంబడఁడయ్యె వారికిన్. ౨౧ 4162

సీ. ఛిన్నమై భిన్నమై ♦ శితశిలీముఖహవ్యవాహనదగ్ధమై ♦ భగ్నతరము
నయి శస్త్రపీడితం ♦ బయియున్న సేనను గాంచిరేకాని శీ♦ఘ్రమునఁ గృత్య
ములఁ జేయుచున్న రా♦ముని గనలేకుండి. రత్తఱిఁ; బంచభూ♦తాత్మకము గు
నంగంబునందలి ♦ యాపరమాత్మను బ్రజ లింద్రియవిషయ♦వారమందుఁ

*తే. బ్రేరకత్వముచే నుండు♦రీతి నెఱిఁగి
యతనిఁ బ్రత్యక్షముగఁ గన♦నట్లు రాముఁ
డంగములఁ బ్రహరింపఁగ ♦ నాశనస్థితి
నెఱిఁగిరే కాని కన్నుల ♦ నెఱుఁగరైరి. ౨౩ 4163

క. శరవేగంబున శ్రీరఘు,వరుఁ డబ్బాముల జరించి ♦ వధియింపఁగ న
త్తరుణమున రాక్షసులుత,ద్ధరణిని నతఁడుండు ననుచుఁ ♦ దలఁచుచు నచటన్.

చ. కనఁబడురాక్షసున్ నృపతి♦కాంతునిగాఁగ భ్రమించి వీఁడె హ
స్తినికరమున్ వధించెడిని ♦ దెంపున వీఁడిట రాఘవుండు స్యం
దనవరరాజిఁ జూర్ణముగఁ ♦ దానొనరించెడి వీఁడుగో లస
త్సునిశితబాణసంఘములు ♦ సోఁకఁగఁ జేసి పదాతివర్గమున్. ౨౪ 4165

తే. చంపుచున్నాఁడు హయములఁ ♦ జంపుచున్న
వాఁడటం చార్భటించుచు ♦ భ్రమసి యచటఁ
గలుగుసాదృశ్యమునని యొ♦క్కరుని నొకరు
రాముఁడను కోపమునఁ బరా♦క్రమము మెఱయ. ౨౫ 4166

క. దనుజులు పరస్పరము త,మ్మును దారే చంపుకొనిరి; ♦ మూర్ఖులు దనుజుల్
ఘనతరమైనప్రభావం,బునఁ దగి గాంధర్వ మనఁగఁ ♦ బొలిచి యనమమై. ౨౬

క. తనరెడునయ్యస్త్రవరం,బున మోహితులగుచు సైన్య♦మును గాల్చెడురా
మునిఁ జూడఁ జాలరై; రా,దనుజులు సంగరమునందుఁ ♦ దగునిభ్రాంతిన్.

తే. కనిరి రామసహస్రము♦లను మరలను, నస్త్రహోమానమందె యా♦యదనునందె
యొక్కని నె రాముని గని;♦రుగ్రమూర్తియైన రాఘవుఁడా సేన♦యందుమిగిలి;

* ఇంద్రియార్థేషు తిష్ఠంతం భూతాత్మాన మివ ప్రజాః-అనిమా.

సీ. గతివిశేషమ్ములు ♦ గన్పడఁ దిరుగంగఁ గాంచనమయమగు ♦ కార్ముకవర
కోటియుఁ దిరుగుట ♦ గాటంబుగాఁ దిప్పఁబడుచున్నకొలవియు♦వలెనొకటిగఁ
గనఁబడె రాముఁడు ♦ గనఁబడకయెయుండె;దనువె నాభిగనుస♦న్యంబె జ్వాల
గను శరంబులె శలా♦కలుగను భ్రమియించుకార్ముకంబే చుట్టుఁ ♦ గ్రాలునేమి
గను జ్యాలతస్వన ♦ మనుపమధ్వనిగను దగుపరాక్రమ మక్ష♦ముగను దేహ

తే. కాంతి ప్రభగను దివ్యాస్త్ర♦గణమె ధార
గను జెలంగఁగఁ జక్రము♦కరణి నసుర
వధ మొనర్చెడు రాముని ♦ బ్రజలు గనిరి
కాలచక్రముగా మహో♦త్కంఠ మమర. ౩౦ 4170

సీ. శ్వసనవేగముగల ♦ స్యందనవర్యమ్ము లేసకోటులు లక్ష ♦ లిరువది పయిఁ
దొమ్మిదియును వేల ♦ సమ్మిళితేభముల్ పదుమూఁడుకోటు లా♦పయిని లక్ష
లెన్నఁ బండ్రెండును ♦ నిరువదినేలును రౌతులతోఁ గూడి ♦ రాజిలెడు మ
హాశ్వముల్ పదికోటు ♦ లట్లిరువదిలక్ష లఱువదివేలు మ♦హాబలాఢ్య
భటులెన్న నూటన♦ల్వదియేను కోటులు నెనుబదిలక్షలు ♦ నిట్లు కామ

ఆ. తనువులైన దనుజ♦తల్లజచతురంగ,బలము లగ్నిశిఖల♦వంటి రామ
దారుణాంబకముల ♦ దగ్ధమయ్యెఁ ద్రి పాద,కలితములగుమూఁడు♦గడియ లకట.

క. హతశేషులైన దనుజులు,హతవాజిస్యందనులయి ♦ హతకేతనులై
గతమోదులగుచు లంకకు, నతివేగము పోయి; రప్పు ♦ డాయనిస్థలియున్.

క. కరిహయసుభటులు చావఁగఁ, బరమక్రోధమున నున్న ♦ భవ్యక్రీడాభూ
మి రహిన్ భయదాయకమై,పరగెన్ విక్రమము భూమి♦పతి చూపుటచేన్.

తే. సురలు గంధర్వసిద్ధులు ♦ పరమమౌను
లపుడు రామునికృత్యము ♦ లద్భుతముగ
బాగుబాగని ప్రీతిమైఁ ♦ బలికి నన్ను
తించి; రమ్మహాత్ముఁ డా♦ధీరుఁ డంత. ౩౬ 4174

క. తనచెంత నున్న సుగ్రీ,వునిని విభీషణు ననిలభ♦వుని భల్లూకేం
ద్రుని జాంబవంతుహరివ,ర్యుని మైందున్ ద్వివిదుఁగాంచి♦యొప్పఁగఁ బలికెన్.

తే. క్షణములో నిట్లు సేనల♦గణము రూపు
మాపు టరయంబుగఁ గాదిది ♦ మాయచేతఁ
దగినరీతి నస్త్రము వైచు♦వారుణంపు
శక్తిచేతనె యీదివ్య♦శక్తి వినుఁడు. ౩౮ 4176

క. కలదిల నాకును మఱియును, విలయంబున నీశ్వరునకు ♦ వెలయు నొరులకుం
గలుగదని పల్కె; నింద్రుని,వలె నలరుచు నస్త్రశస్త్ర♦వారమహిమచేన్. ౩౯

చ. ఘనుఁడయి సాధుచిత్తుఁడయి ♦ క్రాలు రఘూద్వహుఁ డాశరాళి న
ట్లనిఁ బడఁ గూల్చి యుప్పుటకు ♦ సంయ్య బరేజ్యులు సంప్రహృష్టులై
వినుతి యొనర్చి రిప్పనిని ♦ విక్రమసంపద నిట్లు చేయ. నిం
క నెటులు సాధ్యమౌ నరయఁ♦గా ధర నొండులకంచు వేడ్కతోన్. ३८ 4178

తొంబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౯౫ - వ సర్గము.

రాక్షసాంగనలు విలపించుట

సీ. తురగసంఘములు రౌ♦తులు వేనవేలుగ హస్తిగణంబులు ♦ నట్లు కేత
నాలంకృతంబులై ♦ యగ్నివలెం గ్రాలునరసముల్ గూరులై ♦ పతిఘగదలఁ
బూని యుద్ధముచేయఁ♦గా నేర్చి కాంచనధ్వజచిత్రముల చేతఁ ♦ దగి మఱియును
గానురూపులునయి ♦ భీమబలంబుల నొప్పారు రాక్షసు ♦ లోకము హూర్త

తే. మునని రాముఁడు వైచిన ♦ కనకభూషి
తాతిదారుణబాణాళి ♦ నంతమొంది;
రిట్లు రావణుఁ డంపిన ♦ యెల్లభటులు
చావ హతశేషులైన రా♦క్షసులు భీతి. ३ 4179

క. చని లంకఁ జొచ్చి యందలి, దనుజులతోఁ జెప్ప వారు ♦ తన్మూలబలం
బనిఁ దెగుట వినుచుఁ గనుచున్,దనుజాంగనలెల్లఁగూడఁ♦దారుఁబొగులుచున్.

క. వనటన్ మున్గిరి; దనుజాంగనలంతిటఁ బతులు చావఁ♦గాఁ దనుజాతుల్
చనివిలయమొంద బాంధవు,లనిఁదెగనొకచోటఁగూడి♦యార్తిఁ బొగులుచున్.

క. విలపించి రిట్లు; రావణు,చెలియలు శూర్పణఖ వృద్ధ ♦ చెలువు దొలఁగిన
ట్టులు దగునాకృతి గలదియు, నిలఁ దాఁకం గడుపుబ్రేల ♦ నింపుగనినదా.೫४

తే. ఇట్టి దక్కాననంబున ♦ నెలమి మదను
నట్లు చక్కనివాఁడయి ♦ యధికబలుఁడు
నగుచు సుకుమారుఁడయి హిత ♦ మఖిలభూత
ములకు నొసఁగెడు రాముని♦ట్టులుగఁ గనియె. ౬४ 4183

చ. అనయము లోకనింద్యయయి ♦ యట్లు కురూపిణియైన రాక్షసాం
గన యిది రాముఁ గోరెనఁట ♦ కప్రగుణం బొకటైన లేని దీ
దనుజ మనోజ్ఞసద్గుణవి♦తానుఁడు రాముఁడు వీర్యశాలి మో
మున రుచివెల్గువాఁ డిది య♦ముగ్ధతరాస్యయొ యూను జూడఁగన్. ౭४. 4184

క. దనుజాంగన యిది రాముఁడు, మనుజుండగునట్టివాని ♦ మదిఁ గోరె నటో
కనుఁగొనఁగా ముదుసలితన,మునఁ దెల్లనివెండ్రుకలును ♦ ముడుతలును తగన్.

చ. కనుఁగొనరాని రూపమును ♦ గల్గిన శూర్పణఖాఖ్య యిద్ది యీ
దనుజులభాగ్యహీనతను ♦ దానవతల్లజులౌ ఖరాదు ల

య్యనిమొనఁ జావు నొందుటకు ♦ హాస్యముసేయుఁగఁ జాలి లోకనిం
దనుగని చేయరానిదయి ♦ నాశకరంబును నైనకృత్యముల్. ౯½ 4186

క. ఒనరిచె రాముని గోరుచు;, ననుజాతనిమిత్త మిట్టు ♦ లసురేశుఁడు రా
మునితోడ వైరముం గొని, యెను గొప్పగ; రావణుండు ♦ హీనమతియునై.

చ. దనుజవధార్థమై నృపతి♦తల్లజు భార్యను బల్మిమీఱఁ దె
చ్చెను బలవంతుఁడౌ నృపతి♦సింహునితోడను దీర్పరానిదై
కన నతిదారుణంబగు ప♦గం దనయంతన సంగ్రహించినాఁ
డనుపమలక్షణాఢ్యయగు ♦ నాజనకాత్మజ యెన్నిభంగులన్. ౧౨ 4188

క. వీనిం గోరదు మనమున,నైనను; బూర్వమున సీత ♦ నాత్మహరింపం
గా నెంచి వేఁడునాతని, దానవుని విరాధు నొకఁడె ♦ ధాత్రీశుఁ డనిన్. ౧౨½

క. తునుముట చూచిన మన కా,తనివధ మే పూర్ణమగు ని♦దర్శనము గదా;
వినుఁడు జనస్థానంబున, దనుజులు పదునాల్గువేలు ♦ దారుణకృత్యుల్. ౧౩½

చ. అలరుచునుండ వారిఁ గని ♦ యగ్నిశిఖాసదృశాంబకంబులన్
గలనునఁ జంపె; రాముఁ డటఁ ♦ గంజనఖోపమ బాణపంక్తి ని
మ్ముల ఖరదూషణాసురుల ♦ మూర్ఖుని నాత్రిశిరున్ వధించెఁగా
గెలుచును రాముఁడే యనఁగఁ ♦ గృత్య మదే తలఁపంగఁ జాలదే. ౧౪

సీ. మఱియు రక్తమెగ్రోలు♦మనుజాశనుండగు నాకబంధుఁడు యోజ♦నాయతభుజుఁ
డయిక్రోధమునను భ♦యంకరంబుగ నార్చుచుండంగఁ జంపె; ని♦ట్లొక్కఁడట్టి
కార్యము చేయుటఁ ♦ గన రాముఁడే గెల్చుననుట కీదృష్టాంత ♦ మరయఁ జాలు;
గురుబలుండయి మేరు♦గిరిసమానుఁడు నగునింద్రనందను వాలి ♦ నేచి చంపె.

తే. నిదియు రాముఁడె గెల్చు న♦హీనశక్తి
ననుటకుం జాలుదృష్టాంత; ♦ మరయదీనుఁ
డగుచు భగ్నమనోరథుం ♦ డగుచు ఋష్య
మూకముననున్న యక్కపి♦ముఖ్యు రవిజు. ౧౬½ 4192

చ. ఘనమతియైన రాఘవుఁ డ♦ఖండకపీశ్వరరాజ్య మేలఁగా
నొనరిచె నీయుదాహరణ ♦ మొక్కటి చాలును రాముఁడే జయిం
చునని వచింపఁగా; మఱియు ♦ శుభ్రయశుండు విభీషణుం డొగిన్
దనుజహితంబు నర్థమున ♦ ధర్మమునుం గలిగింపఁ జెప్పినన్. ౧౭½ 4193

తే. యుక్తమైనది మోహంబు ♦ నొందిరావ
ణాసురుఁడు దానిఁ గొనఁడయ్యె ♦ యక్షరాజు
ననుజుఁ డవ్విభీషణుమాట ♦ యాలకించి
చేసియుండిన నీలంక ♦ చిత్రతరము. ౧౮½ 4194

తే. ఆర్తనాదంబులను నిండి ♦ యాశ్మశాన

మట్టులుండక యుండుఁగా; ♦ నామహోత్తు
చేత గురుబలుఁ డనఁగ వి♦ఖ్యాతుఁ డైన
కుంభకర్ణుఁడు హతుఁడయి ♦ కూలుటయును. ౨౦౫ 4195

క. అని దుర్ధర్షుని నతికా,యుని రావణు ప్రియతనూజు ♦ నుద్ధతి మీఱం
గను లక్ష్మణుండు దునుముట,యును విని యును రామమహిమ♦మురుతరమనుచున్.

క. దనుజేంద్రుఁ డెఱుఁగకున్నాఁ, డని; రంతట నాకుమారుఁ ♦ డనిఁ దెగియెనటం
చును నాభ్రాతయు మృతిఁ గనె,ననుచున్ నాపతియుఁ జచ్చె♦ ననుచు నిటువలెన్.

క. పురమునఁ గలరాక్షసమం,దిరముల నార్తలయి యేడ్చు ♦ నెలఁతలరవమున్
కరము వినంబడుచుండెను;, దరుణులు దుఃఖమున మఱియుఁ ♦ దత్తరపడుచున్.

సీ. శూరుఁడో రాముండు ♦ భూరిగజంబులఁ గరిహయంబుల భటో♦త్కరములక్ష
లుగ వధించినవాఁడు ♦ తెగి రుద్రుఁడో విష్ణువో సురాధీశుఁడై ♦యొప్పునింద్రుఁ
డో యముండోకాని ♦ యుద్ధంబునకు నిట్లు రామరూపంబున ♦ రమణ వచ్చి
మనవారి నెల్లర ♦ మ్రుందించుచున్నాఁడు గాన మనుష్యుండు♦గాఁడు రాముఁ;
ఆ. డధికవీరులైన ♦ యట్టి మావారెల్ల
హతులె యగుటవలన ♦ నాశ జీవి
తమున వదలి యీభ♦యమునకుఁ దుదిఁ గాన
కయె యనాథలమయి ♦ కడువగలను. ౨౦౯ 4199

క. విలపించుచునున్నారము,పలుభంగుల; శూరుఁడైన ♦ పలలాశవరుం
డల బ్రహ్మయిడిన వరముల,కలిమిని గర్వించి భూమి♦కాంతునివలనన్. ౨౧౦
ఆ. ఇపుడు కలిగియున్న ♦ యీఘోరభయమును
దెలియకున్నవాఁడు; ♦ దివిజరాక్ష
సులు పిశాచసంఘ♦ములును గంధర్వులు
నితని బారిఁ బడిన♦యతని ననిని. ౨౧౧ 4201

క. పరిరక్షింపంజాలరు, దురమునఁ బ్రతితరుణమందుఁ ♦ దోఁచెడు దనుజే
శ్వరునకు నుత్పాతంబులు, పరికింపఁగ నింకమీఁద ♦ భయదము లగుచున్.
ఆ. దుష్టశకునము లొగిఁ ♦ దోఁచి రావణునకు
రాముచేత మృతిని ♦ రయము మెఱయఁ
గలుగుననుచుఁ జెప్పఁ♦గలవు; బ్రహ్మయు రావ
ణుని తపస్సు మెచ్చి♦నాని యతనికి. ౨౧౩ 4203

క. దనుజసురరాక్షసులవల,నను భయమే లేదనుచు ఘ♦నంబగు కృపచే
తను వర మిచ్చెను నత్తఱి, మనుజులచేఁ జావకుండ ♦ మనరావణుఁడున్. ౨౧౪
క. వరమడుగఁ డయ్యెఁ; గావునఁ, దరుణంబున నిపుడు దనుజ♦తల్లజునకుఁ గ
ర్బురులకు మర్త్యునివలననె, పరఁగెన్ బ్రాణాంతకర మ♦భద్రము భయమున్.

క. సందియము లేదు చూడఁగ, నిందుఁకుఁ; నిర్జరాళి ♦ యారీతి శతా
నందుం డిడిన వరంబును, బొందుగ మదిలోనఁ దలఁచి ♦ పూనినకినుకన్.

చ. దనుజవరుండు దోర్బలము ♦ తద్దయుఁ గల్గుటఁ జెక్కుఁ రీతులన్
ఘనమగు పీడగల్గునటు♦గా నొనరించిన నోర్వలేక యు
ష్వనజుఁ గూర్చి తీవ్రముగ ♦ భాసిలుచున్నతపంబుచేసె; న
ష్వనజభవుం డుదారమతి ♦ వారితపంబున కెంతొ హృష్టుఁడై 3౭ 4207

ఆ. సురలమేలుకోరికుఁ ♦ బరికించి వారల
నర్థవంతమైన ♦ యట్టి సూక్తిఁ
బలికె; నేఁడుమొదలు ♦ ప్రబలరాక్షసులును
దానవులును శాశ్వ♦తముగ మీకు. 3౨౪ 4208

తే. పీడ గల్గింప కెంతయు ♦ భీతిగల్గి
ముజ్జగంబులఁ జరియింతు ♦ రొజ్జలఁ గని
భక్తిచేయుదు రనియును ♦ బలికె; నంత
సురలు దేవేంద్రుఁడును గూడి ♦ యరిగి భక్తి. 33౪ 4209

క. పరశివుని ద్రిపురహరునిన్, సురపాలకు దేవదేవు ♦ శుభనిలయునిఁ గాం
చిరి భూరినుతులనాతనిఁ, గరుణాన్వితుఁ జేసికొనిరి ♦ కడుఁ బూన్కిమెయిన్.

చ. పరశివుఁ డంత వారిఁ గని ♦ పల్కెఁ బ్రసన్నత నిట్లు; రాక్షసో
త్కరముల కెల్ల నంతమును ♦ గల్గఁగఁ జేయు వధూలలామ యొ
క్కరిత జనింపఁగాఁ గలదు ♦ కల్గును మీకు శుభంబు లామె యి
ద్ధరణిని బుట్టినంతటనె; ♦ దానవసంతతి నాశనార్థమై. 3౫౪ 4211

సీ. సురలు పంపినయట్టి ♦ సుందరి యీసీత మును దేవతలమృత♦మును గొనంగ
నాఁకలి యెటు దాన♦వావళి మాపెనో యట్లు రావణునితో ♦ నందఱ మన
లను దినఁగలదు; దు♦ర్మనమును దుర్ణయమును గలరావణుం ♦ డొనరఁ జేసి
నట్టి దుష్కృతిచేత ♦ నతిభయంకరదుఃఖమును నాశ మందఱ♦కునిటు మనకుఁ

ఆ. బ్రాప్త మయ్యె; నింకఁ ♦ బ్రళయంబు తఱి యము
బారిఁ బడినయట్టి ♦ ప్రజలకు వలె
రాముబారిఁ బడిన ♦ రాక్షసులకు మన
కభయ మిచ్చునట్టి ♦ యమలమూర్తి. 3౮ 4212

క. కనఁబడఁ డెవ్వఁడు లోకం,బున; వనమున దావవహ్ని ♦ పుట్టి పయికొనం
గను నాఁడు గజమునకువలె, ఘనమగు నీయాపదలను ♦ గనలెడుమనకున్.

క. కనఁబడఁ డెవ్వఁడు రక్షకుఁ, డనఘుండు పులస్త్యమునివ♦రాన్వయుఁడును నై
తనరు విభీషణుఁ డొరా, దనకెవ్వరినుండి భయము ♦ తగులునొ యతనిన్.

ఆ. శరణుచొచ్చినాఁడు ♦ చాలంగ నుచితమా
షనిస చేసె; ననుచుఁ ♦ బలికి యెల్ల

దనుజకాంత లప్పుడు ♦ తగఁ బరస్పరబాహు
వులను జాఁచి యొండొ♦రులను నార్తి ౪౧ 4215

క. పరిరంభములను జేయుచుఁ, ద్వరపడుచు భయాతిశయము♦వలన నలఁగుచున్
బరిదీనలగుచు బిగ్గఱఁ, గర మాక్రోశించి రట్టి ♦ కళవళపడుచున్. ౪౧౫

తొంబదియైనవ సర్గము సంపూర్ణము.

౯౬-వ సర్గము.

-ఃః మహోదరాదిమంత్రులతో రావణుఁడు యుద్ధమునకు బయలువెడలుట. ఃః-

క. పురమునఁ బ్రతిగేహంబులఁ, దరుణులు కరుణముగ నేడ్వఁ ♦ దన్నిస్వనముల్
సురవైరి రాజు వినియెను; బర మార్తిని బొంది ఠనుచుఁ ♦ బరికించె నదిన్.

తే. అంత దీర్ఘనిశ్వాసము ♦ లడర క్షణము
ధ్యానమున నుండి పిదప న♦త్యంతకోప
మున భయంకరమూర్తియై ♦ కనఁబడియె న
తండు; దశనాళి నోష్ఠంబుఁ ♦ దాఁ గఱచుచు. ౨ 4218

తే. క్రోధసంరక్తనయనుఁడై ♦ క్రూరవిలయ
కాలదహనునిఁ బోలుచుఁ ♦ గడు వెలింగి
దనుజులకుఁ గూడఁ జూడంగఁ ♦ దరముగాక
భయముచే వ్యక్తములు గాని ♦ పలుకు లొప్ప. 3 4219

క. తనచెంత నున్నమంత్రుల, ఘనుల మహోదరుని నగ్ని♦కల్పుండగుచున్
దనరు విరూపాక్షుని న, ట్లనుపమబలుఁడైన యమ్మ♦హాపార్శ్వునినిన్. ౪

క. కనుఁగొని చూపులఁ గాల్చెడు, ననువున నవ్వారితోడ ♦ ననియెన్ సైన్యా
ళిని వేగమ యుద్ధమునకుఁ, జనవలయు మదాజ్ఞ ననుచు ♦ నరగునఁ జెవుఁడీ!.

చ. అనవిన వారు భీతులయి ♦ యాతనియానతి నప్రమత్తులౌ
దనుజులఁ బ్రోత్సహించిరి; ని♦తాంతభయంకరరూపులైన యా
దనుజులు మంచిదంచుఁ బ్రవి♦దారణమందు శుభంబుగల్గ న
త్యనుపమరీతి నాశిషము ♦ లంది రణార్థము పోయి రందఱున్. ౭ 4222

తరళము దనుజులంతట న్యాయరీతిని ♦ దానవేంద్రుని గాంచి వం
దనముఖంబు లొనర్చి తేనికిఁ ♦ దద్దయున్ విజయంబు గ
ల్గను మనంబులఁ గోరుచున్ గర♦కంజముల్ ముకుళించి చెం
తను వసించిరి; రావణుండు ను♦దారకోపవశంబునన్. ౮ 4223

క. అరిబలము లత్ప్యపెట్టక, యరుదుగ నవ్వుచును నమ్మ♦హాపార్శ్వ మహో
దరుని విరూపాక్షుని గని, పరమాద్భుతభంగి మీఱఁ ♦ బలికెన్ మిగులన్.

తే. ఇపుడు నాచాపమునసుండి ♦ యేగి విలయ
కాలభాస్కరసమములౌ ♦ కాండము లొగి
రామలక్ష్మణులను బితృ♦రాజుపురికిఁ
బంపు నిజమిద్ది; రణమునఁ ♦ బగఱఁ జంపి. ౧౦ 4225

క. అరినిహతులై దివంబున, కరిగిన కుంభశ్రవః ప్ర♦హస్తులకున్ ని
ర్జరనాథవైరిఖరులకుఁ, బరమముదం బేను గూర్తు ♦ వైరులకడఁకన్. ౧౧

సీ. మద్బాణనీరద♦మండలంబులు గ్రమ్మ నాకాశమును దెస ♦ లఖిలనదులు
సంద్రముల్ వెలుఁగంగఁ♦జాలకయుండెడు;నిపుడుచాపమునుండి♦యేపుమీఱఁ
బత్త్రయుక్తములగు ♦ పటుసాయకంబులఁ బరఁగించి కపిముఖ్య♦బలము నెల్ల
భాగభాగములుగ ♦ భంజించి వచ్చెద; స్యందనంబను వాయు♦జవముచేతఁ

తే. జాపవార్ధిసముద్భూత♦సాయకోర్మి,తతుల వానరసైన్యంబుఁ ♦ దగ మథించి
పంపెదను జమువీటికిఁ; ♦ దెంపుమీఱ, నాదుబాహుబలంబునఁ ♦ బ్రోదిచేసి.

క. అరవిరిదమ్ములు గలచెఱు, వరసి మదద్విపము కలఁచు ♦ నట్లుగ నేనా
యరవిరిదమ్ములవలెనే, యరుదగు నాననము లొప్ప ♦ నగపడువారిన్. ౧౪

తే. పద్మకేసరవర్చస్సు ♦ పరఁగ నొప్పు
వానరుల సేనలను గూడఁ ♦ బట్టి కలఁచు
వాఁడ; నని నిష్ఠు వానర♦బలపతు లొగి
నాననంబుల బాణంబు ♦ లలముకొనఁగ. ౧౫ 4229

క. ధరఁబడి సనాళకమలో,త్కరములు వ్యాపించునట్లు ♦ ధరణిం గాంతిం
బరికింపం దులతూఁగెడు,కరణిం జేయంగఁగలరు ♦ కలహనిపుణులై. ౧౬

క. తరువులఁ గొని పోరెడు వన,చరులను నేనిప్పు డొక్క ♦ సాయకవరముం
బరఁగించి శతము శతముగఁ, బొరిగొందును; యుద్ధరంగ♦మున నిత్తఱిన్.

క. తనయులు భ్రాతలు భర్తలు, వనితల కెవ్వర్తులకును ♦ వైరినిహతులై
చనిరో యాస్త్రీలకు నేఁ, గనుజలములఁదుడుచువాఁడఁ♦గడుఁబూన్కిమెయిన్.

చ. అనిమొన నాశరావళుల ♦ నక్కపులన్ వధియించి ప్రాణముల్
చన నెటు లెట్టులో పడిన ♦ సాధ్వసదాయకవర్ష్మయుక్తి ధా
త్రినిఁ గడుఁ గప్పి కష్టతర♦రీతిని దానిఁ గనంగఁ జేసెదన్;
గనుఁ డిఁక మాంసముం దినెడు♦కాంక్షఁ జెలంగెడు నక్కగుంపులున్. ౧౯

ఆ. గ్రద్దలితరజంతు♦గణములు తృప్తిగాఁ, దినఁగ నాశరాళు♦లను మదీయ
వైరి మాంసములను ♦ వడ్డించి సంతోష, మందఁజేయువాఁడ ♦ నాదరమున.

క. అరదం బలంకరింపుఁడు, త్వరగా నాధనువుఁ దెండు ♦ వైళమ దనుజో
త్కరములు మిగిలిన యవి నా,యరదముతో వచ్చుఁగాక♦యనిపలుకుటయున్.

క. దనుజేంద్రునివాక్యంబును, వినిన మహాపార్శ్వుఁ డచట ♦ వెలయు భటాధీ

శనికరముఁ గాంచి వేగమ, దనుజానీకముల వెడలఁ ♦ దగు నిఁక ననుచున్.
క. తెలుపుఁడని యాజ్ఞనిడె; నా,పలుకులు విని ప్రబలులైన ♦ భటనాథులు సే
నలఁ బిల్వఁగఁ బ్రతిగేహం,బులకుం జని పిల్వఁ ద్వరిత♦ముగ భటులెల్లన్.
తే. బయలు వెడలమికిం గ్రోధ♦వశగతులయి
వాడవాడలకుం బోయి ♦ వరుసఁ దిరిగి;
రంతట ముహూర్తమునకు భ♦యంకరాస్య
లయి భయంకరదర్శను♦లయి యఱచుచు. ౨౩౪ 4238
సీ. అసిపట్టసములు శూ♦లాయుధంబులు గదల్
ముసలాహ్వయాయుధ♦ములును *ద్విఫల
పత్రాగ్రములు గల్గు ♦ పటుతరాయుధములు
తీక్ష్ణధారలుగల ♦ తీవ్రశక్తు
లురుతరకూటము♦ద్గరములు యష్టులు
వరచక్రములు మఱి ♦ వాఁడియైన
వరపరశ్వథ భిండి♦వాలశతఘ్నులు
మఱియితరములగు ♦ మహితసాధ
ఆ. నములు చేతులందు ♦ నమరంగ వెడలిరి;, వాహినీశుఁడధిపు♦పలుకుఁ గొనుచు
నరద మష్టఘోట♦కాన్వితమయి సూత,సహితమగుచు నొప్ప ♦ సరగఁ దెచ్చె.
క. తన తేజంబున వెలుఁగుచు, ఘనమగునరదంబు భీతి♦కరుఁ డాతఁడు చ
య్యన నెక్కె; నంత రావణుఁ, డనుపమరక్షోబలప్ర♦జాన్వితుఁ డగుచున్. ౨౮
క. అతిశయబలమున నొప్పుచు, క్షితిభేదించెడు విధంబు ♦ చెచ్చెఱఁ దోఁచన్
మతిమహిమఁ బయనమయ్యెను, నతివేగమ; యప్పు డమ్మ♦హాపార్శ్వుండున్.
ఆ. అమ్మహోదరుండు ♦ ననిని దుర్ధర్షుఁడై, తగువిరూపనయనుఁ♦డు గడుఁ బ్రీతి
నధిపునాజ్ఞ నొంది ♦ యరదంబు లెక్కిరి;, వారుసంతసమున ♦ వఱలుచుంట.
క. ధరభేదించెడు తెఱఁగునఁ, గరము భయంకరముగాఁగఁ ♦ గఠినరవము లం
బరమున నిండఁగ విజయా,తురులయి చని రనికి; నుద్ధ♦తుఁడు రావణుఁడున్.
చ. గురుతర తేజ మొప్పఁగను ♦ క్రూరమహాసురసంఘయుక్తుఁడై
నిరుపమచాపముం గొనుచు ♦ నిర్భరశౌర్యము పొంగ నంతకుం
డరయ లయంబునం బ్రజల ♦ నందఱఁ జంపెడుపోల్కిఁ జూడనై
యరిగె; మహారథుండయిన ♦ యాదనుజేశ్వరుఁ డుగ్రరూపుఁడై. ౩౧౪ 4244
తే. ప్రజవనాశ్వసమాయుక్త♦రథము నెక్కి, యెస్థలంబున రాఘవు♦లెసఁగుచుండి
రట్టి యుత్తరదిక్కున ♦ ననికి వెడలె;, నర్కుఁ డప్డువికాంతుఁడై ♦యులరకుండె.
క. తమసులు దిక్కులఁ గ్రమ్మెను, ఱుసు ఘూర్ణిల ఘోరపక్షి♦గణ మఱచెను వే

* గదాభి ర్ముసలై ర్హులై ః-అనిమూ, హులైః ద్విఫలపత్రాగ్రాయుధవిశేషైః-అనివ్యాఖ్య.

క్షమ చలియించినరీతిగ, నమరె మహారక్తవృష్టి ♦ నభ్రము గురిసెన్. ౩౩ 4246
క. తురగములు త్రోవలోపలఁ, జరియించుచుఁ గూలఁబడెఁ ధ్వ♦జంబులతుది వ్రా
లె రయంబున గ్రద్దలు భీకరముగ నశుభముగ వంచ♦కవ్రజ మఱచెన్. ౩౪
సీ. దనుజేంద్రువామన♦యన మదరెను వివర్ణంబయ్యె మోము స్వ♦రంబు తగ్గె;
నందుండి రావణుఁ ♦ డనిఁజేయ వెడలంగ నంతంబు సూచించు♦నట్టి చిహ్న
ము లివి తోఁచెను నభం♦బుననుండి నిర్ఘాతసమనిస్వనంబయి ♦ చాల వెల్గు
నుల్క క్రిందను బడె;♦నుగ్రంబుగా నశుభమును దెల్పుచును గృ♦ధ్రములు కూసె
తే. వానితోఁ గూడి యఱచెను ♦ వాయసములు;
కాలచోదితుఁ డగుట నీ♦లీలఁ దనకుఁ
గనఁబడిన దుర్నిమిత్తము♦లను దలంప
కతఁడు మోహంబునన్ మృతి♦నంద వెడలె. ౩౮ 4248
క. బలశాలురైన యాదను,జులరథఘోషమును వినుచు ♦ సొరిదిఁ బ్లవగసే
నలు యుద్ధము చేయంగా, నిలిచెను; దనుజాఘుకీశ♦నికరము లంతన్. ౩౯
క. ఇతరేతరజయకాంక్షల, నతికోపంబునఁ బరస్ప♦రాహ్వయముల ను
ద్ధతిఁ బిల్చుచుఁ దుములంబుగ, జతనము మీఱంగ రణము ♦ సల్పెఁ గడిమిమై.
చ. దనుజవరేణ్యుఁ డంతటఁ గ్రు♦ధం గొని వానరసేనఁ జొచ్చి కాం
చనమయబాణజాలములఁ ♦ జయ్యన వైచుచు భూరిసంగరం
బొనరిచె; రావణుండు బల♦మొప్పఁగ నప్పుడు కొంతమందిశీ
ర్షనికర మట్టె త్రుంచెఁ బటు♦శాతశరంబులు వైచుచుం గడున్. ౪౨ 4251
తే. కొంతమందిని మార్కొన ♦ గుండె లట్టె
నదరఁ గొట్టెను గొందఱ ♦ గదిసి చెవులఁ
దెగఁగఁ గొట్టెను; రావణు♦తీక్ష్ణసాయ
కములఁ గొందఱు వనచరుల్ ♦ కదలలేక. ౪౩ 4252
సీ. ఊర్పులనైనఁ దా♦రొగిఁ బుచ్చఁజాలక హతులైరి కొంద ఱా♦యాహవమునఁ
బ్రక్కలు పోవంగఁ ♦ బడిరి, కొందఱతొడల్ భిన్నంబులయ్యె నా♦విశిఖతతులఁ
గన్నులు పోయె న♦క్కపులలోఁ గొందఱ;కంతరావణుఁ డాజి ♦ నరదమెక్కి
యుండి యేదిక్కున ♦ కురుకోపమునఁ గనుల్ త్రిప్పుచు నేగునో ♦ తీవ్రసాయ
తే. కముల వైచుచు నందందుఁ ♦ గలుగు కపులు
తచ్ఛరావళి వేగంబుఁ ♦ దారుసైఁపఁ
జాలకయె పౌరుషము వీడి ♦ సత్వరముగఁ
బాఱిపోయిరి శాత్రవుల్ ♦ పక్కన నగ. ౪౪ 4258

తొంబదియాఱవసర్గము సంపూర్ణము.

౯౭ - వ సర్గము.

విరూపాక్షుఁడు సుగ్రీవునిచే నీల్గుట.

క. దనుజేంద్రునిచే నత్తఱిఁ, దనువులు తెగి యుందు నందు ♦ ధరఁబడియుండం
గను యుద్ధభూమి యెల్లను, వనచరశవములను నిండి ♦ భయదంబయ్యెన్. ౧

క. శలభంబులు దీప్తుండగు, జ్వలనుని సైఁపంగలేని ♦ చందంబునఁ గోఁ
తులు తాళఁగఁ జాలని యు,ప్పలలాళిసుతీవ్రశరజ♦వము నోర్వకయే. ౨ 4255

క. పరుగెత్తిరి; మఱియును వన,చరు లానిశితాంబకములఁ ♦ జయ్యనఁ దనువుల్
పరిపీడితంబు లౌటను, బరువములగు వీతిహోత్రు♦జ్వాలలగుములున్. ౩

క. తనువులఁ గాల్పఁగఁ బఱచెడు, వనగజములరీతి సైఁప♦వలనుపడమి ని
స్స్వనములతోడం బాఱిరి; ఘనమేఘంబులను దోలు ♦ గాలివడువునన్. ౪

తరల. దనుజనాథుఁడు కీశసేనల ♦ దారుణాంబకసంతతిన్
బెనురణంబునఁ జిమ్మివైచుచు ♦ వేగమే చనుచుండె; నా
దనుజవీరుఁడు వానరాళిని ♦ దానినిన్ బొలియించుచున్
జని త్వరన్ రఘురామచంద్రుని ♦ సన్నిధానముఁ జేరఁగన్. ౫ 4258

తరల. అనిమొనం బ్లవగేంద్రు లీవిధి ♦ నద్భుతంబుగ భంగముం
గనుచుఁ బాఱుచునుంట నంతటఁ ♦ గాంచి గుల్మమునన్ సుషే
ణుని దగన్ నియమించి సూర్యత♦నూజుఁ డెల్లరు నద్భుతం
బును గనన్ రణముం బొనర్పఁగఁ ♦ బూనె నెమ్మదిఁ గోరికన్. ౬ 4259

క. తనసాటి విక్రమాదులఁ, గనినసుషేణునిని బలముఁ ♦ గావఁగ గుల్మం
బున నునిచి పాదపముఁ గొని, చనియెన్ సుగ్రీవుఁ డరి యె♦సంగెడుక్షితికిన్. ౭

క. హరినాయకునిన్ యూథే,శ్వరు లంతటఁ దారె యుద్ధ♦సాధనముల నా
తరుణమున నీయఁ బెనుభూ,ధరముల వివిధద్రుమములఁ ♦ దగఁ గొనిత్వరఁగాన్. ౮

ఆ. పార్శ్వపృష్ఠములను ♦ బలములతో వెంబ
డించి చనిరి; కడుఁ గ♦డింది మెఱయ
నాహరీంద్రుఁ డద్భు♦తాంగబలమ్మున
నార్చుచున్ మహాసు♦రాళి నపుడు. ౯ 4262

క. అనిమొనఁ గూల్చుచు నుత్తమ,దనుజులపయి కడరె; నంత ♦ దారుణరూపం
బునఁ దగు నాసుగ్రీవుం, డనిలుఁడు విలయమునఁ బెద్ద♦వగు వృక్షములన్. ౧౦

క. ధరఁబడఁ గూల్చెడురీతిని, నరివైరులఁ బిండిచేసె; ♦ నటవిఁ బతంగో
త్కరములపై మేఘము ప్రస్తరవృష్టిని గురియునట్లు♦దనుజావళిపై. ౧౧

*క. గిరివృష్టిని గురిపించెను, హరినాయకుఁ; డంతఁ గపివ♦రాధీశ్వరుఁ డ
క్కరణిఁ గురిపించువృష్టిని, ధరణీధ్రము లశనిహతిని ♦ దగఁ బగులు క్రియన్.

---

* శైలవర్షం పవర్ష హ - అనిమా.

క. దనుజులశీర్షంబులు తు,త్తునియలుగాఁ బగిలి ధరణిఁ ♦ దోడనె వ్రాలెన్;
దనుజబలంబులు చయ్యన, వనచరపతిచేత నట్లు ♦ భగ్నము లగుచున్. ౧౨

ఆ. హింస నొంది యఱచి ♦ యేమియుఁ బ్రతిచేయఁ
జాల కెంతొ యార్తి ♦ సంక్షయంబుఁ
గాంచుచుండుటయును ♦ గాంచి విరూపాక్షుఁ
డని సహింపరాని ♦ యట్టి ధనువు. ౧౩ 4267

క. అనువునఁ గైకొని నామం,బును బల్కుచు రథమునుండి ♦ పొలుపగు వేగం
బున దుమికి గజస్కంధం,బు నెక్కె; నారథికవరుఁడు ♦ పొంగెడుకాంక్షన్.

చ. ద్విరదము నెక్కి నిస్వనము ♦ భీమముగాఁగ వినంబడంగ నా
హరులపయిం జనెం ద్వరగ; ♦ నంత నతండు చమూముఖంబునన్
బరఁగెడు వాలితమ్ముఁ గని ♦ నైజభయంకరభూరిమార్గణో
త్కరమును వైచి దిక్కులకు ♦ దర్లు సురారుల భీతిఁ బాపుచున్. ౧౬ 4269

తే. తృప్తిఁ గలిగించి నిలిపెఁ; గ♦పీంద్రుఁ డట్టు
లవ్విరూపాక్షుతీవ్రబా♦ణాళి నొచ్చి
యధికకోపంబు నొందుచు ♦ నతనిఁ జంప
మనమునఁ దలంచె; నంత న♦వ్వనచరపతి. ౧౭ 4270

క. శూరుఁడు లక్ష్యము మీఱఁగ, వైరిం బ్రహరించునట్టి♦వాఁడౌట మహా
భూరుహమును బెకలించియె, యారాక్షసుపైకి నడరి ♦ యాగజముఖమున్.

క. పరికించి దాన మోఁదెను;, గరివర మది వ్రేటువడుచుఁ ♦ గార్ముకమాత్రం
బరుగుచు వెనుకకు వచ్చుటఁ, గరమార్చుచుఁ గ్రిందఁబడియె♦గళవళపడుచున్.

ఆ. అంతవీర్యవంతుఁ ♦ డావిరూపాక్షుండు, ధరణి వ్రాలినట్టి ♦ కరిని డిగ్గి
జవముమీఱ వృషభ♦చర్మము ఖడ్గంబుఁ, గైగ్రహించి వైరి♦కడకు నిగిడి.

క. స్థిరముగ నిలువంబడు నా,హరివరుపై కరిగి యట్టె ♦ యతిభీతునిగాఁ
గరమొనరించెడులాగున, నరిగెన్ లఘువిక్రమమున ♦ నారవిసుతుఁడున్.

చ. దనుజుఁడు పైకి వచ్చుటకుఁ ♦ దా మదిఁ గోపమునొంది భూరిమే
ఘనిభమహాశిలం గొనుచుఁ ♦ గ్రన్నన వేసెను వానిపైన; నా
దనుజవరుండు విక్రమము ♦ తద్దయుఁ గన్పడవచ్చుచున్న యా
ఘనశిలఁ గాంచి వేతొలఁగి ♦ ఖడ్గముచేఁ బ్రహరించె నాతనిన్. ౨౩ 4275

మ. బలవంతుండగు రాక్షసేంద్రుఁ డలుకం ♦ బాటించి ఖడ్గంబునుం
దలపై వైవఁగ దాని దెబ్బకు ముహూ♦ర్తం బామహావీరుఁ డా
యిలపై వ్రాలినరీతి మూర్ఛఁ గని యు♦క్లే లేచి వేగంబ దో
ర్బల మొప్పారఁగ నమ్మహాహతమునం ♦ బ్రారంభ మేపారఁగన్. ౨౪ 4276

ఆ. ముష్టి నలవరించి ♦ దుష్టరాక్షసువక్ష,ముందుఁ బొడిచె; దాన ♦ నతఁడు కోప
మొంది తీక్ష్ణధార ♦ నొప్పు నాయసిచేత, వనచరేంద్రకవచ♦మును రణమున.
క. తునియలుగాఁ బడవైచెను, ఘనమగునా ప్రేటునకు ని♦కామం బార్తిం
గని సుగ్రీవుఁడు చరణము,లను జాఁచుకొనుచును బడె ని♦లాస్థలిమీఁదన్.
చ. ధరఁబడి వేగ లేచి కపి♦తల్లజుఁ డాకులిశంబువంటిదా
కరతలసంప్రహారమున ♦ గాఢరవంబును గల్గఁ గొట్టఁగా
సురరిపుఁ డట్టు లాకపియు ♦ శూరతఁగొట్టిన దెబ్బ నెట్టులో
నిరుపమశక్తిఁ దప్పునటు ♦ నేర్పునఁ జేసికొనెన్ రయంబునన్. ౨౭ 4279
తే. ఇట్లు తప్పించుకొని యతఁ ♦ డేపుమీఱ
వనచరేంద్రునిఱొమ్మును ♦ గని పిడికిటఁ
బొడిచె; నవ్వానరేశుఁడు ♦ పిడికిటఁ బొడు
వగను దప్పించుకొని వాఁడు ♦ బదులు తన్ను. ౨౯ 4280
సీ. ప్రహరింపఁగాఁ గని ♦ పరమకోపంబున నాతఁ డేమఱియుండు ♦ టరసి యట్టె
తన పెద్దయఱచేత ♦ దనుజు ఫాలంబునఁ దగునస్థిపైఁ గొట్టె; ♦ దనుజుఁ డంత
వజ్రసన్నిభమగు ♦ వైరితలప్రహారమునకుఁ బ్రస్రవ♦ణముననుండి
జలము స్రవించెడు ♦ చందంబునన్ నల్ల గ్రక్కుచు రక్తసి♦క్తతనుఁ డగుచు
ఆ. ధరణిఁ గూలె; నిట్లు ♦ తనురంధ్రములనుండి
రుధిర మట్టె గాఱ ♦ రోషయుక్తిఁ
గనుల వేగ త్రిప్పు♦చును నోట నురుగులు
వెడల నల్లఁ దోఁగి ♦ పుడమినిఁ బడి. ౩౨ 4281
క. తనవికృతపుఁగన్నులు మఱి,యును వికృతంబులుగ నొప్పు♦చుండన్ భీతిం
గనఁ జేయునట్టి దనుజుని, గని రుభయబలమ్ములందుఁ ♦ గలవారెల్లన్. 33
క. అరియైన విరూపాక్షుం, డురువేదన నెగిరిపడుచు ♦ నుర్వీస్థలిపై
నిరుప్రక్కలఁ బొరలుచును రు,ధిరమున మున్గుచును విన మ♦దింగృపగలుగన్.
క. ధ్వనిచేయుచుండఁ గాంచిరి, వనచరు; లారీతిఁ బ్రకట♦బలములఁ దగునా
దనుజకపిసైన్యజలనిధు, లనుపమగతి నొకటినొకటి ♦ నని మార్కొనుచున్.
క. చెలియలకట్టల మీఱుచుఁ, జలమున మార్కొన్న భూరి♦జలరాసు లనన్
గలగుండుపడుచు నాప్పులు, చెలఁగన్ బవరంబు నట్టె ♦ చేసెఁ గడంకన్. 3౫
క. హరిపతియు విరూపాక్షుని, నురుబలునిం బొలియఁజేయ ♦ నుబ్బుచుఁ గని యా
హరిసేనలు దుఃఖంబున, సురవైరులుఁ బౌరుషములు ♦ సొరిదిఁ జెలంగన్.
ఆ. గట్టు పొరలి వచ్చి♦నట్టి గంగాప్రవా,హము విధంబుతోఁప ♦ నట్టె పొంగి
యొగిఁ బరస్పరంబు ♦ సద్ధతి మీఱంగఁ, బోరి రాత్మవిజయ♦ములను గోరి.

తొంబదియేడవ సర్గము సంపూర్ణము.

౯౭ - వ సర్గము.

సుగ్రీవుఁడు మహోదరునిం బరిమార్చుట.

క. పెనుసంగరమున నయ్యెడ, వనచరదనుజులభటాళి ♦ వారక యొండొం
టిని జంపుచునుండఁగ జవ,మున వేసవి సరసులవిధ♦మున క్షీణించెన్. ౧

చ. తనబలముల్ క్షయింపఁ గని ♦ దానవనాథుఁడు రావణుండు నె
మ్మనమున నాభటాధిపతి♦మండనుఁడైన విరూపనేత్రుఁ డా
వనచరనేతచేఁ బడుట ♦ వారనికోపము రెండురెట్లుగాఁ
గనఁబడ నుగ్రుఁడయ్యెఁ; గపి♦కాంతులు పౌరుష ముల్లసిల్లఁగాన్. ౨ 4289

చ. బలములనెల్లఁ జంప నవి ♦ ప్రక్షయముం గనుచుంటఁ గాంచి యా
బలుదురమందు దైవము వి♦పర్యయమై తనపట్ల నుంట ని
మ్ములఁ దలపోసి చింతిలుచు ♦ మ్రోలఁ జెలంగుచు శత్రుహంతయై
ఖలుఁడగు నమ్మహోదరుని ♦ గర్వయుతుం గని పల్కె నివ్విధిన్. ౩౪ 4290

*క. వీరా! గురుతరబాహూ!, ఘోరంబగు నిట్టితఱిని ♦ గోరిక విజయం
బారూఢిఁ గాంతు నన నా,ధారము నీవనియె నమ్మఁ♦దగు నట్లగుటన్. ౫ 4291

క. అరిసేనలఁ బొలియించుచుఁ, బరాక్రమముఁ జూపవయ్య ♦ భర్తఋణము ని
త్తరుణమునఁ దీర్చుకొనుటయె,సరియగు నొనరింపుమిపుడు♦సంగరముఁ గడున్.

చ. అన విని రాక్షసేంద్రుఁడగు♦నట్టి మహోదరుఁ డల్లియుంచు న
వ్వనచరసేనలో మిడుత ♦ వహ్నిని జొచ్చెడురీతిఁ జొచ్చె; నా
ఘనబలుఁ డుగ్ర తేజమునఁ ♦ గ్రాలెడువాఁడయి పొల్చుచుంట నా
తనిపలు కౌదలం గొని ని♦తాంతము స్వీయపరాక్రమంబుచే
తన్ను బురికొల్పఁగాఁ బడుచు ♦ దారుణయుద్ధ మొనర్చె వారితోన్. ౬ 4293

చ. హరులు మహాబలాఢ్యులు భ♦యంకరరాక్షససేనఁ జొచ్చి ప్ర
స్తరముల గొప్పవానిఁ గొని ♦ దానవులన్ వధియించి; రంత సం
గరమున నమ్మహోదరుఁడు ♦ గాఢతరక్రుధఁ బూని యట్టె క
ర్బురసువిభూషితాంబకస♦మూహములం బరఁగించి పూనికన్. ౭౪ 4294

క. వనచరులపాణిపాదము,లను దొడలను నఱికి యయ్యి♦లాస్థలి నించెన్;
దనుజాంబకార్ద్రితాంగులు, వనచరు లొకకొంతమంది ♦ భయపడి పెలుచన్.

తే. దెసల కేగిరి; కొందఱు ♦ వెస నధిపతి
నాశ్రయించిరి; కపులపై♦న్యములు భంగ
మొంది పాఱుటఁ గాంచి య♦త్యుగ్రుఁడగుచు
నర్కసుతుఁడు మహోదరు ♦ నచటఁ జూచి. ౧౧ 4296

క. గురుతేజము పొంగఁగ నా,యురిని వధింపంగఁ బూని ♦ యవనీధర మ
ట్లురుతరమగుఘోరప్ర,స్తరమును గొని దానివైచెఁ ♦ దానవుపైనన్. ౧౨

* జయాశా త్వయి మే స్థితా - అనిమూ.

క. తనపైకి రయముమీఱఁగఁ, జనుదెంచెడు శిలను దానిఁ ♦ జక్కం గని యా
దనుజుఁ డసంభ్రాంతుండై, కనన్నైనఁ దరంబుగాని ♦ ఘనశిలఁ గడఁకన్. ౧౨½

క. శరములఁ ద్రుంచెను; నటవ్ర, స్తరమది యాదనుజశరహ♦తంబయి పడియెన్
ద్వరఁ దునియలు వేయిగ నటఁ, గరమరుదుగ గృద్ధలెల్లఁ ♦ గళవళపడుచున్.

ఆ. చెదరి నేలపైనఁ ♦ జేర వ్రాలెడురీతి;
నట్లు వ్రక్కలైన ♦ యాశిలఁ గని
యర్కతనయుఁ డుగ్ర♦మగుకోపమును బొంది
యనిమొనన్ మహీరు♦హంబుఁ బూనెన్. ౧౪½ 4300

చ. కరములఁ బెల్లగించి యుల ♦ కర్బుగుపైఁ బడనేసె, శూరుఁడై
పరపురనాశకుండగుచు ♦ భాసిలునట్టి మహోదరుం డొగిన్
శరములఁ దానిఁ ద్రుంచె నిటు♦సాలము భూమిఁ బడంగఁ గాంచి యా
హరిపతి క్రుద్ధుఁడై పరిఘ ♦ మయ్యవనిం బడియుండఁగాఁ గనెన్. ౧౬ 4301

క. కని దీప్తంబగు పరిఘం,బును దానిన్ సంగ్రహించె ♦ పూనికమీఱం
దనకరలాఘవమును నా,తనికిం జూపుచును వేగ ♦ దానిచివరచేన్. ౧౬½ 4302

క. తురగవరంబులఁ గూల్చెను;, సురవైరి మహోదరుండు ♦ శూరుం డగుటన్
దురగవిహీనంబగునా, యరదము దిగ నుఱికి క్రుద్ధుఁ♦డై గదఁ గొనియెన్.

క. పరిఘగదాయుధకరు లా,యిరువురు మెఱపులను గూడి ♦ యొనఁగుఘనము ల
ట్లురుజవమునఁ ద్రిప్పుచు సం,గరమున గోవృషములట్లు♦గా గర్జిలుచున్. ౧౯

క. తలపడి; రంత మహోదరుఁ, డలుకన్ రవికాంతిఁ బోలి ♦ యలరుగదను ని
ష్ఠుల వైచె నర్కజునిపైఁ, బలశాలి హరీశ్వరుండు ♦ భయదంబగుచున్. ౨౦

క. తనపైఁ బడఁగన్ వచ్చెడు, దనుజుమహాగదను జూచి ♦ దారుణరుషచే
గను లెఱ్ఱఁబాఱఁ బరిఘం,బు నెత్తి యాగదను దానఁ ♦,బొంగుచుఁ గొట్టెన్.

క. ఆరెండు పరస్పరమును, దారుణముగఁ దాఁకి పగిలి ♦ ధరణిం బడియెన్;
భూరితరతేజుఁ డాకపి,వీరుం డెల్లెడలఁ గనక♦వేష్టిత మగుచున్. ౨౨½ 4307

తే. ఘోరమును నైన ముసలంబు ♦ ధారణి నట
నాయసంబయి పడియుండ ♦ నవుడు గాంచి
దాని గ్రహియించె; నిట్టు లా♦తండు దాని
గొని మహోదరుపైన వై♦చెను గడంగి. ౨౩½ 4308

క. దనుజుఁడు వేరొకగద నా,వనచరపతిపైన వైచె ♦ వసుధం బడె రెం
డును బిట్టుదాఁకి యవియును, దునకలుగా నగుచు; నంత ♦ దోర్బల మలరన్.

సీ. ఆయుధావళులెల్ల ♦ నవ్విధిఁ జెడిపోవ వారలిద్దఱు మండు ♦ వహ్నియుగము
వలెఁ దేజమున నొప్పి ♦ యలఘుముష్టులఁబట్టి మార్కొని రప్పు స♦మరమునందు

నపజయ మెఱుఁగక ♦ యరిజనపరితాపకులగు వార లి♦ర్వురును దాఁకి
తన్నుచుఁ బలుమాఱు♦దారుణధ్వను లొప్పఁ జేయుచు మఱి యఱ♦చేతులూని
చఱచుచు నిద్దఱు ♦ త్క్ష్మాస్థలిఁ బడి వేగ పైకి లేచుచుఁ దమ♦బలముల కొలఁ
తే. దినిగఁ బ్రహరించుచుం మఱి♦యును భుజముల
నెత్తి విసరుచు శ్రమమొంది; ♦ రత్తఱి గురు
జవమునం బొల్చు రాక్షస♦సత్తముండు
చెంత నిల నున్నఖడ్గంబుఁ ♦ జే గ్రహించి. ౨౮ 4310
క. పలుకయును జేతఁ గొనుచుం, దలఁపఁగా దనుజు మీఱఁ♦దగు వేగంబుం
గల సుగ్రీవుం డచ్చటి, పలుకయు ఖడ్గంబుఁ గొనియె ♦ బరవస మలరం. ౨౯
క. భండనశాస్త్రంబునఁ గడుఁ,బండితులా వార లుబ్బు♦వర్ధిలఁ గా ను
ద్దండతరాసుల నెత్తుచుఁ, జండతరక్రోధ మొప్ప ♦ నవ్వనములు నిగుడం. ౩౦
క. ఇరువురు తలపడి; రపుడొం,డొరులపయిం గ్రోధమూని ♦ యొగి గెలువఁగనా
తురపడుచు శీఘ్రగతులం, బరఁగుచు సవ్యాపసవ్య♦భంగిఁ దిరుగుచుం.
క. తలఁపడి పోరిరి; శూరుం, డలఘుజవుండైన రాక్ష♦సాళిఘనుఁడు వాఁ
డలరుపరాక్రమఘనుఁడై, చెలఁగుచు దుర్మతియె గానఁ ♦ జిత్తవికృతిచేం.
*తే. అప్పు డరిచేతిచర్మము♦నందుఁ జిక్కు
కొనఁగ ఖడ్గము వైచె; నా♦దనుజుఁ డంత
దనదుఖడ్గంబు డాలునఁ ♦ దగిలియుండఁ
బట్టి లాగుకొనుచునుండ ♦ వనచరపతి. ౩౩ 4315
క. కని యంతరమును ఖడ్గం,బునను శిరస్త్రాణయుక్త♦మును గుండలకాం
తినిచయరమ్యమునగు నా,తనిశిరమును ద్రుంచెఁ జాల♦ధైర్యస్ఫూర్తిం.
చ. తలదెగి నేలపై దనుజ♦తల్లజుఁ డిత్తఱి వ్రాలఁ గాంచి యా
బలములు నిల్వకే పరుగు♦వాఱె; మహోదరునిం వధించి దో
ర్బలమున నొప్పు కీశపతి ♦ భవ్యమతిం భటయుక్తుఁడౌచు ని
స్తులరవ మొప్పఁ జేసెఁ దమి♦తో దశకంధరుఁ డద్ది చూచుచుం. ౩౫ 4317
చ. మనమునఁ గ్రుద్ధుఁడయ్యె రఘు♦మండనుఁ డాత్మ ముదంబుఁ గాంచె నా
దనుజులు దీనచిత్తులయి ♦ తద్దయు మోములు తెల్లనై భయం
బున మనముల్ తపింపఁగను ♦ బోయిరి; భూరిధరైకభాగ మొ
య్యనఁ బడఁ జిమ్మినట్లుగ మ♦హోదనుజుం బడఁగూల్చి ప్రీతుఁడై. ౩౬ 4318
చ. వనచరసేనయం దపుడు ♦ భానుఁడు స్వప్రభ నప్రధృష్యుఁడై
కనఁబడురీతి మిక్కిలియుఁ ♦ గాంతియు లక్ష్మియు నెల్ల రాజిలెం;
వనచరనాథుఁ డంత మతి♦వైభవయుక్తుఁడు సంగరాంగణం
బున విజయంబు నొంది సుర♦పూగము సిద్ధులు యక్షులాదృతిం. ౩౬ 4319

---

* లగ్న ముత్కర్షతః ఖడ్గమ్-అనిమా,

క. ధరఁగల భూతంబులు మో,దరతిన్ సంతోష మలరఁ ♦ దనుఁ బొగడంగాఁ
గరము వెలింగెను శ్రీరఘు,వరుఁ డౌరా! యనుచు మోద♦వార్ధి మునుంగన్.

తొంబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯౯ - వ సర్గము.

అంగదుఁడు మహాపార్శ్వుని జంపుట.

క. వనచరపతిచే సంగర,మునను మహోదరుఁడు మృత్యు♦ముఖగతుఁడగున
ట్లనువుగఁ జేయంబడఁగాఁ, గనుచు మహాపార్శ్వుఁ డుగ్ర♦కల్పుఁడు క్రుధచేన్.

క. తనఘనబల మిట్లొంగఁగఁ, గను లరుణంబుగను నొప్పఁ♦గా భయదంబై
కనఁబడు నంగదుసైన్యం,బును క్షోభింపంగఁ జేసె ♦ భూరిశరములన్. ౧

క. అనిలుఁడు వృంతమునుండియె, యనుపమగతి పండ్లు రాల్చు♦నట్టుగ నతఁడున్
వనచర శూరుల శిరములఁ, దనువులనున్ వదలిపడఁగఁ ♦ దా శరవితతిన్. ౨

క. ఒనరించెఁ; దీవ్రకోపం,బునఁ గొందఱు వానరుల వి♦భూషితభుజపం
క్తిని మూఁపులఁ బార్శ్వములను,ననుపమ బాణములఁ జెండె;♦నంతహరివరుల్,

తే. అమ్మహాపార్శ్వబాణవ♦ర్షార్దితాంగు
లగుచు భీతివిషాదముల్ ♦ తగఁగ విముఖు
లయి ధరన్ సోలి; రంత మ♦హాభుజుండు
వాలితనయుండు రాక్షస♦బాణతతుల. ౪ 4325

తరల. తనబలంబులు బాధచేతను ♦ దారుణాహవభీతిచే
మనములందు నిరాశఁ గైకొని ♦ త్స్థానలిం బడియుండఁగాఁ
గని సముద్రము పర్వ మప్పుడు ♦ గాఢవేగము గాంచురీ
తిని జవంబును జూపసాగెను ♦ దీవ్రశక్తి చెలంగఁగన్. ౫ 4326

చ. సరసిజమిత్రభావితతి♦చందమునం దగి యాయసంబునౌ
పరిఘము నొక్కదానిఁ గొని ♦ బాహుబలం బలరార వైచె నా
సురరిపుపైఁ బడన్; గుమతి ♦ స్రుక్కుచు దాన విసంజ్ఞుఁడౌచు నా
యరదమునుండి క్రిందఁబడె ♦ నాతనిసారథియున్ ధరంబడెన్. ౬ 4327

క. ఘనబలుఁడై నీలాంజన,తనుఁడై తేజస్వియునయి ♦ దారుణవీర్యం
బునఁ దగిన జాంబవంతుఁడు, ఘనములగతి నొప్పు భల్లు♦కవ్యూహంబున్. ౭

ఆ. వదలి వేగ వచ్చి ♦ వారని క్రుధచేత, భూధ్రశిఖరమట్లు ♦ పొలుచు వితత
శిలను గై గ్రహించి ♦ చేరి మహాపార్శ్వు, నశ్వరథము లడఁగు♦నట్లు వైచె.

క. ఘనబలుఁడు మహాపార్శ్వుం, డని నందు క్షణంబులోన ♦ నాత్మజ్ఞానం
బును బొంది యంగదుని నొం,చెను బహుసాయకము లేసి ♦ శీఘ్రం బలుకన్.

సీ. ఆమహాపార్శ్వుఁ డ♦య్యవసరమున భల్లూకపతిజాంబవంతుని ♦ బాణములను
మూఁడింట నురుశక్తి♦మును నొవ్వఁగా నేసి యాఁగవాక్షునిఁ బెక్కు♦లమ్ములేసి
నొప్పించె; నయ్యుగ్ర♦ రక్షుఁడు శరపీడితాంగు లౌటం గాంచి ♦ యంగదుండు
చాలఁ గ్రోధంబున ♦ సాధ్వసకరమగు పరిఘంబుఁ గైకొనె; ♦ బటుజవంబు

తే. గలుగునావాలికొడుకు మి♦క్కిలియుఁ గోప
మూని యాతనిఁ జంపెడు♦నూహఁ జెలఁగ
నతఁడు దూరంబునందుంట ♦ నర్కకిరణ
ములువలెం దగు పరిఘంబు ♦ బలముపొంగ. ౧౪ 4331

క. కరముల రెంటిం ద్రిప్పుచు, నురుగతిఁ బైఁబడఁగవైచె; ♦ నురుబలుఁడగు నా
హరివరుఁడు త్రిప్పివైవఁగఁ, బరిఘం బది యతనిఁదాఁకి ♦ పటురయ మలరన్.

ఆ. అతనిచేతనున్న ♦ యంబకయుతధను,స్సరముఁ దచ్ఛిరస్త్ర ♦ ముఁనునినాద
మసర భూమిఁ బడఁగ ♦ నత్తఱిఁ జేసె, నం,శటఁ బ్రతాపశాలి♦పటుబలుండు.

క. ధీరుఁడునగు నంగదుఁ డపు, డా రాక్షసుఁ జేర నరిగి ♦ యతివేగమునన్
భూరితరక్రుద్ధ దానవ,వీరునికుండలవిలాస♦వితతశ్రుతులన్. ౧౬ 4334

క. కని తన్మోలంబునఁ దల,మునఁ జఱచెను; దీవ్రవేగ♦మునఁ బటుతేజం
బున నొప్పుమహాపార్శ్వం, డనుపమకోపమున మెఱసి ♦ యాతురపడుచున్.

క. కరమున నొక్కట ఘనతర,పరశ్వథము సంగ్రహించెఁ;♦బ్రతిదివసం బా
దరమునఁదైలముపూయుటఁ,గరముమహాస్వచ్ఛమగుచుఁ♦గాంతిఁజెలఁగుచున్.

క. గిరిసారమట్లు దృఢమై, పరఁగ మహాపార్శ్వుఁ డప్డు ♦ పటుకోపమునన్
హరివరుపై వైచెను నా,పరశ్వథము సవ్యబాహు♦ఫలకముఁ దగులన్. ౧౯

ఆ. వాలికొడుకు లాఘ♦వంబున నాదెబ్బ
నట్టె కోప మూని ♦ యపుడు తనకుఁ
దగులకుండునట్లు ♦ తప్పించుకొనియె; నా
యంగదుండు వీరుఁ ♦ డతులబలుఁడు. ౧౯ 4338

క. జనకునిరీతిఁ బరాక్రమ,ఘనుఁడునునై తనరుచుండుఁ ♦ గావున వజ్రం
బును బోలి కఠినమగు ము,ష్టిని గైకొని యట్టె త్రిప్పి ♦ చెచ్చెఱ దానిన్. ౨౦

ఆ. మర్మవేత్త గాన ♦ మనుజాశనునివక్ష,మునకు నంతరమున ♦ ఘనకులిశము
వంటి దానఁ బొడిచె, ♦ బవరంబునందందు, నతనిపోటుచేత ♦ నసురగుండె.

క. త్వరగాఁ బగులఁగ నాక,ర్బురుఁ డసువుల వీడి ధరణిఁ ♦ బొరలెను; బిదపన్
బరమాకులమై యాతని, వరూథినియుఁ బాఱఁ జొచ్చె ♦ భయముగదురటన్.

క. అనిని మహాపార్శ్వుఁడు మృతిఁ, గన రావణుఁ డాత్మఁ గ్రోధ♦కలితుండయ్యెన్;
వనచరు లప్పుడు హర్షం,బున బురుజులతోడ ద్వార♦ములతో లంకన్. ౨౪

ఆ. పగులఁ గొట్టునట్లు ♦ పటుసింహనాదముల్, చేసి రసురులెల్ల ♦ జిష్ణుతోడ
సంతసమున నార్చు♦చందంబునం; దరు,వాత నసురనాథ♦వైరి యపుడు.
క. దనుజులు కపులును గావిం,చిన సింహరవంబును విని ♦ చెలఁగెడుకోపం
బున మరల నభిముఖుండై, యనిసేయఁగ నిలిచె ధైర్య ♦ మధికముగాఁగన్.

తొంబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౦ - వ సర్గము.

రామరావణమహాయుద్ధము.

సీ. అమ్మహాసంగర♦మందు మహాబలుండయి వీరుఁడగు విరూ♦పాక్షుఁ డవల
నమ్మహోదరుఁడు మ♦హాపార్శ్వుఁడును హతులగుటయుఁ గని రావ♦ణాసురుండు
మిగులఁ గ్రుద్ధుండయి♦మించెడు కడఁకతో నరదంబుతోలుమా♦యనుచు సార
థిని హెచ్చరించి యి♦ట్లనిపల్కె వానితో; నారాము నతనిస♦హజుని బొంది
ఆ. నిహతులైన మంత్రి♦నికరముయొక్కయు, ముట్టడింపఁబడిన♦యట్టిపురము
యొక్కదుఃఖములను ♦ నుక్కడగించెద;, స్థిరపదంబు నేను ♦ జెందువాఁడ. 3
సీ. *వైదేహిపుష్పస♦త్ఫలమయి సుగ్రీవజాంబవత్కుముదులు ♦ సాధ్వసకర
విక్రమాఢ్యులు గాఁగ ♦ వెలయుమైందద్వివిదాంగద నళసుషే♦ణానిలసుత
గంధమాదను లన్య♦కపులు ప్రశాఖలు గలదియౌ రామవృ♦క్షంబు నుమ్ము
దాని కాధారమై ♦ తనరుశాఖాదుల ఖండించువాఁడ సం♦గరమునందు
తే. ననుచు నతిరథవర్యుఁడై ♦ యలరురావ,ణాసురుఁడు రథవరమున ♦ నఖిలదిశలఁ
బ్రతిరవంబులు పుట్ట జ♦వమునఁ బోయె, వైరియగురామచంద్రుని♦జేరనంత.
క. ఆనినదమున శైవలి,నీనికరగిరీంద్రవిపిన♦నియుతగజకిటి
త్యానాథముఖమ్మగాన్విత,మై నిఖిలధరాతలంబు ♦ నందెఁ జపలతన్. ౭ 4347
క. దనుజేంద్రుఁ డంత భయదం, బనూనదారుణమునౌచు ♦ నరిమృత్యువునై
తనరెడుతామసనామక,ఘనాస్త్రమును వైవ నద్ది ♦ కాల్చెం గపులన్. ౮
క. నలుఁగడలం ద్రెళ్లిరి వా,రలు; బ్రహ్మయుఁ దానె మున్వ♦రమయి చెలఁగుదా
నిలలిన్ నిర్మించెను ని,స్తులమగు దానిన్ వహించు♦చొప్పు కలుగమిన్. ౯
ఆ. భంగమొంది కపులు ♦ పాఱఁగా ఘోరర
జంబు గలిగె; నిట్లు ♦ సకలకపులు
తచ్ఛరాళిచేతఁ ♦ దాగు భంగము నొంది
యుండఁ గాంచి రాఘ♦వుండు కడఁగి, ౧౦ 4350

---

* రామవృక్షం తతో హన్మి సీతాపుష్పఫలప్రదమ్, ప్రశాఖా యస్య సుగ్రీవో జాంబవాన్ కుముదో నళః, మైందశ్చ ద్వివిదశ్చైవ-అనిమా. ఇచ్చట వాస్తవార్థము సుగ్రీవాదులగు ప్రశాఖలఁ గూలియించెదననియు రామవృక్షము ముక్తిఫలప్రదమనియు రావణునిభావమనిమహేశ్వరతీర్థులు.

క. అనికిఁ సన్నద్ధుండ,య్యెను; రాక్షససింహుఁ డంత ♦ నెల్లకపిబలం
బును బాఱఁదోలి యుపజయ,మున నెఱుఁగని రాముఁగాంచె♦న త్తఱుణమునన్.
క. అనుజుండగు లక్ష్మణుతో, మును దివిని నుపేంద్రుఁగూడి ♦ మొనయు శచీనా
థునిపోలిక మెఱయుచుఁ బెను,ధనువును గైఁదాల్చి నిఖిల♦దస్యుహరుండై.
తే. అంబరంబును నొఱపెడు♦నట్టు లొప్పి
కమలపత్త్రాయతాక్షుఁడై ♦ కడువిశాల
బాహువులతోడ రాజిల్లు♦వాని నచటఁ
గనియె; నంత మహాతేజ♦మున వెలుఁగుచు. ౧౪ 4353
క. గురుబలుఁడు రాముఁడు సహో,దరుఁడగు లక్ష్మణునిగూడి ♦ తత్కృపు లటు సం
గరమున భంగము నొందుట,సరగున రావణుఁడు పైకిఁ♦జనుదెంచుటయున్.
క. కని చిరకాలమునకు నా,తనితో సంగరము గల్గె ♦ దన కనుహార్షం
బునఁ జాపమధ్యభాగం,బును గరమునఁ బట్టి వేగ♦మునఁ బృథుధనువున్. ౧౫
ఆ. తివిచి యాకఠోర♦రవమున నిలనెల్లఁ, బగులఁ జేయునట్లు ♦ పటుగుణంబు
లాగుచుండె, నప్డు ♦ జాగుసేయక దాన,వాధిపాంబకముల ♦ నర్కకులుఁడు.
క. పెనుగుణమును మ్రోయించుట, ననూనముగఁ గల్గినట్టి ♦ యారవమున కే
దనుజులు కోఁతులు పందలు,గను మడసిరి; రాజసుతయు♦గశరపథమునన్. ౧౬
తే. రావణుఁడు నిల్చియుండ ద♦ర్శమునఁ జంద్ర
భాస్కరులచెంతనున్న స్వ♦ర్భానువట్టు
లలరె; లక్ష్మణుఁ డాది నా♦యసురవరుని
బలము తెలియఁగవలెనంచుఁ ♦ దలఁచి వేడ్క. ౧౭ 4358
క. శితశరములతోఁ బోరఁగ, మతిలో నూహించి పెక్కు♦మాఱులు గుణ ము
ద్ధతి లాగి యగ్నిశిఖల, ట్లతిదారుణములగు పెక్కు♦లమ్ములు వైచెన్. ౧౮ 4359
చ. ధనువును బూని లక్ష్మణుఁడు ♦ దారుణశాతశిలీముఖంబు లే
సినతఱినే సుతేజమును ♦ జెందినరావణుఁ డాశసంబునం
దున మరలించెఁ దీక్ష్ణముగు ♦ తూపుగమిం బరఁగించి; యాతఁడున్
దనదగుహస్తలాఘవము ♦ తత్సమయంబునఁ జూపుచుం దమిన్. ౧౯ 4360
తే. లక్ష్మణునితీవ్రబాణజా♦లమున నొక్క
శరము నొకటను మూఁడగు♦సాయకములఁ
ద్రిశరముల సంబకములఁ బ♦దిం బదింట
నిట్లు ఖండించె నవ్వాని ♦ నేపుమీఱ. ౨౦ 4361
క. అని జయశీలుఁడు రావణుఁ, డనుపమతత్సాయకముల ♦ నన్నింటిని వే
తునుముచుఁ దనునొక్కటి సోఁ,కనియట్టు లొనర్చి యతనిఁ♦గాదనిత్వరతోన్.
క. గిరివలె నిశ్చలుఁడగురఘు,వరుమార్కొనఁ బోయె; నిట్టు ♦ భాస్కరకులు మా

త్తురఁ బొలియించెడు రాముని,పరిసరమున కేగి క్రోధ♦భారముచేతన్. ౨౧

క. అసురాత్ముండై ఘనసర,వసుపై శరవృష్టిఁ గురిసె; ♦ వైరివనుజభీ
కరచాపద్యుతదారుణ,శరధారలు సందులేక ♦ చను దేరంగన్. ౨౨ 4364

క. కనుఁగొని నిషంగయుగ్మం,బునుండి భల్లములఁ దీసి ♦ పూనికమెఱయం
గను నంతఁ గుపితములు భీ,తిని గల్గఁగఁ జేయునవియుఁ ♦ దీక్ష్ణతరములున్.

క. ఘనకాంతుల మెఱసెడు నవి,యును బాములఁ బోలియున్న♦యుగ్రశరములన్
దునిమెన్ భల్లంబులచేఁ, దనశక్తి చెలంగ; భూప♦తల్లజుఁ డంతన్. ౨౪ 4366

క. దనుజోత్తము, రావణుఁ డా,జనపతి; వేవేగ వివిధ♦శాతశరములన్
గనలుచు మార్కొని నొంచిరి;, జనపతిదనుజాధిపతులు ♦ శౌర్యముపొంగన్.

సీ. అప్రతిహతులయి ♦ యాశుగవేగముల్ వారించుచుం జిత్ర♦భంగిఁ జాల
పర్యంత మలసటఁ ♦ బడలక సవ్యాపసవ్యమండలములఁ ♦ జతురిమ తగఁ
జరియించుచుం బోర;♦రిరువురుయముఁ డునాతనిగర్వ మడఁచిన♦దర్పహరుఁడు
వోలె భయంకరు♦లై లక్ష్యశుద్ధుల శరముల వదలుచు ♦ సత్వరముగఁ

తే. దలఁపడుచుఁ బోరుచుండఁగఁ ♦ దదవసరము
నను గనుంగొని భూతాళు♦లును భయంబు
నొందె; వర్షర్తువునను వి♦ద్యుత్ప్రతతులఁ
గలిసి ఘనములు గ్రమ్మిన ♦ కరణిదోఁప. ౨౬ 4368

క. సురపథమున నానావిధ,శరములు వడి నిండె; నాక♦సంబున బాణో
త్కరములు వ్యాపించుచు నం,తరములు నందందునుంటఁ ♦ దదవసరమునన్.

తే. తగ గవాక్షము లలవరిం♦పఁగఁ జెలఁగెడు
విధమునం జూడఁ దగియుండె; ♦ వేఁడివెలుఁగు
పశ్చిమాశకుఁ జేరంగఁ ♦ బదపడి గురు
జలదములు లేచి నీటిధా♦రలను గురిసి. ౨౮ 4370

చ. ఘనమగునంధకారమును ♦ గల్గఁగఁ జేసినయట్లు వార ల
త్యనుపమవేగవంతము ల♦హార్యము లెంతయు దారుణాకృతుల్
చన ననుకూలమౌ పగిదిఁ ♦ జక్కనిగృధ్రపతత్రిపత్రముల్
గనఁబడుచుంటఁ బక్షములు♦గల్గినవై నిశితాగ్రముల్ తగన్. ౨౯ 4371

క. తనరుశరంబుల వైచుచు, నని గాఢతమంబునన్ భ♦యంకరముగ రీ
తిని గన్పడఁగాఁ జేసిరి;, మనుజాశనమనుజనాథ♦మండను లంతన్. ౩౦ 4372

క. ఇతరేతరవధకాంక్షులు, మతులం బర్వంగ వృత్ర♦మఘవులు వోలెన్
జతనంబుగఁ బోరాడఁగ, నతిభయద మచింత్యమగుచు ♦ నయ్యని తనరెన్.

తే. మఱి యనాసాద్యమై యుండె; ♦ మహితచాపు
లఖిలశస్త్రాస్త్రకోవిదు ♦ లఖిలశస్త్ర

విద్వగ్రిష్ఠులుగా వారు ♦ వెలయుచుంట
నని సమానంబుగా నుండి ♦ రంత వారు. ౩౩ 4374

సీ. ఏయేపథంబున ♦ నేపున జరియించిరో యాపథమునుండి ♦ యాయపార
జలధులనుండి శ్వ♦సనజవంబునఁ జరంగములు లేచెడుభంగి ♦ కాండపంక్తు
లట్టె పర్వుచునుండెఁ; ♦ నంతట లోకవిద్రావణుం డగునట్టి ♦ రావణుండు
కరమున బాణమో♦క్షణము చేయుచు రాఘవునిలలాటంబునఁ ♦ బూని బాణ
ఆ. పంక్తి గాఁడనేసె; ♦ భయదరావణధను
ర్గళితకువలయాభ♦కాండపంక్తి
యదియు రామశిరము♦నందు నాటిన నాతఁ
డొందఁడయ్యె వ్యథను ♦ డెందమందు. ౩౪ 4375

చ. గురుతరతేజముం ♦ రిపుల♦గుండెలఁ జెండెడు వీర్యముం నిరం
తర మలరారు రాఘవుఁడు ♦ దారుణమై తగు రౌద్రమంత్రముల్
వరుస జపించి యస్త్రమును ♦ బాగుగ రౌద్రము మండఁజేయుచుం
శరములఁ దచ్ఛవంబులను ♦ జాపము లాగుచుఁ గోపయుక్తుఁడై. ౩౫ 4376

క. దనుజాధిపుపై వైచెను, చనియాబాణములు భూరి♦జలదము నా నొ
ప్పిన రావణుకవచవరం,బును వైరివిభేద్యమును స♦మూహము గాఁగన్. ౩౬

ఆ. తాఁకి తద్బలమున ♦ దానవునకు నించు,కంతయేని వ్యథను ♦ నపుడు కల్గఁ
జేయఁజాలవయ్యె; ♦ నాయనఘుఁడు సమ,స్తాస్త్రనిపుణుఁ డౌట♦నంతఁ బోక.

క. మరలను స్యందనగతుఁ గ,ర్బురపతినిం జూచి ఫాల♦మునఁ బరమాస్త్ర
స్ఫురణమునఁ జాలనొప్పెడు;, వరమంత్రముచేతఁ బోల్చు ♦ బాణము వైచెన్.

క. శరము లవి యస్త్రరూపము, లురుగతి రావణునిశరము ♦ లుర్విఁ బడఁగ న
త్తరుణమునఁ జేసి యసురే,శ్వరవారితములయి కోప♦భారమువలనన్. ౩౯

తే. ఊర్పులను బుచ్చుచున్న య♦త్యుగ్రపంచ
శీర్షసర్పము లట్లుగ ♦ క్షితిని జొచ్చె;
రావణుం డట్లు రాఘవా♦స్త్రమ్ముఁ జెండి
క్రోధమూర్ఛితుఁడయి మహా♦ఘోరమగుచు. ౪౦ 4381

క. అరిభీకరమయి తగు నా,సురనామాస్త్రమును వైచె ♦ సొరిదిగ దానన్
గరివైరితరక్షుభయం,కరముఖములు గృధ్రకంక♦కాకముఖములున్. ౪౧

సీ. శ్యేనాననమ్ములు ♦ చిత్రవంచకముఖములును దోఁడేళ్ల మో♦ములును నివృత
ఫణివక్త్రములు నైదు♦పడగలసర్పము లట్టి యాకృతిగల్గి ♦ యలరుతీవ్ర
శరములుసుఱియుని♦తరబాణములు పెక్కు జనియించి వెడలెఁ; దేజ♦మున మిగుల
వెలయునా రావణుఁ♦డలరుద్రుఁబోలుచు నాగ్రహంబును బూని♦యహివిధమున
నూర్పులు పుచ్చుచు ♦ నురుశస్త్రమహిమమునను ఖరకిటిలప♦నముల శ్వాన

తే. మకరకుక్కుటముఖముల ♦ మఱియు సర్ప
ముఖములను దగుసాయక♦ములను సన్య
శరములను దారుణాగ్రముల్ ♦ పరఁగువానిఁ
బుట్టఁగాఁ జేసి వైచె రా♦మునిపయిఁ గడు ౮౮౪ 4383

క. ఆరీతి నాసురాస్త్రము, దారుణగతిఁ జెంతఁజేర ♦ దహనాభుండా
శ్రీరాఘవుఁ డుత్సాహము, భూరితరం బొంచు వెలయఁ ♦ బూనికమీఱన్.

తే. వైచె నాగ్నేయమను నస్త్ర♦వరము; దాని
మహిమమున నగ్నిదీప్తాస్య♦మిహిరవక్త్ర
చంద్రలపనార్ధచంద్రచం♦చన్ముఖములు
ధూమకేతుముఖంబులు ♦ తోఁచునవియు. ౮౯౪ 4385

క. తారాగ్రహవక్త్రంబులు, దారుణతీక్ష్ణోల్కలట్లు ♦ తగుముఖములు గం
భీరకటిజ్జిహ్వాగ్రా,కారములునునైన సాయ♦కంబు లితరముల్. ౮౭౪ 4386

క. జనియించె; నాసురాస్త్రం, బునఁబుట్టిన భయదబాణ♦ములు నటు శ్రీరా
ముని పావకాస్త్రసంగతిఁ, గనినంత సహస్రశకల♦కములయి యందే.

క. విలయము నొందెను; గృత్యం,బులఁ జులకనఁగా నొనర్చు ♦ భూపతి రాముం
డల యాసురాస్త్రమును ని,ష్ఫలముగ నడఁగింపఁ గాంచి ♦ పటురభసమునన్.

ఆ. కామరూపులైన ♦ కపినాథముఖవీరు, లామహోత్సుచుట్టు ♦ నపుడు చేరి
హర్షమునఁ జెలంగి ♦ యార్చిరి; శ్రీరాముఁ, డమ్మహాహవమున♦యందు మిగిలి.

చ. దనుజపతిప్రయుక్తమగు ♦ దారుణబాణము నిష్ఫలంబుగా
నొనరిచి సంతసంబుఁ గనె ♦ నొయ్యన వానరవీరు లందఱున్
మనుజపతిప్రయుక్తమగు ♦ మానితపావకబాణశక్తియుం
గని ముదమొంది యార్చిరి ని♦కామము శత్రుభయంకరంబుగన్. ౯౧ 4390

నూఱవ సర్గము సంపూర్ణము.

---

౧౦౧ - వ సర్గము.

లక్ష్మణ మూర్ఛ

క. అసురేశుఁడు రావణుఁ డ, ట్లసమంబగు నాసురాస్త్ర ♦ మనిఁ బ్రతిహతమై
వెస నడఁగఁ గాంచి ద్విగుణిత, మసారమును నైనక్రోధ ♦ మడరుచునుండన్.

క. ఇతరాస్త్రమ్మును వైవఁగ, మతిలో నూహించె; నంత ♦ మానితతేజం
బు తగన్ రావణుఁడు మయుని,హితకారాద్రాస్త్రంబు భీతి♦కృత్సారంబున్. ౧౪

క. రామునిపై వైవంగాఁ, దా మది నూహించె; నంతఁ ♦ దచ్చాపమునన్
భీమములు దీప్తములు ను,ద్దామమహాకులిశ సుట్లు♦తగునవి యగుచున్. ౨౪

ఆ. మునలశూలగదలు ♦ వెస జనియించెను;, బ్రళయకాలపవను♦భంగి వివిధ
దారుణాకృతులయి ♦ తగుకూటపాశము,ద్గరము లశను లొదవెఁ♦గడుజవమున.

చ. సిరి దగఁ గాంతి పెంపెసఁగఁ ♦ జిత్రమహాస్త్రవిదుత్తముండుగాఁ
బరఁగెడు రాఘవుం డపుడు ♦ భాసురమై పటురూప మొంది యు
ర్వరసకలాస్త్రవర్యమయి ♦ సర్గిలు నొక్క మహాస్త్రమేసి యా
సురరిపుసాయకావళుల ♦ క్షోణిపయిం బడఁజేసె నుద్ధతిన్. ౭ 4395

తే. అద్ది గాంధర్వమను పేర ♦ నలరు, దాన
నమ్మహాత్ముఁడు రాఘవుఁ ♦ డట్లు రౌద్ర
వాః శరంబును జెండిన ♦ సురవిరోధి
క్రోధతామ్రాక్షుఁడై రాముఁ ♦ గూల్చు మదిని. ౭½ 4396

క. సౌరాస్త్రముఁ బరఁగించెను,భూరిజవుం డతులనూత్న♦బుద్ధియునగునా
వీరునిచాపమునుండి ను,హారాజితచక్రములు బ♦యలు వెడలెఁ దగన్. ౮

క. అనుపమకాంతిఁ జెలంగుచు, నినచంద్రగ్రహములట్లు ♦ లెసఁగు విశిఖపం
క్తి నిఖిలదిక్కుల నిండఁగఁ,గన నినశశిఖేచరములు ♦ క్షమఁ బడురీతిన్. ౯

క. వెలసెను నారాముం డి,మ్ముల సేనాముఖమునందుఁ ♦ బొలిచి దనుజు ను
జ్జ్వలిసాధనముల బాణం,బులచే ఖండించె శౌర్య♦ము గడు మెఱయఁగన్. ౧౦

చ. దనుజవరుండు రావణుఁడు ♦ తన్మహితాస్త్రముగూడ వ్యర్థమై
చనుటయు రాముమర్మముల♦సంఘముపైన్ దశతీవ్రబాణముల్
జొనుపుచు నొంచె; నంత రణ♦శూరుఁడు రాముఁడు వైరిభీతికృ
ద్ధనువుననుండి వెల్వడిన ♦ దారుణబాణదశాభివిద్ధుఁడై. ౧౦½ 4400

క. గురుతేజుఁ డౌట దానికిఁ, బరికంపింపకయె నిల్చె; ♦ బవరంబులఁ దా
నిరతము జయమందెడు రఘు,వరుఁ డతికోపమున దనుజ♦వరునంగాలిన్. ౧౧½

క. పలువిధములైన బాణం,బుల నొప్పించెను; మహీశ♦పుంగవుఁ డిటు ల
ప్పలలాశను నొంచిన తఱి, నిలాధపానుజుఁడు సాధు♦హితకరుఁ డంతన్. ౧౨½

క. అరివీరుల నొంచెడు దు,ర్భరబలమున నొప్పియుంట ♦ రయమునఁ గొనియెన్
శరసప్తకమును నంతట,గురుతేజుం డతఁడు మదిని ♦ గుతుకం బలరన్. ౧౩

తే. అధికవేగంబుగల్గిన ♦ యాశరముల
మనుజశీర్షాంకితధ్వజం♦బును దదీయ
మును శకలములుగాఁగఁ గూ♦ల్చెను; మఱియును
గురుబలాఢ్యుఁడు శ్రీమంతుఁ♦డురుతరమతి. ౧౪ 4404

క. ఐనట్టిలక్ష్మణుఁడు తన,మానసమునఁ గల్గుక్రుధను ♦ మండిపడుచుఁ జెం
పూనినశరమును నొక్కఁడు, జ్యానాదం బడర వింట ♦ సంధించి తగన్. ౧౪½

తే. జ్వలితకుండలమైన రా♦క్షసవరేణ్యు,సారథిశిరంబు ఖండించె; ♦ భూరినిశిత
బాణపంచకమున ద్వీప♦వరకరాభ,దానవేంద్రధనుస్సు ను♦ద్ధతిని ద్రుంచె. ౧౫

చ. ధను విటుపోవనున్న తఱిఁ ♦ దద్దయు వేగమునీఱి దాఁటి యా
తనిగురు సైంధవాళి నసి♦తంబగు నభ్రము రీతి శైలమో
యను నటు లంగముల్ తనర ♦ స్యందనవర్యము లాగుచుండు దా
నిని గదచే విభీషణుఁడు ♦ నెట్టన మోఁది వధించె నుద్ధతిన్. ౧౭ 4407

ఆ. వేగవంతుఁడైన ♦ విబుధవైరిమహీశుఁ, డశ్వవిరహితమగు ♦ నమ్మహార
థమ్మునుండి దుమికి ♦ ధరణికిఁ దమ్ముని,పయి మహోగ్రహంబు ♦ పర్వ నిలిచె. ౧౮

సీ. అంతమహాశక్తి♦మంతుండు విక్రము,ధనుఁడునౌ రావణుం ♦ డనుపమాన
మయి వజ్రమట్లు చె♦న్నారుచు నున్నశక్తిని విభీషణునిప♦యిని బ్రయోగ
మును జేసె; లక్ష్మణుం♦డును విభీషణునిచెంతకు నది రాకముం♦దఱనె దాని
బాణత్రయంబున ♦ భంజించె; నప్పటిరణమునఁ గపులయా♦రవము లెసఁగెఁ;

తే. గనకమాలాభిలంకృత ♦ మనుపమాన
మైన యాశక్తి ముత్తుని♦యలు నగుచును
విస్ఫులింగము లోకరీతి ♦ వెడల నుల్క-
వలె జ్వలించుచు దివినుండి ♦ పడియె ధరణి. ౧౯ 4409

క. తరువాత దానవేంద్రుఁడు, సురుచిరచందనముఖాభి♦శోభిత మగుచున్
బరఁగుచు యమునకు నైనను, దురాసదం బౌచు నొప్పఁ ♦ దోరపుశక్తిన్.

క. చేఁగొనియె; నద్దినైజ,ప్రాకటతేజమున మిగుల ♦ భాసురమగుచున్
బాకారికులిశమటు తగి, యేకరణిం జేరరాని♦దే యయి మిగులన్. ౨౧ 4411

క. దనుజేంద్రుఁడు గిరగిరఁ ద్రి,ప్పిన మండుచు ఘోరరూప♦పృథులం బగుచున్
గనుపట్టె; నంతలో రా,ముని తమ్ముఁడు వీరుఁ డార్తి ♦ మునిఁగెడువానిన్. ౨౨

క. దనుజవతంసు విభీషణు,మనమున ననుసంశయంబు ♦ మైకొన భయముం
గనియున్నవానిఁ గని యా,తని కడ్డము పోయి నిల్చె ♦ ధైర్యముపొంగన్.

క. వీరుఁడు లక్ష్మణుఁ డంతట, సారంబగు ధనువు లాగి ♦ శక్తిం గేలన్
సారించుచున్న యార,క్షోరాజుపయిం బృషత్క♦కూటసువృష్టిన్. ౨౪ 4414

క. కురిసెను; మహాత్ముఁడగు రఘు,వరుతమ్ముం డతనిపైన ♦ బాణవితతులం
బరఁగించుచుండఁగ సహో,దరునిపయిన్ విక్రమంబుఁ ♦ దాఁజూపంగన్. ౨౫

తే. వీలులేకుంటచేత వి♦భీషణు నని
నొంచుయత్నంబు మాని ద♦నుజవిభుండు
తనసహోదరుఁ దప్పించి ♦ ధైర్యమూని
నిలిచియున్న లక్ష్మణుఁ జేరి ♦ పలికె నిట్లు. ౨౬ 4416

క. బలముగలవాఁడ ననుకొని, చెలఁగుచు నాతమ్ము నిట్లు ♦ జృంభచ్ఛక్తిం
గలిగినయటు తప్పించితి, పలలాశను వీని విడిచి ♦ పటుతరశక్తిన్. ౨౭ 4417

క. దీనికి నీపయి వైచెద;, మానక యీశక్తి మున్ను ♦ మహి నెందఱినో

తాను బొలియించి రక్తము,లోనఁ ముస్గినది సుమ్ము ♦ లోకనుతంబా. ౨౮
చ. పరిఘము లట్టి నావయిన ♦ బాహువరంబుల వీడి యిద్ది భీ
కరముగ నీదువక్షమును ♦ గ్రన్ననఁ జీలిచి రక్తసిక్తమై
యరుగుచుఁ దావకానువుల ♦ నాదృతిమైఁ గొని యేగఁ జాలునం
చురవడిఁ బల్కి కోపమున ♦ నుగ్రతనుండయి దానవేంద్రుఁడుఁ. ౨౯ 4419
క. ఎనిమిదిగంటలతోఁ దగి, ఘననాదమ్ము గలిగి మయ♦కల్పితమాయా
జనితంబయి వైరితతిం, దునుముచు వ్యర్థముగ రాక ♦ తోరపుశక్తిఁ. ౩౦
క. పరఁగుచు స్వతేజమున భీ,కరముగఁ గ్రాలుచును జెలఁగుఁ ♦ గడువడి దానిఁ
గురుజవమున లక్ష్మణుపైఁ, గర ముగ్రుండగుచు వైవ ♦ గాఢరవమునఁ. ౩౧
తే. భీమవేగంబునం బొల్చి ♦ వృత్రహారుని,వజ్రమట్లుగ మ్రోఁగుచు ♦ బవరమందు
నున్న లక్ష్మణుపైఁ జనె; ♦ నుగ్రరీతి, వచ్చునాశక్తిఁ గని రఘు♦వరుఁడు మదిని.
క. *నాయనుజునకుఁ మంగళ, మీయెడ నౌఁగాక యనుచు ♦ నెనఁగెడు శక్తిఁ
వే యడరుదాని గూరిచి,నీయీహానోద్యమంబు ♦ నిష్ఫలమగుతఁ.33 4423

తే. వ్యర్థమగుదువుగాక నీ♦వనియె నపుడె;
యంత రావణుఁ డుగ్రుఁడై ♦ యహిసమాన
శక్తి దానిని వైవ నా♦శక్తిక్షణము
లోన నెవ్వరినైనఁ గా♦ల్చునది యయ్యు. 33౪ 4424
క. మనమున రాముఁడు వ్యర్థము,గను జేయుట నపుడు భయశ♦కలమేని మనం
బున లేక శూరుఁడై ని,ల్చిన లక్ష్మణునురమునందుఁ ♦ జేరి మునింగెఁ. ౩౪
తే. మిగులజవమున గురుకాంతి ♦ మించుచున్న
యామహాశక్తి ఫణిపతి♦యైన యాది
శేషునాలుకవలెనె వి♦శేషభీతి
కరముగాఁ దేజరిల్లి ల♦క్ష్మణునురమున. ౩౫ 4426
సీ. వడిఁ బడె; నారఘు♦వరుతమ్ముఁడంత రావణుహస్తజవమున ♦ వచ్చి చాల
లోఁతుగాఁ దిగిబొమ్ము ♦ నాతఱి భేదింపధరణిపైఁ బడియెఁ; జెం♦తనె వసించి
యున్నశ్రీరాఘవుం ♦ డురుతరతేజుండు తమ్ముఁ డంతటి యవ♦స్థను గనంగఁ
గనిభ్రాతృవాత్సల్య♦మున విషణ్ణుండయ్యెనాత్మను; నతఁడు బా♦ష్పాకులాక్షుఁ
తే. డయి ముహూర్తము దాను జే♦యుఁదగుపనిని
నెంచి ప్రళయాగ్ని భంగిని ♦ మించి మిగుల
నురువడింపఁగఁ బూనె భూ♦వరుఁడు దుఃఖ
సమయ మిది కాదటంచుఁ దా ♦ స్వాంతమందు. ౩౬౪ 4427
క. తలపోసి భూమిసుత దాం,గిలుటయుఁ దనసోదరుండు ♦ క్షితిఁ బడుటయు ని

---

* స్వస్త్యస్తు లక్ష్మణాయేతి మోఘో భవ హతోద్యమా-అనియూ.

మ్ములఁ జూచుటఁ బట్టియు నిక్కలి యత్నముమీఱ మదిని ♦ గెరలుచు నవుడే.

క. దనుజుని వధించుయత్నం, బునసే నేనుజక తుములఖ ♦ ముగ యుద్ధముచే
సెను; నెట్లన రాముం డాయనమొన శక్తిప్రభిన్నుఁ ♦ డై సోదరుఁడుర్. ౪౦

తే. రక్తసిక్తాంగుఁడగుచు స ♦ ర్పయుత శైల
మట్లు లక్ష్మణుఁ డుండంగ ♦ నచటఁ గాంచె;
నాకపిశ్రేష్ఠు లెల్ల బ ♦ లాఢ్యుఁడైన
దనుజనాథప్రహితశక్తి ♦ దానిఁ బూని. ౪౧ 4430

క. ఉరముననుండి ప్రయత్నము, పరమంబుగఁ జేసి తిఱుచు ♦ బలము కలుగమిర్
విరహితఫలులై యంతటఁ, గరలాఘవ మొప్ప దనుజ ♦ కాంతుఁ డలుకతోన్.

క. శరములు వైచి కలంచుట, నురుశక్తిని విఱువఁజాల ♦ కుండిరి; మఱియున్
వరశక్తి యద్ది లక్ష్మణు, నురమున్ భేదించి చొచ్చె ♦ నుర్వీస్థలిలోన్. ౪౩

సీ. బలవంతుఁ డారాముఁ ♦ డలఘుసంగరమునసందుఁ గ్రుద్ధుండయి ♦ యతిభయంక
రమగు నాశక్తిఁ గ ♦ రంబులచేఁ బట్టిలాగి వే విఱిచె; ని ♦ లాధవుండు
దాని లాగుచునుండు ♦ తఱి మహాబలవంతుఁడగు రావణుండు స ♦ ర్వావయవము
లందు నాటెను సాయ ♦ కావళిమర్మముల్ భేదించుదాని; నా ♦ పెనుశరముల

తే. సరకుసేయక రాముఁడు ♦ సహజుఁ గౌఁగి
లించుకొని సూర్యతనయు గా ♦ లికొడుకును ని
తరహరీంద్రులఁ గాంచి నా ♦ తమ్ము నితని
జుట్టుకొని కపివరులార! ♦ పట్టుదలను. ౪౬ 4433

క. పరిరక్షించుచు నుండుఁడు;, చిరకాలమునుండి వృష్టిఁ ♦ జిత్తమునందుం
గరముం గోరెడుచాతక, వరపక్షికి ఘర్మము చన ♦ వారిధరంబుల్. ౪౭

చ. కనఁబడినట్లు నేను జిర ♦ కాలముగా మదిఁ గోరుచుండుఁగా
వున నిట నాకువిక్రమముఁ ♦ బొల్పుగఁ జూపఁగఁ గాలమబ్బె ని
య్యని నిఁకఁ బాపనిశ్చయుని ♦ నాశరవర్యుని వీనిఁ జంపనౌ;
వనచరులార! మీయెదుటఁ ♦ బల్కెద సత్యముగాఁ బ్రతిజ్ఞనున్. ౪౮ 4485

* తే. ఈక్షణమునందె మీరెల్ల ♦ నీజగమున
రావణాసురుఁడో లేక ♦ రాఘవుండో
యుండకుండుటఁ గనఁగల; ♦ రుర్విని రువు
రుండ రిఁకమీఁద నని యెఱుఁ ♦ గుండు మదుల. ౪౯ 4486

సీ. రాజ్యనాశము మహా ♦ రణ్యవాసంబును దండకావనపరి ♦ ధావనంబు
సీతయన్యులచేత ♦ స్పృశియింపఁబడుటయుఁ గ్రూరాసురులకుఁజి ♦ క్కుటయుబంప

* అరావణ మరామం వా జగద్ద్రక్ష్యథ వానరాః - అనియూ.

పరినరంబున నున్న ♦ గురువనంబులయందు నుసతరదుఃఖాళి ♦ నొందుటయును
నరకంబువలె ఘోర♦తరమైన యాత్మునిపతనంబువ♦లనఁ గలిగిన
తే. యట్టి క్లేశము సర్వమా♦యనిని రావణుని వధించి త్యజించెద; ♦ వినుఁ డెవనికిఁ
గాను నేనంగరంబునఁ ♦ గపివతంసు, వాలిని వధించి సుగ్రీవుఁ ♦ బతిగఁ జేసి.

క. ఈనిఖిలకపిబలంబుల, నేనిచటికిఁ దెచ్చితినొ మ♦ఱెవ్వరికినిగా
నీనీరనిధికి సేతువు, జానుగ బంధించి దాఁటి ♦ సత్వర మిటకున్. ౫౨
తే. అరుగుదెంచినవాఁడనో ♦ యట్టిపాపి
దానవుం డిప్డు నాదునే♦త్రపథమందుఁ
బడియె; విషదృష్టిగలమహా♦ఫణులదృష్టి
ప్రాణి హరియించునట్లు నా♦బారిఁ దగిలి. ౫౩ 4439
క. దనుజుం డీతఁడు ప్రాణము,లను దాలిచి యుండలేఁ డి♦లాస్థలి నింకన్
వినుఁ డిదె దుర్ధర్షమహా,వనచరులారా! గిరీంద్ర♦వరశిఖరములన్. ౫౪
ఆ. కూరుచుండి సుంత ♦ కొఱఁతలేకిట నాకు
రావణునకుఁ గలుగఁ ♦ బోవు యుద్ధ
మును గనుంగొనుండు; ♦ మునివరుల్ గంధర్వ
లఖిలచారణులు మ♦హాహవమున. ౫౫ 4441

*సీ. ఈజగత్త్రయమున♦నెసఁగువారందఱు, రాము రామత్వంబు ♦ గాను మలరఁ
గనుఁగొంద్రు గాక; లో♦కములందుఁగల చరాచరములు దేవతా♦సముదయమ్ము
లొకటిగాఁ జేరి యీ♦యుద్ధము సాగిన పద్ధతి నీభూమి ♦ పరిఢవిల్లి
నంతపర్యంతము♦హరహంబు జగమునఁ జెప్పుకొనంగను ♦ జేయఁ జాలు
తే. నట్టికృత్యము నేనె యీ♦యదనునందు
జేయువాఁడ; నటంచని ♦ క్షితివిభుండు
తప్తకాంచనభూషిత♦దారుణాంబ
కముల నుసమాహితుండయి ♦ కర్బురేశు. ౫౮ 4442

క. తలపడి నొప్పించెను; ఘన,ములు జలధారలను మిగుల ♦ భూమి గురియున
ట్టులు రావణుండు రాముని, దలపడి దీప్తాంబకసము♦దాయము లొకటన్.
తే. ముసలముఖములఁ బరఁగించె; ♦ వెస మహీశ
దానవేశ్వరు లొకరిమీఁ♦ద నొకరేఁచి
వైచుబాణంబు లొండొంటి ♦ వరుసఁ గొట్టు
కొనఁగలుగు ధ్వనితుములమై ♦ తనరె నపుడు. ౬౦ 4444
క. కనఁగఁ బ్రదీప్తాగ్రములై, తనరెడు వారలపృషత్క♦తతియొక్కటిచే
త నొకటి భిన్నంబై యు,ర్విని నింగినుండి పడియె ♦ వివిధవిధములన్. ౬౧

* అద్య రామస్య రామత్వం పశ్యంతు మమ సంయుగే-అనిమూ.

క. ఇరువురజ్యావల్లిస్వన, ముకుతరమై భూతతతుల ♦ కొగి భయదంబై
యరుదిదియనఁ దగి యుండెను;,గురుకాంతుల మెఱయుచున్న ♦ కోదండంబుల్.

చ. కరమునఁ దాల్చి యాంధరణి ♦ కాంతుఁడు రాముఁ డుదారచిత్తుఁడై
శరతతివృష్టి సాంద్రముగఁ ♦ జక్కనిలక్ష్యము నూని పర్వఁ జే
య రయమునన్ సురారిపతి ♦ య ట్లని రాఘవపీడితాంగుఁడై
పరుగిడె వాయుసంహతిని ♦ బాఱెడు మేఘమురీతి భీతుఁడై. ౬౩ 4447

నూటయొకటవ సర్గము సంపూర్ణము.

---

౧౦౨ - వ సర్గము.

లక్ష్మణుఁడు మూర్ఛనుండి తెప్పిఱిల్లుట.

క. బలయుతుఁడగు రావణుఁ డు,జ్జ్వలశక్తిని వైవ దాన ♦ సాంద్రరుధిరధా
రలఁదోఁగి శూరుఁడై దో,ర్బలలలితుఁడు లక్ష్మణుండు ♦ పడియుంట నిలన్.

క. కనిరాముఁడు దుర్మతియగు, దనుజేంద్రునితోడ బెట్టి ♦ దంబుగ యుద్ధం
బును చేసి శరవిమోచన,మును జేయుచునే సుషేణు ♦ మ్రోలఁ గని వగన్. ౨

తే. పలికె నిట్లని; యీవీరుఁ ♦ డలఘుచిత్తుఁ, డసురనాయకుబలిమిచే ♦ నవనిఁ ద్రెళ్లి
యురగమట్టులు పొరలాడు ♦ చున్నవాఁడు, వగలు నాకభివృద్ధియా ♦ భంగినిచట.

క. ఇతఁడన నసువులకంటెను, హితుఁడగు నా కిట్టితమ్ముఁ ♦ డిట రక్తపరి
ప్లుతుఁడయి యుంటను గననా,మతి వ్యాకులమయ్యె నిఁకస ♦ మరమొనరింపన్.

ఆ. కలుగు నెట్లుశక్తి? ♦ కలహంబులన్ శ్లాఘ్య
వర్తనుఁడయి సచ్ఛు ♦ భగుణలక్ష
ణాఢ్యుఁడైన నాన ♦ హాజుఁ డితఁడు మృతిని
గనునయే నసువులు ♦ తనువునందు. ౭ 4452

క. నిలిచిన ఫలమే మిఁక? సుఖ,ములు నాకేటికి?; రణాగ్ర ♦ మున దుర్మతియున్
ఖలుఁడగు రావణుచేఁ గడు, బలయుతుఁడగు నితఁడు నేను ♦ బరివీక్షింపన్.

సీ. హతుఁడగుటం జూచి ♦ యతులమామకవిక్రమము సిగ్గుపడినచం ♦ దమునవున్న
యది, శరాసనమును ♦ హస్తమునన్ నిల్వక జాఱుచునున్న; ♦ దంబకములు
సారహీనములైన, ♦ వారితిఁ గన్నులు బాష్పములం దోఁగి ♦ బడలుచున్న
వంతియొ గాక స్వ ♦ ప్నావస్థయందు సంచారముచేయంగ ♦ జనులయంఘ్రి

తే. లట్టి వెన్కకు నీడ్చెడు ♦ నట్లు నాక,వయవములు పడిపోయెడు ♦ భంగినున్న
వధికముగఁజింత పెరుఁగుచు ♦ న్నదిపరుషము, గాఁగ నసువులపై నాశ ♦ కదలిపోయె.

క. అని తనకు బహిఃప్రాణం,బును బ్రియసోదరుఁడు నగుచుఁ ♦ బొలుచు సుమిత్రా
తనయుఁడు మర్మస్థలముల, ఘనశరములు నాట నార్తిఁ ♦ గలవల పడుచున్.

తే. ఊర్పులను బుచ్చుచుండంగ ♦ నుద్యమమునఁ
గాంచి దుఃఖాబ్ధిమగ్నుఁడై ♦ చంచలించె;
నట్టులు విషాదమును బొంది ♦ వ్యాకులేంద్రి
యుఁడయి విలపించె రాఘవుం ♦ డొప్పుదప్పి. ౯ 4456

చ. అనుజుఁడు లక్ష్మణుం డితఁ డ♦హార్యబలుండయియున్ మహాసురుం
డని వధియింపఁ బాంసుపట♦లాంతరమందుఁ బరుండియుండఁగాఁ
గనుఁగొనుచున్నవాఁడ గద! ♦ గాన నిఁకన్ సమరంబుచేత నే
పనిగల దీయసుప్రతతి ♦ భార్యయునుండియు నేమి లాభమా. ౧౦ 4457

చ. అనిమొన లక్ష్మణుండు హతుఁ♦డై పడియుండఁగ రాజ్యముండినన్
గను ఫలమేమి? ప్రాణములు♦గల్గిననేమి? రణంబొనర్చి యే
పని నొనరింతుఁ? జాలు నిఁక ♦ బాహుబలంబును; *దేశదేశమం
దును మదిఁ గోరఁ జిక్కుదురు ♦ తోయరుహాస్యలు భార్య లెందఱో. ౧౧

క. దొరకుదురు బాంధవులు సో,దరుఁడగు తమ్ముండు దొరకు♦ధరణీరాజ్యం
బరసినఁ గనఁబడ దెందును?, దురమునఁ బడె గాదె యిట్టి♦తోఁబుట్టు విటన్.

చ. అనివిలపించుచున్ బ్రబల♦మై తగుదుఃఖముచేత సంగముల్
పెనుగతి విహ్వలింపఁ గృప ♦ పెం పెసలారఁగఁ జేయునట్లు మే
దిని బొరలాడుచున్ దనము♦దింగల ధీరత పోవ నూర్పులిం
తనివచియింపరానియటు ♦ లార్తిని బల్మఱుఁ బుచ్చుచున్ వగన్. ౧౩ 4460

క. ధరఁ బొరలాడెడు శ్రీరఘు,వరునిం గని వీరుఁడగుచు ♦ భాసిల్లెడునా
హరివరుఁడు సుషేణుం డా,దరమున నూఱడిలఁ బల్కె ♦ తా నిట్లనియెన్.

తే. లక్ష్మివర్ధనుఁడైన యీ♦లక్ష్మణుండు
కాలగతి నొందలేదు దీ♦ర్ఘదృఢబాహు
విలసితా! యేల? యనినచో ♦ వికృతముగను
దగ వివర్ణముగను లేది♦తనిముఖంబు. ౧౫ 4462

తే. కాంతి యింతయుఁ దఱుగదు ♦ గన ముఖమిది
సుప్రభంబయి తనరుచు ♦ సుప్రసన్న
మగుచు నలరారుచున్నది ♦ హస్తతలము
లరుణపద్మములవలెనే ♦ యలరెడుఁ జూము. ౧౬ 4463

క. కనుయుగము సుప్రసన్నము, గను జూపట్టెడి; మహీశ ♦ గతజీవితులా
మనుజుల కటుతగురూపము, గనఁబడ దాయుస్సుచక్క♦గాఁ గలవారే.

---

* దేశేదేశేకళత్రాణి దేశేదేశేచ బాంధవాః, తం తు దేశం న పశ్యామి యత్రభ్రాతా సహోదరః-అనిమా,

క. కనఁబడుదు రిట్టిరూపం,బున; లక్ష్మీవర్ధనుఁడయి ♦ పొలుచునితఁడు చా
వును బొందలేదు వీరా!, తనపగతురఁ జంపఁగలయి♦తఁడు ప్రాణయుతిన్.

తే. బ్రదికియున్నాఁడు దుఃఖింప♦వలదు వీర!
యితఁడు స్మృతిదప్పి తనువు నీ♦యిలను వైచి
యున్న హృదయంబు పలుకులు ♦ నొగి నెగడుచు
నున్న దటుగాన జీవంబు ♦ లున్న వనుచు. ౧౯ 4466

క. తెలియుచునున్నది; యని యిటు,పలికి సుషేణుండు వాక్య♦పటుత నెఱుఁగుటన్
సులలితహనువులు గల్గిన, యలహనుమును బ్రోత్సహించు ♦ చనియెనిటువలెన్.

సీ. ఇటనుండి సౌమ్య! నీ♦వేగి శీఘ్రంబుగ మును జాంబవంతుఁడు♦గనుఁగొనునటు
తెలిపినయట్టి గు♦ర్తులుగల్గి శుభమగు నోషధిగిరి కేగి ♦ యుగుతరాద్రి
యామ్యశృంగంబున ♦ నగపడుచున్ శల్యములు లేకయుండఁ జే♦యలలితతను
కలితమైన విశల్య♦కరణిని భద్రము లిచ్చుదానిని మఱి ♦ యింతెకాక
రాజిల్లు సావ♦ర్ణ్యకరణి సంజీవకరణిని సంధాన♦కరణి వీని

తే. వీనిఁదో లక్ష్మణునిని జీ♦వింపఁజేయు,పనికిఁ ద్వరితముగాఁ దెమ్ము ♦ పరతతిహర!
వానిచేత మహాత్ముఁడై ♦ భూనుతుఁడగు, నితని జీవింపఁజేసెద ♦ నేను గడఁక.

క. అనుచు సుషేణుఁడు పల్కిన, విని శ్రీమంతుండు హనుమ ♦ వేగ తదద్రిం
గనఁబోయి తదోషధి చక్కనియాకృతి తెలియరామిఁ ♦ గడుఁ జింతిల్లెన్.

క. గురుతేజున కాహనుమకు, ధరశృంగము దీని నే ని♦తాంతప్రౌఢిం
బరఁగుచుఁ గొనిపోయెద భూ,వరుతమ్మున కమితసుఖము ♦ వర్ధిలఁ జేయన్.

సీ. శక్తిగల్గిన యావి♦శల్యకరణి మదీయాంశకకరణసమ్ము♦దాదిచిహ్న
ములఁబట్టి తర్కింపఁ♦గల దందెయనితోఁచకున్నదిల్లసుషేణుఁ♦డొగివచించెఁ
గాన నీశిఖరమే ♦ గావలయును నది; యది నాకుఁ దెలియలే ♦ దని మహోష
ధిని దీసికొనకయే ♦ వనచరపుంగవు నడుగుటకై పోవ ♦ నంతలోన

తే. సమయమేగును గాన ల♦క్ష్మణునకేమొ
హానిగల్గును బౌరుష♦హీనుఁ డనుచు
నను వచింతు రటన్నఁ జ♦క్కనిమతి యొకఁ
డుద్భవించెను; నంతట ♦ సుగ్రబలుఁడు. ౨౪ 4471

చ. తనమది నిట్టు లెంచి కపి♦శల్లజుఁ డెంతయు వేగ మొప్పఁగాఁ
జని యలపర్వతోత్తమము ♦ సన్నిధిఁ జేరి తదీయశృంగమున్
గనుఁగొని మూఁడుసార్లు వడిఁ♦గాఁ గదలించి ప్రఫుల్లవృక్షరా
జనిచయయుక్తమా శిఖర♦సత్తమముం బెకలించి పూన్కితోన్. ౨౫ 4472

తరల. కరములం బయికెత్తె నంతట ♦ గాఢవిక్రమ మొప్ప నం
బరపథంబుననుండి యాహరి♦వర్యుఁ డున్నతశక్తిఁ బు

వ్కారసుపూర్ణవినీలభీకర♦సాంద్రవారిదమట్టు లా
ధరమహాశిఖరంబుఁ గైకొని ♦ తాను వచ్చె రయంబునన్. ౩౦౪ 4473

చ. హనుమయు నట్లు వేగమున ♦ నాగిరిశృంగము రామునొద్దకుం
గొని చని యామహీశ్వరుల♦కూటమునంతరమందు డించి యొ
క్కనిమున మూరకుండి కపి♦కాంతు సుషేణుని గాంచి పల్కె ని
ట్లని; హరిపుంగవా! యచట ♦ నాలతచిహ్నము నే నెఱుంగమిన్. ౩౧౪

క. గిరిదక్షిణశిఖరంబును, బరికించియె దీని నిటకు ♦ వడిఁ దెచ్చితినం
చురువినయంబునఁ బల్కెడు,మరుదాత్మజు హనుమ నతని ♦ మంజులభణితిన్.

క. కొనియాడి యాసుషేణుఁడు, చని శృంగము నెక్కి వెదకి ♦ చయ్యన దానిం
గని పెకలించి గ్రహించెను;, ననిమొనఁ గలవనచరేంద్రు ♦ లాశరవరులున్.

క. సురలకునైన నొనర్పను, దరంబుగా నట్టి పవన♦తనయుపనికి న
చ్చెరువొందిరి; రంత నవ్వా,నరవరుఁడు సుషేణుఁ డద్రి♦నాథశిఖరమున్. ౩౫

క. పరికించి తదోషధినిం, ద్వరఁగా గ్రహియించి నలిపి ♦ వర తేజుండై
పరఁగెడు లక్ష్మణునాసాం,తరమునఁ బిండెను; మహాద్భు♦తంబుగ నంతన్.౩౫౪

సీ. పరవీరహంతయై ♦ పరమశల్యవ్రజయుక్తుఁడౌ లక్ష్మణుం ♦ డుజ్జ్వలౌష
ధిని దాని మూర్కొని ♦ తీవ్రశల్యంబులు వదలుట విరుజుఁడై ♦ వసుధనుండి
చివ్వున లేచె; నా♦క్షితినుండి లేచినయాలక్ష్మణుం గాంచి ♦ యఖిలకపులు
బాగుబాగని కపి♦వర్యు సుషేణునిఁ బూజించి; రరివీర♦పూగహరుఁడు

తే. రాముఁ డంతట లక్ష్మణు ♦ రమ్మురమ్ము
త్వరగ నని పిల్చి వడిఁ గౌఁగి♦బాహువులను
గనులు నిండఁగ స్నేహంబు♦నను సహజుని
గౌఁగిలించుకొనెన్ గపి♦కాంతు లలర. ౩౮౪ 4479

క. కరములను బట్టుకొని సో,దర! వీరా! నీవు పంచ♦తను బొందియు ని
త్తరుణమున నాదుభాగ్య,స్ఫురణమునన్ మరల బ్రదుక♦జొప్పు గలిగెఁ జూ!.

క. కనుఁగొంటి నిన్నుఁ బ్రీతిగ, విను నీవే మృతిని గనినఁ ♦ బృథ్వీసుతతో
డను నసువులతో నేపని,యును నాకిఁక లేదు విజయ ♦ మొందఁగ నేమా?.౪౦౪

క. అనియిట్లు మహాత్ముండగు,తనయన్న వచించుచుండఁ ♦ దడఁబడునుడులన్
వినిపించె ఖిన్నుఁడై రా,మునితమ్ముం డన్నకిట్లు; ♦ భూమీశవరా!. ౪౧౪ 4482

క. అవితథవిక్రముఁడవు నీ,వు విభీషణుతోడ దనుజ♦భూపతి ననిలో
జవమునఁ జంపి యొసంగెద, సువితతమగురాజ్యమనుచు ♦ శుభతరభణితిన్.

క. వినఁ బ్రతిన చేసి తరుణం,బున నిప్పుడు బలములేక ♦ పొరలాడెదు న
ల్పునియట్టు లివ్విధంబున, ననువగు నే చెప్పు? విరహి♦తాఘా! జగతిన్. ౪౨౪

తే. సజ్జనులు వ్యర్థమైనట్టి ♦ శపథమెపుడు, చేయరుగదా? ప్రతిజ్ఞను ♦ జేసి దానిఁ

జక్క నెఱవేర్చుటే గదా? ♦ శౌర్యలక్షణము;మహాత్మా! మదర్థమై♦న వగచేత:

క. జనకజయందును విజయం,బునయందు నుపేక్ష నిట్లు ♦ పొందుట యిఁకఁ జా
లును రావణుఁ జంపి ప్రతి,జ్ఞను దీర్పుము; దంష్ట్రిలెల్ల ♦ సాధ్వస మొనఁగన్.

తే. అఱచుచున్న పంచాస్యము ♦ నంతికమునఁ
దగిలినట్టి మహాద్విర♦దంబురీతి
నీశరపథంబునం బడి ♦ నిర్గతాసు
వితతిగాకుండ బ్రదుకునే ♦ విమతుఁడైన. ౪౫ 4487

చ. ఖరకరుఁ డాత్మకృత్యముఁ ద♦గంగ నొనర్చి ప్రశాంతి నొందఁగా
వరుణదిశం జెలంగు గిరి♦వర్యముఁ జేరెడు నంతలోన నీ
సురరిపు నీదురాత్ముఁ గడు♦శూరతమీఱ వధించు టొప్పు నే
వరుసగనైన నంచు మది♦వాంఛను నేఁ గనువాఁడ నో ప్రభూ!. ౪౬ 4488

చ. దనుజమహేంద్రుఁ జంపుటకుఁ ♦ దథ్యముగా మదిఁ గోరుదేని నీ
వొనరిచినట్టి యీప్రతిన ♦ నొప్పుగఁ దీర్పదలంతువేని నా
జనకజయందు సమ్మదము ♦ చక్కఁగ నీకును గల్గునేనిఁ జ
య్యనను మదుక్తి చేయఁదగు ♦ నంచు వచింపఁగ నాదరంబునన్. ౪౭ 4489

నూటరెండవ సర్గము సంపూర్ణము.

---

౧౦౩ - వ సర్గము.

—రామరావణులు మహాహవమొనరించుట.—

క. పరవీరఘ్నుండగు రఘు,వరుఁ డాలక్ష్మణుని సాధు♦వాక్యమ్ముల ని
ర్భరశక్తిమీఱునట్లుగ, శరాసనము నెక్కుపెట్టి ♦ శరములఁ గినుకన్. ౧ 4490

క. సేనాముఖమునఁ బూనిక, దానవనాయకునిమీఁదఁ ♦ దావైచెను; నా
మానవభక్షక నేత యొ,కానొకయరదంబు నెక్కి ♦ కాకుత్థ్సునిపై. ౨ 4491

తే. భాస్కరునిపైని రాహువు ♦ పౌరుషమున
నడరురీతిగఁ బోయె; న♦ట్లసురనేత
యరదమునసుండి నీరద ♦ మంబుధార
లను గురియురీతి వజ్రోప♦మాంబకముల. 3 4492

క. ఘోరంబుగఁ గురియించెను;, శ్రీరాముఁడు రణమునందుఁ ♦ జేరి యుపహితుం
డై రావణుపై వైచెను, దారుణశుచితుల్యకనక♦డామాంబకముల్. ౪ 4493

క. ధరరాముఁడు నిలుచుండియు, నరదముపై దానవేంద్రుఁ ♦ డలరియు నిటు నం
గర మొనరించుట సమ మె,వ్వగునను గా దనుచు దేవ♦వరగంధర్వుల్. ౫

తే. దానవులు పల్కి; రంత నెం♦తయు ముదమున
పిరులఁ జెలువొందు దేవతా♦వరురథంబు

నింద్రునానతి మాతలి ♦ హితము మెఱయ
నెక్కి దిగి వచ్చె దివినుండి ♦ యక్కజముగ. ౬ 4495

సీ. కనకచిత్రాంగమై ♦ కమనీయకింకిణీశతభూషితంబయి ♦ చారుతరము
గాఁ దగి బాలభా♦స్కరరీతి నొప్పుచు వైడూర్యకూబర♦వర్ణ్య మగుచుఁ
గాంచనాభరణసం♦కలితంబులై శ్వేతచామరాన్వితములై ♦ సరసిజాత
సఖువలె మెఱయుచుఁ ♦ జక్కనివయి యాకుపచ్చనిరంగున ♦ భాసిలి తగి
తే. కనకమయహారముల నొప్పు ♦ కమ్రతురగ
ములు చెలంగుచు లాగ సు♦జ్జ్వలసువర్ణ
దండలలితధ్వజంబయి ♦ తనరుచుండె;
నంత నింద్రునిసారథి ♦ యరద మెక్కి. ౯ 4493

క. మునికోలం గొని యరదం,బునఁ జెలఁగుచుఁ బలికె రామ♦మూర్తిం గని భ
క్తిని బ్రాంజలియై రామా!, ఘనబల! శ్రీలలిత! శత్రు♦గణభీతికరా!. ౧౦౪
తే. నీకు విజయంబు చేకూరఁ ♦ బాకవైరి
యీరథముఁ బంపె మఱియు నీ♦యింద్రచాప
మగ్నిసన్నిభకవచ మీ♦యదియు సూర్య
సదృశశరములు విమలని♦శాతశక్తి. ౧౨ 4498

క. శతమఖుఁడు నీకు నొసఁగెన్, జతనంబుగ వీని నెల్ల ♦ క్ష్మాపాలవరా!
శతమఖుఁడు మున్ను స్యందన, మతులితగతి దీని నెక్కి ♦ యద్భుతరీతిన్.
తే. నేను సారథినై యుండ ♦ నిఖిలదనుజు,లను వధించెను నారీతి♦గను మహాత్మ!
నేనె సారథినై యుండ ♦ నెమ్మి నిప్పు, డీయరద మెక్కి రావణు ♦ నితనిఁ జంపు.
చ. అని యిటు పల్కు మాతలిని ♦ నాదృతిమై గనియుండ నారథం
బునకుఁ బ్రదక్షిణంబుగను ♦ బోయి నమస్కృతి సల్పి దేహకాం
తిని శశికాంతిచే వలెనె ♦ తెల్లముగా జగముల్ వెలుంగఁగా
మన మలరంగ నెక్కె నృప♦మండనుఁ డంతట దానవేంద్రుఁడున్. ౧౪ 4501
మ. గురుబాహుండగు రాముఁడున్ రణముఁ గో♦ర్కు ల్మీఱఁ జేయంగ సం
గర మప్పట్టున రోమహర్షణముగాఁ♦గం దొమ్మిగాఁ జెల్లె; భూ
వరుఁ డారాముఁడు భాసురాస్త్రముల స♦ర్వస్వంబుఁ దా నెమ్మదిన్
గరమూహింపఁగఁ జాలువాఁడగుటచేఁ ♦ గ్రవ్యాదనాథుం డనిన్. ౧౫
క. తనపై వైచినగాంధ,ర్వనామకాస్త్రమును దాన ♦ వారించెను జ
క్కని దైవాస్త్రము నయ్యు,స్త్రనిశాతాగ్రమునఁ జెండెఁ ♦ దా లఘులీలన్.
తే. రాక్షసేశ్వరుఁడైన యా ♦ రావణుండు
పరమకోపంబునన్ మహా♦భయదమైన
రాక్షసాస్త్రము వైచె మ♦రల నృపుపయిఁ;
గనకభూషితతద్బాణ♦గణము లపుడు. ౧౭ 4504

క. దనుజేంద్రధనుర్ముక్తిని, గని గురువిషసర్పములయి ♦ కడువడి నారా
ముని మీఁదికిఁ బాఱెను దగ్ధనభుజగము లాననములు ♦ గడుమండంగన్.

సీ. వివృతాననంబులై ♦ వెస జ్వలద్ధూతవహకణములు గ్రక్కుచుఁ ♦ గడుభయాన
కములయి రాముపైఁ ♦ గవిసెను వాసుకి సన్నిభసర్పముల్ ♦ జ్వలదనూన
భోగముల్ గురువిష♦పుంజంబులును నగు నాభుజంగంబులు ♦ నఖిలదిశల
విదిశల వ్యాపించెఁ ♦ వే మీఁది కేతెంచు నమ్మహాభుజగవ♦ర్యముల రాముఁ

తే. డట్టె కనుఁగొని యనిలోన ♦ నద్భుతంబు
గనఁబడఁగ ఘోరసాధ్వస♦కరమహాప్ర
భావమౌ గారుడాస్త్రంబు ♦ వైచె నద్ది
కనకపుంఖంబులై యగ్ని♦కాంతు లలర. ౨౧ 4506

క. నరపతి ధనువును విడుచుచు, నురవడి బహుశరము లగుచు ♦ నురుఫణిరిపులై
సురపథమున హాటకమయ,గరుడపతత్త్రులయి స్వేచ్ఛ♦గాఁ జరియించెన్. ౨౨

క. గరుడాకారంబులు కా,నురూపములు నైన నృపతి♦యుండను శరముల్
గురుజవముతోచు సర్పా,త్కరములుగా నొప్పు దనుజ♦కాండవితతులన్. ౨౩

క. త్వరలోనె రూపుమాపెను;, సురవైరివిభుండు తనదు ♦ సునిశితశర మ
వ్వరుసం బ్రతిహతమగుటం, బరికించుచుఁ గ్రుద్ధుఁడగుచు ♦ భయదశరతతిన్.

క. పెనువర్ష మట్లు కురిసెను;, ఘనకార్యం బేని చుల్కఁ♦గాఁ జేసెడు రా
ముని నంత శరసహస్రం,బున రాక్షసవిభుఁడు నొంచి ♦ పూనిక మెఱయన్.

క. శరవితతి మాతలిని న,వ్వరుస నొప్పించెఁ; మఱియు ♦ వాసవునిమహో
త్తరరథకేతనపటమును, సరిగా లక్షించి యొక్క♦సాయక మేసెన్. ౨౬

ఆ. ఇట్లు సాయకమ్ము ♦ నేసి దానిం జెండి, స్యందనమున కంగ♦మైన కేతు
దండవరమునుండి ♦ తపనీయమయమగు, ధ్వజము రథము నడుమఁ♦బడఁగఁ జేసి.

క. *శరజాలంబున నింద్రుని, తురగంబుల నొవ్వనేసె; ♦ దుర్మతియగు నా
సురవైరిమహోకార్యము, సురగంధర్వులును మఱియు ♦ శుభచారణులున్.

క. దానవులును గని ఖేదముఁ, బూనిరి; మౌనీంద్రు లట్టి ♦ బుధనుతిగను నా
వానరవీరవిభీషణు, లానరపతి యార్తుఁడయ్యె ♦ నని గనిరి వ్యథన్. ౨౮

తే. రావణాహ్వయరాహువు♦గ్రస్తుఁడైన
రామచంద్రుని గని బుధ♦గ్రహము లోక
బాధగల్గఁగఁ జేయంగ ♦ బ్రహ్మదేవ
తాకమై చంద్రుప్రియమునై ♦ తనరుదాని. ౨౯ 4515

క. వరమగు రోహిణి తారను, బరమంబుగ నాక్రమించి ♦ వదలక నిలిచెన్;
శరనిధియు ధూమసంయుత,పరివృత్తోర్మియయి మండు♦భంగిఁ జెలఁగుచున్.

* విషేదు ర్దేవగంధర్వా దానవా శ్చారణై సహ.-అనిమూ.

*క. ఖరకరుఁ గ్రుద్ధుండై తా, నరుదుగ స్పృశియించునట్టు ♦ లట్టె యెగిరె; భా
స్కరుఁడును మందకరుండై, పరుషతరుం డౌచు శస్త్ర♦వర్ణమురీతిన్. ౩౧
క. తనువలరఁ గబంధాంకం,బును నగు నొకధూమకేతు♦వునఁ గూడి కనుం
గొనవయ్యెఁ; గోసలేశుల, కనువగు నక్షత్రమగుచు ♦ నసదృశమగుచున్. ౩౨
తే. ఇంద్రుఁ డగ్ని దేవతలయి ♦ యెనఁగ నున్న
యావిశాఖను గుజుఁ డపు ♦ డాక్రమించి
యుండె; దశశీర్షములు తన♦కొప్ప వింశ
తిభుజములు పొంగ రాక్షసా♦ధిపతి యపుడు. ౩౩ 4519
క. కరగతశరాసనుండై, యరుదుగ మైనాకశైల ♦ మట్లు కనఁబడెన్;
సురవైరి యేచి యిటునం,గరమున నిరసించుచుండఁ♦గా రామునకున్. ౩౪
క. ధనువున బాణంబులఁ గూ,ర్పను గూడ నశక్యమయ్యెఁ; ♦ బలుభంగుల నా
దనుజేంద్రుఁడు నొప్పింపఁగ, మనుజేంద్రుఁడు కోప మూని♦మండుచునంతన్.
ఆ. బొమలు ముడిచి కనుయు♦గమునయం దించుక
రక్తిమయుఁ జెలంగ ♦ రాముఁ డుగ్ర
దృష్టి వైరిఁ గాల్ప ♦ నెంచినరీతిగ
గానఁబడుచుఁ గ్రోధ♦కలితుఁ డయ్యె. ౩౬ 4522

నూటమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౪ - వ సర్గము.

రాముఁడు రావణునియశ్వాదుల నొప్పించుట.

క. మతిమంతుఁ డిట్లు రాముం, డతికోపము నొంది యుండ ♦ నాతనివదనం
బతిభీతిదముం గని భూ,తతతుల్ భయమొందె భూమి ♦ తాఁ గంపించెన్. ౧
క. తరువులు కదలెన్ సింహో,త్కరములు శార్దూలవితతి ♦ తగ భీతిల భూ
ధర మది చలియించె సరి,ద్వరుఁడైన సముద్రుఁడట్టి ♦ భంగిఁ జలించెన్. ౨
చ. పరుషనినాదముల్ గలుగు ♦ పక్షులు దారుణమేఘజాల మం
బరమునఁ గీడుగల్గుటకు ♦ వారనిచిహ్నములైన నాదముల్
పరుషముగా నొనర్చుచు స్వ♦భావముగాని గతిం జలించె; భూ
వరుఁ డిటు క్రుద్ధుఁ డౌటఁ బలు♦భంగులదారుణరీతిఁ జిహ్వముల్. ౩ 4525
తే. కలుగుచుండుటఁ గని భూత♦గణము భయము
నొందె; రావణుఁడును భీతిఁ ♦ బొందె; శూరు
లైన యాయిర్వు రధికభ♦యంకరప్ర
హారణముల సంగరము చేయు ♦ నవసరమున. ౪ 4526

---

* శస్త్రవర్ణ స్సుపరుషో మందరశ్మి ర్దివాకరః-అనిమూ.

క. లోకప్రళయకరంబగు, నాకలహము దేవవితతు ♦ లాగంధర్వుల్
భీకరఘణులును గరుడులు, నాకోఽపద్దైత్యులును మ♦హార్షులు కడఁకన్. ౫౪
తే. వ్యోమయానంబులందుండి ♦ యొప్పఁ గాంచు
చుండి; రంత సురాసురుల్ ♦ చండసంగ
రమును దానిని జూచుచు ♦ రామరావ
ణులపయిం గల సమ్మోద♦ముల బలిమిని. ౭ 4528
క. పరమం బగు భక్తిని ని,వ్వరుసం జెప్పుకొని; రందుఁ ♦ బరమముదమునన్
సురవైరులు దశవదనా!, దురమునను జయింపు మనిరి ♦ త్రోరపునుడులన్. ౭౪
క. అనిమొన విజయముఁ జక్కఁగఁ, గనుమని సురలెల్ల భూమి♦కాంతుఁ బలుక; దు
ర్మనమునఁ దగు రావణుఁ డా,యనిలో నానడుమఁ గ్రోధ♦మంది రఘువరున్.
సీ. ప్రహరింపఁ గోరి గొ♦ప్పఁగఁదగు సాధన మేదని లోపల ♦ నెంచి వజ్ర
సారమై గురుతర♦శబ్దమై సకలారి నిర్మూలనచణమై ♦ నిర్భరగిరి
శృంగసన్నిభకూట♦చిత్రమై కనుఁగొన నతిభయంకరమయి ♦ యధికదారు
ణాగ్రమై ధూమయు♦క్తాగ్నినాఁ దగి మఱిప్రళయానలచయంబు♦పగిది నొప్పి
శివునిశూలమ్ము మిం♦చియు నేరికైనను జెంతకుఁ బోరాక ♦ యంతకునకు
ఆ. నైన దారసింప ♦ ననువుగాక సమస్త,భూతభయదమగుచుఁ ♦ బోలఁజీల్ప
నఱకఁ జాలినదయి♦నెఱిఁదగుశూలంబుఁ,గొనియెఁ గాల్చునట్లు♦క్రుధను మిగిలి.
క. పరమక్రుద్ధుండై యా,శరశూరులు చుట్టుఁ గొలువ ♦ సాధ్వసశూలం
బురు వీర్యంబున నడుమం, గరములఁ గైకొనియె; దీర్ఘ♦కాయుం డంతన్. ౧౩
క. అని నధికక్రోధంబునఁ, గను లరుణములగుచు నొప్పఁ♦గాఁ బెనుశూలం
బును నెత్తి స్వబలములు ముద,మును గనఁగా భీమనినద♦మును జేసెఁ గడున్.
చ. దనుజమహేంద్రు భీమనిన♦దంబునకున్ దిశలున్ విదిక్కులు
ర్వి నభము వే వడంకె; నటు♦భీమరవుం డగుచున్ దురాత్ముఁడా
దనుజుని ఘోరవంబునకు ♦ ధాత్రిని గల్గు సమస్తభూతముల్
గనియె భయంబు క్షోభమును ♦ గాంచెను వారిధి; యంతలోపలన్. ౧౬
క. ఘనవీర్యుఁ డలఘుశూలం,బును దాని గ్రహించి భయద♦ముగఁ బొల్పురవం
బును జేసి పరముముగ రా,మునిగని యిట్లనియె; రోష♦మున నే నిచటన్. ౧౭
ఆ. వజ్రసారమగుచు ♦ వఱలు నీశూలంబు, నెత్తినాఁడ దీని ♦ నీక్షణంబ
యిద్ది నిన్ను నీదు♦ముద్దుతమ్ముని వధిం,పంగఁ జాలు రామ; ♦ బవరమందు.
క. ఘనుఁడను నేనని యెంచెదు, మనుజేశా! నిన్నునిపుడె ♦ చ్ఛిందించి రణం
బున సేనాముఖమునఁ జ,చ్చిన శూరాసురులలోనఁ ♦ జేర్తు సమముగన్. ౧౯
క. ఓరఘురామా! యించుక, యీరణమున నిల్వు నిన్ను ♦ నీశూలమునన్
నే రయమునఁ జంపుదు నని, యారావణుఁ డసురభర్త ♦ యతిభయదముగన్,

ఆ. పలికి రాముపైన ♦ బలమున వైచె నా,శూలమును; దగంగ ♦ శూల మదియు
దనుజకరవిముక్తిఁ ♦ గనుచు విద్యుచ్ఛిఖా,సదృశశిఖలు చెలఁగ ♦ శబ్ద మొలయ.

క. ఎనిమిదిగంటలు నిస్వన, మొనరుచుచుండంగ వెలిఁగె ♦ వ్యోమంబున; దా
నిని వీర్యవంతుఁడగు నా,జనపతి జ్వలియించుచుండఁ ♦ జక్కం గనియెన్. ౨౧౫

ఆ. ఘోరదర్శనమయి ♦ కొంకక వచ్చు నా,శూలవరము నట్టె ♦ చూచి పృథుల
ధనువు బలిమి లాగి ♦ దారుణాంబకముల, వైచెఁ; బ్రళయమందు ♦ భయదరీతి.

క. జ్వలియించెడు హుతవహునిన్, జలధారల వజ్రి నిలువు ♦ చందంబునఁ బై
కలరుచు వచ్చెడు శూలము, నలఘుతరాంబకము లేసి ♦ యాతఁడు నిలిపెన్.

చ. జనపతికార్ముకచ్యుతని ♦ శాతశరంబుల శూల మద్ది యా
యనిమొన నగ్ని ప్రజ్వరిలి ♦ యార్భటిచే శలభంబులన్ హరిం
చునటులు బూదిచేసె; నృప ♦ శూరుఁడు రాముఁడు స్వీయబాణముల్
ఘనతరశూలముం దగిలి ♦ క్రన్నన చూర్ణములై నభంబునన్. ౨౪౫ 4543

తే. కాలిపోవుటఁ గన్గొని ♦ గాఢకోప, మందె; నంతట నారఘు ♦ నందనుండు
పరమకోపంబు నొంది యా ♦ పాకశాస,నాభినిర్మితమయి ప్రభా ♦ వాఢ్య మగుచు.

క. మాతలి తనకై తెచ్చిన,దై తగు నాశక్తి నెత్తె; ♦ నలఘుబలుం డా
భూతలపతి యాశక్తిని, నాతతబల మలర నెత్తి ♦ యతిశయనియతిన్. ౨౬

క. గిరగిరఁ ద్రిప్పఁగ నయ్యది, వరఘంటాకల్పితార ♦ వంబయి లయనుం
దురుభానురోల్కవలె నం,బర మెల్ల వెలుంగ మిగుల ♦ భాసిలె నంతన్. ౨౭

ఉ. రామకరప్రయుక్తయయి ♦ రావణుశూలముఁ దాఁకె; శక్తి యు
ద్దామమహోయుధంబు తనుఁ ♦ దాఁకిన యాగురుశూల మప్పుడే
భూమిని గూలె భ్రష్టలయి ♦ భూరిగుచుల్ వడిఁ దగ్గిపోవ; నా
రాముఁడు తీవ్రవేగము ల ♦ రాతిభయంకరముల్ నిశాతముల్. ౨౮ 4547

తే. అశనితుల్యములును నగు ♦ నట్టి బాణ
ములఁ బ్రయోగించి జవమున ♦ వెలయు దనుజు
నశ్వముల నొంచె; నంతట ♦ నతఁడు మఱియు
హస్తలాఘవమున నసు ♦ రారి యురము ౨౯ 4548

క. శితశరగణమున నొంచెను, నతనిలలాటమున నాట ♦ నంబకములు మూఁ
డు తగన్ వైచెను; రాక్షస,పతి సర్వాంగములయందు ♦ బాణము లొకటన్.

తే. తగులఁగా రక్తధారలఁ ♦ దడిసి పుష్పి
తమయిపోల్చు నశోకవృ ♦ క్షము విధమున
ననిమొనం బొల్చె; నట్లు సు ♦ రారి రామ
సాయకావిద్ధగాత్రుఁడై ♦ కాయ మెల్ల. ౩౧౫ 4550

తే. రక్తమునఁ జాలఁ దడియ సం♦గ్రామమందు
ఖేద మొందియు నంత మి♦క్కిలియుఁ గ్రోధ
మంది రాముని౯ జంపు ను♦ద్యమము తనరఁ
దనకుఁ గల్గినశక్తిఁ జూ♦ప నవుడెంచె. ౩౨ 4551

నూటనాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౦౫ వ - సర్గము.

రాముఁడు రావణుని నిందించి నొప్పించుట: రావణునిసారథి తేరుఁ దొలఁగించుట.

క. అని గర్వితుఁ డారావణుఁ, డనూనకోపమున రాముఁ♦ డలఘుశరతతిం
దను నొప్పింపఁగఁ గోపం,బును బొందెం దాను; వీర్య♦మునఁ బొల్చుటచేన్.

చ. దనుజవరుండు రోషమునఁ♦ దద్దయుఁ గన్నులు ప్రజ్వరిల్ల న
య్యనుపమసంగరంబున శ♦రాసనముం గడు లాగి బాణశ
క్తిని నిగుడించి నొంచె రఘు♦ధీరుని; నభ్రమునుండి మేఘ మె
య్యన జలధారలం జెలువు♦ నంతయు నిండఁగఁ జేయునట్లుగన్. ౨ 4553

క. వరసాయకములు వేలుగఁ, బరఁగించి నృపాలుతనువు♦ బాణమయముగాఁ
గర ముద్ధతిఁ జేసెను; భూ,వరుఁ డటు తన్ముక్తబాణ♦వర్షముచేతన్. ౩ 4554

తే. పూరితుండయి నిశ్చల♦భూధ్రమట్లు
కంపమును బొందకుండెను; ♦ ఘనపరాక్ర
ముఁడగు నారాముఁ డని నిల♦కడను బూని
బాణముల బాణముల నిల్పి ♦ పౌరుషమున. ౪ 4555

క. దనుజేంద్రుని శరములఁ గయి,కొనియెను రవికరములట్లు; ♦ క్రూరదనుజపుం
డును క్రుద్ధుఁ గరలాఘవమును, గనఁబడఁగ మహాత్ముఁడైన ♦ క్ష్మావిభునెదపై.

క. శితశరసహస్రములు వైచి తగన్ విక్రమము చూపె; ♦ క్షితిపతి రాముం
డు తనువు నెత్తుటఁ దడిసిన,కతమున నుత్ఫుల్లకింశు♦కద్రుమము వలెన్. ౬

క. కనఁబడియెను; ఘనతేజం,బునఁ దగు నారాముఁ డసుర♦పుంగవుశరపం
క్తిని గొట్టఁబడుచు నాగ్రహ, మునలయకాలార్కచండ♦మునఁ గొనెఁదూపుల్.

సీ. అంత నన్యోన్య మ♦త్యాగ్రహంబున మించు నారామరావణు ♦ లతులతీవ్ర
శరతమశ్ఛన్నమా ♦ సంగరంబున నందుఁ గనఁబడకుండి; ర♦క్కాలమందు
వీరుఁడా రఘుపతి ♦ విపులకోపముఁ బొంది దనుజేశుఁ గని నవ్వి ♦ దారుణోక్తు
లను బల్కె నిట్లని; ♦ దనుజాధమా! నేను బరిసరంబున లేని♦తరుణమందు
తే. వివశయై యున్న నాభార్యఁ♦బృథ్వితనయ,నాజనస్థానమునుండి♦యపహరించి
తివి గదా? యిట్టి నీవెట్లు ♦ ధీరుఁడవగు, దిలను విక్రమ మనఁగ లే♦ దెన్ననీకు.

క. ఘోరారణ్యంబున నేఁ, జేరువ లేనట్టితఱిని ♦ జింత మునిఁగి నఙ్
గోరుచునుండెడు సీతను, గ్రూరా! బలవంతముగను ♦ గొని తెచ్చితివే.

తే. ఇట్టి దుష్కార్య మొనరించి ♦ యిపుడు నీవు
శూరుఁడను నేననుచు నెన్ను ♦ చుం జరించు
చున్నవాఁడవుగద; పర ♦ యువతులందు
మనసుగల్గిన యోశూర! ♦ దనుజ! నీచ!. ౧౨ 4561

క. పెనిమిటి సన్నిధి లేనపు, డనయముగా నట్టివనిత ♦ లం దపకృతి దు
ర్జనులవలెం జేసియు నీ,మనమున శూరుండ ననుచు ♦ మఱి తలఁచెదవే. ౧౩

తే. నీకు మర్యాద లేదు వి ♦ నీతి లేదు
సిగ్గునుఙ్ లేదు నడవడి ♦ చెంది యుండ
దొకవిధంబుగ గర్వంబు ♦ నొంది నీవె
మృత్యువును దెచ్చుకొని మీఁదు ♦ మిక్కిలి యిటు. ౧౪ 4563

సీ. శూరునిగాఁ దలం ♦ చుచుఁ జరియించెదు; శూరుఁడవగుదు కు ♦ బేరుతమ్ముఁ
డవు బలసంయుక్తుఁ ♦ డవు నీవు నాభార్యజనకజ దొంగిలి ♦ శ్లాఘనీయ
మును మహోత్తరమును ♦ ననుపమకీర్తిదంబునగు కార్యంబు ని ♦ ట్లొనరిచితివి;
గర్వంబునఙ్ లోక ♦ గర్హితంబును నహితంబునౌ కార్య మ ♦ త్తఱి నొనరిచి

తే. తివి గదా దానికే గొప్ప ♦ దిగఁ గనఁబడు
ఫలము నిప్పుడు పొందుమా; ♦ కలుషబుద్ధి
నిను మహాశూరుఁడనని యా ♦ త్మను దలంతు
గాదె నీవే మహోత్తర ♦ కాననమున. ౧౬ 4564

ఆ. అతివ దొంగవలెనె ♦ యపహరించెదుతఱి, నీకు సిగ్గు లేదె; ♦ నీవు నాదు
పరిసరమున నట్లు ♦ ధరణీతనూజను, బలిమి నపహరింపఁ ♦ దలఁచి యున్న.

క. అనుపమసాయకముల, వినిహతుఁడవు నగుచు నపుడె ♦ వేడుకమీఱం
జనియుందు నీదుతమ్ముఁడు, ఘనఁబలుఁడగు ఖరునికడకుఁ; ♦ గాపురుషవరా!.

క. విను మద్భాగ్యవశంబునఁ, గనఁబడితివి నాకు నెదుటఁ ♦ గాన నిపుడె నిఙ్
ఘనదారుణశరముల మృతిఁ, గనఁజేసి పరేతరాణ్ణ ♦ గరి కనిపెదఁ జూ!. ౧౯

క. దనుజా! కుండలముల నొప్పిన నీతల నాదుబాణ ♦ భిన్నంబయి మే
దిని నిందు దుమ్ములోఁ బడి, కొనిపోఁబడుఁగాక క్రోష్టు ♦ కూటాదులచేఙ్. ౨౦

చ. ధరణిని నీవు గూలఁగను ♦ దానవవక్షముపైని గ్రద్ధగుం
పు రయము మీఱ వ్రాలి శర ♦ పూగకృతవ్రణనిర్గళన్మహో
త్తరరుధిరప్రవాహమును ♦ దప్పియడంగఁగఁ ద్రావుఁగాక; నా
శరములఁ జీల్పఁగాఁ బడుచు ♦ క్ష్మాస్థలిఁ బ్రాణములేగ వేగమే. ౨౧ 4569

ఆ. పడిన నిన్నుఁ గాంచి ♦ పటుతరజవమున, వచ్చి పక్షులెల్ల ♦ వైనతేయ

పతు లహులనీడ్చు♦భంగి నీ ప్రేఁగులఁ, బట్టి లాగుఁగాక ♦ బలముగొలఁది. ౨౨
చ. అనియిటు వైరినాశకరుఁ ♦ డా రఘువీరుఁడు పల్కుచుర్ దురా
త్మునిఁ దనచెంతనే పొలుచు ♦ మూర్ఖుని దీక్ష్ణతరాంబకాళి వై
చెను; దనవైరిఁ జంపుటకుఁ ♦ జిత్తమునందునఁ గోరుచున్న రా
మున కపు డస్త్రశక్తిబల♦ముల్ ప్రమదంబును వీర్య మాయనిర్. ౨౩ 4571
తే. ద్విగుణములుగను గన్పట్టె ♦ విదితచిత్తుఁ
డైన యారాఘవునకు ది♦వ్యాస్త్రవితతు
లన్నియును ముందుఁ దోఁచెఁ; బ్ర♦హర్షమునను
భూరితేజుఁడు రఘుకుల♦పుంగవుండు. ౨౪ 4572
క. ద్విగుణితకరలాఘవమునఁ, దగియెర్; దనుజాంతకుఁడగు♦ధాత్రీపతి యా
జగదభిరాముం డతఁ డీ,వ్వగిదిని శుభచిహ్నములను ♦ బరికించి మదిర్. ౨౫
చ. దనుజవరేణ్యు నొంచెఁ గడు♦దర్పమునర్ మఱియుర్; గపీంద్రు లే
సిన పెనుఱాలచేత నృప♦శేఖరుసాయకవృష్టిచేత నొ
చ్చిన యలదానవేశ్వరుని♦చిత్తము ఘూర్ణిలఁ జొచ్చె నంత నా
తనికి లయంబు చెంతకును ♦ దారసిలంగను భ్రాంతి నొందుటర్. ౨౭ 4574
క. శరముల నరిపై వైవక, శరాసనము లాగకుండెఁ; ♦ స్వాంత మవశమై
పరఁగుటఁ బ్రతిబాణము లేఁ,సి రాముపీర్యము నడంగఁ ♦ జేయక యుండెర్.
సీ. రావణుఁ డేయుశ♦రంబులు శస్త్రముల్ బహుభంగులం గానఁ♦బడుచు నవిని
ఛేదనసంభేద♦నాదికార్యంబుల నొనరింపఁగాఁ జాల ♦ కుండె మృత్యు
వతనికిఁ జెంతనే ♦ యమరియుండుట; నంత దానవపతి యవ♦స్థ నిటు లొందు
టను గాంచి యతనిస్యం♦దనమునునడుపుసారథిసుంతయేనిసం♦భ్రాంతిఁగనక
ఆ. యుద్ధభూమినుండి ♦ యొకరీతి మెల్లఁగ, నారథంబుఁ దొలఁగు ♦ నట్లు చేసె
*నతని కింకమృత్యు ♦ వాసన్న మౌనని, తననునంబునందుఁ ♦ దలఁచెఁ గాన.

నూటయొదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౬ - వ సర్గము.

రావణుఁడు సారథిం దిరస్కరించి మరల యుద్ధమునకు వచ్చి రాము మార్కొనుట.

చ. దనుజవరుండు కొలఁ డొగిఁ ♦ దర్ బురికొల్పఁగ మోహ మొంది యిం
తని వచియింపరాని క్రుధ ♦ నందుటఁ గన్నులు కెంపుగాఁ గనుం
గొనఁ దగియుండ సారథిని ♦ గొబ్బునఁ గాంచి వచించె; దుర్మతీ!
నను బలశక్తిహీనుగఁ గ♦నం బరివర్జితవిక్రమాఢ్యుగర్. ౧౫ 4577

---

* శనై ర్యుద్ధా దసంభ్రాంతో రథం త స్యాపవాహ యత్-అనిమూ. ఆటవెలఁదియందలి ఘూఁడవనాల్గవపాదము 'లసంభ్రాంతః' అను పదస్వారస్యమును వెల్లడించుట కధికముగాఁ జెప్పఁబడిన వని యెఱుంగవలయు.

తే. అల్పునట్లుగ భీరువు ♦ నట్లు ధైర్యహీనునిగ గతతేజుని♦గా నొకింత
మాయ తెలియనివానిగ ♦ మహితశస్త్ర,వర్జితునిగాఁ దలంచినీ♦స్వాంతమందు.

క. మనమున నలక్ష్యముగఁ జే,సి నీకుఁ దోఁచినటు లీవు ♦ స్వేచ్ఛఁ దిరిగె దే;
నను నడిగి మదీయాశయ,మును గైకొనకే యలక్ష్య♦ముగఁ గన్గొనుచున్.

క. వైరిసమక్షంబున నా, యీరథముఁ దొలంగఁదోలి ♦ యేల యిచటికిం
జేరిచితి? వనార్యా! నా, భూరియశంబుఁ జిరలబ్ధ♦మును వీర్యంబున్. ౪½

క. ఘనతేజము రావణుఁడే, యని మొనఁ బరుగెత్తకుండు♦నను నమ్మకమున్
బనిపూని యిపుడు నీచే,తను నాశముఁ బొందెఁ జుమ్ము ♦ తగ నవినీతిన్. ౫

ఆ. [1]ఖ్యాతవీర్యుఁడైన ♦ యరి యాతఁ డస్మత్ప
రాక్రమములఁ జూపి ♦ రంజిలునటు
జేయఁదగినవాఁడు ♦ సూ! యట్టి శత్రువు
గనుచునుండ యుద్ధ♦కాంక్షు నన్ను. ౫½ 4582

క. ఒనరిచితివి కాపురుషుని,గను; దుర్బుద్ధీ! మదీయ♦కమ్రరథము దీ
నిని మోహంబునఁ దొలఁగిం,చినయది తలపోయ నీదు♦చిత్త మ్మలరన్. ౬½

క. అరినీకు విత్త మొసఁగుచుఁ, బరవశునిగఁ జేసె ననుచు ♦ స్వాంతమ్మున ని
త్తరుణమునఁ దోఁచె సత్యమె, పరికింపఁగ నిద్దిః యోరి♦పాపమనీషా!. ౭

చ. హితమును గోరుమిత్రు లిటు ♦ లెప్పుడు సేయఁగఁ బూన రిద్ది శ
త్రుతతికిఁ జేయనర్హమగుఁ ♦ దోడనె చేసితి వంతెకాని యీ
వితమునఁ జేయనొనె యని ♦ వేఁడుఱు చిత్తములోఁ దలంచి స
ద్గతినొనరింపవైతి; చిర♦కాలము నాకడ నున్నవాఁడవే. ౮ 4585

క. నేనొనరించిన సత్కృతి, మానసమునఁ దోఁచు నేని ♦ మాటాడక యీ
భూనాథుఁడు పైఁబడఁగా, దానై రాకుండగను ర♦థంబు జవమునన్. ౮½

క. మరలింపు; మనుచు నీవిధిఁ, బరుషముగా బుద్ధిమాలి ♦ పల్కినతనివై
ఖరి విని హితమతి సారథి, సురశత్రువు నూఱడించు♦చున్ హితభణితిన్.

తే. పలికె నిట్లని; నేభయం♦పడఁగ లేదు
మూఢతనుగాన నను రిపుల్ ♦ మోసపఱచి
విత్తమొసఁగంగ లేదు ప్ర♦మత్తుఁడ నను
సంశయమె లేదు నీదగు ♦ సత్కృతులను. ౧౦½ 4588

క. మనమున మఱువఁగలే దో,దనుజాధిప! స్నేహమును ని♦తాంతము గలవాఁ
డనె; నేనీహితము యశ,స్సును గోరుచు మిత్రత మన♦సునఁ బూని తగన్.

---

[1] శత్రోః ప్రఖ్యాతవీర్యస్య రంజనీయస్య విక్రమైః, పశ్యతో యుద్ధలుబ్ధోఽహం కృతః

తే. నీకుహితమైన కార్యంబు ♦ నేను జేసి
నాఁడ నప్రియ మయ్యె నే♦న్న గ దినీకు;
నో మహారాజ! *యేదియే ♦ నొక్కకుఁ౦ము
నందు జనియించి కుమాఱ్రై ♦ యహితుఁ డగుచు. ౧౨౪ 4590

సీ. ఉన్నవాఁడుంబోలె ♦ నొకరీతి నీహితమును గోరి రథము తె♦చ్చిన నను గని
కుమతి యీతండని ♦ శంకక తలఁచుట యుక్తంబుగాదు; మ♦హోన్నతోర్వి
నుండి తరంగిణి ♦ యురువేగమున మరలిన తెఱంగున రణం♦బున రథంబు
నుండనీయక యిట్లు ♦ చండవేగంబున నరదంబు తెచ్చిన♦యందులకును

ఆ. వినుము కారణంబు ♦ వివరింతు; వీరా! రణాగ్రమందు గొప్ప♦దగు తెగువను
బూని నీవు సమర♦మును జేసి యలయుట, తెలియువచ్చె నాకుఁ ♦ దెల్లముగను.

క. నీనెమ్మోమున మోదము, నీనెమ్మదిఁ దెగువయున్న ♦ నియతియు నెఱుఁగం
గానైతి నీరథాశ్వము, లీ నీరథ మిడ్చి యీడ్చి♦యే దీనములై. ౧౬౪

తే. ఎండతగులుటచే సోలి ♦ యింతయేని
బలము లేకయె గొప్పదా ♦ వర్షమునకుఁ
జిక్కివట్టి యావులరీతిఁ ♦ జేష్ట లుడిగి
యుండె; నేయేనిమిత్తంబు ♦ లోని మనకు. ౧౮ 4593

క కనఁబడుచుండెనో యవి యెల్లను బ్రతికూలముగ దుష్ఫ♦లములుగ నాకుం
గనఁబడియె; మఱియు సారథి,యనఁదగువాఁడెన్నఁదగుశు♦భాశుభములనున్.

సీ. దేశకాలంబుల♦ తెఱఁగును ముఖమునఁ గల సంతసమ్మును ♦ గలఁక లోను
గాఁగల గుఱుతులఁ ♦ గడఁగి దైన్యము ఖేదహర్షంబులను దన♦యధిపునకును
గలబలాబలముల ♦ త్మాస్థలి నిమ్నమో యున్నతంబో యని♦యును సమతల
విషమభాగంబుల ♦ విమతులకుం గల యట్టి ఛిద్రంబుల ♦ నరద మరికిఁ

తే. జెంతనో ప్రక్కగనొ లేక ♦ స్థిరముగ నట
నునుచుటయొ వైరి కభిముఖ♦మునఁ జెలఁగుచు
వెనుక కేగుట యివియన్ని♦యును నెఱింగి
గడుపఁదగు స్యందనంబుఁ జ♦క్కనిగతి నని. ౨౦ 4595

క. విను వీరా! నీకున్ స్యందనతురగంబులకుఁ గొంత ♦ తడ వూఱట గ
ల్గు నిమిత్తము దుర్భరమగు,నని కష్టము గల్గకుండ ♦ నరసి మనమునన్. ౨౦౪

క. అరదముఁ దొలఁగించుట యీ, తఱుణంబునయుక్తమనుచుఁ♦దలఁచితొలఁగున
ట్లురవడిఁ గొనితెచ్చితి నే, నరయక స్వేచ్ఛగను దోలు ♦ నంత కుమతినే.

ఆ. ప్రభువ వీవు గానఁ♦బటుతరస్నేహంబు, నూని చేసినాఁడఁ ♦ గాని వేఱు

---

* నాస్మి స్మర్తే మహారాజ త్వం మాం ప్రియహితే రతం, కశ్చి ల్లఘు రి వానార్యో దోష
తో గంతు మర్హసి-అనియు. కశ్చిత్ యత్ర కుతోఽపి కులే జాతః లఘుః అల్పబుద్ధిః-అనివ్యాఖ్య.

గాదు; వీర! శత్రు♦గణసూదనా! యిపు, డాజ్ఞ చేయు మెట్టు♦లాజ్ఞ యిడిన.

క. నీసొమ్ము దిన్నయప్పును, నేసరణిం దీర్పఁదగునొ ♦ యెన్ని మదిని నేఁ
జేసెద నట్లే తగినటు, లీసమయమునం దలంచి ♦ హితముగఁ జెపుమా. ౨౩

చ. దనుజలలాముఁ డీవిధ హి♦తంబుగ సారథి పల్కువాక్కులన్
విని పరిహృష్టుఁడై యతని ♦ వే పలుభంగుల సత్కరించి యు
ద్ధనిరతిఁ గొన్న చిత్తమునఁ ♦ దానిటుపల్కెను; సారథీ! రథం
బును వడిఁ దోలుమా యెచట ♦ భూపతియుండునొ యాధరిత్రికిన్. ౨౪

క. అని రావణుండు వైరి శ,మనుపురికిం బంపకుండ ♦ మరలుఁడు సుమ్మా;
యని రాక్షసేంద్రుఁ డాతనిఁ, గని పలికి సుహాముదమును ♦ గాంచినకతనన్.

క. వరసూతునకున్ హస్తా,భరణము శుభరీతి మిగుల ♦ భాసిలుదానిన్
గర మర్థి నొసఁగె; సారథి,యు రావణునివాక్య మట్టు ♦ లొప్పఁగ రథమున్.

ఆ. వైరి కభిముఖముగ ♦ వడిఁ దోలె; నారీతి
నధిపువాక్యచోది♦తాత్ముఁడగుచు
హయవరములఁ దోలె ♦ నాసారథియు నంత
నమ్మహారథుఁడగు ♦ నసురవిభుఁడు. ౨౭ 4603

క. మనమున సంతోషంబును, గననాస్యందనవరంబు ♦ క్షణమున యుద్ధం
బున రాముని కభిముఖమై, యనుపమముగ నిల్చె నమరు ♦ లచ్చెరు వందన్.

నూటయాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౦౭ - వ సర్గము.

ఆదిత్యహృదయమును రామున కగస్త్యుఁ డుపదేశించుట.

చ. అనిఁ గనువేడ్క దేవనిక♦రాన్వితుఁడై చనుదెంచియున్న చ
క్కని మహిమంబు గల్గు ముని♦కాంతుఁ డగస్త్యుఁడు ఘోరసంగరం
బునఁ గడుశ్రాంతి నొందియును ♦ బూనిక యుద్ధము చేయువేడ్క వ
చ్చిన తనవైరి రావణుని ♦ జెచ్చెఱ ముందటఁ గాంచి యాత్మలోన్. ౧ 4605

తే. ఈతని జయించు టెట్లొకో ♦ యీతఱి నని
చింతలో మున్గియున్న యా♦క్షితిపతిఁ గని
యతని యొద్దకు వచ్చి యి♦ట్లనియె; దీర్ఘ
బాహుయుగశోంచితా! *రామ♦భద్ర! రామ!. ౨ 4606

క. ఏనుతిచేతన్ వైరుల, దానవులను గెల్వఁ గలవొ ♦ దానిన్ గుహ్యం

---

* రామ రామ మహాబాహో-అనియు.

బై నెగడి సనాతనమై, మానినుతంబైన నుతిని ♦ మమత పఠింతుర్. 3 4607

తే. అద్ది యాదిత్యహృదయాహ్వ♦యంబు దాని
భక్తిఁ బఠియింపఁ బుణ్యము ♦ వైరినికర
నాశముంగల్గి జయము సం♦తతము గల్గు
నక్షయఫలంబు చేకూరు ♦ నధిక శుభము. ర 4608

తే. మంగళములకు నెల్లను ♦ మంగళంబు
సర్వపూర్వాఘములను నా♦శనము చేయు
నాధులను వ్యాధులను జెండు ♦ నమితమైన
యాయు వొసఁగు జప్యంబుల ♦ ననుపమంబు. ౫ 4609

క. [1]పరమాంతరంగభక్తాం,తరమున వెలుఁగొందువానిఁ ♦ దపనీయకరో
త్కరవిలసితుని నవోదయు,పరిభాసితు దేవదనుజ♦పర మోపాస్యున్. ౫౻

క. నిరతిశయదీప్తిమంతుని, సరసిజరిపుసూర్యముఖ్య♦సకలఖచరభా
సురదీప్తిదు బ్రహ్మాండో,త్కరపాలకు నీస్తవమునఁ ♦ దమిఁ గొల్వ మిఁకన్.

క. సురసంఘతనుఁడు సుమ్మీ!, పరులను హీనులుగఁ జేయు ♦ పటుసామర్థ్యం
బు రహిం గలాఁడు; రశ్ముల, నిరతము భావింపఁ జేయు ♦ నేర్పఱి యితఁడే.

క. దేవాసురగణములఁ ద,త్పావనలోకములఁ దనప్ర♦భాపటలముచే
భావించి రక్షణము సే,యు వేళను జేయుచుండు ♦ హితముగఁ జుమ్మీ!. ౭

క. ఇతఁడే తలపోయంగాఁ, జతురాస్యకృతియు విష్ణు♦శంకరరూపుం
డితఁడె రిపుప్రజశోషణ, మతులితముగఁ జేయుఁగాన♦నగు స్కందుండున్. ౭౻

[2] తే. మఱి ప్రజాపతిరూపుండు ♦ మహితవిభవ
మునఁ జెలఁగుచు మహేంద్రుండు ♦ ధనదుఁ డల్లి
లయకరుఁడు గానఁ గాలుఁడౌ♦ను యముఁడగును
శిక్ష చేయుటచేతనే ♦ క్షితిప! వినుము. ౮ 4615

క. అమృతముఁ బుట్టించుటచే,త మహిన్ సోమాఖ్య నెగడుఁ ♦ దగ జలపతినా
మముఁదాల్చుఁబితరులునునగు;,సుమహితులగువసువులితఁడె♦చూడఁగ రామా!.

తే. సాధ్య లశ్వులును మరుద్వ♦జంబు మనువు
భూచరుండగు వాయువు ♦ పొలుచువహ్ని
యును బ్రజాప్రాణవాయువు ♦ దనరు ఋతుని
కరమునకుఁ గర్త యగుప్రభా♦కరుఁడు నగును. ౯ 4617

---

1 ఇచటనుండి మహేశ్వరతీర్థులవారియభిప్రాయ మీపద్యములలో నిమిడియుండునని గ్రహింపవలయును. 2 ఇటఁ బ్రతిశబ్దమునకు వ్యుత్పత్త్యర్థములు తీర్థులవారి యభిప్రాయానుసారము వ్రాయఁబడినవి.

సీసమాలిక.—

అదితికి సుతుండుగ ♦ నవతరించినయట్టియాదిత్యుఁడవు, జగ♦దాదికర్త
వగుదువు, కర్మము ♦ లాచరింపఁగ జనులను బురికొల్పుచు ♦ ననుపమానుఁ
డవగుసూర్యుఁడవు, లో♦కావళి కుపకారమాచరింపఁగ నంబ♦రాంగణమునఁ
జరియించుఖగుఁడవు, ♦ జగమును సృష్టిచేఁబోషించుచున్నట్టి ♦ పూషుఁడవు,గ
భస్తిమంతుండవు ♦ ధర్మమయాకృతివఱలుటచేత సు♦వర్ణసదృశుఁ
డవు, ప్రకాశించువాఁ♦డవు భానుమూర్తివి,బ్రహ్మాండసృష్టిని ♦ భాసిలుట హి
రణ్యరేతసుఁడవు, ♦ రహిమీఱఁగా దివాకరుఁడవు, మనసును ♦ గడుహరించు
నట్టియశ్వంబున ♦ నలుగుట హరిదశ్వుఁడనఁబడువాఁడవు, ♦ హరిసకల
కళ్యాణగుణుఁడవై ♦ క్రాలుటచే సహస్రార్చివి, సప్తాహ్వ♦యాశ్వయుతుఁడ
వగుటచే లోకంబు♦నందు విఖ్యాతుఁడవగుసప్తసప్తివి ♦ తగ సమస్త
శత్రుమారణమును ♦ సత్వరముగఁ జేయుచక్రము గల్గుట ♦ జగమునందుఁ
దొడరి మరీచిమం♦తుఁడవు, జ్ఞానోత్పత్తికిని బంధకంబనఁ ♦ జను నఘంబు
నపనయించుటచేత ♦ నవనిని దిమిరోన్మథనుఁడను నామంబు ♦ దనరువాఁడ
వగుదువు, సుఖముల ♦ సంపదలకుం గల్గునట్లుచేయుట శంభుఁ♦డనఁగఁ బడుదు,
వవనీధవులతోడ ♦ నవనిని ముఖ్యోడుమాలులు కొలఁదిగ ♦ మహితశక్తి
నొనరించుటను త్వష్ట ♦ యనఁబడుదువు,మృతమైన బ్రహ్మాండంబు♦ననుపమగతి
జీవింపఁజేయుట♦చేత మార్తాండుఁడ, వంతట వ్యాపించు ♦ నట్టియంశు
మంతుఁడ వగుదువు ♦ మఱి జగదుత్పాదకసమష్టిజీవని♦కరము గర్భ
మందుఁ గల్గుటచేత ♦ నలఘుహిరణ్యగర్భాఖ్యుండ వగుదు, వీ♦వఖిలతాప
తప్తులవిశ్రమ♦స్థానమౌటను శిశిరాహ్వయుండవు, తేన♦యాశ్రితులకుఁ
బగవారలెవ్వరో ♦ వారికిఁ దాపంబుగలుగఁ జేయుటచేత ♦ నిలఁ దపనుఁడ
వగుదువు, తేజస్సు♦లఁ గలుగఁజేయుట భాస్కరుఁడవు, వేద♦వారములను
నుపదేశ మొనఁగుచు ♦ నుంటచే రవివగుదువు, రుద్రునింగను♦ట వసుమతిని
నగ్నిగర్భుండన ♦ నలరారుచుందు, వీ వదితిపుత్రుఁడవు, వ్యా♦పంతరాళ
మందు సుఖంబు గ♦న్నట్టికారణమున శంఖుఁడ వగుదువు, ♦ సాంద్రతుహిన
మును, సూర్యరూపంబుఁ ♦ గొని రూపుమాపుటశిశిరనాశనుఁడనఁ♦జెలఁగు దీవు
తామసాహంకార♦తనువున నంబరమును సృజించుట నీవు ♦ గనుదు వ్యోమ
నాథాహ్వయము, తమో♦నామకగుణభేద, వఖిలవేదంబుల ♦ కంతమును గ
నినకారణమ్ముచే♦తను ఋగ్యజుస్సామపారగుఁడని పిల్వఁ♦బడుదు వీవు,
కర్మఫలాత్మక♦ఘనవృష్టిగలవాఁడ వగుటను ఘనవృష్టి ♦ యనఁబడుదువు
జలరాశియందున ♦ శయనించుటను నపాంమిత్రుఁడనంగను ♦ మెలఁగుదీవు,
వింధ్యమురీతిని ♦ వెలసి దుర్గమమగునట్టిసుషుమ్నాఖ్య ♦ మైనమార్గ

మందు శీఘ్రమ్ముగఁ ♦ బొందించుటను వింధ్యపీఠిస్థ వంగమ♦విమలనామ
ధారివి, లోకవి♦తతిని నిర్మించుసంకల్పము నాత్మను ♦ గల్గియుంట
నాతపి వగుదువు, ♦ హారిమండలి వీవు మృత్యువవగుదువు, ♦ మేళనమున
బింగళుండవు నీవు ♦ వెలయుచునుందువు,సర్వాండములఁ గూడ ♦సంహరించు
టను సర్వతాపనుం ♦ డనఁబడుచుందువు, కవివి, విశ్వాంశవు, ♦ సువిమలమగు
నట్టి తేజంబున ♦ నలరుటచే మహాతేజుఁ డనంబడు ♦ దీజగమున,
రంజకుఁడవు గాన ♦ రక్తుండ వగుదు, సర్వభవోద్భవుండవు, ♦ రమ్యసకల
తారకానక్షత్ర♦తతికిని గ్రహములకధినాథుఁడవు, వాని♦యంతరమున

తే. వఱలుచుండుదు, సకలవి♦శ్వముల కీవె
హేతువగుదువు? తేజస్సు ♦ లెల్ల నీదు
తేజమున డిందుపడుటను ♦ దివ్యమహిత
తేజమున నొప్పువాఁడవు ♦ దేవదేవ!. ౧౮౪ 4618

క. ద్వాదశమండలవర్తీ!, నీదయ గల్గినను జాలు ♦ నెమ్మిఁ గరుణాకుం
ద్రోది నగు నీకువందన, మో దేవా! యగునుగాక; ♦ యుద్యమ మలరన్. ౧౮౫

సీ. పూర్వపశ్చిమదిక్స్థ♦భూధరాంతర్యామి యైనవానికి మ్రొక్కు ♦ మానితవిల
సజ్జ్యోతిరాకార♦సహితులౌ ముక్తుల కధిపతియై, దివ♦సాధినాథుఁ
డగు భాస్కరేశున ♦ కంజలి; జయునకు జయభద్రునకు నమ♦స్కారమయ్యె
హార్యశ్వునకు సహ♦స్రాంశువునకుఁ బలుసారులు వందన♦సముదయములు

తే. వందనంబు లాదిత్యున♦కుం దమి మఱి
యుగ్రునకు వీరునకు మ్రొక్కు ♦ లోకరీతి
నంజలు లొగి సారంగున ♦ కమలకమల
సంప్రబోధునకున్ నమ♦స్కారశతము. ౧౮౬ 4620

క. నతితతి మార్తాండునకున్, శతధృతిహారవిష్ణుపతికి ♦ సతతమ్ము నమ
స్తతులగు సూర్యునకంజలి, స్తుతియగు నాదిత్యవర్చ♦సునకున్ భక్తిన్. ౧౮౭

సీ. భాస్వంతునకు సర్వ♦భక్షునకున్ మ్రొక్కు రౌద్రవపువునకు ♦ రమణ వినతి
తమము నడంచు ను♦త్తమునకు జేజేలు మఱి హిమఘ్నునకు న♦మస్సులగును
శత్రుఘ్నునకు నమ♦స్కారంబు లమితాత్మునకు జోతలు కృతఘ్న♦నాశనునకు
నంజలి దేవున ♦ కాద్యృతి మ్రొక్కులు జ్యోతిషాంపతికిని ♦ జోతలగును

తే. దప్తచామీకరాభుఁడై ♦ తనరురవికి
వహ్నికిన్ విశ్వకర్మకు ♦ వందనమ్ము
లగుఁ దమోభినిఘ్నునకు లో♦కాళిసాక్షి
కిని రుచికి మ్రొక్కులగు మహా♦త్మునకు నతము. ౧౮౮ 4622

క. ఇతఁడే ప్రళయంబున లో,కతతిన్ నాశనముచేయుఁ ♦ గడఁగి మరల ని
ర్మితిచేయు దానినే స,ృష్టిఁ బోషించును లయంబు ♦ మాసిన తఱినిన్. ౨౧౺
తే. కాంతి శోషిల్లఁజేయును ♦ గాయు నెండ
వాన గురియును, బ్రాణులు ♦ వరుస సుప్తి
నొందఁగా నంతరాత్మయై ♦ యొక్కరీతి
మేలుకొనియుండు నీతఁడే ♦ గ్రాలుశక్తి. ౨౨౺ 4624
సీ. అగ్నిహోత్రమితండె, ♦ యగ్నిహోత్రు॥ఫలమునునీతఁడేవేద♦ములును మఖము
లును యజ్ఞములఫలం♦బును నీతఁడే లోకములఁగల్గు సత్కర్మ♦ములకు నెల్లఁ
బ్రభువగునీతఁ డీ♦రవియే నియంతయా; నోరాఘవా! విను ♦ మొక్కమాట
నెవ్వఁడైనను సరే ♦ యెట్టియాపదలను గష్టంబులందును ♦ గాననముల
తే. నిరతభయముల నీస్తుతి ♦ నియతిని బఠి
యించినన్ గ్రిందుపడకుండు; ♦ నెల్లసుఖము
లబ్బు, నీవును జిత్తంబు ♦ నమలరీతి
నిశ్చలంబుగఁ జేసి యీ♦నిఖిలవిభుని. ౨౩౺ 4625
తే. దేవదేవునిఁ బూజింపు ♦ దీనిచేత,
దీనినే మూఁడుసారులు ♦ పూనిక జపి
యించినన్ విజయంబును ♦ గాంచువాఁడ
వని; మహాబాహువిలసితా! ♦ యార్తిహరణ!. ౨౬ 4626
క. ఈతరుణంబున నీ వీ,దైతేయుని రావణాఖ్యుఁ ♦ దప్పక యనిలోఁ
జేతము రంజిలఁ జంపుదు, భూతలనాథా! యటంచు ♦ మునిపతి యొలమిన్.
క. పలికి యగస్త్యుఁడు వచ్చిన,టులెఁ జనియెన్; రఘుపతీంద్రుఁ♦డున్ గురుతేజం
బలఘుబలంబును మెఱయఁగ, నిలానురోక్తమును నుతిని ♦ నెలమి వినంగన్.
క. తనశోకము నశియించుట,యును మిక్కిలి హృష్టుఁడగుచు♦నొప్పమెఱయఁ జ
క్కనిమనసున వార్చి శుచిం, గని యాదిత్యుఁ బరుఁ జూచి♦కడుభక్తిమెయిన్.
తే. దీని జపియించి హర్షంబు ♦ మానసమునఁ
బొంది వీర్యము పొంగఁగ ♦ భూరిధనువుఁ
దాల్చి నిల్చెను; రాముఁ డం♦తఁ గలహమున
వైరి యగురావణునిఁ గాంచి ♦ బలము మెఱయ. ౨౯౺ 4630
చ. మనమున హర్ష మొంది యను♦మానము మాని సమస్తరీతులన్
దనుజవరేణ్యుఁ జంపుటకుఁ ♦ దా నచ॥స్థితి నిశ్చయించి వే
యని నొనరింపఁ బూనుకొనె; ♦ నంతట భానుఁడు తన్ను సన్నుతిం
దనిపెడు రాముఁ గాంచి ప్రమ♦దంబున మేను గగుర్పడంగ నా
దనుజుని చావు నాతనికి ♦ దా నవు డానతి యిచ్చి యంతటన్. ౩౦౺ 4631

తే. [1]తనదుమండలమును వీడి ♦ తగ నమర్త్య
నముదయాంతరమున నిల్చి ♦ సత్వరపడు
మింక రావణుఁ జంపంగ ♦ నినకులేశ !
యనుచు రామునకుం జెప్పె; ♦ నంత నచట. ౩౧ 4632

నూటయేడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౮ - వ సర్గము.

రావణునకు దుర్నిమిత్తములు తోఁచుట.

ఉ. సారథి సంతసిల్లి దను♦జప్రభునానతిరీతి నారథం
బారఘురాముసైన్యముఁ ♦ కాతురతం గలిగించునట్టిదై
భూరిసముచ్ఛ్రితధ్వజన♦మూహముగా నలరారి యుండఁగాఁ
జారుగతుల్దగన్ నడిపె ♦ సత్వర మారఘురాముమీఁదికిన్. ౧ 4633

క. అరదం బది చిత్రాలం,కరణయుతం బౌచు నొప్పి ♦ గంధర్వమహా
పురమున వెలయుచు హాటక,వరమాలిక లొప్ప వేగ♦వర్ధయుతమై. ౧½

క. కలహోచితపరికరవిత,తులనుండి పతాక లలరఁ ♦ దోరపుధ్వజముల్
వెలయఁగఁ దనయున్నతి ని,మ్ముల నభ్రము మ్రింగ నెంచుఁ♦బో యనునట్లై.

క. ధరణిన్ మ్రోయించుచు నా, పరసేనలఁ జెండఁ జాలి ♦ భాసిలి స్వబలో
త్కరముల కుల్లాసమ్మును, బరఁగంగాఁ జేయుచును న♦భంగుర మగుచున్. ౩½

క. నిరుపమగతి నొప్పెను! భూ,వరుఁడగు శ్రీరాముఁ డసుర♦వల్లభురథ మా
కరణిన్ శబ్దించుచు భీ,కరరవమున దిక్కులొప్పు♦గతిఁ జేయునదై. ౪ 4637

క. తనపైకి వచ్చుచుండఁగఁ, గనియెన్; మఱియున్ నృపాల♦కాంతుఁడు రిపువా
దనుజేంద్రు నమ్మహారథ,మును [2]గృష్ణతురంగయుక్త♦మును నుగ్రంబున్. ౫

తే. భయదవర్చస్సుతోఁ గూడి ♦ పడగ లెల్ల
మెఱపుఁదీఁగల రీతిగా ♦ మెఱయుచుండ
నింద్రునాయుధమట్టుల ♦ నెసఁగు ధనువు
గనఁబడన్ మేఘసంతతి ♦ గడురవముల. ౫½ 4639

క. ఘనవృష్టి గురియుచాడ్పున, నునిశితశరవృష్టి గురియు♦చుం దనపైకిం
జనుదేరఁ గాంచి తనదగు, ధనువును [3]బాలాబ్జురీతిఁ ♦ దగ వంచి క్రుధన్.

క. కులిశముతాఁకునఁ బర్వత,ములు బగిలెడునపుడు గలుగు ♦ భూరిరవము న
ట్టులు చప్పుడు గలుగఁగ నుజ్జ్వలగుణమునుదీటుచున్ స్వ♦శౌర్యముపొంగన్.

1 సురగణమధ్యగతో వచ స్త్వరేతి-అనిమా. 2 కృష్ణవాజిసమాయుక్తమ్-అనిమా. 3 బాలచంద్రనతం ధనుః-అనిమా.

తే. నిర్జరేంద్రుని సారథి♦ని గని పల్కె
మాతలీ! శత్రురథ మదె ♦ యాతతగతి
వచ్చుచున్నది చూడుమా; ♦ వాసవరిపు
వతఁడు మరల మహాజవ ♦ మలరుచుండ. ౮౹ 4642

తే. అప్రదక్షిణ మగునట్లు ♦ లరుగుదెంచు
చున్నవాఁడొట వానికి ♦ యుద్ధమరణ
మందు మతిగల్గినట్లున్న ♦ దట్టులగుట
నరసగతి మీఱ నీవు హె♦చ్చరికఁ బూని. ౯౹ 4643

క. మనరథము వైరియరదం,బున కభిముఖముగను దోలు♦ము మరుత్తు నభం
బున లేచిన ధారాధర,మును జెండెడురీతిఁ జంపఁ ♦ బూనితి వీనిన్. ౧౦౹

తే దైన్య మొందక భ్రాంతినొం♦దక మనంబు
కలఁక నొందక నీవు వీ♦క్షణము లించు
కంతయేనియుఁ జెదరక ♦ యలరఁ బగ్గ
ములఁ గ్రమంబునఁ ద్రిప్పుచు ♦ లలితరథము. ౧౧ 4645

క. త్వరితంబుగఁ దోలుము; వ,జ్రిరథంబును నడపి ఖ్యాతిఁ ♦ జెందిన యలనీ
కురుముదమున నీవిషయము, మరలం గఱపంగఁ దగదు ♦ మాటవరునతోన్.

క. అనిసేయఁ బూనినాఁడను, గనుకన్ స్మరియింప నెంతుఁ♦గానీ బోధిం
పను బూనలేదు నేర్పం,గను దలఁపఁగ లే దటన్న; ♦ త్స్మాపతిపలుకుల్. ౧౨౹

క. విని సారథితిలకుం డనఁ, జను నింద్రునిసారథియును ♦ సంతసము మఱిం
తను గని దోలెను నారథ,మును మాతలి యంత శక్తిఁ ♦ బొంగుచునుండన్.

తే. రావణాసురునమ్మహా♦రథము నప్ర,దక్షిణమ్ముగఁ జేయుచుఁ ♦ దనరథంబు
సవ్యగతిఁ దోలఁ దచ్చక్ర♦జనితరేణు, వడ్డముగఁ బర్వె రథికుల♦యంతరమున.

క. దనుజేంద్రుఁ డంతఁ గ్రోధం,బునఁ గన్నులు రక్తవర్ణ♦ములు గాఁగ రథం
బున కభిముఖుఁడై నిల్చిన, జనపతి నొప్పించెఁ దీవ్ర♦సాయకపంక్తిన్. ౧౩౹

సీ. మహితతేజుండగు ♦ త్స్మాపతి యంతట వైరిధర్షితుఁడయి ♦ భూరిరోష
మున ధైర్య ముప్పొంగ ♦ మున్ను మాతలి తెచ్చినట్టి మహావేగ♦మగుశతక్ర
తునిశరాసనవర్య♦మును రవిరశ్ములవంటి ప్రభల్గల్గు ♦ వాఁడి బాణ
ములనుగ్రహించెను;♦కలహంబుచేయంగనొండొంటికెదురయి♦యొకటినొకటిఁ

ఆ. జంపఁ గోరి బలసి ♦ పెంపున నున్నట్టి, గజరిపులకు వలెనె ♦ కర్బురేంద్ర
మనుజనాయకులకు ♦ ననుపమయుద్ధంబు, చెల్లె; నంత దేవ♦సిద్ధవరులు. ౧౪

క. మునిపతులును గంధర్వులు, దనుజేంద్రునిమరణ మెదలఁ ♦ దమిఁగోరుచు నుం
డినవార లొటుయుద్ధం,బును దానిం జూడ నభ్ర♦మును జేరుటయున్. ౧౫

తే. గగురుఁ బుట్టించుచుఁ భయంకరము లగుచు
రావణునినాశనంబును ♦ రామజయముఁ
గానఁ బఱచును త్పాతముల్ ♦ గనఁబడియెను;
దనుజనాయకురథముపై ♦నను రణమున. ౨౦ 4658

క. కురిసెను పర్జన్యుఁడు నె,త్తురుఁ దీక్ష్ణశ్వసనవితతి ♦ తోరపువడితో
వరుస నపసవ్యగతితోఁ, జరియించెను గృధ్రము లొగి♦సముదయములుగాఁ.

క. తిరుగుచు నభమున రావణు,నరదం బేవెనలఁ బోవు ♦ నాదిక్కులకే
వరుసఁ వెంటను బోయెను;, సరిగా దివసమునఁ గూడ ♦ సాంద్రముగాఁగఁ.

తే. లంక దాసానిపూవట్టు♦లఁ సురక్త,మైన సంధ్యాప్రకాశమ ♦ ట్లావరింప
నాపురంబున్న ధరణి త్రి♦యామమందు, మండుచున్నట్లు కనఁబడెఁ♦జండరీతి.

క. పిడుగులతోడ మహోల్కలు, పడియె మహారవము మిగులఁ♦బ్రతికూలములై
పడునవి రావణునకు నె,క్కుడు ఖేదము గల్గఁజేసి ♦ కుందఁగఁ జేసెఁ. ౨౪

క. దనుజేంద్రుఁ డున్నచోటం, గనఁబడు మేదిని చలించెఁ ♦ గ్రవ్యాదులు వై
రినికాయముఁ బ్రహరింపం,గను బూనఁగ వారిభూరి♦కరము లొరులచేఁ.

క. పట్టుకొనఁబడినయటు గ,న్పట్టెఁ; రవికాంతు లెల్లఁ ♦ బచ్చవిగా న
ప్పట్టున నెఱ్ఱఁగఁ దెల్లఁగ, నట్టులె నల్లఁగను దనుజ♦సంగమునందుఁ. ౨౫

తే. ఒక్కరీతిగ వ్యాపించి ♦ యురుగిరిపయి
ధాతువులరీతిఁ జూపట్టె; ♦ నాతఱి నట
గ్రద్దలుఁ వెంట రా వంచ♦కములు నోళ్ల
నగ్నికణములఁ గ్రక్కుచు ♦ నసురపతిని. ౨౬ 4660

చ. కనుఁగొనుచుఁ శుభేతరము ♦ గల్గుటఁ దెల్పుచు నార్చె; వాయు వా
యనిమొన లేచి రావణున ♦ కక్షులు గన్పడకుండ ధూళిఁ జ
క్కనిగతిఁ జల్లుచుఁ జవముఁ ♦ గైకొనుచుం బ్రతికూలరీతి వీ
చెను; జలదంబు తద్ధ్వనియుఁ ♦ జేయురకుండఁగఁ దద్బలంబులఁ. ౨౭ 4661

ఆ. ఓర్వనలవిగాక ♦ యుగ్రంబులును నయి, భయదరవము లొప్పఁ ♦ బడియెనచట
నొక్కరీతిగాఁగ ♦ నుల్కాశనులు; దిగ్వి,దిక్కులందుఁ దమము♦ తెలిపిలేక.

క. చీఁకటులు గ్రమ్మె; ధూళియు, నాకరణిం గురియుచుంట ♦ నవకాశంబే
యాకసము వంకఁ జూడఁగ, నేకరణిం గల్గదయ్యె ♦ నెవ్వరి కైనఁ. ౩౦

*చ. అనిమొన నందు శారికలు ♦ నార్భటిమీఱ రణంబు చేయుచుఁ
ఘనభయముం బొసంగునటు ♦ గాఢముగా నినదం బొనర్చుచుఁ

* కుర్వంత్యః కలహం ఘోరం శారికా స్తద్రథం ప్రతి, నిపేతు శ్శతశ స్తత్ర దారుణం దారుణా రుతాః-అనిమూ.

దనుజమహేంద్రస్యందనవ♦తంసముపై శతసంఖ్య లోక్కరీ
తిని బడియెన్; మహాసురుని♦ తేరునకుం గల ఘోటకావళుల్. ౩౧ 4664

తే. జఘనములనుండి హుతవహు♦జ్వాలలను న
యనము లందుండి యశ్రువు♦లను *సమముగ
నగ్ని నుదకంబు సంతత ♦ మపుడు విడిచె;
నచట నిటు దారుణములు భ♦యావహములు. ౩౨ 4665

క. కనదుష్టములును నై తగు, ననేకదుశ్శకునము లోగి ♦ నాతనికిం జా
వును దెల్పుచుఁ గనఁబడియెన్;, మనుజేంద్రునకును సమస్త♦మంగళదములై.

తే. జయము దెల్పెడు నట్టివై ♦ చాలసౌమ్య
ములును నయి యొప్పుశకునరా♦సులు గనఁబడె
నల్ల తావుల; జయమున ♦ నుల్లసిల్లఁ
జేయుశుభశకునముల నా♦క్షితిపతి గని. ౩౪ 4667

క. పరమప్రమదముఁ గనుచున్, సురారి మృతినొందినట్లె ♦ శుభము తనకు న
త్తరుణమునఁ గల్గినట్టులె, పరికించెను; నంత రామ♦భద్రుం డచటన్. ౩౫

తే. లక్షణజ్ఞుఁడు కావున ♦ నక్షయముగఁ
దనకు విజయంబు గల్గుట ♦ తగఁ దెలిపెడు
శుభనిమిత్తములం గని ♦ చొక్కపుఁదమిఁ
బులకితశరీరుఁడై వైరిఁ ♦ గలహమందు. ౩౬ 4669

క. పరిమార్ప మిగుల విక్రమ, మరుదుగఁ గనఁబఱుపఁ బూని♦యధికసుఖము నా
తరుణంబునఁ గని యింకం,బరుఁ డీల్గు నటంచుఁ దలఁచె ♦ స్వాంతమునందున్

నూటయెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౯ - వ సర్గము.

–రామ రావణులు మహాహవ మొనరించుట–

చ. అరదము లెక్కియున్న దను♦జాధిపరాముల కప్డు భూరిసం
గరము భయంకరం బయి జ♦గత్తతి కెంతయు నోర్వరానిదై
పరుషమునై చెలంగె; సుర♦బాధకుఁడై తగు రాక్షసేంద్రుభీ
కరబలముల్ గపీంద్రుభట♦కాండము సంగరసాధనాళిచేన్. ౧ 4671

తే. ఒప్పియుండియు వారల♦యుద్ధదర్శ
నమునఁ గల్గెడు వేడుకఁ ♦ దమప్రయత్న
ములను విడనాడి యూరక ♦ నిలిచి; రంత
రామరావణు లతిఘోర♦రణము చేయ. ౨ 4672

---

* తుల్య మగ్నిం చ వారి చ-అనిమూ.

క. ఆయతులై యుండుటఁగని, యాయిరువాఁగులఁ జెలంగు♦నందఱు సుభటుల్
పాయక యాయనిఁ గను తమి,నాయతమతు లౌచు విస్మ♦యము గని రంతన్.

సీ. ఆవీరభటులు పె♦క్కాయుధంబులఁ గరంబులఁదాల్చి యనిచేయ♦వలయుననుచు
నుండియు నాశ్చర్య♦ మొంది యాయుద్ధంబుఁగని పరస్పరము సం♦గరము చేయఁ
బూనకుండిరి; మఱి ♦ దానవసేనలు తమవిభుం గపిగణ♦తల్లజు బల
ములు రాముఁ గనుచు ని♦మ్ములవిస్మితాత్ములై చిత్రప్రతిమ లట్లు♦క్షితి నిలిచిరి;

*తే. రామరావణు లిద్దఱు ♦ నామహాహ
వమునఁ దోఁచు నిమిత్తము ♦ లమరఁ గాంచి
జయము నపజయమును గల్గు ♦ సరగ ననుచు
బుద్ధి నెంచియుఁ గోపంబు ♦ పొంగుచుండ. ౫౪ 4674

క. భీతిరహితులై పోరిరి;, భూతలపతి జయము గల్గుఁ ♦ బోయనియు; సురా
రాతివిభుండును మృతితన, కాతఱినిం గల్గుననియు ♦ నాత్మఁ దలఁచుచున్.

తే. ధైర్య మూని విక్రమముల ♦ దారుణముగఁ
జూపి; రంతట వీర్యంబు ♦ శోభిలంగ
నసురపతిచాపమున సాయ♦కాళిఁగూర్చి
దాశరథిస్యందనోల్లస♦ద్ధ్వజముమీఁద. ౮౪ 4676

క. త్వరపడి వైచెను; నయ్యవి, పురుహూతరథైకశక్తిఁ ♦ బొలుపఱి పడియెన్
ధరణిన్ ధ్వజము స్పృశింపకె;, ధరణీశుఁడు వీర్యమున ను♦దాత్తక్రుధచేన్.

చ. ధనువును లాగి రావణుని♦శత్కృతికిం బ్రతిచేయ నెంచె న
మ్మనమున; భూరిజిహ్మగము♦మాడ్కి సహింపక రాక స్వీయకాం
తిని జ్వలియించుచున్ మెఱయు ♦ తీవ్రశరంబును వైచె వైరికే
తనముపయిన్; శరం బదియుఁ ♦ దద్ధ్వజమున్ వడిఁ గూల్చి భూమిలోన్. ౧౧

తే. చొచ్చె, ధ్వజ మట్లు భిన్నమై ♦ క్షోణిఁ బడియె;
గురుబలుండగు దానవ♦కుంజరుండు
తనధ్వజం బట్లు విఱిగినఁ ♦ గని విరోధి
పౌరుషము నోర్వఁ జాలక ♦ బలము మెఱయ. ౧౨౪ 4679

క. ఘనకోపమ్మున మిక్కిలి,యును జ్వలియించెను; మహాక్రు♦ధోగ్రుండగుచున్
దనరొడలు తెలియ కుగ్రా,శనిసమశరవృష్టిఁ గ్రక్కు♦చందము తగఁగాన్.

క. ధరణీశునిగుఱ్ఱములను, బరుషశరంబులను నొంచెఁ ♦ బరమాశ్వము లా
శరతతిఁ బాదస్ఖలనము, సరియగు గతిభేదమును బొ♦సంగకయుండన్. ౧౮౪

తే. నిలిచియుండుటె కాక ని♦ర్మలసరోజ,నాళహతినొందినట్లు మ♦నంబు చెదర
కట్టె స్వస్థములై యుండె;♦నంతరావ,ణాసురుం డాత్మశరముల♦కాహయములు.

---

* తౌ తు తత్ర నిమిత్తాని దృష్ట్వా రావణరాఘవౌ, కృతబుద్ధీ స్థిరామర్షౌ-అనిమా.

చ. దనుజవరేణ్యఘోటకవి♦తానము రాముఁడు రామచంద్రు
శ్వనికర మాసురారిపతి ♦ బాణపరంపరఁ గొట్టుచుఁ జవం
బున నితరేతరంబు బెఱు♦పూనికమీఱఁ బ్రతిక్రియం గరం
బానరుచుచుఁ మహోగ్రముగ ♦ యుద్ధముచేయుచు నుండి రె
ఆ. ఒకముహూర్తకాల ♦ ముగ్రంబుఁ దుములంబు, రోమహర్షణంబు
పూన్కితోడ జరగె♦భూరియుద్ధము; మహా,బలయుతుల్ సురారి♦పతి
క. సునిశితశరముల యుద్ధం,బును సల్పుచునుండ నసుర♦పుంగవుఁ డాత్మ
దనధ్వజము గూల్చినందుల,కును నరపతిమీఁద మిగులఁ ♦ గోపం బ

నూటతొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౧౦ - వ సర్గము.

రాముఁడు రావణుశిరంబుల నూటయొకపర్యాయములు ఖండించుట.

చ. అని నవుడా నృపాలవరుఁ ♦ డాసురభర్తయు నొక్కపూన్కిఁ జే
య నిఖిలభూతముల్ మదుల♦యం దొగి విస్మయ మంకురింపఁగాఁ
గనుఁగొనుచుండఁ: వారలిటు ♦ గాంతరథంబులపైఁ జెలంగి యొ
క్కని మఱియొక్కఁ డుగ్రగతిఁ ♦ గ్రాలఁగ మారొ్కనుచుఁ మహోక్రుధన్.
క. శరముల నొప్పించుచుఁ దన,పరునిం జంపంగఁ దలఁచి ♦ బలువిడి నొప్పిం
ప రహిన్ వాతల సారథు, లరదంబుల రాకపోక♦లందు నిపుణతన్. ౧౫

తినొ యాశరము లెల్లఁ ♦ దీవ్రయుద్ధంబున సఫలంబు లగునని♦సాన్వంతమందు
నమ్మియుండెడునట్టి ♦ విస్మహితాంబకములు రావణునియందు ♦ నలఘుశక్తి
తే. మాని లఘుశక్తిగలవయి ♦ మ్రాన్పడి యిటు
లుండుటకు హేతు వేమియో ♦ యూహచేయఁ
దోఁపకున్న దటంచు నా♦భూపుఁ డపుడు
చింతిలుచునుండి యంతలోఁ ♦ జింతమాని. 33 4719

క. మనమునఁ బరాకునొందక, దనుజేంద్రునురంబుపైన ♦ దారుణశరవృ
ష్టిని గురిసె; రథగతుండగు, మనుజాశనపతియుఁ గుపిత♦మానసుఁ డగుచున్.
క. అని రామునిపై గదలను, ఘనముసలంబులను వైచి ♦ కడునొప్పించెన్
మనుజేంద్ర దనుజనాయకు, లనుపమగతిఁ దద్ధరాధ♦రాగ్రము మీఁదన్. 3౮౪
క. *పెనుక్రోధంబున నంబరమున కెగసియు ధరణిభాగ♦మును జేరియుఁ బో
రను భూమినభోగిరులను, గనుఁగొనఁ దుములంబుగాఁగ ♦ గగురుజనింపన్.
క. జరగెను భయంకరంబుగ;, సురదానవయక్షరాక్ష♦సులును బిశాచో
త్కరములుఁ బాములు గన సంగర మది నప్తత్రియామ♦కంబుగఁ జెల్లెన్.
తే. రాత్రిఁ బగటను నొకముహూ♦ర్తంబు నొక్క
క్షణమ యైనను వారల ♦ కదన మింత
యైనను విరామ మొందక ♦ యనుపమాన
మగుచు సాగెను జూడ న♦త్యద్భుతముగ. 3౭౪ 4724

చ. దనుజవిభుండు నాదశర♦థప్రియనందనుఁ డేవుమీఱ ని
ట్లని నొనరింప జేనికి జ♦యం బిఁకనైనను గల్గ దేమొ యం
చనుపమబుద్ధివై భవము ♦ నందిన మాతలి సంగరంబుచే
యు నృపతిఁ గాంచి యిట్లనియె ♦ నూహ చెలంగఁగ సత్వరంబుగన్. 3౮౪

సూటపదియవ సర్గము సంపూర్ణము.

---

౧౧౧ - వ సర్గము.

శ్రీరాముఁడు బ్రహ్మాస్త్రముచే రావణు వధించుట.

క. ధీరవరేణ్యా! తెలియని,వారివలెన్ దనుజవిభుని♦భంగిఁ బెనఁగె దే
భూరమణా! మనుజులచే, నీరాక్షసుఁ డనిని దెగుట ♦ యెంచి యమర్త్యుల్.
తే. నిశ్చయించినకాలంబు ♦ నేఁడు వచ్చెఁ
గాన వీనివధంబున♦కై నియతిని
నిపుడు బ్రహ్మాస్త్రమును వైవు ♦ మితనిమీఁద
ననుచు స్మృతిఁ గల్గఁజేసె నా♦యస్త్రమాత్మ. ౨ 4727

---

* అంతరిక్షే చ భూమౌ చ పున శ్చ గిరిమూర్ధని-అనిమా.

క. మాతలి పల్కినమాటల, నాతఱి రాముండు వీర్య ♦ మలరుచునుండన్
జేతస్సున స్మరియించుచు, భీతిల [1]బుసగొట్టు పాము♦విధముసఁ దగుచున్. ౭౺

క. అనుపమకాంతుల మెఱయుచుఁ, గన నద్భుతమైన బ్రహ్మ♦కాండమ్మును గై
కొనియెన్; భగవంతుండయి, [2]యనూనవీర్యమునఁబోల్చి♦యనులమహిముఁడై.

క. తనరాఁ నగస్త్యుండును, దనకు విరించనుఁడు కృపను ♦ దయచేసిన దా
ని నమోఘము నగునస్త్రం,బును రాముని కొసఁగె శత్రు♦పూగము నణఁపన్.

సీ. అమితతేజుండగు ♦ నబ్జజుం డద్దాని నింద్రునకై సృజి♦యించె మూఁడు
జగముల నొక్కట ♦ జయమందఁ గోరెడు శక్రునిమిత్తమై ♦ సారమైన
యస్త్రంబు నద్దాని ♦ నలరించి యొసఁగెను; మును దేనిఱెక్కల ♦ ననిలపతియు
నలుఁగున భాస్కరా♦గ్నులు నధిదేవతలై యుందురో దేని♦యంగ మంబ

తే. రాభమై మేరుమందరా♦ఖ్యావనీధ
రములవలెనె గురుత్వంబు ♦ ప్రబలఁ దగునొ
యట్టి బ్రహ్మాస్త్ర మతిభాసు♦రాంగ మగుచు
గనకభూషితమును సుపుం♦ఖంబు నగుచు. ౭౺ 4731

ఆ. వితతభూతసార ♦ మతులితంబు గ్రహించి, విరచితమయిసూర్య♦విధమునఁగడు
మెఱయుచుండు; ధూమ♦మిశ్రితకాలాగ్ని,వలెను దీప్తభుజగ♦భంగిఁ దనరు.

క. పరనాగాశ్వశతంబులఁ, ద్వరగా భేదించునదియు ♦ దస్యునగరభీ
కరవిలసద్ద్వారంబులఁ, బరిఘంబుల గిరులఁ గూడఁ ♦ బ్రద్దలుచేయన్. ౭౺

క. నానాదనుజాస్త్రయుతం,బై నిజతనువొప్ప మెదడు♦నందు మునిఁగి యెం
తేనిన్ భీతికరంబై, యానిర్జరనాథువజ్ర♦మట్లు దృఢంబై. ౯ 4734

క. గురునాదముకలదై సం,గరముల నేకపట మున్నఁ♦గాని విడువ కా
తురమునఁ జెండుచు భూతో,త్కరభయదంబగుచు నశని♦కల్పంబగుచున్.

తే. ఊర్పులను బుచ్చు ఫణిరీతి ♦ నొప్పి గృధ్ర
[3]కంకవశపక్షులకు వంచ♦కముల కసుర
గణములకు యుద్ధమందు ని♦కామతృప్తి
గాఁగ నాహారమొసఁగుచుఁ ♦ గ్రాలునదియు. ౧౧ 4736

క. అనిలో యమునిం బోలుచుఁ, గన భీకరమగుచు వెలయుఁ ♦ గపులకు మోదం
బును రాక్షసులకు నాశన,మును గల్గింపంగఁ జాలి ♦ ముఖ్యతమంబై. ౧౧౺

ఆ. అందమగుచుఁ జిత్ర♦మయి పలురీతుల, వెలయు వైనతేయు♦వితతపక్ష
తతినిఁ గట్టఁబడుచు ♦ సతతంబు లోకాళి,గుందు నుత్తమ మగు♦నంబకమయి.

సీ. ఇక్ష్వాకువంశ్యుల ♦ కెల్ల భయంబును బోఁగొట్టఁ జాలి రి♦పువ్రజముల
యశము హరించుచు ♦ నలరుచు రాముని కత్యంతహర్షదం♦బై చెలంగు;

1 నిశ్వసంత మి వోరగమ్-అనిమా. 2 అమోఘం యుధి వీర్యవాన్-అనిమా. 3 కంకగృ
ధ్రబలానాం చ-అనిమా.

నట్టి బ్రహ్మాస్త్రంబు ♦ తమ్మహాబలుఁడగు రాముండు గైకొని ♦ ధీమహిమము
వెలయుచు నొంటఁగ ♦ వేదోక్తవిధిచేత మంత్రించి ధనువున ♦ మానితగతిఁ
తే. కూర్చి; నాగురుశరమును ♦ క్షోణివిభుఁడు
ధనువునం గూర్చుచుండ భూ♦తమ్ము లెల్ల
భయము నొందె ధరిత్రియుఁ ♦ వడఁకె; రాముఁ
డంత సంక్రుద్ధుఁడై ధను ♦ వట్టె లాగి. ౧౫ 4739
క. శరవర్యమ్మును దానిని, బరమర్మచ్ఛేదకమును ♦ బరమాయత్తుం
డురుబలుఁడునైన యాతఁ డ,సురపతిపై వైచె; నంత ♦ సునిశితశరముల్. ౧౬
క. సురపతిబాహుచ్యుతిఁ గని, త్వరగాఁ జనువజ్ర మట్లు ♦ దారసిలన్ రా
కురుకల్పాంతయమాకృతిఁ, గరము నివారింపరాక ♦ కడు భీషణమై. ౧౭
మహాస్రగ్ధర. చని రక్షోనాథువక్షః♦స్థలిఁ బడియె; జవ♦స్ఫారముం గల్గి వజ్రా
సనునస్త్రం బద్ది యంతన్ ♦ సకలరిపుతనూ♦సంతతిన్ రూపుమాపం
గను జాలుం గాన వైవన్ ♦ గఱకుదనుజవ♦క్షస్స్థలిన్ దాఁకి చీల్చెన్;
ఘనమై ప్రాణాంతకంబై ♦ కఠినతరమునై ♦ క్రాలు నాయస్త్ర మంతన్. ౧౮
చ. దనుజనిజోమ్ము నెత్తుటను ♦ దా నొగి మున్గుచు సత్వరంబ యా
తనివగు ప్రాణముల్ గొనుచుఁ ♦ దద్హృదయంబుననుండి లేచి చొ
చ్చెను ధరణిన్; శరం బదియు ♦ శీఘ్రము రావణునిన్ వధించి యా
తనిరుధిరంబునం దడిసి ♦ తచ్ఛవిఁ గ్రాలుచు భీకరాంగమై. ౧౯ 4743
క. తనపని యొనరిచి వినయం,బున నంబులపొదిని జొచ్చెఁ; ♦ బురుహూతరిపుం
డును హతుఁడై ప్రాణములను, దనజీవితమును ద్యజించు ♦ తరుణమునందున్.
ఆ. అతనిచేతనున్న ♦ యా పెనుచాపంబు, పట్టువదలి బాణ♦పంక్తితోడ
ధరణిఁ బడియెను; భయ♦దంబగు జవమును,నతుల తేజముగల♦యాదనుజుఁడు.
క. అసువులు చన వృత్రాఖ్యుం, డసురుఁడు వజ్రమునఁ గూలు♦నట్లుగ వడితో
డ సమరధరణి రథచ్యుతి, నమరులు భయమందఁ బడియె ♦ నాసమయమునన్.
క. హతశేషులైన దనుజులు, క్షితిఁబడిన సురారిఁ గాంచి ♦ స్వీయవిభుండున్
హతుఁ డగుట బెదరి దిక్కుల, కతిజవమునఁ బాఱె; రంత ♦ నాకపివరులున్.
క. తరుహస్తులగుచుఁ బంచా,స్యరవంబులు చెలఁగ రాక్ష♦సాళిని నాసం
గరభూమినుండి తోలిరి, సురవైరులు తమవిభుండు ♦ క్షోణిఁ బడుటయున్.
క. రాముఁడుజయంబునొందుటఁ, దా మొగిఁగనుఁగొనుచుఁ గపివి♦తతిహర్షమునన్
భీమగతిం దము నొంపం,గా మానము దూలి ప్రాపు♦గల్గమి మిగులన్. ౨౪
తే. ఆననంబుల బాష్పంబు ♦ లట్టెచిమ్మఁ
గరుణఁ బుట్టెడురీతి లం♦కను గనంగఁ
బాఱి రతిభీతులై; జయ♦ప్రభలవెలయు
వానరులు సంప్రమోదను♦స్వాంతులగుచు. ౨౫ 4750

క. రామునిజయంబు రావణుఁ, డామెయిఁ దెగుటయును బొగడి ♦ యారవములచే
భూమివడఁకంగఁ జేసిరి, వ్యోమమునన్ శుభరవంబు ♦ లొప్పుచునుండన్. ౨౯
క. సురదుందుభి మ్రోసెను; స,త్పరిమళములఁ దాల్చి యనిల♦పతి సుఖముగ న
త్తరుణమున వీచె; రాముని,యరదముపయి దివమునుండి♦యలరులగుములున్.
ఆ. వ్రోయ రాకయుండఁ ♦ దోడ్తోనఁ గురిసెను;
ధరణిఁ గపులనుతుల♦తతులె కాక
యంబరమున సుమహి♦తాత్ములౌ దివిజుల
సాధుసాధువాక్య♦సముదయ మొగి. ౨౮ 4753
క. వినఁబడియె భూమియందును;, దనుజుఁడు రౌద్రుండు లోక♦తతిభీకరుఁ డ
య్యనిఁ దెగుట దేవచారణు, లనూనమోదంబు నొంది; ♦ రంత నృపతియున్.
చ. దనుజలలాముఁ ద్రుంచి ప్రమ♦దంబును దాఁ గని స్వీయరాజ్యముం
గొనిన దివాకరాత్మజుని ♦ గోమలగాత్రు మహాబలాఢ్యునిన్
వనచరనాథుపుత్రుఁడయి ♦ వ్రాలిన యంగదుఁ బ్రీతచిత్తులై
తనకెదునట్లొనర్చె; సుర♦తల్లజు లందిరి సుప్రసన్నతన్. ౩౧ 4755
సీ. దిశలెల్ల నిర్మల♦దీప్తుల వెలుఁగొందె విమలరీతిని విను♦వీథి వెలసె
ధరణి కంపింపక ♦ తనరారె వాయువు చక్కఁగా వీచె భా♦స్కరుఁడు సుస్థి
రప్రకాశుండయి ♦ రాజిల్లె; నర్కపుత్రవిభీషణాదులు ♦ తగినమిత్రు
లగు జాంబవన్ముఖు ♦ లాలక్ష్మణుం గూడి యరిగి రాముఁడు విజ♦యంబు నొంది
తే. యుంట కెంతయు హృష్టులై ♦ యొప్పుమిగుల
నలరురాముని నియతిఁ బూ♦జాదికముల
నలరఁ జేసిరి; గురుతేజుఁ ♦ డగుచు రఘుకు
లాధిపుల కాదృతిం గూర్చు ♦ నానృపుండు. ౩౩ 4756
చ. అని రిపులన్ వధించి తన♦దౌ శపథంబును దీర్చి చక్కఁగా
వనచరసంఘయుక్తుఁడయి ♦ వాసవుఁ డయ్యమరాళిఁ గూడి యొ
ప్పినగతి దేవతానుతులఁ ♦ బెంపువహించుచు రామచంద్రుఁ డొ
ప్పెను జగమెల్ల హాయిఁ గని ♦ ప్రీతి వహించుచు నుండ సంతటన్. ౩౪

నూటపదునొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౧౨ - వ సర్గము.

రాముఁడు విభీషణు నాశ్వాసించుట.

తే. రామనిర్జితుఁడయి గత♦ప్రాణుఁ డగుచు
ధరణిఁ బడియున్న యన్నను ♦ దనుజపతిని
గాంచి వగపెల్లిదంబునఁ ♦ గదలు మది వి
భీషణుం డిట్లు శోకించెఁ ♦ బెంపు దూలి. ౧ 4758

క. వీరా! విఖ్యాతమహా,శూరా! సువినీతశాస్త్ర♦శుంభత్ప్రాండి
త్యా! రమ్యతరసుశయ్యను, గౌరవమునఁ బవ్వళింపఁ♦గాఁ దగదు గదా?. ౧౫
క. అని నిహతుఁడవై దీర్ఘము, లనుపమములు నైన భుజము♦ లట్టిటు చలనం
బును గాంచకుండ నంగద,ఘనభూషితములను నిట్లు♦గాఁ జూచి కడున్. ౨
క. ధరఁబడుట నుంత గదలిన,సరసిజమిత్రాభమగుచుఁ♦ జంచద్రీతిం
బరఁగెడు ముకుటముతో నీ,ధరఁ బడియున్నాఁడ వేల? ♦ దనుజవరేణ్యా!. ౩
క. మును వీరా! యెట్టిఫలం, బనూనముగఁ గల్గు ననుచు ♦ ననువాదము చే
సినవాఁడనో యాపలుకులు, మనసిజమోహావృతమగు ♦ మది నీకగుటన్. ౩౫
తే. ఎంతమాత్రమురుచియింప♦కేచనియెను,దత్ఫలమునేఁడునీకుఁబొం♦దంగవలసె;
నాప్రహస్తేంద్రజిత్తుల♦న్యదనుజాళి,కుంభకర్ణుండును నరాంత♦కుండుమఱియు.
క. అతిరథుఁడగునతికాయుఁడు, దితిజేశుఁడ వీవు నైనఁ ♦ దీవ్రంబగు ను
ద్ధతిసీతాహరణమున జ,నితమగు పాపంబు నెన్న ♦ నేఱరు గాదే. ౪౫ 4764
తే. దానికిం దగుఫల మిట్టి♦దఁటని గల్గె;, వివిధనీతివితానసే♦తువు గతించె
ధర్మవిగ్రహ మేగె; స♦త్త్వనిధి చనియె, స్తోత్రపాత్రైకవిషయమే ♦ సోలె నకట.
చ. సరసిజబాంధవుం డిపుడు ♦ క్ష్మాపతిపైఁ బడునట్టులున్ నిశా
కరుఁడు తమస్సులో మునుఁగఁ♦గాఁ దగునట్టులు వీతిహోత్రుఁడున్
ద్వరపడి చల్లనైనటులు ♦ భాసురశస్త్రవితానధారులం
దరయఁగ మేలుబంతియగు ♦ నట్టిఁడు వీరుఁడునైన యీతఁడీ
ధరఁ బడనయ్యె; నాశ్రయమె ♦ తాఁ గననేరకయే కృశించుచున్. ౬౫ 4766
తే. తనదువ్యాపార మెడల ను♦త్సాహశక్తి
యున్న దయ్యెను; దనుజగ♦ణోత్తముఁ డని
నిహతుఁడై పాంసుదిగ్ధుఁడై ♦ నిద్రపోయి
నట్టులుండఁగ నిట్టి వీ♦రాధిపతిని. ౭౫ 4767
తే. కోలుపోయిన ధరనుండఁ ♦ జాలు నేది
యింక; ధైర్యమె చిగురుగ ♦ హితమగుప్రస
హనమె సాధుప్రసూనంబు♦గను దపంబె
బలముగా శౌర్యమే మూల♦పరముగాఁగ. ౮౫ 4768
క. తనరెడు రావణభూరుహ,మును రాఘవమారుతము స♦మూలముగాఁ ద్రెం
చెను; దేజంబె విషాణము,గను బూర్వులగణమె వీఁపు♦గాఁ గనుపట్టన్. ౧౦౦
క. ఘనకోపమె తలక్రిందుగఁ, గనఁబడు దేహముగ దయయె ♦ కరముగఁ దగునీ
దనుజేశమత్తగజమును, మనుజాధిపసింహ మొక్క♦మాడ్కి బలిమిమై. ౧౦౫
పట్టుకొని చంపి నేలపైఁ ♦ బడఁగ వైచె;
విక్రమోత్సాహములు విజృం♦భించినట్టి

జ్వాలలుగ నూర్పులే ధూమ♦సంచయముగ
స్వబలమే యుష్ణముగ సుతే♦జంబు చెలఁగ. ౧౯౨ 4771

క. వెఱసెడు రావణసూనుని, నీలాధిపతిర్యైన రఘుకు♦లేశుఁ డనంగాఁ
జెలఁగెడు మేఘుఁడు చల్లాఁర్చె లలిన్; నిశ్శేషముగ వి♦రించి కృత మిదా.

*సీ. దనుజవర్యులెవాల♦మునుమూఁపురముపిషాణములుగాఁదగరిపు♦సమితిగెలువఁ
జాలివైరుల నెల్ల ♦ సమయింప వలఁతియై గంధద్విపంబునాఁ ♦ గ్రాలి విషయ
చాపల మనునదె ♦ శ్రవణచక్షుస్సులై యలరారు రక్షో♦గణాధిపవృష
మని రామశార్దూల♦మున హతమై పడె;నని శోకసంయుక్తుఁ ♦ డగుచు యుక్తి

తే. యుక్తవాక్యాలఁ బలుకుచు ♦ నొప్పునర్థ
మిట్టిదని తర్కమున నిశ్చ♦యింప నేర్చి
నట్టి యవ్విభీషణుఁ గని ♦ యనియె రాముఁ;
డితఁడు తనవిక్రమము చూప ♦ కితరులవలె. ౯౪ 4773

క. ధరఁ బడలే దితఁడు సంగరమున విక్రమము భయముఁ ♦ గల్గింపంగా
నరిచూపుచు నుత్సాహము, పరఁగన్ భయమొడల నేలఁ ♦ బడియెం గంటే!.

క. పరలోకవృద్ధిఁ గోరుచు, ధరణీశ్వరధర్మమందుఁ ♦ దమి నిలిచి రణా
జిరమున హతులగు పూరుష,వరులం దలపోసి యిట్లు ♦ వగవఁ దగదునా. ౯౬

చ. శతమఖుతో జగత్త్రయము ♦ సాధ్వస మందెను యేనివిక్రమో
ద్ధతి; కల బుద్ధిమంతుఁడగు ♦ దానవనేత యనింబడంగ ని
వ్వితమున దుఃఖ మొందుదురె; ♦ వింతయె చావన దుఃఖ మొందుటం
చితరులఁ బోలి పల్కెదవొ ♦ యేమొ? జయంబె రణాంగణంబునన్. ౯౭

తే. కలుగుననియెడు నియమ మి♦క్కాలమువఱ
కెప్పుడును బుట్టలేదుసూ ♦ హితమనీష!
వీరుఁ డని శత్రువులనైన ♦ విక్రమమునఁ
జంపు రిపుహతుఁ డగు దాను ♦ సత్వమొడల. ౯౮ 4777

చ. మనమున క్షత్రధర్మ మొక♦మాటు తలంపుము సంగరాంగణం
బున హతుఁడై సురాలయముఁ ♦ బొందుట పూర్వులచేత నుక్తమై
తనరెడు; క్షత్రియావళి మ♦తంబునునౌఁ; బ్రథనంబునన్ మృతిం
గను ధరణీశుఁగూర్చి వగఁ ♦ గాంచఁగ రాదని శాస్త్ర మెన్నఁడున్. ౯౯

చ. కనుకనె శాస్త్రనిశ్చయముఁ ♦ గాంచి జనించిన వార లంతముం
గనుట ధ్రువంబటంచు మతిఁ ♦ గాంచి వగం దగ మాని యింకనే
పని యొనరింపనౌనొ యది ♦ బాగుగ నెంచు మటంచుఁ బల్కె; ని
ట్లనిహతవిక్రముండయిన ♦ యానరనాథుఁడు పల్క నాతఁడున్. ౨౦౦ 4779

* సింహర్క్షలాంగూలకకుద్విషాణః పరాభిజిద్గంధనగంధహస్తీ, రక్షోవృషశ్చాపలకర్ణచక్షుః క్షితీశ్వరవ్యాఘ్రహతోఽవసన్నః-అనిమూ. సింహర్క్షః రాక్షసాః-అనివ్యాఖ్య.

తే. శోకసంతప్తుఁడగుచు న♦స్తోకవిక్ర, మాధికుండగు నన్నకు ♦ నపుడు చేయఁ
దగినహితమేదియనియెఱుం♦గఁగనృపాల,కునకునిట్లనిపల్కెను; ♦ వినయమలర.
చ. చెలియలికట్ట నొంది గురు♦సింధువు భంగము నొందినట్లుగాఁ
గలనున నిన్నుఁ దాఁకి తన♦గర్వము దూలి నశించె నీతఁడే
తొలుత సమర్త్యనాయకుని♦తోఁ ద్రిదశుల్ తనుమార్కొనంగ ని
స్తులజయ మందె కాని తన♦శూరత పోవఁగ నోడఁ డెప్పుడున్. ౨౨ 4781
తే. దానములు చాలఁ జేసి సం♦తతము గురువు
లను సమర్త్యులఁ బూజించి ♦ తనివి సనఁగ
భోగములఁ బొంది భృత్యులు ♦ పూర్ణమతులు
గాఁగఁ బోషించి సంతృప్తి♦గా సఖులకు. ౨౨½ 4782
చ. ధనములనిచ్చి శత్రుసము♦దాయమునం బగఁ జక్కఁదీర్చి ని
ష్ఠను జ్వలనున్ విధానమున ♦ సంతతహోమములన్ సుతృప్తిఁ గాం
చునటులు చేసి సత్తపము ♦ శోభిల జ్ఞానియు నౌచుఁ గర్మరా
శిని నొనరించి పెంపుఁగనెఁ ♦ జిత్రముగా ధర నట్లుగావునన్. ౨౩½ 4783
సీ. చక్కనిసంస్కార♦సంయుతిఁ గనఁదగువాఁడైన యీసుర♦వైరిపతియుఁ
బ్రేతత్వ మిట్లొంద ♦ నీతఱిఁ జేయనౌకృత్యంబునే నీదు♦కృపను బొంది
యొనరింపఁగాఁ గోరు♦చున్నాఁడ; నని యిట్టు లావిభీషణుఁడు కృ♦పావలంబ
నములగు పల్కుల ♦ నమరఁ దెల్పఁగ మహాత్ముఁడై బలవంతుఁ♦డైనరాముఁ
తే. డాసురారికి స్వర్గీయ ♦ మైనయట్టి, సాధుసంస్కార మొనరింపఁ♦జను నటంచు
నాజ్ఞనిడఁబూనియీరీతి♦ననియె; మరణ, మెప్పుడగునప్పుడే వైర♦మెల్లఁదెగును.
*క. కనుక నె యింకం బగతోఁ, బనియేమియు లేదు; మనకు ♦ వలయుపనియు న
య్యెను నిక సంస్కారంబును, బొనరింపుము తడవ దేల ♦ పూతచరిత్రా. ౨౫½
ఆ. నీకు నెట్లు దనుజ♦నేత యీతఁడు తోడఁ,బుట్టు వగునొ నాకు ♦ నట్టులె యగు
సోదరుండు మఱొకఁ♦డూహింపఁ బని లేదు,త్వరగఁగృత్య మింక♦వలయుఁ జేయ.

నూటపండ్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౧౩ - వ సర్గము.

రావణుభార్యలు విలపించుట.

క. అనిపలికె; నంత నచ్చట, దనుజేంద్రుఁడు సుహితుఁడైన ♦ దశరథసుతుచే
తను హతుఁ డౌటను విని యా,తనిభార్యలు శోకకర్శి♦తలయి వగచుచున్. ౧

---

* నివృత్తం నః ప్రయోజనమ్-అనియూ. ఇచట నః ప్రయోజనమ్ అనుచోట నున్న శ్లోక ద్వాదశాక్షరమగు 'న' యనువర్ణము గాయత్రియం దిరువదవదగు నక్షరమని గ్రహింపఁదగు. అనఁగా నిరువదవసహస్ర మారంభమయ్యెనని సారము. ఇటఁ దెలుఁగున కందపద్యద్వితీయపాదమున "మనకు" అనుచోటనున్న "న" కారము నః అనుసంస్కృతమునకుఁ బ్రతినిధియని తెలియం దగు.

చ. వలదని యెంత చెప్పినను ♦ వారలు మానక భూమిఁ బొంనులన్
గొలఁదికి మీఱు నెవ్వగలఁ ♦ గుందుచుఁ దొర్లుచు ముక్తకేశలై
కలఁగుచు దూడ లంతమును ♦ గాంచఁగ నుత్తలపాటునొందు గో
వుల క్రియ సౌధముల్ విడిచి♦పోయిరి నాథునిఁగాంచునాశలన్. ౨ 4788

క. ఆరాక్షసకాంత లసుర,వీరులప్రోఁగూడ వేగ ♦ వెడలి యుదీచ్య
ద్వారంబున భయదంబయి, చేరన్ గాసట్టె యచటుఁ ♦ జేరి వగవునన్. 3

*క. హతుఁడైన పతిని వెదకుచు, క్షితినాథకుమార! యనుచు ♦ శ్రీరాఘవునిన్
బతి రావణు నాథా! యని, యతిదుఃఖముమీఱఁ బిల్చి ♦ యారవ మెసఁగన్.

తే. శోణితం బనుపంకంబు ♦ సొంపుఁ గూల్పఁ
గాఁ గబంధాంకమయి యున్న ♦ కలహభూమి
నంతటం బూన్కిఁ దిరిగి; రా♦యతివలు పతి
మరణశోకంబుచేఁ గుంది ♦ మ్రాన్పడి కడు. ౪ 4791

చ. కనులను నీరునిండునటు♦గా వడి నేడ్చుచు యూథనాథుఁ డో
య్యన స్మృతి నొంద నాఁడుగజ♦ముట్టులు బిగ్గఱ నార్చి; రంత నా
వనితలు వీర్యతేజములు ♦ వర్ష్మము భూరితరంబుగాఁగ న
ల్లనిదగు నంజనంపుగుమి♦లాగున నొప్పుచుఁ జచ్చి భూమిపై. ౫ 4792

క. పడియున్న భర్తఁ గని రా,పడఁతులు; రణపాంసుపిహితతిఁ ♦ బడుకొనినటు క
న్పడుచున్న ప్రాణనాథుని, వడిఁ గని పరవశలునగుచు ♦ వనట మునుఁగుచున్.

క. వనలతలు త్రెంపఁబడి చ,య్యన ధరణిన్ వ్రాలునట్టు ♦ లాతనిగాత్రా
ళినిఁ బడి; రంతట నందొక, వనితామణి ప్రేమభరము ♦ వర్ధిలుచుండన్. ౭

ఉ. రావణుఁ గౌఁగిలించుకొని ♦ రామునిచేఁ దెగినాఁడవే? కటా!
యీవిధినంచు నేడ్చె, నొక♦యింతి పదంబులవ్రాలెఁ, గంఠముల్
జీవచెలంగఁ గౌఁగిటను ♦ జేర్చి వధూమణి యొత్తుకుండె, న
ప్పావనమూర్తిచావునకు ♦ జాల నొకర్తుక చేతు లెత్తుచున్. ౮ 4795

చ. ధరఁ బొరలాడె, నొక్క వని♦తామణి చచ్చిన భర్తమోము న
త్తరుణమునం గనుంగొనుచుఁ ♦ దానట మూర్ఛిలె, భర్తశీర్ష మొ
క్కరమణి యంకభాగమునఁ ♦ గ్రన్ననఁ జేరిచికొంచు మోము నా
తురమునఁ గాంచుచున్ దుహిన♦తోయము పద్మము నట్లు నెవ్వగన్. ౯

తే. బాష్పవారిని దడుపుచుఁ ♦ బ్రబలరవము
చెలఁగ నేడ్చెను; నిట్టులా♦చేడె లెల్ల
నిహతుఁడై ధరఁబడియున్న ♦ నిజవిభుఁ గని
యార్తలై యేడ్చి యాశోక ♦ మధిక మగుట. ౧౧ 479

* రాజపుత్రేతి వాదిన్యః హానాథేతి చ సర్వశః-అనిమూ.

క. పరవశలై పతిఁ జేర్కొని, సురపతి యెవ్వనికి వెఱచి ♦ చోద్యము గనెనో
పరమభయంబును గనె నె,వ్వరికిని యముఁ; డెవ్వఁడతుల ♦ బాహుబలమునన్.

చ. ధనదుని నోర్చి పుష్పకప ♦ తంసము చేకొనెనో; యెవండు స
న్మలను దేవగాయకస ♦ మూహము నిర్జరులన్ భయంబునన్
మునుఁగఁగఁ జేసెనో రిపుస ♦ మూహభయంకరుఁ డట్టి యుష్మహో
దనుజవిభుండు యుద్ధమునఁ ♦ దా హతుఁడై యిపు డీవిధంబునన్. ౧౩ 4799

తే. ఒంటిగాఁ బడియున్నవాఁ ♦ డుర్విమీఁద;
దనుజదేవోరగులవల ♦ నను భయం బ
దెంతమాత్రము నెఱుఁగక ♦ యెవ్వఁడలరు
నతని కొకమర్త్యువలన భ ♦ యంబు గలిగె. ౧౪ 4800

క. సురదానవరాక్షసులకుఁ, బరిమార్పఁగ రాని యట్టి ♦ బలశాలి యమ
ర్త్యరిపువిభుండు పదాతిగఁ, బరఁగెడునొక మర్త్యుచేతఁ ♦ బడియె ననిఁ గటా!.

క. సురయక్షాసురులిల సం,గరమున నెవ్వని వధింపఁ ♦ గాఁ జాలక పో
యిరో యాతఁడు బలహీనుని, కరణిన్ మృత్యువును బొందెఁ ♦ గా నొకనరుచేన్.

చ. అని బహుభంగులం బలికి ♦ యాతనిపత్నులు పొక్కి; రిట్టులా
దనుజనితంబినీగుణులు ♦ తద్గుణముల్ గొనియాడి దుఃఖమిం
తని వచియింపరాక తగ ♦ నాసురభర్తను గూర్చి యింకనుం
గనుఁగవ నశ్రువుల్ దొరుఁగఁ ♦ గా మరలన్ బలవించి రీగతిన్. ౧౭ 4803

ఆ. హితము నీకుఁ గోరి ♦ యే వచియించెదు, మిత్రవాక్యములను ♦ మేలుఁ గూర్చు
వాని వినక నీవు ♦ జానకిఁ దెచ్చితి, వామె మృత్యువునకె ♦ యయ్యె నీకు.

క. దనుజులు హతులై రిప్పుడు;, దనుజులు మేమందఱమును ♦ దానవవర! నీ
వును గూల్పఁబడితి మొక్కటఁ;, ననుజన్ముఁడు నీకు హితము ♦ నరయునతండున్.

క. దనుజోత్తముఁడు విభీషణుఁ, డనయము తెల్పెను హితంబు ♦ ననువుగ నల్లై
నను మోహంబున నీచా,వునె కోరి మహాత్ము నతనిఁ ♦ బొగరున సభలోన్.

క. పరుషము లాడితి; మిథిలా,వరుపుత్రిక సీత భూమి ♦ పరునకు భక్తిన్
మరల నొసంగియె యుండిన, సురరిపువంశమున కెల్ల ♦ శుభమూలమవై. ౨౦

క. తనరారు నీకు మరణం, బనిఁ గల్గక యుండు దాన ♦ నందఱకును ని
ట్టి నితాంతఘోరరూపం,బునఁ దగు నాపత్తు కలుగఁ ♦ బోదు గద! యిటుల్.

క. అనుజునికోరిక చెల్లిం,చినయట్లగు మిత్రుఁడగును ♦ క్షితిపతి రాముం
డును దాన విధవలము మే,మును గాక యె యుండు మిష్ట ♦ ములు వైరులకున్.

క. ఫలియింపకుండు; నీవ,ట్టులు చేయక ఖలుఁడవయి క ♦ డున్ మూఢుఁడవై
బలవంతంబుగఁ జెఱలో,పల సీతను బెట్టియుంటఁ ♦ బలలాశనులున్. ౨౨ 4810

సీ. నీవు మేమును నొక్క ♦ నియత కాలంబున నంతమొందితి; మను♦రాధినాథ!
యీకృత్యమెల్ల నీ♦వే స్వేచ్ఛగాఁ జేసినదిలేదు దైవమే ♦ యిది యిటులుగఁ
జేయించుచున్నది ♦ క్షితి దైవనిహతుఁడే యరిచేత హతుఁడగు♦నన్యుఁ డట్లు
కాఁడు; మహాభుజా! ♦ కపులకు దనుజులకును నీకు నిట్టు లీ♦ఘోరయుద్ధ
తే. మందు నిట్టివినాశ మొ♦య్యన ఘటిల్లు
టరయఁగా దైవవిహితమా ♦ నింతెకాని
యితరమేమియుఁ గాదు; లో♦కతతి దైవ
మొక్కపనిచేయఁ బూనంగ ♦ నుద్యమించి. ౨౮ 4811

క. ధనబలమునఁ గామంబున, ననుపమవిక్రమముచేత ♦ నాజ్ఞను నద్దా
నిని ద్రిప్పరాదు సుంతయు;, నని పలుమాటేడ్చి; రిట్టు ♦ లాసురవనితల్. ౨౯

తే. దీనలయి దుఃఖమున మహా♦ర్తిని గృశించి
బాష్పపర్యాకులేక్షణ♦పటలలగుచుఁ
గ్రౌంచపక్షులవిధమునఁ ♦ గలఁత నొంది
యట్టె విలపించి రచటవా ♦ రట్టువగవ. ౩౦ 4813

నూటపదమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౧౪ - వ సర్గము.

మందోదరి విలపించుట, విభీషణుఁడు రావణున కగ్నిసంస్కారము సేయుట.

క. దనుజవరాంగన లీవిధ,మున వనటం గుంద దుఃఖ♦మున వారలలో
దనుజేశునకుం బ్రియసతి,యును బట్టపుదేవియునయి ♦ యొప్పి యనసుయై. ౧

తే. తనరు మందోదరియును భ♦ర్తను గనియెను
దీనయై; యందుఁ జింతింప ♦ రాని కృత్య
ముల నొనర్చెడు రఘుకుల♦ముఖ్యుచేత
హతుఁడయిన ప్రాణనాయకు ♦ నామె కాంచి. ౨ 4815

క. వనటం గుందుచు దుఃఖం,చెను; యక్షపసోదరా! య♦చింత్యగుణాఢ్యా!
యనఘ! మహాభాగా! మన,మునఁ గోపంబందు నయన♦ములఁగనుఁగొనిన౯.

క. వాసవుఁడైనను జక్కఁగ, నీసమ్ముఖమందు నిల్వ♦నేరఁడు మునులు౯
భూసురులును*సుయశంబున, భాసిలు గంధర్వులైన ♦ వడఁకుదురు గదా. ౪

తే. ఇట్టి నిన్నిట్లు నరుఁడు జ♦యించె; నీకు
భయపడుచుఁ జారణులు దిశా♦వ్రజమునకును
బాఱిపోయిరి గద యటు♦వంటి నీవు
దనుజనాయక! యని నొక♦మనుజుచేత. ౫ 4818

---

* గంధర్వాశ్చ యశస్వినః-అనియూ.

తే. ఎట్టు లోడితి వో విభూ! ♦ యేల దీన
సిగ్గునొంద విదేమిది? ♦ చిత్రరీతి
ముజ్జగంబుల లోఁగొని ♦ మొక్కలముగు
సిరిఁ బ్రకాశించుచును నదె ♦ వ్వరికి నైన. ౬ 4819

క. నిలుపఁగ రానట్టి మహో,జ్జ్వలవిక్రమమున వెలుంగు ♦ వాని న్నినుఁ గే
వలమర్త్యుఁడు వనగోచరుఁ, డలఘుతరంబైన శక్తి ♦ ననిఁ జంపెనొకో?. ౭

సీ. మనుజులు చొరరాని ♦ త్ర్యాస్థలి వసియించి కామరూపుఁడవయి ♦ భీమవిక్ర
ముఁడవయి తగునిన్నుఁ ♦ గడఁగి మనుష్యుఁడో నా రాఘవుఁడు దుర ♦ మందుఁ జంపె
ననునది సరిపడ ♦ నట్టులున్నది; సర్వయుద్ధోపకరణంబు ♦ లొప్పునిన్ను
సంగరాంగణమున ♦ స్ఫారవిక్రమమున నెదిరించి లోఁగొనె ♦ నిట్టు లనుట

ఆ. మనుజమాత్రుఁడైన ♦ త్ర్యాపతియే చేసి,నట్టిపనిగ నమ్మ ♦ ననువుపడక
యున్న దాత్మ నాకు; ♦ నురుజనస్థానమం, దఖిలదనుజయుక్తు ♦ నాఖరునిని.

క. సీతమ్ముని వధియించిన, యాతఁడె నే యీనృపాలుఁ ♦ డరయ నరుండే
భూతలమున నని చక్కఁగఁ, జేతస్సున నెఱిఁగితిని వి ♦ చిత్ర మిదె కదా. ౯

చ. సురలకుఁగూడ దుర్లభము ♦ చొచ్చుట కెన్నఁగ లంక యిద్ది యీ
పురి హనుమంతుఁ డొక్కఁగతిఁ ♦ బొల్చెడువీర్యముతోడఁ జొచ్చె నె
త్తరుణమునందు నప్పుడె సి ♦ తాంతభయంబును బొందనయ్యె; భీ
కరులగు వానరోత్తములు ♦ కంధివరంబున సేతు వేర్పడఁ. ౧౦ 4823

తే. కట్టినప్పుడె రాముఁడు ♦ కాఁడు మర్త్య
మాత్రుఁడని నేఁ దలంచితి ♦ మానసమున
నట్లుకాక యముండె ని ♦ న్నని వధింప
నప్రతర్క్యలావణ్యము ♦ నగపడంగ. ౧౧ 4824

క. జనకజ యాకృతిఁగల మా,యను బన్నుచు రామరూపుఁ ♦ డై తానే వ
చ్చినవాఁడో? లేక వాసవుఁ, డనూనబలసార! యిచటి ♦ కరుదెంచి నినుఁ.

తే. ఇట్లొనర్చినవాఁడో? యి ♦ దెట్లు పొసఁగు?
నని మహేంద్రుఁడు కన్నెత్తి ♦ యైన నిన్నుఁ
గనఁగ శక్తుండగునె; లోక ♦ గణముఁ గావఁ
దగునుపాయంబుఁ గూర్చి చిం ♦ త మదిఁ గాంచి. ౧౩ 4826

*క. తనయాశ్రితసంరక్షణ,మున నిరతుండగుచు భూత ♦ ముల చేతన వ
స్తునికర మాత్మం గల్గిన, ఘనుఁడగుచుఁ శాశ్వతముగఁ ♦ గ్రాలుచుమఱియుఁ.

* వ్యక్తమేష మహాయోగీ పరమాత్మా సనాతనః, అనాదిమధ్యనిధనో మహతః పరమో మహాన్. తమసః పరమో ధాతా శంఖచక్రగదాధరః, శ్రీవత్సవక్షా నిత్యశ్రీ రజయ్య శ్శాశ్వతో ధ్రువః-అనియూ. దీనికి వ్యాఖ్యాతలు వ్రాసిన పరమార్థసార మిటుఁ దేటపడునని గ్రహింపఁదగు.

సీ. జన్మవృద్ధివినాశ♦సహితుండు గాక బ్రహ్మాదులకంటెఁ దా♦నధికతముఁడు
నగుచును దనసున ♦ కవ్వలివాఁడయి జగములు నిర్మించు♦శక్తి మెఱసి
శంఖచక్రగదాఖ్య♦సాధనములఁ దాల్చి శ్రీవత్సనామక♦చిహ్నముగల
వక్షస్స్థలుండయి ♦ వరలక్ష్మి నిరతంబు భాసిల్లఁగా జయిం♦పంగరాక
తే. శాశ్వతుండయి ధ్రువుఁడయి ♦ సతతము నల
రారు పరమాత్ముఁడే యగు ♦ శ్రీరఘువరుఁ
డిద్ది నిశ్చయ; మిట్టిప♦రేశుఁ డేల
మనుజుఁడయ్యెనో యనెదవో ♦ విను వచింతు. ౧౭ 4828

క. పరమాత్మ సత్యవిక్రముఁ, డరయఁగ నెల్లెడల నుండు ♦ నావిష్ణువె యీ
శ్వరుఁడౌట లోకతతికిం, బరికించి జగద్ధితంబు ♦ వరతేజమునన్. ౧౮ 4829

క. వనచరరూపంబుల దే,వనికరముల్ తన్నుఁ గొలువఁ ♦ ద్వద్వరమును మా
న్పను బూని మనుజదేహం,బును దాల్చి సురారినికర♦ములఁ గూడు నినున్.

చ. అని వధియించె నిశ్చయ మి♦దా; మును పింద్రియశక్తి గెల్చి లో
కనిచయమున్ జయించితివి ♦ క్రమ్మఱ నింద్రియముల్ విరోధమున్
మును గలదానిఁ బూని నిను ♦ మూర్ఖుని నొంచెనో యన్నయట్లు వా
నిని గెలువంగఁ జాలకయె ♦ నీ విపు డిట్టుల నైతి వక్కటా!. ౧౯ 4831

క. పగవలదు రాఘవునితోఁ, దగురీతిన్ సంధిఁ జేయఁ ♦ దగునని నేఁ జె
ప్పఁగ వినవైతివి దానికిఁ, దగుఫల మియ్యదనునందుఁ ♦ దా నినుఁ బొందెన్.

చ. దనుజవరా! యహేతువుగ ♦ ధాత్రితనూజపయిం బ్రమోహమున్
గనితివి దానఁ జేసియె య♦ఖండవిభూతియు నీవు బంధువుల్
గనితిరి నాశనం బిదియె ♦ గాదె ఫలంబు లభించె నీకు; నా
మునిసతియౌనరుంధతిని ♦ బూజ్యసతీత్వమునందు మించుచున్. ౨౦ 4833

తే. చంద్రుపత్నిని రోహిణిఁ ♦ జాలమించి
మాన్యయైయున్న సీత న♦మ్మాడ్కిఁ జెఱుపఁ
బూని యనుచితకార్య మి♦ప్పోల్కిఁ జేసి;
తామె సతియే సహింపలే♦దనెదొ? నిన్ను. ౨౧ 4834

క. విను నాప్రాణేశా! నీ, వనితామణినైన నన్న♦భవ్యముగా నీ
మనమున నెన్నితివే మని,యనుదును మఱి నీవు ధరణి♦కవనియె యగుచున్.

క. సిరికిని సిరియయి యొప్పును, నురుసంపద భూషణముగ ♦ నొప్పఁగఁ బ్రాణే
శ్వరవత్సలనై కడుసుం,దరసర్వాంగములతోడఁ ♦ దనరి సుముఖినై. ౨౨

తే. పరమకళ్యాణినైన యా♦తరుణిమణిని
జానకిని నిర్జనాటవీ♦స్థలమునఁ దగు
సమయమున నిన్ను నొల్లని♦సతిని గపట
మార్గమును బన్ని తెచ్చి యా♦మానినిఁ దమి. ౨౩ 4837

చ. మనమునఁ గల్గుకోర్కి నను♦మానము లేకయె తీక్ష్ణకోఁ దలం
చిన భవదీయవాంఛితము ♦ సిద్ధిని జెందకమున్నె యోసతీ
ఘననియతిప్రభావమునఁ ♦ గాలితి విద్ధి నిజంబుగా నటం
చనఁ దగుగాదె; సూక్ష్మతర♦మౌ నడు మొప్పఁగ నెల్లు నాసతిన్. ౨౩౹

తే. బలిమిఁ దెచ్చిన యప్పుడె ♦ భస్మమగుట
తప్పెనను నదియే యగుఁ ♦ దావకమహి
మము మఱియు దానిచే నీకు ♦ నమరపతియు
నగ్నిమొదలగు సురలు భ♦యపడి రనిని. ౨౪౹ 4839

సీ. పాపకర్మ మొనర్చు ♦ నేపురుషుం డిలఁ దత్పాపఫలములఁ ♦ దానుఁ బొందఁ
దగినకాలము రాఁగ ♦ దారుణతత్ఫలమును నవశ్యమ్ము పొం♦దు నిసుమంత
యైన సంశయము లేదు; ♦ దరయఁగా శుభకర్మ మొనరించువారికి ♦ నొప్పుమేలు
పాపకర్ములకుఁ ద♦త్ఫలము పాపంబుగఁ గలుగు విభీషణుఁ ♦ డలమహాత్మ

ఆ. రాము నాశ్రయించి ♦ తా సుహితసుఖంబు
నొందె నీవు పాప ♦ మొనరుచుట నె
యిట్టిపాపఫలము ♦ నిట నొందితివి; సీత
కంటె సుందరులగు ♦ కామిను లిల. ౨౫౹ 4840

క. కలరు గదా బహుసంఖ్యలు, ఖలుఁడవు గాఁబట్టి కుసుమ♦కార్ముకునకు ని
ట్టులు చిక్కితి కావున ని,మ్ములఁ దోఁపకపోయె నీకు ♦ మోహాతురతన్. ౨౭౹

మ. తనులావణ్యకులంబులం జదువునన్ ♦ దన్వంగి యాసీత నా
కును దుల్యంబగుఁ గాని యెక్కు డెటులౌఁ ♦ క్రూరాత్మ! మోహంబు నొం
దినచిత్తంబున నుంటఁ దోఁప దిదియున్ ♦ నీకున్ మఱేప్రాణికై
న నిమిత్తంబులు లేక కల్గదుగదా ♦ నాశంబు చింతింపఁగన్. ౨౯ 4842

చ. జనకజఁ దెచ్చినందునను ♦ చయ్యన మృత్యు విదబ్బె నీకు; సీ
తను గొనితెచ్చు టెన్నఁ గడు♦దవ్వనకుం జని మృత్యువుం గరం
బునఁ గొని తెచ్చుకొన్నటు వి♦భూ! యిపుడయ్యెను; రాముఁగూడి యా
జనకజ వీతశోకయయి ♦ జానుగ నింకను గ్రీడ సల్పుఁబో. ౩౦౹ 4843

ఆ. అల్పపుణ్య నగుట ♦ నతిఘోరదుఃఖసా,గరమునందు నిట్టి♦కరణిఁ బడితి;
మేరుమందరముల ♦ మేటి కైలాసాద్రిఁ, జైత్రరథమునందు ♦ సాధుమతిని.

క. సురనవోద్యానములను, బరమముదం బలర వీర♦వర! నీతోడన్
సిరివెలయఁ జిత్రమాల్యాం,బరముల ధరియించి నాదు♦వైభవములకున్. ౩౨

క. అనురూపమా విమానం,బు నెక్కి విహరించి దేశ♦ముల నెల్లను గాం
చి నితాంతము సుఖసంపద,లను గాంచుచు నుంటిగా వి♦లాసము పేర్మిన్. 33

తే. అట్టి నేనిప్పు డనినీవు ♦ హతుఁడ వగుటఁ, గామభోగవిహీననై ♦యీమహినిటు

లున్నదాన; ననంతభో♦గోన్నతిఁ గను,నట్టి నేనిట్లు సామాన్య♦నైతి నకట!.

క. [1]కనుక నిసీ! చంచలములు, మనుజేశులసంపద లవి ♦ మండి పొడవడం
గును గాక; రాజచంద్రమ!, యనుపమసుకుమారమగుచు ♦ నతిశుభదంబై.

చ. కనుబొమ లందముం గలిగి ♦ గ్రాలఁగ నీటగు చర్మ మొప్పఁ జ
క్కనిదగు నాస యెంతొ దగఁ ♦ గాఁ బ్రభఁ జంద్రున కంద మందు నొ
ప్పిన విరిదమ్మికిన్ ద్యుతిని ♦ బెంపువహించెడుతీవ్రరశ్మికిన్
గనుఁగొన సాటియై యరుణ♦కమ్రతరాధర మొప్పుచుండఁగన్. ౩౫౪ 4849

క. గిరిశృంగనిభకిరీటం, బరుదుగఁ దగఁ గుండలంబు ♦ లతిశయకాంతిం
బరఁగఁగ నొప్పెడు నీముఖ, మరయఁగ మును పానభూము♦లందుమదమునన్.

ఆ. వ్యాకులంబులైన ♦ యట్టికన్నులతోడ
నలరి వివిధమాలి♦కాభిరామ
మగుచు సుందరమయి ♦ యభిమతస్మిత
మొలయఁ జక్కనగుచుఁ ♦ జెలఁగుఁ గాదె?. ౩౫౬ 4851

క. ఆమోమే నీదిప్పుడు, రామునిశరభిన్నమగుచు ♦ రక్తనదులలో
నీమాడ్కి మునిఁగి కొవ్వు మ,హామాంసముఁ జెదర రథవ♦రాయతధూళిన్.

క. మునిఁగి రవంతయు నధిపా!, కనుఁగొన సుందరముగాఁగఁ ♦ గ్రాల దకట! నీ
వనిఁ దెగినన్ వైధవ్యం,బును గల్గఁగఁ జేయుదశయుఁ ♦ బొలిచె నిటులఁజూ.

ఆ. ఈయవస్థవచ్చు ♦ నెప్పుడైనను నాకు, ననుచు మందబుద్ధి ♦ నొట నేను
దలఁపలేదు; నాదు♦తండ్రి మయుండతఁ,డగుచు దనుజపతిమ♦హామహిముఁడు.

క. దనుజేంద్రుఁడు నాపతి; నా,తనయుండు మహేంద్రు గెలిచి ♦ దక్షుండనిపే
రును గన్నాఁ డటంచును, మనమున గర్వించుచుందు ♦ మాట లిఁకేలా.

చ. నను నిరతంబుఁ గాచు పిత ♦ నాథుఁడు పుత్త్రుఁడు నింకఁగల్గు ద
క్కనిఖిలసైనికుల్ మదము ♦ ఘూర్ణిల నొప్పెడు వైరిరాజిమ
ర్దనమునఁ బెంపుఁ గాంచి బల♦దర్పసముగ్రులు శూరులంచు ఖ్యా
తిని దగువారు వారలకుఁ ♦ దెల్లము భీతియె గల్గ దెట్టులున్. ౬౧ 4856

చ. అని మది నమ్మియుంటిఁ గద; ♦ యోసురవర్య! ప్రసిద్ధులై యిలన్
ఘనమగు సుప్రభావమును ♦ గల్గిన మీకుఁ దలంపనైనరా
ని నియతి నీభయం బిటులు ♦ [2]నీచమనుష్యుని వంక గల్గెనే;
దనుజమహేంద్ర! నీతనువు ♦ ధాత్రిధరం బన నున్నతంబునై, ౬౨ 4857

---

1 ధిగ్రాజ్ఞాం చంచలాశ్శ్రియః-అనిమూ 2 కథం భయ మసంబుద్ధం మానుషా దిద మాగతమ్-అనిమూ. ఇచట నీచమనుష్యుని వంక గల్గెనే యని తెనిఁగింపఁబడుట పొరపాటు గాదు. ఈ శ్లోకముననే "ఏవంప్రభావాణాం" అనియున్నది. కాఁబట్టి మనుష్యశబ్దమునకు ముందు నీచపదము విశేషణము సమంచితమే యని గ్రహించి మన్నింపఁదగు.

క. సునుపైన యింద్రనీలం, బన నీలముగాఁ జెలంగి ♦ యంగదకేయూ
రనిచయములు వైడూర్యమ,ణినికరయుక్తములు గాఁగ ♦ నెఱి భాసిల్లన్.
క. ముత్తెపుహారంబులు న,త్యుత్తమసుసుహారవితతు ♦ లొప్పఁగ బెడఁగై
చిత్తము నలరం జేయుచు, నుత్తమసుఖ మిచ్చు కేళు ♦ లొప్పెడు తఱిలోన్.
తే. మిగులరమణీయమై యుద్ధ♦మేదినులను
దీప్తమై చంచలాసంయు♦తిని వెలుంగు
ఘనము లట్టు లాభరణాళి ♦ కాంతులఁ గడుఁ
దనరుచుండును గద? యట్టి♦తనువె యిపుడు. ౪౪ 4860
క. శితశరతతి నాటుటను గ,రతలముల స్పృశింపనైన ♦ రమ్యముగా కు
న్నతగాఢపరిష్వంగము, జతనమున నొనర్ప నెటులు ♦ నరిపడదుగనే. ౪౫
సీ. తను విది ప్రాణేశ!♦విను మేదుపంది గాత్రంబున ముండ్లు సాం♦ద్రముగ నుండు
నట్లుగా నెడము లే♦కంతట బాణముల్ పొదలుట నరములు ♦ పోయి కపిల
వర్ణమై రక్తంపు♦వఱదలు పాఱుట నరుణకాంతులు గల్గి ♦ ధరణిని బడి
వజ్రము దెబ్బచే ♦ వసుధను గూలిన భూధరవరమట్లు ♦ పొల్చె; నీవు
తే. బాపురే! మృత్యు వొందుట ♦ స్వప్నమొ; మఱి
స్వప్నమనుటయు నిజమె నీ♦వంటిశూరు
నెట్లు చంపంగఁ జాలె భూ♦మిాశుఁ డీవు
మృత్యువునకును దలపోయ ♦ మృత్యువవుగ. ౪౭ 4862
క. కాలుని బాఱికి నిపుడిట, నేలాగునఁ జిక్కినాఁడ ♦ వేమందు; జగ
జ్జాలగతవసువుఁ బొందుచు, నోలి జగత్త్రయము భీతి ♦ నొందఁ దిరుగుచున్.
*తే లోకపాలుర నోడించి ♦ వీఁక శివుని, నెగురఁగా వైచి దృప్తుల♦నెల్ల నొంచి
విక్రమము నెల్ల దిక్కుల♦వెలయఁ జాటి, జగములకుభీతిఁబుట్టించి♦తగఁగలంచి.
క. నినదంబుల భూతావళి, మనములు పగులంగఁ జేసి ♦ మఱియును దేజం
బున రిపులు మాఱుకొనుతఱి, నని లక్ష్యము చేయకే ర♦ణంతయుఁ గడఁకన్.
తే. దృప్తవాక్యము లాడుచుఁ ♦ దీవ్రకర్ము,లైన యోధుల భృత్యుల♦నాపదలను
బొందకుండఁ గాపాడుచు♦భూరిసంఖ్య, దనుజవిమతుల యక్షులఁ ♦ దఱిమి చంపి.
ఆ. అని నివాతకవచు♦లను భీతిఁ బరిభవ, మంది దనవశంబు ♦ నొందునట్లు
చేసికొని జగత్ప్ర♦సిద్ధవిభుండయి, యాజ్ఞవితతి విఘ్న♦మందఁ జేసి. ౫౨
క. తనవారి నాదరంబునఁ, గొని కాచుచు ధర్మనియమ♦కూటంబుల నొ
య్యనఁ బాడుచేసి యుద్ధం,బున మాయల నెన్నొ పన్ని♦పొంగెడుకాంతున్.
క. సురనిర్జరరిపుకన్యో,త్కరముల నరకన్యకలను ♦ దతబలము తగన్
హరియించి తెచ్చి స్వజనా,దరుఁడయి శోకంబు శత్రు♦తరుణుల కిడుచున్.

* జేతారం లోకపాలానాం క్షేప్తారం శంకరస్యచ-అనిమూ.

క. లంకాద్వీపము నేలుచుఁ, బొంకముగాఁ దనదు శీర్ష♦పూగంబున ని
శ్శంకను దహనుని నిడి హో,మాంకుసిఁ గావించుటాది♦యగు కడిఁదిపనుల్.

క. ఒనరించి కామభోగము,లను మానసం బక్కఁ గూర్చి ♦ యలి రిథికవరుం
డునునయి యేవంవిధస,ద్వినుతమహాసుహిముఁడగుచు ♦ నెలయుచు ఖ్యాతిన్.

చ. తనరెడు నావిభుండు నృప♦తల్లజుచే హతుఁడై ధరిత్రిఁ బం
డినవిధ మేను జూచి విభు♦నిన్ విడనాడి యసువ్రజంబు నే
మని ధరియించినానొ యిది ♦ యారయ నే శిలఁ బోలుదాననం
చును దెలియంగ నయ్యె; విను ♦ శూరవరా! దనుజేశ్వరా! విభూ!. ౫౬

క. అనుపమము లమూల్యములును, గనసుందరములును నగుచుఁ♦గ్రాలుపఱుపులం
దును బండుకొందుకద? యా,తను విపుడిచ్చటను బ్రుంగ ♦ ధరణిరజమునన్.

క. అరుణచ్ఛాయం గనుచున్, బరుండి యున్నాఁడవేల? ♦ వజ్రిని బెనుసం
గరముల నోడించిన నా, వరతనయుని లక్ష్మణుండు ♦ బాహుబలమునన్. ౫౭

తే. చంపినప్పుడె వ్యథ మదిఁ ♦ జాలఁ బొలయ
నిలువఁజాలక యుంటిని ♦ నీవు తెగుట
నిపుడు కూలితి బ్రదుకు నా♦కింక లేదు;
నీవు జీవించియుండిన ♦ దేవవైరి!. ౫౮ 4875

క. హతబంధుజాలనయినన్, మతి దుఃఖము నాకు లేదు ♦ మఱియుఁ గొదువలే
దతిమోద మిడెడు నీవే, హతుఁడవగుచు నన్నుఁ బాసి ♦ యరిగితి గనుకన్.

క. చిరకాల మింకఁ గామము, లురుభోగము లెల్లఁ బాయ ♦ నుగుదుఃఖములన్
గర మనుభవింపఁగల నిఁక, ధరణీశ్వర! దుర్గమమయి ♦ తగ దూరంబై. ౫౯

క. జానగుచోటికిఁ బోయెద, వీ నను దుఃఖార్తఁ గూడ ♦ నెలమిని గొని పొ
మ్మా నిన్ను నదలి బ్రదుకం,గా నేమాత్రమును జాలఁ ♦ గ్రవ్యాదపతీ!. ౬౦

క. నను దీనను విలపించెడు, వనితను దౌర్భాగ్యశాలి ♦ వంతఁ గుడుచుదా
నిని డించి యిచట నీవే, చనఁ గోరితి వేల? పలుకఁ♦జన దే నాతోన్. ౬౧

*సీ. కప్పువస్త్రము వీడి ♦ క్ష్మాపతీ! యీపురద్వారంబు వెడలి పా♦దముల నడచి
యిచటికి వచ్చిన ♦ యీనన్నుఁ గని క్రుధఁ గనినావు గా వేమి♦కారణంబొ?
దారలం దెక్కుడు ♦ దయగలవాఁడవు నీభార్యలందఱు ♦ నిక్క మిదిగొ
ముసుఁగు వస్త్రంబుల ♦ వెస విడనాడి యంతఃపురంబును విడి ♦ తత్తఱమున

* దృష్ట్వా న ఖల్వసి క్రుద్ధో మా మిహానవగుంఠితామ్, నిర్గతా న్నగరద్వారా త్పద్భ్యామే వాగతాం ప్రభో-అనిమూ. ముసుఁగున స్త్రీములేక వివాహితలగు వనితలు బయటికి రాఁగూడదను నియమ మాకాలమునఁ గూడఁ గలదని గ్రహింపఁదగినది. ముసుఁగువస్త్రము ప్రాచీనకాలమున లేద నియు, మహమ్మదీయరాజ్యకాలమునుండి యారంభింపఁబడినదనియుఁ బ్రల్లదములు పలుకుచరిత్రశా స్త్రవిద్వర్యులమాటలు పాటింపఁ దగవని తెలియతేధా.

తే. వచ్చియున్నారు చూడుమిదా! ♦ వనితలఁ గని కోపపడవేల? క్రీడలఁ ♦ గూర్మినీకు
సాయముగ నుండు నీదార♦జనము లిట్లు, నాథలై చాల నేడ్చుచు♦న్నారుసుమ్ము!.

క. వీరల నాశ్వాసింపవు, గారవమున సన్నవలను ♦ గలవరము పడం
గా రమణా! యొనరింపవు, కారణమేమో యెఱుంగఁ ♦ గదరాజేంద్రా!. ౬౪

తే. ధర్మమందు నాసక్తిని ♦ దగిలి మఱి ప
తివ్రతలునయి గురుసేవఁ ♦ దివిరిచేయు
కులవధూమణులను నీవు ♦ కోరి చాల
మంది విధవలఁ జేసితి ♦ మదిఁ గలరుష. ౬౫ 4882

క. వారెల్లరు కడుఁ బొక్కుచు, ఘోరముగా నినుశపింపఁ ♦ గ్రూరాదుల కీ
వీరితిఁ జిక్కితివి నీ,చే రమణులు పరిభవంబుఁ ♦ జెంది పొగులుచున్. ౬౫౹

ఆ. పతులఁ జంపునట్టి ♦ పాడుకాలంబున, నేమిశాప మిడిరొ ♦ యిపుడు దాని
ఫలము నీకు నిట్లు♦ప్రాప్తమైనది విభూ!, సతులదుఃఖసలిల♦సరణు లెవుడు. ౬౬

క. ఊరకపడ వెటులైనన్, ధారణి నవి పడునయేని ♦ దప్పక యొకకీ
డారయఁ గల్గక పోదని, సూరిజనుల్ జగమునందుఁ ♦ జొక్కపుభణితిన్. ౬౬౹

క. పలుమాఱు వాడుచుందురు, తలఁపఁగ నీకింవదంతి ♦ ధాత్రీశ్వర! యి
మ్ముల నీవిషయంబున నిట, ఫలియించెన్ సత్యముగనె ♦ పలలాశవరా!. ౬౭

క. రాజా! ముల్లోకంబులఁ, దేజముచే నాక్రమించి ♦ తివిరి జగములన్
రాజిల్లుచు వీరాగ్రణి,నాఁ జను పేరూని యిట్లు♦నారత మెలమిన్. ౬౭౹ 4887

క. అలరారు నీవు నీచం, బిల నగుస్త్రీచౌర్య మిద్ది ♦ యేలాగున ని
మ్ములఁ జేసితి? మాయామృగ,ము లలిన్ గృత్రిమపుమార్గ♦మున నత్తఱినిన్.

చ. కనఁబడఁ జేసి రామజన♦కాంతుని నాశ్రమసీమనుండి య
వ్వనమున కేగఁ జేసి రఘు♦వర్యునిపత్నిని సీతఁ దెచ్చితే?
పని యిది గుర్తుగాదె యొక♦భంగిని నీమది భీతిఁ జూప; నే
యనిమొన నైన నొక్కతఱి♦నైనను రాక్షసవర్య! నీయెడన్. ౬౮ 4889

ఆ. పిఱికితనము చూచి ♦ యెఱుఁగ నే నట్టినీ, భాగ్య మిట్లు చెడుటఁ♦బట్టి యిట్టి
దగునకృత్య ముప్పు ♦ డటుచేయు నది నీకి,నాశమునకు నయ్యె♦నాథ! నిజము.

క. భూతభవిష్యద్వర్తా,వ్రాతములను వర్తమాన♦వార్త నెఱిఁగి వి
ఖ్యాతుఁడు ప్రాజ్ఞుఁడు సూనృత,మే తగఁ బచియించునట్టి ♦ హితమతియును నై.

క. ఋతవాది మహాభాగుం, డతులమనీషుండు నాకు ♦ ననుఁగు మఱఁదియున్
దితిజావతంసుఁడును నయి, క్షితి వెలయు విభీషణుండు ♦ సీతను సాధ్విన్. ౭౧౹

తే. నీవు తెచ్చుట కొంత చిం♦తించి యూర్పు
గముననుం బుచ్చి నన్నును ♦ గాంచి యేమి

పలికెనో, యట్లె నీదగు ♦ నలఘుకోప
కాముములచేతఁ గల్గిన ♦ కడిఁది వెతల. ౨౨ 4893

చ. దనుజవరేణ్య సంతతికి ♦ దారుణనాశన మిట్లుగల్గె; మూ
లనికరముల్ గడుం జెడెడు♦లాగునఁ జేయు ననర్థ మిద్ది నీ
కని జనియించె నీవలన ♦ నయ్యెను నీవె చెలంగు నీమహా
దనుజకులం బనాథమయి ♦ ధారుణిఁ గూలఁగఁ జేసి తక్కటా. ౨౩ 4894

[1]క. బలపౌరుషముల ఖ్యాతిం, గలిగిన నీవంటిశూర♦కాంతుఁడు మృతినిం
గలనునఁ బొందుట కేనిటు, పలువిధముల వగవఁ దగిన ♦ పని లే దైనన్. ౨౪

ఆ. వనిత నగుటఁజేసి ♦ వలదని దైన్యము
బుద్ధియందుఁ దగులఁ ♦ బొగులుచున్న
దాన; నీదుసుకృత♦తతిఁ బాపరాశిని
గొనుచు బాపగతిని ♦ గనితి వీవు. ౨౫ 4896

చ. నిను నెడఁబాసినందులకు ♦ నే మది దుఃఖము పట్ట లేకయే
నను నె గుఱించి చింతిలెద; ♦ నాయక! నీసచివుల్ భవద్ధితం
బును గడుఁ గోరి చెప్పుహిత♦బుద్ధులనున్ వినవైతి సోదరుల్
మనమునఁ గల్గు పట్టుదల ♦ మానక యూనివచించు నీతులన్. ౨౬ 4897

క. వినవైతి; వవ్విభీషణుఁ, డనుపమహైశ్వర్యయుతము♦నయి విధివంతం
బును సాంత్వనపూర్వమునయి, తనరెడుపల్కులను బల్క ♦ దానవనాథా!. ౨౭

ఆ. జ్ఞాతి వీవు నావ్య♦సనము నే కోదురు, వనెడు నిట్టిమాట♦లనువచించి
వానిఁ గొనఁగ నీవు ♦ మానితి; మారీచ,కుంభకర్ణు లపుడు ♦ కోరి నీకు. ౨౮

[2]క. నాతండ్రియునఁగఁ జాలిన,ఖ్యాతుండగు మాల్యవంతుఁ ♦ డాదృతి నీకుం
జేతం బలర వచించిన, నీతులు విక్రమమదంబు ♦ నిన్నొందుటచేన్. ౨౯ 4900

క. విన్నవైతివి తత్ఫల మి, ట్లనువుగ లభియించె; నాథ! ♦ యసితాంబుదమో
యనఁ దనువు మెఱయఁగాఁ బ,చ్చనివలువం గట్టి మిగులఁ ♦ జారుతరమునై.

క. కనిపించునంగదంబుల, ఘనకాంతుల మెఱయుచుండు ♦ గా దే యివు డీ
యని మొన రుధిరాప్లుతమై, తనువుండం గరపదముల ♦ ధరఁ జాఁచి విభూ!. ౩౧

తే. నిదురఁ గాంచుచు నున్నట్లు ♦ నీవు జేష్టలుడిగిపడియున్న వాఁడ వే♦మొవగ నేనుఁ
గలఁగుచుండఁగ మాఱేల♦పలుకవయ్య, ఘనపరాక్రమశాలివై ♦ కార్యవితతి.

---

1 న హి త్వం శోచితవ్యో మే ప్రఖ్యాతబలపౌరుషః-అనియూ 2 మారీచకుంభకర్ణాభ్యాం వాక్యం మమ పితు స్తథా-అనియూ. మమపితు ర్మయస్య వాక్యం నశ్రుతమ్-అనిగోవిందరాజులు. మమ పితు ర్మాల్యవతః- అనిమహేశ్వరతీర్థులు ఇటమహేశ్వరతీర్థాభిప్రాయము గ్రహింపఁబడినది. మయుఁ డుపదేశించినట్లు లోపల నెందును జెప్పఁబడలేదు మాల్యవంతుఁ డుపదేశించినట్లు చెప్పఁబడినది కాన నిట మాల్యవంతుఁ డనుట యుక్తియుక్తముగ నున్నట్లు తోఁచును. మయుఁడు చెప్పినను జెప్పియుండవచ్చును

క. ఒనరింపఁజాలి యుద్ధం,బునఁ బొఱిక నిలిచి గెలుచు ♦ ప్రోడయునగుచుం
దనరారుమాల్యవంతుని, తనయా! తనయుఁడవు నన్ను ♦ దయఁ గనవేలా?.

చ. ధరఁబడి నీవిటుండఁ బుర♦తల్లజమా మనలంక భీతిలే
క రవిమయూఖముల్ మిగులఁ ♦ గ్రాలుచు నిప్పుడు చొచ్చెఁ గ్రొత్తగాఁ
బంభవ మిట్లు రాఁ గనుచు ♦ బాహుబలంబుల నెల్ల మాని యి
క్కరణిఁ బరుండె దేమొకొ? యిఁ♦కన్ వడిమీఱఁగ లెమ్ము లెమ్ము; సం
గరముల శత్రుసంతతులఁ ♦ గాలునిపీటికిఁ బంప హేతువై. ౧౨ 4905

చ. ఖరకరునట్లుగా రుచులఁ ♦ గ్రాలుచు నిత్యముఁ బూజితంబునై
యరితతిఁ జెండునట్టిదయి ♦ హాటకజాలపరిష్కృతంబునై
సురపతివజ్రమో యనఁగ ♦ శోభిలుచున్ గనుపట్టుచున్న నీ
పరిఘము రామబాణముల ♦ బాగుగ వేయిగ భిన్నమై ధరన్. ౧౪ 4906

తే. ఇదియె పడియున్న దిపుడు; నీ♦వీరణోర్వి
దయితనుం బోలెఁ గాఁగిటఁ ♦ దగినరీతి
నదుముకొని పండియున్నాఁడ ♦ వసురనాథ!
దయితగా నటు నను గాంచి ♦ దయఁ బలుకక. ౧౫ 4907

క. కనులను జక్కఁగఁ జూడక, దనుజేశ్వర! యుండె దేమొ;♦ధర నిట మృతినిం
గన నీవు నాదుహృదయం, బనఘా! యిది పగఁ గృశించి ♦ యతివేగమునన్.

తే. వేయితునకలుగాకున్న♦దే యి దేమొ?
యిస్సిరో; యని విలపించి ♦ యింతిమిన్న
బాష్పపర్యాకులాక్షియై ♦ భర్తయందుఁ
గలుగు నెయ్యము పెంపునఁ ♦ గలఁగిన మది. ౧౭ 4909

క. ఘనదుఃఖమ్మును బట్టం, గను జాలక మూర్ఛనొందెఁ; ♦ గాంతామణి యా
దనుజేంద్రుపత్ని శోకం,బునఁ గందుచు నట్టె మూర్ఛ ♦ మునిఁగి యచటనే.

తే సంజకెంజాయ నెట్టనై ♦ సాంద్రమయిన
యసితజలదంబునందుఁ జె♦న్నారు నూత్న
చంచలాలతవోలె ర♦క్షఃపతియుర
మునను బడి వెల్గె; నామయుఁ♦తనయ యట్లు. ౧౯ 4911

సీ. పడియుండునంత స♦పత్నులు చాలఁ దొందరపడి తారు రో♦దనము చేయు
చును దేవి నామె లే♦వనుజేసి పల్కిరి; దేవి! రాజులసిరి ♦ తెలివిఁ గనిన
నతిచంచలం బని ♦ యాత్మను జక్కఁగఁ దెలిసినయవి గాదె ♦ పలువిధమ్ము
లైన యవస్థల ♦ నంది మాఱుటచేత లోకులస్థితియును ♦ వ్యాకులంబె

ఆ. యనియు నీవెఱుంగు ♦ దైనను వగచెద,వేల? యనుచుఁ బల్కి♦రింతిబాష్ప
సలిలములను నిక్కుఁ♦జనులను దడుపుచు, నారవంబు చెలఁగ ♦ నప్పు డేడ్చె.

చ. వనితలు బిట్టుగా వగవ ♦ బార్థివసత్తముఁడైన రాముఁ డం
త నచట నవ్విభీషణునిఁ ♦ దాఁగని యీలనాకదంబ మొ
య్యనఁ బురికేఁగఁ జేసి యుప్పు ♦ డన్నకు నుత్తరసత్క్రియల్ తగం
బొనరుపుమంచుఁ బల్కె; నయ♦పుంజవిభుండగు నాతఁ డవ్విధిన్. ౯౨ 4913

చ. జనపతి పల్కినట్టి హిత♦సాధువచస్తతి నాలకించి ధ
ర్మనియతిఁ బొల్చువాక్యమును ♦ మంచిమనీష నిదిట్టులే యటం
చును దలపోసి రాఘవుని♦చొప్పున నే పనులెల్లఁ జేయనౌ
నని వినయంబు ధర్మమును ♦ నొ పలు కొప్పఁగ జేని కిట్లనున్. ౯౩ 4914

క. వ్రతధర్మములను వదలిన,యతఁ డీరావణుఁడు క్రూరుఁ♦డగు ఘాతకుఁడై
సతతం బనృతము పల్కును, నితరసతీసంగమంబు ♦ నితఁ డొనరించెన్. ౯౪

తే. ఇట్టివానికి సంస్కార ♦ మేను జేయ, నర్హుఁడను గాను; సోదరు♦నాకృతిగల
శత్రు వేకాని నాకు ర♦క్షకపతి యితఁ,డెపుడు ప్రాణులకహితం బె♦యొలమిఁ జేయు.

క. గురుగౌరవమునఁ బూజకు, ధరణీశా! యీతఁడగును ♦ దా నర్హుండై
న రహితదోషుఁడు కాఁడితఁ, డరయంగా నట్టి లోట ♦ నర్హుఁ డెటులగున్.

చ. మనుజులు లోకమందుఁ బలు♦మాఱులు స్వేచ్ఛఁగఁ గ్రూరుఁ డీతఁడౌఁ
దనదుసహోదరాగ్ర్యునకుఁ ♦ దా నొనరింపఁడు కృత్యమంచు నన్
విని వచియింతు రీతులువ ♦ స్వేచ్ఛ నొనర్చిన దోషజాలమున్
వినుదురయేని మంచిదె వి♦భీషణుఁ డిప్పనిఁ జేయకుంట యం
చని మరలన్ వచింపఁగల ♦ రంచుఁ దగం బలుకంగ రాముఁడున్. ౯౬

చ. పలుకులయందు వైఖరియు ♦ భాసిల ధార్మికవర్యుఁడైన యా
యిలపతి యవ్విభీషణుఁ డ♦హీనతరోక్తుల నిట్లు పల్కి మి
క్కిలియు నతుష్టి నొందుచును ♦ గేవలవాక్యవిదుండుగాఁ గడున్
జెలఁగెడు రాక్షసేజ్యుఁ గని ♦ చెచ్చెఱఁ బల్కె గుణైకభూషణా!. ౯౭

తే. నాకుఁ బ్రియమగుకార్యం బొ♦నర్ప నీవె
తగినవాఁడవు నీప్రభా♦వగతిచేత
జయము నాకిటఁ గల్గె ని♦శ్చయముగా హి
తమునె నీకు వచింపంగఁ ♦ దగుదు నేను. ౯౮ 4920

చ. దనుజవిభుం డితం డెపుడ♦ధర్మ మసత్యము గల్గువాఁడె యౌఁ
గననిది నిశ్చయంబగును ♦ గాని గుణంబులు పీనియందు నొ
ప్పును బహుసంఖ్య తేజమునఁ ♦ బొల్చు బలంబునఁ గ్రాలు శూరుఁ డే
యని మొనలం బరాజయము ♦ నారయ నీతఁ డెఱుంగకుండుఁగా. ౯౯ 4921

చ. సురపతిలోనుగాఁ గలుగు ♦ శూరసుపర్వులచేతఁ గూడ సం
గరముల నోటమిం గనని ♦ గండునుగం డని విందు; మీతఁడౌఁ

గరముమహాత్ముఁ డాత్మబల♦గర్వసమన్వితుఁ డెప్డు లోకభీ
కరనినదంబు గల్గునటు♦గా నొనరించుట రావణాఖ్యుఁడై
పరఁగెను గాదె; యైనఁ బరి♦పంథిగదా? యని పల్కనెంతువో?. ౧౦౦॥ 4922

1చ. మరణముదాఁక వైరములు ♦ మానక యుండెడు దానిపైన న
క్కరణిని నుంచుకో దగవు ♦ కార్యములుం మన వెల్లనయ్యె; ను
త్తరవిధు లింకఁ జేయుము మ♦తంబున నీ కితఁ డెట్లు బంధువో?
యరయఁగ నాకు బంధువగు! ♦ నార్య! విభీషణ! ధర్మవిద్వరా!. ౧౦౧॥ 4923

చ. కనుకనె శాస్త్రపద్ధతిని ♦ గర్బురనాథున కీవు చేతులా
ర నియతకృత్యముల్ జరప ♦ రమ్యము వానికి నప్డుఁ డాతఁడోఁ
దనరఁగఁ బాపికిం గ్రియలు ♦ తా నొగిఁ జేసె నటంచు గీర్తియుం
గననగు నీకు; నన్న రఘు♦కాంతునిపల్కుల నాలకించుచుఁ. ౧౦౨॥ 4924

చ. వనితలఁ బంపి యంత మఖ♦వార మొనర్చినవారి కెట్లుచే
యనగునో యట్లు శ్రద్ధమెయి ♦ నన్నకు నుత్తరసత్క్రియల్ క్రమం
బున నొనరింపఁబూనెఁ గడుఁ ♦ బూనిక యాజకులెల్లఁ బద్మకం
బును దగువట్టివేళ్లు మన♦ముం గరగించెడు గంధవస్తువుల్
గొని మఱియెన్నియో యొకటఁ ♦ గూరిచి చందనదారుసంతతిఁ. ౧౦౩॥

ఆ. చితిని బేర్చి పయిని ♦ జిత్తంబు నలరించు, రాంకవాస్తరణముఁ♦బొంకముగను
బఱచి వేదవిహిత♦పద్ధతి రావణు, నందుఁ జేర్చి; రంత ♦ నసురపతికి. ౧౦౪॥

సీసమాలిక:—

ఆమ్నాయవిహితమా♦నం త్యేష్టిజరపంగఁ బడియెను బిత్రుమేధ♦ముడుగకవిధిఁ
జక్కఁగా వారలు ♦ సాగించి రిట్టులు; యాజకు లాచితి ♦ కగ్నిదిశను
వేదిని గల్పించి ♦ వేదికిఁ బశ్చిమభాగంబునఁ గార్హ♦పత్యవహ్ని
నట్లె ప్రాక్కునయందు ♦ నాహవనీయము నంతకు దెస దక్షి♦ణాగ్ని నిట్టు
లాయాస్థలములఁ ద్రే♦తాగ్నుల స్థాపించి; రంతట దధియుక్త ♦ మైనఘృతము
నిండినస్రువమున ♦ నెగడునాయజ్ఞపాత్రముఁ బ్రతిపత్తికై ♦ రావణుచితి
యందువైచిరి; మఱి ♦ యాజకప్రవరులు సోమరాజముఁ దెచ్చు ♦ నామహితశ
కటమును దానవ♦కాంతుపాదములందు యజ్ఞంబుకొఱకు ధా♦న్యమునుదంచు
నట్టియులూఖల ♦ మతని యూరవ్యంతరమందును దారుమ♦యములు గాఁగ
నలరుపాత్రంబుల ♦ నన్నింటి నరణిని నుత్తరారణి మఱి♦యును ముసలము
నితరపాత్రంబుల ♦ నెల్ల నాయాస్థలంబులనుంచి 2వేదము♦నులు వచించి
నట్టి విధానంబు ♦ నాశ్రయించుచుఁ జితియంతికంబునఁ బవి♦త్రాంగమైన

1 మరణాంతాని వైరాణి నివృత్తం నః ప్రయోజనమ్-అనిమూ. 2 శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేనచ-అనిమూ.

*రాజగవిని జంపి ♦ రయమున హోమంబుచేసి తచ్చర్మము ♦ చేతఁ బూని
ఘృతమునఁ దడిపి యా ♦ దితిజేంద్రు పై వైచి; రప్పు డారాక్షసు ♦ లవ్విభీష
ణసహాయులగుచు మ ♦ నంబులుచింతలోమునిఁగియుండనుగంధ ♦ ములనుమాల్య
ములచేతఁ బలువిధం ♦ బులగు వస్త్రాళిచేఁ గైసేసి మోములు ♦ గళితబాష్ప

తే. వారిఁ దడుపుచుఁ బేలాలు ♦ వరుసఁ జల్లి;
రంతట విభీషణుండు శా ♦ స్త్రానుసార
ముగ ధనంజయు నిచ్చెను; ♦ దగ నతండు
స్నాతుఁడై యార్ద్రములగు వ ♦ స్త్రములతోడ. ౧౧౧॥ 4927

క. ఇలపయి దూర్వలఁ దిలలను, సలిలంబుల నునిచి యందుఁ ♦ జక్కనిశ్రద్ధం
దలఁచుచుఁ బ్రేతావాహన, మలయక యొనరించి యుదక ♦ మతనికి నిడియెన్.

తే. శిరము సోఁక నమస్కృతిఁ ♦ జేసి యన్న
భార్యలను నెల్లఁ బలుమాఱు ♦ పట్టణమున
కరుగుఁడని సాంత్వనోక్తుల ♦ నలరఁ బలికి
వారలను గొనిపోయెఁ బూ ♦ ర్వరముచేర. ౧౧౩॥ 4929

చ. వనితలు లంకఁ జొచ్చి; రిటు ♦ వారు చనంగ విభీషణుండు రా
మునికడఁ జేరుచున్ వినయ ♦ ముం దళుకొత్తఁగ, నిల్చియుండె; నా
జనపతి లక్ష్మణార్కసుత ♦ సైన్యయుతుండయి వైరిఁ జంపి వృ
త్రుని వధియించి తేజమునఁ ♦ దోఁచుపురందరురీతి హర్షమున్
గని యలరారుచుండెఁ ద్రిజ ♦ గంబుల బాధలు మానెనం చెదన్. ౧౧౬

నూటపదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౧౫ - వ సర్గము.

విభీషణపట్టాభిషేకము : రాముఁడు హనుమంతుని సీతయొద్దకుఁ బంపుట.

క. సమరంబుఁ జూడవచ్చిన, యమరులు గంధర్వదాన ♦ వాదులు దనుజేం
ద్రు మరణమొందించినరా, మమూర్తిఁ గని ప్రీతి స్వీయ ♦ మందిరములకున్. ౧

క. చని రాత్మవిమానములప,యి నెక్కి శుభగాథ లెల్ల ♦ నెలమి నొకరితో
డను నొకరు చెప్పుకొనుచును;, ఘనభాగ్యముచేత మిగులఁ ♦ గ్రాలెడువారల్.

ఆ. హర్షయుక్తులగుచు ♦ నతిభయంకరమగు, దనుజనాథువధము ♦ మనుజనాథు
నతులవిక్రమంబు ♦ నారినగుల్ చేసిన, భూరిసంగరంబు ♦ ఘోరతరము. ౨

సీ. సుగ్రీవుమంత్రంబు ♦ చొప్పు లక్ష్మణునకు రామునిపై నను ♦ రాగమెంత
యుండినయదియున ♦ త్యుగ్రతద్విక్రమంబునుసుమిత్రాభాగ్య ♦ మును ముదమునఁ

---

* తత్ర మేధ్యం పశుం హత్వా రాక్షసేంద్రస్య రాక్షసాః, అనుస్తరణికాం-అనిమా. అను
స్తరణికాం రాజగవీం రాజగవీ మాలభ్య తచ్చర్మణా యజమాన మాస్తృతవంత ఇత్యర్థః-అనిశ్వాఖ్యా.

జెప్పుకొనుచుఁబోయి; ♦రప్పుడుమహనీయుఁడగురామచంద్రుండు♦హర్ష మొంది
యింద్రుసారథిఁ గని♦యెంతయుఁ బూజించి శక్రదత్తము ధనం♦జయనిభంబు
ఆ. నైన దివ్యరథము ♦ మానసీయముఁ గొని
పొమ్మటంచు నాజ్ఞఁ ♦ బూన్కిఁ జేసె;
శక్రసారథియయి ♦ చతురుఁడౌ మాతలి
రామునాజ్ఞ దివ్య♦రథము నెక్కి. ౮౹ 4934
క. సురలోకమునకుఁ దమితో, నరిగెను; సురసారథివరుఁ♦డగు మాతలియున్
సురపురి కరిగిన నారఘు,వరుఁడు మహోహర్ష మాత్మ ♦ వర్ధిలుచుండన్. ౯౹
క. తనకున్ సాయము నెంతయు, నొనరించిన యర్కతనయు ♦ నురుపరిరంభం
బునఁ దేల్చి; నిట్టు లొనరిచి, యనుజుఁడు పురికొలుప వాన♦రావళి గొలువన్.
క. చనియెను శిబిరంబునకున్;, మనుజేశుం డంతఁ జెంత ♦ మసలుచుఁ దేజం
బునఁ గ్రాలు సత్యసంప,న్నుని లక్ష్మణుఁ గాంచి పల్కె ♦ నూత్నమహామునన్.
క. అనురక్తుని నుపకారం,బును జేసినవాని భక్త♦ముఖ్యుని సౌమ్యా!
మనయీవిభీషణునిఁ జ,క్కనిదానవరాజ్యమునకుఁ ♦ గడుసంప్రీతిన్. ౯
తే. లంకకుం బోయి యభిషేక ♦ మింకఁ జేయు
మనఘ! యీరావణానుజుఁ♦డును బురమునఁ
బట్టభద్రుఁడగుటను నేఁ ♦ బ్రమద మలరఁ
గాంచుదునయేని నాకోర్కి ♦ మించుఁ జుమ్ము!. ౧౦ 4939
చ. అని యిటు లామహాత్ముఁ డెద ♦ హర్షము పొంగఁగఁ జెప్ప లక్ష్మణుం
డనుమతుఁడై మహాముదము ♦ నంది సువర్ణఘటాళిఁ దెచ్చున
ట్లొనరిచె; నంతఁ దానిఁ గొని ♦ యుత్తమకీశవశంబుఁ జేసి చ
క్కనిజలరాశినీరముఁ ద♦గం గొనిరాఁగ మనోజవంబునన్. ౧౧౹ 4940
క. బలశాలురైన కపివ,ర్యులకానతి యిచ్చె; నంత ♦ నురుబలవేగం
బులనొప్పు వానరులు ని,స్తులవిక్రముఁడౌ సుమిత్ర♦సుతునానతిచేన్. ౧౨౹
తే. వేగముగఁ బోయి ప్రీతిచే ♦ విమలనీర
మును గ్రహించి చెలంగుచు ♦ ననుపమీఁజ
వారు రా లక్ష్మణుండు రా♦వణునితమ్ము
నలరుసింహాసనమ్మున ♦ నెలమిఁ జేర్చి. ౧౩౹ 4942
క. కలశము నొకదానిం గొని, వెలయుము రాజ్యమున ననుచు ♦ విమలజలధిన
జ్జలముల నభిషేకించె; స,కలధర్మవిదుండు భూమి♦కాంతునియాజ్ఞన్. ౧౪
క. తనమిత్రవారపరివృతు, ననుపమశుద్ధాత్ము రావ♦ణానుజు లంకన్
దనుజులమధ్యమభాగం,బున వేదోక్తాభిషేక♦మును జేసెఁ దమిన్. ౧౫౹
తే. అవ్విభీషణుఁ డాలంక♦యందుఁ బట్ట
భద్రుఁడై రాక్షసేంద్రుఁడై ♦ ప్రభువయి తగఁ

గాంచి యాతనిమంత్రులు ♦ కడువినయము
గల్గు నారాక్షసులు చాలఁ ♦ గనిరి ముదము. ౧౬౫ 4945
చ. దనుజవిభుం డతండు రఘు♦తల్లజదత్తసురాజ్య మొంది భృ
త్యనిచయముల్ మనోజ్ఞవచ♦నావళిచే నలరించి యంత రా
మునికడఁ జేరె; నట్టితఱి ♦ మోదుకలాజమహాక్షతల్ మనో
జ్ఞనిఖిలపుష్పముల్ గొనుచు ♦ సంతస మొప్పఁగఁ బౌరరాక్షసుల్. ౧౭
తే. తృప్తి నొందుచు నారాక్ష♦సేశ్వరునకు,నర్పణము చేసిరభివృద్ధి♦కనుగుణముగ
వీర్యశాలిదుర్ధర్షుఁడై ♦వెలయునతఁడు,వానిగ్రహియించిరఘువంశ♦వరునకెలమి.
సీ. అతనితమ్మునకు శు♦భావహమ్ములగు నా మంగళవస్తువుల్ ♦ మమత నొసఁగెఁ;
గృతకార్యుఁడగుచు స♦మృద్ధార్థుఁడై వచ్చియున్న విభీషణు♦నొప్పఁగఁ గని
యతని ప్రియంబున♦కనియె యావస్తువుల్ కొనియె; నంతట రఘు♦కుంజరుండు
తనపార్శ్వమున నంజ♦లిని బట్టి నిలిచి యహార్యరూపుండయి ♦ యలరి వీరుఁ
ఆ. డై చెలంగుచున్న ♦ యాహనుమంతుని, గాంచి పలికె; సౌమ్య♦కర్బురేశ్వ
రుఁడగు నితనియాజ్ఞఁ♦గడఁగిలంకకుఁ బొమ్ము,చని యథావిధిగని♦తనిగృహంబు.
క. అనుమతిఁ జొచ్చి మహీజకు, మనవిజయముఁ జెప్పి యెలమి♦మానస మొందం
గను జేయుచు వైదేహికి, వనచరపతి నే సుమిత్ర♦వరనందనుఁడున్. ౨౩ 4949
తే. కుశలముగ నున్నవార్తలఁ ♦ గూర్చి రదనుజుఁ
డని యొనర్చి నాచేతనె ♦ హతుఁడగుటయుఁ
దెలియఁబలుకుము; జయశీల! ♦ దివ్యకీశ!
వార్త నిద్దాని సీతకు ♦ వరుసఁ జెప్పి. ౨౪ 4950
క. మనమానందరసంబున, మునుఁగంగాఁ జేసి జనక♦భూపతిసుత యే
మని చెప్పునో యావార్తను, గొనిరమ్మా మరలి చెంత♦కుం ద్వర యలరన్.

నూటపదునేనవ సర్గము సంపూర్ణము.

---

౧౧౬ - వ సర్గము.

{ హనుమంతుఁడు రాముని విజయము సీత కెఱింగించి యామె చెప్పినవార్తల రామునకుఁ జెప్పుట. }

చ. అని యిటు రాముఁ డాజ్ఞ యిడ ♦ నా మరుదాత్మజుఁ డాంజనేయుఁ డా
దనుజవరార్చితుం డగుచుఁ ♦ దానట లంకను జొచ్చెఁ; దేజముల్
ఘనముగ నొప్పనా హనుమ ♦ కర్బురనాథునిగేహ మొంది యం
దు నొకమహీజమూలమున ♦ ధూర్తసురారివధూవృతాంగియై. ౧౫ 4952
*క. ఆనందము లేకయె తను, వానెలవునఁ బోషణమున ♦ కగుకృత్యమ్ముల్
లేనిదయి కృశతనుం గనఁ,గా నొక ఖలఖచరపీడఁ♦గను రోహిణి నాన్. ౨

---

* సాతంకా మివ రోహిణీమ్-అనిమూ. సాతంకాం సగ్రహపీడామ్-అనివ్యాఖ్య.

తే. కూరుచున్నట్టి సీతను ♦ జేరఁ బోయి
కనియె; నంతటఁ దననామ♦మును వచించి
వందనము చేసి యచలుఁడై ♦ యుందు వినయ
సంకుచితగాత్రుఁడై నిల్చె ♦ సంతసమున. ౩ 4954

చ. తనుఁ గనవచ్చినట్టి బల♦దర్పసమగ్రుని వాయుపుత్రునిం
గనుఁగొని సీత మున్నతనిఁ ♦ గాంచిన గుర్తును బట్టఁ జాలకుం
డెను మఱి యాతనిన్ మిగుల ♦ నిశ్చలదృష్టిని గాంచి మున్ను వ
చ్చిన మహనీయుఁడే యనుచుఁ ♦ జిత్తమునన్ స్మరియించె హృష్టయై. ౪

చ. హరివరుఁడైన యాహనుమ ♦ యామెముఖంబు విలాస యుక్తమై
యరుదుగనుంటఁ గాంచి తన♦కారఘువర్యుఁడు చెప్పినట్టియా
నిరుపమవార్తఁ జెప్పె నిటు ♦ నెమ్మిని; జానకి! లక్ష్మణుండు భూ
వరతిలకుండు భానుజుఁడు ♦ వానరసేనలు పెంపుమీఱఁగన్. ౫ 4956

క. దనుజేంద్రుఁ డావిభీషణుఁ, డనూనమోదంబు గనుచు ♦ నటఁ గుశలముగాఁ
దనరారుచున్నవారలు, మనుజేంద్రుఁడు శత్రునిచయ♦మారకుఁడు తగన్. ౬

చ. తనపగవానిఁ జంపి ఫలి♦తప్రియకృత్యుఁడునై వచింపుమం
చనెఁ గుశలంబు నీకు; జన♦కాత్మభవా! దనుజేంద్రుతమ్ముఁడై
ఘనుఁడగు నావిభీషణుని♦కామసహాయముచేతఁ *దమ్మునీ
తిని హరిసైన్యపాలకుల♦ధీరత రాముఁడు చంపె రావణున్. ౭ 4958

సీ. వీరుఁడౌ రఘుకుల♦విభుఁడు శత్రువధంబు నొనరించినాఁడు గా♦వున నపార
సంతోషమును బొంది ♦ శాంతమై కృతకృత్యమైన మనంబున ♦ నాదిఁ గుశల
మడిగి నీతోఁ జెప్పు♦మనె నిట్టు లోదేవి! ప్రియవార్త నీకుఁ జె♦ప్పెదను నిన్నుఁ
గూరిచి ప్రీతితోఁ ♦ గూడియున్నాఁడను ధర్మముల్ తెలిసిన♦దాన వీవు

తే. భాగ్యవశమున నీవిటు ♦ బ్రదికియున్న
దాన వటు లేనియెడల వ్య♦ర్థమగు నాదు
జయ మిదెల్లను; జనకజా! ♦ సంగరమున
మనకు విజయంబు గల్గెను ♦ గనుక నింక. ౮ 4959

చ. మనమునఁ జింత బాసి యను♦మానముఁ బూనక స్వస్థవై జయం
బును దలపోయుచుండు మఱి♦మూర్ఖుఁడు రావణుఁ డంతమొందెఁ జూ
మనవశ మందె లంక యిది ♦ మైథిలి! యున్నది వైరినుండి ని
న్నని విడిపింపఁ బూని యుది♦యాదనుకం దగునిద్ర లేమిచేన్. ౯ 4960

క. మనమునఁ దాపం బందుచు, వననిధివరమందు సేతు♦బంధన మొనరిం
చి నిశాటపతిం జంపెద, ననునాశపథంబు దీర్చ♦నయ్యె వరుసగన్. ౧౦

---

* లక్ష్మణస్య నయేన చ-అనియూ.

తే. రావణునివాసమౌ నగ♦రంబునందు
నున్నదాన నటంచని ♦ సన్నుతాంగి!
సంభ్రమముఁ బొందవలదు రా♦క్షసవిభుండు
చచ్చె లంకావిభూతి యీ♦సమయమందు. ౧౨ 4962

తే. మనవిభీషణువశమును ♦ గనియెఁ గాన
స్వగృహమునయందు నున్నట్లె ♦ భయము గలుగఁ
జాలదని నమ్మి మదిని నా♦శ్వాసమొందు
మీవిభీషణుఁడు నిను నో♦యింతి! చూడ. ౧౩ 4963

క. కోరుచునున్నాఁడట కిది, గోరాఁగలఁడనుచుఁ జెప్పఁ ♦ గోరె ననుచు సా
మీరి వచించిన శశినిభ, చారుముఖం బలర నొప్పు ♦ జానకి యంతన్. ౧౪

*క. సంతసము వెల్లి గొనఁగా, నెంతయు వడి లేచి హర్ష ♦ మెక్కువయియి త
న్నెంతయును నిర్వరింపఁగ, వింతగ నేపనియుఁ జేయ ♦ వీలుపడమిచేన్. ౧౫

ఆ. ఊరకుండె; నంత ♦ మారుతి పలుకని, సీతఁ గాంచి యిట్లు♦చెప్పె దేవి!
చింతసేయు దేమి? ♦ చెప్పుము నాతోడ, బదులుమాటయేల? ♦ పలుక వబల!.

చ. అనిలతనూజుఁ డిట్లడుగ ♦ నావనితామణి సాధ్వి ధర్మమం
దునియతి నొందియుండుటను ♦ దోడనె పల్కఁగరాని యంత ప్రీ
తిని దడబాటుపల్కులను ♦ దిన్నఁగ నిట్లని పల్కెఁ; బ్రాణనా
థునివిజయంపువార్త వినఁ ♦ దోరపుసంతస ముబ్బి రేఁగుటన్. ౧౬ 4962

తే. ఏపనియుఁ జేయరాకుండ ♦ నిప్పుడయ్యెఁ
గాన క్షణమాత్రము వచింపఁ♦గా నశక్తు
రాలనైతి మహాత్మ! యీ♦లీల భర్త్రు
విజయశుభవార్త నెంతయుఁ ♦ బ్రియము మీఱ. ౧౭ 4968

చ. పలికిన నీకు నే బదులు ♦ పల్కఁగ నొప్పెడు మాట నెన్నిభం
గులఁ దలపోసి చూచినను ♦ గోరినఁ దోఁపదు లోకమందు: నెం
తలలితవాక్కు చెప్పినను ♦ దద్వచ్ఛుభవాక్కున కెంతొ తక్కువై
వెలసెడుఁ గాని తుల్యమును ♦ వేయివిధంబులఁ గాదు మారుతీ!. ౧౮ 4969

తే. పలుకు లేకుండుటే గాక ♦ పవనతనయ!, సాధువర్తన! నీవిట్టి ♦ సరసవాక్కుఁ
బలికినందులకయి తగు♦పలుకు లేక, పోవుటయె కాదు నీకీయఁ♦బోలు కాన్క.

క. కనఁబడకున్నది భూమిని, ఘనపాతాళమున దేవ♦ కాంతునిధామం
బున బంగరు వెండిని ర, త్ననికరమును రాజ్యమును గ♦నంబడ దెన్నన్. ౨౦

చ. అని వచియింప సీతఁ గని ♦ యాహనుమంతుఁడు పల్కె దోసిలొ
గ్గి నిలిచి యామెమ్రోలఁ; బలి♦కిం బ్రియముల్ హితముం బొసంగఁజే

* ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కించన-అనిమూ.

యునెలఁత నీవు భర్తకు మ♦హోన్నతిఁ గాంచుజయంబు గల్గు గా
కని యెదఁ గోరుచుండు వటు♦లౌటను స్నిగ్ధనువాక్య మివ్విధిన్. ౨౨౻

క. పలుకంగ నీకె తగు నొం,డులకిటు పల్కంగఁ గాదు; ♦ నూత్నముగా నిం
పులు గూర్చు నిట్టిబదులుగఁ, బలుకఁ దగినమాట యొకఁడె♦ భవ్యమునుమ్మా!.

సీ. సారమై స్నిగ్ధమై ♦ భూరిమోదంబును గలిగించునట్టి నీ♦పలుకు వివిధ
రత్నవితతికంటె ♦ రమ్య దేవేంద్రపదమునకంటెను విశే♦షమయి తనరు;
నిట్టిమాటను విను♦టే దేవరాజ్యాది సకలవస్తువులు నా ♦ కిఁక లభించి
నట్టు లయ్యెను, నిహ♦తారినై విజయంబుఁ గని సుస్థిరుండైన♦ఘనుని రాముఁ

తే. గాంచఁగల్గుటె చాలును! ♦ నంచుఁ బలుకు
నతనిమాటను విని జన♦కాత్మజాత
యాసమీరకుమారుతో ♦ నతిశుభముగు
వాక్యమును బల్కె నిట్టు; లో♦ వాయుతనయ!. ౨౫౻ 4974

సీ. *ఆకాంక్షయోగ్యత ♦ యన్నై సన్నిధియను వాక్యలక్షణముల ♦ వరుస నెఱఁగి
గ్రహణధారణములఁ ♦ బ్రతిపాదనస్మరణముల నూహించుట♦యు మఱిక్రొత్త
విషయ మూహించుట♦విపులార్థమెఱుఁగుటతత్త్వము నాత్మను♦దగ నెఱుఁగుట
యను బుద్ధిలక్షణా♦ళిని దెలిసియు నతిమాధుర్యగుణయుక్తి ♦ మహితమైన

తే. పలుకు చెప్పంగ నీవె నూ♦వలఁతి; వమల
పరమధర్మగుణుండవు ♦ మరుదధిపతి
కెన్న వరపుత్రుఁడవు నీవు ♦ సన్నుతింపఁ
దగినవాఁడవు శ్రమ మోర్వఁ ♦ దగినబలము ౨౭ 4975

క. తనుదార్ఢ్యము శౌర్యమునం, దనుభవము పరాక్రమంబు ♦ నతిశక్తియు వై
రినికరము నొంచు తేజం,బును నపరాధముల నోర్వఁ ♦ జాలెడు క్షమయున్.

తే. వినయసంపన్నతయు ధైర్య♦మును మొదలగు
సకలకల్యాణగుణములు ♦ సంఘములుగ
నిన్నె తగనాశ్రయించుచు ♦ నన్నెవెలిగి
యున్నయవి సంశయమ్ము లే♦దన్న! హనుమ!. ౨౮౻ 4977

క. వినుతియె గా దిది సుమ్మా!, యన నాహనుమంతుఁ డధిక♦హర్షంబున భ్రాం
తిని బొందక ప్రాంజలియై, వినయంబున నిలిచి జనక♦విభుసుతతోఁ బల్కెన్. ౨౯౻

ఆ. పలికె; నీవు పతియె ♦ పరమదైవంబుగఁ, దలఁచుదాన వట్టి ♦ ధవునిఁ బాసి
పగలఁ బొగిలి చిక్కి ♦ వందురి నీయశో,కముననుండు నిన్నుఁ ♦ గరుణ మాని.

---

* ఆతిలక్షణసంపన్నం మాధుర్యగుణభూషితమ్, బుద్ధ్యా హ్యష్టాంగయా యుక్తం త్వమేవార్హసి భాషితుమ్-అనిమూ. వ్యాఖ్యాత్ర మిట గుంభితము.

చ. తనువులు భీతిదంబులయి ♦ దారుణరీతిగ నుండ వృత్తి చ
క్కని తెలిఁగొందకుండ దయ ♦ గల్గనిచిత్తము లొప్పఁ జూపు లో
య్యన భయదంబులై వెలయ ♦ నాదృతియే తలపోయనట్టి యీ
దనుజవరూథినుల్ మునుపు ♦ దారుణవాక్కులు పల్కినారు సూ!. ౩౧౪

చ. కనుకని నీదునాజ్ఞఁ గొని ♦ కాలునిపీటికి వీరిఁ బంపఁగా
మనమునఁ గోరువాఁడ నిటు ♦ మానితవాక్యము నేను నీకుఁ జె
ప్పినపనికై వరంబుఁగను ♦ బ్రీతిగ నిప్పని కొప్పుకొమ్ము; శో
భనతనురాజితా! భయము ♦ వాసి త్వదప్రియ మిట్లుచేయుచుఁ. ౩౨ 4981

సీ. దారుణాకారలౌ ♦ దనుజాంగనలఁ గ్రిందఁ బడఁదోసి ముష్టుల♦బాహువులను
బ్రహరించి కాలిదె♦బ్బల నొంచి జానుప్రహారంబులఁ గలంచి ♦ యన్నిపండ్లు
రాల నాసికలు క♦ర్ణంబులు ధరఁబడ వెండ్రుక లూడంగ ♦ విపులనఖము
లను మోము లెల్లఁ జీ♦ల్పంబడఁ బీడించి యెగిరి మీఁదను బడి♦యిట్లు చంపఁ

తే. గోరుచున్నాఁడఁ; గీర్తిని ♦ గోరుదాన, వవనిజా! నీకు నివ్విధి ♦ నపకృతులను
జేసి దుష్టాత్మలైన యీ♦స్త్రీల నెల్ల, నిట్లు పీడించి నే ♦ వధియింప నెంతు.

చ. అని వచియింపఁ గీర్తిగల♦యాజనకాత్మజ సీత యాంజనే
యునివచనంబులన్ వినుచు ♦ నుత్తమధర్మము నూని పల్కె; నో
వనచరవర్య! భూవిభుఁడు ♦ పల్కినరీతిఁ బనుల్ పొనర్చి జీ
వనమును జేసి శిక్షకును ♦ బాలయి కష్టము లొందె యోర్చుచున్. ౩౭౪ 4983

తే. నీచకృత్యములను జేయ ♦ నేర్చియున్న
దాసిజనములయెడ నెవ్వఁ ♦ డీసుఁ బూను;
యుక్త మిదిగాదు నాభాగ్య ♦ మొప్పు దప్పి
చెడుటఁ బ్రాక్కృతదుష్కృతి♦చేత నాకు. ౩౮౪ 4984

క. ఈతర్జనభర్జనములు, చేతఃపీడాకరములు ♦ చెందెఁ దొలిజనిన్
బ్రీతిగఁ జేసినకృత్యము, నీతీరున ననుభవింప ♦ కెటు మాన్పనగున్. ౩౯

తే. దానవేంద్రునిదాసీక♦దంబమువల
న నిటు లార్తిని బొందుట ♦ కనువగుతఱి
గలిగెఁ గావునఁ బొందంగ ♦ వలయుననుచు
నిశ్చయించితి వీరిదం♦డింపఁ దగదు. ౩౯౪ 4985

చ. కరుణ చెలంగ వీరలను ♦ గావఁ దలంచితి వీరితప్పు ని
ష్కారణి క్షమింపఁగాఁ దగును; ♦ గాలిసుతా! కపివర్య! దానవే
శ్వరుఁ డపు డాజ్ఞసేయ బహు♦భంగులఁ బీడ లొనర్చి వాఁడు ప్రే
తరమణుపాలికిం జనినఁ ♦ దప్పని మానినవారుసూ! యిటుల్. ౪౧ 4987

క. తమయిచ్ఛకొలఁదె నపరాధము చేసినయట్టులైనఁ ♦ దగు మన్నింపన్;
సుమహితధిషణా! యీవిష,యమునఁ బురాణోక్తి వినఁగ♦నౌ నెటు లనినన్.

చంపకమాలిక:—

*వనమున వేటకాఁ డొకఁడు ♦ వ్యాఘ్రము తఱ్ఱ దఱుమంగఁ జెట్టుపై
కిని వెస నెక్కె నందొకఁ డ♦కృత్రిమభల్లుకముండె; వ్యాఘ్రమా
ఘనతరభల్లుకంబుఁ గని ♦ కాననజంతుయుముండు వీఁడు గా
వునఁ బడఁద్రోయు వీని ననఁ ♦ బోలఁ దలంచి వచించె నిట్లు; లీ
యనయును నాస్థలంబునకు ♦ నాతురుఁడై చనుదెంచెఁ గాన నీ
తని విడువంగ నెట్టులగు ♦ ధర్మము పోవదె యెట్టులైన నం
చని నిదురించె; నంతటను ♦ వ్యాఘ్రము వ్యాధునితోడ నిట్లనుఱ్ఱ
విను నిను జంపకే విడుతు ♦ వృక్షమునుండియె దీనిఁ ద్రోయుమా
యన నతఁ డట్లుచేసె; నది ♦ యంతట నేర్పుమెయిఱ్ఱ దహాత్తమం
బునఁ గల కొమ్మ నూఁతఁ గొని ♦ భూమిఁపయిం బడ కండె నిల్చె నం
త నతని నీకు ద్రోహము ని♦తాంతముఁ జేసినవానిఁ ద్రోయుమా!
యని పలుమాఱు వేఁడినను ♦ వ్యాఘ్రముతో ననెఁ బెక్కుసారు లీ
యన ననుఁ ద్రోసినఱ్ఱ విడువ ♦ న్యాయముగా దని శ్లోకమొండు చె
ప్పెను; నిలఁ బ్రాజ్ఞుఁడెన్నఁడును ♦ బ్రీతిని మాని మహోపకారముం
బొనరిచినట్టివానికిని ♦ బూనఁడు ప్రత్యపకారముం బొన
ర్పను బదు లిద్ది దాని కని ♦ పాప మొనర్పకయుండులే తగుఱ్ఱ. ౪౨ 4989

తే. ఇట్టు లుండుట యాచార ♦ మెట్టులేని
దానిఁ గాపాడఁదగుఁ జరి♦త్రంబె సాధు
భూషణము సజ్జనాళికిఁ; ♦ బూతచరిత!
పాపులైనను సుజనులై ♦ పరఁగుచున్న. ౪౩ 4990

క. మరణార్హులైన సజ్జనుఁ, డురుకరుణం జూపవలయు ♦ నొక్కమొగిని నీ
వరుసం జేసిన దోషుల, నరయుచు దండింపవలయు ♦ ననునది వృథయా.

క. అనుదువయేమో? లోకం,బునఁ దప్పును జేయనట్టి ♦ పురుషుఁ డొకఁడులేఁ
డనఘా! శాస్త్రముచొప్పునఁ, గసినఱ్ఱ దండనములేదు ♦ గద? వీరియెడఱ్ఱ.

చ. దనుజులు కామరూపులయి ♦ దారుణరీతిని లోకహింసయే
కని కని చేసి క్రీడగను ♦ గాలముఁ బుచ్చుచుఁ బాపముల్ ముదం
బున నొనరించుచుందు రది ♦ పోలును దత్కులవృత్తి గాన దం
డనమును జేయ రాదనుచు ♦ నాతి వచించిన నాలకించుచుఱ్ఱ. ౪౬ 4993

ఆ. వాక్యనిపుణుఁడైన ♦ వాయుకుమారుఁ డి,ట్లనియెఁ గీర్తిమతియు♦నారఘూత్త
మునకుఁ బత్నియునయి ♦ తనరునాసీతతోఁ;, నాశ్రితావనమె మ♦హావ్రతముగ.

---

* వ్యాఖ్యలోనిగాథ యిటఁ జేర్పఁబడకతప్పనిసరి యని చేర్పఁబడిన దని గ్రహింపఁదగు. 'న పరః పాప మాదత్తే' యనుమూలమున కీకథను దెసిఁగింపకున్నఁ జక్కఁగా నర్థముకాదు కాఁబట్టి ఈపద్యమునఁ జేర్పఁబడినది.

క. నిరతముఁ గ్రాలెదు నీ వఱ, ధరణీపతిమౌళి యనఁగఁ ♦ దగురామునకున్
గరమొప్పు ధర్మపత్నివి, సరియగు దాంపత్య మిద్ది ♦ శ్లాఘ్యస్థలి సాధ్వీ!. ౪౬

ఆ. సకలసుగుణముల య♦శంబును గన్నావు
దేవి! నాకు బదులు ♦ దేనిఁ జెప్పుదొ
పలికి సాగనంపు ♦ మల రాముచెంతకు
నరుగ వలయు నన్ను ♦ హనుమను గని. ౪౭ 4996

చ. జనకజ యిట్లు పల్కె గపి♦సత్తమ! నావిభుఁ గన్నులారఁగాఁ
గనుఁగొనఁ గోరుదాన; ననఁ♦గాఁ బవనాత్మజుఁ డామెవాక్యమున్
విని ముద మొందఁజేయుచును ♦ విస్తృతతేజము పొంగ నిట్లనున్;
జనకసుతా! సతీ! శచియు ♦ శత్రువులం దునుమాడి వచ్చియు
న్ననిఖిలదేవతావిభుని ♦ నాయకునిం గనినట్లు నీవునున్. ౪౮ 4997

చ. అరులను రూపుమాపి తగు♦నట్టి సుమిత్రులతోడఁ గూడి సో
దరుఁడగు లక్ష్మణుండు ప్రమ♦దంబునఁ గొల్వఁగ నున్న రామభూ
వరుఁ బరిపూర్ణశీతకర♦భాసురవక్త్రుని జూడఁ బోదు; వం
చురుకళ లొప్ప లక్ష్మివలె ♦ నున్నమహీసుతతోడఁ బల్కుచున్. ౪౯ 4998

ఆ. ఆజ్ఞ నంది యంత ♦ హనుమంతుఁ డారామ,విభుఁడు వెలయుచున్న♦విమలధరణి
కతిజవంబు మీఱ ♦ నరుదెంచె జానకి, పలికినట్టిపలుకు ♦ పల్కఁ బూని. ౫౦

నూటపదునాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౧౭ - వ సర్గము.

{ రామాజ్ఞను విభీషణుఁడు సీత నలంకరించి రామునొద్దకుం గొనితెచ్చుట
ఆనందమున సీత రామచంద్రునిం జూచుట. }

క. అరయ మహాప్రాజ్ఞుఁడు గురు, తరకార్యజ్ఞుండు గాన ♦ ధనువుఁ గరములన్
ధరియించినవారలలో, వరుఁడగు రాముకడఁ జేరి ♦ పలికె హనుమయున్. ౧

క. ఏనెలఁతమిన్నకొఱకై, యీనిఖిలారంభములను ♦ నిట్లొనరుపనై
దానవపతివిజయఫలం, బీనెలవునఁ గలిగెనో య♦హీనవిభూతిన్. ౨ 5001

క. ఆనారీమణి సీతను, గానంగా నాను శోక♦కలిత యగుచు నెం
తేని తపియించుచున్నది, నూ!; నిర్జరనాథతుల్య! ♦ శూరవరేణ్యా!. ౩ 5002

తే. శోకసంతప్త యగుచు బా♦ష్పాకులేక్ష
ణయు నగుచు నుండియున్ నీదు♦జయము వినిన
యంత సంతోష మొందె; ము♦న్నామె నన్ను
నెఱిఁగియుండుట నను నమ్మి ♦ యినకులేంద్ర!. ౪ 5003

క. కృతకృత్యుం డై ఫలించిన, హితకార్యుం డైన యమ్మ♦హీశతిలకు నా
పతిని సుమిత్రాపుత్రున,హితముగఁ గనఁగోరుదాన ♦ నిపు డని యనియెన్. ౪

చ. హనుమ వచింప నిట్లు జన♦కాత్మజనాథుఁడు ధార్మికోత్తముం
డును నగురాముఁ డించుక క♦నుల్ జలసిక్తములై వెలుంగ నా
దనుజునియింటనున్న వని♦తన్ గ్రహియించిన నిందగల్గుఁ బా
వనమతిఁ బాపహీనయగు ♦ భామిని మానిన దోష మబ్బెడున్. ౫ 5005

ఆ. ఏమి చేయవచ్చు ♦ నిపు డని చింతను
బూనియుండె; నంత ♦ భూపవరుఁడు
వేఁడి యూర్పు లట్టె ♦ వెలయించి చాలఁగ
ధరణిఁ గనుచుఁ దనదు ♦ దాపునందు. ౬ 5006

చ. *ఘననిభుఁడౌ విభీషణుని ♦ గాంచి వచించెను; స్నాతయై సువా
సనగలగంధచర్చలను ♦ జారువిభూషణరాజిచేఁ దగం
గ నలరున ట్లొనర్చి వడిఁ♦గా నిటకుం గొనిరమ్ము జాగుచే
యను వల; దంచు శ్రీరఘువ♦రాగ్రణి పల్కఁగ రాక్షసేంద్రుఁడున్. ౭ 5007

క. త్వర లంకకుఁ జని యంతఃపురమునకుం బోయి తనదు♦పూఁబోడులచే
ధరణిజకుం జెప్పించెను;, దరుణీరత్నంబ! జనక♦తనయా! నీవున్. ౮ 5008

తే. స్నాతవై యంగరాగంబు ♦ చక్క నలఁది
భవ్యభూషణములఁ దాల్చి ♦ వాహనంబు
నెక్కుమా! నీకు శుభములు ♦ పెక్కు లగును
గాక రాముండు నినుఁ జూడఁ♦గాఁ దలఁచెడు. ౯ 5009

క. అని చెప్పించిన విని యా, జనకజయు విభీషణుఁ గని ♦ సాధుగుణాఢ్యా!
దనుజేంద్ర! యిట్టులే భ,ర్తను గనఁ గోరెదఁ గలాప♦రహితనె యగుచున్.

చ. అన విని యవ్విభీషణుఁడు ♦ నట్లనరాదు రఘుప్రవీరుఁ డో
జనకసుతా! భవత్పతియు ♦ త్వత్పరిపాలకుఁ డౌను గాన నే
మని వచియించె నాయధిపుఁ ♦ డట్టులె చేయఁగ నర్హమౌను నీ
కని వనితాముఖంబున నె ♦ యర్హగతిం బ్రతిచెప్పె: నంతటన్. ౧౧ 5011

చ. విని జనకాత్మజాత పతి ♦ వేలుపుగాఁ దలపోసి నాథునం
దె నియతమైన భక్తియె ము♦ఱింత విభూషణమై చెలంగ నొ
ప్పినసతి గాన నట్లె యని ♦ ప్రీతిని బల్కె; ననంతరంబె యా
దనుజవిభుండు సంతసము ♦ తద్దయుఁ బొంగఁగ నామె కంతటన్. ౧౨ 5012

సీ. తలయంటఁగాఁ బంచి ♦ తరుణులచే స్నానకృత్యము సలిపి యు♦త్కృష్టచంద
నాదలేపనముల ♦ నమలసుమంబుల నలరింపఁ జేసి మూ♦ల్యంబె లేని

---

* ఉవాచ మేఘసంకాశం విభీషణ ముపస్థితమ్-అనియూ,

భూషణంబులు చాలఁ ♦ బొందుగాఁ బెట్టించి యతులవస్త్రముగట్టు♦నట్లొనర్చి
మంచివస్త్రము పఱ♦పించి వెలింగెడు శిబికపై నెక్కించి ♦ చేరి పెక్కు
తే. దనుజు లిరువంకలను గొల్వ♦చును జనంగ
రామునొద్దకుఁ దోడ్తెచ్చె; ♦ భూమితనయ
తోడ నావిభీషణుఁడు సం♦తోషమెసఁగ
వచ్చుటన్ దివ్యమతి రఘు♦వరుఁ డెఱిఁగియు. ౧౮½ 5018

క. మనమున ధ్యానించుచునుం,డెను; దానవభర్త రామ♦నృపతి కెరఁగి శ్రీ
తిని దేవిఁ దోడితెచ్చితి, జనకజ సతి నంచు మనవి♦సలిపె నడఁకువన్. ౧౯

క. చిరకాలము దనుజాంతః,పురమున నివసించియున్న ♦ భూసుత యట క
ట్లురుదెంచుట విన్నంతనె, సురవైరిపతిన్ వధించి ♦ క్షోణీతనయన్. ౧౯½

క. *కొనివచ్చుటకుఁ బ్రమోదం,బును రావణునింట దివస♦ములు పెక్కులు తా
వనిత వసించెను గాదే?, యనుదైన్యము నిట్టిదాని ♦ నగునె గ్రహింపన్. ౧౬

క. అనువట్టి రోసమును బై,కొనుచిత్తముతోడ నుండె; ♦ క్షోణీపతి నె
మ్మనమున సాధకబాధక, ఘనచర్చం జేసి ప్రీతి♦గానని మదిలోన్. ౧౬½

క. తనపార్శ్వంబున నిల్చిన, దనుజేంద్రునిఁ గాంచి పల్కె; ♦ దానవనాథా!
విను సౌమ్యా! నావిజయం,బునందె యాసక్తి నీకుఁ ♦ బొదలెడు నెపుడున్.

క. త్వరగా సీతను నాపరి,సరమునకుం దెమ్ము; నాఁగ ♦ క్ష్మాపతిపలుకున్
సురవైరిరాజు విని న,త్వరముగ నటనున్నవారిఁ ♦ బాఱందోలన్. ౧౭½

తే. తగినవారి నియోగించె; ♦ సొగసుమీఱఁ
గంచుకోష్ణీషములఁ దాల్చి ♦ కఠినములగు
వేత్రములఁ బూనుటను గడు♦భీతిదములు
గాఁ గనంబడు కరములు ♦ గలపురుషులు. ౧౯½ 5020

క. అందుఁ గలవారిఁ బెక్కం,డ్రం దోలుచుఁ దిరిగి; రంత♦టను గుంపులుగా
నందుండు వారలం దోలఁ,గం దఱుముచు నుండఁ గీశ♦కాండము లెల్లన్.

తే. భల్లుకంబులు దానవుల్ ♦ పటురయమునఁ
గుంపులుగఁ గూడి దవ్వన♦కుం జని; రిటు
వారుచనునట్లు దఱుమంగ ♦ స్వన మొకండు
పవనసంస్పర్శనజనితా♦ర్ణవరవమటు. ౨౨ 5022

క. వినఁబడియె నిట్లు నలుఁగడ,లను దోఁచియుంబడుచు నటు తో♦లంగుచు సంభ్రాం

* హర్షో దైన్యం చ రోష శ్చ త్రయం రాఘవ మావిశత్ - అనియూ రావణవధపూర్వక సీతాసమాగమే న హర్షః, రావణభవనోషితత్వ మేవ దైన్యరోషయో ర్హేతుః - అనివ్యాఖ్య. ఈ భావమే యిటఁ గనఁబడును.

తిని బొందు వారలం గ,న్గొని దాక్షిణ్యమున నోర్చు♦కొనఁ జాలమిచేన్.

క. వలదని వారించెను రఘు,కులపతి మఱి సత్వరమును ♦ గూడినమదిఁ గ
న్నులచే దహించుపోలిక, నలదనుజేశ్వరునిఁ బ్రాజ్ఞు ♦ నటఁ గన్గొనుచున్.

క. మనమును దూఱెడుమాటల, ననియెన్; నను లెక్కచేయ ♦ కవ్వలికిని నీ
జనములఁ ద్రోలుచుఁ గ్లేశం,బును బొందం జేసె దేల? ♦ పూనిక దీనిన్. ౨౫

ఆ. చాలు నింక నిలుపఁ♦జను పేరు నాజను, లంతె కాని యితరు ♦ లగుదు రెట్లు?
తరుణి కావరణము ♦ ధామమ్ములును గాదు, వస్త్రములును గాదు ♦ వరణ మట్లె·

సీ. ప్రాకారములు గాదు ♦ ప్రతిసీరలును గాదు జనులను ద్రోలు రా♦జనికరార్హ
మర్యాదలును గాదు ♦ మంచివృత్తమె వారి కావరణ మ్మగు ♦ నాత్మజనవి
యోగము లోనగు ♦ నురుతరవ్యసనంబులందు రాజ్యక్షోభ♦మాదియైన
కష్టంబులందును ♦ గలహాభూములయందు నట్లె స్వయంవర♦మందు యజ్ఞ

తే. మందుఁ బెండ్లిండ్లయందును ♦ సతిన పరుల
కనులకుం దోఁచుటయు దోష ♦ మనఁగ రాదు;
సీత యిప్పుడు రణభూమిఁ ♦ జేరె మఱి మ
హాత్తరమగు కష్టంబునం ♦ దమరిన దగు. ౨౭ 5027

క. కనుకనె యీబిడనుం జూ,చిన దోషములేదు మఱి వి♦శేషించియుఁ జెం
తను నే నుండఁగ దోషం, బనుమాటయె లేదు; రాక్ష♦సాధిప! కానన్. ౨౮

క. ఈనారిని గొని తెమ్మా, నానికటంబునకు వేగ ♦ నన్న సుహృత్సం
తానయుతుఁ గాంచుఁ గా కనఁ,గా నృపతల్లజునిమాటఁ ♦ గఠినార్థంబున్.

క. విని కృచ్ఛ్రంబున నున్నది, యనుదానికి సంశయంబు ♦ నందుచు వినయం
బున సీతాదేవిని రా,మునిచెంతకుఁ దోడి తెచ్చె ♦ ముందరయు మదిన్. ౩౦

తే. అంత లక్ష్మణసుగ్రీవు ♦ లనిలజుండు
రామవాక్యంబునం దను♦రాగ మామె
పయిని లేకుండుటయుఁ దోఁచు♦టయును మిగుల
వగలఁ బొగిలిరి; మఱియు భూ♦వరున కాత్మ. ౩౧ 5031

క. తనదారయం దపేక్షయుఁ, గన నుంతయు లేమి మిగులఁ ♦ గఠినత్వమ్ముం
గనఁజేయు నింగితంబులఁ, గని యూహించిరి ప్రియంబు ♦ గలుగమి సతిపై.

చ. జనకజయున్ విభీషణుఁడు ♦ సన్నిధి రాఁగఁ బ్రపావశంబునం
దనవగుణంగకంబుల ని♦తాంతము తాను ముడుంగుకొంచు భ
ర్తను గనఁబోయె సన్నిధికిఁ; ♦ దన్వియుఁ బ్రాణవిభున్ గనంగఁ బో
యి నికటమందుఁ జేరి జను ♦ లెల్లను జుట్టును నిల్చియుండుటన్. ౩౩ 5033

తే. సిగ్గుచే మోము గనకుండఁ ♦ జేసి యంబ
రమున నోయార్యపుత్ర! శ్రీ♦రఘుకులేంద్ర!

యనుచుఁ బలుకుచు విలపించె; ♦ నాత్మవిభుఁడె
వేలుపుగ నెన్నుచుండు నా♦వెలఁది యచట. ౩౮ 5034

క. పెనిమిటిని జూచినంతనె, తనమోహమునఁ దెల్వి పోలఁగఁ ♦ దమి నొందిననా
థుని నెమ్మోమును గని యిటు, లనూనకష్టములనుండి♦యైనను మరలన్. ౩౯

క. కనుఁగొంటి నన్న విస్మయ,మునఁ జిరకాలమునఁ గనిన ♦ మోహనరూపుం
గనుచున్నదానఁ గద యను, ననూనహర్షంబు మనము♦నం దలరారన్. ౩౫

తే. సహజముగనున్న మైత్రిని ♦ స్వామిమోముఁ
గనియె; సంపూర్ణహిమకర♦కాంతలపన
మైన యాసీత యుదితచం♦ద్రాభ విభుము
ఖమును జిరకాలమునఁ దాను ♦ గనకయుండి. ౩౫ 5037

క. తరుణమున నందుఁ గన్గొని, కర మనురాగంబు నొంది ♦ కడఁగి మనములో
నురుసంశయములఁ బాసెను, *బరమేశ్వరుఁ గాంచినట్టి ♦ భక్తుని పోల్కిన్.

నూటపదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౧౮ వ - సర్గము.

రామచంద్రుఁడు జానకిని బరుషోక్తు లాడుట.

చ. ధరణిపుఁ డంతఁ బార్శ్వమునఁ ♦ దద్దయు సిగ్గున వంగి నిల్చి యు
న్నరమణిఁ గాంచి నెమ్మనము♦నం గలకోపము ప్రజ్వరిల్లఁగాఁ
బరుషతరోక్తు లొప్ప నిటు♦పల్కె; మనోహరమంగళాంగి! నం
గరమున వైరిఁ జంపి యిదె ♦ కాంతను నిన్ను జయించినాఁడఁజూ!. ౧

ఉ. పౌరుష మూని యీపనులఁ ♦ బాగని చేసితి నంతె కాని నీ
గోరి యొనర్పలే దిటులు ♦ కోపఫలంబును బొందినాఁడ; నా
వైరి యొనర్చినట్టి యతి♦భారతిరస్కరణంబుఁగూర్చి యే
నారసి దానికిం బ్రతిగ ♦ నాహవముం బొనరించి తీర్చితిన్. ౨ 5040

మ. అవమానమ్మును దానిఁ జేసిన రిపుల్ ♦ హర్షంబుతో దేవతా
నివహంబుల్ గన నొక్కసారి కడఁకన్ ♦ నిమ్మూలముం జేసితిన్;

---

* ఈనాలవపాద మధికముగాఁ జేర్పఁబడినది. అర్థస్వారస్యమును బోషించు ననియే దీని హేతువు. ఈవాక్యముచేతఁ జిరకాలమునుండి భగవద్దర్శనము కాలేదే యని యువ్విళ్ళూరుభక్తుఁడు భగవద్దర్శనము కాఁగా నెట్లు పరమానందము నొందునో యట్లే చిరకాలము కష్టములకుఁ బాలైనదయి దుర్వాశగర్వమున విఱ్ఱవీఁగురావణుం జంపి నాథుఁడు నాకష్టములఁ దీర్చునా యని తలంచుచుఁ దహతహపడుచున్న సీత కృతకృత్యుఁడైన ప్రాణనాయకుం గన్నులారఁ గాంచెను. అను భావ మిట ముఖ్యము గాన నిది యొక్కపగాఁ జేర్పఁబడినదని పెద్ద లూహించి నా యీచాపల్యమును మన్నింతురు గాక.

యువతీ! నాదగుపౌరుషంబు ధర నెం♦తొ స్పష్ట మయ్యెన్ శ్రమం
బవలం బోయెఁ; బ్రతిజ్ఞఁ దీర్చితిని నె♦క్లొటన్ *స్వతంత్రుండఁజూ!. ౪ 5041

ఉ. నే నట లేక యుండుతఱి ♦ నిన్నును జంచలచిత్తుఁడైన యా
దానవుఁ డేగుదెంచి విత♦తంబగు కృత్రిమబుద్ధిఁ బూనుచుం
దా నిజపత్తనంబునకు ♦ దస్యువురీతిని గొంచుఁబోయె ని
న్నానియె నాకు దైవగతి ♦ నొందినయీయవమాన మిత్తఱిన్. ౫ 5042

చ. పురుషుఁడు చేయఁగాఁ దగిన ♦ భూరితరంబగు యత్నయుక్తి నీ
సరణిని దీర్చుకొంటి; ధరఁ ♦ జానరొ! దోషమువచ్చియుండ నే
పురుషుఁడు తేజముల్ వెలయఁ ♦ బోవఁగఁ జేసికొనండొ దాని నా
పురుషున కల్పతేజునకుఁ ♦ బోలఁగ నేపురుషార్థ మయ్యెడిన్. ౬ 5043

మ. వనరాశిం దరియించి లంకను లస♦ద్బాహాబలం బొప్ప మ
ర్దనముం జేసి మరుత్సుతుం డితఁడు సం♦రంభించి శ్లాఘ్యంబుగా
పను లేయేవి మహత్తరంబులు ఫలిం♦పం జేసెనో యవ్వి నా
కును బ్రాప్తించిన యీమహావమతినిం ♦ గుందించె నద్దానిచేన్. ౭ 5044

చ. ఫలమును గాంచె నాపనులు ♦ బాగుగ; సూర్యసుతుండు యుద్ధమం
దలఘుపరాక్రమంబు వెల♦యం గనఁజేయుచు నాహితంబు ని
మ్ములఁ బరికించుచున్ భటస♦మూహముతోఁ దనపడ్డయా శ్రమం
బులు ఫలియించె నత్తఱిని; ♦ బుద్ధిగుణంబులు లేని యన్ననున్. ౮ 5045

చ. సరగున వీడి తానె కడు♦సత్వర మొప్పఁగ నాదుచెంత క
త్తరుణమునందు వచ్చి తన♦దైన్యము చెప్పుచు నన్నుఁ గూడి భ
క్తిరతిని నొప్పునీఘనుఁ డ♦కృత్రిమమూర్తి విభీషణుండు దు
ర్భరముగఁ జేసి నట్టి శ్రమ♦పంక్తి ఫలించె నడంచె నావగన్. ౯ 5046

చ. అని యిటు రామభద్రుఁడు ని♦రాశను దీవ్రముగా వచింపఁగా
విని కటుభాషణంబులను ♦ బృథ్వితనూజ మృగీవిధంబునం
గనుయుగముల్ బ్రఫుల్లమయి ♦ క్రాలఁగ బాష్పము లుట్టి నిండ నుం
డెను; జ్వలియించునగ్నివయి ♦ నేయియుఁ బోయఁగ నుండురీతిగన్. ౧౦

చ. అనుగతకోపుఁడైన మను♦జాధిపవర్యున కట్టు లేడ్చు సీ
తను గనినంతఁ గోపము ని♦తాంతము వృద్ధిని బొందె; నాగ్రహం
బునఁ గడు నొప్పి కన్బొమలు ♦ మోమునఁ బెన్ముడిరీతి నొప్పఁ జెం
తను నిలుచున్న భూమిజను ♦ దాఁ గన నోర్వక చూడ్కిఁ ద్రిప్పుచున్. ౧౧

కవిరాజవిరాజితము:—

వనచరరాక్షస♦వారముమధ్యను♦భాగమునం దగు భూసుతతో
ననియె రఘూద్వహుఁ ♦ డారసి తీక్ష్ణము ♦ నౌ వచనావళి నోసుదతీ!

---

* ప్రభవా విహా చాత్మనః-అనిమూ. ప్రభవామి స్వతంత్రో భవామి-అనివ్యాఖ్య.

తనకు లభించిన ♦ దారుణనిందను ♦ ధాత్రిని ద్రోయఁగఁ జూచెదునా
మనుజుఁడు చేయక ♦ మానని కృత్యము ♦ మైకొని చేసితి నేఁ గడిమిన్. ౧౩

సీ. మునుపు దక్షిణదిక్కు ♦ దనుజులు బలయుతు లిల్వలవాతాపు ♦ లేపు మీఱ
నాక్రమించుటచేత ♦ నఖిలజంతువులకుఁ జరియింపరాకుండు ♦ సరణిఁ గాంచి
ధ్యానగరిష్ఠుఁడై ♦ తనకునగస్త్యుండు తనతపోబలమున ♦ దనుజవరుల
నడఁచి సాధించిన ♦ ట్లసురరాజును నేను నిను దొంగలించెనే ♦ యనెడు నాగ్ర

తే. హమున వధియించి సాధింప♦నయ్యె; శుభద
గాత్రి! నేనింతవఱకు ని♦క్కపుసఖులగు
వారివిక్రమమువలనఁ ♦ బ్రథనమందుఁ
జేసినట్టి శ్రమంబెల్ల ♦ క్షితి ఫలించె. ౧౪ 5050

క. విను మది యంతయు నీకొఱ, కనిచేయఁగఁ బడదటంచు ♦ నాత్మఁ దెలియ నీ;
ఘనకార్య మిద్ది యేటికొ, యనియెదవో తెలుపువాఁడ ♦ నాచారంబున్.

తే. కాచుకొనుటకు నెల్లెడఁ ♦ గలుగునట్టి
నిందనున్ ఖ్యాతిఁ గాంచిన ♦ సుందరాన్వ
యమునకుం గల్గు నయ్యప♦ఖ్యాతిఁ దొలఁగఁ
ద్రోయుటకు నిట్లుచేసితి ♦ రోష మూని ౧౬ 5052

క. పరగృహవాసంబున నీ,చరితమునుగుఱించి నాకు ♦ సందియము మహ
త్తరముగఁ గల్గుట నాపరి,సరాగ్రమున నున్న నీవు ♦ చానరో! తలఁపన్.

తే. నేత్రరోగము గల్గువా♦నికిని దీప
మట్లు మిగులఁగఁ బ్రతికూల♦మై చెలఁగెదు;
వినుము కళ్యాణి! జనకనం♦దిని! కనుక నె
చను మనుజ్ఞ నొసంగితి ♦ సత్వరముగ. ౧౭ 5054

*క. పదిదిక్కుల నిం దెచ్చట, మది నిల్వఁగఁ గోరునో న♦మ స్తవిధముల
గదలుమ యచ్చటి కిచ్చఁగ, సుదతీ! పని లేదు నాకు ♦ నుంతయు నీతోన్. ౧౮

చ. నిరుపమవంశమందున జ♦నించి వరంబగు తేజమొప్ప నే
వురుషుఁడు చాలనాళ్లు పర♦పూరుషు నింట వసించియున్న యా
త్మరమణినిన్ మనంబున ని♦తాంతము మోహము చిందులాడఁగా
మరల గ్రహించు? నీవసుర♦మందను నంకతలంబు నందునన్. ౧౯ 5056

తే. చాలకాలము నివసించి ♦ యొలి నిపుడె
జాఱి వచ్చితి కాముదు♦ష్టమగు చూడ్కి
గలుగు నాతనిదృష్టిఁ ద♦గిలితి విట్టి
నిన్ను సద్వంశభవుఁడనౌ ♦ నే నదెట్లు. ౧౯ 5057

* భద్రే కార్య మస్తి న మే త్వయా- అనియు.

క. పరికింపక గ్రహింయింతును?, వరతద్వంశప్రతిష్ఠ ♦ వాంఛించియె నీ
దరుణీ! సాధించితి ను,ర్వరఁ బోయినకీర్తి నే మ♦రలఁ జేకొంటిన్. ౨౦౻
సీ. నీవయి నాసక్తి ♦ చూపట్ట దేమియు నాకు, నిచ్చటనుండి ♦ నీకుఁ దోఁచి
నట్టిచోటికిఁ బోవ ♦ నౌను; గళ్యాణిరో! బుద్ధిఁ జక్కఁగ నెంచి ♦ పోలు నిదని
పలికితినే గాని ♦ యలుకఁ జెప్పిన యది,గాదు సీతా! *నీసు♦ఖం బదెట్లో
యట్లు లక్ష్మణునియం♦దైనను భరతునియందైన సంరక్ష♦ణార్థ మాత్మ
తే. మతిని నిలుపుము వనచర♦మ్మాపతియగు
నట్టి సుగ్రీవునందైన ♦ నసురభర్త
యగు విభీషణునందైన ♦ నట్లె నీకు
సుఖముగాఁ దోఁచు నెట్లు లా♦చోట నిలువ. ౨౩ 5059
క. మన ముంపుము; జనకసుతా!, యనుపమరూపంబు గల్గి ♦ యాత్మకు హితమై
తనరెడు నీ వట దనుజే,శునిగృహమున దిక్కులేక ♦ సోలి వసింపన్. ౨౩౻
చ. కనుఁగొని యింతకాలముగఁ ♦ గాముకవశాత్ముఁడు గాక సైఁచి యుం
డునె? యని దారుణోక్తులఁ గ♦డుం బలికెన్; బ్రియవాక్యముల్ వినం
గను దగియున్న సీత యిటు ♦ కాంతునినుండియె యప్రియోక్తులన్
విని మును పెన్నఁ డిట్లు పృథి♦వీపతి పల్క యెఱుంగ కుండుటన్. ౨౪౻ 5061
క. కరిపతికరాభిహతమై, పరికంపము నొందిమిగులఁ ♦ బాలు స్రవింపం
బరమార్తినొందు సల్లకి,కరణిన్ వడఁకుచును బాష్ప♦కణముల విడిచెన్.

నూటపదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౧౯ - వ సర్గము.

—సీత రామునను విశ్వాసముగల్గుట కగ్నిప్రవేశము చేయుట.—

చ. మనమునఁ బొంగుకోపమున ♦ మండుచు గగ్గురుపాటు నొందఁగా
నొనరుచుచున్ గఠోరముగ ♦ నొప్పెడుమాటల నిట్లుపల్కఁగా
విని జనకాత్మజాత తన♦వేడుకలెల్ల నశింపఁ జింతలో
మునిఁగెను; బూర్వ మెన్నఁడను ♦ మోమున నివ్విధిఁ గోప ముబ్బఁగన్. ౧
క. తనపతి పల్కఁగ నంతయు, విని యెఱుఁగని యాలతాంగి ♦ విపులసభను వే
విని లజ్జాప్రీడితమా, తన మోమును మిగుల వంచెఁ ♦ దదవసరమునన్. ౨
సీ. జనకకుమారియుఁ ♦ దనయవయవములయందె ముడుంగుకొం ♦ చలుఁగులట్టి
పలుకులు మదిఁ జొరఁ♦బడ బాణవిద్ధయాగతి బాధ సైఁపక ♦ కంటినీరు

---

* లక్ష్మణే భరతే వా త్వం కురు బుద్ధిం యథాసుఖమ్, సుగ్రీవే వానరేంద్రే వా రాక్షసేంద్రే విభీషణే-అనియూ. "న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" యనుస్మృతి ననుసరించి యీచెప్పినవారి యధీనమున నుండి బ్రదుకుమా యని రాముని భావముగాని వేఱుగాదని వ్యాఖ్యాతలు వ్రాసిరి.

మిగులంగ విడిచెను; ♦ మేదినీపుత్త్రిక బాష్పపరిక్లిష్ట♦వక్త్ర మగ్రై
కైఁ దుడుచుకొనుచుఁ♦గాంతుని గన్గొని గద్గదవాక్కులఁ ♦ గడువినయము
తే. నలర మెల్లఁగఁ బల్కె;వీ♦రాగ్రగణ్య!,యిట్టిమాటలఁబల్కె దే♦యివ్వి శ్రోత్ర
దారుణంబులుగద?యెట్లు♦తగు వినంగఁ, బరుషతరములుగావినఁ♦బడెడుఁజుమ్ము.
క. విను ప్రాకృతుండు ప్రాకృత,వనితను గని పల్కునట్టి♦భంగిఁ బలుకఁగాఁ
జనునె? మహాబాహూ! నీ, మనమున నెటు తలఁచెదవొకొ?♦మానిని నన్నున్.
ఆ. అట్టిదానను గాను నా♦దైన సాధు
చరితముపయిని నీకుఁ గా ♦ శపథమేను
జేయుచున్నాను నమ్ముమా! ♦ చిత్తమందు;
*జగతిఁ గొందఱు వనితలు ♦ పొగరుపట్టి. ౬ 5067
క. ఒనరించు దురాచారముఁ, గని వనితాజాతియెల్లఁ ♦ గన నట్టిదె యా
నని శంకించుచు నున్నా, వనఘా! నాశీలమును మ♦హామతి మిగులన్. ౭
క. పరికించి తెలియుదువయేఁ, గర మీసంశయముఁ బాయఁ♦గాఁ దగు; నాథా!
సురవైరితనుస్పర్శము, జరగుట దోషంబు గానఁ ♦ జయ్యన విడుతున్. ౮
చ. అనదవొ యెమొ; యాతరుణ♦మందును నే వివశాత్త్ననౌట నా
దనుజునిదేహ మొక్కగతిఁ ♦ దాఁకుట గల్గెను నిచ్చతోడఁ జే
సినయపరాధ మానె యది? ♦ చేకురఁగల్గెనె తప్పు దాన? దై
వనియతిఁ గల్గె దోష మది ♦ వచ్చునె నాపయి కెట్లు చూచినన్. ౯ 5070
తే. ఇతరులకుఁ జిక్కునట్టి గ్ర♦హింప నలవి
గాని యట్టి మదాత్మ స్వా♦ధీనమయియె
యుండు నత్తఱి నీయందె ♦ యుండె నద్ది
యవయవంబులు నితరుల ♦ కగు గ్రహింప. ౧౦ 5071
క. వానిన్ వదలించుకొనం, గానైతి స్వతంత్రురాలఁ ♦ గాన నతనినే
మేని యొనరింపఁ గలనే;, మానద మన మిర్వురము స♦మానప్రీతిన్. ౧౧
సీ. చాలరీతుల వృద్ధిఁ♦గ్రాలెడువాంఛలఁ గలసియుంటిమి బహు♦కాల మెలమి
నిట్టి నాశీలము ♦ గట్టిగాఁ దెలిసియేయుండు నట్టులె లేక♦యుండునేని
నీకమీఁదఁ దెలియంగ ♦ నెట్లగుఁ? గావునఁ గలకాల మేను ని♦మ్ముల హతనయి
తిని; వీరవర! నన్నుఁ ♦ గనుఁగొన వీరుఁడౌ హనుమ నంపితి గాదె♦యట్టితఱిని
తే. నేను లంకనె యుండంగ ♦ నీవదేల?
విడువవైతివి నను; నట్లు ♦ విడిచియున్న
వార్త నే విన్నవెంటనే ♦ వాయుతనయు
నెదుటనే మానియుందునే ♦ యీయసువుల. ౧౨ 5073

* పృథక్ స్త్రీణాం ప్రచారేణ జాతిం తాం పరిశంకసే, పరిత్యజే మాం శంకాం తు యది తేఽహం పరీక్షితా-అనిమ్మా.

క. చిరకాల మిట్టివ్యథ దు, స్తరరీతిని బొందకుండు ♦ దానఁగదా యి
క్కరణి నొనరించి యుండినఁ, బరమప్రాణముల నిట్లు ♦ బహుసంశయముల్.
తే. పీడ నొందింప నిట్టి లీ♦భీతిదమగు
సంగరముచేసి నిష్ఫల♦స్ఫారయత్న
మిట్టు లొనరింప నవసర♦మే కలుగదు
గాదె; మిత్రులకును నిట్లు ♦ కష్టపడఁగ. ౧౩ 5075
[1]క. అనవసరము గాదే? యో,మనుజోత్తమ! యల్పుఁడైన ♦ మనుజునివలె నీ
వును గోపమె యూని మనం,బున నాస్త్రీత్వంబె చక్క ♦ ముందిడుకొనుచున్.
క. పలికితివిగాని శీలము, దలఁచి పరీక్షింపవైతి; ♦ ధర్మాచారం
బుల నెఱుఁగువాఁడ వౌదువు, లలితగుణా! జనకభూత♦లప్రభుమణికిన్. ౧౪
క. తనయ ననువ్యాజ మొకటియె, గననగు సత్యమున కేను ♦ ధాత్రీసుతను జుమా!
జననము దీనిని బరికిం,చిన నావృత్తమును గూడఁ ♦ జేర్పవుగ మదిన్?. ౧౫
[2]క. చిన్నతనంబున నుండియు, నన్నును జిన్నతనమందె ♦ నాఁడు హుతవహుం
డెన్నఁగ సాక్షిగఁ గరపీ,డ న్నివొనరించితివి క♦డంగినప్రేమన్. ౧౫ 5079
ఆ. అద్దియును బ్రమాణ ♦ మాట కనర్హమై, పోయె; నాదుభక్తి ♦ పూతశీల
మవియుఁద్రోయఁబడియె♦నార్య! నీచేతనె,వెనుక కేమి యనుచు ♦ ననుదునిన్ను.
చ. అని పతితోడ నాడుచు మ♦హారవమొప్పఁగ నేడ్చుచుం దనం
తన వెలికేగు బాష్పములఁ ♦ దద్దయు గద్గదకంఠయౌచు ని
ట్లనియెను దీనుఁడై మఱియు ♦ ధ్యానపరుండయి చింతనొందు రా
మునిసహజన్ములక్ష్మణుని♦మో మఱనెత్తుచుఁ జూచి దీనయై. ౧౭ 5081
క. అనఘా! లక్ష్మణ! నాకుఁ జి,తిని బేర్పుమ యదియె నామ♦దిం దగువగకుం
గనఁదగిన మందు వేఱొం, డన రా దర్హమని దాని♦యం దేఁ జొత్తున్. ౧౮
తే. చొచ్చి ప్రాణమ్ములను వెలిఁ ♦ బుచ్చుదాన
వట్టి యపవాదమున నేను ♦ గొట్టువడుచు
బ్రదుక నొల్ల; నాసద్గుణ♦వారమునకుఁ
బ్రమద మొందక గొప్పస♦భాస్థలమున. ౧౯ 5083
క. ననుఁ బ్రాణేశుండు త్యజిం,చినయప్పు డతనికిఁ బ్రీతి ♦ చేకురఁ జేయం
గను భవ్యమైనగతి యీ,యనలుం జొచ్చుటయె గాన ♦ న ట్లొనరింతున్.
చ. అని జనకాత్మజాత విన♦యంబునఁ బల్కఁగ శత్రుసూదనుం
డనఘుఁడు నౌ సుమిత్రతన♦యాగ్రణి దైన్యము తన్నుఁ గ్రమ్మ రా

1 లఘునేవ మనుష్యేణ స్త్రీత్వ మేవ పురస్కృతమ్-అనిమూ. 2 న ప్రమాణీకృతః పాణి ర్బాల్యే బాలేన పీడితః-అనిమూ. చిన్ననాటనే ననుఁ బాలుఁడవగు నీవు పెండ్లాడితివే. ఎట్లిపు డనుమానపడెదవు? చిరకాలము జరిగిన పిదప వివాహమాడిన ననుమానింప నవకాశము కలుగవచ్చు. అది లేదే యని సీతభావము.

మునివదనంబుఁ గాంచె; బల♦ముం బృథువీర్యము గల్గు లక్ష్మణుం
డు నృపతివామసంజ్ఞలఁ గ♦డుం గమది నారసి దానిమీఁదటన్. ౨౦ 5085

ఆ. అతని కద్ది యిష్ట ♦ మని యెఱుంగుచు రాము
ననుమతిని బొనర్చె ♦ నచటఁ జితిని;
నంతరాముఁ డద్ది ♦ యర్హము గాదని
వక్త్రపంకజమును ♦ వంచియుండ. ౨౧ 5086

క. జనకజయు రామునను భవమున మెల్లఁగ జుట్టుఁదిరిగి ♦ మ్రొక్కి వెలుఁగుచుం
డినయగ్నిహోత్రు చెంతకుఁ, జనుదెంచెను దనదుశీల♦సత్యము లలరన్. ౨౨

[1]చ. సురలకు బ్రాహ్మణావళికి ♦ క్షోణితనూజ నమస్కరించి వే
కరయుగ మొగ్గి యిట్లనియెఁ ♦ గ్రాలెడుభక్తిని నగ్నిచెంత; భూ
వరతిలకంబునుండి యొక♦భంగిగ నైనను నామనం బదే
పురుషునియందుఁ గాని తల♦పోయఁ జలింపక యుండెనేనియున్. ౨౩ 5088

ఆ. లోకసాక్షియైన ♦ యీకృశానుఁడు నన్నుఁ, గాచుఁ గాక యెల్ల♦కడల; నేను
బూతమైన శీల♦మునఁ బొల్చుదాననై,యె రఘూత్తముండు ♦ న్యాయ మెడలి

క. నను దుష్టబుద్ధిగా నా,త్మను దలఁచిన లోకసాక్షి ♦ దహనుఁడు రక్షిం
చునుగాక యెల్లవిధముల;, మనమున వాక్కర్మముల స♦మస్తవిధములన్. ౨౫

క. ఘనధర్మకదంబమ్ముల, యనూనపద్ధతుల నేర్చి ♦ యలరెడు శ్రీరా
ముని మాని ప్రవర్తింపక, యనుదిన ముందుదునయేని ♦ యనలుఁడు నన్నున్.

క. పరికించి సర్వవిధముల, నిరతముఁ గాపాడుఁగాక; ♦ నిర్మలదీప్త్యు
త్కరుఁడైన రవియుఁ జంద్రుఁడు, మరుదధినాథుండు దిశలు ♦ త్రైదేవతయున్.

సీ. పగలునురాత్రియుఁ♦బ్రాక్సంధ్యయును మఱియపరసంధ్యయునన్ను ♦నమలచరితఁ
గా నెఱింగినమాట ♦ కడు సత్యమేయైనఁ గృష్ణవర్త్మయును ర♦క్షించుఁగాక
సర్వవిధంబుల ♦ సతతం బటంచును; బలికి యాజానకి ♦ పావకునకు
వలగొని మదిఁ దన♦వపువుపై నాసక్తి యింతయు లేనిదై ♦ యెంతొభీతి

తే. పుట్టునట్లుగ మండుచుఁ ♦ బొలుచునగ్ని
యందుఁ జొచ్చెను; నటనున్న ♦ యఖిలజనులు
బాలవృద్ధులునుంగూడ ♦ భయము మిగుల
నగ్నిఁ జొచ్చెడునాసీత ♦ నార్తిఁ గనిరి. ౨౮ 5093

[2]చ. లలితవితప్తకాంచనక♦లాపవిభూషితయై నవీనమై
సులలితమై చెలంగి రుచి ♦ శోభిలు బంగరుచాయ నొప్పుని

---

1 సత్యపూతయగు సీత యిటఁ జేసినప్రతిజ్ఞ యామె ధైర్యమును దెలియఁజేయునని తెలియఁదగిన ముఖ్యవిషయ మిట నిదియే. 2 సా తప్తనవహేమాభా తప్తకాంచనభూషణా, పపాత జ్వలనం దీప్తం సర్వలోకస్య సన్నిధౌ-అనిమూ.

స్తులతనువల్లితో నపుడు ♦ చూచుచునుండ సమస్తలోకముల్
జ్వలనునిదీప్తమూర్తి నట ♦ జానకి చొచ్చెను రాము నెంచుచున్. ౩౦౺
చ. అనలునియందుఁ జొచ్చెడుమ♦హీపతిభక్తిపరాయణన్ ధరా
తనయను మూఁడులోకములు ♦ దారుణశోకము నొంది కాంచెఁ; జ
క్కనివిమలాజ్యహవ్యమును ♦ గ్రన్నన వేల్చెడునట్టిరీతి నా
జనకజ యగ్నిలోఁబడియె; ♦ జన్మమునం దొగి మంత్రపూతమై. ౩౧౺ 5095
తే. అనిశమును వేల్వఁబడునట్టి ♦ యాజ్యధార
చందమున హవ్యవాహను♦నందు సీత
పడఁగ స్త్రీలందఱుం గని ♦ పరమశోక
ముల విలాపముచేసిరి ♦ కలఁగుమదుల. ౩౨౺ 5096
సీ *స్వర్గమందున్న ని♦ర్జరులు భూమిందగు గంధర్వులు ఫణిజ♦గమునఁ బొలుచు
దానవులును స్వర్గ♦తలముననుండి శాపమునొంది నరకకూ♦పమునఁ బడెడు
దేవతనుంబోలెఁ ♦ బావకునందును బడుచున్న యాభూమి♦పట్టిఁ గనిరి;
జనకజ యగ్నిహో♦త్రునియందుఁ బడునప్డు వనచరరాక్షసుల్ ♦ వనటఁ దూలి
తే. యద్భుతము గానఁబడునట్టు ♦ లతిరవంబు
చెలఁగ హాహాకృతుల్ గడుఁ ♦ జేసి రిట్లు
సకలరాక్షసదానవ♦సత్తములును
దుఃఖపూరితచిత్తులై ♦ తోఁచి రంత. ౩౪౺ 5097

నూటపందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౦ - వ సర్గము.

బ్రహ్మాదులు విమానారూఢులై రామునిజేరి స్తుతియించుట.

చ. జను లపుడాడుపల్కులను ♦ క్ష్మాపతిచంద్రుఁడు ధర్మచిత్తుఁడై
వినుచు మనంబు దుఃఖమున ♦ వేఁగఁగ బాష్పసమాకులాక్షుఁడై
మనమునఁ జింత చేయుచును ♦ మ్రాన్పడియుండెను గొంత సేపు; య
క్షనికరనాయకుం డగుచుఁ ♦ గ్రాలుకుబేరుఁడు పూన్కిమీఱఁగన్. ౧౺
క. అరికర్శనుఁ డౌయముఁడును, సురపతియు సహస్రనేత్ర♦శోభితుఁడగు నా
పురుహూతుండును రిపుభీకరుఁడగు వరుణుఁడు త్రినేత్ర♦కలితుండగుచున్.
క. సిరివెలయు వృషభకేతనుఁ, దురుబలుఁడును నైన శివుఁడు ♦ నొగిలోకతతిన్
నిరుపమశక్తి సృజించుచుఁ, బరఁగుమహోజ్ఞానినివహ♦వరుఁడగు నజుఁడున్.
తే. వీరలందఱు భాస్కరు♦విధమునఁ దగు
వ్యోమయానంబు లెక్కి య♦ద్దానుభంగి

---

* దదృశు స్తాం త్రయో లోకా దేవగంధర్వదానవాః-అనిమూ. దేవా స్స్వర్గవాసినః గంధర్వాః భూలోకవాసినః దానవాః పాతాళవాసినః-అనివ్యాఖ్య.

దనుజపురిఁ జేరి రామభూ♦ధవునికడకు
వచ్చి; రంతటఁ దముఁ గాంచి ♦ భక్తియలర. ౪ 5101

క. కరయుగము దోసిలించుచు, ధరణిఁ నిలుచున్నరామ♦ధరణీశుని నా
దరమునఁ గనుచుఁ హస్తా,భరణాళిఁ జెలంగుదీర్ఘ♦బాహువు లెలమిఁ. ౫

ఆ పయికి నెత్తి యిట్లు ♦ పలికిరి; [1]శ్రీరామ,భద్ర! నీవు లోక♦వారములకుఁ
గర్తవుత్తముఁడవు ♦ కడుజ్ఞానవిద్వరిష్ఠుఁడవు సీత యగ్నిఁ ♦ బడుచునుండ.

క. ఊరకె యున్నాఁడవు కృప, నీరమణిని గావవలదె ♦ యీవే గాదే
నీరజభవముఖనిర్జర, వారమునఁ శ్రేష్ఠుఁడవయి ♦ వఱలుట రామా!. ౬

ఆ. ఇద్ది నీకె తెలియ ♦ కెట్లుపోయెనో? యష్ట,వసువులందు నీవు ♦ బ్రహ్మవగుచు
నలరుచున్నయట్టి ♦ యాఋతుధాముఁడఁ, వసువుగాఁగ నున్న♦వాఁడ వార్య!,

సీ. త్రిజగంబులకును నా♦దిని గర్త వీవెకా? నీయంతవాఁడవు ♦ నీవె కావె?
యష్టరుద్రులలో మ♦హాదేవనాముంబు గలయష్టముఁడవు సా♦ధ్యులను దలఁప
నైదవవాఁడయి ♦ యలరెడు నావీర్యవంతుఁడ వగుదువు; ♦ వైరిహరణ!
యశ్వులు కర్ణంబు ♦ లగుదురు నీకు సూర్యాబ్జులు నేత్రంబు ♦ లఖిలలోక
తే. ములను సృజియించుటకు ముందుఁ ♦ బ్రళయమందు
జనిమృతులు లేక నీవెగాఁ ♦ గనఁబడుదువు
సర్వవిదుఁడవు నయియుండి ♦ నుర్వి నేమి
తెలియనట్టిమనుష్యుని♦వలె నివు డిట. ౯ 5106

క. జనకజ యగ్నిం బడఁగాఁ, గనుచునుపేక్షింప నేల? ♦ కలదే యీలా
టినియతి యంచని బ్రహ్మో,దినిఖిలలోకేశు లడుగఁ ♦ దేఁకువ మీఱఁ. ౧౦

తే. ధర్మభృద్వరుఁడై తగి ♦ ధాత్రిపతియు
నైన యారాఘవుఁడు త్రిద♦శావతంస
ములను గన్గొని యిట్లని ♦ పలికె నేను;
[2]దశరథాత్మజుఁడననియు ♦ ధాత్రియందు. ౧౧ 5108

సీ. మనుజుండ ననియు న♦న్నును నేను నీరీతిఁ దలపోయుచున్నాఁడ ♦ ధన్యులార
యెవ్వఁడనో? నే న♦దెవ్వరివాఁడనో! యెందుల కిచటికి ♦ నేను వచ్చి
యున్నాఁడనో? యంత♦యును వివరంబుగా భగవంతుఁడైన యా♦బ్రహ్మచెప్ప
వలయునంచుఁ గకుత్థ్సు♦కులమునఁ బుట్టిన యారాముఁడడుగ బ్ర♦హ్మాదులందు
తే. నుత్తముండగు బ్రహ్మాయు ♦ నత్తఱి రఘు
వరుని గన్గొని పల్కె; భూ♦వరవతంస!

---

1. ఇచ్చట విశేషార్థములు పద్యములయం దిమిడియున్నవని గ్రహింపవలయు. 2 ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్, యోఽహం యస్య యత శ్చాహం భగవాం స్తద్బ్రవీతు మే-అనియు. దీనివిశేషార్థ మీపద్యమునఁ గలదు.

సత్యవిక్రమ! వినవయ్య! ♦ సత్యమేను
బలుకువాఁడను వినుతులు ♦ గలుగవిందు. ౧౨౪ 5109

సీసమాలిక:—

*నారంబు లీ వయ♦నంబుగాఁ గల్గి నారాయణుండను ఖ్యాతి♦నంది, లబ్ధ
సకలకాముండవై ♦ ప్రకటకేళీప్రవృత్తుఁడవు గావున జగ♦త్తును సృజించు
టాదియౌ వృత్తుల ♦ నాటఁగాఁ జేయుచు నిత్యలక్ష్మీయుక్తి ♦ నెఱి తగంగఁ
జక్రాయుధుండవై ♦ సర్వత్రవ్యాపించువాఁడవై సంద్ర మ♦హాత్యరీతిఁ
బ్రళయంబునం బొంగి♦వచ్చుచుండఁగ భూమి నుద్ధరింపంబూని♦యొక్కకొమ్ము
గలవరాహంబవై ♦ ఖలులయి భూతభవ్యులగు వైరుల నెల్ల ♦ గెలుచువాఁడ;
యోరాఘవా! మహా♦కారుణ్యవారాశి! నీవక్షరుండవు, ♦ నీవె బ్రహ్మ
వగుదు, విపర్యాస ♦ మందనివాఁడవు తొలుతను నడుమను ♦ దుదను నీవు
వర్తించునట్టి శా♦శ్వతుఁడవు, సర్వలోకముల శ్రేయస్సుల ♦ నమలధర్మ
రూపమునఁ నీవె ♦ యోపరమేశ్వరా! సాధించువాఁడవు, ♦ సర్వవిభుఁడ,
వరయ నాలుగుపురు♦షార్థంబులను నాల్గుభుజములుగాఁ దగ ♦ బొల్చి శత్రు
వులఁ ద్రుంచువాఁడవు, ♦ లలితకాలస్వరూపమయిన శార్ఙ్గచా♦పమును దాల్చు
వాఁడవు, నీవు స♦ర్వములగునింద్రియములకీశుఁడవు, హృత్క♦మలశయనుఁడ,
వక్షరక్షరముల ♦ కరయ నుత్తముఁడవు, గుణవిభవంబుల ♦ నణువుమాత్ర
మైన జయింపరా♦నట్టివాఁడవు, నందకాఖ్యఖడ్గవరంబు ♦ హస్తమందుఁ
దాల్చువాఁడవు, నెల్ల♦తావుల నుందువు, భూభారమును దీర్చు♦ప్రోడ వీవు,
దుష్టుల సమయించి ♦ శిష్టులఁ బ్రోచుచు ధారణశక్తిచేఁ ♦ దనరుదీవు,
దేవసేనాళిప♦తివి, దివ్యజనపదాదులను బాలింతు, వు♦జ్జ్వలతరైక
బుద్ధివి, సత్యరూ♦పుండవు, క్షమవును, దమమువు, జగముల♦తతికిఁ బుట్టు
తావవు, విలయసం♦స్థానమువగుదువు, వజ్రిసోదరుఁడవై ♦ వఱలుదీవు
మధువను దనుజుని ♦ మథియించి శ్రుతులను గాపాడినట్టి వి♦క్రముఁడ వీవు,
శక్రునికృత్యముల్ ♦ సరగఁ జేయుదు వీవు, నిరతిశయవిభూతి ♦ నెగడువాఁడ,
వీనాకు జనకుఁడ♦వేయగుపద్మనాభుండవు, సంగరం♦బున రిపుతతి
నంత మొందఁగఁ జేయు ♦ నట్టివాఁడవు, శరణార్థాశ్రపాదుల ♦ కాకరుఁడవు,
రక్షణోపాయమై ♦ రంజిల్లువాఁడవే యని దివ్యులైన మ♦హామును లొగిఁ
బలుకుచుందురు; వేయి♦పరమశాఖారూపశృంగముల్ గలిగి యే♦న్నేనివిధుల
బోధించు జిహ్వలు ♦ పూర్ణంబులై యుండఁ గర్మపద్ధతుల నీ♦కరణిఁ గనఁగ
నెంచు మహార్షభ♦మే యగు వేదంబ వగుదువు, లోకత్ర♦యంబునకును

* భవాన్నారాయణో దేవః......ఇత్యాదిశ్లోకములకు వ్యాఖ్యాతలు వ్రాసిన యర్థసార మిందు సమగ్రముగాఁ జేర్పఁబడినదనియు నాసొంతము లేదనియు గ్రహింపందగు.

నాదికర్తవును, స్వ♦యంప్రభువును నగుదీవు, ముక్తులకును ♦ నెల్ల నిత్యు
లకు నాశ్రయుండవు,♦సకలంబునకుఁ బూర్వజుండవై మహిమచే♦సొంపుగనుచు
నుందువు; యజ్ఞమ♦నందగ నీవె; వషట్కారమన నీవె ♦ సంతతంబు
నోంకారమన నీవె ♦ యొగి వేదవేదవిద్వరులు నీజననంబు♦మరణము నెఱుఁ
గరు, మఱి నీవనఁ♦గా నెవ్వఁడో యని తెలియరు; నిన్ను యో♦గులు సమస్త
భూతంబులందును ♦ బోలవిశేషించి భూసురులందు గో♦వులకదంబ
మందును దెసలను ♦ నంబరంబునఁ గొండలందు వనంబుల♦యందుఁ గాంతు;
రరయఁగా నీవు స♦హస్రపాదుండవు, శ్రీభూపుఁడవు, శత♦శీర్షుఁడవగు
దీవనంగ సహస్ర♦దృగ్విరాజితుఁడవు, పర్వతయుక్తమై ♦ పరఁగు వసుధ
నితరమహాభూత♦వితతిని ధరియించుచున్నావు రాఘవా! ♦ యుగ్రమైన
దివసప్రళయమున ♦ భువి నాశ మొందంగ సంకర్షణుఁడవయి ♦ జలములందు
సురలు, గంధర్వ ల♦సురులును నివసించు స్వర్మర్త్యముల బలి♦సద్మకమును
గుక్షిని ధరియించి ♦ కోరి మార్కండేయమునిముఖ్యులకు నెప్డు♦కనఁబడుదువు
వక్షస్స్థలము నేను ♦ వసుమతీశ్వర! నీకు జిహ్వ, సరస్వతి ♦ చెలఁగు సురలు
పరమాత్మవైన నీ♦భవ్యరూపంబునయందు రోమములయి♦యుందు రెపుడు;
కనుఱెప్ప మూయుట♦యనఁబడు రాత్రి నేత్రములను దెఱచుట♦యనరుఁబగలు
నీయూర్పులే వేద♦నికరముల్ పలుమాటలేల? నీవే లేని ♦ దేమి లేదు;
జగ మెల్ల నీతను♦వుగ నుండు వసుధాతలము స్థైర్యమును నీదె ♦ యమరవంద్య!
యగ్నితాపమె కోప♦మగును జంద్రప్రసాదమె రామ! నీప్రసా♦దమగుమఱియు
శ్రీవత్సమే నీకుఁ ♦ జెందిన గుఱుతగు; మూఁడడుగులచేత ♦ ముజ్జగముల
నీవు త్రివిక్రము♦పావనమూర్తివై కొలిచి చేకొంటివి ♦ బలియధీన
మునునుండి; మఱియు నా♦తనిని బంధించి దేవేంద్రునిలోకత్ర♦యేశ్వరునిగ
నొనరించితివి; మఱి ♦ *యుర్వీతనూజ యీసీత లక్ష్మియె యగు ♦ శ్రీవిభుఁడవు
నీవె, దేవుఁడవును, ♦ భావికాలంబున జనియించు కృష్ణుండ♦వును బ్రజాధి
పతియును నగుదువు ♦ పాపాత్ముఁడౌ రావణాసురువధియించు ♦ నాసఁ బూని
మనుజదేహంబుఁ జొ♦చ్చినవాఁడవిందునో ధర్మభృద్వర! రామ!♦దయనుమాకు
నయి యిది నీపూని♦నట్టి యీపని కృతంబయ్యె రావణుఁ డంత ♦ మందె నింక
సంతుష్టుఁడవయి నీ♦స్వస్థలమున కుద్గమింపుము రామ! య♦మేయబలము

తే. నీకుఁ దగు, నీదువిక్రమ ♦ మాకరణి న
మోఘ మగు నీపరాక్రమ♦మును నమోఘ

---

* సీతా లక్ష్మీ ర్భవాన్ విష్ణు ర్దేవః కృష్ణః ప్రజాపతిః-అనిమూ. కృష్ణః భవిష్య త్కృష్ణోవ తారశ్చ త్వ మేవేత్యర్థః-అనివ్యాఖ్య.

మిట్టి నీదర్శనము వ్యర్థ ♦ మెట్టు లగును
నిను నుతించుట సార్థక♦మనఁగఁ దగును. ౩౦ 5110

క. గురుఫలవంతము లేయుగుఁ, బరికింపఁగ నీపదాబ్జ♦భక్తులగు మహా
పురుషులు సత్ఫలముల న,త్వరముగ నొందుదురు భూప♦వర! గుణధామా!.

క. పురుషోత్తమునిఁ బురాణుని, నిరుపమ తేజస్సమగ్రు ♦ నిను నిశ్చలమై
పరఁగెడు భక్తిఁ దలంచిన, స్థిరభోగము లిందు నందుఁ ♦ జెందుదురు గదుఁ.

క. శ్రుతిసిద్ధమై పురాతన, మితిహాసాత్మకమునైన ♦ దిది గావున నీ
నుతిఁ దలఁతు రెవరు వారలు, క్షితిఁ బుట్టనిపదమునందుఁ ♦ జేరుదు రధిపా.

నూటయిరువదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౧ - వ సర్గము.

{ అగ్నిపురుషుఁడు సీతను దెచ్చి రామునకు సమర్పింప సంతోషమున రామునఁడు పరిగ్రహించుట. }

చ. అని యిటు బ్రహ్మ యారఘువ♦రాన్వయమౌళినిఁ గాంచి పల్కుచ
క్కనిశుభవాక్యముల్ వినుచు ♦ నాజ్వలనుండు విదేహరాజక
న్యను దనయంకభాగమున ♦ నావృతిమై నిడుకొంచు లేచి వ
చ్చెను జితినుండి; యాచితిని ♦ జెచ్చెఅ నట్టిటు త్రోయుచున్ దమిన్. ౧

చ. మనుజశరీర మొప్ప సతి ♦ త్మాతనయన్ జనకాత్మజాత సీ
తను గ్రహియించి వేగ కపి♦తల్లజు లచ్చెరు వంద నుద్గమిం
చెను; దరుణార్కచందమునఁ ♦ జెల్వ వహించుచుఁ జారుతప్తకాం
చనమయభూషణావళులఁ ♦ జక్కఁగఁ దాల్చి మహారుణాంబరం
బును ధరియించి వంకరగఁ ♦ బొల్చెడునీలశిరోజముల్ తగన్. ౩ 5115

క. ధరియించినమాల్యము లా,భరణంబులు వాడి వేఱు♦భంగిం గాకే
సురుచిం గాంచుచు ముందటి,కరణిం దగ నిష్కళంక♦కన్రుహృదయయై. ౪

క. తనరెడుజానకి నొడి నిడు,కొని హవ్యవహుండు రాజ♦కుంజరున కొసం
గెను; లోకసాక్షియగు నా, ధనంజయుం డిట్లు పల్కె ♦ ధరణీశునితోన్. ౫

*చ. మును నను జొచ్చియున్న నృప♦ముఖ్యకుమారిక నీకళత్ర మీ
వనిత యిదో కనుంగొనఁగఁ ♦ బాపము సుంతయు లేనిదాఁ జుమీ!
కనుక గ్రహింపుమీ జనక♦కన్యకయుం దఘు మించుకేని లే
దనుచు నెఱింగియున్ గొఱఁత ♦ యారయ శీలము నొందకుంటకై. ౬

సీ. నాయందుఁ జొచ్చుచం♦దము నొనరించితి నెంతయాచారర♦తాంతరంగుఁ
డవు సీత యీమె వా♦గవయువంబునఁ గాని మనసుచే సంకల్ప♦మునను నేత్ర

---

* ఏషా తే రామ వైదేహీ పాప మస్యా నవిద్యతే-అనిమూ. దీని వాస్తవార్థ మిట సువ్యక్తమని గ్రహింపందగు.

మున నిన్ను మాని యెం♦డునరునియందు వర్తించిన యదిగాదు ♦ దివ్యశీల
యగుఁ జుమీ; సమ్మతి♦నందక యతఁడెట్లు కొనిపోయెనందువా? ♦వనమునందు
ఆ. నీవు లేనితఱిని ♦ నీవనితామణి, దీనయగుచు వివశ♦యై నితాంత
భయమునొందియుండఁ♦బాసిరావణుఁడాత్మ,విక్రమమునమిగులు♦వెడఁగుగాన.
క. జనశూన్యవనమునుండియె, కొనిపోయెన్ బలిమి; నిట్లు ♦ కొని చని సౌధం
బునఁ బదిలముగా నునిచి స్వ,కనుజాంగనలన్ వికార♦దారుణతనులన్. ౭
తే. చుట్టు కావలియుంచి య♦ట్టెట్టు బాధ
పఱచినను నీమె నీయందె ♦ భావముంచి
త్వత్పరాయణయై యుండె; ♦ దానవుఁ డతఁ
డెంత యాశను గొలిపిన♦నెటు లనినను. ౮ 5121
క. నిను ధ్యానించుచునుండెను, గన దేపాపంబు నిట్టి ♦ కర్మము శుద్ధం
బును నైన భావముంగల, వనితామణినిన్ గ్రహింపు♦బదులనకు మిఁకన్. ౯
క. నే నీకాజ్ఞాపించెద;, నానరపతి మాటనేర్పు ♦ నయధర్మములన్
జానుగ నెఱిఁగినవాఁడగుఁ, గాన ధనంజయుఁడు చెప్పు ♦ గాదిలిపలుకుల్. ౧౦
చ. విని తనకాంత సాధ్వియని ♦ వేల్పులముందటఁ బల్కియుంట కా
త్మను మునమొంది యట్టివని♦తామణి నిట్లు కలంచితింగదా
యని వెత బాష్పవారినిభృ♦తాయతలోచనుఁ డౌచు నూరకే
జనకజ వీడినాఁడ నని ♦ చాలఁ దపించె ముహూర్త మాత్మలోన్. ౧౧
ఆ. అగ్ని యిట్లు పలుక ♦ నమితతేజుఁడు గాంతి
యుతుఁడు దృఢపరాక్ర♦మోగ్రుఁడగుచుఁ
బరమధార్మికుఁడయి ♦ భాసిలు రాముఁ డి
ట్లనియె; నసురవర్య ♦ నతనిఁగాంచి. ౧౨ 5125
చ. జనకజ ముజ్జగంబులను ♦ జక్కవచింపఁగ నర్హయౌ నుతిం
గనఁదగు దోషశూన్య యనఁ ♦ గాదననేల నిజంబె యైన యీ
వనిత శుభాత్మురా లసుర♦వర్యనిశాంతిపురంబునందు నుం
డినయదిగా చిరంబు ధర♦నిందయుఁ గల్గఁగవచ్చుఁ గావునన్. ౧౩ 5126
తే. నేను సీతఁ బరీక్షింపఁ ♦ బూనకయె ప
రిగ్రహముచేసి యుండిన♦రీతిఁ గాంచి
జనులు దశరథుకొడుకు కా♦మనిరతుండు
బాలిశుండును నగునని ♦ పలుకఁ గలరు. ౧౪ 5127
చ. జనకతనూజకుం బలుకఁ♦జాలు నెవండిటు లుండఁజెల్లు నం
చనవరతంబు నాపయినె ♦ యాత్మ చెలంగఁగ నామనంబురీ
తిని జరియించుచున్ జనను♦తిం గనునంతటి భక్తురాలెయై
తనరు నటం చెఱుంగుదును ♦ దథ్యముగా సుగుణైకభూషణా!. ౧౫ 5128

తే. సత్యసంశ్రయుఁడను గాన ♦ జగములందు
మూఁట విశ్వాసము చెలంగ ♦ ముగ్ధ యగ్ని
బడుచునుండ నుపేక్షను ♦ స్వాంతమందుఁ
జెందినాఁడను నాయతా♦క్షి యగు సీత. ౧౬ 5129

క. తన తేజంబున రక్షణ,మును గనుచుండునది యిట్టి♦ముగ్ధను మీఁఅం
గను జాలునె యాదనుజుఁడు, వననిధికిన్ వేల దాఁట ♦ వశమే యెపుడున్.

క. ధరణీసుత నించుకయు న,మరవైరికిఁ జెనకరామి ♦ మహితగుణాధి నీ
తరుణిని మనమునయందును, బరికించి యతండు పరిభ♦వముఁ గనఁజేయన్.

తే. ఇంచుకంతయుఁ జాలఁ డ♦హీనములగు
జ్వాలలన్ మించు నగ్నినె♦వండు తాఁకఁ
గలఁడు? రావణుసౌధంబు ♦ గాంచి యందు
వెలయు నైశ్వర్యముల నెట్లు ♦ విడుచు ననిన. ౧౮ 5132

క. దనుజాంతఃపురమునఁ గల, యనూనభాగ్యంబు సీత ♦ కర్హ మెటులగున్
ఘనమగు నాభాగ్యమె యె,ట్లన సూర్యునికంటె ఛాయ ♦ యన్య మెటులగున్.

క. ఆలాగుననే నాసతి, యీలలనామణియు నన్ను ♦ నెపుడు విడువఁగాఁ
జాలదు ముల్లోకంబుల,లోఁ బరిశుద్ధురాలు ♦ లోలాక్షి యిదా. ౧౯

క. కనుకనె యీజనకాత్మజ, ఘనబుద్ధికిఁ గీర్తి విడువఁ ♦ గానియటులు నా
కును విడువరానిదా నీ,వనితామణి; మీరు పూజ్య♦వర్తనులు గదా?. ౨౦

క. హితము నుపదేశించుచు నీ,గతి నెయ్యముఁ జూపువారు ♦ గావున మీవా
కృతతులు శుభకరములు నే, నతిశయమోదమునఁ జేయ ♦ నగుఁ దప్పకయే.

చ. అని యిటులారఘూత్తముఁ డ♦జాదులతో వచియించి సద్బలం
బునఁ జెలువారు వారు తన♦పొంకపుఁ గృత్యములన్ నుతించుచుం
డ నిరతమున్ సుఖార్హము మ♦నంబు ముదంబునఁ బొంగఁ బ్రేయసిన్
జనకతనూజఁ దీసికొని ♦ సన్నిధికిన్ సుఖమొందుచుండెఁ దాన్. ౨౨ 5137

నూటయిరువదియొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౨౨ - వ సర్గము.

శివుఁడు దివ్యరూపధరుండగు దశరథుని రామునకుం జూపుట.

చ. జనపతి మంగళాస్పదము ♦ చారుతరంబును నైనరీతిఁ జె
ప్పినవచనంబులన్ విని గ♦భీరమనస్కుఁడు శంకరుండు రా
మునివచనంబుకంటె శుభ♦ముం గలిగించెడురీతిఁ బల్కె ని
ట్లని రఘురాముతోడ; నసి♦తాంబుజనేత్ర! మహాభుజా! విభూ!. ౧ 5138

క. గురుతరవక్షా! శత్రుని,కరశిక్షా! రామచంద్ర! ♦ కార్ముకధరవ

ర్య! రమానాయక! మావి,స్ఫురభాగ్యమునన్ దురాత్ము ♦ సురరిపువిభునిన్. ౩

క. అని వధియించితివి గదా, విను లోకంబులకు దనుజ♦వీరునివలనం
గనుపట్టివృద్ధిపొందిన, పెనుభయ మనుధ్వాంత మిపుడు ♦ పృథుబల! యనిలోన్.

చ. దనుజుని నీవు చంపుటను ♦ దద్దయుఁ బాసె; మహాబలా! యయో
ధ్యను గనఁబోయి దీనుఁడగు ♦ నాభరతుం దమి నూఱడించి నీ
జననిని నిమ్మహాకృతికి ♦ సాంద్రతరంబగుమూలమై యశం
బును గనినట్టికైకను స్వ♦పుత్రుని నీకిటు లొప్పగించి నె
మ్మనమునఁ గుందుచున్న యుల ♦ మానినిఁ బ్రీతి సుమిత్ర నీ వటన్. ౪ 5141

చ. కనుఁగొని భూరిరాజ్యము న♦ఖండపరాక్రమ మొప్పఁగా గ్రహిం
చి నిఖిలమిత్రసంతతికిఁ ♦ జెల్వగు మోదముఁ గూర్చి పుత్రరా
జిని గని యాత్మవంశమును ♦ జేరినకోరిక శాశ్వతంబుగా
గను వెలయించి వాజిమఖ♦కార్యముఁ దృప్తిగఁ జేసి భూమిలోన్. ౫ 5142

*క. అనుపమయశమును గని విప్రనికరమునకున్ ధనంబుఁ ♦ బరమప్రమదం
బున నిచ్చి స్వీయలోకం,బునకున్ రాఁదగును జుమ్ము! ♦ భూమిపతీంద్రా!. ౬

క. జననాథ! మనుజలోకం,బున నీకున్ గురువు సుయశ♦మునఁ బొల్చుచు నుం
డిననీజనకుఁడు దశరథ,జనపతి యిదె వ్యోమయాన♦సంగతి నిటకున్. ౭ 5144

క. అరుదెంచియున్నవాఁ డీ,తరుణంబునఁ జూడు; సిరులఁ ♦ దళుకొత్తెడునీ
ధరణీశుఁడు తనయుఁడవై, యురుగుణములఁ గీర్తిచేత ♦ నొప్పిననీచేన్. ౮

క. తరియింపఁ జేయఁగాఁబడి, సురలోకము నొందె; నీవు ♦ చొక్కపుఁబ్రేమన్
బరఁగెడు లక్ష్మణుఁడు నమ,స్కరణము గావింపుఁ డనిన ♦ శంకరుపలుకుల్. ౯

చ. విని రఘురామలక్ష్మణులు ♦ వేడ్క విమానముశృంగమందు నొ
ప్పినపితకుం బ్రణామములఁ ♦ బ్రీతి నొనర్చిరి; భూధవుండు త
మ్ముని సుగుణాఢ్యుఁ గూడి ముద♦ముం జెలువారఁగ స్వీయకాంతిచే
తను దగి నిర్మలాంబరముఁ ♦ దాల్చిన తండ్రినిఁ గాంచె నంతటన్. ౧౦ 5147

సీ. వ్యోమయానంబునం ♦ దుత్తమాసనమున నలరుమహాబాహు ♦ వాదశరథుఁ
డాత్మజు రాఘవు ♦ నాత్మజీవితములకంటెను బ్రియతరుఁ ♦ గాంచి మిగుల
హర్షంబు నొందుచు ♦ నంకమ్మునం జేర్చికరముల సాఁచి వే ♦ కౌఁగిలించు
కొని యంత నతని కీ♦ట్లనియెను; రాఘవా! నిను నెడఁబాసినం♦దునను నాకు

తే. స్వర్గమును దేవమునికృత♦సత్కృతులును, మెచ్చఁదగినవిగా లేవు ♦ పొచ్చె మిద్ది
కాదు సత్యంబుపై నేను ♦ గడఁక నొట్టు,పెట్టిచెప్పెద; శాత్రవ♦బృంద మీవు.

---

* బ్రాహ్మణేభ్యో ధనం దత్వా త్రిదివం గంతు మర్హసి-అనియు. ఇటఁ ద్రిదివమనఁగా వైకుంఠమని యర్థము చెప్పక తప్పదు. బ్రహ్మాదిస్తుతియే యీయర్థము తోఁపఁ జేయును.

చ. అని వధియించి యీవనము♦నందు వసించెడు కాలమెల్లఁ జ
క్కనివిధిఁ దోఁచి నిండుమదిఁ ♦ గ్రాలెడుమోదముతోడ నుండ నిన్
గనుఁగొనఁ బ్రీతి మిక్కిలియుఁ ♦ గల్గెను; *మాటలయందు నేర్పునం
దనరు ప్రియాత్మజా! పురముఁ ♦ దాఁటఁగ నిన్నును బంపు నత్తఱిన్. ౧౪

తే. కైక యేమేమిమాట ల♦క్కఱను బల్కె
నవ్వి యన్నియు విస్మృతి ♦ నందకున్న
వాత్మ బాధించుచునె యున్న ♦ వన్న; నీవు
లక్ష్మణుండును దమిఁ గుశ♦లముగ నుంట. ౧౫ 5150

క. కనుఁగొని కౌఁగిట నిడుకొని, తనివారఁగఁ గంటిఁ గానఁ ♦ దద్దుఃఖంబున్
గనకున్నవాఁడఁ దుహినం,బునుండి భానుండు విడిన♦పోలిక నేనున్. ౧౬

తే. దుఃఖముక్తుఁడనైతిని; ♦ ధూతపాప!
తనయవర్య! యష్టావక్రుఁ♦డను మునివరుఁ
డొకమహాసభయందుఁ గ♦హోళకుఁడను
బాడబుని నుద్ధరించిన ♦ వడువునఁ దమి. ౧౭ 5152

తే. మహితచిత్తుఁడవగుచు నా♦త్మజవరుఁడవు, నయిన నీవును సత్యపా♦శాభిబద్ధుఁ
డయిన నన్ను నసత్యదో♦షాబ్ధినుండి, దాఁటఁ జేసితివి; పురుష♦తల్లజమణి!.

క. సురవరులే రావణుసం,గరమున వధియింపనట్టి ♦ కార్యంబుల న
త్తరుణమున నొనర్చిరె యని, యరసి కనుంగొంటి నిపుడె ♦ యార్యవతంసా!.

క. పరమర్దన! కౌసల్యయు, నరణ్యమునుండి యింటి ♦ కరుదెంచిన ని
న్నురుముదమునఁ గనఁగల ది,త్తరుణమునఁ గృతార్థురాలు♦తథ్యము సుమ్మీ!.

చ. పురమున కేగి రాజ్యమును ♦ బూనఁగ నీవభిషేకమున్ మహా
త్తరమహమందుఁ బొల్చి వసు♦ధాపతివై యలరారుచుండ నె
వ్వరు గనువారొ వేడుకల ♦ వారె కృతార్థులు సుమ్ము; నీపయిం
గర మనురాగముం గలిగి ♦ గాఢబలుండయి శుద్ధవృత్తియై ౨౦ 5156

తే. ధర్మవర్తనుఁడయి ధాత్రిఁ ♦ దగుభరతుని
నీవు కలియఁగఁ జూడంగ ♦ నేనుగోరు
వాఁడ నప్పని నొనరింప♦వలయు; సౌమ్య!
బుద్ధిశాలి లక్ష్మణుఁడును ♦ బూతసీత. ౨౧ 5157

క. నీవును వనమున వాసము, బావనమతిఁ జేయుచుం గ♦పట మింతయు లే
కీవిధిఁ జతుర్దశాబ్దము, లోవీరా! పుచ్చితిరి మ♦హోద్యమ మలరన్. ౨౨

క. ఒనరించిన ప్రతినయు ఫల,మును గాంచెను దితిజవితతి♦ముఖ్యుని యుద్ధం
బునఁ జంపి సురల సంతస,మును గనఁ జేసితివి; రిపుస♦మూహార్తికరా!. ౨౩

---

* వాక్యాని వదతాం వర-అనిమా.

క. కృతమయ్యెఁ గార్య మెల్లను, వితతంబగు శ్లాఘ్యయశము ♦ వెలయించితి వీ
క్షితినింక రాజవై సహ,జతతియుతిని నాయు వీవు ♦ చాలం గనుచున్. ౨౪

క. ధరనేలుము యంచన రఘు,వరుఁ డామాటలను వినుచు ♦ బద్ధాంజలియై
కరమనురాగంబున ని,వ్వరుసన్ వచియించెఁ; దండ్రి! ♦ వరధర్మజ్ఞా!. ౨౪౪

చ. వనమున కీవు రాఘవునిఁ ♦ బంపుదువేని నిన్ భవత్తనూ
జుని విడనాడువాఁడ నను♦చున్ శపథంబును గైకఁ గూర్చి చే
సినతరుణంబునన్ వినితి ♦ శ్రీజనకా! యలకైకయందుఁ ద
త్తనయునియందునుం గరుణ ♦ తప్పక యుంచుము రాజచంద్రమా!. ౨౫౪

తే. ఘోరమగుశాప మది కైక♦కున్ భరతున
కంటకుండెడునట్లు ద♦యమెయిఁ గానఁ
బఱపుఁ; డని కేలుమోడ్చి ని♦ల్వఁబడియున్న
తనయునిం గని దశరథ♦ధరణిపతియు. ౨౬౪ 5163

క. కాని మ్మట్లనుచు సుమి,త్రానందను గౌఁగిలించి; ♦ తాఁ బలికెఁ; గుమా
రా! నీవు రామునకు నా,జానకికిన్ సేవచేసి ♦ సాధుమనీషన్. ౨౭౪ 5164

తే. నామనస్సున కెంతో సం♦తసము గల్గఁ
జేసితివి ధర్మఫలము నిన్ ♦ జెందెఁ జుమ్ము;
రాముఁ డలరిన నీకు ధ♦ర్మంబు ధర వి
శాలయశము సుఖంబును ♦ జాలఁ గల్గు ౨౮౪ 5165

తే. గొప్పతనమును నీకుఁ గ♦ల్గును; సుమిత్ర
కెలమిఁ గూర్చుకుమార! నీ ♦ వెపుడు రాఘ
వునినె సేవించుచుండుము ♦ గనుదు శుభము
సర్వలోకములకును గు♦శలముఁ గూర్చ. ౨౯౪ 5166

క. *నిరతంబుఁ దలఁచు నీరఘు,వరుఁ డీయింద్రాదిదివిజ♦వరులును లోకో
త్కరవాసులు సిద్ధులు మఱి, పరమర్షులు మహితచిత్తుఁ ♦ బరమపురుషునిన్.

క. వరదుని రాముని గొల్చుచు, నిరతము పూజింతు; రతుల♦నియతా! దేవో
త్కరముల కంతర్యామియు, నిరుపమ మవ్యక్తమునయి ♦ నెగడుచు మిగులన్.

సీ. షడ్భావరహిత మ♦క్షరమును నయి తగు నా బ్రహ్మమే రాము♦నాకృతిఁ గొని
యవతరించినదని ♦ యజముఖుల్ చెప్పుదు; రీవు రామునకు నా♦యిలసుతకును
భక్తితో శుశ్రూష ♦ పరసుప్రియంబునఁ జేయుటవలనను ♦ న్యాయధర్మ
ముల నాచరించిన ♦ యలఘుకీర్తిని గాంచితి వని ధర్మాత్ముఁడై ♦ దీర్ఘబాహుఁ

ఆ. డైన దశరథుండు ♦ మౌనియై తనప్రోలఁ, జేతు లొగ్గి నిల్చి ♦ ప్రీతినున్న
లక్ష్మణునకుఁ జెప్పి ♦ లలనామణిన్ సీతఁ, గని శుభోక్తి నిట్టు ♦ లనుచుఁ బలికె.

---

* అభిగమ్య మహాత్మాన మర్చంతి పురుషోత్తమమ్-అనియూ.

క. నిను వదలితి నంచను రా,ముని మాటల కల్గరాదు ♦ ముగ్ధా! చరితం
బును శుద్ధంబుగ జగముల,కును గనఁబఱపంగ మేలు ♦ గోరి విభుఁ డిటుల్.

క. ఒనరించెను సుభ్రూ! సే,వను బతి కొనరించు నీదు ♦ భక్తిఁ గుఱిచి యే
మనియును జెప్పం బనిలే,దు నీకు నట్లైన నేను ♦ దోయజనేత్రా!. ౩౫ 5171

ఆ. పెద్దవాఁడ నగుటఁ ♦ బ్రియము వచింపనౌఁ, గానఁ బలుకువాఁడ ♦ నీవృపుండె
పరమదైవ మనుచు ♦ భావింపుమునియిట్లు, దశరథుండు తనదు ♦ తనయులకును.

ఆ. కోడలకును జెప్పి ♦ కోర్కి విమానంబు,నందుఁ దేజరిలుచు ♦ నమరవిభుని
లోకమునకుఁ బోయెఁ ♦ బ్రాకటయశ మొప్ప,నందఱౌర! యనఁగ ♦ నతిముదమున.

నూటయిరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౧౨౩ - వ సర్గము.

దేవేంద్రుఁడు మృతులగు కపుల బ్రతికించి స్వర్గమునకుఁ బోవుట.

చ. సురపతిలోకభోగములఁ ♦ జూడఁగఁ బంక్తిరథుండు వోవ ని
ర్జరపతి చాలఁ బ్రీతుఁడయి ♦ రాముని ప్రాంజలియై యడంకువం
బరఁగినవానిఁ గాంచి యిటు ♦ పల్కెఁ బరంతప! రామ! యప్పుడ
ధ్వరమున మేము నిన్గనుట ♦ ధన్యము సార్థకమయ్యె నింతకుఁ. ౧౪ 5174

చ. మనమున సంతసించితి మ ♦ మర్త్యుల మెల్లను గాన నీమనం
బున నెది గోరఁబూనెదవొ ♦ పొంకముగా వచియింపుమన్న నా
తని నుడు లాలకించి తన ♦ తమ్ముఁడు లక్ష్మణుఁడుఁ ధరిత్రినం
దనయును దాను గేల్మోడిచి ♦ తత్పరతఁ వచియించె నీగతిఁ. ౩ 5175

క. సురవర! నాకైన్షుపుఁశిమను, బరఁగెడు నీవలరు దేని ♦ వారక నాపై
సురుచిరమాముకవాఁఛను, గరుణాకర! పల్కువాఁడ ♦ గర మనురక్తిఁ. ౪

తే. దాని సత్యముగాఁ జేయఁ ♦ దలఁపవయ్య;
నానిమిత్తము విక్రమ ♦ మూని యుద్ధ
మందు మృతులయి *యమపురి ♦ కరిగినట్టి
హరిగణంబెల్లఁ బ్రాణము ♦ లలర లేచి. ౫ 5177

క. తిరుగ నొనర్పుము; కపు లె,వ్వరు నాకుం బ్రియము లైన ♦ వారిం జేయం
గర మనురక్తులునై యని, మరణమును గణింపకయె య ♦ మానుషశక్తిఁ. ౬

చ. తనయుల భార్యలఁ వదలి ♦ దారుణసంగరమందుఁ జచ్చిరో
వనచరు లట్టివారలు భ ♦ వత్కృపచేతను లబ్ధసంజ్ఞులై

---

* యే గతా యమసాదనమ్ - అనియూ. యుద్ధమృతులకు యమలోకమా యని ప్రశ్నింపరాదు. ఇచట యమలోకమనఁగాఁ బరలోకమని యర్థ మూహింపఁదగు.

తనయుల భార్యలం గలసి ♦ తద్దయు వేడుక నుండఁ జేయుమీ
నిను నిదె వేఁడువాఁడ నిదె ♦ నెమ్మిని గూర్చువరంబు నా కిలన్. ౬౹ 5180

తే. మానదా! కపిభల్లూక♦మండలములు, నంతయును బీడ లేక యా♦వంత యేని
వ్రణకృతార్తిని బొందక♦బలపరాక్రమముల సంపన్నులై యుండ♦మమత నేను.

క. కనుఁగొన గోరెద; మఱియును, వనచరు లెందుండు రందు ♦ వాసవ! కాలం
బునుగాని తఱిని ముఖ్యము, లనఁబడు ఫలమూలములు వ♦నావళులందున్. ౮

క. కలుగన్ వలయున్ నదులు వి,మలజలముల నుండవలయు; ♦ మానక యని యి
ట్టులు మహితాత్ముఁడు శ్రీరఘు,కులమణివచియించు నుడులఁ♦గోర్కెన్ వినుచున్.

క. సురపతి ప్రీతిం దగునా, వరవాక్యములఁ బల్కె నిట్లు; ♦ వసుమతినాథా!
కరచరణాదులు పూర్వము, వరుసం జెలువొందునట్టి ♦ భంగి నొనర్పన్. ౯౹

క. మృతులయి పరలోకము సం,గతిఁ గాంచినవారి నెల్లఁ ♦ గడఁగి పునర్జీ
వితులుగఁ జేయఁగవలయును, క్షితిపా! వర మిద్ది నీవు ♦ చిత్త మలరఁగన్.

తే. అడిగితివిగాన నిది గొప్ప♦దగువరంబు
సుమ్ము నేఁ దొల్త నొకమాట ♦ నెమ్మిఁ బలికి
మఱొకపద్ధతిగా నింత♦వఱకుఁ బల్కి
నదియె లే దట్టులౌట ని♦య్యది ఫలించు. ౧౦౹ 5185

సీ. దనుజులచేత యు♦ద్ధంబున ఛేదితకరచరణానన♦కాండులైన
భల్లూకగోపుచ్ఛ♦వనచరుల్ మరల జీవించి లేవంగల ♦ రంచితముగ;
వారలెల్ల నేబాధ ♦ నందక నిర్వ్రణులయి బలపౌరుషా♦ఢ్యతను లగుచు
నిదురించి లేచున♦ట్లు దగ లేవంగల రందఱు మిగుల నా♦నంద మొంది

తే. తమసఖులతోడ బంధుసం♦తతులతోడ, జ్ఞాతినిజజననికరసం♦సర్గ మొంది
యుండఁగలరు సుఖంబుగ; ♦ నోధనుర్ధ,రవర! వీరు వసించు ధ♦రాతలముల.

క. తరువు లకాలంబుననున్, వరసుమచిత్రితము లౌచు ♦ స్వాదుఫలములం
బరఁగుచు వెలయును నదులును, నిరతము నిర్మలజలముల ♦ నిండి చెలంగున్.

క. వనచరులు గాయముల నుం,డినయంగము లొప్పువారు ♦ నిర్వ్రణములుగాఁ
దనరారుతనువు లొప్పం,గను బొల్తు రటంచు దివిజ♦కాంతుఁడు పలికెన్.

క. అంతట మృతులగు కపివర,సంతతు లాయుద్ధభూమి ♦ సంగతి విడి సు
ప్త్యంతమున లేచినట్లుగ, వింతగ లేవంగఁ బ్లవగ♦వీరులు వారిన్. ౧౫౹

తే. తారు మృతినొందకుంట నెం♦తయును వేడ్కఁ
గాంచి యీరీతి లేచుట ♦ గలిగె నెట్లు?
వింత యిది యేమి యని చాల ♦ విస్మయంబుఁ
గనిరి శత్రునిదయ బ్రది♦కిన కపు లొగి. ౧౬ 5190

క. చనుదెంచి రామునకు వం,దనముల నర్పించి; రయ్యు♦దనున సురవరుల్
జనవిభుఁ డిష్టార్థంబులఁ, గని ముదమును బొందుచుంటఁ ♦ గాంచి వినీతిన్.

క. నతికర్త్యుఁడైన యారఘు,పతినిం దోలుదొ_ల్తఁ బొగడి ♦ పలికి రపుడు భూ
పతితమ్ముఁడు వినుచుండఁగఁ;, గృతకృత్యుఁడ వైతి వింక ♦ క్షితిపతిచంద్రా!

క. చనవయ్య యయోధ్యకు నీ,వనచరుల నివాసములకుఁ ♦ బంపుము నీయం
దనురక్తయయి తపస్విని,యును నగునీసీత నుదివి ♦ నూఱడిలంగన్. ౧౮

తే. అనునయింపు పరంతపా! ♦ యనుజుఁడు మహి
తాత్ముఁడునగు శత్రుఘ్నుని ♦ నంబలను ద్వ
దీయశోకంబు నొందుచు ♦ న్యాయవృత్తి
వ్రతముఁ బూనిన నీతమ్ము ♦ భరతుఁ గనుము ౧౯ 5194

క. విను మీ వభిషిక్తుఁడవై, జనులను బౌరులను మిగుల ♦ సంతసమును బొం
దనుజేయు మనుచు సుర లా,జనపతిపత్నులు యొద్ద ♦ సమ్మతిఁ గొనుచున్.౨౦

చ. ఖరకరునట్లు కాంతులను ♦ గ్రాలువిమానములందు నెక్కి వే
యరిగిరి స్వర్గసీమ; కట ♦ నారఘురాముఁడు ముద్దుతమ్ముతో
సురలకు మ్రొక్కి వానరుల ♦ శుభ్రయశస్కుల విశ్రమింప న
త్తరుణమునందె యాజ్ఞ యిడె; ♦ దారుణసంగరమందుఁ బూనికన్. ౨౨

చ. అరుల జయించి కీర్తిఁ గని♦నట్టి మహాకపిసైన్య మెల్ల న
త్తరుణమునన్ ముదంబుఁగని ♦ తద్రఘువర్యులపాలనంబునన్
గరమును గాంతివెల్లుచును ♦ గంజవిరోధిని గూడి రాత్రియొ
వ్వరున వెలుంగు నట్టులుగ ♦ భాసిలుచుండెను గారవంబునన్. ౨౩ 5197

నూటయిరువదియేఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౨౮ - వ సర్గము.

రాముఁడు విభీషణుని ప్రార్థనకు బదులు చెప్పి పుష్పకమును దెమ్మని యాజ్ఞాపించుట.

చ. వనజభవాదిదేవతలు ♦ వచ్చి గృహంబుల కేగ నాఁటిరా
త్రిని బరమాదనుం డహిమ♦దీధితి తేజుఁడు నిద్రవోయి చ
క్కనిమది మేలుకొన్నతఱిఁ ♦ గాంచి విభీషణుఁ డంజలిం దగం
బొనరుచుచున్ జయం బడిగి ♦ పూతవచస్సులఁ బల్కె; రాఘవా!. ౧ 5198

సీ. స్నానంబునకుఁ దగు♦జలములఁ గుంకుమాద్యంగరాగమ్ముల ♦ నంబరముల
నాభరణముల ది♦వ్యములగు చందనంబులబహుసుమహార♦ములను సిద్ధ
పఱచియున్నాఁడను ♦ బద్మనిభేక్షణలయి చక్కఁ గైసేయ ♦ నర్హలైన
కాంతలు చనుదెంచి ♦ కాచియున్నారు నీ వ్విధివంతముగ కన్ను♦విమలజలము

తే. లను దమిఁ స్నానమొనరింతు ♦ రనఘ! యిద్ది
నను గృపంజూచుటకె కావు♦నను మదీయ
వాంఛ దీర్పంగ గ్రహియింపు ♦ వానినెల్ల;
నను విభీషణుఁ గని పల్కె ♦ మనుజవిభుఁడు. ౮ 5199

క. దనుజేంద్రా! సుగ్రీవా,దినిఖిలకపివరుల నస్మ♦తిం బిల్వుము మ
జ్జనమొనరింపఁగ నేలన, వినుమా! గురుబాహుఁడగుచు♦వెలయుభరతుఁడుఁ.

చ. మనమునఁ దోఁచుచుండు సుకు♦మారుఁ డతండగుఁ గుఱ్ఱవాఁడు నా
కు నిఖిలరాజ్యసంపదలఁ ♦ గూర్పు సుఖోచితుఁడయ్యు సద్వ్రతం
బును గొనియున్నవాఁడు గుణ♦ముఖ్యుఁడు ధర్మమనస్కుఁ డెంతయుఁ
వినయగుణైకభూషితుఁడు ♦ విశ్రుతకీర్తియుతుండు శాంతుఁడుఁ. ౫౩ 5201

తే. మఱియుఁ బదునాల్గువర్షముల్ ♦ నెఱి జరగఁగ
నేను బోనియెడఁ వగఁ ♦ బూని యగ్నిఁ
బడుదునని శపథంబును ♦ బల్కినాఁడు
మాటఁ దప్పనివాఁడు నా♦మాడ్కి నతఁడు. ౫౪ 5202

క. విను మతఁడు లేక స్నానం,బును జేయం జనునె కైక♦పుత్రుఁ డతఁడు న
న్నును బాసి ధర్మములనే, యనయము చేయుచును వఱల ♦ నాతనిఁ జూడఁ.

క. చనుట తగుఁగాని స్నానం,బును వస్త్రాభరణములను ♦ బూనుట తగునే
మన మలర కున్న దిందుల;, కనఘా! యిదెగా యయోధ్య♦కరుగుపథము నూ.

క. మనమున్నతావు తలఁపం,గ నయోధ్యకు దూరముగనె ♦ గన్పడుఁ గానఁ
జనుటకు మిక్కిలి కష్టమె, యనఁ దగు నీత్రోవఁబట్టి ♦ యరిగెదఁ బురికిఁ. ౨౪

చ. అనిన విభీషణుం డనియె ♦ నాతనితోఁ మరలఁ; మహాప్రభూ!
విను మతులప్రతాప! రఘు♦వీరవరా! యొకనాఁటిలోనె ని
న్గొనుచు నయోధ్యఁ జేర్చెదను ♦ గోర్కి శుభంబగుఁగాక నీకు నూ
ర్యునివలెఁ జక్కగా మెఱయు♦చుండెడు పుష్పక మున్న దియెడఁ. ౮౪ 5206

సీ. అదినాకు నన్నయై ♦ నట్టికుబేరుని దగు దాని బలవంత♦ముగనె రావ
ణాసురుండు గ్రహించె ♦ ననిమొన; నాకుబేరుని నోర్చి దీనిఁ దె♦చ్చెనుబ్రతాప
మున నిది యుత్తమం♦బును దివ్యమునునగు వలసినచోటికిఁ ♦ బరుగిడు దన
మహిమచే దానిని ♦ మాయున్నవచ్చిన నీయుక నీకయి♦యే పదిలము
తే. గాఁగ నిటనుంచుకొన్నాఁడ; ♦ ఘనముపోల
నంబరమ్మున పోవు ది♦వ్యముగునద్ది
యిదియె యిచ్చటనేయున్న ♦ దీవిమాన
మెక్కియేబాధలేక నీ ♦ వేగఁగలవు. ౧౧౪ 5207

క. పురిఁ జేరఁగలవు; ధాత్రీ,శ్వర! స్నానాదులను మాన♦వచ్చుఁ దవదిచ్ఛఁ

బరిపరిఁ బ్రార్థింపను; నీ,వరయం బ్రాజ్ఞుఁడవు తెలియ ♦ నది నీకున్నే?. ౧౨
తే. కరుణ నీకును నాపైనిఁ ♦ గల్గు నేని
మద్గుణంబులు భవదీయ♦మనమునందు
ననుమతంబుల యేని నా♦యందు నెయ్య
మలరుచుండు నయేని నీ♦యనుజుఁ గూడి. ౧౩ 5209
క. జనకతనూజను గూడియు, వనచరులంగూడి నీవు ♦ వసియింపు విభూ!
మనమారఁ గొలఁదిదినములు, తని వొంద సుదర్శనలను ♦ దగువస్తువులన్.
ఆ. సమ్మతిని గ్రహించి ♦ చనుదు వయోధ్యకు, నవల; నీకు వలయు♦నట్టి పూజ
సిద్ధపఱుపఁ బడియెఁ ♦ జేయ నాలస్యంబు కనుక నాయొనర్చు ♦ కమ్రపూజ.
క. మనమునఁ బూనిక బలములు, వనచరపుంగవులు మిత్ర♦వర్యులు నీవున్
గొనవలయుఁ బ్రీతిగా ని, న్ననఘా! నిర్బంధపఱతు ♦ ననుకొనకు మదిన్. ౧౪
సీ. నామాట విను దను♦నమ్మకమున నన్ను నుపలాలనమును జే♦యుటవలనను
నీయందు నాకున్న ♦ పాయనిభక్తిని భృత్యుండనైన నే♦నిట్లు నిన్నుఁ
బ్రార్థించుచున్నాఁడ ♦ నంతియకాని నీ కాజ్ఞ చేసెడువాఁడ♦నయ్య! నాఁగ
నవ్విభీషణుపల్కు ♦ లాలించి రాముండు ప్రత్యుత్తరం బిట్లు ♦ పల్కె; దనుజ
ఆ. వనచరాళు లెల్ల ♦ వినుచుండ నోసౌమ్య!, యరినిషూదనా! మ♦హాత్మ! నీవు
చేసియున్న యలవి♦చిత్రసాహాయ్యమ్ము, వలనఁ బౌరుషమ్ము♦వలన మఱియు.
క. అనుపమసౌహార్దమున నే, ననయము పూజితుఁడ నైతి ♦ నసురాధిప! నీ
వనియెడు నీమాటను నే, వినకయుఁ జేయకయు నెట్లు ♦ విడువం దగుఁజూ!.
చ. వనమున నుండనీక మతి♦వైభవ మొప్ప మరల్చి పత్తనం
బునకును గొంచుఁ బోవుటకుఁ ♦ బూనిక నెవ్వఁడు చిత్రకూటముం
గననరుదెంచెనో మిగులు♦కొంకును రాజ్యము గొమ్మటంచు నే
యనఘుఁడు మ్రొక్కి వేఁడ నట ♦ నట్లొనరింపఁగఁ బూన నైతినో. ౧౫
తే. అట్టి నాప్రియసోదరుం♦డైన భరతుఁ,గనఁగఁ ద్వరపెట్టుచున్నది♦మనసునన్ను;
వినుము కౌసల్యను సుమిత్ర♦ననుపమాన, యశముగల్గినకైకేయి♦నాదరమున.
క. గురువుల వసిష్ఠముఖులను, బరమసఖులఁ బౌరవితతి ♦ వారితనయులన్
బరికించి చూడవలెనని, త్వరపడుచున్నయది నాదు ♦ స్వాంతము మిగులన్.
క. దనుజేంద్ర! నానిమిత్తం, బనూనపుష్పకవిమాన ♦ మతిజవమునఁ దే
రను బంపు కొలఁది దినములు, మన మలరఁగ నుందమన్న ♦ మానితధిషణా!.
క. వనవాసము నొనరిచి జవ,మున రాకున్న యెడఁ జొత్తుఁ ♦ బూని యనలునం
చని శపథము పల్కిన నా,యనుజుని నుది నెఱిఁగియు నిట♦నగు నెటునిల్వన్.
క. మన సొప్పునె యటుచేయుఁగ, దనుజేంద్ర! విభీషణా! ము♦దంబున నాకి
ష్టనుమతి నీ వీపుష్పక,మును నొసఁగుటఁ బూజితుఁడనై ♦ ముదితాత్ముఁడ నే.

క. అనఘా! కోపము చేయకు, పనుపుము వేగమున నన్నుఁ ♦ బరమాదృతి ని
మ్మనుమతి; నంచు రఘూత్తముఁ, డనుమాటల రాక్షసేంద్రుఁ♦డాలించి తగన్.

చ. త్వరపడి పోయి పుష్పకము ♦ భాసురమై తగుదానిఁ గొంచు భూ
వరుకడఁ జేరె; నయ్యదియు ♦ భర్మమయంబులు చిత్రరీతులం
బరఁగెడు నవ్విధమై తనరు ♦ భాసురరూపము లొప్పఁగా మనో
హరములుగాఁ దనర్చురుచి♦రాంతరమండపముల్ చెలంగఁగన్. ౨౪ 5222

సీ. వైడూర్యవేదికల్ ♦ భాసిల్ల రజతప్రకాశంబు వెలయఁ జ♦క్కనివి శ్వేత
వర్ణంబులును నైన ♦ ధ్వజములు గ్రాలఁ బతాకలు వెలయంగ ♦ దప్తకనక
మయహర్మ్యములు తగ; ♦ మానితకనకపద్మములు వ్రేలాడుచు♦నమరియుండ
ముత్తెపుజాలక♦ములు నొప్పఁ జిఱుగంట లెల్లెడలను నొక్క♦యెడఁబృథుతర

తే. ఘంటలును రాజిలంగ ని♦కామరమ్య
రవము సర్వత్ర వ్యాపింప ♦ సువిమలమయి
తనరుచుండెను; సురశిల్పి ♦ యనుపమాన
ముగను నిర్మించె స్వర్ణాద్రి♦మూర్ధమువలె. ౨౫ 5223

తే. రజతముక్తామణిప్రభా♦రంజితములు
గాఁగ బహుహర్మ్యములు లోనఁ ♦ గలుగ నద్ది
స్ఫటికచిత్రాంగములుగల♦భాగములను
నమరి వైడూర్యవరాసన♦ములఁ దనరి. ౨౬ 5224

క. వెలలేని మహాస్తరణం,బుల నలరారుచును శత్రు♦వుల కెరికినిం
గలవిలపా టొందింపఁగ, నలవియుఁ గాకే మనోజ♦వాధికజవమై. ౨౭ 5225

క. తనరారునావిమానం,బును దెచ్చి విభీషణుండు ♦ భూమీశలలా
మునకున్ భక్తి సమర్పణ,మును జేసి యటం జెలంగు ♦ ముదమున నిలిచెన్.

నూటయిరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౨౫ - వ సర్గము.

-- రాముఁడు సుగ్రీవాదులతో నయోధ్యకుఁ బ్రయాణమగుట. --

క. అంత విభీషణుఁ డాభూ,కాంతునకుం బుష్పమాలి♦కాభూషితమై
వింతగఁ దగు పుష్పక మా,చెంతఁ దగుటఁ జూపి యిట్లు ♦ చెప్పె నడఁకువన్.

క. కరముల మోడిచి వంగిన,కరణిన్ నిలుచుండి త్వరయుఁ ♦ గదురఁగ నీ కిం
కరుఁ డేమి చేయఁదగు నన, గురుతేజుఁడు రాముఁడు నృప♦కుంజరుఁ డెలమిన్.

క. తనచెంతనున్న తమ్ముఁడు, వినుచుండఁగఁ బలికె స్నేహ♦విస్తృతిఁ గనువా
క్కునఁ జక్కవిమర్శించుచు, దనుజేంద్రా! పూన్కి మీఱ♦దర్పము మెఱయన్.

మ. పనిసాధించినవారు వానరులు చె♦ప్పన్ బ్రీతి వర్ధిల్లెడున్
గనుకన్ రత్నమహార్ఘభూషణములన్ ♦ గ్రవ్యాదవర్యా! ముదం
బునఁ బూజింపుము వారి; నిర్జరగణం♦బుల్ గెల్వలేనట్టి లం
కను యుద్ధంబుల వెన్కదీయక యవ♦క్రస్ఫారశక్త్యున్నతిన్. ౪౫ 5239

ఆ. వీరు తోడుపడుటఁ ♦ జేరి జయించితి, మంతె గాని మఱొకఁ ♦ డరయ లేదు
నీకు లంకయబ్బ ♦ టీకపిసాహాయ్య,మునను; యిట్లుకార్య♦మును దృఢముగ.

క. కొఱఁతయె లేకుండంగా, నెఱవేర్చిన వీరినెల్ల ♦ నెమ్మి ధనములన్
గుఱుతుపడన్ రత్నంబుల, మఱియు నితరభూషణముల ♦ మన్నన మీఱన్.

ఆ. కోరి యొసఁగి వీరి♦భూరిప్రయాసంబు, సార్థకముగఁ జేయ♦వయ్య! నీవు
మానదుఁడవు కృతము ♦ మానుగ నెఱుఁగుదు, గానగౌరవార్హు♦లైనకపుల.

క. అలరింతు వేని వీరును, ఫలితమనోవాంఛులగుచుఁ ♦ బ్రమదసుఖములం
జెలఁగుదురు; మఱియుఁదార్యాగము,గలవాఁడవటంచుదాన♦కలన సుహృదులన్.

క. ఒసఁగూర్చుకొనుచు వంచుఁ గృపను జెలఁగుదు వనుచు యశము♦భాసిల్లఁగనొ
ప్పినవాఁడ వంచుఁ దలఁతురు, జనులెల్లను గాన నీకు ♦ సమధికహితమున్.

క. దీనిం దెల్పితి నంతియె,కాని తగన్ శాసనంబు ♦ గావింపఁగ లే
దోనిఖిలరాక్షసేశ్వర!, త్వానేతయెయైనఁ బ్రీతి ♦ సంధిల్లంగన్. ౮ 5236

చ. మనమున కింపుఁ బెంపఁదగు ♦ మంచిగుణంబులులేక క్రోధమే
యనవరతంబుఁ బూనుచు ర♦వంతయుఁ దాలిమి లేక హింసచే
యునొ యతనిన్ భటోత్కరము ♦ లొయ్యనఁ బ్రీతిని మాని సంగరం
బున విడనాడుఁ గాన భట♦పుంగవులం దనుపంగ నొఁ జుమీ!. ౯ 5237

క. అని రామచంద్రుఁ డాడిన, విని కపులకు నెల్ల రత్న♦విత్తార్థములన్
దనవిభవమునకుఁ దగినటు, లనూనభాగములు చేసి ♦ యాదృతి నొసఁగెన్.

చ. హరివరు లెల్ల రత్నవివి♦ధాంబరభూషణరాజిఁ దృప్తులై
పరమముదంబునుం గనుట ♦ బాగుగఁజూచి రఘూద్వహుండు సుం
దరమగు పుష్పకంబున ని♦తాంతయశంబున మించి లజ్జచే
శిరమును వంచి చెల్వమరు ♦ సీతను నంకమునందుఁ జేర్చుచున్. ౧౧ 5239

క. నిరుపమవిక్రమసంపదఁ, బరఁగెడు లక్ష్మణుఁడు చాప♦వరముం గొని తో
నరుదేర నెక్కెఁ; నిటు భూ,వరుఁ డాపుష్పకము నెక్కె ♦ వానరగణమున్. ౧౨

సీ. అతులవీర్యుండగు ♦ నట్టి సుగ్రీవుని నవ్విభీషణుఁ గని ♦ యాదరమునఁ
బలికె నిట్లని; మహా♦వనచరులార! మీ కనుఁగుమిత్రుఁడ నగు♦నట్టి నాదు
కార్య మిద్దానిని ♦ గావించితిరి మీకు ననుమతినొసఁగితిఁ ♦ గనుక మీర
లిచ్ఛానురీతిఁగా ♦ నేగంగఁ దగును మీవాసస్థలములకు; ♦ వైరిహరణ!

తే. మిత్రవర్య! సుగ్రీవాఖ్య! ♦ మించు వేడ్క,నలరుమిత్రుండుచేయంగ♦నైనపని న

ధర్మభీరువ వౌట నెం♦తయును జక్కఁ,జేసితివి గానఁ గపివర♦సేనఁ గూడి.

*క. అనుపమగతిఁ గిష్కింధకుఁ, జని సుఖ ముండుము; సురారి♦సత్తమ! నేనీ
కు నొసంగ స్వీయమగు లం,కను నేలుచుఁ బంక్తికంఠ♦కరణి నౌరులకున్.

తే. అపకృతులఁ జేసి రాజ్యంబు ♦ లపహరింప
కిందె వసియింపు; మింక దే♦వేంద్రుఁ డాది
యైన సుర లెత్తివచ్చిన ♦ నలవిగాదు
నిన్నుఁ జెనకంగ; నీఁకమీఁద ♦ నేను వేగ. ౧౬౪ 5243

క. అరిగెద నాజనకుఁడు నే,పురమున వసియించె నటకుఁ ♦ బోవఁగ మీరల్
గరుణ ననుజ్ఞను నాకి,త్తరుణమున నొసంగుడు రని ♦ తమిఁ గాంక్షింతున్.

క. మిమ్మెల్ల వీడుకొనియెద;,నెమ్మదిగా నుండుఁ డనుచు ♦ నృపతి పలుకఁగా
సమ్మద మలర విభీషణుఁ,డమ్మిహిరాత్మజుఁడు దోర్బ♦లాఢ్యులు కపులున్. ౧౮

క. కరములు జోడించి మహీ,వర! మేమెల్లర మయోధ్య♦వైభవమును గాం
చురతిం గలవారల మా,దరమునఁ గొని పొమ్ము నీవు ♦ తండ్రీ! యచటన్. ౧౯

క. జనపదముల కేమియు బా,ధను జేయక వనములందు ♦ స్థానీయములం
దును నెచ్చరికం దిరిగెద;, మనఘా! రాజేంద్రతనయ! ♦ యతివిభవమునన్.

సీ. పట్టాభిషేకస♦త్ప్రయసులఁ దడిసిన నినుఁ జూచి కౌసల్య♦కును నమస్క
రించి వేగంబ యే♦తెంచువారము మానివాసంబులకు నని ♦ పల్కి రిట్టు
లావిభీషణభాస్క♦రాత్మజు లఖిలవానరులును వేఁడ నా♦నరపతియును
ధర్మాత్ముఁడున్ సిరిఁ ♦ దనరినవాఁడును నోట వారలఁగాంచి ♦ యనియె; నేను

ఆ. భరతముఖ్యులైన ♦ బంధువులను మిమ్ముఁ
గలిసి యాయయోధ్య ♦ నెలమిఁ జొచ్చి
ప్రియము నొందఁగంటిఁ ♦ బ్రియమున కంటెను
బ్రియతరంబునయి లభింపె నిపుడు. ౨౨౪ 5248

క. వనచరులను గూడి జవం,బున సుగ్రీవా! విమాన♦మును నెక్కుము మం
త్రినికరయుతుఁడవుగా నో,దనుజేంద్రా! యెక్కవయ్య ♦ తమిఁ బుష్పకమున్.

చ. అన విని సత్వరంబుగనె ♦ యారవిసూనుఁడు వ్యోమయానమున్
ఘనతరమున్ గపీంద్రబల♦కాండముతోడ విభీషణుండు మం
త్రినికరసంయుతిన్ వెలయు ♦ దీప్తుల నెక్కిరి; యక్షరాజవా
హనవరమా విమాన మది ♦ యందఱు నెక్కఁగ రామునాజ్ఞచేన్. ౨౫ 5250

తే. ఎగసె నాకసమున; ♦ కినవంశతిలకుండు,హంసయుక్త మగుచు♦నమలకాంతి
వెలయు నావిమాన♦నిలయమ్మునన్ రాముఁ,డతిశయముగ హర్ష♦మలరుచుండ.

---

* స్వరాజ్యే వస లంకాయాం మయాదత్తే విభీషణ - అనిమా. దీనిచే విభీషణుని రాజ్యము
ౘ స్థిరింపఁజేయు నాసఁ బూనకుమా యని రాముఁ డాజ్ఞ యిచ్చెనని గ్రహింపఁదగు.

క. సురలు నుతింపఁ గుబేరుని, కరణిం జనియెన్‌: సుపర్వ♦కల్పితమగు నా
వరయానంబునఁ గూర్చుం,డిరి సుఖముగ దనుజకీశ♦నికరతదధిపుల్‌. ౨౮

నూటయిరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౮ - వ సర్గము.

{ రాముఁడు సీత కందందలి విశేషములు చెప్పుచు సీతకోరినందున సుగ్రీవ పత్నులఁ బుప్పక మెక్కించుకొని భరద్వాజాశ్రమముఁ జేరుట. }

చ. అనుమతి రాఘవుం డొసఁగ ♦ నాపరమోత్తమదివ్యయాన మొ
య్యనఁ బవనాభిధూతమగు ♦ నట్టిఘనంబువలెన్‌ విహాయస్తలం
బున కపు డుద్గమించి జవ♦ముం దగఁ బోయెను; రాఘవుండు పో
వునపుడు నాల్గుదిక్కులకుఁ ♦ బొంకముగాఁ దనదృష్టిఁ ద్రిప్పుచున్‌. ౧ 5253

ఉ. చందురునెమ్మొగంబుగల ♦ తన్వినుతఁ గాంచి వచించె; జానకీ!
సుందరమై త్రికూటమున ♦ క్షోణిఁ బ్రసిద్ధిని గాంచి శంకరుం
డందమువీఱ నున్నరజ♦తాచలమో యన నొప్పునీనగం
బందును గూటభాగమున ♦ నద్దియె లంకఁ జెలంగుఁ జూడుమా!. ౨ 5254

క. ఇది విశ్వకర్మనిర్మిత!, మిదిగో జనకాత్మజా! య♦హీనపలలమున్‌
మది భీతిఁగొలుపు నట్లు బు,రదవలెఁ దగియున్నసంగ♦రక్షితి సుమ్మా!. ౩

చ. వనచరరాక్షసుల్‌ గలిసి ♦ బాహుబలంబులఁ బోరి చాలమం
ది నిహతులైరినూ! యిచట; ♦ దివ్యవిలోచనరాజితా! యిటన్‌
వనజభవప్రసాదమున ♦ వాంఛలు గూర్చువరంబు లొంది లో
కనిచయబాధకుం డయిన ♦ కర్బురనాథుఁడు రావణుం డనిన్‌. ౪ 5256

తే. నీనిమిత్తమె తెగియె నా♦చే నితాంత
బాణదగ్ధాంగుఁడై యదె ♦ పండుకొన్న
యట్టు లున్నాఁడు; కుంభక♦ర్ణాఖ్యుఁ డిచటఁ
దెగియె నిందె ప్రహస్తుండు ♦ దివిజతఁ గనె. ౫ 5257

క. హనుమంతుఁడు ధూమ్రాక్షుని, నని నిందె వధించి పుచ్చె; ♦ నట్లె సుషేణుం
డును వీర్యబుద్ధు లొప్పఁగ, ఘనవిద్యున్మాలిఁ జంపెఁ ♦ గను మాక్షితిని. ౬

క. మనలక్ష్మణుండు రావణ,తనయుండగు నింద్రజిత్తు ♦ దర్పంబునఁ ద్రుం
చెను నిందు; వికటుఁ డనఁబడు, దనుజుని నంగదుఁడు చంపె ♦ దారుణరీతిన్‌.

సీ. అవనిజా! దుర్ధర్షుఁ ♦ డగువిరూపాక్షుండు నట్లె మహోదరుఁ ♦ డలఘుబలుఁడు
దర్పసమగ్రుఁడై ♦ తనరుమహాపార్శ్వుఁ డాయకంపనుఁడు నిం♦దందు బలయు
తాసురుల్‌ కొందఱు ♦ హతులైరి; రావణుభార్య మందోదరి ♦ పరమదుఃఖ
మున వేయిమందిగాఁ♦దనసవతులు సాశ్రుజలముఖంబులఁ జుట్టు♦నిలిచియుండఁ

తే. చెనిమిటిం గూర్చి యేడ్చిన ♦ పృథ్వి యిదియె;
యోవరానన! యిచట నీ♦యుదధితీర్థ
మును గనుము మేము సాగర♦మును దరించి
తన్నిశాభాగ మిట నుంటి ♦ మెన్నికొనుచు. ౧౦౪ 5260

క. మును సగరపుత్త్రు లేచిన, కినుకం ద్రవ్వంగ నబ్ధి♦ కేవలము మహా
త్తును గాంచె నట్టిదగు నీ,వననిధిపయి నిన్నుఁ బడయు ♦ వాంఛ దగంగన్.

తే. నలునిచే నేను గట్టింప ♦ నలఘురీతిఁ
గనఁబడెడు సేతు వదె చూడు ♦ వనజనేత్ర!
మిగులదుష్కరమగుచును ♦ దగును జుమ్ము;
జనకతనయా! యపాంపతి♦స్థాన మగుచు. ౧౧౪ 5262

క. తలఁపఁగ నక్షోభ్యంబగు, జలనిధి యిదె చూడు నిలువ♦స్థలములు నడుమన్
గలుగవు భంగమ్ముల గర్జిలుచున్ జెలువారుఁ జుమ్ము ♦ సీతా! యిందున్. ౧౨

తే. ముత్తియపుఁజిప్పలున్ శంఖ♦ములును వెలయు;
హనుమ దీనిని దరియించు ♦ నపుడు విశ్ర
మార్థమై దీని ఛేదించి ♦ యట్టె లేచి
నట్టి మైనాకమును హాట♦కాంగముగను. ౧౩ 5264

సీ. జలధిమధ్యమమున ♦ నలఘుసేతువుమీఁద నిటవానరబలంబు ♦ లెల్ల విడిసి
యుండెను జూ!; మహా♦త్ముండగు జలనిధియందు సేతువునాఁగ ♦ నమరు నిద్ది
ముల్లోకములచేత ♦ నెల్లప్డు పూజింపఁ దగినది మఱి పవి♦త్రతర మగుచు
ఘోరపాపంబులఁ ♦ గూల్పఁగఁ జాలెడు; *నంబ్వధిష్ఠాతయై ♦ యలరుచున్న

తే. యట్టివాఁడౌ సముద్రుఁడ♦య్యవసరమున
నిందుఁ దనునొంపఁ గోపంబు ♦ నొంది యున్న
నాకు నట్టై ప్రసన్నుఁడై ♦ ప్రాకటతను
వొప్ప నగపడె; జానకీ! ♦ యుర్వి నిందు. ౧౬ 5265

క. దనుజవిభుండు విభీషణుఁ, డనఘుం డీతండు నన్ను ♦ ననువుగఁ గనియెన్;
జనకతనూజా! యిదిగో, యనుపమములు చిత్రములును ♦ నగు వను లొప్పన్.

తే. రమ్యముగ సూర్యపుత్త్రపు♦రంబు గానఁ
బడెడుఁ గిష్కింధ కను మిందు ♦ వాలి నేను
జంపినాఁడను; నా విని ♦ సాధ్వి మున్ను
వాలిపాలితమగుపుర♦వరము దాని. ౧౭౪ 5267

---

* అత్ర పూర్వం మహాదేవః ప్రసాద మకరోత్ప్రభుః - అనిమూ. ఇట మహాదేవశబ్దము సముద్రపరమని వ్యాఖ్యాతలందఱు నర్థము చెప్పిరి. కథాసంవిధానము ననుసరించియు నది సమంజసమే. కాన నిట ‘నంబ్వధిష్ఠాతయై యలరుచున్న యట్టివాఁడౌ సముద్రుఁడు' అని తెనిఁగింపఁబడినదని గ్రహింపఁదగు.

క. ప్రణయయుక్తసాధ్వసకని,మున రామునిఁగూర్చి వినయ♦మున నిట్లని ప
ల్కెను; రాజోత్తమ ! యనఘా!, వినుమా! తారాదికీశ♦విభుపత్నులతోఁ.
తే. ఇతరకీశేంద్రసతులతో ♦ నెలమిఁ గూడి
నీవు నేనును రాజధా♦నియయి యలరు
నాయయోధ్యకుఁ బోవంగ ♦ నాత్మఁ గోరు
చున్నదానను; నా భావ♦రోత్తముండు. ౨౦ 5269
చ. జనకజప్రార్థనంబు విని ♦ సమ్మతి మీఱఁగ నట్లె యాను గా
కని బదులొత్తిచెప్పి ప్లవ♦గాధిపుపత్తనసీమఁ జేరి చ
క్కనియొకచోటఁ బుష్పకముఁ ♦ గమ్రతరంబును నిల్పి వానరేం
ద్రుని గని యిట్లు పల్కె; నిటఁ ♦ దోఁచుప్లవంగమరాజ కాదృతిఁ. ౨౧
చ. జనకజకై కళత్రముల♦సంగతి రాఁదగు నయ్యయోధ్య కం
చును వచియింపు; మీవు బల♦శోభిత! వానరనాథ! భార్యలం
గొని చనుదెమ్ము సత్వరము; ♦ కోరిక సీతకు నిద్దె సుమ్ము పోఁ
జను నిఁక నంచుఁ దేజమున ♦ శాశ్వతసంపద నొప్పు రాముఁడుఁ. ౨౨ 5271
క. వనచరపతితోఁ దత్పరి,జనములతోఁ బల్కె; నంత ♦ సరభసముగ సూ
ర్యనినూనుఁ డంతిపురమున,కనుమతుఁడై పోయి తార ♦ నటఁ గని పలికెఁ.
క. చనుదెమ్ము నీవు విక్రను,మునఁ దగుమనకీశసంఘ♦ముఖ్యులసతులం
గొనుచు నయోధ్యకు రాఁదగు, నని సీతాదేవి కోర ♦ నామె ప్రియమ్ముఁ. ౨౪
ఆ. తీర్పనెంచి రఘుప♦తియు నాజ్ఞ యిడె నాకు
జాగొనర్పవలదు ♦ సకలవాన
రాంగనలను గూడి ♦ యరుగుద మాయయో
ధ్యకును; బురము దాని ♦ నరసియందు. ౨౬ 5274
క. జనపతివిభుఁడా దశరథు,ననుంగుఁబత్నులను గాంచి ♦ యరుదెంతము; నా
వనచరపతివాక్యంబును, విని సర్వాభరణములను ♦ వెసఁ దాల్చి తమిఁ. ౨౭
క. తారయు వానరకాంతలఁ, జేరి వచించెఁ రయంబ ♦ శ్రీకలితవిభూ
షారమ్య లగుచు భర్తల,తో రాఁదగు మీరలెల్లఁ ♦ దోయ్యలులారా!. ౨౮
క. ననుఁ గూడి యయోధ్యకుఁ జ,క్కనిరీతిఁ వచ్చి యందుఁ ♦ గలచిత్రములం
గనుఁగొని నాకు మనఃప్రియ,మును జేయఁగవలయుఁ బౌర♦ముఖ్యులతోడఁ.
ఆ. జానపదులతోడ ♦ జానకీనాథుండు, పురముఁ జొచ్చుటను బ్ర♦భుమణియైన
దశరథేంద్రుసతులఁ ♦ దదనంతభాగ్యంబుఁ, గాంచి వత్తమనఁగ ♦ గపిలలనలు.
సీ. తారవచించు న♦త్తమవాక్యముల విని తమ కాజ్ఞగా నెంచి ♦ త్వరను బూని
మంగళస్నానాది♦మహితవిధానంబులను నలంకృతలయి ♦ జనకతనయఁ
గనుకోరికలఁ బుష్ప♦కమునకు నెలమిఁ బ్రదక్షిణంబుగఁ బోయి ♦ తారఁగూడి
యెక్కిరి తారెల్ల; ♦ నిటు వార లెక్కంగఁ బైకి వేగమ లేచి ♦ పరమగతిని

ఆ. నద్ది ఋశ్యమూక ♦ మనుగిరిచెంతకు, నరుగ సీతఁ గాంచి ♦ మరల రాముఁ
డనియె; భూధరేంద్ర♦మగు నిది కాంచన,ధాతునికరభూషి♦తంబ యగుట.
క. కన విద్యుద్వ్రజయుతమౌ, ఘనసముదయ మట్లు మనకుఁ ♦ గన్పడియెడు దీ
నిని జూడుము; సీతా! యిట,వనచరపతితోడఁ గలియు♦భాగ్యము గలిగెన్.
ఆ. వాలిఁ జంప నిచటఁ ♦ బ్రతిన పూనితిఁ; జిత్ర,కాననముల నొప్పు♦మానసీయ
పంప యనెడు సరసు♦సొంపుగఁ గన్పట్టుఁ, జూడు మిదిగొ నేను♦శుభతరాంగి!.
క. నినుఁ బాసి మిగులదుఃఖం,బునఁ బలవించితిని నిచటఁ; ♦ బొలఁతీ! శబరిం
గనినాఁడ ధర్మచారిణి, ననుపమయోగప్రవీణ ♦ నాతటముననే. ౩౬ 5282
తే. యోజనాయతబాహులై ♦ యొప్పుచున్న
యాకబంధుఁడు నాచేత ♦ నంతమందె
నిట; జనస్థానమునను బ♦క్షీంద్రుఁడైన
యాజటాయువు నివసించు ♦ నలరుబోఁడి!. ౩౬౫ 5283
చ. కనుకనె శ్రీసమగ్రమయి ♦ క్రాలుననస్పతి మఱ్ఱిచెట్టిదే
కనఁబడుచుండెడుర్ గను మ♦ఖండవనస్పతిచెంత నందె యో
వనితరో! క్రూరుఁడైన దశ♦వక్త్రునితోడ జటాయు వృద్ధతిన్
బెనఁగెను నీనిమిత్తమయి ♦ పెంపున ఘోరతరంబుగా సతీ!. ౩౭ 5284
క. వరవర్ణినీ! బలంబున, ఖరదూషణరాక్షసులను ♦ గడువీర్యమునన్
బరఁగెడు త్రిశిరుని*లక్ష్యము, సరిగా భేదించుబాణ♦జాలంబులతోన్. ౩౮
తే. నేను జంపితినో యొందు ♦ నూనగాత్రి!, యాపసనివాసమైనట్టి♦యాశ్రమమిదె
కనుము!; శుభదర్శనంబునై ♦ కడువిచిత్ర,మైనమనపర్ణశాలయిం♦పలరుఁజుమ్ము!.
చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దా నిను మోసమునన్ హరించె నో
వనరుహనేత్ర! యిచ్చటనె; ♦ వర్ణ్యవినిర్మలవారిపూరమై
కనఁబడుగౌతమీనది ని♦కామశుభప్రద మాచుఁ జూడుమా!
కను మదిగో యగస్త్యముని♦కాంతుని యాశ్రమ మోతలోదరీ!. ౪౧౫ 5287
ఆ. అదె మహాత్ముఁడైన ♦ యాసుతీక్ష్ణమునీంద్రు
నాశ్రమంబు రుచుల ♦ నలరుఁ జూడు;
మోమనోజ్ఞగాత్రి! ♦ యుద్ధతరిపుదర్ప
నాశకుఁడు సహస్ర♦నయనుఁ డెలమి. ౪౨౫ 5288
క. చనుదెంచెనో యొచటికి నా,మునిపతి శరభంగుఁడున్న♦భూమి యిదియె, యా
తనియాశ్రమమదె యాపద,మున నెమహాంగుండుదనుజ♦ముఖ్యుఁడు నగుచున్.
క. తనరు విరాధుఁడు నాచే, వినిహతుఁడై చనియె యక్ష♦విభులోకమ్ముం
గన; [2]సింహమధ్యమా! యినె,చునమున్నమహర్షి సంఘ♦మహితాశ్రమముల్.

---

1 ఘయా బాణై రజిహ్మాగైః-అనియు. 2 దృశ్యంతే తనుమధ్యమే-అనియూ.

సీ. ఇట వానికులపతి ♦ యనవహ్నిసమ తేజుఁడై నయత్రిమునీంద్రుఁ ♦ డలరువాఁడు;
ధర్మచారిణియగు ♦ తాపసి ననసూయఁ దర్శించితి విట సుం ♦ దరతరాంగి
యదె పర్వతశ్రేష్ఠ ♦ మగుచిత్రకూటంబు భాసిల్లుచున్నది ♦ పద్మనయన!
కైకకుమారుండు ♦ కాంతుతో నను సుప్రసన్నునిఁ జేయ నె ♦ చ్చటికి వచ్చె

తే. నాస్థలం బిదె; యల్లదె ♦ యతివిచిత్ర
కాననంబులదవ్వునఁ ♦ గనఁబడియెడు
యమున, శ్రీమంతమగుచు ము ♦ను మన మున్న
యాభరద్వాజునాశ్రమం ♦ బంతికమున. ౪౭ 5291

వ. విలసిల్లుచుఁ గనఁబడియెడు;, విలాసినీ! త్రిపథగయయి ♦ విష్ణుపదజయై
చెలఁగెడు గంగానది యిదె, పలువిధముల పక్షులు తట ♦ భాగము లందున్.

తే. చెలఁగుచుండఁ బ్రపుష్పిత ♦ ములగు విపిన
ములను నలరారుచున్నది; ♦ లలన ! యిదియె
శృంగిబేరపురోత్తమ ♦ మిందె గుహుఁడు
వచ్చె మనయంతికమునకు ♦ సచ్చరితుఁడు. ౪౮ 5293

క. జనకసుతా! కనంబడెడుఁ ♦ జక్కనియూపము లెన్నొ చాలుగాఁ
గను సరయూసమాఖ్య నది ♦ క్రమ్రవిచిత్రతరువ్రజంబుఁ బూ
చిన విపినంబు లీనదికిఁ ♦ జెల్వుగ నొప్పుఁ దటంబులందు, మా
జనకునిరాజధానియగు ♦ చక్కని పత్తన మద్దె చూడవే. ౪౯ 5294

తే. మనము మరల నయోధ్యను ♦ గనెడుభాగ్య
మలర వచ్చితి మల్లాట ♦ నములభక్తి
వందనము చేయుమా! యన ♦ వనచరపతి
దనుజపతియా విభీషణుఁ ♦ డును నితరులు. ౫౦ 5295

క. త్వరపడి లేచి మంగళద ♦ దర్శనమై బెడఁగై యయోధ్య నాఁ
బరఁగుపురంబు గాంచి; రది ♦ పాండురహర్మ్యకదంబయుక్తమై
సురుచిరభూరికక్ష్యలను ♦ సొంపులఁ గాంచుచు మేటియేనుఁగుల్
తురగములున్ నితాంతమును ♦ దోఁప మహేంద్రపురంబునాఁ దగెన్. ౫౧

వ. వనచరులు సాంద్రసౌధము,లను వన్నెలు గులుకుచున్ వి ♦ లాసము మీఱం
గనఁబడుచున్న యయోధ్యను, గని రెంతయు లేచిలేచి ♦ కడుఁ బూనికలన్.

నూటఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౩౭ - వ సర్గము.

—రాముఁడు భరద్వాజాశ్రమమున నొకదివసము వసించి వరముఁ బొందుట.—

తే. *అంతఁ బదునాలుగై నహో♦యనము లట్లు
నిండఁగా లక్ష్మణునియగ్ర♦జుండు చైత్ర
శుక్లపక్షమియందు ని♦స్తులతపోవి
భూతిగల్గు భరద్వాజు ♦ ఖ్యాతయశుని. ౧ 5298

ఆ. చేరఁ బోయి నియతుఁ♦డై రాముఁ డతనికి, వందనంబు చేసె; ♦ భక్తి నిట్టు
లాతపోధనునకు♦నభివాదనము చేసి, యోమహాత్మ! యీయ♦యోధ్యయందు.

క. వినుచుందువా? సుభిక్షం,బు ననామయము భరతుండు ♦ పూని ప్రజాపా
లనమున నెచ్చరికను బొం,దునుగాదే? తల్లులుం బ్ర♦దుకుఁ గనువారే?. ౩

క. అని యడుగ మహాత్ముండగు, మునిపతి శ్రీరాముతోడ ♦ మోదంబున ని
ట్లనియెను స్మితపూర్వముగా;,ననుజుఁడు భరతుండు ధూళి♦యందుమునుఁగుచున్.

తే. జడలు దాల్చి పాదుకల్ ♦ పుడమిఱేఁడు
గాఁ దలంచుచుఁ బ్రజలను ♦ గాచుచు; భవ
దాగమనమును గోరుచు ♦ నందె యున్న
వాఁడు గృహమున క్షేమమె ♦ వసుమతీశ!. ౫ 5302

సీ. అరినిషూదన! తండ్రి♦యానతి నొనరించు కోరిక ధర్మమే ♦ కోరి నార
చీరలు దాల్చి ♦ సీతయు సౌమిత్రి వెనువెంట రా రాజ్య♦మును విడుచుచు
గహనంబునుం బొంది♦కమ్రభోగంబుల విడనాడి మఱియుఁగా♦ల్నడకలఁద్రిది
వమును బాసిన సుర♦వర్యునిఁబోలుచు సర్వస్వమును మాని ♦ సాంద్రనియతిఁ

ఆ. బూని వచ్చినపుడు ♦ పొగిలె నాచిత్తంబు
మూలఫలములఁ దినఁ ♦ జాలు నెట్టు
లనుచు; నిపుడు రిపుల ♦ నడఁచి కార్యంబులఁ
బండఁ జేసికొనుచుఁ ♦ బ్రాభవమున. ౬ 5308

క. వరమిత్రబంధువులతో, నరుదెంచిన నిన్నుఁ గాంచి ♦ యతిశయమోదం
బరుదుగ మదాత్మ పొందెను;, ధరణీశా! నీకు నచటఁ ♦ దగినసుఖంబుల్. ౭

క. పంచవటియందుఁ గల్గుట, మించిన దుఃఖము లధర్మ♦మిత్రువలనఁ బ్రా
పించుట నెఱిఁగితి మదిలో;, నెంచఁగ ధర్మమునఁ బ్రీతి ♦ నెసఁగెడు నీకున్.

క. వినుము జనస్థానంబున, దనుజులతో మిగులఁబగయు ♦ దగులువడుటనీ
వును ఘోరమూర్తులగు నా,దనుజుల ఖరముఖుల బాహు♦దర్పస్ఫూర్తిన్.

క. అనిఁ జంపుటయును, ఘనులగు, మునులను ధర్మమును గావఁ♦బూని చరింపం
గను సాధ్విని నీజానకి, దనుజేంద్రుఁడు రావణుండు ♦ తా మోసమునన్.

---

* పూర్ణే చతుర్దశే వర్షే పంచమ్యాం లక్ష్మణాగ్రజః,=పంచమ్యాం చైత్రశుక్లపంచమ్యామ్-
అనిషూ.

ఆ. అపహరింపఁ దలఁచు ♦ టల్లె మారీచుండు
మాయఁ బూని మృగము♦మాడ్కి వచ్చు
టయును, సీతయపహృ♦తయు నగుటయు, వన
మందు నా కబంధుఁ ♦ డగపడుటయు. ౧౧ 5308

క. అంతటఁ బంపాఖ్యసరః,ప్రాంతంబున కేగుటయును ♦ భాస్కరసుతుతో
నెంతయు సఖ్యముగల్గుట, యంతట నవ్వాలి నొక్కయమ్మున నీవుఁ. ౧౨

క. పొలియించుటయును సీతం, గలయఁ వెదకుటయు, హనుమ♦కడఁగి జవమునఁ
జలనిధి దాఁటియె లంకను, నలఘుపరాక్రమముతోడ ♦ ననలునినోటఁ.౧౩

క. పడవేయుటయును; నీయీ,పడఁతియునికి తెలిసినంతఁ ♦ బటుశక్తిని మిం
చెడు నలుచే సేతువు నా, జడనిధిఁ గట్టించుటయును ♦ శక్తిమెఱయఁగఁ.౧౩

చ. వనచరయూథపుల్ ముదము ♦ వర్ధిల లంకను గాల్చినట్టిరీ
తిని, సురకంటకుండగుచుఁ ♦ దేఁకువ మించినరావణుండు చ
య్యన సుతమంత్రిబాంధవమ♦హాబలవాహనపంక్తితో దురం
బున వధియింపఁగాఁ బడిన ♦ పోల్కియు బ్రహ్మముఖామరోత్తముల్. ౧౪

క. నినుఁ గానవచ్చుటయు నా,యనిమిషపతి వరము లొసఁగి♦యరుగుటయును*నే
ననుపమతపోబలంబునఁ, గనినాఁడం జుమ్ము!; దివ్య♦కార్ముకధారీ!. ౧౫ 5313

క. వరశస్త్రధరణ! నేనును, వర మొసఁగెద నడుగు మేను ♦ వాంఛించినయీ
సురుచిరపూజంగొనుమా, యరుగం దగు తే పయోధ్య ♦ కతిమోదమునఁ.

చ. అన విని ధీవిలాసుఁడు నృ♦పాత్మజుఁ డమ్ముని వాక్యముఁ శిరం
బున గ్రహియించి తమ్మునకు ♦ ముందుగ దూతను బంప నెంచి మీ
యనుమతినే యొనర్తునని ♦ హర్షమునఁ వచియించి తా వరం
బును నడుగంగఁ బూని ముని♦పుంగవుతో నిటు పల్కె వేడుకఁ. ౧౬ 5315

క. మునివర్య! యయోధ్యకు నేఁ, జనుమార్గమునందు వృక్ష♦షండ మసమయం
బునఁ గూడ ఫలములను మధు,వున నొప్పుచునుండవలయుఁ ♦ బూతఫలంబుల్.

తే. అమృతకల్పంబులయి రుచు ♦ లలర బహువి
ధములుగా నుండవలయు వ♦రమును దీని
నిమ్ము నా కనియడుగ న♦ట్లే చెలంగుఁ
గాకయని పల్కె నంత న♦నోకహములు. ౧౮ 5317

క. సురపురిఁ గలపాదపముల, కరణి సమృద్ధంబు లగుచుఁ ♦ గానంబడియెఁ
హరు లయ్యయోధ్యఁ గొనఁగ, నరిగెడునామార్గమందు ♦ హరితరములై.

తే. యోజనత్రయపర్యంత ♦ మొక్కరీతి
నెట్లుచూచిన నిమ్ఫల♦వృక్షతతులు

---

* సర్వం మమైత ద్వ్రదితం తపసా-అనిమూ.

ఫలయుతము లయ్యె సుమహీన♦ములు సురుచిర
పుష్పసంయుక్తము లగుచుఁ ♦ బొలిచె మిగుల. ౨౦ 5319

క. తరువులు శుష్కము లొప్పెను, సురుచిరపత్రములతోడ ♦ సోనలుగ మధూ
త్కరములు గురిసెను నావన,చరపుంగవు లంత హర్ష♦సాంద్రహృదయులై.

క. తనువులఁ బులకాంకురములు, గనఁబడ దివ్యంబులైన ♦ కమ్రఫలంబుల్
మనసార వేలకొలఁదిగఁ, దినుచున్ స్వర్గమునుబొందు ♦ తీరునఁ బొదలన్.

నూటయిరువదియేడవ సర్గము సంపూర్ణము

---

౧౨౮ - వ సర్గము.

{ హనుమంతుఁడు రామాజ్ఞచే గుహునకు భరతునకు శ్రీరామాగమనము దెల్పుట. }

క. జనపతియు నయోధ్యాపుర,మును మదిలోఁదలఁచుకొనుచు ♦ ముందిఁకఁ జేయం
గను దగినపని యదేమో?, యనియాలోచించె; నిట్టు ♦ లాత్మఁ దలఁచుచున్.

*చ. వనచరపుంగవుండయిన ♦ వాయుకుమారునిఁ జేరఁ బిల్చి యి
ట్లనియె; నయోధ్యలో నృపగృ♦హంబున నందఱు క్షేమమే కదా?
యని తెలియందగున్; మఱియు ♦ నట్టులె పోవుచు శృంగిబేరప
త్తనమును జేరి యందలరు ♦ ధర్మవిదుత్తమునిన్ నిషాదపున్. ౧ 5323

క. వనగోచరు గుహుఁ బ్రీతిని, గని నేనే చెప్పినట్లు♦గాఁ గుశలంబున్
వినిపింపు; మతఁ డరోగం,బునఁ గుశలముగాఁగ నేనుఁ ♦ బురికిన్ మరలన్. ౨

క. చనుదెంచుచున్నవార్తను, వినినంతనె నన్నుఁ బాసి ♦ వెతఁ గుడిచెడుఁ గాఁ
వున నాచింతనువిడుచుచు,మనమునఁగనఁగలఁడుముదము♦మాన్యుఁడతఁడును!.

తే. ఆతఁ డాత్మసమానుఁడై ♦ నట్టి సఖుఁడు;
మారుతీ! యాగుహుండు స♦మ్మదము నొంది
చక్కఁగా నీవయోధ్యకుఁ ♦ జనుపథంబు
భరతుకుశలంబు నీకుఁ దె♦ల్పఁగలఁ డతఁడు. ౪ 5326

సీ. నావచనంబుగ ♦ నాతమ్మునకు నాదుకుశలంబు వినిపింపు ♦ కోర్కి నీవు
వనవాసమును దీర్చి ♦ జనకుని సత్యంబు నెఱవేర్చి లక్ష్మణు♦ని సతియైన
జనకజనుం గూడి♦చనుదెంచితిని క్షేమముగ నంచువచియింపు♦ముమఱియడవి
బలవంతుఁడైన రా♦వణుఁడు సీతను గొనిపోవుట సుగ్రీవు♦పొందు నేను

ఆ. జేయుటయును నతని♦జ్యేష్ఠుఁడౌ వాలిని, సంగరమున నేను ♦ జంపుటయును
సీత వెదకుటయును ♦ జేరరాక యపారమైన జలధిదాఁటి ♦ యవలి కేగి. ౫

---

* జానీహి కచ్చి త్కుశలీ జనో నృపతిమందిరే-అనిమూ.

చ. జనకజ నీవు గాంచుటయు ♦ సత్వరమే యరుదెంచి యీసువా
ర్తను వినిపింప నందఱము ♦ తద్వనరాశిసమీపభూమికిం
జనుటయు నబ్ధిదర్శనము ♦ సాగరముం దాఁగి సేతుబంధనం
బును మఱి నేను రావణుని ♦ బోర వధించుటయుం గ్రమంబుగన్. ౮

క. వినిపింపు మఱియు వరుణుఁడు, వనజభవుండో ననంగ ♦ వాసవుఁ డటని
చ్చినవరముల తెఱఁగును శం,భునికరుణం దండ్రితోడఁ♦బొత్తమరుటయున్.

క. భరతునకుం జెప్పుము; ని,ర్జరపతిరిపుతోడ వాలి♦సహజునితో నే
నరుదెంచితిఁ జెంతకునని, మరుదాత్మజ! సౌమ్య! తెలుపు♦మందమృదూక్తిన్.

తే. ఇట్టివార్తను వినినప్పు ♦ డెట్టి యాకృ
తిని ధరించునో నన్నుఁ గూ♦ర్చినవిషయము
లందు నింగితచేష్టాదు ♦ లతని యందు
నెట్లు గనఁబడునో వాని♦నెల్ల నీవు. ౧౧ 5331

క. పరికించి తెలిసికొనఁదగు;, భరతునితో రాఘవుండు ♦ పరులగణములం
బోరివుచ్చి సాధుయశమును, నిరుపమమును బొంది కోర్కి♦నెఱి ఫలియింపన్.

క. బలవంతులైన మిత్రులఁ, గలిసి సమీపించి యిదిగో ♦ కదలి యిటకు ను
జ్జ్వలరీతి వచ్చుచున్నాఁ, డలఘుగుణా! యంచుఁ బలికి ♦ యవ్వల నీవున్. ౧౨

సీ. భరతునియానన♦వర్ణంబుచేతను దృష్టిభాషణముల ♦ నీవు భరతు
వృత్తాంతముల మఱి ♦ యింగితంబుల నెల్ల నున్నవి యున్నట్టు♦లొగి నెఱుంగ
వలయును నీయందు ♦ భక్తిఁ జెలంగెడు భరతునిరీతుల ♦ నరయ నేల
యందువో? యెల్లప్పు ♦ డఖిలకామసమృద్ధమయి కరిహయముల♦స్యందనముల

తే. గ్రాలి వంశపరంపరా♦గతమునయిన
రాజ్యమును నేరిచిత్తం బ♦పూజ్య మేల
యని త్యజింపఁగఁ గోరు? నా♦యనుజు మాట
పలుకఁగా నేల? గుణమణి♦కలితుఁ డతఁడు. ౧౪ 5334

క. *మనమున రాజ్యముఁ బాలిం,పను గాంక్ష యొసంగ నేమి♦పనియొనరుచు నా
తనిచేష్ట లెఱిఁగి నే నే,పనిచేయఁగవలయుననుచుఁ ♦ బలికెదో హనుమా!.

క. ననుఁ జిరకాలమ్మునకుం, గని నాయం దెప్డు ప్రీతిఁ ♦ గను భరతుఁడు తా
ననుపమరాజ్యం బేలం,గను గోరునయేని సర్వ♦కామభరితమై. ౧౬ 5336

క. తనరారు నెల్ల భూతల,మును నేలుంగాక తండ్రి ♦ మును పభిషేకం
బును నాకుఁ జేసి ముదమును, గనఁ జాలకపోయె నేను ♦ గనుదును దానిన్.

తే. బుద్ధిమంతుఁడు గావున ♦ భూమినెల్లఁ
బాలనము చేయఁగలఁడు; పా♦వని! మదీయ

---

* ఇది యుపతారికకుఁ దెలుఁగని గ్రహింపవలయు.

సన్నిధిని రాజ్య మాతండు ♦ సంగ్రహింప
నున్న బుద్ధినిశ్చయముల ♦ నోగి నెఱింగి. ౧౬ 5338

చ. మనమున రాజ్యముం గోనెడు ♦ మాడ్కిఁ దోఁచిన నిందునుండి మే
మును బురిచెంతఁ జేరుటకు ♦ ముందె జవంబున మమ్ముఁ జూడ రాఁ
జను; నటు లేని పక్షమున ♦ స్పర్శనపుత్రక! యందె నిల్వుమా
యని ప్రతికూలభంగిఁ దన ♦ కానతి నారఘురాముఁ డీయఁగన్. ౧౭ 5339

చ. [1]అనిలతనూజుఁ డంత మను♦జాకృతిఁ దాలిచి వే యయోధ్యకుం
జనుటకు నుత్సహించె; నిటు ♦ స్వాంతమునం దలపోసి యమ్మరు
త్తనయుఁడు [2]సర్పవర్యమును ♦ దాగ్రహియింపఁగఁ గోరి దానిపై
కనుపమ వేగ మొప్ప విన♦తాత్మజుఁ డేగెడునట్టు లోక్కటన్. ౧౮ 5340

ఆ. అంబరమున కెగసి ♦ యతివేగమునఁ బోయె;
వీర్యమలరుచుండఁ ♦ బిత చరించు
పథమునందు నరిగి ♦ [3]ఫణివరస్థానమై
శుభకరంబునగుచు ♦ సొబగుమీఱి. ౧౯ 5341

క. గంగాయమునాతటినీ,సంగమ మనఁ బరఁగుచున్న ♦ స్థలము గడచి యు
ప్పొంగుతమి శృంగిబేరము,నం గడుఁ జెల్వమరు పత్త♦నంబును జేరెన్. ౨౦

తే. అందు గుహుఁ గని హర్షంబు ♦ నంది శుభము
గాఁ దగిన వాక్యముల నిట్లు♦గా వచించె;
సత్యవిక్రముఁడును గకు♦త్స్థకులభవుఁడు
నీకు సఖుఁడును నగు రామ♦నృపతి యిపుడు. ౨౧ 5343

క. అనుజుండగు లక్ష్మణుతో, వనితామణితోడఁగూడి ♦ పలుకుము క్షేమం
బని చెప్పె; భరద్వాజుని, పనుపున నీపంచమినిశఁ ♦ బరమముదమునన్. ౨౨

ఆ. అందె గడపి యెల్లి ♦ యరుదేరఁ గలఁడు సు
మ్మతనిఁ జూడగలవు ♦ హర్ష మొదవ
నత్వరంబ; యనుచు ♦ శ్వసనపుత్త్రుఁడు మహా
తేజుఁ డధిక వేగ♦దీపితుండు. ౨౩ 5845

క. పలికి జగన్మోదదమయి, విలసిలు రామాగమనము ♦ వినిపింపంగా
వలసిన భాగ్యము నాకుం, గలిగెఁ గదా యనుచును [4]బుల♦కయుతకచుండై.

క. గిరివిపినదులమహీమలఁ, బరిపాటింపకయె యభ్ర♦పథముల కెగసెన్;
బరశుధరుండగు రాముని, వరతీర్థము మార్గమందు ♦ వాలుకిని నదిన్. ౨౪

---

1 మానుషం ధారయన్ రూప మయోధ్యాం త్వరితో యయౌ-అనిమూ. 2 గరుత్మా నివ వేగేన జిఘృక్షన్ భుజగోత్తమమ్-అనిమూ. 3 భుజగేంద్రాలయం శుభమ్-అనిమూ. 4 సంప్రహృష్ట తనూరుహః-అనిమూ.

తే. ఖ్యాతిఁగన్నట్టిగోమతి♦యనెడునదిని, భయదమహాభీమసాలాఖ్య♦వనము, బహువి
ధములనొప్పారు సస్యమ్ము♦లమరనున్న, కోసలాఖ్యదేశంబులఁ ♦ గోర్కె నందు.

క. కనఁబడు ప్రజలను గనియెను;, వనచరకుంజరుఁ డతండు ♦ బహుదూరము చ
య్యనఁ జని నందిగ్రామం, బునకు సమీపమునఁ బుష్ప♦ములఁ దగుతరులన్.

చ. కనుఁగొనె; నాద్రుమంబులు ని♦కామము ప్రీతిని నెల్లవారలుం
గనునటులుండుఁ గానఁ దమ♦గాదిలిపుత్రులతోడ స్త్రీలు వృ
ద్ధనికరమందుఁ గ్రీడల స♦తంబును సల్పుచునుందు; రావనం
బునఁ గలవృక్షముల్ సురపి♦భుప్రియనందనవృక్షసంతతిన్. ౨౬౪ 5350

తే. అర్థపతిచైత్రరథవన♦మందు నలరు
తరువరంబులఁ బోలి యెం♦తయును వెలయు;
*నాయయోధ్యకు ఘటికాద్వ♦యప్రయాణ
మునకుఁ దగినంత దవ్వునఁ ♦ దనువునందు. ౨౮ 5351

తే. నారచీరలు కృష్ణాజి♦నకృతవస్త్ర, ములు చెలంగఁగ నాశ్రమ♦మున వసించి
చిక్కి రామునిరామికి ♦ మిక్కిలి వగ, పొంది దీనుండునై జడల్♦పూని నియతి.

సీ. భ్రాతృవ్యసనమున ♦ వపువు కృశింపఁగఁ బంకదిగ్ధాంగుఁడై ♦ఫలము లల్లె
కందమూలంబులు♦నుం దనకశనంబులుగ దాంతుఁడై దృఢం♦బుగఁ జెలంగు
తాపసవృత్తిని ♦ ధర్మముల్ సలుపుచుఁ బొడువుగా జడలగుం♦పులు తగంగ
వల్కలాజినములఁ ♦ బైన నెట్టులో కప్పుకొని వాఙ్నియమమును ♦ దనర భావి
తాత్ముఁడై బ్రహ్మర్షి ♦ కమరు తేజంబున నలరుచు శ్రీరాముఁ ♦ డాదరమున
తే. నిచ్చి పోయినపాదుక ♦ లెదుట నునిచి
వసుధఁ బాలించుచున్ జతు♦ర్వర్ణముల ప్ర
జలను సుంతయు భీతిలే ♦ కెలమి నొందఁ
గాచుచుండెడుభరతుని ♦ గనియె నచట. ౩౧ 5353

చ. అతనిని జాగరూకులయి ♦ యాత్మవిశుద్ధిని గాంచియున్న మం
త్రితతులునుం బురోహితులు ♦ తెంపునమించెడు వాహినీశులున్
జతనముమీఱఁ గొల్చుచును ♦ సర్వవిధంబుల భూమి నేలు స
న్మతివిభవంబునన్ విభుని ♦ మానితు రాముని లోఁ దలంచుచున్. ౩౧౪ 5354

తే. కావిరంగులవస్త్రముల్ ♦ గట్టి యుండి;, రట్లు గట్టంగఁ గారణ ♦ మరయ వారు
రాజపుత్రుం డతండు చీ♦రవసనములఁ, దాల్చియుండఁగఁ దారు నా♦ధర్మరతుని.

తే. వదలి మంచివస్త్రంబుల ♦ వరుసఁ గట్టి
సకలభోగంబులను బొందఁ ♦ జనదటంచు

---

* క్రోశమాత్రే త్వయోధ్యాయాః-అనిమూ. క్రోశమాత్రే ఘటికాద్వయమాత్రే-అనివ్యా
ఖ్య. అనఁగా రెండుగడియలు నడువఁదగినంత దూరము అనిభావము.

నాశలను మాని యతనినే ♦ యాశ్రయించి
కాచియుండిరి రామురా♦కను ముదమున. ౩౩ 5356

చ. అనిలజుఁ డంత ధర్మవిదుఁ ♦ డౌచు మఱొక్కశరీరమున్ ధరిం
చిన యలధర్మమట్లుగ శు♦చిం దరికొల్పి శరీరముం ద్యజిం
పను దలపోయునాభరతుఁ ♦ బావను గాంచి కరంబు లొగ్గి యి
ట్లనియెను; దండకాఖ్యవన♦మందునఁ జీరజటాధరుండుగాఁ
దనరెడునెవ్వనిన్ గుఱిచి ♦ తద్దయు నీవిటఁ జింతనొందెదో?. ౩౪ 5357

క. ఆరాముఁడు తనకుశలము, గారవమున నీకుఁ జెప్పఁ♦గా నను బనిచెన్;
శ్రీరాముని ప్రియవార్తా,సారము వచియింతు దాని! సంగతివలనన్. ౩౫

తే. దారుణంబైన యిట్టిచిం♦తను ద్యజింపఁ
గలవు వినుమీ ముహూర్తమం♦దెలమి నన్న
యైన రాముని గూడుదు ♦ వాఘనుండు
రావణుని జంపి తనదుభా♦ర్యయగు సీత. ౩౬ 5359

క. మరలం బడసి ఫలించిన, వరకాంక్షలతోడ బాహు♦బలవిక్రములై
పరఁగెడు మిత్రులతో నిదె,యరుదెంచుచు నున్నవాఁ డ♦హార్యప్రీతిన్. ౩౭

క. గురుతేజుఁడు సౌమిత్రియు, నరుదెంచుచునున్నవాఁడు ♦ యశమున మిగులం
బరఁగెడు సీతయుఁ గోరిక, లరుదుగ ఫలియింపఁగాఁ బ్ర♦హర్షము మిగులన్.

తే. అమరపతిఁ గూడుశచివలె♦నాత్మవిభునిఁ,గలిసివచ్చుచునున్నదో♦యలఘుచిత్త!
యనుచుఁబావనిపలుకంగ♦నన్నయందు,వత్సలుండగుభరతుఁడ♦వ్యార్తకాత్మ.

తే. హర్షమును బట్టఁగా లేక ♦ యట్టె నేలఁ
బడెను మిక్కిలిహర్షంబు ♦ వఱలు మూర్ఛ
మునిఁగె నీవార్తకే యిట్లు ♦ మూర్ఛపోయె
నింక రాముఁడె కనఁబడ ♦ నేమి యగునొ. ౩౯ 5363

క. భరతుఁడు సిరివెలయఁగ న,త్తరుణంబున క్షణములోనఁ ♦ దా లేచి మహ
త్తరముదము నొసఁగువార్తను, వరుసం బల్కెడు మహాత్ము♦వాయుతనూజున్.

తే. తెప్పిఱిలి కౌఁగిటం జేర్చి ♦ యప్పటివగ
నవలఁ దోఁయుచుఁ బ్రీతిమ♦యంబులైన
బాష్పములచేతఁ బావని ♦ వపువుఁ దడిపె;
నంత హనుమంతుఁ గని యిట్టు ♦ లనియె నతఁడు. ౪౦ 5365

చ. మనమున నీతఁడౌనె యొక♦మర్త్యుఁ డటంచును సంశయించుచున్
వినుతగుణా! కృపానిలయ! ♦ విస్మృతిఁ గాంచిన ప్రీతి నిట్లు వ
చ్చిన దివిజుండవో? యిటకుఁ ♦ జెల్వమరంగ నరుండవో? యెఱుం
గను బ్రియవార్తలాడెదవు ♦ కమ్రతరంబుగ నోమహామతీ!. ౪౧ 5366

తే. ఇట్టి ప్రియతమవార్తల ♦ కేను గాన్కఁ
గాఁగ గోలకులను నూఱు ♦ గ్రామములను
జారుకుండలములఁ దాల్చి ♦ సాధువినుత
శీలముల మించి ముఖము శ ♦ శివలె మెఱయ. ౪౨౻ 5367
క. కనకచ్ఛాయయు నాసిక,యు నూరువులు సుందరతను ♦ నొప్పఁగ వెలయం
గను సర్వాభరణంబులఁ, దనువులు సొంపుగ రహింపఁ ♦ దగినకులంబుల్. ౪౩
క. జాతియుఁ గల్గి చెలంగెడు, నాతులఁ బదియాఱ్వురను మ ♦ నం బలరన్ వి
ఖ్యాతిని బెండ్లాడఁగ సం,ప్రీతిని నేనిత్తు ననుచుఁ ♦ బృథ్వీశజుఁడున్. 5369
చ. వనచరవీరునిన్ గుఱిచి ♦ వర్ణ్యముగా వచియించి యద్భుతం
బనఁదగు రామునాగమన ♦ మాతనినుండి యెఱింగి యన్ననుం
గనుఁగొనువేడ్క యుబ్బఁ గపి ♦ కాంతుని గన్గొని హార్ష మట్టె నె
మ్మనమునఁ బట్టఁ కుబ్బఁ బవ ♦ మానతనూజునితోడ నిట్లనెన్. ౪౫ 5370

నూటయిరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౯ - వ సర్గము.

భరతునకు హనుమంతుఁడు రామునిసకలవృత్తాంతమును దెల్పి సంతుష్టుఁ జేయుట.

చ. గురుతరకాననంబునను ♦ గొంకక పెక్కుశరత్తు లుండి భూ
వరుఁడయి నాకు నాథుఁడయి ♦ భాసిలురాఘవునిన్ గుఱించి యి
త్తరుణమునందు వింటిఁ గద ♦ *ధాత్రి మనుష్యుఁడు నూఱువర్షముల్
వరునగఁ బ్రాణయుక్తుఁడయి ♦ వర్ధిలెనేఁ గను మోదముల్ గడున్. ౧౻ 5371
క. అను నీనానుడి సత్యమె, యని నాకుం దోఁచుచున్న ♦ దని పవనజుఁడున్
మును సంగ్రహముగఁ దెల్పిన, వనచరరాఘవులమైత్రి ♦ వరుసం దెలియన్.
చ. మనమున నెంచి యిట్లనియె ♦ మానధనా! కపిరాజితోడ రా
మున కెటు మైత్రిగల్గెఁ గత ♦ మున్ వినఁగోరెద నేప్రదేశమం
దున నది దేనికై గలిగెఁ? ♦ దోరపువేడుకఁ బ్రశ్నచేయునా
కనఘ! యథార్థరీతి ముద ♦ మంద వచింపుము మైత్రిపేర్మిచేన్. 3 5373
చ. అని వచియించి మానితతి ♦ కర్హముగాఁ దగు నాసనంబు నా
తని కిడ రామమూర్తిచరి ♦ తంబు వనంబున నైనఁ దానిఁ జె
ప్పను దలపోసి యాభరతుఁ ♦ బావనుఁ గాంచి మరుత్తనూజుఁ డి
ట్లనియె; విభూ! భవజ్జనని ♦ కాదృతి మీజనకుండు ప్రీతిచేన్. ౪ 5374
సీ. వరము లొసంగుట ♦ వానికై యడవికిఁ బంపఁగాఁ బడుటయుఁ ♦ బార్థివుండు
రాముఁ బాపిన వగ ♦ రయమునఁ జచ్చుట రాజగేహమునుండి ♦ రాజదూత

---

* ఏతి జీవంత మానందో నరం వర్షశతా దపి-అనిమూ.

లీయయోధ్యకునిన్ను ♦ నీయనుజునితోడఁ గొనివచ్చుటయు రాజ్య ♦ మునుగ్రహిం
దలఁపక నీవును ♦ దస్యుహాంతవు సజ్జనాదృతధర్మంబు ♦ నాశ్రయించి [ప్ర

తే. చిత్రకూటంబునకుఁ బోయి ♦ శ్రీరఘుపతి
రాజ్యమును గైకొనంగఁ బ్రా ♦ ర్థనము సల్పు
టయును రాముండు తండ్రిమా ♦ టనె గ్రహించి
దాని నొల్లక వదలంగఁ ♦ బూనుటయును. ౭౪ 5375

తే. అన్నవగుపూజ్యపాదుక ♦ లంది నీవు, మరలివచ్చుటయు నను నీ ♦ చరిత మెల్లఁ
దత్త్వముగ నీకుఁ దెల్లంబ ♦ తరలినీవు, పాదుకలు గొంచు నరిగినఁ ♦ బార్థివనుత!

క. తరువాతివార్త నంతయు, వరుసగ వచియింతు; మరలఁ ♦ బత్తనమునకీ
వరుగఁగ నపూర్వపురుషులఁ, బరికించుట నచటి పక్షి ♦ వారమృగతతుల్. ౯౪

క. కలయం బరుగిడఁగా ని,మ్ముల బరితాపంబుఁ దరుణ ♦ మున నిటఁ గనిన
ట్లు లలిం దోఁచెను; నంతట, నిలాధవుండును మహావ ♦ నేభయుతంబై. ౧౧

తే. పులులు సింగంబులును మృగం ♦ బులు వెలయఁగ
భయదమై నిర్జనంబునౌ ♦ వనము మిగుల
విస్తృతంబును నగుదాని ♦ వేగ చేరె;
రాఘవులు సీతతో మహా ♦ రణ్యమందు. ౧౧౪ 5379

క. చనుచుండ విరాధుండను, ఘనబలుఁడౌ రాక్షసుండు ♦ క్రందుగ శబ్దం
బును జేయుచు నడ్డముగాఁ, గనఁబడియెను వారిముందు ♦ గా; నీరీతిన్. ౧౨

క. ఘననాదం బొనరించుచుఁ, దనబాహువు లెత్తి రాఁగఁ ♦ దలక్రిందుగ నా
తనిఁ బట్టియెత్తి గర్తం,బున నార్చెడు మదగజంబుఁ ♦ బోలెను వారల్. ౧౩

తే. పడఁగవైచి స్థాపించి ర ♦ ప్పుడు సహజులు
రామలక్ష్మణు లటు దుష్క ♦ రమగు కార్య
మును సమాప్తము నొందించి ♦ చని తదీయ
నిశనె కమనీయశరభంగు ♦ ని పదమునకు ౧౪ 5382

క. చని రంతట; శరభంగుఁడు, మునిపతి దేవతలలోక ♦ మున కేగంగాఁ
గని సత్యపరాక్రముఁడగు, జనపతి యటనున్న మౌని ♦ శత్రుల కెలమిన్. ౧౪౪

తే. వందనం బిడి యటనుండి ♦ సుందరమగు
నాజనస్థానమును జేరె; ♦ నంతఁ గొంత
కాలమున కచ్చటికి వచ్చెఁ ♦ గఠినచిత్త
మైన శూర్పణఖాహ్వయ ♦ యంతలోన. ౧౫౪ 5384

క. రాముని యానతిఁ గైకొని, భీమబలుండౌ సుమిత్ర ♦ ప్రియపుత్త్రుం డు
ద్దామంబగు ఖడ్గము గొని, యామానిని ముక్కుఁ జెవుల ♦ నట్టె యడంచెన్.

ఆ. అంత భయదకర్ము ♦ లగు రాక్షసులఁ జతుర్దశసహస్రములను ♦ దా నొకండె

మానితాత్ముఁడైన ♦ క్ష్మాపతి రాముండు, యమునికడకుఁ బంచె ♦ నాస్థలమున.

క. దనుజులు వారందఱు చ,య్యన నొక్కటిగాఁ జెలంగి ♦ యారామునిపైఁ
జనుదేర నర్ధయామం,బున నిశ్శేషముగ వారి♦పొం గడఁగించెన్. ౧౮౫ 5387

చ. అనిశము దండకావసథు♦లై తపముల్ గడుఁబాడొనర్చుచున్
ఘనబలవీర్యముల్ వెలయఁ ♦ గ్రాలెడు నాపదునాల్గువేలమం
దిని రఘురాముఁ డేపున వ♦ధించెను సంగరరంగమందు; వా
రని నొకముద్దయైరి దను♦జాధిపుఁడౌ ఖరుఁ డీల్గె నచ్చటన్. ౧౯౦ 5388

క. దనుజాంగన శూర్పణఖ య,తనిచే వికృతాంగి యగుచుఁ ♦ దద్దయు మూర్ఖం
బుననొప్పఁ గానఁ దనవా,రనిఁ బడినం బోయె రావ♦ణాసురుకడకున్. ౧౯౧

సీ. దానివార్తను విని ♦ దానవనాథుండు పనుపఁగా నాతని♦యనుచరుఁడగు
మారీచుఁడనువాఁడు ♦ ఘోరరాక్షసుఁ డట్టె రత్నమయాంగమ్ము♦గ్రాల నొక్క
మృగరూపుఁడై వచ్చి ♦ మేదినీతనయకుఁ దనయాట చేలోభ♦మునుగలుగఁగఁ
జేసె; నంతట రాముఁ♦జేరి సీతయు నీమృగంబును బట్టుము ♦ కమ్రరూప

తే. మిద్ది యుండిన మనస్థలం ♦ బిదియు నొర
యెంతరమణీయమై మది♦కింపుఁ బెంపఁ
జాలునో; యన రాముండు ♦ చాపమూని
పరుగువాఱెడు దానితో ♦ నరిగె వనిని. ౧౯౨ 5390

క. పరుగిడుదానిం బట్టఁగఁ, దరముం గా దింక ననుచు ♦ దానిస్థితిని దా
నరయుచు నానతపర్వము, గురుతరమును నైన యొక్క♦కోలం గూల్చెన్.

క. వినుమో సౌమ్యా! రాముఁడు, వనమున కాఱింక వెంటఁ ♦ బరుగిడుటయు నా
తనిఁ జూడ లక్ష్మణుండును, జనుటయు రావణుఁడు తగిన♦సమయ మిదనుచున్.

ఆ. ఆశ్రమంబుఁ జొచ్చి; ♦ నంగారకగ్రహా, మడరి రోహిణినిని♦వడి గ్రహించు
నట్లు బలిమిమీఱ ♦ నవనిజనుం బట్టు,కొనియె; నామెకష్ట♦మును గని యట.

క. రక్షింపఁ బూని వచ్చిన, పక్షిజటాయువును జూచి ♦ బవరంబున వాఁ
డాక్షణమ చంపె రావణుఁ, డాక్షితిసుత బలిమిఁ బట్టి ♦ యతివేగమునన్.

క. చనియెను; బర్వతములునాఁ, దనువులు తగ ఋశ్యమూక♦ధాత్రీధ్రము మీఁ
దను వసియించిన కపివరు, లనూనగతి సీతఁ గొనుచు ♦ నరుగుదనుజవున్.

క. కని రచ్చెరు వందుచు; నా, దనుజుండు మహాబలుండు ♦ తతవేగమునం
జని లంకఁ జొచ్చి; నంతటఁ, గనకమయాత్యంతశుభద♦కమ్రగృహమునన్.

సీ. ఉనిచి యాశ్వాసించె ♦ మనమున కింపైన పలుకుల; సీత యా♦పలుకుల మఱి
యారాక్షసునిఁ దృణ♦మట్టులుగా నెంచి యాతఁ డశోకవ♦నాంతరమున
ననుపఁగా నుండె; నా♦వనమందు శ్రీరాముఁ డామాయలేడిని♦హతమొనర్చి
యాశ్రమమును జేరి♦యందు సీతను జటాయువునుగానక వ్యథ♦నొందె; మిగుల

తే. నంత సౌమిత్రితోడ రా♦మావనీశుఁ
డరిగి పితృసఖుఁడైన గృ♦ధ్రాధిపుండు
హతుఁడయినరీతిఁ గనఁబడ ♦ నతనికగ్ని
నిడి మనోదుఃఖమునఁ దన♦పడఁతి వెదకి. ౩౭ 5397

క. గోదావరితటమునకున్, మోదము నొడఁగూర్పఁ బుష్ప♦ముల నలరుచు నా
మేదినిఁగల వనములకును, నాదరమున వచ్చెనేమొ ♦ యానతి యనుచున్.

ఆ. తిరిగి తిరిగి వెదకె ♦ మరల నాసోదరు, లమ్మహావనంబు ♦ నందుఁ జనుచు
నొక్కయెడఁ గబంధు♦నుగ్రరాక్షసుఁ జేరి;, రంత సత్యశౌర్యుఁ♦డగుజనపతి.

తే. ఆకబంధునిమాటల ♦ నాలకించి
ఋశ్యమూకగిరిం జేరి ♦ యినసుతుఁడగు
నట్టిసుగ్రీవునిం గాంచె ♦ నంతవార
లిద్దఱును జేరకయె ముందె ♦ యెలమి యొదవె. ౩౮ 5400

క. మునుపే సుగ్రీవుని నా,తనియగ్రజుఁడైన వాలి ♦ తనరాజ్యమునుం
డి నితాంతబలము మీఱం,గను వెడలం గొట్టియుండెఁ ♦ గడుఁగ్రూరుండై.

క. వనచరపతి రఘువీరులు, మనములఁ గల భావములను ♦ మఱి చెప్పికొనం
గను వారిమైత్రి దృఢతం, గన రాముని బాహుశక్తిఁ ♦ గపివరుఁ డనిలోన్. ౩౫॥

క. గురుబలుని మహాకాయుని, హరినాథుని వాలిఁ జంపి ♦ యా రాజ్యంబున్
బరమమును సంగ్రహించెను, హరివర్యులు పట్టమునకు ♦ నాతనిఁ బతిఁగన్.

క. ఒనరించి యతనిఁ గొల్చిరి;, జనకజ వెదకింతు ననుచు ♦ శపథము పలికెన్
వనచరపతి రామునితో;, వినుతాత్ముఁడు ప్లవగసంఘ♦వీరుం డంతన్. ౩౬॥

తే. ఆజ్ఞ చేయంగ సీతయు♦న్నట్టి నెలవు
గనుఁగొనంగను బదికోట్లు ♦ కపులు వెడలి
రెల్ల దిక్కులకున్; సీత ♦ నెఱుఁగఁ బంపఁ
బడినకపులందు మేము ప♦ర్వతవరమయి. ౩౯॥ 5105

క. అలరారు వింధ్యయందే, పలువిధముల వెతల గుహను ♦ బడియుండఁగ నో
జలజాప్తవంశభూషణ!, సలలితగుణ! కాల మెంతొ ♦ జరగెన్ మాకున్.

తే. ఆజటాయువునగ్రజుం ♦ డధికవీర్య
ఘనుఁడు సంపాతి రావణుం ♦ డను సురరిపు
నింటియం దున్న దాసీత ♦ యిప్పు డనుచుఁ
బలికె; నేనంత నాబంధు♦వులు కెలంగి. ౪౦॥ 5407

క. వెత నొందుచుంటి మంతట, మతిధైర్యంబునను నే న♦మానుషశక్త్యు
ద్ధతి నూఱుయోజనము లా,యతిగలసంద్రమును దాఁటి♦యసురుగృహమునన్

తే. ఆయశోకవనంబున♦యందు నొంటి
నుండి కౌశేయపరిధాన ♦ మొప్ప మలిన
యగుచు నానందమును బాసి ♦ యాత్మవిభుని
యందు దృఢమగుభక్తిచే ♦ నలరి యుండ. ౪౨ 5409

క. కనుఁగొంటి సీత; నేనా, వనితామణి శాస్త్రరీతిఁ ♦ బ్రశ్నించితి నిం
దను బొందని యాసుందరి, తనవృత్తాంతమును దెల్పఁ ♦ దమిఁగని యాత్మన్.

తే. ఆమెకున్ గుర్తుగా రాము♦నంగుళీయ
కము నొసంగితి; నామెయు ♦ నమలరత్న
మును నభిజ్ఞానముగ నిచ్చి ♦ చన ననుజ్ఞ
నియ్య సేవనమున్ బల ♦ మెసఁగుచుండ. ౪౪ 5411

సీ. పాడొనరించి త♦త్పాలకులను జంపి యింద్రజిత్తును బోర ♦ నెట్టు లితని
జిక్కించుకొనవగు♦నక్కటా యనుసంశయముఁబొందఁ జేసియ♦య్యసురనేతఁ
గనువేడ్క బ్రహ్మాస్త్ర♦మునకు వశుండనై పోయి రావణునకు ♦ బుద్ధిచెప్పి
లంకను గాలిచి ♦ బింకముమీఱఁగాఁ జనుదెంచితిని శ్రమ ♦ మనఁగ లేక
యెట్టికార్యముఁ జేయు♦నట్టిరామునిఁ గని యతులకాంతిని బొల్చు♦నమ్మణివర

తే. మిచ్చినాఁడను రోగార్తుఁ ♦ డింక బ్రదుకఁ
జాల ననునంత కష్టమౌ ♦ కాలమందు
నమృతపానంబునన్ బ్రదు ♦ కందునట్లు
భార్యకుశలంబు విని హర్ష♦పరవశుఁడయి. ౪౬ 5412

క. ధర జీవింపం దలఁచెను;, సురరిపునగరమున కేగఁ ♦ జూచి ప్రయత్నం
బురుతరముగ నొనరిచి లయ,తరుణంబున లోకవితతిఁ ♦ దగఁ గాల్పంగన్.

క. చెలరేఁగు నగ్నిహోత్రుని,వలె రావణుఁ జంపఁ బూని; ♦ వార్ధి దరికి సే
నలఁ గూడి పోయి యబ్ధిని, నలునిన్ సేతువును బంధ♦నం బొనరింపన్. ౪౮

క. ఆనతి యిడి దానిపయిన్, వానరబలములను గూడి ♦ వార్ధిఁ దరించెన్;
వానరవరుఁ డానీలుఁడు, దానవబలపతిఁ బ్రహస్తుఁ ♦ దా వధియించెన్. ౪౯

తే. కుంభకర్ణుని రఘువంశ్య♦కుంజరుండు, రామభద్రుండె చంపె నిం♦ద్రరిపుఁడైన
తత్తనూజుని సౌమిత్రి ♦ తా వధించె, రావణునిఁ గూల్చె నాజిలో♦రాఘవుండె.

సీ. సురపతియములును ♦ వరుణశివుల్ బ్రహ్మయును స్వర్గవాసియై ♦ యొప్పుదశర
థావనీశ్వరుఁడు నొ♦య్యన వచ్చి శ్రీమంతుఁడై నరామునకు నె♦య్యమునవరము
లొసఁగి యారిపుభీక♦రోగ్రమూర్తిని నుతియించిరి దేవర్షు ♦ లెల్లమునులు
వరము లిచ్చిరి వారి♦వరములఁ గైకొని సర్వకపీశ్వర♦సమితిఁ గూడి

తే. మృతులు బ్రదుకుట సంతోష ♦ మతిశయమ్ము
గాఁగఁ బొందుచుఁ దగఁ బుష్ప♦కంబు నెక్కి

వచ్చెఁ గిష్కింధ కతఁడిట్లు ♦ వచ్చి గంగ
పరిసరమున భరద్వాజు♦పదమునందు. ౨౭ 5417

తే. ఉన్నవాఁ డిప్డు పుష్యర్క్ష♦యోగముగల
యెల్లి యేవిఘ్నములు లేక♦యే యతనిని
గానఁ గల వీవు నా, సత్య♦మై నితాంత
భావబోధకమగు కపి♦పల్కు విసుచు. ౨౩ 5418

క. అనుపమముదమునఁ గరయుగ,ము నొగ్గి నాకాంక్షితార్థ♦ములు చిరకాలం
బునకుఁ ఫలించె నని ముద,మును గూర్చెడురీతి వాక్య♦మును వినిపించెన్.

నూటయిరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౩౦ - వ సర్గము.

{ భరతుఁడు రాముని కెదురేగి యందఱను బిలుచుకొని నందిగ్రామమును బ్రవేశించుట. }

క. పరవీరహంతయై తగు, భరతుఁడు ఋతవిక్రముండు ♦ పరమానందం
బు రహిన్ గూర్చుమగుత్సుతు,నిరుపమవాక్యులకు మిగుల♦నెమ్మిం గనుచున్.

క. తనయనుజుని శత్రుఘ్నునిఁ, గని యిట్లని యాజ్ఞచేసెఁ; ♦ గడువడి నరులె
ల్లను శుచులై కులదైవము,లను నగరచతుష్పథంబు♦లను మోదమునన్.

క. వరచందనసుమమాల్యో,త్కరముల వాద్యములఁ జక్కఁ♦గా విధిఁ బూజిం
తురుగాక [1]స్తోత్రవితతులఁ, బురాణములఁ గోవిదులయి ♦ పొలిచెడునూతుల్.

[2]క. పురిఁగలవై తాళికులు న,గరమున వాదిత్రపటుతఁ ♦ గాంచిన వారున్
నిరుపమన ర్తనగీతము,ల రహిన్ దగుగణికలున్ వి♦లాసము మీఱన్. 3 5423

తే. చంద్రనిభమైన రామునా♦స్యంబుఁ గనఁగ
నిపుడె చనుదెంత్రుగా; కని ♦ యెంతొ ప్రీతి
నాజ్ఞ చేయఁగఁ బరవీర♦హంతయైన
యతనితమ్ముఁడు శత్రుఘ్నుఁ ♦ డాదరమున. ౪ 5424

క. భృతిజీవులఁ బెక్కండ్రను, శతశతములుగాఁగఁ బిల్చి ♦ సత్వరముగ భూ
పతిరాకఁ దెల్పి మీరిఁక, జతనము మీఱంగఁజేయ♦జను నీరీతిన్. ౫ 5425

క. నందిగ్రామమునుండియె, సుందరమగుపురముదనుక ♦ శుభపథములఁ జే
యం దగుఁ జక్కఁగఁ బల్లము,లందున్ మృత్తికను ద్రోసి ♦ యనువగురీతిన్.

సీ. విషమస్థలమ్ముల ♦ వేగమ సరిచేయఁదగు, మిట్టభూములఁ ♦ ద్రవ్వి పాఱ
వైచి సమంబుగా ♦ నఱలునట్లుగఁ జేయుఁ; డవ్వల హిమశీత♦లాంబువులను

---

1 నూతా స్తుతిపురాణజ్ఞాః - అనిమూ. 2 సర్వే వాదిత్రకుశలా గణికా శ్చాపి సంఘశః-
అనిమూ.

దడిపి యామీఁద సం♦తటఁ బుష్పలాజలు చల్లుఁడు, మఱికొంద ♦ ఱుల్లసిల్లు
ధ్వజములఁ బురవరో♦త్తమమగు మనరాజధానియందు మహాప♦థములయందు
తే. నెత్తుదురుగాక, రవియుద♦యించువఱకు
ధామములనెల్ల వరపుష్ప♦దామములను
గ్రమ్ములుగ నొనర్తురు♦గాక రాజ
[1]మార్గములయందు శతసంఖ్య♦మనుజు లెలమి. ౮ 5427
చ. అరుదుగఁ బంచవర్ణకము ♦ లై తగుముగ్గులు పెట్టి చాలనుం
దరములుగా నొనర్పుఁ డని ♦ తానవు డాజ్ఞ యొసంగె; నంత భూ
వరవనితల్ మహాసచివ♦వారము సేనలు వారిభార్యలుః
ధరణిసురుల్ మహాపతివి♦తానము సంఘములోనిముఖ్యులుః. ౯ 5428
తే. గుంపులుగఁగూడి రామునిఁ ♦ గోర్కి గనఁగ
వెడలుదురుగాక యని భర♦తుఁడు ననుజ్ఞ
చేయ నందఱు వెడలిరి; ♦ క్షితిపుమంత్రు
లైన ధృష్టిజయంతులు ♦ నవ్విజయుఁడు ౧౦ 5422
తే. అర్థసాధకసిద్ధార్థు ♦ లయ్యశోక,మంత్రపాలసుమంత్రులు ♦ మదపుటేనుఁ
గులు సువర్ణవిభూషిత♦ములుగ నెసఁగ, వానిపై నెక్కి వెడలిరి ♦ వైభవమున.
సీ. భూపాంతరంగులై ♦ పొలుచుకొందఱు, నడుములకు బంగారుమో♦కులనుగట్ట
నలరుచు[2]మగయేనుఁ♦గులను గూడినయాఁడుగజములపై నెక్కి ♦ కదలి;రంత
మఱియు మహారథుల్♦మనుజులు కొందఱు వాజిసంక్రాంతముల్♦భాసురములు
నగు రథంబుల నెక్కి ♦ యరిగిరి; ప్రాసశ క్త్యృష్టులఁ గరముల ♦ నంది భటులు
తే. ధ్వజపతాకలఁ గరములఁ ♦ బట్టితురగ,దశశతంబులపై నొప్పఁ ♦ దగుపురుషులఁ
గలిసియున్నపదాతులు ♦ నెలమి వేలు,గాఁ జెలంగుచు రా వీర♦కాండ మేగె.
క. నరపతిదారలు యానో,త్కరములతో రామజననిఁ ♦ గౌసల్యను నా
దరమున సుమిత్ర ముందుగ, నరుగంగాఁ బంచి తారు ♦ నరిగిరి వెనుకః.౧౪
క. కైకేయీసహితంబుగ, భూకాంతునిభార్యలెల్లఁ ♦ బొంగెదుకాంతిః
వే కదలి పోయి చేరిరి, శ్రీకలితుని రామచంద్రుఁ ♦ జిత్తము లలరః. ౧౫

1 ఎనిమిదవశ్లోకము మొదలు తొమ్మిదిన్నరశ్లోకమువఱకు నున్నవి, మూఁడవశ్లోకము తర్వాత నుండవలయుననియు, నిటనుండుట ప్రమాదమనియు గోవిందరాజులు వ్రాసిరి. ఏలయనఁగా నాల్గవ శ్లోకమున శత్రుఘ్నుఁ డాజ్ఞాపించిన ట్లున్నది ఇచట వెడలుదురుగాక యని భరతునాజ్ఞగాఁ గానంబడుట యసందర్భమని వారిభావము. మక్కికిమక్కిగాన నున్నట్లె తెనిఁగించితిని. వారు వ్యాఖ్య యు నట్లే వ్రాసిరి గాని యట్లుండుట మేలనిమాత్ర ముపపాదించిరి. "స్థితస్య గతి శ్చింతనీయా" యన్నవాఁడను గాన మార్పక నాంధ్రీకరించితి నను నాభావమును గ్రహించి మన్నింతురుగాక.
2 ఘగణాభిః శరేణుభిః-అనిమూ.

క. కనుఁగొన నందిగ్రామం,బునకు నయోధ్యాపురంబు ♦ పొందువదలి వే
జనులెల్ల భరతుచెంతకుఁ, జని; రాచతురంగములగు ♦ సైన్యము లెల్లన్. ౧౫
క. అరిగెడుతఱి నుత్తమహయ,ఖురశబ్దములు రథనేమి♦కోటులధ్వనులున్
వరశంఖదుందుభిధ్వను, లురవడి భూమిం గదల్చి ♦ యొప్పెన్ మిగులన్. ౧౬
సీ. ధర్మాత్ముఁడై ప్రాజ్ఞ♦తల్లజుండయి యుపవాసాళిఁ గృశియించి ♦ భ్రాతకొఱకు
ననిశంబు వగచుచు ♦ నతిదీనుఁడై నారచీరలు నజినముల్ ♦ గారవమున
ధరియించి భరతుండు ♦ హరినరుమాటలహర్షంబునుం గాంచి♦యలరుచుండెఁ
గాన నుత్తమవిప్ర♦కలితుఁడై వైశ్యులునాయూయినంఘంబు♦లందు ముఖ్య
తే. లును దనుం జుట్టుకొనిరాఁగ ♦ ఘనులయితగు
నావసిష్ఠాదిమంత్రులు ♦ నమల*మాల్య
మోదకంబులఁ గైకొని ♦ ముదముమీఱ
వెంబడిం జను దేరంగ ♦ విమలరీతి. ౧౭ 5436
క. భేరీశంఖరవమ్ములు, బోరుకొనన్ వందిజనులు ♦ పొంగుచుఁ దగుకై
వారములు చేయు చుండఁగ, శ్రీరామునిపాదుకలను ♦ శిరసున భక్తిన్. ౧౮
క. ధరియించి శ్వేతమాల్యో,త్కరమునఁ దగు తెల్లగొడుగు ♦ త్త్వాపార్హముతై
వరహోమదండములు భా,సురములు నగుచామరముల ♦ సొరిదిం గొనుచున్.
క. తనహితులు సుమంత్రాదులు,చను దేరఁగ రాముఁగూర్చి ♦ చనియెను;నటఁ బా
వనిఁ గని భరతుం డూరక,యె నిలిచి యిట్లనియె; నీకు ♦ నెన్నఁగ హనుమా!.
క. వనచరులకు సహజంబుగఁ, గనఁబడుచలచిత్తత యిటఁ ♦ గలుగదు గద యా
ర్యుని వైరిసూదనుని రా,మునిఁ గాకుత్స్థునిఁ గనంగఁ ♦ బోలదు నాకున్.
క వనచరులు కామరూపులు, మునుముందుగ వచ్చు చిహ్న♦ములు గూడన్ నా
కును గానరాక యున్నవి, హనుమంతా! హేతు వేమొ? ♦ యడిగెద నిన్నున్.
చ. అనిభరతుండు తన్గుఱిచి ♦ యాడిన నాహనుమంతుఁ డప్పుడి
ట్లనియెను సత్యవిక్రమమ♦హాత్వములందగు నానరేంద్రుతో;
వనచరరాఘవేశ్వరులు ♦ వచ్చుటకుం దడవౌట యేలొ చ
క్కనిగతి విన్నవించుటకుఁ♦గాఁ దలపోయుచు నీతియుక్తుఁడై. ౨౪ 5442
తే. ఆభరద్వాజమౌనిద♦యం దరుప్ర,జములు నిరతము సుఫలపు♦ష్పముల నెసఁగి
మట్పదంబులు మత్తిల్లి ♦ సాంద్రనాద,ములరఁ జేయఁగఁ దేనియ♦లవనిఁ దొరఁగ.
క. తనరుచు నున్నవి గావున, వనచరు లవ్వానిఁ బొంది ♦ వరమోదంబున్
గనుచున్నా, రరిసూదన!, జనపతి కావాసవుండు ♦ సంతత మవనిన్. ౨౫
చ. వనచరు లుండుతావులను ♦ బాదపముల్ ఫలియించియుండునం
చును వరమిచ్చినాఁడు రుచి♦శోభితమూర్తి మునీంద్రుఁ డాదృతిన్

* మాల్యమోదకహస్తైశ్చ-అనిమూ.

జనపతికిన్ భటావళికిఁ ♦ జారుతరంబుగ వృక్షరాజిచ
క్కనిమధు వొప్ప సద్గుణము ♦ గ్రాలెడువిం దొనరించినాఁడునూ!. ౨౬ 5445

చ. కనుకనె వానరుల్ తనివి ♦ గల్గఁగఁ దేనియ లాని పండ్లనుం
దినుచుఁ బ్రహర్షమొప్పఁగ న♦తిస్థిరసత్త్వము మీఱ నార్చుటల్
వినఁబడుచున్న విత్తతిని ♦ వీరకవుల్ తగుగోమతీనదిన్
జనవర! దాఁటుచుందు రని ♦ స్వాంతమునం దలపోసెదన్ విభూ!. ౨౭ 5446

ఆ. అదిగొ పైకిఁజిమ్ము ♦ నాపెనుధూళివ,ర్షమును గనుము దీన ♦ సర్వకపులు
*వాలుకిని దరింప ♦ వచ్చుచున్నారని, తెలిసికొంటి; నాక♦వు లిపు డెలమి.

క. రమణీయసాలవనవృ,క్షములం గదలించువారు♦గా నుందు రటం
చు మదికిఁ దోఁచెడు జాగిటు, లమరెను జూ!; యల్లయదిగొ♦యతివిమలంబై.

తే. శశధరునితోడఁ దుల్యమై ♦ సమధికరుచు
లలరుపుష్పకమను వ్యోమ♦యాన మచట
దవ్వునం గనఁబడియెడు ♦ ధాత దీని
మనసుచేతనె గల్పించె ♦ ననుచు వింటి. ౨౯ 5449

క. అనఘుఁడు రాముఁడు రావణు, నని బంధుయుతంబుగాఁగ ♦ హతమొనరిచి దీ
నిని బొందినాఁడు; తరుణా,ర్కునివలెఁ గాంతులను మిగులఁ♦గొమరారునదై.

క. మనరామువాహనంబై, తనరారెడు దీని బ్రహ్మ♦దయను గుబేరుం
డును బొందె మనోవేగం,బునఁ బోవం జాలుఁ జుమ్ము ♦ భూపకుమారా!. ౩౦½

క. దీనిపయి వీరులకు రఘు,సూనులు విక్రమగుణైక♦శోభితులు తమిన్
జానకియు భూరితేజుం,డై నెగడుకపీశ్వరుండు ♦ నసురవిభుండై. ౩౧½ 5452

తే. వినయగుణభూషణుఁడగు వి♦భీషణుండు
గూరుచుండిన వా రది♦గో యయోధ్య
కరుగుదెంచు చున్నారని ♦ యనఁ దరుణులు
స్త్రీలు బాలురు వృద్ధులు ♦ చెలఁగి యచట. ౩౨ 5453

క. మనరాముం డిదె చనుదెం,చె నటంచుం బలుక నపుడు ♦ చెలఁగురవము నిం
గిని ముట్టె; వార లందఱు, ఘనకరిహయరథముల దిగి ♦ క్ష్మాస్థలియందున్. ౩౩

క. నిలుచుండి యాకసంబున, విలసిల్లెడు చంద్రుఁ జూచు♦విధమునఁ గాంతిం
జెలఁగెడు విమానగతు ను,జ్జ్వలమూర్తిని గనిరి రామ♦భద్రుని నంతన్. ౩౩½

చ. భరతుఁడు సంప్రహర్షమున ♦ భ్రాత నెదుర్కొనె ముందు భక్తితోఁ
గరములు మోడ్చి నిల్చి సరి♦గాఁ జనుదెంచితి వన్నమాట రీ
తి రఘువరేణ్య! యంచు రఘు♦ధీరునిఁ జక్క నుతించె; నంతటన్
భరతుని యగ్రజుండు రుచి♦భాసురదీర్ఘమనోజ్ఞనేత్రుఁడై. ౩౪½ 5456

* వాలుకి=ఒకనది.

క. మనమున శతధృతినిర్మిం,చినపుష్పకమున వసించి ♦ చెలఁగె ద్వితీయుం
డనఁబడు నింద్రునిరీతిఁగ;, ననంతరము మేరువందు ♦ నలరెడు రవికిన్. ౩౫

తే. వందనము చేయురీతి నా ♦ భరతుఁ డెలమిఁ
బుష్పకంబుపయిం దగి ♦ పూజనీయుఁ
డైన రామునకున్ నియ ♦ తాత్ముఁ డగుచు
మ్రొక్కె; నంత మరాళాంగ ♦ ములఁ జెలంగి. ౩౬ 5458

క. నిరుపమములైన ప్రతిమల, నరుదుగ నొప్పారి వేగ ♦ మతిశయ మగుచున్
సురుచిరమై తగ నలరెడు, వరపుష్పక మద్ది రామ ♦ భద్రునియాజ్ఞన్. ౩౭

చ. ధరణికి వ్రాలె; నంత రఘు ♦ తల్లజుఁ డాభరతున్ ముదంబునం
గరముల నెత్తి పుష్పకము ♦ ఖంబున నెల్లరు చూడ నున్నఁగా
భరతుఁడు సత్యవిక్రముఁడు ♦ భ్రాతృసమీపము నొంది ప్రీతితో
మరల నమస్కరించె; రఘు ♦ మండనుఁ డంతటఁ బిన్నసోదరున్. ౩౮ 5460

క. చిరకాలదృక్పథగతున్, భరతుని దమి నెత్తి యంక ♦ భాగమ్మున ని
ల్పి రమణఁ గౌఁగిటఁ జేర్చెను;, భరతుం డంతట సుమిత్ర ♦ పట్టిని భక్తున్.

క. తన కనురక్తిని వందన,మును సల్పినవాని మోద ♦ మునఁ గౌఁగిటఁ జే
ర్చి నితాంతభక్తి [1]జనకజఁ, గని మ్రొక్కి స్వనామ మొప్పఁ ♦ గావచియించెన్.

సీ. భరతుఁడు సుగ్రీవు ♦ భల్లూకపతి జాంబవంతు నంగదుని న ♦ త్యంత తేజు
మైందద్వివిదులను ♦ మాననీయుని నీలు నాఋషభుని నలు ♦ నలరుచున్న
గంధమాదన గవా ♦ క్షు శరభ పనసుల ఘనుసుషేణుని బిగ్గఁ ♦ గౌఁగిలించు
కొని గారవించె; నా ♦ వనచరుల్ కామరూపులుగాన మనుజాకృ ♦ తుల ధరించి

తే. యుండినందున భరతుని ♦ నొప్పుమీఱఁ
గాంచి పరిహృష్టులై క్షేమ ♦ మంచితముగ
నడిగి; రంత మహాతేజుఁ ♦ డగుచు ధార్మి
కోత్తముఁడునైన భరతుండు ♦ నురుముదమున. ౪౧ 5463

చ. వనచరనాథుఁ గాంచి యిటు ♦ పల్కెను గౌఁగిటఁ జేర్చుకొంచు నో
యనుపమచిత్త! మానలువు ♦ రౌ సహజన్ముల కెల్ల నీవు చ
క్కనిసహజుండవైతివి [2]జ ♦ గంబున మంచిమనస్సుతోడ నే
జనుఁ డుపకారియౌ నతఁడె ♦ చాలు సఖుండని చెప్పఁగాఁ జుమీ!. ౪౨ 5464

క. అరియగు నపకృతి చేసిన, నరుఁ, డపకారంబె లక్ష ♦ ణం బరికగుఁజూ;
ధరణిని నంచున్ మఱియును, భరతుండు విభీషణుఁగని ♦ పలికె హితముగన్.

1 అభివాద్య తతః ప్రీతో భరతో నామ చాబ్రవీత్-అనిమూ. 2 సౌహృదా జ్జాయతేమిత్ర
మపకారోఽరిలక్షణమ్-అనిమూ.

తే మాయదృష్టముచే నీవు ♦ మారఘుపతి
కెంతొ దుష్కరకృత్యంబు ♦ లెన్నొ చేసి
సాయపడితివిగా యని ♦ సంతసమునఁ
బల్కె; శత్రుఘ్నుఁ డారఘు♦పతికి మ్రొక్కె. ౪౭ 5466

క. తనయగ్రజుఁ డగులక్ష్మణుఁ, గని వందన మాచరించి ♦ క్ష్మాపుత్రికకుఁ
వినయమున మ్రొక్కె; నంతం, బెనువగఁ గృశియించిదీన♦వృత్తిఁగుడుచుచుఁ.

క. తనరాకఁ గోరుచుండెడు, జననిం గౌసల్యఁ జూడఁ♦గాఁ జని నీవుఁ
వనమున కరుగం జనదని, ననుఁ బల్కిన వినక పోయి♦నాఁడం దల్లీ!. ౪౯

తే. దాని క్షమియింపుమా యని ♦ మానసంబు
కలఁకఁ దీరెడునట్లుగా ♦ గారవమునఁ
బలికి తత్పాదముల కొగి ♦ వందనంబు
సలిపి యంత సుమిత్రకు ♦ నెలమి మ్రొక్కె. ౫౦ 5469

క. *దనుజవధహేతువుగ ధా,త్రినిగీర్తిం గన్న కైకఁ ♦ దివిరి గనుచు మ్రొ
క్కెను; నంత నితరజననుల,కును వందనమాచరించి ♦ కోరిక మీఱఁ. ౫౧

క. గురువయి పురోహితుఁడునై, పరమాత్ముఁడునౌ వసిష్ఠు♦పాలికిఁ జని యా
దరమున మ్రొక్కెను; నంతటఁ, బురజను లారాముఁ బ్రీతి♦పొంగంగనుచుఁ.

సీ. నీకు స్వాగతమగుఁ ♦ గాక యాయతభుజా! కౌసల్య మదిఁ దమిఁ♦గల్గఁ జేయు
సాధుమతీ! రామ♦చంద్రా! యని కరంబు లొగ్గి పల్కిరి; పౌరు ♦ లురుకరాంజ
లులను సరోజకు♦ట్మలములవలెఁ బెక్కు వేలఁ బట్టిన రఘు♦వీరుఁ డలరి
కనియె; ధర్మాత్ముఁడై ♦ తనరునాభరతుండు మునురామభద్రుఁడి♦చ్చినసుపాదు

తే. కలను జేకొని నరపతి♦కాంతుఁడైన
రాముపదములఁ దొడిఁగెఁ దా ♦ నేమమొప్ప;
నంతఁ బ్రాంజలియై యిట్టు ♦ లనియె నన్నఁ
గని మహీపాల ! నీరాజ్య♦మును గడంగి. ౫౩ 5472

క. నాయొద్ద దాఁచినందున, న్యాయంబుగఁ గాచుచుండి ♦ నయమున నిదిగో
యీయెడల నప్పగించితి, నోయధిపా! యీయయోధ్య ♦ కొప్పుగ మరలఁ.

క. అరుదెంచి భూమిపతివై, యురుతరసంపదలఁ బొంది ♦ యుండుటఁ గంటిఁ
నరవర! నాయీజన్మము, సరిగాఁ గృతకృత్య మయ్యెఁ; ♦ జక్కనికోర్కుల్.

తే. ఇపుడు ఫలియించెఁ; గోశంబు ♦ నెల్లధాన్య
శాలలను బత్తనంబును ♦ సైన్యములను
గనుము నీదుప్రభావంబు♦ననె దశగుణ
ములుగ నిప్పుడు పెంపొంది ♦ వెలసె నివియు. ౫౫ 5475

---

* అభివాద్య సుమిత్రాం చ కైకేయీం చ యశస్వినీమ్-అనిమూ, యశస్వినీం. రావణజయస్య తన్మూలత్వాత్ -అనివ్యాఖ్య.

క. అనిపలుకుచున్నభరతుని, యనుపమగుణు భ్రాతృభక్తు ♦ నచ్చటఁ గని యి
ట్లనుజునిగుణములఁ గనమికి, వనచరులు విభీషణుండు♦బాష్పములు గదున్,
తే. విడిచి పొగడిరి; శ్రీరాఘు♦వుఁడు ముదమున
భరతుఁ దొడమీఁద నిడుకొని ♦ బలయుతుఁడయి
యవ్విమానంబుతో భర♦తాశ్రమమున
కరిగె; నిట్లు నందిగ్రామ ♦ మపుడు చేరి. ౫౮ 5477
చ. జనపతి దాను సైన్యయుతిఁ ♦ జక్కఁగఁ బుష్పకమున్ మనోహరం
బును దిగి భూమిపై నిలిచి; ♦ పూజ్యవిమానము గాంచి యిట్లనున్
ధనపతివాహనంబవయి ♦ తద్వహనాదృతినుండు మే నను
జ్ఞ నొసఁగితిన్ యథేచ్ఛముగఁ ♦ జక్కఁగఁ బొమ్మనె; నంత నద్దియున్. ౫౯
తే. ఉత్తమోత్తమ మాటచే ♦ నుర్వినాథు
నానతిం బొంది ధనదాల♦యమును జేరె
నుత్తరపుదిక్కుఁగాఁ బోయి; ♦ యుత్తటి రఘు
వరుఁడు వజ్రి బృహస్పతి♦చరణములకు. ౬౦ 5479
ఆ. వందనంబుచేయు ♦ భంగిగ ననుగాపుఁ,డగు వసిష్ఠమునికిఁ ♦ దగ నతి యిది
యతఁడు దాను మిగుల ♦ సహ్హాసనంబుల, నధివసించి రెలమి♦యలరుచుండ.

నూటముప్పదియవ సర్గము సంపూర్ణము,

---

౧౩౧ - వ సర్గము.

{ రాముఁడు వ్రతమువాని మంగళస్నానమొనరించి
సుగ్రీవాదులతో నయోధ్యను బ్రవేశించుట. }

క. భరతుం డంజలిఁ బ్రీతిన్, శిరమునఁ గీలించి కైక ♦ చెలఁగుచు నుండన్
నిరతంబు సత్యవిక్రమ,పరికీర్తితుఁడైన రామ♦భద్రునకనియెన్. ౧ 5481
క. జననికిఁ గైకకు మోదం,బును గల్పించితివి రాజ్య♦మును నాపయిఁ బె
ట్టినకారణమున, నేవిధ,మున నాకిచ్చితివొ యట్లె ♦ ముదమున నేనున్. ౨
ఆ. దీని మరల నిచ్చి ♦ తీరుచుకొనుచున్న,వాఁడఁ గృత్య; మీవు ♦ వలదనఁ దగ
దే నయోధ్యనుండి ♦ యెల్లభోగంబులఁ, బడయ నేలు మీవు♦వసుధ నేదొ?
సీ. అడిగి నప్పుడె రాజ్య ♦ మర్పింపు మందువో బలమునఁ దగువృష♦భంబు తాను
మోయఁగాఁ దగుభార♦మును లేఁతదూడపైవైచిననదిగొప్ప♦బరువు మోయఁ
జాలనిరీతి నీ♦నేల నేలందగు బలశాలి వగునీవు ♦ బరువు దీని
నాపైననే పెట్టి♦నన్ మోయఁజాలఁ జూ; యింతపర్యంత మె♦ట్లీవు మోయఁ
తే. జాలినాఁడ వటందువో? ♦ సమధికజల,పూరసంభిన్నమగుకట్ట ♦ నీరువదల
గడ్డిమొదలగువాని నా♦కట్ట నిలుప,శక్యమే కాని యట్లు రా♦జ్య మిది రామ!.

క. పలువిధములైన ఛిద్రంబులఁ దగు; మంత్రావనప్ర♦ముఖరాజగుణం
బులచే ఛిద్రములను నిమ్ములఁ గప్పనియెడల నిల్పఁ ♦ బోలదు సుమ్మీ!. ౬

క. వినుమా నావలెనే నీవును గుణముల లోకములను ♦ బోలుపుగఁ దగ లోఁ
గొనఁగల వందువా యేమో?, వినుతాశ్వముపోలె ఖరము ♦ వే చనఁగలదే?.

ఆ. హంసవలెను కాకి ♦ యభ్రపథంబున, కెగురఁ జాలనట్టు ♦ లేను వైరి
హరణ! నిన్నుఁ బోలి ♦ యవనిభారము మోయఁ, జాలఁ జుమ్ము; భార ♦ సహనమునకు.

క. నీవసమర్థుఁడ వైనన్, నావలనన్ జేవఁ గల్గి ♦ యవనీభరణం
బీవే చేయుచునుండుము!, యీవిధమున నందువేమొ? ♦ యినకులతిలకా!.

సీ. అంతర్నివేశన♦మందు వృక్షము నాట నది పెన్పదయి యెక్కు ♦ నలవిగాక [ము
గురుతరస్కంధముల్ ♦ పరఁగఁ గొమ్మలు పెద్దవై యొప్పఁగాఁ జూచి ♦ యునుఁగు ఫల
లను బొందకే నశిం♦చునయేని యదినాటినట్టి ఫలంబు నా♦యకున కమర
నట్టుగా దశరథుం ♦ డధ్వర మొనరించి నినుఁ గాంచె నీవు భూ♦మిని దగంగఁ

తే. బాలనము చేయకున్నఁ ద♦త్ఫలము నతఁడు
పొందకుండును గద యిట్టి ♦ పోల్కి నోమ
హాభుజా! త్వన్నిమిత్తమే ♦ యని తెలియుము;
గనుక నరపతివై భక్తు♦లను బ్రకృతుల. ౭ 5489

క. మము నేలుము; నీవభిషే,కమునం బొలుపొందుచుం బ♦గట దీప్తరుచుల్
విమలగతిం గన్పడ నొ,ప్పు మిహిరుగతిఁ దేజమెంతొ ♦ పొలుచుచు నుండన్.

క. కనుఁగాక నిన్ను లోకము, మనుజేంద్రా! వివిధములగు ♦ మంగళరవముల్
తనరన్ నృత్యము సల్పెడు, వనితలకాంచీలసద్ధ్వ♦నంబులు మఱియున్. ౯

తే. నూపురంబులవైన ధ్వ♦నుల్ మనోజ్ఞ
గీతశబ్దంబులను రఘు♦క్షితిప! మేలు
కొనుము; నక్షత్రచక్ర మే♦దనుకఁ దిరుగు
చుండునో భూమి యెందాఁక ♦ నుండఁగలదో. ౧౦ 5492

తే. అంతకాలము నీవు రా♦జ్యాధిపత్య,మొంది యుండుము రాజ్యేచ్ఛ♦నొంద నేను;
నాఁగఁ బరపురజేత భూ♦నాథుఁ డతఁడు, పలికినదివినికొనుదున♦ట్టులెయటంచు.

క. పరమాసనంబుఁ జేకొన, భరతుండును గూరుచుండెఁ; ♦ బదపడి శత్రు
త్కరహంత లక్ష్మణానుజుఁ, డరసి త్వరం బిల్వఁబంచి ♦ యానతిచేయున్. ౧౨

తే. క్షౌరకులు లాఘవమున సు♦ఖముగఁ గృత్య, మొనరుపంగల్గువారు త♦ఱిని నెఱింగి
శ్మశ్రువర్ధనులును రఘు♦సత్తములకుఁ, గృత్యములు సల్పిరంతట ♦ నెలమి మిగుల.

క. తొలుతన్ భరతుం డప్పల, బలశాలి సుమిత్రపెద్ద♦పట్టి పిదప నా
జలజాప్తసుతుఁడు కపిపతి, యలఘుగుణుండౌ విభీష♦ణాసురపతియున్. ౧౬

క. స్నానము చేసిరి; రాముఁడు, జానుగ శోధితజటుండు ♦ స్నాతుండు విచి

త్రసూనమాల్యధరుఁడును, నై నెఱిఁ జందనమలంది ♦ యనులతనుండై. ౧౪½
క. మేలై నవవస్త్రములనుం, దాలిచి తేజస్సుచే ని♦తాంత మలరుచున్
గ్రాలెడుసింహాసనమున, బాళిం గూర్చుండె జనులు ♦ ప్రమదము నొందన్.
తే. వీర్యవంతుఁడు నిక్ష్వాకు♦విమలవంశ,వర్ధనుండు శ్రీమంతుండు ♦ భానురుఁడును
నైన శత్రుఘ్నుఁడు మహీ♦జానియైన, రామునకులక్ష్మణునకు భ♦రతునకునాగ.
క. సకలాలంకారంబులు, ప్రకటంబగు వైభవమున ♦ భవ్యములుగ సే
వకతతిచేఁ జేయించెను;, సకలనృపస్త్రీలు మంచి♦సాధ్వంతములు తగన్. ౧౬½
క. జనకజకుఁ దారె మది కిం,పును గూర్చెడు భూషణములు ♦ పొదిగి రుచిరరీ
తిని గై సేసిరి; నంతటఁ, దనయునిపైఁ బ్రేమ మధిక♦తమమై పొలయన్. ౧౭
తే. అలరుకౌసల్య హృష్టయై ♦ యాత్మజునకు
సఖులుగా నున్న యవ్వాన♦చరుల భార్య
లకును నందఱకును సువి♦లాసరీతి
సాధ్వలంకారముల నిచ్చె ♦ సరసమతిని. ౧౮ 5502
తే. అంతశత్రుఘ్ననానతి ♦ నంది యాసు
మంత్రుఁడను సారథియును స♦మస్తములగు
నవయవంబులు చక్కఁగ ♦ నమరియున్న
స్యందనం బాయితము చేసి ♦ యచటఁ జేర్చె. ౧౯ 5503
క. గురుబాహుఁడు బుతవిక్రము,విరాజితుఁడు రాముఁ డంత♦విమలం బగుచున్
సరసిజసఖమండలమటు,సురుచిరమగుస్యందనమును ♦ జూచి శుభగతిన్. ౨౦
క. ఆరోహించెను; బ్లవగము,హీరమణుఁడు హనుమ స్నాన♦కృత్యము మిగులం
గోరికతో నొనరిచి శృం,గారములై *దివిజలోక♦గవసనములు నాన్. ౨౦½
క. తనరారు నంబరంబుల, మనమలరం గట్టి చెవుల ♦ మంజుళములుగాఁ
గనుపట్టఁ గుండలంబులు, తనువులు వెలయంగఁ ద్రిదశ♦తల్లజురీతిన్. ౨౧ 5506
చ. కనసయి తారయోధ్యకును ♦ గ్రన్ననఁ బోయిరి; సూర్యపుత్రుచ
క్కనివనితల్ వరాభరణ♦కాంతులతోఁ దగి కుండలంబులున్
గనదురుకాంతిఁ బెంపెసఁగి ♦ కర్ణములం దులకింపఁగా నయో
ధ్యను గనుకౌతుకంబునను ♦ దారొగిఁ బోయిరి; రాజమంత్రులున్. ౨౨
క. మునిపతిఁ బురోహితు వసి,ష్ఠుని గూడి మహోత్సవమును ♦ శుభగతిఁ జేయం
గను దగు మంగళవస్తువు,లను సమకట్టఁ దగునని వి♦లాసము పొంగన్. ౨౨½
తే. ఒకటఁ దలపోసి; రట విజ♦యుఁడు నశోకుఁ
డాసుమంత్రుఁడు తలపోసి ♦ యధిపునకును

* స్నాత్వా దివ్యనిభై ర్వస్త్రైః-అనిమూ.

బురికి వృద్ధికరంబుగఁ ♦ బరఁగునట్టి
కృత్యములు సల్పఁగా నవు ♦ డెంచి మునిని. ౨౮ 5509

సీ. కనుఁగొని యిట్లని ♦ రనఘ! మహాత్ముఁడౌ జనపతికిని జయా♦ర్హునకు రాఘ
వున కభిషేకార్థ ♦ మనుపమశుభవస్తువుల సమకట్ట న♦ర్హులరు మీరె;
యని మంత్రు లంద ఱ♦ట్లతనికిఁ జెప్పి రాముని జూచుమనములఁ♦జనిరి మరలఁ
బురము వెల్వడి; యంత ♦ సురపతియానసహస్రాక్షుఁడు హరియు క్త♦మగురథంబు

ఆ. నెక్కి పోవురీతి ♦ నేపాపమెఱుఁగని, యారఘూద్వహుండు ♦ స్యందనోత్త
మమును నెక్కి పత్త♦నమునకుఁజనియె; రా,మునకు భరతుఁ డెలమి♦మనమునఁదగ.

క. అరదముఁ బగ్గములం గొని, త్వరగా నడిపించె; రుచిసి♦తచ్ఛత్రముఁ దాఁ
గరమునఁ శత్రుఘ్నుఁడు గొని, శిరముపయిం బట్టె నంతఁ ♦ జెలఁగెడు వేడ్కన్.

తే. ప్రోల నిలుచుండి లక్ష్మణుఁ ♦ డోలి రామ
చంద్రుశిరమున వ్యజనంబుఁ ♦ జక్క విసరు
చును గ్రహించెను, సితరుచి♦శుభ్రమగుచుఁ
దనరు వాలవ్యజనమును ♦ ఘనత మీఱ. ౨౯ 5512

క. దనుజేశుండు విభీషణుఁ, డనుపమమగు మఱొకదాని ♦ నాచామరముం
గొనియెన్; వ్యోమతలంబున, మునులు మరుద్గణము లమర♦ముఖ్యులు ప్రీతిన్.

క. రామునివరకృత్యంబుల, వేమాఱు దలంచు చుండ ♦ విపులమ్మృదురవం
బామోదప్రదమై తగి, భూమిన్ వ్యాపించెఁ; బ్లవగ♦ముఖ్యుం డగుచున్. ౩౦

క. గురుతేజుఁడునగు రవిజుఁడు, ధరణీధరతుల్యమైన ♦ తనువునఁ దగుకుం
జరమును *శత్రుంజయమును, గర మనురాగమున నెక్కి♦కడువడిఁ జనియెన్.

క. వనచరులు నరాకృతులం, గొని సర్వాభరణములను ♦ గోరికమెఱయం
గను దాల్చి నవసహస్రము, లనుపమములునైన కరుల ♦ నవు డెక్కి తమిన్.

క. చని; రంతఁ బురుషతల్లజుఁ, డనఘుఁడునగు రామచంద్రుఁ ♦ డతులమహాశం
ఖనినదములు జనులు ముదం,బునఁ జేయుమహానినాద♦ములు చెలఁగంగన్.

క. భేరీనాదంబులు గడు, బోగుకొనన్ సౌధరాజ♦పూగముచేఁ జె
న్నారు నయోధ్యకుఁ బోయెను;, శ్రీరామునిఁ బట్టభద్రుఁ♦జేయుముదమునన్.

చ. మును పురి కేగి వస్తువులు ♦ మున్నుగువానిని గూర్చి రామచం
ద్రుని కెదురేగుదెంచిన గు♦రుప్రముఖుల్ సచివుల్ రథంబునం
దనపరివారముం గలిసి ♦ తద్దయు రాజిలు సుందరాంగ మొ
ప్పును జనుదెంచురాఘవుని ♦ భాసురవక్త్రుని సత్కృపాకరున్. ౩౩ 5519

క. అతిరథవర్యునిఁ గాంచిరి;, మతిమంతులు వారలంత ♦ మైకొను ప్రీతిన్
క్షితినాథున్ జయజయశ,బ్దతతుల నలరింప బదులు ♦ పల్కి యతండున్. ౩౪

* తత శ్శత్రుంజయం నామ కుంజరం-అనిమూ.

ఆ. తమ్ము గారవింపఁ ♦ దద్భాగ్యయుక్తుని, వెంటఁ జనిరి; వృద్ధ♦విప్రతతులు
సచివవరులు ప్రకృతి ♦ సమితియుఁదనుఁగొల్వఁ, దారకానివేతామృ♦తకరుఁబోలి.
క. వెలుఁగొందె రాముఁ; డంతట, సులలితతూర్యములఁ బూని ♦ సొంపుగ నాదం
బులఁ జేయువారు తాళం,బులఁ గొట్టెడువారు భద్ర♦ములఁ దగుపాటల్.
సీ. పలుకువారును మఱి ♦ సులలితస్వస్తికవాద్యముల్ పూనిన♦వారు ముందు
చనఁగఁ దానుంబోయెఁ; ♦ గనకాక్షతలుదాల్చిపురుషులుగోవులు♦నిరుపమాన
సౌందర్యగర్వైక♦సాంద్రలౌ కన్యలుమోదకహస్తులౌ ♦ మేదినీసు
రులును రామునిముందుఁ♦జెలఁగుచుఁ బోయిరి;సుగ్రీవునకుఁగల♦శుభతరమగు
తే. సఖ్యమును వాయుపుత్త్రుని♦సత్ప్రభావ,మును గపీంద్రులు సంగర♦మునునొనర్చి
నట్టికృత్యంబు దనుజబ♦లాతిశయము, నవ్విభీషణుసంబంధ ♦ మారఘుపతి.
క. తనమంత్రులకుం జెప్పెను, విని యావృత్తాంత మెల్ల ♦ విస్మయమును నె
మ్మనముల నయోధ్యలోఁ గల, జను లెల్లరు గాంచి; రంత ♦ క్ష్మాపతిమణియున్.
తే. తనదువృత్తాంతమును జెప్ప♦చును మనమునఁ
*దుష్టియుం బుష్టియుంగల ♦ శిష్టజనులు
నిండియున్నయయోధ్యను ♦ నెమ్మిఁ జొచ్చె;
నంతఁ బురజను లాత్మగే♦హములయందు. ౪౧ 5525
తే. పొడవుగా నెత్తి నిల్పిరి ♦ కడఁగి ధ్వజము
లిట్టు లిక్ష్వాకువంశమ♦హీశు లెల్ల
వాన మొనరింప రమ్యమై ♦ నలలు తండ్రి
గృహము చెంతకుఁ జేరె నా♦నృపతిమణియు. ౪౨ 5526
క. తరువాతన్ రఘునందనుఁ, డురుమతి శ్రీరామచంద్రుఁ ♦ డొప్పుమెఱసి సుం
దరమగుపితృసౌధము న,త్వరముగ దరియంగఁ జొచ్చి ♦ తద్దయు భక్తిన్. ౪౩
సీ. తనతల్లికిని సుమి♦త్రకును గైకేయికి వందనములు సల్పి ♦ భరతుధార్మి
కోత్తముఁగని మహా♦ర్థోపబృంహితములౌపలుకుల మృదువుగఁ ♦ బలికె నిట్లు;
ముత్తెముల్ వైడూర్య♦ములు చెక్కఁ రాజిల్లి యుద్యానవనమున♦నొప్పియున్న
సౌధరత్నముఁ గపి♦క్ష్మాపతికిం జూపు మందు వసింపనౌ ♦ నతఁడు; నాఁగ
ఆ. సత్యవిక్రముండు ♦ సరసచిత్తుఁడు భర,తుండు దానిని విని ♦ తోరపుఁదమి
వనచరేశుహస్త♦మును బట్టుకొని యట్టి, సౌధమునకుఁ జేర్చె ♦ సంభ్రమమున.
క. పరిచరు లాశత్రుఘ్నుని, కరసంజ్ఞం దైలదీప♦గణముల శయనా
స్తరణంబులఁ గైకొని స,త్వరముగ నటఁ జేరి; రిట్లు ♦ వనచరపతియున్. ౪౪
తే. సౌధమునఁ జొచ్చినంతఁ దే♦జమున మించు
రాముప్రియసోదరుండు భ♦రతుఁడు సూర్య

---

* హృష్టపుష్ట జనాకీర్ణామ్-అనిమూ.

తనయునిం గాంచి యిట్లని♦యెను నృపాల
రాము నభిషేకమునకుఁ దగ♦రపడి నీవు. ౪౭

క. పనుపుము దూతల; ననఁగా, విని సుగ్రీవుండు రత్న♦వితతిఖచితముల్
కనకఘటంబులు నాలుగు, వనచరులకు నల్వురకును ♦ వరుస నొసఁగుచున్.

తే. పలికె వానరవరులార!♦ తొలఁగి రేపు, తెల్లవాఱక మునుపె మీ♦రెల్ల నాల్గు
సంద్రముల నీరు పావన♦శైవలినుల,జలములనునించుకొనివచ్చి♦సంభ్రమమున.

తే. ఎదురుచూచుచునుండుఁడీ♦యిచటననుచు, నాజ్ఞనిడ వారణోపము♦లై మహాత్ము
లైన వనచరవర్యులు ♦ వైనతేయు,కరణి జవమొప్పువారలు ♦ గాన వేగ. ౫౧

క. చని రంబరమార్గంబున;, హనుమంతుఁడు జాంబవంతుఁ ♦ డాబుషభాఖ్యుం
డును వేగదర్శియను నీ, వనచరు లంభఃప్రపూర్ణ♦భర్మఘటములన్. ౫౨

ఆ. తెచ్చి రంత వారు ♦ దివ్యనదీపంచ,శతజలములఁ బట్టి ♦ సంతసమున
నరుగు దెంచి; రంత ♦ నలఘుబలోపేతుఁ,డా సుషేణుఁ డెంతొ♦యాదరమున.

క. తూరుపుసంద్రమునుండి సు,హారత్నసువర్ణఘటము ♦ నంభఃపూర్ణం
బా రామునకయి తెచ్చెను;, సారబలుండైన యాఋ♦షభవనచరుఁడున్. ౫౩

ఆ. దక్షిణాబ్ధినుండి ♦ తపనీయకలశంబు,నిండ జలము నించి ♦ దండి రక్త
చందనవిటపాభి♦సంయుతముగఁ జేసి, సత్వరముగఁ దెచ్చె ♦ సంతసమున. ౫౪

క. గవయుఁడు మారుతవిక్రముఁ, డవుటం బడమటఁ జెలంగు ♦ నంబుధిభవశీ
తవిమలజలముల మణికుం,భవరమునన్ నించి తెచ్చెఁ ♦ బటువేగమునన్. ౫౫

క. గరుడానిలవిక్రముఁడును, వరధర్మమనస్కుఁ డఖిల♦వరగుణఖనియుం
బరహంతయునగు నళుఁ డు,త్తరజలధిజలంబుఁ దెచ్చెఁ ♦ దాఁ గలశమునన్.

క. వనచరు లిటు తెచ్చిన పా,వనజలముల నిఖిలమంత్రి♦వరులు సుమిత్రా
తనయుండగు శత్రుఘ్నుఁడు, కని రామునిఁ బట్టభద్ర♦కలితునిఁ జేయన్. ౫౬

క. తరుణం బిదియని తలఁచుచుఁ, బురోహితుం డనమశక్తి♦పూజ్యుఁడు నగుచుం
బరఁగు వసిష్ఠునకును బం,ధురాజికినిఁ దెల్పి; రంతఁ ♦ దోరపువేడ్కన్. ౫౭

శ్రీరామచంద్రపట్టాభిషేకమహోత్సవము.

చ. మునిపతియై మహాత్ముఁడయి ♦ భూసురసంయుతుఁడై చెలంగునా
యనఘుఁ డరుంధతీపతియు ♦ హర్షమునన్ జనకాత్మజాతతో
ఘను రఘురామచంద్రు మణి♦కల్పితపీఠమునందుఁ గూరుచుం
డు నటు లొనర్చె విప్రులు క♦డుం గడు దీవన లిచ్చుచుండఁగన్. ౫౮

ఆ. అంతటన్ వసిష్ఠుఁ ♦ డావామదేవ,కా,శ్యప, సుయజ్ఞ, గౌత♦మాఖ్యు, లెలమి
గ్రాలువిజయమునియుఁ,♦గాత్యాయనుండు,జా,బాలియుననుమాను♦లోలిఁ గూడి.

క. మును వష్టవసువు లమరే,శున కభిషేకంబు చేయు♦చొప్పున విమలం
బును జారుపరిమళాన్విత,మునగు పయస్సునను బురుష♦ముఖ్యు రఘుపతిన్.

క. అగుడుగ నభిషేకించిరి;, తరువాతఁ బుత్త్విజులును ♦ ధాత్త్రీసురు లా
పరమునఁ గన్యలు మంత్త్రులు, పురజనులును యోధవరులు ♦ పొంగెడు వేడ్కన్.
సీ. అభిషేక మొనరించి ♦ రంత వసిష్ఠాదు లాకృతిమైఁ గోర ♦ నరుగుదెంచి
నట్టి నలువురగు లో♦కాధిపు లన్యదేవత లోకటిగఁ గూడి ♦ వైభవమున
నంబరంబున నిల్చి ♦ యతినిర్మలములగు సర్వౌషధీరస♦సారములను
నభిషేక మొనరించి; ♦ [రాదికాలంబున బ్రహ్మకారితమయి ♦ పరఁగు నేదొ
ఆ. మనువు దేనిచేత ♦ మును నభిషిక్తుఁ డయ్యెనో తదీయవంశ♦మునను గలుగు
క్షితిపు లెల్ల దేని♦చే నభిషిక్తులై, యుండిరో సుహార్ద్ర ♦ ముజ్జ్వలంబు. ౬౩
క. వితతమణిమనోజ్ఞంబును, నతిశయశుభదంబునైన ♦ యట్టి కిరీటం
బు తగఁ బంగరుతో నున్నతము నమూల్యంబు నగుచు ♦ నైజస్ఫూర్తిన్.
క. తనరుచు నానావిధవస్తునికరములు వెలసి మిగుల ♦ సుందరరత్నా
ళిని జిత్రితమై తగు సభ, ననూనమణిపీఠవర్య♦మున నుంచి తగన్. 5548
తే. క్రమము తప్పక పూజించి♦యనుల చిత్తుఁడగు వసిష్ఠుండు బుత్త్విజు♦లఖిలమునులు
నక్కిరీటంబుతో రాము♦నాదరమున, నప్పు డభిషేక మొనరించి] ♦ రట్టితఱిని.
క. మంగళసితాతపత్త్రం,బుం గరమునఁ గొనుచు రామ♦మూర్తికిఁ బట్టెం
బొంగుచు శత్త్రుఘ్నుఁడు కపి,పుంగవుఁడగు సరసిజాప్త♦పుత్త్రుం డంతన్.
క. తెల్లని వింజామరచే, మెల్లఁగ వీచెను ముదంబు ♦ మించ దనుజరా
డ్వల్లభుఁడైన విభీషణుఁ, డల్లన శశిసన్నిభముగ ♦ నలరెడుదానిన్. ౬౪
తే. [1] వేఱు వింజామరను బూని ♦ విసరె; నింద్రు
పనుపునన్ వాయుదేవుండు ♦ తనరుచులనె
వెలసి శతపుష్కరంబగు ♦ విమలకనక
హారమును రామచంద్రున ♦ కప్పుడొసఁగె. ౬౫ 5552
చ. అనిలుఁడు తన్ను నిర్జరగ♦ణాధిపుఁ డింకను హెచ్చరింప ర
త్ననికరసంయుతం బగుచు ♦ నాయకరత్నవిభూషితంబునై
తనరుచు ముత్తెముల్ వెలయఁ ♦ దద్దయు నొప్పెడు హార మిచ్చె; న
మ్మనుజవిభుండు తత్కృతిని ♦ మండితుఁడై యలరారు చుండఁగన్. ౬౬
తే. సురలు గంధర్వులెంతయు♦శుభముగ లుగఁ, బాడి రప్పుడు శ్రీరామ♦భద్రుఁడనుచు
నప్సరసలాడి; రత్తఱి ♦ నవనియందు, సస్యములు పండెఁ దరువులు♦సత్ఫలముల.
క. అలరారెం బుష్పంబులు, సులలితవాసనలు మించె ♦ క్షోణీపతి శ్రీ
లలితుఁడు [2] రాముం డత్తఱి, నిలాసురేశులకు లక్ష ♦ నిచ్చెఁ దురగముల్.

1 మాలాం జ్వలంతీం వపుషా కాంచనీం శతపుష్కరామ్, రాఘవాయ దదౌ వాయు ర్వాసవేన ప్రచోదితః-అనియూ. 2 సహస్రశత మశ్వానాం ధేనూనాంచ గవాం తథా-అనియూ. ఇట లక్షగుఱ్ఱములను భూసురుల కిచ్చెననుచో నొకనాణెములని కొంద ఱర్థము చెప్పుదురు. అది యుక్తియుక్తమే కావచ్చును.

తే. అపుడె ప్రసవించియున్నట్టి ♦ యావుల లక్ష
వృషభములు నూఱు భూసుర♦వితతి కొసఁగె
మరల ముప్పదికోట్ల హే♦మమయనిష్క-
ముల నమూల్యాంబరముల సొ♦మ్ముల నొసంగె. ౭౦½ 5556

చ. సరసిజమిత్త్రరశ్ములనె♦సంగుచు రత్నవినిర్మితంబునై
నిరుపమమై మనోజ్ఞమయి ♦ నిర్మలమై తగుభర్మహార మా
హరిపతి కిచ్చె భాస్కరకు♦లాభరణంబగు రామమూర్తి; యా
దరమున వాలిపుత్త్రునకు ♦ ధైర్యసమగ్రున కెంతొ వేడుకన్. ౭౧½ 5557

తే. వజ్రవైడూర్యమణిగణ♦భాసురంబు,లైన కేయూరముల నిచ్చె;♦నవనిజాత [చు.
కపుడు రాముండుహృష్టుఁడై ♦యమలరత్న,ఖచితమయిచంద్రకిరణసం♦కాశమగు

*క. ఉత్తమతమమయి కాంతుల, నత్తఱి సభనెల్లఁ గ్రమ్ము ♦ నట్టి యసమమౌ
ముత్తెపుహారము నిచ్చెను,రుత్తనయున కిచ్చునను ని♦రూఢమనీషన్. ౭౩½ 5559

చ. జనకజ భర్తయాజ్ఞ కయి ♦ స్వాంతమునం ద్వరఁ బూని యంత నా
తనిసమనుజ్ఞ నొంది ప్రమ♦దంబున దివ్యములౌచు నెమ్మనం
బునకు ముదంబు నెంతయును ♦ బొందుగఁ గూర్చెడు రెండువస్త్రముల్
ఘనమణినిర్మితాభరణ♦కాంచముఁ బావని కిచ్చె వేడుకన్. ౭౪½ 5560

చ. తనకుఁ బ్రియుండు నిర్భరము♦దంబున నిచ్చినహార మట్టె యా
జనకజ కంఠమందు రుచి♦జాలము మించఁగ నుండఁ దీసి య
వ్వనచరవారముం గనుచు ♦ భర్తృసభీష్ట మెఱుంగఁ గోరి యా
తనిఁ బలుమాఱు చూచె; రఘు♦తల్లజుఁ డింగితవేత్త గావునన్. ౭౫½ 5561

క. ధరణికుమారికభావముఁ, బరిపరిఁ బరికించి యిట్లు ♦ పలికెన్ సుదతీ!
నిరుపమబలవిక్రమములు, స్థిరమతిముఖశుభగుణములు ♦ చెందు నెవనికో.

తే ఎవఁడు నీకాత్మసంతృప్తి ♦ నిచ్చినాఁడొ, యట్టివానికి నీహార ♦ మాదరమున
నొసఁగుమా;యనిపల్క నా♦యుత్పలాక్షి,హారమును దాని నిచ్చె నా♦యనిలజునకు.

క. సితజలదయుక్తమా ప,ర్వత మట్టులు చంద్రకిరణ♦వారమువలెనే
సితరుచులమిగులు హారము, మతిమంతుఁడుహనుమ తాల్చి♦మఱియు వెలింగెన్.

సీ. అంతఁ బరంతపుఁ♦డగు రామచంద్రుండు మైంద, ద్వివిద, నీల ♦ బృందనాయ
కులకు వారలు మదిఁ ♦ గోరినయట్టులు గుణవిశేషములను ♦ గూడియున్న
వస్తువుల నొసంగె; ♦ వనచరవృద్ధులు మఱియు వానరపతుల్ ♦ మహితరీతిఁ
దగినట్లు భూషణ♦తతుల వస్త్రంబుల నలరింపఁబడి; రంత ♦ నశ్రమమున

ఆ. నెట్టికార్యమైన ♦ నేపున నొసరించు, రాముఁ డసురసంఘ♦రాజునకును

* సీతాయై ప్రదదౌ హారం-అనిమా హనూమతే తాతస్య మిత్యాశయేన దదౌ-అనివార్యశ్య.

వనచరేంద్రునకును ♦ హనుమకు జాంబవంతునకు నితరులైన ♦ వనచరులకు.

క. పరువులకుం దగినట్టులు, వరరత్నము లాదిగాఁగల ♦ వస్తువితతు లే
వరుసన్ గోరిన నటు లాదరమున నొసఁగంగ వారు ♦ తమిచెలఁగంగన్. ౧౨

క. తమతమ నెలవులకుం జని; రసురలాత్ములు వనచరేంద్రు ♦ లందఱు మహనీ
యమతియగు రామునభిషేకమహమ్మును జూచి మ్రొక్కి ♦ కడువినయమునన్.

క. అనుమతులై కిష్కింధకుఁ, జని; రాకపితల్లజుఁడగు ♦ సప్తాశ్వసుతుం
డును రామునియభిషేకంబును గని బహుమతుల నొంది ♦ పోయెం బురికిన్.

సీ. [సర్వకామంబు లొ♦సంగి శ్రీరాముండు పూజింప] *రాక్షస♦పుంగవుఁడగు
నావిభీషణుఁడు త♦దాజ్ఞను గైకొని కులధనంబును దాను ♦ గొనుచు లంక
కరిగె; రాముండిట్టు♦లఖిలవైరులఁజంపిగురుయశంబును బొంది♦పరముఁడగుచు
దుష్టుల శిక్షించి ♦ శిష్టుల నలరించి రాజ్యంబు నెల్లను ♦ బ్రమదమలరఁ

తే. జక్కఁ బాలించె; ధర్మవ♦త్సలుఁడు రాముఁ,డఖిలధర్మవిదుండయి♦యనుజుఁడైన
యాసుమిత్రాత్మజునిగాంచి♦యనియె;నీవు,ధర్మవిదుఁడవు నావది♦ధరణిపతులు.

క. మునుపటివారలు దోర్బలమున నేలుచునుండినట్టి ♦ భూమిని దీనిన్
ననుఁ గూడి యేలు మీవును, మనజనకపితామహాది♦మాన్యులు పూర్వోల్.

క. ధరణీశులు ధరియించిన, ధరణీభారంబు దీనిఁ ♦ దమి నీవును సు
స్థిరయౌవరాజ్యమును గొని, పరిపాలింపంగఁ దగును ♦ భవ్యమనీషన్. ౧౭

క. నేనెట్లో నీవు నట్లే, పూనం దగు ననియె; భూప♦పుంగవుఁ డిటు త
న్నానిన ముదమున నీవిఁకఁ, బూనఁదగున్ యౌవరాజ్య♦మునని మృదూక్తిన్.

---

* లబ్ధ్వా కులధనం రాజా లంకాం ప్రాయా ద్విభీషణః-అనియూ. ఇచట కులధనమనుపదము నకు శ్రీరంగవిమానమని గోవిందరాజులు సంప్రదాయార్థమును జెప్పిరి. కులధనమనఁగా లంకారాజ్యమే యర్థమనియు, నుత్తరకాండమున రామావతారసమాప్తికాలమున రామమూర్తి విభీషణునకు శ్రీరంగవిమాన మిచ్చినట్లు చెప్పఁబడియున్నదనియుఁ బద్మపురాణమున నిట్లే చెప్పఁబడియున్న దనియు మహేశ్వరతీర్థులు వ్రాసిరి. ఈభేదమును సరిచేయుట శక్యమగు పనికాదు. బుద్ధిమంతు లాలోచించుకొని యెవరికి సరిపడినది వారు గ్రహించుటయే యుక్తము. గోవిందరాజులే తనవ్యాఖ్యలో "విభీషణ కులక్రమాగతం లంకారాజ్య మితి కేచిత్" అని వ్రాసియున్నారు. ఇందుఁ గొన్నిప్రక్షిప్తశ్లోకము లున్నవనియుఁ గాఁబట్టి యవి తొలఁగింపవలెననియు, ఉత్తరకాండమునకు యథాతథవ్యవస్థయని యర్థముచెప్పిన గోవిందరాజమతము నిలుచునని మఱికొందఱు. సత్యమునకు తీర్థుల వారియర్థమే సరియైనదని తోఁపకపోదు. ఈచిక్కులు నాకేల యని యాపదమే పద్యముననుంచితి. బుద్ధిమంతులు ఎవరికెట్లు సరిగానున్న నాయర్థమును గ్రహింపవచ్చును. ఈరెండింటివలనను శ్రీరామునిరామత్వమునకు విభీషణునిభక్తత్వమునకు హానిలేదు. కుమ్ము సుద్దులతో లాభములేదని గ్రహింతురుగాక.

1తే. ఆనతిచ్చినసుగా బ్రియ ♦ మార నెంత,యునునయించిన లక్ష్మణుం♦డక్లైయనక
యుండెనంతమహాత్ముఁడా♦యుర్విభుఁడు,భరతు భిషిక్తుఁ జేసెనా♦పసమునందు.
ఆ. అంతఁ బౌండరీక♦మశ్వమేధము వాజ,పేయ మితరములగు ♦ పృథుమఖములు
ధరణినాథమౌళి ♦ తాఁ బలుమాఱులు, చేసె మానులలర♦భాసురముగ. ౮౯
క. ధరణీశుఁడు పదివేలగు, శరత్తులారాజ్యమేలి ♦ చక్కనియశ్వో
త్కరముల గురుదక్షిణలను, బరమములగు నశ్వమేధ♦భవ్యక్రతువుల్. [భుఁడు
తే. 2శతమునొనరించెనిట్టులా♦జాను బాహు,వులును బలుమూఁపులునుగల♦భూమివి
లక్ష్మణానుచరుండయి ♦ లలితరీతి, విక్రమంబునఁ బాలించెఁ ♦ బృథ్విఁ నెల్ల. ౯౧
సీ. ధర్మాత్ముఁడగు రఘు♦తల్లజుఁ డత్యుత్తమమగు రాజ్యముఁబొంది ♦ సుహృత్మిత్ర
బాంధవులను జ్ఞాతి♦పటలంబునుం గూడి బహువిధాధ్వరముల ♦ బరుసఁ జేసె;
రాముండు చక్కఁగా♦రాజ్యంబుఁ బాలింపవైధవ్యదుఃఖము♦భామినులకుఁ [త;
గలుగదయ్యెను,వ్యాళ♦ములభయంబును,రోగభయమునుబొందరా♦ప్రజలోకిం
తే. యపుడులోకంబునన్ దొంగ♦లనఁగఁగలుగ,రైరదెట్టి యనర్థమే♦యైననెవసిఁ
దాఁకకుండెను,సుంతయుఁ♦దారువృద్ధు,లుండియర్భకులుమృతిని♦నొందఁగనరు.
చ. 3కనుకనె ప్రేతకార్యములఁ ♦ గానరు చేయఁగ; సర్వముగా ముదం
బును గనుచుండు, మానవులు ♦ భూస్థలి ధర్మరతిన్ జెలంగి యొ
క్కనిపయి వైరముం గనఁగఁ ♦ గారణ మొక్కనికుండ రాము మో
మును గని దాన వాఁడు రఘు♦భూషణు మోముని మాని దాని నె
మ్మనములఁ బ్రీతిఁ గాంతురు స♦మస్తవిధంబులఁ దృప్తులై యిలన్. ౯౫ 5578
చ. జనపతి రాజ్య మేలుతఱి ♦ సర్వజనుల్ పదినూర్లవర్షముల్
మనుగడఁ గాంచి రోగ మను♦మాటయె లేక 4సహస్రపుత్రులన్
గని గతశోకులై సుఖముఁ ♦ గాంచిరి; రాముఁడు రాజ్యమేలఁగా
జనులు నిరంతరంబు తమ♦స్వాంతములం గడుఁ బ్రీతిమీఱఁగన్. ౯౬
క. రాముఁడు రాముఁడు శ్రీరఘు,రాముండని రామచంద్రు♦రమ్యకథలనే
వేమాఱు చెప్పుచుండం,గా మహి శ్రీరామమయము♦గాఁ దగియుండెన్. ౯౭
చ. తరువులు స్కంధముల్ విపుల♦తన్ దగ నెప్పుడు పూయుచున్ ఫలో
త్కరముల నొప్పుచుండె; జల♦దంబులు కాలము తప్పకుండఁగా
ధరణిని వృష్టిదానమునఁ ♦ దద్దయుఁ దన్పుచునుండె; వాయువుల్

1 సర్వాత్మనా పర్యనునీయమానో యదా న సౌమిత్రి రుపైతి యోగమ్-అనియు. ఇట లక్ష్మణుఁడు రామువాక్యము నంగీకరింపకుండుట మూర్ఖత్వమునఁ గాదనియు, అన్నను సేవించుట తప్పఁ దక్కిన యధికారములు తనకువలదనియు నితంతరైకాంతసేవయే యతనిభావమనియు గ్రహింపదగు. 2 ఆజానులంబబాహు స్స మహాస్కంధః ప్రతాపవాన్-అనియు. 3 రామ మేవానుపశ్యంతో నాభ్యహింసన్ పరస్పరమ్-అనియు. అన్యోన్యనిర్మూలనవైరే సత్యపి రామముఖం మ్లానం భవిష్యతీతిమత్వా పరస్పరం నాభ్యహింసన్-అనివ్యాఖ్య. 4 ఇచట సహస్రశబ్దము బహుత్వపర మని గ్రహించుట యుక్తము;

నిరతసుఖాస్పదంబు గను ♦ నిచ్చలు వీచుచునుండె; బ్రాహ్మణుల్. ౯౮౪ 5581
చ. ధరణిప, వైశ్య, శూద్రులు, స్వ♦ధర్మము దప్పక లోభయుక్తి నే
వసనను బొందకే మదిని ♦ వారనితృప్తిని గాంచుచుండి; రా
దరమున రాముఁ డేలుతఱి ♦ ధర్మరతుల్ పరధర్మనిష్ఠులున్
నిరతము సత్యవాదులు న♦నిందితమంగళలక్షణాఢ్యులున్
బరహితులున్ సుశాంతు లతి♦భవ్యమనీషులునై నరుల్ కడున్. ౯౯౪ 5582
తే. వెలసి యుండిరి; సోదరు♦లెలమిఁ గొలువఁ, బదునొకండుసహస్రసం♦వత్సరములు
శ్రీయుతుండయి రాముండు♦చేసె ధరణి, పాలనంబును ధర్మాత♦త్పరమతియయి.
సీ. ఆదికావ్యంబు ధ♦న్యము యశస్కరమును రాజులకున్ జయ♦ప్రదమునాయు
రారోగ్యదంబు వే♦దార్థసంయుతమును నగు దీని రామాయ♦ణాఖ్యకృతిని
వాల్మీకి రచియించె ♦ భవ్యంబుగా మును; దీనినిఁ జదువునో ♦ వీనులలర
నెవ్వండు వినునో యా♦హితమతి పాపాళిముక్తుఁ డౌ శ్రీరామ♦మూర్తిదయిన
తే. యతులపట్టాభిషేకంబు ♦ నాదరమున, విన్నయెడఁ బుత్రకామున♦కెన్నరాని
సత్సుతుల్ గల్గుదురు, విత్త♦సంచయమును, గోరువారికి ద్రవ్యంబు♦గూడు నిజము.
క. ధరణివిభుండును వినునే, నరివీరుల నోడిచి భూమి ♦ నంతయుఁ బొందున్;
దరుణులు విందురయే రఘు, వరుఁ గౌసల్యయును, కైక ♦ భరతాహ్వయునిన్.
ఆ. లక్ష్మణుని సుమిత్ర ♦ లలిమీఱఁ గన్నట్లు, లాయువెక్కుఁడు గల♦యట్టి సుతులఁ
బడయుదురు ప్రమోద♦పరమసుఖంబులఁ, గనుచునుందురు మిగులఁ♦గాంతి వెలయ
క. శ్రమముం బొందక యే కా, ర్యములన్ సాధించు రాము♦రమ్యవిజయ మె
ల్ల మహిం బ్రతిపాదించెడు, సుమహితరామాయణంబు ♦ శుభమతి వినినన్.
క. అమితాయువొందు; వాల్మీకిమహర్షికృతంబు మాని♦కీర్త్యము వేదా
ర్థముఁ దెలిపెడు నీ తొలికావ్యము నెవ్వఁడు శ్రద్ధ గలిగి♦యాదృతి మీఱన్.
క. జితకామక్రోధుండయి, యతిశయమోదమున వినిన ♦ యాతం డాప
ద్వితతిని దాఁటును జక్కఁగ, క్షితి నెవఁడు విదేశమందుఁ ♦ జేరియె యున్నన్.
తే. మరల బంధువులనుగూడు ♦ మహిని నిందె
రాఘవానుగ్రహమ్మున ♦ రమ్యవాంఛ
లన్నియును బొందు; దీని రా♦మాయణమును
జక్కఁగా విన్న సురలుహ♦ర్షముఁ గనుదురు. ౧౦౮౪ 5590
సీ. ఇంతమాత్రమె కాక♦గృహమున వసియించి కార్యంబులకును♦విఘ్నములఁ గూర్చు
దేవతాగణములు ♦ తీవ్రభూతంబులు శాంతంబులగు; రామ♦చంద్రుగాథ
విన్నమాత్రమ్మునఁ ♦ బృథ్వీశుఁ డెల్లభూమండలంబు జయించు, ♦ మఱి విదేశ
గతుఁడు క్షేమంబుగఁ ♦ గ్రమ్మఱ స్వస్థానమును జేరు; నార్తవ♦మును గనుయువ
తే. తులొగి విన్నసద్గుణులఁ బు♦త్త్రులను గనుదు; రతిపురాతనమీయితి♦హాసమాట[వు
దీనిఁ బూజింపఁ జదువంగ♦మానవులకుఁ, బాపసంఘంబు నశియించు♦భద్ర మొద

క. ఆయువు చాలఁ దగున్ రా,మాయణమును క్షత్రియు లొగి♦నొడలలుధరన్
రాయఁగ మ్రొక్కి వినంగఁగ,జా!యసనీసుకునివలన ♦ శుంభద్భక్తిన్.౧౧౧½
క. తనయప్రాప్తియు భాగ్యం,బును దప్పక కల్గు శంక ♦ పూనవలదు; దీ
నిని బూర్ణముగా నిత్యం,బును వినినం జదువ రాఘు♦పుఁడు వానిపయిన్.
క. అనిశము ప్రీతుండయి యుం,డును; రాముఁడె యాది దేవుఁ♦డు సనాతనుఁడున్
ఘనభుజుఁడు ప్రభుఁడు నారా,యణుఁడున్ హరియైన విష్ణు♦వగు నట్లగుటన్.
క. కరుణించిన నఖిలార్థము, లరుదుగ నిచ్చును; మహార్థ♦మగు కార్యము శ్రీ
వరుచరితము మంగళదముఁ,; బరమంబగుభక్తి వినెడు♦వాఁడు ధరిత్రిన్.౧౧౪
చ. తనదుకుటుంబవృద్ధి ధన♦ధాన్యవివృద్ధిని గాంచు మోదమున్
మనమున కిచ్చు స్త్రీల నస♦మానవిలాసినులన్ వివాహమా
ననుపమమా సుఖంబుగను ♦ నాత్మను గోరిన కోర్కులొందు మే
దినిఁగల సర్వకామములఁ ♦ దృప్తిగఁ బొందును రామునత్కృపన్. ౧౧౪½
తే. ఆయురారోగ్యయశముల ♦ నందఁ జేయు
మంచిసోదరలాభంబు ♦ మించఁ గూర్చు
బుద్ధి సుఖముల నభివృద్ధిఁ ♦ బొందఁ జేయుఁ
దేజమును గల్గఁజేయు నీ ♦ దివ్యగాథ !. ౧౧౫ 5597
క. కనుకనె యభ్యుదయంబును, గనఁగోరెడు సాధుజనులు ♦ కడు నియమముతో
డను దీనిన్ వినవలయును;, వినుఁడీ! నరులార! పూర్వ♦వృత్తం బిదియా.
తే. భద్ర మిడుఁగాక మీకెప్డు ♦ భక్తితోడ
నమ్మకముగల్గి పారాయ♦ణమును జేయుఁ
డీశుఁడగు విష్ణుమహిమంబు ♦ వృద్ధిఁగాంచుఁ
గాక జగమున నసదృశ♦ఖ్యాతి మించి. ౧౧౬ 5599
క. దీనిన్ భక్తిని విన్నను, దీనిమహార్థమును సన్మ♦తిని గైకొనినన్
మానసములఁ బ్రమదంబును, బూనుదురు సుపర్వ లనయ♦మునునరులయెడన్.
క. రామాయణమును వినినన్, నేమంబునఁ బితరులెల్ల ♦ నెమ్మిం గనువా;
రామహితభక్తి నీశ్రీ, రామునిగాథను మహర్షి ♦రమ్యకృతిఁ దమిన్. ౧౧౭½
తే. ఎవరు వ్రాయుదురో వార ♦ లెల్లఁ గామ
ములను బొందుచుఁ బరలోక♦మునకు నరిగి
స్వర్గమున సర్వకాలంబు ♦ వాస మొప్పఁ
జేయుదురు నిశ్చయం బిది ♦ శ్రీహరికృప. ౧౧౮½ 5602

నూటముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

క. మానీతమ_ర్త్యరూపా, మానితకరుణాభిపూత♦మంజులాలాపా
మానియతసుకృతసురపా, మానీతిప్రహితవినుత♦మానిసహాపా.

చ. సరసిజనూతి దేవపతి♦సన్ముని సంతతసాధుసన్నుతి
స్ఫురదభిధాను! నేతతి♦భూజిత మోక్షదదివ్యనామ! సుం
దరరుచిధామ! దీనజన♦తారకపాలన కామ! సత్కృపా
కరగుణదాము! యోగిజన♦కన్రహృదంబుజధామ! నిత్యమా!.

మాలిని. నిరుపమగుణహారా ♦ నిర్జితానేకశూరా
శరధికృతనివాసా ♦ సంతతానందహాసా
దురితతిమిరమిత్రా ♦ ధూతదైతేయగోత్రా
సురుచిరకమలాక్షా ♦ సూరిరక్షైకదీక్షా.

సీ. ఇది మహీసురకుల♦విదితకాశ్యపమానిగోత్రజాపస్తంబ♦సూత్ర, శ్రీత్రి
పురసుందరీపర♦కరుణాత్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ, ♦ ప్రథితకీర్తి
జనమంచివంశాబ్ధి♦చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర, ♦ వినుతిపాత్ర
పండితగురుభక్తి♦తాండవకృష్ణావధానాభిధేయార్యజ♦నాళిభజన

తే. నిరతశేషాద్రిశర్మప్ర♦ణీతమైన
యాంధ్రరామాయణంబున ♦ నఖిలసుఖము
లొసఁగి విజయంబు సమకూర్చు♦యుద్ధకాండ
మవని నాచంద్రరవితార♦మై చెలంగు.

యుద్ధకాండము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ.

శ్రీ ర స్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

ఉత్తరకాండము - ౧-వ సర్గము.

క. శ్రీరమ్యసుగుణశోభా,పారావారా! మునీంద్ర♦వారార్చితప
త్సారసయుగళా! సీతా,శ్రీరమణీకృతవిహార! ♦ శ్రీరఘువీరా!.

మహామునులు రాముని జూడవచ్చుట.

క. విను మవ్వాలివృత్తాంతం,బును సర్వసురారినాశ♦మును జేసి యశం
బునఁ [1]ప్రాప్తరాజ్యుఁడగు రా,మునిచెంతకు వచ్చి రెలమి ♦ మునివరు లెల్లన్

చ. మనముల రామచంద్రుమహి♦మంబు నెఱింగినవారు గాన నా
తని నుతియింప లక్ష్మణునిఁ ♦ దద్దయు సూక్తుల సంస్తుతింపఁ జ
య్యన నమరేంద్ర దిగ్వసతు ♦ లైన మహాత్ములు కౌశికుండు స
ర్వనుతుఁడు గాలవుండు ముని♦వర్యుఁడు గార్గ్యుఁడు రైభ్యనాముఁడున్. ౧౪

ఆ. వఱలుకీర్తి యాయ♦వక్రీతుఁ డట్లె మే
ధాతిథికి సుతుండు ♦ తత్త్వవిదుఁడు
కణ్వుఁ డతులయశముఁ ♦ గ్రాల వర్ధిలు చున్న
చ్యవనుఁ డనఁగఁ బరఁగు ♦ నట్టిమునులు. ౨ 3

సీ. దక్షిణదిశనున్న ♦ తపసులు భాసురుల్ నముచిస్వస్త్యాత్రేయ♦నాము లవలఁ; [చి
ప్రముచియు నత్రియు♦సుముఖుండువిముఖుండునయ్యగస్త్యునిగూడి♦యరుగుదెం
రట్టులె పశ్చిమ♦మందున్న [2]కవషి వృషద్గు ధౌమ్యులు ముని♦సత్తముఁడగు
రాధేయుఁడును శిష్య♦రాజితో వచ్చిరి; గౌతముండు వసిష్ఠ ♦ కశ్య పాత్రి
మునులు విశ్వామిత్రుఁ♦డును జమదగ్ని భరద్వాజులను ముని♦రాజు లేదు

తే. గురు మహాత్ములు వచ్చి రు♦త్తరమునందు
సతతవాసంబు చేయుచు ♦ సమధికమగు
మహిమ నొప్పారుదురు; సర్వ♦మౌను లిట్లు
జ్వలనసమతేజు లఖిలశా♦స్త్రజ్ఞవరులు. ౬౪ 4

క. శ్రుతులను సాంగములుగ స,న్మతి నెఱిఁగినవారు ప్రీత♦మానసులును నై

---

1 ప్రాప్తరాజ్యుఁడగు-అనుచోఁ దొలియక్షరమగు "ప్ర" యనునది గాయత్రియం దేకవింశత్యక్షర మని తెలియందగు. 2 మృకండు కవషీ ధౌమ్యః-అని మహేశ్వరతీర్థులపాఠము.

ప్రతిహారిమూలముగఁ దమ,జతనము దెలుపంగఁ దలఁచి♦శాంతము చెలఁగన్,

ఆ. కూరుచుండి; రంతఁ ♦ గోరి యగస్త్యుండు, ద్వారమందునున్న♦వానిఁ గాంచి
మునులమైన మేము ♦ చనుదెంచి యుండుట, దాశరథికిఁ దెల్పఁ ♦ దగుదు వీవు,

చ. అన విని ద్వారపాలకుఁ డ♦హార్యతపోధనుఁ డౌనగస్త్యస
న్మునివచనంబు రీతిఁ దర్వఁ ♦ బూని మహామతియైన రామునిం
గనఁ జని యింగితజ్ఞుఁడయి ♦ కమ్రనయజ్ఞుఁడు దక్షుఁడున్ జిరం
తనగురుశీలయుక్తుఁడును ♦ ధైర్యయుతుండును నోట నేర్పునన్. ౯౫ 7

ఉ. పున్నమనాఁటిచంద్రుఁ డనఁ ♦ బొల్చు ముఖద్యుతి నొప్పు రాము సం
పన్నునిఁ గాంచి మీఁకడకు ♦ భవ్యమహితుల్ మును లెల్ల రాఁగ న
భ్యున్నతుఁడౌ నగస్త్యముని ♦ యుదగ్యశు మొప్పఁగ వచ్చియున్నవాఁ
డన్న వచస్సు శ్రోత్రముల♦యందుఁ బడన్ రఘురాముఁ డాదృతిన్. ౧౦౫

తే. బాలసూర్యసమప్రభుల్ ♦ పరమహాను
లరుగుదెంచుట కానంద ♦ మతిశయిల్ల
ద్వారపాలకుఁ గని యిట్లు ♦ పలికె; మునులఁ
బనుపు మిచటికి మర్యాద ♦ గనఁబఱచుచు. ౧౧౫ 9

చ. అన విని ద్వారపాలుఁ డపు ♦ డాదృతి వారల లోని కేగుఁడీ
మునివరులార! యన్న ముని♦ముఖ్యులు లోనికి నేగి; రంత నా
జనపతి వారిరాకఁ గని ♦ సత్వరమే యెదురేగి దోసి లొ
గ్గి నిలిచి పాద్యమర్ఘ్యము నొ♦గిన్ దమిమీఱఁగ నిచ్చి యంతటన్. ౧౨ 10

ఉ. ధేనువు నిచ్చి సాదరమ♦తిం బ్రణమిల్లి వరాసనంబులన్
దా నపు డేర్పడం దెలిపెఁ; ♦ దన్మునివర్యులు స్వర్ణచిత్రితం
బై నెఱి విస్తృతిం జెలఁగి ♦ యర్హముగాఁ దగి *దర్భ లోపలన్
బైన మహాజినంబు గడు ♦ నందముగాఁ దగునాసనావళిన్. ౧౩ 11

క. కనుఁగొని యథార్హవిధిచే, ననుపమసంప్రీతి రాము ♦ నాదృతిఁ గనుచున్
మును లెల్లఁ గూరుచుండిరి;, మనువంశవిభూషణుండు ♦ మానుల నెల్లన్. ౧౪

చ. వరుసఁగ వారివౌ కుశల♦వార్తలఁ జక్కఁగఁ బ్రశ్నచేసి యా
దరమున శిష్యసంఘములఁ ♦ దత్పరిచారకులన్ మహాదర
స్ఫురణము మీఱ క్షేమమును ♦ సుస్మితవాక్కులఁ బ్రశ్నచేయ భూ
సురమును లెల్ల వేదములఁ ♦ జొక్కపుఁబాండితిఁ గల్గి యుండుటన్. ౧౬౫

తే. రాము నీక్షించి సూనృత♦రమ్యవాక్కు
లొప్పఁ బల్కిరి; దీర్ఘబా♦హూ! రఘూద్వ

---

* కుశాంతర్ధానదత్తేషు మృగచర్మయుతేషు చ-అనిమూ.

హా! మహాత్మక! కుశలంబె ♦ యులరె మాకు
మాయదృష్టవశంబున ♦ నీయయోధ్య. ౧౭ 14

చ. అరుల నడంచి క్షేమమున ♦ నంపఱఁ బ్రోచుచు నున్ననిన్ను ని
త్తరుణమునందుఁ గంటిమి; ని♦తాంతపురాకృతభాగ్యరేఖ నా
సురరిపు [1]లోకరావణుని ♦ శూరుని రావణుఁ జంపి తీవు; నీ
కరయఁగఁ బుత్రపౌత్రయుతుఁ♦డై తగు నాజగదేకవీరునిన్. ౧౮ 15

చ. అనిఁ బొలియించుటన్న నొక ♦ యబ్బురమే యని తోఁచుఁ; జాపముం
గొని త్రిజగంబులం గలఁపఁ ♦ గోరుదు వేని జయింపనోపు; దీ
వనుపమశక్తి నీవిషయ♦మందొక సంశయ మింత లేదునూ;
దనుజులఁ జంపి జానకిని ♦ ధర్మమనీషు సుమిత్రనందనున్. ౧౯ 16

ఆ. నీకు హితమె కోరు ♦ నిర్మలాత్ముని లక్ష్మణుని వినీతుఁ గూడి ♦ యనుపమాన
విజయలక్ష్మిఁ గూడి ♦ విలసిల్లు నినుఁ గంటి,మిచట మాయదృష్ట♦మెన్నఁదరమె.

క. జననులకు సోదరులకున్, మనములు వికసిల్ల వంశ♦మండనుఁడవు గాఁ
దనరారు నిన్నుఁ గనుటే, యనుపమమోదంబు మాకు ♦ ననవరతంబున్. ౨౦

సీ. దుర్ధర్షుఁడౌ ప్రహ♦స్తుండును వికటుండు నలమహోదరవిరూ♦పాక్షు లాయ
కంపనుఁ డనఁబడు♦క్రవ్యాదు లనిమొనఁ దెగిరి నీదైన య♦దృష్టమహిమ;
దేహప్రమాణంబు ♦ దేనికన్నను జగంబున నెక్కువే లేదో ♦ యనుపమాన
భీకరమగునట్లు ♦ వెలయునట్టి శరీరమలరు నాకుంభక♦ర్ణాహ్వయుండు

తే. తెగియె నీచేత నిద్ది య♦దృష్టమె యగుఁ;
ద్రిశిరుఁ డతికాయుఁ డట్టులె ♦ తెగిరి, మఱి న
రాంతకుం డనువాఁడు దే♦వాంతకుండు
బలపరాక్రము లనిఁ దెగి♦పడిరి గాదె ౨౧ 13

క. ఘనబలులు భీమదర్పను, లనుపమశౌర్యమున నొప్పు♦నట్టి నికుంభుం
డును గుంభుఁడు కుంభశ్రవ,సునితనయులు తెగిరి కాదె ♦ క్షోణీశ! యనిన్.

క. సమరంబున నీదునదృష్టమునన్ [2]గాలాంతకయమ♦సంకాశులుగా
క్షమఁ దగు యుద్ధోన్మత్తుం,డు మత్తుఁడును యజ్ఞకోపుఁ♦డును నీచేతన్. ౨౨

తే. మఱియు ధూమ్రాక్షుఁడును లస♦న్మహితసాయ
కాగ్నిఁ బడఁజేయఁ బడిరి గా; ♦ యసురవీరు
లైన వీరెల్ల శస్త్రాస్త్ర♦హస్తులగుచుఁ
గదనమును ఘోరముగఁ జేయఁ♦గాఁ జెలంగి. ౨౩ 22

క. పితృపతితుల్యాంబకసం,తతిచేఁ జంపంగఁ బడుట ♦ తగినయదృష్టం
బె తలంపఁగ శ్రీరామా;, దితిజేంద్రునితోడ నీకుఁ ♦ దీవ్రతరముగన్. ౨౪ 23

---

[1] రావణో లోకరావణః-అనియూ. [2] కాలాంతకయమోపమా-అనియూ.

తే. ద్వంద్వయుద్ధంబు చెల్లంగ ♦ దానవారు
లకు నవధ్యుఁడుగాఁగ బ♦లంబుచేత
నలరు రావణుఁ జంపి జ♦యంబు గంటి
వది యదృష్టంబు గాదె? మ♦హాత్మ! రామ!. ౨౮ 24

చ. (విను దశకంఠుఁ డీల్గుటన ♦ విస్మయ మంతగఁ గాక యుండు నా
తనితనయుండు చచ్చుటయొ ♦ తద్దయు విస్మయదాయకంబు మా
మనముల నెన్నఁ గాలమె స♦మస్తవిధంబుల ధిక్కరించె నా
తని ననిఁ దోఁచుచున్నయది ♦ దారుణరూపుఁడు వాఁడు రాఘవా!.) 25

తే. అని బరాభవ మింతయు ♦ నాదశాస్యు,నకు రణంబునఁ గల్గె న♦నంగ విని న
దెప్పుడును లేదు కాలంబు♦తప్పెనతని,కందుల కెద్వంద్వయుద్ధమ♦ట్లమరెరామ!.

సీ. రావణియును సము♦రంబునఁ బోరెను; జచ్చి రిద్దఱు నదృ♦ష్టమున నట్లు
కాలంబు పరుగిడు♦కరణిఁ బైఁబడవచ్చు నాయింద్రజిత్తుసా♦యకముఖమునఁ
బడక లక్ష్మణుఁ డుండె ♦ భగవదాశయమట్లు విజయంబునీవ్రోల♦వెలసెరామ;
యింద్రజిద్వధము మే ♦ మెల్లర మాలించి సంతసించితిమి ని♦శ్చయము సర్వ
తే. భూతములకు నవధ్యుఁడై ♦ పొలిచి భూరి
మాయ ధరియించి యున్న య♦మర్త్యనాథ
జిత్తు నాతనిఁ జంపుట♦చేత విస్మ
యంబు మిక్కిలి గల్గె మా♦యందఱకును. 3౧ 27

క. ఈకర్బురశూరవరుల్, గాక యిఁకం గామరూప♦కలితులు పెక్కం
డ్రో కాకుత్స్థా! నీదగు, ప్రాకటభాగ్యమునఁ దెగిరి ♦ ప్రధనమునందున్. 3౨

క. వీరా! పుణ్యము సౌమ్యము, నై రాజిలు నభయదాన ♦ మమరావళికిన్
శ్రీరంజిల భాగ్యంబున, ధారణి వర్ధిలుదు వీవు ♦ దస్యుహరుఁడవై. 33 29

ఆ. జయము నీకుఁ గల్గె ♦ సంతోష మయ్యె మా, కనుచుఁబల్కు భావి♦తాత్ములైన
మునులవాక్యములను ♦ విని సువిస్మయమునఁ, జేతు లొగ్గి పలికె ♦ శ్రీరఘుపతి.

చ. పరమపవిత్రులార! గురు♦పౌరుష మొప్పెడు కుంభకర్ణు భీ
కరతనుఁడైన రావణునిఁ ♦ గాదని రావణి నెన్న నేల? యు
ర్వరఁ గడు వీర్య మొప్పు భట♦పాలకుఁడైన ప్రహస్తు నమ్మహో
దరుని విరూపనేత్రుఁడను ♦ దానవవీరుని మత్తనామునిన్. 3౫ 31

తే. మఱియు నున్మత్తుఁడను దైత్య♦మండను దుర
మందు నొప్పు దేవాంతకు ♦ నల్లె యాస
రాంతకుని గురువీర్యులై ♦ యలరువీరి
వదలి రావణి నుతియించి ♦ పలుక నేల?. 3౬ 32

సీ. అతికాయుఁ ద్రిశిరసు ♦ నాధూమ్రలోచను వీర్యాధికుల వీరి ♦ విడిచి రావ
ణుని నుతింపఁగ నేల? ♦ మునులార! యాతనికగు ప్రభావం బెట్టి ♦ దతనిబలము
విక్రమ మెట్టిది? ♦ విజయ మెద్దానిని గొని రావణునికంటెఁ ♦ గొడుకుఁ బెద్ద
యని పల్కుచున్నార; ♦ లది నేను వినఁదగునట్టిదె యైనచో ♦ *నాజ్ఞఁ గాఁగ
తే. మదిని దలఁపక విజ్ఞప్తి ♦ మాడ్కిఁ దలఁచి
యది రహస్యముగాకున్న ♦ ననువదింపుఁ
డేను వినఁగోరినాఁడ, దే♦వేంద్రు నెట్టు
లాతఁడు జయించె వరముల ♦ నందె నెట్లు. ౪౦౫ 33

క. జనకుని మించిన బలమును, దనయుం డేలాగుఁ బొందె ♦ దశకంఠుం డా
తనికంటె నల్పబలుఁడో, నని చెప్పఁగ హేతు వెద్ది ♦ యారసి చెప్పుఁడీ ౪౧

చ. జనకుని మించి పుత్త్రుఁ డెటు ♦ సంగరమందు జయించె నింద్రు, నా
దనుజుఁడు సద్వరంబులను ♦ దా నెటు లెవ్వనినుండి పొందెనో
మునివర! యంచు మానిగణ♦ముఖ్యు నగస్త్యుని జూచి [1]ప్రశ్నచే
సినను నాదృతిం గనుచుఁ ♦ జెప్పుము సర్వము వానివృత్తముల్. ౪౨ 35

ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

అగస్త్యుఁడు రామునకుఁ బులస్త్యవంశమును విస్తరించి చెప్పుట.

చ. అనిన మహాత్ముఁడై తనరు ♦ నట్టి రఘూత్తమువాక్య మాదృతిన్
విని గురుతేజుఁడైన ముని♦వృద్ధుఁడు కుంభభవుం డగస్త్యుఁ డి
ట్లనియె; రఘూద్వహా! వినుము ♦ [2]యాతువరుండగు రావణుండు భూ
వినుతబలాధికుండయిన ♦ వృత్తము నాతని భూరితేజముల్. ౧౫ 36

చ. అరుల వధించినట్టి విధ ♦ మాతఁ డవధ్యుఁడు శత్త్రురాజి కె
క్కరణిగ నయ్యెనో వివృతిఁ♦గా వచియించెద; వానియన్వయ
స్ఫురణము జన్మరీతియును ♦ బూన్కివరంబుల నెట్లు గాంచెనో
వరముల నెవ్వ రిచ్చిరో వి♦భాసురతేజ! వచింతుఁ జక్కఁగన్. ౩ 37

చ. మునుపు కృతాఖ్యమైన యుగ♦ముఖ్యమునన్ రఘురామ! బ్రహ్మకుం
దనయుఁడు తాఁ బ్రజాపతి పి♦తామహతుల్యుఁడు బ్రహ్మమానియై
తనరుఁ బులస్త్యనాముకుఁడు; ♦ ధర్మసుశీలతలందుఁ దద్గుణా
ళిని నుతియింపఁగాఁ దరమె ♦ లీలయె నూ! తప మట్టిమానికిన్. ౪౫ 38

---

* న ఖ ల్వాజ్ఞాపయామి వః-అనిమూ. 1 తత్పృచ్ఛత శ్చాస్య మునీంద్ర సర్వమ్-అనిమూ.
2 యాతువరుండు=రాక్షస శ్రేష్ఠుఁడు. యాతురక్షసీ-అని అమరము.

ఉ. ఆతనివైభవంబు గల♦యట్ల వినుతించు టదెట్టు లన్న వి
ఖ్యాతపితామహాత్మజని ♦ యం చని చెప్పిన చాలుఁ గాని యిం
తే తగు వైభవం బసఁగ ♦ నెట్లగు; నాతఁడు బ్రహ్మపుత్రతన్
బ్రీతిదుఁడై సురావళికి ♦ విశ్వహితుండును నై మహాత్ముఁడై. ౮ 39

చ. సురుచిరసద్గుణాఢ్యుఁడయి ♦ క్షోణిని సద్గిరియుంచు విస్తృతిం
బరఁగెడు మేరుభూమిధర♦పార్శ్వమునన్ దపమాచరించుని
ర్భరకుతుకంబునన్ జనియెఁ; ♦ బానసమాతృణబిందునాశ్రమం
బరుదుగ నొప్పు నందుఁ దన♦యాత్మ ముదంబును బొంద నాతఁడున్. ౯ 40

సీ. ధర్మాత్ముఁడగుచు స్వా♦ధ్యాయనియుతి నింద్రియంబులు తెగఁ దపం♦బచటఁ జేయు
చుండంగ నయ్యాశ్ర♦మోర్వికిఁ జని సురకన్యలు పన్నగ♦కన్య లలరి
రాజర్షికన్యకా♦రాజియు నచ్చరల్ విఘ్న మొనర్చిరి ♦ విపులనియతి;
కెట్లన నాకన్య ♦ లెల్లఁ గ్రీడింపఁగ నాప్రదేశముఁ జేర ♦ నరిగి రద్ది

తే. తలఁప సర్వర్తుసుఖముల ♦ వెలసి రమ్య,కాననంబయి తనరును ♦ గాన నిత్య
మందు విహరించు వేడుక♦నరుగుచుండి;, రాప్రదేశము రమణీయ♦మై వెలయుట.

క. మునిపతివుల స్త్రుఁ డచ్చట, ననుపమనియమంబుఁ బూని ♦ యాపరమేశున్
మనమున నిడి తప మొనరుపఁ, గని వారలు కొంతమంది ♦ కలనాదములన్.

క. పాడుచు నాడుచు వీణెలఁ, బోడిమి మీటుచుఁ దపంబుఁ ♦ బూనినమునికిన్
గూడని విఘ్నము నవ్వేరి,బోఁడు లనిందితలు చేయఁ♦బూనిరి మిగులన్. ౧౧

క. తననియమంబును జెఱుపం,గను బూనినవా రటంచుఁ ♦ గడుఁ గ్రుద్ధుండై
ఘన తేజుఁ డామహాముని, యనియె; న దేకన్య మామ♦కాంతికమునకున్. ౧౨

క. నను గాంచ వచ్చునో యా,వన జేక్షణ తాల్చు గర్భ♦భారంబును; నా
విని యామహాత్మువాక్యం,బును నాకన్యకలు బ్రహ్మ♦మునిశాపమునన్. ౧౩

క. కలుగును దప్పక గర్భము, పలు కిది సత్యం బటంచు ♦ భయపడి యాను
స్థలముం జేరుట మానిరి;, పలు కది తృణబిందురాజ♦పతిమునిసుతయున్.

క. వినదయ్యెఁ; గాన నిర్భయ,మున నయ్యాశ్రమపదంబు ♦ ముదిత ప్రవేశిం
చి నిరతి విహరించుచు నటఁ, దనచేడియ లోకతుకయును ♦ దన కగపడమిన్.

తే. ఒంటినుండియె విహరించు♦చుండె; నట్టి
కాలమున గురుతేజుఁడై ♦ క్రాలు నాపి
తామహాత్మజుఁ డాపుల♦స్త్యసురమౌని
వరుఁడు సత్తపసునఁ దా నె ♦ భావితుఁడయి. ౧౬ 48

క. ఒనరిచె స్వాధ్యాయంబును;, వనజేక్షణ యంత వేద♦వరనిస్వనమున్
వినుచుఁ దపోనిధి నమ్మునిఁ,గని యప్పుడె పాండుదేహ♦కలితయు నగుచున్.

ఆ. వ్యక్తగర్భభార ♦ మలరుచు నుండంగ, నిద్ది యేమటంచు ♦ నింతి తనదు

గర్భదోష మెఱిఁగి ♦ కలవిలపా టొంది,దానివిధ మెఱుంగఁ ♦ దలఁచి తరలి.

క. తనతండ్రియాశ్రమమునకుఁ, జని నిలిచె౯; సిగ్గుతోడఁ ♦ [జాన యువనతా
నన యౌచు నుండ] నావిధిఁ,గనఁబడు తనతనయ నచటఁ♦ గని తండ్రియనె౯.

క.[నిను నెవ్వఁడు శపియించెను?, గను లెఱుఁగక విప్రియంబుఁ♦గావించితి వె
వ్వని కెవనిచెంత కేటికిఁ,జనితి వచట నేమి ఫలము ♦ జరగెఁ గుమారీ!.] 52

క. తరుణుల కవివాహితలకుఁ,గర మర్హముగానిది గద ♦ గర్భం బిది యె
వ్వరుసం దాల్చితి వమ్మా, సరిగా నెఱిఁగింపు; మనినఁ ♦ జానయు వగతో౯. 53

క. జనకుఁ దపోధనునిం గ,న్గొని దైన్యము దోఁపఁ బలికెఁ ♦ గొంకు మనమున౯
గన కంజలిబంధంబున;, జనకా! కారణ మెఱుంగఁ ♦ జాల నిజముగ౯. ౨౧

క. తను విది యేవిధి గర్భం,బును దాల్చెనొ; తొలుత నేను ♦ మునివర్యుఁడనం
గను జాలి భావితాత్మం, డనఘుఁడు నగు నప్పులస్త్య♦నాశ్రమవరము౯. ౨౨

క. కన నేగితి నట స్వసఖి,జనమును వెదుకంగ; నచట ♦ సఖి యొక్కతెయుం
గనఁబడకపోయె నిద్విధిఁ, గనఁబడియెను గర్భ మేమి♦కతమో యెఱుఁగ౯.

క. రూపవిపర్యాసం బిది, యీపగిదిగఁ గానఁబడఁగ ♦ నెంతయు భీతి౯
నీపరిసరమును జేరఁగ, నీపగిది౯ వచ్చితి నని ♦ యింతి పలికిన౯. ౨౩౹ 57

చ. ధరణిపమానిసత్తముఁ డు♦దాత్తతపఃప్రతిభావిశేషనుం
దరతనుఁ డంత నెమ్మదిని ♦ ధ్యానయుతంబగున ట్లొనర్చి మా
నిరమణికృత్య మెల్లఁ దన♦నిర్భరశక్తి నెఱింగి; మానిభా
వరమణి భావితాత్ముఁడు వి♦భాసుర తేజుఁడు తద్వశంబున౯. ౨౮౹ 58

క. మును పొసఁగినట్టి శాపం,బును జక్క నెఱింగి తనదు♦పుత్రికనుం దో
డ్కొనిపోయి పులస్త్యునితో,ననియె; మహాత్మా! మహాగు♦ణాన్విత యిదినూ!.

ఆ. నాకు నాత్మజాత ♦ నారీశిరోమణి, తానె కోరి వచ్చెఁ ♦ దమిని గాన
భిక్ష దీనిఁ గొనుము ♦ వేవేగ సత్తపో,నియుతి నింద్రియములు ♦ నెఱి కృశింప

క. అనవరతనియమముల నొ,ప్పు నీకు శుశ్రూషణంబుఁ ♦ బూని యెపుడు చే
యును నిస్సంశయ మని యిటు, తనమ్రోల వచించు రాజ♦తపసిపలుకుల౯.

క. అనుపమధర్మహితంబుల, విని యాకన్యను గ్రహింప ♦ వేడుకపడి యి
ట్లనియెను; గాని మ్మట్టులె, మునివర్య! యనంగ మోద♦మున నాతండు౯. ౨౯

క. తనపుత్రి యథావిధిగా, మునిపతికిఁ బులస్త్యునకును ♦ బొంగి యొసఁగి య
ల్లనఁ జనియె స్వాశ్రమంబున;,కనుపమనుగుణముల నామె ♦ నాత్మేశ్వరుని౯.

క. నిరతము రంజిలఁ జేయుచుఁ, బరితోషమున౯ వసించెఁ ♦ బతిచెంత; ననం
తర మాపులస్త్యమునిపతి, తరుణీమణిశీలవృత్త♦తకు ముద మందె౯. ౩౦ 64

క. ఈరీతి హర్ష మొందుచుఁ, జారుమహాతేజుఁడైన ♦ సంయమి ప్రీతుం
డై రమణిఁ గాంచి పలికె౯;, నారీమణి! నీదునద్గు♦ణశ్రీ కాత్మ౯. ౩౧ 65

క. పరితుష్టుఁడనై తిని ని, త్తరుణంబున నన్నుఁ బోలు ♦ తనయు నొసఁగెదన్;
దరుణీ! యాపుత్త్రుఁడు మన,యిరుపురవంశములకీర్తి ♦ నెంతయుఁ బెంచున్.

తే. వంశకర్తయునగుఁ జుమ్ము ♦ వరతనూజుఁ
డతఁడు పౌలస్త్యనామకుం♦డౌ; *నదెందు
చేత వేదంబు నేఁ దగఁ ♦ జెప్ప వినియె
నందున నతండు విశ్రవుం ♦ డనఁగఁ బరఁగు. 3౭౫ 67

క. సుంతయు సందియ ముండదు, కాంతా! యన నామె మదిని♦గడు హర్షంబున్
గాంతునిపైఁ బెనుభక్తియు, నింతయునన్ రాక తనర ♦ నేగె గృహంబున్.

ఆ. అచిరకాలమునకు ♦ నంత నాతన్వియుఁ
గనియె విశ్రవసునిఁ ♦ దనయు; నతఁడు
మూఁడులోకములను ♦ గూడ విశ్రుతకీర్తి
ధర్మములు చెలంగ ♦ నిర్మలమతి. 3౮ 69

చ. శ్రుతులను నేర్చి జంతుతతిఁ ♦ జూచినఁ బ్రీతి చెలంగు చుండ సం
తతసమదర్శియై నియమ♦తత్పరుఁడై కడుశీలవంతుఁడై
పితృసముఁడై తపంబునను ♦ బెంపు వహించుచు విశ్రవుండు మా
నితతిని బూజ్యుఁడై యలరె ♦ నిర్మలమౌ యశ మావరింపఁగన్. 3౯౫ 70

రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

—విశ్రవసునకుఁ గుబేరుఁడు జన్మించుట.—

క. తరువాతఁ బులస్త్యమునీ,శ్వరుసుతుఁడౌ విశ్రవసుఁడు ♦ సన్మునియుఁ దప
శ్చరణంబున కుద్యతుఁడై, పరమంబగు నియతిఁ దండ్రి♦భంగిం గొనియెన్. ౧

క. సూనృతమె పలుకుచున్ శాం,తానూనాచారములును ♦ స్వాధ్యాయంబున్
మానసశుద్ధియు నొప్పఁగఁ, దా నేభోగములయందుఁ ♦ దగులక మఱియున్.

క. నిరతము ధర్మపరాయణుఁ, డురుతరమతివిభవుఁడునయి ♦ యొప్పఁగ జగతిం
బరమంబగు తద్వృత్తముఁ, బరికించి మనోముదంబు ♦ భాసిల్లంగన్. ౨ 73

క. మునివరుఁడు భరద్వాజుఁడు, తనపుత్త్రిక భార్యగాఁగఁ ♦ దా నిచ్చె మహా
మునికిన్ విశ్రవసునకున్, వనితామణి శీలసుగుణ♦వర్ణిత యగుచున్. ౨౫ 74

తే. దేవవర్ణిని యనఁగ నిం♦తియును దనరె;
నాభరద్వాజసుత నిట్టు ♦ లర్థిఁ గొనుచు
విశ్రవసుఁడు సంతానంబు ♦ వేగ పడయు
కోరికను బూని యద్ది చే♦కూరు నట్లు. 3౫ 75

---

*యస్మాత్తు విశ్రుతో వేద స్త్వయై షోఽధ్యయతో మమ - అనిమా.

చ. మనమున నెంచి శ్రేయ మస♦మానము గల్గఁగ లోఁ దలంచి యిం
తని వచియింపరాని ముద ♦ మందుచు మౌనివిభుండు విశ్రవుం
డనుపమ తత్కళత్రమున♦యందు సువీర్యసమన్వితుౙ్ సుతుౙ్
గనియె మహాద్భుతాకృతిని ♦ గల్గినవాని శమాదిసద్గుణుౙ్. ౫ 76

క. మనుమండు కల్గ నాతని, జననసమయఖేచరాళి♦సంపత్తిని గ
న్గొని సంప్రహృష్టుఁడై యాఁ,తనిభాగ్యం బనదృశముగఁ♦దనరెడు ననుచుౙ్.

తే. మదిఁ దలంచెఁ బులస్త్యుండు; ♦ మఱియు నతఁడు
శ్రేయము నొసంగు సద్బుద్ధిఁ ♦ జింత చేసి
ధనవిభుండు కాఁగలఁడు స♦త్తనయుఁ డీతఁ
డనుచు దేవర్షులను గూడి ♦ యాత్మ నెంచి. ౭౪ 78

సీ. *విశ్రవస్తుల్యుఁడై ♦ వెలయుట విశ్రవసున కాత్మజుం డౌటఁ♦దనయుఁ డితఁడు
వైశ్రవణుండనఁ ♦ బరఁగు విశ్రుతుఁడగు ననిరొ; నంతట నాతఁ♦డనుదినంబు
వృద్ధినిఁ గాంచుచు ♦ వెలసి తపోవనంబున కేగి నేయి పో♦సిన హుతవహు
కరణిఁ దేజంబు ని♦కామము వెలయఁగ వృద్ధి నొందెను; మతి♦విభవుఁడైన

తే. యాతఁ డయ్యాశ్రమపదంబు♦నందె యుండి
యొక్కనాఁ డిట్లు మది నెంచె; ♦ నురుతరనియ
తిని దగౙ్ ధర్మమునె చేయు♦దు నిఁక నదియె
పరమగతి దానిమించిన ♦ దరయ లేదు. ౧౦౪ 79

చ. అని తలపోసి వేయి యగు ♦ హాయనముల్ తప మూని చేసె నా
వనమున; నిట్లుగా నియతి ♦ వారనిపూన్కి భయంకరంబుగాఁ
గనఁబడునట్లు నత్తపము ♦ గాఢముగా నొనరించె; నంత హా
యనములు వేయియుౙ్ గడువ ♦ నవ్వల నయ్యయి వృత్తులం దమిౙ్. ౧౧౪

తే. తాను కల్పించుకొనియె; నా♦త్తనువాగు విధి
జలము కొన్నాళ్లు త్రాగుచు ♦ శ్వసనుఁ గొంత
కాల మాహారముగఁ గొంత♦కాల మేమి
తినక యొకయబ్ద మట్లు చిం♦తింప కెలమి. ౧౨౪ 81

సీ. వేయి వర్షంబు లీ♦విధమునఁ బుచ్చెను; దప మిట్లు చూడంగ ♦ దారుణముగఁ
జేయువైశ్రవణుని ♦ చెంతకు శక్రాదిసురగణంబులఁ గూడి ♦ పరమహర్ష
మునధాతయరుదెంచి♦వినుతిచేయఁగఁదగునయ్యాశ్రమపదంబు♦నందుఁజొచ్చి
యిట్లని పల్కె; నో♦హితమతీ! సువ్రతా! వత్సా! భవత్కృత్య♦వైభవమున

తే. కెంతయును దృప్తినొందితి ♦ నింక పరము
నడుగు మేలగు నీకు వ♦రార్హుఁడవుగఁ

---

* యస్మా ద్విశ్రవసోఽపత్యం సాదృశ్యా ద్విశ్రవా ఇవ,తస్మా ద్వైశ్రవణో నామ-అనిమా.

దోఁచె మామది మాకు హి♦తుఁడవు నీవు;
నాఁగ వైశ్రవణుఁడు శతా♦నందుఁ బరము. ౧౫ 82

క. తనయాశ్రమమునకున్ వచ్చినవానిం గాంచి మ్రొక్కి ♦ చిత్తము హర్షం
బునఁ దేలఁగ భగవంతా!, వినుమా! లోకేశ! వరము ♦ వేడుక నీయన్. ౧౬

క. మనమునఁ గోరుదు వేనిన్, ధనరక్షణమందు నాకుఁ ♦ దగు నిచ్ఛ కృపం
గొని ఫలియింపఁగఁ జేయుము;, యనఁ బరితుష్టాత్ముఁ డగుచు ♦ నజ్జుఁ డంతన్.

క. సురగణములతో నట్లే, కరుణించితి ననుచు హర్ష♦కలితుం డగుచున్
బరికించి యతని కిట్లనె, మరలన్ దిక్పాలు సుగుణ♦మండను నొకనిన్. ౧౮

తే. నాలుగవవాని సృజియింప ♦ నామనంబు
నందు నెంచితి నింద్రయ♦మాప్పతులకుఁ
దగినపద మిచ్చితిని నీకు ♦ దానివంటి
పద మొసంగెద నీప్సితం ♦ బొదవు దాన. ౧౯ 86

చ. కనుకనె నీవు దానిఁ గొనఁ♦గాఁ జనవయ్య నిధీశతన్ మనం
బునఁ దలపోరన ట్లొదవు♦పో; వరుణేంద్రపరేతరాజుల
ట్లనుపమలోకపాలకుఁడ♦వై యిఁక నాల్గవ లోకపాలకుం
డను యశ మొందు దీవు; మఱి ♦ యర్కసమానముఁ బుష్పకాఖ్యమున్. ౨౦

తే. ఈవిమానము యానార్థ ♦ మిత్తు నీకుఁ
గొనుము త్రిదశులతోఁ దుల్య♦తను గను మిఁక
నీకు శుభమగు మేమెల్ల ♦ వే కదలెద
మాత్మవసతులకున్ వచ్చి♦నట్లు వత్స!. ౨౧ 88

క. వరయుగళము నీకొసఁగుట, నరయం గృతకృత్యులమయి ♦ నట్లే యనుచున్
సురగణముతోడ శతధృతి, యరిగెన్ స్వస్థానమునకు ♦ నవ్వని నంతన్. ౨౨

చ. వనజభవాదు లిట్లుగ న♦భస్థలమార్గమునందుఁ బోవ నా
ధనపతి దోసిలొగ్గి ప్రయ♦తంబగు నాత్మ నెలంగఁ దండ్రినిం
గనుఁగొని పల్కె నివ్విధి; న♦ఖండపితామహునత్కృపన్ వరం
బును మదిఁ గోరినట్లుగను ♦ బూజ్యపదాంబుజ! పొందినాఁడఁ జూ. ౨౩ 90

ఉ. ఉండెడుతావు నాకు నమ♦రోత్తముఁడైన హిరణ్యగర్భుఁ డా
ఖండలపూజ్యుఁ డాజ్ఞ నొసఁ♦గం డది యేలొకో? కాన నీవు నే
నుండఁగ నర్హమౌ వసతి ♦ నొప్పుగ నెంచి యనుగ్రహింపు నే
నుండెడుతావు జంతువున ♦ కొక్కప్పుడే నిసుమంతపీడనున్. ౨౪ 91

ఆ. కల్గఁ జేయకుండఁ♦గా నుండఁ దగు ననఁ, దనయుమాటలు విని♦మునివరుండు
విశ్రవసుఁడు ధర్మ♦విదుఁ డిట్లు పల్కె నో, సాధుధిషణ! విను వ♦చనము దీని.

చ. కలదు త్రికూటపర్వత సు♦ఖండశరాయతకూటజాల ము
జ్జ్వలతరయామ్యసింధుతట♦సన్నిధిఁ దద్గిరివిస్తృత దేవవ
ర్యలలితపత్తనం బన మ♦హాద్భుతరీతి విశాలగోపుర
స్థలమయి లంకనాఁ బరఁగుఁ ♦ జారుతరంబుగ నోకుమారకా!. ౨౬ 93

క. ముసు విశ్వకర్మనిర్మిం,చెను రాక్షసు లుండఁదగిన♦క్షితిపయిఁ బొగడం
గను దగు నమరావతివలెఁ, గనకప్రాకారసుపరి♦ఖాయంత్రములన్. ౨౭ 94

క. అలరు నది శస్త్రముల ను,జ్జ్వలకాంతిని గాన నందు ♦ సంవాసము నీ
కలఘుముదం బిడు వత్సా!, కలుగదు సంశయము నీసు♦ఖములకు నందున్.

సీ. పుర మది కమనీయ♦తరమయి విలసిల్లుఁ దోరంపుఁ గనకవై♦దూర్యతోర
ణాలంకృతం బగు ♦ నది విష్ణుమూర్తిభ యార్దితులగు దను♦జాళు లెల్ల
వర్జింప శూన్యమై ♦ పరఁగుచు నున్నది; దనుజు లందఱు రసా♦తలము నొంది
నందున జనశూన్య♦ మయి నాయకుఁడు లేక భాసిల్ల కున్నది ♦ పరమసుఖము

తే. గలుగఁజేయును గావునఁ ♦ గదలి యచటి
కరుగుమా! పుత్ర! దోష మే ♦ మందు లేక
బాధ యేమియు లేక ని♦వాసయోగ్య
మనుచు ధర్మాత్ముఁడగు తండ్రి ♦ యనువదింప. ౩౧ 96

క. అనుపమమును ధర్మిష్ఠం,బును నగు వాక్యంబును విని ♦ భూధరమూర్ధం
బున నున్న లంక రాక్షసు, లనుపమమోదమ్మునన్ స♦హస్రము గొలువన్. ౩౨

తే. అచిరకాలంబునకె భవ♦దసులశాస,నమున రాక్షసనికరపూ♦ర్ణమయి తనరు
నన్నపితృవాక్యమునకుఁ బ్ర♦హర్షమొంది,ధర్మమతియయి రాక్షస♦తతులఁగూడి.

క. ధనపతి సుఖముగ వాసం,బును జేసెన్ సాగరంబె ♦ భూరిపరిఖగాఁ
దనరారు లంకలో; నం,త నతం డపు డప్డు తనదు♦ధర్మమతి తగన్. ౩౪ 99

క. వనజాసనుఁ డొసఁగిన యా,య్యనుపమపుష్పకవిమాన ♦ మాధారముగాఁ
జని తల్లిదండ్రి నడఁకువ, యనురాగము నొప్పఁ గనుచు ♦ నరుగుచు నుండెన్.

క. సురగంధర్వనుతుండయి, సురనారీనృత్తములను ♦ శోభిలు సన్మం
దిర మొప్పఁ గాంతి రవివలెఁ, గర మలరుచుఁ జనియెఁదండ్రి♦కడకర్థవుఁడున్.

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

రాక్షసులపూర్వవృత్తాంతమును రామున కగస్త్యుండు చెప్పుట.

చ. అని యిటు పల్కు కుంభభవు♦నప్పలుకుల్ విని విస్మయంబు నె
మ్మనమునఁ దోఁప సూర్యకుల♦మండనుఁడౌ రఘురాముఁ డప్పు డి

ట్లనియెను, లంకలో దనుజు ♦ లంతకు మున్ను వసించి రెట్టు లం
చనితలయూఁచి సుస్మితము ♦ హారిత్రరంబుగ మోమునం దగన్. ౧ 102

[1]సీ. త్రేతాగ్నితుల్యమా ♦ దేహమ్మునన్ దనరుచునయ్యగస్త్యమునీంద్రు♦నంతఁదృష్టి
మెఱయంగఁ బలుమఱు ♦ మించు వేడుకఁ గాంచిపలికె;నోభగవంత♦పరమవిన
యావహంబగు వాక్య ♦ మీవిధమున వింటి మును లంక రాక్షసు♦లనుదినంబు
పాలింప నుండె నన్ ♦ పలుకు విన్నప్పుడు కలుగకయున్నె ని♦కామసంశ

తే. యమ్ము; రాక్షసు లప్పుల♦స్త్యాన్వయమునఁ
గలిగినట్లుగ వింటిని ♦ గాదె? యిపుడు
వేఱొకరినుండి రాక్షసుల్ ♦ వెలసి రనుచుఁ
దెలుపఁబడియెను మీచేత ♦ నెలమిమీఱ. ౪ 103

తే. రావణునికంటెఁ గుంభక♦ర్ణప్రహస్త, వికటనామాసురులకంటె♦వినుతవారణ
పటువులైన దశాస్యసం♦భవులకంటె, వారుబలవత్తరులుగాఁగ♦వఱలువారొ.

క. వారలపూర్వుం డెవఁడో?, పేరెద్దియొ! వానిదైన ♦ పృథుబల మనఁగా
నేరీతి నలరునో? దను,జారియు నేతప్పుచేత ♦ నసురుల నెల్లన్. ౫౪ 105

చ. పురి నట నుండఁగూడదని ♦ పూని రసాతలసీమ కేగున
ట్లురుతరశక్తితోఁ దఱిమె♦నో? వివరించి సమస్తవార్తలన్
గరుణను దెల్పు మాయనఘ! ♦ కౌతుక మయ్యె వినంగ నాకు ని
త్తరుణమునందు సంశయవి♦తానము నామదిఁ దోఁచుదానినిన్. ౬౪ 106

[2]ఆ. భానుఁ డంధకార♦పటలంబుమాయించు,నట్లుతొలఁగఁజేయు♦నయ్య! యనుచు
నర్థవాక్యపదజమైన సంస్కారాభి,మండితమయి యలరు♦మాట పలుక. ౭౪

[3]క. విని యాశుభవాక్యంబును, మునిపతి మదిలోన సర్వ♦ము నెఱింగియు నుం
త నెఱుంగనివానివలెన్, నను నడిగెడు నని రవంత ♦ నవ్వు జనింపన్. ౮ 108

తే రామునిం గాంచి పల్కెఁ; బూ♦ర్వము విరించి
పద్మసంభవుఁ డంబర♦ప్రముఖములను
వరుసమీఱ సృజించి యం♦భస్సుల నటు
పుట్టఁగాఁ జేసి కాపాడఁ ♦ బూని యావల. ౯౪ 109

ఆ. జంతువుల సృజించె; ♦ సరగున నయ్యవి, యేమి చేయవలయు ♦ నింక ననుచుఁ
బలుకుచును బిపాస ♦ పటుతరక్షుత్తును, బీడచేయ వాని♦భీతిఁ గనలి. ౧౦౪ 110

క. తమజనికిహేతు వగునా, కమలాసనునిన్ వినీతి ♦ కన్పడఁ జేరెన్
మమతన్ నవ్వుచు నంతటఁ, గనులజుఁ డాభూతములను ♦ గాంచి మృదూక్తిన్.

1 త్రేతాగ్నిసమవిగ్రహమ్-అనిమూ. 2 సంస్కారాలంకృతం శుభమ్-అనిమూ. సంస్కారాలంకృతం పదవాక్యార్థసంస్కారయుతమ్-అనివ్యాఖ్య. 3 ఈషద్విస్మయమాన స్తమ్-అనిమూ. ఈషద్విస్మయమానః=సర్వజ్ఞోఽప్యజానన్నివ పృచ్ఛతీతి విస్మితమ్-అనివ్యాఖ్య.

క. వినుఁడో భూతములారా!, వనముల యత్నమ్ము మీఱఁ ♦ జాలింపుఁ డటం
చని బహుమానము తోఁ బం,గను బలికెను; [భూతములును ♦ గమలజు పలుకుల్.

క. వినియు క్షుధావిష్టములై, వనముల నవ్వానిఁ గొనఁగ ♦ వాంఛించెను గొ
న్ని, నియతి వదలక జలముల, ననయము రక్షింతు మనుచు ♦ నబ్జజునాజ్ఞన్. ౧౩

ఆ. పలికెఁ గొన్ని భూత ♦ ములు బ్రహ్మయును వాని
యాశయం బెఱింగి ♦ యవుడు వానిఁ
దత్పరతను గాంచి ♦ ధాత్వర్థసంయుత
ముగ వచించె నేరు ♦ పు గడు మీఱ ౧౪ 114

*ఆ. యక్షధాతు వలరు ♦ భక్షణార్థంబునఁ, బాలనార్థ మొసఁగఁ ♦ జాలు రక్ష
ధాతు వట్టు లగుటఁ ♦ దర్కింప యక్షణ,మునను యక్షనామ ♦ మునఁ జెలంగు.

క. పరఁగును రక్షశ్శబ్దము, పరిపాలన మొప్పఁ జేయ ♦ బాగనుటను] మీ
రరయఁగఁ గొందఱు జలములఁ, బరిరక్షింతుము తగంగ ♦ భవదాజ్ఞ మెయిన్.

క. అని కొందఱు, భక్షించెద,మని కొందఱు పల్కుతి రిట ♦ నాఁకలిగొనియున్
గన కాఁకలి పల్కిన భూ,తనికరములు నాదుపల్కుఁ ♦ దమిఁ గొనఁగఁదగున్.

సీ. జలముల మేము ర ♦ క్షణము చేయుదు మని యేభూతములు పల్కె ♦ నిచట నవ్వి
రాక్షసు లనెడు పే ♦ రం దగి యుండనౌ,భక్షింతు మే మని ♦ పల్కె నెవ్వి
యవి పిల్వఁగాఁబడు ♦ యక్షులన్ పేరున, నని యాజ్ఞ చేసెఁ; నా ♦ యబ్జభవుఁడు
పల్కి యీవిధి తన ♦ పద్ధతిఁ దా నేగె; నంతట సోదరు ♦ లైన హేతి

తే. యును బ్రహేతియు రాక్షస ♦ లోకరీతిఁ
బ్రభువు లారాక్షసుల కైరి ♦ పరసిషూద
నులును మధుకైటభ ప్రతీ ♦ పులును గాఁగఁ
దనరి వారిద్దఱును మహా ♦ త్తరులు నైరి. ౧౬ 118

క. వనమున కేగెఁ బ్రహేతియు, ఘనతపముం జేయుకొఱకుఁ ♦ గా ధర్మమతిన్
వినుతచరిత్రుఁడు హేతియుఁ, దనమది యత్నంబు చేసె ♦ దారక్రియకై. ౧౭

ఆ. అతఁడు కాలభగిని ♦ యయి భయావహయయి
యాహ్వయమ్మునను భ ♦ యయను దానిఁ
బెండ్లియాడెఁ దాను ♦ పృథుతరమతి; యంత
దనుజవిభుఁడు హేతి ♦ తన్వియందు. ౧౮ 120

క. కనియెను విద్యుత్కేశుం,డను తనయునిఁ బుత్రవంతు ♦ లగు వారలలో
ఘనుఁ డీతండను విఖ్యా,తిని గనియెం దాను; నట్టి ♦ ధీరునిసుతుఁడున్. ౨౦ 121

క. అతిశయదీప్తార్కనిభుం, డతులిత తేజుండు సలిల ♦ మంతరమున నుం
డి తగం గన్పడునజ్జము, వితమున సర్ధిల్లె శౌర్య ♦ విస్ఫూర్తి మెఱయన్. ౨౧

---

* యక్షేతి భక్షణే ధాతు స్తథా రక్షస్తు పాలనే-అనిమూ.

చ. తనయుఁడు భద్రయౌవనముఁ ♦ దాఁ గని రాక్షసనస్యుఁడై తనం
తన గురుశౌర్య మొప్పఁగ ని♦తాంతము రాజిలఁ గాంచి హేతి యా
తనికిని బత్నిఁ గూర్ప్ప వ్రస♦నంబును బొందె; ననంతరంబ యా
దనుజవరుండు హేతి సుతు ♦ దారయుతుం బొనరించుకోరికన్. ౨౧౫ 123

క. తనురుచి సంధ్యాతుల్యను, వనితామణి సంధ్యతనయ ♦ వరలక్షణయు
క్తను సాలకటంకట యనఁ,గను బరఁగెడుదాని సుతుని♦కయి వరియించెన్. ౨౩

క. రామా! విద్యుత్కేశున, కామహిళామణి నొసంగ♦నగు వరుఁడు మహా
ధీమంతుఁ డనుచు సంధ్యయుఁ, దా మదిఁ దలపోసి యొసఁగెఁ♦దనపుత్రికనున్.

సీ. అంతవిద్యుత్కేశుఁ♦డను రేంద్రుఁడాసంధ్యతనయామణింగళ♦త్రము గ్రహించి
పౌలోమితో దేవ♦పతివిహరించెడుగతిని గ్రీడించె; రా♦ఘువ! యిటువలెఁ
గొంతకాలం బేగఁ ♦ గోమలి యాసాధ్విసాలకటంకట ♦ జలధివలన
ఘనరాజిగర్భంబు ♦ గనునట్టు లప్పతివలన గర్భముఁ దాల్చె; ♦ వరుసదాని

తే. గర్భ మమ్యది జలధర♦గర్భతుల్య,కాంతి యలరార వెలసె నా♦కాంత మంద
రాద్రికిం బోయి యగ్నిజం♦బైన యైశ,గర్భమును గంగ వదలిన♦కరణిఁ బ్రీతి.

క. కనియెను దనయుని; నందే, తనగర్భమునుండి పడిన♦తనయు మఱచి యా
వనితయు సురతప్రియయై, పెనిమిటితోఁ గ్రీడ సలిపెఁ ♦ బెంపెసలారన్. ౨౮

క. వనితావిసృష్టగర్భము, ఘనశబ్దసమస్వరముయి ♦ కన్న్రుతరంబై
తనరారె నందుఁ బుట్టిన, తనయుఁడు *శరదర్కరుచిర♦తన్ గన్పడియెన్. ౨౯

క. పిడికిలి తనవదనంబున, నిడుకొని మెలమెల్ల బాలుఁ ♦ డేడ్చెను నవ్వు డీ
శుఁడు సర్వమంగళాంబయు,తుఁడు వృషభాగాఢుఁ డగుచుఁ ♦ దోయదవీథిన్.

క. అఱుగుచు శిశు వేడ్చెడునా,స్వరము వినంబడఁగ గిరిజ♦సహితుండై క
ర్బురనూనుఁ డేడ్చు చుండుటఁ,బరికించెను; వానిఁ జూచి ♦ పార్వతి కరుణన్.

చ. పరశివు వేఁడె నంతఁ దన♦భార్య వచించినమాట నెంచి యా
దరమున నాపురాంతకుఁడు ♦ తద్దనుజాత్మజుఁ దల్లితో వయ
స్ఫురణమునన్ సమానునిగఁ ♦ జూడఁగ నొప్పెడునట్లు చేసి ని
ర్జరత నొసంగె నవ్యయుఁ డ♦రాతినిషూదనుఁ డక్షరుం డటన్. ౩౨ 131

చ. పురము నొసంగె నభ్రమునఁ ♦ బొల్పుగ నొప్పెడునట్టిదాని భూ
ధరతనయాప్రియంబుఁ బరి♦తఃపరిపూర్ణము చేయువేడ్క నీ
శ్వరియును రాక్షసావళికిఁ ♦ జక్కనిదా వర మిచ్చె నెట్లనన్
ధర నీఁకమీఁద రాక్షసని♦తంబిను లెల్ల మదుత్కిరీతిగన్. ౩౩ 132

క. కనుదురు సద్యోగర్భం,బును బ్రసవము తత్క్షణమునఁ ♦ బొలుచు జననితో
డను దుల్యమౌ వయస్సును, దనయునకుం గల్గియుండుఁ ♦ దథ్య మ్మిది యా.

* స తు శిశు శ్శరదర్కసమద్యుతిః-అనిమా.

తే. అనియె; నంత సుకేశుఁ డ♦య్యంబవరము
చేత గర్వించి యద్భుత♦శ్రీసమృద్ధిఁ
గాంచి ప్రభువగు హాగుని ప్ర♦క్కన సుబుద్ధి
యీతఁ డనియెన్నఁ దగినట్లు ♦ లెసఁగి మఱియు. ౩౪ 134

క. నిరతము భక్తిపరుండై, పురవర మంబరగతంబుఁ ♦ బొంది తమిఁ బురం
దరుఁబోలి సంచరించెను, హరకరుణాప్రాప్తవిభవుఁ♦డై సుస్థిరుఁడై. ౩౫ 135

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

సుకేశునకు మాల్యవంతుఁడు, సుమాలి, మాలి యనుకొడుకులు పుట్టుట.

క. వరలబ్ధు సుకేశుని భా,గ్యరతుం గని గ్రామణియను ♦ గంధర్వుఁడు భా
స్కరతుల్య దేహరుచియై, వరఁగు నతని కొక్కపుత్రి ♦ భాసిలు రామా!. ౧

క. దేవవతి యనఁగ రెండవ,శ్రీవలె విఖ్యాతయగుచుఁ ♦ జిత్తజుశరమే
గావలె ననఁదగు రూపము, యౌవనమును వెలయ నొప్పు ♦ నట్టి తనూజన్.

క. దనుజశ్రీవలె ధర్మం,బున నిల్చు సుకేశునకుఁ బ్ర♦మోదంబున; నా
వనితయు వరలబ్ధమహా,ధనునిం బ్రియుఁ బతిని బొంది ♦ తద్దయు వేడ్కన్.

చ. ధనమును గాంచి నిర్ధనుఁడు ♦ తా మదిఁ బొంగెడునట్లు తుష్టినిం
గనియె; సుకేశుఁ డాతరుణిఁ ♦ గాముకళత్రముఁ బోలుదాని నే
యనిశముఁ గూడి యంజనమ♦హాగజసంభవ మొందియున్న హ
స్తినిచయనాయకుండు సుమ♦తిం దనచేడియఁ గూడి వేడుకన్. ౪ 139

తే. అలరు నట్లు ముదంబును ♦ నందియుండె;
నంత నా దేవవతియందు ♦ నాసుకేశుఁ
డాత్మజుల మాల్యవంతుని ♦ ననురవరు సు
మాలి బలశాలియయినట్టి ♦ మాలి దనుజు. ౫ 140

సీ. త్రేతాగ్నిసంకాశ♦దేహులఁ ద్రిణయనసముల మువ్వురను రా♦క్షసవరులను
గనియె; నాసుతులు లో♦కత్రయమట్లు లవ్యగ్రులై త్రేతాగ్ను♦లట్లు లుండి
యుత్సాహ మనుశక్తి♦యును బ్రభుశక్తియు మంత్రశక్తియునను♦సహితమంత్ర
ములు మూఁడు సుహితని సు♦జ్జ్వలరీతిఁ బొల్చెడువడువున నుగ్రులై ♦ వాతపిత్త
తే. ములను శ్లేష్మము ననెడు వే♦షములను దనరు
నామయంబులరీతి భ♦యంకరులయి
యలరి రిట్లు సుకేశుని♦యాత్మభవులు
మువురు త్రేతాగ్నిసమతేజ♦ములఁ దనర్చి. ౬ 141

క. దినదినము వృద్ధినొందిరి, కనుఁగొనియు నుపేక్షచేయఁ♦గా రోగము తె
ట్లనయము వృద్ధిని మిగులం, గనునో యటు లసమములగు♦కాంతిస్ఫూర్తిన్.

క. జనకుండు తపోబలమునఁ, గనియె నరప్రాప్తిలబ్ధ♦కామైశ్వర్యం
బని యెఱిఁగి మేరుభూధర,మునకుం గృతనిశ్చయులయి ♦ భూరితపంబున్. ౯॥

చ. ఒనరుపఁ బోయి; రగ్గిరి నొ♦హోగ్రములౌ నియమంబులన్ మహా
దనుజులు వారు గైకొనుచు ♦ దారుణమై తగి భూతసంఘభీ
తిని గలిగింపఁ జాలి నియ♦తిన్ గడు రాజిలు సత్తపంబుఁ జే
యను నవు డూని; రంత దను♦జాధిపు లెంతయుఁ బూన్కి మీఱఁగన్. ౧౦

తే. సత్య మార్జవ మములన్ ♦ సమధికగుణ
ములను గూడుచు దుష్కర♦ములును నగుచు
వెలయుతపములచే లోక♦ములను మూఁడిఁ
టిని దపింపఁగఁ జేయుచు ♦ మనుజవితతి. ౧౧ 145

క. సురలను నసురుల నెల్లన్, బరమార్తిని బొందఁ జేసి ♦ బహుదుష్కరమై
పరఁగఁ దపం బొనరించిరి;, తరువాతన్ లోకవిభుఁడు ♦ ధాతయుఁ బ్రీతిన్.

చ. అనుపమమా విమానమున♦యందు వసించి సుకేశపుత్రులన్
గనికర మొప్పఁగాఁ బిలిచి ♦ కాంతమృదూక్తిని బల్కె నిట్లు; మీ
కును వరదుండ నైతి మదిఁ ♦ గోరిక యేమొ? యనంగ నింద్రము
ఖ్యనిఖిలదేవతాయుతుని ♦ నబ్జజు వారలు గాంచి భక్తితోన్. ౧౨॥ 147

చ. వరదునిగా నెఱింగి తమ♦వర్ష్మము లెల్ల వడంకు భూరుహో
త్కరములు నాఁ జెలంగఁ బలు♦కంగఁ దొడంగిరి చేతు లొగ్గి; యో
పరమకృపామహార్ణవ! త♦పంబునఁ దృప్తిని బొంది మాకు స
ద్వరము లీయఁగాఁ దమిని ♦ వచ్చితివేని మదీయవాంఛలన్. ౧౩॥ 148

సీ. విను మజేయులమయి ♦ పిమతులను జయించి చిరజీవులమయి యే♦చింత లేక
యొకరి నొకరుగూడి ♦ నొందుచు నభివృద్ధి నుండఁగా వరముల♦నొసఁగవలయు;
ననెడు సుకేశుని♦తనయులఁ గని యట్లె యగుఁ గాక యని; విభుం♦డాత్మలోక
మున కేగె; బ్రహ్మ వి♦ప్రనికరవత్సలుం డగుగంగ రాత్రించ♦రాధిపతులు

తే. వారలంతట విధిదత్త♦వరముల గత
భయులుగా నొప్పి త్రిదశుల♦వరుసఁ బూర్వ
సురుల బాధింపఁ దొడఁగి; ర♦మరులచేతఁ
జంపఁ బడుచు మానీంద్రుల♦సమితి మఱియు. ౧౪ 149

క. సురలును జారణులును ద, ష్కరయముచుఁ గాపాడునట్టి ♦ యధిపుఁడు లేమిన్
నిరయస్థులైన మనుజుల,కరణిగ నుండంగ; దనుజ♦కాంతులు దీప్తిన్. ౧౫॥

క. అలరుచు శిల్పివరుం డనఁ, బొలుపారెడు విశ్వకర్మ ♦ బుధనుతుఁ గృత్యం

బుల నవ్యయుఁడగు సుకృతిం, గలుషహానుం గాంచి తృప్తి♦దదలుకొనంగన్.

చ. పలికిరి రాఘవా! యిటులు; ♦ భవ్యతరోజనుఁ దేజముల్ మహా
బలమును గల్గి యాత్మగుణ♦పౌరుషముం గలవారలందు మి
క్కిలి యశ మొంది దిక్కులను ♦ గెల్చి చెలంగెడు దేవతాళికిన్
గల హృదయేప్సితంబు లొనఁ♦గంగల దివ్యలసద్గృహంబులన్. ౧౯ 152

ఆ. కట్టి యిచ్చునట్టి ♦ ఘనుఁడ వీవే కావె, గాన గుణమనీష! ♦ కడు జవమున
మాకుఁ గట్టి యిమ్ము ♦ మహితసౌధములను;, శీతశైలమేరు♦శిఖరులందు. ౨౦

క. మందరమను భూధరవర,మందును నీయిచ్ఛ దేని♦యందుం గలదో
యందు మహేశ్వరగేహ ము,నం దగు సౌధంబు సన్మ♦నంబున నిపుడే. ౨౦

క. ఒనరించి యొసఁగుమా! చ,క్కనిరీతి ననంగఁ జిత్ర♦కౌశల మలరం
గను దగిన విశ్వకర్మయుఁ, దనభుజసారంబు మెఱయ ♦ దనుజేశ్వరులన్. ౨౧

క. కని పలికె మీరు వసియిం,పను దగు తావుల వినుండు; ♦ పర్వత మొకఁ డుం
డును దక్షిణవార్ధితటం,బునయందుఁ ద్రికూట మనఁగఁ ♦ బొల్చెడురుచులన్.

ఆ. మఱి సువేల మనఁగ ♦ మహి నొప్పు భూధర
మొండు గలదు దాని♦యందు నింద్రుఁ
డలరి యుండునట్టి ♦ యమరావతిని బోలి
యుండు మీకు వాస ♦ మొప్పు నందు. ౨౩ 157

సీ. ఈపర్వతములందు ♦ నెందైన నుండనౌ దనుజులారా! భూమి♦ధరమునడుమ
నలరుకూటంబున ♦ నంబుదం బనఁదగి యలరారుదానియం; ♦ దరయఁ బక్షు
లకునైనఁ బోవఁద♦గక *టంకవిచ్ఛిన్నదిక్చతుష్కంబయి ♦ తేజరిల్లు
నచ్చోట ముప్పది ♦ యామడ లంతటి విస్తీర్ణమౌరీతి ♦ విమల మగుచు
తే. యోజనశతాయతంబునై ♦ యొప్పునట్లు
కనకవరణావృతంబయి ♦ కనకతోర
ణావృతంబయి లంకాహ్వ♦యమునఁ బరఁగు
పురము శక్రాజ్ఞ చే నేను ♦ బూర్వ మొకట ౨౪ 158

క. కరకౌశలము గనంబడ, వరమణిఖచితంబు నగుచు ♦ భాసిల్లుగృహో
త్కరముల నలరఁగఁ గట్టితి, సురరిపువరులార! యందు ♦ శుభతమరీతిన్. ౨౬

ఆ. ఎవరిబాధ లేక♦యే యుండఁ దగుఁ గాన
నట వసింపుఁ డింద్రుఁ ♦ డాదియైన
యమరు లాదరమున ♦ నమరావతిని బొంది
నటు దురూహమైన ♦ యట్టి లంక. ౨౭ 160

క. దనుజసమూహావృతులై, మనమున నేశంక లేక ♦ మహితోత్సాహం

* టంకచ్ఛిన్నచతుర్దిశ-అనియూ,

బున నుండుఁ డరుల నొంచుచుఁ, గనకుండఁగ శత్రుపీడఁ ♦ గలకాలంబుల్.

క. సిరు లలరఁగ నివసింపుఁడు;, పరమాద్భుతరీతి నంచుఁ ♦ బలుకు నతనివా
క్పరిపాటిని విని రాక్షస,వరు లంతట లంక కేగి ♦ వైభవ మలరన్. ౨౭ 162

క. దనుజసహస్రావృతులై, గన దుష్ప్రసహులును నగుచుఁ ♦ గ్రాలుచు మోదం
బున నివసించిరి;, రామా, వినుతంబై హేమగేహ♦వితతం బగుచున్. ౨౮

క. కదలింప నశక్యంబై, పొదలెడు ప్రాకారపంక్తి ♦ భూరిపరిఖయున్
మదికిఁ బ్రమోదం బొసఁగం,గఁ దగన్ రాజిల్లు లంకఁ ♦ గర్బురవర్యుల్. ౨౯

క. సుర లమరావతి నొందిన,కరణిన్ గురువైభవములఁ ♦ గ్రాలుచు నివసిం
చిరి; స్వేచ్ఛమీఱ నీవిధి, సురవైరులు కాపురంబు ♦ సొంపుగఁ జేయన్. ౩౦

సీ. ఆసమయమ్మున♦యందు నర్మదయను గంధర్వి బహుధర్మ♦కలితచిత్త
యలరారుచుండె; నా♦యతివ హ్రీశ్రీకీర్తిసన్నిభద్యుతిగల ♦ సాధుపుత్రి
కాత్రయంబును బ్రీతిఁ♦గాంచె; రాక్షసజాతి గానిదయ్యును నామె♦కన్యకలను
జ్యేష్ఠక్రమంబునఁ ♦ జెలఁగి యాకర్బురవరులకు సంపూర్ణ♦వైభవమున
తే. మించు చంద్రునివలె నొప్పు♦మృదుముఖముల
నలరు నారీమణుల నిచ్చె ♦ నసురవరులు
ముగురు గంధర్వకన్యకల్ ♦ ముగురుఁ బ్రీతిఁ
గాచుచుండిరి; నర్మద♦కన్యకలను. ౩౧ 166

క. *దనుజేంద్రులకున్ హర్షం,బున నుత్తరనామధేయ♦మునఁ బొల్చెడు తా
రను బెండ్లియాడ నిచ్చెను, దనుజాధిపు లాసుకేశ♦తనయులు రామా!. ౩౨

ఆ. పెండ్లియాడి వారిఁ ♦ బ్రేమమీఱఁగఁ గూడి
యచ్చరలను గూడి ♦ యమరు లెట్లు
విహరణంబు చేసి ♦ రహరహంబును నట్లె
క్రీడ సల్పి; రంత ♦ క్షితిపతేంద్ర!. ౩౩ 168

క. తనుజితరతియై సుందరి, యనఁ బరఁగెడు మాల్యవంతు♦నంగన, యతఁ డా
వనితామణియందుం గని,యెను దనయులఁ దద్విధంబు ♦ నెఱిఁగింతు విభూ!.

తే. యజ్ఞకోపాఖ్యుఁడును విరూ♦పాక్షదుర్ము
ఖాహ్వయులు వజ్రముష్టియు ♦ నట్లె మత్తుఁ
డనెడువాఁడు సున్మత్తుండు ♦ నతిబలాఖ్యుఁ
డైన సుప్తఘ్నుఁ డనువార ♦ లైరి సుతులు. ౩౫ 170

క. అనలాహ్వయమునఁ బరఁగెడు, తనయయు సుందరికిఁ బుట్టె ♦ ధరణీనాథా!
దనుజేంద్రుఁ డాసుమాలికి, వనితామణి కేతుమతియు ♦ భార్య యగుఁ గదా.

క. పరిపూర్ణశశినిభానన, తరుణులలో మేటి యగుచుఁ ♦ దనపతిప్రాణో

---

* దైవత్యే భగదైవతే-అనియు.

త్కారమున కంటెను మిక్కిలి,యు రాగమునఁ దన్నుఁ జూడ♦నొప్పెనురామా!.

క. దనుజేంద్రుఁ డానుమాలియుఁ, గనియెఁ గుమారులను బుత్రి♦కలదీర్ఘభుజా!
వినుమెఱిఁగించెదఁ గ్రమముగఁ, దనసతియందంత నతఁడు♦దారగుణులనున్.

సీ. ఆత్మజన్ములఁ బ్రహ♦స్తాకంపనాఖ్యుల వికటాఖ్యుఁ గాలకా♦ర్ముకుని దండుఁ
డనువాని ధూమ్రాక్షు;♦నతిబలశాలియై యలరుసుపార్శ్వ,సం♦హ్రాదిఁ బ్రఘసు;
భాసకర్ణుండనఁ ♦ బరఁగువారల మఱి పుష్పోత్కటాఖ్యచేఁ ♦ బొలుచుదాని
నమలశుచిస్మిత♦యగు కైకసిని నక్షు కుంభీనసిని గనెఁ ♦ గూఁతులఁ దమి;

తే. మాలియును రాక్షసునిభార్య ♦ మహితభాష;
వసుధయన నొప్పు గంధర్వి ♦ వారిజాక్షి
యక్షసుతతోడ నుద్దియై ♦ యలరుఁ జారు
నయనశోభను గనుచు బ♦ళియని మెచ్చ. ౧౭౪ 174

క. వినుమానుమాలియనుజుం, డనురాగము మీఱ భార్య♦యందుఁ బడసె స
త్తనయుల నెఱిఁగించెద నో,మనుజాధిప! వినుతసకల♦మంగళసుగుణా!. ౧౭౫

క. అనిలానలసంపాతులు, ఘనుఁడై తగు హరుఁడు వీరు ♦ కడు సుగుణయుతుల్
మనయవిభీషణునకున్, మనసునకున్ బ్రీతిఁ గూర్చు♦మంత్రులు రామా!.

క. మాలేయులైన వీరలు, చాలబలాఢ్యులు మహోరి♦శమనులు నగుచుం
గ్రాలిరి; మాలిప్రముఖులు, పాలితదనుజాళు లగుచు ♦ బహుపుత్త్రకులై. ౧౭౭

చ. దనుజులఁ గూడి శక్రముఖ♦దర్పసమగ్రనిశాచరాళులన్
మునులను నాగదానవులఁ ♦ బూనిక మీఱఁగఁ గష్టపెట్టుచున్
ఘనగతి గాలి మించి త్రిజ♦గంబుల నడ్డములేక స్వేచ్ఛఁగాఁ
జనుచును మృత్యువట్లు పృథు♦సంగర సీమలఁ దేజ మొప్పఁగన్. ౧౭౮ 178

క. వరదానగర్వితులుగాఁ, బరఁగుచుఁ గ్రతుకార్యములకు ♦ భంగము తారే
యరయుచుఁ జేయుచుఁ బొల్చిరి, ధరణీశా! వారిఁ జెనకఁ♦దలఁపరు సురలున్.

ఐదవ సర్గము సంపూర్ణము.

౬-వ సర్గము.

దేవతలు శంకరుకడ కేగి దానవబాధఁ దెల్పుట.

చ. దనుజులు తమ్ముఁ జంపుటకు ♦ దారుణభంగిని బూన నొచ్చి యా
మునులను సత్తపోధనుల ♦ ముం దిడుకొంచు సుపర్వులెల్ల భీ
తిని గని యామహేశ్వరుని ♦ దేవవిభున్ శరణంబుఁ గోరఁగాఁ
జని; రట వెండికొండపయి ♦ సర్వసుపర్వసుపూజితాంఘ్రియై. ౧ 180

సీ. జగములఁ బుట్టింప ♦ సమయింపఁగాఁ బెంపఁ గర్తయై, పుట్టువు ♦ గనక పొల్చి
యవ్యక్తరూపుఁడై ♦ యఖిలలోకాధారుఁడయి పరముండయి ♦ యఖిలమునకు

దానె గురుండయి ♦ దర్పకాంతకుఁడయి త్రిపురహరుండయి ♦ త్రిణయనుఁడయి
పాల్చెడునట్టి యా ♦ భూతనాథుం గాంచి యంజలిం బట్టి యి ♦ ట్లనిరి భీతి

తే. గద్గదోక్తుల; భగవంత! ♦ కామహరణ!
యాసుకేశినితనుజాతు ♦ లజునివరము
లంది గర్వించి యెల్లర ♦ ననిశ మేచి
బాధ చేయుచునున్నారు ♦ పరమపురుష!. ౪ 181

చ. సురరిపు లీవిధిం గడఁగి ♦ స్రుక్కఁగఁ జేయఁగ మానివాసముల్
కర మశరణ్యరీతిఁ గని ♦ కాంతము లయ్యెను దిక్కులేనివై
పరఁగెను; స్వర్గపత్తనము ♦ బాగుగఁ బ్రోచెడు సర్వదేవతే
శ్వరుఁడు పదచ్యుతిం గనియె ♦ వారలు కంఠముఁ బట్టి త్రోయుటన్. ౫ 182

క. సురపురిఁ గ్రీడించెద రా,శరవీరులు మఱియు నేనె ♦ చక్రిని దేవే
శ్వరుఁడైన హరుఁడ నేనే, పరమేష్ఠియు నేన దేవ ♦ పతియును నేనే. ౫౧ 183

ఆ. యముఁడ నేనె వరుణుఁ ♦ డనువాఁడు నేనె నే, నబ్జవైరి నర్కుఁ ♦ డనఁగనేనె
యనుచు నొక్కఁ డొక్కఁ ♦ డజవరదానదర్పితులు గానదనుజ ♦ పతులుసతము.

చ. అనిమొన దుష్ప్రధర్షులయి ♦ యూడుచుఁ బాడుచు నున్నవార లా
దనుజులసేవకుల్ మఱియు ♦ దారుణరీతులఁ బల్కుచుందు రా
దనుజభయార్తులైన మముఁ ♦ దప్పక ప్రీతి గ్రహించి కావవే
[1]తను వశివంబుఁ దాల్చి సుర ♦ దస్యుల వారలఁ జంపు మోవిభూ!. ౮ 185

ఆ. అభయ మిమ్ము మాకు; ♦ నని దేవతలు వేఁడ
నీలలోహితుండు ♦ నిఖలసురులఁ
గాంచి [2]యాసుకేశ ♦ కన్యరతనయులు
తనకు భక్తు లగుటఁ ♦ దలఁచి మదిని. ౮౫ 186

చ. తనయులవంటివార లనిఁ ♦ దన్మతినిం గలిగించు టెట్టులం
చును దలపోసి యిట్లనియె ♦ నూనృతవాక్కుల; భక్తులార! నే
నని నలదానవోత్తముల ♦ నర్హము గాదు వధించు టెన్ని మీ
కును దగునట్టి మంత్రమును ♦ గొంకక చెప్పెద నాలకింపుఁడీ!. ౯౫ 187

క. దనుజుల వారలఁ జంపెడు,ఘనుఁ డెవఁడో యొఱుకపడఁగఁ ♦ గల దద్దానన్;
జనుఁ డిట్టి సముద్యోగం,బును గైకొని దివిజులార! ♦ మునివరయుతులై. ౧౦౫

క. శరణుని విష్ణువుఁ బరమే,శ్వరునిన్ దర్శించి వెతలు ♦ వావుఁ డనుచు శ్రీ
వరుఁ గోరుఁ డావిభుండును, బరిమార్చును వారి నెల్లఁ ♦ బౌరుష మలరన్.౧౧

---

1 అశివం వపు రాస్థాయ జహి దైవతకంటకాన్-అనియూ. 2 సుకేశం ప్రతి సాపేక్షః- అని
యు. కేశస్య స్వాశ్రితత్వాత్ తత్పుత్రవధానౌచిత్య ఇత్యాశంక్యే త్యాహ-అనివ్యాఖ్య.

క. దనుజాధములను మర్యా,దను మిక్కిలి మీఱి యున్న ♦ దర్పయుతుల నే
ననిఁ జంపెదఁ గ్రుద్ధుఁడనై, మనములసురలార! భయము♦మానుఁడుమీరల్.

క. అనియిటు ప్రభవిష్ణుం డా,జనార్దనుఁడు విష్ణుమూర్తి ♦ సాంద్రకరుణఁ బ
ల్కిన నిర్జరు లా దేవుని, వినుతించుచు నేగి రెంతొ ♦ వేడ్క వసతికిన్. ౨౨

క. తరువాత మాల్యవంతుఁడు, సురపక్షులయుద్యమంపుఁ♦జొప్పను విని సో
దరులను వీరుల నిర్వురఁ, బరికించి వచించె నిట్లు ♦ ప్రౌఢిమ మెఱయన్. ౨౩

—మాల్యవంతుఁడు తనతమ్ములతో దేవతల ప్రయత్నముఁ దెల్పుట.—

ఉ. సోదరులార! దేవముని ♦ లొక్కటఁ గూడి మహేశుఁ జేరఁగాఁ
బోఁదగునంచుఁ బల్కికొని ♦ పోయి క్రుధన్ మనలన్ వధింప నెం
తే దగువాఁడు శంకరుఁ డ♦హీనధరుం డని శంభుఁ గాంచి స
మ్మానము మీఱఁ ద్ర్యంబకుని♦మ్రోలను నిల్చి వచించి రివ్విధిన్. ౨౪ 203

క. వరదానబలోద్ధతులై, పురహర! సుకేశదనుజ♦పుత్త్రులు ముగు రు
ర్వర భీతిలేక తిరుగుచుఁ, బరభీకరతనువు లొప్పఁ ♦ బరిపరి మమ్మున్. ౨౫

ఆ. కరుణ యింత లేక ♦ గాఱియపెట్టుచు, నున్నవారు దేవ! ♦ యుగ్రభీతి
గలుగఁ జేయుచున్న ♦ కఠినరాక్షసతిర,స్కృతుల నగుటచేత ♦ నిండ్లయందు.

క. మేము వసింపఁగఁ జాలక, యీమెయి నిట వచ్చినార ♦ మింక మాహితమున్
గామహరా! మది నెంచుచు, నే మర్దింపుము మహాత్మ! ♦ విషధర! యీశా!,

క. అరులను హుంకారమ్మునఁ, బరిమార్చెడువాఁడ వీవె ♦ పటుహుంకృతి నీ
సురవైరుల దహియింపుము, కరుణాకర! యంచు వేఁడఁ♦గా నప్పలుకుల్. ౨౭

*క. విని యంధకసూదనుఁ డా,త్మను సంతసపడక కరము ♦ మస్తకమును నే
వను బూని విదల్చుచు ని,ట్లనియెను; సురలార! రాక్ష♦సాధిపు లనిలోన్. ౨౮

తే. నా కవధ్యులు కాన మం♦త్రంబు మీకుఁ
జెప్పువాఁడను వారలఁ ♦ జెండువానిఁ
దెలియనగు దానఁ; జక్రగ♦దలను దాల్చి
కరము లొప్పంగ రిపుజన♦కాలుఁ డగుచు. ౨౯ 209

క. పీతాంబరంబుఁ దాలిచి, శ్రీతరుణీప్రియుఁడు నగుచుఁ ♦ జెలఁగు హరిని సం
ప్రీతిని శరణముఁ గనుఁడీ, యీతరుణమునం దనంగ ♦ నీశ్వరుపలుకుల్. ౩౦

చ. విని సుర లాహరోక్తమగు ♦ విస్తృతమంత్రము మంచి దంచు నా
యనఘుని దర్పకారిని మ♦హాత్ముని మ్రొక్కుల సంతసంబునుం
గన నొనరించి యంత ముర♦ఘస్మరుసద్మముఁ జేరి చెప్పి రా
తనికి సమస్తమున్ ; హరియుఁ ♦ దద్దయు నార్తిని గన్నవారలన్. ౩౧ 211

---

* శిరః కరం చ ధున్వాన ఇదం వచన మబ్రవీత్ -అనిమూ. ధున్వాన ఇతి సురోక్తస్య సఖ్యాతాద్యోతనమ్-అనివ్యాఖ్య.

క. శతమఖముఖ్యులఁ గని యా, దితిజుల నెల్లరను నే వ♦ధించెద మీరల్
గతతాపు లగుచు నుండుం, డతిశయమోదమున నంచు ♦ నాదృతిఁ బలుకన్.

క. సుర లరిగిరి, భయభీతులఁ, బరిరక్షించెదను దేవ♦వైరుల నెల్లం
బరిమార్తు నంచుఁ బ్రతినను, హరి యొనరిచెఁ గాన దాన♦వాధిపులారా!.

క. మనమున దీనిఁ దలంపుఁడు, వనజాక్షునిబాధ గనక ♦ వర్తిలు టెట్లో
మును పాహిరణ్యకశిపుం, డనుపమబలులైన దేవ♦తారులు కలనన్. ౩౩

సీ. హరిచేతఁ దెగిరి; మ♦హాభుజుండై తగు నక్కాలనేమి సం♦హ్రాద నముచు
లును రాధయను ఖ్యాతిఁ♦దనరినరాక్షసాంగనకుఁగుమారుఁడై ♦ఘనబలాఢ్యుఁ
డై నరాధేయుండు ♦ నారీతి బహుమాయి యనువాఁడు ధార్మికుం♦డై నలోక
పాలుఁడన్ కర్బుర♦పతి యమళార్జునుల్ హార్దిక్యుఁడునుశంభుఁ♦డను దనుజుఁడు

తే. మఱి నికుంభకుఁడను నిట్టి ♦ మహితసత్వ
బలనుగ్రనిశాచర♦పతులు దాన
వులును రణమున హరిఁ దాఁకి ♦ గెలువుఁ గొనుట
వినఁగఁ బడ లేదు; తలపోయ ♦ వీర లెల్ల. ౩౬ 215

క. క్రతుశతముల నొనరించియు, హితఫలములఁ బొంది మాయ♦లెల్లఁ దెలియఁగాఁ
గృతసర్వశస్త్రశిక్షకు, లతిభయదులు శత్రువులకు♦నై ఘనమతులై. ౩౭

చ. అనిమొన వేనవేలుగ సు♦రాధిపుఁ డా హరిఁ దాఁకి యంతకుం
గనఁ జని రీచరిత్రమును ♦ గాఢముగాఁ దలపోసి యేవిధం
బునఁ బనిచేయ క్షేమమును ♦ బొందుదుమో యటు చేయఁ బూనుఁడీ
మనల వధింపఁ బూను హరి ♦ మ్రందఁగఁ జేయ నశక్య మెట్టులున్. ౩౮

చ. అనిన సుమాలి మాలియును ♦ నవ్వచనంబుల మాల్యవంతుఁ డి
ట్లని వెత నూని పల్కు విని ♦ యన్నను గాంచి వచించి రిట్టు; [1]లిం
ద్రుని భగుఁ డర్యముండు గని ♦ తోరపువేడుకఁ బల్కునట్టు; లో
ఘనధిషణా! యభీష్టములఁ ♦ గాంచితి మిచ్చితి మెల్లయర్థముల్. ౩౯ 218

క. చక్కఁ బఠించితి మాదృతి, మిక్కిలి భాగ్యములఁ గూర్చి ♦ మేలని పొగడన్
దిక్కుల నేలితి మాయువు, నిక్కముగ నపారము గద? ♦ నిర్మలకీర్తీ!. 219

తే. ఆమయంబులు తగులని♦యట్టు లొప్ప
కాయములఁ బొందితిమి, సరి♦గా స్వధర్మ
మెల్ల జరపితి; [2]మక్షోభ్య♦మే యనఁ దగి
శస్త్రవీచికమగు దేవ♦సాగరమును. ౪౦ 220

---

1 ఊచతు ర్భ్రాతరం జ్యేష్ఠ మశ్వినా విప వాసవ్-అని పాఠాంతరము గలదు. భగంశా వివ వాసవా-అను పాఠము తప్పుగాఁ గానఁబడు. భగంశౌ=అనఁగా భగుఁ డర్యముఁడు నను సూర్య మూర్తిభేదదేవతలు. 2 దేవసాగర మక్షోభ్యం శస్త్రోర్మిం ప్రవిగాహ్య చ-అనియు.

క. లీలఁ బ్రవేశించితి మరి, జాలంబులఁ బాఱఁ దోలి ♦ సరి యెవ రనుచుం
గ్రాలితిమి గదా? మృత్యువు, గ్రోలఁ గలదె ప్రాణవాయు♦కూటము దేవా!.

క. హరిహరసురపతిశమనులు, దురమున మనశక్తిచేతఁ ♦ దొలఁగక నిల్వం
దరమని తలఁతురె; భీతిన్, బఱగెత్తుదు రట్టి మనకు ♦ భయ మెట్టు లగున్.

క. మనకును హరికిని ద్వేషం, బనఁ గలుగదు హేతు వేమి? ♦ యందులకున్, శ్రీ
శున కపకారము నుంతయు, మనవంకం గల్గ దెపుడు ♦ మాట లిఁకేలా?. ౪౩

చ. మనపగవారిదోషమున ♦ మాధవుచిత్తము చంచలించెఁ గా
వున మన కెల్లసైన్యములఁ ♦ బ్రోగు నొనర్చి సురారివీరులం
గొని కడునైకమత్యమునఁ ♦ గొంకక దేవతలన్ వధింత మా
యనిమిషులే కదా మనల ♦ నంతము నొందఁగఁ జేయఁ బూనుటల్. ౪౪

చ. అని యిటు హెచ్చరించి ముగు ♦ రాయతసత్త్వులు సైన్యయుక్తులై
యని యొనరింపఁగాఁ దగిన♦యట్టి తెఱంగు పొసంగ నంచుఁ జ
క్కనిగతిఁ జాటఁ బంచి బల♦కాంతుల నెల్ల బహూకరించి చ
య్యన నలజంభవృత్రదను♦జాధిపసేనలు వోలెఁ బూన్కితోన్. ౪౫ 225

క. సురపురి కేగిరి పెనుసం,గరమొనరింపంగ; భూప♦కాంతా! రామా!
సురవైరు లిట్లు నిశ్చయ,పరులై యుద్యోగ మలరఁ ♦ బటుసత్త్వములన్. ౪౬

తే. తనువు లప్పుడు వెలుఁగొందఁ ♦ దరలి చనిరి;
రథములను నెక్కి వారణేం♦ద్రములఁ గూడి
*గిరిసమానంబులగు సాధు♦తురగములను
ఖరవృషభరాజి; నుష్ట్రాళిఁ ♦ గడఁగి యెక్కి. ౪౭ 227

సీ. శింశుమారముల నా♦శీవిషంబులఁ గచ్ఛపంబుల మకరమీ♦నంబుల గరు
డోపమంబులు గాఁగ ♦ నొప్పు పక్షుల సింహములను వ్యాఘ్రంబుల♦భూరిరోష
ముల నొప్పు పందిగ♦ముల సృమరంబులఁ జమరీమృగంబుల ♦ సరభసముగ
నెక్కి లంకాపురం ♦ బొక్కటఁ బాసి రాక్షసులు నిర్భరబల♦గర్వ మెల్ల

ఆ. సురలతోడఁ బోర ♦ సురపురి కేగిరి;, భూతము లెవి లంక♦పురమునందుఁ
గాపురంబు చేయుఁ ♦ గడుభయసూచకం,బులగు చిహ్నములను♦బోలఁ గాంచి.

క. పుర మిద్ది వినాశముఁ గను,కరణిని గన్పట్టె ననుచుఁ ♦ గనలి హృదయముల్
పరిచలనము నొందఁగ నె,న్వరుసం జూచినను గుందు ♦ వదలక యుండెన్.

చ. అరదము లెక్కి యిట్టు లసు♦రాధిపు లెల్లరు వేనవేలుగాఁ
బరుగిడుచుండి రాదివిజ♦వారముఁ గూల్చుతలంపుచేత; ని
ష్కరణిఁ బ్రయత్నపూర్వకము♦గాఁ జనువారికి మార్గమందె దు
ర్భరములుగాఁగ దుశ్శకున♦వారము లప్పుడు తోఁచె ముందటన్. ౫౦ 230

* హయైశ్చ గిరిసన్నిభైః-అనియూ,

తే. తమ్ముఁ గాలము పురికొల్ప ♦ దారుణభయ
మును గనంబడఁ జేయుచు ♦ భూతము లొగి
విషమసంస్థానములనుండి ♦ వికృతరూప
ములను బొల్చుచుఁ దోఁచెను ♦ విలయ మనఁగ. ౫౩ 231

క. భూమిని నాకాశంబున, నామెయిఁ గన్పడుచు రాక్ష♦సానీకము లు
ద్దామాహవమునఁ దప్పక, యే మృతిఁ గను నంచుఁ దెలుపు♦చీగతిఁ దోఁచెన్.

సీ. అంబుదంబులు పర్వి ♦ యస్థుల నుష్ణర క్తంబును వర్షించెఁ; ♦ గంధి హద్దుఁ
దాఁటెను భూరిభూ♦ధరములు చలియించె నట్టహాసమ్ముల ♦ నాచరించు
చును మేఘనిస్వనం♦బును బోలు ధ్వని గల్గ నాడుచు భూతస♦హస్రములొగిఁ
బైపయిఁబడుచుండె ♦ భయదదర్శనముల నక్కలునున్ దారు♦ణముగఁ గూయ
తే. సాగె; గృధ్రలపిండు వి♦శాలభాగ, మాక్రమించి ముఖంబుల ♦ నగ్నికణము
లట్టి పడుచుండ నంబర♦మందు వారి,పై నలాతచక్రంబునఁ ♦ బర్వి తిరిగె.

క. అరుణచరణాయు క్తములై, పరఁగి కపోతములు భీతిఁ ♦ బరుగిడఁ దొడఁగెన్
ద్వరపడి శారిక లట్లే, పరుగిడెఁ గాకములు నభ్ర♦పథమునఁ జనుచున్. ౫౭

తే. *అఱచుచుండెను బిల్లులు ♦ నట్లె ద్విపము
ఖములు ఘోషించుచుండె ర♦క్కసులు చాల
బలమదంబులు గల్గిన♦వార లొట
నమ్మహోత్పాతములను ల♦క్ష్యంబు గొనక. ౫౮ 235

తే. పాశములఁ గూర్చి మృత్యువు ♦ పట్టి తమ్ము
నీడ్చుచుండుటఁ జనుచుండి ♦ రిది యసమయ
మని తలంపక; యప్పుడు ♦ దనుజవరుల
కందఱకు ముందు నుత్సాహ ♦ మతిశయిల్ల. ౫౯ 236

క. ఘనబలులు మాల్యవంతుం, డనఁగ సుమాలియును మాలి♦యనఁగ నలరు నా
దనుజేంద్రులు క్రతువులకున్, ధనంజయులరీతి నుగ్ర♦తం జని రంతన్. ౬౦

చ. దనుజులు మాల్యవచ్ఛిఖరి♦తల్లజమున్ సతతంబు నాశ్రయిం
చినగతి మాల్యవంతు సర♦సీరుహసంభవు నిర్జరుల్ వలెన్
ధన మిడు దాత యాచకుల♦తండమురీతి సమాశ్రయించి; రా
దనుజవరేణ్యవాహినులు ♦ దారుణమేఘరవంబుచాడ్పునన్. ౬౧ 238

క. ధ్వని చేయుచు విజయేచ్ఛలఁ, జనియెన్ మాలియును భూరి♦సైన్యముదానిన్
దనశక్తి నడుపుచుండెను; వనజాక్షుఁడు దనుజవరులు ♦ వాసవపురినిన్. ౬౨

తే. పట్టుకొన నెంచి వచ్చుట ♦ పాడి తప్పి
యుద్ధతిని బూని యుండుట ♦ యొక్క దేవ

* బిడాలా వైద్విపాదయః-అనుపాఠము వ్యాఖ్యానకర్త లంగీకరించినది. మార్జాలావై ద్విపాధికాః-అనుపాఠముకూడఁ గలదు.

దూతవలనను విని మదిఁ ♦ బ్రీతిఁ గొనియె
యుద్ధమును జేయఁ దగునను♦నూహ నపుడు;. ౬౩ 240

చ. మనమున యుద్ధనిశ్చయము ♦ మాధవుఁ డివ్విధిఁ జేసి దివ్యమై
తనరి సహస్రసూర్యరుచి♦ధామముగాఁ గనుపట్టుచుఁ జయం
బును గలిగించు సత్కవచ♦ముఁ ధరియించి క్షయంబులేని బా
ణనికరపూర్ణతూణముల ♦ నైజవిలాసము మీఱుచుండఁగన్. ౬౪ 241

సీ. మూఁపుల బంధించి ♦ భూరిఖడ్గముఁ దాల్చి శ్రోణిసూత్రముఁగట్టి♦సొంపుమీఱ
శంఖగదాచక్ర♦శార్ఙ్గముఖాయుధవరములఁ గరములఁ ♦ బట్టి శైల
సంకాశుఁడై పక్ష♦సత్వంబునన్ మించు వైనతేయుని నెక్కి ♦ వాసవాది
సురలను గావ నా♦శరులను ద్రుంపంగఁ జనియె వేగంబునఁ ♦ జక్రపాణి;

తే. యిట్లు తార్క్ష్యునిమూఁపుపై ♦ నెక్కి శ్యామ
వర్ణమున దేహ మొప్పంగఁ ♦ బచ్చనిరుచి
నలరు నంబరమును దాల్చి ♦ హరి మెఱుఁగులఁ
గూడి మేఘము స్వర్ణాద్రి♦కూటముపయి. ౬౫ 242

క. విలసిల్లెడుచాడ్పున ను,జ్జ్వలరోచి స్తతి వెలింగె; ♦ సకలమునినుప
ర్వులచేత సిద్ధగంధ,ర్వులచే ఫణివర్యయక్ష♦రుద్రులచేతన్. ౬౬ 243

క. వినుతింపఁబడుచుఁ జక్రా,సినిశాతమహాయుధములు ♦ జృంభచ్చాపం
బును శంఖముఁ గరములఁ దా,ల్చి నిశాచరసైన్యములను ♦ జేరెం బ్రీతిన్.

చ. గరుడునిపక్షయుగ్మమునఁ ♦ గల్గినవాయువుచే బలంబు లా
తురపడఁ గేతనంబులును ♦ దూల మహాస్త్రము లిందు నందు సం
గరధరణిం బడంగ సుర♦కాంతవిరోధులసేన లప్డు *ప్ర
స్తరములు దూల నీలమను♦శైలమువోలెఁ జలించె నెంతయున్. ౬౮ 245

ఆ. పలలరక్తపంక♦పరిదూషితములు యు,గాంతవహ్నిసన్ని♦భాంగములును
నుగ్రములును నైన ♦ యురుతరాయుధముల, హరినినొంచిరరిస♦హస్రములని.

ఆఱవ సర్గము సంపూర్ణము,

---

౭ - వ సర్గము.

—విష్ణుమూర్తి మాలిం బొలియించుట.—

క. హరిగిరి నారాక్షసజల,ధరములు శరవృష్టినిన్ ని♦తాంతధ్వను లం
బరమున మ్రోయఁగ ముంచిరి, గురుమేఘము లమితవృష్టిఁ♦గురిసి గిరివలెన్.

---

* చచాల తద్రాక్షసరాజసైన్యం చలోపలో నీల ఇవాచలేంద్రః-అనిమూ.

తిని బొందఁ జేయులాగున;, ధ్వని నద్దానిని వినంగ ♦ దానవసేనన్. ౧౧ 260

చ. తురగసమూహముల్ నిలువఁ ♦ దోఁపమిఁ బాఱెను, గర్వమేది కుం
జరములు నిల్చె, వీరు లొగి ♦ స్యందనవిచ్యుతి నొంది త్రెళ్లి రు
ర్వరపయి; నంతఁ దీవ్రశర♦బాణము లావరచాపవిచ్యుతిం
ద్వరితములై సుపుంఖములు ♦ వజ్రనిభాస్యము లొప్పుచుండఁగన్. ౧౨ 261

చ. దనుజులఁ ద్రుంచి చొచ్చె క్షితి; ♦ దారుణశార్ఙ్గధనుశ్చ్యుతంబులౌ
సునిశితసాయకంబు లనిఁ ♦ జోద్యముగా దనుజాళిఁ ద్రుంప వ
జ్రనిహతపర్వతాళివలె ♦ రాక్షసు లారణభూమిఁ గూలి; రం
త నచట విష్ణుచక్రనిహ♦తంబులు రాక్షసభూరిగాత్రముల్. ౧౩ 262

తే. క్రొత్తనెత్తురు ప్రవహింప ♦ నత్తఱి వ్రణ
ములు గనంబడఁ బర్వత♦ము లొగి స్వర్ణ
ధాతువుల నొప్పుగతిఁ గనఁ♦దగి చెలంగె;
శంఖరాజరవంబును ♦ శార్ఙ్గరవము. ౧౪ 263

క. హరి యొనరించెడు పెనుహుం, కరణసినాదంబు దనుజ♦కాంతులరవమున్
ధర వినఁబడకుండఁగ మ్రింగె రయంబున; నంతలోనఁ ♦ గేశవుఁ డాజిన్. ౧౫

చ. దనుజులకంఠనాళములఁ ♦ దచ్ఛరపంక్తిని, జంచలంబులౌ
ధనువుల నట్టిదౌ ధ్వజవి♦తానము, స్యందనపంక్తిఁ, దూణరా
జిని, దగు కేతనావళులఁ ♦ జెచ్చెఱ శాతశరాళి వైచి భూ
మిని బడునట్లు చేసె; మఱి ♦ మిత్రునినుండి మహోష్ణగోచులున్. ౧౬ 265

తే. జలధినుండి తరంగముల్, ♦ శైలవరము
నుండి నాగేంద్రములు, మహో♦ద్దండజలధ
రంబునుండియు సలిలధా♦రలును వెడలు
భంగి హరిచాపనిర్ముక్త♦బాణతతులు. ౧౭ 266

క. త్వర వెడలె శతసహస్రము, లరుదుగ, శరభములచేత ♦ హరివర్యములన్
హరిచేతన్ ద్విరదంబులు, [1]ద్విరదతతిన్ వ్యాఘ్రములును ♦ బెద్దపులులచేన్.

తే. చిఱుతపులులును సవ్యాని♦చే శునకము, లట్లె శునకాళిచేఁ బిల్లు ♦ [2]లట్టిపిల్లి
గములచేసర్పములును,నా♦గములచేత,నెలుకలును బాఱఁజేయున♦ట్లేచియనిని.

ఆ. విజయకాంక్షనున్న ♦ విష్ణువుచే దితి,తనయవరులు పూన్కిఁ ♦ దఱుమఁబడిరి
కూడ ముట్టఁబడిరి♦కొందఱు, మఱికొంద,ఱందె చంపఁబడిరి; ♦ హరియు నవల.

చ. దనుజుల నిట్లు చంపి మధు♦దానవసూదనుఁ డెంతొ హృష్టుఁడై
తనదగుపాంచజన్యము ను♦దారరవంబును నొత్తెఁ [3]దోయదం

---

1 ద్విరదేన యథా వ్యాఘ్రాః - అనిమూ. 2 మార్జారేణ యథా సర్పాః-అనిమూ. 3 తోయదం సుతరాం ఓవ-అనిమూ.

బును సురరాజు గర్జనము ♦ భూరితరంబుగఁ జేయ నాజ్ఞయి
చ్చు నటులఁ; నంత రాక్షసని♦షూదనసాయకభీతి నొందుచున్. ౨౩ 270

చ. సునిశితశంఖనాదమున ♦ సోలుచు భగ్నమనోరథంబునై
దనుజబలంబు లంకకు ని♦తాంతజవంబునఁ బోవఁజొచ్చె; ని
ట్లనిమొన నాత్మసైన్యముల ♦ నాహరి సాయకశక్తి నొంప నె
మ్మనముల భీతిఁ గాంచుచు న♦మానుషపౌరుష మెల్లఁ బోవఁగన్. ౨౪ 271

క. పరుగెత్తుచుండఁ గన్గొని, శరవర్షమునన్ సుమాలి ♦ చక్రధరుని సం
గరమున నిల్పెను సేనలఁ, బరిమార్పక యుండునట్లు ♦ పౌరుష మలరన్. ౨౫

చ. అనిమొనఁ జక్రపాణి నతఁ ♦ డంబకసంక్తి హిమంబు తీవ్రభా
నునిబలెఁ గప్పె, రాక్షసులు ♦ నూత్నబలంబులఁ బెంపుమీఱి యా
దనుజవరేణ్యుఁ గాంచి పటు♦ధైర్యము నొందిరి; రోష మూని తే
జను బలముం జెలంగ దను♦జుల్ మరలన్ బ్రతుకం దలంపఁగన్. ౨౬

తే. ఆసుమాలియుఁ బటునాద ♦ మడర హరిని
మార్కొనియె; నిట్లు పూన్కొని ♦ మధుమథనుని
పైకిఁ జని *లంబమానమై ♦ భవ్యమైన
భూషణము దీసి వైచి పెం♦పునఁ గరంబు. ౨౭ 274

క. చలియింపఁ జేయుచుం గరి,వలె నప్పుడు ప్రీతి నార్చెఁ ♦ బటువిద్యుత్తుల్
గలమేఘముపోలిక; నా,జలజాక్షుం డంతఁ గ్రోధ♦సాంద్రుం డగుచున్. ౨౮

చ. కనదురురత్నకుండలముఁ♦గాఁ దసరారుచుఁ దచ్ఛిరంబు, ని
స్వనమును జేయుచుండఁ దన♦సత్త్వముఁ బైపయిఁ బొంగుచుండ నా
తనిరథచోదకుండయిన ♦ దానవుశీర్షముఁ ద్రెంచె నశ్వముల్
పనివడి యీడ్చె భ్రాంతిఁ గని ♦ పాలకహీనము తోట నంతటన్. ౨౯ 276

సీ. భ్రాంతంబులౌ తద♦శ్వము లిట్లు చెలరేఁగిరథముఁ ద్రిప్పఁగ మహా♦రాక్షసుండు
స్యందనంబున నుండి♦సంచరించుచునుండె నతిశయభ్రాంతేంద్రి♦యాశ్వవితతి
చెలరేఁగ ధృతినుంత♦గలుగనిసగువలె; నాయశ్వములఁ ద్రుంచె♦హరియు; నంత
నమ్మహాబాహుని ♦ హరిని సుమాలిడా తద్రథంబును ద్రుంచి ♦ దారుణాంబ

ఆ. కముల నలరువానిఁ ♦ గని మాలియును సాయ
కాంచితమయి యొప్పు♦నట్టి చాప
మూని పౌరుషంబు ♦ మూర్తిభవించిన
ట్లడరె మార్కొనంగ ♦ నతులగతిని. ౩౦ 277

చ. హరి నిటు డాఁకి చాపవర ♦ మంతట సజ్యము చేసి చారుక
ర్బురపరిభూషితాంబకస♦మూహము వైచిన నద్ది క్రౌంచభూ

---

* ఉష్ణీషస్య లంబాభరణం ఘూర్ణన్ కర మిస ద్విపః-అనిమూ.

ధరమును జొచ్చుపక్షుల వి♦ధంబున నాహరిఁ జొచ్చె; మాలి యి
క్కరణిని వైచు సాయకని♦కాయముచేఁ బరిపీడితాంగుఁడై. ౩౩ 278

క. మురవైరి చలింపక సం,గరమున నిలువంగఁబడియెఁ ♦ గడుధీరత; సు
స్థిరమతి యింద్రియగణముల, నిరతమ్ము జయించినట్టి ♦ నిత్యులు మనుజుల్.

తే. ఆధు లేమియు బాధింప♦నట్లు దనుజ
శరము లేమియుఁ జేయంగఁ ♦ జాలవయ్యె;
నంతటన్ భూతభావనుం♦డైన హరియు
జ్యానిస్వనంబు నిగుడ్చి యా♦యసురపైన. ౩౫ 280

క. అరిసూదనుండు గావున, శరనికరము మాలి నొంపఁ ♦ జాలినదానిన్
బరఁగించె; నంబకము లవి, వరవజ్రతటిత్సమాన♦భాసురములుగన్. ౩౬ 281

తే. మాలిదేహంబు నొంది క♦మ్మనిరుధిరముఁ
ద్రావెఁ బాములు క్షీరంబుఁ ♦ ద్రాగునట్లు;
చక్రి యీరీతి నమ్మాలి ♦ జన్యవిముఖుఁ
జేసి దేవత లెల్లను ♦ జెలఁగుచుండ. ౩౭ 282

చ. కరముల శంఖచక్రములు ♦ కార్ముకవర్యగదల్ వెలుంగ నా
యరిమకుటధ్వజంబుల ను♦హోధనువున్ దురగంబులన్ లస
చ్ఛరములచేత భూమిఁ బడు♦చందముగా నని చేసె; నంతటన్
విరథుఁడు మాలి శౌర్యమునఁ ♦ బేర్చి గదాయుధహస్తుఁడై తగన్. ౩౮

చ. అరదము డిగ్గి భూధరము♦నగ్రమునుండి మృగేంద్రమట్లుగాఁ
బరుగిడి పక్షినాయకుని♦ఫాలము నాగదచేత నొంచె [1]నీ
శ్వరు యమునట్లు వజ్రమున ♦ శైలము నింద్రునిరీతి; నంతఁ గ
ర్బురవరు నాయుధాభిహతిఁ ♦ బొంకము దూలి ఖగేశ్వరుం డనిన్. ౩౯ 284

చ. అతిశయవేదనాతురత ♦ నంగము క్రుంగఁ జలించి చక్రియు
ద్ధతి యడుగంటఁ జేసె; నిటు ♦ దానవనాథుఁడు మాలి శూరతం
బతగవరేణ్యు నొంచుటయుఁ ♦ బద్మదళాక్షుఁడు నూరకుంటయున్
దితిజులు చూచి యార్చుటయు ♦ దిక్కుల నిండెను దన్నినాదముల్. ౪౦ 285

ఉ. దానవు లెల్ల హర్షమున ♦ దారుణరావము లట్లు చేయఁగా
దానవవైరి వాసవుని♦తమ్ముఁడు చక్కఁగ నాలకించి పెం
పూని పరాఙ్ముఖుండగుచు ♦ నొప్పు తొలంగిన పక్షినాయకుం
డా నపు డాదరించి కను♦దమ్ముల క్రోధశిఖల్ వెలుంగఁగన్. ౪౧ 286

చ. గరుడునిసాధ్వసం బుడిపి ♦ క్రమ్మఱ నాతఁడు చక్కనుండఁగా
గురుతరశక్తిఁ జేసి [2]యనిఁ ♦ గొంకియు మాలిని జంపు నిచ్ఛచేఁ

---

1 స తయా గరుడేశాన మీశాన మివ చాంతకః-అనిమా. 2 పరాఙ్ముఖో ప్యుత్సస్జ మాలే
శ్చక్రం జఘాంసయా-అనిమా.

బరఁగఁగఁ జేసెఁ జక్రమును; ♦ పార్థివసత్తమ! రామచంద్ర! యా
నిరుపమచక్ర మత్తఱిని ♦ నిర్భరభాస్కరమండలాభమై. ౮౩ 287

ఉ. కాంతుల నాకసంబు వెలుఁ♦గంగను జేయుచు భీషణాంగమై
యంతటఁ గాలచక్ర మిదె ♦ యంచుఁ దనుం గనుఁగొంచు రాక్షసుల్
చింతిల మాలిమస్తకముఁ ♦ జేర్చె క్షితిస్థలి నొక్కవ్రేటునన్;
వింతగఁ జక్రకృత్తమయి ♦ భీషణమై దనుజేశుశీర్షమున్. ౮౪ 288

ఉ. నెత్తురువాహినుల్ వెడల ♦ నింగి సురల్ తమిఁ బొందఁ బూర్వమ
త్యుత్తమమౌ సుధారసము ♦ నొక్కటఁ ద్రాగెడురాహుమస్తకం
బెత్తిన వేడ్కఁ ద్రుంప నది ♦ యెట్లు క్షితిం బడె నట్టిభంగిఁగా
నత్తఱి ధూళిఁ బ్రుంగె; నవు ♦ డయ్యమరేజ్యులు సంప్రహృష్టులై. ౮౫ 289

తే. కలిగియున్నబలంబుల♦కొలఁది సాధు
సాధు వంచను శబ్దముల్ ♦ సకలదిశలఁ
బర్వఁ జేయుచు నార్చిరి; ♦ పటుసుదర్శ
నమున మాలి యడంగుట ♦ సమరసీమ. ౮౬ 290

క. కని మాల్యవత్సుమాలులు, దనుజానీకములతోడఁ ♦ దద్దయు శోకం
బున లంకకేగఁ జొచ్చిరి;, వినతాతనయుండు కరుణ ♦ విష్ణువుచేతన్. ౮౭

తే. ఊఱడింపంగఁబడి పూర్వ ♦ మొప్పునట్లు
తనరి తనగరుపక్షవా♦తమున దనుజ
వితతిఁ బాఱఁగఁ దోలె వి♦వృద్ధకోప
చిత్తుఁడయి; యంత దనుజులఁ ♦ జెలఁగి హరియు. ౮౮ 292

సీ. మార్కొని యుద్వృత్తి♦మహితచక్రంబున నాననంబులఁద్రెంచి♦యార్భటించి
గదచేత వక్షముల్ ♦ గడఁగి పిండిగఁ జేసి యస్లైలాంగలమను♦నాయుధమునఁ
గంఠముల్ ఛేదించి ♦ త్ర్యాతలంబున నించి ముసలంబునన్ శీర్ష♦ములఁ బగుల్చి
ఖడ్గంబునుం బూని ♦ గాత్రంబులం జెండి బాణజాలంబులఁ ♦ బడలు పఱచి
తే. యందఱికి సన్నిరూఢులై ♦ యాహవంబు
చేయరాక్షసబలములు ♦ చేయునట్టి
దేమియును లేక రాక్షసు ♦ లెల్ల నింగి
నుండి పడి రబ్ధిజలముల ♦ నొక్కమాఱు. ౮౯ 293

చ. హరియు ధనుర్విముక్తచటు♦లాంబకవజ్రతతిన్ మహాసురో
త్కరముఁ గలంచె దానవులు ♦ గాసిలి ధూతవిముక్తకేశులై
దురమునఁ జంచలాలతలు ♦ తోరముగాఁ గనుపట్టు మేఘముల్
నిరుపమవజ్రసంహతిని ♦ నిల్వక యిట్టటు పాఱుకైవడిన్. ౯౦ 294

క. చని; రిట్లు బాణతతు లొ,య్యన వేషంబులను బాప ♦ నాత్మాస్త్రము తె

ల్లను నేలఁ గూల ఛత్రము, లనూనగతి భిన్నములయి ♦ యవనిం బడఁగన్.

తే. ప్రేగు లెల్లను వెలికి రా ♦ భీతి లోల
నేత్రములు గానఁబడుచుండ ♦ నిఖిలదనుజ
బలము లున్మత్తనిభములై ♦ పాఱఁదొడఁగె;
నంతసింహార్దితద్విప♦సంతతివలె. ౨౯౧ 296

చ. కరులును రాక్షసుల్ కలఁగి ♦ గాఢగతిం బరువెత్త నార్వఁగా
హరియును వెంటఁ దాఁకుచుఁ ద♦నంతన పిల్చుచు బాణజాలముల్
త్వరపడి వైవ నవ్వితము ♦ బాధల నొందఁగఁ జేయు నాత్మభీ
కరశరజాలముల్ వదల ♦ క్ష్మాస్థలి సయ్యవి నిండి యుండఁగన్. ౨౯౨ 297

క. దనుజాళికాలమేఘము, లనిలాహతకాలఘనము♦లట్లుగఁ జలియిం
చెను; జక్రప్రహారణములఁ, దనువులు తెగ శీర్షములును ♦ ధరణిని రాలన్.

క. పెనుగదవ్రేటుల మర్మము, లనూనరక్తమున బ్రుంగ ♦ నసివ్రేటులచే
తను రెండుగఁ జీల్పంబడి, తనువులు కన్పడఁగఁ బర్వ♦తంబులపోల్కిన్. ౨౯౪

క. వరమణికుండలహారము, లురుతరగతి వ్రేలుచుండ ♦ నొక్కమొగిన్ నీ
లరుచుల్ గలమేఘము లనఁ, బరఁగు మహాసురులు నేల♦పైఁ బైపైనన్.

ఆ. పడుచునుండ నీల♦పర్వతంబులు నేలఁ, బడెడుచందమయ్యెఁ ♦ బార్థివేంద్ర!
రామచంద్ర! యట్లు ♦ లామధుసూదనుఁ, డరుల నెల్లఁ గలఁచె ♦ నాహవమున.

ఏడవ సర్గము సంపూర్ణము.

౮-వ సర్గము.

మాల్యవంతుఁడు మొదలగు రాక్షసులు పరాజయ మొందుట.

చ. వెనుకొని పద్మనాభుఁ డిటు ♦ వీరపరౌఘముఁ ద్రుంప నెల్లచోఁ
గనుఁగొని మాల్యవంతుఁడు వ♦గన్ హతశిష్టులఁ గూడి సంగరం
బును విడనాడి యింటికిని ♦ బోవఁ దలంచెను వేల దాఁటి యం
బునిధియుఁ బోవుచందమునఁ ♦ బొంగెడు మాధవు నంతఁ జూచుచున్. ౧

మ. అరుణాక్షుండయి కోప మూని మకుటం ♦ బల్లల్లనం ద్రిప్పుచున్
బురుషశ్రేష్ఠుని బద్మనాభుని రణం♦బున్ జేయుచున్నట్టి భీ
కరరూపుం గని యిట్లు పల్కెఁ; దగునే ♦ *కంజాక్ష! నారాయణా!
నిరతంబై తగు క్షత్రధర్మ మనుచున్ ♦ నీ వేల యూహింపవో?. ౨ 303

చ. తెలియవు యుద్ధధర్మముల♦తీరు రణంబును మాని పోవుదు
ర్బలులను మమ్ముఁ బ్రాకృతుని♦భంగి వధించెదు వెంటనంటి; యే

---

* నారాయణ న జానీషే క్షత్రధర్మం సనాతనమ్-అనిమూ.

ఖలుఁడు పరాఙ్ముఖుండయి వ♦గం బఱుగెత్తెడు వైరిఁ జంపునో
తలఁప నతండె హంత యన ♦ ధాత్రిని బిల్వఁబడుఁ జనార్దనా!. ౩౫ 304

చ. అతఁడు సమస్తపుణ్యముల ♦ నారసి చేసెడువార లొందు స
ద్గతియన నొప్పు స్వర్గమును ♦ గాంచఁగ లేఁడు; దరంబు చక్రముఁ
వితతగదన్ గరంబులను ♦ వేడుకఁ దాల్చిన నీకు సంగరే
చ్ఛ తనరినన్ ద్వదీయమగు ♦ శౌర్యము దోర్బలముఁ సమస్తముఁ. ౪౫ 305

చ. కలిగినయంతవట్టిదిగొ ♦ కాలు గదల్పక నిల్చువాఁడ ని
మ్ముల ననిఁ జూపవయ్య! యని ♦ ముందుగ నిల్చిన మాల్యవంతు ని
శ్చలగురుమాల్యవచ్ఛిఖరి♦చాడ్పునఁ గాంచి వచించె నిట్టు; లా
బలరిపుసోదరుండయిన ♦ పంకజనాభుఁడు విక్రమంబునన్. ౬ 306

చ. సురలను మీఱు మోర్కొనుచు ♦ స్రుక్కఁగఁ జేయఁగ భీతి నొంది యొ
క్కరణిని దిక్కులేక నుఁ ♦ గావు మటంచును వేఁడ వారి కా
దరమునఁ గొంక కే నభయ♦దాన మొసంగితి రాక్షసాళి సం
గరమునఁ జంపువాఁడ నని ♦ కర్బురవర్య! వరం బొసంగితిన్. ౭ 307

ఉ. దానినె కాచువాఁడఁ; బ్రమ♦దం బిడుకార్యము దేవతాళి కె
ద్దో నిజ మద్ది నాకును మ♦హోత్తమమై యసురాజికంటె నిం
పై నెగడుఁ ద్వరం జనుచు ♦ నల్ల రసాతలసీమ నిల్చినన్
దానవులైన మిమ్ము రణ♦దర్పము పొంగ వధించి తీరెదన్. ౮ 308

[1]చ. అని యిటు లాపరాఙ్ముఖుల ♦ నందఱఁ జంపినపాపముల్ ప్రతి
జ్ఞను నెఱపం దలంచుటను ♦ సద్గతిభంగకరంబు లెట్టునో
ననియెడు భావ ముట్టిపడు♦నట్టులుగా వచియించు పద్మనా
భుని సురపాలకుం గ్రుధను ♦ బొల్చెడు రక్తసరోజనేత్రునిన్. ౮౫ 309

క. కని మాల్యవంతుఁ డాతని, ఘనబాహ్వంతరము నొంచె ♦ గాఢతరంబై
తనరారుశక్తిచే; నా,దనుజేంద్రుం డిట్లు బాహు♦దర్పం బలరన్. ౯ 310

క. పరఁగించిన యాశక్తియు, నిరుపమఘంటాస్వనంబు ♦ నిర్భరమై యొ
ప్ప రమేశువక్షమున జల,ధరమున మెఱపట్లు పొల్చెఁ ♦ దదవసరమునన్. ౧౦.

[2]క. హరి శక్తిధరప్రియుఁ డం,బురుహాక్షుఁ డసురుశక్తి ♦ భూరితరంబున్

---

1 అథ పరాఙ్ముఖవధదోష స్వప్రతిజ్ఞాపాలనప్రవృత్తస్య నాస్తీత్యాహ-అనునవతారికయర్థ మింగుఁ జేర్పఁబడిన దని గ్రహింపఁదగు. 2 తత స్తా మేవ చోత్కృష్య శక్తిం శక్తిధరప్రియః- అనియూ. శక్తిధర శ్శివః స ప్రియో యస్య-అని తీర్థులు. శక్తిధరప్రియః - సుబ్రహ్మణ్యప్రియః మాహేశ్వరార్చనం నిత్యం-అని గోవిందరాజులు భేదాభిప్రాయముల నొందిరి. రాముఁడు కుమార స్వామిచెలికాఁ డనుట సమంజసము గాదు. బహుపురాణసమ్మతమగు నీశ్వరప్రియత్వమే సరిగా నున్నట్లు తోఁచెడు.

గర మాత్మశక్తి దానినె, సురుతరగతిఁ బైకి లాఁగి ♦ యుగ్రాసురుపై. ౧౦

ఆ. విసరివైచె; స్కంధ♦విత్రస్తప్రష్టశక్తి నా,నదియు హరికరచ్యు♦తాంగి యగుచు
దనుజునల్ల నట్టె ♦ త్రాసఁగాఁ గోఁగుచు, నతులగతుల నిగిడె ♦ నంబరమున.

ఆ. అంజనాఖ్యమైన ♦ యచలంబు మాహేంద్రి, కోరినట్లు నిగిడి ♦ హారరత్న
భాసమానమైన♦పటుసనుజేంద్రవక్షమున నశని గిరిశి♦ఖరమున వలె. ౧౨

క. అతిజవమున వ్రాలెను; నా,దితిజుఁడు తచ్ఛక్తిభిన్న♦దివ్యకవచుఁడై
క్షితిఁబడియె మూర్ఛ గ్రమ్మఁగ, మతివిభవముతోఁ బనవుడె♦మరలస్మృతిఁ గనెన్.

చ. దనుజవరేణ్యుఁ డంతఁ గడు♦ధైర్యము మీఱి మహాచలంబు నాఁ
గనఁబడి కంటకప్రతతిఁ ♦ గ్రాలుచు నాయసమై వినీలమా
ఘనతరశూల ముద్ధతిని ♦ గైకొని మాధవువక్షమందు వై
చెను; సమరప్రియుం డగుచుఁ ♦ జెచ్చెఱ నింద్రసహోదరుం గ్రుధన్. ౧౫

తే. పిడికిటన్ నొవ్వఁజేసి యం♦తెడఁగుదనుజుఁ
డొక్కధనువంతదవ్వు తా ♦ నొదిగె వెనుక;
కంత నంబరమునుండి ♦ యద్భుతముగ
మేలు మే లను శబ్దంబు ♦ మించె మిగులఁ. ౧౬ 317

చ. హరి నిటు నొంచి యంత విన♦తాత్మజు నొవ్వఁగఁ జేసెఁ; దార్క్ష్యుఁ డ
క్కరణిని నొంచుదానవునిఁ ♦ గన్గొని క్రోధము నొంది పక్షవా
తరయమునం బ్రభంజనుఁడు ♦ తద్దయు నెండినపత్రరాజి ని
ర్భరముగఁ దూలఁ జేయుగతిఁ ♦ బాఱఁగఁ జేసె; సుమాలి యంతటన్. ౧౮

ఆ. వైనతేయపక్ష♦వాతవిద్రావితు, సన్న మాల్యవంతు ♦ నచటఁ గాంచి
స్వబలములను గూడి ♦ చనియె లంకాపురి, కభిముఖుండు నగుచు♦నవమతిఁ గని.

చ. గరుడునిపక్షవాతమున ♦ గర్వము వీడి తొలంగితిం గటా
దుర మిఁకఁ జాలు నంచుఁ దన♦తో వెనుకంజల వేయు రాక్షసో
త్కరములతోడ లంకకును ♦ గ్రమ్మఱి సిగ్గునఁ బోయె; నోమహీ
వర! రఘునందనా! దనుజ♦వర్యులు శ్రీహరిచేత నివ్విధిన్. ౨౦ 320

సీ. పెక్కుసారులు హత♦వీరులై చేవ్వడి సంగరంబున నప♦జయము గల్గఁ
జేయఁగాఁబడి; రిట్లు ♦ శ్రీహరితోఁ బోరఁజాలక వారెల్ల ♦ సాధ్వసార్ది
తులునయి లంకలో ♦ నిలుచంగ నొల్లక భార్యలతోఁ గూడ ♦ పటురయమునఁ
బాతాళమునయందు ♦ వసియింపఁ బోయిరి; ప్రఖ్యాతవీరులై ♦ పరఁగునట్టి

తే. వార లెల్ల సుమాలిని ♦ ప్రభువుగాఁగఁ
గొలిచి సాలకటంకటా♦ఖ్యలలితతర
వంశమును బొంగఁజేయుచు ♦ వఱలుచుండి;
రాహవంబున నీచేత ♦ నసురవరులు. ౨౧ 321

క. హతులైరో యొక రెవ్వరు, క్షితిపైఁ బౌలస్త్యు లనఁగ ♦ స్థిరకీర్తిని ను
న్నతముగఁ బొందిన యాయా, దితిజేంద్రులు వారెవారె ♦ స్థిరవిభవాఢ్యా!.

ఆ. మాలిమాల్యవత్సు♦మాలులు పౌలస్త్య,కులజులకును దలఁపఁ♦గూటపురుషు
లగుచుఁ బ్రబలులగుచు ♦ నారావణునికంటె, సకలవిధములం బ్ర♦శస్తతరులు.

చ. *దనుజుల వారలం ద్రిదశ♦దస్యులఁ జంపఁగ శంఖచక్రముల్
ఘనగదయుం గరంబులఁ ద♦గన్ వెలుఁగొందు మురారి తప్ప నిం
క నెవఁడు చాలు?; నీవనఁగఁ ♦ గంజదళాక్షుఁడు దేవనాయకుం
డనఁదగు నాననాతనుఁడ ♦ వౌదువు రాఘవ! మాట లేటికిన్. ౨౬ 324

క. మాయాగృహీతదేహుఁడ, వీయసురులఁ జంపఁబూని ♦ యిట్లు ప్రభుఁడవై
యేయెడల నజేయుఁడవై, పాయక గతధర్మములను ♦ బాదుకొలుపఁగన్. ౨౭

క. అనుకూలమైన కాలం,బున నాలస్యంబు చేయఁ ♦ బూనక జన్మం
బును గనుచు ధర్మరక్షణ,మును జేయుచు శాత్రవవధ♦మునఁ దగు పూన్కిన్.

క. ఒనరించుచు శరణాగత,జనవత్సలుఁడవుగ నొప్పి ♦ క్షమఁ బొల్తువు రా
మ! నినుం బొగడం దరమే;, దనుజులయుత్పత్తి దీనిఁ ♦ దథ్యముగాఁగన్. ౨౯

తే. ఆనుపూర్విగఁ దెల్పితి ♦ నవనినాథ
సత్తమా! రావణాసురు♦జన్మము నిఁక
వానితనయులయుత్పత్తి ♦ వానిమహిమ
మెల్లఁ దెలిపెద వినవయ్య! ♦ యినకులేశ!. ౩౦ 328

క. చిరకాలంబు సుమాలియుఁ, జరియించె రసాతలమునఁ ♦ జక్రిభయమునం
గరమార్తినొందుచున్ గ,ర్వ్బురులెల్లనుదన్నుఁ గొలువఁ♦బొగులుచు నెదలోన్.

క. తనయులు వారలతనయులు, తనతో నుండంగఁ జక్రి ♦ తఱిమినకతనన్
మనుజేంద్ర! యపుడు లంకను, ధనపతి నివసించి యుండెఁ ♦ దగినవిధమునన్.

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯ - వ సర్గము.

సుమాలి తనపుత్రికయగు కైకసిని విశ్రవసునియొద్దకుం బంపుట.

చ. జరగెను గొంతకాల మిటు ♦ చక్రిభయంబును సుంత వాసిక
ర్బురపతియౌ సుమాలియును ♦ బొంగెడువేడ్క రసాతలంబు వా
సి రమణ మర్త్యలోకమును ♦ జేరి చరించె సమస్తదిక్కులన్;
నిరుపమనీలవారిదవి♦నిర్మలదేహము చెన్నుమీఱఁగన్. ౧ 331

తే. తప్తకాంచనకుండల♦దీప్తు లొలయ
బద్మమును బాసి యొప్పు శ్రీ♦వలెఁ జెలంగు

---

* భవాన్నారాయణో దేవ శ్చతుర్బాహు స్సనాతనః-అనియు.

పుత్త్రికను గైకసిని గూడి ♦ భూమి నెల్లఁ
దిరుగుచు నొకానొకప్పుడు ♦ ధరణి నొకట. ౨౻ 332

చ. తనజనకుం బులస్త్యసుత♦తల్లజు విశ్రవసున్ మహీసురున్
గనుఁగొనుకాంతుమీఱఁగ ని♦కాంతవిభూతిఁ జెలంగుపుష్పకం
బును దమి నెక్కి పోవు సుర♦పుంగవునంతటివాని యక్షపున్
ధనదుని దాఁ గనుంగొనియె ♦ దారుణపావకసూర్యతేజునిన్. ౩౻ 333

తే. స్వేచ్ఛఁ జనువానిఁ గనుఁగొని ♦ యెంతొ విస్మ
యమునఁ బాతాళమున కేగి ♦ యసురహితముఁ
గోరి మతిమంతుఁ డౌటచే ♦ సారతరఫ
లంబు గలుగంగఁ జింతించె ♦ లలితరీతి. ౪ 334

క. దనుజులు విమలశ్రేయముఁ, గనఁజాలు నుపాయ మెద్ది? ♦ కార్యం బెది చే
సిన వృద్ధినొందువారమొ, యని మదిఁ దలపోసి యాతఁ ♦ డాత్మతనూజన్. ౪౻

తే. [1]కైకసిని బిల్చి యిట్లని♦కర్బురపతి,యా సుమాలి వచించె; నో♦యాత్మజాత!
తగినవరునకు నిన్నియ్యఁ ♦ దగినసమయ, మిద్ది యలరారెయౌవన♦మిపుడునీకు.

సీ. పాణిసంగ్రహణంబు ♦ ప్రార్థించినం దిరస్కార మొనర్తుమో ♦ వారికోర్కి
నీ వని భీతిల్లి ♦ నిన్నెవ్వ రడుగరు; మే మెల్ల నీచేయి♦మేలున నిలఁ
బ్రఖ్యాతి నొందఁగా ♦ వాంఛించువారము ధర్మబుద్ధులమౌటఁ♦దనయ! నీవు
భార్గవిపగిదె సర్వ♦పావనగుణయుక్త వింక నొక్కటి గల ♦ దేమి యనినఁ

తే. [2]కన్యకుం దండ్రియౌట ని♦క్కముగ దుఃఖ
కరము; మర్యాదఁ గాంక్షించు ♦ పురుషులకును
నందఱకు నేవరుండు క♦న్యను వరించు
ననుట తెలియంగఁ బడమి నో♦యనుఁగుఁదనయ!. ౬ 337

క. జననీవంశముఁ దనప్రియ,జనకునివంశంబుఁ దాను ♦ జక్కనివరునిం
గొని కాపురమ్ము చేసెడు, ఘనవంశముఁ గోరుచుండుఁ ♦ గన్య సువృత్తిన్.

తే. ఎట్లు చారిత్రభంగ మీ♦యింతి కిలను
గలుగకుండునొ యనుచు నీ♦కులము లోగిని
సంశయము నొందుచుండు; నో♦సాధుశీల!
యట్టి నీ విప్పు మునివర్యుఁ♦డై యొసంగి. ౧౦ 339

చ. అనుపముఁడై ప్రజాపతికు♦లాభరణంబుగఁ బుట్టి విశ్రవో
వినుతమహాన్వయంబుఁ గని ♦ వృత్తిని ఖ్యాతిని గన్న మేటినిన్
గనఁ జను మీవె యస్మహితుఁ ♦ గాంతులు పొంగ వరింపు మోసుతా!
ధనపతి యెట్టివాఁడొ యటు ♦ తా రలరారుచు సూర్యతేజులై. ౧౧౻ 340

---

1 పుత్రి! ప్రదానకాలోఽయం యౌవనం తే ఉపస్థితే-అనిమూ. 2 కన్యాపితృత్వం దుఃఖం వా సర్వేషాం మానకాంక్షిణామ్-అనిమూ.

తే. చెలఁగుతనయులు నీకును ♦ గలుగువారు
సంశయం బింతయును లేదు ♦ సాధుశీల!;
యనిన నాకన్య తండ్రివా♦క్యమున నూను
గౌరవంబునఁ గైకొని ♦ కదలి యపుడె. ౧౨ 341

క. మునినియతిని విశ్రవసుం, డనూనతపమాచరించు ♦ నావనమునకుం
జనియెను; దదవసరంబున, మనుజేంద్రా! యప్పులస్త్య♦మానితనయుఁడున్. ౧౩

తే. అగ్నిఁ బ్రణయించి హోమకా♦ర్యంబు జరపు
చుండె నాయింతి తనతండ్రి ♦ చండవిక్ర
మాదులన్ ఖ్యాతుఁడౌనుగా ♦ యతనితనయ
నౌట నే గౌరవార్హనె ♦ యగుదు ననుచు. ౧౪ 343

క. జనకునియందలి గౌరవ,మును నమ్మి చతుర్థశుచిని♦బోలి వెలుఁగునా
ముని *దారుణమగు నత్తఱిఁ, గనఁబోయి తదీయపదయు♦గనికటమందున్.

ఆ. ఆననమును వంచి ♦ యువని నంగుష్ఠాగ్ర,మునను మరల మరల ♦ నొనర రాచు
చుండెఁ; బూర్ణచంద్రు♦నొప్పునఁ దగు మోము, గల్గి సుకటియైన♦కాంతఁ జూచి.

క. పరమోదారుండై ముని,వరుఁ డిట్లను స్వీయదీప్తి♦భాసురుఁ డగుచున్
సరసిజలోచన! యెవ్వని,వరపుత్త్రివి నీవు కార్య♦భారము దేనిన్. ౧౬ 346

చ. మనమునఁ బూని నన్ను బహు♦మానము మీఱఁగఁ గాంచవచ్చితో;
పని యిది హేతు విద్ది యని ♦ పల్కు యథార్థము భద్రమాను నీ
కని వచియించు మానికిఁ గృ♦తాంజలియై యిటు పల్కె; నోమునీ
శనికరపూజితా! తెలుపఁ♦జాల మదాగమనప్రవృత్తులన్. ౧౭ 347

క. అనుపమమగు మీమహిమం,బుననే నాయభిమతంబుఁ♦బోల నెఱుఁగఁ జా
లినవారు మీరు యొక్కట, వినిపించెద బ్రహ్మమౌని! ♦ విశ్వనుతయశా!. ౧౮

చ. జనకునిశాసనంబునసె ♦ చయ్యన వచ్చితి మిమ్ముఁ జూడ, నన్
జనములు కైకసీ యనుచుఁ ♦ జక్కఁగఁ బిల్తురు, నేను జెప్పనో
ప్పనివిషయంబు లివ్వి యిఁకఁ ♦ బ్రీతిని దక్కిన నాయుదంతమున్
మునివర! నీవె యారయఁగఁ ♦ బోలు మహాత్ముఁడ వౌట నం చనన్. ౧౯

మ. తరుణీవాక్యము నాలకించి మదిలో ♦ ధ్యానించి తద్వార్త నా
దరణం బొప్ప నెఱింగి యిట్లనియె నో♦తన్వీ మదాత్తేభసుం
దరగంభీరగతీ! యెఱుంగఁబడియెం ♦ ద్వచ్చిత్తవీథీలస
త్పరమోహ్లాదకరప్రవృత్తి యిదె చె♦ప్పం బూనితిం బ్రీతిచేన్. ౨౦ 350

క. నానలనం బుత్త్రులఁ గనఁ,గా వలచినదాన వీవు ♦ కాని మ్మటులే
భావజకేళిని దేలం,గా వచ్చు నటంచుఁ బెండ్లి♦కార్యము జరపెన్. ౨౧ 351

---

* సా తు తాం దారుణాం వేళా మచింత్య పితృగౌరవాత్-అనిమా.

తే. పరిణయంబాడి శాస్త్రోక్త♦పద్ధతి నిటు
లామెతోఁ గ్రీడసల్పుచు ♦ నమలధర్మ
మతియయిన విశ్రవసుఁ డిట్లు ♦ మరలఁ బలికె
భార్యఁ గైకసినిం గాంచి ♦ ప్రమద మలర;. ౨౨ 352

ఉ. దారుణమైన కాలమునఁ ♦ దన్వి! ననుం గనవచ్చి తీవు త
త్కారణ మారయం గలుగఁ♦గాఁ దగినట్టి ఫలంబుఁ దెల్పెదన్
సారసనేత్ర! పుత్రులను ♦ జాలఁగ దారుణకృత్యులన్ మహా
దారుణరూపులన్ సతత♦దారుణచిత్తజనప్రియాత్ములన్. ౨౩ 353

ఆ. క్రూరకర్ములైన ♦ ఘోరరాక్షసులను, గనుదు వీవు చారు♦కటివిలాసి
నీ! యనంగ నామె ♦ యాయుత్తమసాధ్వింతు, భర్తఁ గాంచి మ్రొక్కి ♦పలికెనిట్లు,

సీ. బ్రహ్మవాదివి నీవు ♦ భగవంతుఁడవు గాన నిట్టి నీవలననే ♦ యిట్టి క్రూర
కర్ములౌ తనయులఁ ♦ గన నొల్ల నాపయి దయఁ జూపఁ దగునని ♦ దార యిట్లు
ప్రార్థింప నమ్ముని♦పతియును మరల నిట్లనియెను రోహిణి ♦ నాత్మదారఁ
గని పూర్ణశశి పల్కు♦కరణి; నోశుభవక్త్రజలరుహా! కడపటఁ ♦ గలుగఁబోవు

తే. తనయుఁ డస్మత్కులాచార♦మునకుఁ దగిన
వాఁడు ధర్మాత్ముఁడునునయి ♦ వర్ధిలంగఁ
గలఁడు; నా విని యాముని♦కాంత సుంత
యూఱడిలి యుండెఁ; గాల మ♦ట్లొక్క రీతి. ౨౫ 355

క. ఒకకొంత గడచె సంతట, సకలజగత్క్షోభకరు ద♦శగ్రీవుని భీ
తికరాకారుని రక్కసు, వికటమహాదంష్ట్రుఁ దనయు ♦ వింశతిభుజునిన్. ౨౬

క. అరుణోష్ఠు దీప్తమూర్ధజు, నురుతరముఖు నంజనాద్రి♦యొప్పున నలుపై
పరఁగుకళేబరమునఁ దగు, గురుమూర్తిని గాంచె నట్టి ♦ కొడుకు జనింపన్.

తే. పలలభక్షకములుగాఁగఁ♦బరఁగు నక్క., లగ్నిముంటలుకబళంబు♦లట్టులుమిసెఁ
దిరిగె నపసవ్యగతులను♦దీనవక్త్రములను వలయంబులుగ భయ♦ముగలుగంగ.

*చ. ఘనములు రక్తముం గురిసి ♦ గాఢరవంబు భయంకరంబుగా
వినఁబడఁగా ఖరధ్వనులఁ ♦ బెల్లుగఁ జేసెను; వ్యోమమందు న
వ్వనరుహబాంధవుండు రుచి♦భానుఁడై యలరారకుండె, మే
దిని బడియెన్ మహోల్క లొగి ♦ దిర్దిర భూమి చలించె నంతయున్. ౩౧

చ. అతిభయదంబుగా విసరె ♦ నత్తఱి వాతము, లెట్టివారియు
ద్ధతికిని క్షోభముం గనక ♦ తాను జెలంగు సముద్రుఁ డార్తుఁడై
మతివిభవంబు దూలఁ బలు♦మాఱును క్షోభము నొందె; నంత నా
సుతునకు బ్రహ్మతుల్యుఁడయి ♦ శోభిలు విశ్రవసుండు నెమ్మదిన్. 33 360

* ఘోరాశ్చ ఖరనిస్వనాః-అనిమూ.

యను తల్లిమాటఁ జక్కఁగ, విని శూరుండైన యతఁడు ♦ వేడుకమీఱన్. ౪౪
క. కనియెను నతులామర్షం,బును నంతఁ బ్రతిజ్ఞ చేసెఁ ♦ బూని ధనపున
ట్లనుపమ తేజముఁ గాంచం,గ నిట్లు వచియించెఁ దల్లిఁ ♦ గైకసిఁ గనుచున్.
తే. అంబ! సత్యము వచియింతు♦నన్నతోడ,సముఁడనో యధికుండనో♦నరగనగుదు
నతుల తేజంబునం గాన♦నాత్మఁ గల్గు,తాపమునుమానవమ్మ! యి♦త్తరుణమందు.
చ. అని యిటు లూఱడించి మది ♦ నందినకోపము చేత నప్పుడే
యనుజులఁ గూడి దుష్కర మి♦దా ననఁ జాలు తపంబు చేయ నె
మ్మనమున నిశ్చయించుకొని ♦ మామకవాంఛను సత్తపంబుచే
తనె యిట నొందువాఁడ నని ♦ తద్దయు యత్నము చేసి యంతటన్. ౪౫
క. తనకోరిక ఫలియింపం,గను జేయు తపంబుఁ జేయఁ♦గా గోకర్ణం
బను నాశ్రమమున కేగెను;, దనుజేంద్రుం డంత నచటఁ ♦ దమ్ములతోడన్.
ఆ. ఉగ్రవిక్రముఁడయి ♦ యుగ్రతపం బొనరించి, దానిచేత నప్పి♦తామహుండు
మోద మందఁ జేసె ♦ నాదయానిధి జయా,వహావరముల నిచ్చి♦వఱలఁ జేసె.

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౧౦-వ సర్గము.

బ్రహ్మ రావణకుంభకర్ణవిభీషణులకు వరముల నిచ్చుట

చ. అన విని రామచంద్రుఁడు మ♦హామునితో ననుఁ నన్నదమ్ములా
వనమున నుండిరో యెటులు ♦ భద్రదమా తపమాచరించిరో
వినవలతున్ మునీంద్ర! యన ♦ వేడుక మీఱ నగస్త్యమౌని యి
ట్లనియెను బ్రీతమానసుని ♦ నారఘురాముని గాంచి యోవిభూ!. ౧౫ 379
చ. గురుబలులై మహావ్రతముఁ ♦ గోరి యొనర్పఁగఁ బూని యానహో
దరులు మహోగ్రధర్మములఁ ♦ దా రొనరించెడు వేడ్కఁ జొచ్చి రా
ధరణిని; గుంభకర్ణుఁడట ♦ ధర్మపథస్థితుఁడై మహామతిన్
నిరతము నిల్పి గ్రీష్మమున ♦ నిశ్చలభక్తిఁ దపంబు చేయుచున్. ౨౫ 380
క. పంచాగ్నిమధ్యమంబున, నంచితగతి నిల్చి వృష్టి ♦ యవనిఁ గురియఁగాఁ
గాంచి తదీయజలంబున, ముంచుచుఁ దనమేను సంప్ర♦మోదము మెఱయన్.
క. వీరాసనంబు గైకొని, యారీతిన్ శిశిరకాల♦మందు నియతిమైఁ
గోరి జలాంతరమే యా,ధారంబుగ నయుతసంఖ్యఁ ♦ దగువత్సరముల్. ౪౫
తే. తపమొనర్చెను ధర్మత♦త్పరత నియత
మానసుండయి సత్పథ ♦ మూని యిట్లు
కుంభకర్ణుం డొనర్ప; నె♦క్కొనుచు ముదమున
నవ్విభీషణుఁ డతిశుద్ధుఁ ♦ డగుచు నియతి. ౫ 383

సీ. ధర్మచిత్తుండయి ♦ ధర్మపరుండయి తనపాద మొక్కండు ♦ ధరణి నిల్పి
యైదువేలేండ్లు ని♦యమము తప్పకయుండఁ దపమొనర్చెనుదాని♦కపరిమితము*
దము నొంది యచ్చరల్ ♦ తగ నాట్యమాడిరి క్షోభిల్లియును దేవ♦కూటమతని
పయిఁ బుష్పవృష్టిని ♦ బరఁగంగఁ జేసిరి; తరువాతఁ బంచవ♦త్సరసహస్ర
తే. ములు దినేశ్వరుఁ గనుచు ని♦ర్మలహృదయము
వెలయ స్వాధ్యాయధృతచిత్త♦విషయుఁ డగుచు
నూర్ధ్వహస్తకబాహుఁడై ♦ యొక్కపాద
మవని నిల్పియె తపము చే♦యంగఁ దొడఁగె ౮ 384

క. సురలకు నందనమున నె,క్కరణిని గాలంబు జరగఁ ♦ గ్రవ్యాదవరుం
డురుమతియునౌ విభీషణుఁ, డరాతిహరుఁ డిట్లు నియతుఁ♦డై తపమూనన్.
తే. జరగెఁ బదివేల యేండ్లంత;♦సహజు లట్లు,దశగళుండుగ్రమైనట్టి♦తపము చేయఁ
బూని యాహారమేమియు ♦ మాని వేయి,వత్సరములుండి వేయవ♦వర్షముతుది.
క. తనశిర మగ్నికి నాహుతిఁ,గను జేయుచు నిట్లు నియతి ♦ గడలుకొనఁగ వాం
ఛను బూని తపము చేయం,గను దొమ్మిదివేలయేండ్లు ♦ గడచె శిరములున్.
క. అనలునకుఁ దొమ్మి దాహుతి,గను జేయంబడియె; నంతఁ♦గడుఁబూనిక్కఁదపం
బును జేయఁ బదవవేయియుఁ, జనుదెంచెను బదవశిరము ♦ జ్వలనున కెలమిన్.
తే. ఆహుతిగ నీయ ఛేదింప ♦ నాత్మఁ దలఁచు నవసరంబునఁ గిన్నర♦దివిజమౌని
వరులతోఁ గూడి పరమేష్ఠి♦యరుగుదెంచి తత్తపంబునకుం బ్రీత♦చిత్తుఁడగుచు.
క. మనమున మెచ్చితి నీతప,మునకు దశగ్రీవ! వత్స! ♦ భూరినియతిచే
ఘనమగు నీతప మనుచున్, దనకరుణం దెలియపఱచె ♦ దశవదనునకున్. ౧౩
క. వర మడుగుము ధర్మజ్ఞా!, త్వరపడి నీమదిని గల్గు♦వాంఛ యెదియొ నేఁ
గరుణ నొసంగెద నీదగు, పరిశ్రమం బిద్ది కాదు ♦ ఫలరహితముగన్. ౧౪
చ. అనిన దశాస్యుఁ డెంతయును ♦ హర్షము పొంగెడునాత్మతోడ నా
వనరుహసంభవాంఘ్రివర♦వారిరుహంబులు సోఁక మస్తకం
బును దగ వంచి మ్రొక్కి పరి♦పూర్ణమనోరథ మబ్బ నాకు నం
చనుపమహర్ష గద్గదన♦మన్వితవాక్కునఁ బల్కె నివ్విధిన్. ౧౫ 392
చ. వనరుహసంభవా! జగతి ♦ వర్ధిలు ప్రాణుల కెల్ల సంతతం
బును మృతినుండి తప్ప నొక ♦ పోలిక వేఱుభయంబు గల్గ దే
మన నిఁకమృత్యుతుల్యుఁడగు ♦ నట్టి విరోధియు లేఁడు గాన నే
మనమున నిర్జరత్వమును ♦ మంచి దటంచుఁ దలంచి కోరెదన్. ౧౬ 393
చ. సరసిజసూతి రావణుఁడు ♦ స్వాంతమునం గల కోర్కెఁ దెల్ప ని
క్కరణి వచించె; వత్స! దశ♦కంధర! సర్వవిధంబులందు ని

---

* పపాత పుష్పవర్షం చ క్షుభితా శ్చాపి దేవతాః-అనిమూ.

ర్జరతయు నీకుఁ గల్గదు వ♦రం బటు లియ్యఁగఁ గాదు నాకునున్
వరము నుతాక్కఁ డారసియె ♦ వాఁడక కోరుము దాని నిచ్చెదన్. ౨౨ 394

క. అని లోకకర్త యీవిధ,మునఁ జెప్పిన చారువాక్య♦మును విని పరమే
ష్ఠిని గాంచి ముందు నిలువం,గను బడి దోసిలి యొసంగఁ♦గా నతఁ డనియెన్.

సీ. గరుడోరగులచేత ♦ గంధర్వదైత్యరాక్షసులచే యక్షని♦ర్జరులచేతఁ
జావకుండఁగ నాకు ♦ శాశ్వతా! లోకేశ! వర మిమ్ము వీరి క♦వధ్యుఁడనయి
సంచరించెద; నింక ♦ క్షమగల్గు నితరజంతువులందు సుంతయేఁ♦దోఁచకుండుఁ
జింత నా కెభ్భంగిఁ ♦ జెలఁగి నేమానుషాదినిఖిలప్రాణులఁ ♦ దృణము లట్లు

ఆ. తలఁచువాఁడ దేవ♦తతిపూజితా! భయం
బనఁగ లేదు నాకు; ♦ ననుచు నిట్లు
దశవదనుఁడు పల్క ♦ దాశరథీ! ధర్మ
మతి పితామహుం డ♦మర్త్యయుతుఁడు. ౨౪ 396

చ. విని దనుజేంద్ర! నీవు నను ♦ వేడుకఁ గోరినయట్లె యేను నీ
మనమున మోద మందు మని ♦ మన్ననతో మఱియున్ వచించె; నిం
కను గల దొక్క పల్కు వినఁ♦గాఁ దగు నీ కది మేలుఁ గూర్చు నో
దనుజవరేణ్య! పావకహు♦తంబులు నీతల లెల్లఁ జక్కఁగన్. ౨౫ 397

క. అనఘా! పూర్వవిధంబునఁ, గనఁబడి యలరారు; మఱియుఁ ♦ గ్రవ్యాదవరా!
*విను మొక్క వరము నిచ్చెదఁ, గన నద్ది దురాసదంబు♦గాఁ జెల్వారున్. ౨౬

చ. మనమున నెట్లు కోరుదువొ ♦ మామకవాక్యముచేత నట్ల నీ
తను విది యొప్పుచుండుఁ జుము ♦ దానవనాయక! యంచుఁ బల్క న
వ్వనజవిభుండు చెప్పినటు ♦ పంక్తిగళాస్యము లెల్లఁ బూర్వరీ
తిని నలరారె మొల్చి కడు ♦ దీప్తుల మించుచుఁ జిత్రరీతులన్. ౨౭ 399

తే. ఇట్లు దశకంఠునకు వర ♦ మిచ్చి బ్రహ్మ
యంతట విభీషణునిఁ గాంచి ♦ యమలవాక్కు
లలర నిట్లని పల్కె; నా♦యన! నితాంత
ధర్మబుద్ధివి సువ్రత♦తత్పరుఁడవు. ౨౮ 400

క. వర మడుగుమ యనిన న్విని, నిరతము ధర్మాత్ముఁ డగుచు ♦ నెగడును గానన్
సురపాలకునకు నతు లిడి, సురుచిరగుణరశ్మివిధుని♦చొప్పునఁ దగుచున్. ౨౯

చ. అలరి వచించె నిట్టులు కృ♦తార్థుఁడ నో భగవంత! నాకు ని
మ్ముల వర మీయ వచ్చితివి ♦ మూలము లోకుల కెల్ల నీవెఁగా
తలఁప జగద్గురుండవు ని♦తాంతదయన్ ననుఁ జూతువేని కో
ర్కుల నొసఁగంగఁ జిత్తమునఁ ♦ గోరుదువేని వరంబుఁ గోరెదన్. ౩౦ 402

---

* వితరామి చ తే సౌమ్య! వరం చాన్యం దురాసదమ్-అనిమూ.

క. పరమాపదలం బొందిన,తరుణంబుననైన ధర్మ♦తత్పరమగుచుఁ
బరఁగెడునటు నాచిత్తముఁ, గరుణింపుము ధార్మికుండు♦కడు ఘనుఁడు గదా.

*క. విను శిక్షితంబు గాకయె, వనజభవా! నాదుచిత్త♦వర్తనమునకుఁ
గన నర్హంబైనవిధం,బున బ్రహ్మాస్త్రంబుఁ బ్రమద♦మున నా కిమ్మా. ౩౧ 404

సీ. బ్రహ్మచర్యాదికా♦శ్రమముల నెల్లెల్లు నాబుద్ధి వానిఁ బొం♦దంగఁ గోరు
చుండునో యుందందు ♦ నురుతరధర్మిష్ఠ యగునట్లు వరమీయ♦వయ్య, తత్త
ద్వర్ణధర్మంబుల ♦ నరసి పాలించెద; భగవంత! వర మిదె ♦ తగఁ బరమ ము
దారము నత్యంత♦ధర్మయుక్తంబునం చని గోరితిని హిత♦మాట; జగతి

తే. ధర్మమం దనురక్తులౌ ♦ నిర్మలులకు
నుంత దుర్లభ ముండదు ♦ శుభగుణాఢ్య!;
యనిన సుప్రీతుఁడయి బ్రహ్మ ♦ యవ్విభీష
ణునకు నిట్లని చెప్పె నో♦యనఘ! వినుము. ౩౩ 405

క. మన మీవిధమున ధర్మం,బున నలరుచు నీకుఁ గల్గె ♦ బుధనుత మగుచుఁ
గనుక వరం బిటు గోరితి, ననూనగతి నట్టె నీకు ♦ నగు సాధుమతీ!. ౩౪ 406

క. అరిసూదనా! విభీషణ!, సురరిపుకులమందు జనియుఁ ♦ జొప్పడియును ధ
ర్మరతిఁ నీచిత్తం బి,క్కరణిం బొలుపొందె దానఁ ♦ గడు నలరితిఁ జూ!. ౩౫

క. ఒసఁగితి నమరత్వము నీ, కసమానవరంబుగాఁగ; ♦ నంచని మది నిం
పెసలారు వేడ్క వీడ్కొని, బిసరుహజని కుంభకర్ణు♦విషయముఁ గనఁగన్. ౩౬

చ. మనమున నెంచి యాతనికి ♦ మానసవాంఛయుఁ దీరునట్లు తాఁ
జని వర మీయ నెంచు వన♦జప్రభవుం గని నిర్జరుల్ భయం
బునఁ గరముల్ ముడించి సుర♦పూజితపాదసరోరుహా! మహా
దనుజుఁడు వీఁడు దుష్టమతి ♦ దర్పసమగ్రుఁడునై చెలంగుటన్. ౩౭ 409

చ. వరముల నీయ నెంచకుము ♦ వానిభయంబున లోకజాల మె
క్కరణి భయంబులం గనునొ ♦ కావుము దేవ! యటంచు నిర్జరే
శ్వరులను వేఁడుచుండునొ భ♦వన్మతి కెంతయుఁ గ్రొత్తగాదుగా;
పరమకృపాకరా! యితఁడు ♦ పాపమనీషుఁడు నందనంబునన్. ౩౮ 410

తే. సంచరించెడు నప్సర♦స్సప్తకంబు
నింద్రు ననుచరదశకంబు ♦ నెంతమంది
యో మహర్షులు మానవు ♦ లొక్కరీతి
నేడ్చుచుండఁగ మ్రింగె నిం♦కేమి గతియొ. ౩౯ 411

క. వరములఁ బొందనితఱి ని,క్కరణిం గావించె నితఁడు ♦ క్రౌర్యంబుమెయిన్
వరములనే పొందినచో, నరసి జగత్త్రయము మ్రింగు ♦ నసురుఁడు వేడ్కన్.౪౦

---

* అశిక్షితం చ బ్రహ్మాస్త్రం భగవన్ ప్రతిభాతు మే-అనియు.

క. వరదంభంబున వీనికి, గురుతరమోహంబు నీవు ♦ కూర్పుము దేవా!
నిరతోపకృతియు లోకో,త్కరములకొ దీన సమ్మ♦తం బితనికి నా. ౪౦ 413

తే. ఇదియె వీనికి శిక్షయై ♦ యెసఁగుఁ జుమ్ము
*చారురుచిసాంద్ర! యనుచు ని♦ర్జరులు తెలుపఁ;
బద్మసంభవుఁ డగుబ్రహ్మ ♦ సద్మనయునఁ
బద్మమాలిని శారదఁ ♦ బత్నిఁ దలఁచె. ౪౧ 414

చ. మనమున నివ్విధిం దలఁప ♦ మానిని శారద పార్శ్వసీమఁ దోఁ
చెను; బతిప్రక్కనన్ నిలిచి ♦ చేతుల నొగ్గి వచించె నిట్టులో
వనరుహసంభవా! యిదిగొ ♦ వచ్చితి సేవనిఁ జేయు నాజ్ఞయో
యనినఁ బ్రజావిభుండు తన♦యుంగనఁ గన్గొని యప్పు డిట్లనున్. ౪౨ 415

క. దనుజేంద్రునివదనంబున, వనజాక్షీ! వాణి! దేవ♦వాంఛ యెటులో య
ట్లు నిలువుమా! యన వాణియుఁ,జని నిల్చెను వదనమందు;♦సరసిజభవుఁడున్.

క. కోరు మహాబాహూ! మది, నారసి నీకిష్ట మెదియొ ♦ యన బ్రహ్మవచ
స్సారము విని యద్దనుజుం, డీరీతి వచించె దేవ♦తేశ్వర! నాకున్. ౪౪ 417

తే. పెక్కుసంవత్సరములు సం♦ప్రీతి నిద్ర
పోవ నాకిష్ట మనిన; నా♦దేవవర్యుఁ
డట్లె యగునని వరమిచ్చె ♦ నమరు లజుఁడు
సంతసించిరి వదలెను ♦ శారదయును. ౪౫ 418

చ. శతధృతిఁ గూడి దేవతలు ♦ చయ్యన నంబరవీథి కేగ భా
రతి తను వీడిపోవ రఘు♦రామ! దశాస్యసహోదరుండు స్వ
స్థితిఁ గనెఁ దెల్వియందుఁ; గుమ♦తిం దగు నాతఁడు చింతనొందె దుః
ఖితుఁడయి యిట్టి మాట నను ♦ గీడ్పఱుపం దగునట్టు లక్కటా. ౪౬ 419

ఆ. మోమునుండి యెట్టు ♦ లీమెయి వెడలెనో, మోసపుచ్చఁబడితి ♦ నే సురవర
వితతిచేత, బ్రహ్మ♦వెంబడి వచ్చిన, వారుగారె త్రిదశ♦వర్యు లిటకు. ౪౭ 420

ఆ. ఏమి చేయువాఁడ ♦ నింకఁ గార్యము తప్పె
ననుచు వగలఁ బొగిలె ♦ సంత నిట్లు
వరము లొంది మిగుల ♦ భాసిల్లుచున్ సహో
దరులు మువురు నొకవి♦ధమునఁ గూడి. ౪౮ 421

క. అరిగిరి శ్లేష్మాతకవన, మురుసుఖదంబంచు నందు ♦ నొక్కవిధమునం
గరము విహారము సల్పిరి, వరములచేఁ గలుగు శక్తి♦వైభవ మలరన్. ౫౦

పదియవ సర్గము సంపూర్ణము.

---

* దీయతా మమితప్రభ-అనిమూ.

౧౧ - వ సర్గము.

{ రావణుఁడు లంకనుండి కుబేరుని వెడలఁగొట్టి నతఁడు పౌరులతోఁ గైలాసమున కేగుట. }

చ. వరముల నొంది పౌత్త్రు లిటు ♦ వర్ధిలుచుండుట తా నెఱింగి న
త్వరముగ నాగలోకమును ♦ బాసి సుమాలి భయంబు వీడి క
ర్బురులను గూడి వచ్చెఁ దన♦పుత్త్రియు నామెకుమారు లుండు నా
ధరణికి; వానివెంటనె ని♦తాంతపరాక్రమయత్నముల్ తగన్. ౧ 423

ఆ. అతనిమంత్రులైన♦యట్టి మారీచప్ర,హస్తులును మహోద♦రాహ్వయుండు
వితతబలముచేత ♦ వెలయు విరూపాక్షుఁ, డట్టె వెడలి రమరు ♦ లడలునట్లు. ౨

క. తనమంత్రులైన బలవ,ద్దనుజులతోఁ గూడి ప్రీతిఁ ♦ దరలి దశాస్యుం
గని కౌఁగిలించి యీవిధి, ననియె సుమాలియును; నోద♦శాస్యా! వత్సా!. ౩

క. చిరకాలచింతితార్థము, నిరుపమమా నీయదృష్ట♦నియతి లభించెన్
సురలందు మేటి, త్రిభువన, పరిపాలకపూజ్యుఁడు నగు ♦ పరమేష్ఠిదయన్. ౪

తే. ఇట్టివరమును బొందితి ♦ వింతె చాలుఁ;
బృథులబాహూ! కలంగి మే♦మెల్ల నెవని
భయమునన్ లంక వే విడి ♦ పఱచి నాగ
భువనమును జొచ్చినారమో ♦ పొంక మెడల. ౫ 427

క. దనుజారియైన మాధవు, ఘనభయమది తొలఁగిపోయెఁ♦గా, పలుమరు నా
తనిచేఁ బరాజితులమై, వినుతగుణా! స్వాలయముల ♦ విడిచి భయమునన్.

ఉ. అందఱ మొక్కచోఁ గలిసి ♦ యూర్తి రసాతల మాశ్రయంబు గాఁ
గం దగు నంచుఁ బాఱితిమి; ♦ కర్బురవాసముగాఁ జెలంగుచున్
సుందరసౌధహర్మ్యముల ♦ శోభిలు లంకయు నస్మదీయమై
యెందును సాటిలే కలరు ♦ నిప్పుడు బుద్ధిబలంబుపెంపునన్. ౭ 429

చ. ధనపతి నీకు నన్న తన♦తండ్రియనుజ్ఞను దానియందు న
త్యనుపమభోగము ల్గనుచు ♦ హర్షముతో నివసించియున్నవాఁ
డనఘ! మహాభుజా! యెటుల♦నైనను దానిని బూన్కిమాన కొ
య్యన మన మాక్రమింపఁ దగు ♦ నయ్యది యెట్టు లటన్నఁ జెప్పెదన్. ౮

తే. సామదానమ్ములను గాని, ♦ శౌర్యమునను,గాని, మన మాధనేశునిఁ♦గదలఁజేసి
కైకొనుట లెస్స; నీవు లం♦కకు విభుండ, వగుదు వేసంశయమ్ము లే♦దంతెకాక.

సీ. మాకెల్లఁ బ్రభుఁడవై ♦ ప్రాకటబలదర్పముల నొప్పుచుం గ్రాలఁ♦గలవు; వత్స!
యడుగునఁ బడిన యీ♦యసురకులవంశంబుఁ బైకెత్తఁగాఁదగు; ♦ వంశ మిద్ది
నీయందె యాశతో ♦ నిలిచియున్నది ప్రతిష్ఠను గాంచు వేడుక;♦స్వామి వనినఁ
బ్రభువని యన్నను మాకుఁ♦బరగతి యన్నను నీవె కావే యెందు♦నిలుచు తావు

తే. కలుగ దించుక యని యిట్లు ♦ పలుకుతల్లి
దండ్రిమాటల నాలించి ♦ దశవదనుఁడు
ధనదుఁడగు మాకు గురుఁ డిట్లు ♦ తగదు నీకుఁ
బలుక నని తాతయాశయ♦ములను మాన్చె. ౧౧ 432

క. దనుజేంద్రుఁడు బలశాలియు, ఘనకీర్తియునైన యతఁడు ♦ కడఁక నిటులు ప
ల్కినమాటచేఁ దిరస్కృతిఁ, గనియంతసుమాలియించు♦కయుఁబలుకఁడునా!.

క. మనుమనియాశయ మిది యని, దనమదిఁ జక్కంగ నెఱిఁగి ♦ తగ దిఁకఁ బలుకం
గను నంచు నూరకుండెను; వనమున నటఁ బంక్తిగళుఁడు ♦ వసియింపంగన్.

చ. జరగెను గొంతకాల మిటు ♦ శాస్త్రహితంబుగ నిట్లు పల్క క
ర్బురవరు నాగశాసనుని ♦ బొందుగఁ గాంచి నకారణంబుగా
నరసి ప్రహస్తుఁ డొక్కతఱి ♦ నల్లన నిట్లని పల్కె రాణ్ణయ
స్ఫురణము మీఱ; దీర్ఘభుజ♦శోభిత! యోదశకంఠ! యోవిభూ!. ౧౪ 435

క. మును తాత వినఁగ నీచెప్పినమాట యసంగతంబు ♦ పృథ్విని నెందున్
గనిన సౌభ్రాత్రము శూరనికరమున కెన్న లేదు ♦ రాక్షసనాథా!. ౧౫

సీ. వినవయ్య! యీపల్కు ♦ మునిపతియగుకశ్యపునకుభార్యలుగల♦రనఘమతులు
భగినులు పరమరూ♦పంబులఁ దగువార లదితియు దితియను♦నాహ్వయముల
నలరువారలు; వార♦లందు నయ్యదితియుఁ ద్రిభువనేశ్వరులయి ♦ తేజరిల్లు
తనయుల సువిజాలఁ ♦ గనియెను, దితియును గశ్యపాత్మజాలను ♦ గాంచె సుతుల

తే. దైత్యులగు నాసుతులకు ని♦త్యంబు నిలువ
నగర మీలంక సాధువ♦నములతోడ
జలధితోడను బర్వత♦సమితితోడ
నిశ్చయింపంగఁబడియెఁ జూ ♦ నిఖిలసుగుణ!. ౧౬ 437

చ. ధరణిని నిందు నిల్చి వర♦ధర్మవిదగ్ర్య! మహామతీ! నిరం
తర మురుతేజముల్ వెలయ ♦ దానవు లొప్పిరి; విష్ణు వంత సం
గరమున శౌర్య మొప్పునటు ♦ కర్బురవర్యులఁ జంపి యెందున్
సరి యన లేని లోకములఁ ♦ జక్కఁగ శోభిలువాని మూఁటినిన్. ౧౮ 436

క. సురలకు నిచ్చెను; నీ వొక్కరుఁడవె చేయంగ లేదు ♦ గద ద్రోహము సో
దరునకు నిర్జరదానవ,వరాచరితమార్గ మిద్ది ♦ వఱలుం జుమ్మీ!. ౧౯ 439

క. కనుక న్నాపలు కియ్యది, మనమున యుక్తం బటంచు ♦ మైకొని చేయం
జనుఁ గార్య మిట్టు లని చెప్పినయాతనిమాట లెల్ల ♦ విని మోదమునన్. ౨౦

క. తనమది నెంచి ముహూర్తము, దనుజేంద్రుం డతఁడు చేయఁ♦దగు నట్లే యం
చని పల్కె; నంతవీర్యం, బున నొప్పు దశాననుండు ♦ పొంగెడుతమితోన్.

తే. ఆప్రహస్తుఁడు తనకు నే♦యుపాయమునందుఁ
దెలిపెనో మార్గమును దాని ♦ నెలమి నపుడె
దానవుల నెల్లరం గూడి ♦ తద్వనంబుఁ
జేరె; నంతఁ ద్రికూటసం♦స్థితిని గాంచి. ౨౨ 442

క. ధనపతిచెంతకు దూత్యం,బునకుఁ బ్రహస్తునిని వాక్య♦ములు పల్కెడు నే
ర్పున నొప్పువానిఁ బంపుచు, దనుజేంద్రుం డతనితోడఁ ♦ దా నిట్లనియెన్.

క. చనుము ప్రహస్తా; వేగమె, దనుజేజ్యుని విత్తనాథుఁ ♦ దగఁ గని నీవి
ట్లనవయ్య నాదుమాటగ, ననూనసామాదిగాఁగ ♦ నలరు తెఱఁగునన్. ౨౪

క. మంత్రిమంతులైన దానవ,వితతికి నీలంక మున్నె ♦ విధి యేర్పఱచెన్
హితమతికి నీకు నద్ది వ,సతియయ్యెం గాదె తగదు ♦ సౌమ్యా! నిలువన్. ౨౫

తే. అతులవిక్రమ! యద్దాని ♦ నరసి నాకు, నీ వొసంగిన నాకును ♦ నెమ్మి తనరు
ధర్మమును గాచినట్లుగఁ♦దగుదువీవు,ధర్మపాలనమును జేయు ♦ ధనద! యనుము.

చ. అనినఁ బ్రహస్తుఁ డల్లె చని ♦ యర్థవిభూత్తమపాలితంబుగాఁ
దనరెడు లంకఁ జేరి సత♦తంబు ధనంబున యాచకాళి నె
మ్మనములు తృప్తిచే నలరు♦మాడ్కి నొనర్చు కుబేరుఁ గాంచి యి
ట్లనియెను; సువ్రతా! సుమహి♦తాయత బాహువిలాస! యోవిభూ!. ౨౮ 447

తే. సర్వశాస్త్రవిచక్షణా! ♦ సాధుశీల!, త్వత్సహోదరుఁడగు దశ♦వదనుఁ డనుప
వచ్చినాఁడను దూతను ♦ నిచ్చటికిని;, శాస్త్రసారంబు లెఱిఁగిన ♦ సరసమతివి.

చ. కనుకనె నాదువాక్కు వినఁ♦గాఁ దగుఁ బ్రాజ్ఞవరా! ధనేశ! మీ
యనుజుఁడు పంక్తికంఠుఁ డిటు ♦ లాడుమ యంచు వచించె నట్టు లే
మనవి యొనర్తు; రమ్యము, సు♦మాలిముఖాఖిలవిక్రమోల్లస
ద్దనుజవరేణ్యపాలితము ♦ తా మును లంక యి దెన్న మాదె యహా. ౨౯

చ. మనవి యొనర్తు నట్లగుట ♦ మామకమైతగు నీపురంబు లం
కను దయచేయుమంచు నిను ♦ గాదిలిసోదరు విశ్రవస్సుతుల్
ఘనమతి వేఁడువాఁడ నిదె ♦ కావుము నాయది దీనిఁ దీర్పఁగాఁ
జను పలు కిద్ది సామమయి ♦ సజ్జనపూజ్యమునౌఁ దలంపఁగన్. ౩౧ 450

చ. అని యిటు రావణోక్తిగఁ బ్ర♦హస్తుఁడు పూన్కి వచింప విశ్రవ
స్తనయుఁడు చక్కఁగా విని ని♦తాంతము వాక్కులఁ బండితుండు గా
వున నిటు పల్కె నాతనిని ♦ బొల్పుగఁ గాంచి; పురంబు దీని మ
జ్జనకుఁడు నా కొసంగె దను♦జవ్రజశూన్యముగాఁగ నొప్పుచున్. ౩౨ 451

తే. దానమానాదిసద్గుణ♦తతులచేత
యక్షులెల్లరు ననుఁ గూడి ♦ యరుగుదెంచి
యున్నవా రిందు; దశకంఠుఁ ♦ డున్నయెడకుఁ
బోయి పల్కుము దానవా! ♦ నాయనుమతి. ౩౩ 452

సీ. నాదగు రాజ్యంబు ♦ నగరంబు దీని నో పృథులబాహూ! నీవు ♦ నెలమి ననుభ
వింపుము శాత్రవ♦వినిహతంబుగ, మఱి యవిభక్తముగనె రా♦జ్యమును నాదు
వనుజాలమును గాంతు♦వర్ధిల్లననుఁ గూడియనుభవించుట లెస్స♦యనుచుఁ బల్కు
మని దూత నటు పుచ్చి ♦ ధనపతి జనకునియంతికంబున కేగి ♦ యతులభక్తి
తే వందనం బిడి రావణు♦వాంఛ నెల్ల
గురువునకుఁ దెల్పఁ బూని యో♦గురువరేణ్య!
దశవదనుఁ డంపె దూతను ♦ దానవాళి
భుక్తపూర్వము నాకిమ్ము ♦ పురము ననుచు. ౩౬ 458
క. ఎది యాచరింపఁదగు నీ,యెడనున నే ధర్మరీతి ♦ నానతి యిమ్మా
సదమలహృదయా! యన భూ,మిదివిజముని విశ్రవసుఁడు ♦ మిక్కిలినీతిన్. ౩౭
క. తను వేఁడుచుఁ బ్రాంజలియై, మనమున నేచింత లేక ♦ మహితవిచారుం
డును నయితగుతనయుని నా,ధనదునిఁ గని యిట్టు లనియె ♦ దయ యొప్పారన్.
క. వినవయ్య నాదువాక్యముఁ,దనయా! గురుబాహుబలుఁడు ♦ దశవదనుం డో
య్యన నాచెంత వచించెను, బని యిటు గాదంచు నేను ♦ బలుభంగులుగన్.
క. ఛీ ఛీ ల్లునట్లు పల్కితి, నాతఁడు దుర్మతియె యనుచు ♦ నరసియె ధర్మం
బాతతమర్యాదను నీ, వీతఱిఁ జెడఁ జూచితి వని ♦ యెనఁగెడుక్రుధచేన్. ౩౯
క. పలుమరుఁ బల్కితి; శ్రేయం, బలఘుతరంబైన ధర్మ ♦ మల రెడురీతిన్
బలికెద వినుమా!; *దుర్మతి, ఖలుండు నా నాతఁ డబ్జ♦గర్భువరములన్. ౪౦
క. ఒడ లెఱుఁగక గురుమాన్యులఁ, గడుఁ దలఁపఁ డెఱుంగఁ డేమి♦కారణ మనన
య్యెడ నే నిచ్చినశాపము, కడు దారుణమైన ప్రకృతి♦గల్గ నొనర్చెన్. ౪౧
క. కనుక మహాబాహూ! చ,క్కనిరీతి గిరీంద్రమైన ♦ కైలాసమునుం
గనఁ బొ మ్మందు నివాసం,బును జేయు, సహానుచరస♦మూహుఁడ వగుచున్.
క. పురమును లంకఁ ద్యజింపుము, పరమగిరీంద్రంబునందుఁ ♦ బావనగతులన్
నిరుపమయై మందాకిని,తరంగిణీప్రవరయగుచుఁ ♦ జనరుచునుండున్. ౪౩ 461
సీ. సవితృసంకాశకాం♦చనపంకజంబులఁ గుముదోత్పలంబులఁ ♦ గోమరుమిగులు
నితరసుగంధిపు♦ష్పతతిఁ బొల్పెసఁగు నుత్తమవారితో నది ♦ యమరియుండు;
నందు నిర్జరవరు, ♦ లచ్చరల్, గంధర్వు లురగులు, కిన్నరు ♦ లురుముదముల
విహారణవాంఛల ♦ వెలయుచు నిరత మాయంభస్సులం గ్రీడ♦లాడుచుంద్రు
తే. గాన నందుండఁ దగు నీకుఁ ♦ గడుఁ గఠోర
దనుజుఁ డగుదశకంఠుతోఁ ♦ దగదు వైర
మద్ది చేకొన లాభంబు ♦ నందు టరిది
యతఁ డలభ్యవరంబుల ♦ నజునివలన. ౪౪ 462

* వరప్రదానసమ్మూఢో మాన్యామాన్యాన్ స దుర్మతిః-అనిమూ.

క. కర మరుదైనతపంబున, నొరులకు నందంగరాని ♦ యొప్పునఁ గనుటల్
వరతనయా! యెఱుఁగుదు గద;, త్వరగాఁజనుమనఁగఁ దండ్రి ♦ వచనముభక్తిన్.

క. విని తండ్రియెడలఁ గల్గిన, ఘనగౌరవమున నతండు ♦ కదలి యమాత్యుల్
తనదారపుత్రులున్ బుర,మునఁ గల యెల్లరును దాఁగఁ ♦ బూనికమెఱయన్.

క. ధనవాహనములఁ గైకొని, చనియెఁ; బురం బద్ది విగత ♦ జనమై మునుపుం
డిన పొల్పు దూల శూన్యము,గ నయ్యె నోరామచంద్ర! ♦ కడువేగమునన్.

తే. యోజనంబులు ముప్పదై ♦ యొప్పు నాయ
తమున నలరారు పుర మది ♦ త్వరగ నిర్జ
నమును నిర్భయమును నైనఁ ♦ బ్రమద మొప్ప
నాప్రహస్తుఁడు వేగంబ ♦ యరిగి యచట. ౮౭౫ 466

క. తనమంత్రులు తమ్ములు గొ,ల్వ నితాంతప్రీతి నొప్పు ♦ వాని దశముఖున్
గని మహితాత్మా! వినుమా!, యని యిట్లని పల్కెఁ; ధనదుఁ ♦ డతిభీతుండై.

క. చనియెను లంకాపత్తన,మును విడిచి పురంబు శూన్య ♦ ముగ నున్నది; మ
మ్మును గూడి ప్రవేశింపుము, దనుజులధర్మంబు నెఱపఁ ♦ దగు నని పలుకన్.

క. అనుజన్ములతో బలవా,హనములతో లంకఁ జొచ్చె ♦ నలరి ప్రహస్తుం
డును వెంట రాఁగ; లంకయు, ధనదుఁడు విడనాడి పోవఁ ♦ దా శూన్యముగన్.

తే. కానఁబడుచును సువిభక్త ♦ ఘనపథముల
నలరుచుండె; నద్దాని దే ♦ వారి చేరె
స్వర్గమును జేరుదేవేంద్రు ♦ భంగి; నంత
దనుజులభిషేక మొనరింప ♦ దశవదనుఁడు. ౯౧ 470

చ. పురమునఁ దా వసించెఁ గడుఁ ♦ బొంగుచు నంతట నీలవారిదో
త్కరరుచిఁ గ్రాలు రాక్షసు ల ♦ ఖండపరాక్రము లెల్ల నిండ నా
పుర మలరారెఁ; విశ్రవసు ♦ పూజ్యసువాక్కులఁ గల్గు గౌరవ
స్ఫురణమునన్ గుబేరుఁడును ♦ సొంపయి చంద్రవినిర్మలంబునై. ౯౨౫ 471

ఆ. అరుదుగాఁ జెలంగు ♦ నట్టి కైలాసంబు,నందు సౌధరాజి ♦ నలరునట్లు
పురముఁ గట్టఁబంచి ♦ సురపురి శక్రుండు, వోలెఁ దా వసించె ♦ లీల మెఱయు.

పదునొకొండవ సర్గము సంపూర్ణము.

---

౧౨ - వ సర్గము.

రావణుఁడు మందోదరిని వివాహమాడుట.

క. అనుజాతాన్వితుఁడై యా,దనుజేంద్రుఁడు పట్టభద్ర ♦ తం బొంగుచు యో
జన చేసె భగిని శూర్పణ,ఖ నెవ్వరికి నిత్తు ననుచుఁ ♦ గాంక్ష చెలంగన్. ౧

ఆ. కాలకేయుఁడైన ♦ క్రవ్యాదవర్యున, కాత్మభగిని ప్రీతి ♦ నలరి యొసఁగె
దానిభర్త పేరఁ ♦ దనరు విద్యుజ్జిహ్వుఁ, డనఁగ; నంత నాద♦శాననుండు.

చ. అనుజ నొసంగి యిట్లు మృగ♦యార్థము కానల సంచరించుచున్
గనియె మయాఖ్యదానవుని ♦ క్ష్మాపతినాయక! కన్యకానహా
యుని; నతనిం గనంగ మది ♦ నొప్పెడు ప్రీతిని బల్కె నిట్లు; లో
యనఘ! మనుష్యులున్ మృగము ♦ లారయ లేని మహావనంబునన్. ౩౪ 475

తే. హరిణశాబకనయన నీ♦యంగనామ
ణిని సహాయంబుగాఁ గొని ♦ నిలిచి యున్న
వాఁడ వెవ్వఁడ వీవు? దు♦ర్భరము కాన
నిందు వసియింపఁ గారణం ♦ బేమొ యనిన. ౮ 476

చ. తను నిటు ప్రశ్నచేయు సుర♦దస్యునిఁ గాంచి మయుండు పల్కె; నో
దనుజవరా! మదన్వయక♦థావిధ మంతయు నీకుఁ దెల్పెదన్
వినఁదగు; హేమనాఁ బరఁగు ♦ విశ్రుతరూప యొసంగునే కదా
వనితను దాని నచ్చరను ♦ బంకజనేత్రను బూర్వ మీవునన్. ౬ 477

క. వినియే యుండువు దానికి, నను భర్తను జేసి రెల్ల ♦ నాకులు దివిజే
శునిఁ బౌలోమికివలెనే; వనితామణి దానియందు ♦ వాంఛలు మిగులన్.

సీ. పంచశతాబ్దముల్ ♦ పరమసుఖంబులఁ బడసితి నపల నా♦భామినియును
దివిజకార్యమును బూ♦ర్తిం జేయఁ బదునూఁడు వర్షంబు లేగె న♦వ్వలఁ జతుర్ద
శాబ్దంబు దాఁటిన ♦ నా హేమకొఱకుఁగా హేమమయంబయి♦యొసఁగు వజ్ర
వైదూర్యచిత్రితం♦బై దగు పురమును గట్టినాఁడను మాయఁ ♦ గైకొని తమి;

ఆ. నందు హేమలేమి ♦ నతిదుఃఖితుండనై, దీనుఁడనయి యుంటిఁ ♦ దెఱవరాక
యున్న నాసుపుత్త్రి ♦ మన్నన మీఱఁగాఁ, దీనిఁ గొని పురంబు ♦ దాని వదలి.

క. [1]వనమున నిందున్నాఁడను;, దనయామణి యిద్ది నాదు♦తన్వికడుపునన్
గనికరమునఁ బెంపంబడె, దనుజేంద్రా! దీని కెవఁడు ♦ తగువరుఁ డనుచున్.

చ. [2]తనయను గూడియే వెదుక ♦ ధర్మ మటంచుఁ దలంచి దానికై
చనియెదఁ గన్యఁ గన్న పిత ♦ చాలఁగ దుఃఖము లొందు మానకాం
క్షను దగునేని లోకమునఁ ♦ గల్గినదే కద యిద్ది; కన్యయే
జనకుని వంశమున్ జనని♦సంతతి నంశయము మొందఁజేయుఁ జూ. ౧౧౪ 481

క. తనయులఁ బడసితి నిర్వుర, వనితామణివలన నేను, ♦ బ్రథముఁడు పేరం
దనరెను మాయావి యనన్, విను మవ్వల దుందుభియును♦విశ్రుతుఁడయ్యెన్.

---

1 ఇయం మహాత్మజా రాజన్ తస్యాః కుక్షౌ వివర్ధితా-అనిమూ. 2 కన్యాపితృత్వం దుఃఖం హి సర్వేషాం మానకాంక్షిణామ్, కన్యా హి ద్వే కులే నిత్యం సంశయే స్థాప్య తిష్ఠతి-అనిమూ.

చ. తెలిపితి నింతవట్టును మ♦దిన్ దలపోసి యథార్థ మెల్ల నేఁ
దెలియఁగఁ గోరినాఁడను సు♦ధీవర! యెవ్వఁడ వీవటంచు ని
న్నెలమి; నటంచుఁ బల్కెడు న♦హీనమతిన్ మయుఁ గాంచి యీవిధిం
బలికె దశాననుండు తగు♦భంగిని, దానవవర్య! నే నన్. ౧౪ 483

క. తనయుఁడఁ బౌలస్త్యునకున్, జననుత! నాపేరు విను ద♦శగ్రీవుఁడు నా
జను లందురు విశ్రవసుం, డనుమౌని మదీయజనకుఁ ♦ డగుఁ జుమ్మతఁడే.

తే. వనజభవునకు మూఁడవ♦వాఁడు నాఁగ
వానివార్తల నాలించి ♦ బ్రహ్మమౌని
తనయునింగా నెఱింగి యా♦త్మను బ్రమోద
మందె మయదానవుం; డంత ♦ నాత్మజాత. ౧౬ 485

క. మనమునఁ దలఁచెను నాతని,కి నిచ్చుటయె చాల మేలు ♦ కీర్తియుఁ దగు నం
చని; యప్పు డాత్మహస్తం,బున నాదశకంఠహ♦స్తమును గొనుచుఁ దమిన్.

క. మోమునఁ బ్రహసన మొప్పఁగ,నీమాడ్కిం బలికె రాక్ష♦సేంద్రుఁడు మయుఁ; డీ
మామకతనయను రాజా!, హేమకుఁ దనుజాతఁ గాఁగ ♦ నెఱుఁగం దగుఁ జూ.

తే. కన్య మందోదరి యనంగఁ ♦ గ్రాలు దీని
భార్య గాఁగ గ్రహింపు మో♦యార్య! యనిన
నట్లె యగుఁగాక యనుచు ద♦శాస్యుఁ డనియె;
నంత శ్రీరామచంద్ర! యా♦యడవియందె. ౧౯ 488

క. అనలుని మండెడు నట్టుగ, నొనరించి కరగ్రహణము ♦ నొగి విధిగాఁ జే
సెను; రామా! మయుఁ డాతని,జనకుం డిడినట్టి ఘోర♦శాప మెఱిఁగియున్.

తే. కులము పైతామహం బిద్ది ♦ యలరుఁ గీర్తి
నంతె చాలు నటంచుఁ గ♦న్యక నొసంగి
చాల యద్భుతశక్తిచేఁ ♦ గ్రాలు శక్తి
నిచ్చె నద్ది యమోఘమై ♦ యెసఁగు నెందు ౨౦ 491

క. నిరుపమతపమున మయుఁ డా,వరశక్తిని బడసె దాని ♦ వైచియె నీసో
దరు లక్ష్మణు మూర్ఛితుఁ జే,సె రామ! నీవెఱుఁగుదు వది♦చెప్పెద మీఁదన్.

క. ఈరీతిన్ లంకేశుఁడు, దారపరిగ్రహము చేసి ♦ తనపురవరముం
జేరి సహోదరులకునున్, దారలఁ గూర్పంగ మదిని ♦ దలఁచి ముదమునన్.

సీ. వైరోచనునిపుత్రి♦కారత్నమునకుఁ దాఁ బుత్రియై సద్గుణ♦భూషితయయి
తనరి వజ్రజ్వాల ♦ యను పేర రాజిల్లు కన్యక నాకుంభ♦కర్ణునకును
భార్యగా నొనరిచెఁ ♦ బరమకృపాచిత్తుఁ డగుచు గంధర్వనా♦యకుఁడు నగుచు
నలరారు శైలూషు♦నాత్మజ ధర్మజ్ఞ సరమను నావిభీ♦షణున కింతి

తే. గాఁగ నొనరించె; నాపేరు ♦ గలిగె నెట్లొ
తెలియఁ బలికెద నాకన్య ♦ కలుగునపుడు
తల్లి మానసకాసార♦తటమునందు
నుండె మేఘోదయం బప్డు ♦ డొప్పెఁ గాన. ౨౪ 493

క. సర సది కన్యకయుండిన, ధరణీపర్యంత మట్టె ♦ తాఁ బొంగెను సుం
దరరీతి నలరుకన్యయుఁ, బరిదేవన మట్టె చేసె ♦ భయము గదురుటన్. ౨౫

తే. తనయ యేడ్చుట నాలించి ♦ తల్లి స్నేహ
మున వెసం జనుదెంచి యిం♦కను సరోవ
రంబ! పొంగకు మనెడు స♦ర్థంబు గలుగ
నింక 'మా వర్ధయస్వ' యం♦చెన్ని యింతి. ౨౬ 495

*క. పలికినకతమున నామం, బలరెను జూ సరమ యనఁగ ♦ నవ్వల సహజ
న్ములు రావణాదు లెంతయుఁ, జెలఁగిరి క్రీడావిశేష♦సిద్ధులఁ గనుచున్. ౨౭

క. దారాన్వితులై ముప్పురు, చారుత గను నందనమున ♦ సాంద్ర క్రీడన్
గోరెడు గంధర్వులగతి,గా రమ్య క్రీడ సల్పఁ♦గాఁ దొడఁగిరి నూ!. ౨౮ 497

క. కనియెను మందోదరి మే,ఘనాదుఁ డన నొప్పు పుత్రు ♦ గాఢబలాఢ్యున్
జననాథ! యింద్రజిత్తని, యనుదురు మీ రెల్ల; నతని ♦ నాహవభీమున్. ౨౯

చ. జననము నొందునప్పుడె యె♦సంగెడు శక్తిని రావణాత్మజుం
డనుపమభూరినాదమున ♦ నబ్దసమూహముఁ బోలి నించె లో
కనిచయ మాధ్వనిన్ జడతఁ ♦ గాంచెను లంకయు, దాన రావణుం
డొనరిచె మేఘనాదుఁ డన ♦ నొప్పు నితండని నామధేయమున్. ౩౦ 499

తే. అతఁడు రావణుభవ్యమహా ♦ నంతిపురము
నందు వరయువతులు తన్ను ♦ నరసి ప్రోవ
దారుసంఛన్నవహ్నివి♦ధమున వృద్ధి
నొందెఁ దలిదండ్రు లామోద ♦ మొందునట్లు. ౩౧ 500

పండ్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౩ - వ సర్గము.

—రావణుఁడు కుబేరుఁడు పంపిన దూతను జంపుట.—

చ. సరసిజసూతివాక్కృటులు ♦ సంభవ మొందెనొ దానియాజ్ఞచే
గురుతరరూపముం గొనుచుఁ ♦ గోరి తనంతనె కుంభకర్ణుఁ గ
ర్బురవరుఁ బొందె నిద్ర భయ♦ముం గలిగించెడునట్లు లంక నా
తరుణమునందు; నన్నను ని♦తాంత బలాఢ్యునిఁ గాంచి యొక్కటన్. ౧ 501

---

* సరో మా వర్ధయస్వేతి తత స్సా సరమాభవత్-అనిమూ.

ఆ. కుంభకర్ణుఁ డనియెఁ ♦ గుదియించెడిని నిద్ర
నన్ను దానవేంద్ర! ♦ నాకు నిద్రఁ
బొంద నాలయంబు ♦ నిం దమర్పఁగఁ బంపు;
మనిన నాదశాస్యుఁ ♦ డాదరమున. ౨ 502

క. పనియందు నేర్పుగల శిల్పినికరములఁ బిలువఁ బంపి ♦ వే నిర్మింపుం
డు నిశాంతము నిద్రకు; నా, విని వారలు విశ్వకర్మ♦విధమున నంతన్. ౩

క. [కైలాససన్నిభంబౌ, నాలయముం గట్టి రందు] ♦ నది వెడలుపునం
గ్రాలెను యోజన మంతది,యై లలిఁ దద్విగుణమైన ♦ యాయత మలరన్.

క. కనఁదగి బాధావిరహిత, మనూనసుఖదాయకంబు ♦ నయి గృహ మొప్పెన్;
గనకస్ఫటికమయంబులు, ఘనములు చిత్రమ్ములగుచుఁ♦గడుఁ గమ్రములై. ౪౫

క. అలరారెడు స్తంభోత్కర,ములచే వైడూర్యరత్న♦ములఁ గట్టిన మె
ట్లులచేఁ జిరుగంటలచేఁ, బొలుపొందెను దద్గృహంబు ♦ పూజ్యతమముగన్.

తే. దంతనిర్మితతోరణ♦తతులచేత, స్ఫటికవజ్రసువేదికా♦పటలిచేతఁ
జెలఁగి సర్వసుఖంబులు ♦ గలుగఁ జేయఁ, జాలునట్లు గట్టించె ద♦శవదనుండు.

క. [1]అనిశము సుఖదంబై యెం,దును గాంచిన సాధువుగనె ♦ తోఁచుచుఁ బుణ్యం
బును బొందఁ జేయు స్వర్ణా,ద్రిని గల గుహయట్లు మిగుల♦దివ్యంబగుచున్.

క. తనరారు నాగృహోత్తమ,మును జొచ్చి పరుండి నిద్రఁ♦బొందెను దితిజేం
ద్రునితమ్ముఁడు తత్కాలము, చనియెను వేలకును వేల♦సంవత్సరముల్. ౭

క. ఆనిద్రనుండి లేవక,యే నెమ్మిం గన్నరీతి ♦ నెసఁగెను; నిటు లా
దానవుఁడు నిద్రపోవం,గా నిజవిక్రమము తీవ్ర♦గతి మెఱయంగన్. ౮ 510

క. మునిదివిజుల గంధర్వుల, ననిమొన మార్కొనుచు నల్లై ♦ యక్షుల నెల్లన్
బనిపూని దశగ్రీవుఁడు, తనకున్ దాసులుగ నుండఁ ♦ దాఁ జేసెఁ గ్రుధన్.

క. విను మింకను రామా! నం,దనముఖముల నుపవనములఁ ♦ దద్దయు హర్షం
బును గల్గఁజేసి చిత్రము,గ నొప్పు వానిన్ హరించెఁ ♦ గ్రౌర్యము మెఱయన్.

చ. కరులు తరంగిణీవ్రజముఁ ♦ గాఱియ పెట్టెడునట్లు వాయువుల్
తరువుల నూఁచుచందమున ♦ దారుణవజ్రము భూరిపర్వతో
త్కరములఁ ద్రెంచుచాడ్పునను ♦ ధ్వంసముచేసెను గ్రీడవోలెఁ గ్రో
ధరతిని నిష్కుటంబులను ♦ దానవనేత సురల్ తపింపఁగన్. ౧౦౫ 513

చ. ధనపతి ధర్మవేత్తయయి ♦ తాను జెలంగి కులానురూపమౌ
తనదుసువృత్తముం దలఁచి ♦ తమ్మునివృత్తము నట్టు లుంటయున్

---

1 సర్వత్ర సుఖదం నిత్యమ్-అనివ్యాఖ్యానకర్త యంగీకరించినపాఠము. సర్వర్తుసుఖదం నిత్యం అనునొకపాఠముకూడఁ గలదు.

మనమున నెంచి భ్రాతృతను ♦ మానితరీతిని జూపఁ గోరి దూ
తను దశకంఠుచెంతకు హి♦తంబును దెల్పఁగఁ బంపె లంకకున్. ౧౨॥ 514

తే. అతఁడు లంకాపురిం జొచ్చి ♦ యవ్విభీష
ణుని గనుంగొన ధర్మంబు ♦ ననుసరించి
యతని సత్కారములఁ దన్పి ♦ యాగమనము
దెలుపుమా యని ప్రశ్నించి ♦ లలితభణితి. ౧౩॥ 515

క. ధనపతియు జ్ఞాతులయు శివ,మును జక్కఁగఁ బ్రశ్నచేసి ♦ ముదమున నతనిం
గొని సభయం దాసీనుని, దనుజేంద్రునిఁ జేరఁబోయి ♦ తా నాతనికిన్. ౧౪॥

క. కనఁబఱచెఁ బంక్తికంఠుని;, ధనపతిదూతయును స్వీయ♦దారుణతేజం
బున వెల్గుచున్న దనుజే,శుని గాంచి జయాశిషముల ♦ సొరిదిఁ బొగడుచున్.

ఆ. *ఒకముహూర్త మూరకుండి పరార్ధ్యాస్త
రణము వెలయుఁ గాంతి ♦ రాజిలంగ
నలరు నాసనమున ♦ నధివసించిన దశ
కంఠుతోడఁ బలికెఁ ♦ గమ్రభణితి. ౧౭॥ 518

సీ. దానవేంద్రా! నాకు ♦ ధనపతి దెల్పిన వార్త సర్వంబు నే ♦ బలుకువాఁడ
నద్ది మీయన్నయే ♦ యనువదించిన దంచుఁ దలపోయఁగాఁదగుఁ;♦బలుకదేమి
యనిన, నిద్దఱకు సౌ♦మ్యా! వృత్తకులములు సదృశంబు లగుఁజుమ్ము♦సాధురీతి
నింతదాఁకను సాగె ♦ నిద్ధచారిత్రసంగ్రహము చేయంబడెఁ ♦ గాన నింక

తే. సాధుధర్మవ్యవస్థితి ♦ శక్యమేని
చేయఁదగు, నన్న నౌట నేఁ ♦ జెప్పువాఁడ
ధర్మములఁ గొన్ని నాపల్కుఁ ♦ దమి గ్రహింపు
నందనోద్యానమును నీవు ♦ డెంద మలర. ౧౮ 519

క. సుర లెల్లన్ వాపోవఁగఁ, బరిభగ్నముఁ జేసియుంటఁ ♦ బరికించితి నే
వరమునులను జంపుటయున్, బరమార్తిని బొందివింటిఁ ♦ దత్కృత్యములన్.

క. సురలకు నుద్వేగం బన,వరతము గల్గించె విఁటి ♦ వరుసగ నేనున్
సురవైరినాథ! నీచే, నిరాకృతుఁడ నైతిఁ గాదె ♦ నిర్హేతువుగన్. ౨౦ 521

క. దానంబున మర్యాదల, మానితులగు బాంధవులు వి♦మానార్హులుగా
దానవవృత్తిని గొను నీ,చే నిరతము బాధితులయి ♦ చేడ్పడి రకటా!. ౨౧॥

తే. నేను హిమగిరిపృష్ఠంబుఁ ♦ గానవచ్చి,తిని గదా రౌద్రమగు వ్రత♦మునుదగంగ
నాశ్రయించి ధర్మంబుల♦నాచరింప, నియతచిత్తుండనై జితేం♦ద్రియుఁడనగుచు.

క. పరశివుఁడు పార్వతీయుతుఁ, డురుకరుణామూర్తి యందు ♦ నొప్పఁగ నాచే
వశభక్తిఁజూడఁగాఁబడె;, సురవిభుఁడు త్రయీమయుండు♦శుభదుండౌకటన్;

* సతత్రోత్తమపర్యంకే పరార్ధ్యాస్తరణాన్వితే-అనిమా.

తే. అతని దర్శించుతఱి దేవి♦యందు నాదు, సవ్యనేత్రంబు వ్యాపించె♦సాధ్విసకల
మంగళాలయ యెవతయొ ♦ పొంగువేడ్క, నిట్టులున్నదటంచు నే♦నెలమిమీఱ.
క. ఇతరంబగు కారణ మే, వితమునఁ బరికింపలేదు ♦ విశ్వేశ్వరునం
గతి పార్వతి యనుపమమై, చ్యుతియన లేనట్టి రూప♦శోభితయగుచున్. ౨౩
ఆ. అలరుచుండె నీశు♦నంతికంబున; నంత, దేవి దివ్యమహిమ♦చే విదగ్ధ
మయ్యె నాదుసవ్య♦మగు నక్షి రేణువి, ధ్వస్తమైన జ్యోతి♦వలెనె యచట
ఆ పింగళత్వ మొందెఁ ♦ బిదప నే నటనుండి, కదలి విస్తృతమయి ♦ క్రాలు శిఖరి
యన్యతటమునందు ♦ నబ్దమ్ము లష్టోత్త, రశతములు నిరంత♦రవ్రతమ్ము. ౨౫
క. ఒనరించితి నియమం బిది, యనూనవిధిఁ బూర్ణమైన ♦ నందు మహేశుం
డనఘుఁడు దేవుఁడు ప్రీతిం, గను మనమున హృష్టుఁడగుచుఁ♦గనినను బలికెన్.
క. పరదేవినిరీక్షణమున, నురుపింగళతం జెలంగె♦నో నయనం బీ
కరణిని గావున సువ్రత!, పరమకృపాచిత్తుఁడనయి ♦ పరఁగితి నీపై. ౨౭ 530
క. అనుపమధర్మజ్ఞా! నీ, వొనరించిన యీతపంబు ♦ నోహో మేలం
చును మెచ్చితి మదిఁ బ్రీతిం, గనినాఁడను వ్రతము దీనిఁ ♦ గడఁకన్ నేనున్.
*క. ఒనరించితి నీవును జే, సినవాఁడవు విత్తనాథ! ♦ క్షితి నీరీతిన్
ఘననియమంబున నిటు దీ, నిని జేసినవాఁడు లేఁడు ♦ నిజ మిది నుమ్మీ!. ౨౯
క. ఇరువురమే తప్ప మఱే, పురుషుండును జేయలేదు; ♦ పూర్వము నేనే
నిరుపమమగు నీవ్రతమును, ధరణిం బుట్టించినాఁడఁ ♦ దగునియమమునన్.
క. ధననాయక! యట్టివ్రతం, బును జేసినవాఁడ వౌటఁ ♦ బూనుము నాతో
డను మైత్రి నెఱప, సౌమ్యా!, ఘననియమం బొప్పఁ దపముఁ♦గావించితినా!.
క. గెలిచితి వింద్రియవారం, బుల ననఘా! సఖుఁడ వైతి ♦ పో నా కింకన్
గులపాలక! నా దేవియుఁ, గలఁగి భవత్సవ్యనేత్ర♦కమలము మహిమన్. ౩౨
క. తనరూపము గాంచినకత, మునఁ గాల్చెను గాదె యింక ♦ ముందిది ధాత్రిం
దనదారుఁ గీర్తనీయం, బును రమ్యము నగుచు నుంత ♦ పొగులకు మాత్రన్.
సీ. పెంపొందు నేకాక్షి♦పింగళాహ్వయమును శాశ్వతంబుగ నీదు♦సవ్యనేత్ర
మనియె; నిట్లాశంక♦రునిసఖిత్వముఁ గాంచి తదనుజ్ఞ నొంది స్వ♦స్థానమునకు
వచ్చితి నే నిందు ♦ వరుసఁగ నీపాపనిశ్చయంబును వింటి ♦ నీవు పూను
కార్యం బధర్మమై ♦ కన్పట్టుచున్నది, కులదూషణంబునై ♦ వెలసెఁ గాన
తే. దాని మానుము చిత్తంబు ♦ ధర్మయుక్త
ముగ నొనర్పుము, దేవతల్ ♦ మునివరులును
ద్వద్వధోపాయమును గూర్చి ♦ తలఁచుచున్న
వారు గావున మానఁగా♦వలయు నీవు. ౩౪ 531

* మయా చైత ద్వ్రతం చీర్ణం త్వయా చైవ ధనాధిప, తృతీయః పురుషో నాస్తి యశ్చరే ద్వ్రత మీదృశమ్-అనిమూ.

క. అని ధనపతిమాటలుగా, వినిపించెను దూత! వాని ♦ విని దశముఖుఁడున్
గనియెం దీవ్రక్రోధం,బును వెంటనె దానిచిహ్న♦ములు పై నొప్పెన్. ౩౩

*చ. పటపట పండ్లు గీటి గురు♦బాహువు లుద్ధతి నప్పళించి య
ప్పటికి సురక్తకాంతిఁ గను♦పట్టెడునత్తులతోడ నిట్లనున్
బటుతరరోష మొప్ప నిటు♦వంటి దురుక్తుల నీప్రభుండు చె
ప్పుటయును నీవుపల్కుటయుఁ ♦ బొందుగ వింటిని మాట లేటికిన్. ౩౪ 539

క. మాయన్న నిన్నుఁ బంపఁగ, నీయొద్దకున్ వచ్చినాఁడ ♦ వీవు తగదురా
యోయధమా! యిట్లాడఁగ, నాయన చెప్పినది హిత మ ♦ దగునే? నాకున్.

క. ధనరక్షకుఁ డగు నాతఁడు, నను నీతిసమన్వితుని నొ♦నర్పం బూనెన్
గన నిద్ది నాకు హితమనఁ, జనునే? యీనెపముచేత ♦ శంకరుచెలిమిన్. ౩౫

తే. యక్షపతి చేయుచుండుట ♦ యాదరమునఁ
దెలిపినాఁడవు మూర్ఖ! యీ♦పలుకు లెల్ల
విని క్షమింపను మన సొప్ప ♦ దనుచు మఱియుఁ
బలికె; నోదూత! భ్రాతయం ♦ చలుక గొనక. ౩౬ 542

సీ. క్షమియించినాఁడఁ జా♦చాలకాలముగురువతఁడు జ్యేష్ఠుఁడు నాకు♦ననుచుఁగరుణ
నిప్పుడు నీవన్న ♦ యీపల్కు విన నది పోయెఁ గ్రొత్తగ బుద్ధి ♦ పొలిచె నాకు
బాహువీర్యంబె నా ♦ కూహింప సాయమై యుండ ముజ్జగముల ♦ నుక్కడంతు
నీముహూర్తమునందె ♦ యేను నీరాజునిమిత్తంబుగాఁ బూన్కి ♦ మించి లోక

తే. పాలకుల నల్వురను యమ♦పట్టణమున
కనిపెదను జూడు నాశక్తి ♦ యనుచుఁ బలికి
ఖడ్గమును జేతఁ బూని యి♦క్కడకు వచ్చి
హితము బోధించెదవె యంచు ♦ నేపుమీఱ. ౩౭ 543

చ. కరమున ఖడ్గ మూని యిది♦కార్యము కాదని యెంచ కట్టె దు
స్తరతరఖడ్గపాతమున ♦ క్ష్మాస్థలిపైఁ బొరలాడుచుండ భీ
కరుఁడగు రావణుండు వడి♦గా నొనరించెను దూత; నంతటన్
దురితమయాత్ములై చెలఁగు ♦ ధూర్తుల రక్కసులం బ్రియంబునన్. ౪౦ 544

తే. పిలిచి తినుఁడని యాతని ♦ వీన్గు నొసఁగె;
నంత స్వస్త్యయనాహ్వయం♦బైన కార్య
మొనరిచి రథంబు నెక్కి లో♦కనిచయజయ
మాత్మఁ గాంక్షించి పోయె నా♦యన్నపురికి. ౪౧ 545

పదమూఁడవ సర్గము సంపూర్ణము.

---

* హస్తౌ దంతాంశ్చ సంపీడ్య వాక్య మేత దువాచ హ-అనిమూ.

౧౪ - వ సర్గము.

-ఔఔ రావణుఁడు కుబేరునిపై దండెత్తిపోవుట ఔఔ-

క. దనుజేంద్రుండు మహోదరుఁ, డనఁగఁ బ్రహస్తుండు సార♦ణాఖ్యుండు శుకుం
డును మారీచుండు ననం,గను ధూమ్రాక్షుం డనంగఁ ♦ గ్రాలు సచివులన్. ౧

చ. అని నొనరింపఁ గోరుచు న♦హార్యబలోత్కటులైన వారలన్
దనుజులఁ గూడి *శ్రీయలర ♦ దారుణకోపమునన్ జగంబు లో
య్యన దహియింపఁ బోవునటు ♦ లాధననాయకుఁ డున్నచోటికిం
జనియె; ముహూర్తమాత్రమున ♦ సర్వవనోపవనాద్రివారమున్. ౨౫ 547

క. పురములను దాఁటుచున్ స,త్వరముగఁ గైలాసశిఖరి♦తల్లజమును జే
రె రహిన్ దద్గిరినుండిన, సురయోనులు యక్షు లపుడు♦శూరవతంసున్. 3

క. దనుజేంద్రు ధనదసోదరు, ననిచేయఁగ మిగులఁ గోరు ♦ నాతని గిరికిం
జనుదెంచిన దశవదనుని, విని మంత్రులఁ గూడి వచ్చె ♦ వేడుక ననుచున్. 3౫

క. అని యెఱిఁగి యక్షవరు లా,తనిమ్రోలన్ నిల్వలేక ♦ ధనపతి వసియిం
చినచోటికిఁ జని యాతని, కనుజునియాశయము లెల్ల ♦ నభివర్ణింపన్. ౫ 550

చ. ధనపతి యుద్ధమున్ సలుపఁ ♦ దద్భటసంతతి కాజ్ఞ యిచ్చె, నం
త నచటఁ బొంగి యాభటులు ♦ తద్దయుఁ బూనికఁ బోయి; రంత నా
ధనపసురారిసేనలకుఁ ♦ దద్దయు నబ్ధిఁ జెలంగు క్షోభము
ట్లనుపమసంగరమ్ము తగె ♦ నద్రిఁ జలింపఁగఁజేయుపోలికన్. ౭ 551

తే. యక్షరాక్షససంకులం♦బైన యుద్ధ, మపుడు చెల్లెను దశకంఠు♦ననుఁగుమంత్రు
లెల్ల క్షోభించి; రట్టి యు♦ద్వృత్తిమీఱు,యక్షులం దాఁకి నిల్వలే♦నట్టివారి.

క. తనమంత్రుల వాహినులను, గని హర్షము మీఱ ధ్వనులఁ♦గావించుచుఁ దాఁ
జనియెను గ్రోధము పొంగన్, దనుజేంద్రుఁడు రావణుండు ♦ దర్పము వెలయన్.

చ. దనుజవరేణ్యమంత్రు లతి♦దారుణవిక్రము లంతఁ బోక యీ
సునఁ బెనఁగంగఁ బూనుటయు ♦ శూరులు యక్షులు వేయిమంది యొ
క్కని ననురేంద్రమంత్రిని ని♦కామరణోత్సుకుఁ దాఁకి పోరి; ర
య్యని దశకంధరుండు మున♦లాసిగదాపరిఘాయుధంబులన్. ౧౦౫ 554

ఆ. శక్తితోమరముల ♦ శత్రుసేనల నొచ్చ
నట్లుచేయుచును మ♦హోగ్రహామున
సేన లందుఁ జొచ్చె; ♦ మానక యాతఁ డు
చ్ఛ్వాసములను బుచ్చ ♦ కీనుఁ బూని. ౧౧౫ 555

క. పరసేనల వధియించుచు, గురుధారలఁ గురియుచున్న ♦ ఘోరపయోదో
త్కరముంబోలుచు శరభీ,కరవృష్టిని ముంచె యక్ష♦గణముల నెల్లన్. ౧౨

---

* శ్రీమాన్ క్రోధా ల్లోకాన్ దహ న్నివ-అనిమూ.

క. పైనడరి యక్షవీరు లనూనాంబకవృష్టిఁ గురియ ♦ నూత్నోత్సాహం
బూని వ్యథం బొందకయే, దానవపతి నిల్చె వీర్య♦దర్పము లలరన్. ౧౨ 557

చ. జలదము లొక్కరీతి గురు♦శైలముపైఁ బెనువృష్టి నించినం
దలఁగక కొండయుండుగతిఁ♦గా నతఁ డొప్పుచు దుష్టబుద్ధియై
చెలఁగుటఁ గాలదండమని ♦ చెప్పఁగఁ జాలు గదాయుధంబు ని
ష్ఠుల ధరియించి యక్షుల స♦మూహముఁ జొచ్చి పరాక్రమంబునన్. ౧౩

చ. యమునిగృహంబుచేరునటు ♦ లంపుచు; శుష్కతృణంబుఁ జొచ్చి యు
ద్యమమున విస్తరిల్లుచు హు♦తాశనుఁ డొప్పెడురీతి నెండుని
ధ్మములను గాల్చు నగ్నివలె ♦ దారుణవాతయుతాగ్నిపోల్కి బా
ణములను గాల్చె యక్షులగ♦ణంబుల రావణుఁ డాహవంబునన్. ౧౪ 559

ఉ. దానవనాథుమంత్రులును ♦ దర్పము సొప్ప మహోదరాదు లె
ల్లేని వధింప నా ననుచు ♦ నెంచి కుబేరభటాళి [1]సుంతయే
కానఁ బడంగఁ జేయఁగను ♦ గాఢమరుద్గతి నంబుదావళుల్
కానఁగ రాక క్షీణతను ♦ గాంచువిధంబున యక్షు లయ్యెడన్. ౧౬ 560

సీ. కొంద ఱాయుధహతిఁ ♦ గూలిరి, భగ్నాంగులై కొంద ఱయ్యని♦యందుఁ బడిరి
మృతులయి, కొంద ఱు♦ద్ధత బాణహతులయి యతితీక్ష్ణదంతాళి ♦ నట్టె యోష్ఠ
ములను గీటుచు భూమి♦తలమున శయనించి; రతిభీతిఁ గొంద ఱ♦న్యోన్యదేహ
ములనుసమాశ్లేష♦ముల నొక్కటిగఁ జేర్చి యాయుధములభూమి♦యందువదలి

తే. కూలములు నీటితాఁకునఁ ♦ గూలునట్లు
సంగరంబునఁ బడిరి య♦క్షప్రవరులు;
[2]ధరణి యుద్ధంబు చేయుచు ♦ దారుణాంబ
కములఁ బ్రాణము లొగిఁ బోవఁ♦గాఁ ద్వరపడి. ౧౭ 561

క. సురలోకమునకు గుంపుగ, నరుగుచు యక్షుల్ చెలంగు ♦ నవసరమున సం
గరమును జూచెడు మౌనీశ్వరులకు నంతరము కానఁ♦బడ దయ్యె దివిన్. ౧౯

చ. తనమొన లిట్లు భంగ మతి♦దారుణరీతిగఁ బొందియుంట నా
ధనపతి గాంచి బాహుబల♦దర్పము లొప్పఁగ నక్కటా! బలం
బున నసమానులౌ భటులు ♦ పోరున నిట్లయిరే యటంచు య
క్షనిచయవీరులన్ బనిచె ♦ సంగరకౌతుక ముల్లసిల్లఁగన్. ౨౦ 563

చ. శరణము గమ్ము వీరవర! ♦ శత్రువగార్దితులై రణంబునన్
బరిభవ మొందుచున్న భట♦వారవరేణ్యుల కంచు నొక్కనిన్

---

1 అల్పావశేషా స్తే యక్షాః కృతా వాతై రివాంబుదాః-అనిమా. 2 యుధ్యతాం పృథివీతలే-అనిమా.

నిరుపమవిక్రమక్రముని ♦ నిర్జరవీగుని బోనివాని స
త్వరముగ నాథనేశ్వరుఁడు ♦ తా ననికిం బనిపెం గడుం గ్రుధన్. ౨౧ 564

మ. అనిలోఁ జేడ్పడి యక్షనాయకులు శౌ♦ర్యం బేది తా రేగనుం
డిన యక్కాలమునందు యక్షతతిని♦ర్ణిత్తస్థలిం జేరి రా
ధనపప్రేషితయక్షసైన్యవిభుఁ, డు♦ద్యత్కౌతుకం బొప్ప వ
చ్చెను యుద్ధంబున కాతనిం గనుచు నా♦సేనల్ ముదం బొందఁగన్. ౨౨

తే. అతఁడు సంయోధకంటకుం ♦ డనఁగఁ బరఁగు
ననిమొనం జొచ్చి యాతం డ♦హార్యశక్తి
స్వబలముల నేఁచు *మారీచుఁ ♦ జక్రనిహతి
నొంచె విష్ణువు మును వాని♦నొంచినట్లు ౨౩ 566

క. గిరినుండి పడియె నాతఁడు, ధరణిని బుణ్యంబు తఱుగఁ ♦ దత్సురపురినుం
డి రయంబునఁ బడు మర్త్యుని,కరణిన్ మారీచుఁ డాత్మ♦గర్వము దూలన్.

తే. ధరణినుండి ముహూర్తమా♦త్రమున స్మృతిని
గలిగి తా లేచి మారీచుఁ ♦ డరిగి తీవ్ర
సంగరముచేసె నాతని♦శక్తిఁ దూలి
యక్షపతి భీతిఁ బరుఁగిడె ♦ నంతలోన. ౨౪ 568

క. కనకవిచిత్రాంగంబుగఁ, గనఁబడి వైదూర్యరజత♦కలితం బగుచున్
జను లెవ్వ రాజ్ఞ లేకయె, చనరాక భయంకరభట♦సముదయయుతమై. ౨౫

ఆ. అలరుచున్న తోర♦ణాంతర మాదశ
వదనుఁ డట్టె చొచ్చె; ♦ వారిరాకఁ
గాంచి రామచంద్ర! ♦ యంచితగతి సూర్య
భాను వనెడు ద్వార♦పాలకుండు. ౨౬ 570

క. ఘనశక్తి నడ్డగించెను;, జనరా దిందనుచుఁ బల్కి ♦ నరభపగమనం
బును వారింపఁగ నింతయు, దనుజేంద్రుఁడు సరకుఁ గొనక ♦ దర్పం బలరన్,

క. నిలువకయె పోవుచుండఁగ, ఖలుఁ డీతం డనుచు యక్ష♦కాంతుఁడు క్రుధచేఁ
బెలుచం దోరణ మపుడు పెకలించి యాదనుజవర్యుఁ ♦ గడు నొప్పించెన్.

క. తోరణసంతాడితుఁడై, ధారలుగా రక్త మొలుక ♦ ధాతుద్యుతు ల
వ్వారిగ స్రవింప నొప్పెడు, భూరితరంబైన శిఖరి♦పోల్కిఁ గనఁబడెన్. ౨౭

సీ. శైలకూటాభమై ♦ గ్రాలెడు తోరణంబునఁ గొట్టఁబడి సుంత♦యును జలింపఁ
డయ్యెను; శ్రీరామ! ♦ యబ్జజుం డిచ్చిన వరములమహిమచేఁ♦ద్వరఁగ నతఁడు
తత్తోరణంబుచే♦త నె యక్షవర్యుని ద్వారపాలకు మోఁదె ♦ దాన యక్షుఁ
డటఁ బడియెను జూర్ణ♦మై యంగములురాల;, నంతటయక్షులా♦యసురవర్యు

* తేన చక్రేణ మారీచో విష్ణు నేవ సమాహతః-అనిమూ.

ఆ. విక్రమంబుఁ గాంచి ♦ వెస భయపీడితు
లగుచు నదుల గుహల ♦ నాయుధాళి
వదలి శాంతులయి వి♦వర్ణాస్యులై చొచ్చి
రింకఁ జంపు మమ్ము ♦ నీత్రఁ డనుచు. ౩౧॥ 574

పదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౫ - వ సర్గము.

{ రావణుఁడు మాణిభద్రాదుల నోడించి కుబేరుని మూర్ఛితుం జేసి పుష్పకంబుం గొని మరలుట. }

చ. అనిమొన భీతులై పఱచు ♦ యక్షుల వీరుల వేనవేల నా
ధనపతి గాంచి యక్షగణ♦తల్లజుఁడై తగు *మాణిచారునిం
గని యిటుపల్కె; యక్షవర! ♦ కానిపథంబున సంచరించు పా
పనిలయు నీదశాస్యుఁ దగు♦భంగిని జెండుము నేర్పుమీఱఁగన్. ౧॥ 575
క. శరణము కమ్మా త్వర సం,గరరంగమునందు యక్ష♦కాంతులె యయ్యున్
సురవైరిభీతులయి యి,క్కరణిం బరుగిడెదు నాదు♦గణపాలురకున్. ౨ 576
క. అని యాన తిచ్చినం గ్ర,న్నన దానిన్ భుక్తిశిరము♦నం దాల్చి దురం
బున దుర్జయుఁడను నామం,బును గాంచిన గురుభుజుండు♦పొంగెడుకాంక్షన్.
తే. మాణిభద్రుండు ధనపతి♦మంత్రి నాల్గు
వేలయక్షులతోఁ గూడి ♦ విక్రమించి
సంగరము చేసె; నాభట♦సముదయములు
గదలు, ముసలంబులును, బ్రాస♦గణము మఱియు. ౩॥ 578
తే. శక్తి,తోమర,ముద్గర,♦సముదయములు
కరములం గ్రాలుచుండ ర♦క్కసులఁ దాఁకి
పటుతరంబగు బలమున ♦ బడలువడఁగఁ
జేయుచున్ జొచ్చి రనిఁ జేయు♦నేసలందు. ౪ 579
చ. కరశరలాఘవంబు లొగిఁ ♦ గన్పడఁగాఁ దుములాహవంబు భీ
కరగతిఁ జేయుచుండఁగ ని♦శాచబలంబున నొక్కయక్షుఁ డా
శరుఁ గని యుద్ధ మిమ్ము బల♦శాలివయే నన రక్కసుండు సం
గరమను భిక్ష యిచ్చితిని ♦ గైకొను రమ్మికఁ జూత మం చనన్
బరవస మొప్ప శ్యేనముల♦భంగిగ లాఘవ మొప్పమీఱఁగన్. ౫॥ 580
ఆ. తుములయుద్ధమందు♦ధూర్తుఁడొక్కఁడుపిల్వ,నిచ్ఛయింపయుద్ధ♦మిప్పు డనుచు
నొక్కరుండు పల్కఁ♦జక్కనై నిల్వుమం,చొక్కరుండుపల్కు♦నుక్కు మిగుల.

---

* ధనాధ్యక్షో మహాయక్షం మాణిచార మథాబ్రవీత్ - అనిమూ. మాణిచారః మాణిభద్రః- అనివ్యాఖ్య. మాణిభద్రునకు మాణిచారుఁడనియు నామము గలదు.

క. అని తుములంబుగ జరగం,గను వేడుక నిర్జరులును ♦ గంధర్వులు చ
క్రనిజ్ఞాననిధులు నాఁ జను, మునులును జనుదెంచి వ్యోమ♦మున నిల్చి తగన్.

సీ. కనుఁగొని విస్మయం♦బును బొంది రెంతయు; నంతఁ బ్రహస్తుండు♦యక్షవరుల
వేయి మందిని జంపె♦వేయిమందిని మహోదరుఁడు వధించె దు♦ర్దాంతబలుఁల;
నతికోపమును బొంది♦యతిదురాత్ముండగు మారీచుఁ డొకక్షణ♦మాత్రముననె
యక్షసహస్రద్వ♦యంబును వధియించె న్యాయంబు వదలక ♦ యక్షు లెల్లఁ

*ఆ. జేయు యుద్ధమేడ? ♦ మాయాబలాశ్రయం,బై నిశాచరకృత♦మైన యుద్ధ
మేడ? రామచంద్ర! ♦ యినకులదీపక!, యట్టు లోట దనుజు ♦ లధికు లనిని. ౯

క. దనుజేజ్యుఁడు ధూమ్రాక్షుఁడు, చని తగ నమ్మాణిభద్రు ♦ సమధికబలుఁ డాఁ
కి నిశితముసలంబున నా,తనివక్షముఁ గాంచి మోఁదె ♦ దాన నతండున్. ౯౪

క. చలియింపక గదఁ గైకొని, యలఘుతరంబైనశక్తి ♦ నాధూమ్రాక్షుం
జలమున నొప్పించిన ని,మ్ములఁ దల పగులంగ దనుజ♦ముఖ్యులు వగవన్. ౧౦౪

ఆ. విహ్వలించి యతఁడు ♦ వే ధరఁ బడియెను; రణమునందు నోట♦రక్తమొలుక
నట్టె యొరిగియున్న♦యాధూమ్రనయనునిఁ, గాంచి మాణిభద్రుఁ♦గడఁగిచంప.

క. పరుగిడెను దశగ్రీవుఁడు, త్వరపడి చనుదెంచుదనుజ♦వరు, లయవైశ్వా
నరుఁ బోలువానిఁ గ్రుద్ధునిఁ, బరికించి కుబేరమంత్రి♦వర్యుఁడు పూనికన్.

క. చనుదెమ్మా ఫల మబ్బెడు, ననిశక్తిత్రయము వైచి ♦ యాతని నొంచెన్;
దనుజేంద్రుం డత్తఱి నా,తనిముకుటస్థలము సద్గ♦దాహతి నొంచెన్. ౧౩౪

సీ. తద్గదానిహతి నా♦తనిదైన ముకుటంబు ప్రక్కకు నొరిగెను; ♦ బ్రథన మిట్లు
చేయుచు దనుజేంద్రుఁ♦డాయెడఁ దన్ను నామాణిభద్రుఁడుతీవ్ర♦మార్గణముల
నొవ్వఁగాఁ జేసిన ♦ నొచ్చినయట్లుండ కలరారె నదిమొద ♦ లాకుబేర
మంత్రివర్యుఁడు పార్శ్వ♦మౌళి యనంబడెఁ; బవరంబునన్ మాణి♦భద్రుఁడిట్లు

ఆ. మతిమహత్వ మేగఁ ♦ జ్యుతిఁ గని విముఖుఁడై
యుండ దనుజవర్యు ♦ లొక్క పెట్టు
నార్వఁ దద్రవం బ♦హార్యంబునన్ నిండెఁ;
నంత మాణిభద్రు♦నపజయంబు. ౧౬ 589

క. విని ధనపతి రావణుచేఁ, ననిఁ బడుయక్షులసహస్ర ♦ మందుం గని య
క్షనికరము లెల్ల వెంటం, జనుదేరఁ బురంబు వెడలి ♦ చనుదెంచెఁ గ్రుధన్.

క. ధనపతి గదఁ దాలిచి చెం,తను శంఖము పద్మ మనఁగఁ ♦ దగు నిధులకు నే
ఘను లధిదేవతలో వా, రనునయమునఁ గొల్చి రాఁగ ♦ నాహవకాంక్షన్.

తే. ప్రోష్ఠపదశుక్రు లనఁబడు ♦ భూరిశక్తి
యుక్తసచివులు వెంటరా ♦ నొప్పుమీఱి

---

* క్వచ యత్నార్జనం యుద్ధం క్వచ మాయాబలాశ్రయమ్ - అనిమూ.

దూరమున నున్న రావణుఁ ♦ జేరఁబోయి
తండ్రి యిచ్చిన శాపము ♦ తగిలియుంట. ౧౮౪ 592

క. తనయందు జ్యేష్ఠగౌరవ, మునుపని సోదరునిఁ గాంచి ♦ యొప్పుమనసుతో
ననియెద్; బైతామహాకుల,మునకుం దగినట్లు దుష్ట♦బుద్ధీ! దనుజా!. ౧౯౪

క. నే నెంతో యొత్తి చెప్పితిఁ, గాని మదుక్తంబు గొనవు♦గా పాపాత్మా!
దీనికి ఫలంబు వెనుకన్, గానంబడుఁ జుమ్ము నీకె ♦ కడుఁ గ్రూరంబై. ౨౦

తే. పూజ్యపూజావ్యతిక్రమ♦భూరిదోష
మునకుఁ బరిపాకమును జక్కఁ ♦ బొంది నిరయ
మొందినప్పుడు నీమది ♦ కొప్పఁ దెలియఁ
గలదు; మోహంబుచేత నో♦క్కండు భువిని. ౨౦౪ 595

క. అన్నము లేనికతంబున, నెన్నక విష మట్టె ద్రావు ♦ నెఱుఁగం డదియుం
దన్నుం జంపెడు నని విష, మన్నమువలెఁ గాక పక్వ♦మాతరుణమునన్. ౨౧

తే. పలువికారంబులను బెట్టఁ ♦ గలఁగి యపుడు
తాను జేసినకార్యంబు ♦ తప్పటంచు
దానిఫలమును గంటి ని♦ త్తఱి నటంచుఁ
దెలిసికొను వాఁడు; దానిచే ♦ ఫలము గలదె. ౨౧౪ 597

సీ. ధర్మయుక్తంబుగఁ ♦ దనకు నే యొకదైవ కర్తృకంబున నీకుఁ ♦ గలిగె నిట్టి
క్రూరత్వ మిందుల♦కున్ దేవతలు నిన్నుఁ గొని యాడరనుటయై♦నను దెలియవు
మహిని నెవ్వఁడు పితృ♦మాతృభ్రాతృప్రభృతులను దేశికులను ♦ దూలనాడి
యవమతి నొందించు ♦ నతఁడు ధర్మనివశంగతుఁడయి తత్ఫల♦మతిశయముగ

తే. నందుఁ గాంచు; నశాశ్వత♦మైన తనువు
నందు నమ్మిక గలిగి యా♦త్యంతశుద్ధ
మైన తపము నార్జింపని♦యతఁడు వెనుక
మోఘుఁడై చచ్చి తనకర్మ♦మునకు గతిని. ౨౨ 598

క. కనుఁగొని తపియించును జూ;, విను ధర్మమువలన రాజ్య♦వితతధనములం
గను సుఖము, న ట్లధర్మం,బున దుఃఖము గల్గుఁ; గానఁ ♦ బొరిసుఖములకై.

క. ఒనరింపవలయు ధర్మం,బును బాపము విడువవలయు ♦ భువిఁ బాపఫలం
బును బొందందగు నీయా,త్మను దుఃఖముగాదె ఫలము ♦ దానికిఁ గుమతీ!.౨౬

తే. కాన నాత్మాపఘాతార్థ♦మై నరుండు
మూఢుఁడై చేయు బహుపాప♦ములను; సాధు
బుద్ధిరహితున కెవనికే ♦ నిర్ధరణిని
జనకముఖసేవలేక స్వే♦చ్ఛగను సుమతి. ౨౬౪ 601

క. కలుగదుపో; దైవంబే, యిలఁ జర్యలఁ గలుగఁజేయు ♦ నెపఁడైన విధిన్

దొలఁగక దాన హతుండగుఁ, జెలఁగుచు నేకర్మములను ♦ జేయునొ తానై.

తే. అట్టిఫలము నెపొందు; ని♦య్యవనియందు, బుద్ధిబలరూపముల, విత్త♦మునుదనయుల
శౌర్యధీరత్వములమహా♦శక్తినుహిమ, ముల స్వకృతపూర్వకర్మరా♦సులవలననె.

క. ఫలములఁ బొందుదురు మను,ష్యులు; నీమతి యిట్టిరీతి ♦ నొదవుట చేతన్
గలుగును నరకము తప్పక, కులపాంసన! నిర్ణయ మిది ♦ కుమతులకె గదా? ౨౯

ఆ. ఖలుఁడ వౌట నిన్నుఁ ♦ గని మాటలాడఁగాఁ, జన; దటంచుఁ బలికి♦ ధనదుఁ డసుర
వర్యు చెంతనున్న♦బలదర్పులగు మంత్రి, వరుల నొంచెఁ దీవ్ర♦బాణతతుల. ౩౦

క. ధనపతిఁ గనుఁగొని రామా!, యనుపమబలయుక్తులయ్యు ♦ నామారీచా
దినిఖిలమంత్రులు దీనతఁ, గను మోములఁ దొలఁగి చనిరి ♦ కడు వేగమునన్.

మ. ధనదుం డంత గదాభిఘాతమున నా♦దైత్యేంద్రుమూర్ధంబుఁ జ
క్కనిలక్ష్యంబుగఁ గాంచి మోఁదుటయుఁ ద♦ద్ఘాతంబుచే నొవ్వక
దనుజగ్రామణి సుంతయేనియును ద♦త్స్థానంబునే వీడ కుం
డెను; వారంతఁ బరస్పరంబు యుశముల్ ♦ నిల్పంగ లో నెంచుచున్. ౩౧౪

క. ఇతరేతరంబు శస్త్ర,ప్రతతుల నొప్పించుచున్ వి♦రామము గనకే
చ్యుతి నొందక విహ్వలులై, యతితరమగుబడలికలను ♦ సందక యచటన్. ౩౨

తే. ఒకరి నొకరు జయింప ను♦ద్యుక్తు లగుచు
నని నమర్షమునుం జేసి ♦ రపుడు ధనదుఁ
డార్చి యాగ్నేయ మనెడు ది♦వ్యాస్త్ర మట్టె
మార్వి సంధించి దశవక్త్రు♦గర్వ మడఁప. 33 609

క. అడరించె నంత దశవద,నుఁడు వారుణదైవతంబు♦నున్ దీవ్రమునా
గడిఁది మహాస్త్రముచేఁ దా, నుడిపెను దచ్ఛక్తి బలము ♦ లోహో యనఁగన్.

చ. దనుజవిభుండు తత్ప్రహిత♦దారుణమంత్రయుతాస్త్ర మిట్లుగాఁ
జనునటు చేసి కృత్రిమపు♦జన్యము చేయఁగ *రాక్షసార్హమై
తనరెడుమాయఁ గైకొని శ♦తంబులు వేలును గాఁగ రూపముల్
కనఁబడఁ జేసి యార్చె; దశ♦కంఠుఁ డొకప్పుడు వ్యాఘ్రరూపమున్. ౩౪౪

తే. గిరివరాహజీమూతసా♦గరమహీరు, హాదిరూపంబులను దైత్య♦యక్షరూప
ములనుగొని కానఁబడియెను♦బలువిధమ్ము, లైనరూపంబులను జేసె♦నద్భుతముగ.

క. కనఁబడ కుండె నొకప్పుడు, కనఁబడుచు నె పొగడుచుండెఁ ♦ గడుఁ గ్రూరముగా
నని యిట్లు సాగ నంతటఁ, దనకు మహాస్త్రం బనంగఁ ♦ దగునొక్క గదన్. ౩౬౪

చ. కరములఁ ద్రిప్పి యక్షగణ♦కాంతునిమూర్ధముపైన మోఁదె; న
క్కరణి గదాభిఘాతమునఁ ♦ గాయము నొవ్వఁగ విహ్వలించి భీ

* తతో మాయాం ప్రవిష్ట స్స రాక్షసీం రాక్షసేశ్వరః - అనియూ,

కరముగ నల్ల గాఱఁగను ♦ గంపము నొంది నికృత్తమూలమై
తరువరమా నశోకమువి♦ధంబునఁ ద్రెళ్లె ధనేశుఁ డుర్విపై. ౩౮ 614

చ. ధనపతి యిట్లు మూర్ఛిలి ని♦తాంతము విస్మృతిఁ గాంచఁ బద్మము
ఖ్యనిధిసుకుల్ వగం బొగిలి ♦ యాతని వేగమ నందనాఖ్యమా
వనమును జేర్చి యాశ్రమముఁ ♦ బాపిరి శీతలసత్క్రియాదులన్;
దనుజవిభుండు యక్షపతిఁ ♦ దా నని గెల్చి ప్రహృష్టచిత్తుఁడై. ౩౯ 615

ఆ అతనిపుష్పకము జ♦యాంకముఁ గైకొనె, నావిమానవర్య ♦ మమలమౌక్తి
కవ్రజాభినిబిడ♦కమనీయహారాభి,శోభితంబు మిగుల♦సుందరంబు. ౪౦ 616

సీ. సర్వకాలంబును ♦ సమధికవాంఛల నొసఁగఁ జాలినఫల♦విసరములను
రాజిల్లు భూరుహ♦రాజంబు లొప్పంగఁ గాంచనస్తంభసం♦కలిత మగుచు
వైడూర్యతోరణ♦భాసమానంబయి కామగమంబుగాఁ ♦ గ్రాలి కామ
రూపంబునై గురు♦పాపహారంబునై తగు మనోజవమునఁ ♦ బొగడఁబడుచు

తే. నాకసంబునఁ బో నేర్చి ♦ యమలరత్న కనకసోపానములఁ జెన్నుఁ♦గాంచి తప్త
భర్మమయ వేదికలుగల్గి♦బహువిచిత్ర శిల్పముల నక్షయంబయి♦చెలఁగిమఱియు,

క. సురలను మోయంగాఁ దగి, నిరతము దృక్చిత్తములకు ♦ నిశ్చలసుఖమున్
బరమంబు నిచ్చుచున్ విధి,పరినిర్మితమై యెసంగి ♦ భక్తివిధములన్. ౪౩

ఆ. అతివిచిత్ర మగుచు ♦ నఖిలకామప్రద,మగుచుఁగాంతమయి మ♦హార్హ మగుచు
నాతిశీతమగుచు ♦ నాత్యుష్ణమగుచు శు,భంబు సర్వకాల♦భవసుఖదము. ౪౪

క. దనుజేంద్రుఁ డవ్విమానం,బును వీర్యవినిర్జితంబుఁ ♦ బొంగెడుకాంతిన్
గని యెక్కి త్రిభువనంబులు,తనవశములెయయ్యె ననుచుఁ♦దలఁచెఁగుమతియై.

క. ఘనతరదర్పంబున నా,ధనపతి నిట్లనిజయించి ♦ తాఁ గైలాసం
బుననుండి దిగియె దానవు, లనూనరీతులు నుతింప ♦ నాత్మ నలరుచున్. ౪౬

క. తన తేజంబున విజయం,బు నీవిధిం గాంచి శౌర్య♦మున నొప్పుచుఁ జ
క్కనిహారకిరీటంబులు, తనకున్ హర్షంబు నీయఁ ♦ దద్యానంబున్. ౪౭ 622

తే. హర్షమున నెక్కిసభయందు♦నలరుచుత్తవ,హునివిధంబున రాజిల్లి♦తనవిభవము
దేవతలు చూచి మెచ్చున ♦ ట్లావిధమున,నద్రిదిగియె గెయక్షులు♦వ్యసనమంద.

పదునేనవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

{ రావణుని నందికేశ్వరుఁడు శపింపఁ గోపంబునఁ గైలాసంబు నెత్తి యవమానింపఁబడి శంకరు నుతియించుట. }

క. తనయన్నఁ గుబేరుని ని, ట్లనిమొన నోడించి రాక్ష♦సాధీశుఁడు చ
య్యన స్కందుం డుదయించిన,వనమును శరవణ మనంగ ♦ భాసిలుదానిన్. ౧

క. కనఁజనియె; నంతటం దద్దనుజాధీశ్వరుఁడు రుద్ర♦దైవత మగుచుౕ
వనరుహమిత్రమరీచులఁ, గనదురురూపంబు నౌటఁ ♦ గ్రమ్రుతరంబై. ౧౫

క. రెండవసూర్యునిరీతిగ, మండెడునటు తోఁచుచుౕ స♦మస్తశరణ ము
ద్దండమునై శరవణ మనఁ, గొండాడం బడుచునున్న ♦ కొండను గనియెౕ.

క. శరవణమను నామంబునఁ, బరఁగెడు నాకొండ నెక్కి ♦ భవ్యతరవనాం
తరమును గాంచెను; నచ్చట, వరపుష్పక మరుగకే న♦భంబున నిలిచెౕ. 3

సీ. పుష్పకం బచ్చటఁ ♦ బోవకుండుటఁ గాంచి కామగం బిద్ది యి♦క్కరణి నగతి
తను బొందె నేమొకో ♦ యని దశగ్రీవుండు సచివులతో నెంచి ♦ సమధికమగు
నాత్మేచ్ఛరీతిగా ♦ నరుగ నీపుష్పక మేలొకో నిలిచిన ♦ దీగిరిపయి
నివసించి నట్టి యే♦నిశ్చలమతి యిట్టి కార్య మొనర్చెనో ♦ గాక వేఱు

ఆ. గలదె యనుచు నుండ ♦ లలితబుద్ధిస్ఫూర్తి
వెలయుచుండ మంత్రి♦వితతి నిపుణుఁ
డై చెలంగుచున్న ♦యట్టి మారీచుండు
దశవదనునిఁ గాంచి ♦ తా వచించె. ౫౪ 628

ఉ. దానవనాథపుష్పకము ♦ తా నిఁక మీఁదటఁ బోవకుండఁగా
మానుట కేదొ కారణము? ♦ మంచిది యుండక బో దదెట్లనం
గా నిపు డీగిరీంద్రమునఁ ♦ గ్రాలెడుశృంగమునందు నున్న యీ
మానవవాహనుండు స్వవి♦మానము సాగకయుండఁ జేసెడిౕ. ౬ 629

తే. ఇట్టి యద్భుతమాకర్మ ♦ మెన్న నతని
దే యటంచుఁ దలంచెద; ♦ నిట్లుగాక
యున్న ధనదుని దక్క నిం♦కొకని నొరుని
నీవిమానము గొనిపోవ ♦ నెంచ దేమొ ?. ౭ 630

క. కనుకనె ధనపతి లేమిని, జనకున్నది గిరిని దాఁటి ♦ సహజగతి నటం
చనుచుండఁ గృష్ణపింగళ,తనుఁడై వామనుఁడు నగుచుఁ ♦ దా ముండియునై.

తే. వికటుఁ డౌచుఁ గరాళుఁడై ♦ వితతబలుఁడుఁ
బ్రహ్వభుజుఁడును నగు నంది ♦ రాక్షసేంద్రు
పార్శ్వమునఁ దోఁచి యిట్లని ♦ పలికె భవుని
యనుచరుండౌట శంకలే ♦ కతనిఁ గాంచి;. ౯ 632

క. దనుజేంద్రా! దశవదనా!, వెనుకకుఁ జను మింక నిందు ♦ విషమాక్షుఁడు గౌ
రిని గూడి క్రీడ సల్పెడు, *దనుజులకుౕ రాక్షసులకు ♦ దానవులకునుౕ. ౧౦

క. గరుడులకు భుజంగములకు, గురుబలులౌ యక్షవీర♦కూటమునకు ని
ద్ధరఁ గల్గు భూతతతికి శి,ఖరి యిద్ది యగమ్యముగను ♦ గావింపఁబడెౕ. ౧౧

* దైత్యదానవరక్షసామ్-అనిమూ.

క. మరలుము దుర్బుద్ధీ! యీ, ధరణీధరమందుఁ జాల♦తడవొనరిచినన్
మరణంబు తప్ప; దిప్పుడె, యరిగిన నదిలేకయుండు ♦ నని పల్కుటయున్.

క. ఆనందిమాటలన్ విని, దానవనాథుండు మదిని ♦ దారుణకోపం
బూని [1]కడుఁగుండలములం, గానంబడు కంపమునను ♦ గ్రాలుచు మఱియున్.

క. అరుదుగఁ గన్పడుకోప,స్ఫురణంబున రక్తనేత్ర,♦పూగముఖుండై
సరగునఁ బుష్పకమును దిగి; హారుఁ డెవ్వఁ డటంచుఁ గడున♦హంకారమునన్.

క. గిరిమూలముఁ జేరెను; శం,కరునకు దూరముననుండి ♦ కడుఁ దీవ్రంబై
పరఁగెడుశూలాయుధమును, ధరియించి ద్వితీయహరుఁడె♦తలఁప నితఁ డనన్.

క. అలరారునంది నట ని,ర్మలబుద్ధిఁ జెలంగువాని ♦ రాజధరుని శ్రీ
లలితపదసేవకుని నిమ్ములఁ గాంచి దశాననుండు ♦ మోదము తనరన్. ౧౩౪

క. వానరముఖమున నాతఁడు, కానంబడు టెన్ని మౌర్ఖ్య♦కలితమతియునై
తానపుడు నవ్వఁ బక్కునఁ, [2]బానీయయుతాభ్రమట్లు ♦ పరిహాసమునన్.

క. హరు రెండవతను వనఁగాఁ, బరికీర్తితుఁడై చెలంగి ♦ భగవంతుండై
ధర నొప్పు నంది కోప,స్ఫురణంబున వచ్చియున్న ♦ సురరిపు నతనిన్. ౧౩౫

చ. కనుఁగొని పల్కె నిట్లు; దశ♦కంఠ! దురాత్మక! వానరాకృతిం
గని తగు నన్నుఁ గాంచి మది ♦ గర్వము నొందినవాఁడ వౌటఁ జ
క్కనివిధిఁ జూడ కెందులకుఁ♦గా నిటు నవ్వి పరాభవించితో
[3]ఘనపవిపాతమట్లు ననుఁ ♦ గాంచి ప్రహాసము చేసినాఁడవో. ౧౩౬ 642

తే. కనుక మద్వీర్యసంపన్ను ♦ లనుపమాన
మత్సమానతేజస్కులు ♦ మహితశక్తు
లునగు వానరు లిద్ధర♦ణిని ద్వదన్వ
యమును నశియింపఁ జేయ నా♦యభిమతమున. ౧౩౭ 643

క. జనియింతురు; నఖదంష్ట్రా,శనిని నాయుధములుగఁ గొనుచు ♦ లీలమెయిన్ జ
క్కని పోల్కిఁ బోరుసల్పం,గను జాలి పరాక్రమమున ♦ గాఢబలములన్. ౧౩౮

సీ. మనసుపోలిక వేగ♦మునను శైలములట్లుచరియింపఁగనువారు♦చాలియుంద్రు;
వార లొక్కటిగను ♦ జేరి [4]సహామాత్యతనయుండవౌ నీదు♦దర్పబలము
లను,మహోత్సేధంబుఁ♦బనివడివిభజించివిలయమొందఁగఁ జేయఁ♦గలరు;దనుజ!
నిన్ను నిప్పుడె చంప ♦ నేనె చాలుదుఁగాని వధియింపఁగా రాదు♦భగవదాజ్ఞఁ

తే. బూర్వజని స్వీయకర్మస♦మూహమున నె
హతుఁడ వైతివి నీవె యం ♦ చామహాత్ముఁ

---

1 ఇతి నందివచశ్శ్రుత్వా క్రోధా త్కంపితకుండలః-అనిమూ. 2 సతోయ ఇవ తోయదః-అనిమూ. పానీయ మనఁగా జలము. 3 అశనీపాతసంకాశ మపహాసం ప్రముక్తవాన్-అనిమూ. 4 తే తవ ప్రబలం దర్ప ముత్సేధం చ పృథగ్విధమ్-అనిమూ.

డై నందివచించిన ♦ నపుడె దేవ
దుందుభులు మ్రోసె సుమవృష్టి ♦ తోఁచె నపుడు. ౨౧ 645

చ. వరబలుఁ డాదశాననుఁడు ♦ వర్షము పుష్పమయంబుగాఁగ నం
బరముననుండి యుప్పతిల ♦ వారక దుందుభు లెల్ల మ్రోఁగ శం
కరపదభక్తువాక్యము త♦గం గుదియింపఁగ వాని నెల్లఁ గా
వరమున లెక్కచేయకయె ♦ పర్వతముల్ వడిఁ జేరి యిట్లనున్. ౨౨ 646

తే. గోపతీ! పుష్పకవిమాన ♦ మిాపగిదిగఁ, బోవకుండఁగఁ జేసె నీ♦భూధరంబు
కారణం బేమొ దానికై ♦ గడఁగి దీనిఁ, బెల్లగించెదఁ జూడుమ♦దీవ్వర్యమిచట.

క. అనుదినము శంకరుం డీ,ఘనగిరిపయి నేప్రభావ♦కలితుండయి కే
ళిని సల్పునో రాజువలెన్, గనఁ డిదె సాధ్వసము చెంతఁ ♦ గలదనియాత్మన్.

క. కనుఁగాక దాని నిఁకమిాఁ,ద ననుచు నీరీతిఁ బల్కి ♦ దశకంఠుండున్
దనబాహువులం ద్రిప్పుచుఁ, జొనిపెన్ భూధరముక్రింద ♦ శూరత పొంగన్.

చ. కరముల నిట్లు చొప్పఱిచి ♦ క్ష్మాధరవర్యముఁ దూఁగునట్లు ని
ర్భరతరశక్తిఁ జేసె; గురు♦పర్వత మయ్యది యట్టె లేచి య
త్తరుణమునన్ వడంకె నిటు ♦ ధాత్రిధరంబు వడంక నద్ది మం
దిరముగనుండుశంకరుని ♦ దేవవిభున్ భజియించునిర్జరుల్. ౨౫ 650

క. పరికంపించిరి; శివునుం,దరి పార్వతి పర్వతంబు ♦ తత్తఱ[1]పడుచోఁ
గరము భయంపడి వడఁకుచు, హరుఁగాఁగిటఁ జేర్చెఁదానె♦యాతురమొప్పన్.

చ. తనసతి సత్వరంబుగను ♦ దన్నిటు గాఁగిటఁ జేర్ప శంకరుం
డనఘుఁడు దానికారణము ♦ నాత్మ నెఱింగెను సర్వవేత్త కా
వునఁ గడు నవ్వుచున్ దనుజ♦భూరిపరాక్రమ మెల్లఁ గాంచి చ
క్కనియొకయాటరీతిగ ము♦ఖంబున సుస్మిత ముంకురింపఁగన్. ౨౬ 652

మ. చరణాంగుష్ఠముచే విలాసముగ నా♦క్ష్మాభృద్వ్రతంసంబు ను
ర్వరఁ జేరన్ వడి నొత్తఁ బీడితములై ♦ రక్షోభుజంబుల్ ధరా
ధరవర్యంబు పయిం బడంగ ధరణీ♦ధాత్రీధ్రమధ్యస్థలిన్
బరమార్తిం గనె; దానవేంద్రసచివ♦వ్రాతంబు లశ్లాటకున్. ౨౮ 653

చ. మనముల విస్మయంబుఁ గని ♦ మాఱు వచింపఁగ నోడియుండి; రా
దనుజవరుండు రోషమునఁ ♦ దత్కృతదోఃపరిపీడనంబునన్
గనలి మహావిరావమును ♦ గ్రన్నఁ జేసెఁ ద్రిలోకముల్ చలిం
చెను దదుదీరితధ్వనికిఁ; ♦ జేడ్పడి మానవు లెల్ల నత్తఱిన్. ౨౯ 654

క. ధ్వనియిది యెటు గల్గెనో యని, మనముల భీతిల్లి లోక♦మండలివిలయం
బని తలఁచిరి దేవత లా,ధ్వనిచే సంక్షుబ్ధు లగుచుఁ ♦ దమమార్గములన్. 30

1 'పడుచోఁ' అనుపదమునందుఁగల 'చో' అనునక్షరము గాయత్రియిరువదిరెండవ యక్షరము.

క. చని రప్పుడె పయనంబై; [[1]ఘనపర్వతరాజి పగిలెఁ ♦ గరులార్తిని గ
ర్జనము లొనర్చెను బలుమరు, వనహానసత్వములు గల్గు♦నట్టి ప్రముఖుల్‌.

తే. పెక్కుపర్యాయములు ధ్వనుల్ ♦ పిక్కటిల్ల
నార్చె రిది యేమి ప్రళయమో ♦ యంచు జలధు
లట్టె కలఁగె వసుంధర ♦ యతిశయముగ
వడఁకె; నాగగంధర్వులు ♦ భయము మిగుల. ౩౨ 657

క. చనువార లట్టె నిలిచిరి;] [2]దనుజేంద్రామాత్యు లెల్ల ♦ దారుణకులిశం
బునఁ బిండిచేయు విలయం, బని తలఁచిరి త్రోవలందు ♦ నరుగుచు భీతిన్. ౩౩

క. సురనాథప్రభృతులు మో,దరహితులై నిల్చి; రంతఁ ♦ దధ్వని విద్యా
ధరులును సిద్ధులు యక్షో,త్కరపూజ్యులు వినుచు నేమి♦ధ్వనియిదియనుచున్.

తే. వెఱఁగుపడి; రంత దానవ♦వీరుమంత్రు, లార్చుచున్నవిభుం గాంచి♦యభవునీల
కంఠునిం బార్వతీపతిఁ ♦ గరము తృప్తి, నందఁజేయుమహాదేవుఁ♦డతఁడెదిక్కు.

క. శరణం బతఁడే యొరుఁ డొ,క్కరుఁ డీయిల లేఁడు నతులఁ ♦ గరుణారాశిన్
బురహరు నలరింపుము స్తుతి,వరముల దిక్కీవె యనుచుఁ ♦ బలుకుము రాజా!,

క. కరుణానీరధి కావునఁ, బరితుష్టుండగుచు నిన్నుఁ ♦ బాలించు ననన్;
బరికించి వారిపల్కులఁ, బరిపూర్ణ వృషధ్వజున్ స్వ♦భావమహితునిన్. ౩౬

సీ. సామమంత్రంబుల ♦ సాధునుతిప్రతతులను నుతించుచుఁ ♦ బలుకులనె న[లోగి
మస్కరించుచుఁ గృపా♦మహితాత్మ! కావవేయనుచు నార్చుచునున్న♦[3]యబ్దము
వేయి గతించె; నీ♦విధమున నలరింప నంప్రహృష్టుండయి ♦ శంకరుండు
శైలాగ్రముననుండి ♦ చరణపద్మాంగుష్ఠమును లేవనెత్తి యా♦దనుజబాహు

ఆ. వులకుఁ బీడమాన్చి ♦ పలికె; శ్రీరాఘవా!, దశవదనుని గాంచి♦తమిని బొంది
నాఁడ నీవిషయము♦నన్ [4]నీదువీర్యశౌం,డీర్యములకు మదిని ♦ నేను మెచ్చి.

క. కరుణన్ నినుఁ గాపాడితి, ధరణీధర మాక్రమింపఁ ♦ దత్పీడ నిరం
తరమున్ ధ్వనిచేసితి భీ,కరముగ; లోకత్రయంబు ♦ కలగుండుపడన్. ౩౯

క. ధ్వనియొనరించితి వీలో,కనిచయముల్ మాఱుమ్రోయఁ♦గా భీతిల్లం
గను జేసితి వక్కారణ,మున వీరా! రావణాహ్వ♦మున నికమీఁదన్. ౪౦

క. ధర వర్ధిల్లుము; దేవా,సురయక్షులు మఱియు జగతి ♦ శోభిలు నితరుల్
పరికీర్తింతురు రాక్షస,వర! నిను రావణుఁడునాఁగ ♦ వర్ధిలుపేరన్. ౪౧ 666

---

1 ఇందధికపాఠశ్లోకములకు సంఖ్యవేయఁబడియున్నదని యెఱుంగవలయు. వ్యాఖ్యాశేషం టయే అధికపాఠమనియెఱింగించును. 2 మేనిరే వజ్రనిష్పేషం తస్యామాత్యా యుగక్షయే-అనిమూ. 3 సంవత్సరసహస్రం తు రుదతో రక్షసో గతమ్-అనిమూ. 4 ప్రీతోఽస్మి తవ వీర్యాచ్చ శౌండీర్యాచ్చ దశానన-అనిమూ. శౌండీర్యాత్ ధైర్యాత్-అనివ్యాఖ్య.

తే. లోకరావణుఁడవు నీవు ♦ నీకరణిని, శబ్దమొనరించువార లి♦జ్జగతి లేరు;
నాయనుజ్ఞను బొంది దా♦నవవరేణ్య!, కోరినట్టులు చనవయ్య ♦ భూరిగతిని.
చ. అని యిటు శంకరుండు ప్రియ♦మారఁగఁ బల్కఁగ నాలకించి యి
ట్లనియెను దేవదేవ! కరు♦ణాకర! ప్రీతుఁడ వైతివేని నా
కును వరమిమ్ము నిన్నిపుడు ♦ కోరెద నిర్జరరాక్షసాళిచే
దనుజులచేత గుహ్యకవి♦తానముచే నురగాళిచేతనుం. ౬౪ 668
తే. [1]మఱియు గంధర్వవితతిచే ♦ మహితబలులు
నెవరొ యవ్వారిచే నని ♦ [2]నిటు వధింపఁ
బడక యుండఁగవలయు నా♦పల్కు దీని
సార్థకము చేయవయ్య మ♦హాత్మ! దేవ!, ౬౫ 669
చ. మనుజుల లెక్కచేయ నొక♦మాడ్కిని నాకును భక్ష్యులౌట వా
రనిమొన నిల్వలేరు విబ♦లాంగులు వారలు; బ్రహ్మ నాకు ని
చ్చెను జిరకాలముం బ్రదుక ♦ శ్రీగళ! కొంత గతించె దాన నిం
కను జిరకాలముం బ్రదుకఁ♦గాఁ దగుఁ గాన గతంబు నాయువుం. ౬౬
తే. మరల దయచేయవయ్య! యు♦మాధవా! త్వ
దీయశస్త్రమునా విని ♦ యాయుమేశుఁ
డాత్మఖడ్గముఁ జంద్రహా♦సాహ్వయము నొ
సంగె గతమైన యాయు వొ♦సంగె మఱియు. ౬౭ 671
చ. హరుఁడు వచించె నిట్టులు మ♦హాస్త్రము దీని నవజ్ఞ చేయకే
నిరతము చూడవయ్య! మది ♦ నిల్వక దీని నవజ్ఞ చేయ మా
పరిసరసీమఁ జేరు నిది ♦ పర్వన సంశయ మింత లేదు; నా
సురరిపునాయకుండు రిపు♦సూదనుఁ డాహరుఁ డిట్లు తానుగం. ౬౮ 672
తే. ఆహ్వయము రావణుం డని ♦ యాదరమునఁ
బెట్ట సంతోష మింపొంద ♦ నట్టె లేచి
శంకరునకు నమస్కార♦సమితిఁ జేసి
పుష్పకం బెక్కి చనియెను ♦ భూమిఁ దిరుగ. ౬౯ 673
చ. ధరణిఁ జరించుచుం గడఁగి ♦ దానవనాథుఁడు రావణుండు భూ
వరులకు విక్రమాఢ్యులకు ♦ బాహుబలంబున బాధఁ గూర్చుచుం
దిరిగెను స్వేచ్ఛ దిక్కుల వి♦దిక్కుల; నంతట యుద్ధదుర్మదుల్
నిరుపమతేజులైన ధర♦ణీపులు కొందఱు శౌర్యమొప్పఁగం. ౭౦ 674
ఉ. ఆతనియాజ్ఞ మీఱి సుభ♦టాదులతో నశియించి రంతటం
భూతలనాథు లింగితము ♦ పోల నెఱింగినవారు కొంద ఱా

---

1 రాక్షసైర్గుహ్యకైర్నాగైర్యే చాన్యే బలవత్తరాః-అనిమూ. 2 ఇటు వధింపఁబడక యుండఁగవలయు=అనఁగా నిట్లు కొట్టఁబడకుండునట్లుగా ననిభావము.

ధాత్రృవరై కగర్వితుని ♦ దానవు దుర్జయుగా నెఱింగి *స
చ్చేతము గల్గు వృద్ధులు వ♦చించినచొప్పున న్యాయరీతిగన్. ౫౧ 675

తే. ఓడితిమి నీకు మేముని ♦ యొప్పఁ బలికి
దర్పబలయుక్తు గర్వితు ♦ దనుజపతిని
సాగనంపించి రానున్న♦చావు నెట్లొ
యుక్తిఁ దప్పించుకొని ముని ♦ రోరఘువర !. ౫౨ 676

పదునాఱవ సర్గము సంపూర్ణము,

---

౧౭ - వ సర్గము.

వేదవతిచరిత్రము.

క. విను మవల రామచంద్రా!, ఘనభుజుఁ డా దనుజవరుఁడు ♦ క్ష్మాతలమున నెం
దును స్వేచ్ఛగాఁ జరించుచు, వన మాహిమగిరికిఁ జెంత ♦ భాసిలుచుండన్.౧

క. వనసుమనోజ్ఞతఁ గన్గొనఁ,గ నిచ్చలుం గోరుచుండెఁ ♦ గావున విహరిం
చెను; రావణుండు నవ్వన,మునఁ గృష్ణాజినము జడలఁ ♦ బొంకముమీఱన్.

క. ధరియించి మౌనివృత్తిని, గరము విరాజిల్లుచుం బ్ర♦కాశించెడు ని
ర్జరనారిపోలెఁ దేజ,స్స్ఫురణంబున మెఱయుచున్న ♦ శుభతమఁ గన్యన్. ౩

క. కనుఁగొనియె; రూపవిభవం,బున నొప్పుచు సువ్రతంబుఁ ♦ బూనిన యాక
న్యను జూచి చక్క నవ్వుచు, మనసిజశరవిద్ధుఁ డగుచు♦మఱి మోహమునన్.

తే. చిత్త మెంతయుఁ గలఁగినఁ ♦ జేరి యిట్లు
పలికె; నోమంగళాలయా ! ♦ భవదనూన
యౌవనమున కనర్హమౌ♦నట్టు లిట్లు
వనిఁ బ్రవర్తించుచున్నావు ♦ వనిత ! తగునె. ౩౫ 681

చ. కనుఁగొన నద్భుతం బగుచుఁ ♦ గ్రాలును దాపకరూప మిట్టిదా
తనువున కీతపోనియతి ♦ దారుణమై తగుయుక్త మెవ్విధం
బునఁ దలపోసినం దగదు♦పో; లలనామణి! నీదురూపముం
గన నుపమానశూన్యమయి ♦ కాంతముగాఁ దనరారుఁ జుమ్మిలన్. ౪౫ 682

క. కామోన్మాదకరంబుగ, నీమానితరూపవిభవ ♦ మెల్ల నరులకున్
గామిని! గన్పడియెడుఁ గద, యీమాడ్కిఁ దపంబుచేయు♦టెట్లు తగునో.

తే. వయసు చెల్లినవారి కి♦వ్విధమునఁ దప
మానుపద్ధతి నియతంబె ♦ యౌను గాని

---

* అపరే దుర్జయం రక్షో జానంతః ప్రాజ్ఞసమ్మతాః-అనిమూ.

నిన్నుఁ బోలినతరుణుల ♦ కెన్నఁదగదు;
తండ్రి యెవ్వఁడు నినుఁ బిల్చుఁ ♦ దనయ యనుచు. ౫ 684

చ. అనుపమమంగళాంగి! యఘ ♦ మంటదు నీమదియందుఁ జక్కనై
కనఁబడు నీమొగంబు, నినుఁ ♦ గాంతనుగా విధిఁ బొందె యెవ్వఁడో
తనువిభవంబుఁ గొల్లగొనుఁ ♦ దత్పురుషుండె ధరిత్రిఁ బుణ్యభా
క్కని వచియింప నందియము ♦ లారయఁ గన్పడకున్న విత్తఱిన్. ౬ 685

క. నినుఁ గూర్చి ప్రశ్న మివ్విధ,మునఁ జేసెడునాకు సర్వ♦మును దెల్పు శ్రమం
బనయం బిది యేమిటికో, విన వేడుక యయ్యె ననుచు ♦ వివరింపంగన్. ౬౻

చ. దనుజవరేణ్యప్రశ్నమును ♦ దత్తరుణీమణి సద్యశంబునుం
గనినమహోత్సురాలు విని ♦ కన్యకగావున సాధుశీలయై
వినుతతపంబె చారుతర♦విత్తముగాఁ గల యామె యాతనిం
గని విధి నాతిథేయమును ♦ గ్రక్కునఁ దా నొనరించి యిట్లనున్. ౭౻ 687

సీ. బ్రహ్మర్షియై మహా♦ప్రభగల్గి శ్రీమంతుఁడై బృహస్పతికిఁ బ్రి♦యాత్మజుఁడయి
మతివిభూతిని బృహ♦స్పతితో సమానుఁడై తగుకుశధ్వజునకుఁ ♦ దనయ నేను
మహితాత్ముఁడై వేద♦మంత్రముల్ సంతతంబు జపించునాకుశ♦ధ్వజున కొకట
వాఙ్మయకన్యనై ♦ ప్రభవిల్లితిని గాన నను వేదవతి యని ♦ ఘనుఁడతండు

తే. పిలిచె; నంతట దేవమ♦ర్త్యులును యక్ష
గరుడ, గంధర్వ, రాక్షసు ♦ లురగపతులు
వచ్చి నాతండ్రిఁ గాంచి యీ♦వారిజాక్షి
గోరి వచ్చితి మిమ్ము మా♦కుం దరుణిగ. ౧౦౻ 688

చ. అని వచియింప నాజనకుఁ ♦ డాసురనాయక! నన్ను నీయకే
పనిచెను, దానికారణముఁ ♦ బల్కెదఁ జక్కఁగ నాలకింపు; నా
జనకున కాయమర్త్యపతి ♦ చక్రియె యల్లుఁడు కాఁదగున్ మఱో
క్కనికి నొసంగఁ జాల నిఁకఁ ♦ గన్యక నన్నతలంపు రాజిలున్. ౧౨ 689

క. కనుకనె లోకత్రయపతి, వనజాక్షుండైన చక్రి ♦ వరియించును నా
తనయామణి నను నాశయ,మును బూనియొయొరునకీయఁ♦బూనకయతఁడున్.

తే. ధర్మమతిగాన విష్ణునిఁ ♦ దలఁచుచుండె;
నద్ది విని బలదర్పితుం♦డై సురారి
పతియునగు దంభుఁడనువాఁడు ♦ పరమకోప
పరవశుండయ్యెఁ; గానఁ బా♦పమతి యతఁడు. ౧౩౻ 691

క. జనకుఁడు నిద్రింపఁగ నా,దనుజుఁడు నడిరేయి వచ్చి ♦ దారుణపాపం
బునకుం బాల్పడి చంపెను;, దనపతి మృతినొంద నాదు ♦ తల్లివగచుచున్. ౧౮

వ. తనవిభు నార్తనాదములు ♦ తద్దయు మ్రోయఁగఁ గౌఁగిలించుకొం
చనుపమపుణ్యరాశియయి ♦ యగ్నిని జొచ్చి త్యజించె దేహ; మా

జనకునివాంఛ యల్లునిగఁ ♦ జక్రిని గాంచుటయే గదా యటం
చును మదిలోఁ దలంచి యది♦నూనృతమై తగునట్లుచేయఁగన్. ౧౪ 693

క. దనుజవిభూ! మది నెంచితి, జనకుఁడు స్మృతిఁ జెందఁ గాంచి ♦ స్వాంతాభీష్టం
బును దీర్పఁజాల కివ్విధ,మునఁ జచ్చె, గదా యటంచుఁ ♦ బొగులుచు నేనున్.

క. [స్మృతిచెందిన నేమాయెను, బితృకాంక్షను దీర్పఁజనును♦ బ్రియము వ ననుచున్]
హితశపథం బొనరించుచుఁ, జ్యుతిలేనితపం బొనర్పఁ ♦ జొచ్చితి నిందున్. ౧౬

క. పలికితి నావృత్తాంతముఁ, గలిగిన యంతయును నీకుఁ ♦ గ్రవ్యాదవిభూ!
తలఁపఁగ నారాయణుఁడే, చెలఁగం దగు భర్తయగుచు ♦ క్షితిపయి నాకున్.

క. పురుషోత్తమునకు నే సతి, నరయఁగ నింకొకఁడు భర్త ♦ యగువాఁడు మనో
హరుఁడు జగంబున లేఁ డిది, స్థిరమగు; నారాయణుని బ♦తిం బడయంగన్. ౧౮

క. ఘోరంబగు నియమంబును, నీరీతిం బూనియుందు ♦ నిచటఁ బులస్త్య
శ్రీరాజదన్వయోద్భవ!, యోరాజా! నేను నిన్ను ♦ నొగి నెఱుఁగుదుఁ జూ.

క. జగముల మూఁడింటను జక్కఁగ సాగెడువార్త లెల్లఁ ♦ గాంతు మదిని నేఁ
బొగడొందుతపోబలమున, ఖగవాహనుదివ్యపాద♦కమలనుభక్తిన్. ౧౯ 699

చ. అన విని పంక్తికంఠుఁడు మ♦హావ్రత మూనిన కన్య నామెనుం
గనుఁగొని పుష్పకంబు డిగి ♦ కామశరవ్రజపీడితాత్ముఁడై
యనియె; మృగాక్షి! చారుకటి♦హారిణి! నీకివు డిట్టిబుద్ధి క
ల్గను గతమేమి యం చెదఁ ద♦లంపఁగ గర్వితవంచుఁ దోఁచెడిన్. ౨౧ 700

తే. వయసుచెల్లినవారికే ♦ వఱలుఁ బుణ్య,సంచయము ప్రౌఢవయసున♦మించువారి
కర్భకులకుఁ బ్రకాశింప ♦ దనులసుగుణ,సంయుతవు నీవుపల్కఁగాఁ♦జను నెయిట్లు.

క. భువనత్రయసుందరివం,చు వినుతి చేయంగ గుచుల ♦ శోభిలుభీరూ!
ప్రవిమలయౌవన మిత్తఱి,ని వఱలు నీకెంతొ కాంతి♦నిం గూర్చునదై. ౨౨

క. నే నన లంకాపతినై, దానవులకు విభుఁడ నగుచు ♦ దశవదనుఁ డనం
గా నొప్పువాఁడ యశముల,చే నిత్యము వెలయువాఁడ ♦ శ్రీనిలయాంగీ!. ౨౩

చ. కనుకనె నాకు భార్యవయి ♦ కాంక్షలు తీఱఁగ సర్వభోగముల్
మనమున కెక్కఁ బొందుము; స♦మస్తజగత్పతి విష్ణువంచు నీ
వనితివి గాదె యేని నివు ♦ డాతఁడు వీర్యమునం దపంబునన్
ఘనబలభోగజాలములఁ ♦ గాఁడు సమానుఁడు నాకు సుందరీ!. ౨౪ 704

క. కోరితి వాతని నేలొకో;, భీరూ! నా నాలకించి ♦ వేదవతి మహో
ధీరాజిత, యిట్లనకుమ, యోరాక్షసరాజ! యనుచు ♦ నొప్పుగఁ బలికెన్. ౨౫

సీ. ఎల్లెడ వ్యాపించి ♦ యెల్లలోకములకు నధిపతియయి విను♦తార్చితాంఘ్రి
పంకజుండయి, యొప్పు♦పద్మాక్షునిన్ నీవు దక్కఁగా మతిమంతుఁ ♦ డొక్కఁడైన

నవమానపఱచు నే;♦యని వేదవతి పల్క నాగ్రహంబున దశా♦స్యాసు రేంద్రుఁ
డాత్మకరంబున ♦ నాకన్యభవ్యమూర్ధజములఁ బట్టె; న♦ద్దనుజుఁ డిట్లు

ఆ. తనదుమూర్ధజములఁ ♦ దాఁకిన నోర్వక
వేదవతియుఁ గ్రోధ♦వివశ యగుచు
నంతదాఁకఁ ద్రెంపె ♦ నాత్మకరంబున
[1]నామె హస్త ముజ్జ్వ♦లాసియట్లు. ౨౮౫ 706

క. మెఱయుచుఁ గేశంబుల నా,తఱి రెండుగఁ జేసె; నంత ♦ దారుణరోషం
బఱిముఱి వృద్ధిం బొందఁగఁ, గఱకునిశాచరుని వానిఁ ♦ గాల్చువిధమునన్.

తే. అగ్నిఁ బ్రణయించి దేహంబు ♦ నందు వేల్వ
నిశ్చయము చేసికొని మ్రోల ♦ నిల్చియున్న
యతని కిట్లని పల్కె; నో♦యసుర! మూర్ఖ!
యోయనార్యా! మనంబున ♦ నొప్పు మాని. ౩౦౫ 708

క. ననునవమానించితి నిం,కను నే బ్రదుకంగ నెంచఁ ♦ గనుక నిచట నీ
వును జూచుచుండఁ జొచ్చెద, ననలునిఁ; బాపాత్మ! ఁడవగు ♦ నసురా! నీచేన్.

క. ఏకారణమున నవమతి, నీకరణిం బొందితినొ మ♦హీస్థలి నిచటన్
నీకంతలుంతనార్థం,బై కడువడిఁ బుట్టుదాన ♦ నసురా! మరలన్. ౩౭ 710

ఆ. నెలఁతచేతఁ బాప♦నిశ్చయుండై తగు,నట్టి పురుషుఁ డంత♦మందునట్లు
చేయఁబడుట శక్య♦మే యెడలను గాదు, శాప మిచ్చి నిన్నుఁ ♦ జంపఁ జనును

[2]క. ఘనతప మెల్ల నశించును;, విను మూర్ఖా! నేను మిగుల ♦ విధిఁ జేయుతపం
బును, దత్తము హుతమునునయి,తన రెడువుణ్యంబునుంత♦తగియుండినచోన్.

క. దానిబలంబున ధర్మం, బూనినమహనీయునకు మ♦హోత్తమునకు నే
మానితవృత్తి నెసంగెడు, మానసమున నలరుసుగుణ♦మండితసుతనై. ౩౮

క. జనియింతు నయోనిజనై, యని శపథం బొప్పఁ జేసి ♦ యతిశయముగ మం
డినజ్వాలనుఁ జొచ్చె దేవత, లనూనసుమరాశివృష్టి ♦ నాసాధ్విపయిన్. ౩౮౫

క. కురిపించిరి ముదమున నం,బరతలమునునుండి; [యంత ♦ భామామణియున్
మరలం బుట్టెను లంకా,పరిసరమునఁ బంకజమునఁ ♦ బద్మసమభయై. ౩౯౫

చ. దనుజవిభుండు దాఁ గొనియెఁ ♦ దత్కమలంబును బూర్వరీతి నం
దనుపమరీతి నొప్పు హరి♦ణాక్షిని గాంచి సరోజగర్భమో
యనఁదగు కాంతిచే నలరు ♦ నోర! యిదంచు గ్రహించి యింటికిం
జని సచివోత్తమా! యిదిగొ ♦ చక్కనిలేమ యటంచుఁ జూపినన్. ౩౭ 716

క. తరుణీలక్షణములయం,తరములఁ జక్కఁగ నెఱుంగు ♦ దనుజవరుం డా

1 అసి ర్యాభత్యా కర స్తస్యాః-అని మూ. 2 శాపేత్త్వయి మయోత్సృష్టే తపసశ్చ వ్యయో
భవేత్-అని మూ.

తరుణిం గని దశవదనునిఁ, బరికించి వచించె; దనుజ♦వర్యా! వినుమా!. ౩౯

తే. ఇట్టి సుశ్రోణియే నీదు ♦ నింట నున్న
మృతిని గల్పించు; నన విని ♦ యింతినవుడె
యర్ణవంబున వైచె నా♦యన్నుమిన్న
ధరణినిం బొంది జనకుఁ డ♦ధ్వర మొనర్ప. ౩౮ 718

క. హాలముఖమున దున్నఁగ నా,యిలనుండియె పైకి లేచె ♦ నీసుదతియె భూ
పలలామునడగు జనకున, కిలాధిపా! పుత్త్రి యనఁగ ♦ నెసఁగెం జుమ్మా!. ౪౦

క. వనితామణి యామెయె నీ, కనువగు భార్యగఁ జెలంగె ♦ నామె కమల, నీ
వును విష్ణుమూర్తి వగుదువు, సనాతనుఁడ వీవు రామ♦చంద్రా! వినుమా!.

మ. మును తా వాని వధింతునన్నశపథం♦బుం దీర్పఁగా నెంచి యా
వనితారత్న మమానుషం బగుచు దే♦వస్తుత్యమా త్వద్బలం
బును న్యాయంబుగ నాశ్రయించి క్షితిభృ♦ద్భూపాభ నారావణున్
మును క్రోధంబునఁ జంపియున్న యతనిన్ ♦ బోకార్చెఁ జూ! రాఘవా!.

ఆ. ఇట్లు మరల మరల ♦ నీమహాభాగ వే,దవతి మర్త్యలోక♦ధామమందు
జనిని గాంచఁగలదు ♦ సాధుహాలాననో,త్కృష్టభూమియందు ♦ నిద్ధరీతి. ౪౨

క. అనలశిఖోపమయై మే,దినిఁ బుట్టంగలదు సుమ్ము; ♦ దేవనుతా! యా
వనితయె కృతయుగమున నొ,ప్పెను జక్కనియాహ్వయమున♦వేదవతియనన్.

క. దనుజుని వానిం జంపం,గను త్రేతాయుగమునందుఁ ♦ గలిగె మహాత్ముం
డన నొప్పు జనకునన్వయ,మున సీత యనంగ భూప♦ముఖ్యా! రామా!. ౪౩

క. సీతాముఖమునఁ బుట్టుట, సీత యనం బిల్చిరెల్ల ♦ క్షితిజనులు జగ
ద్వాఖ్యాతచరిత్రగ, సీతయుఁ జెలువొందెఁ జుమ్ము ♦ శ్రీరఘురామా!. ౪౪

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

రావణుఁడు మరుత్తుయజ్ఞమును బాడుచేయుట.

చ. అనలునియందు వేదవతి ♦ యవ్విధిఁ జొచ్చిన రావణుండు చ
య్యనఁ జనియెన్ విమానవర ♦ మాకృతి నెక్కి యనంతఁ గ్రుమ్మరన్;
*జనుచు నుశీరబీజ మన ♦ త్క్మాలలనాతిలకంబు నాఁగ నొ
ప్పిన యొకదేశమందు సుర♦బృందము గూడి యజించుభూపతిన్. ౧ 726

క. కనియె మరుత్తనువానిని, దనుజేంద్రుం; డంత నచట ♦ ధరణీసురదే
వనిచయములతో ధర్మము,ల నెఱింగిన బ్రహ్మమాని ♦ లలితపథమునన్. ౨

---

* ఉశీరబీజ మాసాద్య-అనిమూ. ఉశీరబీజమితి దేశనామ-అనివ్యాఖ్య.

క. సురగురువునకుఁ దమ్ముం, డురునియమసమన్వితుండు ♦ హుతవహ తేజ
స్స్ఫురితుఁడు సంవర్తుం డ,ధ్వరమును జేయించుచుండెఁ ♦ దా నధిపతియై. 3

చ. దనుజునిరాకఁ గాంచి వర♦దానముచే నని దుర్జయుండు గా
వున నమరంబు గూడదని ♦ భూరిభయంబున వానిఁ గాంచ కో
య్యనఁ దమ కిచ్చవచ్చినటు ♦ లత్తఱిఁ దాల్చిరి రూపముల్, తముం
గనుఁగొనరానియట్లు; సుర♦కాంతుఁడు తాల్చె మయూరరూపముల్. ౪ 729

క. సమవర్తియు వాయసరూ,పముఁ దాల్చెను దొండయట్లు ♦ పరఁగెఁ గుబేరుం
డు మహితహంసాకృతిఁ బా,శముఁ దాల్చిన దిగ్విభుండు ♦ సరగునఁ బూనెన్.

సీ. తక్కిన దేవత ♦ లొక్కొక్కరూపంబుఁ దాల్చి; రంతట మహా♦దనుజుఁ డాతఁ
డశుచియౌ సారమే♦యంబుఁ జొచ్చినయట్లుయజ్ఞవాటముఁజొచ్చె♦నరినిషూద
నా! రాఘవా! దేవ♦తారివిభుం డట్లు చొరఁబడి యటనున్న ♦ క్షోణివిభునిఁ
గనుఁగొని నాకు సం♦గరభిక్ష నిమ్ము లేకున్న నోడితి నని ♦ యొప్పఁ దప్పి

తే. చెప్పుమా; యన్న నమ్మరు ♦ త్తప్పు డతనిఁ
గాంచి నీ వెవ్వఁడ వని ప్ర♦శ్నించె నవల
నపరిహాసంబుగాఁ బల్కె ♦ జంభభేది
వైరి; భూపాలకా! నీవు ♦ భయములేక. ౬ 731

క. ఆదర మింతయు లేకయె, నాదర్పము తెలియ కే ధ♦నపతి కరయఁగా
సోదరుఁడనైన రావణుఁ,గాఁ దెలియక నన్నుఁ బల్కు ♦ గర్వితు నిన్నున్.౭4

క. కనుఁగొని ప్రీతుఁడ నైతిని;, వినుమీ ముజ్జగములందు ♦ విక్రమమున న
న్నను మార్కొని యుపజయముం, గనఁ జేసి విమాన మిద్దీ ♦ గైకొను నన్నున్.

క. తెలియనినాఁ డెవ్వండేఁ, గలఁడే నీ వొక్కరుఁడవు ♦ గాక మఱియు నా
బల మెఱుఁగనివాఁ డుండునె;, పలికితి వెటు లనెడుదనుజ♦పాలకు నతనిన్.

క. కనుఁగొని మరుత్తు వవు డి,ట్లనియెను; నీకంటెఁ బెద్ద♦యగు విత్తవిభుం
డని నోడె నీవు మార్కొనఁ, గను ధన్యుఁడ వీవె కావె ♦ క్రవ్యాదవరా!. ౧౧

క. కలఁడే నీకుం దుల్యుఁడు, గలఁడే శ్లాఘ్యుండు ముజ్జ♦గంబుల [వినుమి
మ్ములధర్మము చెడ నడపిన, యలఘుక్రియ శ్లాఘ్య మెట్టు ♦ లగు దనుజేంద్రా!.

క. జనములు మెత్తురె దానిన్, గన లోభముతోఁ జెలంగు♦కార్యమ్ము జగం
బున శ్లాఘ్య మెట్టు లగు, దు,ర్జను లొనరుచు నట్లు జ్యేష్ఠు♦సహజునినని లోన్.

ఆ. పాఱఁదోలి జయము ♦ పాటించి శ్లాఘించు,కొనెద వేల?] పూర్వ♦జనిని నీవు
దోషరహిత మగుచుఁ ♦ దోఁచెడు ధర్మముల్, చేసి సద్వరములఁ♦జెందితి వని.

క. వినియుంటిని, నీ విప్పుడు, ధనదుని సోదరుని నోర్చి ♦ తత్పుష్పకముఁ
గొనినాఁడ నంచుఁ బల్కితి, వసయము గడ యత్రుతంబె ♦ యగునిది నాచేన్.

చ. నిలువుము కొంతసేపిచట ♦ నేఁ జనుదెంచెద నన్నుఁ దాఁకి దో
ర్బలమునఁ బోరి యోకుమతి! ♦ ప్రాణయుతిన్ మరలన్ గృహంబునం
గలపరివారముం గనఁగ ♦ గాఢగతిం జనలేవు, సాయకం
బుల శితభర్మపుంఖముల ♦ భూరిగతిం బరఁగించి నిన్ననిన్. ౧౪ 740

క. పనిపెప యముప్రోలికి నం,చనుపమకోపంబు నొంది ♦ యంతటఁ జాపం
బును దాల్చి సాయకంబుల, ధనువున సంధించి రణము ♦ దానవుఁ డొసఁగెన్. ౧౫

క. ఒనరించు కౌతుకంబునఁ, జనుచుండం గాంచి యప్డు ♦ సంవర్తుం డా
తని నడ్డగించి స్నేహం,బునఁ దగు పల్కులను బల్కఁ ♦ బూనె నియతిచేన్.

క. మునిపతి యాటను నెమ్మన, మున నధ్వరధర్మ మెంచి ♦ భూపతి నతనిం
గని నావాక్యము వినఁదగు, నని యెంచితివేని యుద్ధ ♦ మర్హం బెటులౌ. ౧౬

క. సంగర మిత్తతి నీకు నౌ,సంగదు శుభ; మొకటి వినుము ♦ సత్రం బిదియౌ
సంగజహరదైవత మిూ, సంగరదంభమునఁ జక్క ♦ సాగకయున్నన్. ౧౭ 744

క కులమును దహించును; జా, మ్మలఘుమఖవ్రతము చేయు ♦ నతనిమనమునం
గలుగం దగునే క్రోధము, సలుపందగు నయ్య వ్రతియు ♦ సంగర మవనిన్.

చ. అని యొనరించుచో జయము ♦ నందుట సంశయ మెల్లకాలమున్
దనుజుఁ డితండు దుర్జయుఁడు ♦ ధాతృవరంబులఁ గాంచినాఁడు; నా
విని గురు వాక్యమున్ నృపతి♦వీరవరుండగు నమ్మరుత్తు చ
య్యన సశరంబుగాఁ దగు శ♦రాసనవర్యము డించి గ్రక్కునన్. ౧౮ 746

ఆ. వెనుక మరలి వచ్చి ♦ మనము స్వాస్థ్యంబున
నలరఁ గ్రతువు చేయ ♦ నపుడు కడఁగె;
*నంత నాతఁ డోడె ♦ నంచు శుకుండను
దానవుండు దిశలఁ ♦ దారసిల్ల. ౧౯ 747

క. అజితుండగు మారాజే, విజయంబును గాంచె ననుచు ♦ విపులముదమునన్
గజిబిజిగ నార్చె; నంతట, విజయప్రమదంబు చెలఁగ ♦ వేడుక పడుచున్. ౨౦

సీ. యజ్ఞవాటముఁ జొచ్చి♦యందధ్వరముఁ జూడవచ్చియుండినముని♦వరులఁగసిని
భక్షించి వారల ♦ వర్ష్మరక్తంబున సంతృప్తుఁడై పరి♦చరులఁ గూడి
రావణుం డేగె ధ♦రాస్థలిఁ గ్రమ్మర; నంతట వాఁ డేగు ♦ టరసి యింద్ర
ముఖులైన నిర్జర♦ముఖ్యులు తా రూనియున్న రూపంబుల ♦ నొగి వదలుచు
తే. స్వస్వరూపంబులం దాల్చి ♦ వారు తమకుఁ
బ్రాణదానంబు చేసిన♦భంగి నలరు
జంతువులఁ గాంచి యిట్లని; ♦ రంత నింద్రుఁ
డలరి నీలబర్హంబునఁ ♦ జెలఁగు నెమలి. ౨౧ 749

---

* తత స్తం నిర్జితం మత్వా ఘోషయామాస వై శుకః-అని వ్యాఖ్యాత లంగీకరించినపాఠము.'
వై దిః-అనియొకపాఠము కలదు.

చ. కనుఁగొని యిట్లు పల్కె మదిఁ ♦ గ్రాలెడుహర్షమునన్ మయూరమా!
విను ముపకార మీవు కడు ♦ వేడుక ధర్మవిదుండ వౌటఁ జ
క్కనివిధిఁ జేసి తిప్పుడు ఖ♦గప్రముఖుండవు గాన నీకు నె
మ్మనమునఁ బ్రీతి నొందితిని ♦ మామకనేత్రసహస్ర మెంతయున్. ౨౩ 750

క. తనరారఁగలదు బర్హం,బున నీకున్ నేను వర్ష♦మును గురిపింపం
గను బూనఁ బ్రీతిలక్షణ, మనూనమగు సమ్మదంబు ♦ నందఁగలవు నూ!. ౨౪

క. అని నెమిలికి వర మిచ్చెను, గనికరమున దేవనికర♦కాంతుఁడు; రామా!
మును నీల బర్హమే యుం,డెను బర్హికి నిర్జరాఘ♦నేతవరమునన్. ౨౫ 752

తే. చిత్రరీతిగ నవుడు పొ♦ల్చెను; యముండు
తనరు ప్రాగ్వంశమున నిలి♦చిన బలిభుజ
మును గనుంగొని కాకమా! ♦ మనము ప్రీతి
నందె ప్రీతుఁడనైన నే ♦ నాదరమున. ౨౬ 753

క. వినిపింతుఁ బ్రాణు లీజగ,మున నాచే వివిధరోగ♦ములఁ బీడింపం
గనుబడుచునుండు నితరము,లను బోలి విపత్తుఁ గన క♦లరుదువు నీవున్. ౨౭

తే. నేనుఁ బ్రీతుండనైతిని ♦ గాన నీకుఁ,గలుగకుండును రోగముల్ ♦ వలదు శంక
నావరంబున మృతిని గ♦న విఁక నీవు, నరులు చంపినచో మర♦ణంబు గనుదు.

తే. ఇతరరోగాళిచే నీకు ♦ మృత్యు వంట
దింక నాలోకమునను న్న ♦ యెల్ల నరులు
క్షుద్భయార్దితులగువారు ♦ క్షోణి నీవు
చక్క భుజియింపఁ గనుదురు ♦ చాలఁ దృప్తి. ౨౯ 756

తే. కనుక నాలోకమున నున్న ♦ మనుజులకొఱ
కవని నెవ్వారు పిండంబు ♦ లర్థి నిడుదు
రవ్వి నీవు భుజింపంగ ♦ నలరుఁ దృప్తి
యిందుఁ గలవారి కెల్ల న♦హీనరీతి;. ౩౦ 757

క. వరుణుం డంతట గంగా,తరంగిణీతోయములను ♦ దమిఁ గేళుల నా
తురతం గను హంసంబును, బరికించి ఖగేంద్ర! నాదు♦పలుకులు వినుమా!.

ఆ. ప్రీతితోడఁ జెప్ప ♦ నీతఱిఁ బూనితి;, సౌమ్య! నీదు దేహ♦చారువర్ణ
మబ్జమండలాభ ♦ మగుఁ జుమ్ము నీతను,చ్ఛాయ శుద్ధఫేన♦సమతఁ గాంచు.

చ. అనయము నాశరీరమగు ♦ నంబువులం దమి నొంది కాంతమా
తనువు చెలంగ నొప్పుదువు ♦ తద్దయుఁ బ్రీతిని బొందుచుందు వీ
యనువున నాదు ప్రీతిఁ గను ♦ మంచు వచించెను; [1]రామచంద్ర! హం
సనికర మంతకున్ మునువు ♦ చక్కని నీలపుఁజాయ మించఁగన్. ౩౨ 760

1 హంసానాం హి పురా రామ నీలవర్ణ స్సపాండురః-అనిమూ.

సీ. పాండురవర్ణంబు ♦ వరఁగుచుండఁగ నుండె నమలపక్షములు నీ♦లాగ్రసంయు
తములు, భుజాంతర ♦ మమరును బాలతృణాగ్రవర్ణంబుగ; ♦ నంత ధనదుఁ
[1]డద్రిపై నున్నట్టి ♦ యాతొండఁ గనుఁగొని, కనకవర్ణముపోల్కిఁ♦గ్రాలువర్ణ
మిచ్చెద నీకు నే ♦ నెలమి నీశీర్షంబు కనకకాంతిని బొల్చు ♦ ననవరతము
తే. నక్షయంబయి; యీహేమ ♦ మట్టి వర్ణ, మలరునీకును నాప్రీతి♦గలిగియున్న
కారణంబున; నని వర♦గణము వాని, కిచ్చి యజ్ఞోత్సవమునుసం♦తృప్తిమీఱ.
క. వరమునికరుణ నదెట్లో, పరిపూర్తిం గనఁగ రాజు♦పరమాదృతి నా
సురవరులఁ బంప గృహముల, కరిగిరి వారెల్ల వచ్చి♦నట్లు విభీతిన్. ౩౬

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

అనరణ్యరాజు రావణునితోఁ బోరి మడియుట.

చ. దనుజవరేణ్యుఁ డంతట మ♦హాత్ము మరుత్తు జయించినాఁడ నం
చని నొనరించు కోర్కి ని ధ♦రాధిపు లేలుమహాపురంబులం
గనుఁగొనఁ గోరి పోయె; నడి♦గా నిటు పోయి మహీశవర్యులన్
ఘనబలులన్ జలేశసుర♦కాంతసమానులఁ బిల్చి యుద్ధతిన్. ౧ 768
ఆ. యుద్ధభిక్ష నొసఁగుఁ ♦ డోడితి మనియైనఁ
బలుకు డిద్ది నాకుఁ ♦ గలుగు నిశ్చ
యంబు లేకయున్న ♦ నరుగఁడు రావణుఁ
డనుచు, విడువఁ డిట్టు ♦ లనుచుఁ దలఁచి ౨ 764
క. [2]మనమున నిశ్చయ మెట్టులొ, గనుఁడని పలుకంగ; భీతిఁ ♦ గనకుండియుఁ జ
క్కనిబుద్ధి విరాజిల్లియు, ననుపమధర్మంబుఁ దెలియు ♦ నట్లొప్పియునున్. ౩
క. గురుబలము గల్గి యుండియు, ధరణీశ్వరు లెల్లఁ గూడి ♦ తగ నెంచి మహా
వరబలగర్వితుఁ డగుటను, బరికించి పరాజితులమె ♦ బవరమునందున్. ౪ 766
క. అని పలికిరి; [3]దుష్యంతుం, డనురాజును సురథభూవుఁ ♦ డాగాధిగయుల్
ఘనకీర్తి పురూరవసుఁడు, దనుజేంద్రా! యోడితిమని ♦ దగఁ బల్కిరి సూ!.
క. వారల మాని యయోధ్యను, జేరి మహాసురుఁడు శక్రు♦చే రక్షితమా
భూరిసురాలయమట్లు మ,హీరమణసుహేంద్రుచేత ♦ నెసఁగువిభూతిన్. ౬
క. పరిపాలితమై తనరెడు, పురము నయోధ్యాహ్వయంబుఁ ♦ బొడఁ గని దేవే

---

1 కృకలాసం గిరౌ స్థితమ్-అనిముా. 2 తత స్త్వభీరవః ప్రాజ్ఞాః పార్థివా ధర్మనిశ్చయాః, రాజాన స్సుమహాబలాః-అనిముా. 3 దుష్యంత స్సురథో గాధి ర్గయో రాజా పురూరవాః-భిన్న భిన్నకాలవర్తినోఽపి దుష్యంతాదయః స్వస్వకాలే రావణం ప్రతి జితత్వవాదం వదదానా దుక్తవంతః-అనిముా. దుష్యంతాదినామములుగలరాజులు రావణునికాలమందుఁ గూడ నుండిరని తెలియ్యదగు.

శ్వరనమబలు ననరణ్యునిఁ, బరికించి దురంబు నొసఁగు ♦ పార్థివ! యనియెన్.

క. అనిఁ జేయుశక్తి లేదే, ననరణ్యా! యోడినాఁడ ♦ నని పల్కుము; నా
పను పిది యనియు వచించిన, విని పాపాత్ముని సురారి♦వీరునిపలుకుల్. ౮

క. అవమతిఁ గల్గించుటచే,త వడిన్ సంక్రుద్ధుఁ డగుచు ♦ దానవుతో ని
ట్లు వచించెను దనుజేంద్రా!, ప్రవిదారణకాంక్ష నీకుఁ ♦ బరఁగునయేనిన్.

తే. ద్వంద్వయుద్ధం బొసంగితి ♦ త్వరగ నీవు, సపరికరుఁడవు గానిల్వఁ♦జనునుజుమ్ము
సర్వసంసిద్ధుఁడనయి నే ♦ జన్యమునకు, వత్తు నంచని పల్కె నా♦వసుధనేత.

సీ. మునుపె రావణుశౌర్య♦మును వినియుండుట బలవిక్రమంబులఁ♦బ్రబలియున్న
యానరేంద్రునిభటు ♦ లారావణునిఁ జంపువాంఛలఁ బరికర♦వారములను
గైకొని వెడలిరి; ♦ కరు లొక్క పదివేలు తురగముల్ లక్ష స♦త్వరముగాఁగఁ
జను రథంబులు పెక్కు ♦ సంఖ్యభటేంద్రులు పెక్కువేలుగనొప్పి♦యొక్కరీతి

ఆ. బయలువెడలె; నిట్లు ♦ బలములు భూస్థల, మావరించి యప్పు ♦ డనికి రాఁగ
సరథభటము గాఁగఁ ♦ జనుదెంచునరపతి, బలములకును దనుజ♦బలములకును.

క. జరగెను సంకులసంగర, మురు భీతిని గల్గఁజేయ ♦ నొప్పి యపుడు త
ద్ధరణీంద్ర రాక్షసేంద్రులు, పరమాద్భుత మొంది చూడఁ ♦ బౌరుష మలరన్.

చ. ధరణిపతీంద్రుసైన్యములు ♦ దానవనాథుబలంబుతోడ సం
గర మొనరించి వేగమ ని♦కామహుతంబగు ద్రవ్య మగ్నిలోఁ
ద్వరగ నశించునట్లు చెడె ♦ దారుణసంగర మిట్లు చేసి ని
ర్భరబలవిక్రముల్ మెఱయు ♦ రాజిలియున్ ధరణీశసద్భటుల్. ౧౩ 775

ఆ. మండుచున్నయగ్ని♦కుండంబునం జొచ్చు, శలభగణముపోల్కి ♦ శత్రువీర
వరుల నోర్వలేక ♦ వసుమతి శయనించి;, రంత సుహుతహవ్య♦మగ్నియందు

క. త్వరగ నశించెడులాగున, గరమాశ్చర్యంబుగాఁగ ♦ గండడఁగె; మహీ
వరుఁ డిట్లుగ నశియించెడు, పరబాధితభటులఁ గాంచి ♦ పరిఖిన్నుండై. ౧౫

క. *జలనిధిలోఁ బడి యెట్టులు, సలిలౌఘవిరాజితములు ♦ శైవలినులు తా
రలరక యడంగులాగున, బలములు నశియించె ననుచుఁ ♦ బటుకోపమునన్.

చ. సురపతి చాపవర్య మన ♦ శోభిలుకార్ముక మంది జ్యాలతన్
బరిపరి లాగుచున్ నృపతి♦వర్యుఁడు తీవ్రరుడావిలాత్ముఁడై
సురరిపునాథు మార్కొనఁగ ♦ శూరతఁ బోవఁగ నడ్డమై మహా
త్తరముగఁ బోరి రాయసుర♦తల్లజమంత్రులు విక్రమంబునన్;. ౧౭ 779

సీ. సారణశుకులును ♦ మారీచుఁడును బ్రహస్తాదులు ననరణ్యు♦నధికతీవ్ర
బాణజాలములచే ♦ భగ్నాంగులై పాఱి; రాతురంబునఁ బాఱు♦నట్టిమృగము

* మహార్ణవం సమాసాద్య వనాపగశతం యథా-అనిమూ. వనం జలం తత్పూర్ణనదీశతం అక్షోహ్రస్వః-అనివ్యాఖ్య.

లను బోలి; యంతట♦మనుజేంద్రుఁ డిక్ష్వాకుకులనందనుఁడు మదిఁ♦గోపమూని
రావణుమార్కొని ♦ చేవ బాణాష్టశతంబుల నొప్పించెఁ ♦ దచ్ఛరముల

తే. జలదములనుండి వారిధా♦రలు గిరీంద్ర
శృంగమునఁ బడి యేమియుఁ ♦ జేయఁ జాల
నట్టు లా బాణములు దను♦జాధిపతిని
గుందుఁ బొందంగఁ జేయక ♦ కూలె నిలను. ౨౨ 780

చ. దనుజవరేణ్యుఁ డంతటను ♦ దారుణకోపము నొంది యానృపుం
గని యఱచేత మస్తకము ♦ గాఢరయంబున నొంచె దానిచే
తనె కడు నొచ్చి యాతఁడు ర♦థంబుననుండి మహిం బడెం ద్వరన్
దనువు చలింపఁగా వివశ♦తన్ స్మృతి చెందిన రీతి నంతటన్. ౨౩ 781

తే. పిడుగుపాటునఁ గాలుచు ♦ వృక్షరాజ
మడవిఁ బడునట్టు లిలఁబడు ♦ నతనిఁ గాంచి
రావణుఁడు నవ్వి యిక్ష్వాకు♦రాజ! యనుచుఁ
బిలిచి వచియించె నాపైన ♦ నలుకఁ బూని. ౨౪ 782

క. తలపడితివి దానికి నిటుఁ, గలిగెనొకో ఫల మదెట్లు♦గా మనుజేంద్రా!
కలుగఁడు ముజ్జగముల నిమ్ముల ద్వంద్వాహవము చేయఁ♦బూనునతఁడునూ!,

చ. అనుపమభోగజాలముల ♦ నందుచు నాదగుదోర్బలంబునన్
వినవొకొ యంచుఁ బల్కు రణ♦వీరుని రావణుఁ గాంచి ప్రాణముల్
చనునటులున్న యానృపతి♦సత్తముఁ డిట్లని పల్కె మెల్లఁగా;
దనుజ! యిఁకేమి చేయఁదగు ♦ దర్పము చెల్లుట నీరణావనిన్. ౨౬ 784

క. [1]దురతిక్రమమౌఁ గాలము, పరికింపఁగ నే జయింపఁ♦బడలేదు సుమీ
దురమునఁ దనుఁ దా వినుతులఁ, బరితృప్తిం జెందునట్టి ♦ పాపాత్మునిచేన్. ౨౭

ఉ. కాలము మోసపుచ్చె ననుఁ ♦ గారణ మైతివి నీవు నే నిఁకం
బోలఁగ నేమి చేయఁదగుఁ ♦ బోవఁగ నున్నవి ప్రాణముల్ దురం
బోలి నొనర్చుచోఁ బఱచి ♦ యోడినవాఁడను గాను దుర్మతీ!
బాలిశ! పోరుచుండియె భ♦వచ్ఛరసంగతి నిట్టులైతిఁ జూ!. ౨౮ 786

సీ. ఇక్ష్వాకుకులమున ♦ కెల్ల నీవాక్యంబు లవమతి నిచ్చుట ♦ నరసి నేను
బల్కెద నొకమాట ♦ [2]భక్తి నిచ్చితినేని హోమంబు చేసితి♦నే మఱియును
దపము సల్పితినేని ♦ దగురీతిఁ బ్రజలను బాలించితినయేని ♦ పల్కనాది
సత్యంబె యగుఁగాక;♦నిత్యంబుమహితంబె యైనయీయిక్ష్వాకు♦మానికాన్వ

---

1 కిం శక్య మిహ కర్తుం వై కాలో హి దురతిక్రమః, న హ్యహం నిర్జితో రక్షః! త్వయా చాత్మ ప్రశంసినా-అనిమా. 2 యది దత్తం యది హుతం యది మే సుకృతం తపః, యది గుప్తాః ప్రజాః సమ్యక్తదా సత్యం వచోఽస్తు తే-అనిమా.

తే. యమున దశరథభూపతి ♦ కాత్మజన్ముఁ
డగుచు రాముం డనంగఁ బు♦ట్టఁ గలఁ డింక
నతఁడె నీప్రాణములఁ దీయు♦నట్టివాఁడు
నాఁగ జలధరభూరిస్వ♦నంబురీతి. ౩౧ 787

క. సురదుందుభి మ్రోఁగెను నం,బరతలముననుండి పుష్ప♦వర్షము గురిసెన్
నరపతి శాపం బిడున, త్తరుణంబున; నంతలోన ♦ ధాత్రీపతియున్. ౩౨ 788

క. తనువును వదలి త్రివిష్టప,మున కేగె నరేంద్రుఁ డిట్లు ♦ భూమిఁ బడిన నా
తనిఁ గాంచి విక్రమంబున, దనుజేంద్రుం డచటు వాసి ♦ తా స్వేచ్ఛఁ జనెన్.

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౨౦-వ సర్గము.

నారదుఁడు రావణుని యమునితోఁ బోరుటకుఁ బురికొల్పుట.

చ. తిరుగుచు భూమిపాలకత♦తిన్ వెత డొందఁగఁ జేయుచున్ నరో
త్కరములఁ జంపుచున్ మునివ♦తంసుని *నారదు మేఘసన్నిధిన్
బరఁగెడువానిఁ గాంచె సుర♦వైరివిభుం డొకనాఁడు; భక్తి నా
దరమున నంత నిట్లనియె ♦ దానవనాథుఁడు, రావణుండఁ జూ!. ౧ 790

క. మునివర్యా! మ్రొక్కెద మీ,కును గుశలమె, దర్శనంబు ♦ కోరిక నీయం
జనుదెంచు టదృష్టమె నా, కనఘా! యాగమన హేతు ♦ వరయఁ దలఁచితిన్. ౨

చ. గురుతర తేజుఁడౌచు ముని♦కుంజరుఁడై తగు నారదుండు వి
స్ఫురదమితప్రభుండు దను♦జుం గని మేఘము చెంతనుండి యి
క్కరణి వచించెఁ; బుష్పకము ♦ గ్రాల మహావిభవంబుతోడ సుం
దరగతిఁ బోవనున్న సుర♦దస్యువిభూ! క్షణ మాగుమా యటన్. ౩ 792

క. దనుజేశ్వరుఁడవు విశ్రవ,సునిసుతుఁడవు వంశమునను ♦ జొప్పడుమర్యా
దను బొందిన ఘనుఁడవు గా,వునఁ బ్రీతుఁడ నైతి మెచ్చుఁ♦ బోలును నిన్నున్.

క. దనుజుల గెల్వఁగ విష్ణువు, మును పొనరిచినట్టి కృత్య♦ములకు సమముగా
దనుజేంద్రా! గంధర్వా,దినిఖిలశత్రువుల నీవు ♦ తెం పొప్పంగన్. ౫ 794

తే. ఇపుడు బాధించుచుండుట♦ కేనపార,తృప్తినొందితి; నే నీకు ♦ నించుకంత
చెప్పఁబూనితి వినఁగ నీ♦చిత్తమందు, వాంఛగలదేనివినవయ్య ♦ వైరిహరణ!.

చ. విని తరువాతఁ జేయఁదగు ♦ విక్రమకృత్యము నాకుఁ దెల్పు చ
క్కనిదగు శ్రద్ధ పూని వినఁ♦గాఁ దగు ముందఱ; దేవతాళికే
నని మొనఁ జంపఁగాఁ దగ క♦హార్యబలంబున నొప్పువాఁడ వీ
వనఁగ నిదేటికో నరుల ♦ నందఱఁ జంపెద వాహవార్థివై. ౭ 796

---

* ఆససాద ఘనేతస్మిన్-అనిమూ.

తే. ఎపుడు మృత్యువశంగత ♦ మీమనుష్య
వితతి యయ్యెనో యప్పుడె ♦ హతమె సుమ్ము
దాని మరల వధించుట ♦ దగదు గాదె;
దనుజసురవరయక్షగం♦ధర్వులకును. ౮ 797

క. సురలకు రాక్షసులకు నె,క్కరణిని జంపంగఁ దరము ♦ గాక వెలయు నీ
వరయక మనుజుల నొంచుట, పరికింప ననర్హ మనుచు ♦ భావింతు నెదన్. ౮౪

సీ. శ్రేయస్సులొనఁగూడఁ♦జేయుకార్యంబుల నొనరింపఁగా బుద్ధిఁ ♦ గనక గొప్ప
వ్యసనంబులం గూడి ♦ వ్యాధిశతంబులచేతను జరచేతఁ ♦ జేడ్పడుచును
గలవిలపాటొంది ♦ యిలఁ గల్గు మనుజుల నెవ్వఁడు హింసించు ♦ నెఱుకలేక;
నిరతం బనిష్టముల్ ♦ పొరిపొరి రాఁ గుందుమనుజుల నోడించి ♦ యనిని గీర్తిఁ

తే. బొందఁగోరును సన్మతి ♦ నొందువాఁడు; [1]క్షుత్పిపాసాజరాదుల ♦ సోలియున్న
దగుటచేతీయమాణంబె♦యగునిరతము,దుఃఖశోకసమ్మూఢమై♦తోఁచుఁ గాన.

క. మనుజౌఘము బాధింపం, జన దింక నాజోలిమానఁ ♦ జను; గురుబాహూ!
దనుజేంద్రా! మనుజుల నింకఁ,గనవయ్యా! కరుణ;మఱియుఁ♦గడుదుఃఖములన్.

చ. అనయముఁ బొందుచున్ సుఖము ♦ లందెల్ల వేల మెఱుంగలేకయే
కనుఁగొనఁ జోద్యమౌ గతిని ♦ గార్యముల[illegible]చరించుచున్ ధరం
గనఁబడువారి కేది గతి ♦ గన్పడకుండును; మర్త్యలోకమున్
గను మొకచోట వాద్యముల ♦ కమ్రరవంబును నృత్యరీతులున్. ౧౨౪ 801

క. వినఁబడు ఘనతరమోదం,బున మర్త్యులు పొంగుచుంట ♦ బోలఁ గనఁబడున్
దనుజేంద్రా! యింకొక తా,వునఁ గన్నులనుండి నీటి♦బొట్టులు వరుసన్. ౧౩

తే. ధారలుగ నోచుఁ గాఱఁగా ♦ దారుణమగు
వ్యసనమునఁ గుందియున్నవా ♦ రగపడుదురు;
జనకమాతృసుతస్నేహ♦మునను దార
బంధువులపయిఁ గల మైత్రిఁ ♦ బడలువడుచు. ౧౩౪ 803

తే. మోహితంబయిధ్వస్తమై♦మొక్కలమగు,క్లేశజాలంబునంజిక్కి♦క్రిందుపడెడు.
మర్త్యలోకం బటంచునీ♦మదినెఱుఁగవు;,చాలుఁజాలునునీదువి♦జయములింక

క. విను మోహనిరాకృత మీ,జను లుండెడు లోక మిద్ది ♦ చంచచ్చౌర్యం
బున నొంపఁబడఁగ నయ్యో, చనునే గెల్చితివి దీని ♦ సౌమ్యా! దనుజా!. ౧౫

క. అనుమాన మింతయును లే; దనూనబలసార! మనుజు ♦ లందఱు [2]యమసా
దనమునకుఁ దప్పకుండఁగఁ, జనువారె; పులస్త్యవంశ♦సరిదధిపశశీ!. ౧౬ 806

తే. పరపురంజయ! యప్పితృ♦పతిని లోక,భీకరుని యమనాముని ♦ బృథుపరాక్ర
మమునఁ జెండుము,ధర్ముఁడు♦ సమరసుందు,నోడిపోయిన జగమెల్ల ♦ నోడి నట్లె.

1 క్షుత్పిపాసాజరాదిభిః-అనిమూ. 2 గంతవ్యం యమసాదనమ్-అనిమూ.

క. కనఁబడ దించుక సంశయ, మని పల్కిన రాక్షసేంద్రుఁ ♦ డనుపమ తేజం
బున వెల్గుచున్న నారదుఁ, గని వందన మాచరించి ♦ కడు మోదమునన్. ౧౭½
*క. పలికెను బక్కన నవ్వుచుఁ, గలహప్రియ! దేవమాని♦గణనాథ! సురా
వళికిని గంధర్వుల కి,మ్ముల మేలును గోరు దీవు ♦ ముద మొందితిఁ జూ!. ౧౮
క. చనుచున్నవాఁడ విజయం,బును గోరి రసాతలంబుఁ ♦ బొంగుచు నద్దా
నిని గెల్చిన భువనత్రయ,మును గెల్చినయట్లె యగును ♦ బో భుజశక్తిన్.
క. సురలను ఫణులను నే సం,గరమునయుం దొప్పమీఱఁ♦గా గెల్చి యముం
గరుణింపు మనుచు వేఁడెడు,కరణిగ నొనరించి యువలఁ ♦ గంధివరంబున్.
క. అమృతముకొఱకు మథించెద, నమధికయత్నంబుమీఱ ♦ సాధుమునీంద్రా!
కమనీయగానలోలా!, తమ యానతి యే మటన్న ♦ దశకంఠునితోన్. ౨౦½
క. మునివరుఁడై భగవంతుం, డనఁబడు నారదుఁడు పల్కె ♦ ననురేంద్ర! జయం
బును గోరి రసాతలమున,కును బోయెద ననుచుఁ బల్కి ♦ కోర్కె చెలంగన్. ౨౧
క. అరిగెదవు వేఱుత్రోవను, బరికింపఁగ హేతు వేమొ ♦ పల్కుము; విను క
ర్బురనాథ! శత్రుకర్శన!, దురూహముగ నొప్పఁ జుమ్ము ♦ త్రోవ యిది యిటన్.
క. చను ధర్మరాజపత్తన,మున కీమార్గంబు యుద్ధ♦మున దుర్ధర్షుం
డన నొప్పు యముఁడు నా విని, దనుజేంద్రుఁడు పక్కున నగి ♦ దర్పముపొంగన్.
క. శారదఘనవర్ణుని నా,నారదుఁ గని యిట్లు పల్కె ♦ నా కార్యము చే
కూరెను యము గెల్చితి నని, మీఱెంచుఁడటంచుఁ బల్కె♦మించెడు వేడ్కన్.
చ. మునివర! మర్త్యలోకమును ♦ బూనికఁ బ్రోవఁగ నాత్మ నెంచి చ
క్కనికృప చూపినార లటు♦గావున దిక్పతులన్ జయింతు నే
ననుచుఁ బ్రతిజ్ఞ చేసితి న♦హార్యబలోద్ధతి దాన నింక నేఁ
జనియెద ధర్మరాజు ననిఁ ♦ జంపఁగ దిక్కులఁ గీర్తి నింపఁగన్. ౨౪ 817
ఆ. ఎందు సూర్యపుత్రుఁ ♦ డేపున నివసించు, నట్టి దక్షిణాశ ♦ కరుగువాఁడ
నో మహాత్మ! క్రోధ ♦ మూనిన నేఁ జతు,ర్దిగధిపతుల ననిని ♦ దెంపుమీఱ.
క. మారుకొని విజయ మందెద, శూరత నని శపథ మట్టె ♦ సురలు వినంగాఁ
గోరియె యొనరిచినాఁడను;, నారదమౌనీంద్ర! కావు♦నన్ యమపురికిన్.
క. అరిగెద యము మార్కొనియెద, దురమునవిజయంబుఁబొంది♦తోఁచెదమీఁదా
పరిసరమునఁ బ్రాణిసము,త్కరమునకుం గ్లేశ మిడెడు ♦ కాలుని కింకన్. ౨౬
తే. మృత్యువును బొందఁజేసి నే ♦ మించువాఁడ
ననుచు వలగొని మ్రొక్కి ద♦శాననుండు
హర్షమున మంత్రులం గూడి ♦ యరిగె దక్షి
ణాశనుం గూర్చి; యంతట ♦ నంబరమున. ౨౭½ 821

* సంప్రహృష్య త్వభివాద్య చ, మహర్షే దేవగంధర్వవిహారసమరప్రియ-అనియూ.

క. గురుతేజుఁడు నారదముని,వరుఁ డొక్కక్షణంబు ధ్యాన♦వైభవమున ని
ల్చి రహిఁ గవిధూమపావకు,కరణిఁ దీపించి యిట్లు♦గాఁ జింతించెన్. ౨౮

*సీ. ఆయుస్సు క్షీణింప ♦ నఖిలజగంబులు నింద్రాదులగు సుర♦లెల్లఁ గ్లేశ
మొందింపఁబడుదురో ♦ యొగి నేయమునిచేత; నట్టి కాలుండెట్లు♦లపజయంబు
నొందును? ప్రాణుల ♦ కొనర స్వకృతపుణ్య♦ స్వకృతములకుఁ గ సాక్షి♦యే యగుచును
రెండవహవ్యవా♦హుండన నలరునో, యెవనిచే లోకంబు ♦ లెల్ల లబ్ధ

ఆ. సంజ్ఞములయి కదలఁ ♦ జాలునో, యెవ్వని
భీతి ముజ్జగములు ♦ ఖ్యాతి వదలి
పరుగులిడునొ యట్టి ♦ భానుతనూజుని
యమునిఁ గూర్చి కర్బు♦రాధిపతియు. ౩౧౪ 823

క. చనుచున్నవాఁడు తానుగ, ననిచేయ విధాత, ధాత ♦ యఘము సుకృత మె
ల్లనుదానె యగుచుఁ ద్రిజగము,లను గెల్చిన యమునిదోర్బ♦లవిలాసుఁ గృతిన్.

క. గెలువం బూనె నదెట్టులొ, పలాశనాయకుఁడు; సర్వ♦భంగుల యముఁ జే
యిలఁ గార్యసాధకుండగుఁ, దులువ యితం డెట్టి కోర్కి♦తో యత్నంబున్.

క. ఒనరించునొ యము గెల్వఁగ;, మనము మహోహర్ష పూర♦మగ్నంబుగ నొ
ప్పను యమలోకమునకు నేఁ, జనియెద, యముదానవేంద్ర♦సంగర మెల్లన్.

క. కనుఁగొనియెద నేయత్నం,బున రావణుఁ డబ్జమిత్ర♦పుత్రుని గెలువం
గను బూనునొ వరగర్వం,బున నీతఁడు పోవఁ బూనెఁ ♦ బో యమపురికిన్.

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

---

౨౧ - వ సర్గము.

-ఃఃః రావణుఁడు నారకుల విడిపించి యమభటులఁ బాశుపతాస్త్రమునఁ జంపి యార్చుట. ఃఃః-

చ. అని మది నెంచి నారదమ♦హాముని తీవ్రగతిన్ నభంబునన్
దనుజుఁడు పల్కినట్టి నుడి ♦ తాఁ జని సౌరికిఁ జెప్పఁగోర్కితోఁ
జనియె యమాలయంబునకుఁ; ♦ జక్కనిధర్మముఁ బూని సాక్షిగా
ననలుని ముందు నిల్పుకొని ♦ యాదృతిఁ బ్రాణు లదెట్టికృత్యముల్. ౧౪ 828

క. ఒనరించినారొ వారల, కనువగు ఫల మనుభవించు ♦ నట్లుగఁ గూర్పం
గను చూచువాని శమనునిఁ, గనియెన్; నారదుని మౌని♦శాంతుని ఘనునిన్.

క. కనుఁగొని యముఁ డర్ఘ్యాసన,ము నిచ్చి యర్ఘ్యంబు ధర్మ♦ముగ నిడి యోరీ
తిని బల్కె; దేవగంధ,ర్వనికర సంసేవితాంఘ్రి♦రాజీవయుగా. ౩ 830

---

* యేన లోకా స్త్రయ స్సేంద్రాః క్లిశ్యంతే సచరాచరాః, క్షీణే చాయుషి ధర్మేణ స కాలో జేష్యతే కథమ్-అనిమా.

సీ. మునినాయకా! క్షేమ♦ము గద, లోకంబున ధర్మము చెడదుగ♦ద,మహనీయ!
మీరు వచ్చుటకు నే♦మి గలదో హేతువు, నా విని మహితుఁడౌ ♦ దేవమౌని
పలికె నిట్లని ధర్మ♦పాలకా! వివరింతు వినవయ్య కారణం♦బును మఱియును
దానికిని బ్రతివి♦ధాన మెయ్యదియొ చేయంగఁ దలంపుమా ♦ యర్కతనయ!
తే. వీఁడె పేర దశగ్రీవుఁ ♦ డోడిపోవ, నిన్ను సమరంబుచం జేసి ♦ నీవు దుర్జ
యుఁడ వటంచుఁ దలంపక ♦ యుగ్రశక్తిఁ, దనకు వశ్యునిగాఁ జేసి♦కొనఁ దలంచి.
క. చనుదెంచెడు నీవిక్రమ,మును దెలియుం; డిదియె బీజ♦ముగ నేను జవం
బున వచ్చినాఁడ రాజా!, విను నిన్నుం గాలదండ♦వితతాయుధునిన్. ౬౪ 832
క. దనుజుఁడు కాఁ డెవ్వండైన నేమిచేయంగలండు; ♦ నానాధర్మ
ప్రనియతమనసా! శమనా!, యని యిటు మాట్లాడుచున్న ♦ యవసరమందున్.
క. దూరంబునఁ బుష్పకమపు, డారయ నుదయించు సూర్య♦నట్లొప్పి కడున్
భారాజితమై కన్పడె, నా రావణుఁ డెక్కి నుజ్జ్వ♦లాంగం బగుచున్. ౮ 834
తే. ఆప్రదేశము పుష్పకా♦యతరుచులను
వితిమిరముగాఁ జెలంగె న♦వ్వేళ నదియు
నంతికము చేర వచ్చె; నా♦యసురవర్యుఁ
డచ్చ టచ్చటఁ గనియె భూ♦తాళి నెల్ల. ౯ 835
చ. ఒనరిచియున్న పుణ్యముల ♦ కున్నతపాపమహాంబురాశికిన్
గనఁదగునట్టి తుల్యఫల♦కాండముఁ బొందుచునున్నవారి; నిం
కను దనుజేంద్రుఁ డొక్కెడఁ ♦ గాంచెను ధర్మునిసైన్యపంక్తులన్
దనుజులతోడ; నంత నొక♦తట్టున భీకరరూపయుక్తులై. ౧౦౪ 836
తే. ఉగ్రులై గాఢరవముల ♦ నొప్పఁజేయు
యమునిదూతలు ప్రాణుల ♦ నటవధించు
చున్ మహార్తులఁ బొందించు♦చున్ జెలంగఁ
దాళఁజాలక ప్రాణివి♦తాన మార్తి. ౧౧ 837
సీ. ఆక్రోశ మొనరించి ♦ యయ్యయో యనుచుండఁ
గొందఱు వినరాని ♦ క్రూరశబ్ద
ముల నేడ్చుచుండఁ; బు♦ర్వులు దేహములఁ జొచ్చి
యంగము ల్వ్రదళింప ♦ నార్చుచుండ
దారుణాకృతు లొప్పు ♦ సారమేయంబులు
కఱవంగ బాధకు ♦ గాఢరవము
లొక్కకొందఱు చేయు♦చుండంగ, నొకకొంద
ఱందందు శ్రుతులకు ♦ నహితములయి
తే. భయమునుం గల్గఁ జేసెడు ♦ పల్కు లొప్పఁ
జేయుచుండంగఁ గనుఁగొనెఁ; ♦ జెప్పరాని

రీతిగా శోణితోదకం♦బై తనర్చు
వైతరణి యను క్రూరశై♦వలినియుండు. ౧౩౫

క. దూతలు సంతోషంబునఁ, బ్రేతములం ద్రోలి మరల ♦ వెలికిఁ దివియుచున్
జేతస్సులు దుఃఖింపఁగ, నాతఱిఁ జేయుటయుఁ జూచె ♦ నద్దశముఖుఁడున్. ౧౪

సీ. పెనములలోనఁ గా♦ల్చిన వేఁడియినుకపైఁ బొరలింపఁగొందఱు♦ బోరుమనఁగ,
నసిపత్త్రవనమున♦యందుఁ జొప్పింపంగ నంగముల్ తెగఁగొంద♦ఱకటయనఁగ
రౌరవం బనెడు నా♦రకమందుఁ బడఁద్రోయఁ దాళఁజాలకకొంద♦ఱోలియేడ్వ
ఘోరశైవలినిలో ♦ బోరన ముంపంగఁ గొంద ఱాబాధకుఁ ♦ గుంది వగవఁ

తే. దీవ్రమా క్షురధారలఁ ♦ ద్రెంపఁబడిన
యవయవంబులు బాధల ♦ నార్తి నొంప
నేడ్వఁ గొందఱు, మఱికొంద ♦ ఱెంతొ దప్పి
జలము వేఁడఁగ దొరకమి ♦ సందడింప. ౧౬

క. ఆఁకలి కన్నము దొరకమి, నేకతమునఁ గళవళించి ♦ యేమి యనుటకున్
గాక శవాకృతిఁ గృశులై, యాఁకలికిన్ దీనులైన ♦ యట్టిమనుజులన్. ౧౬౫

తే. వర్ణముల్ చెడి కేశముల్ ♦ వదలఁబొఱి,యున్నవారల,*మలముల♦నుగ్రపంక
ములను దాల్చిన యట్టివా♦రల వివస్త్రు, లైనవారలఁ బరుగెత్తు♦నట్టివారి. ౧౬

క. కనియెను రావణుఁ డాపథ,మున వేలకు వేలుగాఁగఁ ♦ బోగిలెడువారిన్
గనుచుం బోవుచు నొకచో, మనుజులఁ బుణ్యాత్మకులను ♦ మహితవిభవులన్.

సీ. చారువిమానముల్ ♦ సంతసంబున నెక్కి వాద్యనిస్వనములు ♦ భవ్యగీత
ములును జెలంగఁగా♦ మోదంబునంబొంగుపుణ్యాత్ములనుగాంచె♦భూమినొకట;
గోదానములు చేసి ♦ గోవులపాల్ ద్రావియులరువారలఁ జూచె ♦ నందునొకట,
నన్నదాతలుగాఁగ ♦ నవనిమించిన వారలన్నముల్ దినుచుంట♦నచటఁ గనియె

తే. గృహములన్ దానములు చేసి ♦ గృహములందుఁ
జక్కనిసుఖంబు లొందుచు ♦ సంతసమున
నలరువారలఁ గనియె, నం♦దందు రావ
ణాసురేజ్యుఁడు యమపురి♦యందు నెలమి. ౧౯

క. కనకము ముక్తామణులను, దనివారఁగ దానమిడిన ♦ ధన్యులు వానిన్
ఘనభూషలుగాఁ దాల్చుచు, మనములఁ బొంగంగఁ జూచె♦మఱియొకచోటన్.

క. గురుబాహుఁడైన కర్బురవరుఁ డొక్కెడ ధార్మికప్ర♦వరులను దేజ
స్స్ఫురణమున నొప్పుచుండఁగఁ, బరమముదం బొప్పనొక్క ♦పట్టునఁగనియెన్.

ఆ. స్వీయదుష్కృతముల♦చేత వధింపఁగాఁ,బడుచు ముందు కంటఁ♦బడినవారిఁ
బ్రబలుఁడైన దనుజ♦వర్యుండు విడిపించె, విక్రమమున నిట్టి♦విధి తగదని. ౨౧౫

* మలపంకధరాన్ శ్రాంతాన్-అనిమూ.

క. దనుజేంద్రు డిట్లు వారల, ననూనదయమీఱ ముక్తి ♦ నందఁగఁ జేయన్
గనిరి ముహూర్తసుఖంబును, మనమున నెంచని దిదంచు♦మంచి దెయనుచున్.

క. బలవద్దనుజేంద్రునిచే, ఖలులగు నాపాపు లిట్లు♦గా మోక్షంబున్
జెలువారఁ గాంచఁగా వా,రలఁ గాంచుచునున్న ధర్మ♦రాజానుచరుల్. ౨౩౪

చ. అతిశయకోప మూని దను♦జాధిపు మార్కొనఁ బర్వి రెత్తి; రు
ద్ధతి నిటు లేగి దిక్కుల ను♦దారముగా ధ్వని బర్వునట్టు లా
ర్చి తగనిరీతి నిచ్చటను ♦ జేసితివే పనియంచుఁ బల్కుచున్
జతనముమీఱ మార్కొనిరి ♦ శౌర్యము పొంగఁగ సాహసంబునన్. ౨౪౪

చ. పరుగునఁ బోయి పుష్పకముఁ ♦ బ్రాసములం బరిఘాళి భూరిము
ద్గరముల శూలతోమరవి♦తానములన్ వరశక్తులన్ మహా
త్తరగతి ముంచి రొక్కమెయిఁ ♦ దారు శతంబులు వేలుగాఁగ సం
గర మొనరింపఁ జుట్టుకొని ♦ గాఢబలంబులు చూపు వేడుకన్. ౨౫౪ 851

తే. యమునిభటు లంత లెక్కింప ♦ ననువుగాని
భంగిఁ బటువీర్యముల సంగ♦రాంగణమున
వెనుకకుం బోవకుండెడు ♦ విక్రమమున
మారుకొని రావణుం గెల్చు♦నీరసమున. ౨౬౪ 852

చ. తరువుల వైచి శైలముల ♦ దారుణభంగిని నింపి ప్రాస ము
ద్గరముఖభీకరాయుధవి♦తానములం బడఁ గ్రుమ్మి; రంత భీ
కరబలులైన యాభటులు ♦ గాఢరయంబునఁ బుష్పకంబు న
త్తరుణమునందు భగ్నముగఁ ♦ దా నొనరించిరి పౌరుషంబునన్. ౨౭ 853

క. కనకమయంబగు శృంగం,బున మేఘము లావరించు♦పోలికగా ధ
ర్మునివీరభటులు పుష్పక,మునకున్ నలుదెసల నిల్చి ♦ భూరిక్రుధచేన్. ౨౮౪

సీ. పుష్పకాసనములఁ ♦ బొలుచు తత్ప్రాసాదముల వేదికాంగణ♦మ్ములను దోర
ణావళిఁ బాడుగా ♦ నపుడు చేసిరి మధువ్రతములు పుష్పసం♦తతిని క్రోధ
మొప్పినఁ బాడుగ ♦ నొనరించునట్లుగ; నాదిత్యవాసార్హ♦మైన యవ్వి
మాన మాసుభటవి♦తాన మారణమున భంజింపఁగాఁ *బటు ♦ బ్రహ్మతేజ
తే. మునఁ దనర్చుట నక్షయ ♦ మనఁగ నలరె;
నంతరావణుమంత్రు లి♦చ్ఛానుసార
ముగను బలమున్నదాఁకను ♦ దెగి రణంబు
చేయుచుండిరి రావణుం ♦ డేయుచుండె. ౩౧౪ 855

క. దనుజేంద్రుమంత్రు లాయో,ధనమున రక్తాబ్ధిమగ్న♦తనువులతో శ
త్రునికరహతులగు చుండియుఁ, దనివొందక పోరి రట్టి♦తరుణమునందున్.

* భజ్యమానం తథై వాసీ దక్షయ్యం బ్రహ్మతేజసా-అనిమూ.

తే. ఇరుదెగలవారు సంగర ♦ మేపుమీఱి
చేయుచుండంగఁ జూడంగఁ ♦ జిత్రమగుచుఁ
దోఁచె, యమదానవేంద్రమం♦త్రులు చెలంగి
పోరుచుండిరి; యమభటు ♦ లీరసముల. ౩౩ 857

చ. [1]దనుజగణేంద్రమంత్రిసము♦దాయముతో ననిసేయ మాని క్రో
ధనిరతి రావణాసురుని ♦ దార్కొని శూలము లట్టె వైచి వృ
ష్టిని నిగుడంగఁ జేయుచును ♦ జేరిన మేఘము లట్లు చుట్టునుం
గనికర మింత లేక పటు♦కాండము లేయుచుఁ బోరి రంతటన్. ౩౪ 858

ఉ. వీరభటప్రహారముల ♦ వింతగ రక్తనదీప్రవాహముల్
భూరిభయంకరంబుగను ♦ బొంగుచు దేహము ముంప నంగముల్
సారములేనిచందమున ♦ జర్ఝరితంబులుగాఁగఁ బుష్పసం
భారముతో నశోకతరు♦వర్యము తోఁచెడురీతి నొప్పుచున్. ౩౫ 859

చ. దనుజవరుండు క్రోధమున ♦ దారుణశూలగదాసిసంఘమున్
ఘనతరశక్తితో మరని♦కాయముఁ బ్రాసశరాళిఁ బ్రాణముల్
గొనుమునలంబులన్ శిలల ♦ గొప్పమహీజములన్ భటాళిపైఁ
దనభుజశక్తి యస్త్రసము♦దాయబలంబును మీఱ వైచుచున్. ౩౬ 860

క. అనిఁ జేసెను దరుశిలలును, గనదస్త్రము లొక్కపెట్టఁ ♦ గాలునిసైన్యం
బున వృష్టిపోల్కిఁ బడియెన్, గనుఁగొనఁగా దారుణమయి♦కడువేగమునన్.

క. సురవైరి ప్రయోగించిన, శరసంతతిఁ జెండి యస్త్ర♦సంతానంబున్
బరిమార్చి ఘోరరాక్షసవరు రావణు వేనవేల ♦ బాణంబులచేన్. ౩౮ 862

తే. వరున నొంచిరి కాలుని♦భటులు చెలఁగి;
యాతనిం జుట్టుముట్టి మే♦ఘాళి పర్వ
తమువలెన్ భిండివాలసం♦తతిని శూల
ముల నిరుచ్ఛ్వాసునిగఁ జేసి ♦ రలుకఁ బూని;. ౩౯ 863

క. దనుజేశ్వరుండు కవచం,బును శోణితపంకదిగ్ధ♦మూర్తి యగుటఁ జె
య్యనఁ దీసి వైచి [2]పుష్పక,మున నుండక నిల్చెఁ గ్రుధను♦భూస్థలిమీఁదన్.

చ. ధనువులఁ గేలఁ బట్టుకొని ♦ దారుణబాణము లట్టె కూర్చి మే
దినిపయి నిల్చి విస్మృతిని ♦ దెప్పునఁ బాసి యిదేమి వీర లీ
యని నను నొంచువారె యను ♦ నర్థము దోఁప ముహూర్తమాత్రమున్
దనమది నెంచి క్రుద్ధుఁడయి ♦ దారుణరీతి యముండునాఁ దగెన్. ౪౧ 865

చ. సురరిపునాయకుం డపుడు ♦ శూలియొ దైవముగాఁ జెలంగ ని
ర్భరతరశక్తిచే నెసఁగు ♦ పాశుపతాస్త్రమె యిప్డు వైవ నా

---

1 అమాత్యాం స్తాంస్తు సంత్యజ్య-అనిమూ. 2 స పుష్పకం పరిత్యజ్య పృథివ్యా మవతిష్ఠత,
తత స్స కార్ముకీ బాణీ పృథివ్యాం రాక్షసాధిపః-అనిమూ.

నరిజనకాలమృత్యు వది ♦ యం చొగిఁ గార్ముకమందుఁ గూర్చి కా
వరమున జ్యానినాదమును ♦ బర్వఁగఁ జేయుచుఁ బండ్లు గీటుచున్. ౪౨ 866

చ. నిలువుఁడు నిల్వుఁ డంచుఁ గడు ♦ నిర్భరనాదము గల్గఁ బల్కి య
ప్పలలభుగీశ్వరుండు గురు♦బాహువు లబ్బి విదిర్చి జ్యాలతన్
బెలుచ ధ్వనింపఁ జేసి తన♦విక్రమ మేర్పడ నట్టి దీటి య
బ్బలువిలుకాఁడు కార్ముకర♦వంబున దిక్కులు పిక్కటిల్లఁగన్. ౪౩ 867

సీ. ఆదివ్యశరము న♦య్యంతకాంతకుఁ డుగ్రుఁడై త్రిపురంబుల ♦ నడఁగఁ జేయ
వైచినగతి నట్లు ♦ వైచె నారలపయిఁ; బొగలేని హుతవహ♦మూర్తిఁ బోలి
యున్న యారావణు♦నుగ్రరూపమునె యాశర మప్డె తాలిచి ♦ చంచదుగ్ర
రశ్ములఁ జెలఁగి ఘు♦ర్మునఁ గాననమును దహియించునగ్నిచం♦దమున మెఱసి

తే. జ్వాలలం గ్రుమ్మరించుచు ♦ సత్వరముగ
*దానవానుగతంబయి ♦ తత్థ్సలమునఁ
గలుగు పొదలను దరువుల♦గముల నీఱు
చేయుచుం బరుగెత్తె నో♦హో యనంగ. ౪౪ 868

చ. అనుపమతచ్ఛరార్చులకు ♦ నాయమసైన్యము లెల్ల భస్మమై
యనిఁ బడె, దావదగ్ధవిత♦తావనిజాకృతి; నంత మంత్రులున్
దనుజులు తన్నుఁ గొల్వ భయ♦దంబగు విక్రమ మొప్ప గొప్పదా
నినదము వెల్వరించె ధర♦ణిన్ వడఁకించెడునట్లు లుగ్రుఁడై. ౪౫ 869

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౨౨ - వ సర్గము.

యమునితో రావణుఁడు సంగరము చేయుట.

ఉ. ఆనినదంబు కర్ణముల♦యందుఁ బడన్ రవిసూనుఁడో యముం
డా నిది మోదనాదము జ♦యంబును గాంచెను దానవుండు నా
సేన నశించె నంచెఱిఁగెఁ ♦ జిత్తమునం; దిటు లెంచి క్రోధమున్
బూని సురక్తనేత్రుఁడయి ♦ పొల్చి రణం బొనరించువేడుకన్. ౧ 870

చ. అరదము తెమ్ము వేగముగ ♦ నాయితముం దగఁ జేసి సూత! నం
గరమున కన్న, సూతుఁడు ని♦కామజవంబున ఘంటికారవం
బరుదుగ నొప్పనున్న రథ ♦ మద్భుతరీతిని బొల్చుదాని భీ
కరగతి నొప్పుదానిఁ గడఁ♦కన్ గొనితెచ్చి వచించె జేనితోన్. ౨ 871

మ. గురు తేజంబునఁ బొల్చునాయముఁడు సం♦కోచంబు లే కంత న
య్యరదం బెక్కెను; బాశముద్గరములన్ ♦ హస్తంబులం దాల్చి భీ

* క్రవ్యాదానుగతం రణే- అనిమూ.

కరరూపంబున మృత్యువట్టి నిలిచెన్ ♦ గాఢప్రమోదంబునన్
సరసీజాప్తునిపుత్త్రుమ్రోల; నదియే ♦ సర్వప్రపంచంబులన్. ౫ 872

క. విలయం బందఁగఁ జేయును, గలఁగక యవ్యయము నాచుఁ♦గ్రాలుం జుమ్మీ
యలమృత్యువ; వంతఁ గార్యవిస్థలి రూపముఁ దాల్చి కాల♦దండము నిలిచెన్.

తే. అదియె యమునకు సాధనం♦బై స్వతేజ
మున ధనంజయురీతిగఁ ♦ దనరి దివ్య
మగుచు నొప్పును స్యందన♦మందు నదియు
నిరుపమానంబుగాఁ దగి ♦ నిలిచె నంత. ౭ 874

సీ. యమునిపార్శ్వంబున ♦ నలఘోరెఁ గాలపాశంబులు భయదరూ♦పంబు లగుచు
జాతవేదసునిసం♦స్పర్శమువలె నొప్పి తనుధారియైన ము♦ద్గరము నిలిచె;
నంతట లోకత్ర♦యం బాకులంబయ్యె, నమరులు వడఁకిరి ♦ యమునిఁ దీవ్ర
కోపమొందినవాని ♦ నాపగిదిం బోవ నున్నవానిం గాంచి ♦ యన్నిలోక

తే. ములు తపించెను; సూతుఁ డి♦మ్ములరథంబు
పయిని గూర్చుండి రుధిరప్ర♦భల వెలుంగు
నశ్వములఁ దోలె నార్చుచు ♦ నసురవర్యుఁ
డున్నచోటికి నతిజవ ♦ మొప్పునట్లు. ౮ 875

క. హరిహయసంకాశములౌ, తురగము లవి మనసుకంటెఁ ♦ దోరపుజవమున్
బరఁగంగ యమునిఁ జేర్చె స,మర మపుడగుచుండునట్టి ♦ స్థలమునకున్. ౯

*చ. అరదము మృత్యుసంయుత మ♦హార్యము లోకభయప్రదంబునై
పరఁగి వికారరూపమున ♦ భాసిలుటం గని దానవేంద్రుపా
ర్శ్వరతిఁ జెలంగుమంత్రులు నా♦నన్ భయమందుచుఁ బాఱి రట్టె భీ
కరబలులయ్యుఁ గ్రోధమును ♦ గాంచియుఁ జేయఁగలేక యార్తులై. ౧౦

ఆ. అల్పసత్త్వ లగుట ♦ నతిభయ మాత్మల
డిందుపడఁగఁ జేయు♦టం దదీయ
దర్శనమున స్మృతియుఁ ♦ దప్పుటఁ బాఱి రా
రోధనంబు చేయ ♦ నోప మనుచు. ౧౧ 878

క. తనమంత్రు లఖిలదిశలకుఁ, జనుచుండుటఁ జూచి యాద♦శగ్రీవుఁడు లో
కనికరభయదంబగు నా,వనజాప్తకుమారురూప♦వైఖరిఁ గనుచున్. ౧౨

క. అరదము లోకభయప్రద, ముగ్రతరమగు టరసి క్షోభ ♦ మొందక నిలిచెన్
సురవైరి మదిని భయ మే,పరుసన్ జొరరామిఁ బోయె ♦ వచ్చిన త్రోవన్.

శా. అంతన్ దండధరుండు తీవ్రగతి న♦య్యాదిత్యవిద్వేషి న
త్యంతక్రోధము మీఱఁ జూచి యిఁక నీ♦ధాత్రిన్ మనన్ వచ్చు దు

* దృష్ట్వా తు తే తం వికృతం రథం మృత్యుసమన్వితమ్-అనిమా.

ర్దాంతుం డీయముఁ డంచు నెంచకయొ సం♦గ్రామంబు చేయంగ ని
శ్చింతఁ వచ్చితి వే యటంచు మదిలోఁ ♦ జింతించి యుత్సాహియై. ౧౩
ఆ. శక్తితోమరముల ♦ సరగున వైచెను, దనుజవర్యుమర్మ♦తతులు వాని
తాఁకునం జలించెఁ; ♦ దద్ధతిఁ మర్మ,ములు గలంగి నల్ల ♦ మునుఁగ నతఁడు.
క. ఘోరంబౌ తద్బాధకు, నోరుచుకొని నిలిచె వజ్ర ♦ మొగి బాధింపఁ
· భూరిమహీధర ముండెడు, తీరున] నిటు రావణుండు ♦ స్థితిఁ గని యంతఁ.
చ. శరములపిండు నాయముని♦స్యందనవర్యము పైని వృష్టి ని
ర్భరగతిమీఱఁగా జలధ♦రంబులు భూస్థలి నించుమాడ్కిఁగాఁ
గురిసె; [శరంబు లయ్యవియు ♦ ఘోరతరంబగు వజ్రమట్లు భీ
కరములుగాఁ జెలంగి యటఁ ♦ గాలునిఁ గన్పడకుండ నిండినఁ. ౧౬ 884
చ. ధరణిధరంబు మేఘములు ♦ దారుణరీతిని బెక్కువర్ణముల్
పరఁగఁగఁ గప్పుచందమున ♦ భాసిలె నయ్యముఁ డాశరాళిలోఁ;
దవ్వరపడి ధర్ముఁ డాశరవి♦తానము నప్పుడు లీలవోలె భీ
కరశరసంహతిఁ మరలఁ♦గా నొనరించి మహోగ్రమూర్తియై. ౧౭ 885
ఉ. ఘోరశరంబులఁ రిపుల♦కూటము నొంచు నతండు నొంచె నా
వైరిని;] నంతఁ బోక రిపు♦వక్షమునఁ గురుశక్తి సాయకా
సారము నించె దానికిని ♦ జయ్యన మాఱొనరింపఁ బూనియుఁ
భూరితదీయబాణహతిఁ ♦ బొందుటఁ జేడ్పడియుండె నంత తాఁ. ౧౮
క. అరిజనకాలుఁడు కాలుఁడు, శరముల నొప్పించె నిట్లు ♦ జరగెను బెనుసం
గర మేడురాత్రు; లాసుర,వరుఁ డోడక మూర్ఛఁ గనక ♦ బవరము సలిపెఁ.
సీ. యమరాక్షసుల కంత ♦ నయ్యెను దుములయుద్ధము,వారలిర్వురు♦ద్ధతులునాట
విజయకాంక్షులు నాట ♦ విపులాహవమునందు వెనుకంజవేయని ♦ వీరు లౌట
నొక్కరీతిగఁ బోరి; ♦ రుగ్రంబుగాఁ బోరువారలవిక్రమం ♦ బారయంగ
దేవగంధర్వులు ♦ పావనమతులైన మునులును సిద్ధులు ♦ వనజసూతి
తే. ముందు నిడుకొని వచ్చి తా ♦ రందు నిల్చి
చూచుచుండిరి; యమరాక్ష♦సులు కడంగి
సంగరము నిట్లు చేయంగ ♦ జగముల కది
ప్రళయముగఁ దోఁచుచుండె; నా♦రావణుండు. ౨౧ 888
క. సురనాథాశనినిభమౌ, వరచాపము మ్రోయఁజేసి ♦ బాణమ్ముల నం
బరము నిరంతరమగున, ట్లురవడి నాయమునిమీఁద ♦ నుద్ధతిఁ బఱపెఁ. ౨౩
సీ. శరచతుష్కంబుచే ♦ శమనునిమృత్యువు, దారుణబాణస♦ప్తకముచేత
నతని, సారథి బాణ♦శతసహస్రంబున యమునిమర్మంబుల ♦ నడలఁ జేసె:
దానికిఁ గోపించు ♦ తపననూనునివదనమునుండి క్రోధధ♦నంజయుండు
వెలువడె నిశ్శ్వాస♦ములతోడ జ్వాలాళి మెఱయంగ జవమున ♦ మెఱపురీతి;

తే నట్టి చిత్రంబు చూచి రా♦యమరదనుజ
రాక్షసులు క్రోధవహ్నిచే ♦ నీక్షణంబ
వైరిబలముల దహియింపఁ ♦ గోరె నీతఁ
డనుచుఁ దలపోయుచుండ న♦య్యవసరమున. ౨౯ 890

తే. కాలమృత్యువు లిర్వురు ♦ గాఢకోప,యుక్తులై సత్వరోద్యమ ♦ మొప్పఁజేయ
సిద్ధముగనుండి;రంతటఁ♦జెలఁగిమృత్యు,వట్టికోపంబుదీపింప ♦ యమునిఁ జూచి.

చ. ననుఁ దగఁబూని పంపు మరి♦నాయకుఁడీఁదికి సంగరంబునన్
దునిమెద నీమహారిపుని ♦ దోడనె; నేఁ జనఁ గాచువారు లే
రనుట యెఱుంగు దీవు నిది ♦ యూను స్వభావము నాకు వైరులం
దునుముట పూర్వ మెందఱినొ ♦ దున్మితిఁ గాదె పరేతనాయకా!. ౩౧

సీ. సిరిచేత నెంతయు ♦ గరువంబుఁ గన్నట్టి యాహిరణ్యకశిపు ♦ వానముచియు
శంబరాసురుఁడును ♦ సంహ్రాదియును, ధూమ్రకేతు*విసంధులు♦ ఖ్యాతబలియు
దంభనాముండగు♦దైత్యుండునను జేంద్రుఁడగువృత్రుఁడును బాణుఁ♦డనెడుదను
డల్లెకార్తవీర్యుం ♦ డనువాఁడు నరకాఖ్యుఁడామధుకైటభు ♦ లఖిలశాస్త్రజ్ఞు
తే. వేత్తలైన రాజర్షులు ♦ వితతపన్న,గములు గంధర్వ లాయుర♦గములు, దైత్య
యక్షులున్ మానిరాజన్య♦ లచ్ఛరలును,నాబలంబున జీవితాం♦తంబు గనుట.

క. కనుఁగొనుచుందువుశమనా!,వినుము యుగాంతంబునందుఁ♦బృథ్వియు జలధుల్
గను క్షయము నాకతంబున, ఘనపర్వతనదులు తరుని♦కాయము లెల్లన్.

తే. పేరుకొంటిని గొందఱి♦వీరు గాక, బలయుతులు దుష్ప్రధర్షులు ♦ పలువు రట్టి
నాదుశక్తి నంతంబుఁ గ♦న్నార లీని,శాచరుం డెంత వీనిని ♦ జంపు టెంత.౩౩

చ పనుపుము సాధువర్య! దితి♦పట్టిని వీని వధించి వచ్చెదన్
ననుఁ గని యెట్టివాఁడె యయి♦నన్ బ్రదుకం గలవాఁడె? ధర్మవి
ద్ఘనుఁడవు నీ వెఱుంగనిది ♦ కల్గునె; నేఁ గనఁగా ముహూర్తమై
నను బ్రదుకం డెవం డిదియు ♦ నాదుబలస్తుతి గాదు దేవరా!. ౩౪ 896

ఆ. ఇది యనాదిసృష్టి♦యే యని తలపోయఁ
జనును నాస్వభావ ♦ మనఁగ నిదియె;
యనిన సుప్రతాపుఁ ♦ డగు యముం డమ్మాట
విని వచించె నిట్టు ♦ లనుచుఁ గడఁక. ౩౬ 897

చ నిలువుము మృత్యువా! యితని ♦ నేనె వధించెద నీక్షణంబునం
గలుషమయాత్ముఁడౌ నితనిఁ ♦ గాంచిన నాగ్రహ ముబ్బి పొర్లెడున్
విలయము నొందునట్టి దశ ♦ వీనికిఁ గల్గె నటంచు నేత్రముల్
జ్వలననిరీతి క్రోధమునఁ ♦ జాఁబఁగ నెఱ్ఱబడన్ మహోగ్రుఁడై. ౩౭ 898

* విసంధి ర్ధూమకేతు శ్చ-అనిముఖ్యపాఠము. సంహ్రాది ర్ధూమకేతుశ్చ-అనిపాఠాంతరము ఈ
రెండుపేరులు నిటుఁ జేర్పఁబడినవి.

క. భానుతనూజుఁడు యముఁ డా,దానవుఁ జంపంగఁ బూని ♦ తనకరమున నెం
తేని గ్రుధఁ గాలదండముఁ, దా నందె నమోఘ మగుచుఁ ♦ దగునదిరామా!.
ఆ. దానిపార్శ్వమందె ♦ దారుణరీతిని, బొల్చు కాలపాశ♦ములు బృహత్త్వ
సంఖ్య నిల్పఁబడియె ♦ జ్వలనసంస్పర్శసం,కాశముద్గరంబు ♦ గ్రాలు నచట.
చ. తనువు ధరించి ముద్గరము ♦ దర్శనమాత్రముచేతఁ బ్రాణిజీ
వనముల లాగుచుండు నది ♦ వాంఛను దాఁకినఁ జెప్ప నేల? దా
నిని గడుఁ బూన్కి వైచినను ♦ నిర్గతజీవునిఁ జేయుచుండు; నం
త నతఁడు కాలదండమును ♦ దాఁకిన నయ్యది యట్టె మండుచున్. ౩౯౫ 901
క. దనుజుని గాల్చెడురీతిని, గనఁబడియెన్; యముఁడు తాఁకఁ♦గా భూరిబలం
బున నమ్మహనీయశరం,బు నితాంతము విస్ఫులింగ♦ముల నెగఁజిమ్మెన్. ౪౦౫
చ దురమున నున్న యెల్లరును ♦ దోడనె యుజ్జ్వలకాలదండమున్
సురరిపుఁ జంపఁగా యముఁడు ♦ శూరతఁ గైకొన భీతినొంది ని
ర్భరగతిఁ బాఱి; రంత సుర♦వారము లెంతయు క్షోభ మందె ని
ష్కరుణుని సూర్యసూతి దశ♦కంఠుని జంపెడుకాంక్ష పొంగఁగన్. ౪౨ 903
చ. కరమునఁ గాలదండమును ♦ గ్రక్కునఁ గైకొన నాత్మరూప మా
సరసిజసూతి కన్బఱచి ♦ సాధువచస్తతి నిట్లు పల్కె; భా
స్కరతనయా! మహాభుజ! య♦ఖండతరానమవిక్రమా! నిశా
చరు నితనిం గఠోరతర♦సాధన మియ్యది వైచి యుత్తఱిన్. ౪౩ 904
క. చంపకు చంపకు మీాతని, కింపారఁగ నేను వరము ♦ లిచ్చితిఁ ద్రిదశుల్
చంపఁగఁ జాలరు నిన్నని;, తెంపున నో త్రిదశవర్య! ♦ తీవ్రక్రుధచేన్. ౪౪
క. దనుజుని నీవిటఁ జంపినఁ, జను నానుడి వ్యర్థమగుచుఁ ♦ జండాంశుసుతా!
విను నీచే నావచనం, బనృతముగాఁ జేయఁబడఁగ ♦ నర్హామె చెపుమా?.౪౪౫
తే. ఎవఁడు నావచనంబు న♦నృతము చేయు
నతఁడు మనుజుండె యైనను ♦ నమరుఁడైన
ద్రిజగముల ననృతములుగఁ ♦ దెంపు మెఱయఁ
జేసినట్లాను శంకలే ♦ దేనరణిని. ౪౫౫ 907
సీ. మత్ప్రియా ప్రియజంతు♦మండలవిషయమై యాగ్రహంబొందిన ♦ యట్టి నీవు
కాలదండము వైవఁ ♦ గడు రౌద్రమై జగత్త్రయభయావహమయి♦దారుణగతి
స్వవిషయభూతులౌ ♦ సకలప్రజలఁ దనవాఁతఁ బెట్టుకొనుచు ♦ భాస్కరసుత!;
యిద్ది యమోఘమై ♦ యెనఁగి మహాభీతికరమయి వైవ నె♦ల్లర వధించు
తే. దీని మృత్యుపురస్కృతం ♦ బైనదాని, మున్ను నేను సృజించితి ♦ సన్నుతాత్మ!
దనుజతలపైన వైవఁగాఁ♦దగదు దీని,శాంతమూర్తివి నాదువ♦చనమువినుము.
క. దీనిని వైవఁగ నెవ్వం,డైన ముహూర్తంబు బ్రదుకఁ ♦ డట్టి శరము నో

భానుసుతా! యిదివైచిన, దానవుఁ డీతండు మృతిని ♦ దాఁ గనకున్నన్. ౪౯
క. మృతిఁ గాంచిన నట్లైన న,నృతమగు నాపలుకు గాన ♦ నీహేతువుచే
దితిజునిఁ జంపఁగఁ బూనిన, యతులితసాధనము దీని ♦ యమ! ధర్మపతీ!. ౪౯
క. ఉపసంహరింపు వైవకు, మిపు డీతనిపైన; సత్య♦మే యెప్పుడు ధా
త పలుకు ననియెడి కీర్తిని, దపనాత్మజ! నిలుపవయ్య! ♦ ధాత్రీస్థలిలోన్. ౫౦
తే లోకముల మేలు గోరుదే ♦ నీకరణిని
జేయుమా! యంచుఁ బల్కిన ♦ నాయుదార
ధర్మచిత్తుఁడు యముఁడు వి♦ధాతఁ గాంచి
భక్తిమీఱఁగ నివ్విధిఁ ♦ బల్కె నపుడు. ౫౧ 912
తే. ఇదిగో నీకాలదండంబు ♦ నిపుడె నేను, వైవ మానితి స్వామివి ♦ నీవె నాకుఁ
గాదె నీయాజ్ఞ విడువంగఁ ♦ గలనెయిప్పు,డేమి చేయంగవలయు నే♦నింకమీఁద.
చ. వరములఁ గన్నదర్పమున ♦ వర్ధిలు నీదశకంఠు నేను సం
గరముచఁ జంపకున్న నిటఁ ♦ గాఁదగు కార్యము లేదు నాకు నో
సరసిజజన్మ! యీదనుజ♦జాల్మఁడు న న్గనకుండునట్లు నే
నరిగెదనంచుఁ బల్కుచు ర♦థాశ్వయుతంబుగఁ దా నదృశ్యుఁడై. ౫౩ 914
క. పరమేష్ఠిసెలవుఁ గైకొని, యరిగెన్; దశకంఠుఁ డంత ♦ యము గెల్చిన సు
స్థిరకీర్తిఁ జెందినటులే, పరమానందమున నాత్మఁ ♦ బరికించి తగన్. ౫౪ 915
ఆ. పుష్పకంబు నెక్కి ♦ పోయె యమాలయ
మపుడె వదలి; యముఁడు ♦ హర్ష మొందె
బ్రహ్మమొదలు దివిజ♦వారయుతుండయి
చనియె నారదుండు ♦ స్వర్గమునకు. ౫౫ 916

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

రావణాసురుఁడు రసాతలమునకుం బోవుట.

చ. దనుజవరేణ్యుఁ డిట్లమర♦శల్లజు ధర్ము ననిన్ జయించి తా
నని నొనరించినట్టి విజ♦యావహకార్యము నెన్నుకొంచు మి
త్రనికరముం దమిం గనియె; ♦ దారుణరక్తపరీతగాత్రు సా
ధనవరజర్ఝరీకృతుని ♦ దానవనేతను గాంచి రాక్షసుల్. ౧ 917
క. చనుదెంచి చేరువకు నిం, తనరాని మహాద్భుతమున ♦ నలరారుచు నా
తని జయమున వర్ధిల్లం,గను జేయుచుఁ జారుపుష్ప♦కంబునఁ గడఁకన్. ౨
క. మారీచుఁడు లోనగుసుర,వైరులు రావణునితోడ ♦ వైభవమలరం
గా రంజిల్లుచు నెక్కిరి, వారల సాంత్వితులఁ జేసె ♦ బల్కుల నతఁడున్. 3

ఉ. అంత రసాతలంబుఁ జొర ♦ నాదనుజేశ్వరుఁ డెంచి దైత్యసం
క్రాంతము సర్పసంఘపరి♦రాజితముల్ వరుణాభిరక్షితా
నంతమునౌ పయోనిధి న♦నంతవిభూతిని జొచ్చి దైత్యుల
త్యంతము మోదమంద; నిటు ♦ లబ్ధిని జొచ్చి యనంతరంబునన్. ౪ 920

క. వాసుకిపరిపాలితమై, యేసరణి నెదుర్పరాక ♦ యెసఁగునగరముల్
శ్రీసంతతజుష్టమును స,రీసృపయుగ్భోగవతిపు♦రీతిలకంబుల్. ౪౫ 921

క. కనుఁగొని యందలిఫణులన్, దనవశమున మెలఁగఁజేసి ♦ తరలి ప్రమోదం
బున [1]మణిమతియను పురికిం, జనియెన్; దనుజేంద్రులందు♦సాంద్రవిభూతిన్.

సీ. బ్రహ్మ యిచ్చినసద్వ♦రంబులచేఁ గ్రాలి కీర్తియశంబు ల♦కృత్రిమములు
గాఁ దగ రాజిల్లి ♦ క్రవ్యాదవీరులై తగునివాతకవచ♦దర్పవీర్యు
లప్పురంబున నుందు ♦ రవ్వారిఁ బిల్చెను సమరంబుచేయ ద♦శవదనుండు;
వారు బలాఢ్యులై ♦ బహువిధసాధనయుక్తులై యుద్ధమం ♦ దొప్పునట్టి

ఆ. మదము గల్గి వెడలి; ♦ రిదె వచ్చితి మటంచు
బలికి; రంత శూల♦ములఁ ద్రిశూల
ములను బట్ట సాసి♦కులిశ పరశ్వథ
ములను గ్రుమ్మఁ బూని ♦ రొలయు వేడ్క. ౭౫ 923

క. దనుజులు రాక్షసులును దా,రొక్కని యన్యోన్యంబు గెల్చు♦కోర్కుల యుద్ధం
బును జేయుచుండఁగాఁ గడ,చెను [2]వర్షం బొండు నుంత♦చెందక కొఱఁతన్.

క. ఇరువీడులందుఁ గన నొ,క్కరికైనను గెలుపుగాని ♦ గరువ మెడలి సం
గరమునఁ బొఱుటగానీ, జరగక యుని యొక్క రీతి ♦ సాగుచు నుండెన్

సీ. ముజ్జగంబులయందుఁ ♦ జోవ సమర్థుఁడై దేవదేవుండయి ♦ పావనుఁడయి
తనరు విధాత యా♦తరుణంబునన్ హంసవరోహ్యథమగు యాన♦వరము నెక్కి
యవ్వయుండగుటఁ దా ♦ నచటికి వచ్చెను జవ మొప్ప; నయ్యెడ♦సాగుచున్న
రణకర్మమును నిల్పి ♦ రాక్షసవరుల నివాతకవచులను ♦ బరమహర్ష

ఆ. మునఁ జెలంగి పిల్చి ♦ యనియె వృద్ధుఁడు పితా
మహుఁడు భావవిదుఁడు; ♦ మాన్యులార!
దశవదనుఁడు వీఁడు ♦ దనుజామరులకు న
జేయుఁ డగును జూండి ♦ యేయెడలను. ౧౧౫ 926

క. సురదానవు లొక్కటియై, పరాక్రమించినను మీరు ♦ బవరంబునఁ జా
వరు మీకు నేను బూర్వము, వరముల నిచ్చితిని గాదె ♦ వరమతులారా !.

ఆ. కనుక మీసఖిత్వ ♦ మనుకూల మితనికి
వనుచుఁ దోఁచె నాకు ♦ ననుఁగుమిత్రు

---

1 యయౌ మణిమతీం పురీమ్-అనిమూ. 2 సాగ్రస్సంవత్సరో గతః-అనిమూ.

లోకస్థ రీతిఁ గూడి ♦ యుండ సర్వార్థముల్
కలుగు సంశయంబు ♦ గలుగ దిందు. ౧౩ 928

క. అనినంత నగ్నిసాక్షిగ, దనుజేంద్రుఁడు రావణుండు ♦ ధాతృననుజ్ఞం
గొని వారలతో సఖ్యం,బును జేకొనెఁ బ్రీతి మిగులఁ ♦ బొందెఁ మదిలోన్.

క. పరమేష్ఠి చనియెఁ; దదనం,తరము దశాస్యుండు దనుజ♦తల్లజులగుత
త్పురపాలకు లర్చింపం, గర మామోదమున నందుఁ ♦ గడపె శరత్తున్. ౧౫

క. తనపురికంటె విశేషిం,చిన సుఖముల నందుఁ బొందె ♦ చిత్తముపొంగన్
దనుజు లొకొక్కరు వేఱొ,క్కనికిన్ బోధించుచిత్ర♦గతు లగుమాయల్.

క. వినుచున్ గ్రహియించెను జ,క్కని రీతిని నొకటి కొదువఁ♦గా శతమాయల్
మనమున ధరించి యవ్వలఁ, జనియెన్ జలనాథుపురము♦సరణిం గనుచున్.

క. చనుచుండి యశ్మనామం,బునఁ గడు బెడఁగైన నగర♦మును గని నందున్
ఘనబలముల మెఱయుచుఁ ద,క్కినవారిని లెక్కఁగొనక ♦ కృత్రిమయుతులై.

క. తనదారుకాలకేయులు, కనదున్నతవిభవయుక్తిఁ ♦ గ్రాలఁగ వారిన్
గని యుద్ధమునకు రమ్మన, దనుజులు వారెల్ల రాఁగఁ ♦ దా బలమొప్పన్.

తే. వారి వధియించి శూర్పణ♦ఖారమణుని
భూరిబలుని విద్యుజ్జిహ్వుఁ ♦ గోరి వైరి
బలము నాల్కను జాపి యి♦మ్ముల గ్రహించి
తినుచునుండఁగఁ గన్గొని ♦ తెంపుచేసి. ౧౯ 935

సీ. సోదరిపతి వీఁడు ♦ గాదె యం చెన్నక ఖడ్గముచేతఁ ద♦త్కంఠ మట్టె
తెగవేసె; క్షణమున ♦ నగణితబలశాలి వాని వధించి దో♦ర్బలము మెఱయ
నాల్గువందల దైత్య♦నాథుల ననిఁ జంపి యవ్వలఁ జని సితా♦భ్రాభమగుచుఁ
గైలాసమును బోలి♦ క్రాలుచు దివ్యమౌ వరుణాలయముఁ గాంచె;♦వరుననందుఁ

తే. బాలు చక్క స్రవింపఁగా ♦ భాసురముగ
నలరుచుండిన సురభిని ♦ హర్షమలరఁ
గనియె నద్దాని పాలచే♦తనె జనించి
ధరణి క్షీరోద మనెడు సా♦గరము వెలయు. ౨౧ 936

ఆ. *ఎలమి నందు గోవృ♦షేంద్ర వరారణిఁ
గనియె శీతరశ్మి♦గణము మెఱయు
నట్టి రాత్రినాథుఁ ♦ డగుచంద్రుఁ డందుండి
యుద్భవించెఁ గీర్తి ♦ యొప్పుచుండ. ౨౨ 937

క. పరమర్షులు తత్ఫేనం, బరుదుగ నిత్యంబుఁ ద్రావి ♦ యాగోవు మహా

---

*: దదర్శ రావణ స్తత్ర గోవృషేంద్రవరారణిమ్-అనిమా. గోవృషేంద్రస్య మహావృషభస్య వరారణిం పాతృస్థానమ్-అనివ్యాఖ్య.

దరమునఁ గొల్చుచు జీవిం,తురు పీయూషంబు దానఁ ♦ దోఁచెం గాదే. ౨౩

ఆ. స్వధయె భుక్తిగాఁగఁ ♦ జను పితరుల కగు,స్వధ జనించె దాన ♦ జనులు దేని
సురభియనుచుఁ బ్రీతి ♦ శోభిల్లఁ బిల్తురో, యట్టి కామధేను ♦ వచట నుండ.

చ. దనుజవరుండు దానికిఁ బ్ర♦దక్షిణ మొప్పఁగ వందనంబుఁ జ
క్క,నివిధి నద్భుతాహవము♦గా నొనరించి భయంకరంబుగాఁ
గనఁబడుచున్ బలావళులు ♦ గావఁగ జీవనధార లెన్నియో
యనిశము పొల్చుచుండఁ దగు♦నట్టినిధంబునఁ జెన్నుమీఱుచున్. ౨౪ 940

క. శరదభ్రనిభంబగుచున్, వరుణాలయ మచట వెలయఁ ♦ బరముముదమునన్
బరిపరి మెచ్చుచు నెంతయుఁ, బరికించి దశాననుండు ♦ బరవస మొప్పన్.

సీ. కావలియున్న బ♦లావళి మార్కొని కొందఱ వధియించి ♦ కొంక కట్టె
వారు తన్ మార్కొని ♦ బాణజాలంబుల నొప్పింపఁ జొచ్చి ద♦నుజవరుండు
వారిఁ గన్గొని యిట్లు ♦ పలికె మీరాజుతో నారాకఁ దెలుపుఁడీ♦ఘోరిబలుఁడు
రావణుం డిపుడు సం♦గ్రామకాంక్షను వచ్చెయుద్ధంబుచేయుమా♦యుద్ధమునకుఁ

తే. జాల వేఁ యోడినాఁడ నిం ♦ కేల యనుచు
నైననుం జెప్పుమనుడు భ♦యంబు గల్గ
దతని కంజలి చేసిన ♦ ననుచుఁ, బలుకు
నంతలో నాగ్రహ మ్మూని ♦ యతులబలులు. ౨౭ 942

క. వరుణునితనయులు తత్పుత్రు, లురుబలనాయకులతోడ ♦ నొక్కమొగిని వ
చ్చిరి గా,పుష్కరులను ని,ర్వురు సేనాపతులు భీక♦రులు దురమందున్. ౨౮

చ. ఘనబలముల్ తముం గొలువఁ♦గా నుదయించు సరోజమిత్రుఁడో
యన వెలుఁగొంది కాముగతుఁ ♦ లద్భుతరీతిఁ జెలంగ నున్న స్యం
దనగణ మొప్పఁగా దనుజ♦నాథుని మార్కొని; రంత దారుణం
బనుపమరోమహర్షణము♦నౌ సమరంబు పొసంగె న త్తఱిన్. ౩౦ 944

చ. వరుణునిపుత్రు లెల్ల సుర♦వైరివిభుం దగురీతిఁ దాఁకి ర
త్తరుణమునందుఁ దత్సచివ♦తల్లజు లెల్లను దానవేంద్రు భీ
కరసచివాళితో దుర మ♦ఖండముగా నొనరించి; రంత నా
వరుణునిసేన లెల్ల క్షణ♦భంగము నొంది నశించె నంతటన్. ౩౧ 945

చ. బలములు క్షీణతం గనుట ♦ వారలు గాంచి మహాసురాంబకం
బులఁ గనుఁ బీడ నొంది రణ♦ముం బొనరించుట మాని వేగమే
యిలపయి కేగుదెంచి దను♦జేశునిఁ బుష్పకమందుఁ గాంచి భూ
తలముఁ దృజించి సత్వరర♦థంబుల నంబర మొంది యంతటన్. ౩౩ 946

తే. తుల్యమా స్థాన మొందుటఁ ♦ దుములయుద్ధ
మయ్యె నన్యోన్య మత్తఱి ♦ నమరదనుజ

సంగరముఁ బోలి యానభ♦స్థ్సలమునందు
వరుణతనయులు పిదప సం♦భ్రమముమీఱ. ౩౪ 947

చ. అనలునిబోలు బాణముల ♦ నాదనుజేంద్రుని నొంచి సంగరం
బున కిఁకఁ బూనకుండువిధ♦ముం బచరించి ప్రమోదచిత్తులై
ధ్వనుల నొనర్చి రద్ది బహు♦ధా దెసలందుఁ జెలంగె; నంత నా
దనుజవరుండు నొచ్చుటను ♦ దాను మహోదరుఁ డాత్మ నెంచుచున్. ౩౫

ఉ. దారుణకోప మొంది రణ♦ధర్మము నూని యిఁకేటి లోకమం
చారసి మృత్యుభీతిఁ గన ♦ కద్ధు దురం బొనరింపఁ బూనె; న
వ్వీరుఁడు వారి మాఱ్కొని వి♦భీతిని గామగతుల్ చెలంగఁగా
మారుత మట్లు పోవుహయ♦మండలముల్ వధియించె నేర్పునన్. ౩౬ 949

క. గదచేత నిట్లు పితృపతి,సదనమునకు వానిఁ బనిపి ♦ శౌర్యంబున ను
న్మదుఁడై వారల యోధుల, నవయుత నూర్వురను జంపి ♦ యత్యుద్ధతిచేన్.

క. విరథుల సంగరతలమున, వరుణాత్మజులఁ గని యార్చెఁ ♦ బటుతరముగ; ని
ట్లురవడిమీఱ మహోదరుఁ, డరిహయసారథుల స్యంద♦నావళిఁ గూల్పన్.

క. ధరణిం బడియెను; బిదపన్, వరుణాత్మజు లెల్ల నని వి♦భగ్నరథములన్
బరికించి వదలి యపు డం,బరమున నిలుచుండి వ్యథల ♦ బడలక పూన్కిన్.

ఆ. ఆత్మశక్తి నిట్టు ♦ లలరి మహోదరుఁ, డాఁకి చాపములకు ♦ వీఁక గుణము
లట్టె కూర్చి భీక♦రాంబకములు వైచి, యతని నొంచి విడిచి ♦ యాతురమున.

ఉ. రావణుపైకిఁ బోయిరి దు♦రంబున నాతని నొంచువేడ్కచే
నావరుణాత్మజన్ములు మ♦హత్తరరోషము పొంగ గుంపుగాఁ
జేవ; ధనుశ్చ్యుతంబులగు ♦ చిత్రశరావళి వజ్రమో యనం
గా వరపుంఖయుక్తము ని♦శాతమరణోత్సుక ముప్పతిల్లఁగన్. ౪౧ 954

చ. ఘనములు భూధరేంద్రమును ♦ గ్రమ్ముగతిన్ గురియింప నొచ్చి యా
దనుజవిభుండు క్రోధమున ♦ దారుణనేత్రము లొప్పఁగా లయం
బున ననలుండువోలె శర♦ముల్ గురియించుచు వారిమర్మముల్
పనివడి నొవ్వఁజేసె; భట♦పంక్తిని గూల్చెఁ దదుగ్రతన్ వడిన్. ౪౨ 955

సీ. అంతట మాన క♦య్యసురనాథుఁడు విచిత్రంబులౌ ముసలము♦ద్గరసమితుల
భల్లశతంబులఁ ♦ బట్టసంబుల శక్తితతుల శతఘ్నుల ♦ దారుణములు
గాఁ దగు తోమర♦గణముల దుర్ధర్షుఁడై వైచె వారిపై ♦ నంత భటులు
వారును దురమున ♦* వరకుంజరంబులు షష్టిహాయనములు ♦ జరపియున్న

తే. యవ్వి పంకంబునం జిక్కి ♦ యడలురీతిఁ
గుంది; రవ్వీర లార్తిని ♦ బొందు టెఱిఁగి

---

* మహాపంక మివాసాద్య కుంజరా షష్టిహాయనాః-అనిమూ.

పటుపరాక్రమశాలి రా♦వణుఁడు జలద
మార్చునటు లార్చి గొప్పగా ♦ హర్ష మొదవ. ౮౭౹ 956
ఉ. అంతట మాన కయ్యసురుఁ ♦ డావరుణాత్మజులన్ గలంప న
త్యంతరవంబుమీఱ బహు♦శాయతసాధనరాజి వైచె; సం
క్రాంతశరాంగులై జలద♦రాజి నిరంతరధార లొప్ప దు
ర్దాంతపువృష్టి నించెడువి♦ధంబునఁ బైపయి బాణజాలముల్. ౮౮౹ 957
క. పరఁగించు రావణుని దో,స్స్ఫురణంబున కాగలేక ♦ క్షోణిని మూర్ఛా
పరవశులై పడి రెల్లరు;, దురమునఁ బడియుండఁ గాంచి ♦ తోడనె వారిన్.
ఆ. రణమునుండి మంది♦రమ్మును జేర్చిరి
సేవకులు; బలంబు ♦ చెలఁగ రావ
ణాసురుండు భటుల ♦ నటఁ గాంచి వరుణున
కెఱుకపఱుపుఁ డిప్పు ♦ డేగి మీరు. ౯౦ 959
చ. అనఁ బ్రహసాఖ్యమంత్రి యసు♦రాధిపతిం గని యిట్లు పల్కె నో
దనుజవరేణ్య! ముందుగఁ బి♦తామహులోకమునందు గానమున్
విన వరుణుండు పోయెఁగద ♦ వేడుకఁ బిల్చెద వీవు సంగరం
బునకయి, రాజులేనియెడఁ ♦ బోలునె యీవిధిఁ బిల్చు టారయన్. ౯౧౹
క. పనిలేక నీవు పిల్చితి, వనఁదగు నీశ్రమము నిష్ఫ♦లారంభం బే
విను మతిని వీరపుత్రకు, లని యొనరిచి యోడిపాఱి ♦ రనియు నెఱుఁగవో.
చ. వరుణునిమంత్రి యిట్లనఁగఁ ♦ బట్టఁగరాని ముదంబునన్ మహా
సురుఁడు స్వనామకీర్తులను ♦ క్షోణిని దిక్కుల నెల్లతావులన్
విరివిగఁ జాటఁబంచి కడు ♦ వింతగ నాద మొనర్చుచుం జనెన్
వరుణుని యిల్లు దాఁటి తన♦వచ్చినత్రోవను బట్టి యేపునన్. ౯౨ 962
క. తనపురిఁ గన్గొను వేడుకఁ, జనియె నభోమార్గముననె ♦ సకలదనుజులున్
దనుఁ గొల్వ విజయఘోషం,బును జేయుచుఁ జారులేగఁ♦బొంగెడుకాంక్షన్.

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

* అధికపాఠసర్గములు.

౧ - వ సర్గము.

రావణుండు బలిని జయింపఁ బోవుట.

చ. మనమునఁ దోఁచుహర్షమున ♦ మామకకీర్తిని వింటిరే యటం
చును దశకంఠుఁ డార్చుచును ♦ జోద్యముఁ గాంచుచుఁ బోవుచుండ నా

---

* ఇటనుండి యైదుసర్గములు వ్యాఖ్యాతలు అధికపాఠములని వ్యాఖ్య వ్రాయక వదలిరి. గ్రంథమున ముద్రింపఁబడినవని వదలఁజాలక రామాయణమున నిం డొక్క శ్లోకమున్నను దెనిఁగించి కృతార్థుఁడను గాఁ దలంచుకొన్నవాఁడను గానఁ దెనిఁగించితిని.

తనిసచివుండు పార్శ్వమునఁ ♦ దాఁ బలుకంగనె లేక వెంట రాఁ
జనుచు మహాసురుల్ గొలువఁ ♦ జయ్యన నశ్మపురంబుఁ జూడఁగన్. ౧ 964

ఆ. మరలఁ జనియె యుద్ధ♦మునమునఁ బూర్వ మె
చ్చటను జూచియుండఁడెఁ ♦ జారుతరము
భాస్వరంబునైన ♦ పరమసౌధంబును
ముత్తియంపుహార♦ములఁ జెలంగి. ౨ 965

సీ. చారువైడూర్యర♦త్నోరుతోరణరాజి బెడఁగయి యెల్లెడ ♦ వేదికలను
దనరారి హాటక♦స్తంభంబు లొప్పార స్ఫటికవజ్రంబుల ♦ భాసురముగఁ
జేయంగఁ బడినట్టి ♦ చిత్రసోపానముల్ వెలయంగఁ గింకిణీ♦వితతు లొప్ప
భవ్యాసనంబుల ♦ భాసురంబై దేవపతిభవనంబు నాఁ ♦ బరఁగి యాగృ
తే. హంబు కనుపట్టఁగాఁ బ్రతా♦పాధికుండు
దశవదనుఁ డట్టి చూచి యు♦త్తమగృహం బి
దెవ్వరిదొ చూడ సౌమ్యమై ♦ యివ్విధమునఁ
గానఁబడియెడుఁ గనులకుఁ ♦ గమ్రమగుచు ౩ 966

క. మేరువొ మందరనగమో, నా రాజిల్లుచును నొప్పు ♦ నాదుమదికి నీ
భూరిగృహంబు గనుంగొను, కోరిక జనియించెఁ గానఁ ♦ గొంకక యిపుడే ౪

క. చనుమా! ప్రహస్త! నీవటఁ, గనుఁగొనుమా! యెవరిదొక్కొ ♦ కాంతగృహం బి
ట్లనుపమమై కనఁబడియెడు, నన విని యాతండు చిత్త♦మని యాగృహమున్.

చ. కనుఁగొని యందుఁ జొచ్చి యటఁ ♦ గానక యెవ్వరి; దీనిహేతు వే
మని తలపోసి ద్వారముఁ బ్ర♦హస్తుఁడు దాఁటి మఱొండు కక్ష్యనుం
గని యటఁ జొచ్చి యాకరణిఁ ♦ గక్ష్యల నేడిఁటి దాఁటి మీఁదటన్
గనియెను జ్వాల సుజ్జ్వలము♦గా నలరారెడుదాని నంతటన్. ౬ 969

క. దానికురంగటఁ బురుషుని, దానవవరుఁ డట్టి చూచెఁ ♦ దత్పురుషుం డా
మానవభక్షకుఁ గని ముద, మూని ప్రహాసంబు చేసె ♦ నొక్కవిధమునన్. ౭

తే. ఆమహాహాసము విని ప్ర♦హస్తుఁ డప్పు
డూర్ధ్వరోమాళియగుచు మ♦హోగ్రరీతి
మండు నాజ్వాలనడుమ హే♦మమయ మాలి
కాభిమండితుఁడై యున్న♦యట్టిపురుషు. ౮ 971

క. కనియెను; బురుషుం డాతఁడు, వనజాప్తునిరీతిఁ గాంతి♦భాసురుఁ డగుచున్
గనరాకయె ప్రత్యక్షము,మునివలె నందుండె; దనుజ♦ముఖ్యుం డంతన్. ౯

క. ఆవార్తను దెల్పినచో, రావణుఁ డేకార్యమును ద్వ♦రం జేయునొ యం
చావృత్తాంతముఁ దెల్పఁడు,భావంబున మరలి చేరెఁ ♦ బ్రభునంతికమున్. ౧౦

క. చేరి దశాననునకుఁ బ్రియ, మారఁగ నవ్వార్త నెల్ల ♦ నాతఁడు తెలుపం
గా రావణుండు కన్గొను, గోరికఁ బుష్పకము డిగ్గి ♦ కొంకక మదిలోన్. ౧౧
తే. లోనఁ జొర నెంచెఁ జందురు ♦ నూని తలను
గాటుకను బోలి తనుకాంతి ♦ కానఁబడఁగ
భయదరీతి నప్పురుషుండు ♦ వానియెదుట
నిలిచె; ద్వారంబు నిండ ను♦జ్జ్వలతనువున. ౧౨ 975
సీ. అతఁడు జ్వాలాజిహ్వుఁ♦డై భయానకుఁడయి
యరుణాక్షుఁడగుచు శ్వే♦తాస్యుఁ డగుచు
బింబోష్ఠ మలరారఁ ♦ బ్రియమున నున్నట్టు
లూర్ధ్వరోముండయి ♦ యురుభయంబు
గలుగఁజేసెడు నాసి♦కయు గ్రాలఁ గంఠంబు
కంబుతుల్యంబుగఁ ♦ గానఁబడఁగ
గురుహనుండయి శ్మశ్రు♦కూటంబు గూఢమై
యలర నిగూఢాస్థి♦కలితుఁ డగుచు
తే. దంష్ట్రి లట్టె ప్రకాశింప ♦ దారుణాకృ
తిని వెలుంగు నప్పురుషుని ♦ దనుజవిభుఁడు
కనియె; నాతండు ముసల మొ♦క్కండు లోహ
మయమునుం గొని ద్వారంబు ♦ సమతఁ జేరి ౧౩ 976
ఉ. కావలికాచుచుండె; సుర♦కాండవిరోధియు నమ్మహాత్మునిన్
జేవఁ జెలంగువానిఁ గనఁ ♦ జిత్తము వేగ వడంకె రోమముల్
వావిరి నిక్కియుండెఁ దను♦వైభవ మెల్లఁ దొలంగి భీతిచే
భావ మడంగఁ గంపమున ♦ వర్ణము మాఱినయట్టు కన్పడెన్. ౧౪ 977
చ. తనమది దుర్నిమిత్తములు ♦ తద్దయుఁ దోఁచిన రామచంద్ర! యా
దనుజవిభుండు చిత్తమున ♦ దాఁ దలపోయుచునుండె; నంత నా
తనిఁ గని యమ్మహాపురుష♦తల్లజుఁడే యిటు పల్కె; నేమి నీ
మనమున నెంచువాఁడ వను♦మానము లేక వచింపు మిష్టమున్. ౧౫ 978
క. ఆలస్యం బొనరింపకు, మేల యిటం జొచ్చినావొ ♦ యెఱిఁగింపుము నీ
కాలము నాతిథ్యంబుగ, నోలి మహావీర! నేనె ♦ యొసఁగుదుఁ జుమ్మీ. ౧౬
క. అని మరలఁ బలికె నోహో,దనుజేశ్వర! చక్క వినుము ♦ ధర్మాత్ము బలిన్
గని యాతనితో యుద్ధం,బును జేయుదొ లేక నన్నుఁ ♦ బొంగెడుకాంక్షన్.
క. మాఱుకొని వీర్యమొప్పఁగ, బోరుదువో తెలుపు మనినఁ ♦ బూరుషవర్యుం
డారీతిఁ బల్క మరలను, నా రావణు దేహమందు ♦ నాసమయమునన్. ౧౭
తే. గగురుపాటు జనించె; ని♦క్కరణి నుండ
ధైర్యమూని యాశరపతి ♦ తగ వచించె

నీగృహంబున నున్నవా ♦ రెవరొ తెలుప
వయ్య వాగ్విద్వరేణ్య! నె♦య్యమున నీవు. ౨౦౪ 982

క. అని నొనరించెద నే నా,తనితో నీ వెంచి నట్లె ♦ ధైర్యముతో నా
విని యాపురుషుఁడు మరలన్, దనుజేంద్రునితోడఁ బలికె ♦ దారుణభంగిన్.

చ. దనుజవిభుండు కాపుర ము♦దారవిభూతిని జేయుచుండు నిం
దనుపమసత్త్వవిక్రముఁ డ♦హార్యబలుండు వదాన్యశేఖరుం
డనఘుఁడు సద్గుణాకరుఁడు ♦ హ స్తమునం దలరారు పాశముల్
గనఁబడ నొప్పు నాయముని♦కై వడి దుర్జయుఁ డెట్టివారికిన్. ౨౨౪ 984

క. బాలార్కునివలెఁ దేజము, గ్రాలఁగ యుద్ధంబులం బ♦రాజయ మన నే
కాలముననైనఁ బొందక, పాలితదీనుండు నగుచుఁ ♦ బటుబలయుతుఁడై. ౨౩

సీ. దుర్జయుండయి నుంత ♦ ధూర్తుండుగాక యె ప్రియములుపల్కుచుఁ♦బ్రీతిమీఱ
*గురువిప్రహితుఁడయి ♦ నరగునఁ గృత్యముల్ విభజించిచేయుచు♦విపులసత్త్వ
మలరఁ గాలంబు ని♦మ్ముఁగఁ గార్యములఁ జేయఁ గోరుచుసత్యవా♦క్కులనెపల్కి
శుభదర్శనుండయి ♦ శూరుఁడై దక్షుఁడై తనరిసాధ్యాయత♦త్పరుఁడు నగుచు

తే. సకలగుణరత్నజలధియై ♦ ప్రకటశక్తి
వెలయు బలిచక్రవర్తి యీ♦లలితసౌధ
మందు నివసించుచున్నవాఁ ♦ డమర భుజగ
భూతమునిసంఘములు తన్నుఁ ♦ బొగడుచుండ. ౨౬ 986

క. సురభూతభుజగతతిచే, నిరతము భయమనఁగ నెఱుఁగ♦నేరఁడు బలి యా
పురుషవరేణ్యునితో సం,గర మెట్లొనరుతువొ తెలియఁ♦గా నేరఁ జుమీ.

మ. బలితో యుద్ధముఁ జేయుకోర్కి మదిలో ♦ భావింప నీకున్నచో
బలినిం జూడఁగఁ బొమ్ము లోపలికి నీ♦ప్రాగల్భ్యముం జూపి ని
స్తులసత్త్వా! యనిఁ జేయవయ్య! బలముల్ ♦ తోడ్తోడ నేతేర దో
ర్బల ముప్పొంగఁగ నాలసింప కను న♦ప్పల్కుల్ చెవిం జొచ్చినన్. ౨౮౪

తే. పదితలల్ గల దానవ♦పతియు లోనఁ
జొచ్చె నాతని సెలవొంది ♦ శూరవర్యుఁ
డైన బలియున్నచోటికి ♦ నాబలియును
దశవదను రాకఁ గని ప్రము♦దంబు పొంగ. ౨౯౪ 988

చ. ఒనరిచె నట్టహాసమును ♦ హోయని నవ్వెను సూర్యరీతిగాఁ
గనుఁగొనరాని తేజమునఁ ♦ గ్రాలుచు నా దనుజేంద్రుఁ డుండి యం
త నిఖిలవిశ్వరూపుఁడయి ♦ తా నలరారుటఁ బంక్తికంఠు నొ
య్యనఁ గర మెత్తి చాఁచి తన♦యంకతలంబును జేర్చి యంతటన్. ౩౦ 990

---

* గురువిప్రప్రియ స్సదా-అనియూ.

చ. పలికె దశాస్య! దీర్ఘభుజ! ♦ భావమునం దలరారు నట్టికో
ర్కులు చెపుమా ఫలించునటు ♦ కొంకక చేసెద, నేల వచ్చితో
తెలుపుము దాఁపకుండ నని ♦ ధీరవరేణ్యుఁడు తన్నుఁ గూర్చి య
బ్బలి యిటు పల్క రావణుఁడు ♦ పల్కెను; వాగ్విభవంబు పొంగఁగన్. ౩౧౹

క. వినియున్నవాఁడఁ బూర్వం,బున నిను నారాయణుండు ♦ పూనిక బంధిం
చె నటంచు మహాభాగా!, విను మే నాబంధములను ♦ విడిపింతుఁ దగన్. ౩౨

క. ఆపనికి నేను జాలుదు, నీపల్కిన సంశయం బ ♦ దెన్నఁగ లే దో
పాపహారా! ద్వారంబున, నేపురుషుని గంటినో య♦హీనబలయుతున్. ౩౨౹

ఆ. అతనిఁ దెలియ నేను ♦ నాత్మఁ గోరెద నన, బలియు నవ్వి యిట్టు♦పలికె; రావ
ణాసురేంద్ర! యెవని ♦ నడిగితివో విను,మతనిరీతి నెల్ల ♦ ననువదింతు. ౩౪

సీ. శ్యామాంగుఁడై ద్వార♦ముందున్నపురుషుండె నారాయణుఁడు లోక♦నాయకుండు
వినవయ్య యతనిచే♦తనె దానవేంద్రులు బలవత్తరులగు శూ♦రులు నితరులు
వధియింపఁబడిరి; దో♦ర్బలశాలియైన యాతనిచేతఁ బూర్వులం♦తకును బూర్వ
లెండఱో లోఁబడి ♦ యేవేళ నుండంగఁ జేయంగఁబడిరి; న♦న్నాయనఘుఁడె

తే. మున్ను బంధించె శమనుఁడే ♦ యెన్న నతఁడు
దాఁటరాదు తదాజ్ఞ నె♦త్తఱిని నైన;
ధాత్రి నాతని నెవ్వాఁడు ♦ ధైర్యమూని
తలఁచు వంచింప రావణా! ♦ తెలుపవయ్య!. ౩౬౹ 995

క. భూతతతిన్ హరియించెడు, నాతఁడు ద్వారప్రదేశ♦మందు వసించున్
ధాతయు భువనేశ్వరుఁడును, ఖ్యాతిగ నాతండె కర్త ♦ కారయితయుఁ జూ!.

క. పరమాత్ము నతని నెఱుఁగవు, సురవైరివ! నీవు నేను ♦ నూనృతముగఁ ద
ద్వరరూప మెఱుఁగఁ జాలము, పరముం డతఁ డెన్నభూత♦భవ్యభవుండున్. ౩౭

ఆ. ప్రభువు కలియు నతఁడె ♦ పాటింపఁ గాలంబు
తత్స్వరూప మగును ♦ ధరణిఁ గల్గు
భూతతతులఁ జంపు ♦ భువనత్రయమునకుఁ
గర్త యతఁడె సుమ్ము ♦ భర్త యతఁడె. ౩౯ 998

క. స్థిరచరభూతంబుల నా, పురుషుఁడె చంపంగఁ జాలుఁ ♦ బోశార్చి తుదిన్
ధరఁ బుట్టించును మరలన్, బరిపూర్ణుఁడు తుదయు మొదలు ♦ పరఁగ నతనికిన్.

క. కరణము కారణమునునై, పరఁగుచుఁ గర్తయును నగుచు ♦ భాసిల్లుఁ జుమీ
పురుషుం డాతఁడె దనుజేశ్వర! యిష్టము నొసఁగు నతఁడె ♦ భక్తుల కెల్లన్.

క. హుతమైనపదార్థము నా,మతిమంతుఁడె కుడుచుచుండు ♦ మహితవిభూతిన్
క్షితి కతఁడె నాయకుండగు, నతఁడె సుమీ ధాత గోప్త♦యన నొప్పారున్.

ఆ. ఇట్టి గొప్పభూత ♦ మీజగత్త్రియమున, వెదకి చూడ లేదు ♦ వినుము నీవు

నేను మనకుఁ బూర్వు♦లైన వారెవ్వరో, వారి కెల్ల నతఁడె ♦ ప్రభువు సుమ్ము.
*క. రశనను గైకొని యెవ్విధిఁ, బశువును బంధించి నిలువఁ♦బడఁ జేయుదురో
పశుతుల్యులైన మనలం, బశుపతి యాతండె కాచు ♦ బలము మెఱయఁగన్.
సీ. దనువృత్రశుకశుంభు ♦ లనువారు, మఱి నిశుం
భాఖ్యుండు దంభుండు ♦ నహ్లికాల
నేమియుఁ బ్రహ్లాదుఁ ♦ డామాడ్కి వైరోచ
నుఁడు బలి కాలకే♦యుఁడును దార
కాఖ్యుండు ముచుకుందుఁ♦డనుదానవుఁడు వివ
ర్ధనుఁడు హిరణ్యాక్షుఁ ♦ డనుఘనుండు
మధుకైటభులును ధూ♦మసురవైరియు శంబ
రాహ్వయుండును యమ♦లార్జునులును
తే. గంసకైటభమృదువు ల♦ఖండవిక్ర,మాఢ్యులింకెందఱో మహా♦ర్హామగుతపము
చేసి రట్టి ప్రకాశించి ♦ రీసుమీఱ, విక్రమంబును జూపిరి ♦ [1]వృష్టి నిడిరి. ౪౬
చ. క్రతుశతముల్ విధిన్ సలిపి ♦ కాంక్షలఁ బొందిరి భూరిభక్తిచే
నతులితమాతపంబుఁ గడు ♦ నద్భుతరీతిని జేసి యోగమం
దతిశయనిష్ఠయుం గలిగి ♦ యాత్మ విశుద్ధముగాఁ జెలంగ సం
తతగురుభాగ్య మొప్ప క్షితిఁ ♦ దారు సుఖంబులఁ బొంది యెంతయున్. ౪౭
క. అతిథుల కిచ్చుచు విద్యా,సుతులను దనరారి సుతుల♦మాడ్కిం బ్రజలన్
హితముగఁ బోషించుచు నే,క్షితిపతు లాత్మానురక్తిఁ ♦ జెందుదురో తగన్.
క. వారలఁ గాపాడుచు రిపు,భూరమణుల యుద్ధమందుఁ ♦ బొంక మడఁచుచున్
శూరులుగా నొప్పుచు నని, నారయ లోకముల సమత ♦ నంద కలరుచున్. ౪౮
తే. అభిజనోపేతులై వార ♦ లస్త్రశస్త్ర,విద్యలం దాఱితేఱుచు ♦ విగ్రహంబు
లందు వెనుకంజ వేయక ♦ యమరరాజ్య, మేలఁగాఁ గోరి దేవతా♦జాలము నని,
క. వేలకువేలుగఁ దఱుముచు, శ్రీలలనం బ్రీతిమీఱఁ ♦ జెంది వెలయుచున్
గ్రాలిరి గద! సురవిప్రియు, మోలిం గాంక్షించి తమకు ♦ నొప్పెడివారిన్. ౫౦
క. పరిపాలించుచు భోగో,త్కరముల నాసక్తి మిగులఁ♦గా మత్తులునై
ఖరకరుఁ డుదయించెడు నా,తరుణంబున వెలయురీతిఁ ♦ దారు వెలుఁగుచున్.
క. సురలకు భీతి జనించెడు,నరణిన్ వర్తించి రనుట ♦ సత్యమె గద; యా
సురవైరుల నారాయణుఁ, డరసి యుపాయంబు పన్ని ♦ యణఁచెం గడఁకన్.
క. హరి యందఱఁ బుట్టించును, హరియే మృతి నొందఁజేయు ♦ నవ్వలఁ దానే
పురుషోత్తముండు తనలోఁ, గర మురుదుగ మోదమందుఁ♦గాలముఁ గనుచున్.

---

* పశుం రశనయా యథా-అనిమా. ఈపద్యోత్తరార్ధము దీనివివరణమే యనితెలియందగు.

1 శాంతి వర్షంతి చైవహి-అనిమా.

చ. దనుజవరేణ్య! మత్కథిత♦దానవు లందఱుఁ గామరూపియౌ
వనజదళాక్షుదోర్గపటిమఁ ♦ బౌరుషముల్ చెడఁ గూలి రట్టె, యే
దనుజులు దుష్ప్రధర్షు లన ♦ ధాత్రిఁ జెలంగిరొ యట్టి వారలే
యనిమొన విష్ణుశక్తిఁ గని♦నంతనె చెప్పక పాటి రార్తులై. ౧౬ 1013

క. నిలువంబడి రణమొనరుపఁ, దలఁచినవా రెల్లఁ జనిరి ♦ ధర్మపురికి శ్రీ
లలనాపతిచక్రాయుధ, మలరుచుఁ ద మ్మావరించి ♦ యందఱఁ ద్రుంపన్. ౧౭

చ. [1]అని యిటు పల్కి యబ్బలియు ♦ నాదశకంఠునిఁ జూచి యింక ని
ట్లనియె; న దే కనంబడెడు ♦ నాస్థలమందుఁ బ్రదీప్తపావకుం
డనఁదగి చక్ర మొక్కఁడు, మ♦హాబలశాలివి నీవు దానిఁ జే
కొని త్వరనాదుపార్శ్వమున♦కుం జనుదెమ్ము ప్రియంబు గూర్పఁగన్. ౧౮

క. తరువాత నావిముక్తికి, సురనాయకునిన్ జయించు ♦ చొప్పరసి వచిం
తు రయంబున గురుబాహూ!, సురవైరీ! చేయవయ్య! ♦ శుభకృత్యంబున్.

చ. అన విని రావణుండును మ♦హాబలశాలియె గాన హాసముం
బొనరిచి యాస్థలంబునకుఁ ♦ బోయె నదెచ్చట [2]దివ్యకుండలం
బనుపమకాంతి నొప్పుచు మ♦హోత్తరమై యలరారుచుండెనో
కనుఁగొని లీలచేఁ దనయ♦ఖండబలంబును గానుపింపఁగన్. ౨౦ 1017

చ. కరములఁ బట్టి యూఁచె నది ♦ క్ష్మాధర మట్లు చలింపకుండె నె
వ్వరుసఁ గదల్పఁ జాలక య♦వార్యబలంబునఁ బూన్కి నింకనున్
బరమముఁ జక్రమున్ గదలు♦పం దలపోసెను లజ్జచేత న
త్తరుణమునందు నొక్కయెడఁ ♦ దత్పరమాభరణాంశ మొయ్యనన్. ౨౧

తే. పైకి లేచినయంతనె ♦ పడియె నేల
రావణుండు శరీరంబు ♦ రక్తవారిఁ
దొప్ప దోఁగంగ మూలంబు ♦ ధూర్తపరశు
ధార నఱుకంగఁ ద్రెళ్లెడు ♦ తరువురీతి. ౨౨ 1019

చ. దనుజవరుండు భూమిఁ బడఁ ♦ దత్సచివుల్ సభమందు నయ్యయో
యని పెనుశబ్ద మొప్ప వెత ♦ నంది యొనర్చిరి; రావణుండు చే
తనను ముహూర్తమాత్రమునఁ ♦ దాఁ గని లేచి వడంకుమేనితో
మనమున సిగ్గు దోఁపఁగను ♦ మై వినయంబున వంగియుండఁగన్. ౨౩ 1020

క. కనుఁగొని బలి యిట్లను; నో, దనుజేశా! రమ్ము చాలు ♦ దర్పం బిఁక నే
వినిపించెద సర్వము నీ, వనుపమబల మూని యెత్త ♦ నది లేచెఁ గదా!. ౨౪

తే. మణివిభూషితకుండల♦మండన మిది
నాకుఁ బూర్వము పుట్టిన♦నాకవైరి

---

1 ఏత ద్గృహీత్వా గచ్ఛ త్వం మమ పార్శ్వం మహాబల-అనిమూ. 2 యత్ర స్థితం మహ ద్దివ్యకుండలం రఘునందన-అనిమూ.

కర్ణభూషణ మగునది ♦ క్షయము లేక
యలరు నిచ్చోటఁ బడియె నీ♦యది మహాత్మ!. ౧౭ 1022
సీ. మఱియొక రత్నాభి♦మండితభూషణ మొక్కపర్వతమున ♦ నొప్పుసాను
తటమునఁ బడియె మ♦కుటమును జేదిసామీప్యంబునం బడె ♦ మేదినివయి
సంగరంబును జేయు♦సమయంబునన్; హిరణ్యకశిపునిదియా న♦హార్యవీర్యుఁ
డాతఁడు నా తాత ♦ కగును బూర్వుఁడు వానిఁ జంపంగ నెవ్వరు ♦ చాలరనిని
తే. వ్యాధిమృత్యుద్వయంబున ♦ భయము లేక
యతఁడు వర్ధిల్లుఁ బగలందు ♦ నట్లె రాత్రి
యందు సంధ్యాద్వయంబున♦యందుఁ జావు
పొందకుండ వరంబును ♦ బొందె నతఁడు. ౧౮ 1023

తే. ఆర్ద్రమగువస్తువునఁ గాని ♦ యట్లె శుష్క
వస్తువునఁ గాని యేశస్త్ర♦వరముచేతఁ
గాని యేయస్త్రమునఁగాని ♦ వాని కంత
మొందకుండఁగ విధివర ♦ మొకఁడు గలదు. ౧౯ 1024

క. తనపుత్త్రుఁడైన ప్రహ్లాదునితో వాదంబు గల్గెఁ ♦ దుది నద్ది భయం
బును గల్గఁ జేయునదియై, కొనసాగెను; వాద మిట్లు ♦ కొంకక చేయన్. ౨౦
తే. సకలలోకభయంకర♦ప్రకటశక్తి
ధీరుఁడైనట్టి విష్ణుమూ♦ర్తియును సర్వ
దృశ్యుఁడైన ప్రహ్లాదుని ♦ ధీరుఁ గావఁ
బూని నరసింహరూపంబుఁ ♦ దాను గొనియె. ౨౧ 1026
క. కనులను జూచినదంతయు, విను రావణ! కలఁత నొందె ♦ వీరుని దనుజేం
ద్రుని నాహిరణ్యకశిపుని, దనకరములఁ బట్టి తిగిచి ♦ తనయంకమునన్. ౨౨
తే. జక్క నిడుకొని నఖముల ♦ నుక్కు చెడఁగఁ
జించి చెండాడె నాతఁడే ♦ చిత్రరీతి
ద్వారమందున్నవాఁడు సూ ♦ వాను దేవుఁ
డాతఁడె నిరంజనుండునై ♦ యలరువాఁడు. ౨౩ 1028
చ. సురతతి నాదిదేవుఁడయి ♦ శోభిలు నాభగవంతుతత్త్వమున్
వరుసగఁ జెప్పువాఁడ విను♦వాంఛ యొసంగునయేని పల్కెదన్
బరమమనోజ్ఞభావమున ♦ వార్తను దానిని నీమనంబునన్
నిరతము నిల్పఁగాఁ దగును; ♦ నిర్జరనాథుల వేలసంఖ్యలన్. ౨౪ 1029
క. సురలను బదివేవుర నం,బరగతమునిసత్తమ్ము ♦ బహుసంఖ్యల నా
పరమేశుఁడు వశగతులుగ, నురుశక్తి నొనర్చె లీల ♦ నొప్పెడు పొల్కన్.
క. తొలుతన్ ద్వారస్థలమున, నిలిచిన యాతండె యట్టి ♦ నిర్భరశక్తిం
జెలువారువాఁడు; నా విని, పలికెన్ బలితోడఁ ద్రిదశ♦వైరియుఁ గడఁకన్.

సీ. మృత్యువుతోడఁ బ్రే♦తేశ్వరుండుకృతాంతుఁ డోకఁడుండఁజూచితి♦నుదగ్రమును
భయము గల్పించురూ♦పమునఁ జెల్వారుచునుజ్జ్వలజ్వాలుఁడై ♦యొప్పిపాశ[న
హస్తుఁడై యూర్ధ్వరో♦మావళియై తగువరుణుని గాంచితిఁ; ♦ బటుతరముగ
దంష్ట్రిలు వెలయుంగఁ ♦ దగినవిద్యుజ్జిహ్వ సర్పవృశ్చికరోమ♦సంజ్ఞుల, మఱి
ఆ. భీమవేగుఁ డగుచు ♦ వెలయు రక్తాక్షుని
సర్వసత్వభయదు ♦ గర్వయుతుని
గాంచినాఁడ నతఁడు ♦ కమలమిత్రునిబోలి
దుర్నిరీక్ష్యుఁ డగుచు ♦ దురములందు. ౭౮౪ 1032

క. మరలింపరాక పావుల, ధరణీశులఁ జెండి మెఱయు; ♦ దర్పంబున నా
సురవైరిని మార్కొని సంగరమున జయమందినాఁడఁ ♦ గమ్రగుణాఢ్యా!.

ఉ. వారిని గాంచినప్పుడును ♦ బాహుబలంబున భీకరంబుగాఁ
బో రొనరించు నప్పుడును ♦ బుట్టదు భీతియుఁ జింతయుం మదిం;
గారణ మేమొ యీపురుష♦కాంతుని నేఁ దెలియంగఁ జాల కి
ట్లారయుచున్నవాఁడఁ దెలి♦యం వినిపింపుము దానవేశ్వరా!. ౭౮౦ 1034

చ. అన విని యవ్విరోచనుని♦యాత్మజుఁడో బలి రావణాసురుం
గనుఁగొని యిట్లు పల్కె; వినఁ♦గాఁ దగు నీతఁడు లోకనాయకుం
డనఁగను ధాతనాఁగ హరి ♦ యవ్యయుఁ డంచుఁ బ్రభుండటంచు న
ద్వినుతిని గాంచు నోదనుజ♦వీర! యితండె యనంతుఁడొఁ జుమీ. ౭౮౧ 1035

సీ. నారాయణుండును ♦ నరసింహమూర్తియుఁ గపిలుండు విష్ణువు ♦ కమ్రదీప్తి
ఋతుధాముఁడుసుధాముఁ♦డతిభయంకరరూపుఁడప్పాశహస్తుండు♦హతరిపుండు
ద్వాదశాదిత్యని♦భమూర్తి, యవ్యయుం డసితజీమూతతు♦ల్యాంగుఁ డమర
నాయకుండును,బురా♦ణపురుషోత్తముఁడును నిర్జరోత్తముఁడును ♦ నిర్మలుండు
ఆ. భక్తజనహితుండు ♦ భవుఁడు జ్వాలామాలి
గురుభుజుండు యోగి ♦ క్రూరహరుఁడు
జగములను ధరింపఁ ♦ జాలునీతఁడె సృజి
యించువాఁ డితండె ♦ యెలమిమీఱ. ౭౮౮ 1036

క. కాలుండై లోకమ్ముల, నోలిం హరియించుచుండు ♦ నురుబలుఁ డితఁడే
పాలకుఁడు యజ్వ యజ్ఞము, జ్వాలలనుం గ్రక్కుచున్న♦చక్రము సతముం.

చ. కరమునఁ దాల్చువాఁడు హరి ♦ కంజవిలోచనుఁ డొను దేవతో
త్కరమయుఁ డట్టి భూతసము♦దాయమయుండు జగన్మయుండు వి
స్ఫురతరరూపధారియయి ♦ శోభిలు జ్ఞానమయుండునౌ మహా
త్తరతనుధారి దీర్ఘభుజ♦ధారియగుం బలదేవుఁడై తగుం. ౭౯౪ 1033

ఆ. వీరహంత యితఁడె ♦ వీరచక్షుష్మంతుఁ
డవ్యయుండు జగము♦లందు గురువు

పరమపురుషుఁ డంచు ♦ వరమునుల్ మోక్షార్థు
లితనిఁ బొగడుచుందు ♦ రెల్లకడల. ౨౭ 1039

క. పురుషుం డెవఁ డీతనినే, పరమునిగా నెఱుఁగు నతఁడు ♦ పాపావళిలోఁ
జొరఁబడక యవల నిల్చును;, హరి నీతని సంస్మరించి ♦ యాదర మొప్పన్,

క. వినుతించి హోమకృత్యం,బున నలరం జేసి కామ♦ములఁ బొందుదు రీ
తనినుండి భక్తు లెల్లను;,దనుజేంద్రా! యనుచుబలియుఁ♦దమిఁదెల్పుటయున్.

చ. విని యలరావణాసురుఁడు ♦ వేగమె యచ్చటనుండి క్రోధపూ
ర్ణనయనుఁడై మహాస్త్రము క♦రంబునఁ దాలిచి షోయి దోర్బలం
బున హరినొంప; నిట్లు తను ♦ బోరున నొంపఁగఁ బూని వచ్చు నా
దనుజునిఁ గాంచి హస్తమున ♦ దారుణమౌ ముసలంబు గ్రాలఁగన్. ౩౦

చ. మనమున నిట్టు లెంచెఁ బ్రభు♦మండనుఁడౌ హరి వీని నిత్తఱిన్
దునుమను, శాపముల్ సతముఁ ♦ దోఁచినరీతి నొనర్చువాని నం
చును దలపోసి విశ్వతను♦శోభితుఁడౌ హరి బ్రహ్మకుం బ్రియం
బనుచు నదృశ్యుఁడయ్యె మను♦జాధిప! యోరఘువంశభూషణా!. ౩౧ 1043

క. హరియున్నద్వారసీమకు, నరగునఁ జని రావణుండు ♦ సరసిజనేత్రుం
బరికింపఁడయ్యె నచ్చటఁ, బరమామోదమున నార్చె ♦ బలముమెఱయఁగన్,

ఆ. ఆర్చి యంత వరుణు♦నాలయమ్ముననుండి, వెడలె మున్ను దాను♦విశ్వజయముఁ
గోరి వచ్చినట్టి ♦ భూరిమార్గంబును, బట్టి జయము నొంది ♦ నట్టు లంత. ౩౪

అధికపాఠము ప్రథమసర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

రావణుండు సూర్యునిపైకి యుద్ధమును జేయఁబోవుట.

మ. బలిసద్మంబును దాఁటి సూర్యుని జయిం♦పన్ బూని లో నెంచి యి
మ్ముల నారాతిరి మేరుశృంగమున స♦మ్మోదంబునం బుచ్చి వే
తెలివిం బొంది యహర్ముఖోచితము నై ♦ దీపించుకృత్యోత్కరం
బుఁ జక్కం బొనరించి సూర్యతురగం♦బుం బోలుసద్యానమున్. ౧ 1046

తే. తా నధిష్ఠించె నావ్యోమ♦యానవరము
పవనుగమనమనోగతుల్ ♦ భాసిలంగ
విహరణక్షేత్రములఁ జాల ♦ వెలసి యరిగె;
నంతఁ దేజోమయుండయి ♦ యలరువాని. ౨ 1047

తే. స్వప్రకాశుని శుభదుని ♦ భాసమాన, కనకకేయూరభూషితుఁ ♦ గనకవస్త్ర
ధరుని శుభకుండలోజ్జ్వలుఁ ♦ *బరమవక్త్ర,వికసనుని రక్తమాల్యనం♦వీతవపు.

---

* భ్రాజ న్ముఖవికాసితం-అనిమూ.

క. నిరుపమకేయూరయుగాం,తరభాసురపతకహారుఁ ♦ దతరక్తమనో
హరచందనదిగ్ధాంగునిఁ, గరముల వేయింటఁ దగఁ బ్ర♦కాశించువిభున్. ౪౫
తే. ఆదిదేవు నాదిత్యు స♦ప్తాశ్వవాహు,ను ననాద్యంతమధ్యు లో♦కనిచయముల
కెల్ల సాక్షిగ నున్నట్టి ♦ యీశ్వరునిని, నిర్జరప్రభు భాస్కరు ♦ నీరజాప్తు. ౫౫
క. కనుఁగొని దానవనాథుం, డనూనరవితేజమున మ♦హామూర్తిం గని యు
న్ననిఖిలభటనాథుఁ బ్రహ,స్తుని గని యిట్లనియె నోయి ♦ శూరవరేణ్యా!. ౬౫
చ. చని రవిఁ గాంచి నాదయిన♦శాసనముల్ వినిపింపు మిట్టు లా
వనరుహమిత్రుఁడైన గ్రహ♦వర్యునితో దనుజేశ్వరుండు వ
చ్చెను సమరంబుఁ గోరి యిదె ♦ చేయుము సంగర మీవు చేయవే
ననిని జయింపఁగాఁబడితి ♦ నంచు వచింపుము సత్వరంబుగన్. ౭౫ 1052
తే. ఒక్కపక్షంబు వీనిలోఁ ♦ జక్క నెంచి
కైకొను మటంచుఁ బల్కుమా ♦ కదలు మింక;
ననినఁ దద్వాక్యమును శిరం♦బున ధరించి
భాస్కరునియంతికమునకుఁ ♦ బటురయమున. ౮ 1053
క. చని పింగళునిన్ దండిని, గనియెన్ ద్వారమ్మునందుఁ ♦ గ్రాలెడివారిన్
వినిపించె రావణుని యా,జ్ఞను సర్వము వారి కంత ♦ సైన్యవిభుండున్. ౧౦
క. నిలిచె మఱేమియుఁ బల్కక, జలజాప్తమరీచిజాల♦సంతప్తుండై
పలుకుల వానిం గైకొని, చెలఁగెడుమోదమున దండి ♦ చేరెన్ రవినిన్. ౧౦౫
ఆ. భక్తిమీఱ మ్రొక్కి ♦ ప్రల్లదుండగు రావ,ణుని ప్రతిజ్ఞఁ దెలిపె ♦ దనుజవిభుని
పలుకులెల్ల దండి♦వలనఁ జక్కఁగ విని, శ్రీసరోజమిత్ర♦శేఖరుండు. ౧౧౫
*క. తనబుద్ధి నెంచి యాతనిఁ, గని యిట్లని పల్కె; దండి ♦ కడు రయమొప్పన్
జని గెల్వు మతని లేదే, నని నోడితి నంచుఁ బల్క♦వయ్య నియతిచేన్. ౧౨౫
క. మనమున నీకెటు తోఁచునొ, యనఘా! యభ్భంగిఁ జేయ♦నగు; నేఁ గాలం
బును బుచ్చఁ జాలవృథగా, నను మాన్యునిపల్కులఁ గొని♦యరిగి దనుజుతోన్,
తే. పలికె నూర్యోక్తి నెల్లనె♦భ్భంగితనకు, నర్కుఁడాగిఁ దెల్పె నట్టులే♦యప్పలుకుల
దండివలన నెఱింగి యు♦ద్దండరీతి, విజయఘోషంబు చాటించి♦వెడలె నతఁడు.
అధికపాఠము రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

రావణుఁడు మాంధాతతోఁ బోరుసల్పుట.

చ. వనజహితుం ద్యజించి చని ♦ స్వర్ణమహీధరదివ్యశృంగమం
దనుపమవిక్రమం బలరు♦నట్లుగ నానిశిఁ బుచ్చి చంద్రుతో

* బుద్ధిపూర్వం దివాకరః, గచ్ఛ దండిన్ జయ స్వైనం నిర్జితోఽస్మీతి వా వద-అనియూ.

నని నొనరింపఁ బోయి కమ♦లారియొసంగెడు లోకముం గనుం
గొనియె; నటన్ రథంబుపయిఁ ♦ గోమలదివ్యసుమాభిమండితున్. ౧౪ 1060

తే. దివ్యచందనలిప్తాంగు ♦ దేవకన్యకాభిసేవితుఁ జంద్రుని ♦ నంబరమున
నరుగువానినిగనియె; నా♦యమృతకిరణుఁ,డచ్చరలతోడరతిసుఖం♦బనుభవించి.

సీ. చుంబనసుఖములఁ ♦ జొక్కి మేల్కొనుచున్న చంద్రుని దేవవై♦రీంద్రుఁ డట్టి
కనుఁగొని సంతోష♦కలితుఁడై యచ్చోట నిల్చి పర్వతు ముని♦నికరనాథుఁ
గనియె; దశగ్రీవుఁ ♦ డనఘు మహాత్ముని నాతనిఁ గాంచి యి♦ట్లనియె దేవ
మానీంద్ర! స్వాగతం ♦ బే నిదె ప్రశ్నించెదను నాయదృష్టంబు♦నను నిచటికి

తే. వచ్చితిరి మీరు, రథ మెక్కి ♦ వడిలు నీతఁ
డెవ్వఁడో యప్సరస్తతు ♦ లెల్లఁ గొలువ
[1]విగతమందాక్షుఁడై యిట్లు ♦ వెడలినాఁడు
భయము సుంతయు నెఱుఁగని♦పాటుపడుచు. ౧౬ 1062

చ. అన విని పర్వతుం డనియె ♦ నర్హ్యమతీ! వినవయ్య! [2]వత్స! యీ
తనిచరితంబు సర్వమును ♦ దథ్యముగా వివరింతు; నీతఁ డ
త్యనుపమమహా తపోనియతి ♦ నన్నిజగంబుల గెల్చి, బ్రహ్మనున్
దనమహిమాతిరేకమునఁ ♦ దద్దయు మోదము నందఁ జేసెఁ జూ!. ౧౭ 1063

తే. ఎద్ది సుఖములఁ గూర్పంగ♦నెనఁగుచుండు,స్థానమైయట్టిమోక్షప♦దంబుఁ జేరఁ
జనుచునున్నాఁడు లోకముల్ ♦ శౌర్య మొప్ప, నీవు గెల్చినరీతి నీ♦పావనమతి.

క. అనుపమతపమున లోకము,లను గెల్చెను; బుణ్యయుగ్వి♦లాసంబున సో
ముని ద్రావి పోవుచుండును, ఘనమతి లేశంక మదిని ♦ గాంచక స్వేచ్ఛన్. ౯

క. శూరుండవు సత్యవ్రత,ధీరుండవు గాన నొక్క♦తెఱఁగు వచింతున్
గోరిక వినఁదగు నియమవరా,దారులు వీరెల్ల సాధు♦తత్త్వజ్ఞవరుల్. ౧౯ 1066

తే. కాన వీరలవిషయమై ♦ క్రౌర్య మూన
రెట్టివారైన నని పల్కి ♦ నింతలోన
నరద మొక్కండు పెనుకాయ ♦ మలర దీప్త
మగుచు జాజ్వల్యమానమై ♦ నంగ మొప్పు. ౨౦ 1067

క. గీతంబుల వాదిత్రవ్రాతంబుల నలరుచున్ జ♦వంబునఁ జనఁగాఁ
బ్రీతిం గని రావణుఁ డో,తాతా! యీరథము నెక్కి ♦ తగువిభవమునన్. ౨౧

క. చనువాఁ డెవ్వఁడొ విలస,త్తనువున నలరారుచున్ స♦తంబును మ్రోలన్
మన మలరఁ గిన్నరులు చ,క్కనిగానము చేయఁ ద్రిదశ♦కాంతలు పేర్మిన్.

తే. ఆడుచుండమనోహరం♦బైనకలిమి,నరుగుచున్నాఁడువీఁ డెవ్వఁ♦డయ్య యనిన
మునివరుండైనపర్వతుం♦డనియె;నితఁడు,శూరుఁడుగ్రామములను♦గోరు మదిని.

1 నిర్లజ్జుఁడైన సంయాతి భయస్థానం నవిందతి-అనిమూ. 2 శృణువత్స యథాతత్త్వమ్-అనిమూ.

చ. అనిని మరల్పరా దితని ♦ నాహవరంగములందు సాయకా
ళిని దనువెల్లఁ జీల్పఁబడ ♦ లీలయవోలెఁ బెనంగెఁ; బుణ్యమూ
ర్తి నితని సాధుకీర్తిని స♦తిస్థిరచిత్తుని [1]స్వామిమేలునే చే
యను దవయంగముల్ వదలి♦నట్టి మహాత్మునిగా నెఱుంగుమా!. ౧౩౫ 1071

క. ఇతఁడే సంగరముల నుద్ధతులగుపరవీరవరుల ♦ దారుణబాణ
ప్రతతుల సేనలతోఁ జంపి తగన్ జిష్ణ్వతిథియగుచుఁ ♦ బ్రియములరారన్.

క. చనుచున్నవాఁడు తనమనమునఁ దోఁచినచోటికేగు ♦ పుణ్యుం డితఁడౌ;
వనితలు నర్తనగీతములను జక్కఁగఁ గొల్వ నితఁ డ♦లరు దనుజేంద్రా!. ౧౫౫

చ. అన విని రావణుం డనియె ♦ నమ్మునిఁ గ్రమ్మఱ; నీతఁ డెవ్వఁడో
చనియెడు సూర్యతేజమునఁ ♦ జక్కఁగ దివ్యరథంబుతోడ నా
విని యులపర్వతుం డనియె ♦ వీరవరా! వినవయ్య! యల్లదే
కనకవిమానమందుఁ దమిఁ ♦ గ్రాలు మహాత్ముఁడు కానవయ్యెడున్. ౧౬౫

క. సురవనితాయుక్తుండై, పరిపూర్ణసుధాంశునిభల♦పనుఁడై తగువాఁ
డురుతరకాంచన మర్థుల, కరుదుగ నిచ్చినమహాత్ముఁ ♦ డనుచు నెఱుఁగుమా!.

క. అతిచిత్రాభరణాంబరుఁ, డతులితతేజస్వి దివ్య♦వహా యానమునన్
గతివై ఖరిసజ్జనసంగతిచేఁ జనుచున్నవాఁడు ♦ క్రవ్యాదవరా!. ౧౮ 1076

క. అనుపల్కు పర్వతోక్తిని, విని రావణుఁ డిట్టు లనియె ♦ విశ్వనుతా! యీ
చనుచున్నరాజులందున్, ననుమార్కొని సంగరం బ♦నం దగుపూజన్. ౧౯

ఆ. నాకు నొసఁగునట్టి ♦ నరనాథవర్యుండు, భూరితేజుఁ డొకఁడు ♦ వీరవరుఁడు
కలఁడె వేగ పల్కఁ♦గాఁ దగుధర్మజ్ఞ!, [2]తండ్రి వనఁగ నీవె ♦ తలఁప నాకు.

చ. అని పలుకంగ రావణున♦హంకృతి నాత్మఁ దలంచి యిట్లనున్
మునిపతి పర్వతుం; డసుర♦ముఖ్య! మహీంధరవర్య! స్వర్గసీ
మను వసియింపఁ గోరుదురు ♦ మాన్యులు వీరలు సంగరంబు చే
యను దలపోయ రీనృపతు ♦ లాహవకాంక్షయె నీకుఁ గల్గినన్. ౨౧ 1079

మ. వినవయ్యా! దశకంధరా! జగతిలో ♦ విఖ్యాతుఁడై చిత్రమా
ల్యనిబద్ధాంగుఁడు చిత్రభూషణసువ♦స్త్రాలంకృతుం డున్నతుం
డనఘుం డేడగుద్వీపముల్ మనిచి యు♦ద్యద్దీప్తిచే నొప్పుచున్
మనుజేంద్రేంద్రుఁడునాఁగ నొప్పు నిలలో ♦ మాంధాతృనామంబునన్. ౨౨

ఉ. సంగరభిక్ష యిచ్చు దను♦జప్రవరా! యని పర్వతుం డనం
బొంగుచు రావణుం డనియెఁ; ♦ భూపతి యెందు వసించు మానిరా
ట్పుంగవ! నాకుఁ జెప్పు వెసఁ ♦ బోయెద నానృపుఁ డున్నచోటి కిం
కం గలదయ్య! దీని కధి♦కంబగు పండువు నాకు నెత్తఱిన్. ౨౪ 1081

---

1 స్వామ్యర్థే త్యక్తజీవితః-అనిమూ. 2 ధర్మజ్ఞ పితా మే త్వం హి పర్వత-అనిమూ.

చ. అన విని పర్వతుండు దను♦జాధిపుఁ జక్కఁగఁ గాంచి యిట్లనున్
వినుము యువనాశ్వపుత్రుఁ డతి♦వీరుఁడు రాజవరేణ్యుఁ డాతఁ డా
య్యన నిల నేడుదీవుల మ♦హాబ్ధియె సీమగఁ గల్గువాని నే
ర్పునను జయించి యిత్తతిని ♦ బోయెడు స్వర్గమునున్ జయింపఁగన్. ౨౭

సీ. అనునంతలోన మ♦హాబాహుఁ డా రావణాసురేంద్రుఁడు బ్రహ్మ♦యాదరమున
నొసఁగినవరముల ♦ నురుగర్వ మడరంగఁ గాంచె నయోధ్యాధి♦కాంతు వీరు
మాంధాతృనాముని ♦ క్ష్మాపతివర్యుని నేడుదీవుల స్వేచ్ఛ♦నేలుఘనుని
స్యందనంబును నెక్కి♦చనువానిఁ దేజంబునను జెలంగెడువానిఁ♦గనకమయము

తే. చిత్రము నమూల్యమునయి సం♦సిద్ధిదంబు
నైన భాసురహారంబుఁ ♦ బూని దివ్య
తనువునం బొల్చువాని న♦త్యంతరమ్య
హారగంధాభిరాముని ♦ నమలమతిని. ౨౮ 1083

క. కనినంతనె దశవదనుం, డనియెను; సంగరము నాకు ♦ నాతిథ్యముగాఁ
గ నొసంగు మో నృపాలా!, యనురావణుఁ గాంచి నవ్వి♦యాతఁడు పలికెన్.

చ. తనువునఁ బ్రాణములు నిలుప ♦ దానవనాయక! యెంచవేని న
న్ననిమొన మార్కొనంగఁ జను♦నంచు వచించెడురాజుపల్కులన్
విని దశకంఠుఁ డిట్లనుఁ; గు♦బేరుని నప్పతి ధర్ముని న్జయిం
చినతఱి భీతినొంద నిఁక ♦ క్షిత్యధిపున్ నరు నిన్ను మార్కొనన్. ౩౦ 1085

తే. కలుగఁబోవునో భయ మోరి! ♦ ఖలవిదారి
యనుదశగ్రీవునకు, నంచు ♦ నాగ్రహమున
నతని దహియింపఁబూని న ♦ ట్లాజ్ఞ చేసె
సమరదుర్మదులయి పొల్చు ♦ సచివులకును. ౩౨ 1086

క. దనుజేంద్రునాజ్ఞఁ గైకొని, మనుజేంద్రునిపైన దుష్ట♦మతులగుమంత్రుల్
సునిశితశరతతివర్షం,బును గురిసిరి క్రూరు లగుటఁ ♦ బొంగెడుకాంక్షన్. 33

చ. శరములు మేను సోఁకఁగనె ♦ చండబలంబున నొప్పుభూధవుం
డురుతరకంకపత్రముల ♦ నొక్కక్షణంబునఁ బ్రాణపంచకం
బరయక తీయువానిఁ గొని ♦ యారజనీచరముఖ్యులన్ మహో
దరశుకసారణాహ్వయుల ♦ దర్పసమగ్రుని నాప్రహస్తునిన్. ౩౪ 1088

క. మారీచు నయ్యకంపనుఁ, గోరి విరూపాక్షు నొంచె; ♦ క్షోణీశవరున్
మారుకొని యాప్రహస్తుఁడు, ఘోరాంబకపంక్తివృష్టిఁ♦గురిసెన్ మిగులన్.

తే. శరము లవ్వి శరీరసం♦స్పర్శనంబు, చేయకుండఁగ నడిరె వి♦చిత్రరీతి
శాతశరముల; మాంధాతృ♦చక్రవర్తి, యంత విడువక వారిపై ♦ నదరి కడఁక.

సీ. భల్లంబులును భిండి♦వాలభుసుండికల్ తోమరంబులు వైచి ♦ భీమహావ
క్షుఁడు శలభంబులఁ ♦ బొడవడంచినయట్లు నొవ్వఁజేసెను; గృధ ♦ నివ్వటిల్ల;
నంతట మానక ♦ యాప్రహస్తునిఁ బంచతోమరంబుల నొంచి♦తోడనె నృపుఁ
డద్రుల భేదించు ♦ నవ్వజ్రమో యనునట్టి ముద్గరమును ♦ నాయుధమును
తే. గిరగిరం ద్రిప్పి క్రౌంచభూ♦ధరము స్కందుఁ
డట్టె పగులించువిధమున ♦ నతిజవమున
వైచె రావణురథముపైఁ ♦ బడఁగ వజ్ర
పాతమట్లు రథంబుపైఁ ♦ బడియె నదియు. ౩౯ 1091

క. దానం జలియించి మహా,దానవుఁ డటఁ బడియెఁ దేవ♦తల్లజుధ్వజమో
నా నిర్గతతేజుండై;, మానవపతి ప్రీతుఁ డగుచు ♦ మహిమము వెలయన్. ౪౦

క. బలమున నుప్పొంగెను, జం,ద్రలసత్కాంతులను సాగ♦రంబునఁ గలనీ
రలరారెడు క్రియ రక్షో,బలములు హాహారవముల ♦ బడలి యసువులన్. ౪౧

ఆ. విడిచినట్లె యుండి ♦ వెస రావణుం జుట్టు, ముట్టి నిలిచె; నంత ♦ నెట్టకేల
కతఁడు తెల్వి నొందె ♦ నంత లోకవిరావ,ణుండు రావణుండు ♦ గండు మిగిలి.

క. నరపతిదేహము సునిశిత,శరములఁ బీడించి యతని♦స్యందనమును ద
త్తురగముల నొంచె దోర్బల, మురుతరముగఁ గన్పడంగ ♦ నుద్యమ మలరన్.

చ. అరదము పోయినన్ మఱొక♦స్యందన మెక్కి నృపుండు ఘంటికా
పరమరవంబునం బ్రబలు ♦ భాసురశక్తిని వైచె రావణా
సురుపయి దోర్బలంబు తగ, ♦ శోభిలుశక్తియు సూర్యకాంతియో
నిరుపమదావపావకుని ♦ నిర్భరమై తగు మంటయో యనన్. ౪౪ 1096

క. కరము వెలుంగుచు నరపతి,కరవిచ్యుతిఁ గాంచి నిగుడఁ♦గా నాశక్తిన్
సురవైరి శూలమున ని,ర్భరవిక్రమ మలర *మిడుతఁ ♦ బావకురీతిన్. ౪౫

తే. భస్మముగఁ జేసి యమదత్త♦బాణ మట్టె
చాపమునఁ గూర్చి గుణరావ♦సంకులముగ
వైచెఁ; దద్బాణఘాతంబు ♦ వపువు నొంప
మూర్ఛితుం డయ్యె మాంధాతృ♦భూవిభుండు. ౪౬ 1098

చ. కనుఁగొని యాప్రహస్తముఖ♦కర్బురవర్యులు సంతసంబునన్
ధ్వనులను దిక్కుల న్నెఱపి ♦ దారుణరీతిగ నార్వసాగి; రా
మనుజవరేణ్యుఁ డొక్కక్షణ♦మాత్రమునన్ మును పొప్పురీతిఁ దె
ల్విని గని దుష్టమంత్రు లట ♦ వేడ్క నుతింపఁగఁ బొంగుశత్రువున్. ౪౭

క. కనుఁగొని యాతనిపరిచరు, లనూన ముదమంది యుండు ♦ టారసి మది బొం
గునితాంతకోపమున శ,త్రునికరదుర్ధర్షుఁ డగుచుఁ ♦ దోఁచి కడంకన్. ౪౮

---

* పతంగ మివ పావకః-అనిమూ.

తే. *పుష్పవత్తుల్యతనుకాంతి ♦ పొంగఁ జాప, మంది భీకరశరవృష్టి ♦ నానిశాచ
రేంద్రుబలములఁ బీడించె; ♦ నృపునిచాప,రవముచేతను సాయక ♦ రవముచేత,

క. కలఁతం గను పాథోనిధి, వలె రాక్షససేన లెల్ల ♦ భయమున మిగులం
జలియించె; నంత నిర్వ్వర,బలములు మారొక్కనఁగననియు ♦ భయదంబయ్యెః.

చ. చెలఁగెడుక్రోధ మొప్ప గురు ♦ చిత్తము లత్తఱి నందడింప ని
స్తులజయకాంక్ష లుప్పతిల ♦ క్షోణివిభుం డసురేంద్రుఁ డప్పు డు
జ్జ్వలశరచాపఖడ్గములు ♦ భాసురరీతి వెలుంగ వీరులై
తలపడి పోరి; రంత నృప ♦ తల్లజుఁ డాసురవీరుఁ బూన్కితోః. ౫౨౪ 1103

క. నరపతిని రావణుండును, శరవృష్టిని ముంచి; రట్టె ♦ సముధికకోపం
బిసువుర వ్యాపించెను నా,తరుణంబున సాంద్రమగుచు ♦ దారుణమగుచుః.

క. ఇతరేతరవిజయేచ్ఛల, నితరేతరతీవ్రబాణ ♦ వృష్టిఁ దనువు లు
ద్గతరక్తధారలను దే,వతతుల్ గనఁ జీల్పఁబడెడు ♦ భంగిగ నుండెః. ౫౨౮

చ. ధనువునఁ గూర్చి రౌద్ర మను ♦ దారుణమంత్రపురస్కృతాస్త్రముః
దనుజవరేణ్యుఁ డుద్ధతిని ♦ ధాత్రివిభూత్తముపైని వైచె; నా
జనపతి యగ్నిబాణమును ♦ జాపమునః వడిఁ గూర్చి దానిచే
తనె మరలించె రౌద్రశర ♦ తల్లజముః సురలెల్ల మెలనః. ౫౨౫ 1106

సీ. దశవదనుండు గాం ♦ ధర్వమహాస్త్రంబుఁ బరఁగించె, మాంధాతృ ♦ ధరణివిభుఁడు
వారుణాస్త్రంబున ♦ వడి దాని మరలించె; నంత ధాత్రీపతి ♦ యసురవరునిఁ
జంపువేడుక భూత ♦ చయభయావహమగు బ్రహ్మాస్త్రమును జేతఁ ♦ బట్టుకొనియె;
రావణుండును శంక ♦ రప్రసాదంబునఁ బడసినఘోరరూ ♦ పమగు పాశు

తే. పతమహాస్త్రంబు త్రైలోక్య ♦ భయద మట్టె
కరమునం బట్టె; వారిట్లు ♦ కరములఁ గొని
నట్టి యస్త్రంబులం గాంచి ♦ యఖిలభూత
ములును జలియించె; శంకరుం ♦ డెలమి మీఱి. ౫౨౬ 1107

క. వర మిచ్చె రావణున కప్పరమాస్త్రము వశగతమయి ♦ భాసిలునంచుః
నిరుపమసాధన మయ్యది, కరమునఁ గ్రాలంగ ముజ్జ ♦ గంబులు మిగులః. ౫౨౭

తే. వడఁకె స్థావరజంగమ ♦ ప్రాణితతులు
కలఁత నొందెను; సుర లెల్లఁ ♦ గళవళించి
రిదియె ప్రళయం బటంచు నా ♦ గేంద్రు లెల్ల
తలఁచి; రత్తరుణంబున ♦ ధ్యాననియతి. ౫౨౮ 1109

క. కని యావృత్తాంతంబును, మునివర్యులు గాలవాహ్వ ♦ మునఁ దగునతఁడుః
ఘనుఁడు పులస్త్యుఁడు వేగము, చనుదెంచిరి వారికడకు ♦ సంగరమాపః.

* చంద్రార్క-సదృశద్యుతిః-అనిమూ.

క. చనుదెంచి నరపతిం గన్గొని తగునే యిట్టు లీవు ♦ ఘోరాస్త్రంబుల్
గొనఁ జాలు నింక నం చా,తని మాన్పి యనంతరంబ ♦ దనుజేశ్వరునిన్.
క. పరిహాసోక్తుల నిపు డీ,ధరణీశుని గెల్వఁగలవె? ♦ తా నపజయ మే
వరుసను గనఁ డీతఁడు నీ,పరాక్రమము చాలు నింక ♦ బవర ముడుగుమీ.
క. అని పల్కి వారి కిర్వుర,కును సఖ్యముఁ గూర్చి చాలఁ ♦ గుతుకంబున వే
చనిరి యథాగతపథమున, మనముల హర్షంబు పొంగ ♦ మహితగతులచేన్.

అధికపాఠము మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

చంద్రునితోఁ బోరఁ బ్రయత్నించు రావణుని బ్రహ్మ వారించుట.

క. ధరణీసురమానులు చన, సురవైరివిభుండు తన్ను ♦ శూరునిగా న
త్తరుణమున నెంచి తనపరి, చరులెల్లను దోడరాఁగఁ ♦ జనియె నవలికిన్.
సీ. పదివేలయామడల్ ♦ పరఁగుమరుత్పథంబును దాల్తఁ బుష్పకం♦బునఁ జెలంగి
దాఁటి యవ్వల బల♦దర్పముల్ మెఱయంగ సర్వసద్గుణములఁ ♦ జాలఁ గ్రాలు
హంస లేస్థలమున ♦ నగుదార నుండునో యలమరుత్పథము, న♦వ్వలను మెఱయ
దానిని వేగంబ ♦ దాఁటెను దశయోజనాయతంబగు నద్ది ♦ యంచు లెక్క
తే. పెట్టఁబడుచుండు నటనుండుఁ ♦ బెనురవముల
నలరు సితవారిధరవర్య♦ములు త్రివిధము
లగుచు *నాగ్నేయములు పక్ష♦జాహ్వయములు
బ్రాహ్మములు నాఁగఁ బేరులు ♦ వఱలుచుండ. 1115
క. తరువాత వాయుమార్గము, గురుజవమున దాఁటె నద్ది ♦ కొమరారు నను
త్తరమై మూఁడవదగుచును, నిరతము చారణులు సిద్ధ♦నిచయము లందున్.
క. మన మలరఁగ నివసింతురు, గన నది పైదాని యట్లె ♦ గ్రాలుఁ బ్రమాణం
బున; నంతఁ జతుర్థంబగు, ననిలపథం బుత్తరించె ♦ నారావణుఁడున్.
చ. అనవరతంబు భూతతతు ♦ లందు వినాయకుఁ గూడి క్రీడ స
ల్పును, దదనంతరంబ గురు♦పుష్పక మెక్కియె పంచమంబుగాఁ
దనరెడువాయుమార్గమును ♦ దాఁటె సహస్రదశప్రమాణయో
జనముల నొప్పు నద్దియును ♦ సర్వసరిద్వర గంగ యచ్చటన్. 1118
తే. అలరుచుండును కుముదాదు ♦ లైన నాగ
ము లటఁ గుంజరతతు లెన్నొ ♦ చెలఁగుచుండు
శీకరంబులఁ జల్లుచుఁ ♦ జెన్నుమీఱ
నవ్వి గంగాజలంబుల♦యందు సతము. 1119

---

* ఆగ్నేయాః పక్షజాః బ్రాహ్మః స్త్రివిధా ఇతి సంస్కృతాః-అనిమా.

క. మునుఁగుచుఁ దేలుచుఁ బుణ్యాం,బును జక్కఁగ సేకరించు♦పోలిక నుండున్;
విను రామచంద్ర! యాకరు, లనవరతము తోండములను ♦ నవలికిఁ జిమ్మున్,

[1]క. అనిలుం డాజలమును దట,మునకుం బడునట్లు వీవ ♦ ముగ్ధతరములై
గనఁబడుకుంజంబులఁ బడఁ,గ నదియె హిమరూప మగును♦గా శ్రీరామా!.

సీ. అవ్వల నాఱవ♦దగు వాయుమార్గంబు వేయియోజనముల ♦ వెలయుదానిఁ
జొచ్చి నాదానవ♦శూరుండు గురుతరదివ్యతేజా! రామ! ♦ తేజరిల్లు
పుష్పకాయూథుఁడై ♦ పొదలు నచ్చోటనే గరుడుండు సతతంబు ♦ క్రాలుఁ దత్
జ్ఞాతిబాంధవగణ♦సత్కృతుండై; యంత వేయియోజనముల ♦ విస్తరిల్లు
తే. సప్తమంబగు పవమాన♦సత్పథంబు
నొందె; నచ్చట ఋషులెల్ల ♦ నుందు రెలమి
నవలఁ బదివేలయోజనా♦యతమరుత్ప
థమ్ము నష్టమసంఖ్యాక ♦ మమ్మహాతుఁడు. ౧౩ 1122

క. కనఁబోయె; నందు గంగయు, ననిశము స్థితిఁ గాంచుచుండు ♦ నాకాశసరి
త్తనుఖ్యాతి దేవపథమున, [2]ననిలుఁడు ధరియింపఁగా మ♦హావేగంబున్. ౧౪

చ. గురుతరనిస్వనంబునఁ ద♦గుం బృథివీవర! రామచంద్ర! యం
బరమున నవ్వలన్ రుచుల ♦ భాసిలుచంద్రునివాసలోక మా
దరమునఁ దెల్పువాఁడఁ బ్రమ♦దంబు నొసంగెడువార్త యద్ది, త
త్పరమున లోకమొందు సుఖ♦భావుకముల్ దగఁ బొల్చుచుండుఁ జూ!. ౧౫

తే. అద్ది యెనుబదివే లగు♦నామడలను
విస్తృతిం గాంచు నందుండు ♦ విధుఁడు ఖేచ
రాళి తారాగణావృతుం ♦ డగుచు నతని
[3]శతశతసహస్రరశ్ములు ♦ వితతములుగ. ౧౬ 1125

తే. అతనిమండలముననుండి ♦ యఖిలలోక
ములను భాసిల్లఁజేయు, స♦కలసుఖముల
సత్వముల కెల్ల నిచ్చుచు ♦ జగతి మించు;
నంతఁ జంద్రుండు దశకంఠు ♦ నచటఁ గాంచి. ౧౭ 1126

క. శీతాగ్నిని దహియింపఁగఁ, జేతస్సున నెంచి నట్లు ♦ చిత్రగతుల నా
దైతేయవిభుని ముంచెను, ఖ్యాతహిమప్రభల నొక్క ♦ క్షణమాత్రమునన్.

1 తతః కరికరా దృష్టం వాయునా లోలితం భృశమ్, జలం కుంజేషు పతితం హిమం భవతి రాఘవ-అనియూ. 2 వాయునా ధార్యమాణా సా మహావేగా మహాస్వనా-అనియూ. 3 శతంశత సహస్రాణి రశ్మయ శ్చంద్రమండలాత్-అనియూ. ఈచంద్రలోకము మర్త్యలోకమునకుఁ బ్రకాశము నిచ్చునట్టి చంద్రలోకము గాదని యెఱుంగునది

చ. దనుజవరేణ్యమంత్రులు [1]ని♦తాంతహిమాగ్నికిఁ దాళలేక భీ
తిని బరిపీడితాంగులయి ♦ దిక్కుఁగ రావణుఁ డంచు నెంచి; రం
త నచట దండనాయకుఁ డు♦దారమనీషుఁడు నౌప్రహస్తుఁడా
_ర్తిని జయశబ్దపూర్వముగ ♦ దేవరిపూ_త్తముఁ గాంచి యిట్లనున్. ౧౯ 1128

క. దనుజేంద్ర! శీతరశ్ములఁ, దనువులు కంపించెఁ బోవఁ ♦ దగ దిఁక మరలం
జను నిటనుండియె చంద్రుని,ఘనహిమరశ్ములను దనుజ♦గణముల కెల్లన్. ౨౦

తే. సాధ్వసం బావహించెను ♦ స్వాంతములను;
వీఁడు రాజేంద్ర! తనకాంతి♦వితతి శీత
కరుఁడు నాఁబడు దహనుని♦కరణి నితని
యంతరంగంబు వ_ర్తిల్లు ♦ నంచుఁ దలఁతు. ౨౦౺ 1130

చ. అనెడు ప్రహస్తవాక్యముల ♦ నా దనుజేశ్వరుఁ డాలకించి యిం
తని వచియింపరానిదగు ♦ నాగ్రహ మూని శరాసనంబుఁ జ
య్యనఁ జలియింపఁ జేసి కఠి♦నాయతరావముతోడ దానఁ జ
క్కనిగుణ మట్టె కూర్చి [2]శర♦కాండములం బరఁగించి నొంపఁగన్. ౨౧౺

చ. శతధృతి యీవిధంబుఁ దన ♦ చక్కనిమానసమందుఁ గాంచి యు
ద్ధతుఁ డితఁ డంచు నెంచి త్వరఁ ♦ దా నటఁ జేరి దశాస్య! విశ్రవ
స్సుత! గురుబాహురాజిత! వి♦శుద్ధమనస్సునఁ బొల్చుచంద్రుఁ డీ
హితమతి నొంపరాదు చను ♦ మిచ్చటనుండక వచ్చినట్లుగన్. ౨౨౺ 1132

చ. శరముల నొంపరా దితని ♦ సర్వజగత్ప్రియవ_ర్తనుండు స
త్కరుఁడు ద్విజేంద్రుఁ డిట్టిఘనుఁ ♦ గాఱియపెట్టఁగ నేల! మంత్ర మా
దరమున నిచ్చువాఁడ నది ♦ తప్పక ప్రాణము దీయు భీతినిన్
గరము తొలంగఁ జేయు నది ♦ క్రమ్రమతిన్ స్మరియించువానికిన్. ౨౪ 1133

తే. మృత్యుభయమును దొలఁగించు ♦ మేలుఁ గూర్చు
ననిన నంజలి యిడి రావ♦ణాసురుండు
పలికె; సంతృ_ప్తి నాపయి ♦ నలరునేని
నే ననుగ్రాహ్యుఁడ నగుదు♦నేని తండ్రి!. ౨౫౺ 1134

సీ. ఈఁదగునేని మం♦త్రేశ్వరు నా కిప్పె ధార్మికో_త్తమ! సుమం♦త్రంబు దాని
జపియించి సకలని♦ర్జరులందు నిర్భయుండనయి వ_ర్తించెద ♦ వనజగర్భ!
దానవులందుఁ ద్రి♦దశులందుఁ బక్షులయందు నామదిని భ♦యంబు లేక
యుండఁగా వలెనంచు ♦ నొగిఁగోరుచుందును;గాననిమ్మామంత్ర♦మోనితాంత

తే. ధర్మబుద్ధీ! మహాత్మ! మీ♦దయను నాకు
భయము గల్గదు నా విని ♦ బ్రహ్మ పలికె

---

1 స తు శీతాగ్నినా శీఘ్రం-అనిమూ. ఇట శీతాగ్నియనఁగా శీతబాధ యని యర్థము చేసి కొనవలెను. 2 నారాచై_స్తం హ్యపీడయత్-అనిమూ.

మంత్ర మొసఁగెద నీకు నీ♦మంత్రవరముఁ
బ్రాణములు వోవునట్టివి♦పత్తునందు. ౨౮
క. ఉపయోగింపం దగు నం, చిపుడే వచియించువాఁడ ♦ నెప్పుడు దానిన్ 1135
జప మూని చేయకుము దైత్యపతీ! శుభదంబు మంత్ర ♦ మది యగుఁగానన్,
తే. అక్షసూత్రము గొని దాని♦నమలభక్తి, జపము చేయుము నీ కప♦జయము లేదు
జపము మానిన సిద్ధింప♦దపరిమితసు,ఫలదమయ్యును; వినుమింకఁ♦బరమనియతి,
క. ఆమంత్రము వచియించెద, నోమాన్యా! దాని నొక్క♦మొగిఁ గీర్తింపన్
భీమాహవముల విజయం, బేమియు సందియము లేక♦యే గల్గుఁ జుమీ. ౩౦

సీసమాలిక:—

దేవదేవేశ! యో♦దివిజాసురనమస్కృతా! మహాదేవ! వం♦దనము నీకు
భూతభవ్యా! హర! ♦ భూరిపింగళనేత్ర! బాలుండ వగుదు రూ♦పమున వృద్ధ
వలె నుండుదువు,నీవు♦వైయాఘ్రవసనచ్ఛదుఁడవ,వ్వైయారుణే♦యుఁడవు,త్రిజగ
ముల కీశ్వరుఁడవు, వి♦భుండవు, హరుఁడవు,హరితనేమివియుగాం♦తాగ్ని వనలుఁ
డవు, లోకపాలకుఁ♦డవు, లోకశంభుండ, వస్లై మహాభుజుఁ ♦ డనఁగ నీవె
యోమహాదేవేశ! ♦ యోమహాశూలీ! మహాదంష్ట్రి! కాలంబు ♦ నగుదు వీవు,
కాలరూపివి, నీల♦కంఠుండవు, మహోదరుఁడ వీవు, దేవాంత♦కుఁడవు, వేద
మయుఁడవు,మఱియున♦వ్యయుఁడవు,పశుపతివగుదువు, శూలంబు♦హస్తమందు
బట్టియుందువు, నేత, ♦ వట్టివిధంబున గోప్తవు, శివుఁడ వ♦గుదువు, హరివి త్రి
జటి,ముండియు,శిఖండి,♦పటుయశుండు,లగుడి యననొప్పుదువు,నీవె♦యఖిలగణ
భుఁడవు, సర్వాత్మవు, ♦ భూతేశ్వరుండవు, సర్వభావనుఁడవు, ♦ సర్వదుఁడవు
సర్వహారివి, మఱి ♦ స్రష్టవు, గురుఁడ, వవ్యయుఁడవు,ధూర్జటి♦వియుఁ, బినాకి
యనఁబడువాఁడ, వో♦యఖిలేశ్వరా! దేవుఁడవు,కమండలుధరుం♦డవు,మహాత్మ!
మాననీయుండవు, ♦ గానప్రియుండవు, ప్రణవస్వరూపివి, ♦ పార్వతీశ!
యర్హణీయుండవే ♦ యగుదువు,సామవేదగుఁడవు, మృత్యువ♦వగుదు, మృత్యు
దూతవు, పారియా♦త్రుఁడవు, సువ్రతుఁడవు,బ్రహ్మచారి వనంగఁ ♦ బరఁగు దీవు
యోగివి, గృహి వన ♦ నొప్పుదు, వీణాపణవతూణవంతుఁడ ♦ వవుదు వీశ!
యమరుఁడ వీవె, యో♦యఖిలేశ! దర్శనీయుఁడ వీవె, బాలసూ♦ర్యునివిధమున
భాసిల్లువాఁడవు ♦ భగవంతుఁడవు శ్మశానములఁ జరించెద ♦ వుమకుఁ బతివి,
శత్రుంజయుండవు ♦ జ్వరహర్త వగుదువు పాశహస్తుండవు, ♦ భానుదంత
పాతనుండవు మఱి ♦ భగనేత్రహర్తవు ప్రళయకాలస్వరూ♦పంబు నీవె
యుల్కాముఖుండవై ♦ యొప్పువాఁడవు నీవెయగ్నికేతుఁడవీవె♦యనులమునివి,
దీప్తుండ వగుదువు ♦ దివ్యరూపుఁడవు విశాంపతి వన నీవె ♦ సర్వభంగు
లను సమర్థుఁడ వీవె ♦ యనఘాత్మ! యున్మాదమోహనకరుఁడవు ♦ భూరిదివిజ

వతివి వామనుఁడవు ♦ వాసుదేవుఁడవు ప్రాగ్ధక్షిణ్యుఁ డనుపేరఁ ♦ దగుదు వీవె
చక్రహస్తుండవు ♦ సకలచమూ స్తంభనుఁడవు ప్రతిష్టంభ♦నుఁడవు సర్వ
కాలరూపివి ఋతు♦కర్తవు మఱి ఋతుపవు మధుకాత్ముండ ♦ వవుదు వీవు
మధువవు శ్రీకర♦మహనీయమూర్తివి శ్రితజనావనుఁ డనఁ ♦ జెలఁగు దీవు
జగముల సృజియించు ♦ సరసిజయోనివి కర్త వజుఁడ వీవె ♦ కరుణ మెఱయు
పురుషుండ వగుదువు♦పో శాశ్వతుం డీతఁ డనఁగ వానస్పత్యుఁ♦డనఁబడుదువు
వర్ణత్రయుఁడు భూత♦భావనుండు త్రినేత్రుఁ డఖిలధర్మాధ్యక్షుఁ♦డనఁగ నీవె
పరికీర్తితుఁడవు శ్రీ♦పాలకా! యోవిరూపాక్ష! భావ్యయుతతు♦ల్యప్రభా! మ
హాత్మకా! బహునేత్ర!♦యఖిలదేవేశ్వరా! యభిదేవ! తుహినప్ర♦భాంకితజట!
పూర్ణేందుతుల్యాస్య! ♦ పూర్ణకృపాఢ్య! స ర్తక! లాసక! శరణ్య!♦రమ్యరూప
సర్వదేవాత్మకా! ♦ సాధుసుబ్రహ్మణ్య! సర్వభూతనివాస! ♦ సర్వబంధ!
మోచకా! వంచక! ♦ మోహన! సర్వైకధారీ! వరోత్తమ ♦ ధాతృరూప!
భక్తసంఘాభీష్ట♦వరప్రదా! హరి శ్మశ్రురాజిత! ధను♦ర్మహిత యనఁగఁ
బరమాత్మ! లోకాధి♦పతి! సనాతన! యని పిలువంగఁ బడుదువు ♦ ఖలజనహర!
యనెడునీనామాష్ట♦కాధికశతసంఖ్య నేను వచించిన♦దీని నుత్త
మమును బాపహరము ♦ నమలఫలప్రదంబును శరణార్థుల♦కును శరణ్య
మును దశగ్రీవ! నీ♦వును భక్తి జపియింపు మరివినాశక మిద్ది ♦ యగునటంచుఁ
దన్మంత్రమును బ్రీతి♦దనుజేంద్రునకొసంగి కమలోద్భవుఁడు శాశ్వ♦తమగునాత్మ
తే. లోకమున కేగె; దానవ♦లోకభర్త
బ్రహ్మచే నిట్లు వరములఁ ♦ బడసి మరలఁ
దిరుగఁ బూనుచు హర్షంబు ♦ దీటుకొనఁగ
దుష్టమతి మాన కాత్మకుఁ ♦ దోఁచినట్లు. ౫౨౪ 1139
క. చరియించుచు మార్గంబున, ధరణీశమహర్షి దివిజ♦తల్లజకన్యో
త్కరమును గంధర్వులనూ,త్నరుచిరయౌవనముగల్గు ♦ తరుణులఁ బట్టెన్.

అధికపాఠము నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

రావణుఁడు కపిలమహర్షిని గాంచి యుద్ధముచేయఁ బూని యవమానము నొందుట.

వ. [సరసిజనూతి యీపగిది ♦ సద్వరముల్ దశకంఠనామక
ర్బురపతి కిచ్చి వే స్వపద♦ముం గనఁ బోనఁగ రావణుండు స
ద్వరములఁ బొంది పూర్వగతి ♦ వైభవ మొప్పఁ జరించుచుండె] ని
క్కరణిని గొంతకాలము ని♦కామముదంబున లోకజాలముల్. ౫ 1141
క. కనుచుం బౌరుషమును తీ,విని జూపుచు లంక కరిగి ♦ వేడుక మరలన్

జని జయ మందెడుకాంక్షను, దనపురమును వెడలి సచివ♦తతి గొలువంగన్.
క. పడమరదిక్కున రాజిలు, కడలికిఁ జనె; దానినడుమఁ ♦ గలద్వీపమునన్
బడబానలనిభదీప్తులు, గడు మెఱయ మహాత్ముఁ డొకఁడు ♦ కనఁబడెనంతన్.
క. నిరుపమకనకచ్ఛాయలఁ, బరఁగెడుదేహంబుతోడ ♦ బ్రహ్మర్షి యొకం
డురుతరతప మొనరుచుచున్, బరికింపఁగ నయ్యెనొకఁడె ♦ పంక్తిగళునిచేన్.
ఆ. ప్రళయకాలమందు ♦ భాసిల్లు ననలుండు
పైకి లేచినట్లు ♦ భయదరూపుఁ
డగుచుఁ గానఁబడియె ♦ నతఁడు దేవతలందు
దేవవిభుని మాడ్కిఁ ♦ దేజరిలుచు. ౨౪ 1145
సీ. గ్రహములలోన భా♦స్కరుని చందంబున మృగములఁ బంచాస్య♦ముగతిఁ జేనుఁ
గులలోన దేవేంద్ర♦కుంజరోత్తమమట్లు పర్వతంబుల మేరు♦పర్వతంబు
భంగి వృక్షమ్ములఁ ♦ బారిజాతమురీతిఁ గ్రాలునాపురుషునిఁ ♦ గర్బురపతి
కుండంబు నడుము ను♦ద్దండంబుగా వెల్గు ననలునిరీతిగా ♦ నమరువానిఁ
తే. [1]గమ్రబహువిధరవముల ♦ గర్జనంబు
చేయువానిని లంబబా♦హ్వాయతభయ
దుని మహోజను భూరిసం♦ష్టుని వికటుని
గంబుకంఠుని బింగాక్ష♦కలితు ఘనుని. ౨౫ 1146
తే. మఱియుఁ గైలాసశిఖరంబు ♦ మాడ్కి నున్న
తాంగు మండూకకుక్షి ర♦క్తాంబుజాస్యుఁ
[2]బద్మపదతలు భీమరూ♦పంబు గల్గు
వాని గురుకాయు గురుతర♦స్వనుని మునిని. ౨౬ 1147
క. అనిలుని మనమును వేగం,బున నోడించిన మహాత్ము ♦ భూరిభయదమూ
ర్తిని నాబద్ధనిషంగుని, గనదుద్యచ్చాపు రాఘు♦కలితుని నములున్. ౨౭ 1148
క. జ్వాలాళిపరిక్షిప్తుని, నోలిం జిఱుగంటగుంపు ♦ లొక్కమొగి ధ్వనుల్
చాలఁగఁ జేయఁగ నొప్పెడు, శ్రీలలితుని [3]కర్బురసర♦సిజమాలికలున్. ౨౮
క. తనవక్షంబున రాజిలఁ,గను ఋగ్వేదంబు భంగిఁ♦గాఁ జూడఁగనై
కనకసరోరుహమాలిక, లనూనరుచి మించఁ దాల్చు♦నట్టి మహేశున్. ౨౯
క. కనకాచలసన్నిభు నా,మునివర్యుని నంజనాఖ్య♦భూమీధ్రమునాఁ
దనరారు పంక్తికంఠుఁడు, కని యుద్ధముఁ జేయఁబూనఁ♦గాఁ దగు ననుచున్.
చ. తనసచివాళితోడను ని♦తాంతబలంబున శూలశక్తులన్
ఘనతరయష్టిపట్టసని♦కాయములన్ ధరియించి రావణుం

---

1 గర్జంతం వివిధై ర్నాదైః-అనిమూ. 2 పద్మపాదతలం భీమమ్-అనిమూ. 3 కర్బురము = స్వర్ణము.

జనితరనాద మొప్ప మది♦యందు భయం బొకయింతలేక నా
ర్చెను; ముని, వ్యాఘ్రముం గనిన ♦ సింహముపోలికఁ బెంపుమీఱఁగన్. ౧౧
క. శలభముఁ గనుదంతీంద్రము,వలె ఛాగము గాంచుమేరు♦పర్వతము క్రియన్
జెలఁగెడు నదివేగముగను, జలనిధిగతి నప్రకంప్య♦సత్త్వం డగుచున్. ౧౨
క. పురుషుం డాతఁడు దితిజే,శ్వరుఁ గని యిట్లనియె; నీకు ♦ శ్రద్ధయు మది సం
గరమునఁ గలదే నిప్పుడె, పరిమూర్ఛెద, దుష్టమతివి ♦ పరికింపంగన్. ౧౩
ఆ. అనియె; [1]నంత రావ♦ణుని వేగమునకంటె
వేయిమడుఁగు లెక్క♦వే యగు జవ
ములు సహస్రములు స♦కలలోకభయదముల్
గానఁబడియె మౌని♦కాంతునందు. ౧౪ 1155
సీ. గ్రహములపంక్తినాఁ ♦ గ్రాలె నాతనిదృష్టి యద్భుతంబుగ నట్టి♦యవసరమున
దంతముల్ గొఱుక ను♦ద్భవమగుచప్పుడు యంత్రశబ్దమువలె ♦ నతిభయంక
రముగ నత్తఱిఁ బర్వె; ♦ నమలధర్మము తపం బఖిలజగత్సిద్ధి ♦ కాశ్రయములు
గానుండునవి ముని♦కాంతు నూరుద్వయమున నొప్పుగ గుఱిఁ♦గనఁబడియెను
తే. బంచశరుఁ, డట్టులే కటి♦భాగమందుఁ, జెలఁగి రంత విశ్వేదేవ♦తలు మరుత్తు
లతనిశీర్షస్థలంబున♦యందుఁ దగిరి, వసువు లెనమండ్రు మధ్యమ♦భాగమందు.
క. కనఁబడి రాతనికుక్షిన్, వననిధు లొప్పారె, దెసలు ♦ పార్శ్వస్థములై
తనరారె, సర్వసంధులఁ, గనఁబడియెన్ మారుతములు ♦ కడుఁ జిత్రముగన్.
తే. పృష్ఠభాగమునందును ♦ బితరు లలరి
రతనిహృద్భాగమున బ్రహ్మ ♦ యపుడు తోఁచెఁ
బావనములగు గోభూను♦వర్ణదాన
ములు తదీయలోమాశ్రితం♦బులుగ నొప్పె. ౧౯ 1158
క. హిమగిరియు హేమకూటం,బు మందరము మేరుభూధ్ర♦మును [2]నరుఁడా బ్ర
హ్మమునీంద్రునస్థిసంభూ,తములుగఁ జూపట్టె నట్టి♦తరుణమునందున్. ౨౦
క. ధరణియు వక్షస్స్థలమై, పరఁగె శరీరంబునను న♦భము వ్యాపించెన్
వరమునిశరీరసంధుల, నరుదుగ సంధ్యాద్వయంబు ♦ నగపడి వెలసెన్. ౨౧
సీ. జలదమ్ము మేహన♦జనితమై యులరారె బాహువులందును ♦ బరఁగి రపుడు
ధాతృవిధాతలు, ♦ తద్ధస్తములభగపూషాహ్వయులు పుట్టి ♦ పొలిచి; రంత
నాయుతాక్షంబగు♦నైరావతము, శేషవాసుకికంబళా♦శ్వతరు లక్లై
కర్కోటకుఁడు ఫణి♦కాంతుఁడై తగుధనంజయుఁడు తక్షకుఁడనఁ♦జాలునతఁడు
తే. మఱియు నుపతక్షకుండును ♦ మానికరజ
ములను దగ నాశ్రయించి యి♦మ్ములను ఘోర

1 తథా వేగసహస్రాణి సంశ్రితాని త మేవహి-అనిమూ. 2 నరం తు తం సమాశ్రిత్య-అనిమూ.

విషము వెడలంగఁ గ్రక్కుచు ♦ వెలసి, రగ్ని
వదనమున, రుద్రులుఁ స్కంధ♦భవులు నైరి ౨౪ 1161

తే. పక్షమాస ర్తువులు దగు ♦ భవ్యదంష్ట్ర
లందుఁ; గుహాననఁబడుచున్న ♦ యమవనయును
నాసయందును, దానిరం♦ధ్రములయందు
వాయువులు తోఁచె గళమున ♦ వాణి దేవి. ౨౫ 1162

క. కనఁబడియె సరస్వతియనఁ, జను నామెయె; నశ్వి దేవ♦సంజ్ఞలు చెవులం
దునఁ దోఁచిరి, శశిభాస్కరు, లనూనతన్నేత్రభూంతు ♦ లైరి, రఘువరా!. ౨౬

తే. వెలసె వేదాంగములు బహు♦విధములైన
యజ్ఞములును సువృత్తవా♦క్యములు దేజ
మఖిలసిద్ధులు తపము ల♦య్యవసరమునఁ
దన్నరాకృతిమునివరు♦తనువునందె. ౨౭ 1164

చ. కనఁబడఁ గాంచి రావణుఁడు ♦ కార్ముకము న్శిలీముఖంబులన్
మునివరు నొవ్వ నేయ జన♦ముం గనరాఁగ నతండు లేచి యో
దనుజశిశూ! క్షణంబు నిలు ♦ దర్పము చూపుదుగాని యంచు నా
తనిఁ *దనముష్టిఘాతమునఁ ♦ దద్దయు నొంపక నుంత నొంచినన్. ౨౮ 1165

క. మునివర్యముష్టిఘాతంబున వక్షము నొవ్వఁ బంక్తి♦ముఖుఁ డిల వ్రాలెన్
దనుజునిపాటున కోర్వక, తనపైఁ బడవచ్చుదనుజ♦తతి నిజశక్తిన్. ౨౯ 1166

చ. పరుగిడఁ జేసి యమ్మునియు ♦ భాసురపంకజమాలికామనో
హరగురువక్షుఁడై కదలు♦నద్రివిధంబున ఋక్త్రయీగతిన్
బరఁగి సమీపదేశమున ♦ వైరిభయంకరరూపమా గుహాం
తరమును జొచ్చె; మేలుకొని ♦ దానవనాయకుఁ డాత్మమంత్రులన్. ౩౦ 1167

ఆ. తానె పిలిచి యిచటి ♦ మౌని యెచ్చటి కేగె
నో ప్రహస్త! చెపుమ ♦ యో శుకాఖ్య!
చనియె నెట కతండు ♦ సారణా! చూచితే
యతనిజాడ ననిన ♦ నసురి వారు. ౩౧ 1168

క. అనరుఁ డీయెడ నిర్జర,దానవదర్పైకహారుఁడు ♦ తగ గుహఁ జొచ్చెన్
నా నతఁడు వేగ ఖడ్గముఁ, జేనందె సువర్ణుఁ డహీని ♦ జేకొనుభంగిన్. ౩౨

చ. కరమున ఖడ్గ మొప్ప భయ♦కంపితదేహుఁడు గాక శీఘ్రమే
యరుదగు దానిద్వారమున ♦ నల్లనఁ జొచ్చె దురాత్ముఁ డాట; న
త్తరుణమునందుఁ దద్బిలముఁ ♦ దానటు చొచ్చి తదంతరంబునన్
బురుషుల నంజనాచలముఁ ♦ బోలు వినీలతరాంగులన్ గనెన్. ౩౪ 1170

---

* తేన ముష్టిప్రహారేణ స్వల్పమాత్రేణ లీలయా-అనిమూ.

సీ. కేయూరములఁ దాల్చి ♦ యాయుధపాణులై శూరులై యరుణంపు ♦ హారములను
రక్తచందనమును ♦ రమణీయముగ నొప్పనంగుళీయకసుహా ♦ రాదిభూష
ణాభిమండితదేహు ♦ లై యుండఁగాఁ గాంచె; నందు సంప్రీతిచే ♦ నాడుచున్న
మూఁడుకోటులమహా ♦ త్ములఁ గాంచె; వారలు నిత్యోత్సవంబుల ♦ నెగడి శాంత
తే. సాధ్వసులునయి విమలులై ♦ జ్వలనతేజు
లగుచు విహరించుచుండి ర ♦ ట్లలరువారి
భీమవిక్రముఁ డాసుర ♦ వీరుఁ డచట
ద్వారముననుండియే కాంచె ♦ భయముమాని. ౩౭ 1171

[1]క. నరులాత్రికోటిసంఖ్యులు, పరభయమే లేక స్వేచ్ఛఁ ♦ బాడుచునుండం
బరికించె మునియుఁ దొలి యొక్కరణిం గన్పడియె నట్లు ♦ గా వారెల్లన్. ౩౮

క. మునితుల్యదేహములఁ జక్కనికాంతుల మెఱసి రూప ♦ కలన బలమునన్
గన నేకంబుగఁ గన్పడుచును విక్రమ మేకరీతి ♦ శోభిలుచుండన్. ౩౯ 1173

సీ. నాల్గుభుజంబుల ♦ నరుల మహోత్సవాలను గాంచె రావణుఁ ♦ డు నిటు వారిఁ
గాంచి గగుర్పాటుఁ ♦ గని బ్రహ్మవరమును గాంచినందున వేగ ♦ క్రమ్మఱంగఁ
గలిగె; నంతట నటఁ ♦ గమ్ర భుజంగశయ్యను శయనించిన ♦ యట్టిఘనుని
బాండురంబు నమూల్య ♦ వస్తువై తగుకౌస్తుభంబున భాసిలు ♦ వానిఁ గనియెఁ;
తే. బురుషుఁ డాతండు శయనించి ♦ భుజగరాజు
తన్ను నంతటఁ జుట్టి యు ♦ ద్దండరీతి
నలర దివ్యాంగరాగముల్ ♦ హారములును
నాభరణజాలములు మెఱ ♦ యంగ నొప్పి. ౪౦ 1174

చ. సురుచిరవస్త్రధారిణియు ♦ శుభ్రతరాంగియు నై త్రిలోకసుం
దరతరభూషణంబునయి ♦ తద్దయు మించెడు సాధ్వి చారుచా
మరమును దాల్చి హస్తమున ♦ మానితలీలల నందు నుండె; నా
తరుణియె లక్ష్మి పద్మయనఁ ♦ దద్దయు లోకవిమోహనాకృతిన్. ౪౧ 1175

ఆ. అలరుచుండె; నంత ♦ నాచారుహాసినిఁ, గాంచి హర్ష మొంది ♦ కర్బురేంద్రుఁ
డాత్మ నాసుసాధ్వి ♦ నతులసింహాసనస్థను గ్రహింప నెంచి ♦ దర్ప మొప్ప.

క. తనసచివు లెవ్వరేనియుఁ, దనచెంతను లేకయున్నఁ ♦ దా దుర్మతి కా
వున [2]గరములఁ బట్టఁ దలంచెను మన్మథపరవశైక ♦ చిత్తమలరుటన్. ౪౨

క. నిదురించుసర్పరాజముఁ, బొడలుచు గ్రహియింప నెంచు ♦ పోలికఁ గాలం
బదయతఁ బురికొల్పఁగ జక్రిదయితఁ జేకొనఁగఁ జాఁచెఁ ♦ గేలాతురుఁడై.

తే. అందు శయనించియున్న మ ♦ హాభుజుండు
[3]పావకావకుంఠితుఁ డయి ♦ పరఁగుచక్రి

---

1 త్రిస్రః కోట్యో మహాత్మనః-అనిమూ. 2 హస్తైర్గృహీతుం తా మైచ్ఛత్-అనిమూ. 3 పావకేనావకుంఠితః-అనిమూ.

యామె గ్రహియింపఁ బూనుట ♦ నాత్మ నెఱిఁగి
కప్పుకొనియున్నవస్త్రంబు ♦ కడకుఁ ద్రోసి. ౪౭ 1179

క. దనుజేంద్రుని గన్గొని చ,క్కనిరీతిగ నవ్వి;నతని ♦ గాటపుఁ దేజం
బున నందీప్తుండగు లో,కని చయరావణుఁడు చాలఁ ♦ గలఁతం గనుచున్. ౪౮

క. మునిఘోరణదీర్ఘవాతం,బున మూలముఁ ద్రెంప భూజ♦ము పడెడునటు వ్రా
లెను భూమిపైన నాతనిఁ, గని యిట్లని పల్కె మాని♦కాంతుఁడు ప్రీతిన్. ౪౯

క. దనుజశ్రేష్ఠా! లెమ్మా, గన నిత్తఱి! మృత్యుముఖముఁ ♦ గమలజువర ముం
డిన కతన బ్రదికినాఁడవు, చను తావణ! యిపుడు లేదు ♦ చావిట నీకున్. ౫౦

చ. అన క్షణలబ్ధసంజ్ఞుఁడయి ♦ యారజనీచరవీరుఁ డద్భుతం
బును గలిగించు విక్రమము ♦ పొంగఁగ నామహితాత్ముఁ గాంచి నం
తనె మది భీతి చేరుటయుఁ ♦ దా నిలనుండి యదెట్లొ లేచి యి
ట్లనియెను రోమహర్షణము ♦ నందిన మేను చెమర్చుచుండఁగన్. ౫౧ 1183

సీ. ప్రళయానలునిపోల్కి ♦ భాసిల్లి శౌర్యసంపన్నుండ వగు నీ వె♦వ్వఁడవో చెపుమ
సకల దేహాంతర♦స్థాయివైతగు దేవదేవుఁడవో నేను ♦ దెలియఁ జాల
నని దేవకంటకుం ♦ డయి దుర్మతియునైన రావణుం డాశిన♦ బ్రహాననంబు
మోమునం దోఁప, జీ♦మూతగంభీరవాక్కుల నిట్లు పల్కె నో♦క్రూరదనుజ!

తే. యచిరకాలంబునందె శౌ♦ర్యమున నేను
నిను వధించెద నాచేతఁ ♦ గనుదువు మృతి
ననిన దశకంఠుఁ డతిభక్తి ♦ నంజలి యిడి
పల్కె నిట్లని చతురాస్యు♦పల్కుఁ దలఁచి. ౫౨ 1184

*క. నే నిల మృతిగనువాఁడను,గా నోమహితాత్మ! మును పు ♦ కల్గినవాఁడే
మానుగఁ బుట్టుకఁ గనువాఁ,డే నీకె మత్తుల్యశూరుఁ♦డే లేఁ డెందున్. ౫౩

క. సురలందుఁ గూడ లేఁ డో,పరమాత్మా! బ్రహ్మవరముఁ ♦ బాటింపనివాఁ
డరయంగ నెట్టివీరుఁడు, ధరణిన్ లేఁ డింతవట్టు ♦ తథ్యము స్వామీ!. ౫౪

క. పరిహారము లేదా యజు,వరమునకుఁ బ్రయత్నమెట్టి ♦ భంగి నొనరుపం
దరమే గాదు జగత్త్రయి, సరసిజభవువరముఁ ద్రిప్పఁ ♦ జాలు మహాత్మున్. ౫౫

క. కనఁ జాలకున్నవాఁడను, వినవయ్య! సురాధినాథ♦విబుధుండైనన్
గన మది సాధ్వసమునుబ్లైనను నీచే మృతియె గల్గి♦నన్ మేలుగదా!. ౫౬

క. ఇతరునివలనన్ నాకున్, మృతి గల్గక యుండుఁగాక ♦ యెపుడైనను మ
న్మృతి నీచే నైన నదా, క్షితి శ్లాఘ్యతరంబు సుమ్ము ♦ కీర్తికరము నౌ. ౫౭

* ప్రజాపతే స్తు వచనా న్నాహం మృత్యువశంగతః, నహి జాతో జనిష్యోవా మత్తుల్యో వా సురేష్వపి-ఆనిమా.

సీ. అని భీమవిక్రముం ♦ డైనయారావణుం డాదేవదేవుని ♦ యంగమందు
సచరాచరంబగు ♦ జగము ల్మూఁడింటిఁ గనియె వస్వాదిత్యు ♦ లును మరుత్తు
లారుద్రగణములు ♦ నశ్వీదేవతలు సిద్ధావళి పితరులు ♦ యమధనదులు
నర్ణవగిరినదు ♦ లఖిలవిద్యాధరుల్ శ్రుతులు త్రేతాగ్నులు ♦ వితతతార
తే. లెల్ల గ్రహములు గంధర్వ ♦ లుల్లసిలెడు
నంబరము సాధ్యచారణు ♦ లఖిలవేద
విదులు మునివర్యు లాఫణి ♦ వితతి గరుడు
లింకనుం గల దానవు ♦ లెల్లసురలు. ౬౩ 1190

తే. మఱియు రాక్షసులును దైత్య ♦ మండలంబు
సూక్ష్మరూపంబులం గొని ♦ శోభిలి రల
శయనసంస్థుని యఖిలవ ♦ ర్ష్మములఁ; ననిన
ధర్మచిత్తు నగస్త్యుని ♦ దాశరథియు. ౬౪ 1191

క. కనుఁగొని యిట్లని పల్కెను;, మునివర! ద్వీపస్థుఁడగుచుఁ ♦ బొలుచుపురుషుఁడా
తనిచెంత మూఁడుకోటులు, కనఁబడు నవ్వార లెవరొ ♦ కరుణం జెపుమా.

క. పురుషుం డట శయనించిన, నిరుపమ దేహాన్వితుండు ♦ నిర్జరదైత్యో
త్కరదర్పహరుం డెవ్వఁడొ, వరమునిచంద్రా! వినంగ ♦ వాంఛ యలరెఁ జూ.

చ. అనుటయు రామువాక్యమును ♦ హర్షమునన్ విని యాయగస్త్యుఁ డి
ట్లనియె; వచించెదన్ రఘువ ♦ రాన్వయభూషణ! యాలకింపుమా
వినవలతేని ద్వీపమున ♦ వేడ్క వసించిన యాసనాతనుం
డనఘుఁడు దేవదేవుఁడు మ ♦ హాత్ముఁడునౌ కపిలుండునాఁ జనున్. ౬౭ 1194

తే అతఁడె నారాయణుండగు ♦ నాదిదేవుఁ
డలరు శంఖగదాచక్ర ♦ ముల ధరించి
భూతతతికి విధాతయై ♦ పాలిచి హర్త
యగుచు నాద్యంతహీనుఁడై ♦ యవ్యయుఁడయి. ౬౮ 1195

సీ. అచ్యుతుండై విష్ణు ♦ వై శాశ్వతుండయి తనరారు సతనిముం ♦ దటను నృత్య
ము నసల్పువారలు ♦ ఘనులు దేవతలు నూ! తేజఃప్రతాపముల్ ♦ దివ్యరూప
మలవడునవ్వార ♦ లానరరూపుఁడౌ కపిలతుల్యులు గాఁగఁ ♦ గ్రాలువార
లనతికోపుండగు ♦ నతఁడు చూచినమాత్ర పాపనిశ్చయుఁడయి ♦ పరఁగుదనుజుఁ
తే. డచట బూదిగఁ బడఁడయ్యె ♦ నధిప! రామ!
భిన్నగాత్రుండునై యట ♦ వితతగిరివి
ధమున భూమిని బడియెను ♦ దారుణవచ
నాంబకంబుల నాదైత్యు ♦ నమ్మహాతుఁడు. ౬౯ 1196

క త్వరపడి ఛేదించెను; భూవర! రామా! ఘాతుకుఁడగు ♦ వాఁడు రహస్యం

బరయుమి వెలిఁ బుచ్చెడుగతిఁ; జిరకాలమ్మునకు స్మృతినిఁ♦జెందెదనుజుఁడుఁ.
చ. దనుజులతోడ మంత్రిసము♦దాయము లుండెడుచోటి కేగి చ
య్యన సచివాళిఁ గూడుచు ద♦శాననుఁ డప్పుడె లంక కేగె; నం
చని మునిపల్కు దాశరథి ♦ యాస్యమునన్ స్మిత మంకురింపఁగా
ననియె మహాద్భుతం బి దని ♦ యచ్చటనున్న మహాత్ము లందఱున్. ౨౩౹
క. కన విన నాశ్చర్య మిదం, బని రచ్చటి కీశగణము ♦ లసురులతో ని
ప్పుని యాశ్చర్యం బని చ,య్యనఁ బల్కిరి పిదప రాఘు♦వాంతికసీమన్. ౨౪
తే. చెలఁగుచున్నవిభీషణుఁ ♦ డలరి పలికె
నద్భుతము వచ్చె స్మృతికి ని♦దాఁ బురాత
నము మహాగాథ యనఁగ బ్ర♦హ్మాముని రామ!
వింటివి గదా? మదీరిత♦వృత్త మిట్లు. ౨౫౹ 1200
క. వినిపించితి మనుహార్షం,బును నీపూజయును జిత్త♦మును బొంగింపం
గను జనియెదమన నమ్మునిఁ, గని యెల్లరచిత్తములను ♦ గరఁగించునటుల్.
తే. పలికె రాముండు; మునిసంఘ♦పతి! మహాత్మ!
యింకనున్ రావణునిచేత ♦ లెల్లఁ జెపుము
వినఁగ వేడుక య య్యె నా♦కనుచుఁ బలుక
మునివరుం డాదరమున ని♦ట్లనియె మరల. ౨౭ 1202

అధికపాఠము ఐదవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

రావణుఁడు బలవంతముగా స్త్రీలను గొనివచ్చుట.

క. తనకుం దోఁచినయట్టులు, చనుచున్ దిక్కుల జయించి ♦ చారుతరయశం
బును సంపాదించుచు ముద,మున నింటికిఁ బోవుసమయ♦మున నొక్కతఱిన్.
క. నరపతిగంధర్వమునీ,శ్వరనిర్జరకన్యకలను ♦ సమధికగర్వ
స్ఫురణమునఁ బట్టుచున్ ద,త్పరిరక్షకతం జెలంగు ♦ పడఁతిని బురుషున్. ౧౹
క. కనినంతనె వధియించుచుఁ, దనపుష్పకమందు నేడ్చు ♦ తత్కన్యకలన్
మనమున నిర్దయతోఁ జే,ర్చి నిశాటుఁడు పోవుచుండెఁ ♦ జిత్రగతులచేన్. ౨
ఆ. యక్షభుజగమనుజ♦యాతుధానులకన్య,కలను దైత్యదాన♦వులతరుణులఁ
దా గ్రహించె; వారు ♦ తద్దయు వగలచే, బాష్పజలమువిడిచి♦బయలుపడుచు.
సీ. శోకాగ్నిసంభవా♦స్తోకజలంబుల ముంచిరి పుష్పకం♦బును నితాంత
సువ్రతలైన యా♦సుందరీమణు లెల్ల నదులు కంధిని భువ♦నముల నింపి
నట్లు శోకపువారి ♦ యాపుష్పకము నిండు నట్లొనర్చిరి; భుజం♦గాంగనలును
గంధర్వకాంతలు ♦ త్యాపతిమునిపుత్రికలును దానవకన్య♦కలును దైత్య

ఆ. కన్యకలును బుష్ప♦కంబున వందల,కొలఁది గూడి వగలఁ ♦ గుంది; రంత
దీర్ఘకేశనిచయ♦ దేదీప్యమానలై, కమ్రదేహములను ♦ గ్రాలు సతులు. ౫

క. పరిపూర్ణచంద్రవక్త్రలు, స్ఫురదుద్వృత్తపీనకుచలు ♦ పొలుపగు [1]వజ్రో
త్కరవేదికాంతరప్రభ, లరుదుగఁ దగు నట్టిబలస ♦ లయ్యసురునిచేఁ. ౬

ఆ. బలిమిఁ బట్టుకొనఁగఁ♦బడిరి; స్యందనకూబ
రాభములగు శ్రోణు ♦ లమరు వారు
నిర్జరాంగన లన ♦ నీటుగుల్కెడువారు
తప్తకనకరుచులఁ ♦ దనరువారు. ౭ 1209

క. మనములఁ బొంగెడువగలన్, ధనంజయార్చిస్సమాన♦దారుణశుక్సం
జనితమహాతాపంబులఁ, దనువల్లిక లట్టె వాడఁ ♦ దా రేడ్చి రొగిన్. ౮

తే. వారినిశ్శ్వాసవాయువు♦చే రయమునఁ
బుష్పకం బెల్ల తావులఁ ♦ బొక్కి మండి
యగ్నిహోత్రంబునాఁ దగె ♦ నావిమాన
మగ్నిహోత్రనిరుద్ధమై ♦ నట్లె వెలసె. ౯ 1211

క. దనుజేంద్రువశమునం జిక్కి నితాంతము శోకములను ♦ గ్రిందువడుచుఁ జ
క్కని మోములు దీనత్వముఁ, గనఁ జూపులు నట్లె కాఁగఁ ♦ గాంతామణులున్.

తే. షోడశాబ్దవయస్సుచే ♦ శోభిలుచును
సింహవశగతమృగముల♦చేష్ట లొప్ప
నేడ్చుచుండి; రందొకనారి ♦ యెంతొ యార్తిఁ
దనను దనుజుండు తినునేమొ ♦ యనుచు వగచె. ౧౧ 1213

క. ఒకయంగన దుఃఖంబున, వికలమనం బొప్ప దనుజ♦వీరుఁడు ననుఁ జం
పక మానఁడంచుఁ దలఁచెను, సకలనితంబినులు శోక♦జలధి మునుఁగుచున్.

క. తలిదండ్రుల భర్తల భ్రా,తలఁ దనయులఁ జిత్తములను ♦ దలఁచుకొనుచు ని
ప్పులఁ బొరలాడెడు విధమున, నిలఁ బొరలిరి చాలవగల♦నేడ్చుచు మఱియున్.

[2]చ. తనయుఁడు నన్నుఁ గానక ని♦తాంతము చింతలఁ జిక్కి యెవ్విధిన్
మనఁగలఁడో, ననుం గనిన ♦ మాతయు భ్రాతయు శోకసాగరం
బున నె మునింగి పోవుదురు ♦ పో యకటా నిజదైవతంబు భ
ర్తను నెడఁబాసి యెట్లు మను♦దాన దురాత్మునిచెంత, నేనిఁకన్. ౧౪ 1216

క. అని విలపించుచు మృత్యువు, మనమున ధ్యానించి తల్లి! ♦ మానుగ నీచెం
తను జేరునట్లు నన్నుం, గొనిపొమ్మా యముగృహమున♦కున్ గడుదయతోన్.

---

1 తథా వజ్రవేదీమధ్యసమప్రభాః-అనియూ. 2 ౧౪-వ శ్లోకమునుండి యొకస్త్రీ దుఃఖించి నట్లు "హాకథన్నుకరిష్యామి" అనిచెప్పి ౧౭-వ శ్లోకమునుండి బహువచనమునఁ జెప్పఁబడినది. అనఁగా సంధముకలిపి దుఃఖించు వట్లనిభావము.

క. తొలిజన్మమున నెట్టులొ, యలఘుతరాఘం బొనర్చి ♦ నయ్యోనా లేదే
నిల నిట్టి క్రూరమతిచే,తులఁ బడి దుఃఖాబ్ధినుండుఁ ♦ ద్రోయఁబడుదునే.

క. కనఁ జాల నింక దుఃఖం,బున కిద్దానికిని నంత♦మును మదిలోనన్;
జని యిది సీ! నీచంబగుఁ, గనఁగలదే సారమిందుఁ ♦ గలయ వెదకినన్. ౧౫

క. జని యిది బుద్బుదతుల్యం, బనఁ దగినది మనుజలోక ♦ మన్నిఁటికంటెన్
జను నధమాధమ మనఁగా, మనుజుఁడు ధర్మాత్ముఁ డిందు ♦ మన కగపడునే.

ఆ. జగము లెల్లఁ బాడు ♦ తగ మన కిందొక్క
బంధు వైన లేఁడు ♦ బలయుతుఁడగు
నీదురాత్ముచేత ♦ నెల్ల దుర్బలబంధు
జనులు తెగిరి కాచు♦జనుఁడు లేఁడు. ౧౭ 1221

క. తారక లాయుదితార్కుని,చే రయమునఁ బొదుగఁబడి వి♦చిత్రంబుగఁ దే
జోరహితములగుకైవడి, నీరావణుఁ డట్టు త్రుంచె ♦ నీసున మగలన్. ౧౮

క. బలవంతుఁ డితఁ డౌటం, బొలియించు తెఱంగు లేదు ♦ పో దుర్వృత్తిం
దలపోసి తన్నుఁ దానే, ఖలుగాఁ దలఁపం డిదేమి ♦ కాలమహిమమో. ౧౯

తే. దుష్టబుద్ధికి వీనికి ♦ దోఃపరాక్ర
మం బనూనము పరులని♦తంబినులను
బలిమిఁ బట్టుట దుష్కర్మ ♦ మిల మహోఘు
మితఁడు పరకాంతలను గూడ ♦ నెంచుకుమతి. ౨౦ 1224

క. కనుక వధూకృతమరణం,బును బొందఁ గలం డటంచుఁ ♦ బూనికమీఱన్
వనితారత్నము లార్తుల, మనములు గలఁగంగఁ బలుక ♦ మంచి దిటు లగున్.

క. అని తెల్పునట్లు దుందుభి,నినదమ్ములు పర్వె నభ్రి ♦ నింగిని మోదం
బున నిల్చి పుష్పవర్షం,బును గురియఁగఁ జేసి రావి♦బుధు లత్తఱినిన్. ౨౨

ఆ. లలన లిట్లు వనిత♦లపలన స్మృతిఁ గల్గ, శాప మిడిన దనుజ♦సత్తముండు
నిష్ప్రభుండుగాఁగ ♦ నిల్చెఁ బతివ్రత, లఘుడు పాగులునట్టు ♦ లసురవిభుఁడు.

క. మనమున నిర్గతమోదుం, డనూనతేజోవిహీనుఁ ♦ డయ్యె; నవల నా
వనితామణు లిటు లేడ్వఁగఁ, జని లంకాపురముఁ జొచ్చె ♦ శౌర్యముపొంగన్.

చ. దనుజులు తన్ను స్తోత్రములఁ ♦ దన్పఁగఁ బూర్వర మిట్లు చొచ్చి చ
క్కనిసుఖమబ్బు నింక నను♦కాంతు చెలంగఁగ నుండునంత; నా
తనినహజన్మయై మిగుల ♦ దారుణరూపము గల్గి స్వేచ్ఛగాఁ
దనకు లభించురూపమున ♦ ధాత్రిఁ జరించెడు నింతి పొక్కుచున్. ౨౫ 1229

క. చనుదెంచి యున్నపదముల,కును మ్రొక్కి మఱింత వెతలఁ ♦ గుందెడునాశూ
ర్పణఖను లేవఁగ నెత్తి ద,యను భూని మృదూక్తులొప్ప♦నతిశాంతముతోన్.

తే. ఊఱడించుచుఁ బలికె; *నే♦మో వచింపఁ
బూని యేడ్చెదు సోదరీ! ♦ ముందు నేమి
వగలకుం గారణమొ యిట్లు ♦ వచ్చి నాదు
పాదములపయిఁ బడనేల? ♦ పలుకు మింక. ౨౬ 1231

చ. అన విని బాష్పరుద్ధనయ♦నాంబుజయై దనుజేంద్రుచెల్లె లి
ట్లనియె; మహాబలుండవయి ♦ యన్నవునై తగు దీవు నాపతిం
దునిమితి, వందుచే మదికిఁ♦దోఁప దదేమియు భర్తలేమి న
న్ననుదురు భర్తృహీనయని ♦ యార్తి మునింగితి దాన నే నిటన్. ౨౭ 1232

సీ. కాలకేయులు వీర♦కాంతులు బలవిక్రమాఢ్యులు పదియు నా♦ల్గైనవేలు
తెగిరి నీచేత నా♦తీవ్రాహవంబునఁ బ్రాణాధికుండగు ♦ భర్త తెగియె
బలశాలి యాతఁడు ♦ భ్రాతవు నీవు నా కరికల్పుఁడవయి యి♦ట్లతనిఁ దునిమి
నాఁడవు సహజాత ♦ నాకున్న దొక్కటె యనియైనఁ దలపోయ ♦ వక్కటకట!
తే. కాన నీచేత నేను ని♦క్కముగఁ దెగిన,దాననే యైతి బంధువై ♦ తనరు నీదు
కుమతిచేత వైధవ్యదుః♦ఖమును బొంది,తిని మహార్తిని దాని నే♦ననుభవింతు.

క. దనుజేంద్ర! సోదరీపతి, యనువుగ రక్ష్యుండు సమర♦మందు నతనినిన్
దునిమియు సిగ్గును బొందవు, మనమున నిటు చేయుటెల్ల♦మంచియొ తెలియన్?.

చ. అని యిటు లేడ్చుశూర్పణఖ ♦ యాడినపల్కుల నాలకించి సాం
త్వనవచనంబులం దనిపి ♦ తా నిటుపల్కెను సామపూర్వకం
బనఁదగురీతిఁ; జాలు నిఁక ♦ నార్తిని బొందఁగ లాభ మేమియుం
గనఁబడ దొక్కమాట వినఁ♦గాఁ దగు నిన్నిఁక సర్వకాలమున్. ౩౩ 1235

క. దానంబున మిక్కిలి బహు,మానంబునఁ దనుపువాఁడ ♦ మహిళామణిరో!
నే నన జయకాంక్షలు మది, నూనఁ బ్రమత్తుండ నగుచు ♦ నొక్కవిధమునన్.

చ. శరముల వైచుచున్ రిపులఁ ♦ జంపుచు నుండుదుఁగాని యుద్ధమం
దారులను స్వీయులం దెలియ ♦ నోసహజాతరో! యుద్ధదుర్మదున్
శరతతివైచువానిఁ గని ♦ సైఁపక చంపితి నీదుభర్తగా
నరయఁగఁ జాల నైతి నటు ♦ లౌట విచారము నొంద నేటికిన్?. ౩౬ 1237

క. ఇక్కాలంబున కనువగు, నెక్కార్యము చేయువలయు ♦ నెఱిఁగింపుము నే
నక్కఱగా నొనరించెద, నక్కార్యము నీహితంబు ♦ నాత్మఁ దలఁచుచున్.

తే. అనుపమైశ్వర్యయుతుఁడయి ♦ యలరు ఖరుని
నాశ్రయించి తత్సన్నిధి ♦ నలరు మింక
నతఁడు నీకన్నయగుఁ గాదె, ♦ యతివ ఖరుఁడు
పదియు నాల్గువేలగు సుర♦వైరులకును. ౩౭ 1239

* భద్రే వక్తుమర్హసి మే ద్రుతమ్-అనిమూ.

క. పతియై వారల నడుపఁగ, మతి నీవేమైనఁ గోరు ♦ మంచి దొనరుతుఁ
గృతకృత్యవు గమ్మని యన, నతఁ డర్షుఁడు విక్రమాఢ్యుఁ♦ డగునతఁ డిలలోఁ.
క. పినతల్లికిఁ బుత్త్రుఁడు ఖరుఁ, డనుమానం బేల? నీదు♦నాదేశంబుఁ
గొనసాగించును సోదరి!, యనూనబలయుక్తుఁడగుచు ♦ నాతఁడు త్వరగఁ.
క. చను నా దండకమనఁబడు,వనమును బాలింప నతని♦బలముల కెల్లఁ
దనుజేంద్రుఁడు దూషణుఁడే, చను నధిపతిగాఁగ వీరు ♦ సాంద్రబలులునూ!.
*క. మును క్రుద్ధుండగు భార్గవుఁ, డనయం బీతావు రాక్ష♦సావాసము కాఁ
జనునంచు శాప మిడియెఁ,గనుకనె మనవార లుండఁ♦గలరు ధ్రువముగఁ.
తే. దండకారణ్యమునఁ బిన♦తల్లికొడుకు
ఖరుఁడు దితిజాధిపతియయి ♦ నిరత మీవు
చెప్పినట్టులె నెమ్మదిఁ ♦ జేయఁగలఁడు
నాతిరో! యని పల్కి సై♦న్యములఁ బంపె. ४౧ 1244
సీ. పదునాల్గు వేలస♦ద్భటులను దోడ్కొని ఖరుఁ డప్పుడే దండ♦కావనంబు
నకుఁ బోయె, నాసేన ♦ లోకభంగిఘోరమానాకారములుగల్గి♦యరిగెఁ బెలుచ
ఖరుఁ డెందు భీతిలే♦కయె గ్రాలుచుండుట నాసైన్యములతోడ ♦ నరిగి యందు
నిష్కంటకంబయి ♦ నెగడురాజ్యంబును బాలించె, నంత రా♦వణునిచెల్లె
తే. లైన శూర్పణఖయు నందు ♦ నధివసించెఁ
బ్రీతయై; తనమాటకు ♦ నేతటి ఖరుఁ
డడ్డు చెప్పక చేయంగ ♦ నసురు లెల్లఁ
దనపలుకు చేయుచుండ ను♦ద్దామభంగి. ४४ 1245

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - సర్గము.

రావణుఁడు మధుపురమ్ముపై దండెత్తుట.

ఉ. రావణుఁ డిట్లు ఘోరవన♦రాజి నొసంగి ఖరుఁ స్వసోదరిఁ
దా వెనఁ బంపి హృష్టుఁడయి ♦ దారుణ మాచు నికుంభిలాఖ్యచే
భూవినుతంబునై పరఁగు ♦ భూరితరోపవనంబుఁ జొచ్చెఁ బెం
పావహిలంగఁ దమ్ములును ♦ నాతనితోఁ జని రెంతొ వేడుకఁ. ౧౪ 1246
తే. లంకచెంగట నది యక♦లంకమగుచు
నలరు; నట యూపశతముల ♦ వెలసి చైత్య

---

* స హి శప్తో వనోద్దేశః క్రుద్ధే నోశనసా పురా, రాక్షసానా మయం వాసో భవిష్యతి నసం శయః-అనిమూ. ఈశ్లోకము వ్యాఖ్యగలపుస్తకమున లేదు. కథానుబంధముగా నున్నందున బుస్తకాంతమం దున్నదానిని చేనిఁగించితిని.

ములవిరాజిల్లుచుఁ సంప♦దలఁ జెలంగు
నట్లు చేయంగఁబడు మఖం ♦ బరసి యతఁడు. ౩ 1247

క. కనె నందు మేఘనాదునిఁ, దనయు గ్ర తనూజు శత్రు♦తరుదావాగ్నిన్
ఘనతరకృష్ణాజినధరు,నిని గుశయుఁ గమండలువును ♦ నియతిం గొనుచున్. ౪

క. తనరారువానిఁ గన్గొని, చని బాహువు లట్టె చాఁపి ♦ చక్కనియాలిం
గన మొనరిచి తృప్తుండై, తనయా! యిట్లుండనేల? ♦ తత్త్వము నాకున్. ౫

క. ఎఱుఁగింపవలయు ననఁగాఁ, దఱి యెఱిఁగి వచింపనేర్చు♦ధన్యుఁడు ఘనుఁడున్
మఱియుఁ దపోవిభ్రాజితుఁ, డెఱిఁగింపఁగ నర్హుఁ డగుచు♦నెనఁగెడుకవియున్.

క. దనుజేంద్రుని నారావణుఁ, గని యజ్ఞసమృద్ధిఁ గొఱకుఁ♦గా నిట్లనియెన్;
వినవయ్య! దానవేంద్రా!, పని యిద్ది యుపక్రమింపఁ ♦ బడువిధ మెల్లన్. ౭

ఆ. తెలుపువాఁడ నీకుఁ ♦ దేటతెల్లంబుగ, నీతనూజుఁ డితఁడు ♦ నియతి స ప్త
యజ్ఞములను జేసె ♦ నవివిస్తృతములయి, యలరె వానిపేరు ♦ లనువదింతు. ౮

సీ. ఆది నగ్నిష్టోమ ♦ మశ్వమేధంబు నవ్వల భూరికాంచన♦లలితదక్షి
ణలనొప్పుయజ్ఞ మ♦వ్వల రాజసూయంబు వఱలు గోమేధంబు ♦ వైష్ణవంబు
నొనరించె; నిత్తఱి ♦ నురుతరనియమముల్ తగ మహేశ్వరదేవ♦తాకమైన
యజ్ఞంబు చేయుంగ ♦ నాసక్తిఁ గని పూనె నది దుర్లభంబునా♦యందు వరము
తే. లీశ్వరుం డిచ్చెఁ దానె య♦హీనకరుణ
నిత్తరుణమందె వరము ల♦వెవ్వియనినఁ
గామగంబగు రథ మొండు ♦ కదలుచుండు
నంతరిక్షంబునం దది ♦ యడ్డులేక. ౯ 1253

క. దేనం జీకటి పుట్టునొ, దానవవర! [1]తామసియనఁ♦దగు మాయను, బెం
పూని వరంబులఁ బడసెన్, దీనిం గొన సంగరంబు ♦ తీవ్రముగాఁగన్. ౧౦

ఆ. సాగుచుండునపుడు ♦ శత్రువుల్ సురలైన
నసురులైనఁ జూడ ♦ నలవిగాక
యుండు, నెచట నీతఁ ♦ డుండునో యాగతి
తెలియఁ బడదు గాన ♦ వెలయు నిద్ది. ౧౧ 1255

క. శరములచే నక్షయమయి, పరఁగెడు తూణీరయుగము ♦ బవరంబుల నె
త్తరుణముననైన దుర్జయు, మరిభీకరమైన పటుశ♦రాసన మితఁడున్. ౧౨

క. కొనియెన్ శంకరువలనన్, విను శత్రుధ్వంసకముగ ♦ వెలసెడునస్త్రం
బును బొందె నిట్టివరముల, దనుజేంద్రా! వడసె నీదు♦తనయుం డిచటన్. ౧౩

తే. యజ్ఞమిద్ది సమాప్తిని ♦ నందు నిపుడునిన్నుఁ జూడ నిరీక్షించి ♦ యున్నవాఁడు

1 మాయాం చ తామసీం నామ.-అనిమూ.

సీతనూఱఁడు నావిని ♦ నెమ్మిఁ గనక పలికె దశవదనుం; [1]డశో♦భన మిది యగు

తే. దీన శత్రువు లింద్రాదు ♦ లూను నియతి
ద్రవ్యముల నర్చితులు గాదె ♦ రమ్ము చాలుఁ
జేయఁదగ దిది యోపుత్ర! ♦ చేసినంత
చాలు, నాతోడ రమ్ము వి♦శ్వనుతసుగుణ!. ౧౮౪

తే. అనుచు నింటికిఁ గొనిపోయె ♦ నాత్మజన్ము;
ననుజు లెల్లను వెంబడి ♦ నరిగి రంతఁ
బుష్పకమునుండి వేగమ ♦ పూఁపుబోఁడు
లను దమిఁ దింపె వారెల్ల ♦ వనటఁ బొందె. ౧౯

క. అనయము బాష్పసమాకుల,తను నేత్రమ్ములను సొంపు ♦ దప్పఁగ రక్షో
దనుజామరులకు రత్నము, లనఁ దగి లక్షణసమన్వి♦తాంగలతికలై. ౧౯౪

క. పలువిధములైన భూషణ,ముల స్వీయాంగములను తేజ♦ముల వెల్గుచు ని
ప్పుల బ్రుంగినట్టు లార్తిని, బొగులుచు నందుండి రట్టి ♦ పొలఁతుల నెల్లన్.

సీ. కన్నీరుసతతంబు ♦ మున్నీరుగా నొప్ప నేడ్చెడువారల ♦ నెట్లొ యొకటఁ
గాంచి విభీషణుం ♦ డెంచి ధర్మనుగీమ నిట్లని పల్కె; న♦హీనధర్మ
ములరువాక్యంబుల ♦ నన్నను గని యశం బర్థంబు కులము మ♦హాత్మ! యిపుడె
నశియింపఁ జేసి దు♦ర్యశమును గల్పించునిట్టి యనాచారంబు ♦ నేల చేయఁ

తే. బూనినాఁడవొ జ్ఞాతుల ♦ కైన నిద్ది, మంచి దెట్లగు నీబుద్ధి ♦ నెంచి యిట్లు
తిరుగుచున్నాఁడ విట్టి య♦తివల నెల్ల, వారిబంధుల బెదరించి ♦ బలముకలిమి.

క. పరవనిత లనుచుఁ దలఁపక, స్మరబాధితచిత్తుఁడవయి ♦ చంచద్గతి నీ
తరుణులఁ దెచ్చితి రావణ!, పరికింపుము! యిద్ది తగిన♦పనియో కాదో. ౨౦

క. నిను మీఱి మధుసమాహ్వయు,దనుజుఁడు కుంభీనసిని ని♦తాంతబలమునన్
గొనిపోయె ననఁగ రావణుఁ, డనియె, విభీషణ! యి దేమి ♦ యన్యాయంబో.

తే. మధువనం బను దోర్బల♦మండితుండు
తెలుపుమా! యెవ్వఁడో యదిఁ ♦ దెలియఁబడదు
నాఁగ సంక్రుద్ధుఁడై రావ♦ణవిభుఁ జూచి
యిట్టులనియె విభీషణుం ♦ డిద్ధరీతి. ౨౧౪

క. పరదారలఁ జెఱఁబట్టిన, పరమాఘదకర్మమునకు ♦ ఫల మిటఁ గలిగెన్
సురవైరినాథ! వినుమా, పరికింపుము మది నిదెట్టి ♦ పాపకృతియొకో. ౨౨

సీ. మన కెన్న నెవ్వండు ♦ మాతామహుండగు నాతని కన్నయై ♦ యసురవర్యుఁ
డగుసుమాలికిఁ బెద్ద♦యై మాల్యవంతుఁ డన్ విఖ్యాతినొందుచు♦వృద్ధుఁ బ్రాజ్ఞుఁ
డును నగుఁ గద? మన♦జననికి జ్యేష్ఠయై పుష్పోత్కటాహ్వయం♦బునఁదనరుట
యెఱుఁగుదు కాదె నీ♦వింతియె కాక యస్మన్మాత కెన్న జ్యే♦ష్ఠపితయైన

1 సశోభన మిదం కృతమ్-అనిమూ.

తే. యట్టి యార్యుండు మాతామ♦హాగ్ర్యుఁ డగును
గాదె, తత్పుత్రికాపుత్రి♦కయగుఁ జుమ్ము
సాధ్వి కుంభీనసి యనంగఁ ♦ జను సుకన్య
మనకుఁ గలపినతల్లి కా♦త్మజయుఁ గలదు. ౨౪ 1269

క. అనలోద్భవయగు నామెయు, ననలయనం బరఁగు; మనకు ♦ నారయ ధర్మం
బున స్వసయగు నామెనె మధు,దనుజుఁడు చెఱఁబట్టెఁదనదు♦దర్పముపొంగన్.

క. తనయుండు మేఘనాదుఁడు, ఘనయజ్ఞం బొకటి చేయఁ♦గాఁ బూనెను నే
నును వారిమధ్యభాగం,బున నిష్ఠను భక్తి మెఱయఁ ♦ బూనినతఱినిన్. ౨౬

క. అనుజుండు కుంభకర్ణుఁడు, తననిద్రాగృహమునందుఁ ♦ దత్పరమతియై
దనుజేంద్రా! శయనించెను, దనుజేజ్యుఁడు మధువు తనదు♦దర్పస్ఫూర్తిన్. ౨౭

ఆ. మంత్రివరుల నెల్ల ♦ జంత్రపుబొమ్మల,కరణి నుండఁ జేసి ♦ సురరిపులను
బింక మణఁగఁదన్ని♦ప్రియతమసౌధాంత,రమున నున్నయింతి♦మనుతఁగొనియె.

క. విని యీవార్తను నావల,నను నీవిఁక శాంతినే గొ♦నంవగుఁ, జంపం
గను దగఁ డాతఁడు రావణ!, యనుజను నొకవరున కీయ♦నగు భ్రాతలచేన్.

తే. ఐన నీదుష్టకర్మ మి ♦ ట్లీనితాంత,పాపఫలము నొసంగె ని ♦ ట్లీపగిదిగ
నిప్పుడే దుష్టఫలముల ♦ నిచ్చె నిద్ది, విదితమయ్యెఁ గదా పృథి♦వీతలమున. ౩౦

క. అనిన విభీషణుపల్కుల,విని యాత్మకృతాఘకృత్య♦వితతిని నొంపం
గనుబడి తప్తాంభస్సులఁ,గనుపట్టెడు సాగరంబు♦గతి నుగ్రుండై. ౩౧ 1275

తే. అనుపమానకోపంబున ♦ నక్షు లెల్ల
నరుణములుగాఁ గనంబడ ♦ నవుడు పలికె
నరదమును సిద్ధపఱుపుఁ డీ♦యాహవమున
కెల్ల శూరులఁ బిలిపింపుఁ ♦ డీయదనున ౩౨ 1276

చ. అనుజుఁడు కుంభకర్ణుఁడు మ♦హారణశూరులు రాక్షసోత్తముల్
ఘనతరసాయకాదులను ♦ గైకొని వాహనరాజి నెక్కి యుం
డను జను, రావణుం డనుచు ♦ నన్ను నెఱింగియు భీతిలేక క
న్యను గొనిపోయినట్టి మధు ♦ నానుదు నీచుని నిష్ఠె చంపెదన్. ౩౩ 1277

చ. దనుజుని బీఁచమార్చి సుర♦తల్లజునిన్ రణమందు నోర్వఁగాఁ
జనియెద మిత్రసంయుతిని ♦ స్వర్గపురంబును ముట్టడింపఁగా
ననిమొన నింద్రు నోర్చి త్రిద♦శాలయ మొయ్యన నావశంబునం
దును మెలఁగంగఁ జేసి కృప♦తో శతమన్యునినందునిల్పుచున్. ౩౪ 1278

చ. మరలి పురంబుఁ జేరెదను ♦ మామకశక్తి త్రిలోకవిస్తృతిం
బరఁగ జగద్విశాలమగు ♦ భాగ్యము గల్గఁగ స్వేచ్ఛమీఱఁగాఁ
దిరుగుచునుండువాఁడ నని ♦ తెల్లముగాఁ బలుకంగ దానవే
శ్వరునిమహాజ్ఞఁ బూని బహు♦సాధనము ల్గొని యుద్ధకాంక్షచేన్. ౩౫

తే. నాల్గువేలయక్షౌహిణుల్ ♦ నాకవిజయ
మందుఁ గల్గుపేరాశచే ♦ నవుడె తరలె;
వారి కెల్లను దానవే♦శ్వరునియగ్ర
తనయుఁడౌ మేఘనాదుఁ డు♦ద్దామశక్తి. ౩౮ 1280

క. పరిపాలకుఁడై ముందుగ, నరిగెఁ; దశవదనుఁ డబ్బ♦లాళినడుమ ని
ష్ఠురసాధనములఁ గైకొని, యరిగెఁ దనయన్న వెనుక ♦ నద్భుతశక్తిన్. ౩౯

తే. కుంభకర్ణుండు నడచెను ♦ క్రూరకర్మ,విరహితస్వాంతుఁడైన వి♦భీషణుండు
ధర్మమతిలంకయందుండి♦ధర్మములనె,యాచరించుచుఁబురిని దా♦నరయుచుండె.

సీ. అమ్మహాభాగులా ♦ నసురులు మధుపురం,బునుగూర్చి వేగమ ♦ పోయి; రరద
ములతోడ దంతీంద్ర♦ములతోడ, ఖరసంతతులతోడ హయముల♦తోడనుష్ట్ర
ములతోడ నతితీవ్ర♦ములగు సర్పంబులతోడ నంబరము సం♦దు గన లేక
యుండంగఁ జేయుచు ♦ నొక్కమొగిం బోయి; రసురులతో వైర♦మవధరించి

తే. వేనవేలుగ రావణు ♦ వెంబడించి
వెనుకనే పోయి; రంత నా♦వీరవరుఁడు
దశగళుం డేగి మధునివ♦సనముఁ జొచ్చి
యతనిఁ గానక తోఁబుట్టు ♦ వచటనుండ. ౪౧ 1283

క. కనుఁగొనియెను; గుంభీనసి,యును సాధ్వస మూని వడఁకి ♦ యొయ్యన దనుజేం
ద్రునిపాదంబులపైఁ బడి,యెను దోసిలిఁ బట్టి యాతఁ ♦ డేనును నసుచున్.

ఆ. ఆమె లేవ నెత్తి ♦ యేమియు భయ మూన,వల దటంచు దనుజ♦వర్యుఁడైన
రావణుండు పల్కె ♦ రాజీవనేత్ర! యే, నేమి సాయ మిడఁగ ♦ నిపుడు వలయు.

చ. అన విని యామె యిట్లను మ♦హాబల! దానవనాథ! నాయెడన్
మనము ప్రసన్నమేని బహు♦మానము మీఱఁగ నాపతిన్ మధుం
డనఁబడు దానవేజ్యుని మ♦హాహవమందు వధింపకుండఁ గా
చిన ననుఁ గాచినట్లె యిల ♦ స్త్రీలకుఁ గల్గెడు దుఃఖరాశిలోన్. ౪౪ 1286

తే. తలఁప వైధవ్యదుఃఖంబె ♦ దారుణంబు
దానికే భీతి నొందెద ♦ దానవేంద్ర!
వినుము కులకాంతలకు నిట్టి ♦ భీతిఁ బోలు
భయము వేఱొండు గానంగఁ♦బడదు నిజము. ౪౫ 1287

చ. ననుఁ గని భీతి నొందకుము ♦ నా ప్రియసోదరి యంచు నీవె మ
న్ననఁ దగ మాటలాడితివి, ♦ నాథుని నాకు ననుగ్రహింపు మం
చని యిటువేఁడ నాపలుకు ♦ నాదృతిఁ గైకొని నీదువాక్యస
త్యనియతి నొందఁజేయుమన ♦ హర్షము నొంది దశాస్యుఁ డాత్మలోన్. ౪౬

తే. నంతసం బంది నిలుచున్న ♦ సహజఁ జూచి
యెందు నీభర్త మెలఁగెడు ♦ నిపుడె చెపుమ!
యతనితోఁ గూడి స్వర్గజ♦యంబుకొఱకు
నరుగఁ దలఁచితి నీవయి ♦ నలరుకరుణ. ౪౭ 1289

క. దనుజునిఁ జంపక విడిచితి, మనమున భయ మూనవలదు; ♦ మానిని! యనఁగాఁ
జని యామె నిద్రవోయెడు, తనపతి బోధించి మది ని♦తాంతముదమునన్.

క. పలికెను బ్రాణేశునితో, బలదర్పసముగ్రుఁ డౌచు ♦ భాసిలుదశవ
క్త్రలలితుఁడు రావణుం డిదె, బలువిడిఁ జనుదెంచె మదిని ♦ భయ మూనకుమీ.

క. సురలోకమును జయించెడు, పరమప్రమదంబు మీఱ ♦ భవదన్వితుఁడై
యరుగంగఁ దలఁచె నాయం, బురుమతి నొసఁగంగఁ దగుదు ♦ వో ప్రాణేశా!.

చ. కనుక స్వబంధుయుక్తముగఁ ♦ గ్రన్నన నాయ మొనర్పఁ బొమ్ము మి
త్త్రునకు సహాయకాంక్షికిని ♦ రూఢి తగం దనచేతనైన య
ట్లనువుగ నాయమీయఁదగు ♦ నన్నఁ దలోదరివాక్యరీతులన్
విని మధు వట్లె నాయపడు♦వేడ్కను దాఁ జని న్యాయరీతిగన్. ౫౧ 1293

క. దనుజేంద్రుని రావణునిం, గని ధర్మము తప్పకుండఁ♦గాఁ బూజించెన్
మనములరఁ బూజలం గొని, తనచెల్లెలిగేహమున ని♦తాంతము ప్రీతిన్ ౫౨

ఆ. పగలు జరపి తీక్ష్ణ♦భానుఁ డస్తంగతుఁ, డగుడు సుఖసమృద్ధి ♦ నలరి రేయిఁ
జక్కఁ బుచ్చి యవలఁ♦జనఁబూనె, మధుదను,జేజ్యుఁ డతనితోడ♦నేగె నంత.

క. చని దశకంఠుఁడు దేవేంద్రునితో సరివచ్చు మహిమ♦తోఁ గైలాసం
బును జొచ్చి ధనదువాసం,బునైన యగ్గిరిని విడిసె ♦ భూరిబలయుతిన్. ౫౪

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬ - వ సర్గము.

రావణుఁడు రంభను గాంచి మోహించుట.

క. ఆగిరిపై దశకంఠుఁడు, తీఁగెల జొంపములనడుమ ♦ తెమ్మెర పొలయం
గాఁ గడునలరుచు బలముల, వేగమ విడియించి పృథుల♦వీర్యము పొంగన్. ౧

క. దినకరుఁ డస్తమహీధ్రముఁ, దన కాశ్రయముగఁ జనంగఁ ♦ దా విడిసె ముదం
బును గూర్చుచంద్రుఁ డుదయిం,చెను శైలసమానకాంతి ♦ చెలువారంగన్.

క. నానాప్రహరణసాధన,మై నిఖిలబలంబు సంద్ర ♦ మట్లు విపులతన్
గాననయి సుప్తిఁ జెందెను, దానవపతి విపులబాహు♦దర్పము పొంగన్. ౩

సీ. శైలమూర్ధంబున ♦ శయనించి యంతట విధునిపాదోపశో♦భితములైన
భోగార్హతమధర్మ♦ములఁ గాంచె; నచ్చటి కర్ణికారాపూర్ణ♦గహనములను

దివ్యకదంబవనం♦దీప్తకాననముల వికసితసరసిజ♦వితతి మిగుల
గంగానదీజల♦కణములఁ జంపకాశోకపున్నాగాభి♦శోభితవన
తే. ములను మందారతరువుల ♦ లలితచూత
పాటలంబుల లోధ్రాఖ్య♦పాదపముల
నర్జునములఁ బ్రియంగున్ను♦తాళిఁ గేత
కములఁ దగరంబులన్ దగు♦కాననముల. ౫ 1300
తే. నారికేళప్రియాళుప♦నసమహీజ
ములను దక్కినతరువులఁ ♦ బొలుపు గాంచు
వనములందు మనోహర♦వైభవముల
నలరుతావుల మదనార్తు ♦ లగుచు మిగుల. ౬ 1301
క. అనుపమమధురస్వరములఁ, గన మోదము నింపునట్టి ♦ కంఠంబులతో
ననురాగము తగఁ గిన్నరు, లనూన చిత్తప్రమోద ♦ మలరువిధమునన్. ౭
తే. చక్కఁగాఁ బాడి రెలుగెత్తి; ♦ సారమద్య
మదనురక్తాత్ములై సాధు♦మద్యపాన
మత్తులౌచు విద్యాధరుల్ ♦ మానినులను
గూడి క్రీడించి రెంతయుఁ ♦ గుతుక మలర. ౮ 1303
క. వినఁబడియెను మధురస్వర,మున నచ్చరపిండుగాన♦మును యక్షగణే
శునిమందిరమునఁ జేయఁగ, ననుపమఘంటాస్వనంబు ♦ నట్లు హితముగన్. ౯
సీ. మధుమాధవసుగంధ♦మహిమము లెవ్వలయంగఁ దరువులు పవనసం♦తాడితంబు
లయి యాగిరీంద్రంబు ♦ నభినవవాసనాభూయిష్ఠముగఁ జేయు♦పోల్కిఁ బుష్ప
ములఁ గురిపించెను; ♦ సులలితమకరందమునఁ బుష్పరజమున ♦ మునిఁగి చాల
గంధంబుఁ దమితీఱఁ ♦ గైకొని రావణు కామంబు నభివృద్ధిఁ♦గాంచఁ జేయు
తే. చును నితాంతము వీచెఁ బ♦వనుఁడు; నవుడు
స్పర్శసుఖమును గల్గింపఁ ♦ జాలి; యంతఁ
బాట వినుటను, రుచిరపు♦ష్పతతికలిమి,
వాయుశైత్యంబునన్ శై ల♦వరగుణముల. ౧౧౪ 1305
క. రేయియు నత్తఱి వఱలుట, నాయబ్జవిరోధి యుదయ ♦ మందుట సుమహా
కాయబలదర్పయుతుఁ డగు, నాయసురేంద్రుఁడు స్మరాంబ♦కాభిహతుండై.
క. స్మరదేవవశంగతుఁడై, పరమార్తిని నూర్పు లలరఁ ♦ బలుమాఱులు సం
దరయఁగ లేకుండఁగఁ బుచ్చి రమాసోదరునిఁ జంద్రుఁ ♦ జెచ్చెఱఁ గనియెన్.
చ. దనుజవిభుండు మన్మథుని♦దారుణబాణనికృత్తదేహుఁడై
వనజవిరోధిఁ గాంచి పలు♦భంగుల బాధల నొందుచుండఁగా
ననుపమవస్త్రభూషణము ♦ లంగమనోరమతన్ మఱింత హె
చ్చు నటు లొనర్పఁ, బూర్ణశశ♦శోభితబింబసమానవక్త్రమై. ౧౮ 1308

తే. అచ్చరలమిన్నయై తగు ♦ నట్టిరంభ
దివ్యచందనము నలంది ♦ దివ్యపుష్ప
హారములఁ దాల్చి రుచిరమం♦దారపుష్ప
భూషితానీల కేశియై ♦ పొలుపుమిగుల. ౧౪ 1309

సీ. సురతోత్సవమునకై ♦ త్వరపడుమనము, నయనాభిరామంబయి ♦ యతిపృథుత్వ
మును గాంచి యొడ్డాణ♦మునుజక్కఁ దాల్చుటనలరారుజఘనమ♦య్యతను కేళి
వర్ధకమగుచుండ, ♦ భవ్యషడర్తుపుష్పావళికృతమనో♦హారకలాప
భూషితదేహయై ♦ పోలఁ దలంచిననవయవసంపద ♦ నమలభూష

తే. ణముల చారుత నైజసౌం♦దర్యమునను, వఱలు వేఱొకశ్రీదేవి♦భంగి నలరె
మఱియుఁదోయదాభ్రము♦మాడ్కి నల్లనైనవస్త్రంబుఁబైఁగప్పు♦గానసంగ.

*చ. వనజవిరోధిబింబనిభ♦వక్త్రము చెన్ను వహింపఁ గార్ముకం
బునకును గన్బొమల్ సచుతఁ ♦ బూని శుభంబులుగాఁ జెలంగ, నూ
తనతరపల్లవంబులనఁ ♦ దద్దయు హస్తయుగంబు మార్దవం
బునఁ దగ హస్తిహస్తములఁ ♦ బోలినయూరువు లొప్ప మీఱఁగన్. ౧౭

క. తనదునొయారము చూచెడు,జనులకు నబ్బురము నీయఁ ♦ జంచద్దనుజేం
ద్రునిసేనామధ్యంబునఁ, జనుచుండెను రంభ; దనుజ♦సత్తముఁ డంతన్. ౧౯

చ. కనుఁగొని యావధూమణిని ♦ గామమహాంబకబాధితాత్ముఁడై
తనమదిఁ గల్గుకోరికను ♦ దత్తఱపాటున నేగురంభ నొ
య్యనఁ గయిఁబట్టి సిగ్గుపడు ♦ నాయబలామణిఁ గాంచి పల్కె మో
మున స్మితమంకురింప; విరి♦బోఁడిరో! యెచ్చటి కేగఁ బూనితో. ౨౦ 1312

క. ఫలసిద్ధి దేనిఁ బొందం, దలంచి యిటుపోవుచున్న♦దానవొ, తరుణీ!
యిల నెవ్వనికి నదృష్టము, ఫలియించునొ? నిన్నుఁ బొందు♦భాగ్య మెవనికో.

క. సరసిజకువలయవిలస,త్పరిమళ మొప్పారుచుండ ♦ భాసిల్లు త్వదా
స్యరసంబు నమృతరస మా,దరము తగం ద్రావునట్లు ♦ త్రాగుచుఁ దృప్తిన్.

క. కనునట్టి మహాదృష్టం,బును గాంచెడువాఁ డెవండొ? [♦పొలఁతీ! పూర్ణేం
దునిబోలి చారుకువలయ,సునయనములు గల్గి మిగుల ♦ సుందర మగుచున్.

క. తనరారు నీముఖంబున, ననుపమరీతిం జెలంగు ♦ నమృతంబును శ
క్రునిబోలి త్రాగు పుణ్యం,బును జేసినవాఁ డెవండొ ♦ పొలఁతీ! చెపుమా]

తే. కనకకుంభనిభంబులై ♦ యనుపమాన
మంగళము నీయఁ జాలి క♦నంగ నందు
గానరాకుండఁ బెరిగి ని♦క్కముగ బలిసి
యున్న నీచన్నుఁగవయు నో♦యన్నుమిన్న!. ౨౩ 1318

---

* యస్యా వక్త్రం శశినిభమ్-అనిమా. ఈయర్థముగలపదమే పదునాల్గవశ్లోకమునను న్నది.

తే. ఎవ్వని యురస్స్థలంబును ♦ బువ్వులుతుఁడు
మెచ్చుకొనఁ గ్రుష్ణు యోగని♦సచ్చరితము
ఫలము నొందంగఁ జేయునో, ♦ బాల! [1]కనక
చక్రసన్నిభమై తగి ♦ చాల బలిసి. ౨౭ 1319

క. కనకమయదామయుక్తిం, గని రుచులన్ మించు నీజ♦ఘనరూపంబై
తనరారు స్వర్గము నదే,ఘనుఁ డెక్కుం గలఁడొ చెపుమ! ♦ కమ్రేందుముఖీ!,

క. నను మించుపురుషుఁ డీక్షితిఁ, గనఁ గలఁడే? యశ్విదేవ♦కాంతులు విష్ణుం
డును బోలుదురే నను నో,కనకాంగీ! యిట్టినన్నుఁ ♦ గాదని యిచ్ఛన్. ౨౮

చ. అరిగెద వేలొకో? తెలియ, ♦ నయ్యది మంచిది గాదు; చాలనుం
దరమయి యాశిలాతలము ♦ నాతిరో! యెప్పెడు విశ్రమింపుమా
వరమతి నెన్న నన్మగులు♦వాఁడు ప్రభుండన ముజ్జగంబులన్
దరమె కలండనంగ నను ♦ ధన్యుని జేయుము మాట లేటికిన్. ౨౯ 1322

ఉ. చానరొ యంజలిం గొని వి♦శాలయశంబున మించునీమహా
దానవభర్త వేఁడెడు, ని♦తాంత ముడంకువ మీఱ నిన్ను నన్
మానసమందు [2]రాజులకు ♦ త్క్ష్మాపతి యంచు జగద్విధాతయం
చూనినప్రీతిఁ గైకొనుము ♦ యోకమలాయతనేత్ర! యిత్తఱిన్. ౩౦ 1323

చ. అన విని రంభ యిట్లనుఁ గృ♦తాంజలియై తనువల్లి కంపముం
గనఁ గరుణింపు మిట్లు పలు♦కం దగునే? దశకంఠ! నాకు నీ
వనఁగ గురుండవౌదు; విటు ♦ లార్తిని బొందెదు నాతిమిన్నలన్
గని కరుణించి వారలను ♦ గావఁగ నర్హుఁడ వీవు శూరతన్. ౩౧ 1324

సీ. ధర్మంబునన్ నేను ♦ దానవేశ్వర! నీకుఁ గోడల సత్యంబుఁ ♦ గూర్చిపలుకు
చున్నాను; నా విని ♦ యొప్పుగఁ దనపాదములనె గాంచుచునధో♦ముఖిగ నున్న
రంభను గన్గొని ♦ రమణ నిట్లని పల్కెఁ; దనకరస్పర్శంబు♦నను నితాంత
రోమహర్షము గన్న ♦ యామహీళామణిఁ గనుఁగొని నాతనూ♦జునకు నీవు

తే. భార్యవే యైన స్నుషయనఁ ♦ బడుదు వీవు;
తరుణిరో! యన్న రంభ త♦థ్యంబటంచు
నుత్తరం బిచ్చి మఱి పల్కె; ♦ నోసురారి
పుంగవా! ధర్మమున నీదు♦పుత్రునకును. ౩౨ 1325

క. మనమలరించెడుపత్నిని, విను నీకున్ భ్రాతయగుచు ♦ వెలసెడు యక్షే
శునకుం బ్రాణప్రియతరుఁ, డనఁబడు తనయుండు గలఁ డ♦హార్యబలుండున్.

తే. ముజ్జగంబుల సత్కీర్తిఁ ♦ బొదలఁ జేసి
యలరు నలకూబరుండు నా ♦ వెలయుచుండు

---

1 సువర్ణచక్రప్రతిమమ్-అనియూ. 2 భర్తుర్భర్తా విధాతాచ-అనియూ.

నతఁడు, ధర్మంబునఁ విప్రుఁ ♦ డగును వీర్య
మునను క్షత్త్రియుఁడగుఁ గ్రోధ♦మున దహనుఁడు. ౩౪ 1327

సీ. శాంతిని వసుధకు ♦ సముఁడగుఁ జుమ్ము; నే నతనికోరికఁ దీర్ప ♦ నాత్మఁ దలఁచి
సంకేతరీతిగాఁ ♦ జనుచున్నదాన నాదిక్పాలతనయుండు ♦ దివ్యకీర్తి
యతని నుద్దేశించి ♦ యతులితభూషణజాల మిద్దాని నేఁ ♦ దాలిచితిని
బరునిపై నుంత నా♦భావంబు వ్యాపింప దతనిపైఁ బొలసిన♦యట్లు నిజము

తే. గాన స్నుషయను సద్బుద్ధి ♦ నూని సత్య
మాత్మఁ జింతించి విడువంగ ♦ నర్హ మిపుడు;
శత్రుసూదన! యాతఁ డ♦స్మద్రతికయి
యుత్సుకుండయి యిత్తఱి ♦ నుండుఁ దమిని. ౩౫ 1328

క. మన మాఘునునకు ధర్మం,బున నిశ్చలరీతిఁ బొల్చుఁ ♦ బుత్త్రుఁ డతఁడు నీ
కును గాన నతనికార్యం,బునకున్ విఘ్నంబుచేయఁ ♦ బోలదు నీకున్. ౩౬

క. నను వదలుము సజ్జనహిత, మనఁదగుమార్గమునఁ బొమ్ము ♦ ఖ్యాతి తనర నో
దనుజేంద్ర! మాననీయుఁడ, వనుపమగతిఁ బూజ్యుఁడవు మ♦హాత్మా! నాకున్.

క. నే నట్లె లాలనీయను, మానుగ నీ కనిన వినయ♦మంజులతరమై
వీనుల కింపగు నట్లుగ, దానవపతి పల్కెఁ ద్రిదశ♦తరుణీమణితోన్. ౩౭ 1331

[1] తే. నీకుఁ గోడల నౌదును♦నేనటంచుఁ, బల్కితివి గాదె, యిది యేక♦పత్నులైన
పురుషులందుఁ గ్రమంబగు ♦ సుదల కిద్ది, శాశ్వతాచార మిద్ది యే♦స్వర్గమునను;.

క. పతి యప్సరలకు లేఁ డీ,క్షితి వారొక్కరుని బతిగఁ ♦ జేకొనుటయు లే
దతివా! చాలును రమ్మని, రతిపైఁ గలతత్తఱమున ♦ రావణుఁ డంతన్. ౪౦

చ. కరములఁ బట్టి యాయతివ ♦ కాదనుచుండ శిలాతలంబునుం
ద్వరపడి చేర్చి కాముఁడు ని♦తాంతము తన్ను రతిక్రియార్థమై
పురికొలుపంగఁ గేళికిని ♦ బూని మనోరథ మెల్లఁ దీరఁగాఁ
దరుణిని బొమ్మనెన్; సురని♦తంబినియున్ దనుజేంద్రముక్తయై. ౪౧ 1334

తే. భ్రష్టమాల్యవిభూషణ♦రాజి యగుచు, [2]మత్తదంతావళాక్రీడ♦మథితయైన
శైవలిని బోలి యాకుల♦భావ మూని,యలకలును శీర్షజంబులుఁ♦గలఁగిచెదఱ.

క. వేపితకరపల్లవయై, యాపడఁతియు నోర గాలి ♦ యట్టె విసర సం
తాపము గను సుమలతవలె, నాపట్టున నలఁగి కలఁగి ♦ యట్టె వడఁకుచున్.

ఆ. సిగ్గుపడుచు భీతి♦చే మోము వాడంగ, దోసి లొగ్గి బ్రదుకు ♦ నాస మాని
నాతిమిన్న యట్టె ♦ నలకూబరునిపాలి, కరిగి పడియె నతని♦యంఘ్రులపయి.

---

1 స్నుషాస్మి యదవోచ స్త్వ మేకపత్నీ ష్వయం క్రమః, దేవలోకస్థితి రియం సురాణాం శాశ్వతీ స్థితా-అనిమూ. 2 గజేంద్రాక్రీడమథితా-అనిమూ

ఉ. కోమలి దా నవస్థ నలకూబరుఁ డయ్యెడఁ గాంచి సన్మతిన్
ప్రేమముతోఁప నిట్లనియెఁ; ప్రేయసి! యిట్టి యవస్థ నీకు రా
నేమి కతంబొ నాపదము లివ్విధిఁ బట్టుకొనంగ హేతు వే
మో మదిఁ దోఁప దంచనఁ దలోదరి యార్పులపిండు పుచ్చుచున్. ౮౩౪

క. తనువల్లి కంప మొందం,గను దోసిలి యొగ్గి నాథుఁ గాంచి గిరీంద్రం
బున సాగినవృత్తాంతం,బును సర్వము నిట్లు చెప్పఁ బూనె వగచుచున్.

సీ. ప్రాణేశ! విను మల్లపంక్తికంఠుఁడు స్వర్గపురి కేగుచున్ భటపరివృతుఁడయి
యిట్టి యవస్థ నా కిప్పుడే కల్గించె; నినుఁ గూడు వేడుక నేను వచ్చు
చుండితిఁ బాపాత్ముఁ డొక్కెడ ననుఁగాంచె,నరినిషూదన! యాతఁ డట్టెనన్నుఁ
గరముల బిగఁబట్టి తరుణి! యెవ్వ తెవని ప్రశ్నించె, నేనున్న వార్త నిజము

తే. గా వచించితి దనుజుండు కామమోహ
ములకుఁ దనయాత్మ చిక్కుటఁ బలుకు లేన
దెంత హితముగ నాడిన నించుకయును
వినకపోవుట మది నెంచి వినయ మలర. ౮౯౪ 1340

క. దనుజేంద్ర! నన్నుఁ గోడలి,గ నెఱుంగఁగఁ దగునటంచు గాటపుభక్తిం
గనఁబఱచి వేఁడితిని నా,మనవిని గడఁద్రోచి బలము మహిమము వెలయన్.

ఆ. ననుఁ దిరస్కరించెఁ గనుక నీవిషయమై
మదపరాధములను మాన్యశీల!
సైఁపఁ దగుదు వీవె సౌమ్య! కాంతలకును
బురుషులకును బలముఁ బోలు శక్తి. ౫౧౪ 1342

క. కనఁబడ దింకెద్దియు; నన, విని వైశ్రవణాత్మజుండు వితతక్రోధం
బున రంభకు రావణుఁ డటు, లొనరించిన యపకృతుల మహోద్ధతి మదిలోన్.

*క. తలపోసి ధ్యానగురుని,ష్ఠలనుండి తదీయకర్మసంతతి నాత్మన్
గలయంగ నెఱిఁగి క్షణమునఁ, గలవిలపాటొంది వగచు కామినిఁ గనుచున్.

క. ఘనరోషతామ్రదృష్టుల, దనుజేంద్రునికృత్య మెదుటఁ దాఁ గనినవిధం
బునఁ జూచి తీసికొనియెం, దనకరముల జలము ధనదతనయుఁడు త్వరగన్.

చ. కరముల వారిఁబట్టి తమకంబునఁ జేసిన రాక్షసేంద్రుదు
స్తరకృతి లోఁ దలంచుచు యథావిధిఁ గార్యముఁ దీర్చి రావణా
సురునకు శాపమిచ్చుచును క్షోణిని జల్లె జలంబు నట్టి భీ
కరగతి మీఱ; నోతరుణి! కామము నొందని నిన్ను బల్మిమై. ౫౫ 1346

ఆ. చేయరానిపనికిఁ జేసంటి యీడ్చెను, గాదె యందువలనఁ గాంతఁ గామ
మూనకున్నదాని దానవుఁ డాతండు, పొందఁజాలఁ డింకఁ బొలఁతిమిన్న!

---

* ధర్షణాం తాం పరాం శ్రుత్వా ధ్యానం సంప్రవివేశ హ.-అనిమూ.

[1]ఉ. ఎత్తఱిఁ గాముబాణముల ♦ కింతయు నోర్వక కామలైన యా
బిత్తఱులర్ బలోద్ధతిఁ గు♦వృత్తిని బట్టునొ రావణాసురుం
డత్తఱిఁ దచ్ఛిరంబులు స♦హస్రముగా శకలంబులౌచు వి
చ్ఛిత్తిని గాంచి భూస్థలిని ♦ జేరునుగా కని శాపమిచ్చినన్. ౪౮ 1348

సీ. ఆశాపమును జ్వలి♦తాగ్నిసన్నిభమును వినినంత దుందుభి♦స్వనము లొప్ప
నట్లు చేసి, రమర్త్య ♦ లంబరంబున నుండి సుమవృష్టి గురిసెను ♦ గమలజాదు
లైన దేవత లెల్ల ♦ హర్షించి రెంతయు [2]విశ్వగతుల్ దను♦జేశ్వరుమృతి
యును లోఁదలంచుచు ♦ మునులును బితరులు సంతోష మందిరి ♦ శక్రవైరి

తే. [3]రోమహర్షణ మిడఁ జాలు ♦ నామహోత్తు
శాపమును జక్కఁగా విని ♦ చాన లెవరు
తన్నుఁ గోరరో వారిని ♦ దాఁకఁ గూడ
దనుచుఁ దలపోసి చింతించె ♦ నయ్యదనున. ౪౯ 1349

తే. అతఁడు చెఱఁగొన్నవనిత ల♦త్యంతహర్ష
మును గనం జాలి ప్రియభర్త ♦ లను దలంచు
చుండి రానలకూబరుఁ ♦ డుగ్రశాప
మిచ్చె ననువార్త చెవులను ♦ జొచ్చుచుండ. ౫౦ 1350

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౨౭ - వ సర్గము.

~ రావణుఁ డమరావతిని ముట్టడించుట. ~

క. తరువాతఁ బంక్తికంధరుఁ, డురుతరకైలాసనామ ♦ కోర్వీధరముం
ద్వరితగతి దాఁటి సేనా,పరికరుఁడై విక్రమంబు ♦ వ్యాపింపంగన్. ౧ 1351

క. సురలోకముఁ జేరంజని,యె; రయంబున వచ్చుదాన♦వేశుని సైన్యో
త్కరజనితశబ్ద మప్పురిఁ, బరఁగెన్ గడు మథ్యమాన♦వార్ధిరవము నాన్. ౨

చ. విని దశకంఠురాక మది ♦ వృత్రహరుండు భయంబు నొంది యా
సనముననుండియే వడఁకి ♦ చయ్యనఁ బిల్వఁగఁ బంచి యప్డు వ
చ్చినసురసంతతిం గనుచుఁ ♦ జేరఁగ వచ్చినద్వాదశార్కరు
ద్రనికరవిశ్వసాధ్యవసు♦రాజిమరుత్తులఁ జూచి యిట్లనున్. ౩ 1353

శా. వచ్చెం బంక్తిగళుండు యుద్ధము నొన♦ర్పన్ స్వర్గముం బట్టఁగా
నిచ్చో మీరలు దుష్టరాక్షసుని యు♦ద్వృత్తి న్నివారింపఁ జం

---

1 తస్మాత్స యువతీ మన్యాం నాకామా ముపయాస్యతి-అనిమూ. 2 జ్ఞాత్వా లోకగతిం సర్వాం తస్య మృత్యుం చ రక్షసః-అనిమూ. 3 తం శాపం రోమహర్షణమ్-అనిమూ.

చచ్చండాశుగముఖ్యసాధనముల౯ ♦ శౌర్యంబు గాన్పింపఁ బెం
పెచ్చం గూర్పెఁడు నాఁగ యుద్ధమును దే♦వేంద్రోపముల్ నిర్జరుల్. ౫
చ. అని నొనరించు శ్రద్ధఁ గొని ♦ యాయతసత్వము లొప్ప యుద్ధసా
ధనములఁ గూర్చి; రంత సుర♦ధాముముఁ బట్టెడు వేడ్క వచ్చు నా
దనుజవరేణ్యునుద్ధతికిఁ ♦ దా భయమంది మహేంద్రుఁ డప్పుడే
వనజదళాక్షుఁ జేరఁ జని ♦ వాక్కుల దీనత దోఁప నిట్లను౯. ౬ 1355
ఉ. దానవకాలరుద్ర! గురు♦దర్పపరాక్రమశాలి రావణుం
డానతవైరి నాపురము ♦ నాత్మవశంబుగ నిల్పఁ గోరుచు౯
దానవసైన్యయుక్తుఁడయి ♦ తాఁ జనుదెంచెను యుద్ధకాంక్షియై
నే నొనరింప నోపనిని ♦ నీవె వచింపు దయాపయోనిధీ!. ౭ 1356
చ. వరములఁ బొందినాఁడనని ♦ వాఁడు మహోద్ధతి విజ్జృంభిఁగెడు౯
వరములె లేకయున్న బల♦వంతుఁ డదెట్లగుఁ బద్మయోనియే
వరముల నిచ్చె వానిఁ దగు♦భంగి యథార్థములై చెలంగున
ట్లురుమతిఁ జేయఁగాఁ దగు సు♦రోత్తమ! యెంచి వచింపు కృత్యము౯. ౮
సీ. నముచివృత్రబలులు ♦ నరకశంబరులును బ్రహ్మవరంబులఁ ♦ బడసియున్న
నాచేతఁ బడిరొ యే♦నయమున, నట్టులే యొనరింపు మిప్పు డో♦హోయనంగ;
దేవదేవేశ్వరా! ♦ దివ్యపరాక్రమా! మధుసూదనా! నిన్ను ♦ మాన నొరుని
చేత నాతఁడు మృతిం ♦ జెందఁడు సచరాచరంబగు నీప్రపం♦చంబునందు
ఆ. గతి పరాయణంబు ♦ గనఁబడఁ డిప్పుడు, నీవు దక్క లోక♦నికరనాథ!
పద్మనాభ! లోక♦పాల! నారాయణా!, శాశ్వతా! రమేశ! ♦ చక్రధారి!. ౧౦
క. జగముల స్థాపించితి వీ,జగములఁ బాలింప నన్ను ♦ శక్రుని సురనా
థుగఁ జేసితి సృష్టించితి, జగముల సచరాచరములఁ ♦ జక్రి! మహాత్మా!. ౧౧
క విలయము ప్రాపించెడు తఱిఁ, గలుషహారా! నిన్నె పొందఁ ♦ గల విభూతం
బులు గానఁ దత్త్వమెఱుఁగం,బలుకుము దేవేశ! నాకు♦స్వయముగఁగృపతో౯.
చ. కరమునఁ జక్ర మూని సుర♦కాండపతీ! యల రావణాసురు౯
దురమున మార్కొనం దలఁతొ ♦ తొరవు వేడుక నీ వటన్నని
ర్జరపతివాక్కుల౯ విని సు♦రప్రభుఁ డామధుదానవారి యి
క్కరణి వచించె సాధ్వసముఁ ♦ గాంచితినం చిపు డెన్నఁ బోకుమా!. ౧౩
చ. వినుము వచింతుఁ గార్యమును ♦ వృత్రహరా! యలరావణుండు సం
జనితవరప్రభావగురు♦శక్తియుతుండయి గ్రాలుచుంట దే
వనికరకర్బురాళికిని ♦ బాహుబలంబున సంగరంబుఁ జే
సినను జయింపఁ జంప నిటఁ ♦ జెల్ల దదృష్టము లేమి నుంతయు౯. ౧౪ 1362
తే. అతఁడు దుర్వృత్తుఁడును సమ♦రాంగణమున
దుర్జయుండును నగుఁ గానఁ ♦ దోఁచి నట్లు

బలముకలిమిని సర్వథా ♦ పాపకృత్య
ములను జేయుచు నున్నాఁడు ♦ పలుకు లేల?. ౧౫ 1363

కం. తనయాన్వితుఁడై యాతం, డొనరుచు దుష్కృత్యవితతి ♦ నొప్పుగ నాత్మన్
గనుఁగొంటి; దేవతాధిప!, యని చేయుము చక్రమూని ♦ యంటివి గాదే?.

చ. పలు కది వింటి; నిత్తఱిని ♦ బాపమనస్కుని రావణాసురున్
బలము చెలంగ మార్కొని య♦భంగరణంబును జేయఁ బూనఁ జు;
కలహామునందు శత్రువును ♦ గాలునివీటికిఁ బుచ్చ నెప్పుడున్
జలరుహనేత్రుఁ డింటికిని ♦ జాలఁడు దా మరలన్ సురేశ్వరా!. ౧౬ 1365

చ. అని వధియించుకోర్కి ఫల ♦ మందుట దుర్లభ, మబ్జయోని యి
చ్చిన వరపంజరం బసురుఁ ♦ జేరఁగ నీయ దదేరినైనఁ గా
చును జుము; దేవనాథ! రణ♦శూరుని నాతని నేను జంప నె
ట్లనువుపడున్ మహామహిమ ♦ నవ్విధ మిప్పుడె నీదుసన్నిధిన్. ౧౭ 1366

కం. తలపోసినాఁడ నే రాఁ,గలకాలమునందు మృతిని ♦ గల్పించెద నీ
పలలాశనునకు నెట్లనఁ, దెలిపెద నొక్కింత సమర♦ధీరుని వినిన్ ౧౮ 1367

కం. తనయులతో సేనలతోఁ, దనిఁ జంపెద దేవతలను ♦ హర్షముఁ గనఁగా
నొనరుతు దానికిఁ గాలం, బనుకూలం బగుచు వచ్చు ♦ నప్పుడు కడఁకన్. ౨౦

చ సురపరిపాలకా! వినుము ♦ చొక్కపుసత్య మెఱుంగఁ బల్కితిం
దర్వరపడి నీవు పోయి మదిఁ ♦ ద్రాసము నొందక దేవతాళితో
దురమొనరింపు మిప్పటికిఁ ♦ దోఁప్పడరాదు మహాబలుండవై
పరఁగుట నీవె మార్కొనుము ♦ భావి నడంచెద నేను రావణున్. ౨౧ 1369

వ. అని వచియింప మాధవుని♦యానతిఁ గైకొని యింద్రుఁ డేమితోఁ
పని మదిఁ బత్తనంబునకు ♦ వచ్చి సురావళి కాజ్ఞచేయ నా
తని పనుపూని రుద్రవసు♦తల్లజు లశ్విమరుత్తులున్ మనం
బునఁ జెలరేఁగుక్రోధములఁ ♦ బోయిరి యుద్ధము చేయువేడ్కలన్. ౨౨ 1370

సీ. ఆదిత్యు లట్టి యు♦ద్ధాభిలాషలఁ గొని పురినుండి వెడలి క♦ర్బురుల నెల్ల
మార్కొని; రట్టి స♦మయమున రాత్రియుఁ గడచుట రాక్షస♦గణము లెల్ల
నంగరం బొనరింప ♦ శబ్దమొక్కటి పుట్టె నది తెల్పె భయదమౌ ♦ నాహవంబు
జరగుచుండుట; నంత ♦ సురవైరిపాలకుభటు లెల్ల వీర్యముల్ ♦ ప్రబలునట్టు

తే. లొక్క రొక్కనిఁ జూచుచు ♦ యుద్ధభూమిఁ
గనుచుఁ బరుగెత్తి రెలమి న♦క్కజముగాఁగ;
నంత నిర్జరసేనల♦యందు క్షోభ
మడరెఁ గర్బురసైన్యంబు ♦ లుడుగ కడర. ౨౩ 1371

. దనుజానీకము దుర్జయ, మని తోఁచుట, నక్షయంబు ♦ నని యేర్పడుటన్

మనముల దేవతలకు నిం,తనరాని విశాకు గలిగె ♦ నంతఁ దుములమై. ౨౮

క. సురకర్బురులకుఁ బెనుసం,గర మప్పుడు జరగె, భీతి♦కరమై మేఘో
త్కరరవ మట్టులు బహురణ,పరికరఘాతోత్థరవము ♦ బహురీతులుగన్. ౨౯

చ. అని యిటు సాగుచుండ దను♦జాధిపునానతి మంత్రు లుగ్రకీ
ర్తిని దనువుల్ చెలంగఁ గడుఁ ♦ దృప్తులు భీకరు లౌచు సంగరం
బును నొనరింప నూల్కొనిరి; ♦ పొంగి ప్రహస్తనికుంభు లయ్యకం
పనశుకసారణుల్ మఱియు ♦ బాహుబలాఢ్యుఁడు ధూమ్రకేతువున్. ౩౦

సీ. మారీచుఁడును జంబు♦మాలి మహాపార్శ్వు లమ్మహోదరుఁడు సం♦హ్లాదుఁ డట్లె
దారుణాకృతి మహా♦దంష్ట్రఘటోదరు లన్మహాప్రాదవిరూ♦పాక్షయజ్ఞ
కోపను ప్తఘ్నులు ♦ క్రూరదూషణదుర్ముఖ ఖరులుత్రిశిరుండు ♦ క్రాలుసూర్య
శత్రుమహాకాయ♦సంజ్ఞులు నతికాయుఁ డాకరవీరాక్షుఁ ♦ డానరాంత

తే. కుఁడును దేవాంతకాహ్వయుఁ ♦ డడరి పోరి;
రిమ్మహాబలదర్పుల ♦ నెల్లఁ గూడి
గురుతరంబగు వీర్యంబు ♦ నురుబలంబు
నొప్ప రావణు మాతామ♦హుఁడు సుమాలి. ౩౧ 1875

చ. అని మొనఁ జొచ్చి దేవతల ♦ నంపఱఁ దీవ్రతరాహవోగ్రసా
ధనతతి నొంచి గాలి జల♦దంబులఁ దోలెడునట్లు తోలె నె
మ్మనమునఁ గల్గుక్రోధమున; ♦ *మచ్చర మూని సుమాలియివ్విధం
బునఁ దము నేఁచ భీతిఁ గొని ♦ పోయిరి దిక్కులకెల్ల దేవతల్;.] ౩౨ 1876

శా. పంచాస్యంబు భయంకరార్భటి దగం ♦ బైఁబడ్డ నల్పంబులై
యెంచన్ సత్త్వములేని జంతుతతు లె♦ల్లెగుం దవ్వరం బూని, య
ట్లంచద్బాణము లేయుచుం దఱుమ న♦య్యాదిత్యు లత్యార్తులై
పంచత్వంబు గనంగ నోనో యనుచుం ♦ బ్రాణాళిపై నాసచేన్. ౩౩ 1377

క పగుగిడ సాగిన నయ్యవ,సరమున వసవ్వష్టకమున ♦ సాంద్రబలుండై
యరుదుగఁ దగుసావిత్రుఁడు, దురమునకుం జొచ్చె మిగులు ♦ దోర్దర్పమునన్.

స్రగ్ధర. స్ఫారక్రూరాహవోద్య♦త్పరికరయుతులై ♦ బాహుసారంబు పొంగన్
వీరుల్ దన్ గొల్చి రాఁగన్ ♦ విమతుల నడఁపన్ ♦ విశ్వవిఖ్యాతరీతిన్
జేరెన్ యుద్ధాంగణంబున్ ♦ శితశరవితతిం ♦ జెండి దైత్యాళిఁ గూల్చెన్
ఘోరంబౌ నాకృతిం గై♦కొని మృగతతులం ♦ గూల్చుసింహంబునాఁగన్.

ఆ. అట్లె భూరివీర్యు♦లై నయాదిత్యులు, త్వష్ట పూషయనఁగ ♦ వఱలువారు
భయము సుంత లేక♦బలములతోఁగూడి, యుద్ధసీమఁ జేరి♦యొక్కమొగిని. ౩౬

* సుమాలిభయసంత్రస్తా స్సురా స్తే సర్వతో దిశః - ఇది వ్యాఖ్యాతలపాఠమున లేదు.

చ. దనుజులకీర్తినాశనముఁ ♦ దద్దయు గోరుచు యుద్ధమందు నె
వ్వనికిని లొంగకున్న సుర♦వర్యులకున్ దనుజాళికిన్ దురం
బనితరసాధ్యమౌ నటు భ♦యంకరమై యటఁ జెల్లె; రాక్షసుల్
పనివడి ఘోరభంగిఁ దగు♦బాణముఖంబులఁ గ్రుచ్చి యెంతయున్. ౩౭

క. సురలను సంగరభూమిని, వరవిక్రమ మొప్ప నున్న ♦ వారలఁ బూన్కిన్
గరువంబు పొంగ నొప్పిం,చిరి శతము సహస్రములుగఁ ♦ జేరి యఱచుచున్.

క. జరలేనివార లౌటన్, బరమక్రోధమున వచ్చి ♦ పైఁబడి దితిజే
శ్వరుసేనలబలదర్పము, లరుదుగఁ దగు వాని నొంచి ♦ రతి తేజమునన్. ౩౯

తే. ఉరుగ కంతట వివిధమ♦హోగ్రశస్త్ర
ములను జెండుచు యమపుర♦మునకుఁ బంపి
రసురభటులను గొందఱ; ♦ నట్టిసమయ
మందు రామా! సుమాలి యు♦త్యాగ్రహమున. ౪౦ 1384

క. పలువిధములైన సాధన,ములఁ గైకొని యడరి దివిజ♦ముఖ్యునిసైన్యం
బుల నెల్లఁ దీవ్రసాధన,ములచే నొప్పించి జలద♦ముల నుద్ధతిచేన్. ౪౧

క. విదళించువాయు వట్లుగ, గుది గ్రుచ్చినయట్లు ప్రాస♦కుంతంబులఁ గ్రు
చ్చి దగం జెల్లాచెదరై, విదిక్కులకుఁ బాఱఁ జేసె ♦ విక్రమ మడరన్. ౪౧౫

చ. సురలును బాణవర్షమున ♦ శూలహతిన్ బరిపీడితాంగులై
త్వరపడి యొక్కచోట నిలు♦వంగను జాలక పాఱఁజొచ్చి; రి
క్కరణి సుమాలిచేత సుర♦కాండము నొచ్చియుఁ బాఱియున్ మహా
త్తరముగ బాధితం బగుటఁ ♦ దా మదినెంచి యపారకోపుఁడై. ౪౩ 1387

తే. అష్టముండగు వసు వవా♦ర్యప్రతాప, మొప్ప సావిత్రనామకుం ♦ డుగ్రవీర
భటరథాన్వితుఁడయి సుర♦వారములను, నొంచునట్టిసుమాలిని♦మించు వేడ్క.

క. ఘన తేజ మలర వారిం,చెను యుద్ధమునందు; నంతఁ ♦ జిత్రతరముగా
నని సాగె గగుర్పాటును, గనువారలు గాంచునట్టు♦గా ఘోరముగన్. ౪౫

క. సమరంబున వెనుదీయని, సుమాలిసావిత్రు లట్టె ♦ స్ఫురదుగ్రమహో
త్తమబాణభిన్నతనులై, యమర్త్యరాక్షసులు విస్మ♦యం బొందంగన్. ౪౫౫

చ. అని యొనరించుచుండఁగ మ♦హామతి యవ్వసు వట్టె పొంగుచున్
సునిశితబాణజాలముల ♦ స్రుక్కఁగఁ జేసి సుమాలి నంతటం
దనియక *పన్నగాకృతిర♦థంబు ముహూర్తములోనఁ ద్రుంచె; నా
తనిశితసాయకప్రహతిఁ ♦ దద్రథవర్యము చూర్ణమై పడెన్. ౪౭ 1391

చ. అరదముఁ ద్రుంచి తృప్తిఁ గన ♦ కావసు వంతటఁ దద్విధార్థమై
కరమున సంగ్రహించె గదఁ ♦ గాంతిని మించెడుదాని నుగ్రమై

* నిహతః పన్నగరథః అనియు.

పరఁగుచుఁ గాలదండమనఁ ♦ బైఁబడ నుండెడుదాని నంతటన్
సురరిపుమస్తకంబు సరి♦చూచి జవంబున మోఁదె నుద్ధతిన్. ౪౮ 1392

క. అనుపమగద యది యుల్కయొ,యన నొప్పి సుమాలిశీర్ష ♦ మందుఁ బడియె నిం
ద్రునిచేత విముక్తంబై, స్వనములర మహాశనియు న♦చలమునఁ బోలెన్. ౪౯

చ. పెనుగద పైఁ బడంగఁ దల ♦ పెల్లునఁ జీల సుమాలి భూమిఁ జ
య్యనఁబడె నొక్క యెమ్ముకయు ♦ నందలిమాంసము మస్తకంబునుం
గనఁబడదయ్యె నుంతయును ♦ గన్పడె భస్మము రాశినాఁగ నా
దనుజుఁడు తీవ్రమౌ నశని♦తాఁకున భూరుహ మట్లుగాఁ బడెన్. ౫౦ 1394

చ. దనుజునిపాటు గాంచి యట ♦ దారుణయుద్ధ మొనర్చు రాక్షసుల్
మనముల భీతినొంది వగ ♦ మైకొన నార్చుచుఁ బాఱిపోయి రొ
క్కనిగతి నొక్కఁ డారయక ♦ గాఢరయంబున యుద్ధభూమియం
దున నిలువంగఁ జాలకయె; ♦ తోఁడనె యూతఁడు నచ్చునం జొగెన్. ౫౧

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

{ జయంతుఁడు మేఘనాథునితోఁ బోరి మూర్ఛిల్ల నింద్రుఁడు
సంగరంబుచేయఁ బూన రావణుఁడు మార్కొనుట. }

క. సమరంబున సావిత్రుఁడు, సుమాలినిం జంపి నూత్న♦చూర్ణంబుగఁ జే
సి మఱియు బలముల నెల్లను, నమోఘబాణముల నొంప ♦ నాస్సైన్యంబుల్.

క. పరుగెత్తుచుంటఁ గన్గొని, సురరిపుపతినందనుండు ♦ రోషుఁడు నట సం
గరమున నిలువంబడి భట,వరులన్ మరలించి బాహు♦బల మొప్పంగన్. ౨

ఆ. మేఘనాదుఁ డిట్లు ♦ మిక్కిలి భీతిల్లి, బలములను దగంగ ♦ నిలిపి కామ
గంబు నగ్నివర్ణ♦కలితమ్ము నారథ, మెక్కి యతిరథుం డ♦హీనశక్తి. ౩ 1398

క. సురసేనలఁ జొచ్చెను న,త్వరముగఁ గాఱడవి హవ్య♦వహుఁ డుద్ధతుఁడై
చోరఁబడులాగున మండుచు;, శరశతులం దాల్చి శౌర్య♦సారము పొంగన్.

క. అనిచేయఁ జొచ్చునాతనిఁ, గనినంత సుపర్వభటని♦కాయము దెసలం
గనుచుం బాఱెను; సాధ్వస,మున నొక్కండైన నతని♦ముందల నిలువకే. ౫

చ. దురమున రావణాత్మజుని ♦ ఘోరపుశక్తినిఁ దాళఁజాలమిన్
సురలు భయార్తులై పఱచు♦చొప్పుఁ గలంచి యనుర్త్యసేనలన్
సురపతి గాంచి యిట్లనియె ♦ శూరత; భీతిని బొంద నేల స
త్వరముగఁ బాఱనేల? యిదె ♦ వచ్చెడు నాతనయుండు నిల్వుఁడీ! ౬ 1401

తే. *సంగరంబుల వైరుల♦పొంగడంచు, నాకుమారకుఁ డీమేఘ♦నాదు మారు

---

* ఏష గచ్ఛతి మే పుత్రః యుద్ధార్థ మపరాజితః-అనిమూ.

పరిజనులున్ బలావళులు ♦ సంతసము మీఱఁగఁ గొల్చుచుండఁగన్. ౨౧ 1410

ఆ. సురలపైకిఁ బోయె ♦ గురునాద మొదవంగ;, సంత నింద్రుఁ డాజ♦యంతుఁ డెటకొ
పోవు టెఱుఁగ కార్తిఁ♦బొంది పాత్రసుర,లను దగంగఁ గాంచి♦ఘనబలమున.

క. తనసారథియగు మాతలిఁ, గని యరదము [1]సత్వరంబు♦గాఁ గొని రమ్మా
యని యాజ్ఞ చేసె మాతలి,యును దివ్యము శత్రుభయద ♦ మురునినదంబున్.

క. అనుపమము నగుస్యందన,మును సిద్ధము చేసి వేగ♦ముగఁ దెచ్చినఁ దా
ని నధిష్ఠించెను, సారథి,యు నెక్కఁగా స్వాంతవేగ ♦ మొప్పెడుదానిన్. ౨౪

చ. [2]అరదముచుట్టు నిల్చి భయ♦దార్భటు లొప్పఁగఁ జంచలాద్యుతుల్
పరఁగఁగ ముందు వాయువులు ♦ పాఱఁగఁ జేయఁగ మేఘముల్ మహా
త్తరముగ నార్చుచుం జనియెఁ; ♦ దత్తరుణంబున దేవతాధిపుం
డరుగఁగ నాడి రచ్చరలు ♦ హర్షముమీఱ జయంబుఁ గోరుచున్. ౨౫

క. నానావాద్యధ్వనులును, జానుగ గంధర్వవరుల♦జయశబ్దంబుల్
వానిముఖంబుల వెడలం,గా నప్పుడు మ్రోఁగఁ జేయఁ♦గా నాదిత్యుల్. ౨౬

తే. సాధ్యవసురుద్రవాయువుల్ ♦ సకలయుద్ధ
సాధనంబులతోఁ గూడఁ ♦ జనిరి దేవ
తాధిపునివెంటఁ; బవమానుఁ ♦ డతిసుఖము
గాఁగ వీచెను భానుండు ♦ కాంతిఁ బాసె. ౨౭ 1416

క. ధరఁబడియె మహోల్కలు త,త్తరుణంబున వీఁకఁడైన ♦ దశకంఠుఁడు భీ
కరమూర్తి దివ్యతరమా,నరదముఁ దా నెక్కెఁ బూర్వ ♦ మాస్యందనమున్.

క. తనదుచమత్కృతిమీఱం,గను శిల్పివరుండు విశ్వ♦కర్మ యొనరిచెన్;
గన రోమహర్షణము నిడు, పెనుసర్పము లొక్కమొగిని ♦ భీకరఫణముల్ ౨౯

ఆ. పైకిఁ గానఁబడఁగ ♦ భాసిల్లె; నయ్యర,దమున వానియూర్పు♦గములు వెలువ
నగ్నిరీతి మండ ♦ నని భయదంబుగాఁ, దనరు నారథంబు ♦ దనుజు లెల్ల. 30

క. శూరనిశాచరు లారథ, మేరీతిన్ బాధనొంద ♦ కెసఁగఁగఁ జుట్టుం
జేరి నిలుచుండి రాప్రవి,దారణమున కేగి రట్లు ♦ దశముఖుఁ డలుకన్. 3౧

చ. సురపతిఁ జేరఁబోయెఁ దన♦సూనుని యుద్ధము చేయ మాన్పి తా
నరదముఁ దోలఁ బంచి త్రిద♦శాధిపు మార్కొనఁ బోయెఁ; దండ్రి సం
గరమున కేగ రావణియుఁ ♦ గ్రమ్మఱి యారక నిల్చియుండె, న
త్తరుణమునందు సాగె సుర♦దానవరాజికిఁ బోరు ఘోరమై. 3౨ 1421

క. ఘనములు వృష్టినిగుర్చెడు, ననువున శస్త్రములవృష్టి ♦ సమరదనుజులో
క్కనియతిఁ గురిపించిరి పూ,న్కిని దగుకుంభశ్రీవుండు ♦ కినుక చెలంగన్. 33

క. పలువిధసంకరసాధన,ములతో దుష్టాత్ముఁ డగుటఁ ♦ బో రెవ్వరితో

---

1 రథ స్సముపనీ ఘతామ్-అనిమూ. 2 తతో మేఘా రథే తస్మిం స్తటిత్వంతో మహాస్వనాః-అనిమూ.

నలుపం దగునో తెలియక, నిలుచుండెన్; మఱియు నతఁడు ♦ నిర్భరశ_క్తిన్.
తే. దంతములచేత బాహుపా♦దములచేత, శ_క్తితోమరసాయక♦సమితిచేతఁ
దోఁచినట్టులు సురతతి ♦ నేఁచుచుండె, నెచ్చ మెచ్చుట దివిజాళి♦యేపు చూపు.
సీ. అంత రుద్రులు భయ♦దాకృతు ల్వేలయుంగ నొక్కటిగాఁ జేరి♦యుగ్ర దనుజు
నాతని మార్కొని ♦ యస్త్రశస్త్రంబులఁ దనువెల్లఁ జించిరి ♦ కనఁగఁ గుంభ
కర్ణుండు వ్రణగణ♦కలితదేహుండయి ర_క్తధారలు మహో♦గ్రముగఁ బాఱఁ
జంచలా_స్తనితఘో♦షములతో వర్షించు జలదమట్టులు తగి ♦ యలరె; నంతఁ
తే. బవనగణములతో సుర♦వరులు పోర
దనుజబలములు తీవ్రసా♦ధననికాయ
బాధితాంగులునై యట్టి ♦ పాఱఁ దొడఁగి
రందుఁ గొందఱు భిన్నాంగు♦లై పొదలిరి. ౩౮ 1425
క. తనువుల శరములు చొర వా,హనములపై నట్టె పడిరి ♦ స్యందననాగా
ళిని నుష్ట్రంబుల ఖరముల, ఘనఫణిహయశింశుమార♦గణములఁ గిటులన్.
ఆ. మఱి పిశాచవదన♦మండితమృగముల, నెక్కియున్న యోధు ♦ లొక్కరీతి
నమరు లేచి నొంప ♦ నట్టె కొందఱు వానిఁ, [1]గాఁగిలించుకొనిరి♦కరవరముల.
క. సురశరతాడితతనువుల, సురవైరులు చచ్చి యుండె ♦ క్షోణిఁ బడిరి; త
_త్తరుణమునఁ జిత్రకర్మము, కరణిని రణసంప్లవంబు ♦ కర మలరారెన్. ౪౧
క. ధరణీస్థలి హతులయి క,ర్బురు లెల్లను బడుచునుండ ♦ భూరితరంబై
పరికింప భయదమై యా,తరుణంబున ర_క్తవారి♦ధారలు పర్వెన్. ౪౨
ఆ. వానియందుఁ గంక♦పక్షులు గృధ్రముల్
వరుసఁ దిరుగుచుండ ♦ బాణములను
మొనలు లొప్ప యుద్ధ♦ముఖమున నది యొండు
పాఱఁ జొచ్చె ఘోర♦భంగిగాఁగ. ౪౩ 1430
క. తరుణమ్మున నందుఁ గ్రుద్ధా,తురుఁడయి దశకంధరుండు ♦ తోరపుశ_క్తిన్
సురలెల్లఁ జెలఁగి దనుజులఁ, బరిమార్పఁగ స్వీయబలము ♦ బలువిడి మ్రందన్.
చ. కనుఁగొని దేవసంఘములఁ ♦ గాలునివీటికిఁ బుచ్చుకోర్కెఁ దెం
పున బలసాగరాంతరము ♦ భూరిబలోద్ధతిఁ జొచ్చి బాణముల్
ధనువులఁ గూర్చి నిర్జరవి♦తానము నొంచుచు నింద్రుఁ జేరె; నా
దనుజవరేణ్యుఁ గాంచి మది ♦ ధైర్యము పొంగ సురేంద్రుఁ డ_త్తఱిన్. ౪౫
క. ధ్వను లెల్లదిశలఁ బర్వఁగ, ధనుర్గుణము లాగి మాఱు ♦ ధ్వనిచేయఁగఁ జే
సెను దిక్కుల; నంత శరా,సన మిటు కయిఁ దాల్చి [2]దనుజ♦స_త్తముతలపై.

---
1 తాన్ సమాలింగ్య బాహుభ్యామ్-అనిమూ. 2 ఇంద్రో రావణమూర్ధని-అనిమూ.

మ. అనలాదిత్యసమాన తేజము మహో♦న్య తీవ్రబాణాళిఁ జ
క్కనిలత్వంబున నైన; రావణుఁడు ను♦గ్రస్ఫూర్తిఁ జాపంబులం
గొని మ్రోయించి శరాళివృష్టి రిపునిం ♦ గ్రోధంబునన్ ముంచె నిం
తనరానట్టి భుజాబలం బలర న♦య్యార్యే యనం బూన్కితోన్;. ౪౮

ఆ. ఒకరి మించుకోర్కి ♦ నొక్కరు పోరంగ, బాణవర్ష మట్టె ♦ పర్వ నించు
కయును దెలియకుండె ♦ త్స్మానభంబులఁ గల,వస్తువితతిఁ దమము♦పర్వెనపుడు.

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

—మేఘనాదుఁ డింద్రుని మాయాయుద్ధంబున నోడించి లంకకుం గొనిపోవుట.—

క. తను మంతఁ బర్వ రాక్షసు, లను ర్త్య లాయోధనుందు ♦ నతిబలములఁ గ్రౌ
ర్యము మీఱఁ బరస్పరము జ,యముఁ గోరుచుఁ జేసి రెల్ల♦రౌర! యనంగన్.

*చ. అనిమొన నిట్లు దేవబల ♦ మాసురభూరిబలంబు నొంపనం
దున దశమాంశమే మిగిలెఁ ♦ దోడనె తొమ్మిదిపాళ్లసేన పో
యెను యమపత్తనంబునకు; ♦ నిట్లు తమోనుయయుద్ధమందు నా
దనుజసుపర్వ లోక్కమొగిఁ ♦ దాఁకి పరస్పరదర్శనంబునుం
గనకయె పోరి; రింద్రుఁడును ♦ గద్బరనాథుఁడు వానిపుత్త్రుఁడున్. 3 1437

తే. ఆతమస్సున మోహంబు ♦ నంపకుండి
రితరు లేమియుఁ గానక ♦ యేపు చూపు
చుండి; రివ్విధిఁ దనబల ♦ ముగ్ర దేవ
తతులచేఁ జంపఁబడుట కా♦దనుజపతియు. ౪ 1438

చ. మనమునఁ గ్రోధ మొంది యొక♦మాడ్కి పహాత్తగరీతి నార్చి స్యం
దనమున దుష్ప్రధర్షుఁడయి ♦ తాఁ జెలువొందెడు సూతుఁగాంచి యి
ట్లనియెను; వైరిసైన్యముల ♦ కంతముఁ గూర్చు రథంబుఁ దోలు; మొ
య్యన బలమధ్యభాగమున ♦ కార్తిని గూర్చెదు నీసురావళిన్. ౫ 1489

చ. కరము చెలంగువిక్రమము ♦ గప్పడఁగా బహుభీకరంబులై
పరఁగెడు సాధనంబులను ♦ బంపెద నిప్పు యమాలయంబు కాఁ
పురముగ నుండ; నేనె సుర♦పుంగవు యుష్టవిభున్ బరేతరా
డ్వరుణులఁ జంపువాఁడ సుర♦వర్గములం బొలియించి యంతటన్. ౬ 1440

తే. వారిపై నధికారంబు ♦ వఱలఁ జేయు
వాఁడ; నాత్మవిషాదంబు ♦ వలదు చేయఁ

---

*దశాంశం స్థాపితం యుద్ధే శేషం నీతం యమక్షయమ్-అనిమా.

ద్వరగ నీస్యందనంబును ♦ బఱవు మచటి
[1]కిప్పలుకు రెండుమాఱు లె ♦ యేను నీకు ౮ 1441

క. తెలిపెద సుపర్వవరబల,ముల మధ్యస్థలము రథముఁ ♦ బొందఁగ నీ వి
మ్ములఁ దోలుము; మన ముండెడు, స్థలమీఁది నందనవనంబు♦సన్నిధియగుఁజూ.

ఆ. ఉదయపర్వతంబు ♦ మొదలు దాఁకఁగ నున్న, దీబలంబుగాన ♦ నీవు దాని
వఱకు నన్నుఁ జేర్పు ♦ వారక యన విని, హయములనుమనోజ♦వాంకితముల.

క. త్వరగాఁ జన సంజ్ఞను స,త్తరుణంబునఁ జేసె వైరి♦దారుణసేనాం
తరమునఁ బాఱఁగ సారథి;, సురపతి యపు డసురనాథు♦చొప్పెఱిఁగి మదిన్.

చ. అరదమునందె యుండి రణ♦ముందుఁ బరాక్రమ మట్టి చూపుని
ర్జరులను గాంచి యిట్లనియెఁ; ♦ జక్క వినుండు సుపర్వులార! యు
త్తరుణమునందు నామదికిఁ ♦ దట్టినదాని వచింతు [2]రావణా
సురునసువుల్ చెలంగునటు ♦ శూరతఁ బట్టుకొనంగ యుక్తమా. ౧౩ 1445

ఆ. ఇదిగో వీఁడు వాయు ♦ వేగున ట్లేగెడు, స్యందనమ్ము నెక్కి ♦ స్వబలయుక్తుఁ
డయి ప్రవృద్ధవీచి♦యయి పర్వముల నొప్పు, వార్ధివోలె వచ్చు♦వాఁడుకడఁక.

చ. అనిమొనఁ జంపరా దితని ♦ నబ్జభవాత్తవరంబు లొంది జం
కనునది లేక యొప్పెడిని ♦ నట్లగుటన్ భుజసార మేర్పడం
గ నితనిఁ బట్టఁగా వలయుఁ ♦ గావున యత్నముమీఱ నుండుఁ డీ
తని బలశాలిఁ బట్టుటయె ♦ ధర్మము ముజ్జగముల్ నుతించెడున్. ౧౫ 1447

చ. బలియను దానవేంద్రుని జ♦వంబున లోఁగొని నందునన్ జగం
బులు ననుఁ గొల్చుచున్నయవి ♦ భూరితరాఘుని వీని నడ్డగిం
చి లలిఁ జెలంగ విక్రమము ♦ సిద్ధిని బొందఁగఁ జేయనెంచితిన్
గలఁగక విక్రమింపుఁడని ♦ క్రమ్మఱి రావణుఁ డున్నభూమినిన్. ౧౬ 1448

ఆ. వదలి యొండుదెసకుఁ ♦ గదలి యచ్చటనున్న
దనుజవరుల భీతిఁ ♦ గనఁగఁ జేయు
చును రణంబు చేయు♦చును బొల్చె; సురశర
వృష్టి వేగ మాసు♦రేంద్రుఁ డోర్చె. ౧౭ 1449

క. సురవిభు నుత్తరభాగముఁ, బరికించి యవార్యశక్తి ♦ వర్ధిలఁ జొచ్చెన్;
సురపతియు దక్షిణంబునఁ, బరాక్రమింపంగఁ జొచ్చెఁ ♦ బట్టుదల దగన్. ౧౮

సీ. శతయోజనంబులు ♦ చాలుగా సురసేన లొప్పఁగా దనుజేంద్రుఁ♦డుద్యమమున
జొరఁబడి యచ్చటి ♦ సురవీరవితతిని శరవర్షమున ముంచె; ♦ శతముఖుండు

---

1 ద్విః ఖలు త్వాం బ్రవీమ్యద్య-అనియూ. 2 జీవన్నేవ దశగ్రీవ స్సాధు రక్షో నిగృహ్యతామ్-అనియూ.

దనుజేంద్రబాణవి♦దారితసర్వబలంబుఁ గని మరలించి స్యం♦దనము సుంత
సంభ్రాంతి నొందక ♦ శక్తి బొంగఁగఁ దాఁకె; నాసమయంబున♦నసురదాన

తే. వులు శతక్రతుఁ బట్టు లే♦వున దశాస్య
మాయలోని నొంచుటం జూచి ♦ *మ్రందితి మిదె
యనుచు నార్చిరి; రావణి ♦ యంతఁ గ్రోధ
మూర్ఛితుండయి స్యందన♦మును జనమున. ౨౧ 1451

క. ఉగుశక్తి మెఱయ నెక్కి యమరసైన్యమునందుఁ జొచ్చి ♦ మరల నతిభయం
కరరీతి నొప్పి బల మది, పరికింపఁగ దుర్జయముగ ♦ భాసిల్లుటచేన్. ౨౨

క. గిరిశుఁడు మున్ను తపంబునఁ, గరుణాత్ముం డగుచు నియ్యఁ♦గా నొప్పిన శాం
బరినామకపటవిద్యను, నరగున ధరియించి భూత♦జాలంబునకున్. ౨౩ 1453

క. కనఁబడక బాణవర్షం,బున ముంచెను దేవసైన్య♦మును బిదప నతం
డనుమాన ముడిగి తజ్జవ,ము నాపి దేవేంద్రుపైకిఁ ♦ బోయెం గడఁకన్.

చ. సురపతి యంతరిక్షమున ♦ శోభిలు వైరికుమారుఁ గాన కా
తురపడి దివ్యతేజమునఁ ♦ దోఁచినపాకసురారి గెల్చి వి
స్ఫురతరసద్యశంబు గను ♦ ప్రోడయె గావున వీనిచేత ని
త్తరుణమునందు నేమియగు ♦ దానవనాథునిఁ బట్టు టొప్పగున్. ౨౫ 1455

చ. అని తలపోసి రుద్రతతి ♦ నర్కులనున్ వసురాజిఁ గూడి వే
చని యలదిక్పతుల్ తనకు ♦ సాంద్రబలంబులతో సహాయులై
తనరఁగ రావణాసుతుని ♦ దారుణరూపునిఁ గాంచి బాణవృ
ష్టిని నిగుడించి నొంచి వెసఁ ♦ జెంతకుఁ జేరి తురంగమంబులన్. ౨౬ 1456

క. సారథిని జంపి రథగతు, నారావణుఁ జక్కనొంచి ♦ యట్టి బలమునన్
జేరి రణనాళి బద్ధుం,గా రయమునఁ జేసి దేవ♦కాంతుఁడు ప్రీతిన్. ౨౭

తే. సింహనాదం బొనర్చెఁ ద♦త్సేన లెల్ల
రావణుఁడు పట్టుపడుటకు ♦ రంజిలుమది
చెలఁగి యార్చిరి తద్ధ్వని ♦ చేరె దెసల;
నిట్టు లారావణాసుకు ♦ నెలమిఁ గొనుచు. ౨౮ 1458

క. సురపురి కేగఁగఁ దలఁచిన, తరుణంబున నసురసేన ♦ తల్లడపడుచున్
బరుగిడఁ జొచ్చెను; రావణి, యురుశక్తి చెలంగ నార్చి ♦ యుద్ధతిమీఱన్.

క. త్వరపడి యెచ్చట సురపతి, దుర మొనరుచుచుండె నచటఁ ♦ దోఁచి శతముఖున్
బరికించి బాహువీర్య,స్ఫురణంబునఁ బొల్చుచున్న♦సురలను గనియెన్. ౩౦

ఆ. కని విముక్తకవచుఁ♦డునయిచు వారేమి, తన్నుఁ జేయలేమి ♦ నెన్ని యింద్ర
సారథిని హయాళి ♦ భూరినాయకముల, నొంచి బాణవృష్టి ♦ ముంచె నింద్రు

* హా హతాస్మ ఇతి గ్రస్తమ్-అనిమూ.

క. అరదముఁ ద్యజించి మాతలిఁ, ద్వరపడి విషనాడి దేవ♦తాపతి నిజకుం
జరవరము నెక్కె రావణిఁ, బరికింపఁగఁ జొచ్చె నెందు ♦ వర్తిలు ననుచున్.

మ. దనుజవరాత్మజుండును ని♦తాంతము మాయను బన్ని వారికిన్
గనఁబడకుండఁగా నభము♦నన్ వసియించి శతక్రతున్ మహా
సునిశితబాణజాలముల ♦ స్రుక్కఁగఁ జేసి యితండు శ్రాంతినిం
గనియె నటంచు నెంచి కడఁ♦కన్ నిజశాంబరిచేతఁ జక్కఁగన్. ౩౫ 1463

తే. అతని బంధించి స్వీయసై♦న్యములఁ జేర్చి
రావణానుజు బంధన♦రాజి విడిచి
పుచ్చి యింద్రుని గ్రహియించి ♦ పోవఁ జొచ్చె;
నంత రణబద్ధుఁడగు నింద్రు ♦ నచటఁ గాంచి. ౩౬ 1464

క. బలమునఁ గొనిపోయెను నా,తులువను గన నేమిచేయఁ ♦ దోఁపక యె యమ
ర్త్యులు చింతించిరి చేయం, గలకార్య మిఁకేమి యనుచుఁ♦గలవిలపడుచున్.

ఆ. అమరపతి జయించి♦పట్టి యానమితిం జ,యుండు కానరాక♦యున్నవాఁడు
విద్య గలిగియున్న ♦ వృద్ధశ్రవుండును, మాయచేతఁ జిక్కె♦నే యటంచు. ౩౮

క. మనముల నెంచుచు నుండఁగ, ఘనకోపము నొంది దేవ♦గణములు శరవృ
ష్టిని ముంచి రావణుని మా,ర్కొని రాతఁడు వసువితతి మ♦రుత్తుల సురలన్.

క. తను మార్కొనువారల నొ,య్యనఁ గాంచియు నేమిచేయ ♦ నప్పుడు తాఁ జా
లనివాఁ డౌటను యుద్ధం,బున నిల్వఁగ లేకయుండె ♦ భూరిశరహతిన్. ౪౦

చ. జనకుని బాణఘాతగత♦సత్త్వుని శ్రాంతుని యుద్ధభూమిలోఁ
గనుఁగొని మేఘనాదుఁడు ని♦కామపరాక్రమ మొప్పఁ బల్కె నా
యన! యిఁక రమ్ము సంగరజ♦యంబును గాంచితి మేల యాహవం
బనితరవిక్రమంబు వెల♦యం జనుటొప్పును లంక కిత్తఱిన్. ౪౧ 1469

తే. ఇంచుకేని విచారంబు ♦ నీవు పొంద
నేల? నీకీర్తి జగములఁ ♦ జాల వెలసె
స్వస్థుఁడవు గమ్ము దేవతా♦సైన్యములకు
మూఁడు లోకములకును బ్ర♦భుం డవండొ. ౪౨ 1470

క. ఆయింద్రుఁడు దర్పము చెడి, నాయస్త్రమహత్త్వమున ర♦ణంబునఁ జిక్కెన్
బాయక దివిజులు దర్పము, మాయఁగఁ జనుచున్నవారు♦మరలిభయమునన్.

చ. మనమునఁ దోఁచుమాడ్కి రిపు♦మండలరాజ్యములైన లోకముల్
గొని సుఖరీతి నేలుచును ♦ గోరిక లెల్ల ను బొందుమీ! విరో
ధినికరముల్ బరాక్రమవి♦ధిన్ వశవర్తుఁ గాఁగఁ జేసితిన్
గనుక రణంబు వ్యర్థమగుఁ ♦ గాదె శ్రమంపడనేల? యిత్తఱిన్. ౪౪ 1472

క. అనురావణివాక్యంబుల, విని దశకంఠుండు రణము ♦ విడిచి సురబలం
బుననుండిపురలిసాష్ఠ్యముఁ,గనితనయునిమెచ్చుకొనియెఁ♦గడుఘనుఁడనుచున్,

సీ. రణవిముఖుండయి ♦ రావణుం డుత్తను తేజుఁ డారాక్షస♦ధీరుఁ డాత్మ
జునిమాట లాదృతి ♦ విని చాలప్రియమంది యిట్లని పల్కె; న♦హీనబలము
గలవారుచేయువి♦క్రమకృత్యములఁ జోలు త్వత్పరాక్రమమున ♦ ధన్యమయ్యె
మత్కులం బన్వయ♦మానవివర్ధనకృత్య మియ్యది; బల ♦ మెసఁగ దేవ

ఆ. పతియు దేవతలును ♦ బరిభవ మందంగఁ
జేసి తీవు కీర్తి ♦ భాసిలునటు;
స్యందనంబునందు ♦ నమరేశు నునుపుము
దనుజవరులు గొల్వ ♦ తనయ! యింక. ౨౭౪ 1474

క. చనవయ్య! పత్తనంబున, కనుచరమంత్రులను గూడి ♦ యరుదెంచెద నే
నును హర్షంబునఁ బొదలుచు, ననూనసారంబుపొంగు♦నట్లు వెనుకనే. ౨౫

చ. అన విని సైన్యముల్ గొలువ ♦ నాదశకంఠునినందనుండు చ
య్యన దివిజేశుఁ గైకొని ప్ర♦హర్షముమీఱఁగ నాత్మసౌధ మెుం
ది నిఖిలకర్బురేంద్రుల న♦తిప్రియ మొప్పఁగఁ బుచ్చి వీర్యముం
గనఁబడ నింద్రుఁ గట్టి కడఁ♦కన్ విడియించె ననర్హరీతిగన్. ౨౬ 1476

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

30 - వ సర్గము.

బ్రహ్మ యింద్రుని విడిపించి యింద్రజిత్తునకు వరము లొసంగి చనుట.

క. సురపతి రావణుతనయుని, పరాక్రమంబునకుఁ జిక్కి ♦ పట్టుపడుటచే
సుర లెల్ల బ్రహ్మచెంతకు, నరిగిరి దుఃఖంబు ముంప ♦ నత్యార్తులునై. ౧ 1477

చ. వనజభవా! మహేంద్రుఁడు జ♦వంబున రావణుపుత్రుచేతఁ జి
క్కెను వర మిచ్చి నీవు ఖల♦కృత్యుని రావణు నేరిచేతఁ జా
వును గనకుండఁ జేసితివి ♦ భూతవిభుండగు శంకరుండు నా
తనితనుజాతుఁడై ప్రబల♦దర్పమునం దగువాని కాదృతిన్. ౨ 1478

ఆ. మాయ నొనఁగె, వాని ♦ మఘవుఁ డేరీతిని
సంగరంబునందు ♦ జయము నొంద
కుండఁ జేయఁ గలుగుఁ ♦ జండమాయాబలుం
డతఁడు గాదె; దేవ! ♦ యఖిలనాథ!. 3 1479

క. సురలును మీవరముల నెక్కరణి జయింపంగఁ గలరు ♦ గావున నీవే
పురుహూతుని విడిపింపుము, పరమాత్మ! ప్రజాపతీ! య♦వార్యమహిమచేన్,

ఆ. ఇదియె మొదలుగాఁగఁ ♦ బొదలు లంకేశుండు
విక్రమమున లోక♦వినుతుఁ డగుచు
నట్టులైన మాకు ♦ నేమి నీభక్తుని
దేవనాథు ముక్తు ♦ నీవె యుక్తి. ౫ 1481

చ బనరుపవయ్య! నా విని సు♦రోత్తము నాత్రి నెఱింగి వారలం
గొని వడి లంకఁ జేరి సుర♦కుంజరుఁ డుండినచో నెఱింగి యా
దనుజమహేంద్రు నాత్మజవి♦తానయుతున్ సహజాళిమండితుం
గని గగనంబునన్ నిలిచి ♦ కమ్రవచస్తతి నూఱడించుచున్. ౬౪ 1482

చ. సరసిజసంభవుం డనియెఁ ♦ జాలును రావణ! వత్స! నెమ్మదిం
బరముదంబుఁ గంటిని భ♦వత్సుతుఁ డాహవరంగమందు నె
క్కరణిని జూపె విక్రమము ♦ గాఢతరంబగు తృప్తి దానిచేఁ
బరఁగె మదీయచిత్తమున ♦ బాపురె యాతనిశౌర్య మిట్టిదే?. ౭ 1483

తే. నీసమానుఁడో లేకున్న ♦ నిన్ను మిగులఁ
జాలువాఁడో కుమారుండు ♦ సకలజగము
లను స్వతేజంబునన్ వశం♦బున మెలంగఁ
జేసి కొంటివి ప్రతినయు ♦ సిద్ధి నొందె. ౮ 1484

క. మనమున నీశౌర్యమునకుఁ, దనయా! ప్రీతుండ నైతిఁ ♦ దనయుఁడు నీకం
టెను ఘనుఁడు బాహుబలమున, ననుపముఁ డీతండు దాన♦వాధిప!వినుమా!.

ఆ. ఇంకమీఁద నీతఁ ♦ డింద్రజిత్తను పేర, జగములందుఁ బరఁగఁ ♦ జాలుఁ జుమ్ము
దుర్జయుండు బలయు♦తుండును రిపుహంత,యునగు నింకనీదు♦తనయువరుఁడు;.

చ. తనయుని నాశ్రయించియె ము♦దంబున దేవతలన్ వశంబునం
దునుపఁగఁ జాలి తీవు త్రిద♦శోత్తముఁ బాకరిపున్ మహేంద్రుఁ జ
య్యన విడిపింపవయ్య! తగు ♦ నయ్యది దీర్ఘభుజా! సుపర్వ లా
తనిపరిముక్తిఁ గాంచి ప్రమ♦దంబునఁ బోదురుగాక యిండ్లకున్. ౧౧౪ 1487

చ. శతధృతి యిట్లు పల్క సుర♦సత్తమవైరి మహాపరాక్రమో
ద్ధతుఁ డిటు పల్కె యుద్ధములఁ ♦ దాను జయంబునె గాంచువాఁడుగా
సతతము నుండు వేడ్క సుర♦సత్తమ! నాకమరత్వ మిమ్ము దై
వతపతి ముక్తిఁ గోరిన సు♦భవ్యవరం బిది గోరెదన్ విభూ!. ౧౨౪ 1488

క. జలజాసనుఁ డాతనితోఁ, బలికెను సర్వామరత్వ♦వాంఛ వరమయేఁ
గలుగ దది యెట్టిప్రాణికి, నిలపయి నెక్కాలమందు ♦ నెంచిన నైనన్. ౧౩౪

తే. బలముగల్గిన యాచతు♦ష్పదము లభ్ర
గతులు గల్గినపక్షులు ♦ నితరజంతు
వులును దరుగుల్మతృణలతో♦పలమహీధ్ర
ములును దక్కనజంతురా♦సులును ధరణి. ౧౫ 1490

క. విను మొక్కదాని నొక్కటి, యనయము భయమందుచుండు♦నట్లాట నది
వ్వనికని భయంబు లేదసి, యనఘా దందటికి నది స♦హజమై తగుటన్.

క. సతగములు పశువు లభ్యు,న్నత తేజముగల్గు భూత♦నాయకులును బ్రా
ణితతియును సాధ్వసంబును, సతతంబు గనుచుండు గిద్ది ♦ సాజము జగతిన్.

క. ఎండినభూరుహమునకున్, బండినపర్ణంబునకును ♦ బతనభయము లే
కుండునె స్థావరచరముల, కుండదొకో భయము సతత ♦ మోరిపుహరణా!.

క. మరణాంతము లీజగమునఁ, జరములు స్థావరము లెల్ల; ♦ శాశ్వతములు లే
నరయు మన బ్రహ్మవాక్యముఁ, బరికించి మహేంద్రజిత్తు ♦ భక్తి యలరఁగన్.

క. సురపథమున నున్నవిభుం, బరమేష్ఠిని గాంచి బాహు♦బలరాజితుఁడా
సురవైరి యిట్లు పల్కెను, బురుహూతుని మోక్షణంబు ♦ పోలునయేనిన్. ౧౮

మ. వినవయ్యా! చతురాస్య! నాదగునునో♦వృత్తిన్ లసత్సిద్ధినా
కనుకూలంబయియుండ నొప్పు నిపుడే ♦ హవ్యంబులన్ నిత్యపా
వనమంత్రంబులఁ బూజచేసి యనలున్ ♦ వైరిప్రతానంబు గె
ల్వను నేఁ బోవఁగ నశ్వయుక్తరథ ము♦ల్లాసంబునన్ రాఁదగున్. ౧౯ 1496

ఆ. అనలునుండివెడలు ♦ నాదివ్య రథ మెక్కి, నమరభావ మొప్పు♦నగును నాకు
నిదియె వరము చాల ♦ యిష్టంబు తప్పక, యొసఁగవలయు దీని♦నో మహాత్మ!.

చ. అనలునియందు వేల్వఁబడు♦నట్టి మదుజ్జ్వలహోమకృత్య మొ
ప్పునివిధి నంతరాయములఁ ♦ బాడగునేని రణంబునందు నా
శనము పొసంగు నాకు నిల♦నర్వవరంబులనుం దపంబు చే
తనె గద పొందఁగోరుదురు ♦ ధాతరో! నిర్జరభావ మట్టులే. ౨౨ 1498

ఆ. నేను విక్రమమున ♦ నీనిర్జరత్వంబుఁ, బడయఁ గోరినాఁడఁ ♦ బరమకరుణ
నీయఁ దగునటన్న ♦ నాయబ్జజుం డట్లె, యగునటంచుఁ బలుక ♦ నమరపతిని.

క. ఒనరించె బంధముక్తుని, గను దేవత లేగి రట్టి ♦ కాలంబున నో
జనవర! రామా! యింద్రుం, డనుపమదివ్యప్రకాశ ♦ మపుడు నశింపన్. ౨౪

క. దీనుండై చింతాయుత,మానసుఁడై తేజ ముడుగ ♦ మాటాడకయే
ధ్యానపరుండై యుండెను, దా నబ్జజుఁ డతనిఁ జింతఁ ♦ దాల్చినవానిన్. ౨౫

క. కని పల్కె బ్రహ్మదేవుం, డనఘా! యిది యేమి దుఃఖ ♦ మందెదు ము న్నీ
వొనరిచితివి దుష్కర్మం,బును పష్కర మద్ది హేతు♦వును విను మింకన్.

సీ. అమరేంద్ర! నాచేత ♦ నాదికాలంబున నెందఱో ప్రజ లొగి ♦ సృష్టిచేయఁ
బడిరి వారికి నేక♦వర్ణంబు భాష ము నేకరూపము చూడ ♦ నెనఁగియుండెఁ
గానివిశేషంబు ♦ గానరా దించుకయును లక్షణమునందు ♦ వినుము పిమ్మ
నేకాగ్రమనమున ♦ నేను వారలఁ గూర్చి చక్క నెంచితి నా ప్ర♦జలవితతిని

తే. గొంత యేని విశేషంబుఁ ♦ గూర్పఁ దలఁచి
వనిత నొకతుక నిర్మించి♦తిని బ్రజలకుఁ
గలుగు నవయవములయందు ♦ లలిత మొద్ది
యగునొ యద్దానిఁ గైకొంటిఁ ♦ దగిన దనుచు. ౨౮ 1503

*క. అనుపమరూపగుణంబుల, నొనరిచితి నహల్య యనెడు♦నువిద; హాలమునాఁ
జను వైరూపము తద్భవ, మనఁ జనుగా హాల్య మనఁగ ♦ నతినింద్యమునూ!.

క. వనితకు దేనికి హాల్యం, బనఁబడు నింద్యంబు లేదొ ♦ యందుననే యా
ఘనవేణి యహాల్యయనం,గను గ్రాలెన్ నామమునను ♦ ఖ్యాతిన్ మిగులన్.

క. మనమున నీయది యెంచియొ, చను నీమె యహల్య యనఁగ♦సమయం దని పే
రును బెట్టినాఁడ నిట్లా,వనితామణి సృష్టి చేసి ♦ వమఁ డెవఁ డనుచున్. ౩౧

క. సురనాథా! చింతించితి, వరుసగ న త్తఱిని నీవు ♦ వనిత నెఱుఁగు; దా
తరుణిని స్థానబలంబున, పురందరా! భార్యగాఁగఁ ♦ బోలు నటంచున్. ౩౨

సీ. తలపోసితివి నీవు ♦ తరుణి నామెను నే మహాత్ముఁడో గౌతమా♦హ్వయమహర్షి
కిల్లడఁగా నుండ ♦ నేర్పఱచితిఁగాని బహువర్షములకు నా♦మహితచిత్తుఁ
డామె నాకర్పించె ♦ నాతనితపమును జక్క నెఱింగియే ♦ స్థైర్యమునను
నాయింట నుంచితిఁ ♦ బాయనినియతిచేఁ దపము నొనర్చి యు♦త్తపమునకును

తే. ఫలము గాంచెను గౌతముఁ ♦ డలరి యప్పు
డే నొసంగితిఁ గొనుమని ♦ యా నెలంత;
నంత నమ్మౌని యామెతో ♦ నర్హరీతిఁ
గ్రీడ సల్పుచునుండె నా♦రీమణి నిటు. ౩౩ 1508

చ. మునికిని భార్యగా నొసఁగ ♦ మోములు వెల్వెలఁ బోవఁగా నిరా
శను సుర లేగి; రంతఁ గ్రుధ ♦ స్వాంతమునం గని నీవు కామబా
ణనికరపీడితుండవయి ♦ నారిని బొందఁగఁ గోరి యమ్మునీ
శునియుటజంబుఁ జేరితివి ♦ చూచితి వాతరుణీలలామమున్. ౩౪ 1509

ఆ. చెలఁగునగ్నిహోత్ర♦శిఖవోలె నాతన్వి, యలరుచుండె; నంత ♦ నామె నీవు
మన్మథార్తిఁ గాంచి ♦ మన్యువు నొంది సా,ధ్వసమునొందునట్లు♦పల్కితపుడు.

క. మునిపతియు నిన్ను నాశ్రమ,మునఁ గనియెన్ దేవసంఘ♦ముఖ్యా! యంతన్
మనమునఁ దీవ్రక్రోధం,బును బొంది నితాంతతేజ♦మునఁ బొల్చుటచేన్. ౩౫

సీ. శపియించె నిన్ను నో♦శక్ర! దశాభాగవిపరీతభావంబు ♦ వెలయునిన్ను
గని; యేల నాదుప♦త్నిని బెదరించితో భయ మింతయును లేక ♦ పాకవైరి

* హాలం నామేహ వైరూపం హాల్యం తత్ప్రభవం భవేత్, యస్యా న్న విద్యతే హాల్యం తే నాహల్యేతి విశ్రుతా-అనిమా.

యకార్యకరణంబున ♦ నరులకుఁ జిక్కఁడు వీభావమే నీవు ♦ నిచటఁ జూపి
నది, సర్వమనుజుల♦యందుఁ బ్రవర్తిల్లఁ గలదు సందేహంబు ♦ గలుగ దిందు

తే. రాజదోషంబుచేతనె ♦ ప్రజలు చెడుదు
రింతె కాక యధర్మమా ♦ నిది ధరిత్రి
వృద్ధిఁ బొందును దలచూపి ♦ యిట్టి పాప
మునకు నెవ్వఁడు కర్తయొ ♦ జనుఁ డతండు. ౪౧ 1512

క. కను నర్థఫలంబును ద,క్కనయర్థము నిన్నుఁ బొందుఁ ♦ గేవలపాపం
బనఁ జను నిది; స్థాపరమై, తనరారుపదంబు నీకుఁ ♦ దక్కదు శక్రా!. ౪౨

క. మును నీవే యొనరించిన, ఘనమైన యధర్మయుక్తిఁ ♦ గలిగిన దిట్టే
పని; యేదే నొనరించినఁ, దనవారును దానిఫలము ♦ తప్పక శక్రా!. ౪౩ 1514

తే. నీకు శాపం బొసంగితి ♦ నేను నిట్టు
లనుచు గౌతముఁ డప్పుడే ♦ యమరనాథ!
నీకుఁ దెలిపెను; దరువాత ♦ నాకళత్ర
మును గనుంగొని నిందించు♦చును మునిపతి. ౪౪ 1515

క. తనతపము బల్మి నిట్లని,యెను దుర్ణయురాల జనుల ♦ కెలమిని బుట్టం
గను జేయుచారురూపం,బునఁ బ్రాయంబునను నీవు ♦ పొల్చుచు మిగులన్.

క. పురుషుల నాకర్షించుచుఁ, బరమవిలాసమున నాదు♦పావనగహనాం
తరమున నాశ్రమసన్నిధిఁ, బరఁగితి వట్లాట నీవు ♦ పాపమతివై. ౪౬ 1517

క. ఈపని నొనరించితి వో, హోపడఁతీ! చేతనత్వ ♦ మొయ్యనఁ జనఁగా
నేపగిదిఁ గదలకుండఁగఁ, జూపట్టనిరీతి నుండు ♦ క్షోణిన్ శిలగన్. ౪౭ 1518

ఆ. ఒంటరిగనె యుండు ♦ మోసి నీవు మనోజ్ఞ,రూపవతివి గాక ♦ రూప మిద్ధి
యఖిలప్రజలు పొంది ♦ యలరారుదురు గాక, సంశయంబు లేక♦చాన! ౪౮.

క. అనుపమరూపము దీనిం, గని విభ్రమ మొందనయ్యెఁ ♦ గాదే యటుగా
వున నిట్టులుండు మనఁగా, విని యాతన్వంగి సాధు♦వృత్తయె గానన్. ౪౯

చ. మునిపతి సాంత్వనోక్తితతి ♦ మోదము నొందఁగఁ జేసి మూర్ఖతన్
మునివర! యింద్రుఁ డిట్లు నను ♦ బూనిక ధర్షిత చేసెఁగాని న
మ్మనమునఁ గామ మూని యిది ♦ మంచి దటంచును గాదు కాన నో
యనుపమతేజ! నీవు కృప♦నందుట యుక్తముగాదె యంచనన్. ౫౦ 1521

చ. విని మునినాయకుండు పది♦వేలవిధంబుల నాత్మ నెంచి యి
ట్లనియె; మహోగ్రతేజుఁడు మ♦హారథుఁ డారవివంశమౌక్తికం
బనఁగఁ జెలంగి రాముఁడను ♦ నాహ్వయ మొప్పఁగ నొక్కరా జిలన్
జనిఁ గనుఁ గాననంబునకుఁ ♦ జానరో! యాతఁడు రాఁగలండునూ!. ౫౧

తే. బ్రాహ్మణప్రియమును జేయ ♦ వనజనయనుఁ
డై మహాబాహువై తగు♦నట్టి విష్ణు
వొందు మనుజాకృతిని నెప్పు ♦ డుపేద! నీవు
కనఁగలవో యమ్మహాత్ముని ♦ ననుపమాను. ౫౦౫ 1523

క. పావనమనీష వగుదువు, నీ వొనరిచి నట్టి పాప ♦ మీయది మాపం
గా వలఁతి యమ్మహాత్ముఁడే, యావిబుధార్చితుని బూజ ♦ నలరించి సతీ!. ౫౧

క. ననుఁ జేరఁగ రాఁగలవని, మునిపతియును మరలఁ బలికెఁ ♦ బూజ్యమతివై యై
ననుఁ గూడియుండఁ గల వని,యును బల్కి మునీంద్రుఁ డేగె♦నుటజంబునకున్.

సీ. ఆయహల్యయు మునీం♦ద్రాంగనయాటచేఁ గఠినతపంబును ♦ గాననమున
నట్లు వసించియే ♦ యనువున నొనరించె; నీదుసంగతిచేత ♦ నెలకొను గురు
పాపయుక్తిని శిలా♦రూపంబుఁ దా నొంది యట్లు సద్వ్రతమున♦నామెయుండె;
నదియాదిగాఁ బ్రజ ♦ లనుపమలావణ్యమున నుల్లసిల్లిరి ♦ మునిపతి గురు

తే. శాప మొసఁగిన తర్వాత ♦ సర్వవార్త
లవని వ్యాపించె నీచేసి♦నట్టి యఘము
సంస్మరింపుము సురనాథ! ♦ స్వాంతమందు
దాన శత్రువు గ్రహియించెఁ ♦ బూని యిట్లు. ౫౫౫ 1526

క. ఇతరంబగు హేతువ దె,వ్వితమునఁ గా దిద్ది నిజము ♦ వృత్రారీ! నీ
వు తగన్ వైష్ణవమఖమును, మతివిభవము పేర్మిఁ జేయు ♦ మహితనియతిచేన్.

క. పరిశుద్ధమనస్కుఁడవై, మరలన్ ద్రిదివంబుఁ జేరి ♦ మహితవిభూతిం
బరఁగంగ లావు పెనుసం,గరమున నీపుత్రకుండు ♦ గనఁడు మరణమున్. ౫౭

చ. మనుమని గొంచు నార్యకుఁడు ♦ మాట్పుఱచెన్ జలరాశిలోన నా
విని సురనాయకుం డపుడు ♦ విష్ణుని బ్రీతిలఁ జేయు సధ్వరం
బును విధి నాచరించి సుర♦పుంగవధామము నొంది పూర్వరీ
తిని దివిజావళిన్ మనిచెఁ ♦ దేజము వెల్గుచునుండ నేపునన్. ౫౮౫ 1529

ఆ. ఇద్ది యింద్రజిత్తు ♦ నేపుఁ దెల్పెడుగాథ
చక్కఁ దెల్పినాఁడ ♦ క్ష్మాపతీంద్ర!
కారణమున దీనఁ ♦ గ్రతుభుగ్విభుం డని
నోడఁ జేయఁ బడియె ♦ చూడు రామ!. ౫౯ 1530

క. ఒరులను బల్కఁగ నేటికి, సురపతిగతి యిట్టులయ్యెఁ ♦ జుము నా విని య
చ్చెరు విది యని రాఘవు లి,ద్వరు పల్కిరి; దనుజవాన♦రులు మునిపల్కన్.

సీ. విని యద్భుతం బిది ♦ యని రంత నవ్విభీషణుఁడు శ్రీరాముపా♦ర్శ్వముననుండి
యిట్లని పల్కె; భూ♦మీశ! యాశ్చర్యము గల్గింపఁ జాలిన ♦ గాథ యతిపు
రాతన మిది యిద్దు ♦ చేతస్సునం గడుఁ బొదలునట్లుగ నయ్యె ♦ బుధవినుతుఁడు
మునియగస్త్యుఁడు చక్క ♦ వినిపించె నే నిది కనులారఁ జూచితి ♦ వినితి నిష్ఠ

తే. రామ! యీరీతి నాయన్న ♦ రావణుండు
లోకకంటకుఁడుగఁ బుట్టి ♦ వీఁక మెఱయ
నతనికొడు కట్టిఁడయ్యె దే♦వాధిపతిని
గెలిచె నన [1]మానిపతియును ♦ బలుక మానె. ౬౩౪ 1532

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

—రావణుఁడు కార్తవీర్యుని జయింప మాహిష్మతీనగరంబున కరుగుట.—

చ. గురుతర తేజుఁడై క్షితిప♦కుంజరుఁడై తగు రాఘవేంద్రుఁ డ
బ్బురపడి యాయగస్త్యముని♦భూపతికిం బ్రణమిల్లి యిట్లనున్
మరల; మహాత్మ! క్రూరుఁడయి ♦ మానుషభక్షకవర్యుఁడై నిరం
తరపరహింసకుండు నయి ♦ ధాత్రిఁ జెఱంగిన రావణుం డొగిన్. ౧౪ 1533

చ. ధరణిఁ జరింప నత్తఱిని ♦ ధాత్రిసురోత్తమ! లోకజాలముల్
విరహితశూరసంఘములు ♦ విచ్యుతధర్మములై యడంగెనో
[2]ధరణిపుఁడేని క్షత్రియవ♦తంసకుఁడేని సెబాసు రావణా
సుగు నని దాఁకి నిల్వఁ గల♦శూరుఁడు గల్గఁ డొకో వచింపుమా. ౩౪ 1534

ఆ. అట్లు లేకయున్న ♦ హతవీర్యులై రాజు,లెల్ల నడఁగినారొ ♦ యెంతో మించు
నట్టి యస్త్రవితతు ♦ లా రాజులను విడి, యరిగె నొక్కొ యెచటి♦కైన మాని!.

క. ఏటికి ధరణీశులు త,ద్ధాటికి నిల్వంగ లేక ♦ తా రణజయమే
మాటికి మాటికిఁ బొందిరొ, తేటగ నెఱిఁగింపు మౌని♦తిలకా! యనినన్. ౪

చ. విని రఘువర్యువాక్యమును ♦ విప్రమునీంద్రుఁడు సుస్మితంబు మో
మునఁ దొలకాడ బ్రహ్మ మును ♦ భూతవిభుం గని పల్కినట్టు లి
ట్లనియెను: రాజసత్తమ! మ♦హాత్మ! ధరేంద్రుల నిట్లు లేఁచుచున్
దనుజవిభుండు రావణుఁడు ♦ తాఁ జరియించె ధరాతలంబునన్. ౬ 1537

క. తిరుగుచు నివ్విధి నొకతఱి, సురపురతుల్యప్రభావ♦శోభిత యగుచున్
బరఁగెడు మాహిష్మతియను, పురిఁ జేరెన్ దానిచుట్టు♦పొలుపు మెఱయఁగన్.

క. హుతవహుఁడే ప్రాకారా,కృతిగా నలరారు నెపుడ♦హీనరుచులతో;
క్షితిపతి ప్రతాపగరిమన్, హుతభుక్తుల్యుండు గాఁగ ♦ నొప్పుచునుండున్.

సీ. [3]ఆపురంబున నాయ♦కానలకుండంబునందు నెప్పుడును వి♦హార మొప్పఁ
గాఁ జేయు నర్జున♦ఖ్యాతాగ్ని యలరాఁగ; నతఁడు హైహయులవం♦శాభరణము

---

1 ఇత్యుక్త్వా విరరామ సా ఽగస్త్యః కుంభసంభవః-అనిమూ. 2 రాజానో రాజమాత్రో వా కిం తదా నాత్ర కశ్చన-అనిమూ. రాజా వా రాజమాత్రో వా అక్షత్రియోపి ప్రభుర్వా కశ్చన నాసీత్-అనివ్యాఖ్య. 3 అర్జునో నామ యత్రాగ్నిః శ్శరకుండేశయ స్సదా-అనిమూ.

బలశాలియు నగుచు ♦ భాసిల్లు నేదివసంబున దానవ♦స్వామి యుద్ధ
కాంక్షతోఁ బురి నరి♦కట్టఁగాఁ బోయెనో యాదివసంబున♦యందె రాజు

తే. నర్మదామలజలకేళి ♦ నారిమణులఁ
గూడి చేయంగ నరిగె నె♦క్కొనుకుతూహ
లమున; రావణుఁ డంతట ♦ సమరయుద్ధ
కాంక్షతో రాజు లేఁడు ని♦క్కముగ ననుచు. ౧౦ 1540

క. విని యాతనిమంత్రులనుం, గని యిట్లని ప్రశ్నచేసె ♦ క్ష్మాపతియగు న
ర్జునుఁ డెచ్చట నున్నాఁ డా,తనికిన్ వేగముగఁ జెప్పఁ ♦ దగు నానుడులన్.

చ. దనుజవిభుండ రావణుఁడ ♦ త్వద్ధరణీశునితోడ సంగరం
బును గడుఁ జేయుకాంక్ష బల♦ముల్ గొలువంగను వచ్చినాఁడ నా
మనమునఁ గల్గుకోరికను ♦ క్ష్మాపతి కున్నది యున్నయట్లు మీ
రనుమతిఁ జెప్పుఁ డన్న విహి♦తాత్ములు పండితులైన వారొగిన్. ౧౨ 1542

చ. సురరిపునాథ! యిత్తఱిని ♦ క్షోణివిభుం డగునర్జునుండు పూ
ర్వగమున లేఁడు; నాఁగ నిటు ♦ పౌరులవాక్యము నాలకించి భూ
వరుఁడు స్థలాంతరమ్మునకుఁ ♦ బాఱె నటం చెద నిశ్చయించి య
ప్పురమును బాసి యాతుహిన♦భూధ్రసమానము వింధ్యశైలమున్. ౧౩

సీ. కాంచె నయ్యది మహా♦ఘనమట్లు వ్యాపించి భూమి బ్రద్దలుచేసి ♦ పోల వెలికి
వెడలివచ్చినయట్లు ♦ విలసిల్లి యంబరంబును దాఁకుచున్నట్టి ♦ పోల్కి బెరిఁగి
యుండఁగా నారావ♦ణుండు కన్గొనియె; నయ్యద్రివరంబు స♦హస్రశిఖర
సంయుతంబయి హరి♦సంభ్రాంతకందరం బగుచుఁ బైనుండి య♦హార్యగతిని

తే. గ్రిందఁ బడు శీతలాంభస్సు♦లం దగంగ, నట్టహాసం బొనర్చెడు ♦ నట్టు లొప్ప
నమరదానవగంధర్వ ♦ లచ్చరలును, గిన్నరులు స్వేచ్ఛమీఱంగఁ ♦ గేళి సల్ప.

క. సురపురమో యన నొప్పుచు, నరుదగు నత్యుచ్ఛ్రియమున ♦ నలరారుచు ని
ర్ఝరరీతిఁ బాఱునదులన్, బరఁగెడు *స్ఫాటికజలంబు ♦ భాసిల్లంగన్. ౧౪ 1545

క. చలియించునాలుకల ను,జ్జ్వలరీతిఁ జెలంగు భోగ♦వారంబులతో
నలరారు ననంతుఁడు నా, విలసిల్లుచు నగ్గిరియును ♦ వేడుక నించెన్. ౧౫

తే. అంబరమ్మును దాఁకంగ ♦ నట్లు పెరిఁగి
దరులపిండులు వెలయంగ ♦ గిరివరేణ్య
మచట హిమగిరితుల్యమై ♦ యక్షివితతిఁ
జల్లఁగాఁ జేయఁ జూచుచు ♦ నుల్ల మలర. ౧౬ 1547

క. దానికిఁ జెంగట నర్మద, నా నలగుచుఁ బశ్చిమాబ్ధి♦నాథునిఁ గలయం
దా నరుగు నేటిఁ గనియెన్, దానవనాథుండు మది ము♦దంబునఁ బొదలన్.

* స్ఫాటికప్రతిమం జలమ్-అనిమూ.

క. చలదుత్పలదళముల ని,ర్మలజలముల, మహిమతతి[1] చ♦మరమృగములు భీ
తిలఁ జేయుసింహసముదయ,ములుపులులునుహస్తిపూగ♦ములు ఋక్షములున్,

తే. దప్పిగొని యెండ వేఁడికిఁ ♦ దాళలేక
యట్టె మడుగులలోఁ బడి ♦ యటునిటు పొర
లాడ జలములు వెలికేగఁ ♦ జూడఁబడుచు
నురుగుగములఁ గోపించిన ♦ కరణిఁ బొలిచి. ౨౦ 1550

తే. చక్రవాకకారండహం♦సముల మఱియు
వారికుక్కుటముల మత్త♦సారసముల
నెల్లెడల నావృతంబయి ♦ యెసఁగుదాని
వికచతరుకృతశేఖర♦వితతిఁ దాల్చి. ౨౧ 1551

సీ. చక్రవాకద్వయ♦స్తనములఁ జెలువొంది పులినసుశ్రోణియై ♦ పొలుపు గాంచి
హంసాళిమేఖల♦యై తనరారుచు సుమరేణులిప్తాంగ ♦ యమర నెసఁగి
యనుపమఫేనమ♦యాంశుక మొప్పార సలిలావగాహసం♦స్పర్శ మొప్పు
నుత్పలరుచిరేక్ష♦ణోజ్జ్వలవక్త్రయై యలరారునర్మదా♦ఖ్యను సరిల్ల

తే లామఁ గన్గొని చారువి♦లాస మొప్పఁ
బుష్పకము డిగ్గి మదికెక్కు ♦ పూవుఁబోఁడిఁ
జేరువిధమునఁ జెంతకుఁ ♦ జేరి దాని
భూరిసుమశోభితంబగు ♦ పులినమందు. ౨౨ 1552

చ. దనుజవిభుం డమాత్యులును ♦ దానును జల్లఁగఁ గూరుచుండి ప్రా
దిని యిది గంగయే యనుచు ♦ దివ్యతరంబుగ సంస్తుతించి దా
ని నెలమిఁ గాంచినందులకు ♦ నిత్యముదంబును బొందె; నంత మో
మునను బ్రహాసమొప్ప నను♦మోదము నొందెడుమంత్రిముఖ్యులన్. ౨౩

క. మారీచాహ్వయు శుకునిన్, సారణుఁ గని యిట్లు పలికెఁ ♦ జంచద్రశ్మి
స్ఫారమునఁ గాంచనంబుగ, ధారణితల మెల్లఁ జేసి ♦ తా నదృశుఁడై.

తే. తీక్ష్ణతాపకరుండయి ♦ తిగ్మరశ్మి
యంబరంబున నడిమిదా♦నంశ మొందె;
[2]నేను నిటఁ గూరుచుండుట ♦ దా నెఱింగి
చంద్రువలెఁ జల్లనైనాఁడు ♦ సచివులార!. ౨౫ 1555

క. వినుఁ డీనర్మదఁ గలజీ,వనముల శీతలము పుష్ప♦హారసుగంధం
బును గల్గి శ్రమము వాపుచు, ననిలుఁడు నాభీతిచేత ♦ నల్లనవీచున్. ౨౬

1 మహిషైశ్చమరైస్సింహైః-అనియు. 2 మా మాసీనం విదిత్వేహ చంద్రాయతి దివాకరః-అనియు.

క. ఈనర్మద తటినీమణి, జానగుప్రీత్యతిశయంబు ♦ సమకూర్చుచు సం
లీనఝషపత్రివీచుల,చే నాత్మభయంబుగన్న ♦ స్త్రీవలె నలరెన్. ౩౦౫ 1556

*చ. అనిమొన నింద్రతుల్యసక♦లావనినాథుల శస్త్రసంతతిన్
దనువులు సవ్రణంబులయి ♦ తాపము నొందఁగ దివ్యచారుచం
దనరసయుక్తి భంగిఁ గడు♦నల్లను దోఁగితి రట్టు లౌట మీ
రనుపమనర్మదాజలము♦లందు సుఖంబుగ స్నాన మాడుఁడీ!. ౩౧౫ 1557

క. శర్మద నిరతమ్మగునీ, నర్మద పారంబులేని ♦ నానావిధ దు
ష్కర్మధ్వంసిని గావున, నిర్మలమతి స్నాన మిందు ♦ నిశ్చలభక్తిన్.౩౨ 1558

క. ఒనరింపుఁడు గురుతరపద్మనికరములు మోములందుఁ ♦ దనరఁగ మదముం
గని యొప్పునాగములు గం,గను గాంచినయంత దిగెడు♦కరణిని మీరున్.౩౨౫

ఆ. దీనఁ గ్రుంకులిడుచుఁ ♦ దీవ్రపాపంబులఁ, బాపుకొనుఁడు; నేను ♦ భవ్యపులిన
మందు నిచ్చట శర♦దిందుసమంబుగ, నలరుతావునందు ♦ నర్హరీతి. ౩౩౫ 1560

క. సురుచిరపుష్పోత్కరములఁ, బరమేశుఁ గపర్ది సకల♦భావవిదుని శం
కరుఁ బూజించెద మెల్లఁగ;, వరభక్తి నటన్న దనుజ♦వల్లభుపలుకుల్.౩౪ 1561

తే. వినినయప్పుడె సారణుం♦డును శుకుండు
వాహినీనాయకుండును ♦ వరుసమీఱ
నామహోదరధూమ్రాక్షు ♦ లధికభక్తి
నర్మదానది మున్గిరి ♦ శర్మద యని. ౩౫ 1562

చ. దనుజగజేంద్రసంక్షుభిత♦దారుణరూపము గల్గు నాలస
ద్ఘననది వామనాంజనము♦ఖంబులు దిగ్గజముల్ సురాపగం
గని యవలీలఁ జొచ్చునటు ♦ గాఢరయంబున మున్గి; రంతటన్
దనుజులు నందుఁ గ్రుంకి బల♦దర్పము లుల్లసిలంగ నయ్యెడన్. ౩౬ 1563

ఆ. వెడలి వచ్చి దనుజ♦విభుని బూజకును గా,వలసినట్టి పుష్ప♦ములను దెచ్చి;
రంత హృద్యమగుచు ♦ నతినిర్మలమ్మగు, నభ్రకాంతి నలరు♦నట్టిచోట. ౩౭

క. వరసుమములు క్షణముననే, ధరాధరమురీతి నిల్పఁ♦దగియెను బుష్పో
త్కరమయగిరి యిది యనఁ గ,ర్బురు లివ్విధిఁబుష్పములను♦బ్రోగుగ నెఱపన్.

చ. అమరవిరోధినాయకుఁ డ♦హార్యబలోద్ధతుఁ డంత నర్మదా
ఖ్యమహితసన్నదీమణిని ♦ గాఢతరంబగుప్రీతిఁ గ్రుంకె నా
యమరతరంగిణిం జెలఁగు ♦ నగ్గజరాజము నట్టు; లంత ని
ర్గమయిన భక్తి లేచి విధి♦గా జపియింపఁగ నొప్పుమంత్రముల్. ౩౯౫

తే. వరుస జపియించి దరిఁజేర ♦ వచ్చి నిల్చి
యార్ద్రవస్త్రంబు విడిచి ధౌ♦తామలాంబ

* దంపసస్య రసేసేఽ రుధరేణ సముక్షితాః-అనిమూ.

రమును ధరియించియున్న యా♦రాక్షసపతిఁ
గాంచి దోసిలు లొగ్గి రా♦క్షసులు నిల్చి. ౮౧ 1567

క. కొలిచిరి తద్గతమానస,ములఁ దనువును దాల్చినట్టి ♦ భూధరములు నా
లలిఁ బాడుచు నాడుచు దో,ర్బలములు గనఁబడఁగ నిల్వఁ♦బడి రత్తఱినిన్.

ఉ. [దానవనాయకుం డపుడు ♦ దర్పకశాత్రవలింగవర్యమున్
మానస మోద ముప్పతిల ♦ మాటికి మాటికి సన్నుతించుచున్
దాను సుగంధపుష్పసము♦దాయములన్ బలిధూపదీపసం
తానములన్ సువాద్యనిన♦దంబుల నెంతయుఁ బూజచేయుచున్. ౮౩ 1569

తే. వలసినపుడు ఘృతక్షీర♦ములఁ బెరుఁగున
సిద్ధజలములఁ దగ నభి♦షేక మొప్పఁ
జేసి కౌశేయము లిడి సం♦సిద్ధనామ
శతకమున సంస్తుతించి వి♦శాలభక్తి. ౮౪ 1570

సీ. పూజించె నప్పు డా♦భూతేశలింగంబు బహురత్నభూషణ♦భవ్యమగుచు
నలరారె; నాలింగ ♦ మనుపమప్రీతిచేఁ బూజించి కార్యంబుఁ ♦ బూను భక్తు
నకుఁ గార్యసిద్ధిఁ ద♦ప్పక యిచ్చుచుండును; విధిగఁ బూజింపక ♦ స్వేచ్ఛఁ బూన్కిఁ
బూజింపఁగా మృత్యు♦వును దెచ్చి పెట్టును దుర్మతియయి యెప్డు♦తోఁచినట్లు
తే. రావణుఁడు పూజచేయునో ♦ పావనమతు
లగు మహాత్ములు దేవత ♦ లాక్షణంబ
యతని స్మృతిఁ గోరుదురు రావ♦ణాసురుండు
మత్తుఁడై విధి నెడఁబాసి ♦ యుత్తఱి నట. ౮౫ 1571

క. తనకుం దోఁచినయట్టులు, ఘనమూర్తిని బూజచేసెఁ;] ♦ గదలు నెచటి కా
దనుజుఁడు వెంటనె వరశాం,చనలింగము భక్తిఁ గొనుచుఁ ♦ జను నటుగానన్.

ఆ. ఇసుకనడుమను శ్రీపార్వ♦తీశులింగ
మొప్పునట్లుగ స్థాపించి ♦ యప్పు డమలు
చందనంబునఁ బరిమళ♦సాంద్రకుసుమ
ముల సమర్పించె నప్డు ని♦స్తులసుభక్తి. ౯౦ 1573

ఉ. అంతట సజ్జనార్తిహరు ♦ నవ్యయు భవున్ హరు శంకరున్ సురా
క్రాంతపదాబ్జు బద్మరిపు♦ఖండకృతాభరణాభిరాము దు
ర్దాంతసురారిగర్వహరు ♦ రమ్యగిరీంద్రనివాసు సర్వలో
కాంతకుఁ బూజచేసి తన♦హస్తములం దమిఁ జాఁపి మ్రొక్కెడిన్. ౯౧

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

౩౨ - వ సర్గము.

-ఇఇ కార్తవీర్యుఁడు రావణుని జయించి పురంబునకుం గొనిపోవుట. ఇఇ-

చ. సురరిపునాథుఁ డెచ్చటను ♦ శుభ్రసురీచివిభూషణుఁ డ్మహే
శ్వరుఁ గొనియాడుచుఁ మిగులు ♦ భక్తిని బూజలఁ దన్పుచుఁ దమిఁ
హర! హర! పార్వతీరమణ! ♦ యంచు స్మరించుచునుండె, నంత నా
ధరణికి దూరమందుఁ బ్రభు♦తల్లజుఁడై జయశాలివర్యుఁడై. ౧౫ 1575

సీ. మాహిష్మతీపుర♦మండనవాసియై యర్జునుం డనఁబడు ♦ నాహ్వయమునఁ
దనరుచుండెడి రాజు♦తరుణీమణులఁ గూడి నర్మదాజలముల ♦ నలినవిలసి
తంబులఁ గేళిని♦తాంత మోదంబునఁ జేయుచుఁ జట్టును ♦ స్త్రీలు నడుమఁ
దానును నిలిచి ని♦స్తంద్రవిహారంబు సలుపఁగ రేణుకా♦సమితినడుమ

తే. నలరుకుంజరపతియట్లు ♦ వెలయుచుండి
తనదు వేయికరంబుల ♦ తత్త్వబలము
నెఱుఁగఁగాఁ గోరి యడ్డంబు ♦ చఱచి దాని
నడ్డగించెను నర్మద ♦ యతిరయంబు. ౧౬ 1576

తే. కార్తవీర్యునిదోస్సమా♦క్రాంత యగుచుఁ
బడమరకు నేగఁ జాలక ♦ పావనజల
మప్పు డొడ్డుల ముంచుచుఁ ♦ జప్పుడులను
గలుగఁ జేయుచుఁ దూర్పుగాఁ ♦ గలఁగి పాఱె. ౧౭ 1577

చ. చెలఁగెడుమీనన క్రముల♦చేతను దర్భలచే సుమాళిచే
వెలయుచు నానదీసలిల♦వేగము వృష్టినిగుప్పుకాలను
ట్లలరె; నదీరయంబదియు ♦ నర్జునుఁ జేపున వెన్కకంపి న
ట్టులు దను జేంద్రుపూజకుఁ గ♦డుంగడుఁ గూర్చినపుష్పసంతతిఁ. ౧౮ 1578

ఆ. ఒక్కసారి ముంచె; ♦ నుద్ధతుఁడగు రావ,ణాసురుండు పూజ♦యర్థమాత్ర
మాటయును దలంప ♦ కానియమంబును, వదలి యిద్ది యేల ? ♦ వచ్చె నిటకు.

క. అని కాంతయైన నర్మదఁ, గనియెం బ్రతికూలయగుచుఁ ♦ గన్పడుప్రియనుం
గనినట్లు; పిదపఁ బశ్చిమ,మును గనఁగఁ జలధిపూర♦ముగఁ గన్పడుచుఁ. ౧౯

క. వరుసఁ వృద్ధిం గాంచుచుఁ, దరంగిణీవేగ మద్ది ♦ తాఁ దూర్పునకుఁ
బరుగిడుచుండఁగఁ గనె; నా, తరుణంబున దెసలకుం బ♦తత్త్రులు పరువఁ.

ఆ. ఒగి స్వభావమైన ♦ యుపరమమును బొంది, నిర్వికారయైన ♦ నెలఁత పోల్కి
నలరు నదిని గాంచె ♦ నారావణుం; డంత, శుకుని సారణునిని ♦ బ్రకటదృష్టి.

క. *కని దక్షకరాంగుళిచే,తను శబ్దము కలుగునట్లు ♦ తాఁ బిల్చి రయం
బున నిట్లు తూర్పుదెసకుం, జను కారణ మేమొ తెలియఁ♦జను నను నూహాల్.

---

* సవ్యేతరకరాంగుళ్యా-అనిమూ.

క. కనఁబడఁగ నాజ్ఞఁ జేసెను; దనుజులు సోదరులు వారు ♦ దర్పసమగ్రుల్
ఘనపథమునఁ జరియింపం,గను జాలినవారు మిగుల♦గర్వగ్రంథుల్. ౧౧
క. పరుగెత్తిరి పడమరదెసఁ, బరికింపఁగ యోజనార్ధ♦పర్యంతము ని
ర్భర తేజంబునఁ జని యటఁ, దరుణీసంయుతుని గేళిఁ ♦ దనరెడువానిన్. ౧౨
క. నరపతివర్యుని విభుఁ గాం,చిరి; సాలమహీరుహంబు ♦ చెన్నునఁ దగి యా
ధరణీపతిపాథస్సులఁ, బరికీర్ణశిరోజుఁ డగుచు ♦ భామాయుతుఁడై. ౧౩
సీ. మదనునాకారంబు♦మాడ్కి దేహంబొప్పఁగా మదరక్తాంత♦కమ్రనయనుఁ
డగుచుఁ దరంగిణి ♦ నాయుతబాహుసహస్రంబునం బూని ♦ యడ్డగించి
యరిమర్దనత్వంబు ♦ నగపడఁ బాదసహస్రంబునన్ క్షోణి ♦ నావరించు
శైలంబుపోలికఁ ♦ జానలు నూత్నయౌవనముల రాజిల్లు♦వారు వేయి
తే. మంది తనచుట్టునుండంగ ♦ మదసమగ్ర
మగుకరేణుసహస్రంబు ♦ తగఁ జెలంగు
హస్తినాయకుఁ బోలి చె♦ల్వమరుచుండ
వారివిహరణలోలుఁడై ♦ వఱలుచుండ. ౧౪ 1587
క. మనమున కత్యాశ్చర్యం,బును గల్గఁగఁ జేయు నతని ♦ బొడఁగని దనుజేం
ద్రునిచారులు శుకసారణు, లనూనగతిమీఱ వచ్చి ♦ యావృత్తంబున్. ౧౫
క. తెలుపఁగఁ బూనిరి విభునకుఁ; గలఁ డొక్కఁడు భూరిసాల♦కాయుండు నదీ
జలములఁ బోనీయక తా, నిలిపెను దోశ్శక్తిఁ గేళి ♦ నెలఁతలఁ దేల్పన్. ౧౬
తే. అతనిబాహుసహస్రరు♦ద్ధాంబువగుచు
నదియుఁ గడలియుద్గారసం♦శతిసమాన
భూరిఫేనంబులన్ దాను ♦ బుట్టునట్టు
చేయుచున్నది దానవ♦శేఖర! యని. ౧౭ 1590
క. పలికెడుశుకసారణులన్, బలాళనేశుండు గార♦వమ్మునఁ గని భూ
పలలామఁ డర్జునుండే, తలఁపఁగ నీతం డటంచుఁ ♦ దలపోసి మదిన్. ౧౮
ఆ. శివునియర్చనంబు ♦ చేయుట చాలించి, యుద్ధలాలసుఁడయి ♦ యురుజవమున
నరుగు నతని కెదుట ♦ నతిచండవాయువు, విసరె ధూళిగ్రమ్మ♦వెస నఱచుచు.
క. జలదంబులు రక్తాంభ,స్సులతోడం గూడి యష్ఠ ♦ సురవైరిని భీ
తిలఁ జేయ నార్చె నొక్కటఁ; బలాళనేంద్రుండు యుద్ధ♦వాంఛ మిగులఁగన్.
తే. తనకుఁ బ్రియమంత్రులగుమహో♦దరుఁడు శుకుఁడు
సారణుండు మహాపార్శ్వ♦సంజ్ఞుఁ డట్లె
ధూమ్రనయనుండు వెంట రాఁ ♦ దోయపూర
మెచటఁ బుట్టెనో యచ్చటి ♦ కేగెఁ గడఁక. ౨౨ 1594
క. త్వరగనె బలవంతుండగు, సురవైరివిభుండు పోయి ♦ శుంభద్ధ్రదమున్
బరికీర్ణజలముఁ గాంచెను, శరీరపుంజనమునకు ♦ సాంద్రద్యుతులన్. ౨౩

క. తనరారుచుండ నయ్యెడ, వనితాసంయుతు గరేణు♦వారయుతంబౌ
ఘనగజమనఁదగువానిని, మనుజేంద్రుని గార్తవీర్య ♦ మహితవిలాసున్. ౨౪

చ. కనుఁగొని రాక్షసప్రభువు ♦ గాఢరుడుగ్రతరాక్షిజాలుఁడై
తనబలగర్వదర్పముల ♦ దన్యుమహీపతి యెట్టివాఁడో క
న్గొనకయె రాజమంత్రులను ♦ గూర్చి వచించె గభీరవాక్యులన్;
చనుఁ డిదె మంత్రులార! నృప♦సత్తమునిం గని చెప్పుఁ డివ్విధిన్. ౨౬ 1597

చ సమరముఁ గోరి రావణుఁడు ♦ చయ్యన వచ్చె నటంచు, నన్న నా
యమరవిరోధివాక్యు విని ♦ యర్జును మంత్రులు సంగరార్హబా
ణములను దాల్చి యోదనుజ♦నాయక! రావణ! మేలు మేలు యు
ద్ధమునకు నర్హకాలము ని♦తాంతము లెక్కడి వచ్చినావు సూ!. ౨౭ 1598

సీ. ఎవ్వఁడు మత్తు స్త్రీ♦వృతు యుద్ధమునకు రమ్మని పిల్చునో యట్టి♦యధము నుర్వి
సత్పురుషులు గాంచి ♦ సతతంబు భ్రూణహత్యను జేసినట్లుగాఁ♦దలఁచుచుంద్రు
వనితాయుతుండయి ♦ వారి కేళిం దేలువాని నర్జును నెట్లు ♦ బవరమునకుఁ
బిలిచెద వీవు మ♦త్తిలి యీఁడునేన్గుల నడుమ రాజిలుహాస్తి♦నాథుఁ బెద్ద

ఆ. పులి రణంబు చేయఁ ♦ బిలిచెడురీతిగా;, నోదశాస్య! సైఁప ♦ నొప్పు నిపుడు
రాత్రి యెట్లొ గడపు ♦ రణసముల్లాసంబు, గలుగునేని రేపు♦క్ష్మాపతీంద్రు

క. అనిచేయం బిల్వుము; నెమ్మనమున యుద్ధాతురంబు ♦ మైకొను నేనిన్
దనుజేంద్ర! మమ్ముఁ జంపియె, చనఁగల వాయర్జునాఖ్య♦సన్నిధి కనినన్.

క. దనుజేంద్రునిమంత్రులు చ,య్యన నర్జునుమంత్రివరుల ♦ నయ్యెదనున మా
ర్కొని కొందఱఁ గొట్టిరి నె,క్కొనునాఁకలిఁ బూన్కిఁదినిరి♦కొందఱఁ బెలుచన్.

*తే. హలహలాశబ్ద ముదయించె ♦ నంతలోనఁ
దత్తటంబున నర్జున♦ధరణివిభుని
యనుచరులు రావణునిమంత్రు♦లను గడిమిని
దాఁకి రంతటఁ దుములయు♦ద్ధంబు చెల్లె. ౩౪ 1602

క. శరతోమరత్రిశూలో,త్కరముల శూలముల వజ్ర♦కాండంబులఁ గ
ర్బురపతిమంత్రులఁ జెండుచుఁ, ద్వరపడి పై దుమికి రయ్యె♦వసరమునందున్.

క. మనుజేంద్రయోధవేగం, బనూనరీతిం జెలంగె ♦ నతిభయదంబై
కన నక్రమీనమకరం, బనుపమమునునైన యబ్ధి♦యాఘోషము నాన్. ౩౬

ఆ. అసురవర్యమంత్రు♦లగు ప్రహస్తుఁడు శుక
సారణు లొగి రాజ♦సైన్యములను
దేజములను గాల్చి ♦ దీపించి; రీవిధి
నసురపతి యమాత్యు ♦ లార్భటించి. ౩౭ 1605

* తతో హలహలాశబ్దః-అనిమూ.

క. బలములఁదనుముటవిక్రమ,ములఁబొల్చుట ద్వారమందుఁ♦బోలుచుభటులొగిన్
సలిలక్రీడాతురుఁడౌ, నిలేశునకుఁ దెల్పి, రంత ♦ నీ రణవార్తల్. ౩౯ 1606
క. విని భయపడకుఁడు మీరని, వనితలకుం జెప్పి తటిని♦వారి వెడలి గం
గను గ్రుంకి వెడలునంజన, మును హస్తివిధంబు తోఁప ♦ నాసమయమునన్.
చ. కనఁగ భయంకరంబయిన ♦ క్రౌర్యముతోఁ గనులెంతొ యెఱ్ఱనై
తనరఁగ నగ్నినానలుఁడు ♦ దాగుణలోకలయాగ్నిరీతి నొ
య్యన భయదార్చులన్ వెలసె; ♦ నప్పుడె హేమమయాంగదుండు న
జ్జనసుతుఁ డర్జునుండు గదఁ ♦ జండకరంబునఁ బట్టి యేత్తెఱన్. ౪౧ 1608
క. పరుగిడె దనుజులఁ జెండఁగ, నరుణాంశుం డంధకార ♦ మడఁపఁ గవియు న
ట్లురవడిఁ; *గరవిక్షేపమె, కరణంబుగ నలరు తీవ్ర♦గద మెఱయంగన్. ౪౨
క. గారుడవేగం బొప్పఁగ, నారవమతి భీకరముగ ♦ నఖిలదిశలనుం
బారావారరవంబన, జోరన వ్యాపింప దుమికెఁ ♦ బొంగుచు నంతన్. ౪౩
క. నరపతి చనుమార్గంబును, నరికట్టి సరోజమిత్రు♦నధ్వము వింధ్యా
ఖ్య రహిం బొల్చెడు గిరివలెఁ, గరమున ముసలంబు గ్రాలఁ♦గా భీకరుఁడై.
క. అనిమొన నకంప్యుఁడై యొ,ప్పిన యాభటనాయకుండు ♦ పృథుతరబలుఁ డం
చు నుతులఁ గన్నప్రహస్తుఁడు, మనుజేంద్రుని యెదుటనిల్చె♦మండుచు నలుకన్.
సీ. మదమున నిక్కుచు ♦ మార్గ్గగు బెదరంగ నొప్పు ప్రహస్తుఁ డ♦త్యుగ్రుఁడగుచు
లోహనిబద్ధమై ♦ యూహింపఁగాఁ గాలదండాకృతిని బొల్చి ♦ బెండుపడని
శక్తిని దగిన ము♦సలమును ద్రిప్పుచు గార్తవీర్యునిసువ♦క్షంబుఁ జక్క
గుఱితించి వైచెను ♦ క్రోధ ముట్టిపడంగ; నంతఁబోవక యార్చె♦నతిభయంక
తే. రముగ మేఘంబుకరణి న♦య్యమలసాధ
నాగ్రమందు నశోకపు♦ష్పాళి యట్టు
లగ్ని యునయించె సురరిపుఁ ♦ డద్ది విసరు
తఱిని వైరిని దహియింపఁ ♦ దలఁచె నన్నఁగ. ౪౬ 1613
ఉ. అత్తఱిఁ గార్తవీర్యమను♦జాధిపుఁ డాముసలంబు రాఁగ న
త్యుత్తమబుద్ధినైపుణము ♦ నొప్పఁగఁ గన్పడ దానిఁ జెండెఁ జే
నత్తిన భీతికృద్గద న♦హార్యపరాక్రమశాలి గాన; ని
ట్లత్తఱి దానిఁ బోనడఁచి ♦ హైహయవీరుఁడు సత్వరంబుగన్. ౪౭ 1614
క. పెనుగద గిరగిరఁ ద్రిప్పుచుఁ, దనవేయికరంబులందుఁ ♦ దగున ట్లది యొ
క్కనిమేషమునం దిరుగఁగ, దనుజేంద్రునిపైకి దుమికె ♦ దారుణభంగిన్. ౪౮
చ. చని జవమొప్ప నాగదను ♦ శత్రువు నొంపఁగ వజ్రివజ్రతా
డనమున శబ్దమొప్పఁగ వ♦డంకుచుఁ గూలుమహీధరంబు నా

* బాహువిక్షేపకరణాత్-అనిమూ.

దనుజవరూథినీపతియుఁ ♦ దద్గదతాఁకున నేలఁ ద్రెళ్లె; నా
తనిగతిఁ గాంచి భీతిఁ బ్రవి♦దారణరంగము వీడి యుత్తటిన్. ౭౯ 1616

క. మారీచుండును శుకుఁడును, సారణుఁడు మహోదరుండు ♦ చంచద్బలగం
భీరుఁడు ధూమ్రాక్షుండును, దూరమునకుఁ బోయి రేమి♦తోఁచక యంతన్.

చ. తనసచివుల్ తొలంగుటయు ♦ ధాత్రిఁ బ్రహస్తుఁడు ద్రెళ్లి యుంటయుం
గనుఁగొని రావణుండు నృప♦కాంతుని నర్జును దాఁకె నుద్ధతిన్;
గనఁదగియుండె నయ్యని య♦ఖండ*సహస్రకరుండు విక్రమిం
చినతటిఁ జేతు లిర్వదియుఁ ♦ జెల్వమరందగువాఁడు మార్కొనన్. ౮౧ 1618

ఆ. అతిభయంకరముగ ♦ నపుడని చూపట్టె; గగురుపాటు చాలఁ ♦ గల్గునట్లు;
కలఁగి సాగరములు ♦ క్రన్నన మార్కొన్న, కరణి నట్టె లేచి ♦ క్ష్మాధరములు.

సీ. అని చేయుఁ బూనిన ♦ యనువునఁ, దేజంబు గ్రాలునాదిత్యుల ♦ లీల, లోక
ములఁ గాల్చునగ్నుల♦వలె, మదమెత్తినగజములునొకయాఁడు♦గజముకొఱకుఁ
బోరాడురీతిని ♦ బొంగి మార్కొనెడువృషభములరీతి ని♦స్వనము లొప్ప
మార్కొను మొగుళుల♦మాడ్కి,బలోత్కటపంచాస్యములుపోరు♦భంగిఁగోప

తే. మడరఁదార్కొన్న యారుద్ర♦యములశేవనర్జునుండును రావణుం♦డాత్మగదల
సాయముననొండొరులమించు♦సంతసముననొకరినొక్కరునొంచిర♦త్యుగ్రభంగి.

చ. శతమఖువజ్రఘాతముల ♦ సాంద్రభయంకరరీతులన్ మహా
క్షితిధరముల్ సహించుగతిఁ ♦ జిత్రగదాప్రహతుల్ సహించి రా
క్షితిపతి రావణాసురులు; ♦ జిష్ణుపవిధ్వనులం బ్రతిశ్రుతుల్
జతనము మీఱఁ గల్గుగతి ♦ శాతగదాద్వయఘట్టనంబులన్. ౮౪ 1621

క. కలిగెఁ బ్రతిశ్రుతు లెల్లెడ, నిలేశుగద యట్టె దాన♦వేంద్రునివక్ష
స్థలమునఁ బడి మిడుఁగురులం,గలిగించుచుమెఱపుఁదీఁగ♦గమినభమువలెన్.

క. కనకచ్ఛాయను గూర్చెను;, దనుజేంద్రునిగదయు నట్టె ♦ ధరణీశునిఱొ
మ్మును దాఁకి భూరిపర్వత,మునఁబడు నుల్కవలె నయ్యెఁ ♦ జోరున నంతన్.

తే. అర్జునుండును ఖేదంబు ♦ నందఁడయ్యె
దానవేంద్రుఁడు నాత్మభే♦దమును బొందఁ
డయ్యె, నవ్వారిసమరంబు ♦ నబ్బలి సుర
నాయకుల యుద్ధమట్లు ద♦నరె సమముగ. ౮౭ 1624

క. శృంగంబులచే వృషములు, పొంగుచు, దంతములచేత ♦ భూరిగజము లు
త్తుంగక్రోధంబునఁ దాఁ,కం గల్గినరీతి దనుజ♦కాంతనరపతుల్. ౮౮ 1625

ఆ. ఒకరి నొకరు నొంచి ♦ యుగ్రగదాహతి;, నంత నర్జునుండు ♦ నుంతయేని
బెండువడకయున్న ♦ భీకరదనుజేంద్రు, నట్టె చూచి మిగుల ♦ నాగ్రహించి.

---

* సహస్రబాహో స్తద్యుద్ధం వింశద్బాహో శ్చ దారుణమ్-అనిమా.

చ. తన యసుసం క్తి నొక్కఁగతిఁ ♦ దాల్చి గదన్ వెసఁ ద్రిప్పి వైరినిం
గని స్తనమధ్యభాగమునఁ ♦ గ్రస్సన మోఁదిన నాగదాయుధం
బును వరదానసంజనిత♦భూరిబలుండగు రాక్షసేశుఁడో
మ్మునఁ బడి దుర్బలాకృతిని ♦ బొంది ద్విధాప్రవిభక్తమై పడెన్. ౬౩ 1627

క. ధరఁబడియె గదాహతిచే, సురరిపు వొక విల్లుపట్టు ♦ క్షోణి వెనుకకుం
ద్వరగాఁ బోయెను నాడెడు, కరణిన్ బెండువడె; నంత ♦ క్ష్మాపతివరుఁడున్.

ఆ. అతఁడు చంచలించు ♦ టారసి జవమున
గరుడుఁ డేచి పన్న♦గంబుఁ బట్టు
కరణి నెగిరి పట్టి ♦ గాఢబలంబున
వేయిబాహువులను ♦ విప్పి యపుడు. ౬౫ 1629

క. బల మట్టి కనఁబడఁగ నుజ్జ్వల తేజము మెఱయ దనుజ♦వర్యుని మును పా
బలి నారాయణుఁ డలమిన, చెలువున బంధించె సురలు ♦ సిద్ధులు పొగడన్.

క. దనుజుఁడు బంధింపంబడఁ, గనె చారణముఖ్యు లెల్లఁ ♦ గడు మోదంబుం
గని మేలుమే లటంచున్, మనుజేంద్రునిశీర్షమున సు♦మమ్ములు చల్లన్. ౬౭

సీ. వ్యాఘ్రంబు మృగమును ♦ బట్టినకై వడిఁ బంచాస్య మొకదంతిఁ ♦ బట్టునట్లు
దనుజేంద్రు బంధించి ♦ ధాత్రీశ్వరుం డార్చె హర్షంబుమీఱఁగ ♦ నంబుదంబు
కరణిని బలుమఱు ♦ కర్బురేంద్రుఁడు పట్టుపడుటను గని తన♦బలము లెల్ల
వెంబడి రాసుంత ♦ విహ్వలంబును మాని యాగ్రహంబునఁ బాఱె♦నవనివిభుని

తే. పైకి వేగ ప్రహస్తుండు; ♦ బలము లిట్లు
పైనఁ బడుచుండ నత్తఱి ♦ వర్షముతఱి
నబ్ధిపైఁ బడు మేఘంబు ♦ లట్లు గానఁ
బడియె; నంతట దనుజులు ♦ పటురవముల. ౭౦ 1632

చ. నిలు నిలు మెందుఁ బోఁగలవు ♦ నిర్జరవైరిని బట్ట శక్యమే
బల మిఁకఁ జాలు వే విడువు ♦ పార్థివ! యం చొగిఁ బల్కుచున్ సము
జ్జ్వలముసలాళిశూలముల ♦ సాహస మొప్పఁగ మొత్తి; రంత దో
ర్బలమున శత్రువాంతయయి ♦ భాసిలునర్జునుఁ డట్టి నవ్వుచున్. ౭౧ 1633

క. తనపైనఁ బడకముందే, దనుజులయాయుధము లెల్లఁ ♦ దా గ్రహియించెన్;
మనమునఁ దొందరలేకయె, ఘననిశితగదాయుధములఁ ♦ గైకొనియె వెసన్.

క. సురవైరుల మోఁది త్వరం, బరుగెత్తఁగఁ జేసె భూరి♦వాయువు మేఘో
త్కరమును వలె దనుజుల నిక్కరణిన్ భయపెట్టి భూప♦కాంతుం డంతన్.

క. రావణునిం గైకొని మిత్రావృతుఁడై పురముఁ జేరెఁ; ♦ నవనీసురులున్
పావనమతులగు పౌరులు, వారిరి కుసుమాక్షతలను ♦ బైఁ జల్లంగన్. ౭౪

*క. పురుహూతసన్నిభుం డా,ధరణీశ్వరమాళి, దేవ♦తల్లజుఁడు బలిన్
బరిపంథి గెల్చి దేవన,గరమును జొచ్చెడువిధంబు♦గాఁ జొచ్చెఁ దమిన్. ౭౫
ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము.

{ పులస్త్యబ్రహ్మ కార్తవీర్యనియోద్ధకుం బోయి రావణాసురుని బంధవిముక్తుని జేయుట. }

చ. అనిలుని గైగ్రహించునటు ♦ లాదశకంఠునిఁ గార్తవీర్యుఁడన్
జనపతి పట్టి కట్టెనని ♦ స్వర్గపురంబున నిర్జరుల్ తమం
తన వచియింపఁగా వినియెఁ ♦ దాను బులస్త్యమునీంద్రుఁ; డంతఁ బౌ
త్రునిపయిఁ గల్గుస్నేహమునఁ ♦ దోరపుధైర్యము గల్గియుండియున్. ౧౫ 1638
క. కంపించి పంక్తిగళు విడు,పింపంగాఁ గార్తవీర్య♦పృథ్వీపతి పా
లింపం దగు మాహిష్మతిఁ, బెంపునఁ దగుదానిఁ జొచ్చు♦ప్రియ మలరారన్.
ఉ. అంబరవీథిఁ జొచ్చి మహి♦మాధికుఁ డమ్మునియుం బ్రభంజనా
భంబగు సద్గతు లొప్పెదలఁ ♦ బట్టణవర్యముఁ జేరఁబోయె శ్రే
ష్ఠంబగు చిత్తవిక్రమము ♦ సాధుతమంబయి యొప్పుచుండ; నం
తం బరిశుద్ధవర్తనుఁడు ♦ తన్మని కాంచెను సంతసంబునన్. 3 1640
క. అమరావతితో నీడయి, విమలమనోహృష్టపుష్ట♦వితతమనుజమై
యమరెడుమాహిష్మతినగ,రముఁ జొచ్చెను స్వర్గపురము ♦ బ్రహ్మయుఁబోలెన్.
చ. కమలసఖుండు కాల్నడక ♦ క్ష్మాస్థలిపైఁ జరియించుమాడ్కి న
భ్రము విడి క్రిందికిం దిగిన ♦ బ్రహ్మమునీంద్రునిఁ జూడరాని తే
జమున వెలుంగువానిఁ గని ♦ చక్క నెఱింగియె ద్వారపాలకుల్
గమనవిశేషముల్ మెఱయఁ♦గాఁ జని తెల్పిరి భూమిభర్తకున్. ౫ 1642
క. మునిపతియైన పులస్త్యుఁడు, చనుదెంచె నటంచు రాజ♦సత్తముఁడు వినం
గనె దోసి లొగ్గి మునివ,ర్యున కెదురుగఁ బోయె భక్తి♦యొప్పుచునుండన్. ౬
తే. అర్ఘ్యమధుపర్కములఁ గొని ♦ యతనివెంటఁ
బోయెను బురోహితుఁడు వాస♦వునకు వెనుక
నరుగు గీష్పతిచాడ్పున; ♦ నంత రాజు
నుద్యదర్కనిచందాన ♦ నొప్పువాని. ౭ 1644
చ. తను గన వచ్చుచున్న ముని♦తల్లజుఁ గాంచుచు సంభ్రమించి యీ
శునిఁ గని మ్రొక్కు దేవవిభు♦చొప్పున వందన మొప్పఁ జేసె; నా
మనుజవిభుండు భక్తిమెయి ♦ మానికిఁ బాద్యము నర్ఘ్య మర్మి చ
క్కనిమధుపర్క మిచ్చి తమి ♦ గద్గదపాటు చెలంగుపల్కులన్. ౮౫ 1645

---

* ప్రవివేశ తాం పురీం బలిం నిగృహ్యేవ సహస్రలోచనః-అనిమూ.

తే. పలికె నిట్లని; యుత్తటి ♦ భద్రదాన
దక్ష! మౌనీంద్ర! యమరప ♦ త్తనముగాఁగఁ
జేయఁబడెను మాహిష్మతి ♦ చెలఁగి నిన్నుఁ
జూడరాని తేజంబును ♦ గూడు మునిని. ౯౪ 1646

క. కనుటను ధన్యుఁడనైతిని, మును నేఁ జేసిన వ్రతంబుఁ ♦ బొందెను ఫలముల్
జననము సఫలంబయ్యెను, ఘనతపము ఫలించె మౌని♦గణదేవేంద్రా!. ౧౧

క. సురగణవంద్యములౌ త్వచ్చరణంబుల కేను మ్రొక్కఁ ♦ జాలితిఁ గానన్
బరిపూర్ణకాంక్షుఁడనె యి,త్తరుణంబున; రాజ్య మిద్ది ♦ తావక మయ్యెన్.౧౩

తే. వీరె పుత్రులు భార్యలు ♦ వీరె మేము
నెల్ల నీవారమే చేయ ♦ నేమి గలదొ
తెలుపుమా యాజ్ఞ చేయఁగాఁ ♦ గలరు మాకు
బ్రహ్మమౌనీంద్ర! మీరని ♦ పలుకుటయును. ౧౨౪ 1649

చ. అనలునికృత్యముల్ జరగు ♦ నయ్యె! యథావిధి ధర్మ మాదరం
బునఁ గనుచుందువే, తనయుఁ ♦ బోలిక సేవకరాజి మన్ననం
దనుపుదువే కదా, యనుచు ♦ ధారణిపాలకు హైహయాధిపా
గ్రజునిఁ గని ప్రశ్నచేసి ముని♦సోముఁడు నాతఁడు పల్కె నివ్విధిన్. ౧౩౪ 1650

చ. సరసిజపత్త్రలోచన! వి♦శాలశరచ్ఛశితుల్యవక్త్ర! యో
నరవర! నీభుజాబల మ♦నంతము రావణునిన్ జయించు ట
బ్బురమగుఁ గాదె?; యేదనుజ♦భూరిబలంబున కెంతొ భీతిసా
గరమున వాయువుల్ గదలఁ♦గా వెఱచుం గద యెల్లవేళలన్. ౧౫ 1651

సీ. అట్టిదుర్జయుఁడు ద♦శాననుం డనిమొన బంధింపఁబడియె నీ♦బలముకలిమి
నతఁడు నాకుం బౌత్రుఁ♦డగు వానియుశ మెల్లఁ ద్రాగితి వీవును ♦ రావణునిని
బట్టి నంచనుపేరు ♦ భాసిల్లఁజేసితి వెల్లలోకములందు; ♦ నివుడు నీవు
నామాట లాలించి ♦ నాపౌత్త్రు దశకంఠు నాయనా! విడిపింపు ♦ న్యాయబుద్ధి

ఆ. నను పులస్త్యుపల్కు ♦ లాలించి యించుక
బదులు పల్కకపుడె ♦ పార్థివేంద్రుఁ
డసురనాథు విడిచె ♦ హర్షంబు గనినట్లు;
పంక్తికంఠు నిట్లు ♦ వదలి యంత. ౧౭౪ 1652

క. అనుపమదివ్యాంబరముల, ననూనభూషణవితతిని ♦ నపులినహారా
ళిని రావణుఁ బూజించుచు, *ననలునికడ హింసమాను♦నట్టివిధమునన్. ౧౮

ఆ. సఖ్యమాచరించి ♦ బ్రహ్మసురమౌనికి, నందనంబు లిడుచుఁ ♦ బార్థివుండు

* అహింసకం సఖ్య ముపేత్య సాగ్నికమ్-అనిమూ.

మరలిపోయె; బ్రహ్మ♦మానియు విడిపింప, *విక్రమంబు గలుగు ♦ విబుధవైరి.

ఆ. అతిథిపూజ లంది ♦ యధిపుండు గొంగిటఁ, జేర్చ నోటమికి స్వ♦చిత్తమందు
సిగ్గుపడుచుఁ బోయె; ♦ శీఘ్రంబ పౌత్రుని, బంధముక్తుఁ జేసి♦బ్రహ్మసుతుఁడు.

క. మునిపతియు నో పులస్త్యుఁడు, చనియెఁ బితామహునిలోక♦సత్తమమునకున్
విను రామా! రావణుఁ డీ, ట్లని నర్జునుచేత భంగ♦మందెన్ జుమ్మీ. ౨౦½

తే. అప్పులస్త్యునివాక్కుచే ♦ నతఁడు మరల
బంధముక్తిని గాంచెను ♦ బలయుతులకు
బలముగలవారివలననే ♦ బంధనంబు
గలుగుచుండును శ్రీరామ! ♦ లలితసుగుణ!. ౨౧½ 1657

క. తనశ్రేయంబును గోరెడు, జనుఁ డెవ్వఁడు గాని పరులఁ ♦ జంపం జన దో
జనవర! యవమానింపం,గను జనదు స్వహాని దానఁ ♦ గలుగుం జుమ్మీ. ౨౨

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ తాను సహస్రకరావమానముం
గనియును మైత్రిఁ గాంచి కడు♦గర్వమునన్ నృపరాజిఁ జంప మే
దినిఁ జరియింపఁ జొచ్చెఁ దన♦తీవ్రపరాక్రమ ముల్లసిల్లఁగా
మనుజపతుల్ తనుం గదియ ♦ మ్రందఁగఁజేయుచు దోర్బలంబునన్. ౨౩

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

రావణుఁడు వాలిచే భంగపడుట.

మ. కృతవీర్యాత్మజుచేత నిర్విధి విము♦క్తిం గాంచి రక్షోవిభుం
డతివీర్యంబునఁ బొల్చినట్లు మదిలో ♦ హర్షంబు మీఱంగ ను
ద్ధతుఁడై ఖేదము మాని భూమిఁ దిరిగెన్; ♦ దత్కాలమం దుర్విలో
దితిజుండేని మనుష్యుఁడేని బలసం♦దీప్తుండు రాజిల్లఁగన్. ౧½ 1660

మ. వినినంతన్ దనుజాధిపుం డరిగి వే♦వే యుద్ధముం జేయ ర
మ్మని పిల్చున్ బటుదర్పమొప్ప; నిటు ల♦త్యంతప్రతాపంబుఁ గై
కొని యుద్వృత్తిఁ జరించుచుండి యొకటన్ ♦ గొంకింతయున్ లేకయే
చని కిష్కింధను వాలిపాలితరుచి♦స్ఫారన్ బురిన్ గాంచుచున్. ౨½ 1661

చ ఘనతరహేమమాలికను ♦ గ్రాలెడు వాలిని యుద్ధ మొప్పఁ జే
యను వడిఁ బిల్చె రమ్మనుచు; ♦ నంతట వానరరాజమంత్రి తా
రను గని పెంచినట్టి జల♦రాశితుఁ డీడ్యుఁడు తారనాముఁ డా
దనుజవరేణ్యు సంగరము♦దంబున వచ్చినవాని నత్తఱిన్. ౪ 1662

* రాక్షసేంద్రః ప్రతాపనాన్.అనియూ,

చ. కనుఁగొని యిట్లు పల్కె సుర♦కాండవిరోధిపతీ! ప్లవంగనా
జనపమహాధైర్యశాలి సమ♦రాంగణమందు నినుం దగంగ మా
ర్కొని నిలువంగ నోపెడు, న♦ఖండితసాహసుఁడై చెలంగు, నా
యనిమిషరాజనందనుఁ డ♦హార్యబలాఢ్యుఁడు వాలి యిత్తఱిన్. ౫ 1663

చ. పురమున లేఁడు నీయెదుటఁ ♦ బూనిక నిల్చెడుశక్తిగల్గువాఁ
డరయఁగ నెవ్వఁ డింకెఁ ద్రిద♦శాధిపసూనుఁడు తక్క; నట్టిదు
ర్భరబలశాలి వాలియును ♦ వార్ధిచతుష్కమునందుఁ గ్రుంకి భా
స్కరునకు నర్ఘ్యమిచ్చి తగ ♦ సంధ్య నుపాసనమొప్పఁ జేయఁగన్. ౬

మ. అరిగెం గాన ముహూర్తమాత్ర మిట నీ ♦ వత్యంతమోదంబునన్
ద్వర వర్జించియె నిల్వుమా యతఁడునున్ ♦ వచ్చున్ రణం బిచ్చుఁ; గ
ర్బురనాథా! యివె యస్థిపంజరము లీ♦పూగంబు శంఖౌఘపాం
డురవర్ణంబయి మించు సంగరమునన్ ♦ నూత్నోత్సవం బొప్పఁగన్. ౭

శా. [1]వాలిన్ మార్కొనవచ్చు రాజు లని దు♦ర్వారప్రతాపంబునుం
గ్రాలం బొల్చెడు వాలిచేఁ బడి రిపే♦ క్ష్మానాథశల్యంబు లిం
కేలా మాటలు రావణా! సుధను నీ♦వే త్రాగినన్లైన న
వ్వాలిన్ మార్కొనఁ బూనిన ట్లయినచోఁ ♦ ద్వజ్జీవితం బత్తఱిన్. ౮ 1666

శా. అంతంబుం గను విశ్రవస్సుత! జగ♦ద్వ్యాపార మత్యద్భుతం
బింతంతే యని చెప్పరాదు కనుమా ♦ యీలాటివ్యాపారమే
వింతై యొప్పఁగ నీవు వాలిఁ దొడరన్ ♦ వేగంబ యేతెంచితే
యంతంబుం గనువాఁడ వొక్కక్షణమే ♦ యవ్వాలినిం జూడఁగన్. ౯

చ. [2]నిలువుము దుర్భరంబగును ♦ నీదగుజీవిత మంతమాత్రచే
నిలువఁగ నొల్లకే యిపుడె ♦ నీవు మృతిం గనఁగోరెదేని య
బ్బలయుతుఁ డున్నదక్షిణపు♦భాగమునందగు సంద్రముం గనన్
జలమునఁ బొమ్ము నీవయిన ♦ సర్వమనోరథముల్ ఫలించెడున్. ౧౦ 1668

చ. ధరణికి వచ్చియున్న రుచి♦ధాముని మాడ్కిని బావకాకృతిం
బరమరుచిన్ వెలుంగు కపి♦వల్లభుఁ జూడఁగలాఁడ వచ్చటన్
సురరిపునాథ! యంచు ఘృణి♦శోభితుఁడై తగుతారుఁడన్న నా
శరపతి చప్పరించుచును ♦ శంక యొకింతయు లేక యాత్మలోన్. ౧౧ 1669

చ. తనవిభుని న్నుతించెఁ గద ♦ తారుఁడు వీఁడు భయంబు నామనం
బునఁ గలుగంగ, నట్లయినఁ ♦ బోయెద దక్షిణవార్ధి కందు నా

---

1 యదా మృతిరసః పీత స్త్వయా రావణ రాక్షస, తదా వాలిన మాసాద్య తదంతం తవ జీవితమ్-అనిమూ. 2 అథవా త్వరసే మర్తుం గచ్ఛ దక్షిణసాగరమ్-అనిమూ.

క్కనిఁ గనవచ్చు సాయమును ♦ గల్గదు వాలికి నందు నోర్వ నా
తని సుకరంబు నాకగును ♦ దప్పక పోయెద నంచు నెంచుచున్. ౧౧ 1670

చ. బలములఁ గూడి దక్షిణపు♦వార్ధికిఁ బుష్పక మెక్కిపోయె; నా
యిలఁ గనకాద్రిరీతిగ న♦హీనతనుద్యుతిఁ బొల్చి బాలపూ
షలలితవక్త్ర మొప్పఁగను ♦ సంధ్య జపింపఁగ దత్పరుండుగాఁ
జెలఁగెడువాలినిం గనియెఁ ♦ జిత్రమరీచుల నొప్పుచుండఁగన్. ౧౨ 1671

చ. కనుఁగొని యంజనాద్రిగతిఁ ♦ గ్రాలుసురారివరుండు పుష్పకం
బును డిగి యొంటినున్న కపి♦పుంగవు వేగమె పట్టనెంచి మే
దిని బదశబ్ద మించుకయుఁ ♦ దేటపడంగను జాలకుండురీ
తిని జనియెన్; గపీంద్రుఁడు య♦దృచ్ఛగఁ గన్నులవిప్పి యత్తఱిన్. ౧౩

క. పాపాభిప్రాయంబున, నాపగిదిం దన్నుఁ బట్ట ♦ నరుదెంచెడు న
ప్పాపాత్ము రావణుం గని, యేపున నించుకయుఁ ద్వర న♦దెవ్విధి మదిలోన్.

క. పొందక నియమోల్లంఘన,ముం దగఁ జేయకయె శశక♦మున్ గ్రహియింపన్
డెందమునఁ గోరుసింగము, చందంబునఁ బాముఁ బట్టు♦చక్రిరథగతిన్. ౧౪

క. తనుఁ బట్టవచ్చురావణు, మనమున నిర్లక్ష్యముగ న♦మానుషశౌర్యం
బునఁ దలఁచుచు రారా ర,త్నునియే జపియించుచుండె ♦ నాతఁడు మఱియున్.

క. పాపమతిం దను వంచనఁ, బ్రాపించి గ్రహింపవచ్చు♦వాఁడు గదా, యి
ట్లేపున వచ్చెడు దుష్టుని, శ్రీపతివైరిని మదంబు♦చెడునట్టి విధిన్. ౧౫ 1673

[1]క. చంకలఁ జేతులఁ జొన్పియె, బింకంబున నన్నుఁ బట్టు♦ప్రీతిని జేరం
జంకించి యదిమి కరముల, పొంకముఁ జెడ నట్టె లేచి ♦ పొంగెడుకాంక్షన్.

క. అరిగెదఁ దక్కినరత్నా,కరముల మూఁడింట స్నాన♦కార్యము జరపం
బరమాశ్చర్యము కల్గెడు,కరణిన్; నాచంకలందుఁ ♦ గడుదీనుండై. ౧౬ 1678

[2]క. ఊరుకరాంబరములు నే, భూరిగతిం బోవుచుండఁ ♦ బొలుపు విడువఁగా
ధారణిఁ బడ నుంకించెడు, తీరున వ్రేలాడ వైరి ♦ దితిజేశ్వరునిన్. ౧౭ 1679

చ. గరుడుఁడు పన్నగంబుఁ గొని ♦ గాఢగతిం బరుగెత్తుచుండు న
త్తరుణమునన్ బలం బెడల ♦ ధైర్యము దూలఁగ వ్రేలుపాము నాఁ
గరములఁ జిక్కియున్న దశ♦కంఠునిఁ జూతురుగాక యెల్ల వా
రరుదుగ నంచు నివ్విధిని ♦ నాత్మఁ దలంచుచు మౌనముద్రుఁడై. ౧౮ 1680

క. చరణధ్వని వినఁబడు నా,కరణిం జెవియొగ్గి వినుచుఁ ♦ గడు నియతిని భీ
కరమూర్తి గ్రాల వేదో,త్కరమంత్రంబుల జపింపఁ♦గా సాగె మదిన్. ౧౯

1 కక్షావలంబినం కృత్వా గమిష్యే త్రీన్ మహార్ణవాన్-అనిమూ. 2 స్రంసదూరుకరాంబరమ్-అనిమూ.

తే. భ్రాంతి నొందక పర్వతేం♦ద్రంబువోలెఁ
గనులకుఱమోదమ్ము సొగసుఁగాఁ ♦ గానఁబడఁగ
నుండెఁ నొక్కరి నొక్కరు ♦ చండబలము
వెలయ గ్రహియింప నెంచెదు ♦ వేడ్క మీఱ. ౧౮ 1682

క. హరిరాక్షసపార్థివు లా,తరుణంబున యత్నములను ♦ దర్పబలములన్
బరిపూర్ణు లౌట నుండిరి; సురవైరియుఁ జెంతఁ జేరి ♦ శుంభద్గతిచేన్. ౧౯

చ. చరణనినాద మించుకగ ♦ శత్రు వెఱుంగఁగఁ బట్టఁ జాఁపె భీ
కరకరపంక్తి; రావణుని ♦ గాంచక ప్రాఙ్ముఖుఁడయ్యు నక్కపీ
శ్వరుఁడు పదధ్వని న్వినట♦శత్రువుఁ జక్కఁ దలంచి పట్టఁగాఁ
గరములఁ జాఁచె నంచెఱిఁగి ♦ గాఢబలంబు చెలంగుచుండఁగన్. ౨౦ 1684

క. గ్రహియించెఁ బక్షినాయకుఁ, డహిఁ బట్టెడురీతి; నంత ♦ నారాక్షసు దు
ర్వహునిన్ దనుఁబట్టు ప్రియా,వహునిన్ గ్రహియించి ప్లవగ♦వర్యుఁడు పూన్కిన్.

క. కక్షాంతరమున వ్రేలెడు, రక్షఃపతితోడ నెగిరె ♦ రయమున దివికిన్
వీక్షించువార లెల్లను, సాక్షాద్వినతాసుతుండె ♦ చనెడు నురుగతిన్. ౨౧

చ. అని తలపోయుచుండ నవు ♦ డక్కపినాథుఁడు చంకలందుఁ జి
క్కి నఖములన్ దనున్ మిగుల ♦ గీఱెడు రావణు నాత్మహస్తముల్
ఘనబల మొప్పఁగా నదిమి ♦ గాఱియ పెట్టుచు గాలి తోయదం
బును గొనిపోవులాగునఁ గు♦బుద్ధిని గైకొనిపోయె నొక్కటన్. ౨౨ 1687

ఉ. దేవవిరోధి సిగ్గుపడి ♦ తేఁకువ పోవఁగఁ బోవుచుండుటల్
వావిరిఁ గాంచి వానిసచి♦వప్రవరుల్ విడిపించుకాంక్షలం
గావర మొప్ప నార్చుచు న♦ఖండరయంబున వెంటఁ బాఱి; రా
దేవపతిప్రియాత్మజుఁడు ♦ దృప్తనిశాచరు లొక్కపెట్టునన్. ౨౩ 1688

మ. తనవెంటం దగులంగ వాయుపథమ♦ధ్యస్థానగుండై తగెన్
వనజాప్తుండు పయోదమాలికల న♦భ్రవ్యాప్తుఁడై వెల్గురీ
తిని; నంతం దనుజేంద్రమంత్రులు సము♦త్తేజంబునం బోవు నా
తనిఁ జేరం జనఁజాల కంబరమునం ♦ దద్వాలి యెందోఁ చనన్. ౨౪ 1689

చ. అతనికరోరువేగమున ♦ సాగక దీనతనొంది నిల్చి; రు
న్నతగిరులైనఁ దజ్జవము♦నం గడు వెన్కకు నెట్టఁగాఁబడున్
గృతపలాన్నగంగులగు ♦ కేవలదానవమానవాదులే
గతిఁ జనఁజాలువారు బ్రదు♦కం దలపోసినవారె యైనచోన్;. ౨౫ 1690

ఆ. పక్షిగణములట్లు ♦ పఱవఁగఁ జాలక, వెనుక కొదుగునట్లు ♦ చనియె; నంతఁ
బశ్చిమోత్తరేంద్ర♦భాగసముద్రము, లందు వరుసఁ గాల ♦ మరుగకుండ. ౨౬

క. అనుపమవిధి సంధ్యావం,దన మొనరిచి భూతవితతి ♦ తనుఁ బూజింపం

గను ఖేచరాళి పొగడం,గను మెఱసె నకెట్టులన్న ♦ క్ష్మాపతి! వినుమా. ३८५
చ. దనుజునిఁ గక్షలం దదిమి ♦ తత్పరుఁడై వసుణాశఁ గల్గునా
వననిధిలో మునింగి యట ♦ వారిచి చక్క జపించి యుత్తరం
బునఁ దగునబ్ధి కేగె నల♦పూర్వసుపర్వునిఁ గూడి పెక్కురో
జనములు చిత్తవాయువుల ♦ సాంద్రజవంబును మీఱ సద్గతుల్. ३० 1693
చ. చని చని యుత్తరాబ్ధిఁ గని ♦ చంకను శత్రువు వ్రేలుచుండ సం
ధ్యను జపియించి రావణుమ♦హాంగము లీలయ వోలె మోయుచుం
జని మఘవద్దిశన్ వెలయు ♦ సాగరముం గని క్రుంగి వార్చి యిం
ద్రునితనయుండు వాలి యరి♦తోడనె యంబరవీథి నొయ్యనన్. ३२ 1694
తే. పఱచి కిష్కింధ కేతెంచెఁ ♦ బరమనియతి
సాగరచతుష్కమం దిట్లు ♦ సంధ్య వార్చి
రావణోద్వహనశ్రాంతుఁ♦డై వరకపి,
స్వనగరోపవనంబున ♦ వ్రాలె నపుడు. ३३५ 1695
క. బిగఁబట్టిన తనదాకర,యుగమును సడలించి దాన♦వోత్తముని విము
క్తుఁగఁ జేసి ప్రహాసము చ,క్కఁగ మోమునఁ జిందులాడఁ♦గాఁగ మొ్రోక్తిన్.
ఉ. ఎచ్చటినుండి వచ్చితివొ ♦ యిచ్చటి కిత్తఱి దానవేంద్ర! యే
ముచ్చట దీర్పనెంచియొ ప్ర♦మోదము నామది నుబ్బఁ జెప్పుమా
యిచ్చటఁ గల్గుకార్యము న♦దెట్టిదియో నొనరింపఁ జూతు నాఁ
గ్రచ్చఱ రావణాసురుఁ డ♦ఖండతరంబగు విస్మయంబునన్. ३४५ 1697
క. శ్రమలోలనిరీక్షణుఁడై, యమరేంద్రారాతి యిట్టు ♦ లనియెను గీశో
త్తమ! జిష్ణుతుల్య! దనుజో,త్తముఁడను రావణుఁడ నే మ్ర♦థంబును జేయన్.
క. మనమునఁ గోరియె వచ్చితిఁ, గనుకనె నీచేతఁ జిక్కి ♦ కరములదా సం
దున నల్గితి నీదోర్బల, మన నహాహావీర్యమునఁగ ♦ సబ్బా యనా. ३६५ 1699
తే. నీదుగాంభీర్య మట్టిదే ♦ నిశ్చయంబు
నేను నీచేతఁ బట్టువట్లు ♦ నిఖిలజలధు
లకును ద్రిప్పంగఁ బడితి ని♦ట్లు కడువేగ
మేమియున్ శ్రాంతిపొందని ♦ యేవు మీఱ. ३८ 1700
క. నను మోయుచు నాల్గై తగు, వననిధులకుఁ బోవుశక్తి♦వఱలు నెవని? కొ
క్కనికిన్ నీకుం దక్కను;, జను సిద్ధి యసహానుపమగు ♦ శౌర్యము సుమ్మీ!.
క. [సురదైత్యదనుజరాక్షస,వరులందును ఫణులయందు ♦ బలమున నీవే
పరికింపఁగ నధికుండవు, తరమే నినుఁ బోల నొకఁడు ♦ ధాత్రీస్థలిలోన్.] 1702
క. నినుఁ బోలుగతివిశేషం, బనిలునకున్ మనసునకు ఖ♦గాధిపునకుఁ గ
ల్గును గాని యొరులకును లే,దనఘా! త్వద్గతియె వాని ♦ నన్నిఁటి మించున్.४०

ఉ. కంటిని నేను నీదగు న♦ఖండబలంబును గీశపుంగవా!
వింటిని మున్నె దానికిని ♦ వృద్ధిగఁ గన్పడుచున్న దిప్పుడో
కంటకనాశకా! శుచిము♦ఖంబున నీదగు సఖ్యముం జిరం
బుంటకుఁ గోరువాఁడ నిది ♦ యొప్పెదె నాకుఁ బవిత్రరీతిగన్. ౪౧ 1704
ఉ. *దారలు పుత్రులుం బురము ♦ ద్రవ్యము రాష్ట్రము భోగభోజనా
గారముఖంబు లెల్లఁ బ్లవ♦గప్రవరా! యవిభక్తముల్ నిజం
బారయ నీకు నాకు నన ♦ నప్పుడె యగ్నిని మండఁజేసి దు
ర్వారబలాఢ్యు లిర్వురును ♦ భ్రాతృత నొందిరి ప్రీతిమీఱఁగన్. ౪౨ 1705
సీ. ఇతరేతరాలింగ♦నతతుల నలరుచు నన్యోన్యలంబిత♦హస్తులగుచు
హరిరాజసేశ్వరు ♦ లప్పుడె కిష్కింధఁ జేరిరి హర్షంబు ♦ చిత్తములను
నిండఁగా సింహముల్ ♦ కొండగుహం జొచ్చుకరణి; నంతట దశ♦కంఠుఁడందు
సుగ్రీవుఁ డుండెడు♦చొప్పున నొకమాన మావృతిఁ గడపి య♦త్యంతతృప్తి
తే. నలరి యత్తఱిఁ దనచెంత ♦ కగుగుదెంచి
నట్టి లోకత్రయోత్పాద♦నార్థులైన
యాత్మసచివులతోఁ గూడి ♦ యరిగె; నిద్ది
రావణునిపూర్వవృత్త మో♦రామభద్ర!. ౪౩ 1706
చ తొలుతనె వాలి రావణుని♦తోరపుగర్వ మడంచి మించి య
వ్వల శుచిమ్రోల భ్రాతృతను ♦ బావనరీతిని బొందెఁ జుమ్ము భూ
పలలిత! రామచంద్ర! కపి♦పాలకుదోర్బల మింతయంచు నే
ర్పలర వచింపరాదు తగ ♦ నయ్యది యప్రతిమానమై యిలన్. ౪౪ 1707
క. విను సుట్టివాలి నీచేఁతను దెగియెన్ శలభ మొట్లు ♦ దహనునిచేఁ జా
వును గూర్పఁబడెడుతీరున, నినకులపాథోధిచంద్ర! ♦ హితగుణసాంద్రా! ౪౫

ముప్పదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౩౫ - వ సర్గము.

హనుమంతునిజననము.

చ. అని వచియించుమౌనిపతి ♦ సంతసదిగ్వసతిన్ మహాత్మునిం
గని రఘురాముఁ డాత్మఁ దను♦కంబున నంజలిఁబట్టి యర్థముం
గనఁబడఁగా నడంకువ త♦గన్ వచియించెను; వానిదౌబలం
బనఘుఁ దశాస్యుకంటెఁ దెలి♦యంబడె నత్యధికంబె యంచు చొగిన్. ౧౫ 1709
క. వీరలకంటెను వాయుకు,మారునిదోర్బలము చూడ ♦ మహితంబని నే
నారసి నిశ్చయపడమును, జేరితి; శౌర్యంబు బలము ♦ శీఘ్రగమనముల్. ౨౫

* ధా యనునక్షరము గాయత్రి యిరువదిమూఁడవయక్షరము.

ఉ. ఉన్నది యున్నయట్లు పురు♦హూతనుతా! వివరింపవయ్య!; నా
కెన్నిదినాలనుండియొ మ♦హేష్టము చిత్తమునందుఁ గల్గె నం
చున్నతిమీఱ నాడుమను♦జోత్తము హేతుయుతోక్తు లెల్ల వి
ద్వన్నుతుఁడైన మౌని విని ♦ వాయుకుమారుని ప్రోల నివ్విధిన్. ౧౩॥

తే. పలికె రఘురాముతోడ ని♦వ్వరుస; రామ
చంద్ర! నీవన్నయీనుడి ♦ సత్య మౌను
బలగతులఁ జిత్తమునఁ దలఁ♦పంగ హనుమ
వంటివాఁ డిల లేఁడ దె♦వ్వఁడును దలఁప. ౧౪ 1722

చ. అరిజనకాలుఁ డీయనిలు♦నాత్మజుఁ డాత్మబలంబి దిట్టిదం
చరసిననైనఁ దేటపడ♦నట్టులుఁ గాఁగ నమోఘవాక్కులౌ
వరమును లెల్ల శాపమును ♦ బల్కిరి పూర్వము కానఁ దా బల
స్ఫురణము నొందియున్ బలము♦చొప్పు నెఱుంగఁడు శ్రీరఘూత్తమా!.

చ. వినుతమహాబలా! నృపతి♦వీర! రఘూత్తమ! రామచంద్ర! పా
వని యితఁ డాత్మబాల్యమున ♦ వారక చేసినకృత్యజాల మిం
తని వివరింప శక్య మెటు♦లౌ నది చిన్నతనంబుచేత నే
యొనరిచె నంచు నెంచఁదగు ♦ నొప్పుగ దాని వినంగ నీమదిన్. ౧౭ 1724

ఉ. కోరిక గల్గినట్లయినఁ ♦ గొంకొక యింతయు లేక తెల్పెదన్
భూరమణా! మనమ్ము నొక♦పోలిక శ్రద్ధఁ గనంగఁ జేయుమా
పారతదీయకృత్యతతిఁ ♦ జక్కఁగ నే వివరింపఁ బూనితిన్;
మేరుమహీధరం బిలను ♦ మించును సూర్యవరాత్తశక్తిచేన్. ౧౮॥ 1725

తే. అందుఁ గేసరి యలరి రా♦జ్యంబుచేయు
నతఁడె యీతనితండ్రి యా♦ నతనిపత్ని
యంజనాహ్వయఁ దగుఁ బతి ♦ నఖిలవాంఛ
లను నొసంగుచుఁ గీర్తిచే ♦ ఘనతఁ గాంచి. ౧౯॥ 1726

చ అనిలుఁడు గాంచె నావనిత♦యం దొకపుత్త్రుని నుత్తమున్ దనం
తన లభియించు సద్గుణవి♦తానముచే నలరారువాని; నం
జనయును శాలిశూకసము♦సన్నుతపింగళకాలయుక్తునిం
దనయునిఁ గాంచి యాశిశువుఁ ♦ దన్పుఁగఁ బంప్లెను దెచ్చుకోరికన్. ౨౦॥

చ. వనమున కేగె; నీసుతుఁడు ♦ పర్వతసీమను నల్లిఁ గాన కిం
తనఁ దగనట్టె యాఁకలిని ♦ నాఁపఁగఁజాలక బాధనొంది రో
దనమును జేసె రెల్లుపొద ♦ దారుణరావము చేయుచుండుఁడో
యున; నపుడే జపాసుమస♦మాంగుఁడు భానుఁడు తూర్పుకొండపై. ౨౧॥

క. ఉదయించుచుండె నాతని, మదిఁ దోఁచెను ఱక్తతుసలన ♦ పాంచిఫలం బీ

యదనున నాకుం గన్పడెఁ, గద యని ఫలలోభమున ని♦కామజవమునన్. ౨౩

చ. అరుణగభస్తిపై కెగసె; ♦ నత్తఱి బాలదివాకరుం డనం
బరఁగెడుమూర్తిఁ గాంచి కడు♦బాలుఁడుగాఁ దగునంజనాత్మజుం
డరయక బాలభాస్కరుని ♦ నాదృతిమై గ్రహియింపఁ గోరి యం
బరపథమధ్యభాగమునఁ ♦ బర్వులువెట్టుచునుండె నంతయున్;. ౨౪ 1730

సీ. బాలత్వమున గాలి♦పట్టి యీరీతిగాఁ బరుగెత్తుచుండ దే♦వతలు దాన
వులు యక్షులెల్ల నా♦త్మలవిస్మయము నొందిరెంతయుమఱి యువా♦రిట్లుతలఁచి;
రీతనివలె వాయు ♦ వేగంగఁజాలఁడు వినతాత్మజునకును ♦ మనసునకును
గతి యిట్టిరీతిగాఁ ♦ గల్గదు పావని యుత్తమాభ్రంబున ♦ నుగ్రవేగ
తే. మునను బరుగెత్తుచున్నాఁడి♦తనికి నిట్టి
విక్రమజవంబు లిప్పుడె ♦ వెలయుచున్న
వింక యౌవనబలమొంద ♦ నెట్టు లొప్పు
నొక్కొ; వేగం బటంచు వా♦ రొగిఁ దలంప. ౨౫ 1731

చ. తనయుఁడు వ్యోమమార్గమునఁ ♦ దద్దయుఁ బర్విడ వాయుదేవుఁ డా
తనివెనుకం దమిం బఱచె ♦ దారుణభానుమరీచిదాహభీ
తిని గనకుండఁ గాచుచును ♦ దృప్తిగ మంచును బోలి చల్లనై
దనయునిపైన వీచుచు ని♦తాంతజవం బలరార నంతటన్. ౨౬ 1732

తే. అంజనాత్మజుఁ డెన్నొ స♦హస్రయోజ
నములు వ్యోమమ్మునందు జ♦నకబలంబు
నను శిశుత్వంబునం బోయి ♦ వనజమిత్రు
చెంతఁ జేరెను ఫలమను ♦ చింతచేత. ౨౭ 1733

చ. దినపతి యంత నీతనికిఁ ♦ దెల్లముగాదు మదీయసన్నిధిం
గనుఁగొన వచ్చినం దనువు ♦ కాలు నటంచును బాలుఁడౌటచే
నని తలపోసి కార్య మిట ♦ నొఁగద యీతని కంచు నెంచి యా
తని నిజరశ్మిదగ్ధునిగఁ ♦ దా నటఁ జేయకయుండెఁ బ్రీతితోన్. ౩౦ 1734

తే. ఏదినంబున సూర్యు గ్ర♦హింపఁ బవను
నాత్మజని యేగె నభ్రంబు♦నందు నాది
వసమునన్ రాహు వర్కునిఁ ♦ బట్ట వచ్చె;
నంత నర్కురథంబుపై ♦ నడరు నసుర. ౩౧ 1735

క. కరములఁ దాఁకెను శ్వసనుని, వరతనయుం డంతమాత్ర ♦ భయపడి శశిభా
స్కరమర్దనుఁడౌ రాహువు, త్వరపడి పరుగెత్తె నింద్రు♦భవనంబునకున్. ౩౨

చ. పరుగిడి రోషమొప్ప గురు♦భాలమునన్ భ్రుకుటిక్రియల్ దగన్
సురగణసంయుతుం డగుచు ♦ శోభిలునింద్రుని సింహాసుతుం

డురుభయదాతుఁ గనుచు ♦ నుద్ధతిఁ బల్కెఁ; బలాంతకా! సురో
త్కరవర! వృత్రదానవవి♦దారక! యేఁకలి నాకుఁ దీరఁగన్. ౩౩ 1737

తే. చంద్రు నర్కుఁ బ్రసాదించి ♦ నరగ వారి
నన్యునకు నిచ్చినాఁడవే♦మయ్య!; నేను
బర్వ మీఁదిన మాటను ♦ భాస్కరుని గ్ర
హింపఁగా వచ్చితిని నిర్జ♦రేశ! యపుడె. ౩౪ 1738

క. అరుదెంచి యన్యరాహువు, సరసిజమిత్రుని గ్రహించెఁ ♦ జయ్యన నాని
ర్జరనాయకుఁ డారాహువుఁ, బరికించి తదుక్తుల విని ♦ త్వరపడి యంతన్. ౩౫

క. తనయాసనమును విడి లేచెను, గాంచనమాల యెదను ♦ జిత్రతరంబై
తనరారఁగ నైరావతము నెక్కెఁ; నాదంతివర్య♦ము పదము పొలయన్. ౩౬

సీ. కైలాసకూటంబు♦కరణి నొప్పుచు దంతచతుష్కంబు ♦ వింతగ్రాల
బహువిభాలంకార♦భాసురంబయి మహోన్నతముగా నలరి క♦నత్సువర్ణ
ఘంటాట్టహాసంబు ♦ కడు మించుచుండఁగఁ జెలువారె; నట్టిదా♦లలితగజము
నెక్కి ముందుగ రాహు ♦ వేగుచునుండఁగఁ బావనితోఁ గూడి ♦ భానుఁడున్న

ఆ. యచటి కేగె నింద్రుఁ ♦ డంత రాహువు శత
క్రతుని బాసి జనము♦కలిమి నూర్యుఁ
బట్ట నేగె; నిట్లు ♦ పర్వతకూటంబు
కరణి వచ్చు నతనిఁ ♦ గనియెఁ గపియు. ౩౭ 1741

చ. కనుఁగొని భాస్కరున్ విడిచి ♦ గాలికుమారుఁడు మంచిపండిదే
యని తలపోసి సింహికప్రి♦యాత్మజు రాహువుఁ బట్టుకోర్కెమై
గొన నురలన్ నభంబునకుఁ ♦ గొంకక వే యెగసెన్; రఘూత్తమా!
వనరుహబాంధవున్ వదలి ♦ వచ్చెదు మర్కటడింభకోత్తమున్. ౪౦ 1742

క. కని రాహు వాత్మలపనం, బును బ్రక్కకుఁ ద్రిప్పి వాయు♦పుత్రుని గన కిం
ద్రుని గావుము నాకున్ ది,క్కన నీవే యనుచుఁ బొగడె ♦ నాతుర మొప్పన్.

క. రక్షింద్ర! యింద్ర! యనుచు భ,యమ్మునఁ బలుమాఱులఱచె;♦నంతకుముందే
యమ్మఘవుఁ డతనియాక్రో,శమ్మును బరికించి తెలిసి ♦ స్వరమున్ మరలన్.

క. విని యిట్టు లనియె భయముం, గనకుము నేనితని దైన ♦ గర్వ మడంపం
గను బూనెద ననియెను; నం,త నచట నైరావతంబు ♦ తనకుఁ గనఁబడన్.

క. మనుదాత్మజుఁ డాత్మ మహ,త్తరఫల మిది నాకు దొరకెఁ ♦ దప్పక దీనిం
ద్వరగా భక్షించెద నం,చరయుచుఁ బరుగెత్తె నాద్వి♦పాధిపుఁ బట్టన్. ౪౪

సీ. ఐరావతముఁ జంపు♦నాశతోఁ బరుగిడు నాతనిఁగూప మ♦య్యాదనునందు
శక్రాగ్నులంబోలి♦చాలఁ బ్రకాశించె నొకముహూర్తము; పురు♦హూతుఁడంత
నివ్విధిఁ బరుగెత్తు ♦ నవాయుపుత్రునిఁ గని మహాకోపంబు ♦ గ్రమ్మ నాత్మ
హస్తాంతముక్తమా♦నట్టి వజ్రంబునఁ గొట్టె; నంతట నింద్రు♦క్రూరవజ్ర

తే. తాడితుండయి పావని ♦ తద్గిరీంద్ర
మందుఁ బడియెను బడునప్పు ♦ డతనివామ
హనువు నొచ్చెను; బాలుఁడౌ ♦ తనకుమారుఁ
డట్లు పవిఘాతవిహ్వలుం ♦ డగుచుఁ బడిన. ౪౭ 1747

చ. అనిలుఁడు దేవనాథుపయి ♦ నాగ్రహ మొందెను; లోకముల్ శివం
బును గనఁజాలకుండునటు ♦ పూనికఁ బ్రాణులలోన వెల్గు నా
యనిలుఁడు స్వప్రచారమునె ♦ యంతట మాని గుహాప్రవేశ మొ
య్యన నొనరించె నాత్మతన♦యాన్వితుఁడై వగపెల్లు ముంపఁగన్. ౪౮

తే. ప్రజలవిణ్మూత్రపదమును ♦ బరమపీడ, గల్గునట్లుగ బంధించి ♦ గాలిదేవుఁ
డఖిలభూతాళి నరికట్టె ♦ నమరనాథుఁ, డెట్లు వృష్టిని బంధించు ♦ నేపుమీఱ.

ఆ. అనిలుఁ డాగ్రహింప ♦ నఖిలభూతంబు లుచ్ఛ్వాసవిరహితంబు♦లై సమస్త
సంధిబంధనముల ♦ జడభూతులై దారు,వు లనఁ గదలకుండి ♦ రిలను దిశల.

సీ. నిష్క్రియంబయి ధర్మ♦నిచయవర్జితమయి వేదపాఠము హోమ♦విధియు లేక
త్రైలోక్య మావాయు♦దారుణాహవమున నిరయస్థమైనట్లు ♦ నిశ్చలముగ
నుండె; నంతట మహో♦ద్వేగంబునం బ్రజల్ గంధర్వదేవతా♦కాండములును
దనుజులు మనుజులు ♦ ధాతను జూడంగ సుఖియించుకోర్కులు♦సొరిది నడఁగ

తే. వగలఁ బొగులుచుఁ బోయిరి ♦ వరుసఁ జేతు
లొగ్గి యాధాతను గని మ♦హోదరనిభ
ములగునుదరంబు లొప్ప ని♦ట్టులు పలికిరి;
వస్తునైశ్వర్యసంపన్న! ♦ సకలనాథ!. ౫౩ 1751

క. నాలుగువిధములఁ బ్రజలను, హేలాగతిఁ బుట్టునట్టు ♦ లీ వొనరిచి తిం
కేలా మాయాయువులకుఁ, గాలజ్ఞా! పవను విభునిఁ♦గాఁ జేసితివో. ౫౪

చ. అనిలుఁ డతండు ప్రాణముల ♦ కారయ నాయకుఁ డయ్యెఁ గాని యో
వనరుహసంభవా! యిపుడు ♦ వాస మదెచ్చటఁ జేయువాఁడొకో
కనఁబడకున్నవాఁడు *కల♦కంఠుల నంతిపురంబునందు నుం
చినగతి బందిచేసె మముఁ ♦ జిత్రమిదౌఁ గద? యట్లు కావునన్. ౫౫ 1753

చ. శరణము నీవె మా కనుచుఁ ♦ జక్కఁగ వాయువు పీడచేయ నీ
పరిసర మిట్లు చేరితిమి ♦ పాపఁగలాఁడవు దుఃఖ మీవు, న
మ్మరసి సదాగతిప్రభవ♦మౌ కడు దుఃఖము దీనిఁ బాపవే
పరమకృపార్ద్రచిత్త! యని ♦ ప్రార్థన మొప్పఁగఁ జేయ ధాతయున్. ౫౬

క. సురపతి తా నొటను ని,ర్జరముఖ్యులభాషణములఁ ♦ జక్కఁగ విని యి
క్కరణి మిము నొంచుటకు నో, సురలారా! కారణంబు♦చొప్పడు ననుచున్.

* అంతఃపుర ఇవ స్త్రియః-అనిమా.

చ. మరల వచించె నిట్లు విధి; ♦ మారుతిఁ డాగ్రహ మిట్టు లూనఁగా
సురముఖులన్ మిముం గలఁచి ♦ చోద్యకుగా నిటు లడ్డగింపఁగా
సరియగు కారణంబుఁ గనఁ ♦ జాలితి, దాని తెఱంగుఁ దెల్పెదన్
¹పరమతులందు శాంతమును ♦ బాగుగ నిల్పి వినుండు దానినిన్. ౫౮

ఉ. ఆతనియాత్మసంభవము ♦ వాత్ముని నింద్రుఁడు పర్వతంబునన్
ఘాతము నొందుచున్ బడఁగ ♦ గాఢపవిం గవియించి నొంచె దు
శ్చేతముగల్గు రాహువు వ♦చించినమాటలు నాలకించి యి
ట్లీతఱిఁ గార్యమున్ జరప ♦ నేడ్తెఱ నాశ్వసనుండు శక్రుపై. ౫౯ 1757

చ. ఘనతరకోప మూనె వినఁ♦గాఁ దగు; దేహము లేక వాయువిం
తన దగఁబట్టి శక్తి చెలు♦వార శరీరములందుఁ జొచ్చి చ
క్కనిగతిఁ బ్రోచుచుండుఁ దను♦కాండము వాయువు లేక యుండినం
గనఁబడు దాపరీతి; నిఁకఁ ♦ గాలియె ప్రాణము శర్మ మద్దియే. ౬౦ 1758

క. వాయువె ప్రాణాధారము, వాయువె సర్వంబు సతఁడు ♦ వదలిన సుఖమే
యే యెడలం గప్పుడ దిఁక, నీయెడ జగములకు నాయు♦వే యనఁదగుచున్.

తే. సకలమునకు నాధారుఁడై ♦ ప్రకటశక్తి, యైనవాయువు వదలె మి♦మ్మందుచేత
నూర్పులనుబుచ్చ నేరక ♦యుద్ఘసుములు, మాని కాష్ఠకుడ్యంబుల♦మాడ్కి మీరు.

క. నిలిచితిరి గాన మన మిఁక, నలవాయువు తనరుచోటి ♦ కరుగుద మతఁడే
పలువిధముల మీకున్ బాధలఁ బుట్టఁగఁ జేసెఁ గాదె ♦ తథ్యం బరయన్.

క. కనుకన్ బననుఁ బ్రసన్నుని, గను జేయకయున్నఁ జెడుట ♦ గల్గును సురవ
ర్యుని నతని సంతసంబును, గనఁ జేసిన సుఖము గల్గుఁ♦గా సురలారా!. ౬౩

క. అని పల్కి ప్రజలతో నా,వనరుహజని దేవభుజగ♦వర్యులనుం దో
డ్కొని గంధర్వులు గుహ్యకు, లనుచరులై రాఁగఁ జనియె ♦ నాగిరిగుహకున్.

చ. అనిలుఁడు వజ్రతాడితుని ♦ నాత్మజుఁ గైకొని యెందుఁ బోయెనో
ఘనగిరికందరంబునకుఁ ♦ గ్రన్ననఁ బోయిరి వారలెల్ల; నం
తన ²నలసూర్యహేమసమ♦తం గను దేహరుచిన్ జెలంగి చ
క్కనిముఖ మొప్పఁ దప్పఁ దన ♦ గాదిలితండ్రితోడం బరున్న యా
తనయునిఁ గాంచె బ్రహ్మయును ♦ దద్దయు వేడుక యుల్లసిల్లఁగన్. ౬౪

తే. యక్షగంధర్వదేవర్షి ♦యాతుధాన, సహితుఁడై యాకుమారుపైఁ ♦జక్కనికృపఁ
బొలయఁగాఁ జేయుచూడ్కులఁ ♦బోలఁజూచె, దేవనెల్లరబాధలు ♦మానిపోవు.

ముప్పదియొనవ సర్గము సంపూర్ణము.

---

1 శ్రోతవ్యం చాత్మనః క్షమమ్-అనిమా. 2 తతోర్కవైశ్వానరకాంచనప్రభమ్-అనిమా.

౩౬ - వ సర్గము.

బ్రహ్మాదులు హనుమంతునకు వరము లిచ్చి వాయుదేవు నలరించుట.

చ. వనరుహసూతి రాకఁ గని ♦ వాయువు పుత్రవధార్దితుండు న
య్యనుఁ బహువేగయుక్తుఁడయి ♦ యొప్పెడు భక్తిని లేచెఁ జేతులం
దనయుని గొంచుఁ; గుండలవ♦తంసము లొక్క మొగిం జనింప *నె
త్తినఁ గలహారము ల్గదల ♦ దివ్యవిభూషణరాజి యూఁగఁగాన్. ౧ 1766

తే. మూఁడుపర్యాయములు గోత్ర♦మును వచించి
చక్కఁగఁ బ్రదక్షిణంబుగ ♦ సాగిలఁబడి
మ్రొక్కె ముమ్మాఱు తత్పాద♦ములకుఁ; [ద్రిగుణ
రూపునకుఁ ద్రియుగునకుఁ జి♦ద్రూపునకును. ౨ 1767

క. శ్రుతిరూపునకున్ శక్తి, త్రితయునకుఁ ద్రిలోకపతికిఁ ♦ ద్రిసమయునకు ను
న్నతధామత్రితయునకున్, హితదాతకు మ్రొక్కువాఁడ ♦ నే నిట భక్తిన్.

క. అని మ్రొక్కి యతులశక్తిని, వనరుహసంభవునిఁ గాంచు ♦ భక్తిప్రీతుల్
తనరఁగ శిశువుం గైకొని, చనియెన్ బరమేష్ఠి యలరు ♦ చక్కటి కంతన్.] ౪

క. పరమేష్ఠి యాదరంబునఁ, గరయుగమున నిమిరె శిశువు ♦ గాలియొడయనిం
బరమాదరమున లంబా,భరణప్రతిభాసమాన♦భవ్యకరములన్. ౫ 1770

క. శ్రుతివేత్తయైన పరమే,ష్ఠి తగన్ స్పృశియించె; నంతఁ ♦ జిత్రంబుగ వా
క్పతి హస్తస్పర్శనమున, హితజలసేకమున సస్య ♦ మేవిధి నలరున్. ౬ 1771

క. అనిలజుఁ డాకరణిని మూ,ర్ఛను బాసి యనుప్రకాండ♦రమ్యతనుం డ
య్యెను; వాయు వంత జీవిత,మును గాంచినకొడుకుఁ గాంచి♦ముదమలరారన్.

సీ. సర్వభూతావళి♦సన్నిరుద్ధంబగు నాత్మశక్తిని స్వేచ్ఛ ♦ నలరఁ జేసె;
వాయునిరోధంబు ♦ వాసినయంతనే ప్రజ లెల్ల మునుపటి ♦ భంగిఁ జెలఁగి
శీతవాతాదిబా♦ధాతతి లేకయే కమలంబు లెల్లెడఁ ♦ గ్రాల నొప్పు
పద్మినులం బోలి ♦ పరమముదం బొంది; రైశ్వర్యవీర్యముల్ ♦ యశము శ్రీయు
జ్ఞానవైరాగ్యముల్ ♦ మానుగ నీయాఱు యుగ్మత్రయంబున ♦ నొప్పుచుండు

ఆ. నివ్వి యాఱు గల్గి ♦ మువ్విధమూర్తుల
లోఁ బ్రధానుఁడగుచు ♦ లోకములె గృ
హంబుగాఁ జెలంగు ♦ నాశతానందుండు
సురలఁ గాంచి వాయు♦శుభముఁ గోరి. ౮ 1773

క. సురరాజా! జలనాథా!, పురహరణా! విత్తనాథ! ♦ పొందుగ మీరే
పరికించి విషయ మెఱిఁగెదు, పరమతు లట్లైనఁ బెద్ద♦వాఁడను గానన్. ౧౦

క. హిత ముపదేశించెద నా,మతిఁ గలయూహలను మీరు ♦ మన్నించి వినుం

* మాలిస్రక్తపనీయవిభూషణః-అనిమూ.

డితఁడర్భకుఁ డైనను నీ,మతిమంతుఁడు ముందు మీకు♦మంచిగలుగఁగన్.౧౦౫

క. ఒనరించుఁ గార్యములఁ గా,వున నీతని కింపు మీకు ♦ బుద్ధికి హితమం
చును దోఁచిన వరముల, నీ,యనిలుఁడు సంతుష్టి నొందు ♦ నట్టులుగాఁగన్.

చ. అన విని వేయిగన్నుల మ♦హావిభుఁ డెంతయుఁ బ్రీతినొంది చ
క్కనిముఖకాంతి యొప్ప రుచిఁ ♦ గ్రాలుకుశేశయహార మిచ్చి యి
ట్లని వచియించె; నాకరము♦నం దలరారెడు వజ్రమేను వై
చిన నొకచెంప వక్రతను ♦ జెందెను గావున లోకమం దిఁకన్. ౧౩ 1777

క. హరివరుఁ డితఁడు హనుమ,ద్వరనామముఁ గాంచఁగలఁడు♦వరము మఱియు నేఁ
బరమాదరమున నిచ్చెదఁ, బరమంబగు నద్ది వినుఁడు ♦ వరమతులారా!. ౧౪

తే. ఇద్దిమొదలుగ నావజ్ర ♦ మితనిఁ జంపఁ
జాలకుండెడుఁ గాక న; ♦ సరసిజాప్తుఁ
డమలరుచి ధ్వాంతనాశకుం ♦ డనియె నాదు
తేజమునను శతాంశంబుఁ ♦ దృప్తిమీఱ. ౧౫ 1779

క. ఇతనికి నొసఁగెద శాస్త్ర,ప్రతతిని బఠియించు శక్తి ♦ పరఁగు నితనికు
న్నతమోద మూని యత్తఱి, హితబోధ మొనస్త విద్య♦లెల్లం దెలియన్.

ఆ. దేన వాగ్మియగునొ ♦ దాని బోధించెద, నితనితో సమానుఁ ♦ డీజగముల
శాస్త్రదర్శనమున ♦ సత్యంబు గల్గక, యుండుఁగాక యనుచు ♦ నుగ్గడింప. ౧౭

క. వరుణుం డంతటఁ బల్కెను, వర మిచ్చెద నయుతములగు ♦ వర్షశతము లీ
ధరణిని మను నీపావని, మరణము నాపాశమునను ♦ మఱియు జలములన్. ౧౮

క. కనఁడంచుఁ బల్కె; యముఁ డి,ట్లనియెను నాదండఘాత♦మందిన మృతినిం
గనకుండఁగలఁడు రోగము,లను బొందకయుండఁగాఁ గ♦ఁడు నిత్యంబున్.

క. అనిమొన నవిషాదం బీ,తనికిం గల్గెడునటంచుఁ ♦ దమి వర మిచ్చెన్;
ధనపతి మద్గద యీతని, తనువునకు నపాయ మిడదు ♦ తథ్య మ్మనుచున్. ౧౯

క. వరమిచ్చె నంతఁ గృప శం,కరుఁ డెల్లరఁ గాంచి మామ♦కంబగునస్త్ర
త్కరమునసే నానుండియు, మరణం బీతనికి లేదు ♦ మహి నెప్పటికిన్. ౨౧

చ. అన విని పద్మయోని యవు ♦ డర్మిలి నిట్లను బ్రహ్మదండరా
జిని గడు నొచ్చియున్ మృతిని ♦ జెందకయుండెడుఁ గాక యాయువుం
గని చిరకాలమున్ బ్రదుకుఁ ♦ గా కని పల్కెను; విశ్వకర్మయున్
ఘనమతి శిల్పివర్యుఁ డల♦గాలికుమారుని ధీరచిత్తునిన్. ౨౨ 1786

క. బాలార్కతుల్యు సన్నుత,శీలుని గని మత్కృతములు ♦ చిత్రమ్ములునై
గ్రాలెడు దివ్యాస్త్రనుశ,స్త్రాళియు మృతి నీయఁజాల ♦ వని నీతనికిన్. ౨౩ 1787

క. చిరకాలజీవియగు నీ, పురుషలలాముం డటంచుఁ ♦ బొంగుచుఁ బలికెన్;
దరువాత జగద్గురువౌ, పరమేష్ఠియు దేవవర్య♦పరిభూషితునిన్. ౨౪ 1788

చ. అనిలజుఁ గాంచి నెమ్మదిని ♦ హర్షముఁ బొంది సమీరుతోడ ని
ట్లనియెను; వాయుదేవ! భవ♦దాత్మజుఁ డింక నమిత్రకోటి కా
ర్తిని గలిగించి సాధ్వసముఁ ♦ దీవ్రముగాఁ గలిగింపఁ, జాల మి
త్రనికరమోదదుండగుచు ♦ రాజిలఁగాఁ గలఁ డెంతొ ఖ్యాతిచేన్. ౨౬ 1789
క. అనిమొన నజేయుఁడగు నిం,కను విను మాతండు కామ♦గమనుఁడు రూపం
బును గోరినట్లు పొందం,గను శక్తిఁ జెలంగువాఁడు ♦ కాఁగలఁ డిలలోన్.౨౬½
తే. కామగుండగు, వ్యాహత♦గతియుఁ గాక
యలరి కీర్తిమంతుండగు ♦ ననుచు మఱియుఁ
బలికె; రావణు ననిని జం♦పంగఁ దగిన
వగుచు రామునిప్రీతిక♦ర్హంబు లగుచు. ౨౭½ 1791
క. తనువులఁ బులకాంకురములు, గనఁజేయను జాలియున్న♦కార్యంబులనే
యొనరుచు యుద్ధంబున నీ,తనయుం డని పల్కి సన్ని♦ధానంబునకున్. ౨౮½
క. మరుదధిపుఁ బిల్చి త్రిదశో,త్కరయుతుఁడై గౌరవించి ♦ క్రమ్మఱి చనియెం
బరమేష్ఠి యథాగతముగ;, మరుత్తు తనపుత్త్రుఁ జేర్చి ♦ మందిరమునకున్.౨౯½
క. వరములఁ బొందినవిషయముఁ, బరమాదృతి నంజనకును ♦ బల్కి యథేచ్ఛన్
మరుదధిపుఁ డేగె రామా!, వరముల నీలాగుఁ బొంది ♦ పవనజుఁ డాత్మన్.
క. బలమున మిక్కిలి పొంగుచు, జలనిధివలె నొప్పె; నంత ♦ శ్వసనసుతుం డ
త్యలఘుబలుండై మునివ,ర్యులయాశ్రమరాజియందు ♦ నూహ చెలంగన్.
సీ. తాఁ బ్రవేశించిసా♦ధ్వసమింతయును లేకజ్వలనత్రయంబు*స్రు♦గ్భాండములను
వల్కలాజినతతి ♦ వరుస విచ్ఛిన్నంబు భగ్నంబు మఱియు వి♦ధ్వస్తముగను
జేయుచు శాంతాత్ము♦లై యమోఘతపంబు నొనరించువారల ♦ కొక్కరీతి
నపకారమును జేసె; ♦ నం దిట్టి బహువిధకర్మములను జేయఁ ♦ గడఁగె బలిమి
తే. కలిమి నంతట మునివరుల్ ♦ కపివరునకు
బ్రహ్మదండతతిన్ మృతి ♦ రాకయుండ
బ్రహ్మ వర మిచ్చె నంచుఁ ద♦పఃప్రభావ
ముల నెఱింగి శాంతంబును ♦ బూని రోకట. ౩౪½ 1796
క. తనతండ్రియైన కేసరి,యును వాయువు కార్య మిట్టు ♦ లొప్పదు చేయం
గ నటంచు నిరోధించిన, ననిలజుఁ డవ్వారిపల్కు ♦ లాత్మఁ గొనకయే. ౩౫½
క. తనయిచ్ఛకొలఁది చేయుచు, మునులకు శ్రమమొప్పఁ జేసె; ♦ మూర్ఖుండితఁ డే
వున నిట్లు చేయఁదగునే?, యని భృగ్వాఙ్గిరసవంశభవు♦లైన మహర్షుల్. ౩౬
క. అతిశయితక్రోధంబున, మతి నిల్చినమన్యుయుక్తి ♦ మంచి దితని యు
న్నతి మాన్ప శాప మిడుట యె,హితమప్పుడటంచుఁ జక్క♦నెంచుచుఁ బూనిన్.
ఆ. దేని నాశ్రయించి ♦ మానుల నమ్మిట్లు, బాధ లొందఁజేయు♦వాఁడవో, ప్ల

* స్రుగ్భాండా న్యగ్నిహోత్రాణి-అనిమూ.

వంగమా! త్వదీయ♦బల మిద్ది మాశాప,బలముచేతఁ దెలియఁ♦బడక యుండు.

క. చిరకాల మెఱుఁగఁబడకయె, పరఁగెడు నష్టాని నొకరు♦ భావం బలరన్
బరినుతిఁ జేయుచుఁ దెల్పిన, వరుసన్ వర్ధిల్లుఁ జుమ్ము ♦ బహుభంగులుగన్.

క. అని శాపమిడిన వాయువు,తనయుం డీతండు మాని♦తపముబలిమి న
ద్దినుతాత్మబలము శౌర్యం,బును దగ్గిన వారియుటజ♦ములయందె తగన్.

తే. మృదులభావంబు నూనియె ♦ మెలఁగఁ జొచ్చె;
నంత ఋక్షరజోనాముఁ♦డైన కపియు
వాలిసుగ్రీవులకుఁ దండ్రి ♦ భాస్కరాభుఁ
డఖిలవానరపతి యయ్యె ♦ నమలకీర్తి. ౪౦ 1803

చ. హరిగణనాయకుం డతఁ డ♦హార్యబలుండయి కీశరాజ్యముం
జిరతరకాల మేలి మృతిఁ ♦ జెందెను శ్రీరఘురామ! మంత్రవి
ద్వరులగు మంత్రు లెల్ల క్షితి♦వల్లభుఁ దుర్వరఁ బాసి యేగినన్
హరిపతిసత్పదంబునఁ ద♦దాత్మజు వాలిని జ్యేష్ఠు నిల్పుచున్. ౪౧ 1804

తే. అతనియువరాజ్యపదమున♦ననుజుఁడైన, యట్టి సుగ్రీవు నిల్పిరి;♦హనుమ కర్క
తనయుతో *భేదమే లేక♦యనుపమాన, మగుచుఁగృత్రిమమొందని♦యట్టిమైత్రి.

క. అనిలునకున్ జ్వలనునితోఁ, గనఁబడుసఖ్యంబుకరణిఁ♦గా బాల్యమునుం
డి నియతముగ నేర్పడె; నీ,హనుమయు మునిశాపముననె ♦ యాత్మబలంబున్.

ఆ. ఇంత యనుచు నెఱుఁగఁ; ♦ డంతట వాలిసు
గ్రీవులకు విరోధ ♦ మావహిల్లెఁ
దనకు మిత్రుఁడైన ♦ యనిలజుబల మింత
యంచు నర్కతనయుఁ ♦ డాత్మయందు. ౪౪ 1807

క. తెలియనికతమునఁ దను ని,మ్ముల వాలియుఁ బాఱఁదోల ♦ భూమిఁ దిరుగుచున్
దొలఁగుచు నుండెను మారుతి, యలఘుతరంబైనయట్టి ♦ యాత్మబలంబున్.

క. మనమునఁ దెలియఁడు రామా!, యనిలాత్మజుఁ డితఁడు మునిగ♦ణాయతశాపం
బున బలము తెలియకుండుట, నని సింహము దంతివర్య ♦ మరికట్టంగన్. ౪౬

ఆ. నిలిచియుండఁ జూడ ♦ నేర్పు గన్పడునట్టు
లుండు; విక్రమమున ♦ నురుతరమగు
యొప్పుశౌర్యమున మ♦హోత్సాహమునఁ బ్రతా
పమున శీలమున న♦యమున మఱియు. ౪౭ 1810

క. అనయమ్మున మాధుర్యం,బున గాంభీర్యమున ధైర్య♦మున లోకమునన్
హనుమత్సమానుఁడుండునె?, గనఁబడు నెటు? లధికుఁడింక♦త్ర్యాస్థలియందున్.

---

* అద్వైధం ఛిద్రవర్జితమ్-అనిమా.

సీ. [1]పూర్వమ్ము పవనుని♦పుత్త్రుఁ డీతండు వ్యా
కరణంబు గ్రహియించు ♦ కాంక్షచేత
నర్కాభిముఖుఁడయి ♦ యనుసరించుచు వెన్కఁ
జనుచుఁ బఠించుచు ♦ సమధికార్థ
మును గ్రహించుచు మనం♦బున దానిఁ బదిలంబు
గను నిల్పుకొనుచుఁ దూ♦ర్పునఁ జెలంగు
నద్రివర్యమునుండి ♦ యస్తాద్రివఱ కేగు
చుండెను; మఱియు ను♦ద్దండమగుచు
తే. నలరుచుండ; నష్టాధ్యాయి ♦ యనఁ బరఁగెడు
సూత్రరాజిఁ దదర్థంబు♦చొప్పుఁ దెలుపు
గ్రంథమును వార్తికంబును ♦ గమ్రభాష్య
మును సమగ్రప్రకరణంబు♦గను గ్రహించె. ౪౬ 1812

క. విను రామా! వ్యాకరణం,బున నీతనితోడ సమతఁ ♦ బూనునతఁడు లేఁ
డని చెప్ప నొప్పు ఛంద,స్సున నితరములైన విధుల♦చొప్పెఱుఁగుటలోన్.

క. అనుపముఁ డీతఁడు రామా!, వినుమా లోకములఁ గల్గు♦విద్యలను దపం
బున దేవగురున్ నవ్వును, ఘనుఁ డీపవనాత్మజుండు ♦ కడు దక్షుండౌ. ౪౮

క. [2]వ్యాకృతినవకంబున నె, న్నే కళలను బండితుఁడగు ♦ నీతఁడు నిఁక నో
భూకాంతా! విధి కాఁగలఁ, డీకరణిన్ మించు నీదు♦కృప పొలయుటచేన్.

క. ప్రళయంబున వీచీవిత,తుల భూమిని ముంచఁదలఁచు ♦ తోయధియెదుటన్
విలయంబున సర్వజగం,బులఁ గాల్పం దలఁచునగ్ని♦ముంగఱ మఱియున్.

ఆ. విలయకాలమందుఁ ♦ బితృపతిసన్నిధి
నిలువఁగూడ నట్లు ♦ లిఱ సమీర
తనయునెదుట నిలువఁ ♦ దగువాఁడు గలఁ డెవ్వఁ
డరయ రామచంద్ర! ♦ హతపరేంద్ర!. ౫౧ 1817

చ. అనిలజుఁ డింకనుం గలుగు♦నట్టి కపీంద్రులు మైందనీలు ల
ర్కనితనయుండు తారుఁడును ♦ గూఢబలద్వివిదుండు రంభుఁడున్
వనచరవర్యుఁడై బలము ♦ భాసిల నొప్పెడు నానలుండు నిం
కను మనయంగదుండు సుర♦కాండముచే భవదిష్టసిద్ధికై. ౫౨ 1818

---

1 ససూత్రవృత్త్యర్థపదం మహార్థం ససంగ్రహం సాధ్యతి వై కపీంద్రః-అనియూ. దీనింబట్టి రామాయణము వ్యాకరణము పతంజలిభాష్యము తర్వాత రచింపఁబడినట్లు కొంద ఱూహింతురు. పతంజలిభాష్యమునకుఁ బూర్వము భాష్యమే లేదని వీరికి స్వప్నమున దయ్యముచెప్పినదియా. శాస్త్రము పురాతనముగాన నాకాలపు భాష్యమని గ్రహించిన నీలాటి యసందర్భప్రసంగమున కవకాశ ముండకపోవునుగదా. 2 సోయం నవవ్యాకరణార్థవేత్తా బ్రహ్మా భవిష్యత్యపి తే ప్రసాదాత్-అనియూ.

తే. సృష్టి చేయంగఁబడిరి నూ! ♦ పృథ్వినాథ!
గజగవాక్షులు గవయుఁడుఁ ♦ గపియు ఋషభుఁ
డక్షి జ్యోతిర్ముఖుండు ఋ♦క్షాధిపుండు
భల్లుకంబులతోడ నీ♦పనిని దీర్ప. ౫౩ 1819

క. ధరఁ బుట్టింపంబడి; రో, [ధరణీశా! దేవవితతి ♦ దర్పంబున దే
వరిపుండగు రావణు సం,గరమునఁ ద్రుంపంగ భూమి♦గతులై రిట్టుల్. ౫౪

ఆ. విషయ మిద్ది నేను ♦ వివరించినాఁడ నీ,కవులు భూమిఁ దిరుగఁ♦గలుగహేతు
వింతవట్టు] నన్ను ♦ నిట్లు ప్రశ్నించితి, వేను దెల్పినాఁడ ♦ నెఱిఁగి నంత. ౫౫

క. అనిలజుని బాలభావం,బున జరగినవార్త నెల్లఁ ♦ బొందుగ నాచే
తను గీర్తింపంబడె; సం,చును మౌని వచింప వినుచు ♦ క్షోణీశ్వరుఁడున్.

తే. అతనితమ్ముఁడు వానరు ♦ లసురవరులు
పరమవిస్మయమును బొంది ♦ పరమకరుణ
బావనిం జూచి; రంతట ♦ బ్రహ్మమౌని
వర్యుఁడైన యగస్త్యుండు ♦ ప్రభు మహేంద్రు. ౫౭ 1823

క. రాముని గని యిట్లనియెన్, భూమీశా! మిమ్ముఁ గంటిఁ ♦ బూజ్యతరముగా
నీమాడ్కిని భాషించితి, స్వామీ! సెలవిమ్ము పోవు♦వాఁడ వసతికిన్. ౫౮

చ. అనుటయు నుగ్రతేజుఁడగు ♦ నమ్మునివాక్కులెల్ల నాలకించి స
ద్వినయము దోఁప నంజలి వి♦ధిన్ గరయుగ్మము రాజిలంగ ని
ట్లనియె; మహాత్మ! మీదయిన ♦ యాగమనంబున దర్శనంబునన్
జని ఫలియించె దేవతలు ♦ సంతస మందిరి తండ్రితాతలున్. ౫౯ 1825

ఆ. సకలబంధువులును ♦ సంతుష్టులైరి; నా
మనివి దీనిఁ గొనుచు ♦ మదినిఁ దోఁచు
స్పృహను నేను బల్కఁ♦జేయంగఁ దగినకా
ర్యంబు నానిమిత్త ♦ మాదరమున. ౬౦ 1826

క. ఒనరింపఁ దగును; పౌరుల, జనపదవాసులను బ్రీతి ♦ సంధిల్లఁగఁ జ
క్కనిరీతి స్వకార్యమ్ముల, నునిచి యిటన్ జేరినాఁడ ♦ నుద్యమ మలరన్. ౬౧

క. క్రతువుల నొనరించెద ను,న్నతయుష్మన్మహిమ మద్ది ♦ నన్ను సకలబం
ధుతతుల నలరింపఁగ; నా, క్రతువులను సదస్యులుగను ♦ గండు కరుణమై.

క. గురుతరతపఃప్రభావము, లరుదుగ మీయందుఁ దోఁచు ♦ నక్లాట మహా
దరమున నను రక్షింపఁగఁ, బరిగ్రహింపుఁడు సదస్య♦వరు లగుటకుఁగాన్.

ఉ. నేనును సత్తపోనియతి ♦ నిర్గతకల్మషజాలురై మహా
మౌనులునైన మిమ్ము దృఢ♦మానితభక్తి సమాశ్రయించి పెం
పూనఁగఁ జేయు మీకరుణ ♦ నొప్పి మనస్సుఖి మొందువాఁడ; నో
మౌనివరేణ్యులార! క్రతు♦మండలపూర్తిని జేయుసంతకున్. ౬౪ 1830

క. మీారెల్ల నొక్కచోటను, జేరి వసింపంగ వలయు ♦ క్షితి నిట ననఁగా
సారతరవ్రతనియతులు, నై రాజిలు నాయగస్త్యుఁ ♦ డాదియగుమునుల్. ౬3
ఉ. రామునిసాధువాక్యతతి ♦ రంజిలుచి_త్తము లొప్ప వించు న
ట్లేము వసించువార మిట ♦ నెప్పుడు యాగమొనర్తురో రఘు
స్వామివరా! సువా_ర్త యది ♦ వచ్చినతోడనె, యంచుఁ బల్కి యా
భూమిసుపర్వమానులును ♦ బోయిరి వచ్చినరీతి; నంతటన్. ౬౪ 1832
చ. జనపతి యామహాత్ములకు ♦ సాధుపథంబున మ్రొక్కి సాగనం
పెను; మును లేగ రామపృథి♦వీపతి విస్మితుఁడై తదర్థమే
మనమున నెంచుచుండె నొక♦మాడ్కిని; భాస్కరుఁ డ_స్తభూధరం
బును గన నేగ రాఘవుఁడు ♦ భూపతులం గవులన్ యథాధృతిన్.౬౫ 1833
ఆ. పనిపి శాస్త్రవిహిత♦పద్ధతిగా సంధ్య,వార్చి భూమిపాల♦వర్యుఁ డంత
రాత్రి నంతిపురికి ♦ రంజిల్లుమదితోడఁ, జనియె సుఖసుషు_ప్తిఁ ♦ గనెడునూహ.

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

32 - వ సర్గము.

రాముఁడు భరతాదులతో సభ నలంకరించుట

క. జనపతి విదితాత్ముఁడు ధ, ర్మనియతి నభిషేకయూప♦మహ మొందెనో యే
దినమున నానిశ పౌరుల, కనూనహర్షంబు నిడుచు ♦ నల్లన గడపెన్. ౧ 1835
క. తొలిరాత్రి సాగనంపెడు, నలనాల్గవ జామునందు ♦ నవనీపతి ని
ద్ముల నిద్ర లేపు వందులు, నలలితమతు లపుడు రాజ♦సౌధమునందున్. ౨
ఆ. నిలిచి మధురకంఠ♦ములఁ దగు కిన్నరు, లనఁగ సాధుబోధ ♦ లందియుంట
నియతిమీఱ హర్ష♦నిర్భరచి_త్తము,లను సుషు_ప్తిఁ గన్న ♦ మనుజవిభుని. 3
క. వినుతించిరి సౌమ్యా! వీ,రనికరవినుతా! మహాత్మ! ♦ రామశశాంకా!
జననీప్రీతివివర్ధన!, జననాథా! మేలుకొమ్ము ♦ సమయము కానన్. 3౻ 1838
తే. నీవు నిద్రింప జగ మెల్ల ♦ నిద్రవోవుఁ;
గాన మేల్కొమ్ము నీదువి♦క్రమము విష్ణు
విక్రమసమానమగు భవ♦ద్విమలరూప
మశ్వియూపాధికంబుగా ♦ నమరుఁ జుమ్ము. ౪౻ 1839
*క. మతివిభవంబునను బృహ,స్పతితుల్యుఁడ వీవు బ్రహ్మ♦సముఁడ వటంచున్
హితముగ వర్ణింపం దగు, క్షితితో క్షమయందు సమతఁ ♦ జెందుదు రామా!.
చ. సరసిజమిత్రుఁ దేజమున ♦ సాధుజవంబున వాయుదేవునిన్
బరమగభీరభావమున ♦ వారిధి మించినవాఁడ వీవు శం

---

* బుధ్యా బృహస్పతే స్తుల్యః ప్రజాపతిసమో హ్యసి-అనిషూ.

కరువలి నప్రకంప్యుఁడవు ♦ కంజవిరోధిని సౌమ్యతన్ నిరం
తరము జయింపఁ జాలుదువు ♦ ధాత్రి భవాదృశమేదినీపతుల్. 1841

క. మును లేరు పుట్టఁబోవరు; నిను నొంప నదెవ్వఁడేని ♦ నేరఁడు ధర్మం
బున నిశ్చలమతివై తగు, దనయమ్ము ప్రజాహితుఁడవె ♦ యగుదువు గానన్.

క. నినుఁ గీర్తియు లక్ష్మియు నో, జననాథా! విడువకుండు; ♦ శాశ్వతవానం
బును జేయును నీయం దా, వినుత శ్రీధర్మము లొంగి ♦ విశ్వాసమునన్;. ౯

చ. అని యిటు వందు లానృపతి ♦ నాదృతిమై వినుతింప సూతు లా
య్యన మధురస్తవంబులను ♦ హారిపదంబుల సన్నుతించి; రా
జనపతి స్తోత్రనాదములఁ ♦ జక్కఁగ మేల్కని యూర్ధ్వభాగమం
దనుపమశుభ్రవస్త్రయుతి ♦ నందినశయ్యను బాసి యంతటన్. ౧౦ 1844

చ. హరి ఫణిశయ్యనున్ వదలి ♦ యల్లన లేచెడునట్లు లేచె; నా
ధరణిపుఁ డట్లు లేవఁగ ము♦దంబున సేవకు లట్టి నీరునుం
బరికరరాజినిం గొనుచు ♦ వచ్చిరి వేలకు వేలుగాఁగ; భూ
వరమణి యెల్లకృత్యముల ♦ శైశమ తీర్చి కృశాను వేల్చుచున్. ౧౧ 1845

క. పరమం బిక్ష్వాకుమహీ, వరసేవితమునగు దేవ♦భవనంబును జే
రి రయంబున నట దేవో,త్కరపితృభూసురులఁ బూజఁ ♦ దన్పుచు విధిగన్.

సీ. పరిజనుల్ వెంట రా ♦ బాహ్యకక్ష్యాంతరంబును నిర్గమించె నా♦భూపవర్యు
సపురోహితులగు నా♦సచివులు మహితాత్ము లనుసరించిరి వసి♦ష్ఠాదు లప్డు
దీప్యమానాగ్నుల♦తీరున; మహితాత్ము లగు బహుజననాథు ♦ లారఘూత్త
మునిపార్శ్వసీమను ♦ బొల్చిరి శక్రుని నమరులు సేవించు♦నట్లు; భరత

తే. లక్ష్మణులును శత్రుఘ్నుండు ♦ లలితయశులు
వేదములు మూఁడు నవమున ♦ వెలసినట్లు
శ్రీరఘూత్తము ప్రక్క ని♦ల్చిరి సుభక్తిఁ
గొలుచుకోరిక లాత్మలఁ ♦ బొలయుచుండ. ౧౩ 1847

చ. జనపతి కొల్వుకూటమును ♦ జయ్యనఁ జేరఁగఁ బోవఁ గింకరుల్
చని రఘురాముపార్శ్వమున ♦ సాంద్రముదంబున మోము లొప్పఁ జ
క్కనిగతి నంజలుల్ తనరఁ♦గా బహురీతులఁ గొల్చియుండి; రా
వనచరనాయకుల్ బలము ♦ వర్ధిలుచుండఁగ వేడ్కమీఱఁగన్. ౧౪ 1848

*తే. కామగమనులు నర్కజాం♦గదముఖు లవు
డిర్వదియె సంఖ్యగలవా ర♦హీనవిభవు
లుగ్రతేజంబులం బొల్చి ♦ యుర్వినాథుఁ
గొల్చి; రంత విభీషణా♦ఖ్యుండు ఘనుఁడు. ౧౫ 1849

* వింశతిః కామరూపిణః-అనిమూ.

క. తనమంత్రులు నల్వురు త,న్ననురక్తిం గొల్వ గుహ్యకాధిపుని ధనే
శుని గుహ్యకరాజివలెన్, జననాథు మహాత్ముఁ గొల్చె ♦ సంతస మొప్పన్.౨౦
తే. వేదవృద్ధులు సత్కులుల్ ♦ విమలచిత్తు
లైన పౌరులు నేర్పరు ♦ లొటఁ దలలు
వంచి రామునకున్ మ్రొక్కి ♦ వరుసఁ గొల్చి
రట్లు సచివాదిసంయుక్తుఁ ♦ డగుచు నృపుఁడు. ౨౧ 1851
క. ఘనులగు మునినాయకులున్, జనపతు లతివీర్యు లటవి♦చరులును దనుజుల్
తనుఁ బరివేష్టింపఁగ మా,నినికరసంయుక్తుఁడైన ♦ నిర్జరపతి నాన్. ౨౨ 1852
క. అలరారుచు దేవేంద్రునిఁ, గలవిలపా టొందఁజేయు ♦ కమ్రాకృతిచేఁ
జెలఁగుచు నెల్లరు చక్కఁగఁ, గొలువునఁగూర్చుండియుండఁ♦గుతుకంబలరన్.
ఆ. మధురకథలు సాధు♦మానులు ధర్మసం,యుక్తిఁ దెలుపుచుండ♦నొగిఁ బురాణ
గాథ లెల్ల వినుచుఁ ♦ గమనీయరూపుండు, నిండు కొల్వుచేసె ♦ నేర్పుచెలఁగ.

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

అధికపాఠము ౧ - వ సర్గము.

వాలిసుగ్రీవులజననము.

చ. మునివరు నయ్యగస్త్యుఁ గని ♦ భూపతి యిట్లని పల్కె నంజనా
తనయునిగాథ వింటి ముని♦తల్లజ! ఋక్షరజుండు వాలి కా
తని యనుజన్ముఁడై రిపుక♦దంబము నేఁచెడు నర్కసూతికిన్
జనకుఁ డటంచుఁ బల్కితిరి ♦ సంతసమయ్యె మదిన్ నితాంతమున్. ౧ 1855
క. జనని యదెవ్వరొ నాకున్, మునివర! తెలుపంగ లేదు ♦ ముద మొప్పెడుఁ ద
జ్జననీనామము వినఁ జ,క్కనిరీతిం దెల్పవయ్య! ♦ కుంభసురవర్యా!. ౨౫ 1856
చ. అనురఘురాము వాక్కు విని ♦ యమ్మునినాథుఁడు పల్కె నిట్లుగా;
విను రఘురామ! యిక్కథను ♦ వింతలఁ గొల్పెడుదాని నంతయున్
మునిపతి నారదుండు మదిఁ ♦ బొల్చెడు వేడుక మామకాశ్రమం
బున కరుదెంచి చెప్పె నిది ♦ పొల్చును వీనుల కింపుఁ గూర్చుచున్. ౪ 1857
ఉ. నారదుఁ డొక్కనాఁడు జగ♦నంబున నాయుటజంబుఁ జేరె నే
గారవమొప్ప నాయనఘుఁ ♦ గాంచి యథావిధిఁ బూజఁజేసి గం
భీరవచస్తతిన్ వినెడు♦వేడుక నాసన మిచ్చి యిచ్చటం
జేరుట నాదుపుణ్యములు ♦ సిద్ధిని బొందెను నేఁటి కోమునీ!. ౫ 1858
క. అని పల్కి నీవు ప్రశ్నిం,చిన యీగాథను దగంగఁ ♦ జెప్పవె నాకం
చును బ్రశ్నించితి, ధర్మం,బునఁ బొల్చు మనంబుగల్గు ♦ పూజ్యుం డౌటన్. ౬

చ. ననుఁ గని యిట్లు పల్కె మునినాయక! చెప్పెద నాలకింపుమా
ఘనగిరి మేరునామమునఁ గాంచనరూపము నొంది లక్ష్మికిన్
జనకగృహంబు నా నలరుఁ జక్కనిశృంగము దానియంతరం
బున సకలామరార్చనలఁ బొంది వెలుంగుచునుండు నెప్పుడున్. ౭ 1860
సీ. అందు నూతామడ లంత విస్తీర్ణంబు గల్గి దివ్యంబయి కాంతమగుచు
నలరుచు బ్రాహ్మియా నట్టియుత్తమసభ యొప్పుచుండును బద్మయోనినాల్గు
మోముల వేలుపు మూర్తులలో నాదియనఁ దగు బ్రహ్మ యందలరుచుండ
యోగంబు సేవించుచుండ నాతని నేత్రములనుండి రసమొండు గలిగిజాతెఁ
తే. గరములన్ బ్రహ్మ గైకొని కలిగె నిద్ది
యేలొకో యని చర్చించి యిలను వదలె
సృష్టికర్త యారీతిని క్షితిని విడున
నశ్రుకణమున నద్దాన నలరెఁ గపియు ౧౦ 1861
చ. జనిఁ గనినంతనే కపిని సారససంభవుఁ డాదరించి ప్రీ
తిని గలిగించు వాక్యవితతిన్ సుహితాత్ముఁడు బ్రహ్మ పల్కె; నో
వనచర! యావిశాలగిరివర్యము చూడుము దేవవర్యు లిం
దనవరతంబు నుండుదురు హారిగిరీంద్రమునందు నియ్యెడన్. ౧౧ 1862
క. పలువిధములైన మూలంబుల ఫలములఁ దినుచు నిరతమును నాచెంతన్
జెలఁగుచు నుండుము; నీవి,మ్ముల నీస్థలమందు వాసమును నాచెంతన్. ౧౨
ఆ. కొంతకాల ముండఁ గొదువ లేనట్టి శ్రే
యంబు నొందఁజాలు దనుచు బ్రహ్మ
పలుకఁ గీశపతియు జలజోద్భవునిపల్కు
లాలకించి దేవతాధిపతిని. ౧౩ 1864
క. కనుఁగొని భక్తిని దత్పద,వనజంబులు శిరము సోఁక వందనములు చే
సి నియతిని లోకకర్తను, ఘనునిం దొలిదేవుఁ గాంచి కడువడిఁ బలికెన్.
క. దేవర యాజ్ఞాపించిన, యావిధమున మెలఁగువాఁడ నస్మచ్ఛ్రేయః
పావనఫలదంబగుఁ గద, భావింపఁగ శాసన మిది పంకజసూతీ!. ౧౫ 1866
చ. అని వినయంబునన్ బలికి హర్షమతిన్ బరమేష్ఠిశాసనం
బునఁ జని సాధుపుష్పఫలపూగము లెప్పుడు గల్గు భూజరా
జిని దగు మేరుపర్వతముఁ జేరి పితామహులబ్ధదోర్బలం
బున వనసీమ నందు ఫలమూలకృతాశనుఁడై యథేచ్ఛఁగన్. ౧౬ 1867
సీ. ఒకచోటఁ దేనెలఁ నొకచోట బహుపుష్పముల గ్రహించుచుఁ జెలఁగి ప్రతిది
నమునందు సాయంతనమునఁ బితామహుసన్నిధి కేగుచు సంగ్రహించి
నట్టిసుమంబుల నమలఫలంబుల దేవతాధీశ్వరు దివ్యపాద
ములకు నర్పించుచుఁ బోవుచు వచ్చుచు గిరి బహురీతులఁ దిరుగునతని

ఆ. కాల మొక్క కొంత ♦ గడచె నివ్విధిఁ గొంత,కాలమేగఁగీశ♦కాంతుఁ డొక్క
తఱిని దప్పిచేతఁ ♦ దద్దయుఁ బీడింపఁ,బడియె రామచంద్ర! ♦ పార్థివేంద్ర!.

చ. చని చని యుత్తరంబున వి♦శాలముగాఁ దగు మేరుశృంగమం
దు నిఖిలపక్షిసంఘములు ♦ తోరపు వేడుక నుండఁ దేటఁగాఁ
గనఁబడువారి చల్లఁగను ♦ గ్రాల మనోహరమౌ సరస్సునుం
గనియెను; దత్తటంబున స్వ♦కంబగు *కేసరజాల మెంతయున్. ౨౧ 1869

తే. గాలితాఁకునఁ జలియింపఁ♦గా నిలిచెను;
దత్సరస్సున నాత్మవ♦క్త్రంపుఛాయఁ
గనియె; నంతర్జలంబునఁ ♦ గానఁబడు ని
తం డెవండొకో యితఁడు నా♦దన్యువె యగు. ౨౨౹ 1870

క. రూపము కడుఁ గొప్పదిగా, నీపట్టునఁ దోఁచుచున్న♦దే యని కడఁకన్
గోపముమీఱఁగఁ జూచెను;, రూపం బది తన్నుఁ బోలి ♦ క్రోధమునొందన్.

చ. ఇతఁడు మదీయశత్రువగు ♦ నిట్టిమహోగ్రనా మూఁనియున్నవాఁ
డితనిని దుష్టభావమున ♦ నీగతి మించెడువానిఁ జంప కే
గతి విడువంగనౌ; ననుచు ♦ గాఢరుడావిలమానసంబునన్
జతనముమీఱ నెంచి సహ♦జం బగువానరచాపలంబునన్. ౨౪౹ 1872

ఆ. పైకి నెగిరి దుమికెఁ ♦ బ్లవగేంద్రుఁ డా హ్రద,మందు దానిఁ జంపు♦నాశయమున
జలములందు మునిఁగి ♦ చయ్యన నాతఁడు, పైకి లేచెఁ గానఁ♦బడమి వైరి. ౨౫౹

క. ఆతరుణమునం దే యో,షాతనువున నాతఁ డొప్పె ♦ క్ష్మాపతినాథా!
చేతోహారియనంగ, నాతనువు విలాసయుక్తి ♦ నలరెన్ మిగులన్. ౨౬

సీ. అతిశయలావణ్య ♦ మలరార విస్తీర్ణ జఘనయై భ్రూవిలా♦సమునఁ జెలఁగి
నీలకుంచితకేశ♦జాలముల్ మెఱయంగ సస్మితవక్త్రంబు ♦ చారుతరము
గాఁ గనంబడుచుండఁ ♦ గమనీయతరపీనకుచయుగళంబును ♦ గొమరుమిగుల
ఋజుయష్టిలతక్రమ♦రీతి నొప్పెడుగతి మంగళప్రదయన ♦ నుహిళ యద్ది

తే. హ్రదతటంబున వెలసె; నా♦రమణి యుప్పు
కాంత త్రైలోక్యసుందరి ♦ కమలరహిత
యైన లక్ష్మీవిధంబున ♦ నంబుజారి
చంద్రికయుఁ బోలి విమలయై ♦ సరసగతిని. ౨౭ 1875

క. కనువారిచిత్తముల కా,ర్తిని గల్గఁగఁజేయ జాలి ♦ దివ్యతనువునన్
వనజాలయఁ బార్వతి వా,ణిని బోలుచు దివ్యకాంతి♦నిచయము చేతన్. ౨౭౹

క. నలుదెసల వెలయఁ జేయుచు, నిలిచె సటన్; దేవవిభుఁడు ♦ నిఖిలజగత్సృ
ష్టిలలితుఁడై తగు శతధృతి, కలుషహృదంఘ్రిద్వయంబుఁ ♦ గడుభక్తి తగన్.

* చలత్కేసర మాత్మానం కృత్వా తస్య తటే స్థితః-అనిమూ.

తే. చక్కఁగాఁ గొల్చి మరలి యా♦సరణి స్వర్గ
పురికిఁ బోవంగ వచ్చె నా♦తరుణమందె;
యుప్పుడే భాస్కరుండు వి♦యత్తలమునఁ
దిరుగుచుఁ వచ్చె నెందు నిం♦తియుఁ జెలంగు. ౩౧౪ 1878

చ. వనమున దేవనారివలె ♦ వర్తిలు నాతనుమధ్య వెల్గ దే
వనికరనాథభాస్కరులు ♦ వచ్చి కనుంగొని రేక కాలమం
దనితరదృష్టరూపమున ♦ నందుఁ జెలంగెడు నాతలోదరిన్
మనసిజతాపముం గనిరి ♦ మానినిఁ గాంచిన యంత నిర్వురున్. 33 1879

తే. క్షుభితసర్వాంగులై శత♦కోటిహస్తుఁ
డబ్జమిత్రుండు చిత్రమా ♦ నౌర! యిట్టి
తన్విరూపంబటంచును ♦ దలఁచి త్యక్త
ధైర్యులై; రంత నింద్రుచి♦త్తంబు కలఁగి ౩౮ 1880

క. చ్యుతిఁ గాంచెను రేత స్సా,నితంబినీశీర్షమందు ♦ నిల్చె నదియు నీ
గతి నా లేమను బొందక, శతమఖుఁ డపగతమదుండు ♦ చయ్యన నయ్యెన్.

చ. వనితయు నింద్రుకాంక్షమెయి ♦ వానరనాథు మహాబలాన్వితున్
గనియె నమోఘవీర్య మది ♦ గావునఁ బుత్త్రుఁడు నట్టివాఁడుగాఁ
దనరెను *వాలరాశిఁ బడెఁ ♦ దన్మనబీజము గాన వాలి నాఁ
దనయుని పేరు లోకమునఁ ♦ దద్దయు విస్తృతి నొందె రాఘవా!. ౩౬౪ 1882

క. సరసిజమిత్త్రుండును రతి,వరువశమున వర్తిలుటను ♦ వనితగళమునన్
బరమాద్భుతి బీజమునుం,చె రమణినిం గూర్చి శుభము♦చెందువచనమున్.

ఆ. ఒక్కదానినైన ♦ నక్కడఁ బల్కక, యూరకుండె రవియు; ♦ నుడిగె మోహ
మతని కంత బీజ ♦ మానని తాగళ,మందుఁ బడినఁ దనయుఁ ♦ డప్పు డొదవె.

క. ధరణిని సుగ్రీవుం డనఁ, బరఁగెఁ దనూజుం డతండు ♦ పటువీర్యమునన్
గర మద్భుతరీతిని ని,ర్జరుతనయులు చెలఁగి రగచ♦రులు బలయుక్తుల్. ౩౯౪

చ. సురపతి యంత నాత్మజుని ♦ శూరునిగాఁ దలపోసి యాకపీ
శ్వరునకు స్వర్ణమాలికను ♦ సాధుగుణోన్నతి నొప్పుదాని న
క్షరముగ నుండుదాని నిడి ♦ స్వర్గము చేరఁగఁ బోయె; నంత భా
స్కరుఁడును స్వాత్మజన్మునకు ♦ సర్వవిధంబులఁ దోడ్పడన్ నృపా!. ౪౧ 1886

క. హనుమంతుని మతిమంతుని, గనఁబఱచి నభంబుఁ జేరఁ♦గాఁ జనియె; నిశా
వనితామణి మెలమెల్లనఁ, జనఁగా నుదయించెఁ బద్మ♦సఖుఁ డట్టితఱిన్. ౪౨

చ. వనితగ మాఱియున్న కపి♦వర్యుఁడు పూర్వమురీతిఁ గీశతం
గనియె; యథాప్రకారముగు ♦ కమ్రకపిత్వము నొంది యంతలో

* వాలేషు పతితం బీజం వాలినామ బభూవ హ-ఆనిమా

గనియెను గామరూపులయి ♦ గాఢబలోన్నతులై చెలంగు నా
తనయులఁ బింగళేక్షణుల ♦ దస్యుభయంకరులన్ ముదంబునన్. ౪౩౫ 1888

ఆ. అమృతకల్పములగు ♦ నట్టి తేనెలఁ దెచ్చి
తనయులకు నొసంగెఁ ♦ దదవసరము
నందు ఋక్షరజుఁడు; ♦ డంతఁ దత్తనయులఁ
గొనుచు బ్రహ్మకడకుఁ ♦ జనియెఁ బ్రీతి. ౪౪ 1889

చ. శతధృతి పుత్త్రయుగ్మయుతు ♦ సంతసమున్ మది లజ్జయున్ దగన్
హితమును గోరి వచ్చిన య♦హీనబలాఢ్యుని వానరేంద్రు ను
న్నతి మెఱయంగ నూఱడిల ♦ నైజమతిప్రతిభావిశేషసం
గతి నొనరించి పల్మఱును ♦ గ్రన్నన నిర్జరదూత నొక్కనిన్. ౪౬ 1890

క. పిలిచి మదీయాజ్ఞను మం,గళకరకిష్కింధనామ♦కంబగు పురి కి
మ్ములఁ జని గురుతరమగుచుం, బొలుపొంది యనేకగుణవి♦భూతులఁదగుచున్.

ఆ. అలరు నందుఁ బెక్కు ♦ హరియూథములు తగుఁ;
గామరూపులగుచుఁ ♦ గపివరేణ్యు
లందు నుంద్రు రత్న♦సందోహ మలరారు
దానిఁ గనుము వేగ ♦ తరలిపోయి. ౪౭ 1892

సీ. పుణ్యాపణంబులఁ ♦ బొలుపొంది యతివిశాలంబయి దుర్గము♦లను జెలఁగుచు
నాలుగుజాతుల ♦ నోలి నొప్పుచు విశ్వకర్మనిర్మితమయి ♦ కమ్రతరము
నై తగు కిష్కింధ ♦ యనుపుర మయ్యది; మన్నియోగంబునఁ ♦ గ్రన్ననఁ జని
హరిపతి నీతని ♦ నాత్మజయుక్తుని నభిషేక మొనరింపు ♦ మందు యూథ

ఆ. పాలకులను మఱియుఁ ♦ బ్రాకృతకపులను, బిలువనంపి దేవ♦తలను జేర్చి
యాయతాసనంబు♦నందుఁ గూర్చుండఁగాఁ, జేసి కపివరేణ్యుఁ♦జేయు మితని.

క. కనినంతనె మతిమంతు ని,తని వారలు సేవకులయి ♦ తమ కధిపతిగాఁ
గను దలఁతు రెల్లవేళల;, నని విధి యానతియొసంగ ♦ నాకపి యలరన్. ౫౨

ఆ. అమరదూత ముందు ♦ హరిపతి చనుచుండ
శుభపురంబు దానిఁ ♦ జొచ్చి గుహను
బోలి యున్నదానిఁ ♦ బొలుపొందు పవనవే
గమునఁ జేరి కీశ♦కాంతు నందు. ౫౩౫ 1895

క. వనజజునానతి సింహా,సనమున నలరంగఁజేసి ♦ క్ష్మాపాలకు లే
యనువున నభిషిక్తులుగాఁ, దనరుదురో యావిధమునఁ ♦ దగువిభవమునన్.

తే. మంగళస్నాన మొనరించి ♦ మహితపూజ
లందఁగాఁ జేసి నృపుఁ జేసె; ♦ నంత నతఁడు

బద్ధముకుటుండు శ్రీపరి♦భాసమానుఁ
డఖిలమణిగణభూషితుం ♦ డగుట నపుడు. ౫౫ 1897

క. హరిగణముల కధిపుండై, పరిపాలన మొప్పఁ జేసెఁ ♦ బ్లవగవితతి యీ
ధరణిని వార్ధిద్వీపో,త్కరమున వసియించు నెద్ది ♦ దానికిఁ బ్రభువై. ౫౬

తే. *వాలిసుగ్రీవుజనకుఁడై ♦ వఱలు ఋక్ష
రజసుఁడని చాటఁ బంచె నిం♦ద్రప్రభాక
రులకుఁ దల్లియుఁ దండ్రియుఁ ♦ దలఁప నితఁడె
యని స్మరించిన శుభమగు ♦ నవనినాథ!. ౫౭ 1899

క. వినిపించినఁ దా వినినను, మనమునఁ గలవాంఛితములు ♦ మానితరీతిఁ
గను సిద్ధి దీనిమహిమను, నని నారదుఁ డప్డు చెప్పె ♦ నవనీనాథా!. ౫౮

ఆ తెలిపినాఁడ నీకుఁ ♦ దెల్లంబుగాఁగ నీ,కథను దత్త్వముగను ♦ గపుల జనన
మును హరీశ్వరులయి ♦ భూమిపై ఖ్యాతిని, బడసినట్టి విధము ♦ పార్థివేంద్ర!.

అధికపాఠము, ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

రావణుఁడు సనత్కుమారునితో సంభాషించి విష్ణుమహిమను నెఱుంగుట.

క. అని యిటు పౌరాణికగా,థను బావనతరము మౌని♦తల్లజుఁడు వచిం
చిన విని సోదరయుతుఁడై, జనపతి పేరుండు రామ♦చంద్రుఁడు మిగులన్. ౧

ఆ విస్మయంబు నొంది ♦ విబుధమునీంద్రునిఁ
గాంచి యిట్లు పలికె; ♦ గాథ యిద్ది
పుణ్యతరము వింటిఁ ♦ బొలుపొందు మీకృపఁ
బరమకౌతుకంబు ♦ భాసిలె మది. ౨౪ 1903

క. జననము కపిసోదరులది, విన వినఁ జిత్రంబుగాఁగ ♦ వెలసెడు సురరా
ట్టును భాస్కరుండు తేజం,బున మెఱయుచుఁ గపివరులుగఁ ♦ బుట్టిరి గాదే.

క. కనుకన్ వీరలు వెలయుట, యనఁ జిత్రం బేమి యుండ ♦ దారయ ననఁగా
విని బ్రహ్మముని యగస్త్యుఁడు, ఘనబాహూ! వృత్తము చిర♦కాలజమిదియా.

చ. కలదొక వేఱుగాథ యది ♦ గ్రాలు పురాతనమై మనోజ్ఞమై;
ఖలుఁడని పిల్వఁగాఁబడెడు ♦ కర్బురనాథుఁడు రావణుండు మీ
లలన నదేల దొంగిలెనొ ♦ లక్ష్మణపూర్వజ! యావిధంబు నేఁ
దెలిపెద శ్రద్ధయుంచి వినఁ ♦ దృప్తియు మోదముఁ గల్గు దానిచేన్. ౬ 1906

---

* ఇంద్రప్రభాకరులకుఁ దల్లియుఁ దండ్రియు-అనఁగా నింద్రసూర్యులే ఋక్షరజసునికిఁ దనయులై పుట్టిరని భావము. ఈవిషయము ద్వితీయసర్గమునందు శ్రీరాముని ప్రశ్నమునఁ దేటపడఁ గలదు.

క. మును కృతయుగమున బ్రహ్మకుఁ, దనయుండు సుతేజసుండు♦ధన్యుఁడునగుచున్
వనజాప్తురీతిఁ గ్రాలుచుఁ, దనరారు సనత్కుమారుఁ ♦ దా నొకచోటన్. ౮

చ. కనియెను రావణుండు సుర♦కాండనమస్కృతుఁ జూచినంతనే
వినయముతోడ మ్రొక్కి మది♦వేడుక దోసిలి యొగ్గి సత్యవా
క్కునఁ జెలువొందు మానిగణ♦కుంజరు నాతనిఁ జూచి యిట్లనున్;
మునివర! దేవతావితతి♦ముఖ్యుఁడు లోకములందు శ్రేష్ఠుఁడున్. ౯ 1908

క. బలవత్తరుండు నెవ్వఁడు, గలఁ డెవ్వని నాశ్రయించి ♦ కర్బురులను వై
రుల దేవతలు జయింతురొ, యిల నిత్యము జనులు భక్తి♦నెవనిఁ గొలుతురో.

క. ఎవ్వనిఁ గూర్చి యజింతురొ, యెవ్వని ధ్యానింతురొక్కొ♦యెలమిని యోగుల్
అవ్విభునిఁ జక్కఁ దెల్పుము, యెవ్వని వినఁ బాపజాల ♦ మేగునొ వెలికిన్.

క. మునివర్య! తపోరాశీ!, యన రావణుఁ డ్రార్థతంబు ♦ ధ్యాననియతదృ
ష్టిని జూచి మహాయశుఁడో, మునిపతి ప్రేమమున దనుజ♦ముఖ్యా! వినుమా.

చ. అని యిటు పల్కె; లోకముల ♦ నద్భుతశక్తి నెవండు తాల్చునో
జననవిధం బదెవ్వనిది ♦ చక్కనెఱుంగఁగఁ జాలకుండు మో
వనజదళాక్షుఁ డవ్యయుఁడు ♦ వాసవముఖ్యసురాళిచేత నా
దనుజులచే నమస్కృతుఁడు ♦ తథ్యము విష్ణువె దానవాధిపా!. ౧౩ 1912

సీ. జగముల సృజియించు ♦ శతధృతి యెవ్వని నాభిపంకజజన♦నంబుఁ గనెనొ
యతనిలోకముల మ♦హాశక్తి నెవ్వండు పుట్టించెనో లోక♦పుంజ మెల్ల
స్థావరజంగమా♦త్మక మేనిశక్తిచే నిలిచియున్నదొ దేవ♦తలు సతంబు
విధిగ నధ్వరముల ♦ వేల్తురో యెవ్వనిప్రీతికై, యెవని సం♦ప్రీతిమెఱయ
తే. నాశ్రయింతురొ, యెవ్వని♦యాదరమున
నమృతపానము చేసిరో, ♦ యఖిలమర్త్యు
లెవని ధ్యానింతురో, యోగు ♦ లెవనివేద
పాంచరాత్రపురాణాళిఁ ♦ బరమనియతి. ౧౪ 1913

క. మనముల ధ్యానింతురొ; యజ్ఞనిచయముల వేల్తురో; వి♦శాలయశుఁడు పా
వనకీర్తి యెవఁడు దితిజుల, దనుజుల రాక్షసుల నింకఁ ♦ దగు సురరిపులన్.

చ. అని మొనఁ దా జయించునొ మ♦హాత్ముఁడు శ్రీపతి సర్వదేవతా
వినుతుఁ డతండె యొప్పు నను♦విప్రమునీంద్రుని వాక్యవర్యమున్
విని దనుజేశ్వరుండు మది ♦ వేడుక లూరఁగ మ్రొక్కి మానివ
ర్యుని భజియించుచుం బలికె; ♦ నోమహితాత్మక! యోగిపుంగవా!. ౧౫

సీ. దైత్యరాక్షసులును ♦ దనుజు లింకను గల్గు సురవైరు లామహా♦శూరుచేత
హతులయి యేగతి♦నందువారలొ తెల్పు, మెవ్వరు తెగిరొ యా♦యీశుచేత;

నన మానినాథుఁ డి♦ట్లనియె రావణుఁ జూచి దనుజు లెవ్వరు దేవ♦తాహతులగు
దురో, వారలే చేయ♦మరు స్వర్గమును, బరిభ్రష్టులై యందుండి ♦ వసుధఁబుట్టు

తే. చుందు; రాత్రియపూర్వాగ్ని♦తోరుపుణ్య
పాపసుఖదుఃఖములచేత ♦ భవముఁ గనుచు
మృతిని బొందుచు నుందు; రే♦యే సురారు
లాజనార్దనుచేత మ♦హాత్ముచేత. ౨౧ 1916

తే. చక్రధారలఁ బూనికఁ ♦ జంపఁబడుదు
రో మహాపుణ్యతనులయి ♦ యొప్పువార
లెల్ల వైకుంఠమును బొంది ♦ యీశు లగుచు
వెలయుచుందురు రావణా! ♦ విమలు లగుచు. ౨౨ 1917

*క. హరికగు క్రోధము చూడఁగ, వరతుల్యమె యగు నటంచు ♦ వరముని పలుకన్
సురవైరినాయకుఁడు విని, పరమప్రమదంబు నొంది ♦ భక్తి వెలయఁగన్.

క. హరియున్న లోకమును నేఁ, గర మరుదుగఁ బొందు టెట్లు ♦ కదనము నాకున్
సిరిపతితోఁ గల్గు నదే, కరణి నటం చాత్మలోనఁ ♦ గడుఁ దలపోసెన్. ౨౩

అధికపాఠము, రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

సనత్కుమారుఁడు విష్ణువు రాముఁడై యవతరింపఁగలఁడని వచియించుట.

క. మనమున నిట్లు దురాత్ముఁడు, దనుజేంద్రుఁడు రావణుండు ♦ తలపోయుట న
మ్మునిపతి యెఱింగి యాగతి, ననియె మహాబాహురాజ♦తాంగా! నీకున్. ౧

క. దగ మొనఁగూడును గోరిక, యరుదగు కీర్తిన్ ఫలించు ♦ నట్లాట నిఁకన్
బరిపరిఁ దలఁపక సుఖివై, చరియింపుము; నీవు కొంత♦సమయం బిలలోన్. ౨

చ. అన విని యామహాభుజుఁడు ♦ హర్షము పొంగ మహాత్ము నామునిం
గనుఁగొని యావిధిం బలికెఁ ♦ గ్రమ్మఱ; నాతని కెన్న లక్షణం
బన నది యెట్టి దా తెఱఁగు ♦ నంతయుఁ జెప్పుము; మౌనిపుంగవా!
యన దనుజేంద్రువాక్యము విని ♦ యమ్ముని సర్వము నీకుఁ దెల్పెదన్. ౩ 1922

చ. విను మని యిట్లు పల్కె; సుర♦వీరరిపూ! పరమాత్ముఁ డాననా
తనుఁడు జగత్ప్రభుండు సుర♦తల్లజుఁ డెల్లెడ నుండువాఁడు; వ్య
క్తిని గనకున్నవాఁడు సగుఁ ♦ గేశవుఁడే యని నమ్ము మాతఁడే
యొసరిచె నీచరాచరము♦యోగ్యని మూఁడుగ నాత్మశక్తిచేన్. ౪ 1923

సీ. ఆదినారాయణుం ♦ డాతఁడే భూమిని, సంతరిక్షమున స♦ర్వాలయమునఁ
బర్వతంబులయందు ♦ వనముల స్థావరములను గ్రామవ్యూహ♦ములను నగర

---

* క్రోధోపి దేవస్య వరేణ తుల్యః-అనిమూ.

ములనిండియుండును ♦ మూర్తి యోంకారంబు సత్యంబు సావిత్రి ♦ క్షమయు నతఁడె
యగు ధరాధరధరుం ♦ డయి దేవుఁడాతం డనంతనామంబున ♦ సంతతంబు

తే. విశ్రుతుండగు; సూర్యుండు ♦ విధుఁడు యముఁడు
కాల మనలుండు వాయువు ♦ బాలుఁ డబ్జ
భవుఁడు పరమేశ్వరుండును ♦ బగలు రేయి
యుభయసంధ్యలు నాతఁడై ♦ యొప్పుఁ జుమ్ము. ౮ 1924

చ. వెలుఁగఁగఁ జేయుఁ దానె కడు ♦ వేడుక వెల్గును నిండియుండు ని
మ్ముల గ్రహియించు లోకములఁ ♦ బుట్టఁగఁ జేయును జంపు నేలు శ్రీ
లలితుఁడు దండనంబును వి♦లాసముగా నొనరించుఁ గ్రీడలన్
సలుపును లోకనాథుఁడయి ♦ శాశ్వతుఁడై భవనాశహేతువై. ౯ 1925

తే. విష్ణు వగుచుఁ బురాణుఁడై ♦ వెలయు నితఁడె;
పెక్కుమాటల నింకేల ♦ నొక్కఁడైన
హరియె త్రైలోక్యమగు చరా♦చరము నెల్లఁ
గలయ వ్యాపించి యుండును ♦ గర్బురేంద్ర!. ౧౦ 1926

సీ. కువలయదళములా♦గున శ్యామవర్ణాంగుఁ డగుచుఁ గింజల్క మ♦ట్లరుణమైన
యంబరం బలరార ♦ నభ్రంబునందుఁ బ్రావృట్కాలమునఁ దటి♦ద్విలసితమగు
జలదంబురీతిగా ♦ వెలయుచు; శ్రీకాంతుఁడై నరదాంగుఁడై ♦ యంబుజారు
ణాక్షుఁడై శ్రీవత్స ♦ మాయతోరస్సునఁ గ్రాల శీతాంశుల♦క్షణము గల్గి

తే. *మెఱపు లంబుదములనుండి ♦ మించునట్లు
సమరరూపిణి లక్ష్మియు ♦ సంతతంబు
తచ్ఛరీరంబుననె యుండు ♦ దలఁప నతఁడు
గనఁగ సురల కశక్యుఁడౌ ♦ దనుజనాథ!. ౧౩ 1927

క. సురవైరులు పన్నగులును, బరికింపం జాల రతనిఁ ♦ బరమేశుఁ డదె
వ్వరిని గృపం జూచునో యా, పురుషుఁడె యాతనిగనంగఁ ♦ బోలును జుమ్మీ!.

తే. యజ్ఞఫలములఁ దపముల ♦ నఖిలదాన
ములను యోగంబులను సిరి♦వెలయు నతఁడు
గన నశక్యుండు; విను మిఁకఁ ♦ గర్బురేంద్ర!
తద్గతప్రాణచిత్తులై ♦ తగినభక్తి. ౧౪ 1929

క. వనజాక్షపరాయణులై, యనిశము వర్తించువారి ♦ కాతఁడు ప్రీతిం
గనఁబడు జ్ఞానాగ్నిని బాపనిచయమును గాల్చువారిఁ ♦ బాలించుఁ జుమీ.

క. వారికె కన్పడు రావణ., వారిజదళనేత్రు శ్రీశు ♦ వైకుంఠుని నీ
వారసి కనఁదలఁచితివే, నారీతి వచింతు వినుము ♦ యది యొప్పినచోన్. ౧౬

* సంగ్రామరూపిణీ లక్ష్మీః-అనిమూ.

తే. కృతయుగం బేగఁ ద్రేత నా ♦ నెనఁగు యుగము
రాఁగఁ దన్ముఖమందు సు♦రలకు మర్త్య
లకును హితమొనఁ గూర్ప ని♦లావతిస్వ
రూపమునఁ బుట్టఁగలఁడు సం♦తాపహారుఁడు. ౧౮ 1932

సీ. ఇక్ష్వాకునృపులకు ♦ నెల్ల నెవ్వఁడు విభుం డగుఁ జుమ్ము దశరథుం♦డనెడు రాజు
తత్సూనుఁడై మహా♦ త్తరతేజుఁడై రాముఁ డనుపేరు దాల్చిత♦గును బులస్త్య
వంశవర్ధన! బుద్ధి♦బలములఁ దేజంబునను బరాక్రమమున ♦ వినుతుఁ డగుచు
గురుతరబాహుండై ♦ వరసత్వవిభవుఁడై యోర్పున భూమినా ♦ నొప్పుఁ జుమ్ము
తే. భానురీతి దుష్ప్రేక్ష్యుఁడై ♦ బవరములను
శత్రువులఁ జెండఁగలఁడు శ్రీ♦నరసిజాక్షుఁ
డాదినారాయణుండె రా♦మాహ్వయమునఁ
బుట్టఁగలఁడు ప్రభుత్వంబు ♦ పొదలునట్లు. ౨౧ 1933

చ. జనకునిచేత నాతఁడును ♦ సాధుమనస్కుని భ్రాతఁ గూడి ధ
ర్మనిరతచిత్తుఁడై గురుత♦రంబగు దండకకాననంబునన్
దనసతిఁ గూడియే తిరుగుఁ ♦ దత్సతి సీత యనంగ నొప్పు నో
దనుజవిభూ! యదృష్టవతి ♦ తత్సతి లక్ష్మియె సీతనాఁబడున్. ౨౨౪ 1934

క. జనకున కామెయె పుత్త్రిక, యనఁబడు ధరనుండి యొదవె ♦ నాసుదతి జగం
బున ననమానసురూపం,బున వెలసెడు లక్షణములఁ ♦ బొలుచు ననమయై.

తే. ఛాయ యొడఁబాయకే వెంటఁ ♦ జనెడురీతి
జంద్రికయు శశి వీడని ♦ చందమునను
రామునెడఁ బాయ దామహా♦రణ్యమందు
శీలమందు నాచారమం ♦ దాలతాంగి. ౨౮ 1936

క. వినుతింపంబడుగుణముల, ననుపమయే యగును ధైర్య ♦ మలర సుదతి కో
దనుజేంద్ర! రవికి రశ్మిగ,తిని నేకత్వమునఁ దగువి♦ధిం గనుపట్టున్. ౨౯ 1937

క. వినిపించితి నీవార్తను, దనుజేశా! విడువకుండఁ ♦ దగుభంగి సనా
తనుఁడై యవ్యయుఁడై దే,వనికరపతియైన చక్రి♦వార్తల నిచటన్. ౨౬

చ. అని యిటు లామునిప్రవరుఁ ♦ డాడిన విక్రమసంపదంధుఁ డా
దనుజవిభుండు రామనృప♦తల్లజ! నీయొకఁ డాఁ బగం గొనం
గను దలపోసి యెంచె నిటు; ♦ త్క్షాసురమౌని వచించె నీవిధం
బున నిది చక్కనున్నయది ♦ భూమిఁ జరించెద స్వేచ్ఛమీఁఱఁగన్. ౨౭

క. హరితోఁ బగఁ గొనియొద నం,గర మొప్పును నాకు నట్టి♦గతియైన నటం
చురుతరముగ నెంచుచు హ,ర్షరతిం జెలువారె మదిని ♦ రావణుఁ డనుచున్.

క. మునిపతి చెప్పినకథ విని, జనపతినేత్రద్వయంబు ♦ సంతసమునఁ బొం
గను శీఘ్ర చాలనంబును, గనఁబడ నాయర్థ మాత్మఁ ♦ గడుఁ జింతించెన్. ౨౯

ఆ. కథను వినినకొలఁది ♦ గాఢహర్షమువిస్మ,యమునుబొదలఁగా న♦యనయుగంబు
వెలయ జ్ఞానివర్య! ♦ వివరింపుమా పూర్వ,తరచరిత్రములను ♦ మరల నాకు.

అధికపాఠము, మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

అగస్త్యుఁడు రామునకు రావణుని నిశ్చయ మెఱింగించుట.

క. అన విని కుంభప్రభవుఁడు, ఘనతేజుఁడు పృథుయశుండు ♦ క్ష్మాపతిఁ బ్రణతుం
గని బ్రహ్మ యీశునకుఁ జెప్పినరీతిని బల్కె సత్య♦విక్రమ! రామా!. ౧ 1943

క. తరువాతికథం జెప్పెదఁ, బరమప్రమదంబు మీఱఁ ♦ బల్కులవానిన్
ద్వరపడ కాలింపుముటం, *చురుముదమున హెచ్చరించి ♦ యొకపరి నేనున్. ౨

క. వినినాఁడ గాథ దానిని, వినినట్లుగ జరిగినట్లు ♦ వివరించెద నం
చనుపమమోదంబున రా,మున కిట్లని తెల్పెఁ బూజ్య♦బుద్ధి యలరఁగన్. 3

క. గురుబాహూ! దుర్మతి యా, సురరిపునాథుం డతండు ♦ క్షోణీసుత ని
ష్కరుణన్ దొంగిలె నిందుల, కురుమతి యోజించియిదియె♦యుక్తమటంచున్.

క. మును పాగిరివర మని ఖ్యా,తిని గాంచిన మేరువున న♦తిస్థిరయశుఁడా
మునిపతి నారదుఁ డీగా,థను దెల్పెను నాకు బాహు♦దర్పవిభూషా!. ౫ 1947

క. సురగంధర్వులు సిద్ధో,త్కరమును మునివర్యులు వినఁ♦గా శిష్టకథన్
ధరణీశా! నారదుఁ డా,వరతేజుఁడు స్మితము తోఁపఁ ♦ బల్కెం జుమ్మీ. ౬

క. మానాభిభూషితా! భూ,జానీ! శ్రీరామచంద్ర! ♦ చారుతరంబై
గానంబడు తేజముగల, యానారదుఁ డనువదింప ♦ నట్టికథ యిలన్. ౭ 1949

క. పాపౌఘముల నడంచుచు, నేపారును దాని వినుము ♦ నృపవర! దేనిన్
శ్రీపతి హితమును విని ముని,భూపులు సురతల్లజులును ♦ మునిపతి నతనిన్. ౭౫

తే. హర్షపర్యాకులేక్షణు♦లై వచించి
రిట్లు మీ రిప్డు చెప్పిన ♦ యీసుగాథ
నెవరు విందురో చెపుదురో ♦ యెలమిఁ బుత్ర
పౌత్రయుతులయి సురభూమిఁ ♦ బడయఁగలరు. ౯ 1951

అధికపాఠము, నాల్గవ సర్గము సంపూర్ణము.

---

* శ్రూయతా మితి చామంత్ర్య-అనిమా.

౫ - వ సర్గము.

-ం రావణుఁడు శ్వేతద్వీపమున కరుగుట. -ం

క. విను మవ్వలివార్తల నో, జనవర! రావణుఁ డతండు ♦ త్రైస్థలి నెల్లన్
దనివారన్ దిరుగుచు జగ,మును గోరుచు శూరదనుజ ♦ ముఖ్యులతోడన్. ౧

తే. దైత్యదానవరక్షోవి ♦ తతి నెవండు, బలయుతుండని తనచెవిఁ ♦ బడునో వాని
సంగరార్థియు బలదర్ప ♦ శాలి దనుజస,త్తముఁడు పిల్పుఁ జేయుమా ♦ జగడమనుచు.

క. తిరుగుచు నీగతి స్వేచ్ఛఁగ, ధరణీస్థలి నెల్ల రామ ♦ ధరణీశా! యా
పరమేష్ఠి చెంతనుండియె, యరుదెంచెను నారదముని ♦ నభ్రమునందున్. 3

చ. ఘనముల వెన్కనున్న ముని ♦ కాంతుని రెండవ యంశుమంతుఁడే
యనఁదగువానిఁ గాంచి యతి ♦ హర్షము పొంగఁగఁ జెంత కేగి వం
దనము నొనర్చి కేల్మోగిచి ♦ తా నవు డిట్లనె రావణుండు; స
న్మునివర! పెక్కుసార్లు మదిఁ ♦ బోలినయట్లుగ శక్తిమీఱఁగన్. ౪॥ 1955

తే. బ్రహ్మలోకంబు మొదలుగఁ ♦ బరఁగులోక
జాలములఁ జూచియున్నారు ♦ సకలలోక
ములను బలవంతులగువారి ♦ మునిగణేంద్ర!
తెల్పుమా! వార లెవ్వరో ♦ తేటపడఁగ. ౫॥ 1956

క. వారలతో మార్కొనఁగాఁ, గోరెద నాయిచ్చ కోలఁది, ♦ క్షోణిం దగు నె
వ్వారలఁ దెల్పుము మఱి య,వ్వారలు లోకాంతరముల ♦ వఱలిన నైనన్. ౬

చ. అనుటయు నారదుండును దు ♦ రాత్మునిమాటల లోఁ దలంచి యొ
క్కనిమిష మట్లె ధ్యానమును ♦ గ్రన్నన సల్పి వచించె నిట్టు; లో
దనుజగణేంద్ర! పాల్కడలి ♦ దాపున ద్వీప మదొండు రాజిలున్
ఘనతరమైన దచ్చటను ♦ గన్పడు మానవు లుగ్ర తేజులై. ౭॥ 1958

సీ. చంద్రసంకాశులై ♦ సాంద్రబలోపేతులై మహాకాయులై ♦ యతులవీర్య
మొప్పార మేఘగ ♦ ర్జారవనిస్వనములు గలిగి తోడ్పడు శక్తి ♦ నలరి ధైర్య
మొప్పఁగాఁ బరిఘబా ♦ హువులు చెన్నలరార నుందురు తద్ద్వీప ♦ మందు దనుజ
పుంగవా! నేఁ గంటి ♦ పొలుపుగ వారలబలవీర్యయుక్తుల ♦ భాసమాన

తే. తనువు లలరారు వారి ని ♦ త్తఱిని నీవ, దెవ్వరిని గోరితివో వార ♦ లెల్ల నందు
వాసమును జేయుచున్నారు ♦ వైభవమున, ననెడు నారదుపల్కుల ♦ నాలకించి.

చ. పలికెను రావణుండు ముని ♦ పార్థివ! యచ్చటిద్వీపమందు దో
ర్బలమున నిట్టివారలుగ ♦ భాసిలువార లదెట్లు పుట్టిరో
యలఘుమతుల్ చెలంగఁ దగు ♦ నమ్మనుజోత్తము లెల్లఁ దెల్లనై
వెలసెడు ద్వీపమం గచట ♦ వేడుక నూరఁగ నుండు టెట్లొకో? ౧౧॥ 1960

తే. ఈమహోత్తరవృత్తాంత ♦ మెల్లఁ బ్రీతి, నారదా! మానిపుంగవ! ♦ నాకుఁ దెల్పు
మీజగం బెల్లఁ జూచితి ♦ విద్ది నీకుఁ, గరతలామలకంబుగఁ ♦ గానఁబడును. ౧౨

క. అనినన్ రావణునకు నా, ముని యిట్లను; వార లెల్ల ♦ మురహరుభక్తిన్
దనరి యనన్యమనంబుల, ననిశ మ్మొప్పుదురు విప్రు ♦ లందును భక్తుల్. ౧౩

ఆ. భూసురార్చనలను ♦ బొంగుచు నొనరింతు, రేకమూర్తియందె ♦ హృదయభావ
ములు తగంగ వారు ♦ పొలుతురు దనుజేంద్ర!, చక్రియందె మాన ♦ సములు దగులు.

క. హరిభక్తప్రాణులునై, హరినే సతతంబు గొల్చి ♦ యాద్వీపమునన్
నిరతము వసియించెదు భా, గ్యరతిం దొలిపుణ్యకర్మ ♦ గణమున వారల్. ౧౫

తే. కాంచఁగల్గిరి నూ! శార్ఙ్గ ♦ కార్ముకమును, వంచి శ్రీహరి సంగర ♦ వసుధ నెవరిఁ
ద్రుంచెనో చక్రయుక్తినం ♦ దున్ వసించు, భాగ్యమును గల్గియుందురు ♦ వారలెపుడు.

చ. క్రతుతతి సత్ఫలంబులను ♦ గాఢతపంబుల సంయమంబులన్
వితతములైన దానముల ♦ వేడుకఁ జేసిన యాఫలాళిసం
గతిని దదీయలోకమును ♦ గాంచి యటన్ సుఖియింపలేరు నూ;
దితిసుతవర్య! యం చనెడు ♦ దివ్యమునీంద్రునివల్కు లత్తఱిన్. ౧౭ 1966

చ. విని దశకంఠుఁ డెంతయును ♦ విస్మయ మంది హృదంతరాళమం
దునఁ జిరకాల మెంచి ముని ♦ తో వచియించెను నేను బోయి యా
మనుజులతోడ సంగర మ ♦ మానుషశక్తి నొనర్చువాఁడ నా
కనుమతి యిమ్మటంచుఁ బ్రియ ♦ మారఁగఁ బల్కి తదీయసమ్మతిన్. ౧౮ 1967

క. శ్వేతద్వీపమునకు సం, ప్రీతిని రావణుఁడు చనియెఁ ♦ బ్రియమున మునియున్
జేత స్సొప్పఁగ నద్భుత, మై తగు నారణము చూడ ♦ నచటికె యరిగెన్. ౨౦

క. ముని యాతఁడు రణకేళిం, గన నిత్యము నెంచుచుండుఁ ♦ గదనము చూడం
గనె ప్రీతి యతని కెక్కుడు, గనుకనె ముం దరిగె; నంతఁ ♦ గ్రవ్యాదుండున్.

చ. దనుజులఁ గూడి భూరితర ♦ దారుణసింహనినాదముల్ ప్రతి
ధ్వను లఖిలాశలన్ వెసలు ♦ భంగి నొనర్చుచుఁ బోయెఁ; బూర్వమే
మునిపతి యేగియున్నపస ♦ ముం గనుకోర్కి మహాయశుండు గా
వున బలముల్ తనుం గొలువ ♦ భూరిబలంబు తగంగఁ బొంగుచున్. ౨౧

తే. ఎద్ది సురలకు దుర్లభ ♦ మే యయితగు, నట్టి శ్వేతమహాద్వీప ♦ మంతఁ జేరె;
దానిదివ్యతేజంబున ♦ దానవపతి, పుష్పకంబందు వడఁకంగఁ ♦ బూనె మిగుల.

సీ. అనిలవేగమున స ♦ మాహతింబయి వాతహత మేఘసముదాయ ♦ మట్లు నిల్వఁ
జాలక యుండెఁ; ద ♦ త్సచివులు రాక్షసుల్ జాతసాధ్వసులయి ♦ చక్కఁ గనఁగ
శక్యమే గాక వి ♦ శాల తేజంబున నలరునాద్వీపవ ♦ ర్యంబుఁ గాంచి
ప్రభువులై రావణుఁ ♦ బరికించి పల్కిరి; దనుజేంద్ర! జడులపో ♦ ల్కిని గనంగ

తే. నగుచు గతసంజ్ఞులైరయి య♦త్యంతహీన,మైనవిజ్ఞాన మొప్ప నీ♦యువని నిల్వఁ
జాలకున్నార మింకెట్లు ♦ సంగరంబు, చేయఁజాలుదుమో మేము♦చెప్పఁగలమె.

*చ. అని వచియించి యాదనుజు ♦ లంగలు వాఱిరి; రావణుండునుం
గనకవిభూషితం బగుచుఁ ♦ గ్రాలెడు పుష్పకయానవర్య మె
య్యన వెడనాఁడె నాదనుజు ♦ లార్తిని బాఱినయంతఁ; బుష్పకం
బును బరుగెత్తె నాయసుర♦పుంగవుఁ డొక్కఁడె భీమరూపుఁడై. ౨౮ 1973

క. శ్వేతద్వీపముఁ జొచ్చెను, నాతఁడె, సయ్యెడకుఁ జేరి♦నంతన నొకచో
భీతమృగేక్షణ లుద్ధతు, నాతనిఁ గనుఁగొనిరి; యొక్క♦యతివయు నందున్.

ఉ. మోమున సుస్మితం బొలయ ♦ నుండుగ నాతనిఁ గైగ్రహించి యిం
దేమి కనంగ వచ్చితివొ ♦ యేర్పడఁ జెప్పు మెవండ వీవు? నిన్
బ్రేమను గన్నవాఁ డెవఁడు ? ♦ వింతగ నిన్నవఁ డంపె నంచు నా
భామిని పల్కఁ గ్రుద్ధుఁడయి ♦ సంతమునన్ దనుజేంద్రుఁ డిట్లనున్. ౩౦ 1975

క. దనుజేంద్రుఁడ విశ్రవసుని, తనయుఁడ రావణుఁడనంగ ♦ ధరణిఁ బరఁగుదున్
జనుదెంచితి నీస్థలమున, కని చేయం గోరి యెవ్వఁ ♦ డగపడఁ డిందున్. ౩౧

చ. అని యిటు పల్కు రావణు దు♦రాత్ముని నాతనిఁ జూచి నవ్వుచున్
వనితలు పల్కిరి ట్లలరి ♦ ధ్యానము లొప్పఁగ; నంత నందులో
వనిత యొకర్తు క్రోధమున ♦ వానిని గైకొని లీలచేతఁ జ
య్యన నిటు త్రిప్పుచున్ జెలుల♦యంతరమందుఁ బడంగఁ జిమ్మెఁ దాన్. ౩౨

ఆ. క్రిందఁబడఁగఁ జిమ్మి ♦ కేరడమున నొక్క
చెలిని బిలిచి యిట్లు ♦ పలికె నీవు
కీటకమును దీనిఁ ♦ గాటింపు మిది పుర్వ
ధ్రువము సంశయంబు ♦ తోఁప దిందు. ౩౩ 1978

క అని పల్కిన వింశతిభుజు,దనుజుని నీలాంజనసము♦తను దశకంఠున్
వనితలు కైనుండి కరం,బునకున్ నడిపించి కష్ట♦ములపాల్సేయున్. ౩౪ 1979

చ. బలముల విఱ్ఱవీఁగు సుర♦వైరివిభుండును బండితుండునై
వెలసెడు రావణుండు తను ♦ వింతగ నింతులు త్రిప్పుచుండ నొ
క్కలలనహస్తముం గఱచెఁ ♦ గాంతయు రోమపరీతచిత్తయై
వెలిఁబడఁ జిమ్మి గొప్పనగు ♦ [illegible] విదళించు నంతఁగన్. ౩౫ 1980

చ. పురు గిది యక్కటా! కఱచెఁ ♦ బో నిను సంచనిఁగయొక్కయింతి ని
ష్ఠురముగు కీట మియ్యదని ♦ చోద్యము నొందుచు దానిఁ జిమ్మె నం
బరమున కప్పుడే బరికె ♦ వాఁడు నఖంబులఁ దత్కరంబుఁ గో
పరతిని బొంది యాయువిద ♦ బాపురె యీయది క్రూరకీటమా. ౩౬ 1981

* ఏష ముక్త్వా దుద్రువు స్తే సర్వ ఏవ నిశాచరాః-అనిమూ.

క. అనుచుఁ బిదలించె జవం,బున హస్తము దాన దాన♦వుఁడు భీతుండై
వననిధిజలముల యంతర,మునఁ బవినిర్భిన్నభూధ్ర♦మువలెం బడియెన్. ౪౦

క. వననిధిజలములలోఁ బడి, మునిఁగియుఁ బైకెట్లొ చేరి♦మూర్ఖుఁడు గానన్
వనటం జెందక యుండెను;, జననాథా! యాతఁ డిట్టి♦చందమున నటన్.

క. ప్రమదలచే శ్వేతద్వీ,పమునందున్ నిగ్రహింపఁ♦బడి యిట్టులు హ
స్తములం ద్రిప్పంబడియెను, సుమహితతేజుండు మాని♦సురపతి యంతన్.

క. అసురేంద్రుని ధర్షితుఁ గని, యసమానాద్భుతము నొంది♦యాడుచుఁ దమిచే
హసనపరుం డయ్యెను; నో,యసురాంతక! రామచంద్ర!♦యవ్వేల వినుమా!.

చ. జలనిధినీరమందుఁ బడి ♦ చారుశిరోజము లార్తి నొందఁగాఁ
గలఁగుచు యామ్యతీరమును ♦ గర్బురనాథుఁ డదెట్లొ చేరి య
గ్గలమగు శక్తి తోఁపఁగ జ♦గంబుల నెల్ల జయించితిం గదా
గలుగదు వానియం దిటులు ♦ గాఢభయం బిసుమంతయేనియున్. ౪౬ 1986

తే. అబల లౌట స్వభావమే ♦ యల్పవీర్య, మలరుచుండుట నట్టివా♦రలకుఁ జూడ
నిది విరుద్ధము లోకమం♦దిందుఁ గల్గు,మానవుల్ ప్రభవిష్ణువుల్♦మదిఁ దలంప

సీ. వనితాస్వరూపంబు ♦ వఱలనుండెడు వీర లద్భుతశక్తిచే ♦ నలరుచుందు
రివ్వారలనె యమ్మ♦హీశ్వరుఁ డప్పుడు చెప్పెను నేబల ♦ మొప్పువారిఁ
గాంచి యుద్ధము చేయఁ♦గావలెననినిశ్చయించెఁగాఁబోలునం♦చెంచి యాత్మ;
నవ్వనంబున వారి♦యాచారములఁ గాంచఁ దిరుగుచునుండి యా♦ధరణి నొకట

తే. బ్రహ్మతనయు మహాత్మునిఁ ♦ బ్రభువు యోగి
వర్యు జాజ్వల్యమానత♦పఃప్రభావ
మున వెలుంగుచు సమిధల ♦ ననలుపోల్కి
నలరెడుసనత్కుమారు ని♦ర్మలమనీషు. ౪౮ 1988

క. కనియెను బీఠంబునఁ జ,క్కనిరీతిగఁ గూరుచున్న ♦ కమ్రతనుని నా
వననిధిదక్షిణతీరం,బున గుహలో నున్నవాని ♦ బుధనుతచరితున్. ౪౯

చ. కని కరము ల్మొగిడ్చి తమ♦కంబున వందనరాజిఁ గూర్చి స
త్యనిరతిఁ గాంచి బ్రహ్మముని♦యై తగు నాతనిఁ బ్రశ్నచేసె ని
ట్లని; భగవంత! లోక మిది ♦ యాది న దేసుమానీయుచేత ని
ట్లనువుగ సృష్టిచేయఁబడె ♦ నర్హు లిటన్ వసియింతు రెవ్వరో!. ౫౦ 1990

క. జ్ఞానివరా! మౌనివరా!, ధ్యానింతువు బ్రహ్మ మీవు ♦ తగురీతి నిటం
గానంబడువిషయంబును, మానుగ నెఱిఁగింపు నాకు ♦ మదిఁ గల్గుకృపన్. ౫౧

తే. సర్వవేత్తవు నీవౌటఁ ♦ జక్క నాకు, వార్త నిద్దానిఁ దెల్పుమా♦బ్రహ్మమాని
వర్యుఁడ వని వింటి నా విని♦భాసమాన, తేజుఁడగునామునీంద్రుండు♦దివ్యదృష్టి.

చ. దనుజవరేణ్యహృద్గతముఁ ♦ దా నవు డారసి చాల నవ్వి యి
ట్లనియెను; బుత్త్రకా! విను చ♦రాచరమై తగులోకజాలము౯
దనరఁగుదివ్యశక్తిని స♦తంబు ధరించునొ యెవ్వఁ డట్టి యా
వనజదళాక్షునిం దెలియు♦మా రెవ రీధర దానవోత్తమా!. ౫౩ 1993

తే. ఎవనియుత్పత్తి నెవ్వరే ♦ నెఱుఁగఁజాల
కున్నవారమొ యెవ్వని ♦ నొప్పమీఱ
వేదవేత్తలు పురుషుని ♦ విమలరూపుఁ
దమునునకుఁ బైన నున్నట్లు ♦ తలఁచువారొ. ౫౪ 1994

సీ. ఆదిత్యరూపుని ♦ నజరుని బరమాత్ము నీశ్వరుఁ గా వచి♦యింతురో మును
లెవ్వని, బ్రహ్మయు ♦ నెవ్వనినాభిని బుట్టె నా బ్రహ్మ వి♦బుధవరుండు
జనకుండు నాకగు ♦ శంకరుండు భవుండు కైలాసనిలయుండు ♦ కాలకంఠుఁ
డెవని క్రోధమున సం♦భవ మొందునో దేవతలు యజ్ఞమున విధి♦యలర నెవని

ఆ. నాశ్రయించి వ్యాప్తు♦లై యమృతంబును, ద్రాగువారొ దనుజ♦తతులఁ జెంది
యెవని శ్వాసవా యు♦భవ మొందు వనితలు, నిన్ను విజయుఁ బట్టి♦సన్నుతముగ.

క. వనధిజలంబుల వైచిరొ;, దనుజాళు దైత్యులును నిర్ఋతి♦తల్లజులు నదె
వ్వనిశక్తి వీర్యయుతు లయ్యును జంపంబడిరొ దనుజు♦లుద్ధతు లగుచు౯.

తే. కామరూపులు భుజబల♦గర్వయుతులు
నయ్యు నెవ్వని మార్గాన ♦ నవు డశక్తు
లో, జగత్పతియగు నాతఁ ♦ డొప్పమీఱ
జగము నిద్రానిఁ గల్పించె ♦ సాధురీతి. ౫౯ 1997

క. జగ మిది సజ్జను లుండఁగఁ, దగినట్లుగ సృష్టిసయ్యెఁ ♦ దన్మహితునిచే
జగదధిపుని నారాయణు, నగభేదిప్రముఖవినుతు ♦ నాతని సతము౯. ౬౦

క. జను లెల్లఁ బరాయణులై, యనూనభక్తిం జెలంగి ♦ యర్చింతురు; భూ
తనికరమందు౯ ద్వేషం, బనునదియే లేక యోగ ♦ మాధారముగ౯. ౬౧

ఆ. పంచయజ్ఞములను ♦ బద్మదళాక్షుని, భక్తిఁ దన్పుచుంద్రు ♦ పరమనియతి
నిందునుండువార♦లేకాంతులయి మహో, నత్వులగుచు మిగుల♦శ్రద్ధగలిగి.

క. వసియించుచున్నవారో, యసురేంద్రా! మఱియు వేద♦మందు గురుతరా
ర్థసహితపురాణసంతతి,ని సముంజసపాంచరాత్ర♦నిచయమునందు౯. ౬౨

క. వినుతింపఁబడునొ యెవ్వం, డనుపమమగు సాంఖ్యయోగ♦మందు మునులచే
తను నెవ్వఁడు ధ్యానింపం,గనఁబడు నెవ్వానిఁ గూర్చి ♦ క్రతువులయందు౯.

తే. హోమ మొనరింతురో యమ♦ర్త్యులును మునులు
హరిని భగవంతు నెవ్వని ♦ నాదరమున

మనములఁ నిల్పి కొలుతురో ♦ మధునిగైట
భాఖ్యు నెవ్వఁడు చంపెనో ♦ యతని జనులు. ౬౩౪ 2003

క, పరికింపం దలఁతురు నూ!, సురవైరీ! శతధృతియును ♦ శుభగుణరత్నా
కరు నతని నెఱుఁగఁ జాలఁడు, ధరనెవ్వం డెఱుఁగు హరి న♦తని లోకవిభుఁ.

క. నారాయణు జగదవన,ప్రారంభుని దైవ మనుచు ♦ నతఁడే ముక్తిం
జేరం జను, సంశయమే, యారసినఁ లేదు దాన♦వాధిప! వింటే. ౬౫ 2005

చ. అనెడు మహర్షి వాక్కులను ♦ హర్ష యుతాత్మ గ్రహించి దేవమా
నిని గని రావణుం డనియె ♦ నెమ్మిని; దేవుఁ డదెట్లు కన్పడుఁ?
వినఁబడు భూమి నెట్లు? కడు ♦ వేడుక నెట్టులు క్రీడ చేయు? నా
తనిఁ గనులారఁ జూచెడువి♦ధం బది యెయ్యది? నాకుఁ జెప్పుమా. ౬౬ 2006

ఆ. ఎంత కాలమునకు ♦ నెట్టితపంబున, నీజగత్తు నోము♦నీంద్ర! నేను
జేరఁగలనొ దానిఁ♦జెప్పుమా మీ కెల్లఁ, దెలిసియుండుఁ గాదె♦ తెల్లముగను.

*చ. అనుటయు సస్పృహంబయిన ♦ యాతనివాక్కును వాగ్విశారదుం
డనఘుఁడునైన మౌని విని ♦ యాత్మబలంబున వెల్గువాఁడు గా
వున వచియించె నత్తెఱఁగుఁ ♦ బొందుగ నిట్లు; సనాతనుండు వ్య
క్తిని గనినట్టివాఁడు తన♦ తేజమునఁ వెలుఁగొందువాఁడునై. ౬౮౪ 2008

సీ. సచరాచరంబగు ♦ సకలప్రపంచ మెవ్వనిచేత వ్యాప్తమై ♦ వఱలుచుండు
నట్టిమహాత్ముఁడై ♦ యలరారు నాతండు, ధర నభ్రమునను బా♦తాళమునను
బర్వతవనముల ♦ వార్ధుల నదులను వెలుఁగొందు, రాత్రిప♦గలు నతండె
యుభయసంధ్యలునాఁగ♦నొప్పు నాదేవుండె,నరసిజాప్తుఁడుయును♦చంద్రవరుణ

తే. కాల విధి రుద్ర శుచి శత♦క్రతుముఖులును
భూర్భువస్స్వర్జగంబులు ♦ పొలుచు నోంకృ
తియును గాయత్రి యస్లై సం♦ధ్యయు నతండె
పర్వతంబును దాల్చిన♦ప్రభు వతండె. ౭౦౪ 2009

క. విను మాతండె యనంతుం, డనఁబరఁగుచు వెలయుచుండు ♦ నవ్విధి మండుఁ
ఘనవృష్టి నిచ్చు వీచు భు,వనములనుం ద్రాగు నార్చు ♦ వైభవ మలరఁ.

ఆ. పొందు దేనినైనఁ ♦ బొడవడంచు దహించు
జగములను సృజించుఁ ♦ జక్కఁ బ్రోచుఁ
జంపు నతఁడె దైత్య♦సంతతిఁ గాల్చును
నిలువకుండఁ జేయు ♦ నియతిమీఱ. ౭౨ 2011

క. సురలును దైత్యులు పన్నగ,వరులును గనఁజాల రతని ♦ భక్తి నలరి యె
వ్వరి నతఁడు కరుణఁ గాంచునొ, పురుషుం డాతండె కాంచుఁ♦బొపరమేశుఁ.

---

* ఆకర్ణ్య సస్పృహం తస్య వాక్యం వాక్యవిశారదః-అనిమూ

తే. తద్గతప్రాణులై మఱి♦తత్పరాయణులును బరిశుద్ధులును దద్గ♦తులునునగుచు
జ్ఞాననిర్ధూతకల్మష♦జాలు రగుచు, నలరువారలు చేర శ♦క్యమిది సుమ్ము. ౭౬
క. పురుషోత్తములే తాదృశ,నిరుపమసద్గుణులు సతము ♦ నిర్వ్యందగు నీ
ధరణిని నకామకృత్యులు, పరిదగ్ధానుర్ష పాప♦పటలులు మఱియున్. ౭౭ 2014
ఆ. తానుసమును జెండి ♦ ధన్యులై యెవ రుందు, రట్టివార లుండ ♦ నర్హమిద్ది
యిందుఁ జొచ్చువార ♦ లెన్నఁడు సురలని,యట్టు లీపురంబు ♦ హరికరుణను.
తే. వెలయుచుండు వినవ్వతుఁ ♦ డలఘుకీర్తి
మనువుతగువానిపాలన♦మునను నిర్వ
దెనిమిదవదగు యుగమున ♦ దనుజవర్య!
వైష్ణవాకృతితో నీవు ♦ వసుధ దీని. ౭౯ 2016
క. చేరంగల వీమాత్రమె, యారసి చెప్పంగ నాకు ♦ నగు వినుటకు నీ
కోరావణ! యర్హంబగుఁ, గోరిక లీషేగు లెమ్ము ♦ కొంకకు మింకన్. ౮౦
క. నే నీకుం జెప్పినగతి, మానుగ నీవాంఛితంబు ♦ మహి నీడేరున్
దానవనాథా! యని యిటు, మానినచింపంగ మ్రొక్కి ♦ మాననమందున్.
సీ. ఇట్టులే కాఁదగు ♦ నిఁక మీఁద నా కని బలములఁ గూడి శం♦కలను గనక
లంకకుఁ జనియె; నీ♦లాగు నారదముని జరగినకృత్యంబు ♦ సర్వ మెలమి
వీక్షించి వే చని ♦ యతిక్షణముగ వెల్గు మేరుపర్వతమున ♦ మించు సభను
జొచ్చి కూర్చున్నట్టి♦శుభమూర్తి బ్రహ్మను గని మ్రొక్కి దేవత♦లునువినంగఁ
తే. బంకజాసను మ్రోల నీ♦వార్తఁ జెప్పెఁ;
బావనంబైన యీగాథఁ ♦ బద్మసూతి
విని మునిం గౌఁగిటం జేర్చి ♦ యనియె భూత
భావిన ర్తమానంబుల ♦ వార్త లెఱిఁగి. ౮౨ 2019
క. వినుతంబగు మహిమను గాం,చిన బ్రహ్మ వచించె నిట్లు ♦ చెప్పెద వినుమా
మును పే హిరణ్యకశిపుం, డనఁబడు దనుజుండు కల్గె ♦ నాతం డితఁడే ౮౩
క. వరదానముల నవధ్యతఁ, బరమప్రమదమునఁ బొంది ♦ బహుయోగములన్
బరినుతుఁడై చెలఁగెను; గ,ర్వ్వరపతి యాతండు మహిమఁ ♦ బొల్చెడువానిన్.
క. సరసిజనాభు నధోక్షజు, హరినిన్ నరసింహరూపు ♦ నానభయందున్
గరువంబునఁ దిట్టె ననం,తరమున నా దేనపతియు ♦ దర్పము పొంగన్. ౮౫
చ. కరములఁ బట్టి యాదనుజ♦కాంతు నఖంబులఁ జీఱి చంపె నా
తరుణమునందు రక్త మొగిఁ ♦ దాఁకుట దానవునేత్ర మెట్టినై
పరఁగె; నృసింహమూర్తియును ♦ భావిజనుల్ మనుజుండుగాఁ దగున్
మరణము దాన నొందునని ♦ మాటికి మాటికి నెంచె నాత్మలోన్. ౮౬
ఆ. దివ్యచక్షు వగుట ♦ దేవదేవుం డిట్టు, లాత్మ నిశ్చయించె ♦ న్యాయరీతి;
నప్పు డానృసింహు♦నంకస్థలంబున, నున్న దనుజనాథుఁ ♦ డొప్పు దప్పి. ౮౭

క. మెలమెల్లనఁ బల్కె నఖం,బుల జీఱంబడుటఁ జిత్త♦ము విభిన్నంబై
కలవిలపాటును గూర్పఁగ, విలయము గనఁబోవుచుండి ♦ విహ్వలుఁ డగుచున్.

క. దీనుండై కరయుగ్మము, శ్రీనాథునివంకఁ ద్రిప్పి ♦ చింతఁ బలికె; జాం
బూనదకేశాంతా! వై,శ్వానరసమలోచనా! నృ♦శంసవిరోధీ!. ౯౦ 2026

క. కులిశనఖస్ఫూర్తా! యు,జ్జ్వలసింహాసువక్త్ర! నీకు ♦ వందన మిదిగో
ఖలహారణా! మధుకైటభ,విలయకరా! విపులతీవ్ర♦విక్రమ! శౌరీ!. ౯౧

క. ననుఁ గావు త్రికాలపతీ!, నినుఁ గావుమటంచు నిపుడు ♦ నిశ్చలమతితో
మనవి యొనర్చెద ననుఁ జం,పిన దనుజత మనుజతయును♦విలయమునొందున్.

క. చేరెద నీరూపంబున, శ్రీరమ్యముగాఁ జెలంగి ♦ సిద్ధనికరముల్
చేరంగ వెలయు లోకము, శ్రీరమణా! కరుణ నన్నుఁ ♦ జేర్పుము దానిన్. ౯౨

చ. అని యిటు వేఁడు దైత్యవిభు ♦ నాదృతిఁ గాంచి త్వదీయవాంఛితం
బును నెఱవేర్తు నంచుఁ బ్రియ♦ముం గనుపట్టఁగఁ దా వచించి హం
సనికరయుక్తమై విమల♦సాంద్రరుచిం దగి చారుకింకిణీ
ధ్వనియుతమౌ విమానమునఁ ♦ దాఁ జనియెం బరమేశుఁ డంతటన్. ౯౩

సీ. అతఁడే రావణుం ♦ డనుమహాసురుఁడయ్యెఁ దద్భావభావిత♦తనుఁడు గాన
రాక్షసవిధిచేత ♦ నీక్షితిఁ దిరుగుచు సకలకృత్యముల న♦సాధుపథముఁ
గైకొని యొనరింపఁ♦గా సాగె; లోకములను బాధచేయఁగ ♦ మనము వాని
కుద్యమించుచునుండు ♦ నొగిఁ దృతీయాకృతిమనుజలోకంబున♦మరలఁదాల్పఁ

తే. జక్రి వధియించు నంతట ♦ సాధుసేవి
తమగు నాద్వీపవరముఁ బొం♦దంగ సర్వుఁ
డగును మౌని వచించిన♦యట్లు వైష్ణ
వమగు తేజంబు నొంది భూ♦వరమహేంద్ర! ౯౪ 2031

క. కనుఁగొంటి దివ్యదృష్టిని, జననాథా! యిందె యుండి ♦ సర్వ మెఱుఁగఁ జా
లినశక్తి నాకు నున్నది, గనినది సర్వంబు చక్కఁ♦గాఁ దెల్పితిఁ జూ!. ౯౫

క. పరమేశ్వరుఁడవు నీవే, నిరతము నినుఁ గొల్చువారు ♦ నెమ్మిఁ గనుదు రీ
చరితము పవిత్రతర మె,వ్వరు దీనిం బ్రతిదినంబు ♦ భక్తిఁ జెలంగన్. ౯౬ 2033

ఆ. నారదోక్త మనుచుఁ ♦ గోరి పఠింతురో, వారు పరమగతిని ♦ జేరువారు;
వైష్ణవమగు నీప్ర♦బంధమ్ము సర్వపా,పములఁ దూలఁగొట్టుఁ ♦ బరమసుఖము.

క. ఒనఁగూర్చు దీని ననిశం,బును వినుచురో వారు పాప♦ముక్తిని మిగులం
గనుదురు; జ్ఞాతిస్మరతయు, ఘనకులజని, విప్రతయును ♦ గలుగున్ రామా!.

క. వినుమింకను సర్వజ్ఞత,యును గల్గును సంశయంబు ♦ లూహించిన లే
వనఘా! యీగతి శతధృతి, వనజాసనుఁ బొగడె మదిని ♦ వైష్ణవభక్తిన్. ౧౦౦

తే. తన్మయుండయి యాదేవ♦తలను బనిపి
తనదు లోకంబుఁ జేరె నా♦మునిపతియగు
నారదుండు మేరుపృష్ఠంబుఁ ♦ గోరి తిరిగి
నానివాసంబుఁ జేరె భూ♦జానితిలక!. ౧౦౧ 2037
క. నను ద్వ్యాపశాత్మకుని గాం,చను వచ్చినమానిపతిని ♦ సంతసమున న
ర్చనముల వందనముఖముల, ననువొందఁగఁ బూజసేయ♦నలరుచుమునియుఁ.
క. ననుఁ గరుణఁ జెంపునొందిం,పను గోరియె తెలిపె దీనిఁ ♦ బార్థివవర! నే
నును నీయజ్ఞంబునఁ బా,వనతమ మని తెల్పినాఁడ ♦ భక్తి చెలంగన్. ౧౦౩
ఆ. అమృత మిద్ది యోమ♦హాబాహుభాసురా!, మీరువినఁగ నిందుఁ♦జేరియనువ
దించినాఁడ దుర్మ♦తియనఁగఁ దగు రావ,ణాసురేశుఁ డీమ♦హాశఁ బూని.౧౦౪
చ. జనకజ దొంగిలించె మది ♦ జ్ఞానము గల్గియె నీకరంబుచే
తనె మృతినొందఁ గోరి మధు♦దానవసూదనుఁడై సుదర్శనం
బును గద శంఖముం గొనుచుఁ ♦ బొందుగ నొప్పు పరాత్పరుండు నీ
వనియె యెఱుంగుదుర్ సురవ♦రార్చితపాదుఁడ వీవె రాఘవా!. ౧౦౫ 2041
ఆ. శార్ఙ్గి చక్రి ఖడ్గి ♦ సర్వవేదాత్మకుం, డప్రమేయుఁ డంబు♦జాక్షుఁ డగుచు
సిరుల వెలయుచుండు ♦ శ్రీవత్సలాంఛనుం, డఖిలయోగివర్యుఁ♦డనఁగ నొప్పి.
క. తనభక్తుల కభయంబును, ననయముఁ గృపచేయునట్టి ♦ యావిష్ణువె నీ
వనిసన్; రావణుఁ జంపం,గను మనుజతఁ బొంది తీవు ♦ కల్మషహరణా!.
క. నారాయణుండ నే నని, యారయకున్నాఁడ వేల? ♦ యాశ్రితరక్షా
కార! మహాభాగా! సుర,వారార్చిత! మాయఁ దాల్చి ♦ వసుమతి నిన్నున్.
క. వనజాక్షునిగా నెన్నక, సనులన్ మూసికొనియున్న ♦ కారణమేమో
వనజాసనుండు గుహ్యుల,కును గుహ్యుఁడ వీవటంచుఁ ♦ గోరి వచించెన్.
సీ. త్రిగుణుండవన నీవె, ♦ త్రిపదాత్మకుండనఁగను, ద్రివేది,త్రిధాముఁ,♦డనఁగనీవె
త్రైవిద్యుఁడవు, క్రూర♦దనుజమర్దనుఁడవు, కాలత్రయాత్మక!♦కర్మరూపుఁ
డవు, త్రిలోకములు మూఁ♦డవు, విక్రమంబులనాక్రమింపంబడె♦నమరహితము
గోరిన నీచేత; ♦ నారీతి బలిబంధనము చేసితివి గాన ♦ నమరపతికి
తే. దనుజుఁడ వలన్న యాహ్వయం♦బును గనితివి
నదితిగర్భంబునం బుట్టి♦నట్టి విష్ణు
వాననాతనుఁడవునైన ♦ హరివి నీవె
జగములను గావఁ గంటివి ♦ తగ మనుజత. ౧౧౧ 2046
చ. జననము నొందు టెందులకొ ♦ చక్కఁగ నాపని దీర్పఁగాఁబడెన్
జనవర! దేవకార్యము ప్ర♦సంగెను; బాపమనీషుఁడైన యా
దనుజవిభుండు రావణుఁడు ♦ దారుణకర్ముఁడు బాంధవాళితోఁ
దనయులతోడ యుద్ధమునఁ ♦ దానవశక్తిని జచ్చె రాఘవా!. ౧౧౨ 2047

చ. సురలు ముదంబు గాంచి రిదె ♦ క్షోణిసురుల్ మును లాత్మలందు ని
ర్భరమగు సంతసంబు గని ♦ రంజిలుచుం జరియించుచున్నవా;
రరుదుగ శాంతి నొందె జగ♦మంతయు, దీనికిఁ గారణంబు నీ
కరుణయె గాదె దేవవర! ♦ కమ్రగుణా! రఘువంశభూషణా!. ౧౧౫ 2048

తే. సీత లక్ష్మియె గద వసు♦ధాతలంబు
నుండి యుదయించె నీకొఱ ♦ కొప్పమీఱ
జనకునింట వసించె వి♦శ్వంభరేశ!
దనుజపతి లంకఁ జేర్చి మా♦తగను బెంచె. ౧౧౬ 2049

క. శ్రీరామా! పృథుకీర్తి!, సారతరంబైన గాథఁ ♦ జక్కఁగ దీనిన్
నారదముని *చిరకాలము, ధారణి జీవింపఁజాలు ♦ ధన్యుఁడు నాకున్. ౧౧౭

క. మును చెప్పె రావణుని కా,ననత్కుమారుండు పల్కు♦చందంబున నీ
కును దెల్పితి సర్వంబును, జనుఁ డెవ్వఁడు గాథ దీని ♦ శ్రాద్ధములందున్. ౧౧౮

క. ధరణీసురసన్నిధి జ్ఞా,నరతిన్ వినిపించు నోద♦న మది యమృతమై
పరిపూతమునై పితరుల, కరుదగు సంతృప్తి నిచ్చు ♦ నవనీశవిభూ!. ౧౧౯ 2052

చ. అనుచు నగస్త్యమౌని యిటు ♦ లాడిన రాముఁడు పుండరీకలో
చనుఁడు సహోదరాన్వితుఁడు ♦ సాంద్రముగాఁ గనుపట్టు విస్మయం
బును గనె సూర్యపుత్రముఖ♦భూరిబలాధికవానరోత్తముల్
దనుజవరుల్ విభీషణయు♦తంబుగ నచ్చెరువొంది రెంతయున్. ౧౨౦ 2053

సీ. బ్రాహ్మణక్షత్రియ♦వైశ్యులు శూద్రులు ధర్మయుక్తులుగాఁగ ♦ దనరి హర్ష
సంపుల్లనయనులై ♦ సాంద్రభక్తిని రాము సంతృప్తిమీఱంగ ♦ సాధుదృష్టిఁ
గాంచుచుండిరి ముని♦కాంతుఁడై నయగస్త్యుఁడా రాముఁ జూచి యీ♦యమలగాథ
సంతయుం దెల్పితి ♦ నాదృతి నినుఁ గంటి బూజలఁ గైకొంటిఁ ♦ బోయెదనిఁక

తే. మునులతోఁ గూడి యని రామ♦జనపతీంద్రు
నాజ్ఞఁ గైకొని పోయె మ♦హర్షి యుక్తి;
ననుజులం గూడి జనకుని♦తనయతోడ
సంతసం బందె రాముండు ♦ స్వాంతమందు. ౧౨౫ 2054

అధికపాఠము, అయిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

రాముఁడు బంధుసామంతరాజులను బహూకరించి వారిపురమ్ముల కనుపుట.

క. గురుబాహుఁడు రాఘవుఁ డి,క్కరణిం బ్రతిదినము పౌర♦గణము జనపద
స్థిరవసతులఁ గార్యము లె,వ్వరుసను జేయంగ నగునొ ♦ పద్ధతి దానిన్. ౧

---

* ఋషిణా దీర్ఘజీవినా-అనిమూ.

క. అనుమతి యొసఁగుచుఁ బ్రోచెను; దినములు నొకకొన్నిచన మి♦థిలకధిపతియై
జనపతివశ్యంబై తగు, జనకుని గని ప్రాంజలియయి ♦ చక్కఁగఁ బలికెన్. ౩

[1]ఆ. నీవె నాకు సుగతి ♦ నీచేతఁ బాలింపఁ,బడితి మేము తీవ్ర♦భంగిఁ జెలఁగు
యుష్మదీయతేజ ♦ మొప్పుట దానిసా,యమునఁ జంపఁ గంటి ♦ నసురవర్య.

తే. మఱియు నిక్ష్వాకు మైథి♦క్ష్మాపతులకు
వియ్యమందుట మొదలగు ♦ విమలములను
బ్రీతు లసదృశము లని వి♦ఖ్యాతి నొందెఁ
గాన మీరిక నాయిచ్చు ♦ కన్యపూజ.! ౪ 2058

క. కరుణం గైకొని మీపుర,వరమునకుం బోవు టొప్పు ♦ భరతుఁడు మీకున్
బరిచరుఁడై వచ్చును మీ,పరిసరమును బాయకుండ ♦ బలములతోడన్. ౫

చ. అన విని యట్లయౌననుచు ♦ నాజనకుండు వచించె నిట్లు; ప్రీ
తిని గనినాఁడ నిన్నుఁ గని ♦ తృప్తిగ నీ వొనరించు పూజలం
గొని నయపద్ధతిం గనుచుఁ ♦ గోరిక మీఱఁగ నీ వొనర్చుచ
క్కనిమరియాదచే, మఱియు ♦ క్ష్మాపతివర్య! మదర్థమై తగన్. ౬ 2060

[2]తే. కూర్చియుస్నట్టి రత్నముల్ ♦ కుతుక మలర
నన్నిఁటిని నాకుమారికి ♦ నాదరమున
నిచ్చువాఁడ నటంచని ♦ యొలమి నొసఁగి
మార్గమతి రాముసెప్పొంది ♦ యతని నిలిపి. ౭ 2061

క. సిరు లలరఁగ జనకుఁడు స,త్వరముగఁ బురి కరిగె; నిట్లు ♦ తనమామను బం
పి రహిన్ గైకేయుని నా,భరతునిమాతులుని గాంచి ♦ భక్తివినయముల్.

చ. కనఁబడఁ జేతు లొగ్గి రఘు♦కాంతుఁడు పల్కెను రాజ్య మిద్ది యే
నును భరతుండు లక్ష్మణుఁడు ♦ నూతనమోదము నందడింప నీ
కును బరిచర్యచేయుదుము ♦ క్షోణివిభూ! గతి మాకు నీవె యా
దనయము వృద్ధరాజు పుర♦మందుఁ దదర్థముగాఁ దపించెడున్. ౧౦ 2063

చ. పురమున కేగు టొప్పు నిఁక ♦ భూధన! లక్ష్మణుఁ డేవుమీఱఁగా
వరభటయుక్తి మీవెనుక ♦ వచ్చును విత్తము రత్నరాసులున్
వరుసగఁ గొంచు నంచుఁ దమి ♦ వర్ధిలఁగాఁ బలుకన్ యుధాజితుం
డురుతరహర్షమొంది యిటు ♦ లొప్పును జేయఁగ నంచుఁ బల్కుచున్. ౧౧

క. ధనమును రత్నంబులు మా,కు నిచ్చుట నీవె యుంచు♦కొమ్మా యవి ని

1 భవతా పాలితా వయమ్, భవతి స్తేజ సా ప్రేణ రాజన్ నిహతో మయా-అనిమా. రెండ
వపాదమున మేమని బహువచనంబునకు లక్ష్మణాదులతోఁ దాననియు, చతుర్థపాదమునఁ జంపఁ గంటి
నని యేకవచన క్రియచేఁ గర్త దా ననియు నెఱుంగఁదగు. 2 యాన్యాహృతాని రత్నాని మదర్థం
సంచితాని వై-అనిమా.

న్ననువుగ సేవింపం దగు, నని రాముఁడు భక్తి వంద♦నాదులఁ దనుపన్.

ఆ. కేకయాధిపుండు ♦ కాకుత్థ్సు వలగొని, లక్ష్మణుండు వెంట ♦ లలితవిభవ
మొప్పుచుండ రాఁగ ♦ నురుగతిఁ జనెఁ బురి;, కంతవృత్త్ర దనుజుఁ♦డంత మొంద.

క. సురపతి విష్ణువుఁ బంపిన, కరణిన్ గేకయమహీశుఁ ♦ గదల ననిపి భూ
వరమణి యకుతోభయుఁడై, యరిహరుఁడై మిత్త్రుఁడైన ♦ యాకాశిపతిన్.

సీ. ధన్యాత్మ నా ప్రత♦ర్దననాముఁ గౌఁగిటఁ జేర్చి యిట్లని పల్కెఁ ♦ జిత్తములరఁ;
బ్రీతి మాపట్ల మీ ♦ రీతఱిఁ గనఁబఱచితిరి సౌహార్దంబు ♦ నతిశయముగఁ
గనఁబడె మీయందుఁ;♦గడఁగి కార్యముపట్ల భరతునితోఁ గూడి ♦ పాటుపడితి
రిత్తఱి రమ్యమై ♦ యెసఁగుకాంతుల మించి సంతతాలంకృతి♦సాంద్రమగుచు

తే. నలరు వారాణసీపురి ♦ కరుగఁదగును
మిమ్ముఁ గనఁగోరుఁ బౌరలో♦కమ్ము గాన
ననుచు నాసనముననుండి ♦ యుత్తి లేచి
యాదరంబునఁ గౌఁగిట ♦ నదిమికొనుచు. ౧౮ 2068

క. జనపతి నాతనిఁ బంపెను;, వినుతప్రియవర్తనుండు ♦ విమతహరుఁడు నా
జనపతికౌసల్యానం,దనుఁ డంతట రాము నాజ్ఞఁ ♦ దాఁ గైకొనుచున్. ౧౯

క. పురి కేగెను గాశీపతి, యరిభయమే కనని శూరుఁ ♦ డాదృతి కెంతో
పరిహృష్టుండై; యంతటఁ, బరమాప్తుని గాశిపతిని ♦ బంపి ముదమునన్.

క. ధరణీశులఁ ద్రిశతము నా,దరణము చెల్వారఁ గాంచి ♦ ధన్యము మధురా
క్షరమునగు వాక్యమును భూ,వరమౌళి వచించె నిట్లు ♦ పార్థివులారా!. ౨౧

క. కనఁబడె నవ్యగ్రప్రీ,తిని నాయెడ మీర లునుచు ♦ తెఱఁగిట మీచే
తను రక్షింపంబడె నా, ఘనయాగము మీకు ధర్మ♦కరుణాదరముల్. ౨౨

క. ఋతమును నియతములై తగు, హితమగు మీసాయమున న♦హీనతరముగా
క్షితిఁ దెల్లమైన తేజము,గతి నాకృత్యంబు చక్కఁ♦గా నెఱవేఱెన్. ౨౩

తే. దుర్మతియు దుష్టబుద్ధియు ♦ దుష్టబలుఁడు
నైన రావణుఁ డను నల్ప♦దానవుండు
తెగియె హేతువె నేను, మీ♦తేజ మొకఁడు
సాయ మద్దాన నాతండు ♦ సమసె నిజము. ౨౪ 2074

చ. జనకునిపుత్త్రికన్ మదిని ♦ సాధ్వస మింతయు లేక దొంగిలిం
చెను దనుజాధముండు క్షితిఁ ♦ జెందినవార్తను దీని మీరలున్
విని యనిచేయ నెంచుటయు ♦ వింటిని మాభరతుండు తెల్పఁగాఁ
గనఁబడె మీకృపారస మ♦ఖండము నాపయి నుంచుటల్ తగన్. ౨౫

క. భరతుండు మీకుఁ జక్కని, కరణిన్ మర్యాదచేయఁ♦గా నుంటిరి మా

పురిఁ జాలకాల మింక మీ, రరుగం దగు రాజ్యపాల♦నాదృతులు గదా!.
చ. అన విని హర్షచిత్తముల ♦ నందఱు పల్కి రదృష్టవంతులే
యనఁదగువారు మీరు విజ♦యంబు చెలంగెను దేవుసత్కృపన్
గనితిరి రాజ్యమున్ మరల ♦ ఖ్యాతనయన్ భగవంతుఁడే యొసం
గెను మరలన్ విరోధి యప ♦ గెన్ రఘుమండన! వైరిఖండనా!. ౨౮ 2077
సీ. ఇదిమాకువాంఛితం ♦ బిదియెమీకుం బ్రీతి యత్యుత్తమంబంచు♦నసఁగవలయు
విజయ మొందిన నిన్ను ♦ వేడుకఁ గంటిమి వైరి జంపితివి నీ♦బాహుశక్తిఁ
గార్య మియ్యది చక్కఁ♦గా సాగె సమునీవు వినుతించెదవుగుణ♦విమలచిత్తుఁ
డవు గావునం బొగ♦డంగ నర్హుఁడ వీవె వినుతి కర్హులమె? మే♦మనఁగ రామ!
ఆ. సెలవుపొంది నగర♦ములకుఁ బోయెద మేము
మనసునందు నునుపు ♦ మమ్ము నెల్ల
మిమ్ముఁ దలఁచుచుందు ♦ మిన్నహీ నున్నంత
కాల మింకఁ దావ♦కముగుకరుణ. ౩౦ 2078
క. ధరణిన్ వర్తింతుము గుణ,తరబాహూ! మాపయిన్ సతం బునువుఁడు స
త్కృగుణన్ నా విని యట్టులె, ధరణీశ్వరులార! యనుచు ♦ దాశరథి యనన్.
ఆ. హర్ష మొంది వార ♦ లంజలి బంధించి, పయనమునకు సెలవు ♦ వడసి పూజ
లర్హరీతి నొంది ♦ యాత్మదేశంబుల, కరిగి రెలమి రాముఁ ♦ డనుపఁ గదలి.

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

సుగ్రీవవిభీషణాదులు సంతోషముతో నయోధ్యలో నొక్కసంవత్సర ముండుట.

క. ధరణీశు లొక్క మొగిఁ గా, రరుగుచుఁ బృథివీతలంబు ♦ నదురఁగ రామా
సరమున హర్షమ్మురఁగఁ, బురములకుం బోయి రమల♦బుద్ధులు వెలయన్.
క. భరతునియానతి శ్రీరఘు,నరుకొఱ కక్షోహిణులు స♦వాహనములుగాఁ
బురమున నునుపంబడె సం,గరపరికరయుతము లగుచుఁ ♦ గడుఁ బూనికతోన్.
చ. కనుఁగొనఁ జాలమైతిమి ని♦కామరణోద్ధతు రామచంద్రు నా
దనుజుని సంగరాతురుని ♦ దారుణయుద్ధము చేయ రండు మీ
రని భరతుండు పిల్వఁగ మ♦హాత్తరవాహనశస్త్రముఖ్యముల్
కొని యిట వచ్చినార మొక ♦ కొంకును బొందక సంతసంబునన్. ౩౫ 2083
క. చనుదెంచినపని సిప్ఫలి, మనఁ జను రాక్షసునిఁ జంపె ♦ నని రాముం డా
దనుజులఁ బార్థివు లంతం,బును జేసి రటన్న కీర్తి ♦ పొదలెన్ ధరణిన్. ౪
ఉ. రామునిబాహువీర్యమున ♦ రాక్షసబాధల నొందకుండ ను
ద్దామత లక్ష్మణుం డడరి ♦ దస్యులఁ జంపఁగ నాల్గుసంద్రముల్

సీమలుగాఁగ నేభయముఁ ♦ జెందక యుందు మిఁకంచు భూరిసం
గ్రామపుఁబూన్కిమాని తమ♦కంబున గాథల నిట్లు పల్కుచున్. ౫ 2085

చ. చని చని పత్తనంబులను ♦ సాంద్రవిభూతిని జొచ్చి రామహా
జనపతు; లంత హర్షమున ♦ సర్వధనంబుల ధాన్యరాజి ర
త్ననిచయయుక్తి నొప్పి విను♦తంబులు గాఁదగు పత్తనంబులన్
గని ముదమారఁ జొచ్చి రఘు♦కాంతునికై బహురత్నసంతతిన్. ౬ 2086

తే. కూర్చి కాన్కలుగాఁ దమ♦కుం జెలంగు
వాంఛలను బంపి; రొక్కద్ర♦వ్యంబె కాక
యశ్వవాహనమదగజ♦స్యందనముల
భవ్యచందనముల మహా♦భరణములను. ౭ 2087

సీ. ముక్తాప్రవాళాది♦ముఖ్యరత్నంబుల దాసదాసీజన♦తతుల, మఱియు
బహువిధాజావిక♦పటలంబు నొసఁగిరి; వాని సుమిత్రసం♦భవు లిరువురు
భరతుండు గైకొని ♦ వచ్చి యయోధ్యను జేరి రీగతి బహు♦ధారణీశ
దత్తంబులగు కాన్క ♦ లత్తఱిఁ గొనివచ్చి రామున కెలమి న♦ర్పణముచేయ

తే. వానిని గ్రహించి సంప్రీతి ♦ వర్ధిలంగ
మిగులసాయ మొనర్చిన ♦ మిహిరతనయు
నకు విభీషణునకుఁ దక్క♦న కపివరుల
కాయుపాయనముల నిచ్చె ♦ నధిపుఁ డపుడు. ౧౩౪ 2088

క. అని చేయఁ దోఁషుపడి యే,వనచరు లాత్మీయబాహు♦బలముల నెల్లం
దనకై యర్పించిరో యా,ఘనులకుఁ బద్రత్నవితతిఁ ♦ గాన్కఁగ నొసఁగెన్.

చ. జనపతి యిచ్చినట్టి రుచి♦జాలమహార్హవిభూషణాదులం
గొని కపిరాక్షసుల్ తలలఁ ♦ గూర్చిరి కొందఱు చేతులందుఁ జ
క్కనిగతిగా ధరించిరి ని♦కామముదంబునఁ గొంద, ఱంత నా
యనిలజు నంగదుం బిలిచి ♦ యంకతలంబునఁ జేర్చి ప్రీతితోన్. ౧౬ 2090

తే. అమ్మహారథుఁ డతులవీ♦ర్యాన్వితుండు
కమలపత్రాక్షుఁ డారాముఁ ♦ డమలవాక్య
ములను సుగ్రీవుతో నిట్లు ♦ పలికె నీతఁ
డంగదుఁడు నీకుమాఁగుఁ డీ♦యనిలసుతుఁడు. ౧౬౪ 2091

తే. నీకు సచివుండు హితకారి ♦ నాకుఁ గాన
మన్ననల కర్హులే గద ♦ మామకమగు
కాన్క యిది నీ వొసంగిన♦కరణియౌ యగు
ననుచుఁ దాను ధరించిన ♦ హారములను. ౧౭౪ 2092

క. ఒలిచి మహాయశుఁ డాయు,జ్జ్వలభూషణరాజిఁ గూర్చె ♦ శ్వసనజయువరా
జులకు మహార్హము లివి వీ,రలు తగుదురు వీనికనుచు ♦ రాముఁడు సభలోన్.

సీ. అంతట గురువిశ్రు♦తైన యూథేశుల నలనీలకుముదాహ్వ♦యులను, శేస
రిని గంధమాదను♦బనస, సుషేణుల వీరులౌ మైందద్వి♦విదుల, జాంబ [వని
వంతుని,వినతు,గ♦వయు,గవాక్షుని,ధూమ్రు, నావలీముఖుఁ,బ్రజం♦ఘాహ్వయు
సన్నాదు, నాయింద్ర♦జాను, దరీముఖు దధిముఖుఁ, గరుణ నే♦త్రముల వారిఁ
ఆ. ప్రాగునట్లు కాంచి ♦ తగుభంగి మధురమై
కరుణ వెలయునట్లు♦గమిని బలికె;
సఖులు మీరు నాకు ♦ సహజులు మీ దేహ
మెన్న నాశరీర♦మే యనఁదగు. ౨౩ 2094
క. నను నుద్ధరించితిరిగా, వనచరులారా! పయోధి♦వలెన దురంతం
బనఁదగు కష్టమునుండియె, యని మఱియుం బలికె; భాస్క♦రాత్మజుఁడెన్నన్.
ఆ. మిమ్ముఁ బోలు సాధు♦మిత్రులు గల్గుట,ధన్యుఁడయ్యె ననుచుఁ♦దమి చెలంగఁ
దగినరీతి వారి ♦ కగణితమూల్యాభరణములను సురత్న♦రాజి నిచ్చి. ౨౫
చ. అలరుచుఁ గౌఁగిలించె; మఱి♦యాదను మిక్కిలి పొంది యిట్టులా
కులగిరిసన్నిభాంగులగు ♦ కోఁతులు తత్పురమందు మంచితే
నెలఁ బలలాళి మూలముల ♦ నిర్మలసాధుఫలంబులన్ గడున్
వెలసెడు కోర్కెతో ననుభ♦వించుచు హాయిగ నుండ నంతటన్. ౨౬ 2097
తే. గడచె నొకనెల కొదువలే♦కయె ముహూర్త
మట్లు వారలు శ్రీరాము♦నందు భక్తి
యలరఁ దలఁచిరి క్షణమని ♦ యంతఁ గామ
రూపులగు వారితో రామ♦భూపవరుఁడు. ౨౭ 2098
చ. దినములు పుచ్చె సంతసముఁ ♦ దృప్తియు మించఁగ; నంత రాక్షసుల్
ఘనతరవిక్రమాఢ్యులయి ♦ క్రాలెడు భల్లుకముల్ నృపేంద్రుఁడై
తనరెడు రాముఁ గూడి ప్రమ♦దంబున నుండ ద్వితీయమాస మె
య్యనఁ గడచెన్ ద్వితీయమను ♦ నాయదియే శిశిరర్తువై తగున్. ౨౮ 2099
సీ. అభిషేకమగుసమ♦యంబు మొదలుగాఁగ గణియింప శిశిరాఖ్యఁ ♦ గాంచినట్టి
కాల మయ్యదిచక్కఁ♦గా రెండవదియయ్యె; హర్షంబుమీఱంగ♦నగచరులును
దనుజులు నిక్ష్వాకు♦ఘనునగరంబున సంతోష మలరంగ ♦ సకలసుఖము
లనుభవించుచు నుండ ♦ జనపతియును వారి నాదృతిఁ గాంచుచు♦హర్షకరము
తే. లైన తత్కృత్యములఁ గని ♦ యాత్మ మోద
మందుచుఁ గొంతయే లేని♦యట్లు వారి
నరసి పోషించుచుండె వా♦రాపురమున
నెలమిఁ గాలంబుఁ బుచ్చి ర♦హీనభూతి. ౨౯ 2100

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౪౦ - వ సర్గము.

రాముఁడు సుగ్రీవవిభీషణాదుల గౌరవించి వారిపురములకుం బంపుట.

చ. వనచరభల్లుకేంద్రులును ♦ వారలసేవకు లావిభీషణా
దినిఖిలరాక్షసుల్ పురిని ♦ దృప్తిగ నుండఁగ వర్ష మేగె; నా
జనపతి యర్కపుత్త్రుఁ గని ♦ సాధుతరంబుగ నిట్లు పల్కె; నో
వనచరనాథ! సాధుగుణ♦భాసుర! నీపురి కింక నేగుమా!. ౧ 2101

క. సుర లసురులు నీపురమును, దురమున సాధింప రనుచుఁ ♦ దోఁచెడి సచివో
త్కరయుతుఁడ వగుచు రాజ్యము, నరిహీనముఁ బ్రోవవయ్య!♦యాహవభీమా!.

సీ. అంగదుపైఁ బ్రేమ ♦ మధికతరంబుగా నునుపుము, పవనుని♦తనయు నలుని
గురుతరదోర్బలుఁ ♦ గుతుకంబునం జూడుమా సుషేణుని నీదు♦నఁగుమామ
వీరుఁడౌ తారుని ♦ ఘోరారిభీముఁడౌ కుముదు, దుర్ధర్షుఁడై ♦ కొమరుమిగులు
నట్టినీలుని శూరుఁ♦డైనట్టి శతవలి మైందుని ద్వివిదుని ♦ మహితవిక్ర

తే. మాఢ్యు గవయుని గజుని గ♦వాక్షు శరభు
గంధమాదను ఋషభు వి♦క్రమము పేర్మి
వినతుఁడగు జాంబవంతుని ♦ గనుము ప్రీతి
యలర గురుబాహుభూషణా! ♦ యర్కతనయ!. ౩ 2103

క. ఘనమతులగు నీవీరలె, యనిమొన నాకొఱకుఁ గాఁగ ♦ నర్పించిరి ప్రా
ణనికరముగానఁ గరుణం, గనుచుండుము విప్రియంబుఁ ♦ గనఁబఱపకుమా. ౪

చ. అని పలుమాఱు కౌఁగిట మ♦హాప్రమదంబునఁ జేర్చి సత్కృపం
గనుఁగొని యవ్విభీషణుని ♦ గమ్రవచస్సులఁ బల్కె; ధర్మమే
యనిశముఁ గొల్చువాఁడ వని ♦ యాత్మ నెఱుంగుదు నిన్ విభీషణా!
చని యసురాలయంబయిన ♦ సత్పురి లంకను గావుమా! యిఁకన్. ౫ 2105

చ. పుర మది యాకుబేరునకుఁ ♦ బూర్వము వాసముగాఁ జెలంగె నా
పురమున రావణుండును గు♦బుద్ధిని గైకొని యేలె నద్ది యి
త్తరుణమునందు నీదయిన ♦ ధర్మయుతంబగు పాలనంబునం
బరఁగెడుఁ గాక ధర్మమును ♦ బాయకుమా శ్రమముల్ పొసంగినన్. ౬

క. మతిమంతులైన రాజులు, చ్యుతియన లేనట్టిభంగి ♦ నుర్వి మనుతు రు
న్నతిమీఱ నిశ్చయం బిది, మతి నీవును నర్కసుతుఁడు ♦ మన్ననమీఱన్.

క. అనుదినము నన్ను స్మరియింపను జనుఁ బరమప్రమోద♦భంగి యనఁగ ని
ట్లనువర్తించినఁ గద మే,దిని సార్థకమౌను సన్మ♦తిం గని చనుమా. ౮

చ. మనమున నేవిచారమును ♦ మానుము నా రఘురామువాక్యమున్
విని దనుజర్క్షవానరులు ♦ వీరుని భూపతి మేలు మే లటం

చును బలుమాఱు ప్రీతిమెయి ♦ స్తోత్రమొనర్చుచుఁ బల్కె రిట్టు; లో
ఘనభుజభూషణా! సుమతి♦గా యిది చక్కఁగ నెన్ని చూచినన్. ౧౨ 2109

తే. వీర్య మియ్యది యద్భుతం ♦ బాక్యవినుత
మిట్టి పల్కులమాధుర్య ♦ మెట్టు లితరు
లందుఁ గనఁబడుఁ బరమేష్ఠి♦యందుఁ దక్క
ననుచు దనుజఘ్న వానరు ♦ లనువదింప ౧౩ 2110

చ. హనుమ నయంబు దోఁప విన♦యానతకంధరుఁడై రఘూద్వహుం
గని యను, నాదుస్నేహము ని♦కామము నీయెడ శాశ్వతంబుగాఁ
దనరెడుఁ గాక, భక్తి నియ♦తంబయి యెప్పుడుఁగాక నామనం
బనయము నీపదాబ్జముల♦యందె యచంచలమై వసంగుతన్. ౧౪ 2111

చ. ధరణిని నీకథామృతము ♦ ధాత్రివిభూత్తమ! యెంతకాల మె
ల్లరకును హృద్యమై తగఁ జె♦లంగునో ప్రాణము లంతదాఁక నె
వ్వరునను గష్టము ల్గనక ♦ వర్తిలుచుండెడునట్లు నాకు నీ
వరము నొసంగఁగా వలయు; ♦ భవ్యతరంబగు త్వచ్చరిత్రమున్. ౧౬ 2112

[1] తే. నిరతిఁ బఠియించి చివర నో♦ధరణినాథ!, మచ్చరిత్రము నప్సరో♦మండలంబు
పాడుదురుగాకయిట్టిదా♦వరముగూడఁ, గరుణదయచేయ వేత్రిజ♦గత్ప్రభుమణి!.

సీ. దానిఁ జక్కఁగ విని ♦ నేను మహోత్కంఠ నీసుచర్యామృత ♦ మానదీరఁ
గైకొనియెదను మే♦ఘువులేఖ ననిలుండువలె; నంచుఁబలికెడు♦వాయుతనయుఁ
గని యాదరమున నా♦ననసీమనుండి చయ్యన లేచి కౌఁగిట ♦ నదిమి యట్లు
పలికె; నట్లగుఁ గాక ♦ పరమకవీ! సుంత సంశయ మ్మన లేదు ♦ క్ష్మాతలమున

తే. మచ్చరిత్రము వర్తిలు♦మాడ్కి నంత
కాలమును నీయశంబు ని♦క్కముగ వెలయుఁ
దనువు దీనిని గైకొని ♦ ధాత్రి మనుము
మఱియు నొకమాట వినవయ్య! ♦ మాన్యచరిత!. ౨౦ 2114

[2] ఆ. ఎంతదాఁక జగము ♦ లివి యుండునో నాదు,కథయు నెంతదాఁకఁ♦గ్రాలుచుండఁ
గలదొ యంతదాఁక ♦ కపివర! వర్తిల్లు, మీవు నానిమిత్త ♦ మేవుమీఱ.

క. ఒనరించిన యొకొక్క పని, కనఘా! నీ కిచ్చువాఁడ ♦ నసువులు పోకుం
డను వరము, నరుఁడు తాఁ జేసిన యుపకృతి యాపదలను ♦ జెందునయేని.

ఆ. పాత్రుఁ డనఁగ నతఁడౌ ♦ పరఁగు; నంచనియంతఁ,గంఠసీమయందుఁ♦గ్రాలిచంద్ర
సన్నిభముగ వెలసి ♦ చక్కని వైడూర్య, తరళమైన హార♦వరముఁ దీసి. ౨౩

1 యా చైత్తచ్చరితం దివ్యం కథాం తే రఘునందన, త న్మమాప్సరసో నామ శ్రావయేయు ర్నరర్షభ-అనియూ. 2 లోకా హి యావ త్స్థాస్యంతి తావ త్స్థాస్యతి మే కథా, ఏకైక స్యోపకార స్య ప్రాణాన్ దాస్యామి తే కపే-అనియూ.

చ. అనిలజుకంఠసీమ నిడె; ♦ నంతట దివ్యతర్రైకహారముల్
హనుమయుఁ దాల్చి శీతరుచి ♦ యల్లన శృంగమునన్ వెలుంగఁగాఁ
గనఁబడు శీతశైల మనఁ♦గా నలరారెను; రాముఁ డిట్లు చె
ప్పిన నుడి నాలకించుచుఁ గ♦పిప్రవరుల్ ముద మావహిల్లఁగన్. ౨౪

క. శిరముల రాఘవుశ్రీకర,చరణంబులఁ బట్టుకొని యె♦సంగెడు వేడ్కం
గరము చెలంగిరి; భానుజుఁ, డురుముదమున రామచంద్రు♦నురమునురమునన్.

ఆ. పీడచేయునట్లు ♦ వేడుక నాలింగ,నంబు చేసికొనియె ♦ నయవిదుండు
దనుజనాథుఁ డట్లె ♦ తమిఁ గౌఁగిటం జేర్చ్చి,కొనియె, రామునంత♦టనుగపితతి.

క. కను లొగి హర్ష జలంబుల, ముచుఁగన్ దుఃఖించి విడువ ♦ బుద్ధి పొడమకుం
టను నిల్చె నపుడు వారల,కను లశ్రువు లట్టె క్రమ్మఁ♦గా మూఢులు నాన్.

తే. చేతనంబులు లేనట్లు ♦ చేష్ట వెడల,నిలిచి యమ్మాన్యసెలవొంది ♦ లలితభణితి
నతఁడు గౌరవ మొనఁగంగ♦స్వాలయముల,కరిగి యంగముపీడున♦ట్లరిగిరార్తిః.

చ. దనుజులు కీశభల్లుకవ♦తంసులు శ్రీరఘువంశవర్ధనున్
మనుజలలాము రాముని న♦మస్కరణంబులఁ దృప్తుఁ జేసి యా
తనివిరహంబు నేత్రజల♦ధారలతోఁ దులదూఁగ నెట్టులో
చనిరి పురంబు వీడి యొక♦చక్కటికిం జనునట్టు లేడ్పుతోన్. ౨౯ 2123

నలువదియవ సర్గము సంపూర్ణము.

---

౪౧ - వ సర్గము.

కుబేరుఁడు రామునిఁ బుష్పకంబు పరిగ్రహింపఁ బ్రార్థించుట.

చ. జనపతి దీర్ఘబాహుఁ డిటు ♦ సర్వకపీశ్వరభల్లుకేశులన్
దనుజులఁ బంపి తమ్ములును ♦ దాను సుఖంబుగ నుండి; రంతటన్
వ్వన మొకఁ డంతరిక్షమున ♦ జన్మముఁ గాంచి మనోజ్ఞమై కడున్
వినఁబడెఁ బ్రొద్దు ప్రాలుతఱి ♦ వీరుఁడు తమ్ములతోడ నుండఁగన్. ౨ 2124

తే. సౌమ్య! శ్రీరామ! నన్నును ♦ సౌమ్యదృష్టి
గాంచుమా ద్రవ్యనాథువా♦క్యంబురీతి
నరుగుదెంచితిఁ బుష్పకం ♦ బనఁగ బరఁగు
దాన మీయాజ్ఞ గైకొని ♦ నేను బోయి. 3 2125

చ. ధనపతి చెంతనుండ నను ♦ దాను గుబేరుఁడు చక్కఁ జూచి యి
ట్లనియె, మహాత్ముఁడౌ రఘుకు♦లాధిపుఁ డాయసురేంద్రు రావణున్
మనుజనికాయభక్షకు న♦మానుషవిక్రముఁ జంపి నిన్ జయిం
చెను దురితాత్ముఁ డాయసుర♦శేఖరుఁ డీల్గుటచేత నామదిన్. ౪ 2126

క. పరమప్రీతి జనించెను, సురరిపు డాతండు మిత్ర♦సుతబాంధవసో

దరయుక్తుఁడై యసంగెన్, బురవరమగు లంకయందు ♦ భూపతివరుచేన్. ౬
ఆ. నిర్ణయింపఁబడితి ♦ నీ విఁక నాసౌమ్య
మోయుచుండు మదియె ♦ ముఖము నాకు
నాజ్ఞ యిచ్చువాఁడ ♦ నతిశయకామ మీ
యదియె నాకుఁ గాన ♦ నగుగు మిపుడె. ౭౫ 2128
క. జనపతి రఘునందను లో,కనిచయరక్షకుని మోయఁ ♦ గల్గితి వదియే
యనుపమకార్యము మదిఁ జిం,తను బూనక యచటి కరుగఁ ♦ దగునని పలికెన్.
మ. వినుతస్వాంతుఁడు యక్షనాయకుఁడు నన్ ♦ వీక్షించి యిట్లాజ్ఞ చే
సిన మీచెంతకు నేగుదెంచితిఁ బ్రతీ♦క్షింపం దగుం బ్రీతిచే
ధనదాజ్ఞం గొని సర్వభూతముల కు♦ద్దామప్రభావంబునం
గనరాకుండఁ జరింతు నీవయిన యా♦జ్ఞం బూని భూమీశ్వరా!. ౯ 2130
మ. అనినం బుష్పకవాక్యముల్ వినుచు న♦ద్యద్బాహుశౌర్యంబునన్
ఘనుఁడై మించెడు మేదినీశ్వరుఁడు శృం♦గారంపుదృష్టిం గనుం
గొని యీరీతిని వచ్చినందులకు సం♦కోచంబునుం బొంద కి
ట్లనియెం బుష్పకమ్య! స్వాగతము నీ♦కో సంతసం బందితిన్. ౧౧ 2131
క. ధనపతి యానతి యిచ్చుట,నను సాధ్వాచారభంగ♦నామకదోషం
బనుసది పొంద; దటంచున్, జనపతి వచియించి పుష్ప♦సముదయములచేన్.
తే. లాజలను మంచి ధూపము♦లను బ్రియమునఁ
బుష్పకంబును బూజించి ♦ భూరిబాహుఁ
డవనిపతి పోయి రమ్ము నా♦యాత్మఁ దలఁచి
నప్పు డరుదేరఁ దగునని ♦ యాడి మఱియు. ౧౩ 2133
క. చనునపుడు సిద్ధులను జవ,మునఁ దాఁకకు మెట్టిచంద♦మున నీవలనన్
గనఁ గూడదు వారలు బా,ధను స్వేచ్ఛఁగ నరుగుమింకఁ ♦ దలఁచిన యెడకున్.
చ. అని వచియించి యర్చనల ♦ నాదృతిఁ దన్పిసఁ బుష్పకంబు రా
మునివచనంబురీతి మన♦ముం దనివొందగఁ జేయు దిక్కునం
జనియెను; బుష్పకంబు మది♦సంతసమందుచుఁ బోవ రాముని
గని భరతుండు భక్తియుతుఁ ♦ డై యుగళంబును మోడ్చి యిట్లనున్. ౧౬
సీ. విబుధాత్మ గల నీవు ♦ విశ్వంబు పాలింపఁగా సమానుషసత్వ♦గణము గానఁ
బడియెడు నెట్లనఁ ♦ బలికెడ నో? మాస మయ్యనే దానికే ♦ నామయంబు
గలుగదు జీర్ణమై ♦ యలరని సత్వములకుఁ గూడ మృతియె గ♦ల్గదు మహాత్మ!
రోగమే లేక నా♦రులు ప్రసవింతురు పురుషులు సంతోష♦పూర్ణతనువు
తే. లను జరింతురు పురవాసు ♦ లనుదినంబు
హర్షమునె పొందుచున్నారు ♦ వర్ష మేది

మంచితరుణమొ యువుడె స♦మంచితముగఁ
గురియుచున్నది సుధవోలెఁ ♦ గుతలమందు. ౨౦ 2136

చ. అనిలుఁడు స్పర్శమందు సుఖ ♦ మబ్బెడులాగున మంగళంబు గ
ల్గను నిరతంబు వీచెడిని; ♦ గల్గవలె న్నిరతంబె విట్లుగా
నని ప్రజ లెల్లపౌరులును ♦ హర్షమునం బలుకంగ వింటి నం
చని భరతుండు సాధువచ♦నావళిఁ బల్కిన నాలకించుచున్. ౨౨ 2137

క. ధరణీశుఁడు రాముం డీ,క్కరణి సదా గల్గవలయుఁ♦గా కని మోద
స్ఫురణము గని సత్పాలన, మరుదుగఁ గావించుచుండె ♦ నార్యులు మెచ్చన్.

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

రాముఁడు సీతతో నుద్యానవనమున విహరించుట.

చ. జనపతి హేమభూషితముఁ ♦ జారుతరంబును నైన పుష్పకం
బును మరియాదఁ బంపి క్షితి♦పుత్త్రికతోడ నశోకనామకం
బునఁదగు నిష్కుటంబునకుఁ ♦ బోయెఁ; వనం బది చూతవృక్షచం
దనముల రక్తచందనవ♦నంబుల నెంతయు జానుమీఱుచున్. ౧౫ 2139

సీ. అగరువృక్షము లిప్ప ♦ లా దేవదారువుల్ చంపకాశోకవృ♦క్షములు చారు
పున్నాగతరువులు ♦ పొలుచు వేగిసచెట్లు పొగలేని యగ్నియ♦నఁగఁ జెలంగు
పారిజాతములు నీ♦పములు లొద్దుగచెట్లు సప్తపర్ణములు వా♦సంతములును
నాగకేసరము ల♦నఁటులు మందారంబు లమలలతాసమూ♦హములు తనర

తే. భాసిలుచుఁ గర్ణికారాఖ్య♦వనము లచ్ఛ
కనకకాంతుల నీనుచుఁ ♦ గ్రాలఁ గురవ
కప్రియంగుకదంబముల్ ♦ క్రమ్మియుండఁ
గోవిదారంబు లెల్లెడఁ ♦ గొమరుమిగుల. ౬ 2140

క. ఫలములఁ దగు నేరేడులు, విలసితపాటలము లెంతో ♦ వేడుకగాఁ గ
న్నులపండువుగాఁ గ్రాలఁగ, ఫలములుకుసుమములు నిండఁ♦బరఁగుతరువుల్.

చ సురుచిరదివ్యగంధరస♦శోభితపల్లవరాజి నట్టి యం
కురముల మించి వృక్షముల♦కూటము నాటఁగ నేర్చినట్టివా
రరుదుగ దేవతావనము♦లందువలెన్ వెలయింప నొప్పు న
త్తరువులచేత శోభిలెడు ♦ తద్వన మెంతయుఁ జూడ రాజిలెన్. ౮ 2142

సీ. చారుపల్లవపుష్ప♦సమితిచే నలరారి [1]మత్తషట్పదతతి♦మంజులమయి
పరభృతషట్పద♦బహువర్ణపక్షిసంకులమయి పెక్కువం♦దలుగ నొప్పు

---

1 మత్తభ్రమరసంఘుష్టైః, కోకిలై ర్భృంగరాజై శ్చ నానావర్ణై శ్చ పక్షిభిః-అనిమూ.

చిత్రనూతనద్రుమ♦శేఖరంబులు మించి, యనల్పవం బలరారె; ♦ నందుఁ గొన్ని
తరువులు హాటక♦తరువులంబలెఁ గొన్ని యగ్నిశిఖాకృతి ♦ నల్లె గొన్ని

తే. యంజనాకారముగ నొప్పె ♦ నమలమాల్య
ములకుఁ దగి కొన్ని పుష్పముల్ ♦ లలితపరిమ
ళములఁ దమ తావుఁ దెల్పుచు ♦ నమరె; నందు
బహువిధాకారములఁ దీగ్రఁ♦బడి చెలంగి. ౧౦ 2143

చ. నిరుపమవారిపూర్ణములు ♦ నిర్మలరత్నవిచిత్రభంగులున్
సురుచిరకాంతులన్ వెలయు ♦ చొక్కపుస్ఫాటికకుట్టిమంబులున్
గురుతరపంకజోత్పలను♦కుంభితముల్ పరచక్రవాకర
మ్యరవవిరాజితంబులును ♦ హార్దనహంసనినాదితంబులున్. ౧౧౪ 2144

ఆ అలఘువానకోయి♦లలు చక్కఁగాఁ గూయ
వెలయుచుండునవియు ♦ లలితతరువి
తతులు తీరములను ♦ నతతపుష్పాఢ్యంబు
లయి చెలంగ మించు♦నవియు మఱియు. ౧౨౪ 2145

క. పలువిధములైన సాలంబులు శీతగ్రాసనివహ♦ముల నొప్పెడు తా
వులనుఁ మించెడునదులును, వెలయఁగ నాయుపవనంబు ♦ వేడ్క నొసంగెన్.

క. వనమున నందొకచోటన్, ఘనతర నైల్యాద్రివ్యసుణిని♦కాయమురీతిం
గనఁబడుపచ్చికబయలులు, మనమునకుం బ్రీతి నీయ ♦ మఱియు నెసంగెన్.

చ. తరువులు పూచియుండఁగ న♦దాగతి నైఁ బ్రసరింపఁగా సుమో
త్కరములు గాలి మూలములు♦దాపున తయ్యకుఁగాఁ జెలంగుప్ర
స్తరములుపైని నింత పవి ♦ తారలతోఁ గనుపట్టుచున్నయం
బరమునలెం గనంగనయి ♦ భాసిలుచుండె విచిత్రరీతిగన్. ౧౫ 2148

క. సురపతి నందనము వలెన్, బరమేష్ఠినిర్మితము ♦ భాసిలు నాచై
త్రరథముగీతిన్ శ్రీరఘువరునుద్యానంబు వెలసె ♦ భవ్యతరంబై. ౧౬ 2149

క. పలువిధములైన యాసనములఁ దీఁగెల బొంపములన♦మూహాములను మి
క్కిలి మించునశోకంబును, లలితగతిం జొచ్చె నాయి♦లాపతిసతితోన్. ౧౭

క. కుసుమస్తబకయుతంబై, యనమానవిభూతి నలరు ♦ నాసనముపయిన్
వననంబుఁ బఱుపరాజిలఁగ నమంచితరీతి రాజ♦కాంతుఁడు సతియున్. ౧౮

ఆ. కూరుచుండి; రంతఁ ♦ గోమలికయిఁ బట్టి
చెంతఁ గూరుచుండఁ ♦ జేసి శుద్ధ
మానసమును గూర్చు ♦ మైరేయమధు విచ్చె
శచియు సుధను బతి కొ♦సంగునట్లు. ౧౯ 2152

సీ. వివిధమాంసంబుల ♦ విమలచిత్రఫలంబులను గింకరులు చక్క ♦ మనుజపతికి
నాహారమున కిచ్చి ♦ రప్పుడె; నృత్తగీతముల నేర్పఱులయి ♦ ధన్యరూప
మున నొప్పుబాలికల్ ♦ జనపతిముందటఁ బానమదంబునఁ ♦ బరఁగి యాడి;
రంతఁ రంజిలఁజేయు ♦ నట్టి శ్రీరాఘవుఁ డమలధర్మాత్మకుం ♦ డతులభూమి
ఆ. తాంగుఁ డట్టులాడు ♦ నామనోహరరూప,ములఁ జెలంగు నంగ♦నలను బ్రీతి
నందఁ జేసె యుక్త♦మగు దానములచేత;, నచట సీతతోడ ♦ నలరునృపతి.
క. పరమాస్తరణంబునఁ దగి, యరుంధతీయుక్తి నలరు♦నట్టి వసిష్ఠుం
బుగుడించుచుఁ దేజంబున, నరుదుగ రాజిల్లె నమరు ♦ లౌరా యనఁగన్. ౨౩
చ. జనపతి సంతసం బలర ♦ జానకి నచ్చరమిన్నవంటి చ
క్కనితనుసంపదన్ వెలయు♦కాంతను రంజిలఁజేసెఁ జక్కఁగా
ననుదిన మాయమర్త్యు లటు; ♦ లందుఁ దమిన్ విహరించు జానకీ
జనపతి దేవదేవులకు ♦ సాంద్రసుఖావహమై యజస్రమున్. ౨౪ 2155
తే. మంగళంబు నిడు స♦మయ మిది శిశిరంబు, చాల గడచె; నిట్లు ♦ సరసకేళిఁ
దేలు వారి కట్టి♦కాలంబునకుఁ బది,వేలయేండ్లు వయసు ♦ వేగ చెల్లె. ౨౫
ఆ. శిశిర మదియుఁ జక్కఁ♦జెల్లె భోగదమయి;,జనపతీంద్రుఁడు దివ♦సమున మొదటి
భాగమందు ధర్మ♦భంగుల నెఱిఁగిన,వాఁడు గాన దాని♦వరుసఁ దీర్చి. ౨౬
క. మిగిలిన దినభాగము తా, నగణితభూతిం జెలంగు♦నంతఃపురమం
దు గడిపె జానకియుం దన, మగనివిధంబునను ధర్మ♦మహితపథమునన్. ౨౭
క. సురకార్యంబుల నొనరిచి, పరమప్రమదమున సాధు♦భక్తి *శ్వశురులన్
నిరతము పూజించెడు న,వ్వరుసం బూర్వాహ్ణమందు ♦ వదలనికడఁకన్. ౨౮

తే. పూజలం దన్పుచుండె; నా♦పూవుఁబోఁడి
యంతట విచిత్రసువిభూష♦ణాంబరములఁ
దాల్చి రాముని సేవింపఁ ♦ దా నరుగును
శచి మహేంద్రుని సేవింపఁ ♦ జనువిధమున. ౨౯ 2160

చ. కనకవిభూషణావళులఁ ♦ గ్రాలుచు మంగళమూర్తిమీఱి వ
చ్చిన జనకాత్మజాతఁ గని ♦ చిత్తమునం బ్రమదంబు నొంది చ
క్కనివిధి నున్న దా నవని♦కాంతుఁడు రాముఁడు పల్కుచుండు; నం
త నొకట శ్రోణిభారమునఁ ♦ దద్దయు మించుచు వచ్చుపత్నినిన్. ౩౦ 2161
చ. సురసుతఁ బోలుదానిఁ గని ♦ చొక్కపుఁ బ్రీతిని జానకీ! మనో
హరతనుభాసురా! యలరె ♦ నౌర యపత్యము నాకు నేటి కి
వరుస; నికేమి గావలయు ♦ వారక తెల్పుము తెచ్చి యిత్తు సుం
దరి! యన సుస్మితం బలర ♦ ధాత్రికుమారి వచించె భర్తతోన్. ౩౧ 2162

* శ్వశ్రూణాం మకరోత్పూజామ్-అనిమూ.

సీ. ప్రాణేశ! జాహ్నవీ♦పరిసరంబున నున్న యుగ్రతేజంబుల ♦ నొప్పుమునుల
వౌ తపోవనముల ♦ ననువొందఁ జూడంగఁదలఁతు నయ్యవి పవి♦త్రంబులౌట;
నందలిమౌను ల♦హారహాంబు ఫలమూలభక్షకులై యుండు♦వారు గాన
వారల నత్పాద♦వారిజంబులఁ గొల్చి యుండనౌ ననెడి యీ♦యొక్క వాంఛ

తే. మనమునం దున్నయది యొక్క ♦దినమె యైన
నందు నివసింపఁ గోరెద ♦ నమరవంద్య!
యందు ఫలమూలములఁ దిన ♦ నభిలషింతు
ననిన నక్లిష్టకర్ముఁ డ♦య్యవనిపతియు. ౩౪ 2163

క. కానిమ్ము యొనరించెద, నే నిక్కే యని ప్రతిజ్ఞ ♦ నృపతి యొనరుపం
గా నెలఁత తెమ్మెఁ జెలంగెను; జానకితో మఱలఁ బల్కె ♦ క్ష్మాపతి ప్రీతిన్. ౩౫

క. మనమున సంతస మందుము, చనవచ్చున్ రేపె సుంత ♦ సంశయము నెదన్
గనకుండు మనుచు మైథిలి, మన మూఁ డిడిలంగఁ బలికి ♦ మానము గనుచున్,

తే. ఒకముహూర్తము ధ్యానించి ♦ యువిద యిట్టి
వాంఛఁ దెల్పిన దేమని ♦ వరుసఁ దలఁచి
చింతచే వ్యాకులంబగు ♦ చిత్త మొప్ప
మధ్యకక్ష్యాంతరం బొందె ♦ మానధనుఁడు. ౩౭ 2166

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౪౩ - వ సర్గము.

చారుఁడు రామునితో లోకాపవాదముఁ దెల్పుట.

చ. తనసఖు లెల్లఁ గొల్వఁ బ్రమ♦దంబున హాస్యకథావిచక్షణుల్
మన మలరంగఁ జేయునటు ♦ మాటికిఁ బల్కెడు పండితుల్ తనుం
గనఁ జనుదెంచి కొల్వ నట ♦ క్ష్మాపతి నగ్యఁడు కూర్చుండె నా
ఘనమతులందునన్ విజయు, ♦ కాశ్యపు,పింగళ, కాళియాహ్వయుల్. ౧౪ 2167

సీ. మధుమత్తకుటులును♦మాగధ భద్రులు దంతవక్త్రసురాజు ♦ లెంతొ ప్రీతి
నలరంగ బహువిధ♦ములగు కథల్ పరిహాసయుక్తంబు లౌ♦నట్లు పల్కి
రాఘవు చిత్తంబు ♦ రంజిల్లఁ జేసిరి; నహ్లాదమున రామ♦చంద్రుఁ డట్టి
గాథల వినుచు నొ♦క్కకథ వచించెదు శత్రు నిట్టు లనియె భ♦ద్ర! పురమందు

తే. జనపదంబుల నాదువి♦షయము నెట్లు
పలుకుచుందురు జానప♦దులును పౌరు
లవనిజాతను గూర్చియు ♦ నానుమిత్రి
పట్టి యగులక్ష్మణుం గూర్చి ♦ భరతుగురిచి. ౫ 2168

క. అనుజుండగు నాశత్రు,ఘ్నుని గూరిచి కైకఁ గూర్చి ♦ నూతనమగురీ
తిని బల్కుచుందురో యే,మని వానిన్ దాఁపకుండ ♦ ననువుగఁ జెపుమా. ౬

క. నూతనరాజ్యము నొందిన, భూతలపతి కెఱుకపడఁగఁ ♦ బోలును వార్తా
వ్రాతం బన విని భద్రుఁడు, చేతస్సంశయము నొంది ♦ చేమోడ్చి తగన్.

క. పలికె మహాత్మా! నగరం,బుల మిమ్ముం గూర్చి పౌర♦పూగము శుభగా
థలఁ బల్కుచుండు మఱి దశ,గళవధసంప్రాప్తవిజయ♦గాథను మిగులన్. ౮॥

క. మనపౌరులు నిత్యం బో,జననాథా! పలుకుచుంద్రు ♦ చక్కఁగ ననఁగా
విని భద్రుతోడ నిట్లని,యెను; రాముం డోయి భద్ర!♦యీవిషయమునన్.

క. వినిపింపు మున్నదున్న,ట్లనవద్యముగా సమగ్ర ♦ మని మఱియు ననున్
మనవారు శుభాశుభరీ,తిని బల్కెడుమాట లెల్లఁ ♦ దేటపఱచినన్. ౯ 2173

తే. మంచికార్యములను జేసి ♦ మానివేయఁ
దగినపనులను మానంగఁ ♦ దగును గాన
నిర్భయంబుగ నేచింత ♦ నీవు గనక
పల్కుమా పౌరులును జాన♦పదులు చెలఁగి. ౧౦॥ 2174

క. పలుకుదు రేమని పాపో,క్తులు వానిని వినఁగ నాకుఁ ♦ గోర్కి కలదు నం
చలరారు సురుచిరోక్తులఁ, బలికిన భద్రుండు వానిఁ ♦ బాటించి మదిన్. ౧౧॥

క. కరముల నొగ్గి నచించెన్, గురుబాహుని రాముఁ గాంచి ♦ క్షోణీశవరా!
పురజనులు పల్కుచుండెడు,కరణి శుభాశుభములైన ♦ కథల వచింతున్. ౧౨॥

ఆ. చత్వరముల విపణి♦శాలల బాటల, వనములందును నుప♦వనములందుఁ
బలుకుచుందు రిట్లు ♦ వార్ధి బంధించెను, మున్ను చూడలే ద♦దెన్నఁడైన. ౧౩॥

క. సురలకుఁ గూడ దురాసద, మరయఁగ నీకార్య మాను♦షారివరుఁడు దు
స్తరబలుఁడు దురాధర్షుఁడు, పరికింపఁగ రావణుండు ♦ బలయుతుఁ డగుచున్.

క. అనిఁ బడియె భల్లుకేంద్రులు, వనచరులును రాక్షసులును ♦ వశవర్తులునై
తనమాటయందె మెలఁగిరి, దనుజేంద్రుని రావణుని ని♦తాంత మడంపన్.

చ. ధరణికుమారికన్ విగతి ♦ దారుణదుఃఖను రావణుండు సం
గరమున నీల్గినం గొనుచుఁ ♦ గాఱియపెట్టునమర్షఁ బాసి యీ
పురమున కేగుదెంచె; రఘు♦పుంగవుచిత్తము మెత్తనౌఁ గదా
తరుణిని గూడునాసుఖముఁ ♦ దా నది నెవ్విధిగాఁ దలంచెనో. ౧౬ 2180

చ. దనుజవరుండు పూర్వము ని♦తాంతబలం బలరార జానకిం
దనతొడమీఁద నుంచుకొని ♦ దక్షిణభాగమునందు వెల్లుప
త్తనమున కేగి యందొకట ♦ దస్యుఁడు నాఁగ నశోకనామకం
బునఁ దగువృక్షవాటికను ♦ బొంగెడువేడుక నుంచి రాక్షసీ
జనవశవర్తినై మెలంగునటు ♦ చక్కఁగఁ జేయఁడె దుష్పథంబునన్. ౧౭॥ 2181

మ. పరునింటన్ నివసించియున్న తరుణిన్ ♦ బాగంచుఁ దా నెంచె భూ
నరుఁ డేమాత్ర మయుక్తమంచును దలం♦పం డింక నింటింట నుం
దరు లేతప్పు లొనర్చినం గ్రుధ దగన్ ♦ దండింప నౌనే మహీ
వరుఁ డేరీతిని గార్యముల్ నడుపు నా♦భంగిన్ బ్రజల్ చేయనౌ. ౧౯ 2162

చ. అని యిటు పెక్కురీతుల మ♦హాత్మ! వచింతురు నాగరుల్ తమం
తన మఱి పల్లెలందును జ♦నంబు లిదే పలుకంగఁ జొచ్చి; రం
చను పలుకుల్ చెవిం బడఁగ ♦ నానరదేవుఁడు చాల నార్తిఁ బొం
దినయటు లుండి మిత్రులగు ♦ ధీరుల వారలఁ గాంచి చింతతోన్. ౨౦

తే. పలుకు లియ్యవిరీతిఁగఁ ♦ బ్రబలె ధరణి
నింక నెట్లుగ నడువనౌ ♦ నెఱుఁగఁ జెప్పుఁ
డన్న వారెల్లఁ బృథ్విపై ♦ నట్టె శిరసు
లలరఁ బడి వందనంబులు ♦ సలిపి యనిరి. ౨౧ 2181

చ. పలు కిది యెల్లెడన్ బ్రబలెఁ ♦ బౌరులు లాడుదు రిట్లు సుంతయేఁ
దలఁపరు మంచిచెడ్డలవి♦ధం బిది యంచును సంశయంబు లే
కలయక వల్కుచుందు రని ♦ యాసఖు లాడినరీతి నెమ్మదిం
దలఁచి రఘూద్వహుండు సఖి♦తల్లజు లేగ ననుజ్ఞ నిచ్చుచున్. ౨౩ 2185

నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪౪ - సర్గము.

రాముఁడు జనాపవాదము దలుపఁ దమ్ముల నేకాంతమునఁ బిలిపించుట.

చ. తనచెలికాండ్రఁ బంపి గుణ♦ధాముఁడు కార్యముచేయువైఖరిన్
మనమున నిశ్చయించుకొని ♦ మాట యిదిట్లు జనించెనే యహా
యని వరమూర్తి ద్వారమున♦యందు వసించెడు సేవకుం గనుం
గొని యిటు పల్కె; సాధుగుణ♦గుంభితు లక్ష్మణుఁ బ్రీతిపాత్రునిన్. ౧ 2186

క. ఘనభాగ్యుని భరతుని నా,యనుజుం డపరాజితుండు♦నయి తగు శత్రు
ఘ్నుని దోడితెమ్ము వేగము, యన రామునివాక్యజాల ♦ మాదృతిమీఱన్. ౨

చ. విని శిరసావహించి భట♦వీరుఁడు దోసిలి యొగ్గి చిత్తమం
చని చని యానుమిత్రితన♦యాగ్రజు లక్ష్మణుఁ గాంచఁబోయి యా
తనిసదనంబు చొచ్చి నృప♦తిల్లజుఁ డిప్పుడు మిమ్ముఁ జూడఁగో
రె ననుచు దోసిలొగ్గి మృదు♦రీతి మహాత్మునితో వచించుచున్. ౩ 2188

క. త్వరగా దర్శనమున కో,ధరణీశకుమార! పోవఁ♦దగు నన నట్లే
యరిగెద నని రామాజ్ఞను, శిరమునఁ దాల్చి రథము ♦ చెచ్చెఱ నెక్కెన్. ౪

చ. అరదము నెక్కి రామునిగృ♦హంబున కేగె; రథంబుమీఁద న
ట్లరిగెడు లక్ష్మణుం గనుచు ♦ నాభటవీరుఁడు వేగ పోయి యా

భరతుగృహంబుఁ జేరి యాతి♦భక్తిఁ గృతాంజలియై యుడంకునన్
ధరణివిభుండు మిమ్ముఁ గనఁ♦దాఁ దలపోసెడు నంచుఁ దెల్పినన్ ౯ 2190

వ. భరతుఁడు రాఘవానుమతిఁ♦బల్కెడు ద్వాస్థునిపల్కు లెన్ని యా
దరమునఁ గాల్నడం జనియెఁ♦దక్షణమే; బలశాలి యాతఁడి
ట్లరుగుటఁ గాంచి లక్ష్మణుప్రి♦యానుజుఁ డున్నెడ కేగి భక్తితోఁ
గరముల మోడ్చి రాఘవుని♦కాంక్షను దెల్పె వినీతుఁడై తగన్. ౧౦ 2191

క. చనుదెమ్మా! రాముఁడు నిన్, గన నెంచెడు లక్ష్మణుండు♦కడువడి మీఱన్
జనియెన్ భరతుం డేగెను, ఘనకీర్తి! నీవు రమ్ము♦కడువడి ననఁగన్. ౧౧

ఆ. ఆసనంబునుండి♦యట్టె లేచి ధరిత్రిఁ, బడి నమస్తులను♦భక్తి సల్పి
రాముకడకుఁ బోయె;♦రయమున ద్వారస్థ,భటుఁడు వేగ పోయి♦పలికె నిట్లు.

వ. అనుజులు వచ్చి వాకిట మ♦హావినయంబున నున్నవారు నా
విని రఘునందనుండు మది♦వేఁచెడు చింతను బ్రుంగి మోము వా
ల్చి నిలిచియున్న యాభటుని♦శీఘ్రము తమ్ములఁ దోడితెమ్మటం
చనునయ మొప్పఁ బల్కె సహ♦జావళి నాకును జీవితంబు నూ!. ౧౩ 2194

తే. నాబహిఃప్రాణములు వారె♦నాకుఁ బ్రియులు
వారె కావునఁ దోడ్తెమ్ము♦వైళమ యన
నతఁడు చని చెప్ప రాజాజ్ఞ♦నంది శుక్ల
వస్త్రధారులు వినయత♦త్పరులు నగుచు. ౧౪ 2195

క. భరతాదులు ముగ్వురు చొ,చ్చిరి రాముని చారుసౌధ♦సీమ; నచట భూ
వరుమోము రాహు వేఁచం,గర మార్తిం బొందు చంద్రు♦కరణిఁ గనఁబడన్.

క. ద్యుతిబాసిన సంధ్యానము,యతపనురీతిం గనంగ♦నైన రఘువిభున్
జ్యుతిలేని బాష్పపూర్ణా,యతనయనుని ధీబలాఢ్యు♦నన్నను ఖీరున్. ౧౬

క. విరహితరుచియగు పద్మము,కరణిం దగుమోముతోడఁ♦గలవిలపడుభూ
వరుఁ గాంచి సత్వరంబుగఁ, జరణంబులు తలల సోఁకు♦చంద మ్మలరన్. ౧౭

ఆ. వందనములు చేసి♦యంద అచ్చట నిల్వఁ
బడిరి; రాముఁ డంత♦బాష్పములను
విడిచి యూరకుండి,♦విభుఁ డంతలో వారిఁ
గౌఁగిలించుకొనుచుఁ♦గళవళించె. ౧౮ 2199

క. ఆసనములఁ గూర్చుండుం, డోసమధికశూరులార!♦యొప్పుగ మీరే
నాసర్వస్వము జీవిత, మేసరణిం గనిన నన్య♦మింకం గలదే. ౧౯ 2200

క. మీ రార్జించిన రాజ్యం, బీరీతిగ నేలువాఁడ♦నెల్లవిధములన్
మీరలు శాస్త్రవిచక్షణు, లారయఁగా బుద్ధిమంతు♦లగుదురు గాదే. ౨౦

క. ననుఁ గూర్చి సకలవిధములఁ, గనుయుగ్మము దెఱచి వెదకఁ♦గాఁ జనుననుచున్
జనపతి తనదువిచారం,బును దెల్పిన రామువాక్య♦మును జక్కంగన్. ౨౧

తే. తెలియఁ జాలక యాసోద♦రులు కలంగి
మనసు లుద్విగ్నము లగుచు ♦ జనపతిదగు
నాశయం బిది యని తెలి♦యంగరామి
బదులు చెప్పక యుండి ర♦ప్పట్టునందు. ౨౨ 2203

నలుపదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

—రాముఁడు లోకాపవాదమును దల్పి లక్ష్మణునితో సీత నడవుల విడిచి రమ్మని చెప్పుట.—

సీ. ఆసనమ్ములయందు ♦ నారీతిఁ గూర్చుండి దీనచేతస్కులై ♦ తెల్లవోయి
యున్నతమ్ములఁ జూచి♦యున్నయిట్లని పల్కె మోము మెండఁగా; భ్రాతృ♦ముఖ్యులార!
మీకు శుభంబగుఁ ♦ గాక నామాటల నాలకింపుఁడు చిత్త♦మందు వేఱు
గాఁ దలంపక శ్రద్ధ♦గా వినుం డిత్తఱి నాభార్యయైన జా♦నకివిషయము
తే. నందుఁ బౌరులచిత్త మె♦ట్లుల రెనొక్కొ
తెలిసికొనుఁ డింకనైనఁ బౌ♦రులును జాన
పదులు పల్కెడు నపవాద♦వాక్యములు విన
మనసు గలఁగెడుఁ ద్రుంగెడు ♦ మర్మములును. ౪ 2204

క. [జనపదముల నగరంబుల, జనకజచారిత్రమందుఁ ♦ జక్కనియంకం
బును గల్పించిరి కుమతులు, చనునే యాలించి వాని ♦ సైఁపఁగ నాకున్.]

క. జననం బిక్ష్వాకుకులం,బున నాకుం గల్గె నాదు♦పూర్వులు పూజ్యుల్
జనకునినన్వంశంబున, జనియించెను సీత సుగుణ♦సముదయ మొప్పన్. ౫

క. తెలియుదురు గదా శాసన,ముల మే ముండంగ దనుజ♦ముఖ్యుఁడు సీతన్
బలవంతమ్ముగఁ గొని చన, నలఘుబలం బొప్ప నేను ♦ నని జంపుటయున్. ౬

చ. దనుజు వధించి యచ్చటనె ♦ ధాత్రికుమారిక లోఁ దలంచి యి
ట్లని తలపోసినాఁడ నను♦రాలయమందు వసించియున్న యీ
జనకజ నెట్లయోధ్యకు నె♦నంగెడు వేమఁగఁ గూడి పోవనొ
నని యటమీఁద నాతరుణి ♦ యగ్నిని జొచ్చెను ప్రత్యయార్థమై. ౭ 2206

క. వినియే యుందురు మీరలు, జనకజ శుచిఁ జొచ్చె ననుచు ♦ సౌమిత్రీ! నీ
కనులారఁ జూచితివి గద, దనుజులు నిర్జరులు చూచి ♦ తగుఁ దగు ననుటల్.

ఉ. వింటివి గాదె యగ్నియును ♦ విశ్వ మెఱుంగఁగఁ బావనాంగి వా
ల్గంటి యిదా సుసాధ్వియనెఁ ♦ గాదె నభంబుననుండి వాయు వి

ట్లంటయుఁ జంద్రసూర్యులు మ♦హాముని నిర్జరసన్నిధిన్ మనః
కంటకమూఱఁ బాపమనఁ ♦ గాంత యొఱుంగదు నా వచించుటల్. ౯౻

క. వినియుందువు గద గంధ,ర్వనిర్జరులచెంత నట్టి♦భంగి జరగుటల్
కనకాంగి సాధుశీలయొ, గనుకనె యాలంకయందుఁ ♦ గడుమోదమునన్.

క. సురనాథుఁడు జానకి నా,కరమున నర్పించె నేనుఁ ♦ గామిని మదిలోఁ
బరిశుద్ధఁగా నెఱుంగుదు, నిరుపమకీర్తిం జెలంగు ♦ నెలఁతయు సతమున్.

ఆ. ఇన్నివిషయములను ♦ మున్ను పరీక్షించి, నాతి నిటకుఁ దెచ్చి♦నాఁడ నిపుడు
కలిగినట్టి దూఱు ♦ కళవళింపఁగఁ జేసె, నకట! హృదయశల్య♦మగుచునన్ను.

ఉ. పౌరులదూఱు గొప్పదయి ♦ పర్వెడుఁ బల్లెయందుఁ గూడ నీ
పౌరులపాటయే వెలసె ♦ బాగుగ నెవ్వని దుర్యశంబు లీ
ధారణిఁ బాడఁగాఁబడునొ ♦ తన్నినదంబు చెలంగుదాఁక నా
పూరుషుఁ డేగు నీచమగు ♦ భూమికి నిశ్చయ మిద్దియాఁ గదా. ౧౩౻ 2214

ఆ. అమరవరులు దుర్య♦శమును నిందింతురు
కీర్తి లోకవినుతి♦కిం దగియెడు;
నల్లపనులు మహిమ ♦ నెసఁగు పెద్దలు చేయఁ
బూనుదురు యశంబుఁ ♦ బొందఁ గోరి. ౧౪౻ 2215

క. నే నపవాదభయంబున, మానుదు నాజీవితంబు ♦ మఱియున్ మిమ్మున్
మానవసింహులఁ బాయుదు, జానకి నిఁకఁ జెప్ప నేల ♦ సాధువులారా! ౧౫౻

క. కనుఁగొనుఁడు శోకసాగర,మునఁ బడి తపియించువాని ♦ ముం దిట్టివిధం
బున దుఃఖము నే నెన్నఁడు, గనినదియే లేదు దీని♦కంటెఁ బెనువగల్. ౧౬౻

క. ధరణిం గల్గవు; లక్ష్మణ!, త్వరపడి యుదయమున రేపె ♦ దరలుము రథమా
ధరణిజతో నెక్కుము వే, తరలి సుమంత్రుండు రథముఁ ♦ దగువడిఁ దోలన్.

క. మన దేశము నవ్వలఁ గం,గను దాఁటు మనంతరముఁ ♦ గ్రాలుతటమునన్
మునిపతియగు వాల్మీకిము,నినివాసము చెన్నుమీఱు ♦ నిర్మల మగుచున్. ౧౮

క. సురవాసం బట్లది యొ, వ్వరునను గన నసదృశముగఁ ♦ బరఁగుఁ దమస నా
నిరుపమవీచీసంయుత,తరంగిణీతీరమందుఁ ♦ దగు నదియందున్. ౧౯౻ 2220

మ. జనశూన్యంబగు భాగమందు ధరణీ♦జాతన్ దగన్ డించి వే
చను దెమ్మా! శుభ మొప్ప నీకు మదిలో ♦ సందేహముం బొందఁగాఁ
జన దిప్పట్టున మాఱు చెప్పఁ దగ దే♦చందంబునన్ సీతఁ గూ
ర్చినపల్కుం బలుకంగరాదు చనుమా ♦ శీఘ్రంబుగా లక్ష్మణా!. ౨౦ 2221

క. ఇది తగు నిది తగదని యీ, యదనునఁ బల్కంగ నీకు ♦ నర్హము గా దీ
యది చేయరాని దని వ,ల్కెదవే నవీ్రతి కల్గుఁ ♦ గినుకయుఁ బొడమున్.

తే. ప్రీతి నాపయి నుండునే ♦ సీతయిట్టి నిటి
యుంచి దిది చెప్పఁగని చెప్పు ♦ నెంచవలదు
నాదు పాపములాన ప్రా♦ణములయాన
బదులు పలుకకు మనుచు నా♦ ట్టిదియె యిడితి ౨౧౫ 2223

సీ. ఎవ్వరైనను నన్ను ♦ నీవిషయంబున నసూయింపఁగఁ బూను♦కొనెద రట్టి
వారు నాకహితులే ♦ యొగితిఁ జలఁచిన మనభీష్టఘాతుకుల్ ♦ మాట లేల?
నను గౌరవింతురే ♦ ననుఁ జెప్పినది చేసి ప్రేమింతురేని మా♦తేమి పలుక
కుండ సీతను గొని ♦ యుగ్రకాననములఁ విడిచి రాఁదగు నాజ్ఞ ♦ విడువకుండ

తే. మునుపె నాతోడఁ బల్కె నీ♦జనకతనయ
జాహ్నవీతీరమునఁ గల్గు ♦ సన్మునియుట
జముల విహరింపవలయుఁ గా♦వున మిది నాకు
ననుచుఁ గావునఁ దీర్పంగ ♦ నగును దాని. ౨౨౪ 2224

క. అని పల్కుచుఁ గాకుత్స్థుం, డననరతాశ్రుప్రపిహిత♦ముగు నక్షియుగం
బున ధర్మమతిని శోకంబున హృదయముకలఁగ నొక్క♦ మొగి వెతఁబడుచున్.

తే. అనుజులం గూడి నిట్టూర్పు ♦ లట్టి భూరి
భుజగ మట్లుగఁ బుచ్చుచుఁ ♦ బోయె లోని
కట్టి సోదరు లశ్రాన్త్రి ♦ నలజడిఁ గని
యాత్రియామను బుచ్చి రే♦మనక యెట్లొ. ౨౬ 2226

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౪౬ - వ సర్గము.

—లక్ష్మణుఁడు సీత నరణ్యములనుఁ బిలుచుకొని పోవుట.—

క. చనియెఁ ద్రియామ యదెట్లో, జనవిభుసోదరుఁడు నగల♦స్వాంతము దూలం
గను మోమెండఁగ సారథిఁ, గని పల్కె మహీశునాజ్ఞఁ ♦ గళవళపడుచున్.

క. అరదము సుందరముగ హయ,నరములఁ గూర్చి చక్క ♦ భాసిల్లెడు సుం
దరరత్నమయాసనమును, ధరణిజకై యేర్పఱుపుము ♦ ధరణిపునాజ్ఞన్. ౨

చ. జనకజ పుణ్యకర్ములు♦సంగతిఁ గాయనిమౌనివర్యులం
గనుఁగొన నాశ్రమంబులకుఁ ♦ గ్రన్ననఁ బోవఁ దలంచె నేను న
మ్మునియుటజంబులన్ విడువఁ ♦ బోయెను వేగ రథంబు గట్టు; మం
చనిన సుమంత్రుఁ డట్లె యని ♦ యగ్ర్యహయంబులఁ బూన్చి చక్కఁగన్. ౩

క. సురుచిరమై సుఖశయ్యా, పరియుతమై రమ్య మగుచు ♦ భాసిల్లెడు నా
స్తరణంబున నొప్పుచు సుం,దరముగ శోభిల్లఁగా ర♦థంబు నొనర్చెన్. ౪

చ. అరదము దెచ్చి మిత్రగణ♦హర్షద! స్యందన మిద్ది సిద్ధమై
పరఁగె ననంతరక్రియను ♦ బాయక చేయుము నాఁగ లక్ష్మణుం
డురుతరదుఃఖవేదనల ♦ నొందుచు నుండియు భూపతీంద్రమం
దిరమును జొచ్చి సీతఁ గని ♦ దీనత నిట్లని పల్కె మెల్లఁగన్. ౫౪ 2231

క. కోరితి వఁట యోతల్లీ!, భూరమణుని వర మొకండు ♦ మునిపల్లెలకుం
జేరుపుమా జానకి నని, శ్రీరాముం డాజ్ఞ నాకుఁ ♦ జేసెను గానన్. ౭ 2232

సీ. గంగచెంతను జక్కఁ♦గా నొప్పునాశ్రమముల నిన్ను రామాజ్ఞఁ♦దలఁచి విడిచి
వచ్చెద నే మౌని♦వరులుందు రచ్చోట నయ్యాశ్రమములు పు♦ణ్యంబొసంగఁ
జాలియుండును నిన్నుఁ ♦ జయ్యనఁ గొనిపోయి విడిచి రాఁదగు నని ♦ విన్నవింప
మహితాత్ముఁడైన ల♦క్ష్మణుపల్కు లాలించి యధికసంతోషంబు♦నంది గమన

ఆ. మునకు నుత్సహించె ♦ ననుపమరత్నముల్
వస్త్రములును మునుల♦పత్నులకు నొ
సంగఁ గొనుచు సీత ♦ చయ్యనఁ బోసంగఁ
బయనమయ్యె నామె ♦ స్వాంతమందు. ౧౦౪ 2233

క. మునిపత్నుల కీవస్తువు,లను భక్తి నొసంగుదాన ♦ లలితము లీర
త్ననికరములువస్త్రంబులు, మునిసతులు గ్రహించి మోద♦మునుగనుదురొగిన్.

చ. అన విని లక్ష్మణుండు విన♦యంబున నట్లె యొసంగవచ్చు నం
చని రథ మెక్కఁజేసి జన♦కాత్మజతోడఁ బ్రయాణమయ్యె; స్యం
దన మది వేగ పోయె హయ♦తల్లజముల్ పరువెత్తుచుండ రా
మునిదగునాజ్ఞ స్వాంతమును ♦ ముంపఁగ దానినె సంస్మరించుచున్. ౧౨౪

మ. చనుచుండన్ సిరిఁ బెంచు లక్ష్మణునితో ♦ స్వాంతంబు దూలంగ ని
ట్లనియెన్ జానకి; పెక్కురీతులను జి♦హ్వాంబుల్ మహాదుష్ఫలం
బును నీయందగు నట్టివే కనఁబడం ♦ బూనెన్ మదంగంబు కం
పనముం బొందెడు దక్షిణాక్షి యిదె కం♦పంబుం గనం జొచ్చె నా
మన మస్వస్థతఁ దూలుచున్నయది యో♦క్ష్మాపాలపుత్రోత్తమా!. ౧౪౪ 2236

సీ. ఒకప్రక్క నౌత్సుక్య♦మొకవంకసద్భృతియు నతిశయంబులుగాఁగ♦నమరెమదిని
బుణ్యాశ్రమంబులఁ ♦ బొడఁగను నాకాంక్ష యంతకంతకుఁ దగ్గు♦నట్టు లున్న
దోపృథులోచనా! ♦ యుర్వి శూన్యంబుగాఁ గన్పట్టుచున్న ది♦క్కాలమందు
భ్రాతృవత్సలుఁడవు ♦ పరమచిత్తుండవు కుశలమే? మీయన్న♦కును వచింపు

తే. అత్తలకు నింకనుం గల్గు♦నుత్తములకు
క్షేమమే గద? చక్కఁగా ♦ నేమి దాఁప
కుండ వీరవరా! తెల్పు ♦ మొగిఁ బురమున
జనపదంబున నెల్లర♦కును శుభంబె?. ౧౭ 2237

చ. అని యిటు పల్కి దేవతల ♦ నంజలినిం గొని వేఁడె; లక్ష్మణుం
డును జనకేంద్రపుత్రికకు ♦ మున్ వచియించిన యర్థ మెన్ని యా
జనకజ కట్టి మ్రొక్కి తన ♦ స్వాంతము దూలుచునుండెనన్ ముదం
బును గనినట్టు లెల్లరును ♦ మోనముతోఁ జెలువారువారలే. ౧౮ 2238

చ. అని వచియించి గోమతి మ♦హానదితీరముఁ జేరి యాశ్రమం
బున నివసించి యాదినముఁ ♦ బుచ్చి ప్రభాతమునందు లేచి సూ
తుని గని లక్ష్మణుం డనియెఁ ♦ దోఁతనె వాజులఁ గట్టి స్యందనం
బు నడుపు జాహ్నవీసలిల♦ముం దలఁ దాల్పఁగ నొప్పు నా కిఁకన్. ౨౦ 2239

క. గిరివరమగు హిమగిరిపైఁ, బరమేశుఁడు త్ర్యంబకుండు ♦ పావనగంగన్
శిరమున ధరించుచాడ్పునఁ, బరమప్రమదమునఁ దాల్తు ♦ భవహర మనుచున్.

క. అన విని సుమంత్రుఁ డతిజవ,మున మనమును మించు వాజి♦ముఖ్యంబులఁ గ
ట్టెను నాల్గింటిని నవ్వల, జనకజఁ గని దోసి లొగ్గి ♦ సాధ్వీమణిరో!. ౨౧౹

క. అరదము నారోహింపుము, పరమప్రమదంబు నిచ్చు ♦ పావనగంగం
ద్వరఁ జేరుద మన నామెయు, నరదము నతఁ డన్నయట్టు ♦ లారోహించెన్.

క. జనకకుమారిక లక్ష్మణుఁ, డనఘుండగు సుమంత్రుఁ డట్టి ♦ యరదము నెక్కం
జనియె రథం బది; యాయత,సునయనయగు జనకరాజ♦సుతయు నరుగుచున్.

క. ఏనోనాశిని గంగం, గానం ద్వరపడెఁ జిత్త♦కంజముతోడం
దా నాదినార్ధ మేగిన, మానితభాగీరథియును న♦మానుషశక్తిన్. ౨౩౹ 2244

క. అలరారుచుండఁగను గాంచె లక్ష్మణుఁడు జహ్నుతనయఁ ♦ జెచ్చెరఁ గని భీ
తిలఁ జేయఁజాలు రవమున, విలాపమును జేసె సీత ♦ వింతగ నతనిన్. ౨౪

క. పరమాతురునిం గాంచుచుఁ, ద్వరపడి ధర్మజ్ఞ! యేడ్వఁ♦దగు కారణముం
బరికింపఁ జాలఁ జెప్పుము, చిరాభిలషితంబు దేవ♦సిద్ధవినుతమున్. ౨౪౹ 2246

క. భాగీరథీజలంబగు, నీగంగాతీర మొంది ♦ యిటు లేడ్వంగా
నోగుణరత్నాకర! చెపుమా! గల దేఁ గారణంబ ♦ టంచున్ మఱియున్. ౨౬

ఆ. సంతసంబుగల్గు ♦ సమయంబునన్ విషా
దమును గూర్చె దేల? ♦ త్వరగఁ జెపుమ
లక్ష్మణా! యటంచు ♦ లలన వచించుచు
మఱియుఁ బలికెఁ దనదు♦మఱఁదిఁ గూర్చి. ౨౬౹ 2248

క. అనయము రామునిపార్శ్వం,బున వర్తిలువాఁడ వీవు ♦ పురుషర్షభ! ని
న్ననఘుం డామహితాత్ముం, డనియెనొ యేమేని పలుకు ♦ మవ్విధ మెల్లన్.

తే. రెండుదినములనుండి యీ♦రీతిశోక
మొందుచున్నాఁడ వేటికో ♦ యారఘుపతి

నాకుఁ బ్రాణాళికంటె నెం♦తయు నధికుఁడు
నేనె వగనొందలేదుగా ♦ నీవు నిట్లు. ౨౯ 2250

క. బాలిశుఁడవుగా నిటుఁ గా, నేలా! గంగాతటంబు ♦ నిద్దాని సము
ల్లీలన్ దాఁటింపుము ముని,జాలంబులఁ జూపవయ్య ♦ చయ్యన నాకున్.

చ. మునులకు దివ్యవస్త్రముల ♦ ముఖ్యతరాభరణంబులన్ ముదం
బునను సుభక్తి నిచ్చి పద♦ముల్ తల సోఁకఁగ మ్రొక్కి యొక్క రే
యి నట వసించి పోవుద, మ♦హీనజవంబున నాయయోధ్యకున్
వినుము గుణాఢ్య! నామనము ♦ వేడుక నొందెడుఁ జూడ రామునిన్. ౩౦

చ. సరసిజపత్త్రనేత్రు, ఘనుఁ ♦ జారుతరాంగుని సింహవక్షు భీ
కరరిపుకాలు మానిజన♦కమ్రహృదబ్జనివాసునిం గృశో
దరు నభిరాము రాము జన♦తాప్రియు వేగమ చూడ నామనం
బురుతరమోదముం గనెడు ♦ నోరఘునందన! యంచుఁ బల్కినన్. ౩౧ 2253

చ. విని నయనంబులం గలిగి ♦ వింతలు గూర్చెడు నశ్రుబిందువుల్
గనఁబడకుండఁ జేసికొని ♦ క్రన్ననఁ బిల్చెను నావికాళి రా
మునిప్రియసోదరుండు రిపు♦మూర్తిలయాంతకుఁ; డంత నావికుల్
జనపతిపుత్త్ర! నౌక యిదె ♦ సర్వసుఖాకర మాచు నొప్పెడున్. ౩౨ 2254

క. అని దాశులు భయభక్తుల, వినిపించిరి చేతు లొగ్గి ♦ విమలతరతరం
గనిచయదుస్తరయాగం,గను దాఁటఁగ నౌక నెక్కి ♦ కడువడి దాఁటెన్.

నలువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౪౭ - వ సర్గము.

-:o:- లక్ష్మణుఁడు దుఃఖించుచు సీతతో రామాజ్ఞను దెలుపుట. -:o:-

సీ. అంతట విస్తీర్ణ♦మైన యానౌకను బోయవాండ్రెంతయుఁ ♦ బూన్కి దెచ్చి
చూపిన ముదమంది ♦ క్షోణీకుమారిక ముందుగ నెక్కించి ♦ యందుఁ దాను
సారథియును జక్కఁ ♦ గూరుచుండెను; శోకసంతప్తుఁడౌచు ల♦క్ష్మణుఁడు నడువుఁ
డింక నౌక నటంచు ♦ నెట్లో యాజ్ఞాపించె; నవలియొడ్డునఁ జేర్చి;♦రంతవారు
తే. గంగ నివ్విధి దాఁటి య♦భంగశోక, మంత కంతకు నుప్పొంగ ♦ నవలియొడ్డు
నందుఁ దిగి చేతులొగ్గి బా♦ష్పావిలస్వ,రమున నిట్లనిపల్కె రా♦మమహిషిఁ గని.

చ. మనమున భూరిశల్యమను ♦ మాడ్కిని నానతి యార్యుఁ డిచ్చె నో
జనకకుమారి! యయ్యదియు ♦ సంతత మేఁచెడు, నీనిమిత్తమై
జను లిఁక నన్నుఁ జెప్పుకొనఁ ♦ జాలువిధంబు ధరిత్రిఁ గ్రమ్ము నే
మనఁగల నింతకంటె మృతి ♦ యున్నివిధంబుల శ్రేయమే యగున్. ౪ 2257

చ. మరణము దీనికంటెఁ గడు ♦ మంచి దటంచుఁ దలంతు నిట్టిదా
పరుషపుఁగృత్యమందు నర♦పాలుఁడు నన్ను నియుక్తుఁ జేసె నె
వ్వసనను లోకనిందితము ♦ భారము చెప్పఁగఁ గార్య మిద్ది యో
ధరణికుమారి! నావయిని ♦ దప్పక సత్కృప నుంచుమా యికన్. ౫ 2258

క. మనమునఁ గోపముఁ బూనకు, మని యేడ్చుచు దోసిలొగ్గి♦యవనిం బడియెన్;
జనకజ సువ్రత యెంతయుఁ, గనుఁగవ బాష్పములు గ్రమ్మఁ♦గాఁ బ్రాంజలియై.

క. తనకున్ మరణముఁ గోరుచు, వినయమునన్ వేడువాని ♦ విహ్వలమతియై
కనుఁగొని యిట్లని పల్కెను; మనమునకుం దెలియ లేదు ♦ మాటయ దేమో?.

క. తెలుపుము లక్ష్మణ! దాఁపక, గలవిల పాటొందు నిన్నుఁ ♦ గాంచిన నీకుం
గలుగదు స్వాస్థ్య మ్మని యిమ్ముఁ దోఁచెడు, క్షేమ మెట్లు ♦ భూపతి కలరున్.

క. అనియుం దోఁచెడు భూపతి, నిను నేమి శాప మిచ్చి ♦ నిందించెనె? యీ
వనటం గుందఁగ నేలా?, వినిపింపుము దాఁపకుండ ♦ వినుతౌఘహరా!. ౯

ఆ. ఆజ్ఞ చేయుదాన ♦ నన విని వైదేహిఁ, గాంచి దీనుఁడగుచుఁ ♦ గళవళించి
మోము వాంచి బాష్ప♦ముల భూమిఁ దడుపుచు, నిట్లుపలికెనో♦మహీశపత్ని!.

చ. జనకమహీశపుత్త్రి! పరి♦షత్ప్రతిభాషితమైన దుర్యశం
బును నతిదారుణంబు విని ♦ భూపతి నిన్ను గుఱించియే పురం
బున మఱి పల్లెలందు నది ♦ బోరన నిండెను; దాన నెమ్మనం
బునఁ బరితాప మంది నను ♦ బొమ్మని యానతి యిచ్చె నివ్విధిన్. ౧౧

*ఉ. ఆవచనంబు లన్నియు మ♦హాత్మ! నిషేధము నీయఁ జాలెదం
గావున నీదుసన్నిధిని ♦ గ్రమ్మఱఁ జెప్పఁగఁ జాల; వానినే
భూవిభుఁ డాత్మ నుంచుకొని ♦ పొంగుసమర్థను బ్రహ్మసీమనున్
దేవిరొ! నిల్పెఁ; గాన నృప♦తివ్రతగుండను నిన్ దృజించెఁ జూ!. ౧౨ 2265

ఉ. ఇంచుకయేని దోష మొన ♦ రించిన నీయెడఁ గానరాదు ప్ర
పంచికనింద యిద్ది యిటు ♦ పర్వె నటంచు గ్రహింపు వేఱుగా
నెంచకు మాశ్రమాంతముల ♦ నీయెడ నిన్విడనాడి పోవనో
నంచితరాజశాసన మి♦దాఁగద దీనిని మాన నెట్టులా. ౧౩ 2266

తే. గర్భవతివిగఁ జూపట్టు ♦ ఖ్యాతనూజ
నిన్ను నిట డించి పోవంగ ♦ నేరకున్న
వాఁడ నైనను జాహ్నవీ♦వరతటమున
బ్రహ్మమానులదౌ తపో♦వనము చెలఁగు. ౧౪ 2267

చ. పరమపవిత్రమై మిగుల ♦ భవ్యములై తనరారు సద్ద్విజ శ్రీ
కరముగఁ జూడనొను గను♦కన్ గ్రుధఁ బూనకు మాత్మలోన; నిం

* యాని రాజ్ఞా వ్యాది న్యస్తా న్యమర్షః పృష్ఠతః కృతః-అనిమూ.

దరయఁగ మానివర్యుఁడు మ♦హాత్ముఁడు మత్పితృమిత్రుఁడున్ నిరం
తరమహితాత్మకుండు గుణ♦ధన్యుఁడు కీర్తియుతుండు యోగియున్. ౧౬

క. కరుణానీరధియును నగు, తరుణీ! వాల్మీకి; దత్ప♦దచ్ఛాయను నీ
వురుసుఖము లొంది యుపవా,సరతిం గని నిశ్చలమగు♦స్వాంతము వెలయన్.

తే. ఇందు నివసింపు జానకీ! ♦ యేమిచింత
యును మనస్సునఁ బొందక ♦ మనుజపతిని
సతివి గావున మది నిల్పి ♦ సతము నిల్వ
మలరఁగలవు శ్రేయస్సు లో♦యంబ! నీకు. ౧౮ 2270

నలువదియేడవ సర్గము సంపూర్ణము

---

౪౮ - వ సర్గము.

లక్ష్మణుఁడు సీత నడవుల డించి దుఃఖించుచు మరల గంగానది దాఁటుట.

చ. అని యిటు లక్ష్మణుండు పరు♦షాకృతి నొప్పెడుపల్కు చెప్పఁగా
విని జనకాత్మజాత కడు ♦ విహ్వలచిత్తముతోడ నట్టి మే
దిని బడియెన్; ముహూర్త మిటు ♦ దీనత మైకొన నుండి మెల్లఁగా
మనమున సంజ్ఞ దోఁపఁగను ♦ మానిని బాష్పసమాకులాక్షియై. ౧ 2271

క. దీనయునయి లక్ష్మణుతో, జానకి యిట్లనియె; దుఃఖ♦సంతతి పొందం
గా నాతనువు సృజించె న,తానందుం డో సుమిత్ర♦యనుఁగుఁగుమారా!. ౨

చ. కనుకనె నాకు దుఃఖములు ♦ గల్గుచు నున్నవి మీఁదమీఁద మే
దిని నిటువంటిపాపము మ♦దిం దలపోయ నొనర్చినట్టి యా
మనుజుని వింటిమే తనదు♦మానినిఁ బాసినవారు గల్గిరే;
వనితలలోన సాధ్వియను ♦ భవ్యయశంబును బొందు నేనునున్. ౩ 2273

తే. విడువఁబడితి నిపుడు ♦ విభుచేత నక్కటా!
మున్ను రాముపాద♦ములఁ గొలుచుచు
నాశ్రమమున నుంటి ♦ నైనను దుఃఖముల్
గలఁప వంత నొంది ♦ యలసితిఁ గద. ౪ 2274

క. జనవినుత! యట్టినే నీ, జనరహితస్థలి నదెట్లు ♦ చరియింతును? నా
మనమునఁ గల్గెడు దుఃఖం,బు నెవ్వరికిఁ జెప్పుకొనుదుఁ ♦ బాగు లడఁగంగన్.

క. మునులకు నేమని చెప్పుదు, ఘనపాపం బిద్ది యిట్లు♦గాఁ జెందె నటం
చును, నేపాప మొనర్చితి, జనపతి యేకారణమునఁ ♦ జయ్యన విడిచెన్. ౬

క. ధరణీశుఁ డతఁడు మహితుఁడు, సరగున నన్నేల విడువఁ ♦ జాలెనొ నే నీ
పరమనదీజలముల ని,త్తరుణంబున వదలిపెట్టు♦దానం దనువున్. ౭ 2277

తే. రాజవంశంబు చెడిపోవు; ♦ రామునకును
జాలదుష్కీర్తి గల్గు లక్ష్మణ! వచింపు
మేమి చేయుదు నీయాజ్ఞ ♦ యే శరణము
*దుఃఖభాగిని నను వీడి ♦ దూర మరుగు. ౮౹ 2278

చ. జనపతియాజ్ఞపై నిలుపు ♦ స్వాంతము, నావచనంబుగాఁగ ని
ట్లనుము వినీత వర్తులకుఁ ♦ బ్రాంజలినై తలవంచి వందనం
బును బలుమాఱు చేసినటు ♦ పోయిన తోడనె పల్కు; క్షేమముల్
జనపతితోడఁ జెప్పుము వి♦శాలయశశ్శరదబ్జభానుఁడా!. ౧౦ 2279

తే. ఎల్లవారికి వందన ♦ మేను జేసి, నట్లు వచియింపు; ధర్మమం ♦ దభిరతుండు
పార్థివేంద్రుండు గాన నీ♦పలుకులెల్ల, నతనితోఁ జెప్పఁదగు; నిట్టు♦లనుమునీవు

క. పరిశుద్ధ యనుచు జానకి, నరయుము తత్త్వంబుఁ బరమ♦మా భక్తి నిరం
తరము భవద్ధిత మెన్నుచుఁ, జరణాబ్జము లాశ్రయించు♦చందము మదిలోన్.

క. తలపోయనయ్య! యయశం,బులకున్ భీతిల్లి నరుల♦పొందుఁ గనని యీ
యలఘువనంబులఁ ద్రోచితి, విలాధిపా! లోకనింద ♦ యిట్లు గలుగుటన్.

చ. వనములనుండఁ బంపు టిది ♦ స్వాంతమునం దలపోయ మంచిదే
యనఁదగు నీవు పల్కినది ♦ యంతయుఁ బథ్యమె, దుర్యశంబుఁ ద్రో
యను జనునంచు నేఁ దెలియు♦నట్లుగఁ జెప్పెదఁ గాని నాకు నీ
వె నిరతముం దలంపఁదగు ♦ దెల్లవిధంబుల దిక్కటంచు గాన్. ౧౩౹ 2283

తే. ధర్మమార్గంబుఁ దప్పని ♦ ధరణివిభుఁడు
చెప్పఁదగునట్లు నీవును ♦ జెప్పితి విపు
డన్న సోదరులందు నీ ♦ వున్నరీతి
పౌరులం దున్నఁదగు ధర్మ♦పరుఁడ వగుట. ౧౪౹ 2284

క. పరమం బగు నీధర్మ,స్థిరచిత్తం బిట్టి దగుటఁ ♦ జెందితివి మహీ
వర! సాధుయశంబును న్,ర్వరఁ బౌరుల ధర్మయుక్తిఁ ♦ బాలింపంగన్. ౧౫

క. జనపతికిం దగునట్లే, యొనరిచితివి దీని కేను ♦ నొందను వగ నా
తనువును లెక్కింపను నీ, జనాపవాదంబుఁ బెక్కు♦సారులు తలఁతున్. ౧౬

క. పతియే దైవము తలఁపఁగ, సతులకు గురుబంధువులనఁ ♦ జాలు సతండే
పతియే ప్రాణప్రియుఁడౌ, నతివలకుఁ దదాజ్ఞ చేయ♦నౌఁ దొలుతొలుతన్.

సీ. అని నాదునుడులుగా ♦ నాడుము విభుతోడ నవిపల్కుచుజేయుని♦ట్లనియెనన్ను
గర్భిణి లక్ష్మణా! ♦ గనుఁగొన కీవు పో ♦ య్యింటికి; నని యిట్టు ♦ లేడ్చి పల్క
జానకినిం గాంచి ♦ దీనచేతనుఁడయి తలయిల సోఁకంగఁ ♦ దాను మ్రొక్కి
లక్ష్మణుం డేమియు♦ల్కను జాలకుండి యింకొకసారి భక్తిమై ♦ నుర్వితనయ

* త్యజ మాం దుఃఖభాగినీమ్-అనియూ.

తే. కును బ్రదక్షిణవందన♦మును వగచుచు
నాచరించి మహాధ్వని ♦ యట్టి పర్వ
నేడ్చుచు ముహూర్త మట్లుండి ♦ యిట్టు లనియెఁ
బరమకళ్యాణి! యేమేనిఁ ♦ బల్కులున్న. ౨౦ 2283

క. పలుకుము నీరూపము నో,యలఘుగుణాఢ్యా! *యదృష్ట♦డై నను గనఁగాఁ
దలఁపంగ లేదు యుష్మ,ద్విలసితతనువల్లి నీదు♦విమలపదములన్. ౨౧ 2289

క. కనినాఁడ; రాము వీడిన, నిను వనమున నుంచ నెట్లు ♦ నేఁ జూతు సతీ!
యని పల్కి వందనం బిడి, చన నుద్దేశించి సీత♦చరణాబ్జములన్. ౨౨ 2290

క. మనమున నెన్నుచు నావను, దనసారథితోడ నెక్కఁ; ♦ ద్వర నావికుఁ డా
తనిఁ జేర్చె నవలియొడ్డును, జనకజ యున్నట్టిచోటుఁ ♦ జక్కఁగఁ గనుచున్. ౨౩

ఆ. మదిని శోకభార ♦ మదయతఁ దనునొంప,మూర్ఛపోల్కి దుఃఖ♦మున రథంబు
నెట్లొ యెక్కి వేగ ♦ యేగుచుఁబలుమాఱు,లట్టిమరలిమరలి♦యారమెఁ గనుచు.

క. జనకజ యిట్టు లనాథగ, వనములలోనుండఁ దగునె? ♦ వనటం గనుచున్
అని పలవించుచు నవ్వల, వనటం బడి పొరలుచున్న ♦ వసుమతికన్యన్. ౨౪

క. కని పరతీరంబున రా,మునితమ్ముం డేడ్పుతోడఁ ♦ బోయె, నచట స్యం
దన మిటు దూరముగాఁబో,యినఁగనుచుసుమిత్రతనయు♦హితగుణనిలయున్.

సీ. పలుమాఱు స్యందన♦పద్ధతిఁ జూడంగ నుద్విగ్నయైన యా♦యుర్వితనయ
మనమున శోకంబు ♦ మైకొనె; నంతట వ్యథ యెంతొ భారమై ♦ యట్టి పర్వ
నేడ్చుచు నాసాధ్వి ♦ హితయశోరాశిత తనభర్తఁ గనక యిం♦తటఁ ద్యజింప
నౌను బ్రాణాళి నం♦చని లోఁ దలంచుచు సాధుమయూరని♦స్వనము లెవుడు
తే. వినఁగఁబడుచున్న కానలో ♦ జను లెవరును
గానరామిని దుఃఖంబు ♦ గ్రమ్ముకొనఁగ
నింక నాగతి యేమని ♦ యెలుఁగుమిగుల
నార్తియై నేడ్చె జానకి ♦ యాతురమున. ౨౬ 2295

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - సర్గము.

-:- వాల్మీకిముని సీతను దనయాశ్రమమునకుం దోడ్కొని చని యూఱడించుట. -:-

చ. జనకజ యేడ్చుచుండ విని ♦ సంయమిపుత్రకు లాతురంబునం
జని భగవంతు వాల్మికిని ♦ సాధుమనస్కుని సత్తపోరతిం
గనిన మహాత్ముఁ గాంచి తమ♦కంబున వందన మాచరించి యా
వనమునఁ దారు చూచినది ♦ వారక తెల్పిరి దీనచిత్తులై. ౧ 2296

---

* దృష్టపూర్వం న తే రూపం పాదౌ దృష్టౌ మయా నఘే-అనఘా,

క. మునివర్యా! రోదనని, స్వన మొక్కండు వినఁగవచ్చెఁ ♦ జయ్యన మేముం
జని కంటి మామెఁ బూర్వం, బునఁ జూచియు విని యెఱుఁగ♦ము నిజంబదియా.

తే. ఏమహాత్ముని భార్యయో ♦ యింతి మిన్న
భాస్వివిం బోలియున్నది ♦ భాసురాంగ
యయ్యు వికృతాస్యయై భీతి ♦ నందినట్లు
లేడ్చుచున్నది భగవంత. ♦ యేమొకాని. 3 2298

క. వనితామణి నామెను జక్కనిసగుణం గావనయ్యు ♦ కాంతామణి భూ
మిని బడియె దివమునుండియె, యని తోఁచెను మేము గంగ ♦ యంతికసీమన్.

క. వరనారి యొకర్తు దుఃఖాతురయై యున్నయది; మేము ♦ తొయ్యలియేడ్పుం
బరికించి పోయి చూచితి, ముగ్రశోకపరాయణయయి ♦ యొక్కతె యచటన్.

*సీ. దుఃఖశోకములకుఁ ♦ దోయజాక్షి యనర్హ యయ్యునుదీనయై ♦ యటవి నొక్కతె
దిక్కులేనట్టిదై ♦ తెలియఁగున నేడ్చెను; నామెను త్ర్యాంగన ♦ యానని మదిఁ
దోఁపకున్నది కానఁ ♦ దోఁపని సత్కారమునఁ దన్పఁదగు మాని ♦ వినుత! యామె
మనయాశ్రమమ్ము చెం♦తనె మిమ్ము దిక్కని నమ్మియున్నది రక్ష♦ణంబుచేయు

తే. వారిఁ గోరెద నా సాధ్వి ♦ వైళను చని
కాఁదగు నన్న శిష్యుల ♦ పాసనోక్తు
లాలకించి స్వబుద్ధి స♦ట్లరసి ధర్మ
విద్వరుఁడు జ్ఞానచక్షుస్సు ♦ విమలమతియు. ౭ 2301

క. కరుణావార్ధియునగు నా, వరముని యాత్మజను వరుగు♦వారెఁ దరుణి యే
ధరణి వసించునో యచటికిఁ, బరుగిడి రామాని వెంట ♦ వటువులు కడఁకన్. ౮

క. ఘనమతి వాల్మీకి యాస్థల, మునకుం జని నియతిఁ బాద♦ములు గడుగుకొనం
గను దగిన యర్ఘ్యమును గై, కొని జాహ్నవిస త్తటమున♦కుం జని యచటన్.

చ. కనుఁగొనె నచ్చటన్ జనక♦కన్యను రాముని సత్కళత్రమున్
మునిపతి దీనయై నగచు ♦ ముగ్ధ యనాథయునైన సాధ్వి సీ
తను వగపెల్లిదంబున నిఁ♦తాంతము చిక్కినదాని, నంత ని
ట్లనియె మనోజ్ఞవాక్కులను ♦ నాహరిణాక్షిని గాంచి మెల్లఁగన్. ౧౦ 2304

క. తన తేజంబున మోదం, బును గనఁజేసెడు ప్రయత్న♦మున; నోసాధ్వీ!
జలనాథుఁడైన దశరథు, ననుంగుఁగోడలవు గాదె ♦ యారఘుపతికిన్. ౧౧

ఆ. నీవు ధర్మపత్ని ♦ వావరజ్ఞానీ యా, జనకధరణీపతికిఁ ♦ దనయవు గద?
స్వాగతంబు నీకు ♦ నోగజగామినీ!, సాధ్వి యోగదృష్టి♦శక్తిచేత. ౧౨ 2306

క. నీవిటకు వచ్చువిధమును, భావనమతి వీ వటంచు ♦ భావించితి ని
న్నీవనికిఁ బంపు టెందుల, కోవారిజనేత్ర! తెలిసె ♦ నోగి మనస్తికిన్. ౧౩

* అనర్హా దుఃఖశోకాభ్యామ్-అనియూ.

క. తెలిసెను దత్త్వం బెల్లను, జలజాక్షీ! ముజ్జగముల ♦ జరగువిధము నేఁ
దెలియుదు జ్ఞానంబున నేఁ, బలికెద నొకవాక్య మిపుడు ♦ పావనశీలా! ౧౭

తే. సత్తపోలబ్ధచక్షుస్సు♦శక్తిచేత
నిన్ను ననఘాత్మగా మది ♦ నెన్నినాఁడ
నమ్ము నామాట మైథిలీ! ♦ నాదుచెంతఁ
జక్క నివసింపుమా మన♦శ్శాంతి వెలయ. ౧౮ 2309

సీ. నాయాశ్రమమున క♦నతిదూరమున మునిపత్నులు దపమును ♦ బరమనియతిఁ
జేయుచునున్నారు ♦ సీతా! నినున్ వారు తమపుత్రికను బోలె ♦ మమతమీఱఁ
బోషించుచుందురు ♦ పోవిడు చింతల నిదె యర్ఘ్య మిచ్చెద ♦ నిపుడు గొనుము
విస్రబ్ధవై మది ♦ విగతజ్వరవునయి నీయిల్లుగాఁ దల♦పోయుచు నిట

తే. నిర్విషాదంబున న్నీవు ♦ నిలువ మించు
కంతయైనను గోపంబు ♦ నందవలదు
నాఁగ వాల్మీకిమునివచ♦నములను విని
పరమసంతోషమును బొంది ♦ ధరణిపుత్రి. ౧౯ 2310

క. చరణంబులు భక్తిని దన, శిరస్సుసోఁకంగ మ్రొక్కి ♦ చేతులు జోడిం
చి రయంబునఁ బల్కెను మీ,పరిసరమున నుందు ననుచు ♦ భావము పొంగన్.

క. విని మౌని ముందు నరుగఁగ, జనకజ వెనువెంటఁ దాను♦జనియె; మునివరున్
జనకసుతాయుతు నెంతయుఁ, గని మునిపత్నులును మోద♦కలితాత్మలతోన్.

ఉ. చెంతకు వచ్చి యిట్లనిరి ♦ చేరితి రెంతయొ కాలమాయె మీ
రింతకు వచ్చుటే శుభము ♦ లెంతయు నబ్బెను స్వాగతంబు, మీ
కెంతయు భక్తి నిచ్చెద మ♦హీనతపోనియుతా! మునీంద్ర! మే
మింతటఁ జేయనైన పని ♦ యేమొ యెఱుంగఁగఁ జెప్పుఁడీ యనన్. ౨౦

చ. విని ముద మంది వాల్మీకియు ♦ వింతగ నిట్లని పల్కె; సీత యీ
జనవిభుఁడైన రాఘవుని♦సాధ్వి యిటం జనుదెంచె నీమెయే
యనుపమ తేజుఁడౌ దశర♦థావనిపాలునికోడలౌ విదే
హానృపతిపుత్రికామణియు ♦ నౌ నియతవ్రత పుణ్యశీలయున్. ౨౧ 2314

క. ఏపాపం బెఱుఁగదు సతి, యీపడఁతిం బతి త్యజించె ♦ నిఁక నీయడవిన్
గాపాడవలయుఁ గాదే, యేపగిదిగనైనఁ గాన ♦ నీపనిఁ గొంటిన్. ౨౨ 2315

క. వినుఁడీ యీమెను స్నేహం,బున మీరెల్లరును నేనుఁ ♦ బూనితి నని యీ
పని సాగవలయు నని ప్రే,మను సాయ మొనర్పవలయు ♦ మానిని గావన్.

క. మీరెల్ల నాకు మిక్కిలి, గౌరవమును నలరఁ జేయఁ♦గాఁ దగుదురటం
చీరీతిఁ బల్కి వలుమఱు, శ్రీరాముని పత్ని నిల్పి ♦ చెందిన వేడ్కన్. ౨౩ 2317

క. అతులయశుఁడైన యమ్మునిపతి తనయాశ్రమముఁ జేరె ♦ వటువులతోడన్
క్షితితనయ యాతపస్విను, లతిశయమోదమునఁ జూడ ♦ నందుండెఁ దమిన్.

నలుబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

-- సీతకై వగచులక్ష్మణుని సుమంత్రుఁ డోదార్చుటయు దుర్వాసుని పూర్వవృత్తాంతమును దెల్పుట. --

చ. సురనది దాఁటి లక్ష్మణుఁడు ♦ క్షోణికుమారిక యాశ్రయంబు నా
తురయయి చొచ్చు టారసి వి♦ధుంతుదదుఃఖముచేత స్వాంత మె
వ్వరునను జూచినన్ వ్యథను ♦ బర్వ కృశించుటఁ జంచలించె; న
త్తరుణమునందు సారథి ను♦దారమనస్కు సుమంత్రు ధీరునిన్. ౧౪ 2319

*చ. కనుఁగొని యిట్లు పల్కె జన♦కప్రియకన్యకవంకఁ గల్గుచిం
తను రఘురాముఁ డెట్లు పలి ♦ తాఁ జలియించెనొ చూడు సారథీ!
విను మిఁక దీనికంటె సుది ♦ వేఁచెడు దుఃఖ మొకండు రామచం
ద్రునకును గల్గఁబోదు గద ♦ తోయరుహానన సత్యశీలయున్. ౨౪ 2320

తే. జ్ఞానవిదుఁడైన జనకుఁడన్ ♦ క్ష్మాపతీంద్రు
తనయ సద్గుణమణియయి ♦ తనరు సీత;
యామె విడనాడె నీచింత ♦ కధికమైన
చింత యొక్కటి గల్గునే ♦ క్షితిపమణికి. 3 2321

సీ. జానకి నెడఁబాయఁ ♦ జాలఁ డెన్నఁటికైన నాయన్న యని మది ♦ నమ్మియుంటి
నెడఁబాపె నీనాఁటి ♦ కెన్నఁడుఁ గూడని పగిది దైవము; దీని ♦ బాగుగ మదిఁ
దలపోయఁగా దైవ♦తంత్రమే బలవత్తర మటంచుఁ దోఁచె సా♦రథివరేణ్య!
సురలను గంధర్వ♦వరులను రక్కసులను దానవుల నెవ్వఁ ♦ డనిని మించి
తే. పొలియఁ జేయంగఁ జాలునో ♦ భూపుఁ డతఁడు
దైవమును మించఁ జాలక ♦ యీవిధమునఁ
గార్య మొనరించె; మును దండ♦కావనంబు
నందుఁ బదునాలు గబ్దంబు ♦ లాగ్రుఁ డగుచు. ౪౪ 2322

క. జనకాత్మ నిలిచె దారుణ,వన మది విజనంబు సుమ్ము ♦ వసుమతితనయన్
వని నుండఁ బంపె నేఁ డిటు, జనపతి కిదె దీర్పరాని ♦ సంతాప మగున్. ౫౪

క. దానిని మించిన దిదియా, జానపదులు పౌరు లిట్టి♦చందంబున నే
మేని పలుకంగ నమ్మట, యా నిర్దిష్ట నృశంస మీవె ♦ యరయుము మదిలోన్. ౬

---

* దృష్ట్వా తు మైథిలీం సీతా మాశ్రమం స ప్రవేశితామ్-అనియా. దీనిచేత లక్ష్మణుఁడు కొంతదూరముపోయి యట నిలిచి సీత యావోటు వాని బుషితోఁగూడి పోవుచుండఁగాఁ జూచె నని గ్రహింపఁదగు.

చ అనిశము హీనమై తనరు♦నర్థముఁ బల్కెడు పౌరు లెట్లు చె
ప్పిన నటు చేసె భూవిభుఁడు ♦ పృథ్వి యశోహార మిద్ధి సారథీ!
వనమున నుంచెఁ గాదె సతి ♦ వాసవుపత్నిని బోలు సీత నే
జనుఁ డిఁక ధర్మమార్గమును ♦ జానుగఁ బూనిక నాశ్రయించెడుః. ౮ 2825

క. జనపతి కిదియే ధర్మం, బని తోఁచెనొ; యనుచుఁ బల్కు ♦ నాలక్ష్మణుఁ గాం
చి నియతి నాతనినుడులః, విని ప్రాజ్ఞుఁడు సారథియును ♦ విమలమనస్కుఁడుః.

తే. పూర్వవృత్తాంతవిదుఁడునై ♦ పొలుచు నాసు
మంత్రుఁ డిట్లని పల్కె ల♦క్ష్మణ! జనకజఁ
గూర్చి సంతాపమును బొంద♦కుము తెలిపెద
వినుము కారణ మిద్దాని ♦ కని తగంగ. ౧౦ 2827

క. మీతండ్రిమొత్రాల నొకపరి, ధాతకు సరిపోలు విప్ర♦తల్లజు లని రో
ఖ్యాతయశోరాజిత! యీ,సీతాపతి రామమూర్తి ♦ క్షితి నసముండై. ౧౦౪

క. తనరారియు దుఃఖములనె, యనిశము పొందంగఁ గల్గు ♦ నల్పవిభవ మీ
తనికిం గల్గును ధ్రువ మిది, విను గురుబాహూ! గుణైక♦విఖ్యాతుఁ డగుః.

క. తనమిత్రుల నెడఁబాయును, జనకజనుం బాయు భరత♦శత్రుఘ్నులఁ బా
యును లక్ష్మణు నెడఁబాయును, ఘనుఁడగు రాముండు చాల♦కాలంబునకుః.

తే. ఇట్టి కృత్యంబులను జేయు ♦ నిద్ధయశముఁ
గాంచునని పల్కె; రిట్టివా♦క్యమును వినిన
దశరథావనిపాలుండు ♦ తాను వినియు
ననుఁ గనుంగొని యిట్లని♦యెను, మహాత్మ!. ౧౩ 2331

క. పలుకకుమా! యీవిప్రుల, పలుకులు లక్ష్మణునితోడ ♦ భరతునితో ని
మ్ముల శత్రుఘ్నునితో నని, పలికెః, దుర్వాసువాక్య♦పద్ధతిఁ గొనుచుః.

క. నే నొకఁడఁ గాదు పౌరులు, మానీంద్రుండో వసిష్ఠ♦మంత్రివరుండుః
భూనాథుఁడు నుండెడుతఱి, భూనిర్జరమాని పల్కె ♦ బుధనుతచరితా!.

చ. జనపతి మానివాక్యమును ♦ జక్కఁగఁ దా విని నన్నుఁ జూచి యి
ట్లనియెను సూత! యీవచన♦మం దొకయింతయునైనఁ బల్కఁగాఁ
జనదు మతెచ్చటః, బలుకఁ ♦ జాలుదువే నపకారమాను జు
మ్మనియెను; భూమిపాలకుని♦యాజ్ఞ శిరంబునఁ దాల్చి నేనుః. ౧౫ 2334

ఆ. ఎవరితోడఁ గాని ♦ యీమాట పల్కక, యుంటి నామనమున ♦ నుర్విసురుల
పలుకు వ్యర్థమానె ♦ పరికింప ననియెంచి, యూరకుండినాఁడ ♦ నోగుణాఢ్య!.

సీ. సౌమ్య! లక్ష్మణ! వాక్య♦జాలమియ్యది నీకుఁ దెలుపంగఁ దగ దైనఁ♦దెల్పినాఁడ
వినుటకు శ్రద్ధ నీ♦మనమునఁ గల దేని వినవయ్య తెల్పెద ♦ విభుఁడు నాకు
నొకరహస్యముఁ జెప్పెఁ ♦ బ్రకటింపరాదని నియమం బొనర్చెను♦నేను దానిఁ
దెల్పెద; విధి దుర♦తిక్రమం బౌఁగద యీదుఃఖ మీశోక ♦ మిట్లు గల్గఁ

ఆ. నగినకారణంబు ♦ దాత్పర్య మేపారఁ, దెలుపువాఁడ సోద♦రులకు దానిఁ
జెప్పకుండవలయు ♦ నెప్పగిది నటన్న, నతనిపల్కు విని త♦దర్థ మెన్ని. ౧౯
క. పలుకు మదెవ్వరితో నేఁ, బలుకను జము నమ్ము మనఁగఁ ♦ బరిపంథిగణం
బులకుం గాలుండగు నుజ్జ్వలతేజుని కతని కిట్లు ♦ పలికె నయమునన్. ౨౦

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము.

{ సుమంత్రుఁడు లక్ష్మణుని భృగుశాపంబున రాముఁడు సీతను వదల నని పల్కి యూఱడించుట. }

క. సూతుఁడును సుమిత్రాతనూ,జాతుం డిటు పల్కె నతని♦స్వాంతము నత్య
ఖ్యాతంబని యెన్ని ముని,వ్రాతేరితవాక్య మిట్లు ♦ పల్కెఁ దెలియఁగన్. ౧
క. మును దుర్వాసుం డనఁగా, మునిపతి యొకఁ డలరు నత్రి♦మునిపుత్త్రుఁ డతం
డనుపమ తేజుండు వసి,ష్ఠుని పుణ్యాశ్రమమునందుఁ ♦ జొక్కపునియతిన్. ౧॥
తే. వానకాలంబునందు నె♦వ్వరున్నైన
యతులు దిరుగఁగరా దట్టు ♦ తోట నట్టి
వ్రతము వార్షిక్యమును దాని ♦ జతన మొప్పఁ
జేయఁగాఁ బూని యందు వ♦సించె నియతి. ౨ 2340
క. ఘనయశుఁడు నీదుజనకుం, డనుపమ తేజుఁడు మహాత్ముఁ♦డైన వసిష్ఠుం
గనఁ గోరి తాన యచటికిఁ, జనియె; నటన్ బ్రహ్మమిత్ర♦సంకాశుండై. 3
క. అనలుఁడు మండెడుచాడ్పునఁ, దన తేజము ప్రజ్వరిల్లఁ ♦ దగువాని వసి
ష్ఠుని నుపవిష్టుని నాతని,కిని బార్శ్వమునందు నట్టి♦క్షితిసురమానిన్. ౪ 2342
క. కని యామహానియుగంబున,కును వందన మొప్పఁ జేసి ♦ కోరిక ఫలియిం
చినమాడ్కి నుండె వారును, జనపతిఁ బూజించి యతుల♦సంతోషమునన్. ౫
ఆ. స్వాగతంబు పల్కి ♦ యాసన మర్పించి
పాద్య మొసఁగి మూల♦ఫలముఖములు
నలరఁ జేసి; రంత ♦ నమ్మానివరులతో
నిష్టకథలఁ గడపె ♦ నింత సేపు ౬ 2344
క. సరసిజమిత్త్రుం డభ్రాం,తరమునకుం జనినదనుకఁ ♦ దత్కథ లెల్లన్
జరగె నొకగాథ చెప్పెడు, తరుణంబున నీదుతండ్రి ♦ తగువినయమునన్. ౭
క. కరములు మోడిచి యలభూ,సురమానివతంసు నత్రి♦సుతు దుర్వాసున్
వరమతిఁ గని యిట్లనియెన్, బరమతపోరాశి వీవు ♦ పరికింపంగన్. ౮ 2346
ఆ. ఎంతవఱకు సాగు ♦ నీమత్కులం బింక, నాయు వెంతనాఁడు♦నగ్రజునకు
మిగిలినట్టిసుతులు♦మితియాయువును నెంత, రామునకుఁ దనూజ♦రత్నములకు.

క. కలుగుదురే యాయువు వా,రల కెంత? కృపన్ వచింపు ♦ రామన్న దదె
ట్టులొ నావంశపుగాథల, నిల నెందాఁకను వసించు ♦ నీకుల మనఘా!. ౯

క. అనిపల్కు నృపతివర్యునిఁ, గని యాఋషిప్రశ్న మెన్ని ♦ కమనీయరుచిన్
దనరారెడుదుర్వాసుం, డనునయ మొప్పార నిట్టు ♦ లనియె క్షితిపుతోన్.౧౦

మ. విను రాజేంద్ర! వచింతుఁ బూర్వయుగస♦ద్వృత్తాంత మొక్కప్పు డా
దనుజామర్త్యుల కయ్యె సంగరము దు♦ర్దాంతంబుగా నందు నా
దనుజుల్ దేవత లేచి దోర్బలమునన్ ♦ దమ్మున్ వధింపంగఁ జ
య్యన నార్తిన్ భృగుపత్నిఁ జేరఁ జని పు♦త్రాళిన్ దయన్ గావుమా. ౧౧

చ. అని యభయంబు వేఁడ భయ♦మందకుఁ డంచు సురారిభీతి మా
న్పిన నట నిర్భయంబుగను ♦ నిల్చిరి వారలు, మౌనిపత్ని యా
దనుజులఁ గావఁ బూనుటను ♦ దా సురవర్యులచే నెఱింగి యా
వనరుహలోచనుండు సుర♦వర్యవిభుండు మహోగ్రహంబునన్. ౧౨ 2351

క. సునిశితచక్రంబున నా, మునిపత్నిశిరంబుఁ ద్రుంచె ♦ భూరిక్రుధ నా
మునిపతి పత్నివధంబును, గని భృగుకులసద్యశంబుఁ ♦ గాచెదుకడఁకన్. ౧౩

క. త్వరపడి రిపువంశార్దను, హరినిన్ శపియించె; నోజ♦నార్దన! నాసుం
దరిఁ జంపఁదగని దానిని, ఖరతరచక్రైకధార ♦ గర్వము పొంగన్. ౧౪ 2353

తే. క్రోధమూర్ఛితుఁడ వగుచుఁ ♦ గూల్చినావు
గాదె? యాకారణంబున ♦ త్మ్యాస్థలమున
జనన మందుము; మఱియు నీ♦వు నట భార్య
విడిచి తద్దుఃఖమును జాలఁ ♦ గుడువఁ గలవు. ౧౫ 2354

క. చిరకాల మట్టులుండుము, మురహర! యని శాప మిచ్చి ♦ ముని యంతట శ్రీ
వరు శక్తి నెన్ని శాపముఁ, బరుషంబుగ నిచ్చితినని ♦ భావించి మదిన్. ౧౬

చ. మునిపతి దేవదేవుని వి♦భున్ బరమేశ్వరు భక్తిమీఱఁ జ
క్కనివిధి నర్చనాభిరతిఁ ♦ గమ్రమనస్కునిఁ జేసెఁ; జక్రి యా
తనిదగుపూజకున్ మది ము♦దంబును బొంది వచించె, నిట్టు లో
మునివర! లోకరక్షణముఁ ♦ బూని యొసంగితి వీవు శాపమున్. ౧౭ 2356

ఆ. నే గ్రహించినాఁడ ♦ నీ విచ్చినట్టి యీ,శాపము; నన మౌని ♦ చక్రి కిడితిఁ
గాదె శాప మనుచుఁ ♦ గడు మూఢతను గాంచి, కదలకుండె సంజ్ఞఁ♦గాననట్లు.

క. [హరి కిచ్చినశాపము ని,ర్భరమగు చీఁకటిగఁ దోఁప ♦ బరమర్షి యు నా
కరణిన యుండెను, మౌనీ,శ్వరు లేడ్వరు భృగుని గాంచి ♦ సాంద్రకరుణచేన్.

క. అతని విసంజ్ఞన్ బాపిరి, గతశాపార్తుండు మౌని♦కాంతుం డంతన్
క్షితిసురమౌనుల వారల, నతిభక్తిని బూజచేసి ♦ యనియెం గడఁకన్. ౨౦

క. ననుఁ గావుఁడు శాపానల,మున ముంచితి విష్ణుమూర్తి ♦ బుధనుతుఁ దద్బా
ధను గంటి దానిఁ బాపుం, డన నాతని వాక్యము విని ♦ యమ్మునివర్యుల్. ౨౪

చ. మహుఁడు విరించి శక్రముఖు ♦ లామహనీయుని సన్నుతింతు రా
మురహరు నాదిపూరుషుని ♦ మోనమునస్కని సన్నుతింపు మో
వరముని! యన్నఁ దన్వచన♦భంగిని జక్రి నుతించె నమ్మునీ
శ్వరనుతుఁడై రమాధిపతి ♦ వచ్చెను వేగమ మాని చెంతకున్. ౨౫ 2361

[1]చ. వనరుహనేత్రు శాపమున ♦ బాధితుఁడై మునిపూజ చేసి నా
మునిఁ గని ప్రీతిమీఱ భయ♦ముం గనఁ బోకు మునీంద్ర! శాపముం
గొనియెద నూన్యథం బిది య♦గున్ ద్విజవాక్యము గాన నంచు నా
తనికిని శాపసంగతిని ♦ దాపము పొందకయుండఁ జేయుచున్. ౨౬ 2362

తే. మునివుశాపంబు గ్రహియించి ♦ ముద్దగముల
శాంతిఁ బాపెడునది యని;] ♦ యవనినాథ!
యిట్లు హరి భృగుశాపంబు ♦ నిద్ధతేజుఁ
డయ్యెఁ బ్రాగ్జన్మమున నొందె ♦ నందుచేత. ౨౭ 2363

క. తనయుండై నీయింటన్, జనియించెన్ రాముఁ డనఁగ ♦ జగముల మూఁటన్
గనియెన్ బ్రతిష్ఠ శాపము,నను గనఁదగు ఫలము నీత♦నయుఁడుగను నృపా!.

తే. పాలకుండయి రాముండు ♦ చాలకాల
మేలుఁ జూ గాయయోధ్యను ♦ నింతిఁ బాసి
చాలకాలంబు గడపును ♦ సకలసుఖస
మృద్ధులం గాంచి సోదరు ♦ లెల్ల నలర. ౨౯ 2365

క. పదివేల యేండ్లు నాపైఁ, బదినూఱులు రాజ్య మేలి ♦ పరమంబగు స
త్పదమున్ వైకుంఠంబును, దనయుఁడు చేరంగఁ గలఁడు ♦ క్ష్మాపతివర్యా!. 30

క. జననాథ! రామచంద్రుం, డనుపమదక్షిణలతోడ ♦ హయమేధములం
బొనరుచు రాజకులంబుల, ననువొందఁగ నిల్పు ధరణి♦యందుఁ గడంకన్.

[2]క. తనయుల నిర్వురఁ గాంచును, జనకజయగు సీతయందు ♦ సంతతి యదియున్
జనియించు వేఱుతావున, నని సమ్మునయోధ్యయందు ♦ నది గల్గదు సూ!

క. జనకజతనయుల రాఘవుఁ, డనూనసంపదలతోడ ♦ నలరు నయోధ్యం
దనివొంది పట్టభద్రుల, నొనరించు నటంచు; నిట్లు ♦ లో సౌమిత్రీ!. 33 2369

క. నిరుపమ తేజుండు మునీ,శ్వరుఁ డాదుర్వాసుఁ డిట్లు ♦ వంశచరిత మా
దరమున గతాగతంబును, ధరణీశున కట్లు పల్కెఁ; ♦ దగుపద్ధతిచేన్. 3౪

---

1 వనరుహనేత్రుశాపమున=అనఁగా విష్ణువున కిచ్చినశాపముచేత నని యర్థము గ్రహింప వలయు. 2 ద్వే తు పుత్రౌ భవిష్యేతే సీతాయాం రాఘవస్య తు, అన్యత్ర న త్వయోధ్యాయాం వత్స్య మేత న్నసంశయః-అనియు.

చ. మునిపతి యిట్లు చెప్పి ముని♦ముఖ్యు వసిష్ఠుని గూడి యుండె; నీ
జనకుఁడు మౌనినాయకుల ♦సంతస మొప్పఁగఁ బూజఁ జేసి వం
దనము లొనర్చి దీవనలఁ ♦ దాఁ గొని వేగ యయోధ్యఁ జేరె; గా
థను మునినాయకేరితముఁ ♦ దత్పరతన్ వినినాఁడ నప్పుడే. ౩౯౪ 2371

ఆ. వార్త యిద్ది మౌని♦వర్యసంప్రోక్తంబు, తప్పకుండ సాగు; ♦ దాని మదిని
నిలిపి యున్నవాఁడ ♦ నే నింతదనుక; ని,క్కాటఁ దాప మంద ♦ నౌనె? నీకు

క. జనకజను రాఘువుని గూ,ర్చిన చింతను మదిని నీవు ♦ చేర్పక ధృఢరీ
తిని వెలయవయ్య రాఘవ!, యనుచు సుమంత్రుండుపలుకు♦నవాక్యములన్.

క. విని పరమాద్భుత మిదియా, నని సంతోషంబు నొంది ♦ యగు మేత్తైలం
చు నతఁడు వచింప రథ మొ,య్యన సాగఁగ నస్తమించె ♦ నర్కుం డంతన్.

తే. అంత నానూతలక్ష్మణు ♦ లందు నున్న
కేశిని యనంగఁ దగు నేటి♦కెలన నిలిచి
యెట్లొ యారేయినిం బుచ్చి ♦ రెదలఁ బొదలు
నధికచింతల వేఁగుచు ♦ నార్తిఁ గనిరి. ౪౦ 2375

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

-లక్ష్మణుఁడు సీతను వాల్మీకిమునిపర్ణశాలయందు విడిచినవార్త రామునకుం జెప్పుట.-

సీ. ఆ కేశినీతీర♦మందు రాత్రిని బుచ్చి తెల్లవాఱఁగ వార ♦ లల్లనల్లఁ
బయనమై పోయి; రా♦పగిదిఁ బోవఁగ నర్ధదివసంబు గడువ నా♦ధీరవరుఁడు
రత్నసంపూర్ణమై ♦ రాజిల్లెడు నయోధ్య నలరుజనాళి ను♦జ్జ్వలమునైన
దానిఁ బ్రవేశించె; ♦ దీనుఁడై సౌమిత్రి మతిమంతుఁడయ్యు రా♦మజనవిభుని

తే. పాదపద్మములకు మ్రొక్కి ♦ పలుకువాఁడఁ
బోయివచ్చినవార్తల ♦ భూమితనయ
చింత లిట్టివటంచు నేఁ ♦ జెప్పవాఁడ
ననుచు నీరీతిఁ దలఁచుచు ♦ నరిగి యతఁడు. ౩ 2376

క. అనుపమశశిబింబమె యిది, యన నొప్పెడు రామసౌధ ♦ మంతట నెదుటం
గనఁబడ ద్వారముకడ స్యం,దనమును దిగి దీనుఁడయి మ♦నంబు గలంగన్.

క. *ధరణిం జూచుచుఁ జొచ్చెను;, బరిజను లెవ్వార లతని ♦ వలదనక మహో
తురమును బొందిరి వగచేఁ, ద్వరగా లక్ష్మణుఁడు రామ♦ధరణీకాంతున్. ౫

క. కనియె నతండును దీనుఁడు, జనకసుతారతుఁడు నగుచు♦స్వాంతము దూలం
గను దెలివొందక యుండెను, దనయాననమందు నశ్రు♦ధారలు జాఱన్.

---

* అవాఙ్ముఖో దీనమనాః ప్రవివేశానివారితః-అనిమూ,

చ. కని యిటు లక్ష్మణుండు పదకంజము లాత్మశిరంబు సోఁక వం
దన మొనరించి తొట్రిలుచు దైన్యము తోఁపఁగఁ జేతు లొగ్గి యి
ట్లనియె సమాహితుం డగుచు; నార్యవరా! తమయాజ్ఞ మస్తకం
బున ధరియించి నట్టడవి భూమిజ డించితి గంగసన్నిధిన్. ౭౯ 2380

తే. అందు వాల్మీకియాశ్రమంబుందుఁ జాల
శుద్ధమగు భూస్థలంబున శుభతనుమగు
నట్టి యాచారమును గని యశము వెలయ
నలరు జానకి విడిచితి నచలు సతిని. ౮౦ 2381

క. చనుదెంచితిఁ బదతలములఁ, గని సేవ యొనర్ప; నింకఁ గలదె వగచినన్
జననాథ! దైవగతి యి, ట్లని దెలిపినవారు గలరె? యారయ నెందున్. ౮౧

తే. మిమ్ముఁ బోలిన మహాత్ము లెమ్మెయి నిటు
వంటి విషయంబులందును వగవ రెప్డు
డ్ల [1]సృష్టి క్షయాంతమై యొనఁగు నుభవి
యంబు పతనాంతమయి యుండు నవనియందు. ౮౨ 2383

సీ. అవనీశ! సంయోగ మనునది విప్రయోగాంతమై తగు మరణాంత మగును
జీవితం బనునది కావునఁ బుత్రులయందు భార్యలయందు ననుఁగుమిత్రు
లందు ధనంబులయందు నెక్కువ తమి యునుపరా దెన్నఁడే నొక్కమాటు
విప్రయోగము సంభవించును నిశ్చయం; [2]బాత్మచే నీ వింక నాత్మఁజక్కఁ

ఆ. గను వశంబు చేసికొను మనమున సుది, నట్లు చేయఁదగును నన్నిలోక
ములను గెల్వవచ్చు భూమీశ! యట్లైన, నాత్మశోక మునున దరయ నెంత.

క. విను మిట్టివిషయములలో, నినుఁ బోలు మహాత్ము లెల్ల నియతి విడిచి మో
హానిరతిఁ బొందరు పొందిన, జనాపవాదంబు మరలఁ జనుదెంచుఁ జుమీ!.

చ. ధరణిజ యేనిమిత్తమయి దారుణకాననసీమయందు దు
స్తరమగుచోట నుంపఁబడెఁ జప్పుక యాయపవాదమే పురిన్
మరలను గల్గు దీన నను మానము నంతయు లేదు రాఘవా!
స్థిరమగుధైర్య మూని మదిఁ జెందినశ్రద్ధను జింత దీనినిన్. ౮౫ 2386

ఆ. వదలు మిద్ది బుద్ధివైభవంబును బాడు
చేయుఁగానఁ దాప మీవొక నీకఁ
బూనవలదు; పురుషపుంగవా! యని మహా
మతి సుమిత్రసుతుఁడు హితము వెలయ ౮౬ 2387

1 సర్వే క్షయాంతా నిచయాః పతనాంతా స్సముచ్ఛ్రియాః, సంయోగ విప్రయోగాంతాః మరణాంతం చ జీవితమ్-అనిమూ. 2 శక్త స్త్వ మాత్మనా ఉత్థానం వినేతుం మనసా మనః-అనిమూ.

క. పలికినఁ గాకుత్థ్సుఁడు మి,త్రులపయి వత్సలతఁ బూను ♦ తోఁబుట్టువు ని
స్తులచిత్తుఁ గాంచి యిట్లని, పలికెం బరమాదరమునఁ♦ భవ్యమనీషా!. ౧౭ 2387
క. నీవన్నయట్టులే మది, నావహిలుఁ హర్షతృప్తు ♦ లస్మన్మతి నీ
వీవిధి నస్మచ్ఛాసన, మేవరుసను గొదువలేక♦యే సాగంగన్. ౧౮ 2389
క. ఒనరించితి గద నిర్వృతిఁ, గనియె న్నాచిత్త మింకఁ ♦ గళ్యాణమతీ!
మనమున సంతాపము ని,ల్వను జాలదు మంచినుడులఁ ♦ బల్కితి వీవున్. ౧౯

ఏఁబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౫౩ - సర్గము.

-- రాముఁడు లక్ష్మణునకు నృగమహారాజుచరిత్రమును దెల్పి హితమును జెప్పుట. --

చ. అనుపమలక్ష్మణోక్తుల మ♦హాద్భుత మందుచు నాలకించి యిం
తని వచియింపరానిదగు ♦ హర్షము నొందుచు నిట్లు పల్కె; నో
యనుజవరేణ్య! తాదృశమ♦హాత్ముఁడు బంధువు దుర్లభుండె యా
ననఁ జను నీవిపత్తునమ♦యంబున లేఁ డనియే వచింపనౌ. ౧౫ 2391
ఉ. నామది నున్నపద్ధతి నొ♦నర్చెడువాఁడవు నీవె సన్మతీ!
నీమహనీయలక్షణము ♦ నేన యెఱుంగుదు సౌమ్య! యిత్తఱిన్
నామన మెవ్విధంబున జ♦నంబులఁ గావఁగ నెంచెనో వినం
గా మది నుత్సహించెదవొ ♦ కమ్రగుణాకర! యోనహోదరా!. ౨౫ 2392
క. వినిపించెద నాభావము, విను మట్టులె చేయు మెట్టి♦విధమున నాల్గే
దినములు పౌరులకార్యము, నొనరింపక వెతల నిట్లు ♦ లున్నాఁడఁ జుమీ!. ౩౫
క. కనుక న్నామర్మంబుల, జనకృత్యము చేయునట్టి♦చందము భేదిం
పనుదోడఁగెఁ బిల్వఁబంపుము,.జనులఁ బురోహితుని మంత్రి♦సత్తములఁ ద్వరన్.
క. ఏయేకార్యములకుఁగా, నేయే మానవులు వచ్చి ♦ యెటు లున్నారో
యేయింతులు నాకొఱకై, యేయే వాక్కులను జెప్ప ♦ నెంచెడువారో. ౫
క. వారలఁ దోడ్కొని రాఁదగుఁ, బౌరులకార్యముల నెట్టి ♦ పాలకుఁడు దినం
బారసి చేయక యుండునొ, ఘోరంబగు నిరయమందుఁ ♦ గూలు నతండున్.
క. అనుమాన మింతయును లే, దనఘా! యీవిషయమందు ♦ నని మఱియు ననున్;
మును కీర్తిధురంధరుఁడౌ, జనపతి నృగనాముకుండు ♦ సత్యవచనుఁడున్. ౭
చ. కలఁ డొకరాజశేఖరుఁడు ♦ క్ష్మాస్థలి నేలుచు; నాతఁ డొక్కనాఁ
డలఘుభుజాబలుండు ప్రియ ♦ మందుచు వత్సలతోడఁ గోటి గో
వుల బహుచిత్రరత్నపరి♦భూషితకాయములన్ ద్విజాళి కి
మ్ములఁ గొనుమంచు నిచ్చెఁ గడు♦మోదమునన్ గ్రహియించి రెల్లరున్. ౮

---

* నిశమ్య పరమాద్భుతం, సుప్రీత శ్చాభవ ద్రామో వాక్యం చేద మువాచ హ-అనిమా.

తే. పుష్కరమునందు భక్తిచే భూరిదక్షి
ణల నొసంగెను; రాజేంద్రుఁ ♦ డలయ కిట్టు
లిచ్చుచుండఁగ నొక్కనాఁ ♦ డెట్లొ గోస
మూహమునఁ దుండి యొకగోవు ♦ మోసపుచ్చి. ౮౫ 2399

సీ. ఉంఛవృత్తిని గాల ♦ మొకరీతి గడపుచు నాహితాగ్నియునయి ♦ యతిదరిద్రుఁ
డగు భానుతేజుఁడన ♦ నది యూయఁబడి యుపచ్చెను; భానుసుతుండును ♦ జిత్తమందు
గలవిలపాటొంది ♦ కడునాఁకటన్ స్రుక్కి యావు నామూకొట్ల ♦ నరయుచు నది
యొందుఁ గన్పడమికి ♦ నెంతయు వగచుచుఁ [1]గొన్నియేం డ్లీరీతి ♦ క్షోణి వెదకి

తే. కనఖలగ్రామమున కేగి ♦ త్వాదివిజుని
యింటిలో [2]జీర్ణవత్సయై ♦ యెట్టిరోగ
ముఁ జిక్కకయున్న యా ♦ శబలితధేను
వుగ స్వకీయముఁ గాంచె నా ♦ భానుసుతుఁడు. ౧౧ 2400

చ. కని తననామధేయమున ♦ గాదిలిప్రేమున దెల్పి వేగ పి
ల్చెను శబలా! యటంచు నిఁకఁ ♦ జెచ్చెర రమ్మని యంచు; ధేను వా
తనిగళనాదముల్ వినఁగ ♦ ధాత్రిసురుం డతఁడే ముదంబునం
బెనిచెను మున్ను తన్ననుచు ♦ వింతగఁ దాఁ దలపోసి యంతటన్. ౧౨ 2401

క. ధరణీసురుని క్షుధార్తుని, బరిపూర్ణదయానమేతుఁ ♦ బావకతేజున్
బరికించి వెంటఁ జనె, నా,ధరణీదేవుండు ముందు ♦ త్వరఁ జనుచుండన్. ౧౩

చ. కనఖలవాసియా ద్విజుఁడు ♦ క్రన్నన నా శబలాఖ్యగోవు వెం
టను జనఁ బాలకుండె యగు♦టం దనధేను వదెవ్వఁడో జవం
బునఁ గొనిపోయె నంచుఁ దన♦బుద్ధిఁ దలంచుచు, నంత నిట్టు లా
తనివెనువెంటనే యరిగి ♦ తద్ద్విజుఁ గాంచి వచించె నీవిధిన్. ౧౪ 2403

తే. ధేను విది నాది నృగమహీ♦జాని దాన,మిచ్చె నాకొక్కనాఁడు,♦నాకిచ్చినతఁడె
దీని నంచని యారీతి ♦ మాన కిమ్ము, రుద్ధతని బండితులు నయ్యు♦నుగ్రరుషను,

క. కలహించి రంత నావా,క్కలహము పెనుపొందె; నవల ♦ త్వాదివిజులు వా
రలు రాజుచెంత కేగిరి, పలువిధముల ♦ గ్రోధవాక్య♦పటలము లొప్పన్. ౧౫

సీ. ధరణీశునాజ్ఞ నొం♦దంగ లేకయె ద్వారసీమయందే నిల్చి ♦ చెప్పఁ జాల
నంత రోషము నొంది ♦ యాద్విజుల్ మహితాత్ములతితాపతప్తుల♦త్యంతఘోర
వాక్కలహములు నాచుఁ ♦ బల్కి రిట్లని నృపా! యర్థికార్యంబుల ♦ నాదరించి
తీర్పంగఁ బూనక ♦ ద్విజులకు దర్శనం బీయక యున్నాఁడ ♦ విట్టు లౌట

ఆ. భూతములకు నెల్ల ♦ నేతతిఁ గనఁబడ, నట్టివాఁడ వగుచు ♦ నవని నింక

1 సంవత్సరగణాన్ బహూన్-అనిమూ. 2 జీర్ణవత్సాం నిరామయామ్-అనిమూ.

నూసరిల్లి వగుమ♦యొగిఁ [1]బెక్కు వేలేండ్లు,పెక్కుశతములుండు♦మక్కరణిని.

క. ధరణీరంధ్రంబున నూ,సరిల్లి వయి యుండఁగలవు ♦ క్ష్మానాథ! నిరం
తర మంత వాసు దేవుం, డురుకీర్తియుతుండు పుట్టు ♦ నొకకులమందుం.

తే. యదుకులం బది యొప్పారు ♦ నవని నతఁడె
విష్ణుఁడౌ నాదిపురుషుండు ♦ విశ్వనాథుఁ
డతఁడె ని న్నుద్ధరించువాఁ ♦ డన్మదీయ
శాపముననుండి, శాపమో♦క్షంబు నపుడె. ౨౦ 2408

క. కలుగంగఁ గలదు పరమే,శులలితకృప విష్ణు వతఁడు ♦ క్షోణీభారం
బు లయము నొందింపఁగ ని,మ్ముల నరుతోఁ గూడి యిలను♦బుట్టఁగలఁడు నూ.

[2]చ. కలియుగ మేగుదెంచు నసఁ♦గా గురువీర్యులు వార లిద్ద ఱీ
యిల జనియింపఁగాఁ గల ర♦హీనరుచుల్ తగ నంచు నివ్విధిం
బలికి మనోజ్వరంబు చన ♦ బ్రాహ్మణు లొక్కనిఁ బిల్చి చాలదు
ర్బలయగు వృద్ధధేనువును ♦ బాయనిభక్తి నొసంగి రంతటం. ౨౩౫ 2410

క. జనపతి బ్రాహ్మణశాపం,బును వారలు చెప్పినట్టి♦పోలిక నొందెం
గన విన భయదంబగు నో,యనుజా! కార్యార్థు లెల్ల ♦ నార్తిం గనినం. ౨౪

క. నరపతి కాపదఁ బొందును, బరికింపఁగ నేను దోష♦పటలము నోసో
దర! పొందఁజాలఁ గావునఁ, ద్వరగా దర్శన మొసంగఁ ♦ దగు నర్థులకుం.

క. సరిగాఁ బాలించినచో, ధరణీపతిసుకృత మొందు ♦ ద్వారము కడ నీ
వరయుము కార్యార్థి జనుం, ద్వరఁ బంపుమ దెవ్వఁడున్న♦బహుమానముగం.

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౪ - వ సర్గము.

{ నృగమహారాజు బ్రాహ్మణశాపము ననుభవించుపద్ధతి లక్ష్మణునకు రాముండు తెల్పుట. }

చ. అని యిటు రామచంద్రుఁ డన ♦ నాకథనుం విసఁగోరి లక్ష్మణుం
డనియెను దోసి లొగ్గి ఘన♦మై తగు తేజముగల్గు రామతో
జనవర! కొద్ది తప్పునకు ♦ శాపము విప్రులు కాలదండమే
యనఁదగుదాని నానృగమ♦హీపనిజానికి నిచ్చినంతటం. ౧ 2414

---

1 బహువర్షసహస్రాణి బహువర్షశతానిచ-అనిమూ. 2 ఉత్పత్స్యేతే మహావీర్యా కలా యుగ ఉపస్థితే-అనిమూ. ఇట శ్రీరాముఁడు కలియుగమున జరగనున్న వార్తను దెల్పుట యసందర్భముగఁ దోఁచు. కాన వంతకుమున్ను జరగినకలియుగవార్తను దెలిపెనన్న నీశంక నివర్తించును. రామావతారము భిన్నభిన్నకాలములయందుఁ బెక్కులు గలవని పురాణములు ఘోషించుచున్నవి.

క. జనపతి దానిన్ విని యే,మని తలఁచెనొ తన్నుఁ గూర్చి ♦ యవనీసురులన్
ఘనకోపయుతుల నేమని, వినయమునన్ వేఁడుకొనెనొ ♦ వివరింపఁదగున్. ౩

క. అని లక్ష్మణుండు వినయం,బునఁ బ్రశ్నింపంగ రాఘ♦వుఁడు పల్కె ముదం
బున సౌమ్య! యథాతత్త్వం,బును దచ్చరితంబు రాజ♦ముఖ్యుం డంతన్. ౪

తే. శాపవిక్షతుఁడయి ద్విజుల్ ♦ చనుట చక్క
నెఱిఁగి పరితాపమును బొంది ♦ హితముఁ గోరు
పౌరులను మంత్రులన్ బిల్వఁ♦బనిచి తనపు
రోహితుని బిల్చి యిట్లనె ♦ నూహ చెలఁగ. ౫ 2417

చ. కనులను బాష్పధార లొగిఁ ♦ గ్రమ్మఁగ నోసుహితాత్ములార! చిం
తను గనినాఁడ నా తెఱఁగు ♦ దాఁపక నే వచియింతుఁ జక్కఁగా
వినుఁ డిఁక నారదుండు ముని♦సృత్రిహారుండగు పర్వతుండు నిం
తనివచియింప సాధ్యపడ♦నట్టి భయంబును నా కొసంగుచున్. ౬ 2418

క. సురపురికిం బోయిరి వా, గురుతరరోగంబుఁ బూసి ♦ యొప్పటఁ గనరా
కరిగిరి వాయువువలె; నీ,తరుణంబున రాజ్యమునకుఁ ♦ దగినకుమారున్. ౭

క. కనియున్నవాఁడ వసుఁడనఁ, జనుఁ గాదే యాతఁ డితఁడె ♦ చయ్యన రాజ్యం
బును దాల్పఁగ నభిషేకం,బును జేయుఁడు నాకుఁ గాఁగ ♦ భూవివరంబున్.

ఆ. త్రవ్వఁ బంపుఁ డద్ది ♦ తగురీతి సుఖముగా, నుండవలయు శిల్ప ♦ లొప్పమీఱ
నందునుండి నేను ♦ నవనీసురోక్త శా,పంబు ననుభవింప♦వలయుఁ జుండి.

సీ. వర్ష బాధలు లేక ♦ వసియింపఁగాఁ దగి యొకటియు హిమబాధ♦నొందకుండ
నుండఁగాఁ దగినట్టు♦లొకటియు గ్రీష్మతాపంబునొందకయుండ♦వసతిఁ గూర్ప
నొకటియు నీరీతి ♦ నుండనొ రంధ్రముల్ శిల్పివర్యులు చక్కఁ♦జేయవలయు
ఫలవృక్షములు పుష్ప♦పటలంబునం దగునట్టి తీఁగెలు చుట్టు ♦ నమరుపఁదగు

ఆ. ఛాయమిగుల నొసఁగఁ ♦ జాలు గుల్మములును
పొదలుచుండవలయు ♦ ముదముఁ గూర్పఁ
జాలినట్లు చుట్టు ♦ గ్రాలఁగావలయు నం
దే వసించియుందు ♦ నింపుమీఱ. ౧౧ 2422

క. కాలము పరిపక్వంబై, చాలసుఖం బిచ్చునను ♦ శ్వభ్రంబులయం
దే లలి నుండెద వాసన, లొలిం గ్రమ్మంగఁ జాలు ♦ నురుపుష్పములన్. ౧౨

క. నిరతము గై చేయందగు, ధరణీవివరముల వానిఁ; ♦ దరువులు లతలున్
వరుస నొకయోజనార్ధము, సరిగా నిల్పంగఁదగును ♦ సజ్జనులారా!. ౧౩

చ. అని తనకిట్లుగా సుఖము ♦ లబ్బునొ యువ్విధిఁ జేయఁబంచి స
త్తనయుని జూచి నిత్యమును ♦ ధర్మముగాఁ బ్రజ నేలవయ్య! యీ

త్రనియతధర్మముఁ వదల ♦ రాదుగదా ద్విజు లెట్టి శాపవ
హ్నిని గురిపించిరో యెఱుఁగు ♦ దీవును తద్విధ మాత్మ నెంచుచుఁ. ౧౪

క. జను లెట్టి కోపమును బొం,దిన నీవుఁ క్రోధమును చు♦దిం గూర్పక పా
లన మొనరింపంగాఁ దగు, ననుఁ గూరిచి చింతిలకు మ♦నంబున నెపుడుఁ.

క. నే నిట్లు వ్యసనమును గనఁ,గా నొనరిచె నేర్పు కాఁడు ♦ కాలుఁడు వినుమా
మానవుఁడు పొందఁగాఁ దగు, వానిం దప్పకయె పొందు ♦ వసుమతిలోనఁ.

ఆ. పోవఁదగిన యెడకుఁ ♦ బోవును లభియింపఁ
దగినవానిఁ బొందుఁ ♦ దనకు వచ్చు
వగను గాని మంచి♦దగు సుఖమును గాని
విను మఱొక్క మాటఁ ♦ దనయవర్య!. ౧౭ 2428

క. మును జన్మాంతరముల నే, నొనరించితి ఘోరపాప ♦ మొక్క మొగిని నీ
జనిఁ బొందుచున్నవాఁడను, గనుక విషాదంబుఁ బూనఁ♦గాఁ దగ దింకఁ.

చ. అని వచియించి యానృగధ♦రాధిపుఁ డాత్మసుఖంబుఁ గూర్పఁ ద్ర
వ్వినవివరంబులందుఁ దను ♦ వింతగ నందఱుఁ జూడఁ జొచ్చె; నం
త నతఁడు రత్నసంతతిని♦తాంతవిభూషితభూమిరంధ్రమం
దనుపమరీతి శర్మముల ♦ కాలయమై తగునట్లు లొప్పుటఁ. ౧౯ 2430

ఆ. అందునుండి తనకు ♦ నమ్మహీసురు లిడి, నట్టి శాపఫలము ♦ ననుభవింప
వారి క్రోధ మెన్ని ♦ యీరీతిఁ జేసితిఁ, గాదె యనుచు మదిని ♦ గలఁతపడుచు.

ఏఁబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణునకు నిమివసిష్ఠసంవాదమును దెల్పి వారివిరోధమును దెలుపుట.

చ. అని వచియించి శ్రీరఘుకు♦లాగ్రణి రాముఁడు తమ్ముతోడ ని
ట్లనియె నృగక్షితీశ్వరుని♦డా పెనుశాపము విస్తరించి చె
ప్పిన వినినాఁడ వింక విను ♦ వేడుకఁ గల్గిన నొండుగాథఁ జ
క్కనివిధిఁ జెప్పువాఁడ ననఁ♦గా వచియించెను లక్ష్మణుం డొగిఁ. ౧౪ 2432

చ. ధరణివరేంద్ర! చిత్తము ము♦దంబు నొసంగెడునట్టి గాథలఁ
బరఁగదు నాకుఁ దృప్తి వినఁ ♦ బట్టుదలం గొనుచుండు నన్న సో
దగుపలుకుల్ చెవిం బడఁగ ♦ ధర్మవరేణ్యముగాఁ జెలంగ య
చ్చెరువగుగాథ నాతనికిఁ ♦ జెప్పఁదొడంగె రఘూద్వహుండునుఁ. 3 2133

మ. విను మిక్ష్వాకుకులంబునందు మహిమఁ ♦ విఖ్యాతిఁ బెంపొంది మే
దినిఁ బండ్రెండవపుత్త్రుఁడై నిమియనఁ ♦ దేజంబునం బొల్చి కా

చెను; వీర్యంబున ధర్మమందు యశమునం ♦ జెందగ మహీపాలుఁ డ
య్యనఘుం డింద్రపురోపమంబు బహుర♦త్నాఢ్యంబుఁ బూర్వర్యముగ. ౪౪
తే. గౌతమునియాశ్రమముచెంతఁ ♦ గట్టఁ బంచి
వైజయంతాహ్వయముఁ బెట్టి ♦ వాస మొప్పఁ
జేసె స్వకృతపురంబునఁ ♦ జెందె; నతఁడు
యశము రాజర్షి యనఁ గాంచె ♦ నంత నొకట. ౫౪ 2435
చ. మనమున నెంచె నాజనకు♦మానస మట్టి ముదంబు నొంద నే
ననిశము యజ్ఞదీక్షఁ గొన ♦ నొ నది దీర్ఘమఖంబునాఁగఁ జ
క్కనివిధిఁ గీర్తిఁ గాంచఁదగుఁ♦గా యని యమ్మనుపుత్త్రుఁడైన యా
జనకునిఁ బిల్వఁబంచి ముని♦సత్తముఁడైన వసిష్ఠమౌనినిగ. ౬౪ 2436
తే. పిలువఁబంచి వరించెను ♦ బృథుయశుండు
పూర్వపుఁబురోహితుండని ♦ భూసురర్షి
యనుచు, నంతట నిక్ష్వాకు♦ఘనుఁ డతండు
నత్రిభృగుమౌనివర్యుల ♦ నంగిరసుని. ౯ 2437
క. క్రతురక్షకుఁ బిలిపించెను, క్షితిపతి యంతగ వసిష్ఠుఁ ♦ జేర నతం డు
న్నతిమించు నృపున కిట్లను, క్షితిపా! వరియించె మొదట ♦ జిష్ణుఁడు నన్నుగ.
తే. అధ్వరము చేయఁగాఁదగు♦నందునీవు, హోతగానుండఁదగునంచు♦నొప్పఁబలికె
నొప్పుకొంటిని గావున ♦ నుర్వినాథ!, యంతదాఁకఁ బ్రతీక్షింప ♦ నౌను నీకు.
క. అని పల్కుచనియె నమ్ముని, యనంతరముఁ గౌతమాఖ్యుఁ ♦ డగుమౌనివరుం
డును బూర్తిచేసె నావని, మునిపతియగు నావసిష్ఠ♦భూసురుఁ డంతగ. ౧౧
సీ. తన తేజ ముప్పొంగ♦ననిమిమపతి మఖంబును బూర్తిచేసె; నం♦తనిమినృపుఁడు
తద్విప్రవరుల ము♦దంబున బహుమానమునఁ దృప్తిపఱచి స్వీ♦యనగరమున
కంతికభాగమం ♦ నధ్వరంబును జేయ నైదువేలేండ్లు ని♦యతిని బూని
యుండె; వసిష్ఠుండు ♦ వండితాంతశ్శత్రు వమరేంద్రుఁ డొనరుచు♦యజ్ఞమెల్లఁ
తే. బూర్తి నొందించి హోత్రంబుఁ ♦ బూన రాజు
కడకు నేతెంచె; నేనిందఁ ♦ గాంచని ముని
వచ్చి గౌతమపూరితా♦ధ్వరము దానిఁ
గనియె నంతటఁ జెనుకోప♦మునఁ జెలంగె. ౧౪ 2441
క. సరసిజయోనితనూజుఁడు, వరమౌని వసిష్ఠుఁ డంత ♦ వసుధేశ్వరుఁ జూ
చురతిగ ముహూర్తకాలము, ధరణీశుగృహాంగణమునఁ ♦ దా వసియించెగ.
తే ఆదినంబున నిమియు ని♦ద్రాదరిద్ర
దేవతాపహృతుండయి ♦ తెల్వి లేక
యుండె మునికి మహాకోప ♦ మొప్పె దాన
దర్శనం బీయఁ డీరాజు ♦ తగదు ననుచు. ౧౫ 2443

చెను; వీర్యంబున ధర్మమందు యశముం ♦ జెందన్ మహీపాలుఁ డ
య్యనఘుం డింద్రపురోపమంబు బహుర♦త్నాఢ్యంబుఁ బూర్వర్యమున్. ౬

తే. గౌతమునియాశ్రమముచెంతఁ ♦ గట్టఁ బంచి
వైజయంతాహ్వయముఁ బెట్టి ♦ వాస మొప్పఁ
జేసె స్వకృతపురంబునఁ ♦ జెందె; నతఁడు
యశము రాజర్షి యనఁ గాంచె ♦ నంత నొకట. ౭ 2435

చ. మనమున నెంచె నాజనకు♦మానన మట్టి ముదంబు నొంద నే
ననిశము యజ్ఞదీక్షఁ గొన ♦ నొ నది దీర్ఘముఖంబునాఁగఁ జ
క్కనివిధిఁ గీర్తిఁ గాంచఁదగుఁ♦గా యని యమ్మనుపుత్త్రుఁడైన యా
జనకునిఁ బిల్వఁబంచి ముని♦సత్తముఁడైన వసిష్ఠమౌనినిన్. ౮ 2436

తే. పిలువఁబంచి వరించెను ♦ బృథుయశుండు
పూర్వపుఁబురోహితుండని ♦ భూసురర్షి
యనుచు, నంతట నిక్ష్వాకు♦ఘనుఁ డతండు
నత్రిభృగుమౌనివర్యుల ♦ నంగిరసుని. ౯ 2437

క. క్రతురక్షకుఁ బిలిపించెను, క్షితిపతి యంతన్ వసిష్ఠుఁ ♦ జేర నతం డు
న్నతిమించు నృపున కిట్లను, క్షితిపా! వరియించె మొదట ♦ జిష్ణుఁడు నన్నున్.

తే. అధ్వరము చేయఁగాఁదగు♦నందునీవు, హోతగానుండఁదగునంచు♦నొప్పఁబలికి
నొప్పుకొంటిని గావున ♦ నుర్వినాథ!, యంతదాఁకఁ బ్రతీక్షింప ♦ నౌను నీకు.

క. అని పల్కుచనియె సమ్మని, యనంతరముఁ గౌతమాఖ్యుఁ ♦ డగుమౌనివరుం
డును బూర్తిచేసె నావని, మునిపతియగు నావసిష్ఠ♦భూసురుఁ డంతన్. ౧౧

సీ. తన తేజ ముప్పొంగ♦ననిమిష పతి మఖంబును బూర్తిచేసె; నం♦తనిమినృపుఁడు
తద్విప్రవరుల ము♦దంబున బహుమానమునఁ దృప్తిపఱచి స్వీ♦యనగరమున
కంతికభాగమం ♦ దధ్వరంబును జేయ నైదు వేలేండ్లు ని♦యతిని బూని
యుండె; వసిష్ఠుండు ♦ వండితాంతశ్శత్రు నమ రేంద్రుఁ డొనరుచు♦యజ్ఞ మెల్లఁ

తే. బూర్తి నొందించి హోత్రంబుఁ ♦ బూన రాజు
కడకు నేతెంచె; నేనిండఁ ♦ గాంచని ముని
వచ్చి గౌతమపూరితా♦ధ్వరము దానిఁ
గనియె నంతటఁ బెనుకోప♦మునఁ జెలంగె. ౧౨ 2441

క. సరసిజయోనితనూజుఁడు, వరమౌని వసిష్ఠుఁ డంత ♦ వసుధేశ్వరుఁ జూ
చురతిన్ ముహూర్తకాలము, ధరణీశుగృహాంగణమునఁ ♦ దా వసియించెన్.

తే. ఆదినంబున నిమియు ని♦ద్రాదరిద్ర
దేవతాపహృతుండయి ♦ తెల్వి లేక
యుండె మునికి మహాకోప ♦ మొప్పె దాన
దర్శనం బీయఁ డీరాజు ♦ తనకు ననుచు. ౧౩ 2443

క. నిమిశాపంబున నాదే,హము పోవంగ వాయురూప ♦ మందితి గద దే
హము పోవ నెల్లప్రాణుల, కమరును బహుదుఃఖరాసు ♦ లంబుజజన్మా!. ౭౫

సీ. సకలకార్యంబులు ♦ నసుయు నద్దానిచేఁ గావున నాకింకఁ ♦ గాయ మొండు
దయచేయనయ్య నా ♦ ధాశ న్స్వయంభువు బ్రహ్మ న త్తేజుండు ♦ పలికె నిట్టు
లోనుకీర్తి: యుంక ♦ మద్దానుమైన మిత్రావరుణజముగాఁ ♦ దనరు తేజ
ముసు బొందవయ్య నీ♦వన నయోనిజుఁ డవు గాన నిప్పుడు కూడఁ♦ గాయ మట్టి

తే. దగును ద్విజన త్తమా! ధర్మ ♦ మగణితముగఁ
బొందఁగల్గుదు వంతటఁ ♦ బూర్వరీతి
నాదుచెంతకు రాఁగల ♦ వోదయాత్మ!
యనఁ బ్రదక్షిణవందన ♦ మాచరించి. ౧౧ 2454

క. నరసిజసంభవు నానతి, వరుణాలయమునకుఁ బోయె ♦ *వరుణపదవి భా
స్కరమూర్తి ఫేః మిత్రుం, డుసు తేజం బొంది వెలయు♦చుండెం గడఁకన్. ౧౨

తే. వార లిద్దరు చేరి నా ♦ భూరిరాజ్య
మొక్కరుం బోలె నేలుచు ♦ నుండి; రంతఁ
బాలకడలియు వారిద్దె ♦ వఱలె దేవ
వినుతులం బొందుచుం గీర్తి ♦ వెలసి రఘుడు. ౧౫ 2456

చ. ఇరువురు నాగు రాజ్యము స♦హింపవిభూతిని బ్రోచుచుండ నా
వరుణమునందు నూర్వశి ని♦తాంతసుగాత్రి సఖీజనంబుతోఁ
బరమతినూవిలాసముః ♦ భాసిలుచున్ వరుణున్ సరిత్పతిం
శ్వగుఁ గనవచ్చె; రూపమునఁ ♦ బ్రాభత మించినదాని నచ్చరన్. ౧౮ 2457

చ. కని వరుణుండు క్రీడల ని♦కాముఖుఁ దేలుచునుండు నూర్వశిన్
మనమున హర్షమంది బహు♦మానమునన్ వరియించె; నిండుచం
ద్రుని హసించు మోము నర♦సోయజపత్రసమాననేత్రముల్
తనులతసొంపు స్వాంతము ని♦తాంతము లొంగఁగఁ జేయ వేడుకన్. ౧౯

క. సురతక్రీడలఁ దేలఁగ, వరుణుం డాశించె నంత ♦ వనితామణియుం
గరములు జోడించి మహో,దరమున నీరీతిఁ బల్కెఁ ♦ దగువినయమునన్. ౧౬

క. ననుఁ దొల్త మిత్రుఁ డాదృతిఁ, గనఁజేసి వరించెఁ దాన ♦ గాదన వశమే
యనఁ గందర్పశరార్దిత,మానస్కుఁడై వరుణుఁ డిట్లు ♦ మానినిఁ బల్కెన్. ౧౭

సి. ననుఁ గూడి క్రీడింపఁ♦గనఁ నొల్లకున్నచో సుశ్రోణి సత్కాంతి♦శోభితాంగి
నిన్నుఁ గాంచుచు నాదు♦నెమ్మి తీరంగ నాయీశాతేజ మిచ్చుట ♦ నెసఁగు దేవ
నిర్మితకుంభమం ♦ దర్మిలి నెఱవేఱ నగలెద దాన నా♦వాంఛితంబు
కొనసాగు వనుటఁ గొఁ ♦ గోమలి యాలోకపాలునివాక్యంబు ♦ లాలకించి

* ఈ మీద కాలం మితోఽపి వరుణత్వ మకారయత్

తే. పరమమోదంబుతో నిట్లు ♦ పల్కె నీదు
కామ మిట్లగునేని యు♦ద్దామమోహ
కాంతరంగంబు నీయందు ♦ నలరుఁ జుమ్ము
భావమును గూడ నీయందె ♦ పరఁగియుండు. ౨౦ 2461

క. తను విది మిత్రునిదే యగు, నను నూర్వశి పల్కు లెన్ని ♦ యవ్వరుణుండున్
ఘనమై యద్భుతమై తగు, ననుపమవీర్యంబు మండు♦నగ్నిశిఖవలెన్. ౨౧

క. తనరార దానిఁ గుంభం,బున వదలెను నూర్వశియును ♦ బోయెను మిత్రుం
గనువాంఛ నంత నాతఁడు, వనితామణి దానిఁ గాంచి ♦ పలికెన్ గ్రుధచేన్.

చ. తొలుత నె నే వరించితిని ♦ దొయ్యలి! యట్టి ననుం దృజించి యి
మ్ముల మఱియొక్కనిన్ మదిని ♦ బొందితి వెంతయు దుష్టవృత్తివై
కలుషము నాదుక్రోధమునఁ ♦ గల్గఁగఁ జేయఁగ నయ్యె దీన మ
ర్త్యులభువనంబునన్ గడవు ♦ టొప్పును నీ కిఁకఁ గొంతకాలమున్. ౨౩

సీ. బుధునకుఁ బుత్రుఁడై ♦ భూపాలమానియై కాశీపురంబున ♦ కేశుఁ డగుచుఁ
దనరుపురూరవ♦సునకు భార్యవు గమ్ము దుర్మతీ! నీ విట్టి ♦ దోష మిచట
నొనరించితివి కావు♦న నటంచువచియించియాకుంభమునయందె♦యాత్మవీర్య
మును విసర్జించె; నా♦వనితయు నాదోషమున శాపమొంది చ♦య్యనఁ బురూర

తే. వునికడకు నేగి యాలోక♦మునఁ బురోత్త
మమయి తనరుప్రతిష్ఠాన ♦ మమరనగర
సన్నిభంబయి యొప్పంగ ♦ సాధువిభవుఁ
డైన బుధపుత్రునిం గాంచె ♦ నందు నింతి. ౨౪ 2465

*క. కని యాతని వరియించెను, మనుజేంద్రుం డతఁడు ప్రీతి ♦ మహిళామణి దా
నిని బత్నిగఁ గైకొని స, త్తనయుని నాయువును గాంచె ♦ దర్పసమగ్రున్. ౨౫

తే. అతనితనయుండె నహుషుఁ డ♦సోర్యబలుఁడు
శతమఖద్యుతి; మున్ను ని♦ర్జరవిభుండు
వజ్రమున వృత్రునిం జంపి ♦ భ్రాంతుఁ డగుచు
శతసహస్రాబ్దములు పిశా♦చంబుకరణి. ౨౬ 2467

క. చరియించె నప్డు నహుషుఁడె, సురపురిఁ బాలించె శక్తి♦శోభితుఁ డగుచుం
దరుణీమణి యూర్వశి యీ,కరణిన్ శాపమునఁ దాను ♦ గళవళపడుచున్. ౨౭

ఆ. కమలలోచనములు ♦ కమ్రదంతంబులు, వెలయఁ జాలవర్ష♦ములు ధరిత్రి
నుభుక్తివై చెలంగి ♦ క్షోణి శాపాంతంబు, నంది యింద్రపురికి ♦ నరిగె నవల.

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

* తస్య జజ్ఞే తత శ్శ్రీమా నాయుః పుత్రో మహాబలః-అనిమూ.

౫౭ - వ సర్గము.

—వసిష్ఠమిథిలరాజుల జననము.—

చ. అనుటయు దేవగాథవలె ♦ హర్షము నించుచు నద్భుతంబుగాఁ
దనరెడు నాకథన్ విని ము♦దంబున నెంతయు నోలలాడి రా
ముని గని లక్ష్మణుం డనియె; ♦ భూపవరా! తనువుల్ త్యజించి యా
మునిపృథివీశ్వరుల్ మరలఁ ♦ బూనిరి దేహము లెవ్విధంబునన్. ౧౻ 2470

ఆ. దేవసమ్మతులగు ♦ దివ్యమునిక్షితి,పాలకుల చరిత్ర ♦ మోలి వినఁగ
నెంతసంబు గల్గెఁ ♦ జక్కఁగఁ జెప్పుమా, యనఁగ సత్యశౌర్యుఁ♦డైన నృపుఁడు.

క. విని సహజన్ముని ప్రశ్నం,బును దానికి నుత్తరంబుఁ ♦ బోల వచించెన్
వినుమా! మహనీయ వసి,ష్ఠునిచరితముఁ గుంభమందు ♦ సొంపు దలిర్పన్. 3

సీ. ఆమహాత్ముల వీర్య ♦ మట్టులు విడువంగఁ బడినయంత నె ఋషి♦వర్యు లున్న
తాయతప్రభ లొప్ప ♦ నందుండియిరువురుజనియించిరందాద్యుఁ♦డనఘ స్త్యుఁ
డొప్పారె నాతఁడ♦ట్లుద్భవం బొంది మిత్రుని గాంచి నే నీకుఁ♦దనయుఁడనెటు
లగుదు నంచని పల్క ♦ యటు పాసిపోయె; నా తేజ మూర్వశిని మ♦దిందలంచి
విడిచెఁ గుంభమున మి♦త్రుఁడు పూర్వ మంత నద్దాన జనించెనా♦హానియంది

తే. వరుణతేజంబు విడువఁగాఁ ♦ బడియె దాని
కంటె ముందుగ నొకకొంత ♦ కాల మరుగఁ
బుట్టె మిత్రావరుణసంభ♦వుండు మాని
యావసిష్ఠుండు తేజంబు ♦ లొనరింప. ౬౻ 2473

క. విను మిక్ష్వాకుకులంబున, జనియించినవారి కెల్ల ♦ స్వర్దైవత మా
యనఘుండే; యిక్ష్వాకువు, ఘన తేజం బవ్విధమునఁ ♦ గల్గినవానిన్. ౭౻

క. మునివర్యు ననిందితకీ,ర్తిని గాంచి పురోహితునిగఁ ♦ దివిరి వరించెన్
మనవుట్టుక కాతఁడె యో, యనుజా! కారణము యజ్ఞ ♦ మాదృతిఁ జెప్పన్.

తే. సౌమ్య! లక్ష్మణ! యామహా♦సత్త్వశాలి
యగు వసిష్ఠుని వృత్తాంత ♦ మాను నిద్ది
యింక నిమి దేహ మొందెనో ♦ యెట్లు దానిఁ
జక్క వివరింతు; నంత నా♦త్మాపతి నిమి. ౯ 2476

క. కని ముని లందఱు యజ్ఞం,బును జేయుం దొడఁగి దేహ♦మును దానిని జ
క్కనిరీతిని గాపాడిరి, యనుపమగంధప్రసూన♦హారాదులచేన్. ౧౦౻ 2477

క. నిరతము పూజించుచు నా,పురజనభృత్యులను గూడి ♦ పొల్పుగ నాయ
ధ్వరమును బూర్తి నొనర్చిరి, పరమప్రమదంబు నొంది ♦ భాసిలుభృగువుల్.

తే. పలికె నిట్లని పార్థివా! ♦ పరమతృప్తి
నందినాఁడను బ్రాణంబు ♦ లంగమునకుఁ

గూర్తు సంచన దేవతల్ ♦ కుతుక మంది
ప్రాణముల నొందు నిమితోడఁ ♦ బల్కి రిట్లు. ౧౨ 2479

క. వర మడుగుము రాజర్షీ!, నిరతము నీప్రాణవితతి ♦ నిల్వం దగు నెం
దు రహిఁ జెప్పుము యనునా,సురవాక్యం బాలకించి ♦ చోద్యము తనరన్.

తే. అతనిప్రాణంబు లీరీతి ♦ ననియె దేవ,వర్యులార! వినుండు నా♦వాంఛితంబు
సర్వభూతనయనముల ♦ సంచరింతు, నిదియె నావాంఛితం బనఁ♦ద్రిదశు లెల్ల.

క. సరిసరి యట్లే యుండుము, చరింపఁగాఁ గల్గు దీవు ♦ సతతము జంతూ
త్కరనయనంబుల వాయువు, కరణిన్ రూపంబు తనరఁ♦గా నిఁకమీఁదన్.

సీ. నీనిమిత్తంబయి ♦ నేత్రంబులు నిమేషధర్మంబుఁ దారు నొం♦దంగఁ గలవు
వాయురూపంబున ♦ వసుధఁ జరింపంగ విశ్రమార్థముగ న♦విర్విధముగ నవి
యుండు నిమేషంబు ♦ లోకరీతిఁ జెలువార; నని పల్కి దేవత ♦ లరిగి రెట్లు
వచ్చిరో యాదారిఁ ♦ బట్టి, యంతట మాను లాతనిదేహంబు♦నందు నరణి

తే. నొక్కదానిని స్థాపించి ♦ యుడుగ కట్టె
మథనమును జేయఁ జొచ్చి ర♦మ్మాడ్కిఁ జేసి
మంత్రహోమంబులం జేసి ♦ మహిమ వెలయు
తనయు నానిమిపతికయి ♦ జనన మొంద. ౧౮ 2483

క. అరణిని మథించుచుండఁగ, వరమతియు మహాతపుండు ♦ వఱలె నతఁడె పో
ధరణిన్ మిథియను ఖ్యాతిని, బరమంబును గాంచె మథన♦భవుఁ డగుకతనన్.

ఆ. మిథి యనంగ నొప్పె ♦ మేదిని జననమ్ము, నందుటన్ జనకమ♦హాఖ్య గాంచెఁ
దా విదేహ జనని ♦ దద్దయుఁ గనుట వై,దేహుఁ డనఁగ నామ♦ధేయ మందె.

క. వినుమా విదేహరాజే, జనకునకుం బూర్వుఁ డగును ♦ స త్తేజస్ఫూ
ర్తిని మిథి యలరెను మైథిలుఁ, డనఁబడె నాతండె సద్గు♦ణాలంకారా!. ౨౦౪

క. [మునిధరణీశులసంభవ,మును జక్కఁగఁ జెప్పినాఁడ ♦ మునివరశాపం
బును భూపశాపమును జయ,మును బొందినజాడ యిదియె ♦ భూపకుమారా!.]

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

యయాతివృత్తాంతము.

చ. అని యిటు పల్కి రాఘవు మ♦హాత్మునిఁ దేజముచే జ్వలించువా
నిని బరవీరహంతయయి ♦ నిర్భరవిక్రమ మొప్ప వెల్గునా
యనఘుఁడు లక్ష్మణుండు గని ♦ యల్లన నిట్లనియెన్ నృపోత్తమా!
కన విన నద్భుతం బగును ♦ గాదె విదేహునిగాథ యెంతయున్. ౧౫ 2488

తే. ఇది పురాతనమేయగు ♦ నెన్న నిమి వ
సిష్ఠసంవాదరూపమై ♦ చెలఁగు గాథ
చాల వినుతింపఁ దగినది ♦ క్షత్రియుండు
నిమి మహోదారుఁ డధ్వర♦నియతి మించు. ౭ 2489

తే. అట్టివాఁడయ్యు మహనీయుఁ ♦ డగు వసిష్ఠ
మునివిషయమందు శాంతిని ♦ బూనఁడయ్యె
ననఁగ బ్రహ్మణుతో నిట్టు ♦ లనియె సర్వ
రంజకుండయి తనరు శ్రీ♦రామమూర్తి. ౮ 2490

క. తనశత్రుఁడు సత్తేజం, బనుపమవిఖ్యాతి యనెడు ♦ నాదరమున నో
యనుజేంద్రకుమారా! యిఁక, వినుమా! క్షమ యెల్లరకును♦వెలయదు సుమ్మీ.

సీ. ఆరయ దుస్సహం♦బగును రోషం బ[illegible] యయాతియు శాంతుఁ♦డగుచునెట్లు
సత్త్వగుణుండయి ♦ చక్కఁగ ధర నేలె నావిధం బెఱిఁగింతు ♦ నవధరింపు;
నహుషమహీపతికి సం♦జనుఁడు యయాతి నాఁ బౌరవర్ధనుఁడు పా♦వనయశుండు;
[illegible]రాతనికి భార్య♦లు[illegible]రెడు రూపంబు గలయిరువ్వరందు నొ♦క్కత సుపూజ్య

తే. దనుజపతుఁడైన వృషపర్వ♦తనయ యగును
వేఱు శర్మిష్ఠ యింకొక్క ♦ ప్రేయసి మహి
తాత్ముఁడౌ శుక్రునకుఁ బుత్రి ♦ యామె చాల
తనువిలాసిని సింహమ♦ధ్యమయు నగును. ౯ 2492

క. వనితామణు లాయిరువ్వురు, గని రాత్మజులను సురూప♦కలితుల నందున్
దనయుఁడు పూరుఁడు వృషప,ర్వనిసునుమఁడు; దేవయాని♦పుత్రునిఁ గనియెన్.

తే. అతఁడు యదునన నొప్పె య♦యాతి [illegible]
సుగుణములఁ బూరుఁ డెంతయు ♦ సుభగుఁ డనఁగుఁ
బుత్రుఁడును నయ్యెఁ దండ్రిని ♦ బోలు రూప
మలరుచుండుట వినఁబడు ♦ నమరి యుంట. ౧౦ 2494

చ. జనకుని ప్రీతిపాత్రుఁడయి ♦ సత్త్వయుతుండయి పూరుఁ డొప్పుటం
గని యదు వాత్మఁ గుంది కడఁ♦కం జని తల్లిని గాంచి యిట్లనెన్;
జననిరో! భార్గవాన్వయవి♦శాలసముద్రమునందు లక్ష్మి నా
జననము నొందినావు ముని♦సత్తముఁ డాతఁడు వంశకర్తయున్. ౧౧ 2495

తే. ఎవరికైనను గష్టంబు ♦ నిజనికర్మ
ముల నొనర్చునవ్వాని స♦త్కులమునందు
జనని గాంచియు నవమాన♦మును సుదుస్స
హమును హృద్గతశోకంబు ♦ నణఁచి నీవు. ౧౨ 2496

* రాజ్ఞాం రఘుయుతాం శ్రేష్ఠ ప్రాప్తరం దీప్తతేజసమ్.-ఆనిమా.

క. చరియించుచున్నదానవు, ధరణీశుఁడు రాక్షసేంద్ర ♦ తనయాసక్తిన్
జరియించుఁ గాక స్వేచ్ఛగఁ, *జిరకాలము మనము నిఁక శు♦చిం జొత్తమిటన్
క. ఈయవమానము నోర్వఁగ, నోయంబా నీకు సిష్ట♦మున్నయెడల ని
మ్మా యనుమతి నేఁ జొచ్చెద, వే యగ్ని సహింపఁ జాల ♦ విషమంబగుటన్.
క. మరణము నొందెద సంశయ, మరయఁగ లేదింక ననెడు ♦ నాత్మజపలుకుల్
పరమార్తి వినుచు నేడ్చెడు, వరతనయునిఁ గాంచి బుద్ధి♦వైభవము చెడన్.
చ. జనకుఁ దలంచె నాత్మ ముని♦సత్తముఁ డింగితవేత్తయైన యా
వినుతయశుండు భార్గవుఁడు ♦ వేగ సుతామణి తన్ స్మరించుటల్
మనమున నెన్ని వచ్చె బహు♦మానముమీఱఁగ దేవయాని నిన్
గనుఁగొనఁ గోరి; యంతఁ దమ♦కంబును బాసి శవంబురీతిగన్. ౧౭ 2500

తే. చూడఁదగియున్నపుత్త్రిక♦సొబగుఁ జూచి, కారణం బేమొ యిట్లుండఁ♦గా నటంచుఁ
బలుక సందీప్తతేజుఁడౌ ♦ భార్గవమునిఁ, దండ్రిఁ గని దేవయాని క్రు♦ధన్ వచించె.
చ. అనలుని నొందెఁ దీవ్రమగు♦నట్టి మహావిషమొందెఁ జొత్తు క్రిం
గను దలపోయుదున్ జలముఁ ♦ గ్రన్ననఁ జొత్తును బ్రాణపంచకం
బును నిలుపంగఁ జాల నను ♦ బొందినదుఃఖ మెఱింగియున్ మదిన్
జనక! తలంపకుంటి విది ♦ సాధుపథంబు యెఱుంగ నక్కటా!. ౧౯ 2502

తే. తనయయవమానమును దుఃఖ♦మును దలంపు
వృత్తిదోషంబునం జేసి ♦ వృత్తిజీవు
లెల్లఁ గష్టంబు నొందుట ♦ యిలను గలదు
ధరణిపతి నిన్ను లెక్కింపఁ ♦ దలఁపఁ డకట. ౨౦ 2503
క. నను నవమానించెను నా, జనకుని నినుఁ జూచి యైనఁ ♦ జక్కనిమర్యా
దను జూపఁ డక్కటా! యనఁ, దనయావాక్యమ్ముల విని ♦ దారుణభంగిన్. ౨౧
సీ. క్రోధమహాతాశన♦బాధితాత్ముండయి నహుషనందనుఁ గాంచి ♦ నయముమీఱఁ
బలికె నిట్లని, హేతు♦వులు లేకయుండఁగ దుర్బుద్ధినిం బూని ♦ ధూర్తరీతి
నవమతి సల్పితి ♦ వౌర నాయెడఁ గాన నతిశయజరచేత ♦ నంగ మెల్ల
జీర్ణింపనుందువు ♦ చెచ్చెఱ నని పల్కి తనయ నాశ్వాసించి ♦ మునివరేణ్యుఁ
తే. డాత్మభవనంబుఁ జేరె; మ♦హాయశంబు
వెలయ, భార్గవుఁ డిన తేజుఁ ♦ డలుక నవని
పతిని నీరీతి శపియించి ♦ పట్టి నూఱ
డించి యిలు చేరె శుక్రుండు ♦ మించుశక్తి. ౨౨ 2505

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

* దేవి ప్రవిశాప హుతాశనమ్-అని మూ.

౧౪౯-వ సర్గము.

యయాతి పూరునివలన వయస్సు నొందుట.

చ. ధరణిసురర్షి కోపమునఁ ♦ దన్ శపియించు టెఱింగి యార్తుఁడై
జరఁ గని యాతురుం డగుచుఁ ♦ జయ్యనఁ బుత్రు యదున్ వయస్సునం
బరఁగెడువానిఁ గాంచి యిటు ♦ పల్కెను; ధర్మ మెఱుంగు దీవు శ్రీ
కరయుత మొందినట్టి వృ కను♦కన్ జర నాది గ్రహించు టొప్పగున్. ౫ 2506

క. మనమున భోగేచ్ఛయు విరతిని బొందదు మరల వయసుఁ ♦ దృప్తిఁగ నాకుం
డిఁకగాని విషయగతవాంఛను దీర్చుకొనంగ లేను ♦ సత్యం బిదియూ!. ౬

తే. అనుభవించెద స్వేచ్ఛగా ♦ నఖిలకామ,ములనుదయవాతఁ బొందెద ♦ ముసలితనము
నను నమ్మాట లాలించి ♦ యతని కొతఁ,డిట్టులని చెప్పె నుత్తర ♦ మెన్ని మదిని.

క. తనయులలో నీకుం బ్రియుఁ, డనఁగాఁ జనుపూరుఁ డిప్పు ♦ డాదరమునఁ గై
కొనుఁగాక నీదుజర నో,జనపాలక! నేను గార్య ♦ సంతతివలనన్. ౮ 2509

*క. సన్నిధి నుండియు వెలుపల,కు నడపంబడితి నెవఁడు ♦ కోరిక నీతో
నన్నిపనులందు నిల్చునొ, సన్నిధిభోజనమునందు ♦ నైతము కడఁకన్. ౯ 2510

తే. అంతమాత్రము గాక భ♦త్యంబుఁ జేయు
నెవనికిన్ స్నేహమున ను నీ ♦ విచ్చువాఁడ
వట్టి పూరుండె కొనుఁగాక ♦ యిట్టి జరను
నాఁగ విని పూరుఁ గాంచి భూ♦నాథుఁ డనియె. ౧౦ 2511

క. జర నన్మదీయమును నో,గురుబాహూ! నాకు సుఖముఁ ♦ గూర్పం గొను మా
వరమున; నను పితృవాక్యము, బరికించి కరంబు లొగ్గి ♦ పలికె నతండున్. ౧౧

క. జనకా! ధన్యుఁడ నీకా,ననము నొసర్పంగ నేను ♦ జాలినకతనన్
ఘనతావకకరుణకు నే, ననఘా! పాత్రుండ ననిన ♦ నాత్మజుపలుకుల్. ౧౨

చ. విని ముదమంది యాజరను ♦ వేగమె పూరునియందు నిల్పి హ
ర్షనిరతుఁడై యయాతి కడు ♦ రాజిలె తాఁ దరుణుండె యాచు యా
గనికరముల్ పొనర్చి చిర♦కాలము భూమినిఁ జక్క నేలి యే
పనిని గొఱంత లేక జన♦వర్ణితుఁడై సుఖముండె యంతటన్. ౧౩ 2514

క. చిరకాల మేఁగఁగా నొక,తరుణంబునఁ బూరుఁ గాంచి ♦ ధరణీపతి యీ
కరణి వచించెన్; బుత్రక!, పరమాద్భుతి నీవయస్సు ♦ బహుభంగులుగాన్. ౧౪

సీ. ధర్మకృత్యంబులఁ ♦ దగినసుఖంబుల నుపయోగపఱచితి ♦ నుర్విఁ గల్గు
సుఖములఁ బొందితి ♦ సుతవర్య! నాజర నీయందు నుంచితి ♦ నేను మరల
దానిఁ గైకొనియెదఁ ♦ దనిసితి నినుమంత కొఱఁతయే నిఁక లేదు ♦ కోపలేశ
మైనను లేదునూ! ♦ హర్షంబు నొందితి నాయాజ్ఞ దాఁటక ♦ యే యొనర్చి

* బహిష్కృతోఽహం మథ్యేషు సన్నికర్షాచ్చ పార్థివ-అనిమా.

తే. తట్టు గావున నభిషేక ♦ మాచరింతు
నసుచు సహానుపాత్మజుండు య♦యాతి తనయుఁ
బూరునిం బ్రీతునిం జేసి ♦ పొంగు క్రుధను
దేవయానీసుతుం జూచి ♦ తీవ్రభంగి. ౧౩౹ 2516

చ. పలికెను; రాక్షసుండ విటఁ ♦ బట్టివిగా జనియించినాఁడ వో
కలుషమయాత్మ! న న్వదలఁ♦గాఁ దగనట్టి యఘంబు నీవుగా
నిలఁ దగియోర్ మదాజ్ఞఁ దృణ ♦ మెట్లుగఁ జూతురొ లోకు లట్లుగాఁ
దలఁచి తిరస్కరించితివి ♦ దాన నృపత్వము నీకు లే దిలన్. ౧౪౹ 2517

క. గురుభూతుని దండ్రిని నన్, బరమాదృతిఁ గనక తృణము♦భంగిఁ దలఁచి నీ
వరయక తిరస్కరించితి,వి రాక్షసులు యాతుధాన♦వీరులు నీకున్. ౧౫ 2518

క. తనయులుగా జనియింతురు, విను దుష్టమతీ! కులంబు ♦ వింతగ నిది చం
ద్రునివంకనుండ దిఁక నీ,వనూనపాపాత్ముఁడవుగ ♦ నలరుటకతనన్. ౧౬ 2519

తే. నీకుఁ దుల్యంబుగా నుండుఁ ♦ గాక; యనుచుఁ
బలికి వంశవివర్ధను ♦ భవ్యయశునిఁ
బూరు నరపాలునిగఁ జేసి ♦ భూపతి ముని
యాశ్రమముఁ జేరెఁ దప మందు ♦ నాచరింప. ౧౭౹ 2520

క. చిరకాలమందుఁ దపమును, బరమంబగు భక్తిఁ జేసి ♦ పరమపదము సు
స్థిరమును జేరెను నాహుషుఁ, డురుకీర్తి యయాతి; కీర్తు ♦ లొప్పెడురీతిన్.

తే. ధరణిఁ బాలించెఁ బూరుండు ♦ ధర్మనిరతుఁ
డతులయశమునఁ గాశిరా♦జ్యంబునందుఁ
దాఁ బ్రతిష్ఠానపురమునఁ ♦ దమి వసించి
ప్రజలు జనరంజకుండని ♦ ప్రస్తుతింప. ౧౯౹ 2522

సీ. యను వంతటన్ వేల ♦ యాతుధానులఁ దనయులఁబుట్టఁగాఁ జేసె♦లలితవిభవ
మంతరింపఁగ దుర్గ♦మాకృతిఁ దగు క్రౌంచవనమున క్ష్మాపాల♦వంశమునకుఁ
దాను జెందకయుండె ♦ మాని శాపము నిమిమార్పఁ జాలనియట్లు♦మానివర్యుఁ
డగుశుక్రశాపంబు ♦ నాయయాతియుఁబొందె(సర్వధాజగమున♦క్షమయెదుర్ల

తే. భము యశోవర్ధనంబు క్రో♦ధము సుదారు
ణము తలంపఁగఁ గీర్తి య♦శమును గూల్చుఁ
గాన శాంతియుతుండగు ♦ మానవుండు
కోపమును జిత్తమునఁ బూనఁ♦గూడ దెపుడు.) ౨౩ 2523

క. వినిపించితి లక్ష్మణ! నీ, కనూనమహితాత్ములైన ♦ యార్యులచరితం
బును సర్వకార్యపరులగు, మనుజుల కాదర్శనమును ♦ మానుగ నిచటన్. ౨౩౹

తే. అనుసరింతుముదోషంబు♦లందకుండ, నృపునివలెఁగాకమనమని♦నృపుఁడు రామ
చంద్రుఁ డభినవలావణ్య♦శాలి పలుకఁ, దారకలు మెల్లమెల్ల నం♦తట నడంగె.
ఆ. అరుణకిరణరక్త♦యయి పూర్వదిక్సతి, కుసుమరసవిముక్త♦కోమలాంబ
రమును సొప్పుకొన్న ♦ రమణ విరాజిల్లె, నంతఁ దెల్లవారె ♦ వింతరీతి. ౨౫

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

అధికపాఠము. ౧ - వ సర్గము.

శ్రీరామచంద్రుఁడు వసిష్ఠాదులతోఁ గొలువుకూటమును బ్రవేశించుట.

చ. తెలతెలవేఁగినన్ నృపతి♦ధీరుఁడు రాముఁడు పుండరీకనే
త్రుఁ దలచితుఁ దర్హ్యకృత్యములఁ ♦ దప్పక తీరిచి ధర్మరక్షణం
బలరుచుఁ జేయ వచ్చె సభ ♦ కంత వసిష్ఠుఁడు కాశ్యపుండు వి
ప్రులు మఱికొంతమంది సచి♦వుల్ పురవాసులు వచ్చి రొక్కటన్. ౨ 2527
క. వ్యవహారంబులు దీర్పఁగ, నవిధానము లొప్ప మంత్రి♦సత్తములును ధ
ర్మవిధానవేత్తలగు భూ,దివిజులు చనుదెంచి రాత్మ♦తిప్రభుఁ గనఁగన్. ౩
క. నీతిజ్ఞులైన పెద్దలు, భూతలపతికొలువు చూడఁ ♦ బోయిరి సభయున్
స్ఫీతేంద్రవరుణసభలన్, ఖ్యాతిం దా మించి వెలసె ♦ ననుపమ మగుటన్. ౪
క. జనులకు నేవిధి బాధిం,పనికృత్యము లొప్పఁ జేయు ♦ పార్థివతిలకుం
డనఘుఁడు రాముఁడు కొలువున, ననుజుని లక్ష్మణునిఁ జూచి♦యాదృతిఁబలికెన్.
తే. వినుతశుభలక్షణా! రఘు♦వీర! దీర్ఘ
బాహుభూషిత! సోదరా! ♦ బయట నెవ్వ
రెట్టి కార్యములను గోరి ♦ యేగుదెంచి
యున్నవారో కనుంగొను ♦ మునుతరకృప ౬ 2531
చ. అనిశుభలక్షణుండయిన ♦ యాసహజన్ముఁడు ద్వారసీమకుం
జని వరపాలుతో మనవి ♦ నల్పఁగ నచ్చిన వారలెవ్వరై
న నిచట నున్నవారె జగ♦న్నాథుఁడు రమ్మని పంచుఁ బల్కనే
జనుఁడును బల్కెఁ డత్తఱిని ♦ జక్కఁగ రాముఁడు రాజ్య మేలుటన్. ౭
తే. ఆధులే వ్యాధులేని యా♦యుదనుప నిఁక
గానరాకుండుటం, బని ♦ గలదు మాకు
నిట్టిదని చెప్పుకొనఁగ రా ♦ రెవ్వరేని
రాముఁ డభిరతిఁ బూనిక ♦ రాజ్య మేల ౮ 2533
క. పరిపక్వసస్యయై భూ,తరుణీమణి యోషధులవి♦తానము చెలఁగన్
బరఁగెంజక్కఁగ; బాలుం,డరయఁగ మృతిఁబొందుతరుణుఁ♦డటుమధ్యముఁడున్.
క. మృతిఁ గనరు ధర్మమును వి,చ్యుతిఁ బొందకయుండ రాముఁ♦డొప్పుగ నేలన్

క్షితిఁ గలుగ దెట్టిబాధయు;, మతిమంతుఁడు నృపతిసంఘ♦మండనుఁడెలమిన్.

తే. కొలువుకూటంబుఁ జేరంగఁ ♦ గొదువ యిద్ది
కలదు నా కని పలుకంగఁ ♦ గల నరుండు
కానరాఁ డొక్కఁడైన ల♦క్ష్మణుఁడు మరలి
కరము లొగ్గి మహీపతిఁ ♦ గాంచి పలికె. ౧౦   2536

క. ద్వారమ్మున లేఁ డొక్కఁడు, పౌరుఁడునాఁ గరుణ తోఁపఁ ♦ బార్థివమణియా
శ్రీరాముఁడు లక్ష్మణుతో, నీరీతిం బలికె మరలి ♦ యేగుము శ్రద్ధన్. ౧౧

క. పరికింపుము కార్యార్థుల, సరిగా నీతిం దలంచి ♦ క్ష్మాస్థలి నేలన్
బరికింపరా దధర్మము, ధర నెందే రాజభీతిఁ ♦ దత్పరిజనముల్. ౧౨   2538

క. పరిపాలింతురు చక్కఁగ, శరములనే విడువ నవ్వి ♦ శత్రునికరమున్
మరణము నొందించి ప్రజో,త్కరమును గాపాడునట్లు♦గా గురుబాహూ!.

క. మనుజులఁ గావఁగఁ బూనుము, చని మరలం గాంచి రమ్ము ♦ చక్కఁగ ననఁగా
విని సౌమిత్రియు మరలన్, జని ద్వారప్రాంతమందు ♦ శ్వానముఁ గనియెన్.

క. కని యద్ది మరల మరలం, దనుఁ గొట్టినరీతి నేడ్వ ♦ దయమెయిఁ జేరం
జని వీర్యవంతుఁ డాతం, డనియెను శ్వానంబ! యేల? ♦ యాక్రోశింపన్. ౧౫

క. నను నమ్మి చెప్పుమా నీ, మనమునఁ గలదుఃఖ మనిన ♦ మానితవృత్తిం
దనరారు లక్ష్మణుం గని, శునకం బిట్లనియె నుడులు ♦ చోద్యం బెడఁగన్. ౧౬

తే. [1]సర్వభూతశరణ్యుఁడై ♦ సాధ్వసంబు
నిడెడుకార్యంబుఁ జేయక ♦ కడఁగి యభయ
దాతయగు రామచంద్రుని♦దాపునందె
తెలుపుకొన నుత్సహించెదఁ ♦ దేటపడఁగ. ౧౭   2543

చ. అనుటయు రాఘవుం గనఁగ ♦ నాతఁడు లోపలఁ జొచ్చి మంగళం
బునఁ దగు కొల్వుకూటమునఁ ♦ బొల్చెడు భూపతి కద్ది చెప్పిన
ట్లనువుగఁ జెప్పి రామవిభు♦నానతి ద్వారముచెంతఁ జేరి యి
ట్లనియెను, శ్వానమా! నృపతి♦యాజ్ఞను రమ్మిఁక లోనికిన్ వడిన్. ౧౮

క. తెలుపందగు విషయంబును, దెలుపుకొనన్ వచ్చు భూప♦తిప్రవరునితోఁ
గొలువున నా విని లక్ష్మణు,పలుకుల నిట్లనియెఁ గుక్క ♦ భవ్యపథమునన్.

తే. [2]దేవభవనంబు నృపతిమం♦దిరము విప్రు
నిల్లు నివ్వానియందు వ♦హ్నియు మహేంద్రుఁ

---

1 భయేష్వభయదాత్రే చ తస్మై వక్తుం సముత్సహే-అనిమూ. 2 దేవాగారే నృపాగారే ద్విజవేశ్మసు వై తథా, వహ్ని శ్శతక్రతు శ్చైవ సూర్యో వాయుశ్చ తిష్ఠతి, నాత్ర యోగ్యా స్తు సౌమిత్రే యోనీనా మధమా వయమ్-అనిమూ.

పర్క. వాయువు లుందు ర♦క్షాట నీచ
జాతినగు నేను లక్ష్మణా! ♦ చనదు చొరఁగ. ౨౦౪ 2546
క. నరపతియనఁగా ధర్మ,స్వరూపుఁడే యనఁగను గాదె? ♦ సత్యవచనుఁడై
దురమున సమర్థుఁడై భూ, భరతుండై నీతివిదుఁడు ♦ దాంతుఁడు నగుచున్.
సీ. షాడ్గుణ్యపనమును ♦ జక్కఁగా నెఱుఁగుచు సర్వజ్ఞుఁడై మఱి ♦ సర్వదర్శి[యుఁ
యగుచు రంజిలఁజేయు♦ప్రవ్వారలందాద్యుఁడగుచు రాముఁడుపాల్పు♦నతఁడెపో
డాతఁడె మృత్యువౌ ♦ నతఁడెకుబేరుఁడౌ, తండెయముఁడునిం♦ద్రాగ్ను లతఁడె
నరుణాద్యు లాతఁడే ♦ భాసుర తేజుఁడౌ గావున లక్ష్మణా! ♦ నీవె పోయి
ఆ. విన్నవింపు మతఁడు ♦ విభుఁ డోట నాతని, యాజ్ఞ లేక చొరఁగ♦ననువుపడదు
దీనజనులఁ బ్రోచు♦ తెఱఁ గాతఁ డెఱుఁగును, గానఁ దెలుపవయ్య!♦కమ్ర తేజ!.
చ. అన విని లక్ష్మణుండును మ♦హాద్యుతి గావునఁ గొల్వుకూటముం
గనఁ జని విన్నవించె నిటు ♦ క్ష్మాపరిపాలక! మాతృచిత్తమో
దనియతివర్ధనా! భవదు♦దారతరాజ్ఞను నేను దెల్ప నా
శునకము ద్వారమందె మిముఁ ♦ జూడఁగ నున్నది కార్యసిద్ధికై. ౨౭ 2549
క. అన విని శ్రీరాముం డి, ట్లనియెం గార్యంబు దెలుప ♦ సరుదెంచిన యా
శునకము శీఘ్రంబు గ రప్పుమమా! చెంత కిప్పు ♦ డతిహర్షమునన్. ౨౮

అధికపాఠము, ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

—శునకము శ్రీరామునితోఁ దనవృత్తాంతమును జెప్పుకొనుట.—

క. ధరణీశునియానతి విని, త్వరఁగాఁ జని లక్ష్మణుండు ♦ శ్వానముఁ బిలువం
బరుగిడుచు వచ్చె నది శ్రీ,వరునకు సద్దానిఁ జూపె ♦ వచ్చె నటంచున్. ౧
చ కనుఁగొని శ్వాన మాద్యృతిని ♦ గ్రక్కునఁ బల్కె వివక్షితార్థమున్
మనమున భీతిలేక యొక♦మాటయుఁ దాఁపక చెప్పుకొమ్మటం
చన విని రామభూపతికి ♦ నాత్మశిరంబును భిన్నమైనదా
నిని వడిఁ జూపి యిట్లనియె ♦ నీవు ప్రభుండవు కర్త వన్నిటన్. 3 2552
క. భూతములం బాలింపఁగ, నేతఱి నేఁ దప్పుచేయ ♦ నెఱిఁగి విధిహితం
బై తగు శిక్ష నొసర్పఁగ, భూతలపతి నీవ తగుదు♦పో సత్యముగన్. ౪
క. జనములు నిద్రించుతఱిన్, జనపతి మేల్కొనియె వారి ♦ సంరక్షించున్
వినుతంబగు నీతిని గాచును ధర్మము చెడకయుండ ♦ క్షోణీశ్వరుఁడే. ౫
చ. నరపతి ప్రోవకుండిన జ♦నంబులు చత్తురు వేగ కావునన్
ధరణివిభుండె కర్త నత♦త ప్రియపాలకుఁడైన తండ్రియా

నరయఁగఁ గాలమా యుగము ♦ నాతఁడెయా జగ మెల్ల నాతఁడే
నరిగ ధరింప ధర్మమునఁ ♦ జాలును దాననె యెల్లమానవుల్. ౬ 2555

క. ॰రివృద్ధి నొందుదురు నూ!, చరాచరంబైన యిట్టి ♦ జగ మెల్లను దా
ధరియించుఁ గాన ధర్మమె, పరమంబగు శత్రురాజి ♦ పరుగిడు దానన్. ౭

క. మనుజుల రంజిలఁ జేయుచు, జనపతి ధర్మంబు గావఁ ♦ జను నందుననే
తనరును ధర్మంబని సజ్జను లాడిరి గాన నితఁడె ♦ సకలాధిపుఁడా. ౮ 2557

తే. పరమధర్మం బితండె స♦త్ఫలముఁ గంటి
ధర్మమునఁ బొందరానిది ♦ తలఁప లేదు
ధరణినంచుఁ దలంచెద ♦ దానదయలు
సజ్జనుల పూజ వ్యవహార♦సరణి యందు. ౯ 2558

క. అకుటిలభావము నొందుట, సకలక్షత్రియుల కెన్న ♦ శాశ్వతధర్మం
బిఁక రాముఁడె గురుధర్మముఁ, బ్రకటగతిం గాచుచుంటఁ ♦ బరికించితిఁగా.

సీ. రామచంద్రా! పర♦రాజభయంకరా! సువ్రతా! నీవె యీ♦క్షోణిఁ గల్గు
నట్టిప్రమాణంబు♦లందుఁ బ్రమాణభూతుఁడవు నీధర్మంబు ♦ తోఁచె నాకు
సజ్జనాచరితమై ♦ సతతంబు వెలయుట; ధర్మములకు నీవె ♦ ధామ మరయ
సద్గుణమ్ముల కీవు ♦ సాగరోపముఁడవు తెలివియే లేని నేఁ ♦ దెలిసినట్లు

తే. పలుకఁ జొచ్చితి నేమేమొ ♦ పరమభక్తి
శిరసు వంచి నమస్కరిం♦చెదను నీకుఁ
గోప మొందకు మీలాగు ♦ కుక్క పల్కె
నంచుఁ బలికెడు దానివా♦క్యముల వినుచు. ౧౨ 2560

చ. క్షితిపతి పల్కె నేమిపని ♦ చేయఁగనౌ వడిఁ బల్కు నమ్మకం
బు తగును నీకు నాఁగ విని ♦ భూపతితో నిటు పల్కెఁ గుక్క; భూ
పతివర! ధర్మయుక్తిగనె ♦ పాలన మొప్పఁగఁ జేయు దీవు సం
తతమును ధర్మముం దెలియఁ ♦ దద్దయుమోదము నొందు దర్శిలిన్. ౧౪

క. శరణమె ధర్మంబని నీ, వరయుదు వద్దాన భయము ♦ లన్నియుఁ దొలఁగున్
ధరణీశ! మనవిచేసెద, జరగినకృత్యంబు వినుము ♦ చక్కఁగ నింకన్. ౧౫

చ. కలఁ డొకభిక్షు వాఘునుఁడు ♦ త్ర్యాసురగేహమునన్ వసించు ని
ష్ఠుల సకలార్థసిద్ధులను ♦ బొందిన యాయతి యొక్కఁడేని త
ప్పొలయని నన్నుఁ గొట్టె నిదె ♦ యుత్తము నస్తకమందు; హేతువే
కలుగదు దాని కారయఁగ ♦ గాఢతరంబుగ నేఁచె నన్నిటన్. ౧౬ 2563

చ. అన విని ద్వారపాలకుని ♦ నప్పుడె పంపి రఘూద్వహుండు భి
క్షుని సకలార్థకోవిదుని ♦ క్షోణిసురేజ్యుని బిల్వఁ బంచె; నం

త నతఁడు తీవ్రతేజుఁడు ఘ♦నద్యుతి రామునిఁ గాంచి భూపతీ!
యనఘ! ననుఁ జనభాస్థలికి ♦ నాదృతిఁ బిల్వఁగఁబంచినాఁడుగా. ౧౮ 2564
క. పని యేమొ తెల్పుఁ డన విని, జనపతి యాభిక్షువుఁ గని ♦ చక్కని ప్రీతిం
గనఁబఱచి పల్కె; భూసుర!, శునకముఁ బ్రహరించి తేల?♦చోద్యము గాదే.
తే. ఏమి యపకృతి నీకు నీ♦యిది యొనర్చె
నంశమునఁ గొట్టఁ దగినట్లు; ♦ దారుణముగు
క్రోధమే ప్రాణహారమగుఁ ♦ గ్రోధ మెన్న
మిత్రముగఁ గానఁబడెడు న♦మిత్ర మగును. ౨౦౪ 2566
సీ. అతితీక్ష్ణమగు ఖడ్గ ♦ మనఁ గ్రోధమే నుమీ సకలంబు ముృచ్ఛిలఁ♦జాలుఁగ్రోధ
మరయఁ దపంబులు ♦ యజ్ఞదానంబులు భక్తిఁ జేసిన నవ్వి ♦ భస్మములగుఁ
గ్రోధంబునం గానఁ ♦ గ్రోధంబు విడనాఁడఁగాఁదగు నింద్రియ♦గణము చాల
దుష్టమౌ నదియును ♦ దొందఱగాఁ బోఁజు నశ్వమ్ములట్లు ధై♦ర్యమునవరుఁడు
తే. తాను సారథికృత్యంబుఁ ♦ దగను జేయ,నింద్రియములకుఁ గన్పడు♦నెట్టివస్తు
వద్దికని పెట్టి మెలఁకువ ♦ నవని దేవ!,మనసుచే వాక్కునం గర్మ♦మునను దృష్టి.
క. కనిపెట్టి చక్క నడుపం, జనునతనికి శ్రేయ మబ్బు ♦ శత్రువు కనరాఁ
డనుమానింపంబగు దా,నినిఁ గాంచఁగ లేఁడు ధరణి ♦ నిర్జరవర్యా!.౨౮ 2568
తే. క్రోధదారుణఖడ్గంబుఁ ♦ గొనఁగ రాదు
కరమునం దాల్ప వధియించు ♦ గనఁబడినది
యెల్ల దురనుష్ఠితంబగు ♦ నెవనిచిత్త
మంతకంటె విరోధి యీ♦యవని లేఁడు. ౨౯ 2569
క. మనుజుఁడు వినీతవినయుం, డనఁబరఁగినఁ బ్రకృతి యతని ♦ నాకర్షించుఁ
విను మాచ్ఛాదించినఁ బ్రకృతిని నది కార్యంబులందుఁ ♦ దేఁకువ నొందుఁ.
తే. మార్పు నొందదు దాఁచిన♦మాత్రమునను
యని రఘూద్వహుఁ డాడిన ♦ మనుజులకును
గష్టమిడు కర్మములఁ జేయఁ ♦ గడఁగని పతి
పలుకు లాలించి యీద్విజ♦ప్రవరుఁ డించి. ౨౬౪ 2571
క. రామునితో నిట్లనియెఁ, భూమీశా! కోపకలిత♦బుద్ధిని నేనే
యీమాడ్కిఁ గొట్టితిని విను, మోమాన్యా! కారణంబు♦నొగి నెఱిఁగింతుఁ.
సీ. భిక్షార్థ మిప్పుట ♦ వీథులఁ దిరుగుచు నుంటినే సత్తఱి ♦ నొక్కభిక్షు
మేని నా కొదవద♦యెర్యాను వీథినిలుచున్న యీశ్వానమునుగాంచి♦యేగుమవల
నంటిని స్వేచ్ఛగా ♦ నరుగుచు నీతుక్క దారి కడ్డంబుగాఁ ♦ దాను నిలిచి
యుండె నాఁకలిగొని ♦ యుండినవాఁడను గానఁ గ్రోధంబున ♦ నేను దీని
తే. గొట్టినాఁడను రాజేంద్ర! ♦ క్రూరకర్మ
మిద్ది యపరాధి నేఁ గాన ♦ నెంచి శిక్ష

నాకు విధియింపుమా దండ♦నమును బొంది
నరకభయము త్రిఁ గందు భూ♦నాథచంద్ర!. ౩౦౪ 2573

చ. అన విని యాసభం గలుగు♦నట్టి మహాత్ముల నేమి పాచిత్రం
బని రఘురాముఁ డాదృతిని ♦ నందఱఁ బ్రశ్న మొనర్చి యెట్టిదం
డన మిపు డీయఁగాఁ దగు మ♦నంబున నెన్నుఁడి యర్హ శిక్ష చే
సినఁ బ్రజ లెల్ల రక్షితులు ♦ చెచ్చెఱఁ బల్కుఁడటన్న నాసభన్. ౩౨ 2574

ఆ. అంగిరసుఁడు, కుత్సుఁ, ♦ డాభృగుకాశ్యపు, లవ్వసిష్ఠుఁ డింక ♦ నర్హధర్మ
పాఠకులగు మంత్రి♦వర్యులు పౌరులు, నింకఁ గలుగు పండి♦తేంద్రు లెల్ల.

చ. మనమున నెంచి యెంచి పలు♦మాఱులు చక్కఁగ నిశ్చయించి యి
ట్లనిరి వధింపఁగాఁ దగఁ డి♦లామరుఁ డంచు మహాత్ము లెల్లఁ జె
ప్పిన వినియుందు మేము పృథి♦వీవర! క్షత్రియధర్మ మిట్టులే
తనరును నాఁగ రాముఁ డిది ♦ తథ్యము గావున నెంచి పల్కుఁడీ!. ౩౮౪ 2576

క. అనినన్ మును లారసి యి,ట్లనిరి మహీపాలకుండె ♦ యర్హుఁడు దండిం
పను నీవు విశేషించియు, ఘనబుద్ధివి త్రిజగములకుఁ ♦ గర్తవు నీవే. ౩౫౪

క. అనువుగ దండింపను నీ, వనూనశక్తిం జెలంగు ♦ పరయంగ సనా
తనుఁడవు విష్ణువు నీవే, యని పలుకుచు నుండ శ్వాన ♦ మపు డిట్లనియెన్.

చ. ధరణిప! తృప్తి నొంది సత♦తంబును నాయెడఁ బ్రీతి నొందు దే?
వర మొకఁ డీయఁగా దగు ధ్రు♦వంబుగ నాకుఁ బ్రతిజ్ఞ చేసి తీ
వురుకరుణాఢ్య! యేమి వల♦యుం బని చెప్పుము దానిఁ దీర్తు నే
నరసి యటంచు దానికయి ♦ యాదృతి వేఁడగ నెంచితిం జుమీ!. ౩౭౪

*క. దేవాగారపతిత్వం, బీవిప్రున కిమ్ము చాలు ♦ నిదియే వరమా
భూవల్లభ! నాకు ననం,గా విని శ్రీరాఘవుండు ♦ త్ర్యాదివిజునకున్. ౩౮౪

సీ. కౌలాధిపత్యంబు ♦ కఠినశిక్షగఁ గోరి శునకంబు చెప్పిన♦చొప్పున నవు
డభిషేక మొనరించి ♦యావిప్రు గజమూర్ధమున నెక్కఁ జేసి చ♦క్కనివిధులను
బూజింపఁగా మంత్రి♦పుంగవు లాశ్చర్యకలితులై యిట్లని ♦ పలికి రవుడు
వర మిద్ది కుక్క కో♦ధరణీశ! యిచ్చితి రిది శాప మెల్లా న♦హీనతేజ!

తే. యనఁగ విని రామచంద్రుఁ డి♦ట్లనియె మనము
దీనికారణ మెఱుఁగము ♦ శ్వాన మెఱుఁగు
దాని నడిగెద నంచని ♦ తానె ప్రశ్న
మొప్పఁగాఁ జేయ, నిట్లని ♦ చెప్పె నదియు. ౪౨ 2581

క. నరవర! నేఁ గులపతినై, చిరకాలం బుంటి నచట ♦ శిష్టాన్నం బా
దరమునఁ దినుచున్ సురభూ,సురపూజలయందుఁ జాల ♦ శుభచిత్తుఁడనై. ౪౩

* ప్రయచ్ఛ బ్రాహ్మణ స్యాస్య కౌలపత్యం నరాధిప-అనిమా.

తే. ద్రవ్యమును బంచి పెట్టుచుఁ ♦ దగినరీతి, దేవతా ద్రవ్యరక్షణం ♦ బావిధమునఁ
గాచుచుఁ శీలవినయముల్ ♦ గ్రాలుచుండ, సర్వసత్త్వహితుండనై ♦ సంచరించి.

క. చిరకాలము గడపితి భూవర! యధమాధము మటంచుఁ ♦ బలుకం దగుదు
స్తరమైన యీ యవస్థను, గరము విచారమునఁ బొందఁ ♦ గల్గితి నిచటన్. ౪౪

సీ. నాపలెనే ద్విజ♦నాథుఁ డీతఁడు క్రోధసంయుతుం డచ్చటఁ ♦ జనఁగవలయు
నెవఁడు క్రోధం బూని ♦ యెవుడు నృశంసుఁడై యుపగతధర్ముఁడై ♦ యనుపలబ్ధ
విద్యుఁడై యుండు నా♦విప్రుండు పదునాల్గు జన్మంబులందు దు♦స్తరతరాఘ
కూపంబులం బడి ♦ కుందును గావునఁ గొలపత్యం బ దే♦కాలమందు

తే నిష్టపక్షుండునుజనుల ♦ కెల్ల నెవఁడు
నరకమునను సపుత్రబాం♦ధవయుతముగ
జనుగఁ గోరునో దేవతా♦యతనపతిగఁ
జేయఁదగు వానిఁ గకుత్స్థ! ♦ శ్రీరఘువర. ౪౭ 2585

క. ధేనువ్రాతంబులవలె, భూనిర్జరవిత్తమైనఁ ♦ బూనుపడఁగుఁ జూ
మ్మీ నేఁ జెప్పినయధికృతి;, భూనాథా! క్షితిసురస్వ♦ముల్ సురధనముల్. ౪౮

క. వనితాబాలద్రవ్యం,బు నెవ్వఁడేఁ దొంగిలింపఁ ♦ బూను నతఁడు మి
త్రనిచయయుతుఁడై నాశం,బును గను, సురభూసురస్వ♦ముల్ రఘునాథా!

క. పరికింపక కైకొను నా,నఁ దొందును వీచి యనెడు ♦ నరకంబును దు
స్తరమైనదాని; మది నే,సురభూసురవిత్తరాశి ♦ నులువని కొనఁగన్. ౪౯

క. తలఁచునో యాతఁడు ఘోరం, బగుభులోరంబైన నరక♦మందుం బడు; భూ
పలలామా! యనుశునకపుఁ,బలుకులు విని విస్మయమునఁ ♦ బార్థివపతియున్.

తే. నేత్రయుగ్మము వికసింప ♦ నెమ్మిఁ బొదలె
శ్వాన మారామచంద్రు నా♦జ్ఞను శిరంబు
నందుఁ దాలిచి తేజంబు ♦ గూరఁ జనియె
వచ్చినట్టులె; కుక్కయు ♦ వనముల గఁ. ౫౧ 2590

క. తన జాతిని స్మరియించును, జననము మాత్రముననే సపయా♦శంబుఁ గనుచుఁ గా
శిని నివసించెను బ్రాహ్మణము కొంతయు పాత్రయందుఁ ♦ బొగులొదవంగన్.

అధికపాఠము, రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - సర్గము.

గృధ్రోలూకోపాఖ్యానము.

క. తరువాత నొకవనంబున, నిరతసుఖం బబ్బుచోట ♦ నివసించె మనో
హరగృధ్రోలూకంబులు, ధరణీధరనికటమందుఁ ♦ దద్వన మలరన్. ౧ 2592

చ. తరునికరంబు రమ్యముగఁ ♦ దద్వనసీమ వెలుంగుచుండు దు
స్తరనది యొండు సంతతము ♦ చక్కఁగఁ బాఱుచునుండు సింహముల్
గురుతరభల్లుకంబులును ♦ గుంపులుగాఁ దగు వ్యాఘ్రసంతతుల్
కరము భయంకరంబులయి ♦ క్రాలుచునుండుఁ జెలంగుఁ బక్షులున్. ౩ 2593

చ. పికములు కూయఁ దుమ్మెదలు ♦ పెంపు దలిర్పఁగ ఝుంకృతుల్ మనో
జ్ఞకముగ సల్ప గూబయును ♦ జక్కనిగృధ్రము చాలవర్షముల్
సకలసుఖంబు లిచ్చుటకుఁ ♦ జాలిన యావనమందు నుండఁగా
నొకదినమందుఁ బాపమతి ♦ నొప్పెడు గృధ్రములూకసద్మమున్. ౪ 2594

చ. తనదని వాదులాడుటకుఁ ♦ దార్కొనె; నయ్యది పుండరీకలో
చనుఁ డఖిలేశ్వరుండు రఘు♦సత్తముఁ డయ్యెడనుండు నచ్చటం
జని యిది దేనిదో యనుచుఁ ♦ జక్కఁగఁ జెప్పుకొనంగ నాతఁ డొ
ప్పినగతిఁ దీర్చు నీతగవు ♦ వేగము పోవుద మంచు నత్తఱిన్. ౫ 2595

చ. మనముల నిశ్చయించుకొని ♦ మండెడుకోపము నీర్ష్యయుం దగన్
జని రఘురామచంద్రుఁ గని ♦ స్వాంతము లాకులతం గనంగ నా
తనిచరణారవిందములఁ ♦ దాఁకి నమస్కృతి సల్పి యోర్వలే
మిని నితరేతరంబు మది ♦ మించెడుక్రోధరసంబు పొంగఁగన్. ౬ 2596

క. నిలుచుండె; నంత గృధ్రము, పలికెన్ దేవాసురులకుఁ ♦ బతి వీవె ఖగం
బులమగు మాకుం జెప్పఁగ,వలెనే ప్రభు వీవె యనుచు ♦ వసుధానాథా!. ౭

క. గురుశుక్రులకంటె మతి,స్ఫురణంబున శ్రేష్ఠుఁడవుగ ♦ శోభిలుదువు నీ
వరయఁగ నెల్లరవగు నం,తరముల నెఱుఁగంగఁ జాలు ♦ దక్షుఁడవు సుమీ.

సీ. కాంతిచే శశిమించఁ♦గాఁ జాలుదువు నీవు సూర్యుచందంబునఁ ♦ జూడరాని
యట్టి తేజంబున ♦ నలరుచునుందువు గౌరవంబున హిమ♦క్ష్మాధరమున
కెనయగుదువు సంద్ర♦ముసు బోలుగాంభీర్యములకులోకేశుల♦యందు యముని
చందంబునం జండ♦శాసనుండవు నీవు శమమున నిలతోడ ♦ సముఁడ వరయ

ఆ. ననిలుసాటిచేయ ♦ నర్హుఁడ వతిజవ
మునను సత్వయోగ♦మున గురుఁడవు
యశముగల్గువాఁడ ♦ వతిదుర్జయుఁడ వీవె
విజయశాలి వగుచు ♦ వెలయు దీవు. ౧౦ 2599

క. అనుపమశాస్త్రాభిజ్ఞుఁడ, వనూనబలశాలి వీవ ♦ యగుదువు రామా!
మనవి యొనర్చెద దీనిన్, వినవలయు మహీమహేంద్ర! ♦ వినుతగుణాఢ్యా!.

చ. నిలయము నేను గట్టుకొన ♦ నిర్భయరీతి నులూక మిద్ది యి
మ్ముల గురుబాహువీర్యమున ♦ భూపవరా! హరియించె దాని నా

కలవియొ పోర నీవె యిపు ♦ డాలయుహ ర్తను శిక్ష చేయుమా
చెలఁగెడు సత్కృపాఘ్యుఁడవు ♦ చెప్పఁగ నేర నిఁకేమి యంచనన్. ౧౨ 2601

క. విని యిట్లనియె నులూకం, బనఘా! శశిసూర్యవజ్రి♦యమధనదులనుం
డి నరేశుఁడు పుట్టునుగా, మనుజత్వ మునుసుంతె దేవ♦మయుఁడ వగుదునా!.

క. నారాయణుఁడవు నీవనఁ,గా రాజిల్లుదువు చాలఁ♦గా సౌమ్యత నీ
చారుముఖంబునఁ జెప్పఁడు, నారయ సోమాంశభవుఁడ ♦ వౌటఁ దెలుపుచున్.

తే. కోప మొందఁగ దండింపఁ ♦ గూర్చి నీయుఁ
శాపభయముల మాన్పింపఁ ♦ బ్రభుఁడ వీవె
దాతనయి హర్తవగుచు ను♦ద్దామగోప్త
వగుచు నింద్రుఁడవయి నీవె ♦ యలరు దెవుడు. ౧౬ 2604

క. భూతవ్రాతంబు లనే, యోతత్త్వనిపనం గాంచ ♦ నెంచిన నిల నే
రీతిన్ శక్యముగాకయొ, భూతలనాథ! తేజమునను ♦ బోలుతు శుచి యనన్.

క. లోకము వెలుఁగఁ జేయుట, నాకసులా పువిధంబు ♦ నారయఁ గను దో
భూకాంత! ధనపతుల్యుఁడ, వో కను నధికుండవో మ♦హోన్నతిఁ గనఁగన్.

క. ధనపతి చెంతనె పద్మయుఁ, దనగున్ నీయందు సిరిన♦తంబును వెలయున్
ధనదుఁడు కోపంబున నొం,చ్చును గోపము లేక నీవు ♦ పోల్తు ధనదతన్. ౧౯

తే. సర్వభూతసముండవు ♦ స్థావరములు
చరములగుభూతముల్ నిన్ను ♦ సముఁడ వనుచుఁ
దలఁచు శత్రువునందు మి♦త్రులందయి నొక
విధముగా నీదుదృష్టియు ♦ వెలయుఁ జూమ్ము. ౧౯ 2608

సీ. ధర్మంబుచేత ని♦త్యంబు శాసింతువు వ్యవహారమందుఁ ద♦ప్పదు గద విధి
యొనవిప్పఁ గోపింతు ♦ మృత్యు వాతనివంకఁబడుగిడు చుండును♦ బార్థివేంద్ర!
కావున యముఁడనఁ♦గాఁ గీర్తి నొందుదు వమితవిక్రముఁడవే ♦ యాదు వీవు
మనుజశ్రే ష్ఠుడవది ♦ యను తేజ నీయందుఁ గరుణారసముఁ జూపఁ♦గాఁదగె నని

ఆ. పలుకవచ్చు; భూత♦ములయందు తృణమల్లి
యులరు దీవు శరణ ♦ మనఁగ లేక
దుర్బలుండు నగుచుఁ ♦ దోఁచుమానవునకు
బలము ప్రభువె కాఁడె ♦ లలితశీల!. ౨౨ 2609

క. నయనవిహీనున కీవే, నయనము గతి లేనియట్టి ♦ నరునకు గతినీ
వె యగుదు మా కెల్లను నుతి,నియుతా! నాథుండ వీవె ♦ నృపతివరేణ్యా!. ౨౩

చ. విను మిఁక నీవు నాదయిన ♦ విన్నప మో జనపాల! గృధ్ర మొ
ప్పనివిధి నాదుగేహమును ♦ బల్మిని జొచ్చిన దంతెకాక నా
కనిశము బాధఁ గూర్చెడి, మ♦హాగుణ! దేవమనుష్యులందు నీ
వె నియతశాస్త వౌదు వని ♦ యేమియుఁ బల్కకయున్న రాముఁడున్. ౨౪

క. విని దానివాక్యములు చ,య్యన మంత్రులఁ బిల్వఁబంచె ♦ నంత జయంతుం
డును ధృష్టియు సిద్ధార్థుం, డనుమంత్రియు విజయనాముఁ♦డగు సచివుండున్.

తే. ధర్మపాలుఁడు రాష్ట్రివ♦ర్ధనుఁ డశోకుఁ
డాసుమంత్రుండు ననువార ♦ లర్కవంశ
సత్తముండగు రాముని ♦ సచివు లతని
జనకునకుఁ గూడ వారలే ♦ సచివు లెపుడు. ౨౬ 2613

తే. నీతియుక్తులు గురుమతుల్ ♦ నిఖలశాస్త్ర
కోవిదులు ప్రీతియుక్తులు ♦ కులఘను లిల
మంత్రనయకోవిదులు గాన ♦ క్ష్మావరుండు
వారలను బిల్వఁబంచి పు♦ష్పకము నాత్మ. ౨౭ 2614

క. తలఁపఁగ నది రాఁగా వా,రలతో నద్దాని నెక్కి ♦ రయమునఁ జని కా
నలనున్న యానివాసము, సులువుగఁ గని వాని నడిగె ♦ సుస్మిత మొప్పన్. ౨౮

తే. గృధ్రమా! యీగృహంబు నీ ♦ వెన్నియేండ్ల
క్రిందటం గట్టితివి శంక ♦ డెందమందుఁ
గల్గకుండ వచింపుమా ♦ కారణంబు
నెఱుఁగుదేఁ దత్త్వముగ నంచు ♦ నృపుఁడు పలుక. ౩౦ 2616

క. విని గ్రద్ధ యిట్లు పలికెన్, జననాథా! ధరణి మనుజ♦సంతతిజననం
బును గాంచి యాక్రమించిన, దినంబునుండియె గృహంబి♦దియిచటనలరున్.

చ. అనిన నులూక మిట్లను గృ♦హం బిది పాదపసంఘశోభితా
వని తగె నద్ది యాదిగను ♦ భవ్యముగా నలరారు రాఘవా!
యన విని రాముఁ డాసభను ♦ నంతటఁ గాంచి నిజంబు గన్గొనన్
మనమున నెంచి యిట్లనియె ♦ మంజులవాఙ్మహిమంబు గన్పడన్. ౩౩ 2618

చ. *అనిశము వృద్ధు లుండని స♦దా సభ యెట్టులు? ధర్మమున్ వచిం
పనియెడ వృద్ధు లౌదు రెటు? ♦ పావనసత్యవిహీనమైనచో
ననఁబడు నెట్లు ధర్మమని? ♦ యద్దియు వ్యాజము గల్గునట్లు చె
ప్పిన నది సత్య మెట్లగును? ♦ బృథ్విని గీర్తిని గాంచు నెవ్విధిన్?. ౩౪ 2619

తే. సభ్యు లెవ్వరు విషయంబుఁ ♦ జక్క నెఱిఁగి
యూరకుందురో తెలిసిన ♦ దొక్కయింత
యైనఁ బల్కక వారెల్ల ♦ ననృతవాదు
లనఁగఁ బరఁగుదు రని పెద్ద ♦ లనఁగ వినమె?. ౩౫ 2620

తే. విషయ మెఱుఁగఁగఁ బ్రశ్నించు♦విధ మెఱింగి
పల్కకుండునో క్రుధచేత ♦ భయముచేతఁ

* న సా సభా యత్ర న సంతి వృద్ధాః వృద్ధా న తే యే న వదంతి ధర్మమ్, నాఽసౌ ధర్మో యత్ర న సత్య మస్తి న తత్సత్యం యచ్ఛలే నానువిద్ధమ్-అనిమూ.

గామనంయుక్తిచేతనే ♦ గాని వరుణ
పాశబద్ధాత్ముఁడౌను దఁ♦ప్పక యతండు. ౩౬ 2621

క. ఒకవర్గము గడువంగా, నొకపాశము వదలఁ బూను♦చుండును గానన్
బ్రకటింపవలయు సత్యము, వికలమతిన్ దాని నెప్డు ♦ వీడం జనునే. ౩౭

చ. అన విని రామచంద్రునకు ♦ నానచివుల్ బదు లిచ్చి రిట్టు లో
జనవర! న్యాయులోకము ని♦జంబు వచించెను గృధ్రవాక్యముం
గొనఁ దగ నంచుఁ దోఁచెడిని ♦ క్షోణివిభుండవు గాన నీవె తీ
ర్పునకుఁ బ్రమాణభూతుఁడవు ♦ భూపతియే గతియండ్రు పండితుల్ ౩౮

క. రాజాశ్రయులే ప్రజలయి, యాజగతిన్ వెలయుచుంద్రు ♦ నృపుఁడె స్థిరతర
భ్రాజితధర్మము నరపతి, యేజనులకు దండనంబు ♦ నిడునో వారల్. ౩౯

క. యమపాశముక్తులై పురు, సమసంపనులై యాచు నీచ♦సరణికిఁ జనకే
ప్రమదము నొందుదురని యెఱు, గ సమాత్యసూక్తులనువినుచు♦నా రాముఁడనున్.

చ. వినుఁడు పురాణసంతతిని ♦ విస్తృతమై తగు సర్గమేను జ
న్మనిగతిఁ దెల్పువాఁడ; హిమ♦శాంతుఁడు సూర్యుఁడు తారకోత్కరం
బును ధరణీధరంబులును ♦ బొల్పగునట్టి వనంబులున్ గడుం
గనఁబడ నొప్పునంబరము ♦ గంధమహాజలపూర్ణమూ తతిన్. ౪౧ 2626

క. చర మన సచరం బసఁగాఁ, బరఁగెడు త్రైలోక్య మబ్ధి♦పయమున మునుఁగన్
గిరివరమగు మేరువునాఁ, బురుషుం డొకఁ డొప్పె నప్పు ♦ పోలుచురుచులచేన్.

క. తొలుదొలుత లక్ష్మితో నీ, యిల విష్ణువుజఠరమందె ♦ యింపుగ నడఁగెన్
సలిలరుహాక్షుం డాధర, విలాసమున సంగ్రహించి ♦ విపులాంబుధినిన్. ౪౩

తే. చొచ్చి నిద్రించెఁ జిరకాల♦మిచ్చ వచ్చి, నట్లు భూతాత్ముఁడగు దేవుఁ ♦ డతఁడె యిట్లు
విష్ణుమూర్తి నిద్రింపంగ ♦ వేధయతని, జఠరమును జొచ్చె నంతనా♦సరణియడఁగె.

సీ. మార్గంబు లేకుంట ♦ మది నెఱింగియు బ్రహ్మ యోగపరుండుగా♦నొప్పి యంత
విష్ణునాభిని హేమ♦విమలాబ్జముఖయింపఁ దన్మార్గమున విధి ♦ తా వెలువడి
యోగియై ప్రభువయి♦యురుతేజమునఁ బొల్చి సృష్టి చేయఁగ మది♦నిచ్ఛయించి
పృథ్విని వాయువు ♦ వెలయించి భూరుహవ్రాతంబుతోఁ గూడఁ ♦ బర్వతముల

తే. ధరణిఁ బుట్టించి వానియం♦తరములందుఁ
బ్రజల సర్వంబులను జరా♦యుజములఁ గుతి
యండజంబుల సృజియించె ♦ సతుబసనము
కలిమిచేతఁ జమత్కృతి ♦ వెలయు రీతి ౪౫ 2630

క. ఆతనికర్ణమలంబుల, నాతఁతి మధుకైటభు లను♦నట్టి దనుతనూ
జాతులు గురువీర్యులు ఘో, రాతతదేహులును గల్గి ♦ రరిదుర్జయులై. ౪౬

క. దనుజులు వారు ప్రజేశునిఁ, గని క్రోధావిష్టులైరి ♦ కడుజవ మొప్పం
గను వారు బ్రహ్మమార్గ్కనఁ, గను బరుగిడి; రంతనార్చెఁ♦గమలభవుండుఙ్.
క. ఆరవ మది వికృతంబై, ఘోరంబై పరఁగె నట్టి ♦ కూయి వినుచునే
వా రిరువురు హరియొద్దకుఁ, జేరిరి మర్దింప బాహు♦చేష్టలు వెలయఙ్. ౫౦౺
క. హరి చక్రప్రహారణమున, మరణము నొందించె నప్డు ♦ మధుకైటభులఙ్
దరువాత వారిమేద, స్ఫురణంబున వెలయఁజేసె ♦ క్షోణిని నెల్లఙ్. ౫౧౺
తే. మరల శ్రీహరి లోకైక♦ధరణుఁ డంతఁ, జక్క శోధించి మేదినీ♦స్థలము నెల్ల
వృతసంపూర్ణమగునట్లు ♦ వెలయఁ జేసె, నోషధులుసర్వసస్యంబు♦లొక్కరీతి.
క. ధరణిని వేర్వేఱుగ నా,తరుణంబున నుద్భవించె ♦ దానవమేద
స్స్ఫురణంబున జనియించుటఁ, బరఁగెఙ్ మేదిని యనంగఁ♦బ్రథితయశమునఙ్.
క. కనుక నులూకగృహంబే, యని తోఁచెడు నాదుమదికి ♦ నరయుఁగ గృధ్రో
క్తినిఁ బట్టి తలఁచినఙ్ గృధ్రనికేతన మిద్ది కాదు ♦ తథ్య మ్మిదియా. ౫౪
క. కావున గ్రద్దకు దండన,మే వలయుఙ్ బాపబుద్ధి ♦ నిది పరగృహముఙ్
జేవం గైకొనియెను నొరు, జీవనహానిగను బీడఁ ♦ జేయు సతంబుఙ్. ౫౫
ఆ. దుర్వినీతమగుచుఁ ♦ దోఁచినరీతిగా, సంచరించు ననెడు ♦ సమయమందు
నంతరిక్షసీమ ♦ నావిర్భవించెఁ జక్కఁగను వార్త యొకటి ♦ కడుజవమున.
క. ధరణీశా! వధియింపకు, పరమతపోబలముచేత ♦ భాసిల్లు మునీ
శ్వరుశాపయుక్తిఁ గ్రాలెను, సరవఁ డీతండు తొలిజ♦ననమునఁ జుమ్మీ!.
క. గౌతమముని శాపంబున, నీతం డొగి దగ్ధుఁడయ్యె ♦ హితకాంక్షి యగుఙ్
సీతానాథా! శూరుం, డీతఁడు సత్యైకవాది♦యే యగుఁ జుమ్మీ. ౫౭౺
ఆ. బ్రహ్మదత్తుఁ డనఁగఁ ♦ బరఁగును బరిశుద్ధ
వర్తనుండు రామ ♦ బ్రాహ్మణుండు
మునుపు త్రోవఁ బోవు♦చును భోజనముఁ గోరి
యితనియిల్లు చేరి ♦ యిట్లు పలికె. ౫౮౺ 2642
క. శతవర్షంబులు చక్కఁగ, హితభుక్తిం గూర్పవలయు ♦ నృపసత్తమ! నా
క్షితిపతి పాద్యం బర్ఘ్యం, బతనికి భక్తిని నొసంగి ♦ యాదర మొప్పఙ్.౫౯౺
చ. మనమున కింపుఁ గూర్పఁదగు ♦ మాంసము నాదినభుక్తికై ముదం
బును గలిగించుసంచు ముని♦ముఖ్యునకుఙ్ సమకూర్చె; నంత నా
మునిపతి క్రుద్ధుఁడై యపుడె ♦ భూపతి కార్తిదశాప మిచ్చె; నం
త నతఁడు బ్రాహ్మణోత్తముని ♦ దారుణచిత్తునిఁ గాంచి యిట్లనుఙ్. ౬౦౺
తే. వలదు వల దిట్టి శాపంబు ♦ బ్రహ్మహాని
ధర్మవేత్తవు తెలియక ♦ తప్పు చేసి

నాఁడ నయయుంచి సద్వ్రితా! ♦ నాకు శాప
మెపుడు తీరునో చెప్పుమా ♦ యింతె చాలు ౬౧ 2645
క. అనఘా! దారుణశాపం, బని చెప్పం దగును దీని ♦ నారసి మోక్షం
బును జెప్పుమా! మహాత్మా!, యన నజ్ఞానమునఁ జేసె ♦ నట్లని మునియున్.
చ. మనమున నెంచి రాజుఁ గని ♦ క్ష్మాపతివంశకులంబునందుఁ దా
జననము నొందు రాముఁ డను ♦ నద్భుత మొప్పు మహాత్ముఁ డర్ణవం
శనిధిని బ్రోవఁగాఁ దగిన ♦ శౌర్యఘనుండును బుండరీకలో
చనుఁడు మనోజ్ఞరూపగుణ♦శాలి యతండు స్పృశించు నెత్తఱిన్. ౬౩
తే. అవుడు నీపాపములు పాయు ♦ నట్టినమయ
మింకమీఁదట రాఁగల ♦ దెలమిఁ గనుడు
వంచు నాకాశవాణి యి♦ట్లలరఁ బలుక
రాముఁ డాగృధ్రము స్పృశించె ♦ రమ్యపాణి ౬౪ 2648
సీ. గృధ్రరూపము మాని ♦ క్షితిపతిరూపుఁడై భవ్యగంధానులే♦పనము లలర
దివ్యరూపంబునఁ ♦ దేజరిల్లుచుఁ గనకాంబరాభరణంబు ♦ లధికరుచుల
నొసఁగుచు నుండఁగా ♦ ననవృశమూర్తియై శ్రీరామచంద్రుని ♦ జేరి పలికె
రామచంద్రా! సుధ♦ర్మజ్ఞ! సాధుస్వాంత! నీప్రసాదంబున ♦ నెమ్మి నాకుఁ
తే. గలిగె ఘోరాకృతిం బగి♦విలయకారి, పరగ నమ్మ తోఁచు నీజన♦నమును బాయఁ
గల్గితిని శాపమోక్షంబు♦నిట్లఁ జేసి, తీవు సుఖమును గంటి నో♦యినకులేశ!.

అధికపాఠము, మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - సర్గము.

–ఀఀ శ్రీరామునికడకు మహాత్ములు చనుదెంచుట. ఀఀ–

క. జనపతియు లక్ష్మణుండును, మనమునఁ గల చింతతోడ ♦ మాటలఁ గాలం
బును బుచ్చఁగ వాసంతికీ, చనుదెంచెను రాత్రి యట్టి ♦ చాలసుఖదమై. ౧
క. శీతోష్ణము లధికముగా, నాతఱిఁ గల్గకయె యుండె ♦ నంతఁ బ్రభాతం
బాతతకర్మారంభము, ఖ్యాతము చనుదెంచె స్వచ్ఛ♦మై పావనమై. ౧౻ 2651
క. తొలిపగటికృత్యములు నిమ్ములఁ దీరిచి యారఘూత్త♦ముండు సభకుఁ బౌ
రుల కెల్ల దర్శనం బిడ, యలరింపన్ వచ్చి నట్టి♦యవసరమందున్. ౨ 2652
క. చనుదెంచి సుమిత్రుం డి, ట్లని పల్కెన్ ద్వారమందు ♦ నడ్డపఱుప ని
ల్చినవారు భార్గవచ్యవనుని ముందిడుకొనుచు సన్ము♦నులు రాజేంద్రా!. ౩౻
మ. నిను దర్శింపఁగఁ గోరి యాతురమునన్ ♦ నీచెంతకున్ బుద్ధి రీ
సను మాయల్ యమునాతరంగిణికిఁ జెం♦తం గాపురంబుండు వా
రని తోఁచెన్ ద్వరఁ బూనినా రనెడువా♦క్యంబుల్ చెవిన్ సోఁక ధ
ర్మనితాంతస్థిరుఁడైన రాముఁ డనియెన్ ♦ మానుల్ త్వరన్ రాఁదగున్. ౻

తే. భార్గవప్రముఖద్విజ♦వరులఁ ద్వరగఁ
బిలుచుకొని రమ్ము నా నతం♦డలగుచుఁ జని
ద్వారపాలుని కాజ్ఞను♦బలుక నతఁడు
శిరమునం దాల్చి యపుడు దో♦సిలిని బట్టి. ౬ 2655

సీ. ధర్మమూర్తులఁ దపో♦ధనులను మానుల రాముచెంతకును జే♦ర్పంగ వారు
స్వీయతేజంబునఁ♦జెలువారుచును శతసంఖ్యగా శ్రీరాము♦సభకుఁ బోయి
రామహోత్ములు సుతీ♦ర్థాంబుసత్కృతపూర్ణకలశముల్ రాజిల్లు♦కరము లొప్ప
ఫలముల వరమూల♦ములఁ గానుకఁగాఁ బెట్టి యాశీర్వదింపఁగా♦నారఘుపతి
తే. వాని గ్రహియించి ప్రీతిచే♦వఱలి వారి
కిట్లు వచియించె నోమహా♦ర్షిశులార!
యాసనము లివె మీకర్హ♦మై తనరెడుఁ
గూరుచుండుఁడు నాదగు♦కోర్కి దీర్ప. ౧౦౫ 2656

చ. అను రఘురామువాక్కుల మ♦హాదృతి మీఱఁగ నాలకించి యా
మునివరు లెల్ల హేమమణి♦భూషితమానిగణార్హపీఠరా
జిని దమిఁ గూరుచుండ రఘు♦శేఖరుఁ డట్లుపవిష్టుడైన యా
మునులను గాంచి హస్తములు♦మోడ్చి సుభక్తిని బల్కె నీవిధిన్. ౧౨౫

ఉ. మీ రరుదెంచినట్టి పని♦మేలుగఁ దెల్పుఁడు శంకలేక నేఁ
గోరికఁ జేయువాఁడఁ దమ♦కుం గల కార్యము లేను జేయువాం
ఛారతిఁ బూనియుందుఁ గద♦సంతత శర్మము మీకుఁ గూర్ప నే
నారయుచుందు రాజ్య మిది♦యంతయు నాదగు జీవితంబునున్. ౧౮ 2658

తే. మీకుఁగా వినియోగింతు♦మేదినీసు
రార్థమే గద? యీరాజ్య♦మరయ నృపుల
కలరు సత్యముగా దీని♦ననుమతింపుఁ
డనఁగ విని మంచి దిది మంచి♦దనుచుఁ బలికి. ౧౯ 2659

సీ. యమునాతటంబున♦నలరు నామునివరు లమితమోదంబున♦నాత్మవశ్య
లగుట నిట్లని పల్కి;♦రవనీశ! సర్వంబు మాకుఁ గల్గెను మఱి♦యేకడ నిటు
లుండదు రాజ్య మి♦ట్లాదవవు సుఖసంపదలు; బలశాలురౌ♦ధరణిపతులు
చాలమంది గతించి♦రోలిఁ గార్యపుగౌరవముఁ బట్టి యిట్టిశ♦పథము వారు
తే. చేసియున్నట్లువిన లేదు♦భూసురర్షి,గౌరవము పేర్మిఁ గారణం♦బౌరయకయె
ప్రతిన నీకీతిఁ జేసితి♦వతిశయముగు, శక్తిగలవాఁడ వగుట నో♦క్ష్మాపతీంద్ర!.

క. ఒనరింతు వెట్టికార్యం,బు నైన నేసంశయంబు♦బూనక పెనుభీ
తిని బొంది యున్న మముఁ జ,క్కనిరీతిం బ్రోవఁదగుదు♦గా శ్రీరామా!. ౧౨

అఱువదవ సర్గము సంపూర్ణము.

౬౧ - వ సర్గము.

చ్యవనుఁడు రామునకు లవణాసురుని వృత్తాంతమును దెల్పుట.

చ. అని మునులాడ నారఘుకులాగ్రణి యీకిటు భీతిఁ గల్గఁజే
సిన దని యేదొ తెల్పుఁడన శ్రీపతితుల్యుఁడు రామమూర్తి చె
ప్పిన విని భార్గవుం డనియెఁ బ్రీతి దగన్; వినుఁ డింతభీతి పు
ట్టినయల కారణంబును గడించి విచారము దేశ మొందఁ జే
సిన దగు హేతువుం దెలియఁ జెప్పెదఁ జక్కఁగ శ్రీరఘూత్తమా. ౨ 2662

చ. కృతయుగమందు మున్ను పృథివీశ్వర! దోర్బలశాలి లోలకున్
సుతుఁడయి జ్యేష్ఠుఁడై వెలసె నగారశిఖామణియౌ మధుండు సు
న్మతుఁడును జ్ఞానియై సుకాంతియై పరిరక్షకుఁడై చెలంగె దే
వతలు మహాత్ములం చతఁడు భక్తని ప్రీతిని నిల్పె వారిపై. ౪ 2663

చ. అనుపమవీర్యసంపదల నాతఁడు పొల్చియు ధర్మతత్పరుం
డను యశమొంది యీశ్వరుని నాత్మను నిల్పి శరత్తు లెన్నియో
చనునటు సాంద్రభక్తి దగ సాధుతపం బొనరించె; నాతపం
బునకును బ్రీతుఁడై పరశివుండును వచ్చి వరంబు లీయఁగన్. ౫ 2664

క. దనుజుని పైఁ గలమోహం,బున నద్భుతమౌ వరంబు భూతేశుఁ డొసం
గెను విను మది యెట్లనఁగాఁ, దన శూలమునుండి యొక యుదాత్తాయుధమున్.

క. జనియింపఁ జేసె శూలం, బన నదియున్ ఖ్యాతి నొందె నద్భుతవీర్యం
బును సాంద్రతేజముం దగఁ,గ నద్ది చెలువారె మహిమఁ గల్గు హరుండున్.

తే. అతని కద్దాని నిచ్చి యిట్లనియెఁ బ్రీతి
యలర, మత్ప్రీతికరమగు సత్యధర్మ
మిద్ది యొనరించితివి ధాత్రి నెసఁగె నతుల
మగుచు దీనికిఁ బ్రమదంబు నందినాఁడ. ౭ 2667

క. కనుమ్ శూల మొసంగెద, ననుత్తమంబౌచు నిద్ది యలరారెడు నో
దనుజవరా! త్రిదశుల వి,ప్రనికరముం గాంచి నీవు పగఁ బూనకుమీ. ౮

ఆ. ఎంతదాఁక నుండు నీరీతి నందాఁక, నీవశమున నుండు నీవరాయు
ధంబు తప్పదేని దానవ! యారీతి, నాశ మొందఁగలవు నామహాజ్ఞ. ౯

క. పరుఁ డెవఁడు గాని వినుము,జ్వరుఁడై యుద్ధంబు చేయ వచ్చునొ వానిం
బరిమార్చి శూల మది నీ,కరమున భాసిల్లఁగలదు క్రమ్మఱి దనుజా!. ౧౦

చ. అని యిటు లాపురాంతకుఁ డహార్యకృపన్ వర మీయ దానిఁ బొం
దినమధుదానవేశ్వరుఁడు దేవపతిం గని మ్రొక్కి భక్తిని
ట్లనియెను శూల మిద్దియె మదన్వయజాతుల కెల్ల వశ్యమై
తనర ననుగ్రహింపుఁడు సతంబును దేవవిభుండ వీవెకా? ౧౧ 2671

చ. అనుటయు భూతనాయకుఁడు ♦ హారిసుచిం దగుశంకరుండు లో
కనికరనాయకుం డనియెఁ ♦ గా దిటు మామకసత్కృపైకపా
త్రుని నినుఁ జిన్నపుచ్చుటయుఁ ♦ దోఁపదు యు_క్తమటంచుఁ గాన నీ
వనుకొనునట్లు గాక ఫల♦ముం నగఁ జేసెద నీదుకోరికల్. ౧౩౪ 2672

క. విను నీతనయున కొకనికె, యనూనశూలల మిది వశ్య♦మగు నని వైవం
గను జాలు; నీతనూజా,తునికరమున శూల మిద్ది ♦ తోఁచునో పెలుచన్. ౧౪౪

ఆ. అంతదనుక నాతఁ ♦ డఖిలభూతావధ్యుఁ,డై చరింపఁగల్గు ♦ ననిన మధుఁడు
వరము నిట్లు శంభు♦కరుణ నత్యద్భుత,మును గ్రహించి గేహ♦మునకు వచ్చి.

క. తనుకాంతి వెల్గఁజేయుచు, ననిశము సంతోషపరవ♦శాత్మం డగుచుం
డెను గుంభీనసి తత్సతి, యనూనసౌభాగ్యయు_క్త ♦ యగు రఘుభూపా! ౧౬౪

సీ. మాల్యవంతుండను♦మహితాత్మ పుత్త్రియా ననలయన్ భామిని♦యలరు నామె
విశ్వావసునిసతి ♦ విశ్వమంగళరూపఁ గుంభీనసిని గాంచెఁ ♦ గూఁతు నామె
రావణునకుఁ జెల్లె♦లై వన్నె కెక్కె నాపనిత నె మధువను♦వాఁడు లంక
నుండి రావణుఁ డింట ♦ నుండనితఱిఁ గొనిపోయె నాతరుణికిఁ ♦ బుట్టె దాను

తే. నాకృతిం దాల్చి వీర్యశౌ♦ర్యములు తనరఁ
బొల్చె లవణాహ్వయంబుతో ♦ భువనగర్హి
తాచరణమున దుర్బుద్ధి♦యై సతంబు
పాపకృత్యములను జేయఁ ♦ బాలుపడియె. ౧౭ 2676

చ. తనయుఁడు దుర్వినీతుఁడయి ♦ దారుణకృత్యము లొప్పఁ జేయఁగాఁ
గని పటుకోప మొందియు ని♦కామము శోకమునం దపించియుం
దనయుని నేమియుం బలుకఁ ♦ డా మది నెంచక యూరకుండె; నం
త నతఁడు రాజ్యముల్ వదలి ♦ దర్పకనాశకశూలహ_ర్తలన్. ౧౮ 2677

తే. సుతునకున్ దెల్పి కరమున♦శూలముండు, దనుక నేశత్రుబాధలు♦దాఁకవనుచు
వరము గలదని తెల్పి తా♦వరుణలోక,మున వసించెను;లవణుఁ డం♦త నిజశ_క్తి.

క. హరుశూలాయుధమహిమన్, గురుతరబలశాలి యయ్యుఁ ♦ గొంకక దుర్బు
ద్ధిరతుండై త్రిజగంబులఁ, బరితాపము నొందఁజేయఁ ♦ బల్కుఁ లిఁకేలా?.

క. తరుణులను విశేషించియె, పరితాపం బందఁజేయు ♦ బ్రహ్మామునుల నా
తురమొందఁ జేయునాతని, గరువము శూలంపుశ_క్తి ♦ గ్రాలు నిటువలెన్. ౨౧౪

క. అని తెల్పి వింటివి గదా?, మనుజో_త్తమ! లవణదనుజ♦మాట యిఁకన్ మా
కును దిక్కు నీవె పూర్వము, మునివరు లత్యార్తు లగుచు ♦ భూపాలకులన్.

క. శరణము వేఁడిరి వీరా!, ధరణీశుం డొక్కఁడైన ♦ దర్పంబున నా
సురవైరి బాధ మాన్పఁడు, వరునం బల్కినదిలేదు ♦ వరగుణసాంద్రా!. ౨౩

చ. సురరిపునాయకుం డగుచు ♦ శూరుఁడునై తగు రావణుండు సో

నరసుతబంధువాహనయు♦తంబుగ నీకగు శక్తిఁ గాంచలే
క రయమునన్ వ్యతిం గనియెఁ ♦ గాదె, మహాపురుషా! త్వదన్య నీ
ధరణిని రక్షకున్ భయద♦దానవహంతఁ గనంగ శక్యమే. ౨౮ 2683

తే. దనుజబాధల నోర్వంగఁ ♦ దరము గామి
వచ్చి...రము మి...ంత ♦ కిచ్చునదఁ
మమ్ముఁ గాపాడ...య్య భ♦యమ్ము వాపి
యనుచు మఱియును బల్కి రి♦ట్లనుచు మునులు. ౨౯ 2684

క. తెలిపితిమి సాధ్వనమ్మును, గలిగించిన కారణములఁ ♦ గావున నీ వి
మ్ములఁ గానఁ దగున మానులఁ, బొలియింపుము లవణదనుజ♦ముఖ్యుని దుష్టున్.

అఱువదిరొకటవ సర్గము సంపూర్ణము

---

౬౨ - వ సర్గము.

—రాముఁడు శత్రుఘ్నుని లవణాసురుం జంపి యారాజ్యమును బాలింపుమని చెప్పుట.—

చ. అన విని యామునీశ్వరుల ♦ నాదృతిఁ గాంచి రఘుప్రవీరుఁ డి
ట్లనియెను దోసిలొగ్గి లవ♦ణాసురుఁ డేమి భుజించుఁ జర్య యె
ట్లనువుగ నిశ్చయింప దగు ♦ నాయసురుం డెటు సంచరించు నా
విని మును లెల్ల నిట్లనిరి ♦ వృద్ధిని బొందినవానివార్తలున్. ౧౫ 2686

క. తెలుపం దలఁచుచు రామా!, పలుగాకి యతండు స్వేచ్ఛఁ♦బరఁగుచు సత్వం
బుల నెల్లఁ దినుచుఁ బ్రీతి ము,మ్మఁదిను నుంతయును శంక♦నుం బొందఁ డెదన్.

క. విను మాచారము రౌద్ర, మ్మనిశము మధువనమునందు ♦ నాతం డుండున్
జననాథ! పులులఁ బంచా,స్యనికరములఁ దినుఁ గల న♦హస్రంబులుగన్. ౩౫

సీ. మనుజులఁ జంపి చ♦క్కనిపాక మొనరించి భక్షించుచుండును ♦ బగలు రేయి
యుప్పు డెప్పుడు తొలుతు ♦ నలమటఁ బొందింప సత్వంబులం దిను ♦ సకలవిలయ
కాలంబునన్ భయం♦కరకాలుఁ డాస్యంబుఁ దెఱచినరీతి సం♦తృప్తిమీఱ
వదనంబుఁ దెఱచి యో♦వస్తువున్ వెనుఁ బ్రాం...చు నుండును ♦ మేదినీశ!

తే. యనఁగ విని ప్రీతియుక్తుఁడై ♦ యారఘుక్షి
తీశుఁ డిట్లను వధియింతు ♦ నెన్న సులువు
గాఁగ, భయ మొందకుఁడు ముని♦కాంతులార!
యని ప్రతిజ్ఞను జేసి య♦మ్మానుల ఘనుల. ౬౫ 2689

క. అనునయవాక్యంబులచే,తను దృప్తిం బొందఁ జేసి ♦ తనసోదరులన్
జనులను గని రఘునందనుఁ, డనియె నదెవ్వండు లవణు♦నని వధియించున్. ౭

తే. అతఁ డెవ్వనిపాలగు ♦ నతులదీర్ఘ,బాహువౌ భరతుండు దో♦ర్బలము పొదల

* లవణో వ్యాధే యథా-అనిమా.

నలరుశత్రుఘ్నుఁ డీయిర్వు ♦ రందు నెవ్వఁ
డతనిఁ బోలియించు ననవిని ♦ యాభరతుఁడు.

మ. దనుజుం జంపుదు నే మదంశ మతఁడా ♦ ధాత్రీశ్వరా! యంచుఁ జ
క్కని ధైర్యంబును శౌర్యముం బొదల ని♦క్కంబైనరీతిన్ వచిం
చిన శత్రుఘ్నుఁడు హేమపీఠగతుఁడై ♦ చేమోడ్పుతో లేచి యి
ట్లను ధీరుండయి పొల్చు నీతఁడు నయో♦ధ్యన్ ధర్మచిత్తంబునన్. ౧౦౪

క. వనములకు మీరు పోయిన, జనముల నలరించునట్టి♦చందంబున నే
లెనుగాన నీదు సేవను, మనమునఁ గలతాప మడఁచి ♦ మనుధర్మమునన్. ౧౧౪

క. పరిపాలించెను గావున, భరతుఁడు కృతకృత్యుఁడయ్యె ♦ బహుదుఃఖములన్
ధరణీశ! నిన్నుఁ దలఁచుచు, ధరణిన్ శయనించి మిగులఁ ♦ దాపం బందెన్.

క. నందిగ్రామమ్మున మును, కందములను మూలములను ♦ గాదిలిమోదం
బందినగతి భక్షించుచుఁ, గుందుచు నీరాక నతముఁ ♦ గోరి జటియునై.

తే. నారచీరలు ధరియించి ♦ కోరి నీదు
సేవ యొనరించె భరతుండు; ♦ సేవకుఁడను
నేను నుండఁగ మరల నీ♦మానితాత్ముఁ
బంపఁ గష్టములం బొందుఁ ♦ బార్థివేంద్ర! ౧౪౪ 2696

చ. అన విని రాఘవుం డనియె ♦ నట్లగు నో ప్రియసోదరా! మదా
జ్ఞను గొని కార్యసిద్ధిఁ గను ♦ చయ్యన నామధుదానవేంద్రుప
త్తనమున రాజ్యమేలు, మిదె ♦ దానికి ని న్నభిషిక్తుఁ జేసెదం
జను; భరతుండు నిచ్చటనె ♦ చక్కనిశర్మము లొందు చుండెడిన్. ౧౬౪

సీ. శూరుఁడ వౌదువు ♦ సొరిది విద్యావంతుఁడవు సమర్థుఁడవు క♦డంగి పోర
వలఁతివి; రాజ దె♦వ్వఁడు శత్రుఁబోలియించి మఱొకరాజునునిల్ప♦మదినిగొనక
యుండునో నరకంబు♦నొందునాతఁడు; గానఁ బాపనిశ్చయుఁడయి♦పరఁగులవణుఁ
జంపి యారాజ్యము ♦ నింపుగా ధర్మంబుఁ దప్పక పాలింపు ♦ ధైర్యమూని

ఆ. యుత్తరంబు దీని ♦ కొకరీతిఁ బల్కకు, *చిన్నవారు పెద్ద ♦ లన్నమాట
తప్పకుండవలయు ♦ నెప్పటి కని వసిష్ఠాదియుక్తిఁ జేసె ♦ నధిపు నతని. ౨౧

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

లవణాసురుం జంపు నుపాయము రాముఁడు శత్రుఘ్నునకుం దెల్పుట.

చ. అని యిటు రాఘవుండు ప్రియ♦మారఁగ రాజును దన్నుఁ జేయ నె
మ్మనమున సిగ్గు నొంది యను♦మానము నొందుచు వీర్యమొప్పు నా

---

* బాలేన పూర్వజస్యాజ్ఞా కర్తవ్యా నాత్ర సంశయః-అనిమూ.

యనఘుఁడు లక్ష్మణానుజుఁ డ♦హార్యబలుం డిటు పల్కె మెల్లఁగా
జననర యిం దధర్మము పొ♦సంగు నటంచును దోఁచె నిత్తఱిన్. ౧౪ 2699

తే. జ్యేష్ఠు లుండఁగ ధరణిఁ గ♦నిష్ఠులకును
రాజ్య మొసఁగెడి తెలియుం ♦ రాకయున్న;
దోమహాత్మక! మీయది ♦ యుగ్ర శాస
నము గదా? చేయఁదగియె యుం♦డెను నీవు. ౨౪ 2700

క. దురతిక్రమమై తగు నో, ధరణీశ్వర! శాసనంబు ♦ తావకముగదా?
పరవీరదర్పహరణా!, వసునన్ నీవంపఁగ వేడ ♦వారము వలనన్. ౩౪ 2701

క. వినియుంటి ధర్మపద్ధతి, జనవర! మధ్యముఁడుఁ డుండఁగుఁ ♦ జక్కఁగ లవణున్
జనదూమకుఁ జంపుదు నే, నని ననిమొన్ గాదె దాని ♦ నగునే? త్రోయన్.

సీ. బదులు పల్కితి నేని ♦ పరమదుర్గతి గల్గు శ్రేష్ఠుండు నీచెంతఁ ♦ జెప్పియుండ
దానికి బదులుగ ♦ నేనేమి పల్కుదుఁ బల్కిన దోష నాకుఁ ♦ బరమలోక
సంప్రాప్తి లేకుండుఁ ♦ దక్కినధర్మంబు గాకయె యుండు ని♦క్కముగ రామ!;
భరతుఁ డుండఁగ నేను ♦ బదు లాడక యిట్లు బలుకంగఁజాల మీ♦పరిసరమున

తే. పెద్దవాఁ డుండఁగా నేను ♦ చిన్నవాఁడ
నాట రాజ్యంబుఁ గొనఁజాల ♦ నఘము నొంది
శిక్షదానికిఁ దగినది ♦ చెందఁజాల
మానదా! రామచంద్ర! యో♦మ్మానతింద్ర!. ౭౪ 2703

చ. అనవరతంబు నీదయిన ♦ యానతిఁ దప్పక చేయువాఁడ నో
జనవర! మున్నిది త్తమయి ♦ చక్కనిధర్మము వీడఁ బోకుమం
చని మహితాత్ముఁడౌ తగు ప్రి♦యానుజుఁ డుద్ధతవైరిసూదనుం
డన విని రామచంద్రుఁ డతి♦హర్షము పొంగుచు నుండె నత్తఱిన్. ౯ 2704

క. భరతున్ లక్ష్మణుఁ గన్గొని, ధరణిన్ బూజ్యంగవలయుఁ ♦ దమ్ముని నభిషే
కరమాయుమహోత్సవముఁ కుఁ, బరికరములు నిపుడె కూర్ప♦వలయుం బ్రీతిన్. ౧౦

క. ఘనమవరేణ్యుని సోదరుఁ, బరదుర్గమము లవణరాజ్య♦పాలకుఁగా ని
త్తమణంబునఁ జేసెద మేఁ, బురోహితుని పౌరజనులఁ ♦బూజ్యులమతియున్.

సీ ఋత్విజులను విచా♦రించి కార్యము చేయ నేర్పరులైన మం♦త్రిప్రముఖులఁ
బిలుపింపుమా నేను ♦ బలికినరీతిగా నన రాజశాసన ♦ మాదలలను
ధరియించి లక్ష్మణ♦భరతులు తద్రీతిఁ జేసిరి పట్టాభి♦షేకవస్తు
వులతోఁ బురోధను ♦ నెలమి ముందిడుకొని రాజగేహంబును ♦ బ్రాహ్మణవరు

తే. లవుడు చొచ్చిరి భూపతు ♦ లాదటమున
వచ్చి రంత మహోత్సవం ♦ బచ్చటఁ గొన
సాగె శత్రుఘ్నునకు శాంత♦సాధుచిత్తు
నకును రాముండు పౌరగ♦ణంబు లలర. ౧౩ 2707

క. అంతట నభిషిక్తుండై, యెంతయు శత్రుఘ్నుఁ డలరె ♦ నినుచందమునన్
వింతగ సేంద్రక్రతుభు,క్సంతతిలో రాజ్య మొందు ♦ స్కందునిరీతిన్. ౧౭

క. పరహితకార్యరతుండౌ, ధరణీశుఁడు పిన్నతమ్ము ♦ దానవవిలస
ద్ధరకున్ బతిగాఁ జేయఁగఁ, బురజనులున్ వేదవిదులు ♦ భూసురవరులున్.

క. అలరిరి కౌసల్యసుమిత్రలు కైకయు నింకఁ గల్గు ♦ ధరణీశుని దా
రలు మంగళకరకృత్యం,బులఁ జేసిరి సౌధమందుఁ ♦ బొంగెడుకాంక్షన్. ౧౮

క. మును లాయమునాతీర,స్థనికేతను లున్నతమతి♦శాలురు లవణుం
డని సీల్గె ననుచుఁ బొగడిరి, జనపతి శత్రుఘ్నుఁ బతిగ ♦ శాసించుటచేన్. ౧౯

ఆ. పట్టభద్రుఁడైన ♦ పరహంత శత్రుఘ్ను, నంకసీమఁ జేర్చి ♦ యవనివిభుఁడు
తేజ మతనియందుఁ ♦ దృప్తిగ నించుచుఁ, బలికె నిట్లు మధుర♦భాషణముల.

క. పరపురనిబర్హణా! యీ,శర మతిదివ్యంబు నీ కొ♦సంగెద లవణున్
దురమున దీనం జంపుదు, వురుకీర్తినిఁ బొందఁజాలు ♦ దోరఘుపుత్రా!. ౨౦

చ. సురలును దానవుల్ మఱియు ♦ శూరశిఖామణులైన రాక్షసో
త్కరములుఁ విష్ణుమూర్తిఁ గనఁ♦గాఁ దగుశక్తిని గాంచలేదొ యీ
పరుఁడు స్వయంభువుండు మును ♦ పార్థివసత్తమ! క్షీరవార్ధివి
స్ఫురతరయోగనిద్రఁ గొని ♦ పొల్పుగఁ దా శయనించె నత్తఱిన్. ౨౧ 2714

క. భూతము లెవ్వియు విష్ణుని, నాతనిఁ గనఁజాలకుండె ♦ నతఁడు రిపుజన
వ్రాతభయంకరమూర్తిని, నాతఱి సృజియించె నీము♦హాశర మనఘా!. ౨౧½

క. దుష్టాత్ముల శిక్షింపఁగ, శిష్టులఁ బాలింప నెంచి ♦ శ్రీహరి కోపా
విష్టుండయి యీశరమును, సృష్టిచమత్కార మొప్ప ♦ సృజియించెఁ జుమీ!.

క. దనుజులు మధుకైటభు లో,జననాథకుమార! దనుజ♦సత్తములు తమం
తన *పెరుఁగ లోకములఁ జే,యను బూనినహరియు వారి ♦ నాగ్రహమొప్పన్.

క. శరమున దీనం జంపెను, సురవైరుల మధువునాఁగ ♦ శోభిల్లెడు భీ
కరమూర్తిని గైటభునిన్, మరణము నొందించి దీన ♦ మహితవిభూతిన్. ౨౩½

క. లోకంబుల నిర్మించెను, శ్రీకాంతుఁడు దీని, నేను ♦ సీతకొఱకుఁగా
నాకర్బురేంద్రు రావణు, భీకరబలశాలిఁ జంపు♦వేడుక ననిలోన్. ౨౪½ 2719

చ. శరమును దీని వైవఁగను ♦ స్వాంతమునం దలపోయలేదు; భీ
కరశర మిద్ది వైవఁగ జ♦గంబులు భీతిలు హానిఁ జెందునం
చరసియె మానినాఁడ, విన♦వయ్య! సహోదర! యీశ్వరుండు భూ
తరమణుఁ డంబికాపతి యు♦దారశరంబగు శూలవర్యమున్. ౨౫½ 2720

క. కర మర్థి నిచ్చెఁ గాదే, యరినాశకముంచుఁ బూర్వ ♦ మామధువునకున్
సురవైరి యతఁడు దానిని, గరువంబున నింట నునిచి♦కడుస్వేచ్ఛమెయిన్ ౨౬

* విష్ణుకామేన లోకాం స్త్రీన్-అనిమా.

తే. తిరుగుచుండును దానిని ♦ బరమభక్తిc
బూజచేయుచునుండును ♦ బొలుచుశక్తి
దానిc బూనకయే దిగ్వి♦తాన మెల్లc
దిరుగు ... హారకాంక్షియై ♦ దితిసుతుండు. ౨౭ 2722

చ. అని యొనరింపc బూని యెవc ♦ డైనను బిల్చినమాత్ర శూలముం
గొని మధుదానవుండు కడుc ♦ గ్రూరత వైరిని బూదిచేయుc; గా
వున నిట నీవు శూలమును ♦ బూనక యాతcడు పోయియున్న చో
ప్పును మది నెంచి ద్వారమునc ♦ బూనిక నిల్చి ధృతాయుధుండవై. ౨౮

క. దనుజుని బురిc జొరనీయక, యనిచేయుము గేహమునకు ♦ నాతcడు చొరకుం
డన నిల్చి పిలువ్వ యుద్ధం,బును జేయుcగ రమ్ము టంచుc ♦ బురుషవరేణ్యా!. ౨౯

క. అని చేయ నతcడు వచ్చును, దనుజ లవణాఖ్యుc జంపc♦గాc గల వనఘా!
వినుమా! వేఱొకరీతిని, దనుజుని జంపంగరా ద♦తcడవధ్యుc డగుటన్. ౩౦

తే. నేను జెప్పినయట్లుగా ♦ నీవు చేసి, తేని లవణాసురుండు దు♦ర్మాని చచ్చు;
శూలమునc వచ్చు బాధల♦చొప్పు దెల్పి, నాcడ లవణునిదగునాశ♦నమును దరిగ.

క. తెలిపితి [1]శ్రీమచ్ఛంకరుc, డలఘుతరంబైన శక్తి ♦ నలరును గాన
విలయకరంబగు నాతని, పలు కది చెల్లింపవలయుc ♦ బల్కుట లిc కేల?. ౩౨

అఱువదిమూcడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

—శత్రుఘ్నుcడు రామాజ్ఞ చే మునులం గూడి లవణాసురునిపట్టణమునకుc బోవుట.—

క. అని పల్కి పిన్నతమ్ముని, దనూరీతులను బొల్చు ♦ నాశిషముల చేc
దనుపుచు మఱియుం బల్కెను, దనుజా! నను గొనుము ముందు♦హారిరథములన్.

సీ. అవి ...ల్గువేలు నీ ♦ కమరు సాయంబుగ హాస్తివర్యములు స♦హస్రయుగము
పైనశతంబును ♦ బలసి వచ్చును వెంట నిలిచినతావుల ♦ నిఖిలవస్తు
వులతోడ ...ంగళ్లు ♦ వెలయుచునుండును, ...ట నర్తకులు వెంట ♦ నడచువారు
శస్త్రకాంచననియు♦తంబును వస్త్రముల్ వాహనంబులు ధన♦వ్రజముcగొనుచు

తే. నరుగుమా హృష్టపుష్టమై ♦ యతులబలము
వెంట నరుదెంచుc జక్కని ♦ విమలభావ
ణముల వారల ...లరింపు ♦ నరపతివర!
[2]వనమునందును ద్రవ్యముల్ ♦ గనcగ నగునె? ౫ 2729

క. వనితలు బాంధవు లుండిన, వనములలో నుండుతఱిని ♦ పరమిత్రులు భృ
త్యనికరములు నుండుదు రెం,తెన కావున వారిc దగువి♦ధంబునc గనుమీ.

---

1 శ్రీమత శ్రుతికంఠస్య కృత్యం హి గుంతి క్రమమ్-అనిమూ. 2 న హ్యర్థా స్తత్ర తిష్ఠంతి
నచ దారా న బాంధవాః-అనిమూ.

తే. హృష్టజనసంభృతంబయి ♦ యొనఁగు గొప్ప
బలముఁ గొనిపొమ్ము లవణుని♦వనము చొచ్చు
తరుణమున నీవె చాపంబు ♦ కరమునందుఁ
గ్రాలఁ జొరవయ్య! నిన్నటుఁ ♦ గాంచువారు. ౭ 2731

క. అని చేయు వచ్చునని తమ,మనములఁ దలపోయకుండు ♦ మాడ్కి నరుగుమా
దనుజుఁడు నినుఁ గని సంశయ,మును బొందకయుండవలయుఁ♦బూజ్యప్రతిభా!.

క. అనుమానింపక యాతఁడు, వనమున నుండంగఁ దాఁక ♦ వచ్చిన రిపుచే
తను దప్ప వేఱుమృత్యువు, గన రా దాతనికి శత్రు♦గణకాలయమా!. ౮౫

క. ఆతనిదర్శనమునకే, భూతలపతి పోవు నతఁడె ♦ పో లవణునిచే
నాతఁడిఁ జంపంబడు; నీ, వోతమ్ముఁడ! గ్రీష్మసమయ ♦ మొకవిధి నేగఁ౯. ౯

తే. వార్షికంబగు కాలంబు ♦ వచ్చుతఱిని, వానిఁ జంపుము తగినది ♦ యాను వాని
కద్ది; మానివరేణ్యుల ♦ నందఱిఁ గొని,నీదుసేనలు ముందుగాఁ♦బోఁదగు నిఁక.

సీ. గ్రీష్మకాలము భూరి♦రిపునాశకా! నుంత మిగిలి యుండంగ నీ ♦ వగణితబల
యుతుఁడవైమిగులఁబు♦ణ్యోదకంబులనొప్పుగంగనుదాఁటింపఁ♦గాఁదగుఁజుము;
బలముల జాహ్నవీ♦వరతటంబున నిల్పి జాగరూకుఁడవయి ♦ చాప మూని
సులభగతిం జని ♦ శూరత చెలువార నాతనిఁ బొలియింపు ♦ మనుచు రాముఁ

తే. డాజ్ఞ చేయంగ శత్రుఘ్నుఁ ♦ డాత్మబలము
లను దదీశులఁ బిలిపించి ♦ యనియె; ముందు
నిలువఁ దగునట్టి తావుల ♦ నెమకి యందు
బాధ యేరికి లేకుండ ♦ వలయు నిలువ. ౧౪ 2736

చ. అని యిటు లాజ్ఞ చేసి తన♦దా గురుసైన్యముఁ బోవఁ బంచి చ
క్కని విధి మీఱఁ దల్లులకు ♦ గాఢతరంబగు భక్తి మ్రొక్కి రా
మునకుఁ బ్రదక్షిణం బిడుచు ♦ మ్రొక్కి తదంఘ్రిలు నెత్తి సోఁకుచే
యనుపమభాగ్యమం చరసి ♦ యాజ్ఞను బొంది యరీంద్రకాలుఁడై. ౧౬

ఆ. భరతలక్ష్మణులకుఁ ♦ బ్రణమిల్లి దోసిలి, పట్టి యావసిష్ఠుఁ ♦ బరమమునిని
వేడ్కఁ జుట్టుఁ దిరిగి ♦ విధిహితవందన,ములు పొనర్చి వెడలె♦బలయుతుఁడయి.

చ. కరితురగాఢ్యమా బల మ♦ఖండతరంబగుదాని ముందుగా
నరుగ ననుజ్ఞ యిచ్చి తన♦యన్నపదంబులఁ గొల్చిపొంటె నా
దరమున మానముం గడపి ♦ తత్ప్రిహితాశిషముల్ గ్రహించి స
త్వరగతిఁ బొమ్మటంచు గుణ♦ధాముఁడు పల్కఁగఁ బోవ నెంచెఁ దాఁ౯. 2739

అఱువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - సర్గము.

—శత్రుఘ్నుఁడు వాల్మీకిమౌనిం గాంచుట.—

చ. బలముల నట్లు ముందుగనె ♦ పంపి పురంబున మానముండి దో
ర్బలముల రంగ నొక్కరుఁడె ♦ పార్థివచంద్రుని యాజ్ఞఁ బోయె; ని
ట్లలఘుగతిం ద్విరాత్రముల ♦ నంతరభాగమునన్ వసించి ని
ర్మలమయి పుణ్యసంభృతము ♦ రాజిలు వాల్మికియాశ్రమంబునన్. ౨
క. కనుఁగొని యు త్తముఁ బుణ్యాత్ముని నా వాల్మీకిఁ గాంచి ♦ తోరపుభక్తిన్
బ్రణతుల్ సల్పెను మునిముని, పనియెన్ భగవంత! మీమ♦హాశ్రమసీమన్.
క. నివసింపఁగోరెదను మా, నిని దేవుల కార్యమునకె ♦ నేఁ జనియెద; రే
వు నరుణపాలిత దిక్కున, కవితథజన మొప్పఁ బోదు ♦ నను పల్కులకున్. ౪
క మునివర్యుఁడు వాల్మీకియు, నంత ముని ముద మంది నవ్వి ♦ మహిమాఢ్యుండై
ఘనకీర్తి యలర వెలసెడు, జనపతికిన్ స్వాగతంబు ♦ సరగునఁ జెప్పెన్. ౫
సీ. రఘువంశజనితులౌ ♦ రాజులకిది స్వీయమైన యాశ్రమమగు ♦ మాననీయ!
యాసనంబిదె పాద్య♦మర్ఘ్యంబునిదె గొనుండంచు మౌనుండు పలికె ♦ శత్రుహరణ!
యన వాని గ్రహియించి♦ యనుపమ మూలంబుల ఫలముల భక్షించి♦పరమతృప్తి
నందె శత్రుఘ్నుఁడు; డ ♦ స్సామునిపూజకు సలరి యిట్లని పల్కె; ♦ నార్యవర్య!
ఆ. యాశ్రమంబు చెంత ♦ యజ్ఞసమృద్ధిచి
హ్నములు తోఁచుచున్న ♦ వవి యెవరివి?
తెలుపుమన్న సతని♦పలుకుల నాలించి
యిట్లు పలికె, వినుము ♦ హితగుణేశ!. ౬ 2744
క. మును పిది యొక రౌనసుఁడు జనకనరిపతిం జెలఁగెనొక్క ♦ సద్గుణా! మీ
కును బూర్వుండు సుదాసుం, డనుభూపతి యలరు, నతని ♦ కాత్మజుఁడొదవెన్.
ఆ. వీరసహుఁ డనంగ ♦ విఖ్యాతనామంబు, వాని కయ్యె; ధర్మ♦వర్తనుండు
వీర్యయుక్తుఁ డతఁడు ♦ విశదగతిన్ వేఁట, సలుపు నానఁ బూనె ♦ త్ర్యాపతిసుత!.
చ. వనమున నొక్కచో నెలమిఁ ♦ బన్నిలు వెట్టుచును మాటిమాటికిన్
దనుజయుగంబు స్వేచ్ఛమెయి ♦ దారుణరీతిఁ జరింపఁ గాంచె; నా
దనుజులు వ్యాఘ్రరూపులయి ♦ తద్వనసంస్థమృగవ్రజంబులన్
దినుచును దృప్తినిం గనక ♦ ద్రిమ్మరుచుండిరి భక్షణేచ్ఛచేన్. ౧౨ 2747
చ. ధరణిపుఁ డాసురారులను ♦ దారుణరూపులఁ గాంచి యామృగో
త్కరముల నెల్ల మ్రింగి మృగ♦కాంతవిహీనముగా వనంబుఁ జే
సిరి గద? యంచుఁ గ్రోధరతిఁ ♦ జెంది మహేషువు వారిఁ గూర్చి యొ
క్కరుని వధించి క్రోధమును ♦ గ్రన్నన వీడి విహీనఖేదుఁడై, ౧౩ 2748
క. దనుజశవంబును జూడఁగ, మనుజేంద్రుని సఖని దనుజ♦మర్దను గని యా

* విజ్యరో వికతావు క్షః-అనియు.

దనుజునిమిత్త్రుఁడు తాపం,బును మిక్కిలి పొంది పలికె ♦ భూపతితోడన్. ౧౫

క. వినవయ్య! యనపరాధుని, దనుజుని నామిత్త్రు నీవు ♦ దారుణబాణం
బున నేల చంపితివొ యఘ,మును జేసితి వేల? దాన ♦ భూపా! నీకున్. ౧౬

తే. చేయువాఁడఁ బ్రతిక్రియ ♦ నీయెడ నని
యుండె కనఁబడకుండె; నా♦యవనినాథుఁ
డాత్మపురి కేగెఁ జిరకాల ♦ మట్లు గడువ
తనయునకు రాజ్య మిచ్చి యు♦త్తమపదమును. ౧౭ 2751

క. కనఁగోరి యుండె; నీచెం,తనె యజ్ఞము చేయునాసఁ ♦ దాల్చె వసిష్ఠుం
డును నశ్వమేధమను క్రతు,వును దానిం గావ బుద్ధిఁ ♦ బూనెం బ్రీతిన్. ౧౮

క. చిరకాలము సాగెను న,ధ్వర మయ్యది పరమలక్ష్మి ♦ భాసుర మగుచున్
సురయజ్ఞతుల్యమై భూ,వరతనయా! యజ్ఞ మిట్లు ♦ వరుసఁ జెలంగన్. ౧౯

సీ. అధ్వరాంతమున నా♦యసురుఁడు తొలివైరమును దలంచుచు వసి♦ష్ఠునితనువునఁ
బొడసూపి యిట్లని ♦ నుడివె నీయజ్ఞంబు పూర్ణమౌ తరుణంబు ♦ నిర్ణయింప
నిదె వచ్చె మాంసయు♦క్తేష్టభోజన మిప్డు నాకుఁ గావలయు భూ♦నాథ! దాని
నిప్పింపు మెంతయు ♦ నెన్నకు మది నన బ్రహ్మరూపంబునఁ ♦ బరఁగు దనుజు

ఆ. వచన మాలకించి ♦ పలికె సంస్కారకు,శలము గొనుము విప్ర♦సత్తమ! యని
వంటచేయువానిఁ ♦ బరికించి సామిషం, బగు హవిష్య మితని ♦ కభిమతముగ.

క. మన మతితృప్తిం బొందం,గను వే సమకూర్పవలయు ♦ దుష్టాసురుఁడు మనం
బునఁ దృప్తి నొందఁ జాలదె, యన విని రాజేంద్రునాజ్ఞ ♦ నలజడి గనుచున్.

క. విని సూదుఁడు చిత్తమురీ,తిని చేసెద నంచు రాజు ♦ తెల్పినరీతిన్
జని వంట చేసె నంతట, దనుజుఁడు సూదాకృతిని ని♦తాంతము పొల్చెన్.

క. మనుజునిపలలము వంటక,మునఁ గూరిచి రాజుతోడ ♦ భూప! హవిష్యం
బును సామిషముగ స్వాదువు,గను జేసితిఁ దెచ్చినాఁడ ♦ దుష్టాసురుకొఱకై.

చ. అనుటయు భూధవుండు మద♦యంతియనంజను భార్యఁగూడి యా
మునిపతికిన్ వసిష్ఠునకు ♦ మూర్ఖుఁడు రక్కసుఁ డిట్లు చేసె నం
చును దలపోయఁ జాలమిని ♦ సొంపుగ దానిని నుంచె నందు నా
మనుజపలంబుఁ గాంచి ముని♦మండనుఁ డాగ్రహపూరితాత్ముఁడై. ౨౭ 2758

క. పలికెన్ రాజా! యీనర,పలలము నా కిడితి విట్టి ♦ పలలమె నీకుం
గలుగం గల దిఁక సంశయ,ములఁ బొందక దానిఁ దినఁగఁ ♦ బోలును నీకున్.

చ. అని శపియింప వీరసహుఁ ♦ డాగ్రహమూని మునిన్ శపింప జ
య్యన నుదకంబులన్ గొనియె ♦ హస్తమునం దది చూచి భార్య యా
తని వలదంచు నిల్పి ప్రభు♦తల్లజ! యియ్యది యొప్పునయ్య! యీ
జనపతిసత్కులంబునకు ♦ సన్ముని యాతఁడె తేఁడు చూడఁగన్. ౩౦ 2760

క. సురతుల్యతేజు నీతని, గురువును శపియింపఁ జన్న ♦ క్రోధముడుగ మీ
తరుణమున నంచుఁ బల్కినఁ, దరుణీమణిమాటల విని ♦ త్యక్తాగ్రహుఁడై. ౩౧

క. అనుపమకోపమయంబయి, ఘనతేజోబలయుతమయి ♦ క్రాలెడుతోయం
బును దాని ధర్మమతిన్నై, తన పాదములంత విడిచెఁ ♦ దజ్జలయుక్తిన్. ౩౨

క. చరణము లవి కల్మషతం, బరఁగెను తత్ప్రభృతి రాజ♦వర్యుఁడతఁడు ను
స్థిరకీర్తి క్రాంతనాముం, బరయం గల్మాషపాదుఁ ♦ డన వహియించెన్. ౩౩

క. ఇదియొ విన్నతంబయి, ధారణిఁ జెలువారె నంత ♦ దారయుతుండై
కోరికఁ బలుమఱు నతులిడి, ధారణిసురమౌనిఁ గాంచి ♦ తా వచియించెన్.

చ. మునిపతి వేద మౌని యొక♦మూర్ఖుఁడు మాయను బన్ని చెప్పినన్
వినితిని గాని నేఁ దలిసి ♦ విప్రశిరోమణి ... రతా! మహాత్మ! త
ప్పొనరుపలేదు నా నృపతి ♦ యొప్పుగఁ జెప్పెడుమాట నన్ని యా
దనుజుని దా వికారము ను ♦ దానవు పెంచి వచించె నీగతిన్. ౩౫ 2765

చ. గురువరేణ్య! రోషమును ♦ బూని వచించిన నాదువాక్యదే
వరసను వ్యర్థమై చనదు ♦ ద్వాదశవర్షము తేగినంత నీ
పరమతర్కై కశాపఫల♦పద్ధతి తాన శమించు నీకు నీ
వరము నొసంగినాఁడ గతి♦వార్తల నాత్మఁ దలంపకుండుమా. ౩౬ 2766

చ. అన విని శత్రుఘాలుఁడగు ♦ నానరపాలుఁడు మౌనిశాపమున్
బనిపడి యట్లు పొంది తను♦వాత స్వరాజ్యము పూర్వరీతిఁ బ
క్కనివిధిఁ బొంది తాఁ బ్రజల ♦ గాఢమునంబునఁ బ్రోచె; నాతఁడ
ట్లొనరిచినట్టి యజ్ఞమహి♦మోజ్జ్వలభూతల మద్ది రాఘవా!. ౩౭ 2767

ఆ. ఆశ్రమంబు చెంత ♦ నలరాగుచున్నది;, నీదు ప్రశ్నమునకు ♦ నే నదుత్త
రము నొసంగినాఁడ ♦ రఘుకులభూషణా!, యనిన మౌనివర్య ♦ ననుపమోక్తి.

క. విని పార్థివవర్యుని చ,క్కని గాథ నెఱింగి మౌని ♦ శాంతునితోడం
జని పర్ణశాలఁ జొచ్చెను, మనుకులభూషణుఁడు మ్రొక్కి ♦ మౌనీశునకున్.

అఱువదియయిదవ సర్గము సంపూర్ణము.

---

౬౬ - సర్గము.

—సీత కవలవులను కుమారులం గనినవార్త విని శత్రుఘ్నుఁ డానందించి పయనమగుట.—

క. ఏరాత్రి రాముతమ్ముఁడు, చేరెఁ దదాశ్రమముఁ బ్రీతి ♦ సీతయు వంశో
ద్ధారకపుత్త్రద్వయమును, నారాత్రియె కనియె మౌని ♦ హర్షము నొందన్. ౧

ఆ. అర్ధరాత్రసమయ♦మందు వాల్మీకికి, మౌనిబాలకు లేగి ♦ మంచివార్తఁ
జెప్పఁగోర్కి వచ్చి ♦ సీత పుత్త్రులఁ గాంచె, నని యెఱుంగఁ జెప్పి;రంతమునియు.

యమునతీరమందె ♦ యాతఁ డేనుదినంబు, లరిగి మౌనివరుల♦యాశ్రమముల.

క. నివసించెఁ బుణ్యకీర్తులు, సువిమలమానసులు వారు ♦ శుభ తేజులు భా
ర్గవముఖ్యు లతని మోదం, బవితథముగఁ బొందఁ బూజ ♦ లమరించి తమిన్.

ఆ. లలితకథలఁ జెప్పి ♦ యలరింపఁ గాంచనుఁ,డనెడు పేర నెగడు♦నా చ్యవనుఁడు
మొదలుగాఁ దెలంగు ♦ మునులతో రాత్రి, బహువినోదకథల♦వఱలిపుచ్చె.

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

బలరామనృపుఁడు మాంధాతను జంపినకథను చ్యవనుఁడు శత్రుఘ్నునకుం దెలుపుట.

సీ. పలురీతులగు సత్కథలఁ జెప్పఁగా రాత్రి గడచుచుండఁగ శత్రు♦కాలుఁడైన
రఘురామాంతు దనుజాంతకు గాతియా వఱుని బలముఁ దచ్చూలప్ర♦భావమువినఁ
గాంక్షించి చ్యవనునిఁ♦గాంచి ప్రశ్నించె; నా మహాయుధంబున నెవ్వ♦రంత మొంది
రెవ్వ రీశూలంబు ♦ నెఱుఁగక ద్వంద్వయుద్ధంబును జేసిరి ♦ దనుజుతోడ;

తే. ననఁగ మహాత్ము శత్రుఘ్నుఁ ♦ గని మహర్షి
భూరితేజుఁడు పలికె ని♦ప్పొల్కి లావణు
చరితముల లెక్కపెట్టఁగాఁ ♦ జాల నైన
వినుమ! యిక్ష్వాకువంశ్య శ్రీ♦విభుఁ డొకఁడు. ౩ 2784

క. దనుజుని మాంధాతని పొలిసెను, గన విన నది చింతఁగూర్చుఁ♦గ నృత రాయో
ధ్యను బలవంతుఁడు యువనా,శ్వనిశనయుఁడు మున్ను ప్రోచె ♦ శుభతరరీతిన్.

ఆ మూఁడు లోకములను ♦ భూరియశంబున, నించునతఁడు వీర్య ♦ మంచితమ్ముఁ
నుహితకీర్తి యట్లు♦మాంధాతృనకుఁ దగు, నతనిఁబోగడఁదరమె♦యజునకైన.

చ. ధరణి సమస్తభాగములఁ ♦ దాఁ బరిపాలనశక్తి మీఱ నా
నరవరుఁ డేలె; నంత నొక♦నాఁడు దివంబు జయింపఁ గోరి వే
యరుగ నొనర్చె యత్నముల ♦ నిర్జరకోటి యెల్లను నాలకించి ని
ర్జరులు శచీశుఁ డొందిరతి♦సాధ్వసముల్ మనముల్ చలింపఁగన్. ౭ 2787

క. సురలోకమ్ము జయింపఁగ, నరిగిన నృపసంఘ ♦ సద్ధాసనముల్
నిరుపమరాజ్యార్ధంబును, వరశక్తిం గొనుదు ననుచుఁ ♦ బ్రతిన యొనర్చెన్.

చ. అని యిటులాడి స్వర్గము ♦ నప్పుడె తా విజయేచ్ఛఁ బోవఁగాఁ
దనమదిఁ బాకశాసనుఁడు ♦ ధాత్రీశశేంద్రుని పాపనిశ్చయం
బు నెఱిఁగి సాంత్వపూర్వముగఁ ♦ బూజ్యవచోక్తులఁ బల్కె నిట్టు; లో
జనవర! మర్త్యలోకమును ♦ జక్కఁగ నేలెడువాఁడ వీవనన్. ౯ 2789

---

* సకాంచనాద్యై ర్మునిభి స్సమేతః-అనిమూ. కాంచనేతి చ్యవనస్య నామాంతరం, సభార్గవాద్యై రితి పాఠాంతరం-అనివ్యాఖ్య.

చ. పురుషవరేణ్య! యాధరణిఁ ♦ బోల వశంబున మొల్లఁ జేయ కి
త్తరుణమునందె నిర్జరప♦దంబును గోరితి వేలఁగా నిదే
ధరణి యదెప్పు సర్వమును ♦ ద్విద్విశవర్తినిగాఁ జెలంగునో
ధరణిప! *దేవరాజ్యమును ♦ త్వద్బలవాహనభృత్యయుక్తితోన్. ౧౦౪ 2790

ఆ. వశముచేసికొనఁగ ♦ వచ్చునంచని యింద్రుఁ, డిట్లు పలుకభూత♦లేంద్రుఁడనియె;
నింద్ర! భూతలమున ♦ నెందు మచ్ఛాసన, మునకు నడ్డుగలదో♦వినఁగవలయు.

చ. అన విని వేయిగన్నుల మ♦హాప్రభు విట్లను భూపచంద్రమా!
విను లవణాసురుండు మధు♦వీరుతనూజుఁడు పొల్చుచుండువాఁ
డన మధునామకాటవిని ♦ నన్వహ ముండును వాఁడు నీదు శా
సనమును మీఱినాఁడుగద ♦ చక్కఁగ నెన్నుము నీమనంబునన్. ౧౩ 2792

క. అని యిటు విప్రియవాక్యం,బును వేగన్నులవిభుండు ♦ పొందుగఁ బలుకన్
విని సిగ్గునొంది తనమో,మును వంచి పచింపకుండె; ♦ భూపతి యంతన్. ౧౪

క. అసురేంద్రుననుమతిం గొని, యసమంజసమందాతుమునసె ♦ యాస్యం బెత్తం
గ మదిఁ దలంపక యీలో,కమునకుఁ జనుదెంచె మరల ♦ క్ష్మాపతితిలకా! ౧౫

క. చనుదెంచి యమర్షను నెమ్మనమున ధరియించి భృత్య♦మండలిసేనా
జనములు వాహనములు తోఁ, జనుదేరన్ మధుతనూజు♦శౌర్య మడంపన్.

చ. మనమున నెంచి ఘోరరిపు♦మండలకాలుఁడు రాజు విక్రమం
బున లవణాసురున్ గనఁగఁ ♦ బోయెను సంగరకాంక్షఁ బొంగఁగాఁ
దనపరిచారకుం బనిచె ♦ దానవుచెంతకు వాఁడు పోయి యా
దనుజునిఁ గాంచి విప్రియము ♦ తన్మనసుం గనఁ బల్కె; నంతటన్. ౧౭౪ 2796

క. సురవైరి లవణుఁ డాభూ,వరుదూతను దినియె; దూత ♦ వైశమ రామిన్
బరికించి క్రోధమతియై, ధరణీశుఁడు బాణవృష్టి ♦ దానవు ముంచెన్. ౧౯

చ. దనుజుఁడు నవ్వి భూమిపతి♦తల్లజు నిప్పులు రాలఁ జూచి యీ
శునికృపఁ గన్నశూలమును ♦ శూరత పొంగఁగఁ గైగ్రహించి భూ
పుని బొలియింప వైచె నిదె ♦ పోయి బలాన్వితు శత్రుఁ జంపుమా
యనుపమశూలమా! యనుచు; ♦ నంతట నయ్యది జ్వాల లొప్పఁగన్. ౨౦

క. బలవాహనములతో భూ,పలలాముని క్షణములోన ♦ భస్మముచేసెన్;
అలదనుజుచెంత నెప్పటి, వలె శివశూలంబు నిల్చె ♦ వరమహిమమునన్. ౨౧

సీ. జనపతి యీరీతి ♦ సబలవాహనుఁడయి విలయమొందెను; శూల♦బలమిటువలె
ననుపమానంబుగ ♦ నప్రమేయంబుగ నలరారు; దేవుద♦యమున నీవు
లవణుని జంపంగ♦లవు సంశయంబులే దగృహీతశూలుని ♦ నతని మారు
కొన జయుంబొదవు ని♦క్కువ మిద్ది, లోకంబులకు మేలు నీకృత్య♦మకలుషంబు

* దేవరాజ్యం కురుష్వేహ సభృత్యబలవాహనః - అనిమూ.

తే. తెలియఁ జెప్పితి నీకల ♦ నృపతివరుని
గర్వమును శూలమునకున్న ♦ విక్రమశక్తిఁ
దెలియఁగఁగునని మాంధాతృ♦వినయు నట్టి
యశుభ ఫలములు నీవోల ♦ నెంతె యొందు. ౨౫ 2800

క. వినవయ్య! శత్రుఘ్న! భాసురముగ వినఁ జంపు దీవు ♦ బుద్ధిని శంకం
గఁ కుము నాకుం జూడఁగ, జనవర! పొడనూప దివుడు ♦ సంశయలవముల్.

క. శూలంబుచేతఁ బట్టక, యాలనణుం డానిపాస్థి♦యై వచ్చును నీ
వాలోన నతనిఁ జంపుము, గ్రాలెడు నీయశము దిశలఁ ♦ గలకాలంబుల్. ౨౬

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - సర్గము.

శత్రుఘ్నుఁడు లవణాసురుని నగరములోనికిం బోకుండ నిరోధించుట.

చ. అని యిటు లామహాత్ముఁడు జ♦యంబును గోరుచు నుంగళాశిషం
బు నిడుచుఁ జెప్పు గాథలను ♦ భూపతిపుత్త్రకుఁ డాలకింపఁగాఁ
జనియెను రాత్రి; యంత రవి ♦ చారుతరంబగు తూర్పుకొండ నె
క్కను దమిఁ బూను కాలమున ♦ గాఢపరాక్రముఁడాన వేశుఁడున్. ౧౨ 2803

చ. పురమునునుండి తా వెడలె ♦ భుక్తికినై; యపు డర్కవంశ్యభూ
వరుఁ డిరికాలఁ డాయమున ♦ నాహవసైన్యయుతిం దరించి యా
శరవరుఁ డేలనాపురిని ♦ జక్కఁగఁ గాంచి ధనుర్వరంబు భీ
కరతరహస్తమందు వెలుఁ♦గం బురివాకిట నిల్చె వీరుఁడై. ౩ 2804

తే. ఇట్లుగా దినపూర్వాహ్ణ ♦ మేఁగ గ్రా ర
క్కసుఁడు దానవేజ్యందు ♦ కడఁగి పెక్కు
వేల ప్రాణిభరంబుఁ దా ♦ విపులశక్తి
మోచికొని వచ్చె నసురాధ్య ♦ యోఁచుచుండ. ౪ 2805

సీ. చనుదెంచి శత్రుఘ్నుఁ♦జాపహస్తుం గని దారుణాయుధములఁ ♦ దాల్చి ద్వార
సంస్థితుం డయి యున్న ♦ శత్రుఘ్నుఁ గనుఁగొని దారుణాయుధముననీ♦వేమిచేయ
విట్టి యాయుధంబులఁ బెక్కువేలను బూనిన మనుజాధ♦ములను నేను
భక్షించినాఁడను ♦ బళిరె రోషంబున నీకుఁ గాలము వచ్చెఁ ♦ గాక, నాకుఁ

తే. బూర్ణసౌఖ్య నాహారంబు ♦ పూర్ణమోక్ష
... నీకొరకు ♦ నాయుధాళి
వక్త్రబిలమును జొచ్చిన♦వాఁడ వీవె
వెడలఁ నెట్లు? పలుకుమా! ♦ వెడఁగు మనుజ!. ౬ 2806

---

* పునఃపాఠము, గద్య తే-నుకి ఎందు విశేషములు మూలమున నున్నవి.

చ. అని యిటు పల్కుచుంన్ నగుచు ♦ హర్షము మీఱఁగ మాటిమాటికిన్
దనుఁ గనుచున్న యాలవణు ♦ దర్పసమగ్రుఁడు రాము తమ్ముఁడుం
గనుఁగొని రోషతామ్రముఖ♦కంజుఁడుగాఁ దనరారి యస్త్రవా
రిని విడిచెన్; మహోగ్రముగు♦రీతిని గ్రోధము వెల్వరింపఁగన్. ౮ 2807

ఆ. అమ్మహాత్ము దేహ♦మందుఁ దేజోమయ,ములగు కాంతు లట్టె ♦ వెలికి సరిగె
దాన మఱియుఁ గ్రోధ♦తామ్రాక్షుఁడయియిట్లు,పలికెనతనితోడఁ♦బంత మాని.

క. దనుజా! దుష్టమతీ! మా,ర్గాని ద్వంద్వాహవము చేయఁ ♦ గోరితి శ్రీరా
మునకున్ ధీమంతున కే, ననుజుఁడ దశరథునిసుతుఁడ ♦ నర్కకులజుఁడన్.

క. విను మే శత్రుఘ్నాహ్వయ,మును గాంచినవాఁడ నిత్య♦మును వైరులఁ గా
లుని వీటికిఁ బంపుదు ని, న్నని జంపఁగ వచ్చినాఁడ ♦ నట్లగుట నిటన్. ౧౧

సీ. ద్వంద్వయుద్ధముఁ బ్రవి♦దారణకాంక్షినౌ నాకొసంగుము నీ వ♦సంగ సర్వ
జీవవైరివి గానఁ ♦ జేరితి నినుఁ జంప జీవించి పురి కింకఁ ♦ జేరలేవు;
నా విని దనుజుండు ♦ నవ్వుచు [1]శత్రుఘ్నుఁ గనుఁగొని దుర్మతీ! ♦ కాలవశము
చేత నిచ్చోటికిఁ ♦ జేరితి నాతల్లి తోడఁబుట్టువునకుఁ ♦ దోడఁబుట్టు

ఆ. వగును రావణుండు ♦ హతమతీ! నీచాత్మ!, యాఁడుదానిమిషను♦ నంత మొందె
నతఁడు రాముచేత ♦ నావిధమే విని, యతనివంశనాశ ♦ మాత్మ సైఁచి. ౧౨

క. ఊరక యుంటి; నవజ్ఞను, నీరీతిం జేసె మాకు ♦ నెంచక రాముం
డోరిదురాత్మా! నే ననఁ,గా రాజులఁ జంపినాఁడఁ ♦ గ్రాలెడుశక్తిన్. ౧౩

క. అవమానించితిఁ గొందఱ, నవనీశులఁ దృణము లట్లె ♦ యరయఁగ భూత
ప్రవిమలకీర్తులు రాజులు,ను వర్తమానులును ముందు ♦ నుతిఁ గనునృపులున్.

తే. తెగినయట్లె సంభావింపు ♦ దృప్తరాజ
తనయ! యుద్ధంబె కోరు నీ♦కును నొసంగి
నాఁడ సంగ్రామ మింక క్ష♦ణము నిలువుము
యాయుధము తెచ్చునందాఁక ♦ యాత్రపడక. ౧౫ 2814

క. నాయాయుధమును దెచ్చెద, నీయాప్సిత మెల్లఁ దీర్తు ♦ నింక నిలువుమా
[2]నాయన! శత్రుఘ్నా! యన, నాయవనీశ్వరకుమారుఁ ♦ డాతనితోడన్. ౧౬

తే. నాయెదుట ప్రంద కెట్లు చ♦నంగవచ్చు
శత్రు వొక్కండు స్వేచ్ఛగఁ ♦ జనఁగ నతని
యుద్ధమర్మ మెఱింగిన ♦ యిద్ధతేజుఁ
డూరకే పోవనీయంగ ♦ నొప్పుకొనునె?. ౧౭ 2816

---

1 శత్రుఘ్నో వీర్యసంపన్నో రోషా దశ్రూణ్యవర్తయత్ -అనిమూ. 2 నాయన-ఈవిశేష
ణము సాభిప్రాయమని తెలియఁదగు.

క. తెలివియొ తేకయొ యొప్పఁడు, ఖలుఁడేగు తనదాయకు నవ♦కాశమిదునో యా
యిలనాథుఁడు కాపురుషుని,వలెఁ దా వాతుఁడగును బుద్ధి♦పాటవ మెడలన్.

చ. కనుకని నూడఁగాఁ దగిన ♦ దస్యురసుగ్రుఁ జూడు మిప్పుడే
సునిశితబాణజాలము ల♦సుప్రకరంబులఁ నేల్చి నిన్నుఁ బం
పును యమగేహముం గనఁగ ♦ *భూతభయంకర! వైరి వీవు పా
పనిచయమూర్తి వన్యకు♦పావనునై దివి గానఁ జంపెదన్. ౨౦౫ 2818

అఱువదియొనిమిదవ సర్గము సంపూర్ణము

---

౬౯ - వ సర్గము.

శత్రుఘ్నుఁడు లవణాసురుని జంపుట.

క. అని యిట్లు మహాత్ముఁడు దా,మునిసోదరుఁ డాగ్రహమును♦బూని యనునుడుల్
విని క్రోధమూని నిలునిలు, మని యిలుఁడు పల్కి కరము♦నదుఁ గరంబున్.

క. పెనుచుచుఁ గటకటశబ్దం,బును సంతసమందు మిగులఁ ♦ బుట్టఁగ గర్వం
బునఁ జేయుచు శత్రుఘ్నుని, నని చేయఁగ దృష్టటంబు ♦ నాతురపడుచున్. ౨

క. పిలిచెం బలుమాఱులు; ని, ట్లిలుచుఁ దను బిల్చుచున్న ♦ యాదనుజునిదో
ర్బలశాలి రాఘవాంశకుఁ, డిలలోనునిషుండు లక్ష్మ♦ణానుజుఁ డలుకన్. ౩

క. కని ఘోరదుర్జనుని, నని నుపమునఁ గలఁచి యిట్లు ♦ లనియెన్; శ్రీరా
మునితమ్ముఁడు శత్రుఘ్నుఁడు, దనుజాధమ! నీవు మున్ను ♦దర్పము మెఱయన్.

ఆ. చంపినట్టి యితర ♦ జనులట్లు చావఁడు, నిన్నుఁ జంప వచ్చి ♦ నిల్చినాఁడు
గాన నాదుతీవ్ర♦కాండములం జచ్చి,యరుగు మీవు యముగృ♦హమున కింక.

చ. అని నిను నేను జంపఁ మ♦హామును లర్వనులు మధీజనుల్
కనుదుగాక రావణు న♦ఖండబలంబునఁ జంప దేవతల్
కనుఁగొనినట్లు; నుచ్ఛ్రము♦ఖంబులు తాఁకున నీవు మృత్యువుం
గని ధరణిం బడంగఁ బుడఁ ♦ గల్గును క్షేమము పల్లెలందునన్. ౬ 2824

సీ. మద్బాహునిష్క్రాంత♦మహితశస్త్రానసనాయకం బిప్డు యు♦ష్మద్ధృదయముఁ
జొరఁబడు భాస్కరాం♦శువులు పద్మంబును జేరినయట్టులు ♦ చిత్రభంగి;
నన విని లవణుఁ డ♦త్యాగ్రహాంబువఁ బొల్చిగు గుతరతరువొండు♦త్వరగఁ బెఱికి
శత్రుఘ్నుభూరివ♦క్షంబును నొప్పింప నైవఁగా నడుమనె ♦ బాణములను

తే. శతశకలములుగాఁ ద్రెంచె ♦ శత్రుఘ్నుఁడు,
మును గనుంగొని యసహ్యశ్య♦ము దడిపోవ
మరల బహుపాదపంబులఁ ♦ గూరియుఁ జేసె
బలము మెఱయంగ శత్రుఘ్ను♦పై గడంక. ౯ 2825

---

* యమస్య గేహాభిముఖం హి హాసం రఘుం త్రిగ్రామస్య చ రాఘవస్య-అనిమూ.

చ. తనపయి కేగుదెంచు బహు♦దారుణపాదపరాజి మూఁడు తీ
వ్రనిశితబాణపుంఖముల; ♦ వానిని గొన్నిఁటి నాల్గుబాణముల్
గొని యొకకొన్నిఁటిన్; క్షితిని ♦ గూలఁగఁ జేసి శరైకవృష్టి నా
దనుజునివక్షముం దడిపె ♦ దర్పము పొంగఁగ దాన వైరియున్. ౧౧ 2826

క. చలియింప కట్టహాసం, బొలయ విలాసమున వృక్ష♦మొండు పెఱికి వే
తలపగుల మోఁదె దానం, జలితాంగుం డగుచు మూర్ఛ♦ సౌమిత్రి కనెన్.

తే. ఇట్లు శత్రుఘ్నుఁ డిలఁ బడ ♦ నెసఁగె మాని
దివిజగంధర్వముఖులదౌ ♦ దీనరవము
వైరి ధరణిని బడియుంట ♦ వాని మృతుఁగఁ
దలఁచి యవకాశముండియు ♦ దానవుండు. ౧౩½ 2828

క. తనయింటికిఁ బోఁడయ్యెను;, ఘనశూలము తెచ్చుకొనఁగఁ ♦ గాని, తలఁపఁడ
య్యెను జచ్చె వైరి యంచని, యనుమానము లేక యాతఁ ♦ డలరుటకతనన్.

చ. తనమది లక్ష్మణానుజుఁడు ♦ దప్పక చచ్చె నటంచు నెన్ని యా
దనుజుఁడు భక్షణార్హములు ♦ దారుణజంతువులన్ జవంబునం
గొని చన నెంచునంతటనె ♦ క్షోణివరుం డొగిఁ దెల్వి నొంది బా
ణనికరహస్తుఁడై నిలిచె ♦ నాకవిరోధికి నడ్డమై తగన్. ౧౬ 2830

క. ద్వారమునకు నడ్డముగా, నారీతి న్నిలిచి దివ్య♦మగుచు నమోఘం
బై రాజిలు నుత్తమశర, మారసి తేజమున నుండు♦నట్టి తనువునన్. ౧౬½

క. ఘోరంబగుదానిని దు,ర్వారమరీచులను దెసల ♦ భాసిలఁ జేయం
గా రామునితమ్ముఁడు గొని, సారము వజ్రాననంబు ♦ చంచద్గతియున్. ౧౭½

తే. మేరుమందరతుల్యమై ♦ మించుపర్వ,ములను దనరి యజయ్యమై ♦ వెలసి రక్త
గంధదిగ్ధాంగమై పత్ర♦కలితమగుచు,దనుజపర్వతకులిశమై ♦ తనరుచుండ. ౧౮½

క. అరుదుగ నట్టిశరంబును, బరికించి గ్రహించె; నిట్లు ♦ భాసురతేజ
స్స్ఫురణమున మందునాశర,వరమును గని భూతవితతి ♦భయముం గనియెన్.

క. సురలును గంధర్వులు ని,ర్జరవైరులు నచ్చరలును ♦ సాధుమునీంద్రుల్
గరము భయం బందిరి సం,గరదర్శనకాంక్ష నున్న ♦ కంజజు నమరుల్. ౨౧

క. కని దేవేశా! వరదా!, యనుపమకరుణాలవాల! ♦ యఖిలజగంబుల్
కనునే ప్రళయంబును లే,క నిఖిలయుగక్షయము గల్గఁ ♦ గలదే? చెపుమా. ౨౨

చ. మును పిటు తోఁచు భీతి జగ♦ముల్ కనియుండఁగ లేదు దేవతల్
వనజభవా! భయంబు గను♦భంగి జగత్త్రయ మబ్బురీతి క
ల్గినవిపరీతమున్ వినఁగ♦ లేదు కదా? వివరించి చెప్పుమా
యన విని దేవవాక్యముల ♦ నాపరమేష్ఠియు నిర్జరాళితోన్. ౨౩½ 2837

క. అప్పుడు కల్గిన క్షోభము, తప్పక వివరించి చెప్పఁ ♦ దగునని దయతో

నప్పరమేష్ఠియు నిట్లని, చెప్పెఁ బుధులొక్తివాక్య♦సిద్ధి చెలంగన్. ౨౮౫
క. అసురవరుం డగు లవణుని, వెసఁ జంపఁగ రామసహజ♦వీరుఁడు జ్యావ
ల్లి సమర్పించిన సాయక, మనస్మృతతేజమున వెలసె ♦ నాశరకాంతిన్. ౨౯
సీ. మీరెల్ల మాంధాత ♦ నీరీతిఁ గెంటెరి శర మిద్ది లోకైక♦సాక్షియగుచుఁ
బూర్వతముండయి ♦ పోలుచు నాదిని యగుఁ దేజోమయంబయి ♦ దివ్యమగుచు
నలరు నద్దానవ భ♦యం బిట్లు దగ్గ్రెను మధుకైటభాఖ్యుల ♦ మ్రందఁజేయఁ
బుట్టించె నప్పుహా♦పురుషుం డసు దీనిని తేజోమయంబు నా♦దివ్యమూర్తి
ఆ. యొకఁడు నా కెఱుఁగు మాత్ర ♦ మిది మహాత్ముండగు
సతని పూర్వతనువె ♦ యగును దీన
రామునోదరుం డె ♦ రాతిని జంపెడుఁ
గనుఁడు దాని మీరు ♦ చనుఁ డనటికి. ౨౮ 2840
క. వీరుం డీశత్రుఘ్నుఁ డ, ఘోరిక దాన్యమును దాన♦వుని లవణాఖ్యున్
ఘోరాహవమునఁ జంపెడుఁ, జేరుం డచ్చోటి కనుచుఁ ♦ జెప్పుశతధృతిన్. ౩౦
క. కని యాతని పలుకులు మున్, విని దేవత లెల్ల నచట ♦ వీరులు ఘోరం
బనఁ దగు గతి నిల్చిరో మే,దిని దానిం జూడఁ జనిరి ♦ తేజము లలరన్. ౩౦౫
చ. శర మది దివ్యమై మిగుల ♦ శాతముఖంబయి రామచంద్రసో
దరకరధారితంబగుచు ♦ దారుణరీతిని బొల్చియుండఁ జూ
చిరి దివిజోత్తముల్ సకల♦సిద్ధులు భూతములున్ బలయానలుం
డుగు గతి నేచెనో యనెడు ♦ నూహ మనంబుల దోఁచు భీతితోన్. ౩౧౫ 2843
క. సుర లాకాశంబున నిం,డిర శత్రుఘ్నుండు మెచ్చ ♦ నియతిం గడుభీ
కరసింహనాదము నెఱఁగ, సురరిపున్ మునుఁ డేటి ♦ చూచి యమర్షన్. ౩౨౫
క. రా రమ్మని పిల్చుచు నతి,ఘోరమ్ముగ సమరఁ గాంచి ♦ క్రోధము పొంగన్
జేరెం జెంతకు లవణుఁడు, వీరుఁడు సౌమిత్రి యంత ♦ వితతధనువునన్. ౩౩౫
క. ఆకర్ణాంతము లాగుచు, నాకర్షణమునను గురిగ ♦ నప్పుడె విడిచెన్
భీకరశరమును దానిని, వీఁకన్ జని యుద్ధి నసుర♦వినురంబున్. ౩౪౫ 2846
ఆ. సగలఁ జీల్చి చొచ్చెఁ ♦ బాతాళలోకంబు, విబుధపూజితమయి ♦ వెలయునట్టి
యాశరంబు మరల ♦ నాతని చెంతకు, సగుణ దెంచి చొచ్చె ♦ నమ్ములపొది. ౩౬
క. సుకుతేజుఁడు లవణుఁడు తా, భ్చరనిర్భిన్నాంగుఁ డగుచు ♦ శక్త్రాయుధభీ
కరధారాహతభూస్థము, గర నేలం దెరఁ గూలె దేవ♦గణములు పొంగన్. ౩౭
సీ. దివ్యపూలం బడి ♦ దివి జారి లవణుండు ధరఁ గూల సర్వభూ♦తములు చూచు
చుండంగఁ జనియె నా♦ఖండలశరముప్రసి యంతరంబున కప్పు; ♦ డంత దేవ
మునులు గంధర్వసి♦ద్ధసికర మచ్చరల్ గూడి రఘుకుల♦కుంజరుఁ గని
యిది యదృష్టంబు మా♦కిది యదృష్టంబని వినుతించి రార్పులు♦వెలయునట్లు

క. సురపురసంకాశంబై, పరఁగెన్; క్షేత్రములు సస్య♦బాహుళ్యము లగుచున్
బరమాహ్లాదము నిడుచుం, గరము విరాజిల్లె సృష్టి ♦ గల్గెన్ సరిగన్. ౧౧
ఆ. విగతరోగ మగుచు ♦ వీరభటాకీర్ణ,మగుచు రాముతమ్ముఁ ♦ డలరి ప్రోవ
నర్ధచంద్రసమత ♦ నందుచు యమునతి,రమున సౌధముఖ్య♦రాజితమయి.
క. తనరుచుఁ జత్వరములచే,తను విపణులచేత నృపవ♦థవితతిచేతన్
ఘనమై వర్ణచతుష్టయ,మున వ్యాపారముల మిగులఁ ♦ బొల్చుచు నలరెన్.
క. తనుజుఁడు మునుపాలింపం,గను శోభిలకున్న తన్న♦గరమును శ్రీరా
మునిసోదరుండు నిర్మల,ఘనసౌధవిరాజితంబు♦గా నొనరించెన్. ౧౨ 2861
క. పలువిధములైన సౌధం,బుల నానావర్ణజనులు ♦ పొలుపుగ నుండన్
బలశాలి చేసి యేలెన్, లలితారామములఁ జెలువు♦లన్ జెన్నొసఁగన్. ౧౩
క. సురుచిరపదార్థములచేఁ, గరము విరాజిల్లి సురని♦కాయమనుష్యో
త్కరనిబిడంబై సురపురి,కరణిన్ జెలువారి విపణి♦కాంతం బగుచున్. ౧౪
క. పలుదేశంబుల నుండియుఁ, జెలువారెడు వేడ్క వచ్చి ♦ స్థితిఁ గాంచి ధనం
బుల సేకరించి వణిజులు, విలాసముల నొప్పుచుండె ♦ వేడుకఁ గనుచున్.
క. ధనసంపన్నంబై యొ,ప్పిన పత్తన మట్లఁ జొచ్చి ♦ పృథుకీర్తి యనం
దనరినశత్రుఘ్నుం డ,త్యనుపమహర్షంబు నొందె ♦ నాత్మన్ మిగులన్. ౧౫
చ. పురమునఁ గొంతకాలము వి♦భూతి నెసంగుచు నుండి రాఘవే
శ్వరుచరణాబ్జములన్ గనఁగ ♦ వాంఛమునం దలపోసి నేఁటివ
త్సర మిది ద్వాదశం బగుచుఁ ♦ దక్క నిరీతి సనంగ నింక నే
నరుగుట యొప్పునంచు నమ♦రాధిపపత్తన మట్టు లొప్పుచున్. ౧౬ 2866
క. జనవితతి రమ్యమా ప,త్తనమును శోభింపఁ జాలు ♦ ధన్యుల నియమిం
చి నృపతి యన్ననుఁ జూడఁగ, మనమునఁ దలపోసి సంభ్ర♦మదముపొంగన్.

డెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - సర్గము.

శత్రుఘ్నుం డయోధ్యకు మరలి వచ్చుట.

క. తరువాతం బంచ్రెండవ, శరత్తునన్ లక్ష్మణానుజన్ముఁ డయోధ్యా
పురమునకుభృత్యసుభటో,త్కరయుక్తుండై వెడలె రాముఁ♦గనుఁగొనుతమితోన్.
క. అనుమోదంబునఁ దోడను, జనుదెంచెడు మంత్రిముఖుల ♦ సకలబలములన్
జన దీక దూరము చనుదే,ర నని శతాశ్వములఁ గూడి ♦ రథ మెక్కి చనెన్
క. మును చనుదెంచినచందం,బును లెక్కిడుకొనుచు మాస♦ములు నేడు పథం
బునఁ బుచ్చి యెనిమిదవ నెల, చనుచుండ మహారథుండు ♦ శత్రుఘ్నుండున్,

సీ. వాల్మీకిమౌనిభూ♦వరుని యాశ్రమమున కరుదెంచి యందుండ ♦ నగుననుచు
నమ్మునిపదముల ♦ కభివాదమును జేసి యతఁ డొసంగినపాద్య♦మర్ఘ్యముఁగొని
బహువిధమధురో క్తి♦భరితగాథాసహ స్రముల నాతఁడు చెప్ప ♦ సమధికమతి
యలరఁగావినియె;నా♦యమలమునీంద్రుండు పలికెనిట్లని;మహా♦పరుషహృదయుఁ
తే. డైన లవణాసురుం జంపి ♦ తది సుదుష్క-
రముగుకృత్యంబు వెయ్యేల ? ♦ రఘుకుమార !
యతనిచేతనె సబలవా♦హనులు కొంద
ఱవనినేతలు నిహతులై ♦ రనిని మున్ను. ౬౼ 2871

క. గురుతరబాహూ! యాతఁడు, దురాత్మకుం డట్టియసుర ♦ ద్రుంపంబడెఁ బా
పరతుం డాలవణుం డో, పురుషర్షభ! లోకభయము ♦ పోయెఁ ద్వరగన్. ౭౼

క. భూరిభవత్తేజంబున, ధారణి బాధయు నడంగెఁ ♦ దవ్జేత్యఘ్నునిచే
నారావణుండు గూలెన్, ఘోరాకారుం డతండు ♦ క్రూరుండు గదా! ౮౼

క. దనుజేంద్రుఁడు లవణుం డా,తనికంటెం గ్రూరతముఁడు ♦ తద్వధఁ గావిం
చినవాఁడ విద్ది గొప్పది, యనఁ దగుకృత్యంబు పుణ్య ♦ మలరెన్ నీకున్.

క. సురలకు దీనం గల్గెను, బరమప్రమదంబు భూత♦పటలమ్మునకున్
ధరణికిఁ బ్రీతి. యొనర్చితి;, సురపతిసభనున్న నేను ♦ శుభతమదృష్టిన్. ౧౦

క. మీయుద్ధంబును గాంచితి, నాయెడనే యుండి ప్రీతి ♦ యలరెన్; శత్రు
ఘ్నా! *యసుర మృత్యు వొందుట, నీయెడలన్ ముద్దుగొనుదు♦నేశీర్షంబున్.

చ. అని వచియించి ప్రీతి యల♦రారఁగ నాతనిమస్తకంబు నా
మునిపతి ముద్దు వెట్టుకొని ♦ మోదము చూపుచు మార్గ మిద్దియే
యని యతిథిప్రియంబయిన ♦ యర్ఘ్యము చేసి తదీయసేనకున్
మన మలరంగఁ దృప్తియగు♦మాడ్కి-ని విందొనరించె నేర్పునన్. ౧౩ 2877

సీ. శత్రుఘ్నుఁ డర్హాభో♦జనమునఁ బ్రీతుఁడై యాశ్రమాంతరమున♦యందు గీత
మాధుర్యమునఁ దగు ♦ మానితశ్రీరామచరితంబుఁ దా విని ♦ సక్రమముగఁ
దంత్రీలయాదియు♦తంబయి త్రిస్థానకరణాన్వితంబయి ♦ పరఁగి సంస్కృ
తమయి లక్షణసంయు♦తంబయి సమతాళవిలసితంబయి ముని♦తిలకరచిత
తే. మైన శ్రీరాముచరితమ్ము ♦ నాదరమున
వినుచు నాయక్షరమ్ములు ♦ మునుపు జరగి
నట్టి కథనెల్ల నిజములై ♦ యలరఁ జేయ.
విగతసంజ్ఞుఁడై యశ్రువుల్ ♦ విడుచుచుండి. ౧౬౼ 2878

క. తను వెఱుఁగ కొకముహూర్తం,బును మూర్ఛం గాంచి యొక్క♦పోలిక నిట్టూ
ర్పును బుచ్చి యట్టె యుండెను;, మనమొప్పఁగ నంతవినియె♦మరలనతండున్.

---

* ఉపాఘ్రాస్యామి తే మూర్ధ్ని స్నేహ స్యైషా పరా గతిః-అనియు.

క. గీతంబులఁ బ్రావృత్తం, బే తెఱఁగునఁ జెప్పఁబడియె ♦ నిపుడు జరగున
ట్లే తోఁచె నంత సుభట,వ్రాతము నాగీతసరణి ♦ బాగుగ వినియెన్. ౧౮
క. మోముల వంచి సుహర్షిసి, దా మొందుచు సతని సూర♦ తల్లజు లిది యే
మేమో యాశ్చర్యంబని, తా మొండొరులకును జెప్పు♦ తద్రవ మలరెన్. ౧౯
క. ఇదియేమి యెందు నుండితి, మిది స్వప్నముగందుఁ దోఁచె♦ నేమో! నిజమా!
యిది మున్ను మాచినారము, సద యట్లే వింటి మిపుడు ♦ కడుఁ జిత్రముగన్.
క. గానము స్వప్నంబున మన, కీనాఁడువసఁ దోఁచె నార ♦ యిది యచ్చెరువే
యానని శత్రుఘ్నునితో, మానసు లిట్లనిరి; దేన♦ మానీశ్వరునిన్. ౨౧ 2883
తే. ప్రశ్న చేయుము చక్క సర్ధంబు దీనిఁ
దెలియఁగాఁ దగు నన విని ♦ యలరి కుతుక
మట్టి కాంచి వారల ♦ సరసి పలికె
నిట్టి ప్రశ్నము చేయుంగ ♦ నెట్లు తగును?. ౨౨ 2884
చ. మునివరుఁ బ్రశ్నచేయువిధ♦ముం గనరాదు మదిం దలంచి చూ
చినఁ గను నద్భుతంబు లిటఁ ♦ జెప్పఁగ శక్యముగాని యట్టు లే
తనరెడుఁ గౌతుకంబున న♦తాంతము పొల్చెడు నిమ్మహామునీ
శుని నడుగంగ రా దనను ♦ శ్లోకవిభుం గని వార లట్లయా. 2885
క. అని పలికిరి శత్రుఘ్నుఁడు, తనబలములు నిద్రపోవఁ ♦ దాఁ బంచి మునీ
శునకున్ వందన మిడి తాఁ, జనియె నివాసమున కాత్మ ♦ శంకం గనుచున్.

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౭౨ - వ సర్గము.

{ శత్రుఘ్నుఁడు శ్రీరాముని జూడను అనుజ్ఞ నొంది మగుడ వచ్చి పురికిం బోవుట. }

క. పుసిమల్లాముం డాతఁడు, పగుంటఁ వచ్చి తో మొక్క♦ భంగిఁ గనక యా
తురపడు మంటుట నిద్రయుఁ, బరమాణువుపాటి యైనఁ ♦ బట్టకయుండెన్. ౪
క. అనుపమరామచరిత్రం,బును బలుమాఱు చింతచేయఁ ♦ బూనెను; గానం
బునఁ దగుశబ్దము మధురం,బును తంత్రీలయయుతమును♦ బూజ్యతమమునై.
క. అలరాత్రి దాని వినఁగా, మెలమెల్లన రాత్రి గడచె; ♦ మేల్కొని యంతన్
గలఁగి మునితోఁ గృత్యం,బుల నొదయికములఁ దీర్చి ♦ మునిపతి చెంతన్. ౭౪
క. నిలువఁబడి దోసిలొగ్గుచుఁ, బలికెన్ భగవంత! రామ♦భద్రునిఁ గనని
మ్ముఁ గోరెదమది యనుమతిఁ, బలికిన సేవకులఁ గూడి ♦ పయనమొనర్తున్.
చ. అన విని శత్రుతాపనుని ♦ నారఘురామునిసోదరుం గనుం
గొని ముని కౌఁగిలించి రఘు♦కుంజరుఁ జూడఁగఁ బొమ్ము నాపుడున్

మునికి నమస్కరించి రథ♦ముఁ బయన మొప్పఁగ నెక్కి చారుకాం
తిని దగి యాయయోధ్యకు న♦తిత్వరగాఁ జనె జ్యేష్ఠుఁ జూడఁగన్. ౩ 2891

క. చని యిక్ష్వాకుకులోద్భవుఁ, డనఘుఁడు శ్రీమంతుఁ డిట్టు ♦ లతిరమ్యంబై
కననగు పురిఁ జొచ్చెను*గాం,తిని మించెడురాముఁ గాంచఁ♦దివురుచు నంతన్.

క. అనుచరమంత్రిగణావృతుఁ, గనె రాముని మంత్రివర్య♦కలితు శచీనా
థుని గాంచినట్లు వినయం,బునఁ బ్రాంజలియౌచు భక్తి ♦ మ్రొక్కి రఘుపతిన్.

క. జ్వలితాంగుని మహితాత్ముని, సులలితనేత్రాబ్జు నిత్య♦శూరుని గనుచుం
బలికెన్ రాజేంద్రా! మీ,పలికినగతిఁ గృత్య మెల్లఁ ♦ బంతం బలరన్. ౬

క. ఒనరించినాఁడ లవణుని, బనిపితి యమపురికిఁ బురముఁ ♦ బాలించితి సం
దును బండ్రెండేఁడులు మి,మ్మును వదలి వసించినాఁడఁ ♦ బోలని మదితోన్.

సీ. వసియింపఁ జాల భూ♦వర! మిమ్ము విడనాడి కాకుత్థ్స! పటుశౌర్య♦కలిత! యాజ్ఞ
దయచేయు మిందుండఁ ♦ దగునని తల్లిని విడిచినవత్సంబు ♦ విధమున నట
నుండితి; నా విని ♦ యుర్వీశుఁ డాతనిఁ గౌఁగిటం జేర్చి యా♦కరణిఁ బలికెఁ;
బొందకుము విషాద♦మును వీర! యయ్యది క్షత్త్రియచరితంబు ♦ కాదు గాన

ఆ. విప్రవాసమందు ♦ విహ్వలింపరు రాజు, లఖిలమనుజు లెలమి ♦ నసిశ మొక్క
గతిని గష్టము లొగిఁ ♦ గలుగకుండఁగఁ బ్రోవఁ,దగినవారు క్షత్త్ర♦ధర్మ మిద్ది.

క. తలఁచినయప్పుడు నన్గన, నెలమిన్ రావచ్చు నిటకు ♦ నిందుండి దినం
బులు కొన్ని పుచ్చి మధురకుఁ, గలఁగని మదిఁ బోవవచ్చుఁ ♦ గమ్రగుణాఢ్యా!.

తే. ప్రాణములకంటె నెక్కుడై ♦ పరఁగు దీవు
సంశయం బించుకయు లేదు ♦ సమధికముగ
రాజ్యమును బ్రోవఁగాఁ దగు ♦ రాజులకును
ధర్మ మిది యాట నీ విట ♦ నిర్మలగుణ!. ౧౩ 2898

క. నివసింపు మేడుదినములు, జవమున నవ్వలఁ జనంగఁ ♦ జను మధురకు నో
సువిమలధిషణా! భృత్యులు, జవనాశ్వము లెల్లఁ దోడఁ ♦ జను దేరంగన్. ౧౪

చ. అనుటయు రామచంద్రువచ♦నావళి ధర్మయుతంబు నౌట నె
మ్మనమున కింపుఁ బెంప విని ♦ క్ష్మాపతితో నతిదీనుఁ డౌచు నేఁ
జనియెద యుష్మదాజ్ఞ శిర♦సా వహియించుచు నంచుఁ బల్కి రా
మునినికటంబునందుఁ దమిఁ ♦ బుచ్చెను నేడు నిశల్ క్షణంబుగన్. ౧౫

క. తరువాత రాముననతిఁ, దరలం దలపోసి సత్య♦ధర్ముని మహితా
త్ము రఘుకులోద్ధారకు భూ,వరు వేఁడుచు లక్ష్మణునిని ♦ భరతుని భక్తిన్. ౧౬

ఆ. పయనమునకు వేఁడి ♦ భవ్యరథం బెక్కి
వారుతోడ నెలమి ♦ దూరమునకు

---

* యత్ర రామో మహాద్యుతిః - అనిమూ.

రాఁగ వారి నిల్పి ♦ యేగెఁ దా సంధురకు
సప్తవంబు లేసి ♦ చందనాఁగను. ౨౧ 2902

డెబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౭౩ - వ సర్గము.

మృతపుత్రునిం దెచ్చి బ్రాహ్మణుఁడు రాజద్వారమున నాక్రోశించుట.

క. భరతుఁడు లక్ష్మణుఁడును దో, స్సగ దేర సుమిత్రపుత్రు ♦ నాశత్రుఘ్నుం
బురికొంపి ధర్మరక్షణ,పరుఁడై సుఖ మలర జనులఁ ♦ బరిపాలించెన్. ౧ 2903

క. చనియెను గొన్నిదినంబులు, జనపదసంవాసి వృద్ధ ♦ బ్రాహ్మణుఁ డొకఁడం
జనుదెంచి మృతుండగు తన,తనయుని ద్వారమునఁ బెట్టి ♦ తాఁ బలవించెన్.

క. పలువిధములఁ దనపుత్రునిఁ, దలఁచుచు స్నేహంబు పగయఁ♦దనకుం దోఁపం
గలవిలపడుచుం దనయా!, కులమును బోషింపఁ జాలు♦కొడుకా! యనుచున్.

క. వనటం గుందుచు నేడ్చుచు, ననియెన్ దొలిజనిని బాప ♦ మది యెట్టిది నే
నొనరించినాఁడనో చచ్చినపుత్రుని నిన్నుఁ గనఁగ ♦ జీవించితిఁగా. ౪ 2906

సీ. వయసు రాలే దింకఁ ♦ బంచహాయనములు మాత్రమే గడచెను ♦మరణమిట్టఁ
దొందెనింతటిలోన♦నుసుదుఃఖవార్ధిలోననుముంచియనుచునో♦తనయ!యనుచు
బలవించి నే నింకఁ ♦ గొలఁదికాలంబున నిధనముం బొందెద ♦ నిజము పుత్ర!
నేను నీతల్లియు ♦ నీవగఁ దాఁజాల మె నిక్కఁపైన స♦త్యేతరంబు

తే. బలుకఁ దలపోయ,హింసయుఁ♦దలఁపనెపుడు, పాపమెట్టిది చేయంగఁ♦బాలుపడిన
వాఁడనోగాని నాపుత్ర♦వయ్యఁడిట్టు,లంతమొందెను దేననో ♦ యరయఁజాల. ౫

క. స్మరియింప నొరులపాపము, వరతనయుఁడు పోదె యముని♦భవనంబునకున్
దరుణమ్మునఁ బిత్రుకార్యము, సరిగా నొనరింప కిట్లు ♦ చచ్చెం గాదే?. ౬

క. మును పిది చూచి యెఱుంగను, వినఁబడియును లేదు ఘోర♦విషయం బిది రా
మునిరాజ్యమందుఁ గటకట, తప్పి రిపం జచ్చు టొకటి ♦ పెంపువహించెన్. ౭

క. జనపతి సుంతయు లేకున్నను బెద్దిదియో యఘంబు ♦ ... జనులన్
వనటం గుందఁగ నొనరిచె,ననుమానం బింతయేన ♦ నగపడ దింకన్. ౮

తే. ఇతరరాజుల దేశాలి ♦ నందునైన, బాలుఁ డంతంబు నొందు టే♦వరుస లేదు
రామ!నీ వికుమారుధ♦ర్మగృహా వాను,బ్రదుకఁ జేయుము నా ప్రియ♦బాలకునిని.

తే. ద్వారమున నిందు నే నిట్లు ♦ భార్యఁ గూడి,
యనవచందంబునన్ మృతి ♦ సందువాఁడ:
బ్రహ్మహత్యను బొంది భూ♦వర సుఖంబు
ననుజులం గూడి దీర్ఘాయు ♦ వందవయ్య!. ౧౦ 2912

చ. బలమున నొప్పియున్న జన♦పాలక! నీకగురాజ్యమందు నీ
కొలఁదిదినంబు లుండితిమి ♦ కోరిక లూరఁగ నిప్పు డిట్టిపా

టాలసెఁ ద్వదీయపాలనము ♦ నోర్వక పోయెద మింక మృత్యువే
చలమున మమ్ముఁ బొందెఁ గద? ♦ చాలు సుఖం బిఁక నీదురాజ్యముల్. ౧౩౪
తే. బాలు నంతంబు నొందింపఁ ♦ జాలు రాము
నధిపునిగఁ బొందితిమి నిశ్చ♦యముగ [1]రాజ
పాపములఁ జిక్కి చత్తురు ♦ ప్రజ లవిధిగ
రా జసద్వృత్తి మెలఁగినఁ ♦ బ్రజలు ధరణి. ౧౪౪ 2914
క. అంతము నొందుదు రిది యు,త్యంతము దుఃఖ మ్మొసంగు♦నది యతరుణమం
దంతముఁ గూర్చుట పాలన, మెంతయు నన్యాయమనుచు ♦ నెన్నఁగవలయున్.
క. అనుచితకృత్యంబుల నే, జనపదములఁ బురములందు ♦ జను లొనరుతురో
జనులందు మరణ మొందుదు;, రనూన విధి రక్షణంబు♦నరయునొ యెచటన్.
తే. కాలకృతమృత్యువే కల్గుఁ ♦ గాని యి ట్లు,కాలమరణంబు గల్గ దే♦కరణిఁగాని
స్పష్ట మిది భూపవర్యదో♦షంబు సంశ,యుంబులే దింతయైనస♦త్యం బిదాను.
క. పురమున జనపదమున నీ,వరుసను శిశుమరణవిషయ♦వార్త కలిగెనం
చురునాదంబునఁ బలుమఱు, నరపతినిం గూర్చి నిజత♦నయుఁ దెల్పె వగన్.

డెబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౭౪ - వ సర్గము.

నారదుండు రామునకు బాలునిమృతికి హేతువుం దెలుపుట.

[2]క. కరుణమ్ము దుఃఖశోక,స్ఫురణమ్మును నైన విప్ర♦పుంగవు నేడ్పున్
నరపతిచూడామణి రఘు,వరుఁ డెంతయు నాలకించె ♦ వంత గదురఁగన్. ౧
చ. విని రఘురాముఁ డాత్మ వగ♦పెల్లిద మాపఁగలేక మంత్రులై
ఘనమతులౌ వసిష్ఠముని♦కాంతుని యోగిని వామదేవుఁ ద
క్కినమునిమంత్రిపౌరులను ♦ గేవలతత్త్వము తెల్పువారిఁ జ
య్యనఁ బిలువంగఁ బంచెను, మ♦హాత్ము వసిష్ఠునిఁ గూడి వార లా
జనపతిఁ జేర వచ్చిరి ప్ర♦శస్తమతుల్ చెలువారుచుండఁగన్. ౨౪ 2920
తే. వచ్చి రఘురామ! వర్ధిల్లు ♦ వరయశంబుఁ
గాంచి యంచొగి పల్కిరి ♦ కాశ్యపముని
వామదేవమార్కండేయ♦నామమునులు
గౌతముండు జాబాలిమా♦ద్గల్యమునులు ౩౪ 2921

---

1 రాజదోషై ర్విపద్యంతే ప్రజా హ్యవిధిపాలితాః, అసద్వృత్తే తు నృపతా వకాలే మ్రియతే జనః-అనిమూ. 2 తథా తు కరుణం తస్య ద్విజస్య పరిదేవితం, శుశ్రావ రాఘవ స్సర్వం దుఃఖశోకసమన్వితమ్-అనిమూ.

క. నారదుఁడును హితంబులఁ, జేరి రాఘవుఁడు లేచి ♦ చేరం జని యిం
పారఁగ వందనము లిడి కర, వారిజములు సంజలించిను ♦ సంధించి తమిన్. ౫

సీ. పౌరులు మంత్రులు ♦ పరమాదరంబునఁ దగినట్లు గూర్చుండఁ ♦ దాను బీఠ
మందు నాసీనుఁడై ♦ యతులిత కీర్తిం బొల్చువారలఁ గాంచియా ♦ బ్రాహ్మణవరుఁ
దెలుప నారెల్లను ♦ వినుఁడని రామునిఁ బలుకుచు లాలించిరి; ♦ పరమబుద్ధి
గారిష్ఠుండయిన నా♦రదుఁ డిల్లునఁ బ్రియుం డైమునులసన్నిధిశుభం♦బునుహితంబు

తే. నైనఁ దగిన రాజేంద్ర! ♦ యనసమయమున
బాలుఁ డీల్గెను దద్వర్ ♦ పలుకించి
బదులు చేయంగఁ దగునుము ♦ విదితయశుఁడ
నై చెలంగుట శ్రీరామ! ♦ యతులనామ!. ౮౫ 2923

క. విను మొకనాడు దెల్పెద, మును కృతయుగమందు విప్ర♦ముఖ్యులె తపముల్
మనుజశాఖల నెవ్వఁడు, ఘనఘోర విప్రేతరుఁడు నా♦వార్త తపంబుల్. ౯౫

క. ఒనరింపఁ జాలఁడట యను, వినుమో రాజేంద్ర! సౌ♦వి స్మృతిగల యా
ఘనయుగమున సద్దానం, బను దానగుణంబె లేక ♦ యారుఁ దపంబుల్. ౧౦

చ. కలుగు వరాలనుష్ఠిత్వపుఁ ♦ గల్గువు రోగము లాయుగంబునన్
జెలఁగుచు మర్త్యలోక మనరె ♦ సిద్ధులఁ గాంచుచు దీర్ఘజీవితం
బులఁ దనరుచుండు; నంత నొక♦పోలికఁ ద్రేతయు వచ్చె సత్తతిన్
గలిగినను క్షత్రియోత్తమవరి♦ధానయుతాత్ములు నమ్ము రాఘవా!. ౧౧ 2926

క. తొలిజన్మమున నొసంగిన, యాఘనతపశ్శక్తిచేత ♦యవ్రాతములున్
వెలిగెను నిర్వర్తితంబులు, దొలిజని సద్వార పూజ♦తులు రాజేంద్రా!. ౧౨

క. విను మీత్రేతాయుగమున, మనుజులు ధర్మాత్ములైరి ♦ తత్త్వానుకులు ధరా
వనపతుఁ రాజచంద్రులు, గని రెండవయుఁ బ్రాగ్భాగ్యగీయ♦శాంతితపములన్. ౧౩

తే. రెండుయుగములఁ దున్నమై ♦ యుండె నీతి
వసులవిత్తముల్ గల మొక్కఁ ♦ బదిగ నిందు
వీర లిరువురకును నొక్క♦విమయు నిన్ను
కలదు తెల్పెద వినవయ్య! ♦ క్ష్మాపతీంద్ర!. ౧౪ 29:9

సీ. సర్వచతుష్టయ♦వాంఛాభిపూరకధర్మముల్ చక్కఁగా ♦ స్థాపితంబు
లయ్యెఁ గృతంబున ♦ నామొధర్మం బొందు నాలుగు స్థానంబు ♦ పోలిసి నొక్క
పాద మధర్మంబు ♦ పరఁగె నందో పృథివ్యందు; నధర్మంబు ♦ నాశ్రయింపఁ
దేజమ్ము నుంచనా ♦ రాజ పూర్వులు కెల్ల జీవనోపాయంబుఁ ♦ జింతసేయ

తే. మానుష్యంబు నస్మృతంబును ♦ గలుగుఁ గాన
మాత్రమే తక్కుపదియెల్ల ♦ మానితంబె
పాదమాత్ర మధర్మంబుఁ ♦ బాయుద్రోచి
యస్మృతమును వీడి నిర్మలు ♦ లైరి వారు. ౧౫ 2930

క. అన్నృతము నధర్మమును మే,దిని లేకుండంగఁ జేసి ♦ దీర్ఘాయువు న
మ్మనుజులు పొందిరి సత్యం,బు నధర్మము సుంతయేని ♦ పూనక మనుజుల్.
తే. మంచికర్మంబు లొనరించి ♦ యంచితమగు
సత్యధర్మానురక్తిచేఁ ♦ జాలఁ గ్రాలి
యశముఁ గాంచిరి; త్రేతాహ్వ♦యమునఁ బరఁగు
నీయుగంబున బ్రాహ్మణు ♦ లెల్ల నృపులు. ౧౯ 2932
*క. అనుపమతపముం జేయం,గను దొడఁగిరి సేవచేయఁ♦గాఁ బూనిరి త
క్కినవారు వైశ్యశూద్రుల, కనువగు శుశ్రూషయె నడు♦నది ధర్మముగన్.
క. చరణజులు విశేషించియుఁ, బరిచర్యలు చేయుచుండు♦వారు మిగతభూ
సురముఖ్యవర్ణములకున్, దరువాతన్ నరుల కనృత♦ధర్మేతరముల్. ౨౨
ఆ. వృద్ధి నొందఁ జొచ్చె ♦ నెట్టులో పాదమా,త్రముగనున్నయదియుఁ♦దనరె రామ
తా ద్వితీయపాద♦ధర్మేతరముఁ గూడి, యట్లసత్య ముంరె ♦ నంతలోన. ౨౩
సీ. ద్వాపరయుగమునఁ ♦ దత్కాల మలరారు నీత్రేత గడచిన ♦ నెసఁగు నదియె
నం దధర్మ మసత్య ♦ సుభివృద్ధి నొందును దత్కాలమున వైశ్య♦తతిఁ దపంబు
పొందును; శ్రీరామ♦భూపాల! యీరీతిగా యుగత్రయమున ♦ ద్యూసురాది
వర్ణత్రయంబుఁ ద♦పం బొందు ధర్మంబు నారీతినే పొల్చు ♦ నందు ధర్మ
ఆ. మంఘ్రిజులను బొంద ♦ దాకుల మవనిపై, నాల్గవదయి యుంట ♦ నరవరేణ్య!
శూద్రులందుఁ దపము ♦ శోభిల్లుఁ గలియందు,నం దధర్మమధిక ♦ మౌఁ దలంప.
క. ద్వాపరమందున ధర్మం, బాపాదజులందె యధిక♦మై యుండును నో
భూపాల! యీయుగంబున, నీపాలనమందునున్న ♦ యిల నికటమునన్. ౨౮
చ. చరణభవుండు సత్తపము ♦ సల్పెడు దుర్మతియై తదీయమౌ
పరమతపోబలంబుననె ♦ బాలుఁ డితండు మృతిం గనెన్ మహీ
వరువిషయంబునం దెవఁడు ♦ వారక కార్యము చేయుచుండుఁ ద
త్పురమునఁ గాని యత్తపము ♦ పొల్చు దరిద్రత కాలవాలమై. ౨౯ 2938
క. నరపతి యాతఁడు వేగమ, నరకంబున కేగుఁ బాల♦నముఁ జక్కఁగ శా
స్త్రరతిం జేయనికతమునఁ, బురుషవరా! రామచంద్ర! ♦ పొలువుగవినుమా!.
క. మనుజులు పఠించినం జ,క్కని నియతిం దప మొనర్పఁ♦గా సత్కర్మం
బును జేసిన షష్ఠాంశం,బును సత్పాలనముచేయు ♦ భూపతి పొందున్. ౩౧
క. కృతకర్మంబున భూతల,పతి యాఱవయంశ మొందు ♦ భాగ్యము గని యు
న్నతధర్మంబునఁ బ్రజలన్, హితముగ నెటు ప్రోవకుండ ♦ నిల వర్ధిల్లున్. ౩౧
ఆ. అట్లు ప్రోవకుండు ♦ నాశందు నాల్గవ, యంశ మొందుఁ బాప♦మందుఁ జుమ్ము;
పురుషవర్య! నీదు ♦ ధరణిని వెదకుమా, దుష్కృతంబు చేయు ♦ దుష్టనరుని.

* తపోఽతప్యంత తే సర్వే శుశ్రూషా మపరే జనాః-అనిమా.

క. దానికి యత్న మొనర్పుము, గాఁబడఁగ ధర్మవృద్ధి ♦ క్ష్మాస్థలి యాయు
ష్మానుని జంపుగ బ్రాహ్మణ,సూనుని జీవితము పొల్చు ♦ క్షోణీశేంద్రా!. ౩౮
డెబ్బదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౭౫ - సర్గము.

రాముఁడు దక్షిణదిక్కునఁ దపస్సుచేయు శూద్రునిం గాంచుట.

క. నారదువాక్యంబును సం,భీరార్థం బమృతసమము ♦ విని హర్షంబున్
భూరమణుఁ డొంది లక్ష్మణు, గారవ మలరారఁ బలికెఁ ♦ గరుణ యలరఁగన్
క. అనుజా! సౌమ్యా! వేగను, చని బ్రాహ్మణు నూఱడింపు ♦ సద్వ్రతుఁ డాతం
డనఘుఁడు నగ నొందంగాఁ, జన దాశిశుతనువు నూనెఁ ♦ జక్క నునుపుమా.
ఆ. పాత్రమునకు నూనె ♦ భద్రంబుగా నింపి
దానియందు శిశువు♦తనువు నుంచి
పరిమళములఁ దైల♦పాత్రమ్మునం జేర్చి
తనువు చెడకయుంచఁ ♦ దగు నొనర్చ ౩ 2946
చ. తను వది యెవ్విధంబునను ♦ దాఁగుణరీతిఁ గ్రొంచు రాక యుం
డను జను భేద మింతయుఁ గ♦నంబడ కుండఁగఁ జేయు మిట్లొ యా
పని నొనరింపు; మంచును మ♦హాబలుఁ డానతి యిచ్చి లక్ష్మణుం
గనదురుసాధులక్షణని♦కాయుని బంపి మనమ్మునందుఁ దన్. ౪౫ 2947
క. తలఁచెను బుష్పకమును జవ, మలరఁగ రమ్మనుచుఁ గీర్తి♦యశములఁ దగు భూ
పలలాముఁ; డంత నయ్యది, విలాసగతి మీఱ వచ్చె ♦ విభునాజ్ఞ మెయిన్. ౪౬
చ. కనకవిభూషితంబగుచుఁ ♦ గ్రాలెడు పుష్పక మింగితజ్ఞమై
తనమటచే ముహూర్తమునఁ ♦ దా రఘురామునిచెంతఁ జేరి యి
ట్లనియె; నమస్కరించి వసు♦ధాధిప! నీకగునాజ్ఞ వచ్చితిన్
బని యెదియేని పంచిన న♦వశ్యము చేయుదుఁ గింకరుండ నాన్. ౭ 2949
చ. సుమచిరపుష్పకోక్తులను ♦ క్షోణివిభుం డొగి నాలకించి భూ
సురమునివర్యసంతతికి ♦ శోభిలు భక్తిని మ్రొక్కి యెక్కి నా
దరమునఁ బుష్పకంబు; రఘు♦శేఖరుఁ డాయతచాపతూణముల్
వరశరవాలముం గొనుచుఁ ♦ బాదజుఁ బంపఁగఁ బోవుచుండఁగన్. ౪౮ 2950
క. పురరక్షణం బొనర్పఁగ, భరతుని లక్ష్మణుని వీర♦వర్యుల నునిచెన్
బరమాద్భుతరీతిఁ జనెఁ బడ,మరదిక్కున వెదకి నొక్క♦మూడ్కిఁ గడంకన్.
క. హిమవత్సంవృతమై పొల్చు మహీశ్రదిక్కును వానిఁ ♦ బొప్పు వెదకి పా
పము నుంతయేని కానక, యమరేంద్రు పదిశకుఁ బోయి ♦ యందెల్లెడలన్. ౧౦
చ. కనుఁగొని పావనాచరణ♦కాంతమునై ముకురంబురీతిఁ జ
క్కనిదయి యొప్పు నాదెసను ♦ గానక శూద్రమునిన్ యమాశనుం

గనుఁగొన నందుఁ బోయె రఘు♦కాంతుఁడు వృష్టకయుక్తి వింధ్యనా
మనియతభూధ్రపార్శ్వమున ♦ మానితమైన సరస్సు నొక్కెడన్. ౧౩ 2953
ఆ. కనియె దానిచెంత ♦ ఘనతరతప మూని, యున్నవాని మునిని♦నూర్ధ్వముఖుని
నందుఁ గాంచె సిరుల ♦ నలరారు శ్రీరాముఁ, డంత నతనిఁ జేర♦నరిగి యచట.
క. ఉత్తమతపోవ్రతాదరు, నత్తపసిని గాంచి యిట్టు ♦ లనియె; మహాత్మా!
యిత్తఱి ధన్యుఁడవే యివు, డుత్తర మీవలయు నేకు♦లోద్భవుఁడ వౌకో.
సీ. దృఢవిక్రమా! వ్రతా♦ధీనచిత్తా! నేను కౌతూహలంబున ♦ నీతఱి నినుఁ
బ్రశ్నచేసితి దశ♦రథభూమిపాలకు తనయుండ శ్రీరాముఁ ♦ డనెడువాఁడ
నే ప్రయోజనము నీ♦విపు డొందఁగోరితో స్వర్గలాభ మొ వేఱు♦వాంఛితంబొ
దుష్కరంబని నాకుఁ ♦ దోఁచెడు నీతపం బేవరంబును బొంద ♦ నెంచి యిట్లు
తే. తపము సల్పుచునున్నావొ ♦ దాని వినఁగఁ
గోరి యడిగెద నెవ్వనిఁ ♦ గూర్చి యిట్టి
వ్రతముఁ బూనితొ తెల్పుమా ♦ బ్రాహ్మణుఁడవొ?
క్షత్త్రియుఁడవొ? తృతీయవం♦శభవుఁడవొకొ?. ౧౭ 2956
క. చరణభవుండవొ? సత్యా, దరమున వచియింపు శుభము ♦ దగు నీకు మహా
త్తర మౌను సూనృతము సు,స్థిరతపమునకంటె నమృత♦సిద్ధిప్రదమౌ. ౧౮
చ. అని యిటు రాఘవుం డడుగ ♦ నామునివర్యుఁ డవాక్శిరుండు రా
మునకు స్వజాతియుం దపముఁ ♦ బూనఁగ నేటికొ యావిధంబుఁ జ
క్కనిగతి నిట్లు చెప్పెఁ, దన♦గాదిలివూనిక వీడ కట్టులే
జనపతివర్య! యంచు మది ♦ నంతస మెంతయు నొప్పుచుండఁగన్. ౨౦ 2958

డెబ్బదియైదవ సర్గము సంపూర్ణము.

---

౭౬ - వ సర్గము.

రాముఁడు శంబుకుని జంపి బ్రాహ్మణశిశువు బ్రదికించుట.

చ. ఒరులకు బాధచేయని మ♦హోత్తమకర్మము లాచరించు భూ
వరుఁ డిటు ప్రశ్నచేయుటయు ♦ వంచినశీర్షము నెత్తి యుంచి యా
చరణజమౌని యిట్టులనె; ♦ శంబుకనాముఁడ శూద్రజుండనో
గురుతరకీర్తిరాజిత! ర♦ఘుప్రవరా! తనుయోగ మొప్పఁగన్. ౧౫ 2959
తే. కోరినాఁడ దేవత్వంబుఁ ♦ గొంకి మిథ్య, పల్కువాఁడను గాను దే♦వతలలోక
మేజయింపఁగఁ గోరితి♦నేను శూద్ర,వంశజుఁడ ఘోరతపము స♦ల్పంగ నిచట.
క. వరనియతి నున్నవాఁడను, దరుణం బింకయును రాదు ♦ దానికి నను నా
చరణజుని గాంచి ఖడ్గము, నిరుపమకాంత్యుజ్జ్వలంబు♦నృపతియుఁ గొనుచున్.

క. శిరమును ఖండించెను నా, శరుణాంబున; నిట్లు శూద్రు ♦ తపసి తెగిన ని
ర్జరపతి సహస్రప్రముఖా, మరనద్యులు మేలు మేలు ♦ క్ష్మాపతివర్యా!. ౮౪

క. అని వినుతించిరి పలుమా, ఱనూనసుమవృష్టి గురిసె ♦ నతిపరిమళయు
క్తని వాయుప్రోద్భలమునఁ, దనంబడియెఁ నాల్గుదెసలఁ ♦ గడువడిఁ బడఁగన్.

చ. సుర లెవ వార్ష మంది రణ♦శూరుని సత్యపరాక్రముఁ క్షితీ
శ్వరపతి రామచంద్రుఁ గని ♦ సౌమ్య! యొసర్చితి దేవకార్య మి
త్తునణముఁ సందుఁ జక్కఁగ; ని♦తాంతముసంబున మే మొసంగు నీ
వరము నరింపమా! గొనుము ♦ వాంఛను దెల్పుము తీర్తు మిత్తఱిన్. ౭౪

క. చరణాజుని స్వర్గభాక్కుఁగఁ, బరికించియె కాకయుండఁ ♦ బార్థివవర! నీ
వరుదుగఁ జేసితి వను ని,ర్జరవాక్కుల నాలకించి ♦ రాముఁడు భక్తిన్. ౮

క. కరయుగము మోడ్చి శ్రద్ధా,పరములు చెలువార వృత్ర♦దనుజహరుఁ బురం
దరునిన్ సహస్రలోచనుఁ, బరికించి వచించె దేవ♦వర! నీవు సురల్. ౯ 2966

క. నాయెడఁ గరుణామతులే, నాయుననీనుదనుమానుఁ ♦ డపగతజీవుం
డీయెడఁ బ్రాణయుతుండై, పాయక తండ్రికిని బ్రీతి♦పాత్రుం డగుతన్. ౯

క. వర మిది మదీప్సితము స,త్కరుణన్ కొనఁగఁ డిదియె ♦ గాదే నా కో
సురలార! మదపచారము, వఱఁగుట నావిప్రసుతుఁడు ♦ బాలుం డయ్యెన్.

సీ. మరణించె నేకకు♦మారుఁ డావిప్రున కాతఁ డకాలాంత ♦ మందెఁ గాన
వాతనిఁ బ్రదికింపుఁ ♦ డదియెమీకుశుభంబువాక్కుసత్యంబయి♦భాసిలునటు
చేయుఁడీ నేఁ బురి ♦ క్షితిసురవరుతోడ బ్రదికించువాఁడ నీ ♦ పట్టినంటి
దానిని జెల్లింపుఁ ♦ డోనిర్జరేశ్వరులార! నా రఘు రాము ♦ గారవమునఁ

తే. గాంచి హర్షంబు వృద్ధిని ♦ గాంచునట్లు
బదులు పల్కిరి దేవతా♦వరులు కూడి
వగవు మానుము కాకుత్థ్స! ♦ బాలుఁ డాతఁ
డీదినమె జీవములఁ బొందె ♦ నెలమి మిగుల. ౧౩౪ 2969

క. తనబంధువులం గూడియె, మన మలరం దిరుగువాఁడు ♦ క్ష్మాపాల! యిటం
దునిమితి వెప్పుడు శూద్రుని, గనియెం బ్రాణముల నచట ♦ క్షణమాత్రమునన్.

తే. శుభము నీ కగుఁ గార్యము ♦ సొరిది మేము
నీకు సమకూర్చుచుందుము ♦ భూకళత్ర!
సద్యశోరాజితా! యుగ♦సత్యమునిచెంత
కరుగవలయును బ్రహ్మర్షి ♦ యతఁడు నియతి. ౧౬ 2971

క. వ్రత మొనరింపం బూనెను, శుతి నొంపక యుద్ది ద్వాద♦శశరత్తులు సు

* తం జీవయత భద్రం వో నానృతం కర్తుమర్హథ-అనిమూ.

స్థితి సాగె నింతకాలం, బతఁ డొగి *జలశయ్య నుండె ♦ నధికశ్రద్ధన్. ౧౪

క. కనుక నె యామహానీంద్రునిఁ, గనఁబోయెన మతని మోద♦కలితుం జేయన్
జననాథ! నీవు నమ్మునిఁ, గని మ్రొక్కుట మే లటన్న ♦ గారవ మలరన్ ౧౫

క. చనుదెంచెద నిప్పుడె యం,చని వారలతోడఁ బలికి ♦ హాటకమయమై
తనరారుపుష్పకం బె,క్కెను; దేవత లంత విమల♦కీర్తులు చెలఁగన్. ౧౬

తే. వ్యోమయానంబులను నెక్కి ♦ రాముఁ డపుడు
వెంట రాఁ బోయి, రాముని♦వీరునాశ్ర
మమున; కంతఁ దపోధనుం ♦ డమలకీర్తి
యాయగస్త్యుఁడు వారల ♦ యాగమనము. ౨౦॥ 2375

క. కని వారి యథావిధిఁ బూ,జనముల నలరించె దేవ♦సత్తము లాపూ
జను గొని యాతనిఁ దగున,ర్చనముల ముదమొందఁ జేసి ♦ చనిరి యథేచ్ఛన్.

క. సురవరు లీవిధిఁ దమయును,చరు లెల్లను వెంట రాఁగ ♦ స్వర్గమునకు స
త్వరగతిఁ బోయిరి; రఘుభూ,వరతిలకుఁడు పుష్పకంబు ♦ వసుధం దిగఁగన్.

ఆ. అవతరించి మునికి ♦ నాయగస్త్యునకు వం,దనము లాచరించి ♦ యనల తేజుఁ
డాతఁ డిచ్చునట్టి ♦ యాతిథ్యములఁ గొని, యధివసించె నందు ♦ నాదరమున.

క. అనుపమతపోధనుం డా,మునిపతి యత్యుగ్రతేజ♦మునఁ బొల్చుచు నా
జనపతి కిట్లను; స్వాగత, మనూనగుణసాంద్ర! యోమ♦హాత్మా! యిటకున్.

క. చనుదెంచితి నాభాగ్యం, బనఁదగు నిద్దాని సద్గు♦ణావళి నీయం
దు నెగడుఁ గావున బహుమతిఁ, గనుచుందును నిన్ను నేని♦కామం బాత్మన్.

ఆ. అతిథి పూజనీయుఁ ♦ డనుదిన మాత్మయం,దలరుచుండు నతఁడె♦యమరులెల్లఁ
జరణభవుని జంపి ♦ సద్యశంబున వెల్గు, నీదురాక పలికి ♦ రాదరమున. ౨౬॥

క. ధరణీసురపుత్రుని మృతుఁ, బరిగతజీవితుని జేసి ♦ భాసిల్లితి వో
ధరణీశపుంగవా! రా,తిరి యిది యిటఁ బుచ్చఁదగును ♦ దృప్తి మెఱయఁగన్,

క. పురికిఁ బ్రభాతంబున నీ, వరుగంగా వచ్చు స్వేచ్ఛ ♦ నరిగెదుయానం
బరుదుగ నొప్పుట రామా!, పరమాత్ముఁడ వీవు లక్ష్మి♦పతి వరయంగన్. ౨౮

క. నారాయణుఁడవు నీయం,దే రాజ్యం బెల్ల నుండు ♦ నెల్లర కీవే
యారయఁ బ్రభువవు ప్రాక్తన,పూరుషుఁడవు సౌమ్య!వినుము♦పూర్వమ్మొకటన్.

సీ. ఆభరణం బిది ♦ యావిశ్వకర్మచే నిర్మితంబయి కాంతి♦నిచయదివ్య
మయి దివ్యతనువుచే♦నరుదగు తనకాంతి వెలయుచుండును; గాన ♦విశ్వనాథ!
గ్రహియింపుమా నాకుఁ♦గల్పింపు ప్రియమును దత్తవస్తువు ప్రీతి♦తనర మరల
దానము చేసినఁ ♦ దత్ఫలమనుపమ మిద్దాని ధరియింప ♦ నీవె తగుదు

* జలశయ్యాం సమాసతః-అనిమా.

తే. వధికఫల మొందఁ జాలుదు; ♦ నసురనాథ
ముఖులఁ దరియింపఁ జాలుదు ♦ భూమిపాల!
గాన నీ కిచ్చువాఁడను ♦ దీనిఁ గొనుము
చిత్ర మాభరణ మ్మిది ♦ చెలఁగు వేడ్క. ౩౩ 2985

క. జ్వలియించుసూర్యుఁడో? యన, వెలసెడు నమ్మిద్ది యనిన ♦ విని శ్రీరాముం
డలఘురథశ్రేష్ఠుఁడు రాజులధర్మము లోఁ దలంచి ♦ సొంపగు భణితిన్. ౩౪

క. దానము ప్రతిగ్రహంబును, భూనిర్జరులకును దగును ♦ భూపతిని గదా?
నే నెట్లు సంగ్రహింతును, భూనిర్జరుసొమ్ము పాప♦ము గదా? కొనినన్. ౩౫

చ. అన విని యాయగస్త్యముని ♦ యాకృతి రామునిఁ గాంచి యిట్లనున్;
జననర! బ్రహ్మభూతమును ♦ నాధునరంబగు నాకృతంబునన్
జనులకు రాజు లేఁడు సుర♦సంతతి కింద్రుఁడు లేఁడు గాన సా
జను లధిపాలునిం బడయు♦నాంతయముగం బగు నిన్ను వేఁడినన్. ౩౬ 2988

చ. శతముఖు దేవకోటికిని ♦ నధిభువుం దమిఁ జేసి తీవు; మ
ర్త్యతతికిఁ బాలకుండుగ వి♦రాజిలువానిని జూపవే యటం
చతిశయభక్తి వేఁడి పర♦మాత్మ! నృపాలుని బూజ సేసి పా
పతతులఁ బాయువారని ♦ వారలు కోరి వచించి రిగతిన్. ౩౯ 2989

చ. ధరణివిభుండు లేకయె ము♦నంబును గాంచఁగఁ జాల మేము భూ
వరుఁడె సుపూజ్యుఁ డెప్పుడు ధర♦వారవచస్సతు లాలకించి యా
దరమున నుత్తమార్థము నె♦వం దలపోసి శ్వదాజ్ఞ చేత నా
సరసిజసూతి యింద్రముఖ♦సర్వదిగీశులఁ బిల్చి యిట్లనెన్. ౪౦ 2990

సీ. కరుణించి మీయందుఁ ♦ గల్గిన తేజంబు నందు భాగం బొసం♦గం దగు నన
వారు తేజస్సుల ♦ భాగ మిచ్చిరి బ్రహ్మ తుష్టి నద్దానిన ♦ తోఁచె నొకఁడు
క్షువుఁడన; నతనికిఁ ♦ గూర్చె నింద్రాదుల యంశంబులను మను♦జాళి కిచ్చె
విభుగాఁగ, నంతట♦విబుధేంద్ర భాగంబుతోడ భూమిం గూర్చెఁ♦దోయవిభుని

తే. భాగమును గూర్చి దేహంబు ♦ పరఁగినట్లు
చేసెఁ గౌబేరభాగంబు♦చే వసువును
బ్రజల కిచ్చెను యమునిదౌ ♦ భాగమునను
బ్రజల శాసించు నరపతి ♦ రమ్యరీతి. ౪౧ 2991

క. సురపతిభాగంబున నే, నరభూషణ మలఘుదానిఁ ♦ బరమాదృతి ని
ర్జరపతి యజ్ఞాంశమ్మును, బరిగ్రహముచేయురీతిఁ ♦ బార్థివముఖ్యా!. ౪౨ 2992

తే. కైకొనుము దీని నీకు మేల్ ♦ గలుగు నన్ను
నుద్ధరింపుము నా, ముని♦నూక్తులు విని
పరమధార్మిక మిది యని ♦ నిరుపమాన
మైన యాభరణము దాని ♦ మానవపతి. ౪౩ 2993

క. నిరుపమభూషణ మని తాఁ, బరిగ్రహించెను; నృపుండు ♦ వరభూషణ మా
దరమునఁ జేకొని తద్విధ, మరయంగాఁ గోరి యిట్టు ♦ లనియెన్ మునితోన్.
సీ. అద్భుతాకృతితోడ ♦ నలరారు నీయది యేరీతి వచ్చె మీ ♦ కెవ్వఁ డిచ్చెఁ
గాతూహలంబయ్యె ♦ త్మాసురమాసీంద్ర! యతులకీర్తి! మిమ్ము ♦ నడుగువాఁడ
నాశ్చర్యములకు నీ ♦ వన్ననో నిధి వౌదు వనుచుఁ గాకుత్స్థుఁడి♦ట్లడుగ మౌని
యిట్లని చెప్పె; రా♦జేంద్ర! యీవిషయంబు విను విన్నవించెద; ♦మునుపు త్రేత
తే. యనఁబడు యుగంబు గడచెడు♦నదనునందు
నీవనంబున రమణీయ♦మై వఱలెడు
భాగమం దిందు దానపూ♦ర్వముగఁ గంటి
నచ్చెరు వొసంగె దానినే ♦ ననువదింతు. ౫౨ 2995

డెబ్బదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౭౭ - వ సర్గము.

అగస్త్యుఁడు రామునకు శ్వేతరాజోపాఖ్యానముఁ జెప్పుట.

క. మును త్రేతాయుగమున నో, జనవర! వన మొండు బహువి♦శాలంబయి యో
జనశతపరిమితమై ప,క్షినికరమృగవర్జితమయి ♦ చెలఁగుచు నుండెన్. ౧ 2996
క. వన మది నిర్మానుషమై, కనఁబడ నుత్తమతపంబు ♦ గావింపఁగ నే
వన మద్దానిం జేరితి, నసఘా! *నాదనుచు మోద ♦ మలరారంగన్. ౨ 2997
క. ఫలమూలంబుల వృక్షం,బుల సుస్వాదంబులగుచుఁ ♦ బొలుచు మధువులన్
జెలఁగెడునవ్వనరూపముఁ, బలుకంగా రాకయుండెఁ ♦ బార్థివముఖ్యా!. 3
సీ. దానియంతరమందు ♦ మానితసర సొండు యోజనాయతమయి♦యొప్పియుండె
హంసకారండవా♦ద్యఖిలపక్షులు స్వేచ్ఛ విహరించుచుండెను ♦ విమలపద్మ
ములు నుత్పలంబులు ♦ చెలువారుచుండెను శైవలంబులు మహా♦శ్చర్యరీతిఁ
గనఁబడుచుండె సు♦ఖంబుగా నివసింపఁ దగియుండె విమలమై ♦ సొగసుమీఱ
తే క్షోభ మింతయు లేక ప♦క్షులు వెలయఁగ
నలరుచుండెను; నద్దాని ♦ యంతికమున
నాశ్రమం బొండు చిత్రమై ♦ యతిపురాణ
మగుచుఁ బుణ్యతమంబయి ♦ యందమలర. ౬ 2999
చ. మునిజనహీనమై యదియుఁ ♦ బొల్పుగ నొప్పుచునుండె, రామ! యం
దును నివసించినాఁడఁ దమి♦తో నొకరాతిరి గ్రీష్మమందు, నం
త నినుఁడు తూర్పుకొండపయిఁ ♦ దా నుదయింపఁగఁ బూన లేచి చే
యను దగినట్టి కృత్యముల ♦ నాదృతి సల్పఁగఁ బూని శ్రద్ధతోన్. ౭ 3000

---

* అహ మాక్రమితుం సౌమ్య-అనిమా.

క. సదనునకు నేఁ గందు; సజరమై పుష్పంబు నగుచు ♦ శవ మొందు మహా
త్మంరీతిఁ గానఁబడియెఁ, ధరణీశ్వర! యాకాశంబు ♦ తనవసరమునన్. ౮

సీ. సంక్షిప్తకమ్మున ♦ బలవంతమయి సరోవరము యాత్రయముగఁ ♦ బరఁగుచుండెఁ
దనుకాంతి యెంతయుఁ ♦ గననగుచుండెను; జింతించితిని దీని♦సిద్ధి యెట్టు
లనుచు ముహూర్తము ♦ సుసమున నారీతిఁ దలఁచుచు దానిన♦త్తటమునందు
నుంటి నీచిత్రమె♦ట్లో యని; యంతలో నద్భుతదర్శనం♦బై నిరుపమ

తే. మగుచు సత్త్వన్వితంబయి ♦ యంబరమునఁ
గానఁబడియె విమానంబు ♦ సప్రహంస
సంయుతంబయి చిత్రై♦జవము మిగిలి
యుండు నతిమానసంతుష్టి ♦ యలరె నొకఁడు ౧౧ 3002

క. సురపురి వసింప నప్సర, పరిసరం బద్దాన సురల♦పూఁబోఁడులు సుం
దరగతులఁ గన్నుఁ గొల్వఁగ, వరభూషణరుచిరుఁ డగుచు ♦ భాసిల్లె నృపా!.

ఆ. తనువిలాసములను ♦ నగుసంగతులు గొంద, ఱమల గేయములను♦నద్భుతముగఁ
బాడి; రంతఁ గొంద ♦ ఱాసిరి వీణాది, వాద్యములను నేర్పు ♦ వఱలుచుండ.

క. కొందఱు వాయించిరి గాఢి, కొందఱు సంతోషమునలరఁ ♦ గోయని ధ్వని యిం
పొందఁగఁ జేసిరి నృత్యము, కొందఱు స్వేచ్ఛగను జేయఁ ♦ గోరిరి రామా!.

క. తరుణులు కొందఱు సుందర, హిరణ్యదండములఁ గాంతి ♦ నెనఁగుచుఁజంద్రం
బుగుడించు చామరంబులఁ, గరములఁ గైకొనుచు విసరఁ♦గా మొదలిడఁగన్.

తే. పుండరీకేక్షణంబులఁ ♦ బోలువుభూఱు
నతనిమోము మాటై వికసించె; ♦ నంత నతఁడు
సింహపీఠిక విడిచి యు♦చ్చైకపు ఠీవ
విమానంబు దిగి వచ్చి ♦ యాకాశమును. ౧౫ 3007

క. తినియెను శ్రీరామా! నేఁ, గనుచుంటి ననంతరంబ ♦ కడఁగి యతఁడు క్రొ
వ్విసమాంస మెల్ల స్వేచ్ఛగఁ, దిని నదిసుం జేరి యచటి ♦ దివ్యసలిలమున్.

తే. విధియుతంబుగ స్పృశియించి ♦ వే విమాన
మెక్కఁ బోవుచునుండ నే ♦ నన్ని యతని
దేవసంకాశు స్వర్గిని ♦ భావ మలరఁ
గాంచి యిట్లంటి; నోభూమి♦కాంత! రామ!. ౧౮ 3009

క. సురసంకాశా! యెవ్వఁడ, వరయఁగ నాహార మిద్ది ♦ యతిగర్హితమై
పరఁగెడుదానిం దింటివి, కరుణించి వచింపు దీని♦కారణ మెల్లన్. ౨౦ 3010

క. ఎవనికి నీయాహారము, చవిగా నుండునొ కలదు? ♦ [1]స్వర్గాయుతు

[1] స్వర్గాయుతుల్యసదాంగ=దేవతాసమానమై శ్రేష్ఠమగు దేహము కలవాఁడా అని యర్థము. దేవసమ్మత-అనియు.

ల్యవరాంగ! చిత్ర మయ్యెడి, జనమున వినిపింపు దీని♦సత్యం బెల్లన్ ౨౧ 3011

క. వినఁగోరెద నాహారం, బనఘా! యోగ్యంబు గాది ♦ దంచున్ దోఁచెన్
గనఁగ శవం బిది యెట్లీ, వనూనముదమారఁ గొంటి ♦ వరుసయ్యెఁ జుమీ.

చ. అన విని స్వర్గగామియగు ♦ నాతఁడు స్వాంతమునం గుతూహలం
బును గని సత్యవాక్యములఁ ♦ బొందుగఁ దద్విధ మెల్లఁ జెప్పె; నో
జనవర! యావిధంబు వినఁ ♦ జాలఁగ నచ్చెరువై కనంబడున్
విను వచియింతు నాతని సు♦వృత్తము సర్వము విన్నరీతిగన్. ౨౨ 3013

డెబ్బదియేడవ సర్గము సంపూర్ణము.

---

౭౮ సర్గము.

అగస్త్యుఁడు రామునకు నాభరణము దొరకినవిధముఁ దెలుపుట.

చ. అనుటయు నాదువాక్కు విని ♦ యాదివిజాలయగామి ప్రీతి న
న్గని శుభవాక్కు లివ్వి యని ♦ కైయుగమున్ ముకుళించి రామ! యి
ట్లనియెను; బ్రాహ్మణోత్తమ! *సు♦ఖాసుఖవృత్తము నాది దాఁటఁగా
ననువుపడంగ రాని దిది♦యా వచియించెద నాలకింపుమా. ౧ 3014

క. అడిగితివి గానఁ దప్పక, నుడివెద; వైదర్భనామ♦నుతభూవిభుఁ డో
క్కఁడు కీర్తిశాలి గలఁ డా,తఁడె నాజనకుండు మున్ను ♦ తనరు విభూతిన్.

తే. అతని పేరు సుదేవుఁ డా♦యనఘుఁ డేజ,గత్త్రయంబున వీరైక♦ఘనుఁడు; భార్య
లిరువు రాతని కొప్పుదు♦రెలమి నొక్క,పత్నికొకఁడుగ నాత్మజ♦ద్వయముగలిగె.

క. వారలలో జ్యేష్ఠుఁడ నో,ధారణిసుర! శ్వేతుఁడనఁగఁ ♦ దగుదు సురథుఁడున్
భూరిపరాక్రముఁ డనుజుఁడు, సారయశోరాజితుండు ♦ శాంతియుతుండున్. ర

క. జనకుఁడు సురపురి కేగఁగ, జను లెల్లరు నన్ను నృపుని ♦ సరగునఁ జేయన్
మనిచితి ధర్మపథంబున, జనులను శ్రద్ధాదరముల ♦ క్షమ చెలువారన్. ౫

చ. మనుజులు ధర్మమార్గ మణు♦మాత్రము తప్పక యుండఁ బ్రోచుచుం
డ నొకసహస్రవర్షములు ♦ నాపరిపాలనమందుఁ జెల్లెఁ బా
వననియమా! ద్విజప్రవర! ♦ వారక యట్లిల నేలు నేను నొ
య్యన నొకహేతువుం దలఁచి ♦ యాయువు గన్గొని మృత్యు వెన్నుచున్. ౬

ఆ. చాలు నింక రాజ్య♦లీల లంచుఁ దలంచి, యావనంబుఁ జేరి ♦ మృగపతత్త్రి
వర్జితముగఁ జొరఁగఁ ♦ బడనిదిగను గను,పట్టఁ గాంచినాఁడ ♦ బ్రహ్మమాని!.

క. సర సిది శుభతమమై నా, కరుదుగఁ గన్పట్టఁ దపము ♦ నతినియమమునన్
జరపం జొచ్చితి రాజ్యము, పరిపాలింపంగ సురథు ♦ భ్రాతను నృపుఁగన్. ౮

---

* మ హైతత్సుఖదుఃఖయోః, దురతిక్రమణీయం హి-అనిమా.

క. ఒనరిచి యభిషిక్తుని భూ,జనులకు నర్పించి యిందు ♦ సగసతటమునర్
మనమున నియతిం దగఁ దప,మును జేసితిఁ జాలకాల♦ము మనీషివరా!. ౯

సీ. మూఁడువేలేం డ్లిట ♦ మునివర్య! తపము నీగుసుత్తరవనమునఁ ♦ గోర్కి మీఱ
నన్యదుష్కరముగ ♦ నాచరించితి; నంత ననుపమువిధి లోక♦మునకుఁ జనితి;
స్వర్గభూతుండనై ♦ సాధుతపశ్శక్తి నలరిన క్షుత్పిపా♦సలు సతంబు
బాధింపఁగాఁ జొచ్చెఁ ♦ బరమమునీ! దాన వ్యథితేంద్రియుండనై ♦ యాజగత్త్ర
తే. యాధిపుని బ్రహ్మఁ గాంచి యి♦ట్లంటి దేవ!,క్షుత్పిపాసావివర్జిత♦క్షోణి యిద్ది
బ్రహ్మలోకంబునాఁ బడుఁ ♦ బ్రాగ్జనిక్ర్రుత,కర్మ మెట్టిదో నాకిందుఁ♦గలిగెక్షుత్తు.

క. అనవరతంబు పిపాసయు, జనియించెను గాన నాకుఁ ♦ జక్కనిభోజ్యం
బును జెప్పుమా పితామహా!, యన బ్రహ్మ వచించె నిట్టు ♦ లారసి నాతోన్.

తే. స్వాదుతైతగు నీదు మాం♦సమును నీవె
యనుదినంబును భక్షింపు ♦ మనవినాథ!
యదియె యాహారమగు నీకు ♦ నాత్మతనువుఁ
జక్కఁ బోషించుచుం దపం ♦ బక్కజముగ. ౧౪ 3025

క. ఒనరించితి కాదే యో,జనవర! నాట నిది బీజ♦సత్తమ మయ్యెన్
గనుకే యంకురతను గా,వున దానినె తినుము మున్ను ♦ పొందవు తృప్తిన్.

క. వన మది సత్వనిషేవిత, మనుపమఫలమూలనికర♦మగు నందు వసిం
చిన నీవును భిక్షార్థిగఁ, జనుదెంచిన యతికిఁ జిత్త♦సన్మద మలరన్.౧౬ 3027

ఆ. భిక్ష యిడక యుంటి ♦ నతి యనుగునగి, యనితలంపవై తి ♦ వతులతపము
నల్పనాఁడ వట్టి ♦ చంనమ్ముగావున, స్వర్గవాసమైన ♦ నంతతంబు. ౧౭ 3028

క. నిను క్షుత్పిపాస లేఁచెడుఁ, గనుకనె పోషించినట్టి ♦ కాయంబును జ
క్కనిరుచిగల్గినదానిసె, గొను మాహారముగ సుధను ♦ గ్రోలినరీతిన్. ౧౮

తే. తృప్తిఁ బొందుచు నుండుము♦దివ్యతేజ, పావన స్త్యమహాముని♦యరిజనులకు
దుష్ప్రధర్షుఁడు వచ్చు వి♦ధూతకష్ట,జాలుఁడవగుదు వీవు త♦త్సమయమందె.

క. ముని యతఁడు దేవసముదయ,మును దరియింపంగఁ జేయఁ ♦ బోలు సుశక్తిం
దనరారుక్షుత్పిపాసల,వనటం బడు నిన్నుఁ గూర్చి ♦ పలుకన్ వలెనే. ౨౦

క. గురుబాహూ! ని ...త్నతఁడు, తరియింపం జేయఁ జాలు ♦ ధన్యుఁడనియె; నా
సురతల్లజువాక్కుల విని, పరమవిగర్హితము నాదు ♦ నపువుం దినుచున్. ౨౧

క. అనుదిన మీరీతిని నే, వనికిన్ వచ్చుచును మగల ♦ స్వర్గంబునకున్
జనుచున్నవాఁడ వర్షము, లనేకములు చెల్లె నిట్టు ♦ లంగము దినఁగన్. ౨౨

చ. తను విది క్షీణ మొందదు ము♦దంబునఁ బొందదు చిత్త మోమహా
మునివర! యిట్టికష్టములఁ♦బొందెదు న న్గరుణించి కష్టరా

శిని దొలఁగించి కావు మిటఁ ♦ జేర నగస్త్యుఁ డొకండు శక్తుఁ డ
న్యునకు నగమ్య మియ్యది ద్వి♦జోత్తమ! నన్నుఁ దరింపఁజేయఁగన్. ౨౮ 3034

[1]క. కొను మీయాభరణంబును, మునివర! కరుణింపు స్వర్ణ♦మును ద్రవ్యము వ
స్త్రనిచయము భక్ష్యభోజ్యము,లను నీయది యాభరణము♦లను దగ నిచ్చున్.

తే. బ్రహ్మమానీంద్ర! కోరిన♦వాంఛితముల,నొసఁగువాఁడనుభోగాళి♦నొసఁగువాఁడ
నుద్ధరింపుము కరుణింపు♦మో మహాత్మ!, యనిన నాస్వర్గివగుపల్కు♦లాలకించి.

క. తరియింపఁజేయఁగా నా,భరణం బిద్దాని మిగుల♦భాసురము మహో
దరమున గ్రహియించితి నేఁ, బరిగ్రహింపఁగనె యతని♦ప్రాక్తనువచటన్. ౨౯

క. వెస నశియించెను రాజ,ర్షిసత్తముం డట్లు తనువు ♦ చెచ్చెఱ నశియిం
ప సురపదంబునకుం జని,యె సంతసం బొప్పుచుండఁ ♦ దృప్తుం డగుచున్. ౩౦

క. ఆతనికొఱకై దీనిని, భూతలనాథా! గ్రహించి ♦ పొలుపుగ దానిన్
జేతం బొప్పక యుండిన, నీతరుణము దాఁక నేను ♦ నిందుంచితిఁ జూ!. ౩౧

ఆ. దాని నీకు నొసఁగఁ ♦ దగునని యెంచితి
నిదియుఁ జూడఁ జిత్ర ♦ మొదవు రామ!
యతఁడు ధూతపాపుఁ♦డై సుఖంబుగఁ దన
పదముఁ జేరఁబోయెఁ ♦ బార్థివేంద్ర!. ౩౨ 3040

ఎబ్బదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౭౯ - వ సర్గము.

దండకునివృత్తాంతము రామునకు నగస్త్యమహాముని చెప్పుట.

క. ఆయద్భుతతమవాక్యము, నాయవనీసురమునీంద్రుఁ ♦ డట్లు పలుకఁగా
నాయవనీశుఁడు విస్మయ, మూయెడఁ దోఁపంగ మరల ♦ నమ్మునివరుతోన్. ౧

క. గౌరవ మలరఁగ నిట్లను, [2]ఘోరంబగు తద్వనమున ♦ క్షోణీశుఁడు దు
ర్వారతపం బొనరుపఁగా, నేరీతి మృగద్విజాళి ♦ యెసఁగక యుండెన్?. ౨

క. మనుజవిహీనంబయి త,ద్వన మలరకయుండఁ దపము ♦ వైదర్భుఁడు చే
యను బోయె నెట్టు? లయ్యది, వినవలతుం దత్త్వ మెల్ల ♦ వివరింపు మునీ!. ౩

సీ. అనుచుఁ గౌతూహల ♦ మలరంగ రాముండు,ప్రశ్న చేసినముని♦ప్రవరుఁ డగుచు
బరమ తేజస్వి యీ♦భంగిని వచియించె; మును కృతయుగమున ♦ మనుజనాథ!
దండధరుండు శా♦స్తయు మనుసంజ్ఞుండు నయి యుండె నాతని ♦ కాత్మజన్ముఁ
డిక్ష్వాకువన నొప్పె ♦ హితమతి కులవర్ధనుఁడు కీర్తిశాలి యా♦తఁడు మహాత్మ!

---

1 ఇదం తావ త్సువర్ణంచ ధనం వస్త్రాణి చ ద్విజ, భక్ష్యం భోజ్యంచ బ్రహ్మర్షేదదా త్యా భరణానిచ-అనియూ. 2 భగవం స్తద్వనం ఘోరం తప స్తప్యతి యత్ర సః-అనియూ.

తే. యతని జ్యేష్ఠుని దుర్జయు ♦ నధిపుఁ జేసి
రాజ్య మేలుము ధరఁ గల ♦ రాజవంశ
ములకుఁ గర్తవు నీవు తా♦వలయు ననుచు
ననిన నట్టులె చేసెన ♦ ననుచు నతఁడు. ౬ 3044

క. ప్రతిన యొనర్చెను రామా!, పిత దానికి మోద మంది ♦ పెంపు మిగుల నీ
గతిఁ బల్కె మరలఁ దనయా!, యతిశయమోదంబుఁ గంటి♦నట్టిఁడవగుమా.

ఆ. సంశయంబు లేదు ♦ సకలవంశములకుఁ, గర్తవగుదు దండ♦కలనఁ బ్రజలఁ
గావు హేతు వుండె♦కయ దండ మిడఁకుము, తప్పుచేయు మనుజ♦తతులయందు.

క. మనుజేంద్రుఁ డెవఁడు దండన,మును జక్కఁగ నునుచున్స్వర్గ♦మును బొందునతం
డని పెద్దలు చెప్పిరి; కా,వునఁ బుత్రక! యత్నవరుఁడ♦వుగ నుండఁదగున్. ౯౫

క. పరమము ధర్మంబు గదా, ధరణిం జెలఁగు దాని ♦ దలఁపుము మది నం
చురుమతి మను వాత్మజునకుఁ, బరమగతిం జెప్పి హర్ష♦పరిపూర్ణుండై. ౧౦౫

తే. శాశ్వతంబగు బ్రహ్మ♦సంభవుండ
మొందెఁ; ద్రిదివంబు మను విట్టు ♦ లొందె నంత
నాత్మజుండగు నిక్ష్వాకు ♦ వసుమతీశ
ములరఁ దనయులఁ గాంచు డె♦ట్లనును సుదిసి. ౧౧౫ 3049

క. ఆలోచించెను; బిదపన్, జాలఁగ బహుకర్మతతులఁ ♦ జక్కని శ్రద్ధా
లోలుండై యొనరిచి సుర,బాలసతుల్యులను బుత్ర♦వరులం గనియెన్. ౧౨౫

తే. ధర్మమతియైన యిక్ష్వాకు♦ధరణివిభుఁడు
తనయులం గాంచె వారిలో ♦ మనుజనాథ!
కట్టకడపటితనయుండు ♦ చదువిమూఢుఁ
డసకృతవిద్యాపరిశ్రముం ♦ డౌట నతము. ౧౩౫ 3051

క. తనయగ్రజులం గొల్చుచుఁ, దనివొందుచు నుండె వాని♦తండ్రియె దండుం
డని పేరు వెట్టె నతనికి, మనమునఁ దలపోసి యల్ప♦మతియను నూహన్.

తే. తప్పు కితనికి దండప♦తనము దేహ,మందుఁ గలుగంగఁ గలదని ♦ యట్టిపేరు
పెట్టి యతిఘోరదేశం బ♦దట్టి దిశని,కుంచెఁ జాలింపదని యాత్మ ♦ నూహచేసి.

*క. కనఁజాలక రిపుకాలుఁడు, జనపతి యాతండు వింధ్య♦శైవలమధ్యా
వని గాంచి యందు నాతని, నునిచెం దదాధిపత్యమందు ♦ నొడయం డనుచున్.

సీ. పర్వతరమ్యత♦ద్భాగంబునన్ దండు నరపతిగాఁ జేసి ♦ పుర మనుత్త
మమును నిర్మించె; నా♦త్మాపతి తన్నామమును మధుమంతమై ♦ భూరికీర్తి
నందు, నియ్యది యంచు♦ననువదించెను; దరువాతఁ దండుఁడు భృగు♦ప్రవరుఁడైన
శుక్రు నాచార్యుఁ గా ♦ నువ్రతు వరియించె, నిట్టు లాదండుఁ డ♦హీనతేజుఁ

* వింధ్యశైవలయో ర్మధ్యే రాజ్యం ప్రాదా దరిందమ-అనియూ.

తే. డైన శత్రుని గూడి రా♦జ్యంబు చేసె
హృష్టమనుజవికీర్ణమై ♦ యింద్రురాజ్య
మట్లు చెలువారె; దండుఁ డ♦య్యవని నింద్రు
కరణిగాఁ బాలనము చేసె ♦ ఘనయశమున. ౧౯ 3055

క. మనుతనయుండౌ దండుం, డనూనశక్తిం జెలంగు ♦ నయ్యైశనసుతో
డను గమ్రరీతి రాజ్యం,బు నేలె ధర్మైకమార్గ♦మునఁ బ్రజ లొప్పన్. ౧౯౹

తే. రాజ్య మయ్యది విస్తృతిఁ ♦ బూజ్య మగుచు
నలర గురునాశయమురీతి ♦ నమరవిభుఁడు
స్వర్గ మేలినయట్లు రా♦జ్యంబు దానిఁ
బాలనము చేసె ధర్మత♦త్పరుఁడు నగుచు. ౨౦ 3057

ఎబ్బదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౮౦ - వ సర్గము.

దండుఁ డరజను బలాత్కరించుట.

చ. అని వచియించి కుంభభవుఁ ♦ డారఘురాముని గాంచి వెండి యి
ట్లనియెఁ; గథాప్రపంచ మొకఁ ♦ డాదృతి నే వినిపింతు భూధవా!
వినఁదగు; దండుఁ డాతఁ డట ♦ విరోధివిహీనరీతి నె
మ్మనమున శాంత మూని బహు♦శోభనము మీఱఁగఁ బెక్కువర్షముల్. ౧౹

క. ధరణిం బాలించెను; నొక, తరుణంబున నతఁడు శుక్ర♦ధామమ్ము మనో
హరమును బొందెను జైత్రం, బరుదేరఁగ మనమునందు ♦ హర్షము పొదలన్.

చ. కనుఁగొనె దండుఁ డందు ముని♦కన్య ననుత్తమరూపఁ గాననం
బున విహరించుదానిఁ గనఁ ♦ బొంకముగా నలరారుదాని; నం
త నతఁడు మన్మథాంబకని♦తాంతతరార్దితుఁడై కుబుద్ధియై
తనదగుధైర్య మెల్లఁ జెడ ♦ దగ్గఱ కేగి వచించె నీగతిన్. ౨ 3060

క. ఎందుండి వచ్చితివి నీ,విందుల కోసైకతాభ♦హితసుశ్రోణీ!
పొందుగఁ జెప్పు మదెవ్వరి,కిం దనయవు మన్మథాస్త్ర♦కృతతాఁవుడనై. ౨౹

క. నినుఁ బ్రశ్నించితిఁ దరుణీ!, యని పల్కెడు మోహమత్తు ♦ నాతని మదనా
స్తుని గాంచి భార్గవునిస,త్తనయయు ననునయము దోఁపఁ ♦ దా నిట్లనియెన్.

సీ. భార్గవుతనయను ♦ వరముని యాతండు పరులకు నెవ్విధి ♦ బాధకల్గ
కుండు కర్మంబుల ♦ నొగిఁ జేయువాఁడు నూ! యరజ నా పేరు జ్యే♦ష్ఠాత్మజాత
నగుదు నే నతనికి ♦ నాశ్రమ మందిందు వసియించుదానను ♦ వసుమతీశ!
బలవంతముగ నన్నుఁ ♦ బట్టఁ జూడకు, పితృవశనౌటఁ దండ్రియే ♦ పరఁగునీకు

ఆ. గురువుగాఁగ, నీవు ♦ క్షోణీసురర్షికి, శిష్యుఁడవు గదా? వి♦శిష్టచరితుఁ

జతఁడు క్రుద్ధుఁడైన ♦ వ్యసనం బనంతంబు, గల్గఁ జేయుశక్తిఁ ♦ గలఁడునుమ్ము.
క. సుమతరశేషక్షత్ర భూప,స్ఫురణాంబున వెలయు నతఁడు ♦ సుమ్ము; వసుమతీ
శ్వర! నన్నుఁ బొందఁ గోరిన, వరఁగునదే నీదు మదిని ♦ భార్గవు నడుగన్.
క. నాతండ్రి మహాద్యుతి సం,క్రీడని నొనరించి నీవు ♦ వేఁడుము మార్గం
బితరము సంకోచ్యకటి కల,దే? తెలుపఁగ ధర్మవిహిత ♦ మెద్దియు రాజా!. ౧౦
తే. అట్లుగాక యధర్మంబు ♦ నాశ్రయించి
నట్టులైన ఘోరాంబు మొ♦య్యునఁ బొసంగు;
భార్గవుం డాగ్రహించిన ♦ భస్మములగు
లోకములు మూఁడు వేయేల ♦ పలుకు లింకేల?. ౧౧ 3066
క. జనకుని నీవె యాచిం,చిన నిమ్ముఁ బుణ్యాత్మ! నీకుఁ ♦ జెప్పెద నన్ని
చ్చు నటంచుఁ బలుకు నరజను, జనపతి కామాస్త్రములకు ♦ స్వాంతము తూలన్.
క. శిరమును దగుఁగఁగ నంజలి, సరఁగించి సుమనంబు తెను న♦వశ్యము దుష్కృ
త్యరతికిఁ జొప్పఁగఁ బలికెను, దగునే! దయ చూపి నన్నుఁ ♦ దగుఁగావంగన్.
క. కాలక్షేపము చేయకు, మోబాలనా! నీవినుత్త ♦ మొగి ననుతతి నీ
వేళ నశియించుఁ గావునఁ, జాలం గృపయుంచి ప్రోవు ♦ చంద్రనిభాస్యా!. ౧౪
క. నినుఁ గూడినంత స్మృతి యు,బ్బిన నబ్బెం గాక యొక్క ♦ వేళ దురంతం
బనఁదగు శాపము గల్గిన, వనితా! నా కగును గాక ♦ వైశమ నన్నున్. ౧౫
క. తగునే! పొందుము నిను నన,వరతవశ సేవించువానిఁ ♦ బ్రద్యుమ్నాస్త్రో
త్కరవివశులు న న్నని యూ,శుసపడ యగూని న్నిమిన్న ♦ దోఃపటుత తగన్.
క. వల దిది తగదని చెప్పిన, బలయుతుఁ డోటన్ మహీశు♦పట్టి యతఁడు నా
లలనం బట్టి రతిక్రీ,డలఁ దేలం దొడఁగె న్యగుఁ ద♦డంపఁగఁ బెలుచన్. ౧౭
క. ఈరీతి నట్లు దండుఁడు, ఘోరాపద్ధంబు చేయుఁ♦గూడని రీతిన్
గోరి యొనరించి చన్యనఁ, జేరెన్ మధుమంతపురముఁ ♦ జెలఁగెడు వేడ్కన్.
క. అరజాలలనయు నాశ్రమ, పరిసరమున నేడ్చుచుండె; ♦ బ్రాహ్మణవరుఁడై
పరమతపస్వియునయి నిర్జరతుల్యుఁడునైన తండ్రి♦జాడం గనఁగన్. ౧౯ 3074

ఎనుబదియవ సర్గము సంపూర్ణము.

౮౧-వ సర్గము.

శుక్రుఁడు దండునకు శాప మొసంగుట.

చ. సురముని తీవ్రతేజుఁడగు ♦ శుక్రుఁడు కూఁతుచరిత్ర మెల్ల నా
తురపడి శిష్యుఁ డొక్కరుఁడు ♦ తోడ్తోడనె తెల్పఁగ వానితోడ న
త్వరముగ నాశ్రమంబునకు ♦ వచ్చి క్షుధార్తిని జాలఁ దూలుచున్
ధరణిరజంబు దేహమునఁ ♦ దద్దయుఁ గప్పడు పుత్రికామణిన్. ౧ 3075

క. అరజను దీనను గాంచెను;, నరుణరుచుల్ తన్నుఁ గ్రమ్మ ♦ నలరక తేజో
విరతిం బ్రత్యూషంబున, నురుతరముగఁ గాంచుచున్న ♦ జ్యోత్స్నవిధమునన్.

క. తనతనయ బెండుపడి యే,మనఁ జాలక యుండఁ గాంచె ♦ నాతండు క్షుధా
ర్తిని బొందియుంటచే మిం,చెను రోషము ద్విగుణముగుచుఁ♦జిత్రగతులచేన్.

సీ. మూఁడులోకంబులఁ ♦ గూడ నొక్కత్తున దహియించునట్టిచం♦దమున నద్ది
యడరఁగా శిష్యుల ♦ కనియె నీరీతిగా; నవిజితాత్ముండయి ♦ యవనిపతిత
నంది గర్వించుచు ♦ నతిశయాధర్మంబు గావించె, దండుఁ డి♦క్ష్వాకునందనమున;
నయ్యది ఘోరమై ♦ యాగ్రహించిన యగ్ని శిఖవోలెఁ జూడంగఁ♦జెప్పఁ దగని

తే. యట్టి యాపత్స్వరూపమై ♦ యమరె; దుష్ట
బుద్ధియగు నీతనికి మృత్యు♦వు పరిసరము
నకు వెసం జేరెఁ, గాన నీ♦నరపతి కడు
మందునగ్నిశిఖం దాఁక ♦ మదిఁ దలంచె. ౯ 3078

చ. కన విన రాని పాపమును ♦ గాదన కీతఁ డొనర్చె నిట్టిరీ
తిని జెడుబుద్ధి యందులకుఁ ♦ దృప్తిగఁ బొందఁదగున్ ఫలంబు పా
పనిచయకర్మముల్ ఫలము ♦ బాగుగ నీయక పోవునే ధరన్;
గనుకనె యేడురాత్రముల♦కాలమునందు సభృత్యబంధుఁడై. ౬౫ 3079

క. తనపాపకర్మముల నా,త్మను దలఁచుచు నంతమొందు ♦ దండుఁడు శతయో
జనపరిమితతద్దేశం,బును, శుక్రుఁడు చేయుఁ గాక ♦ బూదిగఁ బెలుచన్. ౮

ఆ. సర్వసత్వములును ♦ స్థావరంబులు [illegible]ం,బులును బాంసువర్ష♦మున నశించుఁ
గాక దండువిషయ ♦ మేకడ నెందాఁక, నమరు నంతదాఁక ♦ నస్మదాజ్ఞ. ౯౫

తే. పాంసువర్షపరీతమై ♦ పరఁగుచుండఁ
గలదు సప్తదినంబుల ♦ కాల మింక;
ననుచుఁ గ్రోధాగ్నితప్తుఁడై ♦ యాస్థలమున
నున్న జనములఁ గాంచి యి♦ట్లొప్పఁ బలికె. ౧౦౫ 3082

క. స్థల మిది వాసార్హము కా,దలఘుజవం బొప్పఁగా స్థ♦లాంతరమునకున్
వెలలుఁడు చింతిల్లక యని, పలికెను శుక్రోక్తుల విని ♦ బ్రాహ్మణు లెల్లన్. ౧౧

క. ఆయాశ్రమంబు వదలి త,దీయాటవి కంతికమున ♦ దివ్యస్థలమున్
రోయుచు నుస్థలమును గని, యాఁటువసిం గట్టుకొనిరి ♦ యాశ్రమపంక్తుల్.

చ. మునిపతి యొల్లమానులకు ♦ ముక్తిని నచ్చట నిచ్చి యొండు తా
వున నరు లెల్ల నుండుటయుఁ ♦ బొందుగఁ గూఁతును గాంచి యిట్లనెన్;
వనితరో! యీపదంబునను ♦ వాస మొనర్పు సమాహితాత్మవై
వన మిది యోజనంబు లోక ♦ వందకు నూటిగనా సరస్సుగన్. ౧౩౫ 3085

క. సుకవినికాంతిం బొల్చెడు, నగజా! నుటఁ గాలు మొక్క ♦ యనువునఁబుచ్చన్;
దనరారి యొప్పెడు కాలం, బగుడెంచుము నీదుమునగతి ♦ కాధారముగన్. ౧౪

క. నినుఁ జూచి నీరువనమ్ము నుండెడు భూతముల స♦మూహాంబులకున్
ననారాకుంటెడు న్నృశంస్వ, కాంగ చరాత్రియామము ♦ కాలమునందున్. ౧౫

ఆ. పొందునన్న కొంత ♦ ... సద్దాన, బాధ నొందకుండ ♦ నతిలు సతము;
... చక్కఁగ విని, బ్రహ్మమానిపలుకు ♦ భద్రద మని.

క. మనముల దుఃఖించుచు నట్లనె యుండెదనంచుఁ బలికె ♦ ... శుక్రునితో;
మునిపతి యోగము నేర్చ, ... క్రమము పట్టఁ ♦ బనిచి వసించెన్.

క. అంతట పంపుని రాజ్యం, బంతయు బంధుభృత్య వాహ ♦ ...న్వితముగ సం
క్రాంతంబయ్యెను శుభిదు, ... లను స ప్త ♦ రాత్రములందున్. ౧౭

క. మునిపతి చెప్పినచొప్పున, జనపద మది యెల్ల భస్మ ♦ సాత్కృతమైనన్
గనుపట్టె రాజ్య మది ని, ర్జనజంబయి ఘోరవన్యమైన ♦ మాడ్కిన్ రామా!. ౧౮

తే. వింధ్యశైలశిఖరమధ్య ♦ వినసితముగ
దేశ మయ్యది శ్రీరామ! ♦ దివ్యమౌని
శాపవశమున విక్రితినం ♦ జస్తమయ్యె
నదిమొదలు దండకారణ్య ♦ మనఁగ నెగడె. ౧౯ 3092

క. మునులు వసించినతా వది, జననాథా! యదియొ మొదలు ♦ తత్స్థలమున నొ
ప్పెను జూడు జనస్థానం, బనఁగా; నృశ్యాంశ మిచ్చి ♦ యంతయు నీకున్. ౨౦

క. వినిపించఁబడియె ... నీకు, నానయు విని నిన్ను భూమి ♦ నుందన! ప్రశ్నిం
చినదానికి నొయ్యఁ జెప్పినదానికి బదులు ♦ వార్షము గనుమీ

తే. ఇంక సంధ్య నుపాసింప ♦ హితము సుమ్ము
సమయ మిది యందుఁ గని ♦ యనురే ...
మౌనివరు లెల్ల జలపూర్ణ ♦ నూతన కుంభ
హస్తులై యర్ఘ్యములు చేసి ♦ నరుగాచేదు. ౨౧ 3095

క. పరితృప్తి నొందఁ జేయుచు, నగుపగుధ క్తిన్ జపించు ♦ నియతిం గని, రా
దరమున వారలతో భ్రాన్సుఁ గొలిచి నట యుక్తనుచు ♦ త్సానురమునియున్.

తే. రామ! రఘుకులవారిధి ♦ సోమ! సూర్యుఁ
డస్తమింపంగఁ బోయెడు ♦ నట్టి లోట
జలము లుండెడుచోటికి ♦ జనుము జలము
లను స్పృశింపుము సూర్యుఁ గొ ♦ ల్వంగ భక్తి. ౨౨ 3097

ఎనుబదియొకటవ సర్గము సంపూర్ణము.

౮౨ - సర్గము.

—ఆఆ రాముఁడు మరల నయోధ్యకు వచ్చుట. ఆఆ—

చ. అన విని మౌనివాక్యముల ♦ హర్షము నొంది రఘూద్వహుండు సం
ధ్యను గొలువంగ, నచ్చర ల♦హర్నిశముం గొలువంగఁ బుణ్యమై
తనరుసరోవరంబునకుఁ ♦ దానవు డేగి జపం బొనర్చి; నె
ట్లన జలముల్ స్పృశించి యప♦రాద్రికిఁ బోయెడునూర్య భక్తిచేన్. ౧

తే. గొలిచి పశ్చిమసంధ్యను ♦ గోర్కి దనరఁ
దా నుపాసించి మహితాత్ముఁ♦డైన కుంభ
భవుని యాశ్రమమును జేర♦వచ్చె; నంత
నమ్మునీంద్రుఁడు కందమూ♦లాదు లవుడు. ౨ 3099

క. పలువిధములైన లతలను, సులలితశాల్యన్నములను ♦ శుభగుణునకు భూ
పలలామునకున్ భుక్తికి, నలఘుతరప్రీతిఁ గూర్చె ♦ నంత నతండున్. ౩ 3100

క. అమృతోపమమగు నాయన్నముఁ జక్కఁగ ననుభవించి ♦ నరపతిసంతో
షముఁ దృప్తినొందియారే,యి మునీంద్రునిచెంతఁగడపె♦నెలమి మిగులఁగన్.

సీ. అరినిషూదనుఁడైన ♦ యారాఘవుఁడు తెల్లవాఱఁగా లేచి స♦ద్భక్తిఁ గాల్య
కృత్యంబులం దీర్చి ♦ హితమతి నాహ్నికకృత్యంబు జరపి ము♦నీంద్రుతోడ
గమనంబునకు నాజ్ఞఁ ♦ గరుణింపుఁడని వేఁడ నూహించివందన♦మ్మొగినొనర్చి
కుంభసంభవ! ముని♦క్షోణీశ! పురి కేగ నానతి వేఁడెద ♦ ననుమతింపుఁ

తే. డేను ధన్యుఁడ మీకృప♦నిందుఁ గంటి
గానఁ గృతకృత్యుఁడను మహా♦మౌని చరణ
దర్శనముచేయఁ గంటి నా♦త్మను బవిత్ర
ముగ నొనర్చుకొనన్ వత్తుఁ ♦ దగినయపుడు. ౬ 3102

చ. అని యిటు లాకకుత్స్థకులుఁ ♦ డాదృతిఁ బల్క మహాద్భుతంబుగాఁ
గనఁబడువాక్య మద్ది విని ♦ కన్రుమతిం బరితుష్టుఁ డౌచు నా
మునిపతి యాతపోధనుఁడు ♦ మోమున సుస్మిత మాడ నిట్లనున్
జనవర! యద్భుతం బగుచుఁ ♦ జాల ముదం బిడు నీసువాక్కులన్. ౭ 3103

క. వినినాఁడ ముదముఁ గంటిని, మనుకులవారిధిశశాంక! ♦ క్ష్మాపతివర! భూ
తనిచయముల నీవే పావనమూర్తివి క్షణము నిన్ను ♦ వరునం బ్రీతిన్. ౯

క. కనఁజాలుదురో వారలె, యనఘులు పావనమనస్కు ♦ లగుదురు స్వర్గం
బున కేగఁ జాలుదురు పూజను బొందం దగినవారు ♦ సత్యము సుమ్మీ!. ౧౦

క. ఘోరంబగుదృష్టిని నిన్నేరైనం జూతు రేని ♦ యేవున యముఁ డ
వ్వారిన్ దండించి మహారౌరవమునఁ ద్రోయుఁ జుమ్ము ♦ రాఘవరామా!.

క. పరిశుద్ధుండవు శ్రీరఘువర! భూతగణంబులందుఁ ♦ బరికింపఁగ నీ

ధర నిన్నుఁ దలఁచినంతనె, పరమం బగుసిద్ధి నొందు ♦ భవములయందున్.
క. చనవయ్య! శ్రోన దోషం,బును బొందఁగ భీతిలేక ♦ పూజ్యతరంబై
కనఁబడు నవ్యగ్రుఁడవై, జనులను బాలింపవయ్య! ♦ చక్కనిరీతిన్. ౧౫
క. గతి నీవె యెల్లవారికి, నతిమానుషుఁడవు మహాత్మ! ♦ యన విని వినయో
న్నతి వోసి లొగ్గి వలగొని, క్షితిసురముని నయ్యగస్త్యు ♦ సేవించి తమిన్. ౧౬
తే. ప్రాజ్ఞుఁడా రాఘవుఁడు మాని♦పతిని భక్తిఁ
గొలిచి పుణ్యాత్ముఁవలన ని♦మ్ముల మహాశ్రి
మములఁ గైకొని యందున్న ♦ సాధువరులఁ
గొలిచి యవ్యగ్రుఁడై మునం ♦ బలుచుచుండె. ౧౭ 3110
క. కనకాలంకృతపుష్పక,ము నెక్కి వర్తించుచున్న ♦ భూపతివరు రా
ముని నాశీర్వచనంబులఁ, దనిపిరి మును లెల్లరట ని♦తాంతప్రీతిన్. ౧౮
సీ. అమరులు దేవేంద్రు ♦ నర్చించువిధమున నంబరతలమున ♦ నమలపుష్ప
కమునందు నున్న భూ♦కాంతుని గాంచిరి మును లెల్లఁ; గనకవి♦భూషితమగు
పుష్పకవరమునందుఁ ♦ బొలుచు నా రాముండు జలధరాగమమున♦సలిలదముల
చెంతనున్నట్టి శ♦శివిధంబునం బొల్చె నర్ధదినంబున ♦ నానృపుండు
తే. పురమునకుఁ బోయి తనసౌధ♦వరమునందు
మధ్యకక్ష్యను దిగియె నా♦మాడ్కిఁ బుష్ప
కంబు దిగి కామగంబయి ♦ కాంచనరము
నైన దానిని బొమ్మని ♦ యాజ్ఞ చేసె. ౧౯ 3112
క. చను నీకు శుభంబగు నం,చన నయ్యది స్వేచ్ఛ నరుగ ♦ నచ్చట ద్వారం
బునను న్న భటునితో ని,ట్లను లక్ష్మణు భరతుఁ బిల్వ ♦ మతివిక్రములన్. ౨౦
క. నారాకఁ దెలుపు, వారలు, భూరిదయం బొప్ప రాఁగఁ ♦ బూనుదురని గం
భీరోక్తుల నాపతి యిడ, ద్వారస్థుఁడు పోయె నాజ్ఞఁ ♦ దలఁగొని యంతన్.
ఎనుబదిరెండవ సర్గము సంపూర్ణము

---

౮౩ - వ సర్గము.

రాముఁడు రాజసూయము చేయఁ బూనఁగ భరతుఁడు వలదని చెప్పఁగా నంగీకరించుట.

క. చని యతఁడు భరతలక్ష్మణులను గని రామోక్తులను స♦కలముఁ దెలుపంగా
విని వారు రాఁగ నవ్వా,ర్తను దెలిపెను భూమిపాల♦తనమున కంతన్. ౧
క. కని ప్రియుల భరతు లక్ష్మణు, ననురాగముతోడ వారి ♦ నల్లన నాలిం
గనమున రంజిలఁ జేయుచు, జనపతి గూరిమిఁ బలికె ♦ సహజన్ములతోన్. ౨
చ. ఒనరిచినాఁడఁ జక్కఁగ మ♦హోత్తమభూసురకార్యమేను నిం
కను వరధర్మసేతువును ♦ గమ్రగతిం బరిరక్షణంబు చే

యను దలపోయువాఁడ; నది ♦ యుత్తమ మవ్యయమంచు నామనం
బునఁ దలపోయువాఁడ నిదె ♦ పో యఘమోచనమార్గ మారయన్. ౩౪

తే. ధర్మమునె సంస్మరించుట ♦ తగినపనియె
యింక నాయాత్మభూతులై ♦ యెసఁగు మిమ్ము
ననుజులం గూడి రాజసూ♦యంబు చేయఁ
దలఁతు నయ్యది శాశ్వత♦ధర్మము గద. ౫ 3118

సీ. శత్రుసూదనుఁడైన ♦ మిత్రుఁడన్ భూపతి రాజసూయమున ని♦ర్మలుని నగ్ని
సంతృప్తి నొందించి ♦ సత్వరంబుగ మిత్రత యనఁగఁ బడు సత్ప♦దంబునొందె;
రాజసూయ మొనర్చి♦రాజన్యుఁడౌ పాశధరుఁడు పొందెను బ్రీతి♦వరుణపదముఁ
జంద్రుండు ధర్మశా♦స్త్రంబుల నెఱిఁగినవాఁడౌట ధర్మైక♦పథముచేత

తే. రాజసూయంబుచేసి స♦ర్వజగములకుఁ
గీర్తిపదమైనలోకంబు ♦ నార్తిహరము
శాశ్వతంబును బొందెను; ♦ సహజులార !
యీదినమునందె నన్నుఁ గూడి ♦ యెసఁగు వేడ్క. ౮౪ 3119

క. పరికించి ధర్మమున్ మది, నిరుపమమాశ్రేయమెట్లు ♦ నిల్చునో మనకం
చరసి నయుక్తికముగ మీ, రురుతరధర్మంబు చెప్పు ♦ టొప్పుం జుండీ!. ౯

చ. అనుటయు వాగ్విశారదుఁడు ♦ ప్రాంజలియై భరతుండు పల్కె ని
ట్లని; పరమాత్మ! ధర్మము♦నయ్యది నిల్చును నీదుచిత్తసీ
మను సకలోర్వి నీదయిన ♦ నూనితశాసనమందె నిల్చు నిం
తని వచియింపరానిబల ♦ మట్టిదె విక్రమ మెన్న నీదెయా. ౧౦౪ 3121

క. గురుబాహూ! నిన్నున్ భూవరు లెల్లను దేవత లొగి ♦ బ్రహ్మను బోలెన్
ధరణీపతిశేఖరునిగఁ, బరమాత్మునిగాఁ దలంచు♦వారు సతంబున్. ౧౨ 3122

క. నిను మేముఁ దలఁచురీతిగఁ, జను లెల్లను దండ్రిగాఁగ ♦ స్వాంతంబులయం
దనవరత మెంచుచుందురు, ఘనబలశాలీ! ధరిత్రి ♦ గతి నీవె కదా ?. ౧౩౪

తే. ప్రాణులకు నీవె సతతసం♦త్రాణరూపుఁ
డవు గదా?; యట్టి నీవె భూ♦మివరనాశ
కరమయిన యజ్ఞ మిది చేయఁ♦గాఁ దొడంగు
టెట్లొ ? నృపవంశములు నశి♦యించుఁ జుమ్ము. ౧౪ 3124

సీ. [శశి రాజసూయాఖ్య♦నవ మొనరించిన తరువాతఁ దారకా♦సురుని యుద్ధ
మందు దెప్పరమగు ♦ నని చేయ నయ్యె; హారిశ్చంద్రుఁ డీయజ్ఞ♦రీతిచేత
క్షత్రియవంశనా♦శనభూతయుద్ధంబు చేయఁగా వలసె; ని♦శ్చింతనున్న
వరుణుఁడే యీమహా♦ధ్వర మొనరించి యద్దాని యంతమ్మున ♦ దారుణమగు

ఆ. సంగరంబు చేయ ♦ జలచరసంతతి, మ్రందెఁ జుమ్ము; పరుల ♦ డెందమలరఁ

చేయునట్టి పనుల♦ జేయు శత్రుం డిద్ది, చేయ ఘోరయుద్ధ♦ మాయెడఁ దగె,
క. దానన్ భూతాళి చెడున్;, భూనాయక! రాజసూయ♦మును జేయంగా
నానాభూతంబులకును, మానక నాశనము గల్గు♦మాట నిజంబౌ]. ౧౯ 3126
క. క్రతు విధి చేసిన రాజ, ప్రతతులకుం బౌరుషంబు ♦ భాసిల్లును వి
చ్యుతి గల్గు దాన భూతవి,తతికిం గోపంబు చాల ♦ దారుణము గదా?. ౨౦
చ. సరసగుణాఢ్య! శత్రుగణ♦సంతతభీకరవిక్రమా! మహా
పురుష! నృపాలశేఖర! వి♦భూతి నెసంగెడు నిన్నుఁ గొల్చి వి
స్తరయశమొందియున్న నృప♦సంతతిఁ జంపఁగరాదు; బుద్ధిమ
ద్వరుఁడవు చక్క నెంచి రఘు♦వంశ చరిత్రముఁ గాంచి యుత్తతిన్. ౨౧
క. భూతప్రాణులకు హిత, మేతీరున నగునొ దాని ♦ నెంచుము నీవే
భూతములకు నెల్లను గతి, యాతతి నద్దానిఁ ద్రుంప ♦ నేలా! చెపుమా!.
చ. భరతుఁడు సాధురీతి సుధ♦వర్షము పర్వినయట్లు పల్కఁగా
నిరుపమసత్యవిక్రముఁడు ♦ నీరజమిత్రకులోద్భవుండు భూ
వరపతి యాలకించి మది♦ వర్ధిలు హర్షరసంబు ముంపఁగాఁ
గరము వెలింగె; నంత రఘు♦కాంతుఁడు కైకకుమారు సద్గుణున్. ౨౩ 3130
చ. కనుఁగొని యిట్లు పల్కె నుది ♦ గాఢముదంబును బొందినాఁడఁ దృ
ప్తిని గని యేఁడ నీదునుప♦దేశము మేలని తోఁచె ధర్మయు
క్తిని గని యానుడుల్ వెలసె ♦ దివ్యములై హితదాయకంబులై
జనపతిపుత్ర! యాధరణిఁ ♦ దక్కఁగఁ బ్రోచుటఁ దెల్పుచున్ గడున్. ౨౪
సీ. ధర్మజ్ఞ! నీవచ♦స్తతి నూఁతఁగాఁ గొని క్రతునరంబయి మామ♦కప్రియకర
మయి యొప్పు రాజసూ♦యంబును మానితి; లోకపీడాకర ♦ మేకరణిని
నగుకార్యమును దెల్వ ♦ నలఘువారలు మాననగు లక్ష్మణాగ్రజా!♦తగశుభంబు
హితమును నగువాక్య♦మే బాలకుఁడు చెప్ప గ్రహియింపఁదగునని♦కలదు నీతి
తే. బుద్ధిమద్వర్య! నీవాక్య♦ము విహితంబు
శుభము హితదాయకంబునై ♦ శోభిలుటను
నే గ్రహించితిఁ దత్క్రతు ♦ వింకఁ జేయు
యత్నమును మానెదన్ విల♦యద మగుటను. ౨౫ 3132

ఎనుబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౮౪ - వ సర్గము.

లక్ష్మణుఁడు రామునకు వృత్రాసురునిచరిత్రంబును దెలుపుట.

చ. అని యిటు కైకయాత్మజుఁడు ♦ నారఘురాముఁడుఁ బల్క లక్ష్మణుం
డను నిటు రామునిం గని మ♦హామతిభూషణ! యశ్వమేధమం

చను క్రతు వొండు పాపముల ♦ నన్నిఁటిఁ గూల్చును బావనంబుగాఁ
దనరును దానిఁ జేయుఁదగు ♦ దావకచిత్తము సమ్మతించినన్. ౨ 3133

తే. దుస్తరం బది సర్వక్ర♦తువరమగును
బూర్వవృత్తము వినఁబడు ♦ భూమిపాల!
మహితచిత్తుఁడు వాసవుం ♦ డహితనూద
నుఁడు మహాబ్రహ్మహత్యచేఁ ♦ దడవు డస్సె. 3 3134

క. తరువాతన్ హయమేధా,ధ్వరమునఁ దత్పాపము క్తిఁ ♦ దా నొందెఁ గదా?
గురుబాహూ! విను దేవా,సురసంయోగంబు చెడిన ♦ సురరిపులందున్. 3౪

క. దితిజుఁడు వృత్రాఖ్యుఁడు స,మ్మతుఁడై రాజ్యమ్ము చేసె ♦ క్ష్మాపాలక! వి
స్తృతి నూఱుయోజనమ్ముల, మితిఁ దత్రిగుణోచ్ఛ్రితంబు ♦ మే నతని కగున్.

క. అనురాగంబున మూఁడుభు,వనముల స్నేహమునఁ జూచు♦వాఁడొట నతం
డనురంజకుఁ డన నెగడెను, విను మతఁడు కృతజ్ఞుఁ డఖిల♦విషయములందున్.

తే. ధర్మవేత్తయు సద్బుద్ధిఁ ♦ దనరువాఁడు
నగును గాననె శ్రద్ధయు ♦ నమర ధర్మ
పాలనంబునఁ బృథ్విఁ గా♦పాడె నట్టి
వృత్రుఁ డఖిలవసుంధర ♦ వెలయఁ జేయ. ౬ 3138

క. ధర కామంబులఁ బిదుకుచుఁ, బరమాద్భుతరీతిఁ బొల్చెఁ; ♦ బ్రసవఫలములున్
వరమూలంబులు రసయుతి, ధరణిన్ విలసిల్లె నట్టి ♦ తరుణంబందున్. ౭ 3139

తే. ధరణి దున్నకయే పండు ♦ ధనము చాల, గల్గియుండును నాతని♦కాలమందు
నద్భుతంబుగఁ గన్పడు♦నవనితలము,భాగ్యయుతమయివృత్రాను♦భవితమగుచు.

క. ఒకనాఁ డాతండు తపం, బకలుషమతిఁ జేయుగోర్కె ♦ నంది యనుపమం
బు కదా యంచును జగతిన్, సకలశ్రేయఃప్రదాన♦చణమంచుఁ దగన్. ౯

తే. ఇతరసుఖ మెల్ల మోహంబు ♦ నిచ్చు నంచుఁ
దలఁచి పెద్దకుమారుని ♦ నిలిపి రాజ్య
పాలనంబునఁ బౌరుల ♦ నోలి నడిగి
మధుర కీశ్వరుఁ డితఁడను ♦ మాట దెలిపి. ౧౦ 3142

క. సురలకుఁ దాపం బిడు ని,ర్భరతపముం జేయఁ బూనె; ♦ వాసవుఁ డాక
ర్ణ్బరనాథు నియతి నెమ్మదిఁ, బరికించి సరోజనేత్రుఁ ♦ బరమాత్ము హరిన్. ౧౧

క. కన వైకుంఠమునకు వే,చని మ్రొక్కి వచించె నిట్లు; ♦ చక్రధరా! యో
దనుజవిరోధీ! వృత్తుం, డనుదనుజుఁడు తపము చేయ ♦ నాత్మనియతిచేన్. ౧౨

తే. జగము లన్నింటినిం దానె ♦ చక్క నాక్ర
మింపఁగాఁ బూనె బలమున ♦ మించు నతఁడు

ధర్మగుతి గాన నేవానిఁ ♦ దాఁకి విజయ
మందఁగాఁ జాల నింక నా♦యసుర సూరిల. ౧౨ 3144

క. వ్రతమూని తపము చేయఁగ, దితి పేంద్రుని వశ్యములగుఁ ♦ద్రిజగంబులు నీ
వతని మహోదారుని సుం,తతవైరి నుపేక్షచేయ ♦ ధర్మమె చెపుమా?. ౧౩

క. మనమున నీవే క్రోధం,బును గాంచిన వృత్రుఁ డుండఁ ♦ బోఁడు ధరిత్రిన్
వనజాక్షి! జగంబులప్పు, డనురాగము పొదలఁ జేయ ♦ నగు నీకనైనన్.౧౪

క. నిను విభునిఁ బొందు లోకము, లనూనసుఖసంపదలకు ♦ నాకరములుగాఁ
దనరెడుఁ గాక; మహాత్మా!, యనుగ్రహం బేయమ స్వర్గ♦లం దున్వేదగున్.

క. నీ వానరంబు చూపిన, నీవిశ్వము శాంతిసుఖము ♦ నెనఁగు నరుజమై
యోవిశ్వనాథ! నిన్నే, దేవత లిట వేఁడువారు ♦ తీవ్రత్వరతోన్. ౧౬ 3148

తే. వృత్రు వధయించి సాహ్య మీ♦విబుధులకును
జేయుమా సంతసంబు నీ♦ చేయువారు
మునవె మే మున్నవారి మీ♦వని గొలుకు
శక్యమే గాదు వేరొంట ♦ సాఁవుపనము. ౧౭ 3149

ఎనుబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౮౫ - వ సర్గము.

ఇంద్రుఁడు వృత్రాసురుం జంపి బ్రహ్మహత్యను బొందుట.

చ. అనవిని లక్ష్మణో క్తులకు ♦ రఘురాముఁడు మోదమంది యి
ట్లనియెను; వృత్రుఁ జంపి మ♦హాకథ యంతయు నాకుఁ జెప్పుమా
ఘనశరధి ప్త! యంచు నిపు♦ డాలుఁడు రాముఁడు పల్క లక్ష్మణుం
డనుపమగాథ దాని నిటు ♦ లాంపి చెప్పఁగఁ బూని శ్రద్ధతోన్. ౨ 3150

చ. వినుము నరేంద్ర! యింద్రుఁ డిటు ♦ వేఁడినఁ దద్వచనంబు నిర్జరుల్
వనట వచించువాక్యములను ♦ వారిదనాభుఁడు శ్రద్ధమీఱఁగా
విని శతమన్యుముఖ్యులను ♦ విష్ణుసుతుండులన్ దగంగఁ గ
న్గొని యిటు పల్కె; వృత్రుఁడు వి♦కోపనుఁడా యని యెంచినాఁడఁజా!. ౩

క. కనుకన్ వృత్రునిపై నా,మన మనుకంపాంతరంగ♦మండల మగుచున్
నరెడుఁ గావున నిక్కడ, గసలి ధనత్ప్రీతికాలఁ ♦ గాదు వధింపన్. ౪

తే. మీకు సుఖసంపదలు గిల్గు ♦ మేలుచేయు, టది యవశ్యము నాకగు♦నట్లుగాన
వృత్రుఁ జంపుచుపాయంబు ♦ నేను జెప్పు,వాఁడ పద్ధాని వినిచేయు♦వలయునట్లు.

సీ. నా తేజమును జగ♦న్నాయక శివ్రము దాల్చ సద్దానిఁ ద్రివిధమై♦యలరఁ జేయు
వాఁడ వద్దానిచే ♦ వాసవుం డా వృత్రుఁ జంపంగఁ గలుగునం♦శం బొకండు

దానవునిం బొందు♦ద్వైతీయమే వజ్రమునుబొందు మూఁడవ♦దనఁగ నొప్పు
నంశంబు భూమిని ♦ నాశ్రయించును దానవృత్రునిఁ జంపు దే♦వేశుఁ డనుచుఁ

తే. బలుకు నావిష్ణుమూర్తి భా♦షలను వినుచు
నమరు లట్లనె యగు నంశ♦యంబు వలదు
దానవాంతక! నీకు ము♦దంబు గలుగు
నసురవధమును గోరుచు ♦ నరుగుదు మిఁక. ౮౪ 3154

క. పరమోదారా! నీదగు, వర తేజముచేత నింద్రు ♦ భజియింపుము స
త్వరముగ ననుచుఁ శతమఖ,పురోగములు నొచు దేవ♦పుంగవు లెల్లన్. ౯౪

క. చనియెందు వృత్రనామక, దనుజుఁడు నివసించు నట్టి ♦ దారుణవనమున్
గని చొచ్చి యావరించిరి, వనమున నట స్వీయకాంతి♦భాసురు ఘనునిన్.

చ. దనుజగణేంద్రు వృత్రుని ని♦తాంతము మండెడు నగ్నిరీతి లో
కనిచయమున్ దహించు గురు♦కాంతిసముగ్రుని నంబరంబు నొ
య్యనఁ దపియింపఁ జేసెడు మ♦హాత్తర తేజునిఁ జూచినంత భీ
తిని గని రాయమర్త్య లెద ♦ ధీరత యొచ్చటికో వెసన్ జనన్. ౧౧౪ 3157

చ. ఇతని వధించు టెట్టు? లితఁ ♦ డెట్లు పరాజితుఁడౌనొ యంచు నీ
గతిఁ దలపోయుచుండ సుర♦కాంతుఁడు వజ్రము కేలఁ బట్టి యా
దితిజునిశీర్షముం దెగఁగ ♦ ధీరత వైచెను; దాన మస్తకం
బతులము ఘోరరీతిఁ దగు♦నట్టి మహోర్చులఁ గాల వహ్నియున్. ౧౩ 3158

క. తలఁ జెండురీతి వజ్రం, బలఘుగతిం బైనఁ బడిన ♦ యంత శిరం బు
జ్జ్వల తేజము పడె భూమీ,స్థలమున లోకములు సాధ్వ♦సంబును బొందన్.

ఆ. తగినరీతి విబుధ♦తల్లజుఁ డావృత్రుఁ, జంపి ఘనయశుండు ♦ సకలలోక
ములకుఁ బైననున్న ♦ యలఘుతనున్నను, జేరఁ బోయె మదిని♦జింతఁగలుగ.

క. సురనాథుఁ డిట్లు చనఁగా, గురుతరమగు బ్రహ్మహత్య ♦ కూడం జనె నా
తురముగఁ బైకొని యది యా, పురుహూతుని కుందఁ జేయఁ♦బూనసతండున్.

క. అనయము దుఃఖించుచు నుం,డెను; శత్రువు తెగిన దేవ♦నిచయము పురుహూ
తుని గానక యనలునితోఁ, జని లోకత్రయమహేశుఁ ♦ జక్రిని భక్తిన్. ౧౭

క. కని పలుమఱు పూజించుచు, వనజాక్షా! నీవె గతి భు♦వనముల కెల్లన్
జనకుండవు భూతగణా,వనమునకై విష్ణు వనఁగఁ ♦ బరఁగితి సుమ్మీ. ౧౮

చ. దనుజుని జంపె నీదగు ని♦తాంతను తేజము బ్రహ్మహత్య యిం
ద్రుని గడు నేఁచుచున్నయది ♦ తోఁప దుపాయము మాకు మోక్ష మిం
కను గరుణింపవే త్రిదశ♦కాండపతీ! యుని వేఁడ వారివా
క్కును విని యిట్లు పల్కె హరి ♦ కోమలవాక్కుల మోద మబ్బఁగన్.

క. నను నింద్రుఁడు పూజించెదుఁ, గనుకన్ బుధహూతు బాధ♦గాఁటింపక యుం
డను జేయువాఁడె నీకుఁ బ్రా,వనహాయమేధంబుఁ జేయ♦వలయు నతండున్.

క. సురల నుపేంద్రత్వము ని,ర్జరనాథునిఁ బొందు సాధ్వ♦సం బించుకయున్
బరికింప లేక యుండును, సురలార! యటంచుఁ జక్రి ♦ శుభతరభణితిన్.

తే. అమృతధారలు గురిసెడు♦నట్లు పలికి
వారి సంతృప్తి నొందించి ♦ నానుదేవుఁ
డమరవినుతులఁ బొందుచు ♦ నాత్మలోక
మును దగం జొచ్చె దేవతల్ ♦ చనిరి తమిని. ౨౨ 3167

ఎనుబదియొకవ సర్గము సంపూర్ణము.

౮౨-వ సర్గము.

—ఇంద్రుఁడశ్వమేధమున బ్రహ్మహత్యను బాయుట.—

చ. అని యిటు వృత్రు వజ్రమున ♦ నాయమరేంద్రుఁడు త్రుంచుటల్ వచిం
చిన రఘురాముసోదరుఁడు ♦ శ్రీయుతతేజుఁడు లక్ష్మణుండు గా
థను బరిశిష్టభాగమును ♦ దా వచియింపఁగ నెంచి యిట్లనున్;
జనవర! దేవభీకరుఁడు ♦ చాలఁ బరాక్రమశాలి వృత్రుఁడున్. ౧ 3168

క. దురమునఁ దెగుటయు దివిజే,శ్వరుఁ బొందెను బ్రహ్మహత్య♦శక్రుండు మహా
సురుఁ జంపినపాపంబునఁ, జిరము వికారంబు నొంది ♦ కలవలపడుచున్. ౨

క. స్మృతిఁ బొందఁడయ్యె నప్పటి, హితమున; నట్లౌట నతఁడు ♦ విశ్వాతీత
స్థితి నొంది వినష్టుండై, మతిపాటవమింత లేక ♦ మ్రాన్పడియుండెన్. ౩

క. ఈరీతిఁ గొంతకాల మ,పారత సంకుచితదేహ ♦ సత్వము గతి నా
భూరితరపాపపీడితుఁ,డై రాజ్యము తొలఁగ నుండె ♦ నట నెచ్చటనో. ౪

చ. సురపతి నష్టసత్వుఁడయి ♦ చోటు గనంబడకుండ దాఁగఁగా
ధరణియు నష్టతుల్యయయి ♦ తద్దయు నెండిన కాననంబులన్
గరము వికాసముం జెడఁగఁ ♦ గ్రాలకయుండె; జగంబు లన్ని యా
తురమును బొందుచుండెను న♦దుల్ జలపూర మడంగఁ గన్పడెన్. ౫ 3172

సీ. జలదముల్ లేమిఁ గాంతు♦ములఁ బొల్చె ప్రాంతములునట్లకన్పడియెన♦త్యాళిశోభ
మును బొందె వృష్టియే ♦ గనఁబడకుండెను; క్షీణించుచున్న ని♦శ్రీకలోక
ములఁ గాంచి సురలు వి♦ష్ణుఁ బ్రమాణనంబులుమును నిష్ణుమూర్తి చె♦ప్పినవిధమున
హాయమేధమును జేయ♦ఁ గనిపూనిరి మును లుపాధ్యాయులు♦ముందునడువ
తే. నింద్రుఁ డతిసాధ్వసంబున ♦ నెందునుండె
నచటికిం బోయి మోహితు ♦ నమరనాథు

బ్రహ్మహత్యాపరీతాత్ము ♦ బలవిహీనుఁ
గాంచి యాతనితోఁ గూడి ♦ క్రతు వొనర్ప. ౮ 3173

క. పూనిరి మహితాత్ముండగు, నానిర్జరనాథు బ్రహ్మ♦హత్య యడఁగఁగా
నానిర్మలహాయమేధము, గానంబడె శ్రుతిహితముగఁ ♦ గడుఁ జిత్రముగన్. ౯

తే. అధ్వరంబు సమాప్తి ని♦ట్లంద బ్రహ్మ,హత్య యాయమలాత్ముని ♦ నమరవిభుని
బాసి చెంతనె నిలువంగఁ♦బడివచింపు,నాకు నుండంగఁ దగినస్థా♦నంబు నింక.

క. అన విని సంతుష్టులు ప్రీ,తిని గాంచిన దేవతలు న♦తిస్థిరబుద్ధుల్
తనరఁగ నిట్లని పల్కిరి, వినుమా యోబ్రహ్మహత్య! ♦ వివరింతు మిఁకన్.

తే. నీదుతనువు చతుర్భాగ♦నియతిఁ గనఁగఁ
జేయుమా ముందు నీబాధ ♦ చెప్పరాని
దగును నా దేవవాక్కుల ♦ నాలకించి
మహితులౌ వారిపల్కులు ♦ మంచి వనుచు. ౧౧ 3177

క. తనమది నెంచుచు నింద్రుని, తనువున నివసింపరామిఁ ♦ దలఁచి పలికె ని
ట్లని వారితోడ; నాల్గుగ, నొనరించెద నాదుతనువు ♦ నోసురలారా!. ౧౨

సీ. ఒక్కయంశంబున ♦ నురుజలసంపూర్ణనదులందుఁ బక్షముల్ ♦ నాల్గువార్షి
కములనఁబడువానిఁ ♦ గడపెదఁ బుణ్యాత్ము లగువారలం గాక ♦ యుపగతసుకృ
తాత్ములదర్పంబు ♦ హరియించుదాననై స్నానార్థమరుదెంచు♦జనులయందుఁ
గామచారిణినయి ♦ క్రాలుచు నుండెద; ధర నొకయంశంబుఁ ♦ దాల్చి సర్వ

తే. కాల ముండెద నింద్రుని♦కాయమందు,వసతి లేదింకఁ గావునఁ ♦ బలుకుదాన
సత్యవాక్కుమఱొక్కయం♦శమునవనిత,లందువాసంబుఁగల్పించు♦కొందు నేను.

క. వనితలు ప్రాయంబునఁ జ,క్కనిరీతిని బొల్చువారు♦గా నుందురు వా
రిని గాంచి వసించెద నే, ననవరతము గాక నియత ♦ మగుకాలమునన్.౧౪

తే. నే వసించెద మూఁడగు ♦ నిశలు మాత్ర
మవుడు తద్దర్పమును నేను ♦ నపహరించి
పురుషసంయుక్తి లేకుండఁ ♦ బూన్కిఁ జేయు
దాన మీ రొప్పవలయు ను♦ద్యమము దీని. ౧౫ 3181

క. ధరణీసురహంతకులై, నిరతము సత్యేతరముగ ♦ నియతిగ దూషిం
తురొ వారిఁ దురీయాంశత, సురలారా! పొందుదాన ♦ శూరత మెఱయన్.

చ. అన విని నిర్జరుల్ పలికి ♦ రాత్మఁ దలంచినయట్లె చేయు మీ
వనుపమశక్తిఁ గార్యముల ♦ నన్నిఁటిఁ దీర్తువు గాక స్వేచ్ఛగా
నని వచియించి దాని విడి ♦ యాదృతిఁ బ్రీతియుఁ దోఁప నింద్రు వం
దనములఁ దన్పి రాతఁడు గ♦తజ్వరుఁడై యలరారె నెంతయున్. ౧౭ 3183

తే. వేయిగన్నులనాథుండు ♦ విశ్వపాల,నమును బూనంగ లోకంబు ♦ లమలరీతిఁ

బోనలె సద్భృతసంకాశ♦ముగఁ గదీయ, యజ్ఞమున్ దానగెన యుర్వింద్రుఁ♦డాచరింప.

తే. తురగమేధ ప్రభావంబు ♦ తోఁచు నిట్లు
రఘుకులార్ణవచంద్ర! శ్రీ♦రామచంద్ర!
యో మహాభాగ! యొనరింపు ♦ ముదితముగ
నశ్వమేధంబు బహుదక్షి♦ణాధ్వరంబు. ౨౦ 3185

చ. అని ఋషి లక్ష్మణుం డిటు ♦ వచించగ నిండు ముదంబుగాఁ
గనఁబడు వాక్యముం బలుకఁ♦గా నుమహాత్ముఁడు శక్రతుల్యమై
యనుపమమైన విక్రమము ♦ సన్నుత తేజము గల్గు రాఘవుం
డనుజుని బుద్ధి కెంతయును ♦ హర్షము నొందుచుఁ దృప్తి నొందెఁ దాఁ. ౨౧

ఎనుబదియాఱవ సర్గము సంపూర్ణము

---

౮౭ - వ సర్గము.

-- శ్రీరాముఁడు లక్ష్మణునకు ఇలోపాఖ్యానము చెప్పుట --

చ. గురుతర తేజుఁడై నృపతి♦కుంజరుఁడై రఘువంశదీపమై
పరఁగెడు వాగ్విశారదుఁడు ♦ భానుకులాభరణంబు ప్రీతి సో
దరహితమెన్ని యోఘనసమ♦ద్యుజ. నీచ వచనంబు సూనృత
స్ఫురణము వృత్రఘాతమును ♦ ఘోరతర క్రతుసత్ఫలంబునున్. ౧ 3187

క. వినినాఁడ మఖం బట్టిదె, మనఁ జను; వినఁబడును గాదె♦ యార్య! మునుపు చ
క్కని తేజుఁడైన కర్దముఁ, డను ప్రజాపతియుఁ బోలిచె సుతేన ♦ యార్త్యుఁడఁ దుర్వీన్.

సీ. బాహ్లీశ్వరుండును ♦ బరమధార్మికుఁడును, శ్రీగుణోత్తముండు నగుచు♦ వెలుఁగు నిలుఁడు
సత్కీర్తిం బరగార ♦ సర్వావనిఁ జనమున వశమున నుంచి స♦ర్వావనివిక్ర
మమునఁ జేసికొని స♦మ్మదిఁ బ్రజలను బుత్రసముఁగా భావించి ♦ ధర్మవిధి
రాజ్యంబుఁ బాలించె; ♦ రాజేంద్రు నాతని సుమహోదారుఁడా ♦ నిర్జరులును

తే. గురుబలాఢ్యులు దైత్యుల♦ కుంజరులును
నాగరాజనయుతగం♦ధర్వులు నత
తంబుఁ బూజించుచుందు ర♦త్యంత బాధఁ
దోలఁగఁ జేసెడు భూపతి ♦ యంచుఁ బెటంచు. ౫ 3189

క. ఆతఁడు కోపించినచో, భీతిల్లుఁ ద్రిలోకములును ♦ వీర్యంబున స
త్యాతతధర్మంబున నా, భూతలపతి యనమునఁ గుమఁ ♦ బోలిచె నునుతియై.

క. మఱిఁ బరమోదారుండై, వితతయశం బంది భూమి ♦ వెలసె; మహాత్ముం
డతఁ డోకపర్యాయము పడి, రతఁ దగు నోకకాన వేఁట♦రతి మదిఁ బోలయున్.

* వృత్రఘాత మశేషణ వాజిమేధఫలం చ యత్-అనిమూ.

చ. అనుపమచైత్రమాసముననందు బలంబులు సేవకాళి వా
హనములు తోడ రా శతసహస్రముగా మృగసంతతిన్ బలం
బునఁ బొలియించె; వేఁటతమి పొందక యుండెను దృప్తి యెంతకున్
జనపతి యమ్మహాత్ముఁడు యశంబున మించఁగ నెంచి యాత్మలోన్. ౯

చ. చనిచని యామహాత్ముఁడు నిశాతశరంబులచే మృగాళులం
దునుముచు నేయరణ్యమున ధూర్తవిరోధి యముండు స్కందుఁ డ
త్యనుపమశక్తి యుద్భవము నందెనొ యాస్థలిఁ జేరఁబోయె; నా
వనమునఁ బార్వతిన్ సుదతి భద్రుఁడౌ శివుఁ డెంతొ వేడుకన్. ౧౦౫

క. సంతోషపఱచుచుండెను, వింతగ ననుచరులు వేన వేలుగఁ గొలువన్
గ్రాంతరిపుం డాతఁడు తన, కాంతను సంతోషపఱుపఁగా స్త్రీతనువున్.

తే. తాను గ్రహియించి గోపతిధ్వజుఁడు చెంత
నలరుపర్వతనిర్ఝర మందు వేడ్క
నుండె; నావనభూమి నత్యుగ్రపురుష
సత్వములును బుంలింగవృక్షములుగూడ. ౧౨౫ 3195

క. వనితలవలె నయ్యెను; నా, వనినున్న మృగాళు లెల్ల వనితాసంజ్ఞం
దనరారె; నట్టియవసరమునఁ గర్దమపుత్త్రుఁడైన భూపతి యిలుఁడున్. ౧౪

క. శరముల మృగములఁ జంపుచు, నరిగెను దద్వనముఁ జేర నంత నతఁడు త
ద్ధర వ్యాళమృగపతత్త్రిని,కరములు స్త్రీరూపములను గ్రాలుచునుండన్. ౧౫

క. కనుఁగొనె నంతటఁ దానును, ననుచరులును వనితలైరి యట్లగుటను నె
మ్మనమునఁ దలంచి శోకం,బును మిగులం బొంది కృత్యమును దద్విధమున్.

క. హరకృతమని యెఱిఁగి మహా, త్తరభయమును బొందె; నంత దైవంబు మహే
శ్వరు శితికంఠుఁ గపర్దిని, శరణ్యుఁగాఁ గోరి భృత్యసముదయయుతుఁడై. ౧౭౫

క. చని భవుని మఱుఁగు జొచ్చెను, జనపతి నాయిలుని గాంచి శంకరుఁడు వరం
బును గరుణించెడు దైవము, తనమోమున నుస్మితంబు తగ సతితోడన్.

తే. కర్దమప్రియనందనా! క్షత్త్రియముని
వర్య! ఘనబలరాజితా! వరనియమవి
భాసురా! సౌమ్య! లేలెమ్ము వరముఁ బురుష
తను వదలి వేఱు వరముఁ బొందఁగను గోరు. ౧౯౫ 3201

క. అన విని శోకార్తుండై, తనకోరిక శంకరుండు దగదని పలుకన్
విని భవునివలన వేఱొక, టనఁదగు వరమును వరింప నాత్మఁ దలఁపమిన్.

ఆ. వగలఁ బొగిలి నృపతివర్యుఁడు పార్వతి, కెరఁగి హృదయపూర్వకేష్టభక్తి
నిట్లు వినుతి చేసె నీశాని! వరదాన,దక్ష! లోకజనని! ధన్యచిత్త!. ౨౨

క. నిను దర్శించుట సఫలం, బనఁ జనుఁగద? యట్లుగాన నాదృతి నన్నుం

గనుఁగొని కావుమ యన నా,తనిహృద్గతవాంఛ నెఱిఁగి ♦ ధరణివిభు మునిన్.

క. కరుణాదృష్టిం గన్గొని, హరుసన్నిధి నిట్లు పలిక ♦ నతిశుభదోక్తిన్
గిరిశునినస్తుతిచే నో, ధరణీశా! యీశుఁ డర్థ♦తనుఁడౌను గదా?. ౨౪ 3205

క. నగ మేను గాఁ దనర్చ్చిన, నగమే యాచింపు వనిత♦చంద మ్మొకకాం
తగఁ బురుషాకృతిఁ గొంతగఁ, దగుకాలము గోరుకొనుము ♦ తలఁచినరీతిన్.

క. అని యస్మృతమురీతిం దగి, యను త్తమంబైనవాక్య ♦ మంబ పలుకఁగా
విని సంతుష్టస్వాంతం,బున రాజేంద్రుండు పలికెఁ ♦ బొంగెడువేడ్కన్.

సీ. దేవి! ప్రసన్నవై ♦ శివయేని నే నూహవిభవంబుచేఁ సాటి ♦ విశ్వమందు
లేక మానం బొందు ♦ లీలాకురంగాక్షి నై యొక్కమాసంబు ♦ నందుఁ బురుష
తను గని యుండెద ♦ ననుమతింపుము యిట్లు నా రాజువాంఛితం♦బును నెఱింగి
పార్వతి శుచిరాస్య♦పద్మయై యిట్లను; నీవు కోరినయట్లు♦గా వరంబు

తే. నిచ్చితిని రాజవర్య! నీ ♦ వెపుడు పురుష
తను గనంబాలుదువో యప్పు ♦ తన్విభావ
మును స్మరింపఁగఁ జాలవు ♦ వనితవైన
యప్పు పురుషతయును దెలి♦యంగ లేవు. ౨౫ 3208

క. అని పలికి సంత నాతఁడె, జనవరుఁ డొక మాస ముండె ♦ జగములలోఁ జ
క్కనిదనఁ గను వనితయునై, తన పేరు నిళా దేవియనఁగఁ ♦ దా నొక నెలలోన్.

ఎనుబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౮౮ - సర్గము.

— ఇలుఁడు స్త్రీరూపము నొంది వనమున విహరింపఁ బుధుఁడు కామించుట. —

క. అని యిట్లు లీలానివిషయం, బును దెల్పిన గాథ రాము♦మూర్తి తెలుపఁగా
విని భరతలక్ష్మణులు మన,మున విస్మితులగుచు హస్త♦ముల నొగ్గి తమిన్.

క. రామునితో నిట్లని రా, భూమీశుని సుహితచిత్తు ♦ బుధనుతుని వినం
గా మది త్వరపడియెడు నో, రామా! వినవలతు మేము ♦ రాజచరితమున్.

క. నరపతి దుర్గతి యనఁదగు, తొలఁగరూపంబు నొంది ♦ ధర వర్తించెన్
బురుషుండై యేవృత్తిని, బరిగ్రహించెన్ మహీశ♦వర! తెల్పఁగదే?. 3

చ. అనుటయు సంతసంబు గని ♦ యాయనుజన్ములు తన్నుఁ బేడఁగా
విని రఘురాముఁ డంతయును ♦ విస్తృతమౌ కథ దానిఁ జెప్పెదన్
జనపతి యెట్లుగాఁ దిరిగ ♦ స్త్రీస్థలి నే విధ మొల్లఁ జెప్పెదన్
వినుఁ డిటు లామహీశ్వరుఁడు ♦ వింతగ సుందరనారియై యటన్. ౪ 3213

క. అనుచరులును వనితలునై, తనుఁ గొల్వఁగఁ దద్వనమును ♦ దాఁ జొచ్చి విహా

రనిరతిఁ జరియించెను నా,వన మున్నతతరులతాని♦బద్ధం బగుచున్. ౮॥ 3214

ఆ. అలరుచున్న నందు ♦ నాయతపద్మద,ళాక్షియైన యిలయు ♦ సంఘ్రిగతిని
దిరిగె వాహనాళిఁ ♦ దేఁకువ విడనాడి,గిరివిశాలతరవి♦వరములందు ౯ 3215

సీ. ఆకాననంబున ♦ నద్రికిఁ జెంతనె బహువిధఖగకుల♦పటల మొలయ
సుచిరప్రఖ్యమై ♦ శోభిల్లు సరసొండు వెలయుచుండెనుదాని♦నిలయుఁ గాంచి
యందుఁ జంద్రాత్మజుం♦డైనట్టి బుధుని దేహచ్ఛాయ నలరారు♦నతని నుదిత
సంపూర్ణచంద్రుని♦చందంబునం దగువానిఁ దపస్స్ఫూర్తి ♦ వఱలువాని
తే. జలములకు మధ్యమంబగు ♦ స్థలమునందు
దుష్కరంబగు నియతిచేఁ ♦ దోఁచువాని
యశమునందగువాని వ♦యస్స్ఫురితునిఁ
*గామకరుఁ గాంచె మది యెల్లఁ ♦ గళవళింప. ౧౦ 3216

చ. సరసును జొచ్చి కాంతలయి ♦ చారుతనుద్యుతు లొప్పుచున్న య
ప్పురుషులఁ గూడి యాకొలను ♦ బొంక మడంగఁ గలంచె విస్మయా
తురమున; నంతటన్ బుధుఁడు ♦ తోయ్యలి నయ్యెడఁ గాంచి యెంతయున్
స్మరశరపీడితుండగుచు ♦ స్వాంతము దూలఁ దపించె నామెయున్. ౧౧॥ 3217

చ. జలములలోన మున్గుచును ♦ జక్కనిచేడెలఁ గూడి తేలుచున్
బొలసెడుకోర్కి నుండ; శశి♦పుత్రుఁడు రూపమునన్ ద్రిలోకకాం
తలను జయించి యొప్పునల ♦ తన్విశుభాకృతిఁ గాంచి చిత్తమం
దలఘువిచారముం గనియె ♦ నంగనవార్త నెఱుంగఁ గోరుచున్. ౧౨ 3218

క. సురకాంతల మించెడు నీ,తరుణీమణి యెవతెయొక్కొ ♦ ధాత్రిం గనని
ర్జరనారులందుఁ బన్నగ,తరుణులయం దనురవరని♦తంబినులందున్. ౧౩॥ 3219

తే. అచ్చరలయందు నిట్టిదా ♦ నాకృతిఁ దగు
నింతి మును పెన్నఁడును జూచి ♦ యే నెఱుంగ
నెవతయో యీమె యితరుఁ డీ♦యింతిఁ గొనక
యున్న నా కుద్దియా నిఁక ♦ నెన్న నేల?. ౧౪॥ 3220

క. అని చింతించుచు జలముల,కు నడుమఁ జలియించి యట్టి ♦ కోరిక పొంగన్.
జనుదెంచెఁ గూలమునకా,ఘనుఁడాశ్రమమునకుఁ బోయెఁ♦గాంతామణులున్.

చ. జలకము లాడి యాడి కడు♦సంతస మింపెనలార నాశ్రమ
స్థలమున కేగుదెంచుటయుఁ ♦ జక్కని ధర్మ మొనర్చు నాబుధుం
డలతరుణీగణంబు గనె ♦ నాతని వారలు గాంచి రంతటం
గలిగెఁ బరస్పరంబు తమి; ♦ కాంతల నందఱఁ గాంచి యాదృతిన్. ౧౬॥

తే. పలికె నిట్లని ధర్మాత్ముఁ ♦ డలఘుమతియు
నగు బుధుఁడు కాంతలార! యీ♦యంగనాతి

* యశస్కరం కామకరం తారుణ్యే పర్యవస్థితం-అనిమూ.

[illegible] ప్రశంసంబు ♦ [illegible]ందు
మేటి మా [illegible]! [illegible] ♦ నేటి [illegible]వాడు? ౧౭ 3223

సీ. ఎక్కడి[illegible] నాకు ♦ నెల్లనా [illegible] సంతసింపఁజేయు[illegible]వుచే♦యక యనుటయు
[illegible] సూచించి ♦ [illegible] ముకురంబులుగల♦ యాపలుకుల
కెంత[illegible] నా♦ తెల్ల [illegible] బలికె నిట్లని, మునీ!♦ లలన యీమె
[illegible] ♦ [illegible] నసితంబు భ ర్త లే♦ కటవియందు

ఆ. [illegible] ♦ [illegible] లలరుచున్న ♦ పలుకులవిని
[illegible] ♦ [1]నావ [illegible] గ్రహించి దాని♦ యతులశ క్తి.

క. ధ[illegible] నెల్లను, [illegible] నెఱింగి ♦ వనితల వారిం
గర [illegible] బలికె; [illegible] మాతులార! ♦ [illegible] బిచటన్. ౨౧

క. [illegible] ♦ గడు రయమున మా
లనిచ[illegible]బులు, [illegible] దినుచు ♦ ననుదిన మెలమిన్.

ఉ. [illegible] ♦ [illegible] భ ర్త
లనుగఁ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] నాతి
యధి[illegible] ♦ [illegible] ౨౪ 3227

ఏనుబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

[illegible] స్త్రీ[illegible] యిలుఁడు [illegible] కనుట.

క. భరతుఁ[illegible] నెఱింగి ♦ భూరితరంబౌ
[illegible] నసిరి ♦ తగువినయముగన్. ౧

క. [illegible] నా [illegible] మూ ర్తి ♦ ధన్యయశుండై
ట్లని [illegible] ధర్మ[illegible] గాన ♦ గాథను దానిన్.

తే. [illegible] ♦ [illegible] దాల్చి♦ యున్నగేంద్ర
[illegible] ♦ గనుచు [illegible] లావణ్య♦ ఖనిని నిలను.

క. కని నవ్వుచు నిట్లనియెన్, వినుమో [illegible] ♦ వెలసెను లేమా!
వసబారి చంద్రుఁ [illegible] ♦ [illegible] కతనికిన్.

క. తనయుంచ [illegible] ♦ కాంతునిగాఁ గై
కొనుము [illegible]! యన, విని [illegible] ♦ [illegible]యునై. ౫

1 [illegible] అనియు. 2 [illegible] ధర్మాత్మా అనియు.

తే. ఒంటి నుండుట నాయిళ ♦ యొగుత రాంగి
కాంతిఁ జెలువారు చంద్రుని ♦ కుమ్రసుతుని
గాంచి యిట్లని పల్కెఁ; నేఁ ♦ గామచరిని
నీకువశవర్తినిగ నైతి ♦ నెమ్మి నిపుడు. ౮॥ 3233

క. మనమున నను గోరితివే, ననూనసువిలాస మనుర ♦ సర్వాసుఖములన్
గను కోర్కి రీతి ననుఁ గొని, యను నద్భుతపద్ధతిఁ గగు ♦ నావచనంబుల్. ౯॥

చ. విని మది హర్షమంది ముని ♦ వృత్రహరుండగు సోమనందనుం
డనుపమ కేళిలోలుఁడయి ♦ యాయిళఁ గూడి సుఖించె; మాధవా
ఖ్యనుదగు మాస మొండు తమి ♦ నావనితాసుఖయుక్తి నున్న యా
తనికి క్షణంబుగాఁ గడచెఁ ♦ దర్పయుఁ గాముకుఁడై చెలంగుటన్. ౧౦ 3235

సీ. అంత మాసం బొక్కఁ ♦ డారీతిఁ గడచిన నాయిళుండును బూర్ణుఁ ♦ డైనచంద్రు
ననుకరించెడు నాస్య ♦ మలరారఁ బురుషుఁడై శయనంబునుండియొ ♦ చక్క లేచి
శశినందనుని జలా ♦ శయమందుఁ దపమును సలుఁపుచుఁ బైకి హ ♦ స్తంబు లెత్తి
యాలంబనము లేక ♦ యలరారఁ దాఁ గాంచియిలుఁ డిట్లుగాఁ బల్కె ♦ నెలమి తోఁప;

తే. మునివరా! దుర్గమంబగు ♦ భూధరంబుఁ
జొచ్చితిని సేవకులతోడఁ ♦ జూడఁ బడరు
నాదు సేవకు లెం దేగి ♦ నారొ? చెపుమ
యనఁగ నష్టసంజ్ఞుండగు ♦ నతని పలుకు. ౧౧॥ 3236

క. విని చంద్రనందనుఁడు చక్కని వాక్కున నూఱడిలెడు ♦ గతి శుభరీతిన్
వినిపించె నిట్లు లో నృప!, యనుచరులన్ ఱాలవాన ♦ యంతముఁ గూర్చెన్.

తే. ఆశ్రమంబున నిందు నీ ♦ వతులవాత
సాధ్వసాక్రాంతుఁడవై యుండి ♦ శయనమంది
తివి గదా; యూఱడిల్లుము ♦ "తేఽస్తు భద్ర
మన్వహ" మ్మంచుఁ బల్కె యి ♦ ట్లనియె మరల. ౧౩॥ 3238

క. మనమున భీతిం బొందకు, మనఘా! విగతజ్వరుండ ♦ వై ఫలమూలా
శనమున యథాసుఖంబుగ, వనమున నిట నుండవయ్య ♦ వసుధాధిపతీ!. ౧౪

చ. అన విని యామహీపతి స ♦ మాశ్వసితుండయి సేవకుల్ మృతిం
గనుటను దీనుఁడై యతనిఁ ♦ గాంచి వచించెఁ; ద్యజింతు రాజ్య మే
ననుచరు లెల్లఁ జావ క్షణ ♦ మైన వసింపను రాజనామముం
గని భగవంత! యాజ్ఞ యిడఁ ♦ గాఁ దగు సర్వుఁడ నేను దానికిన్. ౧౫ 3240

క. తనయుఁడు జ్యేష్ఠుఁడు మానీ!, యనఘుఁడు సుయశుండు నాకు ♦ నలరునతం డే
పున నాదు రాజ్య మేలును, ఘనుఁడై శశిబిందు వనఁగఁ ♦ గ్రాలెడుఁ జుమ్మీ.

* అహం కామచరీ సౌమ్య-అనిమా.

తే. నాదురాజ్యమ్మునం దెస ♦ నేది ధృతిన్, దాని తెల్లను జెలువార ♦ భూరితేజ!
వారి వినశాశి యింకుండు ♦ గోరనుండ, నంచుఁ బల్కు నుమయ్యామ ♦ హాత్మ! నీవు.

చ. అని యిటు రామచంద్రుఁ డ ♦ నాశశిపుత్రకుఁ డద్భుతోక్తులా
యన్న విని సాంద్రహర్షమున ♦ నాతని కిట్లను; నిందువాసముల్
జను నివసింప నెంచుకుము ♦ క్ష్మాపతిపాలక! కార్యమేయ! నీ
మునుముఁ దాపసులం … ♦ మానఘనుండవు గాన నొప్పనౌ. ౯ 3243

తే. … సంవత్సరంబు లిం ♦ దుండు మంత
హీనమగు నీ కరసదింతు నా ♦ నృపుఁడు బుధుని
నొసఁగు … ♦ …
ముల నొ… ♦ జెలిసి … ౧౦ 3244

తే. అశని … నాలించి ♦ …
పల్కు … ♦ …
చేయఁగా … ♦ … మొంది
పట్టిమాసంబు … ♦ … గూడి. ౧౧ 3245

క. పురుషత నొందిన మాసము, ధరణీశుఁడు ధర్మమార్గ ♦ తత్పరుఁ డగుచున్
జనపుల్ గాలము …, ధనదేశ్ నివసించి చంద్ర ♦ తనయునివలనన్. ౧౨

తే. నవమమాసంబునందుఁ దన ♦ తనయునిఁ గనినగుఁ
జాననుశ్రోణి … ♦ జనని యతండు
పాల్చను బుధా… ♦ బుట్టినంత
నిళయు ధర్మ్యవాస్తంబున ♦ … ౧౩ 3247

క. … బుధ…, … ♦ గాంతినిబుధుఁడా
… యుని గాంచుమనుఁ దృప్తిం, గని పురుషీభూతుఁడైన ♦ క్ష్మాపతి నిలునన్.

ఆ. వత్సరాంతరమున ♦ భాసిల్లు నాశివ్, … ధర్మ ♦ సహితకథల
నాశ్వమేధగాథ ♦ సల్గింపుచుండెను, … తెల్లఁ బొయఁ ♦ జిత్తములర. ౧౫

ఎనుబదియేడవ సర్గము సంపూర్ణము.

౯౦-వ సర్గము.

ఇలుఁ డశ్వమేధము చేసి … పురుషత్వమును నొందుట.

చ. అని రఘురాముఁ డిట్లు … ♦ … గాధఁ దెల్పినన్
విని … ♦ … కేకయరాజపుత్రిగా
తనయుఁడు లక్ష్మణుండు … ♦ … సంబున నిట్లని పల్కె; రాజశాం
కుని సుతుఁ డిట్లు … ♦ గోరిక నన్ను మొకంబు మొల్లఁగన్. ౧ 3250

* బుధ స్తు పురుషీభూతం స షై సంవత్సరాంతరం-అని మూ.

క. జరపిన యనంతరం బ్వే,కరణిం గథ చెల్లఁ జెప్పఁ♦గాఁ దగుఁ దత్త్వం
బరసి యనఘ మధురోక్తులఁ, బరమోదం బలరఁ దన్నుఁ♦బ్రశ్నింపంగన్. ౭

క. విని యలరి వారి కిట్లని, వినిపించెం గర్దమాఖ్య♦విమలాత్మునివు
త్రునిగాథ; నిట్లు పురుషతఁ, గనినట్టి యిలాఖ్య శూర♦గణనుతుఁ గనుచున్.

చ. నిరుపమబుద్ధిసంపదయు ♦ నిర్భరశక్తియుఁ గల్గు నాబుధుం
డురుతరకీర్తిశాలియయి ♦ యొప్పుట నానృపుశాపముక్తి నే
కరణి నొనర్పనో యనుచుఁ ♦ గ్రమ్మఱ నెంచి మహాత్ములౌ మునీ
శ్వరులను రాఁగఁ బంచె వర♦శక్తియుతాత్ముల యోగశాలురన్. ౮ 3253

సీ. సంవర్తనామకుఁ ♦ జ్యవనుని భృగుపుత్రు నసఘు నరిష్టనే♦మినిఁ బ్రమోద
నాహ్వయు దుర్వాసు ♦ నఖిలవేత్తల నారిఁ బిలిపించి వాక్యరీ♦తుల నెఱుంగు
బుధుఁడు మిత్రుల ముని♦పుంగవులం గాంచి వచియించె నీరీతి; ♦ వసుమతీశు
డీగురుబాహు వీ♦యిళుఁడు కర్దమసుతుం డని మీరెఱుంగుదు ♦ రట్టి లౌట

తే. నితని కే పరితాపం బ♦హీనతరము, కలిగె నద్దానిఁ దొలఁగించి ♦ క్రమ్ర యశము
కలుగునట్టులు గావింపఁ♦గాఁ దగు నన, వార లేమిచెప్పల్కు న♦వసరమందు.

క. అరుదెంచెఁ గర్దమమునీ,శ్వరుఁ డచటికిఁ దేజమలర ♦ సమహావిప్రో
త్కరుఁడై యాతని వెన్కొని, యరుదెంచినవారిని వినుఁ ♦ డతిశుభమలరన్.

తే. క్రతువుల స్తవ్యవషట్కారు ♦ లతుల తేజుఁ
డైన యోంకారమానియు ♦ నరుగుదెంచి;
రంత వారెల్ల నిత రేత♦రాభిదర్శ
నమున సంహృష్టులై మహీ♦నాథుఁ గూర్చి. ౯ 3256

క. హితకాములు గావున నే, వితమున నీశాపముక్తి ♦ వెలయు ననుచుఁ బ
ల్కుతఱిని గర్దమమునిపతి, సుతునకు శ్రేయస్సు గోరి ♦ శుంభద్భణితిన్. ౧౦

క. మునివరులారా! నానుడి, వినుఁడీ! యీపార్థివునకు ♦ వితతశ్రేయ
స్సును గూర్చి పలుకువాఁడను, ఘనభైషజ్యంబు వేఱు ♦ గన్పడ దెదియున్

చ. పరముఁడు శంకరుండు సుర♦పాలకుఁ డావృషభధ్వజుండె భూ
వరునకు మందుగాఁ దగిన♦వాఁడు తురంగమమేధ మొక్కఁడీ
తరుణమునందుఁ జక్కనిది ♦ దానిని వీడిన నన్యమైన య
ధ్వరము ప్రియంబుగాదు వృష♦భధ్వజు నాతనిఁ దృప్తుఁ జేయఁగన్. ౧౨

సీ. మనమందఱముఁ గూడి ♦ మఖవరం బద్దాని దుస్తరవ్రతముఁ బ్ర♦శస్తతరముఁ
బార్థివుహితముఁ గూ♦ర్పంగ యజింతము; నా విని యెల్లభూ♦దేవమాను
లతని కిట్లని పల్కి ♦ రశ్వమేధంబున నీశు నారాధింత ♦ మిది తగినది
సంవర్తుఁడను మునీ♦శ్వరుశిష్యుఁ డరిపురంజయుఁడు మరుత్తనఁ ♦ జను మునిపతి

తే. యశ్వమేధాధ్వరంబున ♦ నభవుఁ దృప్తి
నొందునట్లుగఁ జేయించె ♦ నుదయమున
నధ్వరం బది బుధునిదౌ ♦ నాశ్రమంబు
చెంతఁ జక్కఁగ సాగె వి♦చిత్రరీతి. ౧౫ 3260

కం. హరుఁ డాయధ్వరవరమునఁ, బరమప్రమదంబు నొంది ♦ భవ్యయశంబుల్
ధరణిన్ వెలయింపఁగ న,ధ్వర మది సంపూర్ణమైనఁ ♦ దా హృష్టుండై. ౧౬

కం. చనుదెంచి యిలునిసన్నిధి, మునిపతుం గాంచి యజ్ఞ♦మున దీనం దృ
ప్తిని బొందినాఁడ నీశ, క్తిని మెచ్చితి బ్రహ్మమునిత♦తిప్రియ మింకన్. ౧౭

కం. ఒసరింపఁ దగును నిత్తఱి, జనవిభునకు శుభముఁ బ్రియముఁ♦జనఁగఁద చేయం
గను గోరుఁ డనఁగ నాముని,ఘను లెల్ల మహేశునూక్తి♦గణముల్ వినుచున్.

తే. పలికె రెంతయు శ్రద్ధచే ♦ నిలుఁ డితండు
పురుషుఁడయియే ప్రవర్తిల్లు ♦ భూతనాథ
కరుణనీయంగఁ దగు నిదె ♦ వర మటన్నఁ
బ్రీతి సద్దాని నొసఁగె నా ♦ పృథ్విపతికి. ౧౯ 3264

కం. వర మిట్టు లొసఁగి యాశం,కరుఁ డంతర్ధాన మొందె ♦ గాఢరుచుల్ భూ
సురులకుఁ గన్పడకుండఁగ, హరుఁ డేగఁగ నధ్వరంబు ♦ సాంతంబైనన్. ౨౦

కం. వరయోగదృష్టిగల యా, వరవిప్రులు వచ్చినట్టి ♦ భంగిం దగఁ బో
యిరి రాజు బాహ్లీకంబును, నరగున నిషండి మధ్య♦జనపదమందున్. ౨౧

కం. అనుపమసుఖదం బని యెం,చి నివాసము చేసెఁ గీర్తి ♦ చెలువారఁగఁ బ
త్తనముఁ బ్రతిష్ఠానాహ్వయ,మును గట్టఁగఁ బంచి మంత్రి♦ముఖ్యులతోడన్.

ఉ. తాను వసించె బాహ్లిపుర♦తల్లజమందు మహోదిమానసుం
డైన ధరిత్రినాయకుఁ డ♦హార్యుఁడునౌ శశిబిందునాముకుం
డానతభూపతివ్రజరుఁ ♦ డాన్పతిమై నివసించె; నా ప్రతి
ష్ఠానమునం దిలుండను ప్ర♦జాపతిపుత్త్రుఁడు దోర్బలంబునన్. ౨౨ 3268

ఉ. ధారణిపాలనంబుఁ గుల♦ధర్మము లేవియుఁ దప్పకుండఁగాఁ
జారుతరంబుగా జరపె ♦ సంతతధర్మరతుండు గాన నా
భూరమణుండు కాలమునఁ ♦ బూజ్యతరంబు వసు త్వమంబునౌ
సారవసంభవామలవి♦శాలపదంబును బొందె నంతటన్;. ౨౩ 3269

తే. ఇలునినుతుఁడౌ పురూరవ ♦ సెంబు మిగుల
నా ప్రతిష్ఠానపత్తనం ♦ బల్లి యేలెఁ;
బురుషసత్తములార! యా♦తురగమేధ
మహిమ యిట్టిది యనుచు ని♦మ్మది నెఱుఁగుఁడు. ౨౪ 3270

క. తరుణీభూషుండగు భూ,వరుఁడయ్యేను బురుషుఁడుగను ♦ వసుధాస్థలి న
ధ్వర మిద్ది యాచరింపఁగఁ, బరమార్థము గల్గునంచు ♦ వర్ణించు శ్రుతుల్.

తొంబదియవ సర్గము సంపూర్ణము.

---

౯౧ - వ సర్గము.

అశ్వమునకు వలయుపరికరముల నిర్మింప లక్ష్మణునకు రాముఁ డాజ్ఞయిచ్చుట.

చ అని యిటు రామచంద్రుఁడు మ♦హాత్తరతేజుఁడు పల్కి లక్ష్మణుం
గని వచియించె ధర్మయుతిఁ ♦ గాంచినపల్కుల; నవ్వసిష్ఠమా
నిని ఘను వామదేవుని న♦నింద్యచరిత్రుని గాశ్యపాఖ్యుఁ దో
డ్కొని యిట కేగుదెమ్ము మఱి ♦ త్క్షోణీసురర్షిని దివ్యతేజునిన్. ౧ 3272

సీ. జాబాలినిన్ ద్విజ♦సత్తములన్ హయమేధంబుఁ జేయింప ♦ మిగులశక్తి
గలవారిఁ దోడ్కొని ♦ కడువడి రమ్ము; వారలతోడఁ దలపోసి ♦ రమ్యలక్ష
ణాభిరామము యజ్ఞ♦హయమును శ్రద్ధతో విడిచెద నంచన్న ♦ వినుచునలఘు
విక్రముండగు రఘు♦వీరుని తమ్ముఁడు లక్ష్మణుం డరిగి యి♦లాదివిజులఁ,

తే. దోడుకొని వచ్చి రాఘవు♦తోడఁ దెల్పె;
భూసురుల్ దేవసన్నిభుఁ ♦ బూంతమతిని
బాదవందనధన్యుఁడై ♦ పరఁగువాని
వైరిదుస్సాధ్యవిక్రము ♦ శ్రీరఘువరు. ౨ 3273

క. దీవించిరి; ప్రాంజలియై, భూవిభుఁ డాద్విజులఁ జూచి ♦ పొంగుచు మదిలోఁ
బావనహయమేధముఁ దాఁ, గావించుకుతూహలమును ♦ గాంచి వచించెన్. ౩

శా. శ్రీరామోక్తుల నాలకించి గిరిశున్ ♦ శ్రీకంఠునిన్ వేఁడి యిం
పారన్ దక్షక్రతువర్యముం బొగడి చే♦యన్ శ్రేయముల్ గల్గు నా
గౌరీశుండు ప్రసన్నుఁ డౌనను చు ని♦శ్చంబున్ వచింపంగ గం
భీరార్థంబగు వారివాక్కు విని యా♦పృథ్వీశుఁ డత్యాదృతిన్. ౪ 3275

తే. తురగమేధంబు చేయంగఁ ♦ దోఁచు శుభము
లనుట కెంతయు నానంద ♦ మంది వారి
యనుమతిం బొంది సౌమిత్రి ♦ కనియె; నీవు
త్వరగ సాధుసుగ్రీవు ను♦దాత్తమతిని. ౫ 3276

క. క్రతుకార్యము చేయింపఁగ, జతనంబుగ రమ్మటంచు ♦ జంఘాలుర వే
గ తగం బంపుము వానర,వితతులతోఁ గూడి మఖము♦వేడుకఁ జూడన్. ౬

క. కృతనిశ్చయులౌ కపులను, హితులను జతగూడి రమ్ము ♦ తృప్తిగ దీనిన్
గ్రతువర్యము చూడం దగు, వితతసహాయంబు నాకు ♦ వెలయున్ నీతోన్.

సీ. భద్రంబు నీకగుఁ ♦ బరముముదంబున [నంగదు గంధవ♦హాత్మజన్ము
నలుని నీలునిని బా♦టలుని గవాక్షుని గజుఁ బనసుని నింకఁ ♦ గలుగుహరులఁ

బిలువుము నే వారిఁ ♦ బిలిచినట్లుగాఁ గొండమ్రుచ్చులలోన ♦ దండిమగఁడు
సాహసంబును గల్గి ♦ చతురుఁడై నగవాసు భల్లకేశుఁడు ధూమ్ర ♦ బలముతోడఁ
తే. బిలువుమా జాంబవంతుని ♦ విక్రమాఢ్యుఁ
బిలువు మాస్మృతి యమాధేంద్రు ♦ విసతుఁ గేస
రిని గవయు నధివక్షుని ♦ విస్మయామహిమఁ
సరయు మాస కార్యముల యందె ♦ సమసహాని. ౧౩ 3279
తే. వీరు శతబలి సైంద్ద్వి ♦ విదుల గంధ
మాదనుని వీరబాహుండై ♦ మాన్యుఁడు సగు
నానుభావుని నింకను ♦ సచటఁ గలుగు
కపులఁ బిల్వుము హయమేధ ♦ కంబుఁ జూడ.] ౧౪ 3280
క. దనుజులను గాపాచములను, గొనుచు విభీషణుఁడు రాఁగఁ ♦ గోరితి యజ్ఞం
బును జూచి విక్రమంబున, ఘనుపను శిష్యుల సహాయ ♦ మాదృతిఁ జేయన్. ౧౫
క. ధరణీసురులు సుహితులు సత్ఫర్ణకాంక్షులు సానుచరవి ♦ తానులు నగుచున్
సరసమును జూచఁగ వృత్తుల గాక సుదిచ్చఁ దీర్పఁ ♦ దొడరు ప్రీతిన్. ౧౬
తే. ధర్మమున శ్రద్ధ గలిగి ♦ ధరణిదివిజ
వరుల దేశాంతరస్థితి ♦ సకల వారి
నశ్వమేధము మాపంగ ♦ నాదరమునఁ
బిలువుమా లక్ష్మణా! నాకుఁ ♦ బ్రియముఁ గోరి. ౧౭ 3283
క. మునుల మహాత్ములు సుతపోధనులను బిల్వంగఁ దగును ♦ [ధాతృపదమునం
దును స్వర్గమందు నివసించిన మానులఁ గశ్యపాది ♦ సిద్ధజ్ఞులతోన్. ౧౮
క. దారలతో శిష్యులతోఁ, గోరిక దీర్పంగ రాఁగఁ ♦ గోరితి నని య
వ్వారిం బిలుపింపుము యే,ధారిణి నుండినను రాఁగఁ ♦ దగు మానివరుల్. ౧౯
చ. శ్రుతముఁ బఠించి శాస్త్రముల ♦ చొప్పు నెఱింగినవారి శిష్టన
మ్మతిని బహుశ్రుతవారి సుహి ♦ తం దనగారినవారిఁ బిల్వుమా
హితవిధి సిద్ధసాధ్యుల న ♦ హీనతపస్వినులైనవారి నీ
క్రతుపరిదర్శనార్థము ని ♦ కామముసంబునఁ బిల్వు లక్ష్మణా!. ౨౦ 3286
తే. నృత్యయుతమాంసవేత్తల ♦ వ్యాకరణవి
దులను బిల్వుము]; సూత్రధా ♦ రుల నటులను
నర్తకులఁ బాఠకా ♦ నాయకులను
బిలువుమా యజ్ఞమునయందుఁ ♦ బ్రీతి నింప. ౨౧ 3287
సీ. గోమతీవరనదీ ♦ కూలంబునందున్న నైమిశమను నడు వనంబునందు
యజ్ఞవాటముఁ గట్టి ♦ సగు లక్ష్మణా! యద్ది ఘనము పావనతపో ♦ వనము సుమ్ము
[illegible] ♦ [illegible] నిల్లుల నంపు ♦ ధరణిదివిజ
వరులకుఁ దెలుపుమా ♦ నిరతంబు వందలకొలఁది ధర్మజ్ఞులై ♦ చెలఁగుమునులు

తే. పరమపావనమైన యధ్వరము దీని, ననుభవింతురు గాక యా◆వనమునందుఁ
దుష్టిఁ బుష్టిని బొంది య◆భీష్టముగను,గారవం బంది వచ్చిన◆వార లెల్ల. ౨౮౫
క. చనుదురు గాక పురంబుల;, కననూయులు నగుచు ధర్మ ◆ మాదృతిని నెఱిం
గినవాఁడ వౌట జనముల, మన మలరం జేయునట్టి ◆ మాడ్కిఁ బిలువుమా.
ఆ. బలిసినట్టి లక్ష◆వరవృషభంబులు, తండులములు మోయఁ ◆ దగి వెలువడ
వలయుఁ దిలలు ముద్గ◆ములు మోసికొనిపది, వేలవృషభములును◆లీలమెఱయ.
క. చనవలయు ముందు నులవలు, మినుములు చణకములు నుప్పు◆మించినగతిఁగై
కొని గోనెలెద్దు లేగం, జనవలయుఁ ముందు ముందు ◆ శత్రుబలహా౽గా!.
క. కనకంపునాణెములు వెం,డి నాణెములు చక్కఁ జూచి ◆ నేర్పున నొకకో
టిని నూఱుకోటులను గొని, చనవలయుఁ భరతుఁ డచటి ◆ సవనస్థలికిన్.
తే. త్రోవ నడుమను బణ్యవీ◆థుల నమర్పఁ
దగును నటనర్తకులు నుండఁ ◆ దగును వంట
చేయువారును బ్రౌఢలౌ ◆ స్త్రీలు మెలఁగ
వలయు నత్యుర్సుకింపుమా ◆ సులలితముగ. ౨౯ 3293
చ. భరతునితోడ సైన్యములు ◆ పౌరులు పల్లియలందు నున్న స
త్పురుషులు బ్రాహ్మణోత్తములు ◆ పోవలయుఁ భయభక్తులొప్ప కిం
కరులును గోశపాలకులు ◆ కమ్మరి కొయ్యలు చెక్కువాఁడు న
త్వరగతి గుంపుగా మునుపె ◆ ధర్మమతప్పక పోవఁగాఁ దగున్. ౩౦౫ 3294
క. జననులు నాదుసహోదర, వనితలు *హాటకతనుత్వ◆భాసురయగు నా
వనితయు దీక్షానిరతిం, గనుపండితు లరుగఁ దగును◆గా భరతునితోన్. ౩౧౫
ఆ. వీరి నెల్ల ముందుఁ◆జేరుప భరతుండు, పృథుయశుండు నాకుఁ ◆ బ్రీతిదుండు
చనును గాక రాజ◆సమితికిఁ దగుగేహ,ములు నొనర్పఁ దగును ◆ వలసినట్లు.
క. జనపతులసేవకులకున్, జనుఁ దగు గేహాళిఁ గట్టఁ ◆ జక్కఁగ నని యా
జనకకుమారీనాథుఁడు, పనిచెన్ సోదరుల కెల్లఁ ◆ బరమప్రీతిన్. 33 3297

తొంబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౯౨ - వ సర్గము.

శ్రీరాముఁ డశ్వమేధము చేయఁ బూనుట.

క. భరతాగ్రజుఁ డీరీతిగఁ, బరికరముల నెల్ల సిద్ధ◆పఱుపఁ బనిచి న
త్తురగమును గృష్ణవర్ణము, పరఁగఁగ సల్లక్షణముల ◆ భాసిలుదానిన్. ౧
క. ధరణిఁ బ్రదక్షిణ మొనగుప, ధరణీశుఁడు విడిచి యశ్వ◆తంత్రంబున సో

* కాంచనీం మమ పత్నీం చ-అనిమూ.

* సగర లక్ష్మణు బురి ద్విగుణ,మగునట్లు నించి యజ్ఞ♦వాటంబునకుఁ. ౨ 3299

చ. చని సుదు లావాలు వాస్తృతుఁడై ♦ యాగము సర్వ్యసన్నైన దానినిం
కనుఁగొని వాహ్ని ముంగ గనియుఁ ♦ సుప్రగుణాన్వితుఁడు ధర్మరక్షకుం
డెనయుఁడు రామచంద్రుఁ డల ♦ యాధ్వరకృత్యము నందు నైమిశం
బున వసియించఁగాఁ దమని ♦ భూపతు లెల్లను వచ్చి యచ్చటన్. ౩౻ 3300

తే. కానుకలు దెచ్చి కొల్వంగ ♦ నూనినుతుఁడు
చక్కఁగా వారిఁ బూజించి ♦ సకలవిధము
లైన పరికరములఁ జేసి ♦ నలరుచటగృ
హములు వారల నివసింప ♦ ననువు పఱచె. ౪౻ 3301

క. అనుచరులఁ జేసి భూపతు, లనూనపటవేశ్మములను ♦ హాయిగ నుండన్
జనపతి వారల దిన్నం,బును వస్త్రము లొసఁగి నస్తు♦వులఁ బానములన్. ౫౻

క. భరతుఁడు శత్రుఘ్నుం డనుఁ, బరమాకృతి వారి కీయఁ ♦ బంచిన నటుచే
సిరి వారు భక్తి ప్రీతియుఁ, గరము విరాజిల్లు నట్లు♦గా ప్రట్టితతిన్. ౬ 3303

చ. ఘనమగు తైన నిశల వి♦ప్రనఘు సుగ్రీవుఁ గూడి రా
మునినసు శాసనంబుఁ గొని ♦ భూసురవర్యులకున్ నమస్కృతుల్
పొనరిచి వారి రక్షణముఁ ♦ బూనఁగ; నంత విభీషణుండునున్
ననుజనితాయయు క్షుఁదిను ♦ దానగణ తేజులుగాఁ జెలంగుచున్. ౭౻ 3304

క. గుణశోభనముఁ జేసిన భూ,సురమానుల కెల్లఁ దాఁ గు♦సుమహారములన్
నిరతముఁ బూజించుచు న,ధ్వరవాటమునందు నుండెఁ ♦ దత్పుమయమునన్.

సీ. ఈరీతి నాయజ్ఞ ♦ మేకవిధంబున విహితవస్త్రములఁ గూడి ♦ వెలయుచుండె;
వాయుపత్ర సౌఖ్యి ♦ యుభిరక్షణంబున నధ్వరంతరము లేక ♦ యనుదినంబు
జరుగుచుండెను; రాజ♦సమములఁ గాము నత్యుత్తమంబగు ♦ నధ్వరంబు
నడుగునవిఘ్నమై ♦ యతిశయిల్లుచు నుండె నసక్తకలంబె యా ♦ హాయసుఖమున

తే. వినఁబడుచుండె; "నిచ్చుగా ♦ జనులు మాకు
నిమ్ము మున్నని వేఁడ వా♦రెల్లు దృప్తిఁ
గనుదురో యట్లు యిచ్చుచుఁ ♦ గనుగొనుమాట
వారి నరయుచునుండి రా♦భరతముఖులు. ౧౦౻ 3306

క. యెల్లములఁ జేయుంబడి, యుల్లంబున కింపుఁ గూర్చు♦మన్న వివిధరీ
తుల్లసితభక్ష్యములనే, కొల్లలుగా నిచ్చుచుండ ♦ కోణదివిజుల్. ౧౧ 3307

క. పరమానందముఁ గనుచుం, డిరి; యాచకు లెట్టివారిని ♦ నమ్మి తత్పర నీ
వరవస్తువు కావలె నని, పరిమాత్ర్యంబడుగువారలో ♦ పలు కది వెడలన్.౧౨౻

తే. తృణముగాని యాలస్యంబు ♦ జరగకుండ
వనచరులు దానవులు కోర్కె ♦ వస్త్రములును

---

* వివిధాన్వత ప్రక్షాణి గొనిని మాన్యానివ-అంవమా,

వాని నొసఁగుచు నుండి ర♦ధ్వరమునందు
నందు మలినుండు దీనుండు ♦ నాతురుండు. ౧౨౫ 3309

క. ధనహీనుండును వెదకినఁ, గనరాకయె యుండె; హర్ష♦కలితజనులు గ
ల్గిన రామునియాయజ్ఞం, బనూనవిధి సాగె ననమ♦మై యాతఁడనిన్. ౧౩ 3310

సీ. స్థిరజీవులై మహా♦త్తరబుద్ధిమంతులై చెలఁగుమహర్షులు ♦ చిత్రరీతి
సాగునాయజ్ఞంబు ♦ చక్కఁగఁ గన్గొని మున్నెప్పుడీయజ్ఞ♦మునకు సాటి
యగునశ్వమేధంబు ♦ నవని సాఁగఁగలేదు నిశ్చయం బని పల్కి ♦ నెమ్మి నందె
యుండిరి; కనకంబు ♦ నొందఁగాఁ గోరిన నది యబ్బు, విత్తార్థి♦యైన ధనము

తే. దొరకు, రత్నార్థియైనచో ♦ వరమణులను
బొందు, రజతంబు గోరిన ♦ నొందు దాని,
నద్మములు వేఁడ నయ్యె వా♦ఞ్ఛణమునందె
పొందు, వస్త్రమ్ము లడిగినఁ ♦ జెందు వాని. ౧౪౫ 3311

క. అనిశం బిచ్చుటకై పో,సినవస్తుప్రతతి గొప్ప ♦ శిఖరివలెం గా
ననగున్; సురనాథాంతక,ధనదాపోనాథయజ్ఞ♦తతులన్ గనమే?. ౧౬౫ 3312

తే. దీని కవ్వి సమాన మే♦తీఱున నగు?,నంచు మానులుదలఁచిరి;♦హారులు దనుజు
లర్థులకు వస్త్రధనముల ♦ నన్నమును ద,గంగసంపూర్ణహస్తులై ♦పొంగు వేడ్క.

క. మన మలర నొసఁగుచుండిరి;, జనపాలకసింహుఁడగుచు ♦ శత్రుభయదుఁడై
వినుతగుణాకరుఁడగు రా,మునియజ్ఞ మ్మొక్కవర్ష♦ముగఁ గొనసాగెన్. ౧౯

తొంబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౯౩ - వ సర్గము.

{ కుశలవులతో వాల్మీకి యశ్వమేధముఁ జూడఁ బోయి వారిచే రామాయణమును బాడించుట. }

చ. జనపతిపుంగవుండు రఘు♦సత్తముఁ డీకరణిన్ మహాద్భుతం
బనుపమ ముత్తమంబునగు ♦ నధ్వర మాదృతిఁ జేయుచుండ శి
ష్యనికరసేవితుండు ముని♦సత్తముఁ డాదికవీంద్రుఁ డద్ది చూ
చు నెలమి వచ్చె; దివ్యమయి ♦ చూడఁగ నద్భుతమైనదానికిన్. ౧౫ 3315

క. కనుఁగొని వాల్మీకియు నె,మ్మనమున నానంద మంది ♦ మఖవాటముచెం
తను బర్ణశాల నిర్మిం,చెను శిష్యులతోడ నటవ♦సించెను వేడ్కన్. ౨ 3316

చ. పరమమునీంద్రుఁ డచ్చటనె ♦ బ్రాహ్మణమానిగణావృతుండునై
ధరణిపపూజితుండునయి ♦ తా వసియింపఁగ రాజపుత్రకుల్
త్వరపడి యన్నమూలఫల♦వైభవయుక్తములైన బండ్ల ని
ల్పిరి మునివాసమందు; ముని♦పేరుఁడు మంజులతేజుఁ డాదృతిన్. ౩౫ 3317

ఆ. అస్య నే శ యాట ♦ నలరా కుసుమమున, నట పసించి తనదు♦నంతికమున
నున్న శిష్యులను గనము ♦ నెసి హితాదులు పొంగు, శ్రేష్ఠనెలయు మౌని♦సభలయందు.

క. శ్రీరామాయణ మెల్లను, [illegible] ఫక్కిఁ ♦ జక్కఁగఁ బాడుం
[illegible], [illegible] గాంచి మౌని♦వర్యుఁడు మఱియున్.

క. [illegible], [illegible] సముయందు స్థాన♦ములందు మహీ
[illegible] దుందుఁ ♦ బాడఁగవలయున్. ౭

సీ. [illegible] తగు ♦ [illegible] బుత్విజుల్ తగ విచా♦రించునట్లు
నే [illegible] చా ♦ [illegible] సాడఁడీ చక్కని♦భంగి మెఱయ;
[illegible] ♦ [illegible] మందు జనియించి [illegible] ♦ బహుళములయి
[illegible] ♦ [illegible] డె♦క్కరణినైన

తే. [1] శ్రమము బొం[illegible]డీ; మూల♦[illegible]ఫలము
లను [illegible] ♦ [illegible] తగు
మన [illegible] ♦ [illegible]
చుంచుఁడీ [illegible] ♦ [illegible]. ౯ 3321

క. [illegible] వినఁగ ♦ మునము గనినన్
వినిపింపుఁ [illegible], మును [illegible] ♦ ములు దినమందున్. ౧౦

తే. [illegible] ♦ [illegible], నన్నిబద్ధంబుగా నేను♦మున్ను చెప్పి
నట్లుగాఁ [illegible] ♦ [illegible] పుకుందుఁ డే♦కరణినైన.

క. ఫలములు [illegible] ♦ మునులకు ద్రవ్యం
బు [illegible], [illegible] రెనరిపృత్రు ♦ లేర్పడఁ జెపుఁడీ.

క. అని యడిగినచోఁ [illegible] కేము ♦ ముఖ్యాం తేవా
[illegible] ♦ సకలజనులకున్. ౧౩

సీ. ఇవియు [illegible] ♦ [illegible] ముస్నె[illegible]దున్ విన♦కున్నయట్లు
చక్కని [illegible] ♦ [illegible], నానసంప్రాప్తి నొం♦దంగఁజేసి
[illegible] ♦ [illegible] సంక్షేపరా♦మాయణాది
గా సముగ్రంబగు ♦ గ్రంథంబుఁ [illegible] ♦ నెట్టులుందు

తే. రట్టు లుండక జనపతి♦యంతికమునఁ
[illegible] ♦ జను నతండు
తంత్రి [illegible] ♦ ధర్మకీర్తి
సరయు [illegible] ♦ [illegible]. ౧౪ 3326

---

1 న యాస్యథ శ్రమం [illegible] - అనిమూ. 2 లోభ [illegible] న కర్తవ్య
స్వల్పోఽపి ధనకాంక్షయా - అనిమూ.

క. రేపటిప్రభాత మాదిగ, నేపట్టుననేని శ్రద్ధ♦యే యూఁతగ నా
భూపాలునికథఁ బాడుం, డేపద్ధతి నే వచింప ♦ నెలమి వినితిరో. ౧౬ 3327

తే. అట్లు తంత్రీలయాన్వితం♦బై మనోజ్ఞ
మైన రామాయణంబు నే♦య్యమునఁ బాడుఁ
డనుచు బహుభంగులం బల్కి ♦ యామునీంద్రుఁ
డమలచిత్తుండు మానంబు ♦ నాశ్రయించె. ౧౭ 3328

క. జనకసుతాతనయుల నా, ముని యుపదేశించినట్లు ♦ భూపతి యజ్ఞం
బొనరించెడు చోటికిఁ జ,య్యనఁ బోయిరి; *శత్రుహరణు♦లా నాసహజుల్.

చ. చని యిటు లాసహోదరులు ♦ సన్ముని చెప్పిన కాంతమంగళం
బును నోడఁ గూర్చుభాషలను ♦ బొంకముగా వచియించి రశ్వినుల్
ఘనుఁడగు భార్గవుం డెలమి♦గాఁ దెలుపన్ గ్రహియించినట్టు లా
మునిపతివాస మందె సుఖ♦ముల్ దగ నిద్దురఁ బొందుచున్ నిశన్. ౧౯

తొంబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౯౪ - వ సర్గము.

కుశలవులు గానము చేయు రామాయణమును శ్రీరాముఁ డాకర్ణించుట.

క. తెల తెలవేగినఁ గృత్యం,బులఁ దీర్చి కుశుండు లవుఁడు ♦ పూజితసుహుతో
జ్జ్వలవహ్నియట్లు వెలుఁగుచు, నెలమిన్ మునిపంచినట్టు♦లే తద్గాథన్. ౧

క. సురుచిరగతిఁ బాడిరి; భూ,వరమాళియుఁ బూర్వమాని♦వరనిర్మితమై
సరసంబై పఠనార్హ,స్వరసంయుతమై మనోజ్ఞ♦సరణి వెలయుచున్. ౨

ఉ. గానము చేయఁగాఁ దగి ని♦కామముదం బొనఁగూర్పఁ జాలి తం
త్రీనియుతిం దనర్చి లయ♦రీతిని బొల్చి ప్రమాణబద్ధమై
మానసపద్మముం జెలఁగు♦మాడ్కి నొనర్చెడుగాథ దాని నా
మానిమహేంద్రుశిష్యు లను♦మానము లేకయె పాడుచుండఁగన్. ౩ 3333

క. వినియెన్ రాముఁడు చక్కఁగ, మన మానందాంబురాశి♦మగ్నం బగుటన్
జనపతి యజ్ఞాంతంబున, మునివరులం బౌరవరుల ♦ భూపతివరులన్. ౪ 3334

క. సరసమతులైన సూర్యు,త్కరమును బౌరాణికులను ♦ క్ష్మాసురవృద్ధో
త్కరమును వ్యాకరణజ్ఞుల, స్వరలక్షణవేత్తలయిన ♦ సాధుద్విజులన్. ౫

సీ. లక్షణవేత్తలై ♦ లయవిదుల్ గా నొప్పు గాంధర్వులం బౌర♦గణమునందుఁ
బెద్దలౌ వారలఁ ♦ దద్దయు నేర్పుచేఁ బాదాక్షరసమాన♦పద్ధతులను
జక్క నెఱింగిన ♦ చతురుల సిద్ధాంతులను గ్రియాకల్పంబు♦లను దెలిసిన
వారల సాధుకా♦వ్యములందుఁ బాండితిఁ దగినవారలభాష♦తత్త్వమెఱుఁగు

* నిర్జగత్తు దరిందమా-అనిమ్మా.

తే. వారి నింగితవేత్తలౌ♦వారి హేతు,వాదులౌ వారి నాచార♦పరతఁ గనిన
వారి వచనంబులందు నే♦ర్పరులుగానఁ,దనరువారినిఛందస్సు♦తత్త్వవిదుల.

క. *పలువిధములౌ పురాణం,బుల నెఱిఁగినవారి వేద♦ములఁ బఠియింపం
గలవారిఁ జిత్రకర్మం,బుల నెఱిఁగినవారి వృత్త♦ముల సూత్రములన్. ౮౪

తే. చక్క నెఱిఁగిన ప్రౌఢుల♦ శాస్త్రవిదుల, నీతివేత్తల వేదాంత♦రీతి నెఱుఁగు
పండితులఁ దత్త్వబోధన♦పరులు నైన, జ్ఞానులన్ బిల్వఁగాఁ బంచి♦సభను జేర్చి.

క. బాలుర గాయకవరులు ము,శీలురఁ బిల్వంగఁ బంచె♦ సిద్ధమునులు భూ
పాలురు వారలపాటల, నాలించి తదీయరూప♦ మాదృతిఁ గనుచున్. ౧౦

క. తనులం ద్రావెడుపోలిక, జనపతినిన్ బాలకులను♦ జక్కఁగ మఱియున్
గని యిట్లు చెప్పుకొని రొ,క్కని కొక్కరు తత్సభన్ ద♦గన్ మధురోక్తిన్.

చ. ఇరువురు వీర దీక్షితమ♦హేంద్రుని రాముని జూచినట్టులే
వరిసఁ గనుంగొనంబడుచుఁ♦ జక్కని రూపున నున్నవార లీ
యిరువురు సోదరుల్ జటల♦నే ధరియింపక చారువల్కలాం
బరములఁ గట్టుకున్న రఘు♦వర్యుఁడు పాడిన యట్టిరీతినన్. ౧౨ 3341

క. కనఁబడుదురు భేదం బే, మని చెప్పఁగ వచ్చు? వీరి♦ నరయఁగ బింబం
బునుండి బింబ ముదయిం,చినరీతిగ రామునుండి♦ చెలఁగినరీతిన్. ౧౩౪

క. పరికింప నాటకం బీ, వరుసను శ్రుతిహితముగాఁగఁ♦ బలుక్కుచునుండన్
ఇరువురు మునిశిష్యులు రఘు,వరుగాథను దివ్యభణితిఁ♦ బాడఁగఁ బూనన్.

క. అతిమానుషగాంధర్వం, బతిమధురం బగుచు నప్పు♦ డలరె; నచట నం
స్థితిఁ గన్న శ్రోత లెవ్వా, రతిమానుషగానమును స♦మాదృతి వినుచున్.

క. పొందగు నంతృప్తి నదే, చందంబున; నంత మొదటి♦సర్గము మునిరా
డ్బృందారకుఁడౌ నారదుఁ, డందంబుగఁ జెప్పెఁ బూర్వ♦ మద్ది మొదలుగన్.

తే. పాడఁ జొచ్చిరి వాల్మీకి♦ పల్కినట్టు
లిరువదియౌ సర్గ లాదిస♦ మిరమిఁ బూర్తి
యైన సవరాహ్ణమున రాముఁ♦ డాదరమునఁ
బల్కె వింశతిసర్గసం♦భవముదమున. ౧౬ 3346

క. కొనుఁడీ పదునెనిమిదివే, లని లెక్కింపంగఁ బడిన♦ హాటకముల నో
మునిశిష్యులార! యింకే, మనముగఁ గలదేని వాంఛ♦ మానక చెప్పుఁడీ!.

క. అని యడిగి వీరి శిష్యుని, యనుజన్మునితోడఁ బలుక♦ నాలక్ష్మణుఁ డా

* ఛందోవిదః పురాణజ్ఞాన్-అనిమూ. ఇంతకుముందు ద్విదప శ్లోకమునందు పౌరాణికాంశ్చద్విదః-అనియున్నది. పౌరాణికు లనఁగాఁ బురాణమునందలి యర్థమును జెప్పువారనియు, పురాణజ్ఞాన్-అనఁగాఁ బురాణముల నెఱింగినవారనియు గ్రహింపవలెను.

కనకముల వేఱువేఱుగ, ఘనమోదం బంది యీయఁగా నానహజుల్. ౧౯

చ. కనుఁగొని యీసువర్ణముల ♦ గాఢతరంబగు విస్మయంబునుం
గని గ్రహియింప కిట్లనిరి; ♦ కాననవాసుల మేము మూలముల్
వనముననున్న పండ్లు దిను♦వారము హాటక మిద్ది యేల? యే
పనికి వ్యయించువార మని ♦ పల్కినమాటల నానభాసదుల్. ౨౦ 3349

సీ. కౌతూహలమునఁ జ♦క్కఁగ నాలకించుచు విస్మయం బొందిరి ♦ విభుఁడు నట్లె
యాశ్చర్యరసమగ్నుఁ ♦ డయ్యె; నంతట రాముఁ డానహజన్ముల♦నాదృతిఁ గని
కావ్యసంశ్రవణని♦కామమోదంబున వారియాగమనంబు ♦ భూరితేజ
మలరఁగాఁ బ్రశ్నించె; ♦ సభ్యకులార! యీకావ్యప్రమాణసం♦ఖ్యయది యెంత

తే. యెంతవఱ కిందునం గథ ♦ యెఱుఁగనగును?
గర్త యెవ్వండొ యీభూరి♦కావ్యమునకు
నమ్మహాముని యెందుండు? ♦ ననిన రాము
పలుకు లాలించి వారలు ♦ పలికి రిట్లు. ౨౧ 3350

క. మునిపతి వాల్మీకియె యీ, ఘనకావ్యంబునకుఁ గర్త ♦ కమ్రచరిత మె
ల్లను దీని మీకుఁ దెల్పం, జనునని మాకాజ్ఞఁ జేసె ♦ సన్ముని యతఁడే. ౨౨

క. క్రతుశాలచెంత నున్నాఁ, డతులితతేజుం డతండె ♦ యాదృతి నెందుం
బ్రతిలేని యిట్టికావ్యము, మతివిభవ మ్మలరఁ జేసె ♦ క్ష్మాపాలవరా!. ౨౩

క. ఇరువదినాలుగువే లని, పరిగణితము శ్లోకసంఖ్య ♦ [1]భార్గవుఁడు మునీ
శ్వరుఁడగు వాల్మీకియె భూ,వర! సర్గంబులను [2]నైదు♦వందలు గాఁగన్. ౨౪

ఆ. [3]పరమనియతిఁ జేసెఁ ♦ బరఁగు నుపాఖ్యాన,శతము కాండములిట♦షట్సంఖ్య
వెలయు నేడవదిగ ♦ వితతమౌ నుత్తర,కాండ మిలునిచరిత ♦ కడపటి దగు.

క. ఒనరించె నీరీతిగ నా, మునిపతి మాగురువు చరిత♦ము భవత్కథ ను
మ్మనఘా! యీకావ్యేశ్వరు, ఘనచరిత మ్మిందుఁ జక్కఁ♦గా నలరారున్. ౨౬

ఆ. జీవితంబునందుఁ ♦ జెలఁగుశుభాశుభ, మిందు వర్ణితంబు ♦ సుందరముగ;
నోమహారథా! మ♦హోజ్జ్వలవిక్రమా!, దీని వినఁగఁ గోర్కెఁ ♦ బూనుదేని.

క. మనుజేంద్ర! యశ్వమేధం,బు ననంతరమందు సుఖముఁ ♦ బొందుసమయమం
దునఁ దమ్ములతోఁ జక్కఁగ, వినఁ దగు నన రాఘవుండు ♦ విని యానుడులన్.

క. వినిసల్లి చేయఁ దగునం,చని వారలఁ బోవఁ బంచె ♦ ననుజులు మోదం
బున వాల్మీకి మహాముని, గనఁబోయిరి; రాముఁ డంత ♦ క్ష్మాసురయుతుఁడై.

క. గురుబుద్ధులైన క్షత్రియ,వరులం దాఁ గూడి యజ్ఞ♦వాటంబున కా
దరమునఁ దద్గానమనో,హరతకు సంతోషపడుచు ♦ నరిగె సుముఖుఁడై. ౩౦

---

1 భార్గవేణ తపస్వినా-అనిమూ. 2 పంచసర్గశతానిచ-అనిమూ. 3 ఉపాఖ్యానశతంచైవ-అనిమూ. ఉపాఖ్యానశత మిలోపాఖ్యానాంతమ్-అనివ్యాఖ్య.

ఆ. తాళములయుల మిగులఁ ♦ దనరి సస్వరశబ్ద,యుక్తనుగుచు సర్గ♦యుక్తి నొప్పి
తంత్రులయుఁ జక్కఁ ♦ దగి వ్యంజనాన్విత,మైన దాని వినియె♦నవనివిభుఁడు.

తొంబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౯౫ - వ సర్గము.

{ రాముఁడు రామాయణమును విని కుశలవులఁ దనకొడుకులనుగా నెఱిఁగి
సీత సభలో శపథముచేయునట్లు చేయుమని వాల్మీకిం బ్రార్థించుట. }

మ. జననాథుం డిటు లద్భుతంబయిన యా♦సంగీత మత్యాదృతిన్
వినుచున్ బాలదిశంబులం గనుచుఁ బృ♦థ్వీనాథపుత్రులఁ గూడి యా
తనిసానుంతులు వానరుల్ విని ప్రమో♦దం బొంది; రారాముఁ డా
తనయద్వంద్వముతల్లి సీత యని గీ♦తం బంద యెంచెన్ మదిన్. ౧౫ 3361

మ. పరిషన్మధ్యమునందు సీతసుతులే ♦ వా రంచుఁ దా నెంచి యీ
నరణిన్ బల్కెను; [విస్తృతమ్ము రిపుసం♦ఘాతాంతకున్ బావనిన్
వరధర్మజ్ఞ విభీషణున్ బగులఁ జం♦పం జాలి విఖ్యాతుఁడై
ధరణిం బొల్చు సుషేణుఁ గాంచు] ముద మిం♦పం బొంది యాలింపఁగన్. ౩

క. పరిశుద్ధవ్రతముల భూ,వరభక్తుల దూతలన్ జ♦నంబునఁ బిల్వం
బరిజనులఁ బంపి వారలు, త్వరపడి రా నిట్టులనియె ♦ వాంఛ చెలంగన్. ౩౫

చ. నిరుపమబుద్ధియై తగి ము♦నిప్రవరుండయి కావ్యకర్తయై
పరఁగెడు వాల్మీకిం గనుచుఁ ♦ బల్కుతి నే నని నాడుపల్కఁగాఁ
బరహితతత్పరా! దివిజ♦వారము మెచ్చఁగఁ జాలు సీత నా
తరుణిని బిల్వఁబంపుఁ డని ♦ తన్వయు భక్తిని బల్కఁగాఁ దగున్. ౪ 3364

క. పరిశుద్ధవ్రతనంబున, విరహితపాపముగ దాను ♦ వెలయునయేనిన్
బరిమత్తున నిట మౌనీ,శ్వరునాసతి సీత తనదు ♦ స్వాంతవిశుద్ధిన్. ౪౫ 3365

ఆ. పలుకుఁ గాక; మౌని♦పరమేశుఁ డేమాట, సేమిపలుకు సీత ♦ యింగితం బ
ట్టులుండు దాని ♦ నెఱిఁగి వేగము తెల్పుఁ, డల్లి జనకపుత్రి ♦ యెల్లరు విన.

సీ. పరిషత్తునందు శ♦పథముఁ బల్కంగాక తనయాత్మశుద్ధి నం♦దఱు నెఱుంగ
నాయాశయముఁ దీర్పు ♦ నన రామునానతి దెల్పున వాక్యంబు ♦ తేటపడఁగ
నాలించి యద్భుతం ♦ బంది యాదూతలు చని రెందు వాల్మీకి♦ముని వసించు
పర్ణశాలకు ♦ నరిగి మహాత్మునిఁ బ్రజ్వలద్భానుస♦భాతి నొప్పు

తే. నామునిం గని ప్రణమిల్లి ♦ యతిమృదుతను
మధురతను గాంచు రాముని♦మాట లెల్ల
భక్తి విజ్ఞప్తిఁ జేసి; రా♦బ్రహ్మమౌని
భూరితేజోవిరాజిత♦మూర్తి వినుచు. ౧౦౫ 3367

క. *రామునిమనోగతంబును, దా మది నూహించి సువిహి♦తంబుగఁ బలికెన్;
భూమీశునాజ్ఞరీతిగ, నామె వచించున్ శుభంబు ♦ నగు మీకెల్లన్. ౧౧
క. వనితలకుఁ బతియె దైవం, బనుటయె తథ్యంబు గాన ♦ నట్లె జరగు నీ
పనియన వేగముగల యా, జననాయకుదూత లరిగి ♦ సభ శ్రీరామున్.
క. కని మనవి చేసి రాఘన,మునివాక్యము లెల్ల నంత ♦ మోదంబున నా
జనపతి కాకుత్స్థుఁడు విని, మునివర్యుని నెన్ని యచటి ♦ మునుల నృపతులన్.
క. పరికించి పలికె రేపే, ధరణీసుత శపథ మిందుఁ ♦ దాఁ జేయు మునీ
శ్వరు లెల్ల శిష్యయుతులై, నరపతు లనుచరులఁ గూడి ♦ నాతిప్రతిజ్ఞన్.
క. వినుదురు గాక యటెవ్వరు, జనకాత్మజ చేయఁబోవు ♦ శపథంబు వినం
గను గోరువారొ వారలు, చనుదెంతురు గాక విగత♦సంశయు లగుచున్.
చ. అని యిటు లామహాత్ముఁడు ధ♦రాధిపుఁ డాడిన నెల్లమానులున్
విని యది మేలుమే లనుచు ♦ విశ్రుతనాదముతోడఁ బల్కి; రా
జనపతు లారఘూత్తముని ♦ సన్నుతిఁ జేసిరి సద్గుణంబు లి
ట్లనఘము లెల్ల నీమనను♦నందె యొసంగె నటంచు మెచ్చుచున్. ౧౬ 3373
క. పలికిరి; తరువాత మహీ,శలలాముఁడు రాఘవుండు ♦ జానకి రేపే
తొలిజామున శపథంబును, బలికెడు నని వారి నెల్లఁ ♦ బంపె వసతికిన్. ౧౭
చ. అని యిటు లారఘూత్తముఁ డ♦హార్యతరక్రతుకర్త రాడ్విభుం
డనుపమబుద్ధిశాలి జన♦కాత్మజ చేయు ప్రతిజ్ఞ రేపె యా
నని తెలియంగఁ బల్కి సుమ♦హాత్ముల మానుల రాజముఖ్యులన్
బనిచె నివాసశాలలకు ♦ స్వాంతమునం గల కోర్కి పొంగఁగన్. ౧౮ 3375

తొంబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౯౬ - వ సర్గము.

{ వాల్మీకి సీతతోఁ గూడి సభకు వచ్చి కుశలవులు సీతసుతులగుటం దెలిపి శపథము చేయ ననుజ్ఞ యిమ్మని ప్రార్థించుట. }

క. ఆరాత్రి గడువ నుదితుం,డై రవి యలరార రఘువ♦రాన్వయతిలకుం
డా రాముఁడు క్రతువాటము, చేరం జని తేజ మలర ♦ సిద్ధమునితతిన్. ౧
క. పిలువంగఁ బంచె నంతట, నలఘుతరఖ్యాతినలరు ♦ నట్టి వసిష్ఠుం
డలకాశ్యపజాబాలులు, ఖలహరులగు వాసుదేవ♦కౌశికమునులున్. ౨ 3377
తే. దీర్ఘతపుఁడు దుర్వాసుండు ♦ దివ్యతేజుఁ
డగుపులస్త్యుఁడు భార్గవుఁ ♦ డతులకీర్తి

---

* ఏవం భవతు భద్రం వో. యథా వదతి రాఘవః-ఆనిమూ.

శాలి మౌద్గల్యుఁ డట్టులె ♦ శక్తి వాఁడు
నాహ్వయులును మార్కండేయుఁ ♦ డఖిలవేత్త. 3 3378

సీ. గర్గుఁడు చ్యవనుండు ♦ ఘనుఁడు శతానందుఁ డా భరద్వాజుండు ♦ నగ్నిపుత్రుఁ
డగు సుప్రభుండు మ♦హాత్ములౌ నారద పర్వతుల్ గౌతమ♦పరమమౌని
కాత్యాయనుండు నా♦గస్త్యసుయజ్ఞులు నింకను మహితులై ♦ యెనఁగుమౌను
లత్యంతమాహాత్ము ♦ లరుదెంచి రెంతయు బలపరాక్రమములఁ ♦ బ్రబలులైన
తే. వనచరానుసు లావార్త ♦ వినెడుతమిని, వచ్చి; రెల్లరుక్షత్రియ♦వైశ్యశూద్రు
లట్లు వేలకు వేలుగా ♦ సఖిలదేశ,వాను లరుదెంచి రాసీత ♦ వచ్చుననుచు.

క. ధరణీసుసు లావృత్తిమై, నరుదెంచిరి జ్ఞాననిష్ఠ♦లై కర్మరతిం
బరఁగిన కోవిదు లెల్లను, ధరణీసుతశపథము విను♦తమి పైకొనఁగన్. ౮

క. చనుదెంచి పర్వతము నిల్చినగతి నిశ్చలముగాఁగ ♦ జేరి సభను జ
న్మనిరీతిఁ గూరుచుండుట, విని యావార్తను మహర్షి ♦ వీరుఁడు కడఁకన్. ౯

ఉ. జానకి తోడ వచ్చె; ముని♦సత్తము వెంబడి మోము వంచి యా
మానిని దోసిలొగ్గి రఘు♦మండను రాముని ప్రాణనాయకున్
మానసమందు నెంచుచు న♦మానుమశక్తిఁ జెలంగియున్ గళ
స్నానము బాష్పపూర్ణమయి ♦ చాలఁ గృశత్వము నొంద వచ్చెఁ దాన్. ౧౧

క. వచ్చిననను వెంబడిగాఁ, జనుదెంచెడు శ్రుతివిధమున ♦ సన్ముని వాల్మీ
కిని వెన్కాని వచ్చిన యా, జనకజఁ గని యెల్లవారు ♦ సంతోషమునన్.

తే. మేలు మేలని పొగడిరి; ♦ చాలదుఃఖ
వివశమతులౌచు జను లెల్ల ♦ విహ్వలించి
యక్కటా యని యార్వంగ ♦ నారవంబు
దెసల వ్యాపించె; నంత జ♦నసమితి నట. ౧౩ 3384

క. రాముని గొందఱు మెచ్చిరి, భూమిజ నుతియించి రందుఁ ♦ బొక్కుజనులలో
ధీమంతులు కొందఱు మఱి, యామూడ్కిన్ రాము సీత ♦ నఖిలస్తుతులన్.

క. తనిపిరి కొందఱు శోకం,బునఁ గుందిరి కొంద ఱందు; ♦ బుధనుతుఁడు సభా
జనముల నడుమన్ జానకి, వెనువెంటన్ రాఁగఁ జొచ్చి ♦ వీరుని రామున్.

క. కని యిట్లనియె గభీర,ధ్వని యలరఁగ రామచంద్ర! ♦ ధరణీనుత సా
ధునుతచరిత్ర త్వత్సంగస, జానవాపమునఁ నీవు ♦ శంకితమతివై. ౧౫ 3387

చ. వనముల నుండఁ బంప ముని♦వర్ణితశీలయు నాదునాశ్రమం
బునకు సమీపభాగమున ♦ భూరిలతావృతకాననాంతరం
బున విడనాడె లక్ష్మణుఁడు ♦ పోయిన నయ్యెడ నుండె, నుల్లస
ద్ఘనయశ! రామచంద్ర! త్రిజ♦గత్ప్రియకృత్యమహోవరా! విభూ!. ౧౬

క. లోకాపవాదసాధ్వస, మీాకరణిం బొందినాఁడ ♦ విట్టి యనఘు ని
 న్నీకాంతామణి సంశయ, మేకరణిని బొందకుండ ♦ నిత్తరుణమునన్. ౧౬౫

క. శపథ మొనర్చెడుఁ గావున, నృపవర్య! యనుజ్ఞ యి మ్మ♦హీనబలమునన్
 రిపుకులనాశనశక్తిని, వ్యపగతపాపమున మిగుల ♦ వఱలెదుతనయుల్. ౧౭

[1]తే. వీర లిరువురు కవలు దు♦ర్వారవైరి, గర్వనిర్వాపణాంచద♦ఖండశక్తి
 రాజితులు జానకీదేవి♦రమ్యగర్భ, భవులు నీపుత్త్రకులు సుమ్ము ♦ పార్థివేంద్ర!.

చ. ఋత మిది నీదుమ్రోల వివ♦రించితి; నేను బ్రచేతసుం డనన్
 క్షితిని బ్రసిద్ధుఁడైన ముని♦జిష్ణునకుం దశమాత్మజుండ నూ
 నృతము వచింతుఁ గాని మది ♦ నెప్పుడు నే ననృతంబు నెన్న నీ
 సుతులు భవత్తనూజులు వి♦శుద్ధమతుల్ సుగుణాఢ్యు లుత్తముల్. ౧౯ 3392

[2]తే. పెక్కు వర్షసహస్రముల్ ♦ పృథుతపంబుఁ
 జేసినాఁడను గాన నీ♦సీతయందు
 దోస మిసుమంత యున్నచో ♦ నాసమస్త
 సత్తపఃఫల మెల్ల ని♦ష్ఫలమె యగును. ౨౦ 3393

ఉ. జానకి శూన్యపాపయయి ♦ సాధుచరిత్రయె యయ్యెనేని నే
 మానితరీతి వాక్కునను ♦ మానసకాయయుతిన్ బ్రశస్తినిం
 గాఁగఁ జేసియున్న యన♦ఘంబగు సాధుతపఃఫలంబు న
 న్నానును గాక జానకియె ♦ యొప్పునిదైన గడంగెడుం జుమీా. ౨౧ 3394

క. విను మనసు షష్ఠముంబుగఁ, దనరిన పంచేంద్రియములఁ ♦ దగ నెంచియె సీ
 తను వననిర్ఝరసీమను, గనఁబడఁగ విశుద్ధ యనియె ♦ గ్రహియించితిఁజూ. ౨౨

క. పరిశుద్ధ సాధువర్తన, విరహితపాపయును శుద్ధ♦వితతమతియునౌ
 ధరణీశ! భర్తృదైవత, ధరణీసుత యీామె సూనృ♦తం బిదియైనన్. ౨౨౫

క. జనుల యపవాదభీతిం, గనినట్టి భవత్సమీాప♦గతభూమిని సీ
 మనమునకుఁ బ్రత్యయంబును, గనుపట్టఁగఁ జేయఁ బల్కుఁ♦గలదు శపథమున్.

తే. తా మహాభాగ యయ్యు న♦త్తమయు నయ్యు
 భర్తవ్రతము ననుష్ఠింపఁ ♦ బరముముదముఁ
 బొందినది గాన నీ వన్న ♦ పోల్కి శపథ
 మొనరుచున్ రాఘవా! సత్య♦మునె దలంచి. ౨౩౫ 3398

[3]చ. ధరణిప! శుద్ధభావమునఁ ♦ దాను జెలంగియు దివ్యదృష్టిచేఁ
 బరఁగిన నేను జెప్ప జన♦వాదభయంబున నాకులాత్మయై

---

1 ఇమౌ తు జానకీపుత్రౌ వుభౌ చ యమజాతకౌ, సుతౌ తవైవ దుర్ధర్షౌ సత్య మేత ద్బ్రవీమి తే-అనిమూ. 2 బహువర్షసహస్రాణి తపశ్చర్యా మయా కృతా, నోపాశ్నీయాం ఫలం తస్యా దుష్టేయం యది మైథిలీ-అనిమూ. 3 తస్తా ధియం నరవరాత్మజ శుద్ధభావా దివ్యేన దృష్టివిషయేణ

బరమపతివ్రతాత్వమున ♦ భాసిలు నంచు నెఱింగి నీవు భీ
కరవనసీమకుం బనుపఁ♦గా నట యున్నది నాదుచెంగటన్. ౨౮౪ 3399

తొంబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౯౭ - వ సర్గము.

{ శ్రీరాముఁడు లోకాపవాదమునఁ బోవ శపథము సీతచేఁ జేయింపవలయునని వాల్మీకిని బ్రార్థించుట. }

క. అని యిటు వాల్మీకి వచించిన రాముఁడు దోసిలొగ్గి ♦ సీతను గీర్తిం
చని వెలయుదాని సభలోఁ, గని యిట్లని పలికె సాధు♦గంభీరోక్తిన్. ౧ 3400

చ. నిరతము ధర్మవర్తనుల ♦ నేర్పుచు బ్రహ్మవిదుత్తముండు నా
ధరణిఁ బ్రసిద్ధిఁ గాంచి మహి♦తంబగు యోగరతిం జెలంగు నో
వరమునీంద్ర! నీవగు న♦పాపవుఁ బల్కులఁ బ్రత్యయంబు సు
స్థిరముగ నామదిం దనరు; ♦ సీతయు మున్నమరాళిసన్నిధిన్. ౨ 3401

క. మనమున నాకుం బ్రత్యయ,మును నిల్పఁ బ్రతిజ్ఞ చేసె ♦ మునివర! యటు గా
వున నింటికిఁ గొనివచ్చితి, జనాపవాదంబు మిగుల ♦ జనుమఁ బ్రబలుటచేన్.

క. జానకి విడనాడితి; నో,మునివరా! లోకభీతి♦మైఁ గలుషంబున్
లేనిద యని మది నెఱిఁగియుఁ, గానలకుం బంచినాఁడఁ ♦ గావున మీరల్.

క. సైరింపవలయు నేనీ,వారి మనఃపూర్వకముగ ♦ జానకియెడలన్
ఘోరతరంబుగఁ జేసిన, గౌరవహీనంపు నింద ♦ జ్ఞానురమానీ!. ౪ 3404

క. కవలగు సీతాతనయులఁ గుశ,లవులను నాతనయు లనుచు ♦ లలి నెఱుఁగుదు;మా
నివరా! యాగసభాసదులను, బ్రవిమలహృదయాబ్జ సీత ♦ ప్రతిన యొనరుపన్.

క. మనమున నాకుం బ్రత్యయ,ము నెగడున ట్లొనరుపంగ ♦ మునివర! తలఁపం
బను; నన రామునియాశయ,ము నెఱిఁగి సురసత్తములు ప్ర♦మోదహృదయులై.

క. వనజాసను ముందిడుకొని, చనుదెంచిరి తేజ మలర ♦ శక్రాదులు త
జ్జనకజ శపథము చేయన్, వినువేడుక యలర వారి♦వెంటన్ వసువుల్. ౭

సీ. ఆదిత్యులును రుద్రు♦లశ్వి దేవతలును గంధర్వులును మరు♦ద్గణము లచ్చ
రలు సాధ్యు లనెడుని♦ర్జరులు విశ్వేదేవతలు దేవమానులు ♦ లలితనాగ
లట్టులె గరుడులు ♦ ననుపమయుతమున నలమునిద్ధులు వార్ష♦మొలయ సీత
శపథంబు వినఁగోరి ♦ చనుదెంచి రంతటను; వారల రాకను ♦ వరుసఁ గాంచి

తే. సురలు మానులు వచ్చుటఁ ♦ జోద్య మంది
మరలఁ బల్కెను శ్రీరఘు♦మండనుండు;

మయా ప్రవిష్టా, లోకాపవాదకలుషీకృతచేతసా యా త్యక్తా త్వయా. ప్రియతమా విదితాఽపి శుద్ధా-ఇనిమా.

దేవవరులార! మునులార! ♦ దివ్యమౌని
పావనోక్తులచేఁ గల్గెఁ ♦ బ్రత్యయంబు. ౧౦½ 3408

క. ఐనను హయమేధంబున, మౌనిముఖుల్ గూడియున్న ♦ మహితసభను సీ
జానకి శుద్ధయె యని నా,మానసమునఁ దోఁచుఁ గాక ♦ మరల పృథముగన్.

చ. అని రఘునాయకుం డనఁగ ♦ నల్లన మంగళదివ్యభూరివా
సనలు చెలంగఁగాఁ ద్రిదశ♦సత్తముఁడౌ పవనుండు నెల్లెడన్
జనములు మోద మొందునటు ♦ సంచరణం బొనరించె నందు; నా
యనిలుని తాఁకు నొంది జను ♦ లద్భుత మిద్ది యచింత్యమం చొగిన్. ౧౨½

క. తలఁచిరి బహువిధరాష్ట్రం,బులనుండి జనవ్రజంబు ♦ మును కృతయుగమం
దలఘుగతిన్ వచ్చెడునటు, వెలసిరి వారెల్ల నట్లు ♦ వింతగఁ గూడన్. ౧౩

క. కని సభ నొకపర్యాయము, జనకజయుఁ దపస్విసులకు ♦ శాస్త్రోక్తముగా
వినుతింపఁబడిన వస్త్రం,బును గాషాయంబుఁ దాల్చి ♦ భూమిని దల్లిన్. ౧౩½

ఆ. వినయ మొనఁగునట్లు ♦ వేఁడ నధోదృష్టి,పొలయఁ జేయుచును వి♦మలముఖంబు
వంచి దోసి లొగ్గి ♦ యంచితభణితి ని,ట్లనియె నెల్ల మనుజు ♦ లాలకింప. ౧౪

సీత సభలో శపథము పలుకుట.

చ *మనమున నెప్పుడేని రఘు♦ముండను రాముని దప్ప నన్యు నొ
క్కని నయినన్ దలంపకయ ♦ త్వాస్థలి నుండినమాట సత్యమే
జననిరో! భూమిదేవి! పతి♦సంగతి వీడిన కష్టముల్ తొలం
గను వివరంబు నాపయిని ♦ గల్గిన ప్రీతిని నిమ్ము వేగమే. ౧౫ 3414

శా. శ్రీరాముల్ రఘువర్యు నన్వహము నా♦చిత్తంబునన్ వాక్కులన్
గారాబంబులఁ జేయుకర్మముల ని♦క్కం బీశుఁగా నెంచి నే
నారాధించుట సత్యమేని జను ల♦త్యాశ్చర్య మందంగ నా
శ్రీరాజీవదళాక్షుపత్ని యిడుతన్ ♦ జేయూఁత శ్వభ్రాకృతిన్. ౧౬ 3415

ఉ. రామునికంటె వేఱగు న♦రప్రవరున్ మది నే నెఱుంగ నం
చీమహితస్థలిన్ నిలిచి ♦ యే నిటు పల్కినమాట సత్యమే
భూమి మదీయవాంఛితము ♦ పొల్లుగఁ జేయక తా బిలంబు నెం
తో మమతం జెలంగి యిపు ♦ డొప్పుగ నిచ్చెడుఁ గాక యీయెడన్. ౧౭

చ. అని యిటు మూఁడుమాఱులు మ♦హానియతిన్ శపథంబు పల్కి యా
జనకజ యూరకుండ నొక♦చందమునన్ గన నద్భుతంబుగా
ననుపమమై యనుత్తమము♦నై కడుదివ్యమునై చెలంగు నా
సన మొకఁ డుద్భవించె జన♦సంఘము లొక్కటఁ జోద్య మందఁగన్. ౧౮

---

* యథాహం రాఘవా దన్యం మనసాపి న చింతయే, తథా మే మాధవీ దేవీ వివరం దాతు
మర్హతి.—ఆనిమా.

ఆ. అమితవిక్రమమున ♦ నలరారు నాగముల్, ఫణముల ధరింపఁ♦బడుచు దివ్య
మైన యాకృతిని సు♦హారత్నభూషిత, మై చెలంగెఁ బీఠ ♦ మద్ది యంత. ౧౯

చ. ధరణియు దివ్యయానమునఁ ♦ దా నటఁ దోఁచి మహాసనంబుపై
వరగుణసాంద్ర, జానకిని ♦ వక్షమునం దిడి స్వాగతోక్తులం
బరిగతఖేదయై తనరు♦భంగి నొనర్చుచు శ్రీయుబాహువులన్
గర ననురాగ మొప్పఁగను ♦ గౌఁగిటఁ జేర్చి యంకతలంగనన్. ౨౦ 3419

ఆ. కూఁగుమంచుఁ బెట్టఁ ♦ బూని సింహాసనమున నిల్పి చేర్చి ♦ నాతిమిన్న
నరసగతిని గొని ర♦సాతలంబును జొచ్చె, నిల్లు లోని నరుగు ♦ నవసరమున.

క. సుర లెల్లఁ బుష్పవృష్టిం, గురిపించిరి సీతపైనఁ ♦ గొమరుపడనియ;
ట్లురునాథు వాక్యము సం, బర మెల్ల ధ్వనింప నేక♦భంగి నొనరుపన్. ౨౧

చ. ధ్వని యది యొక్కపెట్టున ది♦శంబును భూమిని నిండె; మేలు మే
లనుచును జానకీ! మహిత♦మౌఁ గద నీదగు శీల సిద్ధి యం
చును బహుధీనులం బొగడు♦చున్ నభమందున నున్న దేవతల్
స్వనములఁ జేసి గారవక♦జాత సహారసీమ కేఁగన్. ౨౨ 3422

క. సుర లీగతి హర్షంబునఁ, బరమాద్భుత మంది ధ్వనుల ♦ బర్వఁగఁ జేయన్
ధర యజ్ఞవాటగతమునివరు లెల్లను మనుజపాల♦వస్యులు నరులున్. ౨౩

క. మనములఁ దోఁచెడు విస్మయమును నేమియుఁ బల్కలేక ♦ మూర్ధములు చలిం
పను బొలిచిరి బొమ్మలవలె; నంకట నంశౌద్ధి♦సూక్ష్మప్రాణుల్. ౨౪ 3424

తే. స్థావరంబులు మఱియును ♦ జంగమములు
దానవులు దీర్ఘతనువులఁ ♦ దగు రక్కసు
లాలయంబులు భుజగమ్ము ♦ లద్భుతంబు
నందె; కొందఱు హర్షించి ♦ రద్ది మాఁచి. ౨౫ 3425

క. ధ్యానపరాయణులై యట, మానవవరు లందుఁ గొంత♦మంది నిలిచి రా
మానవపతి శ్రీరాముని, మానసములు పొగులఁ గనిరి ♦ మఱికొంద ఱటన్.

క. జనకజఁ గాంచి యచేతను, లనఁదగి చిత్రంపుబొమ్మ ♦ లట్లుండిరి; భూ
మిని సీత చొరఁగ నొయ్యనఁ, గని యానథమున్న మనుజ♦గణములు వగలన్.

ఆ. తలఁగిసట్టి చిత్త♦ములను ముహూర్తమా, త్రంబు నిలిచి రట్టి ♦ *తన్ముహూర్త
మఖిలజగము లార్తి ♦ నంది మూర్ఛం బొంది, నట్టు లుండెఁ గదల♦నట్టులంత.

తొంబదియేడవ సర్గము సంపూర్ణము.

---

* తన్ముహూర్త మివాత్యర్థం సమం సమ్మోహితం జగత్-అని మూ.

౯౮ - వ సర్గము.

{ శ్రీరాముఁడు జానకికై శోకించి భూదేవిని భస్మముచేయఁ బూని బ్రహ్మచే నివారింపఁబడుట. }

క. జనకజ యట్లు రసాతలమును జొచ్చుటఁ గాంచి కపులు ♦ మునులును శ్రీరా
మునిసన్నిధి మేత్రేలని,యును, గటకటయంచుఁ బల్కి ♦ యుద్విగ్నులునై. ౧

క. నరపతి యంతట నాదుం,బరదండం బూఁతగాఁగఁ ♦ బట్టుకొని నిరం
తరబాష్పధార నీక్షణ,సరసిజములు కలఁకఁబాఱ ♦ సన్నధ్వనితోన్. ౧౫

క. మోమును వంచి వ్యథాకుల,మా మదితో నింత యనఁగ ♦ ననువుపడని చిం
తామాధ్యంబునఁ దోఁచక, యేమియు ననలేకయుండె ♦ నేడ్పు గదురఁగన్.

మ. చిరకాలం బిటు చింతచేఁ గలఁగుచున్ ♦ జిత్తంబు నిశ్చేష్టతం
బొరయన్ బాష్పము లేకధార లగుచున్ ♦ భూమిం బ్రవేశింప ని
ర్భరశోకంబును గ్రోధముం బెనఁగొనం ♦ బల్కెన్ మహాదీనుఁడై;
భరమై యిప్పు డపూర్వశోక మిది నా♦స్వాంతంబుఁ గుందించెడున్. ౩౫

ఉ. నే నిటు చూచుచుండ ధర♦ణీసుత నాదగు భాగ్యలక్ష్మి నా
జానకి భూమిలో నడఁగెఁ ♦ సాగరవర్యముఁ దాఁటి మున్ను లం
కానగరంబునన్ దనుజ♦కాంతుని జంపి మహార్తి మున్గు నా
మానినిఁ గంటిఁ బ్రీతిమెయి ♦ మామకదోర్బలశక్తితోడుగన్. ౪౫ 3433

చ. సురలును మానివర్యులును ♦ జూచుచు నుండఁగ నగ్నిశుద్ధయా
తరుణిని నే నయోధ్యకు ని♦తాంతముదంబునఁ దెచ్చుకొంటి నీ
తరుణమునందు నిచ్చట నె ♦ తా నడఁగెం గద సభ్యులార! మీ
రరయుఁడు నాదుశక్తి నిట ♦ నట్టులు పూర్వము నేను బూనికన్. ౫ 3434

ఉ. దానవనేతఁ జంపి వని♦తామణిఁ దెచ్చిన నా కశక్యమే
పూనిక భూమి తోడుకొని♦పోయిన సీత మరల్చుటల్ కనం
గా నిఁక నోధరారమణి ♦ క్రమ్మఱ నాదయితామణిన్ వగం
బూనిన నాదుచిత్తమున ♦ భూరితరక్రుధ పుట్టకుండఁగన్. ౫౫ 3435

మ. మరలం దెచ్చి యొసంగు మిట్టిపనికిన్ ♦ మా యొడ్డ నీవున్న వి
స్ఫురరోషంబుఁ గనంగఁ జేసెదఁ జుమీ ♦ పూర్వంబె నారోషముం
బరమాశ్చర్యము నొంది చూచితివిగా ♦ పంతంబు నీకేల? యో
ధరణీ! యత్తవు నాకు నేమనక క్రో♦ధం బింత వారించితిన్. ౬ 3436

చ. జనకుఁడు నాకు మామ మును ♦ సత్క్రతుకార్యమునన్ హలంబు చేఁ
గొని నిను దున్నుచున్ బడసెఁ ♦ గోమలి సీతను; గాన మేదినీ!
*జనకజ నాకుఁ జూపు మది ♦ శక్యము గాదని తోఁచెనేని న
న్ననువుగఁ ద్రోవఁ జూపి దయ♦తాంతికమున్ వడిఁ జేర్పు మిత్తఱిన్. ౭౫

* తస్మాన్నిర్యాతయ్యతాం సీతా వివరం వా ప్రయచ్ఛ మే-అనిమూ,

సీ. బలిసత్త్వంబున నాకెవ్వరుసమానుఁ డ ♦ వానరంబు గానెంతు నా
దనుజాళితోడను గూడి పిష్టునయ్యా! ♦ చాలెదన్ నాలస్య ము
క్తిలీల సీతం గనెదమ్ము జానకిని రా ♦ సీలకి మరల గోరుచుండ్
గాంచెం బొందితి మహావారిధి నే ♦ గ్రాం దే నాఁకి ముద్రితో. ౧౪ 3441

శా. ధర్మాత్మ! యెటుప్పుడి యొప్పుయుప్పు నిలన ♦ ప్పుప్ప నాస్త్రీయుతో
నవ్వగాఁ దోవ్వాని దెప్పు నా కోసగు సంరక్షం జేయనే నిన్ను భూ
ధరసంఘంబులతో [illegible] ♦ [illegible] ని
ర్భర [illegible] ♦ రామునంపిన యూనచో. ౧౫ 3443

క. ధరణి! నీ [illegible] ము, న్వరి [illegible] ♦ తావ్రుల జలమే
[illegible] ♦ [illegible] గాన యుండెన్.

చ. [జనకిజకోసమై ధరణిసేవయ్ [illegible] మాఁగి చేసి చెసి నా
[illegible] ♦ [illegible] వాళవెన్నము
ఘనతపవాయుసింబుఁ [illegible] ♦ [illegible] ధవుసింబుచేత మే
దిని [illegible] ♦ [illegible] మొంది దైవదె.] ౧౧ 3444

చ. అని యిటు లోకకుత్స్నమహా ♦ త్మ్యయువార్తనితానితం దెనం
బుఁగొను శ్రీధరోకముల ♦ [illegible] నాతనిన్
మనమున సప్పనంబు సకు ♦ మార్గము [illegible] యు దుఃఖవార్తలో
మునిఁగినవానిగా సలఁగి ♦ మోమున [illegible] దోఁచ బ్రహ్మయున్. ౧౨ 3442

చ. సురగణయుక్తుఁడై పలికె ♦ సునతి! శ్రీ [illegible] రామ! నీవె యి
[illegible] దీనుధంగిన నీ ♦ కామహగుణార్థఁ బొందవచ్చునే?
సురలకు మున్ను చెప్పినట ♦ చో [illegible] ముగా [illegible] నీ
[illegible] మపూర్వభాగమును ♦ నేర్పుతెలియ [illegible] ముత్తత్తో. ౧౩౪

సీ. శత్రుఘ్న! [illegible] ♦ సత్త్వవిభాసుర బాహూ! [illegible] ♦ [illegible]
మును [illegible] ♦ బు [illegible] ♦ యులరు నీదు
ముందటివారు [illegible] ♦ [illegible] ♦ త్రిగుణమంతె;
జానకి [illegible] ♦ నా [illegible] యభిన్నత్వమును [illegible] శ్రీదేవి ♦ యనుపమాన

తే. [illegible] ♦ [illegible] యగు; [illegible] సీయాత్రి [illegible] ♦ నిట్టితపము
[illegible] ♦ [illegible] సంగతి ♦ నొందఁగలదు.

క. వినుమా సంశయమా లేశం,బును బొం [illegible] ♦ ముసియుం దె న

సమర్థానాం [illegible] ♦ [illegible] భూమిం సర్వ
మాపో [illegible]-అనియూ. శ్రీరాముండు నీ [illegible]-అన్నది మూలార్థమును సార్థకము చేయు
నది గావున నధికముగాఁ జెప్పఁబడినదని యెఱుఁగవలెను.

ల్గును గాని యీసభాంతర,మునఁ గల్గదు సంగమంబు ♦ మునినుతచరితా!.

క. నాపలుకుజాడ లెఱుఁగుము, యీపరిషన్మధ్యమునవె ♦ యీకావ్యమె చూ
నీపావనచరితామృత, మేపారం గ్రోలఁ జేయ ♦ నెనఁగు నసమమై. ౧౭ 3446

క. కావ్యములలోన నుత్తము,కావ్యంబై వేదసార♦కలితం బగుచుఁ
భవ్యంబై సాంగముగా, దివ్యకథారసము నెల్లఁ ♦ దెల్పుం జుమ్మీ. ౧౭౹

తే. సంశయం బింతయును లేదు ♦ జన్మము మొద
లఖిలసుఖదుఃఖసేవన ♦ మంతముగను
దెలుపుఁ గాఁగల కృత్యముల్ ♦ తెలుపఁదగిన
యుత్తరాహ్వయకాండ మా♦యోగివరుఁడు. ౧౮౹ 3418

క. ఒనరించె నాదికావ్యం, బనఘా! యీకావ్యమా స♦మంచితగాథల్
నినుఁ గూర్చియె యలరారెడు, ననుపమతావకయశంబు ♦ నవనిం జాటున్.

తే. కావ్యములలోన నెల్ల రా♦ఘవుఁడు తప్ప
సదృశంబును బొందఁగాఁ ♦ జాలఁ డెవఁడు
మున్ను తెలిపితి దేవత ♦ లున్నతజని
నీకు నీవార్త లెల్లను ♦ నేను రామ!. ౨౦ 3450

క. ఇది దివ్య మద్భుతాకృతి, యిది సూనృతవాక్యసంఘ ♦ మిది యజ్ఞానా
స్పదరహితమంచు నెఱుఁగుము, విదితం బీకావ్య మెల్ల ♦ విబుధవినుతమై.

క. పురుషవరేణ్యా! నీవన, నిరుపమధర్మాభినిరతి♦నిం దగు దేవే
శ్వరుఁడవు భవిష్యగాథను, బరమాదృతి మీఱ వినుము ♦ ప్రమదముగల్గున్.

క. అనుపమకీర్తీ! రామా,యణమునఁ దగు శిష్టగాథ ♦ హారితరంబై
తనరెడు నుత్తరకాండం, బను పేరున; మునులఁ గూడి ♦ యద్దానిఁ దగన్. ౨౨

క. వినవయ్య! భూరితేజా!, యనుత్తమంబైన కథను ♦ నన్యులు దీనిన్
వినఁ దగరు రాజమునివై, తనరారెడు నీవె వినఁగఁ ♦ దగుదువు వీరా!. ౨౩౹

చ. అని యిటు లాదృతిం బలికి ♦ యంబుజసంభవుఁ డెల్లలోకసం
జనితసుకీర్తి దేవముని♦సత్తములం గుమిఁగూడి రాఁగ నా
త్మనియుతనాసభూమికి న♦మానుషమూర్తిని రాము నెంచుచుం
జనియెను; యజ్ఞవాటగత♦సాధుమతుల్ మహనీయకీర్తులున్. ౨౪౹ 3455

తే. బ్రహ్మలోకార్థులును నగు ♦ పరమమౌను, లావిరించిని సెలవీయ ♦ నడిగిమరలి
రాభవిష్యమహాగాథ ♦ నాలకింప,రాముఁ డున్నట్టి యాయధ్వ♦రమున కెలమి.

క. [నిరుపమకీర్తిని జక్కఁగ, ధరణిని నింపంగ నిల్వఁ ♦ దా రొప్పఁగ వ
చ్చిరి; వారివెనుక వసుధాం,తరమున వెలువడియె నొక్క♦ధ్వని యసదృశమై.

క. రామా సంతాపంబును, నీమెయిఁ బొందంగ నేల? ♦ యిట్టిపనికిఁగా
*నామార్తాండతనూజుఁడె, యా మాననికారణంబె ♦ యంచుఁ దలఁపుమా.

---

* కృతాంతో హ్యత్ర కారణమ్-ఆనియా.

చ. జనకజఁ గోరు దేని ధర ♦ సల్పిన యత్న మిదెల్ల వ్యర్థమై
చను; మరలన్ ధరిత్రిసుత ♦ స్థాస్థలిఁ గాంచుట దుర్లభంబు నీ
వనితయు విష్ణులోకమున ♦ వాసముచేయుచు నీదురాక నె
మ్మనమునఁ గోరుచున్నయది; ♦ నస్వర్గమునన్ సుఖ మెల్ల నెప్పుడున్. ౩౮౪

క. మనుజాళిఁ బొందఁగఁ జేయును, వినుమా స్వర్గాలోకమునందుఁ♦బితరు లమితభో
జనులును తృప్తిం బొందం, దను జేయుచునున్న దామె ♦ గాదే? రామా!. ౩౯

సీ. విష్ణునై తగునీదు ♦ వినుతకుంబున నిరతంబు లక్ష్మియె ♦ నెమ్మి నుండు
స్వర్గవాసంబునఁ ♦ బరఁగుసిద్ధులతల నసియించుచుండు నా♦వారిజాక్షి
కావున నైదేహిఁ ♦ గాంచునాకాంక్షను వదలుమా! శ్రీరాము! ♦ వసుమతీశ!
జానకిసూతులఁ గు♦శలవులఁ జూడుమా వాల్మీకిపుణ్యము శు♦భంబు సత్య.

తే. మునికావ్యంబుఁ జక్కఁగా ♦ వినఁగఁ దగును
గాఁదగినకార్యములు నెల్లఁ ♦ గనఁబఱచెడు
నుత్తరావ్యయకాండంబు ♦ నొగి వినంగఁ
దగు ననుచు బ్రహ్మ వచియించె ♦ దాని వినుము.] ౩౭౪ 3461

చ. అని యిటు భూమి పద్మజని ♦ యాడినపల్కులు నాలకించి చ
క్కనివి శుభావహంబులును ♦ గాఁదగునంచుఁ దలంచి తేజమున్
ఘనరఁగ వాల్మీకిం గని యు♦దారతరంబగు పూన్కి నిట్లనున్;
మునివర! బ్రహ్మలోకమునఁ ♦ బొల్పు మహాత్ములు వేడ్క మీఱఁగన్. ౩౮

క. వినఁ దలఁచినారు శిష్టం, బనఁదగు భాగంబు నుత్త♦రావ్యయకాండం
బును గాన నెల్లిమొదలియు, వినిపింపం దగును దాన ♦ విస్తృతి మీఱన్. ౩౮౫

క. అని శ్రీరాముఁడు పల్కిన, విని యట్లే చేయువాఁడ ♦ విశ్వనుతా! యం
చును బల్కి పిదపఁ దోడ్కొని, చనియెను వాల్మీకి పర్ణ♦శాలకు నంతన్. ౩౫

ఆ. అచటిజనులు వదలి ♦ యామూని యరుగంగి
జానకిన్ గురించి ♦ సాంద్రశోక
మునఁ దపించి లోక♦మునఁ గల్గు నపవాద
భయము నొందఁ జిడిచెఁ ♦ బతికి రేయి. ౩౬౪ 3465

తొంబదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯౯ - సర్గము.

శ్రీరాముఁ డశ్వమేధమును బూర్తిచేసి కొడుకులతో నయోధ్యను బ్రవేశించుట.

క. అనుగతసంతాపభరం,బున రాత్రిని గడిపి భాను♦మూర్తి తోలినగం
బునఁ దోఁప మునులఁ బిలువం, బనిచి కుమారులను బిల్వఁ♦బంచి కొలువునన్.

క. అనుమానపడక చక్కఁగ, వినిపింపుఁడు గానభణితి ♦ వేడుక నని చె
ప్పిన నంత మహిమచేఁ దగు, మునివర్యులు కూరుచుండ ♦ మోదముపొంగన్.

క. ఉత్తరకాండము కుశలవు, లత్తఱిఁ జక్కంగఁ బాడి; ♦ రంతట రాముం
డుత్తలపాటున జానకిఁ, జిత్తమ్మునఁ దోఁచువగల ♦ క్షితిఁ జొచ్చుటచేన్. ౭౫

క. మాన్యతవైభవమునఁ దన, మానస మొప్పంగ సీత ♦ మానక చనె నం
చానృపుఁడు తలఁచి దుఃఖము,చే నెంతయుఁ గలఁగిపూర్తిఁ ♦ జేసెం గ్రతువున్.

క. క్రతుపూర్తిచేసి శ్రీరఘు,పతి సీతను గానలేక ♦ పాడఱినగతిన్
క్షితి యెల్లఁ దోఁపఁగా న,న్మతి శాంతిం బొందక వగ ♦ మానకయుండెన్.

క. నరపతుల నందఱిం గపి,వరులను భల్లూకదనుజ ♦ వరులను మనుజో
త్కరముల మర్యాద తగన్, ధరణీపతి పంపె వినయ ♦ ధనుఁడై ప్రీతిన్. ౮౦

తే. ధరణిదివిజుల కెల్ల వి ♦ త్తంబు లొసఁగి
పనిపె; నీరీతి హయమేధ ♦ మును నొనర్చి
విధిని బరిపూర్తి నొందించి ♦ విభుఁడు సర్వ
రాష్ట్రవాసులఁ బంపి వి ♦ శ్రాంతి లేక. ౮౫ 3472

చ. తరుణిని జిత్తసీమ నిడి ♦ తద్గతభావుఁడునై యయోధ్యకుం
ద్వరపడిపోయె వెంబడి సు ♦ తద్వయ మొయ్యన రాఁగ; నిశ్చితా
ధ్వరుఁడయి నెమ్మనంబునను ♦ దారను వేఱొకదానిఁ గోర కా
పరమపతివ్రతామణినె ♦ భావమునందు సతంబు నెంచుచున్. ౯౫ 3473

క. ప్రతిసవమున భార్యార్థము, హితకారిణి జనకతనయ ♦ యెప్పగిదిఁ దగున్
బ్రతికృతిఁ గాంచనమున ను,న్నతిమీఱ నొనర్చుకొనుచు ♦ నైజమహిమచేన్.

క. దశవర్షసహస్రంబులు, దశరథతనయుండు భక్తి ♦ తాత్పర్యములన్
యశ ముర్వి నిండ హయమే,ధశతములను జేసె బహుళ ♦ దక్షిణ లిడుచున్.

సీ. అశ్వమేధముల సం ♦ ఖ్యకుఁ బదిరెట్లుగా బహుదక్షిణాన్విత ♦ వాజపేయ
ముల నొనరించె; ని ♦ మ్ముల గోశతంబుల బహుధనంబులభక్తి ♦ వ్యయ మొనర్చి
కీర్తిని గోరి య ♦ గ్నిష్టోమముల నతిరాత్రంబులం దకు ♦ క్రతువరముల
నొనరించె; సిరిచేత ♦ నొప్పునారాఘవుం డిట్టులు మహిమచే ♦ నెసఁగి ధర్మ

తే. తత్పరుండయి క్షత్రియ ♦ తల్లజుఁడయి
ధరణిఁ బాలించుచుండంగ ♦ జరగెఁ గాల
మెల్ల కపిరాక్షసులు మహా ♦ భల్లుకములు
రామశాసనమును స్వశి ♦ రములఁ దాల్చి. ౧౧౫ 3476

క. పరిపాలించిరి రాజ్యము, ధరణీశులు ప్రతిదినంబు ♦ ధర్మంబున శ్రీ
కరు రాము మోదమందెడు, కరణిం జేయుచును భూరి ♦ కరుణాత్ములై. ౧౨

ఉ. కామము దప్పకుండ జన♦కాంతము మెచ్చఁగ వృష్టి నిచ్చుచున్
గ్రామము భూమిలో పెంపుగ ♦ గాంచె సుభిక్షముగాఁ దనర్చె నా
కామము; దిక్కు … ♦ కామము స్వచ్ఛముగాఁ … బడెన్
… ♦ యంచి పురంబులు గ్రామముల్ తగెన్. ౧౩

వ. ధరణి … ♦ … ప్రాణికోటు లా
… ♦ … యుండెను; రామచంద్రుఁ డా
ధరణిని బ్రోచుకాలమున ♦ … గాని యే
… ♦ … రామసంపదల్. ౧౪ 3479

ఆ. … ♦ … తనయపౌత్ర
… ♦ నొక్కనాఁడు.

తే. … ♦ ధరణి వదలి
… స్వర్గలోక♦ధామమునకు.

క. సురపురి … ముప్పదిగను భ ♦ … నెంతో
సిరు … మోహనముం … సిద్ధి ♦ నొందితి మనుచున్. ౧౭

క. … ♦ దానంబులఁ దా
… ♦ … భక్తిన్. ౧౮ 3483

చ. … ♦ … చేసె నందు న
… ♦ … రాసులన్
… దేవతుల్యులును ♦ … యిచ్చె; నీ
… ♦ … పొందఁగన్. ౧౯

తే. … ♦ …
… ♦ … నొంది
ధరణి … ♦ …
రాజచంద్రుండు శ్రీరామ♦రాముమూర్తి. ౨౦ 3485

తొంబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౦ - వ సర్గము.

— రామాజ్ఞచే … సీతతో బయలుదేరుట. —

చ … సర్వమోహకర♦కామము …, యనంతరంబ …
… ♦ … నేయున
… ♦ … హితుం
… మ♦హోన్నతిమించెను రాముపాలికిన్. ౧ 3486

తే. కేకయుండు యుధాజిత్తు ♦ శ్రీకలితుని
నంగిరఃపుత్త్రు, గార్గ్యను♦హర్షి నమిత
తేజునిం బంపుచో రఘు♦ధీరునకు న
యుతతురంగంబులం బ్రీతి ♦ నొప్పుచుండ. ౨ 3487

క. వరరత్నకంబళంబుల, సురుచిరచిత్రాంబరముల ♦ శుభతమరత్నా
భరణంబుల నొగిఁ బంపం, గర మనురాగమున వానిఁ ♦ గై కొని మునియున్.

క. అరుదెంచి తనదు రాకను, నరపతికిం దెలుపఁగ ముని♦నాథునిరాకన్
బరమాదృతి విని కేకయ,ధరణీశుఁడు మాతులుండు ♦ దయ చెలువారన్. ౩,౪

చ. పనిపిన యామహాధనము ♦ భవ్యతురంగముముఖ్యవస్తువుల్
విని యనురాగ మొంది రఘు♦వీరుఁడు తమ్ములఁ గూడి క్రోశముం
జని ముని నాతిథేయముల ♦ శక్రుఁడు గీష్పతిఁ బూజచేసిన
ట్లనువుగఁ బూజచేసి యతఁ ♦ డాదృతిఁ జూపినవస్తుసంతతిన్. ౫,౬ 3490

క. కని భక్తిని గై కొని య,మ్మునిపతితోఁ గుశలపూర్వ♦ముగ మాతులుఁ గూ
ర్చినవా_ర్త లడిగి యుపవి,ష్టుని ముని గురు తేజు గార్గ్యుఁ ♦ జూచి నృపతియున్.

చ. మునివర! మాతులుండు ప్రియ♦మున్ జెలువారఁగ నేనిమిత్తమై
పనిపెనొ మిమ్ము, దేవగురు♦భంగిని బొల్చెడు మీరు నాగృహం
బున కరుదెంచినంతఁ బరి♦పూతమె యయ్యెను జన్మమన్న; రా
మునిపలు కాలకించి తమి ♦ పొంగఁగ గార్గ్యమునీంద్రుఁ డిట్లనున్. ౮ 3492

సీ. వాగ్విదుత్తమ! రఘు♦వర్య! కార్యమురీతి వినిపింతు మీమామ ♦ విన్నవించి
నట్లుగ; గురుబాహు♦వగు నాయుధాజిత్తు పలికె నీరీతి, న♦ప్పలుకులు విని
యట్లు చేయుము మది ♦ కదిసరిపడినచో; గంధర్వరాజ్య మొ♦క్కండు గలదు
ఫలమూలబహుళమై ♦ పరమశోభనమయి సింధునదీపార్శ్వ♦సీమలందు

తే. వెలయుచుండును యుద్ధకో♦విదులు సాయు
ధులును నగు భూరిగంధర్వ ♦ లెలమి దాని
నేలుచున్నారు వారల ♦ కెల్ల రాజు
తనరు శైలూషుఁ డనువాఁ డు♦దారబలుఁడు. ౧౧ 3493

*చ. తనయులు వానికిం గలరు ♦ దారుణసత్త్వులు మూఁడుకోట్లు భూ
వినుతచరిత్ర! వారలను ♦ విక్రమ మొప్ప జయించి తత్పురం
బును గొని యేలవయ్య! శుభ♦ముల్ దగు దాన మఱొండురీతి నా
జనపద మేలరాదు గురు♦సత్త్వులు వారయి పొల్చుచుండుటన్. ౧౨,౪ 3494

క. గురుబాహూ! యీవిషయము, సరియనియే తోఁచెనేని ♦ సాధింపుము నే
నరయ నహితంబు పల్కను, ధరణీశా! యనియె, నన్నఁ ♦ దద్భణితులకున్. ౧౩,౪

---

* శైలూషస్య సుతా వీరాస్త్రిస్రః కోట్యో మహాబలాః-అనిమూ,

ఉ. మనమున హర్ష మొంది సకలా♦వనిఁ గట్టుల చేయువాఁడనం
చని భరతుం గనుంగొనుచు ♦ నాన్నృపతి వాసిలి పట్టి మానితో
ననియె; మహాత్ము! నాననహాజు ♦ లా భరతాత్మజు లిర్వురాదు రీ
తనయులు స్వేచ్ఛఁ దక్షసహ♦నంబున నుండుగ విక్రమాఢ్యులై. ౧౫ 3496

[1]తే. తక్షపుష్కలులను పేర్లఁ ♦ దనరువారు
భరతుమాతులుఁ డివ్వీరిఁ ♦ బరను మోద
మలర రక్షింప ధర్మాత్ము ♦ లనుచు భరతు
ముందు నిడుకొని సద్భట♦ముఖ్యులఁ గొని. ౧౬ 3497

క. ఆగంధర్వకుమారులు, నేగతి నట నుండనీయ ♦ కేచినబలిమిన్
బాగొప్ప దేశ మేలుడు, గేంతి ధర్మంబు ధరణి ♦ నెసఁగ ననమమై. ౧౭

క. పురములు రెండు నిర్మించు, చును దేశవిభాగ మలరఁ ♦ దోడనె వారిన్
భరతుఁ డట నిల్పి నాకడ, కరుదెంచును ధర్మబుద్ధి ♦ యలరుచు నుండన్.

ఉ. అని యిటు పల్కి యా భరతు♦నాత్మజనాహిను లెల్ల నెన్నొకన్
జనఁదగునంచు నాజ్ఞ యిడి ♦ చక్కని వేళ యిదంచు సత్పురో
తనసమాజాత్మజన్ములకు ♦ దర్పసముగ్రులకుం గొంపో పెద్దఁ ద
జ్జనపదనాయకత్వ మిడఁ ♦ జాశ్వతశాన్త శాస్త్రదీప్తిగన్. ౧౯ 3500

క. ఒనరిచె నభిషేకముఁ జక్కని తాగాజ్ఞము సల్పఁ♦గాఁ దగువేళన్
మునిపతి గార్గ్యుని ముందిడు,కొని భరతుఁడు పూర్ణకనవ్యుడై♦కొడుకులుబలముల్.

క. తనవెంట రాఁగఁ జనియెన్, ఘనబల మదియింద్రునితోడఁ ♦ గదలుదివిజసే
నను బోలి నగరమును విడి, చనయెన్ భరతుం బు ముందు♦ చనుచుండ నడిన్.

క. సురలకును దురాధర్షము, గర ముద్దామంబు నగుచుఁ ♦ గదలి చనఁగ నా
యుమబలము వెంట మాంసా, దనముసఁ దగు భూతములుగను♦ వరలెం బూన్కిన్.

[2]తే. సకలరక్షస్సులున్ రాము♦సహజుతోడ
నరిగె రక్తంబుఁ గ్రోలెడు ♦ కాంక్షఁ బూని
భూతవితతులు మాంసంబు ♦ బొక్కఁ గోరి
దారుణాకారములతోడఁ ♦ దరలిపోయె. ౨౩ 3504

సీ. గంధర్వపుత్త్రుల♦గాత్రమాంసంబును దినఁగోరి సింహముల్ ♦ దృప్తములును
వ్యాఘ్రవరాహాదు♦లంబరంబునఁ బోవు పక్షులు వేలుగాఁ ♦ బరువు లిడియె;
బలములకున్ ముందు ♦ భరతువాక్కటినోటి నీటి జంతువు ♦ లేగుచుండఁ
బక్షిదినంబు లా♦బలము లేబాధలఁ జిక్కింప మార్గంబు ♦ గడచి చనియె;

---

1 భరతస్య సుతౌ వీరౌ తక్షః పుష్కల ఏవచ-అనుమా. 2 అనుజగ్ముర్హి భరతం రుధిరస్య పిపాసవః, భూతగ్రామాశ్చ బహవో మాంసభక్షా స్సుదారుణాః-అనుమా.

తే. హృష్టపుష్టజనావళు ♦ లెసఁగ నున్న
కేకయాహ్వయరాజ్యమ్ము ♦ వీఁకఁ జొచ్చి
యందుఁ దనరారు సంతుష్టి ♦ కాత్మ నలరె
నంత భరతుండు సేనల ♦ కధిపుఁ డగుచు. ౨౪ 3505

నూటివ సర్గము సంపూర్ణము.

---

౧౦౧ - వ సర్గము.

{ భరతుఁడు గంధర్వుల జయించి కొడుకులకు రాజ్యము పంచి యిచ్చి రామునికడకు వచ్చుట. }

క. విని గార్గ్యసహితుఁడై వచ్చిన వార్తల కాత్మ నలరి ♦ సిరులవెలయు నా
జనపతి కేకయనాథుఁడు, మనమున సంతోష మంది ♦ మంత్రియుతుండై. ౧

క. పరివారముతోఁ ద్వరపడి, యరిగెన్ మేనల్లుఁ గూడి ♦ యఖిలబలము ల
చ్చెరువుగఁ దోడనె రాఁగా, నురుతరమాయాబలమున ♦ నొప్పెడురిపులన్.

తే. కామరూపులగంధర్వ♦కాంతులను జ
యించువేడుక నంతట ♦ నేపుమీఱ
నాయుధాజిత్తుతోఁ గూడి ♦ యభ్భరతుఁడు
విక్రమంబున గంధర్వ♦విషయములకు. ౩ 3508

క. చని బలములతో నగరంబున కల్లంతననె నిల్వఁ ♦ బొంగి మహోద్యో
ధనకాంక్షులు గంధర్వులు, విని భరతునిరాక భూరి♦వీర్యం బలరన్. ౩౼

క. హుంకారంబులను ధనుష్టంకారంబులను దిశల ♦ శబ్దము గలుగన్
బింకములతోడ మార్కొని, రింకం బోవచ్చునె చటి ♦ కితఱి ననుచున్. ౪

క. జరగెను దుములంబగు సంగర మప్పుడు గగురుపాటు ♦ గల్పించును భీ
కరరీతిఁ గానఁబడుచున్, బరస్పరజయుంబు లేక ♦ బళి యనఁదగుచున్. ౪౼

తే. సప్తరాత్రము లీరీతి ♦ జయము లేక
సంగరము చేయుచుండంగ ♦ శక్తిఖడ్గ
చాపములు గ్రాహములు గాఁగ ♦ సతతరక్త
ధార లంబుప్రవాహసం♦తతులు గాఁగ. ౫౼ 3512

క. మనుజాంగకములు నదిలోఁ, గనుపట్టెడు వస్తువులుగఁ ♦ గ్రాలునదులు పా
ఱెను సర్వదిశల; నంతట, ఘనబలుఁ డాభరతుఁ డప్డు ♦ కడుఁ గ్రోధమునన్.

చ. ధనువున నంత్యకాలమున ♦ దారుణరీతి జ్వలించు నగ్నియే
తనకధిదైవతంబుగను ♦ దార్కొను నస్త్రముఁ గూర్చి శత్రురా
జిని వధియించు నూహఁ గొని ♦ చెచ్చెఱ మంత్రపురస్సరంబుగాఁ
దనరెడుదాని వైచె నది ♦ తద్రిపుజాతము నాక్షణంబునన్. ౭ 3514

క. తనకాలపాశములఁ గ్రుయ్యని బంధింపంగ వార ♦ లానంవర్తా
ద్రస్త్రనియుతధారల కోర్వక, చని సంతతపురముఁ జేర ♦ సబలయుతముగన్. ౮

తే. క్షణములో మూఁడుకోట్ల ఖ♦డ్గవినోధి
వసులఁ ద్రుంపఁగ ద్రష్టాసి ♦ సురలు గాంచి
విస్మయము నొంది కీలాటి ♦ వీరు లిట్టు
లెరిగా యుంచు నమస్కృత♦హాసక్షమునకు. ౯ 3516

చ. పను లిటు లంత ముంచఁ బరి♦సంధిదము లేమిని గేకయాసుతుం
డుగుబలశాలి యూథరథుఁ ♦ డొప్పఁగ రెండుపురంబు లందు భూ
వరమణి యాజ్ఞ నెగ్గఱచి ♦ భాగ్యయుతంబుల నొప్పునందు నుం
చె, రమణ సీయపుష్కలాను ♦ స్థమునం గలసేద్మి హొంగఁగన్. ౧౦ 3517

తే. తక్షశిలయను పురమునఁ ♦ దక్షుఁ డను
తనయునిం బుష్కలావతి ♦ దనుఘనమునఁ
బుష్కలుని నుంచె సింధు♦భూమి రెండు
గా విభాగించి రత్నసం♦కలితములుగ. ౧౧ 3518

క. ధనపూర్ణములుగ ఘనయుతి, వనప్రాగ్ర్యంబులుగ నొప్పి ♦ వరపురములు రెం
డును స్పర్ధఁ బూని సుణవిత,తిని సుందరసురుచిరములయి ♦ దివ్యంబులునై.

తే. కృత్రిమవనవిహారంబు ♦ లెన్న లేక, యుపవనంబులు ధనాళి ♦ నొప్పు; విపణి
వీథులను భాగమీరకను♦ విస్తృతిఁ గని, సౌధహర్మ్యగృహంబుల♦సమతమీఱి.

క. ప్రాసాదవిమానంబులు, భాసిలి దేవాలయములు ♦ వగునను రుచిరం
బై సకలవస్తుసంయుతి,చే సమధిక సురుచిరములఁ జూడఁ ♦ జిత్రంబగుచున్. ౧౪

తే. తాళివండలాలిపుగణ♦మహామురళ్ల
లినసురరశోభితంబయి ♦ శిగు పూర్వ
యమునఁ రాయుల నుంచి పం♦చాబ్దము లిట
నుండి రామానుజుండు వ♦రోన్నతుండు. ౧౫ 3522

క. చనుదెంచె నయోధ్యకు గా,మునివ్రజము వేడ్క గుంపులఁ♦బొంగఁగ సౌధం
బున మున్న రామచంద్రునిఁ, గనుఁగొని సాష్టాంగముగఁగ ♦ కడు భక్తిమెయిన్.

క. తను వొందినధర్మంబునఁ, గను పట్టిన రాముఁ జూచి ♦ సంబభవుండే
యని క్రొత్త నాసన్నుఁడవగు, ... నసునుల♦నా వినిపించెన్.

క. తనయులు బుద్ధియుక్తంబున, ... యను సవినీతి ♦ నొర్పుటయును జె
ప్పిన రాఘవుండు నెమ్మన,మునఁ బ్రీతిం బొంది మెచ్చె ♦ బుధనుతుఁ డంతన్.

నూటయొకటవ సర్గము సంపూర్ణము.

౧౦౨ - వ సర్గము.

{ లక్ష్మణతనయులను గారుపథదేశమున నిల్ప రాముఁడు భరతలక్ష్మణులను బ్రయాణమును జేయుట. }

క. తనయత్నము ఫలియించిన, దని తమ్ములతోడఁ గూడి ♦ యామోదంబుం
గని యద్భుతమై పొల్చెడు, ననూనవాగమృత మొప్ప ♦ ననె లక్ష్మణుతోన్.

సీ. నీకుమారులు వీరు ♦ నిఖిలధర్మవిదుత్తములు చంద్రకేత్వంగ♦దులు పటిష్ఠ
విక్రమాఢ్యులు గాఁగ ♦ వెలయుచు నున్నారలటుగాన నభిషేక ♦ మాచరింతు
రాజ్యంబుఁ బాలింప ♦ రమ్యదేశం బొండు నిర్ణయింపుం డది ♦ నెమ్మి నిసఁగఁ
జాలి యసంబాధ♦మై లలి నొప్పనా మనబాలకులనుండి ♦ మనుజపతుల
తే. కేని మున్యాశ్రమంబుల♦కేని బాధ
కలుగకుండంగవలయు న♦ట్లలరు దేశ
మొకటి తెల్పుండన న్విని ♦ యురుతరంపు
భక్తి భరతుండు నన్నతోఁ ♦ బలికె నిట్లు. ౩ 3527

క. నిరుపద్రవంబు రమ్యము, సరసజనాకీర్ణమునయి ♦ క్షమఁ గ్రాలు మనో
హారవస్తునిబిడమై సా,ధురతిం దగు కారుపథము♦తో యసమృద్ధిన్. ౪ 3528

క. పుర మాదేశంబున నో,ధరణీశ్వర! యంగదునకుఁ ♦ దగు నిర్మింపన్
సురుచిరశశికాంతమనో,హరనగరము చంద్రకేతు ♦ వను తనయునకున్. ౫

క. ఒనరించి యందు వారల, నునుపం దగునంచు భరతుఁ ♦ డొప్పుగఁ బల్కన్
విని రాముఁ డద్ది తగినదె, యని తాను గ్రహించి దేశ ♦ మది చారుమతిన్.

తే. చక్క విభజించి యంగదు♦సాధుమతిని,నందునుంచెను,నంగదీ♦యాఖ్యపురము
తన్నివాసమునం బొల్చె ♦ దాశరథియుఁ, బరహితంబగుకృత్యత♦త్పరుఁడుగాన.

ఆ. చంద్రకేతువునకు ♦ శౌర్యధుర్యనకు ని,శాంతధర్మమతికిఁ ♦ దగిన దనుచు
మల్లదేశమందు ♦ మహిమచేఁ దగుపుర, మొక్కఁ డూహచేసి♦యునిచె నందు.

క. అది చంద్రకాంతపురమన, విదితంబయి స్వర్గపురికి ♦ వేయిమడుఁగు లో
ప్పిదమున నధికంబై తగెఁ;, దదనంతర ముల్లములను ♦ దాశరథు లొగిన్. ౯

క. పరమప్రీతిం గాంచిరి, పరదుర్జయు లగుట వారు ♦ పరికించి యనం
తర మభిషేక మొనర్చిరి, వరతనయుల కిర్వురకు స్వ♦భావహితులకున్. ౧౦

క. ఈరీతి నాకుమారుల, శ్రీరాముఁడు రాజ్య మొసఁగి ♦ యురుగుం డని పెం
పారం బల్కుచు నంగదు, మారాభునిఁ బశ్చిమంపు♦మహి కరుగంగన్. ౧౧

తే. చంద్రకేతువు తద్భాగ♦జనపదమున
కరుగఁ దగువంచుఁ బల్కె; నా♦యంగదునకుఁ
దోడుగా లక్ష్మణుఁడు భర♦తుండు చంద్ర
కేతువునకు సాయముగ నే♦గిరి ముదమున. ౧౨ 3536

క. చని యంగదీయపత్తనమున సంవత్సరము నిల్చి ♦ భూరిబలుండై
తనయుండు రాజ్యం బేలఁగఁ, జని నురలి యయోధ్యఁ జేరె ♦ క్ష్మాపతిఁ గనఁగన్.

చ. భరతుఁడు వత్సరంబు నటఁ ♦ బాయక యూని తనూజుఁ డేలఁగాఁ
బరమమునం బురంబు గని ♦ భాసుర తేజుఁడు వీఁడు గాన నేఁ
బురమున కేగవచ్చునని ♦ బుద్ధిఁ దలంచి యయోధ్యకేగి భూ
వరునకు నీవు నంజలుల ♦ భక్తిని గొల్చుచునుండెఁ బ్రీతితోన్. ౧౪ 3538

చ. భరతుఁడు లక్ష్మణుండు రఘు♦వర్యనిపానము లాశ్రయించు చే
నిగనమమాత్రనేం బనుచు ♦ నెన్నఁదురుండుఁ దలంచి ధర్మత
త్పరులయి కాలసేసినని♦ధంబు నెఱుంగక యుండి; రంత నీ
వగనఁ బదో సహస్రములు ♦ వర్షము లేగె ముహూర్తమట్లుగన్. ౧౫

క. పురజనులకార్యములఁ దత్పరమతిఁ దీరఁగొనుచుఁ బూర్ణ♦ధన్యమనస్కుల్
సిరిఁ దగి తేజము లొప్పఁగఁ, బరఁగిరి సౌఖ్యములు నిలను♦ ప్రథితులునగుచున్.

తే. అధ్వరంబులు నానాలుకు ♦ లలరి నేర్చి
నెలయు త్రేతాగ్నులట్టు లట♦ద్దుర్వాసనుద్య
తులను నెలుఁగొందుచున్ పో♦వలు వెలుగుదు
పాలిచి రాకాలమున జను ♦ లలరఁగట్లు. ౧౭ 3541

నూటరెండవ సర్గము సంపూర్ణము.

---

౧౦౩ - వ సర్గము.

-- మునివేషముననొక్కఁడు వచ్చి శ్రీరామునితో రహస్యముగ భాషించుట. --

క. చిరకాలము ధర్మపథస్థితులగు పర్వారలకును ♦ జెల్లె నను నీ
శ్వరుఁ డొకముని వేషంబును, ధరియించి యయోధ్యఁ జేరి♦ద్వారస్థలినిన్. ౧

క. నిలునుండి ధైర్యముఁ దగి, విలసద్విశ మొప్పు నున్న ♦ వీరు సుమిత్రా
లలనాతనయుని లక్ష్మణు, సులలితమతి నచట నుండఁ ♦ జూచి మహాత్మా!. ౨

ఆ. కార్యగౌరవమున ♦ క్ష్మాపాలుతో మాటలాడ వచ్చినాఁడ ♦ నధిపతికిని
దెలుపు నాదువార్త ♦ తెల్లంబుగాఁ బుధా,తనమునీంద్రు నాన♦తిని గ్రహించి.

క. చనుదెంచితి దూతనుగా, నను జెప్పుము రాముదర్శ♦నము చేయంగాఁ
బనిపూని వచ్చితిని జుమీ', యుని నిర్ఘాటముగ నాస్య ♦ మలరి యతండున్. ౩

క. త్వరపడి శ్రీరామునకును,వ్వరముని కార్యంబుఁ దెలియఁ ♦ బలికెను; నృపవరా!
వరసుప్రమోదదశరథ,వ్వరతా! లోకత్రయముక♦రాజత్కీర్తీ!. ౪ 3546

చ. సరసిజమిత్రతుల్యరుచి♦శాలి తపోధనుఁ డొక్కదూత నీ
పరిసరసీమఁ జెప్పఁదగు ♦ భాషణముల్ దలపంచు వచ్చె; నా

ధరణివిభుండు లక్ష్మణుని ♦ తద్వచనంబుల నాలకించి స
త్వరముగ నమ్మహామహుని ♦ ధన్యమునీశ్వరుఁ దోడితెమ్మనన్. ౬ 3547

చ. విని రఘురామసోదరుఁడు ♦ వేగమ పోయి స్వదేహకాంతులన్
గనుఁగొనఁ బ్రజ్వలజ్జ్వలన♦కల్పుఁడుగాఁ దగి లోకమెల్ల నా
క్కనిమిషమాత్రఁ గాల్చునటు ♦ క్రాలుమహర్షిని తోడితెచ్చె నా
మునియును రామచంద్రు ద్యుతి♦మూర్తిని గాంచి మనోజ్ఞవాక్కులన్. ౭

క. నరవర! వర్ధిల్లుము! యని, పరమాదృతిఁ బల్కె; రామ♦భద్రుఁడు తేజ
స్స్ఫురితుఁడు పాద్యం బర్ఘ్యం, బురుభక్తి నొసంగి కుశల♦మొప్పనె?యిూకున్.

క. అని ప్రశ్నచేసి కనకా,సనమునఁ గూర్చుండఁ జేయ ♦ సమధికయశుఁడై
తనరారి వాగ్విదుత్తముఁ, డనఘుఁడునగు నమ్మునీంద్రుఁ ♦ డట గూర్చుండన్.

తే. స్వాగతంబె మునీశ్వరా! ♦ యాదరమునఁ
బల్కుమా దూతకృత్యంబు ♦ వైశమ యని;
రాజసింహుఁడు పల్క వి♦భ్రాజమాన
తేజుఁ డామునివర్యుఁ డా♦ధీరుఁ గాంచి. ౧౧ 3551

క. ఇరువురమే యుండఁగ ని,త్తరుణంబున నాదురాక ♦ తగుఁ జెప్పంగా
*ధరణీశ! యస్మదుక్తుల, నరుఁ డెవ్వఁడు గాని వినఁ గ♦నన్ వధ్యుండౌ. ౧౨

ఆ. ఇట్లు చేయఁ బ్రతిన ♦ నిపుడు చేయుదువేని, నే వచించువాఁడ ♦ నీకు నాదు
రాక యనిన నట్లె ♦ రాముఁడు శపథంబు, చేసి లక్ష్మణునకుఁ ♦ జెప్పె నిట్లు

క. ద్వారముకడ నీ వుండుము, యెరిని రానీయఁ గూడ ♦ దిరువుర మిచటం
జేరుదుము సుమ్ము మా నుడు, లేరైనన్ వినఁగ రా ద♦హీనగుణాఢ్యా!.౧౪

క. వినినన్ మముఁ జూడంగాఁ, జనుదెంచినఁ జంపు నట్లు ♦ శపథము నేఁ జే
సినవాఁడ ద్వారమం దే,మనుజుని నంపకుము నీవె ♦ మరియాద తగన్. ౧౫

ఆ. నిలువు మంచుఁ బలికి ♦ నెమ్మి నాతం డుండ, నింకఁ జెప్పవయ్య ♦ శంక లేక
యోమునీంద్ర! మదిని ♦ నొప్పినదానిని, జంకుపడక నాదు ♦ స్వాంత మలర.

నూటమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౪ - వ సర్గము.

కాలుఁడు విష్ణుమూర్తివని రామునకుం జెప్పి వైకుంఠమునకు రమ్మనుట.

చ. అన విని యామునీంద్రుఁ డపు ♦ డారఘురామునితోడ నివ్విధం
బునఁ బలికెన్; మహాత్మ! నృప♦పుంగవ! యెందుల కేను వచ్చినాఁ
డనొ వినవయ్య! తెల్పెదఁ గ♦డంగి పితామహుఁ డంపె నన్ను నో
జనవర! పూర్వభావమునఁ ♦ జక్కఁగ నెన్నుమ యాత్మజుండఁ జూ!. ౧ 3557

---

* య శ్శృణోతి నిరీక్షేద్వా స వధ్యో భవితా తవ-అనిమా.

సీ. నీమాయచేతనే ♦ నిర్మింపఁబడితిని సర్వహారుండను ♦ శేషునుఁ దనఁగ
నలరువాఁడను బంక♦జాకరుం డఖిలేశుఁ డిట్లని పల్కె; న♦హీనతేజ!
జగములఁ బాలింప ♦ సమయుం బొనర్చితి పూర్వము నీమాయఁ ♦ బూని లోక
ములఁ బుట్టఁ జేసితి ♦ వలజలగాశిలోఁ బవళించి పుట్టించి♦తివి తొలి నను;
తే. నవల నుదకాళిఁ బవళించి♦నట్టి నాకు, నయ్యనంతుని బుట్టించి♦తాత్మమాయ
నవలగురుబలముల నొప్పు♦నట్టి యిరువు,రను మహాదానవుల జలం♦బునను నీవు
క. జనియింపఁ జేసితివి వా, రనుపమదోర్బలము మీఱి ♦ నసురి మధువనం
గను గైటభుఁ డనఁగాఁ దగి, రనఘా! యువ్వారియస్థు ♦ లంతటఁ బర్వెన్. ౫౪
క. గిరినికరాంచితమగు నీ,ధరణియు నవ్వారి పేరఁ ♦ దగి మేదినినాఁ
బరఁగెను; రవివలెఁ బొల్చెడు, వరనాభిసరోగుహామునఁ ♦ బరమకరుణచేన్.
క. నను బుట్టించితి నంతట, వనజాక్షా! సృష్టిచేయు ♦ పని యెల్లను నా
పనిగా నిడఁబడియెను నే, ననూనతద్భార మూని ♦ యంతట నిన్నున్. ౭౪

తే. జగములకు నెల్లఁ బతివని ♦ సంతతంబుఁ
గొల్చుచుంటిని; భూతాళి♦కోర్కు లొనఁగు
నాకుఁ దేజస్సు నిమ్ము శ్రీ♦నాథ! యనుచు
వేఁడుచుంటిని; నవ్వేళ ♦ విశ్వరూప!. ౮ 3562

సీ. ఆసనాతనభావ♦మందు దుర్ధర్షుఁడవయి నీవు భూతాళి ♦ కభయ మిడుచు
విష్ణుత్వ మొందితి ♦ విశ్వనాథా! యంత నదితిగర్భంబున ♦ నమలతేజ
మలరఁ బుట్టిన యింద్రు♦ ఁ డఖిలజగంబులఁ బాలింప నతనికిఁ ♦ బటుసహాయ
మొనరింప నెంచితి ♦ వుగ్రదైత్యుల బాధ నంది తపించెడు ♦ నఖిలభూత
తే. ములను గాపాడ రావణుఁ ♦ గలనఁ జంప
మనుజతను గంటి వీకృత్య♦మున గతించెఁ
బదునొకొండు సహస్రముల్ ♦ వత్సరములు
కొఱఁత లేకుండఁ జాలదే? ♦ క్షోణివసతి. ౧౧౪ 3563

క. వనజాక్షుండవు నీవే, మనోమయాత్మజుఁడ విష్ణు ♦ మనుజతకు గతిం
చెను బూర్ణాయువు దీనన్, గనుమా కాలంబు దీఱెఁ ♦ గద యని యింకన్.
తే. ఇంకఁ గొంతకాలంబు నీ ♦ విల వసించి
ప్రజలఁ బాలింపఁదలఁచినఁ ♦ బరముముదము
నంది వసియింప వచ్చునం ♦ చనియె బ్రహ్మ;
యోంచుమా యిందుఁ జేయంగ ♦ నేది హితమొ. ౧౮ 2565
క. సురలోకజిగీషయొ యి,త్తరుణంబునఁ గోరు దేని ♦ ధన్యులు గద? ని
ర్జరులు సుఖింతురు విగత,జ్వరులై విష్ణునగు నీదు♦సన్నిధి మిగులన్. ౧౫ 3566
క. అని యిట్లు బ్రహ్మవాక్యం,బును గాలుఁడు తెల్ప హాస♦మున మోము చెలం

గను సర్వహారణమును నెమ్మనమునఁ గాంక్షించి నృపతి♦మండనుఁ డనియెన్.

క. సురపూజ్యుని వాక్యంబును, బరమార్థము వింటి దానఁ ♦ బరమామోదం
బు రహింం జేకూరె మహా, త్తరమోదము నీదురాకఁ ♦ దనరె మహాత్మా!. ౧౭

తే. ముజ్జగంబులకుం గార్య♦ములు ఫలింప
జనన మొందితి మేలగు ♦ ననఘ! నీకు
వచ్చెదను మర్త్యభూమికి ♦ వచ్చినట్లు
మరల నిజధామమునకు బ్ర♦హ్మానుడీరీతి. ౧౮ 3569

క. మనమున నున్నదియే నీ,వున దెల్పితి నీదురాకఁ ♦ బొంగె మనము యో
జన లేదు నుంతయున్ నా, కనఘా! సురకార్య మిట్లు ♦ సార్థక మయ్యెన్. ౧౯

క. వనజాసనుండు చెప్పిన,యనువునఁ గార్యంబు చెల్లు ♦ నఖిలము శమనా!
చనవయ్య! శంకయించుక,యును మనమునఁ బొందకుండ ♦ నుదయ మలరన్.

నూటనాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౦౫ - వ సర్గము.

-రాముఁడు కాలునితో సంభాషించుతఱి దుర్వాసుండు వచ్చెనని లక్ష్మణుఁడు చెప్పుట-

క. అని యిట్లు రామరుద్రులు, మనమునఁ గలభావములను ♦ మన్ననతో నా
వనజాసనోక్తి గావం,గను బల్కుచునున్నయట్టి ♦ కాలమునందున్. ౧ 3572

క. మునిపతి దుర్వాసుఁడు వ,చ్చెను రామునిదర్శనంబు ♦ చేయఁగ ద్వారం
బున; కంత లక్ష్మణుఁడు వం,దనములు సల్పెను భయంబు ♦ తా నొంది విధిన్.

క. రామానుజుఁ గని యిట్లను, నామౌనివరుండు వేగ ♦ యవనీశుని శ్రీ
రాముని జూపుము కోరిక, నామదిఁ గల దద్ది తీర్చు ♦ నాథుఁ డతండే. ౩

చ. అన విని లక్ష్మణుండు పర♦మాంత మునీంద్రుని వందనంబులం
దనిపి వచించె నీగతిని ♦ ధాత్రిసురోత్తమ! కార్య మెద్దియో
వినవలతుం బనేదయిన ♦ వే యొనరింపఁగఁ జాలువాఁడ నా
మనుజవిభుండు కార్యభర♦మగ్నుఁడు గాన క్షణంబు నిల్వుమా. ౪ 3575

చ. విని యిటు పల్కు నానృపతి♦వీరకుమారునిభాషితంబు నా
మునివృషభుండు క్రోధరస♦మున్ వెలిపుచ్చుచు నేత్రవహ్నిచే
తను దహియించువానివలె ♦ దారుణవాక్కుల నిట్లు పల్కె; నా
పనుపున రామభద్రునకు ♦ వైశము తెల్పుము నాదురాకనున్. ౫ 3576

తే. ఈక్షణంబున నారాక ♦ నెఱుకపఱుప
నిష్టపడవేని రాజ్యంబు ♦ నీపురంబు
రామునిం గూడ శపియింతు ♦ రాముసంత
తిని నిన్ను భరతుని సంత♦తిని విడువక. ౬ 3577

క॥ మనమునఁ గల్గినక్రోధం,బును నిల్పఁగఁ జాల నసుచు ♦ మునిపతి ఘోరం
బు నిశాతవజ్రకల్పం,బును నగు వాక్యమును బల్కె ♦ మోముకలంగన్. ౮

సీ. మనమున నిట్లు ల♦క్ష్మణుఁడు చింతించె; నీముని నిశ్చయంబి ద♦మోఘ మరయ
నాకు నొక్కనికె యా♦నరపతి మాటను దాఁటిసందులకు నం♦తంబు గలుగుఁ
గాని యందఱ కది ♦ కల్గక యుండెడు; నని చక్కఁగా నెంచి ♦ యవనిపతికి
విన్నవించెను ముని♦వృషభునాగమనంబు విని తమ్ముమాట నా♦విభుఁడు కాలు
ఆ. సాగనంపి భక్తి♦సాంద్రుఁడై యెదురేగి
యత్రితనయుఁ గాంచి ♦ యగ్నివోలెఁ
దనదు తేజమునను ♦ దగ వెల్గు నమ్ముని
కెరఁగి దోసిలొగ్గి ♦ హితము మెఱయ. ౧౧ 3579

క. తెలుపుము మునినాయక! యి,మ్ముల వచ్చినకార్య మేమొ ♦ ముందుగ నన న
ప్పలు కాలకించి మునిపతి, యలరుచు నిట్లనియె సూనృ♦తాదృతమనసా!.౧౨

తే. ధర్మవత్సల! విననయ్య! ♦ తపము చేయ
వేయి వర్షము లయ్యె నే ♦ వితతదీక్ష
మొదలుపెట్టి, నీఁడాదినమున ♦ నది ఫలించె
వలతు నిష్టభోజనము నీ♦వలన నేను. ౧౩ 3581

చ. అన విని రాఘవుండు కడు ♦ హర్షము మీఱఁగ భోజనంబు న
మ్మునివరుకోర్కెరీతిగను ♦ ముందుగ సిద్ధము చేయఁబంచి యా
తని కొసఁగెంచె; నంత నమృ♦తం బనఁగాఁ దగు నిష్టభోజనం
బునఁ గడుఁ దృప్తిఁ బొంది *రఘు♦పుంగవు మెచ్చుచు నాతఁ డేగఁగన్. ౧౪

క. తనయాశ్రమంబునకు నా,ముని చన లక్ష్మణుని యన్న ♦ మును కాలునితోఁ
దనచేసిన శపథంబును, మనమున యోజించి దుఃఖ♦మగ్నుండయ్యెన్. ౧౫

సీ. కాలువాక్యంబులఁ ♦ జాల లోఁ జింతించి దుఃఖాబ్ధిమగ్నుఁడై ♦ శోఁప కూర
కుండి యాపద్ధతి ♦ యురుభయంకరరీతిఁ గప్పడ స్మరియించి ♦ కడుఁ దపించి
దీనాననుండయి ♦ మానసం బుత్తలపాటొందఁ బలుకక ♦ పార్థివేంద్రుఁ
డొకకొంతసే పూర♦కుండి కాలునివాక్యపద్ధతి మరల ను♦స్వాంతమందు

తే. నెంచి కార్యంబు లేదని ♦ యించువగలఁ
బొగిలి లక్ష్మణుకూర్మిని ♦ బొగడి యేమి
చేయఁ దోఁపమిఁ దల వాంచి ♦ యాయనూన
యశుఁడు చింతానముద్రమ♦గ్నాత్ముఁ డయ్యె. ౧౬ 3584

నూటడైనవ సర్గము సంపూర్ణము.

---

* సాధు రామేతి సంభావ్య స్వమాశ్రమ ముపాగమత్, తస్మిన్గతే మునివరే-అనిమూ.

౧౦౬ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణుఁ ద్యజింప నతఁడు వైకుంఠమున కరుగుట.

[క. మనమునఁ గలవిలపాటును, గనుచున్ మూకత్వ మొంది ♦ కడు నిట్టూర్పుల్
గనఁబడ నశ్రువు లొప్పఁగఁ, *దనుఁ దానే తిట్టుకొనుచుఁ♦దహతహపడుచున్].

తే. మోము వాంచి దీనుండయి ♦ సోమురీతి
జలకణము లొక్క మొగిఁ బడ ♦ జాలినొందు
రామునిం గాంచి లక్ష్మణుం ♦ డీమెయిఁ దగఁ
బలికె మధురతరంబగు♦భంగి మెఱయ. ౨ 3586

క. గురుబాహూ! నాకొఱకై, పరమంబగు తాప మొందఁ ♦ బనిలేదు మహీ
శ్వర! కాలగతులు పూర్వమె, నరులను బంధించి యుంచు ♦ నా విందుముగా.

క. నను విడువుము శపథంబును, జననాయక! చెడక యుండు♦చందంబునఁ గా
వను జను శపథము దీర్పని, మనుజులకున్ నరక మబ్బు ♦ మాట లిఁకేలా?.

క. కలదే నాపైఁ బ్రేమము, పలుకక నన్నుం ద్యజింపు ♦ పరమకరుణగాఁ
దలఁచెద నందియ మందకు, మిల ధర్మము నిల్పుటొకఁడె♦ హితముమహాత్మా!.

చ. అని యిటు లక్ష్మణుండు పర♦మాద్భుతరీతి వచింప మంత్రులన్
ఘనమతులౌ పురోహితులఁ ♦ గ్రన్ననఁ బిల్వఁగఁ బంచి రాముఁ డా
ర్తిని దనయంగముల్ కలఁగఁ ♦ దేకువమాలి వచించె వారితోఁ;
దనకును రుద్రమూర్తికి య♦థావిధి సాగినవృత్త మార్తుఁడై. ౬ 3590

తే. నడుమ దుర్వాసురాకయుఁ ♦ గడఁగి యతఁడు
శపథమును జేయుటయుఁ దెల్పి ♦ సచివవర్యు
లును బురోహితపుంగవు♦లును వినియును
బలుక కుండ వసిష్ఠుఁ డు♦జ్జ్వలతనుండు. ౭ 3591

క. మనమునఁ జింతించి వచించెను; గాంచితి శాస్త్రరీతి♦చే గగ్గురుపా
టును బొందఁజేయు వార్తను, వినిపించెద మీకు సాగు ♦ విరహం బింకన్. ౮

క. అనుజుని కూటమి వదలం, జను నీకు మహాయశంబు ♦ క్షమ గల్గిన యో
జననాథ! వదలుమా నీ,యనుజుని కాలంబు ప్రబల♦మై తోఁచెడుఁ జూ!. ౯

క. పరిపాలింపుము శపథము, ధరణిని సద్దానినిన్ వృ♦థా చేసిన ను
ర్వర ధర్మము విలయంబగుఁ, జరాచరం బెల్ల ధర్మ♦సంతతి నలరున్. ౧౦

ఆ. అద్ది చెడిన నదియు ♦ నంతంబు గను దేవ
మునులు చెడుదు, రమల♦ము గద ధర్మ
పథము దానిఁ గాంచు ♦ పద్ధతియే మేలు
శంకయేల? విడువఁ ♦ జను ననుజుని. ౧౧ 3595

* సాస్రం నిందమానం ప్రియాప్రియే-అనిషూ.

క. నృపసత్తమ! ముజ్జగములఁ, బరిపాలన మొప్పఁ జేయు ♦ ఖ్యాతిఁ గొను నా
వరులెవ్వరు వినఁగాఁ దము, సురమునులకు నస్తుతులకు ♦ సాటిది నొకర్వఁ. ౧౨

క. [మానవమూర్తి నెంచుము సద్గుణ, ఘనియగు సామ్రాజ్యుఁ బోయఁ ♦ గాదని తలపో
యను దన్ని దేవకార్యం, బునకై యిట్లేర్పడుట తెల్పు ♦ భూపాలమణీ!.] ౧౩

చ. అనుజానస్పసఁ గల్గు ఘన♦హార్దము నన్ శిక్షణంబు మూలఁగాఁ
జనుని! యిక్ష్వాకువంశభూష ♦సాగరచంద్ర! ప్రతిజ్ఞ నీవు మా
నిన నృపధర్మ మెల్లఁ జెడ ♦ నిమ్ముగ మాకు నిక రాజ్యపాలనం
బనఘ! ప్రతిజ్ఞ నీవు నా♦హాటవి యిందు నిల్చి నిరంత్రి సూనృతీశ్వరా. ౧౪ 3598

క. ఇది ప్రత్యక్షము కాదే, ముందియని నిశ్చయించి మహా త్యాగ♦మునఁ బొల్చిన యా
త్రిదివేశసముఁడు దశరథుఁ, డిట్టి సత్యంబు మానఁ♦డు గదా? రామా!.

క. నిను విడనాడినశోకం, బునఁ గని? సత్యంబుఁ జేత ♦ భూపతి నీ వా
తనరీతి సత్యశపథం, బను పెనుదు గాంచవలదె! ♦ యాదిత్యకులమణీ!. ౧౬ 3600

తే. సీమనాందరభూధర♦హారి నందు, నీదుసత్యశ మ్ముట ♦ నిఖిలజగము
లలరఁగా లక్ష్మణుని బోయె♦రయ్య! సత్య, పాలనంబున వ్యర్థని♦బడయువయ్య!.

చ. అని యిటు లానభాభవన♦మందు సమస్తులు మెచ్చ ధర్మముల్
గనఁబడఁగా వసిష్ఠముని♦కాంచెను దిక్కున లక్షించి యా
యనుజుని గాంచి రాముఁ డిటు ♦ లార్తి వచించెఁ; దగ్గఁంచినాఁడని
స్వనుజనుధర్మహానియగు ♦ నన్న భయంబున లక్ష్మణా! యిఁకన్. ౧౮ 3602

క. చనుమా శోచించినగీతగ;, విను నాటలట చంపఁటయును ♦ విజ్ఞ లౌగి సమం
బని తెలుతురు నా విని రామునకు వాక్యము బాష్పపూర ♦ మునఁ గనుల్పఁన్.

క. అన్నకు నందనుఁ మొనరిచి, రాముని కీర్తి లాగు ♦నే యుని మదిలో
నెన్నుచు నింటికిఁ బోవక, ప్రసన్ననదీతీరకంబుఁ ♦ గానం జనియెన్. ౨౦

చ చని నదియానదిం గనుచు ♦ సాధువితం గనము ప్రాపించి న
న్నవమున రాముని గనుము ♦ మాటలు నిల్పి యింద్రియంబులన్
వనవశమందు నుండెను ప్రబంధమున యోగము పూని యాత్మనై
నను తెలిబుచ్చు కందు నవి♦నాశన మానవ మూర్తి నెంచుచున్. ౨౧ 3605

తే. [అక్షరంబు సనాతన ♦ మమలతరము
బ్రహ్మ మవ్యక్తగతి ప్రత్యంబు ♦ వాసుదేవ
... ♦ మామహాత్ముఁ
డాత్మఁ జింతించెఁ బూనిక ♦ యలనుమెండ. ౨౨ 3606

క. అనుపమయోగసమాహిత,మనమున నిశ్శ్వాసయుక్తు ♦ మహానీయుని నా
తని నచ్చరులును శక్రాదినఖిలనిర్జరులు మాన♦ధీరులు గనుచున్. ౨౩ 3607

క. కురియించిరి సుమవృష్టిని, బరమంబు డాతందు మనుజ♦వరులకదృశ్యం

దురుసత్త్వుండయి తనతను, వరుదుగ గ్రహియించె శత్రు ♦ డాతనిఁ బ్రీతిన్.

క. కొని చనియె స్వర్గమున; కా, వనజాక్షుచతుర్థభాగ ♦ వరము సురపదం
బున కేతెంచుటఁ గని సుర, లనూనహర్షంబు పొంది ♦ యర్చించి రొగిన్.

నూటయాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౦౭ - వ సర్గము.

—రాముఁడు భరతప్రార్థనమురీతిఁ గుశలవులకుఁ బట్టాభిషేకము చేయుట.—

క. అనుజుని లక్ష్మణు నీరీ,తిని ద్యాగము చేసి నెమ్మ ♦ దిని *వగ శోకం
బును గదురఁ బురోహితు మం,త్రినికరమును బౌరవరుల ♦ ధీరుం డంతన్. ౧

క. పిలిపించి వారితో నిటు, పలికెన్; ధర్మాత్ముఁడైన ♦ భరతుని నీకో
సలదేశంబుల నేలఁగ, నలఘుతరప్రీతిఁ జేయ ♦ నగుఁ బతి గాఁగన్. ౨ 3611

తే. ఇప్పు డభిషేక మొనరుప ♦ నిచ్చగింతు
నీయయోధ్యకుఁ బతిఁజేసి ♦ యే వనంబుఁ
జేర నరిగెద; వస్తువుల్ ♦ సిద్ధపఱుపుఁ
డింకఁ గాలంబుఁ బుచ్చరా ♦ దిపుడె నేను. ౩ 3612

చ. వనమున కేగువాఁడ గురు ♦ భావుఁడు లక్ష్మణుఁ డేగె నట్టు, లా
తనిగతి నొందువాఁడ నని ♦ ధారణిభర్త వచింపఁ బౌరు లా
ర్తిని దలలొగ్గి మ్రొక్కి యతి ♦ దీనత సత్త్వము దూలినట్లు లుం
డ నపుడు రామువాక్కులక ♦ డంకకు మూర్ఛిలి యానభాస్థలిన్. ౪ 3613

క. భరతుఁ డొకకొంతసేపటి, కురుదుఃఖము మిగులఁ దెలిసి ♦ యుర్విని గొను నా
దరమును బూనక యిట్లను, ధరణీశా! పల్కువాఁడఁ ♦ దథ్య మ్మిచటన్. ౫

తే. సత్యమును సాక్షిగా నేను ♦ శపథ మిపుడు
చేయుచున్నాఁడ స్వర్గంబు ♦ సిద్ధ మిదిగొ
యనిన నే నొల్ల నిను వీడి ♦ నట్టులైన
రాజ్య మేఁ గోరుదునె రఘు ♦ రామ! యింక. ౬ 3615

క. వీరే కుశలవు లివు డీ, ధారణిఁ బాలింపఁ గట్టఁ ♦ దగుఁ బట్టంబుల్
భూరమణ! కోసలమునకుఁ, దా రాజగుఁ గుశుఁడు నాదు ♦ తాత్పర్య మిదా.

తే. ఉత్తరంబగుకోసల ♦ మొప్ప లవుఁడు
పాలనము చేయఁగాఁ దగుఁ ♦ ద్వరగఁ బోవు
దూత లేగి శత్రుఘ్నుని ♦ దోడితేర
గాఁ దగున్, దూత లీరీతి ♦ గా ననఁదగు. ౮ 3617

---

* దుఃఖశోకసమన్వితః-అనియూ.

క. మనపయసము స్వర్గంబున, కని యాలస్యంబు చేయ • కచటు వదలి ర
మ్మని పల్కఁ జనును నాథర,తుని పల్కుల నాలకించి • తోరపువగలన్. ౮

క. పౌరులు మోములు వంచుచు, భూరితరంబైన చింతఁ • బూని నసిష్ఠుం
డీరీతిఁ బల్కె; వత్సా!, భూరమణా! రామచంద్ర! • పురజను లెల్లన్. ౯

చ. ధరణిని దూలినారు జన•తావ్యవయొప్పిన మాత్ర నెంచి యా
దరమున దానిఁ దీర్పఁదగుఁ • దప్పక వారల కప్రియంబు లే
వరునను జేయఁగాఁ దగదు • వారలకోరిన యొట్లొ దాని భూ
వర! వినుమన్న నమ్మునిని • భక్తిఁ గనుంగొని లేచి రాముఁడున్. ౧౦ 3620

ఉ. పౌరులఁ గాంచి యిట్లనియెఁ; • బల్కుఁడు నే నొనరింప నర్హమై
ధారణి శాస్త్రనీతికిని • దానగు లేశవిరుద్ధమైన య
ట్లారసి తెల్పుఁడీ! యనిన • నప్పురవాసులు పల్కి రిట్టు లో
ధారణినాథ! నీ వరుగు • ధాత్రికి వస్తుము తప్పు కేమియున్. ౧౧ 3621

చ. పురజనులందుఁ బ్రీతియును • బొల్పగు స్నేహము మీరఁ గల్గినన్
ధరణిఁ ద్యజించి పుత్త్రులను • దారలఁ గూడి భవత్ప్రవంబు నా
దరమునఁ బొందఁ గోరుదుము • దాని గ్రహింపఁగ నొను రామ! నీ
వరుగుపథంబు నత్తపము•నందు వసింపయుగన్ మనోజ్ఞమౌ. ౧౨ 3622

సీ. దుర్గమంబైనను • స్వర్గతుల్యంబగునది గాని జలధియు • గ్గునఁ దలఁప
మాకు నిష్టంబగు • నేకడనేగిన వస్తుము మము నీవ • వలనుగాదు
ప్రభువు నీవే కాద • పరమగతియు నీవె సంప్రీతియును నీవె • సాధుదైవ
తము నీవె మాహృద్గ•తంబగు కాంతియు నీవె మే మెల్లను • నీవెంబడి

తే. మున వసింపఁగఁ దలఁతుము; • చనదు మమ్ము
వలదనుచుఁ బల్కఁ దని యిట్లు • పలుకుచున్న
పురజనులవ్విభ భక్తికిఁ • బొంగి యట్లె
చేయవచ్చు నటంచని • శ్రీతిపుఁ డనియె. ౧౩ 3623

క. అని యిట్లు పలికి తనదు గ,మన మాదినుండి యనుచు • మది నెంచి తనూ
జని గుశుని గోసలంబున,కు నుత్తరపుఁగోసలమున•కును లవు నునుపన్. ౧౪

క. తనమదిని నిశ్చయించుచు, దనమున నందే కుమార•ధీరుల కభిషే
కనితాంతమహము గల్గఁగ, నొనరిచె నాపురవరంబు•యొప్ప ముదముఁగన్.

చ. తనయుల నంకమందు నిడి • కౌను గ్రహంబునఁ గౌగిలించి కౌం
చును శిరముల్ మహాదృతిని • సొంపు దగన్ ప్రశంసించి యంత స్యం
దనములు వేయి యొన్న లయు•తంబును లక్షహయంబులన్ ధనం
బును దమిఁ దుల్యరీతిగను • భూవరుఁ డిచ్చెను బాన్కిమీరఁగన్. ౧౫

క. ధనముల రత్నంబుల నొ,ప్పినపురముల వారి కొసఁగెఁ ♦ బృథుమోదరసం
బున నొప్పుజనము లలరఁగ, ధనపతినగరంబునాఁగఁ ♦ దనరెడువానిన్. ౧౯
క. తనయుల నిర్వురఁ బంపెను, జననాథుఁడు నృపులఁ జేసి ♦ చయ్యనఁ బ్రీతిన్
జనములఁ బాలింపఁగ వీ,రనిచయపూజ్యులను ధర్మ♦రంజితతనులన్. ౨౦
తే. ఇట్టు లిర్వురఁ దనయుల ♦ నిలకుఁ బాల
కుల నొనర్చి శత్రుఘ్నునిఁ ♦ బిలువ దూత
లను మహావేగవంతులఁ ♦ బనిచె భరతు
వాంఛితమురీతి నానర♦వర్యుఁ డంత. ౨౧ 3629

నూటయేడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౮ - సర్గము.

{ రాముఁడు శత్రుఘ్నసుగ్రీవులు తనతో రా ననుజ్ఞ యొసఁగి హనుమ ద్విభీషణజాంబవదాదుల భూమి నిల్వ ననుజ్ఞ యొసఁగుట. }

ఉ. రాముని యాజ్ఞఁ బూని రఘు♦రామునితమ్ముని గాంచువేడ్కను
ద్దామబలాతివేగముల ♦ ధాత్రిఁ బ్రసిద్ధిని గన్న దూత లా
భూమిపతీంద్రుఁ డున్నెడకుఁ ♦ బోయిరి త్రోవను జాగుసేయకే
యామధురాపురంబును ద్రి♦యామల మూటను బొంది యచ్చటన్. ౧ 3630
తే. అరినిషూదను శత్రుఘ్ను♦నందుఁ గాంచి,వృత్త మెల్లను దెల్పి; ర♦వీరవరుఁడు
లక్ష్మణత్యాగమును నృప♦లలితు ప్రతిన,కుశలవాభిషేకంబును ♦ గోరి ప్రజలు.
చ. అనుగమనంబు వేఁడ నృపుఁ ♦ డట్టులె చేయఁగ సమ్మతించుటల్
తనయులలోన జ్యేష్ఠుఁడయి ♦ దర్పయుతుండును నా కుశాఖ్యు విం
ధ్యనికటమందు భాగ్యములఁ ♦ దద్దయు నొప్పు కుశావతీపురం
బున కధినాథుఁ జేయుట ల♦వుండను చిన్నకుమారు వీరునిన్. ४ 3632
క. శ్రావస్తి యనుపురంబున, కావిధమున రాజుఁ జేసి ♦ యభిషేకము నా
భూవిభుఁడు చేయుటయు విని, యావిధమున నయ్యయోధ్య♦యందలిప్రజలన్.
క. తనతోడ రాఁగ ననుమతి, జనపతి యిడి నిర్మనుష్య♦సంకీర్ణగఁ జే
యను దలఁచుట భరతుండును, దనతో రా స్వర్గమునకుఁ♦దరలఁదలఁచుటల్.
తే. వినియె సర్వము దూతలు ♦ విస్తరించి
తెలుప నాదూత లివ్విధిఁ ♦ దెల్పి యూర
కుండ మహితుండు శత్రుఘ్నుఁ ♦ డురుజవమున
రమ్మనిన వారిపల్కుల ♦ నెమ్మదిఁ గొని. ౭ 3635
సీ. ఘోరాతిఘోరమై ♦ కులసంక్షయంబగు వార్తకు నెంతయు ♦ వనట నొంది
ప్రజలను రావించి ♦ పరమమునీంద్రుఁడై కాంచనాహ్వయమునఁ ♦ గ్రాలు నట్టి

తనపురోహితుఁ బిల్చి ♦ శబ్దార్థగలను యథావిధిగ నెఱింగించి ♦ విమలమతుల
నన్నలఁ గూడి తా ♦ సంగం నలంచుట తెలిపి వారల సమ్మతిని గుమార
తే. యుగళమును కపిసేనలను ♦ నొప్పఁ జేసి
సుఘుని సుభాసాపుష్కఁ గు ♦ మారునందు
సత్ప్రసక్తు శాస్త్రఘాతి నా ♦ సలుగ బిల్చి
తనయునకు నై దిశం బసఁ ♦ గగు పురంబు. ౯౹ 3636
క. పరిపాలింపఁగ నిచ్చి సు,ఘునకుఁ గల నాహింసఁ బంచి ♦ తోడనె వారి
కర్థ కిచ్చి ధనము సత్త్వుల, యుగపుత్రకు నొసంగి వారి ♦ కెల్ల తెఱఁగులన్.
తే. ధర్మములఁ దెల్పి సుఘునకుం ♦ దన్ని లిఁకన, శత్రుఘ్నుసు బాహులి ♦ జిన్నతనయు
నై దిశంబును పురములఁ ♦ బాలుగాగ, నుంపనియమించి తాఁ బోవ ♦ నుద్యమించి.
క. అనరం బానంబు నేనర్,గాగ నేరఁబంచి రామ ♦ సంతికమున కా
తమఁడయు చని నేను గొనియున్, బగనేషిమున్ఖర్చి తాంఘ్రి ♦ పంకజు రామున్.
క. ప్రవలియుంనుమన్న పామను,నతఁ డేజమ్మూను నొప్పు ♦ వానిని ధర్మం
బుగఁ దెల్పు మానమునం, గలిసి మహానూక్ష్మమైన ♦ క్షౌమాంబరమున్.
క. ధరియించి యున్నవానిన్, బరమాకృతిఁ గాంచి భక్తి ♦ వందన మిడుచున్
నరములు మునింగించి నరోత్తములో నిట్టనియె ధర్మ ♦ వత్సలుతఁ డగన్. ౧౩
క. తీసరయులు పరిపాలించితి, నరపూర్ణ నిచుత్తేంద్రియుండ ♦ నెఱితి నీతోఁ
జరుచేన నిర్భయుండితి, కని రామునఁగుము నేజుసిరి ♦ నసఁ బూనకుమీ!.
క. ఆతిథిఁగాని నొసంగను, మానినకృప నన్నుఁ జూడు ♦ మో రఘునాథా!
నా కనని యునిర్ణయక్షి,మానపచింతం నలంచి ♦ మహిపుఁ డతనితోన్. ౧౬
క. చను దెమ్ము నన్నుఁ గూడి యు, యనుజా! చింతపడగ ♦ దనియె; నవుడా రా
మునివాక్యము మునిమునిందం,గని స్వర్గాపగాపు గెల్ల ♦ కపివరు లెల్లన్. ౧౭
తే. ధర్మాంబులు దాసినవరస్య లుప్త,తనయు ముందిడుకొని వచ్చి ♦ రనఘు లిట్లు
నేననేఁడుగ శ్రీరామ ♦ విభునిఁ జూచి,సర్వమును శాసనం గూడి ♦ చనఁగఁ బూని.
క. చను దెంచి స్వర్గలోకం,బునకుం జన నూర్ధ్వమించు ♦ భూపాలుమణిం
గని; దంత దేవసమయులు, మునిగంధర్వాప్సరులును ♦ భూపతి దివికిన్. ౧౯
క. అనుగం దలఁచుట తెలిపిరా, యనుదెంచిరి వారి లెల్ల ♦ నభివాదనముల్
నరమున్ప్రీతి నొసన్ని, కపి మానం బల్కి రిట్లు ♦ కపిరాజసులున్. ౨౦ 3647
కపిముఖముకిత్తీ రామా!, సుఘపురినిన్ నిన్నుఁ గూడి ♦ చొత్తుము మము నీ
ధర విడిచి మీరు తేగనఁ, బగమాంశకనంపమునను ♦ పటుకోపమునన్. ౨౧
తే. నమ్ము నందించినట్లు న ♦ స్కదులఁ దలఁచి
యిట నశింతుము నా విని ♦ యోలమి నవ్వ
యట్లు కానిం పటంచు నా ♦ యాధిపుఁ డనియె;
నంత సుగ్రీవుఁ డాభూప ♦ కాంతు వీదు. ౨౨ 3649

చ. కనుఁగొని వందనంబు లిడి ♦ కమ్రవచస్సుల హృద్గతార్థముల్
మనవి యొనర్చె నిట్లు; రఘు♦మండన! వీరుని నంగదున్ బురం
బున కభిషిక్తుఁ జేసి నినుఁ ♦ బూనికఁ గొల్వఁగ వచ్చినాఁడ నీ
యనుగమనంబె కోరితి దృ♦ఢాత్మ నటంచును లోఁ దలంపుమా. ౨౪ 3650

చ. అన విని యన్యచిత్తముల ♦ నారసి రంజిలఁ జేయు రాముఁ డి
ట్లనియెను వానరేంద్రుఁ గని ♦ యాతని నెయ్యము లోఁ దలంచి; యో
వనచరనాథ! మిత్రుఁడవు ♦ బంధులకన్నను నీవె యెక్కుఁడం
చును మది నెంచినాఁడ, నినుఁ ♦ జూచిన సంతస మబ్బు నామదిన్. ౨౫

క. నినుఁ గూడక సురలోకం,బును నంతకు మించు స్థాన♦మును బొందఁ దలం
పను జుమ్మటంచు సంతట, వనచరభల్లూకదనుజ♦వారమునుడులన్. ౨౬

క. వినుచు విభీషణు నాదృతిఁ, గని మధురము మృదువునైన ♦ కమ్రవచనముల్
వినిపించె నిట్లు; ధరణిన్, మనుజులు చెలువారుదనుక ♦ మహిను వెలయుఁడిన్.

క. తనువును దాల్తువు నీవును, దనుజేంద్రా! భూరివీర్య! ♦ ధరణి వెలయుదాఁ
కను లంకనుండి రాజ్యం,బును బాలన మొప్పఁ జేయఁ ♦ బూనుము సౌమ్యా!.

క. దినకరశశధరు లుర్వియుఁ, గను స్థితి నెందాఁక నాదు♦కథ యిల నెందాఁ
కను బొల్చునో నీరాజ్యం, బనఘాత్మా! యంతదనుక ♦ నలరున్ స్థిరమై. ౨౮

చ. అనుపమమిత్రభావమున ♦ నాజ్ఞ యొనర్చితి, నాదుశాసనం
బును గొని యీవిధిన్ నడువఁ ♦ బూనుట లెస్స నిరంతరంబు ధ
ర్మనిరతి నీప్రజాతతిని ♦ మన్ననమీఱఁగఁ బ్రోచుచుండు మే
మనకుము నాదువాక్యనకు ♦ నన్యవిధంబగురీతి నోసఖా!. ౩౦ 3656

సీ. మఱియు వేఱొక్కండు ♦ మాటను జెప్పెద సన్మతీ! [1]యిక్ష్వాకు♦జనపతులకుఁ
గులదైవతంబయి ♦ విలసిల్లు నాజగన్నాథు వాసవముఖ్య♦నాకివితతి
పూజ్యు నారాధింపఁ ♦ బూనుము సర్వదా; యన విని రాముని వా♦క్యంబు నట్టె
యొనరింతు నని శిరం♦బునఁ దాల్చె నాజ్ఞను రాక్షసముఖ్యుఁడై ♦రమ్యగుణవి

తే. భూషితుండయి పొల్చు వి♦భీషణునకు,నివ్విధం దెల్పి హనుమంతు ♦ సిద్ధతేజుఁ
గాంచి యీవిధిఁ బల్కెనో♦గాలితనయ!, [2]బ్రదికియుండఁ బ్రతిజ్ఞను♦బల్కితీవు.

క. దానిని వృథచేయకుమా, నానిర్మలగాథ జగము♦నను నెందాఁకన్
మానితరీతిఁ జెలంగునో, వానరవర! యంతదనుక ♦ వర్ధిలవయ్యా!. ౩౪ 3658

క. మనమున నిరంతరప్రీ,తిని బొందుచు నాదునుడిని ♦ దివిరి ప్రపంచం
బున విస్తరిల్లఁ జేయుచు, మనవయ్యా! సాధుమనుజ♦మండలనుతులన్. ౩౫

చ. అని రఘురాముఁ డెంతయును ♦ నాదృతి సన్మతి నెంచి పల్కినన్
విని సుమహాప్రమోదమున ♦ విన్నప మివ్విధిఁ జేసెఁ జాలఁ బా

1 ఆరాధయ జగన్నాథ మిక్ష్వాకుకులదైవతం, ఆరాధనీయ మనిశం సర్వై ర్దేవైః సవాసవైః-అనిమూ. ఈ విషయము యుద్ధకాండమున వ్రాయఁబడినది కాన నిటవ్రాయఁబూనలేదని గ్రహించునది. 2 జీవితే కృతబుద్ధి స్త్వం మా ప్రతిజ్ఞాం వృథా కృథాః-అనిమూ.

సనఘా! నీచరిత్రము సు♦వర్ణితమై ధర నెంతదాఁక స
జ్జనులు మదిం దెలంగెదరొ ♦ సాధుతరంబగు యుష్మదాజ్ఞచేఁ. ౩౫౪ 3660
ఆ. అంతకాఁక నుండు ♦ నవనీతలంబున, నని వచించె రాముఁ ♦ డంత బ్రహ్మ
తనయు జాంబవంతు ♦ వినుతుని వృద్ధుని, గాంచి యిట్లు పలికె ♦ గారవమున.
క. సుందరరూపంబునఁ దగు, మైందద్వివిదులను బ్రహ్మ♦మానసజుఁ డనం
గం దగు జాంబవదాదుల, బృందమునా నొప్పుపంచ♦వీరుల కెలమిన్. ౩౬
[1]క. కలియుగము వచ్చునందాఁక, లలిన్ జీవించియుండఁ♦గాఁ దగునని సొం
పలర నదియుంచి మిగిలిన, యలఘుకపిభల్లూకవితతి ♦ నాదృతి మీఱన్. ౩౭౪
క. కనుఁగొనఁ ననుఁ గూడి యొగిం, జనుదెంచెడి మీకు వలదు♦సంశయము మనం
బునఁ గోరినకోరిక యిది, యని తోఁచెడుపొంచు వారి ♦ నంపఁ బనిపెన్.
నూటయొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౯ - వ సర్గము.

{ శ్రీరాముఁడు పౌరులను సకలప్రాణివానరులతోడను
స్వర్గారోహణమునకు బయలుదేరుట. }

క. తెలతెల వేగిన నారఘు, కులపతి ఘనయశుఁడు విపుల♦కోమలవక్షః
స్థలరాజితుండు ఫుల్లస, ముల్లపత్త్రాక్షుండు రాజ♦ముండనుఁ డెలమిన్. ౧ 3665
క. పరమపవిత్రు వసిష్ఠుని, బురోహితుని గాంచి పలికె ♦ భూదివిజులతో
సురుచిరదీప్తివిరాజితుఁ, బరముని ద్రేతాగ్నినామఁ ♦ బావకుఁ గొనుచున్. ౧౪
క. చనవయ్య! ముందుగా మఱి, యనుపమసదాజ్యపేయ♦యజ్ఞచ్ఛత్త్రం
బును దివ్యమానమును గొని, చనఁదగును మహాపథమున ♦ సరభస మొప్పన్.
సీ. అనినఁ దేజస్వియౌ ♦ నవ్వసిష్ఠమునీంద్రుఁ డాగాముననాతి ♦ ననవశేష
ముగ విధిపూర్వక♦ముగ మహాప్రాస్థానికంబగు ధర్మంబుఁ ♦ గడఁగి చేసె;
నంత సూక్ష్మంబగు ♦ నంబరమును దాల్చి తా బ్రహ్మ నంతయు♦ధ్యానయుక్తి
నలరించి రెండుచే♦తులఁ జేతఁ గుశలను గ్రహియించి శ్రీరఘు♦కాంతుఁ డట్టి
తే. చనియె సరయూనదీతీర♦మును గురించి;,మంగళమనుచ్చరింపక♦సుఖములందు
మనముఁ జొన్పకనిశ్చేష్టుఁ♦డనఁగ బొల్చి,గృహమువెలువడెఁ బ్రజ్వల♦దినునికర
చ. [2]జనపతి దక్షపార్శ్వమున ♦ సారసనందయుతమా స్తయై రమా [ణి.
వనిత దెలంగె సవ్యమున ♦ పార్శ్వమునం దనురాగ మొప్ప హ్రీ
యుతగుణశేవతంనము వి♦శారము చేసెమునగ్లు గొల్చుచుం
జనియె; ననేకరీతుల సె♦నంగుశరంబులు శస్త్రసంహతుల్. ౬౪ 3669
క. అనుపమ మాయతమును నగు, ధనువును బురుషాకృతులను ♦ దాల్చచనియెరా

---

1 యావత్కాలిక్ప్ర సంప్రాప్తే ప్రాణ్జీవత సర్వదా-అనిమూ. 2 రామస్య దక్షిణే పార్శ్వే సప
ద్మా శ్రీ రుపాసితా-అనిమూ.

మానిఁ గొల్చుచు వేదంబు ల,వనిసురరూపములఁ దాల్చి ♦ వైభవ మెసఁగన్.

తే. అఖిలరక్షణియైన గా♦యత్రి యట్లె, యోంకృతియును వషట్కార♦మొర్విపతిని
ననుసరించి వెసంజనె;♦నంతఋషులు,భూసురులుచిత్తములయందుఁ♦బొంగు కాంత.

క. చనిరి మహాత్ముని శ్రీరా,ముని గూడి సురేంద్రస్థాన♦మునఁ దగుద్వారం
బును భేదించి ప్రవేశిం,పను గోరుచు, నంతఁ బ్రీతి♦వనితామణులున్. ౯ 3672

తే. అంతిపురమును విడనాడి ♦ యాత్మవృద్ధ, బాలదాసీజనంబుల ♦ నొలిఁ గూడి
సేవకులు మందు లెల్లను ♦ శ్రీపదంబుఁ,గోరవారలఁ దోడ్కొని ♦ శ్రీరఘువరు.

క. మనమున నెన్నుచుఁ బోయిరి, [1]తనయంతఃపురముతోడఁ ♦ దమ్మునితోడన్
జనియెను భరతుం డగ్నులఁ, గొని నియమం బొప్ప భూప♦కుంజరుతోడన్.౧౧

సీ. అంత మహాత్ములై ♦నట్టి బ్రాహ్మణు లెల్ల నగ్నిహోత్రములతో ♦ నాత్మదార
తనయబంధువులతోఁ ♦ దన్మహీపతిఁ గూడి చని; రంతమంత్రులు♦ సకలభృత్య
తనయ బాంధవ,పశు♦తతులతో సేవకవితతితో సంతోష ♦ మతిశయముగఁ
బొంగుచుండఁగ రామ♦భూపతినరుఁగూడి చని;రంతఁబ్రజ లెల్ల♦సాధుహృదయు

తే లగుచుఁ దృప్తజనావృతు ♦ లగుచు రాము,సద్గుణారంజితులు గాన♦సరసగతుల
నతనిఁ గొల్చుచుఁబోయిరి; ♦యట్లువనిత,లెల్లఁబురుషులుపశుపతు♦లెల్లరాఁగ.

క. గతకల్మషులై శ్రీరఘు,పతితోడం బోయి; రంత ♦ వానరవరు ల
ప్రతిమప్రమదంబున సంమ్మతమునఁ బుష్టియును దుష్టి ♦ మానుగ నొలయన్.

క. కిలకిల యనఁబడు శబ్దం,బులతో శ్రీరాముఁ గొల్చి ♦ బుద్ధులతోడం
జెలఁగుచుఁ జని; రాయందఱఁ, గలయంగా వెదుక దుఃఖ♦కలితుండొకఁడున్.

క. దీనుఁడు వ్రీడాకలితుఁడు, గానంబడఁ డొక్కఁడైనఁ ♦ గాని తలంపం
గా నందఱు హర్షంబున, మానసములు పొంగఁ జిత్ర♦మంజులభణితిన్. ౧౭

తే పెండ్లి కరిగినచందానఁ ♦ బ్రియవచనము,లొక్కరీతిగఁబల్కుచు ♦ నొలిఁజనిరి;
జానపదులందు శ్రీరామ♦చంద్రుఁడిట్లు,బయలు వెడలుటఁ గనుగొను♦వాంఛమీఱ

క. చనుదెంచి కాంచిరో యా,జను లెల్లను రాముఁ గూడి ♦ స్వర్గంబునకుం
జని రానందంబున, నా,జనులును బౌరులును గీశ♦సమితియు నెలుఁగుల్. ౧౮

క. పరమప్రమదము భక్తియు, సరిగా మది నొప్ప రామ ♦ చంద్రు వెనుకఁ బో
యిరి, శ్రద్ధమీఱ! భూతో,త్కర మెయ్యదదృశ్య మగుచు♦గ్రాలునొపురిలోన్.

క. ఆయా భూతము లెల్లను, నాయధిపుఁడు స్వర్గమునకు ♦ నరుగ వెడలఁగాఁ
బాయక వెంబడి భక్తిం, బోయెను; శ్రీసద్గుణాభి♦పూరితు రామున్. ౨౦

ఆ. కనిన స్థావరములు ♦ ఘనచరజంతువుల్,స్వర్గమునకుఁ జనియె ♦ సంతసమున;
నాయయోధ్యయందు ♦ నరసిన నతిసూక్ష్మ,జంతు వొకటియైనఁ♦జక్కఁ గనిన

1 సాంతఃపురశ్చ భరత శ్శత్రుఘ్నసహితో యయౌ-అనిమూ.

క. ఆపురి నూగ్నులఁ బుచ్చుఁగ, నేపగిదిని లేకయుండఁ ♦ నెలమినరిగె నా
భూపతితోఁ దిర్యక్కులు, శ్రీపతి చూసి ముది నెఱింగి ♦ చెచ్చెఱఁ జనియెన్.

నూటతొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౧౦ - వ సర్గము.

-- రాముఁడు సరయూనదిలో మునిఁగి వైష్ణవతేజమునకుఁ బరివారముతోఁ జనుట. --

క. [illegible]వారములతో, జనపతి రాఘువుఁడు సంకీ♦ర్తనంబున నొకయో
జనమును నార్ధము పోయి, చని పశ్చిమముఖముగా నె♦సంగెడు సరయూన్. ౧

క. తినచే [illegible] శ్రితయయి పావనజలములు నొప్పుమీఱు ♦ భవ్యతమనదిం
గనియెను సరయు వనంగా, వినిర్మలఖ్యాతిఁ దగిన ♦ విశ్వపవిత్రన్. ౧ 8626

సీ. ఆకులావ గ్గము ♦ యలగు దిం గాంచి ప్రజలతో భూతనా♦రంబుతోడ
నచటికేగెను; నంత ♦ నంబుజసూతియూ పరమేష్ఠి దేవతా♦వారయుక్తుఁ
డయి యాకుహామార్గంబు♦నందె దేవ సుహితచిత్తంబులు ♦ త్రపాతిఁద్రుఁ
గను వేక్క రా రమ్య♦కాంతుఁడు చెలువాను నలమున కేతెంచె♦స్వర్గమునకు

తే. రాముఁ డనుగవిమానవ♦ర్యములనాలు, కోటులొప్పార దేవతా♦కుంజగులొగి
వచ్చె రా బ్రహ్మ మనుకొని,♦భవ్యతేజ, సుంబరంబున వ్యాపించె ♦ ననువముగ.

క. తను తేజస్సులతోడం, గుమిగూడి పుణ్యకర్మ♦కూటంబులతో
ననురు దివౌకసు లభ్రప్రథమునన్ నిలువంగ నట్టి ♦ తగఁ జెలువారెన్. ౫

క. పరిమళగంధమ్ముల భాసురములుగా నొప్పి పుణ్య♦శోభితములుగాఁ
బరఁగెడు వాయువు లోలసెన్; సురతతినిస్తృతపుణ్య♦సుమవృష్టి తగెన్. ౬

తే. తూర్యశతవినిస్వనంబులు♦తుంబురుముఖ,సం స్తవములును గంధర్వ♦సమితినుతులు
నప్పరలగానములు చెలు♦వారుచుండె,నరియుపుడలంబు శ్రీరామ♦చంద్రుఁడపుడు.

క. చరణంబుల స్పృశియించెను, సరసిజభవుఁ డంత గగన♦సంస్థుఁ డగుచున్
బరమాత్మ నిట్లనియెను, బర పుణ్య! రామచంద్ర! ♦ భవ్యాత్మ! హరీ!!. ౭౫

తే. శుభము గల్గఁ గాక ♦ మ్యతినాశ. [illegible]ప్రవిష్టము [illegible]గింటి మలసి♦యమరరమ్ము
సురలఁ గొలుచున్న ♦ శూరసోదరులతో, స్వయతనువుఁ గొనుము♦ శ్రీనివాస!

క. సునయమున దేవిని గోరుదో, తను వాత్మీయమును దానిఁ ♦ దమిఁ గొనవయ్యా!
వినుతంబు వైష్ణవమునగు, తను వదియే కాదె? శాశ్వ♦తంబయి యలరున్. ౯౫

క. పరమాకాశం బనఁగా, నిరతము శ్రుతులెన్ని నుగుచు ♦ నెగడునది కదా?
పరమాత్మ లోకగతిన్, పరఁగుదు నిను నెఱుఁగ రెట్టి ♦ ప్రజలును దేవా!.

సీ. ప్రాక్పరిగ్రహ మాయ ♦ పరమవిశాలాక్షి తనరుఁ గాదె! నీవు ♦ దాని మాన
జంతింపరాక యు♦చింత్యంతమహాభూతమును నొప్పి యూడియుం♦డనఁ దెలంగి
యజరుండవై యుండు; ♦ వందుచే నీమదిఁ గోరిన యత్యంత♦కోమలాంగ
మును దానిఁ బొందుమా♦భూరితేజా! యంచువచియింపఁగా బ్రహ్మ♦వాక్కులవిని

తే. యట్లు చేయంగ నెంచిమ♦హామతియగు, రాముఁడాత్మ వైష్ణవశరీ♦రంబుఁజొచ్చె
ననుజయుతుఁడయి;యంతమ♦హాత్ము విష్ణు,మయునినతనినర్చించిర♦మర్త్యులెలమి.

క. మరుదధిపసాధ్యశతమఖ,పురోగమాదిత్యవహ్ని♦పూజ్యమునులు న
చ్చరలును గంధర్వులు ఫణి,గరుడులు యక్షులునుదనుజ♦కాంతులు దైత్యుల్.

ఆ. సకలరాక్షసులును ♦ సాధుసాధ్వనువాద,ములను బూర్ణకామ♦ములను హర్ష
ములను జెలఁగి స్వచ్ఛ♦ముగఁ బాపదూరము, గను నెసంగుదివికిఁ ♦ జనిరిపిదప

క. గురుతేజుఁ డంత విష్ణువు, సరసిజభవుఁ జూచి పలికె ♦ జను లిదె నాతో
నరుదెంచిరి వీరికి భా,సురలోకం బొందు వేగ ♦ చూపు వసింపన్. ౧౬ 3698

క. ననుఁ గూడి మైత్రిఁ బాయక, చనుదెంచిరి సాధుమతులు ♦ జను లతిభక్తుల్
నను నమ్మి వదలి రాత్మలఁ, గనుకం గాపాడవలయుఁ ♦ గాదే వీరిన్. ౧౭

చ. అనుటయు విష్ణువాక్యము మ♦హామతియౌ పరమేష్ఠి చక్కఁగా
విని జగదాకరుం డగుట ♦ విష్ణువుఁ గూర్చి వచించె నిట్టు లీ
జనులు భవత్కృపాలనము ♦ శాశ్వతభక్తిని బొందినారు గా
వున నె సుఖాలయంబగుచుఁ ♦ బూజ్యతరంబగు లోక మొందఁగన్. ౧౮

ఆ. తగినవారు వీరు ♦ ధన్యులు సాంతాని,కాఖ్యలోక మొప్పు ♦ నట వసించు
వారు; పశుపతత్త్రి♦వారమైనను నినుఁ, దలఁచి ప్రాణముల వ♦దలునయేని. ౧౯

క. అవికూడను సాంతానిక, సువిమలలోకంబునందుఁ ♦ జొచ్చి వసించున్
భవనాశక! యను నంతటఁ, బ్రవిమలరూపముల నెల్ల♦ప్రజలు మహిమలన్.

తే. బ్రహ్మలోకంబు మీఁదట ♦ బ్రహ్మగుణము,లొప్పునాలోకమున కేగి♦రప్పు డఖల
కపులుత్తమతమ దేవాంశ♦కములఁబొంది,రక్షభల్లూకములునొందె♦నభవునాజ్ఞ.

క. వనచరపతి సుగ్రీవుఁడు, వనరుహసఖులోక మొందె ♦ వారక దివిజుల్
కనుచుండఁ దనకు జనకుం, డనఁదగు రవియందుఁ జేరె; ♦ నంతట నితరుల్.

ఆ. గోప్రతారమనెడు ♦ గొప్పతీర్థంబున, మునిఁగి రామముఖులు ♦ ఘనతరమగు
సంతసమునఁ బొదలి ♦ చని రందు మున్గిన, వార లంగములను ♦ వదలియపుడె.

సీ. వ్యోమయానంబులఁ ♦ దామెల్ల నలరుచుఁ జనిరి తిర్యక్కులు ♦ శతము సరయు
వున మునింగినయంత♦టనె భాసురాంగము లలరార స్వర్గంబు♦నందె; నంత
స్థావరంబులుమణి ♦ చరములు చూడ దివ్యాదివ్యవపువుల ♦ నమరులవలె
వెలుఁగుచు సరయువు♦జలముల మునిఁగిన యంతనే దేవత్వ ♦ మలవడంగ

తే. నాతటిని వచ్చి యున్నట్టి ♦ యఖిలకపులు, భల్లుకంబులు రాక్షసుల్ ♦ పావనజల
మందుఁ దమతమతనువుల ♦ నట్టె వదలి, స్వర్గమున కేగి; రంతటఁ ♦ బద్మభవుఁడు.
రాముని యాశ్రయించి యు♦ద్దామభక్తియలర వచ్చినవారల ♦ నర్హపదము
లందు నిల్పిసమ్మోదంబు♦పొందిసురలఁ,గూడిస్వపదంబునకుఁబోయె♦వేడుకలర.

నూటపదియవ సర్గము సంపూర్ణము.

౧౧౧ - వ సర్గము.

-ఫలస్తుతి.-

క. అని యిటు లుత్తరకాండం,బును గూడిన యీను కావ్య♦మును బ్రహ్మాది
ప్రణుతమునౌ రామాయణ,మును వాల్మీకియె రచించె ♦ మోదం బలరన్. ౧
క. తరువాత విష్ణుమూర్తియు, సురపూజితలోకమందు ♦ శుభతమరీతిన్
గరము ప్రతిష్ఠితుఁడై యా,దరమునఁ బాలించె లోక♦తతులం గడఁకన్. ౧౪
తే. భువనములమూటవ్యాపించి♦పొలుచునవ్వఁ,డామహావిష్ణువే వచ్చి♦నారయింత
కాలమునకంచు దేవని♦కాయములును,సిద్ధగంధర్వులును మోద♦సిద్ధి గనుచు.
చ. అనవరతంబు రామకథ ♦ నాయతభక్తిని వించుఁ బాడుచున్
ఘనతమమార్గముం గనిరి ♦ గావున నీకథ యాయు విచ్చుఁ బా
పనిచయతూలవహ్ని యన ♦ భాసిలు, భాగ్య మొసంగు వేదరా
శిని సరిపోలు నట్లగుటఁ ♦ జిత్తమురంజిలఁగా వినం దగున్. ౩౪ 3711
తే. శాస్త్రములయందుభక్తిని♦జదువునట్లు,చేయుఁగాఁదగుఁబుత్రుల♦సిద్ధిఁగోరి త్వరగ.
చదువఁబుత్రుఁడులభియించు♦ననుదిధన,మునుమదింగోరఁగాఁబొందు♦ధనము
క. దీనిం బాదము చదివిన, చో నిఖిలాఘమును వొలఁగు ♦ శ్లోకి నెవఁడు పెం
పూనిన గర్వంబుమెయిన్, మానక యనుదినము పాఠ♦మండలి చేయన్. ౫౪
తే. రామకథయందు శ్లోకమా♦త్రంబు చదువఁ
బాపరాసులు తొలఁగుఁ; ని♦వంధు చదువు
నాతనికి వస్త్ర కనకమ్ము ♦ లమర నిచ్చి
తృప్తి చేయంగఁ దగు, వాఁడు ♦ తృప్తిఁ గనిన. ౬౪ 3114
క. సుర లెల్లఁ దృప్తిఁగాంతురు,పరమాయుష్యంబు నొసఁగు♦భవ్యము నగుచున్.
బరిమితమా రామాయణ, మునుభక్తిఁ బఠించునాతఁ ♦ డున్నతి మెఱయున్.
క. తనయులతోఁ బౌత్రులతోఁ, దనివారఁగ నిందుమీఁదఁ ♦ దద్దయుఁ బొలుచున్
మనుజేంద్ర వానరయ్యం,బును గొప్పదియౌ నయోధ్య♦పుర మది జగతిన్. ౮
తే. పెక్కువేలవర్షంబులు ♦ దిక్కులేక,యుండెబుమభుని ప్రభువుగా♦నొందివెలసె;
నిద్ది యాఖ్యానమాయుష్య♦మిచ్చుదీని,భావిఫలములతోఁగూడ♦బ్రహ్మమాని.
తే. ఉత్తరంబగు కాండంబు ♦ నొప్పమీఱ,గాఁ బ్రచేతసుపుత్రుండు♦కమ్రభణితి
నొనరిచెన్ బ్రహ్మయునుదాని♦నొప్పుకొనియె;నశ్వమేధసహస్రంబు♦లాచరింప.
క. ఘనవాజపేయములు శ్రీ,తిని నయుతము చేయునట్టి ♦ దివ్యఫలము గ
ల్గునొ యిందొక సర్గము నే,మనుజుఁడు పఠియించు దాని ♦ మానక పొందున్.
సీ. పుణ్యతమంబులై ♦ పొల్చుప్రయాగాది సత్తీర్థములు మఱి ♦ జాహ్నకన్య
మొదలుగాఁ గల నదీ♦ముఖ్యంబులును నైమిశాదివనంబును ♦ నట్లు ధరణి
నలరు కురుక్షేత్ర♦మాదియౌ క్షేత్రలను భక్తి సేవింపఁ ♦ గనెడు పుణ్య
మీపుణ్యతమగాథ ♦ నెలమితోఁ బఠియింపఁ విసఁగను,వాక్కు ,మును నెవండు

తే. భాస్కరగ్రహణంబున ♦ భక్తిమీఱఁ
గాఁ గురుక్షేత్రమున నిచ్చి ♦ కనుఫలంబు
దాని రామాయణంబును ♦ బూని చదువఁ
గాంచు సత్యము తలఁపంగఁ ♦ గా దనృతము ౧౩ 3720

క. ఫల మట్టిది రామాయణ, మెలమిం జదువంగఁ గలుగు ♦ నీయిరువురు తు
ల్యులు శ్రద్ధమీఱ రాముని, సులలితగాథఁ వినంగఁ ♦ జొప్పడు నతఁడున్.

క. చనుఁ బాపవిముక్తుండై, వనజాక్షుని లోకమునకుఁ, ♦ బ్రాక్కావ్య మిదా
మునిభాషితంబు పూర్వం,బున వాల్మీకి బ్రహ్మయాజ్ఞఁ ♦ బూని రచించెన్.

చ. అనవరతంబు భక్తిమెయి ♦ నాదృతి శ్రీరఘురాముగాథనున్
వినిన మనోజ్ఞవైష్ణవము ♦ వీతఘలంబును నైన దేహమున్
గను; దనయుల్ కళత్రమును ♦ గాఢతరంబగు భాగ్యముం దనం
తన యభివృద్ధి నొందు; నియ♦తంబగు చిత్తసమాధి నొందుచున్. ౧౬ 3723

క. వినఁదగుఁ బఠింపఁగాఁ దగు;, ఘనమగు నీకావ్య మెన్న ♦ గాయత్రియె యా
ననుపమమగు దీనిని జది,వినచో ననపత్యుఁ డొందుఁ ♦ బృథుసుతుల నిలన్.౧౭

క. ధనహీనుఁడు ధనముం బొం,దును బాపవిముక్తుఁడౌను ♦ దోడనె పాపం
బొనరించు మర్త్యుఁ డొకపద,మును జదివిన యంతమాత్ర;♦భూమిస్థలిలోన్.

సీ. ఎవఁడు నిత్యము భక్తి ♦ నీరాము కథవినుఁజదువునాతఁడుకల్మ♦షములఁ బాసి
దీర్ఘాయువును బొంది ♦ దీపించు;శ్రేయంబు నొందనెవ్వఁడు కోరు♦డెందమందు
నాతఁడు విమలకా♦వ్యంబును దీనిని బఠియించి శ్రీరాముఁ ♦ బరముఁ దలఁపఁ
గాఁ జను; నిత్యంబు ♦ బ్రాహ్మణశ్రేష్ఠులచేతఁ జదివింపఁదగు దాని ♦ శ్రద్ధ వినఁగఁ
తే. జను నదెవ్వఁడు శ్రీరఘు♦స్వామిసకల,చరితమునుజక్కఁబఠియింపఁ ♦ జక్రిలోక
మునకు నిస్సంశయంబుగఁ ♦ జను నతండె,కాక యాతని తండ్రికిఁ♦ గల్గు నద్ది.

క. ఆతనిజనకుఁడు తాతయు, నాతనిజనకుండు నిట్లె ♦ యుందఱు వనజా
క్షాతతలోకము నొందుదు, రీతెఱఁగున కేమిశంక♦యే లేదు ధరన్. ౨౨

క. పురుషార్థచతుష్టయమును, బురుషోత్తముఁడైన రాఘ♦వుని శాశ్వతన
చ్చరితం బొసంగుఁ గావునఁ, బరమంబగు దీని యత్న♦పరుఁడై సతమున్. ౨౩

క. మనుజుండు వినం దగు; రా,ముని గాథను భక్తి నెవఁడు ♦ భూరిముదమునన్
వినునో పదమును బాదం, బును నాతఁడు పద్మయోని♦ముఖ్యపదంబున్. ౨౩౪

వ. కనఁ జను నంతె కాక యటఁ ♦ గంజజుతో సరిగాఁగఁ బూజలం
గొను నిరతంబు; నివ్విధిని ♦ గోరిఁ బూర్వచరిత్ర మిద్ది మీ
కనుపమసాధుమంగళము ♦ లన్ని యొసంగును గాన విష్ణువై
తనరెడు రాముభక్తి సత♦తంబు నెసంగుచు నుండుఁ గావుతన్. 5730

నూటపదునొకండవ సర్గము సంపూర్ణము.

చ. వనజభవాదిదేవపతి ♦ వారదునూహనిజప్రభావ! పా
వనిపరిపూతమస్తకవి ♦ భానుదివ్యపదాబ్జ! సజ్జనా
ననపరతంత్ర! యోగిజన ♦ సన్నిహితసుందరనామ! పార్వతీ
వనితనుతమిత్ర! భక్తజన ♦ బాంధవ! శ్రీరఘువంశభూషణా!.

సీ. ఇదిమహీసురకుల ♦ విదితకాశ్యపమౌని గోత్రజాపస్తంబ ♦ సూత్ర, శ్రీత్రి
పురసుందరీవర ♦ కరుణాప్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ ♦ ప్రథితకీర్తి
జననుంచినంశాబ్ధి ♦ చంద్రసుబ్రహ్మణ్యవిబుధసర్యసుపుత్ర ♦ వినుతిపాత్ర
సంచితగురుభక్తి ♦ తాండవకృష్ణావధానాభిధేయార్యజ ♦ నాంబిభదన

తే. నిరతశేషాద్రిశర్మ వ్రణీతమైన
యాంధ్రరామాయణమున సా ♦ ధ్యాత్మికాది
శాంతులు ఘటింపఁజేయుచు ♦ సౌఖ్యదాయి
యైనయుత్తరకాండ మిం ♦ పార నెలయు.

ఉత్తరకాండము సంపూర్ణము.

శ్రీశ్రీశ్రీ

ఆంధ్రగ్రంథములు

వచనగ్రంథములు.

ప్రతి 1-కి	రు.	అ.
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశ స్కంధములు, ఒకేసంపుటం	9	0
,, మూడుసంపుటములు	10	8
ఆంధ్రవచనభారతము—		
,, ఆదిసభాపర్వములు	3	0
,, ఆరణ్యపర్వము	3	0
,, విరాటోద్యోగపర్వము	3	0
,, భీష్మద్రోణపర్వములు	4	8
,, కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	3	0
,, శాంతిపర్వము	4	8
,, ఆనుశాసనికము మొదలు స్వర్గారోహణపర్వము వరకుగల సంపుటము	4	8
ఆంధ్రవచనవాల్మీకిరామాయణము, 2 సంపుటములు	(అచ్చు)	
ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము	1	12
ఆంధ్రకవిత్వచరిత్ర, బసవరాజు అప్పారావుగారిది	1	12
శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	4	0
అరేబియన్‌నైట్సుకథలు	1	4
న్యాయవిచారము, ప్రహసనం	0	4
తులసీదాసురామాయణము	8	0
తిలకుగారిసెక్యూరిటీకేసు, ఉపన్యాసములు	0	14

ప్రతి 1-కి	రు.	అ.
ద్వాదశోపనిషత్తులు, వచనం	3	8
భారతరమణీమణులు, 1 భా॥	0	12
డిటో రెండవభాగము	0	10
యజుర్వేదకథాసంగ్రహము	0	8
శ్రీమహాభక్తవిజయము, నూతనముద్రితము	6	0
నీతిచంద్రిక, చిన్నయసూరి	0	8
పంచతంత్రము, వచనము, సులభశైలి	0	8
నవనాథభక్తులచరిత్ర	2	0
నీతిరత్నాకరము	0	8
సంగ్రహరామాయణము	0	12
సంగ్రహభారతము	1	4
సంగ్రహభాగవతము	1	4
ప్రాచీనదేశచరిత్రలు	1	12
పతివ్రతలచరిత్రలు	2	0
దక్కనుపూర్వకథలు	2	0
భోజునికథలు	0	8
హితోపదేశము, సులభశైలి	0	12
భోజకాళిదాసకథలు, 1 భా॥	0	12
,, 2 భా॥	0	12
తెనాలిరామలింగనికథలు, జీవితము	0	6
సంస్కృతనాటకకథలు	1	8
దశకుమారచరిత్రము	1	8
మదనకామరాజుకథలు, చక్కనికూర్పు	0	14

	ప్రతి 1-కి	రూ.	అ.
రాజశేఖరుడు, గోపాలుడు		0	8
విక్రమార్కునికథలు		0	8
చార్ దర్వీషుకథలు		0	8
తాతాచార్యులకథలు		0	6
వైద్యులకథలు		0	4
బేతాళునికథలు		0	8
వీరాంగనలు		0	12
పరమానందశిష్యులకథలు		0	3
నలుగురుమంత్రులకథలు		0	4
అయిదుగురుదొంగలకథలు		0	6
రేచుక్కపగటిచుక్కకథ		0	3
సత్యసేనవిజయము		0	4
ఋషులచరిత్ర		0	8
పురాణగాథలు I		0	12
„ II		0	12
బాజీరాయని చరిత్ర		0	14
రఘువంశకథ		0	8
విక్రమార్కచరిత్ర		1	0
వివేకానందవిజయము		2	0
పరిహాస్యవినోదకథలు		0	12
ఈసబునీతికథలు, 1-వ భా॥		0	6
డిటో 2-వ భా॥		0	8
పంజాబుఅల్లరి		0	8
శుకసప్తతికథలు		0	6
మర్యాదరామన్నకథలు		0	3
మైరావణచరిత్ర		0	1
షేక్స్పియర్ నాటకకథలు		1	8
అనంతసాగరము, బుక్కరాయ సముద్రచరిత్ర		0	12
ప్రహ్లాదచరిత్ర, ప్రతిమలతో		0	6
శకుంతల	„	0	6

	ప్రతి 1-కి.	రూ.	అ.
నల	„	0	8
సావిత్రి	„	0	6
హరిశ్చంద్ర	„	0	8

నవలలు.

సీతారామము		1	4
ఐవన్హో,	నవల	0	8
మదాలస	„	(అచ్చు).	
సుజనరంజని	„	0	8
విజ్జలదేవి	„	1	8
ఉన్మాదిని,	నవల	0	4
రాధారాణి	„	0	4
అస్తమయము	„	1	8
దుర్గేశనందని	„	0	12
కపాలకుండల	„	0	12
లక్షణ	„	0	12
టిప్పుసుల్తాన్	„	1	8
లీల	„	0	6
రాజర్షి	„	1	0
తారాబాయి	„	0	14
దిలారామ	„	1	4
కోవలన్ కన్నకి		0	12
మనోహరి	„	0	14
వీరబాల	„	0	8
ఆనందమఠ	„	0	12
లాలాబాయి	„	0	8
ఆంధ్రరాష్ట్రము	„	1	8
రోషినార	„	0	12
బాలాదిత్య	„	2	0
దేశభక్తుడు		1	0
శంభుతోనొకనాటిసహవాసం		0	4
చంద్రగుప్తుడు, నవల		2	8